THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd No M 3938.
ANDHRA PRABHA, MADRAS.

సంపుటి · 17 సంచిక · 27
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
1-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 807785

ఆంధ్రలో నెహ్రూ పర్యటన

కర్నూలు, జనవరి 31—అసెంబ్లీ బడ్జెట్టు సమావేశానంతరం ఆంధ్రలో ప్రధాని నెహ్రూ పర్యటించగలరని తెలుస్తున్నది. కల్యాణి కాంగ్రెసుకు వెళ్లినప్పుడు కృష్ణా రెగ్యులేటర్ బ్రిడ్జికి ప్రారంభోత్సవం జరపడానికి ఫిబ్రవరి 7 వ తేదీకి విజయవాడ రావలసిందని శ్రీ సంజీవరెడ్డిగారు కోరగా ఇంత స్వల్ప వ్యవధిలో రాజాలనని తరువాత ఆంధ్రలో పర్యటించే సంగతి ఆలోచిస్తానని పండిట్ నెహ్రూ అన్నారట.

జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలపరిమితి పొడుగింపు

మార్చినాటికి ఎన్నికలు జరిపించడం అసాధ్యమని ఆంధ్రప్రభుత్వం అభిప్రాయం

వివాదగ్రస్తమైన సరిహద్దు ప్రాంతాలు

భోగట్టా సేకరణకు స్పెషల్ ఆఫీసర్

కర్నూలు, జనవరి 31—వివాదగ్రస్తమైన సరిహద్దు ప్రాంతాలలో అవసరమైన భోగట్టా సేకరించి కమిషన్‌కు సమర్పించడానికి స్పెషల్ ఆఫీసర్‌గా రెవిన్యూ బోర్డు సెక్రటరీ శ్రీ డి. బసవరాజుగారిని ఆంధ్ర ప్రభుత్వం నియమించింది.

ఈ సంగతి చీఫ్ సెక్రటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు నేడు వెల్లడించారు.

స్పెషల్ ఆఫీసర్ చార్జి తీసుకున్న తరువాత ఆయనకు సహాయంగా వుండడానికై అధికార ప్రముఖులతో ఒక కమిటీ నియమించబడగలదని తెలుస్తున్నది.

ఫిబ్రవరి 22 నుంచి ఆరువారాలు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జనవరి 31—

ఆంధ్రరాష్ట్రంలోని జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలపరిమితిని పొడుగింపు చేయడం సంభవం కాగలదని నేడిచ్చట తెలియవచ్చింది.

ఇందుకు సంబంధించిన బిల్లును ఫిబ్రవరి 22 వ తేదీనుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో ఆంధ్రప్రభుత్వం ప్రతిపాదించగలదట కూడా.

జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలపరిమితి ఏప్రిల్ 1 వ తేదీతో రద్దు కావలసివున్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. అలా జరిగే సందర్భంలో ప్రభుత్వం అనుసరించవలసిన విధానాన్ని గురించి ప్రభుత్వం ఇంకా ఆలోచించటం చేస్తూ వున్నదని డిప్యూటీ ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు నేడిచ్చట పత్రికా విలేకరులతో చెప్పారు. స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలపరిమితి రద్దు కావడానికి వున్న వ్యవధి చాలా తక్కువ కనుక, జిల్లాబోర్డులకు ఎన్నికలు జరిపించడం అసాధ్యమన్న విషయం స్పష్టమౌతున్నదని, కనుకనే ఎన్నికలు జరిగేవరకు స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగించాలా లేదా అన్న విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనికూడా వివరించారు. ఏమైనప్పటికీ ఇందుకు సంబంధించిన బిల్లును ప్రభుత్వం ప్రతిపాదిస్తుందని, దానిని మార్చి 31 వ తేదీలోగా చట్టం చేయవలసి వుంటుందని కూడా ప్రకటించారు.

స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలపరిమితిని అవసరంగా పొడిగిస్తున్నారనే విమర్శ … కూడా ప్రభుత్వం నిర్ణయించగలదని తెలుస్తున్నది.

అసెంబ్లీ సమావేశాలు

22 వ తేదీనుంచి ప్రారంభం

1954–55 ఆంధ్ర బడ్జెట్టు ప్రతిపాదన ముందుగానే అవసరమైన కొన్ని బిల్లులను చట్టాలు చేయడానికిగాను ఆంధ్ర అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 22 వ తేదీనుంచి ప్రారంభమై ఆరు వారాలపాటు జరుగగలవని నేడు తెలియవచ్చింది.

ఆంధ్రా బడ్జెట్టును మార్చి … వ తేదీన అసెంబ్లీ ప్రతిపాదించి, ఆ తరువాత సభ్యులు దానిపై చర్చలు కొనసాగించడం జరుగుతుందట.

బడ్జెట్టు ప్రతిపాదనకు ముందుగానే అసెంబ్లీ ఆమోదం పొందవలసిన విషయాలలో జిల్లాబోర్డుల బిల్లు ప్రధానమైనదిగా వుంది.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్ర హైకోర్టు తీర్మానం కూడా ఈ అసెంబ్లీ సమావేశాలలో తప్పకుండా ప్రతిపాదింపబడగలదని, అయితే బడ్జెట్టుకు ముందుగానా, లేక తరువాతనా అన్న విషయం తాను స్పష్టంగా చెప్పలేనన్నారు. అసెంబ్లీలో అధికార కార్యక్రమానికి సంబంధించిన బిల్లు ప్రతిపాదనలు తయారైన తరువాతగాని దీనిని గురించి కచ్చితంగా చెప్పడానికి వీలుండదన్నారు. …

తిరుపతిలో ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం నెలకొల్పడానికి సంబంధించిన బిల్లు ఈ అసెంబ్లీ సమావేశంలోనే ప్రతిపాదించడం సాధ్యపడక పోవచ్చునని సూచించారు కూడా.

నిజాం పి. డి. ఎఫ్. లో విభేదాలు

కమ్యూనిస్టులకు, ఇతరులకు ఏకాభిప్రాయం కుదరడంలేదట

హైదరాబాదు, జనవరి 30—వివిధ వామపక్షాలతో ఏర్పడిన పీపుల్సు డెమొక్రాటిక్ ఫ్రంట్ లోని కమ్యూనిస్టేతర సభ్యులు కమ్యూనిస్టు సభ్యులతో ఏకీభవించలేకపోతున్నారని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పి. డి. ఎఫ్. లోని కమ్యూనిస్టులు … అభిప్రాయపడుతున్నారు. …

పి. డి. ఎఫ్. నిర్ణయాలు ఏకగ్రీవంగా జరగాలని కమ్యూనిస్టేతరులు సూచించిన ఎటు …

ఇంకా … తెలుస్తున్నది … శ్రీ రామమూర్తి అన్నారు.

టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక

అంకారా, జనవరి 31—టర్కీ-పాకిస్తాన్ ఒడంబడికకు నిర్దిష్టమైన ప్రతిపాదనలు వచ్చేవారంలో పాకిస్తాన్‌కు టర్కీ పంపగలదని రాజకీయవేత్తలు అంటున్నారు.

పరమాణు శక్తి రహస్యాలను … విచారించబడిన రోజెన్‌బర్గ్ దంపతుల తరపున వాదించిన న్యాయవాది ఇమాన్యుయల్ బ్లాక్ శనివారం నాడు స్నానాల గదిలో చచ్చిపడి వున్నాడు.

చిన్న ఇరిగేషన్ స్కీములు

9½ కోట్లు ఖర్చుకాగల 28 పథకాలను కేంద్రానికి ఆంధ్ర ప్రభుత్వం అందజేసినట్టు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జనవరి 31—

ఆంధ్రరాష్ట్రంలో పంచవర్ష ప్రణాళిక క్రింద అమలు జరపడానికి అనువుగా 9½ కోట్ల రూపాయలు ఖర్చుకాగల 28 చిన్న, పెద్ద "అత్యవసర" ఇరిగేషన్ స్కీములను ఆంధ్రప్రభుత్వం వారు ఇండియా ప్రభుత్వానికి అందజేసినారట.

వీటిలో 160 మైళ్ళ కాలువ … జిల్లాలో … కర్నూలు కడప కాలువకు 2 కోట్ల రూపాయలు … ఎకరాలు సాగుకు … చేర్చారట.

గుంటూరు మెట్ట ప్రాంతాలకు లాభం చేకూర్చే … కోటి 20 లక్షలు ఖర్చుకాగల ఒక ప్రణాళికకూడా చేర్చినారట.

… శ్రీ సంజీవరెడ్డిగారు ఈ విషయమై పత్రికా విలేకరులతో … కేంద్రానికి తాము పంపిన 28 చిన్న, పెద్ద ఇరిగేషన్ ప్రణాళికలలో, ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాల దుర్భిక్ష ప్రాంతాలకు సహాయపడే పథకాలు కలవని వివరించారు. …

ఈ ప్రణాళికలలో కడపజిల్లాకు కూడా కొంత వాటావున్నదని, అనంతపురంజిల్లాకు సంబంధించి … పెన్నా … ఎగువ పెన్నా ప్రాజెక్టులు నిర్మాణంలో …

నియోజక వర్గాల నిర్ణయం

కర్నూలు, జనవరి 31—నియోజక వర్గాల నిర్ణయానికి సంబంధించిన … తెలుస్తున్నది. …

ఆంధ్ర ప్రభుత్వ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు శ్రీ … ఢిల్లీలో ఈ కమిషన్‌తో సంప్రదించి వున్నారు.

నియోజక వర్గాల విభజన విషయంలో ఎంతవరకు ఆంధ్రప్రభుత్వం కేంద్ర కమిషనుకు ఎట్టి ప్రతిపాదనలు ఎందుకు చేయలేదని తెలుస్తున్నది. …

ఈ నూతన కమిషన్‌కు అంత అనుకూలంగా కనిపించడం లేదని తెలుస్తున్నది. …

కమిషన్ చిత్తు ప్రతిపాదనలు … నిమిత్తం పంపించబడగలవట. …

కాశ్మీర్ రాజ్యాంగసభ నిర్ణయం

ఇండో-పాక్ ఒడంబడికకు భంగమని ఆలీ విమర్శ

కరాచీ, జనవరి 30—ఢాకానుంచి నేడు రాత్రి ఇక్కడికి తిరిగివచ్చిన పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ఆమోదించడం కాశ్మీర్‌పై ఇండియా-పాకిస్తాన్‌లు చేసుకున్న ఒడంబడికకు భంగకరమన్నారు.

మహమ్మద్ ఆలీ నేటి రాత్రే ఇక్కడికి వచ్చారు. తిరిగి ఫిబ్రవరి … వ తేదీన ఢాకాకు వెళ్ళుతారు.

… 1953 ఏప్రిల్ … 28 మైళ్ళ దూరంలో … 1954 జనవరి 31 వ తేదీన చేరింది.

… ఫిబ్రవరి 3 వ తేదీనాడు … 50 లక్షల మంది … ఏర్పాట్లు చేసినట్లు …

జర్మనీ సమైక్యతపై బ్రిటిష్ ప్రణాళికకు మొలటాఫ్ నిరాకృతి

బెర్లిన్, జనవరి 30—

జర్మనీ సమైక్యతకు బ్రిటన్ ప్రతిపాదించిన పంచసూత్ర ప్రణాళిక … సోవియట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటాఫ్ నేడు అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రుల సభలో తెలియపరచారు.

అఖిల జర్మనీలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగడానికి సోవియట్ ప్రభుత్వం ఎప్పుడూ … ఈడెన్ ప్రణాళిక ప్రకారం … అన్నాడు.

… ఈ సందర్భంలో మొలటాఫ్ … ఒక బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

…

బ్రిటిష్ ప్రణాళికకు డల్లెస్ ఆమోదం

అఖిల జర్మనీలో ఎన్నికలు జరపడానికి జర్మనీతో శాంతిసంధిపై సంతకాలు చేయడానికి బ్రిటన్ ప్రతిపాదించిన ప్రణాళికను అమెరికా సమర్థిస్తున్నదని మిస్టర్ డల్లెస్ నేటి సభలో ప్రకటించారు.

…

ఈ ప్రణాళిక జర్మనీకి సముచితమైనది …

(మిగతా 6 వ పేజీలో)

నిజాంలో చేనేత పరిశ్రమకు సహాయం

కేంద్రంచే 16 లక్షల మంజూరు

సికింద్రాబాదు, జనవరి 30—హైదరాబాదు సంస్థానంలో చేనేత పరిశ్రమను ప్రోత్సహించడంలో … కేంద్ర చేనేత సలహా బోర్డు 16 లక్షల రూపాయలను … కేటాయించింది.

ఈ రకమైన చేనేత అభివృద్ధి నిమిత్తం రాష్ట్ర చేనేత సలహా బోర్డు ఒక పథకాన్ని సిద్ధపరచింది.

స్థానిక చేనేతవారు తమ సరుకులను అమ్మడానికి చేనేత సహకార సంఘాల వారు 65 కేంద్రాలలో విక్రయశాలలు … వస్త్రాల ఉత్పత్తి నిమిత్తం … 50 రూపాయల విలువగల 3,000 మగ్గాలు … కల్పించబడింది.

కృష్ణా రెగ్యులేటర్ బ్రిడ్జ్ నిర్మాణం

వెంటనే పని ప్రారంభింపబడగలదట

కర్నూలు, జనవరి 31—కృష్ణా రెగ్యులేటర్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే ప్రారంభింపబడగలదని అనుకున్న ప్రకారం పని వేగంగా సాగించబడగలదని ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

ఏటికి నీరు తగ్గి, వరద పట్టడానికి ఇంకా … మాసాల కంటే వ్యవధి లేదు కనుక పని వెంటనే జరుగవలసి వున్నదని కూడా ఆయన అన్నారు.

మద్యనిషేధంపట్ల రాష్ట్ర ప్రభుత్వ విధానం

విచారణ సంఘ సూచనలను యధాతథంగా అనుసరించబోమని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

కర్నూలు, జనవరి 31—మద్యనిషేధ విచారణ సంఘం తన నివేదికను సమర్పించిన తర్వాత, దానిని ఆంధ్ర శాసనసభా కాంగ్రెసు పార్టీ పూర్తిగా పరిశీలించి, మద్యనిషేధంపట్ల తన వైఖరి విషయంలో ఒక నిర్ణయం చెయ్యగలదని నేడు పత్రికా విలేకరులకు ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

ఈ మద్యనిషేధ విచారణ సంఘం చేసే సిఫారసులను యధాతథంగా పరిశీలించకుండా పరాసరిని అమలు జరపడం జరగదని శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టపరిచారు.

ఈ విచారణ సంఘం సిఫారసులను పరిశీలించడానికి ఫిబ్రవరి 21 వ తేదీన కర్నూలులో కాంగ్రెసు పార్టీ సమావేశం జరుగగలదని ఆయన ప్రకటించారు. అనాటికి ఈ సంఘం నివేదిక సిద్ధం కాగలదన్నారు.

ఈ సంఘం నివేదికలోని ఏ సిఫారసులను ఆమోదకరంగా వున్నాయో పార్టీ నిర్ణయించగలదని, ఆమోదకరం కాని సిఫారసుల విషయంలో ఎటి చర్యలు తీసుకోవాలో సూచించగలదని ఆయన తెలియజేశారు.

ఫిబ్రవరి 8 వ తేదీని విజయవాడలో జరుగగల కాంగ్రెస్ కార్యవర్గం మద్యనిషేధ సమస్యను చర్చించగలదని, అయితే విచారణ సంఘం సూచనలను అది ముందే వూహించబోవడం లేదని ఆ సూచనలు వచ్చిన తర్వాత ఏమి చెయ్యాలో వివరాలను చర్చించబడగలదని ఆయన వివరించారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చెయ్యడానికి కారణం … పార్టీలోని ఈ రెండు భాగాలకు సన్నిహిత సంబంధం కలిగించడమే వుద్దేశమని ఆయన అన్నారు.

… గ్రామంలోని కొన్ని తాడిచెట్లను సంఘ సభ్యులు పరిశీలించారు. … పోలీసు కల్లు … సభ్యులు చూచారు.

జిల్లా కలెక్టరు శ్రీ వైద్యనాధన్, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ ఆర్. సుబ్బారావుగారు, … గుడివాడ … శ్రీ రాఘవేంద్రరావు, … శ్రీ రామలింగేశ్వరరావు, శ్రీ వి. రామకృష్ణ, శ్రీ అనుముల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు (యం. యల్. ఏ.) … సాక్ష్యం చెప్పారు.

మద్యనిషేధం వల్ల … నూతనరాష్ట్రం … చెప్పారని తెలుస్తున్నది.

ఇక్కడనుంచి శ్రీ రామమూర్తి కమిటీ వారు గుడివాడమీదుగా ఏలూరు వెళ్తారు. … అభిప్రాయాలు తెలుసుకున్నారు.

ఆ తరువాత శ్రీ రామమూర్తి పంతులుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మద్యనిషేధంవంటి ప్రధాన సమస్యపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడానికి తాము ప్రయత్నిస్తున్నామన్నారు.

ఈ కమిటీవారు ఏలూరు, భీమవరం … సోమవారం … వెళ్ళి … తెలుస్తున్నది.

మద్యనిషేధ విధాన పరిశీలక సంఘం

కృష్ణా జిల్లాలో అధికార, అనధికార వర్గాల అభిప్రాయాల సేకరణ

విజయవాడ, జనవరి 30—ఆంధ్రప్రభుత్వం, శ్రీ ఎస్. వి. రామమూర్తిగారి అధ్యక్షతను నియమించిన మద్యనిషేధ విధాన పరిశీలక సంఘం సభ్యులు శ్రీ రామమూర్తిగారు, జస్టిస్ పి. సత్యనారాయణరావు, శ్రీ ఎన్. రంగనాయకులుగారు, సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. … ప్రొహిబిషన్ డిప్యూటీ కమీషనర్ శ్రీ డి. వి. సుబ్బారావుగార్లతో కలిసి నేడిచ్చటికి వచ్చి … ఎవరికీ చెప్పకుండా … వెళ్ళి …

మలయా శాసనసభకు ఎన్నికలు

లండన్, జనవరి 30—మలయా శాసనసభలోని సభ్యుల తొలి ఎన్నికకు నేడు ప్రతిపాదనలు ప్రకటించబడినవి.

ఇంతవరకు మలయా శాసనసభకు హైకమిషనర్ సభ్యులను నామినేట్ చెయ్యడం సంప్రదాయంగా వుండేది.

నేడు ప్రకటించబడిన ప్రతిపాదనల ప్రకారం … 21 ఏళ్లు దాటిన మలయా, చైనీస్, భారతీయ పాకిస్తానీ ప్రజలకు … స్త్రీలకు కూడా ఓటు హక్కు లభిస్తుంది. …

ఎర్నాకుళం, జనవరి … —

కాశ్మీర్‌పై ఇండియా సుప్రీంకోర్టు అధికారం

ఫిబ్రవరి 3 వ తేదీన సంస్థాన రాజ్యాంగ నిర్మాణ సభ ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 30—

ఇండియా సుప్రీంకోర్టు అధికారాన్ని కాశ్మీర్ సంస్థానానికి వర్తింపజేయడానికి ఇండియన్ యూనియన్‌తో ఆర్థిక ఒడంబడికను జరుపుకోవడానికి కాశ్మీర్ ప్రభుత్వం అంగీకరించింది.

కాశ్మీర్ మంత్రులు శాంతిప్రభుత్వ సమస్యపై … కాశ్మీర్ ప్రభుత్వం … 1952 ఢిల్లీ ఒడంబడిక … అమలు … తెలుస్తున్నది.

ఈ ఒడంబడిక ప్రకారం సుప్రీంకోర్టు అధికారం కొన్ని పరిస్థితులలో సివిల్ క్రిమినల్ కేసులకు వర్తింపజేయబడుతుంది. … కాశ్మీర్ హైకోర్టు … తీర్పు … గాలి …

కాశ్మీర్ ప్రభుత్వానికి … ఇవి మాదిరిగా అమలులోవుంటుంది.

Iris Inks
ఐరిస్ ఇంక్స్
రిసెర్చ్ కెమికల్ లేబొరేటరీస్,
మద్రాసు-4 — బెంగుళూరు-3

S. S. L. C 1954
NEW MODEL TEST PAPERS LIFCO
1 English (I & II Papers) Re 1 2
2 Telugu (Parts I & II) Re 0 12
3 Comp Maths (in Eng) Rs 2 0
4 Comp Maths (in Tel) Re 1 14
Branches of Venkatrama & Co or The Little Flower Co Madras 17 or M Damodaram & Co Appah Bldgs 9/286 Esplanade G T Madras 1 or Higginbothams Railway Bookstalls.

భారత్ మింట్ (టాం టర్కిన్) వద్ద విశోభా వారి 'దేవదాసు' తెలుగు నటించినది. నాగేశ్వరరావు, సావిత్రి, లలిత, C S R ఆంజనేయులు, రంగారావు. రోజూ 3 ఆటలు మ 2.15, సా 6.15, రా 9.45 గంటకు

బహిష్టు
ఏ కారణం వలన యెంతి కాలంగా నిలిచిపోయినా 'మంబకేశవని' ఉపయోగిస్తే 24 గంటలలో నిరపాయంగా, సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పనిచేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇష్టాను గవర్న మెంటు రిజిష్టరు. గ్యారంటీడ్ రు 6-0-0
'దంపత్-సఖ' మీ ఇష్టానుసారం సంతాననిగ్రహం అమోఘంగా పనిచేస్తుంది. నిరపాయమైనది. శాశ్వతగుణ మిచ్చేది రు. 6-0-0 లు తాత్కాలిక గుణమిచ్చేది రు. 3-0-0 లు విపి ఖర్చు రు. 1/- ప్రత్యేకం.
శక్తి "మదనవిలాస్ రసాయన్" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పోగొట్టుతుంది 7 రోజులు ఉపయోగిస్తే చాలును దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు. 3-0-0 ఇంగ్లీషులో కే ఉత్తరాలు వ్రాయుడు
Kaviraj C KABYATIRTHA, 70 Cornwallis Street Calcutta 6 Stockists Milton & Miller, 157 Broadway Madras.

1954 ఫిబ్రవరి 1 ఆదివారం
విజయనామ సంవత్సర
పుష్య బహుళ త్రయోదశి
తదియాదశి రా॥ 11.53 గంటలవరకు
పూర్వాషాఢ రా॥ 2.21 గంటలవరకు
వర్జ్యం ప॥ 11.36 నుండి 1.14 గం॥కు

కర్నూలు జిల్లాలో ప్రాథమిక విద్యావిధానం నిరసన వారోత్సవాలు

కర్నూలు జనవరి 31—జనవరి 24 వ తేదీన నంద్యాలలో జరిగిన కర్నూలుజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గ సమావేశంలో ఫిబ్రవరి 6 నుండి 13 వరకు ప్రాథమిక విద్యావిధానం పట్ల నిరసన వారోత్సవం జరపాలని నిర్ణయించబడింది. ఆ సంఘాధ్యక్షుడు శ్రీ కె సి. చిన్నగారు ఒక ప్రకటన చేస్తూ జిల్లాలోని ఉపాధ్యాయు లందరూ ఈ నిరసన వారోత్సవాన్ని జయప్రదంగా జరపాలని వినతి చేశారు.

కోయిలకుంట్లలో ఫిబ్రవరి 7 వ తేదీన కార్యవర్గ సమావేశం జరుగగలదనికూడా ఈ ప్రకటనలో ఆయన వివరించారు.

గంగానది ప్రవాహం మళ్ళించడం సమానికి లోనైన కుంభపట్టణంవద్ద గల పరిషద్ వంతెనకు 150 మంది మిలిటరీ ఇంజనీరులు గట్టిగా పడగొట్టుతున్నారు.

ఒరిస్సాలో 15,500 మంది భూస్వాముల్లారికి 31,000 ఎకరాల భూమిని దానం చేసినారని కటక్ వార్త.

(4 వ పేజీ తరువాయి)

నుంచి వచ్చిన దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సభకు హాజరైనారు. నేపాల్, కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, గర్ వాల్ నుంచి కూడా ప్రతినిధులువచ్చినట్టు సమావేశం ఏర్పాటుచేసిన కార్యకర్తలలో ఒకరు చెప్పారు. స్థానికంగా వున్న కమ్యూనిస్టు వ్యతిరేకులు అనేకవందల మంది ఈ సభకు హాజరైనారు. సమావేశం ప్రారంభంలో "కమ్యూనిజం ఖండింపబడాలి" "టిబెట్ కు స్వాతంత్ర్యం ఇవ్వాలి" అన్న నినాదాలతో పెద్ద ఊరేగింపు జరిగింది.

ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ సభకు సందేశం పంపిస్తూ, ఈ సభవారు కేవలం ప్రమాదాలను గురించి చెప్పడానికి మాత్రమే కాక, వాటిని ఎదుర్కొనడాన్ని గురించి కూడా ఆలోచించవలసి వుంటుందని అన్నారు. కలోనియలిజం బ్రిటిష్ బంధి ఆసియా ఎకలను ఇంకా పూర్తిగా విముక్తి రాలేదని ఈరోజుగానే కొత్త ప్రమాదం ఎదురించనున్నదని, ఈ రెండు ప్రమాదాలనుంచి హిమాలయాల సరిహద్దులను కాపాడడం అవసరమని అన్నారు కూడా.

ఈ సభలో మొత్తం మూడు తీర్మానాలు—అందులో ముఖ్యంగా టిబెట్ కు స్వాతంత్ర్యం కోసం ఒక తీర్మానం, టిబెట్ ను గురించిన మరొక తీర్మానం చేశారు.

సౌభాగ్య సాధనకు రాజమార్గం

కాంగ్రెస్ విధానమేనని
శ్రీ కాశేశ్వరరావుగారి అభిభాషణ

బందరు జనవరి 27—బందరు పట్టణ విద్యార్థి కాంగ్రెస్ యాజమాన్యాన కేటీ సాయంకాలం బందరు మున్సిపల్ హాల్లో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-ప్రజల కర్తవ్యం అనే విషయాన్ని గురించి ఉపన్యసించారు. సభకు జిల్లావిద్యార్థి కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ బి రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రాచీనమైన భారతీయ సంస్కృతి ఒక విశిష్టత గన్నదని, ఆ సంస్కృతి సంప్రదాయాలు ప్రాతిపదికగా గాంధీ మహాత్ముడు, స్వాతంత్ర్యాన్ని సాధించగలిగాడని చెప్పారు. ఆ సంప్రదాయాలకు అనుగుణంగా కే ఆయన వారసుడు పండిట్ నెహ్రూ రాజ్యపాలన సాగిస్తున్నారు అన్నారు. ఆయన విదేశీ రాజనీతి విశ్వశాంతికి దోహదం చేస్తున్నారు.

అటు ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకొనే ఆ పది సోషలిజాలలో సాధారణ ప్రజానీకాన్ని చంపి ఇంకా వేలాది రైతు కుటుంబాలను నైతికంగా అణచివేసి సాధించిన శాంతి వాతావరణంలో వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేకుండా పోయింది. మనుష్యులు యంత్రాలలా అయిపోయారు అని, ఇట్టి నిరంకుశ రాజనీతి వంటబడిపోయే మన యువకులను బెరియా హత్యకు నివిప్త కావలదని హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రథమ పంచవర్ష ప్రణాళిక ద్వారా ఆహార విషయంలో దేశాన్ని స్వయంపోషకం చేయగలిగిందని, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అగుసరికి విద్యుచ్ఛక్తి గ్రామ గ్రామాన కలిగి కుటీర పరిశ్రమలు స్థాపింపబడి, తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలదని సుడివారు.

ఆంధ్రరాష్ట్ర విషయమై ప్రస్తావిస్తూ, రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం నిర్ణయానుసారం విశాలాంధ్ర రాక తప్పదని, మనకు సర్వాంగ సుందరమైన హైదరాబాదు రాజధాని కాగలదని, ఈలోగా రాజధాని హైకోర్టు ఎక్కడవున్నా ఒక చోటని ఇలాంటి స్వల్ప విషయాలపై తగవులాడ్డం తగదని శ్రీ కాళేశ్వరరావుగారు హెచ్చరించారు.

కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నన్నాళ్ళూ, రాష్ట్రాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలను ఏర్పడనివ్వమాట కల్ల అని, దేశక్షేమాన్ని కోరే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాలను బలపర్చడం అవసరమని హితవు చెప్పారు.

శ్రీ అప్పికట్ల జోసెఫ్ గారు మాట్లాడుతూ రాజ్యాంగంలో హరిజనులకు కల్పింపబడిన రక్షణలను పేర్కొని, ప్రస్తుతం వారికి ప్రభుత్వాలు కలిగిస్తున్న సౌకర్యాలను పేర్కొన్నారు. కమ్యూనిస్టుల సాధన విధానాలను గూర్చి వివరించి వారి మాయమాటలకు ప్రజానీకం, ముఖ్యంగా పాతకపు జనం మోసపోరాదని ఇతోధిక సౌకర్యాలు కోరు మనము పాలకవర్గము అందరకు సుండటయే క్షేమమని అన్నారు.

డా. ర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారు యువకులందరు పంచవర్ష ప్రణాళిక కమ్యూనిటీ ప్రాజెక్టులు జాతీయ ఎక్స్టెన్షన్ స్కీములు అవగాహన చేసుకొని అందుకు కావలసిన సోట్ల వానిలో పాల్గొనాలని చెప్పారు.

జిల్లా విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జొన్నల రాధాకృష్ణరెడ్డి విద్యార్థులు కమ్యూనిస్టు సంపర్కం విద్యార్థి ఫెడరేషన్ నుండి విరమించుకొని, విద్యార్థి కాంగ్రెసులో చేరాలని ఉద్బోధించారు.

ఉప ముఖ్యమంత్రికి టిటాఘుర్ ఆంధ్రుల విజ్ఞప్తి

కల్కత్తా, జనవరి 23—టిటాఘుర్ పిల్లింబాడీ శ్రీ సాంబసదాశివ సమాజం యువకులు, పెద్దలు సుమారు 100 మంది నేతాజీ జన్మదినోత్సవ సందర్భంలో అఖిల భారతీయ కాంగ్రెస్ 59 వ మహాసభకు వెళ్ళి, అక్కడ ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు బసచేసివున్న భవనానికి వెళ్ళి శ్రీ సంజీవరెడ్డిగారిని కలుసుకొని, టిటాఘుర్ లో 20 వేల ఆంధ్రులు 80 సంవత్సరాలుగా వుంటున్నారని, ప్రభుత్వంవల్లగాని, మిలు యాజమాన్యాల ఆదర్శాలవల్లగాని తమకు కొత్త వున్నతి విద్యావసరాలు కలుగకున్నవని, ఆంధ్రులకు ఏ ఒక్క ప్రాతినిధ్యం లేదని, సంపాదకత్వాన్ని సులభమైనది లేదని విన్నవించుకున్నారు. శ్రీ ఎర్లెటి కృష్ణారావుగారి సంపాదకత్వాన వెలువడుచున్న "రాష్ట్రాంధ్రజ్యోతి" అన్న పత్రిక ఆంధ్ర ఆదర్శ విద్యాలయంద్వారా శ్రీ బస్తల వెంకటేశ్వరరావుగారి సంపాదకత్వాన వెలువడుచున్న "ఆంధ్ర విద్యార్థి" అన్న వారపత్రిక మాపేరిట తాము పేద ప్రజల సుఖంచే అన్ని పత్రికలు వెలువరింపజాలమన్నామని చెప్పుకున్నారు. రెండేండ్ల క్రితం టిటాఘుర్ లో అన్నుపడి వున్న "రాష్ట్రాంధ్రావని" అన్న ప్రతి కొంత దానిని శ్రీ సంజీవరెడ్డిగారి చేతి చ్చారు.

అక్కడి ఆంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి నేను కమ్యూనిస్టులకే వ్రాయవచ్చునని, శ్వాసించిపరిహించి బెంగాల్ ప్రాంతీయ నాయకులకు వాటిని తెలియజేసి సాధ్యమైన సహాయం చేస్తానని మాట ఇచ్చారు.

ఆంధ్ర ప్రభుత్వం ఆహార విధానం

విమర్శలకు డిప్యూటీ ముఖ్యమంత్రి నిరసన

కర్నూలు జనవరి 31—ఆంధ్ర ప్రభుత్వం ఆహార విధానాన్ని గురించి ప్రస్తుతం జరుగుతున్న విమర్శలు అర్థరహితంగా వున్నాయని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డిగారు నేడు అన్నారు. ప్రభుత్వ విధానం జయప్రదం కాలేదన్న ప్రాతిపదిక మీద విమర్శలు చేసే వారిని డిప్యూటీ ముఖ్యమంత్రి ఖండిస్తూ, ఈ స్థానాన్ని పల్లెటూళ్ళలో ఆహార విధానం సరియైనదని, కోఆర్డినేషన్ కొద్ది విధానం కంటే మరింత సంతృప్తికరంగా వ్యాపారాలు సాఫీగా సాగిపోవడానికి తగినంత వ్యవధి ఇంకా చిక్కలేదని, ప్రభుత్వ విధానం వల్ల మంచిదని చెప్పడం నిందకాదని అన్నారు.

ప్రభుత్వం కాతాను జరిగవలసిన పని ఇంకా తీవ్రంగా వుందని, విపరీతంగా ఫోన్లు కొనడం వల్ల పరిమితంగా తమ ఇప్పుడు ఇదే పరిస్థితుల మధ్యలో కొన్ని లోపాలున్నాయని ప్రస్తుతం ఎద్దడి మీద ఉన్నాయని అన్నారు. తక్కువ ఎడ సమయంలో వ్యాపారులు సాధారణంగా ఉంటుందని, త్వరలో మార్కెట్లు కుదుటపడతాయని భావిస్తున్నామని కూడా శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

రవాణా నిర్బంధాలు

క్రింద పేర్కొన్న ప్రాంతాల నుంచి పర్మిట్ తో మాత్రమే రైళ్ళ మీద బియ్యం, వడ్లు రవాణా జరగాలని ఆంధ్ర ప్రభుత్వం నేడు ఆజ్ఞ విధించింది. ఈ పర్మిట్లను సివిల్ సప్లయిల కమీషనర్ జిల్లా కలెక్టరు, జిల్లా సప్లయి ఆఫీసర్లు ఇస్తారు.

గూడూరుకు దక్షిణంగా ఏ స్టేషన్ కైనా సరే, మచిలీపట్నం-హుబ్లీ మీటర్ గేజ్ పై ద్రోణాచలానికి పశ్చిమంగా ఏ స్టేషన్ కైనా సరే.

రైళ్ళమీద ఆంధ్రరాష్ట్రం అవలి ప్రాంతాలకు బియ్యం దొంగ రవాణాలను నిరోధించడానికి గాను ఈ నిషేధ ఉత్తరువులను ఆంధ్ర ప్రభుత్వం జారీచేసినట్టు తెలుస్తున్నది.

మద్రాసులో ఆంధ్రజిల్లాల బియ్యం కొరత

మద్రాసు, జనవరి 31—మద్రాసులో ఆంధ్ర జిల్లాలనుంచి వచ్చిన ముడి బియ్యం నిల్వలు తగ్గిపోయినవి కొన్ని రకాలు మార్కెట్ లో దొరకడంలేదు కూడా. డిసెంబర్ నెల మధ్యలో జోనల్ పద్ధతి రద్దు అయిన తరువాత మద్రాసు మార్కెట్ కు ఆంధ్రజిల్లాల నుంచి ఒక్కటన్ను సరుకుకూడా రాలేదని చెప్పబడుతున్నది. ప్రయివేటు వర్తకులకు ఆంధ్ర ప్రభుత్వం కేటాయించిన లక్ష టన్నులలోను ఒక్క టన్ను కూడా మద్రాసు వర్తకులు ఇక్కడికి చేర్చలేకపోయారు. నెల్లూరునుంచి చిత్తూరునుంచి మాత్రమే బియ్యం వస్తున్నట్టు తెలుస్తున్నది. కాని రైల్వే ప్రయాణంలో జరుగుతున్న దొంగ రవాణాలు కూడా ఆంధ్ర ప్రభుత్వం తగు కట్టుదిట్టములు చేయకుంటే నిలిచిపోలదని చెప్పబడుతున్నది.

పాత ముడికొలుసుల కొయ్యామల్లో 160 పౌనుల బస్తా 48 రూ అమ్మగా, వాటిపై మోజా హెచ్చుగావున్న మద్రాసు మార్కెట్ లో 154 పౌనుల బస్తాకు 53-8-0 రూ ధర ఎత్తుకున్నది. దీనితో మద్రాసు శోయలలోని బియ్యాన్ని త్వరితంగా రవాణా చేయడానికి మద్రాసు ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపక పోవడంతో చిల్లర ధరలు కూడా పెరిగిపోతున్నవి.

మైనింగ్ లైసెన్సుల దరఖాస్తులు

ఆంధ్ర ప్రభుత్వం ప్రకటన

కర్నూలు జనవరి 31—1949 ఖనిజ సంపదల కన్సెషన్ రూల్స్ ప్రకారం తమకు లైసెన్సులు మంజూరు చేయాలని అనేక సంస్థలు వ్యక్తులు వద్ద నుంచి ఆంధ్ర ప్రభుత్వానికి దరఖాస్తులు చేరుకున్నాయని కొందరు ఈ లైసెన్సులకు కింద బ్యాంకి డిపాజిట్లు కూడా పంపిస్తున్నారని ఇందుకు సరియైనపద్ధతి కాదని ఆంధ్రప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

లైసెన్సులు, గనులు కౌలుకు తీసుకోదలచినవారు, అప్రూవ్డ్ సర్టిఫికేట్ కావాలని దరఖాస్తు పెట్టేవారు వాటిని తాము నివసిస్తున్న, లేదా వ్యాపారం చేస్తున్న జిల్లా కలెక్టర్ ద్వారా నిర్ణీతమైన "ఫారమ్" మీద ఈ దరఖాస్తులను ప్రభుత్వానికి చేరేటట్టు పంపించాలని ఈ ప్రకటనలో వివరించబడింది. ఈ దరఖాస్తులను ఆ యా జిల్లాల కలెక్టర్లు ఆంధ్ర ప్రభుత్వం పరిశ్రమల శాఖా డైరక్టరు ద్వారా వాటిని ప్రభుత్వానికి పంపించగలరు.

ఈ దరఖాస్తులతో బాటు, లైసెన్సు సుంకము ఓజరీలో గాని, ఆంధ్ర ప్రభుత్వం తరపున ట్రెజరీ విషయులు నిర్వహిస్తున్న ఇంపీరియల్ బ్యాంకి కార్యాలయాలలో గాని చల్లించి ఆ రశీదులను జతచేయాలి అని "ఆంధ్రప్రదేశ్ గెజెట్" లో ప్రచురించబడి ఉన్నది.

పశ్చిమ జర్మనీ సమస్య

(1 వ పేజీ తరువాయి)

దానికి దోహదమిస్తుందని వినిని పరిశీలించిన తరువాత స్పష్టమైందని, జర్మనీలో సైనికతత్వం తిరిగి ప్రబలంకాకుండా ఉండాలంటే ప్రపంచ రాజ్యకూటంలో జర్మనీకి సముచిత స్థానం సమకూర్చాలని, శాంతికి రక్షణకు చేకూర్చగల పద్ధతిలో పశ్చిమ జర్మనీకి అవకాశం ఇవ్వాలని మిస్టర్ డల్లెస్ అన్నాడు.

ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా పరిణమించిన జర్మన్ విభజనను సుదృఢంగా చేసేటట్టు ఎన్నికైన జర్మనీ అధికారానికి దోహదం చేసే శక్తి నాలుగు ఆక్రమణ రాజ్యాలకు కలదని అన్నాడు.

ఈడెన్ ప్రణాళిక ప్రకారం జర్మన్ ప్రజలే తమ రాజ్యాన్ని రచించుకోగలరని, వారికి తాత్కాలికంగా ఒక జర్మన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కోరగలరని అన్నాడు.

ఈడెన్ ప్రణాళికను పూర్తిగా అంగీకరించనికోపోవడంవల్ల నే మొలటాఫ్ దానిని విమర్శిస్తున్నాడని, మరికొంత భాగాలను ఆలోచించిన తరువాత ఈ పథకాన్ని ఎడారి ఎక్కి దానిని సంగిత అని ఒప్పుకొని తాను విశ్వసిస్తున్నానని అన్నాడు.

యూరోపియన్ రాజ్యాలన్నీ తమ శక్తియుక్తులను కూడగట్టుకుని నిర్మాణాత్మక కృషిని సాగించడానికి అవకాశం కల్పించవలసి అవసరమని, యూరోపియన్ రక్షణ వ్యవస్థను మూడి రష్యా భయపడడం అనవసరమని, యూరోపియన్ రక్షణ సిద్ధాంతం కేవలం ఆత్మరక్షణకు మాత్రమే ఎప్పుడైనా కత్తి ఎత్తే వచ్చునని, అట్టి అవసరం రానంతసేపు అందుకు సంబంధించిన దేశాలు ఈ బలాలను వినియోగించుకోవడానికి వీలు ఉండదని అన్నాడు.

ఈడెన్ ప్రణాళికను సానుభూతితో, సమానత్వ దృక్పథంతో పరిశీలించవలసిందని మొలటాఫ్ కు విజ్ఞప్తి చేశాడు. ఈ విషయంలో అభిప్రాయ భేదాలు పెరిగిపోతే విపరీత పరిణామాలకు దారితీయవచ్చునని అన్నాడు.

బిడా సమర్థన

ఫ్రెంచి విదేశాంగ మంత్రి మిస్టర్ బిడా ప్రసంగిస్తూ, జర్మనీ సమస్యను పరిష్కరించడానికి ఈడెన్ ప్రధాన ఫుట్టాలని వ్యాయని అన్నాడు.

అందులో జనరల్ ఎన్నికల తరువాత అఖిల జర్మనీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఆ తరువాత దానితో ఒక ఒడంబడిక కుదుర్చుకోవడం ముఖ్యం. ఈడెన్ ప్రణాళికను తమ ప్రతినిధివర్గం దరహం మీద ఆమోదించిందని అన్నాడు.

ప్రపంచం రెండు ప్రత్యర్థి కూటాలుగా విడిపోవడానికి పాశ్చాత్య రాజ్యాలే కారణమనీ, ఇప్పుడు ఈ పాశ్చాత్య రాజ్యాలు అవలంబిస్తున్న విధానంవల్లనే ఈ పరిస్థితి విషమించవచ్చునని మిస్టర్ మొలటాఫ్ అంటున్నాడు. కాని పరిస్థితి ఇందుకు కేవలం భిన్నమైనదిగా తాము భావిస్తున్నామని మిస్టర్ బిడా అన్నాడు.

యూరోపియన్ రక్షణ వ్యవస్థను ఏర్పరచిన అందులో జర్మనీ ఆయుధ పునరావరణకు అవకాశం మిచ్చేలాగాడవడమే ప్రపంచంలో ఇంత ఉద్రిక్త పరిస్థితి పెరగడానికి కారణమని మొలటాఫ్ చెప్పేమాట పూర్తిగా సత్యదూరమని అన్నాడు.

జర్మనీ సమస్య పరిష్కారం కాకుండా మరికొంత కాలం ఎలిపివుంచేటట్టయితే ఏ దుష్ఫలితాలు విస్ఫోటించడంకోసం తాము ప్రయత్నిస్తున్నామో, అదే దుష్ఫలితాలు తిరిగి తలెత్తే ప్రమాదానికి అవకాశం కలుగుతుందని హెచ్చరించాడు.

శాంతి ఒడంబడిక కుదుర్చుకోవడానికి ముందు అఖిల జర్మనీ ప్రభుత్వం ఏర్పడడం అవసరమని అన్నాడు.

జర్మనీలో స్వేచ్ఛగా ఎన్నికలు వెంటనే జరపవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించాడు.

"జర్మనీ తన పొరుగు రాజ్యాలకు ఎప్పుడూ ప్రమాదకర రాజ్యంగా పరిణమించకుండా తగు జాగ్రత్త వహించాలి. అయితే జర్మనీని ఎప్పుడూ మన గుప్పిట్లో వుంచుకుందామంటే అది సాగని వ్యవహారం" అని కూడా మిస్టర్ బిడా హెచ్చరించాడు.

1953 లో రష్యా జర్మనీపట్ల కొంత అభిమానాన్ని చూపించిందని, అప్పుడు రష్యా ప్రతిపాదించిన సంధిపాఠంలో ఎట్టి ప్రత్యేక హామీలు లేవని, యూరోపియన్ రక్షణవ్యవస్థలో కొన్ని ప్రత్యేక హామీలు కల్పించబడ్డాయని అన్నాడు.

మొలటాఫ్ ప్రసంగం అనంతరం బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ తిరిగి ప్రసంగిస్తూ, సోమవారంనాడు తన ప్రణాళికపై వెల్లడించబడిన సందేహాలకు వివరణలను జవాబు చెప్పగలనని వాగ్దానం చేశాడు.

అఖిల జర్మన్ ప్రభుత్వానికి పూర్తిగా స్వేచ్ఛ వుంటుందా? అన్న మొలటాఫ్ ప్రశ్నకు జవాబు చెబుతూ ఇవ్వవున్న ఒడంబడికలకు అఖిల జర్మనీ ప్రభుత్వం బద్ధంకావాలని తన ప్రణాళికలో ఎక్కడా సూచించబడలేదని. అది తన ఇష్టంవచ్చిన విదేశాంగ విధానాన్ని అవలంబించవచ్చునని అన్నాడు.

ఇప్పుడు ఇక్కడ సమావేశమైన నాలుగు ఆక్రమణరాజ్యాల అభిప్రాయాలకు అది కట్టుబడి ఉండవలసిన పని లేదని అన్నాడు.

నాలుగు ఆక్రమణరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం నేడు మూడున్నర గంటలసేపు జరిగి అనంతరం మర్నాటికి వాయిదా పడింది.

పశ్చిమ జర్మనీకి రష్యా పరిగణన!

బెర్లిన్, జనవరి 30—సోవియెట్ యూనియన్ కు పశ్చిమ జర్మనీకి మధ్య రాజకీయ సంబంధాలను నెలకొల్పే విషయమై బెర్లిన్ సమావేశంలో ఒక సూచన చేయబడగలదని తెలుస్తున్నది.

అయితే ఇందువల్ల పశ్చిమ జర్మనీ ప్రభుత్వాన్ని రష్యా గుర్తించినట్టు కాకపోయినా, అంతిమంగా ఉభయ దేశాల మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు పెంపొందరాదని భావించవలసినవసరం లేదని ఒక రష్యన్ ప్రతినిధి వివరించాడు.

ప్రభుత్వం పట్ల శ్రీ జి. డి. నాయుడు అసంతృప్తి ప్రకటన

బహిరంగసభలో అపూర్వ యంత్రాల విధ్వంసన

మద్రాసు జనవరి 30—ప్రభుత్వం అలక్ష్యం తమపట్ల అదిమాపిన పక్షపాతానికి నిరసన తెలియజేస్తూ దక్షిణభారతంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ జి. డి. నాయుడుగారు కేటి సాయంకాలం బహిరంగసభలో 30 రేడియో సెట్లు, సౌసేలు, గియారాలు, తదితర మెషినరీని సుత్తెలతో ధ్వంసం చేయించారు.

తన కన్నుపాపు 100 రూ లకు రేడియో సెట్టును 50 రూ లకు బేస్కెల్ సు, మూడు దమ్మిడీలకు రేజరుబ్లేడును తయారుచేసి ఇవ్వగలనని అంటూ శ్రీ నాయుడుగారు ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో వివరించారు. దేశం పారిశ్రామికాభివృద్ధికి తాను కృషి చేయడంలో ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహాన్ని ఇవ్వడం లేదని తెలియజేశారు.

రాష్ట్రంలోని వివిధ రాజకీయపార్టీలు-అంటే గ్రామ కాంగ్రెస్, కమ్యూనిస్టు, ద్రావిడ మున్నేట్ర కళగం, ద్రావిడ కళగం నాయకులు ఈ సభలో పాల్గొని శ్రీ నాయుడుగారి మేధాశక్తిని ప్రశంసించారు. అయితే పరిస్థితులను ఎదుర్కొనడానికి విభిన్న మార్గాలను సూచించారు. మొత్తం నాలుగు గంటలసేపు జరిగిన ఈ సభలో మొత్తం 16 మంది ఉపన్యసించారు. ఎవరికి ఆయా పార్టీల వారు తమ తమ దృక్పథాలలో సభ గూర్చి వాల్గొన్నవారు ఉపన్యాసకులను హేళన చేయడంతో సభ అంతా గందరగోళమైంది. రాష్ట్రంలో నిరుద్యోగం నిర్మూలన మార్గాలను పరిశీలించడానికి ఈ సభ ఏర్పాటు చేశారు. నిరుద్యోగ నివారణకు గాను అన్ని పరిశ్రమలను శ్రీ నాయుడుగారు కనిపెట్టిన కొత్త యంత్రాలను ప్రోత్సహించాలన్న తీర్మానం జరిగింది.

ఈ సభకు దవిడ కళగం నాయకుడు శ్రీ ఇ వి రామస్వామి నాయకర్ అధ్యక్షత వహించారు.

చివరకు శ్రీ నాయుడుగారు మాట్లాడి సభలో బలవిరోధ పంపగా పెట్టి వుంచిన మెషినులను ధ్వంసం చేయమని తన వారికి ఉత్తరువు చేశారు.

ఇంతలో అధ్యక్షుడు శ్రీ రామస్వామి నాయకర్ జోక్యం కలిగించుకొని ఒప్పు కావాలని, నితిని విధ్వంసం చేసినంత మాత్రాన ఏ ప్రయోజనం ఉండదని చెప్పారు. కాని అప్పటికే జనాన్ని సముదాయించి చేయు మానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఆ మాటలో ఒకరిమాట ఒకరికి వినిపించలేదు. చివరకు శ్రీ నాయుడుగారు పురాలోచన చేసి చెప్పదలచిన సలహా కూడా ఎవరికి వినిపించని పడలేదు. ఆయన మనుష్యులు సుత్తె దెబ్బలతో మిషను లన్నింటినీ తునాతునకలు చేసి వేశారు. దాదాపు 15 నిముషాలసేపు సభ కాసాగం దరగోళం గా వుండి పోయింది. ఆయన తాలగా వుంది. ఆయన తరువాత కాని జనంలో ఎలాంటిది ఎప్పుడు కొన్నారు.

కవితా జగత్తులో పోతన స్థానం

ఖమ్మం హైస్కూలులో శ్రీ దివాకర్ల వెంకటావధానిగారి ప్రసంగం

ఖమ్మంమెట్టు, జనవరి 31—జనవరి 23, 24 తేదీలలో ఖమ్మం హైస్కూలు వార్షికోత్సవాలు జరుపబడ్డాయి. మొదటిరోజు ఉదయం 8 యస్ పి జెండా వందనం జరిపారు. బాలభట విన్యాసం జరిగింది. వస్తు ప్రదర్శనను ఎక్సైజూ సూపరింటెండెంటు శ్రీ కల్యాల వేదగిరిరావు పంతులు వరసింహమూర్తిగారు ప్రారంభించారు. అదేరోజు మధ్యాహ్నం నుంచి హైస్కూలు మైదానంలో విద్యార్థుల ఆటల పోటీలు జరుపబడ్డాయి. రాత్రి "ఉల్లా-సీనా", "సిరాజుత్" అనే నాటికలను, ఇతర ధరితి నాట్య ప్రదర్శనలను విద్యార్థులు ఎంతో సముచితంగా నిర్వహించారు. రాత్రి పండెండు గంటలకు మొదటిరోజు కార్యక్రమం సమాప్తమైంది.

రెండవరోజు ఉదయం 8½ నుండి స్త్రీలు వస్తు ప్రదర్శనను దర్శించారు. సాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటు చేయబడిన అల్పాహార విందులో ప్రముఖులు విద్యార్థుల పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. తర్వాత జనరల్ సెక్రటరీ శ్రీ శ్రీహరిగారి స్వాగత వచనాలతో, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్ర శాఖాధ్యక్షులు శ్రీ దివాకర్ల వెంకటావధానిగారి అధ్యక్షతన సభా కార్యక్రమం ప్రారంభమైంది.

ప్రధానోపాధ్యాయులు శ్రీ వి సూర్యనారాయణగారు హైస్కూలు వార్షిక నివేదిక చదివి వినిపించారు. విద్యార్థుల సంక్షేమపక్షాన శ్రీ కందిబండ రంగారావుగారు మాట్లాడుతూ, విద్యార్థులకు శిక్షణ మొదలగు విషయాలలో సంక్షేమసంఘ బాధ్యతలను తెలియజేశారు. పూర్వ విద్యార్థుల పక్షాన శ్రీ పి అనంతరామయ్య, ప్రస్తుత విద్యార్థుల తరఫున బి కోటేశ్వరరావు గార్లు మాట్లాడారు. తరువాత విద్యార్థి రచయితల సంఘాధ్యక్షులు, విద్యార్థి ఉపాధ్యక్షులు శ్రీ ఏ లక్ష్మణరావుగారు ప్రసంగిస్తూ హైస్కూలు విద్యార్థులు అన్ని రంగాల్లో పాల్గొంటూ హైదరాబాదు రాష్ట్రంలో ఖమ్మం పట్టణమునకున్న ప్రత్యేకతను నిలబెట్టుచున్న విధానాన్ని, ఈ సంవత్సరం విద్యార్థులు సాహిత్యరంగంలో వహిస్తున్న పాత్రను, విద్యార్థి రచయితల సంఘ స్థాపనావశ్యకతలను గూర్చి తెలిపారు. ఉపాధ్యాయుల పక్షాన వార్షికోత్సవ సందర్భంగా పిలిపింపబడిన శ్రీహరి రామలింగ శాస్త్రిగారు మాట్లాడారు.

వివిధ రంగాలలో తమ నేర్పును చూపిన వారికి, ఆటలపోటీలలో గెల్చినవారికి అధ్యక్షులవారిచేత బహుమతి ప్రదానం జరిగింది.

తరువాత శ్రీ అవధానిగారు శ్రీ కృష్ణదేవరాయలకు ఆంధ్రవిష్ణు శ్రీ స్వప్నంలో కన్పించి చెప్పిన ఘట్టాన్ని ఉపమానంగా పేర్కొంటూ, బమ్మెర పోతన-ఆయన కవితా జగత్తులో గల స్థానం అనే విషయాన్ని గురించి ప్రసంగించారు.

"నిత్యం తెలుగువారిచేత భక్తితో సంస్మరింపబడే కవివతంసుడు బమ్మెర పోతన భక్తోద్రేతమైన మహాభాగవతాన్ని ఆంధ్రీకరించి ఆంధ్రులకందించే భాగ్యం పోతనామాత్యునకే లభించింది. పోతన పరమ సాత్వికుడు రామనామసంకీర్తన సంస్మరణమే పోతన జీవిత లక్ష్యం. భాగవతాన్ని అంకితం అంగీకరించడంలో పోతన స్వతంత్రత ఉపయోగించుకొన్నాడు. వ్యాసుని వర్ణనలకు స్వకీయ వర్ణనలు చేర్చి భాగవతాన్ని అమోఘంగా రూపొందించినాడు. గజేంద్రమోక్షం—వామన విషయంలో ప్రహ్లాదుడు తండ్రికి ఇచ్చే సమాధానఘట్టాలు దీనికి నిదర్శనం. భక్తి విషయంలో పోతన ఒకమెట్టు పైకెక్కి సల్లాడు. భాగవతంలో స్వప్రతిబింబంలోని పతివిధం ఒక విస్తృతి అవగాహన భాగవతంలో పోతన చూపిన భక్తిమార్గం పూలసెజ లాంటిది.

"కమనీయ భావాంతకమ్మ భాగవతం ప్రజలకు సన్నిహిత గంధమైంది పోతన సహజ పండితుడవడం వలన సహజ మాధుర్య మృదుత్వం ఆయన కవితలో కాన్పిస్తుంది. భాగవతంలో పూర్తి కావ్యానికి ఒక ఎన్నుగా చెప్పుకోదగినది దశమస్కంధం. ఇందులో గోపికాకృష్ణుల రాసక్రీడ శృంగారాంగంగా వర్ణించబడ్డాయి. రాసలీ శృంగారాన్ని మోక్ష సంబంధమైందిగా సృష్టించి, పరమోత్కృష్ట మైన భావాలను నింపాడు పోతన. అంతే వ్యంగ్య కవి శైలి శ్రవణ సంధిత మైంది సంస్కృత సమాసములతోపాటు తేట తెలుగు పదాలును కూడా పోతన కవిత్వంలో వున్నాయి. భాగవతము నే అమృత పానాన్ని భూమిమీద ప్రవహింపజేసి, కేవలం తన జీవితానికి ధన్యత కూర్చుకోవడమే కాక ఆశేష ఆంధ్ర ప్రజానీకానికి యుగయుగాలకు మాసిపోని ఖ్యాతిని కూర్చి పెట్టాడు పోతన" అంటూ దాదాపు గంటన్నరసేపు రెండువేల మంది ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తూ ప్రసంగించారు.

స్పీకర్ వైద్య హితవు

ఇదే సందర్భంలో ఖమ్మం పట్టణానికి వచ్చిన హైదరాబాదు అసెంబ్లీ స్పీకర్ శ్రీ కాశీనాథరావు వైద్యగారు స్కూలుకు ఆహ్వానింపబడినారు. వారు విద్యార్థులకు బాధ్యతలను గురించి, వచ్చిన స్వతంత్ర్యాన్ని నిలుపుకోవడంగురించి చెప్పారు. విద్యార్థులు వస్తు ప్రదర్శనను సందర్శించి కొన్నిటిని ఖరీదు కూడా చేశారు. వీరితోపాటు శ్రీ బంమయ్యల సర్వోత్తమరావుగారు కూడా వచ్చారు. ఎనోన్ని ఎగ్జిక్యూటివ్ లు ఎవర్నవణాలను ఎదర్కొంచి మెచ్చుకొని కొన్ని వేర్పులను కొన్నారు.

ఉపన్యాసాలందరిని 'సమాజ్ కా నామై' ...

ఆంధ్రకు ప్రత్యేక దేశీయ వైద్య కళాశాల

ఆర్థిక పరిస్థితి బాగుపడిన తరువాత నెలకొల్పబడగలదని మంత్రి శ్రీ సంజీవయ్యగారి ప్రకటన

విజయవాడ, జనవరి 30—దేశీయ వైద్యానికి ఒక ప్రత్యేక శాఖను నెలకొల్పడానికి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుపడగానే ఒక ప్రత్యేక దేశీయ వైద్యకళాశాలను స్థాపించడానికి ఆంధ్రప్రభుత్వం ప్రయత్నిస్తుందని నేడు ఆంధ్ర-మద్రాసు రాష్ట్రాల సంయుక్త ఎల్ ఐ ఎమ్ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి సంజీవయ్యగారు పేర్కొన్నారు.

ఈలోగా మద్రాసు దేశీయ వైద్యకళాశాలలో ఆంధ్రవిద్యార్థులకు నాటికి 44 స్థానాలు రిజర్వు చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని ఆంధ్రప్రభుత్వం కోరుతున్నదని శ్రీ సంజీవయ్యగారు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రాల వివిధ ప్రాంతాలనుంచి 500 మందికిపైగా ప్రతినిధులు హాజరైనారు. ఇంకేశ్వరీ సమయ దేశీయ వైద్య విధానం పునరుద్ధరణకు అన్యథ శ్రమను శక్కన్ జి శ్రీనివాసమూర్తి సముచ్చితముగా జ్ఞాపకంగా సమావేశంలో పాల్గొన్నారు. డాక్టర్ అచంట లక్ష్మీపతి పత్రికలు సందేశాలు పంపించారు.

వైద్యుల అతిథిగాలను పరస్పరం మార్పుకోడానికి ఇటువంటి సమావేశాలు అవసరమని మంత్రి శ్రీ సంజీవయ్యగారు అన్నారు. ఆయుర్వేదం, అలోపతి వైద్యాలలో జీవశక్తి దాని కేంద్రం. ఈ సమావేశంలో చేయబడే తీర్మానాలను ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలించ గలదని మంత్రి అన్నారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చెయ్యబడ్డ మెడికల్ ఎగ్జిబిషన్ (వైద్య ప్రదర్శన)ను మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడ సహకార కేంద్ర బ్యాంకి హాలులో గాంధీజీ చిత్రపటాన్ని శ్రీ సంజీవయ్యగారు ఆవిష్కరించారు. ఈ ఉత్సవానికి శ్రీ కొండపల్లి బాలవీరరాఘవయ్యగారు బ్యాంకు అధ్యక్షులు అధ్యక్షత వహించారు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, గాంధీజీ దేశసేవకు శ్రీ సంజీవయ్యగారు జోహారు అర్పించారు.

తరువాత కోశేరు మధుసూదనరావు క్షయ ఆసుపత్రికి మంత్రి సంజీవయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి శ్రీ గద్దె రంగనాయకులు గారు అధ్యక్షత వహించారు. శ్రీ డి బలరామకృష్ణయ్యగారు ప్రసంగించారు. ఈ సందర్భంలో మంత్రి సంజీవయ్యగారు మాట్లాడుతూ, బర్మా హరి తోరియంలో ఆంధ్రులకు ప్రత్యేక ప్రవేశం కోసం జరిగిన సంప్రదింపులను గురించి చెప్పారు. మరిన్ని ఎక్కువ ఆరోగ్యకేంద్రాలు అవసరమై వున్నాయని చెప్తుతూ, ఆంధ్ర ప్రభుత్వానికి ఈ విషయంలో ఆర్థిక లోపం ఆటంకంగా వున్నదన్నారు. ప్రభుత్వ దోహదంతో గాలి గాలి వైద్యులు విశేషంగా వచ్చి ప్రజాసేవకు తోడ్పడాలన్నారు.

తరువాత మద్రాసు దేశీయ వైద్యుల సహకార ఫార్మసీ శాఖా ఆంధ్ర ప్రాంతీయ కార్యాలయానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. దీనికి కృష్ణా జి శ్రీనివాసమూర్తిగారు అధ్యక్షత వహించారు. ఈ కార్యాలయానికి మంత్రి తన శుభాకాంక్షలను అందజేశారు.

ఆంధ్ర బాలానంద సంఘం జాతీయ గీతాల పోటీ

మద్రాసు జనవరి 30—జనవరి 26 వ తేదీ సాయంత్రం 5 గంటలకు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఆంధ్ర బాలానంద సంఘ యాజమాన్యమున బాల బాలికలకు వేర్వేరుగా జాతీయ గీతముల పోటీలు జరిగాయి.

మైలాపూరుశాఖలో గెలిచిన బాలలు చిట్టిపొట్టి బాలలు వి కల్యాణి యస్ నీలి, వి వి రాఘవాచారి, కందా మోహన్ బాబు

చిన్నబాలలు టి సుజాత యస్ టి రాఘవకుమారి, మాష్టర్ మురళి, వి రామం, టి రవి (ప్రత్యేక బహుమానం)
పెద్దబాలలు యస్ జోగాబాయి టి ప్రభ ఎ కృష్ణమూర్తి

శ్రీ ఒగిరాల రామచంద్రరావు గారు, శ్రీమతి కన్నమ్మాళ్ గారు బహుమతులు నిర్ణయించారు. శ్రీమతి సూరపాటి కాంతారావు గారు బహుమతులను పంచిపెట్టి, బాలబాలికలను ఆశీర్వదించారు.

పుదుపాక్కం శాఖలో గెలుపొందిన వారు అనిపరలక్ష్మి, టి సుబ్రహ్మణ్యం ఇంటి బాలుర ... యస్ దుర్గాప్రసాద్, పి నరసింహారావు శ్రీ యన్ సూర్యనారాయణమూర్తిగారు, శ్రీ జి యస్ విజయరావుగారు బహుమతులు నిర్ణయించారు. శ్రీమతి మాలతీచందూర్ గారు అధ్యక్షత వహించి, బహుమతులు ఎందింపారు.

కార్యదర్శుల అభినందనలతోను పిల్లలకు మిఠాయి పంచడముతోను, కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

"యాక్" అనే హిందీ నాటిక, "ఆ గుడిలో" అనే తెలుగు నాటిక, జె. మురళీధరరావు అనే విద్యార్థిచే ఆ వాతికత్వం వేషంతో ప్రదర్శింపబడినవి. రెండురోజులు ప్రతిష్ఠింపబడిన నాటికలలో ప్రథమ, ద్వితీయ బహుమతులుగా వచ్చిన పారితోషికాలకు శ్రీ ఇటికాల సీతారామరావుగారు బహుమతులిచ్చారు.

తరువాత శ్రీ మునిగె సిరీ శ్రీహరిగారి కృతజ్ఞతాభివందనములతో వార్షికోత్సవ కార్యక్రమం ముగిసింది.

క్రీడాలోకం

10 వేల మీటర్ల నడకలో కొత్త రికార్డు

మద్రాసులో శ్రీ లింగప్పగారిచే స్థాపన

మద్రాసు జనవరి 30—ఇక్కడ చెన్న రాష్ట్రం ఒలింపిక్ పోటీలలో 10,000 మీటర్ల నడక పందెంలో మైసూరు వ్యాయామ ప్రతినిధి శ్రీ ఎస్ లింగప్ప ప్రథముడుగా రావడమే కాక కొత్త జాతీయ రికార్డునుకూడా స్థాపించారు. వారీ దూరాన్ని 51 నిమిషాల 14.6 సెకండులలో పూర్తి చేశారు. ఇంతవరకు భారత రికార్డు 53 నిమిషాల 29 సెకండులు.

మరాథన్ (26 మైళ్ళపై చిలుకు) పరుగులో శ్రీ ఏ కె శంకరన్ కొత్తరాష్ట్ర రికార్డు-మూడు గంటల 15 నిమిషాల 10 సెకండులు సాధించారు.

కింది వాటిలో కూడా కొత్త రికార్డులు స్థాపించబడినాయి.

10 వేల మీటర్ల పరుగు శ్రీ కృష్ణస్వామి 33 నిమిషాల 4 సెకండులు

800 మీటర్ల పరుగు-శ్రీ సోహన్ సింగ్-ఒక నిమిషం 56 సెకండులు

హాప్ స్టెప్ అండ్ జంప్-వి జిన్నయ్య సింగ్ .125 అడుగుల 11 అంగుళాలు

రాజమండ్రి ఫుట్ బాల్

రాజమండ్రి, జనవరి 30—నిన్న బెంగుళూరు బ్యాగ్వె ఇట్లుకు, మద్రాసు దక్షిణ రైల్వే జట్టుకు జరిగిన ఆట టైము ముందే ముగించబడిందని బెంగుళూరు జట్టు అర్థాంతరం చెప్పడంవల్ల ఈ రెండు జట్టులకు పోటీ తిరిగి జరుపబడింది.

నిన్నటి ఆటలో బెంగుళూరు జట్టును మద్రాసు జట్టు ఒక గోలుతో ఓడించి వుండి.

నేడు తిరిగి జరిగిన ఆటలో బెంగుళూరు జట్టును ఒక గోలుతో ఓడించింది. ఇప్పుడు బెంగుళూరు జట్టు సెమి ఫైనల్సుకు వచ్చింది.

న్యూజిలాండ్. దక్షిణాఫ్రికా క్రికెట్

జోహాన్స్ బర్గ్, జనవరి 30—న్యూజీలాండుకు, దక్షిణాఫ్రికాకు మధ్య క్రికెట్ 4 వ టెస్టు పోటీలో నేడు న్యూజీలాండు జట్టుఫాలో ఆన్ కావలసి వచ్చింది.

దక్షిణాఫ్రికా జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 243 పరుగులు చేసింది. న్యూజీలాండు జట్టు మొదటి ఇన్నింగ్సులో 79 పరుగులు మాత్రం చేసింది. రెండవ ఇన్నింగ్స్ లో నేడు ఒక వికెట్టుకు 8 పరుగులు చేసింది.

పాకిస్తాన్ క్రికెట్ బోర్డులో విభేదాలు

కరాచీ, జనవరి 30—ఇంగ్లాండు పర్యటనకోసం పాకిస్తాన్ క్రికెట్ జట్టును ఎంపికచేయడంలో జరుగుతున్న ఆలస్యానికి కారణం పాకిస్తాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డులోని పార్టీ భేదాలేనని తెలుస్తున్నది. బోర్డులోని రెండు పార్టీలవారు తమ అభ్యర్థులను కెప్టెన్ గా, మేనేజరుగా ఎంపాలనే తాపత్రయమే ఇంతవరకు ఒక నిర్ణయం జరక్క పోవడానికి హేతువు.

ఈ జట్టు ఏప్రిల్ 12 వ తేదీన ఎస్. ఎస్. బ్యాటరీ నౌకపై ఇంగ్లాండుకు ప్రయాణం అవుతుంది.

ప్రధాని క్రికెట్ జట్టు

కలకత్తా జనవరి 29-ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో ప్రధాని నిధికోసం ఈడెన్ గార్డెన్స్ లో జరిగే క్రికెట్ పోటీలో సిల్వర్ జూబిలీ జట్టుకు పోటీగా ప్రధాని నెహ్రూ జట్టుకు లాలా అమర్ నాథ్ నాయకత్వం వహించగలరు.

లక్నో టెస్టు వాయిదా

లక్నో జనవరి 30-ఇండియా, సిల్వర్ జూబిలీ జట్టుల మధ్య రేపు ఇక్కడ ప్రారంభం కావలసిన 5 వ టెస్టు సంధర్భంలో తీవ్రమైన వర్షం కారణంగా మొదటిరోజు ఆట మానుకోబడింది.

తెలుగు భాషా పరిణామం

శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి ప్రసంగాలు

బందరు జనవరి 27—నాలుగైదు రోజులుగా బందరులో వుంటున్న శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు నాలుగైదు సభలలో పాల్గొని తెలుగు భాషా ఎదుగుదలలో తిరుగుబాటు నాటి పరిస్థితులు గురించి, తన అభిప్రాయాలను గురించి చెప్పారు.

ఆంధ్ర జాతీయ కళాశాల ఉపాధ్యక్షులు శ్రీ మండలి కృష్ణయ్యగారి యింట జరిగిన సభలో సాహిత్యగోష్ఠి జరిగింది. ఆ సందర్భంలో కవిత్వ రచనను గురించి పలువురు లేవదీసిన సందేహాలకు శ్రీ సుబ్బారావుగారు సమాధానం చెప్పారు.

26 వ తేదీన ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థి సంఘ యాజమాన్యాన జరిగిన సభలో శ్రీ సుబ్బారావుగారు ప్రసంగించారు. 25 వ తేదీన లలితకళాపరిషత్ సభ దుర్గాలయంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు. "రూప నవనీతం" గ్రంథాన్ని గూర్చి శ్రీ రాచకొండ నరసింహమూర్తిగారు ప్రసంగించారు. శ్రీ సుబ్బారావుగారు తెలుగు భాషా పరిణామమును గూర్చి స్పష్టంగా చెప్పారు.

"పాకిస్థాన్‌కు అమెరికా సైనిక సహాయం యుద్ధాన్ని సన్నిహితం చేయడమే"

—నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 30—

పాకిస్థాన్‌కు అమెరికా తలపెట్టిన సహాయం ప్రపంచ శాంతి స్థాపనకు గాక తిరోచ్ఛిత్తికే దోహదమిచ్చి మరొక యుద్ధ ప్రమాదాన్ని మరింత సన్నిహితం చెయ్యగలదని ప్రపంచంలోని శాంతి ప్రియులైన ప్రజలందరు గ్రహించాలని ప్రధాని పండిట్ నెహ్రూ నేడు అన్నారు.

ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ కార్యసంఘం ఈ విషయం పరిశీలించి ఎదుర్కొనవలసి వున్నాము. ఆ విమానాలను పాకిస్థాన్ ఇండియా పై ప్రయోగించిన సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:

"పాకిస్థాన్‌కు అమెరికా చేయబూనిన సైనిక సహాయం విషయంలో మా అభిప్రాయాన్ని గట్టిగా చెప్పాం. ఇది చాలా తప్పు పని అని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ సహాయం శాంతి చిహ్నమని ప్రపంచ శాంతి స్థాపనకు దోహదకారి కాగలదని అంటున్నారు. ఇది చాలా అసంబద్ధమైన మాట. మరొక యుద్ధ ప్రమాదాన్ని ఇండియా పరిసరప్రాంతాలకు గొనిరావడమే గాక మరింత తీవ్రంలో సంభవం చెయ్యగలదు. అసలు యుద్ధ ప్రమాదం మాటటుండగా పర్వన్న యుద్ధ ప్రమాదం దీనివల్ల తక్షణమే సంభవించవచ్చు.

"గాంధీజీ ఈనాడు జీవించేవుంటే ఏమి సలహా ఇచ్చివుండేవారు? చిటి మాటికి అన్ని విషయాలలోను మనం మనం గాంధీజీ పేరు తీసుకురాకూడదు.

"అయితే పాకిస్థాన్ అమెరికానుంచి సైనిక సహాయం స్వీకరించడం విషయంలో మన వైఖరిని గాంధీజీ తప్పక సమర్థించి వుండేవారు. ఏ సైనిక కూటంలోను మనం చేరరాదని, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా వుండరాదనీ ఆయన చెప్పి వుండేవారు. ఇండియా, పాకిస్థాన్‌లు పరస్పర స్నేహ సామరస్యాలతో మెలగుతూ వాటి సమస్యలను సుహృద్భావంగా పరిష్కరించుకోవడం ఉభయదేశాలకు శ్రేయస్కరమని వర్కింగ్ సూచించింది.

"నేను గాంధీజీ బలిదానమిచ్చిననాడు మనం కేవలం విచారాన్ని వ్యక్తిచేసే విధి బుద్ధ్యంలో అర్థం వుండబోదు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా పరిశీలించాలి. ఆయన సిద్ధాంతాలను, ఉపదేశాలను భారత ప్రజలలో స్వాతంత్ర్య వైతన్యోత్తేజాలను రేకెత్తించి సాధించిన విజయాలను గ్రహించాలి. గాంధీజీ ప్రారంభించిన కార్యమింకా పూర్తికాలేదు. 1951లో మనం అనేక ముఖ్యసమస్యలను ఎదుర్కొనవలసి వున్నాము. ఈ సమస్యలన్నీ మనకు కఠోరమైన పరీక్ష కాగలవు. ఈ పరీక్ష నెదుర్కొనడానికై కృషిచేయడం మనం అందరం సిద్ధపడాలి.

"పాకిస్థాన్‌కు అమెరికా సహాయం ప్రపంచ శాంతిని భంగపరచగలదని ఇండియా స్వార్థచింతతో అనలేదు. ప్రపంచంలోని రెండు కూటములతోను ఆసియా రాజ్యాలు ఎంతవరకు సంబంధాలు పెట్టుకొంటే యుద్ధ ప్రమాదం పశ్చిమంలో అంతవరకు వ్యాపించగలదు. ప్రపంచం అంతా రెండు కూటముల కింద చీలిపోయి ఉభయకూటములు ఏపరిస్థితిలోనైనా సమావేశం అవడానికి ఒక్కరాజ్యమైనా మిగలకుండాపోయే పరిస్థితిలో యుద్ధ ప్రమాదం అనివార్యమే కాగలదు.

ఆయుధ నిర్మాణానికి పోటీ తగదు

"ఈ విషయంలో మన కర్తవ్యమేమి? అమెరికా నుంచి పాకిస్థాన్‌కు సైనిక సహాయం అందినట్లు అదొక కలిగిని దానిని కొందరు ఇండియా కూడా తన సైనికబలాన్ని హెచ్చించుకోవాలన్నారు. మనం సైనిక సిద్ధపడితే జాతి ప్రతిష్ఠ రక్తపాతానికి వినియోగించుకోవడం మన దగ్గరైన సైనిక ప్రతిష్ఠకు మారింగ లభిస్తుంది. సైనిక పాటవం కొంతవరకు సమకూరినా సైనిక బలమెంతైనా దాని ఆర్థిక పటిష్ఠతపై నే ఆధారపడివుంటుంది. సైనిక బలాలను బలిదానం చెయ్యడానికి యిన్ని కోట్ల ధనం పోగొట్టుకొంటుంది. పెంపుడు విషాలు సాధించి కూటములలో వ్యాపించినా రెండు కూటముల ఈ పోటీ రమ్మా అమెరికాలు ధర్మ కోరుకొనట్లయితే మనం యుద్ధం లేదు. మన లక్ష్యాలకు దూరమైపోయి, దేశం అటు కొనసాగి, ప్రజల పంక్తి కూరి సాధించుకోవాలనే పాకిస్థాన్‌కు జవాబు ఇండియా, అమెరికాల మధ్య గాని, ఇండియా పాకిస్థాన్‌ల మధ్య గాని శత్రుత్వం ఏర్పడటం నా అభిమతం కాదు. అమెరికాను గాని పాకిస్థాన్‌ను గాని విమర్శించే ఉద్దేశం లేదు. ఉభయ దేశాలతోను ఇండియా స్నేహంగా వుండగోరుతూ వుంది.

విషమ పరీక్ష

"ఇటీవల జరిగిన కల్యాణి కాంగ్రెస్ ఏ పరిస్థితి ఎదుర్కొనాలో దానికి దీటుగా ఎదుర్కొనే సమర్థంగా వ్యవహరించాలి. ఆనాటి గాంధీ గోశం అత్యంతంగా పటిష్ఠంగా వుండి రక్షణాలు బలపరచాయి.

"ఇండియా నేడు విషమపరిస్థితి నెదుర్కొంటున్నదని మనందరం ఆలోచన చెయ్యవలసి ఉంది, మనం యావచ్ఛక్తితోను ..."

"ఆశయాలను కాదని రాజీ పడేది లేదు"

కేరళ ఎన్నికల ప్రచారంలో మొరార్జీ దేశాయ్ వివరణ

ఎర్నాకులం, జనవరి 29—బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ ఎన్నికల ప్రచారసభలలో ఉపన్యసిస్తూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించి ప్రయోజన వోటింగ్ హక్కుతో కూడిన రాజ్యాంగాన్ని సాధించి కాంగ్రెస్ నిలబెట్టుకొని ఆకాంక్షిస్తున్నాము. ఎప్పుడు దేశాభ్యుదయమును సాధించుకొని ప్రజల పురోగమనాన్ని కాంగ్రెస్ వార్డులకు వోటు వేయాలని అన్నారు. ఏదో ఒక విధంగా రాజీపడి ఆశయాలను లక్ష్యాలను వదులుకొని ఇతరులతో కలిసి ప్రభుత్వాన్ని నడపడానికి ఇష్టం లేదని ప్రజల తీర్పును ప్రభుత్వం కోరుతున్నదని వివరించారు కూడా.

కాంగ్రెసుకు వోటు వేస్తే తిరిగి ఎన్నికలు

ఆచార్య కృపలానీ హెచ్చరిక

ప్రజా-సోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ కొట్టాయం ప్రాంతంలో జరిగిన ఎన్నికల సభలలో ఉపన్యసిస్తూ, ఈ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ తిరిగి అధికారానికి వస్తే తిరిగి ఆరు నెలలలో మరొక ఎన్నిక తప్పదని హెచ్చరించారు. దివాను పరిపాలనకంటె కాంగ్రెసువాదుల పరిపాలన ఏమాత్రం మెరుగుగా వుందని, కాంగ్రెసు అధికారానికి రావడానికి తాను అభ్యంతరం చెప్పి వుండేవాడిని కాదన్నారు. పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తూ అందరినీ బాధపెడుతున్న కాంగ్రెస్ వారి కంటే, సౌజన్యం కలిగిన రాజవంశ పరిపాలన కొంతవరకైనా సుఖంగా వుండగలదేమో అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు శ్రీమతి అరుణా అసఫాలీ, ఎర్నాకులంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఒకప్పుడు కాంగ్రెసుకు వ్యతిరేకంగా వున్న "కాథలిక్ చర్చి ఈనాడు కేరళలో కమ్యూనిస్టు వ్యతిరేకతను ప్రోత్సహిస్తున్నదని ఆరోపిస్తూ ఇటీవలనే దీని ఫలితం ఉత్తరాదిని జరిగిన హిందూ ముస్లిం తగాదాలను అనుసరించగలదనే అనుమానాన్ని వ్యక్తం చేశారు.

టోకియోలో సర్వోదయ దినోత్సవం

టోకియో, జనవరి 29—"గాంధీ శాంతి సంఘం" ఆధిపత్యాన నేడిక్కడ గాంధీజీ 6 వ వర్ధంతి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మిస్ మురియేల్ లెస్టర్ ప్రసంగించింది.

ఇక్కడ ఇండియా రాయబారి కార్యాలయ ప్రధాన కార్యదర్శి గాంధీజీ రచనల నుంచి కొన్ని భాగాలు చదివి వినిపించారు.

పండిట్ నెహ్రూ "డిస్కవరీ ఆఫ్ ఇండియా" గ్రంథాన్ని జపాన్ భాషలోకి తర్జుమా చేసిన ముగ్గురు జపాన్ రచయితలలో ఒక జపాన్ "డయట్" సభ్యురాలు సభికు పరిచయం చేసింది.

లండన్‌లో సర్వోదయ దినోత్సవం

లండన్, జనవరి 30—ఇక్కడ గాంధీజీ 6 వ వర్ధంతి సందర్భంలో ఇండియా హైకమిషనర్ కార్యాలయంవద్ద జరిగిన సమావేశంలో హైకమిషనర్ శ్రీ ఖేర్ గాంధీజీ సందేశం గురించి ప్రసంగించారు.

గాంధీజీకి ప్రియమైన భక్తి గీతాలు జరిగాయి. రాంధున్ గానం చేయబడింది.

రాజ్‌కోట్‌లో

రాజ్‌కోట్, జనవరి 30—1939 లో చారిత్రాత్మకమైన సత్యాగ్రహోద్యమాన్ని గాంధీజీ ప్రారంభించిన సభలలో సూత్రయజ్ఞంతో నేడు గాంధీ వర్ధంతి జరుపబడింది.

రామధన్ గానంతోను, ఇతర భజన గీతాల సంకీర్తనంతోను వర్ధంతి కార్యక్రమం ప్రారంభించబడింది. నగరంలో ఊరేగింపు కూడా జరిగింది. వలంటీర్లు పెరోల్లు వారాన్ని ఎరికు ధింపు చేసేవి.

వాణిజ్య సంస్థలకు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఇవ్వబడింది.

గాంధీ మహాత్ముని మనుమడు శ్రీ కనుగాంధీ ఇతర సంచీదారులతో కలిసి అఖిల భారత గ్రామ పరిశ్రమల సంఘం ఏకాదశి సప్తాహ ఉత్సవంలో పాల్గొన్నారు.

జైపూర్‌లో

గాంధేయ తత్వవిచారణ సంఘం ఆధ్వర్యం జరిగిన గాంధి వర్ధంతి సభలలో సూత్రయజ్ఞం ప్రారంభం జరుపబడినది. ఈ సందర్భంలో రాజస్థాన్ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ భోగీలాల్ పాండ్యా సూత్రయజ్ఞం నిర్వహణ ప్రారంభోత్సవం జరిపారు.

అంబాలాలో

అంబాలా, జనవరి 30—కేంద్ర హరిజనవాదులు పరిశుభ్రం చేయడంతోను, సూత్రయజ్ఞంతోను గాంధీమహాత్ముని ఆరవ వర్ధంతి జరుపబడింది. సాయంత్రం జరిగిన ప్రార్థనసభలో జాతిపితకు జోహారు లర్పిస్తూ ఆ నేత మంచి ఉపన్యసించారు.

కర్నాటక కాంగ్రెస్ సంఘం పార్లమెంటరీ సభ్యుల సమావేశం ఫిబ్రవరి 4 వ తేదిన జరుగుతుందని ప్రకటించబడింది.

ప్లెబిసైట్ నిర్వాహకుని నియామకం

తుది గడువు మన్నించాలని పాక్ ప్రధాని హెచ్చరిక

కలకత్తా, జనవరి 30—పాకిస్థాన్ ప్రధాని మహమ్మద్ అలీ నేడు దమ్‌దమ్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వాహకుని నియామకాన్ని ఏర్పాటు చేయడానికి ఏప్రిల్ నెల తుది గడువుగా సమీపిస్తున్నదని ఈ తుది గడువును పాటించకపోతే ఉభయ ప్రాంతాల ప్రజలలో కొత్త ఎదిరామాలకు దారితీయగలదని అన్నారు. అంతకు ముందు భారత ప్రధాని పండిట్ నెహ్రూతో సమావేశం ముందు అడ్మిరల్ నిమిట్‌తో ఆసియా దేశాల ప్రతినిధితో యూరోపియన్ దేశాల ప్రతినిధితో ప్లెబిసైట్ నిర్వాహకునిగా ఇండియా అంగీకరిస్తుందేమో తెలుసుకోగోరామన్నారు.

పాకిస్థాన్‌కు అమెరికా మిలిటరీ సహాయాన్ని గురించి ఆయన ప్రస్తావించి ఆ ఆయుధాలను పాకిస్థాన్ ఇండియా పై ప్రయోగించదనుకోవడం ఆశించకే అతీతమని, ఎంకెట్ నెహ్రూ కల్యాణి కాంగ్రెస్‌లో ప్రసంగిస్తూ అమెరికా ఆయుధాలను పాకిస్థాన్ ఇండియా పై ప్రయోగించవచ్చునని చెప్పడాన్ని ఉపేక్షించదగినదని అడం ఆ సంగతిని ఆయన అన్నారు.

"నేను పాకిస్థాన్ ప్రధానిని అయినప్పటి నుంచి ఇండియా పాకిస్థాన్‌ల మధ్య సామరస్య సాధనకు కృషిచేస్తూనే వున్నాను. అమెరికా ఆయుధ సహాయం విషయమై ఈ రెండు దేశాల మధ్య అపోహ కలగడం దురదృష్టకరం" అని ఆయన అన్నారు.

హైదరాబాదు, జనవరి 29—ప్రఖ్యాత అమెరికన్ నవలా రచయిత మిస్టర్ ఎర్నెస్ట్ హెమింగ్వే నిన్నరాత్రి ఎంటెబ్బీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. ఈయన కొద్దిరోజుల క్రిందట ఒకేసారి రెండు విమాన ప్రమాదాలలో చిక్కుకొని తప్పించుకొని బయటపడిన సంగతి పాఠకులకు విదితమే.

ఇండియా, పాకిస్థాన్‌ల విధానాలలో మార్పు

అవసరమని సోషలిస్టుల సూచన

కలకత్తా, జనవరి 29—ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా, పాకిస్థాన్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్‌ఖాన్ నేటి రాత్రి, ఇండియా పాకిస్థాన్‌ల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఉభయ రాజ్యాల నేటి విధానాలలో మార్పు లేకుండా ఒక స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబించకపోతే శాంతియుత సహజీవనం సాధ్యం కాదని, ఉభయ ప్రభుత్వాలను కోరవలసిందని అన్నారు.

"గార్డియన్" సూచన

మాంచెస్టర్, జనవరి 29—పాకిస్థాన్‌కు అమెరికా సైనిక సహాయం విషయమై కామన్వెల్త్ రాజ్యాలు చర్చించుకోవాలని "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక నేడు సూచించింది.

అసెంబ్లీని పిలవడానికి ఇండియా కృషి వైఫల్యం

కొరియా సమస్యపై పరిష్కారానికి భారతావని చేసిన మరొక యత్నానికి విఘాతం

న్యూయార్కు, జనవరి 30—

కొరియా సమస్యపై జనరల్ అసెంబ్లీని సమావేశపరచాలని ఇండియా చేసిన కృషి విఫలమైపోయింది.

ఫిబ్రవరి 9 వ తేదిని జనరల్ అసెంబ్లీని తిరిగి పిలవాలన్న ఇండియా సూచనను ఇరవై ఎనిమిది దేశాలు వ్యతిరేకించాయి. ఇరవై రెండు దేశాలు అనుకూలంగా జవాబిచ్చాయి. పది దేశాలు అసలు జవాబే పంపలేదు.

ఆస్ట్రేలియా, బెల్జియం, బ్రెజిల్, చైనా, కోస్టారికా, క్యూబా, డెన్మార్కు, కెనడా, చైలీ, కొలంబియా, చైనా, డొమినికన్ రిపబ్లిక్, ఈక్వెడార్, ఎల్ సాల్వడార్, ఫ్రాన్సు, గ్రీసు, హైతీ, హాండూరాస్, ఐస్‌లాండ్, ఇజ్రాయల్, లక్సెంబర్గ్, నెదర్లాండ్సు, నార్వే, పెరాగ్వే, ఫిలిప్పీన్స్, టర్కీ, అమెరికా, బ్రిటన్, వెనిజులా వ్యతిరేకంగా వోటు చేశాయి.

బొలీవియా, ఇథియోపియా, మెక్సికో, న్యూజిలాండ్, నికరాగ్వా, పాకిస్థాన్, పెనామా, పెరూ, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా దేశాలు ఎట్టి జవాబులు పంపించలేదు.

ఈ విషయమై వ్యాఖ్య చేయడానికి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిరాకరించారు. కెనడా జవాబు నేటి సాయంత్రమే చేరింది. అందులో ఇది సమావేశం జరగవలసిన ఆవశ్యకతను కెనడా ప్రభుత్వం గుర్తించినప్పటికీ మార్చిలోగానో ఏప్రిల్‌లోగానో ఇది సమావేశం జరగడం మంచిదని సూచించింది.

ఈ విధంగా ప్రత్యామ్నాయ సూచనలు చేసింది కెనడా ప్రభుత్వం ఒక్కటే.

మార్చి నెలలో కారకాస్‌లో అమెరికన్ రాజ్యాల కాన్ఫరెన్సు ముగిసిన తరువాత అమెరికా ఈ విషయమై వ్యతిరేక వైఖరిని అవలంబించిందని సమాచారం. బ్రిటన్, ఫ్రాన్సు కెనడాలు వ్యతిరేకంగా వోటు చేసినట్లు తెలుస్తున్నది.

ఇందువల్ల చివరకు ఫలితం ఒకటే. ఆయన చెప్పటికీ, యుద్ధఖైదీలను తాము తిరిగి అప్పగించిన తరువాత తటస్థ దేశాల సంఘం ఒకందుకు ఇండియా ఉభయ సేనాధిపతులకు పంపకలసిన వ్యాఖ్యలను చేసిన కొన్ని పరిస్థితుల ఇచ్చి రాయకుండా గోకులాయి అభిప్రాయాలను సూచిస్తున్నారు.

విదేశాల ఏజెంట్లతో అబ్దుల్లా చేసిన కుట్రలు

—కాశ్మీర్ ప్రభుత్వం కరపత్రం

న్యూఢిల్లీ, జనవరి 30—

జమ్మూ-కాశ్మీర్‌లో కుట్ర జరిగిందని అప్పటి ప్రధాని షేక్ అబ్దుల్లా బుద్ధిపూర్వకంగా ఈ కుట్రకు బలి అయ్యాడని రుజువు చేసే వాస్తవాలను తెలిపే "కాశ్మీర్‌లో కుట్ర" అనే కరపత్రం నేడిక్కడ ప్రకటించబడింది.

"సోషల్ అండ్ పొలిటికల్ సర్వే గ్రూప్ ఆఫ్ కాశ్మీర్" వారు ప్రకటించిన ఈ కరపత్రంలో షేక్ అబ్దుల్లా 1948, 1949, 50, 51, 52 లలో విదేశాలు పర్యటించినప్పుడు అక్కడి గూఢచారి వర్గాలతోను, రాయబారి కార్యాలయోద్యోగులతోను సంబంధం పెట్టుకొని, కాశ్మీర్ "స్వతంత్ర కాశ్మీర్" అనే నినాదాలు లేవదీసినట్లు తెలుపబడింది.

ఆ కరపత్రంలో ఇంకా ఇలా వుంది:

"అబ్దుల్లా పరిపాలన కాలంలో కొన్ని విదేశీ గూఢచారి వర్గాలు కాశ్మీర్‌లో పనిచేస్తూ, షేక్ అబ్దుల్లా విదేశీ రాయబారులతోను, పత్రికా రచయితలతోను ఇతర విదేశీ ప్రతినిధులతోను రహస్యంగా సంప్రదింపులు జరగడానికి ఏర్పాటు చేశారు. 1951 నుంచి విదేశ పత్రికలు షేక్ అబ్దుల్లాకు అనుకూలంగా ప్రచారం చేయడం గమనార్హం. షేక్ అబ్దుల్లాను మహాత్మా గాంధి వంటివాడని "ది టైమ్స్", "మాంచెస్టర్ గార్డియన్", "వాషింగ్టన్ పోస్టు" మున్నగు పత్రికలు అబ్దుల్లా విషయాలపట్ల అభిమానం చూపసాగాయి. షేక్ అబ్దుల్లా "కాశ్మీర్ స్వతంత్రంగా వుండాలనే" ప్రకటనలతో ఇండియన్ యూనియన్ నుంచి విడిపోయి విదేశ సైనిక ఆర్థిక రాజకీయ సహాయాన్ని గుర్తించగలనని భావం ప్రకటించడాన్ని బట్టి ఈ విదేశ పత్రికలలో కలిగిన మార్పును బట్టి గ్రహించవచ్చు.

గడచిన ద్వితీయ ప్రపంచ సంగ్రామం తర్వాత కాశ్మీర్‌లో విదేశీ ఏజెంట్లు యుద్ధానంతరం ఎక్కువ చేస్తున్నారు. యుద్ధానంతర సంవత్సరాలలో అమెరికా ప్రభుత్వం కాశ్మీర్‌లో మరీ ఆసక్తి కలిగింది. అమెరికా యుద్ధతంత్ర నిపుణులైన ముఖ్యాధికారులు అడ్మిరల్ నిమిట్జ్, జనరల్ డ్వైట్ ఐసెన్‌హోవర్ కాశ్మీర్‌లో పర్యటించారు. ఐక్యరాజ్య సమితి అమెరికా అధికారులు దీనిని పరిశీలన జరిపారు. 1 అటువైపు ఏమి జరుగుతున్నదని తెలుసుకునేవారికి 2 యుద్ధం అవసరమైతే కాశ్మీర్ పాయుబలగం గుర్తించడానికి ఈ పరిశీలన ఉద్దేశించబడింది.

ఇటీవలనే కాశ్మీర్‌లో ఇంకా విదేశీయుల గూఢచారుల చర్యలు జరిగాయి. వీరిలో ముఖ్యులు కేజీ... కాశ్మీర్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. వాలకాలంగా లోపల కుటుంబం చేస్తున్నారు. వీరి స్వంత విధులు వాటిలో వాయు చేయవలసిన విధానాన్ని వివరించారు. కుడుకు చాలవరకు భారత పటిమ స్థాని ఇండియా ప్రతినిధి ప్రమాదం చేస్తూ కాశ్మీర్‌కు వచ్చిన విదేశీయులు విదేశీయులు కలిసిన వారికి ధార్మిక పరిశీలనకు దూర్పు ఎన్నో ఆధారాలు కలిగివున్నారు.

విదేశీ ఏజంట్లు పాశ్చాత్య దిశాలు గూఢచారి పొత్తుతో మున్నగు వారితో ఉద్యోగాలను నిర్వహించారు. ఈ పాశ్చాత్య రాజ్యాల రాజకీయ ఎత్తులలో వంతబైనిక్, టర్కీ ప్రాంతాలలో బలపడుతున్నారని వీరు చేసిన ప్రచారం తెలియరాదగినది.

1950-51 లో 300 మంది కజకి సైనికులు ఇరాకు, చైనాలనుంచి కజకిస్తాను రామచ్చంద్ర ద్వారా సాగివచ్చారు. వీరు... టర్కీలో చేరారు. ఈ మారుమూల గిరిజనులు ముస్లింలు కలిసి అమెరికా సహాయం లభించిన తర్వాత విదేశీ సహాయంతో ఇంకా సహకరిస్తూ ఉన్నారు. విదేశీ ఏజెంట్ల వ్యాప్తి వీరు కాశ్మీర్‌లో ప్రయత్నించారు. ఒకప్పుడు శ్రీనగరంలో కాశ్మీర్ పాయుబలగాలకు సమీపంలో ఈ అకుండా వీరు ఉన్నారు.

ఆ కారణం మారాలు పరిజ్ఞానం కోసం ఈ ప్రయోగించి ఈ కార్యక్రమంలో మరొకచర్య సహాయ సంబంధిత విషయాన్ని పరిశీలించింది. న్యూఢిల్లీలోని ఒక విదేశీ రాయబారి కార్యాలయానికి చెందిన సాంస్కృతిక శాఖాధికారితో సన్నిహితంగా వుండి సంగతి సందర్భాలు రాకనే చేరవేసేవారు. జాన్ తెగవారితోపాటు పనిచేసే ఈ ముఠాలంతా షేక్ అబ్దుల్లాతోను ఆయన కాశ్మీర్ స్వాతంత్ర్యవాదాన్ని సమర్థించే ఇతరులతోను, పాకిస్థాన్ అనుకూలురతోను నమ్మకమైన చెప్పిన ఫలానా రాయబారి కార్యాలయంతో సంబంధం పెట్టుకొనేవారు. విదేశాలనుంచి వచ్చిన ప్రముఖులను తప్పక కలుసుకునేవారు. ఈ ఏర్పాట్లు చేసిన తర్వాత షేక్ అబ్దుల్లాతో సమావేశాలు ఏర్పాటు చేసేవారు.

ఒకసారి, హార్వర్డ్ విశ్వవిద్యాలయం కీర్తిని స్కాలర్ ఐక్యరాజ్యసమితి పరిశీలకులతో సంప్రదింపులు జరిపి, వారి ద్వారా అబ్దుల్లా, షేక్ అబ్దుల్ మున్నగువారికి యుద్ధవిరమణ రేఖ ఆవల వున్న వరులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ పని చాలా నిపుణతతో నిర్వహించబడింది. ఈ విషయమై కొందరు పాకిస్థాన్ సంఘసంక్షేమ కార్యకర్తలు జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలు పట్టుబడ్డాయి.

ఎం. ఆర్. ఎ. చర్యలు

1953 మే నెలలో ఎం. ఆర్. ఎ. కార్యకర్తలు కాశ్మీర్‌కు వచ్చాయి. ఈ కార్యకర్తల దళం నాయకుడు మూసారోకర్ షేక్ అబ్దుల్లాను కలుసుకొని రాజీ వాషింగ్టన్‌నుంచి వచ్చిన ఆ ముఖ్యమైన సందేశాలను అందజేశారు. ఫిన్స్ మహేమెత్ అకాండ్ జెనీవా కాశ్మీర్ రంగంలో ప్రవేశించడం కూడా గమనార్హమైంది. కాశ్మీర్ స్వతంత్రంగా వుండడానికి పాకిస్థాన్ ఉన్న కొంత కారణవర్గాలు ఇష్టపడుతున్నాయని ఈయన అబ్దుల్లాకు తెలిపారు. షేక్ అబ్దుల్లాకి ఏ విషయం స్వచ్ఛంగా చెప్పలేదు. ఎన్ని విధాలుగా కలిసినా కాశ్మీర్ స్వతంత్రంగా వుండాలనే భావాన్ని ఆయన ప్రకటించారు. ఈ ప్రకాశికను ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ ద్వారా ఇండియాతో ఒప్పించాలని కూడా ఆయన సూచించారట.

షేక్ అబ్దుల్లా 1953 ఆగస్టులో ఇండియాతో అధికారాన్ని ఎటువంటి విధానికి ముక్తపూర్వకంగా చేసిన ప్రసంగం వివరాలు కరపత్రంలో ప్రకటించబడ్డాయి.

"న్యూయార్క్ టైమ్స్" పత్రిక 1953 జూలై 3 వ తేదీన కాశ్మీర్‌ను మూడు ప్రాంతాలుగా విభజించాలని సూచించే దేశపటాన్ని ప్రకటించింది. అయ్యా, అదే ఇండియన్ యూనియన్‌లో చేర్చాలని, కొంత పాకిస్థాన్‌లో చేర్చి కాశ్మీర్ లోయను అబ్దుల్లా ఆధిపత్యం కింద స్వతంత్రంగా వుంచాలని ఈ పటంలో తెలుపబడింది.

ఇండియా పౌరులుగానే సమోదు కావడానికి లంక భారతీయులకు ప్రోత్సాహం

కోటెలవాల ప్రభుత్వం చర్యలు

కొలంబో, జనవరి 30—

లంక భారతీయుల సమస్యపై ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒడంబడికను ఉభయ దేశాల ప్రభుత్వాలు ధ్రువపరచగానే తాత్కాలిక నివాసానుమతి పత్రాలను జారీచేసే ప్రస్తుత విధానానికి లంక ప్రభుత్వం స్వస్తి చెప్పబూనవచ్చునని, స్థానిక పత్రికలు నేడు ప్రకటించిన వార్తలు సూచిస్తున్నవి.

ఢిల్లీ ఒడంబడిక ప్రకారం ఇండియా పౌరులుగా లంకలోని భారతీయులు సమోదు చేసుకోవడానికి ప్రోత్సాహమిచ్చే యుక్తిపరమైన చర్యలను గురించి కూడా లంక ప్రభుత్వం యోచిస్తున్నట్లు యీ వార్తలు తెలుపుతున్నవి.

తాత్కాలిక నివాసానుమతి పత్రాలను జారీచేసే విధానాన్ని రద్దు చేస్తే దక్షిణ టీతోటలలోని కార్మికుల సంఖ్య మినహా మిగిలిన భారతీయులు లంకకు ఇండియా మధ్య స్వేచ్ఛగా ప్రయాణం చేసే అవకాశం కలుగుతుంది.

ఇండియాకు వెళ్ళి తిరిగి రావడానికి వీలుగా భారతీయ కార్మికులకు ప్రయాణానుమతి పత్రాలను జారీచేసే అధికారం ఎస్టేట్ సూపరింటెండెంటులకు లేకుండా చెయ్యబడవచ్చునని కూడా ఈ వార్తలు సూచిస్తున్నవి.

లంక పౌరసత్వం పొందని వారు ఇండియా పౌరులుగా నమోదు కాని వారు ఇండియాకు డబ్బు పంపుకోవడం ద్వారా సంపాదించుకోవడం విషయంలో యిప్పటికే అమలులోవున్న నిర్బంధాలను సడలించడానికి కూడా లంక ప్రభుత్వం యోచిస్తున్నదట.

ఆందోళన రేపడానికి కాంగ్రెస్ తీవ్రవాదుల యోచన

మద్రాసు సింహళంలోని కాంగ్రెస్ తీవ్రవాదులు ఇండియా సింహళాల మధ్య జరిగిన ఒడంబడికపట్ల ప్రజలలో పెద్ద ఎత్తున ఆందోళన రేపడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలుస్తున్నది.

లంక నేషనల్ అసెంబ్లీలో తిరుకొండమలై నియోజకవర్గ సభ్యుడు, సీలోన్ ఇండియన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ ... ప్రతిపక్ష పక్షంలో చేరాడు.

పండిట్ నెహ్రూ వద్దకు రాయబారం

లంక భారతీయుల సమస్యపై జరిగిన ఒడంబడికను సరితులతకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి లంక భారతీయ కాంగ్రెస్ రాయబారవర్గంలోని ఆయనకు పంపించాలని ఆశిస్తున్నారు. తిరిగి ఒప్పందం కావచ్చునని తెలుస్తున్నది.

ఈ రాయబార వర్గానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తొండమన్ నాయకత్వం వహిస్తారు. మిస్టర్ ఎ. అజీజ్, శ్రీ కె. రాజలింగం, ఎస్. సోమసుందరం, శ్రీ వి. ఎస్. రామస్వామి కూడా ఆయనతో వెళతారని వినికిడి వున్నది.

ఢిల్లీ ఒడంబడిక సింహళంలో నివసించే సుమారు ఎనిమిది లక్షలమంది... కాంగ్రెస్ రాయబారులు...

లంకలోని భారతీయ వాణిజ్య సంస్థకు అగ్నిప్రమాదం

కొలంబో, జనవరి 29—భారతీయ వాణిజ్య సంస్థ మెసర్స్ మూలాచంద్ లిమిటెడ్ కంపెనీవారి చెందిన పత్తి గొడ్డౌనులో పెద్ద అగ్నిప్రమాదం నేటి ఉదయం తిరుగుపడి పోయినవి. కొలంబో అగ్నిమాపక వారు అయిదు గంటల సేపు శ్రమపడి ఈ గిడ్డంగులున్న సాయంత్రం అగ్నిమాపక యంత్రాలు మంటలనార్పుతూనే వున్నారు. ఈ నష్టం మొత్తం 45 లక్షల రూపాయలని ఇక్కడి సంస్థ ప్రకటించింది. ఇందుకుగాను ఎక్కువభాగం ఇండియన్ ఇన్స్యూరెన్స్ సంస్థలే.

ప్రభుత్వంపై కుట్ర నేరం

41 మంది ఈజిప్షియన్ల విచారణకు సన్నాహాలు

కైరో, జనవరి 30—ఈజిప్టు ప్రభుత్వాన్ని సైనిక బలంతో కూల్చడానికి కుట్ర చేసినవారన్న ఆరోపణలపై 44 మంది ఈజిప్షియన్లు త్వరలో విచారించబడనున్నారు.

నేరారోపణ పత్రాన్ని తయారుచేసిన చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "కమ్యూనిస్టు కాంగ్రెస్ కమాండ్" అన్నది కేంద్రం ఈ కుట్రలో ముఖ్య పాత్రవహించిందని, ఎన్నికైన పౌరులు పదిమంది సైనికులున్నారని చెప్పారు.

నిందితులలో ఉపాధ్యాయులు, యూనివర్సిటీ విద్యార్థులు, పురుష మహిళలు ఎందరో వున్నారు, ఒక స్త్రీ కూడా వున్నారు.

డాక్టర్ జగన్

స్వదేశానికి తిరిగిరాగానే అరెస్టు చెయ్యకట

జార్జిటౌన్, జనవరి 30—పదవీచ్యుతుడైన బ్రిటిష్ గయానా ప్రధాని డాక్టర్ చెడ్డి జగన్ మూడో విమానంలో మిస్టర్ ఎల్. ఎఫ్. ఎస్. బర్న్‌హాంలు తిరిగి రాగానే అరెస్టుచేసి అధికారం తిరిగి లేకుండా ప్రభుత్వోద్యోగులు నేడు అన్నారు.

కొరియాపై ప్రాథమిక చర్చలు

ఉత్తరాదివారికి సమాధానంపై ఇంకా నిర్ణయం జరగలేదట

వాషింగ్టన్, జనవరి 29—కొరియా రాజకీయ సమావేశం ఏర్పాటులపై పాన్‌మున్‌జాన్‌లో ప్రాథమిక చర్చలు ఫిబ్రవరి 1 వ తేదిని పున:ప్రారంభం కావాలని ఉత్తరాదివారు చేసిన సూచనకు సమాధానం పంపడం విషయమై ఇంకా ఎట్టి నిర్ణయం జరగలేదని అమెరికా విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

యుద్ధ నివారణ సామర్థ్యం

సమితికి, అట్లాంటిక్ సంస్థకే కలదని టర్కీ ప్రెసిడెంట్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 29—ప్రపంచంలో "కొత్త యుద్ధాలు" రాగల అవకాశం లేకపోలేదని, వాటినుంచి రక్షించగల సమర్థమైన సంస్థలు మిత్రరాజ్య సమితి, ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణ సంస్థ—ఈ రెండే కలవని, టర్కీ ప్రెసిడెంట్ ముస్తఫా సెలాల్ బయార్ నేడు అమెరికా కాంగ్రెస్ ఉభయ సభల ప్రత్యేక సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

ఈ కారణం చేతనే సమితి కార్యకలాపాలను స్తంభింపచేయడానికి అట్లాంటిక్ రక్షణసంస్థను చూర్ణం చేయడానికి జరుగుతున్న విద్రోహకర ప్రయత్నాలు ఎటువంటి కుంటిసాకులు టర్కీ తన యావచ్ఛక్తి వినియోగించి పోరాడుతున్నదని ఆయన హెచ్చరించారు కూడా.

వియత్‌మిన్‌ల కొత్త ముట్టడి

ఫ్రెంచి వైపు

హనోయ్, జనవరి 29—మెకాంగ్ నది తీరంలో వున్న వియన్‌తియాన్ నుండి ఫ్రెంచి రక్షణాలు రక్షించుకొనేందుకు వియత్‌మిన్ దళాలు కొత్త ముట్టడి ప్రారంభించాయి. ఆ ముట్టడితో పాటు ముందుకు ప్రవేశించినట్లు తెలిసింది.

సైగాన్ దక్షిణంగా 60 మైళ్ళ దూరంలో పాక్సాన్ కోర్న్ ముడిపెట్టుకొనే ప్రాంతానికి ఫ్రెంచి సైనిక వర్గాలవారు భావిస్తున్నారు.

సేథ్ గోవిందదాస్

పాట్నా, జనవరి 31—భూదానయజ్ఞానికి తన ఆస్తిలో ఆరవవంతు దానమివ్వాలని మొదట సభ్యుడు సేఠ్ గోవిందదాస్, సంపత్తి దానానికి తన ఆదాయంలో ఆరవవంతు నివ్వాలని దాదాపు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

మహేశంగారు ఈ ఘోరాన్ని చూసి ఆయన ఎంతో విచారించారు.

గాయపడిన వారికి ఆయన మందులు పంపించారు.

కెయిరోవద్ద రైలు ప్రమాదం

నజీబ్‌ను చూడవచ్చినవారిలో 45 మంది దుర్మరణం

కెయిరో, జనవరి 30—నైలు డెల్టాలోని కాఫిర్ ఎల్ జియాత్ దగ్గర రైలు పాకలు తిరుగబడి వయ్యి మంది రైల్వే ప్రయాణికులని విని చూడవచ్చిన ప్రెసిడెంట్ మహమ్మద్ నజీబ్ దర్శనానికి ఎగబడడంలో ఆయన ప్రయాణం చేసిన రైలు కిందపడి 45 మంది ప్రజలు మరణించారు.

"యాటం బ్యాంక్" ప్రణాళిక

దక్షిణ-మొరాకో చర్చలు

వాషింగ్టన్, జనవరి 31—అమెరికా ... "అటాం బ్యాంక్" ప్రణాళికను గురించి అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్, రష్యా విదేశాంగ మంత్రి మొలటోవ్ నేడిక్కడ ఎంబసీలో సంప్రదింపులు జరిపారు. ఈ ప్రణాళిక రష్యా కు ... కాశ్మీర్ ...



మాజ్డ దీపములు
ఎక్కువ కాలము ప్రకాశవంతముగా వెలుగును.
ఇండియాలో తయారు చేయబడుతున్నది
AIX 123A TG

కావలెను
స్క్రీవర్ నగను రశీదులు
స్టాకు చేయుటకు
అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను
రూ 50 కు తక్కువకాకుండ ఆర్డరు పంపవలెను
కమీషన్ 10%
సొమ్ము ముందుగా పంపవలెను
నెకమునొరకు ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి
స్క్రీవర్ వర్క్సు లిమిటెడ్, డిపార్టుమెంట్ సి. ఆర్.,
ఎక్స్ ప్రెస్ ఎస్టేట్ మద్రాసు-2

చాంబల్ ప్రాజెక్టుపై ఏళ్ల తరబడి వివాదం

నేటికి పరిష్కారం

జైపూర్ జనవరి 30—80 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడనున్న చాంబల్ ఎకలార్గ సాధక ప్రణాళిక కింద కట్టనున్న కోటా అనకట్టవద్ద వుండగల రెండు రిజర్వాయర్ల సల నిర్ణయం విషయంలో మధ్యభారత్, రాజస్థాన్ కు కొన్ని సంవత్సరాలుగా ఏర్పడిన వివాదం నేటికి పరిష్కారమైంది.

ఈ రెండు రిజర్వాయర్లలో ఒకదాని పేరు గాంధీసాగర్ ఇది ఘోలావర్ కు 25 మైళ్ళలో రాజస్థాన్-మధ్యభారత్ సరిహద్దులకు కొంచెం ఎగువగా నిర్మించబడుతుంది. రెండవది రాణా ప్రతాప్ సాగర్ ఇది కోటా నగరానికి 32 మైళ్ళ ఎగువ రావల్ భాటావద్ద నిర్మించబడుతుంది

ఉదయపూర్ జిల్లాలో కోటాహోరినదిపై అనకట్ట కట్టడానికి రాజస్థాన్ ప్రభుత్వం 59 లక్షలు మంజూరు చేసింది దీని కింద 37,000 యకరాలు సాగు కాగలదట

ఇండియా ఉత్తర సరిహద్దులు

హిమాలయ ప్రాంత పరిరక్షణ

సమావేశంలో నాయకుల విజ్ఞప్తులు

"ఆంధ్రప్రభ" కార్యాలయమునుంచి న్యూఢిల్లీ, జనవరి 30—

ఇండియన్ యూనియన్ హిమాలయ సరిహద్దుల రక్షణ ఏర్పాట్లను కట్టుదిట్టం చేయవలసిన అవసరంపై అందరి దృష్టిని కేంద్రీకరింపచేయడానికిగాను రెండు రోజులపాటు జరగనున్న సమావేశాలు నేడిచ్చట ప్రారంభమైనవి

పార్లమెంటు సభ్యుడు మిసర్ ఎన్ కె రజామా ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, రష్యా, చైనా ఇంపీరియలిజం దురాక్రమణ వాంఛలనుంచి ఇండియా కమ్యూనిస్టుల కుతంత్రాలనుంచి దేశాన్ని కాపాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకోడానికిగాను హిమాలయ సరిహద్దులను ప్రజలంతా కలిసి జాగ్రత్తగా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు

ప్రజా-సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు ప్రేమభాసిన్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ కమ్యూనిస్టులనుంచి ప్రమాదం తప్పదని, దానిని ఎదుర్కొనడానికి దేశం సిద్ధంగా వుండాలని హెచ్చరిక చేశాడు

ఈ సమావేశానికి కన్వీనర్ గా వున్న సోషలిస్టు కార్మిక నాయకుడు మూసి అహ్మద్ దీన్ మాట్లాడుతూ, విదేశ దురాక్రమణ ప్రమాదాన్ని నివారించడానికి తగినంతగా రక్షణ ఏర్పాట్లు చేయడం అవసరం కాగలదని నొక్కి వక్కాణించారు

11 రాష్ట్రాలనుంచి, సరిహద్దు ప్రాంతాల (మిగతా 3 వ పేజీలో)

ఇండియా ఫిల్ములు

స్థాయి పెరగాలని

ప్రధాని సూచన

న్యూఢిల్లీ, జనవరి 30—ప్రధాని నెహ్రూ నేడిచ్చట సర్వోదయ దినోత్సవ సభలో మాట్లాడుతూ, ఇండియా ఫిల్ముల స్థాయి ఇంకా పెరగాలని తాను కోరుతూ వున్నానన్నారు జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాల ముందు విషయాలను గురించి ప్రస్తావన ఫిల్ముల ఎనక్కేని తెచ్చి తాను సినిమాలకు వ్యతిరేకిని కాదని సినిమాలు మానవ జీవితంలో చాలా తక్కువగా వుంటున్నదని అంటూ ఇండియా ఫిల్ముల స్థాయి పెరగాలని, చక్కని చిత్రాలు ప్రజలకు చూపించాలని తాను అభిప్రాయ పడుతున్నానని చెప్పారు.

సినిమా హాలుల నిర్మాణం దేశానికి ఈనాడు ముఖ్య అవసరం కాదని, నాటికోసం ఎక్కువ ఖర్చు చేయడం తగదని అంటూ, భారతీయ జీవితంలో సినిమాలకు సముచిత స్థానం వున్నప్పటికీ దేశ సంపదల అభివృద్ధికి అవి తోడ్పడవని చెప్పారు అర్థిక రంగంలో ఏ విధమైన పొరపాటు జరిగినా, కొన్నింటికి అధిక ప్రాధాన్యత, మరికొన్నింటికి తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం తప్పనిసరి కాగలదని నొక్కి వక్కాణించారు

"భారత వాణి" తొలి ప్రదర్శనం

గాంధీజీ జీవితంపై స్మారక నిధి వారి ఫిల్ము

న్యూఢిల్లీ, జనవరి 30—మహాత్మా గాంధీ జీవితానికి సంబంధించిన "వాయిస్ ఆఫ్ ఇండియా" అనే ఫిల్ము నేడిక్కడ ప్రదర్శించబడింది

ఈ ఫిల్ము గాంధీ మెమోరియల్ ట్రస్ట్ వారి తరఫున తీయబడినది

ఉపరాష్ట్రపతి (వైస్ ప్రెసిడెంటు) డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఈ ప్రదర్శనోత్సవానికి అధ్యక్షత వహించారు. గాంధీజీ 1930 తర్వాత చేసినపని ఈ ఫిల్ములో చిత్రించబడింది

సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానం చెయ్యబడ్డ లాహోరు కాంగ్రెసు ఉప్పు సత్యాగ్రహం, గాంధీ-ఇర్విన్ ఒడంబడిక, కరాచీ కాంగ్రెస్ రౌండ్ టేబిల్ సమావేశానికి లండన్ యాత్ర, రోమ్ మెస్ పోలెండ్ లో సమావేశం మొదలైన ఘట్టాలు ఈ ఫిల్ములో గలవు

ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రతియుగంలోను దేశాభిప్రాయాన్ని ఎలుగెత్తి చాటేవారు ఎవరో ఒకరు వుంటారని ఈ యుగంలో ఆ పని గాంధీజీ చేశారని ఆయన నాయకత్వం క్రింద పనిచేసే అదృష్టం మనకు దక్కిందని డాక్టర్ రాధాకృష్ణ అన్నారు గాంధీయ సూత్రాలమీద నూతన సమాజాన్ని, నూతన ప్రపంచాన్ని నిర్మించడానికి మనమంతా మన జీవితాలను అంకితం చెయ్యాలన్నారు ఈ పనిని ప్రభుత్వం మాత్రమే చెయ్యజాలదని ప్రజా సహకారం లేందే ప్రభుత్వ కృషి ఫలించదని ఆయన అన్నారు మనలో వుండే ద్వేషం, క్రోధం, అసూయ అనే మొదలైన దుర్గుణాలను తొలగించుకోవాలన్నారు

గాంధీజీ బోధనలు సత్యంమీద ఆధారపడివున్నాయని చెపుతూ మనరాజ్యాంగం సత్యానికి సంబంధం లేనిదంటే ముఖ్యం అక్కరలేదని అర్థం కాదని, మతాలకు అతీతమైన రాజ్యాంగమని అర్థం అని అంటే అన్ని మతాల ఆదర్శాలూ ఒకటేనని అవన్నీ సమానమేనని దృక్పథం గల రాజ్యాంగమని ఆయన అన్నారు

మనలో ధర్మం, అంతరాత్మ, ధర్మం వీటిని అభివృద్ధి చేసుకోవాలనే తృష్ణ ఈ ఫిల్మును చూచిన తరువాత ప్రతివారికి కలుగుతుందని డాక్టర్ రాధాకృష్ణ అన్నారు

విశాఖపట్నానికి ప్రెసిడెంట్ రాక

మార్చి 16 వ తేదీన

కర్నూలు, జనవరి 31—అండమాన్ దీవులలో పర్యటనానంతరం తిరిగి ఢిల్లీ వెళ్లేటూ మార్చి 16 వ తేదీన ప్రెసిడెంట్ ప్రసాద్ విశాఖపట్నానికి రాగలరని నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది

గోవా కోటపై ఇండియా జాతీయ పతాక

రిపబ్లిక్ దినోత్సవంనాడు

బొంబాయి, జనవరి 30—గోవాలోని గోవా కోటపై ఇండియా రిపబ్లిక్ దినోత్సవం జనవరి 26 వ తేదీ ఉదయాన కొందరు ఇండియా జాతీయ పతాకం ఎగరవేయడం జరిగిందని, గోవా యునైటెడ్ ఫ్రంట్ వారు నేడొక ప్రకటన చేశారు ఇండియాలోని పోర్చుగీస్ రాజకీయ ఖైదీలు ఈ కోటలో నిర్బంధింపబడినారు 26 వ తేది ఉదయం 9 గంటలకు ఇండియా పతాకం కోటపై ఎగురుతున్నట్టు అధికారులు తెలుసుకొని వెంటనే దానిని దించివేశారు. ఈ పతాకం ఖైదీలకు ఎలా చేరిందీ తెలుసుకొనడానికి ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నది (పి టి ఐ)

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

నాగపూర్, జనవరి 30—శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు విమానంలో ఢిల్లీకి బయలుదేరారు

ఇండియన్ లాన్గ్వేజి స్క్వేర్ వర్డ్సు నెం. 2

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సులో వాడినపదాల అర్థముల సరిగా గ్రహింపగలిగితే పోటీదారులు సరియైన జవాబు తెలిసికొనుటకు ఎక్కువ అవకాశ ముండును

ఉదాహరణకు యీ వాక్యమును చూడండి "The Sun never rises in the west" అనగా సూర్యుడు పశ్చిమదిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు దానిలో ఎప్పుడూ జరుగదు అను మాటను ముఖ్యముగా గమనించవలెను సూర్యుడు పశ్చిమ దిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు అనుమాట నూటికి నూరుపాళ్లు నిశ్చయము కావున నూటికి నూరుపాళ్లు నిశ్చయమనునప్పుడు సమస్యలలో ఎప్పుడూ జరుగదు అను మాట వాడబడును

ఒకానొక సమస్యకు అవకాశమున్నదో లేదో అని తెలుపుటకు కొన్ని పదములు వాడబడును అట్టి పదములవల్ల పోటీదారులు ఆ సంఘటనకు అవకాశమున్నదో లేదో నూటికి ఇన్నిపాళ్ళని అంచనామీద తెలిసికొనగలుగుతారు దానిని వివరపరచుటకు యీ క్రింద కొన్ని పదము లివ్వబడినవి

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సు సమస్యలను పూర్తి చెయునపుడు పోటీదారులు యీ విషయము మనస్సునందుంచుకొన ప్రార్థన,

ఎప్పుడూ జరగదు	...	...		నిల్	పర్సెంట్
చాలా అరుదు	...	...	సుమారు	5	,,
అరుదు	...	...	,,	10	,,
ఎప్పుడో కాని	...	...	,,	20	,,
ఒకొక్కప్పుడు	...	...	,,	30	,,
ఎప్పుడో ఒకప్పుడు	...	...	,,	40	,,
తఱచు	...	...	,,	50	,,
చాలా తఱచు	...	...	,,	60	,,
సాధారణంగా	...	...	,,	70	,,
సర్వసామాన్యంగా	...	...	,,	80	,,
ఇంచుమించు ఎల్లప్పుడు	...	...	,,	90	,,
ఎల్లప్పుడు	...	...		100	

నిబంధనలు

ఎంట్రీ ఫారములలోని నియమావళిని కూడా చూడండి

1 అన్ని ఎంట్రీలు ఇండియన్ లాన్ గ్వేజ్ స్క్వేర్ వర్డ్ ఎంట్రీ ఫారములలోనే పూర్తిచేసి పంపాలి కోలంలోని ప్రతీ గడిలోను 1 లేక 2 అంకె స్పష్టంగా కనిపించేటట్లు సిరాతో వెయ్యాలి లేక టైపు చెయ్యాలి పోటీదారు పేరు, ఇంటి పేరు, చిరునామా ప్రతి ఎంట్రీ ఫారంపైన సిరాతో వ్రాయాలి ఒక కవరులో పంపే ఎంట్రీ ఫారములన్నీ ఆ పోటీకే చెందినవై వుండాలి ఒకే పేరులో పంపాలి అటువంటి ఎంట్రీల ప్రవేశ రుసుము ఒకే మనియార్డరుగా పంపవచ్చు పోటీదారు పేరు, చిరునామా కవరు వెనుకవైపున వ్రాయాలి

2 ఎంట్రీ రుసుము ఇండియన్ లేక బ్రిటిష్ పోస్టల్ ఆర్డరుల ద్వారా, మనియార్డరుల ద్వారా, లేదా స్క్వేర్ వర్డ్ నగదు రసీదుల ద్వారా పంపాలి స్టర్లింగ్ రూపంలో పంపేటట్లయితే 1 షిల్లింగ్ 6 పెన్నీల లెక్కను పంపాలి పోస్టేజి బిళ్ళలు గాని, పోస్టు బిళ్ళలు అంటించిన పోస్టల్ ఆర్డరులు గాని అంగీకరించబడవు పోస్టల్ ఆర్డరులను క్రాస్ చేసి, ఇండియన్ లాన్ గ్వేజ్ స్క్వేర్ వర్డ్స్, మద్రాస్ కు చెల్లింపబడేట్లు వ్రాయవలెను మనియార్డరులు ఇండియన్ లాన్ గ్వేజ్ స్క్వేర్ వర్డ్స్, స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్, ఎక్స్ప్రెస్ ఎస్టేట్స్, మద్రాస్ 2 కు పంపాలి మనియార్డర్ రసీదులు, పోస్టల్ ఆర్డరులు, లేదా స్క్వేర్ వర్డ్ నగదు రసీదులు ఎంట్రీ ఫారాలతో జతపరచి పంపుతూ, వాటిపైనున్న నెంబర్లను ఎంట్రీ ఫారాలలో అందుకోసం ప్రత్యేకించిన చోట వ్రాయాలి

3 పోస్టు ద్వారా పంపబడని ఎంట్రీలన్నీ స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్; ఎక్స్ప్రెస్ ఎస్టేట్స్, మద్రాస్-2 లోగాని, యితరత్ర ప్రకటించబడిన చోట్లగాని వున్న లోకల్ ఎంట్రీ బాక్సులలో సానికి ముగింపు తేదీనాటి సాయంకాలం 4 గంటలలోగా వేయాలి పోస్టు ద్వారా పంపే ఎంట్రీలన్నీ ఆ రపటి ముగింపు తేదీనాటి సాయంత్రం 6 గంటలకు అందాలి ఈ ముగింపు తేదీలకు పోటీ నిర్వహకులు పొడిగించవచ్చును కాని, అటువంటి పొడిగింపులు-అలా పొడిగించబడిన తేదీలకు ముందుగా మద్రాస్ లోని "ఆంధ్రప్రభ", "దినమణి" పత్రికలలో ప్రకటించబడగలవు పోయినట్టి ఆయాకీ తెలియకుండా పోయినటి లేదా ఆలస్యంగా అందినటి ఎంట్రీలకు జవాబుదారీ వహించబడదు

4 ఒక ఎంట్రీ కోలంలో ప్రతీ మార్పు, కొట్టివేత, స్పష్టంగా కనిపించని అంకె, పెన్సిల్ తో వేసిన అంకె వికలం చెయ్యబడినదీ, ఒకదాని కొకటి మార్చబడినది లేదా వదిలి వేయబడినదీ తప్పు అంకెగా లెక్కించబడగలదు మొదటి బహుమతి ఆఫీషియల్ ఆల్ కరెక్టు సొల్యూషన్ తో సరిపోయే ఎంట్రీ పంపే పోటీదారుకు యివ్వబడుతుంది అంటే ఎగ్జామినేషన్ కమిటీవారు సమస్యలకు అత్యంత సముచితమైనవని నిర్ణయించే జవాబులు కలది ఆఫీషియల్ ఆల్ కరెక్టు సొల్యూషన్ ఆల్ కరెక్టు ఎంట్రీ లేకపోయిన పక్షంలో దానికి దాపునవున్న ఎంట్రీ పంపిన పోటీదారుకు మొదటి బహుమతి యివ్వబడుతుంది ఒకరి కంటె ఎక్కువమంది ఆల్ కరెక్టు ఎంట్రీలు పంపిన సందర్భంలో మొదటి బహుమతి వారికి సమానంగా పంచబడుతుంది రన్నర్సప్ బహుమతి మొత్తం కాంపిటిషన్ ఎడిటరు సముచితమని తోచిన విధంగా, ఆయా పోటీదారులకు పంచబడుతుంది. ఒక పోటీదారు స్క్వేర్ వర్డ్స్ పోటీలో ఒక్క బహుమతి మాత్రమే పొందగలరు

5 స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్ లో పని చేస్తున్నవారు ఈ పోటీలలో పాల్గొనడానికి అనుమతించబడరు

6 ఈ నిబంధనలకు గాని ఎంట్రీ ఫారాలపై ముద్రించబడివున్న నియమావళికి గాని అనుగుణంగా లేని ఎంట్రీలు [illegible] అటువంటి కోలముల గాని అన్ని గాని అనర్హంగా నిర్ణయించబడగలవు ఈ స్క్వేర్ వర్డ్ పోటీకి సంబంధించిన అన్ని విషయాలలోను కాంపిటిషన్ ఎడిటర్ నిర్ణయమే తుది నిర్ణయము, అదే న్యాయబద్ధమైన నిర్ణయమని విశ్వసిస్తున్నట్లుగా ఈ షరతుపైనే ఎంట్రీ పంపబడుతున్నట్లు పరిగణించాలి

7 పోటీ నిబంధనల క్రిందనే స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్ కు, ప్రతి పోటీదారుకు మధ్య కాంట్రాక్టు జరుగుతున్నది ఈ కాంట్రాక్టు మద్రాసులోనే జరిగినట్టు, మద్రాసులోనే కొనసాగించవలసినట్టు ఎంచుకోవలసివుంది ఈ పోటీ పరంగా ఎప్పుడైనా ఏ సమస్య పైనైనా కోర్టులో వ్యాజ్యం వేయవలసివుంటే, అట్టి వ్యాజ్యాలు మద్రాస్ సివిల్ కోర్టులలో గాని, మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టులో గాని మాత్రమే జరగాలి అటువంటి దావాలను అంగీకరించడానికి ఏ యితర కోర్టుకు అధికారం లేదు

8 బహుమతికి సంబంధించిన క్లెయిము పరంగా, ఆ క్లెయిముకు గల కారణాలను సుస్పష్టంగా లిఖిత పూర్వకంగా వివరిస్తూ కాంపిటిషన్ ఎడిటర్ కు స్క్వేర్ వర్డ్ పోటీ ఫలితాలు బహుమతి పట్టిక ప్రకటించబడిన 15 రోజుల లోపుగా నోటీసు యివ్వనిదే క్లెయిము గల పోటీదారు దావా చెయ్యడానికి వీలు లేదు

9 బహుమతుల పట్టిక ప్రకటించబడిన తేది నుంచి మూడు నెలలు దాటిన తర్వాత బహుమతి కోసం ఏ పోటీదారైన చేసే క్లెయిము-అట్టి క్లెయిము అనివార్య వివాదంలో వుంటే తప్ప, స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్ ను బద్ధం చేయజాలదు

మొదటి బహుమతి — రు. 23,000

ముగింపు తేదీలు
మద్రాసులోని లోకల్ ఎంట్రీపెట్టెలలో వేయుటకు 9-2-54 మంగళవారం సాయంత్రం 4 గంటలు
పోస్టులో పంపు ఎంట్రీలకు 11-2-54 గురువారం సాయంత్రం 6 గంటలు

రు. 30,000 తప్పక గెలవండి

ఎంట్రీలను దిగువ అడ్రసుకు పంపండి
ఇండియన్ లాన్గ్వేజి స్క్వేర్ వర్డు నెం 2, ఎక్స్ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు 2

రన్నర్సు-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఎంట్రీ రుసుములు
ఇండియన్ లేక బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లుగ గాని స్క్వేర్ వర్డ్ నగదు రశీదులుగ గాని మనీఆర్డరుగ గాని పంప వీలు. ఒక్కొక్క ఎంట్రీతో జతపరచి పంపవలెను.

ఇండియన్ లాన్గ్వేజి స్క్వేర్ వర్డు నెం. 2

		జవాబులు 1	2
1.	వయస్సు మళ్ళినకొద్దీ బ్రహ్మచారి —— మీద ఇష్టం సన్నగిలి పోవచ్చును!	వివాహం	ఒంటరి జీవితం
2.	—— లోపాలను ఎత్తిచూపటంవల్ల ఎప్పుడో కాని ఎక్కువ మేలు కలుగదు	వెళ్ళిపోగలవారి	మోటువారి
3	అధికానురాగం గల భర్తలు తమ కుండే —— విషయంలో ఒక్కొక్కప్పుడు తమ భార్యలకు అపోహలు కలిగిస్తారు	అప్పు	ఆస్తి
4	కొత్తగా పెత్తందారైన తోటివాడు —— ఉంటే యోచనాపరులైన పనివాళ్లు సాధారణంగా అర్థం చేసుకుంటారు	తప్పులెన్నువాడుగా	జాగరూకుడుగా
5.	—— తిట్టే ఆడదాన్ని చూస్తే, సహజంగా స్త్రీలంటే గౌరవం అధికంగాగలవాడు కూడ చిరాకు చూపుట కవకాశ ముండును	కేకలిస్తూ	ఎడతెగకుండా
6	అలసిపోయిన వ్యక్తి తఱచుగా —— ఉండును	పరధ్యానంగా	నిరుత్సాహంగా
7	తన పనిమీద అధికమైన —— చూపే భర్తపై భార్య సానుభూతి చూపలేక పోవటం సంభవం	ఆసక్తి	అసంతృప్తి
8.	మనచేత చిత్తైన ఆటగాడు మరొకణ్ణి —— నప్పుడు, ఆ రెండవవాడు మనకు లోకువే అని సాధారణంగా భావిస్తాము	ఓడించి	సాగదీసి
9.	చూడగా, ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పద్ధతి —— జీవితం సాగించటమే!	నిశ్చలమైన	పరిపూర్ణమైన
10	ఎప్పటికప్పుడు —— కోరేవారిలా కనబడే పనివారిపై యజమాని సహనం చూపలేకపోవటం సంభవం	అవకాశాలు	మార్పులు
11.	ఆత్మవిశ్వాసం లేకపోవటం, మానవుని —— తఱచుగా దోహదం చేస్తుంది	అపనమ్మకమునకు	పట్టుదలకు
12.	స్వార్థం గల —— ఎప్పుడో కాని సుఖం ఉండదు	జీవితమునకు	వాదుకు
13.	దెబ్బతిని తల్లిదగ్గరకు పరుగెత్తి —— చిన్నకుఱ్ఱవాళ్లను చూసి తోడి పిల్లలు రోతపడటం సంభవం	చాడీలుచెప్పే	అంగలార్చే
14.	సభనుండి —— గెంటివేయబడిన ఉపన్యాసకుడు తనకు చాలా అన్యాయం జరిగిందని కుమిలి పోవచ్చును!	తన్నులతో	కేకలతో
15	ఔదార్యం గల జూదరి, ఆటలో —— చూపే ఆటగాని సొమ్మును కాజేయటానికి తఱచు ఇచ్చగింపడు	సాహసం	నిరుత్సాహం
16.	—— కల్గివున్న దుండగీళ్ళు పోలీసులకు తఱచుగా గట్టి చిక్కు	తుపాకులు	గుండెనిబ్బరం
17.	చాలా —— కల్గిన ఆట నేర్వటం సాధారణంగా కష్టం	నియమాలు	యుక్తులు
18.	—— అన్యాయం జరిగిన సందర్భాన్ని సుతిమెత్తని మనస్సుగలవాఁడు సాధారణంగా నెమ్మది మీద మఱచి పోతాడు	తనవల్ల	తనకు

ఒక్కొక్క కాలం 8 అణాలు — అన్ని 18 ప్రశ్నలకు జవాబులు పంపండి.

1
2
3
4
5
6
7
8
9
10
11
12
13
14
15
16
17
18

ఒక్కొక్క కాలం 8 అణాలు — మీ జవాబులు 1 లేదా 2 అని వ్రాయండి.

నెం. 2

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటిషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనదిగాను, చట్టబద్ధమైనదిగాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను

పేరు ఇంటి పేరు — శ్రీ / శ్రీమతి / మిస్ ....

చిరునామా ....

నేను దీనితో
పోస్టల్ ఆర్డర్లు
మనీ ఆర్డరు రశీదు
స్క్వేర్ వర్డు నగదు రశీదులు
రు ...... విలువగలవి జతపరచి పంపుచున్నాను

ఆఫీషియల్ సొల్యూషన్ 'ఆంధ్రప్రభ' 'దినమణి' లో 18 2 54 తేదీనాడును, బహుమతుల జాబితా 21 3 54 తేదీ దినమణి కదిర్ లోను, 24 3 54 తేదీ 'ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక' లోను ప్రకటించబడును.

ముగింపు తేదిలు

మద్రాసులో లోకల్ ఎంట్రీపెట్టెలలో వేయుటకు 9-2-54 సా 4 గం లు
పోస్టులో పంపబడు ఎంట్రీలకు 11-2-54 సా. 6 గం లు
ఎంట్రీలు ఇండియన్ లాన్గ్వేజి స్క్వేర్ వర్డు నెం.2, ఎక్స్ప్రెస్ ఎస్టేట్సు, మద్రాస్-2 అడ్రెసుకు పంపవలెను

ముఖ్య గమనిక

మీ ఎంట్రీలు తక్షణం పంపండి గడువు తర్వాత పంపిన ఎంట్రీలు పుచ్చుకోబడవు— రవాణలో మీ యొక్క ఎంట్రీలు సకాలములో చేరక పోవచ్చును త్వరపడుట మంచిది

సొల్యూషను, బహుమతుల జాబితా

ఇండియన్ లాన్ గ్వేజ్ స్క్వేర్ వర్డు నెం 2 కొరకు ఆఫీషియల్ సొల్యూషను దిగువ తెలిపిన ప్రకారం నియమ నిబంధనలకు లోబడి ప్రకటింపబడును
18—2—54 ఆంధ్రప్రభ, దినమణి జనసత్తా 28—2—54 దినమణి కదిర్
24—2—54 ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక
బహుమతుల జాబితా సంగ్రహంగా, 7.3.54 జనసత్తా వారపత్రికలోను, 21.3.54 దినమణి కదిర్ లోను, 24.3.54 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలోను నియమ నిబంధనలకు లోబడి ప్రకటింపబడును

లేఖలు

ఖైదీల విడుదల

అర్యా!

ఆంధ్ర ప్రభుత్వ సంక్రాంతి పండుగకు కానుకగా జైళ్ళలో వున్న ఖైదీలనందరిని విడుదల చేయవలసినదిగా ఆజ్ఞాపించింది. శేరిస్టుల నందరినీ విడుదల చేసిన తర్వాత దొంగతనాలు చాల ఎక్కువైనట్లు వింటున్నాము. రాజకీయ ఖైదీలనే కాకుండా దొంగలను, హంతకులను విడుదల చేయుటవలన దొంగతనాలు దోపిడ్లు, హత్యలను పరోక్షంగా ప్రోత్సహించటం కాదా? ఈ సంక్రాంతి కానుకవల్ల ప్రజలు ఎంత బాధపడుతున్నారో దేశంలో ఎంత అరాజకం బయలు దేరిందో ప్రభుత్వం వెంటనే గమనించాలి. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి యింట్లోకూడా దొంగతనం జరిగిందని విన్నాను. ఇక సామాన్య పౌరుల ధన ప్రాణాలకు రక్షణ ఎక్కడిది? శేరిస్టులను క్షమించడం, నేరాలు ఎక్కువ కావడానికి దారితీయరాదు. ప్రభుత్వం ఈ విషయమై యోచించి ప్రజల ఆస్తి పాస్తుల రక్షణకు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. విడుదల చేసినవారికి జీవనోపాధి కల్పించవలెనుకూడా అవసరం.

23.1.54 —ఓంకారనాథ, మద్రాసు.

ఆంధ్రరాష్ట్ర పంచాయతీల మహాసభ

నెల్లూరు జనవరి 24—ఆంధ్ర రాష్ట్ర పంచాయతీల మహాసభ ఫిబ్రవరి 7, 8 తేదీలలో యిచ్చట శ్రీ కొండ వెంకట రామమూర్తి పంతులుగారి అధ్యక్షతన జరుగునట్లు నిర్ణయించబడినది. మహాసభను స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ప్రారంభిస్తారు.

ఈ నెల 20 తేదీన పంచాయతీల సంఘ కార్యవర్గం, మహాసభ ఆహ్వాన సంఘం సంయుక్తంగా జరిపిన సమావేశంలో మహాసభలో ప్రవేశపెట్టబడవలసిన చిత్తు తీర్మానాలను గూర్చి చర్చలు జరిపి దాదాపు 30 తీర్మానాలు రచించారు. ఈ సమావేశానికి పంచాయతీల సంఘాధ్యక్షులు శ్రీ నరసింహదేవర సత్యనారాయణ గారు అధ్యక్షత వహించారు. మహాసభ సందర్భంలో జాతీయ పతాక ప్రతిష్ఠాపనకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని, ఉపన్యాసకులుగా శ్రీయుతులు కల్లూరి చంద్రమౌళి, ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్య, ఎ. సి. సుబ్బారెడ్డిగార్లను ఆహ్వానించుటకు కూడా నిశ్చయించబడింది.

ఆంధ్రదేశ పంచాయతీల సంఘ కార్యాలయం తాత్కాలికంగా రాజమహేంద్రవరం నుంచి ఈ నెల 30వ తేదీ లగాయితు నెల్లూరికి తరలించబడింది. పంచాయితీ బోర్డులవారు తమ ఉత్తర ప్రత్యుత్తరాలు ఆహ్వానసంఘం, కేరాఫ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి లిమిటెడ్, నెల్లూరు అను చిరునామాకు పంపవచ్చును.

యలమంచిలి తాలూకా లోక్‌పార్టీ వర్కర్ల సమావేశం

యలమంచిలి జనవరి 24—యలమంచిలి తాలూకా కృషీకార్ లోక్ పార్టీ వర్కర్ల సమావేశం ఈ నెల 21వ తేదీన శ్రీ పప్పుల బాపునాయుడు యం. యల్. ఏ. గారి అధ్యక్షతను, యలమంచిలి శ్రీ వీరు నాయుడు మెమోరియల్ బిల్డింగు ఆవరణలో జరిగింది. యీ సమావేశమునకు కృషీకార్ అసెంబ్లి పార్టీ నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న గారు, భారతి కృషీకార్ లోక్ పార్టీ కార్యదర్శి శ్రీ వి. వి. రమణ (యం. పి.) గారు హాజరైనారు. యలమంచిలి తాలూకా కృషీకార్ లోక్ పార్టీ కార్యదర్శి శ్రీ పిల్లా కన్నయ్యనాయుడు గారు సభ్యులకు లచ్చన్నగారిని ఎరుక పరిచారు.

ముందుగా శ్రీ రమణగారు మాట్లాడుతూ పార్టీ వర్కలను వర్కర్లందరు అవగతం చేసుకొని వాటి ననుసరించి కృషి చేయవలసిందిగా హెచ్చరించారు. తర్వాత సర్దార్ గౌతు లచ్చన్నగారు మాట్లాడుతూ, ప్రజాస్వామిక శక్తుల మధ్య సమైక్యతకు పార్టీ చేసిన కృషిని వివరించారు.

"పార్టీ యింకను క్రమశిక్షణతోను, ఉత్సాహముతోను పనిచేసేనిమిత్తం పార్టీని అన్ని విధాల బలపరచి గ్రామ సంఘాలు స్థాపించుటకు సభలో తీర్మానించారు. పార్టీ శాసనసభలలో శ్రీ పి. తిమ్మారెడ్డి, కె. వి. రామేశం, కూనిసెట్టి నారాయణరావు, అకి నీలాద్రిరావు రెడ్డిగార్లు పైకి వచ్చి ఖండించి, మంత్రి పదవికి రాజీనామా యిచ్చి పార్టీ పతిష్ఠను కాపాడిన సర్దార్ గౌతు లచ్చన్న గారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ తీర్మానించారు.

వీరవల్లి తాలూకా లోక్‌పార్టీ సభ

పోలవరం, జనవరి 25—వీరవల్లి తాలూకా కృషీకార్ పార్టీ కార్యకర్తల తాలూకా మహాన్ సమితి కార్యకర్తల సంయుక్త సమావేశం పోలవరంలోని పార్టీ ఆఫీసులో శ్రీ పోతంశెట్టి గంగయ్య నాయుడు యం. యల్. ఏ. గారి అధ్యక్షత క్రింద జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్ర కృషీకార్ పార్టీ నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న యం. యల్. ఏ., అఖిల భారత కృషీకార్ లోక్ పార్టీ కార్యదర్శి శ్రీ వి. వి. రమణ యమ్. పి. గార్లు పాల్గొన్నారు. ఇటీవల ఆంధ్ర శాసనసభలో జరిగిన వ్యవహారాలను గురించి శ్రీ లచ్చన్నగారు విపులంగా ఉపన్యసించిన తర్వాత లోక్ పార్టీ అభ్యర్థిగా శాసనసభ్యులైన పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా ప్రవర్తించిన శ్రీ కె. వి. రామేశంగారి చర్యను ఖండిస్తూ తీర్మానించారు. పార్టీ టిక్కెట్టుపై ఎన్నికైన శాసనసభా సభ్యత్వానికీ కూడా పార్టీ సభ్యత్వముతో పాటు రాజీనామా యివ్వవలసినదిగా శ్రీ రామేశంగారిని మరొక తీర్మానంలో కోరారు.

క్రమశిక్షణ ఎదిరించిన పార్టీ అధ్యక్షస్థానమునకు ఏర్పడిన ఖాళీకి శ్రీ పోతంశెట్టి గంగయ్య నాయుడు గారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ సమ్ముల్లు రెడ్డి మరికొందరు కొంతగారిని ఎన్నుకున్నారు.

“అనంతపురంలో విద్యా సౌకర్యాలు పెంపుచేయాలి”

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ తీర్మానాలు

అనంతపురం, జనవరి 27—ఈ నెల 23, 24 తేదీలలో అనంతపురం జిల్లా రెండవ విద్యార్థి ఫెడరేషన్ కాన్ఫరెన్స్ జరిగింది. 23వ తేదీ ఉదయం పిసి మెమోరియల్ హాలువద్ద శ్రీ యమ్. శివయ్యగారు జండా పతిష్ఠాపన చేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ శి. నరసింహారెడ్డిగారు స్వాగతోపన్యాసం చేశారు. తరువాత శ్రీ ఖండవల్లి కృష్ణారావు, యం. యల్. ఏ. గారు మహాసభను ప్రారంభించారు. ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యమ్. శివయ్యగారు ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు. మరునాడు ఉదయం శ్యాంసు హాలులో జరిగిన సభలో ప్రముఖ తెలంగాణా రచయిత శ్రీ సి. నారాయణరెడ్డిగారు ఆధునిక సాహిత్యం విషయంపై ఉపన్యసించి, కావ్యగానం చేసినారు. ఆ రోజే సాయంకాలం శ్యాంసు మైదానమునందు బహిరంగసభ శ్రీ యమ్. శివయ్యగారి అధ్యక్షతన జరిగింది. అందులో శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు నేటి విద్యావిధానంలోని లోపాలను వివరించారు. శ్రీ సి. నారాయణరెడ్డిగారు ఆధునిక సాహిత్యంమీద ఉపన్యసిస్తూ రాయలసీమ తెలంగాణా ప్రజల మధ్య మైత్రీ బాంధవ్యం నెలకొనాలని ఆశించారు. కావ్యగానం చేసి ప్రజలను మైమరపించినారు.

ప్రతినిధులసభలో, అనంతపురం పట్నాన్ని ప్రముఖ విద్యాకేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రధాన తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

అనంతపురం కాలేజీలో సైన్సు ఆనర్సు సబ్జెక్టులలో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులను 1954 జూన్ నుంచి ప్రవేశపెట్టాలనీ, బి. కామ్. మొదలగు కామర్సు కోర్సులను ప్రారంభించాలనీ, చాలాకాలం క్రిందట అనుమతించబడిన పోలీసు హాస్పిటల్ గ్రౌండును కళాశాల అధీనం చేసినట్లయితే ఈ కొత్త కోర్సులను కొన్నవాటి ఖర్చుతోనే ప్రారంభించవచ్చునని, అవసరమైతే తాలూకా ఆఫీసు బిల్డింగుకూడా ఉపయోగించవచ్చునని, దానికవసరమైన పైకాన్ని రాబోయే బడ్జెట్‌లో కేటాయించాలని తీర్మానంలో కోరారు.

ఇంజనీరింగు కాలేజీ పరీక్షలకూడా అనంతపురంలో జరపాలనీ, మైనింగు, మెటలర్జీ మొదలైన ఇతర ఇంజనీరింగు కోర్సులను కూడా ప్రవేశపెట్టాలనీ, స్థానిక ఆయిల్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్టును అభివృద్ధి చేసి యూనివర్సిటీ ఉపయోగకరంగా చేయాలనీ కోరారు.

విద్యార్థులు స్వయం సహాయ కార్యక్రమాలద్వారా తమ యిబ్బందులను తొలగించుకోడానికి కృషి చేయాలనీ, హైస్కూళ్ళలో ఖాళీలు, ఉపాధ్యాయులు, లేబరేటరీ, లైబ్రరీ వసతుల కొరత లేకుండా చేయాలనీ, కులమత వివక్షత లేకుండా పేద విద్యార్థులందరికీ సగం జీతాల సౌకర్యం యివ్వాలనీ, రాయదుర్గ తాలూకాలోని జీరాబొద్దు హైస్కూళ్ళలో హెచ్చు జీతాలు వసూలు చేయడాన్ని వెంటనే నిలుపు చేయాలనీ, నూతన ప్రాథమిక విద్యా విధానాన్ని రద్దు చేయాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు.

కవి సన్మానం

రాజమహేంద్రవరం, జనవరి 27—24వ తేదీ సాయంత్రం యిచ్చటి టౌన్ హాలులో ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి అధ్యక్షత క్రింద శ్రీ ఋంజర రాజారావు కవిగారికి సన్మానం జరుపబడింది.

శ్రీ సాలన బాపనయ్యగారు సభను ప్రారంభించారు. శ్రీ రంప శంకరశాస్త్రి గారి పరిచయ వాక్యాల అనంతరం శ్రీయుతులు వారణాసి గంగాధరశాస్త్రి, సహదేవ సూర్యప్రకాశరావు, చింతపెంట వెంకటరమణకవి, సత్యవోలు సోమసుందరరావు, ఎనుగు తమ్మిరాజు, పొట్లచెర్వు కామేశ్వరరావు, చేబోలు చిన్మయబ్రహ్మం, సుందరం నారాయణకవి, ఎర్రా నరసింహారావు ప్రభృతులు రాజారావుగారి కవిత్వాన్ని గురించి ప్రసంగించారు.

సన్మానం నిమిత్తం పౌరులవల్ల వచ్చిన సుమారు 200 రూపాయల నూతనవస్త్రాలు శ్రీ రాజారావుగారికి సన్మానసంఘ కార్యదర్శి శ్రీ గూనూరి సుబ్బారావుగారు బహూకరించారు.

ఇటీవల బొంబాయి టెక్స్‌టైల్ కార్మికులపై పోలీసులు జరిపిన లాఠీచార్జికి నిరసనగా న్యూఢిల్లీలోని బిర్లా మిల్సు కార్మికులు ఆరువేల మందికి పైగా ఈ నెల 28వ తేదీన సంపూర్ణంగా ఒక్క రోజు సమ్మె జరిపారు.

తెలుగునాడు

దొడ్డిపట్ల నర్సాపురం తాలూకా లంక రైతుల సమావేశం దొడ్డిపట్లలో 20వ తేదీని శ్రీ చేగొండి వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతను జరిగింది. ఆగస్టు మూడవవారంలో వచ్చిన వరదల వలన లంకలు పూర్తిగా నష్టమైనవి. లంకలు అన్నియును మేటలు వేసి వ్యవసాయమునకు నిరుపయోగంగా వున్నవి. పొగాకు, మిర్చి, అరటి, తులద మొదలగు పంటలు నష్టమై, రైతులు తాము గవర్నమెంటుకు చెల్లించవలసిన అప్పులు గాని కిస్తులు గాని చెల్లించలేకున్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం లంక పాటదారులకు పూర్తి పరిహారమిప్పించవలెనని కోరుతూ తీర్మానం చేశారు. రివిన్యూ అధికారులు వెంటనే లంకలు అన్ని తనిఖీచేసి వారి రిపోర్టులను ప్రభుత్వానికి పంపవలసిందిగా కోరారు. లంక రైతులకు వడ్డీలేకుండ అడ్వాన్సు అప్పులను యిప్పించవలసిందిగా, చాయ స్థాబరంలో వసూలు చేయవలసిన కిస్తీలను తాత్కాలికంగా ఆపుచేయించవలసిందని కోరారు.

ప్రొద్దుటూరు ప్రొద్దుటూరు ఆయిల్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ వారి వార్షిక సభ్య సమావేశం శ్రీ పి. ఆర్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన 23వ తేదీన జరిగింది. సదరు కంపెనీని లిక్విడేటు చెయ్యడానికి తీర్మానించడమైనది. శ్రీయుతులు తిలం పుల్లయ్య, కొప్పరపు సుబ్బారావు, సింగరశెట్టి చిన్నరామయ్య, సోమిశెట్టి కృష్ణమూర్తి శ్రేష్ఠి, సోమల బసిరెడ్డి, కొప్పరి రామలింగయ్యగార్లు జాయింటు లిక్విడేటర్లుగా నియమింపబడినారు.

మార్టేరు పెనుగొండ తాలూకా గాజుల వర్తకులు, ఇక్కడికి రెండుమైళ్ళ దూరంలో వున్న పెనుగొండలో 21వ తేదీని సమావేశమై ఒక సంఘాన్ని స్థాపించారు. దీనికి సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ కొలిశెట్టి లక్ష్మీనారాయణ గారు అధ్యక్షులు, శ్రీ కర్రి రామిరెడ్డిగారు ఉపాధ్యక్షులు, శ్రీ నలాది నరసింహమూర్తిగారు కార్యదర్శి, శ్రీ పేరి వెంకటరెడ్డిగారు సహాయ కార్యదర్శి, శ్రీ ఇంటి విశ్వేశ్వర రావుగారు కోశాధిపతి, మరి ఆరుగురు సభ్యులు.

తాడేపల్లి తాడేపల్లి ఆర్య వైశ్య యువజన సంఘం యాజమాన్యాన శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కోలాటజిల్లా అఖండ శ్రీనివాసాశ్రమ స్థాపకులు, వేమన సంఘ స్థాపకులు శ్రీ సేకు కృష్ణానందగారి అధ్యక్షతను లోకక్షేమార్థం భక్తిజ్ఞాన వైరాగ్య శాంతి పలసిద్ధ్యర్థం శ్రీ రామకోటి సప్తాహం ఈ నెల 15వ తేదీనుండి 22వ తేదీవరకు జరుపబడింది. అగ్నిహోత్రం, అఖండ భజన, నవగ్రహ జపం, భగవత్ గీతాపారాయణ జరుపబడినవి. ప్రతిరోజు మహిళాసంఘాలు ఉత్సవాల్లో వేలకు వేలు పాల్గొన్నారు. ఈ సప్తాహం 24వ రోజున బీదలకు దాదాపు 9,000 మందికి అన్నదానం చేశారు.

ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం నాగపూర్ సమీపంలోని సోనేగాం విమానాశ్రయంలో ఐ. ఎ. ఎఫ్. విమానం నిప్పంటుకుంది కాని త్వరలో ఆర్పి వేయబడింది.

కొత్త విశ్వవిద్యాలయం స్థాపన - ప్రముఖుల సూచనలు

తిరుపతి జనవరి 27—నిన్న తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థి సంఘవార్షికోత్సవం మదరాసు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారి అధ్యక్షత క్రింద జరిగింది. సంఘాధ్యక్షులు డాక్టర్ కె. సి. వరదాచార్యులు సభికులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ సి. శ్రీనివాసన్ వార్షికనివేదిక చదివారు. మరొక కార్యదర్శి శ్రీ కె. గోపాలయ్యగారు వార్షికోత్సవం జయప్రదంగా జరగాలని పూర్వవిద్యార్థులవద్దనుంచి వచ్చిన సందేశాలను చదివారు.

డి లిమిటేషన్ కమిషన్ అధ్యక్షులు శ్రీ యన్. చంద్రశేఖర అయ్యర్, శ్రీ పి. నరసింహారెడ్డి యం. యల్. ఏ., రాజంపేట గార్లు తమ సందేశంలో తిరుపతిలో త్వరలో విశ్వకళాపరిషత్తు ఏర్పాటు చెయ్యడానికి ప్రయత్నించేస్తారని, ఆ పరిషత్ ప్రాచీన నలందా విశ్వకళాపరిషత్తువలె గాని ప్రస్తుత కాశీ విశ్వవిద్యాలయంవలె గాని వుండవలెనని అన్నారు.

శ్రీ చెట్టూర్ వెంకటనారాయణ అయ్యర్ గారు ఉపన్యసిస్తూ పూర్వ విద్యార్థుల ధర్మాలను తెలియచేశారు. పూర్వవిద్యార్థులు కేవలం తమతో చదువుకొన్న వారితోనే గాక పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న వారితోకూడా కలుసుకుంటుండాలన్నారు.

శ్రీ కె. వరదాచార్యులు యం. యల్. ఏ. గారు ఉపన్యసిస్తూ తిరుపతిలో విశ్వవిద్యాలయము ఏర్పాటు చెయ్యనున్నందుకు హర్షం ప్రకటించారు. తిరుపతిలో ఏర్పాటు చేసే విశ్వవిద్యాలయం విశిష్టమైనదిగా వుండాలన్నారు.

విశ్రాంత న్యాయమూర్తి శ్రీ రామకృష్ణ రాజుగారు తమ ఉపన్యాసంలో తమకు చదువుచెప్పిన శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను కొనియాడారు.

ఇంకా యిలా చెప్పారు —

“తిరుపతిలో విశ్వవిద్యాలయం ఏర్పడవలసినది యనుపు ప్రభుత్వం ఈ విషయమై యోచించినప్పుడు తిరుపతి దేవస్థానం వారు 20 లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారు. నేను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డి. వి. యస్. కృష్ణగారిని కలుసుకున్నాను. ఈ విషయం తెలియ చెప్పే, విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలంటే కోట్లకొద్దీ రూపాయలు కావాలన్నారు.

“మనకు ఒక ఆదర్శప్రాయమైన విశ్వకళా పరిషత్తు కావాలి. ఆంధ్రప్రభుత్వం వెనుదీయక, శ్రీ వెంకటేశ్వరుని ధనంతో నభా ఏర్పాటు చేయాలి. శ్రీ వెంకటేశ్వరుడు తన ధనం యిటువంటి కార్యాలకు ఖర్చుపెట్టుటకు అంగీకరిస్తాడు. ఇంకనుకూడా అధికంగా సంపాదించి యిచ్చి, విశ్వవిద్యాలయాన్ని నిలబెట్టుతుంటాడని మా విశ్వాసం.”

దేవస్థానం నిర్వహణను గురించి మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ రాజుగారు ఇలా అన్నారు.

“తిరుపతి దేవస్థాననిర్వహణలో కొంత అధికారం ఈ పూరివారికి ఉండవలసిందే కాని, దేవస్థానం ధర్మకర్తల బోర్డును ఎన్నికలద్వారా సభ్యులను నియమించడం సబబు కాదు.”

ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. మూర్తి రెడ్డిగారు మాట్లాడుతూ, ఈ పాఠశాల ఏర్పాటుచేసిన గొప్ప సంప్రదాయాన్ని నిలబెట్టడానికి ప్రయత్నిస్తామని వాగ్దానం చేశారు. ప్రస్తుతం బాలికలు చాల చిన్నతరంలోనే ఉన్నత పాఠశాలకు పంపబడుతున్నారని, మొదటి ఫారంలో ప్రస్తుతం ఇంగ్లీషు ప్రారంభము వద్దని, యుక్తవయస్సు 4వ తరగతిలో ఇంగ్లీషు ప్రవేశపెట్టాలని అన్నారు.

శ్రీయుతులు టి. కె. కొండస్వామి అయ్యంగార్, టి. కె. గోపాలస్వామి అయ్యంగార్, యం. వెంకటాచార్యులు ఉపన్యసించారు.

శ్రీ సి. శ్రీనివాసన్ వందన సమర్పణతో సభ ముగిసింది.

ఉదయం పూర్వవిద్యార్థి సంఘ సర్వ సభ్య సమావేశం జరిగింది. అందులో డాక్టర్ కె. సి. వరదాచార్యులు అధ్యక్షులుగాను, శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి ఉపాధ్యక్షులుగాను, శ్రీయుతులు కె. నరసింహరాఘవన్, కె. శ్రీనివాసన్ కార్యదర్శులు, డాక్టర్ యన్. వి. రామకృష్ణన్, శ్రీయుతులు కె. వి. సాంబశివరావు, ఆర్. చెంచల్ రావు, కె. గోపాలయ్య, వెంకటరెడ్డిగార్లు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

తిరుపతిలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చెయ్యడానికి నిశ్చయించిన ఆంధ్ర ప్రభుత్వాన్ని కొనియాడుతూ తీర్మానం చేశారు.

కర్నూలు, జనవరి 28—ఖైదీలందరిని విడుదల చెయ్యాలని ఆంధ్ర ప్రభుత్వం యిటీవల జారీ చేసిన ఉత్తరువులు ఆలస్యంగా చేరినందున, విశాఖపట్నం జైలులో ఉన్న తియ్యలబద్ద వ్యక్తిపేట తామరపు జోగినాయుడు, శివరామ్ సత్యనారాయణ అనే వ్యక్తిని చంపినందుకు ఉరిశిక్ష విధించబడిందని ఆంధ్ర ప్రభుత్వం పబ్లిక్ రిలేషన్స్ డైరక్టర్ నేడొక ప్రకటన చేశారు.

(6 వ కాలం తరువాయి)

పురం, హిరమండలం సభలో చెప్పినట్లే వారికి చెప్పారు.

సింగిడి దగ్గర కూడా 70 అడుగులు బోరింగు దింపినా రాయి పడడం లేదని మంత్రి గారికి తెలియజేయబడినది.

హెచ్చు వరిపంటకు బహుమానం

తర్వాత వరిపంట పోటీలో ప్రాంతీయ బహుమానం కొట్టిన కరిమి సుబ్బయ్య నాయుడుగారికి సత్కారం జరిగింది.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ పి. సోమయాజులు గారు మంత్రిగారికి నివేదిక సమర్పిస్తూ, వరిపంట పోటీలలో పాల్గొన్న గ్రామస్థుడు శ్రీ కరిమి సుబ్బయ్యనాయుడు గారు వరుసగా రెండు సంవత్సరాలు ప్రాంతీయ బహుమానం గెల్చారని తెలిపారు.

మొదటి సంవత్సరం 1951-1952 ఎకరాకు 9,600 పౌన్లు; రెండవ సంవత్సరం 1952-1953 ఎకరాకు 9,320 పౌన్లు వరిపంట పండించినందుకు ప్రభుత్వం సుబ్బయ్య నాయుడు గారికి బంగారం పతకం రు 200/- లు నగదు బహూకరించినది. ఆ బహుమానం ఈ సభలో సంజీవరెడ్డి గారు సుబ్బయ్య నాయుడు గారికి అందజేశారు.

మంత్రి సంజీవరెడ్డిగారు సుబ్బయ్య నాయుడు గారిని అభినందిస్తూ, రైతులందరు శ్రీ నాయుడు గారిని మార్గదర్శిగా తీసుకోవాలని, ప్రతి ఎకరము హెచ్చు పంట పండించడానికి కృషి చేయాలని, ఆహార ఉత్పత్తి అధికతరం చేస్తే దేశం నిత్య కల్యాణం పచ్చతోరణం వలె విలసితం కాగలదని, రైతులు రాజకీయపక్షాల పెద్ద పడి కలహించకూడదని, అచిర కాలంలో కోట్ల రూపాయలతో నిర్మింపబడే వంశధార ప్రాజెక్టుల వల్ల మేలు కలదని చెప్పారు. తర్వాత శ్రీ గొంపె సామ్ అండా గారు మంత్రి గారికి వందనం చేశారు.

జాండ్రపేటలో ‘హాల్టు’ స్టేషన్

రైల్వే మేనేజర్‌కు విజ్ఞాపన

చీరాల, జనవరి 24—సదరన్ రైల్వే ఉన్నతోద్యోగులు - జనరల్ మేనేజర్ మిస్టర్ టి. ఎ. జోసెఫ్, రైల్వేల ఇన్‌స్పెక్టర్, సి. డి. గోరాయి చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు, శ్రీ యస్. ఆర్. శర్మగారు, రీజనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు, డి. బి. పటేల్, చీఫ్ ఇంజనీర్ శ్రీ యం. గణపతి అయ్యర్, రీజనల్ ఇంజనీర్ డి. సి. హెచ్. రావుగార్లు, జిల్లా ఇంజనీర్ సి. శ్రీ నాయుడుగారు, జిల్లా ట్రాఫిక్ సూపరింటెండెంటు మీర్ ఇనాయత్ హుస్సేన్ గార్లు, ప్రత్యేక రైలులో గురువారం నాడు ఇచ్చటికి వచ్చి, రైల్వే స్టేషన్ తనిఖీ చేశారు.

స్థానిక స్టేషన్‌మాస్టర్ శ్రీ కె. వి. శ్రీనివాసన్ రైల్వే అధికారులకు స్వాగతమిచ్చి, స్టేషన్‌లోని వివిధ భాగాలను చూపారు. నూతనంగా స్టేషన్ భవనాలను పరిశీలించి, కంట్రాక్టర్లు, ఇంజనీర్ వి. ఆర్. సుబ్బారావు గారిని భవన నిర్మాణం శీఘ్రముగా పూర్తిచేయమని కోరారు.

జాండ్రపేట పంచాయితీ బోర్డు అధ్యక్షులు డాక్టర్ గుర్తి నారాయణ గారు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. కృష్ణమూర్తిగారు జాండ్రపేటకు చీరాల, వేటపాలెం స్టేషన్లమధ్య, చీరాలకు రెండు మైళ్ళ దూరంలో ఒక హాల్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయుమని విజ్ఞప్తి అందజేశారు. స్థానిక శాసనసభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్యగారు, శ్రీ అక్కల కోటయ్యగారు, జాండ్రపేట వాసి ప్రముఖులు అనేకులు జనరల్ మేనేజర్‌ను కలుసుకొని హాల్టింగ్ స్టేషన్ నిర్మించడం అవసరమని తెలియజేశారు.

జనరల్ మేనేజర్ హాల్టింగ్ స్టేషన్ విషయమై ఆలోచించగలమని తెలియజేశారు.

సహకార సంఘం సొమ్ము దుర్వినియోగంచేసిన ఆరోపణపై ఒకరి అరెస్టు

చీరాల, జనవరి 28—కొత్తపేటలో వున్న ఆది ఆంధ్ర సెటిల్మెంట్స్ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు సవలం ఏసురత్నము సంఘ ద్రవ్యం రు 6219-5-0 లు దుర్వినియోగం చేశాడని బాపట్ల కో-ఆపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. వి. శివశంకరంగారు ఫిర్యాదు చేయగా, వేటపాలెం పోలీసు సబిన్‌స్పెక్టర్ శ్రీ సి. వెంకటేశ్వర్లు చౌదరిగారు అతనిని అరెస్టుచేసి కేసు రిజిస్టరు చేశారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రొహిబిషన్ దాడులు

గతవారంలో పమిడిపల్లి పోలీసు సబిన్‌స్పెక్టర్ గుడే గారు, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీ హరిరావుగారు స్వారుపపురం, కావూరివారిపాలెం, కంఠపాలెం, బేతపూడి గ్రామాలలో దాడులు జరిపి దొంగతనంగా సారాయి కాస్తున్న కేసులు పట్టుకొని, సారాయి తమ స్వాధీనములో వున్న కేసులు 11 పట్టుకొన్నారు. 14 మందిని అరెస్టుచేసి, జామీనుమీద విడుదల చేశారు. 5 గాలనుల కాచిన సారాయిని పట్టుకొన్నారు. 50 గాలనుల ఊటను పారబోశారు. స్థానిక సబ్-మేజిస్ట్రేటు కోర్టులో కేసు విచారణ జరుగుతున్నది.

చెన్న రాష్ట్రంలో పోలీసుశాఖ కృషి ప్రశంస

మదరాసు, జనవరి 26—1952లో మదరాసు పోలీసుశాఖ సమర్థంగా పనిచేసి క్రమశిక్షణను, ఉన్నత సంప్రదాయాలను నిలబెట్టుకున్నదని ఆ సంవత్సరం పోలీసుశాఖ పరిపాలనా నివేదికను సమీక్షిస్తూ ప్రభుత్వం పేర్కొన్నది.

ఆర్థికదుస్థితి, ఆహారపదార్థాల ధరల పెరుగుదల, నిరుద్యోగం మూలంగా అంతకు ముందు సంవత్సరంకంటే నేరాలు కొంచెంగా హెచ్చినవనీ, రేషనింగు ధాన్యాదులపై కంట్రోలు నిర్బంధాలు రద్దుచేయడంవల్ల కొన్ని రకాల నేరాలు తగ్గినవనీ పేర్కొనబడింది.

సముద్రతీర ఉద్యోగులందరూ హైదరాబాద్‌కు పంపబడి, అందువల్ల తీరప్రాంత ఖాళీలను నియమింప చేయాల్సి వచ్చి నేరాలసంఖ్య అంతకు ముందు సంవత్సరంకంటే నూటికి 44 వంతులు తగ్గినదనీ, సి. ఐ. డి. శాఖ కూడా సమర్థంగా పనిచేసిందనీ, గుంటూరు మలబారు జిల్లాలలో హిందూ-ముస్లిం కలహాలు సంభవించినప్పటికి, అవసరమైనచోట్ల పోలీసు దళాలను నియమించి పరిస్థితిని అదుపులో వుంచగలిగారనీ పేర్కొనబడింది.

మంత్రి శ్రీ సంజీవయ్య

కర్నూలు జనవరి 29—హౌసింగ్, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ఫిబ్రవరి 6వ తేదీని కర్నూలు నుంచి బయలుదేరి ఆరోజే మీదుగా బొంబాయి వెళతారు. శ్రీ సంజీవయ్యగారు బొంబాయి నుంచి ఫిబ్రవరి 8వ తేదీనుంచి 11వ తేదీ వరకు జరుగబోయే కేంద్ర ఆరోగ్య సంఘంవారి ద్వితీయ సమావేశంలో పాల్గొనే నిమిత్తం రాజకోట వెళతారు.

ఇరిగేషన్ పథకాల సూచనలు కొన్ని 50 వంతులు హెచ్చించడంపట్ల అసమ్మతి సూచనగా కర్నూలులో కార్మికులు జీరా రకం కార్యాలయం వద్ద పెద్ద ప్రదర్శనం జరిపారు.

శ్రీకాకుళం జిల్లాలో శ్రీ సంజీవరెడ్డిగారి పర్యటన

శ్రీకాకుళం, జనవరి 27:—ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కల్యాణి కొండగెరునుండి కలకత్తా మెయిలులో వచ్చి నిన్న ఆమదాలవలసలో దిగినారు. తర్వాత వంశధార ప్రాజెక్టు స్థల నిర్ణయం సందర్భంలో సింగిడి, మదనాపురం, గొట్టా ఈ మూడు స్థలాలు పరిశీలించడానికై ఇంజనీర్లతో బయలుదేరి వెళ్ళారు.

దారిలో హిరమండలంవద్ద పెద్దబహిరంగసభ ఏర్పాటు చేయబడినది. అంధవరపు కృపారావుగారు స్వాగతపత్రం సమర్పిస్తూ వంశధార ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని కోరారు.

మంత్రి సంజీవరెడ్డిగారు ఇలా ఉపన్యసించారు:

వంశధార ప్రాజెక్టు స్థల నిర్ణయానికే ఇప్పుడు వెళుతున్నాను. కేంద్రప్రభుత్వానికి ఆంధ్రప్రభుత్వం వంశధారా ప్రాజెక్టును గురించి సిఫార్సు చేసినది కాబట్టి వంశధారా ప్రాజెక్టురావడం తథ్యం. అయితే బోజిపు ఎక్కడ కడతారు? సింగిడా? మదనాపురమా? గొట్టా? అనే విషయం మా యింజనీర్లు డిపార్టుమెంటు చూసుకొంటుంది. ఇంతకే మనకి కావలసినది నీరు తక్కువ ఖర్చులో హెచ్చు ఫలితాలు యిచ్చేస్థలం ఎక్కడో అక్కడే రిజర్వాయర్ కడతాం. ఈ విషయంలో మా చీఫ్ యింజనీరు వెంకటకృష్ణయ్యగారు చాలా అనుభవశాలి. ఈ ప్రాంతాలన్నీ ఆయనకు పూర్తిగా తెలుసును. నేను కల్యాణి కొండగెరునుండి వెళుతూండేటప్పుడు కొంతమంది వంశధారా ప్రాజెక్టు గురించి మెమొరాండమ్ యిచ్చారు. కొందరు ఈ విషయాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఏమైనప్పటికీ వంశధార ప్రాజెక్టు కట్టితీరాలి. దీనితోపాటు కోటి రూపాయలు ఖర్చుపెట్టి ఎన్నో చిన్న మైనరు యిరిగేషను పనులుకూడా ప్రభుత్వం వెంటనే ప్రారంభిస్తుంది. సత్వరం పనులు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రభుత్వం కూడా కోరుతుంది. మొత్తంమీద ప్రాజెక్టు కావాలని కోరండి అంతేగాని యిక్కడ కట్టాలి అక్కడ కట్టాలని మాత్రం కోరితే వేస్ట్—అసలు ప్రాజెక్టుకే ముప్పవస్తుంది. దానితో ప్రజలకు నష్టం కలుగుతుంది. మీరు బాధ్యత వహించాలి.”

తర్వాత మంత్రి మదనాపురం వెళ్ళి, అక్కడ జరుగుతున్న అంతిమ పరిశోధనలను పరిశీలించారు. 70 అడుగులు తోడినా యింకా రాయి తగల లేదని అంటున్నారు. అచ్చటి సభకు వేలాది జనం హాజరయ్యారు. కొండమీదుండి కమ్యూనిస్టులు కూడా వచ్చి, ప్రాజెక్టు నిర్మించాలని నినాదాలు చేశారు.

శ్రీ సంజీవరెడ్డిగారు కమ్యూనిస్టులను చూచి, “ఇక్కడ కూడా మీరు తయారైనారా?” అని మందహాసం చేస్తూ ఇలా ఉపన్యసించారు —

“నూరు సంవత్సరాలనుండి యిక్కడ ఈ మహానది వంశధార జలం సముద్రగర్భంలోకిపోయి వృధా అవుతున్నది. అందు గురించి తక్కువ డబ్బుతో హెచ్చు ఎకరాలు పండించే స్థలం ఎక్కడ అనువుగా ఉంటుందో అక్కడే కడతాం. ఎక్కడకట్టాలనే వివాదం ఎందుకు? ప్రజలారా! ఎర్రజెండాలతో ఎందుకండి? ప్రజలకు కావలసింది ప్రాజెక్టు. అది వచ్చితీరుతుంది. మా ఇంజనీర్లు స్థలనిర్ణయం చేస్తారు. కాంగ్రెసు ప్రభుత్వం ప్రజాక్షేమకర కార్యాలు చేయడానికి యిమసుకున్నాం. కమ్యూనిస్టులు యింతటా మీటింగులు పెట్టి ప్రచారం చేస్తున్నారు. వారి ప్రాబల్యం నిలబెట్టుకోవడానికి యిటువంటి ప్రచారం సాగిస్తున్నారు. వారి ప్రచారం అంతా మోసం. ప్రపంచంలో ఎకరాల 2,60000 ఎకరాల భూమి సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం సంకల్పించి కృషి చేస్తుంటే అందరూ కలసి ప్రభుత్వంతో సహకరించి ఈ మహత్కార్యం పూర్తి అయ్యేటట్లు చూడడం ధర్మం. కాంగ్రెసు ప్రభుత్వం మీద విశ్వాసం వుంచండి. ప్రజాక్షేమకర కార్యాలు సాధింపబడుతాయి.”

మంత్రి ఈ ఒడ్డునుండి ఆ ఒడ్డుకి కారుమీద వెళ్ళడానికి మదనాపురం పరిశోధనా స్థలం దగ్గర వంశధారా నదిలో తాత్కాలిక వంతెన నిర్మింపబడినది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కొండయ్యగారు చేసిన ఈ ఏర్పాటును మంత్రి చాలా సంతోషించారు.

అతని ముందు మంత్రి గొట్టా స్థలానికి వెళ్ళి చీఫ్ యింజనీరుతో ఆ ప్రదేశంలో రిజర్వాయర్ కట్టినట్లయితే ముంపుకు ఏ గ్రామం వుంటుందని అడిగారు. దానికి ఇంజనీరు సమాధానం చెబుతూ 2,000 ఎకరాలకు మాత్రం ముంపు వుంటుందనీ ముఖ్యంగా ఒరిస్సా ప్రాంతం ముంపు భాగంలో వుండదనీ మరికొన్ని గ్రామాలు చాలా తక్కువ కాబట్టి జనులకు ఎక్కువ నష్టం వుండదని తెలిపారు.

తర్వాత మంత్రి సింగిడి స్థలం చూడడానికి వెళ్ళారు. అక్కడ వంశధార ప్రాజెక్టు మహాసభ ఏర్పాటు చేయబడింది. శాసనసభ్యులు లుకలాపు లక్ష్మణదాసుగారు అధ్యక్షత వహించారు.

సింగిడి దగ్గర డామ్ కట్టడానికి వీలు లేదంటూ కొందరు బత్తిలి గ్రామం ప్రముఖులు ఒక మెమొరాండం సమర్పించ వచ్చి చదువుతామని అనగా, శ్రీ లక్ష్మణదాసుగారు విలువ లేని వాటిని చదివి తీరాలని పట్టులో కొందరు నినాదాలు చెయ్యగా మంత్రిగారు లేచి వారు కూడా కమ్యూనిస్టులు అయినా ఒక మాట

(మిగతా 4 వ కాలంలో)

ఆంధ్ర నాటక కళా పరిషత్తు

ఏప్రిల్ రెండవ వారంలో వార్షికసభలు

తాడేపల్లిగూడెం, జనవరి 29—ఆంధ్ర డిప్యూటీ స్పీకర్, ఆంధ్ర నాటక కళా పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు —

“ఆంధ్ర నాటక కళాపరిషత్తు రజతోత్సవ వార్షిక మహాసభలు ఏప్రిల్ నెల రెండవ వారంలో బందరు పట్టణంలో జరపడానికి వలయు సన్నాహాలు జరుగుతున్నవి. కొంత కాలంనుంచి కర్నూలులో పరిషత్సభలు జరుపుటకు అచ్చటి మిత్రుల అభిప్రాయము ననుసరించి యత్నాలు జరిగినవి. కాని, అనివార్య కారణాలవల్ల అది సఫలం కాలేదని తెలుపుటకు చింతిల్లుచున్నాను. ఇప్పుడు బందరులో జరపడానికి సన్నాహాలు ఆరంభమైనవి.

“సమైక్యాంధ్ర రాష్ట్ర శుభావతరణ సందర్భంలో జరిగే ఈ మహాసభలు ఎంతో ఉత్సాహంతో, ఎంతో వైభవంగా జరుపుకొనవలసియున్నది. ఆంధ్ర దేశంలోని వివిధ ప్రాంతాలలో గల ఏమెచ్యూర్ నాటక సమాజాల వారెల్లరూ తమ తమ నాటకాలతో పరిషత్తు ప్రదర్శనాల పోటీలలో పాల్గొనడానికి తగు ప్రయత్నాలలో వుండవలసిందిగా కోరుతున్నాను.

కార్యవర్గ సమావేశం

“ఆంధ్ర నాటక కళాపరిషత్కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బందరు మినర్వా టాకీసు హాలులో జరుగుతుంది. పరిషత్సభా సన్నాహాలను గూర్చి, ఇతర ముఖ్యవిషయాలను గూర్చి చర్చించి, తగు నిర్ణయాలు చేయవలసి వున్నది గాన కార్యవర్గ, సలహాసంఘ సభ్యులెల్లరును దీనినే ఆహ్వానంగా భావించి, ఈ సమావేశమునకు తప్పక దయచేయ ప్రార్థన.”

సంక్రాంతికి విడుదల అయిన ఖైదీ తిరిగి అరెస్టు

ఒంగోలు, జనవరి 27—ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంలో రాజమండ్రి సెంట్రల్ జైలునుండి 12వ తేదీన విడుదల చేయబడిన వి. వెంకటసుబ్బయ్యను దొంగతనం నేరం కింద ఒంగోలు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వి. సుబ్బయ్యగారు మద్దిరాలలో 24వ తేదీని అరెస్టు చేశారు.

కృష్ణాజిల్లా కృషీకార్ లోక్ పార్టీ కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడలో జరుగుతుంది. కార్యవర్గ సభ్యులు, తాలూకా కమిటీల అధ్యక్ష కార్యదర్శులు సమావేశానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించబడుతున్నారు.

(8 వ కాలం తరువాయి)

రి. 1.50 తె. వా. సా. 5.30 గ్రామ దీపిక. 5.45 నవ్యుడి అహమ్మద్ తుమ్రీ, ద్రా. 6.30 రి. 6.40 స్థానిక ప్రకటనలు. 6.45 గ్రామ సీమ-ప్రసంగం రి. 7.0 తె. వా. 7.15 గాయకీయ - శృంగార నైషధము కావ్య పఠనం సి. సుబ్బారావు రికార్డులు. రేపటి కార్యక్రమం వాతావరణం 8.0 ఎలుగుబంటి నాటకం గురజాడ అప్పారావు ప్రసంగం-అబ్బూరి వరద రాజేశ్వరరావు. 8.15 కోతల ఉత్తరాలకు జవాబులు. 8.20 గీతావళి. 8.30 ప్రసంగం 9.0 ఆం. ఉ. వా. 9.30 కూర్పు, కాసల్ కేసింగ్ నాటిక ఉర్దూ సలామ్ మల్లీశారి 10.0 శ్యామలాదేవి బృందం. 10.30 ప్రసార సమాప్తి.

రేడియో

(ఫిబ్రవరి 2, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం. 7.0 (తె) వా. 7.15 మద్రాసు విడతలో. 7.30 మద్రాసు వలె; 8.0 ఆం. వా. మ. 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - హిందీపాఠం ఆదుర్తి కళ్యాణ్ (ప్రకృతి విద్యవ్యక్తి) ప్రసంగం శ్రీ లక్ష్మీనారాయణ. 1.0 మద్రాసు విడత 1.40 హిం. తె వా. 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం. 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు - పాశ్చాత్యుల పూర్వ రాజులు ప్రసంగం, ఏవరు కను గొన్నారు. సా. 5.30 కవిరాజు జోగారావు (రి). 6.0 సంగీత శిక్షణ. 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6.20 (రి). 6.30 గ్రామస్థుల కార్యక్రమం - తరువాత వ్యవసాయ గోష్ఠి నిర్వాహణ మద్దూరి వెంకటాచలపతి రావు ప్రకటనలు, ధరలు, వాతావరణం. 7.0 (తె) వా. 7.15 గ్రామస్థుల కార్యక్రమం - గీతావళి వి. శె వన్న. 7.30 వాద్యసమ్మేళనం. 7.45 రి. 8.0 కవి ... జోగారావు (రి). 8.30 రి. రి. కనక దుర్గ 9.0 ఆం. వా. 9.15 ప్రసంగం ఆం. 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 311.3 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం. 7.0 వాద్యసమ్మేళనం. 7.30 ఎస్ కృష్ణన్ గా. 8.0 ఆం. వా: మ. 1.0 మహారాజపురం శ్రీరంగం శివరఘుగీతం రాయప్రోలు సుబ్బారావు ప్రసిద్ధ ద్విపద కావ్యములు. సా. 1.30 రి. 1.40 హిం. వా. 1.50 రి. 4.30 రి. సా. 5.30 టి. శ్రీనివాస అయ్యంగార్ (వ. 6.0 ఆం. వా. - స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు ఆం. 6.15 కె. వి. కృష్ణన్ గా. 7.0 స్టూ రి. 7.45 తియ్యనిపాటలు. 9.0 ఆం. వా. 9.15 వివాహవ్యవస్థ నాటిక హిందీ మూలం కౌసదతీరంటి కుటుంబ కావ్య ఫోక్. 9.30 మద్రాసు విడత, 10.0 స్టూ రి. 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 270.3 మీటర్లలో ఉ. 7.0 తె వా. 7.15 వాతావరణ సూచన మ. 12.0 కార్మికుల కార్యక్రమం. 12.35 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం. 1.0 రి. 1.30 ఆం. వా. 1.40 రి. 1.50 తె వా. 2.0 నిలయ విద్వాంసులు సా. 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం. 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం సా. 6.15 రి. 6.30 గ్రామస్థుల కార్యక్రమం. 7.0 తె వా. 7.15 గ్రామస్థుల కార్యక్రమం. 7.30 సన్నిహితభావములు కాంతము. ఇతరుల ప్రసంగం - వేమన శతకము శాస్త్రి. 9.30 ఎస్ రాజ బ్రహ్మణ్యం గా. 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉ. 6.55 రి. 7.0 (తె) వా. 7.15 వి చెలప్ప గా; 7.45 నమ్మీన్ అహ్మద్ తుమ్రీ, ద్రా. 8.0 ఆం. హిం. వా. 8.40 శ్యామ సుందరి. ఖవాల్; 8.45 నమ్మీన్ అహ్మద్ షుక్లే. మ. 12.30 రి. 1.0 మహిళా సమాజం నామకరణము ప్రసంగం - కేశవరావు శాస్త్రి గీతావళి పంచముఖ కావ్యపఠనం శ్రీల పాటలు వి సరస్వతి ప్రసంగంలోని భాగములు, వంటకములు మంగళం 1.45

(మిగతా 7 వ కాలంలో)



"అభివృద్ధిని సాధించగల సంస్థ కాంగ్రెసు ఒక్కటే"

బరంపురం సభలో గోపాలరెడ్డిగారి ప్రసంగం

బరంపురం, జనవరి 28— నిన్న సాయంత్రం ఆంధ్ర భాషాభివర్ధని సమాజంలో శ్రీ నాభి జగన్నాధరావుగారి అధ్యక్షత క్రింద గొప్ప బహిరంగసభ జరిగింది. ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రస్తుత రాజకీయాలను గురించి ఉపన్యసించారు.

"20 సంవత్సరాలక్రితం నేను అప్పుడప్పుడు మీ పూరు వస్తూవుండేవాణ్ణి కాని ఒరిస్సారాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రావడం ఇదే ప్రథమం. ఆంధ్ర రాష్ట్రం సంపాదనకోసం మనం ఎంత కష్టపడ్డామో, చివరకు అది మనకు ఎలా లభించిందో మీ అందరికీ తెలిసిన విషయమే.

"వచ్చే 5,6 సంవత్సరాల్లో అనేక మార్పులు రాబోతున్నాయి. అవి మన కంటికి ప్రత్యక్షంగా తెలియవు. ఇప్పుడు ఖచ్చితంగా ఏదీ చెప్పలేము. కాంగ్రెస్ పుట్టి యిప్పటికి 69 సంవత్సరాలైంది. మనకు స్వతంత్రం తెచ్చింది. తర్వాత జమీందార్ల గొప్ప ఘనకార్యం జమీందారులను సమూలంగా లాగివేసి రైతులకు ప్రోత్సాహమిచ్చింది.

"కాంగ్రెస్ తోపాటు కమ్యూనిస్టు పార్టీకూడా పలుకుబడి సంపాదించుకొని శక్తివంతంగానే వుంది. ఏ కాంగ్రెస్ ద్వారా మనం స్వతంత్రం పొందామో ఆ కాంగ్రెస్ అంటే యిప్పుడు ప్రతివారికి అసహ్యం కలుగుతోంది. దానికి కారణం కాంగ్రెస్ చేతకానిది అయిపోవడం కాదు, దానిమీద ద్వేషభావాలు రేకెత్తించిన కమ్యూనిస్టుల అలజడే కారణం.

"గత 200 సంవత్సరాలుగా బ్రిటిష్ ప్రభుత్వంగాని, అంతకుముందున్న తురుష్క ప్రభుత్వంగాని తలపెట్టని బ్రహ్మాండమైన స్కీములను ప్రారంభించి, సిరి యిబ్బంది లేకుండాచేసి సస్యసమృద్ధిగా దేశాన్ని చెయ్యాలని చేస్తున్న ప్రయత్నాలు ఎంతో ప్రశంసనీయమైనవి."

"కాంగ్రెస్ సిద్ధాంతం అర్థం చేసుకొని ఒకసారి సింహావలోకనం చేసుకోమని కోరుతున్నాను. ఇదివరకంటే యిప్పుడు జాతిమీద హెచ్చుభారం పడింది. ఎన్నో బాధ్యతలు నామీద వున్నాయి. చాలా క్లిష్టపరిస్థితులలో నాకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంటు పదవి ఇవ్వబడింది. అది నిర్వహించగలనో లేనో నాకే తెలియదు. అనేక సమస్యలు పరిష్కారం కావలసివుంది. ఇక్కడగల రాజకీయ వాదులు చాలమంది నేను రాయవేలూరు జైలులో వున్నప్పుడు పరిచయమయ్యారు. కాని, ఆనాటి కాంగ్రెస్ చైతన్యం యీనాడు ఎక్కడా పెద్దగా కనిపించదు.

"1921, 22, 23 సంవత్సరాలల్లో దేశం, ఉత్సాహం తలుచుకుంటే, యిప్పుడు ఆనాటి కాంగ్రెసేనా యిది అనే సంశయం కలుగుతోంది.

"గతాన్ని సమీక్షచేసుకుంటూ ముందుకుపోవలసిందేగాని, నిరుత్సాహ పడవలసిన పనిలేదు. రాష్ట్రేతరాంధ్రులైన మీఅందరి సుఖదుఃఖాలలో నేను భాగస్వామిని కాగలనేగాని, మీకు నేను యిప్పుడు ఎటువంటి హామీలు యివ్వలేను. నూతన చైతన్యం మీలో అందరికి కలగాలి. ఒక వ్యక్తిగా ఎవరూ ఏపని చెయ్యలేరు. ఆనాడు కోయగూడెంలలో సైతం కాంగ్రెస్ పేరు మార్మ్రోగింది. నేడు అది సజీవంగా లేదంటే ప్రజలలో కలిగిన మార్పుకు ఆశ్చర్యం కలుగుతోంది. చాలామంది ఇంకా కాంగ్రెస్ ఎందుకుంచారండీ, ఎందుకు ఎత్తేయకూడదు అని అడుగుతూ వుంటారు. కాంగ్రెస్ సాధించిన ఘనకార్యాలు ఎన్నడూ మనం మరిచిపోకూడదు. మనకు ఉన్న అంతరాయాలన్నీ తొలగించుకున్నాము. మద్రాసు-ఆంధ్రకు గల అంతరాయాలు క్రమంగా తొలగించుకుంటున్నాము. మద్యపాన నిషేధం వుంచడమా తొలగించడమా అనేది ఒక పెద్ద సమస్యగా వుంది. ఇది ఒక కుటీర పరిశ్రమ అయిందని, దీనివల్ల ఎవరూ బాగుపడలేదని, ప్రతిఇంట సారా తయారుచేస్తోందని అంటున్నారు. కాని బాగుపడ్డవాళ్ళు లేకపోలేదు. ఎంతోమంది మార్పిస్తూనే వున్నారు. ప్రభుత్వానికి దీనివల్ల వచ్చే రాబడి పోయింది నిజమే. రాబడికోసం దేశం పాడైపోవడం కాంగ్రెస్ అభిప్రాయం కాదు. దీనివల్ల 4 కోట్లు ఆదాయం వస్తుందని అంటారు. ఇది మీకు సబబుగావుందా? ఈ కార్యక్రమం జయప్రదం కాలేదు గనుక నిషేధం తొలగించాలనడం శోచనీయం. దీని నిమిత్తమై ఒక కమిటీ వస్తోంది. కంచే చేను మేసేసినట్లు కాంగ్రెస్ వాదులే చాలామంది దీనిని బలపరచడం ఆశ్చర్యకరం.

"ఇప్పటికి 23 రాష్ట్రాలలోను కాంగ్రెసే పరిపాలం చేస్తోంది. కాంగ్రెస్ స్వార్థపరుల చేతులలో చిక్కిందని అందరూ అనుకుంటారు. నిష్పాక్షికంగా ఆలోచించుకుంటే ఇందులో నిజం ఎంతో మీకే తెలుస్తుంది. కాంగ్రెస్ చేస్తే జమీందారులకు ద్రోహం చెయ్యవచ్చు అంతేగాని మరెవ్వరికీ చెయ్యలేదు. ప్రజాస్వామికానికి వచ్చే ముప్పు మీరు ఆలోచించుకొని కాంగ్రెస్ ను నిందించండి. కాంగ్రెస్ సిద్ధాంతం చాలా మంచిది. ఆ మాత బిడ్డలమైన మనం తప్పు చేయవచ్చు అంత మాత్రంలో మాతృదేవతను నిందించడం కూడని పని. మనకు స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నో నదులకు ఆనకట్టలు కట్టబడుతున్నాయి. బ్రిడ్జీలు వేయబడుతున్నాయి. విద్యుచ్ఛక్తి సృష్టింపబడుతోంది. వీటన్నిటితో మన దేశం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధికి రాగలదు. ప్రతిపల్లెకు విద్యుచ్ఛక్తి ఇవ్వబడుతున్నది. ప్రతిచోటా రేడియో కేంద్రాలు పెట్టి ఎప్పటి సంగతులు అప్పుడు తెలుపబడుతున్నాయి. ఎన్నో కొత్త కాలేజీలు పెట్టబడుతున్నాయి. అన్నిటికీ ముఖ్యం నీరు. ఆ నీరు లేని రాయలసీమకు గతి మీరు చూస్తూనేవున్నారు. నీరున్న చోట లక్ష్మీ తాండవిస్తూ వుంటుంది. లక్ష్మితోపాటు సరస్వతి ఆ ప్రక్కనే వుండకతప్పదు. లక్ష్మీ సరస్వతులు సమానంగా తాండవించేటట్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలు తయారుచేస్తూ, సరస్వతి సకల కళలతో వికసించేటట్లు చేస్తోంది. దీని నిమిత్తం ఎన్నో కోట్లు వెచ్చించడం మంచిదో, కాదో మీరే ఆలోచించండి.

"దేశంలో మొత్తం దరిద్రం పోవడానికి మనం అందరం సహకరించాలి. ఇది వ్యక్తిగత విషయం కాదు. ఉద్రేకాలు కావలసిన పనిలేదు. కాంగ్రెస్ ను అణిచివేయాలని ఏ వ్యక్తులైనా ఏ కూడని పని చేసినా అది నెరవేరదని మరీ మరీ చెబుతున్నాను. దేశంలో ప్రజాస్వామికం కావాలో, డిక్టేటర్ షిప్ కావాలో నిర్ణయించుకోమని, మానవుడై పుట్టినందుకు స్వాతంత్ర్యం కావాలో, అక్కరలేదో నిర్ణయించుకోమని కోరుతున్నాను. ఏ సిద్ధాంతాలపైన అమెరికా, ఇంగ్లండులు ప్రజాస్వామ్యాన్ని నడుపుతున్నాయో అదే పద్ధతి మనం అవలంబిస్తున్నాము.

"నియంతృత్వం అవసరం లేకనే 60 సంవత్సరాలు పోరాడి స్వతంత్రం సంపాదించుకున్నాము. అటువంటి కాంగ్రెస్ సంస్థను యిప్పుడు దూలనాడడం ధర్మం కాదు. మనకు ఆంధ్రరాష్ట్రం వచ్చి 116 రోజులైంది. వచ్చిన ఈ రాష్ట్రంలో ప్రజాస్వామికంగా పరిపాలన జరగనిస్తారా లేక గవర్నర్ పరిపాలన క్రిందకు తెస్తారా? ఇది ఒక సమస్య. త్రివేది పరిపాలన వస్తే మనపని త్రిశంకు స్వర్గమే. మనం తలపెట్టిన ఈ స్కీములన్నీ వెనుకపడతాయి. ప్రజాస్వామ్యం అంతరింపచేసి గవర్నర్ పరిపాలనకు లోనుచెయ్యడం మంచిదికాదు. 3, 4 వందల కోట్లు ఖర్చు పెడితేగాని ఆంధ్రదేశం శక్తివంతమైంది కాజాలదు. ఈ పని ఒక్క కాంగ్రెస్ తప్ప మరోసంస్థ చేయలేదు. గనుక మీరెంతా కాంగ్రెస్ అభ్యున్నతికి పాటుపడ ప్రార్థిస్తున్నాను" సభానంతరం వెంటనే వారు ఇచ్ఛాపురంకు కారులో వెళ్ళిపోయారు.

ఈసభ అన్నిటిలోను శ్రీయుతులు ప్రహరాజు సన్యాసిరాజా, బెండి కూర్మన్న, టి ఎస్ గుప్త, ఎ నీలాద్రిరావు రెడ్డి (యం యల్ ఎ) వగైరా పాల్గొన్నారు.

పట్టణ ఆంధ్ర కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ వైశ్యరాజు నారాయణమూర్తి రాజుగారు వీటన్నిటిలోనూ పాల్గొని వారి కార్యక్రమం దివ్యంగా నెరవేర్చారు.

శ్రీ పొట్టి శ్రీరాములు ఫిలిం ప్రదర్శనకు అనుమతి నిరాకరణ

బెజవాడ గోపాలరెడ్డిగారి గౌరవార్థం స్థానిక విజయాటాకీస్ వారు తాము "పుట్టిల్లు" ఫిల్ముతోపాటుగా ప్రదర్శిస్తున్న ఆంధ్రరాష్ట్రస్థాపక, పొట్టి శ్రీరాములుగారి నిర్యాణం ఫిల్ము ప్రత్యేక ప్రదర్శనంగా చూపాలని అనుకోగా, అట్లా ప్రదర్శించడానికి వీలు లేదని, వాటిని మినహాయించి యివ్వడం వుంటే ఒక్క "పుట్టిల్లు" మాత్రమే చూపెట్టవలసిందని జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటు నిర్బంధించినట్లును, ఇందువల్ల ఆ ప్రయత్నం సినీమా అధికారులు విరమించుకున్నట్లును తెలుస్తున్నది.

'నిరాశా నిస్పృహలకు తావివ్వ తగదు'

ఒరిస్సా ఆంధ్రులకు శ్రీ గోపాలరెడ్డిగారి హితవు

బరంపురం, జనవరి 27—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కోటి వుదయం కలకత్తా మెయిల్ లో ఇచ్చటికి వచ్చారు. పట్టణ ఆంధ్ర కాంగ్రెస్ సంఘ సభ్యులు, కార్యదర్శి, పురప్రముఖులు శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ జాయింటు కార్యదర్శి శ్రీ టి ఎస్ గుప్త, ఎ నీలాద్రిరెడ్డి (ఎం ఎల్ ఏ) గార్లు స్టేషన్ వద్ద వారికి ఘనస్వాగతమిచ్చారు.

అనంతరం స్థానిక హైస్కూల్స్ ఎకాడమీ వారు, యువజన నాట్యమండలివారు శ్రీ గోపాలరెడ్డిగారిని ఆహ్వానించి సన్మాన పత్రాలను సమర్పించారు. ఎకాడమీ బృందంవారు శ్రీ గోపాలరెడ్డిగారితో కలిసి గ్రూప్ ఫొటో తీయించుకున్నారు. ఎకాడమీ బాలికలచే కొంత కాలం నాటక కచ్చేరి చేశారు. ఎకాడమీ, స్థానిక నాటక సమాజాలు, సత్యనారాయణస్వామివారి కల్యాణోత్సవాలు, త్యాగరాయ కచ్చేరీలను గూర్చి మోచర్ల సీతారామయ్యగారు తెలియజేశారు. యువజన నాట్యమండలి (బరంపురం) వారు స్వాగతపద్యాలు చదివారు.

పిమ్మట శ్రీ బి గోపాలరెడ్డిగారు క్రింది విధంగా ప్రసంగించారు.

"గత 20 సంవత్సరాల క్రితం నేను శాంతి నికేతన్ లో చదువుతున్న రోజులలో ఇక్కడికి తరుచు వస్తూపోతూ వుండేవాణి. బరంపురం ఒక విడిదిగా తలుస్తూ వుండేవాడను. ఆంధ్ర సంస్కృతి కళల పోషణ విషయంలో మీరు ఏ విషయంలోను ఇతరులకు తీసిపోరని చెప్పడానికి ప్రప్రథమంగా ఇచ్చటే వేగుచుక్క గ్రంథమండలి పుట్టింది. అపరాధ పరిశోధక నవలలు పుట్టాయి. నాటక కంపెనీలు పుట్టాయి. ఏ కార్యకలాపాలకైనా మీరు ముందంజ వేస్తున్నట్లు నేను ఎప్పటికప్పుడు గమనిస్తూనే వున్నాను.

"కాని, మీలో చాలామంది దీనంగాను, ఏదో పోగొట్టుకున్నట్లు, తల్లిలేని పిల్లల మైపోయామన్నట్లు, నిరాశలో కనిపిస్తున్నారు. అటువంటికి మీరు ఎంత మాత్రం పెట్టుకోకూడదు. ఆశాజ్యోతులు ఎప్పుడూ ప్రజ్వరిల్లుతూ వుండాల్సిందే గాని, ఇది ఆరిపోకూడదు. మీలో ఉత్సాహం తగ్గకూడదు. నిరాశ ఎంతమాత్రం పొందవద్దు. ఒరిస్సా ఆంధ్రుల గూర్చి మేము మరచిపోలేదు. ఎవరు ఎక్కడ వుండాలి, ఏ ప్రాంతాలు ఎవరివి అనే సమస్యలు తెచ్చి మీలో మీరు తగవులు పెట్టి, రెచ్చగొట్టి, ఉద్రిక్తలను గావించడం నాకు ఇష్టంలేదు. కళా ప్రియులకు ఇటువంటివి అశాంతిని కలిగిస్తాయి. నాలో కూడా అప్పుడప్పుడు రాజకీయ వాతావరణంలో నిరాశ కలుగుతూ వుండేది. కాని, గాన రసాస్వాదన గ్రోలుతూ వుంటే కొంత శాంతి కలుగుతూ వుండేది.

"కర్ణాటక సంగీతానికి ఆంధ్రదేశంలో కంటె అరవదేశంలో హెచ్చు అభిమానం, ప్రోత్సాహం కనిపిస్తుంది. త్యాగరాజులవారు చనిపోకముందు యీ కర్ణాటక సంగీతం వుండేదా, వుంటే ఏమూలలో వుండేది అనే జిజ్ఞాస నాకు కలుగుతూ వుంటుంది. దక్షిణ భారతదేశంలో పుట్టిన ఉత్కృష్టమైన వ్యక్తులలో శ్రీ త్యాగరాజు ఒకడని నేను నా బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పాను. నాకు వారియందు అటువంటి అభిమానం. ఆ కళలో అంతటి గౌరవం. ఇప్పుడు ఈ పిల్లలు ఎంతో శ్రావ్యంగా పాడారు. సంగీతంలో ఉత్తీర్ణులై డిగ్రీ పొందిన శ్రీ డి. పోలయ్య నాయుడుగారు ఈ పిల్లలకు ఎంతో ఉత్సాహంతో నేర్పుతున్నారు. ఈ ఎకాడమీకి ఎన్నో వస్తువులు కావలసినవి వున్నాయి. వాటికి ఆర్థిక సహాయం అవసరం. ప్రభుత్వం ఎప్పుడో సహాయం చేస్తుందనే ఆశ పెట్టుకోకుండా మీలో మీరే సమకూర్చి, దీనిని పైకి తీసుకురావాలి. ఈ సింహద్వారానికి ఎటువంటి దెబ్బ తగులకుండా చూడవలసిన పూచీ మీ అందరిపైన వున్నది. ఇక్కడనున్న ఆంధ్ర పెద్దలు నాయకులను చూడబోదామని వచ్చాను గాని, ఆంధ్రోద్యమ సమస్యలలో జొరబడి తగవులు పెట్టి, ఉద్రేకం రేకెత్తించడానికి గాదు.

"మీరు అంతా ఐకమత్యంగా వుండడం నాకోరిక. నాకెంతో మీరు గౌరవం చేశారు. చాలా ఆనందంగా వుంది. వయస్సుకు మించిన సంగీతంపాడి నన్ను పరవశుణ్ణి చేశారు. దక్షిణదేశ వాసులను చూచి మనం ఎన్నో నేర్చుకోవాలి. మనకు ఈ దేశం హెచ్చు పట్టుదలకలిగివున్నది. అన్ని విధాలా నూతనచైతన్యం మనం సంతరించుకోవాలి. మన కృషి ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం వచ్చింది. మిగతా ఆశలు, కోర్కెలు క్రమంగా నెరవేరుతాయనే ఆశ నాకు వుంది. మీరందరూ అట్టి ఆశతోనే వుండమని, నిరుత్సాహం దైన్యం పొందవద్దని కోరుతున్నాను."

పిమ్మట స్థానిక చిత్రకారులు శ్రీయుత ఎస్ శ్రీనివాసరావు గారు తమయింటికి తీసుకొని వెళ్ళి అచ్చట తాము, తమ శిష్య బృందం తయారుచేసిన అనేక చిత్రాలు చూపించారు. శ్రీ గోపాలరెడ్డి గారు సంతోషం ప్రకటించారు.

స్వామి విమలానంద భారతి వర్ధంతి

బందరు, జనవరి 25—25 న తేదీ సాయంకాలం శ్రీ నాగేశ్వరస్వామి ఆలయంలో శ్రీ విమలానంద స్వామి చతుర్థ వర్ధంతి మహోత్సవం జరిగింది. గాయత్రీ పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర స్వాములు అధ్యక్షత వహించారు. వేత్తగా, వక్తగా, శ్రీ సద్గురు పీఠాధిపతిగా విమలానందులు చేసిన సేవను గూర్చి శ్రీ కంభంపాటి రామమూర్తి శాస్త్రిలు గారు మున్నగు పలువురు ప్రముఖులు మాట్లాడారు.

ఆదివాసి భారత సేవక సమాజంవారు సమాజ కన్వీనర్ శ్రీ ఎస్ హాజీ ఫిరాన్ గారి అధ్యక్షతన కల్లుబావి గ్రామంలో నాలుగు బజార్లను కొత్తగా వేసిన సందర్భంలో తీయించుకొన్న ఫోటో

తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుకు ప్లానింగ్ కమిటీ మంజూరు

—మూడు దశలలో పూర్తిచేయాలని సూచన

సికింద్రాబాద్, జనవరి 30— తుంగభద్ర హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టును ప్లానింగ్ కమిషన్ మంజూరు చేసింది.

ఈ ప్రాజెక్టుకు 14 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

ఈ ప్రాజెక్టు మూడు దశలలో పూర్తి చేయబడుతుంది. దీనివల్ల లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తి కాగలదు.

కేంద్రప్రభుత్వం ఈ ప్రాజెక్టు మొదటి దశలో నిర్వహించవలసిన పనిని మంజూరు చేసింది. దీనికి మూడుకోట్ల రూపాయలు ఖర్చవుతుంది. 19 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తి అవుతుంది. ఈ డబ్బు అమెరికా సాంకేతిక సహాయ నిధినుంచి యంత్రసామగ్రి కేటాయించబడింది.

పొగాకు రైతుల మహాసభ

ఫిబ్రవరి 7వ తేదీన గుంటూరులో జరపడానికి సన్నాహం

గుంటూరు, జనవరి 30—ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సభ కార్యదర్శి శ్రీ కాచిన సుబ్బారావుగారు ఇలా ప్రకటిస్తున్నారు —

"ఫిబ్రవరి 7 వ తేదీన గుంటూరులో జరుగనున్న రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభకు తగు సన్నాహాలు చేయడానికై ఏర్పడిన ఆహ్వాన సంఘం గత రాత్రి ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జె చంద్రమౌళి గారి అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో రాష్ట్ర మహాసభలో ప్రతిపాదించవలసిన తీర్మానాల నకళ్ళు తయారు చేయబడినవి.

రాష్ట్ర మహాసభకు అధ్యక్షత వహించడానికి పార్లమెంట్ సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారిని ఆహ్వాన సంఘం ఎన్నుకున్నది. ఈ సభకు ఇండియా వాణిజ్యశాఖామంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

స్థానిక హిందూ కళాశాలలోని ఏకాదండయ్య పంతులు హాలులో ఈ మహాసభ జరుగుతుంది.

పొగాకు వ్యాపారంలో మాంద్యాన్ని తొలగించడానికి, రైతులకు ఆర్థిక సహాయం చేయడానికై కేంద్రం ఆధిపత్యాన ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పడానికి మేలురకం పొగాకు విత్తులు, ఎరువు సరఫరా చేసి, పొగాకు రైతులలో ఉత్సాహం కలిగించడానికి ఇప్పుడు నిల్వచేరివున్న పొగాకును విడుదల చేయడానికి వెంటనే తగు చర్యలు తీసికోవాలని కోరుతున్న తీర్మానాలకు రాష్ట్ర మహాసభలో ప్రతిపాదనకు ఆహ్వానసంఘం ఆమోదించింది.

ఆంధ్ర నాయకులకు, మంత్రులకు పొగాకు ఉత్పత్తి అమ్మకాలపట్ల ఆసక్తిగల పెద్దలకు, సభలకు ఆహ్వానాలు పంపించబడినవి. కనీసం పదివేలమంది రైతులైనా సభలకు హాజరు కాగలరని భావిస్తున్నాము."

శ్రీ తేతలి కామిరెడ్డిగారి సత్యాగ్రహం

తాడేపల్లిగూడెం, జనవరి 27— శ్రీ తేతలి కామిరెడ్డిగారు యాకుతోజాలనుంచి ఇక్కడి తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం చేస్తున్నారు. ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనాన్ని నిర్మూలించడానికి ఈ దీక్ష పూనినాను లంచగొండితనం రూపుమాసేవరకు తీరదని ఆయన ప్రబోధం చేస్తున్నారు.

హైదరాబాద్ లో డిప్యూటీ మంత్రులు

నేడే నియామకంపై ప్రకటన

హైదరాబాద్, జనవరి 30— శ్రీయుతులు పి హనుమంతరావు, ఎం బి గౌతం, విరూపాక్షప్ప, శ్రీనివాసరావ్ ఎకేకర్, భగవంతరావ్ గాడే మానూమా పేరు గార్లు హైదరాబాద్ ప్రభుత్వం డిప్యూటీ మంత్రులుగా నియమించబడుతారని అతి విశ్వసనీయంగా నేడు తెలుస్తున్నది.

నేడు (ఫిబ్రవరి 1 వ తేదీన) లాంఛనంగా ప్రభుత్వ ప్రకటనలు వెలువడగలవని కూడా తెలుస్తున్నది.

వీరిందరూ కాంగ్రెస్ పక్షంవారే. మానూమా పేరం తొలిమంత్రి శ్రీ గౌతం నిమ్నజాతి ప్రతినిధి. నిజాం మంత్రివర్గం ఇటీవలనే పునర్నిర్మాణం చేయబడడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

శ్రీ వరదరాజులు నాయుడుగారిపై కేసు

ఉక్కు-కంట్రోలు ఉత్తరువులు ధిక్కరించినందుకు

మద్రాసు, జనవరి 30— ఇనుము, ఉక్కు కంట్రోలు ఆర్డరు, అత్యవసర వస్తువుల సప్లయి చట్టం ధిక్కరించిన నేరానికి డాక్టర్ పి వరదరాజులునాయుడు, శ్రీ ఆర్ అద్దైక్కలం పిళ్ళై గార్లపై నేరాల పరిశీలకశాఖ పోలీసు అధికారి శ్రీ జి బలచంద్రన్ చేత చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ముందు కేసు దాఖలు చేశాడు.

గత ఏడాది జూన్ 26 నుంచి ఆగష్టు 9 వరకు మద్రాసులో జరిగిన చేనేత కుటీర పరిశ్రమల ప్రదర్శనానికిగాను కలకత్తాలోని కంట్రోలరు ఇచ్చిన కొన్ని జింకు రేకులు వగైరాల విషయంలో వీరిద్దరు ఒప్పందంలో నిబంధనలను ధిక్కరించడం జరిగిందని ఈ కేసు సారాంశం.

తమిళనాడు చేనేత కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ వరదరాజులు నాయుడుగారు ఉపాధ్యక్షులుగా చేనేత, కుటీర పరిశ్రమల ఈ ప్రదర్శనం ఏర్పాటు చేయడం జరిగింది.

ఆది ఆంధ్ర సేవాసంఘంలో వర్ధంతి సభ

మద్రాసు, జనవరి 31—ఆది ఆంధ్ర సేవాసంఘ యాజమాన్యం క్రింద నిన్న గాంధీజీ వర్ధంతి జరుపబడింది. శ్రీ యం ఆర్ తిలక్ గారు అధ్యక్షత వహించారు. తమపరి అధ్యక్షుడు ఉపన్యసిస్తూ, గాంధీజీ సిద్ధాంతాలను, ఆయన సూక్తులను మనం ముందరం తప్పనిసరిగా పాటించవలెనని అన్నారు. వి చిన్నయ్య మొదలుగువారందరు గాంధీజీ జీవిత విషయాలను గురించి మాట్లాడారు. తరువాత సంఘ కార్యదర్శి టి రాఘవులు వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగించబడింది.

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 6, 7 తేదీలలో ఏలూరులో జరుగుతుంది.

రాజధాని సమస్యపై 'విభజించి పాలించు' సూత్రం

కాంగ్రెసు నాయకులు అనుసరిస్తున్నారని శ్రీ లచ్చన్నగారి విమర్శ

బారువ, జనవరి 29—ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తున్న కృషికార్ లోక్ పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్నగారు మొన్న సాయంత్రం సరియపల్లి, రాజాపురం గ్రామాలలోను, నిన్న సోంపేటలోను బహిరంగసభలలో ఉపన్యసించారు. ఇచ్ఛాపురంలోను, సోంపేటలోను ఆయా తాలూకాలలో పార్టీ కార్యకర్తల సమావేశాలలోకూడా శ్రీ లచ్చన్నగారు పాల్గొన్నారు.

మొన్న సాయంత్రం బారువలో శ్రీ టి పున్నయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. మంత్రివర్గంనుంచి రాజీనామా చేయడంలో శ్రీ లచ్చన్నగారు ప్రదర్శించిన సాహసాన్ని ప్రశంసిస్తూ శ్రీ గంటి భోగయ్యగారు ఉపన్యసించారు.

తర్వాత శ్రీ లచ్చన్నగారు ఉపన్యసిస్తూ, తాను మంత్రివర్గంలో ఎలా చేరిందీ, తర్వాతఏర్పడిన పరిస్థితులలో రాజీనామా చేయవలసివచ్చిందీ వివరించారు. రాజధాని సమస్యపై కాంగ్రెసు పార్టీ నాయకత్వం, ప్రభుత్వం కూడా "విభజించి పాలించు" అనే సూత్రాన్ని అమలు జరుపుతున్నాయనీ వారి ప్రచారంతో ప్రజాశక్తి మోసపోరాదనీ హెచ్చరించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి విశాఖ, శ్రీకాకుళం జిల్లాల వారిని విడదీయడానికే విశాఖపట్నంలో రాజధాని ఏర్పాటు చేస్తామనే వాదం లేవదీయబడిందనీ, ఇందువల్ల నూతనాంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామిక వర్గాలమధ్య ఐక్యతకు తీవ్ర విఘాతం కలుగగలదనీ ఆయన చెప్పారు. అందుకు లోక్ పార్టీలో చేరి దానిని బలపరచాలని కోరారు.

జనవరి ఎన్నికలనాటి నుంచి శాసనసభలో లోక్ పార్టీ కార్యకలాపాలను వివరించిన పిమ్మట ఆయన ఉపన్యాసం ముగించారు.

నిన్న ఉదయం శ్రీ లచ్చన్నగారు సరియపల్లికి వెళ్ళి అచ్చట శ్రీ సెందిరి రామస్వామిగారి అధ్యక్షతన జరిగిన సభలో ఉపన్యసిస్తూ, లోక్ పార్టీ టిక్కెట్టుపై శాసనసభకు ఎన్నుకోబడిన శ్రీ ఎ నీలాద్రిరావు రెడ్డిగారి క్రమశిక్షణ రహితమైన చర్యను తీవ్రంగా విమర్శించారు.

అచ్చటినుంచి శ్రీ లచ్చన్నగారు, శ్రీ యస్ రామస్వామి, టి కృష్ణదేవరావు గార్లతో కలిసి ఇచ్ఛాపురంకు వెళ్ళారు.

అచ్చట జరిగిన తాలూకా కార్యకర్తల సమావేశంలో శ్రీ నీలాద్రిరావు రెడ్డిగారు అకస్మాత్తుగా పార్టీ నుంచి తిరిగిపోయినందుకు ఆశ్చర్యం వెలిబుచ్చబడింది. పార్టీని పటిష్ఠంగా నిర్మించడానికి తగిన కృషి చేయాలని శ్రీ లచ్చన్నగారు హెచ్చరించారు.

తర్వాత వారు రాజాపురం వెళ్ళి, బహిరంగసభలో ఉపన్యసించారు. సాయంకాలానికి సోంపేట వెళ్ళి అచ్చట శ్రీ ఎస్ రామస్వామిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ లచ్చన్నగారు ఉపన్యసిస్తూ, ప్రభుత్వం అమలు జరిపే అభ్యుదయకర విధానాలను తమ పార్టీ బలపరచగలదనీ, ప్రతీప విధానాలను ప్రతిఘటించగలదనీ స్పష్టం చేశారు.

తర్వాత సోంపేట తాలూకా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. నేడు మందసా ఏనేటు గ్రామాలలో ఆయన పర్యటిస్తున్నారు.

కస్పా జగన్నాధపురంలో స్వాగతం

శ్రీ జి లచ్చన్న (యం యల్ ఎ) శ్రీ వి.వి. రమణ (యం పి.), విశాఖ జిల్లా లోక్ పార్టీ ప్రెసిడెంటు శ్రీ డి భారతీరావు గార్లు తాము విశాఖజిల్లా పర్యటన సందర్భంలో గత 23 వ తేదిన కస్పా జగన్నాథపురం గ్రామం వెళ్ళగా అచ్చట పంచాయతీబోర్డు ప్రెసిడెంటు, యితర ప్రముఖులు గొప్పగా స్వాగతం మిచ్చారు. తర్వాత పంచాయతీ బోర్డు కార్యాలయంలో నాయకుల గౌరవార్థం టీపార్టీ విందు జరిగింది.

అచ్చటనే ప్రత్యేకంగా నిర్మింపబడిన పందిరిలో శ్రీ యస్. వెంకన్న దొరగారి అధ్యక్షతను గొప్ప బహిరంగసభ జరిగింది. లోక్ పార్టీ కార్యకలాపాలను, విధానాలను గురించి శ్రీ వి వి. రమణ, శ్రీ డి. భారతీరావు, గౌతు లచ్చన్న గార్లు ఉపన్యసించారు.

శ్రీ లచ్చన్న గారు ఉపన్యసిస్తూ, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలపై ఏదో అభిమానం వున్నట్టుగా ప్రభుత్వ పక్షంవారు చెప్పే మాటలను నమ్మరాదని హెచ్చరించారు. స్వప్రయోజనం కోసమైనా కేంద్రప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధికి కృషిచేయగలదన్నారు. ప్రభుత్వానికి విశాఖపట్నంపై నిజంగా అభిమానంవుంటే రాజధానిని విశాఖపట్నానికి తరలించాలంటూ లోగడ అసెంబ్లీలో ముందు సవరణ ఆమోదింపజేసి, ఆ తర్వాత తీర్మానంపై ఓటింగులో తటస్థంగా ఎందుకు వున్నదని ఆయన ప్రశ్నించారు. కోస్తాపైనున్న మధ్యజిల్లాల వారికి, శ్రీకాకుళం, విశాఖజిల్లాల వారికి మధ్య తగవులు పెట్టడానికి గాను ప్రభుత్వ పక్షం నాటకాలాడుతున్నదనీ, అట్టిమాయలకు ఎవరూ మోసపోరాదనీ శ్రీ లచ్చన్నగారు హెచ్చరించారు. లేకపోతే అసలు విశాఖపట్నానికి రాజధాని తెస్తామని, ఇప్పుడు తాత్కాలిక హైకోర్టు తెస్తామనవలసిన పని లేదన్నారు.

తర్వాత మంత్రివర్గంనుంచి రాజీనామా యిచ్చినందుకు శ్రీ లచ్చన్నగారి వైఖరిని సమర్థిస్తూ సభలో తీర్మానించారు. అరకలోయ రిజర్వాయర్ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పించాలనీ, మైనర్, మధ్యరకం ఇరిగేషన్ స్కీములను సత్వరంగా అమలు జరపాలని, మద్యనిషేధం రద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

యం. యన్. రాయ్ మృతికి సానుభూతి

శ్రీ గౌతు లచ్చన్నగారి జోహార్లు

బారువ, జనవరి 30—శాసనసభ కృషికార్ లోక్ పార్టీ నాయకులు, ఆంధ్ర కృషికార్ లోక్ పార్టీ ఉపాధ్యక్షులు అయిన శ్రీ గౌతు లచ్చన్నగారు క్రింది ప్రకటన చేశారు.

"మహామేధావి శ్రీ యం యన్ రాయ్ గారి మరణవార్త పత్రికలలో చూచి విచారించాను. ఆయన రాజకీయ సిద్ధాంతాలను, ఆదర్శాలను నేను ఎప్పటికప్పుడు అనుసరిస్తూ వున్నాను. ఆయన చేసిన నిర్మాణాత్మకమైన విమర్శలు, ప్రబోధించిన "హ్యూమనిజం" తత్త్వశాస్త్రము స్వదేశాన్ని గురించి, దాని సమస్యలను గురించి భారతీయులు వాస్తవిక దృష్టితో యోచించడానికి తోడ్పడినవి. రాజకీయాలలో ఆయనకుగల పాండిత్యం రాజకీయ వాఙ్మయాభివృద్ధికి, ప్రజాసేవకు ఎంతగానో దోహదం చేసింది. ఆయన మృతివల్ల భారతమాత ఒకమహామేధావి అయిన పుత్రుని కోల్పోయింది. ఆయన సతీమణికి నా హృదయపూర్వకమైన సానుభూతి అందజేస్తున్నాను."

ఇద్దరు బాలికల హత్య

పెదసందిపాడు, జనవరి 23—23 వ తేదీ సాయంత్రం ఇంటివెలి చిట్టెమ్మ (వయస్సు ఆరు ఏళ్ళు), తోకల సుబ్బమ్మ (వయస్సు పదేళ్ళు) నాగులపాడు గ్రామం నుంచి ఎనుపుకొని పెదసందిపాడు వస్తుండగా కొందరు దుండగులు బాలికలను ప్రక్కనున్న తోటల్లో చేనులోకి తీసుకు వెళ్ళి హత్యచేసి సొమ్ములను అపహరించారు. పెదసందిపాడు పోలీస్ స్టేషన్ వారు దర్యాప్తుచేసి ఆరుగురిని అరెస్టు చేసి వారివద్ద ఆ స్త్రీల సొమ్ములు స్వాధీన పరచుకున్నారు. ముద్దాయిలను రిమాండు నిమిత్తం పొన్నూరు పంపించారట.



ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
3-2-54 సంచిక 64 పేజీలు వెల 4 అణాలు
ఇందులో
వడగాలి (కథ) —శ్రీ ముద్దంశెట్టి హనుమంతరావు
వడ్లగింజలో (శ్రవ్యనాటిక) —శ్రీ ఆట్లూరి రామారావు
హద్దుమీరిన అభిమానం "స్కెచ్" —"శర్మ"
అడ్రబతుకే మధురం (కథ) —శ్రీమతి చిలుకూరి వెంకట సుబ్బమ్మ
హెలెన్ కెల్లర్, విశిష్ట ఛాయా చిత్రాలు —(ప్రమదావనం)
నవవర్షంలో నవ్యపథాలు —(చిత్రప్రభ)
ఈ వారం "బాలప్రభ" ప్రత్యేకత — రింగణా జిత్తులు — వ్యంగ్య చిత్రావళి
చివరి పేజీ గేయం' — "బ్రతక్కు
ఇంకా వర్ణ, రేఖ, వ్యంగ్య, సిల్హౌట్, పేపర్ కటింగ్, ఛాయా చిత్రాలు, బాలలకు కథలు, పెద్దలకు కథలు, నవ్వుపువ్వులు, తెలుపు-నలుపు సీరియల్. 'స్వర్గానికి నిచ్చెన' పెద్దకథ, ఇంకెన్నో ఆకర్షణలు



Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 28
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: మంగళవారం
2-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807786

SARASWATA NIKETANAM VETAPALEM

పశ్చిమ టిబెట్‌లో మొదటి బ్యాంకి

ఆల్మోరా, జనవరి 31—టిబెట్ చరిత్రలో మొట్టమొదటగా ఒక బ్యాంకి నెలకొల్పబడింది. పశ్చిమ టిబెట్ రాజధాని గార్‌టాక్‌లో చైనా ఎక్స్ఛేంజి బ్యాంకి ఒక కార్యాలయాన్ని నెలకొల్పింది. భారతీయ వర్తకులకు కరెన్సీ మారకం విషయంలో ఇది అన్ని సౌకర్యాలు చేకూర్చగలదు.

దుర్భిక్ష ప్రాంతాలలో ప్రాజెక్టుల నిర్మాణానికి మరి 2 కోట్ల సహాయం

అవసరం కాగలదని తాము కేంద్రాన్ని కోరుతున్నట్టు ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రకటన

9 జిల్లాలకు 28 ఇరిగేషన్ ప్రాజెక్టులు సిద్ధపరిచారట

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 1—

పంచవర్ష ప్రణాళికలో దుర్భిక్ష ప్రాంతాల సముద్ధరణ కార్యక్రమం కింద శ్రీకాకుళం జిల్లాలో 5, విశాఖపట్నం జిల్లాలో 6, తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి గుంటూరు జిల్లాలలో ఒక్కొక్కటి, నెల్లూరు జిల్లాలో 3, చిత్తూరు జిల్లాలో 4, కడప జిల్లాలో 5, అనంతపురం జిల్లాలో 2, మొత్తం 28 మధ్యరకం ఇరిగేషన్ పథకాలను అమలుజరపాలని ఆంధ్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌ను కోరినదని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు నేడు పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు

997 లక్షల 67 వేల రూపాయలు ఖర్చు కాగల ఈ ప్రణాళికల కింద 2 లక్షల 4 వేల ఎకరాలు కొత్తగా సాగు లోనికి రాగలవని, సాగులోవున్న 49 153 ఎకరాలకు సహాయం జరుగగలదని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు

ఈ 28 పథకాలను పంచవర్ష ప్రణాళిక గడువులో పూర్తి చేయడానికి అనుగుణంగా ఈ ఏడాది, 1953 1954 కి 8 లక్షలు, 1954-55 లో 371 లక్షల 57 వేల రూపాయలు, 1955-56 లో 395 లక్షల 87 వేల రూపాయలు ఖర్చు చేయాలన్న ఆలోచన జరిగినదని వివరించాయి కూడా (జిల్లాలవారిగా ఆయా ప్రాజెక్టుల వివరాలు కిందిపట్టికలో పేర్కొనబడినవి)

తరుచు క్షామబాధకు గురిఅవుతున్న ప్రాంతాలలో శాశ్వతమైన అభివృద్ధి పనుల [illegible] రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్‌వారు 40 కోట్లు ప్రత్యేకించారు. దీనిలో 5 కోట్ల రూపాయలను వచ్చే మూడు సంవత్సరాలలోను ఖర్చు చేయడానికి గాను ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించడం జరిగింది.

ఈ 5 కోట్లను ఖర్చు చేయడానికిగాను ఈ 28 మధ్యరకం ఇరిగేషన్ ప్రణాళికలను ఆంధ్ర ప్రభుత్వం తయారుచేసి, రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 5 కోట్లు కాక 7 కోట్ల వరకు సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినదని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు చెప్పారు.

దుర్భిక్ష ప్రాంతాలలో అమలు జరగనున్న ఈ పథకాల ఖర్చులో సగం గ్రాంటు గాను మిగిలిన సగం [illegible] అప్పుగాను ఇవ్వాలని కేంద్రాన్ని కోరా[illegible]

ప్రణాళికల వివరాలు

(అంకెలు లక్షల రూపాయలలో)

ప్రణాళిక పేరు (జిల్లాల వారీగా)	అంచనా వేసిన ఖర్చు	ఖర్చుల వివరాలు 1953-54	1954-55	1955-56
శ్రీకాకుళం:				
1 నాగావళి కుడికాల్వ	13 50	1·00	6 00	6 50
2 వేగవతి ఆనకట్ట	12 82	1 00	5·00	6 ·2
3 సీతానగరం ఆనకట్ట	10 00	1·00	4 00	5 00
4 నారాయణపురం ఆనకట్ట	31 13	....	10 00	21 13
5 బహుదా ఆనకట్ట (ఇచ్ఛాపురం తాలూకాలో)	12 00	....	8·00	4 00
విశాఖపట్నం:				
6 తాండవ రిజర్వాయరు (కొక్కిరాపల్లి పాలెంవద్ద)	60 00	....	20 00	20 00
7 వరాహ రిజర్వాయరు (కల్యాణ పులవ వద్ద)	10 00	....	7·00	3 00
8 కొండకొండ స్కీము (రాయివాడ వద్ద శారద రిజర్వాయరు,	36 00	....	10 00	26·00
9 మహేంద్రగెడ్డ స్కీము	2 00	....	1 00	1 00
10 సురంపాలెంగెడ్డ స్కీము	3 00		2 00	1 00
11 గంభీరాంగెడ్డ స్కీము	8 10	1·00	5 00	2 10
తూర్పు గోదావరి:				
12 పుష్పోత్తంపట్నం స్కీము (తొర్రిగెడ్డ పంపింగ్)	26 00	....	5·00	21 00
పశ్చిమ గోదావరి:				
13 బండకట్టు స్కీము	5 00	....	3 00	2·00
నెల్లూరు జిల్లా —				
14 నక్కలగండి రిజర్వాయరు	11 90	1 00	5 00	5 90
15 పాలేరు	7 80	.. .	4 00	3 80
16 ఉప్పుటేరు దిగువ ఆనకట్ట	7 50	....	4.00	3 50
గుంటూరు జిల్లా —				
17. గుండ్లకమ్మ ప్రాజెక్టు	180 00	....	1.00	1 00
చిత్తూరు జిల్లా :—				
18 బాహుదా ప్రణాళిక (నిమ్మనపల్లి చింతపర్తి వద్ద ఆనకట్టలు)	26 00	....	10 00	16 00
19 కాలంగి నది స్కీము (అంజూరు గ్రామం వద్ద)	9 00	....	4 00	5 00
20 మల్లిమడుగు ఆనకట్ట	5 00	....	5 00	...
21 పిడ్డలగండి స్కీము	1 25	....	1 25	....
కడప జిల్లా —				
22 దిగువ సగిలేరు	44 73	0 73	20 00	24 00
23 పింఛండి రిజర్వాయరు	24 00	.. .	10 00	14 00
24 బుడ్డమ్మ చెరువు	4 79	1 00	3 79	..
25 పెదిగల్లు ప్రాజెక్టు	40 00	..	8·00	8 00
26 కె. సి. కాల్వ మరమ్మత్తు	390 00	....	200 00	190·00
అనంతపురం జిల్లా:				
27 చిన్న రాయుస్వామి గుడి (హాజెకు)	14 12	1 00	8 00	5 12
28 విద్యారణ్యస్వామి చెరువు	2 03	0 50	1 53	
	997 67	8 23	371 57	395 87

నందికొండ ప్రాజెక్టు నిర్మాణం

నేమీ హామీయివ్వలేను

ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 1—నందికొండ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించబడుతుందా, లేదా అనే విషయమై తాను ఏమీ హామీ యివ్వజాలనని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఈ దిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వక్కాణించారు.

అది హైదరాబాదు ప్రభుత్వంతో కూడా కలిసి అమలుపరచవలసిన సమష్టి ప్రణాళిక అని, ఇందుకు సంబంధించిన వివరాలు త్వరలోనే ఇండియా ప్రభుత్వానికి పంపబడగలవని ఆయన అన్నారు.

ఈ ప్రణాళికకు సంబంధించిన కుడి పార్శ్వ వివరాలు-సిద్ధమైనవా అనే ప్రశ్నకు బదులు చెబుతూ, ఇంజనీర్లను అడిగి తెలుసుకుంటేగాని ఆ విషయం చెప్పలేనని ముఖ్యమంత్రి అన్నారు.

పంచవర్ష ప్రణాళికలో చేర్చతగ్గ ప్రాజెక్టులను గురించి ఢిల్లీలో యిదివరకే కొన్ని ప్రాథమిక చర్చలు జరిగినవని, ఇండియా ప్రభుత్వం అప్పుడు తెలిపిన కొన్ని షరతులను పాటించడానికి తాము ప్రయత్నిస్తున్నామని [illegible] ముఖ్యమంత్రి [illegible].

నందికొండ ప్రాజెక్టువల్ల సాగులోకి రాగల ఆయకట్టును గురించి, ప్రభుత్వానికి లభించగల రాబడిని గురించి, యితర [illegible] ప్లానింగ్ కమిషన్ కోరిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే శ్రీ ప్రకాశంగారు వివరంగా చెప్పారు.

పెద్ద ప్రాజెక్టులు

పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి కొన్ని ప్రాంతీయమైన అరడజను పెద్ద ప్రాజెక్టులను ప్లానింగ్ కమిషన్‌కు ఆంధ్ర ప్రభుత్వం అందజేసిందని కూడా ముఖ్యమంత్రి చెప్పారు. ఆ ప్రాజెక్టుల వివరాలు ఇవి—

నందికొండ (గుంటూరు), గండికోట (కడప), సిద్ధేశ్వరం (కర్నూలు), పులిచింతల (కృష్ణా), సోమశిల (నెల్లూరు), వంశధార (శ్రీకాకుళం)

ఇటీవలే మరికొన్ని ప్రణాళికలను కూడా కేంద్రానికి పంపించగలమని తెలియజేశారు.

వీటిలో ఏది ముందో ఏది వెనుకో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగినదా అన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ ముందుగా వీటిని ప్లానింగ్ కమిషన్ ఆమోదించడం జరిగిన తరువాతనే వాటి ముందు వెనుకలు నిర్ణయింపవలసిన సమయం వస్తుందని అన్నారు. పంచవర్ష ప్రణాళిక ఆరంభమైనప్పుడు ఈ యీ రంగంలో లేనందువల్ల విభజన వ్యవహారాలవల్ల [illegible] కొంత వెనుకబడినప్పటికీ [illegible] ఇప్పుడు ముందు [illegible] ప్రణాళికల ఎన్నింటినో [illegible] తెలియజేశారు

బంజరు భూముల పంపకం

శాసనసభలో బిల్లు రాగలదని

ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 1—భూమిలేని పేదలకు బంజరు భూములను పంచే విషయంలో ప్రాథమిక ఏర్పాట్లు పూర్తి చేయబడినవి. ఈ సందర్భంలో ప్రభుత్వం త్వరలో ఒక బిల్లు తేగలదని శాసనసభ్యుల గోష్ఠిలో ముఖ్యమంత్రి వెల్లడించారు.

[illegible] ఈ బిల్లు వచ్చే అసెంబ్లీ సమావేశంలోనే [illegible], ఈ బంజరు భూముల సమస్య చాలా పెద్ద సమస్య కాబట్టి [illegible] సాధ్యమైనంత త్వరలో [illegible] ఆయన అన్నారు

ఆస్తి-అప్పుల పంపిణీ

కర్నూలు, ఫిబ్రవరి 1—ఇది చాలా పెద్ద సమస్య దాని పరిష్కారానికి మేము [illegible] అవసరమైన చర్యలన్నింటినీ తీసుకొంటున్నాము" అని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు [illegible] ఆంధ్ర రాష్ట్రాల మధ్య ఆస్తి-అప్పుల [illegible] చెప్పారు.

తోడేలు పెంచిన పిల్లవాడు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) లక్నో, ఫిబ్రవరి 1—స్థానిక బలరాంపూర్ ఆస్పత్రిలో, జనవరి 17 న చేర్చబడిన ఎనిమిదేండ్ల వింత బాలుని చూడడానికి ప్రజలు ప్రతిరోజూ తండోపతండాలుగా వస్తున్నారు. ఆనాడు చార్‌బాగ్ రైల్వే జంక్షన్‌లో ఒక ట్రెయిన్‌లో మూడవ తరగతి పెట్టెలో వుండగా ఈ బాలుని తొలిసారిగా కనుగొన్నారు.

రైలుపెట్టెలో దుప్పటి కప్పుకొని పడుకొని వున్న ఈ బాలుని చూసిన రైల్వే కూలీలు అతని చేష్టలు మనుష్యుల చేష్టలవలె లేనందున విస్మయాశ్చర్య చకితులైనారు. మనుష్యులను చూడడంతోనే అతను గుర్రుమని వింత ధ్వనిచేశాడు చుట్టూ జనం ఇంకా ఎక్కువగా చేరగానే రెండు చేతులతోను కనులు మూసి వేసుకున్నాడు

ఈ బుడుతని వొంటి మీద అనేక చోట్ల ఇనుపవూచలు కాల్చి పెట్టిన వాతలు వున్నవి. బహుశా ఇతడిని మచ్చిక చేసుకోడానికి ఎవరో వేటకాండ్రు ఈ వాతలను పెట్టి, మనుష్య సంపర్కాన్ని పూర్తిగా కోసి ఎంతకు ఒక దారికి రానందున నిస్పృహచెంది ఇతడిని ఆ ట్రెయిన్‌లో వదలి వెళ్ళిపోయి వుంటారని ఊహించబడుతున్నది.

మొదట ఆస్పత్రి అధికారులకు ఇతడిని ఏమి చెయ్యాలో తోచలేదు కాని, ప్రజలు విపరీతమైన ఆసక్తి ప్రదర్శిస్తున్నందున ఇతడిని ఆస్పత్రిలోనే వుంచి, మనిషిని చెయ్యడానికి, ఇతని సంగతేమో పరీక్షించి తెల్పడానికి నిశ్చయించుకున్నారు

ఇతడిని తిరిగి మనుష్యునిగా చేయడానికి తొలి చర్యగా వారు ముందు ఇతడికి నున్నగా గుండు చేయించి, గోళ్ళను కత్తిరించారు. మొదట ఇతడు ఈ చర్యలను ప్రతిఘటించాడు గాని, తరువాత ప్రయోజనం లేదన్నట్లు వారి యిష్టం వచ్చినట్టు చేసుకోనీ అని వూరుకున్నాడు. మొదట ఇతను పచ్చిమాంసం తప్ప వేరేమీ తినేవాడు కాదు గాని, క్రమంగా పాలు, ఉడకబెట్టిన మాంసం తినుకోడానికి అలవాటుపడ్డాడు ఇప్పుడితడికి ఉడకబెట్టిన మాంసం కొంచెం ఉప్పు కలిపి పెడుతున్నారు. [illegible]

ఇతడిని శిశువుగా వున్నప్పుడు ఒక నక్క ఎత్తుకుపోయి [illegible] అని చెప్పబడుతున్నది. [illegible] ఒక ఆడ తోడేలు పెంచి వుంటుందని వీరు అభిప్రాయపడుతున్నారు. [illegible] తోడేళ్ళు పిల్లలను పెంచి [illegible] మనుష్యుల బిడ్డలను చంపి తిని వేస్తాయనీ ఆయన వివరిస్తున్నారు.

[illegible] లక్నో విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర శాఖాధ్యక్షుడు ప్రొఫెసర్ కాళీ ప్రసాద్ నాయకత్వం కింద ఒక పరిశోధకుల జట్టు మనస్తత్వ శాస్త్రవిధానాల ద్వారా ఇతడిని మళ్ళీ మనిషిగా చేయడానికి ప్రయత్నించగలదని తెలుస్తున్నది వీరు ఈ బుడుతని నడకను చేష్టలను పరీక్షించి, ఇతడిలో మానవ లక్షణాలను, బుద్ధి, జ్ఞాపకశక్తిని వికసింపజేయడానికి ప్రయత్నిస్తారట

కోట్లాది గ్రామీణులకై చౌకగా గృహ నిర్మాణం

ఇండియాను యెదుర్కొంటున్న సమస్యపై ఆగ్నేయాసియా ప్రాంతీయ మహాసభలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—తక్కువ ఖర్చుతో ఎక్కువ సుందరంగాను, సుకరంగాను వుండేటట్లు గృహనిర్మాణం చెయ్యడం అవసరమని, ప్రజల జీవిత పరిస్థితులకు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కూడా గృహాలు వుండాలని ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ వక్కాణించారు.

అంతర్జాతీయ గృహనిర్మాణ సంస్థల సమాఖ్య తాలూకు ఆగ్నేయాసియా ప్రాంతీయ మహాసభను పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తూ కోట్లాది ప్రజల నిమిత్తం గృహనిర్మాణం చెయ్యవలసి వున్నదని, బ్రహ్మాండమైన సుందరభవనాలను నిర్మించడం ఇప్పుడు మన శక్యంకాదని, అయితే జాతుల లేదా తెగల విశిష్ట వ్యక్తిత్వం వ్యక్తమయ్యేటట్టు యిళ్ళను నిర్మించాలని అన్నారు.

[illegible] సభకు హాజరైనారు పండిట్ నెహ్రూ యింకా యిలా అన్నారు:—

"సౌందర్యాన్ని డబ్బుతో మూటకట్టలేము ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టిన సందర్భాలలో నిర్మాణం వికారంగా తయారవడం కూడా కద్దు. డబ్బు బాగా వున్నవారు ఎక్కువ డబ్బు ఖర్చు పెడితే భవనాలు ఎక్కువ సుందరంగా వుంటాయని భ్రమలో పడిపోతూ వుంటారు నిజానికి ఇంతటి డబ్బు వ్యర్థం చెయ్యబడ్డ భవనాల కంటె సామాన్య కుటీరమే ఒకొక్కప్పుడు సుందరంగా వుండవచ్చు"

జయపుర నగరాన్ని, మరి పెక్కు సుందర భవనాలను, న్యూఢిల్లీలోని "జంతర్ మంతర్"ను నిర్మించిన మహారాజా జయ్‌సింగ్‌కు పండిట్ నెహ్రూ జోహార్లు అర్పించారు.

ఇండియాలోని గృహనిర్మాణ సమస్యను గురించి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"[illegible] కోట్లాది ప్రజలకు గృహాలను నిర్మించాలి. వారు ప్రస్తుతం ఏదో గుడిసెలలో నివసిస్తున్నారు. గట్టిగా వర్షాలు కురిస్తే అవి కొట్టుకుపోతాయి. ఇది ఒక బ్రహ్మాండమైన సమస్య. సమగ్రంగా ఆలోచిస్తే మాత్రం దీనిని సులభంగా పరిష్కరించవచ్చు. మనం ఎక్కువగా యిళ్ళు కట్టవలసివుంది. గ్రామీణుల నిమిత్తం పారిశ్రామిక కార్మికుల నిమిత్తం మనం ప్రధానంగా యిళ్ళు కట్టవలసివున్నది. అందుకనే, తక్కువ ఖర్చుతో నిర్మించబడగల గృహాల ప్రదర్శనం యిక్కడ ఏర్పాటు చెయ్యబడింది.

"ప్లానింగ్" అనే విషయంగురించి కొంత అస్పష్టంగానే అయినప్పటికీ మన గ్రామాలలో కూడా ప్రచారం జరగడం ముదావహం మనం త్వరలోనే ద్వితీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించబోతున్నాం. ఈ తడవ పంచాయత్‌లే తమ తమ ప్రాంతాల అవసరాలను గురించి రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయవలసి వుంటుంది రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలకు తెలియజేస్తాయన్నమాట

ఈ 'ప్లానింగ్'లో గృహ నిర్మాణం, టౌన్ ప్లానింగ్ ముఖ్యమైన భాగాలు అయితే యితర ప్రాంతాలనుంచి తాము తెలిసికోవలసిన విషయాలు కూడా చాలా వున్నవి ఈ సమస్యలను గురించి యితర దేశాలు మాకంటె ఎక్కువ పరిశీలన జరిపాయి అయితే, యితర దేశాల పద్ధతులను అవలంబించేటప్పుడు, మన దేశ పరిస్థితులను మాత్రం దృష్టిలో పెట్టుకోవాలి [illegible]

"ఒక విధంగా మోస్తే ఆగ్నేయాసియా దేశాల సమస్యలన్నీ ఒక్కటేనని చెప్పవచ్చు. కాబట్టి తమ తమ పరిస్థితులనుబట్టి సంప్రదాయాలనుబట్టి కొన్ని తేడాలుంటే వుండవచ్చు. అయినా, మనం సహకరించుకుంటూ యీ సమస్యను పరిష్కరించవచ్చు."

గృహనిర్మాణ సంస్థల అంతర్జాతీయ సమాఖ్య అధ్యక్షుడు సర్ జార్జి ఎల్ పెప్లర్ మహాసభకు అధ్యక్షత వహించారు. [illegible] దేశాలనుంచి వచ్చిన డెలిగేటులకూ సభలో [illegible] స్వాగతం [illegible].

ప్రాంతీయంలో ఇండియా "టౌన్ ప్లానర్స్" సంస్థ అధ్యక్షుడు మిస్టర్ ఎమ్ ఫైజుద్దీన్ డెలిగేటులకు స్వాగతమిస్తూ, [illegible] గృహ వసతి కూడా కల్పించవలసినంత అవసరమని, తక్కువ ఆదాయం గల వర్గాల నిమిత్తం గృహనిర్మాణం చెయ్యడం కేవలం ప్రభుత్వానికి కర్తవ్యమని అన్నారు.

సర్ జార్జి ఎల్ పెప్లర్ పండిట్ నెహ్రూ మహాసభ ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా ఆహ్వానిస్తూ "టౌన్ ప్లానింగ్"ను [illegible] వుండాలని అన్నారు

[illegible] తెలిపారు.

రికార్డులు-ప్రభుత్వ పూర్వానుభవాల సంపుటాలు

పరిపాలన సమర్థంగా కొనసాగడంలో అవి తోడ్పడగలవని ప్రొఫెసర్ కబీర్ వివరణ

సికిందరాబాదు, ఫిబ్రవరి 1—నేడిక్కడ ప్రారంభమైన ఇండియన్ హిస్టారికల్ రికార్డ్స్ కమిషన్ 30వ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించిన ఇండియా ప్రభుత్వం విద్యాశాఖా కార్యదర్శి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ పరిపాలకులకు, చారిత్రకాధారాల సంరక్షకులకు పరస్పరం సహకారం అవసరమని నొక్కి వక్కాణించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

"చారిత్రకాధారాలు (రికార్డులు) ప్రభుత్వ జ్ఞాపకశక్తి అనదగినవి [illegible] చారిత్రకాధారాలు అవసరం. ఈ ఆధారాలు లేకపోతే ప్రభుత్వ సంపదలు [illegible]

[illegible] చారిత్రకాధారాలను [illegible] అవసరం. చారిత్రకాధారాలను [illegible]

ధ్రువపరచడానికి, ప్రదర్శించడానికి తగిన సిబ్బంది వున్నప్పుడే నిపుణులు సక్రమంగా తమ కర్తవ్యం నిర్వహించడం సంభవిస్తుంది. [illegible] ప్రభుత్వం [illegible] కార్యాలయాలు మాపవలసి వుంది"

ఆంధ్రలో ఖైదీల విడుదల

ఇంతవరకు 6,012 మంది

కర్నూలు, ఫిబ్రవరి 1—ఆంధ్ర రాష్ట్ర స్థాపనకు సంతోష చిహ్నంగా ఆంధ్ర ప్రభుత్వం చేసిన ఉత్తరువు ప్రకారం 6,012 మంది ఖైదీలు విడుదల చేయబడినారని నేడు ముఖ్యమంత్రి శ్రీ టి ప్రకాశం గారు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో అన్నారు

కేంద్ర ప్రభుత్వం చట్టంక్రింద శిక్షింపబడిన ఖైదీల విడుదలకు జనవరి 27 న తేదీన యూనియన్ ప్రభుత్వం నుంచి ఉత్తరువులు వచ్చాయని, కాగా ఈ నాటికి ఖైదీలందరి విడుదల జరిగివుంటుందని ఆయన అన్నారు.

రుమేనియాలో కరెన్సీ విలువ పెంపు

వియన్నా, జనవరి 31—రుమేనియా కరెన్సీ విలువ [illegible] బుఖారెస్ట్ రేడియో ప్రకటించింది [illegible]

"వారే మా పార్టీలో చేరండి"

పండిట్ జవాహర్‌లాల్‌కు శ్రీ జయప్రకాశ్ ఆహ్వానం

మధుబాణి, జనవరి 30—కాంగ్రెసులో వుండి వైదొలగినవారందరు తిరిగి కాంగ్రెసులో చేరాలని పండిట్ నెహ్రూ ఆహ్వానించిన విషయమై ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వ్యాఖ్యానిస్తూ, సోషలిజం తమ ఆశయమని పండిట్ నెహ్రూ కాంగ్రెసులో ప్రకటించారు. [illegible] ప్రజా సోషలిస్టు పార్టీలో చేరడం మంచిదని పేర్కొన్నారు.

కాంగ్రెసును పునరుద్ధరించే కార్యక్రమంలో పండిట్ నెహ్రూ విజయం పొందలేరు కాంగ్రెసులో వుండి ఆయన సోషలిజం సాధించలేరని కూడ శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

గడచిన ఏడు సంవత్సరాలలోను సోషలిజం స్థాపనకు [illegible] పండిట్ నెహ్రూ [illegible] లేదని, ఆయన ఎటువంటి సోషలిస్టు [illegible] శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

ఆగాఖాన్‌కు ప్లాటినమ్ తులాభారం

15 ఔన్సులతోనే సరిపెట్టగలరట

కరాచీ, జనవరి 31—ఆగాఖాన్‌ను ప్లాటినమ్‌తో తూకం వేయడం రేపటి లాంఛన 'ప్రాయంగానే' జరుగుతున్నది. ప్రతి 14 పౌనులకు ఒక ఔన్సు ప్లాటినమ్ మాత్రమే తూకానికి ఉపయోగించబడుతుంది. 14 పౌనులకు ఒక ఔన్సు [illegible] విధంగా త్రాసు తయారుచేయబడింది. ఆగాఖాన్ బరువు మొత్తం 206 పౌనులు 15 ఔన్సుల ప్లాటినమ్ మాత్రమే సరిపోతుంది

విదేశ ద్రవ్య మారకంపై నిషేధాల దృష్ట్యా ఇన్సూరెన్సు ప్రీమియం [illegible] తగ్గించుకోడానికి ఈ విధంగా తులాభారాన్ని జరపడానికి ఆగాఖాన్ నిర్ణయించినట్లు ఆ సంఘం [illegible] అన్నారు.

ఇండో-చైనా యుద్ధం

పెక్కు రంగాలలో తీవ్ర సంఘర్షణ

పారిస్, జనవరి 31—ఇండో-చైనాలో పెక్కు ప్రాంతాలలో తీవ్రమైన పోరాటాలు చెలరేగాయి. టోంకిన్ దిగువ భాగంలో పోరాటం [illegible] సాగింది [illegible] ఈ ప్రాంతాలలో ఫ్రెంచి వారి [illegible]

[illegible]

రష్యన్ పంచవర్ష ప్రణాళిక ఫలితాలు

లండన్, జనవరి 31—సోవియట్ రష్యాలో జరుగుతున్న పంచవర్ష ప్రణాళిక [illegible] 1953 లో అనుకున్న దానికంటె నూటికి [illegible] ప్రకటించబడింది

లండన్, జనవరి 30—సోవియట్ యూనియన్‌లో [illegible] నూటికి 99 [illegible] ప్రకటించారు

లండన్, జనవరి 30—సోవియట్ యూనియన్‌లో [illegible] "టాస్" వార్తా సంస్థ ప్రకటించింది

[illegible]

Solo BRAND
శ్రేష్ఠమైన స్త్రీల్లం
మిల్కు పౌడరు (పోలండ్)
ధరలు తగ్గింపబడినవి
నాణ్యత గ్యారంటీ
పాలపౌడి (ప్రతిరకం డబ్ నన్ను)
వేయబడి మిల్కు ... అధి
కారులచే పరిశీలింపబడి, ఎగుమతి
చేసేముందు నాణ్యతకు ఆఫీసు యొక్క
సర్టిఫికేటు ... ఇవ్వబడును
విక్రయములకు :
బాంబే స్టోర్సు
... మద్రాసు-5
Grams HOSIERY Phone 8325

భారత్ మింట్ (టాం టర్మినస్ వద్ద)
వినోదా వారి 'దేవదాసు' చిత్రం
... నాగేశ్వరరావు సావిత్రి,
లలిత, C S R ఆంజనేయులు, రంగారావు,
రోజూ 3 ఆటలు
మ 3.15, సా 6.15 రా 9.45 గంటలకు

ఫిబ్రవరి 2 శుక్రవారం
విజయనామ సంవత్సర
పుష్య బహుళ చతుర్దశి
రా 11.43 ఘటికలవరకు
ఉత్తరాషాఢ రా 4.35 ఘటికలవరకు
వర్జ్యం ఉ 10.24 నుంచి 11.59 ఘటికలు

విజయవాడ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

సబ్-కలెక్టర్ చే నేడే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 1—విజయవాడ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ టి వి యస్ చలపతిరావు గారిపట్ల అవిశ్వాసం ప్రకటించే తీర్మానాన్ని గురించి చర్చించేనిమిత్తం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చెయ్యవలసిందిగా విజయవాడ సబ్-కలెక్టర్ శ్రీ యల్ ... 36 మంది మునిసిపల్ కౌన్సిలర్లు విజ్ఞప్తి ... చేశారు.

... [illegible] ...

మునిసిపల్ కౌన్సిల్ సభ్యుల సంఖ్య మొత్తం 36 వారిలో 22 మంది అవిశ్వాస తీర్మానం మీద సంతకాలు ... సబ్-కలెక్టర్ ... కౌన్సిల్‌లోని పార్టీల బలాబలాలు ప్రస్తుతం ఇలా వున్నవి:

కాంగ్రెస్ 14; పి యస్. పి: 12; కమ్యూనిస్టులు: 10.

... శ్రీ చలపతిరావు గారు చైర్మన్ గా ఎన్నుకోబడ్డారు ... కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ...

ఇప్పుడు డాక్టర్ చలపతిరావు గారిని పదవ్యుతుని చెయ్యడానికి కమ్యూనిస్టు పార్టీని కూడా కాంగ్రెస్ కూడగట్టుకొంది.

చెన్న రాష్ట్రంలోని మునిసిపల్ చైర్మన్ల ... ఒక మునిసిపాలిటీ ... కార్యదక్షిగా వ్యవహరిస్తున్నారు.

ఈయన చైర్మన్‌గా ఎన్నుకోబడ్డం ఇది రెండవ సారి

తాలూకా బోర్డుల పునరుద్ధరణ

ఆంధ్ర ముఖ్యమంత్రి సూచన

కర్నూలు, ఫిబ్రవరి 1— తాలూకా బోర్డుల పునరుద్ధరణను గురించి జిల్లా బోర్డుల ప్రతినిధుల్ని గురించి ఆంధ్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఆలోచించనున్నదని ముఖ్యమంత్రి శ్రీ టి ప్రకాశం గారు నేడు విలేకరుల గోష్టిలో సూచించారు.

ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ ఈ విషయమై తాను ఏమి చేయబోయేదీ ఇప్పుడే చెప్పజాలనని ఇప్పుడు ఒక ప్రతిపాదనను గురించి అప్పుడే తెలియజేయ వీలుపడదని, ప్రతివారిని గురించి తగు సమయంలో ఏది నిర్ణయం చేయగలమని అయన అన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం ఆహార విధానం

మార్పు సంభవమట

కర్నూలు ఫిబ్రవరి 1— ఆంధ్ర ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న ఆహార విధానంలో మార్పు సంభవమని, ఈ విషయమై ఫిబ్రవరి 4 వ తేదీని జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఒకనిర్ణయం జరుగుతుందని తెలుస్తున్నది.

ఈ విషయమై ప్రశ్నించగా, మంత్రి వర్గ సమావేశంలో ... ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం ... విలేకరులకు తెలియజేశారు.

ఆంధ్రప్రభ
1951 ఫిబ్రవరి 2 శుక్రవారం

ప్రజాస్వామ్యాలు: ప్రాయోపవేశాలు

మద్యనిషేధాన్ని తొలగించినా సడలించినా మార్చి 5 వ తేదీనుంచి తాము ప్రాయోపవేశదీక్ష ప్రారంభిస్తామని స్వామి సీతారామ్ ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి పేర ఒక లేఖ ప్రాశారంట. బడ్జెట్టు లోటును సరిక్రమ్మకొనడానికి మద్యనిషేధాన్ని రద్దు చేయాలని నిర్ణయించుకొని దాన్ని అమలు జరిపే నిమిత్తమే ప్రభుత్వం రామమూర్తి కమిటీని నియమించిందని కూడా స్వామివారు ఈ లేఖలో పేర్కొన్నారట.

కొన్ని కొన్ని విషయాలలో దృఢవిశ్వాసాలు గలవారు స్వామివారు. వాటికోసం అవసరమైతే ప్రాయోపవేశ దీక్షకైనా సంకోచించరు. ఈ సంగతి ఇదివరకే రెండు, మూడు సార్లు నిరూపించారు. ఆంధ్రరాష్ట్ర సాధనకై వారు గుంటూరులో చేసిన నిరాహార దీక్షను ఆంధ్రజాతి ఎన్నటికీ మరిచిపోలేదు.

కాని మద్యనిషేధం పోడి గింపు, లేదా సడలింపు అనే సమస్య సందర్భంలో ప్రాయోపవేశసంకల్పం కొంచెం చిత్రమైనదిగా తోచడం సహజం. నిషేధం ప్రజలకు సంబంధించిన ఒక సంస్కరణ దాన్ని ప్రజాప్రతినిధులైనవారు ప్రజల యొక్క యిష్టాయిష్టాలను బట్టి—ప్రజాభిప్రాయం ప్రకారం—సాధిస్తారు. ఇప్పటి నిషేధం ప్రజాసౌభాగ్యానికి తోడ్పడుతున్నదని భావిస్తే దాన్ని తప్పక మరింత కట్టుదిట్టాలతో అమలుపరుస్తారు. నిషేధంవల్ల కలుగుతున్న లాభం నామమాత్రం కాగా, నష్టమే అధికమని భావిస్తే ఆ పరిస్థితికి తగు నిర్ణయాన్ని అవలంబిస్తారు. అలాకాక సిద్ధాంతరీత్యా మద్యనిషేధం ఉత్తమ సంస్కరణ కాబట్టి, దాని అమలులో లాభనష్టాలు ఏవైనాసరే అది అమలు జరిగి తీరాలని పట్టుబట్టడం మాత్రం భావ్యం కాబోదు.

సిద్ధాంతరీత్యా ఉత్తమ సంస్కరణలు మద్యనిషేధంతో పాటు మరెన్నో వున్నాయి కాని ప్రజాభిప్రాయాన్ని పాటించకుండా ప్రజలకు కలిగే లాభనష్టాలను పరిగణించకుండా, అమలు జరపడంలో గల సాధక బాధకాలను లెక్క చేయకుండా వాటి నన్నిటిని ప్రవేశపెట్టగలమా? అంత ప్రాయం సిద్ధాంతరీత్యా గొప్ప సంస్కరణ కావచ్చు అంత మాత్రం చేతనే ఇకమీదట పౌష్ట్య రాజేసిన వారందరు శిక్షార్హులు కాగలరని శాసనం చేయాలనడం సమంజసమా?

అవకాశాహారాన్ని, మద్యనిషేధాన్ని ఒకే పాయలో చేర్చడం మా అభిమతం కాదు. మద్యపానం నిస్సందేహంగా ఒక దుర్వ్యసనమే కాని, ఇక్కడ మేము నొక్కి చెప్పదలచుకొన్న విషయ మిది. సిద్ధాంతరీత్యా ఉత్తమమైన సంస్కరణలను కూడా అన్ని పరిస్థితులలోను ప్రవేశపెట్టడం సాధ్యంకాదు, ప్రవేశపెట్టిన తర్వాత, వాటివల్ల కలుగుతున్న లాభనష్టాలతో నిమిత్తం లేకుండా కొనసాగించడమూ సాధ్యం కాదు.

పైగా, మనది ప్రజాస్వామిక వ్యవస్థ. "ఎదిరించి తో చావు పెళ్ళితో సమానం" అనేది ప్రజాస్వామ్యానికి మూలసూత్రం అది తప్పకానివ్వండి, ఒప్పు కానివ్వండి, మంచి కానివ్వండి, చెడ్డ కానివ్వండి—ఎక్కువమంది నిర్ణయం తిరుగులేకుండా చెల్లించే ప్రజారాజ్యం. బహుశ ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ప్రవేశపెట్టబడినదైతే సర్వోత్తమ సంస్కరణైనా ఈ వ్యవస్థకు విరుద్ధమైందే అవుతుంది.

మరొక విషయం. ఒక సంస్కరణ అత్యుత్తమమని, పరాధంగా విశ్వసించే వారివలె అది కూడదని నమ్మే వారు కూడా వుంటారు. రాజా రామమోహనరాయలు సతీ సహగమన నిరోధాన్ని కోరగా, ఆయనను ప్రతిఘటించినవారెందరు లేరు! నిర్బంధ వైధవ్యం తగదని చెప్పిన ఈశ్వరచంద్ర విద్యాసాగర్ ను వీరేశలింగం పంతులుగారిని ఇదే విధంగా ఎదుర్కొన్నవారు లేరా? బాల్య వివాహాలు నిషేధించే శారదా చట్టం హిందూ సంఘానికి చిచ్చు పెడుతున్నదని చిత్తశుద్ధితో నమ్మి అదిజరగరాదని ఎందరు ఆందోళన చేయలేదు! అత్యుత్తమ సంస్కరణ విషయంలో కూడా వీరాభిప్రాయాలకు వీలు లేని ఈ పరిస్థితులలో "ఉభయ జరిగితీరాలని ఒకరు "నశిమెరా కూడ"దని మరొకరు ప్రాయోపవేశ దీక్షలు ప్రారంభిస్తే ప్రభుత్వం ఏమి చేయవలసి వుంటుంది?

ఇంకొక విషయం. సంఘ సంస్కరణ సాధనకు రెండు మార్గాలున్నాయి ఒకటి,—సంఘంలో హృదయపరివర్తనం తీసుకురావడం ద్వారా సంస్కరణను సాధించడం రెండు,—శాసనాధికార వినియోగం ద్వారా సంస్కరణను సాధించడం ఈ రెండవమార్గాన్ని వినియోగించి నప్పుడు అది కేవలం సాంఘిక నిర్ణయమే కాక రాజకీయ నిర్ణయం కూడా అవుతుంది రాజకీయ నిర్ణయం జరగడానికి కొన్ని పద్ధతులున్నాయి ఆ పద్ధతుల ప్రకారమే దాన్ని జరపడానికి ప్రయత్నించాలికాని, ప్రాయోపవేశాలద్వారా ఒత్తిడి తెచ్చి రాజకీయ నిర్ణయాలను చేయించడం భావ్యంకాదు.

ఏ దృష్టినుంచి చూసినా ప్రస్తుతపు ప్రజాస్వామిక వ్యవస్థలో (ఆత్మ పరిశుద్ధికైతే ఏమీ చెప్పలేము గాని) సంస్కరణల సాధనకు ప్రాయోపవేశాలు ఎంతమాత్రం తగవు ఈ విషయాన్నే భారత ప్రధాని అనేక సార్లు హెచ్చరించి వున్నారు. కూడా మద్యపాన నిషేధం కొనసాగింపు ఆంధ్రజాతి సంతోషానికి అత్యవసరమని తాము ఎంత దృఢంగా విశ్వసిస్తున్నా తొందరపడి ప్రాయోపవేశదీక్ష పూనక, ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం ఒక నిర్ణయం జరగడానికి సహాయపడవలసిందని స్వామివారికి మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

పోతే మద్యనిషేధాన్ని రద్దుపరచడానికి నిర్ణయించుకొని, దాన్ని అమలుపరచడం కోసమే ఆంధ్ర ప్రభుత్వం రామమూర్తి కమిటీని నియమించిందని స్వామివారు పేర్కొనడం ప్రభుత్వ ప్రకటనలను శంకించడమే కాక, ఆ కమిటీ సభ్యులు ప్రభుత్వం చేతిలో కేవలం కీలుబొమ్మలని ధ్వనించడం కూడా! మద్యనిషేధాన్ని రద్దు చేయడమా, కొనసాగించడమా అనే విషయాన్ని విచారించి తగుతగు సూచనలు చేయడానికి రామమూర్తి కమిటీని తాము నియమించినామని

ఆంధ్రప్రభుత్వం అంటున్నది అయినా అప్పుడే నిషేధ రద్దుకు ప్రభుత్వం నిర్ణయించిన దనడం దాని ప్రకటనలను శంకించడమే కాదా? కాగా, ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిన పిదపనే రామమూర్తి కమిటీ నియామకం జరిగిన దన్న దృష్టిలో ప్రభుత్వ నిర్ణయాను సారం ఆ కమిటీ సభ్యులు నివేదిక ప్రాయనున్నారని—లేదా ఆ కమిటీని నియమించిన ప్రభుత్వం నిశ్చయ నిశ్చయించుకొందని— ఏమైనా, ఈ ప్రకటనలో కనబడుతున్న తొందరపాటు దృష్ట్యా, తమ ప్రాయోపవేశ నిర్ణయంతోబాటు తొందరపాటులో కూడిన దీనికి సవరించుకోవడం సత్యాగ్రహ సిద్ధాంతావలంబులైన స్వామి వారి ధర్మం

ఆంధ్ర ప్రభుత్వం ఇరిగేషన్ పథకాలు

ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారి వివరణ

మద్రాసు ఫిబ్రవరి 1— నేటి ఉదయమే కాకినాడనుంచి ఇక్కడకు వచ్చిన ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని "ఆంధ్రప్రభ" విలేకరి కలుసుకొనగా ఆంధ్ర రాష్ట్రంలో 200 కోట్ల రూపాయలతో అమలు జరపడగిన అభివృద్ధి ప్రణాళికలు, ఇరిగేషన్ ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి అందజేసిందన్నారు ఇరిగేషన్ ప్రాజెక్టులను గురించిన పూర్తి వివరాలను పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు మాత్రమే పూర్తి వివరాలను చెప్పగలరని అంటూ, పంచవర్ష ప్రణాళిక గడువులో మిగిలిన రెండు సంవత్సరాలలోను నందికొండ ప్రాజెక్టు ... ఎగువ కాల్వ వంటి పనిని నిర్మాణం ప్రారంభం కాగలదని తాను నమ్ముతున్నట్లు చెప్పారు దానికి 40 కోట్లు ఖర్చు కాగల ఈ పథకాలను ఇదివరకే కేంద్రానికి పంపించి వున్నామన్నారు.

ఆంధ్రరాష్ట్ర వచ్చే ఏడాది బడ్జెటులో 21/2 కోట్ల లోటు రాగలదని కాకినాడలో తాను చెప్పినట్లుగా వచ్చిన వార్తలను గురించి (ఆంధ్రప్రభ కాదు) ప్రభుత్వం బడ్జెటు పరిస్థితులను గురించి స్థూలంగా మాట్లాడుతూ తానా విషయం చెప్పడం జరిగిందే కాని వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ప్రతిపాదించనున్న బడ్జెట్ ను గురించి తాను చెప్పవుండలేదన్నారు.

ఆంధ్ర-మద్రాస్ రాష్ట్రాలమధ్య ఆస్తి అప్పుల విభజనను గురించి వచ్చే అసెంబ్లీ సమావేశంలో తానొక ప్రకటన చేయగలనని వివరించారు కూడా

మద్రాసులోని ఆఫీసులు

చెన్నపురిలో ఆంధ్ర ప్రభుత్వ ఆఫీసుల తరలింపును గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయాన్నీ చేయలేదని అంటూ ఆఫీసులు యూనివర్సిటీకి ఆలోచించవలసి అవసరమైన వసతులను గురించి చూసుకోవలసి వుంటుందని అన్నారు.

వచ్చే సంవత్సరంనుంచి తిరుపతిలో ప్రారంభింపదలచిన యూనివర్సిటీనిగురించి ప్రస్తావిస్తూ ఇందుకోసం నియమింపబడిన ప్రత్యేక ఉపసంఘం అన్ని విషయాలను సాకల్యంగా పరిశీలించగలదని అన్నారు. వచ్చే ఏడాదినుంచే ఈ యూనివర్సిటీ ప్రారంభం కాగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు

మంత్రి శ్రీ విశ్వనాథంగారు నేడు ... ఆంధ్రా ... మద్రాసు ... శ్రీ ... రావుగారు ... ఫిబ్రవరి 4 న జరిపిన ... ఆంధ్రరాష్ట్రంలో అభివృద్ధి ప్రణాళికలను గురించి కేంద్రాధికారులతో సమాలోచనలు జరపగలరని తెలుస్తున్నది

ఆంధ్ర మంత్రివర్గం విస్తృతి యోచన

ప్రస్తుతానికి లేదని ముఖ్యమంత్రి ప్రకాశంగారి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 1— ఆంధ్ర మంత్రివర్గంలో సభ్యుల సంఖ్యను పెంచే యోచన ప్రస్తుతానికి లేదని అయితే ఏక్షణంలో నైనా అటి అవకాశం రావచ్చునని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నేడు విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు

ఈ మాసంలో జరుగనున్న ఆలిండియా హాక్ కోర్ట్ టెన్నిస్ పోటీలలో సింగిల్స్ ... ఫైనల్సులో ... ఆరిసిలీనా ... 6.3 6.2 6.0 స్కోరులో ... కాలం 4.35 గంటలకు ... రెక్ లిన్, బృందీసిల పోయిరు 3.2



కాంగ్రెసునుంచి వెళ్లినవారిని తిరిగి రావలసిందిగా నెహ్రూ పిలవగా తమ పార్టీతో చేరవలసిందిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కాంగ్రెసు అధ్యక్షుని ఆహ్వానించాడు—వార్త

"మద్యనిషేధం రద్దుచేసే యోచన మానుకోవాలి"

లేనిచో మార్చి 5 నుంచి ప్రాయోపవేశమని ప్రకాశంగారికి స్వామి సీతారాం లేఖ

అంతకితిపురం, జనవరి 31 —మద్యనిషేధ చట్టం రద్దు చేయడంగాని, సడలించడంగాని జరిగే పక్షంలో రాబోవు మార్చి 5 వ తేదీనుంచి తాను ప్రాయోపవేశదీక్ష పూనగలనని హెచ్చరిస్తూ, స్వామి సీతారాంగారు ఆంధ్ర ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు.

ఆంధ్ర సర్కారు ఆదాయ వ్యయాలను సరిచూచే నిమిత్తం మద్యనిషేధం రద్దు చేయాలని నిర్ణయించుకొని, దానిని అమలు జరిపే నిమిత్తమే రామమూర్తి కమిటీని నియమించిందని తమ లేఖలో స్వామి సీతారాంగారు సూచించారు

"ఈ మద్య నిషేధచట్టమును రద్దు చేయుట లేక, సడలించుట భారత రాజ్యాంగ చట్టమునకు విరుద్ధమనియు, ఆంధ్ర సర్కారుకు అట్టి అధికారము లేదనియు నా నమ్మకము" అని పేర్కొన్నారు

మద్యనిషేధంవల్ల కలిగే లాభం ధర్మశక్తి చేయబడిన అద్భుతపురుష్ణ చట్టం ఆగాళీ వున్నదని, ఆ ఆదాయంలో తృప్తిపడక మద్యప్రియులను ప్రోత్సహించడం ... రాజకీయ కాదని, కాంగ్రెసు ఆశయాలకు మహాత్మాజీ పవిత్రతకు విరుద్ధమని పేర్కొన్నారు

మద్యనిషేధ చట్టంవల్ల కలుగుతే వాటికి ఏ కాలంలో కొంత కాలం ... నిర్ణయం ... కొందరికి ... సర్కారు బంజరు భూములలో, భూదాన యజ్ఞంవల్ల లభించే భూములలో కొన్ని కేటాయించాలే గాని, తిరిగి కల్లుగీయమనరాదన్నారు

ఈ నిషేధ చట్టం వ్యర్థమైందని చెప్పుట నిరాధారమనీ, నీరా అనుమతి పొందిన చోట, సర్కారు ఉద్యోగుల వహీకున్న చోటతప్ప, తక్కిన ప్రదేశాలలో పూర్తిగా జయప్రదమైనదని సీతారాంగారు అన్నారు. రంపచోడవరం, అబద్ధాల, లంబగొండి తెగల, దొంగతరాల, దోపిడీలు మానుకొన్నాయి. కాబట్టి సంఘంలో ... అభినుంచవచ్చునని వ్రాశారు

"ధర్మాచరణమునకు కలిగిన మేలు కి వాదాలు వదలి మద్యపాన నిషేధముకు భంగం కలిగించే ప్రయత్నాలను చేయకుండుటకే ఆంధ్ర రాష్ట్ర ... జరుగు మొదటి వారంలో ... ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపి, ఈ చట్టం రద్దు ప్రతిభావాలు నిర్ణయం ... ఇతర ... నిర్ణయం ... తలంచిన ... ఇంకనా ... మార్చి 5 వ తేదీనుండి ఆ విధమైన ... ఆత్మశుద్ధి ప్రయత్నములు చేస్తాను ఆంధ్రదేశానికి గాని, సామాన్యులకు గాని ... (నేను ఉన్నంతవరకు)

సేఫ్గార్డ్ దృష్టితో ... మద్యనిషేధం ... ఈ విషయమై ... సమావేశంలో ... అయినా ... సామాజిక ... స్వామి సీతారాం పేర్కొన్నారు.

భీమవరంలో మద్యనిషేధ విచారణ సంఘం

భీమవరం, జనవరి 31— మద్యనిషేధ విచారణ సంఘం సభ్యులు శ్రీయుతులు యస్. వి రామమూర్తి, ఇ. సత్యనారాయణ మూర్తి, పి సత్యనారాయణ రావు, యస్. రత్నాకరం, కాళ్ళకూరి ఆర్. వేమగిరి రావు గార్లు నిన్న రాత్రి ఈ పట్టణానికి వచ్చారు వారు ఇక్కడ ... వివరాలను ...

వారు నాటి రాజకీయ, సాంఘిక నాయకుల ... మద్యనిషేధాన్ని గురించి ఇంటర్వ్యూ చేసి అభిప్రాయాలను తెలుసుకున్నారు ... ప్రజాసేవకుల వాఙ్మూలం ... మద్యనిషేధ చట్టాన్ని రద్దు చెయ్యవలసిందిగా కోరుతూ విచారణ సంఘ సభ్యులకు మెమోరాండం సమర్పించారు

విచారణ సంఘం సభ్యులు ఇక్కడనుంచి నిడదవోలు వెళ్ళారు.

24 గంటలలో 30 సార్లు భూకంపం

ఏథెన్స్, జనవరి 30 —గత 24 గంటలలోను ఇయోనియన్ ద్వీపంలో 30 సార్లు భూమి కంపించిందని గ్రీకు ప్రభుత్వం నేడు యిక్కడ ప్రకటించింది

ఆగాగాక్ ద్వీపానికి తరలించిన మనుష్యులకు తక్షణ సాయం ప్రకటించిన ... లీకు ... చేయబడింది.

చెన్నపురిలోని ఆంధ్ర కార్యాలయాల తరలింపు

భవనాలు లభించినంతనే జరుగగలదని ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 1— మద్రాసులో వున్న ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలను తగిన భవనాలు లభించినంతనే ఆంధ్ర రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతానికి తరలించి ఆంధ్రరాష్ట్రంలో ... నేటి విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ టి ప్రకాశం పంతులు గారు తెలిపారు

మద్రాసులో ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాల తరలింపును గురించి విలేకరులు ప్రశ్నించగా, మద్రాసు నగరంతో ఆంధ్ర ప్రాంతంలో నివేశన ... ఏర్పాటు తరలించడానికి నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఆంధ్రలో విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ

స్వచ్ఛంద ఋణవిధానం రద్దు చేయబడిందని ఆంధ్ర ముఖ్య మంత్రి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 1—ప్రజలు స్వచ్ఛందంగా అప్పులిస్తేనే గాని విద్యుచ్ఛక్తిని సరఫరా చెయ్యరాదని మద్రాసు ప్రభుత్వం పెట్టిన నిబంధనను రద్దుచేస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది మద్రాసు ప్రభుత్వపు స్వచ్ఛంద ఋణ నిబంధన వున్నప్పటి గల పద్ధతి ననుసరించి ఇప్పటికీ ఆంధ్ర ప్రభుత్వం పుత్తర్వు క్రింద విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరింపజేయబడగలదు

ఈ సంగతులన్ని ప్రతికా ప్రతినిధుల సమావేశంలో ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ ప్రకాశం గారు ప్రకటించారు. స్వచ్ఛంద ఋణానికి సంబంధించి ఇదివరకు పెట్టిన నిబంధనను రద్దుచేస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసిందన్నారు.

లక్నో, ఫిబ్రవరి 1—ఇండియా కామన్‌వెల్తులకు ఇక్కడ జరుగుతున్న చివరి టెస్టు క్రికెట్ పోటీలో ఇండియా టీమ్ మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు పోగొట్టుకొని 156 పరుగులు సాధించింది

తిరుపతి యూనివర్సిటీ

రెసిడెన్షియల్‌గానే వుండాలని శ్రీ ప్రకాశం పంతులుగారి అభిప్రాయం

కర్నూలు, ఫిబ్రవరి 1—

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, ప్రభుత్వం తిరుపతిలో నెలకొల్ప దలచిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రస్తుతం అఫిలియేటింగ్ ... రెసిడెన్షియల్, టీచింగ్ యూనివర్సిటీగానే వుండాలని తాము అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు కాని, పరిశీలన తర్వాత అది మారవచ్చునని ఆయన అన్నారు.

తిరుపతిలో పెట్టదలచిన విశ్వవిద్యాలయం అఫిలియేటింగ్ యూనివర్సిటీయా? రెసిడెన్షియల్ యూనివర్సిటీయా? అని ప్రశ్నించగా దానికి ముఖ్యమంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు

వచ్చే సంవత్సరంనుంచే విశ్వవిద్యాలయం అమలులోకి వస్తుందా? అని ప్రశ్నించగా "ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించినప్పుడు కూడా కొంత ఆలస్యం వచ్చింది ... విశ్వవిద్యాలయ స్థాపనకు అవసరమైన శాసనాన్ని తొందరగా ప్రతిపాదించడానికి ప్రయత్నిస్తాము కాని, ఈ విషయం గురించి పెద్దలు కొంత కాలం పట్టవచ్చు" అని అన్నారు

కర్నూలులోని టీచర్స్ ట్రెయినింగ్ కాలేజి

కదపకు మార్పు విషయమై ఇంకా నిర్ణయం జరగలేదట

కర్నూలు, ఫిబ్రవరి 1—కర్నూలు నుంచి గవర్నమెంట్ టీచర్స్ ట్రెయినింగ్ కాలేజీని కడపకు మార్చడం విషయమై ఆంధ్ర ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం చేయలేదు

ఈ ప్రతిపాదన ప్రజాభిప్రాయం ఎంతగానో లేదని, కొందరు కాలేజీ నిర్వహణ మార్పులకు ప్రయత్నిస్తున్నారని ... ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఇంకా ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం గారు నేడు విలేకరులకు తెలియజేశారు

మద్రాసు ఫిబ్రవరి 1— ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేటి ఉదయం కాకినాడ నుంచి ఇక్కడకు వచ్చారు.

ఈస్టరన్ రైల్వే

బొబ్బిలి సాలూరు బ్రాంచి లైనును సాలూరు రైల్వే సేషనును తెరచుట

బొబ్బిలి సేషన్ద్వారా పనిచేయుచుండిన సాలూరు బ్రాంచి లైను మూయబడినది

1.2.1951 నుండి బొబ్బిలి ప్రస్తుతమున్న ... సాలూరు రెండు సేషనలతో ... బొబ్బిలి-సాలూరు బ్రాంచి తెరచిబడును

ఈ బ్రాంచి లైనుకు ... సాలూరు రైల్వే సేషను ... ట్రాఫిక్ ... 1.2.51 తేదీ నుండి ... బుక్కింగ్ ... 1-4-51 నుండి ... బుక్కింగ్ ...

1 ప్రయాణీకులు, లగేజి, పార్సెల్లు ... చిన్న ... పట్టెలు, కోళ్లు

2 అన్ని రకములైన గూడ్సు ట్రాఫిక్ ను

3 పశువులు, గుర్రములు, పెద్ద జంతువులు అనగా ఒంటెలు, ఏనుగులు.

4 ... సామాను

5 మోటారు కార్లు

ప్రయాణికుల సౌకర్యము—ఈ క్రింది కాలపట్టిక 1.2.1951 వ తేదీ నుండి బొబ్బిలి-సాలూరు మధ్య మిక్స్‌డ్ బండి ... నడుపబడును.

1 Bs	3 Bs	5 Bs	7 Bs		2 Bs	4 Bs	6 Bs	8 Bs
ప్యాసింజర్	ప్యాసింజర్	ప్యాసింజర్	మిక్స్‌డ్		ప్యాసింజర్	ప్యాసింజర్	ప్యాసింజర్	మిక్స్‌డ్
6.00	8.10	17.45	21.10	బొ బొబ్బిలి రా	4.15	7.25	15.15	20.10
6.00	8.55	18.45	22.10	రా సాలూరు బొ	3.15	6.45	14.35	19.30

1.2.51 తేదీ నుండి సాలూరు రైల్వే సేషను ... బొబ్బిలి ... ప్రయాణికులు ... బొబ్బిలి నుండి ... రైల్వే ...

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ | చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశ నిర్ణయం ధ్రువీకరణ

సంస్థాన రాజ్యాంగ పరిషత్తులో 3 వ తేదీని నిర్ణయం జరుగగలదట

ఇండియా వస్తువులపై త్వరలో సుంకాల రద్దు కూడా

న్యూఢిల్లీ, జనవరి 1— నెల 3 వ తేదీనుంచి సమావేశమయ్యే కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణాయకసభ ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ఆమోదించవచ్చునని తెలుస్తున్నది.

కాశ్మీర్‌కు దిగుమతి అయ్యే ఇండియన్ యూనియన్ సరకులపై విధించబడుతున్న సుంకం సంస్థాన ఆర్థిక సంవత్సరారంభంలో అంటే ఏప్రిల్ 15 నుంచి బహుశా తొలగించబడవచ్చు. ఈ సుంకం రద్దువల్ల సంస్థానానికి కలిగే నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం పూరిస్తుంది.

ఈ అధికారం ఏర్పాటు ఇటీవల న్యూఢిల్లీలో ఇండియా, కాశ్మీర్ ప్రభుత్వాల ప్రతినిధులకు జరిగిన చర్చలలో అంగీకారమైనట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధివర్గం నేటి రాత్రి ఇక్కడినుంచి ఢిల్లీకి బయలుదేరింది. కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ అంతకుముందుగానే బయలుదేరారు.

ఇదివరకు అమలుకాని ఢిల్లీ ఒడంబడిక షరతుల అమలు విషయంలో సంపూర్ణంగా నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

జమ్ము-కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణాయకసభ ఢిల్లీ ఒడంబడిక షరతులను ఈ రాజ్యాంగం సూత్రాలుగా ఆమోదిస్తుందని తెలుస్తున్నది. ప్రాతిపదిక సూత్రాలు, ప్రజల స్వత్వాల పరిశీలనకై నియమించిన ఉపసంఘాల నివేదికలను కూడా రాజ్యాంగ నిర్మాణసభ పరిశీలిస్తుంది. గౌరవంగా ఆమోదించబడిన సూత్రాల తుది ఆమోదం కోసం రిపబ్లిక సభకు పంపబడుతాయి.

కాశ్మీర్ సంస్థానంపై సుప్రీంకోర్టు అధికారం వర్తింపజేయడానికి కూడా అంగీకారం కుదిరింది. ఈ వార్త 'ఆంధ్రప్రభ' విలేకరులకు విదితమే.

పౌరసత్వాల విషయంలో సంస్థానంలో స్థిరనివాసం ఏర్పరచుకొన్నవారు ప్రత్యేక అధికారాలను అనుభవించవచ్చునని నిర్ణయించబడింది. సంస్థాన పౌరులకు ఇండియన్ యూనియన్ పౌరులకు స్థిరాస్తి సంపాదించడంలో తప్ప తక్కిన విషయాలలో సమానమైన అధికారాలుంటాయి.

ప్రెసిడెంట్ అధికారాలు

సంస్థాన ప్రభుత్వం అంగీకారంతో సంస్థాన ప్రభుత్వం అభ్యర్థనతో గాని, సంస్థానంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించే అధికారం ఇప్పటిలాగే ఇకముందుకూడా ఇండియన్ యూనియన్ ప్రెసిడెంటుకు వుంటుంది. సంస్థాన అంతరంగ విషయాలలో రాష్ట్ర ప్రభుత్వానికి అత్యవసర పరిస్థితి ప్రకటించే అధికారం వుంది.

ఆర్థిక విషయాలలో సుంకాల రద్దు తీర్మానాన్ని సంస్థాన రాజ్యాంగ నిర్మాణసభ ఆమోదించిన తర్వాత సంస్థాన ప్రభుత్వం సలహాపై ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ సుంకాలు రద్దుచేయుటుగా ఉత్తర్వు జారీచేస్తారు. ప్రెసిడెంట్ ఉత్తర్వుకు దాని అమలుకు కొంత వ్యవధి వుంటుంది గనుక వ్యాపార సాధారణాలను అంతలోగా నూతన పరిస్థితికి అనుగుణంగా సర్దుబాటు చేసుకోవడానికి అవకాశముండును.

సుంకాల రద్దు కారణంగా సంస్థాన ప్రభుత్వానికి అయ్యే నష్టానికి పరిహారంగా కేంద్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలకు పైగా చెల్లిస్తుందట. సుంకాల రద్దు తర్వాత కూడా స్థానికంగా జరిగే వుత్పత్తి విలువపై వాటిక్షో తీవ్రమైన పోటీకి తట్టుకొనడంలో రక్షణ అవసరమయ్యే పరిశ్రమలకు సంస్థాన ప్రభుత్వానికి కొన్ని పన్నులు విధించే అధికారం వుంది.

కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ ఢిల్లీ ఒడంబడికపై ఇదివరకే సుదీర్ఘంగా చర్చలు జరిపింది గనుక, ఈసారి వాటిని రాజ్యాంగంలో పొందుపరచడానికి అంతగా చర్చలు జరుగక పోవచ్చునని భావించబడుతున్నది.

ఇండియన్ యూనియన్‌లోని తక్కిన ప్రాంతాలలో లాగే కాశ్మీర్‌లో కూడా రాబడి పన్నులు, పుగాకు, నల్లమందు మున్నగు వాటిపై కూడా పన్నులు కేంద్ర ప్రభుత్వం విధించాలని ప్రతిపాదింపబడింది.

వాదవివాదాలకు స్వస్తి చెప్పాలని సాదిక్ అభ్యర్థన

కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ అధ్యక్షుడు, మిస్టర్ జి. ఎం. సాదిక్ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పాలకవర్గాల తర్వాత కుదిరిన ఒడంబడికతో ఇండియా-కాశ్మీర్ సంబంధ వ్యవహారాలపై జరుగుతున్న వాదప్రతివాదాలన్నీ తొలగిపోతాయన్నారు.

ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ఆమోదించే తీర్మానం రాజ్యాంగ నిర్మాణసభలో 3 వ తేదీన ప్రతిపాదించబడుతుందని అయన అన్నారు.

యూనియన్ ప్రవేశాన్ని ఆమోదించాలని రాజ్యాంగ నిర్మాణసభ అభిప్రాయపడటయితే తీర్మానం ఆమోదించబడుతుందన్నారు.

ఈ యూనియన్ ప్రవేశాన్ని ఆమోదించడం కాశ్మీర్‌పై ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలు చేసుకున్న ఒడంబడికకు విరుద్ధం కాదా—అని ప్రశ్నించగా, "ఇండియా ప్రభుత్వం ఏమి ఒడంబడికలు జరుపుతున్నా, అవి మా అభిప్రాయాలు ప్రకటించడానికి అడ్డురావు" అని అయన స్పష్టంగా అన్నారు.

శ్రీ కోలా వెంకయ్యగారు
అధ్యక్షులు, తెనాలి కౌన్సిల్ మున్సిపల్ సమ్మాన్ ఎన్నిక సభ

శ్రీకోలిపాకుల నారాయణరావుగారు
వుపాధ్యక్షులు తెనాలి కౌన్సిల్ సమ్మాన్ ఎన్నికయిన

బహిరంగ వేలము

చిత్తూరు జిల్లా శిక్ష కు అసిస్టెంట్ పోర్టు ఉటీ, నెల్లూరు 1950 వ మోడల్ డబుల్ కవర్ ట్యాంక్ ను ప్ర పోర్టు ఆఫీసు భవన ఆవరణలో 11-2-54 వ తేదీ ఆదివారము మధ్యాహ్నము 2.30 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

వివరములకు పై పోర్టు ఆఫీసు (ఆఫీసుకు) ఆర్. నారాయణమూర్తి,
అసిస్టెంట్
చిత్తూరు 31-1-1954

మహమ్మదాలీ కరాచి ప్రయాణం

పాక్ ప్రభుత్వంతో సంప్రతింపులకు

ఇండియాలో పాకిస్తాన్ హైకమీషనర్ రాజా ఘజన్‌ఫర్ అలీఖాన్ పాకిస్తాన్ ప్రభుత్వంతో సంప్రతింపులకోసం నేడు విమానంలో కరాచీకి బయలుదేరాడు. ఈ నెల మాసాంతం వరకు ఆయన కరాచీలో వుంటారు.

పాకిస్తాన్ హైకమీషనర్ గత దినాలలో కొన్ని రోజులుగా పండిట్ నెహ్రూతో సంభాషించవలెనేకానీ, ఇండియా విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ అధికారులతో కూడా సంప్రతింపులు జరిపాడు.

'మహమ్మదాలీ వాదం సమర్థనీయం కాదు'

శ్రీ మగన్‌భాయి దేశాయి విమర్శ

అహమదాబాద్ జనవరి 30—"హరిజన్" మాజీ సంపాదకుడు శ్రీ మగన్‌భాయి దేశాయి నేడు అమెరికా పాకిస్తాన్ మిలిటరీ సహాయాన్ని విమర్శిస్తూ ఈ సహాయం ఒడంబడిక కాశ్మీర్ వాద పరిష్కారానికి చాలా తోడ్పడగలదని పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ అలీ చెప్పిన వాదం సమర్థనీయం కాదన్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం అమెరికా కూటంలో చేరడంతో పాకిస్తాన్ తన స్వాతంత్ర్యాన్ని దక్షిణ ఆసియా దేశాలను ప్రమాదం కలిగిస్తున్నదని ఆయన ఈసారి కూడా 'హరిజన్' సంచికలో ఒక వ్యాసం వ్రాశారు. వ్యాసంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"చిన్న చిన్న దేశాలకు సాయుధశక్తిని వహించగల ఒక శక్తిమంతమైన దేశం తోడ్పడుతుంటే స్వాతంత్ర్య శక్తి పెరుగుతుంది అంటే స్వావలంబనకు భంగం అనడం స్పష్టమే. ఇది స్వాతంత్ర్యంపై ఆరోపణ చేయడం తప్ప మరొకటి కాదు.

"మహమ్మదాలీ ఆరోపణ సక్రమనదని వాదం కోసం అంగీకరించినా పరిస్థితి సంపాదించడానికి పాకిస్తాన్ మూడవ శక్తిగా, తటస్థ రాజ్యంగా వుండాలి గాని ఏ కూటంలోను చేరకూడదు. ఇంతేకాక ప్రపంచ యుద్ధం తలెత్తే ఇచ్చేదానికి ఒక స్థానం కల్పించింది కాదా?

"పాకిస్తాన్ అమెరికా కూటంలో చేరడంవల్ల అలాటి స్థానాన్ని కోల్పోయింది."

పారిశ్రామికాభివృద్ధికి పరమాణుశక్తి ఉత్పత్తి —అమెరికా కొత్త ప్రణాళిక

టొరంటో, జనవరి 30— అనేక కోట్ల డాలర్ల వ్యయంతో పరమాణుశక్తి ఉత్పత్తి వినియోగాలకు కొత్త ప్రణాళికలో యూటం ఆయుధాల ఉత్పత్తికంటే, పరమాణుశక్తి ఉత్పత్తికే విశేష ప్రాధాన్యం ఇవ్వాలని అమెరికా నిర్ణయించినట్టు అమెరికా పరమాణుశక్తి సంఘం సలహాదారు మిస్టర్ యూండ్రూ క్రామర్ నేడు ప్రకటించారు.

ఈ కొత్త విధానం ప్రకారం అమెరికా పరమాణుశక్తి సంఘం పారిశ్రామికశక్తి ఉత్పత్తి కర్మాగారాన్ని నిర్మించదలచిందని కూడా ఆయన అన్నారు.

పరమాణుశక్తి ఉత్పత్తి కర్మాగారాల నిర్మాణంలో తమకు సహాయం చేయవలసిందని యురేనియమ్ ఉత్పత్తి చేస్తున్న దేశాలు అమెరికాను అర్థిస్తున్నప్పటికీ రష్యా సైతం ఈ పరమాణుశక్తి సమస్యను పరిష్కరించ దలచుకుంటే ఇప్పుడు అమెరికా సహాయాన్ని అర్థిస్తున్న ఆ దేశాలన్నీ అప్పుడు రష్యా సహాయాన్ని కోరవచ్చు ననికూడా అన్నారు.

ఇప్పుడు కెనెడాలో తలపెట్టిన కర్మాగారం "కాటలన్" (పరమాణుశక్తి పోడిటింపై ఆధారపడి) సిద్ధాంతాలపై నిర్మించ బడగలదని ఆయన అన్నారు.

చలికాలంలో ఇళ్ళను వెచ్చగా ఉంచడానికి పరమాణుశక్తిని వినియోగించాలని అమెరికా పరమాణుశక్తి సంఘం ఒక నివేదికను వాషింగ్టన్‌లో ప్రకటించబడింది. ఈ పద్ధతి బ్రిటన్‌లో ఇదివరకే అమలులో ఉంది.

ఇళ్ళను వెచ్చగా ఉంచడానికి యూటం బాంబుల తయారీలో అవసరంగా ఉత్పత్తి అయ్యే వేడిని అంతా వృథా చేయబడేది. ఇప్పుడు ఇది ఇళ్ళను వెచ్చబరచడానికి ఉపయోగించ బడగలదట.

పరమాణుశక్తిని పారిశ్రామిక, అధికార్యాలకు వినియోగించడానికి అమెరికా వైద్యరంగంలో శక్తి కల గాలి తయారీ కేంద్రాలు పనిచేస్తున్నవని అమెరికా పరమాణుశక్తి సంఘం కాంగ్రెస్‌కు అందజేసిన ఒక నివేదికలో పేర్కొనబడింది.

అమెరికాలో మిగులు పంటల వినియోగం

కమ్యూనిస్టు దేశాలకు అమ్మే విషయమై తర్జన భర్జనలు

న్యూయార్క్, జనవరి 29—అమెరికాలో దాని అవసరాలకు సరిపోను అంతగా విపరీతంగా మిగిలిపోతున్న వ్యవసాయ ఉత్పత్తులను కమ్యూనిస్టు దేశాలకు విక్రయించాలా, వద్దా అనే విషయంపై ఇప్పుడు వాషింగ్టన్‌లో పెద్ద వాదోపవాదాలు బయలుదేరాయి.

అమెరికాలో విపరీతంగా ఉత్పత్తి చేయబడి నిల్వలు పేరిపోతున్న వెన్నను సోవియట్ రష్యాకు విక్రయించడానికి అనుమతి నివ్వవలెనంటే ఒక అమెరికన్ ఎగుమతి వ్యాపారానికి కోరగా వాణిజ్య మంత్రి వీక్స్ ఆ విజ్ఞప్తిని త్రోసిపుచ్చారు.

ఈ నిర్ణయాన్ని పునర్విమర్శించుకొని, రష్యాకు వెన్నను ఎగుమతి చేయరాదని 'క్రిస్టియన్ సైన్స్ మానిటర్' పత్రిక సంపాదకీయంలో గట్టిగా హెచ్చరిక చేసింది.

అయితే, ఒక సంవత్సరం క్రిందట అనుకూలించిన దానికి సముచితం విరుద్ధంగా, కొన్ని విషయాలకు గురించి ఆలోచించడానికి ఇప్పుడు సమయం సమయంగా వున్నదని ఉన్నోగివర్గాలవారు నిర్ణయం చేస్తున్నారు.

ఇటీవల అనేక కారణాలు కలవు. "న్యూడీల్" కాలానికి సంబంధించిన కొన్ని సంస్థలు ఉత్పత్తుల విషయంలో వ్యవసాయదారులకు అండ దాలగా విపరీతంగా నిల్వలు పెరిగిపోతున్నవి. ఈ నిల్వలను వదిలించుకోడానికి ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని కొన్ని మార్గాలను గురించి ఆలోచించవలసి వచ్చింది. తక్కువ ధరకు అమ్మకం విదేశాలకు అమ్మడానికి ఏర్పాట్లు చేయగలిగితే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇటీవల కాంగ్రెస్‌కు ఇచ్చిన సందేశంలో వీటిని స్వేచ్ఛా దేశాలకు అమ్మి, అమెరికాలో నిల్వలను తగ్గించుకోవాలని ప్రయత్నిస్తే అంతకంటే మరింతగా పరిశీలించి ఉత్పత్తులను సమర్థం కాలేదని పోతే ఈ ఎగుమతుల కొంత నష్టం మిత్రరాజ్యాలకు అమ్మవలసి వుంటుంది. మిత్రరాజ్యాలను వినియోగం కాని ఉత్పత్తులను కొని, వాటి ఉపయోగాన్ని చెందగల దేశాలు ఏ మాత్రం లేవు. వ్యవసాయ ఉత్పత్తులను కమ్యూనిస్టు దేశాలకు అమ్మితే మిత్రరాజ్యాల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు దెబ్బతినవచ్చునని వారు హెచ్చరిస్తున్నారు.

అరబ్ షేక్‌కు శిక్ష

భారతనౌకను కొల్లగొట్టినందుకు

ఏడెన్, జనవరి 30— ఓమాన్ సింధుశాఖలో ఒక భారతీయ వర్తకనౌకను అటకాయించి కొల్లగొట్టినందుకు ఒక అరబ్ షేక్ (పరిపాలకుడు)కు ఏడెన్ సుప్రీంకోర్టు నేడు ఆయుదేళ్ళ కైదుశిక్ష విధించింది.

అమెరికన్ కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం

ప్రభుత్వ పతనానికి కుట్రగా పరిగణించబడాలని కాంగ్రెస్ ఉపసంఘం సిఫారసు

వాషింగ్టన్ జనవరి 30—కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం కలిగివుండడమే ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రలో పాల్గొన్నట్లు నిరూపించే సాక్ష్యంగా పరిగణించబడాలని ప్రతినిధుల సభకు చెందిన అమెరికా వ్యతిరేక చర్యల దర్యాప్తు సంఘం నేడు సిఫారసు చేసింది.

ప్రభుత్వాన్ని బలవంతంగా కూలదోయడానికి కుట్రచేస్తూ అందుకు పథకాలు పన్నుతుండే వారికి, వాదించే వారికి ఎక్కువ శిక్షలు విధించబడాలని స్మిత్ చట్టంను ఇందుకు అనుగుణంగా సవరించబడాలని ఈ ఉపసంఘం నేడు కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో సిఫారసు చేసింది. ఈ సవరణ ప్రకారం అమెరికన్ కమ్యూనిస్టులు అందరు ప్రాసిక్యూట్ చేయబడగలరు.

అరెస్టు మొదలైన విషయాలలో ప్రభుత్వానికి మరిన్ని అధికారాలిస్తూ, ఏ విధమైన వారెంటు లేకుండా కమ్యూనిస్టులను నిర్బంధించడం విషయమై కాంగ్రెస్ గట్టిగా ఆలోచించాలనికూడా ఈ సంఘం సూచించింది.

జర్మని సమస్య శాశ్వత పరిష్కారపకాశాలు

అగ్రరాజ్యాల బెర్లిన్ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరగల సూచనలు

బెర్లిన్ జనవరి 31— రేపు ఇక్కడ రష్యన్ రాయబారి కార్యాలయంలో ప్రారంభమయ్యే నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సభ రెండవవారం చర్చలలో యూరోపియన్ సమస్యలకే విశేష ప్రాధాన్యం ఇవ్వబడగలదని తెలుస్తున్నది.

జర్మని సమస్యపై పూర్తి తర్జనభర్జనలకు దానికి అవసరమైన వాతావరణం మంత్రుల ఇప్పుడు కల్పించబడింది.

అయితే, ఆసియా సమస్యలను గురించి ప్రపంచ రాజ్యాల ఆయుధ నిర్మాణ దుష్పరిణామాల గురించి చర్చించే విషయం విదేశాంగ మంత్రుల రహస్య సమావేశం కూడా జరుగనున్నది.

జర్మని సమస్యతో పాటుగానే ఆస్ట్రియా సమస్యను గురించి కూడా చర్చించాలని విదేశాంగ మంత్రులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పుడు విదేశాంగ మంత్రులు పరిష్కరించవలసిన అన్ని సమస్యలలోకీ ఆస్ట్రియా సమస్యే అతి సులభమైనది.

ఆస్ట్రియాను ఇప్పటివరకూ తటస్థరాజ్యంగా భావించవలసివుంటే తప్ప ఆస్ట్రియాకు స్వాతంత్ర్య ప్రదానం చేసే సంధిపత్రం సంతకాలకు సిద్ధంగా ఉంది.

జర్మని విషయంలో ఎదుర్కొనవలసిన పేచీకోరు సమస్యలు ఆస్ట్రియా విషయంలో ఏవీలేవు. అందుచేత ఈ దిక్కు పరిస్థితిని పదలించడం అనేది మొలటోవ్ పైనే ఆధారపడి ఉందగలదని చెప్పాలి.

అగ్రరాజ్య పంచకం సమావేశం జరగాలని ముఖ్యార్ మొలటోవ్ చేసిన సూచనను పాశ్చాత్యరాజ్యాల విదేశాంగ మంత్రులు నిశ్చయంగా తిరస్కరించారు.

అయితే, ఆసియా సమస్యలను గురించి చైనా తోడ సంప్రతింపులు జరపడానికి వారు సిద్ధంగానే ఉన్నారు. అయితే చర్చ జరగాలన్నది వీరి అభిమతం. ఇందుకు సంబంధించిన ఇతర రాజ్యాలనుకూడా ఈ చర్చలలో పాల్గొనాలన్నది వీరి మతులలో ఒకటి.

ఇండో-చైనాలో ఎలాగైనా యుద్ధాన్ని ముగింపచేయాలని ఫ్రాన్సు తాపత్రయపడుతూ వుండడం చేత ఇక్కడ సమావేశం ప్రతిపాదించబట్ట ఎంతో ఆసక్తితో ప్రదర్శిస్తున్నది. రష్యన్ సూచనను తిరస్కరించి విదా వారిస్ తిరిగి వచ్చినట్లయితే ఆయన యూరోపియన్ విధానంపట్ల ఫ్రెంచి అసెంబ్లీ వైఖరిలో తీవ్రమైన మార్పులు రాగలవని భావించబడుతున్నది.

ఈ సంగతి మొలటోవ్‌కు బాగా తెలుసు. కనుక ఆయన చైనాతో సమావేశానికి మిత్రరాజ్యాలు పెట్టిన షరతులు ఆమోదించబోడని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

ఈ వారం జరగబోయే చర్చలలో యూరోపియన్ రక్షణ సైన్యాన్ని గురించి బాన్ ఒడంబడికను గురించి ప్రధానంగా చర్చ జరుగగలదని భావించబడుతున్నది.

ఈ రెండు ఒడంబడికలు కూడా ఇంతవరకు ధ్రువపరచబడలేదు. ఇవి ధ్రువపరచబడాలంటే ఫ్రాన్సు ముందుగా యూరోపియన్ రక్షణవ్యవస్థ ప్రణాళికను ఆమోదించవలసివుంటుంది.

జర్మని సమస్యపై అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులమధ్య ఇదమిత్థంగా ఏకాభిప్రాయం కుదిరే సూచనలు కనబడుతున్నవని 'ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నారు.

ముష్యూర్ మొలటోవ్ ఈడెన్ ప్రణాళికను మొదటగానే అంగీకరించక పోయినప్పటికీ దానిని సరిగా పరిశీలించబోతారని వేరేనే నాటించిన్చింకాదాని, అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

సోమవారంనాడు రష్యన్ రాయబారి కార్యాలయంలో ప్రారంభమయ్యే సమావేశాని ముష్యూర్ మొలటోవ్ అధ్యక్షత వహించాలని ఈడెన్ ప్రతిపాదించగా మొలటోవ్ ఈ సూచనకు అతి వినయంగా నిరాకరించాడు. ఈడెన్ కూడా అంత వినయంగా అధ్యక్షత వహించక తప్పదని పట్టుపట్టాడు. అంటు విదేశాంగ మంత్రుల సమావేశం నాయకత్వ పడింది.

సోమవారం నాటి సమావేశంలో సమ్మేళన విదేశాంగమంత్రి మొలటోవ్ చేయగల కొత్త ప్రతిపాదనలు విషయం పాశ్చాత్య పరిపాలన సూచనలపై ఆధారపడి వుంటాయని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

ఈ సూచనల ప్రకారం ముందుగా అఖిల జర్మని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడవలసి వున్నది.

సోవియట్ రాయబారి కార్యాలయంలో ఎక్కువకాలం సభ జరగాలని మరిన్ని కార్యాలయాలను కల్పించడానికి రష్యన్ అధికారులు నిరాకరించడంవల్లనుబట్టి విదేశాంగ మంత్రుల సభ కార్యక్రమంలో కొంత విలంబం జరగవచ్చునని భావించబడుతున్నది.

అయితే తమ చర్చలను పరిపాలన పాముఖ్యం ఏడు నుంచి పది రోజులలో ముగించాలని నిర్ణయించుకున్నారు. మరి ఈ సంవత్సరం చేర్పుకుని నాటకానికి వచ్చేనా ఇక ఈ దశల సంఖ్య పెరగవచ్చునని వీరు అంటున్నారు.

తూర్పు జర్మని వైఖరి

అఖిల జర్మని ఎన్నికలు జరగడానికి...

మార్షల్ టిటో

యూగోస్లావియా ప్రెసిడెంట్‌గా పదవీ స్వీకారం

బెల్‌గ్రేడ్ జనవరి 30— నేటి ఉదయం యూగోస్లావ్ పార్లమెంటు సంయుక్త సమావేశంలో మార్షల్ టిటో యూగోస్లావియా రిపబ్లిక్‌కు ప్రెసిడెంట్‌గా ప్రమాణం స్వీకరించారు.

పార్లమెంటు ఉభయ సభలలోను గల మొత్తం 535 మంది సభ్యులచేత మార్షల్ టిటో నిన్న ప్రెసిడెంట్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోన బడ్డారు. తాయన మరొక నాలుగేళ్ళపాటు ప్రెసిడెంట్‌గా వుంటారు.

యూగోస్లావియా ప్రజలకు సుఖవంతమైన ఉజ్వల భవిష్యత్తును సాధించడానికి తాను శక్తివంచన లేకుండా పాటుపడగలనని నేడు ప్రమాణం స్వీకరించిన తరువాత మార్షల్ టిటో వాగ్దానం చేశారు.

పిమ్మట ప్రభుత్వపు ఫెడరల్ కార్యవర్గానికి 23 మంది సభ్యులు ఎన్నుకోబడ్డారు. ఇంతకుముందు ఈ కార్యవర్గంలో 37 మంది సభ్యులు వుండేవారు. కార్యవర్గానికి నలుగురు వైస్-ప్రెసిడెంట్‌లు నియమించబడ్డారు.

కెనడాలో బస్సు ప్రమాదం

25 మంది దుర్మరణం

క్విబెక్ జనవరి 31—నిన్న ఇక్కడ పర్యాటకులతో నిండివున్న బస్సు, ఒక ట్రెయిలర్ ఢీకొన్నప్పుడు తాబాలు 25 మంది మరణించారు. పదమూడు మంది గాయపడ్డారు.

ఈ ప్రమాదం జరిగిన వెంటనే బస్సుకు నిప్పంటుకుంది. పెక్కు మంది ప్రాణాలు రక్షించబడడానికి వీలు లేకుండా కాలిపోయారు.

ఇటాలియన్ ప్రభుత్వ పతనం

రోమ్ జనవరి 30—క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడైన (ప్రధాని) ఫాన్‌ఫాని మంత్రివర్గంపై ఇటాలియన్ పార్లమెంటు నేడు విశ్వాసరాహిత్యాన్ని ప్రకటించింది.

ఫాన్‌ఫాని మంత్రివర్గం ఏర్పడి 12 రోజుల మాత్రమే అయింది. సంకీర్ణ పార్టీల విరమణ క్రిందటి జూన్‌లో ఇటలీలో జరిగిన ఎన్నికలలో క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ విజయం పొందిన పిమ్మట అల్సిడె డి గాస్పెరి ప్రభుత్వం ఏర్పడలేదు, తరువాత ఫాన్‌ఫాని ప్రభుత్వం ఏర్పడింది.

తన ప్రభుత్వ పక్షం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానం అనుకూలంగా 303 ఓట్లు, వ్యతిరేకంగా 260 ఓట్లు వచ్చాయి.

ప్రొఫెసర్ ఫాన్‌ఫాని తన మంత్రివర్గం రాజీనామాను నేటి రాత్రి ప్రెసిడెంట్‌కు సమర్పించారు. అయితే ప్రెసిడెంట్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయువరకు ప్రస్తుత మంత్రివర్గమే ఆపద్ధర్మ ప్రభుత్వంగా పని చేయగలదు.

మాజీ ఇటాలియన్ ఫీల్డ్ మార్షల్ అల్బర్ట్ కెస్సెల్రింగ్ జర్మనీలోని మాజీ సైనికుల సంఘం అధ్యక్షునిగా తిరిగి ఎన్నుకొనబడినాడు.

నైరోబీలో బ్రిటిష్ కెప్టెన్ అరెస్టు

ఆఫ్రికన్లపై దమననీతిని ప్రయోగించిన నేరానికి

నైరోబి, జనవరి 30— ఆఫ్రికన్లపై దమననీతిని ప్రయోగించిన నేరానికి కింగ్స్ ఆఫ్రికన్ రైఫిల్స్ కంపెనీ కమాండర్, కెప్టెన్ గ్రిఫిత్స్ అరెస్టు చేయబడ్డట్లు ఇక్కడి సైనిక ప్రధాన కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి ప్రకటించారు.

న్యారీ జిల్లాలోని అడవిలో తాళిచేసిన ఒక ఆఫ్రికన్ కార్మికుని దుర వుపాలితో హత్యచేసిన నేరానికి కెప్టెన్ గ్రిఫిత్స్ క్రిందటి నెలలో ఒకసారి అరెస్టు చేయబడి నేరం రుజువు కానందున విడుదల చేయబడ్డారు.

ఇతనిపై కోర్టు మార్షల్ ఇప్పటికి త్వరలో ప్రారంభం కాగలదని తెలుస్తున్నది.

ఈస్టర్న్ రైల్వే టెండర్లు

తూర్పు రైల్వే కోసం కావలసిన వస్తువులకు టెండర్లు కోరబడుచున్నవి. ... (టెండర్ వివరాలు) ... 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ... టెండరు ఫారాలు ... వ్రాసి ... 'టెండరు' అని ... చేర్చబడవలెను. టెండరు దాఖలు చేయు ఆఖరు తేదీ 23.3.1954.

మీకు ఉపయోగం

చేతిపనులు అనే పుస్తకంలో ఆయుర్వేద మందులు, అత్తరులు, తలనూనెలు, తలవెంట్రుకలను పెంచేవి, పిప్పిపంటి పోటుకు, కోళ్ళు, గాయాలు, కురుపులు, ముఖంమీద మొటిమలకు మూలశంకకు మందులు, రక్తాన్ని శుద్ధిచేసే టానిక్కు తయారు చేయటం. అజీర్తికి శైత్యము పోవటానికి మందులు, పప్పులు, సోపులు పౌడర్లు, విషాలకి విరుగుడు, బూట్ పాలిషులు, సబ్బులు, వార్నిషులు, తాంబూల మాత్రలు, అగరువత్తులు, ఇలాంటివి 200 రకాలు అతి సులభంగా తయారుచేసుకొనే పద్ధతులు అందులో వ్రాయబడ్డాయి. ఇది నా నిజమైన ఉపయోగమైనదిగా ఉన్నదని 3-8-52 తేదీన 'ఆంధ్రప్రభ' వ్రాసింది. ఇది విడి పోస్టుఖర్చులతో రూ 3-10-0 ప్రజాశ్యాన్ బుక్ డిపో, మైసూరు రోడ్, ... అడ్రసుకు వ్రాసి వి.పి. పోస్టుద్వారా ఒక పుస్తకం తెప్పించుకొని చదవండి.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ఒక 3 కాలు బట్టల కారెజ్‌కింద సేకరించిన (ఒక బాడిటిక్ విడి కాదు) విదరాబాదు ఇంగ్లీషులో వ్రాయబడింది — చూస్ కుప్పుస్వామి మొదలియార్, ఫోర్ట్ ఈరోడ్, (యస్. రైల్వే)

ప్రకటన

అనంతపూరు మునిసిపాలిటి

4-1-1954 తేదీ నాటి నెం. 535 తీర్మానం, మరియు 27-1-54 తేదీ నాటి నెం. 587 తీర్మానం ప్రకారం ఎద్దుల మార్కెట్ సినిమా హాలులో సినిమా ప్రదర్శనలకు, నాటకములు మొదలగు ప్రజాదరణ వినోదములకు అద్దెకు వినియోగము, 1953-54 సం గుత్త బహిరంగ వేలములో అనంతపూరు మునిసిపల్ ఆఫీసులో 10-2-54 తేదీ బుధవారం మ॥ 1 గంటకు తిరిగి అమ్మబడును.

గుత్తకాలము 1-3-54 నుండి 31-3-54 వరకు ఉండును. ప్రోహిబిటరీ కలుపుకొని పాట పెట్టకోరువారు రు. 1,000/- డిపాజిటు చెల్లించవలయును మరియు రు. 10,000 - సెక్యూరిటీ దారు హామీగాని ఇవ్వవలెను. ... అనంతపూరు జిల్లా కలెక్టరు ... 1953 నాటి ... సాధారణ మరియు ప్రత్యేక షరతులు అప్లుకొని పరిశీలించవచ్చును. ... తీర్మానములలో గల సుస్తి ... ఎక్జిక్యూటివ్ అధికారుల అధికారము మీకు ఇవ్వవలయును.

(సం) కె. నరసింహమూర్తి
కమిషనరు 28-1-54

చీరాల మున్సిపాలిటి

యిందువలనుగా తెలియజేయునది ఏమనగా 1954-55 సంవత్సరమునకు మున్సిపల్ మార్కెట్టు, తాటాకుపాటు ... చీరాల మున్సిపల్ కమిషనరు గారిచే మున్సిపల్ ఆఫీసునందు 19-3-54 తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలవరకుండి, అవసరమైతే దరిమిలా రోజులలోను బహిరంగముగా వేలము వేయబడును. షరతులు, ఇతర వివరములు మున్సిపల్ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(సం) వి. రామబ్రహ్మము, కమిషనరు, మున్సిపల్ ఆఫీసు, చీరాల 27-1-54

టెండరు

అమలాపురం మున్సిపాలిటి

ఈ క్రిందివాటికి 1954-55 సం॥ నకు సీలు చేయబడిన టెండరు 16-2-1954 తేదీన సాయంకాలం 5 గంటలవరకు అమలాపురం మున్సిపల్ కమిషనరు గారిచే తీసుకొనబడును. టెండరు ఫారాలు తదితర వివరములు దాఖలు పరచిన తెలుసుకొనగలరు.

టెండరు వివరము	ధరావతు
1 లైటింగ్ సామానులు	రు 100/-
2 స్టేషనరీ సామానులు	రు 50/-
3 కన్సర్వెన్సీ ఎడ్లకు మేత సప్లయి చేయుట	రు 300/-
4 ప్రింటింగ్	రు 50/-
5 వీధి దీపములకు కిరసనాయిలు	రు 100/-
6 పైప్రకటనకు మరియు కోసము మిగులు ఉపయోగించు సిమెంటు	రు 50/-

కమిషనరు, అమలాపురం మున్సిపాలిటి

ప్రకటన

అనంతపూరు మునిసిపాలిటి

1954-55 సం. కు గాను నా 38 నెం. తీర్మానం 20-2-1954 నాడు 3 గం. ల కు దిగువ సంతకందారుచే గాని, వారు చేయు ఆదేశము అధికారం పొందినవారిచే గాని టెండరులు ఆహ్వానించబడును. ఇతర వివరాలు తెలిపిన ధరావతుతో సహా దిగువ వారితో దాఖలు చేయవలెను.

1 స్టేషనరీ సామానుల సప్లయి	ధరావతు 50/-
2 ప్రాత పింఛన్ సప్లయి	25/-
3 అచ్చుపనులు	25/-

టెండరు షరతులు కార్యాలయమునుండి తెలిసికొనవచ్చును.

(సం) కె. నరసింహమూర్తి,
కమిషనరు,
మునిసిపల్ ఆఫీసు అనంతపూరు 28-1-54

నోటీసు

విజయనగరము మున్సిపాలిటి

రు 45-2-85 పైనుండి ... తేదీ 10-2-1954 వరకు అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. ... 13 ప్రకారం ... అర్హతలు కలిగి ... సమర్పింపవలయును.

కమిషనరు
మునిసిపల్ ఆఫీసు విజయనగరం,
తేది 31-1-1954

టెండరు నోటీసు

1954-55 సంవత్సరమునకు కూర్చుకొనే ... సప్లయి చేయుటకు కావలసిన ... 15-2-1954 తేదీన మధ్యాహ్నము 12 గం॥ లోపల పంపవలెను ... 4.30 గంటలకు తెరవబడును.

టెండరు షరతులు ... 13 ... తేదీ 13-2-54 తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపల ...

సాయుధ పోలీసు వెలము

1 ఇనుప సామానులు ... 1954 ... 5-8-1954 ... 4.30 గంటలకు ...

2 టెండరు ... 3 పబ్లికు ... టెండరు ఫారాలను ... ఆఫీసు ...

3 పనులకు ... టెండరు ... వ్రాసి ...

హెడ్ ఆఫ్ డిపార్టుమెంటు,
డివిజనల్ ... ఇంజనీరు
... 31-1-54 తేదీ

తక్కువ ధరకే...

ఎక్కువైన బేటరీని కొనండి.



క్రొత్త బేటరీ కొనేటప్పుడు మీరు స్టాండర్డు బేటరీలు ఎందు కెంచుకోవాలో 5 మంచి కారణాలు.

1 తక్కువ ధర 2 ఎక్కువ మన్నిక
3 పూర్తి గ్యారంటీ
4 మేలైన తయారీ
5 మనూరు అన్ని క్రొత్త కార్లకు అమర్చబడుతుంది

స్టాండర్డ్ బేటరీలు

డిస్ట్రిబ్యూటర్లు
ఓక్సన్ అండ్ కంపెనీ లిమిటెడ్
158 మౌంట్ రోడ్ మద్రాసు 2
(బ్రాంచీలు బెంగుళూరు వెల్లింగ్టన్ (నీలగిరి) మరియు కోయంబత్తూరు)

ఎగ్జిమా గజ్జి

7 నిమిషాల్లో అంతరించును

మీ చర్మంమీద 3 కోట్ల సన్నని సందులు కొంచు క్రిములు వీటిలో దాగి గజ్జి ఎగ్జిమా మంట దురద కామం మొటిమలు పాదముల గజ్జి తదితర చర్మవ్యాధులను కలిగించును. సాధారణ చికిత్సలు శాశ్వతముగా నయముచేయ కలిగించవు. ఎందువల్లనవగా ఆ క్రిములు కారణము రూపుమాపవు. క్రొత్తగా కనిపెట్టిన నిక్సోడెర్మ్ (NIXODERM) 7 నిమిషాల్లో క్రిములను సంహరించి ఒక వారములో మీ చర్మమును మృదులపరచును ఇది పనిచేయని యెడల ఖాళీప్యాకేజి వాపసుచేసిన వెంటనే డబ్బు తిరిగి ఇచ్చివేయబడును నేడే మీ కెమిస్టువద్దనుండి గ్యారంటీ నిక్సోడెర్మ్ (NIXODERM) తెచ్చుకొని చర్మవ్యాధుల మూలకారణము నిర్మూలించండి.

Nixoderm
నిక్సోడెర్మ్
చర్మ వ్యాధులకు

దక్షిణ రైల్వే

దక్షిణరైల్వే గ్రెయిన్‌షాపులకు సరుకులు సప్లయి చేయుటకు టెండర్లు

గ్రెయిన్ షాపులకు యీదిగువ సరుకులు సప్లై చేయుటకుగాను, ఒక్కొక్క సరుకుకు ఒక్కొక్క జోనుకు వేరు వేరుగా సీలు వేసిన కవర్లలో టెండర్లు కోరబడుతున్నవి ఈ టెండర్లు చైర్మన్, జాయింట్ పర్చేసింగ్ బోర్డు, సదరన్ గ్రూప్, కేరాఫ్ కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్ షాపులు, సదరన్ రైల్వే, మద్రాసు బీచ్ స్టేషన్ బిల్డింగ్స్, మద్రాసు 1 వారిచే 18-2-54 సాయంత్రము 3-30 గంటలవరకు తీసికొనబడును

2 జోన్ (1) సదరన్ రైల్వే, మద్రాసు కావలసిన సామానులు —

(1 కందిపప్పు
(2 మినప పప్పు
(3 శనగ పప్పు
(4 నువ్వుల నూ
(5 ఉప్పు

3 జోన్ (2) సదరన్ రైల్వే, తిరుచిరాపల్లికి కావలసిన సామానులు —

(1 నువ్వుల నూనె
(2 కొబ్బరి నూనె
(3 ఉప్పు

టెండరు సంపదలకు కొన్న వారు నియమిత ఫారములలోనే పంపవలెను టెండరు ఫారము, షెడ్యూల్, స్పెసిఫికేషన్‌గల సెట్టు 1 కి (ఒక్కొక్క జోనుకు ఒక్కొక్క సామానుకు) రు 1/- వంతున మద్రాసు పార్కు టౌన్‌లోని సదరన్ రైల్వే పే మాస్టరు అండ్ కాషియర్‌కు చెల్లించి దిగువ సంతకందారు ఆఫీసునుండి పొందవచ్చును టెండరు ఫారము ఇతరులకు మార్చుటకు వీలులేదు ఎందుకు చెల్లించిన సొమ్ము వాపసు రాదు

నిర్ణయించబడిన ప్రో ఫార్మాలో ఇన్‌కమ్‌టాక్సు కియరెన్సు సర్టిఫికేట్ "ఒరిజనల్"లో దాఖలు చేసినచే టెండర్లు విచారింపబడును ఇన్‌కమ్ టాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ ప్రో ఫార్మా ఉచితముగా ఈ క్రింద సంతకము చేసినవారి ఆఫీసులో పొందవచ్చును

ఇన్‌కమ్‌టాక్సు విధింపదగిన ఆదాయములేని టెండరర్లు, టాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ ప్రో ఫార్మాలో దాఖలు చేసికొనలేరు గాని, అటివారు తమకు ఇన్‌కమ్ టాక్సు విధింపతగిన ఆదాయములేదని యిజావు పర్చునట్లు ప్రమాణ పూర్వకమైన ఒక అఫిడవిటును వ్రాసి దాని యధార్థత గురించి ఆయా ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరుచే గూడ సంతకం చేయించి పంపుకొనవలెను

కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్ షాపులు ఆఫీసు, సదరన్ రైల్వే, మద్రాస్ బీచ్ స్టేషన్ బిల్డింగ్స్, మద్రాసు-1 29—1—54.	చైర్మన్ జాయింట్ పర్చేసింగ్ బోర్డు, సదరన్ అండ్ ఈస్టర్న్ రైల్వేలు

చెన్నపురి

మద్రాసు ఫిబ్రవరి 1—విన్న సాయంత్రం ఆర్ట్సు కాలేజి ఆవరణలో జరిగిన మద్రాసు గవర్నమెంట్ ఎగ్జామినేషన్ల కార్నివాలుకు మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించి సహకారం, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని సలహాయిచ్చారు

• • •

హరిజనులలో హిందూమతాన్ని ప్రచారం చేసేందుకై హిందూధర్మ సంఘం వారు సత్ సంఘాన్ని మైలాపూర్‌లో నిన్న స్థాపించారు

• • •

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ వారి చెన్నపురి శాఖలో 25 సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగులకు ఆంపెనీ చైర్మన్ డాక్టర్ అలెగ్జాండర్ ఫ్లెక్ బంగారు చేతిగడియారాలను నిన్న బహూకరించారు ఎక్కువకాలం సర్వీసు చేసినందుకుగాను వినయం బహుమతిని స్వీకరించిన ఒక ఉద్యోగి పరికి తైను కూడా ఆయన అభినందించారు డాక్టర్ ఫ్లెక్ పరిశోధన కోలంబో వెళ్ళారు, తిరిగి ఆయన బెంగుళూరు వస్తారు

చెన్నపురిలో రెండు చిత్రకళా ప్రదర్శనాలు

మద్రాసు ఫిబ్రవరి 1—మ్యూజియం సెంటినరీ హాల్‌లో నేటి సాయంత్రం ఆంధ్రరాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రారంభోత్సవం జరప నున్న చిత్రకళా ప్రదర్శనానికి నిన్న సాయంత్రం "ప్రివ్యూ" యివ్వబడింది దీనికి హాజరైనవారిలో మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశకూడ వున్నారు.

దక్షిణభారతి చిత్రకారుల సంఘంవారు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనంలో దాదాపు 333 చిత్రాలు ప్రదర్శించబడ్డాయి

ఎక్కువ చిత్రాలు పంపిన వారిలో శ్రీమతి జి విజయలక్ష్మిగారిని రాజాజీ కుమార్తె శ్రీమతి నామగిరి ముఖ్యంగా పేర్కొనవలసివున్నది శ్రీ దేవి ప్రసాద్ రాయ్ చౌధురి రచించిన "వాష్ డ్రాయింగ్"లు కూడా ప్రదర్శింపబడ్డాయి ఇంకాక, శ్రీ కె రామమూర్తి శ్రీ కె నాగేశ్వరశర్మ శ్రీ ఎ జానకిరామ్ శ్రీ ఎస్ కృష్ణమూర్తి శ్రీ టి వి రత్నం శ్రీ పి ఆర్ రాజా శ్రీ ఎ వి సంతానరాజ్, శ్రీ సి వి సుబ్బారావు గార చిత్రాలు కూడా వున్నాయి

ప్రదర్శనాన్ని తిలకించిన తర్వాత శ్రీ శ్రీప్రకాశ్ యిలా అన్నారు —

"ఇది చాలా ఉత్తమ చిత్రాల ప్రదర్శనం దీన్ని ఏర్పాటుచేసిన చిత్రకారులకు నా ధన్యవాదాలు"

శ్రీ కె. శ్రీనివాసులుగారి చిత్రాల ప్రదర్శనం

మద్రాసు జనవరి 31—యునైటెడ్ స్టేట్స్ ఇన్‌ఫర్మేషన్ సర్వీస్ వారి ఆధ్వర్యాన శ్రీ కె శ్రీనివాసులుగారు రచించిన చిత్రపటాల ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది దీనికి నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం జరిగింది మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు కూడా దీనికి హాజరైనారు యునైటెడ్ స్టేట్స్ కాన్సల్ మిస్టర్ పాల్ సి స్పెన్సర్ మాట్లాడుతూ, మద్రాసులో చిత్రకారులను ప్రోత్సహించే నిమిత్తం తాము తొలిసారిగా ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశామని, ఇకముందు అప్పుడప్పుడు ఇట్టి ప్రదర్శనాలు ఏర్పాటు చెయ్యబడగలవని అన్నారు.

తనవద్ద కళాశిక్షణ పొందిన విద్యార్థి చిత్రాలు ప్రదర్శించబడడం తనకు హర్షదాయకమని శ్రీ దేవి ప్రసాదరాయ్ చౌధురి అన్నారు జానపద కళాసౌందర్యం ఈ చిత్రాలలో వ్యక్తమౌతున్నదనికూడా ఆయన అన్నారు

ఫిబ్రవరి ఆరవ తేదీవరకు ఈ ప్రదర్శనం వుంటుంది

సికిందరాబాద్, జనవరి 31—హైదరాబాద్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాన్ని రాజప్రముఖ్ ఫిబ్రవరి 22 వ తేదీన ఏర్పాటు చేశారు

(8 వ కాలం తరువాయి)

గజలకు సమానంగా అందడం లేనియెడల నిజమేనని అంతుకే లోటు నిరుద్యోగం దేశంలో కనిపిస్తున్నాయని ఆయన అన్నారు ఉత్పత్తిని ప్రజలకు సమానంగా అందించే ఏర్పాట్లు చెయ్యబడవలసివున్నాయన్నారు దేశసంపద యింకా ఇక్కోద్ధికంగా పెరగగలదని, దానిని ప్రజలందరికీ అందజేయాలని అన్నారు

దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని తొలగించడానికి యువకులు శపథం తీసుకోవాలన్నారు తాను దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేవరకు ఎలా నిద్రపోలేదో, అలాగే నేటి యువకులు దేశ సౌభాగ్యాన్ని సాధించేవరకు నిద్రపోగూడదన్నారు

ఉప్పుడు బియ్యం కొరత

న్యూఢిల్లీ జనవరి 30—కేరళకు, పశ్చిమ బెంగాల్‌కు ముఖ్యంగా కావలసి వున్న ఉప్పుడు బియ్యం ఉత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి మిగులు జిల్లాలలో పచ్చిబియ్యం పుష్కలంగా వున్నాయి ఎక్కువ ధరలు ఇవ్వడం ద్వారా ఉప్పుడు బియ్యం ఉత్పత్తిని అభివృద్ధి చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం కృషి చేస్తున్నది కొన్ని సందర్భాలలో పశ్చిమ బెంగాల్‌కు ధాన్యం పంపి, అక్కడ ఉప్పుడు బియ్యం ఉత్పత్తిని సాగించే ఏర్పాట్లు చెయ్యబడుతున్నాయి

"సమైక్యత సాధించడానికి డిగ్రీలు వ్యర్థం"

విద్యార్థులకు గోపాలరెడ్డిగారి హితవు

బరంపురం జనవరి 28—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షులైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఇచ్చటికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక విజ్ఞాన మిత్రమండలివారు వారిని ఆహ్వానించగా నిన్న మధ్యాహ్నం సుమారు 3 గంటలకు వారువచ్చి మిత్రమండలి సభ్యులను, వారి గ్రంథాలయాన్ని, అందు సభ్యులచేత రచించబడ్డ చిత్రాలను చూచి తమ సంతోషాన్ని ప్రకటించారు తరువాత రచించబడిన కొన్ని రచనలు నాటకయోగ్యంగా వుంటున్నాయని, పండితుల వీటిని ఎదర్కొన్నారని చెబుతూ, తాము రచించిన "ఊర్వశి" మొదలగు నాటకాలను ఉదాహరణగా చెప్పారు

అనంతరం అచ్చటనుండి బయలుదేరి కల్లికోట కాలేజి తెలుగు అసోసియేషన్ వారి ఆహ్వానంమీద 4 గంటలకు కాలేజీకి వచ్చి విశ్వకవి ఠాగూర్ పటాన్ని ఆవిష్కరించి సింహాసనాన్ని వారు తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు —

"మీ అందరు విద్యార్థుల సమక్షంలోకి నేను రావడం రాజకీయనాయకునిగా కాని ఏ నాయకుడుగా గాని కాదు ఇటువంటి సంస్థలకు నేను ఎప్పుడు వెళ్ళినా సాహిత్యాభిమాని వెళ్తాను విద్యార్థులలో రాజకీయాలు చూసి, వారిని కూడా అర్థం చేసుకోవలెనని రాజకీయ విషయ చింతనానిమగ్నులుగా చెయ్యడం నా మతం కాదు ఇచ్చట గల ఆంధ్ర-ఒరియా విద్యార్థులలో రాజకీయ కలతలు లేక తొలగించడం నాపని కాదు నేను విశ్వభారతి విద్యాలయంలో చదివిన వాడిని నేను శాంతినికేతన్‌లో వున్నప్పుడు అచ్చటి వంగ విద్యార్థులతో కలసి బెంగాలీ నేర్చాను ఆ కాలంలో విశ్వకవి ఠాకూరు రచించిన వంగభాషలోని ఒరిజినల్ రచనలు, నాటకాలు, కథలు, గేయాలు సుపరిచితంగా చదివి ఆనందించే భాగ్యం నాకు కలిగింది బెంగాలీ నుంచి ఇంగ్లీషులోకి అనువదించబడిన గ్రంథాలు మాత్రమే వంగభాషరాని వారికి చదువుకునేందుకు దొరుకుతున్నాయి బెంగాలీకి సన్నిహిత సంబంధం వున్నది ఆ కారణం చేత ఒరియా విద్యార్థులు చక్కగా బెంగాలీలోని వారి రచనల్ని చదివి తెలుసుకోవలసిన విషయాలు గ్రహించవచ్చు అనేక సమయాల్లో తెలుగువారు కూడా నేర్చుకోవాలి ఒరియాలోకి గ్రంథాలు అనువదించవలసి ఉన్నది భాషలు ఎన్నైనా నేర్చుకోవచ్చు ఇది నా భావం, అని వారి భాష అని మూర్ఖభావం కలిగివుండకూడదు మంచి లక్షణం కాదు గురుదేవ రచనలు బెంగాలీలో చదువుకోగలిగితే ఆనందం వారి తెలుగు వారికి రాదు అయినా, భావంపోకుండా వారి గ్రంథాలు చాలవరకు అన్ని భాషలలోకి తర్జుమా అయినవి వాటికి మిరియడ్ మిలియన్ జీనియస్ అని పేరు వారి గ్రంథాలు చదువుతూవుంటే క్రొత్తశక్తి, క్రొత్తతనం, క్రొత్త ఆనందం, క్రొత్త ఉద్రేకం, క్రొత్త ఉత్తేజం ప్రతివారిలోను కలిగి తీరుతుంది వారు ఒక్క సారస్వత ప్రియులే కాకుండా సంగీత ప్రియులు కూడా వారి సంగీతం ఎంతో వినసొంపుగా వుండేది వారు 2,000 గేయాలు రచించారు అవన్నీ వారు బతికివున్న రోజులలో కంటే అంతకన్న మిన్నగా విలువను, ఖ్యాతిని పొందగలిగినవి. రేడియోలో వీటికి ప్రఖ్యాతి స్థానమియ్యబడింది తెలుగు భాషలో వున్న సంగీత మాధుర్యం చాలామందికి తెలియదు మనకు హిందూస్థానీ కర్ణాటక సంగీతాలే తెలుసును గాని ఠాకూర్ సంగీతం తెలియదు మనలో కబీర్ మీరా త్యాగయ్యవంటి సంగీతప్రియులు ఎటువంటివారో ఠాకూర్ కూడా అటువంటివారే మతంలో ఎక్కువ పట్టుదల, శైవభక్తి, పాపభీతి వేదాంతి, తత్వజ్ఞాని మన ఉపనిషత్తులు అంటే వారికి ఎంతో యిష్టం వాటిని హెచ్చుగా గౌరవిస్తూ, అందులోని సారం తెలుసుకోడానికి ఎంతో కృషి చేసేవారు వారి తండ్రి దేవేంద్రనాథ ఠాకూర్ కూడా చాలా భక్తుడు మనకు సహించి తక్కువ మనభాషకువారితో మనం సఖ్యంగా వుండలేము వారి కష్టసుఖాల్లో మనం పాలులేము వారి ఆనంద, ఐశ్వర్యాలు చూచి సహించలేము ఎంతో అనుమానం—ఎంతో యీర్ష్య- ఇవన్నీ మనలో జీర్ణించి పోయినవి ఇటువంటి సమస్యలన్నీ ఠాకూర్ గారు తమ గ్రంథాల్లో ఎన్నో రీతుల వ్యక్తపరచి, ఎంతో సహజంగా వున్నట్లు చిత్రించారు ద్విభాషా ప్రాంత ప్రజలందరు ఒకరి భాష నువరొకరు నేర్చుకొని ఒకరి నొకరు సరిగ్గా అర్థం చేసుకుంటూ, ఒకరి కష్టసుఖాల్లో ఒకరు పాల్గొంటూ వున్నప్పుడే విశ్వశాంతి ఏర్పడగలదు ఒక జాతిమీద మరొక జాతికి ఈర్ష్య, అసూయలు వుండకూడదు ఇవన్నీ స్వల్ప విషయాలు ఇటువంటి స్వల్ప విషయాల పట్టుదలలో పడి పెద్ద సమస్యలను మరచిపోతున్నాం అదే పెద్దపొరపాటు ఎప్పుడూ విచారిస్తూవుంటారు విశాలాల వల్ల లాభంలేదు ఉద్రిక్తులు కావడం మంచిదికాదు సమైక్యత లేకపోయిన తర్వాత ఎన్ని డిగ్రీలు సంపాదించినా లాభం లేదు సర్వమానవ శ్రేయస్సుకోసం మీరందరూ పాటుపడుతూ విద్యార్థిదశనుండే కృషి చేయాలని కోరుతూ ముగించారు

ఆదివారం ఉదయం ఢిల్లీలో జరిగిన పోలీసు పెరేడ్‌లో 600 మందికి ఇండియా హోంశాఖా మంత్రి డాక్టర్ కె యన్ కట్జూ ఎరికాలు బహూకరించారు.

ఆంధ్ర ప్రభుత్వం బడ్జెట్టులో బహుశా రెండున్నర కోట్లు

లోటు—శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి సూచన

కాకినాడ జనవరి 30—

వచ్చే సంవత్సరానికి ఆంధ్ర ప్రభుత్వం బడ్జెట్టులో రెండున్నర కోట్ల రూపాయలు లోటు రావచ్చునని నేడిచ్చట ఆర్థికశాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సూచించారు

మంత్రి శ్రీ విశ్వనాథంగారు తనకు కాకినాడ మునిసిపల్ కౌన్సిల్ సమర్పించిన సన్మానపత్రానికి సమాధానం చెబుతూ ప్రజలవద్దనుంచి కౌన్సిల్ బుణం సేకరించే ప్రతిపాదన ప్రభుత్వం ఆమోదించగలదన్నారు కొంతకాలంపాటు పెంపుబడి ప్రణాళికలను తలపెట్టకుండా వుండడం మంచిదని మంత్రి సలహా ఇచ్చారు

మునిసిపల్ చైర్మన్ శ్రీ సి వి కె రావు 'యం యల్ ఎ' గారు కౌన్సిలర్లను మంత్రికి పరిచయం చేశారు కాకినాడ రేవును అభివృద్ధి చెయ్యవలసిందని, మెయిన్ రైల్వే లైను కాకినాడమీదుగా మళ్ళించవలసిందని మునిసిపల్ కౌన్సిల్ కోరింది ఫుటుగాంలో అంపైర్ గ్రౌండ్ డెయిరీ ఏర్పాటు చెయ్యడానికి, మునిసిపల్ పనివారికి నివేశన గృహాలు కట్టించి యివ్వడానికి ఆర్థిక సహాయం చెయ్యవలసిందిగా కౌన్సిల్ మంత్రిని అర్థించింది

కాకినాడ మునిసిపల్ బై-ఎలెక్షన్

పీపుల్స్‌ఫ్రంట్ అభ్యర్థిని విజయం

కాకినాడ జనవరి 30—కాకినాడ మునిసిపాలిటి 27 వ వార్డుకు జరిగిన బై ఎలెక్షన్‌లో పీపుల్స్ ఫ్రంటు అభ్యర్థిని శ్రీమతి మామిడి వెంకమ్మగారు 112 వోట్లు మెజారిటీతో ఎన్నికైనట్టు ప్రకటించబడింది ఈమెకు 782 వోట్లు వచ్చినవి ఈమెతో పోటీ చేసిన శ్రీమతి యస్ సత్యనారాయణమ్మగారికి 670 వోట్లు వచ్చినవి ఈమె కాంగ్రెస్‌చే బలపరచబడిన స్వతంత్ర అభ్యర్థిని

కలకత్తా మెయిల్

మద్రాసు ఫిబ్రవరి 1—తాకీదర్ద మెయిల్ సూర్యుబండికి ప్రమాదం జరిగిన పిమ్మట రైలుమార్గం మరమ్మత్తు పూర్తికాగా నేడు కలకత్తా మెయిలు ఎప్పటిగా మామూలు మార్గాన వచ్చింది అయితే, మరమ్మత్తు చేసిన ప్రాంతంలో అతిమెల్లిగా రైలు నడపాలని చేసినందున మెయిలు గంటలసేపు ఆలస్యంగా ఇక్కడికి చేరింది

క్రొత్త ఉక్కు యంత్రాగారం

స్థలం విషయమై ఫిబ్రవరి 11 వ తేదీన తుది నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 31—క్రొత్త ఉక్కు యంత్రాగారాన్ని నెలకొల్పే సందర్భంలో స్థలం విషయమై ఫిబ్రవరి 11 వ తేదీని తుదినిర్ణయం తీసుకోబడగలదని తెలుస్తున్నది ఈ యంత్రాగారంలో ఏడు లక్షల టన్నుల ఉక్కును తయారు చేయవచ్చు

ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె సి రెడ్డిగారు ఒరిస్సా రాష్ట్రంలోని హీరాకుడ్ కేలాను సందర్శించే నిమిత్తం నేటిరాత్రి కలకత్తానుంచి బయలుదేరి వెళ్తారు రాయపూర్, నాగపూరు ప్రాంతాలను కూడా ఆయన సందర్శిస్తారు

శ్రీ రెడ్డిగారు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులను కలుసుకొని చర్చిస్తారు హైదరాబాదునుకూడా సందర్శించిన పిదప శ్రీ రెడ్డిగారు ఫిబ్రవరి 10 వ తేదీని రాజధానికి తిరిగివచ్చి, ఆ మరుసటిరోజు మంత్రివర్గానికి తమ నివేదికను సమర్పిస్తారని భావించబడుతున్నది

ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గం రాక

ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గం వారు వచ్చేవారంలో ఇండియాకు వస్తారని భావించబడుతున్నది

ఈ ప్రతినిధివర్గం వారు ఢిల్లీలో నాలుగురోజులున్న పిదప బొంబాయి వెళ్తారు కలకత్తానుకూడా సందర్శించి అక్కడ్నించి వారు ఫిబ్రవరి మధ్యలో తిరిగి ఢిల్లీ వస్తారని తెలుస్తున్నది

క్రొత్త ఉక్కు యంత్రాగారాన్ని స్థాపించే సందర్భంలో ఇండియా ప్రభుత్వం అప్పుకోరిందనీ ఈ ప్రతిపాదనను పరిశీలించడానికి ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గం వారు ఇండియాకు వస్తున్నారనీ తెలుస్తున్నది

ఏడాదినాటికి బియ్యంపై కంట్రోలు తొలగింపు

కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఆహారశాఖల రద్దు తమ ఉద్దేశమని కిద్వాయ్ ప్రకటన

వల్లభ విద్యానగర్, జనవరి 31—

"ప్రభుత్వ గోదాములలో 10 లక్షల టన్నుల బియ్యం నిల్వ చేసిన మరుక్షణంలో బియ్యంపై కంట్రోలును తొలగించగలము" అని నేడు ఇండియా ఆహారశాఖామంత్రి మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ ప్రకటించారు

ఇండియాలోకి ఏటా 7 లక్షల టన్నుల బియ్యం దిగుమతి చేసుకోబడవలసి వున్నదని అది ఒక ఏడాదిలో జరుగగలదని మిస్టర్ కిద్వాయ్ అన్నారు

దేశంలో ప్రస్తుతం ఆహారధాన్యాల లోటు లేదని ప్రజలకు విశ్వాసం కలిగించడానికే ప్రస్తుతం ఆహారధాన్యాలు దిగుమతి జరుగుతున్నాయని ఆయన వివరించారు

ఇండియాలో ప్రస్తుతం 40 లక్షల టన్నుల బియ్యం అదనంగా కలదని ఇప్పుడు ఇండియా మనదగ్గర బియ్యాన్ని దిగుమతి చేసుకోగలదని ఆయన పేర్కొన్నారు

ఇండియాలో గోధుమ పరిస్థితి చాల సంతృప్తికరంగా వున్నది, అందువల్లనే ఆస్ట్రేలియా గోధుమ సంస్థకి 10 లక్షల టన్నుల గోధుమలు కొంటామని వాగ్దానం చేసినప్పటికీ ఇప్పటివరకు 2 లక్షల టన్నుల గోధుమలు మాత్రమే కొన్నామని ఆయన వివరించారు

బియ్యంపై కంట్రోలును రద్దు చేసిన మరుక్షణం, కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఆహారశాఖలను రద్దు చేయుట తమ ఉద్దేశమని మిస్టర్ కిద్వాయ్ ప్రకటించారు

ప్రభుత్వం ధాన్యసేకరణ విధానాన్ని అమలుపరుస్తున్నందువల్ల దేశంలో ఆహారధాన్యాల ధరలు కొంచెం హెచ్చుగా వున్నాయని, కాబట్టి ఈసారి ప్రభుత్వ సేకరణ విధానం రద్దుకాగానే ధరలు కూడా దిగిపోగలవని ఆయన చెప్పారు అయితే, వ్యవసాయదారు నష్టపోయే టంతగా ధరలు తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వాలు జాగ్రత్తపడవలసి వున్నదన్నారు అవసరమైతే వ్యవసాయదారుల ప్రయోజనాలను రక్షించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యాన్ని కొనాలన్నారు.

అవిభాజ్య భారతదేశంలోకంటే ఇప్పుడు ఇండియా ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తిచేస్తున్నదని మిస్టర్ కిద్వాయ్ అన్నారు

ఆహారధాన్యాలమీద 45 మైళ్ల దూరంలో వల్లభ విద్యానగరంలో ఒక పోస్టాఫీసు ప్రారంభోత్సవం చేస్తూ ఒక్క ఆహారధాన్యాల విషయంలోనే గాక, బట్టలవంటి ఇతర వస్తువుల విషయంలో కూడా ఇండియా ఆత్మనిర్భరత్వాన్ని సాధించిందన్నారు

ఆనాడు అవిభాజ్య భారతదేశం ఏటా 75 కోట్ల రూపాయలవిలువగల బట్టలను దిగుమతి చేసుకునేది. ఈనాడు ఇండియా 70 కోట్ల గజాల బట్టను విదేశాలకు ఎగుమతి చేస్తున్నది

అయితే ఉత్పత్తి పెరుగుతున్నా, అది

(మిగతా 2 వ కాలంలో)

OVER Rs. 75,000 MUST BE WON

FIRST PRIZE Rs. 55,000. RUNNERS-UP Rs. 20,000. Free Entries! EXTRA PRIZES FOR ALL ENTRANTS WITH UNDER FIVE ERRORS

SQUAREWORD D-22

CLUES ACROSS

6 The older a bachelor the less likely he is to LO—E his freedom! (S or V)

7 Pointing out his faults to BOO— seldom does much good (B or R)

8 Fond husbands sometimes mislead their wives about what they OW— (E or N)

11 Thoughtful workers are usually understanding when colleague newly appointed over them is CA—TIOUS (P or U)

12 S—RFAM of abuse from woman tends to make even most chivalrous man show resentment (C or T)

15 Tired person is often DREA—Y (M or R)

16 Wifie is apt to be unsympathetic when hubby CAR—S very much about his work (E or P)

17 We usually feel we can beat player when someone we've beaten —ESTS him (B or T)

18 Apparently, good way to be healthy is to live a —ULL life! (D or F)

CLOSING DATES

(Subject to Rules and Conditions)

6 p m Thursday February 11, for Posted Entries,

which must be posted to SQUAREWORD D 22 EXPRESS ESTATES MADRAS-2.

EASIER

This new type of entry form specially designed to make it still easier for you to enter — no to sin!

Your first entry must be on the entry square itself but your second and subsequent entries must be made in the columns provided, the MISSING LETTERS of your selections being inserted in the vertical columns opposite the appropriate clue numbers

FREE ENTRIES

For your first SIX entries you are allowed TWO FREE entries for your next THREE entries you are allowed ONE more FREE entry and for EACH additional lot of THREE entries you send you are allowed TWO FREE entries Thus, you can now send EIGHT entries for only Rs 5/-, TWELVE for Rs 7/8/ SEVENTEEN for Rs 10/- and FIVE MORE entries for every additional Rs. 2/8/ !

CLUES DOWN

1 Boss is apt to become impatient of worker who seems continually to want CHAN—ES (C or G)

2 Lack of self-confidence often helps to make man —EALOUS (J or Z)

3 Selfish —IFE is seldom happy (L or W)

4 School-mates are apt to despise little boys who run to mummy and BL—B when they're hit (A or U)

5 Speaker may well feel aggrieved when he is —OOTED out of meeting! (B or H)

9 Sporting gambler is often unwilling to take money off person who has played —AMELY (G or T)

10 Criminals with GU—S are often big problem for police (N or T)

13 Game with many RU—ES is usually hard to learn (L or S)

14. Sensitive man is usually slow to forget occasion when he —AS done wrong (H or W)

. . CUT HERE . . ENTRY FORM FOR SQUAREWORD D 22 CUT HERE

This Entry Form must be submitted complete and in the name of only one person Unused entry columns must be cancelled in ink Pencil entries are not allowed Every two Re 1/ entries entered by you entitle you to one Half Fee entry If you enter only one Re 1/ entry you are not entitled to a Half-Fee entry Free Entries are allowed as follows

For your first six entries — TWO FREE entries
For your next three entries — ONE FREE entry
And for EACH additional lot of three entries — TWO FREE entries



Rs. 1/- ENTRY No. 1.

		2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
ENTRY Nos		2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
FEE PER ENTRY		1/	/8/	1/-	1/-	/8/	FREE	FREE	1/	1/	/8/	FREE	1/	1/	/8/	FREE	FREE
INSERT THE MISSING LETTERS OF YOUR SELECTIONS AGAINST THE CLUE NUMBERS — CLUES ACROSS	6																
	7																
	8																
	11																
	12																
	15																
	16																
	17																
	18																
LEAVE THIS BLANK (a) (b) (c) (d) — CLUES DOWN	1																
	2																
	3																
	4																
	5																
	9																
	10																
	13																
	14																

CUT ALONG THIS DOTTED LINE

D-22 In entering this Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Editor's decision as final and legally binding

I ENCLOSE HEREWITH Money Order Receipts / Squareword Receipts / Postal Orders } Nos.

SURNAME in ink and Block Letters — Mr / Mrs / Miss   INITIALS   VALUE — Rs   As.

ADDRESS

CUT ALONG THIS DOTTED LINE

E.S.L.C. 1954

E.S.L.C. LIFCO BOOKS

THE LIFCO
TELUGU NOTES
(FULL NOTES & QS & ANS)
Price Rs. 1-4, By Post Re 1 14

THE LIFCO
ENGLISH NOTES
(FULL NOTES & QS & ANS)
Price Re 1-4; By Post Re 1 14.

Branches of Venkatrama & Co or The Little Flower Co Madras 17 or M Damodaram & Co Appah Bldgs 286 Esplanade G T Madras 1 or Higginbothams Railway Bookstalls

దక్షిణ రైల్వే

సదరన్ రైల్వే (గ్రెయిన్ షాపులకు పచ్చిబియ్యము, ఉప్పుడు బియ్యము సప్లయి చేయుటకు టెండర్లు

రైల్వే గ్రెయిన్ షాపులకు పచ్చిబియ్యం, ఉప్పుడు బియ్యము సప్లయి చేయుటకు సీలు వేసిన కవర్లలో టెండర్లు 17-2-54 సా॥ 3-0 గంటలవరకు చేర్మన్ జాయింటు పర్చేజింగ్ బోర్డు, సదరన్ గ్రూప్ కేరాఫ్ కంట్రోలర్ ఆఫ్ గ్రెయిన్ షాప్సు సదరన్ రైల్వే, మద్రాసు బీచ్ స్టేషన్ బిల్డింగ్సు మద్రాసు-1 వారిచే తీసుకొనబడును.

2 కావలసిన బియ్యం మొత్తములు, డెలివరీ స్థలములు దిగువ తెలుపబడినవి.

డెలివరీ స్థలములు ఆంధ్ర స్టేటులో తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఆకివీడు, భీమవరం, గుడివాడ, మచిలీపట్టణం, విజయవాడ, గుడ్లవల్లేరు, తెనాలి, మార్కాపురం, మద్రాసు స్టేటులో తంజావూరు కుత్తాలం, కుంభకోణం, నీడామంగలం, మన్నార్గుడి, కొరడచ్చేరి మరియు రాయపురం రైల్వే స్టాక్ డిపోలవద్దను, తిరువాప్పల్లి గుడ్సుయార్డువద్దను.

ఆంధ్ర స్టేటులో పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, జిల్లాలలోను, మద్రాసు స్టేటులో తంజావూరు, దక్షిణార్కాటు జిల్లాలలోను పైన తెలిపిన స్టేషనులు తప్ప యితర అనుకూలమైన ఏదైనా రైలు స్టేషన్ వద్ద డెలివరీ చేయుటకు కూడ టెండర్లు విచారించబడును.

బియ్యం రకములు, కావలసిన మొత్తములు

రైల్వే గ్రెయిన్ షాపులకు

(1) పచ్చి బియ్యం (మధ్యరకం / ముడివి) ఆంధ్ర స్టేటు 400 టన్నులు మద్రాసు స్టేటు 200 టన్నులు

(2) ఉప్పుడు బియ్యం (మధ్యరకం/ముడివి) ఆంధ్ర స్టేటు 40 టన్నులు మద్రాసు స్టేటు 1000 టన్నులు

రైల్వే రిఫ్రెష్‌మెంటు రూములకు

(1) పచ్చి బియ్యం - మేలురకం (డబుల్ పాలిష్, పాతవి ఆంధ్ర స్టేటు 40 టన్నులు మద్రాసు స్టేటు 40 టన్నులు

3 గ్రెయిన్ షాపులకు పచ్చి బియ్యము, గ్రెయిన్ షాపులకు ఉప్పుడు బియ్యము, రిఫ్రెష్‌మెంటు రూములకు పచ్చి బియ్యం సప్లయి చేయుటకు టెండర్లు విడివిడిగా పంపవలెను. ఒక స్టేషన్ కంటె ఎక్కువ స్టేషనులకు సప్లయి చేయుటకు ఒకే టెండరు దారు టెండర్లను దాఖలు చేయవచ్చును. అయితే, ఒక్కొక్క డెలివరీ పాయింటుకు, ఒక్కొక్క రకమునకు (పచ్చి బియ్యం, ఉప్పుడు బియ్యం) విడివిడిగా టెండరు ఫారములు వాడవలెను సప్లయి చేయబడు బియ్యం రకములు అనగా, కుసుమలు బసంగి, అక్కులు మొదలైన రకములు టెండరు ఫారములలో తప్పక విస్పష్టపరచవలెను.

4 టెండర్లు పెట్టదలచినవారు తమ టెండర్లను నిర్ణీతఫారములలో దాఖలు చేయవలెను. షెడ్యూలు, స్పెసిఫికేషన్ సహా టెండరు ఫారములు, ఒక్కొక్క ఫారం ఖరీదు క్రింద మద్రాసు పార్కు టౌన్, సదరన్ రైల్వే పేమాస్టర్ అండ్ క్యాషియరుకు రు 1/- చెల్లించి దిగువ సంతకందారు ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. దాని ఖరీదు వాపసు చేయబడదు.

5 డెలివరీ చేసిన తరువాత అంగీకరింపబడిన మొత్తములో 75% విలువ వెంటనే చెల్లించబడును.

6 నిర్ణీత ప్రో ఫార్మాల్లో, ఒరిజినలులో ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు చేసినచో టెండరు విచారించబడును. ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ప్రో ఫార్మా దిగువ సంతకందారు ఆఫీసు నుండి ఉచితముగా పొందవచ్చును.

7 పన్ను విధింపదగిన ఆదాయము లేని అందువల్ల నిర్ణీతమైన ప్రో ఫార్మాలో టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు పంపలేని టెండరుదారు ఆ విషయముగా ప్రమాణపూర్వకమైన ఒక అఫిడవిటును, దానియొక్క కారణం తెలుపుతూ ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరుచేత గూడ సంతకం చేయించి దాఖలు చేయవలెను.

చేర్మన్
జాయింటు పర్చేజింగ్ బోర్డు
సదరన్ అండ్ సదరన్ రైల్వేస్
గ్రెయిన్ షాప్సు కంట్రోలర్ ఆఫీసు
మద్రాసు బీచ్ స్టేషన్
డిస్పాచ్ మద్రాసు 1 29 1-54

ఆంధ్రరాష్ట్రంలో "రిపబ్లిక్ డే" మహోత్సవం

రాజోలు, జనవరి 27—రాజోలు తాలూకాలో రిపబ్లిక్ అవతరణ దినోత్సవం పెక్కు ప్రాంతాలలో వైభవంగా జరుపబడింది.

రాజోలులో పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసుదగ్గర, జిల్లా మునసబు కోర్టు ఆవరణలో, సబ్ పోస్టాఫీసుపైన లోకల్ ఫండ్ ఆసుపత్రి బిల్డింగుమీద పుదయమే జాతీయపతాక ప్రతిష్ఠ జరుపబడింది.

మల్కిపురం, నగరం పోలీసు స్టేషన్ల వద్దకూడా జెండా ఎగుర వేయబడింది.

మగటపల్లి చెరువుగట్టున శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంవద్ద తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ నూకిశెట్టి వెంకటస్వామి నాయుడుగారు పతాకోత్సవం జరిపారు.

మగటపల్లి బోర్డు మిడిల్ స్కూలు ఆవరణలో బిల్డింగువద్ద తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ సభ్యులు శ్రీ నామన నరసింహారావుగారు జెండా ఎగురవేశారు.

రిపబ్లిక్ అవతరణ వార్షికోత్సవ సందర్భంలో నే "రాజోలు తాలూకా కాంగ్రెస్ సంఘ కార్యాలయం" మేజర్ పంచాయితీ ఆఫీసుకు యెదురుగా డాబా పైన) తెరువబడింది.

కార్యాలయ ప్రారంభోత్సవం అవటచే మహాత్మా గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ, పతాకోత్సవం శ్రీ దాంగ్ర రెడ్డి వెంకటరెడ్డిగారిచే జరుపబడినవి.

నూతనంగా తెరువబడిన కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీయుతులు దుండెల విశ్వనాథం (తాలూకా కాంగ్రెసు కార్యదర్శి), చెల్లుబోయిన సత్యనారాయణ, పెచ్చెట్టి సూర్యనారాయణ, జాన మల్లికార్జునరావు, కస్తూరి కామేశ్వరరావుగార్లు ప్రసంగించారు. ఈ సమావేశానికి హాజరైనవారి కందరికీ శ్రీ గాదె రాజాగారు తేనీటివిందు చేశారు.

వేటపాలెంలో

పెక్కుచోట్ల జాతీయ జెండాలు ఆవిష్కరింపబడినవి. స్థానిక హైస్కూలులో హెడ్మాస్టర్ శ్రీ పాసెక మల్లికార్జునరావుగారు జాతీయ పతాకమును ఆవిష్కరించారు. శ్రీ బూడపాటి శివరామయ్యగారు "జనగణమన" గీతం గానం చేశారు.

శ్రీ మల్లిఖార్జునరావుగారు తమ ప్రసంగంలో విద్యార్థులు దేశాభ్యుదయానికి కృషిచెయ్యాలని చెప్పారు.

ఫెలదాయితీబోర్డువారు బాలబాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు.

పట్టణ ఆఫీషియల్ క్లబ్బులో ఉదయం శ్రీ వై. వి. రాఘవరావుగారు (అసిస్టెంటు ఇంజనీరు) జాతీయ జెండా ఆవిష్కరించారు.

సాయంత్రం 6 గంటలకు క్లబ్బు ఆవరణములో సభ జరిగింది. సభకు శ్రీ యల మంచి వీరరాఘవరావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ వి. సి. హెచ్. వెంకటేశ్వరరావుగారు సభను ప్రారంభించారు.

తర్వాత శ్రీ బి. శివరామయ్య, సింగ్ సీతారామస్వామి, పి. నరసింహారావు, యన్. నరసింహారావు, సి. హెచ్. హనుమంతరావు గారలు ప్రజాస్వామ్యమును గురించి, ఇండియా భవిష్యత్తును గురించి ప్రసంగించారు.

శ్రీ వల్లూరి గోపాలకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది.

అన్నవరగూడెంలో

భారత సర్వస్వతంత్రత చతుర్థ వార్షికోత్సవ సందర్భంలో ఉదయం జెండా వందనం జరుపబడింది. సాయంత్రం శ్రీ మిక్కిలినేని సత్యనారాయణరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది. ఉత్సవ ప్రాముఖ్యాన్ని గురించి పలువురు ప్రసంగించారు. బాలుర ఆటల పోటీలు జరిపించారు. ఈ ఉత్సవంలోయున్న ముప్పదిమంది బాలురకు శ్రీ సత్యనారాయణరావుగారు బహుమతులు పంచిపెట్టారు.

పాపిరెడ్డిపాలెంలో

నెల్లూరు తాలూకా పాపిరెడ్డిపాలెంలో పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ సన్నపరెడ్డి గోపాలకృష్ణారెడ్డిగారి అధ్యక్షతను సభ జరిగింది. అంతకుముందు జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. అధ్యక్షులు స్వాతంత్ర్య సమర చరిత్రను గురించి ప్రసంగించారు. శ్రీ రాజారాం గారు యువజనుల కర్తవ్యాన్ని గురించి ముచ్చటించారు. సభకు హాజరైన బాల బాలికలకు మిఠాయి పంచిపెట్టబడింది. చంద్రిలో మహాత్మాగాంధీ, ఆలస్యంగా హాజరైన పంచాయితీబోర్డు ఉపాధ్యక్షుని తుదిపలుకులతో సభ ముగిసింది. గ్రామసంఘ విస్తరణకు ఏకగ్రీవ సభ్యులతో కార్యవర్గాన్ని శ్రీ రాజారాంగారు ఏర్పాటు చేశారు.

వినయాశ్రమంలో

వినయాశ్రమంలో శ్రీ తుమ్మల బసవయ్య, తిరాం బగార్ల ఆధ్వర్యాన భారత రిపబ్లిక్ దినోత్సవం జరుపబడింది. ఉదయం ప్రార్థన, సూత్రయజ్ఞం, జెండా వందనం జరుపబడినవి. మిఠాయి పంచిపెట్టబడింది.

కావూరులోని తిలక్ జాతీయవిద్యాలయము విద్యార్థులు, ఉపాధ్యాయులు నగర సంకీర్తన, జెండావందనం, శ్రీ తుమ్మల కృష్ణయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిపారు. పిల్లలకు మిఠాయి పంచి పెట్టబడింది.

తాడేపల్లిగూడెంలో

ఆలీసాహెబ్‌పేట మహిళా సంఘంవారు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో శ్రీమతి బలిజేటి మహాలక్ష్మమ్మగారి అధ్యక్షతను

గ్రంథాలయ భవనంలో సభ జరిపారు. ముందుగా శ్రీమతి అబ్బరాజు బాలా త్రిపురసుందరమ్మగారు గ్రంథాలయంపై జాతీయపతాకాను స్థాపించారు. ఇంతేకాక రిపబ్లిక్‌లో మన స్వాతంత్ర్యం ఉనికికి కారణభూతుడైన బాపూజీ అంజలులు సమర్పించారు. ఆయన ఆశయముల ప్రకారం భారత ప్రజలు నడిచి మన స్వాతంత్ర్యాన్ని శాశ్వతంగా నిలుపుకోనవలెనని కోరుచూ పలువురు మహిళామణులు ఉపన్యసించారు.

హిందూపురంలో

శ్రీ అనంతపూర్ ఆచార్య ఖిల్నానీ గారు గాంధీచౌక్ వద్ద జాతీయపతాకను ప్రతిష్ఠించారు. బాలబాలికలు ఊరేగింపు జరిపారు. నేతాజీమండలంపైన, ఇతర సంఘాలపైన జాతీయపతాకలు ఎగుర వేయబడినవి. ఉన్నత పాఠశాలలో శ్రీ టి. వి. వరదాచార్యులుగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీయుతులు కె. వి. కృష్ణమూర్తి, ఎన్. సుబ్బరామయ్య, చంద్రశేఖరశాస్త్రిగార్లు ప్రసంగించారు. సాయంకాలం స్థానిక గ్రంథాలయ సంఘం ఆవరణమున బహిరంగసభ జరుపబడింది. శ్రీయుతులు కల్లూరు సుబ్బరావుగారు, ప్రభాకరజీ, ఎక్కలి సుబ్రహ్మణ్యంగార్లు మున్నగు ప్రముఖులు ప్రసంగించారు.

రాజమహేంద్రవరంలో

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో యిచ్చట దుకాణాలన్నీ మూసి వేయబడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాలపైనా ప్రజాసంస్థల కార్యాలయాలపైనా పతాకాలు ఎగుర వేయబడ్డాయి. సాయంత్రం శ్రద్ధానంద ఘాట్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో రిపబ్లిక్ దిన ప్రాముఖ్యతనూ, యింతవరకూ ప్రభుత్వం సాధించిన కార్యాలనూ వివరిస్తూ పలువురు ప్రసంగించారు. గోదావరి చేంబర్ ఆఫ్ కామర్సు, వినాయక బాల సంఘం మొదలైన సంస్థలవారు కూడా రిపబ్లిక్ దినోత్సవాన్ని ఆకర్షణీయంగా జరిపారు.

తెనాలిలో

మారీసు పేటలోని బ్రాంచి స్కూలులో రిపబ్లిక్ దినోత్సవం శ్రీ వేదాంతం కృష్ణమూర్తిగారి అధ్యక్షతన వైభవంగా జరిగింది. జాతీయ పతాకం ఆవిష్కరింపబడింది. హెడ్‌మాస్టర్ శ్రీ యన్. ప్రకాశరావుగారు రిపబ్లిక్ ప్రాముఖ్యతను ఉపన్యసించారు. శ్రీ తోటకూర శ్రీరామమూర్తిగారు సభికులకు స్వాగతం చెప్పారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. విద్వాన్ ఋషను సూర్యప్రకాశశాస్త్రిగారు పతకమను అర్పించిరి. "జనగణమన" గీతాలాపనతో సభ ముగిసింది.

తునిలో

తుని పట్టణ కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన శ్రీ రాజా వారి హైస్కూలు విద్యార్థులతో, బాలభటులతో ఊరేగింపు జరిగింది. అనేకమంది ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు. గాంధీ చౌకులో జెండా ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. సాయంత్రం టౌనుహాలులో శ్రీ అవసరాల జగన్నాథరావు పంతులు గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ కొండపల్లి జగన్నాథదాసు గారి ప్రార్థన జరిగిన పిదప స్థానిక కాంగ్రెస్ శాఖ సభ్యులు శ్రీ రాజా వత్సవాయి వెంకటకృష్ణం రాజా బహద్దర్ గారు, ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ ఈరంకి వెంకటరావు గారు రిపబ్లిక్ దినోత్సవమును గురించి ఉపన్యసించారు. ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ సోదరులు సరిహద్దు గాంధీల విడుదలకు ప్రభుత్వం నిర్బంధించినందులకు అభినందిస్తూ తీర్మానం గావింపబడింది.

గురజాలలో

తెల్లవారితే రిపబ్లిక్ దినోత్సవమనగా ఈ గ్రామంలో కొందరు దుండగీండ్రు గాంధీజీ విగ్రహాన్ని పగులగొట్టారు. ఉదయం గ్రామస్థులు ఈ విషయాన్ని తెలుసుకొని విచారించారు. విగ్రహం పగులగొట్టబడ్డచోట విద్యార్థులు తమ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశారు. ప్రజలు చందాలు కూర్చి వారు పెట్టించారు. మండల వుద్ఘాటనులు యెరుకలేని గాంధీ విగ్రహం 1947 ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవనాడు ప్రతిష్ఠ చేయబడింది.

శ్రీ కాపూరి వీరయ్యగారు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు, సర్కిల్-ఇన్‌స్పెక్టరులకు విగ్రహం పగులగొట్టబడిన సంగతి తెలియజేశారు.

దోకిపఱులో

భారత రిపబ్లిక్ చతుర్థ వార్షికోత్సవ సందర్భంలో గ్రామ పంచాయతీ బోర్డు ఆధ్వర్యాన బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు గ్రామంమధ్యలో ఆమెలో సెలు జరిగినది. స్థానిక గవర్నమెంటు మిడిల్ స్కూల్ బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్, లేబర్ ఎలిమెంటరీ స్కూలు ఆంధ్రా బోర్డు ఉర్దూ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు ఆటల పోటీలలో పాల్గొన్నారు.

ఉదయం 8 గంటలకు స్థానిక గ్రంథాలయం వద్దను, గవర్నమెంటు మిడిల్ స్కూల్ వద్దను, బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ భవనం మీదను జాతీయ పతాకములు ఆవిష్కరింపబడినవి. సాయంత్రం బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ ఆవరణయందు శ్రీ వామిరెడ్డి ఘంటారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. నూజీ జిల్లాబోర్డు సభ్యులును పంచాయితీ బోర్డు ఉపాధ్యక్షులు వగైరా శ్రీ వామిరెడ్డి వెంకట సుబ్బారావు రెడ్డిగారు "విద్యార్థులు - శిమశిక్షణ - నూతన విద్యావిధానము"లను గురించి

విపులంగా ప్రారంభోపన్యాసంలో ఉపన్యసించారు.

స్థానిక గవర్నమెంటు మిడిల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కే. శకర రత్నంగారు నూతన ప్రాథమిక విద్యావిధానమునుగురించి వివరంగా ఖండించారు. పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ గోలవరపు మురహరిరావు, స్థానిక ప్రముఖులు శ్రీ గోలవరపు బాలగంగాధర తిలక్ గారలు సభలో ఉపన్యసించారు. అంతిరం బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ మాజీ ప్రధాన ఉపాధ్యాయులు, ప్రస్తుతం బోర్డు ఉన్నతి పాఠశాల సహోపాధ్యాయులైన శ్రీ బందా భుజంగరావు గారిచే ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడినవి. తరువాత స్థానిక బోర్డు హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ ప్రధాన సహోపాధ్యాయుడు శ్రీ వెంపాటి రాధాకృష్ణమూర్తిగారి వందన సమర్పణతో సభ ముగింపబడెను. విమ్ముట విద్యార్థులకు ఫలహారములు మిఠాయి పంచిపెట్టబడింది.

రాయవరంలో

శ్రీ రామయ్య స్థానికోన్నత పాఠశాలావరణంలో రిపబ్లిక్ దినోత్సవం కడు వైభవంగా జరుపబడింది. సదరు పాఠశాలలో పాధ్యాయులు, విద్యార్థులు, ఉత్సవకార్యక్రమంలో పాల్గొన్నారు. మొందటిఫారం విద్యార్థి నిర్మించిన చౌకంటి సత్యదత్తాత్రేయులు పతాకోత్సవం జరిపింది.

సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దేవులపల్లి పద్మనాభశాస్త్రి గారు సర్వమానవుఖ్యాన మనదేశం శాంతిధర తలగో పురోగమించిందని, ఇంకను మనదేశం సాటిదేశాలకు తీసిపోని సమున్నత స్థానమలంకరించగలదని చెప్పి కమశిక్షణను ప్రాముఖ్యాన్ని గురించి చెప్పారు. సదరు పాఠశాలోపాధ్యాయులు మరికొందరు కూడా భారతరాజ్యాంగం వైభవము రిపబ్లిక్ ప్రత్యేకతనుగూర్చి ప్రసంగించారు. విద్యార్థులు కూడ కొన్ని రాజకీయములలో వివేకించి విద్యాభివృద్ధి చేసికొని, రాజకీయాలను మాత్రం తెలిసికొనుచూ క్రమశిక్షణతో ఎట్లు మెలంగవలసి వుంటుందో ఉపన్యసించారు. బాలికల జనగణమనతో సభ ముగిసింది.

ఆత్మూరులో

కొత్తపాల భారతీ విద్యామందిర్ హైస్కూలులో రిపబ్లిక్ దినోత్సవం శ్రీ ఆత్మూరు వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ ఆట్లూరు వెంకటరత్నం గారు జాతీయ పతాకం ఎగురవేశారు. పతాక వందనం తరువాత పాఠశాల మూసివేయబడింది.

పెదగంజాంలో

హిందూ ఎలిమెంటరీ పధానోపాధ్యాయులు శ్రీ సంజాం సత్యనారాయణ గారు విద్యార్థులచే పతాక వందనము చేయించారు. గ్రామ పెద్దలు మేళతాళములతో ఉత్సవం ప్రారంభించి, గ్రామం నలుదిశల జాతీయ పతాకము ఎగుర వేశారు. విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు.

కోవెలకుంట్లలో

హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులు రిపబ్లిక్ ఉత్సవం ఘనంగా జరిపారు. జాతీయ పతాకలు పట్టుకొని భజన చేస్తూ, స్థానిక సంస్థలపైన ఇతర ఉపగ్రామాలపైన ఎగుర వేశారు.

హైస్కూలు విద్యార్థులు తెలుగులో జాతీయ గీతాలు పాడుకొంటూ ఊరేగింపు చేశారు.

ఉదయం 10 గంటలకు హైస్కూలు ఆవరణయందు శ్రీ యం. గోవిందప్ప గారు హైస్కూలు సెక్రటరీ బోర్డు హైస్కూలు విద్యార్థులకు ఎడుకేషనల్ జెండా విద్యార్థులు ప్రవేశపెట్టారు. శ్రీ గోవిందరాజులు గారు జాతీయ జెండా విశిష్టతనుగూర్చి తెలిపారు. రాత్రి సినిమా వెలిగించారు.

నెల్లూరులో

జిల్లా కలెక్టర్ శ్రీ డి. బసవరాజు గారు దర్గా మిట్టలోని పోలీస్ పెరేడ్ మైదానంలో జాతీయపతాకా విష్కరణ చేశారు. తరువాత సాయుధ పోలీసుల వినోద ప్రదర్శనం జరిగింది. కలెక్టర్ తర్వాత పోలీసుల వందనం స్వీకరించారు. బడి పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడింది. కార్యక్రమం ముగిసింది.

స్థానిక ప్రభుత్వ కార్యాలయములపైన, అనేక వ్యాపార, వాణిజ్య సంస్థలపైన జాతీయ పతాకలు ఎగురవేయబడినవి. నెల్లూరు జిల్లా బోర్డు సౌధములో శ్రీ పి. సుబ్రహ్మణ్యం అధ్యక్షులు గారు పతాకం ఎగురవేశారు. ఆ సందర్భంలో విద్యామందిర స్కూలు ఆవరణనందు శ్రీ పి. పుల్లారెడ్డిగారి సందేశముతో జరుపబడినవి. శ్రీ కె. యస్. సుందరం రాజారావుగారు వందన సమర్పణ చేశారు.

కలుహావిలో

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో బిల్లహావి గ్రామంలో అనేకాగు భారత సేవక్ సమాజపు సభ్యులు ఉదయం ప్రభాత భేరి జరిపారు. శివాజీ భూషయా గారిచే జాతీయపతాక ప్రతిష్ఠించబడింది. తరువాత గ్రామ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. అదనాదే భారత సేవక్ సమాజము కన్వీనర్ శ్రీ యన్. పోతీపేరాజ్ నాయకత్వాన సమాజ సభ్యులు, గ్రామ హరిజనులు, శ్రీ పుట్టుమున్ మందరు కలిసి నాల్గు గ్రామవీధులను శ్రోత్రగా శేశారు. హరిజన వీధులలోని గుంతలు మూసి వీధులను అలంకరించారు.

సాయంకాలం కన్వీనర్ శ్రీ యన్. పోతీపేరాజ్ గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. దానాపు గ్రామ ప్రజలందరు సభలో పాల్గొన్నారు. అధ్యక్షులు సేవక్ సమాజపు ఆశయములు, సభ్యుల కర్తవ్యాలు, ఆర్థికాలు, సమాజపు కృషి వలన దేశమునకుగల మేలు తెలియజేస్తూ ప్రసంగించారు.

తర్వాత శ్రీయుతులు వి. శ్యామ్యూల్ యస్. వి. హనుమంతప్ప కోచ్ తర్వాత సందము గాన్లు మాట్లాడారు. శ్రీ యస్. రామన్నగారు భారత సేవక సమాజము, యువజనులను చేసిన కృషిని ప్రజలకు తెల్పుతూ సమాజాభివృద్ధికి తగినదీక్షతో కృషి సల్పుచున్న సమాజ కర్తవ్యకర్తలకును, శ్రీ యస్. పోతీపేరాజ్ కన్వీనర్‌ను అభినందించారు.

ఖమ్మం మెట్టులో

ఖమ్మంమెట్టు హైస్కూల్లో రిపబ్లిక్ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఈ వుత్సవంలో అసంఖ్యాకంగా విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ప్రభాతభేరీ తరువాత గిద్యార్థి సంఘ ఉపాధ్యక్షులు శ్రీయుత ఏ. లక్ష్మణరావు గారు జండా వందనం జరిపారు. తర్వాత బాలభట విన్యాసం జరిగింది. సమావేశమైన వారికి, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టడంతో కార్యక్రమం సమాప్తమైంది.

ఒంగోలులో

ఒంగోలులో ఎ. బి. యమ్. హైస్కూలులోని విద్యార్థులు రిపబ్లిక్ దినోత్సవం జరిపారు. శ్రీ పి. రవివర్మ గారు పతాక ప్రతిష్ఠ చేశారు. శ్రీ యస్. హనుమంతరావు గారు ఉపన్యసించారు.

మునిసిపల్ హైస్కూలులో శ్రీ డి. రాఘవరావుగారు పతాక ప్రతిష్ఠ జరిపిన తర్వాత, రిపబ్లిక్ ప్రాముఖ్యాన్ని గురించి ఉపన్యసించారు.

డిస్ట్రిక్టు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులోని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

ముక్తినూతలపాటి గ్రామంలో శ్రీ యం. వెలవర్తి రావుగారి అధ్యక్షతక్రింద సభ జరిగింది. శ్రీ బి. రామకృష్ణారెడ్డి (రూరల్ వెల్ఫేర్ ఆఫీసరు గారు) గ్రామ సేవకుల సంఘం తెరిచిన స్థాని గ్రంథాలయమునకు శంఖాపేట పటములు బహూకరించారు. గ్రామ సేవక సంఘ సభ్యులు విద్యార్థులు రెండు నాటకములను ప్రదర్శించారు.

పాలకొల్లులో

మున్సిపల్ ఆఫీసు భవనముపైన చైర్మన్ శ్రీ బొక్కినాటి వెంకటసుబ్బారావు గారు జండా ప్రతిష్ఠాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ యస్. రాఘవాచారి ఆఫీసు సిబ్బంది హైస్కూలు ఉపాధ్యాయులు, బాలబాలికలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

సాయంకాలం పట్టణ కాంగ్రెసువారు బహిరంగసభ, ఝాన్సీ ఆదెయ్య పెదగోపాలంగారి అధ్యక్షతన జరుపబడింది. ఎలుపురు రిపబ్లిక్ దినోత్సవమును గురించి ముచ్చటించారు.

జీమ్మూరులో

హైస్కూలు ఉపాధ్యాయులు బాలబాలికలు గ్రామమంతటా గొప్ప ఊరేగింపు ప్రదర్శన పట్టణాన్ని ఊరేగించారు. ఊరేగింపులో పాల్గొన్న వారు జాతీయ జెండాలు ధరించారు.

తదుపరి శ్రీ పెనుమెత్స నారాయణ రాజు గారి గృహంవద్ద, బడిపిల్లలకు ఉపాధ్యాయులకు అల్పాహారవిందు చెయ్యబడింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. వెంకటరత్నం (బి. యస్. సి. బి. యిడి) గారు శ్రీ కోసూరి పద్మరాజు గారు రిపబ్లిక్ దినోత్సవం ఆవశ్యకతను గురించి విపులంగా మాట్లాడారు.

న్యూఢిల్లీ, జనవరి 30—కొలొంబో కమిటీ సలహాప్రకారం ప్రజా ప్రతినిధుల సభ కార్యక్రమ నిర్వహణకు స్పీకర్ ప్రత్యేక సూత్రాలు రూపొందించిన కొత్త నిబంధనలు యిదివరకటి కంటె ఎక్కువ అనుకూలంగా వున్నాయని పార్లమెంటు సభ్యులు భావిస్తున్నారని చెప్పాడు. దానిచే ఎక్కువ అభిప్రాయపడ్డారు.

ఈ కొత్త నిబంధనల ప్రకారం ప్రశ్నోత్తరాల సమయానికి సంబంధించిన విషయాలపై ప్రజలు పార్లమెంటుకు దరఖాస్తు లు పెట్టుకోవచ్చు.

శ్రీహరికోటకు చేరిన బర్మీయులు

సంఘటన వివరాలు

గూడూరు జనవరి 28—రెండు నెలల పాటు సముద్రములపై అగచాట్లుపడి శ్రీహరికోటకు ఇటీవల చేరుకున్న బర్మీయులను గురించి క్రింది వివరాలు తెలుస్తున్నవి.

బర్మా దేశంలో, టావాయ్‌పట్టణ సమీపంలోని పశ్చిమ దిశకు చెందిన మాంగ్ పాన్, 26, కొసంఛా, 30 యుమెక్ కాన్ - 30, ఇ ఖాన్ 18 పా క్‌మిన్ 40, చాంద్రా గూడూరు పట్టణానికి ఆగ్నేయ దిశలో 72 మైళ్ల దూరానవున్న శ్రీ హరికోట దీవిలో ని 'సనిమప్పం' సమీపంలో గల పెద్ద ఒడ్డు అను ప్రదేశంలోకి ఒక పడవలో సముద్ర తీరానికి కొట్టుకొని వచ్చారు.

మాంగ్ పాన్ అనే అతను పడవ స్వంతదారు. డట మిగిలిన నలుగురు పడవను నడుపుతూ వుండేడి వారు. వీరు బర్మా దేశపు సముద్రతీరాన బియ్యం కట్టెల వ్యాపారం చేసేవారు. సముద్రతీరంలోని పెద్ద ఒడ్డు అనే ప్రదేశం చేరగానే, సమీపంలో గల కన్నగ్రామానికి వెళ్ళారు. అచ్చటి గుడిసెలలో ఎవ్వరూ లేని కారణాన ఒక గుడిసెలోనికి వెళ్ళి వంట చేయబడివున్న భోజనం చేశారు. ఆకలి తీరనందున మరల వండుకొని భోజనం చేశారు. తదుపరి గ్రామస్థులను కలుసుకున్నారు. గ్రామాధికారి ఈ విషయాన్ని అధికారులకు తెలిపారు.

సూళ్ళూరుపేట డిప్యూటీ తహసీల్దార్ శ్రీ యస్. నాగభూషణరావు గారు తడ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. యస్. కృష్ణారావు గారు అచ్చోటికి వెళ్ళి సంగతి విచారించి వారివద్దనున్న వస్తువులు పరిశోధించగా రు 175/- ల విలువగల బర్మా కరెన్సీనోట్లు, సుల్తానా కాఖ్యూ నెం 4407 గల చేతి గడియారం బర్మా దేశీయ వార్తాపత్రిక వారు ధరించి వున్న గుడ్డలు వున్నవట. నైగలవల్ల తాము ఒక పడవలో ప్రయాణం చేసి వచ్చినట్లు, సదరు పడవ సమీప ప్రదేశంలో విడిచి వేసినట్లు, అందుకు సంబంధించిన సామానులు గ్రామాధికారి జాగ్రత్తగా భద్రపరచినట్లు తెలిపారట. బర్మా భాష తెలిసిన వారిని గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఏ. వెంకటేశ్వర రావు గారు తీసికొని వెళ్ళి వారితో మాట్లాడించగా సదరు అయిదుగురిలోని పడవ స్వంతదారుడు మాంగ్ పాన్ తెల్పిన విషయం ఇది.

మాంగ్ పాన్ మూడుమాసాల క్రితం తాను తన పడవ నెం 992 ను నడుపుకున్న మరి నలుగురితోటి పన్ దిపిన్ అనే తన స్వగ్రామునుంచి వంట చెరకు తీసికొని వ్యాపారార్థం టావాయిపట్నానికి వెళ్ళినారట. అచట వారివద్ద వుండిన వంట చెరకు రు 440/-లకు విక్రయించి నాలుగు కోటాల అధ్వర్యవుండి 20 బస్తాల బియ్యం, విల్లా సామానులు కొనుక్కోని చేసుకొని పన్ దిపిన్ అను స్వగ్రామానికి సముద్ర ప్రయాణం కొనసాగించుచుండగా మూడు రోజుల తర్వాత పెద గాలివాన తప్పింది. అంతట సుడిగాలిలో చిక్కుకొని, తిప్పలించాగా సముద్ర ఘర్షణలో పడవ కొట్టుకొని వెళ్ళినట్లు వాళ్ళ చిల్లకంపనుకూడ లేదని యేదీ ఏ దిశకు పోవుచుండేదీ తెలియలేదట. గాలివాన పని, పోయిన తర్వాత గాలలోకి యెగసి లేవట. తమ వానలను కాపాడుకొని వెంతుకు ఎవరికి బడుగు వెనుకనుగాను 16 బస్తాల బియ్యం సముద్రంలోకి తోసి వేశారంట. కాని, ఎవరిమాదిరి పడవను తిమపు జోన్నగా దారికి ఉంటే చేశారు. దానితో సముద్రంలో కొట్టుకొనిపోతూ చివరకు సముద్రతీరంలోకి బంధింపబడి దొరికొరట. సమదంపై పుష్కలంగా నిల్వ వుండిన రెండు బస్తాల బియ్యాన్ని నాలుగురోజులు పడవ 30 లేక 40 టన్నుల మధ్య కుతంకల్గి వుండని అంచనా వేయబడింది.

సదరు అయిదుగురు బర్మీయులను ప్రస్తుతం తడ పోలీసు సేషన్‌లో వుంచి వారికి కావలసిన సౌకర్యాలు కలుగజేస్తున్నారు. వారికి సంబంధించిన అమాకిక్షి పూర్వదర్యాప్తు కొనసాగించారు. వారిని తమ దేశానికి పంపే ఏర్పాట్లు జిల్లా అధికారులు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర సాహిత్య పరిషత్తు

42వ వార్షిక సమావేశాల ప్రారంభం

కాకినాడ, జనవరి 30—ఆంధ్ర సాహిత్య పరిషత్తు 42వ వార్షిక సమావేశం నేటి ఉదయం వేదసంకీర్తనంతో ప్రారంభమయింది.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ దంటు సూర్యారావు గారు ప్రతినిధులకు, సభికులకు స్వాగతం చెప్పారు. ఇంతకాలంగా ఈ పరిషత్తు చేస్తున్న అమూల్యమైన సాహిత్య సేవను గురించి ఆయన సమీక్షించారు.

ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, తెలుగు భాషా ప్రాశస్త్యాన్ని, ప్రాచీనత్వాన్ని నిలబెట్టడానికి ఈ పరిషత్తు చేసిన కృషిని గురించి ఇన్‌కంటాక్సు ఆఫీసరు శ్రీ కబీర్ సాబ్ ఎ, బి, ఎల్ గారు ప్రశంసించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారు మాట్లాడుతూ తెలుగు పరిషత్తుకు 3 లక్షల రూపాయల విరాళాన్ని ఇవ్వడం ద్వారా తెలుగు సాహిత్యానికి పిఠాపురం మహారాజావారు చేసిన సేవను కొనియాడారు. పూర్వం జమీందారులు మహారాజులు సాహిత్యాన్ని పోషించారని, ఇప్పుడు వారి ఎస్టేట్లు పోయినందువల్ల, సాహిత్య పోషణ భారాన్ని ప్రభుత్వం వహించాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సమావేశానికి విజయాన్ని కోరుతూ పిఠాపురం మహారాజా డాక్టర్ రాధాకృష్ణ, శ్రీ ఎన్. బి. పి. పట్టాభిరామారావు గార్లు, మరికొందరు సందేశాలు పంపించారు.

సాంస్కృతిక సమావేశాలు

జిల్లా ప్రజాస్వామిక విద్యార్థుల యూనియన్ వారిచే పురమందిరం ఆవరణలో సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభించబడ్డాయి. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ బి. వి. ఎస్. వాత్రుడు ప్రతినిధులకు, సభికులకు స్వాగతం చెపుతూ ఆంధ్ర సాంస్కృతిక సంప్రదాయాలను గురించి చెప్పి అభ్యుదయ పురోగమనం కోసం ప్రజలంతా సమైక్యం కావాలని ఉద్బోధించారు.

ఉదయం సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొంపెల్లికంటి తిరుమలరావు గారు మాట్లాడుతూ, గాంధేయ సిద్ధాంతాలను విపులంగా చర్చించారు. శ్రీ కొసరాజు జనార్దనరావు గారు ప్రజాస్వామిక తత్త్వాన్ని గురించి ఆద్భుతంగా ప్రసంగించారు. కమ్యూనిస్టు నియంతృత్వ దౌర్జన్య పంథాను విమర్శించారు.

మధ్యాహ్నం ప్రతినిధుల సమావేశం, సాయంత్రం బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగాయి. బహిరంగ సభలో శ్రీ నడింపల్లి రామభద్రరాజు ఎమ్. ఎల్. ఏ. మాట్లాడుతూ, ప్రజాస్వామిక పక్షాలన్నీ సమైక్యం కావలసిన అవసరం గురించి నొక్కి వక్కాణించారు. తరువాత శ్రీ టి. విశ్వనాథం గారు మాట్లాడారు.

(8వ కాలం తరువాయి)

వి. కోచ్ నారాయణయ్య రి. 6 30 రి. 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గామసీమ-గీతాంజలి అరిచెటి మర్యాదా రావు రచనలు, 7 0 తె వా, 7-15 గామసీమ-తెరంగాలు కేమం రవలు రేంటి కార్యక్రమం వాయం 8-0 ఫ్యూర్ జపాన్ ఘగీ, 8 15 కవింతలా పులకర్లి (ఖ), 8 30 పసంగం అం 8 50 శంకరరావు (వీ), 9-0 (అం ఈ వా), 9 30 టి. వి. విశ్వనాథన్, 10 30 ఒమాని సమాప్తి

రేడియో

(ఫిబ్రవరి 3, బుధవారం)

విజయవాడ : 357 1 మీటర్లలో ఉ. 6 55 స్వాగతం, 7.0 తె వార్త 7.15 మద్రాసు నిలయ 7 30 మద్రాసు వారి 8-0 ఆం వార్త మ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - ఇంగ్లీషు పాఠం ఎలా పండించుకున్నారు నేతాజీ-ప్రసంగం, సీ శేషావతారం—పాఠశాల దినచర్య 1.0 మద్రాసు నిలయ, 1 30 మద్రాసు ఎ వలి, 1.40 హిం తె వార్త 2.0 మద్రాసు నిలయ 2 15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం, 4 0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు - ప్రాచీన కవులు ఏకాకవి-ప్రసంగం, పర్వతము, అగస్త్యుడు—నాటిక, సంగీత పాఠం, సా 5.30 ద్వారం తంగరాజయ్య (వ), 6.0 సంగీత శిక్షణ, 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-20 రి, 6.30 గ్రామస్థుల కార్యక్రమం - సిగరెట్ల వాడకం కూడనిది. వికేసాయి ఏమిటి? ఆరోగ్యరక్షణ వైశాఖరాణం—డాక్టర్ ప్రసంగం, పాటలు, ధరలు, వాతావరణం, 7.0 తె వా, 7.15 గామసుల కార్యక్రమం- పురందరదాస్ లోకజ్ఞానము-ప్రసంగం, విలకలపూడి వెంకటేశ్వరశర్మ, ఉదయ వైరాగ్య పురందరదాస్ కీర్తన), 7.30 (రి), 7.45 సుస్వర సంగీత పరిశ్రమల అభివృద్ధి ధనవనిర్మాణ చరిశ్రమల- ప్రసంగం, కె పెక్ ఎస్ సి రాణా 8 0 వ్యాప్త తోంటా నాటిక—నవరా గోరాబా శ్రీ (మద్రాసు నుండి రిలే), 8 30 ప్రసంగం అం, 8.50 ద్వారం మంగతాయారు (వ, 9.0 అం వార్త 9.15 (రి), 9.30 ప్రసారం సమాప్తి

మద్రాసు ఎ 111 3 మీటర్లలో ఉ. 6 55 స్వాగతం, 7.0 వాద్యసమ్మేళనం, 7.30 మినాజీ కృష్ణన్ (వీ), 8.0 అం. వా మ 1.30 రి, 1.40 (హిం. వార్త 1 50 రి, 4 30 రి), సా 5.30 తెలుగు ఎస్. శైదాస్ (వి, 6.0 అం. వా—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు అం, 6.15 రాజా పుష్పవనం (గా, 7.0 వార్త రి 7.30 బృందసమ్మేళనం, 8.0 (వార్త రి), 8.30 ప్రసంగం (అం), 9.0 అం వా 9.15 ఆలత్తూర్ జి నాగరాజన్ (వీ), 10.30 ప్రసార సమాప్తి

మద్రాసు బి 370 3 మీటర్లలో ఉ. 7.0 తె వా, 7.15 వాతావరణ సూచన మ 12 0 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం, 1 0 (రి), 1.30 అం. వార్త 1.40 రి, 1.50 తె వార్త 2.0 నిలయ విద్వాంసులు గో, 2 15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం, 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం, సా 6.15 రి, 6 30 గాముసుల కార్యక్రమం, 7.0 తె వా, 7.15 గాముసుల కార్యక్రమం 7-45 ఆకాశవాణి కళయే ఇంతకృష్ణ ఇన్వకంప్రసంగం, పాలగుమ్మి పద్మరాజు, 8.0 సర్వమ్ తోంటా నాటిక -రచన గోరాబా శ్రీ, 8-30 ఇంతీరా పార్థసారథి, 9.45 నూరి, 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ 411 0 మీటర్లలో ఉ. 6 55 రి, 7.0 తె వా 7.15 టి వి రి, పాసన్, 7-45 క్వయర్ జహోర్ ఘ. 8 0 అం హిం వా 8-30 కంఠశీలా ఘటకర్ల (ఖ), 8-45 క్వయర్ జహోర్ (గీ), మ 12 30 రి 1 0 (రి) 1.50 (తె వార్త) సా 5-30 (శాసనం, 6.0 'సాహితీ వాహిని' - 'సనిత్యం శివం, సుందరం' విద్యాపరసం - ఎస్. ఎస్. ఎస్. సి. ఎక్స్ రిమ వా వా నా సా, సి దుర్గయ్య.

(మిగతా 7వ కాలంలో)

పిల్లలవంటికి చల్లదనమిస్తుంది దురదను నివారిస్తుంది
తల్లులు కూడా వాడతారు!
సుఖానవేతో అతి మెత్తగా వుండే టాల్కమ్ పౌడర్ Talcum Powder శరీరాన్ని అతి సున్నితంగా అందంగా పరిమళభరితంగా వుంచుతుంది అందంగావుండాలని కోరే స్త్రీలు వాడతారు
558
కుటికూరా టాల్కమ్ పౌడర్
CUTICURA TALCUM POWDER

మంచి రోడ్లకి, కచ్చా రోడ్లకి, రోడ్డే లేని చోట్లకీ...
సూపర్ ఇండియా
సర్వోపయుక్తమైన టైరు
ఈ కొత్త పద్ధతిని నిర్మించిన టైరు మెత్తటి స్థలం మీద నడుస్తూన్నప్పుడు దాని బలమైన భుజాలు ఎక్కువ ఆనిక విస్తాయి గట్టి రోడ్ మీద నడచేటప్పుడు దాని నడుము పట్టీవలన ఎక్కువ మన్నిక, స్థిరమైన నడక వీలవుతాయి


క్రీడాలోకం

30 నిమిషాలలో పూర్కీన్‌పై కృష్ణన్ విజయం

చెన్నపురి టెన్నిస్ పోటీలలో విదేశీ ఆటగాండ్రు పాల్గొన్న వైనం

మద్రాసు, ఫిబ్రవరి 1— విదేశాల టెన్నిస్ ఆటగాండ్రు వాన్ పూర్కీన్ (అమెరికా), జె ఆర్కిన్‌సాల్ (ఆస్ట్రేలియా), ఎల్ బెర్గ్‌లిన్, ఎస్ స్టాకన్‌బర్గ్‌లు (స్వీడన్) నిన్న యిక్కడ ఆలిండియా హార్డ్‌కోర్ట్ టెన్నిస్ పోటీలలో తొలిసారి పాల్గొన్నారు. ఒక్క పూర్కీన్ మినహాయిస్తే తక్కినవారు తమతమ పోటీలలో గెలుపొందారు. పురుషుల జంట పోటీలలో స్వీడిష్ ఆటగాండ్రు పాల్గొనవలసి వుండిగూడా పాల్గొనలేదు. స్టాకన్‌బర్గ్‌కు చెయ్యి నొప్పిగా వున్నందున ఎస్ ఎన్ అప్పారావు, వి రామిరెడ్డిగార్లతో పోటీని మొదట్లోనే ఉపసంహరించుకొన్నారు (వాక్ ఓవర్). ఈ విదేశీ ఆటగాండ్రలో బెర్గ్‌లిన్ చెన్నపురి వాసులకు చిరపరిచితుడే. నాలుగేండ్ల క్రితం ఆయన యిక్కడి పోటీలలో పాల్గొన్నారు.

నిన్నటి పోటీలలో ముఖ్య విశేషం ఇండియా నేషనల్ ఛాంపియన్, 17 సంవత్సరాల యువకుడూ అయిన శ్రీ ఆర్ కృష్ణన్ లయోలా కాలేజి విద్యార్థి సింగిల్స్ క్వార్టరు ఫైనలులో అమెరికా ఆటగాడు యువకుడూ అయిన వాన్ పూర్కీన్‌ను అతి సునాయాసంగా— 30 నిమిషాలలోపు తిన్నగా రెండు సెట్లలో ఓడించడం. కృష్ణన్ "ప్లేసింగ్" (ప్రత్యర్థి అందుకోలేనట్లుగా బంతి పడవెయ్యడం) బలమైన సర్వీసు అతనికి విజయం సాధించినవి. ఆయన ఎక్కువసేపు కోర్టు మధ్యలో ఉండే ఎదటి ఆటగానిని తిప్పలు పెట్టాడు. అమెరికన్‌లో "బ్యాక్ హాండ్ డ్రైవ్స్" ప్రశంసనీయంగా వున్నాయి.

ఆంధ్ర ఆటగాడు శ్రీ ఎస్ విష్ణుమోహన్ గారు ఆస్ట్రేలియా ప్రముఖుడు ఆర్కిన్‌సాల్‌తో నిన్న పోటీ చేశారు. ఆర్కిన్‌సాల్ సునాయాసంగానే విజయమొందారు. శ్రీ విష్ణుమోహన్ గారి వాలీ (బంతి కిందు పడకుండా తిరిగి కొట్టడం), సర్వీసు చాలా బలంగా వున్నాయిగాని ఆర్కిన్‌సాల్ ముందు అవి పనిచెయ్యలేదు. అంతటితో శ్రీ విష్ణుమోహన్ గారు సహజం విడచి ఓటమి త్వరగా పొందడానికి సంసిద్ధులయ్యారు. ఆర్కిన్‌సాల్ 6-3, 6-2 గేములతో గెలుపొందారు.

నిన్నటి పోటీలలోనే మరికొందరు ఆంధ్ర ఆటగాండ్రు పాల్గొన్నారు. పురుషుల జంట క్వార్టరు ఫైనలులో ఎస్ విష్ణుమోహన్, ఎస్ వి శాస్త్రిగారలు వాన్ పూర్కీన్, ఎస్ వి జె అప్పారావుగారలను 6-3, 6-4 గేములతో ఓడించారు.

మిక్సడ్ డబుల్స్ క్వార్టరు ఫైనలు పోటీలో శ్రీ కె రామచంద్రరావు, మిస్ ఎస్ పాల్ గారలను, మిస్టర్ ఆర్కిన్‌సాల్, మిసెస్ అంజని దేశాయ్ గారలు 6-2 6-3 గేములతో ఓడించారు.

మిగిలిన పోటీల ఫలితాలివి

పురుషుల సింగిల్స్ (క్వార్టరు ఫైనలు) ఎల్. బెర్గ్‌లిన్ (స్వీడన్), ఏ జె ఉదయకుమార్ 6-3 6-2; ఎస్ స్టాకన్‌బర్గ్ వి యస్ శేషాద్రి 6-1, 6-2

పురుషుల డబుల్స్ (క్వార్టరు ఫైనలు) కృష్ణన్, ఆర్కిన్‌సాల్ గారలు బి ఆర్ జనవరాజ్, ఏ జె ఉదయకుమార్ గారలు 6-2, 6-1.

మిక్సడ్ డబుల్స్ (క్వార్టరు ఫైనలు) శ్రీ ఎస్ విష్ణుమోహన్ మిస్ ఎల్ మర్చెంట్ గారలు, శ్రీ వి యస్ శేషాద్రి, మిస్ ఎల్ వుడ్‌బ్రిడ్జి 11-9, 2-2 పూర్తి కాలేదు

లక్నో టెస్టు

ఇండియాచే బ్యాటింగ్

లక్నో, ఫిబ్రవరి 1—నేటి వుదయం ఇక్కడ అనుకున్న వేళకంటె 40 నిమిషాలు ఆలస్యంగా ఇండియా, సిల్వర్ జూబిలీ ఓవర్‌సీస్ క్రికెట్ జట్లులకు టెస్టు పోటీ బ్యాటింగ్ ప్రారంభమైంది.

టాస్ (బొమ్మబొరుసు) ఇండియా పక్షం వారు గెలిచి ఇండియా బ్యాట్ చేయడానికే నిర్ణయించింది. రాయ్, పంజాబీలు ప్రారంభించారు.

నిన్న ప్రారంభం కావలసిన ఈ పోటీ వర్షం మూలాన నేటికి వాయిదా వేయబడిన విషయం పాఠకులకు విదితమే

మధ్యాహ్న భోజన విరామ సమయానికి ఇండియా ఒక వికెట్టు నష్టానికి 48 పరుగులు గావించింది. రాయ్ రెండు పరుగులకు ఔట్ అయినాడు.

మద్రాసు ఒలింపిక్ పోటీలు

మద్రాసు ఏరియాకు టీమ్ ఛాంపియన్‌షిప్

మద్రాసు, జనవరి 31— చెన్నరాష్ట్రం ఒలింపిక్ పోటీలలో పురుషుల జట్లపోటీలలో మద్రాసు ఏరియా ప్రథమస్థానం పొంది ఛాంపియన్‌షిప్ సంపాదించింది. ఈ జట్టుకు 135 పాయింట్లు వచ్చినవి. ద్వితీయ స్థానం పొందిన మద్రాసు పోలీసుజట్టుకు 48½ పాయింట్లు వచ్చినవి.

స్త్రీల పోటీలలో వై ఎమ్ సి ఏ కాలేజి మద్రాసు, ప్రథమ స్థానం సంపాదించింది

ప్రపంచం మొత్తం మీద ఆదివాసుల పరిస్థితి

చాలా హీనమని ప్రపంచ కార్మిక సంస్థ నివేదికలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ జనవరి 31— ప్రపంచం మొత్తంమీద స్వతంత్రదేశాలలో నివసిస్తున్న ఆదివాసుల జీవనప్రమాణం చాల తక్కువగా వున్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక వెల్లడిస్తున్నది

సాధారణ ప్రజలలోని నిరుపేదల జీవనప్రమాణం కంటె కొన్ని రెట్ల ఆదివాసుల జీవన ప్రమాణం అధమాధమంగా వున్నదని ఆ నివేదికలో పేర్కొనబడింది

628 పేజీలు గల ఈ నివేదికలో 3 కోట్లమంది అమెరికన్ ఇండియనులు, 1 9 కోట్ల భారతీయ ఆదివాసులు, 1 6 కోట్ల ఇండొనేసియా ఆదివాసుల సమస్యలు క్షుణ్ణంగా చర్చించ బడ్డాయి. ప్రపంచంలో ఇంకా అనేక ప్రాంతాలలో నివసిస్తున్న అనేక రకాల ఆదివాసుల పరిస్థితులు పరిశీలించ బడ్డాయి.

మొత్తంమీద అనేక ప్రాంతాలలోని ఆదిమ జాతులు ఎముకు బొదుగులు లేకుండా ఆర్థిక దారిద్ర్యంలో చిక్కుకొని వున్నాయని, సాంస్కృతికంగాను సాంకేతికంగాను చాల వెనుకబడి వున్నాయని ఆ నివేదిక తెలుపుతున్నది. వారి ఉత్పత్తి వినియోగం పరిధి చాల సంకుచితమని పేర్కొంటున్నది.

దీనంతటికీ కారణం అతికాలం నాటి ప్రాచీన పరిస్థితులలో వారు నివసించవలసి రావడమే. వారికి చాల ప్రాంతాలలో విద్యా సౌకర్యాలేమీ లేవు. సాంఘిక సేవ ఏర్పాట్లు లేవు. సాంఘిక కార్మిక రక్షణకు న్యాయ చట్టాలు లేవు. దేశానికీ, దేశానికీ, దేశంలోనే ప్రాంతానికీ ప్రాంతానికీ వాతావరణాది పరిస్థితులనుబట్టి వేరైనా వున్నప్పటికీ మొత్తం మీద ఆదిమవాసులలో పోషక శక్తిలోపం వల్ల వచ్చేవ్యాధులు అధికంగా వున్నాయని ఆ నివేదికలో చెప్పబడింది. ఆహారంలో విటమినులు, ఖనిజాలు మాంసకృత్తులు లోపించడంవల్ల కలిగేవ్యాధులు ఆదివాసులలో, ముఖ్యంగా పిల్లలలో ఎక్కువ

ఆదివాసుల గుడిసెలు ఎక్కువగా చెమ్మగావుంటాయి. గాలి, వెల్తురు వుండవు. ఇక్కిరిసి వుంటాయి. పారిశుద్ధ్య సౌకర్యాలు ఏమీ వుండవు. కాగా వారిలో ఊపిరితిత్తుల వ్యాధులు, అజీర్ణం, మలేరియా మొదలైనవి అధికంగా వుంటున్నాయి. బట్టలు చాలవు. శీతవాతాతపాల నుంచి రక్షించడానికిగాని, కాలీకమైన పరువు భద్రతకుగాని చాలినంత బట్ట వారికి లేదు. అందువల్ల ఇతర దుర్మతులతో పాటు చర్మవ్యాధులు కూడ వారిలో వ్యాపించి వుంటాయి

ఇండియాలో ఆదిమ జాతులలో చాల పురాతనమైన జాతులు కేవలం ఆటవికమైన కాయలు, దుంపలు, పళ్ళు, వేటజంతువుల మాంసం మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారు. మొత్తం మీద వీరు వాడాతిండే తింటారు. వీరి తిండికి ఒక పరిమితి అంటూ లేదు.

భారతీయ ఆదివాసులు కల్లు, సారాలకు బాగా అలవాటు పడ్డవారు. ఇప్పకల్లు, ఇప్ప సారా మొదలైనవాటిని తాగుతారు

ఆసియాలోని చాలమంది ఆదిమవాసులు బుతువులను బట్టి ఎక్కడదొరికితే అక్కడ వ్యవసాయం చేసుకొంటూ పోతారు. ఒక్కొక్కప్పుడు వ్యవసాయ పరిస్థితివల్ల వారు గుడిసెలు కట్టుకోవలసి వస్తుంటుంది. అలాంటప్పుడు వారు చెట్లకొమ్మల్లో వసతు ఏర్పాటు చేసుకొంటూవుంటారు. ఇండియాలో చెట్లలో ఆదివాసులయిక్కు దక్షిణాదినుంచి అస్సాంవరకు ఒకటే పంక్తిలో కనిపిస్తాయి

ఇండియాలో ఆదిమవాసుల ఆరోగ్య పరిస్థితి మైదానాలలోవుండే ప్రజల ఆరోగ్య పరిస్థితి మీద యేలుగానే వుంటుంది. మైదాన వాసులతో కూలీల ద్వారాగాని, ఇతరసంస్థల ద్వారాగాని సంబంధాలు కలిగినప్పుడు మాత్రమే ఆదివాసుల ఆరోగ్యపరిస్థితి వారితో సమానమవుతుంది. అటువంటి పదార్థాలను మాత్రమే తిని జీవిస్తున్న ఆదిమవాసుల ఆరోగ్యం మొత్తంమీద మైదానవాసుల ఆరోగ్యం కంటె బాగానే వుంటుంది. అందువ

మద్రాస్ ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, ఫిబ్రవరి 1—శ్రీ కె డె స్పోర్ట్స్‌క్లబ్బువారు యిక్కడి ఎమ్ యు సి క్రికెట్ గ్రౌండ్సులో నిర్వహిస్తున్న ఏడవ చెన్నరాజధాని ఫుట్‌బాల్ పోటీలలో నిన్న మొదటి మ్యాచిలో డైమన్ సాకర్ క్లబ్ సోషల్ క్లబ్బుపై 4-0 గోలుతో విజయం సాధించారు.

ఇంకో పోటీలో మిలిటరీ క్లబ్బు జై భారతి యంగ్‌మెన్స్ క్లబ్బును ఒకేఒక గోలుతో ఓడించారు.

తూర్పు బెంగాల్ ఎన్నికలు

వాయిదాపడే సూచనలు

ఢాకా, ఫిబ్రవరి 1—తూర్పు పాకిస్థాన్‌లో ఈ నెల 16వ తేదీన ప్రారంభమయ్యే ఎన్నికలు వాయిదాపడవచ్చునని ఇక్కడి సూచనలనుబట్టి తెలుస్తున్నది.

ప్రతిపక్షాలు వాయిదా కోరుతున్నవట. ముస్లింలీగ్ వర్గాలకూ అభ్యంతరం లేదట. బ్యాలట్ పత్రాలింకా తయారు కాలేదు. కనుక ప్రభుత్వానికికూడా వాయిదావేయడంలో అభ్యంతరం లేదట

పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ ఉత్తర బెంగాలులో పర్యటనం చేయడం కారణంగా ముస్లింలీగ్‌లో కొంత బలం చేకూరిందని, పార్టీలో సమైక్యంకూడా ఏర్పడిందని అంటున్నారు. ఎన్నికల వాయిదావల్ల ప్రధాని పర్యటనవల్ల కలిగిన ఫలితాన్ని తొలగించుకోవచ్చునని ప్రతిపక్షాలు భావిస్తున్నవి. ఎన్నికల్లో గెలుపు దానికి మరికొంత అవకాశం దొరుకుతుందని లీగ్ వర్గాల వారు భావిస్తున్నారు.

అన్ని పక్షాల నాయకులను సమావేశపరచి అందరూ సమ్మతిస్తేనే ఎన్నికలు వాయిదా వేయడం సముచితమని ప్రభుత్వ అనుకూల పత్రిక "పాకిస్తాన్ పోస్ట్" నేడు వ్రాసింది.

ఈ విషయమై నిన్న పాక్ ప్రధాని ఇక్కడి నుంచి కరాచీకి వెళ్ళే ముందు ప్రశ్నించగా ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినదని, అందు తనకేమీ అభ్యంతరంలేదు అన్నట్టు - జవాబు చెప్పారు.

విద్యార్థులలో సౌశీల్యం

దేశ పురోభివృద్ధికి అత్యావశ్యకమని డాక్టర్ రాధాకృష్ణన్‌గారి అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 30— విద్యార్థులు సౌశీల్యం పెంపొందించుకోడం అత్యావశ్యకమని దానిపైనే దేశభవిష్యత్తు ఆధారపడుతుందని ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు నేడిక్కడ వక్కాణించారు.

ఢిల్లీ యూనివర్సిటీలో శ్రీరామ్ కాలేజి ఆఫ్ కామర్స్ నూతన భవనాలు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఇలా అన్నారు.

"మనలో మేధావులు లెక్కలేనంతమంది వున్నారు. సాధనసంపద అపారంగా వున్నది. సుభిక్ష రాజ్య నిర్మాణానికి పూనుకోవలసినప్పుడు మనం క్రమశిక్షణతో కలిసి కట్టుగా పనిచేయడాన్ని అలవరచుకోవాలి. సాత్విక ప్రయోజనాలకంటె జాతి శ్రేయస్సుకే ప్రాధాన్య మివ్వాలి. మనదేశం విభేదాలవల్లనే పతనమయిందని గత చరిత్ర చాటం చెబుతున్నది. విశ్వవిద్యాలయాలు పెంపొందిస్తూ యువజనులకు ఇట్టి విశాలదృష్టిని కలిగించాలి"

దేశంలోని పరిశ్రమాధిపతులవల్ల విద్యాసంస్థలకు కలిగే సహాయం గురించి ప్రస్తావిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ యిలా అన్నారు —

"దేశం పట్ల సంఘం పట్ల తమకుగల బాధ్యతలను గ్రహించిన పెట్టుబడిదారులు పరిశ్రమాధిపతులు కొందరున్నారు. అది గ్రహించకుండా ప్రవర్తించే వారుకూడా వున్నారు. అందువల్లనే ఈ దేశంలో చాలా అసంతృప్తి బయలుదేరింది

"దేశంలో సుభిక్ష రాజ్యాన్ని స్థాపించాలంటే, ముందు ప్రజల అజ్ఞానాన్ని దారిద్ర్యాన్ని దుఃఖాన్ని నిర్మూలించాలి. వర్గవిద్వేషం, వర్గపోరాటం జరక్కుండానే సుభిక్ష రాజ్య స్థాపనను మనం సాధించగలగాలి. మన లక్ష్యం నెరవేరాలంటే, ధనికులతోపాటు పేదలు నిర్వహించవలసిన బాధ్యత కూడా వున్నదనే విషయాన్ని మనం గ్రహించాలి. ప్రజలు సముచితంగా వ్యవహరిస్తే మన లక్ష్యంసిద్ధించి తీరుతుంది, సందేహం లేదు"

విద్యాప్రయోజనం గురించి ప్రస్తావిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ గారు యిలా అన్నారు —

"మన విద్యార్థులు మేధావంతులు కావడానికి ఏదో ఒక వృత్తిలో సామర్థ్యం సంపాదించుకోడానికి మాత్రమే కాక, జీవితంలో ఒక కొత్త దృక్పథాన్ని అవలంబించడానికి కూడా ఉపకరించగల విద్యావిధానాన్ని మనం అవలంబిస్తున్నాం

"విద్యార్థులు జాతీయయువజనదళాలలో కూడా చేరి, సైనిక శిక్షణను కూడా పొందుతూవుండాలి. పాఠశాలలో చదువుకొనే చదువుతోపాటు, క్రీడల ద్వారా, వ్యాయామం ద్వారా పొందే శిక్షణకూడా చాలా వున్నది.

"ఇక, విద్యార్థులకు తక్కువ శిక్షణ గరపే శాస్త్రీయ ఉపాధ్యాయులవసరం వున్నది

"మన దేశభవిష్యత్తు ఆసియాభవిష్యత్తు ప్రపంచభవిష్యత్తుకూడా విద్యార్థులపైనే వున్నది. అందులో వారిలోని సౌశీల్యం పెంపొందించడానికి ఉపాధ్యాయులు ప్రయత్నించాలి. అయితే, ఉపాధ్యాయుల జీవితపరిస్థితులను చక్కబరచడం కూడా అత్యావశ్యకం"

1953 సంవత్సరంలో మద్రాసు రాష్ట్రంలో ఇటీవలి సంవత్సరాల కంటె ఎక్కువ పసుపు రవాణా అయిందని 1947-48 సంవత్సరంనుంచి ఇంత ఎక్కువగా ఎన్నడూ రవాణా కాలేదని తెలుస్తున్నది.

ఇండియాలో వైజ్ఞానిక కృషి: రష్యన్ వైజ్ఞానికుల ప్రశంస

న్యూఢిల్లీ జనవరి 30—ఇటీవల భారతదేశంలో పర్యటించిన రష్యన్ విజ్ఞానికుల ప్రతినిధివర్గం నాయకుడు మిస్టర్ జి ఎఫ్ అలెగ్జాండ్రోవ్ నేడు ఇక్కడ "ఆంధ్రప్రభ" విలేకరితో సంభాషిస్తూ, ఇండియన్ నేషనల్ లేబరేటరీలలో పనిచేస్తున్న వైజ్ఞానికులు అధికోత్పత్తికి తమ ప్రజ్ఞా ప్రాభవాలను వినియోగించడానికి నిశ్చయించుకోవడం ముదావహమని అన్నారు.

అధికోత్పత్తికి విజ్ఞానాభివృద్ధి విశేషంగా దోహదం చేయగలదని తాము భావిస్తున్నామని, స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి ఇండియా ప్రభుత్వం వైజ్ఞానికాభివృద్ధికి విశేషమైన దోహదం చేస్తున్న సంగతిని తాము గమనించామని ఆయన వివరించాడు.

భారతదేశంలో పెక్కుమంది యువవైజ్ఞానికులను తాము కలుసుకున్నామని, వారందరికీ దేశభక్తి విశేషంగా కలదని, వారందరూ ఇంటా బయటా శాంతినే మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నారని అన్నాడు

భారతదేశంలో పత్రికలవారు తమ పర్యటన విశేషాలను యథార్థంగా ప్రచురించారని చెప్పి ఈ పర్యటనను ఏర్పాటు చేసినందుకు ఆయన ఇండియా ప్రభుత్వానికి తమ కృతజ్ఞతను వెల్లడించాడు

ఉభయదేశాల వైజ్ఞానికుల మధ్య సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవలసిన ఆవశ్యకతను గురించి ఆయన నొక్కి వక్కాణించాడు

ఇప్పటి ఉత్పత్తులలో ప్రపంచం మొత్తంమీద 1100 కోట్ల మంది ప్రజలను పోషించవచ్చునని డాక్టర్ [illegible] ఒక ప్రశ్నకు జవాబు చెప్పింది.

బొంబాయినుంచి పయనం

బొంబాయి, జనవరి 31—భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత వైజ్ఞానికాభివృద్ధికి ఇండియా ప్రభుత్వం చేస్తున్న కృషిని రష్యన్ ప్రతినిధివర్గం నాయకుడు నేడు ఇక్కడ విశేషంగా మెచ్చుకున్నారు

ఈ ప్రతినిధివర్గం సభ్యులందరూ నేడు బొంబాయినుంచి రోమ్ మీదుగా మాస్కోకు బయలుదేరారు

వీరు ఇండియాలో ఆరువారాలపాటు పర్యటించారు. వీరు బొంబాయి, బెంగుళూరు, మద్రాసు, కలకత్తా, లక్నో, ఢిల్లీలలో దాదాపు 200 మంది వైజ్ఞానికులను కలుసుకున్నారు.

తిరువేండ్రంలోని ఒక గ్రంథ ప్రచురణ సంస్థ స్వర్ణోత్సవానికి ఆర్కాట్ ఎ రామస్వామి ముదలియార్ అధ్యక్షత వహించి, తిరువాన్‌కూర్ యూనివర్సిటీ మలయాళంలోని మంచి పుస్తకాలన్నింటినీ ప్రచురించాలని సలహా యిచ్చాడు

పొగాకు విడుదలకు ప్రభుత్వం చేయవలసిన కొన్ని సదుపాయాలు

బెజవాడ, జనవరి 30— అఖిల భారత పొగాకు ఉత్పత్తిదారుల వ్యాపారస్థుల ద్వితీయ వార్షిక సమావేశంలో నాన్-ఫ్లూ క్యూర్డ్ నాన్-వర్జీనియా పొగాకుపై "ఒకేరేటున డ్యూటీని" నిర్ణయించి దానితో తయారుచేసే సరుకులపై అదనంగా డ్యూటీ విధించరాదని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ నేడిచ్చట తీర్మానించారు

విదేశాలతో చేసుకొనే వాణిజ్య ఒడంబడికలన్నింటిలోను చేర్చుకొనుటకు పొగాకును కొనిరీరాలనే చేర్చాలని కూడా ఈ సభవారు సూచించారు

పాకిస్తాన్‌కు బీడీలను ఎగుమతి చేయడంలో ఇదే విధంగా లభించిపొగాకును కూడా దిగుమతి చేసే మరియు పెట్టాలని కొన్ని మార్పులు కంట్రోలు, దిగుమతుల కంట్రోలు వగైరాల అవరోధాన్ని పాకిస్తాన్ తొలగించుకుండా చూడాలని కూడా ఈ సభవారు కోరారు.

ఇంపీరియల్ సెంట్రల్ టుబాకో కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ మోహన్‌లాల్ పరీక్ తన అధ్యక్షోపన్యాసంలో పొగాకు ఉత్పత్తిదారులు, వ్యాపారస్తులు, వాడకందారుల చిక్కులను గురించి దర్యాప్తు చేయడానికి అధికారులు అనధికారులతో కూడిన కమిటీని నియమించాలని సూచించారు. రైల్వే రవాణాలలో పొగాకు ఎండిపోవడంవల్ల పోవడం, సముద్రంలో తిసుకుల కనిపించడంలో తగిన ఆలవెన్సు నిర్ణయించడంలో ప్రభుత్వం ఎందుకు తటపటాయిస్తున్నదో తెలియడం లేదని అన్నారు. దీనికి గాను వివిధ ప్రాంతాలలో పరిశీలనలు జరిపించడం చాలా అవసరమని సూచించారు. కూడా పొగాకుపై రాష్ట్రాలు లోకరకంగా పన్ను విధించడాన్ని గురించి ప్రస్తావిస్తూ అమ్మకం పన్నుల విధింపు, పనుల్లోకూడా తగిన మార్పులు రావాలని అన్నారు.

ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ [illegible] గత రెండు సంవత్సరాలుగా పాకిస్తాన్ మార్కెట్లలో ఇండియా పొగాకు అమ్ముడుపోవడం పూర్తిగా బంద్ చేయబడినదని, నేటి రాజకీయ పరిస్థితులలో ఈ స్థితి చక్కబడుతుందనే ఆశ కనిపించడంలేదని అన్నారు. కనుక వర్జీనియా పొగాకుకంటె నాటు పొగాకు ఉత్పత్తి ప్రోత్సహించి, దానిని ప్రపంచంలోని ఏమార్కెట్‌కైనా ఎగుమతి చేయుటకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సందర్భంలోనే ఇరుగు పొరుగు దేశాలకు వాణిజ్య ప్రతినిధివర్గాలను పంపించాలని సూచించారుకూడా

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్ కె పాటిల్ ఈ సభకు ప్రారంభోత్సవంచేస్తూ దేశంలోని మధ్యమ తరగతులపట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. అటు ప్రభుత్వం కాని ఇటు దేవుడు కాని వారిని గురించి పట్టించుకోవడంలేదని మధ్యమతరగతులను అశ్రద్ధ చేయడంవల్లనే కాంగ్రెసుపార్టీకి ఎన్నికలలో అపజయం కలుగుతున్నదని అన్నారు.

అహ్మదాబాదుకు 45 మైళ్ళదూరంలో వున్న ఈ పట్టణంలో జరిగిన ఈ సభకు దాదాపు 250 మంది ప్రతినిధులు వచ్చారు. ప్రపంచంలో పొగాకు అధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాలలో అమెరికా, చైనాల తరువాత ఇండియాది మూడవస్థానం. సాలీనా 5 కోట్ల పౌనుల పొగాకును ఉత్పత్తి చేసే 22 కోట్ల రూపాయల సరుకుని దేశాలకు ఎగుమతి చేస్తున్నదికూడా. ఈ సభవారు కింది తీర్మానాలు చేశారు

బీడీలు, సిగరెట్లలో వాడేనాన్-ఫ్లూక్యూర్డ్ పొగాకుపై డ్యూటీ విధించడంలో తేడా చూపించినందువల్ల సిగరెట్లు బీడీల మధ్య అనవసరమైన పోటీ జరుగుతున్నది. కనుక సిగరెట్లపై అదనంగా డ్యూటీ విధించినప్పటికీ బీడీలకంటెకూడా సిగరెట్ల తయారీ ఖర్చులు, సిగరెట్లలో వాడే పొగాకు ఖర్చులు తక్కువగా వుంటున్నవని ఒక తీర్మానంలో పేర్కొన్నారు

పాకిస్తాన్‌కు బీడీల ఎగుమతిని పెంచడానికిగాను బీడీఆకుల ఎగుమతిని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మరొక తీర్మానంద్వారా కోరారు

పొగాకు ఎగుమతులు, ఎక్సైజు నిబంధనలు పొగాకు ఉత్పత్తిదారులు, వ్యాపారస్తులకు సంబంధించిన అనేక విషయాలను గురించి చర్చించి సలహా చెప్పడానికిగాను ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించాలని, ఎగుమతులకు అనువుగా మేలు మధ్యరకం పొగాకును మాత్రమే పండించాలని రైతులలో ప్రచారం చేయించాలని అన్ని రాష్ట్రాలలోని వేతనాలను దృష్టిలో వుంచుకొని బీడీ కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు కూడా

భూటాన్ మహారాజా కలకత్తా పయనం

న్యూఢిల్లీ, జనవరి 31— భూటాన్ మహారాజా, మహారాణి నేడు న్యూఢిల్లీ నుంచి బయలుదేరి కలకత్తా వెళ్ళారు. ఢిల్లీలో వారికి లాంఛనప్రాయమైన వీడ్కోలు యివ్వబడింది.

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో వారికి వీడ్కోలు సందర్భంలో 31 ఫిరంగి మ్రోగించబడింది, సైనికవందనం చేయబడింది.

విజ్ఞానం: మానవజాతి భవితవ్యం

ప్రొఫెసర్ జూలియన్ హక్స్లే వివరణ

అలహాబాద్, జనవరి 29—విజ్ఞానశాస్త్రజ్ఞులు కనుగొంటున్న నూతన మహత్తర విశేషాల ఫలితంగా మానవుని భవితవ్యాన్ని గురించి కొత్తకొత్త ఆదర్శాలను నిర్మించుకోవడానికి అవకాశం కలుగుతున్నదని ప్రొఫెసర్ జూలియన్ హక్స్లే నేడు ఇక్కడ ఒక సభలో పేర్కొన్నారు

ఇప్పుడు వ్యక్తులకు ప్రాధాన్యం లభిస్తున్నదని వైజ్ఞానికులు, మేధావులు, నేతా విశేషులు తమ తీరులోనే చరిత్రగతిని పూర్తిగా మార్పు చేయగలుగుతున్నారని అన్నారు

పరిణామక్రమంలో మానవుడు సృష్టి అంతటికీ ముకుటాయమానంగా పరిణమించాడని, మానవజాతి పురోగమించాలంటే దానికి కొన్ని మహత్తర లక్ష్యాలుండాలని, పరిసరాలు వాటికోసం అవి మూఢంగా కుండా అనువుగా తీసుకుపోవడానికి ప్రయత్నించాలని-కూడా అన్నాడు

"పరిణామము-మానవుని భావి" అనే విషయముపై ప్రొఫెసర్ హక్స్లే అలహాబాదు విశ్వవిద్యాలయంలో ప్రసంగించారు

విజ్ఞానిక పద్ధతులు అభివృద్ధి చెందడంవల్ల మానవుని భవితవ్యాన్ని గురించి సమగ్రంగా అవగాహన చేసుకోవడానికి మనకు అవకాశం లభించింది. అనగా మానవుని ఉనికి, మనుగడ, విశ్వంలో ఈ మానవుని పాత్ర అనే తన అభిప్రాయమని ఈ సందర్భంలో విశ్వానికి సంబంధించి సంతవరకు మానవునికి సంబంధించిన విశేషాలను గురించి మనం స్పష్టంగా తెలుసుకోవలసి వున్నదని అన్నాడు

మానవ వ్యవహారాలకు విజ్ఞానాన్ని సక్రమంగా వినియోగించినవాడు విశ్వవ్యవహారాలలో మానవుని పాత్రను సవ్యంగా అర్థం చేసుకోగలిగినవాడు మానవ పరిణామం మరింత ఉన్నత స్థాయికి చేరుకోగలదని ఇప్పటికే జీవమంటే ఏమిటో, దాని లక్షణాలేమిటో, దాని భావి పరిణామం ఏమిటో మానవునికి తెలుసుంది, ఇకముందు మానవుని భవితవ్యం ఏరీతిగా ఉండగలదో అందుకుగల నూతనావకాశాలు ఏమిటో తెలుసుకోవలసి వున్నదనికూడా ఆయన అన్నాడు

పెప్సు కాంగ్రెస్ ఎన్నికల సభలో అకాలీల గలభా

పాటియాలా, జనవరి 30—కాంగ్రెస్ వారు నేటిరాత్రి యేర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో శిరోమణి అకాలీదళ్ వారు గందరగోళం కలిగించిన సందర్భంలో 18 మందికి గాయాలు తగిలినాయి, ఎనిమిది మంది అరెస్టు చెయ్యబడ్డారు.

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు జ్ఞాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్ కాంగ్రెసువారి ఎన్నికల ప్రచార సభకు అధ్యక్షత వహించాడు

కాంగ్రెసువారు సభకు యేర్పాటు చెయ్యదలుచుకొన్న చోటనే శిరోమణి అకాలీదళ్ వారు తమ సభను యేర్పాటు చెయ్యబోవడంతో ఈ గలభా జరిగిందని పాటియాలా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

ఇకముందు యిట్టి సంఘటనలు జరుగకుండా నివారించే నిమిత్తం ప్రభుత్వం సలహాదారు శ్రీ పి ఎస్ రావు గారు పెప్సులోని వివిధ రాజకీయ పక్షాల నాయకులను సమావేశపరచి సమాలోచనలు సాగిస్తున్నారు

పరిశ్రమలకు బ్యాంకీల పెట్టుబడులు

అహ్మదాబాద్, జనవరి 30—భీమా కంపెనీలు షెడ్యూల్ బ్యాంకీలు ఇంకా ఎక్కువ నిధులను పరిశ్రమలకు పెట్టుబడిగా పెట్టడానికి వీలుగా రిజర్వుబ్యాంకీ చట్టాన్ని, ఇన్సూరెన్సు చట్టాన్ని సవరించాలని గుజరాత్ వాణిజ్యమండలి కొత్త అధ్యక్షుడు శ్రీ నవనీతలాల్ సోధన్ ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

మండలి వార్షికోత్సవంలో ఆయన ఉపన్యసిస్తూ పంచవర్ష ప్రణాళిక కింద పరిశ్రమలలో 613 కోట్లు ఖర్చు కావలసి వున్నప్పటికీ, అందుకు తగిన మొత్తాలను రిజర్వుబ్యాంకీ ద్వారా షెడ్యూల్ బ్యాంకీలకు సమకూర్చడానికి ప్రభుత్వం పూనుకోడం అవసరం కాగలదని అన్నాడు కూడా

విశ్వవిద్యాలయాలలో విద్యాబోధన

ప్రత్యేక విషయాలలో మాత్రమే జరపడానికి యోచన

పూనా, జనవరి 31—విశ్వవిద్యాలయాలలో వివిధ విషయాలలో శిక్షణ గరిపే విధానాన్ని రద్దుచేసి మరొక విధానాన్ని ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఇందుకోసం ఒక స్కీమును ఇండియాప్రభుత్వం రూపొందిస్తున్నదని పూనా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ యం ఆర్ జయకర్ గారు నేడిచ్చట తెలియజేశారు

విశ్వవిద్యాలయానికి చెందిన పోస్ట్-గ్రాడ్యుయేట్ విద్యార్థుల వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ ఈ స్కీముప్రకారం ప్రతి విశ్వవిద్యాలయంలో దాని పరిసర వాతావరణం, పూర్వపు చరిత్ర, తదితర కారణాలనుబట్టి ఏ విషయాలనయితే ఉత్తమమైన పద్ధతిలో శిక్షణ గరపవచ్చునో ఆ విషయాలలో మాత్రమే ఆ విశ్వవిద్యాలయంలో శిక్షణ యివ్వబడుతుందని డాక్టర్ జయకర్ తెలిపారు.

మంధనగర్, జనవరి 31—గత రాత్రి కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో అకస్మాత్తుగా ఒక ఏనుగు పిచ్చిగా పరుగెత్తినందువల్ల అక్కడవున్న యాత్రికులందరూ హడలెత్తిపోయారు. ఏనుగును తప్పుకోడానికి జనం విశేషంగా తొక్కిసలాడారు కాని దైవికంగా ఎవ్వరికీ అపాయం జరుగలేదు. ఒక మైలు దూరం వరకు దానిని తరిమిన తర్వాత అశ్వికదళం దానిని పట్టుకోగలిగింది

ఇక్కడ తిరుగుగా వర్షపు జల్లులు పడుతూ వుండడంవల్ల యాత్రకు వచ్చిన లక్షలాది ప్రజలు చాలా అవస్థపడుతున్నారు.

విపణివీధి

సవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 1—

అమ్మకం పన్ను	రు	అ	పై
సవరం బింరధరి	87	0	0
పాట్లా బంగారం	86	4	0
మూసా బంగారం	84	12	0
వెండి వందతులాలు	163	0	0
వెండి తులం 1-3	1	11	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు	168	164-0-4
వేరుసెనగనూనె బజారు 30 —		
3½ ఎస్ ఎస్ ఎ రెడీ	315-0-0	316-0-0
కొబ్బరినూనె కాలంబో 37½ కాండీ		
రాజా బ్రాంక్		33.12
అశోక్స్ బ్రాంక్		34.8
ఎవరెస్టు బ్రాంక్		34.8
ఆముదం 500 తిరుపత్తూరు		265-0-0
సేలమ్ లోటస్, స్పైక్ బ్రాంక్ (37½ పౌనుల డబ్బాతో సహా పంచధార 2 అంబర్)		38.0.3
(బిటిష క్వీన్స్‌కళ్)		59.4.0

అకోని మార్కెట్

అకోని, ఫిబ్రవరి 1—

వేరుసెనగపప్పు రెడీ 160-0-0, ఫిబ్రవరి రు 155 8 0, మార్చి 17ా-10-0

వేరుసెనగనూనె రెడీ రు. 15-3-0, ఫిబ్రవరి రు 14 12 0, మార్చి 15-10-0

వేరుసెనగ పిండి రెడీ రు. 310, ఫిబ్రవరి 217-0-0, మార్చి 217

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 1—

అమ్మకం పన్ను		రు. అ. పై.
పాట్లా బంగారం రెడీ	..	88 3.0
వెండి 100 తులం	..	161.6.0
సవరను	...	56.12.0

సరస్వతీ గాన సభ - స్వర్ణోత్సవం
కాకినాడలో
ప్రారంభం 5-2-54 14-2-54 వరకు
ది 5 (సాయంత్రం) జి యస్ బి, (రాత్రి) బడే గులాం అలీఖాన్
6 గాన సరస్వతి 7 ద్వారం, 8 కుమారి (జీవీ) కమల
9 అరియకుడి (సాయంత్రం), శంకరశాస్త్రి వీణ (రాత్రి)
10 యం యస్ గోపాలకృష్ణన్ సుందరం అయ్యర్ ఫిడేల్
11 యం యల్ వసంతకుమారి, 12 శెమ్మంగుడి
13 ఓలేటి వెంకటేశ్వర్లు, 14 పి లీల
సీజన్: పురుషులకు రు 25, 10, 8, స్త్రీలకు రు 15, 8.

ఈరేమాండ్స్ జెకె సూటింగ్స్‌లో మీరూపం చిత్రించుకోండి



రేమాండ్స్ Jaykay ఉన్నిదుస్తులు
దీర్ఘకాలం మన్నికకు చక్కగా నేయబడినవి
దిరేమాండ్‌వులెన్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి
రిటైల్ ఏజంట్లు :-
కె కె కార్పొరేషన్, బెంగుళూరు
హోల్ ఏజంట్లు :-
దలిచంద్ జుగ్గాజీజైన్, బెంగుళూరు
డిపార్టుమెంటల్ స్టోర్సు :-
వి ఏకాంబరంచెట్టి అండ్ సన్సు, బెంగుళూరు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

Regd No M 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక. 29
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: బుధవారం
3-2-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807787

మంత్రుల జీతాల హెచ్చింపు

హైకోర్టులో ఆంధ్ర కమ్యూనిస్టుల దావా

మద్రాసు, ఫిబ్రవరి 2—ఆంధ్ర అసెంబ్లీ జనవరి సమావేశాలలో ఆమోదించిన, ఆంధ్ర గవర్నరు ఆమోదముద్ర పొందిన మంత్రుల జీతాల చట్టం చెల్లుబాటును గురించి ప్రశ్నిస్తూ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు నేడు హైకోర్టులో 'రిట్' దాఖలు చేశారు. అర్జీదారు తరఫున శ్రీ మోహన కుమార మంగళం చెప్పిన అర్గ్యుమెంటును కోర్టువారు విని, రిట్ను దాఖలు చేసుకోవడంపై తీర్పును గురువారానికి వాయిదా వేశారు.

చిత్తూరు, పుత్తూరు, తిరుత్తణి తాలూకాలు తమిళ ప్రాంతాలట

ఆంధ్ర, మద్రాసు సరిహద్దు సమస్యల గురించి తమిళ నాయకుల జనాంతిక చర్చలు

ఇండియా, కాశ్మీర్ సంబంధాలు

ఉభయ ప్రభుత్వాల మధ్య సంపూర్ణ ఏకీభావం

(మన ప్రత్యేక విలేఖరి)

జమ్ము, ఫిబ్రవరి 2 ఇండియా కాశ్మీర్ సంబంధాలకు చెందిన అన్నిరాజ్యాంగ విషయాలలోను మొత్తంమీద సంపూర్ణమైన ఏకీభావం కుదిరినట్లు తెలుస్తున్నది. లోగడ కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నాయకత్వం క్రింద కాశ్మీర్ రాయబారవర్గం వారు ఇండియా ప్రభుత్వంతో జరిపిన చర్చల ఫలితంగా ఈ ఏకీభావం కుదిరిందట.

ఢిల్లీలో సంప్రతింపుల తర్వాత కాశ్మీర్ ప్రధాని నిన్న ఇక్కడికి వచ్చారు.

వచ్చే ఏప్రిల్ నుంచి కస్టమ్స్ పన్నులను రద్దుచేస్తూ కాశ్మీర్ స్టేట్ ప్రభుత్వం ఒక ప్రకటన చెయ్యగలదట. ఈ విషయంలో వర్తకులకు నష్టంగాని, ఇబ్బందిగాని కలగకుండా సముచితమైన నోటీసును ప్రభుత్వం ఇవ్వగలదని తలంచబడుతున్నది.

ఇలాగా కాశ్మీర్ స్టేట్ రాజ్యాంగ సభకు చెందిన ప్రాథమిక హక్కుల, హక్కుల సిఫారసుల సంఘం కాశ్మీర్ రాజ్యాంగం ప్రజాస్వామిక సమానత్వ సాంఘిక న్యాయసూత్రాలపై నిర్మించబడాలని ఆ సిఫారసులు కోరుతున్నాయి. స్టేట్లోని అన్నివర్గాల ప్రజల సంస్కృతీ సంప్రదాయాలను సంరక్షించి, అభివృద్ధిపరచడానికి రాజ్యాంగంలో అవకాశం వుండాలని, స్టేట్లో ఉరుదూ అధికారభాషగా వుండాలని, ప్రాంతీయభాషలు గుర్తించబడాలని, ఇంగ్లీషును ప్రస్తుతానికి వుంచాలని ఈ సిఫారసులు కోరుతున్నాయి.

స్టేట్ న్యాయపరిపాలనకు సంపూర్ణ స్వాతంత్ర్యం వుండాలని హైకోర్టు జడ్జీని సదర్-ఇ-రియాసత్ అసెంబ్లీ ఆమోదంతో జారీచేసిన ఉత్తర్వుపై తప్పితే మరే విధంగాను తొలగించరాదని ఆ సిఫారసులు కోరుతున్నాయి. హైకోర్టు తీర్పుపై ఇండియా సుప్రీం కోర్టుకు అప్పీలు చేయవచ్చు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల పదవీకాలమిని గురించికూడ ఆ సంఘం సిఫారసు చేసిందట. ఈ నివేదికను అసెంబ్లీ ఆమోదిస్తే రాజ్యాంగ రచన త్వరలోనే ప్రారంభించబడవచ్చు.

కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణ సభ సమావేశం రేపు ప్రారంభమవుతున్నది.

డాక్టర్ కట్జూ వివరణ

అలహాబాద్, ఫిబ్రవరి 1—ఇండియన్ యూనియన్ హోంశాఖా మంత్రి డాక్టర్ కైలాసనాథ్ కట్జూ నేడు అలహాబాద్ విశ్వవిద్యాలయం జమ్మూ కాశ్మీర్ విద్యార్థుల సంఘంలో ప్రసంగిస్తూ, 1952 జూలైనెలలో కాశ్మీర్ సమస్యపై జరిగిన చర్చల సందర్భంలో షేక్ అబ్దుల్లా మొండిపట్టుదల కారణంగా పరిష్కారం కాని పెక్కు

(మిగతా 2 వ పేజీలో)

"ఇండియా అనవసర జోక్యం"-పాక్ ప్రధాని పాత పాట

అమెరికా సైనిక సహాయ ప్రతిపాదనను లోకం విమర్శిస్తున్నందుకు అక్కసు

కరాచీ ఫిబ్రవరి 1—పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ నెలవరిగా జరిపే రేడియో ప్రసంగంలో పాకిస్తాన్కు అమెరికా చేయనున్న మిలిటరీ సహాయం పట్ల పండిట్ నెహ్రూకు గల ఆందోళనను ప్రస్తావించి, పాకిస్తానీలు ఇండియా ప్రశాంతతను కోరుతున్నారని, ఆసియాలో రాజకీయ స్థిరత్వానికి శక్తిమంతమైన పాకిస్తాన్ అవసరమైనట్లే, ఇండియా కూడా శక్తిమంతంగా వుండాలని అభిప్రాయపడుతున్నారని అన్నాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"పాకిస్తాన్ సైనికంగా శక్తిమంతం కావడానికి చేస్తున్న ప్రయత్నానికి విరుద్ధంగా మన పొరుగునవున్న భారతదేశం ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి పెద్ద ఎత్తున చేస్తున్న ప్రయత్నానికి నాకు ఆశ్చర్యంగా వుంది. మనకు మిత్రదేశంగా వున్న మరొకదేశం భారతదేశంలోని పాలక పక్షానికి మనలను లొంగదీయడం కోసం ఒత్తిడిచేయడం జరుగుతున్నది.

"పండిట్ నెహ్రూ ఇటీవల ఒకచోట ప్రసంగిస్తూ ఇండియా తన అంతరంగ వ్యవహారాలలో విదేశాలజోక్యానికి అవకాశమివ్వదని, సంపూర్ణ స్వాతంత్ర్యం అనుభవిస్తున్న దేశాలలో ఒక్కటన్నారు. అలాంటప్పుడు మనం వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం విచారకరం.

"భారతదేశం స్వతంత్రమైనప్పటినుంచి విదేశాలనుంచి పెద్ద మొత్తాలుగా ఆర్థిక సహాయాన్ని పొందుతున్నది. ఆ విదేశ సహాయంతోనే అది తన సాయుధబలాలను అభివృద్ధిపరచుకుంది. అప్పుడు మేము నిరసన తెలుపలేదు, గోలపెట్టలేదు. మన దేశంలో దానికి ప్రతికూలంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ప్రయత్నం చేయలేదు.

"మనకు వ్యతిరేకమైన సర్వవ్యతిరేకాధికారాలపట్ల భారతదేశం చూపుతున్న ప్రతికూల విధానాన్ని మనం ఎంతో ఓరిమితో సహించాం. ఇకమీద కూడా మనం శాంతంగా, సమైక్యంగా వుండాలి. పాకిస్తాన్ను రాజకీయంగా, సైనికంగా, ఆర్థికంగా, సిద్ధాంతరీత్యా శక్తిమంతం చేయడానికి మనం తలపెట్టిన ప్రయత్నాలను ఈ బెదిరింపులకు, కేకలకు మానుకోము."

ప్రతికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఇండియా పాకిస్తాన్లు తమ విభేదాలను తొలగించుకోవడానికి జరుపుతున్న సంప్రతింపులు ముఖ్యఘట్టాన్ని చేరాయన్నాడు పరిష్కారావకాశాలు నేటి కరాచీ శీతోష్ణస్థితిలా అస్థిరంగా వున్నాయని కూడా ఆయన అన్నాడు.

"ఈ వివాదాల పరిష్కారానికి పండిట్ నెహ్రూ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. ఈ విషయంలో నెహ్రూ మాటకే విలువ వుండగల దనడంలో సందేహంలేదు" అని మహమ్మద్ అంటూ, ఇండియా పాకిస్తాన్ల మైత్రి అతి ముఖ్యమని తను భావిస్తున్నా నన్నాడు.

నెహ్రూ అలీ సమావేశం త్వరలోనే జరుగగలదని వివాదాలు పరిష్కారం కావాలంటే ప్రధానుల సమావేశం తప్పనిసరి అని ఆయన అన్నాడు.

నాగపూర్ అడ్వకేట్ జనరల్ శ్రీపాద టాంబే నాగపూర్ హైకోర్టు జడ్జిగా ప్రెసిడెంట్ ప్రసాద్ నియమించారు.

త్వరలో నెహ్రూ-అలీ సమావేశం?

కరాచీ ఫిబ్రవరి 2—పాక్ ప్రధానితో సంప్రతింపులు జరపడానికి ఢిల్లీనుంచి ఇక్కడికివచ్చిన పాకిస్తాన్ హైకమిషనర్ రాజా ఘజనఫర్ అలీఖాన్ నేడిక్కడ

సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి రాజాజీచే సమావేశం ఏర్పాటు

మద్రాసు ఫిబ్రవరి 2—

నేడిచ్చట సెక్రటేరియట్లో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారు ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో చిత్తూరు జిల్లాలోని ఆంధ్ర, మద్రాసు సరిహద్దు సమస్యలను గురించి తమిళ నాయకులు చర్చించారు.

ముఖ్యంగా చిత్తూరు పుత్తూరు తిరుత్తణి తాలూకాలపై తమిళులకు గల హక్కులను గురించి సమావేశంలో చర్చింపబడినట్లు తెలుస్తున్నది.

తమిళనాడు కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ కామరాజనాడార్, శ్రీ కె. వినాయగం యం యల్ ఏ), మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ యం భక్తవత్సలం, ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం, రెవెన్యూ మంత్రి శ్రీ యం ఏ మాణిక్కవేలు నాయకర్ స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ కె రాజారాం నాయుడు గార్లు, లోగడ ఆంధ్రరాష్ట్రవిభజనకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహిస్తున్న విద్య ఆరోగ్య స్థానిక పరిపాలనా శాఖల కార్యదర్శి శ్రీ యస్ వెంకటేశ్వరన్ (ఐ సి యస్) గారు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి గారు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి హాజరైనారు.

నేటి సమావేశంలో ఆంధ్ర మద్రాసు సరిహద్దులకు సంబంధించిన అనేక సమస్యలను నాయకులు చర్చించారని తెలుస్తున్నది. ఆ తరువాత జరిగిన పిమ్మట మరొక సమావేశం జరిపి తుది నిర్ణయాలు చేసుకోగలరని తెలుస్తున్నది.

చిత్తూరు జిల్లాలోని చిత్తూరు,పుత్తూరు, తిరుత్తణి తాలూకాలపై తమిళులకు గల హక్కులను గురించి నేటి సమావేశంలో ముఖ్యంగా చర్చింపబడినట్లు తెలుస్తున్నది. ఈ మూడు తాలూకాలు ప్రధానంగా తమిళ ప్రాంతాలని వాదించబడుతున్నది.

జనాంతికంగా జరిగిన ఈ చర్చల వివరాలను 'ఆంధ్రప్రభ' విలేకరి తెల్పడాని శ్రీ కె వినాయగంగారు నిరాకరించారు కాని, ఆయన యిలా చెప్పారు:

"ఈ సందర్భంలో నియమించబడే సరిహద్దు నిర్ణాయక సంఘం 1951 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకో రాదని, నా అభిప్రాయం వివ్యక్తపరింగా వుండే వారి ఆధ్వర్యాన తిరిగి ఈ ప్రాంతంలో కొత్తగా జనాభా లెక్కలను సేకరించి వాటిని ఆధారంగా తీసుకుని సరిహద్దులను నిర్ణయించాలి. చిత్తూరుజిల్లాలో తమిళుల జనాభాను గురించి, 1951 లో సేకరించబడిన లెక్కలు సరియయినవి కావు చిత్తూరు, పుత్తూరు, తిరుత్తణి ఈ మూడు తాలూకాలలోను నేను స్వయంగా జనాభా లెక్కలు సేకరించాను 1951 లెక్కల ప్రకారం తమిళుల జనాభా తిరుత్తణి తాలూకాలో నూటికి 61 వంతులు చిత్తూరు తాలూకాలో 39 వంతులు, పుత్తూరు తాలూకాలో 41 వంతులు వున్నట్లు పేర్కొనబడింది కాని నా దర్యాప్తు మేరకుపై తాలూకాలలో వరుసగా నూటికి 80,65 61 వంతులు తమిళ జనాభా వుంది

పుప్పం తాలూకాలో కూడా ఒక ఫిర్కాలో తమిళ జనసంఖ్య అధికంగా వుందని కూడా శ్రీ వినాయగం అన్నారు

నేటి సమావేశంలో పాల్గొన్న అధికార ప్రతినిధులు చర్చల గురించి ప్రస్తావించడానికే నిరాకరించారు.

చర్చలు జరిగాయే కాని నిర్ణయాలు ఏమీ జరగ లేదని సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు విలేకరుల ప్రశ్నలకు జవాబిచ్చారు.

ఈ చర్చలు ముగింపుకు వచ్చిన పిమ్మట యూనియన్ ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వం ఈ సమస్యపై ఒక లేఖ పంపగలదని తెలుస్తున్నది

కర్నూలుకు ప్రత్యేకంగా పోలీసు సూపరింటెండెంట్

కర్నూలు, ఫిబ్రవరి 2—

ఆంధ్ర రాజధాని దాని పరిసరప్రాంతాలకు త్వరలోనే ప్రత్యేకంగా జిల్లాపోలీసు సూపరింటెండెంటును ఆంధ్ర ప్రభుత్వం నియమించనున్నట్టు తెలుస్తున్నది ఆంధ్ర రాజధానిని ఇక్కడ నెలకొల్పడంతో పట్టణం అభివృద్ధి కానున్నందున ఈ నియామకం అవసరమైనట్టు చెప్పబడుతున్నది

ఆదోని కాక, ఆలూరు ఆదోని తాలూకాలను కర్నూలు జిల్లాలో చేర్చడంతో జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు పని పెరిగినదని, అందువల్ల పోలీసు వ్యవహారాలకు జిలాను విడగొట్టడం కూడా అవసరమని ప్రభుత్వం భావించిందట

నాగార్జునకొండ శిల్పాల రక్షణ: పరిశీలనకై పురాతత్వ శాఖాధికారి రాక

సత్తెనపల్లి, ఫిబ్రవరి 2—ఇండియా ప్రభుత్వ పురావస్తుతత్వ పరిశోధకశాఖ సూపరింటెండెంటు శ్రీ ఘటర్జీ తన సిబ్బందితో నేడు నాగార్జున కొండకు వెళ్ళారు.

నందికొండ ప్రాజెక్టువల్ల నాగార్జున కొండ శిల్పాలకు కలుగగలదన్న ముప్పును గురించి పరిశీలించేనిమిత్తం శ్రీ ఘటర్జీ వచ్చినట్టు తెలుస్తున్నది

నందికొండ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (యం. యల్ ఏ) గారు శ్రీ ఘటర్జీని కలుసుకొని నందికొండ ప్రాజెక్టు గతి ఏమి కానున్నదని అడిగారు.

నాగార్జునకొండ శిల్పాలను కాపాడ్డానికి తను కాయశక్తులా కృషి చెయ్యగలమని, శిల్పాల రక్షణకు తీసుకోన దగు చర్యలను నిర్ణయించడంకోరకే తాము వెడుతున్నామని, అశేష ప్రజలకు ఆహారం పెట్టగలిగే ప్రాజెక్టునిర్మాణం అవసరమే, శిల్పాల రక్షణ ముఖ్యమేనని ఆయన అన్నారు

తిరువాన్కూర్ - కొచ్చిన్ యూనియన్లో రేషన్లో రోజుకు మనిషికొక్కరికి ఇచ్చే బియ్యం ప్రమాణం మూడు ఔన్సులవరకు హెచ్చరించబడినటు ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రభుత్వం ప్రకటించింది.

కొరియాలోని భారత రక్షక సైన్యం

స్వదేశానికి తొలి జట్టు రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—యుద్ధ ఖైదీల రక్షణకై లోగడ కొరియాకు పంపబడిన భారత సైనికుల, ఉద్యోగుల తొలి జట్టు అప్పుడే ఇండియాకు తిరిగివచ్చినట్టు నేడు ఇక్కడ తెలుస్తున్నది

తొమ్మండుగురు సైనికోద్యోగులు, 25 మంది సైనికులతోకూడిన ఈ తొలి జట్టు నాకలో స్వదేశానికి తిరిగి వచ్చింది.

తక్కినవారు ఈపాటికి కొరియా నుంచి బయలుదేరుతూ వుంటారు, శేషపోతే త్వరలో బయలుదేరనైనావచ్చునని యుద్ధఖైదీల రక్షణకై కొరియాకు పంపబడిన భారత రక్షక సైన్యానికి చెందిన సభ్యులు సుమారు ఆరువేలమంది, అక్కడ తాము నిర్వహించవలసిన పని పూర్తి అయినందున యుద్ధవిరమణ ఒడంబడిక ప్రకారం ఇంక మూడు వారాలలో నిష్పక్ష కృతి తటస్థ మండలాన్ని ఖాళీ చేసి వచ్చివేయవలసి వున్నదని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తూన్నది.

రష్యాలో ఉత్పత్తుల హెచ్చుదల

మాస్కో, జనవరి 30—సోవియట్ పారిశ్రామిక సంస్థలు 1953 లో సాధించిన ఉత్పత్తులు 1952 ఉత్పత్తుల కంటె నూరింట 12 వంతులు హెచ్చు అని సోవియట్ యూనియన్ కేంద్ర భోగట్టా సంఘం నేడు ప్రకటించింది

బొంబాయి ఫిబ్రవరి 3—అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు పండిట్ మౌళీ చంద్రశర్మ కార్యవర్గాన్ని నేడు నియమించారు. పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ కార్యదర్శి

కొరియా తీరంలో విమాన యుద్ధం

ఒక కమ్యూనిస్టు ఫైటర్ కూల్చివేత

వాషింగ్టన్, ఫిబ్రవరి 1—కొరియా పశ్చిమతీరానికి సమీపంలో జనవరి 22 వ తేదీన అమెరికన్ విమానాలకు, కమ్యూనిస్టు ఫైటర్ విమానాలకు మధ్య యుద్ధం జరిగినట్టు నేడిచ్చటి వైమానికశాఖ కార్యాలయం వెల్లడించింది.

ఈ వార్త కార్యాలయానికి కొంచెం ఆలస్యంగా చేరిందట

ఒక కమ్యూనిస్టు మిగ్ ఫైటర్ విమానం కూల్చబడిందనీ అమెరికన్ విమానాలకేమీ నష్టం కలగలేదనీ, కొరియా పశ్చిమతీరానికి సమీపంలోని పోర్టో దీవికి వాయవ్యంగా అంతర్జాతీయ సముద్ర ప్రాంతంపై అమెరికన్ గస్తీ విమానాలు తిరుగుతూవుండగా వాటిని కమ్యూనిస్టు విమానాలు ఎదిరించడంతో ఈ యుద్ధం చెలరేగిందనీ వైమానికశాఖ ప్రకటనలో వివరించబడింది.

చెకోస్లొవేకియాకు ఇండియా మైకా

త్వరలోనే ప్రతినిధివర్గం రాక

గిరిధి ఫిబ్రవరి 1—చెకోస్లొవేకియాలోని సెరామిక్ కంపెనీ ప్రతినిధివర్గం ఒకటి ఇండియాలో ఎక్కువగా మైకాను కొని, ఇండియాతో చేసుకున్న వర్తకపు ఒడంబడిక ప్రకారం సరుకుకు సొమ్ము చెల్లించడానికిగాను ఇండియాకు వస్తున్నట్టు తెలుస్తున్నది అమెరికా, బ్రిటన్లలోని దిగుమతిదారులు అనుసరిస్తున్న విధానాలవల్లను, బ్రెజిల్ మొదలగు దేశాలలో అదనంగా మైకా లభ్యమౌతున్నందువల్ల ఏడు నెలలుగా ఇండియా మైకా వ్యాపారం దెబ్బతింటున్న సంగతి పాఠకులకు విదితమే.

ఫ్రాన్సు-రష్యా వాణిజ్యాభివృద్ధి

మాస్కో, జనవరి 31—తమ ఉభయ దేశాలమధ్య వాణిజ్యాభివృద్ధికి అనువుగా సరుకులను హెచ్చుగా పంపించుకోవాలని రష్యా ఫ్రాన్సులు నేడు మాస్కోలో ఒక ఒడంబడికను కుదుర్చుకున్నట్టు ప్రకటించబడింది

లావోస్పై వియత్మిన్ సైన్యాల దండయాత్ర

నామ్హౌ నదిని పెక్కుచోట్ల దాటి, రాజధానీ నగరం వైపుగా శీఘ్ర పురోగమనం

లువాంగ్ ప్రబాంగ్, ఫిబ్రవరి 1—

పన్నెండు వేల మంది సైనికులు గల ఒక వియత్మిన్ దళం నామ్హౌనది ఉభయ తీరాలలోను పురోగమిస్తూ లావోస్ రాజధానీనగరం లువాంగ్ ప్రబాంగ్ను వారంరోజులలో చేరుకొనే పాటిదూరానికి చొచ్చుకు వచ్చిందని నేటిరాత్రి వెల్లడించబడింది.

లావోస్ పశ్చిమోత్తర భాగంలోని వియత్మిన్ పటాలాలు మువాంగ్ ఖుదా ప్రాంతంలో నామ్హౌనదిని పెక్కుస్థానాలలో దాటినవని పెక్కు తీవ్రసంఘర్షణల పిమ్మట లావోషియన్ సైనిక పటాలాలు మువాంగ్ ఖౌన్కు దక్షిణంగా ఉపసంహరించుకొన్నవని ప్రభుత్వ కేంద్రమైన వియాంటియేన్లో నేడు ప్రకటించబడింది

దక్షిణవియత్నామ్లో వియత్మిన్ సైనికులు జరిపిన దాడి ఫలితంగా జనవరి 28 వ తేదీనుంచి 38 చిన్న సైనిక స్థావరాలు వియత్మిన్ బలాల వశమైనవని ఇండోచైనాలోని ఫ్రెంచి సైన్యాధికారులు ప్రకటించారు.

లువాంగ్ ప్రబాంగ్కు ఈశాన్యంగా 50 మైళ్ళదూరంలో నామ్హౌ నదీతీరాన గల మువాంగ్ ఖౌను ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేశాయని నేడు ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.



High Fluidity
LIBERTY INK
అల్లో వశ్యము
16, BROADWAY-MADRAS-1

భారత్ మింట్ (టాం టర్మినస్ వద్ద) వినోదా వారి 'దేవదాసు' తెలుగు నటించినది - నాగేశ్వరరావు సావిత్రి, లలిత, C S R ఆంజనేయులు, రంగారావు, రోజూ 3 ఆటలు
మ 2.15, సా 6.15, రా 9.45 గం కు

1954లో మీ అదృష్టము

ఏ పుష్పం పేరైనా తెలుపుతూ,మీ పేరు అడ్రెసు వ్రాసి మాకు ఒక పోస్టుకార్డు పంపితే మాకు రు.1-4-0 లకు పోస్టేజ్ వేరు కాబోవు 12 నెలల ఫలితములు అనగా, వ్యాపారంలో లాభనష్టములు, పరీక్షల ప్రమోషన్, ట్రాన్సఫర్, జననం, వివాహం, సుఖము, జబ్బులు మున్నగు వివరాలు పంపుదుము. మీ రక్షణకు సూచనలు గూడ ఇవ్వబడును.

Sri Swami Satyanarain Jyotish Ashram,
(A.P.M.) Nakoder (Punjab)

టెండర్ నోటీసు

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, ఆరెమండ గ్రామములో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానము తాలూకు ప్రహరీ గోడ వగైరా పనులు ఎస్టిమేటు ప్రకారం పనిచేయుటకు సీలు టెండరు దరఖాస్తులు మేనేజింగ్ ట్రస్టీ గారికి 11-2-54 తేది మధ్యాహ్నం 2 గంటల లోపల పంపుకొనవలెను. మిగతా వివరములు మేనేజింగ్ ట్రస్టీ గారివల్ల తెలుసుకొనవలెను. డిపాజిటు కట్టని టెండర్లు అంగీకరింపబడవు. ఆరెమండ వంగ మేళ్వర రావు,వాలు,మేనేజింగ్ ట్రస్టీ, 30-1-54

ఇండియన్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్సు డిపార్టుమెంటు

(మద్రాసు సర్కిల్)

పోస్టాఫీసు గుమస్తాలు, రైల్వే మెయిల్ సర్వీస్ సార్టర్లు వగైరా ఉద్యోగములకు రిక్రూటు మెంటు విషయంలో కొన్ని స్థానిక వార్తాపత్రికలలో 11-1-54 నుండి ప్రకటింపబడిన నోటీసు గురించి

పైన తెలిపిన రిక్రూటుమెంటుకు సదరు ప్రకటనలో సూచింపబడిన యితర షరతుల ప్రకారం అర్హతలు సరిగా నున్న యెడల, మెట్రిక్యులేషన్ గాని, దానికి సమానమైన పరీక్ష గాని సంస్కృతముతో (హిందీ లేదా స్థానిక (ప్రాంతీయ భాష బదులు) ప్యాసయిన వారు గూడ దరఖాస్తు చేయవచ్చును

2 దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ అభ్యర్థులందరికీ 15-2-1954 బదులు 28-2-54 తేదీకి పొడిగింపబడినది. అందువలన అభ్యర్థులు తమ దరఖాస్తులను అయా డివిజన్ అధికారులకు 23-2-54 లోగా అందునట్లు పంపుకొనవలసినదిగా కోరబడుతున్నారు.

కే పి సేన్,
పోస్టు మాస్టర్ - జనరల్

ఆంధ్ర ప్రజాపార్టీ

నెల్లూరులో కేంద్ర కార్యాలయం ఏర్పాటు

కర్నూలు, ఫిబ్రవరి 1—ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చైర్మన్‌గా ఏర్పాటైన ఆంధ్ర ప్రజాపార్టీ కేంద్ర కార్యాలయం నెల్లూరులో నెలకొల్పబడగలదని నేడిక్కడ తెలియవచ్చింది.

పార్టీ కార్యదర్శి శ్రీ బి రామకృష్ణారెడ్డి (యం. యల్. ఏ) గారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే పార్టీ విధానం, కార్యక్రమం ప్రకటింపబడగలదని అన్నారు ఫిబ్రవరి 15 వ తేదీలోగా అడ్ హాక్ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లాలలో సభ్యుల సహాయ్యంగా చేర్పించాలని జిల్లా కన్వీనర్లను కోరి వున్నామని కూడా అన్నారు.

కడప ప్రజాపార్టీ కన్వీనర్ శ్రీ రామశాస్త్రి గారు నేడు ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారిని కలుసుకొని పోరంబోకులు ఆక్రమించుకున్న వారినుంచి విపరీతంగా వసూలు చేసిన పెనాలిటీలను రద్దు చేయాలని, అన్నదైన్య రాజకీయ బాధితులను సేవకులను కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ ప్రణాళికలకు నియమించాలని సూచించారు.

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 3 బుధవారం

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో ప్రవేశించడం విషయమై నిర్ణయాధికారం పూర్తిగా కాశ్మీర్ ప్రజలదేనని ఇండియా ఆదినుంచి చెబుతూనే వున్నది.

ఇండియాలోని ఇతర రాష్ట్రాలతో పాటు కాశ్మీర్ కూడా ఇండియన్ యూనియన్‌కు చెందిన ఒక రాష్ట్రంగా వుంటున్నా, ప్రత్యేక రాజకీయ అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఇండియా - కాశ్మీర్ సంబంధంలో కొన్ని మినహాయింపులకు సర్దుబాట్లకు సయితం ఇండియా సమ్మతించింది

1952 జులై నెలలో జరిగిన ఢిల్లీ ఒడంబడిక ఇండియా కాశ్మీర్‌ల మధ్య అట్టి విలక్షణమైన సంబంధాన్ని గుర్తించింది

విదేశాంగ వ్యవహారాలు రహదారులు, దేశరక్షణ శాఖలపై ఇండియన్ యూనియన్‌కే అధికారం ఉండేందుకు కాశ్మీర్ ఆమోదించింది కాగా సంస్థానాధిపతి కాశ్మీర్ శాసనసభచే ఎన్నుకొనబడడానికీ ఇండియన్ యూనియన్ పతాకతో పాటు కాశ్మీర్ ప్రభుత్వం జండాను కూడా ఎగిరించుకోడానికీ, అత్యవసర పరిస్థితులలో సయితం సంస్థాన ప్రభుత్వం కోరినప్పుడే ఇండియా అధ్యక్షుని అధికారాలు చెలాయించబడడానికీ, ఇండియా ఆమోదించింది

పోతే, ఇండియన్ సుప్రీం కోర్టు అధికారాన్ని కాశ్మీర్‌కు వర్తింపజేయ్యడం ఇండియా-కాశ్మీర్‌ల ఆర్థిక సంబంధం నిర్ణయం విషయంలో ఢిల్లీ ఒడంబడికలోని మిగిలిన షరతులు అమలుజరగడం రెండేళ్లుగా ఆగిపోయింది

తమ స్వప్రయోజనాలకై జమ్మూ-కాశ్మీర్‌లను స్వతంత్ర దేశంగా నిర్మాణం చేయజూచిన విదేశీ రాజ్యాంగవేత్తల భేదోపాయాలకు లోబడి దురదృష్టవశాత్తు కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా తన వైఖరిని మార్చుకొనడమే ఇందుకు ముఖ్య కారణం.

కాశ్మీర్ దేశరక్షణకు, రహదారులకు ఇండియా ధనం వెచ్చించేటప్పుడు ఆవ్యయంపై పరిశీలన, నిర్ణయాధికారాలు ఇండియన్ యూనియన్‌కు వుండవలెనడం సహేతుకమే

అదే విధంగా, కాశ్మీర్ ప్రజలకు సమాన పౌరసత్వాలను ప్రసాదించినప్పుడు ఇండియాలోని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు అధికారాన్ని కాశ్మీర్‌కు వర్తింపజెయ్యడం కూడా అవసరం

ఢిల్లీ ఒడంబడిక షరతుల సహేతుకతను గురించి బక్షీ గులాం మహమ్మద్ మంత్రివర్గం ఇండియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, సమాధానానికి రావడం హర్షించదగింది.

నేడు సమావేశం కాబోతున్న కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయసభవారు ఈ ఒడంబడిక షరతులను తమ రాజ్యాంగంలో పొందుపరిచి ఇండియా-కాశ్మీర్‌ల సంబంధాన్ని మరింత దృఢతరం చేయగలరని ఆశిస్తున్నాము.

అమెరికన్ ఆయుధ సహాయాన్ని పొంది పాకిస్తాన్ కాశ్మీర్ విషయంలో మరొక దుదుద్యోగాన్ని చేవినైనా తల పెట్టక పూర్వమే ఇండియాలో పూర్తిగా విలీనం కావాలన్న కాంక్ష కాశ్మీర్ ప్రజలలో ప్రస్తుతం ఉదయించడం అసహజం కాదు

ప్లెబిసైట్ నిర్వహణ విషయంలో ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య గల ప్రతిష్టంభన తేలే నప్పటికీ తమ భవిష్యత్తును నిర్ణయించుకోడానికి కాశ్మీర్ ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ కలదని కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణ సభాధ్యక్షులు మిస్టర్ సాదిక్ చెప్పినమాట నిరాక్షేపణీయం.

భవనాల నిర్మాణం

పబ్లిక్ వర్క్సుశాఖపై మంత్రి శ్రీ కోటిరెడ్డి విమర్శ

కర్నూలు, ఫిబ్రవరి 1—విద్యామంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు నేడిక్కడ స్థానిక మునిసిపల్ హైస్కూలు హాస్టల్ ప్రారంభోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ భవనాల నిర్మాణానికి విపరీతమైన మొత్తాల ఖర్చు అవసరమైన ఎస్టిమేట్లను పబ్లిక్ వర్క్సు శాఖవారు తయారుచేస్తున్న ధోరణిని విమర్శించారు ప్రభుత్వానికి అందుబాటులోవుండే సులభమైన కట్టడాలకు తగిన పథకాలను తయారు చేయాలని తాను అభిప్రాయ పడుతున్నట్లు చెప్పారు

ఇతర ప్రాంతాలనుంచి వస్తున్న విద్యార్థులు ప్రయివేటుగా వ్యక్తుల ఇండ్లలో వుండి చదువుకోవడంకంటె హాస్టళ్లలోచేరి విద్యార్థులతో కలిసి జీవించడం మంచిదని సూచించారు హాస్టలులో ఇంకా ఎక్కువ మందికి వసతి చూపడానికి విరాళాలు కావాలని దాతలకు, సంస్థలకు విజ్ఞప్తి చేశారు

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి లక్ష్మిరెడ్డి, హెడ్ మాస్టర్ శ్రీ కె చినసుబ్బారావు, రిటైర్డు హెడ్ మాస్టరు శ్రీ కె ఎస్. పనుమేటి గార్లు కూడా ఉపన్యసించారు

పారిశ్రామిక అభివృద్ధి సంస్థ

ఈ నెలాఖరులోగా ఇండియా ప్రభుత్వం తుది ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—పారిశ్రామిక అభివృద్ధి సంస్థ లేదా పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకీని ప్రపంచ బ్యాంకీ సహాయంతో నెలకొల్పడాన్ని గురించి ప్రపంచ బ్యాంకీ ప్రతినిధి వర్గానికి, కేంద్ర ప్రభుత్వం వాణిజ్య- పారిశ్రామిక, ఆర్థిక శాఖల ప్రతినిధులకు మధ్య జేడిద్దట సమాలోచనలు జరిగినవి గురువారింతో ఈ చర్చలు పూర్తి కాగలవని, ఆ తరువాత ప్రపంచ బ్యాంకీ ప్రతినిధివర్గంవారు బొంబాయికి బయలుదేర వెళ్ళగలరని తెలుస్తున్నది

ఇండియా ప్రభుత్వం నెలకొల్పదలచిన పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు చెల్లించిన మూలధనంలో నూటికి 40 వంతులు పెట్టుబడిని ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకీ సిద్ధంగా వున్నదని తెలుస్తున్నది. ఈ సంస్థ ఏర్పాటును సంబంధించిన అధికార ప్రకటన ఫిబ్రవరి మూడవ వారంలో జరగగలదని చెప్పబడుతున్నది ప్రపంచ బ్యాంకీ ప్రతినిధి వర్గంవారు బొంబాయి, కలకత్తా వెళ్ళి ఫిబ్రవరి 11 వ తేదీకి ఢిల్లీ తిరిగివచ్చి కేంద్ర ప్రభుత్వంతో సమాలోచనలు జరుపగలరట కూడా

పారిశ్రామిక అభివృద్ధి సంస్థను నెలకొల్పినప్పుడు దేశంలో నెలకొల్పబడి వున్న పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని చేస్తుంది ఈ పథకాన్ని వాణిజ్య మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు తయారు చేశారు

(1 వ పేజీ తరువాయి)

విషయాలు ఇప్పుడు పరిష్కారింపయ్యాయన్నారు

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ ఈ సమస్యలన్నిటినీ ఇండియా ప్రభుత్వంతో చర్చించాదని, ఈ చర్చల ఫలితాలు త్వరలో కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభలో ప్రతిపాదించబడుతాయని అన్నారు అయిన ఇంకా ఇలా అన్నారు

"కాశ్మీర్ రాజ్యాంగసభ ఈ నిర్ణయాలను ఆమోదిస్తుందని ఆశిస్తున్నాను దీనిలో యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం పూర్తి కావడమే కాక, ఈ రెండింటికి మరింత సన్నిహితత్వం ఏర్పడుతుంది

"కాశ్మీర్ సమస్యను పరిష్కరించే హక్కు ఆ రాష్ట్ర ప్రజలదే నన్న సూత్రాన్ని భారత ప్రభుత్వం ఇంతవరకు అంగీకరిస్తూనే వుంది. రాజ్యాంగనిర్మాణ సభ యూనియన్ ప్రవేశాన్ని ఆమోదించడం ప్రజలు నిర్ణయించినట్లే భావించబడుతుంది కారణం, రాజ్యాంగ నిర్మాణసభ ప్రతినిధులందరు ప్రజలతో ఎన్నుకొబడినవారే

"సంకాల రద్దు సుప్రీం కోర్టు అధికారం పొడిగింపు ముఖ్యోను కొద్దిన విషయమై కూడా అనుకూలమైన ఒడంబడికలు జరిగాయి"

కర్నూలు-గుత్తిరోడ్డుపై హంద్రీనది వంతెన

మరమ్మతుకు నగం ఖర్చు భరించలేమని కర్నూలు కౌన్సిల్ తీర్మానం

కర్నూలు ఫిబ్రవరి 2—కర్నూలు గుత్తిరోడ్డుకు హంద్రీ నదిమీద ఆంధ్రా సెక్రటేరియట్ సమీపంలోవున్న వంతెనకు విశాలంచేయడానికయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరుతూ స్థానిక మునిసిపల్ కౌన్సిల్ వారు నేడు సమావేశమై తీర్మానించారు దానికి రు 85 000 ఖర్చులోను సగం మునిసిపాలిటీ భరించాలని ఆంధ్రప్రభుత్వం చేసిన సూచనను, కౌన్సిలుకు ఆర్థికస్తోమత లేదన్న కారణంతో నిరాకరించారు

కర్నూలులో రాజధాని నెలకొల్పినందున ఈ వంతెనపై రాకపోకలు పెరిగినవి, రహదారికి ఆటంకం లేకుండా చేయడానికి వంతెనకు అనుసైపుగా కాలిబాటలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వారు మునిసిపాలిటీకి లేఖ వ్రాశారు జాతీయ రహదారిపైన, 20,000 మించిన మునిసిపాలిటీ పరిధిలలో ఈ వంతెన వున్నందున ఖర్చులు చెరి సగం భరించవలసి వుంటుందని ఇందుకు తగిన తీర్మానాన్ని కౌన్సిల్ నుంచి పొందవలెనని కమిషనర్‌ను కోరగా కౌన్సిల్ వారు నేడు సమావేశమై సగం ఖర్చులను భరించగల ఆర్థిక స్తోమతు తమకులేదని తీర్మానం చేశారు

తుంగభద్ర, మాచ్ఖండ్ విద్యుచ్ఛక్తి

వినియోగం విషయంలో శ్రీ ప్రకాశంగారి ప్రకటన

కర్నూలు ఫిబ్రవరి 1-1955 మధ్యలోగా చేతికి రాగల మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తిని 1957 ప్రారంభంలో అందగల తుంగభద్ర విద్యుచ్ఛక్తిని రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా ఉపయోగించుకునే చర్యలను ముందుగానే తీసుకునేనిమిత్తం విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణను స్వచ్ఛంద ఋణ నిబంధనను ఈ స్త్రయ్యలు జారీచేయ్య బద్ధాలని ఆయన పేర్కొన్నారు

అయితే, విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణలో ఏ ప్రాంతంలోని వారైనా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి ఋణమిస్తే, అటువంటి ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ప్రయారిటీ ఇవ్వబడగలదని ఆయన ప్రకటించారు. ఒక ప్రాంతానికి, లేక ఒక విషయానికి విద్యుచ్ఛక్తి కావలసినవారు ఆ ప్రాంతానికి లేక ఆ విషయానికి విస్తరింపజెయ్యడానికి అయ్యే ఖర్చు నిమిత్తం స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పుపెట్టేటట్లయితే ఆ ప్రాంతానికి లేక అ విషయానికి విద్యుచ్ఛక్తి సరఫరా కార్యక్రమం ప్రథమంగా చేబట్టబడుతుంది

సమష్టి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన స్వచ్ఛంద ఋణాల నిబంధన వృత్తియ్యల వల్ల విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకు దెబ్బతగిలిందని శ్రీ ప్రకాశంగారు అన్నారు విద్యుచ్ఛక్తి కావలసిన వారు ప్రభుత్వానికి అందుకయ్యే ఖర్చుల నిమిత్తం స్వచ్ఛందంగా అప్పు పిర్యాలన్న ఆ వృత్తియ్య ప్రజలనున్న ఎకు పాత్రం కాలేదన్నారు అందువల్ల ఇప్పుడు దానిని రద్దు చేయవలసి వచ్చిందన్నారు

అకాలీలలో చీలికలు

మంతనాలు విఫలమైనవట

(మన విలేకరి)

పాటియాలా, ఫిబ్రవరి 1—మాస్టర్ తారాసింగ్ ఆధ్వర్యాన గల అకాలీ వర్గానికి, శ్రీ సంపూరణ్ సింగ్ రామన్ ఆధ్వర్యాన గల అకాలీ వర్గానికి, ఎన్నికల పొత్తు కుదుర్చుకొనే విషయమై కొన్ని రోజులుగా జరుగుతున్న సంప్రతింపులు భగ్నమైనవని తెలియవచ్చింది రామన్ వర్గం యిప్పుడు కమ్యూనిస్టులతో చేరిపోయిందట

పంజాబీ భాషా రాష్ట్రాన్ని సాధించే నిమిత్తం శ్రీ సంపూరణ్ సింగ్ రామన్ ప్రధాని నెహ్రూ బసముందు నిరాహారదీక్ష వహించడానికి రెండుసార్లు ప్రయత్నించిన మాట "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే

ఈ లోపల "నేషనల్ ఫ్రంట్" కూడా బలహీనమౌతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది ఈ ఫ్రంట్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ రారేవాలా కూడా ఎన్నికలలో పోటీచేస్తున్నాడు కాని, ఆయనకు విజయావకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి

అకాలీలలో కలిగిన ఈ విభేదాల మూలంగా ఎన్నికలలో కాంగ్రెస్ విజయం తథ్యమని తోస్తున్నది

జనవరిలో విశేషంగా బట్టల ఎగుమతి

బొంబాయి, ఫిబ్రవరి 2—1954 జనవరిలో ఏడుకోట్ల 96 లక్షల గజాల బట్ట విదేశాలకు ఎగుమతి చెయ్యబడడంవల్ల ఈ ఏడు యిదివరకెన్నడూ లేనంతగా బట్టల ఎగుమతులు జరగగలవని ఆశించబడుతున్నది

క్రికెట్

లక్నో ఫిబ్రవరి 2—ఇండియా, కామన్వెల్త్ క్రికెట్ పోటీలో నేడు సాయంకాలం టీ విరామ సమయానికి ఇండియా రెండవ ఇన్నింగ్సులో 416 పరుగులకు ఆలౌట్ అయింది.

"శతమానం భవతి, శతాయుః పురుషః"

"79 ఏళ్ళు వచ్చు ముదుసలి కాబట్టి సర్ విన్స్టన్ చర్చిల్ ప్రధానమంత్రి పదవినుంచి విరమించుకోవడం మంచిదని బ్రిటిష్ పౌరులలో నూటికి 54 మంది భావిస్తున్నారు"—వార్త.

'ప్రయివేట్ పరిశ్రమల అభివృద్ధికి ధనమేచాలదు'

ష్రాఫ్ కమిటీకి ఆంధ్ర వాణిజ్యమండలి సూచన

మద్రాసు ఫిబ్రవరి 1—"కేవలం ధనలేమి వల్లనే వ్యక్తిగత పరిశ్రమలు దెబ్బతినడం లేదు సహేతుకమైన వడ్డీమీద పెట్టుబడి లభించినా పంచవర్ష ప్రణాళికలో నిర్ణయించబడిన లక్ష్యాలను ప్రయివేట్ పరిశ్రమదారులు సాధించగలగడం సందేహాస్పదమైన విషయమే" అని ఆంధ్ర వాణిజ్య మండలి తరపున నేటి సాయంత్రం ష్రాఫ్ కమిటీకి సమర్పించబడిన మెమొరాండంలో పేర్కొనబడింది.

ప్రయివేట్ పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని చేకూర్చడానికి ఆయా పరిశ్రమల ఆర్థిక పరిస్థితులను గురించి దర్యాప్తు జరిపే నిమిత్తం రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాచే శ్రీ ఏ డి ష్రాఫ్ చైర్మన్‌గా నియమింపబడిన కమిటీ నేడిక్కడ ఇంపీరియల్ బ్యాంకి భవనాలలో సమావేశమైంది శ్రీ ఏ డి ష్రాఫ్ అధ్యక్షత వహించారు కమిటీ రేపు కూడా ఇచ్చట సమావేశమవుతుంది.

వాణిజ్యసంస్థల, బ్యాంకీల, కంపెనీల ప్రతినిధులనుంచి కమిటీ సాక్ష్యాన్ని సేకరిస్తుంది ప్రయివేట్ పరిశ్రమలు అభివృద్ధి పొందడానికి, బ్యాంకీలనుంచి ఎక్కువ మొత్తాలలో ఆర్థికసహాయం అందజేయడానికి గల అవకాశాలను గురించి కమిటీ పరిశీలిస్తుంది

నేటి సాయంత్రం ప్రెసిడెంట్ శ్రీ పి సూర్యనారాయణ, వైస్-ప్రెసిడెంట్ శ్రీ బి పోడుశ్యాజాలు, అసిస్టెంటు కార్యదర్శి శ్రీ యం యస్ సాంబశివంగార్లు ష్రాఫ్‌కమిటీ ఎదుట హాజరై ఆంధ్ర వాణిజ్య మండలి తరఫున సమర్పించిన మెమొరాండంలో యింకా ఇలా వుంది

"ఏ పరిశ్రమైనా అభివృద్ధి పొందడానికి ఆ పరిశ్రమకు ఎదుర్కొంటున్న చిక్కులను ప్రభుత్వం అర్థంచేసుకొని పరిస్థితిని చక్కదిద్దడానికి తగు చర్యను తీసుకొనడం నేడు అవసరం తిరిగి తాము చెల్లించగలమనే విశ్వాసం వుంటేనే ప్రయివేట్ పరిశ్రమదారులు ఆర్థిక సహాయాన్ని తీసుకోంటారు ఈ సమస్య అనేకమైన వాటితో మిళితమైవుంది లాభాలవైన, ఉత్పత్తి పంపకం మున్నగు వాటిపై ప్రభుత్వం ఏ మేర వరకు అధికారాన్ని వెలాయించగలదో నిర్ణయించవలసివుంది అంతేగాక కార్మిక చట్టాలు, ఆదాయంపై పన్ను విధింపు, అనుమతులను తిరిగింతి సొమ్ము కేటాయింపు రిక్షణ విధానం అను విషయాలలో ప్రభుత్వం వీ వైఖరిని అవలంబిస్తుందో తెలియవలసివుంది

"ఆర్థిక సహాయాన్ని స్వీకరించే సందర్భంలో ప్రయివేట్ పరిశ్రమలను మూడు రకాలుగా విభజించవచ్చు (1) ద్వితీయ ప్రపంచ యుద్ధానికి పూర్వం స్థాపించబడిన పరిశ్రమలు, 2 ద్వితీయ ప్రపంచ యుద్ధ సమయంలోనూ, ఆ రాతిత ప్రారంభించబడిన పరిశ్రమలు, 3) భావిలో స్థాపించబడు పరిశ్రమలు వీటిలో మొదటి రెండు రకాలకు చెందిన పరిశ్రమల సందర్భంలో నిర్వహణ నిధిగాగాని, లేక విస్తరణ కార్యక్రమాలను అమలు పరచడానికి కావలసిన ధనంగాగాని ఆర్థిక సహాయం అవసరం మూడవ తరగతికి చెందిన పరిశ్రమల సందర్భంలో కంపెనీ నిర్మాణానికి పెట్టుబడిని సేకరించడం అవసరం

ద్వితీయ ప్రపంచ యుద్ధానికి పూర్వం నెలకొల్పబడిన పరిశ్రమలకు నిర్వహించడానికి కావలసిన సొమ్మును రిజర్వు నిధి నుంచి గాని, తరుగు నిధినుంచి గాని పొందవచ్చు ఇలా కాకపోతే బ్యాంకీలనుంచి తక్కువ గడువులో చెల్లించగల అప్పులను పొందవచ్చు

విస్తరణ కార్యక్రమాలకు అవసరమైన ధనాన్ని వాటాదార్లనుంచి "రిస్కు-కాపిటల్" రూపేణా సేకరించడం సాధారణంగా సాధ్యమవుతుంది

కాని ఆయినా ఎందుకె వాటాదారులలో ఆ సొమ్మును కూడ పెట్టుకొనడానికి అవకాశం కాలట్టి ప్రయివేట్ పరిశ్రమలపై పెట్టుబడులను పెట్టడానికి ఉత్సాహం సన్నగిలుతుంది కావున కాలట్టి తిరుగులను పరిహారం యిచ్చే సందర్భంలో ప్రభుత్వం ఇప్పటికంటే ఎక్కువ ఉదారత్వాన్ని చూపాలి

ప్రయివేట్ పరిశ్రమలకు అవసరమైన పెట్టుబడులను పెట్టడానికి రిజర్వుబ్యాంకికి అవకాశా లున్నాయి

ద్వితీయ ప్రపంచ యుద్ధ సమయంలోగాని, ఆతర్వాత గాని ప్రారంభించబడిన పరిశ్రమలకు సహాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ యివ్వింది

ఈ పరిశ్రమలకు అవసరమైన నిర్వహణ నిధిని బ్యాంకీల నుంచి పొందే నిమిత్తం కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వం గాని ఆ అప్పులను చెల్లించగలమని హామీ యివ్వాలి.

చిన్న చిన్న పరిశ్రమలు సహకారశాఖ వారిసహాయంతో ప్రారంభించబడవచ్చు గ్రామప్రాంతాలలో గల ధనాన్ని సహకార శాఖవారు సేకరించగలరు అందువల్ల కుటీర పరిశ్రమలను స్థాపించడానికి అవకాశం లభిస్తుంది

కుంభమేళాకు నెహ్రూ ఆగమనం

లోగడనే ప్రెసిడెంట్ ప్రసాద్ రాక

అలహాబాద్, ఫిబ్రవరి 2—ప్రధాని పండిట్ నెహ్రూ నేటి ఉదయం 10-35 గంటలకు ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు కుంభమేళా ఉత్సవానికి రేపు ముఖ్యమైన రోజు కనుక రేపు త్రివేణీ సంగమంలో స్నానంచేసి, కుంభమేళాలో పాల్గొనడానికి ఆయనవచ్చారు ఆయన వెంటనుమార్తె ఇందిరా గాంధీ, తదితరులు వున్నారు

జ్ఞానీ శ్రీ విమానాశ్రయంలో గవర్నర్ మున్షీ ప్రధానికి స్వాగతమిచ్చారు నేడేపశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి సి రాయ్, మంత్రి జలాన్, పశ్చిమ బెంగాల్ స్పీకర్, యు పి ఆహారశాఖామంత్రికూడా వచ్చారు ఇది వరకే ప్రెసిడెంట్ ప్రసాద్, డాక్టర్ కట్జూ, గవర్నర్ మున్షీ, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మున్నగువారు ఇక్కడికి చేరారు రేపు అతి ముఖ్యమైన రోజు కనుక యాత్రికులు ఇసుక వేస్తే రాలకుండా చేరారు పోలీసువారు, వలంటీయలు, రైల్వేవారు తగు సన్నాహాలు చేయలేక పోతున్నారు గతి రాత్రినుంచి సన్నగా తుప్పరపడుతున్నది.

రేపు ఉదయం 6 18 గంటలనుంచి 9-25 గంటల లోపల త్రివేణీ సంగమంలో స్నానం చేయడానికి ఏర్పడి సమయం

ఔరంగాబాద్‌లో పురావస్తుశాఖ కేంద్రం

సికిందరాబాద్, ఫిబ్రవరి 1— కేంద్ర పురావస్తు శాఖవారు దేశంలో నెలకొల్ప బోతున్న 9 కేంద్రాలలోను ఒకటి ఔరంగాబాద్‌లో వుండగలదని తెలుస్తున్నది ఈ కేంద్రం ఇలాకాలోని పురావస్తువులను, చిత్రాలను సంరక్షించడం కోసం ఒక రసాయనిక శాస్త్రజ్ఞుడు నియమించబడగలడట.

మద్రాసురాష్ట్ర పంచాయతీల సభ

అభిప్రాయ భేదాలతో గలభాగా ముగింపు

మద్రాసు, జనవరి 30—రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న అనేక పన్నులు, మరికొన్ని లలో నూటికి 50 వంతుల వరకు పంచాయతీలకు ట్రాన్స్‌ఫర్ చేయాలనికోరుతూ తీర్మానాలు చేయడంతో మద్రాసు రాష్ట్ర పంచాయతీల సభ నాల్గవ వార్షిక సమావేశం నేడిక్కడ సమాప్తమైంది. జిల్లా బోర్డులను రద్దు చేసి తాలూకా బోర్డులను ఏర్పాటు చేయడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినందుకు అభినందనాలు తెలుపుతూ తీరలో తాలూకా బోర్డులకు ఎన్నికలు జరిపించాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు

మొన్నటి సమావేశంలో నూతన ప్రాథమిక విద్యా విధానాన్ని గురించి మద్రాసు ప్రభుత్వం విద్యా సలహాదారు శ్రీ జి రామచంద్రన్ ఉపన్యసించడంపై కొందరు వర్ధనడం మరి కొందరు కాదనడం, దానితో గలభాగా సభ వాయిదా పడటం పాఠకులకు విదితమే

ఈ సంఘటనను గురించి డాక్టర్ పి సుబ్బరాయన్ నేటి సమావేశంలో ప్రస్తావిస్తూ దురదృష్టవశాత్తు జరిగిన ఆ సంఘటనలను విస్మరించి సమైక్యంగా కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు రాష్ట్ర ప్రభుత్వం పన్నులలో సగం మేరకు పంచాయతీలకు ట్రాన్స్‌ఫర్ చేయాలన్న తీర్మానాలను గురించి ప్రస్తావిస్తూ, ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి తీర్మానాలను ఆమోదించదని, కోర్కెలకుకూడా కొన్ని పరిమితులు కలవని సభవారు గుర్తించాలన్నారు

నేటి మధ్యాహ్నం సమావేశంలో కూడా తిరిగి గలభా జరిగింది

మలబారు, దక్షిణ కెనరా జిల్లాల ప్రతినిధులు తీవ్రంగా సమావేశమై ఆమోదించిన మూడు తీర్మానాలను అధ్యక్షునికి అందజేయడంతో గలభా ప్రారంభమైంది సభ కార్యక్రమం తమిళంలో జరుగుతున్నందున తమకు అర్థం కావడం లేదని రాష్ట్ర సంఘాన్ని రద్దుచేసి ప్రాంతీయ సంఘాలు ఏర్పరచాలని, రాష్ట్ర సంఘం కార్యకర్తల ఎన్నికలలో తాము పాల్గొనమని వీరు తెలియజేశారు మొన్నటి సమావేశంలో శ్రీ రామచంద్రన్ ఉపన్యసించడంపై సభలో జరిగిన గలభాకు నిరసనగా వీరు వాకౌట్ చేసి వున్నారు కూడా

వీరి సూచనలకు అధ్యక్షుడు డాక్టర్ సుబ్బరాయన్ సమాధానం చెబుతూ సాధ్యమైనంతవరకు ఇంగ్లీషులోనే సభా కార్యక్రమాలను జరిపిస్తున్నామని, ఈ తీర్మానాలను గురించి పట్టుపట్టవలదని విజ్ఞప్తి చేశారు

ఆ తరువాత శ్రీ సి ఎన్ కిష్ణ సభాపతిగారు అధ్యక్షులుగా తిరిగి ఎన్నికైనారు కార్యదర్శి, తదితర కార్యకర్తల ఎన్నికల విషయంలో అభిప్రాయభేదాలు వచ్చి ఆ ఎన్నికలను మధ్యాహ్నం సమావేశానికి వాయిదా వేశారు కాని మధ్యాహ్నం సమావేశంలోకూడా ఎన్నికలు జరగక గలభాతో సభ ముగింపు చేయడం జరిగింది

పంచాయతీలకు సంబంధించిన మొత్తం 54 తీర్మానాలను సభవారు ఆమోదించారు పంచాయతీ ఎన్నికలు రహస్య వోటింగ్ పద్ధతిని జరపాలని, పంచాయతీలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు బదులు కార్యదర్శులను నియమించి, సిబ్బందిని నియమించే అధికారం ప్రెసిడెంట్‌కు ఇవ్వాలని ఎలిమెంటరీ పాఠశాలలను పంచాయతీలకు అప్పగించి పెట్టి విద్యకోసం వసూలు చేస్తున్న సెస్సులను పంచాయతీలకు కేటాయించి పంచాయతీల గడువును మూడు సంవత్సరాలనుంచి 5 సంవత్సరాలకు పెంచాలని రెండవతరగతి పంచాయతీలను, డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్లను రివెన్యూశాఖ ఆధ్వర్యంలో వుంచరాదని ఈ తీర్మానాలలో కోరారు

సంబల్‌పూర్ ఫిబ్రవరి 1—గతవారం ఎదరలో హీరాకుడ్ లోని కొందరు కార్మికులు నమ్మె చేసిన ఫలితంగా జరిగిన అల్లర్లు తగ్గిపోయి, యథాపూర్వ పరిస్థితులు నెలకొన్నవని వార్తలు వచ్చినవి.

అశ్వమేధాల అనుపానులు

ఇటీవల డేరాడూన్ వద్ద తవ్వకాలలో కొత్త విషయాలు తెలిశాయట

న్యూఢిల్లీ, జనవరి 30—డేరాడూన్ సమీపంలోని హిమాలయం అడివారాలలో వాలుగు అశ్వమేధ స్థలాల తవ్వకాలలో అపూర్వమైన విషయాలు తెలియవచ్చాయి రెక్కలువిప్పుకొనివాలిన "సుపర్ణుని" (గరుడపక్షి) ఆకారంతో కట్టబడిన ఒక కట్టడం ఈ తవ్వకాలలో బయటు పడింది.

మొదటి అశ్వమేధయజ్ఞం జరిగిన స్థలాన్ని పరిశోధించడంలో క్రీస్తుశకం 3 వ శతాబ్దానికి చెందిన ప్రాచీన బ్రాహ్మీలిపిలోని సంస్కృత శ్లోకాలుగల ఇటుకలు దొరికాయి

ఈ శ్లోకాలు అనుష్టుప్ ఛందస్సులో పున్నాయని, అశ్వమేధ యాగాలు చేసిన శీలవర్మ అనే రాజు వ్యక్తిత్వాన్ని తెలుపుతున్నవి గనుక చాల ముఖ్యమైనవని పురాతత్వశాస్త్రజ్ఞు లంటున్నారు శీలవర్మకు "వర్షగణ్య", "యుగేశ", "యుగశైలాధిప" అని బిరుదా లున్నట్లు ఈ శ్లోకాలవల్ల తెలుస్తున్నది.

'వర్షగణ్య' అనే బిరుదుకు పాణిని అష్టాధ్యాయిలో ప్రస్తావించిన 69 వ "వృషగణ" గోత్రీయుడని అర్థమని ఏ రంటున్నారు

"యుగేశ" అనే బిరుదుకు అర్థం అశ్వమేధయజ్ఞాల వల్ల పవిత్రుడైన వాడని, ఈ విధంగానే పూర్వం గ్రీక్, రోమన్ సార్వభౌములు ఐదేళ్లకొకసారి ఈలాటి పవిత్ర కర్మ జరిపేవారట, భారతీయులవృష్టి క్రమం ప్రకారం ఇలాటి యుగేశులు విష్ణువుకుంచి భృగు (మార్కం) వి వరకు 12 మంది

"యుగశైల" అనేది ఆ రాజు రాజధాని పేరయి వుంటుందని పండితులు భావిస్తున్నారు పక్కనే హిమాలయ పర్వతం వున్నది గనుక, దాని బాధ్యత్యంతో ఈ నగరానికి కూడా ఈ పేరు వచ్చి వుంటుందని ఊహించబడుతున్నది.

ఈ తవ్వకాలు ఈ మధ్యన ముగిసే వేళకు ప్రాచీన భారత చరిత్రకు, భారతదేశంలోని యాగవాటికలకు, యజ్ఞాలకు సంబంధించిన వివిధ అపూర్వ విషయాలు తెలియవస్తాయని పండితులు ఆశిస్తున్నారు. ఈ తవ్వకాలు జరిగే స్థలం చాల మారుమూలలో వున్నప్పటికి జనం తండోపతండాలుగా వచ్చి చూస్తున్నారని తెలుస్తున్నది.

కొత్తలయోలా కాలేజీకి నిధి సేకరణ

మద్రాసులో సంగీత, నాట్య ప్రదర్శనాల ఏర్పాటు

మద్రాసు ఫిబ్రవరి 2—నూతన లయోలా కాలేజీకి నిధి సేకరించుటకు గాను దానికమిటీవారు బుధవారం నుండి స్థానిక లయోలా కాలేజీలోని టైటంహాలులో సంగీత నాటక ప్రదర్శనాలను ఏర్పాటు చేశారు ఈ ప్రదర్శనాలకు రూ 100 రూ 50 రూ 25 రూ 7 రూ 5 రూ, 3 రూ 2 టిక్కట్లు పెట్టారు, మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనాల వివరాలు ఇవి

3 వ తేదీ సాయంకాలం 6 గంటలకు ఎస్ వి సహస్రనామం, శివాజీ గణేశన్ అండ్ పార్టీవారు "డార్క్ నెస్ అండ్ లైట్" అనే నాటకాన్ని ప్రదర్శిస్తారు.

5 వ తేదీ సాయంకాలం 6 గంటలకు ఘంటసాల, కె రాణి గార్లు విజయా ఆర్కెస్ట్రాతో శాస్త్రీయ సంగీతం, ఆధునిక సంగీతం పాడతారు

7 వ తేదీ సాయంకాలం గీతాంజలి ఆర్కెస్ట్రాతో నృత్య ప్రదర్శనాలు జరుగుతవి సంగీతం కుమారి పి సుశీల (ఏ వి యం స్టూడియోస్) శ్రీ పి బి శ్రీనివాస్ (జెమినీ స్టూడియోస్)

గుంతకల్లు నూలు మిల్లు

8 వ తేదీన ప్రారంభోత్సవం

కర్నూలు, ఫిబ్రవరి 2—గుంతకల్లులోని కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుకు ఈ నెల 8 వ తేదీన కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు అధ్యక్షత వహిస్తారు. చేనేతవారికోసం ఏర్పాటు చేసిన ఈ మిల్లుకు 48 లక్షలు ఖర్చు జరిగింది.

బొంబాయి కార్పొరేషన్‌లో పగటి దోపిడి

బొంబాయి, ఫిబ్రవరి 1—బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌లోని క్యాష్ డిపార్టుమెంట్‌లో నేడు పట్టపగలు దొంగతనం జరిగింది.

క్యాషియర్ డబ్బు కట్టుకుంటూ వుండగా, ఎవరో ఒక కొత్తవ్యక్తి వచ్చి 1,800 రూపాయల నోట్లుగల ఒక కట్టను పట్టుకొని అంతర్ధానమైపోయాడు వెంటనే పోలీసులకు తెలియజేయగా వారు వచ్చి కార్పొరేషనుకు తలుపులన్నింటిని బిగించి లోపలవున్న వందలాది ప్రజలను పరీక్ష చేశారు కాని లాభం లేకుండాపోయింది. అప్పటికే ఆ దొంగ తప్పించుకు పారిపోయినట్లున్నారు.

కొరియాలో రైలు ప్రమాదం

60 మంది మృతి

పోల్, ఫిబ్రవరి 1—కొరియన్ సైన్యాన్ని తీసికొని వెళ్తున్న ఒక ప్యాసింజర్ రైలు సువాన్, అసాన్‌ల మధ్య మరొక రైలుతో ఢీకొన్నందున 60 మంది మరణించారు 100 మందికి గాయాలు తగిలినవి

ఒక రైలులోని మూడు పెట్టెలు పట్టాలు తొలగినవి

కొరియాలో అమెరికా అమన రిమున్న రైళ్ళటిని నిరసిస్తూ ఈ త్రికొరియా విదేశాంగమంత్రి జనరల్ సామ్‌షర్ ఒక ప్రకటన చేశాడు

నైగీరియా రాజ్యాంగ సంస్కరణలు

లాగోస్, ఫిబ్రవరి 1—బ్రిటన్‌కు గల కాలనీలలో పెద్దది అయిన నైగీరియాకు కొత్త రాజ్యాంగాన్ని తయారు చేయడానికి చర్చలు జరుపుతున్న నైగీరియన్ రాజకీయ నాయకులతో రెండు వారాలు సమాలోచనలు జరిపిన వలస రాజ్యాలశాఖా మంత్రి ఆలివర్ లిటిల్‌టన్ నేడు ఇక్కడికి తిరిగి వచ్చాడు నైగీరియాలో ఒక దానితో మరొకటిగా పోటీ పడుతున్న మండలాలకు ఇలో ధికారాలతో, 1956 నాటికి స్వాతంత్ర్యాన్ని వాగ్దానం చేయడం ఈ రాజ్యాంగ సంస్కరణల ముఖ్యాంశం

ప్రజాదరణ గాంచినది
పరీక్షలో ప్రథమంగా నెగ్గినది
లోటస్ ఇంక్



ఆంధ్రకు ఏజెంట్లు
పుట్టపల్లి గోపాలకృష్ణమూర్తి,
బటల బజారు, గుంటూరు

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

25 బి హెచ్ పి మించిన రస్టన్ హారిజంటల్ ఆయిల్ యింజన్లకు వెంటనే మమ్ము సంప్రదించండి శ్రీవృ కాటన్ అండ్ కో లిమిటెడ్, 19, సెకండ్ లైన్ బీచి, మద్రాసు-1

ఒక 3 కాలు బట్టల కాలెండరింగు మెషీను (ఒక వాడబడిన విడి పొలుతో) వివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి — యన్ కుప్పుస్వామి మొదలియార్, ఫోర్ట్ ఈరోడ్, (యస్ రైల్వే)

టెండరు నోటీసు

1954-55 సంవత్సరంతు తూర్పుగోదావరి జిల్లాబోర్డునకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుటకు కాకినాడ తూర్పుగోదావరి జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారికి 15 2.1954 తేదీ సాయంకాలము 4 గం॥ లోపున చేరునట్లు సీలు వేసిన టెండర్లు పిలువబడినవి ఆ రోజునకే సాయంకాలము 4 30 గంటలకు టెండర్లు తెరువబడును

టెండరు దరఖాస్తు షరతులు గల ఫారములు కాపీ 1కి రు 2-0-6 చొప్పున చెల్లించి జిల్లాబోర్డు ఆఫీసులో 15 2 54 తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపుగా ఆఫీసు పున్న రోజులలో తీసుకొనవచ్చును

కె సత్యనారాయణమూర్తి,
స్పెషల్ ఆఫీసరు తరపున

12 2 54 సాయంత్రము 4 గంటల వరకు 1953-54 సం॥నకు గోవాడ గ్రామ పంచాయతీ ఏరియాలోని రు 7,050/- విలువగల రివ్విను గోడ్డను మరమ్మతు చేయుటకు సీలు వేసిన టెండర్లు గుంటూరు జిల్లా గోవాడ గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారివల్ల తీసికొనబడును తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును ప్రతి టెండరు 100 కి 5/- రుల చొప్పున ధరావత్తుతో దాఖలు కాబడవలయును

(సం, వి పున్నయ్య,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, 29-1-54
గ్రామపంచాయతీ, గోవాడ

ఈ క్రింద కనుబరచిన పనులకు 9-2-54 తేది సాయంత్రము 4 గంటలవరకు డోన్ పంచాయితీ శ్రీ యెగ్జిక్యూటివు ఆఫీసరుచే తీసికొబడును అదే దినము సాయంత్రము 4-30 గంటలకు టెండర్లు పరిశీలింపబడును

పనుల వివరములు ఆఫీసు పనిచేయు కాలములో చూచుకోవచ్చును

పని వివరము 1. డోన్ గ్రామము నుండి ధర్మవరము గ్రామము వరకు రోడ్డు పని, అర్ధ గ్రాంటు పద్ధతి పైన
ఎస్టిమేటు మొత్తం రు 17,500/-
ధరావతు రు 875/-

పనివివరము 2 ఆఫీసు సిబ్బందికి యూనిఫారములు
ఎస్టిమేటు మొత్తం బిన్ని కాకి యూనిఫారములు 46 గట్టివాయ గికెలు ర ౩॥ × 45" 22, గిటిరవికెలు 22
ధరావతు రు 50/-

డోన్ పంచాయితీ, వి నరసింహయ్య,
తేది 29-1-54 ఎగ్జిక్యూటివు ఆఫీసరు

జర్మనీతో శాంతి సంధికి మోలటాఫ్ సూచనలు

బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయం చర్చలు

బెర్లిన్, ఫిబ్రవరి 1—

ద్వితీయ ప్రపంచ మహా యుద్ధంలో జర్మనీకి వ్యతిరేకంగా పాల్గొన్న మిత్రరాజ్యాలకు "జర్మనీ ప్రతినిధులకు" మధ్య ఈ సంవత్సరం అక్టోబర్ లోపున శాంతిసమావేశం జరగాలని సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటాఫ్ నేడిక్కడ సూచించాడు

జర్మనీతో శాంతి సంధి పాఠాన్ని మూడు మాసాలలోగా పూర్తి చేయవలసిందిగా అగ్రరాజ్య చతుష్టయ ఉపవిదేశాంగ మంత్రులు ఆదేశించబడాలని కూడా ఆయన పేర్కొన్నాడు

తూర్పు బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశం నేడు తిరిగి ప్రారంభమైనప్పుడు ప్రపంచ సూత్రం మిస్టర్ మోలటాఫ్ పై విధంగా సూచించాడు నేటి సమావేశానికి మిస్టర్ మోలటాఫ్ అధ్యక్షత వహించాడు సోవియెట్ ప్రభుత్వం రూపొందించిన జర్మనీ శాంతి సంధి పాఠం పథులను, శాంతి సమావేశం ఏర్పాటులపై రష్యా అభిప్రాయాలను వివరీకరిస్తున్న ఒక పత్రాన్ని నేడు ఈయన తక్కిన ముగ్గురు విదేశాంగ మంత్రులకు పరిశీలనకై సమర్పించాడు కూడా

శాంతిసంధి పాఠంలో ఈ క్రింది ప్రధానాంశాలు కలవు

శాంతిసంధి అమలులోనికి వచ్చిన ఒక సంవత్సరంలోపున జర్మనీ నుంచి ఆక్రమణ రాజ్యాల సేనలన్నీ పూర్తిగా ఉపసంహరించుకోబడాలి అదే సమయంలో జర్మనీ భూభాగంలో గల విదేశీయ సైనిక స్థావరాలన్నీ ఎత్తివేయబడాలి

గతపై యుద్ధంలో పాల్గొన్న ఏ రాజ్యానికి వ్యతిరేకంగా సైనిక మైత్రీ సంధులను చేసుకోం బోనని జర్మనీ హామీ నివ్వాలి

తూర్పు, పశ్చిమ జర్మనీలకు ఇప్పుడు గల రాజులయ, సైనిక బాధ్యతి లేవి మాతెన జర్మనీకి వర్తింపజేయబడరాదు

కేవలం దేశరక్షణకు చాలినంత జాతీయ సైన్యాన్ని సమకూరించుకోవడానికి మాత్రమే జర్మనీకి అనుమతి యివ్వబడాలి

శాంతిసంధి రీత్యా అనుమతించబడిన సాయుధబలాలకు అవసరమైన యుద్ధ సామగ్రిని మాత్రమే జర్మనీ ఉత్పత్తి చేసుకోవాలి

శాంతి సంధిపై సంతకాలు పెట్టిన రాజ్యాలు, మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికి జర్మనీ దరఖాస్తును బలపరచాలి

ఒక్క వాణిజ్య సంబంధమైన అప్పులు తప్ప, తక్కిన రకాల యుద్ధానంతర అప్పులను అగ్రరాజ్య చతుష్టయానికి తీర్చవలసిన అవసరం లేకుండా జర్మనీకి సహాయం చేయబడాలి

మాజీ జర్మన్ సైన్య సభ్యులకు, ప్రస్తుతం శిక్షలను అనుభవిస్తున్నవారు తప్ప తక్కిన మాజీ నాజీ లందరకు కూడా ఇతర జర్మన్ పౌరులతో సమానమైన రాజకీయ, పౌరసత్వ హక్కులు ప్రసాదించబడాలి

బ్రిటన్ ఆశాభంగం

జర్మనీ సమైక్యస్థాపనకై క్రితదటి కు కలపించాడు పాశ్చాత్యరాజ్యాల తరపున బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ సమర్పించిన అయిదు అంశాల ప్రణాళిక ప్రసక్తే నేడు మిస్టర్ మోలటాఫ్ ప్రసంగంలో ఎక్కడా కానరాదు

నవజర్మనీకి ఒక రాజ్యాంగాన్ని రూపొందించి, శాంతిసంధి సంప్రతింపులకు తగు ఏర్పాటులు చేయవలసిన సమైక్య జర్మనీ పార్లమెంటుకు మొత్తం జర్మనీ అంతటా నిష్పక్షికంగా, యథేచ్ఛగా జనరల్ ఎన్నికలు జరపబడాలనీ, ఆ ఎన్నికల ఫలితంగా ఏర్పడే సమైక్య జర్మనీ ప్రభుత్వమే నాలుగు అగ్రరాజ్యాలతోను శాంతిసంధిపై సంతకం పెట్టాలని ఈడెన్ ప్రణాళికలో సూచించబడింది

ఆరు యూరోపియన్ రాజ్యాల సమష్టి రక్షణ సంధి సోవియెట్ యూనియన్‌కు వ్యతిరేకంగా మరొక ప్రపంచ యుద్ధాన్ని తెచ్చిపెట్టడానికి ఉద్దేశించబడిందని మిస్టర్ మోలటాఫ్ ఆరోపించినట్లు ఒక బ్రిటిష్ ప్రతినిధి విశదం చేశాడు

మిస్టర్ మోలటాఫ్ ప్రసంగం మిక్కిలి "ఆశాభంగకరంగా" వున్నదని కూడా ఇతడు పేర్కొన్నాడు

పశ్చిమ జర్మనీతో సహా ఆరు యూరోపియన్ రాజ్యాలు, బ్రిటన్, అమెరికాలు కలిసి సోవియెట్ రష్యాపై కత్తికట్టడానికే ఒక కూటంగా ఏర్పడినట్లు మిస్టర్ మోలటాఫ్ ఆరోపించాడట

ఈ బ్రిటిష్ ప్రతినిధి ఇంకా క్రింది విధంగా వివరించాడు:

"యూరోపియన్ రక్షణసంధిలో చేరక సోవియెట్ యూనియన్‌తో ఇతోధిక సన్నిహిత సంబంధం పెట్టుకోవలసిందిగా మిస్టర్ మోలటాఫ్ ఫ్రాన్సుకు విజ్ఞప్తి చేశాడు

"అమెరికా విధానాలను ఆయన తీవ్రంగా నిరసిస్తూ, విదేశాలలో సైనిక స్థావరాలను స్థాపించుకోవడంలో బ్రిటన్, అమెరికాలు హిట్లర్ అడుగుజాడలలో నడుస్తున్నవని నిందారోపణ చేశాడు

"జర్మనీకి సంబంధించి తక్కిన విషయాలపై తన సూచనలను ముందుముందు సమర్పించగలనని ఆయన పేర్కొన్నాడు

"మొత్తం జర్మనీ అంతట జనరల్ ఎన్నికలను జరిపి, సమైక్య జర్మనీ ప్రభుత్వ స్థాపన జరగవలసిన ఆవశ్యకతను గురించి సోవియెట్ విదేశాంగ మంత్రి తన ప్రసంగం చివరివరకు కొంచెం టూకీగా ప్రస్తావించాడు ఆయన ఉపన్యాసంలో జర్మనీ సమస్యపై రష్యా వైఖరిలో అణుమాత్రంకూడా మార్పు రాలేదని స్పష్టం చేస్తున్నది"

మిస్టర్ మోలటాఫ్ తన ప్రసంగంలో కొత్త సూచనలను వేటినీ చేయలేదని ఒక ఫ్రెంచి ప్రతినిధి తెలియజేశాడు

యూరోపియన్ రక్షణ సంస్థకు మిస్టర్ ఈడెన్ సమర్థన

ఇంతకుముందు బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ ఉపన్యసిస్తూ యూరోపియన్ సమష్టి రక్షణ సంధిరీత్యా జర్మనీ ఆయుధ పునర్ధారణ గావించడంవల్ల పెద్ద ముప్పు కలుగగలదనే సోవియెట్ భయసందేహాలు ఆధార రహితమైనవని నిరూపించడానికి ప్రయత్నించాడు

ప్రాచ్యరాజ్యాలపైగాని, పాశ్చాత్య రాజ్యాలపైగాని జర్మనీ ముందుముందు దురాక్రమణకు ఒడిగట్టకుండా సమర్థంగా నిరోధించడానికి యూరోపియన్ రక్షణ సంస్థతో బ్రిటన్ సన్నిహిత సంబంధం కలిగివుండడం ఒక్కటే ఉత్తమోత్తమమైన మార్గమని ఆయన స్పష్టంచేశాడు

పండు ముదుసలి చర్చిల్

ప్రధానమంత్రి పదవినుంచి మరి తప్పుకోవడం మంచిదని బ్రిటిష్ పౌరుల అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 1—బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు 79 సంవత్సరాల వయస్సు వచ్చినందున, ఇంత పెద్దవాడైన తరువాత కూడా ఇంకా ఆయన ప్రధాని పదవిని నిర్వహించడం తగదని, ఆయన వైదొలగాలని బ్రిటిష్ ప్రజలలో నూటికి 54 మంది భావిస్తున్నారని గత గురువారం నాడు దేశంలోని వివిధ ప్రాంతాలలో గ్రహించబడిన గాలప్ పోలులో తేలింది 50 ప్రాంతాలలో గాలప్‌పోలు గ్రహించబడింది చర్చిల్ ప్రధాని పదవిని నిర్వహించడానికి వీలులేనంతటి ముసలివాడు కాడని నూటికి 35 మంది అభిప్రాయపడుతున్నారు నూటికి ఎనిమిది మంది తమకేమీ తెలియదన్నారు

చర్చిల్‌ను విమర్శించేవారు ముఖ్యంగా లేబర్ పార్టీ వారేఅయినప్పటికీ, ఇప్పుడు ప్రధాని పదవినుంచి ఆయన వైదొలగాలని కోరుతున్నవారిలో నూటికి 37 మంది టోరీలు కావడం మరింత ఆశ్చర్యకరంగా వుంది

కొత్త ఎన్నికలకు ముందే చర్చిల్ వైదొలిగితే ఆయన స్థానంలో ఈడెన్ ప్రధాని కావాలని నూటికి 52 మంది, బటర్ ప్రధాని కావాలని నూటికి 13 మంది, ఇతరులెవరైనా కావాలని నూటికి అయిదుగురు సూచించారు మిగతా 31 మంది ఎవ్వరినీ సూచించలేదు (మవి)

లంక ప్రభుత్వానికి ఇండియా హెచ్చరిక

"ఢిల్లీ ఒడంబడికపై జరుగుతున్న లేనిపోని వ్యాఖ్యానాలకు బద్ధంకాజాలము"

("ఆంధ్రప్రభ" విలేకరి) కొలంబో, ఫిబ్రవరి 1—

ప్రస్తుత ఘట్టంలో ఢిల్లీ ఒడంబడిక క్లాజులను అర్థాన్ని తారుమారు చేసి ఉన్నది తగ్గించి లేనిది పెంచి మార్చి చెప్పే పద్ధతిలో దానికి తాము బద్ధులై వుండజాలమన్న ఇండియా ప్రభుత్వం హెచ్చరికను లంకలోని ఇండియా హైకమీషనర్ శ్రీ సి సి దేశాయ్ ప్రధాని సర్ జాన్ కొటెలవాలాకు నేడు అందజేశాడని తెలుస్తున్నది.

లంక ప్రధాని ఈ హెచ్చరికను పార్లమెంటరీ పార్టీకి తెలియజేస్తూ, ఢిల్లీ ఒడంబడిక క్లాజుల సాధక బాధకాలను వివరిస్తూ ఒక ప్రకటనను పార్టీ సభ్యులందరకు అందజేయడానికి అంగీకరించాడని వ్యక్తమవుతున్నది

లంక ప్రభుత్వం పార్లమెంటరీ పార్టీ నేటి సమావేశంలో పార్లమెంటులోని స్థానాల సంఖ్యను 101 నుంచి 110 కి పెంచవలెనని దానికి ఆమోదిస్తూ ఒక తీర్మానం చేసింది

ఈ తొమ్మిది స్థానాలలోని ఎనిమిది స్థానాలు ఇండో-పాకిస్తానీ పౌరసత్వ శాసనం క్రింద లంక పౌరులుగా నమోదు అయిన భారతీయులకు యివ్వబడవచ్చునని కొన్ని వర్గాలవారు అన్నప్పటికీ మొత్తం మీద లంక జనాభా పెరిగినందువల్ల స్థానాలు భారతీయులకు కేటాయించబడడం సంభవించకపోవచ్చునని అనుకొంటున్నారు.

ఈ తీర్మానాన్ని నవలపిటియా నియోజక వర్గం సభ్యుడు శ్రీ ఆర్ ఇ జయతిలక ప్రతిపాదించాడు నియోజక వర్గ నిర్ణాయక సంఘానికి ఢిల్లీ ఒడంబడిక మరింత స్పష్టంగా పనిచేయడానికి సూచన చేయ్యడానికి ఈ తీర్మానం ఉద్దేశించబడింది.

దీనికి ముందు ఢిల్లీ ఒడంబడికపై తీవ్రమైన చర్చ జరిగింది పార్టీకి యిష్టం లేకపోతే ఒడంబడికను చించి వేస్తానని సర్ జాన్ కోపంతో అన్నాడు మాజీ ప్రధాని డడ్లీ సేనానాయకే ఒడంబడికను తీవ్రంగా విమర్శించాడు ఒడంబడికలోని మొదటి క్లాజు అనవసరంగా వున్నదని అక్రమంగా లంకకు వలసవచ్చిన వారిపై కేసు పెట్టడానికి ఇండియా హైకమీషనర్‌తో సంప్రతించాలనడం అనగత్యమని మిస్టర్ సేనానాయకే అన్నాడు

ఒడంబడిక ధృవీకరణను ఫిబ్రవరి 12 వ తేదీ వరకు వాయిదా వెయ్యాలని ప్రభుత్వ పక్షం సూచించగా చర్చ కొనసాగాలని ప్రతిపక్షం పట్టుపట్టుతున్నది

ఢిల్లీ ఒడంబడిక భారతీయుల సమస్యను పరిష్కరించడంలో తోడ్పడగలదని, ఈ విషయంలో పార్టీ సహకరించడం అవసరమని సర్ జాన్ విజ్ఞాపన చేశాడు

మార్చి మాసాంతంలో ఒడంబడికపై తాను ఒక వైట్ పేపర్ ప్రకటిస్తానని ఆయన అన్నాడు

ఒడంబడిక ధృవీకరణకు పిమ్మట పార్లమెంటులో సమగ్ర చర్చకు అవకాశమివ్వబడగలదని కూడా ఆయన అన్నాడు

అలహాబాద్‌కు ప్రెసిడెంట్ ఆగమనం

అలహాబాదు ఫిబ్రవరి 1—ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సకుటుంబంగా నేడు ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు నాలుగు రోజులపాటు అలహాబాద్‌లో వుంటారు.

"ప్రభుత్వంతో సహకరించండి"

లంక భారతీయ కాంగ్రెస్‌కు అధికారవర్గాల సూచన

కొలంబో, ఫిబ్రవరి 2—అధికారంలో వున్న ప్రభుత్వంపట్ల సంపూర్ణ విశ్వాసంతో సహకరించవలెనని సమంజస మార్గమని ఢిల్లీ ఒడంబడికలోని కొన్ని క్లాజుల స్పష్టీకరణను కోరిన లంక భారతీయ కాంగ్రెసుకు అధికారవర్గాలవారు సూచించారు.

ప్రస్తుత పరిస్థితిలో ఈ ఒడంబడిక అత్యుత్తమమైనదని తాము అభిప్రాయపడుతున్నామని యిక్కడి అధికారవర్గాలవారు అన్నారు పౌరసత్వ దరఖాస్తుల పరిశీలన రెండు సంవత్సరాలలో పూర్తి చెయ్యడానికి లంక ప్రభుత్వం అంగీకరించడం ఘనవిజయమని, గత డిసెంబర్ లోను 2,37,034 దరఖాస్తులలో 5 000 మాత్రమే పరిశీలించబడినవని వాటిలో 7,000 దరఖాస్తులు ఆమోదించబడ్డవని, 8000 దరఖాస్తులు తిరస్కరించబడినవని, 38 000 దరఖాస్తుల సంగతి ఎటూ తేలలేదని తెలుస్తున్నది.

ఈ పరిస్థితులలో పండిట్ నెహ్రూ లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధులను తిరువేంద్రంలో కలుసుకొన్నప్పుడు యిటీవలి తీర్మానంలో కాంగ్రెస్ కోరిన స్పష్టీకరణకు మారుగా ఒడంబడిక పరిణామాలను ఇండియా ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించగలదనే హామీ యిచ్చారనీ, ఈ హామీని పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వంతో సహకరించవచ్చునని అనుకుంటున్నారు

డాక్టర్ చెడ్డి జగన్

14 రోజులపాటు ఇంగ్లండులో ప్రచారం

లండన్, జనవరి 31—బ్రిటిష్ గయానా ప్రధాని పదవినుంచి బర్తరఫ్ గావించబడిన డాక్టర్ చెడ్డి జగన్ మధ్యప్రాచ్యం, ఇండియాలలో పర్యటించి అనుకున్న దానికంటె 24 గంటలు ముందుగా ఇక్కడికి వచ్చాడు

ఇక్కడ 14 రోజులు వుండి, తరువాత ఇంటికి వెళ్తానని ఆయన అన్నాడు ఇక్కడ వుండగా బ్రిటిష్ నాయకులను తాను కలుసుకొంబోవడం లేదని బహిరంగ సభలలో మాత్రం ఉపన్యసిస్తానని ఆయన అన్నాడు.

సూయజ్ చర్చలలో ప్రతిష్టంభన యథాతథం

పరిష్కారానికి బ్రిటన్, ఈజిప్టులలో ఏదికూడా యత్నించే సూచన లేదట

లండన్ జనవరి 31—

సూయజ్ కాలవ మండలం భావిపై ఆంగ్లో-ఈజిప్టియన్ చర్చలలో ప్రస్తుతం ఏర్పడివున్న ప్రతిష్టంభన తొలగడానికి అద్యతనభావిలో బ్రిటిష్ ప్రభుత్వం ఏ కొత్త ప్రయత్నం చెయ్యకపోవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాలవారు నేడు అన్నారు.

బ్రిటన్ ఇప్పటికే తనకు సాధ్యపడినంత వరకు సౌకర్యాలను సమకూర్చినట్లు అధికారంలో వున్న కన్సర్వేటివ్ పార్టీ భావించగా ఈజిప్టు యింకా ఏ కొత్త సౌకర్యాలకు అంగీకరింపజాలదని ఈజిప్టియన్ ప్రెస్ సంఘం అభిప్రాయపడుతున్నట్లు జనరల్ నజీబ్ ప్రకటించడంతో గత అక్టోబరునుంచి ఏర్పడి వున్న ప్రతిష్టంభన తొలగించడానికి ఏ పక్షం పూనుకొనే సూచన కనిపించడంలేదు

మరొక యుద్ధ ప్రమాదం సంభవించినప్పుడు సూయజ్‌లో సైనికంగా బందోబస్తు చెయ్యడం విషయంలోనే బ్రిటన్ ఈజిప్టుల మధ్య విశేషంగా అభిప్రాయభేదాలు కలిగినవని, బ్రిటిష్ నిపుణుల యూనిఫారముల విషయంలో కలిగిన అభిప్రాయభేదాలు ఇంకా తెమ్ములేదని అనుకుంటున్నారు

ఇజ్రాయల్ ఫిర్యాదుపై బ్రిటన్ వైఖరి

సూయజ్‌లో నౌకల ప్రయాణం విషయమై భద్రతా సంఘానికి ఇజ్రాయల్ ఫిర్యాదు చెయ్యడంతో ఆంగ్లో-ఈజిప్టియన్ సంబంధాలు విషమిస్తుంటాయని కెయిరోలోని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు

ఇజ్రాయల్ చర్యను బ్రిటన్ ప్రోత్సహించినట్లు కనిపిస్తున్నదని బాధ్యతగల ఒక ఈజిప్టియన్ వర్గంవారు అన్నారు

సూయజ్ కాలువలో నౌకల సోదా తన భద్రతకు ప్రమాదం లేకుండా చూచుకొనడానికి వుద్దేశించబడ్డదని ఇజ్రాయల్ ఈజిప్టులమధ్య యింకా యుద్ధ పరిస్థితి కొనసాగడమే దీనికి కారణమని ఈజిప్టు అన్నది

సెరాగ్ తరపున వినతి

కెయిరో, జనవరి 31—వాఫ్ట్ పార్టీ సెక్రటరీజనరల్‌గా పనిచేసిన కోటీశ్వరుడు సెరాగ్ ఎల్ దిన్ పాషాకు విధించబడిన 15 సంవత్సరాల జైలుశిక్షను తగ్గించి కనికరించ వలసిందిగా ఆయన సోదరులు నేడు ఈజిప్టియన్ విప్లవసంఘం అధ్యక్షుడు వింగ్ కమాండర్ అబ్దుల్ ఆల్లిఫ్ బొగ్దాడీకి విజ్ఞాపన చేశారు

ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర చేశారనే ఆరోపణపై 44 మంది కమ్యూనిస్టులను ఒక ఈజిప్టియన్ సైనిక న్యాయస్థానం త్వరలోనే విచారణ చేస్తుందట

ఇండియా పురోభివృద్ధి

ఈజిప్షియన్ నాయకుని ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 31—ఈజిప్షియన్ ప్రజాసేవా సంఘం కార్యదర్శి మాజీ శిశుసంక్షేమ శాఖామంత్రిఅయిన మహమ్మద్ ఖాగ్‌గలాల్ నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తన సమస్యలను ఇండియా పరిష్కరించుకొంటున్న విధానం ఈజిప్టుకు ఇతర అరబ్ రాజ్యాలకు అత్యంతమైన ప్రోత్సాహం కలిగిస్తున్నదని అన్నాడు

ఈజిప్షియన్ ప్రభుత్వం తలపెట్టిన ఒక అభివృద్ధి ప్రణాళిక ఇండియా కమ్యూనిటీ ప్రాజెక్టును పోలివున్నదని ఆయన అన్నాడు

ఇండియా ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించడానికే మిస్టర్ గలాల్ ఈజిప్షియన్ ప్లానింగ్ కమిటీ కార్యదర్శి డాక్టర్ అబ్దుల్ రహమాన్ మూడు వారాల క్రితం ఇండియాకు వచ్చారు

ప్రపంచంలో పత్తి ఉత్పత్తి పెరుగుదల

పాకిస్తాన్, ఈజిప్టులలో తగ్గుముఖం

వాషింగ్టన్, జనవరి 31—ప్రపంచంలో పత్తి ఉత్పత్తి 1952-53 లో 3 57 30 000 బేళ్ళు కాగా 1953 54 లో 3 67,70 000 బేళ్ళవరకు పెరిగిందని అమెరికా వ్యవసాయశాఖవారు అంచనా వేశారు ఇంతగా అధికోత్పత్తి జరగడానికి ఇదే ప్రథమమని 1937 38 లో మాత్రమే దాదాపు ఇంత ఉత్పత్తి 390 లక్షల బేళ్ళు జరిగినదని కూడా వారు ఈ సందర్భంలో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు

ప్రపంచం మొత్తంమీద సాలీనా జరిగే వాడకం కంటె అదనంగా 3 500 000 బేళ్ళ ఉత్పత్తి జరిగినట్లు తెలియవచ్చింది

దేశాలవారీగా చూస్తే పాకిస్తాన్ ఈజిప్టు సిరియా దక్షిణ బ్రెజిల్, టర్కీలలో పత్తిఉత్పత్తి తగ్గింది ఈ దేశాలలో అధికాహారోత్పత్తికి కృషి జరగడమే దీనికి కారణం, అమెరికా, ఇండియా సోవియెట్ యూనియన్, మెక్సికోలలో ఉత్పత్తి నూటికి 44 వంతుల చొప్పున పెరిగింది చైనాలో కూడా పత్తి అధికోత్పత్తికి ప్రయత్నాలు జరుగుతున్నవి

కెయిరో జనవరి 31—ఇప్పుడు రద్దు అయిన వాఫ్ట్ పార్టీ మాజీ కార్యదర్శి మాజీ మంత్రి ఫౌద్ సెరాగ్ ఎల్ డిన్‌కు విధించబడిన 15 ఏండ్ల శిక్షను ఈజిప్షియన్ రివల్యూషనరీ కౌన్సిల్ ధ్రువపరిచింది

పాక్-అమెరికా సంధిపై ఈజిప్టు ప్రెసిడెంట్ విమర్శ

"ఇది అరబ్బులకు వినాశకరం"

కెయిరో జనవరి 31—పాకిస్తాన్‌తో అమెరికా చేసుకోదలచిన రక్షణ ఒడంబడిక అరబ్ రాజ్యాలను విడదీసి, అరబ్ రాజ్యాలకు ఆసియా రాజ్యాలకు మధ్య చీలికలు తీయడానికి ఉద్దేశించబడుతున్నదే అని ఈజిప్టు ప్రెసిడెంట్ జనరల్ నజీబ్ అన్నాడు

పాక్-అమెరికా సైనిక సంధిని గురించి తన అభిప్రాయం ఏమిటని బ్రిటిష్ లేబర్ పార్టీ సభ్యుడు ఇయాన్ మికార్డో తనను అడుగగా పై విధంగా ఆయనకు చెప్పినానని నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రెసిడెంట్ నజీబ్ ఈ సంగతి వెల్లడించాడు

బ్రిటిష్ లేబర్ పార్టీలోని అత్యధిక సంఖ్యాకులు ఎంపిక చేసుకున్నవారిని ప్రతిఘటిస్తున్నారని తనకు మిస్టర్ మికార్డో హామీ ఇచ్చినాడనికూడా ఆయన అన్నాడు

లేబర్ పార్టీ వామపక్ష నాయకుడు మిస్టర్ బెవాన్‌కు సహచరుడైన మిస్టర్ మికార్డో నేటిరాత్రి ప్రెసిడెంట్ నజీబ్‌తో సంభాషించాడు పిమ్మట పత్రికావిలేకరులతో ప్రెసిడెంట్ మాట్లాడుతూ, ఈజిప్టు విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్నది సముచిత విధానమని, ఈజిప్ట్ ప్రతిఘటనను కేవలం అని సాగిస్తున్న ప్రచారం మాత్రమే అని బ్రిటిష్ ప్రజలను నమ్మించడానికి టోరీ ప్రభుత్వం యత్నిస్తున్నదని తనకు మిస్టర్ మికార్డో చెప్పినాడనికూడా ప్రెసిడెంట్ నజీబ్ అన్నాడు

సిరియా నాయకులలో కొందరి స్వార్థపరత్వాన్ని ఆసరాగా తీసికొని, వారిమధ్య విభేదాలు రెచ్చగొట్టి, తిరిగి సిరియాను తమ గుప్పిటలో పెట్టుకోడానికి ఎంపిరియలిస్టు శక్తులు కృషి చేస్తున్నవని ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రెసిడెంట్ నజీబ్ అన్నాడు

గత బుధవారంనాడు అరెస్టు చేయబడిన సిరియన్ రాజకీయ నాయకుల అరెస్టుల అనంతరం అనేక జిల్లాలలో ప్రెసిడెంట్ శిక్లక్ అలీ సైనికశాసనం ప్రకటించిన సంగతి ప్రస్తావించి ప్రెసిడెంట్ నజీబ్ ఇలా అన్నాడు —

"అరబ్‌ల వినాశనానికి ఎత్తులు వేస్తున్నవారి కుట్రలను సిరియన్ సోదరులు గ్రహించాలని వినతి చేస్తున్నాను వారు ఐకమత్యమును, స్వాతంత్ర్యాన్ని మాత్రమే ఏకైక లక్ష్యంగా పరిగణించాలని నా సలహా

"స్వాతంత్ర్యం పొందిన ఏ అరబ్ దేశమైనా తిరిగి ఇంపీరియలిస్టుల గుప్పిటలో చిక్కుపడకుండా చూడాలన్నదే మా దృఢ సంకల్పం సిరియన్ ప్రజలకు ఇప్పుడు అల్లా సముచితమార్గాన్ని సూచించగలడని ప్రార్థిస్తున్నాను"

ఆంగ్లో-పర్షన్ వివాద పరిష్కారకృషి

అమెరికా అటార్నీ జనరల్ ఏర్పాటు

వాషింగ్టన్, జనవరి 31—పర్షన్ పెట్రోల్‌ను విక్రయించేనిమిత్తం ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీతోను, రాయల్ డచ్ షెల్ కంపెనీతోను కలిసి అయిదు పెద్ద అమెరికన్ పెట్రోల్ కంపెనీలు ఒక విస్తృత వ్యాపారసంఘాన్ని ఏర్పరచడానికి అనువుగా న్యాయశాస్త్ర సంబంధమైన అవరోధాలేమీ లేకుండా అమెరికా అటార్నీ జనరల్ మిస్టర్ హెర్బర్ట్ బ్రౌనెల్ తగు ఏర్పాటు చేశాడు.

అమెరికన్ జాతీయ రక్షణ సంఘం అధ్యక్షుని హోదాలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ జారీచేసిన ఉత్తరువులను పురస్కరించుకొని ఈయన, అంతర్జాతీయ వ్యాపార సంస్థలలో చేరినందుకు అమెరికా శాసనాల ప్రకారం వ్యతిరేకంగా ఎట్టి చర్య తీసుకోబడదని ఈ అమెరికన్ కంపెనీలకు హామీయిచ్చాడు

దాదాపు మూడేళ్ళుగా పర్షియాలో పెట్రోల్ ఉత్పత్తి స్తంభించి పోవడానికి కారణభూతమైన ఆంగ్లో-పర్షన్ పెట్రోల్ వివాద పరిష్కారానికి ఈ ఏర్పాటు అత్యంత ముఖ్యమైన చర్య కాగలదని ఇచ్చటి పరిశీలకవర్గాలవారు విశ్వసిస్తున్నారు

పెట్రోల్ వ్యవహారాలపై అమెరికా విదేశాంగ శాఖ సలహాదారు మిస్టర్ హెర్బర్ట్ హూవర్ (జూనియర్), పెట్రోల్ విక్రయానికి రూపొందించబడిన అంతర్జాతీయ ఏర్పాటును గురించి ప్రస్తుతం లండన్‌లో చర్చలు జరుపుతున్నాడు

పాకిస్తాన్‌కు అమెరికా సహాయం

ప్రాజెక్టుల నిర్మాణంలో

కరాచీ, జనవరి 30—తూర్పు పాకిస్తాన్‌లో అధికాహారోత్పత్తికి విశేషంగా ఉపకరించగల గంగా-కపోటాక్ ప్రాజెక్టుకు 19 50 000 డాలర్లను అమెరికా సహాయం చేయగలదని తెలుస్తున్నది దీనికోసంగాను పాకిస్తాన్ ఒక కోటి రూపాయలను ఖర్చు చేయవలసి వున్నది ఉత్తర పంజాబులోని భూసార రక్షణ ప్రణాళికకు 8 85 000 డాలర్లను అమెరికా మంజూరు చేసింది

ఈ రెండు ఒడంబడికలతో కలిసి 1954 లో పాకిస్తాన్, అమెరికాలమధ్య జరిగిన ఒడంబడికల సంఖ్య ఏడువరకు పెరిగినదని, ఇంకా మరికొన్ని ఒడంబడికలను చర్చలు సాగుతున్నవనికూడా ఈ ప్రకటనలో వుంది.

4 FOUR IN ONE Neem TOOTH PASTE

కాల్‌కెమికోవారి నీం టూత్ పేస్టులో ప్రయోజనకరమైన నాలుగు గుణములు చేరియున్నవి

1 అనాదినుండి భారతీయులకు తెలిసియున్న వేపపుల్లలలోని విషనివారక, క్రిమిసంహారక, మర్మావయవ నిర్మూలన గుణములు దీనిలో చేరియున్నవి దీనిలో దంతములకు, చిగుళ్లకు ఆరోగ్యముగూర్చు కొన్ని ఆయుర్వేద మూలికలతోపాటు. ఆధునిక దంత ఆరోగ్యమున కుపయోగించు యితర ద్రవ్యములుగూడ కలిసియున్నవి

2 నీం టూత్ పేస్టులోనున్న మా ఎస్ ఎఫ్ (శుద్ధమైన కెమికల్ ఫుమాల్డిహైడ్) పేరు ప్రత్యేకంగా గమనించదగినది, ఎముకలు పుచ్చువ్యాధిని పోగొట్టును

3 మూల ద్రవ్యములుగా వాడబడిన గొప్పరకము ఔషధ నీమనున్న మాగ్, కార్బ, తదితర పరిశుద్ధ ద్రవ్యములు, పండ్లు కదలుటకు కారణమైన ఆసిడ్ ఉత్పత్తిచేయు క్రిములను సంహరించును

4 ప్రయోజనకరమైన గుణములతో క్లోరోఫిల్ గూడ ఇందులో చేర్చబడి ఇందులో సబ్బు భాగం తక్కువ జంతువుల క్రొవ్వు ఏమాత్రం లేదు నీం టూత్ పేస్టు దానికి దీటైన దీనికి సమానమైన టూత్ పేస్టు లేదు

● పెద్ద సైజులో గూడ దొరకును



మద్రాసు ఆఫీసు 5/149 బ్రాడ్వే, మద్రాసు-1



L. 344-XTG TL ఇండియాలో తయారుచేయబడినది

క్రీడాలోకం

కృష్ణన్‌కు మరొక విజయం

స్వీడిష్ టెన్నిస్ ఆటగాడు బెర్గిలిన్‌పై

మద్రాసు, ఫిబ్రవరి 2—ఇండియా నేషనల్ ఛాంపియన్, 17 సంవత్సరాల యువకుడు అయిన శ్రీ ఆర్. కృష్ణన్ నిన్న ఇక్కడ ఆలిండియా హార్డ్‌కోర్ట్ టెన్నిస్ సెమిఫైనలులో ప్రసిద్ధ స్వీడిష్ ఆటగాడు లెనార్ట్ బెర్గిలిన్‌ను 3-2 సెట్లలో ఓడించాడు. నేడు ఫైనలులో ఆ నేరి లి యన్ ఆటగాడు ఆక్సెల్ స్టాల్‌తో పోటీ చేయబోతున్నాడు. ఆక్సెల్ స్టాల్ నిన్న ఒక సెమిఫైనలులో స్వీడిష్ ఆటగాడు స్టాకెన్‌బర్గ్‌ను ఓడించాడు. (శు భాష్తమ, కృష్ణన్, బెర్గిలిన్‌ల పోటీ వార్తను "ఆంధ్ర పత్రిక" నిన్నటి సంచికలో రెండవ పేజీలో ప్రకటించింది.) ఇటీవలనే ఆక్సెల్ స్టాల్‌ను కృష్ణన్ ఓడించిన విషయం పాఠకులకు విదితమే.

నిన్న కృష్ణన్, బెర్గిలిన్‌ల పోటీ అత్యంత రసవత్తరంగా వుంది. ఈ టోర్నమెంటులో కెల్ల ఉత్సాహజనితమైన పోటీకూడా ఇదే. మొదటి సెట్టులో కృష్ణన్ ఐదు గేములు గెలుచుకోగా బెర్గిలిన్ ఒక్క గేము మాత్రమే సంపాదించుకోగలిగాడు. అట్టి సమయంలో బెర్గిలిన్ విజృంభించి 9-7 గేములతో ఆ సెట్టును గెలుచుకొన్నాడు. రెండవ సెట్టు 6-2 గేములతో కృష్ణన్ పరమైనప్పటికీ ఆయన అనేక సార్లు సర్వీస్‌లో విఫలమౌతున్నాడు. పేసింగ్‌లో తప్పటడుగు వేస్తున్నాడు, చాలాసార్లు బంతిని కోర్టు కొట్టడం చూడగా కృష్ణన్ ఓడిపోవడం తథ్యమని తోచింది. బెర్గిలిన్ ఫోర్ హాండ్ డ్రైవ్ అప్రతిహతంగా వుంది (ప్రత్యేకించి ముందుకు వచ్చి కొట్టే బెర్గిలిన్ వ్యాయిబాల్స్ చేసి ప్రమాదం నివారించుకొన్నాడు. ఒక్కొక సమయంలో బంతితోపాటు ముందుకు వచ్చేటి రవయుందు కృష్ణన్ ఏకాటి అనిపించాడు. ఆలా మూడవ సెట్టును బెర్గిలిన్ 6-3 గేములతో గెలుచుకొన్నాడు. అంతటితో యువకుడైన కృష్ణన్ ఆ తరువాత ఎగ్రెసివ్ గేము ప్రారంభించి బెర్గిలిన్ నిస్సహాయంగా గెలుస్తాడనుకొన్నారు. తరువాతి రెండు సెట్లలో కృష్ణన్ బెర్గిలిన్ శిక్షణ అన్నిటికీ సమాధానం చెప్పగలిగి, తీక్షతో మరింత శ్రద్ధతో ఆడి రుజువు చేశాడు. ఆ రెండు సెట్టూ 6-2, 6-4 గేములతో గెలుచుకొన్నారు. అసాధారణ శాలిత్తి యొనకుడే విజయం పొందాడు.

నిన్నటి పోటీల ఫలితాలు ఈక్రింద ఇవ్వబడుతున్నాయి:

పురుషుల సింగిల్స్ (సెమిఫైనలు): కృష్ణన్: బెర్గిలిన్ (స్వీడన్) 7-9, 6-2, 3-6, 6-2, 6-4. ఆక్సెల్ స్టాల్ (ఆస్ట్రేలియా): స్టాకెన్‌బర్గ్ (స్వీడన్) 6-3, 6-2, 6-0.

స్త్రీల డబుల్స్: (ఫైనలు) మిస్ రిటా దావర్, మిస్ ఊర్మిళా థాపర్ గారలు మిస్ ఎల్. మర్చెంట్, మిస్ ఎల్. వుడ్‌బ్రిడ్జి గారలు 6-3, 6-0.

మిక్స్‌డ్ డబుల్స్ (క్వార్టరు ఫైనలు) మిస్ మర్చెంట్, శ్రీ ఎస్. విష్ణుమోహన్ గారలు: మిస్ వుడ్‌బ్రిడ్జి శ్రీ పి. యస్. శేషాద్రి గారలు 11-9, 6-4 (సెమిఫైనలు) మిస్ ఊర్మిళా థాపర్, శ్రీ ఎస్. వి శాస్త్రీగారలు శ్రీమతి అంజలి జేకాయ మిస్టర్ జె. ఆక్సెల్ స్టాల్ 6-3, 8-6

5 వ టెస్టు

ఆక్నో, ఫిబ్రవరి 2—ఇండియా, సిల్వర్ జూబిలీ ఓవర్‌సీస్ జట్టుల మధ్య ఐదవ టెస్టు క్రికెట్ పోటీలో మొదటి ఇన్నింగ్సులో ఇండియా బ్యాటింగ్ ఆశాజనకంగానే వుంది. నిన్న సాయంకాలం ఆట ఆపుచేసేసరికి ఇండియా మూడు వికెట్లు మాత్రమే పోగొట్టుకొని 214 పరుగులు గావించింది (సాయంకాలం టీ విరామ సమయంవరకు స్కోరును 'ఆంధ్ర ప్రభ' నిన్ననే ప్రకటించింది.) మొత్తంలో ఆట ముగిసేసరికి స్కోరు యిలా వుంది.

ఇండియా మొదటి ఇన్నింగ్సు-రాయ్ రెండు, పంజాబీ (హాట్‌కోట్) 87, ముష్తాక్ ఆలీ 58, కెన్ని 33, ఉమ్రిగర్ (నాట్‌ఔట్) 22, ఎక్స్‌ట్రాలు 13 మొత్తం మూడు వికెట్లకు 214 పరుగులు వికెట్లువారీ పరుగులు మొదటి వికెట్టు పడినప్పుడు మూడు, 2-100, 3-153.

లోడర్ 37 పరుగులిచ్చి ఒక వికెట్టు, లాక్‌స్టక్ 48 పరుగులిచ్చి ఒక వికెట్టు పడగొట్టారు.

నేడు మధ్యాహ్న భోజన విరామ సమయానికి ఇండియా నాలుగు వికెట్లకు 305 పరుగులు గావించింది. ఉమ్రిగర్ (83), రామచంద్ (తొమ్మిది) బ్యాటు చేస్తున్నారు.

ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్

అఖిల భారత సంస్థ గుర్తించినట్లు శ్రీ రాజగోపాల్ ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 2—ఇండియా ఒలింపిక్ అసోసియేషన్ వారు గుర్తించవలసిన రాజ్యాంగం తమ సంస్థను గుర్తిస్తున్నట్లు ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ కార్యవర్గం ఈ మధ్య ప్రకటించింది. అఖిల భారత సంస్థ కార్యదర్శి ఫిబ్రవరి జనవరి కోరుతున్నారు.

30 వ తేదీన శ్రీ దండమూడి రాజగోపాల్ గారు (ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు) విజయవాడనుంచి చేసిన త్రిపుర ప్రకటనవల్ల తెలుస్తున్నది. ప్రకటన పూర్తి పాఠ మిది:

"1949 లో స్థాపింపబడ్డ ఆంధ్రా ఒలింపిక్ అసోసియేషను గుర్తిస్తూ భారత ఒలింపిక్ సంఘాధ్యక్షుడు పాటియాలా మహారాజా జనవరి 23 వ తేదీన ఒక లేఖను వ్రాసియున్నారు. ఈ ఆంధ్ర సంస్థకు సాధ్యమైనంత వుండవలసిందని గవర్నర్ శ్రీ త్రివేది గారిని కోరుతున్నాము. వారి ఆమోదం లభించవలసి వున్నది. అందువల్ల ఈ సంస్థ సంబంధాలు ఏర్పరచుకొంటూ వున్న వివిధ రాష్ట్ర క్రీడా సంస్థలూ ఇందులో సభ్యులుగా చేరవలసిన విజ్ఞప్తి చేస్తున్నాము.

మార్చి నెలలో నిర్వహించనున్న ఢిల్లీలో జరగబోతున్న అఖిలభారత ఒలింపిక్ పోటీలలో వెయిట్ లిఫ్టింగ్, కబాడీ, వాలీబాల్, కుస్తీ, సైకిల్, అథ్లెటిక్స్ పోటీలకు ప్రథమ ఆంధ్ర బృందాన్ని పంపాలని ఈ సంఘం నిశ్చయించింది. అనుబంధ సంస్థలు తమ జట్లను ఎన్నుకొని ఫిబ్రవరి 10 వ తేదీ లోపుగా మాకు తెలియజేయాలని కోరుతున్నాము.

భారత ఒలింపిక్ పోటీలకు ప్రథమ ఆంధ్ర బృందాన్ని పంపటానికి గాను అక్కడ సహాయం చేయటానికి శ్రీ ఎం. ఆర్. అప్పారావు (ఎం. ఎల్. ఏ.), శ్రీ డి. ఆర్. గోపాల్, శ్రీ జె. ఎస్. రామచంద్రమూర్తి (కార్యదర్శి) గారల సహాయాన్ని మాకు ఆంధ్రప్రభుత్వం అంగీకరించిందని చెప్పటానికి మేము చాలా సంతోషిస్తున్నాము.

ఇతర వివరాలకు, కార్యదర్శి, ఆంధ్రా ఒలింపిక్ అసోసియేషన్, విజయవాడ-2" అనే చిరునామాకు వ్రాయవలసిందిగా కోరుతున్నాము.

ఆంధ్ర చరిత్ర రచనకు పైఠాన్, కొండాపురం తవ్వకాల తోడ్పాటు

మంత్రి శ్రీ ఎక్‌బోటే వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ఇండియన్ హిస్టారికల్ రికార్డ్సు కమిషన్ వార్షిక మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు, సంస్థాన విద్యాశాఖా మంత్రి శ్రీ గోపాల్ రావ్ ఎక్‌బోటే ప్రసంగిస్తూ, హైదరాబాద్ ప్రభుత్వం ఇంతవరకు మస్కీ, వరంగల్, పైఠాన్, కొండాపురం లలో ఉపయోగకరమైన త్రవ్వకాలు కొనసాగించిందన్నారు. ముఖ్యంగా పైఠాన్, కొండాపురంలలో జరిగిన పరిశోధనలలో ఆంధ్ర రాజుల చరిత్రకు కలిసే అమూల్యమైన సామగ్రి లభించిందన్నారు.

హైదరాబాద్ రాష్ట్రంలో వివిధ పాంతీయ చారిత్రకధారా పరిశీలన సంఘం అన్నివిధాల ముందడుగు వేస్తున్నది. పెక్కు ఎక్కువ ఇలాంటి ఆధారాలను సేకరించడం ముఖ్యకార్యమని ఆయన అన్నారు.

కమిషన్ మహాసభను ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రారంభోత్సవం చేస్తూ, లభించిన సామగ్రితో భారత చరిత్రను తిరిగి రచించవలసి వుందన్నారు. ఈ రచనలో భారత చరిత్రను ప్రపంచ చరిత్రలో గల స్థానాన్ని కూడా నిరూపించాలన్నారు. సమకాలిక చరిత్ర పట్ల మనం అశ్రద్ధ వహించకూడదని ఆయన కోరారు.

చారిత్రక ఆధారాల ప్రదర్శనం

సాంఘిక, ఆర్థిక, రాజకీయ, మత విజ్ఞాన సాహిత్యాలకు సంబంధించిన అపూర్వ ఆధారాల ప్రదర్శనానికి చెందిక్కడ హైదరాబాద్ విద్యామంత్రి డాక్టర్ బి. ఎస్. మేల్కోటే ప్రారంభోత్సవం జరిపారు.

వివిధ రాష్ట్రాల చారిత్రకాధారాలు ప్రదర్శనంలో వున్నాయి. మొఘల్ చక్రవర్తి షా ఆలం 1765 సెప్టెంబర్ 9 వ తేదీన ఈస్టిండియా కంపెనీకి బెంగాల్, బీహార్, ఒరిస్సాలలో "దివానీ" అధికారాలు మంజూరుచేసినఫర్మానా, ఇండియా ప్రభుత్వం అమలుకు వచ్చినట్లు విక్టోరియా రాణి చేసిన ప్రకటన మున్నగు అపూర్వమైన రికార్డులున్నాయి.

హైదరాబాద్ రాష్ట్రం ప్రదర్శించిన వస్తువులలో నిజాం ప్రభుత్వానికి, ఈస్టిండియా కంపెనీకి మధ్య జరిగిన వాణిజ్య వ్యాపారపు ఒడంబడిక, ఎకలు చెపనిద వస్తువుల ఇక్కడ విజ్ఞానముక్తిపై సమర్పించే ప్రాచీన "ఖాక్-ఉల్-సాసిర్" ప్రాచీన ప్రతి ప్రదర్శించబడ్డాయి. పర్షియన్ భాషలో రచించబడిన ప్రథమ భారత చరిత్ర ఇది.

1953 లో నేషనల్ ఆర్కీవ్స్ సాధించిన కృషి

న్యూఢిల్లీ, జనవరి 31—ఇండియా నేషనల్ ఆర్కీవ్స్ 1953 లో సాధించబడిన కృషి ఈ మహాసభలో సమీక్షించబడింది.

1953లో శిక్ష, విశేషాలనుంచి, కొందరు వ్యక్తులనుంచి పెక్కు రికార్డులు సేకరించబడ్డాయి. వీటిలో గాంధీజీ కౌంటర్ చదువడానికి ఇంగ్లండుకు వెళ్ళి, వచ్చిన ఇన్నర్ టెంపుల్ ప్రవేశించడానికి సంబంధించిన పత్రాలున్నాయి. గాంధీజీ హస్తలిఖితాల ప్రత్యేక శాఖకోసం ఒకశాఖను ఏర్పాటుచేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. దీనికి ప్రారంభంగా అదనంగా కొందరు నియమించబడ్డారు. ఆర్కీవ్స్ ఆధీనంలో వున్న కాగితాలు చక్కగా మరమ్మత్తు చేయబడుతాయి.

ఫోటోలు కూడా తీయబడుతాయి. వీనికోసం ఒక ఫోటో స్టాట్ యంత్రం కూడా తెప్పించబడుతున్నది.

ఆర్కీవ్స్ పరిశీలన చేసిన రికార్డులలో శ్రీమతి సరోజినీనాయుడు లిఖిత పుస్తకాలు, పద్యాలు, ఆమె సర్ ఎడ్మండ్ గాస్‌కు వ్రాసిన లేఖలు మున్నగునవి ఉన్నాయి. వైద్య సేకరించిన 1641 నుంచి 1741 నాటి మరాఠీ రికార్డులను వాటి ఇప్పటి యజమాని భారత ప్రభుత్వానికి బహూకరించారు.

హిమాలయాలకు ఆవల వున్న భూములలో పర్యటించి వివిధ విషయాలు సేకరించిన సైకీ సింగ్, హేతిరాం, నరసారాం అమూల్యమైన లాగ్లను ఇండియా సర్వే శాఖనుంచి సంపాదించబడ్డాయి.

1674-1693 లలో భారత దేశానికి సంబంధించిన ఫెర్రర్ రికార్డులు, హేగ్, ఆర్కైవ్స్ రిజ్ సర్‌చీఫ్, ఫ్రాన్స్ మున్నగు ప్రాంతాలనుంచి సంపాదించబడ్డాయి.

నేషనల్ ఆర్కీవ్స్ 47 సంస్థలకు, వ్యక్తులకు రికార్డుల పరిరక్షణ విషయంలో తగు సలహా లిచ్చింది.

నిజాం హరిజనుల అసంతృప్తి

మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకుండా చేసినందుకు

సికిందరాబాద్, ఫిబ్రవరి 1—హైదరాబాద్ మంత్రివర్గంలో హరిజనులకు ప్రాతినిధ్యం యివ్వాలనే ఆందోళన విస్తృతంగా పరిణమించింది.

కొందరు అల్లరివారు నగరంలోని ప్రధాన వీధులలోని గోడలపై "బ్రాహ్మణ మంత్రివర్గం నశించుగాక!", "హరిజన మంత్రిని నియమించాలి," "బ్రాహ్మణ పెత్తనబడిన విధానం నశించుగాక!", లాంటి నినాదాలు వ్రాశారు. ఈ నినాదాలు అక్కౌంటెంట్ జనరల్ ఆఫీసు గోడలమీద, సెక్రటేరియట్ గోడలమీద కూడా కనిపిస్తున్నాయి.

డిప్యూటీ మంత్రులుగా నియమించబడిన వారిలో హరిజన పద్యుడు శ్రీ ఎం. బి. గౌతం కలడని తెలుస్తున్నది. హరిజన శాసనసభ్యులు చాల అసంతృప్తితో వున్నారు.

కాఫీ, తేయాకు పరిశ్రమల అభివృద్ధికి కమిటీ సూచనలు

కలకత్తా, జనవరి 31—కాఫీ, తేయాకు పరిశ్రమల కమిటీ రెండు రోజుల సమావేశం నేటితో ఇక్కడ సమాప్తమైంది.

వచ్చే ఏప్రిల్ నుంచి పారిశ్రామిక తగాదాల చట్టం 1953 కు సంబంధించిన సూత్రాలను కాఫీ, తేయాకు మొదలైన పరిశ్రమలకు చెందిన వివాదాలలో కూడా అమలుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించడానికి కమిటీ నిశ్చయించింది.

స్వతంత్ర సోషలిస్టుపార్టీ

విడిపోయిన సోషలిస్టుల నిర్ణయం

బొంబాయి ఫిబ్రవరి 1—గత దినం జాతీయ సోషలిస్టు పార్టీ సమావేశం జరిపిన 40 మంది విడిపోయిన సోషలిస్టులు త్వరలో స్వతంత్రంగా సోషలిస్టు పార్టీని నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలని నిర్ణయించారు.

సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ సమావేశంలో ఒక దీర్ఘ ఉపన్యాసం చేస్తూ, ప్రజా సోషలిస్టు పార్టీ మిలాపంనుంచి విడిపోతున్న నాయకుల వాదనలు, ఫాసిజంలోని విప్లవ ప్రతికూల స్వభావాన్ని గురించిన వాదన సమీక్షించడంతో స్వతంత్ర సోషలిస్టు పార్టీని రూపొందించవలెనని తీర్మానించబడింది.

విడిపోయిన ఈ సోషలిస్టులు 1953 లో సోషలిస్టు పార్టీ, ప్రజాపార్టీ, ప్రజా-సోషలిస్టు పార్టీగా సమ్మేళనం కావడాన్ని ప్రతిఘటించారు.

నూతన సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి మిస్టర్ హ్యారిస్ అధ్యక్షతన నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ, దేశమంతటా తమ "యాక్టివ్ సభ్యులు" 700 మంది వున్నారని తెలిపారు.

ఆంధ్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ స్టోర్సు

గూడూరులో ఏర్పాటు

గూడూరు, జనవరి 31—ఆంధ్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ సెంట్రల్ స్టోర్సును గూడూరు, గుంటకల్లు, విజయవాడ, రాజమండ్రి, సింహాచలం పట్టణాలలో స్థాపించనున్నట్లు తెలుస్తున్నది. నలుగు పట్టణాలలోని ఒక్కొక్క సెంట్రల్ స్టోర్సులో 50 లక్షల రూపాయల విలువగల పోల్స్, కాపర్, ఇనుపచేటలు వగైరా సామానులు నిలువ చేస్తారట. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు వీరెడు గూడూరు సెంట్రల్ స్టోర్సును కట్టుటకు అయిదు ఎకరాల భూమిని సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. నిర్మాణ స్టోర్సు కట్టడాలు రెండు సంవత్సరాలలోగా పూర్తి కాగలవని భావించబడుతున్నది.

ఆంధ్ర ప్రభుత్వపు చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ బి. ఆర్. సోమశేఖర్ గారు, నెల్లూరు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ బి. గణపతిరావు గారితో గూడూరు ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్‌ను, సెంట్రల్ స్టోర్సు నిర్మించ తలచిన ప్రదేశాన్ని తనిఖీ చేశారు. తరువాత వారు కాళహస్తికి వెళ్ళారు. పాకాల ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ నుంచి కాళహస్తికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడగలదట. న. వి.

పవర్ సామాన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్

మద్రాసు, ఫిబ్రవరి 1—బ్రిటన్‌లోని పవర్ సామాన్ ఎక్కౌంటింగ్ మెషీన్స్ లిమిటెడ్ వారి ఓవర్‌సీస్ మేనేజర్, డైరెక్టర్ అయిన మిస్టర్ ఆర్. ప్రిట్ నేడు కలకత్తానుంచి ఇక్కడకి వచ్చారు. ఈయనతోపాటు ఇదే కంపెనీ మద్రాసు శాఖ మేనేజర్ మిస్టర్ హెచ్. టూమిన్స్ వున్నారు. దియాజా కార్యాలయంవద్ద ఉత్తర దక్షిణ భారతాల డిస్ట్రిక్టు మేనేజర్ వి. యన్. శాస్త్రి సాదర స్వాగత మిచ్చారు. ఈ కంపెనీ సరఫరా చేస్తున్న యంత్రాలు ప్రభుత్వ కార్యాలయాలలో ఉపయోగింపబడుతున్నవి. మిస్టర్ ప్రిట్ ఇండియా రావడం ఇదే మొదటిసారి.

దక్షిణ రైల్వే మార్గాల పరిశీలనకై పర్యటిస్తున్న రైల్వేబోర్డు అధ్యక్షుడు మిస్టర్ ఖాన్ ఆదివారంనాడు మెంగుకూరు రాగా అక్కడి వర్తకులు మెంగుకూరును పెద్ద రేవుగా వృద్ధి చేయాలని కోరారు.

స్వయం కృషితోనే పంబలేటికి ఆనకట్ట

1,400 ఎకరాలలో తిక్కవరం, చెన్నూరు గ్రామస్థులు పంట పండించుకున్న వైనం

నెల్లూరు, జనవరి 29—ఆంధ్ర దేశానికి, ముఖ్యంగా నెల్లూరు జిల్లా రైతులకు గూడూరు తాలూకా తిక్కవరం, చెన్నూరు గ్రామ పంబలేటికి ఆనకట్ట నిర్మించుకొని స్వయం కృషిలో మార్గదర్శకులైనారు..

చెన్నూరు గ్రామ రైతులు తమ మాగాణి సుమారు 1,400 ఎకరాలలోని పంటను కాపాడుకొనేందుకు గాను సమీపంలోని పంబలేటికి కొన్ని వందల యుజాల విస్తారంలో తాత్కాలికంగా ఆనకట్ట నిర్మించి, కాల్వ త్రవ్వుకొని పంట పండించుకున్నారు. ఈ పని అంతా శ్రమదానంతోనే పూర్తిచేసి, నీరు పారించుకొని పంటలు పండించుకున్నారు. ప్రభుత్వమే ఈ పనులు తలపెట్టి వుండినచో కాలవ్యవధి మాట అటుంచినా, దాదాపు 20 వేల రూపాయలు వెచ్చింపబడవలసివుండేది.

శిస్తు రెమిషన్‌కు రెవిన్యూమంత్రికి విజ్ఞప్తి

ఆంధ్ర ప్రభుత్వ రెవిన్యూ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు ఈ నెల 26 వ తేదీ రాత్రి గూడూరు మకాం చేసిన సందర్భంలో, గూడూరు తాలూకా శాసనసభ్యుడు శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు మంత్రికి ఒక మెమొరాండం సమర్పిస్తూ, గూడూరు తాలూకా తిక్కవరం గ్రామ రైతులు కేవలం తమ స్వయం కృషితో పంబలేరు నుంచి కాలువ త్రవ్వుకొని రెండు పంటలు పండించినందుకు గాను వారివద్ద గత సంవత్సరానికి పూర్తి శిస్తు వసూలు చేయకుండునట్లు ఈ త్రియులిచ్చి తద్వారా ఆ గ్రామీణుల ఆదర్శప్రాయమైన కృషికి ప్రోత్సాహమివ్వాలని కోరారు.

శ్రీ గోపాలకృష్ణారెడ్డిగారి మెమొరాండం పూర్తి పాఠ మిది:—

"తిక్కవరం గ్రామానికి, తిక్కవరం చెరువు, పెద్ద రెడ్డి గుంటచెరువు అను రెండు నీటి వనరులు కలవు. మొదటి చెరువు క్రింద 370 ఎకరాలు, రెండవదాని క్రింద 50 ఎకరాలు ఆయకట్టు ఉన్నది. గత సంవత్సరంలో ఈ రెండు చెరువులకు నీరు వచ్చుటకు చేసే వనరులు, వాగుల ప్రవాహం పూర్తిగా లేనందున నీటి కొరత ఏర్పడింది.

"మామూలుగా 260 ఎకరాలలో మొదటి పంట, 120 ఎకరాలలో రెండవ పంట పైరు చేయబడినది. గ్రామీణులు గనుక స్వయం కృషికి పూనుకొని యుండనిచో ఈ పైరు నిలబెట్టబడి ఎండిపోయేది. సంభవించను న్న ప్రమాదాన్ని గుర్తించి ఆ గ్రామ ప్రజలు ఏకమత్యంతో, ఒక్కుమ్మడిగా పంబలేరు, ఉప్పుటేరు నదులనుంచి క్రొత్త కాల్వ త్రవ్వి, నీరు పారించుకొని ఆ రెండు పంటలను ఫలింపచేసుకున్నారు. ఈ పంటలు నష్టమైపోయినచో ప్రభుత్వం శిస్తు రెమిషన్ ఇవ్వవలసి వుండేది. అటువంటి కొత్త కాల్వ త్రవ్వకానికి కనీసం 20 వేల రూపాయలైనా ఖర్చు అయివుండేది. గత డిసెంబరులో మంత్రి ఈ ప్రదేశమును స్వయంగా తిలకించి వున్నారు. ఆ సందర్భములో రైతులు అభ్యర్థనలు కూడా అలోంచి వున్నారు. కాబట్టి వారివద్ద ఈసారం శిస్తు పూర్తిగా వసూలు చేయకుండునట్లు తగు ఉత్తర్వులు జారీ చేయవలసిందని ప్రార్థన."

ఎవరెస్టు వీరులకు పతాకప్రదానం

అమెరికన్ జాగ్రాఫికల్ సొసైటీచే బహూకరణ

న్యూయార్క్, జనవరి 31—అమెరికన్ జాగ్రాఫికల్ సొసైటీ 1953 లో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన బ్రిటిష్ జట్టుకు నిన్న రాత్రి కల్లమ్ జాగ్రాఫికల్ పతకాన్ని బహూకరించింది.

అస్సాం గవర్నర్ శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ సాంతి పనిమీద ఒక వారం రోజులపాటు కలకత్తాలో వుండి నిన్న దాని తుంగభద్ర వారం నాడు కలకత్తా వచ్చారు.

కేంద్ర సారస్వత పరిషత్తు ఆవశ్యకత

ఆంధ్ర సాహిత్య పరిషత్సభలో మంత్రి శ్రీ విశ్వనాథంగారి అభిభాషణ

కాకినాడ, జనవరి 31—భారత జాతీయ సారస్వత సాంస్కృతిక రంగాలలో మార్గదర్శకంగా వ్యవహరించగల కేంద్ర సారస్వత పరిషత్తు నొకదానిని నెలకొల్పడం అవసరమని ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నిన్న యిక్కడ జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు 42 వ వార్షిక సభలో ఉపన్యసిస్తూ సూచించారు.

కేంద్ర సారస్వత పరిషత్తు లిపిలోను, భాషలోను పెద్దసంస్కరణలు చేయాల్సిలని, పూర్వ పశ్చిమాంధ్ర మాండలికాలను సమన్వయ పరచడానికి కూడా కృషి చేయ్యాలని మంత్రి చెప్పారు.

సభకు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు అధ్యక్షత వహించారు.

ఇండియన్ గ్రామంపై పాకిస్తానీల దాడి

కలకత్తా ఫిబ్రవరి 1—పాకిస్తాన్ పోలీసు యూనిఫారాలలో వున్న 25 మంది ఒక జట్టు ఒకటి గత వారాంతంలో పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాకు చెందిన గ్రామంపై దాడి చేసిందని తెలుస్తున్నది.

కొంతమంది గాయకులకు గాయాలుతగిలిన అనంతరం ఈ దుండగీడ్రు శాఖలు, సాక్షులు అపహరించుకొని పాకిస్తాన్ భూభాగానికి పారిపోయినారు.



మొదటి బహుమతి రు. 23,000

ముగింపు తేదీలు
మద్రాసులోని లోకల్ ఎంట్రీపెట్టెలలో వేయుటకు 9-2-54 మంగళవారం సాయంత్రం 4 గంటలు
పోస్టులో సంపు ఎంట్రీలకు 11-2-54 గురువారం సాయంత్రం 6 గంటలు

ఎంట్రీలను దిగువ అడ్రసుకు పంపండి
ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 2, ఎక్స్‌ప్రెస్ ఎస్టేటు, మద్రాసు 2

రన్నర్సు-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఎంట్రీ రుసుములు: ఇండియన్ పోస్టల్ ఆర్డరు గాని, మనియార్డర్ గాని, క్రాస్‌డ్ చెక్కు గాని పంపవలెను.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 2

		జవాబులు 1	జవాబులు 2
1	వయస్సు మళ్ళినకొద్దీ బ్రహ్మచారికి —— మీద ఇష్టం సన్నగిలి పోవచ్చును!	వివాహం	ఒంటరి జీవితం
2.	—— లోపాలను ఎత్తిచూపటంవల్ల ఎప్పుడో కాని ఎక్కువ మేలు కలుగదు	వెక్కిరాగులవాని	మొట్టువాని
3.	అధికానురాగం గల భర్తలు తమ కుండే —— విషయంలో ఒక్కొక్కప్పుడు తమ భార్యలకు అపోహలు కలిగిస్తారు	అప్పు	ఆస్తి
4.	కొత్తగా పెత్తందారైన తేటివారు —— ఉంటే యోచనాపరులైన పనివాళ్ళు సాధారణంగా అర్థం చేసుకుంటారు	కుప్పతెప్పువాడుగా	జాగరూకుడుగా
5.	—— రిట్టె ఆడదాన్నిచూస్తే, సహజంగా స్త్రీలంటే గౌరవం అధికంగాగలవాడు కూడ చిరాకు చూపుట కవకాశ ముండును	కేకలిస్తూ	కోపిష్టిగుంటూ
6.	అలసిపోయిన వ్యక్తి తరచుగా —— ఉండును	పరధ్యానంగా	విసుక్కొనంగా
7.	తన పనిమీద అధికమైన —— చూపే భర్తపై భార్య సానుభూతి చూపలేక పోవటం సంభవం	ఆసక్తి	అసంతృప్తి
8.	మనచేత చిక్కిన ఆటగాడు మరొకణ్ణి —— నప్పుడు, ఆ రెండవవాడు మనకు లోకువే అని సాధారణంగా భావిస్తాము	ఓడించి	పొగడి
9	చూడగా, ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పద్ధతి —— జీవితం సాగించటమే!	విస్పారమైన	పరిపూర్ణమైన
10.	ఎప్పటికప్పుడు —— కోరవాలిలా కనబడే ఘనివానిపై యువజని సహనం చూపలేకపోవటం సంభవం	అవకాశాలు	మార్పులు
11.	ఆత్మవిశ్వాసం లేకపోవటం, మానవుని —— తరచుగా దోహదం చేస్తుంది	అపనమ్మకమునకు	పట్టుదలకు
12.	స్వార్థం గల —— ఎప్పటికో కాని సుఖం ఉండదు	జీవితమునకు	జాయకు
13.	దెబ్బతిని తల్లిదగ్గరకు పరుగెత్తి —— చిన్నకుర్రాళ్ళను చూసి తోటి బడిపిల్లలు రోతపడటం సంభవం	తాడిచుచెప్పే	అంగలార్చే
14.	పకలనుండి —— గెంటివేయబడిన ఉపన్యాసకుడు తనకు చాలా అన్యాయం జరిగిందని తలచి పోవచ్చును!	ఉన్నలతో	కేకలతో
15.	ఔదార్యం గల జూదరి, ఆటలో —— చూపే ఆటగాని సొమ్మును కాజేయటానికి అనుమ ఇచ్చగించడు	ఉత్సాహం	విరుత్సాహం
16.	—— కల్గివున్న దుండగీళ్ళు పోలీసులకు తరచుగా గట్టి చిక్కు	ఉపాయలు	గుండెనిబ్బరం
17.	చాలా —— కల్గిన ఆట నేర్పటం సాధారణంగా కష్టం	నియమాలు	యుక్తులు
18.	—— అన్యాయం జరిగిన సందర్భాన్ని మరిమరిచి మనస్సుగలవాడు సాధారణంగా నెమ్మది మీద మఱచి పోతాడు	తనవల్ల	తనకు

ఒక్కొక్క కాలం 8 అణాలు — అన్ని 18 ప్రశ్నలకు జవాబులు పంపండి.

1
2
3
4
5
6
7
8
9
10
11
12
13
14
15
16
17
18

ఒక్కొక్క కాలం 8 అణాలు — మీ జవాబులు 1 లేదా 2 అని వ్రాయండి.

నెం. 2

ఈ పోటీలో పాల్గొనుటలో పోటీ షరతులు, నిబంధనలు పాటించుటకు అంగీకరించి ఎంట్రీ పంపుచున్నాను. ఎడిటర్ నిర్ణయమే తుది నిర్ణయమని అంగీకరిస్తున్నాను.

పేరు (ఇంటి పేరు) శ్రీ / శ్రీమతి / మిస్ ....

చిరునామా ....

నేను దీనితో
పోస్టల్ ఆర్డరు
మనీ ఆర్డరు రశీదు
క్రాస్‌డ్ చెక్కు నంబరు
రు. ...... అ. ...... విలువగల దానిని పంపుచున్నాను

అఫిషియల్ సొల్యూషన్ "ఆంధ్రప్రభ" "దినపత్రిక"లో 18-2-54 తేదీనాడున్న, ఫలితాలు తారీఖు 21-3-54 తేదీ "దినపత్రిక"లో 24-3-54 తేదీ 'ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక' లోను ప్రకటించబడును.

టెక్కలి తాలూకాలో శిస్తు బకాయిల వసూళ్లు

శ్రీ లచ్చన్నగారి విజ్ఞప్తి

టెక్కలి, ఫిబ్రవరి 1—జిల్లా సేథర్ కృషికార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు క్రింది ప్రకటన చేసున్నారు

“టెక్కలి తాలూకాలో గత ఏడు సంవత్సరాలనుంచి రైతులు చెల్లించవలసిన శిస్తు బకాయి లన్నిటినీ ఎస్టేట్ల అధికారులు ఈ ఏడాది ఒక్కసారిగా నిర్బంధంగా వసూలు చేస్తున్నట్లు నిన్న ఈ తాలూకాలో పర్యటించిన సందర్భంలో తెలిసి ఆశ్చర్యపోయాను ముఖ్యంగా నరసింగుబిల్లి, సుర్ళపాడు నగరంపల్లి గ్రామాలలో ఏడేళ్ళ బకాయి ఒకేసారి చెల్లించాలని నిర్బంధ పెడుతున్నట్లు నాకు తెలిసింది. రైతుల తాహతును గమనించకుండా నరసింగుబిల్లి, సుర్ళపాడు గ్రామాలలో కొందరిని అరెస్టు చేసినట్లుకూడా తెలిసింది ఇందువల్ల రైతులలో తీవ్రమైన అశాంతి కలిగి పరిస్థితి ఉద్రిక్తంగా వుంది

“టెక్కలి తాలూకాలోని కొన్ని గ్రామాలలో కాలమాన పరిస్థితి ప్రతికూలమై వినాశకరంగా వుంది వరుసగా పంటలు పండడంలేదు ఈ గ్రామాలకు 1362 వ ఫసలీకి శిస్తు రెమిషన్ యివ్వవలెనని కూడా మేము ప్రభుత్వానికి నివేదించాము. ఈ పరిస్థితిలో రెమిషన్ మాట అటుంచి కాని, వాయిదాలుగా వసూలు చేసే విషయాన్ని గాని యోచించకుండా ఏడేళ్ళ బకాయి ఒకేసారి తెమ్మనడం చాలా అన్యాయం

“దీనికితోడు ప్రభుత్వం వశపరుచుకున్న ఎస్టేట్ల గ్రామాలవారికి, ముఖ్యంగా సీతాపురం రైతులకు 30 ఏళ్ళనుంచి భూమి ఆక్రమణలో వున్నప్పటికీ పట్టాలు ఇచ్చేది లేదని టెక్కలి ఎస్టేటు గ్రేడ్ నేజరు బెదరిస్తున్నట్టు కూడా తెలిసింది. ఇట్టి చట్ట విరుద్ధమైన చర్యలకు అధికారులు పూనుకొంటే అరాజక మేర్పడి విచారకరమైన పరిస్థితులకు దారితీసే ప్రమాదం వుంది స్థానికాధికారులు తమ నిర్బంధాలను, పక్షపాత వైఖరిని విరమించుకొంటేనే సంభవించే చిక్కులన్నిటికీ అధికారులే కాక, ప్రభుత్వం కూడా బాధ్యత వహించవలసి వస్తుంది

“కాబట్టి ఈ ప్రాంత గ్రామాలకు 1362 వ ఫసలీ శిస్తు రెమిషన్ యిస్తూ, బకాయిలన్నిటినీ వాయిదాలపై వసూలు చేయాలని స్థానికాధికారులకు ఉత్తరువు పంపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

“బొడ్డపాడు, మెటూరు అక్కుపల్లి బైపల్లి గ్రామాలను కూడా నేను సందర్శించాను. ఇక్కడి ప్రజలు పనులులేక త్రాగడానికి మంచినీరు కూడా దొరక్క అవస్థలు పడుతున్నారు. పనుల కోసం కొందరు బెంగాల్, అస్సాం రాష్ట్రాలకు వలసపోతున్నారు కూడా ఎక్కువ మందికి భూమి, ఇరవై సెంట్ల ఇసుక భూమికి మించి లేదు. వారందరికీ కూడా పూర్తి రెమిషన్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను”

సేలం జిల్లాలోని తెలుగు ప్రాంతాలు

ఆంధ్రరాష్ట్రంలో చేర్పించడానికి 35 మందితో కమిటీ నియామకం

హోసూరు జనవరి 30—జనవరి 28 వ తేదీని ముద్దగానపల్లి గ్రామంలో శ్రీ [illegible] పేర్నపల్లి శ్రీ మునిరెడ్డిగారి అధ్యక్షతను సభ జరిగింది. హోసూరు తాలూకా నలుమూలలనుంచి వందమందికి పైగా ప్రతినిధులువచ్చి సభా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫజల్ ఆలీ కమిటీ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు సేలం జిల్లాలోని తెలుగు ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో లీనం చెయ్యవలసిందిగా కోరుతూ నివేదికలను సమర్పించడానికి ఒక తీర్మానం చేశారు ఈ విషయమై ప్రజలలో విరివిగా ప్రచారం చెయ్యడానికి త్వరలో ఒక మహాసభ జరపడానికి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంతోను, నాయకులతోను సంప్రదించడానికి శ్రీ యం మునిరెడ్డి (ఎం ఎల్ ఎ) గారి అధ్యక్షతన 35 మందిసభ్యులతో ఒక కమిటీని నియమించారు మరి కొంతమందిని సభ్యులుగా చేర్చుకోడానికి అధ్యక్షునికి అధికార మివ్వబడింది

హోసూరులో జిల్లా కేంద్రం

హోసూరును నూతన జిల్లా కేంద్రంగా చేయడానికి ఆంధ్ర మంత్రులు, నాయకులు హామీ యిచ్చారని సభలో శ్రీ మునిరెడ్డి (యం యల్. ఏ) గారు చెప్పారు ఆంధ్ర ప్రభుత్వంతో, నాయకులతో రాయబారం జరపాలని, హోసూరు నూతన జిల్లా కేంద్రంగా చేయాలని ప్రజలలో విరివిగా ప్రచారం సాగించవలెనని తీర్మానింపబడింది

ప్రజలను వంచించి ధనం అపహరిస్తున్న ఆరోపణపై యువకుని అరెస్టు

నెల్లూరు, జనవరి 29—కొన్ని రోజులుగా తాను డాక్టర్ నని, జిల్లా వైద్య శాఖాధికారి మిత్రుడనని చెప్పుకుంటూ అమాయక ప్రజలను మోసగించి, డబ్బు గుంజుతున్న కావలిపాడు [illegible] సుబ్బారావు (వయస్సు 23 సంవత్సరాలు) అనే [illegible] హెడ్ కానిస్టేబిల్ శ్రీ యస్ గోపాలరావుగారు 24 వ తేదీన అరెస్టు చేశారు ప్రస్తుతం సుబ్బారావు రిమాండులో వుంచబడ్డాడు (మ వి)

నూతన ప్రాథమిక విద్యా విధానం

పరిశీలనకు అనధికార కమిటీ సభ్యుల పేర్లు త్వరలో ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 1— ఆంధ్ర రాష్ట్రంలోని [illegible] సంపత్తిని [illegible] ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు [illegible] తెలిపారు

పత్రికల శాఖకు ప్రత్యేకంగా ఒక డైరెక్టర్‌ను నియమించే విషయమై ప్రభుత్వం యింకా ఎట్టి నిర్ణయం చేయలేదని ఆయన తెలిపారు.

నూతన ప్రాథమిక విద్యా విధాన పరిశీలనకు నియమించబడే అనధికార కమిటీ సభ్యులపేరు త్వరలో ప్రకటింపబడగలవని కూడా ఆయన చెప్పారు

మంత్రులు శ్రీ యన్ బి పి పట్టాభిరామారావు, శ్రీ కోటిరెడ్డి గార్లు, చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డి, సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ టి గోపీచంద్, ఇతర శాఖల కార్యదర్శులు పత్రికా సమావేశానికి హాజరయ్యారు.

“మద్య నిషేధం రద్దును కాంగ్రెసువారు కోరరాదు”

—శ్రీ గోపాలరెడ్డిగారి హెచ్చరిక

ఇచ్ఛాపురం జనవరి 27— “మద్య నిషేధాన్ని రద్దుచెయ్యడానికి నేను వ్యతిరేకిని కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యనిషేధం రద్దుకు సమ్మతింపడం బొత్తిగా తగనిపని” అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేటి సాయంత్రం ఇచ్ఛాపురం రహదారీ బంగళావద్ద జరిగిన బహిరంగ సభలో చెప్పారు

ఆయన తన ఉపన్యాసంలో యింకా ఇలా తెలియజేశారు.

“విద్రోహశక్తులు విపరీతంగా విజృంభించినచో, ఆసేతుహిమాచలం భరింపరాని బాధలకులోను కావలసి వస్తుంది తొమ్మిది శతాబ్దాలు ముస్లిం పాలకుల వల్ల 170 ఏళ్ళ శ్వేతజాతుల పాలన వల్ల అనుభవించిన దాస్యత్వం బాధలు సమూలంగా తొలగించాలంటే కాంగ్రెసుపై గల నివురు తొలగించి అగ్నిని ప్రకాశింపజేయ్యాలి నిర్విఘ్నంగా కాంగ్రెసు వాదులలో లోపాలు వుంటే వాటిని విమర్శించవచ్చునని, సంఘ సరిదిద్దవచ్చునని, కాని, మన ఉనికికే ముప్పు తెచ్చే సంఘ విద్రోహులకు దేశాన్ని అప్పగించడం తుచ్ఛ అవివేకం

“ఆకలి బాధలు, ఆకర్షణలు లేక [illegible] గొడుగుల వంటి చౌకబారు పార్టీల ప్రభావాలకు ప్రజలు లోను కాకుండా కాంగ్రెసు సాధించిన విజయాలను, నిర్వహించిన ప్రజాహిత కార్యాలు పంచవర్షపథకాలు ప్రజలకు తెలియజేస్తుండాలి”

శ్రీయుతులు బెండి కూర్మన్న, టి ఎస్ గుప్త అంధవరపు [illegible], జనాబ్ బాబుకుద్దీన్, తమ్మినేని చిరంజీవిరావు, కుమారస్వామి గార్లు శ్రీ గోపాలరెడ్డి గారిని [illegible]లో కలుసుకొని యింటకు తీసుకు వచ్చారు.

పట్టణ కాంగ్రెస్, తదితర సంస్థలు తరపున సమర్పించిన మెమొరాండములకు శ్రీ గోపాలరెడ్డి గారు సమాధానమిస్తూ ఇలా అన్నారు

“కార్పణ్యం, మాంద్యం, నిస్సత్తువ [illegible] ధైర్యంగా ప్రజల హృదయ పోయి వారికిగల కష్టనష్టములు విని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి కాంగ్రెస్ సేవకులు పని చెయ్యాలి

“మద్యనిషేధ నిర్మూలనకు నేను వ్యతిరేకిని కాంగ్రెసువారు కాంగ్రెసు ప్రభుత్వాన్ని ముఖ్యంగా మద్యనిషేధం రద్దును ఆమోదించడం బొత్తిగా తగనిపని

“అనుభవజ్ఞులను పెద్దల దీర్ఘాలోచన ఫలితంగా రూపొందించిన నూతన ప్రాథమిక విద్యాపథకాన్ని ఒకటి, రెండు సంవత్సరాలపాటు అయినా అమలు కాకుండా, దాని ఫలితాలు చూడకుండా రద్దు చేయమనడం తప్పు అన్నారు. [illegible] ప్రస్తుత విధానం కంటే నూతన విధానం మేలేమో”

శ్రీ కుమారస్వామి గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

అల్లోపతీ, ఆయుర్వేద వైద్య విధానాల సమ్మేళనం

యల్. ఐ. యం. వైజ్ఞానిక సభలో కెప్టెన్ శ్రీనివాసమూర్తిగారి సూచనలు

విజయవాడ, ఫిబ్రవరి 1 – ఆయుర్వేదం అభ్యసించే వారికి కొంత ఆధునిక వైద్యవిజ్ఞానం, అల్లోపతి వైద్యం అభ్యసించే వారికి కొంత ఆయుర్వేద పరిజ్ఞానం అలవడే విధంగా శిక్షణ యిచ్చే ఏర్పాట్లు మన వైద్య కళాశాలల్లో చేయబడాలని, ఇందుకోసం ఆయుర్వేద, అల్లోపతి వైద్య విధానాలు రెండూ ఒకేచోట బోధించే ఏర్పాట్లు చేయవలెనని నిన్న యిచ్చట యల్ ఐ యం మహాసభ సందర్భంలో జరిగిన వైజ్ఞానిక సభకు అధ్యక్షత వహిస్తూ వైద్యరత్న కెప్టెన్ జి శ్రీనివాసమూర్తి (బి ఏ బి యల్ యం బి అండ్ సి యం) గారు సూచించారు

ఆయన తన అధ్యక్షోపన్యాసంలో యిలా చెప్పారు.

“విజ్ఞానఖని, విద్యావిశారదుడు, [illegible], కరుణాపూరుడు, ధైర్యవంతుడు, కృపాళువు. శుశ్రూషకుడు అయిన వాడే వైద్యుడు అని మన పూర్వులు ప్రవచించారు

“అదే విధంగా డాక్టర్ ఆర్ డబ్ల్యు విల్సన్ అనే పాశ్చాత్య రచయిత ఒకరు భావికాల వైద్యుని లక్షణాలను పరిశీలించాడు నవీన శాస్త్రీయ దృక్పథం మూర్తీభవించినవాడుగాగాని, పరిశోధనా రహస్యాలన్నీ తెలిసినవాడుగా గాని, రసాయన,పదార్థ విజ్ఞానశాస్త్రాలను మథించి మానవ జీవిత రహస్యాలు వెలికి తీయాలనే లక్ష్యం కలవాడుగా గాని వుండనక్కరలేదని మానవత్వంపట్ల విశ్వాసం, మానవ స్వభావ లక్షణాలను సాధ్యమైనంత హెచ్చుగా తెలుసుకున్నవాడు, సంస్కారం కలవాడు, ధీయుతుడు, ఆర్ద్ర హృదయుడు, విజ్ఞానశాస్త్రాల అధ్యయనంతో పాటు కళా ప్రియుడు కూడా అయినవాడుగా వుండాలని పేర్కొన్నాడు

ప్రాచీనులు, ఆధునికులు చెప్పిన పై రెండు నిర్వచనాలకు సరిపోయేవ్యక్తి మనం లక్షించే శ్రేయో రాజ్యంలో ఉత్తమ వైద్యుడుగా రాణిస్తాడు

“శాస్త్రీయ విజ్ఞానంతోడు, సేవాపరాయణతను కూడా బోధించే వైద్య సానుభూతి, సామర్థ్యాలతో కూడిన వైద్య విద్య, దయ సహాయం వైద్య విద్యకు, వైద్యానికి పుష్టి నిచ్చే వైద్య పరిశోధన— ఈ మూడు లక్ష్యాలతో సమన్వయించిన వైద్యమే మన శ్రేయో రాజ్యంలో వైద్య సేవకు మూలం కావాలి

“ప్రస్తుతం అల్లోపతి ఆయుర్వేదాలను బోధించే మన వైద్య విద్యా కేంద్రాలలో కట్టుబద్ధమైన పరిశోధనలు సాగించే అవకాశాలు తక్కువగా వున్నాయి

“నోక్ కమిటీ కూడా తన నివేదికలో ఈ విషయం సూచించింది ఇటీవల కొన్ని సంవత్సరాలుగా అల్లోపతి కళాశాలలో కొంత అభివృద్ధి కల్పించినా ఆయుర్వేద బోధనా సంస్థల పరిస్థితి యథాప్రకారంగానే వుంది

“మన తాలూకా ఆసుపత్రులలోను జిల్లా ఆసుపత్రులలోను [illegible] సంబంధించిన సాధనసామగ్రి కావలసినంత వుంది కాని అవి ఉపయోగపడకుండా వృథా అయిపోతున్నది మన పరిశోధనా సంస్థలు కళాశాలలకు, ఆసుపత్రులకు దూరంగా, సంబంధంలేకుండా వున్నాయి అలావుండడం తప్పని నా అభిప్రాయం ఆసుపత్రులు, కళాశాలలు పరిశోధనాగారాలు పరస్పరం సహాయభూతంగా వుండాలి రోగులకు ఉత్తమమైన వైద్య సహాయం లభించడానికి ఇది అవసరం

“మన ప్రజలందరి ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడానికి, వైద్య సహాయం చేయడానికి వేలాదిగా సుశిక్షితులైన డాక్టరు ఆరోగ్య నిపుణులు [illegible] ముఖ్యంగా గ్రామాలలో సేవ చేయడానికి సిద్ధపడేవారు కావాలి ఇందుకోసం కొత్తగా వైద్య కళాశాలలు, పాఠశాలలు, ఇతర శిక్షణ శాలలు నెలకొల్పడానికి యోచిస్తున్నారు. కాని ఆర్థిక శక్తిని పట్టి ఈ పథకాలతో పచ్చని ఫలితాలు సాధించాలంటే [illegible] పరికరాలుగల మన తాలూకా, జిల్లా ఆసుపత్రులలో వైద్య విద్యాబోధనకు ఏర్పాట్లు చేయబడాలని నేను అభిప్రాయపడుతున్నాను పూర్వం తంజావూరులోని అల్లోపతి పాఠశాల ఇలాగే ఏర్పాటు చేయబడింది ఇటీవలచోట శిక్షణ పొందడానికి ఆయాజిల్లా, తాలూకాలకు చెందిన కొద్దిమంది విద్యార్థులను ఎంచుకోవాలి ఆ విద్యార్థులు శిక్షణ పూర్తి అయిన పిమ్మట తమ తమ ప్రాంతాలలోనే ఏడు నుంచి పదేళ్ళ వరకు పనిచేసే షరతుపై విద్యార్థి వేతనాలు ఇవ్వాలి అలా చేస్తే కళాశాలల్లో సీట్ల కోసం [illegible] తల్లిదండ్రులు స్వల్ప వ్యయంతో సులభంగా తమ బిడ్డలకు దగ్గరలో వున్న పట్టణాలలో విద్యా వసతులు ఏర్పాటు చేసుకోగలుగుతారు ఇలాంటి పాఠశాలలకు అవసరపు ఖర్చు సాలీనా రు 50 000 లకు మించదు కూడా ఇట్టి పాఠశాలల్లో శిక్షణ పొందిన వారి సామర్థ్యాన్ని శంకించవలసినది లేదని పూర్వపు తంజావూరు పాఠశాల అనుభవం నిరూపిస్తున్నది ఈ సూచనను గొప్పవారమనుకునే వారు కొందరు పరిహసించవచ్చు కాని, దానిని పరిశీలించాలని ప్రజలకు, శాసన సభ్యులకు, ప్రభుత్వానికీ నా విజ్ఞప్తి

“ఈ సందర్భంలో మరొక సూచన కూడా చేయదలచుకున్నాను వైద్య విద్యను సహాయాన్ని పరిశోధనను ఇతోధికంగా అభివృద్ధి చేయడానికి గాను ప్రస్తుతం దేశీయ, పాశ్చాత్య వైద్య విధానాలను బోధించే సంస్థలలోని సకల సౌకర్యాలు ఉభయ వర్గాల విద్యార్థులకు అందుబాటులో వుంచాలి ప్రస్తుతం దేశీయ పాశ్చాత్య వైద్య విధానాల బోధనా సంస్థలు, ఆసుపత్రులు, పరిశోధనా గారాలు పరస్పరం సంబంధం లేకుండా వేరువేరుగా పనిచేస్తున్నవి ఆగాకూడదు. అల్లోపతి వైద్య కళాశాలలోని ఆధారాలు, సాధన సౌకర్యాలు ఆయుర్వేద విద్యార్థులకు ఉపయోగపడేట్లుగా చేసి ఆయుర్వేదంతోపాటుగా కొంత అల్లోపతి వైద్య పరిజ్ఞానం కూడా కలిగించాలి అలాగే అల్లోపతి విద్యార్థులకు కొంత ఆయుర్వేద పరిజ్ఞానం కూడా కలిగేటట్టు చేయాలి [illegible]

కర్నూలులో సంక్షిప్త లేఖకుల సంఘం

స్థాపనకు నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 1—ఆంధ్ర ప్రభుత్వపు శాఖలలో నియమింపబడిన షార్టుహాండ్ రైటర్లు ఇటీవల ఇచ్చట సమావేశమై ఒక సంఘాన్ని స్థాపించుకోవాలని తీర్మానించారు ఈ సంఘపు నియమావళిని రూపొందించడానికి ఒక ఉపకమిటీ నియమించబడింది ఈ సంఘం పేర్కొన్న సూచనలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది

అసిస్టెంట్ షార్టుహాండ్ రైటర్ల కొరత దృష్ట్యా లోయర్ గ్రేడ్ షార్టుహాండు రైటర్లకు ప్రత్యేకంగా యిస్తున్న జీతాలను మరొక ఏళ్ళ పాటు యివ్వాలి

పస్తుతం ప్రభుత్వపు శాఖల కార్యాలయాల్లో వున్న ఇంగ్లీషు షార్టుహాండులో హైస్పీడ్ పరీక్షలను నిర్వహించాలి

తెలుగు షార్టుహాండు, టైపురైటింగ్ విధానాలను అభివృద్ధి పరచడానికి తీసుకోవలసిన చర్యలగురించి పరిశీలించే నిమిత్తం షార్టుహాండు, టైపురైటింగ్ సంస్థల శిక్షణ శాలల అధిపతులు తదితర వ్యక్తులతో కూడిన ఒక నిపుణుల కమిటీని నియమించాలి

తెలుగు షార్టుహాండులో హైస్పీడ్ పరీక్షలను ఆంధ్రప్రభుత్వం నిర్వహించాలి

ఈ సూచనలను అమలు పరచడానికి తగు చర్యలను తీసుకొనే నిమిత్తం చీఫ్ రిపోర్టర్ శ్రీ కె రాఘవాచారిగారికి అధికారం యివ్వబడింది

కర్నూలు ట్రెయినింగ్ కాలేజీ భవితవ్యం

ఆంధ్ర ముఖ్యమంత్రి వద్దకు స్థానిక ప్రముఖుల రాయబారం

కర్నూలు, జనవరి 31—గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజీని కర్నూలులోనే వుంచాలని కోరుతూ స్థానిక ప్రముఖుల రాయబారవర్గంవారు నేటి మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారిని కలుసుకొని వివరించారు

కర్నూలు డిప్యూటీ కలెక్టరు శ్రీ సి రామానుజులు నాయుడు మాజీ మునిసిపల్ చెయిర్మన్ మహబూబ్ అలీఖాన్ మునిసిపల్ చెయిర్మన్ ఇబ్రాహిం వల్లభాయ్ గార్లు షేక్ మహమ్మద్ నిజామీ, శ్రీ బి గిడ్డయ్యశెట్టి మిస్టర్ అష్రఫ్ హుస్సేన్ ఖాన్ ప్రభృతులతో కూడివున్న ఈ రాయబారవర్గం వారు ముఖ్యమంత్రికి ఒక మెమొరాండాన్ని అందజేస్తూ గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజీని కర్నూలునుంచి మరొక జిల్లాకు తరలించవలెనని పుకారుగా వున్నదని, ఈ కాలేజీని ఇక్కడనే వుంచగలమన్న వాగ్దానాన్ని ప్రభుత్వం చేసిన మీదట స్థానిక అంజుమన్ ఇస్లామియా వారు త్వరగా తగిన భవనాన్ని కట్టించారని, ఆ వాగ్దానాన్ని కాదని ఇప్పుడు కాలేజిని తరలించ దలచడం తగదని, ఇలా చేయడంవల్ల విద్యా విషయంలో వెనుకబడివున్న ఈ ప్రాంతానికి ఎంతో నష్టం కలుగుతుందని నివేదించినట్లు తెలుస్తున్నది

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు వీరు చెప్పింది శ్రద్ధగా విని విషయాన్ని పరిశీలింపజేయగలనని చెప్పినట్లు తెలుస్తున్నది. (మ వి)

కర్నూలులో గాంధీ వర్ధంతి

కర్నూలు, జనవరి 31—మహాత్మా గాంధీ ఆరవ వర్ధంతి స్థానిక కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన నేడిచ్చట జరిగింది మహాత్ముని చిత్రపటం పురవీధులలో ఊరేగించారు ఆ తరువాత గాంధీ పార్కులో జరిగిన బహిరంగ సభలో శ్రీ రామయ్య గారు, శ్రీ కె పి తిమ్మయ్య గారు శ్రీ ఎస్ నాగప్ప గార్లు జాతిపితకు జోహారు అందజేస్తూ మహాత్ముని బోధనలను కార్యరూపంలో పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

మద్రాసు, ఫిబ్రవరి 1—ఆంధ్ర ప్రభుత్వం వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ [illegible] ఇచ్చట నుంచి నాగపూరు వెళ్ళారు

మద్యనిషేధం ఉల్లంఘించేవారిపై సమష్టి జరిమానాలు

విధించాలని కర్నూలు జిల్లా కాంగ్రెసు సూచన

కర్నూలు, ఫిబ్రవరి 1—మద్యనిషేధాన్ని రద్దు చేయరాదని కర్నూలు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం యిచ్చట సమావేశమై తీర్మానించింది. కాంగ్రెసును వ్యతిరేకించే రాజకీయ పక్షాలవారు మద్యనిషేధానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ, చట్టాలను ఉల్లంఘించవలసిందిగా ప్రజలను ప్రోత్సహించడమే మద్యనిషేధం విఫలం కావడానికి కారణమని కూడా కమిటీ అభిప్రాయపడింది

మద్యనిషేధ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరిపే నిమిత్తం చట్టం ఉల్లంఘించిన వారిపై సమష్టి జరిమానాలు విధించాలనీ, [illegible] ప్రోత్సహించే వారిని, తయారుచేసే వారిని “డిటెన్యూ” లుగా వుంచాలని, [illegible] ఉపయోగించే బెల్లం, ఇతర సామాగ్రి ద్రవ్యాల అమ్మకాలను కంట్రోలు చేయాలని, మద్యనిషేధ ప్రచారం కొనసాగించడానికి దేశభక్తులైన కాంగ్రెసు కార్యకర్తలను నియమించాలని మద్యనిషేధ సిబ్బందిని పూర్తిగా రద్దుచేసి ఆ పని పోలీసు శాఖకు అప్పగించాలని [illegible] లైసెన్సులు యివ్వరాదని తీర్మానంలో సూచించారు

తుంగభద్ర రిజర్వాయరు నీటిని [illegible] కె సి కాలువ ప్రాంతానికి ఇచ్చి మిగిలి వుంటే ఇతర ప్రాంతాలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు [illegible] రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరారు

భూముల [illegible] ప్రభుత్వానికి సలహాలు యిచ్చే నిమిత్తం శ్రీ [illegible] వెంకటసుబ్బయ్య, [illegible], వి రంగారెడ్డి, డి చెన్నయ్య, యల్ కంఠారెడ్డి, వి [illegible] వెంకటసుబ్బయ్య గార్లతో ఒక కమిటీని వేశారు

[illegible] అంజనేయ స్వామిగారు బహుమతులు [illegible] ‘[illegible]’ అనే నాటకాన్ని ప్రదర్శించారు తరువాత ‘మైరావణ చరిత్ర’ తోలుబొమ్మలాటతో మూడవరోజు కాలక్షేపం ముగిసింది.

[illegible] సభాధ్యక్షులు శ్రీ [illegible] వందనములతో సభ ముగిసింది

అనంతరం [illegible] పంచాయతీ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ [illegible]

రేడియో

(ఫిబ్రవరి 4 గురువారం)

విజయవాడ 357 1 మీటర్లలో ఉ॥ 6.55 ప్రారంభం. 7.0 (తె వా), 7.15 మ్యూజాను విపలె. 7 30 మ్యూజాను వలె, 8-0 ఆం. వా॥ మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - హిందీ పాఠం, [illegible] నేటి సమాచారములు—(ప), [illegible] 1.0 మ్యూజాను విపలె, 1 30 [illegible], 1 40 హిం. తె వా, 2.0 మ్యూజాను విపలె 2 15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం 4 0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు [illegible] సా॥ 5.30 ఎస్ బాలాంబ (గా, 6.0 సంగీత శిక్షణ, 6 15 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6.20 (కి), 6.30 గ్రామస్థుల కార్యక్రమం –[illegible] కీర్తన, విశేషాలేమిటి? వ్యవసాయగోష్ఠి – కామినేని వెంకయ్య [illegible] పాటలు, ధరలు, వాతావరణం, 7.0 తె వా, 7.15 గ్రామస్థుల కార్యక్రమ-గీతావళి ఎమ్ మనోమోహిని. 7.30 (కి), 7.45 కాలచక్రము-వార్తావిమర్శ మల్లెల శ్రీరామమూర్తి. 8.0 [illegible] 8.50 ఎస్ బాలాంబ (గా, 9.0 (ఆం వా), 9.15 గీతావళి ఎమ్ మనోమోహిని (గా), 9.30 ప్రసారం సమాప్తి

మద్రాసు ఏ 211.8 మీటర్లలో ఉ॥ 6.55 ప్రారంభం 7.0 వాద్యసమ్మేళనం. 7.30 కె కె శాంతకుమారి (గా), 8.0 ఆం. వా మ॥ 1 30 (కి), 1.40 (హిం. వా), 1.50 (కి) 4 30 (కి), సా॥ 5.30 వేణుగోపాలశెట్టి (ముఖవీణ). 6.0 ఆం వా –స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు ఆం॥ 6.15 సీతాలక్ష్మి నరసింహన్. 7.0 నిలయ విద్వాంసులు (కా), 8.14 రాగం, తానం, పల్లవి–మహారాజపురం విశ్వనాథయ్యర్, 9.0 ఆం వా), 9.15 ప్రసంగం (ఆం), 9.30 (కి), 10 0 కి, 10.30 ప్రసార సమాప్తి

మద్రాసు బి 270 8 మీటర్లలో ఉ॥ 7.0 తె వా, 7.15 వాతావరణ సూచన. మ॥ 12 0 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం, 1 0 (కి), 1.30 (ఆం వా), 1.40 (కి), 1 50 (తె వా), 2.0 నిలయ విద్వాంసులు (కి); 2 15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం, 4 0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం, సా॥ 6.15 (కి), 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.0 తె వా, 7 15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 [illegible] కన్నడ ప్రసంగం, సరస్వతి చెన్నకేశవన్ 7.45 (కి), 9.30 కె ఎస్ కృష్ణన్ (గా), 10.0 (కి), 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ 411 0 మీటర్లలో ఉ॥

(మిగతా 6 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

6.55 (కి), 7.0 (తె వా), 7.15 తె అంజనేయులు (వీ), 7-45 రఘువీర్ సింగ్ భ[illegible] 8.0 ఆం హిం వా, 8.30 పద్మాకర్ బువా హరిదాస్ (భ), 8 45 అబ్దుల్ కరీమ్ ఖా మ॥ 12.30 (కి) 1 0 (కి), 1 50 (తె వా), సా॥ 5 30 ఫోక్ [illegible] తి వా, 5.45 రఘువీర్ సింగ్ (భ) 6 0 ‘పారిశ్రామిక కార్యక్రమం’ ఉ 6 30 కి, 6.40 స్థానిక ప్రకటనలు 6.45 గ్రామసీమ– ప్రసంగం, 7 0 (తె వా), 7.15 గ్రామసీమ—గీతాపారాయణము [illegible] పశ్యాసమాహారము, ఎస్ సుబ్బారావు, విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం వాతావరణం, 8.0 ప్రసంగం (హిం), 8 15 అబ్దుల్ కరీమ్ ఖా, 8 30 [illegible] బువా హరిదాస్ (భ) 8 45 ఫోక్ [illegible] (తి వా, 9.0 ఆం హిం వా), 9 30 [illegible] నాటిక – రచన కాటుకూరి [illegible]శర్మ, 10.0 తె ఆంజనేయులు (వీ), 10 30 ప్రసార సమాప్తి

పయోరియా
మీ దంతములు ఎంత తెల్లగానున్నప్పటికి వాటికిరోగముగలుగ జేయును
ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టుతో రోజుకు రెండు సార్లు మీ దంతములను శుభ్రపరచుకొని మీ చిగుళ్లను మర్దనముజేసి మిమ్ములను మీరు కాపాడుకొనండి
పయోరియాను రానివ్వకండి
ఫోర్‌హాన్స్

ఆ దగ్గును అణచండి-ఆ గొంతుపుండుకు ఉపశమనం కలిగించి మాన్పండి రొమ్ము, శ్వాసకోశ బాధలను వెంటనే తొలగించండి

పెప్స్ సేవించండి
PEPS
జగద్విఖ్యాతి గాంచిన గొంతు, రొమ్ము బిళ్లలు
మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి
పెప్స్ బిళ్లలు గొంతు, రొమ్ము బాధోపశమన, [illegible] సారములు కలవి మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరిఅయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశంలోనికి కొనిపోబడుతాయి ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలకు చేరుకుంటాయి అందుకే పెప్స్ అంతశక్తివంతమై జగద్విఖ్యాతి గాంచినవి పెప్స్ దగ్గులను అణిచివేస్తాయి గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి కఫమును కోసివేసి శ్వాసబాధను పోగొట్టుతాయి ఇన్‌ఫ్లుయెంజా బ్రాంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి



పోల్ ఏజంట్లు - దాదా అండ్ కంపెనీ, జి టి మద్రాసు

'పాలుడ్రిన్'
మలేరియాను తరిమివేయును
ICI
ICP 181

జీవనార్థం సహాయాపేక్ష

కేసికందుడు చిన్నిచేతులుజాపి వ్యక్తపరిచే సహాయాపేక్షను ఏతల్లీ విరసించలేదు ఈ ప్రపంచం ప్రతిశిశువుకు జన్మహక్కు కనుక, దానిలో సర్వోత్తమమైనవన్నీ తన శిశువుకు లభింపజేయుటకు తల్లి పాటుపడుతుంది తమ బిడ్డలు ఎదిగినప్పుడు వారు-ప్రస్తుతం మనం పాటుపడి నిర్మిస్తున్న మహత్తర నవభారతదేశంలో సకలైశ్వర్య సంపదలతో వర్ధిల్లగలరనే తల్లులందరూ ఆశిస్తారు.

మీ సౌకర్యం, మీ బిడ్డల సౌకర్యంకోసం సొమ్మును పొదుపుచేసి పెట్టుబడి పెట్టండి
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లలో
ఫలించినప్పుడు అవి మీ సొమ్ముపైన అదనంగా 50 పర్సెంటు అధికాదాయం చేకూర్చగలవు ఈ 50 పర్సెంటు అదనపులాభంపై పన్నులేదు ఇది మీ మొత్తం ఆదాయంపై ఆదాయపుపన్ను లెక్క నిర్ణయించబడునప్పుడు లెక్కలోనికి రాదు.

అతని భావికి సోపానాలు నిర్మించండి
ఇండియా ఐశ్వర్యాభివృద్ధి ప్రణాళికకు తోడ్పడండి
ఇంకా ఇతర వివరాలకు, మరియు/లేక ఈ పెట్టుబడులను గురించిన నిబంధనల నిమిత్తం నేషనల్ సేవింగ్స్ కమిషనర్ పేరట గార్డన్ కాజిల్ సిమ్లా 3 విలాసానికి, లేక మీ రాష్ట్రంలోని రీజనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసరుకు వ్రాయండి
AC 510-T6

ఇండియాలో ఫిలిం పరిశ్రమ అభివృద్ధి

ప్రభుత్వ ధర్మాన్ని గురించి శ్రీ వాసన్ ఉద్బోధ

కలకత్తా జనవరి 31—

దేశంలో అతి ప్రధానమైన సినిమా పరిశ్రమను ప్రభుత్వం సానుభూతితోను శ్రద్ధతోను ప్రోత్సహించవలసి వున్నదని నేడు ఇండియా ఫిలిం ఫెడరేషన్ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ సదరు ఫెడరేషన్ కొత్త అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎస్ వాసన్ విజ్ఞప్తి చేశారు

సినిమాపరిశ్రమ అభివృద్ధికి ఆటంకంగా వున్నది ఒక్క వినోదపు పన్ను మాత్రమే కాదని, ప్రభుత్వం విధానం స్పష్టంగా లేకపోవడం ఈ పరిశ్రమ అనేక అధికారిశాఖల పెత్తనానికి లోబడవలసివుండడం రాష్ట్రప్రభుత్వాల అయోమయ వైఖరి ఇవన్నీకూడా ఈ పరిశ్రమ పురోగతిని అరికడుతున్నాయని శ్రీ వాసన్ అన్నారు

ఈ విషయాలన్నింటినీ చర్చించడానికి ప్రభుత్వ ప్రతినిధులు, సినిమాపరిశ్రమ ప్రతినిధుల సంయుక్త సమావేశం జరపవలసిన సమయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఫిల్ము శాఖామంత్రి డాక్టర్ కేస్కర్ ఈ పరిశ్రమపట్ల సానుభూతితో వున్న సంగతి తనకు తెలుసునని, అందువల్ల ఉభయ పక్షాలు కలుసుకొని సంప్రతించడంవల్ల పరిశ్రమాభివృద్ధికి ఎంతో మేలు కలుగగలదని ఆయన అన్నారు. పరస్పర సంప్రదింపులవల్ల ఒకరి కష్టాల నొకరు బాగా అర్థం చేసుకోవచ్చునని, దానివల్ల పరిశ్రమకు ప్రోత్సాహం కలుగుతుందని అన్నారు

ఫిల్ము పరిశ్రమ చాల కిష్ట పరిస్థితిలో వున్న సమయంలో ప్రజలలో ఆందోళన చేసే స్వభావంగల ఒక భాగం విషయ పరిజ్ఞానం లేకుండా ఈ పరిశ్రమను విమర్శిస్తున్నారని, అది చాల శోచనీయమని ఆయన అన్నారు.

ఈ నాటివరకు ప్రచారం కోసం సినిమా ఉపయోగించుకోబడడం లేదని, అందుకు మనమంతా సంతోషించాలని శ్రీ వాసన్ అన్నారు. అయితే, సినిమాలు విజ్ఞానదాయకంగాను, విద్యా ప్రబోధకంగాను వుండాలని కోరుతున్నవారి వుద్దేశం సినిమాలను ప్రచారానికి ఉపయోగించాలనేదేనని, సినిమావాళ్లు ఉపాధ్యాయులుగానో, బోధకులుగానో మారాలనడం అసంగతమని శ్రీ వాసన్ అన్నారు. అవి సినిమావాళ్ళపని కాదన్నారు సినిమాలు వినోదప్రదంగానే వుండగలవన్నారు

సినిమాటోగ్రఫీ (సవరింపు) బిల్లు సందర్భంలో పార్లమెంటులో ఫిలింపరిశ్రమపై చెయ్యబడ్డ అస్పష్టమైన ఆరోపణలను గురించి చెపుతూ ప్రతిఘటించడానికి ఫిలిం పరిశ్రమ ప్రతినిధి ఒక్కడుకూడా లేనిపార్లమెంటులో అటువంటి ఆరోపణలు చెయ్యడం అసంగతం అసమంజసం, అన్యాయమూనని ఆయన విమర్శించారు

ఫిలిం విచారణ సంఘం సిఫారసులను అమలు పరచడానికి తొందరపడడం మంచిది కాదని శ్రీ వాసన్ హెచ్చరించారు. అక్కరలేని, అనవసరమైన సిఫారసులను తొందరగా అమలు జరపడం నిజంగా అవసరమైన వాటిని మూలపడవేయడం తరచు జరుగుతూవుంటుందన్నారు

ఇండియా ఫిలిం ఫెడరేషన్ చరిత్రను గురించి చెపుతూ 1946 నవంబరులో స్వర్గీయ రాజబహదూర్ చునిలాల్ అధ్యక్షత కింద జరిగిన సమావేశం తీర్మానాలు ఎలా వ్యర్థమైనవో, 1949 జూన్ 30 వ తేదీ దేశవ్యాప్తమైన సినిమాల సమ్మె ఎలా విజయప్రదమయిందో, 1950 జనవరి 20 నాటి సమావేశం చేసిన తీర్మానాల ఫలంగా 1951 మే 15 వ తేదీని ఏ విధంగా ఈ ఫెడరేషన్ శ్రీ చందూలాల్ షా ప్రథమ అధ్యక్షుడుగా ఏర్పడిందో శ్రీ వాసన్ వివరించారు గత జనవరిలో శ్రీ బి ఎన్ సర్కార్, ఇప్పుడు తాను ఈ ఫెడరేషన్ కు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డామన్నారు

బ్రహ్మాండమైన పెట్టుబడి మొత్తాలను బట్టి చూచినా, వ్యాపారాన్ని బట్టి చూచినా, ప్రజలపై తన ప్రభావాన్ని బట్టిచూచినా సాంకేతిక నైపుణ్యాన్ని బట్టి చూచినా, ఏ విధంగా చూచినా ఫిలిం పరిశ్రమ దేశంలో ఎంతో ప్రాధాన్యం గలిగివుందని శ్రీ వాసన్ అన్నారు టెలివిజన్, 3 డి, సినిమాస్కోప్ మొదలైన ఎన్నో విషయాలమీద తాము దృష్టిని కేంద్రీకరించవలసి వున్నదని, కాని తమ దృష్టిని స్వల్ప విషయాల మీదికి మళ్లించవలసి వస్తున్నదని ఆయన విచారాన్ని వెలిబుచ్చారు అమెరికా తర్వాత సాంకేతికంగా కాక పోయినా ఉత్పత్తిలో ఇండియా ఫిలిం పరిశ్రమే ప్రపంచంలో కెల్లా పెద్దదని అయితే ఇప్పుడు దీనిని మాంద్యం నిరుద్యోగం మొదలైన ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నాయని 4 సంవత్సరాల క్రితం శ్రీ చునిలాల్ చేసిన ఎనుస్ని నేటికి సత్యంగానే వున్నదని ఆయన పేర్కొన్నారు

ఫిలిం పరిశ్రమ కేవలం ప్రజల పోషణ మీద ఆధారపడివుంటదని, అందువల్ల వారి ఆదరానికి, అనాదరానికికూడా గురిఅవుతూ వుంటుందని, కొన్ని కొన్ని వర్గాల అసూయా, ద్వేషాలు ఈ పరిశ్రమను బాధిస్తూవుంటాయని ఆయన అన్నారు ఫిలిం విచారణ సంఘంకూడా ఈ సత్యాన్ని గుర్తించిందన్నారు

మొట్టమొదట అచ్చు యంత్రం వచ్చినప్పుడు దానిని చూచి సనాతన నైతిక వాదులు కొందరు ఏవిధంగా భయపడ్డారో ఇప్పుడు ఫిల్ములను గురించి కూడా కొందరు అలానే భయపడుతున్నారని, ఫిల్ములు అవినీతిని ప్రోత్సహిస్తాయని విమర్శిస్తున్నారని ఫిల్ము విచారణ సంఘం గుర్తించి వుంది కనిపెట్టబడి అభివృద్ధి చెయ్యబడ్డ కొత్త యంత్రాలు భావ ప్రచారంకోసమే ఎప్పుడూ విమర్శకులకు గురిచేసిపోతున్నారని కూడా ఆ సంఘం పేర్కొని వుంది

సినిమాహాలుల కేవలం వినోదపరిశ్రమ అని, దీనిని ప్రచారంకోసం ఉపయోగించడం అసమంజసమని శ్రీ వాసన్ అన్నారు గత యుద్ధసమయంలో గాంధీజీ యుద్ధంతో మనకు సంబంధం లేదని చెపుతుండగా దానిని పవిత్రయుద్ధంగా చిత్రించి ప్రచారం చెయ్యవలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వం ఫిలిం పరిశ్రమను బలవంతపెట్టిందని అట్టి వారికే లైసెన్సులు ఇచ్చిందని, రష్యాలో కూడా ఇటువంటి విధానమే అవలంబించబడుతుందని, ఇప్పుడు విద్యాబోధక ఫిల్ములను నిర్మించాలని గోలపెడుతున్నవారి వుద్దేశం కూడా ఈ పరిశ్రమను ఆ పరిస్థితికి దింపడమేనని ఆయన అన్నారు సినిమా వాళ్ళు ఉపాధ్యాయులు, బోధకులు కాజాలరన్నారు సినిమాల ద్వారా ప్రజలు ఆశించేది వినోదమే కాని, విద్య కాదన్నారు ఈ విషయాన్ని ఫిలిం విచారణ సంఘం గుర్తించిందన్నారు అయితే ఫిల్ములలో వినోదంతో పాటు విజ్ఞానం కూడా వుంటూనే వుంటుందన్నారు

ఈ పరిశ్రమ విషయంలో రహస్యమైన విషయమేదీ లేదన్నారు కొద్దిమంది అభ్యుదయ నిరోధకులవల్ల ప్రపంచ పురోగమనం ఆగిపోదన్నారు ప్రస్తుతం ప్రజలకు ఆనందాన్ని చేకూర్చే వాటిలో సినిమాయే ప్రధానమయింది కాబట్టి దీన్ని అన్నివిధాలా అభివృద్ధి చెయ్యవలసి వున్నదన్నారు జాతి అభ్యుదయ సాధనలో ఫిల్ముల ప్రాధాన్యతను గుర్తించాలన్నారు

ఫిలిం విచారణ సంఘ నివేదికను చాల జాగ్రత్తగా పరిశీలించవలసి వున్నదని ఆయన అన్నారు ఆ నివేదికను అమలు పరచవలసిందిగా ప్రభుత్వాన్ని తొందర చేస్తే, అందులోని మంచినివిడిచి, అనవసరమైన సిఫారసుల అమలుకు ప్రభుత్వం పూనుకోవచ్చునన్నారు ఏ అభివృద్ధికర చర్య అయినా తీసుకోబడేముందు వినోదపు పన్ను రద్దు చేయబడాలని ఆయన కోరారు

ఫెడరేషన్ కార్యవర్గానికి క్రిందివారు ఎన్నుకోబడారు శ్రీ ఎస్ ఎస్ వాసన్, శ్రీ ఎ రామయ్య శ్రీయుతులు కె సుబ్రహ్మణ్యం బి నాగిరెడ్డి, ఏ వి మెయప్పన్, సి జె షా జైమిని దివాన్ జె బి రూస్తా, ఎమ్ బి బిల్లిమోరియా బి డి బరూవా ఎస్ సి పట్వర్థన్ జె జె పటేల్, సదాశివ జె రా కవి, ఆర్ ఎమ్ పటేల్, మహమ్మదాలీ కరింఆలీ జగత్ నారాయణ్, సి వి దేశాయ్ లాలా హరిశ్చంద్ర, రోషన్‌లాల్ సెహనీ వి పి త్రివేదీ, స ఎస్ గుప్తా బి ఎన్ సర్కార్ ఎమ్ డి ఛటర్జీ, ఎస్ ఎల్ జలన్, ఎన్ ఎన్ ఘోష్, కె ఎల్ ఘటర్జీ, ఎస్ బి మెహతా, సంబుసింగ్

జనవరి 31 వ తేదీని కార్యవర్గం సమావేశమై శ్రీ వాసన్‌ను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Compound CLUB HOUSE, Mount Road Madras.

పార్లమెంటు బడ్జెట్టు సమావేశాలు

19 వ తేదీన రైల్వే బడ్జెట్టు ప్రతిపాదన

న్యూఢిల్లి జనవరి 31—ఇండియా మంత్రివర్గం పార్లమెంటరీ వ్యవహారాల కమిటీ చేసిన తాజా నిర్ణయం ప్రకారం ఈ ఏడాది రైల్వే బడ్జెటు ఫిబ్రవరి 19 వ తేదీన పార్లమెంటులో ప్రతిపాదింపబడుతుంది

హోం మంత్రి డాక్టర్ కట్జూ, న్యాయశాఖా మంత్రి శ్రీ సి సి బిశ్వాస్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా పాల్గొన్న ఈ కమిటీ సమావేశంలో పార్లమెంటు సమావేశాల ఫిబ్రవరి కార్యక్రమాన్ని నిర్ణయించినట్లు తెలుస్తున్నది

పార్లమెంటుకు ప్రెసిడెంటు ప్రారంభోపన్యాసం పై ఫిబ్రవరి 17 18 తేదీలలో చర్చ జరుగుతుంది చర్చకు ఇంకా అవకాశాలు కావాలని కోరినప్పుడు కొన్ని రోజులను కేటాయించవలెనట

ఫిబ్రవరి 17 వ తేదిన జనరల్ బడ్జెటును ప్రతిపాదించడమే కాక అధికారం బిల్లు చర్చకు నాలుగురోజులు మాత్రమే అవకాశం వుంటుంది ఫిబ్రవరి 16 22, 23, 24 తేదీలలో కింది బిల్లులపై చర్చ జరుగవచ్చునట

"సి" తరగతి రాష్ట్రాలబిల్లు, ప్రెసిడెంటు జారీచేసిన ఆర్డినెన్సులను చట్టాలు చేయడం, ఇవికాక కనీసవేతనాలచట్టం సవరణ బిల్లు, హైకోర్టు జడ్జీలబిల్లు మొదలగునవి కూడా చర్చకు రావడం సంభవమని తెలుస్తున్నది

జానపద నర్తకులకు బహుమతులు

న్యూఢిల్లీ జనవరి 31—రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో ఢిల్లీకి వచ్చి గత వారం రోజులనుంచీ యిక్కడనే వుంటున్న జానపద నర్తకులకు నేడు ప్రధాని పండిట్ నెహ్రూ పతకాలను, షీల్డును బహూకరించారు భారత జానపదుల నిసర్గ సౌందర్యం ఈ ఉత్సవంలో కొంతవరకు వ్యక్తమయిందని దీనికి హాజరైన వారిలో శ్రీమతి విజయలక్ష్మి శ్రీమతి కమలాదేవి, శ్రీమతి ఇందిరాగాంధి మున్నగువారున్నారు

వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన దళాలలో హిమాచల్ ప్రదేశ్ నుంచివచ్చిన దళం యిచ్చిన నృత్య ప్రదర్శనం ఘనంగా వున్నదని నిర్ణయించబడినందువల్ల ఆదళానికి ప్రధాని నెహ్రూ ఒక షీల్డును, కొన్ని పతకాలను బహూకరించారు ఈ నిర్ణయం చేసిన కమిటీలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రభృతులున్నారు

తమ నృత్య సంగీత సంస్కృతీ సంప్రదాయాలనువారు జాగ్రత్తగా కాపాడుకోవాలని ప్రధాని చేసిన బోధలను ఈ జానపద నర్తకులు అందరు శ్రద్ధగా విన్నారు

మరి అయిదు దళాలుకూడా నృత్యంలో ప్రాగల్భ్యం ప్రదర్శించినట్టు ప్రశంసలు పొందినాయి అవి మధ్యప్రదేశ్ సౌరాష్ట్రం, పంజాబ్‌లోని కులూలోయ బీహార్ మణిపూర్ లనుంచి వచ్చినవి

తలకోటారా గార్డెన్సులో ఈ బహుమతి ప్రదానోత్సవం జరిగింది పండిట్ నెహ్రూ వస్తుండగా జానపద నర్తకులు తమ గుడారాలముందు నిలబడి, చేతులు జోడించి ఆయనకు నమస్కరించారు

హిమాచల్ ప్రదేశ్ దళానికి పండిట్ నెహ్రూ బహూకరించిన షీల్డ్ 51 అంగుళాల పొడుగు, 42 అంగుళాల వెడల్పు వున్నది

అనంతరం ప్రెసిడెంట్ ప్రసాద్ మొఘల్ గార్డెన్స్‌లో వారికి టీ విందు చేశారు

పిల్లలకు నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, జనవరి 30—పండిట్ నెహ్రూ నేడిక్కడ 5,000 మంది పిల్లలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేశభవిష్యత్తు వారి చేతులలోనే వున్నదని ఆడుతూ పాడుతూ పనులు చేసే అలవాటును పిల్లలు నేర్చుకోవాలని అలా చేస్తే ఎక్కువ పని చెయ్యగలుగుతారని ఉద్బోధించారు

జీవితంలో కళల స్థానం

చెన్నపురిప్రదర్శనంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం, రాజాజీల వివరణ

మద్రాసు ఫిబ్రవరి 2—దక్షిణ భారత చిత్రకారుల సంఘంవారు మ్యూజియమ్ సెంటినరీ హాల్ లో యేర్పాటుచేసిన చిత్రకళా ప్రదర్శనాన్ని ఆంధ్రరాష్ట్రం ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రారంభోత్సవం చేస్తూ సంస్కారులైనవారందరికి చిత్తశాంతి కళలలోనే లభిస్తుందన్నారు

ఈ ఉత్సవానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి గారుకూడా హాజరై విడిపోయిన తర్వాత శ్రీ విశ్వనాథంగారిని తిరిగి కలుసుకొన్నందుకు తాను చాలా సంతోషిస్తున్నానని అన్నారు

చీఫ్ జస్టిస్ శ్రీ పి వి రాజమన్నార్, మద్రాసు మంత్రి శ్రీ వి సి పళనిస్వామి గౌండర్, శ్రీ బులుసు సాంబమూర్తిగారు శ్రీ దేవీప్రసాద్ రాయ్ చౌదరీ మున్నగు ప్రముఖులనేకులు హాజరైనారు

శ్రీ రజనీకాంత్ ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమయింది

"ఇంతమంది సంస్కారాదరుల సమక్షంలో ప్రసంగించడానికి నాకు బెదురుగా వున్నది నేను కళారాధనానికి చెందినవాడను కాని చెప్పుకాని నేను చిత్రకారుడినీ, కళా పిపాసను కాదు కళా ప్రయత్నంవల్లనే నేను ఇక్కడకు రావాలని కుతూహలపడ్డాను సంస్కారులైన వారందరికి కళలలోనే చిత్తశాంతి లభిస్తుంది జీవితంలో ఏదో ఒక ముహూర్తంలో ప్రతివ్యక్తి కళలతో తాదాత్మ్యం పొందుతాడు

"కళను ప్రచారసాధనంగా వినియోగించాలని కొందరంటారు చెప్పడంకద్దు అది సరికాదని నా అభిప్రాయం ఆర్థిక సాంఘిక రాజకీయ సిద్ధాంతాలకంటె కళ అతీతమైనది

"జీవిత కోలాహలంలో మనస్సుకుశాంతి కల్పించేది, నేత్రోత్సవం కలిగించేది ఏదో వొకటి వుండాలి చిత్రకారుడు ఆ అవసరాన్ని తీరుస్తాడు వాస్తవ చిత్రాలకాక, తన భావ వ్యక్తీకరణద్వారా వాస్తవ పరిస్థితులలో పరివర్తనం కలిగించే చిత్రాలనుకూడా అతడు రచిస్తాడు అందువల్ల ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చెయ్యడం నాకెంతో సంతోషం కలిగిస్తున్నది

"శ్రీ రాజగోపాలాచారిగారుకూడా ఈ సభకు రావడం ఈ కార్యక్రమానికి పూర్ణత్వం చేకూరింది ఆయనను ప్రసంగించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను"

(మిగతా 7 వ కాలంలో)

ఇండియా రాజ్యాంగం సవరణకు రాష్ట్రప్రభుత్వాలు పంపిన సూచనల ధోరణి

["ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి] న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

ఇండియా రాజ్యాంగంలో భూసంస్కరణలు, వాక్స్వాతంత్ర్యం, విద్యా సంస్థలలో మత విద్యాబోధన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు రిటైర్ జడ్జిలు సుప్రీంకోర్టులో ప్రాక్టీసు చేసుకొనే హక్కు మొదలగు క్లాజులను సవరించాలని కోరుతూ వివిధ రాష్ట్రాలనుంచి ఇండియా ప్రభుత్వానికి సూచనలు వచ్చినట్టు నేడు తెలియవచ్చింది

ఇంతవరకు అస్సాం బీహార్, పశ్చిమ బెంగాల్, ఆంధ్ర, ఉత్తర ప్రదేశ్‌లు మాత్రమే తమ సూచనలను కేంద్రానికి పంపించినవి ఇండియా రాజ్యాంగాన్ని అమలు జరపడంలో ఇంతవరకు కలిగిన అనుభవాల దృష్ట్యా చేయవలసిన రాజ్యాంగ సవరణలను గురించి రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రుల అభిప్రాయాలను ఇండియా ప్రభుత్వం సేకరిస్తున్న సంగతి పాఠకులకు విదితమే

ప్రజలలో కొన్ని వర్గాలు జాతీయ విరుద్ధమైన చర్యలలో పాల్గొంటూ ఇండియా సమైక్యతకు సుస్థిరతకు భంగం కలిగిస్తున్నందున రాజ్యాంగంలోని 19 వ సూత్రాన్ని సవరించాలని అస్సాం ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తున్నది

ఉన్నత న్యాయస్థానాలు "రిట్"లను మంజూరు చేసే అధికారాలను గురించి హైకోర్టు జడ్జిలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటును గురించి బీహార్ ప్రభుత్వం కొన్ని సూచనలు చేసినట్టు చెప్పబడుతున్నది పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చెయిర్మన్ లుగా వుండే వారి వయస్సు పరిమితిని 65 సంవత్సరాలకు పెంచడం ద్వారా రిటైర్డ్ హైకోర్టుజడ్జీలు ఆ పదవులకు నియమింపబడే అవకాశాన్ని కలిగించాలని, రిటైర్డ్ జడ్జీలు సుప్రీంకోర్టులో ప్రాక్టీసు చేసుకొనడానికి కూడా అవకాశం కలిగించాలని కోరినారట

రాజ్యాంగంలోని 179 (బి) 183 (బి) సూత్రం ప్రకారం అసెంబ్లీ స్పీకర్ కౌన్సిల్ చెయిర్మన్ రాజీనామా చేయదలచినప్పుడు, ఆ రాజీనామా పత్రాన్ని డిప్యూటీ స్పీకర్‌కు లేదా డిప్యూటీ చెయిర్మన్ కు అందజేయవలసి వుంటుంది ఈ నలుగురు రాజీనామా పత్రాలను ఇకనుంచి రాష్ట్రాల గవర్నర్‌కు అందజేసే ఏర్పాటు చేయాలన్న సూచన కూడా జరిగిందట

రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఆస్తిని స్వాధీనపరచుకొనడం జరిగినప్పుడు ఇంజంక్షన్ తాత్కాలిక ఇంజంక్షన్లు అనేవి జారీ కారాదని కూడా బీహార్ ప్రభుత్వం కోరుతున్నదట

మత విద్యాబోధన

పూర్తిగా ప్రభుత్వ నిధులతో నిర్వహింపబడే ఏ సంస్థలలోను మత విద్యాబోధ జరగరాదని రాజ్యాంగంలోని 30 వ సూత్రం చెబుతున్నది యూనివర్సిటీలు నిర్వహిస్తున్న సంస్థలలో కూడా మత విద్యాబోధ జరగవచ్చును కాని నిర్బంధం అనేది వుండకూడదు మిషన్ స్కూల్సులో మాత్రం మత విద్యాబోధ జరిగినప్పుడు, అన్ని సంస్థలకు వలెనే ఈ మిషన్ స్కూల్సుకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సమానమైన గ్రాంటులను ఇచ్చితీరాలి ఇందుకు అనుగుణంగా 38 వ సూత్రంలోని 2 వ క్లాజు మినహాయింపు చేయాలని కోరడం జరుగుతున్నది

రాష్ట్ర శాసనసభ లేదా పార్లమెంటు నష్టపరిహారంగా చెల్లించదగిన మొత్తాన్ని నిర్ణయించినప్పుడు దీనిని గురించి కోర్టులలో సవాలు చేసే అవకాశాలు లేకుండా చేయాలన్న సూచన కూడా వచ్చినదట

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా ఇలాంటి సూచనే పంపిందట తాము చేసిన ఎస్టేట స్వాధీన చట్టాన్ని 31 (బి) సూత్రంలోని షెడ్యూల్ లో చేర్చి, దీనిని గురించిన కోర్టు దావాలకు అవకాశం లేకుండా చేయాలని బెంగాల్ ముఖ్యమంత్రి కోరినారట నికరమైన మొత్తాన్ని మించిన భూవసతిని కలిగివున్న వారినుంచి అదనపు భూములను స్వాధీనం చేసుకొనడానికి నష్టపరిహారం చెల్లించాలంటే చాలా డబ్బు కావాలి కనుక 31 (ఎ) సూత్రాన్ని సవరించి న్యాయమైన పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలని కూడా ఆయన కోరినారట

వాక్స్వాతంత్ర్యం

అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటలలోగా మెజిస్ట్రేటు ముందు హాజరుపెట్టాలన్న క్లాజును అమలులో అనేక చిక్కులు కలుగుతున్నవి కనుక హాజరు పెట్టవలసిన గడువు పెంచాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కోరుతున్నదట ఇప్పుడు ఇచ్చిన వాక్స్వాతంత్ర్యం చాలావరకు దుర్వినియోగం జరుగుతున్నందున దానికి కొన్ని పరిమితులు నిర్ణయించాలని కూడా సూచించడం జరిగిందట

అమ్మకం పన్నులు

భూ సంస్కరణలు త్వరితంగా సమగ్రంగాను జరగడానికి అనువుగా 31 వ సూత్రాన్ని సవరించాలని ఆంధ్ర ప్రభుత్వం సూచించిందట భూ సంస్కరణలను గురించి ఏ కోర్టులో రాష్ట్ర ప్రభుత్వాలను సవాలించవచ్చునో ఎవరు జరగాలి కూడా కోరిందట

ప్రభుత్వ సహాయం పొందుతున్న సంస్థలలో మత విద్యాబోధన జరిగేందుకు అవకాశం వున్నా ప్రభుత్వం నిర్వహించే సంస్థలలో ఇలాంటి అవకాశాన్ని 28 వ సూత్రం లేకుండా చేస్తున్నది కనుక ఈ తేడాను తొలగించాలి

రెండు రాష్ట్రాలకు ఉమ్మడి హైకోర్టు వున్నప్పుడు జడ్జిల ట్రాన్స్ఫర్ చేసే సందర్భాలలో ఇండియా ప్రెసిడెంట్ ఆ యా రాష్ట్రాల గవర్నర్లను కూడా సంప్రతించడానికి అవకాశ మివ్వాలని కోరడం జరిగింది ఇందుకు సంబంధించిన 222 వ క్లాజు కింద ఇండియా చీఫ్ జస్టిస్ తో సంప్రతించి మాత్రమే జడ్జీల ట్రాన్స్ఫర్ జరగవలసి వుంది

దిగుమతులకంటె ఎక్కువ ఎగుమతులు వున్న రాష్ట్రాల శ్రేయస్సు దృష్ట్యా 286 వ క్లాజును సవరించాలని సూచించారు రాష్ట్రాలమధ్య జరిగే వర్తక వాణిజ్యాలపై అమ్మకం పన్ను విధించడానికి సంబంధించిన ఈ క్లాజును సుప్రీంకోర్టు చెప్పిన తీర్పువల్ల ఎగుమతి చేస్తున్న రాష్ట్రంలోని వ్యాపారులపై పన్నును దిగుమతి చేసుకుంటున్న రాష్ట్రం, అమ్మకం పన్ను విధించే అవకాశం కలుగుతున్నది ఇలా కాక ఇండియా రాజ్యాంగం అమలులోనికి రాకపూర్వం వున్న పరిస్థితులను తిరిగి నెలకొల్పాలని ఆంధ్ర ప్రభుత్వం కోరుతున్నది

ముద్దనూరువద్ద సిద్ధుల గుళ్లు

గుత్తి ఫిబ్రవరి 1—శ్రీ యం యస్ గుమ్మపాడంగారు ఇలా తెలియ జేస్తున్నారు

"కడపజిల్లాలోచేరిన ముద్దనూరుకు పడమరగా ఆరవేటిపల్లె అనే ఒక చిన్న గ్రామమున్నది ఆ గ్రామానికి దక్షిణంగా సుమారు మైలుదూరంలో పురాతనమైన సిద్ధులగుళ్లు వున్నవి ఇవి రాతిగుండ్లచే భూమిపైభాగమున వలయాకారంగా అమర్చబడినవి ఇటువంటి సిద్ధులగుళ్ళు రమారమి ఒక వందవరకువుంటవి వీటిని నాలుగైదు గజాల లోతు త్రవ్వినయెడల లోపల మట్టిచే చేయబడిన కుండలు కనబడుతవి

"ఆభాండాలు నునుపుగా, ఎర్రని రంగుతో అందంగా వున్నవి ఒక్కొక్క గుడిలో ఇంచుమించు 80 లేక 100 కుండలవరకు వున్నవి ఈ కుండలకు కొన్నిటికి మట్టిచే చేయబడిన గొట్టాలు అమర్చబడి, ఒక ఇంజన్ లోని అమరికవలె కనుపిస్తుంది వీటిలో ఒకవిధమైన తెల్లనిపొడివంటి పదార్థం మరికొన్నిటియందు ఎర్రని పదార్థం వుంటవి ఇవి ఆయుర్వేద వైద్యులు మందులని చెబుతున్నారు భూగర్భ పరిశోధకులు, తదితర విజ్ఞులు యిట్టి స్థలాన్ని గమనించి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను"

బళ్లారి తాలూకా ఆంధ్ర మహాసభ

మోక, ఫిబ్రవరి 1—బళ్లారి తాలూకా ఆంధ్ర మహాసభ ఫిబ్రవరి 7 వ తేదీని మోకలో జరుపబడుతుంది పార్లమెంటు సభ్యులు శ్రీ పైడి లక్ష్మయ్యగారు అధ్యక్షత వహిస్తారు మైసూరు శాసనసభ్యుడు శ్రీ ముక్కా గోవిందరెడ్డిగారు సభకు ప్రారంభోత్సవం జరుపుతారు బళ్లారి సత్యాగ్రహి శ్రీ తేలిలి కామిరెడ్డిగారు పతాకోత్సవం జరుపుతారు

గాంధేయ విధానాల ద్వారా ప్రపంచ శాంతి సంస్థాపన

సాధ్యమేనని ఢిల్లీ గోష్ఠిలో ప్రసంగాలు

["ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయం నుంచి] న్యూఢిల్లీ, జనవరి 31—

గాంధేయ పద్ధతులను అవలంబించడం ద్వారా ప్రపంచ శాంతి సులభంగా నెలకొల్పవచ్చునని నేడిక్కడ జరిగిన గోష్ఠిలో పాల్గొన్న పెక్కుమంది వక్తలు అభిప్రాయపడ్డారు

ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ జార్జి వి ఎల్లెన్ ఇండోనేసియా ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ పాలర్, పాకిస్తాన్ హైకమిషనర్ మిస్టర్ గజ్నఫర్ ఆలీఖాన్, మిత్రరాజ్యసమితి సమాచార కేంద్రం డైరెక్టర్ మిస్టర్ జె ఆరిక్, ఢిల్లీ ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ సుశీలా నయ్యార్ మున్నగువారు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ గోష్ఠికి అధ్యక్షత వహించారు

ఇతర వక్తలు ప్రకటించిన అభిప్రాయలతో తాను ఏకీభవించడం లేదని చెబుతూ, అమెరికా రాయబారి మిస్టర్ జార్జి ఎల్లెన్ యిలా అన్నారు

"ప్రపంచమంతటా ఒక క్రమబద్ధమైన వ్యవస్థ యేర్పడినప్పుడే ప్రపంచ శాంతి సుస్థాపన సమస్య పరిష్కారమౌతుంది అహింసా విధానాలద్వారా భారతదేశం స్వాతంత్ర్యంసాధించినమాట నిజమేయైనా, గాంధిమహాత్ముడు తన దేశపరిస్థితులను గురించి తన ప్రతిపక్షులను గురించి బాగా ఎరిగినవాడు కావడంవల్లనే ఆయన అహింసను అవలంబించగలిగాడని నా దృఢాభిప్రాయం ప్రతిపక్షులు ఇంకా నిగ్రహంగా ప్రవర్తించివుంటే ఇదే పద్ధతిని అవలంబించడం సాధ్యమైవుండేదా అని నాకు ఆశ్చర్యం కలుగుతున్నది

"గాంధీజీలో ఒక విశేషం వున్నది ఆయనకు ఏ కొత్త ఆలోచన తట్టినా సరైన అదునుచూసి దానిని ఆచరణలో పెట్టేవాడు తన దేశీయులను గురించి ప్రతిపక్షులను గురించి కూడా గాంధీజీకి బాగా తెలుసు సమయానికి తగిన ఆలోచనను అమలుపరిస్తేమాత్రం చాలా గొప్ప ఫలితాలు కలుగుతాయి

"గాంధీజీ మొత్తం ప్రపంచానికి చెందినవాడనే విషయం కాదనలేని సత్యం హత్య చెయ్యబడకపూర్వం ఆయనను నేను కలిసికొని కొంతసేపు గడపగలగడం నా జీవితంలో అమూల్య సంఘటన

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ యిలా అన్నారు—

"గాంధీజీ మృత్యువార్త ప్రపంచానికందినప్పుడు హృదయవిదారకమయింది దేశానికక దిక్కు లేదని కొంతసేపు నేను నిస్పృహలో పడ్డాను కాని, ఆ నిరాశ యిప్పుడు నాకు లేదు ఇక్కడి ప్రజలు గాంధీజీ బోధనలను అవలంబిస్తున్నారు గాంధీజీ ఎప్పుడు మానవులకు యిప్పటి కంటె ఉన్నతస్థితి కలిగించాలని ప్రయత్నించేవారు ఆయన ఏ విధా బాహ్యాడంబరాలకు విలువిచ్చేవారు కారు

డాక్టర్ పాలార్ మాట్లాడుతూ యిలా అన్నారు—

"గాంధీయ పద్ధతులను అవలంబించడం ద్వారా మిత్రరాజ్యసమితి ప్రపంచ శాంతిని సులువుగా నెలకొల్పవచ్చు ప్రపంచ శాంతి సాధన కృషిలో మిత్రరాజ్యసమితి యింతవరకు విజయం పొందలేదు గాంధేయత్వం ప్రవేశపెడితే పరిస్థితులు యింతకంటె మెరుగ్గా వుండవచ్చు"

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1—యజమానులకు, కార్మికులకు సమాన ప్రాతినిధ్యం గల జాయింట్ ఎలహో సంఘం అయిదవ సమావేశం ఫిబ్రవరి 4, 5 తేదీలలో ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతన ఢిల్లీలో జరుగుతుంది

కర్నూలులో కోతుల బెడద

మునిసిపల్ కౌన్సిల్‌లో చర్చ

కర్నూలు ఫిబ్రవరి 1—కర్నూలు పురపాలక సంఘం అత్యవసర సమావేశం చెయిర్మన్ శ్రీ ఎస్ నరసింహారెడ్డిగారి అధ్యక్షతను నిన్నను జరిగింది

పట్టణంలో పెద్ద సమస్యగా కలిగిస్తూ ఆఫీసులకు ప్రజలకు బాధను, చికాకును కలిగిస్తున్న దాదాపు వంద కోతులను పట్టుకొనడానికి రూ 600 మంజూరు చేయాలని కమీషనర్ తెచ్చిన ప్రతిపాదనపై చర్చ జరిగింది కోతుల బెడదను గురించి స్పెషల్ కలక్టర్ హోంశాఖ అసిస్టెంట్ సెక్రటరీల నుంచి రిపోర్టులు వచ్చినవి కూడా

కమీషనర్ ప్రతిపాదనపై చర్చజరిగి ఎలాంటి నిర్ణయం లేకుండా వదలివేయడం జరిగింది

మునిసిపల్ వయోజన పాఠశాలకు డివిజనల్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన రేడియో సెట్టును అభివందనాలతో సభవారు ఆమోదించారు కూడా

మైసూరు, ఫిబ్రవరి 1—ఇటీవల మైసూరులో పట్టుకొనబడిన వాటిలో 20 ఏనుగులను ఖరీదు చేసిన జర్మనీ జంతుశాస్త్రవేత్త యూరప్‌లోని వివిధ దేశాలకు వాటిని రవాణా చేయడానికి సరాసరి జర్మనీ తీసుకొని వెళ్తున్నాడు గత 40 సంవత్సరాలలోను ఈయన 300 మైసూరు ఏనుగులను కొన్నాడు

(3 వ కాలం తరువాయి)

అనంతరం రాజాజీ ప్రసంగిస్తూ యిలా అన్నారు

"శ్రీ విశ్వనాథంగారు చెప్పినదానికి మరి రెండు విషయాలు నేను కలుపుతాను చిత్రకారులు భావ వ్యక్తీకరణకోసం ఎంతో తపన పడతారు చిత్రాలను చూచిన తర్వాత వాటిని గ్రహించి, మాటలలో మెచ్చుకోడమే మనకు చాలా కష్టంగా వుంటుంది ఇక, చిత్రకారుడు చిత్రరచన చెయ్యడం ఎంతకష్టమో వేరే చెప్పనక్కరలేదు

"కాని చిత్రాలను చూడడంవల్ల మాత్రం ప్రజలు చాలా ఆనందం పొందుతారు అందువల్లనే ఈ ప్రదర్శనం యేర్పాటు చెయ్యబడినందుకు నేను చాలా హర్షిస్తున్నాను ఈనాడు మనదేశంలో కళలు శీఘ్రంగా వ్యాప్తి చెందుతున్నాయి ఇది అభ్యుదయ లక్షణం మరొకటి, ద్రవ్యార్జనతో సంబంధం లేని కళారాధనపట్ల ప్రజలు మొగ్గ చూపడం ముదావహం

"చిత్రకారులు తమ చిత్రాలను పది మందీ చూడాలనే కోరుకుంటారు కాని, యిటువంటి ప్రదర్శనాన్ని యేర్పాటు చెయ్యడం మాత్రం—అందులో ప్రారంభదశలోవున్న చిత్రకారుల రచనలతో ప్రదర్శనం యేర్పాటు చేయాలంటే మాత్రం చాలా శ్రద్ధ, దీక్ష అవసరమౌతవి ఈ విషయంలో శ్రీ జానకిరామ్ చాలా గొప్ప సేవ చేస్తున్నారని చెప్పాలి

"చివరకు ఒక మాట చెబుతాను ఈ చిత్రాలను కొని, చిత్రకారులను ప్రోత్సహించడం ప్రజలకర్తవ్యం వాటిపైనవున్న ధరలను చూచి గాభరాపడకండి, వాటి విలువ అంతే సుమా అని చెప్పడానికి అవి ప్రదిష్టమైనవి కాని, కొంత తక్కువధరకే నాకివి లభించగలవు"

ప్రదర్శనం ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం ఏడు గంటలవరకు వుంటుంది

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 2

అమ్మకం పన్ను	రు.	అ	పై
సవరం చిల్లంధర	57	0	0
పాట్నా బంగారం	86	6	0
మూసా బంగారం	84	8	0
వెండి వందతులాలు	162	8	0
వెండి తులం 1-3	1	11	0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	162	166 0.0
వేరుసెనగనూనె బజారు ధర		—
3% ఎస్ ఎస్ ఎ రెడీ		320.0.0
కొబ్బరినూనె కొలంలో		37½ పౌండ్
రాజా బ్రేండ్		33.12.9
ఆరోన్స్ బ్రేండ్		34.8.9
ఎవరెస్టు బ్రేండ్		34.8.9
ఆముదం 500 తిరుపత్తూరు		265.0.0
సేలమ్ లాటన్, స్వాన్ బ్రెండ్		37½
పొయిల డబ్బాలో సహా		21 0.9
ఘంపదార (2 అందర్)		
(బ్రిటిష్ రీఫైండ్)		83.4.9

ఆదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 2—

వేరుసెనగపప్పు రెడీ 165.0.0, ఫిబ్రవరి రు 164 8 0, మార్చి 170.0.0; వేరుసెనగనూనె రెడీ రు. 15.0.6; ఫిబ్రవరి రు 14.11 0, మార్చి 15-6.6, వేరుసెనగపిండి రెడీ రు 210, ఫిబ్రవరి 212 0.0, మార్చి 216 ఏప్రిల్ 221

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్ ఫిబ్రవరి 1—

నేటి ఓపెనింగ్	—	34 14
నేటి క్లోజింగ్	—	34 09

1954 ఫిబ్రవరి 3 బుధవారం

విజయ నామ సంవత్సర

పుష్య బహుళ అమావాస్య

● అమావాస్య రా|| 10.26 గంటలవరకు

శ్రవణం రా|| 2.0 గంటలవరకు

వర్జ్యం తె 5.52 గంటలనుంచి

సొండూరులో ముడి ఇనుము

2,500 లక్షల టన్నులు కలదని అంచనా

న్యూఢిల్లీ జనవరి 31—ఇండియా ప్రభుత్వం భూగర్భ పరిశోధక శాఖవారు తాజాగా ప్రచురించిన "ఇండియన్ మినరల్స్" పత్రికలో ఆశాఖ డైరెక్టరు డాక్టర్ యం ఎస్ కృష్ణన్ ఒక వ్యాసం వ్రాస్తూ నాటికి 60 సంవత్సరాలవరకు చాలును కలిగివున్న ముడి ఇనుము నిల్వలు ఇండియాలో హెచ్చుగా కలవని వివరించారు బళ్ళారిలోని సొండూరులో 2500 లక్షల టన్నుల హెమటైట్ ఓర్, మద్రాసులో 10,000 లక్షల టన్నుల మాగ్నెటైట్ ఓర్ కలదని అంచనా వేశారు కూడా

తంజావూరుజిల్లాలో నూర్పిళ్ళు ప్రారంభమైనవని పురుగుబట్టినందువల్ల తెప్పు తాలు ఎక్కువ తేలి, రాలుబడి తగ్గినప్పటికీ గత నాలుగైదు సంవత్సరాలలో రాలిన దాని కంటె ఎక్కువగానే కలదని ప్రకటించబడింది

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
* * * *
సంపుటి : 17 సంచిక : 30
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: గురువారం
4-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807788

భూదానోద్యమ సాఫల్యం

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 3—1954 మార్చి నాటికి ఇరవై అయిదు లక్షల ఎకరాల భూమిని భూదాన యజ్ఞానికి సంపాదించాలని ఆచార్య వినోబా భావే సంకల్పించుకొనగా, గడచిన జనవరి పదో తేదీకే దేశం మొత్తంమీద జనతా పార్టీతో సహా 1,63,372 మంది దాతల వద్దనుంచి 29,07,023 ఎకరాల భూమి సేకరించడం జరిగిందని గుజరాత్ భూమి సమితి పత్రిక "భూమిపుత్ర" నేడు ప్రకటించింది. ఇందులో ఓహారీది అగ్రస్థానం. ఇప్పటికి 7952 కుటుంబాలకు 40,545 ఎకరాల భూమి పంచిపెట్టబడింది.

ఎకరా మాగాణికి 2 బస్తాల చొప్పున నిర్బంధంగా ధాన్యం లెవీ

మిగులు జిల్లాలలో 10 ఎకరాలు, ఆపైన భూపసతి కలవారి నుంచి వసూలుకు ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

వ్యాపారస్తులు తమ వద్దనున్న నిల్వలలో నూటికి నలభై వంతులు ప్రభుత్వానికి అప్పగించాలని ఉత్తరువు

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 3— మిగులు జిల్లాలలో పది ఎకరాలు, అంతకు మించిన భూవసతిని కలిగివున్న పట్టాదారు లందరివద్దనుంచి సాగులో వున్న ప్రతి ఎకరం మాగాణికి 2 బస్తాలు (4 మణుగులు) చొప్పున నిర్బంధ లెవీ వసూలు పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది. శిస్తుల రిమిషన్ ఇచ్చిన భూములకు ఈ పద్ధతి వర్తించదు.

లైసెన్సు పొందిన వ్యాపారస్తులు ఏ క్యాలెండరు నెలలోనైనా 400 మణుగుల వడ్లు, లేదా 300 మణుగుల బియ్యానికి మించి కొన్నప్పుడు, వారివద్ద నిల్వవున్న సరుకులో నూటికి 40 వంతులు సివిల్‌సప్లయిల కమీషనర్ నిర్ణయించిన రేటుకు ప్రభుత్వానికి అప్పగింత పెట్టాలని కూడా ఉత్తరువు చేశారు.

ఆంధ్ర మంత్రివర్గం నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను సమావేశమై దాదాపు 3½ గంటల సేపు సుదీర్ఘ చర్చలు జరిపిన పిమ్మట ఈ నిర్ణయాలు చేసింది.

ఫిఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారు మంత్రివర్గం చేసిన ఈ నిర్ణయాలను ప్రకటిస్తూ, ఈ పద్ధతి క్రిందజరిగే ధాన్యసేకరణలో వచ్చే అనుభవాన్నిబట్టి ఈ ఏర్పాటును అవసరమైనప్పుడు మార్పు చెయ్యడం జరుగుతుందని అన్నారు.

తమవద్ద మిగులుగావున్న ఆహారధాన్యాలను ఇతర రాష్ట్రాలకు సప్లయి చెయ్యడానికిగాను రెండు లక్షల టన్నులు ఇవ్వగలమని ఆంధ్ర ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి వాగ్దానం చేసింది, దానిని చెల్లించడానికిగాను నిర్బంధ లెవీ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఇప్పుడు నిర్ణయించిందని కూడా అన్నారు.

ఇదివరలో ప్రకటింపబడిన ఆహార విధానంక్రింద, రెండువారాలు పూర్తికాక ముందే, నెల కొలదిగా నిర్ణయింపబడిన 30,000 టన్నులకన్నా ఎలాంటి ప్రచారం, నిర్బంధ విధానాలు లేకుండా ప్రభుత్వం సేకరించగలిగిందన్నారు. అయినప్పటికీ, ఈ ధాన్యసేకరణ విధానం విఫలమైందని కొందరు అనుకున్నట్లు ప్రచారం ... లేదన్న అభిప్రాయాన్ని కలిగించడం జరిగిన దరిమిలా, దానికి ఆధారాలు లేనప్పటికీ కూడా, ఆసిలో ప్రకటించిన విధానానికి అనుగుణంగానే ధాన్యసేకరణను పెంచడానికిగాను ఈ కొత్త పద్ధతులను అవలంభించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ పుల్లారెడ్డిగారు వివరించారు కూడా.

కుంభమేళా తొక్కిసలాటలో 200 మంది దుర్మరణం

మరి 1000 మందికి తీవ్రంగా గాయాలు

మౌని అమావాస్యనాడు మూక ఉమ్మడిగా 50 లక్షల మంది అఘమర్షణ స్నానం

కుంభనగర్, ఫిబ్రవరి 3— నేడు కుంభనగర్‌లో అఘమర్షణ స్నానమాచరించే నిమిత్తం యాభై లక్షల మంది యాత్రికులు సమావేశమైనందువల్ల, జనసమ్మర్దం కని విని యెరుగనంత విపరీతమైపోయింది. ఆ తొక్కిసలాటలో దాదాపు రెండు వందల మంది మృతులయ్యారు. 1,000 మందివరకు గాయపడ్డారు.

నేటి మధ్యాహ్నం మూడు గంటల వరకు మరణించినవారిని గురించి, గాయపడ్డవారిని గురించి అధికారికంగా ప్రకటన జరగలేదు. ఉదయంపూట స్నానాలు సాగింపు జరుగుతుండగా దారుణమైన ఈ దుస్సంఘటన జరిగింది. ఆ ప్రాంతంనుంచి యాత్రికులందరినీ పోలీసులు సాగనంపిన తర్వాతనే యెంతమంది మృత్యువాతబడ్డ విషయం వ్యక్తమయింది.

గంగానది వొడ్డున గల రెండు వందల చదరపు గజాల స్థలమంతా మృతులైన వారి శరీరాలతోను, గాయపడ్డవారితోను నిండివున్నది. గాయపడ్డవారిని వెంటనే పట్టణంలోని ఎనిమిది ఆసుపత్రులకు మార్చారు.

మీదుకూ నిన్నటి తొక్కిసలాటలో ఆరుగురు చనిపోవడం, 48 మందికి గాయాలు తగలడం జరిగింది.

నేడుమౌనిఅమావాస్య. కుంభమేళాలో ప్రధానంగా స్నానాలు ఆచరించే రోజు ఇందు నిమిత్తం త్రివేణీ సంగమంవద్ద దాదాపు 50 లక్షల మంది సమావేశమైనారు. దేశంలోని అన్నిప్రాంతాల నుంచి వీరు వచ్చారు. ఇటువంటి పవిత్రమైన కుంభోత్సవం 100 సంవత్సరాలకొకసారి మాత్రమే వస్తుంది కనుక ఈ సందర్భంలో త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించి, పాప పరిహారం పొందేనిమిత్తం నానా ప్రాంతాలనుంచి, అంధిన ప్రముఖుల సాధనాలతో వీరందరూ యిక్కడకు చేరుకున్నారు.

సూర్యోదయాత్పూర్వమే పూర్ణ కుంభ స్నానాలు ప్రారంభమైనాయి. త్రివేణి సంప్రదాయానుసారం ప్రజాపతి సృష్టి ప్రారంభస్థానమే విశ్వానికి కారణమైన బ్రహ్మ ముహూర్తంలో స్నానమైనట్లు ... 50 లక్షల మంది యాత్రికులు మూక ఉమ్మడిగా హిమశీతలంగా వున్న పవిత్రగంగా జలాలలోకి దుమికారు.

ప్రెసిడెంట్ ప్రభృతుల స్నానాలు

నేడు త్రివేణీ సంగమంలో స్నానమాచరించిన 50 లక్షల మందిలో ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆయన సతీమణి, కుటుంబీకులు కూడా వున్నారు.

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. ఎమ్. మున్షీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రవిశంకర్ శుక్లా, ఇండియా రైల్వే మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కూడా నేడు స్నానాలు చేశారు.

మద్యనిషేధ పరిశీలక సంఘం

కడపలో పర్యటన

కడప, ఫిబ్రవరి 3—ఆంధ్రప్రభుత్వం నియమించిన మద్యనిషేధ విధాన పరిశీలక సంఘం చెయిర్మన్ శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు, సభ్యులు జస్టిస్ వి. సత్యనారాయణ, శ్రీ ఎస్. రంగనాథం గార్లు నేటి ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి కడప వెళ్లారు.

హత్యా నేరానికి కొరియా యుద్ధ ఖైదీల విచారణ

మార్పిడి కమిషన్‌తో సహకరించడానికి సమితి సైనిక ప్రధాన కార్యాలయం నిరాకరణ

ముస్సాన్ (కొరియా), ఫిబ్రవరి 3—శిబిరాలలో తమ సహచరులను హత్యచేసినట్లు నేరారోపణ చేయబడిన మార్పిడి కోరని సైనికులు, ఉత్తర కొరియన్ యుద్ధఖైదీల విచారణ విషయంలో మిత్రరాజ్యాల సమితి సహకరించబోవని సమితి సైనిక ప్రధాన కార్యాలయం నేడుమార్పిడి కమిషన్‌కు స్పష్టం చేసింది.

సైనిక న్యాయస్థానంలో ఈ ముద్దాయిలపై కేసు విచారణ కొనసాగించుటకు దానికి అనుమతించి, అవసరమైన సాక్షులను, ముద్దాయిల తరఫున వాదించడానికి ఒక న్యాయవాదిని పంపించడం ద్వారా సహకరించవలసిందిగా కోరుతూ కమిషన్ అధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమ్మయ్య పంపిన విజ్ఞప్తికి సమితి ప్రధాన ప్రతినిధి జనరల్ హాల్ పమాధానం పంపుతూ పై విధంగా తెలియజేశాడు.

సహచరుల హత్యచేసినట్లు నేరారోపణ చేయబడిన సైనికులు, ఉత్తర కొరియన్ ముద్దాయిలు 17 మంది ప్రస్తుతం భారత రక్షక సైన్యం ఆధీనంలో వున్నారు.

ఈ విషయమై సమితి సైనిక కార్యాలయం తన వైఖరిని ఇదివరకే అనేకసార్లు స్పష్టంచేసి వున్నదని జనరల్ హాల్ తన లేఖలో పేర్కొన్నాడు.

జనవరి 22వ తేదీ అర్ధరాత్రితో యుద్ధఖైదీలపై భారతీయుల ఆధిపత్యం రద్దయిపోయినట్లు తాను పరిగణించగలనని సమితి సైనిక కార్యాలయం అదినుంచి ప్రకటిస్తున్నది.

న్యాయపాలన దృష్ట్యా, ఇప్పటికే భారతీయుల నిర్బంధంలో వున్న యుద్ధఖైదీలను అప్పగించి వేసుకోని, వారిని వారివారి ప్రభుత్వాలకు అప్పగించివేయడానికి సమితి సైనిక కార్యాలయం సిద్ధంగా వున్నదని జనరల్ హాల్ తెలియపరిచాడు.

మార్పిడి కమిషన్‌కు కొత్త సమస్య

పాన్‌మున్‌జోమ్, ఫిబ్రవరి 3—తమ సొంత దేశాలకు వెళ్లాలని ... సూచించారట. ఎ... దేశాలకుగాని, తమను ఖైదీలుగా పట్టుకున్న వారిదేశాలకుగాని పోవడానికి నిరాకరిస్తూ ప్రస్తుతం భారత రక్షక సైన్యం ఆధీనంలో మిగిలిన 104 మంది యుద్ధఖైదీలు ఒక పెద్ద సమస్యగా పరిణమించినట్లు మార్పిడి కమిషన్ అధ్యక్షుడు జనరల్ కె. యస్. తిమ్మయ్య నేడు కమిషన్ ...

(మిగతా 2 వ పేజీలో)

రొంపేరు బంజరులు

ఇప్పుడు సాగు చేసుకుంటున్నవారికి, పేదలైన ఇతరులకు మార్కెటు ధరలకు అమ్మాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించవచ్చు

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 3— గుంటూరుజిల్లా రొంపేరు ప్రాంతంలో కోటిన్నర రూపాయల ఖర్చుతో సాగుకు లాయకీగా చేసిన 10,000 ఎకరాల బంజరుభూముల పంపిణీ ప్రతిపాదనలు ఆంధ్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నవి.

మార్కెట్ ధరలకు ఈ భూములను ప్రస్తుతం వాటిని ఆక్రమించి వున్నవారికి, లేదా నిరుపేదలకు కేటాయించాలన్న సూచనలు ఆ ప్రతిపాదనలలో కలవట.

ఈ భూములకు మార్కెట్ ధర ఎకరాకు ... రెండు వేల రూపాయల వరకు వుండవచ్చును. ఆ భూమిని మార్కెట్ ధరకు అమ్మితే అది ఖర్చుచేసిన సొమ్మును రాబట్టవచ్చునని వివరించారట.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. జి. రంగా ... మూర్తిగారు నేడు ప్లానింగ్ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారిని కలుసుకొని, ఇప్పటి మార్కెట్ రేటు చెల్లించాలంటే నిరుపేదలకు ఆశ కలుగుతుందా ప్రాంతలోని నివసించారు. ఈ భూములలో ... కేటాయించి ...

నాలుగు పుట్ల పండుకొనే ఎకరం భూములను నిరుపేదలకు కేటాయిస్తే 1500 లేక 2000 ... కోఆపరేటివ్ సొసైటీల ద్వారా భూములను ఎంపిక చేయించాలని కూడా శ్రీ మూర్తి గారు కోరినారట.

ఏశాఖలో హైకోర్టు సంస్థాపనకై తీర్మానం

తాము అసెంబ్లీలో ప్రతిపాదించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారి నోటీసు

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 2— ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును ఏర్పాటుచేయాలని ఇండియా ప్రెసిడెంటును కోరుతున్న తీర్మానాన్ని ఆంధ్ర అసెంబ్లీలో ప్రతిపాదించడానికిగాను ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నేడు నోటీసు ఇచ్చారు.

1. 1954 మార్చి 26వ తేదీనుంచి ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును ఏర్పాటుచేయాలని, (2) ఆంధ్ర హైకోర్టు ప్రధాన కేంద్రం (ప్రిన్సిపల్ సీట్) విశాఖపట్టణంలో వుండాలని ఈ తీర్మానం కోరుతున్నది.

ముఖ్యమంత్రి ప్రతిపాదించదలచిన తీర్మానం పూర్తిపాఠ మిది:—

"ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టు కావాలని కోరుతూ 1956 జనవరి 11వ తేదీ లోపుగా తగు తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి తెలుపవలసినప్పుడు అలా హైకోర్టును ఏర్పాటుచేయడానికి ఆంధ్రరాష్ట్రచట్టం (1953) 28వ సెక్షన్ 2వ సబ్‌సెక్షన్ ప్రెసిడెంట్‌కు అధికారమిచ్చివున్నందువల్ల,

"ఆ చట్టంలోని 28వ సెక్షన్‌లో హైకోర్టు ప్రధాన కార్యాలయం ఫలానా చోటవుండాలని ఆ అసెంబ్లీ తీర్మానంలో సూచించబడినప్పుడు ఆ ప్రాంతంలో హైకోర్టు ప్రధాన కార్యాలయం వుండాలని గవర్నర్ నిర్ణయించవలసి వున్నందువల్ల,

"ఈ సభవారు (1) 1954 మార్చి 26వ తేదీనుంచి ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును ఏర్పాటుచేయాలని, (2) ఈ హైకోర్టు ప్రధాన కార్యాలయాన్ని విశాఖపట్నం జిల్లాలోని విశాఖపట్నంలో నెలకొల్పాలని ఈ సభవారు సూచిస్తున్నారు."

ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్ సర్ అలెగ్జాండర్ క్లటర్‌బక్ బుధవారం ఉదయం ఢిల్లీ నుంచి విమానం మీద బొంబాయి చేరారు.

ఆంధ్రప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు జనవరి 27వ తేదీన సంకల్పి వద్ద శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యర్, సూపరింటెండింగు ఇంజనీరు (హైవేస్) శ్రీ దురాణీలు రెడ్డిగారి ప్రక్కన నిలబడి వున్నారు

భగ్నప్రేమికుని దుస్సాహసం

లంకలో ఆయురి హత్య

కొలంబో, ఫిబ్రవరి 2—తాను ప్రేమించిన ముస్లిం కన్యను మరొకరు పెళ్లిచేసుకోబోతున్నారని ఒక ముస్లిమ్ యువకుడు యువతి పెళ్ళిరోజున ఆమె తండ్రిని, తల్లిని, యిద్దరు సోదరులను, ఒక బంధువును, తుపాకితో కాల్చి ... ఆ కన్య తండ్రి ఒక ముస్లిం ధర్మకర్త అట.

నందికొండ ప్రాజెక్టు

సమష్టి ప్రణాళికపై ఆంధ్ర, హైదరాబాదు చీఫ్ ఇంజనీర్లచే ఈ నెల 3వ వారంలో సంతకాలు

కర్నూలు, ఫిబ్రవరి 3— ఈ నెల 17, 20 తేదీల మధ్య హైదరాబాదులో తుంగభద్ర బోర్డు సమావేశమైనప్పుడు, నందికొండ ప్రాజెక్టు సంబంధించిన సంయుక్త ప్రణాళికపై ఆంధ్ర, హైదరాబాదు చీఫ్ ఇంజనీర్లు సంతకాలు చెయ్యగలరని తెలియవస్తున్నది.

ఈ ప్రాజెక్టు ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలచే సమష్టిగా నిర్వహించబడవలసినట్టి కాబట్టి అందుకు ఉభయ ప్రభుత్వాలు సమష్టి ప్రణాళికను ఆమోదించాలని ప్లానింగ్ కమిషన్ కోరివున్నది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చు ఎంత విషయంలో ఉభయ ప్రభుత్వాల మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి. ఉభయ ప్రభుత్వాల చీఫ్ ఇంజనీర్లు గత మాసంలో ఈ విషయంలో ఆలోచన సంప్రదింపుల దృష్ట్యా ఆంధ్ర చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణ అయ్యర్ ఒక ప్రణాళికను తయారుచేశారు.

ఈ నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి 35,03,00,000 రూపాయలు ఖర్చు కాగలదు. దీనివల్ల 35,10,000 ఎకరాల భూమి సాగులోనికి రాగలదు. లక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పన్నం కాగలదు.

నందికొండ ప్రాజెక్టు వల్ల మునిగిపోగల ఆలయాలు, కోటలు కూడా తరలించడానికి... ప్రాంతంలో వున్న నాగార్జునకొండ లోని శాసనశిల్పాలను ఏవిధంగా రక్షించాలనే విషయంలో కేంద్ర ప్రాచీన ప్రాంతంలో వున్న తాత్కాలిక ఏర్పాట్లు సమావేశమై పరిశీలించాలని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో ఆంధ్ర చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణ అయ్యర్, పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సా, డిప్యూటీ డైరెక్టరు శ్రీ బల్వంత్ సింగ్, హైదరాబాదు నుంచి ఒక సూపరింటెండింగ్ ఇంజనీరు పాల్గొంటారట.

నాగార్జునకొండ శిఖరంపైనే కాని, ఆంధ్రలో మరో చోటగాని ఈ శిల్పాలను భద్రపరచవచ్చునని ఆంధ్ర చీఫ్ ఇంజనీరు సూచిస్తున్నారట.

తూర్పు బెంగాల్ ఎన్నికల వాయిదా

కరాచీ, ఫిబ్రవరి 2—తూర్పుబెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి జరగవలసిన్న ఎన్నికలు మూడువారాలపాటు—మార్చి ఎనిమిదవ తేదీవరకు వాయిదా వేయబడ్డవని నేటిరాత్రి ఇక్కడ ప్రకటించబడింది.

జిల్లా బోర్డుల భవితవ్యం

ఆంధ్ర మంత్రివర్గం చర్చలు

కర్నూలు, ఫిబ్రవరి 2—ఆంధ్ర రాష్ట్రంలో జిల్లాబోర్డుల భవితవ్యాన్ని గురించి ఆంధ్ర మంత్రివర్గం నేటి ఉదయం సమావేశంలో అరమరికంగా చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది. ఇంకా పరిశీలనలు జరపడానికిగాను మంత్రివర్గం రేపు సమావేశం కాబున్నదట.

మార్చి 31వ తేదీతో పదవీకాలం పరిమితి సమాప్తం కాగల జిల్లాబోర్డుల పదవీకాలం పెంచాలా లేక బోర్డులు రద్దుచేయాలా, లేక అవసరం బోర్డులను రద్దు చేయాలా అనే విషయమై ఆంధ్ర ప్రభుత్వం తుది నిర్ణయాన్ని చేయవలసివుంది. వెంటనే ఎన్నికలు జరిపించడానికి వ్యవధి తక్కువగా వున్నదని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకటించారు. విన్నవు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు ప్రతికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అశ్రద్ధ్యం కలిగించే నిర్ణయాలు ఏవైనా జరగవచ్చునని అన్నారు కూడా.

1954-55 బడ్జెట్ అంచనాలు కూడా నేటి సమావేశంలో మంత్రివర్గం పరిశీలించినదట. (మ. వి.)

తిరుపతిలో విశ్వవిద్యాలయం

మంత్రివర్గ ఉపసంఘ పర్యటన

కర్నూలు, ఫిబ్రవరి 2—తిరుపతిలో విశ్వవిద్యాలయం నెలకొల్పడానికి సంబంధించిన ఏర్పాట్ల పరిశీలనకు, నెలకొల్పబడే మంత్రివర్గ ఉపసంఘం నేడిక్కడ సమావేశమైంది.

ఈ ఉపసంఘ సభ్యులు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మంత్రి శ్రీ విశ్వనాథం, శ్రీ పట్టాభిరామారావు, శ్రీ కోటిరెడ్డి, శ్రీ సంజీవయ్యగారు మాత్రమే కాక ప్రత్యేకంగా ఈ సమావేశానికి ఆహ్వానింపబడిన ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి. ఎస్. కృష్ణ, విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడుగారు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. (మ. వి.)

పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ కార్యాలయం

మార్చి 1 వ తేదీకి హైదరాబాదుకు మార్పు

కర్నూలు, ఫిబ్రవరి 3—ఆంధ్ర పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ కార్యాలయం మార్చి 1వ తేదీనాటికి కర్నూలుకు మార్చడానికి ఏర్పాటు జరుగుతున్నాయి.

కమీషన్ బిల్డింగ్స్ పూర్తయ్యేదాకా అద్దె ఇళ్లలో ఈ కార్యాలయం వుంచబడగలదట.

ఆరోగ్య సలహా సంఘం

రాష్ట్రానికి ఒక ఆరోగ్య సలహా సంఘాన్ని ఆంధ్ర ప్రభుత్వం త్వరలోనే నియమించగలదని తెలుస్తున్నది.

ఈ సంఘంలో 6, లేక 7 మంది సభ్యులుంటారని, వారిలో ... శ్రీ టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి, శ్రీ ఎన్. లక్ష్మణస్వామి గార్లు వుండగలరని తెలియవస్తున్నది.

కార్యాలయాలు సక్రమంగా నిర్వహించడానికి తగు వ్యవధిని కల్పించే నిమిత్తమే ఈ మార్పు జరిపినట్టు సమాచారం.

విజయవాడకు డ్రెయినేజి స్కీము

ప్రజలనుంచి మునిసిపల్ కౌన్సిల్ 54 లక్షలు తీసుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, ఫిబ్రవరి 3— విజయవాడ పురపాలక సంఘంవారు ప్రజలనుంచి 54 లక్షల రూపాయలు అప్పు తీసుకొనడానికి అనుమతిస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

విజయవాడ పట్టణంలో మురుగునీటి ఇక్కడకువచ్చిన మునిసిపల్ చెయిర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు ఈ సందర్భంలోనే ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ సంజీవయ్యగారిని కలుసుకున్నారు. ... నేటి ఉదయమే విజయవాడనుంచి వచ్చారు.

విజయ వారి
చంద్రహారం
ప్రతి ఆంధ్రుడు చూసి గర్వించదగిన చిత్రం...
నేడే చూడండి!

కేశముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుమం
సాంటలక్స
ప్రేమలీలా
నంజన్‌గూడు-పండ్లపొడి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు
యునైటెడ్ ఏజన్సీస్, మద్రాస్-1

త్వరలో వస్తూంది!
శ్రీ రాజకమల్ పిక్చర్సు వారి
“సందేశం”
అను
విజ్ఞాన ప్రచార డాక్యుమెంటరీ
ఫ్యూచరు ఫిలిం.
డైరక్టర్: నండూరి చారిబాబు
ప్రొడ్యూసర్: కాజా సహదేవ్

ఇండియన్ పోస్ట్సు అండ్ టెలిగ్రాఫ్సు డిపార్టుమెంటు

(మద్రాసు సర్కిల్)

పోస్టాఫీసు గుమస్తాలు, రైల్వే మెయిల్ సర్వీస్ సార్టర్లు వగైరా ఉద్యోగములకు రిక్రూటుమెంటు విషయంలో కొన్ని స్థానిక వార్తాపత్రికలలో 11.1.54 నుండి ప్రకటింపబడిన నోటీసు గురించి

పైన తెలిపిన రిక్రూటుమెంటుకు, సదరు ప్రకటనలో సుదహరింపబడిన యితర షరతుల ప్రకారం అర్హతలు సరిగా నున్న యెడల, మెట్రిక్యులేషన్ గాని, దానికి సమానమైన పరీక్షగాని సంస్కృతితోనూ హిందీ లేదా స్థానిక ప్రాంతీయ భాష బదులు ప్యాసయిన వారు గూడ దరఖాస్తు చేయవచ్చును.

2 దరఖాస్తులు తీసుకోనుటకు ఆఖరు తేది అభ్యర్థు లందరికీ 15-2-1954 బదులు 28-2-54 తేదీకి పొడిగింపబడినది. అందు వలన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆయా డివిజనల్ అధికారులకు 28-2-54 లోగా అందునట్లు పంపుకోవలసినదిగా కోరబడుతున్నారు.

కె పి సేన్,
పోస్టు మాస్టర్ - జనరల్.

వట్టివేరు తడకలు
అన్ని సైజులలోను సప్లయి చేయుటకు
స్టాకు చేసి అమ్ముటకు ఏజంట్లు కావలెను
ప్రొ॥ పెనుపోతుల
సూర్యనారాయణరావు,
కనకన్ ప్రొడక్ట్సు కంపెనీ, సామర్లకోట.

హైదరాబాదు పత్రికా సంపాదకులకు శిక్ష

హైదరాబాదు, ఫిబ్రవరి 2—కోర్టు ధిక్కార నేరం క్రిందకు వచ్చే ఒక వ్యాసాన్ని “నిజాంగెజెట్” అనే స్థానిక ఉర్దూ దినపత్రికలో ప్రకటించి నందుకు ఆ పత్రిక సంపాదకునికీ, సంయుక్త సంపాదకునికీ చెరొక 50 రూపాయల జరిమానా హైదరాబాదు హైకోర్టు విధించింది. పైగా 100 రూపాయలు ఖర్చులు ఇచ్చుకోవాలన్నది. జరిమానా చెల్లించక పోతే 15 రోజులు సాధారణ జైలు శిక్షను అనుభవించవలసి వుంటుంది.

హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎల్. ఎస్. మిశ్రా క్రింది కోర్టులలో ఉర్దూ స్థానే ఇంగ్లీషును క్రమంగా ప్రవేశపెడుతున్నారని ఆ పత్రిక చేసిన విమర్శపై ఆ పత్రికా సంపాదకులమీద ఈ చర్య తీసుకోబడింది. పత్రికా స్వాతంత్ర్యం ప్రజల శ్రేయస్సు కంటె గొప్పది కాదని, న్యాయస్థానం పట్ల ప్రజల విశ్వాసాన్ని సడలించడం శోచనీయమని తమ తీర్పులో న్యాయమూర్తులు పేర్కొన్నారు.

సంపాదకు లిద్దరూ ఆ వ్యాసంలో కోర్టు ధిక్కారం లేదని ఇది జరిగినందుకు క్షమాపణ కోరుకొంటున్నామని చెప్పుకొన్నారు. కాని సదరు క్షమాపణ శిక్షనుంచి తప్పించుకోడానికి ఉద్దేశించబడ్డ ఒక యెత్తు అని అభిప్రాయపడుతూ, న్యాయమూర్తులు పై శిక్షను విధించారు.

రాంబీపోకడ

కర్నూలు, ఫిబ్రవరి 2—విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు ఫిబ్రవరి 5వ తేదీన ఇక్కడనుంచి బయలుదేరి 7వ తేదీన ఢిల్లీ చేరి కేంద్ర విద్యాసలహాసంఘ సమావేశంలో పాల్గొని 11వ తేదీకి తిరిగి వస్తారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు కేటీమన్యాన్ని [illegible] కర్నూలుకు తిరిగివస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులు [illegible] తేదీకి గుంటకల్లు వెళుతారు.

మద్రాసు, ఫిబ్రవరి 3—ఆంధ్ర ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేటి రాత్రి [illegible] కర్నూలు వెళ్ళారు.

ఆంధ్ర రిజిస్ట్రారు [illegible] శ్రీ ఎస్. [illegible] నేటి రాత్రి [illegible] కర్నూలు వెళ్ళారు.

ఆంధ్ర రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ [illegible] నేటి రాత్రి [illegible] వెళ్ళారు.

ఆంధ్రప్రభ
(శ్రీ నారాయణ పత్రిక)
1954 ఫిబ్రవరి 4, గురువారం

ఇండో-చైనా యుద్ధం

ఇండో-చైనా యుద్ధం ఈమధ్య కొంత మందగించి నాలుగైదు రోజులుగా పలు రంగాలలో తిరిగి ప్రజ్వలించింది.

నిన్న మొన్న వెలువడిన వార్తలనుబట్టి వియత్ మిన్ దళాలు నామ్ హా నదిని దాటి లావోస్ రాజధానీ నగరమైన లువాంగ్ ప్రబాంగ్ వైపుకు అతి వేగంగా చొచ్చుకు వస్తున్నవనీ, రాజధానికి ఈశాన్యంగా 85 మైళ్ళ దూరంలో మాంగ్ ఖువా గ్రామాన్ని పరిరక్షిస్తున్న ఫ్రెంచి దళాలు గత్యంతరం లేక అక్కడినుంచి పలాయనం చెప్పవలసి వచ్చిందనీ తెలుస్తున్నది.

ఇదిగాక, దక్షిణ వియత్నామ్‌లో వియత్ నమీన్ సైనికులు వియత్ మిన్ సైన్యాల ఆకస్మిక దాడులకు తాళలేక దాదాపు 36 చిన్న సైనిక స్థావరాలను శత్రువులకు వప్పగించి తప్పుకున్నారన్న వార్త ఫ్రెంచివర్గాలకు విస్మయం కలగజేసిందట.

అప్పుడప్పుడు ఫ్రెంచి సైన్యాలు కొద్దిపాటి విజయాలను సాధిస్తున్నా మొత్తంమీద ఏడేళ్ళకు మించి జరుగుతూవున్న ఈ యుద్ధంలో ఫ్రెంచివారిది ఎన్నడూ పై చెయ్యి కాలేదు.

ధననష్టం, జననష్టం, వదురిలో పరువునష్టమే తప్ప ఏవిధంగా చూచినా ఈ ఏడేళ్ళ యుద్ధంలో ఫ్రాన్సుకు లాభించింది ఏమీ లేదు; ఇకముందైనా లాభించబోయ్యే సూచనలు అసలే లేవు.

ఇండో-చైనా యుద్ధానికి అయ్యే ఖర్చులో నూటికి 55 వంతులు అమెరికా భరిస్తున్నట్టు ఇటీవల ప్రకటించబడడంచేత ప్రస్తుతంలో ఫ్రాన్సుకు ధననష్టం అంతగా లేకపోవచ్చుననుకోండి.

అయినా, అమెరికా ధనాన్నీ, ఆయుధాలనూ అపారంగా గుప్పిస్తున్న దేగాని యుద్ధరంగంలో ప్రాణాలను కోల్పోతున్నవారు వియత్ నమీస్, ఫ్రెంచి సైనికులే గా!

పైపెచ్చు, అమెరికనే సహాయంవల్ల యుద్ధం పొడిగించబడిన కొద్దీ మరికొంత సైనిక నష్టాన్ని భరించడమే తప్ప అందువల్ల ఫ్రాన్సుకు ఒరిగే దేమీమాత్రం లేదు.

ఇండో-చైనాలో తన సామ్రాజ్యాధికారాన్ని నిలబెట్టుకోడం గురించి ఫ్రాన్సు అదివరలో ఏమికలలు గన్నా, ప్రస్తుతం మాత్రం దానికి అలాంటి భ్రమలు లేవనే చెప్పాలి.

వియత్ నామ్ ప్రభుత్వానికి అధిపతిగా ఫ్రెంచివారిచే నిలవబెట్టబడిన బావోడై సంవత్సరానికి ఇరవైమూడు కోటి మూడులక్షల రూపాయలకు పైబడిన ఆదాయాన్ని జేబులో వేసుకుంటాడు కాని ఆయన మాటను ఖాతరు చేసేవారా దేశంలో అంతగా లేరు. (వియత్ మిన్ ప్రెసిడెంట్ హోచిమిన్ రాబడికంటె ఇది బహుశా రెండు వేల రెట్లు అధికమట.)

వియత్ నామ్ ఫ్రాన్సు దేశాల సంబంధాన్ని చర్చించడానికి ఆ మధ్య సైగాన్‌లో బావోడై చే సమావేశపరచబడిన పౌరసభ బావోడై సలహాకు విరుద్ధంగా వియత్ నామ్ ఫ్రెంచి యూనియన్‌లో అంతర్భాగం కాని స్వతంత్ర రాజ్యంగా వుండాలని తీర్మానించింది. బావోడైకి తన ప్రజలపై గల పలుకుబడి అంతమాత్రం!

కమ్యూనిస్టులను మినహాయిస్తే వియత్ నామ్‌లోని ప్రజలను మొత్తంమీద మూడువర్గాల కింద విభజించవచ్చు.

వియత్ మిన్ సేనల బారినుంచి దేశాన్ని రక్షించి ఫ్రెంచివారు తప్పుకుంటే ప్రస్తుతం వారు ఆక్రమించిన ఉన్నతోద్యోగాలను తామే చేజిక్కించుకోవచ్చునని సమయం కోసం చూచేవారు ఫ్రెంచి వారి నాశ్రయించి వర్తించే దొక వర్గం.

ఫ్రెంచి అధికారాన్ని తొలగించడానికి హోచిమిన్‌తో సహకరించడమే ముఖ్యకర్తవ్యమని నమ్మి హోచిమిన్ పక్షపాతం చూపేది రెండో వర్గం.

అటు ఫ్రెంచివారి వైపుకు గాని, ఇటు కమ్యూనిస్టు పక్షానికి గాని మొగ్గక ఇరువురిలో ఎవరి అధికారానికీ లోబడకూడదని నిశ్చయించుకున్న తటస్థులవర్గం మూడవది.

అయితే, ఏవర్గానికి చెందినా మొత్తంమీద అందరూ జాతీయవాదులే; ఇండో-చైనా స్వతంత్ర్యం కోరేవారే; పదివేల మైళ్ళ దూరంలో వుండే ఫ్రాన్సు ఆధిపత్యాన్ని సుతరామూ అంగీకరించనివారే.

ఇక, సైనిక దృష్టితో చూచినా, ఫ్రెంచివారి పక్షంగా పోరాడే బావోడై సేనలలో విశేషభాగం కడుపు కక్కుర్తికి ఆయుధం చేపట్టినవారే గాని, దేశం కోసమో, అంతకు మించిన మరొక లక్ష్యంకోరకో యుద్ధానికి సిద్ధపడ్డవారు కారు.

అదీగాక, ఇంతకాలంగా ఫ్రెంచి పరిపాలకులు ప్రజలను అణచిపెట్టి, వారిపై ప్రభుత్వం చలాయించారేతప్ప సైన్యంలో బాధ్యతగల పదవులకు వియత్ నామ్ ప్రజలను తయారుచేసిన పాపాన పోలేదు.

ఈ పరిస్థితులలో ఫ్రాన్సు ఇకానికి, పరానికి చెందని ఈ యుద్ధాన్ని ఇంతటితో కట్టిపెట్టి, “తటస్థ” జాతీయవర్గానికి నాయకుడుగా చెప్పబడే నో డిన్ డిమ్ వంటి ప్రజానురాగంగల వ్యక్తి ఆధిపత్యం కింద ఇండో-చైనాకు స్వతంత్రం కట్టబెట్ట నిశ్చయించిన పక్షంలో హోచిమిన్‌తో ఏదో ఒక విధంగా రాజీ కుదరవచ్చు. (హోచిమిన్ ఈ మధ్యనే రాజీ సూచనలు చేయడం కూడా జరిగింది.)

కాని, ఫ్రాన్సుకు డబ్బు పెట్టుబడి పెడుతున్న అమెరికా రాజీ కుదరనిస్తుందా?

ఎలిజబెత్ రాణి

ఆస్ట్రేలియాకు ఆగమనం

సిడ్నీ, ఫిబ్రవరి 3—ఎలిజబెత్ రాణి ఎడింబరో ప్రభువుతో సహా నేడు న్యూజిలెండ్ నుంచి, రాజదంపతుల ప్రత్యేక నౌకలో ఆస్ట్రేలియాకు చేరుకుంది. ఆ సమయంలో స్వాగత సూచకంగా చర్చి గంటలు మోగింపబడ్డాయి. రాణికి సైనిక వందనం ఇవ్వబడింది. సిడ్నీ ఓడరేవు దగ్గర దాదాపు ఏడైదు వేల మంది గుమిగూడి దిక్కులు పిక్కటిల్లేటట్టు హర్షధ్వానాలు చేశారు. సరిగ్గా స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10.40 గంటలకు రాణి ఆస్ట్రేలియా గడ్డమీద కాలు మోపగానే వందన సూచకంగా ఇరవై ఒక్క ఫిరంగులు పేల్చబడ్డాయి. ఆకాశంలో రాయల్ ఆస్ట్రేలియన్ వైమానిక దళానికి చెందిన జెట్ వాంపైర్ విమానాలు, యుద్ధ విమానాలు స్వాగత సూచకంగా బారులుతీరి ఎగిరాయి.

రాజదంపతులకు న్యూ సౌత్‌వేల్స్ ఆక్టింగ్ గవర్నర్ జనరల్ సర్ విలియం స్లిమ్ స్వాగతం పలికారు. అంతేగాక ప్రధాని రాబర్ట్ మెంజిస్ ఉపన్యసించారు.

ఆ తరువాతి పదినిముషాలకు హర్షధ్వానాల మధ్య రాజదంపతులు తిరు కారులో నగరంలోకి బయలుదేరి వెళ్ళారు.



“రాజధాని, హైకోర్టు, యూనివర్సిటీ వేర్వేరు చోట్ల వుండాలి”—శ్రీబాగ్ ఒడంబడిక

“హైకోర్టు విశాఖపట్నంలో స్థాపన కావాలనే తీర్మాన ప్రతిపాదనకు అసెంబ్లీకి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు నోటీసు యిచ్చారు—కర్నూలునుంచి వార్త

సమితిని గురించి ప్రజల అజ్ఞానం

విజయలక్ష్మి పండిట్ విమర్శ

అలహాబాదు, ఫిబ్రవరి 2—మిత్రరాజ్య సమితి స్వరూప స్వభావాలను గురించి, అది ఎలా పనిచేస్తుందో అన్న విషయాన్ని గురించి అమెరికా న్యూయార్క్ లలో సహా ప్రపంచంలో చాలామందికి ఏమీ తెలియదని జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ తెలియపరచింది.

మిత్రరాజ్యసమితి సంస్థ నిర్మాణాన్ని గురించి దాని ఆనుపానులను గురించి పూర్తిగా తెలుసుకోవడానికి ఈ రోజులలో ఎవ్వరికీ వ్యవధి లేదని అందువల్ల అసలు సంగతి పూర్తిగా తెలుసుకోకుండానే మిత్రరాజ్యసమితిని విమర్శించడం జరుగుతున్నదని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నది.

సమితి కార్యాలయం, జనరల్ అసెంబ్లీ కంటె భిన్నమైనదని, సెక్రటరీ జనరల్ దానిపై సర్వాధికారి అని, జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ అధికారాన్ని సర్వసభ్య సమావేశానికే పరిమితమై వున్నాయని, ఆఖరుకు సమితి ఉపసంఘాలపైకూడా జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్‌కు అధికారంలేదనీ ఆమె అన్నది.

విభిన్నాభిప్రాయాలుగల వివిధ దేశాల ప్రతినిధులను కూడగట్టుకు రావడమే జనరల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ప్రధాన కర్తవ్యమని, అందుచేత తాను ఎన్నిక అయివుండవచ్చుననికూడా ఆమె అన్నది. ఇండియా విదేశాంగవిధానం సమితి మహత్తర లక్ష్యాలు ప్రాతిపదిక గా నిర్మించబడిందని, అందుచేత శాంతిసాధన కృషికి ఉపకరించవచ్చునని ఆశలోకూడా ఈ ఎన్నిక జరిగివుండవచ్చునని ఆమె అన్నది.

అమెరికా ప్రెసిడెంట్ అధికారాలు

పరిమితం చేయడానికి రాజ్యాంగానికి సవరణ

న్యూయార్క్, ఫిబ్రవరి 1-ఇతర దేశాలతో సంధులు, ఒడంబడికలు చేసుకోవడానికి ప్రెసిడెంట్‌కు గల అధికారాలను పరిమితంచేయడానికి అమెరికా రాజ్యాంగానికి సెనేటర్ బ్రిక్కర్ ప్రతిపాదించిన సవరణలో నాలుగు క్లాజులు గలవు. వీటిలో మూడు, నాలుగు క్లాజుల పై కాంగ్రెస్‌లో అత్యంత తీవ్రంగా చర్చ కొనసాగుతున్నది.

ప్రస్తుతం ఏ దేశంతోనైనా సంధి కోసం పరిస్థితులు జరపడానికి, సంధి పై సంతకం పెట్టడానికి ప్రెసిడెంట్‌కు సంపూర్ణాధికారం వున్నది. పిమ్మట ఆ సంధి పత్రం సెనేట్‌కు పంపబడుతుంది. సెనేట్ దానిని మూడింట రెండు వంతుల మెజారిటీ వోటుతో ధ్రువపరుస్తుంది. అయితే ఇప్పుడు సెనేటర్ బ్రిక్కర్ సూచించిన సవరణ ప్రకారం ప్రెసిడెంట్ నిర్ణయం కాపవం కావడానికి దానిని ప్రతినిధుల సభ, సెనేట్ కూడా మెజారిటీ వోటుతో ఆమోదించవలసి వున్నది.

ఈ సవరణను ఆమోదించడంవల్ల ప్రెసిడెంట్ స్వేచ్ఛ పరిమితమైపోగలదనీ, అది ఆయన నిర్దిష్టమైన విదేశాంగ విధానాన్ని అనుసరించడానికి ప్రతిబంధకంగా పరిణమించగలదనీ రాజ్యాంగశాస్త్ర నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రస్తుతం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈ సమస్యను ప్రజలకు తెలియపరచి, దానిపై నేరుగా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి గట్టిగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది. అమెరికా విదేశాంగ విధానాన్ని ఒకే ఒక ఫెడరల్ ప్రభుత్వం అమలు జరపాలని కోరుతున్నారా, లేక 48 రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా అమలుజరపాలని కోరుతున్నారా అని నేరుగా ప్రజలను సూటిగా ప్రశ్నించ దలిచాడట.

వరద బాధితులకు గృహవసతి కల్పన

శ్రీ రామకృష్ణమిషన్‌కు గవర్నర్ నిధినుంచి రు. 50,000 ల విరాళం మంజూరు

రాజమండ్రి, ఫిబ్రవరి 1—వరదబాధితుల సహాయార్థం తూర్పు గోదావరిజిల్లాలో శ్రీ రామకృష్ణమిషన్ వారు అమలు జరుపుతున్న గృహవసతి, పునరావాస ప్రణాళికలకు గవర్నర్ నిధినుంచి రు 50,500 లను గవర్నర్ శ్రీ సి. యం. త్రివేదీ విరాళంగా మంజూరు చేశారు.

మిషన్ తరపున వరద బాధితుల సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వామి నిత్యబోధానంద గారికి గవర్నర్ శ్రీ సి. యం. త్రివేదీ ఒక లేఖలో ఈ విషయాన్ని తెలియజేస్తూ, వరదబాధితుల పునరావాసం కోసం శ్రీ రామకృష్ణమిషన్ కూడా తామిచ్చినంత మొత్తాన్ని విరాళంగా యివ్వగలదని ఆశిస్తున్నానన్నారు. ఈ ప్రణాళికను ప్రజలుకూడా కావలసినంత రూపంలో నేమి, గృహనిర్మాణ పరికరాల రూపంలో నేమి, లక్షరూపాయలు విరాళం యివ్వాలి.

కాటవరం, సెంట్రల్ డెల్టా, రాజమండ్రి (మధ్యతరగతి వారికి), వానపల్లి దానుల సహాయార్థం రెండు లక్షల రూపాయల ఖర్చుతో ఒక పునరావాస ప్రణాళిక అమలును గురించి విజయవాడలో గవర్నర్ త్రివేదీ స్వామి నిత్యబోధానంద గారితో చర్చించారు. కాటవరంలో 40 కుటుంబాలవారికి స్థలాలు; గృహనిర్మాణ పరికరాలుకూడా వుచితంగా యివ్వాలని ప్రతిపాదించ బడింది. సెంట్రల్ డెల్టా (ఏనుగపల్లి) లో వరదలో బాగా నష్టపడిన 50 కుటుంబాలకు సహాయం అందజేసే అవకాశంవుంది. వానపల్లిలో ఎకరం రు 3,000 ల చొప్పున అయిదెకరాల భూమి ఖరీదు చేయబడింది. దీనిని 67 కుటుంబాల వారిని నివేశన స్థలాలక్రింద యిస్తారు.

రాజమండ్రి పట్టణంలో నష్టపడిన మధ్యతరగతి కుటుంబాలను యింట్లు కట్టుకునే నిమిత్తం మిషన్‌వారు యిదివరకే ఇటికలు వగైరా వుచితంగా యిస్తున్నారు దీని క్రింద యిప్పటికిప్పుడే దాదాపు రు 65,000 లు ఖర్చు పెట్టారు కూడా. గవర్నర్ నిధినుంచి కొత్తగా లభించిన ఈ విరాళంతో మిషన్‌వారు మరి కొన్ని కుటుంబాలకు సహాయం చెయడానికి వీలుపడుతుంది.

రాజమండ్రి పట్టణంలో 50 కార్మిక కుటుంబాల గృహవసతికిగాను మిషన్ వారు ఒక కాలనీ నిర్మిస్తున్నారు. దీనికి సుమారు 30 000 లు ఖర్చు అవుతుంది ఈ కాలనీ నిర్మాణానికి గవర్నర్ నిధి నుంచి కొంత సహాయం చేయడం సాధ్యం కావచ్చునని విజయవాడలో జరిగిన చర్చ సందర్భంలో స్వామి నిత్యబోధానంద గారికి గవర్నర్ శ్రీ త్రివేదీ తెలిపారు.

రేణిగుంట పంచాయతీబోర్డు

మీటింగులు నిలుపుచేస్తూ ఇంజంక్షన్ ఉత్తరువు

తిరుపతి, ఫిబ్రవరి 2—తిరిగి ఉత్తరువు చేసేవరకు రేణిగుంట పంచాయతీ బోర్డు మీటింగులు జరపరాదని గత వారం ఒక దావాలో తిరుపతి జిల్లా మునసబు కోర్టు వారు ఉత్తరువు చేశారు దావా వివరాలు క్రిందివిధంగా వున్నవి:

రేణిగుంట పంచాయితీ బోర్డు మెంబరు శ్రీ పి. నరసింహా రెడ్డిగారు సైకిల్ పన్ను చెల్లించనందున బోర్డులో ఆయన సభ్యత్వం రద్దు అయిపోయిందని బోర్డు కార్యనిర్వాహ కాధికారి ఉత్తరువు జారీచేస్తూ ఆయనకు మీటింగు నోటీసులు, ఎజెండాలు పంపడం మానివేశారట దానిపై ఈ ఉత్తరువు చెల్లనేరదని, తన పట్ల నిగా పరిగణించి మీటింగు నోటీసులు, ఎజెండాలు పంపవలసినదిగా పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు ఆదేశించాలని కోరుతూ శ్రీ నరసింహారెడ్డిగారు తిరుపతి జిల్లా మున్సబు కోర్టులో దావా వేశారు ఈ దావా పరిష్కారమయ్యేవరకు పంచాయతీ బోర్డు మీటింగులు జరపకుండా ఇంజంక్షన్ ఉత్తరువు ఇప్పించాలనికూడా ఆయన కోరారు.

దానిపై తిరిగి ఉత్తరువు చేసే వరకు రేణిగుంట పంచాయితీ సమావేశాలు జరుపరాదని తిరుపతి అడిషనల్ జిల్లా మునసబు శ్రీ కె యం కృష్ణమూర్తిగారు ఉత్తరువు చేశారు. ప్రతివాదులకు నోటీసులు నిమిత్తం వాదాను పిటీషన్‌ను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేశారు

కోర్టు ఉత్తరువు మేరకు గత 27వ తేదీన జరుగవలసిన సమావేశం నిలిపివేశారు

శ్రీ టి ఇ రాజగోపాలాచారి శ్రీ యం యస్ గోపాలాచారిగార్లు వాది తరపు న్యాయవాదులుగా హాజరైనారు

గ్రామాలకుమంచినీరు సప్లయి ప్రణాళిక

ఆంధ్ర ప్రభుత్వం అమలు జరుపగలదట

కర్నూలు, ఫిబ్రవరి 3—ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నిన్న ను ఇక్కడకు 50 మైళ్ళ దూరంలోవున్న ఛోగేశ్వరం గ్రామానికి వెళ్ళారు. తమకు పక్కాగోడ్లు, మంచినీటి వసతి, గృహనిర్మాణానికి నివేశన స్థలాలు కావాలని ఆ గ్రామస్థులు మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ జరిగిన సభలో ఆంధ్ర మంత్రు లిద్దరూ ఉపన్యసిస్తూ గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి సదుపాయాలు చేయడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక పథకాన్ని అమలు జరపగలదని చెప్పారు ఇప్పటి దిగుబావులలో నారిపుగుగు పెరిగి వ్యాధులు తెస్తున్నందున దిగుడు బావులన్నింటిని చేద బావులుగా మార్చు చేయించాలన్న ఆలోచన జరుగుతున్నదని, ప్రజా శ్రేయస్సుకు ప్రభుత్వం ఉద్దేశించిన అనేక ప్రణాళికలను అమలు జరపడంలో ప్రజల సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత పోలియారు గ్రామానికి కూడా వెళ్ళి అక్కడ జరిగిన సభలో మంత్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల పాతరికార్డులు

రాష్ట్రాలతోపాటు విభజించబడరాదని చారిత్రక రికార్డుల కమిషన్ తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 2-దేశంలో కొత్తరాష్ట్రాలు నిర్మించబడే పరిస్థితిలో ప్రస్తుతావసరాలకు పనికిరాని పాతరికార్డులను విభజించడం జరగరాదని భారతీయ చారిత్రక రికార్డుల కమిషన్ 30వ సమావేశం నేడు సూచించింది.

పాతరికార్డులన్నీ పరిశిష్ట రాష్ట్రం దగ్గర నే వుండాలని, అవసరమైనప్పుడు వాటిని కొత్తరాష్ట్రాలకు ఎరవు గా ఇస్తుండవచ్చునని ఆ సూచనలో పేర్కొనబడింది.

చరిత్రను, పరిపాలనను సంబంధించిన రెండు శాఖలుగా రికార్డులను విభజించడం ఆపాలని, 25 సంవత్సరాల కాలానికి మించిన పాతరికార్డులను సెంట్రల్ రికార్డ్సు ఆఫీసులలో భద్రపరచాలని మరో తీర్మానంలో కోరబడింది.

1901 కి పూర్వపు ఇండియా ప్రభుత్వ రికార్డులు పరిశోధకులకులభ్యమవుతాయని, ఆ తరువాతి రికార్డులు కూడా ప్రభుత్వామోదం గల పరిశోధకులకు చూపబడగలవని ఈ సమావేశంలో పేర్కొనబడింది.

ఈ సమావేశానికి ఇండియా విద్యాశాఖ కార్యదర్శి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహించారు.

తిరుపతి, ఫిబ్రవరి 2—హిమాలయ పర్వత ప్రాంతంలో హిందువులకు పవిత్ర యాత్రాస్థలమైన హృషీకేశంలో ఒక ధర్మశాలను నిర్మించే నిమిత్తం తిరుపతి, తిరుమల దేవస్థానాల ధర్మకర్తల బోర్డు వారు శ్రీ ఆర్. త్యాగరాజ ముదలియార్ గారి అధ్యక్షతను సమావేశమై రు 25,000 లు విరాళంగా యిచ్చారు చేశారు. అచ్చట ఒక ధర్మశాలకు నిర్మించవలసిన ఆవశ్యకతనుగురించి శ్రీ యస్ వి రామమూర్తి, శ్రీ అంతిశయనం అయ్యంగారు, శ్రీమతి కె రామసుబ్బమ్మగార్లు సూచించాలని పోర్టువారికి నివేదించినట్లు తెల్పబడుతున్నది.

డ్యాక్ జాక్సు సైజ్ అధ్యక్షతను [illegible] ఫిబ్రవరి [illegible] తేదీనుంచి [illegible] పోలిస్తాడు [illegible] జరగనుంది.

నూతన ప్రాథమిక విద్యావిధానం

చెన్నరాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాలకు అమలు పరచబడుతుందట

మద్రాసు, ఫిబ్రవరి 2—1954 జూన్ నుంచి మద్రాసు రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాలలో నూతన ప్రాథమిక విద్యావిధానం అమలుపరచబడుతుందని తెలుస్తున్నది

ఇలాంటి నిర్ణయాన్ని మద్రాసు ప్రభుత్వం చేసిందనీ, దీనికి సంబంధించిన వివరాలు తయారు చేయబడుతున్నవనీ భావించబడుతున్నది.

మద్రాసు కార్పొరేషన్‌తో సహా అన్ని మునిసిపాలిటీలలో నూతన ప్రాథమిక విద్యావిధానం అమలుపరచబడుతుందని విచారించగా తెలుస్తున్నది.

ఇప్పటికి గ్రామ ప్రాంతాలలో మాత్రమే ఈ విధానం అమలులో వుంది.

ఉపాధ్యాయులపై వృత్తిపన్ను

మినహాయింపు చేయాలని మంత్రివద్దకు రాయబారం

కర్నూలు, ఫిబ్రవరి 2—కర్నూలు జిల్లా ఎలిమెంటరీ ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె సి. వీరన్నగారు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి వద్దకు ఒక ప్రతినిధి వర్గంతో వెళ్ళి ఉపాధ్యాయులపై వృత్తిపన్ను వసూలు చేయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాబోర్డుల కింద వున్న ఉపాధ్యాయుల కష్టసుఖాలను వివరించారు కూడా.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు వీరి సూచనలను పూర్తిగా తెలుసుకొని పరిశీలించ జేయగలమని వాగ్దానం చేసినారట.

హరిజనుల ఇండ్లస్థలాలు

విజయవాడలో తగాదా పరిష్కారానికి మంత్రి వాగ్దానం

కర్నూలు, ఫిబ్రవరి 2—పార్లమెంటు మాజీ-సభ్యుడు శ్రీ ఆర్వికట్ల జోసఫ్‌గారు నేడు రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారిని కలుసుకొని బంజరులను బలం చేసి అమ్మాలనే ఉద్దేశ్యంతో ఉపసంహరించుకొని నిరుపేదలకు ఉచితంగా భూములను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

విజయవాడలోని హరిజనుల కాలనీకి మంత్రిని ఆహ్వానిస్తూ, గత 30 సంవత్సరాలుగావున్న ఇండ్లతగాదాలను పరిష్కరింపజేయాలని కోరారు. విజయవాడలోని గవర్నమెంటు భూములలో కొందరు హరిజనులు చాలా కాలంకింద ఇండ్లు కట్టుకున్నారు కాని, ఈ భూములకు ప్రభుత్వం ఇంకవరకు పట్టా లివ్వలేదు.

రెవిన్యూ మంత్రి ఈ స్థలాలను పరిశీలించి అవసరమైన చర్యలను తీసుకోగలనని వాగ్దానం చేసినాడట.

వర్తకులూ ప్రభుత్వం మధ్య సహకారం

మిస్టర్ ష్రాఫ్ విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 3—దేశ ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి తాము చేసినకృషిని బట్టి వర్తకుల విలువ నిర్ణయించబడుతుందని ప్రయివేట్ పరిశ్రమలను ఆర్థిక సహాయాన్ని చేకూర్చడానికి అపరిశ్రమల ఆర్థిక పరిస్థితులనుగురించి దర్యాప్తు జరిపే నిమిత్తం రిజర్వుబ్యాంకి నియమించిన కమిటీ చెయిర్మన్ మిస్టర్ ఏ డి. ష్రాఫ్ నేడిక్కడ కాస్మోపాలిటన్ క్లబ్‌లో ప్రసంగిస్తూ తెలిపారు.

జాతి జీవితంలో వర్తకులు నిర్వహిస్తున్న ప్రముఖపాత్రను ప్రభుత్వం వర్తించాలని మిస్టర్ ష్రాఫ్ చెప్పారు.

అయినప్పటికీ, కానప్పటికీ వర్తకులను నిందించడం కొందరికి అలవాటు, అట్టి వైఖరివల్ల వర్తకులలో అసంతృప్తి హెచ్చుతుందనీ, వర్తకుల దృక్పథంలో, మార్పురావాలి అదేవిధంగా ప్రభుత్వ వైఖరిలోకూడా మార్పు అవసరమని మిస్టర్ ష్రాఫ్ చెప్పారు.

దక్షిణ భారత వాణిజ్య మండలి సూచనలు

ష్రాఫ్ కమిటీకి నేడు దక్షిణ భారత వాణిజ్యమండలి తరఫున ఒక మెమొరాండం సమర్పించబడింది.

ప్రయివేట్ పరిశ్రమలు గత పది సంవత్సరాలలో బ్యాంకిలనుంచి పొందిన ఆర్థిక సహాయం తృప్తికరంగా లేదనీ, విస్తరణ కార్యక్రమాలకు విపులమైన సదుపాయాలు కావడానికి కష్టపడవలసివచ్చినా గత పది ఏళ్ళలో పారిశ్రామిక ఉత్పత్తి హెచ్చుతూనే వచ్చిందని ఆ మెమొరాండంలో పేర్కొనబడింది.

రేపటితో మద్రాసులో ష్రాఫ్ కమిటీ కార్యక్రమం పూర్తి అవుతుంది.

మద్రాసు, ఫిబ్రవరి 3—అంతకులో హాకీ స్టార్ హైదరాబాద్ హాకీ అసోసియేషన్ [illegible] మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీని కలుసుకున్నారు

(1 వ పేజీ తరువాయి)

లోని తమ్ముల ఖైదీలను తెలియజేసినటు తెలుస్తున్నది

ఈ ఖైదీలలో 60 మంది యుద్ధ విరమణ ఒడంబడిక ప్రకారం తటస్థ రాజ్యాలు కాని అమెరికావంటి దేశాలకు తాము వెళ్ళగోరుతున్నట్టు తెలియజేశారట

తటస్థ దేశాలకు తప్ప వేరే దేశానికి వారిని తాము పంపరాదనీ, అవసరమైతే వారి భవిష్యత్తు నిర్ణయించబడేవరకు వారిని ఇండియాకు తీసుకుపోయి అక్కడ వుంచవలసిందని తాము ఈ యుద్ధ ఖైదీలకు తెల్పినట్టు జనరల్ తిమ్మయ్య వివరించారు.

తుది నివేదిక

యుద్ధ విరమణ సంధిపై సంతకం పెట్టిన రెండు సైనిక కార్యాల వారికి తాను సంపవలసిన తుది నివేదికను రూపొందించే నిమిత్తం ఈ సంఘాన్ని నియమించడానికి నేడు సాయంత్రం కమిషన్ ఏకగ్రీవంగా నిర్ణయించింది

ఈ తుది నివేదిక [illegible] సంఘం [illegible] తొలిసారిగా సమావేశం కాగలదు.

హైదరాబాదు వ్యవసాయభూముల చట్టానికి ప్రెసిడెంట్ సమ్మతి

హైదరాబాదు, ఫిబ్రవరి 3—హైదరాబాదు కౌలు, వ్యవసాయ భూముల ప్రత్యేక చట్టం నేడు ఇండియా ప్రెసిడెంటు సమ్మతిని పొందింది. ఈ చట్టం హైదరాబాదు అసెంబ్లీ శీతాకాలపు సమావేశంలో ఆమోదించబడినట్టిది

ఈ చట్టాన్ని అమలుపరచడానికి 7 మంది సభ్యులతో ఒక కమిషన్ నియమించవలసివుంటుంది హైదరాబాదు అసెంబ్లీ వచ్చేసమావేశంలో ఈ కమిషన్ సభ్యులు వుంటారు స్టేట్ ప్రభుత్వం నామినేటు చేస్తుంది.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

రు 250/-మరియు రు 150/- కాను అలవెన్సుమీద డిస్ట్రిక్టు డెవలప్ మెంటు ఆఫీసరు కావలెను. యోగ్యతా పత్రాలతో దరఖాస్తులు పంపండి
Indian Dominion Airways Ltd., 6/3 Madan Street, Calcutta-13

అమ్మకము

ఒక 3 బోలు బట్టల కాలెండరింగు మెషీను ఒక వాడబడిన విడి బోలుతో ఖరీదులకు ఇంగ్లీషులో వ్రాయండి — యస్. కుప్పుస్వామి మొదలియార్ ఫోర్ట్ ఈరోడ్, (యం. రైలే

టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు

1. నెల్లూరు హైవేసు డివిజనల్ యింజనీయరువారిచే 1954-55 సం॥కు నెల్లూరు జిల్లాలోని గవర్నమెంటు (హైవేసు మరియు జిల్లాబోర్డు మెయిన్ టినెన్సు పనులకుగాను వారి ఆఫీసులో 26.2.1954, 5.3.1954 తేదులలో పై వరుస క్రమముగా సీలు వేసిన టెండర్లు మధ్యాహ్నము 4.30 గం॥ వరకు తీసికొనబడును

2 టెండరు వివరములు నిరీత ఫారములు వగైరా 19.2.1954, తేది నుండి ఒక్కొక్క ఫారము రూ 1.0.3 సేలున టాక్సుతో సహా, వంతును చెల్లించి డివిజను ఆఫీసు పనిచేయు కాలములో సదరు ఆఫీసు మేనేజరు వద్దనుండి పొందవచ్చును. సదరు టెండరు ఫారము విలువ వాపసు యివ్వబడదు.

3 పనులకుగాను చెల్లించవలసిన డిపాజిటు మొత్తములు, టెండరు నోటీసు వివరములు డివిజను యింజనీరువారి ఆఫీసు, అసిస్టెంటు యింజనీరు వారిఆఫీసు, మరియు సూపర్ వైజర్ల ఆఫీసులలో నోటీసు బోర్డులలో చూడవచ్చును.

హెచ్. ఆర్. శాయోజీరావు
డివిజనల్ ఇంజనీరు హైవేసు నెల్లూరు
నెల్లూరు, 22-1-54 తేది

గుంటూరు మార్కెట్ కమిటీ, గుంటూరు

1954 క్యాలెండర్ సంవత్సరంలో కమిటీకి కావలసిన స్టేషనరీ సప్లయి, అచ్చు పనులు చేయుడానికి సీలు వేసిన టెండర్లు 15.2.54 సా 3 గం. ల వరకు ఈ ఆఫీసులో తీసుకొనబడును సకాలంలో చేరిన టెండర్లు అన్నియు అదే రోజు అనగా 15.2.54 తేది సా 4 గం 5 గం ల మధ్య తెరవబడును గుంటూరు ఇంపీరియల్ బ్యాంకులోగాని, జిల్లాలో ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని, "లోకల్ ఫండ్స్ డిపాజిటు, ఇతర ఫండ్సు—ఇతర మిస్ లేనియస్ ఫండ్సు — మార్కెట్ కమిటీ ఫండ్సు" కాతాలో రు 100/-లు జమకట్టి, వచ్చిన ఛలాను టెండరుతో జత పరిచి పంపవలెను

కావలసిన స్టేషనరీ వివరములు, చేయవలసిన అచ్చు పనుల వివరములు, గెలుపొందిన టెండరుదారు వ్రాసి యివ్వవలసిన అగ్రిమెంటు మరియు, ఆఫీసు వేళలలో ఉ. 11 గం. లనుండి సా 5 గం ల వరకు పొందవచ్చును లేదా రు 3/-లు చెల్లించి పోస్టు ద్వారా తెప్పించుకోవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు.

టెండర్లు పరిష్కరించు కాలంలో టెండరుదారు తమ టెండర్లతో పాటు సామానుల శాంపిల్సు, తిరిగి దాఖలు చేయవలెను దీని తెలిపిన సామానులను పూర్తి వివరములు యివ్వవలెను. గెలుపొందిన టెండరుదారు ఈ ఆఫీసులో తన స్వంత ఖర్చుమీద, బాధ్యతమీద, టెండరు అంగీకరింపబడిన ఆయిదు రోజులలోగా డెలివరీ చేయవలెను

ఎం. వెంకటరామయ్య, సెక్రటరీ.
గుంటూరు, 10-1-54.

పాలిసీపోయినది

గుంటూరు 4 వ లైను, ఆండల్ పేటలో కాంపౌండరు శ్రీ కాట్రపాటి పురుషోత్తంగారి జీవితంపై సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్, పోస్టు బాక్సు నం 1459, మద్రాసు 18 వారిచే జారీచేయబడిన 24430 నంబరు పాలిసీపోయినది. తెలియవచ్చినందున, నానోటీసు యీ తేదీనుండి 30 రోజులలోగా ఏటి ఆక్షేపణలు చేయనిచో, ఒరిజినల్ పాలిసీ బదులుగా డూప్లికేటు పాలిసీ జారీ చేయబడును. ... డూప్లికేటు పాలిసీ జారీచేసిన తరువాత, కొనుక్కొండ యివ్వవలసిన సొమ్ము పాలిసీ ప్రకారము నామినీ అయిన శ్రీమతి కాట్రపాటి కాంతాంబకు చెల్లించబడును.

వి. వెంకటాచలం. ఎం ఏ బి ఎల్. సెక్రటరీ మద్రాసు 2.2.54

వేలం ప్రకటన

కృష్ణాజిల్లాబోర్డు ఆధీనములో వున్న లోకల్ ఫండ్ రోడ్లపక్క 1954-55 సంవత్సరములో సుంకములు వసూలు చేసుకొనే హక్కులు, కృష్ణా జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారి వద్దగాని, వారి అనుమతి పొందిన వారి వద్దగాని 1954 ఫిబ్రవరి 23, 24 అంకి 25 తేదీలలో వేలం వేయబడును. పాటలలో పాల్గొనదలచినవారు ... తాలూకా తహశీల్దారు ... వేలం షరతులు ... ప్రకారం ... కృష్ణా జిల్లాబోర్డు ఆఫీసులో గాని, కృష్ణా జిల్లా హైవేస్ డివిజనల్ యింజనీరు ఆఫీసులోగాని, లేదా హైవేస్ సూపర్ వైజర్లు ఆఫీసులలో గాని తెలుసుకొనవచ్చును. ... స్పెషల్ ఆఫీసర్ కృష్ణా జిల్లాబోర్డు ఆఫీసు, బందరు తా 27-1-1954.

ఢిల్లీ ఒడంబడికను ధ్రువపరచడానికి లంక ప్రభుత్వం కృత నిశ్చయం

—ప్రధాని సర్ జాన్ కోటెలవాలా ప్రకటన

కొలంబో, ఫిబ్రవరి 2—

లంక భారతీయుల పౌరసత్వం సమస్యపై జరిగిన ఒడంబడికను సాధ్యమైనంత త్వరలో ధ్రువపరచడానికి తాను కృతనిశ్చయుడనై వున్నానని సింహళ ప్రధాని సర్ జాన్ కోటెలవాలా నేడు ప్రతినిధులసభలో పేర్కొన్నారు

"ఒడంబడికను మనం ధ్రువపరచగానే ఇండియా ధ్రువపరచగలదు. ముద్రకోరణకు సిద్ధమైన ఒడంబడిక ప్రతిని, మంత్రివర్గం పార్టీలచే ఆమోదించబడిన దాని నిర్ణయాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టగలను. ఒడంబడికను అమలు జరపడానికి అవసరమైన శాసనాలనూ ప్రవేశపెట్టగలను" అని కూడా సర్ జాన్ కోటెలవాలా అన్నారు.

ఒడంబడిక ధ్రువీకరణకు ముందు పార్లమెంటులో సమాలోచన ఉండదా అని చేసిన అన్న అంశంపై జరిగిన చర్చలో జోక్యం కలిగించుకొన్నప్పుడే పై విధంగా అన్నారు.

నేటి మధ్యాహ్నం ప్రతిపక్షం పట్టుదలపై ఒడంబడికపై చర్చ ప్రారంభించబడినప్పుడు ఒడంబడిక ధ్రువీకరణకు పిమ్మట, ఒడంబడికను అమలుజరపడానికి వీలుగా కొత్త శాసనాలను ప్రవేశపెట్టినప్పుడు చర్చకు అవకాశం వుంటుందని, లంక పౌరసత్వాన్ని కోరే భారతీయులను లంక పౌరులుగా స్వీకరించవలసినదేనని సర్ జాన్ అన్నారు

పండిట్ నెహరూ తాను కూడా భారతీయుల పౌరసత్వ సమస్య సామరస్యపూర్వకంగా పరిష్కారం కావాలని ఆతుర్దాగా వున్నారని, ఉభయ పక్షాల మధ్య సహకారం లేనిదే ఈ సమస్య పరిష్కారం కాజాలదని ఆయన అన్నారు. ఆయన ఇంకా ఈవిధంగా అన్నారు.

"భారతీయుల సమస్యపై ఇండియాలో ఒడంబడికను సాధించడం నేను అదృష్టంగానే భావిస్తున్నాను. రెండు ప్రభుత్వాల మధ్య సంతకాలు జరిగిన ఒడంబడికపై పార్లమెంటులో విమర్శకు పరిమితంగా అవకాశం వుంటుంది ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని పార్లమెంటు ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. ఢిల్లీ వెళ్ళడానికముందు ప్రతిపక్ష నాయకులను తమ అభిప్రాయాలను సూచించవలసిందిగా కోరినప్పుడు సహకరించని వారు యిప్పుడు ధ్రువీకరణకు ముందు వాదించబోతున్నారు. ఈ సభ యిందులో మెజారిటీ గల నా పార్టీని సంప్రదించాను నా పార్టీ గాని, పార్లమెంటుగాని అభిశంసన తీర్మానం ప్రతిపాదించి నెగ్గితే నేను అధికారంనుంచి వైదొలగడానికి సిద్ధంగా వున్నాను"

ధ్రువీకరణకు ముందు ఒడంబడికలోని సాధక బాధకాలపై పూర్తిగా చర్చ జరగడమే తమ అభిమతమని పీటర్ క్యూనిమన్ అన్నారు

ఈ ఒడంబడిక ఇండియా సింహళాల మధ్య మరింత విభేదాలకు కారణం కావచ్చునని ఆయన అన్నారు

చర్చ తిరిగి రేపటికి వాయిదా వేయబడింది.

లంకలో ఉద్యోగాలు

సింహళీయులకే యివ్వడానికి ప్రభుత్వం సంకల్పం

("ఆంధ్రపత్రిక" విలేకరి)

కొలంబో, ఫిబ్రవరి 2— ఇండియా—సింహళాల ఒడంబడిక ధ్రువీకరణ జరగవలసిన సందర్భంలో అది జరిగిన వెంటనే లంకలో ఉద్యోగాలన్నీ లంక పౌరులకే యివ్వాలనే ఉద్యమాన్ని లంక ప్రభుత్వం తీవ్రతరం చేయవచ్చునని తెలుస్తున్నది.

లోగడ ఈ సందర్భంలో మంత్రి మిస్టర్ ఏ ఇ గుణతిలకే అవలంబించిన విధానంకంటె ప్రభుత్వం మరింతకఠినంగా వుండగలదు

కార్మిక శాఖా మంత్రిత్వానికి చెందిన పార్లమెంటరీ కార్యదర్శి మిస్టర్ టి ఇ జయసూర్య నేడు ప్రభుత్వపక్షం సమావేశంలో చర్చకు ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఈ విషయం ప్రధాని సర్ జాన్ కోటెలవాలాతో కూడా చర్చించబడ్డదని అన్నారు

ఈ ఉద్యమంవల్ల రబ్బరు, టీ తోటలలోని కార్మికులు మినహా యితర భారతీయులకు దెబ్బ తగలగలదట:

ఇవాన్, పశ్చిమ జర్మనీలనుంచి దిగుమతి వ్యాపారం చేసే సింహళ వాణిజ్య సంస్థలు, దిగుమతి వ్యాపారంపై సెక్యూరిటీ కోసం కొన్ని భారతీయ వాణిజ్య సంస్థలు కూడా సింహళీయులకే ఉద్యోగాలిస్తున్నవి.

(6 వ కాలం తరువాయి)

ప్రస్తుతం తూర్పు బెర్లిన్లో జరుగుతున్న నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం ఫలితాలపట్ల వాషింగ్టన్ అభిజ్ఞవర్గాలలో కొత్త ఆశాభావం కలుగుతున్నదని పి టి ఐ. ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నారు

పరమాణుశక్తి సమస్య

పాశ్చాత్య రాజ్యాలవారు తమ హైడ్రోజను బాంబులను పూర్తిగా స్వయంగా ... చేయవలసిన అవసరం లేదని ... పాశ్చాత్య రాజ్యాలవారికి రహస్యంగా ... అభిజ్ఞవర్గాలు ... సూచిస్తున్నారు. అయితే హైడ్రోజను బాంబులు విషయంలో ... ఒడంబడిక వంటిది ఒక ఒడంబడికపై సంతకాలు జరిగితే తాము సంతృప్తి చెందగలమని కూడా రష్యన్లు అంటున్నారు.

మాయమైపోయిన రష్యన్ ఉద్యోగి

అమెరికన్ల ఆశ్రయంలో వున్నాడట

టోకియో, ఫిబ్రవరి 2—జాడ తెలియకుండా మాయమైపోయాడని అనుకుంటున్న స్థానిక సోవియట్ రాయబార కార్యాలయ కార్యదర్శి ఏ రాస్త్రరాఫ్ తనకు ఆశ్రయమిప్పించవలసిందిగా ఇచ్చటి అమెరికన్ రాయబార రహస్య పోలీసు శాఖాధికారులను అర్థించాడని, అతడిప్పుడు వారి చేతులలో సురక్షితంగా వున్నాడని నేడిక్కడి అమెరికన్ అభిజ్ఞవర్గాలవారు వెల్లడించారు

ఆయన ఎంతకాలం వుంటాడో తెలియదు. ఇంతవరకు అమెరికన్ రాయబార కార్యాలయం ప్రకటిస్తూ వచ్చిన సంగతి నిజమేనని, అయితే ఆయనను సురక్షితస్థానానికి చేర్చడానికి ఏర్పాటు పూర్తిచేయబడే వరకు అలాగ ప్రకటించడం అవసరమైందని వారు వివరించారు.

అమెరికన్ రహస్య పోలీసు శాఖ ఏజెంటులు తమ కార్యాలయం కార్యదర్శి రాస్త్రరాఫ్ను అపహరించి, నిర్బంధంలో వుంచారని, అతను గురువారం నుంచి కనిపించడం లేదని సోవియట్ రాయబార కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో పేర్కొన్నాడు.

లువాంగ్ ప్రబాంగ్ వైపుగా వియత్మిన్ల విజృంభణ

ప్రాణాలకు తెగించి అయినా రాజధానీ రక్షణకు ఫ్రెంచి సైన్యాధికారుల ఉత్తరువు

సైగాన్, ఫిబ్రవరి 2—లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్కు ఈశాన్యంగా 85 మైళ్ళ దూరంలోని ముయాంగ్ ఖువాలో ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చెయ్యడంతో రాజధాని నగరాన్ని ఎంత కష్టమైనా కాపాడి తీరవలసినదేనని దానిని కాపాడుతున్న ఫ్రెంచి సైన్యాలకు ఉత్తరువు చెయ్యబడింది లావోస్ రాజధానిని ఫ్రాన్సు వదలి వేయబోదు అని ఒక స్థానిక సేనాని అన్నాడు

లువాంగ్ ప్రబాంగ్ వైపుగా చొరబడుతున్న వియత్మిన్ బలాలపై ఫ్రెంచి విమానాలు నేడు నాపళం బాంబులు వేసినవి వియత్మిన్లు లువాంగ్ ప్రబాంగ్ వైపుగా రోజుకు ఆరు ఏడు మైళ్ళ వంతున పురోగమిస్తున్నారు

మధ్య లావోస్లో ఫ్రెంచి లావోషియన్ బలాలు, వియత్మిన్లతో తీవ్రంగా పోరుతున్నవి వియత్మిన్లపై 48 గంటలపాటు బాంబులు వేసి కాల్పులు జరిపిన పిమ్మట ఫ్రెంచి బలాలు ముక్కోడ పరిస్థితిని అదుపులో పెట్టుకొన్నవి

వియత్మిన్లు ఆకస్మికంగా జరిపిన ముట్టడుల ఫలితంగా దక్షిణ వియత్నామ్లో 36 సైనిక స్థావరాలు చిన్నాభిన్నమై వదిలివేయబడడం ఫ్రెంచి సైనిక వర్గాలకు విశేషంగా ఆందోళనం కలిగించింది. గత మూడు సంవత్సరాలుగా వియత్మిన్లు ఈ ప్రాంతం నుంచి తరిమివేయబడ్డారని భావించిన సమయంలో జరిగిన ఈ కొత్త ముట్టడులను బట్టి వియత్మిన్ల ప్రాబల్యం తిరిగి హెచ్చినట్లు సూచన అవుతున్నది

హో చిమిన్ బలాలు జనవరి 29 వ తేది ముందు నాలుగు రోజులలో మధ్య వియత్నామ్ లోని ఆయిదు ఫ్రెంచి యూనియన్ సైనిక స్థావరాలను వశపరచుకున్నవని వియత్మిన్ రేడియో ప్రకటించింది.

ఈశాన్య సైబీరియాలో రష్యన్ యుద్ధ విమానాలు

అమెరికన్ సెనేటర్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 30—అమెరికాపై మెరుపుదాడులు జరపడానికి వీలుగా సోవియట్ యూనియన్ ఈశాన్య సైబీరియాలో నాలుగు పేరాటూప్ బ్రిగేడ్లతో సహా కనీసం తొమ్మిది డివిజన్లను, 6,000 యుద్ధ విమానాలను చేర్చి వుంచిందని అమెరికా సెనేటర్ మైక్ మాన్స్ ఫీల్డ్ నేడిక్కడ ప్రకటించారు.

తూర్పు బెంగాల్ ఎన్నికలు

ఢాకా, ఫిబ్రవరి 1—త్వరలో జరగనున్న తూర్పు బెంగాల్ ఎన్నికలలో తూర్పు బెంగాల్ సివిల్ సప్లయి శాఖా మంత్రితో యునైటెడ్ ఫ్రంట్ వారు ... ఫజలుల్ హక్ పోటీ చేయనున్నారు ... నూరుల్ అమీన్ మంత్రివర్గంలోని మంత్రులందరూ—ఒక్కరు మినహా—ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. వారందరూ యునైటెడ్ ఫ్రంట్ నాయకులతో పోటీపడనున్నారు

లండన్, జనవరి 31—దేశాలలో ... పరిశ్రమల ... పరిశీలనార్థం ... బ్రిటిష్ ... ఏజెన్సీ జనవరి 31 న నేడు ప్రకటించింది. ఈ ఏడాది ... ప్రారంభించవచ్చునని కూడా ప్రకటించబడింది.

బ్రిటిష్ ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం

కామన్సుసభలో ఓటమి

లండన్, ఫిబ్రవరి 1—సైన్యంలో కొత్త బ్రిటిష్ రైఫిలును వాడకంలో నుంచి తొలగించి పాత బెల్జియన్ రైఫిల్ నే వాడేటట్లు చేయడానికి చర్చిల్ ప్రభుత్వం చేసిన నిర్ణయంపట్ల అభిశంసన తెల్పుతూ లేబర్ ప్రతిపక్షం ప్రతిపాదించిన తీర్మానం నేటి రాత్రి కామన్సు సభలో వీగిపోయింది.

అభిశంసన తీర్మానానికి వ్యతిరేకంగా 296 వోట్లు, అనుకూలంగా 262 వోట్లు వచ్చాయి

అమెరికాను సంతృప్తి పరచే నిమిత్తం పరాయి దేశ న్యాయ సమ్మతిమైన బ్రిటిష్ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, కొత్త బ్రిటిష్ రైఫిల్ ప్రపంచంలో తక్కిన రైఫిల్సు అన్నిటికంటె కూడా ఉత్తమమైనదని తీర్మానాన్ని ప్రవేశపెడుతూ లేబర్ పార్టీ సభ్యుడు మిస్టర్ వుడ్రో వ్యాట్ పేర్కొన్నారు.

సిరియాలో అల్లరులు

విదేశీయుల ప్రేరేపణ కలదని ప్రెసిడెంట్ షిషాక్లీ ప్రకటన

కెయిరో, ఫిబ్రవరి 2—ప్రస్తుతం సిరియాలో జరుగుతున్న అల్లరులకు విదేశీయుల ప్రేరేపణ కలదని సిరియా ప్రెసిడెంట్ అదీబ్ షిషాక్లీ నేడొక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఈజిప్షియన్ ప్రభుత్వ పక్ష పత్రిక "అల్ గొమూరియా" ప్రతినిధి కిచ్చిన ఈ ఇంటర్వ్యూలో, సిరియాలోని కొన్ని రాష్ట్రాలలో సెలగోజులనుంచి విదేశీయులు ప్రజలను రెచ్చగొట్టడం, వారికి ఆయుధాలను సప్లయి చేయుడంవంటి అక్రమచర్యలకు పూనుకొంటున్నారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధం ... ఆయుధాలన్నీ కూడా ఆధునికమైనవి, విదేశాలలో తయారు చేయబడినవేనని ప్రెసిడెంట్ షిషాక్లీ వివరించారు.

సిరియాలో తమ చెప్పుచేతలలో వుండగల ప్రభుత్వాన్ని స్థాపించే నిమిత్తం ... ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి బ్రిటిష్ వారు ఒక పన్నుగడ పన్నారని ఆయన ప్రకటించారు

సిరియా, ఇరాక్, లెబనాన్, జోర్డాన్లను ఒకేరాజ్య ఆధిపత్యం క్రింద ఫెడరేషన్గా స్థాపించడానికి, ఈ రాజ్యాలు ఇజ్రాయెల్తో శాంతిసంధి చేసుకునేటట్లు చేసి, ... మధ్య ప్రాచ్య రక్షణ పథకంలో చేర్చటానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నదని ఈ ఈజిప్షియన్ పత్రిక ప్రకటించింది కూడా

మద్రాసు, ఫిబ్రవరి 3— శ్రీ యస్. వి. ... గారు రాజీనామా చేయుటవల్ల మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్లో ఏర్పడిన ఖాళీ స్థానాన్ని పూర్తి చేయడానికి ఎన్నుకోవడానికి జరిగే ఎన్నికలో పోటీ చేయుచున్న ... లెజిస్లేటివ్ కౌన్సిల్ ... [illegible] ... లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులు ఎన్నుకొంటారు.

బెర్లిన్ సమావేశం చర్చల ధోరణి:

మొలటాఫ్ ప్రణాళికకు పశ్చిమరాజ్యాల నిరాకృతి

అఖిల జర్మనీ ఎన్నికలకు కొత్త సూచనలు చేయగలనని రష్యా విదేశాంగ మంత్రి హామీ

బెర్లిన్, ఫిబ్రవరి 2—

జర్మనీ శాంతిసంధికి రష్యా విదేశాంగమంత్రి మొలటాఫ్ ప్రతిపాదించిన ప్రణాళికను పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు నిరాకరించారు. స్వేచ్ఛగా జరిగే ఎన్నికలద్వారా జర్మనీ సమైక్యత సాధించబడాలని పునరుద్ఘాటించారు.

అయితే పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు ఈ స్థితి చేయగా అఖిల జర్మనీ ఎన్నికలకు తాను కొన్ని ప్రతిపాదనలను అందజేయగలనని మిస్టర్ మొలటాఫ్ వాగ్దానం చేశారు, అయితే తన సూచనలు ఎప్పుడు ప్రతిపాదించేది ఆయన తెలియజేయలేదు

బహుశా మిస్టర్ మొలటాఫ్ తన ప్రతిపాదనలను రేపు అందజేయవచ్చునని బ్రిటిష్ ప్రతినిధి ఒకరు వివరించారు.

అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ ప్రసంగిస్తూ, జర్మనీ శాంతిసంధికి మిస్టర్ మొలటాఫ్ ప్రతిపాదించిన ప్రణాళికను తాను ఆమోదించజాలనని స్పష్టం చేశారు.

నేటి సమావేశానికి మిస్టర్ డల్లెస్ అధ్యక్షత వహించారు. ఆయన యింకా ఇలా అన్నాడు:

"మిస్టర్ మొలటాఫ్ తన ప్రసంగంలో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులను దుష్టకూటమిగా ... ప్రపంచంలోని ఉద్రిక్త పరిస్థితులకు ... పాశ్చాత్య రాజ్యాల రక్షణ వ్యవస్థవల్ల ఎవరికీ ఎట్టి ప్రమాదం చేకూరబోదని, అయితే దురాక్రమణ నిరోధానికి అది శ్రీరామరక్ష అని చెప్పాలి

జర్మనీ సమస్య పరిష్కారానికి ఒక ముఖ్యాంగముగా తూర్పు జర్మనీ రిపబ్లిక్ను మేము గుర్తించజాలము

అందుచేత జర్మనీ సమైక్య సాధనకు పాశ్చాత్యరాజ్యాల ప్రణాళికను ఆమోదించి అఖిల జర్మనీ ప్రభుత్వ స్థాపనకు స్వేచ్ఛగా ఎన్నికలు జరపడానికి అవకాశం కల్పించాలి.

మొలటాఫ్ ప్రణాళికను ఆమోదించినట్లయితే అందువల్ల జర్మనీలో సైనికశక్తి పునరుజ్జీవం పొంది యూరపు దురాక్రమణ ఘటనలకు ముప్పు వాటిల్లడం తథ్యం.

ఏదో ఒక జాతి లేదా ఒక వ్యక్తి తలమునకొన్నప్పుడల్లా మహాయుద్ధం సంభవించగలదనే ఆలోచనే ఎంతో భయావహంగా వుంది

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు శాంతికి శత్రువులని నిందించడంలో మిస్టర్ మొలటాఫ్ పూర్తిగా పొరపడ్డారని చెప్పక తప్పదు.

1939 ఆగస్టు నెలలో మాస్కోలో ప్రసంగిస్తూ, హిట్లర్ జర్మనీ శాంతికాముక దేశమని పొగడి, బ్రిటన్, ఫ్రాన్సులను తెగడడంలో మొలటాఫ్ పొరపాటు చేశారు

ఇంతకీ నాలుగు రాజ్యాల విదేశాంగ మంత్రులు ఒకరి అభిప్రాయాలను గురించి మరొకరు నిర్లక్ష్యంగా విమర్శించుకోరాదు

అఖిల జర్మనీకి ఒక ప్రభుత్వం తక్షణమే ఏర్పడవలసివున్నదని మిస్టర్ మొలటాఫ్ చెప్పిన మాట నిజమే పశ్చిమ జర్మనీ ప్రభుత్వం జనరల్ ఎన్నికల అనంతరం ఏర్పడింది అందుచే పశ్చిమ జర్మనీ రిపబ్లిక్ తరఫున అది సాధికారంగా మాట్లాడగలదనడానికి ఎట్టి సందేహం అక్కరలేదు ఆమాటకు వస్తే తూర్పు జర్మనీలో అధిక సంఖ్యాకులకు కూడా ఇది ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పవచ్చు

ఇంక తూర్పు జర్మనీలో నూటికి ఎనిమిది వంతులనుంచి వోట్లన్నీ ... ప్రభుత్వానికి అనుకూలంగా వోట్లు వేయించుకోవడం జరిగింది (ఈ సందర్భంలో మిస్టర్ డల్లెస్ ఒకనమూనా బేలట్ పత్రాన్ని చూపించారు, ఈ పత్రంలో కేవలం అభ్యర్థుల జాబితా మాత్రమే ఉంది అందులో వోటర్లు భిన్నాభిప్రాయాలను వెలిబుచ్చడానికి ఎక్కడా అవకాశంలేదు అసలు అభిప్రాయాలను వెలిబుచ్చకుండానే ఈ పత్రాలను వోట్ల పెట్టెలలో వడవేయవలసివుంటుంది) అందు చేత తూర్పు జర్మన్ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోడానికి ఇది న్యాయం కాదు ఈ ఎన్నికలు జరిగిన తీరు ... తూర్పు జర్మన్లు పశ్చిమజర్మనీకి పారిపోతూవున్నారు

తూర్పు జర్మనీలో ప్రతి 80 మందికి ఒక పోలీసు ఉండగా, పశ్చిమ జర్మనీలో 3,330 మందికి ఒక పోలీసు ఉన్నాడు.

అందుచేత మొలటాఫ్ ప్రణాళికను తిరస్కరించి, పాశ్చాత్య రాజ్యాల ప్రణాళికను సమర్థించడానికి అమెరికా నిశ్చయించుకొంది

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు రష్యాకు వ్యతిరేకంగా సైనిక కూటమిగా ఏర్పడుతున్నవని మొలటాఫ్ చేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారమని ... ఇది శాంతిస్థాపనకు ... [illegible]

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ ప్రసంగిస్తూ, మొలటాఫ్ ప్రణాళికలోని ప్రతి సూచన కూడా జర్మనీలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగకుండా విలంబన చేయడానికి ఉద్దేశించబడినదేనని విమర్శించారు

నేటి సదస్సు నాలుగు గంటలసేపు జరిగింది.

సోమవారంనాడు ఫ్రెంచి విదేశాంగ మంత్రి మిస్టర్ బిడా ప్రసంగిస్తూ, అఖిల జర్మనీ ప్రభుత్వ స్థాపనకు ముందుగా జనరల్ ఎన్నికలు జరగాలనే ప్రతిపాదనను మిస్టర్ మొలటాఫ్ సమర్థించగలడనే ఆశాభావాన్ని వెల్లడించారు.

అఖిల జర్మనీ ప్రభుత్వం ఇంటా బయటా తన ఇచ్ఛవచ్చిన విధానాలను అనుసరించవచ్చునని మిస్టర్ మొలటాఫ్ చెప్పిన మాట చాలా ప్రోత్సాహకరంగా వున్నదని కూడా అన్నారు.

సమైక్య జర్మనీ యూరోపియన్ రక్షణ వ్యవస్థలో చేరాలనే మాటను ఫ్రాన్సు విధించలేదని చెప్పి ఈడెన్ ప్రణాళికను సమర్థించారు.

బాన్ రిపబ్లిక్ ఇప్పుడు చేసుకొన్న అంతర్జాతీయ ఒడంబడికలన్నింటిని సమైక్య జర్మన్ ప్రభుత్వం ఆమోదించవలసిన అవసరం లేదన్నారు.

మిస్టర్ డల్లెస్ నేటి సమావేశం ప్రారంభంలో కొంచెంగా మాట్లాడారు. ఆ తరువాత మిస్టర్ బిడా, ఈడెన్, ఆటు పిమ్మట మొలటాఫ్ ప్రసంగించారు

ఫ్రాన్సును చీలదీయడానికి మొలటాఫ్ ఎత్తు

రష్యా విదేశాంగమంత్రి మొలటాఫ్ నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ జర్మనీ ఆయుధ పునర్నిర్మాణంవల్ల ముప్పు కలుగవచ్చునని సూచించారు. పైగా ఫ్రెంచి ప్రజాభిప్రాయం యూరోపియన్ రక్షణ వ్యవస్థకు ఎమాత్రం అనుకూలంగా లేదని సూచించారు.

ఇది ఇలా ఉండగా శాంతి రక్షణకు ఫ్రాన్సు, రష్యాల మిత్రత్వసంధిని కుదుర్చుకోవాలని సూచించారు.

ఇప్పటి పరిస్థితులలో పాశ్చాత్య రాజ్యాల సమైక్యతను భంగపరచి ఫ్రాన్సును చీలదీయడానికి మొలటాఫ్ వేసిన ఎత్తులు ఎంతవరకు ఫలించగలవో వేచి చూడవలసి వుంది. అయితే బిడా విప్లవ వాగ్దానాలను నమ్మి పాశ్చాత్య రాజ్యాలను తోసిరాజనబోరని నమ్మవచ్చు కాని మొలటాఫ్ విన్యాసాలను ఫ్రెంచి ప్రజలలో అధిక సంఖ్యాకులు ఆమోదించవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

మాస్కో ఒడంబడికకు, ముస్యూర్ మొలటాఫ్ సూచనలకు తేడా

బెర్లిన్, ఫిబ్రవరి 1— రెండేళ్ళనాడు మాస్కో ప్రతిపాదించిన జర్మనీ శాంతి సంధి పాఠానికి, ఇప్పుడు నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సభలో మొలటాఫ్ చేసిన సూచనలకు మూడు ముఖ్యమైన తేడాలున్నాయి

1. తూర్పు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒడంబడికలను వేటిని కూడా అఖిల జర్మనీ ప్రభుత్వం కట్టుబడి వుండవలసిన అవసరం లేదు

2 వాణిజ్య వ్యాపార సంబంధములైనవి తప్ప జర్మనీ ప్రభుత్వం ఆక్రమణ రాజ్యాలకు చెల్లించవలసిన బాకీలన్నీ రద్దు చేయవలెను

3 జర్మనీ సాయుధబలాలు శాంతి భద్రతల రక్షణకు, స్థానిక సరిహద్దుల రక్షణకు, విమాన విధ్వంసక శతఘ్ని దళాలకు మాత్రమే పరిమితమై వుండాలి

(మిగతా 8 వ కాలంలో)

పర్షియన్ సెనేట్కు ఎన్నికలు

టెహరాన్లో అరెస్టులు

టెహరాన్, ఫిబ్రవరి 3—పర్షియన్ సెనేట్కు ఎన్నికల సందర్భంగా టెహరాన్లో నేడు తొలిరోజు పోలింగ్ పెద్ద సంఘటనలేమీ లేకుండా ప్రశాంతంగానే జరిగింది

ప్రధాని జాహిదీకి, బ్రిటన్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వీధులలో తిరిగిన ముసాదిక్ అనుయాయులు, ట్యూడే (పర్షియన్ కమ్యూనిస్టు పార్టీ) అనుయాయులు 20 మందికిపైగా అరెస్టు చేయబడ్డారు

రెండు పోలింగ్ బూత్లవద్ద ప్రభుత్వానికి అనుకూలంగాను, వ్యతిరేకంగాను నినాదాలు చేసిన రెండు జట్లులకుమధ్య సంఘర్షణ చెలరేగగా పోలీసులు వారిని చెదరగొట్టి, కొందరిని అరెస్టు చేశారు

పోలింగ్ సమయంలో మాత్రం సైనిక శాసనం రద్దు చేయబడింది అల్లరులు జరగకుండా నగరంలో సాయుధ పోలీసు సైనిక దళాలు గస్తీ తిరుగుతున్నవి.

ఇస్లాం మత నాయకుడు ముల్లా కషాని ప్రస్తుతం జాహిదీ ప్రభుత్వం జరుపుతున్న ఎన్నికలు నిష్పాక్షికంగా జరగడం లేదని విమర్శిస్తూ, వీటిలో ఎన్నుకోబడిన అభ్యర్థులు ప్రజాప్రతినిధులు కాజాలరని ప్రకటించాడు

పర్షియన్ పెట్రోల్ అమ్మకానికి ఏర్పాట్లు

లండన్, ఫిబ్రవరి 1—పర్షియన్ పెట్రోల్ను ప్రపంచ మార్కెట్టులలో విక్రయించే నిమిత్తం చేయవలసిన ఏర్పాటులను గురించి నేడిక్కడ ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు అయిదు అమెరికన్ పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతోను, ఒక డచ్ కంపెనీ ప్రతినిధులతోను తిరిగి సంప్రతింపులు జరిపారు.

నేటివరకు జరిగినవి ప్రాథమిక చర్చలనీ, రేపటినుంచి అధికారికంగా సంప్రతింపులు ప్రారంభం కాగలవనీ ఒక ప్రతినిధి వివరించారు.

ఆంగ్లో-జాపనీస్ వాణిజ్య సంధి

కొందరు లేబర్ సభ్యుల అభిశంసన తీర్మానం

లండన్, ఫిబ్రవరి 1—ఆంగ్లో-జాపనీస్ వాణిజ్య ఒడంబడిక విషయంలో బ్రిటిష్ ప్రభుత్వంపై కొందరు సోషలిస్టులు కామన్స్ సభలో నేటిరాత్రి ఒక అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ ఒడంబడిక మూలంగా నష్టం కలిగే పారిశ్రామికులతోను, కార్మికులతోను సంప్రతించలేదని వీరు అన్నారు.

ఇండియాతో సహా కామన్వెల్త్ రాజ్యాలతో దీనిని గురించి చర్చించారా అని వీరు ప్రశ్నించారు.

జపాన్తో ఒడంబడిక వాణిజ్య విధానాలకు సంబంధించినది, హాంగ్కాంగ్ ప్రాంతంలోని పెద్ద దేశాలతో బ్రిటిష్ ఒడంబడికలు చేసుకొంటున్నదని మిస్టర్ మాడ్లింగ్ ప్రభుత్వం తరఫున సమాధానమిచ్చారు.

ఈజిప్షు మాజీ రాణి నరిమన్కు విడాకులు

న్యాయస్థానం తీర్పు

కెయిరో, ఫిబ్రవరి 3—ఈజిప్షు రాణి నరిమన్కు మాజీ రాజు ఫరూక్ నుంచి నేడు విడాకులు ప్రసాదించబడ్డాయి

తన భర్త తనకు దూరంగా వుంటున్నాడు గనుక ఆ కారణంచే తనకు విడాకులిప్పించాలని, ఆయనచేత తనకు నెలకు 5,000 ఈజిప్షియన్ పౌనులు భరణం ఇప్పించాలని మాజీ రాణి నరిమన్ ఇక్కడి మత సంబంధమైన న్యాయస్థానంలో వ్యాజ్యం వేసింది.

ఆమెకు విడాకు లిప్పించడమే ... న్యాయస్థానం ... ఆ కుటుంబాల మధ్య రాజీకి ప్రయత్నిస్తున్న ... ఫలితం తేలేవరకు విచారణను వాయిదా వేసింది.

ఇప్పుడు వారిమధ్య రాజీ కుదిరినందున న్యాయస్థానం ఆమెకు విడాకులను ప్రసాదించింది.

ఈ విడాకుల తీర్పు ప్రకారం తన రెండేళ్ళ బిడ్డ అహ్మద్ ఫువాద్ సంరక్షణాధికారాన్ని ఆమె పూర్తిగా వదులుకొన్నది అతడు తన తండ్రి మాజీ రాజు ఫరూక్ వద్ద ఇటలీలోనే వుంటాడు. అయితే, ఆమె కోరినప్పుడల్లా తన కుమారుని చూసి వెళ్ళడానికి అనుమతి లభించగలదు.

దేశబహిష్కృతుడైన ఫరూక్ నుంచి నరిమన్ విడాకులు పొందగానే ఆమె తాను వివాహం చేసుకోబోతున్నట్లు ఈజిప్షియన్ ఫిల్ము నటుడు ఫరీద్ ఎల్ అత్రాష్ ఇటీవల ప్రకటించాడు గాని, వారి కుటుంబాలవారిమధ్య ఎట్టి ప్రణయకాండ జరగలేదని స్పష్టం చేశారు.

పాకిస్తాన్ హైకమిషనర్ రాక

మద్రాసు, ఫిబ్రవరి 2—ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్ మిస్టర్ మహమ్మద్ అబ్దుల్ సత్తార్ ఢిల్లీనుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు. ఈయన మద్రాసులో రెండు రోజులపాటు మద్రాసు గవర్నరుకు అతిథిగా రాజభవన్లో వుంటారు.



అజీర్ణ బాధను మరొకపూటకూడా భరించడం ఎందుకు? మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు ద్వారా వేలకొలది ప్రజలు సత్వర బాధావిముక్తి పొంది వున్నారు. ఒక్క మోతాదు ఆబాధను ఆటిని వేస్తుంది—క్రమంగా సేవిస్తే, అజీర్ణానికి మూల కారణాలను నిర్మూలించడానికి ఇది తోడ్పడుతుంది. మీరు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరుపై ఆధారపడవచ్చు. ఎందుకంటే ఇది అత్యుత్తమంగా పరిమైన పాకశాస్త్ర విజ్ఞానశాస్త్రసూత్రాలకు అనుగుణ్యంగా తయారైనది ఇదిలేకుండా ఎప్పుడూ ఉండవద్దు. కొనేటప్పుడు, "Alex. C. Maclean" "ఎలెక్స్.సి. మెక్లీన్" అను సంతకంగల జగద్విఖ్యాతమైన ఈ అసలైన సరకే మీకు లభిస్తున్నదో లేదో జాగ్రత్తగా పరిశీలించి కొనాలి.



ఒక్క మోతాదు
వెంటనే నివారిస్తుంది
కడుపు నొప్పులు
కడుపు ఉబ్బరం
గుండె మంట
అమ్లత్వం. వికారం
అజీర్ణ సంబంధ మైనవి.

మెక్లీన్

బ్రాండ్ స్టమక్ పౌడర్ ఎల్లప్పుడూ ఒక సీసాను అందు బాటుగా ఉంచుకొండి.

వ్యాపార వివరాలకు: జె. ఎల్. మోరిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్,
P O బాక్సు 6527, బొంబాయి P. O. బాక్సు 387, కలకత్తా
P. O బాక్సు 1370 మద్రాసు

MSY-5-TEL

"ఇంటర్నేషనల్" ట్రాక్టర్లు

విశాఖపట్టణం - కాకినాడ - విజయవాడ - గుంటూరు - నెల్లూరులలో బ్రాంచీలు గల

మెసర్సు లాయిడ్సు కమర్షియల్ కార్పొరేషన్,

అలిలి మాన్షన్సు,
35/1, మౌంటు రోడ్డు, మద్రాసు 2

వారిని "ఇంటర్నేషనల్" వీల్ మరియు క్రాలర్ ట్రాక్టర్లు, పనిముట్ల అమ్మకానికి ఆదోని, ఆలూరు, రాయదుర్గం మినహా ఆంధ్రరాష్ట్రమునకంతటికీ మా డీలర్లుగా నియమించితిమని తెలుపసంతసించుచున్నాము.

వాల్కార్టు బ్రదర్సు,

ఇంజనీరింగు డిపార్టుమెంటు,

పి. ఓ. బాక్సు 45, మద్రాసు

సంక్షిప్తలిపి గ్రంథ రచన

నిపుణుల సంఘాన్ని నియమించాలని ప్రభుత్వానికి వినతి

బందరు, జనవరి 28—అఖిలాంధ్ర తెలుగు షార్టుహాండ్ రైటర్ల మహాసభ 24 వ తేదీని విజయవాడలో ఆంధ్రరత్న భవనంలో జరిగిన సభకు స్థాయి సంఘ అధ్యక్షులు శ్రీ కొడాలి ఆంజనేయులు గారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కంచు వెంకటరత్నం, శ్రీ వి సుబ్రహ్మణ్యశాస్త్రి గార్లు(బందరు) శ్రీ కె. వి ఆర్. సంజీవరావు హైదరాబాదు. శ్రీ కె శ్రీనివాసరావు కడప, శ్రీ కోటయ్య రామారావు ఏలూరు శ్రీ ఈరంకి సూర్యనారాయణ (పాలకొల్లు) గార్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్ర హిందీ ప్రచార కార్యదర్శి శ్రీ ఉప్పల రాజగోపాలకృష్ణయ్య గారు సభ్యులను సత్కరించారు.

సమావేశంలో దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి:—

రాజభాషగా తెలుగును అమలులోనికి తెచ్చుటకు అవసరమగు ప్రాథమిక చర్యలను తీసుకొనుటకు ఆంధ్రరాష్ట్రం మంత్రివర్గం నిర్ణయించినందుకు అభినందించారు. అట్టి ప్రాథమిక చర్యలు విజయవంతం చేయుటకు, తెలుగు షార్టుహాండు విద్యల అభివృద్ధికి క్రింది సూచనలను వెంటనే అమలు పరచవలసినదిగా కోరారు.

లోగడ ప్రభుత్వ ప్రముఖంగా అందజేయబడిన శ్రీ యం. శ్రీనివాసరావు గారి తెలుగు సంక్షిప్త లిపి గ్రంథ ఎగుమతులు ప్రస్తుతం అందుబాటులో లేకపోవుటవలన సంక్షిప్త లిపిలో తగినంత వేగం పొందుటకు గాను ఆధునిక ఆంధ్ర భాషా పరిణామమునుబట్టి అందులో తగిన సవరణలు చేయవలసి ఉన్నది కాబట్టి, ప్రస్తుతావసరములకు తగిన గ్రంథమును విద్యార్థులకు అందజేయవలసిన అవసరం ఎంతైనా గలదని అందుకుగాను 1 వ ఆగస్టు 1 వ తేదీన జరిగిన మహాసభ తీర్మానమునకు అనుగుణముగా, ప్రభుత్వమునకు తగిన పలుకోలు నిచ్చుటకోసం "నిపుణుల సంఘము" నొక దానిని దిగువ సూచించు నిధులు నిర్వహించుటకు గాను, ప్రభుత్వం వెంటనే నియమించాలి.

ప్రభుత్వ గ్రంథము సంపూర్తి చేయుటకు చేయుబడిన కృషిని సమీక్షించి, ప్రస్తుతావసరములు తీర్చగల గ్రంథమున్నచో, అట్టి దానిని ప్రభుత్వం ఆమోదయుక్తం పంపడం.

ప్రస్తుతం రచింపబడియున్న గ్రంథములలో ప్రస్తుతావసరములు పూర్తిగా తీర్చగల గ్రంథము లేకున్నచో, ఈ విషయంలో కృషిచేసిన గ్రంథకర్తల యొక్క సహకారంతో ఒక్క ప్రమాణ గ్రంథమును తయారు చేయించి ప్రభుత్వమునకు సమర్పించాలి.

ప్రభుత్వ సంక్షిప్త లేఖా శిక్షణ తరగతులను ఏర్పాటు గావించే సందర్భంలో, పరీక్షా ఫలితాల నివ్వగల పథకమును ప్రభుత్వమునకు నివేదించాలి.

ఇంతవరకు చిన్న మాంధాంధ్ర ముద్రాలేఖని పేరుతో వస్తున్న టువంటి యంత్రములు లభ్యము కాకపోవుటవలననూ, యంత్ర వేగములో అభివృద్ధికి ఎక్కువ అవకాశ ముండుటచేతనూ ఈ విద్య సక్రమాభివృద్ధి పొందవలెనన్న, "కీ బోర్డును" వెంటనే ప్రామాణికము చేయించి, ప్రభుత్వము ఆమోదించిన గాని, పైపు యంత్రముల నిర్మాణమునకు యే ఇంపెరీలు ముందుకు రాకపోవడం చేతనూ పైన పేర్కొనబడిన నిపుణుల సంఘమును గాని, లేదా వేరొక నిపుణుల సంఘమును గాని, క్రింది విషయం నిర్ణయించుటకు, ప్రభుత్వంవారు వెంటనే నియామకం చేయవలసినదిగా కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ప్రస్తుతం అమలులోవున్న చిన్న మాంధాంధ్ర ముద్రాలేఖని యంత్రమును ఎంపికచేయుటకు చేయబడిన కృషిని యావత్తూ సేకరించి, సమీక్షించి, అటుల కృషి చేసి యున్న వారి 'కీబోర్డు'లలో ఏది బాగా ప్రస్తుతావసరములు తీర్చగల 'కీబోర్డు' యున్న అట్టి దానిని ప్రామాణికము చేసి ప్రభుత్వ ఆమోదమునకు సమర్పించాలి

ప్రస్తుతావసరములను తీర్చగల కీబోర్డు ఇంతవరకు తయారు చేయబడిన కీబోర్డులలో లేకపోయినచో, ఇదివరలో అన్వేషణను జరిపియున్న వారి సహాయంతో ఒక యోగ్యమైన కీబోర్డును సిద్ధపరచి, ప్రభుత్వ ఆమోదమునకు సమర్పించాలి.

కృతి సమర్పణ ఉత్సవం

తిరుపతి ఫిబ్రవరి 1—సరస్వతీ విహారవ్యవస్థాపకులు శ్రీ చెర్రోలు సుబ్రహ్మణ్యశర్మ గారు ఇటీవల తమ వలువదివ ఒకటవ జన్మదినోత్సవ సందర్భంలో బ్రహ్మశ్రీ కోరాడ రామకృష్ణయ్య గారి ఆదిపత్యమున, శ్రీ మాన్ పవిత్రం వేంకట రామానుజస్వామి గారికి "పంచామృతం" శ్రీ ముట్నూరి రాఘవయ్య గారికి "శ్రీమత్కోజ్జము" అను కృతులను అంకితమిచ్చారు.

ఆ సాయంత్రం రిటైర్డు జిల్లాజడ్జి శ్రీ అనంతగిరి అధ్యక్షత క్రింద తిరుమల తిరుపతి దేవస్థాన నిర్వాహకోద్యోగి శ్రీ చెలికాని అన్నారావు గారు ఆంధ్ర ప్రభుత్వ ఆస్థాన కవులు శ్రీ ... మహోపాధ్యాయ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారి పటమును ఆవిష్కరించారు.

మరునాడు శ్రీ కె యస్. రామస్వామిశాస్త్రి గారి అధ్యక్షత క్రింద శ్రీ కె వైద్యనాధన్ తమ ఆంగ్ల రచనలు చదివారు

... శ్రీ వైద్య నాథయ్యర్ బహూకరించారు.



"దైవచింత ప్రేరేపణే కళల పరమార్థం"

—నిడదవోలు సభలో ప్రముఖుల వివరణ

నిడదవోలు, జనవరి 27—అభ్యుదయ సమితి తృతీయ వార్షికోత్సవం ఆలయ ... శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు గారి శిష్యులు శ్రీ ద్విభాష్యం నారాయణ శర్మ గారి ఫిడేలు కచేరితో ప్రారంభమైంది. సమితి కార్యదర్శి శ్రీ గోపరాజు వెంకటానందం గారు శ్రీ నారాయణ శర్మ గారిని, మృదంగం వాయిద్యకులు శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ గారిని సభికులకు పరిచయం చేసి, సమితి తరపున ఘనపురని ఖద్దరు శాలువలతో సత్కరించారు.

పిమ్మట జరిగిన సభకు శ్రీ వేమల సత్యనారాయణశాస్త్రి గారు అధ్యక్షత వహించారు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు గారు ప్రసంగించారు అధ్యక్షను సమితి తరపున ఘనపురని కవులకు ఖద్దరు శాలువలు సమర్పింపబడినవి తిరువాతి సభాధ్యక్షులు శ్రీ వేమల ఎత్యనారాయణశాస్త్రి గారు కాటూరివారిని సభికులకు పరిచయం చేస్తూ ఇలా చెప్పారు

"శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు గారు ప్రతిభావంతులే గాక, విమర్శకులు కూడా. సాధారణంగా కవుల గోష్ఠులకు, వారిజీవితానికి సంబంధం వుండదు. శ్రీ వెంకటేశ్వరరావు గారి జీవితం కవిత్వంవంటిది. వారిది నిండు హృదయం. వారి కవిత్వం ఎటువంటిదో వారి జీవితంకూడా అలాంటిదే సౌందర్యానందంవంటి బహు కావ్యాల్ని రచించి, బుద్ధభగవానుని దివ్యసందేశాన్ని మనకు తెలియజేసిన మహావ్యక్తి అభ్యుదయ సమితివారు శ్రీ కాటూరివారిని నేటి సభకు ఆహ్వానించి దేశానికి దివ్యజ్యోతిని చూపించగల వ్యక్తిని ఎన్నుకున్నందుకు వారికి నా అభినందనలు."

పిమ్మట శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు గారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"ఇన్నాళ్ళూ అభ్యుదయ సమితివారు, కవులు, గాయకులు మొదలైనవారిని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు ఎందుకు నిర్వహిస్తున్నారు? సంఘ ప్రాప్తి ఏవిధంగా కలుగుతుందో తోచక, మేము మనం అనేక పనులను చేస్తున్నాము. ధనార్జనకా, జ్ఞానసంపాదనకా, సుఖం పొందడానికా? ఇవేవీ కాదు. మనకు స్వయంపూర్తి సందర్భం కోసం చేసే బాహ్యాడంబరాలు ఇవన్నీ. దానికోసం అనేక మంది అనేక విధాల తపిస్తున్నారు వైజ్ఞానికులు ఒక రకంగానూ, కర్మిష్ఠులు, వేదాంతులు మరొక రకంగానూ భగవంతుని దర్శించటానికి కృషి చేస్తున్నారు.

"సంస్కృతి స్వరూపాన్ని మనం విచారణ చేస్తే సంస్కారము తెలుస్తుంది ఈ విషయం స్థూలంగా చెప్పాలంటే బాగు చెయ్యడమన్నమాట. సంస్కారంలో కూడా అనేక రకాలు ఉన్నాయి. ఆదిఆత్మ సంస్కారం, దేహ సంస్కారం, సంఘసంస్కారం. రాజకీయ సంస్కారం ఇలాంటివి. పూర్వం ఎవరు చేశారు? ... చిత్తశుద్ధిని సంపాదించాలో వారిని మా త్రమే సంస్కారులనేవారు. ఈ సంస్కారాలన్నిటిలోనూ ఆత్మసంస్కారం ముఖ్యం. దేహాన్ని సంస్కరించాలి ఆత్మకు దేహం చాలా ముఖ్యం. శరీరం లేనిదే ఏపని జరగదు. ఇది ఒక గుడివంటిది. ఆత్మ భగవత్స్వరూపం ఆ భగవంతుని గుడి ప్రాకారం పగిలిపోతే ... ఆత్మకు శరీరం అలా వుంది. గుడిని మనం ... పరిశుభ్రంగా మాదిరిగానే దేహాన్ని కూడా చూడాలి ఇలా చూడటానికి ఆహారం, ఆరోగ్యం, అలంకారం ముఖ్యం ఆహారం, ఆరోగ్యం విషయం అందరకు తెలిసిందే. అలంకారం కూడా ముఖ్యం. అందుకోసమే మేము నటులు చేసే అలంకారాలు అన్నీ. వేరొక రూపంలో, పూర్వకాలంలో కూడా వున్నాయి ఉదాహరణకు ఇప్పుడు ముఖానికి పౌడర్ రాసుకుంటే పూర్వం పుష్పాల పుప్పొడి రాసుకొనేవారు. లోలకులకు బదులు పుష్పాలు వాడేవారు ఇప్పుడు వాడుకున్న చేసంచుల బదులు, పూర్వం తాము పువ్వులు వాడేవారు

గోళ్ళకు రంగు వేసుకోవడం, తాంబూలాదులు సేవించడంకూడా వుండేది. "శరీరమాద్యం ఖలు ధర్మసాధనం" అని వుంది ధర్మసాధనకు శరీరాన్ని పోషించేవారు. శరీరం, బుద్ధి, చిత్తం సంస్కారం పొందితే ఆత్మజ్ఞానం కలుగుతుంది. ఆ

... గారి కవిత్వాన్ని కొనియాడి ఆ సమయమున "కవిరత్న" బిరుదమిచ్చిన ఖద్దరు శాలువ బహుమానం చేసి గౌరవించారు.

ఆ సాయంత్రం శ్రీ పి. బాలకృష్ణమూర్తి గారి అధ్యక్షత క్రింద శ్రీ ముసిపత్రి కొండమాచార్యులవారు, నేవ్యసేవక, గురుశిష్య, పితృపుత్ర, ధర్మ నిర్వాహణ రచనలు గానంచేసి ఎభ్యులను ఆనందింపజేశారు విహారం ... ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ గారు వారిని ఖద్దరు శాలువ బహూకరించారు.

"మనం మాట్లాడే మాట, ధరించే ముస్తులు మనసంస్కారానికి నిదర్శనాలు. ఈ బాహ్యాలంకారములే గాక మంచి, చిత్తాన్ని సంస్కరించడానికి కొన్ని అలంకారాలు అవసరం. అవేవి కళలు, సంగీతం, శిల్పం, చిత్రలేఖనం, సాహిత్యం. నాగోపాసన. వీటిలో నాదం చాలాగొప్పది. భిక్షులు సాధారణంగా సంగీతం ఆలాపన చేస్తున్నవి చేస్తారు. అది భగవత్సాన్నిధ్యం పొందడానికి దగ్గరిమార్గం. పరమేశ్వరుని ప్రతిరూపంలోను ధ్యానింపచేయవచ్చు, వివేకం అనేది ప్రతివానిలో ఉంటుంది. కాని దీనిని సవ్యమార్గంలో పెట్టుకోవాలి దానికి మాత్రమే ఈ కళలు ఉపయోగపడతాయి వివేకాన్ని తప్పుదారిలో పెట్టడానికి మనుష్య ప్రయత్నం చేస్తుంది వివేకం వద్దంటుంది. దానిని అధిగమించాలంటే పైన సంఘం ఉంది. సంఘాన్ని కూడా నీవు లంఘించవచ్చు, భయపెట్టి అధిగమించవచ్చు అంతరంగ ప్రభుత్వం నేరం చెప్పుంది దానిని కూడా తప్పు సాధ్యాల వల్లనో, లంచాలవల్లనో అధిగమించవచ్చు. వీటన్నింటిపైన భగవంతుడు ఉన్నాడు నాడు శిక్షిస్తాడు అనే భయం వుంటే దీనిని ఎవరూ కమయాడలేరు అందుచేత భయం వల మాత్రం సమాజంలోకి రావచ్చు అది కూడా లేకుంటే ఇక బాధపడటానికి నోచరు. కాబట్టి భగవంతుడు ఉన్నా లేకపోయినా, ఉన్నాడని నమ్మి ఒక వేళ భగవంతుడు లేకపోతే వచ్చే బాధ లేదు ఉంటే మంచిదే. అటువంటప్పుడు లేకపోతే నిజంగా భగవంతుడే ఉంటే దిక్కు వస్తుంది అందుచేత భగవత్సాన్నిధ్యాన్ని దగ్గర చేసే దివ్యోపాయాలలో ఈ కళలు ఒకటి. అందుచేత అభ్యుదయ సమితి కృషి ప్రశంసనీయం."

పిమ్మట సభాధ్యక్షులు శ్రీ వేమల వారు మాట్లాడిన తర్వాతి కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

అనంతరం చిత్రలేఖనం, వ్యాస రచన, పాటల పోటీలలో గెలుపొందిన వారికి పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ శాకా ఆంజనేయస్వామి గారు బహుమతులు పంచిపెట్టారు. స్థానిక బాలికా పాఠశాల విద్యార్థినులు 'దమయంతీ కోడలు' అనే నాటకాన్ని ప్రదర్శించారు. రాత్రి 'మైరావణ చరిత్ర' తోలుబొమ్మలాటలతో మూడవరోజు కాలక్షేపం ముగిసింది.

శ్రీకాకుళంలో పిడేలు నాయుడుగారి షష్టిపూర్తి ఉత్సవాలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 1—"ఫిడేలు విద్య నాయుడుగారి సొమ్ము అది ఆయనకోసమే పుట్టింది. నిరుపమానమైన ప్రఖ్యాతి గాంచాడు (పాశ్చాత్యులు సంస్కృతులను మేళవింపజేయగల శక్తి ఆయనకొక్కడికే వుంది" అని ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు నిన్న యిక్కడ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి 60 వ జయంత్యుత్సవం సందర్భంలో లలితకళాసమితి వారిచే ఏర్పాటు చేయబడిన లలితకళోత్సవాలను ప్రారంభోత్సవం చేస్తూ తెలిపారు

ఈ ఉత్సవాలు శ్రీ లక్ష్మీ రైస్‌మిల్ ఆవరణలో జరుపబడ్డాయి దాదాపు 10 వేల మంది విటికి హాజరయ్యారు. ఆంధ్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ పసల సూర్యచంద్రరావు గారు సభకు అధ్యక్షత వహించారు

లలితకళా సమితివారు శ్రీ ఆర శేషువు, శ్రీ పి శ్రీరామస్వామి గార్లను గౌరవించారు. వీరిద్దరికు సన్మానపత్రాలు, శాలువలు బహూకరించబడినాయి

ఈ పైకవులిద్దరకు సమర్పించబడిన సన్మానపత్రాలను లలితకళాసమితి కార్యదర్శి శ్రీ టి. వి శివరావు, శ్రీ ఏ లక్ష్మీనారాయణాచార్యులు గారు చదివారు.

తర్వాత సమితి తరపున శ్రీ బి గోపాలరెడ్డి, శ్రీ పి సూర్యచందరావు గార్లకు స్వాగతపత్రాలు సమర్పించబడినాయి

శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఇప్పిలి లక్ష్మీనారాయణ గారు సన్మానపత్రాన్ని సమర్పించారు

మద్రాసు ప్రదేశ్ గవర్నర్ శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య, ఆంధ్ర ఆర్థిక మంత్రి శ్రీ టి విశ్వనాథం, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు, వివిధ స్థలాలనుంచి వచ్చిన సందేశాలను లలితకళాసమితి కార్యదర్శి శ్రీ పి. యస్ ఆచార్య గారు చదివారు శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి శిష్యులు, శాలువ బహూకరించబడినాయి

లలితకళా సమితివారి ఉత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు శ్రీ నాయుడుగారిని ప్రశంసించారు.

ఇండియాలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తప్ప సంగీత విద్యాలయాన్ని గౌరవించిన విశ్వవిద్యాలయం మరొకటి లేదని శ్రీ రెడ్డిగారు తెలిపారు.

శ్రీ పసల సూర్యచందరావు గారు తన అధ్యక్షోపన్యాసంలో శ్రీ నాయుడుగారిని ప్రశంసించారు.

లలితకళా సమితి కార్యదర్శి శ్రీ ఇప్పిలి జోగారావు గారు విరాళాలిచ్చిన వారికి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ పసుమర్తి వెంకట సుబ్బారావు గారు వందన సమర్పణ గావించారు.

తర్వాత తిరువాన్కూరు ఆస్థాన విద్వాన్ శ్రీ టి. యస్. మణిఅయ్యర్ గారు మృదంగం వాయించగా శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీ ద్వారం నరసింగరావు, కుమారి మంగతాయారు గార్లు ఫిడేలు వాయించారు.

ఈ సంగీత ప్రదర్శనం ఐదుగంటల పాటు జరిగింది. ప్రదర్శనం అనంతరం మాట్లాడుతూ, శ్రీ నాయుడుగారు లలితకళా సమితి కృషిని ప్రశంసించారు

తెలుగుభాష సర్వతోముఖాభివృద్ధి

ఆంధ్రసాహిత్య పరిషత్తులో శ్రీ గంటి జోగిసోమయాజిగారి సూచనలు

కాకినాడ, ఫిబ్రవరి 2—విదేశీయ భావాలను మన భాషలోకి తెచ్చుకునేటప్పుడు వాటిని వాటికి సంబంధించిన విదేశీ పదాల ద్వారానే తెచ్చుకోవాలని, అందుకోసం మనం కొత్త పదాలను కల్పించడం అసంగతమని లోగడ కాకినాడలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు 12 వ వార్షికోత్సవాల సందర్భంలో ఒక నాటి సభా వేదానికి అధ్యక్షత వహిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆంధ్ర భాషా ప్రధానాచార్యులు శ్రీ గంటి జోగిసోమయాజి గారు ఉద్బోధించారు.

పదం శక్తం అయినేనే గాని అర్థ బోధకం కాలేదని, మనం కొత్తగా కల్పించే పదాలు శక్యములు కావని, మనం కొత్తగా కల్పించే పదాలకంటే అన్యభాషా పదాలే అనేక విధాల ప్రయోజనకరమై నట్టివని ఆయన అన్నారు. అందువల్ల ఎన్ని పదాల నైనప్పటికీ మనం పై భాషల నుండి గ్రహించ వచ్చునన్నారు. అయితే, అటువంటి పదాలకు తెలుగుముద్ర వేసుకోవాలని, ఈ పద్ధతినే మనం సంస్కృతి పదాలను తెలుగులోకి తెచ్చుకోవడంలో అనుసరించామని ఆయన పేర్కొన్నారు.

నేటి తెలుగు భాషలోని వైవిధ్యం గురించి, వ్యావహారిక, గ్రాంధిక భాషా భేదం గురించి చెప్తూ, నేను మనం శిష్టవ్యావహారికంగా వాడుతున్న భాష ప్రామాణిక రూపాన్ని నిలబెట్టాలని శ్రీ సోమయాజి గారు సూచించారు. పదాల మాండలిక, వ్యావహారిక రూపాలను గురించి ప్రామాణిక భాషను నిరూపించాలన్నారు. ఆంగ్లదేశంలో ఎన్ని మాండలిక భేదాలున్నప్పటికీ ఒకే ప్రామాణిక భాష గురించబడి వున్నదన్నారు. ప్రామాణిక భాషతో పాటు, ప్రామాణిక వ్యాకరణం రూపొందాలన్నారు. ఇది కొంచెం కష్టమైనా, అసాధ్యం కాదని, ప్రభుత్వం తలుచుకొంటే నులువుగానే జరగగలదని పేర్కొన్నారు కర్నాటక భాషలోవున్నట్లు, ఒకనుండి ఆంగ్ల

(మిగతా 6 వ పేజీలో)

సంఘ పురోభివృద్ధే కళల లక్ష్యం

అనంతపురం లలిత కళాసమితి వార్షికోత్సవంలో ప్రసంగాలు

అనంతపురం, జనవరి 31—స్థానిక లలిత కళాసమితివారి ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 26 వ తేదీన అతి ఉత్సాహంగా జరిగింది. ప్రొఫెసర్ 'చిత్రకళా ప్రపంచాన్ని' సుప్రసిద్ధ చిత్రకారులు, కళాశిక్షకులు శ్రీ కె. ఎస్. వెంకటరావు గారి శిష్యులు శ్రీ జి అనంతపద్మనాభన్ గారు ప్రారంభించారు. తిరనంతరం సమితి అధ్యక్షులు శ్రీ సి నరసింగరావు (బి ఎ బి. ఎల్.) గారి అధ్యక్షత క్రింద జరిగిన 'కవితా గోష్ఠి'లో సుప్రసిద్ధ కవిపండితులు శ్రీయుతులు సంపత్ రాఘవాచార్యులు, ఎం. ఎ, ఎస్. భాస్కరరావు, (ఎం. ఎ), విద్వాన్ బత్తులపల్లి నరసింగరావు (బి ఓ. ఎల్.), ఆర్. బాలరాజు, (బి ఎ.), విద్వాన్ తలమర్ల కళానిధి గార్లు కావ్యగానం చేశారు. ప్రత్యేకంగా సుప్రసిద్ధ తెలంగాణా కవి శ్రీ సి. నారాయణరెడ్డి గారు (కార్యదర్శి, అభ్యుదయ రచయితల సంఘం, హైదరాబాద్) 'విశ్వగీతి' కావ్యగానం చేసి, శ్రోతల వానందపరిచారు

సాయంత్రం పీస్ మెమోరియల్ హాలులో సబ్‌జడ్జి శ్రీ దేవగి సుబ్బారావు గారి అధ్యక్షతన 'సాహిత్య సభ' జరిగింది. సమితి కార్యదర్శి శ్రీ వై దుర్గాప్రసాదరావు గారు వార్షిక నివేదికను సమర్పిస్తూ, ఒక సంవత్సర కాలంలో సమితి ఎడిపించిన కార్యక్రమాలను వివరిస్తూ, సమితి శరవేగంగా ముందుకు సాగిపోవటానికి ప్రజలందరు విరివిగా విరాళాలిచ్చి సమితిని పోషించాలని, ముఖ్యంగా కళాకారులు, సాహిత్యాభిమానులు ముందుకు వచ్చి తోడ్పడాలని అర్థించారు

తదుపరి చిత్రకళను గురించి శ్రీ అనంతపద్మనాభన్ గారు, సాహిత్యాన్ని గూర్చి శ్రీ సూరంపూడి భాస్కరరావు ఎం ఎ, గారు ఉపన్యసించారు. నెల్లూరి వాస్తవ్యులు శ్రీ బంకవల్లి కృష్ణారావు (ఎం ఎస్. ఎ) గారు తాను కళాకారుడను కానని, ఒక విద్యార్థిని గానే యీ సభలో పాల్గొంటున్నానని, విద్యార్థులు లేకనే కళాకారులు రాణించరని చెప్పి కళలు సాంఘిక పురోభివృద్ధికి తోడ్పడవలెనని హెచ్చరించారు. ఆభినంతరం కుమారిలు టి. ప్రమీలాదేవి, బి లీలావతి గార్లు వీణాగాత్రములతో శ్రోతల నానంద పరిచారు

సమితి వార్షికోత్సవం గ్రిగ్రహించుగా ఇతరాలని కోరుతూ పంపిన సందేశాలు పంపిన వారిలో శ్రీయుతులు తిరుపతి వెంకట కవి, గోపీచంద్, బి ఎ బి ఎల్. ఆంధ్ర ప్రభుత్వ సమాచార శాఖ డైరెక్టరు, శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య/ఎం ఎల్ ఏ శ్రీ. లక్ష్మీనారాయణరెడ్డి (ఎం. ఎల్ ఎ), గార్లు, శ్రీ రాయలసీమ కళాపరిషత్ వారు కలరు.

రాత్రి, శ్రీ బి సోగప్ప ఎం ఎ, ఎల్. ఎల్. బి. గారు అధ్యక్షతన శ్రీ ఆచార్య ఆత్రేయ రచించిన "పరివర్తన" అనే నాటకం ప్రదర్శనం జరిగింది. నాటకంలో శ్రీయుతులు ఎ కోదండరామ్, హరిసింగ్, ఇనరయణ రామ్, సి. ఆర్. ఆంజనేయరావు, కె ఈశ్వర్, రామకృష్ణ మాస్టర్ సి. లక్ష్మణరావు గార్లు (పేర్కొనుల నున్న అంతాలు) ప్రత్యేకంగా నటి ఎస్ శేషకుమారి శ్రావ్యగానం నటనా కౌశలం అందరి మన్ననలను చూరగొన్నది.

శ్రీ జాగప్ప గారు బహుమానాలు పంచిపెడుతూ సమితి చిరకాలం మనవలెనని దీవించారు. నాటక దర్శకులు శ్రీ యం. ధర్మాజీరావు గారి వందన సమర్పణతో సమితి వార్షికోత్సవం ముగిసింది.

మానుకోటలో త్యాగరాయ జయంతి

మానుకోట, జనవరి 31—అఖిల భారత మహిళాసమాజం శాఖయైన స్థానిక మహిళా సమాజంవారు 24, 25, 26 తేదీలలో త్యాగరాయ ఉత్సవాన్ని సమాజభవనంలో చాలా జయప్రదంగా జరిపారు. ఈ ప్రాంతంలో ఈ ఉత్సవం మహిళలు జరుపుట ఇదే మొదటిసారి.

మొదటిరోజున, వరంగల్ జయరాము సరస్వతీ గానకళాశాల స్థాపకులు శ్రీ కె జె. చౌదరీగారు, త్యాగరాజు గారి జీవితాన్ని గురించి ఉపన్యసించారు. తరువాత స్థానిక స్త్రీల బృందగానం జరిగింది. శ్రీమతి రాయసం సీతమ్మ గారు వీణవాయించారు. కుమారి కలుకొలిమిపల్లి బాలాంబ, ఇనుకుర్తి (పేములవాడి (వరంగల్లు) ఫిడేలు వాయించారు.

రెండవరోజు శ్రీయుతులు రామలింగశాస్త్రి, ప్రసాదరావు గార్లు (కొవ్వూరు, హిందూ స్థానీ గానం, శ్రీయుతులు చక్రవర్తుల పీతాంబరాచారి, రావూరు వీరభద్రం గారు (విజయనగరం), కర్నాటక గానం కచ్చేరీలు జరిపారు.

మూడవరోజున మానుకోంద వాస్తవ్యులు శ్రీ నేతి సుబ్రమణ్యంగారు, కుమారి శ్రీయుతులు లక్ష్మీదేవి, పద్మజాదేవి గార్లు త్యాగరాయ కృతులు రెండు గంటలసేపు అద్భుతంగా పాడారు. శ్రీమతి పోతూరు వర్ధనమ్మగారు శ్రీ పీతాంబరాచారిగారు కొన్ని కృతులు పాడారు.

మహిళా సమాజం పక్షాన శ్రీయుతులు లక్ష్మీదేవి, పద్మజాదేవి గార్లకు రెండు వెండి కప్పులు, బహూకరించబడ్డాయి మరియు బయటనుంచి వచ్చిన గాయకులకు ఖద్దరు శాలువలు సమర్పించబడినవి. ఈ మహిళా సమాజంలో అభిమానముంది బయలుదేరిన వచ్చిన గాయకులకు. ఏరా ఆశ్రమ లిద్దిని సానియలకు మహిళా సమాజం పక్షాన అధ్యక్షురాలు శ్రీమతి సీ సువర్ణ దేవిగారు కృతజ్ఞతాభివందనాలర్పించారు.

కవిగా, ప్రవక్తగా రవీంద్రుని స్థానం

శ్రీ అరవిందుని అభిప్రాయం

పుదుచ్చేరి, జనవరి 27—"మనం ఎక్కడికి ప్రయాణమైనామో, టాగూరు కూడ తన దారిని అక్కడికే ప్రయాణమై పుతినను. ఇదే ముఖ్యమైన విషయం. ఎంత దూరం వెళ్ళాము, ఏ విధంగా అనుకులు చేస్తున్నాము అనే విషయాలు అంతిముఖ్యమైనవి కావు." అని రవీంద్రనాథ్ టాగూరు ను గురించి, ఆయన మరణించిన తర్వాత కొంతకాలానికి శ్రీ అరవిందయోగి తన శిష్యులలో ఒకరికి లేఖ వ్రాస్తూ పేర్కొన్నారు.

ఇంతవరకు ప్రకటితం కాని ఈ లేఖలో శ్రీ అరవింద యోగి ఇంకా ఇలా వ్రాశారు.

"కవిగా, ప్రవక్తగా, లేక మరొక విధంగా టాగూరు స్థానం ముందు తరాలవారిచే నిర్ణయించ బడవలసి వస్తుంది. ఈ విషయంలో తుది నిర్ణయాన్ని చెయ్యడానికి మనం తొందర పడవలసిన అవసరం లేదు

"ఆయన మరణించిన వెంటనే, లేక కొద్ది కాలం తర్వాత చెయ్యబడే నిర్ణయం సవ్యంగా వుండే కాలం మనం ఎరుగం. నంబే బాబేయుల— ముఖ్యంగా మనకంటె ముందున్న వారికి శిఖరాల మీద వాటికోసం పనులంటే వదిలిపోవడం విరోధంగా భావిస్తున్న తరం ఇది.

"విక్టోరియన్ వర్గ అవసరంకొరకు, షేక్‌స్పియర్ చెరగారి వారిని, అటువంటి వార్ల గొప్పతనానికి అనాటి ప్రజల అజ్ఞానమే కారణమని వ్యాఖ్యానిస్తున్న తరం ఇది. ఇది బాహూను తెక్కుమిటీ అయితే ఈ తాత్కాలిక విమర్శలు నిజం వరు కాలం జరిగే కొలది వ్యక్తుల గొప్పతనం సిరమగా నిలువగలదు. అది చిరకాలం నిలువగలదు."

భారతీ సన్మాన సంఘం వార్షికోత్సవం

షేక్ ఫరీద్ కవిగారికి సన్మానం

గుడివాడ, జనవరి 25—శ్రీ భారతీ సన్మాన సంఘంవారి ఆధ్వర్యాన నిన్న సాయంకాలం స్థానిక మునిసిపల్ హైస్కూలులో శ్రీ జాస్తి వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతను షేక్ ఫరీద్ కవిగారికి సన్మానం జరిగింది.

అధ్యక్షులు శ్రీ వెంకటసుబ్బయ్య గారు కవిగారిని పరిచయం చేస్తూ నేటికవులలో షేక్ ఫరీద్ గారు ప్రముఖులని, పేరు వారి కవనములకు కవితాశిల్పంతో గానం చేయుటయందు నిరూపించి సమాజాలరనిచాలా లేని చెప్పుకున్నారని అన్నారు. వారు రచించిన రసాలాలా, అనేపంజరం, భక్తునకు, గోపికాలీలా రాయము వింతి, ఆలీ ముల్లాను బుజికలరమను పేరవారి కవిత్వపు సున్నితత్వ మన్యమైనయని భరించారని, అన్నవైతన ప్రయోగాలు నిర్వహించి మమ్మురా కన్నయిని, భావపందేశం, ఆంధ్రనారి, కన్నీటికిరణం ముత్యాలు బుజ్జలకిలలు కథా విలాసములు ప్రత్యేక కావ్యములవమ్ము, నగనమంచాలి (నిరూపం) శేషమాం మన్నారు శిల్పకలయముమ కవి కల్పనా సృష్టి కరుణామయంగా వున్నదని చెప్పారు.

మరికొందరు ప్రసంగించిన పిమ్మట భారతీ సన్మాన సంఘము వారు చందనతాంబూలాదులతో సన్మానపత్రం, శాలువా కవిగారికి సమర్పించారు. శ్రీ ఫరీద్ కవిగారు, తమకు గావించిన సన్మానమునకు కృతజ్ఞత తెలియచేస్తూ ఉచితరీతిని సమాధానం చెప్పారు.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, దర్భాక కృష్ణమ్య, శ్రీ కె సభా, షేక్ ఆలీ, కొత్త భావయ్యచౌదరి, పింగళి సత్యనారాయణరాజు, జి. జాషువా, వద్దమూడి గోపాలకృష్ణయ్య గార్లు మున్నగు వారు సందేశాలు పంపారు.

భారతీ సన్మాన సంఘ తృతీయ వార్షికోత్సవం కూడా నేను షేక్ ఫరీద్ కవిగారి అధ్యక్షతను జరుపబడింది. శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జున రావు గారు కార్యదర్శి నివేదిక సమర్పించారు. శ్రీ శాకాని నరసింహారావు గారు కావ్యగానము సలిపిన పిదప శ్రీ జాస్తి వెంకట నరసయ్యగారు 'కళారాధన' అను విషయముపై ఉపన్యసించారు. శ్రీ వానమామల శ్రమరాచార్యులు, శ్రీ కోలవెన్ను పరబ్రహ్మ కవిగార్లు సన్మాన సంఘమును గూర్చి మాటాడిన పిదప కవివర్యులకు ప్రోత్సాహ మునుగుచు, మాతృభాషాభివృద్ధికి తగిన ఏర్పాట్లు గావింపవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. కీ॥ శే॥ నూకవరపు ప్రతాపరెడ్డి, తత్వానందస్వామి, కాటూరి శ్యామల రావు శాస్త్రి, రాయసం వెంకట శివుడు గార్ల మరణములకు సంతాపం తెలుపుతూ, వారి కుటుంబములకు సానుభూతి తెల్పుతూ తీర్మానించారు.

శ్రీశైల యాత్రికులకు హెచ్చరిక

కర్నూలు, జనవరి 30—మహాశివరాత్రి సందర్భంలో ఫిబ్రవరి 23 వ తేదీ నుండి మార్చి 7 వ తేదీవరకు కర్నూలుజిల్లా శ్రీశైలానికి యాత్రకు వెళ్ళేవారు ప్రయాణానికి 4 దినం ముందుగా కలరా ఇంజక్షన్లు తీసుకోవాలని, ఆరోగ్యశాఖ డైరెక్టరు హెచ్చరిస్తున్నారు జిల్లా మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారులు యాత్రికులకు ఉచితంగా ఇంజక్షన్లు చేస్తారు.

విద్యాలయాలలో సంస్కృతం

నిర్బంధంగా బోధించాలని ఆంధ్ర సాహిత్య పరిషత్తు తీర్మానం

కాకినాడ, ఫిబ్రవరి 2—ఇక్కడ పరిషత్తు భవనంలో రెండు రోజులపాటు జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు 42 వ వార్షిక సమావేశం జనవరి 31 వ తేదీని ముగిసింది.

ఈ పరిషత్తు అధ్యక్షులు, ఆంధ్రఆస్థాన కవి శ్రీ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి గారు మాట్లాడుతూ, ఈ పరిషత్తు స్థాపకులలో ఒకరైన శ్రీ పిఠాపురం మహారాజా వారికి నివాళు లర్పించారు పద కోశ నిర్మాణానికి సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన రాజావారి ఔదార్యాన్ని శ్రీ శాస్త్రిగారు కొనియాడారు.

ఆంధ్ర సాహిత్యాన్ని అభివృద్ధి చెయ్యడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏమీ చెయ్యలేదని, పైగా దేశసాహిత్యాన్ని ప్రోత్సహించిందని ఆయన విమర్శించారు.

ఈ పరిషత్తును బలపరచవలసిందిగా ఆంధ్ర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు

భారతీయ సంస్కృతి వికాసానికి దోహదం చేసే సంస్కృత భాషను హైస్కూళ్ళలోను, కాలేజీలలోను నిర్బంధంగా బోధింపజేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని, ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

ఆంధ్రలో అన్నివర్గాల వారికి ఆమోదకరంగా వుండగల విధంగా ఆధునిక ఆంధ్ర వ్యాకరణాన్ని రూపొందించడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించవలసిందిగా మరో తీర్మానంలో పరిషత్తు కార్యవర్గం కోరబడింది

అష్టావధానాలు చేసిన అంధకవికి బందరు పౌరుల సన్మానం

బందరు, జనవరి 30—నాలుమాసాలుగా బందరులో వుంటూ 5-6 అష్టావధానాలు జయప్రదంగా నిర్వహించిన బాల్యాంధులైన శ్రీ కొప్పు బాలబ్రహ్మచారి గారి గౌరవార్థం డాక్టర్ అప్పనాయుడు గారు గత 15 వ తేదీన బందరు పురమందిరంలో ఒక సన్మానసభ జరిపారు

సభకు కవివామనుడు శ్రీ పువ్వాడ శేషగిరిరావు గారు అధ్యక్షత వహించారు శ్రీయుతులు కాండేపల్లి పుష్యమి గుమ్ములూరి రామశర్మ, అద్దేపల్లి లక్ష్మణస్వామి గార్లు మున్నగు వారు కవిగారిని గూర్చి విశ్లేషించారు పిదప ఉపయుక్త ప్రసంగం చేశారు శ్రీ ... వారు 116 నూటపదహారు రూపాయలతో పాటు సన్మానపత్రం ఎతో కవిగారికి సమర్పించారు. ... గారు సన్మానమునకు కృతజ్ఞతలు వినిపించిన పిమ్మట శ్రీ కొడాలి ఆంజనేయులు గారి వందనములతో సభ ముగిసింది.

ఉద్యోగులు

కర్నూలు, ఫిబ్రవరి 1—ఈ క్రింది ఆఫీసర్లు సహాయం గాను సాక్షులు చెప్పేసాక్ష్యాన్ని ఇంగ్లీషులో వ్రాసుకోవాలని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కడప డిస్ట్రిక్టు సెషన్సు జడ్జి శ్రీ జె. సాంబశివరావు చౌదరి గారు, గుంటూరు అడిషనల్ డిస్ట్రిక్టు సెషన్సు జడ్జి శ్రీ పుచ్చపూరి సత్యనారాయణ గార్లు.

విశాఖపట్నం జిల్లాలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటుగా శ్రీ జె. వి. ఎ. అక్కన్న (ఎ. ఎ. యస్.) గారిని ఆంధ్ర ప్రభుత్వం నియమించింది.

నెల్లూరు హెడ్ క్వార్టర్సుగా నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుగా మిస్టర్, యం. ఎన్. ఓ ... గారిని, కర్నూలు జిల్లాలో ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగా శ్రీ వి. లక్ష్మణ మొదలియార్ గారిని కూడా ఆంధ్ర ప్రభుత్వం నియమించింది.

విశాఖపట్నం హెడ్ క్వార్టర్సుగా విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుగా శ్రీ ఆర్. భాస్కరరావు గారు నియమింపబడినారు. ఈయన స్వయంగా ఇంగ్లీషు లో సాక్ష్యాలు వ్రాసుకోవాలని ఆదేశించారు.

28.1.54 నుంచి 16.12.1955 వరకు విశాఖపట్నం బెంచికోర్టుకు ఆనరరీ మేజిస్ట్రేటుగా మహమ్మద్ మొహిద్దీన్ బాషా నియమింపబడినారు.

22.1.1954 నుంచి 25.5.1955 వరకు బందరు బెంచికోర్టుకు ఆనరరీ మేజిస్ట్రేటుగా శ్రీమతి ఫజులున్నీసా బేగం సాహెబా, శ్రీమతి పాద్షా సఫ్దర్ నియమింపబడినారు.

పశ్చిమ గోదావరిజిల్లా థర్డుక్లాసు మేజిస్ట్రేటుగా శ్రీ పేరిశాస్త్రి గారు నియమింపబడినారు.

ఆఫ్ఘన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2—ఆరుగురుసభ్యులుగల ఆఫ్ఘన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం నేటొక ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరింది. ఆఫ్ఘన్ ప్రభుత్వం విద్యాశాఖ డిప్యూటీమంత్రి సార్ ఆబ్దుల్ హమీద్ ... వారికి నాయకత్వం వహిస్తున్నారు. విమానాశ్రయంలో ప్రతినిధి వర్గానికి ... ఆహ్వానం తెలిపారు

మద్రాసు, ఫిబ్రవరి 2— ఆఫ్ఘన్ సాంస్కృతిక రాయబారి వర్గంవారు ఫిబ్రవరి 20 వ తేదీని ఇక్కడకు విచ్చేయనున్నారు. మద్రాసులో వారు రెండు రోజులపాటు వుంటారని తెలుస్తున్నది.





మద్యనిషేధం రద్దును ప్రతిఘటించండి

ఆచార్య భన్సాలీ ఉద్బోధ

కాశీపత్రి, ఫిబ్రవరి 1—ఆచార్య భన్సాలీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"మద్యనిషేధం రద్దు చేయాలని కొందరు ఆందోళన చేస్తున్నారు. దొంగ సారాయి విపరీతంగా తయారవుతున్నదనీ, ఇదిచే పరిశ్రమగా కూడా అయిందనీ, అందువల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టమవుతున్నదనీ వారు ప్రధాన కారణంగా చెబుతున్నారు.

నా అభిప్రాయంలో విఫలమైంది మద్యనిషేధం కాదు. దొంగ సారాయి తయారీని, రవాణాను అణచివేయడం ప్రభుత్వానికి ప్రాథమిక విధి. ఆ విధి నిర్వహణలో ప్రభుత్వం మాత్రమే విఫలమైనది. దీనికి ముందు ప్రజలకు ఎంతో సౌఖ్యం చేకూర్చిన చట్టాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు జరపడమే గాని రద్దు చేయడం గాదు. దేశం మొత్తంలో మద్యనిషేధం అమలు జరగాలని గాంధీజీ చాలా గట్టిపట్టుదలగా వుండేవారు.

"ఆయనను, ఆయన సిద్ధాంతాలను కొంత స్వల్పకాలంలో మనం విస్మరించడమేనా? మద్యనిషేధం అమలు జరిపి కోట్లాది ప్రజలకు అనన్యమైన సౌఖ్యం సమకూర్చిన ఇతర రాజ్యాలను కూడా మనం మరచిపోతామా?

"మద్యనిషేధ చట్టం వల్ల మన దేశంలోని ప్రజా సామాన్యానికి విపరీతంగా లాభించింది. పూర్వం దుఃఖాలను, శ్రమలను నిలయమైన కుటుంబాలెన్నో ఇప్పుడు శాంతంగా, సుఖంగా వున్నాయి. ఇంతే కాకుండా ఒక్కజాతి సత్తాను, అభివృద్ధిని ఆరోగ్యాన్ని మనం అంచనా వేయగలిగింది రూపాయి అణా పైసలతోనా? లేక దాని నైతికాభ్యున్నతి ఆధారం గానా?

"ప్రజల నైతిక, ఆర్థికాభ్యున్నతి కోసం వుద్దేశించబడిన ఈ చట్టాన్ని, ఇతర రాజ్యాలకూడా ఆదర్శంగా తీసుకొని ప్రజాసామాన్య శ్రేయో సాధనకు అమలు జరుపదగిన ఈ చట్టాన్ని రద్దు చేయడాన్ని సముచితము, శాంతియుతము అయిన అన్ని విధాల ప్రతిఘటించడం ప్రజలు తమవిధిగా భావించాలి."

"మద్యనిషేధం రద్దు చేయాలి"

శ్రీకాకుళం జిల్లా లోక్‌పార్టీ తీర్మానం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 1—శ్రీకాకుళం జిల్లా కృషికార్ లోక్‌పార్టీ కార్యవర్గ సమావేశం గత 25 వ తేదీన పార్టీ కార్యాలయంలో శ్రీ కె. అప్పల నాయుడు (యం. యల్. ఎ.) గారి అధ్యక్షతను జరిగినది. ఆంధ్రపార్టీ నాయకులు సర్దార్ లచ్చన్న, శ్రీ వి. పి. ఆచారి (యం. యల్. ఎ.) కావలి నారాయణ (యం. యల్. ఎ.) గార్లు, జిల్లాలో అన్ని ప్రాంతాలనుండి 50 మంది ప్రతినిధులు హాజరైనారు.

సర్దార్ లచ్చన్న గారు ప్రస్తుత మంత్రివర్గంనుండి తమ రాజీనామా గురించి మాట్లాడుతూ, రాష్ట్ర రాజధాని విషయమై ప్రభుత్వంవారు అవలంబించుచున్న అభివృద్ధి నిరోధక పంథాను తీవ్రంగా విమర్శించారు. హైకోర్టును గురించి చేసిన కొత్త పేచీలను, మద్యపాన నిషేధం, నూతన విద్యావిధానం మున్నగు వాటిని వివరించి, ఇటువంటి ప్రజా వ్యతిరేక కార్యక్రమాన్ని అనుసరించుట చేతనే కాంగ్రెసు దిగజారిపోయిందని చెప్పారు. కృషీకార్ లోక్‌పార్టీని ఒక పటిష్టమైన సంస్థగా తయారు చెయుటకు అందరు ముందుగా పని చెయ్యాలని హెచ్చరించారు.

ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధాని విషయమై ప్రభుత్వంవారి అభివృద్ధి నిరోధకమైన విధానాన్ని, సంకుచిత దృష్టిని ప్రతిఘటించి మంత్రివర్గ సభ్యత్వానికి రాజీనామా చేసి, తద్వారా పార్టీ నైతిక ప్రతిష్ఠను పెంపొందింపజేసిన శ్రీ లచ్చన్న గారి త్యాగనిరతిని ప్రశంసిస్తూ తీర్మానించారు. రాజధాని సమస్యపై శాసనసభలో వ్యతిరేకంగా ఓటుచేసిన పార్టీ సభ్యులపై రాష్ట్ర కృషీకార్ లోక్‌పార్టీ క్రమశిక్షణా చర్య తీసుకోవడం సముచితమని పేర్కొన్నారు. మద్యపాన నిషేధమును, నూతన విద్యావిధానమును వెంటనే రద్దుచేయాలనీ, మధ్య తరగతి యిరిగేషన్ స్కీములు, మైనర్ యిరిగేషన్ స్కీములు ప్రథమపంచవర్ష ప్రణాళికలో కనీసం పదిహేను శాతం గాలు ఒక స్కీము అయినా చాలనీకీ నాయులపట్టం చేయాలనికోరారు. జిల్లా రాజకీయ మహాసభ పాలకొండ తాలూకాలో జరపాలని నిర్ణయించారు.

'మద్యనిషేధచట్టం రద్దు లాభదాయకం'

శాసనసభ్యుని సూచన

మదనపల్లె, జనవరి 31—మద్యనిషేధ చట్టం పూర్తిగా విఫలమైపోయిందనీ, ఈ చట్టంవల్ల గ్రామాలలో దాదాపు ప్రతి గృహంలో సారాబట్టీ ఏర్పడిందనీ చిత్తూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ డి. సీతారామయ్య యం. యల్. ఏ. గారు నిన్న సాయంత్రం జ్యోతి సినిమా హాలులో జరిగిన బహిరంగ సభలో చెప్పారు.

శాసనసభల మద్యనిషేధం ఆపు పదం శాశాలదని అటి సమాన్యాలు ...

(మిగతా 6 వ కాలంలో)

మద్యనిషేధం రద్దుపై ప్రజాభిప్రాయ సేకరణ

నిడదవోలుకు విచారణ సంఘం రాక

నిడదవోలు, ఫిబ్రవరి 1—ఆంధ్ర ప్రభుత్వం నియమించిన మద్యనిషేధ విచారణ సంఘ సభ్యులు శ్రీయుతులు ఎస్. వి. రామమూర్తి, ప్రతిభావంత సత్యనారాయణరావు, వెంకటనారాయణ గార్లు నిన్న సాయంత్రం యిక్కడికి కారులో వచ్చారు.

వారిలో ప్రొహిబిషన్ ఆఫీసరు కూడా వున్నారు. నిడదవోలు పంచాయితీ అధ్యక్షులు డాక్టర్ చాగంటి సత్యనారాయణమూర్తిగారు విచారణ సంఘ సభ్యులను పుష్పమాలాలంకృతులను జేసి, మద్యనిషేధ విధానం పట్ల తమ సాక్ష్యాన్ని చెప్పారు.

సాయంత్రం శెట్టిపేట బంగాళాలో స్థానిక కో-ఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వానపాలి వెంకటసుబ్బారావు గారు, ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ కందికొండ భాస్కరమూర్తిగారు, కమ్యూనిస్టుపార్టీ, యువజన సంఘం తరఫున శ్రీ సామవ ప్రహ్లాద, తీరాల వెంకటరత్నం గార్లు కమిటీ సభ్యులను కలుసుకొని ప్రస్తుత ప్రభుత్వ విధానంవల్ల దొంగసారా తయ్యారీ, త్రాగుడు, అధికారుల లంచగొండితనం అధికంగా ఉన్నాయనీ, అవినీతి ప్రబలుతున్నదనీ, స్వేచ్ఛగా మద్యం అమ్మకం వుంటే కృత్రిమ కల్లు త్రాగి ఆరోగ్యం చెడగొట్టుకోవడం తక్కువ వుండదనీ, కాబట్టి మద్యనిషేధాన్ని రద్దుపరచవలసినదనీ చెప్పారు.

పిమ్మట "ఆంధ్రపత్రిక" విలేకరి శ్రీ గోపరాజు వెంకటానందంగారు సాక్ష్యం చెబుతూ, ప్రభుత్వం మరింత గట్టిగా కట్టుదిట్టాలు తీసుకొన్నచో దొంగసారా తయ్యారీని, అవినీతిని అరికట్టవచ్చుననీ, స్థానిక సలహాసంఘాలను నెలకొల్పి, వారి సంపూర్ణ సహకారాలను తీసుకోవలెననీ, ప్రొహిబిషన్ శాఖను పోలీసుశాఖలో కలుపవలెననీ, ప్రజా సేవకులను కొందరిని తగు జీతాలపై ప్రచారకులుగా నియమించవలెననీ, త్రాగుబోతుని ప్రతివారు గుర్తుపట్టగలరు కాబట్టి, వైద్యుని సర్టిఫికెట్టు అనవసరమనీ, కమిటీసభ్యులు, పోలీసు ఇన్‌స్పెక్టరు కలిసి గుర్తుపట్టి నేరమును నిర్ణయించవచ్చుననీ చెప్పారు.

నిషేధంవల్ల మద్యపానానికి అలవాటుపడ్డ ఇప్పటికిరంవారు పోయి, ఈ అలవాటుకు లోనుగాని కొత్తతరంవారు వచ్చేటప్పటికి పరిస్థితిలో చాలా మార్పు ఉండగలదని కూడా చెప్పారు. ఆంధ్రలో పుష్కలంగా పంట పండిన కారణంచేత ధాన్యం ధరలు పడిపోయి కందుకూలులో ఉండేలాగున ప్రభుత్వం తగ్గించినట్లయితే, కల్లువల్ల ఆహార సమస్య పరిష్కారించవచ్చుననే వాదం ఉండదని కూడా శ్రీ వెంకటానందంగారు చెప్పారు.

"మీరు తయారుచేసిన నివేదికను ప్రభుత్వం అక్షరాలా అమలు పరుస్తుందని గ్యారంటీ లేదని సంజీవరెడ్డిగారు అన్నారు కదా! దీనికి మీరు ఏమంటారు?" అని ఒకరు ప్రశ్నించగా, తమ పని నివేదికను ప్రభుత్వానికి సమర్పించడమేనని శ్రీ రామమూర్తిగారు అన్నారు.

పత్రికా విలేకరులకు ప్రత్యేకించి చెప్పదగ్గది ప్రస్తుతం ఏమీ లేదని కూడా కమిటీ సభ్యులు అన్నారు. ఇక్కడనుండి కమిటీ సభ్యులు రాత్రి మెయిలులో మద్రాసు వెళ్ళారు.

ఏలూరులో

ఏలూరు, జనవరి 31—ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం శ్రీ కొండ వెంకటరామమూర్తి పంతులుగారి అధ్యక్షత క్రింద నియమించిన మద్యనిషేధ విచారణ సంఘ సభ్యులు శ్రీ యస్. వి. రామమూర్తి, జస్టిస్ పి. సత్యనారాయణరావు, శ్రీ ఎన్. వెంకటనారాయణగార్లు, సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. శేషగిరి, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ సి. ఎం. సుబ్బారావుగార్లతో కలసి నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చారు.

వారికి జిల్లా కలెక్టర్ శ్రీ జి. వెంకటస్వామి నాయుడు, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ డి. పి. ఎల్. రాయి డిప్యూటీ గోలీసు సూపరింటెండెంటు శ్రీ డబ్బు సుబ్బారావుగార్లు, ఇతర ఉద్యోగులు, అనధికార్లు స్వాగతమిచ్చారు.

వెంటనే కమిటీవారు అధికార, అనధికార వర్గాల అభిప్రాయ సేకరణ ప్రారంభించారు.

జిల్లా కాంగ్రెసు తరఫున శ్రీయుతులు డాక్టర్ దుక్కిరాల రాజశేఖరరావు మాజీ వెంకటనారాయణ పగ్గెరాజు ఒకవినతిపత్రాన్ని యిచ్చారు. మద్యనిషేధ చట్టం యిందీనిక, చట్టంలో తగు మార్పులు చేసి నిర్దాక్షిణ్యంగా అమలు జరపాలని తెలియజేశామని తెలియవచ్చింది.

కల్లుగీత పనివారల కాంగ్రెసు తరఫున, ఇంకా మాజీ గీతపనివారల తరఫున మద్యనిషేధచట్టాన్ని రద్దుచేయాలని ఈ చట్టంవల్ల ప్రభుత్వానికి ఆదాయం పోయిందనీ, అవినీతి, లంచగొండితనం ఎక్కువైనదనీ, గీత కార్మికులు నిరుద్యోగులైపోయారని అందుచేత చట్టాన్ని రద్దుచేసి వారికి వృత్తిని తిరిగి కల్పించవలసిందని తెలియజేసినట్లు యూష్టిగా తెలియవచ్చింది.

కమ్యూనిస్టు పార్టీ తరఫున శ్రీయుతులు మోతేనారాయణరావు (యం. యల్. ఏ.) అత్తులూరి సర్వేశ్వరరావు గార్లు, మరికొందరు వ్రాతపూర్వకంగానే కమిటీవారికి తెలియజేశారని కూడా తెలియవచ్చింది.

కమిటీవారు ఇక్కడనుండి తాడేపల్లి గూడెం వెళ్ళారు.

రామమూర్తి కమిటీ

తుని, ఫిబ్రవరి 1—ఆంధ్ర ప్రభుత్వం మద్యనిషేధ విధానాన్ని ...



రిపబ్లిక్ దినోత్సవంనాడు హిందూపురంలో భూదాన యజ్ఞసమితి పర్యటనకు ప్రారంభోత్సవం జరుపబడినప్పటి ఫొటో

తెలుగునాడు

బిందుము నిన్న సాయంకాలం శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం జరిగిన కమ్యూనిస్టుపార్టీ సభలో పార్లమెంటు సభ్యుడు శ్రీ సనకా బుచ్చికోటయ్యగారు ఉపన్యసించారు. శ్రీ మోదుపునూడి శ్రీహరిరావు అధ్యక్షత వహించారు. బుచ్చికోటయ్యగారి ఉపన్యాసంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిశితంగా విమర్శించారు. కేంద్ర బడ్జెటులో దాదాపు సగంవంతు సైనిక ఖర్చులకే ప్రత్యేకించటంవల్ల దేశాభివృద్ధి పథకాలను తావులేకపోయిందనీ, పరిశ్రమలు జాతీయం చేయకపోబట్టి విదేశీ పెట్టుబడిదారుల ప్రభావం దేశంమీద వుంటూనే వుందనీ, ఆహారం, నివాసం కొరతలు వుంటూనే వుండటంవల్ల ప్రజాసామాన్యం దేశరక్షణ యెడల శ్రద్ధచూపజాలదని అన్నారు. ఆంధ్రరాష్ట్రంలో అత్యధిక సంఖ్యాకపక్షం కమ్యూనిస్టుపార్టీ అయినా, పరిపాలన కాంగ్రెస్‌పార్టీకి వప్పగించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.

కింతలి శ్రీకాకుళం జిల్లా, కింతలి గ్రామంలో, కింతలి, కనిమెట్ట, తోలాపి, షేక్‌మహమ్మద్ పురం గ్రామాల చేనేత వార్మికామికులు శ్రీ యర్ర పాపయ్యగారి అధ్యక్షతన సమావేశమై, సహకార చేనేత సంఘం స్థాపించుకోవాలని నిర్ణయించి ఒకవంద రూపాయలు తక్షణం వసూలు చేసి శ్రీ వల్లి సంగయ్యగారి ద్వారా శ్రీకాకుళం సెంట్రల్ బ్యాంకులో డిపాజిటు కట్టుటకు తీర్మానించారు.

కంచరాం శ్రీకాకుళంజిల్లా కంచరాం గ్రామంలో గ్రామ చేనేత కాంగ్రెస్‌వారి ఆధ్వర్యాన సభ జరిగింది. శ్రీ గోను లింగరాజుగారు అధ్యక్షత వహించారు. శ్రీ మొర్రి చంద్రశేఖరరావు ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి గారు ఉపన్యసించిన పిమ్మట గ్రామంలో చేనేత సహకార సంఘం స్థాపించాలని నిర్ణయించారు. తర్వాత అందుకోసం రు 200 లు శ్రీకాకుళం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో డిపాజిటు కట్టి శ్రీ మొగసాల పోలయ్యగారిని చీఫ్ ప్రమోటరుగా యెన్నుకొని, వారిద్వారాయు దిగిపూర్తు వాసి సంతకాలు చేసి, శ్రీకాకుళం కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు వారికి పంపుచేశారు.

గిద్దలూరు ఈ తాలూకా కాంగ్రెస్ సభ్యులు శ్రీ పోకల రంగారెడ్డి, తాలూకా కాంగ్రెసు కార్యదర్శి, శ్రీ అబ్బూరి సుబ్బారత్నం జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ గుత్తి మొండా తిరుపతయ్య గార్లు గతవారం నాడు ... అయ్యవలపల్లి, గొల్లపల్లి, కొమర్నిపల్లి, ముళ్ళ, పుల్లలచెరువు, బండపల్లి, నొర్నగొని, అగ్రహారం పేట, ఆరవీడు గ్రామాలను దర్శించి, ఆయా ప్రజల కోర్కెలను తెలుసుకొని ఎన్నిక రాజకీయ పరిస్థితులను ... ప్రభుత్వంతో సహకరించాలని ఉపన్యసించారు.

దర్శాపు చేస్తున్న శ్రీ రామమూర్తి కమిటీ వారు కర్నూలు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటనచేసి నిన్న ఉదయానికి ఇక్కడికి వచ్చారు. వచ్చిన వెంటనే ఆ నాటి ప్రయాణ సౌకర్యాలను తిరిగి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు కొందరు సాక్ష్యులను విచారించారు కూడా.

రాజమహేంద్రవరం

న్యాయవాదుల అభిప్రాయం

రాజమండ్రి, ఫిబ్రవరి 1—మద్యనిషేధ చట్టంవల్ల లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయిందనీ, గ్రామాలలోను, పట్టణాలలోను నాటుక కాంట్రాక్టు దుష్పలితాలు కలిగినవని రాజమహేంద్రవరం న్యాయవాదుల సంఘంవారు మద్యనిషేధ విచారణ సంఘంవారు పంపిన ప్రశ్నావళికి ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

ఆరు సంవత్సరాల నుండి అమలుపరుస్తున్న ఈ చట్టంవల్ల నేరాలు అధికంగా పెరిగాయనీ, పన్నులు ... పెరిగాయనీ ... ఈ చట్టంవల్ల ఘోరంగా వ్యాపించాయని ... మాత్రాలు అమ్మకుంటున్నారనీ, గౌరవంగా సారా త్రాగుతూ దొరకడం ... సారా కాచుకొని ... అని తెలియజేశారు.

అఖిలభారత మోటారు యూనియన్ మహాసభ

రాయపూర్, జనవరి 29—అఖిలభారత మోటారు యూనియన్ కాంగ్రెసు 10 వ మహాసభ మధ్యప్రదేశ్‌లోని రాయపూర్‌లో ఫిబ్రవరి 19, 20 తేదీలలో జరుపబడుతుంది. బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ యస్. కె. పాటిల్ (యం. పి.) గారు సభకు అధ్యక్షత వహిస్తారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రవిశంకర శుక్లాగారు సభకు ప్రారంభోత్సవం జరుపుతారు.

మహాకోసల రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ యశ్వంత లక్ష్మీనారాయణ్ దేవ్ యం. యల్. ఏ. గారి అధ్యక్షతను ఆహ్వానకమిటీ ఏర్పాటు చేయబడింది.

దేశంలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లందరికీ ఆహ్వానాలు పంపించబడుతున్నాయి. మోటారు రవాణా పరిశ్రమాభివృద్ధియందు శ్రద్ధగలవారిని కూడా కమిటీ ఆహ్వానిస్తున్నది. ఇటువంటి వారికి కొందరికి ఆహ్వాన పత్రాలను పంపించటం సాధ్యం కాకపోవచ్చు కనుక ఈ నా ప్రకటన విజ్ఞప్తినే వారు ఆహ్వానంగా పరిగణించాలని కమిటీ అభ్యర్థిస్తున్నది. ప్రతినిధులను చేర్చుకోవడం, గృహవసతి సౌకర్యాలు ఆహ్వానకమిటీ ఏర్పాటు చేస్తుంది. మహాసభకు సంబంధించిన వివరాలను జనరల్ సెక్రెటరీ, అఖిలభారత మోటారు యూనియన్ కాంగ్రెసు కేంద్ర కార్యాలయం, రాయపూర్ లోని ఆహ్వాన కమిటీ కార్యాలయం నుండి గాని తెలుసుకోవచ్చు.

నిడుబ్రోలు పశుగణాభివృద్ధి కేంద్రం

నిడుబ్రోలు, జనవరి 29—ఆంధ్ర పశువైద్య శాఖా డైరెక్టర్ మేజర్ టి. మురారి గారు యీ వుదయం గుంటూరు నుండి యిచ్చటికి వచ్చారు.

స్థానిక పశువైద్యశాల వద్దను గ్రామ ప్రెసిడెంట్ శ్రీ ... గారు డైరెక్టర్ గారికి స్వాగతమిచ్చారు. జిల్లా పశువైద్య ఆఫీసర్ శ్రీ పి. హనుమంతరావు, సెంట్రల్ యిన్స్‌పెక్టర్ బి. వెంకటసుబ్బయ్యగార్లు డైరెక్టరు వెంట వున్నారు.

పశువైద్యశాల, పశుగణాభివృద్ధి కేంద్రాలను డైరెక్టర్ గారు దర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ... ... 20 వేల రూపాయలు డైరెక్టర్ గారు మంజూరు చేశారనీ సంతోషించారు.

శ్రీ ... డైరెక్టర్ ... వీడ్కోలు పలికారు.

శ్రీ ఆనందస్వాములవారి మృతి

ఒంగోలు, ఫిబ్రవరి 1—నాగాయలంక స్వాములవారైన శ్రీ ఆనంద స్వాములవారు కొంకిపాడు గ్రామంలోని తమ ఆశ్రమంలో 17-1-54 వ తేదీ రాత్రి 7-40 గంటలకు సిద్ధిపొందారు. ఈ సంవత్సరంలో జనవరి 26 వ తేదీన సమాధానం జరిగింది. ... ఈ సమయంలో ... అనేకులు వారి ఆశ్రమంలో ... జరిపారు. ... ...

న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజన

పశ్చిమ గోదావరిలో కమిటీ పరిశీలన

నర్సాపురం ఫిబ్రవరి—1 పశ్చిమగోదావరి జిల్లాలో కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను విభజించే విషయమై పరిశీలించే నిమిత్తం న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ బి. సి. హెచ్. సత్యనారాయణ గార్లు యిచ్చటికి వచ్చిన సందర్భంలో నిన్న సాయంత్రం స్థానిక న్యాయవాద సంఘంవారు ఒక మెమోరాండం సమర్పిస్తూ నర్సాపురంలోని సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు కోర్టును యథాతథంగా వుంచాలని కోరారు. నర్సాపురం పంచాయితీ బోర్డువారు కూడా అదే విధంగా కోరుతూ మరొక మెమోరాండం సమర్పించారు.

ఇప్పుడు వున్న సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు కోర్టులకు భంగం లేకుండా జిల్లా, డివిజనల్ మేజిస్ట్రేటుల కోర్టులు ఎక్కడ నెలకొల్పాలో కాము పరిశీలిస్తున్నామని కమిటీ వారు తెలిపారు.

నిన్న పాలకొల్లులో చెయిర్మన్ డాక్టర్ పి. వి. సుబ్బారావు గారు, కమిషనర్ శ్రీ యస్. రామమూర్తి గారు కమిటీ వారికి స్వాగతమిచ్చారు. స్థానిక శ్రీ రామేశ్వరస్వామి దేవాలయాధికారి శ్రీ సి. రాజగోపాలరావు గారు న్యాయమూర్తిని ఆలయ లాంఛనాలతో ఆహ్వానించి అభిషేకం పూజ జరిపించారు.

పాలకొల్లు మునిసిపల్ కౌన్సిల్ వారు తమ కార్యాలయంలో న్యాయమూర్తి చంద్రారెడ్డి గారికి, శ్రీ సత్యనారాయణ గారికి స్వాగతమిచ్చి మెమోరాండం ఎమర్పించారు. స్థానిక వాణిజ్య మండలి తరఫున అధ్యక్షుడు శ్రీ కొండాడ వెంకటరాజు గారు కూడా ఒక మెమోరాండం సమర్పించారు.

న్యాయ విచారణకు గాను గొప్ప వ్యాపార కేంద్రమై తాలూకా మధ్యలో వున్న పాలకొల్లు పట్టణంలో ఒక కోర్టును స్థాపించాలని మెమోరాండంలో కోరారు. కోర్టు అనువైన భవనాలు వుచితంగా యిస్తామని కూడా పురపాలక సంఘంవారు వాగ్దానం చేశారు. భవనాలు పరిశీలించి వుచితంగా యిస్తే వాటిని కూడా పరిశీలించి, తగు నిర్ణయం ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని న్యాయమూర్తి చెప్పారు.

తాడేపల్లిగూడెం పౌరుల అభ్యర్థన

నిన్న తాడేపల్లి గూడెంలో స్థానిక బార్ అసోసియేషన్ తరఫున శ్రీ బి. రామలింగేశ్వరరావు గారు కమిటీవారికి విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ తాడేపల్లిగూడెం పట్టణంలో జిల్లా మునసబు కోర్టు, జిల్లా మేజిస్ట్రేటు కోర్టు, సబ్ కోర్టులు స్థాపించాలని కోరారు. కమిటీ అధ్యక్షుడు శ్రీ చంద్రారెడ్డి గారు, శ్రీ బి. సి. హెచ్. సత్యనారాయణ గారు, కమిటీ కార్యదర్శి శ్రీ ... రామేశ్వర రావు గారు యీ పట్టణ అవసరాలను అనిరాం చేసి, అధికార, అనధికార వర్గాల సంపర్క నివారణ చేశారు. శ్రీ కోడూరి దండి ... రావు ...

పశ్చిమ గోదావరిలో బంజరు భూముల సమస్య

పాలకొల్లు, ఫిబ్రవరి 1—నర్సాపురం, భీమవరం తాలూకాల బంజరుభూములు సాగుచేసిన రైతుల సమావేశం గత నెల 10 వ తేదీన పాలకొల్లు మున్సిపల్ హైస్కూలు భవనంలో రాష్ట్ర ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ గోకరాజు శ్రీ రామరాజుగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ శ్రీ రామరాజుగారు తమ అధ్యక్షోపన్యాసంలో, బ్రిటిష్ ప్రభుత్వంనాటి అధికారుల దృష్టి క్రింద బంజరులు సాగుచేసిన రైతులను ప్రోత్సహించగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినతరువాత ముఖ్యంగా శ్రీ రాజాజీ ప్రభుత్వం చాలా నిరుత్సాహపరచి యుఖయాచెంలను గురిచేసిందనీ ఆంధ్ర ప్రభుత్వం వారైనా పునరాలోచన చేసి, ఈ సమస్యను పరిష్కారించకపోయినట్లయితే చాలా క్లిష్ట పరిస్థితులు ఏర్పడగలవని హెచ్చరించారు.

పశ్చిమ గోదావరిజిల్లా ప్రజా-సోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ శీలం రామారావుగారు మాట్లాడుతూ ప్రభుత్వం యీ సమస్యను పరిష్కారించుటలో అలసత్వము వహించినందువల్ల సత్యాగ్రహపోరాటం తప్పదనీ, ప్రజా-సోషలిస్టు వారి, అట్టి పుచ్చకూర్చి ఎదుర్కొనుటకు ముందంజ వేయగలరని చెప్పారు. శ్రీ నల్లపాటి వెంకటరామయ్యగారిని కార్యదర్శిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం బంజరు భూములను సాగుచేసిన పేద రైతుల యొక్క దుస్థితిని వెంటనే పరిశీలించి, ఈ సంవత్సరం రైతులకు పట్టాలీయులు తగులకుండా, జిల్లాకలెక్టరు గారు ఆదేశించవలసిందిగాను, అనూ గ్రామాలలో రైతులు సాగు చేసుకున్న భూములను పరిశీలింపజేసి, వెంటనే వారికి పట్టాలు యిప్పించవలసిందిగాను కోరుతూ తీర్మానించారు.

సోషలిస్టు సంస్థలు ... కేంద్ర ... ... సహాయ ... ...

(1 వ కాలం తరువాయి)

దేశాలలో కూడా రుజువు వయినదని అన్నారు. ... మద్యనిషేధం ... ...

... ... చేశారు.

(8 వ కాలం తరువాయి)

12.30 రి. 1.0 రి. 1.30 తె వార్తలు. 5.30 జె ఎఫ్ ఇంగ్లీష్ 6.55 ఎ ఎమ్ లోక్ టోలే పీ: 6.30 రి. 6.40 స్థానిక ఎటులయు. 7.15 గాత్ర కీర్తనలు — ప్రసంగం ... ... 7.0 తె వా. 7.15 గాయక ... గీతావళి ఎమ్ శ్రీ రామమూర్తి ... పాట, వరుస, ... 8.0 అంటరాని తనము: సమస్య ... ప్రసంగం. 8.15 గీతావళి ఎమ్ శ్రీ రామమూర్తి 8.30 టి వి. సుబ్రహ్మణ్యశాస్త్రి గా, 9.0 ఆం ఈ వా; 9.30 సుశీలా సంపూర్ణయ్య. ఉ: 10-15 ఎ ఎమ్ లోక్ టోలే (రి. 10.30 ప్రసార సమాప్తి.

గోదావరి కట్ట మరమ్మత్తు

మంత్రి శ్రీ విశ్వనాథంగారి హామీ

రాజమండ్రి, జనవరి 31—కపిలేశ్వరపురం జమిందారు కట్టించిన ధాన్యం గిడ్డంగులకు సహకార శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు అధ్యక్షత వహించారు.

గిడ్డంగుల నిర్మాణాన్ని గురించిన నివేదిక సంతులకు సమర్పించబడింది. గిడ్డంగులు కట్టడానికి 41 వేలు ఖర్చు అయిందని నివేదికలో పేర్కొనబడింది. గిడ్డంగులకు మంత్రి శ్రీ పట్టాభిరామారావు గారు శంకుస్థాపన చేశారు.

మంత్రి శ్రీ సంజీవయ్యగారు నూతన వివాహాలలో గాంధీజీ పటాన్ని అలివృజస్తూ మహాత్ముని ఆదర్శాలను అనుసరించవలసిందిగా చెప్పారు.

మంత్రులకు సమర్పించబడ్డ స్వాగత పత్రాలకు శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు సమాధానం చెబుతూ గోదావరి కట్టకు గండ్లు పడ్డచోట్ల మరమ్మత్తు చేయించడానికి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొనగలదని తెలియజేశారు.

పేదలందరికీ పన్నుల మాఫీ

చీరాల మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

చీరాల, జనవరి 27—మొన్న మధ్యాహ్నం 2 గంటలకు చీరాల మున్సిపల్ సంఘాధ్యక్షులు శ్రీ వడ్డె నాగేశ్వరరావుగారి అధ్యక్షతను కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది. చేనేత పనివారలందరికీ మునిసిపల్, తదితర స్థానిక సంస్థలలో ఈ ఏడాదికి అన్ని పన్నులు చెల్లించకుండా మినహాయిస్తూ ఉత్తరువు పంపించమని ఆంధ్ర ప్రభుత్వం సంతోషం వెలిబుచ్చారు. ఆ ప్రకారం మునిసిపాలిటీలో వున్న అన్ని కులాలలోని పేదవారికి అన్ని పన్నుల నుండి మినహాయింపు ఇవ్వాలని, ఇందుకు ప్రభుత్వం అనుమతిని కోరుతూ శ్రీ పూటుకూరి కోటయ్యగారు, మరి 8 మంది సభ్యులు పంపిన తీర్మానం చర్చకు వచ్చింది. చీరాల ఐ. యు. టి. డి. కార్మికులకు, చిన్న ఉద్యోగులకు కూడా చేర్చాలని మిస్టర్ యస్. బెజిమన్ ఒక సవరణ ప్రతిపాదించారు. ఆ సవరణతో తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. హర్షధ్వానాలతో సభ ముగిసింది.

చెయిర్మన్ చర్యకు ఆక్షేపణ తీర్మానం త్రోసివేత

తర్వాత అర్ధగంటకు మరొక సారి కౌన్సిల్ అరెంటు సమావేశం జరిగింది. చెయిర్మన్ శ్రీ వడ్డె నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. ప్రతిపక్ష సభ్యులు శ్రీ అక్కల కోటయ్య, మరి పది మంది సభ్యులు పంపిన "రిక్విజిషన్" ప్రకారం కౌన్సిల్ వారి ఆమోదం లేకుండ జరిగిన పనులు, వాటి వివరముల జాబితా పరిశీలించాలని ... వారి ... వాటిని గురించి మూడు మాసాలనుండి కౌన్సిల్ సభలు జరుపక, బడ్జెటు ప్యాసు చేయుటకు అవకాశం కలుగనీయనందుకు పురపాలక చెయిర్మన్ చర్యను అధిక్షేపిస్తూ గురించి రెండు తీర్మానాలు చర్చకు వచ్చాయి.

ఈ తీర్మానాలకు అనుకూలంగా ప్రతిపక్ష సభ్యులు, ప్రతికూలంగా చెయిర్మన్ పార్టీ సభ్యులు తీవ్రంగా చర్చలు జరిపారు. చర్చల సందర్భంలో సభలో చాలా అశాంతి, ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. తుదకు ప్రతిపక్ష సభ్యులు నోటీసు యిచ్చిన రెండు తీర్మానాలు అను అనుసరించి సకమైనవి కావని చెయిర్మన్ త్రోసిపుచ్చుతూ రూలింగు యిచ్చారు.

శ్రీ అక్కల కోటయ్య, సుబ్బారెడ్డి ముసలయ్య గార్లు చెయిర్మన్‌గారి రూలింగుకు ఆక్షేపణ తెలిపి వాకౌట్ చేశారు. ... ... చెయిర్మన్ గారి రూలింగు ... నిన్నటి ... శ్రీ వి. నాగభూషణరావుగారు చెప్పారు.

మంత్రి శ్రీ విశ్వనాథంగారు

తుని, ఫిబ్రవరి 2—ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథం గారు నేడు ఉదయం ఆంధ్రా యిన్స్టిట్యూట్ ... ... సభలో సమాలోచనలు జరిపారు. ... మునిసిపల్ సభ్యులు శ్రీ ... త్రినాథ, కౌన్సిలరు శ్రీ ... ఈ ... కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావు తదితరులు, అధికారులు ఈ సమాలోచనలలో పాల్గొన్నారు.

రేడియో

(ఫిబ్రవరి 5, శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో: ఉ. 6.55 ప్రారంభం. 7.0 తె వా. 7.15 మంగళవాద్యం. 7.30 మంగళ వాద్యం. 8.0 ఆం. వా. (8.30) గ్రామస్థుల కార్యక్రమం - ... ప్రసంగం: సంగీత పాఠం. 1.0 మంగళ వాద్యం. 1.30 ... 1.40 హిం. తె వా. 2.0 ... 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం. 4.0 పాఠశాల విద్యార్థులకు - ... ... ప్రసంగం, ... -- స్వాతంత్ర్యోద్యమం ... ప్రసంగం, ... 5.0 ... 5.15 ... 6.0 ... 6.30 గాయకుల కార్యక్రమం-సుభాషితములు, ... ప్రసంగం, ... 7.0 తె వా. 7.15 గాయకుల కార్యక్రమం ... ప్రసంగం. 7.30 ... ఆర్. ... 7.45 ... ప్రసంగం, సి. డి. ... 8.0 ... (గా: 8.30) ... 9.0 ఆం. వా. 9.15 ... 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 311.3 మీటర్లలో: ఉ. 6.55 ప్రారంభం. 7.0 వాద్యసమ్మేళనం. 7.30 ... 8.0 ఆం. వా: ... 1.30 రి. 1.40 (హిం. వా: 1.50 రి: 1.30 రి. వా: 5.30) ... 6.0 ఆం. వా.-స్థానిక ప్రకటనలు, ... 6.15 ... 7.0 ... 7.30 రి. 7.45 ... 9.0 ఆం. గా. 9.15 ప్రసంగం. (ఆం: 9.30 (గా: 10.30) ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 370.3 మీటర్లలో: ఉ. 7.0 తె వా. 7.15 ... 12.0 కార్యక్రమం. 12.30 ... 1.0 రి: 1.30 ఆం. వా. 1.40 రి: 1.50 తె వా. 2.0 ... 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం. 4.0 పాఠశాల విద్యార్థుల కార్యక్రమం. 6.15 రి: 6.30 ... కార్యక్రమం. 7.0 తె వా. 7.15 గాయకుల కార్యక్రమం. 9.30 ఆర్ ... 9.50 రి: 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో: ఉ. 6.55 ... 7.0 తె వా. 7.15 తె వి. ... శ్రీ గా. 7.45 జి. ఎస్. ... 5.30 ... (గా: ...

(మిగతా 5 వ కాలంలో)



దంత వైద్య పరిశోధనవల్ల
దంతక్షయం నివారణ
కాల్గేట్ అమ్మోనియేటెడ్ టూత్ పౌడర్‌తో సాధ్యమని తేలింది

దంత రక్షణకు 3 నికరమైన సుగుణాలు
1 దంత క్షయానికి కారణమైన, వినాశకర అమ్లాలను శక్తిహీనం చేస్తుంది
2 క్షయానికి దోహదమిచ్చే క్రిములు పెరగడానికి అవసరమైన ప్రమాదకర అమ్లాలు పుట్టడానికి కూడా అనువని తొలగించి హరించివేస్తుంది
3 దవడమీద వున్నట్లుగా, భోజనమైన వెనువెంటనే వాడితే, నొప్పిని, బాధలను నివారించడమేకాక దంతక్షయాన్ని నిరోధించి తద్వారా వృథా ఖర్చు తప్పిస్తుంది.

ఆదాకు జెయింట్ సైజ్ డబ్బా కొనుక్కోండి

కాల్గేట్ అమ్మోనియేటెడ్ టూత్ పౌడర్

మూలవ్యాధి, ఏనుగగజ్జి పూర్తిగ కుదురును!

హడెన్సా

రక్తస్రావమును తక్షణమే అరికట్టి, యేస్థితిలో వున్న మూలవ్యాధినైనను కుదుర్చును. ఆపరేషన్ అవసరమును లేకుండ చేయును. రక్త కారుట మానును, సంపీడనము, అసలే ఎరుపు ... మానును.



లిచెన్సా

తామర, దురద, గజ్జి అన్ని రకముల చిడుము గజ్జి, మొండి వ్రణములను, దద్దుర్లు చీము, కురుపులు, కాళ్ళపుండ్లు ఎట్టి చర్మవ్యాధులు అన్నిటిని కుదుర్చును

మూలవ్యాధికి హడెన్సా - ఏనుగగజ్జికి లిచెన్సా

అవ్వడే జర్మనీనుండి దిగుమతి అయిన తాజా స్టాకునే కొనండి. ఏ మందుల షాపులోనైనా దొరుకును.

పెద్దసైజు పోటీయింగ్‌ల సైజు

పోకీసులు: మేసర్సు దావా & కంపెని, నైనియప్ప నాయక్ వీధి, జి. టి. మద్రాసు

తెలంగాణ పోకీసులు: కల్యాణ్ ఫార్మసీ 3.4.5. మార్కెట్ యుద్దుగాము

విజయనగరం పోకీసులు: విజా మెడికల్ సిండికేట్, విజయనగరం సిటీ

క్రీడాలోకం

కృష్ణన్‌పై ఆర్కిన్‌స్టాల్ విజయం

రీటాదావర్‌కు స్త్రీల ఛాంపియన్ షిప్

మద్రాసు, ఫిబ్రవరి 3—ఆస్ట్రేలియా ఆటగాడు జె ఆర్కిన్‌స్టాల్ మద్రాసులో నిర్వహించబడిన ఆలిండియా హార్డ్ కోర్ట్ టెన్నిస్ సింగిల్స్ ఛాంపియన్ షిప్‌ను నిన్న సాధించాడు. ఈయన కడపటి పోటీలో భారతీయ ఆటగాడు కృష్ణన్‌ను 3-1 సెట్లతో—6-4, 6-3, 4-6, 6-2 గేములలో ఓడించాడు.

ఈ మధ్యనే కలకత్తాలో జేమ్సుల్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ సింగిల్స్ కడపటి పోటీలో ఆర్కిన్‌స్టాల్‌ను కృష్ణన్ ఓడించిన విషయం పాఠకులకు విదితమే. అయితే నిన్న హార్డ్ కోర్ట్ పోటీలో కృష్ణన్ చాలా తప్పిదాలు చేశాడు. సహనం విడచి గెలవకపోతావా అన్నట్లుగా ఆడాడు. అతని వర్గీను చాలామాట్లు విఫలమైంది. స్మాషెస్ అప్పుడప్పుడు తప్పితే ప్రయోజనకరం కాలేదు. మాటిమాటికి కోర్టు మధ్యకు పోయి శ్రమపడి పాయింటు తెచ్చుకోకపోగా ప్రత్యర్థికి యిచ్చుకొన్నాడు. అనుభవశాలి అయిన ఆర్కిన్‌స్టాల్ చాలా ప్రశాంతంగా, ప్రత్యర్థికంటె వేగంగాను, మంచి గురితోను ఒక్క పాయింటు పోకుండా శ్రద్ధతోనూ ఆడి గెలుపొందాడు. ప్లేసింగ్ స్ట్రోక్‌లో కూడా ప్రజ్ఞ చూపాడు. ఏమయినా కృష్ణన్ ఆట ప్రేక్షకులకు ఆశాభంగం కలిగించింది. అన్ని శాఖలలోను ఆర్కిన్‌స్టాల్ ప్రతిభావంతుడనే నిర్ధారణకు ప్రేక్షకులు వచ్చారు.

నిన్న జరిగిన పోటీల ఫలితా లివి. పురుషుల సింగిల్స్—ఫైనల్—ఆర్కిన్‌స్టాల్ (ఆస్ట్రేలియా), ఆర్ కృష్ణన్ 6-4, 6-3 4-6, 6-2

స్త్రీల సింగిల్స్ (ఫైనల్) మిస్ రీటా దావర్, మిస్ ఊర్మిళాదాపర్ 6-3 6-3

జూనియర్ సింగిల్స్ (ఫైనల్) అక్బర్ ఖలీలీ, ఆర్ శ్రీనివాసన్ 6-0, 6-4

పురుషుల డబుల్స్ (సెమీ ఫైనల్) ఎమ్ వి. శాస్త్రి, ఎస్ విషమోహన్ గారలు ఎమ్ ఎస్. అప్పారావు, పి రామిరెడ్డి గారలు 6-1 6.1, 6-2. ఆర్ కృష్ణన్, జె ఆర్కిన్‌స్టాల్ గారలు, డి యస్ శేషాద్రి, వి రంగనాథన్ గారలు 6-1, 3-6, 6-2 6-0

లక్నో టెస్టు

పంజాబీచే సెంచరీ

లక్నో, ఫిబ్రవరి 3—ఇక్కడ ఇండియాతో జరుపుతున్న అనధికార టెస్టు క్రికెట్ పోటీలో సిల్వర్ జూబిలీ ఓవర్ సీస్ జట్టు నేడు మధ్యాహ్న భోజన విరామ సమయానికి మొదటి ఇన్నింగ్సులో మూడు వికెట్లు పోగొట్టుకొని 140 పరుగులు గావించింది. మార్షల్ (11), సి జె బెర్నెట్ (33) పూలిమన్ నాట్ ఔట్ (53), వాట్కిన్స్ (28) ఎడ్రిచ్ నాట్ ఔట్ 2 ఎక్స్ట్రాలు 13 గుప్తే, భండారి, ముష్తాక్ ఆలీ తలా ఒక వికెట్టు పడగొట్టారు. సాయంకాలానికి ఐదువికెట్లు పోగొట్టుకొని 261 పరుగులు గావించింది. పూలిమన్ 131 కు ఔట్ అయినారు

నిన్న ఇండియా మొదటి ఇన్నింగ్సును 416 పరుగులకు పూర్తిచేసింది. మొదటి సారి టెస్టులో పాల్గొన్న పంజాబి 107 పరుగులు, శ్రీ ఎమ్ సూర్యనారాయణ్ గారు 12 పరుగులు చేశారు.

ఆంధ్ర వాలీబాల్ అసోసియేషన్

విరాళాల సేకరణ

నిడుబ్రోలు, ఫిబ్రవరి 2—ఆంధ్ర రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ తరపున విరాళాలు వసూలు చేయు నిమిత్తం ప్రదర్శనలు యిస్తున్న జట్టు శనివారం సాయంత్రం యిచ్చట ప్రదర్శన ఆటలు ఆడారు. ఉదయం గూడవల్లిలో కూడా ఆడిన అనంతరం గ్రామస్థులు విరాళంగా 200 రూపాయలు యిచ్చారు.

ఇచ్చట శ్రీ కొసరాజు అమ్మయ్య గారి అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్ర రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి వి పున్నయ్యశాస్త్రి గారు మాట్లాడుతూ మార్చి నెలలో జరుగనున్న జాతీయ ఆటపోటీలలో ఆంధ్ర రాష్ట్ర వాలీబాల్ జట్టు పాల్గొన గలందులకు విరాళాలు యిచ్చి ప్రోత్సహించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు

కృష్ణాజిల్లా చెడుగుడు అసోసియేషన్

కార్యవర్గం కూడా ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 2—కృష్ణాజిల్లా చెడుగుడు అసోసియేషన్ స్థాపన నిమిత్తం జనవరి 31 న విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ యలమంచిలి వెంకటప్పయ్యగారి అధ్యక్షతన సభ జరిగింది. జిల్లాలోని ప్రముఖఆటగాండ్రైన శ్రీ శార్ల రామారావు, శ్రీ యార్లగడ్డ లక్ష్మీనారాయణ, శ్రీ కె రామమోహనరావు, శ్రీ మంకర చంద్రమౌళీశ్వరరావు మొదలైన ప్రముఖులు సమావేశానికి ఆరుదెంచారు.

రాష్ట్ర చెడుగుడు అసోసియేషన్ కార్యదర్శిగారైన శ్రీ కొంగర మల్లారావు ప్రారంభోపన్యాసం చేసిన తర్వాత నిబంధనావళి చర్చించి, అంగీకరించబడింది

తర్వాత కార్యనిర్వాహక సభ్యుల ఎన్నికలు జరిగాయి ఈ క్రిందివారు ఎన్నుకోబడినారు

అధ్యక్షులు శ్రీ ఆరికపూడి పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు - శ్రీ మంకర చంద్రమౌళీశ్వరరావు, శ్రీ శార్ల రామారావు

ప్రధాన కార్యదర్శి శ్రీ బొప్పన వెంకటకృష్ణారావు, సహాయ కార్యదర్శులు శ్రీ మిక్కిలినేని బలరామమూర్తి. శ్రీ మాదల వెంకటేశ్వరరావు

కార్యవర్గసభ్యులుగా మరి 9 మంది ఎన్నుకోబడినారు అధ్యక్షుని అంత్యవచనాలతో సభ ముగించబడింది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the 'Indian Express' Press Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras

చెన్నపురిలో ఆంధ్ర బాలానంద సంఘం

ఆంధ్రప్రభుత్వం సహాయం చేస్తుందని శ్రీ విశ్వనాథంగారి హామీ

మద్రాసు, ఫిబ్రవరి 3—ఆంధ్ర బాలానందం సంఘానికి సాధ్యమైన ఆర్థిక సహాయం ఆంధ్ర ప్రభుత్వం చేస్తుందని ఆంధ్ర ఆర్థిక మంత్రి శ్రీ టి విశ్వనాథం గారు హామీ యిచ్చారు

శ్రీ విశ్వనాథంగారి గౌరవార్థం నిన్న సాయంత్రం ఆంధ్ర బాలానందం సంఘం తరఫున రాయపేటలోని కార్యాలయం ఆవరణలో సన్మానసభ ఏర్పాటు చేయబడింది మాస్టర్ కుందు మంత్రికి స్వాగత పత్రం సమర్పించాడు

శ్రీ విశ్వనాథంగారు సమాధాన మిస్తూ బాలానందం సంఘంవారి కృషిని ప్రశంసించారు.

భవనాలను నిర్మించుకొనడానికి మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర బాలానందం సంఘం వారికి కొంత స్థలం యిస్తానని వాగ్దానం చేసినందుకు, సాంఘిక సంక్షేమ కేంద్ర సంఘంవారు ఏడాదికి 10 వేల రూపాయలను మంజూరు చేసినందుకు తాను హర్షిస్తున్నాననీ, ఆంధ్ర ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం చేస్తుందని తాను విశ్వసిస్తున్నాననీ శ్రీ విశ్వనాథంగారు తెలిపారు.

తర్వాత వినోద ప్రదర్శనాలు ఏర్పాటు చేయబడినాయి

శ్రీమతి యస్ కామేశ్వరమ్మగారు వందన సమర్పణ గావించారు

యు పి. మిల్లర్లతో రాష్ట్రప్రభుత్వం ఒడంబడిక

లక్నో, ఫిబ్రవరి 1—యు పి లోని మిల్లర్లవద్ద నిల్వవున్న 30 వేల టన్నుల గోధుమల విడుదలకుగాను మిల్లర్లకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య నేడొక ఒడంబడిక జరిగింది. ఆహారం కంట్రోల్సును క్రమక్రమంగా ప్రభుత్వం సడలించిన కారణాన ఈ సరకు నిల్వవుండి పోయింది

నిల్వవున్న గోధుమలలో 15 వేల టన్నులను మణుగు రూ 18¼ చొప్పున, మిగిలినవి మణుగు రూ 15¼ చొప్పున విడుదల చేయడానికి ఈ ఒడంబడిక ప్రకారం మిల్లర్లు ఆమోదించారు.

రూ 18¼ ధరకు సప్లయి చేసిన గోధుమలకు నూకగాను, పిండిగాను మిల్లుపట్టి, ఇండియాలోని ఏ ప్రాంతానికైనా ఎగుమతి చేయడానికి రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది రూ 15¼ రేటువున్న గోధుమలు కేవలం గోధుమపిండిగా మాత్రమే తయారుచేసి రాష్ట్రంలోను, అవసరమైతే బీహారుకు సప్లయి చేయాలన్న నిర్ణయం జరిగింది

ఇండియాలోని ఏ రాష్ట్రానికైనా తాము సప్లయిచేసే గోధుమల ధరను మణుగుకు 19-1-0కు కేంద్రప్రభుత్వం తగ్గించినప్పుడు ఆమేరకు యు పి ప్రభుత్వం కూడా రూ. 18¼ల రేటులో కొంత తగ్గింపు చేస్తుందికూడా ఈ రేటుకు తగ్గించి రాష్ట్రప్రభుత్వం గోధుమలను అమ్మజూపదు

విశాలాంధ్ర బాడ్మింటన్ పోటీలు

రేపల్లెలో బహుమతుల ప్రదానం

రేపల్లె, ఫిబ్రవరి 1-ఇచ్చట తాలూకా క్లబ్ వారిచే యేర్పాటుచేయబడిన విశాలాంధ్ర బ్యాడ్‌మింటన్ పోటీలు నిన్నటితో పూర్తి అయినవి ఈ పోటీలలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 24 జట్లవారు పాల్గొన్నారు గెలుపొందినవారిని సన్మానించుటకు నిన్న జరిగిన పారితోషక సభకు శ్రీ పథల సీతారామ శాస్త్రి గారు అధ్యక్షత వహించారు ఈ పోటీలు నిర్వహించడంలో కలిగిన అనుభవాలు సాధకబాధకాలను క్లబ్ కార్యదర్శి శ్రీ పులిగడ్డ చలపతిరాయశర్మ గారు వివరించిన మీదట డాక్టర్ వేలమూరు రామకృష్ణారావుగారు పోటీలలో గెలుపొందిన లవకుమార్ అండ్ సుబ్రహ్మణ్యం పార్టనర్ (విన్నర్సు) గార్లకు, కామరాజుగడ్డ కృష్ణమూర్తి అండ్ మస్తాలి రామచంద్రరావు పార్టనర్సు (రన్నర్సు) వెండికప్పులు బహూకరించినారు మొత్తం ఆటగాండ్రలో ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రదర్శించిన నూతేపల్లి శ్రీ వేపూరి బాబు (12 సం॥ వయస్సు) కి ప్రత్యేక బహుమానంగా రజితపతకమును ఇచ్చారు క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ కత్తి సత్యనారాయణగారి అభివందనాలతో సభా కార్యక్రమం పూర్తి అయినది. (ను. వి)

మంత్రుల జీతాల బిల్లుపై ఆంధ్ర గవర్నరు నిర్ణయం

—చట్టవిరుద్ధమని హైకోర్టులో వాదన

మద్రాసు ఫిబ్రవరి 2-ఆంధ్ర మంత్రుల జీతాలకు సంబంధించిన "మనీబిల్లు"ను అసెంబ్లీ పునఃపరిశీలన చేయాలని ఆంధ్ర గవర్నరు తిప్పి పంపడం ఇండియా రాజ్యాంగంలోని 200 సూత్రం ప్రకారం రాజ్యాంగ విరుద్ధమని, తగులేని అధికారంతో వ్యవహరించడమని, అందువల్ల మంత్రుల జీతాల చట్టంలోని 3వ సెక్షన్ చెల్లదని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు యం యల్ ఏ (జగ్గయ్యపేట) గారు మద్రాసు హైకోర్టులో "రిట్" దాఖలు చేసిన వార్త "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే

మంత్రుల జీతాలబిల్లు గత ఏడాది నవంబరులో ఆంధ్ర అసెంబ్లీ చర్చించినప్పుడు మంత్రుల జీతాలు నెలకు రు 1000 లు వుండాలని పేర్కొంటున్న దవక్లాజును శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు 500 రూ మాత్రమే జీతంవుండాలని తెచ్చిన సవరణ నెగ్గింది. ఆ సవరణతో బిల్లు అసెంబ్లీ ఆమోదం పొందగా దానిపై ఆమోద ముద్ర వేయక ఆ 3వ క్లాజును పునఃపరిశీలన చేయాలని అసెంబ్లీకి ఆంధ్ర గవర్నరు తిప్పిపంపిన సంగతి కూడా పాఠకులకు తెలిసినదే

ఈ బిల్లు ప్రకారం చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శికి రు 650 లు, మంత్రికి రు 500 లు. జీతం వుండడం అన్నది పరస్పర విరుద్ధంగా వుండడమే కాక మంత్రుల హోదాకు తగినంత జీతం నిర్ణయింపబడలేదన్న వివరణతో గవర్నరునుంచి పునఃపరిశీలనకు వచ్చిన ఈ బిల్లును ఆంధ్ర అసెంబ్లీ జనవరి సమావేశంలో చర్చించి మంత్రుల జీతం నెలకు రు 1,000 లు వుండేటట్టుగా ఆ 3 వ క్లాజును సవరించింది.

ఈ చట్టం ప్రకారం ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం, మిగిలిన ఆరుగురు మంత్రులు నెలకు రు 500 లు మించిన జీతం తీసుకొనకుండాను, ఆంధ్ర ప్రభుత్వం ప్రతినిధిగా ప్రధాన కార్యదర్శి అంతకు మించిన మొత్తాన్ని చెల్లించరాదని మాండమస్ రిట్‌ను ఇవ్వాలని కోరుతూ ఇండియా రాజ్యాంగంలోని 226 వ సూత్రం ప్రకారం శ్రీ వెంకటేశ్వర్లుగారు హైకోర్టులో ఈ అర్జీని దాఖలు చేసి, దానిని ఆమోదించడం జరిగినప్పుడు, అర్జీ పరిష్కారమగు లోపుగా తాత్కాలిక ఉత్తరువులను కూడా కోర్టువారు జారీ చేయాలని కోరారు.

జస్టిస్ బాలకృష్ణ అయ్యర్ ముందు విచారణకు వచ్చిన ఈ అర్జీపై శ్రీ వెంకటేశ్వర్లుగారి తరపు శ్రీ ఎస్ మోహనకుమార మంగళం మెస్సర్స్ రావు అండ్ రెడ్డి సహాయంతో ఆర్గ్యుమెంటు చెప్పారు

అర్జీదారు వాదన

జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఈ అర్జీదారు కింది విషయాలను పేర్కొన్నారు —

"మంత్రుల జీతాల చట్టంలోని 3వ సెక్షన్ చెల్లదు కింది కారణాలవల్ల అది క్రమమైన చట్టంగా పరిగణించడానికి వీలులేదు

"రాజ్యాంగంలోని 199 వ సూత్రం ప్రకారం ఇది డబ్బుకు సంబంధించిన బిల్లు (మనీ బిల్లు) రాజ్యాంగంలోని 164 (5) సూత్రం ప్రకారం చట్టరీత్యా మంత్రుల జీతాలు నిర్ణయం కావాలి అది కూడా 196 నుంచి 207 వరకు గల సూత్రాలకు అనుగుణంగా వుండాలి అలాంటి సందర్భంలో గవర్నరు ఈ బిల్లును పునః పరిశీలనకు పంపడం అనేది అధికారం లేకుండాను, రాజ్యాంగ విరుద్ధంగాను వ్యవహరించడమే కాగలదు

1951 లో మద్రాసు శాసనసభ కూడా ఇలాంటి బిల్లును ఆమోదించింది. అప్పుడు మంత్రుల జీతాల బిల్లు మనీ బిల్లు అని స్పీకర్ రూలింగ్ ఇచ్చి, దానినిధృవపరచిఉన్నారు

అలాంటి పరిస్థితులలో ఆంధ్ర గవర్నరు మంత్రుల జీతాల బిల్లును పునః పరిశీలనకు పంపడం చట్ట విరుద్ధం కనుక అందులోని 3 వ క్లాజు చెల్లదు

ప్రజల సొమ్మును చట్ట ప్రకారం, రాజ్యాంగ నిబంధనలను అనుసరించి ఖర్చు చేయాలి కనక అసెంబ్లీ సభ్యుడుగాను, ఇండియా పౌరుడు గాను ఈ వ్యవహారంతో నాకు సంబంధంవుంది

అదీకాక గవర్నరు మంత్రుల సలహాపై వ్యవహరిస్తాడు. నవంబరులో అసెంబ్లీ చేసిన నిర్ణయం మంత్రుల జీతాలు తగ్గించాలని, అలాంటప్పుడు బిల్లును పునఃపరిశీలనకు పంపాలని గవర్నరుకు మంత్రులు సలహా చెప్పడం రాజ్యాంగ విరుద్ధం, ప్రజాస్వామ్య వ్యతిరేకం"

ఆర్గ్యుమెంటుల సారాంశం

శ్రీ మోహనకుమార మంగళం ఈ అర్జీని కోర్టువారియెందు దాఖలుచేస్తూ రాజ్యాంగంలోని 200 సూత్రం ప్రకారం డబ్బుకు సంబంధించని బిల్లులను మాత్రమే అసెంబ్లీ పునఃపరిశీలనకు గవర్నరు పంపించవచ్చునన్నారు ఇది మనీబిల్లు కనక తిప్పి పంపించడానికి గవర్నరుకు అధికారం లేదన్నారు

జడ్జి —ఒక బిల్లు మనీబిల్లు అవునో కాదో నిర్ణయించే దెవ్వరు?

అడ్వకేటు —కౌన్సిల్ కూడా వున్న రాష్ట్రాలలో స్పీకరు నిర్ణయం తుదినిర్ణయం కాని ఆంధ్ర రాష్ట్రానికి కౌన్సిల్ లేదు కనక దాని అసెంబ్లీ అవసరమైతే సవరించవచ్చును చేయవచ్చును కాని ఆమోదించిన బిల్లును తిప్పిపంపడం ద్వారా వ్యవహరించరాదు

జడ్జి —అసెంబ్లీ మాత్రమే వున్నప్పుడు తుది నిర్ణయం చేయవలసిన వారెవరు?

అడ్వకేటు —ఇక్కడ రాజ్యాంగంలోని 199 వ సూత్రం ప్రకారం వ్యవహరించాలి మంత్రుల జీతాలు రాష్ట్ర నిధినుంచి చెల్లిస్తారు. కనుక ఆ సూత్రమే వర్తించాలి బిల్లులోని 3వ సెక్షన్ మంత్రుల జీతాలు నిర్ణయించేదిగావుంది దానినే పునఃపరిశీలన చేయాలని కోరడం జరిగింది

జడ్జి —ఈ సెక్షన్‌కు సంబంధించినంతవరకు ఇది మనీ బిల్లు అయితే ఈ బిల్లులో ఇంకా ఏ ఇతర విషయాలు లేవా?

అడ్వకేటు —ఈ బిల్లు అంతా జీతాలకు సంబంధించిందే. ఒక చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీలు గావున్న వారి అలవెన్సులతో లెక్కింపును గురించి దీనిలోవున్నా అది జీతాలకు సంబంధించిన దానిలో భాగంగానే పరిగణించాలి బిల్లు ఉద్దేశ్యం జీతాల చెల్లింపు మాత్రమే

జడ్జి —అర్జీదారుకు స్వయంగా సంబంధముంటే తప్ప రాజ్యాంగంలో 226 వ సూత్రం ప్రకారం కోరువారి సహాయం వుండదని ఇటీవల ఒక డివిజన్ బెంచి తీర్పు చెప్పింది అది ఈ కేసుకు వర్తించదా?

అడ్వకేటు —రాజగోపాలాచారి గారిని నామినేట్ చేసినందుకు శ్రీ రామమూర్తి గారు తెచ్చిన అర్జీపై చెప్పిన తీర్పు అది దానికీ, దీనికి తేడావుంది. అధికారం లేకుండా చట్టం చేయించి కొందరు వ్యక్తులకు ప్రజల సొమ్ము చెల్లించడం అనేది ఈ కేసులో ప్రధాన విషయం. ఈ సొమ్మును అర్జీదారు, తదితరులు పన్నుల రూపంలో చెల్లించారు. కనక పన్ను చెల్లించేవాడుగా ఈ అర్జీదారుకు దానితో ప్రత్యక్ష సంబంధం వుంది ప్రజల సొమ్ముతో ఏర్పడిన రాష్ట్రనిధిని చట్టబద్ధంగా క్రమ పద్ధతిని ఖర్చుచేసేటట్లు చూడడంలో పౌరుల హక్కులను కాపాడ్డంలో కోర్టులు జోక్యం కలిగించుకొనవచ్చు

జడ్జి —పన్ను చెల్లించేవాడుగా పౌరునికి గల ఈ హక్కును ఆమోదించిన కోర్టు తీర్పు నిద్యమానం చెప్పగలరా?

అడ్వకేటు —ఒక బస్తీలో ఆ స్థితివున్న చాలునని ఒక ఇంగ్లీషుకోర్టు తీర్పు లా టైమ్సులో వుంది

జడ్జి —ఈ అర్జీదారు పన్ను చెల్లిస్తున్నాడా ఆ స్థితి కలిగివున్నాడా చట్టరీత్యా కేసు పరిస్థితిని తెలుసుకొనడానికి ప్రయత్నిస్తున్నాను

అడ్వకేటు,—ఆ విషయాలు తన అఫిడవిట్‌లో అర్జీదారు పేర్కొన్నాడను కుంటాను అవసరమైతే ఆ సమాచారాన్ని అఫిడవిట్‌లో చేర్పించగలను ఎలాంటి పన్ను కట్టినా చాలునని అంగీకరించబడిన మరొక కోర్టు తీర్పు కూడా వుంది

చివరకు శ్రీ మోహనకుమార మంగళం ఆర్గ్యుమెంటును ముగింపుచేస్తూ చట్టం మంచిదైనా, చెడ్డదైనా, అది క్రమమైన పద్ధతిలో రాజ్యాంగ నిబంధనల ప్రకారం జరిగిందా లేదా అన్నది ప్రధాన విషయమని, మంత్రుల జీతాలచట్టం క్రమపద్ధతిలో జరగలేదని అన్నారు.

దానిపై జడ్జి మాట్లాడుతూ ఈ అర్జీని దాఖలు చేసుకొనే విషయంలో తానెలాంటి నిర్ణయానికి రాలేదని 4 వ తేదీకి ఉత్తరువు చేయగలనని అన్నారు

డాక్టర్ నరేంద్రనాథ్ గంగూలీ మృతి

వ్యవసాయ శాస్త్రజ్ఞుడు

లండన్, ఫిబ్రవరి 3—సుప్రసిద్ధ భారతీయ వ్యవసాయ శాస్త్రజ్ఞుడు, ఠాగూరు మహాకవి అల్లుడు అయిన డాక్టర్ నరేంద్రనాథ్ గంగూలీ గతరాత్రి ఒక లండన్ ఆసుపత్రిలో మరణించారు ఆయన వయస్సు 65 సంవత్సరాలు

పూర్వం ఆయన ఇండియా రాయల్ వ్యవసాయ కమిషన్ సభ్యుడు కలకత్తా యూనివర్సిటీలో వ్యవసాయ, గ్రామ ఆర్థిక శాస్త్రాల ప్రొఫెసర్, రాజకీయ, వేదాంత, వ్యవసాయ శాస్త్ర గ్రంథాలను అనేకం ఆయన వ్రాశారు మరణానికి ముందే బావమతింపై ఒక గ్రంథాన్ని వ్రాయటం పూర్తి చేశారు

డాక్టర్ గంగూలీ 22 సంవత్సరాలుగా లండన్‌లో వుంటున్నారు ఆయన వారాలకితమే ఆసుపత్రిలో చేరారు

గురువారంమధ్యాహ్నం అంత్యక్రియలు జరుగుతాయని ఆయన ఏకైక పుత్రిక శ్రీమతి నందిని కృపలానీ పేర్కొన్నది

"గ్రామీణ పరిశ్రమల పురోభివృద్ధికి ప్రభుత్వ సహాయం అత్యవసరం"

—అఖిల భారత సంస్థ హెచ్చరిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2—

ప్రభుత్వం తగినంత సహాయం చేస్తేకాని ఖాదీ ఉత్పత్తిని అధికం చెయ్యడం, గ్రామ పరిశ్రమలను అభివృద్ధి పరచడం సాధ్యంకాదని అఖిల భారత ఖాదీ గ్రామ పరిశ్రమలసంఘం గత సంవత్సర కార్యకలాపాలను గురించి ప్రకటించిన సమీక్షలో పేర్కొనబడింది.

దీనిలో యింకా యిలా వున్నది —

"ప్రభుత్వం చేసే సహాయం మూడు విధాలుగా వుండాలి (1) ప్రణాళికలను అమలుపరచడానికి అవసరమైన ద్రవ్యాన్ని సమకూర్చాలి, (2) ప్రభుత్వావసరాల నిమిత్తం ఖాదీని, గ్రామ పరిశ్రమలలో తయారైన వస్తువులను కొనాలి, (3) సుసంఘటితమైన పరిశ్రమల పోటీనుంచి రక్షణ కల్పించాలి

"తమ అవసరాలకు కావలసిన వరకును కొనే విషయంలో ఇండియా ప్రభుత్వం పూనిక చూపడం ప్రశంసనీయంగానే వున్నది దాదాపు 62 లక్షల రూపాయలు ఖరీదుచేసే ఖాదీవస్త్రాలను వివిధ ప్రభుత్వశాఖలు కోరినాయి

"కాని తక్కిన రెండు విషయాలలోను మాత్రం ప్రభుత్వ వైఖరి యింత సంతృప్తికరంగా లేదు ప్లానింగ్ కమీషన్‌లో వుండే సాధకబాధకాలవల్ల ఈ సంఘం ప్రణాళికలకు, కార్యక్రమాలకు అవసరమైనధనాన్ని ప్రభుత్వం మంజూరు చెయ్యడంలో విపరీతమైన విలంబన కలుగుతున్నది. ఇందువల్ల అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఆటంకం కలిగింది. ఇక, పోటీకి రక్షణ కల్పించే విషయంలో యింతవరకు యిదమిత్థమైన చర్యలు తీసికోబడలేదు

"గత సంవత్సరం ఈ సంఘం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలలో ఖాదీకి, తోళ్ళు, సబ్బుల తయారీ, దంపుడు బియ్యం, చేతికాగితం తయారీ యున్నగు కొన్ని గ్రామ పరిశ్రమలకు సహాయం కల్పించబడింది

"1953-54 వ సంవత్సరానికి ఇండియా ప్రభుత్వం ఈ సంఘానికి మొత్తం 2 21,29,913 రూపాయలు అప్పగించింది దీనిలో ఖాదీకి 2,07,78,923 రూపాయలు తక్కిన మొత్తం గ్రామ పరిశ్రమలకు కేటాయించబడింది ఇంతవరకు ఖాదీ ప్రణాళికల నిమిత్తం 50, 47, 684 రూపాయలు, గ్రామ పరిశ్రమల నిమిత్తం 5 320 రూపాయలు మాత్రం ఖర్చు పెట్టబడ్డవి

"ఈ సంఘం తన ప్రణాళికలను, విధానాలను తెలియజేసిన తర్వాత చాలా నెలలకు కాని, వాటికి ప్రభుత్వ మోదం లభించనందువల్ల ఆయా ప్రణాళికలకు ఇవ్వబడ్డ మొత్తాలను పూర్తిగా వినియోగించడం సాధ్యం కాలేదు కాని, ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా, ఈ సంఘం తనకు కేటాయించబడ్డ డబ్బును పూర్తిగా వినియోగించుకోవచ్చునని ఆశిస్తున్నది"

"శాసన నిర్మాణ పూర్వకంగా ఈ సంఘానికి అధికారాలను కల్పించే విషయమై ఇప్పుడు పరిశీలన జరుగుతున్నది వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఖాదీ అభివృద్ధి కార్యక్రమాలను ఇతర గ్రామపరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కువ శీఘ్రంగా అమలు పరచబడడం సాధ్యం కాగలదని ఆశించబడుతున్నది"

చేతి పరిశ్రమలు

ఎగుమతుల ప్రోత్సాహానికి ఢిల్లీ యోచన

బొంబాయి, ఫిబ్రవరి 1-ఇండియాలో చేతితో తయారైన వస్తువుల ఎగుమతులను క్రమమైన పద్ధతులలో ప్రోత్సహించడానికి ఇండియా ప్రభుత్వం కొన్నిచర్యలను తీసుకోవాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది న్యూయార్క్, పారిస్ లలోని పెద్ద స్టోర్సుకు అప్పుడే కొన్ని వస్తువులను నమూనాగా పంపడం జరిగినదట కూడా వాటినుంచి సమాధానం రాగానే ఆ కంపెనీల ద్వారా ఎగుమతులు చేయడానికి ఆలోచనలు జరగగలవట

కెనడాలో కూడా విరివిగా వీటిని అమ్మించడానికి గాను ఒక ట్రేడ్ కార్పొరేషన్‌ను నెలకొల్పాలన్న ఆలోచనకూడా ప్రభుత్వానికి కలదట విదేశాలలో జరుగుతున్న వస్తుప్రదర్శనాలలో ఇండియాకూడా పాల్గొని, వీటిని ప్రదర్శించి ప్రచారం చేస్తున్నది న్యూఢిల్లీలో చేతిపరిశ్రమల మ్యూజియంను ఏర్పాటు చేయాలన్న యోచన కూడా జరుగుతున్నదట

కర్నూలు ఫిబ్రవరి 2—బీదవారుగా వున్న ప్రముఖమైన రాజకీయబాధితులకు భూములు కేటాయించాలని కోరుతూ శ్రీ బి రామకృష్ణా రెడ్డిగారు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారికి, రెవిన్యూ మంత్రి శ్రీ ఆ... రెడ్డిగారికి ఒక మెమొరాండం సంతకాలతో అందజేశారు.

దేశీయ, పాశ్చాత్య వైద్యవిధానాల సమన్వయం

కెప్టెన్ శ్రీనివాసమూర్తి సూచన

విజయవాడ, ఫిబ్రవరి 1—నిన్న ఇచ్చట యస్ ఐ యం వైజ్ఞానిక సభలో అధ్యక్షోపన్యాసం యిస్తూ వైద్య రత్న, కెప్టెన్ జి శ్రీనివాసమూర్తిగారు అల్లోపతి, ఆయుర్వేద వైద్యవిధానాలను రెండింటిని వైద్యవిద్యార్థులకు బోధించవలసిన ఆవశ్యకతను వివరిస్తూ ఇలా పేర్కొన్నారు

"ఈ సందర్భంలో మరొక సూచన కూడా చేయుచున్నాను వైద్య విద్యను, సహాయాన్ని, పరిశోధనను ఇతోధికంగా అభివృద్ధి చేయడానికిగాను ప్రస్తుతం దేశీయ, పాశ్చాత్య వైద్య విధానాలను బోధించే సంస్థలలోని సకల సౌకర్యాలు ఉభయ వర్గాల విద్యార్థులకు అందుబాటులో వుంచాలి ప్రస్తుతం దేశీయ పాశ్చాత్య వైద్య విధానాల బోధనా సంస్థలు, ఆసుపత్రులు పరిశోధనాగారాలు పరస్పరం సంబంధం లేకుండా వేరువేరుగా పనిచేస్తున్నవి అలా కాకుండా అల్లోపతి వైద్యకళాశాలలలోని ఆచార్యులు, సాధనసౌకర్యాలు ఆయుర్వేద విద్యార్థులకు ఉపయోగపడేట్టుగా చేసి ఆయుర్వేదంతో పాటుగా కొంత అల్లోపతి వైద్య పరిజ్ఞానం కూడా కలిగించాలి అలాగే అల్లోపతి విద్యార్థులకు కొంత ఆయుర్వేద పరిజ్ఞానం కూడా కలిగేటట్లు చేయాలి ఇలా చేస్తే గ్రామీణ ప్రజలకు హెచ్చుగా సేవచేయగల వైద్యులను తయారుచేయ గలుగుతాము ఇందువల్ల స్వల్పకాలంలో భారతీయ, పాశ్చాత్య వైద్యవిధానాలను మేళవించి ఒక నూతన సమైక్య విధానాన్ని రూపొందించగలుగుతాము

"ఇదుకోసం మన అల్లోపతి, ఆయుర్వేద విద్యాసంస్థలను, కొన్ని కేంద్రాలలో సమైక్యంగా నడుపుతూ, రెండువిధానాలను బోధించడానికి ఏర్పాటు చేయాలి ఒకవర్గం విద్యార్థులకు ఆయుర్వేదం ప్రధానంగాను, అల్లోపతి అనుబంధ విషయంగాను బోధించాలి రెండవ వర్గానికి అల్లోపతి ప్రధానంగాను, ఆయుర్వేదం అనుబంధంగాను బోధించాలి ఇప్పుడున్న సంస్థలలోనే కొద్ది మార్పుతో స్వల్ప వ్యయంతో ఈ విధానం ప్రవేశపెట్టవచ్చు ఇందువలన ఏ వర్గానికి కావలసిన ముఖ్యంగా సిబ్బంది, పరికరాలు, పరిశోధనగారాలు, వగైరాలకు విశేష వ్యయంతో ప్రత్యేక ప్రత్యేకంగా ఏర్పాటుచేయవలసిన అవసరం వుండదు ఉభయవర్గాల వైద్యులలోను పరస్పరసహకారభావం నెలకొని ప్రజలకు ఇతోధికంగా సేవ చేయ గలుగుతారు. ప్రాచీనమైన ఆయుర్వేదం అధునాతనంగాను, పుష్టివంతంగాను చేయబడినప్పుడు అది భారతీయ వైద్యవిధానంగానే వుండిపోక, అంతర్జాతీయ వైద్య విధానానికే పుష్టి చేకూర్చగలదని ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త కలంకోలెస్ (ఏయం, యస్) చెప్పిన జోస్యం సత్వరమే ఫలించగలదని ఆశించుచున్నాము"

(కెప్టెన్ శ్రీనివాసమూర్తిగారి ఉపన్యాసాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. కాని దానిలో చివరకొంత భాగం పొరపాటున వదలివేయబడి ఆ స్థానంలో మరొకరి ఉపన్యాస భాగం ముద్రించబడింది ఈ పొరపాటుకు విచారం ప్రకటిస్తూ, వదలివేయబడిన భాగాన్ని నేడు ముద్రించాము పాఠకులు ఈ విషయం గమనింప కోరుతున్నాము —ఎడిటర్)

గ్రామస్థుల కృషితో మట్టిరోడ్డు నిర్మాణం

భీమవరం, జనవరి 31- శ్రీ భూపతిరాజు సుబ్బతాతిరాజు, (ఎం ఎల్ ఎ) గారు, కొండేపూడి మట్టి రోడ్డుకు శంకుస్థాపనోత్సవం, ప్రారంభోత్సవం చేశారు. శ్రీ రాజుగారు కార్యక్రమ విధానం తెలియజేశారు ఆయన గ్రామస్థులతో చాలసేపు కలిసి పనిచేశారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు శ్రీ పురుషులు అత్యుత్సాహంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు

(4 వ పేజీ తరువాయి)

భాషా కోశాన్ని అనుసరించి మంచి తెలుగు భాషా కోశాన్ని తయారు చెయ్యాలన్నారు

సుమారు వెయ్యి సంవత్సరాలనుంచి వాఙ్మయావసరాలకు ఏర్పడిన తెలుగు పదాల చరిత్రను ఇంతవరకు ఎవ్వరూ ఆక్షేపించలేదని, ఈ పనిని ఆంధ్ర ప్రభుత్వం చేబట్టాలని ఆయన సూచించారు అక్షరభాషా పదాలన్నీ ప్రకృతి ప్రత్యయాల మాపవివరణతో నిఘంటువులలో కనిపిస్తాయని, సంస్కృత భాషా పదాలు కూడా వ్యుత్పన్నాలేనని, ఒక్క తెలుగు భాషా పదాలకే వ్యుత్పత్తులు వివరించబడలేదని, ఇది చాల శోచనీయమని ఆయన అన్నారు అవ్యుత్పన్నాలుగా, యథా తథ పదాలుగా పండితులు వాటిని పరిగణిస్తున్నారు, పదాలు ఈ విధంగా నిర్లక్ష్యం చెయ్యబడేకొద్దీ అభివృద్ధి పొందవన్నారు అందువల్ల ఒక ప్రణాళికను అనుసరించి తెలుగు భాషా పదాల ప్రకృతి ప్రత్యయవివేకాన్ని పరిశోధించాలన్నారు

భాషా స్ఫూర్తికి వ్యాకరణం మార్గదర్శి మే గాని, అదిసి గమ్యస్థానానికి తీసుకుపోయే వాహనం కాదని చెప్పుతూ, తెలుగుభాష పరిపూర్ణ స్వభావాన్ని వివరించే సులభమైనరీతిలో అభివృద్ధికి వీలయ్యేటట్టు వ్యాకరణాన్ని నిర్మించాలని ఆయన ఉద్బోధించారు ఆంధ్రరాష్ట్రం ఏర్పడినతర్వాత తెలుగు భాష ప్రాముఖ్యం అధికమై దాని ప్రయోజనం బహుముఖమైంది కాబట్టి, భాష సర్వతోముఖాభివృద్ధికి సర్వతోకృషి జరగాలని ఆయన వక్కాణించారు.

విపణివీథి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 3—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
సవరం చిల్లరధర	57	2	0
ఫాటా బంగారం	57	6	0
మూసా బంగారం	55	4	0
వెండి వందతులాలు	162	8	0
వెండి తులం 1-3	1	11	0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు 162	166-0-0
వేరుసెనగనూనె బజారు ధర —	
3½ ఎస్ ఎస్ ఎ ఆడీ	323-0-0
కొబ్బరినూనె కాలంబో 37½ పౌండ్	
రాజా బ్రేండ్	33-12-9
అశోక్ బ్రేండ్	34-4-9
ఎవరెను బ్రేండ్	34-4-9
ఆముదం 500 తిరుపత్తూరు	260-0-0
సేలమ్ లోటస్, క్వీన్ బ్రేండ్ 37½	
పొగల, దశ్శాలో సహా	21-0-9
పంచదార (3 అండర్)	
(బ్రిటిష్ కిస్టైన్డ్)	83-8-9

న్యూయార్కు ప్రత్తి (మార్చి)

న్యూయార్కు ఫిబ్రవరి 2—

నేటి ఓపెనింగ్	— 34 08
నేటి క్లోజింగ్	— 34 17

1954 ఫిబ్రవరి 4 గురువారం

విజయనామ సంవత్సర

మాఘ శుద్ధ పాడ్యమి

పాడ్యమి రా॥ 9-1 గంటలవరకు

ధనిష్ఠ రా॥ 1-9 గంటలవరకు

శేష వర్జ్యం ఉ॥ 7-26 గంటలవరకు

కేరళ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక

ఎర్నాకులం, ఫిబ్రవరి 2—ఉపాధ్యాయులు, కింది రకం ప్రభుత్వోద్యోగులు ప్రయివేటు కంపెనీలలో పనిచేస్తువారి జీతాలను గురించి పరిశీలించడానికి వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించగలమని, బీదలకు భూములను పంచిపెట్టడం, భూవసతికి గరిష్ఠ పరిమితులను నిర్ణయింప చేయగలమని, అభ్యుదయకరమైన పారిశ్రామిక విధానాన్ని, కార్మిక విధానాన్ని అనుసరించగలమని తిరువాన్కూర్ కాంగ్రెసు పార్టీవారు నేడు 24 పేజీల ఎన్నికల కరపత్రాన్ని ప్రకటించారు

లస్టర్-ఫోమ్‌తో నిండియున్నది!
పరిశుభ్రమైన తెల్లని లిస్టరిన్ టూత్ పేస్టుయొక్క 'లస్టర్-ఫోమ్' దంతముల పాచిని తొలగించి, దంతముల మధ్యగూడా శుభ్రముచేసి, నోటిని ఆహ్లాదకరమగు నిర్మల సుగంధముతో నుంచును యీ సారి లిస్టరిన్ టూత్‌పేస్ట్ కొని వాడుడు
లిస్టరిన్ టూత్‌పేస్ట్
ఇండు రెండు సైజులలో లభించుచున్నది పెద్దది రు 1 మిక్కిలి పెద్ద సైజు రు 1/10/6 పన్ను అదనము
ప్రఖ్యాతిగాంచిన లిస్టరిన్ ఆంటిసెప్టిక్ తయారుచేయువారిచే తయారైనది
క్లోరోఫిల్ కంటె 4 రెట్లు మంచిది
NAS 79/59



దృఢమైన
బ్రహ్మాండమైన రైలు యింజనువలె

Hercules
హెర్క్యులిస్
ఒక్కటే
శక్తియుతమైనది
ఇప్పటి బైసికిళ్లలో నిర్దుష్టమైనది

ప్రధానమైన డీలర్లచే విక్రయించబడుతున్నది.
THE HERCULES CYCLE & MOTOR CO LTD., BIRMINGHAM ENGLAND
EAS/121P/3

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 31
8 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శుక్రవారం
5-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

SARASWATI NIKETANAM VETAPALEM
801789

ఆంధ్రులు - సంగీతం

కాకినాడ సరస్వతీ గానసభ స్వర్ణోత్సవం నేటినుంచి ప్రారంభమవుతున్నది. ఈ సందర్భంలో ఆంధ్రదేశంలో సంగీతకళను గురించి అనేకమంది ప్రముఖుల వ్యాసాలను 3, 4, 5, 6, 7 పేజీలలో "ఆంధ్రప్రభ" నేడు ప్రకటిస్తున్నది.

తిరుపతి విశ్వవిద్యాలయ సంస్థాపన సమస్య - నివేదికకై ఉపసంఘ నియామకం

శ్రీ గోవిందరాజులునాయుడు, శ్రీ రంగధామరావుగార్లు సభ్యులుగా

నెల రోజులలో రిపోర్టు అందజేయవలసిందిగా మంత్రివర్గ ఉపసంఘం సూచన

(ఆంధ్రప్రభ కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 3—

తిరుపతిలో యూనివర్సిటీ నెలకొల్పడానికి సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి నియమింపబడిన ఆంధ్ర మంత్రివర్గ ఉపసంఘం నేడిచ్చట సమావేశమై యూనివర్సిటీ స్థాపనకు సంబంధించిన వివరాలతో కూడిన పూర్తి రిపోర్టును ఈ నెలాఖరులోగా తయారుచేసి ఇవ్వమని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడు, ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ (విశాఖపట్నం) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రంగధామరావుగార్లను కోరాలని నిర్ణయించింది.

శ్రీ గోవిందరాజులు నాయుడుగారు ఆర్ట్సులో ప్రొఫెసర్ కనకను, శ్రీ రంగధామ రావుగారు సైన్సులో ప్రొఫెసర్ కనకను యూనివర్సిటీకి సంబంధించిన అన్ని సమస్యలను వీరు పూర్తిగా పరిశీలించి, సమగ్రమైన నివేదికను తయారుచేయగలరన్న అభిప్రాయంతో వీరిని కమిటీవారు నియమించినట్టు చెప్పబడుతున్నది.

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు కమిటీ సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ సభ్యులిద్దరూ యూనివర్సిటీకి సంబంధించిన సమస్య అన్నింటిని పరిశీలించగలరన్నారు. వీరి నివేదిక పరిశీలనకు గాను ఈ నెలాఖరుకు మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కాగలదని కూడా తెలియజేశారు.

తిరుపతిలో స్థాపించనున్న యూనివర్సిటీ రెసిడెన్షియల్ యూనివర్సిటీగా వుండాలా లేక అఫిలియేటింగ్ యూనివర్సిటీగా వుండాలా అన్న విషయాన్ని కూడా ఈ ఇద్దరు విద్యావేత్తలు పరిశీలించగలరని చెప్పారు.

తిరుపతిలో యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తులు దానికి ఇచ్చే ఆస్తులు సమావేశంలో ప్రతిపాదించబడలేదని తెలియవచ్చింది కాని ఈ విషయాన్ని పూర్తిగాను, క్షుణ్ణంగాను పరిశీలించవలసి వుంటుంది కనుక హామీ దబ్బు ఖర్చు చేయవలసిన విషయం కనుక త్వరపడి ప్రయోజనం లేదని అధికారవర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

నేడు జరిగిన మంత్రివర్గ ఉపసంఘ సమావేశానికి దానిలోని సభ్యులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ కోటిరెడ్డి, శ్రీ విశ్వనాథం, శ్రీ పట్టాభిరామారావు, శ్రీ సంజీవయ్యగార్లు మాత్రమే కాక ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు కూడా పాల్గొన్నారు. విద్యాశాఖ డైరెక్టర్, శ్రీ గోవిందరాజులు నాయుడుగారు, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ కృష్ణగారు కూడా హాజరైనారు.

విద్యావిధాన పరిశీలక సంఘం

క్రొత్త ప్రాథమిక విద్యా విధానాన్ని పరిశీలించి తగిన నివేదికను తయారు చేయడానికి 12 మంది అధికారులు, అనధికారులతో కూడిన కమిటీ నియామకాన్ని గురించి ఆంధ్ర ప్రభుత్వం ఒకటి రెండు రోజులలో అధికార ప్రకటన చేయగలదని నేడిచ్చట తెలియవచ్చింది.

ఈ కమిటీలో అసెంబ్లీ సభ్యులు ఏడుగురు, విద్యావేత్తలు 7 మంది వుండగలరని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు నేడు చెప్పారు.

కర్నూలు ఉస్మానియా కాలేజీవారి సూచన

తిరుపతిలో నెలకొల్పనున్న యూనివర్సిటీ రాయలసీమ, నెల్లూరు జిల్లాలపై అధికారం కలిగిన అఫిలియేటింగ్ యూనివర్సిటీగా వుండాలని కర్నూలు ఉస్మానియా కాలేజీ స్టాఫ్ క్లబ్ వారు ఆంధ్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ సందర్భంలో నిన్నను జరిగిన ప్రత్యేక సమావేశానికి ప్రొఫెసర్ టిటస్ వర్గీస్ అధ్యక్షత వహించారు. పై సూచనతో కూడిన తీర్మానాన్ని చేశారు కూడా.

హైదరాబాద్‌లో డిప్యూటీ మంత్రులు

నియామకంపై నెహ్రూతో ముఖ్యమంత్రి చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 4—కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ కోయంబత్తూరు వెళ్తూ మార్గమధ్యంలో ఇక్కడ ఆగినప్పుడు హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ఆయనను ప్రత్యేకంగా కలిసికొని, డిప్యూటీ మంత్రులను నియమించే విషయమై చర్చించారు. పండిట్ నెహ్రూ చేసిన సూచనల దృష్ట్యా ఈ విషయమై తుది నిర్ణయం త్వరలో జరుగగలదని తెలుస్తున్నది.

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకటరంగారెడ్డిగారు కూడా ఇతర మంత్రులతో కలిసి ప్రధాని నెహ్రూను సందర్శించారు కాని, విడిగా ఆయనతో చర్చలు జరపలేదు. ప్రధాని నెహ్రూతో తాను ప్రత్యేకంగా చర్చించవలసిన విషయమేమీ లేకపోవడమే దానికి కారణమని ఆయన అన్నారు.

ఆఫ్రికన్లపై బాంబులు

లండన్, ఫిబ్రవరి 2—కామన్స్ సభలో ఆఫ్రికన్లపై బాంబులు వేయడాన్ని వెంటనే నిలుపు చేయించాలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరుతూ ప్రవేశించనున్న లేబర్ పార్టీ సభ్యులు నేడు ఒక తీర్మానాన్ని కామన్స్‌లో ప్రవేశపెట్టారు.

ఫజలాలీ కమిషన్‌కు కన్నడ కాంగ్రెసు స్వాగతం

కర్నాటక రాజకీయ మహాసభలో ప్రతిపాదనకు ప్రదేశ్ కాంగ్రెస్ సిద్ధంచేసిన తీర్మానాలు

ఆదోని, రాయదుర్గం తాలూకాలలో కొంత భాగం మైసూరులో చేర్పాలట

హుబ్లీ, ఫిబ్రవరి 4—కర్నాటక రాష్ట్రం ఏర్పాటు చేయాలని సూచిస్తూ ఫజలాలీ కమిషన్, వారు తాత్కాలిక నివేదికను అందజేసిన మీదట దానిని ఇండియా ప్రభుత్వం వెంటనే అమలుజరపాలని కోరుతూ నేడిచ్చట జరుగనున్న కన్నడ కాంగ్రెసు సేవకుల మహాసభలో ప్రతిపాదించే నిమిత్తం ఒక చిత్తు తీర్మానం సిద్ధం చేయబడింది. ఈ మహాసభను మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యగారు ప్రారంభిస్తారు. మహాసభలో ప్రతిపాదించబడే తీర్మానాలను రచించే నిమిత్తం గత రాత్రి ఇచ్చట శ్రీ నిజలింగప్పగారి అధ్యక్షతను కర్నాటక ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరిగింది. బొంబాయి డిప్యూటీ మంత్రి శ్రీ కె యఫ్ పాటిల్, శ్రీ టి ఆర్. నెస్వీ (యం. పి.)గారు సమావేశానికి హాజరైనారు.

రాష్ట్రాల పునర్నిర్మాణం నిమిత్తం ఒక కమిషన్ నియమించబడినందుకు హర్షం ప్రకటిస్తూ, కన్నడ ప్రజలందరు ఐక్యంగా తమ కోరికను కమిషన్‌వారికి గట్టిగా తెలియజేయాలని తీర్మానంలో కోరారు.

తమ తమ రాష్ట్రాల సరిహద్దులను సరిదిద్దేందుకు నిర్ణయించే వరకు ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు కమిటీలను నియమించిన విషయం గుర్తిస్తూ, మైసూరు ప్రభుత్వంకూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని మరొక తీర్మానంలో కోరారు. సరిహద్దులలో నివసించే కన్నడ ప్రజలు జాగ్రత్తగా కనిపెట్టివుంటూ, కన్నడిగుల హక్కులను రక్షించుకోవాలని కూడా తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రరాష్ట్రంలోని ఆదోని, రాయదుర్గం తాలూకాలలో కన్నడ ప్రాంతం నాలా కలదని, దానిని వెంటనే మైసూరులో చేర్చాలని, మద్రాసు రాష్ట్రంలోని కోయంబత్తూరు, సేలం జిల్లాలలోని కన్నడ ప్రాంతాలను, నీలగిరి, సౌత్ కెనరా జిల్లాలను పూర్తిగాను మైసూరు రాష్ట్రంలో చేర్చాలని తీర్మానంలో కోరారు.

కర్నాటక రాష్ట్రం అవతరించడానికి మార్గం సుగమం చేసినందుకు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యగారిని మరొక తీర్మానంలో అభినందించారు. కర్నాటక రాష్ట్రం ఏర్పాటుకు అనుకూలంగా వున్న మైసూరు ప్రభుత్వాన్ని,

మైసూరు కాంగ్రెసును, ప్రజలను అభినందించారు.

కన్నడ ప్రజలకు అవసరమైన స్కీములను ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చిందుకు విచారం ప్రకటిస్తూ, వాటిని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో నైనా చేర్చించాలని, ఘటప్రభ ప్రాజెక్టును ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని ఇంకొక తీర్మానంలో కోరారు.

అమెరికా - పాకిస్తాన్ సైనిక ఒడంబడికను ఖండిస్తూను, భారత విదేశాంగ విధానాలను బలపరుస్తూను మరికొన్ని తీర్మానాలు సిద్ధం చేయబడినవి.

చాంగ్‌కు మాజీ యుద్ధ ఖైదీల వాగ్దానం

తైపే (ఫార్మోజా), ఫిబ్రవరి 3—ఇటీవల కొరియానుంచి తిరిగివచ్చిన సుమారు 140 మంది చైనీస్ మాజీ యుద్ధ ఖైదీలు తాము చైనీస్ సేనలతో సైన్యంలో చేరి చైనా వలసీకపై జరగగల గండయుద్ధంలో పాల్గొనగలమని నేడు జనరలిస్సిమో చాంగ్-కై-షేక్‌కు వాగ్దానం చేశారు.

ఆఫ్ఘనిస్థాన్‌లోని ఇండియా రాయబారి సర్దార్ బ్దుల్లాఖాన్‌ను బదిలీ చేసే సూచన ఏదీ లేదని ఇటీవల ఇండియాలో పర్యటించి, పెషావర్‌కు తిరిగి వచ్చిన ఆఫ్ఘన్ సాంస్కృతిక రాయబారవర్గ నాయకుడు డాక్టర్ అలీ అహ్మద్ పొపాల్ అభిప్రాయపడ్డారు.

ఆహ్వానము

ఈ రోజు గవర్నమెంటువారు ప్రచురించిన ఆహార విధానమును గురించి చర్చించి తగు నిర్ణయము చేయుటకు గుంటూరు జిల్లాలోని ధాన్యం, బియ్యం వర్తకం చేయు వ్యాపారస్థులు, ధాన్యము బియ్యము గావించు మిల్లర్లందరు 7-2-54 తేది ఉదయం 11 గంటలకు గుంటూరులో కన్యకాపరమేశ్వరి సత్రములో జరుగు సభకు తప్పక హాజరు కావలసిందిగా కోరుచున్నాను.

తెల్లాకుల జాలయ్య,
ప్రెసిడెంట్, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, గుంటూరు.

కుంభమేళాలో దాదాపు 1,000 మంది దుర్మరణం

అధికారులు బందోబస్తు చేసినా, ఈ దుర్ఘటన జరిగినందుకు పండిట్ నెహ్రూ సంతాపం

అలహాబాద్, ఫిబ్రవరి 4—

నిన్న కుంభమేళా తొక్కిసలాటలో 1,000 మందివరకు చనిపోయినట్టు ఉత్తరోత్తరా వచ్చిన వార్తలవల్ల తెలిసిందని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు. మేళా ప్రాంతంలో పనిచేస్తున్న వివిధ సంఘసేవా సంస్థలు మృతి నిహతులను గురించి తెలుపుతున్న ఈ సంఖ్యా వివరాలను అధికార వర్గాలవారు ధ్రువపరచకపోయినప్పటికీ, 350 మంది వరకు మరణించి వుంటారని వారు కూడా ప్రకటిస్తున్నారు.

ఈ తొక్కిసలాటలో 200 మంది దళలలో మరొక తొక్కిసలాట జరిగి చనిపోయినారని, 1,000 మందికి ఆయుధాలు గల నాగాలు తిరిగి నాయుడు... [illegible] అంత ఘటన గురించి తిరిగి పరిశీలింపు జరుగగలదని ... 50 మంది గాయపడ్డారు.

గాయపడి, అనుభవించేవారిలో కూడా కొంతమంది తీర్థ్యాత్రికులు చనిపోయినారట.

గంగానది కట్టుకరణనుంచి నాగ సాధువుల ఊరేగింపు జరుగుతూండగా ఈ విషాద సంఘటన జరిగింది. తొక్కిసలాట ప్రారంభం కాగానే, ఊరేగింపు సాగడానికి వీలుగా మార్గంలో వున్న జనాన్ని తొలగించే నిమిత్తం పోలీసులు, వలంటీర్లు లాఠీచార్జి చేశారు. కొంతమంది నాగజాతివారు ఈటెలు, బల్లాలు పుచ్చుకొని, ముందుకు తోసుకొని రావడంతో అనేకమంది యాత్రికులకు తీవ్రంగా గాయాలు తగిలాయి. దాంతో అంతా గందరగోళమై పోయింది. యాత్రికులు ప్రాణరక్షణార్థం అటూ యిటూ పరుగెత్తడం ప్రారంభించారు. కొన్ని వందల మంది ఎక్కడికక్కడ స్తంభించి ఎక్కారు.

కుంభమేళాలలో ఇటువంటి దృశ్యం కేవలం అపూర్వమని చెప్పవచ్చు.

ఊరేగింపు సాగుతున్న మార్గం వైపునకు అసంఖ్యాక ప్రజలు తోసుకొని వచ్చారు. అంతట సాధువులు వారిని నెట్టివేసే నిమిత్తం బల్లాలు, ఈటెలు ప్రయోగించారు. దీంతో తొక్కిసలాట ప్రారంభమైంది. వేలకొలది యాత్రికులు బురదగా వున్న నేలమీదికి జారిపోయారు; ఇంకా వెనకనుంచి వచ్చినవారి సమ్మర్దం ఎక్కువ కావడంతో, వీరు నలిగిపోయారు.

సంగం ప్రాంతానికి కొద్దిదూరంలో మేళా అధికారులు వుంటారట. ప్రాజెక్ట్ ప్రాంతంలో పోలీసులు, యాత్రికులు పారిపోయేందుకు దారి దొరకక ... గాని తొక్కిసలాట వచ్చేవారు మాత్రం మారలేదు. చనిపోయిన వారిలో చాలామంది శవాలు గుర్తుపట్టడానికి వీలులేనంతగా నలిగిపోయాయి.

వీరిలో అనేకమంది స్త్రీలు, పిల్లలు వున్నారు. వీరంతా యుపి జిల్లాలనుంచి వచ్చినవారు. చనిపోయినవారి చెప్పులు, బట్టలు ఇతర వస్తువులు ఆ ప్రాంతం అంతటా చిల్లాచెదరుగా పడివుండడంవల్ల ఈ దృశ్యం మరింత భయంకరంగా కనబడుతున్నది.

పిల్లలను ఎత్తుకున్న తల్లులు, తోడతున్న వారితో చేతులు పుచ్చుకొన్నవారు అలాగే నేలకొరిగిపోయారు. తల్లి శవాన్ని కౌగిలించుకొని పిల్ల శవం పడివున్న దృశ్యాలు చాలా కనిపించినాయి. వీటి లాంఛనాలైన శవాలకు లెక్కలేదు.

మృతులను, గాయపడ్డవారిని వెంటనే అక్కడినుండి తొలగించడానికి అధికారాల ప్రభుత్వ సాధనాలు ఉపయోగించబడినాయి.

కుంభనగర్‌లో ఏర్పాటు చెయ్యబడ్డ ఎమర్జెన్సీ ఆసుపత్రులలోను గల వైద్య బృందం గాయపడ్డవారికి వెంటనే చికిత్స చెయ్యలేక కార్లు చేతులు చిరిగినవారికి ... ఇలా గాయపడ్డవారిలో అనేకమంది పరిస్థితి విషమంగా వున్నదట.

మృతులైనవారి కళేబరాలన్నీ, వారి బంధువులు గుర్తుపట్టే నిమిత్తం పోలీసు సిబ్బంది ప్రాంతంలో చేర్చబడ్డవి. తమ బంధువులలో, ఆప్తులలో ఎవరైనా చనిపోయినారేమోనని అనేకమంది ఆ శవాలవద్దకు వచ్చి పరీక్షిస్తున్నారు.

గంగానదిపై గల పడవల వంతెన

ఆ సమయంలో వ్యాపించి దావాలా భయంకరంగా వున్నది, ఒక గోడ కూలిపోయి ప్రమాదకరంగా వున్నది.

ఈ ప్రాంతమంతా తేమగాను, బురదగాను వుండడం వల్ల, తొక్కిసలాటలో కింద పడ్డవారు తిరిగి లేవలేకపోయారు. చనిపోయినవారిలో ఇద్దరు నాగ సాధువులున్నారు. వారి చేతులలో ఈటెలు వున్నవి కూడా.

గట్టుమీద పడ్డవారిని పైకి లాగడానికి పైన వున్నవారు తాళ్ళను, కర్రలను జార విడిచారట. కాని, వెనకనుంచి తోసుకొని వస్తున్నవారి సమ్మర్దం ఎక్కువై పోయి నందువల్ల వీరు పైకి లేవలేక పోయారు. పోలీసులు, వలంటీర్లు కూడా యిక చేయగలిగిందేమీ లేకపోయింది.

చనిపోతున్నవారు సహాయంకోసం ఆక్రందనం చేస్తున్నప్పటికీ జనసమ్మర్దం మూలంగా వారికి వైద్య సహాయం అందచెయ్యడం దుస్సాధ్యమైపోయింది.

అధికారుల ప్రకటన

300 నుండి 350 వరకు మంది చనిపోయివుంటారని పేర్కొంటూ, మేళా అధికారులు ఈ క్రింది ప్రకటన చేశారు:—

"ఈ తొక్కిసలాట ఎందుకు జరిగిందో అసలు కారణం యింకా నిర్ధారించబడలేదు కాని జరిగినది మాత్రం యిది; నాగ సాధువులు, యాత్రికులు కలిసిపోవడంతో, మార్గం పక్కన కూర్చొనివున్న బిచ్చగాండ్రు, యాత్రికులు ఒక నాగ సాధువు తొక్కివెయ్య బడ్డారు.

"నాగ సాధువులు హింసాత్మకంగా ప్రవర్తించినా, ప్రవర్తించక పోయినా, వారిని భక్తి ప్రపత్తులతో సమీపించిన యాత్రికులకు మాత్రం అటువంటి అభిప్రాయం కలిగింది. దాంతో వారు ప్రాణరక్షణకై చెల్లాచెదరు కావడం మొదలు పెట్టారు.

"అవిటివారు, వృద్ధులు, మార్గం పక్కన కూర్చొనివున్న బిచ్చగాళ్లు ఈ తొక్కిడిలో నలిగి, చనిపోయారు.

"ఈ విషాద సంఘటనను అందరు విచారిస్తున్నారు. 300-350 మంది చనిపోయి వుంటారని తెలుస్తున్నది. మృతులైనవారి నిమిత్తం వారి బంధువులు, ఆప్తులు విశేషంగా వస్తున్నందువల్ల మృతులైనవారి సంఖ్యను తేల్చి చెప్పడానికి వీలు లేకుండా వున్నది. బంధువులు గుర్తుపట్టిన శవాలు వారికి అప్పగించి వేయబడుతున్నాయి; తక్కిన వాటికి రేపు దహనసంస్కారం జరుగుతుంది.

విహార్ పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ ఎస్. కె. సిన్హా నేడు యు. పి. పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్‌కు ఒక టెలిగ్రాం పంపుతూ, విహార్ పోలీసులవద్ద నుంచి ఏదైనా సహాయం అవసరమైతే తెలియజెయ్యవలసిందని కోరారు.

నెహ్రూ విషాదం

కుంభనగర్, ఫిబ్రవరి 3—పండిట్ నెహ్రూ నేడిక్కడ సమావేశమైన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, యాత్రికుల మృతికి విచారం ప్రకటించారు.

(మిగతా 2వ పేజీలో)

జాలరికి జవాహర్ టోపీ

బొంబాయి, ఫిబ్రవరి 3—భారత రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఢిల్లీకి వచ్చిన బొంబాయి జానపద నర్తక దళంలో జాలరి భాస్కర మహాదేవ్ కట్కార్ టోపిని తాను స్వీకరించి, దానికి బదులుగా తన టోపిని ప్రధాని నెహ్రూ బహూకరించారు. తాను ముచ్చటపడి ఈ టోపిని మార్చుకున్నానని నెహ్రూ ఒక కాగితం కూడా వ్రాసి ఇచ్చారు. అమూల్యమైన ఈ కానుకను ఉమ్మడి ఆస్తిగా పరిగణించి ధరించాలని కోలివాడా (వర్లీ) లోని జాలర్లు అంతా నిశ్చయించుకున్నారు. ఇందుకు ఆనంద సూచకంగా వారు నృత్యగీత వినోద ప్రదర్శనాలతో పండుగ చేసుకొన్నారు.

పంజాబ్ కాంగ్రెసు ప్రెసిడెంట్‌పై హత్యా ప్రయత్నం?

జలంధర్, ఫిబ్రవరి 3—పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు ప్రెసిడెంట్ మిస్టర్ జియాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్‌ను హత్యచేయడానికి ప్రయత్నం జరిగినట్లు తెలియవచ్చింది.

మిస్టర్ ముసాఫిర్ కపుర్తలనుంచి సెషన్ వ్యాగన్‌లో జలంధర్ పట్టణం దగ్గర ఆ వ్యాగన్‌పై మూడుసార్లు తుపాకి కాల్చబడిందట.

ఎన్నికల ప్రచారం సందర్భంలో కాంగ్రెసు పార్టీ వారిచే ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగించిన తర్వాత మిస్టర్ జియాని గురుముఖ్ సింగ్ కపుర్తలనుంచి తిరిగి వస్తున్నట్లు చెప్పబడింది.

మద్రాసు, ఫిబ్రవరి 3—మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిగారు నేటి ఉదయం ఏలూరు నుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు.

జర్మనీలో నిర్బంధమైన ఎన్నికలు: రష్యా విముఖతకు కారణం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) బెర్లిన్, ఫిబ్రవరి 3—

నిన్నటి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశంలో బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగ మంత్రులు చేసిన తీవ్ర విమర్శను సోవియట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటోవ్ అతి శాంతంగా ఒకొక్కప్పుడు మందహాసం చేస్తూ ఓర్పుతో విన్నారు.

ఒక్క తూర్పు జర్మనీలోనే ప్రజలకు స్వేచ్ఛ కలదని సోమవారంనాడు తాను చేసిన ప్రకటన అసంబద్ధమైనదని తేలినందుకు కూడ ఈ విమర్శలు మిస్టర్ మోలటోవ్‌కు ఆశ్చర్యం కలిగించలేదు.

తూర్పు జర్మనీలో వోటరులు ఒకే పార్టీ అభ్యర్థులకే వోటు చెయ్యవలసిన దిగా నిర్బంధించిన బకళాను మిస్టర్ డలెస్ హేళనచేయడానికి గాని, పశ్చిమ జర్మనీతో ఒడంబడికతో తూర్పు జర్మనీ ఇరుసైనా నే మోలటోవ్ పక్షంలో నిర్బంధమైన ఎన్నికలలో ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయడానికి అవకాశం ఉండదని మిస్టర్ ఈడెన్ సవాల్ చెయ్యడానికి గాని నిజానికి అవసరమే లేదు.

గత రెండు వారాలలోను వేలకు తూర్పు జర్మనీలోని పశ్చిమంది వోటరులతో మాట్లాడగా, తూర్పు జర్మని ప్రభుత్వానికి ప్రజల అంగీకారం లేదని, నిర్బంధమైన ఎన్నికలు జరిగితే ప్రస్తుత ప్రభుత్వ పతనం తప్పదని తెలియవచ్చింది.

పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనలు ఉచిత నిర్ణయంతో జర్మనీలో స్వేచ్ఛా ఎన్నికలు జరుగుట పశ్చిమ జర్మనీ ప్రజలకు నచ్చిందని అంగీకరించబడితే తప్ప, దానివల్ల 50 కోట్ల మంది సోవియట్ కూటమి దేశాల ప్రజలకు ముప్పు లేదని మిస్టర్ డలెస్ నొక్కి చెప్పారు.

పాశ్చాత్య రాజ్యాల విదేశమంత్రులతో సంప్రతింపులకు విశేషాధికారం గల మిస్టర్ మోలటోవ్ మాస్కో నుండి లోనే నిందారోపణలు చెయ్యడానికి సోవియట్ ఉపగ్రహ దేశాల ప్రజలను సమాధాన పరచడానికే అయి వుండాలని భావిస్తున్నారు.

పాశ్చాత్య రాజ్యాలు సభ నుంచి పోలేరని దెబ్బతీయబడుతుందని గట్టి వైఖరి మాస్కోలకు మోలటోవ్ నేడు ప్రతిపాదిస్తారన్న క్రొత్త పథకాలకు కూడా ఇచ్చిన కటి సోవియట్ ప్రతిపాదనల ధోరణిలోనే వుంటే ఇది తప్పక సంభవించగలదు.

చర్చల పరిణామంపై నిరాశ

ఈడెన్ పథకంపై పాశ్చాత్యరాజ్యాల దృఢవైఖరి

("ఆంధ్రప్రభ" లండన్ కార్యాలయం నుంచి)

లండన్, ఫిబ్రవరి 3—బెర్లిన్ సంభాషణల పరిణామంపై ఇక్కడ బ్రిటిష్ పత్రికలు నిరాశ వెలిబుచ్చినప్పటికీ, బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ మాత్రం "సమావేశం పరిణామాలను శ్రద్ధాసక్తులతో గమనిస్తున్నా"నని కామన్సు సభలో పేర్కొన్నారు. చర్చలలో ఆశాజనకమైన సూచనలు కొన్ని కలవని ఆయన అన్నారు.

సమావేశం విఫలమయ్యే సూచనలు అప్పుడే కానవస్తున్నవని బెర్లిన్‌లోని పశ్చిమంది విలేకరులు అన్నారు. జర్మనీ సమైక్యసాధనకు ఈడెన్ ప్రతిపాదించిన పథకాన్ని సవరించి మిస్టర్ మోలటోవ్ అంగీకరించని పక్షంలో యిక చర్చలు కొనసాగించి ప్రయోజనం లేదనే పాశ్చాత్యరాజ్యాలు ప్రకటించవచ్చు ననుకొంటున్నారు.

ఒడంబడిక సాధనకే ప్రయత్నించాలి

ఐసెన్‌హోవర్ సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 3—బెర్లిన్ సమావేశంలో విదేశాంగమంత్రులు ప్రస్తుతం చర్చిస్తున్న సమస్యలపై ఒడంబడికను సాధించడానికే అమెరికా ప్రయత్నిస్తూ వుండాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్

(మిగతా 2వ పేజీలో)



కేశములు సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుమం
సౌంటలక్స్
ప్రేమలీలా
నంజన్‌గూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
యునైటెడ్ ఇన్సూరెన్స్, మద్రాసు-1

S. S. L. C. 1954

NEW MODEL TEST PAPERS LIFCO

1 English (I & II Parts) Re 1 2
2 Telugu (Parts I & II) Re 0 12
3 Comp. Maths (in Eng.) Rs 2 0
4 Comp Maths. (in Tel) Re 1 14

Branches of Venkatrama & Co. or The Little Flower Co., Madras-17 or M Damodaram & Co Appah Bldgs, 9/286 Esplanade G T Madras-1 or Higginbothams Railway Bookstalls.

నేడు మొదలు మద్రాసు-ప్లాజా లో

ఈస్టిండియా ఫిలిం కంపెనీ వారి
పక్కయింటి అమ్మాయి
సి. పుల్లయ్య

దినమునకు 3 ఆటలు:
సాయంత్రం 2-30 గం|| 6-15 గం||
రాత్రి 9-30 గం||

5-2-54 శుక్రవారం గొప్ప విడుదల
మద్రాసు
పారగన్ & మహారాణి
జల్ జలా
(డా|| రవీంద్రనాథ్ టాగూరు 'కాబూలు అఖ్యాయిక' ప్రాతిపదికగా తయారు చేయబడిన చిత్రం)
నటించినది:
కిశోర్‌సాహూ * దేవ్‌ఆనంద్
గీతాబాలి
నిర్మాణము, దర్శకత్వం: పాల్ జిల్స్
సంగీతం: పంకజ్ మల్లిక్
రోజు 3 ఆటలు
జనరల్ ఫిలిం డిస్ట్రిబ్యూటింగ్ కం., రిలీజ్

వైద్య సోదరులకు విజ్ఞప్తి
గవర్నమెంటు రిజిష్టర్డు ఆయుర్వేద డిప్లొమాలు పోస్టు ద్వారా పొందవచ్చును. వివరములకు 0-4-0 స్టాంపులు పంపవలెను
డాక్టర్ యం. సూర్యనారాయణ, గుత్తి ఆర్. ఎస్ (పోస్టు) అనంతపురంజిల్లా.

ఇండియాకు విదేశీయ యాత్రికులు

ప్రోత్సహించడానికి కొత్త విధానం

బొంబాయి, ఫిబ్రవరి 2—భారత దేశాన్ని సందర్శించడానికి విదేశీయ యాత్రికులను ప్రోత్సహించడానికి అమెరికన్ ఎక్స్‌పోర్ట్ లైన్స్, భారత ప్రభుత్వపు రీజియనల్ టూరిస్ట్ కార్యాలయం, భారతీయ జాతీయ నాటకశాల కలిసి ఈ వారంలో ఒక కొత్త విధానాన్ని అనుసరించబోతున్నవి.

ప్రఖ్యాతమైన నౌక "ఎస్. ఎస్. ఇండిపెండెన్స్"లో సెలవులలో ప్రపంచ పర్యటన సాగిస్తున్న ఒక పెద్ద అమెరికన్ యాత్రికుల జట్టుకు స్వాగతమిచ్చి భారతదేశానికి వచ్చి వెళ్ళవలసిందిగా ప్రోత్సహించడానికి భారతీయ నటీనటుల జట్టు ఒకటి ఈ నూతన విధానంప్రకారం ఇక్కడనుంచి ఈ జిబ్రాల్టర్ పోర్ట్ సయ్యెద్‌కు పంపబడుతున్నది. అక్కడనుంచి ఈ "ఇండిపెండెన్స్" నౌక బొంబాయికి చేరేవరకు ఈ భారతీయ నటీనటబృందం అమెరికన్ యాత్రికులు భారతదేశాన్ని చేరుకుముందే వారికి భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, వాతావరణాన్ని చదివి చూపించే నిమిత్తం నృత్యనాటకాదులను ప్రదర్శిస్తారు.

ఈ భారతీయ బృందానికి చెందిన తొలి జట్టు బొంబాయినుంచి గురువారం నాడు పోర్ట్ సయ్యెద్‌కు బయలు దేరుతున్నది.

బందిపోటులను పున్న్యక్షేత్రాలకు వికమించి, నాస్తిక శివిత్వాన్ని స్వీకరించ ... [illegible] ... మంత్రి ... కూలిపోయారు.

ఆంధ్రప్రభ
1954 ఫిబ్రవరి 5 శుక్రవారం

గానకళ

అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్యలవంటి వాగ్గేయకారులను, విఖ్యాతి పదకర్తలను కన్నది ఆంధ్రజాతి.

రామామాత్యుడు, సోమనాథుడు, వసంతరాయలు బోలిన ప్రసిద్ధ లాక్షణికులకు జన్మభూమి ఆంధ్ర దేశం.

దక్షిణదేశంలో సంగీతకళ నాదరించి, దాని అభివృద్ధికి విరివిగా సాయపడినవారు సయితం ఆంధ్ర నాయక రాజులే

కర్ణాటక సంగీతంలోని కీర్తనలు, పదాలు, గీతాలు, వర్ణాలు మొదలైనవి నూటికి తొంభై పాళ్ళు తెనుగులోనే తెలుగు భాష నాశ్రయించినవే.

అయినా, నేటి తెలుగుదేశం సంగీతకళారాధనలో, సాధనలో, ఆదరణలో, అభిరుచిలో దక్షిణ దేశంకంటె ఎంతో వెనుకబడి వుండడాన్ని కాదన లేము.

తమిళనాడులోవలె గురుశిష్య సంప్రదాయం నిరంతరాయంగా వర్ధిల్లక పోవడం గానీ, విజయనగరం ఆనంద గజపతివంటి ప్రభువుల ఆదరణ లోపించడం గానీ, కారణమేదైనా కొంతకాలంగా సంగీత కళలో తెలుగువారిది పై చేయి మాత్రం కాదు.

అయినప్పటికీ కూడా, తెలుగునాడులో సంగీతకళ ఈమాత్రంగానైనా మన గలగడానికీ, వేళ్ళపై లెక్కించుకోవలసిన 'ద్వారంనాయుడు' వంటి కళాప్రపూర్ణులను ఏ ఒకరిద్దరినో చూచుకొని తెలుగుజాతి హర్షించడానికీ నేడు సువర్ణోత్సవం జరుపుకుంటున్న కాకినాడ సరస్వతి గానసభనుబోలిన కొలది సంస్థలవల్ల గానకళకు జరిగిన సేవలే కారణమని చెప్పవచ్చు.

1904 లో రాజా కొచ్చెర్లకోట కృష్ణరావు, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణమూర్తి మొదలైన రసజ్ఞులచే స్థాపించబడి, గానకళలో దిగ్దంతులనదగిన దక్షిణోత్తర విద్వత్ప్రకాండులను అనేకుల నాకర్షించి అర్థశతాబ్దంగా ఆంధ్రగాయకుల లెందరినో ప్రోత్సహించిన ఒక కళాపేరు సువర్ణోత్సవం జరుపుకొనడం కాకినాడ పౌరులకేగాక అఖిలాంధ్ర జాతికే గర్వకారణమే.

నేడు మొదలు పదిరోజుల పాటు జరుగనున్న స్వర్ణోత్సవ కార్యక్రమాలలో ప్రసిద్ధ విద్వాంసుల కచేరీలతో పాటు సంగీత సభలను, ఉపన్యాసాలను కూడా కార్యకర్తలు ఏర్పాటు చేయడం ముదావహం.

తెలుగు దేశంలోని సంగీత విద్వాంసులే గాక, కళాప్రియులు, కళాపోషకులందరూ పైసభా కార్యక్రమంలో పాల్గొని ఆంధ్రదేశంలో గానకళ పునరుద్ధరణకు తగిన మార్గాలను అన్వేషించి, వాటి సాఫల్యానికి పాటుబడాలి.

మన పొరుగునున్న తమిళనాడులో ఊరూరా సంగీత సభలున్నవి. నెలకు పావలా, అర్ధ, రూపాయ చందాలతో ధనం సేకరించి సంవత్సరం పొడుగునా కచేరీలు ఏర్పాటు చేసి, శ్రోతలను తనియ జేయడంతో పాటు గాయకులను ఆదరించడానికి ఆ సభ లెంతో ఉపకరిస్తున్నవి.

ఆంధ్రదేశంలో పెద్ద పట్టణాలు సయితం గానసభలు లేవనో, కలవు ఉన్న సభలైనా తక్కువమంది సభ్యులతో, వసూలుకాని చందాలతో, 'అస్తి నాస్తి' అన్న స్థితిలో నే ప్రాకులాడుతున్నవి.

అందుచేత బస్తీగా చెప్పదగిన ప్రతి ఊరిలోనూ సంగీత సభలను నెలకొల్పడానికి సక్రమ పద్ధతులలో వాటిని నడిపించడానికి ప్రణాళికలను తయారు చెయ్యాలి.

వివిధ స్థలాలలోవుండే సభలన్నిటికీ కేంద్రసంస్థగా ఒకదానిని ఏర్పరచి, తక్కినవాటికి కేంద్రసంస్థతో అనుబంధం కలగజెయ్యాలి.

ఈ కేంద్ర సంస్థ నే మద్రాసులోని "మ్యూజిక్ అకాడమీ" వలె అఖిలాంధ్ర సంగీత పరిషత్తుగా నెలకొల్పి ఏటేటా సభలు జరపడం, సదస్సుల నేర్పరచడం, విద్వాంసులను బహూకరించడం, పత్రికలను, పుస్తకాలను ప్రచురించడం, శాస్త్ర చర్చలను కొనసాగించడం మొదలైన విధులను నిర్వర్తింప చెయ్యాలి

బహుముఖమూ బాధ్యతాయుతమైన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి యాభై సంవత్సరాలుగా తెలుగు దేశపు సంగీత కళకు ఘన సేవలను సల్పిన కాకినాడ సరస్వతి గానసభకంటె అర్హతగల సంస్థను తెలుగు దేశంలో వేలు మడిచి చూపలేము.

అట్టి పరిషత్స్థాపనకు సరస్వతి గానసభ కార్యకర్తలు సంసిద్ధత కనబరచడం అభినందనీయమే.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణంతో మద్రాసు మ్యూజిక్ అకాడమీ కూడా ఆంధ్రులకు మరింత దూరం కావడం చేతనూ, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సంగీతకళ కింకా సముచిత స్థానం లభించని హేతువు చేతనూ ఆంధ్ర ప్రభుత్వం ఈ పరిషదుద్యమానికి సర్వవిధాలా సహాయపడాలని కోరుతున్నాము



రాజకీయాలలో సంగీతం

ఆగాఖాన్ ప్లాటినం తులాభారం

కరాచీ లో

అతి వైభవంగా ఉత్సవం

కరాచీ ఫిబ్రవరి 3 —కోటు లక్షకుంకికిపైగా ఇస్మైలీ సంప్రదాయానుయాయులు లవు తమ మత ప్రయుక్తుడైన హిజ్ హైనెస్ ఆగాఖాన్ గారి ప్లాటినం తులాభారోత్సవాన్ని తిలకించారట

ఈ తులాభారం అమూల్య వస్తువులతో అతి సుందరంగా అలంకరించబడిన తిరుగుడు వేదికపై ఈ తులాభారోత్సవం జరుపబడింది. 14 పౌనులకు ఒక ఔన్సు ప్రకారం 15,1/3 ఔన్సులతో తూచడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన త్రాసులో ఆయన తులతూగాడు ఆగాఖాన్ బరువు 215 పౌనులు. 215 పౌనుల ప్లాటినం అక్కరలేదని ఆయన తెలిపారట ఆయనను తూచడానికివుపయోగించిన ప్లాటినం ముక్కలను చేరిస్తే ఆయన వయస్సునుసూచించే 79 వ అంకె సంఖ్య ఏర్పడుతుంది.

45 నిమిషాలపాటు జరిగిన ఉత్సవంలో ఆగాఖాన్ కుమారుడు ప్రిన్స్ అలీఖాన్, పాకిస్తాన్ ప్రధాని, విదేశ రాయబారులు, సిరియా, ఇరాక్, ఇరాన్, ఆఫ్రికా లంక, ఇండియా, ఇండొనీషియా, ఆఫ్ఘనిస్తాన్ మున్నగు దేశాలలోని పలువురు ఇస్మైలీలు పాల్గొన్నారు

పాకిస్తాన్ గవర్నర్-జనరల్ హాజరు కాలేక పోయారు

ఈ సందర్భంలో ఆగాఖాన్ ప్రసంగిస్తూ, ఇస్మైలీలు తాము న్న దేశాల పట్ల భక్తివిశ్వాసాలతో మెలగాలని, తమ దేశప్రజల సంక్షేమంకోసం హృదయపూర్వకంగా పాటు పడాలని ఉద్బోధించారు

"మీరు ఏదేశంలో వున్నా మీ జీవితాన్ని, గౌరవాన్ని కాంక్షించే ఏ ప్రభుత్వం వున్నా, మీరు ఆ దేశానికి హృదయపూర్వకంగా సేవచేయాలనేది మీ మతంలోని ప్రధానసూత్రమనేది మీకు బాగా తెలును," అని ఆయన అన్నాడు.

ఆగాఖాన్ జింఖానాలో జరుపబడిన ఈ వుత్సవం ఖురాన్ షరీఫ్ ఆయతుల (పవచనాలు) గానంతో ప్రారంభమైంది తర్వాత ఆగాఖాన్‌కు స్వాగతపత్రాలు సమర్పించబడ్డాయి ఆగాఖాన్ సమాధానంతరం ఫ్రాన్స్ ప్రెసిడెంట్, బెల్జియం రాజు పంపిన సందేశాలు వినిపించిన తర్వాత తులాభారం ప్రారంభమైంది.

హైడ్రోజన్ బాంబు

అమెరికా ప్రేల్చిన మాట నిజమేనని ఐసెన్‌హోవర్ ధ్రువీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 3—1952 లో పసిఫిక్ మహాసముద్రంలోని ఎనివిటోక్ దీవిలో అమెరికా తొలి హైడ్రోజన్ బాంబును ప్రేల్చి దాని పాటవాన్ని పరీక్షించిందని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నిన్న ధ్రువపరిచాడు

ఈ దీవిని నామరూపాలు లేకుండా పూర్తిగా తుడిచిపెట్టివేసిన ఈ ప్రేలుడు దృశ్యాలతో కూడిన ఫిల్ములు నిన్న కాంగ్రెస్ సభ్యులకు రహస్యంగా ప్రదర్శించబడ్డాయి

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఒక సందేశం పంపిస్తూ బ్రహ్మాండమైన ఈ కొత్త బాంబు మామూలు యాటం బాంబులకంటె అనేక రెట్లు శక్తివంతమైనదని పేర్కొన్నాడు ఈ మహాదారుణాయుధాలను అమెరికా సమకూర్చుకొనడం వల్ల మరొక మహాయుద్ధం రాకుండా పోగలదని తాను విశ్వసిస్తున్నాననీ, యుద్ధమే సంభవిస్తే మరుక్షణంలో సంపూర్ణంగా శత్రునాశనానికి ఇది తోడ్పడగలదనీ అన్నాడు

తన దగ్గర యాటం ఆయుధాల నిల్వలు పెరుగుతున్న కొద్దీ అమెరికా విశ్వమానవ కల్యాణ సాధనకు పట్టుదలతో కృషి చేయగలదని చెప్పి, మహా శక్తిమంతమైన పరమాణుశక్తి మానవ శ్రేయోభివృద్ధికి వినియోగపడగల సుదినం ఎంతో దూరంలో లేదని ఆశతో ఎదురు చూడగలదని పేర్కొన్నాడు.

యాటం బాంబులను ఎప్పుడు, ఎక్కడ, ఏ విధంగా ప్రయోగించాలనే విషయమై అమెరికా చాలా జాగ్రత్తతో వ్యవహరించగలదని, ఏ సందర్భంలోను అది తనకు తానై దురాక్రమణకు పూనుకోబోదని అమెరికా రక్షణ శాఖా మంత్రి మిస్టర్ విల్సన్ కేపిటల్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించాడు

(7 వ పేజీ తరువాయి)

అపచారం చేసినట్లవుతుంది. ఈ 'శైలి' సంగీతంలో కళ కాదనీ, నిజంగా శైలి యుండి చాలా ఉన్నమాట వాస్తవం అయితే, నవ్యసాహిత్యంలో చాలా రచనలు అసంఖ్యాకంగా ఉన్నాయి గనుక నవ్య సాహిత్యం అంతా చదవబోరు అందుకు న్యాయం కాదు పద్యరచనకు ఛందస్సు ఒకటి వున్నా, కొత్త ఛందస్సు సృష్టించుకోడానికి కవికి ఎల్లాగయితే అధికారం వుందో, అల్లాగే సంగీత శాస్త్రంలో ఇమడని గానాన్ని ఏ గాయకుడైనా సృష్టించినట్లయితే శాస్త్రంలో యిమడదన్నంత మాత్రాన్న త్రోసివుచ్చకూడదు కవిత్వాన్ని ఎందుకో దానికి ఛందస్సు కంటె భిన్నమయిన ప్రమాణాలున్నాయి అల్లాగే సంగీతంలో కొత్త పోకడలను ఎందుకని వాటి గొడవా గోలాలు నిర్ణయించడానికి కూడా శాస్త్రం కంటే భిన్నమయిన ప్రమాణం ఏదో వుంది కళ అందాం. తగిన గౌరవం కొత్త పోకడలకు ఉంటే శాస్త్రం మార్చుకుని ఆ కొత్త పోకడలకు చోటివ్వడం సరైన పద్ధతి

సంగీతానికి చిరత్నోబులు వచ్చాయని వివాదించి ఏమి ప్రయోజనంలేదు మందినోటులు తీసుకురాగల శక్తి, బాధ్యతా కూడా గాయకుల మీదా, సంగీత సంఘాల మీదా ఉంది ఆ బాధ్యతను స్వీకరిస్తారని పని వహించి నిర్వహిస్తుందని ఆశిస్తాం

"మనం వినే సంగీతం మనసుకు హాయిగా వుంటే మనకు వినబడని సంగీతం మధురంగా వుంటుంది" కీట్స్

కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు టి యక్ ఇరిమాంగర్ పార్లమెంటు సైఎన్నికలలో గెలిచాడని లండన్ వార్త.

1000 మంది దుర్మరణం

(1 వ పేజీ తరువాయి)

ఆయన యింకా యిలా అన్నారు:—

"ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అధికారులు యింత బ్రహ్మాండమైన బందోబస్తు చేసినప్పటికీ, చివరకీ విషాద సంఘటన జరిగినందుకు అందరికీ విచారంగానే వున్నది.

"అయితే ఈ విషయాన్ని పరిశీలించే టప్పుడు యిక్కడకువచ్చిన జనపందో హాన్ని, యిక్కడగల స్థలాన్ని, అధికారులు చేసిన యేర్పాట్లను-వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకోవాలి అన్నింటికంటె చిక్కుకలిగించిన సమస్య స్థలాభావం కాని, దానిని మనం పరిష్కరించగలిగాం. దురదృష్టవశాత్తు, ఏదీ గట్టు నదమధ్యంలో సన్ననైన, రాకపోకలకు అవరోధం కలిగించేవల్లను, వద్ద మొదలుగా నేల బురదగా వున్నందువల్లను ఈ దుర్ఘటన జరిగింది.

"మేళాలను ఏర్పాటుచేసినవారు, పోలీసులు కూడా చాలా కష్టపడి పనిచేశారు

"జనసమూహం బాగా సహకరించారు నిజానికి వారి సహకారంవల్లనే ఈ మేళా జయప్రదమయింది.

"ప్రపంచంలో ఎక్కడా జనసమూహంనుంచి యింత సహకారం లభించలేదు దీనిబట్టి భారత ప్రజాసమూహం ఎంతో సుశిక్షితంగా, కట్టుగా ప్రవర్తించగలదనే నా అభిప్రాయం ధ్రువపడింది.

"అయితే ఈ సంఘటన గురించి అతిశయోక్తులు ప్రచారం చేసి లాభంలేదు వదంతులు ఎన్నైనా వ్యాపింప జేయ్యవచ్చు అలాగే, ఈ సంఘటనను కప్పిపెట్టుకోడానికి ప్రయత్నించడానికూడా ప్రయోజనంలేదు వాస్తవ విషయాలనే సాధ్యమైనంతవరకు అధికారులు సకటించాలి

"ప్రముఖులైన వ్యక్తులు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు అనేకమంది పోలీసులు ఉద్యోగులు అక్కడ కేంద్రీకరించి పోయి వారిని కొందరు విమర్శిస్తున్నారు నామటుకు నేను పోలీసులపై అవసరపు భారం విస్మరించి యిష్టంలేదు నా వద్దనున్న పోలీసు ఆఫీసర్లు కూడా యిదరు, ముగ్గురికంటె లేరు"

అంతకుపూర్వం పండిట్ నెహ్రూ పండిట్ పంత్‌తో కలిసి, పరిస్థితులను చర్చించారు పండిట్ పంత్ అనుచరులకు కొన్ని గాయపడిన వారిని చూడవచ్చారు

పండిట్ పంత్‌తో కలిసి ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం మేళా ప్రాంతాన్ని చూశారు

అసలు జరిగిన విషయం ఏమిటని పండిట్ నెహ్రూ పత్రికా ప్రతినిధులను అడిగారు మృతులైనవారు 350 మందికంటె ఎక్కువగానే వుంటారని, ఎంతోమంది శవాలను బంధువులు, స్నేహితులు తీసికొని వెళ్తుండగా తానే స్వయంగా చూశానని ఒక పత్రికా విలేఖరి చెప్పాడు

అలా చూసిన దానినిబట్టి అంచనాలు వెయ్యడం చాలా కష్టమని, 100 మందిని తీసికొని వెళుతుండగా చూశానని ఒక వ్యక్తి చెప్పినప్పటికీ అలా తీసికొనిపోబడేవారిలో మృతులతో పాటు గాయపడ్డవారు, అవిటివారు, వృద్ధులు అనేకమంది వుండవచ్చునని, ఈ తొక్కిసలాట ఎంతసేపు జరిగిందో కనుగొనడం ముందు అవసరమని ప్రధాని నెహ్రూ అన్నారు

నాగసాధువుల ఊరేగింపు జరుగుతుండగా, కొంతమంది స్త్రీలు వారి పక్కకు వచ్చి, వారి పాదధూళిని తీసికోవాలని ప్రయత్నించారని, అలా ఎవరైనా వస్తే చంపేస్తామని సాధువులు బెదిరించారని, ఇంతలో కొంతమంది స్త్రీలు సాధువుల పాదాలపై బడడానికి నేలకొరగగా తొక్కిసలాట ప్రారంభమైందని, దాంతో వృద్ధులైన స్త్రీలు, పిల్లలు, దివ్యాంగులు ఎలిగి చనిపోయారని ఒక పత్రికా విలేఖరి తెలియజేశారు

అంతట పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"అక్కడ వున్న పోలీసులను, అధికారులను వెంటనే పిలిపించగలిగాం,

మద్రాసుకు ఆంధ్రజిల్లాల బియ్యం

ఒకటి రెండు వారాలలో రవాణా

మద్రాసు, ఫిబ్రవరి 4— మద్రాసులో బియ్యం ధరలు ఈ వారంలోనో, వచ్చే వారంలోనో ఆంధ్రరాష్ట్రంనుంచి 30 000 టన్నుల బియ్యం రావడంతో తగ్గిపోగలవని తలంచబడుతున్నది. ఆంధ్ర ప్రభుత్వం మద్రాసు రాష్ట్రానికి జనవరిలో 10,000 టన్నులు, ఫిబ్రవరిలో 20,000 టన్నులు ఇవ్వగలనని చేసిన వాగ్దానం మేరకు ఈ కోటా బియ్యం వస్తున్నవి

ఆంధ్రరాష్ట్రం జనవరిలో మద్రాసుకు 30 000 టన్నులు, తిరువాన్కూర్-కొచ్చిన్‌కు 20,000 టన్నులు ఇవ్వగలనని, సంక్రాంతి సెలవుల అనంతరం వాటి రవాణా ప్రారంభం కాగలదని ఆంధ్ర ప్రభుత్వం చెప్పిందట ఈ ప్రకారం 6,000 టన్నులకు మద్రాసు ప్రభుత్వం, 12,000 టన్నులకు తిరువాన్కూర్-కొచ్చిన్ ప్రభుత్వం సొమ్ము చెల్లించినదట కూడా

వానిలో తిరువాన్కూర్-కొచ్చిన్‌కు పస్తయితే దాదాపు పూర్తి అయినదని తెలుస్తున్నది కోటే మద్రాసు రావలసిన కోటా, అందుకు సంబంధించిన స్పెషల్ ఆఫీసరు విజయవాడలో ఆఫీసును ఏర్పాటు చేసుకొనని కారణంగా చేరలేదని, ప్రస్తుతం ఆయన విజయవాడకు చేరారని చెప్పబడుతున్నది. జనవరి కోటా బియ్యం ఈ వారంలోనే మద్రాసుకు చేరగలవని తలంచబడుతున్నది.

ఫిబ్రవరి నెలలో మద్రాసుకు 20,000 టన్నులు, తిరువాన్కూర్-కొచ్చిన్‌కు 30,000 టన్నులు మొత్తం 50 000 టన్నులను ఆంధ్ర ప్రభుత్వం అమ్మజూపింది ఈ కోటాలకు సొమ్ము చెల్లించి వెంటనే సరుకును అప్పగింపి పెట్టుకోవలసిందని కోరిందట కూడా

జనవరి కోటాలో చెల్లించవలసిన 4,000 టన్నులకు, ఫిబ్రవరి కోటాలోని 20 000 టన్నులకు సొమ్మును చెల్లించే ఏర్పాటు మద్రాసు ప్రభుత్వం చేస్తున్నట్టు తెలుస్తున్నది ఫిబ్రవరి కోటా 10వ తేదీ నుంచి మద్రాసుకు రవాణా కాగలదని తెలుస్తున్నది కూడా.

తొక్కిసలాట 10 15 నిముషాల వరకు జరిగి వుంటుంది, చనిపోయిన వారంతా ఆ ఒకచోటనే, ఆ సమయంలో మాత్రమే చనిపోయారు. తర్వాత పెద్ద సంఘటన ఏమీ జరగలేదు

"ఉదయం 9-45, 10-15 గంటలమధ్య నేను కోట మేడమీద వరండాలో నిలబడి నాగసాధువుల ఊరేగింపును చూస్తున్నాను అక్కడది ఉన్నట్టుండి ఆగిపోయింది ఎందుకు ఆగిందో మాకు తెలియలేదు అంతా గొడవగా కనబడింది ఇక వరకు నేను పెద్ద పెద్ద జనసమూహాలను చాలా చూశాను కాని యింత బ్రహ్మాండమైన జనసందోహాన్ని ఎక్కడా చూడలేదు అక్కడ ప్రజానీకం వలె కనబడింది అన్నట్లున్న ఈ సన్నివేశం బహుశా దాదాపు 40 లక్షల మంది అక్కడ వుండి వుంటారు

"జనవరి 19 వ తేదీన నేను కల్యాణి నుంచి తిరిగి వెళ్తున్నప్పుడు మాకుగా, యిక్కడ జరిగిన యేర్పాట్లన్నీ తృప్తికరంగానే వున్నాయి కాని ఈ బందోబస్తు చివరకీ విధంగా పరిణమించడం దురదృష్టం.

"ఇక, భవిష్యత్తు విషయం ఆలోచిస్తున్నాను కుంభమేళా అనేది వేలాది సంవత్సరాల పాటు జరుగుతూనే వుంటుంది. అందువల్ల యికముందు యిటువంటి సందర్భాలలో యిట్టి దుస్సంఘటనలు జరగకుండా నివారించడమేలాగా అనే విషయమై ప్రభుత్వ పలుగువారు పరిశీలించి సరిపోయినది తీసుకోవాలి. ఇంతమంది జనం చేరినా, వ్యాధులు తలెత్తకుండా, కాపుదారికి చర్యలు తీసుకోబడడం గొప్ప విషయం ఇక ముందు నిరోధించడం కూడా అవసరం

"ఏమైనా ఇంత జనం చేరినప్పుడు ఊరేగింపులలో ఏనుగులు, కార్లు వుండకూడదు కాదు, నాగసాధువులు పల్లకీలలో మాత్రం ఎక్కి ఊరేగి వచ్చేవారు."

మంత్రుల జీతాల బిల్లుపై హైకోర్టు దావా

దాఖలు చేసుకోడానికి కోర్టువారి నిర్ణయం

మద్రాసు, ఫిబ్రవరి 4—ఆంధ్ర మంత్రుల జీతాల చట్టం క్రమమైనది కాదని శ్రీ పల్లల మరి వెంకటేశ్వర్లుగారు మద్రాసు హైకోర్టులో తెచ్చిన "రిట్" ను దాఖలు అడ్మిట్ చేసుకుంటూ జస్టిస్ బాలకృష్ణ అయ్యర్ నేడు ఈ తీర్పును జారీచేశారు

అయితే, మంత్రులు రూ. 500 మించిన జీతం తీసుకోకుండా తాత్కాలికంగా స్టే ఆర్డరును ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు

అసెంబ్లీ సభ్యుడు శ్రీ కాటగడ్డ రాజగోపాలరావుగారు కూడా నేడు దాఖలు చేసిన ఇలాంటి మరో "రిట్" ను కూడా న్యాయమూర్తి దాఖలు చేసుకొని, నాలుగు వారాల వ్యవధితో రిస్పాండెంటులకు నోటీసు జారీచేయమని ఈ తీర్పును జారీ చేశారు

తాత్కాలికంగా స్టే ఆర్డరు ఇవ్వడానికి కోర్టువారు నిరాకరిస్తున్నందున ఆర్జీలపై విచారణ త్వరితంగా పూర్తి చేయాలని ఆర్జీదారుల అడ్వొకేటు శ్రీ మోహన కుమారమంగళం న్యాయమూర్తిని కోరగా, ఈ అర్జీలపై డివిజన్ బెంచి విచారణ జరగవలసి వున్నదని, అందుకు ప్రధాన న్యాయమూర్తి నుంచి ఆఫీసువారు తగిన ఆదేశాలను పొందవలసి వుంటుందని న్యాయమూర్తి శ్రీ బాలకృష్ణ అయ్యర్ అన్నారు.

సంస్కృత పండితుల ప్రతిపత్తి

ఇతర భాషలవారితో సమానం చేయడానికి

ఆంధ్ర ప్రభుత్వం యోచన

కర్నూలు ఫిబ్రవరి 4— సంస్కృత పండితులకు, కాలేజీలలోని ఇతర భాషల ప్రొఫెసర్లతో సమాన ప్రతిపత్తిని ఇవ్వడాన్ని గురించి ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, దీనిగురించి త్వరలోనే నిర్ణయం జరుగగలదని, యూనివర్శిటీ విద్యాలయాలలో సంస్కృత భాషకు ఆంధ్ర రాష్ట్రంలో సముచిత స్థానం చేకూర్చగలదని ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేడిచ్చట బహిరంగ సభలో చెప్పారు

నిన్న సాయంకాలం స్థానిక సంస్కృత విద్యాదాన సమాజంలో జరిగినసభలో ఆర్థిక మంత్రి ఉపన్యసిస్తూ పై విషయాన్ని తెలియజేశారు ఈ సభకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు సమాజం తరఫున శ్రీ సి. చంద్రశేఖర శర్మగారు మంత్రికి సన్మాన పత్రం సమర్పిస్తూ 1912 లో ఈ సమాజం స్థాపించబడిందని, నాటినుంచి ఏటా 50 మందికి సంస్కృత విద్యాబోధన జరుగుతున్నదని వివరించారు. ఈ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి విద్యామంత్రితో సంప్రతించగలనని మంత్రి శ్రీ విశ్వనాథంగారు వాగ్దానం చేశారు కూడా

పాఠశాల విద్యార్థులు సంస్కృతంలో జరిపిన సంభాషణను మంత్రి చాలా మెచ్చుకున్నారు

ఈ సందర్భంలోనే శ్రీ దువ్వూరి విశ్వనాథం, శ్రీ యం. రామబ్రహ్మం, శ్రీ జి. కె. శ్రీగిరిరావు, శ్రీ జి. నారాయణరావు గార్లు కూడా ఉపన్యసిస్తూ, సంస్కృత భాషా పునరుద్ధరణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ ఏడాది పరీక్షలలో గెలుపొందిన వారికి విజయవాడ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ టి వి యస్ చలపతిరావుగారు బహుమతులు అందిచేశారు ... [illegible] ... ప్రార్థనతో సభ ముగిసింది.

యుద్ధం పట్ల వియత్‌నమీస్ విముఖత్వం

ఐసెన్‌హోవర్ విమర్శపై వైట్ హౌస్ స్పష్టీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 3—ఇండోచైనాలో కమ్యూనిస్టులతో యుద్ధం చేస్తున్న వారిలో ఉత్సాహం కొరవడిందంటూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటనను స్పష్టీకరిస్తూ వైట్ హౌస్ నేడు ఒక ప్రకటన చేసింది

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ వియత్‌నామీస్ స్వాతంత్ర్యాన్నే కోరితే కమ్యూనిస్టులతో పోరాడి దానిని సంపాదించుకోవచ్చునని, అయితే వారికి అంత ఉత్సాహం లేనట్లు నిదర్శనలు కానవస్తున్నవని అన్నారు.

కమ్యూనిస్టులతో పోరాట సుముఖులుగా వారు అనేకులు ఇండోచైనాలో వున్నారనే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటన సూచిస్తుందని, వియత్‌నామ్, లావోస్, కంబోడియా రాజ్యాలను గురించి గాని, వాటి నాయకత్వాన్ని గురించి గాని ఏ అపవాదాన్ని సూచించదని వైట్ హౌస్ తన ప్రకటనలో పేర్కొన్నది.

జిల్లా బోర్డుల స్పెషల్ ఆఫీసర్లు

పదవీకాలం పొడిగింపు

కర్నూలు, ఫిబ్రవరి 4—ఇప్పటికు జిల్లా బోర్డులకు అధిపత్యం వహించుచున్న స్పెషల్ ఆఫీసర్ల గడువు మార్చి 31 వ తేదీతో పూర్తి కానున్నా నాటికి ఆ గడువును పెంచాలని ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించింది నేటి ఉదయం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది వచ్చే అసెంబ్లీ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలాన్ని పొడిగించే బిల్లు ప్రతిపాదించబడగలదు

లంకకు ఇండియా ప్రధాని శుభాకాంక్షలు

కొలంబో ఫిబ్రవరి 4—లంక ఆరవ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ లంక ప్రధాని సర్ జాన్ కొటెలవాలాకు శుభాకాంక్షలు అందజేస్తూ ఈ విధంగా అన్నారు

"ఇండియా ప్రభుత్వం తరఫున ప్రజల తరఫున మాత్రమే గాక స్వయంగా కూడా మీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాన శుభాకాంక్షలను అందజేస్తున్నాను. ప్రపంచ శాంతి సాధనాలాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉభయదేశాలమధ్య సహకార సామరస్యాలు యింకా అధికంగా పెంపొందగలవని మేము ఆశిస్తున్నాము."

క్రికెట్

లక్నో ఫిబ్రవరి 4—ఇండియా, కామన్‌వెల్తు జట్ల క్రికెట్ టెస్టు మ్యాచ్ నేడు (శుక్ర) మొదటి దినం ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లకు 183 పరుగులు చేసింది. ఇండియా డిక్లేర్ చేసింది. వికెట్ కీపర్ (పోర్టో మిదిలి రోజు) ... [illegible] ... 240 పరుగుల చేస్తే పోటీ గెలిచినట్టు అవుతుంది.

బ్రెజిల్ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

లేకు పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు

బ్రిటన్, అమెరికాలపై మోలటాప్ విమర్శ

బెర్లిన్, ఫిబ్రవరి 3—యూరోపియన్ సైన్య నిర్మాణాన్ని బ్రిటన్, అమెరికాలు బలవంతంగా ప్రయత్నం చేస్తున్నాయని సోవియట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటాప్ నేటి సమావేశంలో పాశ్చాత్య రాజ్యాలను విమర్శించారు.

పశ్చిమ జర్మనీ ఆయన ప్రసంగానికి ... [illegible] ... అయ్యారు.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి ప్రసంగించారు. కాని, ఆయన ప్రసంగం వివరాలు ఇంకా తెలియలేదు.

మోలటాఫ్‌తో సమావేశానికి ముందు పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు ముగ్గురు సమావేశం జరిపారు.

ఈజిప్టు సామ్రాజ్యానికి ప్రధాని చర్చిల్ ప్రశంస

లండన్, ఫిబ్రవరి 3—ఈజిప్ట్ సంప్రదింపులు ఆశాజనకంగా జరుగుతున్నవని బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ నేడు కామన్సుసభలో ఒక ప్రశ్నకు జవాబుగా ప్రకటించారు

ఈజిప్ట్ వ్యవహారాల విషయంలో విదేశాంగ మంత్రి ఈడెన్ ఎంతో సామర్థ్యం చూపిస్తున్నారని ... [illegible] ... అయితే ఈ గొప్ప ఆశాజనకంగా ఉన్నది. అందువల్ల వివరాలను గురించి ఇప్పుడే వ్యాఖ్యానించడం సమంజసం కాదని మిస్టర్ చర్చిల్ అన్నారు



సరస్వతీ గాన సభ - అర్ధ శతాబ్ది అపూర్వ సేవ

[సంగీతం విషయలాలసకు దారితీస్తుంది కనక ఆర్యులు దానిని గౌణంగా చూశారు; కాని నాదోపాసనగా పరిణమింపజేస్తే అది సార్థకమేనని నిర్ధారించినారు. ఆదినుంచీ ఆంధ్రమహాగాయకులీ సంప్రదాయాన్నే పుణికి పుచ్చుకొని సంగీతాన్ని బ్రహ్మవిద్యగా ఉపాసించారు. కృష్ణమాచార్యుడు, అన్నమాచార్యుడు, పురందరదాసు, రామామాత్యుడు, క్షేత్రయ్య, త్యాగయ్య మున్నగు ఆంధ్ర మహాపురుషులు భక్తిరసోద్దీపకమైన అనేక కీర్తనలను, పదాలను రచించడమే కాక, అదివరకు లేని అసంఖ్యాక రాగాలకు వొరవడి దిద్ది, భారతీయ గానకళకే సమృద్ధిని సంతరించారు

ఇట్టి మహోజ్జ్వల గత చరిత్ర గల ఆంధ్రజాతి ఆత్మవిస్మృతి చెంది, పర్యుత్సుకమైవున్న తరుణంలో, ఏబదేళ్ళనాడు కాకినాడ గానకళా సభ అవతరించి, నవ్యరాగోదయానికి వైతాళికులను సమర్పించింది.

సంగీత రసార్ణవాన్ని వారు మథించగా వచ్చిన పీయూషాన్ని పంచి పెడుతూ ఏబదేళ్ళు సతతం సాగించిన ఈ గానసభ నేటినుంచి పది రోజులపాటు స్వర్ణోత్సవం జరుపుకొంటున్న ఈ సందర్భంలో ఈ ప్రత్యేక వ్యాసావళి ఆంధ్రావళికి అర్పిస్తున్నందుకు హర్షిస్తున్నాము—ఎడిటర్]

దివాన్ బహద్దర్ శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణ మూర్తి నాయుడు పేరు ఎరుగని ఆంధ్రుడుండరు ఆంధ్రులే కాదు; దక్షిణ దేశ సంగీత విద్యా చరిత్రలో నాయుడుగారి పేరు ప్రసిద్ధి కెక్కింది. సత్కులప్రసూతి నిరసంపదలు, విద్యా వినయములు, సరసత్వ ఔదార్యాలు మున్నగు సద్గుణములెల్ల వారిని వరించినవి.

కాకినాడకు గౌరవం తెచ్చిన మరొక మహాపురుషుడు, పోలవరం జమీందారు శ్రీ కొచ్చెర్లకోట రామచంద్ర వెంకట కృష్ణారావుబహద్దరు సంస్కృతాంధ్ర ఆంగ్ల భాషలలో అసమానపాండిత్యం, ఆ పాండిత్యానికి దగిన రసజ్ఞత, ఆ రసజ్ఞతకు దగిన యీవి. ఈ సలక్షణములకెల్ల శ్రీకృష్ణరావు బహద్దరుగారు కుదురు. వారు శ్రీ తిరుపతి కవుల బుద్ధ చరిత కృతి పతులు కావడమే గాక స్వయం గ్రంథకర్తలు, సరస్వతీ పత్రికా ముఖంగా ఎన్నో అముద్రిత గ్రంథాలను ప్రచురించి కర్తలు, వారు నిరంతర విద్యావ్యసనులనుటకు వారు సంపాదించి, చదివి, కాకినాడ పౌరుల కొసగిన సకల విద్యానిధానమైన వారి గ్రంథ భాండారమే సాక్షి. సంగీత సాహిత్యాల కా మహనీయుడు పట్టుకొమ్మ. ఆనాటి గవర్నర్ సభలో సభ్యులై వారెన్నో ప్రజోపయోగ కార్యాలు జరిపారు.

కీర్తిశేషులు దివాన్ బహదూర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణ మూర్తి నాయుడుగారు

దివాన్ బహద్దరు నాయుడు, కృష్ణరావు బహద్దరు జమీందారు ఈసత్పురుషు లిరువురు చేసిన కృషి ఫలితమే సరస్వతీ గాన సభ. ఆ కాలమున తెలుగునాట సంగీత విద్యకు నామరూపములు లేవనియే చెప్పవచ్చును. ఒక్క విజయనగరములో తప్ప ఇతరత్ర సంగీత గోష్ఠులుగాని, వానిపట్ల ఆదరంగాని లేని రోజులవి. పిఠాపురం సంస్థానంలోను, బందరులోను ఒక రిద్దరు ప్రసిద్ధ గాయకు లున్నా, వారు మూసిన ముత్యాలవలె వుండేవారు. సంగీత సభల గొడవ ఏ రాజాస్థానములలోనో ఒకింతుకవున్నా ప్రజా సముదాయంలో, పల్లెలలో, పట్టణాలలోగూడ గానకళాభిరుచి మృగ్యంగా వుండేది



ఆంధ్ర గాయక మహాసభకు అధ్యక్షత వహిస్తున్న శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు

ఈ స్థితిలో దక్షిణదేశమందలి సంగీత సభలను, గాన విద్యా ప్రదర్శనాలను వింటూ వచ్చిన నాయుడుగారు, జమీందారుగారు ఆలోచించి 1904 కాకినాడలో సరస్వతీ గాన సభను నెలకొల్పారు. అప్పటి కింకా మద్రాసు మ్యూజిక్ అకాడమీ అవతరింపలేదంటే ఆ ఇరువురి సంగీత రసజ్ఞత, దూరదృష్టి ఎంతటిదో యోచింపవచ్చును. సేవ మేళా, తరంగ భజనలు తప్ప ఇతరం ఎరుగక, ఆంగ్ల విద్యామోహంలో పడి కొట్టుకుపోతున్న ఆంధ్రజాతికి సంగీత కళాభిరుచిని కలిగించడానికి ఆనాడు వారు చేసిన ఈ యత్నం ఆంధ్రజాతి కంతటికీ స్మరణీయమని చెప్పవచ్చును.

దక్షిణ భారతంలో వున్న అతిప్రాచీన సంస్థలు మూడింటిలో ఇది ఒకటి. సరస్వతీ తియసాల్ సభ—తిరువయ్యారు, గాయన సమాజం—బెంగుళూరు—ఇవి తక్కిన రెండు. చెన్నపురిలో అతిప్రాచీన సంస్థ అయిన జగన్నాథ భక్త సభ కూడా సరస్వతీ గానసభకు తర్వాతిదే

కీర్తిశేషులు శ్రీయుతులు పుష్పవనం, కోనేరి రాజపురం వైణిక శ్రీనివాస అయ్యంగార్, వైణిక[illegible], బిడారం కృష్ణప్ప, బి రాచప్ప, గోవిందస్వామి పిళ్ళే, దక్షిణామూర్తి పిళ్ళే, అళగనంబి, పొరుపల్లి రామకృష్ణయ్య, నారాయణఖాన్, సంగమేశ్వర శాస్త్రి, వీణ వెంకటరమణదాస్, ధన్యం, కోయంబత్తూరు తాయి, బెంగుళూరు నాగరత్నం, వసంత కోకిలం గార్లు ఈ గాన సభలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి సన్మానం పొందారు

ఈ సంస్థ గౌరవించిన నేటి మరికొందరు గాయక శిరోమణులు వీరు.—శ్రీయుతులు సంగీతజ్ఞులు ఎం. ఎస్. సుబ్బులక్ష్మి, డి. కె. పట్టమ్మాళ్, వసుంధర, బాలసరస్వతి (శ్రీమతి వీణ ధనమ్మాళ్ మనుమరాలు), ఎం. ఎల్. వసంతకుమారి, టి. సూర్యకుమారి, కుమారి కమల, జి కాళల్య గార్లు శ్రీయుతులు జి. ఎన్. బి, అరియక్కుడి, ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్, మహారాజపురం, చెంబై, చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్ళే, రాజమాణిక్యం పిళ్ళే, రాజరత్నం పిళ్ళే, పల్లడం సంజీవరావు, ఫ్లూట్ మహాలింగం, పాపా వెంకటరామయ్యర్, చౌడయ్య, పళని సుబ్రహ్మణ్య పిళ్ళే, పాల్ఘాట్ మణి, ద్వారం వెంకటస్వామినాయుడు, హరి నాగభూషణం, క్రోవి సత్యనారాయణ, కోలంక వెంకటరాజు. మున్నగువారు

1927 లో అఖిల భారత సంగీత మహాసభ కీర్తిశేషులు శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారి అధ్యక్షతన జరిగింది. దాని ఫలితంగా మద్రాసు మ్యూజిక్ అకాడమీ నెలకొన్నది

అది మొదలు ఏటేటా దేవీ నవరాత్రులలో సరస్వతీ గానసభ సంగీతోత్సవాలను జరపసాగింది. దక్షిణదేశమందలి సంగీత విద్వాంసులను రావించి, వారిచే సంగీత సభలు చేయిస్తూ, ఆంధ్ర దేశమందు పొనుగు పడివున్న గాయకులను రావించి సత్కరిస్తూ, సంగీత విద్యలో ఆదరం, అభిమానం అభిరుచిని ఆంధ్రులకు కలిగించిన పుణ్యం ప్రధానంగా సరస్వతీ గానసభదే. పెమ్మట క్రమంగా ఒక్కొక్క పట్టణమందే గానసభలు తలయెత్తి, వారిరువురు నాటిన సంగీత విద్యాంకురం దేశమంతటా విస్తరించినది

సరస్వతీ గానసభ ప్రారంభదశలోనే మహోదారులైన పిఠాపురం, కిర్లంపూడి జమీందారులు కూడా దానిపోషణ భారాన్ని కొంతవహించి, పుణ్యం గట్టుకొన్నారు. గానసభ పుట్టినది మొదలు 45 ఏండ్లు 1949 వరకు శ్రీ నాయుడుగారే దాని కధిపతులుగావుండి, సర్వవిధాలా దానిని వృద్ధికి తెచ్చారు. 1949లో ఆ మహనీయుడు అస్తమించారు. అపుడు కాకినాడ పౌరులు గానసభా భారం తాము గైకొని 1950 నవంబర్ లో సరస్వతీ గానసభను సొసైటీస్ ఆక్టు ప్రకారం రిజిస్టరుచేసి దానికి స్థిమితం చేకూర్చారు.

సభోద్దేశాలు

1. గాన, నృత్య శాస్త్రాలను, కళలను, నాటకాది లలితకళలను ప్రోత్సహించడం,
2 ఏటేట సంగీత నాట్య ప్రదర్శనాలు, సభలు జరిపించడం.
3 కృతిహస్తులచే కళాప్రదర్శనం చేయిస్తూ, కళాపోషకులను ఆదరిస్తూ, విద్వాంసులను, కవులను, నాటకకర్తలను సన్మానించడం
4 సంగీత నాట్యాది లక్షణచర్చలు, లక్ష్యప్రదర్శనాలు జరిపించడం
5 బహుమతులు, విద్యార్థిభృతులు ఇచ్చి సంగీత నాట్య శాస్త్రాధ్యయాన్ని, కళాసంపదను ప్రోత్సహించడం.
6. సంగీత నాట్యకళాశాలలను స్థాపించడం.
7 పరీక్షలుజరిపి డిప్లొమాలు, సర్టిఫికెట్లు ఇవ్వడం, విద్వాంసులను సన్మానించడం.
8. లలితకళలను శాస్త్రీయంగా నేర్పే ఇతర కళాశాలలతో సహకరించడం.

డాక్టర్ లక్కరాజు సుబ్బారావు గారు (ప్రస్తుత అధ్యక్షులు)

9 సంగీతశాలా నిర్మాణం.
10. సజాతీయ సంస్థల నిర్మాణాన్ని ప్రోత్సహించి, వానిని అనుబంధం (అఫిలియేటు) చేసుకోవడం.
11. ఈ ఉద్దేశపరిపూర్తికి కావలసిన ఇతర కార్యాలందు ప్రవర్తించడం

దీనినిబట్టి సరస్వతీ గానసభ ఉదారాశయాలతో, దృఢమైన మూలస్తంభాలపై నిర్మితమైనదని స్పష్టమౌతుంది. పురాతనమైన ఈ సంస్థ ఈపరికే దక్షిణదేశమంతట గౌరవమార్జించుకొన్నది. సరస్వతీ గానసభలో పాడి, మెప్పుపొందడం గాయకులకు తమకు గౌరవావహంగా ఎంచుకొంటారు. నవరాత్రి సంగీతోత్సవాలేగాక ఇటీవల ఈ సభ మధ్యమధ్యగూడ ఎన్నో ప్రదర్శనాలు ఏర్పాటుచేస్తూ, ప్రజల ఆదరం మూరగొంటున్నది. ప్రాతీయభేదాలను పాక్షికత్వాన్ని ఈ సభ మొదటినుంచి ఎరుగదు. మద్రాసులో జరిగిన ఆల్ ఇండియా మ్యూజిక్ కాన్ఫరెన్సుకు శ్రీ కొమ్మిరెడ్డి నాయుడుగారు అధ్యక్షులు కావడమే సరస్వతీ గానసభకు దేశంలోవున్న ప్రశస్తికి సాక్షి

ఈ సభ సొసైటీగా రిజిస్టరైన పిమ్మట ఇప్పటికి 16,000 రూపాయలు మూలధనం ఏర్పడినది. 300 మంది స్త్రీ పురుషులు సభ్యులు. శ్రీ ద్వారం నాయుడుగారు, తిరువాన్కూర్ ఆస్థాన విద్వాన్ శ్రీ జి. ఎన్. బి, శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి దీనిలో జీవిత గౌరవ సభ్యులు.

ప్రస్తుత సభాధ్యక్షులు శ్రీ లక్కరాజు సుబ్బారావుగారు ఉపాధ్యక్షులు. శ్రీ కె. శ్రీరామ నరసింగరావుగారు. కార్యదర్శి, కోశాధ్యక్షుడు శ్రీ ఎం. వి. శాస్త్రిగారు. జాయింటు సెక్రటరీ శ్రీ సి. యస్. శ్రీనివాసరావు గారు.

మద్రాసు మ్యూజిక్ అకాడమీవంటి కేంద్ర సంస్థ ఒకటి ఆంధ్రదేశాని కావశ్యకమని వేరుగా చెప్పనక్కరలేదు. దేశంలోని వివిధ సంస్థల సహకారంతో సరస్వతి గాన సభ అట్టి కేంద్ర సంస్థగా రూపొందుటకు అర్హమైనదని చెప్పవచ్చు. సంగీత నాట్యాదులలో ఆంధ్రులు బహుముఖంగా పలుతావుల చేస్తున్న కృషికంతటికి ఏకరూప మొసగగల కేంద్ర సంస్థను సరస్వతీ గానసభ ఈ స్వర్ణోత్సవ శుభావసరంలో నిర్మింపగలదని, ఆంధ్ర గాయకలోకం, ఆంధ్ర సంగీతసభలు ఈవిషయంలో ప్రాలుమాలక తమ కేంద్ర సంగీత సంస్థను నిర్మించుకొనడానికి కృషి చేయాలి

శ్రీ సరస్వతీ గానసభ స్వర్ణోత్సవం జరుగుతున్న "లక్ష్మీశభవనం"

'నా కీర్తి ఈ మహాసంస్థదే'

సరస్వతీ గాన సభకు శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు జోహార్లు

కాకినాడలో సరస్వతీ గానసభకు స్వర్ణోత్సవం జరుగుతుందంటే నా కెంతో ఆనందంగా ఉన్నది. ఈ సభంటే నాకు కృతజ్ఞతా భావమే కాకుండా చాలా గౌరవం కూడా. నా గౌరవాభిమానాలకు తగినంతటి కారణం ఉన్నది. గనుకనే నాకీ సభ స్వర్ణోత్సవాలంటే ఎక్కువ ప్రీతి

గానసభలు మన ఆంధ్ర దేశంలో ఎన్నో చోట్ల నిర్వహింపబడినాయి. వాట్లలో [illegible] నిర్వహింపబడినవి, పేరు తెమ్మన్న సభలుకూడా లేకపోలేదు. దాదాపు

శ్రీ

ద్వారం వెంకట స్వామి నాయుడు

వాటన్నింటిలో నా వాద్య గానాన్ని వినిపించే అవకాశాలు లభించినందుకు నాకు సంతోషమేకూడా. ఐతే అగ్రశ్రేణ్యంగా పేరుప్రఖ్యాతులు నిలబెట్టుకున్న ప్రప్రథమ గౌరవం మన సరస్వతీ గానసభకే దక్కింది!

అయితే, ఈ గౌరవం కేవలం కాలదైర్ఘ్యం చేత మాత్రమే వచ్చినటువంటిది గాదు. ఈ సభ చరిత్ర అమోఘమైనది. సంగీతంలో దిగ్దంతుల్లాంటి మహా విద్వాంసులు ఈ సభకువిచ్చేసి, వారిదివ్య గానంతో పునీతం చేశారు. ఈ సభలలో పాల్గొనని సంగీత ప్రకాండులు దాదాపు లేరనే చెప్పవచ్చు. శ్రీయుతులు కోనేరిరాజపురం మహావైద్యనాథయ్యర్, పుష్పవనం అనంతరామ భాగవతారు, రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్ నయనాపిళ్ళె, నారాయణదాసు, శరభశాస్త్రి రమణదాసు, సంగమేశ్వరశాస్త్రి, ధనమ్మాళ్, తిరుకోడికావల్ కృష్ణయ్యర్, గోవిందస్వామిపిళ్ళె, మాముండియా పిళ్ళె, దక్షిణామూర్తిపిళ్ళె, అళగనంబి పిళ్ళె మొదలైన పవిత్రమైన పేర్లు వినబడ్డాయి. ఈ సభకి ప్రత్యేక గౌరవ ప్రతిష్ఠల్ని ప్రసాదించిన వాళ్ళలో ఈనాడు మహావిద్వాంసులుగా పేరు సంపాదించుకున్న వారందరూ ఈ సభలో



శ్రీ కె. ఎస్. నరసింగరావు నాయుడుగారు (ప్రస్తుత ఉపాధ్యక్షులు)

పాల్గొన్నవారే. ఇటువంటి మహత్తర విద్వత్సంప్రదాయ మేర్పడ్డంవల్ల ఈ సభలో పాల్గొనే అవకాశం లభించడమే గొప్ప భాగ్యంగా, గౌరవంగా యువక సంగీత కళోపాసకులు, విద్వాంసులందరికీ అనిపించేది అంటే అతిశయోక్తి కాదు.

అలాంటి వాళ్ళలో నేనొకణ్ణి. సంగీత సభలకు హాజరౌతూ నాకు ప్రత్యేకాభిమాన జంత్రమైన వైలన్లో మేరు సమానధీరులైన వారినందర్నీ వింటూ ఏరోజు గ్రహించిన విషయాల్ని అనాడే చిన్న గ్రంథంలో వ్రాసుకుంటూ, వారి వ్రేళ్ళ నడకల్ని, పాట పోకడల్ని మనస్సున స్ఫుటంగా చిత్రించుకుంటూ, నా విద్యని అభివృద్ధి చేసుకున్నాను. ఇలా ఉండగా మొట్టమొదటిసారిగా వీణ కచేరీకి నా వైలన్ ప్రక్కవాద్యం వాయించే అవకాశం లభించింది. అదిలగాయతు వరుసగ నయనాపిళ్లె, సంగమేశ్వరశాస్త్రి మొదలైన పెద్ద విద్వాంసులకు అనేకసార్లు ప్రక్కవాద్యంగా నా వైలన్ ఏర్పాటుచేయడం జరిగింది. ఆ రోజుల్లో కృష్ణయ్యర్, గోవిందస్వామి పిళ్ళెగారలు వైలన్ లో కచేరీలు చేయడంలో అద్భుత సామర్థ్యంగల్గి వుండేవారు. వారి వాద్యకౌశలానికి, గంభీర, మాధుర్యాలకు సాటిలేని కళారాధకులు, విద్వాంసులు అచ్చెరువొందుతూ, ఆనందంలో తన్మయత్వాన్ని పొందేవారు. ముందు చెప్పిన మహనీయులు నా వాద్యాన్ని కూడ విని, నన్నాశీర్వదించే భాగ్యం నాకు కల్గిందని చెప్పుకోడానికి నాకెంతో ఆనందం.



సభ స్థాపకులలో ఒకరైన కీర్తిశేషులు శ్రీ వెంకటకృష్ణారావు బహద్దర్ (పోలవరం జమీందారు)

ఇలా జరుగుతూ ఉండగా ఓ సంవత్సరం ప్రకటించిన కార్యక్రమం ప్రకారం శ్రీ గోవిందస్వామిపిళ్ళె హాజరుకాలేకపోయారు. వారు రాలేకపోతున్నట్టు సభవారికి తెలియపరుస్తూ, నాకు ప్రత్యేకం కచేరీచేసే అవకాశ మివ్వవలసిందనికూడా సూచించారు. తత్ఫలితంగా నాకు ప్రప్రథమంగా ఈ సభలో వేరుగా కచేరీచేసే మహదవకాశం తలవనితలంపుగా లభించి, శ్రోతల యావన్మంది మెప్పు, ఆశీస్సులను పొందినాక నాజీవితంలోతొట్టతొలిగా బ్రహ్మానందాన్ని పొందాను. అది మొదలు, నాకు వేరు కచేరీలు ఎక్కువగా చేసే అభ్యాసం, అవకాశాలు ఎక్కువౌతూ వచ్చాయి. క్రమేపీ విద్వన్మోదం, ప్రజాదరణ ఇతోధికంగా పొందుతూండే భాగ్యం నాకు కల్గింది. ఇదే సభవారు 1923వ సంవత్సరంలో నాకు సువర్ణ ఘంటా కంకణం బహూకరించారు

శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు, శ్రీ పాలఘాట్ మణి అయ్యరు

ఇవన్నీ సభకు నాయందు గల ఆదరాభిమానాలు, నాకు సభయందు గౌరవం పరస్పరం పెంపొందేలా చేశాయి.

ఇక్కడ ఒక్క విషయం చెప్పాలి. చెప్పే దేమిటి—అందరికీ తెలిసిన విషయమే గనుక అనుకోవాలి. ఈ సభ యాజమాన్య మంతా దివాన్ బహదూర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారే నిర్వహించేవారు. వారి పలుకుబడి, వారి రసికత, వారి[illegible] వీటన్నింటి ప్రభావం ఈ సభా నిర్వహణలో కడు సమగ్రతతో వినియోగింపబడేది. సభవారు వారే సభ అనిపించేటట్టుగా, ఒక అవినాభావ సంబంధం ఏర్పడి ఉండేది. ఇన్ని సంవత్సరాలు ఒక సంగీత సభని ఆంధ్రదేశంలో నిరంతరాయంగా నడిపి శాశ్వత ఘనత వారికి దక్కి, సంగీత ప్రచారానికి మన ప్రాంతంలో వారు చేసిన కృషి చరితార్థమే అయింది.

వారి అనంతరం సభా నిర్వహణ దాదాపు అసాధ్యం అనుకునే పరిస్థితిలో యువకులు, అమితోత్సాహవంతులు, విద్యావంతులైనవారు పెద్దల సలహాలను గైకొంటూ, వారి సహకార, సౌజన్యాలతో ఈ గురుతర బాధ్యత వహించడం చాలా హర్షణీయం. ఇప్పటి కార్యనిర్వాహకులు కాలానుగుణంగా కొద్ది మార్పులు చేసుకుంటూ, సభ సత్సంప్రదాయాలు

(మిగతా 4 వ పేజీలో)

1928 లో శ్రీ సరస్వతీ గానసభ రజతోత్సవ సందర్భంలో పాల్గొన్న గాయక శిఖామణులు

1954లో మీ అదృష్టం

12 రాసుల వారికి ఈ ఏడు కలిగే శుభాశుభ ఫలితాలు వివరిస్తూ ప్రొఫెసర్ సత్యప్రకాశ జోషీ గారు రచించిన 72 పేజీల పుస్తకం. 0.12.0. (వి. పి ద్వారా అయితే 1.2.0 అవుతుంది) ప్రపంచ వశీకరణం: 2.0.0. ఉషా సుందరి నవల 1.0.0, కోభరాణి 1.0.0; నలుగురు దొంగలు 0.8.0, రైన్ నదీతీరంలో 0.12.0; భార్యా: భర్త (దాంపత్య విజ్ఞాన శాస్త్రం) 1.0.0, కిశోర్ పబ్లికేషన్స్, 29, గంగాయమ్మన్ కోయిల్ స్ట్రీట్, రాయపేట - మద్రాసు 14.

విజయవాడ. వెంకట్రామా & కో.లో దొరుకును. న్యూస్ ఏజంట్లకు గొప్ప అవకాశం

నిస్సందేహంగా శ్రేష్ఠమైన కొనుగోలు ....



RESA

రేడియో

కొనుగోలుదారుకు జీవితపర్యంతం తృప్తికరంగా పనిచేయును.

"పాపులర్ మోడల్"—5 వి.రు. 198/-

ఏసి, ఏసి/డిసి., డ్రైబ్యాటరీకి ప్రత్యేక మోడల్సు: 12 నెలల గ్యారంటి

ఇతర 5, 6, 7 వాల్వు మోడల్సుగూడ దొరుకును

రిసా కంపెనీ, 20. హాల్సురోడ్డు, కీల్పాక్, మద్రాసు-10.

Phone 55515 Grams ASSEMBLER

డీలర్లు: ఈస్టరన్ ఏజన్సీస్, ప్రకాశం రోడ్డు, విజయవాడ

స్వామి రేడియో హౌస్, బోస్ రోడ్డు, తెనాలి.

ఆంధ్ర, ఔత్తరాహ సంగీతాల ఆదాన ప్రదానాలు ★★

రచన "శ్రీవాత్సవ"

సంగీతం విషయంలో ఉత్తర, దక్షిణ దేశాలు వేరు. భారతదేశానికి అంతకీ సంగీతం ఒకటే! అప్పటిలో భారత దేశానికి ఉన్న పేరు ప్రకారం హిందూ సంగీతమని పిలిచేవారు. సంగీతమని వ్యవహారం ఉండేది. ఆ ప్రకారమే ఉప్పటికి సింధు శబ్దం ప్రాచీన కాలపు అవస్థాభావంలో హస్త హిందు అయినది. కొన్ని రాగాలకి కూడా సింధు భైరవి, సైంధవి అనే పేరులు వచ్చినవి. వేద కాలంనుంచి సంగీతం భారత దేశంలో ఉన్నట్లు, ఉన్నత సంప్రదాయాలు ఏర్పరచినట్లు తార్కాణాలున్నవి. నాలుగు వేదాలలోను సామవేదం గాన సంభరితమే అని అంటారు. ఈ సామగానంలో యావద్భారత దేశంలోను ఆంధ్రదేశ వేద పండితులే సుస్వరంగా పాడగల్గిన వారిలో ప్రఖ్యాతిపొందారు. బౌద్ధ మహాయుగంలో నాగార్జునాచార్యుల ఆధ్వర్యంక్రింద ప్రదర్శించిన కొన్ని సంగీత నాటకములలో ఆంధ్రులు ప్రముఖపాత్ర నిర్వహించినట్లు నిదర్శనాలు చూపవచ్చును.

ఉత్తర దక్షిణ సంప్రదాయాల పరస్పర సంబంధం మనం పరిశీలిద్దాం. అనేక సంగీత గ్రంథాలను వివిధ గ్రంథకర్తలు పేర్కొన్నప్పటికీ ప్రామాణిక గ్రంథం రచించిన వారిలో ప్రప్రథముడు 13 వ శతాబ్దంలోని శారంగదేవుడు. ఇతని 'సంగీత రత్నాకరం' ఈ నాటికీ ప్రమాణగ్రంథమే. దేవగిరిలో యాదవ రాజుల కొలువులో ఉన్న ఈ ప్రామాణికుడు రచించిన విధానంలో-తిన శుద్ధ స్వరాలు ఆరేవి ముఖారి లేక కనకాంగి కర్ణాటక పద్ధతి ప్రకారం మేళకర్త ఆధారంగా తీసుకొన్నది. కర్ణాటక సంప్రదాయానుసారం - శుద్ధ స్వరాల మేళకర్త ఈ రాగంగానే తీసుకొన్నారు రామయ్గా ఉత్తర దేశంలో ఇది శంకరాభరణం బిలావల్ రాగంగా చేసుకొన్నారు అందుకే ఒకే పేరు గల రాగాలు ఈ రెండు పద్ధతులలోను రెండు విధాలుగా పాడే విధానం ఏర్పడింది ఉదాహరణగా సనిస, పదస సదపగరిస అనే సంచారం గల రాగం—కనకాంగి మూలాధారంగా తీసుకొన్న పథకంలో తోడి మేళకర్తలో-కర్ణాటక భూపాలి అయింది. ఇదే రవసుప్తి లేక రేసుప్తి అని మనవారంటారు ఇదే హిందూస్తానీ పద్ధతి ప్రకారం బిలావల్ శుద్ధ స్వరాల మేళకర్తగా తీసుకొన్న పథకంలో భూపాలి అయింది దీనికే మన పూర్వ సంగీత గ్రంథాలలో రేసుప్తి అని పిలిచేవారు. ఇప్పుడు మోహనం అంటున్నారు. ఈలాగ ఎన్నైనా ఉదాహరణలు చూపించవచ్చును.

గోపాలుని సంప్రదాయం

14, 15 శతాబ్దాలలో హిందూస్తానీ సంగీతం బాగా వికాసం పొందింది. అమీర్ ఖుస్రూ 1295-1316) ప్రసిద్ధ గాయకుడు. అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలంలో అతని ఆస్థానాన్ని, అతని తర్వాతి సుల్తాన్ ఆస్థానాన్ని అలంకరించినవాడు ఈతడే. కవాలీ పద్ధతి గానం ప్రారంభం చేశాడని, దేశమంతటా వ్యాపకంలో ఉన్న అనేక రకాల వీణలను చూచి సితార్ అనే వీణను కనిపెట్టాడని చెబుతారు. ఈతని కాలంలో లక్షణకర్త అయిన గోపాల నాయకుని గురించి ఒక కథ ప్రచారంలో ఉన్నది.

విజయనగర రాజుల కొలువులో ఉన్న గోపాలనాయకుడు సుల్తాను పిలుపువల్ల ఢిల్లీ వెళ్ళి తాను కనిపెట్టిన కొన్ని అపూర్వ రాగాలు పాడి వినిపించాడు సుల్తానువద్ద అమీర్ ఖుస్రూ ఛద్మ వేషంలో ఉండి ఆ రాగాలు విని తానుకూడ ఆ విధంగా పాడి వినిపించాడు. గోపాల నాయకుడికి కొంత తాత్కాలిక పరాజయం అయినప్పటికీ ఇతడు అనేక లక్షణ గీతాలు వ్రాశాడు ఈనాటికి ఆ పాటలే అనేకులు హిందూస్తానీ సంప్రదాయ సిద్ధమైన సంగీత శిక్షలో వాడుకొంటున్నారు.

సంగీతంలో తెనుగువారి పైచేయి

ఇంచుమించు ఇదే సమయంలో 12, 13 శతాబ్దాలలో పాల్కురికి సోమనాథుడు రచించిన బసవపురాణం, పండితారాధ్య చరిత్ర గ్రంథాలలో తెనుగు సంగీత ప్రశస్తి ఉన్నది.

కాకతీయుల కాలంలో ప్రతాపరుద్రుని కాలికుడుగా ఉండినట్లున్నాడు. అప్పటికే తెనుగు దేశంలో 108 రాగాలున్నట్లు పేర్కొన్నారు వీటిలో ఎన్నో రాగాలు శారంగదేవుడు, కుతుంటుడు పేర్కొన్న రాగాలతో పోల్చుకోవచ్చు అప్పటికి ఉత్తరాది సంగీత సంప్రదాయ సిద్ధమైన రాగాలు అనేకం ఉన్నవి ఇవ్వైయేడు రకాల వీణల సంగతి కూడా సోమనాథుడు పేర్కొని వాటిని వర్ణించాడు దీనిని బట్టి అంత్రగాత్రములలో ఆ కాలంలో ఆంధ్రదేశం సాధించిన అఖండ ప్రశస్తి ఊహించవచ్చును మరొక తెనుగు కళాకోవిదుడు రెడ్డిరాజులలో కుమారగిరి వసంతరాయలు. సంగీత నాట్యకళా ప్రియుడు. ఆతని కాలంలో నర్తించిన ప్రసిద్ధ నర్తకి లకుమాదేవి తన కవిత్వ ప్రోత్సాహంవల్ల 'వసంతరాజీయం' అనే నాట్యశాస్త్రం వ్రాశాడు.

ఉత్తరదేశాలకు దిగ్విజయయాత్ర చేసి వచ్చిన జాయపసేనాని 'నృత్తరత్నావళి' అనే గ్రంథం వ్రాసినట్లు తెలుస్తుంది. ఆ కాలంలో ఉత్తరదేశాన్ని పాలించిన ముస్లిం పాలకులందరూ దక్షిణాదికివచ్చి, వెలిగోలటి కవి గాయక, నర్తకబృందాలను తీసుకొని పోయి తమ దర్బారుల్లో ఉంచి సంగీత విద్యను ప్రోత్సహించేవారట. అల్లావుద్దీన్ ఖామనీషా, అళ్ళయి చక్రవర్తి, మాలిక్ కాఫర్ మున్నగువారు తెనుగు దేశంనుంచి ప్రసిద్ధ సంగీత విద్వాంసులను తీసుకొని తమ దర్బారులలో నిలిపి పోషించారు అటు వంగ దేశంలోను, మగధ దేశంలోను వైష్ణవ సంప్రదాయం ప్రాబల్యంలోకి వచ్చింది. ముఖ్యంగా చైతన్య మహాప్రభువు కీర్తించిన కీర్తనలు. సంకీర్తనలు సమస్త ప్రజానీకం గానం చేసే గాధ అప్పుడే గోష్ఠి ప్రబంధము. రాసలీల. కీర్తన మున్నగు సంగీత గోష్ఠులు జరిగేవి. చైతన్యునిది అడుగుజాడలను అనుసరించిన అనేక భక్త కవులు చైతన్యునిపై కీర్తనలు పాడారు. విద్యాపతి, చండీదాస్, రాయ్ రామానందుడు మొదలైనవారు భక్తికీర్తనలు రచించి తమ పవిత్ర గానంతో భారతదేశము నంతా పులకితులం గావించారు రాయ్ రామానందుడు చైతన్యునితో కలిసి గోదావరీ తీరము కొవ్వూరువద్ద ఒక కృష్ణమందిరం నిర్మించి అక్కడ నామసంకీర్తనం చేసేవాడు చైతన్య చరితామృతంలో ఉన్నది దీని బట్టి చైతన్య భక్తితత్త్వంలో ఆంధ్రదేశంకూడా ఓలలాడిం దన్నమాట.

ముంగల రాజుల కొలువులలో ముఖ్యంగా అక్బర్ పాదుషా ఆదరణలో సంగీతం చాల అభివృద్ధి పొందింది. ఆ కాలంలో తాన్‌సేన్ రచించిన లక్షణ గీతాలు, కల్పించిన కొత్త రాగాలు దినకాలం ఉత్తర సంగీతంలో నిలిచిపోతాయి. తాన్‌సేన్ గురువు హరిదాసస్వామి సంగీత మాధుర్యం చేత పారమార్థ సాధనం చేసే యమునాతీరాన బృందావనంలో నివసిస్తూవున్న పరమ భాగవతోత్తముడు అతడే తాన్‌సేన్‌కు, బాయిజా బావరాకూ సంగీతం నేర్పించాడు తాన్‌సేన్‌కు శతిసహస్ర శిష్యపరంపర ఉన్నారు వీరు రెండు తెగలుగా చీలిపోయారు రబాబీ కార్లు, బీన్ కార్లు అని బీన్ కార్లలో మహమ్మద్ వజీర్ ఖాన్ ప్రసిద్ధుడు ఇతని ప్రపితామహుడు ముంగల రాజులలో ఆఖరివాడు మహమ్మద్ షా కొలువు చేసిన నబిఖాన్ వంశంవాడు. ఈతని పరంపరలోనివారే ఈనాడు ప్రసిద్ధ సితార్ వాద్యకారులు గాను, వీణా విద్వాంసులుగాను ప్రసిద్ధిపొందారు.

మేళకర్తలను తీసుకున్న విధానం

షాజహాన్ చక్రవర్తి కొలువుకి వెళ్ళి సన్మానం పొందిన ప్రసిద్ధ ఆంధ్ర బ్రాహ్మణుడు జగన్నాథ పండితుడికి సంగతి అందరికీ తెలిసిందే ఈతని చక్రవర్తి కవిరాజ బిరుదాంకితుని చేసి, రజిత తులాభారం చేయించారట ఇవేవీ వొల్లక 'అయుతం ఘనీ ము సకీస్యత్తమాస్తాం లవంగీ కురంగీ దృదంగీ కరోతు' అని లవంగిని పెండ్లి చేసుకొన్నాడు. ఈతని కుమారుడు భావభట్టు వ్రాసిన "రాగ తుంజిత" అనే గ్రంథంలో ఉత్తర దేశ రాగాలను ఇవ్వై మేళకర్తలుగా చూపించాడు. ఇతడుకూడా కనకాంగి శుద్ధస్వర మేళకర్తగా తీసుకొన్నాడు అంగా తెలుగు సంప్రదాయమునే నిరూపించాడన్నమాట

బుర్హాన్ ఖాన్ ఆస్థానం అలంకరించిన మరొక దక్షిణాది విద్వాంసుడు పుండరీక విఠల్ "సద్రాగ చంద్రోదయం" అనే గ్రంథంలో ఆరు ప్రధాన రాగాలు పేర్కొన్నాడు అవే రాగరాగ ఉత్తరాది సంగీతంలో పదిప్రధాన రాగాలు అయినవి. అతడు కూడా కనకాంగి రాగాన్నే శుద్ధరాగంగా తీసుకొన్నాడు 1813 లో పాట్నా వాస్తవ్యుడైన ఒక శ్రీమంతుడు, మహమ్మద్ రిజా, "నగ్మత్-ఇ-అసఫీ" అనే గ్రంథం వ్రాసి అంతకుముందు ఉన్న సంగీత పద్ధతులకు ఒక తోవ చూపించాడు ఈనాడు ప్రచారంలో ఉన్న శుద్ధరాగమైన బిలావల్ ప్రాతిపదిగా తీసుకున్న తొలి గ్రంథం ఇదే 18 వ శతాబ్ది అంతంలో జయపూరు కేలం మహారాజా ప్రతాప సింహుని ఆధ్వర్యంక్రింద సంగీత విద్వాంసులు సమావేశమై "సంగీతసారం" అనే గ్రంథం రచించారు ఇందులోకూడా శుద్ధ రాగం బిలావల్ రాగం మీదనే ఆధారపడివున్నది.

ఈలోపు దక్షిణాదిని గోవింద దీక్షితులు, వేంకటమఖి, కలినాథుడు, రామామాత్యుడు మున్నగువారు కేవ సంగీత గ్రంథములు రచించారు. వేంకటమఖి రచించిన 'చతుర్దండి ప్రకాశిక', రామామాత్యుని 'స్వరమేళకళానిధి' లోక ప్రసిద్ధమైనవి తంజావూరు ఆంధ్ర నాయకులు తెనుగు సంగీతానికి అమిత ప్రోత్సాహమిచ్చారు నాటకములు ప్రదర్శింపజేశాయి కవులను గాయకులను ఆదరించారు. వారిలో రఘునాథ నాయకుడు కవి గాయకుడు 'సంగీత సుధ' రచించి ప్రసిద్ధికెక్కాడే ఆతని ఆస్థానంలోనే ఉన్న వేంకటమఖి. ఈ నాటి వీణకు కనిపెట్టాడు. 72 మేళకర్తల రాగ విధిని తొలిసారి ఆవిష్కరించి పెట్టాడు తంజావూరు కేలి నాయకులలో కాకెంతుడు వేంకటమఖి (గ్రంథాన్ని) విపుల వ్యాఖ్యానంతో ప్రకటించి ప్రచారంలోకి తీసుకొని వచ్చాడు.

సుప్రసిద్ధ పదకవి - క్షేత్రయ్య ఈ కాలంలోనే విజయరాఘవ నాయకుని ఆస్థానం అలంకరించాడు క్షేత్రయ్య అప్పటి ప్రచారంలో ఉన్న ఉత్తరదేశ పద కవుల రచనలు చదివి అందు వర్ణించిన మధుర శృంగారమును, రాధాకృష్ణ సమర్పితంగా వర్ణించి ఒక కొత్త సంప్రదాయాన్ని గేయరచనలో ప్రవేశపెట్టాడు. ఈతడే గోలకొండ నవాబు ఆస్థానంలో వాడి ఒక ఉత్తరాది విద్వాంసుని పోటీలో ఓడించినట్లు ఒక పదంలో పేర్కొన్నాడు.

ఉత్తరాదివారి శిష్యరికం

కర్ణాటక సంగీతం అంతటికీ నాయకమణి త్యాగరాజు అదృష్ట వాగ్గేయకారకుడు సంగీత రాగరచన బ్రహ్మగా, మహా యోగిగా ప్రపంచ దక్షిణులో కీర్తిపొందినాయాడు త్యాగరాజు వాణికృతులలో భక్తి తాత్పర్యాలు—కాశీ విశ్వేసం దక్షిణాది నాయకుల ద్వారా దిని ఉత్తర దేశం నుంచి గోకర్ణాకీ అనే గాయకుడు త్యాగరాజువద్ద చిరకాలం ఉండి కొత్త రాగాలు నేర్చుకొని వెళ్ళినట్లు చెప్పుకొంటారు త్యాగరాజస్వామి అంతిరాను కర్ణాటక పద్ధతిలో స్వీకరించక మిగిలిపోయిన ఎన్నో హిందుస్తానీ రాగాలు స్వీకరించి కృతులు రచించారు ఉదాహరణగా పూర్వి, జంఝూటి, సింధుభైరవి, బృందావనసారంగ, యమునాకల్యాణి, కానడ మొదలయిన రాగాలు చూపవచ్చును.

ఎ కారణంచేతనో సంగీతం వాదకం అనేది కొంతమంది ముల్లాలవారు ఉత్తర దేశంలో గుత్తి తీసుకున్నారు ముఖ్యంగా ముస్లిములు అదేదో చెప్పరాని రహస్యం అనేటట్లు గోప్యంగా పెట్టుకొని వచ్చారు ఉత్తరాదిని ప్రసిద్ధులయిన మహమ్మదీయ విద్వాంసులెందరో వాలులు, రాజులూ పోషించేవారు. వారి ఆదరణవల్ల వంశ పారంపర్యంగా కొన్ని 'ఘరానాలు' ఏర్పడి పోయినాయి రామ్‌పూరు, బరోడా మహారాజుల వద్ద ఇలాంటి విద్వాంసులుండే వారు వారు రాజులను సంతోషపెట్టడం కోసం నీచ శృంగార భావాలతో కూడిన పాటలు పాడేవారు. అవి ప్రజలకు అందుబాటులో ఉండేదికాదు ఈ లోపం గుర్తించి పవిత్రమైన సంగీతాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు విష్ణు దిగంబర్ పలుస్కర్ 1901 లో గంధర్వ మహా విద్యాలయం స్థాపించాడు ఇందులో శిక్షణ పొందిన వారే బాలగంధర్వ, పండిట్ కృష్ణారావు వినాయక రావు పట్వర్ధన్, నారాయణరావు వ్యాస్ మొదలగువారు. ఈ విద్యాలయం ప్రభావం తెనుగు దేశం మీద ఎంతయినా ఉన్నది.

మనపై వంగ, హిందూస్తానీ సంగీత ప్రభావం

ఈ సమయంలో హిందుస్తానీ సంగీతాన్ని తన మృదుమధుర కంఠస్వరంతో వెలిగించి, యావత్ భారతాన్ని సమ్మోహనపరచిన మరొక మహనీయ గాయకుడు అబ్దుల్ కరీంఖాన్ సాహెబ్ వీరి ప్రభావం, వీరి శిష్యురాలు హీరాబాయి బరోడేకర్ ప్రభావం తెనుగువారి మీద ఎంతయినా ఉంది. అలాగే బాలగంధర్వ, కృష్ణారావుగార్ల గానం రికార్డుల సంగీతం తెనుగు నాటకాల మీద, గాయకుల మీద పనిచేసింది. తెనుగు దేశంలో కపిలవాయి రామనాథశాస్త్రి జొన్నవిత్తుల శేషగిరిరావు, తుంగల చలపతిరావు మొదలైనవారి వల్ల సంగీతం చిన్నపాటల ద్వారా తెనుగువారికి చేరువయింది. శాస్త్రి ముఖ్యమైన మరాఠీ సంగీతం ఎన్నో పదాలు తెలుపడి, బిలయించుటలలో ఆనాటి గోపాలమూర్తి పాడుకొని అనందించే నాటకపు పాటలుగా తెనుగువారి జీవితంలో కలిసిపోయాయి

ఇలాగే వంగదేశంలో కవీంద్రుడు రవీంద్రుడు దేశమంతా సంగీతాల కలయికతోను, ఉత్తర, దక్షిణ రాగ పద్ధతుల సమ్మేళనంతోను కొన్ని కొత్త ప్రయోగాలు చేశాడు వేలకొలది గీతాలు వ్రాశాడు; స్వరపరచాడు అనే స్వర వితానము, గీతవితానము అనే గ్రంథాలు ఎనిమిదేసి సంపుటాలుగా ఉన్న ఈ గ్రంథాలలో రవీంద్రుని వాగ్గేయ కృతులన్నీ రవీంద్ర సంగీతంగా రూపొందాయి దానితో ఒక తన సంగీతమే సృష్టి అయింది

ఈ రచనల ప్రభావము, ఈ సంగీతము ప్రభావము తెనుగుదేశంలో బ్రహ్మసమాజంవారు పాడుకొనే భజనకీర్తనలలో కొంత కనిపించినప్పటి.— మెంటెండె అయిన తెనుగుదేశంలో అంతగా ఎక్కువ కనపడలేదనే చెప్పాలి రవీంద్రగీతాలను అనువదించే రచనా ప్రయోగాలలోను, గీతావళి లోను, రవీంద్ర సంగీతంలో కొంచెం కొంచెం గోచరిస్తూ ఉంటాయి. ఆంధ్ర మాత్రమే అది నేర్చుకొని అనుసరించ అలదానికి వీలు లేదు

తిలంగ్ రాగం పుట్టుక

ఉత్తర హిందుస్థానంలో, ఆమాట ఇవ ప్రచారం పొందిన మరొక రకం గేయ రచనలు భజన గీతాలు మీరాబాయి, తులసీదాస్, కబీర్, సూరదాస్ మొదలగువారు రచించిన ఈ గీతాలు ఉత్తరదేశంలో అందరూ పాడుకొంటారు. వీరి భావాలు తెనుగు భక్తకవులు, సిద్ధులు రచించిన పాటలలోనూ, తత్వాలలోనూ కనిపిస్తాయి

మన భక్తకవులలో అగణ్యులైన తాళ్ళపాక వారి రచనలు అనేక అపూర్వ రాగములలో ఉన్నవి ఈ రాగముల గురించి, వాటి ఉత్పత్తి గురించి శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ గారు ఈ కీర్తనల పీఠికలో వర్ణిస్తూ అప్పటి వరకు ప్రసిద్ధిలో ఉన్న సంగీత గ్రంథాల సంప్రదాయాలు ఆధారంగా ఈ రాగాలు ఎలాగ వికాసం పొందినదీ వివరించారు ఇది పరిశీలిస్తే ఉత్తరాది సంగీతం మీద తెనుగు సంగీతం చూపిన ప్రభావం గమనించవచ్చు.

తెనుగునాటి ప్రభావం హిందుస్తానీ సంగీతంలో అమితంగా ఉన్నట్లు 'తిలంగ్' అనే రాగాన్ని బట్టి తెలుసుకోవచ్చు తాళ్ళపాకవారు అమితంగా ప్రేమించి బహు రచనలు చేసింది ఈ రాగం లోనే. దీనికి వారిచ్చిన నామధేయం 'సామంతం' అయితే ఇది ఆనవాయితీ మైన మిశ్రరాగ మంటూ తెనుగువారివద్ద ఎరువు తెచ్చుకొన్న రాగమైన కారణంచేత ఈ పేరు వచ్చిందనీమా అని శ్రీ అనంతకృష్ణ శర్మగారే ఒక వ్యాసంలో సూచించారు.

ఉత్తరాది సంగీతానికి, ఆంధ్ర సంగీతానికి కలిగిన ఆదాన ప్రదానాలు వర్ణించ దానికి ఒక గ్రంథమే వ్రాయవలసి వుంటుంది.

పూర్వ చరిత్ర ఎలాగ ఉన్నప్పటికీ ఆధునిక కాలంలో తెనుగువారు అన్ని రకాల సంగీతాలను ఆదరిస్తున్నారు నారాయణరావ్ వ్యాస్, ఓంకార్‌నాథ్, బాలగంధర్వ, ప. ఫయాజ్ ఖాన్, విశ్వాస్ హాస్యకీర్ హెండ అయినవారు తెనుగు దేశంలో సంచారం చేసినప్పుడు వారికి అనపూర్వ గౌరవ మర్యాదలు ఆంధ్రులు చేశారు ఆంధ్రులలో ఎక్కువ మంది హిందూస్తానీ సంగీతాన్ని విద్యాలయాలలోను, ఇతర ప్రాంతాలలోను అభ్యసించారు. బాబిలి శ్రీ సుబ్బరామయ్య, ఆదిశాస్త్రి మొదలయినవారు ఆ దేశం సంగీతాన్ని చేస్తున్నారు. వారు తెచ్చుకొంటున్నారు.

సరస్వతీ గానసభ వ్యవస్థాపక నటయూలతో హిందూస్తానీ సంగీతంలో పేరు పొందినవారిలో ఆస మూడులయిన ఖాన్ సాహెబ్ బడేగులాం అలీఖాన్ గారి కృషి ఏర్పాటు చేయదగినది ఆంధ్రులు ఆ విశాలకృషి వ్యక్తంచేసేందుకు రాగ ప్రసారంలో వ్యాసకల్పనలో చూసుకున్నారు తపిచింది. అక్కన్నవాతీయం చేసుకొన్న ఈ అపూర్వ గానం రసికులు ముఖ్యంగా ఆంధ్రుల ముట బడేగులాం ఖాన్ అంతశా హెబ్ భక్తులు.

త్యాగయ్య

ఆంధ్ర వైణికులు

రచన పార్థసారథి దంపతులు

వైణికులకు, వీణావాద్యమునకు ఆంధ్ర దేశము పెట్టినిపేరు. అందులోను తానం (తానం) వాయించుటలో ఆంధ్ర వైణికులకు ఎవ్వరును సాటిరారు. వీణలలో అపూర్వమైనది ఏకాండ వీణ. ఇది చాల కాలమునుండి ఆంధ్రదేశంలోనే తయారుచేయబడి పెద్ద పెద్ద విద్వాంసులచే వాయించబడుచున్నది ఏకాండ వీణ అనగా దండ, దండి, యాళి. ఈ మూడునూ ఒకే కర్రతో చేయబడి యుండుట సాధారణ వీణలలో కుండ వేరు, దండి వేరు, యాళి వేరుగా నుండి, ఒకదానికొకటి ఒకదంతిపు ముక్కతో చేర్చబడి యుండును కాని, దీని ఏకాండమువలన నాద ఎక్కువగా ఉండును పూర్తిగా ఒకే కర్ర కాబట్టి ఆటువంటి ఎక్కువ ధ్వనికి కారణ మగుచున్నది.

బొబ్బిలి వీణలు చాల ప్రసిద్ధమైనవి ఇటీవల పిఠాపురం, బందరులలో కూడ మంచి వీణలు తయారు చేయుచున్నారు

విజయనగర సంస్థానంలో సురరాయాచార్యుల వారు ఆస్థాన విద్వాంసులుగా ఉండెడివారు వీరు ఘన, నయ, దేశ్యములలో అఖండులు వీరు తానములను, స్వరజతులను, జక్కిణి దరువులను, స్వరపల్లవులను, శబ్దపల్లవులను, గీతములను రచించిరి వీరు వీణయందు షట్కాలములు అంగా ఆరు కాలములు వాయించుటలో అగణ్యులు విజయనగర మహారాజా ఆనంద గజపతి రాజా గారి గౌరవాభిమానముల వల్ల వీరికి ఛత్రచామరాది బిరుదులు లభించినవి వీరికి అపరిమిత సంఖ్యగల శిష్యులుండిరి వీరి కుమారులు సీతారామయ్య గారు తండ్రి వలెనే వీణ వాయించుచుండిరి వీరి కుమారులు సుబ్బరామాచార్యుల వారు తాతగారి వలెనే వీణావాద్యమున కీర్తి గడించిరి వారి కుమారులే వీణ వేంకటరమణయ్య గారు.

శ్రీ లక్ష్మీనారాయణ గారు రుద్ర వీణను అనన్యసామాన్యముగ వాయించుచుండెడి వారు. వీరి తరువాత అట్టి వాయించువారు అరుదై పోయిరి.

శ్రీ దూర్వాసుల సూర్యనారాయణ శాస్త్రులుగారు వీణ యందు పట్టాలను వాయించుటలోను అధిక ప్రజ్ఞ కలవారు. వీణయందు వీరు చేసిన కృషి ఇతరులకు దుస్సాధ్యము. వీరికి సాహిత్యము నందును గొప్ప పాండిత్య ముండేది

శ్రీ పద్మనాభాచార్యులు గారు వీణను శ్రవణసుఖంగాను, రమ్యంగాను వాయించుచుండేవారు.

బొబ్బిలిలో నుండిన శ్రీ నందిగాన వెంకయ్య గారు ఆస్థాన వైణికులు. వీరు మనోహరముగ వీణ వాయించుచుండిరి వీరి శిష్యులును, బావమరిదియు నైన వారు శ్రీ సంగమేశ్వర శాస్త్రి గారు.

శ్రీ వాసా కృష్ణమూర్తి గారు వీణను ఘనక నులతో సాంప్రదాయకముగా, అతి మనోహరముగా వాయించుచుండిరి శ్రీ శేషు శాస్త్రి గారు గొప్ప వైణికులు వీరి తరువాత శ్రీ శేషు చలమయ్య గారు, శ్రీ శేషు భగవానులు గారు వీణను గొప్ప సాంప్రదాయకముగాను, రమ్యముగాను వాయించేవారు శ్రీ పందెంపల్లి సీతారామాచార్యులు గారును, శ్రీ బొబ్బిలి కేశవయ్య గారును ఈ కోవలోని వారే

షట్కాల చక్రవర్తి

శ్రీ క్రోధినామ సంవత్సరంలో మాఘ బహుళ అష్టమి సోమవారం (శుభవారం, 8-2-1866) శ్రీ వేంకటరమణ భాగవతులు జన్మించిరి. తండ్రి దిగ్గుభాగవత రామాచార్యులు. తల్లి శ్రీమతి లక్ష్మీ నరసమ్మ. విజయనగరములవారి కుటుంబము సంగీత విద్వాంసులుగా వెలసిరి. దాసుల వారి తాతగారును, మైసూరు వీణ శేషణ్ణ గారి ముత్తాత గారును అన్నదమ్ములు శ్రీ పచ్చిమిరియం ఆదిఅప్పయ్య గారు కూడ ఈ వంశమునకు చెందినవారే మహారాజా ఆదరాభిమానముల వల్ల విజయనగరం సంగీత లోకములో మిగుల ప్రసిద్ధికెక్కినది.

వైణికావతంసుడు శ్రీ సంగమేశ్వరశాస్త్రి గారు

దాసుగారు పండ్రెండు గంటల సేపు ప్రతిదినం సాధన చేయుచుండిరట మొదటి అభ్యాసములను నారంభ కాలములలో మూడు స్థాయిలలో వాయించేవారట తరువాత ఎన్నో కొత్త పక్కీలలో తానములను సాధన చేసినవారట వారు వీణను వాయించునప్పుడు, ఆ వీణలోనుండి గొప్ప నాదము వచ్చుచుండేదట వారి అపూర్వపు ప్రతిభ చేయుచుండేదట వారి కల్పనా నైపుణ్యం చెప్పనలవికానిదట అని మహాపండితుల అంటులో అందరూ తన్మయులై పోవలసి వచ్చేవారు భైరవి రాగములో "కొలువైయున్నాడే", కాంభోజిరాగంలో "శ్రీ సుబ్రహ్మణ్యాయ నమస్తే" అను కృతులను చెప్పలేనంత వడిగా వాయించేవారట ఎంతద్రుతంగా వాయించినా ఒక్కొక్క స్వరము స్పష్టముగా, శుద్ధముగా వినబడేదట వారు తానం త్రికాలంలో వాయించేటప్పుడు శ్రోతలకు ఆకాశము నుండి కొన్ని వేల రత్నములు క్రిందికి జారిపడి పోతున్నవా—అన్నట్లు ఉండేదట

వారి వీణ సాధకములో చాల చిన్నదిగా ఉండేది అందువల్లనే చాల ఎక్కువ శ్రుతిలో శ్రుతిచేసి వాయించుటకు వీలుగా ఉండేది అందుచేతనే మెలికవేసి సంగీత కంఠపు, తక్కిన వాటికి లావు తీగెలు వాడేవారు. అనపకాయ బుర్ర కూడ చాల పెద్దదిగా ఉండేదట వారు ఏకాండ వీణనే వాయించేవారట. వారి వీణకు మెట్లు నవయువ్వనమైనట్లుమైన యుండేవి కానట మైనపు ముద్దతో ఏర్పాటు చేసి వాలు శ్రేణి ఫింగర్ బోర్డు పాటించుట్కి వీరు, వీణదాలకు ఉపయోగించు నల్లటి కర్ర, బిగించేవారు ఆ ఎరాని కర్రరంగు వచ్చిన మైనము నీలిమందు, మసిలేసి కలిపి ఉడికించిన నల్లటి రంగుగానే ఉండేదట ఈ దాసుగారి పలక వీణ మేళము ఎత్తులో నే బిగించబడి ఉండేదట

ఒక్కొక్క స్వరస్థానము లోనే ఆరు స్వరముల వరకు తంతిని లాగి పలికించే వారట. వారు "శ్రీరామచంద్ర" అను భైరవి గీతము మూడవ స్వరస్థానములో కేలిని ఆపి, పంచమ తంతిపైనను, సారణి తంతి మీదను కలిపి పూర్తిగా గీతమును వాయించిరట వీణలకును. దండిని పలు స్వర తంతిలో ఆనుకుని కొన్ని ప్రయోగములను అతి రమ్యముగా వాయించేవారు వారి వీణలో దంతపురాళ్ళ తెలయొంటి కుండ పరిధి మూడు అంగుళముండేదట ఇప్పటి వీణలలో అది రెండు అంగుళాలు. కుండ ఎక్కువ, కుండ వ్యాసముకూడ నవీనగా ఉండేది సితారు కూడ మంచి పాదంలో ఉండేది

దాసుగారు చక్రబంధ మను కూర్పు వాయించేవారు వీరు "వీణారహస్య ప్రకాశిక" అనుదిన్నదొకటి ముద్రించుటకు 1912లో ప్రకటించుటకు కానలేదు దీనిలో సంస్కృత శ్లోకములును, వాటికి తెలుగు అర్థములను వ్రాయబడి ఉన్నవి. వీణ అభ్యాసముల నన్నింటిని వివరించిన తరువాత బంధ తానములను వివరించియున్నారు. (గుచ్ఛ తానము, తాళబంధము)

క్షేత్రయ్య

ఇరవై రెండవ ఏట వీరి సతీమణి స్వర్గస్థురాలయ్యెను వీరు మరల వివాహమాడలేదు. 1926 లో వీరికి చెవుడు దాపురించెను ఫిబ్రవరి 28-1948 లో సంగీతలోకాన్ని దుఃఖసముద్రములో ముంచి వేసి వీరి స్వర్గము నలంకరించిరి. వీరికి "షట్కాల చక్రవర్తి" అని బిరుదు కలదు.

ఆనంద గజపతి గారును, వీరును చేరి 19 సంవత్సరాల కాలము వీణ వాయించుచుండిరి. వీరు ప్రతినిత్యం సాధన చేయుచుండినట్లుగా మహారాజా కట్టడి చేసియుండిరి ఆయన అవసరములను గమనించుటకొరకు ప్రత్యేక సిబ్బందిని నియమించిరి అందుకై ఒక ప్రత్యేక భవంతి ఏర్పాటు చేయబడెనట ఈయనసాధన చేయునప్పుడు ఆనందగజపతి మహారాజా రహస్యముగ వినుట కొక గదిలోనుండి, విని ఆనందించిరి నాడట ఈయన భవంతి యున్నవీధి ఇప్పటికిని "వీణావారి వీధి" యని పిలవబడుచున్నది.

"వీణ శాస్త్రి" గారు

శ్రీ సంగమేశ్వరశాస్త్రి గారు కూడా గొప్ప వైణికులు. వారు వాయించు పద్ధతి అతి రమ్యంగా ఉండేది వీరు ఒక్కొక్క మెట్టులో కొన్ని స్వరములను పలికించే వారు. ఆ పలుకు స్వరమునకు తగినట్లు కుడి చేతిని త్రిప్పేవారు ఉత్తర హిందూస్తానీ సంగీతమును, కర్ణాటక సంగీతమును సమముగా వాయించేవారు వీరి వాద్య నైపుణ్యం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాకూర్ గారిని మెప్పించి వారితో ఇంగ్లండ్, జర్మనీ లకు రమ్మని కోరగా, ఆ కాలము నసముద్రయానం దోషమని భావించు వారిలో ఒకరగుటచే శాస్త్రి గారు నిరాకరించిరి ఈయన గానసభలలో బహూకరించబడ్డ బంగారు పతకములు ఒక కొయ్యపెట్టె నిండుగ నుండెను. వీరు పిఠాపురం ఆస్థాన విద్వాంసులుగా నుండెడివారు వీరికి "వీణ శాస్త్రి" గారని ప్రఖ్యాతి.

శ్రీ ఎం. బొరుసూరు గారు, తమ్ముడు నాయన నరసింహాచార్యులు గారు గొప్ప వైణికులు. పెద్దాపురం వాస్తవ్యులు ఈ అన్నదమ్ములలో, అన్న గారు గొప్ప గాయకులు, వైణికులు పదాలు పాడుటలో అతి సమర్థులు. అపూర్వరాగాలను ప్రస్తరించి పాడుటలోను, వాయించుటలోను నిపుణులు. చిన్నవారు నరసింహాచార్యులు గారు. గతి, తాళ పల్లవులు అతి సమర్థతతో వాయించేవారు. వీరిద్దరికిని, శ్రీ సంగమేశ్వరశాస్త్రి గారికిని శ్రీ నందిగామ వెంకన్న గారు గురువులని తెలియుచున్నది

వీరందరు ఏకాండ వీణకే ఉపయోగించేవారు. శ్రీ ఈమని అచ్యుత రామశాస్త్రి గారు కూడ గొప్ప వైణికులు. చక్కగా వాయించేవారు వీరి స్వగ్రామం (ద్రాక్షారామం). వీరి కుమారుడు శ్రీ ఈమని శంకరశాస్త్రి గారు, వీరును వీణయందు పాండిత్యమును సంపాదించుకొని యున్నారు.

శ్రీ వల్లూరి చక్రవర్తుల కృష్ణమాచార్యులు గారు గొప్ప వైణికులు. వీరు నిలబెట్టి వాయించు పెద్ద ఏకాండ వీణ ఇప్పటికిని మంచి దశలో కలదు. వీరి కుమారులు శ్రీ వల్లూరి చక్రవర్తుల శ్రీ రామాచార్యుల వారును గొప్ప వైణికులు, మనోహరమైన గాత్ర పాటకులు. వీణను వాయిస్తూ చక్కగా పాడేవారు. వారికి శిష్యులు చాలమంది కలరు. వీరు రాజమహేంద్రవరములో 1905 సంవత్సరంలో "సరస్వతీ సంగీత పాఠశాల" అను పాఠశాలను స్థాపించి, ఆ నగరములో సంగీత బీజమును నాటిరి

సంగీత శాస్త్రానికి, చరిత్రకు గొప్ప సేవ చేసిన శ్రీ టి వి సుబ్బారావు గారు, శ్రీ గుంటూరు వేంకట నారాయణాచార్యులు గారు ఉత్తమ శ్రేణి వైణికులు వీరు స్వరస్థానపద్ధతులను సంస్కృత భావముతో చక్కగా రచించిరి కొన్ని బంధములను కనిపెట్టి కృషి చేసి యున్నారు

"తన సంగీత పథానంతో అప్సరసన్. అనాగరిక జాతిని సయితం సమ్మోహితులు జేసే తన చెప్పు దేశిలలో పుంసుకొని కలదు. పరమార్థంగా నెలను పోలిన వృక్షాలు ఆ దివ్య సంగీతం విని అతని వెంటపడ చూడక ప్రయత్నించాయి అయితే, సిసిలీయా అంతకంటే కూడా మనోహరంగా గానం చేసేంది ఆ దివ్య సంగీతాన్ని ఒక దేవ నర్తకి వినులపడం పుగా విని భూలోకాన్ని నర్తనలు భ్రమించి అక్కడ ప్రత్యేకమైంది" అని డ్రైడెన్ కవి "సాంగ్ ఫర్ సెయింట్ సిసీలియాస్ డే" అనే కావ్యంలో చమత్కరించాడు.

"సంగీతం వింటూవుంటే ఒంటరిగా వున్నప్పటికీ పెక్కుమంది జతగా వున్నట్లు అనిపిస్తుంది"—రాబర్ట్ బ్రౌనింగ్.

(3 వ పేజీ తరువాయి)

మాత్రం విశ్వంగానే ఉంటే తిలంగ్‌తో వున్నందుకు వారభిమానించిరి. అంతే కాదు వారు కేవలం సంగీత ప్రకర్షత ద్వారానే గాయకులు, వైజ్ఞానిక పథుల ద్వారా కూడా ఈ సరళి ఒక 'ఎకాడమీ' చేయాలన్న సంకల్పంతో వున్నారు వీరి సంకల్పం నెరవేతే ఆంధ్ర దేశంలో సంగీతానికి యిప్పట్లో అత్యంత ఆవశ్యకమైనదీ, ప్రజా ఆకాంక్షణీయమైనదీ, గౌరవనీయమైనదీ అయిన స్థానం లభిస్తుందని నా నమ్మకం. ఈ శుద్ధ తమకంలో మన సంగీత కళోపాసకులంతా, సంగీతకళాభిమానులంతా చేయూతనిచ్చి కలిసి ఈ సభను సుస్థిరంగా బలంగా, ఆరోగ్యవంతంగా చేయడానికి దోహదాన్ని స్థాపని ఆశిస్తున్నాను.

నాదస్వరూపుడైన పరమేశ్వరుడు ఈ సభకు మేలు చేయుమని ప్రార్థిస్తున్నాను

బహిరంగ వేలం

మా స్వంత బాధ్యతమీద 5-3-1954 ఉదయం గం. 9 లు లగాయతు వేలం వేయబడును

1. చెవర్ లెట్, భొంబాయి బాడి లైను బస్సు, 1945 మోడల్ 35 సీటరు; 199 అంక్ లిల్ చేస్ పశ్చిమ గోదావరి జిల్లాలో పెంపరకీగా తిరుగుచున్నది.

(2. ఫోర్డు, సిటి వైపు, 1945 మోడల్, 20+10 సీటరు గలది.

(3) ఫోర్డు, 1944 మోడల్ లారీ; మంచి కండిషనులో ఉన్నది. (4) ఒక కండెంచేసిన డాక్టిబస్ యింజను లేకుండా

యింకా బస్సులకు సంబంధించిన యితర చిల్లర సామానులుకూడ వేలం వేయబడును. గనుక కావలసినవారు యీ దిగువ అడ్రసుకు ముందుగా వచ్చి చూచుకొన వచ్చును. పిలువబట్టి నువి, వేలమునకు కూడ యుత్తువబడును.

గంగరాజు మల్లిఖార్జునరావు,
9/197 మేకలవారి వీధి,
పాతిమా క్వార్టర్సు వద్ద, కొత్తపేట,
విజయవాడ - 1.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా కొండముది గ్రామములో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వరస్వామివారి దేవస్థానములో శ్రీ స్వామివారి ఆలయమునకు యీ దిగువ కనపరచిన పనులు యెస్టిమేటు చేయబడెను.

వివరములు:

	రూ.	అ.	పై.
1. కడపరాళ్ళు ఆలయం చుట్టూ పరచుటకు.	1,339	0	0
2. శ్రీ స్వామివారి అమ్మవారి ఆలయ గోపురములకు గర్భాలయములకు సిమెంటు ప్లాస్టరింగు చేయుటకు.	993	0	0
3. ధ్వజము ముందు మెరక వేయుటకు.	133	0	0
4. కొయ్య తలుపులకు దూలములకు కిడ్డీలకు రంగు వేయుటకు.	95	0	0
మొత్తం	2,565	0	0

సదరు ఆలయములకు ఎస్టిమేట్లు తయారుచేయబడిన వస్తు వాహనముల వివరములు.

1. శ్రీ స్వామివారి త్రిపీఠం	180.0.0
2. శ్రీ పార్వతీ వర్ధనీ అమ్మవారి త్రిపీఠము	180.0.0
3. స్వామివారి మకర తోరణము.	135.0.0
4. దీపపు గోలెము	120.0.0
5. క్షేత్ర పీఠము (స్వామివారి)	144.0.0
6. స్వామివారి దీపపు స్తంభములు 2.	70.0.0
7. పార్వతీ వర్ధనీ అమ్మవారి దీపపు స్తంభములు-2	44.0.0
8. పార్వతీ వర్ధనీ అమ్మవారి కిన్నెలు, కిరుబొమ్మలు బొట్టు	139.2.0
9. స్వామివారి బొట్టు.	35.0.0
మొత్తం	1048.2.0

సదరు పనులు చేయుటకు గాను సీలు చేసిన టెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచే కొండముది గ్రామములో దేవస్థానమునందు 15-2-54 తేదీ సాయంత్రము 4 గంటలకు తీసుకోబడును. 100 కి 5% యొక్క డిపాజిటు చెల్లించవలెను టెండర్లు పుచ్చుకోబడవు మిగత వివరములు ఆఫీసునందు తెలుసుకొనవలెను.

కొండముది,) యింగి శెటి సుబ్బారావు,
2-2-54) మేనేజింగు ట్రస్టీ.

ఈ ఆధునిక ఔషధముతో
శిశువుయొక్క జలుబులను త్వరితముగా నివారించుడు!

ఆధునిక పద్ధతితో విక్స్ వేపోరబ్ వాడి, ఇప్పుడు మీరు జలుబులను త్వరితముగాను, క్షేమముగాను నివారించ వచ్చును ఆహ్లాదకరమగు ఈ అయింటుమెంటు అగత్ ద్రబ్యారి గాంచినది, ఎందువలననగా ఇది తక్షణమే జలుబులను నశ్యపరచుటకు 2 విధములుగా పనిచేయును. పడుకునేపుడు శిశువుయొక్క రొమ్ము మీదను, గొంతు మీదను, వీపు మీదను విక్స్ వేపోరబ్‌ను కొంచెము రుద్దుడు;

ఇట్లు 2 విధములుగా జలుబుల మీద పనిచేయును!

1. దీనిని రాసిన వెంటనే విక్స్ వేపోరబ్ లోని శక్తివంతమగు ఔషధగుణము చర్మము ద్వారా పనిచేయ నారంభించును. శిశువుయొక్క గుండెనొప్పి తొలగించి, కఫమును సడలించి, బిగించుటను తగ్గించును.

2. అప్పుడే విక్స్ వేపోరబ్ వెదజల్లు గాఢమైన పరిశుభ్రమగు వాయువులను మీ బిడ్డ నిద్రించునపుడే శ్వాసకోశములోనికి పీల్చుకొనును ఈ వాయువులు జలుబులకు మిక్కిలి శక్తివంతమగు ఔషధము వలె పని చేయును ఇది ముక్కు బిగించుటను తొలగించి, గొంతు నొప్పిని స్వస్థపరచి, దగ్గుకు ఉపశమనము నిచ్చును

చర్మము ద్వారా పని చేయును

శ్వాస మార్గము లలో పనిచేయును

రాత్రి అంతయు విక్స్ వేపోరబ్ ఇట్లు 2 ఆధునిక పద్ధతులతో శిశువు జలుబు మీద పనిచేయుచునేయుండును. తరువుగా మరు నాటి ఉదయమునకే జలుబు ఎక్కువ భాగము నయమగును.

VICKS VapoRub

కొంచెము రుద్దుడు!

జలుబులకు అత్యుత్తమమగు ఔషధము!

విక్స్ వేపోరబ్

'విక్స్' మరియు 'వేపోరబ్' ఇవి ట్రేడ్ మార్కులు.

NAS AD 321

ఆంధ్ర మ్యూజిక్ ఎకాడెమీ ★ ★

—సంస్థాపనావశ్యకత వివరణ

[ఆంధ్ర దేశానికి ప్రత్యేకంగా ఒక మ్యూజిక్ అకాడెమీ ఉండవలసిన అవసరాన్ని గూర్చి శ్రీ మిత్రులు కాటూరి వేంకటేశ్వరరావు దేవులపల్లి కృష్ణశాస్త్రి, పాలగుమ్మి పద్మరాజు గార్లు వ్రాసిన వ్యాసాన్ని క్రింద ప్రకటిస్తున్నాము. —ఎడిటర్]

మన అనర్థాలన్నిటికీ రాజకీయాలే కారణంగా ఎంచుకోవటం మనకు అలవాటైపోయింది. నేటి రాజకీయాలలో గందరగోళానికి బహునాయకత్వమూ, నిర్నాయకత్వమూ కొంతవరకు కారణమైన మాట నిజమేగాని, ప్రజల చిత్తవృత్తులే రాజకీయాలలోగూడ ప్రతిఫలించటం "డెమాక్రసీ" ప్రభావం గనుక, మనం రాజకీయ నాయకులనే కేవలం ఆడిపోసుకోవటం తగదనుకుంటాము.

ఇహసౌఖ్యంకంటె కోరదగింది ఇతరం లేదని, ఆ సౌఖ్యానికి అర్థ సంపాదనమే మూలసాధనమనీ నమ్ముతున్నందువల్ల నేడు అర్థమే మనకు పరమ పురుషార్థమై కూర్చున్నది. ఏ ఉపాయం చేతనైనా అర్థసంపాదనం చేసినవాడే ఉత్తముడని ప్రజలు నమ్మి అర్థాన్ని కొలుస్తున్నారు. ఇలా లోకమంతా అర్థదాస్యం చేస్తున్నప్పుడు సమష్టి క్షేమమైన ధర్మం లోపిస్తుంది. ప్రతిమనిషి స్వార్థపరుడైపోతాడు. ఈ దివృత్తే మన రాజకీయాలను, సభ్య సంస్థలను, సాంఘిక వ్యవహారాలను పరిపాలిస్తున్నది. కనుకనే సమష్టి క్షేమం కోసం ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా ఫలం లేకుండా పోతున్నది. మన మునిసిపాలిటీలు, జిల్లా బోర్డులు, పంచాయతీలు, బ్యాంకులు, సంఘ క్షేమ సంస్థలన్నీ అవినీతికి పాల్పడుటకిదే కారణమనుకుంటాము. కొత్తగా వచ్చిన భ్రాంతి పేదక సమాజ విధులు, కమ్యూనిటీ ప్రాజెక్టుల కుమ్మరిస్తున్న నిధులు కూడా ఈ కారణంవల్ల బూడిదలో పోసిన పన్నీరై పోవచ్చును. మన పంచవర్ష ప్రణాళికలన్నీ పడటి కలసి పోవచ్చును. "దీని వల్ల నాకేమిటి లాభం?" అని ప్రతివారు ఆలోచిస్తున్నప్పుడు సమష్టి క్షేమం ఎలా సాగుతుంది? ఈ విషయాన్ని గమనించక ప్రభుత్వం ప్రజలను పురుష కారహితులనీ, అలసులనీ నిందించినా ప్రయోజనం లేదు. ప్రభుత్వం అసమర్థమనీ, రాజపురుషులు నీతిరహితులనీ ప్రజలు నిందించినా ఫలం లేదు. పురుషార్థం నేటి స్వార్థ పరాయణత్వంనుండి, అర్థదాస్యంనుండి, పరోపకారం దిశకు ధర్మం వంకకు మరలితే డెమాక్రసీకి లక్ష్యం. డెమాక్రసీ తానై ఈ లక్ష్యాన్ని సాధించటాలు డిక్టేటర్ ప్రభుత్వాల కంటెనైనా ప్రజలను భయపెట్టి, పట్టించుకొనలేదని, చిత్తవృత్తులను మార్చి ప్రజల చిత్తాల పారా శీలత ఏలాగోల చేస్తున్న ఒక్క కళలకే కలదు.

నేటి ప్రజల అభిరుచి

నేడు మన సంగీత సాహిత్యాది కళలు ఈ మహోద్యోగం వహించి, నిజ ధర్మాన్ని స్థాపించే స్థితిలో ఉన్నాయా అంటే అది అతి స్వల్పమాత్రంగా చెప్పుండి, సుఖపూర్వముగా కొనసాగుతున్నట్లు కన్పించును పూస్తున్నది. ప్రజా జీవనమందు కనిపించే అరాజకం, లక్ష్యహీనతి కళలకు గూడా ఆవేశించింది. ఊరూరా ఎన్నో సాహిత్య సభలు, సమితులు, పరిషత్తులు వున్నప్పటికీ "ఎవరికివారే యమునాతీరే" అన్నట్లున్నవే గాని సాహిత్య పరమ ప్రయోజనాన్ని లక్షించి, కృషి చేస్తున్నట్లు కన్పించదు. ప్రజలకు చక్కని సాహిత్యాభిరుచి కల్పించి, చిత్త సంస్కారాన్ని సాధించవలెనంటే ఈ సాహిత్య సభలన్నీ లక్ష్యశుద్ధితో, ఏకముఖంగా నడవవలెను. వీటి కన్పించటం లేదు. కొందరు రాజకీయ పార్టీల నాశ్రయించి, కొందరు పత్రికల నాశ్రయించి, కొందరు బండిపంతుళ్ళ పని నవలంబించి, కొందరు ప్రతికలను, సినిమాలను ఆశ్రయించి కవులు, గ్రంథకర్తలు కాలక్షేపం చేస్తున్నారు. అంతేగాని స్వతంత్ర జీవనం చేయగలవారు మృగ్యులవుతున్నారు. సాహిత్యాదికళలకీ పరాశ్రయత్వం క్షేమం కాదు.

ఇక సంగీతకళను చూచబోతే దాని స్థితి మరీ అధ్వాన్నంగా ఉంటున్నది. శాస్త్రి గారు, క్షేత్రయ్య, త్యాగరాజ వంటి వాగ్గేయకారులు వెలసిన ఆంధ్ర జాతి నేడెంత సంగీత జ్ఞానశూన్యమై పోవటం తలచుకొంటే దుఃఖం కలుగుతుంది. గాయకులని చెప్పదగినవారి సంఖ్య ఒక చేతి వేళ్ళకుకూడా సరిపోదనే దీని అలా వుండగా, ఆ కొద్దిమందికైనా సంగీతంవల్ల స్వతంత్రజీవనం చేసే అవకాశం కనిపించటంలేదు. మన సంగీత రసజ్ఞతకు దారిద్ర్యాని కింతకంటె ఏమి సాక్ష్యం కావాలి?

శ్రీ కాకుళం లలితకళాసమితి ఆధ్వర్యాన కళాప్రపూర్ణ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారి షష్టిపూర్తి మహోత్సవం జరిగినప్పటి ఫొటో



శ్రీ కృష్ణశాస్త్రిగారు

గాయకుల దుస్థితి

గాయకులకు ముఖజీవనం లేకుంటే మానె—వారి కచేరీలు విని, ఆనందించేవారైనా ఉన్నారా అంటే అది అంతంత మాత్రమే. ఒక అరగంటసేపైనా సంగీత కచేరీలో సావధానంగా కూర్చుండే ఓపిక కూడా లేదు. కర్మంబాలకు గానుపుంటే మర్యాదకు తెరదిప్పుటమే గాని సౌందర్య గ్రహణం శూన్యమైపోయింది. ఒక్క సినిమాపాటలు తప్ప ఇతరం ప్రజలకు రుచించటంలేదు. సినిమాపాటలకు చెవికోసుకుంటూ ఎగబడే పామరజనాన్ని మాటి శిఖలైన నాగరికులు ఈసడిస్తారేగాని శాస్త్రీయ సంగీతాన్ని కళా దృష్టితో ...

దేశంలో చూడబోతే అనేక పట్టణాల్లో త్యాగరాజారాధనలు, ఏటేటా చేసే సంగీత సభలు ఉంటూనే ఉన్నవి. ఎవరో గాయకులు ఆరాధన సభల్లో పాడుతూనూ ఉన్నారు. మరి ఆ కచేరీలు ప్రజల శాశ్వత సభ్యుల్లు లేవు. విజయవాడ వంటి నగరంలో సంగీతసభల మెంబర్లు నూటికి ఏభై మంది ఆంధ్రేతరులే ఉంటారు. రేడియోలో ఆంధ్ర గాయకుల ప్రోగ్రాము లివ్వటం లేదని ఆమధ్య పెద్ద దుమారం రేగింది. అది సంతోషించదగిందేగాని, శాస్త్రీయ సంగీతపు ప్రోగ్రాము వేళలందు తెలుగు దేశంలో రేడియో సెట్లు నూటికి తొంబదితొమ్మిది ఎందువలనో మూతబడే ఉంటవి. వివాహాది శుభ కార్యాలలోను, ఇతర మహోత్సవ సభలలోను సంగీతకచేరీలు చేయించే ఆచారం ఎన్నడో గాని కనిపించదు కానుంటే, ఇటీవల నృత్యవినోద మొకటి ఏర్పాటు చేయటం కొంచెం అలవాటయింది. దానితోపాటు ఫిలింతారలనో, తేలిపాటలనో సంగీతవినోదాలుకూడా ఏర్పాటు చేయటం చూస్తున్నాము. వీటికి వ్యయమయ్యే సొమ్ముకూడా అధికమే కాక ఆ వినోదాలలోకూడా అకర్షించేది కళ కాదేమో అనిపిస్తుంది.

కళాకారుల కర్తవ్యం

సకలప్రాణికోటికి ఆహ్లాదం కూర్చి, ఈశ్వరసాన్నిధ్యాన్ని కూర్చే సంగీతకళయందు ప్రీతి యింత తప్పగా తప్పిపోవటం ఉత్తమ లక్షణం కాదంటే ఎవరూ ఆక్షేపించవలసింది లేదు. ప్రజలకు తిరిగి కళలయందు ప్రీతిని, అభిరుచిని కలిగించాలంటే దేశంలో ఉన్న గాయకులు, కళాసజ్జను లిది తమ పనిగా చేయటాలో ఏంతవరకో ఉంటుంది. కళలను కొంచెం ఎక్కువ తగ్గించైనా సామాన్యజనానికి అందుబాటులోకి తీసుకవచ్చి, కళాభిరుచిని కొంచెం కొంచెంగా మప్పుతూ, ఒక్కొక్క మెట్టే పైకెక్కించవలసి ఉంటుంది. ప్రజలకింకా ప్రీతికలిగిస్తున్న ఫిల్ముల పేరాలను తీసికొని తద్వారా సంగీతం, సాహిత్యం, నృత్యాదులలో రుచిని పోషించవచ్చునేమో విచారించాలి. సంగీతోత్సవాలు, సాహిత్యోత్సవాలు జరుపుతూ, అందు అన్ని తరగతులవారికీ ఆదరంపుట్టే వినోదాలు కల్పించాలి. మేము శిష్యులం, ఉత్తమాధికాములం అనుకొనే కళావంతులు మనకేట్టుకొని, పేర మెట్లుండి క్రిందికి దిగి రాకపోయినా ప్రయోజనం లేదు. తమ తమ కళా పాకాల విందులే తాము కాక, జనపదానికి వడ్డించవచ్చునేమో ఆలోచించాలి. మేలిపేరు కావలెను సేవారు కొందరు, మెట్లు దిగుకొని ముఖ్యాను సేవారు కొందరు ఇలా చిక్కబడితే ప్రయోజనం లేదు. మేలిమి మెరిసింగే ఉత్సాహం లాలో చించాలి. గాయకుల పరిశ్రమను పరీక్షించి, బహూకరించాలి. రాజకీయ రంగమందు వలెనే కళారంగమందుకూడా నేర్పరు వంటకాలు పెట్టుకొని, మన్ని దశ కట్టుకొని ప్రయోజనంలేదు. జాతీ మత కులాలను అతిక్రమించి, మానవకోటి నంతటినీ ఒక్కటిగా చేయదగిన కళలుకూడా అభ్యుదయాలకు పెట్టుకొంటే—అది లోకానికే గాక కళలకు గూడ అపచారం చేయుట మవుతుందని మనవి చేస్తున్నాము.

"చిత్తైక్యం తెచ్చరానిది"

మనం అన్నింటికీ ప్రభుత్వాన్ని నిందిస్తూ కూర్చుంటే ఎలాలేదు. ముఖ్యంగా కళల తీరుదారి తాము చూచుకొని, తమ బ్రతుకు తాము బ్రతకవలసినవి. అయినప్పటికీ ప్రభుత్వపోషణము, ఆదరము లభిస్తే కాదనము. భారత ప్రభుత్వం ఈ విషయం గమనించకపోలేదు. చిత్త సంస్కారకారణమైన కళలను శిక్షించవలెనని మన ప్రభుత్వం గుర్తించింది. సకల కళలకు ప్రతినిధిగా కళకెడమి సాహిత్య పరిషత్తు, అకాడమీ, సంగీత పరిషత్తు, నాట్య పరిషత్తు, మున్నగువానిని నిర్మిస్తున్నది. ఒక్కొక్క ప్రాంతీయుని ఒకొక్క రీతిలో విరసించివున్న కళలన్నిటిని సమన్వయించి తద్వారా భారతప్రజాకోటిలో మధ్యస్థం, మున్నధమునను ఐక్యమును సాధించవలసినట్లు అన్ని మూలకమైన రాజకీయైక్యంకంటె సర్వాభిమానమైన చిత్తైక్యం తెచ్చరానిది కదా.

మన కర్తవ్యం

ఈ దినములలో దేశమందలి నానా ప్రాంతీయులు, ఈ విరళ పరిషత్తులు లేనప్పుడు కొత్తగా సకల కళాపరిషత్తులను నిర్మించుకొంటున్నారు మన పొరుగునున్న ద్రవిడ, కర్నాటక, మళయాళ ప్రాంతీయుల కంటె సంగీత సాహిత్యపరిషత్తు లున్నవి ముఖ్యంగా ద్రవిడుల సంగీతాభిరుచిని దిద్దితీర్చే "మ్యూజిక్ అకాడెమీ" ప్రశంసనీయమైన మన మెరుగనిది కాదు ఇన్నాళ్ళు కర్ణాట సంగీత మంటిటికీ అదే ప్రాపుగానున్నది. ఇపుడు మనకు ప్రత్యేక రాష్ట్రం లభించినది కనుక మన సంగీత పరిషత్తు మనం నిర్మించుకోవలదా? ఆంధ్రులకు ప్రత్యేక సంస్కృతి ఉన్నదనీ, దానిని రక్షించుకొనుటకే ఆంధ్ర రాష్ట్రం కోరుతుంటిమనీ మనమిన్ని నాళ్ళూ ఘోషించాము మన సంస్కృతిని రక్షించుకోనే అదను ఏర్పడింది దానికి రూపరేఖలు కల్పించి, పోషించుకోవలెనంటే రాష్ట్రమంతటికీ ఒక సంగీత పరిషత్తు ఏర్పడుట ఉచితము, అవశ్యము అనుకొంటాము.

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తును నిర్మించవలెనని సంవత్సరమునుండి కొందరు మిత్రులు చేస్తున్న యత్నము లింకను ఫలోన్ముఖం కావటం లేదు దాని నిర్మాణానికిగల అడ్డంకులు తీరే అద నింకా వచ్చినట్లు లేదు సంగీతపరిషద్విషయంలో అట్టి బాధ లేదనుకుంటాము.

ఈ 5 వ తేదీనుంచి కాకినాడ సరస్వతీ గానసభ స్వర్ణోత్సవం చేసికొంటున్నది ఏబదియేండ్లనుంచి అవిచ్ఛిన్నంగా కళారాధనం చేస్తున్న ఈ సభ మన సంగీత సభలన్నిటికీ మాతృస్థానం కాదగింది. లేదా అగ్రస్థాన గౌరవానికైనా అర్హమైనది. దేశమందలి గాయకులు, గానరసజ్ఞులు, ఇతర పండితులు సంతోషంతో పాల్గొనవలసిన పండుగ సమయ మీ స్వర్ణోత్సవం. ఈ అవసరంలో 12.2.54 న శ్రీ కేస్కార్ మంత్రి సమక్షంలో అఖిలాంధ్ర సంగీత పరిషత్తును స్థాపించవలెనని సభా నిర్వాహకులు సంకల్పించడం ముదావహం. మన గాయకులు, సంగీతాభిమానులు మన "మ్యూజిక్ అకడమీ"కి ఆనాడు అంకురార్పణం చేసి, అది సర్వాంగ సుందరంగా వికసించి వృద్ధి చెందడానికి తోడ్పడవలసిందని సవినయంగా ప్రార్థిస్తున్నాము. అదిగాక ఈ మధ్య ఏలూరు మిత్రుల కృషి ఫలించి, సాహిత్య అకాడమీ కూడా తలయెత్తనున్నది అనిపిస్తున్నాము.

సంగీత కళా వ్యాప్తికి ఆంధ్రుల కర్తవ్యం

త్రిత ప్రజల చిరకాల వాంఛాసిద్ధికై ఆత్మబలిదానం చేసుకున్న అమరజీవి శ్రీరాములుగారి అనన్యసామాన్య త్యాగం వల్ల మన రాష్ట్రం అవతరించిన కొద్ది నెలలోనే మనదేశంలో అపూర్వమైన సంగీతోత్సవాలు జరుగబోవడం మిక్కిలి సంతోషకరంగా వుంది ఈ ఉత్సవాలు అర్ధశతాబ్దిగా విరంతరాయంగా సముద్ధతిని గానసభలు నిర్వహిస్తూ వచ్చిన కాకినాడ సరస్వతీ గానసభ స్వర్ణోత్సవాలు ఆంధ్ర దేశ గానసభా చరిత్రలో ఇది మహత్తర ఘట్టం. అపూర్వం. సంగీత సామ్రాజ్యంలో సామ్రాట్టు లనదగిన మహామహుల కాటపటయిన సభాస్థలే అయింది కాకినాడ! అఖండ ప్రతిభావంతుల సాహచర్యంవిందించతగ్గది అన్న అభిప్రాయంతో సూచిస్తున్నాము.

(1 మన దేశంలో అతి ప్రాచీనంగా వచ్చిన విశిష్ట సంప్రదాయాలు చెప్పుకొనదగింతగా లేవు గనుక శాస్త్రీయమై, విశిష్టమైన సంగీత సంప్రదాయాలను, ప్రమాణాలను ఏర్పరుచుకోవలసి వుంది.

2 మన పరిషత్తు ప్రవీణుల సంఘంలో ఆంధ్రులకు మాత్రమే కాక ప్రముఖులైన తెలుగేతర విద్వాంసులకు కూడా స్థానమయివ్వాలి బిరుద ప్రదానంలోకూడా ఇలాంటి విశాలత పాటించాలి

(3, ఆంధ్ర దేశంలో పలుచోట్ల నిర్వహింప బడుతున్న సంగీతసభలన్నీ దీనికి అనుబంధింపబడాలి.

ఈ పరిషత్తు ముఖ్యంగా ఒక సంగీత కళాశాలను నిర్వహించాలి. సుశిక్షితులైన సంగీతోపాధ్యాయుల్ని తయారు చేసే సంస్థ అత్యవసరం ఇట్టి కళాశాలకు ప్రభుత్వంవారి ఆమోదం పొందాలి.

ఈ పరిషత్తు ఆధ్వర్యం క్రింద ఏటేటా సభలు, సంగీతోత్సవాలు జరుగుతాయి.

కర్ణాటక సంగీత ప్రచారమే ముఖ్యోద్యమంగా వుండే ఈ పరిషత్తు త్వరలో అభివృద్ధి పొందాలంటే అఖిల విద్వజ్జన గానాభిమానుల్ని ఆదరించడమే గాకుండా ముఖ్యంగా ఆంధ్ర సంగీతవిద్వాంసులందరి భక్తి విశ్వాసాలు పొందడం అత్యవసరమని నొక్కి చెప్పక తప్పదు. దీనిని ప్రాదేశిక సంగీతపరిషత్తుగా పరిగణించి ఆంధ్రప్రభుత్వం ఉచితసహాయం చేయాలి.

అంతేగాకుండా ఈ మహోత్సవ సంస్థ కార్యసాఫల్యానికి ఆంధ్రప్రజ సదుంకల్పం, తీవ్రమైన కృషి చేస్తుందనీ, బహుముఖ్యమై, సుస్థిరమై, తెలుగుదేశానికి బహుప్రయోజనకారియై, గౌరవప్రదమైనసంగీత పరిషత్తు నిర్మాణ, నిర్వహణల వల్ల దేశంలోవుండే యావన్మంది సంగీత కళాభిమానులు అత్యధిక ఆదరణమూ పొంది సంస్కృతిని, వాక్పథ్యాన్ని లోకానికి వికాసం చేయగలరని విశ్వసిస్తున్నాను.

శ్రీ

ద్వారం భావ నారాయణరావు

సత్కారించే ఆ గౌరవ ప్రతిష్ఠలు సంపాదించుకొన్న ఏకైక సంస్థ సరస్వతీ గానసభ ఇప్పటివరకు. ఈ సభ యాభై యేళ్ళ జీవితం ఆంధ్రదేశంలో చరిత్ర నే సృష్టించింది. ఇలాంటి సంస్థ యొక్క గాన వాద రాభిమానులను పెంపొందించుకోవలసిన అవసరాన్ని ఆంధ్రులందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రత్యేక రాష్ట్రం సిద్ధింప చేసుకున్న మనం మనయొక్క సంగీత సంపత్తి యొక్క పరిశుద్ధత తీసుకొని అభివృద్ధి చేసుకోవలసిన ఆవశ్యకం చాలా ఉన్నది కర్ణాటక సంగీత పునరుద్ధరణకి మూలకారకులైన ముఖ్యులలో పెక్కుమంది మన ఆంధ్రులే అన్న విషయం జ్ఞప్తికి తెచ్చుకుంటే ప్రస్తుతంలో విసుగబడిన మన దేశ సంగీత పరిస్థితి సరిదిద్దుకోవలసిన అవసరం స్పష్టంగా అగుపడుతుంది.

మూడు రోజుల శతాబ్ది పర్యంతం సంగీతకళను పోషించి గౌరవించే అధ్యక్షులు ప్రధానంగా రాజ్యలు సంస్థానాధీశులే చెందింది మునుపు చెప్పినట్లు మన దేశంలోని సంగీత సంపద యావత్తు కోడిరింది. వృద్ధి చేయడానికి సంగీత కళా ప్రదర్శనాలతో పాటు గాన విద్యాపరిషత్తు కొరకటి శిక్షణం ఏర్పాటుచేయవలసిన విధి సంగీత కళాభిమానులందరిదీని

ఇలాంటి పరిషత్తు మద్రాసులో ఒకటి ఉండి మనమూ యిరవైయేడు సంవత్సరాలనుండి కడు సమర్థతతో పని చేస్తున్నది. సంగీత సంగీతలోకానికి తెలుగు శాస్త్రీయ సంగీత ప్రచారానికై తెచ్చేది. సంఘంలో నేను లలితకళలను, ముఖ్యంగా సంగీతం, భరత నాట్యాలను గౌరవమైన ఉన్నత స్థానాన్ని సముపార్జించటంలో నైతే మా మద్రాసు మ్యూజిక్ ఎకాడమీ సాధనత్వాయి, వైజ్ఞానిక రంగాలలో కృషి చేస్తున్న ఈ సంస్థ ...

మన వాగ్గేయ కారులు స్వరములను ఆరోహణ అవరోహణ క్రమములో కూర్చి రాగముల సృష్టించిరి వారికి ...

కాకినాడ సరస్వతీ గానసభ స్వర్ణోత్సవ సందర్భంలో ఈ పరిషత్తుం జరగడం ...

ముంకై సమ్మేళన పద్ధతి నవలంబింపక మిన్నకుంటిమి

మన సంప్రదాయ శాస్త్రీయ సంగీతంలో కూడా ఒకరితమైన సమ్మేళన పద్ధతి ఉన్నదని ఒప్పుకోక తప్పదు అయితే అది పాశ్చాత్య దేశాలలోని అనుదిన సమ్మేళన వంటిదని ఎవరును చెప్పజాలరు ... ఇప్పుడు మన పిల్లలు సంగీతములో భాగ ఎక్కువ ఎదుర్కొంటున్నది అనువద సమ్మేళనము మన సంగీతకారులు, శాస్త్రజ్ఞులు దాని నెంతవరకు పోషించాలో లేక నిరసించాలో తేల్చుకోవలసి యున్నది. లేకుంటే అది పాశ్చాత్య "మెలొడీక్" సంగీతాన్ని మింగివేయకుండినా, కొంతకాలానికి రాగ ధారి సంగీతంతో తప్పక పోటీపడుతుంది.

చలనచిత్రాలలో సంగీతం

(6 వ పేజీ తరువాయి)

రత్నాకరమునవల తెలియుచున్నది. అయితే మన బృంద గానమునకును, పాశ్చాత్య సంప్రదాయముతో పాడు "కోరస్" గానమునకును వ్యత్యాసములు మెండు. మన భజన గోష్ఠుల వారి బృందగానములో ఏ ఒక్కరో పాడిన, తక్కినవారు, పిమ్మట అనుకరింతురు. ఒక్కొక్క వేళ అందరు కలసి పాడినను, పాట ఒక నిర్దిష్ట శ్రుతిపై ఆధారపడి యుండును. ఆ వేళ ముక్కోడ్డి వారు ఒక పల్లవినో, చరణమునో పలుసార్లు పాడుటయు కలదు. మన బృందగానమునకు తోడ్పడు పక్క వాద్యములు చాలవరకు లయకు సంబంధించిన వే. పాట తుదిని 'రమా రమణ గోవిందా' మొదలగు దేవుని దివ్యనామ సంకీర్తనను లను కూడ ఒకరు చెప్పిన విరుకు నే తక్కిన వారందరు గానము చేసెదరు "కోరస్" గానంలో అట్లుగాక వారివారికేర్పడిన భాగమును వారివారి శ్రుతికి, రచనలోని క్రమము తప్పక నిర్వహింతురు. వాద్యబృందము దానిపై తమ నిర్వహించుదురు. గానమాధుర్యమును హెచ్చించి, పాటను పుష్టికి మొదుర్చును మన బృంద గానమునుబట్టి, వారి "కోరస్" విధి ... అనుకరించిన యందును.

మన బృంద గాన మెప్పుడును శాస్త్రీయ సంగీతమునకు పోలిక లేదు మన శాస్త్రీయ సంగీతము వ్యక్తికమై, కళాకారునిపై ఎక్కువ ఆధారపడియున్నది మన వాగ్గేయ కారులు శాస్త్రీయ మెలొడీ మార్గ మేస్తు నిర్మించి, స్వరముల పునరుక్తి, గుణ్యము పెంచియు, రాగ పథమునుండి తొలగి పెదదారులు తొక్కరైరి.

'స్వయంభు' రాగాలు తెచ్చిన మాధుర్యం

పశ్చిమాల సమ్మేళనపద్ధతి సంస్కృతి కెంతయు వృద్ధి కాలమునకే, మన దేశమునకే 'స్వయంభువుల' (హార్మొనిక్స్) రామా మాత్యుడును, సోమనాథుడును కనుగొనిరి విద్దురును ఆంధ్రులే రామామాత్యుని 'స్వరమేళకళానిధి' సోమనాథుని 'రాగవిబోధ' పేర్చిన సంగీత గ్రంథములు ఒక స్వరమును వాయించునపుడు లేక పాడునపుడు మన మనకొనకయే అప్రయత్నముగా దానియందు గర్భితమై జనించు స్వరసమూహమునకు "స్వయంభువు" లని రామామాత్యుడు పేరిడినాడు వీటికి ఆంగ్లములో "హార్మొనిక్స్" లేక "ఓవర్ టోన్స్" అందురు "శాంఖాభిరామోక్త అను రూపర్దిక సప్తస్వరాత్మక స్వయంభు దీప్తి శేషస్వరగత" అన్నాడు సోమనాథుడు. అంటే ఒక స్వరమధురిమ దానితో గర్భితమై యుండు స్వరములపై లేక స్వయంభువులపై ఆధార పడియుండునని అర్థము ఒక కంఠస్వరమో లేక వాద్యస్వరమో అనేది గర్భితమైయుండుటయే కారణము అని ... శాస్త్రములో "హార్మొనిక్స్" ఉద్దేశ్యములు వాయిద్యములు (...) రాగముల స్వయంభువుల మొదలైన వాటి ప్రకృతిని వివరించి వారిని ఒప్పుకోక తప్పదు.

స్వయంభువులు కనిపెట్టబడుట దేశీయుల వివరములు తెలిసినవి: 1 స్వర మధురిమ, దానియందు గర్భితమై యున్న స్వయంభువుల పై ఆధారపడి యున్నది; 2. స్వరముతో గర్భితమై, దాని యోగ్యతను హెచ్చించు స్వయంభువుల ప్రకృతి, ఒకస్థాయి యందు గల పంచదశ స్వరము లవంటి దే. ఈ సూత్రములకును గొనుటవలన భారతీయ సంగీతశాస్త్రమునకు గొప్ప విపవము సంభవించియుండెడిది కాని రామామాత్య సోమనాథుల సంగీత సాధనలో ఆ సూత్రముల మనమెరుగకయున్నది తెల్సుకొనిరి స్వయంభువులు ఒక స్థాయిలోనుండు స్వరముల వంటి వేరిని, అవి స్వరములలో గర్భితమై రాగములు యోగ్యతను హెచ్చించునని తెలిసినప్పుడు కొన్ని కంఠస్వరముల కలయిక చేసితో, లేక వాద్య సమ్మేళనము చేసితో, గాన మాధురి మరుగ్రస్తిము పద్ధతుల చే హెచ్చింపవచ్చునట తేటతెల్లము కాని భారతీయ సంగీతమునకు రాగమే ప్రాణము స్వర సమ్మేళన పద్ధతి దాని వ్యక్తిత్వమును, స్వాతంత్ర్యమును పోగొట్టును. విశ్వనాత్మకమైన వాని సూత్రములకును, వాని ఆచరణమునకును ఎంతో దూరంలేదు. కాని రాగ భారతి సంగీత స్వేచ్ఛను కుంటుపరచక, స్వర సమ్మేళన పద్ధతి నెట్లయను తెలపెను సాధ్య పడును శాస్త్రం మన సంగీతకు సాధ్యమే, వ్యక్తిత్వమును పోగొట్టుకొనక ఇన్ని నాళ్ళు నిలబెరని.

ప్రస్తుత కర్తవ్యం

శ్రీ కాటూరి వెంకటేశ్వర రావుగారు



అపూర్వ సంగీత గ్రంథము

గానకళాబోధిని

గ్లేజుకాగితముపై ముద్రింపబడిన పూర్తి క్యాలికోబైండు పుస్తకము వెల రు. 10/-. పోస్టేజి ప్రత్యేకం. అడ్వాన్సుతోపాటు ఆర్డరు పంపేది.

బాలసరస్వతీ బుక్ డిపో,

పోస్టు బాక్సు నెం 3, కర్నూలు.

6, సుంకురామశెట్టి వీధి, మద్రాసు-1

ఇదిగో ముఖ్యమైన వార్త!

హిందూదేశపు సామగ్రి విదేశపు సరుకులకన్న శ్రేష్ఠమైనది!

గ్యారంటీ & ఫ్రీ సర్వీసు   ఒక సంవత్సరము వరకు



అసంఖ్యాకులైన మా ఖాతాదారులకు ఇండియాలో తయారు కాబడిన క్రూడ్ ఆయిల్ ఇంజన్లను బాహుశ్యమైన శ్రేణిలో ముఖ్యముగా క్రింద పేర్కొనిన వాటిని సప్లయి చేయుటకు గర్విస్తున్నాము.

అజీత్ పాకో & విక్టాన్

ఐ ఎస్ ఐ శక యస్ అండ్ బి ఎక్సిబిషన్‌లో పనిచేయుటకు చూపబడుచున్నది

ప్రధానమైన లక్షణములు: 10/11 హెచ్. పి. 6/7 హెచ్. పి. 450 ఆర్. పి యమ్ హారిజాంటల్, కోల్డు స్టార్టింగు, తక్కువ స్పీడు, జంట పంజర్ ల్యూబ్రికేటరులో పోస్సు నూనెలు అమర్చబడినవి. దృఢమైనవి. చాలకాలము మన్నునవి. మరియు సులభముగా నడుపవచ్చును రెడీ స్టాకునుండి ఒకేసారి ప్రత్యేక వాణ్ణిజ్యగల పెలపర్ షిప్లయ పాయింటు 6" పొడవులో 3" నుండి 6" వరకు కోరదగును. మద్రాస్, ఆంధ్ర స్టేట్లకు సోల్ ఏజెంట్లు:

ఇబ్రహీమ్ సైఫుద్దీన్ & కో.,

జనరల్ మెషినరీ వ్యాపారులు:

ఫోన్: 3749 5, తంబుచెట్టి వీధి మద్రాసు, 1. గ్రామ్: పంజతేని.

వసంతకుసుమాకరము.

మధుమేహాము.(DIABETES)

అతిమూత్రము మొదలగు వ్యాధులను

పోగొట్టి బలము నిచ్చును

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.

ఆలమూరు పోస్టు, చింతలూరు. తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్య పట్టణములలో ఏజంటు కలవు





నేను చాలాకాలంనుండి ఒంటి తలనొప్పితో బాధపడుచుంటిని ఒకొక్కసారి అతి తీవ్రమైన తలనొప్పితో మూడు లేక నాలుగు దినములు బాధపడటం సహజం అయితే, 3 మాసాల క్రితం నొప్పి పోవుటకు యేలాటి మార్గం లేక నాల విసుగుతో క్రుషెన్ ప్రతి రోజూ పుచ్చుకొనుటకు సేవించుట ప్రారంభించాను ... అతి తీవ్రమైన సహజా యుండు తలనొప్పి మీ దేహంలో హాని చేకూర్చు జబ్బును తెలుపుటకు సూచన విసర్జింపకుండ పదార్థములు లోపల పోగుచేరి బయటికి క్రమంగా రాకపోవడం ఇందుకు కారణం అతి విష పదార్థాలను బయటికివచ్చునట్లు చేయుంటు. విష పదార్థములు పోగై చేరుకొనుటకు అవకాశమీయకూడదు అప్పుడే తలనొప్పి నుంచి తొలగును ఈ కార్యాన్నే క్రుషెన్ నిర్వహించి మీకు తిరిగి ఆరోగ్యం ...

క్రుషెన్ మిమ్ములను ఆరోగ్యంగాను, హాయిగాను నుంచుటకై సహాయపడును.

K. S. A. 3

కీర్తన: తెనుగు, కన్నడ, మరాఠీలలో దాని తీరులు, సొరులు

సంగీతముతంమ రూపు మారినంతగా సంప్రదాయము మరి దేనిలోను మార లేదనిపించును కన్నడమునందలి శ్రీ పాదరాయలు, వ్యాసరాయలు. వీరి కాలము నాటి గానపద్ధతి ఎట్టిదో, మన మెరుగము 'పురందరులతో' మాయామాళవగౌళలో స్వరములు, జంటలు, అలంకారములు సాధించుట అలవాటైనది "హేమకూట సింహాసన మందిరాయమానయుతం!" అని పిళ్ళారియ్యను మొదట పెట్టనేసి భక్తు డాతడే ముందొక సంప్రదాయమే లేనిచో అతడే హఠాత్తుగా ఆకాశము నుండి తీసికొనివచ్చెనా? అను ప్రశ్నయు సహేతుకమే. — కాని, 'పురందరులకు' ముందు మన గానము మన్నచిన్నె లేవియు గనబడుటలేదు. ఇక తెనుగున "త్యాగరాజు"ల యుదయముతో అంతకుముందటి స్వరూపమే మారిపోయినది.

శ్రీ
పుట్టపర్తి నారాయణాచార్య

మనకు తెలిసినంతవరకు, తెనుగున ప్రాచీన "సంకీర్తనాచార్యు" డన్నమయ్యయే వారి రచనలను 'గానముగా' నెంచినవాడికొనదలచినను సాహిత్యమునకు గుదిరినంతలంకె సంగీతముతో గుదురుట లేదు అసలీ విభాగక్రమమే నేడు మన కర్థముగాదు పదములు, కీర్తనలు వీని వింగడించి పెట్టు చేయుమండిరో? నేడు మాత్రము, శృంగార ప్రధానమైనవి "పదము"లనియు, భక్తిపరమైనవి కీర్తనలనియు ననుకొనుట మన యలవాటైనది. రెంటియందును ఏకవాక్యత ననుసంధించు పల్లవి యుండనే యుండును "చరణములు" వానితో నన్వయించును ఈ "చరణము"లనే ప్రాచీనులు "పదములు"నియు వ్యవహరించిరి. ఇక సంకీర్తనలయందును భక్తిపరమైన వానిని "అధ్యాత్మ సంకీర్తనలు" వైరాగ్య సంకీర్తన"లని వారే వేర్వేర విలచినారు శృంగారపర రామదాసు రచనలను 'కీర్తన'లందురు. అవి యన్నియు భక్తిమయములే పదకర్తయైన క్షేత్రయ్యలోను ఒకటి రెండు భక్తిరస ప్రధానము లున్నవి కనుక 'పదముల'నును కీర్తనలనును యేదో శాస్త్రీయమైన భేదక ధర్మముండి యుండును ఇక 'దరువులు' 'జక్కుల రేకులు' 'యేలలు' 'గొబ్బిళ్ళు' 'అర్థచంద్రికలు' వీని స్వరూపములుగాని, పరస్పర భేదము గాని మనకు దెలియనే తెలియదు.

అభంగము లను పట్టినగతి

తెనుగున బట్టిన స్థితియే మహారాష్ట్రమున "అభంగముల"కూడ వానికి నా పూర్వ లెట్లు బాడుమండిరో మనకు తెలియదు అన్నమయ్యగారి కీర్తనలకు 'రాగము'లనువారో, వారి శిష్యులో నిర్ణయించిరి. తాళము మాత్రము వారు సూచింపలేదు 'అభంగ' రచనకు రెండును నిర్ణయించినట్లు గానరాదు ఈనాటి కొందరు విద్వాంసులు వానికి దమకు దోచిన రాగ తాళములను నిర్ణయించి ప్రచారము సేయుచున్నారు అప్పుడని నేటి సంగీతమునకు గాని అభంగకారులైన 'తుకారాముల' 'జ్ఞానదేవుల' సంగీతము గాదు మరాఠీ కీర్తనకారులు దమ యితరి యోగ్యతలను దెలిసికొన్నారేగాని 'సంగీతము' నందు కృషి జేసి యభంగములను వ్రాసితిమని చెప్పలేదు వానిని పాడునది సాధారణముగ భజనకూటములందు. ఆ భజనలందు 'అభంగము'కైనను చాలమట్టుకు నొకటే రాగము వాడెదరు తాళమునందుగూడ మా శ్రేమియు గానరాదు శ్లోకములను వానిని సాహిత్యముగ నర్థము జేసికొందురే గాని సంగీతము పాటింపరు

కన్నడంలో దేశి సంగీతధార

కన్నడమున సంకీర్తనాచార్యులు—వైష్ణవమతముతో ప్రబలినారు. అంతకు ముందును—వాగ్గేయకారులుండిన మాట నిజమే సంగమవంశ ప్రౌఢ దేవరాయలు "చండికా నవరత్న స్తవములు" (వ్రాసి—వానిని వీణపై బాడుచుండెడివాడట! అని చే దగుసింపవు ఒక విద్యారణ్యుడు సంగీత శాస్త్రకర్త. కాని వారి రచనరుంతయు 'మార్గ సంగీతమే' కన్నడమున ద్వైతభక్తులలో 'దేశిసంగీతము' ప్రబలినది. వీరికంటెను ముందే ప్రజా సామాన్యముయొక్క గుండె లంటిమాచిన బసవేశ్వరుడు కొన్ని కీర్తనలను వ్రాసినాడు అతని తరువాతి నా మార్గమును బాగా పెంపొందించినవారు ద్వైతులు ఈ భక్తుల భక్తియెంతెవైయక్తికమైనను—వారికి ప్రచార దృష్టియు నుండినది అందుచే ఆ సంగీతముగూడ ప్రజా సముదాయమున కందుబాటులో నున్నదై—సాహితీ ప్రధానమై యుండెను ఈ తోవను తరువాతి పురందరులు బాగా పెంపొందించి 'కర్ణాటపద కవితా పితామహు'లైనారు వీరి పాటలు గూడ నేటి గాయకు లిష్టమువచ్చినట్లు పాడెదరు కొందరు 'పురందరుల' కీర్తనకు 'ఈ తీర హిందూస్తానీ' రాగము లదికించి పాడుటయు గలదు

ఔత్తరాహ సంగీతచ్ఛాయలు

అన్నమయ్య దనకృతులను ప్రచారము చేసినట్టు గనుపింపదు అతని జీవితముం నాకు తీరికలేదు పైగా వారు 'మార్గ సంగీత'మునను గొంత సాధనజేసి యుండిరేమో! వారి 'భక్తి' కేవల మాత్మీయమైనది అందుచే నా రచనలలో, గాన్యభిన్న మెక్కువ కనుకనే సమకాలికులు తిరువాతి కావ్యకర్తలు అన్నమాచార్యుల పదభావ సంచయమును బాగుగా దోచుకొన్నారు ఈ విషయమును వారే యొకకీర్తనలో జెప్పికొని బాధపడిరి

'మరాఠీ' యర్వాచీన సంగీతకారులలో 'ఛంద-సోపాన' మొదలగు రచనలు ప్రబలినవి వారి 'లావణీలు' కర్ణాటకులకు కేవలము ప్రతిధ్వని మాత్రమే 'లక్షణ గీతము'లు మొదలైనవి, ఈ నడుమ యేర్పడుచున్న బాండికలు. రాగరాగ నేటి 'మహారాష్ట్ర' సంగీతము ఔత్తరాహుల గానమునకు ప్రతిబింబమై పోవుచుండుటచే వారిలోని మంచిచెడ్డలన్నియు వీరికిని బట్టుచున్నవి.

పదకర్తల దురవస్థ

అన్నమయ్యల తిరువాతి నాంధ్రులలో పదకర్తలు సమృద్ధిగా బుట్టిరి సంగీత ప్రపంచమున 'క్షేత్రయ్య' యొక్కటికిని ఆరిపోవని వెలుగు ఆయన పదములన్నియు విలంబిత. కాలమున బాడవలసినవే. కాని, వానిని "సాంప్రదాయికము" గా బాడువారుదైపోవుచున్నారు. వానికిని యథా ప్రకారము త్యాగరాజుల సంగీతమే పట్టుచున్నది. క్షేత్రయ్య సంగీతముతో బాటు ఆయన నాట్యమును బోవుచున్నది; పోయినది. ఈనాడు మరల పునరుద్ధరణ ప్రయత్నములు జరుగుచు నేయున్నవి. కాని, అధికారులేరీ? ఈ పదమున 'చిత్తవిక్షోభము' జూపవలెను. ఈ పదమున 'ఆకేకరదృష్టి' చూపవలెను - అని పదములక్రింద ఒకటీక నలికించినచో నేమి చేసినట్లు? క్షేత్రయ్యకు తిరువాతకూడ పదకర్తలు, చిన్నలు పెద్దలు పుట్టినారు. ఈ కాలమున పదకర్తలను తెనుగువారము "రచయితలు" గా "విద్వాంసులు" గా గౌరవించుటలేదు అందుకు దోడు—'వాగ్గేయకారులు' కూడ కనబడరు

పదరచన అధికారులు

త్యాగరాజుల తరువాత సంగీతమున గొప్ప విప్లవము జరిగినదనవచ్చును అంతకు ముందుసాహిత్యమునకు తాంబూలపుతిత్తి మోసిన సంగీతము తనయనికి యేమిటని ప్రశ్నించుకొన్నట్లైనది. అప్పటినుండి సాహిత్యము సంగీతమునను పరింపవలసివచ్చెను. ఆ బ్రాహ్మణమైన సాహితీ ఘటనను సంగీతమునకు బలిపాటియైనది. ఆ నేకములగు సంగతులను ప్రపంచించుట స్వరకల్పన మున్నగునవి ప్రధానమై గూర్చొనుచున్నవి కాని, దీనియందును ఒక నష్టము లేకపోలేదు త్యాగయ్యకు ముందు సాహితీకారుడై కొంతగాన సంప్రదాయమును గనునించి వాడంతయు వాగ్గేయకారుడే నేడు సంగీతగాడై సాహిత్యమును బొత్తిగా రానున్నను, 'పదకర్త' యగుటకు యత్నించుచున్నాడు దీనితో చక్కని సాహిత్యపుష్టి లోపించుచున్నది. సంగీత సాహిత్యములు రెంటియందును అధికారులు పదకర్తలగుటకై యత్నించుట మేలు.

త్యాగరాజు నాదస్వరూపుడు ఆ మహనీయుడు దన కృతుల నెట్లు గానించెనో వాడో! వారి తిరువాతి వారును తెలుగు కేవలం శాస్త్రమును (బ్రహ్మండముగ) తెచ్చి పెద్దజేసి, బొద్దికమైన చమత్కారప్రవాహమందుబడి, అశేష ప్రజలకు సంగీతమును వినుటకు, అంధికారులు జేసినారు. ఔత్తరాహులు ఈ లోపమును

మనకన్న గొంతె గ్రహించినవారు అందుకే వారు శాస్త్రముపైనంతగాబడలేదు సంగీత ధర్మము నెక్కువ సాధించుటకు గృషి చేసిరి. కనుకనే 'హిందుస్తానీ' గాయకులను ప్రజాదరణమున్నంతటి దాక్షిణాత్యులకు లేకపోవుచున్నది ఇప్పటికేని మన విద్వాంసులీ 'దొమ్మరిసాముల పై' చూపును మందగించి కొంచెం బాగు

అన్నమయ్య, క్షేత్రయ్య, త్యాగయ్య

ఇక సాహిత్యదృష్టితో జూచినచో అన్నమాచార్యుల కున్న విలువ అపూరూపమైనది 'కర్ణాటక పితామహుడు' పురందరుడు గాని, 'అభంగ కారుడు' తుకారాముడుగాని భావసామ్రాజ్యపు మేరను 'అన్నమాచార్యుల'ంత గొలిచి మీరిన వారు కారు ఆయన పుల్లత్ప్రత్తియనంతము లోకానుభవం విశాలమైనది సంస్కారం కారణ జన్మల యుండవలసినట్టిది అతని నేది బహుముఖము ప్రతిభావము నాయన మననించు తీరు, దానిని పలుకు నాజూకు ఆయనదే క్షేత్రయ్య శృంగారరసమునకు అధిదేవత ఆయన జీవితం అన్నమయ్య మంతటి విశాలము గాకున్నను, తన రస రాజ్యమునకు దాను చక్రవర్తి త్యాగయ్యభక్తుడు అన్నమయ్యలోని నిర్వ్యాజముఖత్వము గాని క్షేత్రయ్య లాలిత్యము గాని దనలో లేకున్నను, సాహిత్యమును కొలుపక నడపించువాడు దీక్షితులు మొదలగు వారు పండితులు, తాంత్రికులు వారి రచనలు శాస్త్రమున కుపయోగపడినంత, హృదయానివ్కరణమునకు, బలికరాలేదు ఇక తిక్కిన వారు 'శృంగారులు' ఆ శృంగారము అసభ్యమైన చోటులు గూడ యెక్కువ

అన్నమయ్య పోలికలు

పురందరుల రచనలు, అన్నమయ్యనే గావ్యధర్మమున గొంత పోలును అతడు గొప్ప లోకానుభవము గలవాడు బాధపడినవాడు పురందరుల యుపమానములు, పలుకుబడులు నూత్నములై యుండును కాని, అన్నమాచార్యుల తీక్ష్ణ దృష్టి తక్కువ

మహారాష్ట్ర వైష్ణవ భక్తులందరు యించుమించు పదకర్తలు. జ్ఞానదేవుడు, నివృత్తినాథుడు, జనాబాయి మొదలగు వారి రచనలు వినయుని వేదన ప్రధానములు

తుకారాముని విశిష్టత

అభంగ రచయితలకు ముత్యాల కిరీటము తుకారాముడు! అతనిలో అన్నమాచార్యుల యంపూర్తియు క్షేత్రయ్య లాలిత్యమును లేదు మరి త్యాగయ్యవంటి సంగీత విద్వాంసుడును గాడు కాని, అతడు చిరకుమారుడైన భక్తుడు అతని యాశ, సమస్తజీవ రాశియు మోక్షము నందవలెనని "ప్రజ సముదాయమంతయు చెడిపోవుచున్నదే!" యని యొకటే యావేదన దీనితో నాతడు జనులను బతిమాలును కిరినాతి కరినముగ మందలించును అసహ్యపడును. అంతు దోచిం భావమును రచనణి యుముగ జెప్ప నలెను మాపే తుకారామునకు లేదు తోచినది తోచినట్లు, దొరకిన పదములతో చెప్పను అందుకే అతని యభంగము లన్న 'మహారాష్ట్రులకు' ప్రాణము ఈతని వలెనే ప్రచార సాహిత్యమును సృష్టించినను, కన్నడ పదకర్తలు తుకారాముని గుణముల నందికొనలేదు

నేటి సంగీతము "యేదేశ మేగినా" ఒక్కటే, ఆంధ్ర, కన్నడముల కొకటే శాస్త్రవృష్టి, మహారాష్ట్రులకు ఈ త్రిరాది సంగీత మొకవిడి కొన్నికొన్ని వైయక్తిక భేదము లున్నను ఈ దాహము మాత్రము ప్రధానమై పోవుచున్నది ఈ మూడు భావలలోను చిక్కిన "పదకర్తల" గుంపు తగ్గిపోయినది—పోవుచున్నది.

ఆంధ్రావనిలో శిష్య సంతతి తామర తంపరైన గాయక సార్వభౌముడు

శ్రీ
ఎం. బాల మురళీకృష్ణ

ఆంధ్రదేశంలో సంగీత కళకు మిక్కిలి సేవచేసి, జీవితమును ధారపోసిన వారిలో శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారిని అగ్రగణ్యులుగ చెప్పుకోవలసి యున్నది

గాయకులను మూడు తెగలుగా విభజింపవచ్చును 1 సంగీత శాస్త్రమునందు అపారమైన పరిశ్రమ చేసి, శాస్త్రము నామూలాగ్రంగా పరిశోధించి పాండిత్యము సంపాదించినవారు, 2 కళకై ప్రథమము సౌఖ్యమును త్యాగము చేసి, గాత్రమును గాని, వాద్యమును గాని, తను అదుపునకు తెచ్చుకొని, మధురమైన సంగీతమును నాద బ్రహ్మోపాసనద్వారా అలవరుచుకొని, పాటకచేరీలు చేసి ప్రజలను ఆకర్షించి లక్ష్యసాధనలో పారంగతులైనవారు: 3 తమకున్న విద్యాతిమతో అంతిమొంద రందా పలువురకు సంగీత శిక్షణ మొసగి, పండితులను చేసి, తద్వారా దేశాభ్యుదయమునకు పాటుపడువారు పై దెల్పిన మూడు విధములవారిలోను సమాన ప్రతిభ గలవారిలో శ్రీ పంతులుగారు మణిపూసవంటివారు జీవితాంతము వరకు వారి కున్న ముఖ్యమైన ఆవేదన యేమనగా: "కర్నాటక సంగీతమునకు కారకులైన ఆంధ్రజాతికి నేడు నలుగురిలో తగిన స్థానము లేకపోయెనే ఆంధ్రులు ఈ విద్యాభివృద్ధిలోకూడా వెనుకంజవేయుట, ప్రజలలో కళాభివృద్ధి మందగించుట, అనహ్యము పెంపొందుట మొదలైన అవలక్షణములు అబ్బుటకు కారణమేమి? వీటిని నివారింప జేయుటకు గల విధానలెట్టి? అని ఆచరణలో పెట్టుటకుగాను తీసుకొనవలసిన చర్యలెటువంటివి?" అన్న విషయము. ఈ ఆవేదనకు కారణమైన సమస్యలను పరిష్కరించుటకుగాను, గాయక సార్వభౌములు, చివరిశ్వాసవరకు ప్రయత్నించి చాలవరకు కృతకృత్యులైనారు

శిష్యవాత్సల్యము

పై సమస్యలను పరిష్కరించుటలో శ్రీ పంతులుగారు చూపిన ప్రతిభ తెలిసికొనదగినది. సంగీతాభిరుచి తగ్గుటకు కారణమేమి? కళోపాసనయందు కళాకారుల నిర్లక్ష్యము. అయిష్టాంతముచలె గాయకుడు ప్రజలను ఆకర్షించవలెను. ఇది ప్రథమ ప్రయత్నము రెండవది ప్రజలకు కళాపోషణయొక్క ఆవశ్యకతను గుర్తింపచేయవలెను అట్లు చేయుటకు కళాపోషక సంస్థలు బాగుగ న్యాయముగ పని చేయవలయును. సంస్థలు పని చేయుటకుగాను గాయకుల సహకారమవసరము. అందుకుగాను మంచిమంచి గాయకులను తయారు చేయవలసిన అవసరము కలిగినది. అందుకు కళానిలయములు కావలయును, ప్రభుత్వ సహకారము, ప్రజల సహకారము రెండును లేక, కళానిలయములు ఎట్లు యేర్పరచుట. ఈసమస్యపై పంతులుగారు యోచించి వారి గృహమును సంగీత విద్యాలయముగ జేసి నిశ్చయించినారు వచ్చినవారికి లేదనకుండా ఉచితముగ విద్య నేర్పుటకు నిర్ణయించుకున్నారు. విద్యార్థులకు గురుశిష్య న్యాయము చక్కగ నేర్పి వారికి యింట్లోనే వుండేందుకు స్థానమిచ్చినారు, అపైన భోజన వసతులు కూడా వారి పలుకుబడితోనే యేర్పాటు చేయించినారు, అవసరము కలిగినప్పుడు వారి యింటిలోనే భోజనము పెట్టి కూడా విద్యార్థులకు తోడ్పడినారు, ఉదయము స్నానపానాదనంతరము, ప్రారంభమైన విద్యాబోధన భోజన సమయమువరకు నడచి, తిరుగి భోజనానంతరము మొదలు రాత్రి భోజనసమయంవరకు, తిరిగి దీక్షతో రోజుకు 40, 50 మందికి నిర్విరామంగా సంగీతము చెప్పుట నాకు బాగా తెలియును దీనివల్ల వీరికి ఆర్థికంగా లాభములేకపోగా నష్టమే కలిగినది.

ఈ విధంగా కాలం గడిచి, రామకృష్ణయ్య పంతులుగారి షష్టిపూర్తి అగు సమయానికి వీరి కోరికలు ఫలింపజొచ్చినవి కొంతినుండి విద్వాంసులను తయారు చేయగలిగినారు. దేశంలో కళాభిరుచి పెంపొందినది, గాయకులను తమ కళా కౌశలమును ప్రదర్శించుటకు అవకాశములు అక్కడక్కడ యేర్పడినవి ఆంధ్రదేశానికి రేడియో కేంద్రం రావడానికి గాను కృషి చేసినవారిలో శ్రీ పంతులుగారు ముఖ్యులు శ్రీ పంతులుగారు వారి జీవితకాలంలో ఒకరికి తలయొగ్గియుండలేదు ఆహ్వానించినప్పుడు మాత్రం పాటకచేరీలలో పాల్గొనినారు గాయకుని గాత్రమును పోషించుకొనుటలో జరుగుచున్న నిర్లక్ష్యమును జూచి మిక్కిలి విచారించినారు దక్షిణ దేశమందు ప్రాముఖ్యము వహించిన గాయకులు సైతము గాత్రపోషణ సరిగా చేసికొనలేక పోవుట చూచి విచారించి శిష్యులను జాగ్రత్త వహించమని హెచ్చరిస్తూ వచ్చినారు శాస్త్ర పాండిత్య మున్ననూ, గాత్రము కోమలంగా లేకపోతే గానము ఆకర్షించదు పంతులుగారి జీవితకాలములో యే క్షణమందైనను యెంతసేపు పాడవలయునన్నను పాడగలిగేటట్లు వారి గాత్రము ఆదుపు ఆజ్ఞలలో వుంచుకున్నారు అందుకుగాను, ఆహార విహార నియమాలు వారు పాటించినట్లు మరెవరూ పాటించరని నా అభిప్రాయము శ్రీ పంతులుగారు శిష్యులను పుత్రులుగ భావించుట శిష్యాభివృద్ధి చూచి సహించుట, వారియందు గల ప్రత్యేక సులక్షణము. శిష్యులకు అన్యాయము జరిగితే ఎన్నడూ సహించలేరు. శిష్యులు సైతము వారిని తండ్రిగ భావించి కడు నమ్రతతో గురు శిష్య న్యాయమును కాపాడినారు వారి గృహమును శిష్యులు స్వగృహముగ భావించినారు శ్రీ పంతులుగారి సతీమణి కూడా శిష్యులపట్ల కన్న తల్లి కన్న మిన్నగా నేటికినీ ఆదరించుచున్నారు. ఆంధ్ర దేశములో ఒక సంగీత విశ్వవిద్యాలయము నెలకొల్పడానికి బహు ప్రయత్నించిరి వీరి కృషి ఫలోన్ముఖానికి వచ్చే కాలానికి వారు కాలగతి చెందిరి. ప్రస్తుతము శ్రీ రామకృష్ణయ్య పంతులుగారి పేరుతో ఒక సంగీత కళాశాల విజయవాడలో నడచుచు ఆర్థికముగా ప్రజల, ప్రభుత్వము సహకారమును అర్థించుచున్నది గాన సభలు పక్షపాతము మానుట. రాష్ట్రేతర గాయకులకు ధనము యెక్కువగా వెచ్చించినప్పుడును, ఆంధ్ర గాయకులకు సరియైన స్థానము, ప్రోత్సాహము ఇవ్వవలెను, సంస్థలు నిశితంగా విమర్శించి చూపవలసిన సరియైన మార్గాలను చెప్పినారు.

పంతులుగారి ప్రతిభా విశేషాలు

శ్రీ పంతులుగారు లక్ష్య లక్షణ సమన్వితులు అవడానికి ఒక నిదర్శనము వుంది నేను ఒక నాడు ఒంటరిగా వారితో సంభాషించుచున్నప్పుడు తాళ ప్రక్రియలను గూర్చి తెలుసుకొనుట తటస్థించినది. అప్పుడు వారు సుమారు 10 తాళములను వివిధ అంగాలతో ఒకే కాలమందు చేసి చూపించినారు. నాకు ఆశ్చర్యము కలిగి "యటువంటి ప్రజ్ఞ వున్నట్టు కొంతకే పేరు వున్నది ఆగిదమైన పేరు మీకు యెంపాదించుకోలేదు?" అని అడుగగా "అటువంటి ప్రక్రియలు తెలిసికొని వుండుట ముఖ్యము గాని మామూలు సభలలో ప్రదర్శిస్తే ప్రజలకు సంగీతమంటే భయము పుట్టి నేర్చుకోటానికి పుత్సాహపడరు సంగీతము వినడానికి సొంపుగా వుండడం ముఖ్యం" అన్నారు దీనినిబట్టి ప్రజలలో సంగీతాభిరుచి పెంపొందడానికి యెంత ఆదుర్దా వారిలో యిమిడివుండేదో బోధపడుతుంది. ఆంధ్రులలో వున్న దుర్భిక్షమును యేమంటే మన జాతిని, మన గౌరవాన్ని మనమే న్యూనతిపరుచుకొనుట, అంతటితో పూరుకోక యితరుల సమక్షములో మనలను మనము నిందించుకొనుట నలుగురిలో నగుబాటు లౌనవుట మున్నగు దుర్లక్షణములు మనలోనుంచే తప్పవేశము బాగుపడదని శ్రీ పంతులుగారు అభిప్రాయపడి యున్నారు

ఆయన విద్వన్మణి అనివారిని చూడగానే అనిపిస్తుంది మంచి పహిళ్ళాగల మనస్తులతో మహారాజ రీతితో వుండేవారు వారితో పరిచయం లేనివారు వారిని పలకరించుటకు చాల భయపడుతారు ఒకసారి వారితో మాట్లాడితే వారు యెంత సులభులో తెలియును మితి భాషణ గాత్రి పాటకులకు చాల అవసరముఅని యెల్లప్పుడూ బోధిస్తూ ఉండేవారు

పాఠము చెప్పే సమయాల్లో శిష్యులు ఒక్కొక్కప్పుడు చెప్పినదాన్ని అర్థము చేసుకోలేక విసిగించినప్పటికి కష్టము కలిగించుమాట పల్లెత్తు అనలేదు; పరిగడా అర్థము అయ్యేటట్లు బోధించడం ఎలాగా అని మార్గాన్వేషణ చేసి సఫలీకృతులయ్యేవారు. అరటిపండు వొలిచి చేతిలో పెట్టినట్లుగా పాఠం చెప్పటంలో గాయక సార్వభౌముని ప్రతిభా విశేషము నిరుపమానము ఆ విషయంవల్ల కేవలము అనుభవైకవేద్యము.

ఆయన గురుభక్తి

మరో విషయం వారికిగల గురుభక్తి అపారము అనుక్షణము గురుస్మరణ చేసుకుంటూ 'గురుభక్తి ఎలావుండాలో' అన్న విషయం ఛాత్రకోటికి తెలియజేశారు శ్రీ పంతులుగారు వారి సద్గురు ఆరాధనోత్సవాలు ప్రతి సంవత్సరము జరిపించినారు. ఆ వుత్సవాలలో వర్థమాన శిష్యతతికి అవకాశ మిచ్చి పాటకచేరీ అంటే భయము పోగొట్టినారు. ఈ వుత్సవాలు జరుపుటవల్ల అటు భక్తికి, యిటు శిష్యులకు అభివృద్ధి దాయకమై మహోపకారము జరిగినది. చివరకు వారి అంత్యసమయమందుకూడా గురు ఆరాధనోత్సవాలు జరిపించుచు ఒకనాటి ఉదయము స్నానముచేసి శుచియై గురుప్రసాదము లఘువుగా పానముజేసి మడిబట్టతో అతిసునాయాసంగా భౌతిక దేహమును చాలించినారు. ఇంతను భోజనమునకు వత్తురని యెదురుచూచుచు వున్న సహాధ్యాయ శిష్య, ప్రశిష్య, మిత్రబృందానికి యీ వార్త శిలాప్రతిమలను చేసి నమ్మకుండా చేసినది వారి కృషి ఫలితముగా కన్ను తెరిచిన దేశము వారినిచూచి గౌరవించు సమయానికి వారు గతించారు.

ఈ విధముగా జీవితాంతము సంగీత కళా ప్రపంచములో అత్యుత్తమ స్థానాన్ని అలంకరించి కళాభివృద్ధికై రక్తము ధారపోసిన మహావ్యక్తి గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారికి ఆంధ్ర దేశము యెంతేనా బుణపడి యున్నదన్నమాట ప్రతివారు మరువరాని విషయము

"రాతిగుండెల నైనా కరిగిస్తుంది"

"పాషాణ హృదయాన్ని కరిగించగల శక్తి, కొండలను మోసు యున్నలవలె వేయగలశక్తి, కఠినమైన వకదామువును వంచగల శక్తి సంగీతానికి కలదని దానిమహిమను కీర్తిస్తూ విలియం కాంగ్రీవ్ "ది మోర్నింగ్ బ్రైడ్" అనే నాటకంలో ఒకచోట పేర్కొన్నాడు.

ఫిల్మ సంగీతంతో స్వరసమ్మేళనం

రాగధారి సంగీతంతో పోటీ పడకుండా చూడవలసిన అవసరం

రచన
శార్ఙ్గదేవ

గడచిన రెండు దశాబ్దాలలో స్వర సమ్మేళన పద్ధతి భారతీయ సంగీతాభ్యాసంలో వచ్చి నిలచినదనే చెప్పవచ్చు మన నగరాల్లో దీనిని ప్రోత్సహించేవారు చాలమంది ఉన్నారు మనకు పశ్చిమంతోగల సంపర్కము చేత అది ముందరకొండిగానైనా, అందరికి తెలిసేటట్టుగానే మన సంగీతాభ్యాసంలో ప్రవేశించినది అయితే అది జనామోదం పొందిందని మన సంగీత శాస్త్రజ్ఞులు వారి పల్కులలో పుస్తకాల్లో వెల్లడించుటకు వెఱనుచున్నారు శాస్త్రజ్ఞులు తమ సమావేశాల్లో కూడా దానిని గురించి పదిమాటలైనా పల్కుటలేదు మన సంగీతము తొక్కిన ఈ నూత్న పథము మంచో, చెడ్డో వారు విమర్శించుటయును లేదు మనబోంట్లెవరన్నా వారి అభిప్రాయమును నిర్ధారణగా తెలుసుకోవాలను పటుపడినప్పుడు, వారు దానిపై తమ తిరస్కృతిని తెల్పుట తప్ప తిరస్కృతి వినరు దిగరు

శాస్త్రీయ సంగీతకారులకు నచ్చకపోయినా, చిత్రజగతిలో, గ్రామఫోను స్టుడియోలలో సంగీత రచయితలు, మ్యూజిక్ డైరెక్టర్లు, స్వరసమ్మేళన పద్ధతి మనకు క్రొత్తకాని వింత వస్తువనో, లేక విశేష సందర్భాల్లో ఉపయోగపడుతుందనో దానిపై మోజుపడి, సంగీతాభ్యాసంలో ప్రయోగం చేస్తున్నారు క్రొత్తపోకడల బోవుచున్న మన నాటకోద్యమం, నృత్యనాటక ప్రదర్శనాల్లో కూడ అది ప్రవేశించినది. నిజం చెప్పాలంటే స్వరసమ్మేళనము శాస్త్రవాదములలో లేకపోయినా, సంగీతాభ్యాసంలో మాత్రం ఉన్నది.

జనసామాన్యమునకు దానిపై అభిరుచి కల్గినపుడు, శాస్త్రజ్ఞుల లక్ష్యమేమైయుండవలయును? 'లక్ష్య ప్రధానం ఖలు శాస్త్రం' అన్నాడు పుండరీక విఠలుడు అంటే శాస్త్రము కళను అనుసరించుంది కదా అని అర్థము శార్ఙ్గదేవుడు తన సంగీత రత్నాకరములో శాస్త్రము కళను అనుసరించునదే యనిరి. వాడుకలో నున్న అభ్యాసముల నది గొలింపవలెనియు శాస్త్రమునకు, అభ్యాసమునకు భేదము లేర్పడినపుడు శాస్త్రము కళననుసరించి వివరింపవలెనియు గ్రహించారు ఇట్టి సందర్భములో మన శాస్త్రజ్ఞులు ఫిల్మ సంగీతము ప్రవేశము భావములను తెల్పకుండుట విచిత్రముగా నున్నది

ఇపుడు జనసామాన్యములో కొందరికి శాస్త్రీయ సంగీతమంటే తలనొప్పి, ఫిల్మ సంగీతమంటే బలే మజా ఈ ఫిల్మ సంగీతములో నోటిపాటలలోని పలుచదనమును, అభేదస్వనమును బొపుటకై, వాద్య సమ్మేళనముతోనో, కంఠముల కలయికతోనో కూడిన అన్వయములు తప్పులు తిప్పలై యుండును ఏదైనను కారిందు, ప్రజామోదము బొందిన వెనుక శాస్త్రజ్ఞులు గుర్తింపక తప్పదు నిషిద్ధపథము ప్రవేశించి ఫిల్మ సంగీత రచయితలు, కళాకారులు ప్రజామోదముసే కాక వారి నుండి పైకమునుగూడ, శాస్త్రీయ సంగీత కళాకారులకంటే ఎక్కువగా చూరగొనుచున్నారు. చిత్రజగతిలో స్వరసమ్మేళనము స్వభావసిద్ధముగానో, పాశ్చాత్య సంగీతము ననుసరించి చేసిన ప్రయోగాలవల్లనో కలిగినది అది ఒప్పో, తప్పో కాని వాడుకకు వచ్చుకొన్నవెనుక ఇకనైనను ఫిల్మ జగత్తులో పాతుకొన్నదాని అభ్యాసములను, క్రొత్త సంప్రదాయములను వివరణదృష్టితో పరికించి, గ్రంథస్థము చేయుబరే శాస్త్రజ్ఞుల విధియని నా యభిమతము.

స్వరసమ్మేళనమంటే ఏమిటి?

స్వరసమ్మేళనము (హార్మనీ)అంటే ఏమని మనము నిర్వచింపవలసి యున్నది. అది నికరిత్యా సమ్మేళనము అనుమేళనము (హార్మనీ), విమేళనము (కౌంటర్ పాయింట్)లని రెండు విధములు. సంగీత మధురిమను పెంపొందించుటకై అనుగుణ్య స్వరములను అన్వయింపజేయుటయే అనుమేళనము. కొన్ని రాగములను లేక శ్రావ్యములను అన్వయింపజేయుటకు విమేళనమని పేరు. అనుమేళనము లంబదృష్టిగలది; విమేళనము దిక్ప్రక్రియదృష్టితో సాగుచుండును అయితే వాడుకలో అనుమేళన విమేళనములు పరస్పరాధారములు కావున, కొన్ని వేళల వాటి మధ్య ఎల్లలను ఏర్పరచ సాధ్యపడదు.

స్వరసమ్మేళన పద్ధతి ప్రాచీన భారతములో వాడుకలో నుండెనని వాదించువారు లేకపోలేదు. నాట్యశాస్త్ర గ్రంథకర్తయైన భరతునికి పూర్వమే అభివృద్ధి చెందియుండెననియు, వాడుక లేమి చేగతి శతాబ్దాల్లో అది సన్నగిలి జీర్ణించెననియు వారి వాదము. అయితే మన సంగీతజ్ఞులలో నూటికి తొంభైతొమ్మిది యుంది సమ్మేళన పద్ధతి మన సంగీతమునకు అన్యమని భావించుచున్నారు భరతునినుండి భాత్‌ఖండేవరకుగల శాస్త్రజ్ఞులు, వాగ్గేయకారులు దానిని గూర్చి తమ గ్రంథములలో ప్రస్తావించునూడ లేదు భారతీయ సంగీతమునుగూర్చి వ్రాసిన పాశ్చాత్య శాస్త్రజ్ఞులు స్వరసమ్మేళన లోపమే భారతీయ సంగీతమును పాశ్చాత్య సంగీతమునుండి ప్రత్యేకించుచున్నదని నిర్ణయించుచున్నారు కాని, బొంబాయి సంగీతములో సమ్మేళన పద్ధతి అంతర్గతమై యుండెనువాదము అసాధారణము, అసమంజసము

పాశ్చాత్య దేశాలలో సమ్మేళన పద్ధతి మన దేశములోకంటే ముందుగా ఎందుకు స్వీకరింపబడినదని చారిత్రకముగా పరిశీలింతము సంగీత చరిత్రలో క్రీస్తుశకం 1200 నుండి క్రీస్తుశకం 1650 వరకు చాలా ముఖ్యమైంది. అప్పుడే ప్రాశ్చాత్య సంగీత ములమధ్యగండిఏర్పడినది పశ్చిమసంగీతము పాతి పోకడల బోక క్రొత్తమార్గముల నవలంబించినది. "రాగధారి" పంథాను విడనాడి సమ్మేళన పద్ధతిని చేపట్టెను. అనుమేళన, విమేళన పద్ధతుల జొప్పించి, పూర్వపు సంప్రదాయాలతో తెగతెంపులు చేసుకొని పాశ్చాత్య సంగీతము వినూత్న సృష్టికి పూనుకొంది.

ఈ క్రొత్త సృష్టికి దారితీసిన స్థితిగతు లేవి? పండ్రెండవ శతాబ్దపు యూరప్‌లో "చర్చి" సంగీతము భక్తిరస గానము, "మిన్‌స్ట్రెల్" సంగీతము కథకుల గానము సమష్టి సంగీతమై యుండెను. అంటే వ్యక్తులు వేర్వేరుగా పాడక, బృందగాన పద్ధతితో పాడుచుండిరి. సంగీతము మంద్ర, మధ్య, తార స్థాయులు మూడింటితోను విస్తృతిజెంది యుండెను, ఒక శ్రుతికి అందరు గాయకులను పాడుట దుస్సాధ్యమాయెను. కారణము ప్రకృతి సిద్ధముగానే మగవారిని ఆడవాడవారివే కాక, ఒక్కొక్క వర్గంలోనే కూడ కంఠస్థాయి, దాని విస్తృతులు మారుచుండును. కొందరు క్రింది స్థాయిలోని పాడిన, మిగిలినవారు పై స్థాయిలోని అనుగుణ్య శ్రుతికి కూడ ఎంతో సేపు పాడ లేకపోయిరి బృందగాన సాధనలో ఇబ్బందులవల్ల, సమ్మేళన పద్ధతి ప్రవేశపెట్టబడెను అప్పుడు ప్రకృతి సిద్ధమైన కంఠస్థాయి భేదములుగల గాయకులు, వారి వారి కంఠ విస్తృతికి తగిన శ్రుతిని స్వీకరించి బృందగానములో పాల్గొనవీల యేను ఇట్లు సమ్మేళన పద్ధతి కొద్దిగా ఆరంభమైనా, కొన్ని శతాబ్దాల్లోనే పాశ్చాత్య సంగీత రచయితల, కళాకారుల చేతుల్లో మహత్తర ప్రగతి చెందినది.

స్వరాల పరస్పర సంబంధం

నాట్యశాస్త్ర కర్తయైన భరతునికి పూర్వమే వాది, సంవాది, వివాది స్వరముల ప్రకృతిని గూర్చి భారతీయ రీతికి యుండిరి పురాతన గ్రీసు, చైనా సంగీతజ్ఞులకును, ప్రాచీన తమిళులకును స్వరముల పరస్పర సంబంధము తెలిసియే యుండెను. అయితే, సంగీతము వ్యక్తిగతమై యుండినందున, వారెవ్వరును అట్టి సంబంధమును విరివిగా ఉపయోగించుకొని తెచ్చుకొ లేదు మరియు భారతదేశములోఅట్టి సమ్మేళన పద్ధతికి రాగాలాపము ప్రతిబంధకమాయెను - రాగమే మన సంగీతమునకు ఆత్మ రాగ విస్తరణకు కల్పనాశక్తియు భావోద్రేకము అవసరము సమ్మేళన పద్ధతియందు రచనలలోని స్వరములకు, గతి ప్రాధాన్యము మొదలు క్రమశిక్షణ కావలయును కల్పనాశక్తియు, రచనలలో స్వరముల క్రమము తప్పక పాడుశిక్షణము పరస్పర విరుద్ధములు. "రాగధారి" సంగీతములో చాటుధారగా చేయబడు రాగాలాపము అప్రయత్నముగా జరుపవలసిన స్వర ప్రయోగములకును, అభ్యాసబద్ధమైయున్న సంగీత రచనకు ఏ మాత్రము ఒడుదుడుకులు కలుగక క్రమగతి ననుసరించు సమ్మేళన పద్ధతికి పొత్తు కుదురదు

భారత దేశంలో బృందగానము తీరు

పదమూడవ శతాబ్దారంభమునకు పూర్వమే బృందగానము మన దేశంలో వాడుకలో వుండినట్లు శార్ఙ్గదేవుని సంగీత

(మిగతా 5 వ పేజీలో)

అతిమూత్ర వ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెర పోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమవుతుంటారు దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇంజక్షన్ మాత్రమే ఇవిపెట్టాదు దానివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా విలిచిపోతుంది ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం పోయటం వెదలటము దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకువేలమంది మృత్యు ముఖము నుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి, అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకు బాగా తేలిక అవుతుంది. దీనికి పత్యంలేదు ఇన్‌జెక్షన్లు అవసరం లేదు ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి- ఉచితంగా పంపెదము 50 బిళ్ళల బుడ్డి ఖరీదు రు 6-12-0 ఉ ప్యాకింగు, పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ, (A.H.) పోస్టుబాక్సు నెం 587, కలకత్తా.

అమ్మ చెప్పింది—

ఒక రాత్రిలోనే **బ్రూక్లాక్స్** మిమ్ము చక్కపరుస్తుంది



బిడ్డలకు బ్రూక్‌లాక్స్ కమ్మని రుచి యిష్టంగా వుంటుంది అసహ్యమైన రుచిగల యితర మందులవలె కాదు. రాత్రి పండుకొనునప్పుడు ఒక చిన్నముక్క యిస్తేచాలు. మీకుగాని, మీ కుటుంబానికిగాని వేదిమందు కావలసివచ్చినప్పుడు ప్రత్యేకంగా బ్రూక్‌లాక్స్ అడగండి. విరేచన బద్ధకం పరిహరించుటానికి యిదే సక్రమమైన మార్గము

వెస్టుమినిస్టర్ లేబరేటరీస్, లిమిటెడ్, లండన్‌వారి తయారీ
ఏజంట్లు-
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ
99, ఏ ఆర్మీనియన్‌వీధి, మద్రాసు. OMA. 18

అతి త్వరగా ఆరోగ్యం చేకూరుచున్నది
డాక్టరు
ఓవల్‌టిన్
వాడమనుటచే

జబ్బుపడి కోలుకుంటూన్న వారికి, 'ఓవల్‌టిన్'లోని ఆరోగ్యకరమైన గుణములు తెలిసికొనే డాక్టర్లు వద్దులు తప్పక దీన్ని వాడమంటారు. 'ఓవల్‌టిన్'లో చేరిన—పండిన బార్లీ మాల్టు, అద్భుతమైన ఆహారం మీగడ, ప్రత్యేకంగా తయారైన కోకోలో స్వాభావికమైన పాస్ఫరైట్సు, విటమినులు చేరి తయారైన 'ఓవల్‌టిన్' బాగుగా ఆరోగ్యాని కెంత పనికివస్తుందో వారికి తెలుసు. ఈ రుచికరమైన ఆహారపానీయములో విటమిను బి. డి. లు దీని గుణమును అధికం చేస్తున్నాయి. 'ఓవల్‌టిన్' లేబరేటరీలలో యిందులో కలితీకాకుండుటకు అనుక్షణము జాగ్రత తీసుకుంటారు పరిశోధకులు. ఎవరైన మీకు తెలిసిన బలహీనుడుంటే వాని ఆహారమునకు 'ఓవల్‌టిన్' చేర్చిన వెంటనే ఆరోగ్యము పొందగలడు. ఇంతేగాదు సుమా, 'ఓవల్‌టిన్' కుటుంబములోని ప్రతి ఒక్కరి ఆరోగ్యము దక్కగా వుండేందుకు యిది సహాయకారి యనునది మరువవద్దు. 'ఓవల్‌టిన్' అడిగి వాడుడు. వరితిలను దరికి రానీయకుడు.

డిస్ట్రిబ్యూటర్లు - గ్రహామ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

ఓవల్‌టిన్

జబ్బుపడి లేచిన తర్వాత వేగముగా బలము కూర్చును.

ఆగ్నేయ ఆసియా గాన కళపై ఆంధ్రుల సంగీతచ్ఛాయలు

రేడియో శ్రవణం ద్వారా ప్రపంచం లోని పెద్ద దేశాల రాజధానీ నగరాలే కుండా చిన్న చిన్న రాజ్యాల ముఖ్య పట్టణాలుకూడా మన ఇంటి వాకిటిలో మన శ్రోతకు కట్టినట్లు కనబడడమే కాక, ఆయా కాలాల్లో జరిగే విప్లవాలు, విధ్వంసాలు, పరికాల వైభవాలు, ప్రజల మహోత్సవాలు, క్రీడా వినోదాలు, సంగీత, సాహిత్యాది శిల్పకళలు మనకి అత్యంత సన్నిహితా లైపోతున్నాయి. లండన్, వెల్లింగ్టన్, న్యూయార్క్, మాస్కో, పారిస్ వంటి దూర దేశ నగరాల మాట అటుంచి, మనదేశానికి చుట్టుపక్కల వున్న దేశాల ప్రధాన నగరాల్లో బర్మా రాజధాని రంగూన్, థాయ్‌లెండ్ రాజధాని బాంగ్ కాక్, ఇండో-చైనా రాజధాని నగరం సైగాన్, ఇండొనేసియా ముఖ్యనగరాలు బటావియా జోగ్యకార్తా, మలయా రాజధాని సింగపూరు, వీటినుంచి కూడా, సాయంత్రం రేడియో ర కూర్పుని ముల్లు త్రిప్పుతుంటూ వుంటే ఆయా దేశాల వార్తలూ, విమర్శలూ, ప్రసంగాలూ, నాటకాలూ వగైరా వాటిద్వారా వాటి సంస్కృతి కరతలామలకం అనిపిస్తుంది. డబ్బు లేకుండా మానసికంగా మనం ఆయా దేశాల్లో సంచరిస్తున్నట్టుగానే వుంటుంది.

శ్రీ నా వాశేకులో యూనివర్సిటీ హల్ లో వుండి, చదువుకొంటుండే రోజులలో (1937-40 మధ్య) మా హాస్టలులో ఒక రేడియో పెట్టించుకున్నాం. రేడియోకు దగ్గరగా కూర్చుని దీక్షగా ప్రపంచ పరిభ్రమణం చేయడం మొదలు పెట్టాను. బొంబాయి తీరాలకు దగ్గరగా చేరింగూను వినిపిస్తుండేది సాయంత్రం. బర్మీస్ లో కార్యక్రమాలను ప్రకటింపబోయేముందు ఒక మంగళవాద్య సంగీతం ఒకటి వినిపించేవారు మన పొట్టి సన్నాయిపై కర్ణాటకపు పాట అట్టే విరిగిపోతూవుంటే ఎలా వుంటుందో అలా వుండే సన్నాయిలోనుంచి వచ్చే నాదం; కూడా ఘంటా తరంగిణి, వర్మ వాద్యాల చప్పట్లూ పక్కవాద్యాలు అత్యంత కొంత పరిచితమూ, కొంత విచిత్రమూ అయి స్వరాల్లో గ్రాతిపదిక రికార్డులు వినిపించేవి అప్పటికే అయిదేళ్ల క్రితం బర్మా, జపాను దేశాలు వెళ్ళివచ్చి ఒక పెద్దమనిషి మా పెద్దన్నగారి స్నేహితుడు కొన్ని బర్మీస్ సంగీతపు రికార్డులు తెచ్చి, మా యింట్లో వేసి వినిపించాను. అప్పుడు వినడానికి మనస్సు అపరిచితమై బాల్యంలో వుండేదో ఏమో ఆ విపరీత సంచారాలకి కొంత దిగులుతో భయపడి ముడుచుకుని సంకోచపడేది. ఎదిగి పెద్దయాక రేడియో ద్వారా మానసిక పరిభ్రమణం చేసేటప్పుడు మాత్రం ఈ బర్మా, ఈ పెగూ, ఈ ఐరావతీతీరం, ఈ శ్యామదేశం, ఈ బటావియా ఈ జోగకార్తా, ఇవన్నీ నా దేశాలు-నా ఆత్మ ఇక్కడ ఎప్పుడో ఎన్నిసార్లో సంచరించింది; ఈ సంగీతం నా తొలి జన్మల తొలిపొద్దుల్లో నాకు పూర్వ పరిచితమే. అని హృదయాన్ని తట్టి పిలుస్తున్నట్లనిపించేది.

శ్రీ రజనీకాంతరావు

యూనివర్సిటీ లైబ్రరీలోని పుస్తకాలూ, పత్రికలూ, పఠన భాగాలలోని దక్షిణభారతచరిత్ర, ఇవి హృదయాన్ని మరింత విశాలం చేసి, నేను పూర్వజన్మంలో సంపాదించుకుని ఆతర్వాత అక్కడక్కడ వెదజల్లిన నా సంస్కృతి భాండాంపు సంపచ్చిహ్నాల నన్నిటినీ క్రమంగా జ్ఞాపకి పరిచాయి భారతీయుల ఉపనివేశములని బంకించంద్ర ఛటర్జీ బెంగాలీలో వ్రాసిన చిన్న పుస్తకం మా పెద్దనాన్నగారు తెలిగించిన దొకటి అప్పుడు మళ్ళీ జ్ఞాపకం వచ్చింది "ప్రాచీన భారతీయుల నాగరికజీవనం" అనే ప్రత్యేక వ్యాసం ఒకదానిని తయారు చేయవలసివచ్చింది. ప్రాచీన కంటే క్రీస్తుకూడా మూడు నాలుగు వేల యేళ్ళకుముందే మనవారు పాతాళమనే పేరుతో మయునిదేశంగా పేర్కొన్నదే మరైనా నాగరికత, మరైన పంచాంగం నెలకొన్న నేటి అమెరికా తెల్లవారి దండయాత్రలలో శిథిలావశేషమై మయజాతి ఏకొద్దిమందో పూర్వపు సంస్కృతిస్మృతి చిహ్నాలుగా మిగిలి ఉన్నారు. దక్షిణ అమెరికాలోని పెరూ దేశంలోని రామాయణగాథ, సూర్యపూజ మన భారతీయ సంస్కృతి చిహ్నాలే అన్ని వేలయేళ్ళ క్రితమే అంతదూరం వెళ్ళిన భారతీయులు క్రీస్తు పూర్వం రెండు మూడు వందల యేళ్ళకుముందు మాత్రమే ఆగ్నేయాసియాలోని ద్వీపాలకు వలస వెళ్లారని,పాశ్చాత్య చరిత్రకారులు వ్రాసిన వ్రాతలు సంకుచిత దృష్టితో వ్రాసినవని చెప్పక తప్పదు అశోకుని కాలం నాటికే మహానగరాలతో నిలిచిన ఆంధ్ర కళింగ రాజ్యాలకుతూర్పు సముద్రతీరం ఉమ్మడి సరిహద్దు ఆంధ్రానికి పడమటి తీరం కూడా వుండేది. ఓకెల్ అను పాశ్చాత్య చరిత్రకారుడు బర్మా, జావా, దక్షిణ మలయాకు వలసపోయిన భారతీయ జాతులను గురించి వ్రాస్తూ, క్లింగులనే ఈ జాతివారు కళింగులనీ, వీరి భాష తెలుగనీ, వీరు నివసించే దేశము మహానదీ గోదావరి మధ్య దేశమనీ వ్రాశాడు నాకు వింటనే జ్ఞాపకానికి వచ్చిందేమిటంటే, గంజాం జిల్లా నుంచి కాకినాడ దాకా ఉన్న దేశంలోని పాటకపు జనం ఎందరో ఏటేటా 'నా డెక్కి' రంగూన్, మౌల్మేన్ లో ఈ నాటికీ పోతూ వుండడమే బర్మాలో విడిసినవారిలోనే 'తెలంగు' లనే తెగ — తెలుగువారిని వెతుకోక్కర లేదు

వ్యాపారం తెచ్చిన విజ్ఞానం

మన ఆంధ్ర చరిత్రలో ఏయే కాలాల్లో నౌకాయానానికి మన జాతి పసిద్ధి పొందిందో? దానిని దృష్టాంతా లేవిటి అని అడిగితే — మొట్టమొదట శాతవాహన రాజుల్లో ప్రసిద్ధిపొందిన యజ్ఞశ్రీ నాణాల మీద నదు దాలలో విహరిస్తున్న నౌక బొమ్మకంటే దృష్టాంతం ఏం కావాలి? ఆంధ్ర ఇక్ష్వాకులనాటి రేవుపట్టణాలు కూడూరు, ఘంటసాల, అక్కడి నాసవాల ద్వారా బయటపడ్డాయి కాకతీయ గణపతిదేవ చక్రవర్తి మోటుపల్లి, కోరంగా రేవుల్లో సుంకములకోసం చేసిన ఏర్పాట్లు — మ్యుటఫిలి అని పాశ్చాత్య చరిత్రకారుడు మార్కోపోలో పేర్కొన్నది మోటుపల్లే అనీ, వైజాగ్నాయంతో, ఈజిపురాం, గోముగో వర్తకం చేసిన ఈ రేవులని జ్ఞాపకానికి వచ్చింది. జావా దీవిలో ఆనాడు పాలించిన రాజుల శాసనములలోని కావిభాష లిపి మన వేంగీ చాళుక్య లిపికి సన్నిహితముల్ని చరిత్రకారులు నొక్కివక్కాణించినది వరకిం తర్వాత — నేను ఆ శతాబ్దులో ఏకోరీతిగా ఆదేశాల్లో ప్రయాణం చేసే ఉండి తీరాలని నిర్ణయించుకున్నాను

ఈ చారిత్రిక విషయాలు తెలుసుకునే టప్పటికి కీర్తిశేషులు పూజ్యశ్రీ ప్రభాకర శాస్త్రిగారు హుంవిలాస పీఠికలో చేసిన శబ్దవిచారం మనస్సును మరికొంత విప్పారింది.

తెలుగాసీరి వినాయి, గోవ, రమణా సాంబయిలుడు మహారాజ నవంతిరాయు రెడ్డి ఘూపాలుని బొండా గారాన్వయుడై అంచి తివ్యన శెట్టిగారి వెనలలోని ఎరుల వాణిజ్యగౌరవం పొందుతూండేవని శ్రీనాథకవి సార్వభౌముడు వాకుచ్చేడు తరుణాసీరే బర్మాలోని పెవాపెరం అని, అక్కడినుంచి వచ్చిన ఒక జాతి గోంగూర దనాసరి గోంగూర అంటారనీ ఆచార్యశ్రీ ప్రభాకరశాస్త్రులవారు వ్రాసిన నానాసరిమాటనుంచీ హిందూస్థానీలో దనాశ్రీ అనీ, కర్ణాటకంలో ధన్యాసి అని పిలుస్తాండే రాగం వొచ్చిందని కూడా చెప్పారు పాల్కురికి తన పండితారాధ్య చరిత్రలో దీనిని ధన్నాసి అని పేర్కొన్నాడు అప్పటి తెలుపుల్లో ఒక సారి కాకినాడ వెళ్ళినపుడు ఒక తోలుబొమ్మలాటలో వంతపాటకత్తె ధన్యాసి రాగంలో తారస్థాయిలో సంచారం చేస్తుంటే వెంటనే హోస్టల్ రేడియోలో విన్న బర్మా సంగీతంలో కొన్ని గాయాలు గుర్తుకువచ్చాయి ఒకరాత్రి వేళకి ఆ పాటకురాలు కాంభోజిరాగం ఎత్తుకుంది. తెలుగువారికి అనాదిగా అత్యంత ప్రీతికరమై పెద్దన, రామరాజ భూషణుకువంటి రసికకవుల పద్యాలలో నాయికల జీవికలను రసవంతంచేసిన ఈ నుతిమెత్తని రాగానికి ఈ పేరు ఎందుకు వచ్చిందా అని ఆలోచిస్తూంటే సైగాన్ రేడియోలో విన్న ఒక సంగీతచ్ఛాయ, ఇండోచైనాలోని ఒక భాగానికి పేరయిన కాంభోడియాకు కాంభోజ దేశమనే ప్రాచీన నామముగా పక్కపక్కనే స్ఫురించాయి. శక, యవన గాంధార పహ్లవ, కాంభోజ, బాహ్లీక ఇత్యాదిగా మనదేశానికి సరిహద్దులోని మ్లేచ్ఛ కిరాత దేశాలలోని ప్రజలకు పర్యాయపదములుగా వాడిన పేర్లలో కాంభోజం వున్నప్పటికీ, అది వాయవ్య సరిహద్దులోని జాతిఅనిఎవరూ నిరూపించి చెప్పకపోవడం చేత, పాల్కురికి సోమనాథుడు దీనిని కాంభోద అని అనడంచేత, ఇప్పటికి మిగిలిన దక్షిణాదివాళ్లంతా దీనిని కాంభోది అంటూండడంచేత ఈ కాంభోది యీ దేశ ప్రాచీననామముగానే దానిని పరిగణిద్దామని అనుకొన్నాను. అంతటితో మన కాంభోజరాగ రహస్యమునకు తోడుమన జానపద కథల్లోని కాంభోజరాజుకథ కూడా గుర్తుకు వచ్చింది. మన దేశంవారు కాంభోజ దేశానికి వస్తూపోతూండడం చేతనే ఆదేశపురాజా పేరుతో మాయల ఫకీరులవంటి పాత్రలతో కథలను కల్పించుకుని ప్రజాసామాన్యము నిత్యమూ గానం చేసుకుంటూ వుండేదికదా.

బర్మాలోని బౌద్ధ సంఘ గానములన్నీ సింహళములోగాని, శ్యాం లోగాని బౌద్ధ సంగీతులలో వినవచ్చే ప్రాకృత శ్లోకములు పాడే ధోరణే, 'వేదధోరణికి' దగ్గరగా ఉంటూ, సంగీతంలో స్వరసమ్మేళనమును అంతగా పాటించకుండా ఉంటుంది.

థాయ్‌లాండ్ (సయాం) రాజధాని నగరం బాంగ్ కాక్ లోను, ఇండోచైనా లోనూ మనకు రామాయణఘట్టాలు, ఇతర సంస్కృత సాహిత్య ప్రసిద్ధకథలూ నాటకములుగా, కవితలుగా వినిపిస్తాయి.

మలయాలోను, సుమాత్రా, జావా, బోర్నియో, బలి, ద్వీపాలలోను ప్రాచీన కాలంలో హిందూ నాగరికతే ప్రబలంగా ఉండేది దరిమిలాన ప్రజలు మహమ్మదీయమతం అవలంబించినప్పటికీ, వారి పేరుల్లోకూడా భారతీ సంస్కృతి చిహ్నాలు నిలిచిపోయి మహమ్మద్ అజ్మర, యూసఫ్‌సుబంధు, సుకర్నోవంటి పేర్లు వినిపించినట్లే, వారి కవితల్లో గాథలలో సంగీతములో కూడా కొంత మటుకు మహమ్మదీయ ప్రాంతాలయిన మధ్య ప్రాచ్య దేశముల ధోరణులు కలిసి, ప్రాచీన భారతీయ సంగీత ప్రాతిపదికలే వినిపిస్తాయి సుమారు 15 ఏళ్ళక్రితం ఒకసారి విని, అప్పుడప్పుడు వింటూ మళ్ళీ ఈ వ్యాసం వ్రాసేముందు మరొకసారి విన్న పాటలనుబట్టి ఈ ప్రాతిపదికలలో తప్పక మన తెలుగువారి సొంతి ముఖ్యాల మోహన, ఆభోగి, భూపాల రాగముల ధోరణులు చాల సన్నిహితంగా కనిపిస్తాయని రూఢిగా చెప్పవచ్చు

బర్మా, చైనా, జావా సంగీతాలు

బర్మా, ఇండో-చైనా, ఇండొనేసియాల సంగీతంలో మాత్రమే కాదు చైనా, జపానుల సంగీతంలోకూడ మన సాన్నిహిత్యం చాలా కనిపిస్తుంది ఒక జపాను గేయంలోని రాగం మన కనకాంగి మేళకర్త రాగానికీ, అసావేరి రాగానికి మధ్యగా వున్నట్టు వినిపిస్తుంది ఎటూచ్చీ అక్కడి స్త్రీలు ఫాల్సెటో అనబడే కృత్రిమ తార స్థాయిలో పాడడం వినడం అలవాటు లేని మన దేశీయులకి ఈ నాడు మొదట వికారం కలిగించవచ్చు శాస్త్రదృష్ట్యా పరిశీలించి మాస్తే సర్వస్థానముల పట్టు విడుపులు, గమకముల ప్రయోగములు, రసభావముల శోధింపు ఈ ముఖ్య విషయాలలో ఈ దేశముల సంగీత పణితులన్నీ పరస్పర సౌందర్యాన్ని చాటుతూంటాయి

బర్మా సంగీతంలో గాని, చీనా, జావా సంగీతములలో గాని, గమకాలున్నాయి గాని, ఈ గమకాలు, వారి రాగాలు మన సంగీతంలో లాగ శాస్త్రరీత్యా సుశిక్షితమైనవి కావు. కట్టుదిట్టాలు లేక స్వరాల వ్యక్తివ్యక్తికి తమస్థానాలుమారుతూవచ్చే అవకాశాలు ఎక్కువ. మొత్తంమీద ఆగ్నేయాసియా సంగీతంలో, లయలో కూడా రెండు మూడు తేలిక తాళములే ఎక్కువ వ్యాప్తి పొందాయి లయలో నూతనొక్క తాళములను ఏర్పాటుచేసి, ఇంకా వాటిలో కూడా అనేక కొత్తకల్పింపులతో విచిత్రగతిని సంచారములకవకాశము కలిగించే మనశాస్త్రమునతోపాటు, సింహళములోన కాండ్యను నర్తన నృత్యముకూడా బహుధా వికాసం పొందింది కాండ్యను నృత్యములో నోటితో చెప్పే మద్దెల శబ్దములలో తందానతానా తిత్ తిత్ తకతకతిందానా ఇలాగ రావడం మాస్తే మన తెలుగువారి బుర్రకథల పూర్వపల్లవి తందానతాన దీనికి తాతో అన్నా కావా అనిపిస్తుంది. ఎందుకంటే దేశంలోని మిగిలిన లయశాస్త్ర ధోరణుల లోని శబ్దాల్లో కిటతకతరికిటగ, తక్కిమి, తకిఝణు లాంటివి ఎన్నిటిని ఉపయోగించినా తందానతాన శబ్దములను మా తెలుగువారి బుర్రకథల్లోను, సింహళదేశపు కాండ్యన్ నర్తకుల లయ శబ్దాల్లోను వింటాము వీరి బలినృత్యానికే కంకన్నట్టే మనికూడా పేరు. అది మన దేశంలో గ్రామాల్లో గ్రామదేవతకు బలిచ్చేటప్పుడు చేసే కరగ సంబరంలో కరగ నెత్తుకొనే వాడు 'కర మెక్కి', 'శివమెక్కి' ఆడే నృత్యం.

తెలుగు జానపదగీతాల ఛ్చాయలు

ఇండో-చైనాలోని దక్షిణప్రాంతమైన కొండభూముల్లోని వారిని మొంటినియార్డులు అంటారు వారి సంగీతంలోకూడా లయకు ప్రాధాన్యం ఎక్కువ. పాటకు అంతగా ప్రాముఖ్యంలేదు అంటే పాటలో నాదం వుంటుంది కాని, మాట అంతగా ఉండదు స్త్రీలు బియ్యపు దంపుళ్ళ సమయములో, తిరగలి, విసిరే వేళా, మగవాళ్ళు దంపంలో దుంగలు కోసే వేళా తెలుగు జానపదులు పాడేటట్లుగానే పాడతారని దంబో అనే ఆయన వ్రాశాడు.

ఇండో-చైనాలోని మొంటినియార్డులు వాయించే వాద్యాల్లో 'కోవాల్' అనేది మన పిల్లనగ్రోవే అయితే నోటితో ఊదడానికి మన వేణువుకు మొదటిలో పక్కగా ఒక బెజ్జంవుంటే వాళ్ళ వేణువుకు మనపిల్లలు ఆకులు నేరబ్బుర బేయూ బూరాల్లో పెటే చిల్లిని పుడుకీపీకబడులు గుండ్రటి గొట్టపుపీకను వాడతారు. నాలుగైదు గొట్టాలూ, తిత్తివుండే బ్యాగ్ పైప్ స్కాట్లండువారిదో మరే విదేశీయులదో అనుకుంటాంగాని,అదికూడ సన్నాయి తిత్తిగాని, తిత్తి రూపంలో మనదేశంలో అనాదిగా వస్తూ వున్నదే ఈ విషయం పాశ్చాత్యులే ఒప్పుకున్నారు. మన పాముల వాళ్ళు ఊదే నాగస్వరం కాయకే అనుగుణ వేళ్ళు మూసి స్వరభేదం కల్పించే పిమను గొట్టం అడ్డముగా సొరకాయ బొబ్బులో అతికించిన 'బెరో' అనే వాద్యం వొకటుంది. సొరకాయ నోటితో పూరుకుంటే పిమను గొట్టపు కన్నములను వ్రేళ్లతో మూసెయ్యడం లాగ పట్టుకొని వేళ్ళతో మూస్తూ వాయిస్తాడు

టోంగ్ అనే వాద్యం చిరత కొబ్బరిచిప్పవంటి దానికి రెండు పక్కలా రెండు వెదురు బద్దలను బిగించి రెండూ కలిసిన రెండోకొసనుమధ్యనుంచి ఏకతంతిని కొబ్బరిచిప్పలోకి బిగించి కట్టి వుంటుంది. మన నాయకుల ఏకతారా, మన బుర్రకథ గాయకుల ఒంటితీగె తంబురా దీనికి ప్రాతిపదికలు కావచ్చు ఇండో-చైనా వాద్యాల లోనే సింగ్ అనే వాద్యం అచ్చంగా మన తెలుగు జిగారి దవ్వువాగే వుంటుంది టయుకు విద్యుడానికే కాకుండా సంగీతానికి కూడా ఉపయోగిస్తున్నారు వీరిని మన ఆధునికులు

ఇండొనేసియా వాద్యాలు

ఇంక జావా, బలి దేశపు వాద్యాల్లో ముఖ్యమైనవేవిటంటే గమేలన్, జలతరంగిణి, ఘంటాతరంగిణి, వెదురు పిల్లనగ్రోవి గమేలన్ అనే పేరులోగ గాంధార చిహ్నంగానూ, మేళన్ అనే దానితో చేరి దాని సంస్కృతత్వ పేరు దాని పుట్టింటిని చాటిస్తూ నేవుంది. జలతరంగిణీ, ఘంటాతరంగిణులకు వారి భాషలలో ఏమంటారో తెలియదు వెదురు పిల్లంగ్రోవి తంసన్నంగా భారతదేశం ... పెట్టుకొని, పిల్లంగ్రోవి గొట్టపు రంధ్రాలను మూసి, తెరుస్తూ మధురమైన ఫిర్కాలతో, మంచి సౌలభ్యంతో వాయిస్తారు ఆ దేశీయులు. గమేలన్ వాద్యం పెనలుపెట్టి కలపచెక్కలు స్వరభేదాలు మోగే వేరువేరు పరిమాణాల్లో చెక్కి పచనగా పేర్చివుంటాయి వాటిపైని మెత్తని సుత్తులతో మోది నాదం పుట్టిస్తారు ఈ నాదం దబ్బుదబ్బుమా తెగిపోతూ వినిపిస్తూవుంటే మధ్యను విరామాల్లో ఘంటాతరంగిణి లేక పళ్ళాల తరంగిణి వాయించి అందులో ఒక్కొక్క స్వరం ఎంతసేపయినా ప్రతినాదం యిచ్చేటట్టు వాయిస్తారు నాలుగు దబ్బలుగ మేళన్ పైని కొట్టి ఒకటి రెండు ఘంటా తరంగిణి పైని కొన్ని స్వరాలు మోగించి, వేణువులో యూదు నాలుగు పల్లి సంగతులు పలికించి, స్వరమండలి పైని కొన్ని తీగలవరుసలు మీటి, వరుసగా తంత్రిపైని ఆ పళ్ళెలవంటి పిరకాయ గాని, దీర్ఘాలాపనతోకూడిన పాటగాని ఒకటి రెండు సంస్తులుపాడి వదలగానే మళ్ళీ యథాప్రకారం వాద్య తరంగిణులు మోసుకువస్తాయి అద్వైత జావా సంగీతంలోకి క్రమంగా మహమ్మదీయ మతంలోకి మార్పుతో పాటు మధ్య ప్రాచ్యంలోని పర్షియా, అరబ్బీ దేశాలలోని ఖురాన్ సంగీత ధోరణులు ఎక్కువగా చోరబడ్డాయి వాటితో పాటే కేమో శీతారు.

మన ఆచారాలు

బలిద్వీపంలో ఈ నాటికి చాతుర్వర్ణ్యం వుందనీ, అక్కడి బ్రాహ్మణులు మన బ్రాహ్మలలాగే సంస్కృతి మంత్రాలు చదువుతారనీ అక్కడికి వెళ్ళివచ్చిన దేశరాజు కృష్ణశర్మగారు చెప్పారు మన నీలాంబరిరాగానికి దగ్గరగావుండేరాగంలో 'సానిపనిపనిపమ' అనే స్వరసంచారంతో గమకాలలో మన తెలుగుదేశపు అవపిల్లలు స్వరజతిపాడేటంగా స్పష్టమైన ఉచ్చారణతో బలి ద్వీపపు ఆడపిల్లలు పాడిన రికార్డు ఒకటి నేను తరచుగా వింటూ వచ్చాను. బలిద్వీపపు సంగీతంలో వివిధరకాల ఘంటాతరంగిణులు, పళ్ళాల తరంగిణులు,ఎర్రపలకలతో చేసిన కొయ్య తరంగిణులు, వెదురుపిల్లంగోవి ముఖ్యమైనవి. మన లాగే బలిద్వీపవాసులకి కర్మసిద్ధాంతం పైని నమ్మకం హెచ్చు. పెద్దలపండుగకు ఒకదానికి బలిద్వీపంలో మన తెలుగుదేశంలో శివరాత్రి కోటప్పకొండ తీర్థంలో ప్రభలు కట్టినట్టుగా ప్రభలు కట్టి ఊరేగిస్తారు ఆ ఊరేగింపులో వివిధములైన బాకాలు, సింఘోన్యాలు, తాషా మరి పాలు మనదేశంలో లాగే వాయిస్తారట

మొత్తంమీద ఈ ఆగ్నేయాసియా దేశాలన్నిటి సంగీతం,లోను, రాగాల వైవిధ్యం అంతగా కనిపించదు కాని వినిపించే మూడు నాలుగు రాగాలూ మన మోహన ఆభోగి,భూపాల,నీలాంబరిరాగాలకు ఛాయామాత్రంగా మాత్రమే కాకుండా అనేక సంచారాల్లో గమకాల్లో కూడా పోలిఉన్నట్టుగా వినిపిస్తూ వినిపిస్తూ మధ్యమధ్య హఠాత్తుగా మన మనస్సు అనుకోనేవాటికన్న తీగ కొంచెం ఎక్కువ కట్టిగానో, లేక కాస్త అలసంగానో మోగితేకలిగే విపరీత స్వరాలు పలకడంతో ఆ రాగాలు కొంచెం మతం మార్చుకుని మారువేషం వేసుకున్న ఆత్మబంధువుల్లాగ అనిపిస్తాయి సరిగమపదని అనే సప్తస్వరాలూ సంచారంలో ఒక్కొక్కడిగా వినిపించవు ముఖ్యంగా షడ్జమం పంచమం అనిమనశాస్త్రకారులు చెప్పే అయిదు స్వరాల ఔడావరోహణలే ఈ రాగాల ప్రాతిపదిక.

బోరోబుదూర్, అంగోర్ వాట్ మొదలైన జావా ఇండోచైనా శిల్పాలయ కట్టడాలు, బర్మా పగోడాలను మాస్తే మనదేశ శిల్పాలతో కట్టడాలతో పోలిస్తే మన్నుల్లో కలిగేభావంవంటిదే కలుగుతుంది-మన సంగీతంలో ఆదేశాల సంగీతాన్ని పోల్చి చూస్తే కూడాను.

సంగీత కళ - సంగీత శాస్త్రం

శ్రీ పాలగుమ్మి పద్మరాజు

సామాన్యంగా దక్షిణ దేశంలో శాస్త్రీయ సంగీతమని, చౌకబారు సంగీతమని ఒక విభజన చేయడం అలవాటు. తక్కిన ఏ కళలకూ లేని ఈ విభేదం సంగీతం విషయంలో ఎందుకు రావాలో నాకు చిత్రంగా ఉంటుంది శాస్త్రీయ కవిత్వమని, సామాన్య కవిత్వమని గాని, శాస్త్రీయ చిత్రలేఖన మని, సామాన్య చిత్రలేఖన మని గాని విభేదాలు ఎరగం.

శాస్త్రానికీ, కళకీ ఉన్న సంబంధం చిత్రమయినది. కళ హృదయంలో పుట్టి హృదయానికి అందేది శాస్త్రం మెదడులో పుట్టి మెదడుకి చేరేది. కళ ఉద్వేగపూరితమయినది, శాస్త్రం తర్క ప్రధాన మయినది అయితే, సంగీతానికి ఉన్నట్టుగానే తక్కిన అన్ని కళల చుట్టూ కూడా శాస్త్రాలు బయలుదేరాయి కవిత్వానికి ఛందస్సు, అలంకార శాస్త్రంలాగా కవి అయిన వాడికి శాస్త్రం లొంగి ఉంటుంది అల్లాగే గాయకుడికి కూడా శాస్త్రం లొంగి ఉండాలి.

కళ ఉద్వేగంలో ఉద్భవిస్తుంది ఉద్వేగాన్ని ఆ స్థాయిలోనే సహృదయులకు అందిస్తుంది. సంగీతంలో వేరు వేరు రాగాలు, గతులు, తాళాలు పుట్టినప్పుడు అవి మహా గాయకుల కల్పనా ప్రతిభలో పుట్టాయి వాటిని విశ్లేషించగా సంగీత శాస్త్రం తయారయింది

గాయకులకు సంగీతశాస్త్రం అమూలంగా తెలియడం అవసరమని నేను ఒప్పుకుంటాను. ఎంచేతంటే ఏ కళయినా సజీవంగా అభివృద్ధి పొందాలంటే ఆ కళా సంప్రదాయాల పునాది మీదుగానే జరగాలి. కాని, టి.ఎస్. ఇలియట్ కవిత్వాన్ని గురించి చెప్పినట్టు, కళా సంప్రదాయాన్ని ఒక మహావృక్షంతో పోలిస్తే, ప్రతి కొత్త కళాఖండాన్ని ఒక కొత్త రెమ్మగానో, ఒక కొత్త పువ్వుగానో చెప్పకోవచ్చు అయితే, ఆ కొత్త రెమ్మగాని, పువ్వుగాని ఆ వృక్షం పూర్తాకృతి ఏ కొద్దిగా నయినా మారుస్తూ ఆ వృక్షంలో ఒక భాగ మయిపోవాలి అంచేత కళలో పెద్ద విప్లవాలూ రావు, ప్రభుత్వాలూ మారవు

కర్ణాటక సంగీతం కొన్ని కారణాలవల్ల ఏనాడో పరచిన ఇనప పట్టాల మీద ఏ మార్పూ లేకుండా యంత్రంలాగ నడుస్తున్నట్టు కనిపిస్తుంది. గడచిన రెండు వందల సంవత్సరాల ఈ మధ్య కొత్త సృష్టి అని చెప్పుకోదగ్గది ఏదీ జరిగినట్టు లేదు వెంకటి కీర్తనలే, వెంకటి పదాలే, వెంకటి తానాలే ఈనాటికీ పాడ్డం జరుగుతున్నది. ఇప్పుడు పాడే గాయకులలో నూటికి తొంభయితొమ్మిదిమంది వట్టి గ్రామఫోన్ పెట్టెవంటివారు. ఏ ఒక రిద్దరిలోనో అప్పుడప్పుడు రాగంలోనో, తానంలోనో, కీర్తన పాడ్డంలోనో, కొంచెం కొత్త కనిపిస్తుంది. అది కూడా స్పష్టంగా మన దృష్టిని ఆకర్షించేటంతగా వుండదు

శాస్త్ర దాస్యం ఎందుకు?

శాస్త్ర దాస్యం సంగీతాన్ని ఏ స్థితికి తీసుకొచ్చిందంటే కేవలం గణితశాస్త్ర పదగ్గరంగా అయిపోయింది. తెక్కగా చెప్పితే ఇంకో ప్రశ్న గాయకులకు ఉన్నట్టే కనబడదు.

గానానికి ఆయువుపట్టు నాద సౌందర్యం. ఇప్పుడు పాడే గాయకులలో చాలా మంది గొంతుకలు వినడానికే ఎబ్బెట్టుగా ఉంటాయి నేను గాయకుడిని గాను, సంగీతశాస్త్ర వేత్తనీ గాను నాకు గాయకులు స్వరకల్పన చేస్తున్నప్పుడు వారు ఆ యా స్వరాలు సరిగ్గా స్థాయిల్లో ఉన్నాయా అని అనుమానం వస్తుంటుంది. నాకు తెలియక పోవడం వల్ల అయివుండవచ్చు అది సరిగ్గా ఉన్నప్పుడు ఆ రాగభావం హృదయానికి ఎందుకు పట్టడంలేదని నాకనుమానం వస్తూంటుంది. ఒక్కొక్క రాగం వింటున్నప్పుడు ఒక్కొక్క విలక్షణమయిన ఉద్వేగం హృదయాన్ని పట్టుకోవాలి ఆ లక్షణం రాగాలలో లేకపోతే అసలు ఈ సంగీతం కళ కాదని అనవలసివస్తుంది కళకుండే ప్రధానలక్షణం అది. గానమాధుర్యం లేకపోతే పాటకుడు ఎంత పండితుడయినా బహిరంగప్రదర్శనాలు ఇవ్వకూడదని నా అభిప్రాయం. శాస్త్ర రహస్యాలు విప్పి చెప్పడానికి, గాయకులను తిరిఫీదుచెయ్యడానికి వారు పూనుకొంటే బాగుంటుంది. భాషావిషయంలో పండితుడికీ, కవికీ భేదం ఎల్లా ఉందో, సంగీత విషయంలో కూడా శాస్త్రజ్ఞుడికీ, గాయకుడికీ ఆ భేదం వుండి తీరాలి కాని, ఏ కారణంవలనో సంగీత శాస్త్రజ్ఞులందరూ గాయకులే దక్షిణ దేశంలో

పాశ్చాత్యుల పురోగతి

పాశ్చాత్య సంగీత చరిత్ర చూస్తే ఎన్నెన్ని రకాలుగా, శాఖలుగా సంగీతం వృద్ధి పొందిందో, పొందుతున్నదో తెలుస్తుంది. ముఖ్యంగా వాద్య సంగీత సమ్మేళనం ఒక అద్భుతమైన అంగంగా అక్కడ పెరిగింది. ఆ వాద్య సంగీతానికి ప్రకృతిలో ఉన్న రకరకాల నాదాలు—పిట్టల అరుపులు, నీటి గలగల, తుమ్మెదల ఝంకారం, మొదలైనవి ప్రాతిపదికలు వాటిని ఆధారంగా తీసుకుని ఎంతో వింతవింతలయిన కల్పనలు చేశారు గాయకులు. వారి సంగీతం ప్రకృతికి అనుకరణం దగ్గరగా వస్తుంది. మన సంగీతం ప్రకృతికి దూరమయిపోయింది. మన సంగీతానికి అంగాలు శాస్త్రం అయిపోయింది. అంచేతే అది ఎదుగూ బొదుగూ లేకుండా అయిపోయిందనుకుంటాను. ఏ కళయినా ప్రకృతిని ఆశ్రయించుకుని ఉండాలి. తత్త్వం ప్రకృతినుంచి జీవాన్ని సేకరిస్తూ ఉండాలి. అంతేగాని, ప్రకృతి నుండి దూరమయిన కొద్దీ ప్రాణం లేని ప్రతిమలా తయారవుతుంది.

శాస్త్రంలో ఇమడకపోతే తోసెయ్యవలసిందేనా?

చౌకబారు సంగీతం అని పేరుపెట్టి దానికి సొంపుగా ఉన్న సంగీతాన్ని అవహేళన చెయ్యడం ఒక ఆచారంగా వుంది. గానానికి ఉండవలసిన ప్రధాన లక్షణం నాదసౌందర్యం అది మరిచిపోయి, ఆ లక్షణంవున్న సంగీతాన్ని తూలనాడడం కళకే

(మిగతా 3 వ పేజీలో)

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

20-2-54 సాయంకాలం 4 గం॥లవరకు వీధిలాంతర్లు, వాటి విడిభాగముల సప్లయికై యీ క్రిందివారిచే సీల్డు క్వొటేషన్లు తీసుకొనబడును ఇతర వివరములు అప్లికేషన్ ద్వారా తెలుసుకొనవచ్చును.

లింగారెడ్డి జాలారెడ్డి, అధ్యక్షులు, ఉదనూరు పంచాయతీ ఆఫీసు, (వయా) టంగుటూరు, ఒంగోలుతాలూకా, 2-2-54

కావలెను

నెలకు రు 360/-లు సంపాదిస్తూ గవర్నమెంటు ఉద్యోగంలోవున్న ఒక బ్రాహ్మణ యువకునకు, ఒక కన్య / వితంతువు కావలెను, సంగీతజ్ఞానము కలవారైనచో.

బాక్సు నెం 103,
ఆంధ్రపత్రిక, మద్రాసు.

మా మరమ్మతుల షాపులో పనిచేసేందుకు మెకానికల్ శిక్షణగల యువకుడు కావలెను. అర్హతలు అవసరంలేదు అనుభవము అవసరం, వైరింగ్ పరీక్ష చేయటం తెలిసి ఉండవలెను. జీతం తెలుపుతూ 15-2-54 లోగా దరఖాస్తులు పంపండి.
Liberty services, Chanda. (M P)

నోటీసు

కడప డిస్ట్రిక్టు మునసబుకోర్టు
ఒరిజినల్ దావా నెం. 293 ఆఫ్ 53
వాది: పులివెందుల కో-ఆపరేటివ్ క్రాప్ లోన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్ తరపున కార్యదర్శి.
ప్రతివాదులు: ఆంధ్ర జాతీయ కాలేజి ఇండస్ట్రియల్ వర్క్సు, విశాఖపటణం తరపున కరస్పాండెంట్ శ్రీ వి. గణపతిరావు, మరియొకరు.

1, 2 ప్రతివాదులకు నోటీసు

ఈ కేసులో వాది మీ పైన అడ్వాన్సు బాబతు బాకీబడిన రు 1,123-12-0 లకు దావా దాఖలుచేసి వున్నాడు సదరు దావా 26-2-1954 తేదీకి వాయిదా వేయబడినది మీరు అక్షేపణయున్న యెడల వాయిదాదినం ఉ॥ 10 గం॥లకు కోర్టులో హాజరై తెలుపుకోవలెను లేనంతట మిమ్ములను యక్సుపార్టీ చేసి డిక్రీ పొందబడునని తెలుపడమయినది

ఇ. పి. నారాయణరెడ్డి,
వాది అడ్వకేటు

వేలం ప్రకటన

కృష్ణాజిల్లాబోర్డు ఆధీనములో నున్న లోకల్ ఫండ్ రేవులవద్ద 1954-55 సంవత్సరములో సుంకములు వసూలు చేయుటకు హక్కును, కృష్ణా జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారి వల్లగాని, వారి అనుమతి పొందిన వారి వలగాని 1954 ఫిబ్రవరి 22, 23, 24 అండ్ 25 తేదీలలో వేలం వేయబడును పాటలలో పాల్గొనదలచినవారు తాలూకా తహశీల్దారుగారివద్దనుండి సాల్వెన్సీ సర్టిఫికేటును పొంది వేలము కాలమందు, వేలము వేయు ఆఫీసరువద్ద దాఖలు చేసికొనవలెను. అట్లు దాఖలు చేయనివారు పాటకు అర్హులుకారు. పాట స్థలములు వగైరా పూర్తి వివరములు కోరువారు కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసులోగాని, కృష్ణాజిల్లా హైవేస్ డివిజనల్ యింజనీరు, హైవేస్ అసిస్టెంటు యింజనీరు ఆఫీసులలోగాని, లేదా హైవేస్ సూపర్‌వైజరు ఆఫీసులలోగాని తెలుసుకొనవచ్చును

కె. రాంబాబురావు,
ఫర్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసు, మచిలీపట్టణం. ది 29-1-1954

50 రూ. బహుమతి

నా అత్తగారైన అన్నపూర్ణమ్మ యను 50 సంవత్సరాల వయస్సుగల మనిషి పుష్యరోగంచే వ్యాధులచేత తిరుగుచున్నది పెదవులు ముడుత, చామన ఛాయ, ముక్కుమీద అడ్డంగా మచ్చ, 1, 2 ముందరి పల్లున్నవి, వినికిడి లేదు, మధ్యరకపు లావు, కనుపల్లె అని చెప్పగలదు ఈ క్రింది అడ్రెసుకు తెలిపిన 25 రూ తోడ్కొని వచ్చిన 50 రూ బహుమతి చెల్లింపు, అవండ్లాశ్రమం, ఇను రాళ్లపల్లె, జక్కులచెరువు పి ఓ, గుత్తి తా

ప్రకటన

విదేశ వ్యాపారస్థులు, దిగుమతిదార్లు, ఎగుమతిదార్లు, మున్నగువారి అడ్రెసులు రు. 5/-లకు సప్లయి చేయబడును
భారత్ ఏజన్సీ,
చార్ బంగ్లా, బోరివిల్లి, బొంబాయి.

కల్యాణదుర్గము పంచాయతీబోర్డు

అనంతపురం జిల్లా, కల్యాణదుర్గము గ్రామమున 17-2-54 తేదీనుండి 21-2-54 వరకు జరుగబోవు శ్రీ రామస్వామివారి రథోత్సవ సందర్భంలో అయిదు దినములు ఈ సంవత్సరము ప్రత్యేకంగా పశువుల పరిష జరుపబడును సదరు పరిషకు రాబోవు పశువులకు ఉచితముగా మేతను యిచ్చుటకు ఏర్పాటు చేయబడినది. ఏలాటి సుంకములు వసూలు చేయబడవు మరియు శ్లాఘ్యమైన ఎద్దులకు, పోటీలలో గెలుపొందిన ఎద్దులకు బహుమతులు కూడ ఇవ్వబడును

ఈ తాలూకాలో తెనగల్లు జాతరకు ముందు ఈ పరిష జరుపబడును. కాన ఎద్దులవాండ్లు విరివిగా రావలయునని కోరుచున్నాము.

(సం ఎన్ హనుమంతప్ప,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పంచాయతీ ఆఫీసు, కల్యాణదుర్గము,
తేది 1-2-54

నా తాలూకు జాతకపు పుస్తకములు పోయినవి

నా తాలూకు రెండు జాతక పుస్తకములు ఎన్నయిజూ పుస్తకాలు జలసూత్రం వరద రామయ్య అతని కుటుంబీకుల జాతకములు వ్రాయబడినవి దాదాపు నెల దినములక్రింద బెజవాడ-బందరు బస్సు ప్రయాణములో ఎక్కడో పోగొట్టుకోబడ్డవి అవి ఎవరికైనా దొరకినచో యీ క్రింది అడ్రెసుకు అందజేసినయెడల రు. 50/-లు బహుమతి ఇవ్వబడును

జలసూత్రం రామయ్య శ్రీ.
ఇన్‌కంటాక్సు ఆడిటరు,
బుట్టాయిపేట, బందరు, 1-2-54

నోటిఫికేషన్

దిగువ పనులకు సీలువేసిన టెండర్లు 24-2-54 సా॥ 4-30 గం॥ల వరకు గుడివాడ మునిసిపాలిటీ కమీషనరుగారిచే తీసుకొనబడును టెండరు డాక్యుమెంట్లు యితర వివరములు ఒక్కొక్క టెండరు నోటీసుకు రు 4/-లు చెల్లించి, మునిసిపల్ ఆఫీసులో పనివేళలలో పొందవచ్చును

పి. డబ్ల్యు. 13 వరకు రాం స్ట్రీట్ కి మెటలింగు మరియు మెటలింగు, సల్ కోర్టుముందు వల్లూరు పల్లివారి వీధి మెటలింగు
ఎస్టిమేటు రు 3,300/-
డిపాజిటు రు 165/-

పి. డబ్ల్యు. 14 ఆఫీసుకు సూపర్వైజరు పర్నిచర్ సప్లయి చేయుట
ఎస్టిమేటు రు 4,590/-
డిపాజిటు రు 230/-

(సం) పి. కోటిలింగం, కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, గుడివాడ, 30-1-54

రేడియో

(ఫిబ్రవరి 6, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ 6.55 స్వాగతం. 7.0 (తె. వా; 7.15 మద్రాసు రిలే. 8-0 /అం. వా; మ॥ 1.0 మద్రాసు రిలే; 1.30 మద్రాసు రిలే 1.40 హిం. తె. వా, 4.0 వనితావాణి కార్యక్రమం; సా॥ 5.30 సరస్వతుల వెంకటరావు (గా; 6.0 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6.20 (రి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం- విదవా శకేశం పుటపర్తి నారాయణాచార్యులు; కావ్యగానం; విశేషవార్తలు వింత వ్యాఖ్యలు: పశువులను గుర్తుపట్టడం-ప్రసంగం, ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 తె వా, 7.15 గ్రామస్థుల కార్యక్రమం-పశువులబేరం: రూపకం-రచన: సుంకర సత్యనారాయణ; 7.30 (రి); 8.0 సరస్వతుల వెంకటరావు (గా: 8.30 ఎస్. ఎల్. వి వి ఎస్. మహాలక్ష్మి (గా, 9.0 (అం. వా, 9.15 వాద్యబృందం: 9.30 నేషనల్ ప్రోగ్రామ్ (ఢిల్లీనుండి రిలే): శాస్త్రీయ సంగీతం: డి. కె పట్టమ్మాళ్, 11.0 ప్రసారం సమాప్తి.

మద్రాసు ఎ: 911.3 మీటర్లలో ఉ 6.55 స్వాగతం, 7.0 వాద్యసమ్మేళనం, 7.30 తిరువనంతపురం ఎస్ పద్మనాభ అయ్యర్ (గా); 8.0 (అం. వా); మ 1.0 మహిళా మండలి కార్యక్రమం: 1.30 (రి), 1.40 (హిం. వా, 1.50 (రి; 2.15 చిత్తూర్ సుబ్బులక్ష్మి (గా): 2.15 (రి); సా॥ 5.30 కె కాంతి (వీ); 6.0 ఆం. వా -స్థానిక ప్రకటనలు, వాతావరణం. వాణిజ్యవార్తలు అం); 6.15 వి. విజయలక్ష్మి (గా; 7.0 (స్థా రి; 7.45 (స్థా రి. 8.0 రి; 8.15 లేడియార్ ఆర్. నాగేశ్వరరావు; 9.0 ఆం వా, 9.15 ప్రసంగం (ఆం), 9.30 తిరుపతి నారాయణస్వామి కృతులు, 10.0 (రి); 10.30 ప్రసారం సమాప్తి.

మద్రాసు బి: 370.3 మీటర్లలో ఉ 7.0 తె వా; 7.15 వాతావరణ సూచన; 7.30 భాగవతం-నిర్వహణ: స్వాపతి కామేశ్వ; మ॥ 1.0 (రి), 1.30 (అం. వా; 1.40 (రి; 1.50 (తె. వా; 2.0 నిలయ విద్వాంసులు (రి; 4.30 (రి); సా॥ 6.15 (రి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తె వా, 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 సంస్కృత రూపకములు: మృచ్ఛకటికం-ప్రసంగం: ఎస్ అప్పలాచార్యులు; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ ఢిల్లీనుండి రిలే; 10.30 ప్రసారం సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ 6.55 (రి; 7.0 (తె వా; 7.15 ఎస్. సీతారామానుజాచారి గా, 7-45 సమూహ దేవసింగ్ (ఘ); 8.0 (అం హిం వా; 8.30 (ఘ), 8.55 అంత్యోన మాయ్యాప్ వ; మ॥ 12.30 రి, 1.0 ఎస్ సీతారామానుజాచారి గా; 1-30 (రి); 1.50 (తె వా, సా॥ 5.30 ఎస్ సీతారామానుజాచారి గా; 6.30 రి, 6-40 స్థానిక ప్రకటనలు, 6.45 గాయనీమ-న్యసింహా పురాణం: కావ్యపఠనం-వి సుబ్బారావు; 7.0 తె వా; 7.15 గాయనీమణిత్యాలు: టి సత్యనారాయణ; విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం వాతావరణం; 8.0 వనగం అం; 8.15 ఘ: 8.30 అంత్యోన మాయ్యాప్ (ఘ; 8.45 సమూహ దేవసింగ్ ఘ); 9.0 (అం. ఉ వా; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ ఢిల్లీనుండి రిలే). 11.0 ప్రసారం సమాప్తి

సాహు ఫిలింస్
మయూర్‌పంఖ్
గేవాకలర్ హిందీచిత్రం
మ్యూజిక్:—శంకర్ అండ్ జైకిషన్
5-2-54 నుండి విజయవాడ - శ్రీమారుతి
రాజమండ్రి - శ్యామల
త్వరలో: గుంటూరు, కాకినాడ, మచిలీపట్నం

క్రీడాలోకం

టెన్నిస్ ఫైనలులో ఆంధ్ర జంట ఓటమి

కృష్ణన్, ఆర్కిన్‌స్టాల్‌ల గెలుపు

మద్రాసు, ఫిబ్రవరి 4—నిన్న యిక్కడ సమాప్తమైన ఆలిండియా హార్డ్‌కోర్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పురుషుల జంట కడపటి పోటీలో ఆంధ్ర ఆటగాండ్రు శ్రీ ఎమ్. వి. శాస్త్రి, శ్రీ ఎస్. విష్ణుమోహన్ గార్లను శ్రీ ఆర్. కృష్ణన్, ఇ. ఆర్కిన్‌స్టాల్ 3-1 సెట్లతో 4-6 6-1 6-2, 6-4 గేముల ప్రకారం ఓడించారు.

ఈ పోటీలో మంచి ర్యాలీలు (సర్వీసు ప్రారంభంనుంచి పాయింటు తేలేవరకు జరిగే ఆట) శక్తివంతమైన షాట్స్ (బంతి కొట్టడం) నలుగురు ఆటగాండ్రు ఇచ్చారు. మొదటి సెట్టులో శాస్త్రి, విష్ణుమోహన్‌ల కాంబినేషన్ (కలసికట్టుగా ఆడడం) అద్భుతంగా వుంది. శాస్త్రి మెరపువలె చివరి బంతి కొట్టి పాయింటు తీసుకోగా విష్ణుమోహన్ ప్రత్యర్థుల ఇద్దరి మధ్య తెలివిగా బంతి పడవేసి ఇద్దరూ తీసుకోలేనట్టుగా చేసి పాయింట్లు సంపాదించారు. మొదటి సెట్టులో ఉభయులు చేసిన ఈ ప్రయత్నాలన్నీ ఒక్కటీ తప్పకుండా ఫలితాలిచ్చినవి. ఆ విధంగా వారు (శాస్త్రి, విష్ణుమోహన్‌లు) మొదటి సెట్టును 6-4 గేములతో గెలుచుకొన్నారు. తతిమ్మా గేములను వారు మరింత వేగంతో ఆడి బంతులను కొనసాగించి కొట్టి వున్నట్లయితే ఈ యేడు కూడా డబుల్స్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొని వుండేవారు.

రెండవ సెట్టులో ఆర్కిన్‌స్టాల్ ప్రత్యర్థుల యుక్తికి ప్రత్యుక్తి కనిపెట్టి చాలా జాగ్రత్తగా ఆడాడు. బంతులను కొనసాగించి కొట్టి ప్రత్యర్థులను దూరంగా వుంచారు. దూరంనుంచి వచ్చిన బంతులను నెట్టుకు ఆనుకొని తేలికగా పడవెయ్యడం, లేకపోతే ఫిరంగివలె కొట్టడం, ప్రత్యర్థులు ముందుకు తోసుకువస్తే కొనసాగించి బంతులు కొట్టి అందుకోలేకుండా చేయడంవంటి మార్గాలవలంబించారు. మొన్నకంటె నిన్న కృష్ణన్ బాగా ఆడారు. 'స్మాషెస్' (ఫిరంగి గుండులా బంతి కొట్టడం) సర్వీసు చాలా శక్తివంతంగా వున్నాయి. అవన్నీ మంచి పాయింట్లు సంపాదించాయి. తతిమ్మా మూడు సెట్లను ఆర్కిన్‌స్టాల్ జంట 6-1, 6-2, 6-4 గేములతో గెలుచుకొన్నారు.

నిన్న జరిగిన పోటీల ఫలితాలివి:—

పురుషుల డబుల్స్ (ఫైనలు) ఆర్. కృష్ణన్, ఆర్కిన్‌స్టాల్ (ఆస్ట్రేలియా) ఎమ్. వి. శాస్త్రి, ఎస్. విష్ణుమోహన్ గార్లను 4-6, 6-1, 6-2, 6-4.

మిక్స్‌డ్ డబుల్స్ (సెమిఫైనలు)—మిస్ రీటాదావర్, శ్రీ ఆర్. కృష్ణన్ : మిస్ లక్ష్మీ మర్కంట్, శ్రీ ఎస్. విష్ణుమోహన్ 5-7, 6-4, 6-4. (ఫైనలు) మిస్ రీటాదావర్, శ్రీ ఆర్. కృష్ణన్ : మిస్ ఊర్మిళా థాపర్, శ్రీ ఎమ్. వి. శాస్త్రి 6-2, 6-4.

జూనియర్ డబుల్స్: (ఫైనలు) ఆర్. శ్రీనివాసన్. పి. ఆర్. శేషాద్రి : అక్బర్ ఖలీలి. ఎస్. ఇనమాని 2-6, 6-2, 6-4.

లక్నో టెస్టు 'డ్రా' అయ్యే సూచన

లక్నో, ఫిబ్రవరి 4—పోటీ కాలం నేటితో ముగియనున్న ఇండియా, సిల్వర్ జూబిలీ ఓవర్‌సీస్‌ల చివరి (ఐదవ) క్రికెట్ టెస్టు పోటీ 'డ్రా' అయ్యేటట్లుగా వుంది.

విదేశ జట్టు నేడు (పోటీ ఐదవరోజు) మొదటి ఇన్నింగ్స్ కొనసాగించి 40 నిమిషాలలో 345 పరుగులకు ఆల్ ఔట్ అయింది. ఘన్సార్ మూడు వికెట్లు, రామ్‌చంద్ ఒక వికెట్టు నష్టపరిచారు. తరువాత ఇండియా రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి సాయంకాలం సమయానికి రెండు వికెట్లకు 168 పరుగులు చేసింది. ముస్తాక్ అలి (70), కెన్ని (11), బ్యాట్ చేస్తున్నారు.

నిన్న సాయంకాలం ఆట ఆపుచేసే టైకి స్కోరు యిలా వుంది:—

ఇండియా: మొదటి ఇన్నింగ్స్—416.

సిల్వర్ జూబిలీ ఓవర్‌సీస్: మొదటి ఇన్నింగ్స్—ఆరు వికెట్లకు 315. గుప్తే, ముస్తాక్ అలి, పంజాబీలు తలా ఒక వికెట్టు, భండారీ మూడు వికెట్లు నష్టపరిచారు.

ఇండియా మాంగనీసు ఎగుమతులకు హెచ్చు అవకాశాలు

నాగపూర్, ఫిబ్రవరి 2—ప్రపంచం మొత్తంమీద మాంగనీసు వాడకం నూటికి 60 మొదలు 70 వంతులు వరకు పెరిగినందున ఇండియా మాంగనీసు ఎగుమతులకు మంచి భవిష్యత్తు కలదని యేల్ యూనివర్సిటీ (అమెరికా) భూగర్భశాస్త్ర శాఖ చెయిర్మన్ డాక్టర్. ఎ. యం. బాట్మన్ నేడిచ్చట చెప్పారు. అమెరికా ఇప్పుడే నిల్వలకు అవసరమైన కంట్రాక్టులను చేసుకొనివున్నందున కొంతకాలం వరకు అమెరికాకు ఎగుమతులు పెరిగే అవకాశం లేదన్నారు. బ్రెజిల్, గోల్డ్ కోస్టులలో మాంగనీసు గనులు పెరిగినందున అమెరికాకు మాంగనీసు ఎగుమతులు తగ్గినవని చెప్పారు కూడా.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

బెంగుళూరు బ్లూస్‌కు 'గోల్డు కప్పు'

రాజమండ్రి ఫుట్‌బాల్ ఫైనలులో విశాఖ ఓటమి

రాజమండ్రి, ఫిబ్రవరి 3—పొట్టి శ్రీరాములు మెమోరియల్ గోల్డ్ కప్పును నేడు ఇక్కడ బెంగుళూరు బ్లూస్ జట్టు సంపాదించింది. కడపటి పోటీలో ఈ జట్టు విశాఖపట్నం స్పోర్ట్స్ క్లబ్‌ను 3-1 గోలులతో ఓడించింది. పుట్ట తిమ్మయ్య రెండు గోల్‌లు, సంగప్ప ఒక గోలు బెంగుళూరు జట్టుకు సాధించారు. శ్రీ అప్పలమూర్తిగారు విశాఖపట్నంకు ఆ ఒక్క గోలూ సంపాదించారు.

ఒలింపిక్స్‌కు మద్రాసు చెడుగుడు జట్టు

శ్రీ వి. సూర్యప్రకాశరావుగారి నాయకత్వం

మద్రాసు, జనవరి 30—మార్చి మొదటి వారంలో ఢిల్లీలో ప్రారంభం కానున్న భారత ఒలింపిక్ క్రీడోత్సవంలో చెడుగుడు పోటీలలో పాల్గొనడానికి చెన్న రాష్ట్రం క్రింది జట్టును పంపుతున్నది:

శ్రీయుతులు వి. సూర్యప్రకాశరావు (కెప్టెన్), టి. రాధాకృష్ణమూర్తి, ఏ. యస్. నంద్యా, సుంకవల్లి వెంకటేశ్వరరావు, ఎస్. వి. రామకృష్ణారావు (వీరందరూ వై. యమ్. సి. ఏ కు చెందినవారు), ఎమ్. అప్పారావు (వైస్-కెప్టెను), జి. ధర్మలింగం, సుబ్రహ్మణ్యం (వీరందరూ తిలక్ వ్యాయామ మండలివారు), ఆర్. మోహన్ (మోహన్ ఆర్. సి.).

కర్నూలు జిల్లా మేజిస్ట్రేటు

కర్నూలు, ఫిబ్రవరి 2—శ్రీ ఎస్. నారాయణరావు గారిని కర్నూలు జిల్లా ఫస్టు క్లాసు మేజిస్ట్రేటుగాను, బనగానపల్లి హెడ్ క్వార్టర్సుగా కర్నూలు జిల్లా మేజిస్ట్రేటుగాను ఆంధ్ర ప్రభుత్వం నియమించింది.

ఇండియాతో కాశ్మీర్‌కు సన్నిహిత సంబంధాలు

రాజ్యాంగ పరిషత్తుకు ఉపసంఘాల సిఫారసు

జమ్మూ, ఫిబ్రవరి 3—

ఇండియాతో అత్యంత సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవాలని కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తుకు ప్రధాన సూత్రాల నిర్ణయసంఘం, పౌరసత్వ హక్కుల సలహాసంఘం తమ నివేదికలలో సిఫారసు చేశాయి.

ఈ నివేదికలు నేడు శ్రీ జి. ఎం. సాదిక్ అధ్యక్షతను సమావేశమైన కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు అష్టమ వార్షిక సమావేశానికి అందచేయబడ్డాయి.

ఈ రెండు నివేదికలను కూడా ప్రాథమిక పౌరసత్వాల సలహా సంఘం అధ్యక్షుడు మిస్టర్ కాశిం సభవారికి అందజేశాడు.

ఆయన తన ఉపన్యాసాన్ని ముగించి స్వస్థానంలో కూర్చోగానే సభలో అన్ని వర్గాలవారు విశేషంగా హర్షధ్వానాలు చేశారు.

ఇండియాతో ఉండవలసిన సంబంధాలను గురించి చర్చిస్తూ ప్రధానసూత్రాల కమిటీ తన నివేదికలో ఇలా పేర్కొన్నది.

"భారత రాజ్యాంగం ప్రకారం ఇండియా కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతలు పవిత్రంగా నిర్వర్తించాలంటే ఆందుకు సంబంధించిన సూత్రాలన్నీ సముచితంగా కాశ్మీర్ రాష్ట్రానికి సైతం వర్తింపచేయబడడం అవసరం."

ఈ నివేదికలను పరిశీలించడానికి సభ్యులకు వ్యవధి ఇవ్వడానికి కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు సమావేశం రేపటికి వాయిదా పడింది.

ప్రధాన సూత్రాల కమిటీ నివేదికలో, కాశ్మీర్ రాజ్యాంగం, కార్యవర్గం, శాసనసభ, న్యాయ నిర్వహణ, పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వ భాష, ఇందుకు సంబంధించిన ఇతర విషయాలన్నీ పొందుపరచబడ్డాయి.

1947 ఆగస్టు 17 వ తేదీనాటి జమ్మూ-కాశ్మీర్ సరిహద్దులే ఈ నూతన రాష్ట్రం సరిహద్దులని, స్వపరిపాలిత రాష్ట్రంగా, ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగంగా ఉండగలదని కూడా ఈ నివేదికలో పేర్కొనబడింది.

పరిపాలనాధికారం ప్రజలదేనని, యూనియన్ ప్రభుత్వానికి అప్పగించిన ప్రత్యేక విషయాలలో తప్ప మిగతా అధికారం అంతా ప్రజలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర ప్రభుత్వానిదేనని వివరించబడింది.

రాష్ట్ర రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యం, సర్వసమానత్వం, ఆర్థిక, సాంఘిక రంగాలలో న్యాయం ప్రాతిపదికలనికూడా పేర్కొనబడింది.

నవ కాశ్మీర్ ప్రణాళిక ప్రాతిపదికగా శ్రేయోరాజ్యస్థాపన జరగాలని, రాజరికం రద్దుచేయబడినందున సదర్ ఇ-రియాసత్ రాజ్యాంగ పరిషత్తు (1952 ఆగస్టు 21) తీర్మానం ప్రకారం ఎన్నుకోబడగలరని, ప్రధాని శాసనసభ విశ్వాసాన్ని పొందిన వ్యక్తిగా వుండాలని, మంత్రివర్గం సమష్టి బాధ్యత కలిగి శాసనసభ విశ్వాసాన్ని చూరగొన్నంతవరకు అధికారంలో ఉంటుందని వివరించబడింది.

రాష్ట్ర అసెంబ్లీకి ప్రతి 40,000 మందికి ఒక్కొక్క ప్రతినిధివంతున ఎన్నుకోబడాలని, సభ్యుల హక్కులు, బాధ్యతలు భారత రాజ్యాంగంలో పేర్కొనబడిన పద్ధతిలో ఉండగలవని విశదీకరించబడింది.

రాష్ట్రంలో న్యాయశాఖ కార్యవర్గంతో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉండగలదని, ఒక హైకోర్టు స్థాపించబడగలదని, దీని తీర్పులపై ఇండియా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చునని, భారత రాజ్యాంగ సూత్రాలకు భాష్యం చెప్పడంలో కలిగే అభిప్రాయ భేదాలలో ఇండియా సుప్రీంకోర్టు తీర్పుచెప్పాలని కూడా పేర్కొనబడింది.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఒకటి ఉండాలని, ఉరుదూ ప్రభుత్వ భాషగా ప్రకటించాలని, అయితే, ఇంగ్లీషును ఉపయోగించవచ్చునని, ప్రాంతీయ భాషలను కూడా గుర్తించాలని పేర్కొనబడింది.

కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో చేరింది కనుక, కాశ్మీర్ పౌరు లందరూ భారత పౌరులే నని నిర్వచించబడింది. ఈ సందర్భంలో భారత రాజ్యాంగంలో భాగాలు కాశ్మీర్ రాజ్యాంగంలో పొందుపరచాలని కూడా సూచించబడింది.

కర్నూలులో కట్టడాలు

ఫిబ్రవరి ఆఖరుకు 300 ఇళ్ల తయ్యారీ

కర్నూలు, ఫిబ్రవరి 4—ఆంధ్ర సెక్రటేరియట్‌కు చెందిన 10 మంది గెజెటెడ్ ఆఫీసర్లు, 490 మంది సుమాస్తాలు, సూపరింటెండెంటులు, ప్యూనులకు గృహవసతిని సమకూర్చడానికి 25 లక్షల రూపాయలతో ఆంధ్ర ప్రభుత్వం నిర్మిస్తున్న కట్టడాలలో కొన్ని, (దాదాపు 300, ఈ నెలాఖరుకు పూర్తి కాగలవని తెలుస్తున్నది.

ఈ "సెక్రటేరియట్ కాలనీ"కి విద్యుచ్ఛక్తి వసతులు, శానిటరీ సౌకర్యాలు, రోడ్డు వగైరాల ఏర్పాటుకు 15 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారు.

పోతే 11 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించదలచిన సెక్రటేరియట్ భవనం, చీఫ్ ఇంజనీర్ ఆఫీసు, ప్రభుత్వం అతిథి భవన నిర్మాణం, ఇక 15 రోజులలో ప్రారంభమై మే నెలాఖరుకు పూర్తి కాగలదని తెలుస్తున్నది.

వివిధ ప్రాంతాలలోవున్న సెక్రటేరియట్ ఆఫీసులు ఒకేచోట వుండడానికి అనువుగా సెక్రటేరియట్ భవనాన్ని నిర్మిస్తున్నారు. సెక్రటేరియట్‌కు సమీపంలో వుండేటట్టుగా చీఫ్ ఇంజనీర్ ఆఫీసును నిర్మిస్తున్నారు. ప్రభుత్వం అతిథి భవనాన్ని హంద్రీనది ఒడ్డున నిర్మిస్తారు.

రాజభవన్ సిబ్బంది దాదాపు 90 మంది కోసం 5 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేస్తున్న కట్టడాలుకూడా మార్చి నెలాఖరులోగా పూర్తికాగలవు. అసెంబ్లీ హాలుకు సంబంధించిన మూడు రకాల డిజైనులను అధికారులు ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. అసెంబ్లీబడ్జెట్టు సమావేశాలు పూర్తి కాగానే ఈ హాలు నిర్మాణాన్ని ప్రారంభిస్తారు కూడా.

గవర్నరుకు ఉద్యోగుల సూచనలు

కర్నూలు, ఫిబ్రవరి 3—ఆంధ్రా సెక్రటేరియట్ ఉద్యోగులకు గృహాల నిర్మాణం జరుగుతున్న 'బి' తరగతి శిబిరంవద్దకు ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేది, ఆయన పత్ని శ్రీమతి కుసుమ త్రివేది హఠాత్తుగా వెళ్ళి అక్కడ జరుగుతున్న పనిని పరిశీలించారు. నిర్మాణంలో వున్న 'బి' తరగతి ఇండ్లలోవుండగల వసతులను గురించి, ఆ ప్రాంతంలో వారికి చేస్తున్న ఆరోగ్య వసతులను గురించి పూర్తి వివరాలను గవర్నరు దంపతులు అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం శిబిరాలలో వుంటున్న సెక్రటేరియట్ ఉద్యోగులు కూడా గవర్నరును కలుసుకొని కొన్ని మార్పులను, ముఖ్యంగా ఆడవారి దృష్ట్యా అవసరమైన కొన్ని సదుపాయాలు కావాలని సూచించారు కూడా. గదులలో ఒక దానినుంచి మరొక దానిలోనికి పోవడానికి అడ్డుగాను, కొండ్లలోనికి వచ్చేదానికి వీలుగాను తలుపులు ఏర్పాటు చేయాలని, సామానులు పెట్టుకోవడానికి ... వంట చేసుకోనే గదులలో తొట్లు, బ...

రాయలసీమలో రంగుల పరిశ్రమ

అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 3—రాయలసీమలో రంగులు, లిథోఫోన్ పరిశ్రమను ప్రారంభించవలసిన ఆవశ్యకతను వివరిస్తూ నేడు కొందరు ప్రముఖులు పరిశ్రమల మంత్రి శ్రీ పట్టాభిరామారావు గారిని కలుసుకొని ఒక మెమొరాండం అందజేశారు.

గనుల ఇంజనీర్ శ్రీ బి. ఎస్. వనజప్ప రెడ్డి (వేంచెర్ల), శ్రీ ఎస్. వి. నారాయణ రెడ్డి (కడప), నవ్యాబ్ అబ్దుల్ ఖాదర్ (కడప), శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యం (అనంతపురం) గార్లు అందజేసిన ఈ మెమొరాండంలో స్పెషల్ పరిశీలకుడు, శ్రీ పి గోపాలరావుగారు తయారుచేసిన నివేదిక ప్రభుత్వంవద్ద కలదని, ఈ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహాన్ని ఇవ్వాలని కోరారు.

ఈ పరిశ్రమకు 23 లక్షలు పెట్టుబడి కావాలని, లిథోఫోన్ ఫ్యాక్టరీ అనేది ఇండియాలో మొదటిదిగా వుండి, ఏటా 2,500 టన్నుల ఉత్పత్తి చేయగలదని, దేశం మొత్తంమీద 4,000 టన్నుల అవసరం కలదని కనుక ఫ్యాక్టరీ లాభదాయకం కాగలదని అన్నారుకూడా.

ఈ పరిశ్రమకు పెట్టుబడిలో నూటికి 51 వంతులు ప్రభుత్వం పెట్టాలని, మిగిలినది ప్రజలనుంచి సేకరించి, కేంద్రం సహాయాన్నికూడా పొందడానికి ప్రయత్నించాలని కోరారు. ఈ ఫ్యాక్టరీకి అనుబంధంగా బేరియం కెమికల్స్‌ను తయారుచేయవచ్చునని వివరించారు కూడా.

విజయవాడ చెయిర్మన్‌పై అవిశ్వాసం

తీర్మానం చర్చకు ఈ నెల 24 వ తేదీ నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 4—విజయవాడ మునిసిపల్ చెయిర్మన్‌పట్ల అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ 24 మంది కౌన్సిలర్లు తమకు అందజేసిన రిక్విజిషన్ నోటీసుపై ఈ నెల 24 వ తేదీన చర్చ జరపడానికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పి. యల్. శివరాం నిర్ణయించారు.

ఈ నెల 1 వ తేదీన కాంగ్రెస్, కమ్యూనిస్టు కౌన్సిలర్లు మొత్తం 24 మంది చెయిర్మన్‌పై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ సమావేశం జరపవలసిందిగా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు రిక్విజిషన్ నోటీసు యిచ్చారు.

ప్రాంతీయ సైన్యం శిక్షణ శిబిరం

అనంతపురంలో నెలకొల్పడానికి నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 3—ఆంధ్ర రాష్ట్రానికి ప్రాంతీయ సైనిక శిక్షణ శిబిరాన్ని (ఆక్సిలియరీ టెరిటోరియల్ ఫోర్స్ ట్రెయినింగ్ క్యాంపు) వచ్చే మార్చి 1 వ తేదీనుంచి అనంతపురంలో ఏర్పాటు చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

తగిన అభ్యర్థుల పేర్లను ఫిబ్రవరి 10 వ తేదీలోగా బెంగుళూరులోని అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరుకు తెలియచేయాలని జిల్లా కలెక్టర్లను ఆంధ్ర ప్రభుత్వం కోరినది కూడా. వీరిని ఫిబ్రవరి 15 వ తేదీలోగా రిక్రూట్ చేసి మార్చి 1 వ తేదీకి శిబిరానికి చేరుకొనేటట్లు చూస్తారట.

సాయుధ పోలీసు దళాలు

ఆంధ్ర రాష్ట్రానికి అదనంగా మూడు కంపెనీల సాయుధ పోలీసు దళాల ఏర్పాటుకు రిక్రూట్‌మెంటు స్థానిక జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజిలలో జరుగుచున్నదని జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్ ఆఫీసరు శ్రీ యం. అప్పారావుగారు నేడు పత్రికా విలేకరులతో చెప్పారు. అనేక వందలమంది యువకులు వచ్చినప్పటికీ వందమందిని మాత్రమే శరీర దారుఢ్యం వగైరాలను చూచి చేర్చుకొనడం జరిగినదని చెప్పారు.

ఆఫ్ఘన్ వ్యాపారంలో పాకిస్తాన్ జోక్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఇతర దేశాలకు వ్యాపార రీత్యా సరుకుల రవాణా జరుగకుండా పాకిస్తాన్ ఎన్నో ఆటంకాలను కల్పిస్తున్నదని, ప్రస్తుతం ఇండియాలో పర్యటన చేస్తున్న ఆఫ్ఘన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం సభ్యుడు మిస్టర్ కాశిం హాకిమీ నేకోట సభలో విమర్శించాడు.

ఇందువల్ల ఆఫ్ఘన్ వ్యాపారానికి గట్టి దెబ్బ తగిలిందని కూడా ఆయన అన్నాడు.

మద్రాసు, ఫిబ్రవరి 2— అఖిలభారత ప్రజా-సోషలిస్టుపార్టీ చెయిర్మన్ ఆచార్య కృపలానీ నేటి ఉదయం ఇచ్చటనుంచి విమానంలో బయలుదేరి కలకత్తా వెళ్లారు.

ఉక్కు ఫ్యాక్టరీకి ప్రపంచ బ్యాంకి అప్పు

ఢిల్లీలో సమాలోచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3— ఇండియా ప్రభుత్వం నిర్మించనున్న కొత్త ఉక్కు ఫ్యాక్టరీకి అప్పు తీసుకొనడాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తిశాఖ కార్యదర్శి శ్రీ ఎ. కె. చాందా నేడిచ్చట ప్రపంచ బ్యాంకి ప్రతినిధి వర్గంతో సమాలోచనలు జరిపినట్లు తెలుస్తున్నది. ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ కె జి అంబెగోంకర్, జాయింటు కార్యదర్శి యం. వి. రంగాచారి, రైల్వేల ఆర్థిక సలహాదారు శ్రీ పి. సి. భట్టాచార్య గార్లు ఈ సమాలోచనలలో పాల్గొన్నారట కూడా.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ పథకాలు, దాని నిర్వహణ ఏర్పాట్లు ప్రపంచ బ్యాంకి అప్పు పెట్టే పద్ధతులను గురించి ప్రధానంగా పరిశీలనలు జరిగినట్లు తెలుస్తున్నది. దాదాపు 400 లక్షల డాలర్ల అప్పు అవసరం కాగలదని అంచనా వేస్తున్నారు.

ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గంవారు నేడు ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ వాణిజ్య మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి గార్లతో సంప్రతింపులు జరిపారు కూడా.

తిరుగు ప్రయాణంలో భారత దళాలకు ఆహార పదార్థాల సప్లయి

సోల్, ఫిబ్రవరి 3—కొరియానుంచి స్వదేశానికి తిరుగు ప్రయాణంలో భారత రక్షక సైనిక దళాలకు ఆహార పదార్థాలను సప్లయి చేయగలమని ఒక సమితి సైనిక ప్రతినిధి నేడిక్కడ ప్రకటించాడు.

ప్రస్తుతం కొరియాలోని నిస్సైన్యీకృత తటస్థ మండలంలో సుమారు 5500 మంది భారత సైనికులు, ఉద్యోగులు వున్నారు. వీరు ఇన్చాన్ రేవునుంచి నౌకలలో ఫిబ్రవరి 9 వ తేదీని బయలుదేరగలరనీ, వీరు ఇండియాకు చేరడానికి 20, 30 రోజులు పట్టవచ్చుననీ తెలుస్తున్నది.

"సంగీతం ఆనందాన్ని ఇనుమడింప చేస్తుంది; దుఃఖాన్ని ఉపశమింప చేస్తుంది రోగాలను దూరంచేసి, బాధలను తగ్గిస్తుంది"—జాన్ ఆర్మ్‌స్ట్రాంగ్.

బెంగుళూరులో ఇండియా పార్లమెంటు సమావేశాలు

—జరపడానికి ఢిల్లీ సుముఖత్వం

బెంగుళూరు, ఫిబ్రవరి 3—

ఇండియా పార్లమెంటు సమావేశాలను ఏడాదికొకసారి బెంగుళూరులో జరపాలనే విషయమై ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు న్యూఢిల్లీలోను, బెంగుళూరులోను అభిజ్ఞవర్గాల నుంచి తెలుస్తున్నది.

ఉత్తరాది ప్రజలకు, దక్షిణాది ప్రజలకు సన్నిహిత సంబంధాలు ఏర్పడేటట్లు చూడడమే ఈ ప్రతిపాదన ఆంతర్యం.

మైసూరు ఉభయ శాసన సభలు, సెక్రటేరియట్‌తో సహా నెలకొల్పడానికి దాదాపు ఏభై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్న "విధాన సౌధం" కట్టడం వచ్చే ఏడాది మధ్యలో పూర్తి కాగలదని భావించబడుతున్నది.

దీనికి చుట్టూ మరికొన్ని భవనాలను నిర్మిస్తే, ఇందులో పార్లమెంటు సమావేశాలను తాత్కాలికంగా జరపడానికి అవకాశం కలుగుతుంది. ఇది ఆచరణ సాధ్యమైన సూచనే అని, ఇందువల్ల అదనంగా డబ్బును విశేషంగా ఖర్చు పెట్టవలసిన అవసరం లేదని ఇందుకు సంబంధించిన అధికారులు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఇందుకోసం ఏడాదికొకసారి కేంద్ర ప్రభుత్వం సెక్రటేరియట్ సిబ్బందిని పూర్తిగా బెంగుళూరుకు తరలించవలసి వుంటుంది. (మ. వి.)

రాజమండ్రి, ఫిబ్రవరి 1—వివేకానందస్వామి 92 వ జన్మదినోత్సవం ఇచ్చట శ్రీ రామకృష్ణమఠంలో వైభవోపేతంగా జరిగింది. జనవరి 26 వ తేదీన పూజ, ప్రార్థన భజనలు, ఉపన్యాసాలు, హరికథా కాలక్షేపం జరిగాయి. 31 వ తేదీన జిల్లాకలెక్టర్ శ్రీ హెచ్. సాంబమూర్తిగారి అధ్యక్షతను స్మారకసభ జరిగింది. శ్రీ వివేకానందస్వామిగారి జీవిత విశేషాలను గురించి, లక్ష్యాలగురించి శ్రీ సింగరి వెంకటాసయ్య, స్వామి నిత్యబోధానందజీ ఉపన్యసించారు.

సభ అనంతరం శ్రీ వి. యస్. గోపాలకృష్ణ దీక్షితులు అండ్ పార్టీవారి 'జలతరంగం' కచేరీ జరిగింది.

దైవదర్శనార్థం హరిజనుల సత్యాగ్రహం

ఆరుగురు స్త్రీలతో సహా 50 మంది అరెస్టు

ఖట్మండూ, ఫిబ్రవరి 2—హిమాలయాలలో, ఇక్కడికి నాలుగు మైళ్ల దూరంలో గల సుప్రసిద్ధమైన పశుపతినాథ్ దేవాలయంలో ప్రవేశం కోసం అక్కడి హరిజనులు వారం రోజులనుంచి సత్యాగ్రహం చేస్తున్నారు. ఈ సత్యాగ్రహ సందర్భంలో ఇప్పటికి ఆరుగురు స్త్రీలతో సహా 50 మంది అరెస్టు చెయ్యబడ్డారు.

నేపాల్ దేశపుచట్టం క్రింద హరిజనులు దేవాలయ ప్రవేశం చెయ్యడం నేరమవుతుంది. ఈ దేవాలయ ముఖద్వారంవద్ద పోలీసు బందోబస్తు తీవ్రతరం చెయబడింది.

కలకత్తా, ఫిబ్రవరి 2— లోతుసముద్రం చేపల వేటలో పరిశోధనలు జరుపుతున్న "సాగరిక", "వరుణ" అనే వేటనౌకలు మొన్న జనవరి 28 వ తేదీన 1,843 మణుగుల చేపలను పట్టుకొన్నాయి. ఈ పరిశోధనలు ప్రారంభమైన 1950 డిశెంబరు మొదలు ఇంతవరకు ఇన్ని చేపలు ఎప్పుడూ దొరికి వుండలేదు. ఈ చేపలు కలకత్తా అన్ని మార్కెట్లలోను ఫిషరీస్ శాఖచే అమ్మబడు తున్నాయి. వీటి కారణంగా మొత్తంమీద చేపలధర తగ్గింది.

విపణివీథి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 4—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
నవరసు చిల్లరధర	57	2	0
పాట్లా బంగారం	87	0	0
మూసా బంగారం	85	3	0
వెండి వందతులాలు	163	8	0
వెండి తులం 1.1	1	11	0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు)	160	163.0.0
వేరుసెనగనూనె బజారు ధర —		
3% ఎస్.ఎస్.ఎ. రెడీ		318.0.0
కొబ్బరినూనె కాలంకు 37½ పౌన్		
రాజా (బేంక్)		33.12.9
ఆరోస్ (బేంక్)		34.4.9
ఎవరెస్ట (బేంక్)		34.4.9
ఆముదం 500 తిరుపత్తూరు		260.0.0
సేలమ్ లాటెన్, స్పెషల్ (బేంక్ (37½ పౌనులు) డబ్బాతో సహా		21.0.9
పంచదార (2 అంకర్) (బిటిష్ కేస్టికాక్)		33.8.9
జర్మనీ బీట్ షుగర్ (223 పౌనుల బస్తా)	32.0.9	32.4.9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 4—

అమ్మకం పన్ను		రు. అ. పై.
పాట్లా బంగారం రెడీ	....	85.12.0
వెండి 100 తులం	....	161.0.0
నవరసు	....	56.12.0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 3—

నేటి ఓపెనింగ్	—	34.19
నేటి క్లోజింగ్	—	34.15

1954 ఫిబ్రవరి 5, శుక్రవారం
విజయనామ సంవత్సర
మాఘ శుద్ధ విదియ
విదియ రా॥ 7.11 గంటలవరకు
శతభిష రా॥ 11.54 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 7.59 నుంచి 9.32 గం॥ల
తె॥ 5.55 గంటలనుంచి

మూడు గంటలలోనే ఎంత అద్భుతమైన పనో!

నేను మధ్యాహ్నము పుస్తకములతో హాయిగా కాలక్షేపము చేద్దామని అనుకొంటిని. కాని అలాగున జరుగలేదు. మా ఆయన తన పైఅధికారిని రాత్రి భోజనమునకై ఇంటికి తీసుకొని వచ్చుచున్నట్లు ఆఫీసు నౌకరు ద్వారా చీటి పంపారు.

ఏమైనా విందు వంటలను తయారుచేద్దామనుకుంటే వ్యవధి లేదు. నాకేమియు తోచకుండ యుండినది. ఆ సమయమున దైవవశాత్తు తపాలావారు ఒక డాల్డా వంటపుస్తకమును నాకు అందజేసారు అప్పుడు నాకు ప్రాణము వచ్చింది. అందులో విశేషమైన పదార్థములను తయారుచేయు పద్ధతు లుండినవి. క్షణమే డాల్డా వనస్పతిని వాడి అనేక విధములైన పదార్థములను సకాలములో తయారుచేసి సిద్ధముగా నుంచాను.

ఈ విందు పైఅధికారిని చాల తృప్తిపరచింది. మా ఆయనకూడ చాల సంతోషించారు. డాల్డా వనస్పతి ఆహారములోని రుచినంతటిని తీసుకొనివచ్చును ప్రతిదినము మనము తిను పదార్థములు కూడ క్రొత్తగాను, రుచికరముగాను నుండును. వండుటకు, వేపుటకు, పోపు వేయుటకు, తీపి పదార్థములను తయారుచేయుటకు డాల్డా వనస్పతి దివ్యమైనది. అందులో ఇప్పుడు విటమిను ఎ. డి కూడ యున్నవి. బజారునుండి మూతలు తెరువబడిన డబ్బాలలో అమ్మబడు క్రొవ్వుపదార్థములను కొనుట ప్రమాదకరము. ఇవి ఎంత ఎక్కువ ఖరీదుగలిగియున్నప్పటికి కల్తీచేయబడవచ్చును. మరియు దుమ్ము, ఈగలు వాటిలో చొరబడి పీలుండుటవలన మన ఆరోగ్యము చెడును.

సరియైన ఆరోగ్యమునకై ఆహారములో ప్రతివానికి కావలసిన శుద్ధ క్రొవ్వు పదార్థమును డాల్డా వనస్పతి యిచ్చును. గాలికూడ చొరవకుండ సీలుచేయబడిన డబ్బాలోనుండు డాల్డా వనస్పతినే ఎల్లప్పుడు కొనండి. అది అందరు కొనుటకు వీలుగా 10 పౌనులు, 5 పౌనులు, 2 పౌనులు మరియు 1 పౌను డబ్బాలలో అమ్మబడుచున్నది. ఒక డబ్బాను ఈ పేటే కొనండి.

ఇంగ్లీషు, హిందీ, తమిళము మరియు బెంగాలీ భాషలలో బొమ్మలతోగూడిన డాల్డా వంట పుస్తకము దొరకుచున్నది 300 వంట పద్ధతులు. వంటగృహము. ఆహారము మొదలైనవాటిగురించి సూచనలు అందులో నున్నవి దాని ఖరీదు 2 రూపాయలు మాత్రమే. 12 అణాల తపాలా ఖర్చు వేరే. మీ పుస్తకమునకై ఈ పేటే క్రింది అడ్రసుకు వ్రాయండి.

ది డాల్డా అడ్వైజరీ సర్వీస్ పోస్ట్ బాక్స్ నంబరు 353, బొంబాయి 1

డాల్డా వనస్పతి

వంటకు—దివ్యమైనది—ఖర్చు తక్కువ



చెట్టుతోనున్న డబ్బాకై చూడండి

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 32
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శనివారం
6-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు, 807790

ఆంధ్రకు దేశీయ వైద్య పాఠశాల

కర్నూలు, ఫిబ్రవరి 5—ఆయుర్వేద, యునానీ, ప్రకృతి, హోమియోపతి వైద్య విధానాలలో శిక్షణ గరపే నిమిత్తం దేశీయ వైద్య పాఠశాల నొకదానిని నెలకొల్పడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయమై పరిశీలన జరిపి మార్చి నెలాఖరులోగా ఒక ప్రణాళికను అందజేయవలసినదిగా ఆరోగ్య శాఖకు ఆదేశమివ్వబడింది. సాధ్యమైతే వచ్చే సంవత్సరంనుంచే పాఠశాలను ప్రారంభించాలని ప్రభుత్వం తలపోస్తున్నదట

ఆంధ్రరాష్ట్రం నుంచి మద్రాసుకు బియ్యం ఎగుమతులు

ప్రొక్యూర్‌మెంట్ ఏజెంట్లకు ప్రత్యేకంగా అనుమతి

ప్రభుత్వం తరఫున 3 టన్నులు సరఫరా చేస్తే, ప్రయివేటుగా 1 టన్ను రవాణా చేసికోవచ్చునట

కర్నూలు, ఫిబ్రవరి 5— ఆంధ్ర ప్రభుత్వం పేరట మద్రాసు రాష్ట్రానికి ఎగుమతి చెయ్యగల ప్రతి మూడు టన్నుల బియ్యానికి ఒక టన్ను బియ్యం చొప్పున ప్రయివేటుగా చెన్న రాష్ట్రానికి ఎగుమతి చేసికోడానికి ప్రొక్యూర్‌మెంట్ ఏజంట్లకు అనుమతి యివ్వడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర ప్రభుత్వానికి లక్ష టన్నుల బియ్యాన్ని, చెన్న రాష్ట్రానికి లక్ష టన్నుల బియ్యాన్ని—ప్రభుత్వాల మధ్య జరిగిన యేర్పాటు ప్రకారం—సరిఫరా చెయ్యడానికి, ఆంధ్ర ప్రభుత్వం సమ్మతించింది. ప్రయివేటు వర్తకులద్వారా చెన్నరాష్ట్రంలోని ఓపెన్ మార్కెట్‌కు మరో లక్షటన్నుల బియ్యాన్ని పంపడానికికూడా ఆంధ్ర ప్రభుత్వ నూతన ఆహార విధానంలో యేర్పాటు చెయ్యబడింది. ఈ విధానం ప్రకారం, పైన చెప్పిన ఎగుమతులుతప్ప, వ్యాపారనిమిత్తం వేరే ఎగుమతులు చెయ్యడానికి వీలులేదు.

కొన్ని వర్తకులతో చెన్నరాష్ట్రంలోని ఓపెన్ మార్కెట్‌కు బియ్యాన్ని ఎగుమతి చెయ్యడానికి ప్రొక్యూర్‌మెంట్ ఏజంట్లకు యిప్పుడు అనుమతి యివ్వడానికి కారణం. ప్రభుత్వం తన వాగ్దానాలను చెల్లించుకోడానికి వీలుకలిగించాలని, మామూలుగా జరిగే వాణిజ్యవ్యాపారాలకు అవకాశం కల్పించాలని ఉద్దేశించడమే.

సికింద్రాబాద్ రోడ్డుపై ధాన్యం రవాణా నిషేధం

కర్నూలు, ఫిబ్రవరి 5—రాత్రిళ్లు మోటారుబండ్లపై దాచేపల్లినుంచి పొందుగుల వాడపల్లి గ్రామాలమీదుగా సికింద్రాబాద్‌కు వెళ్లే రోడ్డుమీద బియ్యం రవాణాను నిషేధిస్తూ గుంటూరు కలెక్టర్ నేడు ఉత్తరువు జారీచేశారు.

ఇండియాకు కెనడా సహాయం

రాగి, అల్యూమినం, రైలు ఇంజన్లు పంపడానికి నిర్ణయం

అటావా, ఫిబ్రవరి 4— ఈ ఏడాది కొలంబో ప్రణాళిక క్రింద ఇండియాకు 50 లక్షల డాలర్ల విలువగల రాగి, అల్యూమినం లోహాలను సరఫరా చేయడానికి కెనడా సమ్మతించినట్టు ప్రకటించబడింది.

అస్సాంలో హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన 15 లక్షల డాలర్ల విద్యుద్యంత్ర సామగ్రిని కూడా కెనడా త్వరలో పంపించగలదని తెలుస్తున్నది.

ఇది కాకుండా 2 కోట్ల డాలర్ల విలువ గల రైల్వే ఇంజన్లను ఇండియాకు పంపించగలదని, ఇందులో 110 లక్షలు కొలంబో ప్రణాళిక నిధినుంచి ఖర్చుపెట్ట బడగలవని కూడా కెనడా ప్రభుత్వం ప్రకటించింది.

మద్యనిషేధం పట్ల ప్రభుత్వ వైఖరి

కర్నూలు, ఫిబ్రవరి 5—ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మద్యనిషేధం విషయమై ప్రభుత్వం అవలంబించగల విధానం గురించి తాను మార్చి, ఆయిదవ తేదీన అసెంబ్లీలో చెయ్యగల బడ్జెటు ప్రసంగంలో సూచించగలనని అన్నారు.

మంత్రివర్గం ఫిబ్రవరి 17 వ తేదీన సమావేశమై మద్యనిషేధ విచారణ సంఘం సిఫారసులను పరిశీలించగలదని కూడా ఆయన అన్నారు.

ఆంగ్లో-రష్యన్ వ్యాపారాభివృద్ధి

రష్యన్ ప్రణాళిక వివరణ

మాస్కో, ఫిబ్రవరి 4—వచ్చే మూడు సంవత్సరాలలో 40 కోట్ల పౌనులు విలువ గల బ్రిటిష్ సరుకులను ఖరీదు చేయడానికి రష్యా సంసిద్ధంగా ఉన్నదని సోవియట్ విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ ఇవాన్ కబానోవ్ నేడు మాస్కోకు వచ్చిన బ్రిటిష్ వాణిజ్య ప్రతినిధులకు తెలియపరిచారు

రష్యాతో వ్యాపారం చేయడానికి బ్రిటిష్ వర్తకులు ఇష్టపడేటట్టయితే భారీ ఎత్తున వారితో తాము వ్యాపారం చేయ దలచామని కూడా మిస్టర్ కబానోవ్ తెలియజేశారు.

టాంకర్‌లు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాలు, కార్గో నౌకలు, విద్యుత్పరికరాలు, బట్టల యంత్రాలు, నిత్యజీవితావసర వస్తువులు ఖరీదు చేయగలమని కూడా ఆయన అన్నారు

ఇందువల్ల ఆంగ్లో-రష్యన్ వ్యాపారం విశేషంగా అభివృద్ధి చెందగలదని ఆయన అన్నాడు.

మొత్తం 40 మంది బ్రిటిష్ వాణిజ్య ప్రతినిధులు ఇప్పుడు రష్యాలో పర్యటన చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే

రష్యాకు యార్క్‌షైర్, లంకషైర్ మిల్లులవారు 12,50,000 పౌనులు విలువ గల బట్టల యంత్రాలను అమ్మగలరని నేడు కొందరు బ్రిటిష్ పరిశ్రమల ప్రతినిధులు ప్రకటించారు 1954 సంవత్సరంలో ఈ సరుకు సరఫరా పూర్తికాగలదని ఆయన అన్నారు.

ఆంధ్ర చీఫ్ ఇంజనీరు పదవీ కాలం

కర్నూలు, ఫిబ్రవరి 5—ఆంధ్ర రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ప్రత్యేక చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ ఉద్యోగ కాలం కాంట్రాక్టు 2 సంవత్సరాలని, అది 1953 నవంబరు 20 వ తేదీ నుంచి ప్రారంభమయిందని ఆంధ్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

స్వదేశానికి డాక్టర్ జగన్ ప్రయాణం

విమాన సంస్థల నిరాకరణ వల్ల నిలిచిపోయిందట

లండన్, ఫిబ్రవరి 4—పదచ్యుతుడైన గయానా నాయకుడు డాక్టర్ చెడ్డి జగన్, మిస్టర్ ఎల్. ఎఫ్. ఎస్. బర్న్‌హామ్‌లు తాము నిర్ణయించుకొన్న విధంగా లండన్‌ను బయలుదేరి వెళ్ళలేకపోయారు - క్యూరకావో, డచ్ గయానా ప్రభుత్వాలు వీరిని తమ భూభాగంలో దిగనీయడానికి అనుమతించనందువల్లనే కె. ఎల్. ఎం. విమానం వీరిని వదిలివేసి వెళ్ళింది.

న్యూయార్క్‌కు ప్రయాణమై వెళ్ళడానికి వీసా యిప్పించవలసిందని వీరు లండన్‌లోని అమెరికన్ కార్యాలయాన్ని కోరగా అమెరికన్ రాయబారి కార్యాలయం వీరికి నిరాకరించింది

సోమవారం గాని, బుధవారం గాని బ్రిటిష్ ఓవర్సీస్ ఎయిర్వేస్ విమానంలో వెళ్ళడానికే ప్రయత్నిస్తామని వీరు అన్నారు.

బ్రిటిష్ గయానాకు చేరగానే జైలు శిక్ష విధించినా, నిర్బంధించినా ముందు తీవ్ర ప్రతిఘటనను సాగిస్తామని డాక్టర్ జగన్ అన్నారు

ఇజ్రాయల్-ఈజిప్టు వివాదాలు

ఈజిప్టు ప్రతిపాదనకు భద్రతాసంఘం నిరాకరణ

న్యూయార్క్, ఫిబ్రవరి 4—ఇజ్రాయల్, ఈజిప్టు దేశాలు పంపించిన రాజకీయ సంబంధమైన వివాదాలను గురించి ఏకకాలంలో విచారించాలని ఈజిప్టు చేసిన సూచనను మిత్ర రాజ్య సమితి భద్రతా సంఘం నేడు నిరాకరించింది.

ఇజ్రాయల్‌తో వ్యాపారం చేస్తున్న వివిధ దేశాల నౌకలు సూయజ్ కాలువ ద్వారా ప్రయాణం చేయరాదని ఈజిప్టు ప్రభుత్వం ఆంక్ష విధించడంపై ఇజ్రాయల్ ఫిర్యాదు చేసింది ఇక ఇజ్రాయల్ పాలస్తీనాలో యుద్ధ విరమణ ఒడంబడికను ఉల్లంఘించిందని ఈజిప్టు ప్రభుత్వం ఫిర్యాదు చేసింది.

ఈజిప్టు ప్రతినిధివర్గం నాయకుడు మిస్టర్ అహమ్మద్ గలాల్ ఎఫ్వేన్ అబ్దుల్ రజాక్ కోరికపై దీనిని గురించి రెండు గంటలసేపు చర్చించిన తరువాత భద్రతా సంఘం ఈ నిర్ణయం చేసింది.

బౌద్ధ రాజ్యకూటమి నిర్మాణ ప్రయత్నం

సయాం ప్రభుత్వంచే వదంతుల ఖండన

బాంగ్‌కాక్, ఫిబ్రవరి 3—కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడం నిమిత్తం బౌద్ధ రాజ్యాల కూటాన్ని నెలకొల్పడానికి సయాం ప్రయత్నం చేస్తున్నట్లు ప్రకటించబడిన వార్తలను సయాం ప్రభుత్వం నేడు ఖండించింది.

హోచిమిన్ నాయకత్వం కింద జరుగుతున్న వియత్‌మిన్ విప్లవం వల్ల ఏర్పడిన కమ్యూనిజం ప్రమాదాన్ని ప్రతిఘటించడానికి సయాం, ఇండోచైనాలోని కాంబోడియా, లావోస్ రాష్ట్రాలతో బౌద్ధమత ప్రతిపదికగా మిలిటరీ పొత్తు కలిగించుకొనడానికి ఎత్తులు వేస్తున్నట్లు ముఖ్యంగా న్యూయార్క్, పారిస్, సైగాన్‌లనుంచి వార్తలు ప్రకటించబడ్డాయి

అలాంటి ఎత్తులు రహస్యంగా గాని, బహిరంగంగా గాని సయాం వేయడంలేదని ఇక్కడి అధికారులు స్పష్టపరుస్తున్నారు. ఫ్నోంపెన్‌లో బౌద్ధ సన్యాసులు తమ తమ ప్రచారంకోసం వుంచడం అంటూ యేమీ కాదని ప్రధాని పిబూల్ సంగ్రాం అన్నారు

సయాం మిత్రరాజ్యసమితిలో తప్ప మరే రాజ్యాల కూటంలోను లేదని ఇక్కడి విదేశ కార్యాలయం అధికారులన్నారు

నవ ఈజిప్టు నిర్మాణానికి నజీబ్ పార్టీ ప్రణాళిక

సాంఘిక న్యాయం సమకూర్చడానికి విమోచన సంఘం దీక్షా కంకణ ధారణ

కెయిరో, ఫిబ్రవరి 3— ఈజిప్టు ప్రజలకు సాంఘిక న్యాయాన్ని చేకూర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఈజిప్టు విమోచన సంఘం నిర్ణయించుకుంది.

ఈ సంఘం ప్రథమ వార్షికోత్సవం ఇటీవలే జరుపబడింది.

తన కృషి ఫలితంగా ఈజిప్టులో ఫాసిజం, నాజీజం, కమ్యూనిజం లేదా కేపిటలిజమ్‌ల కన్న భిన్నమైన సాంఘిక వ్యవస్థ ఏర్పడగలదని ఈజిప్టు విమోచన సంఘం తన ఆర్థిక సాంఘిక సంస్కరణల ప్రణాళికలో పేర్కొన్నది.

ఈ కొత్త ప్రణాళిక ప్రకారం ఆర్థిక వ్యవస్థపై పెత్తనం అంతా సహకార వ్యవస్థ ప్రాతిపదికగా ప్రజలకు అప్పగించబడగలదని పేర్కొనబడింది.

ఈ వార్షికోత్సవ సందర్భంలో 60,000 మంది యువకులు, సైనికులు చేసిన విన్యాసాలను ప్రెసిడెంట్ నజీబ్, ఆయన కుడిభుజం లెఫ్టినెంట్ కర్నల్ నజీర్ తిలకించారు వీరందరికీ గెరిల్లా యుద్ధంలో వీధి పోరాటంలో శిక్షణ గరపబడింది.

అచిర కాలంలోనే ఇంతమందికి సైనిక శిక్షణ ఇంత పట్టుదలగా గరపడం ఈ విన్యాసాలను తిలకించిన విదేశ రాయబారుల ప్రతినిధులకు ఎంతో ఆశ్చర్యం కలిగించింది. ఈ విన్యాసాలు జరుగుతుండగా "సూయజ్ కాలువకోసం జిహాద్" జరపాలని ఈజిప్షియన్ రేడియో ప్రసారం చేసింది.

జాతీయ విమోచన సంఘంలో 5 లక్షల మంది కార్యకర్తలు, 20 లక్షల మంది సాధారణ సభ్యులు ఉన్నారని, దేశమంతటా 1,300 శాఖలు కలవని వివరించబడింది.

యువకులకు సైనిక శిక్షణ గరిపే కార్యక్రమమే కాకుండా ఈ సంఘం పలు రంగాలలో సాంఘిక కార్యక్రమాన్ని కూడా సాగిస్తున్నది. నిరుపేదలకు 5 లక్షల పౌనులను పంచిపెట్టింది రైతుల సౌకర్యార్థం 25 సంచార వైద్యశాలలను ఏర్పాటు చేసింది. ఆసుపత్రులను, ఆట క్రీడా మందిరాలను, మూడు పాఠశాలలను, ఆయిదు మసీదులను నిర్మింపజేసింది.

పారిశ్రామికాభివృద్ధి ద్వారా అధికోత్పత్తికి కృషి చేయడమే ఈ కొత్త ప్రణాళిక లక్ష్యంగా పేర్కొనబడింది.

వ్యవసాయదారుల సమాఖ్యను ఏర్పాటు చేయాలని, విదేశ పెట్టుబడులను ప్రోత్సహించగలమని కూడా ప్రకటించబడింది.

న్యూయార్క్, ఫిబ్రవరి 1— అమెరికా వైమానిక దళానికి చెందిన రవాణా విమానం జపాన్ సమీప ప్రాంతములో సముద్రంలో కూలిపోవడంవల్ల అందులోగల 35 మంది కనుపించకుండా పోయి వుంటారని భావించబడుతున్నది.

కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణ సభ

ప్రాతిపదిక సూత్రాల నివేదికపై చర్చ ప్రారంభం

జమ్ము, ఫిబ్రవరి 4—కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ నేడు ప్రాతిపదిక సూత్రాల నివేదికపైన, ప్రధాన స్వత్వాల, పౌరస్వత్వాల సలహాసంఘం నివేదికపైన చర్చ ప్రారంభించింది.

ఈ రెండు నివేదికలపైన చర్చ ఏక కాలంలోనే జరుగాలనే ప్రతిపాదనను అధ్యక్షుడు మిస్టర్ సాదిక్ అంగీకరించాడు.

సర్దార్ హర్బాన్స్ సింగ్ ఆజాద్ ఈ రెండు నివేదికలను ప్రతిపాదిస్తూ, ఇవి రెండూ భారతరాజ్యాంగంలోని సూత్రాలు ప్రాతిపదికగా సిద్ధపరుచబడ్డాయన్నాడు.

ఇండియాకు, కాశ్మీర్‌కు గల చిర సంబంధ బాంధవ్యాలను ఆయన ప్రస్తావించి, కాశ్మీర్‌ను అవసరంలో ఆదుకొన్నందువల్ల ఇండియాతో పవిత్ర సంబంధం ఏర్పడిందని అన్నాడు

మిస్టర్ అబ్దుల్ ఘనీ ప్రసంగిస్తూ, ఈ నివేదికలు నవ కాశ్మీర్ కార్యక్రమం అనుసరించి సిద్ధపరచబడలేదని, లిఖిత రాజ్యాంగ స్థాపనావకాశాలు లేవన్నాడు.

డాక్టర్ ఖరే ప్రశంస

నాగపూర్, ఫిబ్రవరి 4—ఢిల్లీ ఒడంబడికను అమలుపరచడానికి కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ నిర్ణయించడం హర్షణీయమని డాక్టర్ ఎన్. బి. ఖరే ఎం. పి. ఒక ప్రకటన చేశారు.

ఒక్కసారి ఈ నిర్ణయం జరిగితే ఇక ఆగాలనే వాదం నిరర్థకమవుతుందని, మిత్రరాజ్యసమితికి జోక్యం చేసుకొనే అవకాశం వుండదని, దీనితో మిత్రరాజ్యసమితినుంచి కాశ్మీర్ ప్రశ్నను ఉపసంహరించవలసి వుండవచ్చునని అన్నాడు

నెహ్రూకు పాక్ ప్రధాని లేఖ

త్వరలోనే పంపగలరట

కరాచీ, ఫిబ్రవరి 5—తమ సమావేశం తేదీని నిశ్చితంగా నిర్ణయించాలని పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు త్వరలోనే లేఖ వ్రాయగలరని తెలుస్తున్నది

కాశ్మీర్ సమస్యపై చర్చ నిమిత్తం తాను ప్రధాని నెహ్రూకు లేఖ వ్రాస్తానని మహమ్మద్ ఆలీ అన్నాడు

ఈజిప్టులోని నైల్ డెల్టా ప్రాంతంలోని మూడు గ్రామాలను దగ్ధంచేసిన మంటలవల్ల 700 కుటుంబాలవారు నిరాశ్రయులైనారని ఈజిప్టు అధికారులు ప్రకటించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయ సంధి

కలిగించగల దుష్ఫలితాలను గురించి ప్రసిద్ధ అమెరికన్ పత్రికా రచయిత వివరణ

న్యూయార్క్, ఫిబ్రవరి 3— పాకిస్తాన్‌కు అమెరికా మిలిటరీ సహాయం చెయ్యడంవల్ల అమెరికాపట్ల ఆగ్నేయాసియాలో అవిశ్వాసం ప్రబలడం, ఇండియా కమ్యూనిస్టు కూటంలోకి పోవడం జరగగలదని సుప్రసిద్ధ అమెరికన్ పత్రికారచయిత ఫ్రాంక్ కింగ్డన్ పేర్కొన్నాడు.

అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్ ప్రోద్బలం వల్ల పాకిస్తాన్‌తో మిలిటరీ సంధిని అమెరికా సేట్ శాఖ తయారుచేస్తున్నదని, నెహ్రూను, ఇండియాను ఇది నిర్లక్ష్యం చెయ్యడమే కాగలదని ఆయన పేర్కొన్నాడు ఇది భావి ఆసియా కోసం ఇండియాకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌తో జూదం ఆడడమే అన్నాడు.

దీనివల్ల వెంటనే కలిగే ఫలితం అమెరికాపట్ల ఆగ్నేయాసియాలో అవిశ్వాసం ప్రబలడమని, తర్వాత దానివల్ల ఏర్పడే పర్యవసానం ఇండియా కమ్యూనిస్టు కూటములోకి పోవడమని ఆయన హెచ్చరించాడు.

టర్కీ-పాకిస్తాన్ పరస్పర రక్షణ సంధిని సాధించాలని అమెరికా కలలు కంటున్నదని. దీనివల్ల ఆసియాలో కలిగే ఫలితం ఇండియా తన ఆయుధ బలాన్ని పెంపొందించుకోవడమని ఆయన పేర్కొన్నాడు దానివల్ల ఇండియాలో ఆకలి ఎక్కువ కాగలదని, దాని ఫలితంగా ఇండియా ప్రజలు నెహ్రూను తొలగించి కమ్యూనిస్టులకు అధికారాన్ని కట్టబెట్టగలరని ఆయన సూచించాడు

అంతర్జాతీయ రంగంలో తన తాటస్థ్య విధానాన్ని ఇండియా పునఃపరిశీలన చేసుకునే పరిస్థితి ఏర్పడగలదన్నాడు. తర్వాత ఇండియాలోను, పాకిస్తాన్‌లోను మైనారిటీ సమస్యలు తీవ్రరూపం దాల్చగలవన్నాడు ఒక దేశాన్ని మరొక దేశం మీదకు ఉసికొల్పే ఉద్దేశంతో అమెరికా ఏమి చేసినా అది "పవిత్రయుద్ధ" వాదులను, మత ద్వేషాన్ని పాటించే వారిని బలపరచగలదని ఆయన అమెరికాను హెచ్చరించాడు

అమెరికా పాకిస్తాన్ ఆయుధ సంధి ప్రతిపాదనవల్ల ఏర్పడగల నాలుగవ దుష్ఫలితం టర్కీ-ఇజ్రాయల్ సంబంధాలు దెబ్బతినిపోవడంగా వుంటుందని ఆయన అన్నాడు. ఇండోనేసియాను ఈ సంధి అమెరికాకు దూరం చేస్తుందన్నాడు జపాన్ తన పశ్చిమ ప్రాంతాలలో నింపుకోగలదని, తన ప్రాంతీయ సామ్రాజ్యాన్ని బట్టి అది పోగలదన్నాడు

మొత్తంమీద అమెరికా—పాకిస్తాన్ సంధివల్ల అమెరికాకు కలిగే ఫలితం—ఒక కాలుబు స్థలం కోసం ఆసియాను అమ్మివేసుకోవడమే కాగలదని డాక్టర్ కింగ్డన్ హెచ్చరించాడు.

ఈజిప్టుకు పాకిస్తాన్ లేఖ

కెయిరో, ఫిబ్రవరి 4—ఈజిప్టులోని పాకిస్తాన్ ప్రతినిధి మిస్టర్ తాయెబ్ హుస్సేన్ నేడు ప్రెసిడెంట్ నజీబ్‌ను కలుసుకొని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి నుంచి ఒక లేఖను అందించాడు ఈ సమయంలో 45 నిమిషాలపాటు జరిగిన సమావేశంలో ఈజిప్టు విదేశాంగ మంత్రి కూడా పాల్గొన్నాడు.

ఈ లేఖ ఈజిప్టు-పాకిస్తాన్ సంబంధాలకు చెందినట్టిదట.

తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పాకిస్తాన్‌కు అమెరికా మిలిటరీ సహాయంవల్ల ఆసియా దేశాలతో అరబ్ దేశాలకు సంబంధం లేకుండాపోయే ప్రమాదం కలదని ప్రెసిడెంట్ నజీబ్ పేర్కొన్నాడు.

తణుకు పాల కంపెనీ

కర్నూలు, ఫిబ్రవరి 5—తణుకు మిల్క్ సప్లయి సొసైటీ లిమిటెడ్ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి ఈ కంపెనీని లిక్విడేట్ చేయడానికి కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్‌ను లిక్విడేటర్‌గా నియమించింది.

విశాఖలో వసతి సౌకర్యాలు

హైకోర్టు స్థాపనదృష్ట్యా మంత్రి శ్రీ విశ్వనాథం, శ్రీ పుల్లారెడ్డిగార్లు పరిశీలించగలరట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి, కర్నూలు, ఫిబ్రవరి 5— విశాఖపట్నంలో హైకోర్టు స్థాపనకు అవసరం కాగల వసతి సౌకర్యాలను పరిశీలించే నిమిత్తం న్యాయశాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని, ఛీఫ్ సెక్రటరీ శ్రీ ఒ. పుల్లారెడ్డి గారిని పంపడానికి మంత్రివర్గం నిన్నటి సమావేశంలో నిర్ణయించింది.

వీ రుభయులు ఈనెల 14 వ తేదీన విశాఖపట్నం వెళ్ళి, అక్కడి పరిస్థితిని, వసతి సౌకర్యాలను స్వయంగా పరిశీలిస్తారట విశాఖలో వారు రెండురోజులపాటువుండి, పరిశీలన జరిపి తమ సూచనలను ప్రభుత్వానికి అందజెయ్యగలరని తెలుస్తున్నది.

విశాఖపట్నంలో హైకోర్టును స్థాపించాలని సూచించే అధికార ప్రతిపాదనను అసెంబ్లీ ఆమోదించే వరకు వేచివుండ నక్కరలేదని భావించబడినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు

హైకోర్టు మార్పుకు అవసరమైన ప్రాథమిక ఏర్పాటులు చేసేనిమిత్తమే యిప్పుడు వసతి సౌకర్యాలనుగురించి పరిశీలన జరుగుతున్నది.

హైకోర్టు తీర్మానానికి సవరణ

శ్రీ యన్. వి. యల్. నరసింహారావుగారి నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 5— ఆంధ్ర ప్రత్యేక హైకోర్టు విషయమై అసెంబ్లీలో ప్రభుత్వం ప్రతిపాదించ దలచిన తీర్మానానికి తాను సవరణ ప్రతిపాదించ నున్నానని గుంటూరు యం. యల్. ఎ. శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు గారు నేడిక్కడ వెల్లడించారు

గుంటూరు, విజయవాడ ప్రాంతాలలో గాని, లేకపోతే కర్నూలులో గాని హైకోర్టు నెలకొల్పాలని తన సవరణలో వుండగలదనికూడా ఆయన అన్నారు.

ఆంధ్ర హైకోర్టు విశాఖపట్నంలో వుండాలని ప్రభుత్వం తీర్మానంలో పేర్కొంటున్నదన్న సంగతి పాఠకులకు విదితమే

తెనుగు షార్ట్‌హేండ్ టైప్‌రైటింగ్ శిక్షణ

ప్రత్యేక సంఘం నియామకం

కర్నూలు, ఫిబ్రవరి 5—తెనుగు షార్ట్‌హేండ్ ప్రామాణిక పద్ధతిని తెనుగు టైప్‌రైటింగ్ అభివృద్ధిని సూచించే నిమిత్తం ఆంధ్రప్రభుత్వం ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించింది.

ఈ సంఘానికి శ్రీ వేమూరి నారాయణమూర్తిగారు అధ్యక్షులు. శ్రీయుతులు ఎస్. వేంకటాచలనాయుడు, పి. సత్యనారాయణ (కాకినాడ), వి. సూర్యనారాయణ (పాలకొల్లు), జె. వి. శర్మ (ఆంధ్ర పత్రిక, కర్నూలు) సభ్యులు. మరొక సభ్యుడుకూడా నియమించబడుతారు. ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారి పర్సనల్ సెక్రటరీ ఈ సంఘం కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

తెనుగులో షార్ట్‌హేండ్, టైపిస్టులను తయారుచేయడానికి తగువిధానాలను ఈ సంఘం సూచిస్తుందని విద్యాశాఖామంత్రి శ్రీ పట్టాభి రామరావుగారు పత్రికా ప్రతినిధులతో అన్నారు. ఈ సంఘం మార్చిలోగా ప్రభుత్వానికి నివేదిక అందజేయాలన్నారు.

ప్రాథమిక విద్యావిధానం పరిశీలనకు సంఘం

పన్నెండుమంది సభ్యులతో నియామకం

కర్నూలు, ఫిబ్రవరి 5—నూతన ప్రాథమిక విద్యావిధానాన్ని పరిశీలించే నిమిత్తం 12 సభ్యులు గల ఒక సంఘాన్ని ఆంధ్ర ప్రభుత్వం నియమించింది.

ఈ నూతన విద్యావిధానానికి పూర్వంగల పరిస్థితులను, తర్వాతి పరిస్థితులను ఈ సంఘం క్షుణ్ణంగా పరిశీలించగలదని పత్రికావిలేకరులకు విద్యాశాఖా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు తెలియజేశారు.

ఆంధ్ర రాష్ట్రంలోని బాల బాలికలకు ప్రాథమిక దశలో ఎక్కువ ఉపయుక్తముగా వుండగల విద్యావిధానాన్ని ఈ సంఘం సూచించగలదని కూడ మంత్రి ప్రకటించారు.

ఈ సంఘంలో క్రిందివారు సభ్యులు (1) శ్రీ వి. నరసింహమూర్తి, సైదాపేట టీచర్స్ కాలేజి; (2) ఆంధ్ర విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ రంగారావు; (3) ఆంధ్ర టీచర్సు ఫెడరేషన్ అధ్యక్షుడు ఏలూరు సి. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ అయిన శ్రీ డి. సుబ్రహ్మణ్యం; 4 శ్రీ జి. వి. సుబ్బారావు, మద్రాసు; 5, రాజమండ్రి ట్రైనింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ బొమ్మకంటి రావు; 6) కాకినాడ స్కూలు హెడ్మాస్టరు శ్రీ కోదండరావు; 7, శ్రీ ఎస్. కృష్ణారావు; (8) శ్రీ వి. కృష్ణమూర్తిరావు ఎమ్. ఎల్. ఏ.) 9, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎమ్. ఎల్. ఏ.) 10 శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం (ఎమ్. ఎల్. ఏ.) (11) శ్రీ ఎస్. రామభద్రరాజు, ఎమ్. ఎల్. ఏ. 12 శ్రీ కె. రాజగోపాలరావు (ఎమ్. ఎల్. ఏ.)

ఈ సంఘంలో ఏడుగురు విద్యావేత్తలు, ఐదుగురు శాసన సభ్యులు కలరు.

ఈ సంఘానికి ఒక జిల్లా విద్యాశాఖాధికారి కార్యదర్శిగా ఎన్నుకోబడగలరు ఆయన సంఘ సభ్యుడుగా వుండరు.

కర్నూలు కేంద్రంగా ఈ సంఘం పని చేస్తుంది మార్చి నెలాఖరుకు నివేదిక సమర్పిస్తుంది.

జిల్లాబోర్డుల రద్దుకు ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

నూతన విధానాన్ని అమలుపరిచేవరకు సంవత్సరంపాటు ఇప్పటి చట్టం పొడిగింపు

కర్నూలు, ఫిబ్రవరి 4— జిల్లాబోర్డులను రద్దు చేయడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోబడింది.

కాని, జిల్లాబోర్డుల రద్దుకు కొంతవ్యవధి అవసరం గనుక, ఇప్పటి జిల్లాబోర్డులు ప్రారంభించిన పనులు కొనసాగించడం కోసం ఇప్పటి జిల్లాబోర్డుల చట్టాన్ని, ఉద్యోగ కాలపరిమితిని మరొక సంవత్సరం వరకు పొడిగించడానికి నిర్ణయించబడింది. ఈ మేరకు వచ్చే అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లు ప్రతిపాదిస్తుంది

ఈ లోగా స్థానిక స్వపరిపాలన నిర్వహణ నిమిత్తం కొత్త ప్రతిపాదనలు సిద్ధపరచబడుతాయి



కృష్ణవేణి సిరా
1930 లో వ్రాసిన వ్రతలు, లెక్కల పుస్తకంబు యింకను స్పష్టముగా నున్నవి
కెమికల్ ప్రాడక్ట్స్ సిండికేట్,
పో. బా. నెం. 5006, మద్రాసు.1.

SSLC విద్యార్థులకు విజయవార్త. ప్రసిద్ధమైన మా తెలుగునోట్సు 2-8-0, ఆదర్శ ప్రశ్న పత్రములు (జనరల్ పారు) 0-6-0, అపత్మ ప్రశ్న పత్రములు (స్పెషల్ పార్టు) 0-6-0, ఎం. ఓ. గాని పోస్టు బిళ్ళలు గాని పంపించువారికి పోస్టుచార్జి లేకుండ పంపెదము. ప్రాబ్విజయమ్ని లేని గ్రంథమాల, చిత్తూరు.

కుష్టు, తెల్లబొల్లి వ్యాధులకు
నూతన చికిత్సా విధానం
(లోపలికి, పైకి)
30 రోజులు మందు వాడితే అది ఒక కోర్సు. బాగా ముదిరిన వ్యాధికి ఆవిధంగా మూడు కోర్సులు మందు వాడాలి. ఇండియాలో వివిధ ప్రాంతాలలో వున్న బాధితులు
ఉచిత చికిత్స
[illegible]
Paharpur Oushadhalaya,
An Institution for
The treatment of Leprosy & Leucoderma
Motijheel, Dumdum, Calcutta-28.

(7 వ కాలం తరువాయి)

వారికి అన్నివిధాల సహాయం కల్పించబడుతున్నదనే విశ్వసిస్తున్నాను."

ముఖ్యమంత్రి పండిట్ పంత్ కు ప్రెసిడెంట్ ప్రసాద్ కింది విధంగా జవాబు సమాధానమిచ్చారు:—

"నష్టపోయిన వారికి నా సానుభూతి తెలియజేయ్యండి. వారిందరికి యు. పి. ప్రభుత్వం తగు సహాయం కల్పించగలదనే ఆశిస్తున్నాను."

ప్రెసిడెంట్ నజీబ్ సానుభూతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—కుంభమేళాలో జరిగిన విషాద సంఘటనపట్ల సానుభూతి తెలుపుతూ ఈజిప్టు యన్ ప్రెసిడెంట్ నజీబ్ ప్రెసిడెంట్ ప్రసాద్ కు కింది సందేశం పంపించారు:—

"ఇండియాలో జరిగిన దారుణ దుస్సంఘటన విని చాలా విచారించాను. ఈజిప్టు ప్రజల తరఫున, ఈజిప్టు ప్రభుత్వం తరఫున మీకు సానుభూతి సంతాపాలు తెలుపుతున్నాను"

పాక్ గవర్నర్-జనరల్ సందేశం

పాకిస్తాన్ గవర్నర్-జనరల్ మిస్టర్ గులాం మహమ్మద్ కింది విధంగా సందేశం పంపించారు:—

"కుంభమేళాలో జనసమ్మర్దంవల్ల అనేకమంది మృతులైన వార్త విని నేను చాలా చింతిల్లాను. పాకిస్తాన్ ప్రభుత్వం తరఫున, పాకిస్తాన్ ప్రజల తరఫున మీకు మృతులైనవారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నాను."

అమెరికాలోని ఇండియా రాయబారి కూడా ప్రెసిడెంట్ ప్రసాద్ కు సానుభూతి సందేశం పంపారు.

కాన్పూర్ లో విషాదం

కాన్పూర్, ఫిబ్రవరి 4-కుంభమేళాలో జరిగిన దుస్సంఘటన గురించి వార్తలు చేరగానే కాన్పూరునగరమంతటా విషాదచ్ఛాయలు అవరించినాయి. [illegible] ఎంబులెన్సు సంస్థలు అలహాబాదుకు కార్యకర్తలను పంపుతున్నవి.

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 6 శనివారం

ఆత్మహాని

పాకిస్తాన్ కు ఆయుధ సరఫరా చెయ్యడంలో అమెరికా ఉద్దేశం ఏదైనా, కాశ్మీర్ విషయంలో నేమి ఇతర సమస్యల పరిష్కారంలో నేమి, ఇండియాతో బేరమాడేందుకు అమెరికన్ ఆయుధసహాయం తనకు వరప్రసాదంగా ఉండగలదని పాక్ ప్రభుత్వం మనసారా ఆశించింది.

పాకిస్తాన్ కు ఆయుధసహాయం చెయ్యడంలో రష్యా, చైనాల ఆట కట్టించడమే అమెరికా స్వప్రయోజనం కావడంచేత పాక్-అమెరికన్ ఒడంబడికకు రష్యా, చైనాల ఆక్షేపణ ఎంత తీవ్రమైనా అమెరికా దానిని సరకు చేయదని పాకిస్తానుకు తెలుసు

ఇక, ఒడంబడికకు ఇండియా ప్రాతికూల్యాన్ని మాత్రమే ఏదో విధంగా ప్రతిఘటించి గుట్టుచప్పుడుగా తన పని చక్కబెట్టుకోడానికి పాక్ ప్రభుత్వం యత్నించింది.

అందుచేతనే ఒకవంక ఇండియాతో "మాకు ఆయుధ బలం పెరగడం మీ మేలుకే సుమా!" అని తన నయగారితనాన్ని వెల్లడిస్తూ, వేరొక వంక "ఇండియా ప్రాతికూల్యానికి జడిసి మాకు ఆయుధ సరఫరాలను ఎగబెట్టితిరా ఈ భూభాగంలో మీ పేరు ప్రతిష్ఠలు మాసిపోతవి. బాగా ఆలోచించుకోండి!" అంటూ పాక్ రాజ్యాంగవేత్తలు అమెరికాను అదరగొట్టజూస్తున్నారు.

కాని, టర్కీ, బహుశా ఇరాక్ కంటెనీ మినహాయిస్తే మధ్యప్రాచ్యంలో తక్కిన ముస్లిం రాజ్యాలేవి గానీ మొత్తంమీద ఆసియా దేశాలన్నీ కూడా పాక్-అమెరికన్ ఒడంబడికకు విముఖమైనవి పోను పోను మరింత విశదమౌతున్నది

అరబ్ రాజ్యాలు ఆసియా ఖండ దేశాలతో పూర్వం కంటె కూడా ఎక్కువగా సఖ్యతను వృద్ధి చేసుకోవాలని ఇటీవలనే అరబ్ లీగ్ సమావేశంలో తీర్మానించుకొన్నవి.

దీనికితోడు, ఈజిప్టు ప్రెసిడెంట్ జనరల్ నజీబ్ పాక్-అమెరికన్ సైనిక ఒడంబడిక ఆసియా, అరబ్ దేశాలను చీలదీయడానికే తోడ్పడగలదంటూ, ఒడంబడికను తీవ్రంగా నిరసించారు

యుద్ధంలో చేరడానికిగాని, చేరకపోవడానికిగాని నిర్ణయాధికారం పూర్తిగా తనకు ఉండవలసిందే తప్ప పాశ్చాత్యదేశాల రాజకీయ చదరంగంలో పావిగా ఉండడానికి సమ్మతించనని ఈజిప్ట్ తన వైఖరిని స్పష్టం చేస్తూనే వుంది.

కొరియా యుద్ధంలో, ఉత్తర కొరియాను దురాక్రమణ పరులుగా నిర్ణయించడం మొదలైన అన్ని సందర్భాలలో కూడా ఈజిప్ట్ తాటస్థ్యాన్ని ప్రకటిస్తూనే వచ్చింది.

ఒక్క ఈజిప్ట్ మాత్రమే గాదు, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆసియా, అరబ్ దేశాల ప్రజలందరూకూడా ఇదే వైఖరిని ప్రదర్శిస్తున్నారు

పాక్ ఒడంబడికవల్ల భారతీయుల సహకారాన్ని భూటులకు సంపూర్ణంగా కోలుపోవడమేగాక, ఆగ్నేయాసియా మొత్తంలో అమెరికాపట్ల అవిశ్వాసాన్ని వ్యాపింపజేయ్యడమేనని ప్రసిద్ధ అమెరికన్ పత్రికారచయిత డాక్టర్ ఫ్రాంక్ కింగ్డన్ ప్రకటిస్తున్నారు.

సందేహాస్పదమైన పాకిస్తాన్ సహకారం మూలంగా టర్కీ-ఇస్రాయల్ సంబంధాలలో వైషమ్యం కలగజేయడం ఇండోనేసియా సఖ్యతకు దూరం కావడమేగాక తుదకు జపాన్ విధానంలో మార్పు రావడం అని వార్తలు కూడా ఆ పత్రికా రచయిత సూచిస్తున్నాడు.

దాదాపు ఆసియాఖండం యావత్తు 'వద్దువద్ద'ని ఎలుగెత్తి చాటుతున్నా రష్యా, చైనాలపట్ల తనకుగల స్పర్ధచేత ఆసియా వాణిని పెడచెవినిపెట్టి అమెరికా తన పట్టుదలను నెగ్గించుకోడానికి చూస్తుందే అనుకోండి

పాకిస్తాన్ కైనా కొంత యుక్తాయుక్త పరిజ్ఞానం ఉండ తగదా? తాత్కాలికంగా తనకు కలిగే ప్రయోజనం కంటె ముందు ముందు తనకూ, తన చుట్టుపక్కల దేశాలకు ఎంతటి చేటు వాటిల్లనున్నదో పర్యాలోచన చేసుకోవద్దా?

బ్రిటిష్ మాజీమంత్రి మిస్టర్ అనూరిన్ బెవాన్ ఇటీవల ఒక వ్యాసంలో వెల్లడించినట్టు అమెరికా కొత్త సంవత్సరపు బడ్జెటులో సైనిక, నావికదళాల ఖర్చు తగ్గించి విమానదళాలపై ఎక్కువ వ్యయపరచడానికి నిశ్చయించడంలోగల పరమార్థమేమిటో పాకిస్తాన్ రాజ్యాంగధురీణులు గమనించడం అవసరం

ఇకముందు రాబోయే యుద్ధంలో యాటంబాంబుల ప్రయోగం అధికంగా జరుగుతుందనీ, రష్యాకు చేరువగా వుండే దేశాలను అమెరికాయొద్ధ మాన్యంలో వుంచుకుంటే ఆ దేశాలనుంచి రష్యాపై విమానదాడులు సాగించడం సులభమనీ, అంతేగాక చుట్టుపక్కల దగ్గిర దేశాలనుంచి రష్యాను ముట్టడించడంవల్ల సోవియట్ యాటంబాంబుల ప్రయోగం ఒక్క అమెరికాపైనే కేంద్రీకృతం కాకుండా తప్పిపోతుందనీ మిస్టర్ బెవాన్ వాదం

అంతటితో నేపోదు. పాకిస్తాన్ ఎంత దాచడానికి ప్రయత్నిస్తున్నా యుద్ధమే సంభవిస్తే పాకిస్తాన్ లో అమెరికా యుద్ధస్థావరాలనుస్థాపించుకోక మానదు అలాంటప్పుడు పాకిస్తాన్ స్థావరాలనుంచి విమానదళాలు రష్యాపై దాడులు జరుపుతుంటే పాకిస్తానును తాను ముట్టుకోనని రష్యా మడిగట్టుకుంటుందా?

"ప్రమాద పరిస్థితులలో మిత్రరాజ్యాలు తమ స్థావరాలు వినియోగించుకోవడం సంభవించవచ్చు"నని పాక్ ప్రధాని ఇదివరకే కోతలూరి అని వుండడం బట్టి యుద్ధం పొసగినప్పుడు మొత్తం పాకిస్తానంతా రష్యన్ విమాన దాడులకు గురికావడంకూడా సంభవమే.

ఒకసారి ఆయుధసహాయాన్ని పొందిన పక్షంలో మొత్తం దేశమే సైనికస్థావరం కాగల ప్రమాదమున్నదని భారత ప్రధాని పండిట్ నెహ్రూ లోగడ చెప్పిన మాటల అంతరార్థం కూడా ఇదే.

తక్కిన యుక్తాయుక్తాల మాట ఎట్లయినా కనీసం తన మంచి చెడ్డలను ఎరిగేనుకోగల మూలదృష్టి కలిగి ఉంటట వైనా పాకిస్తాన్ ఈ ప్రయత్నం విరమించుకుంటుందేమో చూడాలి.



మంత్రివర్గాన్ని విస్తృతపరచే తలంపు ప్రస్తుతానికి లేదు; కాని ఆ ప్రసక్తి ఎప్పుడువచ్చినా రావచ్చు–ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు

ఉత్తర కొరియా ప్రాంతాన్ని కాజేయడానికి రీ కుట్ర

న్యూయార్క్, ఫిబ్రవరి 2—ఏప్రిల్ 28 వరకు యుద్ధవిరమణ సంధికి విఘాతం కలిగించ బోతుంటూ ప్రెసిడెంట్ సింగ్మన్ రీ గడువు పెడుతూ ప్రకటన చేయడంలో "శుద్ధ దురుద్దేశమే" కలదని "న్యూయార్క్ పోస్టు" ప్రత్యేక విలేకరి రాబర్ట్ ఎస్ ఎలెన్ వ్రాస్తున్నాడు

యుద్ధవిరమణ జరిగిన నాటికి 38వ అక్షాంశ రేఖకు ఉత్తరంగా మిత్రరాజ్య సమితి సైనికాధికారుల అధీనంలో వున్న ప్రాంతాన్నంతను తాను ఆక్రమించుకోడానికి డాక్టర్ రీ ఆలోచిస్తున్నాడనీ ప్రస్తుతం ఆ ప్రాంతం సమితి సేనాని జనరల్ జాన్ హల్ పాలనక్రింద వున్నదనీ మిస్టర్ ఎలెన్ వివరించాడు.

ఈ విలేకరి ఇంకా క్రింది విధంగా వివరించాడు:—

"ప్రస్తుతం సమితి అధీనంలోవున్న ఈ [illegible] 1950కి పూర్వం ఉత్తర కొరియాకు చెందినది."

"వచ్చే వసంతకాలం లోగా సంతృప్తికరమైన శాంతి ఒడంబడిక జరగకపోతే తాను ఉత్తర ప్రాంతంపై దండయాత్ర ప్రారంభించగలనని ప్రెసిడెంట్ రీ ప్రకటనలు చేస్తూవచ్చాడు ఇంతవరకు ఆయన యుద్ధ సన్నాహాలను కొనసాగిస్తున్నాడు. అమెరికా విదేశాంగ కార్యాలయానికి సంయుక్త యుద్ధతంత్ర కార్యాలయానికి కూడా ఈ విషయం తెలుసు ఈ రెండు కార్యాలయాలు కూడా ఈ విషయమై ఆందోళనం చెందుతున్నప్పటికీ, యుద్ధానికి పూనుకోనకుండా డాక్టర్ రీని నిరోధించవచ్చునని అవి ఆశిస్తున్నవి.

"38వ అక్షాంశరేఖకు ఉత్తరంగా వున్న ఈ ప్రాంతంలో చాలాభాగంలో ప్రస్తుతం సమితిసేనాని జనరల్ హల్ నాయకత్వం కింద దక్షిణ కొరియన్ సేనలు నిల్పబడివున్నవి ఈ విషయాన్ని కూడా దృష్టిలో వుంచుకొనే ప్రెసిడెంటు రీ తన సన్నాహాలను చేసుకుంటున్నారు.

"పైన పేర్కొనబడిన ఉత్తరాది ప్రాంతాన్ని తాను ఆక్రమించుకున్నట్టు ప్రకటించడానికి ముందు అమెరికన్ లవద్ద శిక్షణపొందిన ఈ దక్షిణ కొరియన్ సేనలను సమితి ఆధిపత్యంనుంచి ఉపసంహరించి వేసుకుంటాడు, అంటే ఈ సేనలు సమితి పతాకాన్ని దించివేసి దాని స్థానే దక్షిణకొరియన్ పతాకాన్ని ప్రతిష్ఠించగలవన్నమాట

"దీని తరవాత ఏమి జరగగలదన్నదే ఇప్పుడు పెద్ద ప్రశ్న."

మిత్రరాజ్యాలతో దక్షిణ కొరియా ఒడంబడికలు

సోల్, ఫిబ్రవరి 2—సమితి తరఫున కొరియాకు సేనలను పంపిన మిత్ర రాజ్యాలతో, కొరియాలోని వాటి సైనికుల ప్రతిపత్తిని న్యాయశాస్త్ర పరిభాష్య నిర్ణయిస్తూ తన ప్రభుత్వం త్వరలోనే ఒడంబడికలు చేసుకోగలదని దక్షిణకొరియా విదేశాంగ మంత్రి ప్యూన్ యంగ్ టాయ్ ఇక్కడ విశదం చేశారు

జనరల్ అసెంబ్లీసభ మార్చిలో జరగాలని కెనడా సూచన

న్యూయార్క్, ఫిబ్రవరి 2-కొరియాపై చర్చకు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఫిబ్రవరి 9వ తేదీని జరగాలని ఇండియా సూచనపట్ల ప్రాతికూల్యం ప్రదర్శించిన అనేక సమితి సభ్యరాజ్యాలు, ఆ విషయమై తిరిగి మార్చిలోనో, ఆ తరవాతనో ఆలోచించబడాలని సూచించినట్టు ఇక్కడ అధికారికంగా విశదం చేయబడింది.

ఇండియా సూచనను 28 రాజ్యాలు ప్రతిఘటించాయి. దానిపట్ల 22 రాజ్యాలు సుముఖత్వం ప్రకటించాయి

ఈ విషయాన్ని [illegible] కొన్నాళ్ళు [illegible] తరవాత తిరిగి ఆలోచించాలని ఈ క్రింది రాజ్యాలు సూచించాయి: కెనడా, బెల్జియం, ఛిలీ, డొమినికన్ రిపబ్లిక్, నెదర్లాండ్స్, నార్వే, పెరూగ్వే, ఫిలిప్పైన్స్, టర్కీ.

జాతీయ విస్తరణ ప్రణాళిక

ఆంధ్రకు మరి ఐదు బ్లాకులు కేటాయించాలని ఢిల్లీకి రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన

కర్నూలు, ఫిబ్రవరి 5—జాతీయ విస్తరణ ప్రణాళిక కింద రాష్ట్రంలో అభివృద్ధి పథకాలు అమలుజరపడానికి 27 బ్లాకులను ఆంధ్రప్రభుత్వం ఎన్నుకొంది ఈ ప్రాంతాలు ఇదివరకు ఫిర్కా డెవలప్ మెంట్ కిందవున్న 51 కేంద్రాలలోనివిగానే వుంటాయని ఇదివరకే సూచించబడింది కొన్ని ఇతర ప్రాంతాలనుంచి కూడా ఎన్నుకోబడుతాయట.

జాతీయ విస్తరణ ప్రణాళిక కింద ఆంధ్ర రాష్ట్రంలో 2,200 గ్రామాలకు వర్తించే 22 బ్లాకులు కేటాయించబడ్డాయి

మరి ఐదు బ్లాకులు కేటాయించవలసిందిగా కేంద్ర ప్రాజెక్టు నిర్వాహకులను ఆంధ్రప్రభుత్వం కోరదలచింది

ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, జిల్లాకు ఒకటి మొదలు ఐదు వరకు బ్లాకులను ప్రారంభించాలని ప్రభుత్వం తాత్కాలికంగా నిర్ణయించిందని అన్నారు బ్లాకుల నిర్ణయం అభివృద్ధి చెందని ప్రాంతాల దృష్ట్యా జరిగిందన్నారు ప్రతిబ్లాకులోను 150 మొదలు 170 వరకు మైళ్ళు, 67 వేల జనాభాగల 100 గ్రామాలుంటాయని, మొత్తం 15 లక్షల జనాభాగల 2,200 గ్రామాలుంటాయన్నారు.

రాజ్ కోట్ కు శ్రీ సంజీవయ్యగారి ప్రయాణం

ఆంధ్రరాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ డి సంజీవయ్యగారు నేడు బొంబాయికి బయలుదేరారు. అక్కడ ఈ నెల 8వ తేదీనుంచి 11 వరకు జరిగే సెంట్రల్ హెల్త్ కౌన్సిల్ రెండవ సమావేశంలో పాల్గొనడంకోసం విమానంలో రాజ్ కోట్ వెళ్లుతారు

పిఠాపురం సంస్థానంవారి దేవాలయం

స్వాధీనం చేసుకొనడానికి ఆంధ్రప్రభుత్వం యోచన

కర్నూలు, ఫిబ్రవరి 5—హిందూ దేవాదాయ, ధర్మాదాయ చట్టాన్ని తూర్పు గోదావరి జిల్లాలోని పిఠాపురంలోని సంస్థానపు దేవాలయానికి అమలు జరుప చేయబడుతుందని ఆంధ్రప్రభుత్వం తెలియచేసింది

ఈ సంస్థ పరిపాలనలో అవకతవకలున్నాయని ప్రభుత్వానికి తెలియజేయడంవల్ల ఈ చర్యతీసుకోవలసి వస్తున్నది

దానికి సంబంధించిన వ్యవహారం ఏప్రిల్ 1వ తేదీ లోగా తమ ఆక్షేపణలను ప్రభుత్వానికి తెలియపరచుకోవచ్చు

దేవాలయం చాలా అధ్వాన్న స్థితిలో వుంచబడినట్టు పేర్కొనబడింది.

దేవాలయానికి చెందిన భూములు మూడు ఏళ్ళపాటు పాట పెట్టకుండగానే కౌలుకు యివ్వబడినవని చెప్పబడింది బహిరంగంగా పాటపెట్టి భూములను కౌలుకు యిచ్చివున్న పక్షంలో యింకా ఎక్కువ ఆదాయం దేవాలయానికి వచ్చివుండేదని పేర్కొనబడింది.

కౌలుదార్లనుంచి 24 వేల వరకు బకాయీలకింద రావలసివుందనీ, ఈ మొత్తాన్ని రాబట్టడానికి ఎట్టి చర్య తీసుకొనబడలేదని ఆరోపించబడింది.

కర్నూలు సంస్కృత విద్యా ధన సమాజం

కర్నూలు ఫిబ్రవరి [illegible]—కర్నూలులోని సంస్కృత విద్యాధనసమాజాన్ని హిందూ దేవాదాయ, ధర్మాదాయ చట్టం కిందకు తీసుకొనాలనే ప్రతిపాదన రద్దు చేయబడిందని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది.

హరిజనుల ఇండ్లస్థలాలకు భూముల స్వాధీనం

ప్రభుత్వం ఉత్తరువులు

కర్నూలు, ఫిబ్రవరి 5—కడపజిల్లా జమ్మలమడుగు తాలూకాలో ఇళ్ళస్థలాలు వేయకుండా నిరోధించడానికి గాను భూములను స్వాధీనపరచుకోడానికి ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

విజయనగరం తాలూకా కెల్లిప్పల్లి గ్రామంలోను, విశాఖపట్నం జిల్లా శృంగవరపుకోటలోను, కృష్ణాజిల్లా దివి తాలూకాలోని లక్ష్మీపురం గ్రామంలోను, రేపల్లె తాలూకాలోని పెనుమూడి గ్రామంలోను, తెనాలి తాలూకా అంగలకుదురు గ్రామంలోను, ఒంగోలు తాలూకా గుడిమెళ్ళపాడు గ్రామంలోను హరిజనులకు ఇళ్ళ స్థలాలకై భూములను స్వాధీనపరచుకోడానికి కూడా ఉత్తరువులు జారీ చేయబడినవి

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకాలోని హరిజనవాడ పెంపుకు ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదన ఆమోదించబడింది

అనంతపురంజిల్లా రాయదుర్గం తాలూకాలోని కదిరిపల్లి-బొమ్మనహాళ్ళు రోడ్డుకు, గుండ్లదిబ్బ-గడుగుపల్లి రోడ్డుకు, పెద్దిట్లుమ్మకుంట ఫీడర్ రోడ్డుకు అవసరమైన భూములను స్వాధీనం చేసుకోడానికికూడా ఆంధ్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది

కార్మికులకు బోనసు చెల్లింపు

యజమానులు, కార్మికుల మధ్య ఒడంబడిక

కర్నూలు, ఫిబ్రవరి 5—శ్రీ రామా మ్యాచ్ అండ్ ఇండస్ట్రీస్ కంపెనీ (బొబ్బిలి-సీతానగరం) మేనేజ్ మెంటుకు, పనివారికి మధ్య బోనసు చెల్లింపువిషయమై ఒడంబడిక కుదిరినందువల్ల లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ అప్పీలులో వున్న ఉత్తరువును రద్దు చేసింది.

ఉభయపార్టీల ఆమోదంతో ఏర్పడిన ఒడంబడికను అమలుపరచడంవల్ల ఫ్యాక్టరీలో శాంతి సుహృద్భావం పెంపొందగలవని అప్పిలేట్ ట్రిబ్యునల్ తెలిపింది.

శాశ్వతంగా పనిచేసే పనివారికి నాలుగు నెలల జీతాన్ని, తాత్కాలికంగా పనిచేసే పనివారికి రెండు నెలల జీతాన్ని బోనసుగా చెల్లించాలని అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్తరువు చేసింది.

ఖాసా నారాయణ విడుదల

ఉరిశిక్షపడిన కమ్యూనిస్టు నాయకుడు

సికిందరాబాద్, ఫిబ్రవరి 4—ఉరిశిక్ష విధించబడిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఖాసా నారాయణను హైకోర్టు డివిజన్ బెంచి నేడు విముక్తుల చేసింది

[illegible] ఉండవలసిందని డివిజన్ బెంచి తన తీర్పులో పేర్కొంది.

సమైక్యతాసాధనకు మిశ్రమ మంత్రివర్గాలు

కాంగ్రెస్ వైఖరిపై ఆచార్య రంగా విమర్శ

బరోడా, ఫిబ్రవరి 4—ఇండియా పార్లమెంట్ లోని కృషీకార్ లోక్ పార్టీ నాయకుడు ఆచార్య యన్. జి. రంగాగారు నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, తూర్పురాజ్యాలు ఇండియా, బర్మా, లంక, ఇండోనేసియాలమధ్య సమైక్యత అభివృద్ధి పొందుతున్న సూచనలు కానవస్తున్నవని అన్నారు

అంతర్జాతీయ సమస్యలపట్ల ఈ దేశాలు అన్నీ ఒకే వైఖరిని అవలంబిస్తూ వుండడం, పరస్పరం సమాలోచనలు జరుపుకుంటూ వుండడం శుభదాయకమని కూడా అన్నారు

ప్రాచ్యరాజ్యాల నాయకత్వానికి ఇండియా యత్నించరాదని, అలా ప్రయత్నిస్తే ఈ రాజ్యాలమధ్య కానవస్తున్న సమైక్యతాభావం లోపించగలదని ప్రధాని పండిట్ నెహ్రూ వెలువరించిన అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని ఆచార్య రంగా అన్నారు

కల్యాణి కాంగ్రెస్ మహాసభలో ఉపన్యసిస్తూ, దేశంలో సమైక్యతాభావం పెంపొందాలని కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ చేసిన హెచ్చరిక ప్రసక్తి తెచ్చి, దేశం మొత్తంలో ఇతర రాజకీయ పక్షాలతో కలిసి మిశ్రమ ప్రభుత్వాలను స్థాపించడం అవసరమని కాంగ్రెస్ గుర్తించాలని, కేంద్రంలోను, రాష్ట్రాలలోనుకూడా మిశ్రమ మంత్రివర్గాల నిర్మాణానికి యత్నించాలని, ఇట్టి మిశ్రమ మంత్రివర్గాల నిర్మాణం ఒక రాజకీయ పక్షానికి లాభదాయకంగా, తదితరమైనవాటికి నష్టదాయకంగా కాకుండా చూడాలని కూడా ఆయన అన్నారు. మిశ్రమ మంత్రివర్గాలంటే—మరొక పార్టీ కాంగ్రెసులో విలీనం కావడం కాదని కూడా అన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో మిశ్రమ మంత్రివర్గం ఏర్పడినట్టు కాంగ్రెసు గుర్తించలేదని, ఇందువల్లనే మంత్రివర్గంలోని కృషీకార్ లోక్ పార్టీ ప్రతినిధి తప్పుకొనవలసి వచ్చిందని కూడా ఆయన అన్నారు.

బొంబాయి నగరం

మహారాష్ట్రంలో చేరితీరాలని గాడ్గిల్ హెచ్చరిక

బొంబాయి, ఫిబ్రవరి 4—పార్లమెంట్ సభ్యుడు మాజీమంత్రి అయిన శ్రీ యన్. వి. గాడ్గిల్ శనివారం రాత్రి మహిళా వికాస మండలి ఆధ్వర్యాన జరిగిన సభలో ఉపన్యసిస్తూ, బొంబాయి నగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చవలెనా లేదా అన్నది మహారాష్ట్రులకు, గుజరాతీలకు మధ్య తగాదా కాదని, ఇది కేవలం కలవారికి, లేనివారికిమధ్య వచ్చిన తగాదామాత్రమేనని అన్నారు.

నగరంలో ప్రాబల్యంగల కొందరు పెట్టుబడిదారులు ఈ నగరం సంయుక్త మహారాష్ట్రంలో చేర్చబడితే తమ ప్రాబల్యం తగ్గిపోగలదని భయపడుతూ వుండడమే దీనికి కారణమని కూడా ఆయన అన్నారు ఈ పెట్టుబడిదారులకు ఇండియా ప్రభుత్వంలో కొంత ప్రాబల్యం కలదని, అందుచేత భాషా ప్రయుక్తంగా బొంబాయి రాష్ట్రం విభజించబడ్డమే జరిగితే బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రం చేయాలని ఆందోళన సాగిస్తున్నారని కూడా అన్నారు

ఇది కేవలం పట్టుదలవాదంమాత్రమేనని, ఇది సహేతుకమైనది కానేకాదని కూడా అన్నారు. ఏవిధంగా చూచినా బొంబాయి నగరం మహారాష్ట్రంలోదేనన్నారు మహారాష్ట్రంలో ఒక భాగంగానే తప్ప [illegible] బొంబాయి [illegible] అన్నారు

బొంబాయి అన్ని సంస్కృతుల సమ్మేళనమన్న వాదాన్ని ఖండించి, కార్మిక ప్రాంతాలను చూస్తే అసలు సంస్కృతి లేమిటో తెలుగలన్నారు.

కుంభనగర్ లో విషాదచ్ఛాయలు

కుంభనగర్, ఫిబ్రవరి 4—కుంభనగర్ లో నిన్న జరిగిన తొక్కిసలాటలో దాదాపు 1000 మందివరకు చనిపోవడంతో నేడు నగరమంతటా విషాదచ్ఛాయలు అవరించినాయి

నేటి ఉదయం స్నానఘట్టాల వద్దకు అనుకొన్నంతమంది రానేలేదు సాధువుల శిబిరాలలో జరుగుతున్న ప్రార్థనల కాలక్షేపాలకు కూడా ఎక్కువమంది జనం రావడంలేదు

అలజడి చెందిన యాత్రికులందరూ త్వరగా యిక్కడ తిరిగి వెళ్ళిపోదలచి రైలు స్టేషన్ ల వద్దను, బస్సుస్టాండు వద్దను విశేషంగా గుమిగూడుతున్నారు.

గాయపడ్డవారు ఆసుపత్రులలోను, సంఘసేవా శిబిరాలలోను చికిత్స పొందుతున్నారు. ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం తమ మిలిటరీ సెక్రటరీతో కలిసి సివిల్ ఆసుపత్రికి వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్నవారిని పరామర్శించి వచ్చారు

ఈ లోపల, నిన్నటి విషాద సంఘటనలో చిక్కుకొన్నప్పటికీ మృత్యుముఖంనుంచి బయటపడ్డ కొందరు యాత్రికులు [illegible] స్త్రీలు, పిల్లలు [illegible]

ఈ విషాద సంఘటన గురించి [illegible] ప్రకటన చేస్తూ పోలీసులు [illegible]

కుంభమేళాలో నిన్న తొక్కిసలాట జరిగిన కారణంగా అలహాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ జారీచేసిన [illegible] అలహాబాద్, కాశీల మధ్యగల స్టేషన్ లలో ఆపివేశారు ఇందువల్ల [illegible] కుంభనగర్ కు చేరుకోలేక నిరాశపడుతున్నారు. [illegible] నష్టం మాత్రం జరగలేదు. చివరకు [illegible] కుంభనగర్ కు [illegible]

కాశీనుంచి అలహాబాదుకు యాత్రికులు తీసుకొనివచ్చే ఒక బస్సు ప్రమాదానికి గురైనందువల్ల 35 మందికి తీవ్రంగా గాయాలు తగిలినట్టు కాశీ నుంచి వార్త వచ్చింది

సాయుధబలాల తోడ్పాటు

మృతులైనవారి జాబితాను తయారు చేయడంలోను, నిన్నటి దుర్ఘటనలో తప్పిపోయినవారిని తిరిగి వారి బంధువులకు చేర్చే విషయంలోను సాయుధబలాలు నేడు మేలైన అనేక కార్యాలకు తోడ్పడ్డాయి

మృతులైనవారి శవాలు వుంచబడ్డ పోలీసు స్టేషను ప్రాంతం ఒక విషాద దృశ్యాన్ని కల్పిస్తున్నది. [illegible] దర్యాప్తు చేస్తూ గుంపుగుంపులుగా చేరుకొంటున్నారు.

ఇక్కడ 315 మంది భౌతిక కాయాలు వుంచబడ్డవని, అందులో 252 స్త్రీలని, 49 పురుషులని, 14 పిల్లలని తెలిసింది, నేటి సాయంత్రం వరకు 130 మంది శవాలను వారి బంధువులు గుర్తుపట్టి తీసికొన్నారని, దహన సంస్కారాలన్నీ ప్రభుత్వపు ఖర్చుపైనే [illegible] జరుపుతున్నవని పోలీసు అధికారులు తెలియజేశారు

గుర్తించబడని శవాలకు అంత్యక్రియలు జరిగేముందు [illegible] తీసికొంటున్నారు [illegible] వారికి అంత్యక్రియలు జరుగుతున్నాయి

మృతులైనవారి [illegible] బట్టలు, చెప్పులు, ట్రంకులు, [illegible] వస్తువులన్నీ పోలీసు స్టేషన్ లో భద్రపరచబడినాయి

దుస్సంఘటన జరిగిన ప్రాంతంలో [illegible]

ప్రెసిడెంట్ సానుభూతి

ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ యు. పి. గవర్నర్ కు కింది విధంగా ఒక సందేశం పంపించారు:—

"నిన్నటి విషాదసంఘటనలో మృతులైన వారి బంధువులకు [illegible] ఈ దుస్సంఘటన జరిగిన [illegible]

(మిగతా 1 వ కాలంలో)

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

సుమారు 10,000 ఘు॥ అ॥ చేసు కలప అన్ని సైజులలోను బొబ్బిలి రైల్వేస్టేషను ఎదురుగుండా నిల్వ ఉంచబడి అమ్మకము నకు సిద్ధముగా ఉన్నది. వివరములకు. నెం. 7/485 ఎ. పాం గ్రోవ్, మహారాణి పేట పోస్టు, విశాఖపట్నం అడ్రెస్కు వ్రాయుడు

రాజమండ్రి (పేపరు మిలుకు వెళ్లే రోడ్డున చెక్కి శీతంపేటలో ఫ్యాక్టరీలకు సినిమా వగైరా యిండస్ట్రీలకు బాగా అనుకూలమైన సుమారు 2 ఎకరాలు ఎత్తయిన స్థలము. తెలియవలెను: వాడ్రేవు వెంకప్పా రావు, దానవాయి పేట, రాజమండ్రి.

కావలెను

రు 250/-మరియు రు 150/- గాను అలకన్నుమీద డిస్ట్రిక్టు డెవలప్ మెంటు ఆఫీసర్లు కావలెను. యోగ్యతా పత్రాలతో దరఖాస్తులు పంపండి

Indian Dominion Airways Ltd., 6/3 Madan Street, Calcutta-13.

ఉప్పిడి బియ్యం పాలిష్ చేయుటకు 24" గల పాత లేక క్రొత్త కోన్ కావలయును. ధర వివరములతో

B. D. C. Ltd, Katpadi, (N. A. Dt.) కు వ్రాయుడు.

కావలెను

యు. ఎస్. టి. సి. మైసూరు, హైదరాబాద్ స్టేట్సుతో సహా, తమిళనాడు, ఆంధ్రదేశం, మలబార్, దక్షిణ కెనరా లన్ని ముఖ్య నగరములలో మా రాటం మూర్చా కుట్టుదారిమునకు గుత్త (Monopoly) డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వివరములకు: మేనేజరు, శాలిగో మిల్సు, పో. బా. నెం 12, అహమ్మదాబాద్.

ప్రకటన

అనంతపురం మునిసిపాలిటి

ఈ దిగువ ఉదహరించిన గుత్తలు 1954-55 వ సం. నకు గాను 23-2-54 వ తేదీ మధ్యాహ్నము 1 గంట లగాయతు అనంతపురము మునిసిపల్ ఆఫీసులో కమీషనరుగారివల్ల వేలము వేయబడును

(1) మార్కెట్టు, (2 కార్టు స్టాండ్లు, (3) జంతువుల వధశాలలు, (4 మాంసపు, చేపల మార్కెట్టు, 5 బస్సు స్టాండు, (6) మేకలు, గొర్రెలు అమ్మే దినమార్కెట్టు

షరా:- వేలము షరతులు మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును.

(సం) కే. నరశింహమూర్తి, కమీషనరు.

తూర్పు గోదావరి జిల్లా, కోటిపల్లి పంచాయతీ తాలూకు యీ దిగువ వాటికి 20-2-1954 సం. తేదీ శనివారము పగలు 4 గంటలు లోగా యీ క్రింది సంతకము చేసిన వారికి టెండరు దరఖాస్తులు పంపించుకోవలెను. వివరములు ఆఫీసు లో తెలుసుకోనవచ్చును.

వివరము	యెస్టిమేటు మొత్తము
1. పోతుగుండము దక్షిణ గట్టు గోడ్డు తిరిగి మెటలు వేయుట	రు 2 000/-
2. బస్సు స్టాండు యినుక మట్టితో యెత్తు చేయుట	రు 1 150/-
3. సిమెంటు దను బిస్కులు 2½'×2½'×1½" శక 2"	12

(సం పి జనార్దనరావు, యెగ్జిక్యూటివు ఆఫీసరు, కోటిపల్లి, తూ॥ గో॥ జిల్లా, 3-2-1954

బహిరంగపు సవాలు

కర్నూలు సబ్ జడ్జిగారి పుత్తుపు మేరకు, రిసీవరు ఏ. వెంకటరెడ్డిగారు లేటు శీరాస్వామిగారి తాలూకు మోటారు స్పేరు పార్టులున్ను, మిగతా దరాస్తులు కర్నూలు పోస్టులోని సత్యం స్టోర్సు దగ్గర 14-2-54 తేదీ ఉదయం 8 గం కు బహిరంగముగా వేలా లు వేయుదురు. కావలసినవారు వివరములు రిసీవరు గారి ఆఫీసునుండి తెలిసికొనవచ్చును

ఏ. వెంకటరెడ్డి, బి ఏ బి ఎల్, రిసీవరు, 8/12, పోస్టు, కర్నూలు.

టెండరు నోటీసు

శ్రీకాకుళం పురపాలక సంఘమువారి పశువుల ఆహారము నిమిత్తమై కావలసిన గడ్డి, చిట్టు, పులవలు ఈ దిగువ తెలిపిన ప్రకారము 1954-55 సంవత్సరమునకు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు 19-2-1954 తేది సాయంకాలము 4 గం లోపల ఈ క్రింద చిరునామా గలవారికి పంపుకోనవచ్చును. టెండరు షరతులు, మరియు ఇతర వివరములు అర్జీ పంపిన మీదట పంపబడును

సుమారుగా కావలసిన వస్తువులు

1. వరి ఎండుగడ్డి—1 50,000 పౌనులు
2. ఉలవలు—75 బస్తాలు – (బస్తా ఒకటికి 32 కుంచములు)
3. తవుడు లేక చిట్టు—500 బస్తాలు (బస్తా అనగా 32 కుంచములు)

కమీషనరు, శ్రీకాకుళం మునిసిపాలిటీ, 5-2-54

వేలం అమ్మకం

చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, ముండ్లపూడి గ్రామంలో లేటు డాక్టర్ భాష్యం అయ్యంగారికి చెందిన 1/30 వంతు వాటా సంఖ్య, పుంజ భూములు మద్రాసు అఫిషియల్ ట్రస్టీ ఇన్స్పెక్టర్సు క్రింద గాలీ అండ్ కో. గర్నమెంటు అక్షనీర్సు మద్రాసు-1 వారిచే తిరుచానూరు గ్రామ చావడివద్ద 14-2-54 తేదీ ఉ 10 గం లకు వేలంలో అమ్మబడును

టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు

1. విశాఖపట్నం హైవేసు డివిజనలు యింజనీరువారి ఆఫీసులో 1954-55 సంవత్సరము జరగవలసిన గవర్నమెంటు రోడ్ల యొక్క మెయింటెనెన్సు పను లకు 24-2-1954 తేదీ మధ్యాహ్నము 2 గం వరకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును. ఆ రోజుననే 2.15 గం నుండి ఆ టెండర్లు విప్పబడును.

2 పూర్తి టెండరు వివరములు, టెండరు ఫారములు వగైరాలు ఖరీదుకు సెట్టు 1 కి రూ 5-0-0 మరియు 0-1-3 సేల్సుటాక్సు చొ॥న 1-2-54 మొదలు 23-2-54 తేదీ వరకు ఆఫీసు పనిచేయు దినములలో పై ఆఫీసు మేనేజరుగారి వలన అమ్మబడును. ఈ సొమ్ము ఏ కారణము చేతను తిరిగి వాపసు ఇవ్వబడదు మరియొకరికి ట్రాన్స్ఫరు చేయబడదు. టెండరు ఫారములు ఏ పరిస్థితులలో నైనను 24-2-54 తేదీని అమ్మబడవు. ఆర్. ప్రభల, డివిజనలు ఇంజనీరు, హైవేసు, విశాఖపట్టణం, 6-1-1954

మైలవరం పంచాయితీ విజయవాడ తాలూకా, కృష్ణాజిల్లా

మైలవరం పంచాయతీ విస్తీర్ణములోని ఈ క్రింద వ్రాయబడిన పనులను వాటి యెస్టిమేటు విలువలకు పనులు చేయించి ఒప్పగించుటకు 15-2-1954 తేది సాయంకాలం 4 గంటల లోగా పదవు కార్యనిర్వాహణ ఉద్యోగిగారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడును గావున టెండర్లు దాఖలు చేసుకో నేవారలు ఆ పనులకు ఎదురుగా మాపించబడిన సొమ్మును ప్రథమ ధరావతుగా చెల్లించి రసీదు పొందవలెను ఇతర వివరములు ఈ క్రింద సంతకం చేసినవారియొద్ద నుండి పొందవచ్చునని తెలియపరచడమైనది. పని వివరములు:

1. అసంపూర్తిగా ఉన్న సైకప్ప లేకుండా కట్టబడియున్న వాలుగు గదుల కల డాబా కొట్టును ఎస్టిమేటు ప్రకారం పూర్తిగా నిర్మించుట– యెస్టిమేటు విలువ రు 3,383-4-0 లు. ప్రథమ ధరావతు రు 170-0-0 లు

2 మెయిన్ బజారు – యెస్టిమేటు విలువ 1,900-0-0 లు, ప్రథమ ధరావతు రు 95-0-0, తోటలోడు రోడ్డు–యెస్టిమేటు విలువ రు 1,350-0-0, ప్రథమ ధరావతు రు. 65-0-0, బాహ్మణ వీధి–యెస్టిమేటు విలువ రు 950-0-0, ప్రథమ ధరావతు రు 50-0-0 లు. ఈ మూడు రోడ్లును ఎస్టిమేటుల ననుసరించి మెటలింగు చేయుట.

వి. సత్యనారాయణ చౌదరి యెగ్జిక్యూటివు అధికారి, మైలవరం పంచాయతీ, మైలవరం

కంకిపాడు పంచాయితీ ప్రకటన

15-2-54 వ తేది సాయంత్రం 4 గంటలకు యీ దిగువ నుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు విజయవాడ తాలూకా కంకిపాడు పంచాయతీ ప్రెసిడెంటుగారి వల్ల తీసికొనబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును. ధరావతులు కట్టని టెండర్లు అంగీకరించబడవు పనుల వివరం.

1 కంకిపాడు పంచాయతీ యేరియాలోని స్వతంత్రోడ్డు మరమ్మతు
ఎస్టిమేటు మొత్తం రు. 2 050-0-0
ధరావతు మొత్తం రు 102-8-0

2 క క రోడ్డునుండి మంతెన రోడ్డుంక వరకు గల కమ్మవారి బజారుకు కంకర వేయుట
ఎస్టిమేటు మొత్తం రు. 2,650-0-0
ధరావతు మొత్తం రు 132-8-0

3 స్వతంత్రోడ్డు లగాయితు విశ్వబ్రాహ్మణుల బజారు చివరకు అనగా పోతురాజు స్తంభం వరకుగల బజారు కంకర వేయుట
ఎస్టిమేటు మొత్తం రు 3 050-0-0
ధరావతు మొత్తం రు. 152-8-0

4 ఎం హెచ్. రోడ్డునుండి కన్యకా పరమేశ్వరి సత్రం గేటు వరకుగల మార్కెటుగోడ్డుకు కంకర వేయుట
ఎస్టిమేటు మొత్తం రు 750-0-0
ధరావతు మొత్తం రు 37-8-0

5 క క రోడ్డునుండి రజకుల రావులమ్మవరకు పోతురాజు స్తంభంవరకు గల వీధులకు కంకర వేయుట
ఎస్టిమేటు మొత్తం రు 1,380-0-0
ధరావతు మొత్తం రు 69-0-0

6 గాంధీ పార్కు దక్షిణ ప్రక్కల స్థలంలో మాతా శిశు సంరక్షణాలయం బిల్డింగు కట్టుటకు
ఎస్టిమేటు మొత్తం రు 5 000-0-0
ధరావతు మొత్తం రు 250-0-0

(సం, తిరుపతి లక్ష్మయ్య, ప్రెసిడెంటు కంకిపాడు పంచాయతీ, 1-2-54

జర్మనీలో ఎన్నికలకు రష్యా కొత్త ప్రణాళిక

బెర్లిన్ చర్చలలో మోలటాఫ్ ప్రతిపాదన

బెర్లిన్, ఫిబ్రవరి 4—

మొత్తం జర్మనీలో ఎన్నికలకు తాత్కాలిక ప్రభుత్వస్థాపనకు సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మోలటాఫ్ నేటి విదేశాంగ మంత్రుల సమావేశంలో క్రొత్త ప్రతిపాదన చేశాడు

పాశ్చాత్య రాజ్యాలకు, పశ్చిమ జర్మనీకి మధ్య జరిగిన బాన్ పారిస్ ఒడంబడికలలో, రష్యా సూచిస్తున్న శాంతి ఒడంబడికలలో తమ కిష్టమైనది జర్మన్ ప్రజలు ఎన్నుకొనడానికి వీలుగా జర్మనీ అంతటా రిఫరెండం జరిపించాలని కూడా ఆయన అన్నాడు.

బాన్ ఒడంబడిక కర్తలకు జర్మనీ సమైక్యసాధన ఇష్టంలేదనుకు ఈ సాధన అసంభవమౌతున్నదని ముష్యూర్ మోలటాఫ్ అన్నాడు.

1952 మే 27 వ తేదీన బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు ఒక ప్రకటన చేస్తూ, యూరప్ రక్షణసంస్థకు కలిసే ఏ ప్రమాదాన్ని అయినా తమ భద్రతకు సంభవించే ప్రమాదంగానే గ్రహించి అట్లాంటిక్ ఒడంబడిక నాలుగవ క్లాజు ప్రకారం చర్యలు తీసుకోగలమని అన్నదని అట్లాంటిక్ ఒడంబడిక ప్రకారం ఏర్పడ్డ తమ బాధ్యతలను నెరవేర్చడానికి బ్రిటన్, అమెరికాలు జర్మనీలో తమ బలాలను ఉంచి పెట్టగలవని కూడా ఈ ప్రకటనలో కలదని ఆయన అన్నాడు.

దీనినిబట్టి యూరప్ రక్షణ సంస్థనుంచి పశ్చిమ జర్మనీ వైదొలగకూడా బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు వ్యతిరేకిస్తాయనే తేటపడుతున్నదని ఆయన అన్నాడు.

యూరప్ రక్షణ సంస్థలో చేరడానికి గాని, వదిలి వేయడానికి గాని సమైక్య జర్మనీకి సంపూర్ణావకాశం కలదన్న ఈ డెన్ బికాల ప్రకటన అసలు పరిస్థితికి భిన్నంగా వున్నదని కూడా ఆయన అన్నాడు.

డల్లెస్ స్పష్టీకరణ

"జర్మనీ విభజన ఇంకా కొనసాగితే మన రాజ్యాలన్నిటికీ ముప్పు తప్పదు ఎన్నికల ద్వారా జర్మనీని ఏకం చేసి, తన కేది కావాలో దానిని ఎన్నుకొనే అవకాశమివ్వడమే సముచిత కార్యమని పాశ్చాత్య రాజ్యాలు భావిస్తున్నవి" అని అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్ అన్నాడు

మిస్టర్ మోలటాఫ్ అపోహను తొలగించడానికి ఈడెన్ ప్రతిపాదనలోని అఖిల జర్మనీ ప్రభుత్వానికి తూర్పు, పశ్చిమ జర్మనీల హక్కులను, బాధ్యతలను అంగీకరించడానికి గాని, నిరాకరించడానికి గాని అధికారం లభించగలదని మార్పు వచ్చునని మిస్టర్ డల్లెస్ సూచించాడు

బెర్లిన్ చర్చలలో బేరాల ప్రారంభం

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేకరి)

బెర్లిన్, ఫిబ్రవరి 4—స్వతంత్ర సమైక్య జర్మనీ అవతరణ విషయంలో రష్యా భయసందేహాలను విన్నటి సమావేశంలో మోలటాఫ్ వివరించడంతో సంభావనలు నిజంగా కొంత వరకు ముందుకు సాగినవే చెప్పవచ్చు ఎకిరోపర్ ప్రభుత్వం పాశ్చాత్య రాజ్యాలతో చేసుకొన్న ఒడంబడికల ఫలితంగా స్వతంత్ర సమైక్య జర్మనీ యూరప్ రక్షణ సంస్థకు కట్టుబడి వుండవలసి వస్తుందని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం 50 ఏళ్ళ పాటు యూరప్ సైన్యంలో వుండడానికే కట్టుబడి వున్నందున, అది తూర్పు జర్మనీకూడా విస్తరించబడడం, తిన్నగా రష్యా భద్రతకు ప్రమాదం కలగడం సంభవమని ముష్యూర్ మోలటాఫ్ అన్నాడు

ఇక తమవారి పక్షాన మిస్టర్ డల్లెస్ విన్న సూచించినట్లు యూరోపియన్ సైన్యం విషయమై సమైక్య జర్మనీ తన ఇష్టానుసారంగా నిర్ణయించుకోగలదనీ, మొత్తం జర్మనీలో ప్రభుత్వ స్థాపనకు పశ్చిమ జర్మనీ చేసుకొన్న ఒడంబడికలు ప్రతిబంధకం కావనీ ముష్యూర్ మోలటాఫ్ కు హామీ ఇవ్వబడవచ్చు

యూరోపియన్ సైన్యంలో రష్యా గాని, దాని ఉపగ్రహ రాజ్యాలు గాని చేరవచ్చునని సూచన కూడా చెయ్యబడగలదు యూరోపియన్ సైన్య నిర్మాణ పథకాన్ని పాశ్చాత్యరాజ్యాలు విరమిస్తే, జర్మనీలో నిర్బంధమైన ఎన్నికలకు మోలటాఫ్ తప్పక అంగీకరించగలడనీ, ఈ సందర్భంలో అప్పుడే అంతరంగిక చర్చలు జరుగుతున్నవనీ తెలుస్తున్నది. మొత్తానికి బెర్లిన్ చర్చలలో బేరాలు ప్రారంభమైనాయి

చైనాతో సమావేశం

బెర్లిన్, ఫిబ్రవరి 4—చైనాతో సమావేశం విషయమై చర్చించడానికి అగ్ర రాజ్య పతినిధులు రేపు రహస్య సమావేశం జరుపగలరని తెలుస్తున్నది.

ఈ రహస్యసమావేశం రేపు జరగడానికి పాశ్చాత్యరాజ్యాలు సమ్మతించాయి మంత్రులు, వారి సలహాదార్లుమాత్రమే ఈ సమావేశంలో పాల్గొనగలరట

చైనాతో సమావేశ ప్రతిపాదనకు పాశ్చాత్యరాజ్యాలు మునుపు అంగీకరించకపోయినప్పటికీ ఆరుమాసములలోపల మాత్రమే వస్తున్నది, వాటితో సంబంధంగల యితర రాజ్యాలకు కూడా చర్చ జరిపే పక్షంలో పాశ్చాత్యరాజ్యాలు చైనాతో సమావేశానికి అంగీకరించవచ్చు.

'జనరల్ చైనా'కు మరణదండన

మావ్ మావ్ ఉద్యమం నాయకత్వం వహించిన సందర్భంలో

నైరోబీ, ఫిబ్రవరి 3—'జనరల్ చైనా' అని వ్యవహరించబడుతున్న 32 ఏళ్ళ కికుయూ వరుహియూ ఇటోటే 4000 మంది మావ్ మావ్ సభ్యులకు నాయకత్వం వహించినందుకు నేడు మరణదండన విధించబడింది.

జనవరి 15 వ తేదీని జరిగిన సంఘర్షణలో గాయపడిన పిమ్మట నే యితడు ఒక యూరోపియన్ సార్జెంటుకు లొంగిపోయాడు. తాను 4,000 మంది మావ్ మావ్ సభ్యులకు నాయకత్వం వహించిన మాట నిజమేనని ఇతడు ఒప్పుకున్నాడు కూడా.

పారిశ్రామిక సమష్టి సలహా సంఘం

ఉంచడమా, రద్దు చెయ్యడమా అన్న విషయంలో సంయుక్త సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—

పారిశ్రామిక సమష్టి సలహా సంఘాన్ని వుంచడమా, రద్దు చెయ్యడమా అనే విషయం గురించి, త్రైపాక్షిక సంఘాలను అనుసరించి ద్విపాక్షిక సంఘాలను నెలకొల్పడం మంచిదా అనే విషయం గురించి ఇక్కడ యజమానుల ప్రతినిధులకు, కార్మికుల ప్రతినిధులకు మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి

సమష్టి సలహా సంఘం బోర్డు సభ్యులు ఏడుగురు, రెండు కేంద్ర శాఖల ప్రతినిధులు, ప్లానింగు కమిషన్ సభ్యులు ఇద్దరు, వాలనుండి ప్రత్యేకాహ్వానితులు నేడు ఈ బోర్డు 5 వ సమావేశంలో పాల్గొన్నారు

1952 జూన్ తర్వాత తిరిగి ఇప్పుడే ఈ బోర్డు సమావేశమయింది. దీన్ని వుంచడమా, రద్దు చెయ్యడమా అనే విషయం లోనే ముందుగా తీర్మానించడానికి నిశ్చయించబడింది

రెండు సంవత్సరాల క్రితమే పారిశ్రామిక అభివృద్ధి సంఘం తీర్మానాన్ని అనుసరించి ఈ బోర్డు నిర్మించబడింది.

ఈ బోర్డును వుంచాలా, అక్కరలేదా అన్న విషయంలో యజమానులు, కార్మికుల ప్రతినిధులు సంప్రదించుకొని నిర్ణయించడం మంచిదని, అందుకు ఈ సమావేశాన్ని కేవలం వరకు వాయిదా వెయ్యాలని శ్రీ ఎమ్ ఆర్ మసాని అన్నారు త్రైపాక్షిక సంఘాలకు చేర్చాలి గాని, వాటితో సమానంగా గాని ద్విపాక్షిక సంఘాలను నిర్మించాలని యజమానుల ప్రతినిధులు కొందరు అభిప్రాయపడ్డారట.

ఈ విషయాలలో ప్రాథమిక సంప్రదింపులు జరుగుతున్నాయి వాటి ఫలితాలు రేపు తెలియగలవు

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్లానింగ్ శాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా మాట్లాడుతూ, ఏ పరిస్థితులలో బోర్డు నిర్మించబడిందో ఆ పరిస్థితులు ఇప్పుడు కూడా వున్నాయని అన్నారు ఉత్పత్తిని అరికట్టే సమ్మెలు మొదలైనవి చెయ్యకూడదన్న అవసరం ఇప్పుడు కూడా వున్నదన్నారు అధికోత్పత్తి, అధికోద్యోగావకాశాలు, అధికతర శాంతి దేశంలో వుండాలంటే ఈ సమష్టి సలహాసంఘాల అవసరం చాల కలదన్నారు.

ఎన్నికల నామినేషన్లు

సుప్రీంకోర్టు పుత్తరువు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—శాసనసభలకు పోటీచేసే అభ్యర్థి నామినేషన్ పత్రాలను ప్రభుత్వోద్యోగి ప్రతిపాదించి నంత మాత్రానే బలపరచినంత మాత్రానే ఎన్నిక చెల్లదనే వాదాన్ని నేడు సుప్రీంకోర్టు త్రోసివేసింది.

ఒరిస్సా శాసనసభకు మాజీమంత్రి శ్రీ రాజ్కృష్ణ బోస్ ఎన్నిక చెల్లదని కటక్ ఎలెక్షన్ ట్రిబ్యునల్ చేసిన నిర్ణయాన్ని సుప్రీంకోర్టు వైవిధ్యంగా తిప్పివేసింది.

అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించి, కొత్త వుత్తరువులు చేయుటకోసం సుప్రీంకోర్టు ఈ కేసును తిరిగి పంపింది.

ఎలిజబెత్ రాణిని చంపడానికి ప్రయత్నం?

ఆస్ట్రేలియన్ పోలీసుల కట్టుదిట్టాలు

మెల్బోర్న్, ఫిబ్రవరి 4—ఎలిజబెత్ రాణిని చంపివేయగలమనిబెదిరించి ఒక ఆకాశ రామన్న లేఖను దక్షిణ ఆస్ట్రేలియా పోలీసులు విశేష ప్రాధాన్యంఇచ్చి, రాణి ప్రాణరక్షణకు గట్టి కట్టుదిట్టాలు చేస్తున్నారని పోలీసు కమిషనర్ మిస్టర్ ఐవర్ గ్రీన్ నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రకటించాడు ఎడిలెయిడ్ పోలీసుల స్వాధీనం చేయబడిన ఈ లేఖ వ్రాసినవారెవ్వరో పట్టుకోవడానికి పోలీసులు గట్టి ప్రయత్నం చేయగలరని ఆయన అన్నాడు.

ఈ లేఖను ఇటీవల ఆస్ట్రేలియాకు వలస వచ్చిన జర్మన్ వ్యక్తి వ్రాసినట్లు అనుమానించబడుతున్నది.

ఈ లేఖ గతవారంలో మెల్బోర్న్ రన్ పోస్టు చేయబడిందట. ఈ లేఖ వ్రాసినవారి దస్తూరీని పట్టడం కోసం యుద్ధానంతరం ఆస్ట్రేలియాకు వచ్చిన జర్మన్ రైల్వే కార్మికుల దస్తూరీలు పరీక్షించబడుతున్నది బహుశా ఈ లేఖ వ్రాసినవారు జెస్యడో హిట్లర్ దుష్కృత్య తలకెత్తిన యువకుడు కావచ్చునని, అందుచేత వే బ్రిటిష్ రాజకుటుంబాన్ని ద్వేషిస్తున్నాడని వారు అభిప్రాయపడుతున్నారట.

ఇస్తాంబుల్, ఫిబ్రవరి 3—కైరోలో టర్కీ రాయబారి ముష్యూర్ టుగే ను దేశంనుంచి బహిష్కరించడంలో ఈజిప్టు ప్రభుత్వం పంపిన తాజా సమాధానాన్ని టర్కీ నేడు నిరాకరించింది

ఇందుకు క్షమాపణ తెలుపవలెనని టర్కీ చేసిన సూచనను ఈజిప్ట్ నిరాకరించింది. ఇందుగాను టర్కీకి కోపం తెప్పించడం తమ అభిమతం కాదని కూడా స్పష్టం చేయబడింది.

హెచ్. జి. వెల్స్ పత్రాలు

ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం ఖరీదు చేసిందట

లండన్, ఫిబ్రవరి 1—ప్రఖ్యాత బ్రిటిష్ రచయిత కీర్తిశేషులైన హెచ్. జి. వెల్స్ రచించిన గ్రంథాల తాలూకు వ్రాతప్రతులు, తన సమకాలికులతో ఆయన జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన పదివేల పత్రాలకు పైగా నేడు అమెరికాలో ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం "చాలా డబ్బు" ఇచ్చి ఖరీదు చేసింది.

ఈ పత్రాలలో వర్ విన్స్టన్ చర్చిల్, టాల్ స్టాయ్, ఐన్స్టీన్, జి కె చెస్టర్టన్, బెర్నార్డ్ షా, లారెన్స్ ఆఫ్ అరేబియా, "కిప్స్" అనే నవల తొలిప్రతి (ఇంతవరకు ప్రచురించబడనిది), ఇంకా కలవు. వెల్స్ రచించిన అన్ని గ్రంథాల మూలప్రతులున్ను కూడా ఈ పత్రాలలో ఉన్నాయి.

ఈ పత్రాలన్నిటిని ఆధారంగా పెట్టుకుని, ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయంలో ఆంగ్ల శాఖాధిపతి ప్రొఫెసర్ గోర్డన్ రే "వెల్స్" జీవిత చరిత్ర వ్రాయదలచుచున్నాడట. బెర్నార్డ్ షా వెల్స్ కు వ్రాసిన లేఖలన్నీ అతి విచిత్రంగా, ఆసక్తికరంగా ఉన్నవని, ఇవి ఎంతో ముఖ్యమని భావించబడుతున్నది

అమెరికన్ రచయిత ఎజా పౌండ్ రచించిన లేఖలు మెచ్చుకొనదగినవని వివరించబడింది ఈ పత్రాలలో కొన్ని రాజకీయ లేఖలుబట్టి "ఫేబియన్ సంఘం" తొలి చరిత్ర సంబంధించిన వివరాలు అనేకం తెలియగలవట.

బ్రిటిష్ గయానా జాతిమోద్యమం

ఇండియా సహాయం పట్ల డాక్టర్ జగన్ ఆశాభావం

లండన్, ఫిబ్రవరి 1—తాను, మిస్టర్ బర్న్హామ్ ఇటీవల ఇండియాలో పర్యటన చేసివచ్చిన ఫలితంగా ఇండియా తమ జాతీయోద్యమానికి నైతికంగాను, ఆర్థికంగాను కూడా సంపూర్ణ సహాయం అందజేయగలదని తాను పూర్తిగా విశ్వసిస్తున్నానని, భారతీయులు ఎంతో సానుభూతిని, ఉత్సాహమును చూపినారని డాక్టర్ జగన్ ఈ నాడు ఇక్కడ వ్రాసిన పత్రికా విలేకరులతో చెప్పారు. బ్రిటిష్ గయానాలో బ్రిటిష్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని సస్పెండు చేయడం గురించి డాక్టర్ జగన్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో విశదం చేశారు

ఈ నాయకులిద్దరూ త్వరలో బ్రిటిష్ గయానాకు తిరిగి వెళ్ళడానికి నిశ్చయించుకున్నారు. అయితే, వారు గయానాకి ఇంకా ఏర్పాట్లు లేవు చేసుకోలేదని డాక్టర్ జగన్ బ్రిటిష్ గయానా మాజీ ప్రధానమంత్రి తెలియజేశారు.

'ఆఫ్రికన్ కార్మికుల సమ్మెకు కారణాలను పరిశీలించాలి'

సమ్మె చేసిన వారిస్థానే పనిచెయ్యడానికి తిరస్కరిస్తూ శ్వేత కార్మికుల ప్రతిపాదన

కాలిన్సర్ (దక్షిణ రొడీషియా), ఫిబ్రవరి 4—

దక్షిణ రొడీషియాలోని వాంకీ గనిలో హెచ్చు వేతనాలకై సమ్మె చేసిన 9,000 మంది కార్మికుల స్థానే పని చెయ్యడానికి ఉత్తర రొడీషియా రాగి గనులలోని యూరోపియన్ కార్మికులు నిరాకరించారు.

ఉత్తర రొడీషియానుంచి వాలంటీర్లను ఆహ్వానిస్తూ దక్షిణ రొడీషియన్ ప్రభుత్వ గనులశాఖా మంత్రి మిస్టర్ జార్జి డెవెన్ పోర్ట్ ప్రకటనకు ఉత్తర రొడీషియన్ గనుల కార్మికులు సమాధానమిస్తూ, తాము ట్రేడ్ యూనియన్ల సంప్రదాయాలకు భిన్నంగా వర్తింప జాలమని, సమ్మె చేస్తున్న కార్మికుల ఫిర్యాదులను సమగ్రంగా దర్యాప్తు చెయ్యాలని అన్నారు.

సమ్మె మూలంగా రాగి, క్రోమ్ ఎగుమతులు తగ్గించి వేయవలసి వచ్చిందని మిస్టర్ డెవెన్ పోర్ట్ అన్నారు.

వాంకీ గనులనుంచి బెల్జియన్ కాంగోలోని రాగి, యురేనియం గనులకు పంపవలసిన బొగ్గు రవాణా నెలరోజులుగా నిలిచిపోయిందట.

మధ్య ఆఫ్రికా ఫెడరేషన్

అసెంబ్లీ తొలి సమావేశం ప్రారంభం

కాలిస్బరీ (దక్షిణ రొడీషియా) ఫిబ్రవరి 3—మధ్య ఆఫ్రికా ఫెడరేషన్ తొలి సమావేశాన్ని ఫెడరేషన్ గవర్నర్ జనరల్ లార్డ్ లెవిన్ నేడు ప్రారంభించాడు

ఉత్తర, దక్షిణ రొడీషియా, న్యాసాల్యాండ్ లతో ఏర్పడ్డ ఫెడరేషన్ ప్రభుత్వం ఎక్కడ ఏర్పాటు చెయ్యవలసి వీలైనంత త్వరలో నూచించవలసిందని గవర్నర్ జనరల్ అసెంబ్లి సభ్యులను కోరాడు.

జూలై మొదటి తేదీనాటికి ఫెడరేషన్ ప్రభుత్వ బాధ్యతలను విశేషంగా వహించవచ్చునని ఆయన అన్నాడు.

జపనీస్ రాజకీయ పక్షాలకు లంచాలు

దరియాప్తులో తేలిన విషయాలు

టోకియో, ఫిబ్రవరి 2— పెద్దపెట్టున అవినీతి, లంచగొండి తనాలను ఒకరికొకరు పరస్పర నిందారోపణలు ప్రబలడంతో నేడు జపనీస్ రాజకీయ రంగంలో కల్లోలం బయలు దేరింది.

తనకు అనుకూలమైన శాసనాలను పార్లమెంటుచే ఆమోదింప జేసే నిమిత్తం షిప్ బిల్డింగ్ ఇన్వెస్ట్మెంట్ సొసైటీ నిజమైన గవర్న్మెంట్ లిబరల్ పార్టీకి సుమారు కోటి యెన్లు, ప్రొగ్రెసివ్ పార్టీకి రెండు కోట్ల యెన్లు, స్థానిక లిబరల్ పార్టీకి మరో కోటి యెన్లు లంచంగా యిచ్చినది పార్లమెంటులో ఒక సోషలిస్టు సభ్యుడు న్యాయ సంఘం ఎదుట యిచ్చిన సాక్ష్యం వివరాలను నేడు అన్ని పత్రికలన్నీ ప్రముఖంగా ప్రకటించాయి

ఈ సందర్భంలో ప్రధాని యోషిదా సాక్ష్యమిస్తూ దోషులందరినీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా శిక్షించగలదని హామీ యిచ్చాడు.

తను పార్టీకి లంచమిచ్చినమాట పూర్తిగా నిజమేనని లిబరల్ పార్టీ కార్యదర్శి అన్నాడు

సొసైటీ సొమ్ము దుర్వినియోగం వరకట్న నేరానికి షిప్ బిల్డింగ్ ఇన్వెస్ట్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మిస్టర్ మసూకోమా ఇతరుల క్రిందటి నెలలో పోలీసులు అరెస్టు చేశారు

యామషిటా రాకా సంస అధ్యక్షుడు మిస్టర్ టి సకాయెగి యోకోహామా హోటల్ కంపెనీకి అక్రమంగా 1½ కోట్ల యెన్లు ఋణంగా యిప్పించడానికి ఆ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ తో కుట్ర చేశాడని, ఈ సొమ్ము కొందరు రాజకీయ నాయకులకు లంచాలుగా యిచ్చాడని విచారణలో తేలిందని నేడు వెల్లడి చేయడమైంది.

కలకత్తా, ఫిబ్రవరి 3—కొరియానుంచి భారత రక్షక సైన్యానికి చెందిన రెడ్ క్రాస్ దళం డిప్యూటీ కమాండెంట్ మేజర్ దార్సిక్ సింగ్ టోకియోనుంచి విమానంలో ఢిల్లీకి తిరిగి వెళుతూ నేడిక్కడకు వచ్చారు.

దక్షిణ కొరియా యుద్ధంలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ఉభయపక్షాల వారుకూడా యుద్ధంతో విసిగెత్తిపోయి వున్నందున, కొరియాలో ప్రస్తుతం యుద్ధం తిరిగి విజృంభించే అవకాశ మేమీ లేదని మేజర్ సింగ్ తెలియజేశారు

డాక్టర్ చెడ్డి జగన్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో విశదం చేశారు

పర్షియాలో మరొక విప్లవం తప్పదు

కషానీ హెచ్చరిక

టెహరాన్, ఫిబ్రవరి 3—

పర్షియా మాజీ ప్రధాని డాక్టర్ మొసాదిక్ అధికారంలో వున్నప్పుడు పర్షియన్ పార్లమెంటు స్పీకర్ గా వ్యవహరించిన మత నాయకుడు అయతుల్లా కషానీ స్వాతంత్ర్యాన్ని అణచివేసే బ్రిటిష్ ఏజంట్లను తిరిగి రప్పించాడని ప్రధాని జనరల్ జాహిదీని నేడు విమర్శించాడు

పర్షియన్ ప్రజలు తిరిగి తిరుగుబాటు చెయ్యగలరని ఆయన హెచ్చరించాడు కూడా.

బ్రిటిష్ ఏజంట్లకు, దేశద్రోహులకు తప్ప ఇతరులకు దేశంలో తదితరులకు స్వాతంత్ర్యం లేదని, వారు పర్షియాను మరొక బ్రిటిష్ కాలనీగా రూపొందిస్తున్నారని ఆయన అన్నాడు.

సైనికుల కాపలాలో పెకిలేట్ కు టెహరాన్లో ఎన్నికలు జరుగుతున్న సమయంలో కషానీ నేడు ఒక ప్రకటన చేస్తూ, పర్షియాలో దేశభక్తులనే తిరిగి అధికారానికి రాకుండా చేయడానికి వీలుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాను ఒక ఉద్యమాన్ని త్వరలో నే ప్రారంభించనున్నానని అన్నాడు.

అభ్యర్థులు తమ నియోజకవర్గాలను దర్శించడానికి అనుమతించబడలేదనీ, బారిట్ పెట్టెలు ముందే ఓట్లతో నిండివున్నవనీ, యిటువంటి ఎన్నిక ఫలితంగా ఏర్పడ్డ పార్లమెంటు న్యాయసమ్మతమైనది కాదని ఆయన అన్నాడు.

ముసాదిక్ అభిమానులకు, ప్రభుత్వాభిమానులకు మధ్య సంఘర్షణలు జరిగిన సందర్భంగా 30 మంది అరెస్టు చెయ్యబడ్డారు.

పారిస్, జనవరి 31— టాంకులను ధ్వంసం చేయగల రాకెట్లను ఫ్రాన్సు భారీ ప్రమాణంలో తయారు చేస్తున్నదని, ఇవి అమెరికాలో తయారయ్యే వాటికంటె ఉత్తమమైనవని ఫ్రెంచి సైనిక శాఖ మంత్రి ముష్యూర్ ప్లెవెన్ క్రిష్టి యన్స్ ప్రకటించాడు

జాతి విచక్షణపై స్ట్రాస్ విమర్శ

దక్షిణాఫ్రికా ప్రభుత్వ ప్రతిపక్ష నాయకుడు

కేప్టౌన్, ఫిబ్రవరి 2—దక్షిణాఫ్రికా అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ జాకోబ్ స్ట్రాస్ ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానాన్ని నేటి అసెంబ్లీ సమావేశంలో తీవ్రంగా విమర్శించాడు.

"దక్షిణాఫ్రికా ప్రజలు దేశంలో ఇంకా ప్రవేశిస్తూనే వున్నారు. నైరోబీలో జాతి బహిష్కరణ చేయవలసి వుంటున్నారు" అని ఆయన అన్నాడు

శ్వేతేతరులు యూరోపియనుల కంటె మాతులకు అధికంగా పట్టణాలలోకి ప్రవేశిస్తున్నారని, పాలనలలో యూరోపియన్ కార్మికుల సంఖ్య నూటికి 23 వంతుకు తగ్గిపోగా శ్వేతేతరుల సంఖ్య నూటికి 29 వంతుకు పెరిగిందని మిస్టర్ స్ట్రాస్ అన్నాడు.

చర్చ వాయిదా వేయబడింది.

సెనేట్ లో ప్రాతినిధ్యం

సెనేట్లో ఆఫ్రికనులకు ప్రాతినిధ్యం యివ్వాలని సూచిస్తూ సెనేటర్ హీటన్ నికోల్స్ చేసిన సూచన దక్షిణ పార్లమెంటులో నేడు వీగిపోయింది.

బ్రిటన్, సయాంల కొత్త సంబంధాలు

సింగపూర్ ఒడంబడిక రద్దుకావడం ఫలితంగా

బ్యాంకాంగ్, ఫిబ్రవరి 2—ద్వితీయ ప్రపంచసంగ్రామానంతరం బ్రిటన్, థాయ్లెండ్ ల మధ్య జరిగిన సింగపూర్ ఒడంబడిక (క్రిందటి నెలలో రద్దు చెయ్యబడడం ఆ రెండు దేశాల సంబంధాలు ఒక క్రొత్త ఘట్టంలో పడ్డవని తెలుస్తున్నది.

మిత్రరాజ్యాలచే ఓడించబడిన పిదప 1946 జనవరి మొదటి తేదీని బ్రిటన్, ఇండియా, ఆస్ట్రేలియాలు థాయ్లెండుతో చేసికొన్న ఒడంబడికమరతులను థాయ్లెండ్ నెరవేర్చినందువల్లనే అవసరమైనట్టి చెయ్యబడ్డదని యీ విధంగా నే ఒడంబడిక రద్దు చెయ్యడానికి ఇండియా ఆస్ట్రేలియాలకు కూడా థాయ్లెండ్ ప్రభుత్వంతో రాయబారుల ద్వారా సంప్రతిస్తున్నదని తెలుస్తున్నది

బ్రిటన్, థాయ్లెండ్ ల మధ్య త్వరలో నే క్రొత్త ఒడంబడిక జరగగలదు.

టోకియో ఫిబ్రవరి 4—విడుదల చేయబడక పోయిన శిక్షా కాలం పూర్తికాకముందే విడుదల చేయబడిన జపాన్ యుద్ధ ఖైదీ మిగతా శిక్షా కాలాన్ని పూర్తిచేయడానికై నేడు స్వయంగా వెళ్ళి న్యాయశాఖా మంత్రికి లొంగిపోయాడు

జ్ఞాపకమున్నదా?

ఇండియన్ లాన్గ్వేజి స్క్వేర్ వర్డు నెం. 2 కు మీ ఎంట్రీలు పంపారా?

ఆఖరు ముగింపు తేదీ

11-2-54 గురువారం

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పౌడర్



సచైతన్య క్లోరోఫిల్ వలని పూర్తిప్రయోజనాలను నోటకిచేకూరుస్తుంది! సచైతన్య క్లోరోఫిల్ మాత్రమే మీకేమైనా మేలు చేస్తుంది!

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పౌడర్ సచైతన్య క్లోరోఫిల్ను మీ కళ్లెదుట విడుస్తుంది వెనువెంటనే దుర్వాసనను నిర్మూలిస్తుంది. దంతక్షయాన్ని కలిగించే క్రిములను తొలగిస్తుంది చిగుళ్లకు పూర్తిగా రక్షణ చేకూరుస్తుంది

నోటిలో ఉంచే దుర్గంధాన్ని నిర్మూలిస్తుంది. పూర్తిగా. వెనువెంటనే ఫలితం. మీ నోటి పరిశుభ్రంగా, ఎక్కువసేపు వుంచుతుంది.

దంతక్షయమునుంచి రక్షణ! దంతక్షయానికి కారణమని దంతవైద్యులచే కనిపెట్టబడిన హానికరమైన ఆమ్లాలను తీసివేస్తుంది.

చిగుళ్లను గట్టిపరుస్తుంది! మీ చిగుళ్లకు క్లోరోఫిల్ వల్ల కలిగే ప్రయోజనాలన్నింటినీ పూర్తిగా చేకూరుస్తుంది!



* ఏటిలో కరిగే క్లోరోఫిల్సు కలవు

తోటమాలి కేసులో ముద్దాయికి శిక్ష

అప్పీలు చేసుకొనడానికి డివిజన్ బెంచి అనుమతి

మద్రాసు, ఫిబ్రవరి —శ్రీ రాజా వి. మహేశ్వరరావుకు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచివారు నేడు బెయిలు మంజూరు చేశారు

తోటమాలి హత్య కేసులో ఈయనకు క్రిందటి సెషన్సులో మద్రాసు హైకోర్టు మూడు సంవత్సరాల కైలు శిక్షను విధించిన సంగతి పాఠకులకు విదితమే. తన తోటమాలిని తీవ్రంగా గాయపరిచాడనే నేరం మీద పై శిక్ష విధించబడింది.

ముద్దాయి అప్పుడు ఈ తీర్పుపై అప్పీలు చేసుకొనడానికి అనుమతి కోరగా జ్యూరీ ఏకగ్రీవంగా చేసిన నిర్ణయాన్ని ఖాయపరిచి శిక్షవిధిస్తూ తీర్పు యిచ్చిన న్యాయమూర్తి శ్రీ రామస్వామి గారు నిరాకరించారు

దీనిపై మరల అప్పీలు చేసుకొనడానికి అనుమతికోరుతూ అప్పలెంటు దరఖాస్తును దాఖలు చేసుకోగా హైకోర్టు డివిజన్ బెంచి వారు అప్పీలు చేసుకొనడానికి అనుమతియిస్తూ అప్పలెంటుకు బెయిల్ కూడా మంజూరు చేశారు

అప్పలెంటు తరఫున శ్రీ వి. యల్. ఎతిరాజ్, శ్రీ యం రంగనాధళా, శ్రీ ఏ యస్. శివకామినాథన్ గార్లు హాజరైయారు

అఖిల భారత రచయితల మహాసభ

అణ్ణామలై నగర్‌లో

మద్రాసు, ఫిబ్రవరి 2—అణ్ణామలై నగర్‌లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి మూడురోజుల పాటు భారతి రచయితల మహాసభ జరపడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి ఈ మహాసభ ప్రపంచ రచయితల సంఘంలో ఉపశాఖగా వున్న అఖిల భారత రచయితల కేంద్ర సంఘం తరఫున నిర్వహించబడుతుంది ఇండియాలోని ఈ కేంద్ర సంఘం అధ్యక్షులు ఇండియన్ యూనియన్ వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ యస్ రాధాకృష్ణన్ గారు అన్నామలైలో జరుగబోయే భారతి రచయితల మహాసభకు అధ్యక్షత వహిస్తారు ఇండియా అంతటి నుంచి ప్రతినిధులు హాజరవుతారు

ఈ రచయితల సంఘంలో కవులు, నాటక, వ్యాస రచయితలు, పత్రికా సంపాదకులు, జర్నలిస్టులు సభ్యులుగా వున్నారు ప్రపంచంలో 5 దేశాలలో ఈ ప్రపంచ సంఘానికి చెందిన ఉపశాఖలు పనిచేస్తున్నాయి ఇండియాలోని ఉపశాఖ తరఫున ఇప్పటికి రెండు మహాసభలు జరుపబడినాయి ప్రథమ మహాసభ 1945 లో జయపురలో రెండవ మహాసభ 1947లో కాశీలోనూ నిర్వహించబడినవి

ఈ మూడవ మహాసభ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగే ప్రథమ మహాసభ కాబట్టి ఈ సభకు ప్రాముఖ్యం కలదని నేటి సాయంత్రం న్యాయమూర్తి సి ఏ ఎస్ పి అయ్యర్ గారు ఒక పత్రికా విలేఖరులతో చెప్పారు

ఈ మహాసభ జయప్రదంగా నిర్వహించబడడానికి సహకరించాలని ప్రజలకు, పత్రికా విలేఖరులకు శ్రీ అయ్యర్ గారు విజ్ఞప్తి చేశారు

ఆంధ్ర రాష్ట్రంలో చెరుకు పంట

మద్రాసు, ఫిబ్రవరి 2—ఈ ఏడాది ఆంధ్రరాష్ట్రంలో 87 060 యకరాలలో చెరుకు పండించబడింది గత సంవత్సరం 82 530 యకరాలలో మాత్రమే చెరుకు వేయబడింది చెరుకు నాటే కాలంలో ఈ ఏడాది వర్షాలు సకాలంగా కురవడంవల్లనే చెరుకు పంట ఎక్కువగా వేయబడిందని తెలుస్తున్నది

తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, కడప జిల్లాలలో పోయిన ఏడాదిలో ఎన్ని యకరాలలో వేయబడిందో ఈ ఏడాది కూడా అన్ని యకరాలలోనే చెరుకు నాటబడింది.

నెల్లూరు జిల్లాలో చెరుకు వేయబడిన ప్రాంతం చాలా స్వల్పం

ఆంధ్రదేశంలో ఈ ఏడాది 2,56,620 టన్నుల బెల్లం తయారు చేయబడగలదని అంచనా వేయబడింది గత సంవత్సరంలో ఆంధ్ర ప్రాంతంలో 2,19,720 టన్నుల బెల్లం ఉత్పత్తి అయింది

ఈ లెక్కలనుబట్టి ఈ సంవత్సరంలో నిరుటికంటె నూటికి 17 వంతులు ఎక్కువగా బెల్లం తయారు కాగలదని తెలుస్తున్నది.

చెన్నపురిలో మద్యనిషేధ దళం నియామకం

మద్రాసు ఫిబ్రవరి 2—మద్రాసు నగరంలో, దాని పరిసర ప్రాంతంలో కూడా మద్యనిషేధ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలుపరచడానికి మద్రాసు ప్రభుత్వం ఒక ప్రత్యేక దళాన్ని నియమించింది

ఈ దళంలో 28 మంది ఉద్యోగులు, ఇతర సిబ్బంది వుంటారు డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు కూడా ఈ దళానికి నాయకత్వం వహిస్తారు

ఈ దళం మద్యనిషేధ చట్టాన్ని అమలు పరిచే వారిని ప్రోత్సహించునందని, అమలు జరపడానికి కృషి చేస్తుందని తెలుస్తున్నది.

బందిపోట్ల స్థావరంతో బాపూజీ సందేశం

రాజస్థాన్ ప్రభుత్వ సంస్కరణలవల్ల దుండగుల నడతలో మార్పు

(మన విలేకరి)

జోధ్‌పూర్, జనవరి 31— ఇక్కడకు 150 మైళ్ళ దూరంలో కల సంక్రాంతం కొండలకు, బందిపోటు ముఠాలకు ఆటపట్టుగా వుండేది ఈ ప్రాంతంలో క్రిందటి శుక్రవారంనాడు గాంధీజీ వర్ధంతి సందర్భంలో గ్రామ సేవా కేంద్రం వారు యేర్పాటు చేసిన ఉత్సవాలవల్ల అక్కడి ప్రజలకు ఒక కొత్త సందేశం వినబడింది. వారు కూడా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఆర్థిక, సాంఘిక సంస్కరణల ఆవశ్యకత గురించి ఈ ఉత్సవాలలో విపులీకరించబడింది.

గాంధీ వర్ధంతి ఉత్సవాలు జరిగిన రెండు రోజులలోను ముఖ్యమంత్రి శ్రీ జై నారాయణ్ వ్యాస్ ఒక ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు వివిధ పరిశ్రమలను గురించి, ప్రభుత్వశాఖలు నిర్వహించే కార్యకలాపాలను గురించి తెలియజేసే ప్రదర్శనం ఒకటి యేర్పాటు చెయ్యబడింది ఈ ప్రాంతంలో తొలిసారిగా తపాలా సౌకర్యాలు, వైద్య సౌకర్యాలు కల్పించబడ్డాయి

పాఠశాలకు శ్రీ జై నారాయణ్ వ్యాస్ ప్రారంభోత్సవం చేస్తూ, గ్రామీణులు తమ దురాచారాలకు స్వస్తి చెప్పి, సత్ప్రవర్తనులు కావాలని ప్రబోధించారు దాదాపు 50 మంది బందిపోట్లు తమంతట తాముగా లొంగిపోయారని, ఇంకా పెక్కుమంది లొంగిపోవడానికి సిద్ధంగా వున్నారని చెబుతూ, ఇది శుభసూచన అని, సంక్రాంతం త్వరలోనే ఇతర ప్రాంతాలకు ఆదర్శప్రాయం కాగలదని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

శ్రీ జై నారాయణ్ వ్యాస్ అనంతరం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు —

"ఏడాదికిందట నేను సంక్రాంత ప్రాంతానికి వచ్చాను ఆర్థిక, సాంఘిక దుస్థితి వల్లనే ఇక్కడి ప్రజలు అత్యాచారాలను, బందిపోట్లను పూనుకొంటున్నారని, ఆర్థిక సాంఘిక సంస్కరణలు ప్రవేశపెట్టడమే అన్నిటికంటె ఉత్తమ విధానమని, ఇక్కడ నేరాలు చేసినవారికి కఠిన శిక్షలు విధించడం వల్లకంటె వారి మనస్తత్వాన్ని సంస్కరించడంవల్ల ఎక్కువ ఫలితాలు చేకూరగలవని నాకు తోచింది ఆ ప్రకారమే అందరికి పనిపాటలు, వృత్తులు కల్పించి, వారు ప్రశాంతంగా జీవించేటట్లు యేర్పాట్లు చేశాం. ఇంతేకాక సంక్రాంతంలో జాతీయ విస్తరణ పథకాలను అమలు ప్రారంభమైనందుకు అనువు పరివర్తనం కలుగుతుందని ఆశించవచ్చు"

అనంతరం కమ్యూనిటీ ప్రాజెక్టుల నిర్వాహకుడు శ్రీ ఎస్ కె డే ప్రసంగిస్తూ, ఇది పెద్ద సమస్య అని ప్రజలు ప్రభుత్వంతోడా తమ సామాజిక సంపద వంతా వినియోగిస్తే కాని ఈ ప్రాంతం అభివృద్ధి కాదని, ఉపయోగకరమైన పనిపాటలు లభించనప్పుడు ప్రజలు బందిపోట్లుగా మారడంలో ఆశ్చర్యం లేదని అన్నారు

ప్రసిద్ధులైన ముగ్గురు బందిపోట్లు ఉదయసింగ్, రూపసింగ్, నాగ్ సింగ్ లు శనివారంనాడు ముఖ్యమంత్రి సమక్షంలో తమంతట తాము లొంగిపోయారు వీరికి ఏడు బందిపోటు దొంగతనాలతో సంబంధమున్నదట

వీరుకాక మరి ఏడుగురిని జోధ్‌పూర్ పోలీసులు జనవరి 20-30 తేదీల మధ్య అరెస్టు చేశారు రాజస్థాన్‌కు చెందిన పెక్కుమంది బందిపోట్లు ప్రస్తుతం పాకిస్తాన్‌లో తలదాచుకొంటున్నారని, వారిలో చాలామంది తిరిగి వచ్చి లొంగిపోవాలని తలపోస్తున్నారని, పోలీసులు అరెస్టు చేసిన ఒక బందిపోటు దొంగ తెలియజేశాడు.

ఢిల్లీ - కెయిరో అక్షం

ఈజిప్టు రాయబారవర్గ నాయకుని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—"ఆఫ్రేషియా" "ఢిల్లీ-కెయిరో అక్షం" అనే రెండు కొత్త అభిప్రాయాలను నేడు ఈజిప్టు పత్రికా రాయబార వర్గం నాయకుడు డాక్టర్ మహమ్మద్ అజ్మీ అంతర్జాతీయ రాజకీయ రంగంలో ప్రవేశపెట్టాడు.

గత సంవత్సరం కెయిరోలో ఇండియా ప్రధాని నెహ్రూ మాటాడుతూ, ఏ అధికార కూటంలోను సంబంధం లేని తటస్థ రాజ్య ప్రాంతం ఒకటి ఏర్పడాలని పేర్కొన్నారని, అప్పుడు తనకు ఈ "ఆఫ్రేషియా" అన్న పదం తట్టిందని డాక్టర్ అజ్మీ అన్నాడు.

"యూరేషియా" "యూరో-ఆఫ్రికా" అన్న పదాలు వాడుకలో వున్నాయని, అవి యూరపువే ఆసియా ఆఫ్రికా ఖండాలనోపిడని సూచిస్తాయని, కాని యీ "ఆఫ్రేషియా" పదం నెహ్రూ శాంతి సూత్రాన్ని సూచిస్తుందని ఆయన అన్నారు

అన్ని ఆఫ్రికా, ఏషియా దేశాలను ఒకటిగా చెయ్యడం కష్టమే అయినా ఢిల్లీ—కెయిరో అక్షం ఫలవంతం కాగలదన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో జీవితావసర వస్తువుల కొరత

కరాచీ, ఫిబ్రవరి 1—ఇటీవలనే తూర్పు పాకిస్తాన్‌లో నెలరోజులపాటు పర్యటనచేసి తిరిగి వచ్చిన పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మదాలీ కరాచీ రేడియోనుంచి బ్రాడ్ కాస్ట్ చేస్తూ జీవితావసర వస్తువులు కొంతగా వున్నందువల్లనేమి, వ్యవసాయ వస్తువులకు చాలా తక్కువ ధరలు గిట్టుబాటు అవుతున్నందువల్లనేమి తూర్పు పాకిస్తాన్ ప్రజలు కష్టనిష్ఠురాలకు లోనవుతున్నారని పేర్కొన్నాడు. అయినా, పాకిస్తాన్ భవిష్యత్తుపట్ల వారు విశ్వాసం కలిగివున్నారని, ఇప్పటి ఆర్థిక సంబంధమైన చిక్కులను వారు ఉల్లాసంగానే భరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు

కమ్యూనిస్టులను విడుదల చేస్తూ ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల ఎడల అందరు హర్షం ప్రకటించినందుకు తనకు సంతోషంగా వున్నదని మిస్టర్ మహమ్మదాలీ వక్కాణించాడు ఈ సందర్భంలో ఆయన కమ్యూనిస్టుల పేరును చెప్పలేదన్నమాటే కాని ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ (పఖ్తూనుల) గురించే ఆయన ప్రస్తావిస్తున్నాడనడం సుస్పష్టం

సాంకేతిక పదాలకు దేవనాగరి పదకోశం

బొంబాయి, ఫిబ్రవరి 1—సుమారు 2 00,000 ఇంగ్లీషు సాంకేతిక, సాంకేతిక సమాచారాలకు సమానార్థాన్ని తెలియజేసే సంస్కృత పదాలను సమకూర్చడానికి నాగపూర్ అంతర్జాతీయ అకాడమీ డైరెక్టరు డాక్టర్ రఘువీర్ చేస్తున్న కృషి పూర్తి కావచ్చింది ఈ నిఘంటువు వచ్చే జూలై నాటికి పూర్తి కాగలదట

ఈ నిఘంటువు నిర్మాణ కృషిని డాక్టర్ రఘువీర 20 సంవత్సరాల క్రితమే ప్రారంభించారు ఇప్పటికి 80,000 పదాలు ప్రకటించబడి వున్నాయి ఈ కోశం దేవనాగరిలో ప్రకటించబడుతున్నది

ఈ నిఘంటువు సూక్ష్మమైనది, పత్ర విద్యాలయాలకు వర్తక వ్యాపారాలకు, ప్రభుత్వశాఖలకు బాగా ఉపకరించగలదని డాక్టర్ రఘువీర పత్రికా విలేకరులకు చెప్పారు దేశంలోని అన్ని ప్రాంతీయ భాషలకు ఈ పదకోశం సమానంగా ఉపయోగపడుతుందన్నారు (బ్రిటిషు పరిపాలన కాలంలో నిర్లక్ష్యం చెయ్యబడ్డ దేశభాషలు ఇప్పుడు తీవ్రంగా కృషి చేసి అభివృద్ధికి రావలసివున్నాయన్నారు

దొంగతనంగా సారా తీసుకుని పోతున్నందుకు యువరాజు అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 3—మద్యనిషేధ చట్టాలను ఉల్లంఘించారనే నేరం మీద డాంటా మహారాజ్ కుమార్ పృథ్వీసింగ్‌ను, ఈయన బంధువులలో ఒకరిని, ఆయన కార్యదర్శిని తాము అరెస్టు చేసినట్లు పశ్చిమ రైల్వే పోలీసు వారు నేడు తెలియజేశారు

ఒక జీప్ కారులో ఎక్కి డాంటా వెళ్ళబోయే సందర్భంలో అబూ రోడ్డు అను రైల్వే స్టేషన్‌లో మహారాజ్ కుమార్ అరెస్టు చేయబడ్డాడు

డాంటా యువరాజు ఢిల్లీ నుంచి వస్తున్నాడనీ, ఆయన ప్రయాణం చేసిన మొదటి తరగతి పెట్టెలో వైన్, తదితర త్రాగుడు పదార్థాలుగల100 బుడ్లు వున్నాయనీ పోలీసులు తెలియజేశారు బెయిల్ మీద వారు విడుదల చేయబడ్డారు

(8 వ కాలం తరువాయి)

రావచ్చును కనుక ఈ రెండవ 'రిట్'ను దాఖలు చేస్తున్నామని వివరించారు శ్రీ వెంకటేశ్వర్లుగారు పన్ను చెల్లించేవాడుగా పరిగణింప బడాలన్న వాదనవున్నప్పటికీ, ఎందుకైనా మంచిదని ఏటా రూ. 100 భూమిశిస్తు చెల్లించే శ్రీ రాజగోపాలరావుగారి తరఫున ఈ రిట్‌ను దాఖలు చేస్తున్నామన్నారు

శ్రీ రాజగోపాలరావుగారు దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఆంధ్రరాష్ట్రంలో సాలీనా తాను రూ. 100కి మించి కట్టడమే కాక "విశాలాంధ్ర" తెలుగు దినపత్రిక విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ప్రొప్రయిటరుగా తాను పన్ను చెల్లిస్తున్నందువు అసెంబ్లీ సభ్యుడుగాను, ఇండియా పౌరుడుగాను పన్ను చెల్లించేవాడుగాను ప్రజల సొమ్ము చట్టరీత్యా ఖర్చు అయ్యేటట్లు చూడడంలో తనకు శ్రద్ధ కలదన్నారు.

ఆంధ్ర మంత్రుల జీతాల బిల్లు ద్రవ్యానికి సంబంధించిన బిలు కనక అసెంబ్లీ ఆమోదం పొందినదానిని ఆంధ్ర గవర్నరు తిప్పి పంపించడం అధికారం లేకుండా, చట్టవ్యతిరేకంగా వ్యవహరించడం కాగలదు ఇక మంత్రుల జీతాలు నెలకు 1,000 రూపాయలు ఇవ్వాలన్న చట్టం చెల్లదని ఈ అర్జీదారు లిఖిత వాదన సారాంశంగా వుంది.

కొత్తగూడెం గని ప్రమాదంలో ఇద్దరు కార్మికుల దుర్మరణం

ఉద్యోగులపై కార్మికుల దాడి

కొత్తగూడెం, ఫిబ్రవరి 3—కొత్తగూడెంలో కల బొగ్గు గనులలో నేడు ఒక దానిలో ప్రమాదవశాత్తు ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు ఈ గనిలో కార్మికులు లిఫ్టులో వెళుతుండగా ఆ లిఫ్టుకు చెందిన తాళ్ళు తెగిపోవడంవల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తున్నది.

తర్వాత, తమ సోదరులిద్దరు చనిపోయిన వార్త చేరగానే కార్మికులు ఆ గని కార్యాలయంలో ప్రవేశించి, ఉద్యోగులలో ఒకరిని కొట్టారని, కొంత విధ్వంసం సాగించారని తెలుస్తున్నది

శాంతిని కాపాడడానికి అక్కడకు వచ్చిన పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరుకు కూడా రాళ్ళు రువ్వడంవల్ల తీవ్రమైన గాయాలు తగిలినట్లు తెలియవచ్చింది

కార్మిక నాయకుల విజ్ఞప్తిని పాటించి తర్వాత కార్మికులు వెళ్ళిపోయారు.

బొగ్గుగనుల వద్దగల ఆసుపత్రిలో గాయపడిన పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు చేర్చబడ్డారు ఈ సంఘటన జరిగిన గని ప్రాంతములో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు

ఇప్పటివరకు అరెస్టు లేమీ జరుగలేదు (పి టి ఐ)

యూరప్‌లో చలి ఎక్కువైనందు 100 మందికిపైగా మరణించారని, ఇందులో దాదాపు సగంమంది ఫ్రాన్సులోనే మరణించి వుంటారని లండన్ వార్త

రాష్ట్రాలలో భూస్వామ్య సంస్కరణలు

రాజ్యాంగానికి సవరణలు

బొంబాయి, ఫిబ్రవరి 3—వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్రమైన భూస్వామ్య సంస్కరణ ప్రణాళికలను అమలు జరపడానికి వీలుగా రాజ్యాంగం సవరించబడాలని పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సూచనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిందని బొంబాయి రెవిన్యూ మంత్రి శ్రీ బి యస్ హిరే నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు

ఈ విషయమై వర్కింగ్ కమిటీ తన అభిప్రాయాలను యూనియన్ ప్రభుత్వానికి తెలియపరచిందని, దీనిని గురించి పార్లమెంటు వచ్చే సమావేశంలో చర్చ జరగవచ్చుననికూడా ఆయన అన్నాడు.

భూస్వామ్య సంస్కరణలపై ఒక సమగ్ర శాసనాన్ని ప్రతిపాదించే విషయమై తన అభిప్రాయాలను బొంబాయి ప్రభుత్వం యూనియన్ ప్రభుత్వానికి తెలియపరచిందని, భారత రాజ్యాంగంలో 31 వ సూత్రం (భూస్వాములకు పరిహారం చెల్లించడానికి సంబంధించినది) చాలా వరకు సవరించబడనిదే ఇట్టి సమగ్ర శాసనం ప్రతిపాదన సాధ్యం కాబోదని బొంబాయి ప్రభుత్వం తెలియపరచినట్లు కూడా మిస్టర్ హిరే వివరించారు

నాసిక్ జిల్లాలో ఆదివాసులు ప్రారంభించిన ఖేరా సత్యాగ్రహాన్ని గురించి ప్రస్తావించి ఆ జిల్లాలో సాగుకు లాయకైన భూమి ఎక్కడ ఉంటే అక్కడల్లా వారికి ఇవ్వడానికి ప్రభుత్వం సమ్మతించిందని, అయితే ఆదివాసి నాయకులు దీనిని తిరస్కరించారని అన్నారు

ఈ ఆదివాసులు భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుంటూ ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోజాలదని అన్నారు.

జనవరి ఆఖరు వారంలో నాసిక్ జిల్లాలోని 13 గ్రామాలలో అనేక వందల మంది ఆదివాసులు ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుని సాగు చెయ్యడం ప్రారంభించారు వీరికి వేరే చోట 4000 ఎకరాల భూమిని ఇవ్వడానికి కలెక్టర్ వాగ్దానం చేశాడు కాని, వారు అందుకు సమ్మతించలేదు అనంతరం పోలీసులు ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకున్నందుకు 13 మందిని అరెస్టు చేశారు.

ఇండియా-లంకల ఒడంబడిక

శ్రీ కుమారస్వామి ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4—ఇండియా సింహళ ప్రధానుల మధ్య యిటీవల జరిగిన సమావేశం ఉభయ దేశాలమధ్యగల సమస్యలన్నిటిని పరిష్కరించక పోయినప్పటికి, అత్యంత స్నేహసౌహార్దపూర్వకమైన వాతావరణాన్ని ఏర్పాటుచేసి ఈ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతున్నదని ఇండియాలోని లంక హైకమీషనర్ శ్రీ సి కుమారస్వామి, లంక ఆరవ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా తన బసలో లంక జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తూ అన్నారు

నాగరాజు నిరశనవ్రతం!

మైసూరు, ఫిబ్రవరి 3—మైసూరు జంతు ప్రదర్శనశాలలోని 12 అడుగుల పొడవు గల ఒక త్రాచు ఇప్పటికి 106 రోజుల నుంచి తిండి తిప్పలు లేకుండా వుంది.

జంతు వైద్య శాస్త్రనిపుణులు, పాములవాళ్ళు, "నువ్ బ్రహ్మ నాగేశ్వర స్వామి భక్తుడు" అనేక మంది ఆ త్రాచు పాముకు ఆహారం తాము పెట్టగలమని వస్తున్నారు.

ఒక మంత్ర శాస్త్రవేత్త దానికి బలవంతంగా ఆహారం పెట్టడానికి యత్నించగా అది అతికోపంగా పడగ విప్పి లేచింది మైసూరు యూనివర్సిటీ జంతు శాస్త్రవేత్త శ్రీ నారాయణరావుగారు పామును గురించి మాటాడుతూ చచ్చేవరకు ఆహారం ముట్టుకోరాదని అది నిర్ణయించుకొని వుంటుందని అన్నాడు.

విష ప్రాణులు పట్టుబడిన తరువాత ఆహారం తీసికోవడం తాను ఎన్నడూ చూడలేదని, లోగడ తాను లాహోర్లో ఒక ముసలి రెండేండ్లు ఆహారం ముట్టుకోకుండా వుండి చనిపోయిందని అన్నాడు

ఈ త్రాచు కూడా పట్టుబడిన రోజు లగాయతు ఇంతవరకు ఆహారం ముట్టుకోలేదు

పాట్నా సమీపంలోని కుర్‌ఘావద్ద బుధవారంనాటి సాయంత్రం ప్రార్థన సభలో వినోభా బావే ఉపన్యసిస్తూ భూదానయజ్ఞ నిర్మాణ కార్యకర్తలు ఉత్సాహంతో పనిచేయాలన్నారు.

ఆంధ్రమంత్రుల జీతాల బిల్లు

హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు అఫిడవిట్టు

అర్జీదారు అడ్వకేటు శ్రీ మోహన కుమారమంగళం నేడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి తరఫున ఒక సప్లిమెంటరీ అఫిడవిట్ను కూడా దాఖలు చేశారు. తనకు అవసరమైన సరుకులను కొంటూ అమ్మకం పన్ను కడుతున్నందున అనివార్యంగా ఆంధ్ర రాష్ట్రనిధి పన్ను చెల్లిస్తున్నందున ఆమొత్తం చట్టబద్ధంగా ఖర్చు కావడంలో తనకు శ్రద్ధ కలదని ఈ అఫిడవిట్‌లో శ్రీ పిల్లలమర్రి పేర్కొన్నారు. సిగరెట్లు తాగే అలవాటు తనకు కలదని, వాటిమీద కూడా పన్ను కడుతున్నారని, ఎప్పుడూ బస్సులలో తిరుగుతూ మోటారు బస్సు చార్జీ ఉపరింద పన్ను చెల్లిస్తున్నందున, తనను పన్ను చెల్లించేవాడుగానే పరిగణించాలని కోరారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారి తరఫున, ఇటువంటిదే మరొక "రిట్"ను శ్రీ మోహనకుమార మంగళం కోర్టువారికి అందజేస్తూ, మొదటి అర్జీదారు శ్రీ వెంకటేశ్వర్లుగారి అవిభక్త హిందూ కుటుంబానికి చెందినవారుగా వున్నందున "సరాసరి పన్నులు" ఆయన చెల్లించడం లేదు కనకను, అమ్మకం పన్ను, బస్సు ప్రయాణీకుల పన్ను వగైరా "పరోక్షపు పన్నులు" చెల్లించడంవల్ల పన్ను చెల్లించే పౌరుడుగా చట్టరీత్యా పరిగణింపబడకపోవచ్చునని

(మిగతా 3 వ కాలంలో)

మొదటి బహుమతి రు. 23,000

రు. 30,000 తప్పక గెలవండి

రన్నర్సు-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ముగింపు తేదీలు:
మద్రాసులోని లోకల్ ఎంట్రీ పెట్టెలలో వేయుటకు 9-2-54 మంగళవారం సాయంత్రం 4 గంటలు
పోస్టులో పంపు ఎంట్రీలకు 11-2-54 గురువారం సాయంత్రం 6 గంటలు

ఎంట్రీలను దిగువ అడ్రసుకు పంపండి
ఇండియన్ లాన్గ్వేజి స్క్వేర్‌వర్డు నెం 2, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2

ఎంట్రీ రుసుములు: ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు గాని, స్క్వేర్‌వర్డ్ నగదు రశీదులు గాని పంపండి. మనీ ఆర్డర్ ద్వారా ఎంట్రీలు అంగీకరింపబడవు.

ఇండియన్ లాన్గ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 2

		జవాబులు 1	జవాబులు 2
1.	వయస్సు మళ్ళినకొద్దీ బ్రహ్మచారికి —— మీద ఇష్టం సన్నగిలి పోవచ్చును!	వివాహం	ఒంటరి జీవితం
2.	—— లోపాలను ఎత్తిచూపటంవల్ల ఎప్పుడో కాని ఎక్కువ మేలు కలుగదు	వెక్కిరింపులవారి	మోటువారి
3.	అధికానురాగం గల భర్తలు తమ కుండే —— విషయంలో ఒక్కొక్కప్పుడు తమ భార్యలకు అపోహలు కలిగిస్తారు	అప్పు	ఆస్తి
4.	కొత్తగా పెత్తందార్లైన తోటివారు —— ఉంటే యోచనాపరులైన పనివాళ్లు సాధారణంగా అర్థం చేసుకుంటారు	తప్పటడుగులువేసినా	జాగరూకతతో
5.	—— తిట్టే ఆడదాన్నిచూస్తే, సహజంగా స్త్రీలంటే గౌరవం అధికంగాగలవాడు కూడ చిరాకు చూపుట కనకాక ముందుగు	కేకలేస్తూ	ఎదురుతిరుగకుండా
6	ఆలసిపోయిన వ్యక్తి తఱచుగా —— ఉండును	పరధ్యానంగా	విరుత్సాహంగా
7.	తన పనిమీద అధికమైన —— చూపే భర్తపై భార్య సానుభూతి చూపలేక పోవటం సంభవం	ఆసక్తి	అసంతృప్తి
8.	మనచేత చిత్తైన ఆటగాడు పరోక్షంలో —— నప్పుడు, ఆ రెండవవాడు మనకు లోకువే అని సాధారణంగా భావిస్తాము	ఓడించి	పొగడినీ
9.	చూడగా, ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పద్ధతి —— జీవితం సాగించటమే!	విస్తారమైన	పరిపూర్ణమైన
10.	ఎప్పటికప్పుడు —— కోరేవానిలా కనబడే పనివానిపై యజమాని సహనం చూపలేకపోవటం సంభవం	అవకాశాలు	మార్పులు
11.	ఆత్మవిశ్వాసం లేకపోవటం, మానవుని —— తఱచుగా దోహదం చేస్తుంది	అపనమ్మకమునకు	పట్టుదలకు
12.	స్వార్థం గల —— ఎప్పుడో కాని సుఖం ఉండదు.	జీవితమునకు	భార్యకు
13.	దెబ్బతిని తల్లిదగ్గరకు పరుగెత్తి —— చిన్నకుఱ్ఱవాళ్లను చూసి తోటి బిడ్డలు రోతపడటం సంభవం	చాడీలుచెప్పే	అంగలార్చే
14.	సభనుండి —— గెంటివేయబడిన ఉపన్యాసకుడు తనకు చాలా అన్యాయం జరిగిందని కుమిలి పోవచ్చును!	తన్నులతో	కేకలతో
15.	ఔదార్యం గల జూదరి, ఆటలో —— చూపే ఆటగాని సొమ్మును కాజేయడానికి తఱచు ఇచ్చగింపడు	సాహసం	విరుత్సాహం
16.	—— కల్గిఉన్న దుండగీళ్ళు పోలీసులకు తఱచుగా గట్టి చిక్కు	తుపాకులు	గుండెనిబ్బరం
17.	చాలా —— కల్గిన ఆట నేర్పటం సాధారణంగా కష్టం	నియమాలు	యుక్తులు
18.	—— అన్యాయం జరిగిన సందర్భాన్ని సహిమెత్తరి మనస్సుగలవాడు సాధారణంగా నెమ్మది మీద మఱచి పోతాడు	తనవల్ల	తనకు

ఒక్కొక్క కాలం 8 అణాలు — అన్ని 18 ప్రశ్నలకు జవాబులు పంపండి.

1
2
3
4
5
6
7
8
9
10
11
12
13
14
15
16
17
18

ఒక్కొక్క కాలం 8 అణాలు — మీ జవాబులు 1 లేదా 2 అని వ్రాయండి.

నెం. 2

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనదిగాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను

పేరు / ఇంటి పేరు: శ్రీ / శ్రీమతి / మిస్ ....

చిరునామా ....

నేను దీనితో
పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదు / స్క్వేర్‌వర్డు నగదు రశీదులు } నెం..........

రు.......... అ.......... విలువగలవి జతపరచి పంపుతున్నాను

అఫిషియల్ సొల్యూషన్ "ఆంధ్రప్రభ", "దినమణి"లో 18-2-54 తేదీనాడున్ను, బహుమతుల జాబితా 21-3-54 తేదీ "దినమణి కదిర్" లోను 24-3-54 తేదీ "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లోను ప్రకటించబడును

వెలగలపాయ కాల్పుల కేసు కొట్టివేత

ముద్దాయిలుగావున్న మలబారు పోలీసుల విడుదల

కర్నూలు, ఫిబ్రవరి 3– వెలగలపాయ హత్య కేసు పునర్విచారణలో ముద్దాయిలైన ఎ. రాఘవన్, కె. హెచ్. నూర్ మహమ్మద్ అనే మలబారు పోలీసులు నిర్దోషులని అసెస్సరు ఏకగ్రీవంగా తెల్పిన అభిప్రాయంతో ఏకీభవిస్తూ కర్నూలు జిల్లాజడ్జి శ్రీ టి. హెచ్. యస్. భరాశివయ్యగారు కేసును కొట్టివేశారు.

కమ్యూనిస్టు బెడద హెచ్చుగావున్న రోజులలో 1951 జూలై 5 వ తేదీ సాయంత్రం ముద్దాయి లిద్దరు మరికొందరు రిజర్వు పోలీసులతో కలిసి వెలగలపాయ గ్రామంలో సెర్చికి వెళ్ళినప్పుడు ఒక గ్రామస్థుల గుంపుతో జగడం సంభవించి గుంపులోని వారు పోలీసులపై రాళ్ళు రువ్వినారనీ, అప్పుడు హవల్దారు దెబ్బతగిలి స్పృహ తప్పపడిపోగా అతని చేతిలోని తుపాకిని ఎవరో గుంజుకుపోయారనీ, ముద్దాయిలిద్దరు కాల్పులు జరుపుతూ తిప్పిపోతూ, వెంకటసుబ్బయ్య అనే 62 ఏళ్ళ వృద్ధుని యింటికి వెళ్ళి తుపాకి ఎత్తుకువచ్చినవాడు ఎటుపోయాడని అడిగినారనీ, తనకు తెలియదని ఆ వృద్ధుడు చెప్పగా ముద్దాయిలలో ఒకడు తుపాకి మడమతో అతని చెయ్యి విరగకొట్టాడనీ, అంతటఆవృద్ధుని కొడుకు, తమ్ముడిద్దరు యింటిలోనుంచి ముద్దాయిలను నుందలించడానికి బయటకు రాగా ముద్దాయిలు తుపాకులు పేల్చి ఆ ముగ్గురిని చంపివేశారనీ ఆరోపిస్తూ ఐ పి సి 302 వ సెక్షన్ క్రింద పోలీసులు కేసు పెట్టారు.

అప్పటి కర్నూలు సెషన్సు జడ్జీ కేసును విచారించి 1952 నవంబరులో ముద్దాయి లిద్దరికి ఐ పి సి 304 వ సెక్షన్ క్రింద చెరి ఐదు సంవత్సరాలు కఠినశిక్ష విధించారు దానిపై ముద్దాయిలు హైకోర్టులో అప్పీలు చేసుకోగా శిక్షను రద్దుచేసి కేసు పునర్విచారణ జరగాలని ఉత్తరువు చేశారు.

ఇప్పటి సెషన్సు జడ్జి కేసును పునర్విచారించి గాయపడి పడిపోయిన హవల్దారు నుంచి ఎవరో తుపాకి గుంజుకుపోయినట్లు గాని, ముద్దాయిలు వానిని తెరిమినట్లుగాని ప్రత్యక్షసాక్ష్యం ఏమీలేదనీ, ఈ విషయాన్ని రుజువుచేసే యితర సాక్ష్యం కూడా సమ్మతింగాగాని, అంగీకారయోగ్యంగాగాని లేదనీ పేర్కొంటూ కేసును కొట్టివేసి ముద్దాయిలను విడుదల చేయాలని ఉత్తరువు చేశారు.

తెనాలి సంగీత మండలి వార్షికోత్సవం

తెనాలి, ఫిబ్రవరి 1–స్థానిక శ్రీ సంగీత సరస్వతీ త్యాగరాయ పరిశ్రమ మండలి ఆరవ వార్షికోత్సవం మారిస్ పేటలోని ఆంధ్రరత్న రంగస్థలమందులో జనవరి 25వ తేదీనుండి 29 వ తేదీవరకు ఐదు రోజులు అతి వైభవంగా జరుపబడింది

శ్రీయుతులు నూమిక్కపల్లి వేంకటేశ్వరశాస్త్రి, చల్లా నరసింహభాగవతార్, పుప్పల పాటి లక్ష్మీనారాయణ, మోదుకూరి హనుమానందం, మోదుకూరి సీతాపతి, చీరాల వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, మహంకాళి కృష్ణమూర్తి కర్లపాలెం చందూరి, తెల్లాకుల వెంకటేశ్వర గుప్త, మాధవపెద్ది నాగభూషణం, గరిమెళ్ళ సత్యనారాయణ గుప్త, బొమ్మిన రామిరెడ్డి, గుత్తివిస్సారాఘవయ్యాచార్యులు, ముట్లు ప్రభాకరశాస్త్రి, రాజశేఖరుని కృష్ణమూర్తి, కంచిభొట్ల శివరామకృష్ణయ్య, గుడిపాటి శ్రీరామమూర్తిగారు, శ్రీను తిట్ల పిల్లలమర్రి నాగలక్ష్మమ్మ, డి సుబ్బమ్మ, ఎస్. రాజకుమారి, డి అన్నపూర్ణమ్మ, ఆర్ హనుమాయమ్మ మున్నగు గాయనగాయకీమణులు పాల్గొన్నారు.

గ్రామాలలో కాంగ్రెస్ ప్రతిష్ఠ

వర్కర్ల బాధ్యతను గురించి కంభం తాలూకా సభలో ఉద్బోధ

కర్నూలు, ఫిబ్రవరి 1—కంభం తాలూకా కాంగ్రెస్ వర్కర్ల సమావేశం రిపబ్లిక్ డే రోజున గిద్దలూరులో జరిగింది. ఆంధ్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ చీఫ్ విప్ శ్రీ పిడతల రంగారెడ్డిగారు అధ్యక్షత వహించారు. తాలూకాలోని 5 ఫిర్కాలనుంచి సుమారు 300 మంది వర్కర్లు సమావేశంలో పాల్గొన్నారు

గ్రామాలలోని ప్రజలతో కాంగ్రెస్ వర్కర్లు సన్నిహితమైన సంబంధం పెట్టుకోవాలని, అప్పుడే కాంగ్రెసు తన పోయిన పలుకుబడిని తిరిగి సాధించుకోగలదని శ్రీ రంగారెడ్డిగారు పేర్కొన్నారు. ప్రజల దైనందిన సమస్యలను వర్కర్లు చేబట్టి వాటిని పరిష్కరించడానికి పూనుకోవాలన్నారు ప్రజల ముఖ్యసమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం పూనుకునేలా చెయ్యాలన్నారు.

ఆంధ్ర మంత్రివర్గం, కాంగ్రెస్ మంత్రివర్గమే అయినా, ప్రజాస్వామిక పక్షాల మిశ్రమ మంత్రివర్గమే అయినా ఆ విషయంతో తమకు సంబంధం అక్కరలేదని, ఆంధ్రలో ఇరిగేషన్ ప్రణాళికలు, భూమి సమస్య మొదలైన అనేక విషయాలలో ముందడుగు వేస్తున్న ప్రస్తుత మంత్రివర్గాన్ని ప్రజలంతా బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు

అనేక కారణాలవల్ల ఇంతకు ముందు కాంగ్రెస్‌ను విడిచిపెట్టిన వారిని కాంగ్రెస్‌లోకి తిరిగి రావలసిందిగా ఆహ్వానిస్తూ, ఈ సమావేశంలో ఒక తీర్మానం చెయ్యబడింది. ఆంధ్రలో ప్రజాస్వామిక వ్యతిరేకులు జరిపే దౌర్జన్య చర్యలను ఎదిరించడానికి సంఘటిత ప్రజాస్వామిక ఫ్రంటుగా కాంగ్రెస్‌ను బలపరచడానికి కాంగ్రెస్‌లో ప్రజలంతా చేరాలని ఆ తీర్మానం కోరింది

కంభం తాలూకాలో పెద్ద ప్రాజక్టుల వల్ల ఫలితంలేదు కాబట్టి, చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎక్కువగా నిర్మించాలని మరో తీర్మానం చెయ్యబడింది. జాతీయ విస్తరణ ప్రణాళికను ఈ తాలూకాలో కూడ అమలు పరచాలని ప్రభుత్వాన్ని ఆ తీర్మానం కోరింది.

కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఆదేశానుసారం తాలూకా ఆడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ ఎన్నుకోబడింది.

శ్రీయుతులు పాదల రంగయ్య అధ్యక్షుడు; దప్పిలి పాండురంగారెడ్డి ఉపాధ్యక్షుడు; పిలిచెర్ల నరసింహులు కార్యదర్శి; బి సత్యనారాయణ, అల్లూరి సుబ్బయ్యగార్లు సహాయ కార్యదర్శులు, వి కోటయ్య రెడ్డి, ఎస్. వెంకటరెడ్డి, ఏ రామచంద్రారెడ్డి, ఓ. శేషిరెడ్డి, ఎమ్. తిమ్మయ్య, ఓ పోలిరెడ్డి, వి వి సుబ్బారావు, కె వెంకటరెడ్డి, ఎమ్ కోటిరెడ్డి, పిచ్చిరెడ్డి గార్లు కార్యవర్గ సభ్యులు.

ఈ సమావేశంలో ఆంధ్ర రెవిన్యూ మంత్రి శ్రీ కె కోటిరెడ్డిగారు మాట్లాడుతూ, ఆంధ్ర ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఆంధ్ర మంత్రివర్గం తప్పకుండా ప్రయత్నిస్తుందని అన్నారు

ఇరిగేషన్ ప్రణాళికలకు ప్రాధాన్యత ఇవ్వబడగలదన్నారు ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల సహకారాన్ని కాంగ్రెస్ వర్కర్లు సమీకరించాలన్నారు

శ్రీ డి పాండురంగారెడ్డిగారు వందన సమర్పణ చేశారు.

మద్రాసుకు స్టోర్స్ పర్చేజ్ కమిటీ రాక

ఫిబ్రవరి 8 వ తేదీన

నిడుబ్రోలు, ఫిబ్రవరి 3—ఇండియా ప్రభుత్వం అవసరాలకు అక్కరగల వస్తువులను కొనుగోలు చేయడంలో అవలంబించదగు విధానాలను సూచించే నిమిత్తం ఇటీవల శ్రీ జి వి కోటర్ గారి ఆధ్వర్యాన నియమించబడిన స్టోర్సు పర్చేజ్ కమిటీవారు ఈ నెల 8వ తేదీన మద్రాసు వచ్చి రెండు రోజులపాటు విచారణలు జరిపించగలరని తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం అనుసరించదగు కొనుగోలు విధానం చిన్న పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహ మిచ్చేదిగా వుండునట్లు కావలసిన సూచనలను చెయ్యడానికి అఖిల భారత చేనేత కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య రంగా శ్రీ ప్రగడ కోటయ్య (యం యల్. ఎ) గారు 8 వ తేదీ సాయంకాలం కమిటీతో చర్చించడానికి ఆహ్వానించబడ్డారు.

వృద్ధుని ఆత్మహత్య

నెల్లూరు, జనవరి 29–ఆదరాముదాసు ఆచార్యులు అనే 70 ఏళ్ళ ముసలి నిన్న మధ్యాహ్నం నెల్లూరు రైల్వేస్టేషన్‌లో ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు

అతను రంగనాయకులపేట వాస్తవ్యుడని, కొంతకాలంగా దీర్ఘవ్యాధులచే బాధపడుతున్నాడని తెలుస్తున్నది ఎక్స్‌ప్రెస్ రాకకు పూర్వమే స్టేషన్‌కు వచ్చి అందరితోబాటు ప్లాటుఫారంపై కూర్చొని వున్నాడట. ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫారం సమీపించగానే "హరీ! రంగా! రంగా!" అని కేకలు వేస్తూ [illegible] దుముకు బండి క్రింద పడి [illegible] హెడ్ కానిస్టేబుల్ శ్రీ వి హనుమంతారెడ్డిగారు శవపంచాయతీ జరిపి, ఆయన కళేబరమును బంధుజనులకు అప్పగించారు.

"మద్యనిషేధం రద్దును ప్రతిఘటించాలి"

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి ఉద్బోధ

తెనాలి, ఫిబ్రవరి 1–ఆంధ్ర రాష్ట్రంలో మద్యనిషేధం రద్దును కాంగ్రెసు కార్యకర్తలందరు ప్రతిఘటించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు గత శనివారం నాడు యిచ్చట జిల్లా కార్యకర్తల సభలో ఉద్బోధించారు కాంగ్రెసు పుట్టినప్పటినుండి మద్యనిషేధం ప్రధాన లక్ష్యంగా వుంటూ వచ్చినదన్నారు

జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ వి ఆదినారాయణగారు సమావేశానికి అధ్యక్షత వహించారు శ్రీయుతులు పుంతేరు వెంకటరాజు, వై. కోటయ్య, వి సత్యనారాయణ, యం నాగేశ్వరరావు, షేక్ గాలిబ్ సాహెబ్, బెంజమన్, జి ఆదినారాయణ, వై. వెంకటప్పయ్య, డి రామచంద్రరావు ప్రభృతులు సభలో ఉపన్యసించారు.

జిల్లా మొత్తంనుంచి సుమారు 300 మంది కార్యకర్తలు, ప్రత్యేకాహ్వానితులు సభకు వచ్చారు శ్రీయుతులు జి వి పున్నయ్యశాస్త్రి, మద్ది సువర్చలం, చావలి సూర్యనారాయణ యం నాగేశ్వరరావు, నారాయణగార్లు హాజరైనవారిలో వున్నారు.

మద్యనిషేధ చట్టం రద్దు చేయకుండా దానిని మరింత కట్టుదిట్టంగా అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో తీర్మానించారు.

నందికొండ ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళిక చేర్చాలని కేంద్రప్రభుత్వాన్ని, దానిని త్వరితంగా అమలు జరపడానికి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు.

ఆర్థికస్తోమతకు మద్యనిషేధం రద్దు

ఆదోని మునిసిపల్ కౌన్సిల్ సూచన

ఆదోని, ఫిబ్రవరి 3—ఆర్థికస్తోమతు బహు తక్కువగా వున్న ఆంధ్రరాష్ట్రం త్వరిత్వాగా అభివృద్ధి చెందడానికి వీలుగా మద్యనిషేధాన్ని వెంటనే రద్దుచెయ్యవలసిందని ప్రభుత్వానికి సూచిస్తూ నేడు అత్యవసర సమావేశం జరిపిన ఆదోని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

సమావేశానికి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు అధ్యక్షత వహించారు

తీర్మానానికి వ్యతిరేకంగా ఇద్దరు సభ్యులు మాత్రమే వోటు చేశారు

హరిజనులకు గృహవసతి ప్రణాళిక

ధనసహాయం కోరుతూ

తెనాలి మునిసిపాలిటీ తీర్మానం

తెనాలి ఫిబ్రవరి 1—హరిజనులకు, వెనకబడిన జాతులవారికి, యితర పేదలకు సులభ వాయిదాలమీద తిరిగి కొనే పద్ధతిని నివేశన స్థలాలు యివ్వడానికి తగిన భూమిని కొనే నిమిత్తం లక్ష రూపాయలు గ్రాంటుగా ఇవ్వాలని, లేదా ఆ సొమ్ము ప్రజలనుంచి అప్పుగా సేకరించడానికి అనుమతించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న శనివారం జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. చెయిర్మన్ శ్రీ ఎన్ వెంకటరావు గారు సమావేశానికి అధ్యక్షత వహించారు

చినరావూరులో హరిజన బాలుర పాఠశాల స్థలాల నిమిత్తం భూమిని స్వాధీనం చేసుకోవాలని కూడా కౌన్సిల్ తీర్మానించింది 23 వ వార్డు లేబర్ కాలనీలో ఒక రాత్రి పాఠశాల తెరవాలని విద్యావిషయక ఉపసంఘం చేసిన ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించింది

శ్మశానాలు, రాదారి బంగాళా, యితర మునిసిపల్ భవనాల అభివృద్ధికి గాను రు 25,000 మంజూరు చేశారు

ప్రారంభంలో శ్రీయుత యన్ రాయ్ గారి మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేసి ఆయన గౌరవార్థం కౌన్సిల్ సమావేశం వాయిదా వేశారు

మద్రాసులో లంక పౌరుల ఉత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 4—మద్రాసులోని లంకపౌరులు నేడు తమ దేశం ఆరవ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకొన్నారు ఇండియాలోని లంక హైకమిషన్ మద్రాసు శాఖా కార్యదర్శి శ్రీ మహేంద్రకుమారస్వామి తమ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు

ఇండియా సింహళాల మధ్య స్నేహ సామరస్య సహకారాలు ఇతోధికంగా అభివృద్ధి కాంగలవని, దీనివల్ల యింతవరకు ఉభయ దేశాలమధ్యగల సంబంధాలు దృఢతరం కావడమే గాక, యితర దేశాలకు మార్గదర్శకం కూడా కాగలవని ఆయన అన్నారు

[illegible] 1954 మార్చి ఒకటవ తేదీ నుంచి సమ్మె చేయాలని తీర్మానించారు.

మొత్తం ఆంధ్రదేశానికి గానకళా పరిషత్తు స్థాపన

అవసరమని సరస్వతీ గానసభ స్వర్ణోత్సవంలో శ్రీ గోపాలరెడ్డిగారి సూచన

కాకినాడ, ఫిబ్రవరి 5—

ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలవారికి సంగీత శిక్షణ గరపడానికి వీలుగా కాకినాడ పౌరులు గానకళా పరిషత్తు స్థాపించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేటి వుదయం యిక్కడ సరస్వతీ గానసభ స్వర్ణోత్సవాన్ని ప్రారంభిస్తూ సూచించారు.

గానకళ భాషాభేదాలకు, రాష్ట్రభేదాలకు అతీతమైనదని, మానవైక్యసాధనకు సంగీతం అత్యద్భుత సాధనంగా వినియోగపడగలదని కూడా శ్రీ గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసంలో తెలియజేశారు.

శ్రీ దాలిపర్తి పిచ్చిహరిగారి నాదస్వరంతో స్వర్ణోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది పిమ్మట పండితులు వేదగానం చేశారు. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు రచించిన జాతీయ గేయాన్ని శ్రీమతులు అనసూయ, సీతాదేవి గార్లు పాడారు.

శ్రీ కృష్ణశాస్త్రిగారు సదస్యులకు కాకినాడ పౌరుల తరపున వందనం చెప్పారు ఈ సందర్భంలో ఆయన యావదాంధ్ర దేశానికి కాకినాడ ఏవిధంగా సాంస్కృతిక కేంద్రం అయిందో తెలియజేశారు.

అనంతరం శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉత్సవాన్ని ప్రారంభిస్తూ, కళారంగంలో, సాంస్కృతిక రంగంలో కాకినాడ నిర్వహించిన చరిత్రాత్మక కృషిని గురించి వివరంగా చెప్పారు. గాయకులు సరస్వతీ గాన సభవారి ఉత్సవాలలో తమ విద్యను ప్రదర్శించడం మహాద్భాగ్యంగా భావించేవారని చెప్పారు భాషాభేదాలు గాని, రాష్ట్ర భేదాలు గాని పాటించకుండా అఖిలభారతావనిలో వివిధ ప్రాంతాలనుంచి దిగ్దంతుల వంటి విద్వాంసులను ఆహ్వానించి సరస్వతీ గానసభవారు సత్కరించేవారని శ్రీ గోపాలరెడ్డిగారు వచించారు.

కవిత్వం కొద్ది మందికే అందుబాటులో వుంటుందని, సంగీతం పండిత పామర జనరంజకమని, గానకళ దేశ భేదాలకు, భాషాభేదాలకు అతీతమైనదని, మానవైక్యసాధనకు గానకళ ఉపయోగపడగలదని ఆయన అన్నారు

ఆలిండియా రేడియో వారి సంగీత కార్యక్రమాలలో ఇటీవల జరిగిన మార్పులను సాదరంగా ఆహ్వానించవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు సంగీతంలో ప్రమాణాన్ని వృద్ధి చెయ్యాలంటేనే అట్టి మార్పులను ప్రవేశ పెట్టడంలో గల ఉద్దేశ్యమన్నారు జానపద గేయాల పట్ల రేడియో అధికారులకు అగౌరవ భావం ఏంత మాత్రం లేదని ఆయన స్పష్టీకరించారు

ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వారికి సంగీత శిక్షణ గరపడానికి వీలుగా కాకినాడ పౌరులు గానకళాపరిషత్తు నెలకొల్పవలసిందిగా శ్రీ గోపాలరెడ్డిగారు సూచించారు. సంకల్పించుకుంటే శ్రీ లక్కరాజు సుబ్బారావుగారివంటి గొప్ప వారు అవలీలగా పరిషత్తు ఏర్పాటు చెయ్యగలరన్న తన విశ్వాసాన్ని శ్రీ గోపాలరెడ్డిగారు ప్రకటించారు

సరస్వతీ గానసభ సంస్థాపకులు శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణ మూర్తిగారికి ఆయన జోహారు లర్పించారు

ఉత్సవాలు జయప్రదంగా జరగాలని కోరుతూ ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, మద్రాసు ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగార్లు శుభ సందేశాలు పంపారు

స్వర్ణోత్సవ ఆహ్వాన సంఘంవారు శ్రీ గోపాలరెడ్డిగారి గౌరవార్థం విందు చేశారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

కర్నూలు, ఫిబ్రవరి 4–ఆంధ్ర ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఫిబ్రవరి 7 వ తేదీన ఇక్కడి నుంచి బయలుదేరి నరసారావుపేట వెళ్తున్నారు

8 వ తేదీ విజయవాడ చేరి, అక్కడి నుంచి నందిగామ, జగ్గయ్యపేటలు వెళ్ళి, పదవ తేదీకి ఒంగోలుమీదుగా ఆత్మకూరు వచ్చి, పదకొండవ తేదీ నెల్లూరు చేరుతారు అక్కడినుంచి సరాసరి కాకినాడ వెళ్ళి, 13 వ తేదీకి విజయవాడకు తిరిగివచ్చి, అక్కడినుంచి గూడూరు, కాళహస్తి పోతుంది 14 వ తేదీకి మద్రాసు చేరుతారు 15 వ తేదీ తిరుపతి, 16 రాయచోటి మీదుగా 17 వ తేదీకి కర్నూలు చేరుతారు

కడపకు మద్యనిషేధ విచారణ సంఘం ఆగమనం

కడప, ఫిబ్రవరి 4—మద్యనిషేధ విచారణ సంఘంవారు శ్రీ యస్. వి. రామమూర్తి గారి నాయకత్వాన నిన్న యిక్కడికి వచ్చారు వారు ఈ ప్రాంతంలో [illegible] పర్యటించి [illegible] ప్రముఖులవద్ద నుంచి అభిప్రాయాలు సేకరించారు. తిరిగి వారు [illegible] మద్రాసుకు వెళ్ళారు.

బంజరు భూముల పంపకం సమస్య

ఆంధ్ర ప్రభుత్వం పరిశీలన

అనంతపురం, ఫిబ్రవరి 1—పేదలకు, భూమి లేనివారికి అందుబాటులో వున్న బంజరు భూములన్నింటినీ పంచే విధానాన్ని గురించి ఆంధ్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని స్వామి సీతారాం ఇచ్చట చెప్పారు

ఇచ్చట కాంగ్రెసు భవనంలో జరిగిన ఒక బహిరంగసభలో భూదాన ఉద్యమాన్ని గురించి స్వామి సీతారాంగారు, ఇతర భూదానయజ్ఞాల సమితి సభ్యులు ఉపన్యసించారు ఈ సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కల్లూరి సుబ్బారావు గారు అధ్యక్షత వహించారు

ఆంధ్ర దేశంలో మొత్తం లక్ష ఎకరాల భూమి దానంగా సేకరించాలనే నిర్ణయం ఇంకా ఫలించలేదని, అనంతపురం జిల్లాకు కేటాయించిన 10 000 ఎకరాల భూమిలో ఇప్పటికి 500 ఎకరాలు మాత్రం సేకరించబడిందని స్వామి సీతారాంగారు సభలో తెలిపారు.

మునిసిపల్ చెయిర్మన్ శ్రీ యం. సుబ్బయ్యచెట్టి, శ్రీ పి జి కొండప్ప మున్నగువారు తలా [illegible] ఎకరాల భూమి దానం చేయగలమని సభలో ప్రకటించారు.

తెనాలి తాలూకాలో ఖద్దరు ఉత్పత్తి

అఖిల భారత ఖాదీబోర్డు అధికారం

తెనాలి, ఫిబ్రవరి 2—తెనాలిలో అఖిల భారత చరఖా సంఘం ఆధ్వర్యాన జరుగుతున్న ఖద్దరు ఉత్పత్తి కార్యక్రమాన్ని ఆలిండియా ఖాదీ, గ్రామ పరిశ్రమల సంస్థ తన స్వాధీనంలోకి తీసుకుంది ఈసంస్థవారు తెనాలి, రేపల్లె తాలూకాలలో ఖద్దరు ఉత్పత్తికి కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలోని పడుకు నూలు యూనిట్లు చిన్నతరహలకు కొనివేస్తారు నడుకు పనివారికి ఇందువల్ల బాగా లాభించగలదనీ, చేనేత పరిశ్రమకు కూడా ప్రోత్సాహం లభించగలదని భావింపబడుతున్నది.

డాక్టర్ కనకరాజుగారి గౌరవార్థం విందు

ఇటీవల కేంబ్రిడ్జిలో జరిగిన కామన్‌వెల్తు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల మహా సభలోను, హేగ్‌లో జరిగిన ప్రపంచ వైద్య మహాసభలోను ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతినిధిగా పాల్గొని వచ్చిన విజయవాడ గవర్నమెంటు ఆసుపత్రి మెడికల్ ఆఫీసరు డాక్టర్ టి కనకరాజుగారి గౌరవార్థం గత ఆదివారం నాడు డాక్టర్ కాజ నరసింహారావు గారు తమ వైద్యశాలలో విందు చేశారు [illegible] వెంకటాయమ్మ పొదరిగారు ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు

ఉద్యోగులు

కర్నూలు ఫిబ్రవరి 4— కృష్ణాజిల్లా ఆఫీషియేటింగ్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ యస్. రామయ్య శెట్టిగారు ఫిబ్రవరి 15 వ తేదీనుంచి వాల్తేరు సెలవులో వుంటారు.

కర్నూలు ట్రెజరీ డిప్యూటీ కలెక్టరు శ్రీ సి. సూర్యప్రకాశరావుగారు సెలవు అనంతరం ఆంధ్ర సెక్రటేరియట్టులో సివిల్ సప్లయిశాఖ అసిస్టెంటు కార్యదర్శిగా వుంటారు

శ్రీ యం పద్మనాభరావుగారు సెలవు అనంతరం నెల్లూరుజిల్లా సప్లయి ఆఫీసరుగా వుంటారు

కాటన్ అసిస్టెంటు శ్రీ కె వెంకటరెడ్డిగారు తాత్కాలికంగా ఆంధ్ర వ్యవసాయ శాఖలో అసిస్టెంటు కాటన్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగా నియమింపబడ్డారు

కర్నూలు జిల్లా ఎక్సైజు మేజిస్ట్రేటు శ్రీ [illegible] గారు [illegible] జిల్లా మేజిస్ట్రేటుగా వుంటారు

పంటల రక్షణ శాఖాధికారి శ్రీ పి గోవిందరావు గారు తాత్కాలికంగా గవర్నమెంటు మైకాలజిస్టుగా నియమించబడ్డారు.

విజయవాడ రేడియోలో ఆర్టిస్టులకు ప్రోత్సాహం

ఇతోధికంగా కల్పించాలని గుంటూరు సభ సూచన

గుంటూరు, ఫిబ్రవరి 1—ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రంలో నేడు వున్న పరిస్థితులను చక్కబరచడానికి తగు సూచనలు చేసే నిమిత్తం నిన్న ఈ పట్టణంలో శ్రీ విజయరాఘవ శ్రీనివాసాచారిగారు బహిరంగ సభ ఏర్పాటు చేశారు సభకు అడ్వోకేటు శ్రీ బస్విరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సభలో స్థానిక గాయక ప్రముఖులు, రేడియో ఆర్టిస్టులు పలువురు పాల్గొన్నారు వివిధవిషయాలను గురించి దీర్ఘంగా చర్చ జరిగిన మీదట సభలో దిగువతీర్మానాలు ఆమోదించారు.

శ్రీయుతులు వి. శ్రీనివాసాచారి, సంగీత విద్వాన్ శ్రీ పి వీరయ్య చౌదరిగార్లు ఆంధ్రదేశంలోని రేడియో శ్రోతలు, గాయకులు, గానకళాభిమానుల తరఫున బ్రాడ్ కాస్టింగ్, సమాచార శాఖా మంత్రి విజయవాడకు 1953 వ సంవత్సరం జూలై 8 వ తేదీని వచ్చినప్పుడు సమర్పించిన మెమొరాండంలోని సూచనలను ఆమోదించాలని కోరారు.

దూరప్రాంతాలలో వున్న ఆంధ్రులు కూడా వినడానికి వీలుగా విజయవాడ కేంద్రంలో శక్తివంతమైన యంత్రాన్ని నెలకొల్పవలసిందిగా అర్థించారు.

విజయవాడ కేంద్రంనుండి రిలే కార్యక్రమాలు ప్రసారం చెయ్యడంవల్ల ఆంధ్ర ఆర్టిస్టులకు ప్రోత్సాహం తగ్గుతున్నదని సూచించారు రోజువారీ ప్రసారం కార్యక్రమాలు యథాప్రకారం జరగాలని కోరారు.

ప్యానల్ కమిటీవారు ప్రస్తుతం అనుసరిస్తున్న 'ఆడిషన్' పరీక్షలు అసంతృప్తికరంగా వున్నవని సూచిస్తూ అందుకు దిగువ కారణాలను పేర్కొన్నారు:

'ఆడిషన్' పరీక్షలు నిర్వహించడానికి ముగ్గురిని నియమించినప్పటికీ, వారిలో ఇద్దరే నిర్వహిస్తున్నారు.

ఒక్కొక్క ఆర్టిస్టుకు నిర్ణయించిన కాలపరిమితి 15 నిమిషాలు మాత్రమే.

ఒక్కొక్కసారి 40 లేక 50 మంది ఆర్టిస్టులనే పరీక్ష చేస్తున్నారు. ఆరు నెలలకు ఒకసారి కాని ఆడిషన్ పరీక్షలు జరపడం లేదు ఈ పద్ధతిని పాత ఆర్టిస్టులు 300, కొత్త దరఖాస్తుదారులు 150 మంది వున్నారు. ఎప్పటికప్పుడు కొత్త ఆర్టిస్టులు దరఖాస్తులు పెడుతుంటారు. కనుక ఆర్టిస్టుల 'ఆడిషన్' పరీక్షలు ఎప్పటికీ పూర్తి కావు

'ఆడిషన్' విజయవాడలోనే తీసుకుంటుండంచేత దూర ప్రాంతాలలో నివసిస్తున్న వారికి వ్యయ ప్రయాసలు మిక్కుటం కాగలవు. ప్యానెల్ కమిటీవారు వివిధ ముఖ్య పట్టణాలలో 'ఆడిషన్' పరీక్షలు జరుపుకుండాలి.

ప్యానల్ కమిటీవారు పరీక్ష చేసేటప్పుడు ఆర్టిస్టులకు విజయవాడ రేడియో అధికారులు ఆడిషన్ పరీక్షలు జరపడానికి పై అధికారులు అనుమతించాలి ఇందువల్ల ఆర్టిస్టులు తమ ప్రజ్ఞను లోకానికి తెలియజేస్తుండడానికి అవకాశం లభించగలదు

ఆంధ్రలో ఆర్. ఎస్. ఎస్. నుంచి ప్రముఖుల రాజీనామా

తెనాలి, ఫిబ్రవరి 3—గుంటూరు జిల్లాలోని రాష్ట్రీయ స్వయం సేవక సంఘ సభ్యులలో ప్రముఖులైన పలువురు తమ సంఘ సభ్యత్వానికి రాజీనామా చేశారని నమ్మకంగా తెలుస్తున్నది రాజీనామా చేసిన వారిలో జిల్లా అధినేతలు కూడా కలరట

సంఘ నిర్మాణాన్ని గురించి, సంఘ విధానాన్ని గురించి ప్రముఖులలో తీవ్రమైన అభిప్రాయ భేదాలు ఏర్పడ్డందువల్ల పలువురు రాజీనామా యివ్వడం జరిగినట్లు చెప్పబడుతున్నది

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం యువకుల కార్యోత్సాహాన్ని, ఆదర్శాన్ని దుర్వినియోగం చేస్తున్నదని, [illegible] వారిని పెడదారిని పెట్టి, వారి జీవితాలను ధ్వంసం చేస్తున్నదని సంఘంలో అసంతృప్తి చెందినవారి అభిప్రాయం జనసంఘంతో ఆర్. యస్. యస్. సంఘం సన్నిహిత సంబంధం పెట్టుకోవడానికి వారు విముఖత్వం వహించారు ఆర్ యస్ యస్ సర్ సంఘ చాలక్ శ్రీ యం యస్ గోల్వాల్కర్ కలుసుకొని చర్చించడానికి అవకాశ మివ్వలేదు

వారు తమ రాజీనామా లేఖలలో, పది సంవత్సరాలకుపైగా సంఘంతో సన్నిహిత సంబంధం పెట్టుకున్నప్పటికీ [illegible] తెలియజేశారు.

రాజీనామా చేసినవారు: శ్రీయుతులు కె దత్తాత్రేయులు, పి నరసింహమూర్తి, యం. ఆర్ కోటేశ్వరరావు, జై. వి. గోపాలరావు, యం. వి నరసింహరావు, ఆర్ నరసింహరావు, వి యస్. నరసింహారావు, పి వి కె శాస్త్రి, ఎ యస్. ఆర్ కె శాస్త్రి [illegible] తెనాలి వారు, యమ్ అనంతరావు (బందరు), సుబ్బారావు బాపట్ల, సి. యస్. కామేశ్వరరావు (సత్తెనపల్లి), డి. వి. రామారాయుడు (గురజాల) గార్లు.

వంశధార ప్రాజెక్టు స్థలనిర్ణయ సమస్య

రాజీప్రసక్తి లేదని శ్రీ లక్ష్మణదాసుగారి ప్రకటన

టెక్కలి, ఫిబ్రవరి 3—శ్రీ ఎల్. లక్ష్మణదాసు (యం. యల్. ఎ.) గారు క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు.

"వంశధార ప్రాజెక్టు స్థలనిర్ణయ విషయంలో ఉప ముఖ్యమంత్రి, ఇరిగేషన్ చీఫ్‌ఇంజనీరు విచారణ జరిపిన సందర్భంలో గొట్టవద్ద రిజర్వాయరు, సింగిడివద్ద రెగ్యులేటరు కట్టాలని రాజీగా సూచింపబడినట్లు ఇటీవల పత్రికలలో ప్రకటించబడింది ప్రాజెక్టు స్థలాన్ని గురించి తుది నిర్ణయం చేసేవారు ఇంజనీర్లేగాని రాజకీయవేత్తలు కారని ఉపముఖ్యమంత్రి పాతపట్నం తాలూకాలో పర్యటించినపుడు అనేక సభలలో చెప్పారు అంతేగాని రాజీ ప్రస్తావన ఎన్నడూ రాలేదు

"పాతపట్నం తాలూకా ప్రజల పక్షాన రిజర్వాయరు సింగిడివద్ద కట్టాలని నేను కోరుతున్నాను భౌగోళిక పరిస్థితి దృష్ట్యా సింగిడివద్ద రిజర్వాయరు కట్టినపుడే ఈ ప్రాజెక్టువల్ల ప్రజలకు హెచ్చు లాభం చేకూరుతుంది.

ఈ సమస్యను నిర్ణయించవలసినవారు ఇంజనీర్లు మాత్రమేనని ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టంగా ప్రకటించియుండ ఇటీవల పత్రికలలో వచ్చిన అస్పష్టమైన వార్తలను చూచి ఆందోళన చెందవద్దని ముఖ్యంగా పాతపట్నం తాలూకా ప్రజలకు, పొరుగు తాలూకాల ప్రజలకుకూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభ

గుంటూరు, ఫిబ్రవరి 4—ఆంధ్ర రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభ ఈ నెల 7 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు పట్టణంలోని శ్రీ ఏకా దండయ్య పంతులుగారి హాలులో శ్రీ కొత్త రఘురామయ్య (యం. పి.) గారి అధ్యక్షతను జరుగుతుంది.

ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖా మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు సభను ప్రారంభోత్సవం చేస్తారు శ్రీ వి. సి. గుహా (ఇండియా ప్రభుత్వ ఆర్థికశాఖ ఉపమంత్రి) పతాకోత్సవం చేస్తారు

శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి (ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు), కల్లూరి చంద్రమౌళి (ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), శ్రీ గౌతు లచ్చన్న (కృషీకార్ లోక్ పార్టీ), శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (యం యల్. ఏ.) గార్లు వక్తలు.

నందికొండ ప్రాజెక్టు రైతులకు విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 2—నందికొండ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు శ్రీ కోనూరు కన్నయ్యగారు ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:—

"కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. ఘోష్‌గారు మాచర్లకు నిన్న వచ్చినారు 6 వ తేదీ మధ్యాహ్నానికి కేంద్ర జలశక్తి సంఘ డైరెక్టర్ శ్రీ బలవంత్ సింగ్ నాగ్ గారు, ఆంధ్ర, హైదరాబాద్ ఇంజనీర్లు మాచర్లకు చేరుతారు ఆరోజు సాయంత్రం, మరునాడు, 6 వ తేదీ ఉదయం నాగార్జునకొండలోయలోని శిథిలాలను చూచి, వాటిని ఎలా సురక్షితంగా వుంచాలనే విషయమై మాచర్లలో సంప్రతింపులు జరుపుతారు. నందికొండ ప్రాజెక్టు కమిటీవారు ఆ వచ్చిన ప్రముఖ ప్రతినిధులకు మెమొరాండం సమర్పించి తగు సలహా లిస్తారు. ముఖ్యంగా దగ్గర తాలూకాలవారు కృష్ణకు ఇరుపైపులనుంచి తండోపతండాలుగా వచ్చి కార్యక్రమంలో పాల్గొన ప్రార్థన. ఫిబ్రవరి 6 వ తేదీన సాయంత్రం మాచర్లలో బహిరంగసభ జరుగుతుంది"

రేడియో

(ఫిబ్రవరి 7, ఆదివారం)

విజయవాడ : 357.1 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం. 7.0 (తె. వా.) 7.15 మద్రాసు బి వరణ, 7-30 మద్రాసు ఎ వరణ; 8-0 (ఆం. వా.) 1.0 మద్రాసు బి వరణ, 1.30 మద్రాసు ఎ వరణ; 1.40 (హిం. తె. వా.) 4.0 [illegible] కామేశ్వరరావు. సా. 5.30 [illegible] 6.0 గీతావళి: కె. టి. ఆచార్యులు 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6.20 (తె); 6.30 గ్రామస్థుల కార్యక్రమం—శ్రీ సూర్య: పిల్లి నాటకం—జొన్నాదుల వెంకటరెడ్డి: 7.0 (తె వా). 7.15 గ్రామస్థుల కార్యక్రమం—శ్రీ సూర్య: నిధినాటకం [illegible] వెంకటరెడ్డి, 7.30 (వ్యా. ర); 8.0 రావూరి అనంతకృష్ణశర్మ (గా). తిరుపతి పాపన్నారావు (వ), మాధవపెద్ది వెంకటేశ్వర్లు (మృ); 9.0 (ఆం. వా) 9.15 గీతావళి. కె టి. ఆచార్యులు; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 311.3 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం, 7.0 వాద్యసమ్మేళనం, 7.30 (లి); 8.0 (ఆం వా); మ. 1.0 కె ఆర్. లక్ష్మి (గా), ఎ వి ఆర్ వాద్య గోష్ఠి సహా 1.30 (లి); 1.40 (హిం. వా); 1.50 (లి); 2.10 (లి); 3.0 ఆర్. పిచ్చుమణి (వీ). పాలఘాట్ కె కృష్ణమణి (మృ). 4-30 (లి); సా. 5.30 కె. వి. కృష్ణమూర్తి (గా); 6.0 (ఆం. వా) –స్థానిక ప్రకటనలు, వాతావరణం (ఆం); 6.10 ఎస్. శాంతిమతి (గా); 6.15 వి. ఆర్. కణన్ (గా); 7.30 (లి); 7.45 వెల్లూర్ ఆర్. కె శ్రీరాములు (వ); 9.0 (ఆం వా); 9.15 వోలేటి వెంకటేశ్వర్లు (గా); 9.45 (లి); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ. 7.0 (తె. వా) 7.15 వాతావరణ సూచన; మ. 1.30 (ఆం. వా); 1.40 (లి); 1.50 (తె. వా); 2.0 నిలయ విద్వాంసులు (వీ); 2.15 ఆటవికులు-నిర్వహణ. [illegible] రాఘవరావు; 4.0 (వ్యా. రి); సా. 6.10 (లి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తె. వా; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 శ్రోతల పరిచయం; 8.30 కమల, విమల (గా); 9.45 (వ్యా. రి); 10.0 (లి); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ : 411.0 మీటర్లలో ఉ. 6.55 (లి); 7.0 (తె. వా); 7.15 కె ప్రభు (గా), 7-45 ఆకీఫ్ రవూఫ్ (వ); 8.0 (ఆం. హిం. వా); 8-30 ఓంకార్ ప్రసాద్ (తబ్లా); 8.45 ఘులామ్ మహమ్మద్ ఖాన్ (ఖయాల్ భాంకార్); 9.0 పిల్లల కార్యక్రమం; 9.45 బాలదినోత్సవ కార్యక్రమం; మ. 12.30 (లి). 1.0 ఖయాల్; 1-30 (లి). 1.50 (తె వా). సా. 5.30 ఆకీఫ్ రవూఫ్ (వ). 5.45 శంకరరావ్ (సి); 6.30 (లి); 6-40 స్థానిక ప్రకటనలు. 6.45 గానసభ — దేవాసుర యుద్ధము. పాల సముద్ర మథనము—పురాణం: వేలూరి సుబ్రహ్మణ్యశాస్త్రి: 7.0 తె వా; 7.15 గానసభ-గీతావళి: టి వి కృష్ణమూర్తి; [illegible] రైతుల కార్యక్రమం; వాతావరణం. 8.0 కె ప్రభు (గా). 9.0 ఆం ఉ వా; 9.30 ఓంకార్ ప్రసాద్ (తబ్లా). 9.45 ఆకీఫ్ రవూఫ్ (వ); 10.0 (వ); 11.0 ప్రసార సమాప్తి.

మున్నంగి మునసబు హత్య సందర్భంలో 9 మంది అరెస్టు

తెనాలి, ఫిబ్రవరి 1—మున్నంగి గ్రామ మునసబు అక్కల సుబ్బారెడ్డి హత్య సందర్భంలో తెనాలి టౌన్ పోలీసు వారు కొల్లకలూరు గ్రామవాస్తవ్యుడు చింతా కాళిదాసు అనే అతనిని అరెస్టుచేశారు. అతనివద్దనుంచి ఒక బాకు స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పబడుతున్నది ఇంతవరకు అరెస్టు చెయ్యబడ్డవారు తొమ్మిదిమంది.



క్రీడాలోకం

లంకకు హైద్రాబాద్ ఫుట్‌బాల్ జట్టు

ఫిబ్రవరి 26 నుంచి మార్చి 8 వ తేదీవరకు పోటీల ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 4—సింహళ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆహ్వానంపై హైదరాబాద్ స్టేట్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఒక ఫుట్‌బాల్ జట్టును సింహళ దేశానికి పంపుతున్నది.

ఈజట్టు ఫిబ్రవరి 19 న హైదరాబాద్ నుంచి బయలుదేరుతుంది. బెంగుళూరులో రెండు మ్యాచీలు ఆడినపిమ్మట ఫిబ్రవరి 24 న సింహళానికి బయలుదేరుతుంది. ఆ గోజున జట్టు సభ్యులకు కొలంబోలో కొలంబో మేయర్ స్వాగత మిస్తాడు.

ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఎనిమిదవ తేదీవరకు వేర్వేరు జట్లతో మొత్తం ఐదు పోటీలు చేస్తుంది.

నిజా జట్టులో క్రిందివారు ఉండగలరు: ముయిన్ (కెప్టెను), అహమ్మదుల్లాఎలి, అజీజ్, లతీఫ్, ఆజంజము, నూర్, సలీమ్, దొరిస్వామి, లాయిక్, యాసుని మహమున్ నయ్యన్ అహమ్మద్. బాదర్.

రిజర్వు: పింటయ్య, గౌసుద్దీన్, ఇష్టికర్, మచె (జూనియర్).

మేనేజర్, (క్రెయినరీ—ఎస్. ఏ లతీఫ్

జలంధర్ పోటీల ఫైనలులో హైదరాబాద్ జట్టు

జలంధర్, ఫిబ్రవరి 3—ఇక్కడ జరుగుతున్న అలిండియా పోలీసు స్పోర్ట్స్ ఎథ్లెటిక్ పోటీలలో నేడు ఫుట్‌బాల్ సెమిఫైనలులో హైదరాబాద్ జట్టు యు. పి ని 3-0 గోలులతో ఓడించి ఫైనలుకు వచ్చింది.

ఇంకొక సెమిఫైనలులో ఒరిస్సా, పంజాబులు పోటీచేసి చెరి ఒక గోలుతో 'డ్రా' అయినవి.

చెన్నరాజధాని పోటీలలో ఆంధ్ర జట్టు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4—ఇక్కడ ఎస్. యు. సి గ్రౌండ్స్‌లో జరుగుతున్న చెన్నరాజధాని ఫుట్‌బాల్ పోటీలలో ఆంధ్రస్టేట్ ఫుట్‌బాల్ అసోసియేషన్ పంపుతున్న జట్టు ఫిబ్రవరి 21 న తొలిసారి పోటీ చేయబోతున్నది.

ఇండియాకు 'రబ్బర్'

లక్నో టెస్టు డ్రా

లక్నో ఫిబ్రవరి 4—ఇండియా, కామన్‌వెల్త్ టెస్టు క్రికెట్ పోటీల పరంపరలో ఇండియా ఎక్కువ పోటీలలో గెలుపొందింది. అందుచేత మొత్తంమీద ఇండియాదే 'గెలుపు (రబ్బర్)' అన్నమాట. ఈ రెండు జట్లకు మొత్తం ఐదు టెస్టుపోటీలు జరగగా రెండింటిలో ఇండియా గెలిచింది. రెండు డ్రా అయినవి. ఒక దానిలో ఇండియా ఓడిపోవడం కామన్ వెల్తు గెలవడం సంభవించింది.

నిన్న లక్నోలో అంతమైన చివరి (ఐదవ) టెస్టు 'ఆంధ్రప్రభ' సూచించినట్లు 'డ్రా' అయింది. దాని స్కోరు యిలా వుంది:

ఇండియా: మొదటి ఇన్నింగ్స్—416.

సిల్వర్ జూబిలీ ఓవర్‌సీస్ ఎలెవెన్—మొదటి ఇన్నింగ్స్—345.

ఇండియా రెండవ ఇన్నింగ్స్-రెండు వికెట్లకు డిక్లేర్ చేయగా 168.

సిల్వర్ జూబిలీ ఓవర్‌సీస్: రెండవ ఇన్నింగ్స్—(ఆట అంతమయ్యేటప్పటికి) మూడు వికెట్లు పోగొట్టుకొని 64.

28 ప్రపంచ రికార్డుల గుర్తింపు

లండన్, ఫిబ్రవరి 3—28 కొత్త ప్రపంచ రికార్డులను ఇంటర్నేషనల్ అమెచూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ గుర్తించింది. వీటిలో 19 పురుషులవి, తొమ్మిది స్త్రీలవి.

చెక్ రన్నర్ ఎమిల్ జటోపెక్ మూడింటిని, స్వీడిష్ వాకర్ జాన్ ఎల్. జంగ్రెన్ మూడింటిని స్థాపించారు.

కొత్త రికార్డులలో అతి ముఖ్యమైన వాటిని దిగువ పేర్కొంటున్నాము.

880 గజాల పరుగు-ఒక నిమిషం 48.6 సెకండులు (అమెరికా), 6 మైళ్ళ పరుగు-28 నిమిషాల 8.4 సెకండులు (జటోపెక్), 1,000 మీటర్ల పరుగు-రెండు నిమిషాల 20.8 సెకండులు (స్వీడన్), 1,500 మీటర్ల పరుగు-మూడునిమిషాల 43 సెకండులు. 20 మైళ్ళ నడక-రెండు గంటల 39 నిమిషాలు (స్వీడన్), 30 మైళ్ళ నడక-నాలుగుగంటల 21 నిమిషాల 11 సెకండులు (స్వీడన్). హాప్ స్టెప్ అండ్ జంప్—53 అడుగుల 2 3/4 అంగుళాలు (సోవియెట్), షాటింగ్ ది వెయిట్—58 అడుగుల 2¼ అంగుళాలు (అమెరికా), డిస్కస్ త్రో—194 అడుగుల 6 అంగుళాలు (అమెరికా), హై జంప్—6 అడుగుల 11¼ అంగుళాలు (అమెరికా).

స్త్రీల పోటీలు: 100 మీటర్ల పరుగు-11.4 సెకండులు (ఆస్ట్రేలియా), డిస్కస్ త్రో—187 అడుగుల 1½ అంగుళాలు (సోవియెట్).

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

హైదరాబాద్‌లో 8 మంది డిప్యూటీ మంత్రుల నియామకం

తొలిసారి మహిళా ప్రతినిధిగా శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారికి స్థానం

ఇద్దరు హరిజనులకు ప్రాతినిధ్యం కూడా

హైదరాబాద్, ఫిబ్రవరి 4—

హైదరాబాద్ ప్రభుత్వం నేడు శ్రీమతి సంగం లక్ష్మీబాయి — శ్రీ ఎం.ఎస్. రాజలింగం గార్లతోపాటు ఎనిమండుగురు డిప్యూటీ మంత్రులను నియమించింది.

సంస్థానంలో డిప్యూటీ మంత్రులను నియమించడం, దానిలో స్త్రీలకు ప్రాతినిధ్యం వుండడం ఇదే తొలిసారి.

మంత్రివర్గానికి పరిపాలన కర్తవ్య నిర్వాహణలో తోడు పడడంకోసం డిప్యూటీ మంత్రులు నియమించబడ్డారని ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారన్నారు.

మంత్రివర్గంలో వున్న హరిజను లిద్దరిలోను లోగడ మంత్రిగావున్న శ్రీ శంకరదేవ్ ఒకరు; శ్రీ అరిగె రామస్వామిగారు రెండవవారు.

నియమించబడిన డిప్యూటీ మంత్రులు వీరు:— శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారు, శ్రీయుతులు శంకరదేవ్, అరిగె రామస్వామి, శ్రీనివాసరావు ఎకోలీకర్, పి. హనుమంతరావు, వియపాక్షప్ప, ఎం. ఎస్. రాజలింగం, భగవంతరావు జి - గాడేగార్లు.

డిప్యూటీ మంత్రులు ఒకటి రెండు రోజులలో ప్రమాణస్వీకారం చేస్తారు అప్పుడే పోర్టుఫోలియోలు కేటాయించబడుతాయి.

శ్రీ బూర్గుల వివరణ

డిప్యూటీ మంత్రుల నియామకానికి గల కారణాలను ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు వివరిస్తూ, ప్రజలతో సన్నిహిత బాంధవ్యం ఏర్పరచుకోవడానికై తేనేమి, ప్రజల కష్టనిష్ఠురాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని కచ్చితంగా తొలగించడానికై తేనేమి డిప్యూటీమంత్రుల సహాయం అవసరమైనదని అన్నారు.

డిప్యూటీ మంత్రుల జాబితా తుది నిర్ణయం భారతప్రధాని పండిట్ నెహ్రూతో సంప్రతించిన మీదట జరిగింది.

డిప్యూటీ మంత్రులకు 750 రూపాయల జీతం, ఇంటి అలవెన్సు, 100 రూపాయలు కారు అలవెన్సు 250 రూపాయలు వుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. లోగడ మంత్రిగా వున్న శ్రీ శంకర్ దేవ్‌గారు డిప్యూటీమంత్రి పదవిని అంగీకరించడంలో చాల ప్రశంసనీయమైన సామరస్యం చూపారని అన్నారు. శ్రీ శంకర్ దేవ్ ముఖ్యమంత్రి క్రింద సంఘసేవ శాఖను నిర్వహిస్తారని శ్రీ శ్రీనివాసరావు ఎకోలీకర్ హోమ్ శాఖామంత్రి శ్రీ దిగంబర్ రావు బిందూకు తోడ్పడతారని తెలుస్తున్నది.

హైదరాబాద్ లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ బలం పెంపు

కొత్తగా ఒక స్వతంత్ర సభ్యుని చేరిక

సికిందరాబాద్, ఫిబ్రవరి 4—వరంగల్ జిల్లాలోని వెంపూరు నియోజకవర్గం నుంచి హైదరాబాద్ అసెంబ్లీకి ఎన్నికైన స్వతంత్ర సభ్యుడు శ్రీ కె. రామకృష్ణారావుగారికి అసోసియేట్ సభ్యత్వం యివ్వడానికి హైదరాబాద్ లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ నేడు అంగీకరించింది.

ఈ స్వతంత్ర సభ్యుని చేరికతో 174 సభ్యులు గల హైదరాబాద్ అసెంబ్లీలో స్పీకరును మినహాయించినా కాంగ్రెసు పార్టీ బలం 96 కు పెరుగుతుంది. ఛిన్‌చోలి నియోజకవర్గం నుంచి ఎన్నికైన కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. రామాచార్ గారు మరణించడంవల్ల ఏర్పడిన ఖాళీలో ఇంకా కొత్త సభ్యుని ఎన్నుకొనవలసుంది ఈ నియోజకవర్గంలో బై-ఎలక్షన్ ఫిబ్రవరి 22 వ తేదీన జరుపబడుతుంది.

కాంగ్రెస్ పార్టీ తొలి బలం 92 మాత్రమే. క్రిందటిసారి అసెంబ్లీసమావేశం జరిగినప్పుడు ముగ్గురు పెద్యూల్డు క్యాస్టు ఫెడరేషన్ సభ్యులు అసోసియేట్ సభ్యులుగా చేరడంతో అది 95 కు పెరిగింది.

కరీంనగర్ జిల్లా నియోజకవర్గంనుంచి ఎన్నికైన స్వతంత్రసభ్యుడు శ్రీ కొండల రెడ్డిగారు కాంగ్రెసులో అసోసియేట్ సభ్యత్వం కోసం ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ కె. వి. రంగారెడ్డి గారికి దరఖాస్తు పెట్టుకొన్నటు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈయన దరఖాస్తు ప్రస్తుతం పరిశీలించబడుతున్నది.

అసెంబ్లీలో ప్రవేశపెట్టబడివున్న బిల్లులను వచ్చే బడ్జెటు సమావేశంలో ఆమోదించడానికి కృషిచేయాలని పార్టీ నిశ్చయించింది.

నిరుద్యోగ నిర్మూలనకు ఆర్డినెన్సు

రాజ్ బహదూర్ గౌడ్ విజ్ఞప్తి

సికిందరాబాద్, ఫిబ్రవరి 2—హైదరాబాద్ స్టేట్‌లో కార్మికులను తొలగించడం, మిల్లులను మూసివెయ్యడం వంటి చర్యలను నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సును జారీ చెయ్యాలని నేటి ఉదయం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అఖిల హైదరాబాదు స్టేట్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి, కమ్యూనిస్టు శాసనసభ్యుడు అయిన డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ అన్నారు.

స్టేట్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రతరమవుతున్నదని, పట్టణ ప్రాంతంలో ప్రతి ఐదుగురు వర్కర్లలోను ఒక వర్కరు నిరుద్యోగిగావున్నాడని ఆయన వెల్లడించారు.

ఆర్డినెన్సును జారీ చెయ్యాలని అన్ని ట్రేడ్ యూనియనులు పట్టుబట్టాలని, హైదరాబాదు వదులు, నేత మిల్లులను ఇతర ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించాలని ఆయన అన్నారు.

నిజాం సంస్థాన భవితవ్య సమస్య

ఆంధ్ర, హైదరాబాదు పి. యస్. పి. ల సమష్టి సమావేశానికి సూచన

సికిందరాబాదు, ఫిబ్రవరి 4—రాష్ట్రాల పునర్నిర్మాణం, ముఖ్యంగా హైదరాబాదు సంస్థానవిచ్ఛిత్తిని చర్చించడానికి గాను ఆంధ్ర హైదరాబాదు ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యవర్గాల సమష్టి సమావేశం మార్చి నెల మధ్యలో జరగనున్నది.

వివాదాస్పదంగావున్న రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యను గురించి ఇరుగుపొరుగు రాష్ట్రాలలోవున్న రెండుపార్టీలు అనుసరించగల విధానాలపై సమన్వయాన్ని సాధించడానికిగాను ఈ సమావేశం జరగాలని హైదరాబాదు ప్రజా-సోషలిస్టు పార్టీ చెయిర్మన్ శ్రీ సి. మాధవరెడ్డిగారు సూచించారు.

రెండు పార్టీలు ఒకేవిధానాన్ని అనుసరించనప్పటికీ ఉభయ పార్టీలలోని వారిమధ్య అనవసరంగా విద్వేషాలు పెరగకుండా చూడ్డానికి తగుశ్రద్ధ చూపాలని శ్రీ మాధవరెడ్డిగారు ఆంధ్ర పార్టీకి లేఖ వ్రాసినారట.

ఈ సమష్టి సమావేశం బహుశా కర్నూలు లేక మహబూబ్ నగర్‌లో జరగవచ్చునని తెలుస్తున్నది కూడా.

బ్రిటిష్ మహారాణి ఎలిజబెత్ ఫిబ్రవరి 4 వ తేదీన న్యూసౌత్ వేల్స్ స్టేట్ పార్లమెంటును ప్రారంభోత్సవం జరిపింది ఇది 100 సంవత్సరాలుగావున్న శాసనసభ ఆస్ట్రేలియాలో బ్రిటిష్ రాజుగాని, మహారాణిగాని శాసనసభను ప్రారంభోత్సవం జరిపడం ఇదే మొదటిసారి.

ఆంధ్రకు 375 లక్షల అప్పు

కేంద్రాన్ని కోరడానికి ఢిల్లీకి ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారి ప్రయాణం

కర్నూలు, ఫిబ్రవరి 4—

1954 మార్చి 31 వ తేదీతో ఆఖరైన ఆరు నెలల బడ్జెటులో కలిగిన లోటును పూరించడానికి పంచవర్ష ప్రణాళిక క్రింద ఆంధ్రరాష్ట్రం నిర్వహించవలసిన కార్యక్రమంకోసం, కేంద్రప్రభుత్వంనుంచి 375 లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీ విశ్వనాథంగారు కోరనున్నారు.

శ్రీ విశ్వనాథంగారు నేడు ఉదయం సికిందరాబాద్ వెళ్ళారు. అక్కడి నుంచి ఢిల్లీకి విమానంలో బయలుదేరుతారు ఢిల్లీలో ఈయన కేంద్ర ఆర్థిక మంత్రితోను, తక్కిన మంత్రులతోను చర్చలు జరుపుతారు.

ఆంధ్ర ప్రభుత్వం రాబడికి, అవసరాలకు మధ్యనగల తేడాను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి 375 లక్షల అప్పు తీసుకోదలచిందని శ్రీ విశ్వనాథంగారు బడ్జెట్ ప్రసంగంలో తెలుపడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

పరిశ్రమల అభివృద్ధి

పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకి స్థాపనకు చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గం, ఇండియా ప్రభుత్వంల మధ్య చర్చలు మూడవరోజున కూడా కొనసాగాయి ఇండియా ప్రభుత్వం తరపున ఈ చర్చలలో నేడు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగార్లు పాల్గొన్నారు.

ఈ సమాలోచనలు సఫలీకృతం అయితే ప్రయివేట్ పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని ఉదారంగా మంజూరు చేయడానికి పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకి అను సంస్థ ఏర్పాటు చేయబడగలదని తెలుస్తున్నది.

విస్తరణ కార్యక్రమాలను అమలు జరుపుతున్న ప్రస్తుతి ప్రయివేట్ కంపెనీల వారికి, ప్రభుత్వ సహాయంతో కొత్తగా ప్రారంభింపబడే పారిశ్రామిక కంపెనీల వారికి ఆర్థిక సహాయం చేసే నిమిత్తం ఈ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకిని ప్రారంభించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

అమెరికా, ఇంగ్లాండు దేశాలకు చెందిన ఇన్వెస్టుమెంటు కంపెనీల వారుగాని, ఇతర వ్యక్తులుగాని భారత దేశంలోని పారిశ్రామిక కంపెనీలలో భాగస్వాములుగా చేరే ప్రసక్తిలేదని తెలుస్తున్నది. ఈ విషయమై దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తల అభిప్రాయాలను తెలుసుకొనే నిమిత్తం ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గంవారు బొంబాయి, మద్రాసు నగరాలను సందర్శిస్తారు.

(8 వ కాలం తరువాయి)

కులు అభిప్రాయపడుతున్నారు. ఇక్కడ ఈ ఎన్నికలు మార్చి 8 వ తేదీన ప్రారంభమై పన్నెండో తేదీన ముగియనున్నవి. అందుచేత ఈ ఎన్నికలలో నెగ్గే ఏ పార్టీ కూడా ఏప్రిల్ 15 వ తేదీలోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయజాలదని అందుచేత గవర్నర్ పాలన తప్పక పోవచ్చునని అన్నారు లేదా ఎన్నికలకు ముందు ఆ పక్షమో ప్రభుత్వం ఏర్పడవచ్చునని కూడా వీరు అంటున్నారు.

ఆంధ్ర ప్రభుత్వం ఆహార విధానం

మద్రాసు అధికారవర్గాలవారి అభిప్రాయాలు

మద్రాసు, జనవరి 4— మిగులు ధాన్యాన్ని సేకరించడానికి ఆంధ్రలో అవలంబించబడిన విధానం ఆశించినవిధంగా విజయవంతం కాలేదనే భావం అందరిలో కలదని, అయినా ఇటీవల కొత్తగా ప్రకటించబడిన లెవీ విధానం పట్ల అందరూ హర్షం తెలిపారని తెలుస్తున్నది.

ఆంధ్రనుంచి మద్రాసుకు జరిగే బియ్యం రవాణాను నిషేధించడంవల్లనూ, ఆంధ్రలోని నిల్వలను స్వీకరించడంలో ఆలస్యం జరగడంవల్లనూ ప్రస్తుతం మద్రాసులో బియ్యం ధర పెరిగిందని చెప్పబడుతున్నది. దీనికి కూడా ఆంధ్ర ప్రభుత్వాన్ని నిందించపనిలేదని అధికారవర్గాలవారు స్పష్టం చేశారు. వారు కొత్త విధానాన్ని అనుసరిస్తున్నారనీ, ప్రతి విషయం చక్కబడేవరకి సహజంగా కొంతకాలం పట్టుతుందనీ చెప్పబడింది.

గోధుమ ఎగుమతిపై ప్రతికూలాందోళన

బికనీర్‌లో 22 మంది అరెస్టు

బికనీరు, జనవరి 30— గోధుమ ఎగుమతిపట్ల ప్రతికూలంగా ఆందోళన కొనసాగించేందర్భంలో పాత్యు ప్రాంతంలో కలనిషేధాజ్ఞను ఉల్లంఘించిన 22 మంది వాలంటీర్లు నేడు అరెస్టు చేయబడ్డారు.

కమిషనర్, కలెక్టర్ కార్యాలయాలు గల పాత్యు ప్రాంతంలోనికి నిషేధాజ్ఞను ఉల్లంఘించి ప్రవేశించారనే నేరంమీద నేటి సాయంత్రం మరో 17 మంది అరెస్టు చేయబడ్డారు. పోలీసులు ప్రదర్శనకారులమధ్య ఇటీవల సంఘర్షణ జరిగింది. అందులో ముగ్గురు పోలీసులకు, అనేకమంది ప్రదర్శనకారులకు గాయాలు తగిలాయి. ఈ సంఘటన జరిగిన పిదప జనవరి 22 వ తేదీని నిషేధపుటుత్తరువు జారీచేయబడింది.

గోధుమ ఎగుమతిపట్ల ప్రతికూలంగా జరుగుతున్న ఆందోళనను బలపరిచే నిమిత్తం ఒకరు అమరణాంతపు ప్రాయోపవేశాన్ని పదిరోజుల క్రిందట ప్రారంభించారు. నేడు మరొకిద్దరు ఇందులో చేరారు.

హర్తాల్‌ను విరమించాలని ప్రజలను స్థానిక కాంగ్రెసు నాయకుడు విజ్ఞప్తి చేశాడు.

చరిత్ర ప్రస్తుత ఘట్టంలో ప్రజల అవశ్య కర్తవ్యం

కాంగ్రెసును బలపరచడం ఒక్కటేనని కేరళ ఎన్నికల సందర్భంలో శ్రీ నెహ్రూ ఉద్బోధ

తిరుచూర్, ఫిబ్రవరి 4—

భారతదేశ చరిత్ర ప్రస్తుత ఘట్టంలో కాంగ్రెసును బలపరచడం, కాంగ్రెసుద్వారా దేశాభ్యుదయంకోసం పాటుపడడం ఒక్కటే సరైన మార్గంగా తాను విశ్వసిస్తున్నానని నేడు కేరళలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

తెక్కన్‌కాడ్, చిత్తూర్, నెమ్మర, వడక్కంచేరీ, తిరుచూరులలో లక్షల కొలది ప్రజలు సమావేశమైన బహిరంగ సభలలో ప్రసంగిస్తూ, స్టేట్‌లో కాంగ్రెస్ నే తిరిగి అధికారంలోకి ఎన్నుకోవలసిందిగా శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

కోయంబత్తూరు నుంచి కారులో బైలుదేరి, విలంతిపలం దగ్గర కేరళ స్టేట్‌లో శ్రీ నెహ్రూ ప్రవేశించారు. సరిహద్దు వరకు మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆయనను అనుసరించారు కొచిన్ జంపరాలో కొంచెం సేపు విశ్రాంతి తీసుకొని సాయంత్రం 4 గంటలకు శ్రీ నెహ్రూ చిత్తూర్ చేరారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఏ జె జాన్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె పి. మాధవన్ నాయర్, ఇతర మంత్రులు, ప్రముఖులు శ్రీ నెహ్రూను స్వాగతం ఇచ్చారు కోయంబత్తూరునుంచి చిత్తూర్ వరకు గల 28 మైళ్ళ రోడ్డు పొడవునా వేలకొలది ప్రజలు చేరి కాంగ్రెస్ నినాదాలతో శ్రీ నెహ్రూను ఆనందపరిచారు దారి పొడవునా త్రివర్ణ పతాకలతో అలంకరించబడింది.

తిరుచూర్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కాంగ్రెసును ఎదిరించడానికి వివిధ వామపక్షాలు చేసుకొన్న ఒడంబడిక అవకాశవాదానికి తార్కాణమని శ్రీ నెహ్రూ విమర్శించారు.

"అనుభవం, వివేకంగల పెద్దలే అధ్యుదయ నిరోధకమైన పంథాను అవలంబిస్తూ కాంగ్రెసును, ప్రభుత్వాన్ని విమర్శించబూనుకోవడం నాకు చాల ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. కాంగ్రెసు, ప్రభుత్వము మంచివి కావనే అనుకొందాం. అయితే, ఏమిటిసి గొంతెత్తి తిట్టడం ద్వారాను, ఒడంబడికలు కుదుర్చుకోడం ద్వారాను వారు ఏమైనా చెయ్యగలరా?" అని శ్రీ నెహ్రూ అడిగారు.

కేరళ ఎన్నికలు తనకు కనువిప్పు కలిగించాయని శ్రీ నెహ్రూ అన్నారు. పరస్పర విరుద్ధమైన, వ్యతిరేకమైన ఆదర్శాలు, విధానాలుగల పార్టీలు కలవడం ఆశ్చర్యకరంగా వున్నదన్నారు. వాటికి ఒక పద్ధతి అంటూ లేదని, అవన్నీ బలహీనంగావున్నాయి కాబట్టి ఒడంబడిక ద్వారా బలపడాలని వుద్దేశించాయని అంటూ, తాముబలహీనంగా వున్నామనే నిస్పృహనుంచి తేరుకొనడానికి చేసుకొనే ఒడంబడికలు ఏ పార్టీకైనా నైతిక పతనం కలిగించగలవే గాని, బలాన్ని చేకూర్చజాలవని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

నిరాశా, నిస్పృహలకు లోనైన వారైవరు సమర్థులు, అయివుండరని, మనం బ్రిటిష్ ప్రభుత్వంలో పోరాడుతున్నప్పుడు ఎట్టి నిరాశా, నిస్పృహలకు లొంగిపోలేదని ఆయన అన్నారు. అటువంటి అవలక్షణాలు కేరళకుగాని, ఇండియాకుగాని ఉద్ధరించగలరా అని శ్రీ నెహ్రూ ప్రశ్నించారు. నేడు దేశాభివృద్ధిని సాధించడానికి నిపుణులైనవారు, ధైర్యవంతులు కావాలన్నారు.

నేడు ఆయుధబలంగాని, ధనబలంగాని లేకుండానే ఇండియా మాటకు ప్రపంచంలో విలువగలదని ఆయన అన్నారు ఇండియా విదేశ విధానాన్ని విమర్శిస్తున్న ప్రతిపక్షాల అవివేకాన్ని ఖండిస్తూ, విదేశాంగ విధానం అనుభవంతో కూడుకొన్నట్టిదని, ప్రతిపక్షాల న్యూలు పిల్లల డిబేట్లువల్ల లాభంలేదని శ్రీ నెహ్రూ అన్నారు. మన ప్రస్తుత విదేశాంగ విధానం స్థానంలో ప్రతిపక్షాలు సూచిస్తున్న విధానాలు పిచ్చితనమన్నారు.

మనది వెయ్యిసంవత్సరాల అనుభవం గల జాతి అని, మనం తప్పు చేసినా అది పెద్దతనం హోదాలోనే జరగాలని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. మనది గొప్ప ప్రతిష్ఠగల దేశం అని, మనకు గొప్ప ప్రతిష్ఠలకు అనుగుణంగానే మనం మెలగాలని ఆయన అన్నారు. మన దేశం హోదాకు భంగం కలిగించేవిధంగా మనం ప్రవర్తించ గూడదన్నారు.

కాంగ్రెసులో కొన్ని లోపాలు లేకపోలేదని చెపుతూ, అంతమాత్రం చేత దానిని విడిచి పెట్టడం శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు. మన దేశంలోని ప్రజలలో కొన్ని పొరపాట్లున్నా యని అనలు దేశంనుంచే పారిపోతామా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలలో లోపాలేగాక, గొప్పగుణాలు కూడ చాల వుండగలవన్నారు అలానే కాంగ్రెస్‌లో కొన్ని లోపాలు వున్నా, వాటిని మించిన సుగుణాలు కలవని, అది సాధించిన విజయాలు మహత్తరమైనట్టివని ఆయన అన్నారు. కాంగ్రెస్ సాధించవలసింది ఇంకా చాలగలదన్నారు.

మరో ఇరవై సంవత్సరాల తర్వాత ఏమి జరుగుతుందో తానిప్పుడే యీ చెప్పలేనని, కాని స్వాతంత్ర్య పోరాట సమయంలోను, స్వాతంత్ర్యం తరువాతను కూడ కాంగ్రెస్ మహాసంస్థ మనకు పుంకకం అనేది ఇండియా అదృష్టమని శ్రీ నెహ్రూ అన్నారు ఇండియా చరిత్రలో ఈ మధ్య ఏర్పడ్డ మహావిపత్తు సమయంలో కాంగ్రెసే లేకపోతే దేశం ఏమైపోయి వుండేదో తెలియదన్నారు. ఇండియాను విపత్తుల నుంచి రక్షించి, సంఘటిత పరిచి, అభ్యుదయపథంలోకి తీసుకువచ్చింది కాంగ్రెసే నన్నారు.

చిత్తూరులో మాట్లాడుతూ, చిన్న చిన్న అల్ప పక్షాలు కలిసి ఒక అతుకుల బొంతి పార్టీగా ఏర్పడి, ఆ బొంతను ఇండియాకు సమర్పించా లనుకొంటున్నాయని, వాటి సాహసానికి తాను విస్తుపోతున్నానని ఆయన అన్నారు. ఈ అతుకుల బొంతను ఇండియా ధరిస్తుందా అని ప్రశ్నించారు. అది అసాధ్యమన్నారు.

ప్రతి రెండు నెలలకు ఒక యుద్ధ ప్రమాదం చూపుతూ ఏర్పడుతున్న ఈ రోజులలో మనమంతా సమైక్యంగా వుండడం అవసరమని ఆయన అన్నారు స్థానికమైన సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వగూడదని, ప్రజలు ఉన్నత స్థాయిలో, ఉన్నత సమస్యలను గురించి ఆలోచించాలని ఆయన ఉద్బోధించారు.

వడక్కంచేరిలో మాట్లాడుతూ, దేశాన్ని సౌభాగ్యవంతంగాను, బలవత్తరంగాను చెయ్యాలంటే కాంగ్రెస్‌నే ప్రజలు బలపరచాలని శ్రీ నెహ్రూ అన్నారు. తాను ఈపర్యటనలో మలబారులోకి, తిరువాన్కూర్ - కొచిన్ (కేరళ) లోకి వస్తూ, పోతూ వుండడం జరుగుతున్నదని, తాను ఏ నిమిషంలో కేరళలో వున్నానో, మద్రాసు రాష్ట్రంలో వున్నానో తెలియడంలేదని, రాష్ట్ర పరిహద్దు తనకేమీ బాధించడం లేదని ఆయన అన్నారు. ఎన్నికలు గురించే తానిక్కడికి వచ్చానని అంటూ, ఈ ఎన్నికలు ముఖ్యమైనవే అయినా, ఇది చిన్న విషయమని, ఇంతకన్న ముఖ్యమైన, మహత్తరమైన పని, ఇండియా రిపబ్లిక్‌ను బలమైనదిగా చెయ్యడం, తనకు వున్నదని ఆయన అన్నారు. ప్రజలంతా కాంగ్రెసును బలపరచాలన్నారు.

కేరళ ఎన్నికలలో ప్రజా-సోషలిస్టుపార్టీ విధానం

డాక్టరు లోహియా వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 4—తిరువాన్కూర్ - కొచ్చిన్ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికలలో ప్రజా-సోషలిస్టు, రివల్యూషనరీ సోషలిస్టు, కేరళ సోషలిస్టు పార్టీల ప్రతినిధులు సంపూర్ణమైన విజయాన్ని సాధించగలరని, ఈ ఎన్నికల పర్యవసానం ఇదేనని ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ రామమనోహర్ లోహియా నేడిక్కడ తెలిపారు.

పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎట్టి షరతులను కోరకుండా సుస్థిరతకోసం ప్రజా-సోషలిస్టుపార్టీ కృషి చేస్తుందనీ, అయితే, తన ఆశయాలకు విరుద్ధంగా నడిచే పరిపాలనా విధానాన్ని తొలగించడానికి తప్పక ప్రయత్నిస్తుందనీ డాక్టర్ లోహియా చెప్పారు.

కాంగ్రెసు నాయకులు తాము గెలువగలమని చెప్పడానికి ఒక కారణ ముందనీ, అది ప్రపంచలో గల పెద్ద సంస్థలలో ఒకటైన కాథలిక్కు చర్చి మద్దతును కల్గివుండడమేనని డాక్టర్ లోహియా తెలిపారు.

కేరళ ఎన్నికలలో వామపక్షవాదులతో పార్టీ చేసుకొన్న పొత్తును గురించి చెబుతూ ఇట్టి పరిస్థితులలో వామపక్షవాదులే అధికారంనుంచి తొలగించబడినచో కాంగ్రెసుతో కలిసి తమపార్టీ ఎన్నికలలో పోటీ చేసి వుండేదని ఆయన అన్నారు.

జపాన్ వరిసాగు పద్ధతి

న్యూఢిల్లీ, జనవరి 31—కొంతమందికి ఎన్ని రకాలుగా సందేహాలున్నా జపాన్ వరిసాగు పద్ధతి ప్రతిచోటకూడా విజయవంతంగా అమలుపరచబడిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రులకు వ్రాసిన లేఖలో ఇండియా వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ తెలియజేశారు.

మధ్యప్రదేశ్‌లోని బాలఘాట్ జిల్లాలో ఈ పద్ధతిని ప్రయోగించడంవల్ల గణనీయమైన ఫలితాలు చేకూరాయని, ఎనిమిది అడుగుల ఎత్తువరకు వరి పెరిగినా పైగా యింకా పచ్చగా నవనవలాడుతూనే వుందని కేంద్ర వ్యవసాయ మంత్రి పేర్కొన్నారు.

జపాన్ వరిసాగు పద్ధతిద్వారా ఇండియాలో 1953-54 లో ... రాష్ట్ర 10 నుండి 35 బస్తాలవరకు వరి పండించబడిందని మంత్రి తెలిపారు.

15 లక్షల టన్నుల బియ్యం నిల్వ

ఆహారపదార్థాలపై పూర్తిగా కంట్రోల్స్ రద్దుకు అత్యవసరమట

నాగపూర్, ఫిబ్రవరి 4—ఆహార పదార్థాలపై కంట్రోల్స్ పూర్తిగా రద్దుచేసే లోగా పదిహేను లక్షలటన్నుల బియ్యాన్ని నిల్వ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని నేడు కేంద్ర ఆహారశాఖా మంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ అన్నారు.

మధ్యప్రదేశ్‌లో ధాన్య సేకరణను గురించి స్థానికాధికారులతోను, వర్తకులతోను ఆయన చర్చలు జరుపుతున్నారు.

ధరలు సబబుగావుంటే ఈ సంవత్సరం ఏడు లక్షల టన్నుల బియ్యం దిగుమతి చేయబడగలదని, ఇలా దిగుమతి చేయబడేది, మధ్యప్రదేశ్, ఒరిస్సా మైసూరులలో అదనంగా మిగిలేది కలిపితే లోటు రాష్ట్రాలకు సరఫరా చేయడానికి తగినంత నిల్వలను చేయవచ్చుననికూడా అన్నాడు.

మధ్యప్రదేశ్‌లో ఈ ఏడు ధాన్యసేకరణ సంతృప్తికరంగాలేదు ధాన్య సేకరణకు తగినంత ఎక్కువగా పడుకు నివ్వడం వ్యాపారులకే లాభకరమని, లేకపోతే ఇంకా ధరలు పడిపోవచ్చునని ప్రభుత్వం కావలసినంత ధాన్యం చేరినప్పుడు కంట్రోల్స్ పూర్తిగా రద్దుచేయబడగలవని కూడా మిస్టర్ కిద్వాయ్ అన్నాడు.

ఆదాయం పన్నులో అదనపు వాటాకు బెంగాల్ విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 3— ఆదాయం పన్ను, జనపనారపై సుంకంలో తమకు హెచ్చు వాటా కావాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పన్నుల దర్యాప్తు సంఘానికి అందజేసిన మెమొరాండంలో కోరినట్లు తెలుస్తున్నది. ఆయా రాష్ట్రాల నుంచి వస్తున్న ఆదాయం పన్నును బట్టి వివిధ రాష్ట్రాలమధ్య కేంద్రం వసూలు చేసే ఆదాయం పన్నులో వాటాలు నిర్ణయించే పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు కూడా. జనాభాను బట్టి వాటాలు నిర్ణయించాలని ఫైనాన్సు కమిషన్ చేసిన సూచనవల్ల పారిశ్రామికాభ్యుదయ కృషిని కాదనడం జరుగుతున్నదని కూడా వాదించారట. అంతేకాక, గత 5 సంవత్సరాలుగా తన బడ్జెట్టులో వస్తున్న లోటు దృష్ట్యా తమకు అదనపు ఆర్థిక సహాయం కావాలని కోరినారట కూడా.

బొంబాయి, ఫిబ్రవరి 3—సౌరాష్ట్రంలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలు హెచ్చుచేయడాన్ని గురించి పరిశీలించడానికిగాను కేంద్ర రహదార్ల శాఖ డిప్యూటీ మంత్రి రాజబహదూర్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 5—

అమ్మకం వస్తువు	రూ.	అ.	పై.
సవరం దిల్లరథర	57	2	0
పొత్తా బంగారం	86	8	0
మూసా బంగారం	85	0	0
వెండి వందతులాలు	161	8	0
వెండి తులం 1-3	1	10	0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు,	160	163.0.0
వేరుసెనగనూనె బజారు ధర —		
3% ఎఫ్.ఎఫ్.ఎ. ఆకీ	317	318.0.0
కొబ్బరినూనె గాలంలో 37½.-ఠాంక్		
రాజా ట్యాంక్		33.12.9
ఆశోక్స్ ట్యాంక్		34.4.9
ఎవరెస్ట్ ట్యాంక్		34.4.9
ఆముదం 500 వీసెలకూ		260.0.0
నెలమ్ లోటస్, స్టాక్ ట్యాంక్ (37½ పౌనుల, డబ్బాలో నరో		31.0.9
పంచదార (2 అంతక్)		
(బిటిష్ క్రిస్టల్)		83.3.9
జక్కర్ దీక్ షుగర్		
(223 పౌనుల బస్తా)	82.0.9	82.4.9

ఆకోవ మార్కెట్

ఆకోవ, ఫిబ్రవరి 5—

వేరుసెనగ పప్పు రెడీ 163.0.0, ఫిబ్రవరి రు. 155. 8.0; మార్చి 170.0.0; వేరుసెనగనూనె రెడీ రు. 15-0.6, ఫిబ్రవరి రు. 14.11.9; మార్చి 15-6.0. వేరుసెనగపింకి రెడీ రు. 215. మార్చి 219 ఏప్రిల్ 224 నత్తి వేరుసెనగ కాయ 6.11.6, కోయంబత్తూర్ 6.9.6

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 4—

నేటి ఓపెనింగ్	—	34.20
నేటి క్లోజింగ్	—	34.20

1954 ఫిబ్రవరి 6 శనివారం

విజయనామ సంవత్సర మాఘ బహుళ తదియ

తదియ రా॥ 4.59 గంటలవరకు పూర్వాభాద్ర రా॥ 10.23 గంటల వరకు శేష వర్జ్యం ఉ॥ 7.2 గంటలకు

తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పాలన

తప్పకపోవచ్చునట

ఢాకా, ఫిబ్రవరి 4—తూర్పు బెంగాలులో జనరల్ ఎన్నికలు మూడువారాలపాటు వాయిదా వేయబడడంవల్ల మార్చి 14 వ తేదీనుంచి కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకు గవర్నర్ పాలన తప్పకపోవచ్చునని ఇక్కడి రాజకీయ పరిశీలకులు

(మిగతా 3 వ కాలంలో)

ఆంధ్రదేశంలో అన్ని ప్రాంతాల యందును పెద్ద డిపోలు గలవు.



శ్రేష్ఠమైనది—గ్యారంటీ గలది

రోజా పుష్పం

మార్కు

అగ్గిపెట్టెలనే

కొనండి.

తయారు చేయువారు:

1. పోప్ దికింగ్ మాచ్ ఫ్యాక్టరి, కోయిల్‌పట్టి.
2. ది సౌత్ ఇండియా మాచ్ ఫ్యాక్టరీ, కోయిల్‌పట్టి.

అమంటే బిడ్డకు ఇష్టం

జే. బి. మంఘారాం

NOURISHING

నరిషింగ్ బిస్కట్లు



నరిషింగ్ బిస్కట్లతో బిడ్డకు దంతాలు మొలవనివ్వండి కరకరలాడే ఆబిస్కట్లు రుచి బిడ్డకు ఇష్టంగా ఉంటుంది. ఇంకా పుష్టిని ఇచ్చే విటమిన్లు ఆ బిస్కట్లలో చేర్చబడ్డాయి.

నాణ్యతలో మేలైనవి విటమిన్లలో పుష్కలమైనవి

జే బి మంఘారాం అండ్ కో, గ్వాలియర్

ఏజంట్లు: నేషనల్ ఏజన్సీస్, 1/94 రామస్వామి వీధి, మదరాసు.

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 16 సంచిక: 6
10 పేజీలు: వెల రెండణాలు
మద్రాసు: ఆదివారం
7-2-1954

SARASWATA NIKETANAM VETAPALEM

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807791

ఆంధ్రరాష్ట్రం—పొగాకుపంట

ఆంధ్రరాష్ట్రంలో పండే పంటలలో పొగాకు ముఖ్యమైనదే గాక ఇండియా మొత్తానికే అది బంగారు పంట. దీనికి సంబంధించిన సమస్యలపై చర్చకు పొగాకు ఉత్పత్తిదారుల రాష్ట్రీ మహాసభ 7 వ తేదీన గుంటూరులో జరుగుతున్నందున 'ఆంధ్రప్రభ' నేటి సంచికలో ప్రత్యేక వ్యాసాలను ప్రచురిస్తున్నది.

"లెవీ ధాన్యం ఇవ్వకుండా రైతులు గింజ అమ్ముకోరాదు"

జిల్లా కలెక్టర్లు నిర్ణయించిన తేదీలలో అప్పగింత పెట్టాలని గవర్నరు ఉత్తరువు

జర్మనీలో తాత్కాలిక ప్రభుత్వ సంస్థాపన: ప్రతిపాదన తిరస్కృతి

—మోలటాఫ్ సూచనపై డల్లెస్ తీవ్ర విమర్శ

బెర్లిన్, ఫిబ్రవరి 5—

మొత్తం జర్మనీలో తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకు సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మోలటాఫ్ సూచించిన ప్రణాళిక సోవియెట్ కూటమి ప్రాబల్యాన్ని రైన్ నదీతీరంవరకు వ్యాప్తం చెయ్యగలటంటూ అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు తిరస్కరించాడు.

నేటి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశంలో మిస్టర్ డల్లెస్ ఇలా అన్నాడు:—

"తూర్పు జర్మనీలో నిర్నిబంధమైన ఎన్నికలు జరిగితే, అక్కడి 1,80,00,000 మంది ప్రజలు ప్రస్తుతం తమపై విధింపబడివున్న ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీతో తిరస్కరించగలరని ముష్యూర్ మోలటాఫ్‌కు తెలుసు కనక నే నిర్నిబంధమైన ఎన్నికలు జరపడానికి పాశ్చాత్య రాజ్యాలు చేసిన ప్రతిపాదనను ఆయన తిరస్కరించాడు. ఈ పరిపాటిని సాధారణంగానే 'నేను సోవియెట్ కూటమి' అధికారం రైన్ నదీతీరం వరకు వ్యాపింపగల కొత్త ప్రణాళికను సూచించాడు.

ప్రస్తుతం అధికారంలోవున్న తూర్పు పశ్చిమ జర్మన్ ప్రభుత్వాలను మొత్తం మీద జర్మనీకి ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, తద్వారా మొత్తం జర్మనీలో ఎన్నికలకు మార్గం నిర్ణయించాలని ముష్యూర్ మోలటాఫ్ నిన్న సూచించాడు.

"సోవియెట్ యూనియన్ అధికారంలో పెట్టిన తూర్పు జర్మన్ ప్రభుత్వం చెక్కు చెదరకుండా వుండడమే మోలటాఫ్ ప్రతిపాదనలోని లక్ష్యం. సోవియెట్ టాంకులు, సైన్యాలు లేకుంటే గత జూన్‌లో జరిగిన కార్మికుల తిరుగుబాటులోనే ఆ ప్రభుత్వం మాయమై వుండేది.

"తూర్పు జర్మనీ ప్రభుత్వం జరిపించే ఎన్నికల విధానాన్ని గురించి కూడా ఊహించవచ్చు. జరిమానాల విధింపు, పేనల భయం బెదరింపులతోనే అక్కడ వోట్ల సంపాదన. ఎన్నికలలోనైనా మాత్రమే ప్రకటించబడే అభ్యర్థులకే తూర్పు జర్మని ప్రజలు వోటు వెయ్యాలి. తూర్పు జర్మనీలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగకుండా రష్యా ప్రాబల్యాన్ని నిలుపుకోవడమే ముష్యూర్ మోలటాఫ్ లక్ష్యం 'తన ప్రతిపాదన ఆమోదించబడవచ్చునన్న విశ్వాసంతో నే ఆయన దానిని సూచించలేదు'"

సోవియెట్, పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనల మధ్య ఏ విధంగా సమన్వయం కుదురుతుందో బోధపడడంలేదని ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిడా అన్నాడు.

అంటున్నారు కాని, రాజకీయంగా సాధారణంగా అంతటితో నిర్ణయాలు వుండవు.

అగ్రరాజ్య పంచకం సభపై చర్చ

సోమవారంనాడు ప్రత్యేక సమావేశం

బెర్లిన్, ఫిబ్రవరి 6—ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గించడానికి ద్వారాలను గురించి, చైనాతో సహా అగ్రరాజ్య పంచకం సమావేశాన్ని గురించి చర్చించడానికి అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రులు సోమవారంనాడు ప్రత్యేక సమావేశం జరుపుతున్నారు.

మోలటాఫ్ ఎజెండాలోని మొదటి అంశంయిదే. ఈ సమావేశంలో మామూలు సమావేశాలలోవలె నూరు మంది ప్రతినిధులు గాక, ప్రతి విదేశాంగ మంత్రి అయిదుగురు సలహాదారులతో మాత్రమే సమావేశానికి రావాలని నిర్ణయించబడిందని ఒక సోవియెట్ ప్రతినిధి అన్నాడు.

డల్లెస్‌కు మోలటాఫ్ గ్రంథ బహూకరణ

అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్‌కు, 1939 నాటి అంతర్జాతీయ పరిస్థితిని గురించి పూర్తిగా తెలుసుకొనగోరే వారు చదవడానికి సోవియెట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ మోలటాఫ్ "ఫాల్సిఫయర్స్ ఆఫ్ హిస్టరీ" అనే 64 పేజీల పుస్తకం నూరు కాపీలను అర్పించాడు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కారణాలను, యుద్ధ కాలంలో మిత్రరాజ్య విభేదాలను వివరించే యీ పుస్తకం 1948 లో మాస్కోనుంచి ప్రకటించబడింది.

అసహాయ శూరుడు

బెర్లిన్, ఫిబ్రవరి 5—సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మోలటాఫ్ తూర్పు బెర్లిన్‌లోని సోవియెట్ రాయబారి కార్యాలయంలో ముగ్గురు పాశ్చాత్య విదేశాంగ మంత్రులను రష్యన్ సంగీత నృత్య కళా ప్రదర్శనకు ఆహ్వానించిన సందర్భంలో డల్లెస్ పత్నిమణికి తను సమావేశం గదిని చూపిస్తూ "మీ ఆయన ఇక్కడే నన్ను అనేక విధాల యిబ్బందిలో పెడుతూ వుంటాడు" అని నవ్వుతూ అన్నాడు.

ఆమె "మీ రు మాత్రం తక్కువా" అంది.

'అయితే వారు ముగ్గురు. నేను ఒక్కణ్ణి గదా' అని మోలటాఫ్ అన్నాడు.

'నేను అధ్యక్షుణ్ణయినపుడు ఒక్క మాటకూడా మోలటాఫ్ అవకాశమీయడంలేదు' అని మిస్టర్ డల్లెస్ యింతలో అందుకున్నాడు.

ఈ సంభాషణ జరిపిన వారికి వెనుకవున్నవారు కులాసాగా నవ్వారు.

లండన్‌లోని సోవియెట్ రాయబారి ముష్యూర్ గ్రోమికో ఒక బ్రిటిష్ ప్రతినిధి పత్నితో చాలాసేపు మాట్లాడాడు.

"అంతా చెప్పిందే చేయంత చెప్తవారు కాదు మంచివారే" అంది ఆయన ఆ తర్వాత గొప్ప ప్రదర్శన చూసిరాలి అనుమని ముగ్గురు విదేశాంగ మంత్రులు అభినందించగా "ఆ ఖర్చే! ఎవరేదో ఎదురుచూస్తున్నారనిమాకు విరోధాన్ని అనుమా పరుతూ చాలా అనే నాకు సంతోషం" అని మోలటాఫ్ అన్నాడు.

రష్యా విధానంలోని అంతర్యం

మోలటాఫ్ వివరణ

('ఆంధ్రప్రభ' ప్రత్యేక విలేకరి)

లండన్, ఫిబ్రవరి 5—సోవియెట్ వైఖరికి కారణమైన ప్రధాన విధానాన్ని ముష్యూర్ మోలటాఫ్ నిన్న వివరించాడు. సోవియెట్ ప్రణాళిక ప్రతిభావంతమైనదే కావచ్చు కాని అది ఆమోదించబడదు.

ఎన్నికలకుపూర్వం తూర్పు, పశ్చిమ జర్మనీలపార్లమెంటులు మొత్తం జర్మనీకి ఒక ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి, ఆ తరువాత సైన్యాలు ఉపసంహరించబడాలి, ఎన్నికలు పూర్తయిన తర్వాత అంతర్గత జర్మనీ ప్రభుత్వం పాశ్చాత్యరాజ్యాలతో ఎట్టిసైనిక ఒడంబడికలు చేసుకోరాదని, మోలటాఫ్ పథకం సూచిస్తుంది.

ఆ కనుక సైన్యాలు ఉపసంహరించబడితే దగ్గరలో రష్యన్ సైన్యంవుంటుంది, అదినే భయంతో జర్మన్ ప్రజలు వోటు వేస్తారని రిపోర్టు అభిప్రాయపడుతున్నది. ఎప్పటిపాశ్చాత్య రాజ్యాలు మోలటాఫ్ ప్రతిపాదనను తోసివేశాయి. ఈ పరిస్థితిలో సవరించబడవచ్చునని మోలటాఫ్ యిదివరకు.

కల్లందగ్గర ధర మొదటి రకానికి రు 9-14-6 లు, రెండవ రకానికి రు 9-6-3 లు నిర్ణయం

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, ఫిబ్రవరి 6—

లెవీ ధాన్యాన్ని చెల్లించవలసిన రైతులు, కుప్పలు కొట్టిన తర్వాత గవర్నమెంటుకు ఇవ్వవలసిన కోటా ధాన్యం అప్పగింత పెట్టకుండా, తమవద్దనున్న వడ్లనుగాని, బియ్యాన్నిగాని అమ్ముకొనరాదని నిషేధిస్తూ ఆంధ్ర గవర్నరు నేడు ఉత్తరువులు జారీ చేశాడు

ఆయా జిల్లాల కలెక్టర్లు నిర్ణయించిన తేదీలనాటికి లేదా ఆలోగా గాని లెవీ కోటాలను రైతులు అప్పగింత పెట్టవలసి వుంటుంది.

తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, అప్పగింత పెట్టాలి వీటికి ధరలు పైన చెప్పిన గుంటూరు, కృష్ణా నెల్లూరుజిల్లాలలోని కింది రేటులలో ఇస్తారు.

తాలూకాలలో పది ఎకరాలు, అంతకు మించిన భూవసతికల రైతులు ప్రతిఏకరా మాగాణికి రెండు బస్తాల చొప్పున లెవీ ధాన్యాన్ని నిర్బంధంగా ఇవ్వాలని ఆదేశిస్తూ ఆంధ్ర గవర్నరు నేడు అసాధారణ గెజెట్‌లో ఈ ఉత్తరువులు జారీచేశారు:—

తూర్పు గోదావరిజిల్లాలో కాకినాడ, అమలాపురం, రాజోలు, కొత్తపేట రామచంద్రపురం తాలూకాలు

పశ్చిమ గోదావరి జిల్లాలో తణుకు, భీమవరం, నరసాపురం తాలూకాలు, కొవ్వూరు తాలూకాలోని 12 గ్రామాలు, ఏలూరు తాలూకాలోని 59 గ్రామాలు, తాడేపల్లిగూడెం తాలూకాలోని 92 గ్రామాలు.

గుంటూరు జిల్లాలోని తెనాలి, రేపల్లె తాలూకాలు, బాపట్ల తాలూకాలోని బాపట్ల, పొన్నూరు, యాజలి ఫిర్కాలు, మరి 65 గ్రామాలలోను, ఒంగోలు తాలూకాలోని ఒక గ్రామంలోను.

కృష్ణాజిల్లాలో గుడివాడ, బందరు, కైకలూరు, దివి తాలూకాలు, దక్షిణ కైకలూరులో దక్షిణ ద్వీపునవున్న విజయవాడ, గన్నవరం తాలూకాలోని అన్ని గ్రామాలు.

నెల్లూరు జిల్లాలో నెల్లూరు, కోవూరు, కావలి, గూడూరు, ఆత్మకూరు తాలూకాలు, ఉదయగిరి తాలూకాలో 5 గ్రామాలు, కనిగిరి తాలూకాలో 6 గ్రామాలు, సూళ్లూరుపేట తాలూకాలోని 40 గ్రామాలలోను.

ఈ ప్రాంతాలలో కొత్తల రిమిషన్ ఇవ్వబడిన ప్రాంతాలకు లెవీ ఈ ఉత్తరువు వర్తించవు

ధాన్యం ధరలు

సంచీ లేకుండా కళ్ళం దగ్గర ధరలను కూడా ఈ ఉత్తరువులలో నిర్ణయించడం జరిగింది. అవి ఇలా వున్నవి:—

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలలో ధాన్య సేకరణ ధర మొదటి రకానికి రు. 9-14-6 నెల్లూరుజిల్లాలో రు 10-3-9

ఈ అయిదు జిల్లాలలోను రెండవరకం ధర రు 9-6-3

ప్రభుత్వానికి ఇచ్చే ధాన్యం మంచి రకంగా వుండి, బాగా ఎండిన వడ్లనే ఇవ్వాలి. మట్టి, చెత్త, తప్ప, తాలు వగైరాలు నూటికి ఒక వంతు వుంటే ఇబ్బంది లేదు

ఈ ఉత్తరువులో ఇంకా ఇలా వుంది:

(1) పైన పేర్కొన్న ప్రాంతాలలో పది ఎకరాలు, అంతకు పైన భూవసతి కలవారు, (2) కాలు దాన్నకూడా పైననిర్ణయించిన ధరలకు, జిల్లా కలెక్టరు, లేదా ఆయనచే నియమింపబడిన ఏజెంటుకుగాని లెవీ విధానాన్ని అప్పగింత పెట్టాలి. (ఈ ఏజెంట్ల పేర్లను జిల్లా గెజెట్లలో ప్రకటిస్తారు)

జాయింటు కుటుంబాలను ఒకే యూనిట్‌గా పరిగణిస్తారు.

లెవీ రేట్ల ప్రకారం ధాన్యాన్ని సేకరించడంలో అవసరమైనప్పుడు తగిన తగ్గింపులు చేయడానికి జిల్లా కలెక్టర్లకు లేదా వారిచే నియమింపబడగల ఏజెంట్లకు విచక్షణాధికారం వుంటుంది.

లెవీ చెల్లింపవలసినవారు తమ పంటలను మొదట గానే అమ్ముకొనకూడదు; ఎవ్వరూ కొనకూడదు. అయితే, తగు అధికారి పర్మిటుపొంది అమ్ముకొనవచ్చు. ఈ అనుమతి పొందడానికిగాను మిగులు ధాన్యాన్ని మాత్రమే జరిగిన 15 రోజులలో అప్పగింత పెట్టగలను వే గ్యారంటీని ఇవ్వవలసి వుంటుంది

ఇలా అప్పగింత పెట్టవలసిన ధాన్యాన్ని ఆయా గ్రామాలలో కాని, ఏజెంటుల గిడ్డంగులవద్దగాని నిర్ణీతమైన తేదీలలో

ఆనాడు తొలగించబడని అక్రమ నిల్వలు ఆ ఏజెంటు వద్ద వున్నా, ఎవ్వరూ లేకపోయినా ఇప్పుడు సొమ్ములు యిచ్చి వాటిని బస్తాలు కొట్టించి లోపల ప్రవేశించవచ్చు.

అవసరమని తోచినప్పుడు జిల్లా కలెక్టరు లేదా ఆయన ఆమోదంపొందిన అధికారి జిల్లా గెజెట్‌లో నోటిఫికేషన్ చేసి ఆయా వ్యక్తులనుంచి అవసరమని తోచినప్పుడు నిల్వ వరకును గురించి స్టేట్‌మెంట్‌ను తెప్పించుకొనవచ్చు.

నిర్ణీతమైన తేదీలోగా నిర్ణీతమైన లెవీ ధాన్యాన్ని అప్పగింత పెట్టబడనప్పుడు, అందుకు సంబంధించి పొందవలసిన శిక్షతో సంబంధం లేకుండానే అసిస్టెంటు తాలూకా సప్లయి ఆఫీసరు హోదాకు తగని రివెన్యూ అధికారి, ధాన్యం నిల్వవున్న చోటికి వెళ్ళి పరిమితకు ఏజెంటుకు స్వాధీనపరచి నిర్ణీతమైన ధరకంటె తక్కువ రేటు ఆ రైతుకు చెల్లించాలని ఆదేశించవచ్చు

ఈ ఉత్తరువులోని ఈ ఉత్తరువులను ధిక్కరించిందుకు గాను ఎవ్వరిమీద జిల్లా కలెక్టరు ప్రాసిక్యూషన్ ఆమోదం లేకుండా ప్రాసిక్యూషన్ వ్యవహారాలు జరపకూడదు

ఈ ఉత్తరువులను ధిక్కరించిన వారి కేసును కోర్టువారు విచారిస్తున్నప్పుడు, శిక్షతో సంబంధం లేకుండానే అందుకు సంబంధించిన సరుకును, బండ్లను, ప్యాకేజీలను ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని ఈ ఉత్తరువులు చేయవచ్చు

(గ్రామానికి చుట్టుపట్ల మూడు మైళ్ళలోపున్న తోట వర్తకుల గిడ్డంగులకు అప్పగింతపెట్టిన ధాన్యానికి పైన పేర్కొన్న రేట్లు చెల్లిస్తారు అంతకు మించిన దూరంలో మిల్లు లేదా, డిపో వున్నప్పుడు కాల్వలమీద అయితే మనుగుకు నాలుగున్నర పైసలు, ఇతర త్రా అయిదు పైసలు చొప్పున రవాణా చార్జీలకు తగ్గింపులు జరుగుతవి.

నిర్ణీతమైన తేదీకి లెవీధాన్యం ఇవ్వని రైతులకు మనుగుకు అణాల చొప్పున తగ్గించి ఇస్తారు.

మొదటి రకంలో నూటికి 30 వంతులకు మించి రెండవ రకాన్ని కలిపినప్పుడు మొత్తం ధాన్యాన్ని రెండవ రకంగా పరిగణిస్తారు.

కర్నూలులో సర్వోదయ ప్రదర్శనం

కర్నూలు, ఫిబ్రవరి 6—అఖిలభారత గ్రామోద్యోగ బోర్డువారు కర్నూలు పట్టణం హిందీప్రచార సంఘం ఆవరణలో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 12 వరకు సర్వోదయ ప్రదర్శనను, బాపూజీ వర్ధంతిని జరుపుతున్నారు. ప్రతిదినం ప్రార్థనలు, నూలు వడకడం జరుగుతున్నాయి.

వాషింగ్టన్, ఫిబ్రవరి 5—భారత వైమానికదళం ఖరీదు చేసిన రెండు పెద్దరకపు రవాణా విమానాలు జనవరి 29 వ తేదీన ఇండియాకు బయలుదేరినవని నేడు ఇక్కడ ప్రకటించబడింది.

ఈ ఏడాది ఆంధ్ర బడ్జెట్టు

మార్చి 9 వ తేదీన అసెంబ్లీలో ప్రతిపాదన

కర్నూలు, ఫిబ్రవరి 6—1954-1955 ఆంధ్ర రాష్ట్రం బడ్జెటు మార్చి 9 వ తేదీన ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథం గారు అసెంబ్లీలో ప్రతిపాదిస్తారు. మార్చి 9 నుంచి 11 వ తేదీవరకు దీనిపై సాధారణ చర్చ జరుగుతుంది. మార్చి 15 నుంచి 20 వరకు బడ్జెటులపై వోటు జరుగుతుంది బడ్జెటులకు కోతి తీర్మానాలు మార్చి 12 వ తేదీ సాయంకాలం 5 గంటలలోగా అందాలని స్పీకరు ఆదేశించారు. అసెంబ్లీ సమావేశ కార్యక్రమాన్ని బట్టి తెలుస్తున్నది. బడ్జెటు సమావేశాలు ప్రతిరోజు ఉదయం 8-30 నుంచి 1-30 గంటల వరకు జరుగుతవి

1953-54 సప్లిమెంటరీ డిమాండులను మార్చి 18 వ తేదీన ఆర్థిక మంత్రి ప్రతిపాదిస్తారు. 22 వ తేదీన చర్చ జరిగి 25 వ తేదీన వీటిపై వోటింగ్ జరుగుతుంది

1954-55 బడ్జెటు 1953-54 సప్లిమెంటరీ బడ్జెటు అప్రాప్రియేషన్ బిల్లులు మార్చి 27 వ తేదీన ప్రకటించబడి వాటిపై చర్చ, వోటింగ్ కూడా 29 వ తేదీతో పూర్తి కాగలదు

గవర్నర్ శ్రీ త్రివేది

ఫిబ్రవరి 27 న ఢిల్లీ పయనం

కర్నూలు, ఫిబ్రవరి 6—మార్చి 1, 2 తేదీలలో ఢిల్లీలో జరుగబోయే గవర్నర్లు, రాజ ప్రముఖుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఆంధ్ర గవర్నరు శ్రీ సి యం త్రివేది గారు ఫిబ్రవరి 27 వ తేదీన కర్నూలు నుంచి బయలుదేరి ఢిల్లీ వెళతారు

ఈ సమావేశం అనంతరం ఆయన పంజాబ్‌లోవున్న తమ జన్మస్థలానికి వెళతారు. అక్కడనుంచి ఆంధ్ర గవర్నరు శ్రీ సి. యం. త్రివేది గారు మార్చి మధ్యలో ఆంధ్ర రాజధానికి తిరిగి వస్తారు.

ఇటీవల అమెరికాకు స్పెయిన్ ఇచ్చిన విమానాశ్రయాలను రేపు అవసరం వస్తే వాడుకొనడానికి వీలుండదని అమెరికా ప్రభుత్వం వైమానిక శాఖా మంత్రి హెరాల్డ్ టాల్ బాట్ అన్నాడు.

పాక్-అమెరికాల సైనిక ఒడంబడికపై ఇష్టాగోష్ఠి

పండిట్ జవాహర్‌లాల్‌తో జరపడానికి పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ ఆలి సిద్ధమేనట

కలకత్తా, ఫిబ్రవరి 5—

పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ నేడు ఢాకాకు వెళ్ళే మార్గమధ్యంలో యిక్కడ దిగినప్పుడు విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ పాకిస్తానుకు అమెరికా చెయ్యనున్న సైనిక సహాయం గురించి ప్రధాని నెహ్రూతో ఇష్టాగోష్ఠిగా చర్చించడానికి తాను సిద్ధమేనని వక్కాణించాడు

అయితే తాను ప్రధాని నెహ్రూతో సమావేశం పంపినప్పుడు పరిశీలించవలసిన ఎజెండాలో ఇదొక అంశంగా మాత్రం వుండరాదని కూడా ఆయన అన్నాడు

ప్రధాని నెహ్రూతో ఏర్పాటు కాగల సమావేశానికి తాను నేరుగా తేదీని సూచించలేదని, ప్రధాని నెహ్రూ తాను నిన్న రాసిన ఉత్తరాలు బహిరంగ ప్రకటనలు, తేదీని సూచించే బాధ్యతను తాను ప్రధాని నెహ్రూకే వదిలిపెట్టానని ఆయన అన్నాడు.

ఒక ప్రశ్నకు పాక్ ప్రధాని సమాధానం చెబుతూ, అమెరికా పాకిస్తానుకు చెయ్యనున్న సైనిక సహాయం గురించి ప్రధాని నెహ్రూతో అధికారికంగా చర్చించే అవకాశం లేదని, అయితే ఇండియాపై కాని, మరొక దేశంపై కాని దాడి చేయడానికి కాదని తలంపు పాకిస్తానుకు లేదనే విషయాన్ని పండిట్ నెహ్రూకు తాము నచ్చచెప్పగలనని తాను విశ్వసిస్తున్నట్టు తెలిపాడు.

పండిట్ నెహ్రూ కోరితే ఇందుకు సంబంధించిన అన్ని వివరాలను తాను వివరించగలనని కూడా ఆయన అన్నాడు.

ఆయన తిరిగి అనేక లేనటువంటి ఇస్తున్నట్టు ఆయుధ సహాయం ఒప్పందం గురించి తాము ఇంతకు మునుపు ప్రకటించినప్పటికీ తాను సంతోషించదలచినట్లు పాక్ ప్రధాని అన్నాడు

ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ, అమెరికా సైనిక సహాయం గురించి మాట్లాడుతుంటే ఇండియా కాని, లేదా "నేషనల్ హెరాల్డ్" రాసిన దానిని బట్టి తాను మిగిలిన సమాచారాలు, వారి పత్రికలు వాటిని ప్రతిబింబించిన కాని తాను భావిస్తున్నానని ఆయన తెలిపాడు

త్వరలో జరుగనున్న ఆగ్నేయాసియా ప్రధానుల సమావేశంలో ఎటువంటి నిర్ణయాలు జరుగుతవని, అది సిలోను ప్రధాని సమావేశం పంపిదని మిస్టర్ మహమ్మదాలి అన్నాడు

తూర్పు బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను గురించి పాకిస్తాన్ ప్రధాని ప్రస్తావిస్తూ అసెంబ్లీ గడువు తీరిపోయినప్పటినుంచి తిరిగి ఎన్నికల ఫలితాలు తెలిసి, కొత్త ప్రభుత్వం యేర్పడేవరకు గవర్నర్ పరిపాలన అనివార్యమౌతుందనిఅన్నాడు. ఎన్నికల సందర్భంలో రాజకీయ ఖైదీలను విడుదల చేసే ప్రసక్తి లేదని కూడా ఆయన అన్నాడు

ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్‌పై యిప్పటికి వున్న కొన్ని పాటి నిర్బంధాలను కూడా తొలగించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన వివరించాడు.

నజీబ్ ప్రకటనపట్ల విస్మయం

పాకిస్తాన్‌కు అమెరికా చెయ్యనున్న సైనిక సహాయం గురించి ఈజిప్టు ప్రెసిడెంట్ జనరల్ నజీబ్ చేసిన ఒక ప్రకటన తనకు విస్మయం కలిగించిందని మిస్టర్ మహమ్మదాలీ అన్నాడు

"ఈ ప్రకటన అసలు పాఠాన్ని పరిశీలించి పంపవలసిందిగా కైరోలోని పాకిస్తాన్ రాయబారిని తాను కోరానని, ఏమైనా ఈ ప్రకటన మూలంగా ప్రస్తుతం పాకిస్తాన్-అమెరికాల మధ్య జరుగుతున్న సంప్రదింపులపట్ల జనరల్ నజీబ్ వ్యతిరేకంగా అభిప్రాయపడుతున్నారని ఆయన అన్నాడు.

జనరల్ నజీబ్ ఆ ప్రకటన చేసివుండడని తాను భావిస్తున్నానని, ఒకవేళ

"కాశ్మీర్ సమస్యతో సంబంధం లేదు"

ఇండియాలోని పాకిస్తాన్ హైకమిషనర్ రాజా గజన్ఫర్ ఆలీఖాన్ నేడు కరాచీనుంచి బొంబాయికి చేరుకోగానే విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, పాకిస్తానుకు అమెరికా చెయ్యనున్న సైనిక సహాయానికి, కాశ్మీర్ సమస్యతో సంబంధం లేదని అన్నాడు.

దేశ విభజన తర్వాత యేర్పడ్డ వివాదాలను పరిష్కరించాలని పాకిస్తాన్ ప్రధాని చాలా తాపత్రయ పడుతున్నాడని, కాశ్మీర్ సమస్యను గురించి, శరణార్థుల ఆస్తి పాస్తుల సమస్యను గురించి, ఇతర వివాదాలను గురించి పాక్ ప్రధాని నిన్న పండిట్ నెహ్రూకు మూడు లేఖలు వ్రాశాడని కూడా ఆయన అన్నాడు

పాకిస్తాన్ విదేశాంగమంత్రి మిస్టర్ జఫ్రుల్లాఖాన్ నేడు కరాచీలో ఒక పత్రికా విలేకరితో మాట్లాడుతూ, కొలంబోలో జరిగే ఆసియా దేశాల ప్రధానుల సభలో సైనిక ఒడంబడికలను గురించి చర్చించే ప్రశ్న లేదని అన్నాడు

ఇండియాలో ఇన్‌ఫ్లేషన్ నివారణకు అద్భుత కృషి

—బ్రిటిష్ కోశాంగ మంత్రి ప్రశంస

లండన్, ఫిబ్రవరి 4—

ఇండియా ఇన్‌ఫ్లేషన్‌ను సమర్థంగా అరికట్టి క్లిష్టపరిస్థితిని గడిచి గట్టెక్కిందని బ్రిటిష్ కోశాంగ శాఖామంత్రి మిస్టర్ ఆర్. ఏ. బట్లర్ నేడు కామన్సు సభలో పేర్కొన్నాడు.

ఇటీవల సిడ్నీలో జరిగిన కామన్‌వెల్త్ ఆర్థికమంత్రులసమావేశంపై కామన్సులో నేడు చర్చను ప్రారంభిస్తూ, కామన్‌వెల్త్ దేశాలు తమ బాకీల చెల్లింపు సమస్యలను పరిష్కరించుకొనడంలో ప్రదర్శించిన చాకచక్యాన్ని మిస్టర్ బట్లర్ శ్లాఘించాడు.

ఇండియాను గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నాడు.

"అంతరంగిక ఆర్థిక పరిస్థితిని చక్కబరచుకోడానికి ఇండియా అతి కఠినమైన చర్యలను తీసుకొన్నది. అది ఇన్‌ఫ్లేషన్‌ను సమర్థంగా అరికట్టింది, అందుచేతనే అది నేడు అభివృద్ధి కార్యక్రమాలకు సముచితమైన రిజర్వు నిల్వలను వినియోగించుకొంటున్నది అది ఆర్థిక క్లిష్టపరిస్థితిని గడిచి గట్టెక్కిందనడానికి అనేక ప్రబల నిదర్శనాలు కనిపిస్తున్నవి

"నేను ఇటీవల ఇండియాకు వెళ్ళినప్పుడు అక్కడ పంచవర్ష ప్రణాళిక అమలు జరపబడుతున్న విధానాలను కొంతవరకు పరిశీలించి, అత్యంత సమర్థుడైన ఇండియా ఆర్థిక మంత్రితో వాటిని గురించి చర్చించాను."

ఇండియా పంచవర్ష ప్రణాళిక కను సమర్థంగా అమలు జరపబడుతున్నదని కామన్‌వెల్త్ వ్యవహారాలశాఖ ఉపమంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ చర్చ సందర్భంలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశాడు.

అమెరికాలో వర్తకమాంద్యం

అమెరికాలో వర్తకమాంద్యం ప్రారంభమైన లక్షణాలు స్పష్టంగా కానవస్తున్నవని మిస్టర్ బట్లర్ విశదం చేశాడు

ఈ విషయమై తాజాపరిస్థితిని గురించి కామన్‌వెల్త్ ఆర్థికసమావేశంలో తాము

(మిగతా 8 వ కాలంలో)

ఇండియాలో కాశ్మీర్ చేరిక

రాజ్యాంగ పరిషత్తు చర్యలలో సభ్యుల సమర్థన

జమ్ము, ఫిబ్రవరి 5—కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు నేడు సమావేశమై ప్రాతినిధ్య ఖాళాలు, ... నిర్ణయాల ...... [illegible]

ఈ వ్యాసాలు ...... [illegible]

ఇ దినాలలో కాశ్మీర్ ...... [illegible]

...... [illegible]

శ్రీ రామప్యారా సరాఫ్ నిన్నటి రోజు ...... కాశ్మీర్‌లో ...... [illegible]

డిప్యూటీ మంత్రులు ...... మిస్టర్ గులాం ...... మాట్లాడారు.

పెప్సూలో పంచవర్ష ప్రణాళిక విజయం

కొన్ని వివరాలు

పాటియాలా, ఫిబ్రవరి 5—1955-56 సంవత్సరంతో పూర్తి కావలసిన పంచవర్ష ప్రణాళిక క్రింద పెప్సూ స్టేట్ సాధించవలసిన దానికంటె అధికంగా ఇప్పటికే సాధించింది.

పంచవర్ష ప్రణాళిక కాలం పూర్తి కావడానికి ఇంకా రెండు సంవత్సరాలుంది ఇప్పటికే మొత్తం అవసరాన్ని మించి, అదనంగా 1.75 లక్షల టన్నుల ఆహారధాన్యాలను, 7,000 టన్నుల ముడిపంచదారను పెప్సూ ఉత్పత్తి చేసింది. ప్రతి ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకొన్నది.

పశ్చిమఆఫ్రికా కాలనీలకు స్వపరిపాలనాధికారం ప్రసాదించడంద్వారా బ్రిటన్ మహత్కార్యాన్ని చేసిందని ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘంలో అమెరికా ప్రతినిధి అన్నాడు.

చర్చిలు జరిపామనీ, తమ అభిప్రాయాలను ఇటీవల అమెరికన్ ఆర్థికనిపుణులు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు సమర్పించిన నివేదిక ధ్రువపరుస్తున్నదనీ మిస్టర్ బట్లర్ వివరించాడు.

అమెరికాలో బ్యాంకులవే డిస్కౌంట్ రేట్ల తగ్గింపు

న్యూయార్క్, ఫిబ్రవరి 5—అమెరికాలోని అయిదు ప్రముఖ రిజర్వ్ బ్యాంకులు తమ డిస్కౌంట్ రేటును నూటికి రెండు నుంచి ఒకటి ముప్పాతికకు తగ్గించివేశాయి

దీని ఫలితంగా వ్యాపారస్థులకు బ్యాంకులలో అప్పులు సులభంగాను, తక్కువ వడ్డీకి లభించగలవన్నమాట.



ఎల్లప్పుడు వీటికే వాడండి!
'లాయల్' కలాలు
తయారుదారులు:
లాయల్ పెన్ కంపెనీ,
33, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు-1

ప్రకటన

విజయవాడ లబ్బీపేటలో నూతనముగా శ్రీ వెంకటేశ్వర రైస్ అండ్ ఆయిల్ మిల్లు అను పేరుతో రెండు వడ్లు, రెండు హాల్లర్లు, గానుగ, ఎలివేటర్లతో సహా ... 40 హార్సు పవర్ మోటారుతో ... గంటకు 1కి 400 బస్తాలు ... చేయుటకు ... 2 సం॥ ... 15వ తేదీ ... నెం. 34/491 ... ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో ... తెలుపుకొనవలెను.

పువ్వాడ శివరామయ్య, ప్రొప్రయిటరు
... విజయవాడ

కుష్టు-బొల్లి
చికిత్స గ్యారంటీ * కేట్లాగు ఉచితం
రు 1000 ల బహుమానం
గుణముకేరని ఋజువు చేయువారికి
జయరాం & కో.
పసలపూడి
రామచంద్రపురం తాలూకా తూ.గో. జిల్లా

పరిహారమునకు క్లెయిములు పెట్టుకొను జాబులు

ప్రతిరోజు క్లెయిములను గురించి అనంతమైన జాబులను పరిష్కరింపవలసి వుండి కాని, క్లెయిమెంటులు ఇన్ వాయిస్ ... వేబిల్ పూర్తి వివరాలను, ఈ ఆఫీసు లోగడ రిఫరెన్సును తెలియపరచని పక్షములో క్లెయిం కాగల జాబులకు, అందుకు సంబంధించిన వైళ్ళను వెదకి సమకూర్చుటలో చాల ఆలస్యం అవుతున్నది.

కాబట్టి దిగువ సూచనలను పాటించి అట్టి ఆలస్యములను నివారించుటకు రైల్వే వారికి తోడ్పడవలసిందిగా క్లెయిమదారులను కోరడమైనది.

(1) వారి అన్ని జాబులలో రైల్వే రశీదు నెంబర్లు ... అయినచో ఇన్ వాయిస్ నెంబర్లు, పార్శిల్సు వైనచో వేబిల్ నెంబర్లు తెలుపవలెను.

(2) బుకింగ్ తేది, పంపువారియొక్క, చేరవలసినవారియొక్క స్టేషన్లు, కన్ సైన్ మెంటు పూర్తి వివరణ.

(3) లభించిన సందర్భంలో ఈ ఆఫీసు ఎక్నాలెడ్జిమెంటు కార్డులలో నున్న జాబులలోను తెలిపిన, లోగడ రిఫరెన్సుల ఉదహరించవలెను.

వివిధ కన్ సైన్ మెంట్లకు సంబంధించిన క్లెయిముల జాబులను ఒక్కొక్కదానికి ప్రత్యేకంగా పంపవలసిందిగా కూడ క్లెయిందార్లు కోరబడుచున్నారు. అయితే ఈ వివిధ జాబులన్నిటిని ఒకే కవరులో పెట్టి పంపితే ఆక్షేపణ వుండదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

ఇండియన్ పోస్టు అండ్ టెలిగ్రాఫు డిపార్టుమెంటు

(మద్రాసు సర్కిల్)

పోస్టాఫీసు కుమాస్తాలు, ఆర్. ఎం. ఎస్. సార్టర్లు మున్నగువారి ఉద్యోగాల రిక్రూటుమెంటు గురించి. స్థానిక వార్తా పత్రికలలో సుమారు 1954 జనవరి 11, ఫిబ్రవరి 3 తేదీలలో ప్రచురింపబడిన నోటిఫికేషనుల విషయములలో.

పై రిక్రూటుమెంటుకు, పరిశీలింపబడిన 45 సం॥ల గరిష్ఠ వయోపరిమితి, 1950 లోపల ఇండియాకు ప్రవేశించిన నిర్వాసిత అభ్యర్థులకుగూడా వర్తించును. ఈ తరగతుల అభ్యర్థులనుండి దరఖాస్తులు గూడ పొడిగింపబడిన 28-2-54 తేదీలోగా ఆయా డివిజనల్ అధికారులచే తీసుకొనబడును.

కే. పి. సేన్,
పోస్టు మాస్టర్ - జనరల్,
మద్రాసు సర్కిల్

వుయ్యూరు పంచదార ఫ్యాక్టరీ

మంత్రి శ్రీ కృష్ణమాచారి పరిశీలన

విజయవాడ, ఫిబ్రవరి 6—ఇండియా వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు నేటి ఉదయం కలకత్తా మెయిల్ లో మద్రాసునుంచి ఇక్కడకు వచ్చి, వెంటనే ఇక్కడికి 25 మైళ్ళ దూరంలో వున్న వుయ్యూరుకు బయలుదేరి వెళ్లారు.

అక్కడ కె. సి. పి. పంచదార ఫ్యాక్టరీని చూచిన తిరువాతిసరావరిని గుంటూరు వెళ్ళి, గుంటూరు హిందూ కాలేజీ హైస్కూలు వాతి విద్యార్థి సంఘం నాలవ వార్షికోత్సవంలో పాల్గొంటారు. ... చూస్తారు.

ఆంధ్రప్రభ
1954 ఫిబ్రవరి 7 ఆదివారం

ప్రభుత్వ బాధ్యత

ఇండియా మొత్తంమీద 1951-52 లో అన్ని పంటలకు చేరి ప్రభుత్వానికి వచ్చిన రాబడి రు. 83,30,00,000 లు కాగా అందులో ఒక్క పొగాకు వల్లనే మొత్తం సుమారు రు. 34,30,00,000 లు వచ్చాయి.

ఇదిగాక, ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు కొనిపోయే సరుకుమీద సెస్సులు ఎగుమతి, దిగుమతుల సుంకాలు అమ్మకం పన్నులు అన్నీ చేరి కేంద్రానికి తేవు. రాష్ట్ర ప్రభుత్వాలకు లభించే ఆదాయం ఎంత లేదన్నా రు 40 కోట్లకు తగ్గదు.

ఎక్సయిజు పన్నులు, ఎగుమతి సుంకాలు వగైరాల ద్వారా ప్రభుత్వానికి లభించే రాబడిగాక, పొగాకు పంటవల్ల ఏటేటా 15 మొదలు 18 కోట్ల రూపాయల విదేశీ మారకం మనకు లభిస్తున్నది.

1951-52 లోనే ఇండియా మొత్తంపై 7,64,000 ఎకరాల భూమిలో 50 కోట్ల 40 లక్షల పౌనుల పొగాకు ఉత్పత్తికాగా, అందులో 25 కోట్ల 80 లక్షల పౌనులు—ఇంచుమించు నూటికి 51 వంతులు ఉత్పత్తి—ఒక్క మద్రాసు రాష్ట్రంలోనే జరిగింది.

మద్రాసు రాష్ట్రంలో పొగాకు పండే ప్రదేశం యావత్తు ఆంధ్రప్రాంతమే. అందుచేత భారత దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం పొగాకు పంటలో దాదాపు మూడవ వంతు ఆంధ్ర రాష్ట్రంలోనే తయారవుతున్నది.

అందులోనూ, కృష్ణా, ఉభయ గోదావరులు మొదలైన మరికొన్ని జిల్లాలు కూడా పొగాకు పండించినా, తెలుగు దేశంలోని పొగాకు ఉత్పత్తిలో నూటికి అరవై వంతులకు పైబడి ఒక్క గుంటూరు జిల్లాలోనే కేంద్రీకృతమై వున్నది.

ప్రభుత్వం బొక్కసానికి అపరిమితంగా ఆదాయం చేకూర్చడమే గాక, పొగాకు పంట లక్షలాది పేద రైతులకు, కార్మికులకు, ఇతర వృత్తులవారందరికి కూడ ఎంతో జీవనాధారం కలిగిస్తున్నది.

తెలుగు దేశపు వ్యాపారపు పంట దినుసులలో ఇంతటి ప్రాధాన్యం వహించి, ఎన్నో వేల కుటుంబాలకు ప్రధాన జీవనాధారమైన పొగాకు పంట, పరిశ్రమల మంచి చెడ్డలను, లాభ నష్టాలను వృద్ధి క్షీణతల విషయమై తెలుగు ప్రజలు అత్యంత శ్రద్ధ వహించడంలో ఆశ్చర్యం లేదు.

విశేషించి, గడచిన రెండు మూడేండ్లుగా కాలమాన పరిస్థితులు తిన్నగా లేక పంటలు పాడై, నాసిరకం సరుకు తయారై, ధరలు పడిపోయి, సరుకు విడుదల గాక, అప్పులు మోపై, అసలే బక్కచిక్కిన రైతులు మరింత దుర్భర స్థితిలోనే వున్నారు.

గత మూడు సంవత్సరాల హీనపరిస్థితులు కారణంగా ఇప్పటికే 8 కోట్ల 95 లక్షల పౌనుల పొగాకు నిలవ దేలింది. ఇందులో నాటు ఆకు 8 కోట్ల 80 లక్షల పౌనులు పోగా, మిగిలింది వర్జీనియా పొగాకు. పౌను ఒక రూపాయచొప్పున అయితే 9 కోట్ల రూపాయల విలువగల సరుకు అమ్మకం కాకుండా నిలవ దేలి వుట్టు. అధమం అర్ధరూపాయ చొప్పున విల కట్టినప్పటికీ దాదాపు 5 కోట్ల రూపాయల సరుకు అమ్ముడు పోలేదనుకోవాలి.

ఇప్పటి వర్షాల కొత్త పొగాకు కూడా అమ్మకానికి తయారై మార్కెటులోకి రాబోతున్నది. ఇదివరకు నిలవ దేలిన సరుకుకు ఈ నాటి పంట సుమారు మరొక 15 కోట్ల పౌనులు తోడైతే ఇక రైతు స్థితి చెప్పనక్కరలేదు.

ప్రస్తుతం దేశంలో అమ్ముడుగాక నిలవ దేలిన సరుకు విడుదలకు సాయంచేసి, కొత్త పంటకు విల్లు కల్పించి సర్వవిధాలా రైతు నాదుకొనవలసిన బాధ్యత ప్రభుత్వం వహించడం చేత స్వార్థం పరార్థంకూడా కలిసి రాగలవు.

చితికిపోయి చిక్కులలో వున్న పరిశ్రమ నుద్ధరించడానికి ఈనాడు ప్రభుత్వం పూనుకొనకపోతే, రైతు పూర్తిగా ఎత్తుబడి పోవడం అలా వుండగా, బంగారు గుడ్ల నొసంగే బాతును చంపుకున్నవాని స్థితి ప్రభుత్వానికి మిగులుతుంది.

సరుకు అమ్మకానికి ఒక్క బ్రిటన్ పైగాని, మన దేశంలో వ్యాప్తిగాంచిన బ్రిటిష్ కంపెనీలపైగాని ఆధారపడక ఇతర దేశాలలో గల అనుకూల్యాలనుకూడా పరిశీలించి రైతులకు తగుమైన విలువలు కట్టుబడి అయ్యేందుకు ప్రభుత్వం తోడ్పడాలి.

అనేక విధాలైన పన్నుల ద్వారా ప్రభుత్వం కోట్లకొలది ఆదాయాన్ని రాబట్టుకొనడమే తప్ప పొగాకు పరిశ్రమ, దాని ఉత్పత్తిదారుల బాగోగులను ఇంతకాలం గమనించక పోవడం చేతనే ప్రస్తుతం ఇట్టి దుర్భర పరిస్థితులు ఏర్పడినవి.

సరుకు విడుదలకు సంబంధించిన తాత్కాలిక సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం ఈ పరిశ్రమ రక్షణకు పురోభివృద్ధికి అవసరమైన ఇతర చర్యలను పుచ్చుకొనడం కూడా అవసరం.

ఈ సందర్భంలో నేడు గుంటూరులో సమావేశమైన ఆంధ్ర రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ కొత్త రఘురామయ్య ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగార్లు, నేటి మా పత్రికానుబంధంలో ప్రచురించబడిన వ్యాస రచయితలు ప్రధానమైన సూచనలనేకం చేశారు.

వాటిలో చాలాభాగం లోగడ మేము మా సంపాదకీయాల ద్వారా బలపరిచి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కర్తవ్యాన్ని విశదపర్చి వున్నాము.

మహాసభ అధ్యక్షులు సూచించినట్లు ఇంతకాలంగా దేశంలో వ్యవసాయ, పరిశ్రమల శాఖలు అనుమతించి వుండి, ఎన్నో పరిశోధనలను జరుపుతున్నా, ఆ శాఖల సహాయం గాని, పరిశోధనల ఫలితంగాని ఉత్పత్తిదారులకు, ఇతర పారిశ్రామికులకు లభించకపోవటం శోచనీయం.

పరకం పొగాకు పీనికంగా పండించాలి. ఏ ఎరువు వేయాలి, ఏ విధంగా పడుకు వేయాలి, ఏ విధంగా నిలవ చేయాలి. ఎవ్వరు, ఎక్కడ దానిని విక్రయించాలి ఈ మొదలైన అన్ని విషయాలలో కూడా ప్రభుత్వం రైతులకు తోడ్పడి, పండించిన రైతుకు చెందవలసిన న్యాయమైన లాభాన్ని దళారీ వ్యాపారస్థుడు ఎగరతన్నుకుపోకుండా చేసి, కనీసం పెట్టుబడి సొమ్మయినా రైతుకు తిప్పకుండా తిరిగి చేతికి వచ్చేటట్లు ఈ పరిశ్రమకు క్రమేపీ రైతులు దూరం గాకుండా చూడాలి.

ముఖ్యంగా పొగాకు ఉత్పత్తిదారులు గుత్త వ్యాపారులైన విదేశీ కంపెనీల దయాధర్మంపై ఆధారపడవలసిన పరిస్థితిని తప్పించడం పొగాకు ఉత్పత్తిదారులకు పెట్టుబడి సౌకర్యాలు కలిగించడం అత్యవసరం.

పన్ను విధానంలో కూడా నేరనేరు రకాల పొగాకుపై తగుమైన నిష్పత్తిలో పన్ను విధించి తక్కువరకం పొగాకు ఉత్పత్తికి దెబ్బ తగలకుండా చూడాలి.

ఆంధ్ర రాష్ట్ర పొగాకు మహాసభలోని చర్చలు, తీర్మానాల ఫలితంగా, శ్రేయోరాజ్య స్థాపన ప్రభుత్వం ఈ పరిశ్రమ అభివృద్ధికి తప్పక తగు పోత్సాహం కలగజేస్తుందని నమ్ముతున్నాము.

రాజకీయాలలో పొగాకు

తంతితపాలా ఉద్యోగుల జీతాలు

శ్రీ జగ్జీవన్ రాం ప్రకటన

అలహాబాదు, ఫిబ్రవరి 6—తంతితపాలా శాఖ ఉద్యోగుల అధిక ధరల అలవెన్సులను, ఇళ్ళ అద్దె అలవెన్సులను వారి జీతాలలో కలిపే విషయాన్ని కేంద్ర గ్రామాలకు ... ఆధికారాల పరిశీలిస్తున్నదని నేడు ఇండియా ... కమ్యూనికేషన్సు శాఖామంత్రి శ్రీ జగ్జీవన్ రాం వెల్లడించారు.

తంతితపాలా ఉద్యోగుల జీతాలను, భత్యాలను పెంచాలన్న కోరికను ఖాతరీయా, ఇది జాతీయ సమస్య అని, జీతాల పెంపుదల దేశం ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆలోచించవలసి వుందని శ్రీ జగ్జీవన్ రాం పేర్కొన్నారు. జీతాలను పెంచడం సామాన్యమైన విషయం కాదని, అందుకు ... ప్రభుత్వం చెయ్యడానికి సిద్ధపడదని ఆయన అన్నారు.

ఇండియా, అమెరికాల అనుబంధం

కల్పించింది మహాత్ముడని లూయీ ఫిషర్ అభిభాషణ

బొంబాయి, ఫిబ్రవరి 6—ఇండియా, అమెరికాల మధ్య దృఢమైన అనుబంధం కల్పించింది ప్రధానంగా మహాత్ముడని మిస్టర్ లూయీ ఫిషర్ నేడిక్కడ వక్కాణించారు.

తాను రచించిన గాంధీజీ జీవితచరిత్ర ప్రతి అమ్మకానికి తోలిసారిగా విడుదలౌతున్న సందర్భంలో ఆయన మాట్లాడుతూ, అమెరికాలో నేమి, ఇతర యూరోపియన్ దేశాలలో నేమి ఇండియా పట్ల ఆదరం వుండడానికి గాంధీజీ పట్ల వారికిగల ప్రేమానురాగాలే కారణమని అన్నారు.

ఆంధ్రప్రభుత్వోద్యోగుల సమావేశం

కర్నూలులో ఈ నెల 19, 20 తేదీలలో

కర్నూలు, ఫిబ్రవరి 6—జిల్లాలలోను, కేంద్రంలోను జరిగే పరిపాలనా కార్యక్రమాలకు సమన్వయం కుదుర్చుకోడానికి ఇండియా అభిప్రాయాలను పరస్పరం మార్చుకోడానికి తరచు జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ ఉద్యోగులు కలిసి సమావేశాలు జరుపుతూ వుండాలని, అట్టి సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తూ వుండాలని రాష్ట్రాలకు కేంద్రం సలహా చేసినట్లు తెలుస్తున్నది.

ఈ సలహాను అనుసరించి ఫిబ్రవరి 19, 20 తేదీలలో కర్నూలులో జిల్లా కలెక్టర్లు, ప్రభుత్వ శాఖల, రెవిన్యూ బోర్డు సభ్యుల ఇంజనీర్ల సమావేశాన్ని జరపడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ సమావేశానికి అజెండా తయారౌతున్నది.

జిల్లా బోర్డులను రద్దుచెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది కాబట్టి, ఇక స్థానిక పరిపాలన ఏ పద్ధతిలో కొనసాగాలనే విషయాన్ని గురించి ఆ సమావేశంలో చర్చ జరగగలదట. ఈ విషయంలో కలెక్టర్ల వుద్దేశాలు తెలుసుకోబడగలవట. ఈ విషయంలో ఒక విధానాన్ని రూపొందించడానికి ఈ సమావేశం ఉపకరించగలదని ఆశింపబడుతున్నది.

వేరుసెనగనూనె ధరలు

వర్తకులకు కేంద్ర వాణిజ్య మంత్రి హెచ్చరిక

మద్రాసు, ఫిబ్రవరి 6—వేరుసెనగనూనె ధరలు టన్నుకు 1,000 రూపాయలకు తగ్గనిదే దేశంనుంచి ఎగుమతికి తాను ఎన్నటికీ అంగీకరించనని, ధరలు పెంచడానికని చెప్పి నూనెను నిల్వచేసి ప్రయోజనంలేదని ఇండియా వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ స్థానిక నూనె వర్తకులను హెచ్చరించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"వేరుసెనగ నూనె ఎగుమతి నిల్వచేసి, ధరలను పెంచినప్పుడు, ప్రభుత్వమే స్వయంగా ఎగుమతికి కోటా యిస్తుందని అప్పుడు అందరూ డబ్బు చేసుకోవచ్చని వున్న అభిప్రాయం ఇక్కడ ఎక్కువగా వున్నట్లు తెలుస్తున్నది. ఇది చాలా పొరబాటు అభిప్రాయం. ఈ విధంగా చేసే ప్రభుత్వాన్ని బలవంతానికి దించాలని చూస్తే, నూనె ధర టన్నుకు 1,000 రూ. తగ్గేవరకు, అసలు ఎగుమతి కోటా అన్నదే ఇవ్వనివ్వదలచుకోలేదు" అని చెప్పారు.

స్వల్పంగా తగిన కార్యక్రమాలను గురించి ప్రస్తావిస్తూ, అది అంతకంటే తగ్గం కే తాను భావిస్తున్నానన్నారు.

దేశంలో పారిశ్రామిక అభ్యుదయ మార్పు గురించి ప్రస్తావిస్తూ, దేశం మొత్తంమీద పరిస్థితి చాలా ఆశాజనకంగా వున్నదని అన్నారు. దక్షిణభారత దేశంలో కూడా పారిశ్రామిక అభ్యుదయ మార్పు జరిగినదని, పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడానికి తాను సిద్ధంగా వున్నానని అన్నారు. దేశం అవసరాలు ప్రభుత్వానికి తెలుసునని, గత ఏడాదికంటే ఈ ఏడాది పారిశ్రామిక పరిస్థితులలో చాలా మార్పు వచ్చిందని, రెండవ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామికరంగాన్ని గురించిన పునఃపరిశీలన జరగవలసి వున్నదని తెలియజేశారు కూడా.

ప్రపంచ బ్యాంకి సహాయంతో పారిశ్రామిక అభివృద్ధి సంస్థను నెలకొల్పడాన్ని గురించి ప్రస్తావిస్తూ, అది నెలకొల్పబడినట్లయితే దేశంలో ప్రయివేటు పరిశ్రమలకు పూర్తి సహాయం జరగగలదని వివరించారు.

చేనేతవారి దుస్థితిని గురించి వివరిస్తూ వారి పరిస్థితిలో కూడా ఇప్పుడు తిరిగి మార్పు వచ్చిందన్నారు. ... వున్న ఖద్దరు... నుంచి ... లభించగలదని...

బంజరు భూముల కేటాయింపు

కలెక్టర్ల అభిప్రాయం ప్రభుత్వం తెలుసుకొంటుందట

కర్నూలు, ఫిబ్రవరి 6—రెవిన్యూ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని బంజరుభూముల పంపకం విషయమై పరిశీలన జరపడానికి నియమించబడ్డ మంత్రివర్గ సంఘం వెంటనే సమావేశం కాబోతున్నదని అన్నారు.

అయితే ఫిబ్రవరి 19 వ తేదీని ప్రారంభమై రెండు రోజులపాటు జరుగగల కలెక్టర్ల సమావేశంలో ఈ విషయం చర్చించబడుతుందని ఆయన అన్నారు.

ఆయా జిల్లాలలో బంజరుభూములు ఎంతవరకున్నవో ప్రసుతం తప్పక్కర సేకరించబడుతున్నవని, భూములు లేనివారికి ఈ బంజరుభూములను పంపకం చెయ్యడానికి పద్ధతిని గురించి కలెక్టర్ల అభిప్రాయాన్ని కూడా ప్రభుత్వం తెలిసికొంటుందని శ్రీ కోటిరెడ్డిగారు అన్నారు.

కలెక్టర్ల సమావేశంలో జరిగే చర్చలు, చెయ్యబడే సూచనలు మంత్రివర్గ సంఘం పరిశీలనకు ప్రాతిపదిక కాగలవని కూడా ఆయన అన్నారు.

ఈ సంఘంలో సభ్యులైన కొందరు మంత్రులు ప్రస్తుతం కర్నూలులో లేనందువల్లనే అది వెంటనే సమావేశం కాలేకపోతున్నదని శ్రీ కోటిరెడ్డిగారు వివరించారు.

సులభంగా సాగులోకి తీసికొని రాగల బంజరు భూములు ఎంతవరకు వున్నవో తెలిసికోడానికి ప్రభుత్వం చర్య తీసుకోగలదని క్రిందటి బడెటు ప్రసంగంలో ఆర్థిక మంత్రి హామీ యిచ్చారు.

భూములులేనివారికి భూవసతి కల్పించడానికి యీ రెవ్రతిపాదనలను కూడా ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన తెలిపారు.

సహాయ కార్యక్రమం నిలిపివేత

కర్నూలు, ఫిబ్రవరి 6—కర్నూలు జిల్లా కంభం, మార్కాపురం తాలూకాలలో జరుగుతున్న కరువు నివారణ కార్యక్రమం—పరిస్థితి అభివృద్ధి పొందిన కారణంవల్ల నిలిపివేయబడిందని జిల్లా కలెక్టరు రిపోర్టు ఒకటి తెలుపుతున్నది.

యిదివరకు నాలుగు తాలూకాలు వున్నాయని, అందులో జిల్లాలో ఇప్పుడు కరువు పరిస్థితులు లేవని ఆ రిపోర్టు చెపుతున్నది. అన్ని తాలూకాలలోను పశుగ్రాసం బాగా దొరుకుతున్నదట.

ఆదోని తాలూకాలో ఆదోని, ఎమ్మిగనూరు, కోసిగి, నందవరం, నాగులదిన్నె, గుడికాల్ లలో చేనేత పనివారి ప్రత్యేక గంజికేంద్రాలు నడుస్తూనే వుండగలవట. మాచూరులో ఒక కొత్త గంజికేంద్రం తెరువబడింది. పనికిందలలో గంజికేంద్రం మూసి వేయబడింది పత్తికొండలోనడుస్తున్నది.

కరాచీ, ఫిబ్రవరి 5—దేశ విభజనకు పూర్వం ఇండియా లోని మిలిటరీ స్టోర్సును విభజించిన విషయమై కరాచీలోని ఇండియన్ హైకమీషనర్ చేసిన ప్రకటనలో పేర్కొనబడ్డ అంశాలు కొన్ని పరిగ్గా లేవని, అవి దురుద్దేశపూరితములైనవని ఖండిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

... తున్నవని, అనుభవం లోనికి రావడానికి కొంత వ్యవధి అవసరం కాగలదని చెప్పారు. మధ్య దళారులు వుండకుండా సహకార పద్ధతిని సహాయం చేయడం మంచిదని, చేనేతవారు తమ కాళ్ళపై తాము నిలబడడంలో ప్రభుత్వ సహాయం వుండగలదని అన్నారు. మిలటరీ ... సహాయం జరగగలదన్న అభిప్రాయం దేశంలో కలదని, దీనిని గురించి రాజకీయ నేతగా కాక ఆర్థిక నేతగానే తాను పరిశీలించగలనని తెలియజేశారు.

గుంటూరులో జరుగనున్న పొగాకు ఉత్పత్తిదారుల సభలో పాల్గొనడానికి వాణిజ్య మంత్రి శ్రీ కృష్ణమాచార్యులు ఢిల్లీనుండి విమానంమీద వచ్చారు.

సూడాన్ లోని ఈజిప్షియన్ సేనలు

ఉపసంహరణకు కెయిరో షరతు

పోర్ట్ సూడాన్, ఫిబ్రవరి 6—సూడాన్ నుంచి బ్రిటన్ తన సేనలను వెంటనే, నిర్బంధంగా ఉపసంహరించుకొంటేనే ఈజిప్టు కూడా తన సేనలను ఉపసంహరించుకొని, వాటి ఆయుధాలను సూడాన్ రక్షణ సైన్యానికి అప్పగించివేయడానికి సిద్ధంగా వున్నదని ఈజిప్షియన్ దేశీయ ... శాఖా మంత్రి మేజర్ సలీం నేడిక్కడ ప్రకటించారు.

ఈయన ప్రస్తుతం సూడాన్ లో పర్యటన చేస్తున్నారు.

ఈజిప్టుపై బ్రిటన్ ఆక్షేపణ

కెయిరో, ఫిబ్రవరి 5—ఈజిప్షియన్ అధికారులు ఇద్దరు బ్రిటిష్ సైనికులను అపహరించి వారిని నౌకలో ఈజిప్టునుంచి లండన్ కు పంపించివేసేందుకు బ్రిటన్ నేడు ఈజిప్టుపై ఆక్షేపణ తెలియజేసింది.

ఆస్ట్రేలియాలో మరొక యురేనియం గని

బ్రిస్బేన్, ఫిబ్రవరి 5—ఉత్తర క్వీన్స్ లెండ్ లోని చిల్లాగో సమీపంలో ఒక కొత్త యురేనియం గని కనుగొనబడినట్టు నేడిక్కడ ప్రకటించబడింది.

ఇక్కడ లభించే యురేనియం ఉత్తర ఆస్ట్రేలియాలో లభిస్తున్న యురేనియం అంత శ్రేష్ఠంగాను వుండగలదని విశ్వసించబడుతున్నది. ఈ గనిలోని ముడి పదార్థంలో నూటికి అయిదునుంచి పదివంతులవరకు యురేనియం లభించగలదట.

"తియ్యటి విషం"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—మానసికంగా ఆరోగ్యవంతులు కాని, ఆవేశం దృష్ట్యా స్థిరులు కాని వ్యక్తుల చేతులలోకి అధికారం చిక్కడంవల్లనే ప్రపంచంలో అత్యధిక భాగం బాధల కలుగుతున్నాయని నేడు ఇక్కడ శిశు ఆరోగ్య సమావేశంలో మాట్లాడుతూ ఇండియా ఆరోగ్య శాఖా మంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ పేర్కొన్నారు.

"పసిపిల్లలు, బక్కీలు మొదలైన మిఠాయిలు చెయ్యడానికి వేలకొలది మణుగుల పాలు ప్రతిరోజూ వ్యర్థంచేయ్యడం క్షమించరాని నేరమని నా వుద్దేశం. ఒక ప్రక్క ఆ మిఠాయి అనబడే ఒక విషం ప్రజలు తమ ఆరోగ్యాన్ని పాడుచేసుకొంటూ వుండగా, మరో పక్క పాలు లేక పిల్లలు ఆరోగ్యం లేకుండా పోతున్నారు" అని ఆమె ప్రకటించారు. ఈ విషయంలో ప్రభుత్వాలు శ్రద్ధ తీసుకోవాలన్నారు.

భారతీయ శిల్పంపై వర్ణచిత్రం

కలకత్తా, ఫిబ్రవరి 5—భారతీయ శిల్పకళపై ఒక వర్ణచిత్రాన్ని తయారుచెయ్యడానికి కొందరు ఫ్రెంచి, బెల్జియన్ చిత్రకారులు, ఫోటోగ్రాఫరులు ప్రస్తుతం ఇండియాలో పర్యటన చేస్తున్నారు.

వీరు అప్పుడే అజంతా, ఎల్లోరా గుహలను, తాజ్, కాంచీజెన్ దేవాలయాలను దర్శించారు. దక్షిణాది పర్యటన పిదప సింహాళం వెళ్తారట.

ముఖ్యమంత్రి వద్దకు

ఆయుర్వేద వైద్యుల రాయబారం

కర్నూలు, ఫిబ్రవరి 6—విజయవాడ ఆయుర్వేద వైద్యుల సంఘం ప్రతినిధులు నిన్న ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశంగారిని కలుసుకొని ఒక మెమోరాండం సమర్పించారు.

ఆంధ్రరాష్ట్రంలో ఒక ఆయుర్వేద కళాశాలను స్థాపించాలని, ఆయుర్వేద శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యాలని ఆ మెమొరాండంలో పేర్కొనబడింది.

కుంభనగర్ లో గందరగోళం

స్వస్థలాలకు వెళ్ళడానికి యాత్రికుల వేగిరపాటు

కుంభనగర్, ఫిబ్రవరి 6—అనేకులు మరణించడానికి, గాయపడడానికి కారణమైన దురంత సంఘటన తర్వాత ఇక్కడనుంచి యాత్రికులు స్వస్థలాలకు చేరాలని వేగిరపడుతున్నారు. రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత తంటాలు పడుతున్నప్పటికీ ఈ జనసమ్మర్దం ... టిక్కెట్టు వుండి కూడా పోలేక గడచిన 72 గంటలనుండి చిక్కుబడిపోయిన ప్రయాణికులు అసంఖ్యాకంగా వున్నారు.

మేళా ప్రాంతంలోగల ఏడు రైల్వే స్టేషన్లనుంచి దాదాపు రెండువందల స్పెషల్ రైళ్ళు నడపబడ్డాయి. వీటిలో దాదాపు అయిదున్నర లక్షలమంది యాత్రికులు స్వస్థలాలకు వెళ్ళారు. ఇంకా తొమ్మిది లక్షలమంది యాత్రికులు వెళ్ళవలసి వున్నారు.

అధికారుల అంచనా ప్రకారం మేళా ప్రాంతంలో యింకా 15 లక్షలమంది వరకు యాత్రికులున్నారట.

ఫిబ్రవరి మూడవ తేదీనుంచి తప్పిపోయినట్లు తెలుపబడ్డ 4,000 మందిలో 200 మంది తప్పక్కుండా జాడ తెలిసిందని నేటి రాత్రి యిక్కడ ఒక ఉద్యోగి చెప్పారు.

జననష్టం

దర్యాప్తు జరగాలని అభ్యర్థన

కుంభనగర్, ఫిబ్రవరి 5—బుధవారం నాడు కుంభమేళాలో జరిగిన దారుణ దుర్ఘటనలను గురించి వెంటనే విచారణ ... జనసంహారాలని అలహాబాదు ... పెద్దలు కోరారు. ... సమయంలో అధికారులు, ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు ఏమి చేశారు అని ... ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండియా మంత్రి శ్రీ కృష్ణమాచారి

రెండు రోజుల ఆంధ్రలో పర్యటన

కర్నూలు, ఫిబ్రవరి 6—ఇండియా ప్రభుత్వం వాణిజ్య పారిశ్రామిక శాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు రెండు రోజులు ఆంధ్రదేశంలో పర్యటిస్తారు.

శ్రీ కృష్ణమాచారిగారు 7వ తేదీన గుంటూరులో జరిగే పొగాకు ఉత్పత్తిదారుల మహాసభలో పాల్గొంటారు. ఆ సభ ... సమస్యలను గురించి తెలుసుకుంటారు.

అక్కడినుంచి ఎమ్మిగనూరువెళ్ళి చేనేత కేంద్రాన్ని చూసి, ఆ రోజు రాత్రి సీమ మిల్లులను చూస్తారు. 8వ తేదీన గుంటూరు లో నూలు మిల్లు ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ సభకు అధ్యక్షత వహించనున్న ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు శ్రీ కృష్ణమాచారిగారితో రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చిస్తారు.

యజమానులు, కార్మికుల మధ్య సమన్వయం

ద్విపాక్షిక కమిటీ స్థాపనకు ఒడంబడిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—యజమానులు, కార్మికుల పరస్పరం సౌహార్దంతో పారిశ్రామిక సంబంధాలు మెరుగుపర్చేందుకు ఒక ద్విపాక్షిక సంఘాన్ని స్థాపించుకొనడానికి ఉభయుల అధ్యక్షులు ఒక ఒప్పందం చేసినట్లు ప్రకటించబడింది.

యజమానులు, కార్మికుల సంయుక్త సలహాసంఘం రెండురోజుల సమావేశం నేటితో సమాప్తమైంది.

ఉభయపక్షాలు చేసిన ప్రతినిధులు కలుసుకొని చర్చించుకొన్న తరువాత ఇక్కడ ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది.

సంయుక్త సలహాసంఘం కూడా ఈ ఒప్పందాన్ని ప్రకారం పునర్నిర్మించబడుతుంది. ఈ విధంగా పునర్నిర్మించబడే సంయుక్త సలహాసంఘం వచ్చే మార్చిలో సమావేశం కావచ్చు.

సభకు కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాగారు అధ్యక్షత వహించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 6—కాశ్మీర్ ఎన్నికల ... సంబంధించిన విచారణ నిర్వహించే ఉద్యోగులను శిక్షణ ఇచ్చుటకు ఇండియా ప్రభుత్వం ... సహాయం ... ఇవ్వగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ ... హైదరాబాద్ లలో ఏర్పాటు చేయనున్నారు.

"పొగాకు పంటను చేజేతుల వదులుకొనడం దేశానికి క్షేమంకాదు"

ఆంధ్రదేశ పొగాకు ఉత్పత్తిదారుల సభలో శ్రీ కొత్త రఘురామయ్యగారి అధ్యక్షోపన్యాసం

అన్నిరకాలకు కనీసపు ధరలు నిర్ణయించాలని, ఫైనాన్సు కార్పొరేషన్ ద్వారా పరపతి సౌకర్యాలు కల్పించాలని అభ్యర్థన

"పొగాకు పరిశ్రమను రక్షించుకొని దాని లోపాలను తొలగించుకోవాలే గాని నిరుత్సాహపడి పంటను చేజేతుల విడిచిపెట్టుకొనడం దేశానికి శ్రేయస్కరం కాదు. పొగాకు 'ఫైనాన్సు కార్పొరేషన్'ను స్థాపించి రైతులకు పరపతి సౌకర్యాలు కలిగించాలి. రకరకాల పొగాకుకు కనీస ధరలను నిర్ణయించి, అవి అమలుజరగడానికి దేశంలోని సిగరెట్ల ఫ్యాక్టరీలను కొంత వరకు ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకోవాలి. ప్రభుత్వం స్వయంగా కొన్ని ఫ్యాక్టరీలను స్థాపించాలి. పరిశోధనల ఫలితాలను రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో వుంచాలి. రైతుకు ఆయాసం కలిగించే ఎక్సైజు నిబంధనలను సవరించి, దేశంలో సిగరెట్టు ఫ్యాక్టరీలు ఉపయోగించే నాసిరకంపొగాకుపై ఎక్సైజు పన్ను రిబేటు యివ్వాలి" అని ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభ (గుంటూరు) అధ్యక్షోపన్యాసంలో పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారు సూచించారు.

శ్రీ రఘురామయ్యగారి ఉపన్యాస పాఠం క్రింది విధంగా వున్నది.—

ఈ రెండు మూడు సంవత్సరాలనుంచీ పంట్లలు ధరలు తగ్గి, పొగాకు రైతులు చాలా కష్టనష్టాలకు లోనవుతున్నారు. సకాలంలో వర్షాలులేక గాలిపాటు పడుక దిగుబడి తగ్గటమే కాక నాసిరకం పొగాకు తేలుతున్నది. అది కూడా అమ్ముకాక రైతులవద్ద, వ్యాపారస్తుల దగ్గర నిలిచిపోయింది. ఈ రకం పొగాకును ఎప్పుడో అనంతరంగా విదేశాలనుండి యేర్పడే గిరాకి మినహాయించి నికరమైన అమ్మకం నమ్మకం లేకుండా పోయింది. తెలుగు దేశంలో పొగాకు పంట విరివిగా విస్తరించటానికి బాధ్యులైన విదేశీ "మొనాపలీ" కంపెనీయైన ఐ. ఎల్. టి. డి. రైతుల దగ్గర ఉత్పత్తియైన యావత్తు పరమును కొనుగోలుచేసే బాధ్యత విస్మరించి మేలిరకం పొగాకును ఏరుకొని మీదనే ధరలకు స్వీకరించి తాము దయతో స్వీకరించే కొద్దిపాటి మధ్యరకం, నాసిరకం పొగాకు రకాలను చాలా తక్కువ రేట్లకు కొనుగోలు చేసుకుంటున్నది. సారవంతమైన తెలుగు నేలలలోని విస్తృత పీలి పొగాకు పరిశ్రమవారలు సొమ్ము చేసుకున్నారు గాని, పొగాకు రైతుల దుస్థితికి బాధ్యతవహించేవారు లేకపోయారు. ఎన్ని కష్టనష్టాల కోర్చియైన ముందు ముందు సొమ్ము చేసుకోగలమను గంపెడాశతో రైతులు పట్టుదలగా పొగాకుపంట సేద్యమును అంటిపెట్టుకున్నారు. పొగాకు పరిశ్రమలో ఏర్పడిన ప్రస్తుత మాంద్యాన్ని తొలగించె నిమిత్తం పరిస్థితుల నన్నింటిని సమీక్ష చేసుకోడానికి ఈ సమావేశం అత్యంతావశ్యకమూ, ప్రయోజనకరమూ అని నా విశ్వాసం.

భారత దేశం పండించే మొత్తం పొగాకు పంటలో ఆంధ్ర దేశంలో నూటికి ముప్పయి ఒక్కపాళ్ళు పండుతున్నది. ఆంధ్ర దేశంలో పండించే పంటలలో ఒక్క గుంటూరుజిల్లాలోనే నూటికి అరవై వంతులు పండుతున్నది. పొగాకు పండించే ఇతర జిల్లాలలో ప్రధానమైనవి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు.

ఆంధ్ర దేశంలో 1952-53 సంవత్సరాలలో రైతులు 2,51,000 ఎకరాలలో 164.4 మిలియను పౌనుల పొగాకును పండించారు. అందులో 1,38,000 ఎకరాలలో ఎంభై మిలియను పౌనులు వర్జీనియా పొగాకు, మిగిలింది యితర రకాలు.

వర్జీనియా పొగాకు ప్రధానంగా సిగరెట్టు పరిశ్రమలో ఉపయోగిస్తారు. కొద్దిగా బీడీలకు, తమ్మకిందా వినియోగిస్తారు. నాటు పొగాకు తక్కువరకం సిగరెట్లకు, హుక్కాకు వాడకం చేస్తారు. లంక పొగాకుతో చుట్టలు చేస్తారు. ఒక్క తెలుగు దేశంనుంచి 1951 లో 8 కోట్ల పౌనుల పొగాకు ఎగుమతి అయింది. ఆ యెగుమతుల వల్ల పన్నెండుకోట్ల రూపాయలు విదేశీ ద్రవ్యం సంపాదించగలిగాము. 1952 లో 13½ కోట్లు ఖరీదుచేసే 9 కోట్ల పౌనుల పొగాకు ఎగుమతి అయింది. 1953 లో ఎగుమతులు 7 కోట్ల పౌనులకు తగ్గి పన్నెండు కోట్లు మాత్రమే ఆర్జించగలిగాము. అంతేగాక 1953 సంవత్సరాంతానికి పొగాకు నిల్వలు దేశంలో దిగబడిపోయినై. మొత్తం మన రాష్ట్రంలో మిగిలిపోయిన ఆయిదుకోట్ల పౌనుల పొగాకును గాను ఒక్క గుంటూరుజిల్లాలోనే భాగం పొగాకు 2 కోట్ల 60 లక్షలపౌన్లు, ఎందు వర్జీనియా 15 లక్షల పౌన్లు, నాటు పొగాకు 15 లక్షల పౌన్లు, జాట్టి పొగాకు రెండున్నర లక్షల పౌన్లు నిలిచిపోయింది.

పొగాకు నిలవలు మారి మాంద్య పరిస్థితులు దృష్టిలో వుంచుకొని ఆహార సమస్యా పరిష్కారానికి తోడ్పడుతుందన్న సాకుతో కొంతమంది అసలు పొగాకుపంటే తగ్గింపటాలని రైతులకు సూచిస్తున్నారు. ప్రాజెక్టుల వృద్ధియై నూతన పద్ధతులపైన హెచ్చు ఆహారధాన్యాలు రైతులు పండిస్తున్నందువల్ల దేశంలో ఆహార సమస్య పరిష్కృతమై పోనుంటడమే గాక ఆహారధాన్యాల ధరలు కూడా రక్షణ పొందవలసిన పరిస్థితికి మనం చేరువగా వచ్చాం. అంతేగాక మనదేశంలో పొగపీల్చేవారికి విదేశాలమీద ఆధారపడవలసిన దుస్థితి కలిగించకుండా వుండాలంటే, మన పొగాకు పంటను విడనాడుకోవటం వివేకవంతమైన

త్రమము. రైతులకు తేల్చి చెప్పిన ప్రభుత్వాధికారులు లేరు. ఏ రకమైన ఎరువులు, ఏ వ్యవసాయ విధానాలు మంచివో, ఏ నేలలో మేలిరకం పొగాకు ఎక్కువగా దిగుబడి అవుతుందో ప్రజలకు చూపించినవారు లేరు. ఎరువుల కంపెనీలు పొగాకు పరిశ్రమవారలు చేసే ప్రచారానికి అనుగుణంగా ఆయువంశిక వ్యవసాయానుభవంతో రైతులు తమంతటతామే ఈ పజ్జతో చేతనైన మెరుగులు దిద్దుకుంటున్నారే గాని అందుకు సాయం చేసిన ప్రభుత్వ సంస్థలు లేవు. ఈమధ్య నాసిరకం, నడింపరకం పొగాకులు దిగుబడికాకుండా క్యూరింగు జరిగే విధానాలు కనిపెట్టినట్లు కొందరు చెప్పుకుంటున్నారు. కాని, ఇంతవరకు రైతులకు ఆ ప్రయోజనం అనుభవంలోకి రాలేదు. మేధాసంపన్నులైన పరిశోధనా శాస్త్రజ్ఞులు కనిపెట్టే నూతన విశేషాలవల్ల అత్యధికమైన ప్రయోజనం సమకూరుతుందనే సత్యాన్ని వ్యతిరేకించటం పోయినా, ఎట్టి పరిస్థితులలో కూడా రైతులు పండించే పంటలో నాసిరకం పొగాకు దిగుబడి మన వాతావరణ పరిస్థితులలో అనివార్యమని ఆమోదించక తప్పదు. అందువల్ల రైతులు పండించే నాసిరకం పొగాకునుకూడ విక్రయం చేసే మార్గాంతరాలు వెదకి వారికి దరిగిట్టుబాటు చేయాలి. చైనా, రష్యా ఇంకా ఇతర ఐరోపా దేశాలు ఇండొనేసియా మొదలైన దేశాలు అప్పుడప్పుడు విరివిగా మన నాసిరకం పొగాకు కొంటున్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ దేశాల్లో ప్రజలకు మన తక్కువరకం పొగాకుతో చేయబడిన సిగరెట్టు ఆమోదకరమైనప్పుడు మన దేశంలోని ప్రజల రుచికి కాల్చుకు ఎందుకు నాణ్యంలేదో దురూహ్యం. నాసిరకం పొగాకును మనమే వినియోగించుకొని మేలిరకాలు విదేశాలకు పోటీకి నిలబి ఎగుమతి చేసి, ఇంకా అదనంగా విదేశీ మారకం ఆర్జించుకోవడం దేశభక్తి ప్రపూరితమైన చర్యకాదా?

ఎంతో నాసిరకం పొగాకు ఎరువుకింద మట్టియైపోతున్నది. అపేక్షితంక అమ్మకం కొంత విదేశాలకు పంపించే నయము యాద పిల్లలు ముక్కటం లేదు. విదేశీ మారకాన్ని ఆర్జించుకోవడం దేశభక్తి లక్షణం. భారతదేశంలోని ఫ్యాక్టరీలవారు నాసిరకం పొగాకుమీద చాలా హెచ్చు పన్ను చెల్లించవలసి రావటంవల్ల

గుంటూరు మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. వీరయ్యగారు

పరికాదు. పాలీనా పదిహేనుకోట్ల విదేశీ మారకం ఆర్జిస్తూ కేంద్ర ప్రభుత్వానికి పదహారుకోట్ల ఆదాయాన్ని చేకూర్చుతున్న ఈ పరిశ్రమను రక్షించుకొని దాని లోని లోపాలను తొలగించి వేసుకోవాలే గాని నిరుత్సాహపడి పొగాకు పంటను చేజేతులా విడదిపెట్టుకోవడం దేశానికి క్షేమకరం కాదు.

పొగాకు పండించే యేరియా తగ్గించి ఏయేటికాయేటి మార్పే విక్రయింప వీలు లేని అదనపు సరుకును పరిహరించాలని సూచిస్తున్న కొంతమంది ప్రామాణికులు ఉన్నారు. రైతులు గుడ్డిగా నాటుకుపోతున్నారను విమర్శ యిటులో ధ్వనించుచున్నా, పోలేదు కాని, ఇందుకు రైతులను దుయ్యబట్టటం హాస్యాస్పదం. ఇంతవరకు ఒక్క ఐ. ఎల్. టి. డి. కంపెనీవినా ఏ యేడుకూడా ముమ్మందుగా ఆ మరుసటి సంవత్సరానికి తామింత పొగాకును ఖరీదు చెయ్యగలమని వెల్లడించలేదు పోనీ ఎవరు గాని విదేశాలలో ఇండియా దేశపు పొగాకుకు ఇంత విడుదల కాగలదని సుమారు గానైనా రైతులకు నిర్ధారించి చెప్పేవారు లేరు. రోడీషియా రైతులు బ్రిటిషు వ్యాపారస్తులతో ముందు గానే తమదగ్గరనుండి తీసుకోవలసిన పరిణామాన్ని గురించి ఒప్పందం చేసుకుంటున్నట్లు తెలిసి, కేంద్ర ప్రభుత్వం పొగాకు రైతుల రక్షకరాయబారవరాన్ని మన దేశంనుండి పంపించ నిలపెట్టలేదు. ప్రభుత్వంవారు పూర్తి శ్రద్ధ తీసుకొని మన దేశంలోనూ, ఇతర దేశాలలోనూ వినియోగపడవలసిన పొగాకు మొత్తమును సుమారుగానైనా ముమ్మందుగా రైతులకు హెచ్చరించి తెలుపకనే, రైతులు పొగాకు పంట ఏరియాను తగ్గించాలనో, హెచ్చించాలనో నిర్ణయించడం ధర్మంగాదు.

మన దేశంలో వ్యవసాయ శాఖలో ఎంతో కాలంనుండి పరిశోధనలు సాగుతూవున్నవి. కాని సుద్ధ్యనవకాఠు అందించి సత్ఫలితాలు ప్రజలకు సిద్ధించిలేదు. ఏ నేల, పొగాకు పంటకు అత్యు

వర్జీనియా పొగతోట

మహాసభకు ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్రప్రభుత్వం మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు

గిట్టుబాటుగాక మేలిరకం పొగాకునే వినియోగిస్తున్నారు. ప్రభుత్వం పౌను మూడు రూపాయలు ఖరీదుచేసే ఒకటో నంబరు మీద ఎంత పన్ను వసూలు చేస్తున్నదో అంతే పన్ను పౌను మూడు అణాలు అమ్మే నాసిరకంమీద కూడా విధిస్తున్నది. ప్రభుత్వము నాణ్యాన్ని బట్టి పన్ను విధించే సూత్రాన్ని అమలు పరుస్తూ దేశీయ పారిశ్రామికులను ఇంకా హెచ్చుగా నాసిరకం పొగాకును వాడకం చేసేటందుకు ఈ త్వర్వ లీయాలి. రైతులకు తమ శ్రమ గిట్టుబాటు కావడం వారి సరుకు యావత్తూ విడుదలైనప్పుడే. అందులో కొద్దిగా తేలే మేలి రకం పెండెలు భములు గోల్డ్ ధరలు తెచ్చి, మిగిలిన పరక గొమ్ములమీద నష్టపడి కూరుకుపోవుచున్నప్పుడు వారి దుస్థితి వర్ణనాతీతం.

వర్జీనియా పొగాకు బహు సున్నితమైన పంట. ఏమాత్రం నెమ్ము యెక్కువైనా రంగు చెడుతుంది. నెమ్ము చాలకుంటే మూల్యం అయిపోతుంది రీడ్రై చేయక పోయినా, సరియైన వాతావరణంలో భద్రపరచక పోయినా పొగాకు కాంతి, నాణ్యం చెడుతుంది. క్యూర్ చేసిన వెంటనే పొగాకును గ్రేడుచేసి ఎంత త్వరగా రీడ్రై చేయిస్తే అంతగా దాని విలువను కాపాడవచ్చు. తెలుగు దేశంలో ఉన్న 15 రీడ్రైయింగు ఫ్యాక్టరీలలో గంటకు మొత్తం మీద 150 పౌనుల పొగాకు రీడ్రై చేసినప్పటికి అవసరం తీరడంలేదు. రంగు, ఆకు లక్షణంమీద పొగాకు ధర ఆధారపడిఉంది. రైతులు నాలుగు నాళ్ల పాటు నిలద్రొక్కుకుని పక్వమైన ధర రాబట్టుకోవాలంటే రీడ్రై చేయించుకొనే వసతులు చాలకం లేవు. ఇండియన్ సెంట్రల్ టుబాకో కమిటీవారు ఎంతో ఒత్తిడి చేసిన యొక రీడ్రైయింగు యంత్రాన్ని గుంటూరుకు చేర్పించినా ప్రయోజన రహితంగా ఉంచారే గాని, యితివరకు పని ప్రారంభించకపోవటం దురదృష్టం. పొగాకు

(మిగతా 9వ పేజీలో)

"నాసిరకం పొగాకు విడుదలకు ప్రభుత్వం చర్య తీసుకోవాలి"

మహాసభలో ఆహ్వాన సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

ఇంకా యూరోప్ వండే నాసిరకం పొగాకు విడుదలకు విదేశాలలో మార్కెట్లు సంపాదించడానికి ప్రభుత్వం కృషి చేయాలని దేశంలో కూడా దీని వినియోగం హెచ్చడానికి వీలుగా ఎక్సైజు పన్నులు తగ్గించాలనీ నిల్వ పొగాకుపై ఎక్సైజు సుంకాలను రద్దు చేయాలనీ, మార్కెటింగ్ యార్డులలో వేలం పద్ధతి కొంత కాలం నిలుపు చేయాలనీ గుంటూరులో జరుగుతున్న ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభ స్వాగతోపన్యాసంలో శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారు సూచించారు.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు జాగర్లమూడి చంద్రమౌళి గారి స్వాగతోపన్యాసంలో క్రింది విధంగా వున్నది:

"దేశం మొత్తంలో ఉత్పత్తి అగుచున్న అన్నిరకాల పొగాకులో గుంటూరు ప్రాంతంలో సగభాగం ఉంటుంది. విదేశాలకు ఎగుమతి అయ్యే వర్జీనియా పొగాకు అంతా గుంటూరు ప్రాంతంలోనిదే.

"గుంటూరుజిల్లాలోని ఒంగోలు, బాపట్ల, నరసరావు పేట, సత్తెనపల్లి, గుంటూరు, తాలూకాలు కృష్ణాజిల్లాలోని విజయవాడ, నన్నవరం, నూజివీడు తాలూకాలలో కొంత భాగం పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు, చింతలపూడి తాలూకాలు, తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి, భద్రాచలం, ప్రాంతాలలో పొగాకు ప్రధానమైన పంటయే గాక ముఖ్య పరిశ్రమగా కూడా రూపొందింది. ఆంధ్ర దేశంలో మిగతా ప్రాంతాలలో నైతం పొగాకు ఉత్పత్తి కొద్దిగానో, గొప్పగానో, జరుగకపోవుట లేదు. ఇందులో వర్జీనియా పొగాకు పై తాలూకాలలో ముఖ్యమైన స్థానం ఆక్రమించుకొన్నది.

"వర్జీనియా పొగాకు ఉత్పత్తి చేయుటలో ముప్పదివేల రైతు కుటుంబాలు నియుక్తమై యున్నవి. కేవలం క్యూరింగు చేయుటకే దాదాపు లక్షా యాభై వేలమంది కార్మికులకు మూడు, నాలుగు మాసముల పర్యంతం పని దొరుకుతాయి. గ్రేడింగ్, యాకుకట్టి మూటలు కట్టుకట్టుట, ఎగుమతి, రీడ్రయింగు, మొదలుగాగల పనులకు సుమారు మూడులక్షలవరకు కూలీలు ఆరు నెలల కాలం పనిచేస్తూవుంటారు. అనేక వేలమంది విద్యాధికులైన వారికి గుమాస్తాలుగా, ఇతరత్రా కూడా ఈ పొగాకు పరిశ్రమ జీవనాధారమిస్తుంది. రైతువద్దనుండి మార్కెట్లు కేంద్రాలకు, గోడౌనులవద్ద నుండి గిడ్డంగులకు రీడ్రయింగు మిషనుల వద్దకు, అటునుండి మద్రాసు, కాకినాడ, విశాఖపట్టణం రేవులకు పొగాకును వివిధ దశలలో రవాణా చేయుటకు అనేక వేల ఎడ్లబండ్లకు మూడు, నాలుగు మాసాల పర్యంతము బాడుగలు లభిస్తూ ఉంటాయి. వారి బాడుగలతో జీవించు వారనేకులుండిరి. పొగాకు రవాణాపని కల్పిస్తుంది.

"నారుపెంపకం, నాటకం, కలుపు, సత్తెపనులు వగైరా వర్జీనియా, నాటు పొగాకులకు సంబంధించిన వ్యవసాయపు పనులలో లక్షలకొలది వ్యవసాయ కూలీలు కుటుంబాల వారికి పని దొరుకుతున్నది. ఇంతే గాకుండా వడ్రంగి, కమ్మరి వగైరా చేతి వృత్తులవారికికూడా యీ ప్రాంతంలో పొగాకును సంబంధించిన పరిశ్రమ పనులు కల్పిస్తుంది. ఈ విధంగా పొగాకు గుంటూరు మొదలైన జిల్లాలలో ప్రజల నిత్యజీవితాలతో పెనవేసుకొని యున్నది కనుక పొగాకు ఉత్పత్తి అమ్మకాలసమస్య అంటే ఈ ప్రాంతాల ప్రజల జీవన్మరణ సమస్యగా ఎంచవలసి యున్నది. పొగాకుకు ఏర్పడిన దుస్థితిని గురించి ఇటీవల కొన్ని నెలలనుండి పత్రికలద్వారా కొన్ని వివరాలు ప్రకటింపబడుతున్నాయి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వద్దకు రాయబారములు నడిపి పొగాకు సమస్య వారి దృష్టికి తెచ్చుటకు ప్రయత్నాలు జరిగాయి వీటన్నింటి ఫలితంగా యీ మహాసభ జరుపుటకు కారణమైంది. ఇటు రైతాంగంలోను, అటు ప్రభుత్వ వర్గాలలోను పొగాకు సమస్యకు పరిష్కారమార్గాలు కనుగొనుటకు ఈ మహాసభ సహాయపడుతుందనే ఆశ కలుగుతూంది.

"వర్జీనియా పొగాకు పండించుటకు రైతుకు ఎకరాకు సుమారు రూ. 300. ఖర్చుఅవుతుంది. బ్యారెన్‌కు 10 ఎకరముల చొప్పున రైతు ఒక బ్యారెన్‌కు పరిగొని అది పండించుటకు కనీసం రూ 3,000 ఖర్చు అవుతుంది. ఇదిగాక రైతు భూమికవులు వేరే చెల్లించవలసి ఉంటుంది. గత మూడేండ్లనుండి పొగాకు పంట నష్టదాయకంగా నున్నందున కవుళ్లు కూడ బకాయిపడవలసి వచ్చినది. అందువలన కవులు ముందుగా యివ్వనిదే భూమి విచ్చుటలేదు.

ఆంధ్రరాష్ట్రంలో 18,000 బ్యారన్లు ఉన్నవి. వాటిక్రింద 1,80,000 యకరాలలో వర్జీనియా పొగాకు పండించబడుచున్నది దీనికగుచున్నవ్యయం సుమారు 8 కోట్ల రూపాయలు ఇందులో కవుళ్లకింద రైతు యివ్వవలసిన మొత్తం చేర్చబడలేదు ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి వడ్డీవ్యాపారస్తులు ఈ మొత్తంలో సగంకూడ యివ్వజాలకున్నారు. ఏకొద్దిమందికో అప్పు లభ్యమవుతుంది. అదికూడ హెచ్చువడ్డీతో మాత్రమే. తతిమ్మావారు నానా అగచాట్లు పడుతున్నారు. ముక్కలుకున్న ఎరువుకు, ఎరువుకున్న బొగ్గుకు డబ్బు కొరకడం లేదు. ఇంత వ్యయప్రయాసల కోర్చి పండించుకున్నా దిగిన సరుకంతా అమ్ముడుపోతుందా అంటే అదీలేదు. ఇంత నమ్మకంలేని పంటను ఎందుకయ్యా రైతు పండించుకున్నాడు అనే ప్రశ్న రావచ్చు. గడచిన సంవత్సరములలో రైతు యీ పంటను పండించి కొంత ప్రయోజనం పొందియుండవచ్చును. ఆ భ్రమయే యీనాటికి రైతును ప్రోత్సాహించుచున్నది. మనం పండించగలిగిన మేలురకపు పొగాకు అంతా ఒక ఇంగ్లాండే కొనగలదు. కాని మన రైతు ఉత్పత్తిచేసిన దానిలో సుమారు నూటికి 30 లేక 40 వంతులు మాత్రమే మేలురకపు పొగాకు తయారవుతుంది. మిగిలినదంతా తక్కువ రకపు పొగాకు. మేలురకం అంతా అమ్ముడుపోయిన మాత్రాన రైతుకు గిట్టుబాటు గాదు. తక్కువరకపు పొగాకంతయు గిట్టుబాటు ధరలకు అమ్ముడుపోయినవాడే రైతుకు ప్రతిఫలం దక్కుతుంది.

ఈ తక్కువ తరగతుల పొగాకును ఎక్కువగా వాడే దేశాలు చైనా, జపాను, ఇండొనేసియా, రష్యా, హాంగ్‌కాంగ్, యితర యూరపు దేశాలు. చైనా, జపాన్ దేశాలు దాదాపు వారికవసరమైన పొగాకును ఉత్పత్తి చేస్తున్నవి. మిగిలినవి

(మిగతా 9వ పేజీలో)

ఇండో-అగ్రి లిమిటెడ్

మానేజింగు ఏజంట్లు

షావాలెస్ & కంపెని లిమిటెడ్

ఆంధ్రరాష్ట్రమునకు

మేలు రకపు ఎరువులను సరఫరా చేయువారు

ఆంధ్ర దేశమంతటా డిపోలలోను ఏజంట్లవద్ద దొరకును

నాణ్యము తెలిసినవారు వాడు సబ్బు

పరిశోధించి ఎన్నుకబడిన టానిక్ వెజిటబుల్ నూనెలతోను, మరియు తదితర పదార్థములతోను ప్రత్యేకముగా అత్యుత్తమమగు మార్పులేని శ్రేష్ఠతను కలిగి యుండునట్లు తయారైనది. మిక్కిలి పెద్దదైన ఈ టాయిలెట్ సబ్బు నురుగును వాడిన పిమ్మట ఆహ్లాదకరముగాయుండి ఎంతోసేపు సుగంధ పరిమళము విలిచి యుండును



జ్ఞాపకముంచుకొనుడు

మనోహరమైన ఈ సబ్బు పరిశుభ్రము, లాభదాయకము అని శాస్త్రీయముగా రుజువు చేయబడినది. ★ చూచుటకు గాజువలె నిష్కళంకముగా యుండు వస్తువులు పరిశుభ్రతనుగాని, శ్రేష్ఠతనుగాని ఎంత మాత్రము సూచించనప్పటికీ కొన్ని సబ్బులను చూచి, చాలా మంది పొరపడుచున్నారు.

గోద్రెజ్ వారి శ్రేష్ఠమగు ఇతర వస్తువులు హెయిర్ టానిక్—యూడి కోలన్—షేవింగ్ స్టిక్—గుడ్డల సబ్బు (పొడుము)—సబ్బు ముక్కలు (ఫ్లేక్స్)

ఇతర సుగంధమును కోరువారికి గోద్రెజ్ నెం. 2

*యునైటెడ్ స్టేట్స్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్ వారి సర్క్యులర్. "సబ్బులను పరిశీలించుటకు పద్ధతులు సూచనలు."

గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్.

మెంబరు: ఇండియన్ సోప్ & టాయిలెట్రీస్ మేకర్సు అసోసియేషన్

భారతదేశపు ఆర్థిక వ్యవస్థలో పొగాకు ప్రాధాన్యం

రచన

డాక్టర్ ఎం. ఎస్. పటేల్

భారతదేశపు ఆర్థిక వ్యవస్థలో పొగాకు ఎన్నతగిన ఒక ప్రత్యేక స్థానముంది. దేశంలో సాగుకు లాయకైన భూమి విస్తీర్ణంలో నాటికి 0.24 వంతులు మాత్రమే పొగాకు పంట క్రింద ఉన్నప్పటికీ పొగాకు పరిశ్రమ దేశంలోని ప్రధాన పరిశ్రమలలో ఒకటి. ప్రత్తి, జనపనార, నూనెగింజలతో పాటు పొగాకు కూడా ప్రధానమైన వ్యాపార పంటలలో ఒకటి. 1952-53 సంవత్సరంలో మన దేశంలో 4910 లక్షల పౌనుల పొగాకు పండించబడింది. ఇది మనదేశావసరాలకే కాక విదేశాల అవసరాలను కూడా కొంతవరకు తీర్చడానికి సరిపోతున్నది. 1952-53 లో ఇందువల్ల 15.6 కోట్ల రూపాయల విలువగల విదేశీ మారకం మనకు లభించింది. పైగా ఎక్సైజ్ సుంకాల క్రింద 34.2 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వానికి లభిస్తున్నవి. దేశంమొత్తంమీద అనేక లక్షల మందికి ఇందువల్ల జీవనోపాధి కలుగుతున్నది.

విస్తీర్ణం-ఉత్పత్తి

దేశం మొత్తంమీద వ్యవసాయోత్పత్తులలో నాటికి 0.24 వంతులు మాత్రమే పొగాకు అయినప్పటికీ ప్రపంచం మొత్తంమీద చూస్తే మూడో స్థానం ఇండియాకు లభిస్తున్నది. అమెరికా, చైనాల తరువాత ఇండియాలోనే పొగాకు హెచ్చుగా ఉత్పత్తి అవుతున్నది.

రష్యా, జపాన్, బ్రెజిల్, టర్కీ, ఇటలీ, పాకిస్తాన్, కెనడా, గ్రీస్, ఫ్రాన్సు, దక్షిణ రొడీషియా వగైరా దేశాలలో కూడా పొగాకు హెచ్చుగానే పండుతున్నది.

గడచిన అయిదు సంవత్సరాలలో ఇండియాలో పొగాకుపంట వివరాలు క్రింద పేర్కొన్నది.

సంవత్సరం	విస్తీర్ణం (వేల ఎకరాలలో)	ఉత్పత్తి (లక్షల పౌనులలో)
1948-49	803	5710
1949-50	860	5910
1950-51	904	5090
1951-52	712	4590
1952-53	798	4910

భారతదేశంలో పొగాకు పండించే ప్రాంతాలలో ఆంధ్ర దేశం అతి ప్రధానమైనది. 1952-53 లో ఆంధ్ర దేశంలో 1640 లక్షల పౌనుల పొగాకు పండింది. దాదాపు దేశం మొత్తంమీద పొగాకు పంటలో మూడో వంతు ఇక్కడే పండింది. ఆ తరువాత వర్జీనియా సిగరెట్టు పొగాకు పంటలో నూటికి 95 వంతులు ఇక్కడే పండింది. ఇంక బొంబాయి రాష్ట్రం (480 లక్షల పౌనులు), ఉత్తర ప్రదేశ్ (400 లక్షల పౌనులు) పశ్చిమ బెంగాల్ (290 లక్షల పౌనులు) పండించాయి.

ఇవి కాక బీహారు, హైదరాబాదు, అస్సాం, మైసూరు, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మధ్యభారత్, పంజాబ్, వింధ్యప్రదేశ్ లలో కూడా పొగాకు హెచ్చుగా పండుతుంది ఒక్క బొంబాయి రాష్ట్రంలో తప్ప ఇతర తా పొగాకు సేద్యంపై ఎట్టినిషేధాలు లేవు

“నికోటినా టాబకమ్” “నికోటినా రస్టికా” అనేవి ఇండియాలో విశేషంగా పెరిగే పొగాకురకాలు. ఇవికాక రాష్ట్రాలలో ఇంకా అనేక రకాల పొగాకును పండిస్తున్నారు

పశ్చిమ బెంగాల్ లో జాతిపొగాకు, ఉత్తర గుజరాత్ లో బీడి, గుంటూరు ప్రాంతాలలో నాటుపొగాకు, తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాలలో లంక పొగాకు తిరుచిరాపల్లి, దిండిగల్, కోయంబత్తూరులలో చెరూట్, తంబాకు పొగాకు పండించబడుతున్నాయి గుంటూరు ప్రాంతంలో వర్జీనియా పొగాకు, వైట్ బర్లె పొగాకు హెచ్చుగా పండించబడుతున్నాయి ఇండియా మొత్తంమీద పండించబడే వర్జీనియా పొగాకులో నూటికి 95 వంతులు గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలలోనే పండించబడుతున్నది

ఆంధ్రరాష్ట్రంలో వర్జీనియా పొగాకు పంట వివరాలు క్రింద పేర్కొనబడినవి

సంవత్సరం	విస్తీర్ణం (వేల ఎకరాలలో)	ఉత్పత్తి (లక్షల పౌనులలో)
1948-49	132	870
1949-50	133	830
1950-51	153	940
1951-52	139	850
1952-53 *	137	780

బెంగాల్ లో మోతీహారీ పొగాకు, బీహారులో, ఉత్తరప్రదేశ్ లో, పంజాబులో విలాయితీ పొగాకు హుక్కాకు, తంబాకు, నశ్యం గా ఉపయోగపడుతున్నాయి.

బీడీ పొగాకు బొంబాయి రాష్ట్రంలో చరోటార్, నిప్పాణి ప్రాంతాలలో హెచ్చుగా పండుతున్నది. బీహారులో ఉత్తరప్రదేశ్ లో కూడా కొంతవరకు పండుతున్నది. చుట్ట, చెరూట్ పొగాకు మద్రాసులోను, బెంగాల్ లోను, హుక్కా పొగాకు ఉత్తరప్రదేశ్ లోను, పంజాబులోను, బీహార్ లోను, కొంతవరకు బొంబాయిలోను కూడా పండుతున్నది. ఇంక నశ్యానికి, తంబాకుకు ఉపయోగించబడే పొగాకు మద్రాసులో, బొంబాయిలో, ఉత్తరప్రదేశ్ లో, ఒరిస్సాలో హెచ్చుగా పండించబడుతున్నది.

బ్యారన్లు

సిగరెట్టు పొగాకును పదును చెయ్యడానికి ఫ్లూ-క్యూరింగ్ బ్యారన్లు చాలా ముఖ్యం. మిగతా రకాలపొగాకును ఎండలో ప్రేలాడగట్టి గాలికి ఆరగట్టి, కేలలో మాగబెట్టి పదును చేస్తుంటారు.

టేబుల్—3. ఆంధ్రదేశంలో ఫ్లూ-క్యూరింగ్ బేరన్లు (1951)

జిల్లా	సింగిల్ ఫర్నెస్ బ్యారన్ల సంఖ్య.	డబుల్ ఫర్నెస్ బ్యారన్ల సంఖ్య.	మొత్తం
గుంటూరు	10,579	1,101	11,680
కృష్ణా	2,336	66	2,402
పశ్చిమ గోదావరి	2,282	117	2,399
తూర్పు గోదావరి	1,918	208	2,126
నెల్లూరు	168	45	213
మొత్తం	17,283	1,537	18,820

వీటి సంఖ్య 1935 లో 1603 మాత్రమే కాగా 1951 నాటికి 18,820 వరకు పెరిగింది.

ఎగుమతులు-దిగుమతులు

ఇండియాలో ఏటా 50 కోట్ల పౌనుల పొగాకు పండుతున్నప్పటికీ-అందులో నూటికి 20 వంతులు మాత్రమే విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది ఇందుకు కారణం ఈ పొగాకు ఒక ప్రమాణంలో పొగాకు పరిశ్రమకు సాగించడానికి పనికి రాకపోవడమే. పైగా 1003 75 వంతులు హుక్కా, బీడీ, తంబాకు పొగాకు రకాలే పండించబడుతున్నాయి ఈ రకాలకు విదేశాలలో అంతగిరాకీ లేదు ఈ టేబుల్ చూస్తే మన ఎగుమతి వ్యాపారం వివరాలు తెలుస్తాయి.

‘టేబుల్’ 4. ఎగుమతి వివరాలు:

	(లక్షల పౌనులలో)			(ఎగుమతుల విలువ కోట్ల రూ. లలో)		
	నౌకలలో, విమానాల్లో,	నేలమీద	మొత్తం	నౌకలలో, విమానాల్లో	నేలమీద	మొత్తం
1948-49	558	184	742	8.3	3.9	12.2
1949-50	866	93	959	13.0	3.8	15.3
1950-51	982	161	1143	15.1	3.2	18.3
1951-52	1074	163	1237	16.9	5.1	22.0
1952-53	509	—	—	13.7	1.8	15.5

1945 జూన్ నుంచి నేలమీదుగా పొగాకు మాత్రమే విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది.

ఇండియా పొగాకుకు ఇంతవరకు బ్రిటన్ లో గిరాకీ హెచ్చుగా ఉండేది 1952-53 లో నూటికి 40.5 వంతుల పొగాకు ఇండియానుంచి బ్రిటన్ కు ఎగుమతి చేయబడింది

బ్రిటన్ తరువాత పాకిస్తాన్, జపాన్ లలో మన వర్జీనియా పొగాకుకు మేలిరకం పొగాకుకు పెద్దగిరాకీ, ఉంది లంకలో కూడా గిరాకీ వున్నది ఇంకా రష్యా, చైనాలకు కూడా మన పొగాకును ఖరీదు చేయాలనే ఉంది. ఇండియాకు పొగాకు దిగుమతులు తక్కువే అన్న సంగతి ఈ టేబుల్ చూస్తే స్పష్టమవుతుంది.

టేబిల్ 5

ఇండియా దిగుమతులు

సంవత్సరం	మొత్తం (లక్షల పౌనులలో)	విలువ కోట్ల రూ. లలో
1948-49	133.5	3.65
1949-50	85.2	2.41
1950-51	61.6	2.74
1951-52	52.1	1.99
1952-53	56.3	1.80

ఎపుగా పెరిగిన పొగ మొక్క

అమెరికా నుంచి క్రొత్తగా వర్జీనియా పొగాకు జావా, సుమత్రాలనుంచి చోరం పొగాకు, లంకలో జాఫ్నా నుంచి కొంత తంబాకు దిగుమతి చేసుకోబడుతున్నది.

ఇండియాలో పొగాకు వినియోగం కూడా క్రమంగా పెరుగుతున్నది 1948-49 లో 3590 లక్షల పౌనుల పొగాకు స్వదేశంలో వినియోగపడగా, 1952-53 లో ఇది 5330 లక్షల పౌనులవరకు పెరిగింది.

ఎక్సైజ్ సుంకాలు

1951-52 బడ్జెట్ రివైజ్డు అంచనాల ప్రకారం ఎక్సైజ్ సుంకాల క్రింద 83.3 కోట్ల రూపాయలు ఆదాయం వస్తే అందులో పొగాకు పన్నువల్ల 34.3 కోట్ల రూపాయలు వచ్చాయి.

1948-49 లో ఈ సుంకం 25.9 కోట్లు కాగా, 1952-53 లో ఇది 34.2 కోట్లకు పెరిగింది. అన్నిరకాల పొగాకుపైన కేంద్రప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని వసూలు చేస్తున్నది పొగాకులో రకాలనుబట్టి పౌనుకు విడున్నరలగాయతు అణాలవరకు రకం కాలుగా ఎక్సైజ్ సుంకం వసూలు చేయబడుతున్నది ఇందువల్ల పొగాకు ధర, పొగాకుతో తయారుచేయబడే వస్తువుల ధరలు క్రమంగా పెరిగాయి అలాగే విదేశాలకు ఎగుమతి చేయబడిన పొగాకు ధరలు కూడా కొంతవరకు పెరిగాయి

అలాగే పొగాకుతో తయారుచేసిన వస్తువులపై వాటివాటి నాణ్యాన్నిబట్టి, ధరలనుబట్టి ఎక్సైజ్ సుంకాలు మారుతూ వున్నవి చుట్టలకు పౌనుకు నాలుగు అణాలు లగాయతు పన్నెండు అణాలవరకు, సిగరెట్లపై అడ్‌వలోరమ్ లగాయతు పన్నెండున్నరవరకు పన్ను విధించబడుతున్నది. ఇది కాకుండ ప్రతి పది సిగరెట్లకు కాణీ వంతున సర్‌చార్జి వసూలు చేయబడుతున్నది. పైగా పది సిగరెట్ల ధర అయిదున్నర అణాలకు మించేయెడల ఈ సర్‌చార్జి అర్థణా వంతున వసూలు చేయబడుతున్నది. ఇవే కాక ప్రభుత్వం, స్థానిక మార్కెట్ కమిటీలు కొన్నిరకాల పన్నులను వసూలు చేస్తున్నవి.

అమ్మకాలపన్ను : పొగాకుపై అమ్మకాల పన్నును విధించడం ఒక్కొక్క రాష్ట్రం ఒక్కొక్క పద్ధతిని అవలంబిస్తున్నది. పొగాకుపై పన్ను విధించినందుకు రాష్ట్రప్రభుత్వం పరిహారంగా ఏర్పాటు 1953 ఏప్రిల్ నుంచి ఇండియా ప్రభుత్వం రద్దుచేసింది.

ఇండియాలో పొగాకుతో సిగరెట్లు, చుట్టలు, చెరూట్లు, బీడీలు, నశ్యం, తంబాకు, హుక్కా, పొగాకు తయారుచేయబడుతున్నవి.

కొన్ని సిగరెట్టు ఫ్యాక్టరీలు చుట్టల ఫ్యాక్టరీలు తిప్పిచూస్తే, హుక్కా పొగాకు, తంబాకు, నశ్యం కుటీర పరిశ్రమలుగా వర్ధిల్లుతున్నాయి

సిగరెట్టు : గడచిన 15 సంవత్సరాలలో ఇండియాలో సిగరెట్ల పరిశ్రమ విశేషంగా వర్ధిల్లింది ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో విశేషమైన ప్రోత్సాహం లభించింది.

యుద్ధానికి పూర్వం ఇండియాలో ఏడాదికి 750 కోట్ల సిగరెట్లు ఉత్పత్తి చేయబడగా, గడచిన నాలుగు సంవత్సరాలలో 3,000 కోట్ల సిగరెట్లు ఉత్పత్తి ఆయనదైన ముందు తెసాగ నెలకొల్పబడింది ఇప్పుడు ఏటా 220 కోట్ల సిగరెట్లు మాత్రమే ఉత్పత్తి చేయబడుతున్నవి

ఇండియాలో పెద్ద సిగరెట్ల ఫ్యాక్టరీలు పశ్చిమ బెంగాల్ లో 3, బొంబాయిలో 7, హైదరాబాదులో 5, మైసూరులో ఒకటి, ఉత్తరప్రదేశ్ లో 1, బీహార్ లో 1 మొత్తం 18 కలవు

ఇటీవల కలకత్తాలో సిగరెట్టు కాగితం ఫ్యాక్టరీ ఒకటి స్థాపించబడింది.

సిగరెట్లు ఉత్పత్తిలో దాదాపు 20 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టబడినట్లు తెలుస్తున్నది దేశం అవసరాలలో నూటికి 95 వంతులు ఇక్కడే తయారౌతున్నాయి

చుట్టలు: చెరూటు

దేశంలో సిగరెట్టు పరిశ్రమ అంతగా చుట్టలు, చెరూట్ల పరిశ్రమ వృద్ధి చెందలేదు 1948-49 లో 1330 లక్షల చుట్టలు, చెరూట్లు దేశంలో ఖర్చుకాగా 1952-53 లో ఈ సంఖ్య 6220 లక్షలు అయింది.

చుట్టలు, చెరూట్ల ఫ్యాక్టరీలు పరిశీలన మద్రాసు రాష్ట్రంలో చాలావరకు వున్నాయి.

బీడీ, తంబాకు, నశ్యం

1952-53 సంవత్సరంలో ఇండియాలోని వివిధ రాష్ట్రాలలో 120, 203, 805 పౌనుల బీడీ పొగాకు, 108, 557, 814 పౌనుల తంబాకు, 7,578 530 పౌనుల నశ్యం పొగాకుఖర్చు అయింది.

ఇండియాలో ఇంత హెచ్చుగా పొగాకు పండుతున్నప్పటికీ ప్రధాన పరిశ్రమతో పాటుగా వర్ధిల్లవలసిన ఉపపరిశ్రమలు అంతగా పెంపొందలేదు.

ఏటా దేశం మొత్తంమీద పండే పొగాకులో నూటికి ఆయుదువంతులు మానవులకు ఉపయోగకారి కాదని ప్రకటించబడుతున్నది 1952-53 లో 411 లక్షల పౌనుల పొగాకు ఈ విధంగా పనికి రాదని ప్రకటింపబడింది.

ఈ పనికిరాని పొగాకును సద్వినియోగం చేయడం ఎలాగా అనే విషయమై కేంద్ర పొగాకు పరిశోధన సంఘం తరుపరిశీలన జరిపింది పూనాలో కెమికల్ ఇంజనీరింగ్ కెమికల్ లేబరెటరీ విజ్ఞానులు ఈ పనికిరాని పొగాకునుంచి చౌకగా నికోటిన్ సల్ఫేట్ ఉత్పత్తి చేయవచ్చునని నిరూపించారు ఈ ప్రకారం కొన్ని ఫ్యాక్టరీలను నిర్మించడానికి కూడా తగు ప్రణాళికలు సిద్ధంచేయబడ్డాయి ఇందువల్ల వృథాగా పోయే ఈ పొగాకు అంతా సద్వినియోగం కావడమే కాకుండా నికోటిన్ సల్ఫేట్ దిగుమతులకయ్యే కోట్ల కొలది డబ్బు కూడా దేశానికి మిగులుతుంది.

పొగవిత్తులు, నూనె

వర్జీనియా పొగాకులో నే గింజలు తీస్తున్నారు అందుచేత ఆంధ్ర రాష్ట్రంలోనే ఇందువల్ల వ్యాపారస్తులకు కొంత లాభం ఉండడానికి అవకాశం ఉంది.

ఈ పొగవిత్తుల నూనెతో వార్నిష్‌లు రంగులు, తెలకపిండితో పశుగ్రాసం ఎరువులు తయారుచేయబడుతున్నాయి.

పొగాకు పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి, ఇందుకు సంబంధించిన సమస్యల పరిష్కారంకోసం ఇండియా ప్రభుత్వం 1945 నవంబర్ లో కేంద్ర పొగాకు సంఘాన్ని స్థాపించింది ఈ సంఘం ఆధ్వర్యాన రాజమండ్రి లో కేంద్ర పొగాకు పరిశోధన సంఘం, గుంటూరులో సిగరెట్టు పొగాకు రిసెర్చి సబ్ స్టేషన్, వేదసందూర్ లో సిగర్-చెరూట్ పొగాకు రిసెర్చి స్టేషన్, పూసా లో హుక్కా, తంబాకు పొగాకు రిసెర్చి స్టేషన్, ఆనంద్ లో బీడీ పొగాకు పరిశోధన ప్రధాన కేంద్రం, నిప్పాణిలో బీడీ పొగాకు పరిశోధన సబ్ స్టేషన్, షాజహాన్ పూర్ లో హుక్కా పొగాకు రిసెర్చి సబ్ స్టేషన్ స్థాపించింది

పశ్చిమబెంగాల్ లో, కూచ్ బిహారులో పొరం పొగాకు పంట ఉత్పత్తికి తగు వసతులు కలవు దిన్‌హాటా కూచ్ బిహార్ దగ్గర ఒక పరిశోధన కేంద్రం ఇటీవల ప్రారంభించబడింది. ఈ సంఘం

1951 జనవరిలో “ఇండియన్ టొబాకో” పత్రికను ప్రారంభించింది తరువాత నెలనెలా టొబాకో “బులెటిన్”లను ప్రచురిస్తున్నది ఆంధ్రదేశంలో పొగాకు పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై చిన్నచిన్న కరపత్రాలను తెలుగులో అప్పుడప్పుడు ప్రచురించడం జరుగుతున్నది.

నిర్మాణదశలోవున్న మన ఆర్థిక వ్యవస్థలో పొగాకు పరిశ్రమకుగల ప్రాధాన్యం వ్యక్తమవుతున్నది కనుక దానిని విస్మరించరాదు.

“ఇండియన టుబాకో” పత్రిక సౌజన్యంతో.

గుంటూరు పొగాకు మార్కెట్ కమిటీ - రైతులకు దాని ప్రయోజనాలు

రచన

బి. యస్. ఆర్. కృష్ణ

మద్రాసు వాణిజ్య పంటల మార్కెట్ల చట్టం క్రింద రాష్ట్ర ప్రభుత్వం వివిధ జిల్లాలలో ఆయా వాణిజ్య పంటల అమ్మకం, కొనుగోళ్ళను క్రమబద్ధం చేయడానికిగాను మొదటిసారిగా 1939 లో తమిళ ప్రాంతంలో ఒకటి, ఆంధ్ర ప్రాంతంలో ఒకటి-రెండు మార్కెట్టు కమిటీలను నెలకొల్పింది. అలా ప్రథమంగా నెలకొన్న రెండు కమిటీలలోనూ, గుంటూరు మార్కెట్టు కమిటీ ఒకటి.

ఈ కమిటీ ఏర్పడిన మొదటి రెండు సంవత్సరాలు ప్రభుత్వముచే నామినేటు చేయబడిన కమిటీలు పరిపాలన నిర్వహించినవి అటు పిమ్మట మొదటిసారిగా 1941 లో ఈ కమిటీకి ఎన్నికల ద్వారా తొమ్మిదిమంది సభ్యులతో కార్యనిర్వాహక వర్గం ఏర్పడింది. ఈ విధంగా ఈ 15 సంవత్సరాలలోనూ, ఇప్పటికి ఆరు కార్యనిర్వాహక వర్గాలు పరిపాలనను నిర్వహించుతూ వచ్చినవి శ్రీ ఉప్పుటూరి వెంకట పున్నారావుగారు మొదట నామినేటెడ్ చెయిర్మన్, ఆ తరువాత కందిమళ్ళ రామమూర్తిగారు ఒకసారి నామినేటెడ్ చెయిర్మన్ గాను, రెండవసారి ఎన్నికోబడిన చెయిర్మన్ గాను పనిచేశారు.

ఆ తరువాత 1944 లో శ్రీ కొల్లా వెంకయ్య, 1947 లో సంకా వెంకటరంగారావు, 1950 లో శ్రీ పుల్లెల రత్తయ్యగారు చెయిర్మన్లుగా ఈ కమిటీ కార్యనిర్వాహక వర్గాలు ఎన్నికపై పరిపాలన నిర్వహించడం జరిగింది, ప్రస్తుతపు కార్యనిర్వాహకవర్గం 1953 లో ఎన్నికయింది శ్రీ కొల్లూరి వీరయ్యగారు యిప్పుడు చెయిర్మన్ గా ఉన్నారు. అంతకుముందు 9 మందిగా వున్న కార్యనిర్వాహక సభ్యుల సంఖ్య 1947 లో 12 వరకు పెంచబడింది.

అక్రమ తూకాల నిషేధం

గుంటూరు మార్కెట్టు కమిటీ ఏర్పడినదాది పొగాకు అమ్మకం, కొనుగోళ్ళ విషయంలో అనాదిగా వస్తున్న దురాచారాలను, అరిష్టాలను అరికట్టుటకు కృషి ప్రారంభించింది. క్రమబద్ధమైన మార్కెట్లను ఏర్పరచుట, తూకాలలో తప్పుడు రాళ్ళను ఉపయోగించుటవంటి మోసాలను అరికట్టుటకు కాటారాళ్ళను ముద్ర వేసే విధానాన్ని ప్రవేశపెట్టి, తప్పుడు తూకాలకు కారకులయిన వారిని శిక్షార్హులుగా చేసింది.

ఒక్క కాటారాళ్ళ విషయంలోనే గాక; పూర్వంనుండి కూడా అమాయకులయిన రైతులు కష్టపడి పండించుకున్న సరుకును అమ్ముకోవచ్చేసరికి మోసపు తూకాలతోనే గాక, అక్రమమైన తీసివేతల ద్వారానూ, తరుగుపేరుతోనూ, దేవుడిధర్మం పేరుతోనూ, మామూళ్ళ పేరుతోనూ ఎంతో సరుకును రైతులు ఎలాంటి ప్రతిఫలమూ ముట్టకుండకనే అమ్మకం సమయంలో వ్యాపారస్తులు, దళారులు తీసుకుపోవడం మామూలైపోయింది మార్కెట్టు కమిటీ ఈ తీసివేతలను పరిమితి పరిచింది, అక్రమ తీసివేతలను తొలగించింది మామూళ్ళను నిషేధించింది. ఈ విధంగా ఈ మార్కెట్ కమిటీలవల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరింది. అంతకు ముందు తనకు తెలియక కొంత, తెలిసికూడా కోరులేక కొంత అవసరంకొంగా నష్టపడుతున్న రైతులకు ఈ కమిటీ చర్యలు ఎంతో తోడ్పడినవి.

క్రమబద్ధమైన మార్కెట్లు

ఇక క్రమబద్ధ మార్కెట్ల ఏర్పాటు విషయమై ఈ కమిటీ నెలకొన్నప్పటినుండి పరిశీలనలు జరుపుతూనే వుంది. కమిటీ నెలకొల్పబడుటలోని ప్రధానాశయమే ఈ క్రమబద్ధ మార్కెట్లను ఏర్పాటు చేయుట కనుక అప్పటినుండి ప్రతి కార్యనిర్వాహకవర్గమూ ఈ విషయమై ఎంతో కొంత ప్రాథమిక కృషిని తన వంతుగా చేస్తూనే వచ్చింది.

ఇగా జరుగుతూ వచ్చిన కృషి కడకు 1951 లో శ్రీ పుల్లెల రత్తయ్యగారి పరిపాలనాకాలంలో కార్యరూపం దాల్చింది 1951లో మొట్టమొదటిసారిగా గుంటూరు కేంద్రంగా 5 మైళ్ళ వ్యాసార్థంలోగల ప్రదేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత ప్రాంతంగా ప్రకటించింది ఈ ప్రాంతంలోని మార్కెట్టు కమిటీ యార్డులలో తప్ప ప్రయివేటు కంపెనీల ప్లాటుఫారాలపైన వ్యాపారము జరుగరాదని ప్రభుత్వం నిషేధించింది మార్కెట్టు కమిటీ అన్ని యార్డులలో నూతన వేలం విధానం ప్రారంభించబడింది. అంటే గుంటూరు కేంద్రంలో క్రమబద్ధమైన మార్కెట్టు ఏర్పరచబడినట్లు. ఆ తరువాత 1952 లో మంగళగిరి కేంద్రంలోనూ, 1953 లో తాడికొండ కేంద్రంలోనూ మార్కెట్టు యార్డులు నెలకొల్పబడ్డాయి ఈ వేలం విధానం మూడు సంవత్సరాలలో మూడు కేంద్రాలకు విస్తరింపజేయబడింది.

వేలం విధానం

ఈ సందర్భంలో వేలం విధానం గురించి కొద్దిగా తెలుసుకోవలసి వుంది. రైతులు తమ పొగాకును ప్రయివేటు కంపెనీల ప్లాటుఫారాలవద్దకు తీసుకువెళ్ళటకుబదులు వేలం విధానం అమలులో వున్న ప్రాంతంలో మార్కెట్టు యార్డుకు తెచ్చుకుంటూవుండాలి తెచ్చుకున్న సరుకును 14 రోజులవరకు కమిటీకి ఎలాంటి అద్దెలు చెల్లించ పనిలేకుండానే ఎండ, వాన, దొంగల భయములేని కొంపొరరీ గోడౌనులో దాచుకోవచ్చు ఈ 14 రోజులలోపల తమ సరుకును రోజూ వేలానికి పెట్టుకోవచ్చు వ్యాపారస్తులు వేలంలో యిచ్చిన ధర నచ్చకపోతే అమ్ముకోకుండా వుండవచ్చు 14 రోజుల తరువాతకూడా అవసరమైతే రైతు తన సరుకును ఆ కమిటీ గోడాములో అతి స్వల్పమైన అద్దెపై దాచుకోవచ్చు

ఈ వేలం విధానంలో మరొక అవకాశం కూడా రైతులకు, చిన్న వ్యాపారస్తులకు అనుకూలంగా కల్పించబడి వుంది రైతు తన సరుకును వేలం వేయకుండా కూడా వ్యాపారస్తులకు అమ్ముకోవచ్చు అయితే, వ్యాపారస్తుడు వీరిని యార్డుకు తెచ్చి కాటా వేయించుకోవాలి ఇలాంటి సందర్భంలో మార్కెట్టు కమిటీ మధ్యవర్తిత్వం క్రింద రైతుకు, వ్యాపారస్తునికి మధ్య కాంట్రాక్టు వ్రాసుకోబడుతుంది ఇది రైతుకు కొంత ఉపయోగకారి అవుతుంది కొన్ని పెట్టుబడితో వ్యాపారం సాగించే వ్యాపారస్తులకు కూడా ఈ సవరణవల్ల ఎంతో మేలు కలుగుతుంది.

గుత్త వ్యాపార సంస్థలు

మొట్టమొదటినుండి పొగాకు వ్యాపారం ఒక విధంగా గుత్త విధానంలోనే జరుగుతున్నదని చెప్పవలసివుంది ఒకటి రెండు పెద్ద కంపెనీలవారిపై ఆధారపడి పొగాకు మార్కెట్టు ఎప్పటికప్పుడు మారుతూ ఉండే పరిస్థితిలో ఉంది అట్టి సంస్థలకు ఈ వేలం విధానం యిష్టంలేకపోవడం సహజమే వారి గుత్త అధికారాలకు భంగం కలుగుతుంది. కాబట్టి, వారు ఈ (స్కీము) విధానాన్ని వ్యతిరేకించారు

ప్రభుత్వంచే తలపెట్టబడి మార్కెట్టు కమిటీల ద్వారా కొనసాగించబడుతున్న ఈ విధానంవల్ల పొగాకు ఉత్పత్తిదారులైన రైతులకు చాల ప్రయోజనం కలుగుతుందనే సంగతి అనేక దేశాల నిపుణులు నిర్ధారించిన యదార్థము అమెరికా, రొడీషియా, న్యాసాలాండు వంటి అనేక దేశాలలో ఎంతోకాలం క్రిందటనే వేలం విధానం ప్రారంభింపబడి జయప్రదంగా అమలు జరుగుతున్నది రొడీషియాలో ప్రజలు తమకై తామే కావాలని ఆందోళనచేసి వేలం విధానం అమలు జరిపించుకున్నారు.

కనుక ప్రయోజనకరమైన ఈ విధానము గిట్టనివారు చెప్పిన భూటకపు మాటలకు మభ్యపడి రైతులు సైతం కొందరు వ్యతిరేకించడం జరుగుతున్నది. అందుచేత ఈ విధానంవల్ల కలుగగల ప్రయోజనాలను గురించి విరివిగా ప్రచారం జరుపుతూనే గాక పెద్ద వ్యాపారసంస్థలు బహిష్కరించినప్పటికీ కూడా మార్కెట్టులో మాంద్యం ఏర్పడకుండా ఉండే విధంగా ఏర్పాటు చేసినపుడు ఈ విధానం మరింత జయప్రదంగా అమలు జరిగి రైతులకు మేలు కలుగగలదు ఈ విషయమై గత మూడు సంవత్సరాలుగా మార్కెట్టు కమిటీ ఎంతో కృషి చేస్తున్నది.

బేరనులకు

ఫ్యాక్టరీల చట్టం అమలు

మార్కెట్టు కమిటీ రైతులకు సాధించిపెట్టిన మేళ్ళు ఇంకా ఉన్నవి.

అందులో ఇండియా ప్రభుత్వ ఫ్యాక్టరీలచట్టం (1948) నుండి పొగాకు బేరనులకల రైతులను మినహాయింపు చేయుంటకు చేసిన కృషి గణింపదగినది. ప్రతి పొగాకు బేరనుకు ఫ్యాక్టరీల చట్టాన్ని అమలు జరుపుతూ ప్రభుత్వం 1951 లో నిర్ణయించగా, మార్కెట్టు కమిటీ ఇందువల్ల రైతులకు కలుగగల కష్టనష్టాలను గురించి పలుసార్లు ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారాను, రాయబారాలద్వారాను వివరించి ఫలితంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని బేరనులకు అమలు జరిపే విధానాన్ని కాలనిర్ణయం లేకుండా వాయిదా వేస్తూ ఉత్తర్వు చేసింది

రీడ్రయింగ్ సౌకర్యాలు

పొగాకు రంగు చెడకుండా వుండడానికి పొగాకును “రీడ్రయింగ్” చేయించడం అవసరం పొగాకుకు రంగే ప్రాణంవంటిది. కనుక ఈ “రీడ్రయింగ్” చాలా ముఖ్యమైనది. అయితే, అందుకు తగ్గ యంత్రాలు మామూలు వ్యాపారస్తులకు గాని, రైతులకు గాని ఈ యంత్రాలను నెలకొల్పగలరు కాగా, కొన్నిమంది అవసరార్థులకు నెలకొల్పుకున్నవారు తమ అవసరాలై, తమకేమీ పనిలేకపోయినప్పుడు మాత్రమే ఇతరుల సరుకు తీస్తారు ప్రస్తుతం ఇలాంటి యంత్రాలు గుంటూరు జిల్లా మొత్తంమీద 14 మాత్రమే ఉన్నవి ఈ జిల్లాలో ఉత్పత్తి అయ్యే పొగాకుకు ఇవి చాలవు కనుక ఈ అన్ని పరిస్థితులదృష్ట్యా మార్కెట్టు కమిటీయే ఈ రీడ్రయింగ్ యంత్రాన్ని నెలకొల్పటం మంచిదని భావించి అందుకు ప్రయత్నిస్తున్నది ఇందుకు కావలసిన అనుమతికోసం మార్కెట్టు కమిటీ చాలాకాలం నుండి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నది. త్వరలో ఈ ప్రయత్నం నెరవేరే అవకాశం వున్నది.

ఈ ఏడు మార్కెట్టు కమిటీవారు చెయిర్మన్ శ్రీ కొల్లూరి వీరయ్యగారి నాయకత్వాన ఢిల్లీకి కేంద్ర ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళి, గత మూడు నాలుగేళ్ళుగా రైతులవద్ద వ్యాపారస్తుల వద్ద నిల్వ వుండిపోయిన సరుకు అమ్ముడుపోయేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశాలలో మార్కెట్టు అన్వేషించాలని, రైతులకు సౌకర్యం కలిగించి అవసరానికి తక్కువ వడ్డీకి ఋణాలు ఏర్పాటు చేయాలని వివరించి, రైతులను చిన్న వ్యాపారస్తులను రక్షణ కల్పించవలసిన అవసరాన్ని వివరించింది

ఈ విధంగా మార్కెట్టు కమిటీ పొగాకు ఉత్పత్తిదారులు, చిన్న వ్యాపారస్తుల క్షేమం కోసం కృషిని నిరంతరంగా చేస్తున్నది ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పటికి తూర్పుగోదావరి, కృష్ణా, నంద్యాల (కర్నూలు), అనంతపురం, ఆదోనిలలో ఇలాంటి మార్కెట్టు కమిటీలు ఏర్పడి ఆయా వాణిజ్య పంటల విషయములో ఉత్పత్తిదారుల క్షేమమునకు కృషి చేస్తున్నాయి ఇక ముందుకూడా ఈ కమిటీలవల్ల ఇతోధికమైన ప్రయోజనం రైతులకు వ్యాపారస్తులకు చేకూరగలదని ఆశించవచ్చు.

సౌ-లెంక్ లో యువవాటంగాకు కార్బోఫ్యూఫర్ పనిలో ఒక రైతు ... అలవ్యంగా నడుస్తూ ప్రమాదానికి గురికావలసి వచ్చింది. ప్రమాదకరమైన సాధనాలు వాడవలసివచ్చినపుడు పెద్ద ప్రమాదం కొద్దిలో తప్పిపోయింది.

(7 వ పేజీ తరువాయి)

కొంటు పద్ధతిని వెంటనే విడనాడాలి.

పొగాకునుంచి నికోటిన్ రసాయనం తీసి వ్యవసాయంలో ఉపయోగించవచ్చునని కెమికల్ లేబరేటరీ పరిశోధనలవల్ల తెలిసింది. ఈ నికోటిన్ రసాయనం తీసే యంత్రంగా ... పొగాకు నిల్వలను ఈ పనికి ఉపయోగించవచ్చు ... ప్రభుత్వమే కొనుగోలు చేసి పొగాకు నిల్వలు అన్నింటిని నికోటిన్ రసాయనం తయారుచేయవలెను.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

యస్ ఎస్ టి సి. మైసూరు, హైదరాబాదు స్టేట్సుతో సహా, తమిళనాడు, ఆంధ్రదేశం, మలబారు, దక్షిణ కెనరా అన్ని ముఖ్య నగరములలో మా రాటం మార్క్ కుట్టుమిషను సుత్త్ర (Monopoly) డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వివరములకు మేనేజరు, కాలికో మిల్సు, పో. బా. నెం. 12, అహమ్మదాబాదు.

టెండరు నోటీసు

అనకాపల్లి మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీకి 1954-55 సం. కు కావలసివచ్చు యీ దిగువ నుదహరించిన వస్తువులకు 18-2-54 తేదీ సాయంకాలం 4-30 గం. వరకు సదరు ఆఫీసులో యీ దిగువ సంతకము చేసిన వారిచే సీల్డు టెండర్లు తీసుకోబడును. గాన, సదరు టెండర్లు దాఖలు చేయదలచుచున్న వారు టెండరుతో యీ దిగువ నుదహరించిన ధరావత్తు ముందుగా యీ మునిసిపాలిటీలో కట్టవలెను. టెండరు ఖాయపర్చిన పిమ్మట సదరు టెండర్దారుడు యీ దిగువ నుదహరించిన ప్రకారం మనల ధరావత్తు కట్టవలెను. ఈ మునిసిపాలిటీలో నున్న నమూనా ప్రకారం రు. 1-8-0 స్టాంపుపైని ఎగ్రిమెంటు వ్రాయవలెను. సదరు వస్తువుల శాంపిల్సు సీల్డు కవరులో పెట్టి పంపవలెను. టెండరు ఖాయపడిన ఆసామి కావలసిన వస్తువులు మునిసిపల్ ఆఫీసుకు తెచ్చి ఒప్పగించవలెను

వస్తువు పేరు	మొదటి ధరావత్తు	రెండవ ధరావత్తు
1. పచ్చిగడ్డి	రు. 150/-	150/-
2 ఉలవలు	150/-	150/-
3 మెత్తటి వరి తవుడు	150/-	150/-
4 వేరుశనగపిండి	100/-	100/-
5 నాల్గు కుంచముల సైజు యీతరువ్వ బుట్టలు	30/-	20/-
6 కొబ్బరియీనె చీపుర్లు వెదురుకర్రతో సహా	15/-	10/-
7 గాడి సున్నము	30/-	20/-
8. ఏ. డి వి. బళ్ళు, మోటారు లారీ మరమత్తు చేయుట	25/-	15/-
9. ఏ. డి వి. బళ్ళు, మోటారు లారీ టైర్లు, ట్యూబులు	30/-	20/-
10. పెట్రోలు	100/-	100/-

(సం.) పి. వి. సుబ్బయ్య, కమీషనరు.

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, కారంచేడు పంచాయతీ యేరియాలో యీ దిగువ చూపబడిన పనులు, సామానులు సప్లయి చేయుటకున్నూ, పనులు పూర్తి చేయుటకున్నూ టెండర్లు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే 17-2-54 తేదీ బుధవారం సాయంత్రం 4½ గంటల వరకు సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. మిగతా వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనియొక్క వివరం.

1 రోడ్డు మరమ్మతు పనులు మరియు కొయ్య కల్వర్టులు—నూటికి టెండరు. ఎస్టిమేటు మొత్తమునకు నూటికి 5-0-0 చొ॥

2. పశువులకు సిమెంటు తొట్లు రు. 20/-

తుమ్మల సాంబశివరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కారంచేడు, 4-2-54.

ప్రకటన

25 బి హెచ్ పి మించిన రస్టన్ వగైరా డీజల్ ఆయిల్ యింజన్లకు వెంటనే మమ్ము సంప్రతించండి: గ్రీవ్సు కాటన్ అండ్ కో. లిమిటెడ్, 19, సెకండ్ లైన్ బీచి, మద్రాసు-1.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు దావా నెం. 3665 ఆఫ్ 1953

వాద్లు—సి. పి. వి. కోటయ్య చెట్టి అండ్ కో

ప్రతివాద్లు—తిమ్మరాజు వెంకన్న, తదితరులు

4వ ప్రతివాది లేటు తిమ్మన వెంకటరత్నం గారి రాజరత్నంకు, నివాసం మకాం నెం. 5/356, వార్డు నెం. 5, రాజమండ్రి

రు. 860-6-0 రాబట్టు కొరకుటకు వాద్లు తెచ్చిన పై దావా 11-2-54 మాసవ జడ్జిగారి యెదుట పరిష్కారమునకు వాయిదా వేయబడినది. ఆరోజు మీరు హాజరుకాని యెడల నీ పరోక్షమున దావా తీర్మానింపబడును

ఆర్. వెంకట సుబ్బారావు,
సి. పిచ్చయ్య,
వాది తరపు అడ్వకేట్లు

చిట్ టెండర్ నోటీసు

హైవేస్ డిపార్టుమెంటు

1954-55 వ సంవత్సరపు హైవేసు రోడ్ల సంరక్షణ పనులకుగాను 24-2-54 వ తేదివరకు సీలు వేసిన టెండర్లు వంగోలు హైవేసు డివిజనల్ యింజనీయరువారిచే వంగోలులోని వారి ఆఫీసులో పుచ్చుకొనబడును. 24-2-54 వ తేది మధ్యాహ్నము 12 గంటలనుండి టెండర్లు విప్పబడును

టెండరు ఫారములు వగైరా వివరములు సెట్టు 1కి రు 5-1-3 సేల్సుటాక్సుతో సహా (తిరిగి వాపసు కాబడదు) ఖరీదు చెల్లించి 10-2-54 నుండి 23-2-54 వరకు ఆఫీసు పనిచేయు కాలములో ఏ దినమునైనను ధరఖాస్తుమీద డివిజనల్ ఆఫీసు మేనేజరుగారివద్దనుండి పొందవచ్చును

విస్తృతమైన ఫారములలో సరియైన యిన్కం టాక్సు అధికారివద్ద పొందిన యిన్కంటాక్సు వెరిఫికేషను సర్టిఫికేటును టెండరు ప్రథమ ధరావత్తు సొమ్ము చెల్లించి పొందిన చలానాయున్న ప్రతి టెండరుతోను జత పరుపవలయును. దీనికి విరుద్ధముగాయున్న టెండర్లు నిరాకరింపబడును

(బషీర్ అహమ్మద్) హైవేస్ డివిజనల్ యింజనీరు, వంగోలు, 4-2-54.

నోటిఫికేషన్

(దాక్షారామ పంచాయతీ బోర్డు

19-2-1954 తేదీ శుక్రవారం 1 గంట నుండి పంచాయతీబోర్డు ఆఫీసులో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే 1954-55 సం. నకు దాక్షారామములో నున్నటువంటి డెయిలీ అండ్ వీక్లీ మార్కెట్టు, కార్టు స్టాండు, పశువుల సంతలలోను సుంకములు వసూలు చేసుకొను హక్కున్ను, పశువుల సంతలలోని, కార్టు స్టాండులోని, పేడ, తుక్కు తీసికొనిపోవు హక్కున్ను, బహిరంగముగా వేలము వేయబడును పాటదారులు వగైరా యీవివరములు పంచాయతీ బోర్డు ఆఫీసులో పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును

సం. నున్న వీర్రాజు,
ప్రెసిడెంటు అండ్ ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

పెట్టర్

ఇంజన్లు, విడిభాగాలు

మావద్ద దొరకును.

పట్టాభిరాం అండ్ కో.,

379, నేతాజీ రోడ్డు - పో. ఆ. బాక్సు 1616,

మద్రాసు - 1.

రామతీర్థ బ్రాహ్మీ స్పెషల్ నెం. 1 తైలము

ఆయుర్వేద ఔషధం

రిజిస్టర్డు,

బట్టతల పోగొట్టును జ్ఞాపకశక్తి హెచ్చించును. కంటి చూపు బాగుపరచును. సుఖనిద్ర పట్టించును.



నెరసిన వెంట్రుకలు నల్లబడును.

వెంట్రుకలు రాలుట ఆగును.

అన్ని ఋతువులలోను, స్త్రీ పురుషులందరికిని ఉపయోగించును.

రు. 3-8 పెద్దసీసా, రు. 2/- చిన్నసీసా, ఎల్లెడల అమ్మబడును. పోస్టేజి, మరియు ప్యాకింగు కలుపుకొని పెద్దసీసాకు రు. 5-13, చిన్నసీసాకు రు. 3-13.

వివిధ యోగాసనములు మాప్ పటము రు. 1-8-0 మనియార్డరు చేసినవారికి పంపబడును

శ్రీ రామతీర్థ యోగాశ్రమం

దాదర్, బొంబాయి-14, సెంట్రల్ రైల్వే. టెలిఫోన్: 62899

పొగాకు రైతులకు కేంద్ర ప్రభుత్వం చేయదగు సాయం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

పొగాకు సమస్య ఆంధ్ర జిల్లాలను, ముఖ్యంగా గుంటూరు, కృష్ణ, గోదావరి జిల్లాలను నేడు తల్లడిల్లచేస్తున్నది 20 సంవత్సరాల క్రితం అనుకోకుండా వుండే సమస్య నేడు అతి ప్రధాన సమస్య అయింది. భారతదేశం ఈ మధ్య విదేశాల నుండి స్టెర్లింగ్ నిల్వలను సంపాదించే విధానంలో పొగాకు ఒక ప్రధాన సాధనం అయింది.

ఈ ప్రాంతాలలో ఆర్థిక పరిస్థితులు వరిచేసుకోవడానికి సహాయపడుతుందని ప్రారంభింపబడిన ఈ పొగాకు దిన దినం పెరిగింది. పంటలలో నే అధికభాగం ఆక్రమించింది. దీనిని అమ్మకం చేయుటలో విదేశాలకు పంపే పద్ధతియూ, మనదేశంలో అమ్మకం అయే బాటూ-రెండు రకాలుగా వున్నవి. ఈ రెండు రకాలలో యిప్పుడు వర్జీనియా దేశంలోనే వినియోగం అయ్యేందుకు సిగరెట్లు ఫ్యాక్టరీలు వివిధ నగరాలలో యేర్పడడం చాలా సహాయపడింది.

ఈనాడు ఆంధ్రలో జిల్లాల వారీగా పొగాకు పంట వివరాలు చూస్తే గుంటూరు జిల్లాలో అది అధికం అని తేలిపోతున్నది ఈ గుంటూరు జిల్లాలో వర్జీనియా గుంటూరు, బాపట్ల, నర్సారావుపేట తూర్పు, ఒంగోలు తూర్పుభాగాలలోనూ, మిగతి తాలూకాలలోన్నూ వేయడం జరుగుతున్నది. కర్నూలు, కడప, బళ్ళారి, అనంతపురం జిల్లాలలో బీడీలకు వాడే సరుకు. గుంటూరు, కృష్ణ, గోదావరి జిల్లాలలోది, ఆ పై విశాఖలోది తప్ప, చుట్టలకు వాడేది ఈ జిల్లాలలో యేర్పడిన అమ్మకాలలో గుంటూరుది ప్రధానస్థానం అయింది. పంట కూడా అక్కడే హెచ్చుగా పెరిగింది ఈ నాటి క్షీణతకూడా అక్కడే!

ఈ సంవత్సరం అప్పుడే ఫిబ్రవరి 1 నుండి పొగాకు మార్కెట్ అమ్మకాలు ప్రారంభమైనాయి. ఇప్పుడు వర్జీనియా బ్యారన్ పొగాకు మాత్రమే అమ్మకం జరుగుతున్నది దానికే అదనుకూడా. ఇంకా నాటు పొగాకుకు ఒక నెల రోజులు ఆలస్యం వుంది. ఈ బ్యారన్ వర్జీనియా ధరలు ఈ విధంగా వున్నవి:—

	1954 ఫిబ్రవరి	1951	1952	1953
1 వ గ్రేడ్ పౌను రు	1.8.9	3.5.0	3.4.6	3.4.0
2 వ గ్రేడ్ పౌను రు	1.1.3	3.1.0	3.1.0	3.0.0
3 వ గ్రేడ్ పౌను రు	1.4.6	2.14.0	2.13.0	2.13.0
4 వ గ్రేడ్ పౌను రు	0.4.0	1.15.0	1.14.0	1.14.0

దీనినిబట్టి ఇంకా ముందు ఏయే ధరలుంటవో గమనించవచ్చును. ఈ ధరలు బట్టి సామాన్యంగా వాడకంచేసే బజారు మాని వికి పొగాకు ధర తగ్గిందికదా యని ఆలోచించవచ్చును అదీ లేదు మన దేశంలో వాడే పొగాకు, విధిగా ఇంట్లో పొగాకు తైవా- పన్ను పౌనుకు అణాలు చెల్లించి వాడవలసింది. ఇక సామాన్యంగా బజారులోకొనుక్కునేవారి ధర గమనించితే ఈ తగ్గు ధరలు సామాన్య ప్రజానీకానికి ఉపయోగం లేదని సూచించవలెను.

నమిలే పొగాకు పౌను

కర్నూలు డిసెంబర్ 1953 —

	టోకు.	చిల్లర
నెంబరు 1	0.6.3	1.0.0
నెంబరు 2	0.4.6	0.14.0
నెంబరు 3	0.3.0	0.10.9

చుట్టల పొగాకు

కాకినాడ (బారు)	1.6.3	1.9.3
(మట్టసం)	1.0.3	1.3.6
(ముక్క)	0.10.0	0.12.0
రాజమహేంద్రవరం		
1 వ రకం	1.1.6	2.0.0
2 వ రకం	0.14.0	1.9.6
విశాఖపట్నం	0.11.9	1.6.9

ఈనాడు పొగాకు గుంటూరు జిల్లాలో [illegible] గుంటూరు కృష్ణా జిల్లాలలో అందులో గుంటూరు జిల్లాలో నాటికి 80 వంతులు నిల్వ వుంది అనేకంగా కార్మికులు, మధ్య తరగతి ఒడుదుడుకులలో పడిపోయింది. 5 కోట్ల రూపాయల వస్తువులు సంపత్తి [illegible] పండవపంట వస్తున్న [illegible] ఈ దారుణ ఆర్థిక విపత్కర పరిస్థితులలో వినుర్వార్ సమస్య దేశాన్ని ఆవరించి వున్న ఈ రోజులలో అర్థంగా గుంటూరుజిల్లా ఎంతదెబ్బ తింటున్నదో ఆర్థిక వేత్తలేకాదు, ఎవరైనా సామాన్యంగా గ్రహించగలరు.

ఈనాడు నిలువవున్న 8 కోట్ల 95 లక్షల పౌనుల పొగాకులో నాటుపొగాకు 3 కోట్ల 86 లక్షల పౌనులు నిలువ వున్నది ఈ 3 కోట్ల 86 లక్షలపౌనుల నాటుపొగాకులో అన్యంగా [illegible] 1 కోటి 71 లక్షల పౌనులు నిల్వవున్న దంటే ఈ తాలూకా కోలుకోవడం ఎంత కష్టమో గమనించండి ఇది సూచనగామాత్రం తెలియజేస్తున్నాను.

ఈ పరిస్థితులను గమనించితే ఈనాడు పొగాకు వేయడం సరియా కాదా. ఆహారం ఎంటుకు [illegible] నాలనా అని యోచన చేయడం కాకుండా కేంద్రప్రభుత్వం కరెంటు తిరుగు దాలర్లు తెప్పే [illegible] కాశం వున్నం దున శతర దేశాలకు [illegible] చేయవలసి అవసరం, అందుకు ప్రయత్నంచేయడం ఎంతైనా అవసరం వుంది.

ఇతర దేశాలు మన పొగాకును కొనటానికి సంసిద్ధంగా వున్నవి. సోవియట్ రష్యా, హాంకాంగ్ కి జపాన్, చైనాలు వున్నవి. అయితే, ఈ దేశాలవారు తమకు కావలసిన ఈ యితర సరుకుల ధన రూపంలో ప్రతిఫలం యివ్వజాలమని, తమ దేశంలో తయారయ్యే పదార్థాలు మయినా కొనుక్కోవలసిందని దానిని మన దేశంలో అమ్ముకోవలసిందిగా కోరుతున్నారు.

ఈ పని ప్రభుత్వమే చెయ్యవలసివుంది ఈ మధ్య రష్యాకు పొగాకు ఎగుమతి చేసిన చిన్న వ్యాపారులు వాంపువ్వు (మెంథాల్) తెప్పించారు. ఇదివరకు పొగాకు అమ్మకం జరిగేవిధమేమీ యని బాధపడితే, ఇప్పుడు ఈ మెంథాల్ ఎవరూ కొంటారా అని బాధవాడలాతిరగలేక బాధపడుతున్నారు హాంగ్‌కాంగ్ దేశం టాక్ [illegible] యిమినరీ సామానులు కొనగలిగితే ఆ ధరలకు మార్పిడి పద్ధతిలో ఎంతైనా పొగాకు కొనగలమని అనేక కంపెనీలకు వ్రాస్తున్నారు ప్రభుత్వం వెంటనే చొరవతీసికొని వివిధ దేశాలకు అధికార అనధికార రాయబారవర్గాలను పంపి, త్వరలో ఈ సరుకులు విముడల చేయాలి ఇది నిజంగా ఈ ఫిబ్రవరిలోగా జరుగకపోతే ఎంతైనా ప్రమాదంవుంది. సరటున పౌనుకు రూపాయివంతున అంచ వేస్తే 9 కోట్ల రూపాయల సరుకు నిల్వ వుంది అర రూపాయి వంతున వేస్తే, 5 కోట్లు తక్కువ కాదు అందువలన ఇప్పుడున్న 5 కోట్ల సరకు విముడల కాని చో రైతాంగం పన్ను లేమి చెల్లిస్తారు?

అప్పుడే పొగాకు తయారై మార్కెటులోకి రాబోతున్నది కొంత కొంత రానే వచ్చింది కూడా అది నిల్వయినచో అంతా కలిసి, తడిసి ముప్పయిమూడు అవుతుంది కూలీలు, మధ్యతరగతులు, రైతాంగం, వ్యాపారులు నిర్వ్యాపారులు కావాలి

అందుకు కేంద్రప్రభుత్వం వెంటనే పూనుకొని—

(1) విదేశాలకు రాయబారాలు పంపి యిచ్చిపుచ్చుకొనే పద్ధతులతో తేల్చుకోవాలి

2. రష్యా-ఇండియా ఒడంబడిక సంబంధించి రష్యా యే మిచ్చి ఇక తీసికొంటుందో తేల్చుకొని ఎగుమతి చేయాలి

(3 విదేశాలకు మార్పిడి పద్ధతిపై సంపకం వ్యాపారుల ద్వారా కాకుండా ప్రభుత్వం ద్వారా జరుపాలి.

(4) ప్రభుత్వమే వ్యాపారం చేసే దేశాలకు పంపే ఎగుమతి అందరివి విముడలఅయ్యే పద్ధతిలో ధరలు ప్రకటించి, వాని వాని వ్యాపారాల దామాషాను బట్టి ఎగుమతి చేయించాలి ఇందులో చిన్న వ్యాపారులకు ప్రాధాన్యం యివ్వాలి.

(5 ఈ సంవత్సరం పొగాకు దిగుబడి తింటే పొగాకు వేయవద్దనే నమాని కేసి, ప్రభుత్వానికి ఈనాడు పొగాకు ఎక్సైజు ద్వారా వచ్చే 40 కోట్లు రూపాయలు కొంత తగ్గుతుందనే కోటి గమనించి ఒకటి రెండు కోట్లు వ్యయంచేసి అయినా ఈనాటి నిల్వలు విముడల అయ్యేటట్లు చూడాలి.

మల్లె తెగులు ★★

దాన్ని నిరోధించడానికి మార్గాలు

శ్రీ పి. గోవిందరావు (బి యస్. సి, ఎజి)

మల్లెపట్టిన పొగ మొక్క

పొగాకు పైరుచేయు రైతులకు పొగాకు మల్లె ఒక పెద్ద సమస్య. ఈ మల్లె పొగ పైరునకు చేయుహాని ఇంతింత కాదు. కృష్ణా, గుంటూరు జిల్లాలలోనే దీనివలన వచ్చు నష్టం సుమారు 15 లక్షలకు మించునంటే మన రాజధానిలో దీనివలన నష్టమెంతియో ఊహింపవచ్చును. ఈ పీడ కలిగిన పైరును ఒక్కొక్కప్పుడు రైతులు పూర్తిగా వదిలి వేయుటయో, మన్ని వేయుటయో కూడా కద్దు.

మల్లె అంటే ఏమిటి? ఇది మొక్కజాతి లోనిదేగాని స్వతస్సిద్ధముగా ఆహారమును సంపాదించుకోలేదు బదనికలనే పరాన్నభుక్కుల రకానికి చెందింది.

ఈ మల్లె పూర్తి పరాన్నభోక్త అంటే ఇది పూర్తిగా పై మొక్కలమీద ఆధారపడి బతుకవలసిందే.

దీని జీవిత చరిత్ర చాల విచిత్రమైనది:-

1 ఇది అతిచిన్న గింజలు మాత్రమే మట్టిలో మొలకెత్తి పొగాకు వేరు పైనే మొలకెత్తు ప్రత్యేక లక్షణాలు కలిగివున్నది.

2 పొగాకు వేరునుంచి ఈ గింజకు ఒక విధమైన చైతన్యము వచ్చినప్పుడే మొలకెత్తును. వచ్చిపోయిం పొగాకు వేరుమీద మొలకెత్తదు

3 విరిగింజ మామూలుగా రైతులు ఊహించునట్లు 1 లేక 2 సంవత్సరాలు మాత్రమే సజీవంగా (మొలకెత్తే శక్తి కలదిగా) వుంటుందనుకోరాదు పొలాలలో భూమిలో పడిన విత్తనము 13 సంవత్సరాల పిదపగూడ మొలకెత్తగలదు

4 ఈ మల్లె విత్తనము పొగాకు నాటు వుక్కు వేసే నేలలో వుండటం సంభవిస్తే నాటుమీద కూడా మొలకెత్తి మల్లె కనబడవచ్చును.

5 పొగాకుమీదే గాకుండా వంగజాతికి చెందిన వంగ, టొమాటోలు, పొగాకు, ఆ మ్మెగ్గ, కొలనాకు, ముల్లంగు, పెన్నేరు దుంప, సింహాచలం కాయులు కొన్ని అడవి పొగాకు జాతులు (బ్రాస్సి తెగలు పూలు, వసులు, బిటెంటి మొదలైన మొక్కల మీదకూడా కనుబడుతుంటుంది కాని వంగకుటుంబానికి చెందిన మొక్కలపై ఇది రాకపోవడం ఒక విచిత్రం!

శాఖ మల్లె పట్టిన పొగాకు తోటలోనికి వెళ్ళిచూస్తే ఒక పొగాకు మొక్కచుట్టూ గుంపులు గుంపులుగా మల్లె కనబడగలదు ఒక్కొక్క గుంపులోను 40 వరకు మల్లె పిలకలుండగలవు (మాకు సూచిచిత్రం ఒక్కొక్క మల్లె పిలక 50 దగ్గరనుంచి 200 వరకు పువ్వులు (కాయలు) వివుచ వచ్చును ఒక్కొక్క కాయలో 2,009 వరకు విత్తనాలుండవచ్చును ఈ లెక్కన కొంచెం మాస్తే ఒక్కొక్క పిలకలోను లక్షలాది విత్తనము లుండడానికి అవకాశం కలదు అందుచేతనే మల్లెగింజలు ఎన్ని దగ్గరనుండే వాటిని పెంచి వేస్తే గింజలు నేలలో రాలకుండా పుండాయి గింజలు వచ్చిన తర్వాతే పీకితే కొన్ని గింజలు భూమిపై రాలగలవు రాలిన గింజలు భూమిలోనేవుండి తిరుగా పొగాకు పైరు చేసినప్పుడు పాకెళ్ళను తగిలిన మల్లె గింజలన్నీ మొలకెత్తును ఒక్క పొగాకు కాదు—మీదు చెప్పిన మొక్కలలో ఏదయినా వేసినప్పుడు మొలకెత్తి మల్లెను బయట పడవు అలాగ ఒక సంవత్సరము మల్లె రానంతమాత్రాన ఆ భూమిలో మల్లె విత్తనము లేదని అనుకొనటంకూడ పొరపాటు. ఏ మంటే దానికి తగిన పరిస్థితులు అనుకూలముగా యున్నప్పడే మల్లె పుడుతుంది గొర్రెలు, పశువులు ఈ మల్లె మొక్కలను తిన్నప్పటికీని గింజలు మాత్రము జీర్ణము కాకుండా వాటి మలమువ్వారా బయటికి వచ్చి దానిని ఎరువుగా ఉపయోగించి నప్పుడు మరల భూమికి చేరుతాయి. ఎరువు దిబ్బలలో వేసిన మల్లెమొక్కలద్వారా కూడా దాని విత్తనము పొలాలకు చేరగలదు అంతేకాకుండా మల్లెను పెరికి వాటిని నిర్లక్ష్యముగా గిన్నెపైను, డొంకిలలోను పారవేసినప్పుడు గాలిద్వారా, మనుష్యులు లేక ఎరువుల కార్ల ద్వారా, వర్షపు నీటి ప్రవాహముద్వారా మళ్ళీ భూమికి చేరుతూనే వుంటాయి ఇన్ని మార్గాల ద్వారా పొలాలకు చేరి 13 ఏండ్లవరకూ బ్రతికి ఉండే మొండి జీవి గనుక గాబట్టే పొగాకు పైరుకు మల్లె బోడు ఒక మహామారిలాగు విడువకుండా పట్టుతుంటుంది. దీని జీవిత విధానాన్ని మనము పూర్తిగా అర్థము చేసుకున్నప్పుడే దాని నిరోధానికి, నివారణకు సరియైన మార్గాలు అవలంబించగలము.

నివారణ

ఈ మహమారిని పరిమార్చడానికి ఖండ ఖండాంతరాలలో ఎంతో ప్రయత్నం జరుగుతున్నా ఫలితం నూటికి నూరుగా చేకూర లేదు

రష్యాలో ప్రామయిడుకు పూల మొక్కలు భూమిలో దున్ని వేసిన ఎలితగా మల్లె విత్తనము మొలకెత్తి అభివృద్ధి యగుటకు తగినటువంటి వేళ్ళు లేక చచ్చిపోయినదనియు, తర్వాత వచ్చిన పొగాకు పైరుకు మల్లెవల్ల హాని కలుగలేదనియు తెలుపబడింది ఆ ఏప్రిల్ పైనే తక్కడ చేసిన పరిశోధనలలో పంగి, రాయిలు, ఉమ్మెత్త, ప్రొద్దుతిరుగుడు పూవు మొదలగు మొక్కల సేంద్రియ పదార్థములు పొగాకు నాటుటకు ముందు నేలలో కలిపినా పొలాలలో వచ్చే ఫలితాలిక్కడ కనబడలేదు

అమెరికా దేశంలో రసాయనిక పదార్థాలను భూమికి కలుపుటవలన మల్లె తగ్గునేమోయని ఎరీక్షచేయబడింది కాని, ఎవారాల ఖర్చు ఎక్కువ అగుటవల్ల లాభం లేకపోయింది

మన రాజధానిలో కూడా చాలా పరిశోధనలు జరిగినాయి. ఇంకా జరుగుతూ వున్నాయి

(1) మైలుతుత్తం, అమ్మోనియా, ఎట్లసైటు, ఎగ్రిటికెల్లాస్ (వృక్షనాశని మొదలగు రసాయన పదార్థాలు అనేక రకాల ద్రావకాలుగా మల్లె మొక్కలపై జల్లినప్పుడు కొన్ని ద్రావకాలు నేలపైకవచ్చిన మల్లెను చంపుగాని లోపలివుండి మల్లె మాత్రం మళ్ళీ పుట్టుకొని వచ్చింది.

(2 పైరు మార్పు పద్ధతివలన మల్లెను నివారింపవచ్చునా యని పరిశోధించబడింది. దీనివలన ఇంతవరకు ఫలితం కనబడలేదు.

(3 మొదట్లు పైరుమువేసి పొగాకు మల్లె విత్తనములు మొలకెత్తిగానే మొలకెత్తింది. తరువాత వచ్చు పొగాకు పైరునకు ఈ పీడ లేకుండా చేయుటకు పద్ధతి కూడా పరిశోధింపబడింది. ఇటువంటి పైరుల్లో తొక్కి మొక్కలకు అంటు ముట్టకుండా మల్లె ఎక్కువగా కనబడుటవలన ఈ మ్మెత్తయే ఎక్కువ అనుకూలంగా పరిశోధించబడింది. ఈ విషయములో ఇంకనూ పరిశోధనలు జరుగుతూనే వున్నాయి

నిరోధం

పొగాకు మల్లెను పూర్తిగా నివారించుటకు మార్గాలు కనుక్కోవడానికి ఇంకా మరియు కొంతకాలము పట్టవచ్చు ఈ క్రింది పద్ధతులను పాటించినట్లు తే ఎక్కువ ఫలితము కలుగుటకు చేస్తే పొగాకు విభాగాలుగా తగ్గించవచ్చును.—

1 మల్లె గింజనుండే పుట్టుకొంటుంది కాబట్టి మల్లె మొక్కలకు గింజ కట్టక పూర్వమే పెరికి నిర్మూలంగా ఎక్కడపడితే అక్కడ పారవేయక ఒక లోతైన గుంటలో పూడ్చి పెట్టాలి.

2 గోరంటు పొగాకు తోటలలో మేయకూడదు

3 మల్లె విత్తనము పంట గోతులలో చేరకుండా చూడాలి. [illegible] (8 వ కాలం తరువాయి)

వచ్చే ఎక్సయిజు ఆదాయం మాత్రం ప్రభుత్వం యథాతథంగా నే వసూలు చేసుకొంటున్నది ప్రభుత్వానికి ఇంత పెద్ద ఆదాయాన్ని చేకూర్చే యీ పొగాకును వుత్పత్తి చేసిన పేరాని రైతులు దివాళా తీయుట న్యాయం కాదు కాబట్టి, రైతుకు గిట్టుబాటైన ధరకు పరుకు విముడల య్యే మార్గం ఆలోచించాలి. ఏ విధంగా ఈ సౌకర్యం కల్పించాలి? గిట్టుబాటు ధర అంటే ఎంత? అనే విషయాలు నిపుణులు లెక్కలు వేసి తేల్చవలసి వుంది

పైన సూచించిన వుత్పత్తిదశలో అయ్యే విధిన ఖర్చులు లెక్కించి రైతుకు గిట్టుబాటుగా వుండునట్లు కనీస ధర నిర్ణయించడం, యిటి విధంగా పరుకు అమ్ముడుపోనప్పుడు ప్రభుత్వమే యీ సరుకును నిల్వవున్న పొగాకును కొనే ఏర్పాటు చేయుట అవసరం ఈ సూచన అమలు జరిగినాడే పొగాకు రైతులకు రక్షణ ఆశించుటకు వుంటుంది

వ్యవసాయపు పంటలకు కనీసపు ధర నిర్ణయించి ఆ మేరకు మార్కెట్టు సౌకర్యాలు కల్పించాలనే సిద్ధాంతం ప్రభుత్వంతో సహా అన్ని పక్షాలవారు అంగీకరిస్తున్నారు ఇందుకు తగిన సమయము రాలేదనే పాటుతో ఆచరణలో పెట్టుటకు ప్రభుత్వం వెనుకాడుతున్నది పొగాకును సంబంధించినంతవరకు కనీసపు ధరల పద్ధతి అమలు జరుపుటకు యింతకంటే మంచి సమయము వుండదేమో! పొగాకుమీద ఎగుమతి చేసే ఎక్సయిజు పన్ను పౌనుకు యింతే అంటూ నిర్ణయించి వసూలు చేస్తున్నారు ఎన్నికలో రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలింతంటే యీ పక్షీ వ్యాసంగా వున్నది. మన దేశంలో 8 లక్షల ఎకరాలలో వుత్పత్తి అయ్యే వివిధ రకాల పొగాకుమీద సుమారు 40 కోట్ల రూపాయల పన్ను వసూలు అవుతున్నదంటే ఎకరాకు దామాషా 500 రూపాయలు అవుతున్నది

ఎకరాకు 600 వరకు ఖర్చు పెట్టి వుత్పత్తి చేసిన సరుకు అమ్మకంవల్ల వచ్చే వాటంకంటే యీ రు 500 ల ఎక్సయిజు పన్ను ఎక్కువని చెప్పవలసి వున్నది కనీస ధరల నిర్ణయించి, ప్రభుత్వమే కొనవలసి వచ్చినప్పుడు ప్రభుత్వానికి అందువల్ల ఏమైనా నష్టం వచ్చినప్పటికి ఈ ఎక్సయిజు ఆదాయములోంచి ఎర్పాటు చేయవచ్చును. కనుక పొగాకు వుత్పత్తిదారుల రక్షణకు ఈ సూచన విధిగా అమలు జరుపుట అత్యవసరమని అంగీకరించవలసి వస్తున్నది.

అంతర్జాతీయ ప్రాముఖ్యతగల యీ పొగాకు వుత్పత్తి, అమ్మకం సమస్యలను పరిష్కారించి మార్గాలు సూచించుట ఎంతైనా అవసరం.

అన్ని విధ కాలను ఎదుర్కొంటున్న ఆంధ్ర యువకులు మార్గాలు చెప్పలేకపోయినా కొత్త మార్గాల ఎన్నిక యిచ్చు పాటుకు వలసినవి. కనుక కాంగ్రెసు కమిటీ ఇటు ఎదుర్కొనే కాలముతో, అనుభవము, అంకెలు అనధికారులతోను చర్చలు జరిగి ఏర్పాటు చేయుటకు అర్థవసరం.

లండన్, ఫిబ్రవరి 4—జపానుతో వాణిజ్య ఒప్పందము కుదుర్చుకొన్నందుకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఆ దేశంలోని వ్యాపార్లు కార్మికులు విమర్శించారు [illegible] లేకపోయింది.

పొగాకు రైతులకు పరపతి సౌకర్యాలు-ప్రభుత్వం బాధ్యత

శ్రీ బాచిన సుబ్బారావు

పొగాకు వుత్పత్తిదారులైన రైతులు యీనాడు అతి కష్టమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తున్నది. ఈ సందర్భంలో మన పొగాకు పంటకు ప్రపంచ వాణిజ్యరంగంలో గల ప్రాముఖ్యతను తెలుసుకోవడం అవసరం. భారతదేశం పొగాకు పంట విషయంలో ప్రపంచంలో అమెరికా, చైనాల తరువాత మూడవ స్థానం ఆక్రమించుకొంటున్నది. మొత్తం మనదేశంలో 7,65,000 ఎకరాలలో 50 కోట్ల పౌనులకు పైగా పొగాకు పండుతున్నది.

దీనిలో ఇండియా అవసరాలకు పోగా నూరింట 20 వంతులు — అంటే సుమారు 10 కోట్ల 60 లక్షల పౌనుల పొగాకు విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది. ఈ పొగాకు విలువ 23 కోట్ల రూపాయలకు పైగా వుంటుంది. మన పొగాకును దిగుమతిచేసికొనే దేశాలలో ఇంగ్లండు ప్రధానమైనది. మనదేశంలో పండే నాటు, వర్జీనియా పొగాకు నూరింట 80 వంతులవరకు విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది. ఈ ఎగుమతులవల్ల యిండియా ప్రభుత్వానికి ఏటా 16 కోట్లకు పైగా విదేశీద్రవ్యం లభ్యమవుతున్నది.

ఇదిగాక కేంద్రప్రభుత్వానికి ఈ దేశంలో పండేపొగాకు పై విధించే ఎక్సైజు సుంకంవల్ల ఏటా 30 కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తున్నది. బీడీపొగాకు మీదను, తయారు పొగాకుమీదను విధింపబడే ఎగుమతి సుంకంవల్ల 15 వేల రూపాయలదాకా వస్తుంది. ఈ సుంకం ఒక్క చుట్టలమీద మాత్రమే విధించబడుతున్నది. ముడిపొగాకుపై విధించే సెస్సువల్ల 8 లక్షల రూపాయలకు పైగా ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది.

ఇక దిగుమతి సుంకాలవల్ల 3½ కోట్ల రూపాయలకు పైగా ఆదాయం లభిస్తున్నది పొగాకువల్ల ప్రభుత్వానికి వచ్చే అన్ని శాఖలఆదాయాలను కలుపుకొంటే 40 కోట్ల రూపాయలకుపైగా వుంటుంది. ఇదికాక రాష్ట్రప్రభుత్వాలు, మార్కెటు కమిటీలవంటి సంస్థలు విధించే స్థానిక పన్నులరూపంలో అయా ప్రభుత్వాలకు, సంస్థలకు పొగాకువల్ల ఎంతో ఆదాయం వస్తున్నది కేంద్రప్రభుత్వం అన్ని రకాల వస్తువులమీద వసూలుచేస్తున్న ఎక్సైజు పన్ను మొత్తము 83 కోట్ల రూపాయలలో పొగాకుమీద వచ్చే ఆదాయం 40 కోట్ల రూపాయలు వున్నదంటే జాతీయ సంపదకు, ప్రభుత్వానికి యీ పొగాకు ఎంతగా తోడ్పడేదీ బోధపడుతుంది

మన దేశంలో పొగాకు వాడకాన్ని గురించి వివరాలు కూడా చాల ముఖ్యమైనవి 1951 లో లెక్కలనుబట్టి ప్రతిసంవత్సరం వివిధరూపాలలో పొగాకు ఉపయోగం అధికమవుతున్నట్లు తెలియుచున్నది ఈ సంవత్సరంలో సుమారు 50 కోట్ల పౌనుల ముడిపొగాకు, 12,060 కోట్ల సిగరెట్లు, 71 కోట్ల చుట్టలు యీ దేశంలో వుపయోగించబడినట్లు అంచనా వేయబడింది సుమారు 13 కోట్ల రూపాయల విలువ కలిగిన 12,700 కోట్ల బీడీలు వుపయోగించబడినట్లు అంచనా. 35 కోట్ల బీడీలు ఈ దేశంలో వాడకం అవుతున్నవన్నమాట

మన దేశంలో దాదాపు 20 కోట్ల రూపాయల పెట్టుబడులతో 20 సిగరెట్టు ఫ్యాక్టరీలు గలవు ఈ దేశాని కవసరమైన సిగరెట్లలో 100 కి 95 వంతులు వాటా యీ 20 ఫ్యాక్టరీలలోనే తయారవుతున్నది ఇదిగాక చుట్టల ఫ్యాక్టరీలు 25, చెరూట్ ఫ్యాక్టరీలు 6, బీడీ ఫ్యాక్టరీలు 1,116 తమ్మాకు ఫ్యాక్టరీలు 176, నశ్యం తయారు చేసేవి 31 ఫ్యాక్టరీలు కలవు.

గుల్లవర్తి దరిశిపోయిన పొగాకు కిములను చంపే మందుగాను, పొలాలకు ఎరువుగాను నూనె తయారు చేయుటకు వార్నిషులు, రంగులు తయారు చేయుటలోను వుపయోగించబడుతున్నది ఇది సుమారు 3 కోట్ల పౌనులు వుంటుంది.

పైవిధముగాలన్నిటిని గమనిస్తే మన దేశపు ఆర్థికవిధానంపైన ప్రజాజీవనంమీద పొగాకు పంట ప్రభావం ఎంత వున్నదీ బోధపడగలదు ఇంత ముఖ్యమైన యీ పొగాకులో అత్యధిక భాగం ఆంధ్రదేశంలోని గుంటూరు, దాని పరిసర జిల్లాలలో వుత్పత్తి అవుతున్నది. అందువల్ల భారతదేశంలో పొగాకు సమస్య— అంటే, గుంటూరు ప్రాంతాల పొగాకు వుత్పత్తిదారుల ప్రధానసమస్య అని చెప్పవచ్చు కనుక గుంటూరు ప్రాంతాలలో పొగాకు వుత్పత్తిదారుల సమస్యలేమిటో యీ సందర్భంగా పరిశీలించుట, వాటికి తగు పరిష్కార మార్గాలు సూచించుట ఎంతైనా అవసరం.

గుంటూరు ప్రాంతాలలో ఉత్పత్తి అయ్యే పొగాకులో నూరింట 81 పాళ్ళు బోర్డులో ఎగుమతియయ్యే వర్జీనియా పొగాకు ఈ వర్జీనియా పొగాకు దేశంలో గుంటూరు ప్రాంతంలో తప్ప మరెక్కడా వుత్పత్తి చేయబడదని చెప్పవచ్చును. యీ దేశంలోని 20 సిగరెట్టు ఫ్యాక్టరీలకు అవసరమగు వర్జీనియా ఎరా ఏటా సుమారు 18 కోట్ల రూపాయల విలువ గలిగిన వర్జీనియా పొగాకు విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది వీటిలో [illegible] పొగాకు ఈ వర్జీనియా పొగాకు వుత్పత్తి చేసే రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు రెండు. యిందు ఉత్పత్తి దశలో కాగా రెండోది అమ్మకం దశలో కూడా సమస్యలు ఎదురవుతున్నవి.

బలిదమే పొగాకు వుత్పత్తి అమ్మకం, వాటా నిల్వల వరకు రైతుల పాత్ర కాలి అని గొరగించిన తర్వాత పొగాకు కొనే వర్తకులందరు ఈ శాఖలను వదులుకొని [illegible] చేస్తున్నారు తరిగి ఈ అప్పులను వసూలు చేసుకుంటూ కష్టమైన పరిస్థితులు కావు. పొగాకు వుత్పత్తి చేయడానికి అనుమతికోసం [illegible] కొనే దరఖాస్తులను పాటించి వచ్చుకొనకూడా దరఖాస్తులు బాధాలు చేసుకొనవచ్చును ఈ దరఖాస్తులను పరిశీలించి, జూలై, ఆగస్టు నెలలలో రైతులకు అప్పులను అందచేసి, మార్చి నుండి జూలైలోపల తిరిగి వసూలు చేసికొనవచ్చును. వర్జీనియాను ఎకరాకు రు 100 ల వరకు ఋణమిస్తారు. నాటు పొగాకును ఎకరాకు రు 50 ల వరకు ఋణమును అప్పు మంజూరు చేయవచ్చును. ఆంధ్రదేశంలోని సుమారు 10 లక్షల జనాభా గల ప్రాంతంలో ఈ పొగాకు ఉత్పత్తి చేస్తున్న రైతులకు ఈ అప్పుసౌకర్యం కలిగించుట అత్యావశ్యకమని పై విషయాలు స్పష్టపరుస్తున్నవి.

పొగాకు ఉత్పత్తిదశలో రైతులకు నాలుగు బతుకుల సమస్యలుగా ఏర్పడిన ఈ పరపతి సౌకర్యం, తరువాత వాణిజ్యమైన ఎరువులు, విత్తనాలు, నారు, కొవ్వ సారా సాధారణమైన సమస్యలు కూడా కొన్ని కలవు వీటిని రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల నెలకొల్పుటద్వారాను, తదితర విధంగాను, పరిష్కరించవచ్చు.

ఇక పండించిన సరుకును రైతు అమ్ముకొనుట మరొక గడ్డు సమస్యగా వున్నది వర్జీనియా పొగాకులో అత్యధిక భాగం ఐ యల్, టి డి కంపెనీ కొంటున్నది ఐ. ఎల్. టి. డి. సేమ్యూల్ కంపెనీలు కూడా కొంతభాగాన్ని ఖరీదు చేస్తున్నవి ఇందుకు స్థానిక వర్తకులు చేసే వ్యాపారం చాల స్వల్పంగావుంటుంది ఈ పొగాకు ధర నిర్ణయించడం వివిత్రంగా వుంటుంది. దీని నిర్ణయం యీ పొగాకును వినియోగించేవారు మొదట ధర నిర్ణయించగాని, వుత్పత్తిదారులు అయ్యే ఖర్చు మీదగాని ఆధారపడి వుండదు ప్రపంచ పొగాకు మార్కెటు మీదను.ముఖ్యంగా మనదేశంలో పొగాకు మార్కెట్టుమీదను,గు నైతిక కారణం చాలా మున్నది ఐ యల్. టి. డి. కంపెనీవారి విచ్చేంచేచే ఆ ధారపడి ఈ ధరలనిర్ణయం జరుగుతుంటుంది రైతు తయారైనయీ పొగాకు అమ్ముకొనుటకు తాలూకా కేంద్రములవంటి ఐ ఎల్ టి డి పాటుపారాలకు విధిగా తీసికొని పోవలసివుంటుంది. తన సరుకును ఈ కంపెనీలవారు, ఏజెంట్లు, ఎంతెంతకు కొంటారో, అయిన కొనటో తెలియదు.జా తి రైతులు యీ కేంద్రాలకు సరుకును తీసికొనిపోయేరు. కొంతకాలం, ఒకప్పుడు అవుతాగాని నిరాకరించడం కూడా జరుగుతున్నది. లేదా కొనుగోలుగా ధర వేస్తే యీ సుంకాలు కొన్ని తక్కువ ధరలతో యింటికి తెచ్చుకోవలసిన వస్తున్నది. అంతర్జాతీయంగా ఏ రైతు ఒక్కడూ సరిగా తనసరుకు అమ్ముకోలేం అయినను కనీసం రెండు యీసారు నెలల పర్యాంతం రైతులు తమ పొగాకును మార్కెట్టుల్లో అనేక పర్యాయములు తిరిగి కొనేవారు ఎవ్వరు లేక వ్యర్థము (అనుమానించి, సంశయపు) పడుతున్నారు

(ప్రభుత్వ విదేశాలకు ఒకే యీ సరకు పొగాకు ఎకరాకు సుమారు 500 మొదలు 600 పౌనుల వరకు ఎండుకుంటుంది ఇందులో పొగాకాలు కలసి వచ్చిన సంవత్సరంలో మేలు రకం 1 నుండి 3 వరకు (గ్రేడులు, నాసి 5) వంతులు వుండవచ్చు కొన్న రకమే, ఈ సరుకు ఎకరాకు పౌను 1-8 నావసారి ఒక రూపాయికి మించదు, మిగిలిందంతా యేమో గిరాకీ వచ్చిన సందర్భంలో తప్ప అమలు పడి లించుకోవడమే కష్టం.

గడచిన మూడు సంవత్సరాలలో ప్రకృతి అనుకూలించని కారణంగా మేలు రకం పొగాకు 100 కి 20 వంతులు కూడా లేదనందువు, నాసిరకం పొగాకు విపరీతంగా పెరిగి, వివరాలు కొనే అభ్యర్థి లేకుండా వుండిపోయింది ఆర్థికంగాలేక కావడంతో స్థానిక వర్తకులను చౌకగా అమ్ముకున్నారు అయితే, ఈ వర్తకులు మొత్తం అనువుగా శక్తి చేసిన కొనిపోయి నందున రైతుకు పొగాకును ధర దపనవలసిన బాధ తప్పినదే కాని పైగా చెవికి రాలేదు. రెండు మూడు సంవత్సరాలుగా యీ రేకీ వర్తకులు రైతులకు యివ్వవలసిన బాపతు బకాయీలు యిచ్చేవరకు ఇవ్వవేలేదు గుంటూరులాంటి బస్తీలమధ్య యీ బాపతు కూడా కలిపి దివాలా తీసే ఖర్చు లవుతూ రైతులు బాధపడుతున్నారు. ఈ ప్రభావంతో రైతులకు అలవాటే అయినప్పటికీ, పొగాకు ఉత్పత్తికి తాము పోటుకుంగా పెరిగి ఖర్చులకు సరిపోవు సంతోసేను మారిన్నా దొరికేరావడంలేదు

మూడు సంవత్సరాలక్రితంవరకు అమ్మకాల విషయంలో పరిస్థితి కొంత మెరుగుగా వున్నమాట నిజమే ఒక సంవత్సరం వచ్చిన నష్టాన్ని మరొక సంవత్సరం మిగిలిన లాభంతో పూడ్చుకుంటూ రైతులు కాలం గడుపుతూండేవారు ఈ మూడేండ్లనుండి నాసిరకం ఎక్కువ పెరుగుతుండడం వల్లను, దానికి మార్కెట్టు మాంద్యత తోడవడం వల్లనూ రైతులు ఏటేటా వచ్చే నష్టాలతో పెరిగి బకాయిలకు లొంగపోయేక్కి పొగాకుల్ని కోల్పోవలసిన స్థితి ఏర్పడింది. రైతులు యీ విధంగా నష్టపడుతున్నా వున్నప్పటికీ, యీ పొగాకు అమ్మకాలమీద

(మిగతా 4 వ కాలంలో)

స్టోన్‌వేర్ పైపులు
సాల్టు — గ్లేజ్
భూమి లోపలి మురుగు కాల్వలకు
(డాల్మియా నగరు)
డాల్మియా సిమెంటు (భారత్) లిమిటెడ్
డాల్మియాపురం - డిస్ట్రిక్టు తిరుచిరాపల్లి
Misc 121



పొగాకు గింజలు

వాటి బహుళ ప్రయోజనాలు

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో పొగాకు పంట ఎన్నో విధాల ప్రముఖ స్థానం వహిస్తున్నది. వ్యవసాయ రీత్యా పొగాకు పంటవల్ల మన రైతులకు ఏటా సుమారు 45 కోట్ల రూపాయల రాబడి వస్తున్నది అయినా, మొత్తం దేశంలో సాగులో వున్న భూమిలో నూటికి 0.4 వంతుల భూమిమాత్రం పొగాకు పంట క్రింద వుంది వాణిజ్య రీత్యా దేశానికి ఈ పంటవల్ల ఏటా 15 నుంచి 18 కోట్ల రూపాయల విలువగల విదేశ మారకం లభిస్తున్నది దీనిపై ఎక్సైజు సుంకంద్వారా మన ప్రభుత్వానికి సుమారు 34 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తున్నది దీనికి తోడు ఈ పరిశ్రమను సంబంధించిన వివిధ శాఖలలో లక్షలాది ప్రజలకు జీవనాధారం లభిస్తున్నది

ఈ పొగాకు పంటద్వారా లభించే అదనపు వస్తువుల ప్రాముఖ్యత యింకా గుర్తింపబడ లేదు. ఇట్టి అదనపు వస్తువులలో పొగాకుగింజలు ప్రధానంగా పేర్కొనవచ్చు. సిగరెట్లు, బీడీలు పనికివచ్చే పొగాకు పంట నుంచి మాత్రం గింజలు తీస్తున్నారు ఇతర రకాల పొగాకు మొక్కలు పంట యిచ్చేందుకు గాను చెట్ల తలలు త్రుంచివేస్తారు ఇండియాలో సాలీనా 47000 టన్నుల పొగాకు గింజలు ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా వేయబడింది 1951 వరకు ఈ గింజల్ని యింతవరకు వ్యర్థంగా పారబోయడం జరిగేది వీటిలోని కొలెస్ట్ గాని, హానికరమైన ఇతర ద్రవ్యాలు గాని ఏమీ లేవు ఈ గింజలను ముద్దగా కొట్టి పశువులకు బలకరమైన ఆహారం కాగలదని పరిశోధనల ద్వారా తేలింది.

పొగాకుగింజలనుంచి నూనెకూడా తీయవచ్చు. ఈ నూనెలోకూడా నికోటిన్

రచన

శ్రీ ఎం.ఎస్. పటేల్, శ్రీ ఎ.ఎన్. శ్రీవాత్సవ

తదితర హానికరమైన పదార్థాలేమీ లేవు ఈ నూనె వంటకు ఉపయోగపడుతుంది యుద్ధ కాలంలో, వేరుశెనగ నూనె కరువు ఏర్పడగా జర్మనీ, బలేరియాలవంటి ఐరోపా దేశాలల్లో పొగాకు గింజల నూనె వంటకు ఉపయోగించారు.

రంగులు, వార్నిష్ లు వగైరాలలో లిన్సీడు ఆయిలుకు బదులు ఉపయోగించే నూనెకూడా ఈ పొగాకుగింజలనూనె ఉపయోగపడగలదని పరిశోధనలద్వారా తేలింది. మామూలుగా ఇందుకోసం ఉపయోగించే అవిసెనూనె నిల్వవుంటే పసుపు రంగుగా మారుతుంది. కాని, పొగాకు నూనె అలా మారదు. కాబట్టి దానికంటె ఇదే మంచిదని చెప్పవచ్చుకూడా. సక్రమంగా శుద్ధి చేయబడిన పొగాకు నూనె వార్నిష్ లలో, రంగులలో కలిపినప్పుడు అవిసెనూనె కంటె మంచి ఫలితాలు ఇచ్చింది.

దీపాలు పెట్టుకోడానికికూడా పొగాకు నూనె పనికి వస్తుంది. ఈ నూనెలో పొగ లేకుండా నిలిచి కాలే లక్షణం వుంది మూడు ఔన్సుల నూనెపోసి దీపం వెలిగించినప్పుడు పొగాకు నూనె 21 గంటలు, వేరుశనగనూనె 21 గంటలు, కానుగ, విప్పనూనెలు 20 గంటల చొప్పున, నూటికి 25 వంతులు వేరుశనగ నూనె కలిపిన ఆవనూనె 25 గంటలు కాలి వెలుతురు యిచ్చినవి.

చీడలు, ఇతర చిన్న పురుగులను చంపే మందుగా కూడా ఈ నూనె మంచి ఫలితాలు యిచ్చింది. పురుగుల బాధలకు పొగాకు నూనె రాసి నేలలో పాతితే చెదపట్టలేదు. ఈ నూనె ప్రస్తుతం ఏడాదికి 150 టన్నులు మాత్రం ఉత్పత్తి చేయబడుతున్నట్లు అంచనా వేయబడింది

పొగాకుగింజల పిండి ఇతర నూనెగింజల పిండికంటె చౌక వరి, చెరకు పంటలకు ఎరువుగా మంచి ఫలితం యిచ్చింది గుంటూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఈ పిండి పశువులకు దాణాగా పెట్టినప్పటికీ వ్యతిరేక ఫలితాలు కన్పించలేదు కొన్ని దేశాలలో గుర్రాలకుకూడా ఆహారంగా పెట్టారు

పొగాకు పరిశ్రమలో లభించేదూగరు కూడా వృథాగా పోతున్నది పొగాకు చేనుకు కొంత వేరుసెనగపిండితోపాటు ఈ దూగరకూడా ఎరువుగా చేసినందుకు పంట ఎక్కువ వచ్చినట్టు సెంట్రల్ పొగాకు కమిటీ చేసిన పరిశోధనలలో తేలింది ఇంతేకాకుండా వేరుశెనగ పిండి ఒక్కటీ మాత్రమే వేసినప్పటికంటె ఈ దూగరకూడా వేసినప్పుడు పంట త్వరితంగా వచ్చింది పొగాకు కాడల దూగరం పొలాలలో ఎరువుగా వేస్తే సేంద్రియపదార్థం ఎక్కువగా చేరి, నేలను బాగుచేసే సూక్ష్మకాలం తేమను నిలువుకొనే గుణం భూమికి యిస్తుంది

ఈ పరిశ్రమలో వ్యర్థంగా పోతున్న మరొక పదార్థం పొగాకు తుక్కు. ఈ తుక్కులో నూటికి 0.6 నుంచి 0.8 వంతు వరకు ఒట్ట నికోటిన్ సల్ఫేట్ వుంటుంది. పురుగులను చంపడానికి ఇది బాగా వుపయోగిస్తుంది ప్రస్తుతం పౌను 1కి రు 50 ల నుంచి రు 90 ల వరకు ధర పెట్టి ఈ నికోటిన్ సల్ఫేట్ ను విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాము పొగాకు తుక్కు నుంచి నికోటిన్ సల్ఫేట్ తయారుచేయడానికి పూనాలోని [illegible] [illegible]

ఏటా మన దేశంలో 4 కోట్ల 80 లక్షల పౌనుల పొగాకుతుక్కు వ్యర్థంగా నాశనం చేయబడుతున్నది. 2 కోట్ల 50 లక్షల పౌనుల పొగాకుకాడలు కూడా వ్యర్థంగా నాశనం చెయ్యబడ్డాయి. ఈ విధంగా వ్యర్థంగా నాశనం చేయబడుతున్న ఈ రెండు వస్తువుల విలువ ఏటా రెండు కోట్ల రూపాయలు వుంటుంది ఇదంతా దేశానికి నష్టమే. దీని నుంచి నికోటిన్ సల్ఫేట్ తీస్తే ఈ నష్టం నివారింపబడడమే కాక నికోటిన్ సల్ఫేట్ కోసం వెచ్చింపబడుతున్న విదేశీ మారకం నిల్వ చేసుకోగలుగుతాము

వర్జీనియా పొగాకు దంటులనుంచి 'పొటాషియమ్ సల్ఫేట్' అనే సుప్రసిద్ధమైన ఎరువును తయారుచేసే విషయమై ఇప్పుడు పరిశీలనలో వుంది ఈ ఎరువుకూడా ప్రస్తుతం టన్ను రు 500 ల ధర పెట్టి విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాము ఎరువుగా కేవలం, ఇతర ప్రయోజనాలకుగాకుండా ఏటా 50 000 నుంచి 80 000 టన్నుల పొటాషియం ఎరువులు ఇండియా దిగుమతి చేసుకుంటున్నది పొగాకు దంటులనుంచి పొటాషియం సల్ఫేట్ ను ఉత్పత్తి చేయడంలో జయం పొందితే గృహపరిశ్రమల అభివృద్ధిలో ఒక అడుగు ముందుకు వేయగలుగుతాము.

పైన చెప్పినదానినిబట్టి పొగాకు పరిశ్రమలో ప్రస్తుతం వృథా చేయబడుతున్న అదనపు పదార్థాలు కనీసం చిన్న తరహా పరిశ్రమగానైనా లాభకరంగా వినియోగించుకోగలిగే పక్షంలో మన నిరుద్యోగ సమస్యను కొంతవరకైనా పరిష్కరించడానికి తోడ్పడగలదని బోధపడుతుంది. పొగాకు పండించే రైతులకు, ఇతర వ్యవసాయదారులకు తీరిక సమయాలలో ఉపవృత్తిగాకూడా వుపయోగిస్తుంది ('ఇండియన్ ఫార్మింగ్' పత్రిక సౌజన్యంతో)

మన పొగాకుకు విదేశీ మార్కెట్లు—కొన్ని సూచనలు

రచన

శ్రీ ముత్తరాజ సుబ్బారావు

గుంటూరుజిల్లా రైతులకు పొగాకు పంట బంగారు పంట. ఈ పంటవల్ల అనేక రైతాంగానికి, లక్షలాది కార్మికులకు జీవనోపాధి లభిస్తున్నది ప్రభుత్వానికి కోట్లకోలది రూపాయలు ఆదాయం వస్తుంది "వాస్కోడిగామా" కాలంలో భారతదేశంలో పొగాకు వాడకం వున్నట్లు చరిత్ర చెబుతున్నది.

ప్రపంచంలో కల పొగాకు అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశాలలో మన దేశం మూడవ స్థానం (అమెరికా, చైనాల తరువాత) ఆక్రమించుచున్నది. భారతదేశంలో పొగాకుపంటకు ప్రముఖ కేంద్రం గుంటూరు ఈపంటకు ఆంధ్రరాష్ట్రం అన్ని రాష్ట్రాలకన్న మిన్నగా పరిగణింపబడుతున్నది మొత్తం భారతదేశంలో 50 కోట్ల పౌనుల పొగాకు ఉత్పత్తి అవుతున్నది. వీనిలో ఆంధ్రరాష్ట్రం సగానికి పైగా పండిస్తున్నది. ఆంధ్రలో ఒక్క గుంటూరులోనే సుమారు 15 కోట్ల పౌనుల పొగాకు ఉత్పత్తి అవుతున్నది ఈ పొగాకు పంటవల్ల కేంద్ర ప్రభుత్వానికి సాలీనా 30 35 కోట్ల రూపాయల ఆదాయం ఎక్సైజుసుంకం రూపకంగా లభిస్తున్నది. ఇది గాక అనేకలక్షలరూపాయల అదనపు ఆదాయం, అమ్మకం, ఎగుమతి ఆదాయం పన్నులద్వారా కూడా ప్రభుత్వం పొందగలుగుతున్నది

గుంటూరుజిల్లాలో ఉత్పత్తి అయ్యే పొగాకు రెండు రకాలు. వర్జీనియా పొగాకు, (సిగరెట్టు పొగాకు), దేశవాళీ (నాటు, పొగాకు, నాటుపొగాకు చుట్టలు, బీడీలు, తమ్మాకు వగైరాలద్వారా దేశంలో వినియోగించబడుతుంది వర్జీనియా పొగాకు స్థానిక సిగరెట్ ఫ్యాక్టరీలలో సిగరెట్ల తయారీకి ఉపయోగింపబడి, మిగిలిన కొంతభాగం విదేశాలకు అమ్మకం జరుగుతుంది ఇలా విదేశాలకు ఎగుమతి చేయడంవల్ల విదేశీ ద్రవ్యార్జన, ప్రపంచ మార్కెట్టులో పరపతి సంపాదనకు ఈ పొగాకు ఎంతైనా ఉపయోగపడుతున్నది కనుక భారతదేశపు ఆర్థిక, వాణిజ్యరంగాలలో పొగాకు ఎంతటి ప్రాధాన్యం కలిగి వున్నదో దీనివల్ల వ్యక్తమౌతున్నది

వర్జీనియా పొగాకు పంటవల్ల వచ్చే లాభాలకన్న దానిని ఉత్పత్తి చేయుటకు పడవలసిన శ్రమ అధికం. పెట్టుబడి కూడా చాలా పెట్టాలి ఎకరాకు సుమారు మూడువందల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టాలి ఎరువులు, బారన్ సామగ్రి కొనాలి ఇది గాక మరికొంత కూలీ క్రింద కూడా ఖర్చుచేయాలి. శ్రమకోర్చి ధనం వెచ్చించినప్పటికీ, వాతావరణంలో ఏకొద్ది ఒడుదుడుకులు వచ్చినా ఫలితం శూన్యం.

నారు తీసి నాట్లు వేసేంది మొదలు, మొక్కలు పెరిగి పెద్దవై ఆకు దశలో ఉన్నప్పుడు అనేకరకాల తెగుళ్ళు, పురుగులు పట్టడం లాంటి విపత్తు సమస్యలు ఎదురౌతవి తరువాత బారన్ లో క్యూరుచేసే సమయంలో కూడా నిపుణంగా పని చెయ్యకపోతే పొగాకు రూపంలో బయటికి రావడానికి ఆస్కారం వుండదు వర్జీనియా పొగాకు నాణ్యం, ఆకురంగుమీద, దళసరి తనంమీద ఆధారపడి వుంటుంది. ఈ రంగులు రావడం కేవలం వాతావరణాన్నిబట్టే వుంటుంది వర్జీనియా పొగాకు నిల్వ వుండదు కనుక వెంటనే అమ్మకం అయ్యే వరకు రైతుకు తీవ్రకష్టం పడినందుకు అమ్మకం కలగదు కనుక ఎగుమతి అయ్యేదానికి తగిన పద్ధతి

మార్కెట్టులో పొగాకుకు మంచి గిరాకీ రావాలంటే గ్రేడు చేయించాలి. గ్రేడు చేయించడానికి తగిన నిపుణులైన పనివారు దొరక్కపోవడం, అప్పటికే అదనంగా ధనం వెచ్చించి యున్నాల పాలవడంవల్ల రైతు ఏకోనిధంగా తక్షణమే కొంత సొమ్ము ఆశించి అలానే అమ్ముకోవలసి వస్తున్నది ఇలా అమ్ముకోని పక్షంలో సక్రమమైన పద్ధతిలో గ్రేడు చేయించి, రీడ్రయింగ్ చేయించి, నెమ్మదిగా అమ్ముకోవడమ్ వల్ల రైతుకు బాగా లాభం లభించగలదు ఇది ఏ కొన్నిటికి ధనిక రైతులకో తప్ప అందరికి సాధ్యం కాదు

పొగాకు వ్యాపారం విదేశ పెట్టుబడిదారుల చేతులలో వుండి వారి చేతుల మీదుగానే విదేశాలకు ఎగుమతి అవుతున్నది సాధకంగా సిగరెట్టు ఫ్యాక్టరీలు వున్నవి కనుక [illegible] ధరలివ్వడం, రైతు దానికి వీధిలేక ఎమ్మ

తెంచడం జరుగుతున్నది ఈ విధంగా రైతు అణగారి పోతున్నాడు. మన దేశపు పొగాకు దిగుమతి చేసుకునే దేశాలలో బ్రిటన్, రష్యా, చైనాలు ముఖ్యమైనవి వీటిలో బ్రిటన్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది రష్యా, చైనాలు [illegible] ఒకసారి కొనడం జరుగుతున్నది

బ్రిటన్ పెద్ద గ్రేడు పొగాకును మాత్రమే కొంటుంది రష్యా, చైనా తదితర దేశాలు తక్కువ గ్రేడు పొగాకు కొంటవి. అందువల్ల ఏటా తక్కువ గ్రేడు పొగాకు కొనే రష్యా, దేశాలు మార్కెట్టులో పడేయడంవల్ల తక్కువ గ్రేడు పొగాకు నిల్వ వుండి పోతున్నది ఇక దేశంలో పరిస్థితులు కూడా అనుకూలంగా లేవు

బ్రిటిష్ పరిపాలనలో భారత దేశంలో సిగరెట్టు ఫ్యాక్టరీలు నాల తక్కువ. అందుచేత భారతదేశపు పొగాకును విరివిగా కొని ఇతర దేశాలకు ఎగుమతి చేసేవారు అక్కడ సిగరెట్లు తయారుచేసి మళ్ళీ ధరలకు తిరిగి మనకే అమ్మేవారు మన దేశపు అన్ని పరిశ్రమలలాగా, సిగరెట్టు పరిశ్రమకూడా క్షీణించి యున్నది

ప్రపంచ మార్కెట్టు గురించి రైతు, వ్యాపారి కూడా తెలుసుకునే అవకాశం లేదు అందువల్ల లభించిన ధరలకు వారు తృప్తి పడేవారు ఇకనా సిగరెట్టు పరిశ్రమ విదేశీ పెట్టుబడిదారుల చేతులలోనే వుంది పెద్ద గ్రేడు పొగాకు పరిశ్రమలలో ఉపయోగించి విలువైన సిగరెట్లు తయారుచేసి మన కమ్ముతున్నారు. చిన్న గ్రేడు మన్నిరకం గ్రేడు పొగాకే ఎగుమతి చేసుకుంటున్నారు పొగాకు నిల్వల సమస్య ఎక్కువ అయింది గత రెండుమూడు సంవత్సరాలుగా వాతావరణంలో దారుణమైన మార్పులు రావడం మూలంగా తక్కువ గ్రేడు పొగాకు అధికంగా ఉత్పత్తి కావడంలో ఈ సమస్య మరింత విషమరూపం దాల్చింది గుంటూరు జిల్లాలో పండే వర్జీనియా పొగాకులో నూటికి 60 వంతులు తక్కువ, మధ్య రకాలే ఇలాంటి కారణాలవల్ల ఈ సమస్యకు పరిష్కార మార్గాలు వెంటనే ప్రభుత్వం ఆలోచించవలసివున్నది.

ఈ నిల్వల సమస్యను పరిష్కరించాలంటే మూడు విధాల చర్యలు తీసుకోవాలి (1) విదేశాలలో మార్కెట్టు ఏర్పాటు (2) స్థానిక వినియోగాన్ని వృద్ధిచెయ్యడం (3) ప్రస్తుతం పనికిరాని పొగాకుగా పరిత్యజించే పదార్థం వినియోగ మయ్యే ఏర్పాట్లు చేయడం

ప్రపంచ మార్కెట్టులో ఇండియా పొగాకుకు గిరాకీ తగ్గిపోతున్నది దీనికి కారణం అనవసరపు దిగుమతులు చేసుకొనే దేశాలవారికి [illegible] పొగాకు తక్కువ ధరలకే అందుబాటులో వుండటం కావచ్చు మన దేశంనుండి ఎగుమతి చేసే పొగాకుకు రవాణా ఖర్చులే విపరీతంగా భరించవలసి రావడంవల్ల మన దేశపు ఉత్పత్తికి మార్కెట్టులో గిరాకీ లేకపోవడం కూడా కారణమే ఆయా దేశాలకు కావలసిన మంచి రకం పెద్ద గ్రేడు పొగాకు మాత్రం రవాణా ఖర్చులు భరించి దిగుమతి చేసుకోవడంవల్ల, తక్కువ రకం పొగాకు పైన రవాణా ఖర్చుల రూపేణా అంతఖర్చు పెట్టడానికి ముందుకు రాకపోవడంవల్లకూడా ఈ సమస్య మరింత క్లిష్టమవుతున్నది 1940 లో బ్రిటిషు ప్రభుత్వం దిగుమతి సుంకాలు పెంచడంకూడా కొంతవరకూ దీనికి దోహదపడుతున్నది.

ఇలా నిల్వవున్న పొగాకు, ఒక్క గుంటూరు జిల్లాలోనే సుమారు 8 కోట్ల పౌనుల వరకు ఉన్నది. ఈ మొత్తానికి రెండు సంవత్సరాల పంట ఒక పదిహేను కోట్ల పౌనులు కూడా కలిస్తే నేటి పరిస్థితులు అతిదారుణ రూపాన్ని దాల్చగలవు అందుచేత నేటి ఈ విషమ పరిస్థితి నుండి, రైతును చిన్న వ్యాపారులను రక్షించడానికి [illegible]

ఈ యిద్దరిలో రష్యా, భారత దేశాలకు ఒక వాణిజ్యపు ఒడంబడిక జరిగింది ఈ ఒడంబడిక ప్రకారం [illegible] నుండి ఎగుమతి చేసిన సరుకు

వర్జీనియా పొగాకు-లేతతోట

లకు ఎగుమతి చూడవలసివున్నది. ప్రస్తుతం అమలులోవున్న ఎక్సైజు శిస్తు ప్రకారం వర్జీనియా పొగాకును అన్ని గ్రేడులూ ఒకటే సరుకు ధరను (వెయ్యి రూపాయల ఖరీదు చేసే పెద్ద గ్రేడుకూ, ముప్పది రూపాయల ఖరీదు చేసే నాసిరకమైనా కూడా) సుంకం విధింపబడుతున్నది. ఈ రేట్లను క్రింది గ్రేడు పొగాకు విషయంలో కొంతవరకు తగ్గించుటట్లు సవరిస్తే, తక్కువ గ్రేడు పొగాకును సిగరెట్టు చేయడానికి వినియోగించడం సంభవం. ఈ పద్ధతివల్ల తక్కువ గ్రేడు పొగాకు నిల్వలు తగ్గటానికి అవకాశం లభిస్తుంది ప్రభుత్వం దీనివల్ల కోల్పోయేది ఏమీ వుండదు తక్కువ గ్రేడు పొగాకుపై సుంకం కొన్ని తాత్కాలికంగానైనా రిబేటు యిచ్చినట్లయితే నేటి ఈ విషమ పరిస్థితి నుండి తప్పుకొనడానికి కొంత అవకాశం లభిస్తుంది కనుక దేశంలోని సిగరెట్టు ఉత్పత్తిదారులతో ప్రభుత్వం సంప్రదించి తక్షణమే తగిన విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కొందరు సూచిస్తున్నారు.

ఇక భవిష్యత్తు గురించి కూడా పరిశీలించవలసి వున్నది ఈ వర్జీనియా పొగాకు పండించటంవల్ల రైతు, అయితే సంపన్నుడు కావడమో, లేక పూర్తిగా చితికి పోవడమో మాత్రమే జరుగుతుంది అన్ని పంటలవలె గాక ఈ పంటకు పెట్టుబడి అవసరం అధికం కనుక, సాధారణ రైతుకు ప్రభుత్వం అప్పుసౌకర్యాలు కల్పించవలసి వున్నది సహకార అప్పు సంస్థలను స్థాపించే కార్యక్రమాన్ని ఒకదానిని రూపొందించడం వాంఛనీయం (ప్రస్తుతం గుంటూరు జిల్లాలో సుమారు 12,000 బారనులు కలవు. బేన్ ఒకటికి సుమారు 800 రూపాయలు ప్రతిసంవత్సరం క్యూరు చేసే సమయంలో అప్పలిచ్చి, పంటదిగుబడి అటు మార్కెట్టు అమ్ముకొన్న తరువాత వసూలు చెసేకోవచ్చు దీనికైనా ఒక [illegible] రూపాయలు మాత్రమే ప్రభుత్వం అప్పు లివ్వవలసి వుంటుంది

ఇక ముఖ్యంగా మార్కెట్టు సౌకర్యాలు గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి వున్నది రైతుకు తన పరుసుకు తగిన ధర లభించేటట్టు ఏర్పాటు చేయడానికి రాజకీయ సౌకర్యాలు చాల అవసరం ఈ విషయం గ్రహించి ఈ దుస్థితిని అధిగమించే ఉద్దేశ్యంతోనే 1951 లో ప్రప్రథమంగా వేలం విధానం ప్రవేశపెట్టబడింది. దీనికి అన్నివిధాలా తగిన ప్రోత్సాహం లభించి అన్ని ప్రాంతాలకు విస్తరింపజేసినపాడు రైతు శ్రేయస్సు సఫలం కాగలదు

దేశంలో యిప్పటికి 18 సిగరెట్టు ఫ్యాక్టరీలు, 349 చుట్టలు తయారుచేసే ఫ్యాక్టరీలు, 1,116 బీడీ ఫ్యాక్టరీలు, 186 తమ్మాకు తయారుచేసే 0,31 ఎక్కువ ఫ్యాక్టరీలు కలవు వీటి నన్నిటిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళిక నిర్మించవలసి వున్నది.

ఇలాంటి అతిముఖ్యమైన వాణిజ్య పంటఅయిన పొగాకు పరిశ్రమయందు ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహించవలసి వున్నది నేడు జరుగనున్న ఉత్పత్తిదారుల మహాసభ ఒక కార్యక్రమాన్ని రూపొందించగలదని ఆశించవచ్చు.

నారసింహ లేహ్యము



బంగారుతో చేరినది మేహము, వికారము, విస్రుత్తుల, శుక్లనష్టం, అతిమూత్రం హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును 20తు॥ డబ్బీ రు 3-4-0 పోస్టేజి అ 15

వి సి ఏ అండ్ కో., "ఆయుర్వేదసమాజం"

పేరిదేపి ,, నెల్లూరుజిల్లా

AT LESS THAN HALF PRICES
Wrist watches made by famous Swiss factories.
WRIST WATCH, Pocket Watch, Time Piece. Each Guaranteed 5 Years.

Pocket Watch (Austria) ~~24/-~~ 10/-
Foreign Alarm Timepiece ~~30/-~~ 14/-
Superior Alarm Timepiece ~~35/-~~ 16/-

No. 501 Size 7½
15 Jewels Rolled Gold ~~72/-~~ 36/-
15 Jewels „ 20 microns ~~80/-~~ 40/-

No. 502
15 Jewels Waterproof ~~80/-~~ 38/-
17 Jewels Waterproof ~~90/-~~ 44/-
21 Jewels Waterproof ~~120/-~~ 60/-

No. 503
5 J. chrome case Miraj ~~42/-~~ 20/-
5 Jewels Rolled Gold ~~52/-~~ 25/-
15 Jewels Rolled Gold ~~70/-~~ 32/-

PIONEER WATCH Co
POST BOX NO 11428 CALCUTTA

మొదటి బహుమతి రు. 23,000

ముగింపు తేదీలు:
మద్రాసులోని లోకల్ ఎంట్రీపెట్టెలలో వేయుటకు
9-2-54 మంగళవారం సాయంత్రం 4 గంటలు
పోస్టులో పంపు ఎంట్రీలకు
11-2-54 గురువారం సాయంత్రం 6 గంటలు

రు. 30,000 తప్పక గెలవండి

ఎంట్రీలను దిగువ అడ్రసుకు పంపండి
ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ వర్డు నెం 2, ఎక్స్ ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2

రన్నర్సు-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) **రు. 7,000**

ఎంట్రీ రుసుములు: ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగా గాని స్క్వేర్ వర్డు నగదు రశీదుగా గాని, మనీఆర్డర్లుగా గాని పంపండి. లోకల్ రశీదులు ఎంట్రీతో జతపరచి పంపవలెను.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ వర్డు నెం. 2

		జవాబులు 1	2
1.	వయస్సు మళ్ళినకొద్దీ బ్రహ్మచారికి ——మీద ఇష్టం సన్నగిలి పోవచ్చును!	వివాహం	ఒంటరి జీవితం
2.	—— లోపాలను ఎత్తిచూపడంవల్ల ఎప్పుడో కాని ఎక్కువ మేలు కలుగదు.	రెట్టిబాగుడుచాని	మోటువాని
3	అధికానురాగం గల భర్తలు తమ కుండే ——విషయంలో ఒక్కొక్కప్పుడు తమ భార్యలకు అపోహలు కలిగిస్తారు.	అప్పు	ఆస్తి
4.	కొత్తగా పెత్తందార్లైన తోటివాళ్లు ——ఉంటే యోచనాపరులైన పనివాళ్లు సాధారణంగా అర్థం చేసుకుంటారు.	తప్పులెన్నువారుగా	జాగరూకుడుగా
5.	——ఒట్టే ఆడదాన్నిచూస్తే, సహజంగా స్త్రీలంటే గౌరవం అధికంగాఉండేవాడు కూడ చిరాకు చూపుట కవకాశ ముండును	శేకరిస్తూ	ఎదిరిగకుండా
6.	అలసిపోయిన వ్యక్తి అభిముగా—— ఉండును.	పరధ్యానంగా	నిరుత్సాహంగా
7.	తన పనిమీద అధికమైన—— చూపే భర్తపై భార్య సానుభూతి చూపలేక పోవటం సంభవం	ఆసక్తి	అసంతృప్తి
8.	మనచేత చిత్తైన ఆటగాడు మరొకణ్ణి ——నప్పుడు, ఆ రెండవవాడు మనకు లోకువే అని సాధారణంగా భావిస్తాము.	ఓడించి	వాగదీసి
9.	చూడగా, ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పద్ధతి ——జీవితం గడపటమే!	విస్తారమైన	పరిపూర్ణమైన
10.	ఎప్పటికప్పుడు—— కోరేవారిలా ఉండేటి పనివానిపై యజమాని సహనం చూపలేకపోవటం సంభవం	అవకాశాలు	మార్పులు
11.	ఆత్మవిశ్వాసం లేకపోవటం, మానవుని ——అలుచుగా దోహదం చేస్తుంది	అపనమ్మకమునకు	పట్టుదలకు
12.	స్వార్థం గల——ఎప్పుడో కాని సుఖం ఉండదు	జీవితమునకు	జాయకు
13.	దెబ్బతిని తల్లిదగ్గరకు పరుగెత్తి ——చిన్నకుఱ్ఱవాళ్లను చూసి తోటి బడిపిల్లలు రోతపడటం సంభవం	చాడీలుచెప్పే	అంగలార్చే
14.	సభనుండి—— గెంటివేయబడిన ఉపన్యాసకుడు తనకు చాలా అన్యాయం జరిగిందని కుమిలి పోవచ్చును!	తన్నులతో	కేకలతో
15.	ఔదార్యం గల జూదరి, ఆటలో ——చూపే ఆటగాని సొమ్మును కాజేయడానికి తఱచు ఇచ్చగించడు.	సాహసం	నిరుత్సాహం
16.	——కల్గిఉన్న దుండగీళ్ళు పోలీసులకు తఱుచుగా గట్టి చిక్కు	తుపాకులు	గుండెనిబ్బరం
17.	చాలా—— కల్గిన ఆట నేర్పటం సాధారణంగా కష్టం	నియమాలు	యుక్తులు
18.	——అన్యాయం జరిగిన సందర్భాన్ని మతిమెత్తని మనస్సుగలవాడు సాధారణంగా నెమ్మది మీద మఱచి పోతాడు	తనవల్ల	తనకు

ఒక్కొక్క కాలం 8 అణాలు — అన్ని 18 ప్రశ్నలకు జవాబులు పంపండి.

1	
2	
3	
4	
5	
6	
7	
8	
9	
10	
11	
12	
13	
14	
15	
16	
17	
18	

ఒక్కొక్క కాలం 8 అణాలు — మీ జవాబులు 1 లేదా 2 అని వ్రాయండి.

నెం. 2

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనదిగాను, చట్టబద్ధమైనదిగాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను

పేరు / ఇంటి పేరు: శ్రీ / శ్రీమతి / మిస్ ....

చిరునామా ....

నేను దీనితో
పోస్టల్ ఆర్డర్లు
మనీ ఆర్డరు రశీదు
స్క్వేర్ వర్డు నగదు రశీదులు } నెం
రు.......... అ.......... విలువగలవి జతపరచి పంపుతున్నాను

అఫిషియల్ సొల్యూషన్ ఆదివారం 'దినమణి కదిర్' లో 18 2 54 తేదీనాడున్ను, ఆంధ్రప్రభ వారపత్రిక 21 3 54 తేదీ 'దినమణి కదిర్' లోను 24 3 54 తేదీ 'ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక' లోను ప్రకటించబడును

ఆంధ్ర రాష్ట్రానికి రూకల పంట

పొగాకు ఉత్పత్తిలో ప్రపంచం మొత్తం మీద అమెరికా, చైనాల తరువాత ఇండియాది మూడవ స్థానం. ఇండియన్ యూనియన్ మొత్తంమీద జరిగే పొగాకు ఉత్పత్తిలో నూటికి 44 వంతులు ఆంధ్ర రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నది. ఆంధ్ర ప్రాంతంనుంచి పొగాకు ఎగుమతులవల్ల సాలీనా 11 కోట్ల రూపాయల విదేశ మారకం సంపాదిస్తున్నాము. ఎక్సైజు సుంకాలరూపంలో కేంద్రం బొక్కసానికి ఏడాదికి 16 కోట్ల రూపాయలు చేరుస్తున్నాము

పొగాకు పరిశ్రమలో, నాటడంలోను, సరుకును తయారుచేయడంలోను వస్తువుల తయారీలోను, వాటి వ్యాపారంలోను అనేక లక్షలమందికి పని కలుగుతున్నది. జాతీయ ఆదాయానికి సాలీనా 20 కోట్ల రూపాయలను చేరుస్తున్నందున ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పొగాకు కీలక పాత్రను నిర్వహిస్తున్నది.

అసలు ఈ పొగాకును 17 వ శతాబ్దంలో పోర్చుగీసువారు ఇండియాలో ప్రవేశ పెట్టారు. ఆదిలో దీని పెంపకం దక్షిణ అమెరికాలో, ఆంధ్ర రాష్ట్రంలో హెచ్చుగా పండింపబడుతున్న వర్జీనియా పొగాకు 1925 లో మన దేశానికి వచ్చింది

పొగాకులో దాదాపు 50 రకాలు వున్నవి. వీటిలో రెండురకాలు మాత్రమే మన దేశంలో పండుతూ, అందులో ఒక రకం దేశంలోనే వాడకమై, రెండవరకం విరివిగా విదేశాలకు ఎగుమతి అవుతున్నది దీనిలో మొదటిదాని పేరు నకోటియానా టబాకం; రెండవదాని పేరు నకోటియానా రస్టికా; సిగిరెట్ల తయారీలో విరివిగా వాడబడి, మంచిధర కూడా పలుకుతూ వుండే వర్జీనియా పొగాకు అనేది వర్జీనియా టబాకం అనే కానికి చెందినదే

1950-51 లో ఆంధ్ర రాష్ట్రంలో పొగాకు పంటవివరాలు కింద ఇవ్వబడినవి

జిల్లా	ఎకరాలలో పంట	టన్నులలో ఉత్పత్తి	రూపాయలలో విలువ
శ్రీకాకుళం	5,138	1 950	35,60,696
విశాఖపట్నం	7,760	2,780	52,16,838
తూర్పుగోదావరి	34 306	10,390	1,95 04 939
పశ్చిమగోదావరి	41 335	13 350	2,50 61 688
కృష్ణ	33,868	10 310	1 93 54,757
గుంటూరు	1,94 895	65 460	12 28 86,749
కర్నూలు	8,894	1,940	36 41,923
అనంతపురం	2 761	1 000	16,77,280
కడప	1,213	860	16,14 461
నెల్లూరు	4,268	2,110	39,61,061
చిత్తూరు	179	50	93 864
బళ్ళారి (ఆంధ్ర)	603	137	2 57,187
	3,35,240	1,10,337	20,71,33,443

1950-51 లో శేషించిన మద్రాస్ రాష్ట్రంలో 40,330 ఎకరాలలో 17,800 టన్నులు 33½ లక్షల రూపాయల విలువగల పొగాకు పండింది

ఆంధ్ర దేశంలో ఉత్పత్తి అయ్యే పొగాకులో నూటికి 60వంతులు గుంటూరు జిల్లాలో పండుతున్నది. తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో కూడా ఎక్కువగానే పండుతున్నది.

ఆంధ్ర జిల్లాలలో ప్రమాణంగా పండే పొగాకుపంట 2 250 పౌనులనుంచి 650 పౌనులవరకు వుంటున్నది. నెల్లూరులో ప్రతిఎకరాకు ఎక్కువపంట 2 250పౌనులు పండుతున్నది. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరులలో ఎకరాకు 1,750 పౌనులు. చిత్తూరు జిల్లాలో 1,100 పౌనులు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో 1,000 పౌనులు కర్నూలు జిల్లాలో 650 పౌనులు పండుతున్నది. ఆంధ్ర జిల్లాల మొత్తం మీద సరాసరి ప్రమాణంగా పండుతున్న పంట 1,457 పౌనులు. ఇది ఇప్పుడు పండుతున్న పంట ఎకరాకు నెల్లూరులో 1,703 పౌనులు కడపలో 1 535 పౌనులు పశ్చిమ గోదావరిలో 1535 పౌనులు గుంటూరులో 1458 పౌనులు తూర్పు గోదావరిలో 1450 పౌనులు శ్రీకాకుళంలో 850 పౌనులు ఇతర జిల్లాలలో 850 పౌనులకు తక్కువగాను వుంది ప్రతి ఎకరాకు సరాసరిని 1 094 పౌనులు పండుతున్నదని చెప్పుకోవచ్చు ఇండియా మొత్తంమీద పంట ఎకరాకు 760 పౌనులుగా వున్నందున ఆంధ్ర రాష్ట్రంలో పండుతున్నది హెచ్చుగానే వున్నప్పటికీ మన పంట ప్రమాణాన్ని పెంచడానికి ఇంకా హెచ్చుగా కృషి జరగాలి పశ్చిమ జర్మనీలో ఎకరాకు 2 352 పౌనుల పంట పండిస్తున్నారని గుర్తుంచుకోవాలి. ఆధునిక శాస్త్రీయ పద్ధతులను ప్రవేశ పెట్టడం ద్వారా ఇంకా ఎక్కువ భూమిలో పొగాకు పంట వేయవలసిన అవసరం లేకుండానే పొగాకును అధికోత్పత్తి చేసి, తద్వారా రైతుల ఆదాయాన్ని మాత్రమే కాక ప్రభుత్వానికి అవసరమైన పన్నుల ఆదాయాన్ని, దేశానికి కావలసిన విదేశ మారకాన్ని పెంచవచ్చు.

పొగాకును, ఆ మాటకు వస్తే, ఏ వాణిజ్యపు పంటనైనా సరే హెచ్చుగా పండించడంవల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుందనే భావం దేశంలో హెచ్చుగా వున్నట్లు కనిపిస్తున్నది. ఈ దురభిప్రాయాన్ని తప్పక తొలగించాలి ఆంధ్రరాష్ట్రపు విదేశ వ్యాపారాన్ని దెబ్బకొట్టే ఏ చర్యనూ ప్రభుత్వం తీసుకోరాదు; దేశాభ్యుదయం దృష్ట్యా విరివిగా పొగాకు ఉత్పత్తిని, విదేశాలకు దాని ఎగుమతులను ప్రభుత్వం ప్రోత్సహించాలి

ఎగుమతులు

తయారు కాని (అన్‌మాన్యుఫాక్చర్డ్) పొగాకు ఇండియానుంచి 1948-49 లో 577 లక్షలు, 1949-50లో 1,055 లక్షలు, 1950-51 లో 1,244 లక్షలు విలువగలది విదేశాలకు ఎగుమతి అయింది

తయారైన పొగాకు 1948-49 లో 248 లక్షలు, 1949-50 లో 141 లక్షలు, 1950-51లో 208 లక్షలు విలువగలది ఎగుమతి అయింది.

ఇలా ఇండియా మొత్తంమీద ఎగుమతి అయిన తయారు కాని పొగాకులో నూటికి 90 వంతులు, తయారైన పొగాకులో నూటికి 25 వంతులు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుంచి ఎగుమతి అయింది ఇండియా నుంచి తయారుకాని, తయారైన పొగాకు ఎగుమతులు 1950-51 లో 15 కోట్ల రూపాయలుగా వుంటే, ఒక్క ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచే 12 కోట్లు విలువగల సరుకు ఎగుమతి అయింది దీనినే పౌనులలో చెప్పాలంటే ఇండియానుంచి 1950-51లో 952 లక్షల పౌనులు ఎగుమతి జరిగితే, ఒక్క ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుంచి 814 పౌనులు ఎగుమతి జరిగింది ఇదే కాలంలో కాకినాడ, విశాఖపట్నాల రేవులనుంచి జరిగిన ఎగుమతి 682 లక్షల టన్నుల వరకు వుంది కనక ఇండియా ఎగుమతులలో నూటికి 72 వంతులు, ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ఎగుమతులలో నూటికి 74 వంతులు ఆంధ్ర రాష్ట్రంనుంచి జరుగుతున్న వన్న మాట ఇలా లెక్క గట్టడంలో మద్రాసు రేవు నుంచి జరుగుతున్న ఎగుమతులను అందనా లెక్కకి తీసికోనలేదని గుర్తుంచుకోవాలి

ఇండియా పొగాకును యునైటెడ్ కింగ్‌డం ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నది ఇంకా కింది దేశాలకు వరస క్రమంలో ఎగుమతులు జరుగుతున్నవి:— పాకిస్థాన్, నెదర్లాండ్స్, స్వీడన్, బెల్జియం, ఈజిప్ట్, ఏడెన్, డెన్మార్క్, కన్యాకాలనీ, హాంగ్ కాంగ్.

దేశీయ పొగాకు వ్యాపారంలో వాడకం తక్కువగా వున్నందున, తక్కువ రకం, మధ్యరకం పొగాకు అమ్ముడు పోకుండా తరుచుగా రైతులవద్ద, వ్యాపారస్థులవద్ద నిల్వ వుండిపోతున్నది కనక ప్రభుత్వం ఈ రకం పొగాకు ఎగుమతులను ప్రోత్సహించడానికి కృషి జరగాలి దేశంలోకూడా పొగాకు పరిశ్రమలు … సాలీనా మిగులులో కొంత వినియోగించుకోవాలి

సిగరెట్టు ఫ్యాక్టరీలు

సిగరెట్టు తయారీకి పనికివచ్చే పొగాకులో హెచ్చుగా భాగం ఆంధ్ర రాష్ట్రంలో పండుతున్నప్పటికీ, ఆంధ్ర ప్రాంతంలో ఒక్క సిగరెట్టు ఫ్యాక్టరీ కూడా లేదు. … మద్రాసు రాష్ట్రాలలో విరివిగా తయారు చేయబడుతున్నవి. కాని, వీటి ఉత్పత్తి, వాటిలో వాడే రకాల పొగాకు వాడకం—వగైరాలను గురించిన పూర్తి వివరాలు తెలియడం లేదు ఆంధ్ర రాష్ట్రంలో ఒకటి రెండు సిగరెట్టు ఫ్యాక్టరీలు, కొన్ని సిగార్ ఫ్యాక్టరీలు, అనేకంగా బీడీలు, పొడుము తయారుచేసే కంపెనీలు నెలకొల్పడానికి ఎంతో అవకాశాలు వున్నవి

పొగాకు తుక్కునుంచి నికోటిన్ సల్ఫేట్‌ను కూడా తీయించే ఏర్పాట్లు చేసుకోవచ్చు దీనివల్ల వృధాపోతున్న పొగాకు తుక్కును సద్వినియోగం చేసుకోవచ్చు … చేసుకోవడానికి చేయ్యి … తగ్గించుకోవచ్చు

పొగాకు విత్తనాలనుంచి నూనె తీసే పరిశ్రమ కూడా లాభసాటియైనది. … వార్నిష్ పరిశ్రమలలో అవి … పొగాకు విత్తనాలనుంచి తీసిన నూనె … నూనె తీయగా మిగిలిన పొగాకు గింజలపిండి, లేక పప్పును ఎరువులుగాను, పశువులకు దాణాగాను వినియోగించవచ్చు.

మార్కెట్ ఏర్పాట్లు

పొగాకు గ్రేడింగ్, మార్కెటింగ్ సూత్రాలకు పొగాకు నాణ్యంపై మాత్రమే గ్రేడుల నిర్ణయం, మార్కింగ్, ప్యాకింగ్ పద్ధతులు, డిలివరీ ప్రత్యేకంగా మరితులు వగైరాలలో కొన్ని నిబంధనలు అనుసరించబడుతున్నవి ఇక పొగాకు వ్యాపారాన్ని మద్రాసు కమర్షియల్ పంటల మార్కెటింగ్ చట్టం క్రింద … జిల్లాలలో రెగ్యులేటెడ్ మార్కెట్లు ఏర్పాటు చేయబడినవి ఈ విధంగా పొగాకు వ్యాపారాన్ని శాస్త్రీయ పద్ధతులపై నడపడానికి ఏర్పాటు జరిగింది

ఇక … ప్రభుత్వం వ్యవసాయ శాఖవారు, … ప్రభుత్వం పరిశోధన శాఖవారు కూడా అవసరమైన సాంకేతిక సహాయం, పరిశోధన సహాయం చేస్తారు. పొగాకు ఉత్పత్తిదారులు, వ్యాపారస్తులు పారిశ్రామికుల … ఇండియా పొగాకు కమిటీని నియమించింది

ఇట్టి ఏర్పాట్లను తెలుపుతూ, ఇక నుంచి పొగాకు ఎగుమతులు పెరిగి ఇండియా ఆర్థిక వ్యవస్థలో-ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పొగాకు పరిశ్రమ విరివిగా సహాయపడగలదనే ఆశించవచ్చు

(ఆంధ్ర వాణిజ్యమండలి స్వర్ణోత్సవ సంచిక నుంచి)

పొగాకు పంట - వివిధ దశల వివరణ

రచన

శ్రీ యం. భాష్యం అయ్యంగార్

అసలు పొగాకు బంగాళాదుంప మాదిరి అమెరికా దేశపు పంట. 16 శతాబ్దాంతమున పోర్చుగీసులచే మన దేశమున పండింపబడెను. ఈ పంట ముఖ్యముగా ఆకుల కనియే పండింపబడుచున్నది ఆకులను సిగరెట్లు చేయుటకు, చుట్టలు, బీడీలు, నస్యముకు తమలపాకులతో వాడుటకు ఉపయోగింపబడును

150 సంవత్సరములకు ముందు హిందూ దేశస్థులకు పొగాకును గూర్చిన విషయములు తెలియవు. తొలుకొల్త బొంబాయికి చేరిన గుజరాతులో ఈ పంట చక్కగా పండింపబడెను. అటు పిదప దక్కనునందంతట విరివిగా పైరు చేయబడెను. క్రమేణ హిందూదేశమందంతట పొగాకు పంట వ్యాపించుటవలన వ్యాపార సంబంధముగా నది ముఖ్యముగా పరిగణింపబడుచున్నది. మన దేశపు పంటలలో పొగాకు పంట 5 శాతముగా నున్నను, శీఘ్రముగా అమ్ముడుపోవు పరుకు. విశేషముగా పొగాకు పైరిడబడు దేశములలో ఇండియా మూడవ స్థానం పొందియున్నది. మన దేశమున సుమారు 7 లక్షల ఎకరముల భూమిలో పొగాకు పైరిడబడుచున్నది అందుండి 540 మిలియన్ల పౌండ్ల తేగాకు లభించుచున్నది హిందూ దేశమునుండి ఎగుమతియగు సరకులలో పొగాకు ఏడవ స్థానమున నున్నది విదేశములనుండి పొగాకు వలన 14½ కోట్ల రూప్యములును, పన్నుల మూలమున 26 కోట్ల రూప్యంబులును, మన ప్రభుత్వం వారికి ఆదాయము ఈ పంట పండించుటవలన సంవత్సరమున అధిక భాగము ఎందరికో జీవనం కల్పించుచున్నది.

హిందూ దేశమున అన్ని భాగములలో పొగాకు పైరిడబడినను ముఖ్యంగా అత్యధిక భాగము చెన్నరాజధానిలో ఆంధ్ర దేశమును పైరిడబడుచున్నది అందు ముఖ్యంగా గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలో అధికము ఇందు 1,35,000 ఎకరముల భూములలో మిలియన్ల పౌండ్ల పొగాకు

పొగాకునందు రెండు విధము లున్నవి

(1) మృదువైన ఆకులు గలిగి తెల్లని పుష్పము లుండునవి

(2) గుండని ఆకారపు ఆకులు గలిగి పసుపు పచ్చని పుష్పములు గలవి.

గోదావరి లంకలలో పైరగు పొగాకు ఉత్తర సర్కారులందు విరివిగా వాడబడుచున్నది ఇది తమలపాకులతో నములుటకై వాడబడును కృష్ణాజిల్లాలో ముస్తాబాదు అనుచోట పైరగు పొగాకు నశ్యముకు ఉపయోగింపబడును దక్షిణ ఆర్కాటు జిల్లాలోని శివపురి పొగాకు మిగుల ప్రశస్తమైనది నేలము జిల్లాలోని పొగాకు నశ్యము చేయుట కనువైనది.

పంట—ఉష్ణమండలపు పంట యగుటచే పొగాకునకు వలయు ఉష్ణ ప్రమాణము 60 డిగ్రీలనుండి 100డిగ్రీలవరకు సాధారణ వర్షపాతము గలిగిన చాలును వర్షపాతము లేనిచో మొక్కలు చక్కగ పెరుగవు అధిక వర్షపాతముచే మొక్కలు నశించును పంటకు తగిన శీతోష్ణస్థితి గుంటూరు నందున్నది. అక్టోబరు ఆరంభమున ఈ పైరిడబడుచున్నది డిసెంబరు జనవరి నెలలలో వీచు 'పెరుగాలి' యీ పంట చక్కగ పెరుగుటకు తోడ్పడుచున్నది.

నేల—ఇసుక నేలలో దక్షిణ కన్నడము, నల్లరేగడి భూములు గల గుంటూరు జిల్లాలోను పొగాకు పైరగును. సారవంతమైన నేలలో పైరిడబడిన పొగాకు వెడల్పయిన ఆకులు గలదిగా నుండును. నైట్రేటులు అధికముగాగల భూములందు పైరిడబడు పొగాకు నల్లని రంగును పొందును అందుచే 3 సంవత్సరముల కొకపర్యాయం ఒక భూమిలో పొగాకు పైరిడబడవలయును … పైరిడబడు భూములలో పొగాకు పైరు చేయుట ప్రశస్తమైనది

చిన్న చిన్న పాదులలో పైరిడబడి పొగాకు విత్తనములు సేకరింపబడును ఈలాంటి పాదులు సుమారు 1000 ఎకరములు, బాపట్ల నుండి … ఈ విత్తనములు …

… ఆగష్టు నెలలలో పొగాకు … ఆరంభించును … ఎనిమిది పర్యాయములు నేల దున్ని … ఇందుచే నేలయందు … ఒక ఎకరమునకు … సుమారు 6000 … విత్తనములు కావలయును

విత్తనములు నాటిన మరుసటి దినము, మూడవ దినము నీరు పోయబడును చక్కని పొగాకు బడయుటకు మంచి ఎరువు వేయవలయును కల్పితఎరువు ప్రశస్తమైనది నైట్రేటు లవణములు పొగాకునకు మంచి ఎరువు గుంటూరు జిల్లాలోని నేలలందు పొటాషియం లవణము లున్నవి

విత్తనములు చల్లిన 15 దినములైన పిదప 'పొట్టి గొర్రు' 'పొట్టి గుంటక' అను ఉపకరణములచే పాదులచుట్టు సమమొనర్చి కలుపుదీయుదురు.

ఇతర పైరులవలె ఈ పైరు నాశనము చేయు పురుగుపుట్టలంతగా లేవు కాని, యొక విధమైన పురుగు ఈ మొక్కల ఆహారమును, నీటిని గ్రహించి మొక్కల నిస్సారముగా చేయును అట్లు పైరగు పొగాకు ఉపయోగము లేక పోవును. ఈ మొక్కలు పుష్పించుటకు పూర్వము ఈ పురుగుల నిర్మూల మొనరింపవలయును

సిగరెట్లు పొగాకు పుష్పించిన విత్తనము … నవిలుదురు. బాగుగ ముదిరిన ఆకులు పసుపుపచ్చని రంగు పొందుచున్నవి డిసెంబరు నెలనుండి ఫిబ్రవరివరకు కోతపని జరుగును మొక్కల అడుగున ప్రారంభించి పైభాగము వరకుండు ఆకులను కోయుదురు, ఒక్కొక్క పర్యాయము ఒక్కొక్క మొక్కనుండి రెండునుండి 4 ఆకుల వరకు కోయుదురు. ఈపని సాధారణముగా సాయంకాలమునందే జరుగును సేకరింపబడిన ఆకులను సూర్యోష్ణము తగులక అతి జాగ్రత్తగా గొంపోబడును.

20 అడుగుల పొడవు 20 అడుగుల వెడల్పు గల గదులలో ఎత్తు, సుమారు 20 ఎకరములందు పెరిగిన పొగాకును పదును చేయుదురు ఈ గదుల గోడలు తాళ్లు లేదా ఇటికలు లేక గారచేసినవి, ఈ గదుల అడుగు భాగమున 29 చిన్న గదులు చేయబడి యుండును, ఈలాటి గదులు చాలు ప్రమాణముచే నైనవి, అడుగడుగుల ఎత్తుగల వెదురు పొగాకులు కట్టబడును, ఇవి 8'' దూరమున నుంచబడును, ఇట్లు ఆ గదియందు సుమారు 110 వెదుర్లు నాటబడియుండును అధిక పచ్చగానుండు ఆకుల పై భాగమునను పచ్చనిఆకులుమధ్యను,పసుపుపచ్చని ఆకులు అడుగున నుంచుటకు కట్టుదురు ఉష్ణపరచుటకు ఇంగ్లీషు అక్షరము 'యు' వలె నొక సాధనమున్నది దాని సాహాయ్యంచే ఆకులు ఉష్ణమును పొందుచున్నవి ఈ ఉష్ణ మొనర్చుట అతి జాగ్రత్తగ చేయవలయును లేనిచో ఆకులు చెడిపోవును.

1 పసుపుపచ్చని ఆకులు 90 డిగ్రీల నుంచి 100 డిగ్రీల వరకు సుమారు 30 గంటలు

2 రంగునిచ్చుట 100 డిగ్రీలనుంచి 120 డిగ్రీలవరకు 24 నుండి 30 గంటలవరకు

3 ఆకులను పసందుగలుగజేయుట 120 డిగ్రీలనుంచి 130 డిగ్రీలవరకు సుమారు 48 గంటలు

(మిగతా 8 వ పేజీలో)

బ్యారన్ బొగ్గు సరఫరాకు జరగవలసిన సౌకర్యాలు

రచన

నాదెండ్ల వెంకటేశ్వర్లు

వర్జీనియా పొగాకు బ్యారన్‌లలో ఆకులను క్యూర్ చేయుటకు అవసరమైన సామగ్రిలో బొగ్గు అతి ముఖ్యమైనది బ్యారన్ కు సుమారు పన్నెండు టన్నుల బొగ్గు చొప్పున ఆంధ్రదేశంలోగల 18,000 బ్యారన్‌లకు రెండు లక్షల టన్నులకు పైగా బొగ్గు అవసరమవుతున్నది సరియైన కాలంలో బొగ్గు లభించనప్పుడు తప్పనిసరియై ఉపయోగించే కట్టెలు, తుమ్మ వగైరా కర్రలకు బొగ్గుకంటె రెట్టింపు ఖర్చవుతుంది అందువలన యీ బ్యారన్‌లకు బొగ్గు విధిగా కావలసివచ్చింది.

యుద్ధానికిపూర్వం అతి తేలికగా సరఫరా అవుతూవచ్చింది యుద్ధకాలంలో బొగ్గు కొరత, రవాణా ఇబ్బందులు యేర్పడినందున కంట్రోలు విధింపబడింది … తెచ్చిపెట్టింది … 30 నుండి 38 వరకు పెరిగింది

1947 లో రైతులు స్వంతంగా యేర్పాటు చేసుకొనిన సంస్థలకు ఏజెన్సీ యివ్వబడి తద్వారా బొగ్గు పంపకం జరిపించడానికి అప్పటి పరిశ్రమల శాఖా డైరెక్టర్ శ్రీ రాజా గారు ఆమోదించారు తత్ఫలితంగా జాయింట్ స్టాక్ కంపెనీల చట్టం క్రింద 'కోల్ షేరర్స్' సహకార చట్టం ననుసరించి 'కోల్ సొసైటీ'లు యేర్పడినవి 1947 లో ఏర్పడిన యీ రెండు సంస్థలకు మొత్తంలో సగము … ఏజంట్లు అందరికీ కోటాలు నిర్ణయించబడినవి బ్యారన్‌కు సుమారు 10 టన్నుల చొప్పున కోటాలు … 1947 నుండి ఇప్పటివరకు యీ పద్ధతియే అనుసరించబడుతున్నది. రైతుల కష్టాలు చాలా వరకు తొలగినవి

అయితే 1952 నుండి పొగాకు రంగంలో యేర్పడిన ప్రతిష్టంభనవల్ల ఈ ప్రాంతంలో విపరీతమైన ధనాభావము యేర్పడియున్న సంగతి అందరికీ తెలిసినదే ఒక బ్యారన్‌కు కావలసిన బొగ్గుకు … సుమారు రు 100 లు అవుతుంది … డిసెంబర్ జనవరి నెలలలో యీ డబ్బు చెల్లించి బొగ్గు తీసుకోవలసివున్నది ఆ సమయంలో రైతుకు ఎంత వర్జీనియాఇచ్చినా అప్పు ఆశపుట్టడంలేదు బొగ్గు తెప్పించే ఏజెంటు సంస్థలుకూడా ఆగష్టునుండి మార్చివరకు ప్రతి నెల తన కోటాకు డబ్బు చెల్లించి బొగ్గు దిగుమతి చేసుకోవాలి వీరికిగూడా లక్షలకొలది డబ్బు దొరకడం కష్టసాధ్యంగానే వున్నది అందువల్ల తన కోటాకు నిర్ణయించబడిన రైతులు ఆగష్టులోనే డబ్బు చెల్లించాలని, లేకపోతే బొగ్గు యివ్వజాలమని రైతులనునిర్బంధించుచున్నారు జనవరిలో రైతులకు బొగ్గు యివ్వనప్పటికి ఆగష్టునుండి విపరీతమైన వడ్డీలు కూడా వసూలు చేయబడుతున్నవి సమయానికి డబ్బు చెల్లించలేక ఏజెంట్లు కొంత కోటా పోగొట్టుకొనుచున్నందున, రైతులకు యివ్వబడిన కోటా కొంత తగ్గిపోవుచున్నది

బొగ్గు గనులవారు జులైనుండి, మార్చివరకు పొగాకు బ్యారన్‌లకు ప్రతి నెల కోటా ప్రకారం కేటాయిస్తారు గోజాను కొన్ని వ్యాగనులు యిందునుగాను రైల్వేవారు యేర్పాటు చేస్తారు యీ కారణంగా జనవరిలో అవసరమైన బొగ్గును ఆగష్టునుండి దిగుమతి చేసుకొని బహిరంగ స్థలాలలో నిలవ జేస్తున్నారు యిందువల్ల వర్షాలకు తడిసి ఈ బొగ్గు నశిస్తున్నది … లక్షలాది … మాసాలు నిలబడిపోతున్నది

గతం నవంబర్ డిసెంబర్, జనవరి నెలలలోనే పొగాకు క్యూరింగ్‌కు సంబంధించిన బొగ్గంతా గనులవారు కోటా యించగా, ఈ నెలలోనే అవసరంగా వ్యాగనులు సప్లయి చేసి రవాణా చేయడం జరుగవలసివున్నది వర్షాలకు బొగ్గు చెడిపోకుండానూ అనవసరంగా పెద్ద మొత్తాలు వడ్డీలు చేయకుండానూ నాలుగు నెలల ముందుగా పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేకుండానూ ఈ పద్ధతివలన జరుగుతుంది

కోల్ సొసైటీకి సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకువారుఏటా 4, 5 లక్షలు తక్కువ వడ్డీకి అప్పు యిస్తున్నందున సొసైటీలో బొగ్గు తీసుకొను రైతులకు అంత కష్టంగా లేదు గాని, షేరర్స్ ఏజెంట్లు విపరీతమైన వడ్డీలకు అప్పు తెచ్చి యీ బొగ్గు దిగుమతి చేసుకొనుచున్నందున, కోటాలు … వడ్డీలు, అధికపు రేట్లు వసూలు చేయడము జరుగుచున్నది. యీ అవస్థనుబట్టి మొత్తం బొగ్గు పంపక మంతయు కోఆపరేటివ్ సొసైటీకి అప్పగించుట అన్ని విధాలా శ్రేయస్కరం

యిప్పటికున్న కోల్ సొసైటీకి జిల్లా అంతటికి సరిపడు బొగ్గు తెప్పించుటకు కావలసిన ధనమును సహకార బ్యాంకువారు యివ్వగలరు. అయితే డిసెంబర్, జనవరి నెలలలో యిచ్చే మొదటి కోటా అప్పు గాయిచ్చి, మార్చిలో పొగాకు అమ్మకాల నుండి వసూలు చేసుకొనే సౌకర్యం యీ సొసైటీ వారు కలిగించినట్టయితే యిప్పటి ఆర్థిక దుస్థితిలో పొగాకు ఉత్పత్తిదారులకు గొప్ప సహాయం చేసినట్లగును

పొగాకు వ్యాపారంలో ప్రతిష్టంభన: దాని నివారణకు సూచనలు

రచన

శ్రీ డి.వి. అప్పారావు

పొగాకు ఉత్పత్తిలో గుంటూరు జిల్లా ప్రాముఖ్యం తెలిసిన విషయమే జిల్లాలో ప్రధానమయిన వ్యాపార పంటలలో మొదటిది పొగాకు ఇక రెండవది … గుంటూరు జిల్లా పొగాకు వ్యాపారం ఎక్కువగా అంతర్జాతీయ మార్కెటుతో ముడిపడి వుంది

భారతదేశం మొత్తం పొగాకుపంటలో మూడవ వంతు ఆంధ్ర రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నది రాష్ట్ర ఉత్పత్తిలో నాలుగింట మూడు వంతులు గుంటూరు జిల్లాలో పండుతున్నది ఏటా జిల్లాలో రెండు లక్షల ఎకరాల మేర పొగాకు సాగుబడిక్రింద వుంది ఇందులో 90 వేల ఎకరాలలో 1 లక్ష 25 వేల పుట్లు నాటు పొగాకు పండించబడుతున్నది మిగతా 1 లక్ష 10 వేల ఎకరాలలో 1 లక్ష 30 వేల పుట్లు వర్జీనియా అని చెప్పబడే సిగరెట్టు పొగాకు పండించబడుతున్నది ఇదిగాక కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉత్పత్తి అయ్యే మరి 50 వేల పుట్ల సిగరెట్ పొగాకుకూడా గుంటూరుజిల్లాలోనే తిరలించబడుతున్నది దాదాపు ఈ 2 లక్షల పుట్ల వర్జీనియా పొగాకులో 40-50 వేల పుట్లు మాత్రమే మన దేశంలో పనిచేస్తున్న 18 సిగరెట్ ఫ్యాక్టరీల వినియోగానికి వుంచబడుతుంది మిగతా యావత్తూ అంతర్జాతీయ మార్కెట్టుకే పోవలసి వుంటున్నది

వర్జీనియా పొగాకు అత్యధిక భాగం బేరన్లలో క్యూర్ చేయబడుతుంది ఇది 'బేరన్ వర్జీనియా' అంటారు పొగాకు క్యూరింగు చేసే బేరన్లు ఆంధ్రరాష్ట్రంలో (గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలు మాత్రమే) 17 వేలున్నాయి అందులో 11 వేలు గుంటూరు జిల్లాలోనే వున్నాయి బేరన్ క్యూరింగుకు అనుకూలం కాని వర్జీనియా పొగాకును నాటు పొగాకువలె సూర్యరశ్మికి ఎండకడతారు ఇది ఎండు వర్జీనియా అంటారు బేరన్, ఎండు వర్జీనియాలు రెండూ అతి ప్రధానంగా సిగరెట్ పరిశ్రమకు వుపయోగపడేవే బేరన్ వర్జీనియా పొగాకు నాణ్యాన్నిబట్టి మేలురకం మధ్యరకం, తక్కువరకం అని మూడు ప్రధాన భాగాలుగా వివిధ గ్రేడ్లలోకి విభజించబడింది ఇందులో మేలురకం (మొదటి నాలుగు గ్రేడ్లు) నిష్పత్తి 45 నుండి 55 పర్సెంటు వరకూ వుంటుంది

కాని, రెండు మూడు సంవత్సరాలుగా మన పొగాకు ఎగుమతి వ్యాపారం కుంటుబడి మధ్య, తక్కువరకాల పొగాకు విక్రయాలు కాకుండా నిలబడిపోతూవచ్చింది

సిగరెట్టు పొగాకు ఎగుమతులు వివిధ సంవత్సరాలలో క్రింది విధంగా వున్నవి:

సం॥	పుట్లు	విలువ రూపాయలు
1951	2,17,000	13½ కోట్లు
1952	1,68,000	10¾ కోట్లు
1953	1 00,000	7¼ కోట్లు

ఈ విధంగా మన ఎగుమతులు దెబ్బతిని నేడు గుంటూరు జిల్లాలో మిగిలిపోయిన పొగాకు నిల్వలు చూస్తే పొగాకు రైతులు వ్యాపారులను ఎదుర్కొన్న ప్రతిష్టంభన తీవ్రత వ్యక్తమవుతుంది.

పొగాకు నిల్వలు పుట్లలో ఇలా వున్నవి —

	బేరన్ వర్జీనియా	ఎండు వర్జీనియా	నాటు
1952 వ సంవత్సరం తాలూకు పొగాకు వ్యాపారులవద్ద మిగిలిపోయినది	35 000	—	—
1953 వ సంవత్సరం తాలూకు పొగాకు రైతులవద్ద మిగిలిపోయింది	10,000	15 000	55 000
1953 వ సంవత్సరం తాలూకు పొగాకు వ్యాపారులవద్ద మిగిలిపోయినది	15,000	7,000	10,000
1949 నుండి కన్సైన్‌మెంటు పద్ధతి (ముందొప్పందం అమ్మక మవుతుందని విదేశాలకు పంపి నిల్వవుంచే పద్ధతి) పై పంపగా యీనాటికీ అమ్మకం కాకుండా వున్న పొగాకు	30,000		

ఈ విధంగా దాదాపు 1 లక్ష 80 వేల పుట్లపొగాకు మూడు, నాలుగు సంవత్సరాల నుండి విడుదల కాకుండా నిలిచిపోయియున్నది కనీసపుధరలతో లెక్కకడితేనే ఈ నిల్వల విలువ 3-5 కోట్ల రూపాయల వరకు వుంటుందని అంచనా

ఈ నిల్వల కారణంగా, సర్కారు జిల్లాలలో సిగరెట్ పొగాకు పండించే ప్రాంతాల్లో (గుంటూరుజిల్లాలో 5 తాలూకాలు, మిగతా సర్కారు జిల్లాల్లో కొద్ది కొద్ది ప్రాంతాలు) ప్రజల ఆర్థిక జీవితం బాగా దెబ్బ తిన్నది ముఖ్యంగా ఎక్కువగా పొగాకు వ్యవసాయము, వ్యాపారములపై ఆధారపడే గుంటూరు పట్టణం లోను,జిల్లా మొత్తప్రాంతాల్లోనుయీ నిల్వల ప్రభావం యితర రకాల వ్యాపారంపైన కూడా ఎంతో గానో పడి ప్రజల ఆర్థిక జీవితం తారుమారయింది

1952 లోనే ఎగుమతులు మందగించటంతో 1953 తాలూకు పొగాకు రైతాంగంవద్ద గూడా సగానికి పైగా మిగిలిపోయింది అమ్మినవరకయినా యిప్పటికీ వర్తకులనుండి చాలా భాగం డబ్బురాక పొగాకు వ్యవసాయం, క్యూరింగులకు అవసరమయిన డబ్బుకూడా లేక పుచ్చిన దాన్ని విపరీత వడ్డీరేట్లతో అప్పులపాలై పోతున్నారు.

పొగాకు నిల్వలున్న అనేకమంది వర్తకులు తమకు సరుకు అప్పుగా యిచ్చిన రైతాంగానికిగాని, డబ్బు అవశ్యమైన … కాలంలో … చెల్లించలేక తమనిల్వలను ఎంతో నష్టానికి అమ్మే దుస్థితికి వచ్చారు అయినా కొనేవారు లేక నిస్పృహకు లోనవుతున్నారు ఈ వాస్తవాలనుబట్టి 1953 రేట్లు ఎలా పడిపోయాయో చూద్దాం.

	జనవరి నుండి మేనెల వరకు	జూన్‌నుండి డిసెంబరు మాసముల రేటు
బేరన్ వర్జీనియా పొగాకు		
రీడ్రైడ్ లీఫ్ బేస్తు	పౌ 1 కి రూ	పౌ 1 కి రూ
నంబరు 4	1-14-0	1- 0-0
నంబరు 5	1- 5-0	0- 9-0
	1- 0-0	0- 8-0
రీడ్రైడ్ స్ట్రిప్స్ బేస్తు		
నంబరు 3	2-13-0	1-14-0
నంబరు 4	2- 9-6	1-12-0
నాటు పొగాకు		
బ్రౌన్	0-14-0	0- 8-0
డార్క్	0- 9-6	0- 6-0

రైతుల, వ్యాపారులవద్ద యింతంత నిల్వలు ఎప్పుడటూన గ్రేడింగ్, రవాణాలపై ఆధారపడే వేలాదికార్మికులు పనులు లేక నిరుద్యోగానికి గురిఅయ్యారు

నానాట అంతర్జాతీయ మార్కెట్లో మన పొగాకు వ్యాపారం దెబ్బతింటూ నేటికి పొగాకు రైతాంగం స్థితిలోను, వ్యాపార రంగంలోను ప్రతిష్టంభన ఏర్పడింది.

అందువలన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రైతు- వ్యాపార ప్రతినిధులతో సంప్రతించి, ఈసమస్యపై సమగ్రమైన పరిశీలన జరిపి శాశ్వత పరిష్కారానికి పూనుకోవాలి శాశ్వత పరిష్కార మార్గాలతో పాటు తక్షణ పరిష్కారానికవసరమయిన చర్యలను కూడా వెంటనే తీసుకోవాలి శాశ్వత పరిష్కారానికి దిగువ సూచనలు పరిశీలించాలి.—

36 కోట్లజనాభావున్న భారతదేశంలో 18 సిగరెట్టు ఫ్యాక్టరీలుమాత్రం పని చేస్తున్నాయి ఈ సంఖ్య చాలా తక్కువ అనే విషయం స్పష్టం ఇందులో 11 ఫ్యాక్టరీలు విదేశీయ వ్యాపారసంస్థయైన ఒక్క ఐ.టి.సి. కంపెనీ చేతుల్లో వున్నాయి కనుక ప్రభుత్వం తనవు గాని, జాతీయ సంస్థలను ప్రోత్సహించి గాని సిగరెట్టు పరిశ్రమలను ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో నెలకొల్పేలాగ చేయాలి అప్పుడే మన పొగాకులో ఎక్కువ భాగం స్థానికంగా మనదేశంలోనే వినియోగపడటానికి అవకాశ మేర్పడి, మనం ఎక్కువగా ఎగుమతులపై ఆధారపడవలసిన అవసరం తగ్గుతుంది

సిగరెట్టు పొగాకు పండించే ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంస్థలను ప్రోత్సహించి, ఆ సంస్థలే పరాస్ని ఎగుమతి వ్యాపారం చేసుకోగలిగేందుకు అవసరమైన వసతులను కల్పించాలి ఈ పనికై కేంద్ర పొగాకు కమిటీవారు కేటాయించి లక్ష రూపాయలను పదిలక్షల వరకైనా పెంచాలి

అంతర్జాతీయ పొగాకు మార్కెటు పొగాకు అవసరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, తదనుగుణంగా ఉత్పత్తి కొనసాగించేలా రైతులకు ఎప్పటికప్పుడు సలహాల నివ్వాలి మన పొగాకుకు విదేశాలలో మార్కెట్లను అన్వేషించేందుకు ప్రభుత్వం రైతుల, వ్యాపారుల ప్రతినిధి వర్గాలను ఎప్పటికప్పుడు విదేశాలకు పంపుతూ వుండాలి మన పొగాకు ప్రాశస్త్యాన్ని సిగరెట్టు పారిశ్రామిక దేశాలలో బాగా ప్రచారం చేయిస్తూవుండాలి

మేలిరకం పొగాకు నిష్పత్తిని యింకా అభివృద్ధి చేయటానికి, ఉత్పత్తిలలోను, క్యూరింగ్, గ్రేడింగులలోను ఆధునిక శాస్త్రీయ పద్ధతులను ప్రవేశ పెట్టాలి అలాగే … పద్ధతి (గ్రేడింగ్ విధానం స్థానే బోన్ వర్జీనియా పొగాకుకు గ్రేడ్లను ప్రవేశ పెట్టేందుకు సమగ్ర పరిశీలన జరపాలి

విదేశాలతో వ్యాపార ప్రతినిధివర్గ ఒడంబడికలలోను మన ఎగుమతులలో పొగాకును ఒక ప్రధాన వస్తువుగా చేర్చే పనులను ఏర్పాట్లుకోవాలి

ప్రతి సంవత్సరము పొగాకు ఉత్పత్తి పరిస్థితులను, అంతర్జాతీయ మార్కెటు పోకడలను పరిశీలించి వుత్పత్తి తీరానుబట్టి పొగాకుకు ఎగుమతి పొగాకుకు వేరు వేరు కనీస ధరలను నిర్ణయించి అమలుపర్చాలి

కొంతే వ్యవధిలోకి తీసుకోగలిగే పై శాశ్వత పరిష్కారమార్గాలతోపాటు ప్రస్తుత పేరుకుపోయివున్న నిల్వలు విక్రయమయ్యేందుకు ప్రభుత్వం దిగువ తక్షణ చర్యలను తీసుకోవాలి

గతంనుండి మన సిగరెట్టు పొగాకు రకాలను కొంటూవచ్చిన మధ్యప్రాచ్య, ఆగ్నేయాసియా దేశాలకు, ఇంగ్లండు, రష్యా, తూర్పు, సెంట్రల్ యూరోప్ దేశాలకు, చైనా, జపాన్ దేశాలకు పొగాకు నేరుగా అమ్మేసుకునేందుకు వెంటనే పంపి, ప్రస్తుతమున్న నిల్వల విక్రయానికి కల అవకాశాలను అన్వేషించేలా చేయాలి

స్థానిక సిగరెట్టు ఫ్యాక్టరీలు మన మధ్యరకం, తక్కువరకాల సిగరెట్టు పొగాకును విరివిగా వుపయోగించేలా ప్రోత్సహించేందుకుగాను కొంత సంవత్సరాలవరకు పొగాకుపై సుంకాలు చేసే ఎక్సైజు పన్నులో కొంతభాగం తిరిగివ్వ (వాపసు) యివ్వాలి.

రైతులవద్ద (ప్రధానంగాను, వ్యాపారులవద్దను, 1953 డిసెంబరు లెక్కల ప్రకారం నిల్వవున్న పొగాకు కనీసపు ధరలపై ప్రభుత్వమే బాధ్యతవహించి అమ్మించాలి

ఇప్పటివరకూ ప్రభుత్వం విదేశ మార్కెట్లలో మన పొగాకు విక్రయాల అవకాశాలను పరిశోధించక నిర్లక్ష్యం చేస్తూ రావటాన్ని అనివార్యమైన పరిస్థితుల్లో కన్సైన్‌మెంటు పద్ధతిపై విదేశాలలో వుంచిన నిల్వలను ఎగుమతి కార్ల … కనుక (ఏ) విదేశాలలో నేటికి వున్న ఆ నిల్వలను వెంటనే డిమాండువున్న మార్కెట్లకు తరలించి అమ్మించేందుకు బాధ్యత వహించాలి లేదా మార్కెటురేటుకు ఈ నిల్వలను తానే స్వాధీనం చేసుకొని ముందుగా గాలిగే ప్రథమ అవకాశంలో అమ్మి వేయటానికి సిద్ధపడాలి (బి) ఇకముందు ఎటువంటి రేటు నిర్ణయం కాకుండానే, సంపూర్ణంగా ఎగుమతిదారు బాధ్యతపైనే విదేశాలకు ఎగుమతి చేసే కన్సైను

(మిగతా 4 వ పేజీలో)



హిందూ దేశమంతటా దొరకును

కుష్టు, తెల్లబొల్లి వ్యాధులకు
నూతన చికిత్సా విధానం
(లోపలికి, పైకి)

30 రోజులు మందు వాడితే అది ఒక కోర్సు. బాగా ముదిరిన వ్యాధికి ఆవిధంగా మూడు కోర్సులు మందు వాడాలి. ఇండియాలో వివిధ ప్రాంతాలలో వున్నవారు ఉచిత చికిత్స పొందవచ్చును … ఈ సిద్ధాంతం … ఎట్టి ఆటంకం వుండదు వ్యాధి పూర్తి వివరాలు, రోగి పేరు, అడ్రెసు … కవరులో 15 రోజులలో మాకు పంపాలి జాబులు రహస్యంగా వుంచబడును

Paharpur Oushadhalaya,
An Institution for
The treatment of Leprosy & Leucoderma
Motijheel, Dumdum, Calcutta-28



శీఘ్రముగను, పూర్తిగను వ్యాధిని
తగ్గించును
దేశీయ విదేశీయములకు సంబంధించిన మంచి గుణములను కలిగియుండుటయే గాక చాల చవుకగా కూడ నుండును
ఇతర మందులవలన ప్రయోజనము కల్పించబడి అనేకమంది ఉబ్బసపు వ్యాధి గ్రస్తులు "రెకొవ్వీన్" వలన సునాయాసముగ గాలిని పీల్చుకొనగలుగు చున్నారు
● కంఠశ్లేష్మము … పోగొట్టును
● కఫము ప్రవేశించును
● గాలి పీల్చు మార్గము …
● దగ్గును మృదువుగ చేయును
వైద్యులు దీనినే వాడుదురు ● చాల మంది మందుల వర్తకుల వద్ద దొరుకును
స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా వారిచే తయారుచేయబడిన వస్తువు

తారాబలం-చంద్రబలం

1954 ఫిబ్రవరి 7 వ తేది ఆదివారం నుండి ఫిబ్రవరి 13 వ తేది శనివారంవరకు

గ్రహస్థితి:

వృషభంలో గురువు; మిథునంలో కేతువు; తులలో శని, వృశ్చికంలో కుజుడు; ధనుస్సులో రాహువు; శుక్రుడు 10 వ తేది ఉదయం వరకు మకరంలో; అటుపైన కుంభంలో. సూర్యుడు 12 వ తేది సాయంత్రం 4.0 గంటలవరకు మకరంలో, అటుపైన కుంభంలో. కుంభంలో బుధుడు. చంద్రుడు రేవతి మేష, వృషభ మిథునాలలో.

* * * *

బంగారం ధర 10, 11 వ తేదీలలో పెరుగుతుంది. వెండికి పప్పు నూనెల ధరలు ఆ తేది తరువాత వారాంతంవరకు తగ్గే ధోరణిలో నే నడుస్తవి.

* * * *

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం గతవారంకన్నా కొంత వరకు సాధారణంగా కనబడుతుంది అయితే, ఇంతకు

ముందు లేని కొత్త చిక్కు లేవి వచ్చి పడవు. ఇంతవరకు చురుకుగా సాగుతూ వున్న వృత్తి వ్యాపారాలలో కొంచెం ఆలస్యపు ధోరణి యేర్పడుతుంది. అంతే కాకుండా వ్యవహార రంగంలో కూడా కాస్త స్తబ్ధత కనబడుతుంది. సాధారణంగా ప్రతిపనీ నెరవేరే లక్షణాలే కనబడుతూవున్నా, జరగవలసినంత తొందరగా రావు. డబ్బు రాబడిలో మార్పేమీ వుండదు. అధికారులవల్ల, అనుకూలవార్తలు వింటలుగుతారు. దేహసౌఖ్యం తక్కువ, తిప్పట యెక్కువ. స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలకు ఆటంకాలు ఆరంభమవుతవి. విద్యార్థులకు జయకాలం, 7, 8 తేదీలలో బంధువులవల్ల అసౌఖ్యం; పెద్ద ఖర్చులు; వృత్తిలో చిక్కులు

వృషభం : [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2, పా.]

యెక్కువ యోగకాలం. డబ్బురాబడి తృప్తికరంగా వుంటుంది. మాట పలుకుబడి, వలామణి, గౌరవ



మర్యాదలు పెరుగుతవి. కుటుంబంలో కొన్ని నెలలుగా యేండ్లుగా వుంటూ వున్న పెద్దచిక్కులు తొలగుతవి. చాలా కాలంనుంచి మొండిపడుతూవున్న శుభకార్య ప్రయత్నాలు యిప్పుడు అనుకూలమై అంకుబాటులోకివస్తవి. స్థిరాస్తి దాని రాబడి పెరుగుతవి. అధికారుల ద్వారా పెద్దసహాయ సంపత్తులు లభిస్తవి. కోర్టు కచేరీ వ్యవహారాలలో ఆశ్చర్యకరమైన అనుకూలత జరుగుతుంది. వృత్తిలో కూడా పెరుగుదల కనబడుతుంది. ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా వుండాలి. విద్యార్థులకు అనుకూలంగా వుంటుంది. 9, 10 తేదీలలో మానసిక ఆందోళన, ధనవ్యయం, అనవసర వివాదాలు; అసౌఖ్యం.

మిథునం : [మృగశిర, 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

మీ ముఖ్య ప్రయత్నాలలో తిరిగింతగా ముందడుగు వేయగలుగుతారు. ఈ సంబంధంలో మీ కొ



సహాయం చేయగల మనుష్యులు మీ ప్రయత్నం లేకుండానే లభిస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో అభివృద్ధి, రాగల అవకాశాలు కనబడుతున్నవి. సౌఖ్యం. హోదా పెరుగుతవి. డబ్బురాబడి కూడా పెరుగుతుంది కాని,

కర్కాటకం : [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]

లోగడ కొంతకాలంపాటు, ముఖాముఖీన, మిమ్ములను యెదుర్కొని చిక్కు



వ్యవహారాలు కలిగించి, అశాంతి అసౌఖ్యము కల్పిస్తూ వచ్చిన మీ విరోధులు యిప్పుడు ప్రత్యక్షముగా యుద్ధం మాని వేసి, చాటుమాటుగా చిక్కులు కలిగించడానికి పూనుకొంటారు. కాబట్టి జాగ్రత్తగా వుండడం అవసరం. ఈ వారంనుంచి మరికొన్ని రోజులదాకా డబ్బు చిక్కు ఎదుర్కొంటుంది. ఈ విషయంలో తగినంత హుషారుగా వుండాలి. స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు, అనుకొన్నంత తొందరగా అనుకూలతకురావు. అయితే, ధైర్యం చెడవలసిన అవసరం కూడా లేదు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. శుభకార్య ప్రయత్నాలు కలిసివస్తవి 10, 11 తేదీలలో అప్రయత్నంగా డబ్బురాబడి, పుణ్యవార్తలు అనారోగ్యం, విద్యార్థులకు అనుకూలత

సింహం : [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

డబ్బు సర్దుబాటు ప్రయత్నాలలో ఎక్కువ శ్రమపడవలసి వస్తుంది; డబ్బు కావలసిన ఘటనలు చాలా ఎక్కువగాను



అత్యంత ముఖ్యమైనవిగాను కనబడుతవి. కాని, వాటిని పరిష్కరించడానికి దారులు సులభంగా కనబడవు. అయితే, అధైర్య పడనవసరం లేకుండా మధ్య మధ్య కొంత అనుకూల సూచనలు కూడా కనబడుతవి. అకస్మాత్తుగా దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో హోదా అభివృద్ధితో కూడిన ముఖ్యమైన మార్పులు కొన్ని వస్తవి. స్థిరాస్తి, వస్తు, వాహనాలు పెంపుచేయడానికి కొన్ని అవకాశాలు కనబడుతవి; అయితే, డబ్బు ఇబ్బంది. ఇందుకు ఆటంకంగా నిలుస్తుంది. పిల్లల అనారోగ్యం మొదలైన చిక్కులు కొంచెం చికాకు కలిగిస్తవి. విద్యార్థులకు, అనుకూలత తక్కువ. 11, 12 తేదీలలో వృత్తిలో గౌరవ ఆదాయాలు పెరుగుతవి; పుణ్యకార్యాలు నెరవేరుతవి

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఇది మీకు విజయకాలం. అనేక ముఖ్య వ్యవహారాలలో మీ మాట నెగ్గించుకోగలుగుతారు. యీ



సంబంధంలో మీ మిత్రులు, హోదాగల ఇతర పెద్దమనుష్యులు మీకు సాయం చేస్తారు. అయితే మీరు సాధించే విజయంవల్ల మీకు సౌఖ్యంకన్నా అసౌఖ్యమే ఎక్కువ. డబ్బు విశేషంగా ఖర్చవుతుంది. అనారోగ్యం కూడా చేస్తుంది. వృత్తి ఉద్యోగాలలో పెద్ద చిక్కులు. మీ ప్రయత్నం లేకుండానే కొందరు తొలగించి మీకు సాయం చేస్తారు. వాహనాలు, వస్తువులు, వృద్ధి చేయడానికి ఇది అదను కాదు. స్థిరాస్తి లావాదేవీలలో పేచీలు ఏర్పడతవి. గౌరవపదవులు లభిస్తవి. విద్యార్థులకు గెలుపుకాలం. 10, 11, 12 తేదీలలో దేహాపద్రవభయం, శరీరమైన ప్రయాణాలు

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]



ఇది యోగకాలం కాదు అనడానికి లేదు. మూలు ఎక్కువగా విసుమైన లోపయా రామ ధనాదాయంలో చిక్కులు యేర్పడవు; సౌఖ్యానుభవం విషయంలో లోటు రాదు. అయితే, తలపెట్టిన పెద్ద పనులు ఒక్కటీ చేతిలోకి కలిసి రావు. స్థిరాస్తివృద్ధి చేయాలన్నా, శుభకార్యాలు నెరవేరాలన్నా, మనస్సుకు బాధ యేర్పడని ధోరణిలో ఆటంకాలు. అలస్యమూ జరుగుతవి. పట్టుదల వ్యవహారాలతో అవసరమైన అసౌఖ్యం కల్పించుకొని వస్తు పుణ్యకార్యాలు, తీర్థయాత్ర ప్రయాణాలు నెరవేరుతవి. కోర్టుకచేరీలలో అనుకూల పంతొపవరణం యేర్పడుతుంది. ఆరోగ్యం విషయమై యెక్కువ హుషారు కలిగివుండండి. విద్యార్థులకు అనుకూలకాలం 9, 10, 11 తేదీలలో వృత్తిలో శ్రమ; గౌరవవృద్ధి, రాబడిలో పెరుగుదల

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ]

జీవితంలో స్థిమితం, యోగ్యత, సౌఖ్యానందాలు అనుభవించే కాలమిది. ఈ సమయంలో ఒక దరిని



పెద్ద ఖర్చులతో నెరవేర వలసిన శుభకార్యాలు మొదలై వని అనుకూలాలు, వస్తు వాహన భూములు మొదలైన ఆస్తి వృద్ధి చేసుకోవడానికి అవసరంతో పాటు, అవకాశాలు కూడా యేర్పడుతవి. నిత్యవ్యవహారాలలో ఖర్చులు పెరుగుతవి. వృత్తి ఉద్యోగాలలో, మీ ప్రాభవం ఆకాశమధ్యంలోను, అనుభవం పాతాళ లోకంలోను కనబడుతూ వుంటుంది. ఇరువ్యక్తుల మధ్య బయటనుండి మాచే వారి దృష్టిలో లోటు పడకుండా, హంగుగా కాలంగడుపుకొంటూ పోతారు. డబ్బు ఇబ్బంది ప్రధానసమస్య గావుంటుంది. విద్యార్థులకు విజయవంతమైన కాలం. 10, 11, 12 తేదీలలో విషప్రాణులవల్ల బాధలు, తిప్పట, కలహాలు.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 వ. పా.]

ఇప్పటి గ్రహబలంవల్ల మీకు అనేకవిధాలైన మంచి ఫలితాలు కనబడుతవి.

బ్రహ్మాండమైన ప్రయత్నాలు చేసేవారికి ఒకప్పుడు చేతికి అంది గాని, వ్యవహారాలు ఇప్పుడు మీ సంకల్పమైనా లేకుండానే కలిసివస్తవి. యెందువల్ల మీ జీవితంలో స్థిమితం, స్థిరత్వం యేర్పడుతవి. అంతే, వస్తు వాహనాలు వృద్ధిఅవుతవి. ఈ పరిస్థితులలో ప్రతి అనుగునా మీకు డబ్బు చిక్కు నూ, బంధువిరోధాలనూ ఎదుర్కొని సహించవలసివుంది. వృత్తి, వ్యాపారాలలో మీరు కోరిన పెదమార్పులు కొన్ని వస్తవి. కోర్టు కచేరీలలో విజయప్రదంగా వుంటుంది. సంఘంలో గౌరవం పెరుగుతుంది. అధికారుల అనుకూలత కలుగుతుంది. విద్యార్థులకు అనుకూలంకాలం కాదు. 8, 9, 10 తేదీలలో మరపువల్ల కార్యభంగం; ధనహాని; దేహపీడ

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

గడచిన కొన్ని నెలలలో యేర్పడిన అనుకూల లక్షణాలు కొన్ని యీ సమయంలో కనబడుతవి



వలితతో గడుస్తూ వున్న వ్యవహారాలలో నిండుదనం యేర్పడుతుంది. కొన్ని కుటుంబపు చిక్కులను యెదుర్కొంటూనే, వృత్తి, వ్యాపారాలలో కదురుబాటుకు రావడం జరుగుతుంది. ఈ సహాయంలో ఖర్చులు, ప్రయాణాలు యెక్కువ అయితే, యీ ఖర్చులవల్లనూ, ప్రయాణాలవల్లనూ, కార్యానుకూలత, లాభమూ కలుగుతవి. ఎలాంటి శుభకార్యాలు కూడిన స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు నెరవేరుతవి. దశాంగ్యం విషయంలో హెచ్చరిక కలిగి వుండాలి. రాబడిని, ఖర్చులను సరిదిద్దుకోవడంలో యెక్కువ జాగ్రత్తగా వుండాలి. విద్యార్థులకు అనుకూలకాలం 11, 12, 13 తేదీలలో సుంకితిగావాలు; ఉపకారం పొందినవారివల్ల చిక్కులు, అనారోగ్యం.

కుంభం : [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఇప్పటి గ్రహబల అనుకూలతను, అనుకూలమైన ప్రయత్నాలతో సకమంగా వినియోగించుకొని స్థిమితంగా సుఖపడవలసిన బాధ్యత మీ బుద్ధి

సూక్ష్మత మీద యెక్కువగా ఆధారపడి వుంది. ఒకప్పుడు మీకు అందుబాటులో వుండని పెద్ద వ్యక్తులు కొందరు యిప్పుడు మీ మాటప్రకారం నడచుకొంటారు. డబ్బు సహాయంకూడా తగినంతగా లభిస్తుంది. మీ ప్రయత్నాలకు న్యాయంగా రావలసిన పనులు కొన్ని మొండికెత్తినట్లు వుంటుంది. ఈ సమయంలో మీరు ఉపయోగించేది, అచిరకాలంలో సాధ్యంకాని ఆలోచనలలోపడి శ్రమను, కష్టాలను తెచ్చుకొని పైన వేసుకోవద్దు. వృత్తిలో లోగడకన్నా స్థిమితం యేర్పడుతుంది. వ్యవహార రంగంలో జయం లభిస్తుంది. శుభకార్యాలు కలిసివస్తవి. విద్యార్థులకు విద్యలో అనుకూలతగల కాలం. 9, 10 తేదీలలో విరోధాలు, అనారోగ్యం, ప్రయాణాలు

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం. ఉత్తరాభాద్ర, రేవతి]

మీతో చేరుంటూ, మీకు తెలియకుండా మీకు అపకారం చేస్తూవున్న ప్రతికూల



వ్యక్తులను, అనుకూల శత్రువులను దూరాన వుంచడానికి ప్రయత్నించడం అవసరం. లేకపోతే, గౌరవమర్యాదలతోపాటు వృత్తి, ఆదాయాలకు కూడా చిక్కులు రాగలవు. పై గౌరవాలకు మైనువడం వల్ల చిక్కులవస్తవి. ఆరోగ్యం విషయంలో కూడా హుషారుగా వుండాలి. డబ్బు ఇబ్బందులు లోలోపల బాధ పెడుతూవుంటవి. బంధువులవల్ల పైకి తెలియని చిక్కులు చాలా ఏర్పడుతవి. ఆరంభంలో శ్రమకరమైన ప్రయాణాలు దేస్తారు. పిల్లల యోగక్షేమాల విషయమై వారం మధ్యలో చికాకు అగుతుంది. స్థిరాస్తి లావాదేవీలలో అనుకూలత యెక్కువ. విద్యార్థులకు ప్రతికూలకాలం. 9, 10 తేదీలలో కొద్ది ధనాదాయం, పుణ్యకార్యాలు, పిల్లలవల్ల అశాంతి.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి

147, మింట్‌స్ట్రీటు, మద్రాసు 1

జండు
ఓవోయుటొలిన్
(ZANDU OVOUTOLIN)

స్త్రీల గర్భాశయ రోగములకు ప్రశస్తమగు మందు. ఇది ముట్టునొప్పి, ఋతు సావము సరిగా లేకుండుట, అధికముగా నగుట, శ్వేతప్రదరము, గర్భస్రావము, గర్భపాతము, గర్భాశయమునందు నొప్పి మున్నగు వాటిని పోగొట్టును.

ఇందు ఎరక్ట్రిన్, అశోక, అభ్రము, అగుస్త, వైబర్నం, శతావరి, లోధ్ర, గులాబిచ, గ్లిజరోజా అనునవి కలవు

6 ఔన్సులు రు 4-0-0

మందుల షాపులలో, జండు కంపెనీ ఏజంట్ల వద్దను దొరకును

సోల్ ఏజంట్లు:

దామోదర్ అండ్ కో,

113, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-3

బ్రాంచి: 10/94, మెయిన్ బజార్, విజయవాడ.

"ZANDU

బహిష్టు!



ఆగినదా కలవర పడవద్దు. కుమారి మాత్రలు అతిశీఘ్రకాలములో ఎన్ని రోజులనుండి ఏ కారణమువల్లనైనను ఆగి పోయిన బహిష్టును మరల జారీచేయును నిరపాయకరమైనది సాదా రూ. 3/- స్పెషల్ 5/-. స్పెషల్ ఎక్స్‌ట్రా 8/- వి. పి. పి. ప్రత్యేకము

Mrs. P DEVEE FDS (M A)
Calcutta-40
దొరకు చోటు —
INDO-MEDICAL SUPPLIES,
29 Vaidyanadha Mudali Street
Madras-1

ఇండియాకు 88 మంది యుద్ధ ఖైదీల తరలింపు

జనరల్ తిమ్మయ్య నిర్ణయం

సోల్, ఫిబ్రవరి 5—

తటస్థ దేశాలకు వెళ్ళగోరుతున్న మార్పిడి పొందని 88 మంది కొరియన్ యుద్ధఖైదీలు ప్రస్తుతానికి భారత దేశానికి తీసుకొని పోబడుతున్నారు

వీరిలో 74 మంది ఉత్తర కొరియన్లు, 12 మంది చైనీస్, ఇద్దరు దక్షిణ కొరియన్లు వున్నారు వీరు ఏ దేశానికి పంపించబడేదీ నిర్ణయించబడే వరకు ఇండియాలో వుంటారు

మార్పిడిని నిరాకరించిన తక్కిన 15 మంది ఉత్తర కొరియన్లు, ఆదిలో తాము తటస్థ దేశాలకు పోగోరుతున్నట్లు తెలియజేశారుగాని, తరువాత వీరు మనస్సు మార్చుకొని దక్షిణ కొరియాకు మరలి వెళ్ళటానికి సమ్మతించారు వీరు నిన్న ఒక దక్షిణ కొరియన్ సైన్యానికి చెందిన ఆస్పత్రికుంచి విముక్తుల చేయబడి, ఇప్పుడు సివిలియన్లుగా పరిగణించబడుతున్నారు

"వీరి భవితవ్యం నిర్ణయించబడేవరకు ఇండియాలో వుంటారా" అని మార్పిడి పొందని మిగతా 103 మందియుద్ధఖైదీలను భారతసైనికాధికారులు ఎన్నించగా పై 15 మంది కాక తక్కినవారు మంది కూడా తాత్కాలికంగా భారతదేశంలో వుండడానికి అంగీకరించారని ఒక భారతసైనిక ప్రతినిధి విశదం చేశారు

ఫిబ్రవరి 22 వ తేదిన మార్పిడికమిషన్ రద్దు అయిపోయేలోపుల ఈ ఖైదీలను వివిధ దేశానికి పంపాలనే విషయాన్ని నిర్ణయించడం సాధ్యంకాదు గనక. భారతరక్షక సేనలతో ఫిబ్రవరి 9 వ తేదిని వీరిని ఇండియాకు తీసుకొనిపోవడానికి కమిషన్ అధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమ్మయ్య నిర్ణయించినట్లు ఆశకు వివరించారు

కొరియానుంచి భారతరక్షక సేనలు ఫిబ్రవరి నెలాఖరుకు ఇండియాకు తిరిగి వెళ్ళిపోగలవని తెలుస్తున్నది.

బొంబాయిలో యువవారంరాత్రి ఉత్సవము మొదలుపెట్టించు పడింది ఫిబ్రవరి నెలాఖరులో బొంబాయిలో వర్తమానం కుదిరిన 74 సంవత్సరాల ఇద్దరికి ఎక్కడ మెరుగైనా శాస్త్రవేత్తల సమావేశం అని వారితో అన్నారు.

నేరస్థుల అప్పగింత

లంక పార్లమెంటులో కొత్తబిల్లు ప్రతిపాదన

కొలంబో, ఫిబ్రవరి 3—బ్రిటన్ లో నేరాలు చేసి లంకకు పారిపోయివచ్చిన నేరస్థుల అప్పగింత విషయమై 1881 లో జరిగిన శాసనాన్ని ఇండియా విషయంలో కూడా అనువర్తింప చేయడానికి వీలుగా లంక ప్రధాని సర్ జాన్ కొటెలవాలా నేడు పతినిధుల సభలో ఒక కొత్తబిల్లు ప్రవేశపెట్టారు

నేరస్థులనుపట్టి అప్పగించడం విషయంలో ఇండియా సింహళాలమధ్య ఇటీవల కొంతకాలంగా ఈ శాసనమే వర్తింపబడుతూ వుంది అయితే ఇండియా రిపబ్లిక్‌గా అవతరించినప్పుడు ఈ శాసనం అమలు జరపడానికి వీలు లేకుండాపోయింది ఈ సందర్భంలో కొత్త శాసనం అవసరమయింది. నేరస్థుల అప్పగింత విషయంలో ఒకరికొకరు సహకరించుకోవాలనే ఇండియా ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తున్నది.

పాత ఖైదీ హత్య

తెనాలిలో సంఘటన

తెనాలి, ఫిబ్రవరి 1—రాత్రి సుమారు 8 గంటలకు ఇక్కడ రత్నా టాకీస్ సమీపంలో తాడికొండ వెంకటేశ్వర్లు అనే పాత ఖైదీ ఒకరితో పాటు నిలబడి చుట్ట తాగుతూ చిన్న అనే వెంకటేశ్వర్లు పేరుగల మరో వ్యక్తి హింసంగా గాయపడినాడు ఈ సందర్భంలో అనుమానితుడైన వెంకటేశ్వర్లు అనే వాని ఖైదీ కోర్టువారు పోలీసులు అతనిని అరస్టుచేసి నిర్బంధంలో వుంచారు.

ఏజెన్సీ ప్రాంతాల రైతులకు అప్పులు

ప్రభుత్వ నిబంధనావళి సవరణ

కర్నూలు, ఫిబ్రవరి 5—ఏజెన్సీ ప్రాంతాలలోని వ్యవసాయదారులకు ఇచ్చే అప్పులకు సంబంధించిన నిబంధనావళిని ఆంధ్ర ప్రభుత్వం సవరించింది.

ఈ సవరింపబడ్డ నిబంధనావళిని అనుసరించి ఏజెన్సీ ప్రాంతాలలో సాగుభూములు గల, లేక భూమిని ఆధీనంలో వుంచుకొన్న ఆదివాసీ వ్యవసాయదారులకు ప్రభుత్వం అప్పులు ఇస్తుంది.

విత్తనాలు కొనుక్కోవడానికి 10 నుండి 120 రూపాయలవరకు ఒకొక్క వ్యవసాయదారుడు అప్పు ఇవ్వబడుతుంది. పశువులను కొనుక్కోవడానికి, భూమిని సేద్యంలోకి తేవడానికి, గిట్టుబాటు చేయడం, నీరు నిలువ చెయ్యడంవంటి ఇతర గౌరవ పనులకో సమూ 10 నుంచి 500 రూపాయలవరకు అప్పు ఇవ్వబడుతుంది గుంపాలు, పాలు మొదలైన పనిముట్లు కొనుక్కోడానికి కూడా 20 రూపాయల వరకు అప్పు ఇవ్వబడుతుంది

ఈ అప్పులు కావలసినవారు తమ తాలూకా అధికారికి దరఖాస్తు చేసుకోవలసి వుంటుంది.

వచ్చే అసెంబ్లీలో ముఖ్యమైన బిల్లులు

కొత్త పన్నులకు సంబంధించినవికూడా

కర్నూలు, ఫిబ్రవరి 5—వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం తలపెట్టనున్న శాసన నిర్మాణ కార్యక్రమంలో బంజరు భూముల కేటాయింపు, తిరుపతిలోయూనివర్సిటీ సంస్థాపన, హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణ మరింత సమర్థంగా జరిగేటట్టు చెయ్యడం, జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ల పదవి కాలపరిమితి పొడిగింపు—మున్నగు విషయాలు ప్రాధాన్యం వహించగలవని తెలుస్తున్నది.

భూమి శిస్తు సర్‌ఛార్జి బిల్లును గురించి, అభివృద్ధి పన్ను విధింపు బిల్లును గురించి అఖిలపక్ష మద్రాసు రాష్ట్ర శాసనసభలో చర్చ జరిగింది కాని, చివరకు సెలెక్ట్ కమిటీ పరిశీలన ఘట్టంలో నిలిచిపోయిన బిల్లులు రెండు బిల్లులు కూడా ఆంధ్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబడనున్నాయి

బడ్జెట్టు లోటును పూర్తిచేసే నిమిత్తమేమి, అభివృద్ధి ప్రణాళికలను అమలు పరచడానికి అవసరమైన అదనపు పన్నుల నిమిత్తమేమి వాటిని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నది.

సమితి దినోత్సవం నిర్వహణ కమిటీ

కర్నూలు, ఫిబ్రవరి 4— అక్టోబర్ 24 వ తేదిన ఆంధ్రరాష్ట్రంలో మిత్రరాజ్యసమితి వార్షికోత్సవం జరిపేందుకు ఒక కమిటీని ఆంధ్ర ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో ఆంధ్ర ప్రభుత్వం విద్యా, ఆరోగ్య, స్థానిక శాఖల కార్యదర్శి, డెవలప్‌మెంటు శాఖ కార్యదర్శి, పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్, హోంశాఖ డిప్యూటీ సెక్రటరీ శ్రీమతి కె. లక్ష్మణకలు సభ్యులు

హోంశాఖ డిప్యూటీ కార్యదర్శి ఈ కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తారు

భోగట్టా శాఖను విడి సంస్థగా చేయడానికి ఆలోచన

మద్రాసు ఫిబ్రవరి 5—ఇటీవల నెలకొల్పబడిన భోగట్టా శాఖను సమర్థంగా నిర్వహించే నిమిత్తం ప్రత్యేక సంస్థగా చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రస్తుతం ఆంధ్ర రెవిన్యూ బోర్డు కింద వున్న ఈ భోగట్టాశాఖ భోగట్టాను నంబంధించిన రకాల వివరాలు సేకరిస్తున్నది

భోగట్టా శాఖను వేరే చేసే ప్రతిపాదన తేలాలో ప్రభుత్వానికి అందజేయబడుతుంది.

(7 వ పేజీ తరువాయి)

పశ్చిమ గోదావరిజిల్లాలో ఏలూరు మునిసిపల్టీ ఆసుపత్రి ఉదయమునకొని, 24 గంటలవరకు బయట ప్రేలాడ వేయబడు పదవ రెండు దినముల కొరకు పర్యాయము ఆరు పేసి అమ్మకము నకు పంపుదురు

కృష్ణాజిల్లాలో మచిలీపట్నం పురపాలక 7 గిజమును నిడిచిలబడు తార్చు పై ఎండియుండు రెండు నెలలు ఎండింతురు

విశాఖపట్టణము జిల్లాలో సాధారణముగా తమలపాకులతో వాడబడు పొగాకు మూడుదినములు ఎండించుదురు 10 దినము లెం పిదప తాటి ఆకులలో కట్టి ఇతర స్థలములకు పంపుదురు

మధుర జిల్లాలోను పొగాకు తమలపాకులతో అధికముగా వాడబడుచున్నది ఇచట 20-30 దినములవఱకు ఎండింపబడుచున్నది

కోయంబత్తూరు జిల్లాలో రెండు విధముగా ఎండింపబడుచున్నది. (1) ఎండలో వెండిచేయుట (2, పుంతలలో పూర్తియగుచు ఇటులనే కడపజిల్లా మండలపు పొగాకు గుంటలలో మూడు దినముల వఱకుంచబడును సేలముజిల్లాలో పొగాకు ముక్కలనే పొలములందు ఎండింతురు

(అలిండియా రేడియో వారి సౌజన్యంతో)

భారత ప్రజలకు సవాలు

కేరళ వామపక్షాలు నిర్మించిన యునైటెడ్ ఫ్రంటును గురించి పండిట్ నెహ్రూ హెచ్చరిక

దేశీయ, అంతర్జాతీయ సమస్యలదృష్టితో ఎన్నికలలో పాల్గొనాలని వోటర్లకు విజ్ఞప్తి

ఎర్నాకులం, ఫిబ్రవరి 5—

గత చరిత్ర మనకు బోధించిన పాఠాలను, గాంధీజీ మనకు ప్రసాదించిన సిద్ధాంతాలను దృష్టిలో వుంచుకొని ప్రజలంతా కష్టపడి పనిచేస్తే ఇండియా అభివృద్ధి ఇతోధిక శీఘ్రగమనంలో సాగుతుందని నేడిక్కడ దర్బారు హాలు ఆవరణలో, ఒక మహాసభలో ఉపన్యసిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ పేర్కొన్నారు.

కేరళలో ఎన్నికలకోసం వామపక్షాల మధ్య జరిగిన ఒడంబడికను గురించి చెపుతూ ఈ యు ఎఫ్ ఎఫ్. (వామపక్షాల యునైటెడ్ ఫ్రంటు) ఒక విపరీతమైన జంతువు లాంటిదని, దానికి అనేక చేతులు, అనేక కాళ్ళు వున్నాయని శ్రీ నెహ్రూ అన్నారు. ఈ వామపక్షాలకు కాంగ్రెసును వ్యతిరేకించడంకంటే మరొక ఆదర్శమేదీ లేదన్నారు.

ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్నది ఈ ఒక్క స్టేట్ లోనే అయినా, స్థానిక పరిస్థితులనుగాక, దేశ సమస్యలను అంతర్జాతీయ పరిస్థితిని ప్రాధాన్యత ఇవ్వబడాలని, దేశీయ అంతర్జాతీయ పరిస్థితులదృష్ట్యా వేప్రజలు ఈ ఎన్నికలలో పాల్గొనాలని ఆయన ఉద్బోధించారు.

కాశ్మీర్ లో కమ్యూనిస్టులతో కాంగ్రెస్ అంగీకారానికి రాలేదా అని ప్రజా—సోషలిస్టు నాయకుడు చేసిన విమర్శలో సత్యం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

గతంలో మనం మహత్తరమైన కార్యాలను సాధించామని చెపుతూ, భవిష్యత్తులో కూడ అంతకన్న మహత్తరమైన కార్యాలను ఎందుకు సాధించరాదని ఆయన ప్రశ్నించారు గత చరిత్రను, అది మనకు బోధించిన పాఠాలను, గాంధీజీ సిద్ధాంతాలను మనం జ్ఞాపకం పెట్టుకొని కష్టపడి పనిచేస్తే మహోన్నతమైన ఫలితాలనే మనం సాధించగలమన్నారు.

గాంధీజీ పుట్టిన యుగంలో మనం జీవించివుండడం మన అదృష్టమని, ఈ యుగం అన్ని కాలాలవారికి పూజనీయముగా వుంటుందని శ్రీ నెహ్రూ అన్నారు 100 సంవత్సరాల తర్వాత ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ కాశంలోకి ఒక కొత్త తార వచ్చిందని, ఇండియా మహోన్నతమైన ఒక మహత్తర గా వుండాలని మనం వాంఛిస్తే మన బాధ్యత ఎక్కువ కాగలదని ఆయన అన్నారు దేశాన్ని అప్రతిష్ఠపాలు చేసే విషంగా మనం ప్రవర్తించరాదన్నారు కొందరు విప్లవం గురించి మాట్లాడతారని, ప్రపంచంలో ఇప్పటికి ఎన్నో విప్లవాలు రావడం, పోవడం జరిగిందని, విప్లవంతనే ఆటంకాలను తొలగించగలదేగాని అభివృద్ధిని సాధించజాలదని, అభివృద్ధిని సాధించాలంటే కష్టపడి పని చెయవలసిందేనని ఆయన ఉద్ఘాటించారు.

నేటి ప్రపంచ పరిస్థితిని గురించి చెపుతూ, ప్రపంచం కోరుకొనేది అనుగుణంగా, దౌర్జన్యపూరితంగా తయారవుతూ, యుద్ధసన్నద్ధమవుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు మనం చాల ప్రమాదకరమైన ప్రపంచమధ్యవున్నామన్నారు

ఈనాడు ఆసియా దేశాలు మేల్కొన్నాయని, ఈ ప్రబోధితి ఆసియా కు ఇండియా నాయకత్వం వహించాలని కొందరు కోరుకున్నారని చెపుతూ, మనకు నాయకత్వం అక్కరలేదని, అన్ని దేశాలతోను స్నేహంగా వుండడమే మన అవశ్యమని, మనకు ఎవరూ ఎక్కి నాయకత్వాన్ని అంటగట్ట నక్కరలేదని ఆయన అన్నారు.

ఆసియా దేశాలు ఎంత ప్రబోధితమైనవో, ఎంత చైతన్యవంతమైనవో అమెరికా, యూరోప్ దేశాలు ఇంకా అర్థం చేసుకోలేదని, ఆసియా ప్రజల భవిష్యత్తుపై పెత్తనం చెలాయించగలమని ఆ దేశాలు ఇంకా భ్రమపడుతున్నాయని ఆయన విమర్శించారు

గతయిదారు సంవత్సరాలలోను మనల్ని ఎదుర్కొన్న కష్టాలను గురించి వివరిస్తూ, అనుక్షణమూ పనాలు చెయ్యన్న ప్రపంచంలో మనం వుంటున్నామని, శక్తివంతమైన ఆయుధాలు, ధైర్య సాహసాలు మనకుండి ప్రపంచం కోరుకుందని శ్రీ నెహ్రూ అన్నారు భయమేది చాల దక్షతదన్నారు మన సమస్యలన్నిటిని ధైర్యంతో మనం ఎదుర్కోవాలన్నారు

ఎన్నికల సమయంలో ప్రపంచ పరిస్థితుల్ని గురించి మాట్లాడడంలో గల ఔచిత్యాన్ని గురించి స్పృశిస్తూ, ఎన్నికలకంటే తమకు దేశము, అంతర్జాతీయ సమస్యలే ఎక్కువ ప్రధానమన్నారు ఈ స్టేట్ అసెంబ్లీలోకి ఎవరు ఎన్నుకోబడ్డారన్న విషయం ముఖ్యం కాదని, ఏ సిద్ధాంతం గెల్చిందన్న విషయం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు కనుక, ప్రపంచ వ్యవహారాల దృష్ట్యా నే ఈ ఎన్నికలలో ప్రజలు వోటు చెయ్యాలన్నారు.

వామపక్షాల యునైటెడ్ ఫ్రంట్ అంటే ఏమిటో తమకు సరిగా తెలియలేదని పండిట్ నెహ్రూ అన్నారు అదేమిటని దానికి ఒక సిద్ధాంతం, ఒక దారి, ఒక తెన్ను వున్నాయా? అదొక విపరీతమైన జంతువని, దానికి అనేక కాళ్ళు, చేతులు మాత్రం కలవని, అటువంటి జంతువును జంతుశాస్త్రంలో ఎలాంటి పేరుతో పిలుస్తారో తమకు తెలియదని ఆయన అన్నారు

కమ్యూనిస్టు పార్టీ అంటే ఏమిటో, ప్రజా-సోషలిస్టు పార్టీ అంటే ఏమిటో తమకు తెలుసునని, అవి సిద్ధాంతాలలో ఒకదానికొకటి శత్రువులని పండిట్ నెహ్రూ అన్నారు ఈ రెండూ కలిస్తే ఏమవుతుందని అలానే పరస్పర విరుద్ధమైన అనేక పక్షాలు కలిసేటట్లుగా కంపు ఏమవాలి అని ఆయన ప్రశ్నించారు ఎన్నికలలో గెలవడమే ప్రధానమా, మరి సిద్ధాంతాలేనా వున్నాయా అని ఆయన ప్రశ్నించారు.

కాశ్మీర్ లో కమ్యూనిస్టు పార్టీ ఆనేది ఏది లేదని, ఇండియన్ కాంగ్రెసు అక్కడ శాఖకూడ లేదని, కాశ్మీర్ జాతీయ మహాసభే అక్కడ ఏకైక సంస్థగా పనిచేస్తున్నాదని, కాగా అక్కడ కమ్యూనిస్టులతో కాంగ్రెస్ కలవడమంటూ ఏదీ లేదని. ఈ విషయంలో ప్రజాసోషలిస్టు నాయకుడు చేసిన విమర్శ పచ్చి అబద్ధమని ఆయన ఉద్ఘాటించారు

ఇండియాలో సిద్ధాంతాలతో కూడు

(మిగతా 9 వ పేజీలో)

విపణివీధి

నవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 3—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
నవరం దిల్లరధర	57	0	0
స్టాండర్డు బంగారం	86	8	0
మూసా బంగారం	85	0	0
వెండి వందతులాలు	162	0	0
వెండి తులం 1.3	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	158	161.0.0

బొంబాయి బజారు ధరలు —

3% ఎస్ ఎస్ ఎ. లోన్	315.0.0
కొబ్బరినూనె కాలంలో 37½ టాంక్	
రాజా బేంక్	33.12.9
అశోక్స్ బేంక్	34.4.9
ఎవరెస్టు బేంక్	34.4.9
ఆనుదం 500 తిరుపత్తూరు	260.0.0
నీలమ్ లాటరీ, స్వెక్ బేంక్	37½
పౌనుల దశ్యాలో పత్తి	21.0.9
పంపదార 2 అంకర్	
బ్రిటిష్ రిఫైన్డ్ సుగర్	83.8.9

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 5 —

నేటి ఓపెనింగ్	—	34.29
నేటి క్లోజింగ్	—	34.21

1954 ఫిబ్రవరి 7, ఆదివారం
విజయనామ సంవత్సర
మాఘ శుద్ధ చవితి

చవితి పగలు 2.33 గంటలవరకు
ఉత్తరాభాద్ర పగలు 8.39 గంటలవరకు
వర్జ్యం. ఉ॥ 7.19 నుండి 8.48 గం॥కు

న్యూయార్క్, ఫిబ్రవరి 5—1953లో అమెరికాలో దినపత్రికలన్నీ 5,44,72 286 ప్రతులు అమ్ముడు పోయినట్టు అధికారికంగా ప్రకటించబడింది.

జ్ఞాపకమున్నదా?

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డు నెం. 2 కు మీ ఎంట్రీలు పంపారా?

ఆఖరు ముగింపు తేదీ

11-2-54 గురువారం

సిద్ధమకరధ్వజము.

నరములకు పటుత్వము, కంఠపుష్టి, బలము కలుగ జేయును.

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు. ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రదేశమంతట ముఖ్య పట్టణములలో ఏజంట్లు కలరు

బహిష్టు ఆగినదా?

"దేవీ మాత్రలు" (Registered by the Central Drugs Laboratory Govt of India under No. CDL/688) ఏ కారణమువల్లనైనను, ఎన్ని నెలలుగా నైనను ఆగిన బహిష్టును అతిశీఘ్రముగాను గ్యారంటీగాను అతిసులభముగాను వెంటనే జారీచేయును. వేనవేల ప్రశంసాపత్రములు పొందిన గ్యారంటీగల దివ్యఔషధము. నకిలీ మందులను వాడి మోసపోకుడు. ధర (Ordinary) రు. 8-8-0. (Special) కొన్ని నెలలుగా ఆగిన వాటికి- రు. 10-8-0. వి పి పి ప్రత్యేకము

గర్భనిరోధం

"స్పెక్ పిల్స్" (Regd. No. 266) సంతానము కోరనివారు 12 రోజులు సేవించిన శాశ్వతముగా 8 సం॥ లకు గర్భముకలుగదు బహిష్టు మామూలుగా వొచ్చుచుండును. వేనవేల ప్రశంసాపత్రములు పొందిన గ్యారంటీగల ఔషధము. ధర రు. 12-0-0. వి. పి. పి. ప్రత్యేకము.

SEENU & CO., P.B 1638( )MADRAS-1.
బ్రాంచి వింకపూడి. పెంటూరు గుంటూరు.

క్రీడాలోకం

మదనపల్లెలో జూనియర్లకు ఫుట్‌బాల్ పోటీలు

లక్‌స్టార్స్‌కు ఛాంపియన్‌షిప్

మదనపల్లె, ఫిబ్రవరి 3 — ఆరోగ్యవరం అథ్లెటిక్ అసోసియేషన్ వారు యిక్కడ జూనియర్లకు నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్లలో కడపటిపోటీ సోమవారం లక్‌స్టార్స్ (మదనపల్లె), థియొసాఫికల్ హైస్కూలు (మదనపల్లె) జట్లులకు జరిగింది. లక్‌స్టార్స్ ఒకే ఒక గోలుతో విజయమొందింది.

ఇండియా తరఫున విల్సన్ జోన్స్

ప్రపంచ బిలియర్డ్స్ పోటీలలో పాల్గొంటాడట

కలకత్తా, ఫిబ్రవరి 4 — ఇండియా నేషనల్ బిలియర్డ్స్, స్నూకర్ ఛాంపియన్ విల్సన్ జోన్స్ ఆస్ట్రేలియాలో వచ్చే సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్న ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్సులో ఇండియా తరఫున పాల్గొనగలరని నేడు యిక్కడ ప్రకటించబడింది.

పచ్చయప్ప కళాశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థుల పోటీ

మద్రాసు, ఫిబ్రవరి 5 — ఇక్కడి పచ్చయప్ప కళాశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులకు ఏటా ఒకసారి ఫుట్‌బాల్ పోటీ జరుగుతుంది. ఈ యేటికి నిన్న జరిగినపోటీ [illegible]డాగా అంతిమైంది. రెండు జట్లు చెరి ఒక గోలు చేసెను.

పూర్వవిద్యార్థి జట్టుకు శ్రీ పి సి గణపతి, ప్రస్తుత విద్యార్థి టీముకు శ్రీ జి శ్రీనివాసన్ నాయకత్వం వహించారు.

నిరుడు ఈ పోటీలలో పూర్వవిద్యార్థి జట్టు గెలుపొంది మాణిక్యమ్మాల్ మెమోరియల్ షీల్డును గెలుచుకొన్నది. ఇప్పుడు ఈ జట్టు ఓడించబడనందున షీల్డు ఆ జట్టుకే వుండగలదు.

(3 వ పేజీ తరువాయి)

కొన్ని ప్రతిపక్షం ఎప్పుడాలన్నారు ఎన్నికలలో నిలబడడం గెలిచిన తర్వాత ఏకో ఒక పని చెయ్యడానికే నన్నారు. ఇప్పుడు నానా పార్టీలు ఎన్నికలలో నిలిచి గెలిచి[illegible]—అ తర్వాత వాళ్ళు చేసేది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు (ప్రజలు బాగా ఆలోచించి వోటు చెయ్యాలన్నారు) రాజకీయాలలోకి మతాన్ని రానివ్వరాదన్నారు.

తిరుమూరు సమీపంలో ఒక కొబ్బరి తోపు మధ్యగల వరిపొలంలో జరిగిన బ్రహ్మాండమైన సభలో మాటాడుతూ వామపక్షాల యునైటెడ్ ఫ్రంట్‌ను శ్రీ నెహ్రూ తీవ్రంగా విమర్శించారు. ఈ యునైటెడ్ ఫ్రంట్ భారత ప్రజలకు ఒక సవాలువంటిది [illegible] దేశాభివృద్ధి కార్యక్రమాలలో స్త్రీలు చాల ప్రముఖమైన పాత్రను ధరించాలని ఆయన ఉద్బోధించారు.

నేను రెండవసారి కార్యక్రమం చాల రద్దీగా వుండి శ్రీ నెహ్రూ ఎక్కడికి వెళితే అక్కడ చంద్రోదయానికి మహాసముద్రంవలె ప్రజలు ఉత్సాహ సంభరితులై ఆయనకు స్వాగతం ఇచ్చారు.

తిన్నవత్రంలో మునిసిపాలిటీ సన్మానానికి జవాబిస్తూ, దేశంలో మూడు ప్రాంతాలని [illegible] కాలువలు, రైలు మొదలైనవాటితో కలపడమే తమ విధానమని శ్రీ నెహ్రూ ప్రకటించారు. దేశంలోని యువకశక్తి చిన్న చిన్న ఖండాలుగా చీలి వ్యర్థమైపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ఈ శక్తి అంతా ఏకముఖంగా ప్రవహించాలన్నారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక గ్రామ పంచాయతీదగ్గర ప్రారంభించవలెనని శ్రీ నెహ్రూ [illegible] వరాలమర్రి క్షేత్రాన్ని తాము [illegible] తొలగించవలసినామన్నారు. [illegible] విశమైన అభ్యుదయానికి [illegible] యుక్తమైన తిరుగుబాటులవల్ల లాభం లేదని ఆయన వక్కాణించారు. కొందరు పతిపక్షాలకు చెందినవ్యక్తులు [illegible] లేకుండా పూటాడడాన్ని ఆయన ఖండించారు.

పొగాకు విక్రయంలో వేలంపద్ధతి

అమలుపరచడానికే నిర్ణయం

గుంటూరు, ఫిబ్రవరి 1 — శ్రీ దరువూరి వీరయ్యగారు ఇలా ప్రకటించారు —

"పొగాకు ఉత్పత్తిదారులకు హెచ్చు ధరలు రాబట్టుటకోసం రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో నిర్బంధ వేలం విధానమును గుంటూరు పొగాకు మార్కెట్ గత సంవత్సరం నుంచి అమలుజరుపుచున్నది. మా ప్రారంభంలో ఈ విధానానికి ప్రబలం ముఖ్యంగా వర్తకుల వ్యతిరేకంగావున్నది. గత యేడాది మూడు కేంద్రాలలో అంగా దాగా[illegible] గుంటూరు తాలూకా అంతటికి వేలం స్కీము విస్తరింపబడింది. ఒక సంవత్సరం గడచినపిదప ఈ విధానానికి రైతుల వ్యతిరేకత పెరుగుతూ వచ్చింది. గత సంవత్సరం ఈ వేలం విధానంవలన గుంటూరు తాలూకా రైతులు విపరీతమైన నష్టాలకు గురియైనట్టు స్పష్టపడింది. గత ఆగస్టులో జరిగిన మార్కెట్ కమిటీ ఎన్నికలలో ఇరుపక్షాలుకూడా వేలం విక్రయ విధానాన్ని రద్దు చేయిస్తామని హామీ యిచ్చారు.

"వేలం విధానం యికముందు అమలు పరచడమా, రద్దుపరచడమా, సూచించుటకు ఈ ఉపసంఘం నియమింపబడింది.

"ఈ ఉపసంఘ సభ్యులు పర్యటన చేసిన సందర్భంలో వేలం విధానం వెంటనే రద్దు చేయాలని రైతాంగం ఏకగ్రీవంగా కోరుతున్నారు. కాబట్టి ఈ విధానం తాత్కాలికంగా రద్దుచేసి, రాబోవు సీజనుకు నిర్బంధ వేలం విధానం తొలగించడం అవసరమని శ్రీ శావిరి సుబ్బారావుగారి రిపోర్టులో సూచింపబడింది. శ్రీ సుబ్బారావుగారి నివేదికను సభ్యులు శ్రీ వేలోలు హనుమయ్య, శ్రీ నుస్సె చినసాగయ్య, శ్రీ తూమునుగుంట వెంకటాద్రి మూర్తిగారు బలపరిచారు. శ్రీ కల్లూరి వీరయ్య, శ్రీ జి యస్. హరి, శ్రీ గడగోటు వెంకటేశ్వర్లు, శ్రీ అప్పలదాసు, శ్రీ గోగినేని నాగేశ్వరరావు గారలు వ్యతిరేకించారు. ఓట్లు సమానంగా వచ్చినందున అధ్యక్షుని ఓటుతో అధ్యక్షులు రిపోర్టును నిరాకరించడమైనదని ప్రకటించారు.

"ఇందువలన వేలం విధానం క్రొత్త ప్రాంతాలకు వర్తించదుగాని, ఇదివరకు అమలులో వున్న గుంటూరు తాలూకా, గుంటూరు, తాడికొండ, మంగళగిరి కేంద్రాలలో యిక ముందుకూడా అమలు పరచబడుతుంది."

ఈ తర క్వీన్స్‌లాండ్ రాష్ట్రంలోని చిల్లాగో దగ్గర ఒక పెద్ద యూరేనియమ్ గని కనుగొనబడినట్లు శుక్రవారంనాడు బ్రిస్బెన్‌లో అధికారికంగా ప్రకటించబడింది.

అనంతపురం జిల్లా ఆటల పోటీలు

కర్నూలు, ఫిబ్రవరి 4 — అంతర్ జిల్లా సెకండరీస్కూల్స్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న మూడవ వార్షిక ఆటల పోటీలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం శ్రీ ఎస్. వి. పట్టాభి రామారావుగారు నేటి ఉదయం యిక్కడ కోల్స్ మెమోరియల్ హైస్కూలు గ్రౌండ్సులో ప్రారంభోత్సవం జరిపారు.

కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు గుంటూరు జిల్లాల ఆటగాండ్రు వీనిలో పాల్గొంటున్నారు.

నేడే ప్రారంభమైన హాకీ పోటీలలో కడప నెల్లూరును ఒకే ఒక గోలుతో ఓడించింది.

వాలీబాల్ పోటీలో గుంటూరు వార్డు జట్టు కర్నూలు జట్టును ఓడించింది.

పొగాకు వ్యాపారాభివృద్ధికి ప్రోత్సాహం—కొన్ని మార్గాల పరిశీలన

రచన **శ్రీ జె. వి. సోమయాజులు**

ఆంధ్రదేశంలో, సుమారు 2,52,400 ఎకరాలలో పొగాకు నాటబడింది. ఇప్పటి సుమారు 74,800 టన్నుల పొగాకు పండునుండెను. అంగా భారతదేశంలో పండే మొత్తపు పొగాకులో, ఆంధ్రదేశం సుమారు మూడవవంతు పండిస్తున్నది. భారతదేశంలో బొంబాయి, ఉత్తర ప్రదేశ్, మద్రాసు రాష్ట్రములుకూడా పొగాకును పండించుచున్నవి. ఆంధ్రదేశంలో పండించే పొగాకులో, నూటికి 80 వంతులు గుంటూరు సీమనుండియే వచ్చుచున్నది. అందుచే గుంటూరు పొగాకు ప్రసిద్ధికి వచ్చెను.

మన రాష్ట్రములో పండే పొగాకులో, సుమారు సగభాగము వర్జీనియా పొగాకు లేక దొర పొగాకు మిగతా ఎగుమతి నాటు పొగాకు; కొద్దిగా నాసికరం పొగాకు. నాటు పొగాకు కొన్ని ఇతర దేశములకు ఎగుమతి చేయబడుచున్నవి.

పొగాకు, మన రాష్ట్రమునుండి ఇతర దేశములకేగాక, ఇతర రాష్ట్రములకుకూడా ఎగుమతి చేయబడుచున్నది. మొత్తము మీద మన రాష్ట్రంలో పండే పొగాకులో నూటికి ముప్పాతిక వంతుపైగా, ఇతర రాష్ట్రములకు గాని, ఇతర దేశములకు గాని పోవుచున్నది.

మన దేశమునుండి పోవుచున్న పొగాకులో నూటికి 40 వంతులు, యునైటెడ్ కింగ్‌డం 40 పాళ్ళు హాంకాంగ్ చైనా దండ్ని, బెల్జియం, ఏడెన్, పాకిస్థాన్ లకు, మిగిలిన 20 వంతులు అనేక ఇతర దేశాలకు పోవుచున్నది.

మొత్తముమీద మన దేశములో పండే పంటలో నూటికి పది వంతులు మాత్రమే మన దేశములోనే వాడబడుచున్నది. అందుచే, ఈ పొగాకు ఉత్పత్తిదారులు ఇతర దేశములపై ఎంతవరకు ఆధారపడి వుంటున్నారో తెలియగలదు. ఈ పొగాకును, బీడీలు, చుట్టలు, హుక్కా, నస్యం, సిగరెట్లు వగైరా మూలముగ వాడబడుచున్నాయి. మన దేశములో 18 సిగరెట్లు చేయు ఫ్యాక్టరీలు, 19 వివిధర కాల చుట్టలు తయారుచేయు ఫ్యాక్టరీలు గలవు. బీడీలు అన్ని ప్రాంతములలోను చేయబడుచున్నవి.

పొగాకుపై ఎగుమతి సుంకము లేదు. పొగాకును చుట్టలుగా చేసి పరిపితే, వాటి విలువపై 15% ఎగుమతి పన్ను వేయబడును దినిపై నూటికి 0.80 వంతున పన్ను వేయబడును. పొగాకు దిగుమతులపై వివిధ రకాల, సుంకములు గలవు. జాఫ్నానుండి వచ్చు పొగాకుపైన మొదటి 1½ లక్షల పౌన్లకు తక్కువ సుంకము వేయబడును. ఇది, ఇండోనేషియా, ఎగుమతివలన చేయబడెను, జాఫ్నానుండి పొగాకు దిగుమతులు అన్నియు అలప్పే హార్బరుద్వారానే రావలయును.

ఇదిగాక గవర్నమెంటువారు పొగాకుపైన ఎక్సైజు పన్ను పొగాకుకు సిగరెట్లుగాను, చుటలుగాను, తయారు చేయుటపై పన్ను వేయబడెను. ఈ పన్ను సిగరెట్లలో ఎంత మన దేశపు పొగాకు వాడబడెనో, ఎంత విలువలవో, అను రెండు హంశములపై, పలు విధములుగా వేయబడెను.

పైన పేర్కొనిన వివరములను బట్టి ఆంధ్రదేశమునకు పొగాకు పంట యెంతముఖ్యమైందో తెలియగలదు. దేశము పొగాకు చాల ఎక్కువగా నిల్వయుండెను ఇతర దేశములకు ఎగుమతులు తగ్గెను అందుచే పొగాకును పండించు రైతులు, దీనిని ఎగుమతి చేయు వ్యాపారస్థులు చాల నష్టములకు పాల్పడుతున్నట్లు కనుపించుచుండెను.

పొగాకును అమ్ముటకు మనము ఇతర దేశములపై ఆధారపడక తప్పదు. ఇతర దేశములనుండి వచ్చు పొగాకు తో, అందు ముఖ్యముగా రొడేషియానుండి వచ్చు పొగాకు తో పోటీ చేయవలెను. అందుచే, మనదేశములో పండే పంటను వృద్ధి చేయవలెను. మన దేశంలో ఎకరానికి సుమారు 615 పౌన్ల వంతున పండుచున్నది. చైనాలో ఎకరం 1కి 1000 పౌన్ల వంతునను, అమెరికాలో 1247 పౌన్ల వంతును, రొడేషియాలో 12 వందల పౌన్ల వంతునను న్యాసాలాండులో 2033 పౌన్ల వంతును పండుచున్నది.

గత సంవత్సరం మన రాష్ట్రంలో, గాలిపాటు సరిగా లేనందువలన పంట చాలా నష్టపడెను. పురుగువలన కూడా చాలా నష్టపడెను. కావున ముందు పరి ఎకరమునకు పంటను అభివృద్ధి చేయు మార్గములు అన్వేషించవలెను.

ఆధునిక పొగాకు నిలువచేయుటకు తగిన వసతులు ఏర్పాటు చేయవలెను. సహకార సంఘాల ద్వారా, నిల్వచేయు కొట్టులు కట్టించి, [illegible] పొగాకు పెట్టెలను [illegible] ఏర్పాటు చేయవలెను [illegible] అనేక విధములుగా మన రైతులకు అంతరాయములు కల్పించుచున్నారు.

ఆ కారణాల విదేశములలో మన పొగాకును ఎక్కువగా అమ్ముటకు ప్రయత్నములు చేయవలెను. బ్రిటన్‌లో మనదేశపు [illegible] పొగాకును గురించి ప్రత్యేక [illegible] ప్రయత్నములు [illegible] ఎక్కువగా ఫలించినట్లు కనబడదు [illegible] పోయి, మనదేశపు పొగాకును గిరాకీ కలుగునట్లు ప్రయత్నము చేయవలెను. పొగాకు వ్యాపారస్థులు కూడా ఒక చిన్న సంఘముగా ఏర్పడి విదేశములను పోయి, అచ్చట వ్యాపారస్థులను కలుసుకొని వారి ఏవిధముగా కావలెనో విచారించిన చాల లాభములు కలుగును.

నేను ఈ పొగాకు ఎగుమతి అంతయు విదేశస్థుల కంపెనీలలో గాని, విదేశీ పెట్టుబడిదారుల చెప్పు చేతలలో వుండుట సంపలవ్యాపారాగాని జరుగుచున్నవి. అందుచే, ఈ ఎగుమతులకు ప్రభుత్వ సహాయం చాలా అవసరము. మన దేశస్థులలో పొగాకు ఎగుమతులు చేయు వారికి తగిన సహాయము చేయుటకు లైసెన్సుల ద్వారా ప్రోత్సాహ మివ్వవలెను. ఆస్ట్రేలియాలో మన పొగాకు అమ్ముటకు మంచి అవకాశం కలదని పలువురు నమ్ముచుండిరి. రష్యాలో కూడా ఎక్కువగా అమ్మవచ్చునని నమ్ముచుండిరి. అందుచే ఏయే దేశములలో మన పొగాకును అమ్ముటకు వీలగునో, విచారించుటకు ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసికొనవలెను. వ్యాపారము నందు అనుభవం కలవారిని, ఒక చిన్న కమిషనుగా పంపినను లాభము కలుగును.

ఈ పొగాకును మన దేశంలో కూడా ఇంకా ఎక్కువగా ఉపయోగించుటకు ఏర్పాటు చేయవలెను. నేను సిగరెట్లు చేయు ఫ్యాక్టరీలు అన్నియు, విదేశస్థుల హస్తగతమై యున్నవి. మన దేశస్థులకు, సిగరెట్లను తయారుచేయు ఫ్యాక్టరీలు స్థాపించుటకు వసతులు కల్పించవలెను. ఎప్పటికిని, విదేశస్థుల పోటీభాటికి మనదేశస్థులు ఆగజాలరు. అవసరమైతే విదేశములనుండి పొగాకు రానివ్వకుండా చేసి, క్రొత్తగా ఫ్యాక్టరీలను [illegible] చేయవలెను, పన్నుల భారము తగ్గించింది గాని, క్రొత్తగా ఫ్యాక్టరీలను స్థాపించుటకు ఎవరైనను పూనుకొనుట చాలా కష్టము. నేను పొగాకు వ్యాపారస్థులు ఎక్సైజు శాఖవారి నిబంధనలను విధిని (ప్రాంతములలోయున్న మార్కెటింగ్ శాఖలవారి నిబంధనలను, అనుసరించుటలో చాలా ఇబ్బందులు పడుచుండిరి. అందుచే వీటిని కొంచం సడలించి గాని, వ్యాపారం సాఫీగా జరుగదు. నేను పొగాకును అభివృద్ధి చేయు ప్రత్యేక కేంద్రములు స్థాపించవలెను.

ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం గలదు. ఈ పంట మూలాను రెండు జిల్లాలకు కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వచ్చును (ప్రభుత్వమునకు అమ్మకపు పన్ను వలనను, ఎక్సైజు పన్నులలో భాగము వలనను, మంచి ఆదాయం వచ్చును. ఇతర దేశములలో మన పొగాకు అమ్ముటకు ఆసేతు అవకాశము గలవు. ఇంతవరకు మనకు ప్రత్యేక రాష్ట్రం లేకపోవుటచే, దీనిపై తగిన శ్రద్ధ లేకపోయినది. ఇది నేడు మన రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసికొనినచో, రాష్ట్ర ప్రజలకును, తమకు చాలా సహాయము, లాభము చేసినవారు కాగలరు.

పొగాకు రైతు రక్షణ

(3 వ పేజీ తరువాయి)

పండించే వివిధ ప్రాంతాలలో రీడ్రైయింగు ఏర్పాటు విస్తరింపచేయుటం రైతుల ప్రయోజన దృష్ట్యా అత్యవసరం. అందుకు ప్రతి గ్రామంలో చిన్న వర్గాలవలెనే చిన్న చిన్న యంత్రాలను తక్కువ ఖర్చుతో ఇండియాలోనే తయారుచేసి స్థాపించటానికి ప్రభుత్వం సాయపడాలి.

రైతులు పండించే మిగిలిన పంటలకంటె పొగాకుకు ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. దుక్కికి, ఎరువులకు నారుకు, నాట్లకు, మిగిలిన కూలిపనులకు రైతులు హెచ్చు సొమ్ము ఖర్చు చేయాలి. ఏ ఆపదలో సొమ్ము కొరతకలిగినా కలిగే నష్టం హెచ్చు. అప్పులు లేక సరియైన పంట చేతికి రాగానే నిలవెయ్యలేక రైతులు ఐ. యల్. టి. డి. కంపెనీ ఇతర వ్యాపారస్థులకు అడిగిన ధరలకు రైతులు పొగాకును విక్రయించేయుట తప్పటంలేదు. ప్రభుత్వము వారు పూనుకొని పెద్ద యెత్తున కనీసం రెండు కోట్లు పెట్టుబడితోనైనా టుబాకో ఫైనాన్సు కార్పొరేషన్ స్థాపించి తక్కువ వడ్డీలకు రైతులకు వారి భూములు, పొలం, సరుకుల హామీపై అప్పులు యిచ్చే సౌకర్యం కల్పించాలి. ఈ సొమ్ము బాగ [illegible], క్యూరింగు సీజనులలో రెండు దఫాలుగా యిస్తే బాగా అక్కరకు వస్తుంది. ఏటా పదహారు కోట్ల ఆదాయం పొందుతున్న కేంద్రప్రభుత్వం ఈ సరుకుపై రెండు కోట్ల రూపాయలు అప్పులిచ్చే నిమిత్తం కేటాయించటం స్వల్ప సహాయంగానే పరిగణించవచ్చు.

ప్రభుత్వం అటులు పాటించినట్లయితే వివిధ రకాల పొగాకుకు కనీస ధరల నిర్ణయం రైతులకు రక్షణ కలిగిస్తుంది. అందుకు ప్రభుత్వానికి సిగరెట్టు ఫ్యాక్టరీలమీద యాజమాన్యం ఉండాలి. ఎగుమతులపై కూడా వారు అధికారం తీసుకోవాలి. వాణిజ్యానికి, రుచికి, వాసనకు ప్రత్యేక విశిష్టత పొందిన ఇండియా పొగాకుతో సిగరెట్లు దీనిగా మన దేశంలో ఉత్పత్తి చేసి పెద్ద యెత్తున విదేశాలకు పోటీ ధరలకు యెగుమతి చేయాలి. అందుకు పొగాకు పండించే మన దేశంలో సిగరెట్టు ఫ్యాక్టరీలు కొన్ని స్థాపించటానికి ప్రభుత్వం స్వయంగా పూనుకోవాలి. అందుకు ఉత్సాహ పడుతున్న వారికి [illegible] మన దేశంనుండి [illegible] నాసిరకం పొగాకునుండి [illegible] తయారు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది [illegible] కేంద్ర ప్రభుత్వం ప్రారంభించాలి.

కొన్ని దేశాలు మన నాసిరకం పొగాకు ఎక్కువ వాడుతున్నవి. ఆ దేశాలకు [illegible] వ్యాపారస్థుల పోటీలు పెట్టి [illegible] తక్కువ ధరలకు పొగాకు కొనుగోలు చేయ సిద్ధపడుతున్నారు. [illegible] ఆ తక్కువ ధరలకే అమ్మి సంపాదించిన వ్యాపారస్థులకు అమ్మక తప్పటం లేదు. ఇందువల్ల మనదేశ సంపద దివ్యంగా [illegible] మన రైతుల సొమ్ము కొల్లగొట్టబడుతున్నది. మన ప్రభుత్వం ఈ విషమైన ప్రమాదాన్ని నివారించాలి. అందుకు [illegible] కనీస ధరలను నిర్ధారించి [illegible] ప్రభుత్వం కల్పించాలి [illegible] ముందేశపు వ్యాపార[illegible]

రష్ట్రాల అంతర్గత పోటీలను నివారించకపోతే మన రైతులు నష్టపడక తప్పదు.

కో-ఆపరేటివ్ కామన్ వెల్తు మన లక్ష్యం. అందుకు గ్రామాలే పునాదులు. సహకార సంస్థలే అందుకు విధానం. ఉత్పత్తిదారులే అందులో సభ్యులుగా ఉంటూ, ఉత్పత్తి, పని తీరును, విక్రయాలలో బాధ్యతలు స్వీకరించి, నిజాయితీతో వ్యవహరించుకోగలిగితే, వారు శోభాయమానంగా అభివృద్ధి పొందడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వంవారు ఇచ్చే అప్పులు స్వీకరించడానికి, తిరిగి సమయానికి ఇవ్వడానికి, నిగ్రహం పద్ధతులతో వ్యవసాయ విధానాలు రూపొందించుకోడానికి, దళారీల చేతిలో చిక్కి నష్టపడకుండా క్రమేణా సరుకులను తామే కొని విడుదల చేసుకోడానికి ఈ సహకార సంస్థలు ఎంతైనా ఉపకరిస్తాయి. ప్రభుత్వ యాజమాన్యాన నడిచే సిగరెట్టు ఫ్యాక్టరీలకు కావలసిన సరుకులు అమ్మడానికి, ప్రభుత్వ పరంగా విదేశాలకు ఎగుమతి అయ్యే పొగాకును సేకరించి పంపడానికి, ఈ పొగాకు రైతుల సహకార సంస్థలే వినియోగపడవచ్చు.

ఎక్సైజు విధానం చాలా కాలం క్రిందట అమలులోకి వచ్చినప్పటికీ, రైతులందరూ ఇంకా పూర్తిగా అందులోని తిరకాసులు గ్రహించలేదు. కొన్ని కొన్ని నియమాలు అనవసరంగా వారికి ఆయాసం కలిగిస్తున్నవి. కొంతమంది లెక్కలు రాసుపాటు [illegible] వల్ల కొంపలు మునిగిపోయే శిక్షలకు పాల్పడుతున్నారు. విక్రయం గాక చిరకాలం నిలిచిపోయిన నాసిరకం పొగాకు నష్టపడిపోయినందువల్ల ఎక్సైజు అధికారుల ఆగ్రహానికి గురిఅవుతున్నారు. ఎక్సైజు అధికారులు రైతులవల్ల దురుద్దేశరహితంగా జరిగే పొరపాటులను సహృదయంతో స్వీకరించి, వారిని బాధలపాలు చేయక పోవడమే గాక కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్ళు అమలు పరిచిన అనుభవంతో ఎక్సైజు చట్టంలో అనవసరంగా పరిశీలించబడిన నియమాలు రద్దుచేసి ఉపయుక్తమైన సవరణలు చేయాలి. అందుకు అవసరమైన కమిటీని నియమించి తగు పరిశీలన చేయాలి.

కొద్దికాలంగా చేసిన ఆందోళన ఫలితంగా ప్రభుత్వంవారు నిల్వ సరుకుల [illegible] ఏయేటి పంట కాయా వివరాలతో యిప్పటికి అంశా సమాచారం సేకరించి వుండవచ్చు. ప్రభుత్వం వెంటనే గిరాకీతో ధరలు నిర్ణయించి మనదేశంలోని సిగరెట్టు ఫ్యాక్టరీలకు ఆ సరుకులపై ఎక్సైజు [illegible] అతి చౌక ధరలకు [illegible] ప్రభుత్వం ఆ సరుకు [illegible] కల్పించాలి [illegible] శ్రీ టి. కృష్ణమూర్తిగారు [illegible] పడుతున్న [illegible] వ్యాపార వందనాయి."

నాసిరకం పొగాకు

(3 వ పేజీ తరువాయి)

ఇండోనేసియా, రష్యా, హాంకాంగ్, యితర యూరపు దేశాలు మన దేశమునకు. ఆ దేశాలకు మారకపు సౌకర్యాలు తక్కువగా నున్నందున ఆ దేశాలతో వ్యాపారము కిష్టసాధ్యముగా వున్నది. రొఖ్ఖము బదులు ఆ దేశాలలో తయారయ్యే వస్తువులను మారకముగా తీసికొనవలసి వున్నది. ఈ విధానం రైతుకు పొగాకు వ్యాపారికి సాధ్యమైన పని కాదు. ఈ చిక్కును తొలగించుటకు మన ప్రభుత్వమే ఆ యా దేశాలతో ఒడంబడికలు చేసుకొని యీ మారకపు వర్తక విధానాన్ని నిర్వహించవలసి ఉంటుంది.

ఈ వ్యాపార ఒడంబడికల ద్వారా పై దేశాలకు మన తక్కువ రకపు పొగాకు ఎగుమతికి ఒక స్థాయిత లేకలిగి నప్పటికిని మన దేశములో తక్కువ రకం పొగాకు యింకా హెచ్చుగానే మిగిలి పోతూ వుంటుంది కనుక యీ మిగిలిన తక్కువ రకం పొగాకును మన దేశములోనే వినియోగించే విధానాన్ని యోచించాలి ఇందుకు ఎక్సైజు పన్నుల విధానాన్ని సవరించాలి.

గత రెండు సంవత్సరములనుండి వాతావరణ పరిస్థితులవల్ల తక్కువ రకపు పొగాకు జాస్తిగా పండి విడుదల కాక రైతు వద్ద, వ్యాపారస్థులవద్ద నిల్వయున్నది. అది విడుదలైతేగాని రైతు తేరుకోలేడు. ఆ సరుకు విడుదలకు మార్గములు చింపాలి. ప్రభుత్వము సహాయపడనిదే విడుదల దుస్సాధ్యము ఏటేట ప్రభుత్వమునకు పొగాకుమీద విపరీతమైన ఆదాయమున్నది. రైతుకు కష్టము వచ్చినపుడు ఆదుకొనవలసిన బాధ్యతకూడ ప్రభుత్వము మీదనే వున్నదని వారు గుర్తించాలి. సుంకము తగ్గించి గాని, నిలువ సరుకు కొని గాని రైతుకు ప్రభుత్వము తక్షణం సహాయం చేసి తీరాలి.

ఇప్పటివరకు చెప్పిందంతయు వర్జీనియా పొగాకుకు సంబంధించినదే. నాటుపొగాకు విడుదల సమస్యకూడ ఇంతకంటే బాధాకరంగా తయారైంది. గుంటూరు ప్రాంతములలో ఉత్పత్తియగుచున్న నాటుపొగాకు స్థానిక వాడకమునకుపోగా హెచ్చుభాగం యితర రాష్ట్రాలలో చుట్ట, తిమ్మ వగైరాలకు ఉపయోగింపబడుచున్నది. ఈ నాటు పొగాకును ఉపయోగించువారిందరు కాయకష్టము చేసుకొని జీవించే బీదవారే. ఈ నాటుపొగాకు చుట్ట, తిమ్మ వగైరాలకు ఉపయోగించి ఎక్సైజు పౌను 1.కి రు 0-6-0 ఎక్సైజు పన్ను వసూలు చేయబడుచున్నది. అంటే పుట్టి 1.కి రూ 187-8-0 లు పన్ను చెల్లించవలసివస్తున్నది. ఉత్పత్తి చేసిన రైతుకు ముట్టుచున్న దానికంటె యీ పన్ను ఎక్కువ గా యున్నది. ఈ కారణంగా వాడకముశేయు బీదప్రజలకు ఈ పొగాకుకొనడం చాలా భారము గాయుంది. కొనినంతవరకైనా ఈ అధికపన్నులవలన లభించే ధర చాలా తక్కువగా ఉంటూన్నది.

ఈ నాటుపొగాకు బీడి, సిగరెట్ల తయారు చేయు సందర్భములో ఈ ఎక్సైజు పన్ను రేటు యింకా హెచ్చుగాయున్నది. బీడీలకు పౌను 1.కి రూ 0-8-0, సిగరెట్లకు పౌను 1.కి రూ 0-14-0 యీ రేట్లు ఉన్నవి ఈ పొగాకుతో తయారు కాబడు బీడి, సిగరెట్లు ఉపయోగించు వారుకూడ బీదవారే కనుక ఈ పన్ను రేటు వారి తాహతుకు చాలా హెచ్చుగా వున్నది.

ఈ పరిస్థితులను గురించి నాటుపొగాకు విడుదల సమస్యాపరిష్కారానికి యిప్పుడున్న ఎక్సైజు పన్ను రేటు సగానికైనా తగ్గించాలి.

ఎక్సైజు నిబంధనల ప్రకారము రైతు తనవద్దనున్న సరుకునంతయు "బాండు" చేయించుకోవాలి బాండు చేయించుకున్న సరుకునంతయు 16 మాసముల లోగా విక్రయించాలి అట్లు సరుకంతయు విక్రయము కానిచో నిల్వ యున్న సరుకు మీద సుంకము కట్టాలి. రెండు, మూడేండ్లకు పూర్వం యీ నిబంధన రైతుకు ఎక్కువ కష్టముగా తోచలేదు. కాని గత రెండు సంవత్సరముల సరుకు అమ్ముడుపోక, నిల్వయున్నందున యీ నిబంధన పెద్ద సంకటముగా నున్నది. పెట్టుబడులకే డబ్బు లేకపోతే సుంకము కట్టు డబ్బు ఎక్కడనుండి రాగలదు? కాబట్టి కాలపరిమితిని పొడిగించినా లేక 1952-53 పంటల మీద యీ నిబంధనలను తొలగించినా ప్రభుత్వము రైతుకు సహాయము చేయవలసియున్నది.

1951 వ సంవత్సరములో మద్రాసు ప్రభుత్వం పొగాకుక్యూరు చేయు బార్నులకు ఫ్యాక్టరీ చట్టము అమలు అవుతుందని ప్రకటించింది. ఫ్యాక్టరీ చట్టము అమలులోనికి [illegible] ప్రభుత్వమునకు తెలుపగా, దానిని తాత్కాలికముగా నిలుపు చేసినది. పొగాకు క్యూరింగు కూడా వ్యవసాయములోని భాగమే గాబట్టి ఫ్యాక్టరీ చట్టము క్యూరింగుకు అమలు పరచరాదు.

గుంటూరు జిల్లాలో పొగాకు అమ్మకం

మార్కెటు కమిటీ నిర్ణయించిన స్థలాల్లో నిర్బంధ వేలం పద్ధతిలో అమ్మవలెనని మన మందరికు [illegible] చాలాకాలాల క్రిందట ఆంక్షలు [illegible] చేసి, యీ మార్కెటింగు యార్డులు ఏర్పాటు చేశారు కాని యీ విధానం సిద్ధాంతరీత్యా సరియైనదే అయినా, ఐ. యల్. టి. డి. మున్నగు ఉత్పత్తి వ్యాపారస్థులు వేస్తున్న యుక్తుల వలన యీ మార్కెటు యార్డులు పొగాకు పండించే ప్రాంతాలకన్నింటికి చెందక, ఏ ఒకటి రెండు కేంద్రాలలోనో ఏర్పాటవడం వలన రైతాంగం విపరీతముగా నష్టపడడం జరుగుతున్నది. అసలు అక్కడను మార్కెట్టు సరుకు [illegible] లేదు. దీనికి వ్యతిరేకముగా ప్రజాందోళన అనుదినము చెప్పబడుచున్నది. ఈ విధానము సక్రమముగా అమలు జరిగేటంత వరకు నిలుపుదల చేయడం అత్యవసరం. ఈ సమస్యలన్నిటినీ పై మహాసభ తీర్మానాలు చేస్తుందని ఆశిస్తున్నారు."

రేడియో

(ఫిబ్రవరి 8, సోమవారం)

విజయవాడ : 357.1 మీటర్లులో ఉ. 6.55 ప్రారంభం. 7.0 (తె. వా; 7.15 మద్రాసు నివలె. 7.30 మద్రాసు నివలె. 8.0 ఆం. వా. మ|| 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు – మగపురాణి పాత్రలు : హరిశింతాయ్ – ప్ర. టి. ఎల్. నరసింహారావు; 1.0 మద్రాసు నివలె. 1.30 మద్రాసు నివలె. 1.40 (హిం. తె. వా. 2.0 మద్రాసు నివలె; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు—ఆకాశ పరిశోధన. విశ్వము పుట్టుపూర్వోత్తరములు—ప్రసంగం; కథ్యాళిక, తివ్రాడీ తిలకర్, వ్యాయామ పాఠము; సా|| 5.30 ఎస్. సాంబశివరావు (గా, 6.0 సంగీత శిక్షణ. 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6.20 వాద్యబృందం; 6.30 గ్రామస్థుల కార్యక్రమం – చిక్కుడాకు మీద – జానపదగీతము: విశేషాలేమిటి? కాటమరాజుకథ: ఇతివృత్తము – ప్రతి. రామచంద్ర – ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా). 7.15 గ్రామీణుల కార్యక్రమం–కృష్ణలీలా తరంగిణి – ఆర్. స్వరాజ్యలక్ష్మి, డి. పార్వతి. 7.30 (రి). 9.45 కాళిదాస కవితాశిల్పం: గణపతం – ప్రసంగం. ఎన్. వి. ఆర్. కృష్ణమాచార్య; 8.0 అపురూప కీర్తనలు : నిలయవిద్వాంసులు; 8.15 షేక్ చిన్న పీరుసాహెబ్ (నా) – రాగం, తానం, పల్లవి; 9.0 (ఆం. వా; 9.15 ప్రసంగం ఆం; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ : 211.3 మీటర్లులో ఉ. 6.55 ప్రారంభం: 7.0 వాద్యసమ్మేళనం. 7.30 ఆర్. లక్ష్మి (గా); 8.0 (ఆం వా); మ. 1.30 (రి); 1.40 (హిం. వా; 1.50 (రి); 4.30 (రి); సా. 5.30 తిరుపత్తూర్ చెల్లమ్మాళ్ (గా); 6.0 (ఆం. వా)–స్థానిక ప్రకటనలు, వాతావరణం, వార్తలు ఆం; 6.15 వి. ఎస్. కౌసల్య, తె వి. కె. మణి (వీ; 7.0 (స్వా. రి); 7.50 (రి); 8.30 వి. ఎస్. లలిత, వి. ఎస్. కల్యాణం; 9.0 (ఆం. వా); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి : 270.3 మీటర్లులో ఉ. 7.0 (తె. వా; 7.15 వాతావరణ సూచన. మ|| 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం (రి); 1.50 (రి); 1.30 (ఆం. వా; 1.40 క్రమం; 1.0 తె. వా; 2.0 నిలయవిద్వాంసులు (గ్రా; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా|| 6.15 (రి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తె. వా; 7.15 గ్రామస్థుల కార్యక్రమం: 7.30 ఆంధ్రసమ్మేళనం: 8.0 పాలఘాట్ సుబ్రహ్మణ్య అయ్యర్; 9.15 మునలయ్య. వాటిక; 9.30 వి. కె. విశ్వనాథశర్మ (వ), విల్లూర్ రామభద్రన్ (మృ); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్. 411.0 మీటర్లులో ఉ|| 6.55 (రి); 7.0 (తె. వా; 7.15 గ్రా. సం; 7.45 మహమ్మద్ వలీస్ (కు. దా; 8.0 ఆం హిం. వా; 8.30 అంబా ప్రసాద్: ఖయాల్; 8.45 మహమ్మద్ వలీస్ (కు దా; మ|| 12.30 (రి). 1.0 (రి); 1.50 (తె వా; సా|| 5.30 టి. ఆర్. వరహరి భాగవతార్ గా; 6.30 (రి; 6.40 స్థానిక ప్రకటనలు. 6.45 (గ్రామసీమ–సీతాకల్యాణం: బుర్రకథ; 7.0 తె వా; 7.15 (గ్రామసీమ–సీతాకల్యాణం (రెండవ భాగం; 8.0 ప్రసంగం హిం; 8.15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8.30 మహమ్మద్ ఐజ్ గీ ష; 8.30 అంబా ప్రసాద్. ఖయాల్; 8.50 ఆంథోని మార్టిన్యాస్ (వ); 9.0 (ఆం ఉ వా; 9.30 (గా. సం); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు, విజయవాడ, మద్రాసుపేటలకు

కవిరాజ్ పండిట్ మర్హాదర్ శర్మ, వైద్య వాచస్పతి. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు ఇండియాలోని ముఖ్యనగరములలో ప్రతి నెల పర్యటించెదరు వారిని దిగువ చోట్ల చూడండి

తాజ్ మహల్ హోటల్: 88, అబ్దుల్ [illegible] వీధి, సికింద్రాబాద్. ఫోన్: 7474 ప్రతి నెల 10, 11 తేదీలలో

వెల్‌కమ్ హోటల్ సుమతి బిల్డింగ్, గాంధినగర్, విజయవాడ-2 ఫోన్: 286 ప్రతి నెల 12, 13 తేదీలలో

అంబాసడర్ హోటల్ 151 మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్: 86923. ప్రతి నెల 14, 15 తేదీలలో

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు

ఉ|| 7-30 నుండి మ||12-30 వరకు. సా|| 4 నుండి రా|| 7-30 గం||ల సంప్రదించండి. పై వేళలు గమనించి ఆరితేరినవారి వైద్య సలహాను తీసుకోండి.

నవరత్న కల్ప వాడండి

అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

దిగువ జబ్బులకు అమోఘ నివారిణి: గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము.

ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.

ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, సేలం, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం క్యాంపుల అడ్రసును, ఉచిత క్యాటలాగుకు వ్రాయండి:

Manager, NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India). Grams Navratna — Phone 401.

ఇండియాలో శీఘ్రంగా అమ్ముడుబోయే ఫిలిం మాగజైన్

లైట్ LIGHT

— సచిత్రమైన ఫిలిం మాస పత్రిక —

విడికాపీ 8 అణాలు

వివరములకు : లైట్, 62, కర్నాక్ స్ట్రీట్, ఫోర్టు బొంబాయి.1.

మద్రాసులోను, జిల్లాలలోను ఏజంట్లు కావలెను.

క్లాన్ లైన్

టి. ఎస్. ఎస్. "క్లాన్ డేవిడ్‌సన్" చేరు స్థలములు, తేదీలు:

విశాఖపట్టణం	కాకినాడ	మద్రాసు
9-2-54	11-2-54	13-2-54

డైరెక్టు డిస్పాచ్ పోర్టులు: ఏడెన్, పోర్టుసెడ్, లండన్, అంట్వెర్ప్, హాంబర్గ్, అవన్‌మౌత్, గ్లాస్‌గో.

ఎస్. ఎస్. "క్లాన్ అలాన్" చేరు స్థలములు, తేదీలు:

విశాఖపట్టణం	కాకినాడ	మద్రాసు
18-2-54	21-2-54	23-2-54

డైరెక్టు డిస్పాచ్ పోర్టులు: ఏడెన్, పోర్టుసెడ్, లండన్, లివర్‌పూల్, మాన్‌చెస్టర్, గ్లాస్‌గో.

టి ఎస్ ఎస్ "క్లాన్ మాక్‌గ్రాత్" చేరు స్థలములు, తేదీలు:

విశాఖపట్టణం	కాకినాడ	మద్రాసు
27-2-54	2-3-54	4-3-54

డైరెక్టు డిస్పాచ్ పోర్టులు: ఏడెన్, పోర్టుసెడ్, లండన్, లివర్‌పూల్.

ఈ స్టీమర్లలో ట్రాన్షిప్‌మెంటుతో యితర కాంటినెంటల్ పోర్టులకు, పశ్చిమ ఆఫ్రికన్ పోర్టులకు మరియు యు. యస్. ఏ. పోర్టులకు సరుకులు అంగీకరింపబడును

షిప్పింగ్ అడ్రసుకు వ్రాయండి

గార్డన్ వుడ్రాఫ్ అండ్ కంపెనీ, (మద్రాసు) లిమిటెడ్

పో బా నెం 42 :: మద్రాసు - 1

కుష్టు ★ బొల్లి

[illegible] మహమ్మారు. సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జె. వి. రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు) "ఆశ్రమ" గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా



వారు కలుసుకున్న ప్రతిచోట కాల్ కెమికల్ వారి మంచి వాసనగల ఆముదము కాస్టరాల్ గురించి మాట్లాడుకుంటారు

ఎందువల్లనంటే, కాస్టరాల్ శిరోజములను దట్టముగా పెంచుతుందని అందరికి తెలుసును. అది కేవలం [illegible] ఆముదంతో తయారు చేయబడింది [illegible] 10 [illegible] నూనెల [illegible]లో దొరుకును.

THE CALCUTTA CHEMICAL CO. LTD
CALCUTTA-29

[illegible] 3/141, బ్రాడ్వే, మద్రాసు.1.

లావణ్యము, లాలిత్యము, కోమలశోభ కొరకు

ఆఫ్‌గన్ స్నో

ప్రాగ్దేశములలో అగ్రగణ్యమైన సౌందర్య క్రీమ్

ESP

Patanwala for PERFUMES AND COSMETICS

ESP-R/6A TELEGU

ఆంధ్రరాష్ట్రంలో పొగాకు పంట-కొన్ని చిత్రాలు













చిత్రాల వివరణ

(1) పొగతోట (2) పచ్చి ఆకుల కోత (3) కోసిన పొగాకు గుట్ట (4) తోటనుంచి పొగాకు చేరవేత (5) బండ్లపై బేరన్లకు పొగాకు రవాణా (6) బేరన్లవద్ద పొగాకును నాణ్యం చేస్తున్న విదేశీయులు (7) బేరన్లు-ఎండగట్టిన పొగాకు (8) గుంటూరులో ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇండియా ప్రభుత్వం పంపిన బాయిలర్ (9) మార్కెట్ కమిటీకి అమ్మకానికి వచ్చిన కచ్చాబేళ్లు (10) కచ్చాబేళ్లపై మార్కులు వేస్తున్న మార్కెటింగ్ కమిటీ ఆఫీసర్ (11) కొనుగోలు అనంతరం కంపెనీలో ఈనెలు తీస్తున్న కూలీలు (12) పొగాకు రీ డ్రైయింగ్ మెషీన్ (13) రీడ్రైయింగ్ యంత్రం పనిచేస్తున్న దృశ్యం (14) గుంటూరు టొబాకో మార్కెటింగ్ కంపెనీ

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 33
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
8-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807792

పుష్ప సందేశం

మద్రాసు, ఫిబ్రవరి 6—మొక్కలలో మనకు వృష్టి సమాన్యమంతా గోచరి స్తుందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు నేడు ఇక్కడ ఒక పుష్ప ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు. ఒక పుష్పాన్ని చేత్తో పట్టుకొని, అద్భుతమైన ఈ పుష్ప సౌందర్యానికి అసలు కారణం ఏమిటా అని ఆలోచిస్తే దైవాన్నే కాక మానవుని కూడా పూర్తిగా అర్థం చేసుకో గలుగుతామని, చెట్లవలె సహజంగా, నిరాయుధంగా, విశుద్ధంగా జీవించగలిగిన నాడు మనమంతా పుష్పాలవలె మనోజ్ఞంగా, నిర్మలంగా, అందంగా ఉంటామని కూడా ఆయన ఉద్బోధించారు.

కాశ్మీర్ రాజ్యాంగ సభచే యూనియన్ ప్రవేశం ధ్రువీకరణ

ఉపసంఘాల నివేదికలకు ఏకగ్రీవంగా ఆమోద ప్రకటన

జమ్మూ, ఫిబ్రవరి 6—కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ ప్రాతిపదిక సూత్రాలసంఘం, ప్రాథమికస్వత్వాల సలహాసంఘము నివేదికలను రెండు చిన్న సవరణలతోను దీర్ఘ హర్ష నినాదాలమధ్య ఆమోదించింది.

"మనం ఆరు సంవత్సరాల క్రితమే ఇండియన్ యూనియన్‌లో కచ్చితంగా చేరిపోయాము. మనకూ, ఇండియాకు గల ఈ అవిచ్ఛిన్నమైన సంబంధాన్ని మనం నేడు ఆమోదించడం లాంఛనం మాత్రమే" అని బక్షి గులాం మహమ్మద్ ప్రసంగించగా, సభ్యులు బల్లలు కొడుతూ హర్షనినాదాలు చేశారు.

"మనం మన రాష్ట్రప్రజల సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితిని ఇతోధికంగా అభివృద్ధి చేయడం కోసం ఇండియా ప్రజల సహకార, సహాయాలతో నూతన రాజ్యాంగ వ్యవస్థకు పునాదులు వేస్తున్నాము.

"ఈ నివేదికలు మన సంపూర్ణ స్వయం నిర్ణయాధికారాలకు హానికలిగించకున్నా, సందిగ్ధ వస్తువు, భద్రత లేదనే భావాన్ని రూపుమాపినవి" అని బక్షీ కొనియాడారు.

షేక్ అబ్దుల్లా, మిర్జా అఫ్జల్ బేగ్‌ల సేవలు దేశానికి వినియోగించుకోవాలని కొందరు చేసిన సూచనను బక్షీ ప్రస్తావించి, వారు రాష్ట్రాన్ని నట్టేట వదలి వెళ్ళారు గనుక వారికి బాధ్యతగల పదవి అప్పగించడం వివేకం కాదని అన్నారు.

75 మంది సభ్యులలో 60 మంది హాజరయారు.

ప్రాతిపదిక సూత్రాలను తిన ఆక్షేపణ తెలిపిన అబ్దుల్ ఘనీగోని నివేదిక వోటుకు పెట్టకముందు సభనుంచి వెళ్ళిపోయాడు.

రాజ్యాంగ నిర్మాణసభకు అధ్యక్షుడు జి. ఎం. సాదిక్ ఈ నెల 11న దేనికి ... ప్రాతిపదిక సూత్రాల ... రచనా సంఘం నివేదిక ప్రతిపాదించబడుతుంది.

నేడు మొట్ట మొదట ప్రసంగించిన శ్రీమతి జైనాబేగం ఆమె రెండు ఉపసంఘాల సిఫార్సులను సమర్థించింది.

ఉపసంఘాలనివేదిక కాశ్మీరీల అభ్యుదయానికి పెక్కు అవకాశాలు కలిగిస్తున్నవన్నారు ఇవి గాంధీజీ నిర్మించిన ఆదర్శాలకు అనుగుణంగా వున్నవన్నారు.

షేక్ అబ్దుల్లా అరెస్టును ఆమె ప్రస్తావించి, షేక్ అబ్దుల్లా తిరనాయకత్వాన్ని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి, కాశ్మీర్ జాతీయ మహాసభ విధానంనుంచి తొలగిపోయి, అమెరికా సామ్రాజ్యవాదులకు బలి అయ్యాడని అన్నారు. అబ్దుల్లా గాంధేయ మార్గంనుంచి తప్పాడు గనుక పతనం సంభవించిందని ఆమె అన్నారు.

మౌలానా అన్వర్ మసూదీ ఉపసంఘాల నివేదికలను కాశ్మీర్, ఇండియాల అభ్యుదయ శక్తుల ఘనవిజయమన్నారు.

కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో చేరడం దురాశతోనో, భయంతోనో కాదని, ఇండియా పొత్తువల్ల కాశ్మీర్ పునాదులు గట్టిపడుతాయనే నమ్మకంతోనే చేరామని అన్నాడు.

ఆర్థికమంత్రి శ్రీ గిర్ధారీలాల్ డోగ్రా ఉపసంఘం నివేదికలను సమర్థించాడు.

రాష్ట్ర ప్రభుత్వం పట్ల పంచాయతీల వైఖరి

మారాలని రాష్ట్ర పంచాయతీల సభలో మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారి ఉద్బోధ

నెల్లూరు, ఫిబ్రవరి 7—స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడిక్కడ ఆంధ్రరాష్ట్ర పంచాయతీలతొలి మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ, ప్రజలు, ముఖ్యంగా పంచాయతీ బోర్డులవారు ప్రభుత్వం పట్ల తమ వైఖరిని మార్చుకోవాలని, ప్రభుత్వం తమదని భావించుకోవాలని విజ్ఞప్తిచేశారు.

గ్రామాలలో పార్టీల కక్షలు, రాజకీయాలు కూడా తను ప్రాతిపదికను విచ్ఛిన్నం చేస్తున్నవని అంటూ పంచాయతీ బోర్డులకు పోటీలు లేకుండా ఎన్నికలు జరగడం హర్షనీయమనిచెప్పారు కూడా.

పంచాయతీ బోర్డుల కార్యకర్తలకు, ప్రభుత్వంలోని వివిధ శాఖలవారికి మధ్య ఘర్షణ అనేది రాకుండా చేయడానికి, పనులు సాఫీగా సాగిపోయేట్లు చేయడానికి ప్రభుత్వం తిన శక్తికొలది కృషి చేస్తున్నదని చెప్పారు. దానిలో ప్రజల సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ బోర్డుల ద్వారాకంటె పంచాయతీ బోర్డులద్వారా ప్రజల అవసరాలు మరింత సులభంగాను, సమర్థంగాను తెలుసుకొనవచ్చునని అన్నారు. గ్రామాలలో అభ్యుదయ కృషికిగాను పంచాయతీల కార్యకర్తలు స్వయంగా ముందుకువచ్చి కాయకష్టంచేసి ఆదర్శనీయులు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రరాష్ట్ర పంచాయతీల తొలి సభ నేటి ఉదయం టౌనుహాలులో శ్రీ ఎస్. వి. రామమూర్తిగారి అధ్యక్షతను జరిగింది ఆంధ్రరాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 3,500 మంది ప్రతినిధులు ఈ సభకు వచ్చారు. వారిలో కృష్ణా జిల్లా నుంచి వచ్చిన ఒక మహిళా సభ్యురాలు కూడా వున్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు సభికులకు స్వాగతం చెప్పారు.

సభాధ్యక్షుని ఆహ్వానసంఘంఅధ్యక్షుని ఉపన్యాసాలను విడిగా 5వ పేజీలో ప్రచురిస్తున్నాము—ఎడిటర్.]

నెల్లూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్యగార్లు కూడా ఈ సభలో ఉపన్యసించారు.

నిన్న సాయంకాలం శ్రీ ఎస్. సత్యనారాయణగారి అధ్యక్షతను విషయ నిర్ణయ సంఘంవారు సమావేశమై చిత్తు తీర్మానాలపై చర్చలు జరిపారు. సభ రేపు కూడా జరుగుతుంది. తీర్మానాలు జరిగిన తరువాతి రాష్ట్ర సభకు కార్యకర్తల ఎన్నిక జరుగుతుంది కూడా. (మ. వి.)

ఫజుల్ ఆలీ కమిటీకి నివేదిక

ఆంధ్ర కాంగ్రెసు వాదుల సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 7—ఆంధ్ర మంత్రులు, కాంగ్రెసు శాసనసభా పార్టీ సభ్యులు, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, ఇతర కాంగ్రెసు నాయకులు రేపు ఇక్కడ సమావేశమై ఫజుల్ ఆలీకమిటీకి రాష్ట్రాల పునర్విభజన సమస్యపై నివేదికను సమర్పించే విషయమై చర్చిస్తారు.

... నివేదికను ... విశాలాంధ్ర మహాసభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన విశాలాంధ్ర మహాసభ ఉపసంఘం కూడా రేపే సమావేశం జరుపుతున్నది.

రేపు ఉదయం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమై ఈ మార్చిలో ఖాళీ కానున్న స్టేట్ కౌన్సిల్ స్థానాలు నాలుగింటికి అభ్యర్థులను నిర్ణయించే విషయమై చర్చిస్తుంది.

స్వదేశానికి భారత రక్షక దళం పయనం

ఇంచోన్‌కు ఆగమనం

ఇంచాన్, ఫిబ్రవరి 7—స్వదేశానికి తిరిగి వెళుతున్న భారత రక్షక దళంలో తొలిజట్టు 200 మంది పైనికులు నేడు పాన్‌మున్‌జాన్ నుంచి ఇంచోన్‌కు చేరుకున్నారు. వీరితో 18 వాళ్ళన్న సామాను కూడా వచ్చింది.

మిగతా ఆరుమేలమంది రేపు ఉదయం బయలుదేరుతున్నారు.

మగబిడ్డగా మారుతున్న ఆడబిడ్డ

హైదరాబాదు, ఫిబ్రవరి 6—మగబిడ్డగా మారుతున్న 16 నెలల ఆడబిడ్డ విషయం పరిశీలించాలని తను స్టేట్ మెడికల్ కౌన్సిల్‌ను కోరుతానని ఇక్కడి ప్రైవేట్ డాక్టర్ భాలకృష్ణన్ నేడిక్కడ తెలిపారు.

మగబిడ్డగా మారుతున్న ఈ ఆడబిడ్డ ఒక గుడి పూజారి కూతురు. మూత్రవ్యాధి చికిత్సకోసం ఈ డాక్టర్ దగ్గరికి తీసుకుని వచ్చారట. ఈ బిడ్డ మగబిడ్డగా మారుతున్నదని ఆయనకు అనుమానం కలిగింది. "శస్త్రచికిత్సద్వారా ఈ మార్పును త్వరితం చేయవచ్చునన్నాను, నిపుణులతో చర్చించనిదే ఏమీ చెప్పలేను" అని ఆయన అన్నారు.

పరిపాలనా నిర్వహణ విధానం

త్వరలోనే తగు సంస్కరణలు

కర్నూలు, ఫిబ్రవరి 6—కేంద్రంలోనేమి, రాష్ట్రాలలోనేమి పరిపాలనా వ్యవస్థలలో చెయ్యదగు మార్పులను గురించి సూచనలివ్వవలసిందని ఇండియా ప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ త్వరలోనే న్యూఢిల్లీలో జరుగగల చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆయా సిఫార్సులను, సూచనలు పరిశీలించ బడగలవని అన్నారు.

పరిపాలనా వ్యవహారాల నిర్వహణలో విపరీతమైన విలంబన జరుగుతున్నదని, ఇందువల్ల పరిపాలనా దక్షత కొరవడుతున్నదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించారు. ఇందుకు రెండు కారణాలు చెప్పబడుతున్నవి.—

'ఉద్యోగ ఖాళీలు ... ఒకే శాఖ ... పెక్కు శాఖలలో ... కోర్కెలు తెలుపుతున్నది 2 ఉద్యోగులు. ముఖ్యంగా ప్రత్యేక ప్రాతిపదికలపై ... పని పద్ధతులు అవలంబించడంవల్ల అవసరమున్నట్లు చెప్పే 'పెద్ద గుమాస్తాల సంఖ్య ఎక్కువై పోయింది.'

పరిపాలనా నిర్వహణపై అమెరికన్ ప్రవీణుడు మిస్టర్ ఆపిల్‌బీ ఎటిటించిన నివేదికను ... నిపుణుల సలహాపై ... విధాను, గాడిప్రకారమే ప్రభుత్వం తగు సంస్కరణలు ప్రవేశపెట్టగలదని అన్నారు.

ఆంధ్ర హైకోర్టు తీర్మానం

మళ్లీ రాజకీయాల దృష్ట్యా నిర్ణయం జరగడం విచారకరమని శ్రీ నరసింహారావు విమర్శ

కర్నూలు, ఫిబ్రవరి 7—శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు (ఎం. ఎల్. ఎ.) గారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

"అనుకున్నంతా జరిగింది. గుంటూరుకు ఇటు రాజధాని రాదు. అటు హైకోర్టు రాదు. అసలు ఏనిర్ణయమూ పోతుందని ఒకప్పుడు భయపడ్డాం. అదితప్పి జరిగింది. ఆంధ్రకేసరికి గుంటూరుజిల్లా జన్మస్థానం అలాంటిది ఆయన హైకోర్టును తాత్కాలికంగా విశాఖపట్నంలో స్థాపించాలని ప్రతిపాదించడం ఎంతో బాధ కలిగిస్తోంది. రాజధాని విషయంలో పెంకెగా వున్న గుంటూరు ప్రజలను శిక్షించడం కోసమే ఇట్టి నిర్ణయం చేశారనిపిస్తున్నది. హైకోర్టును విశాఖపట్నంలో పెట్టాలన్న ప్రతిపాదన కేవలం రాజకీయాలపై ఆధారపడిందే కాని సహేతుకమైందికాదు. ఇది కేవలం గుంటూరుకే కాక అనంతపురం జిల్లాతో సహా రాయలసీమ ప్రజలకే అవమానించడం. ఇందువల్ల ఈ దేశాలు పెరిగిపోతాయి. శాశ్వతమైన నిర్ణయాలు తెలుస్తాయి. ఇకముందు మనమంత్రులు ఆవేశకావేశాలు లేకుండా శాంతంగా ఆలోచించాలి. ... హైకోర్టు తీర్మానానికి నేను ఒక సవరణ ప్రతిపాదించదలచాను. ఒక రేపే డాక్టర్ ... హైకోర్టును తాత్కాలికంగా కర్నూలులో నే ఉంచాలి" రాష్ట్రానికి ఒక చివరి రాజధాని, ఇతోదినర హైకోర్టును పెట్టాలన్న నిర్ణయం ఇప్పటి మంత్రుల మనస్తత్వానికి అనుగుణంగానే ఉంది.

"ఇంక తిరుపతిలో విశ్వవిద్యాలయ స్థాపన ప్రకాశిక సంరచించడానికి నియమించబడిన కమిటీని గురించి ఒకమాట చెప్పాలి అసలు తిరుపతిలో విశ్వవిద్యాలయం స్థాపించాలని ... ఆలోచించలేకపోతున్నారనడానికి నిదర్శనం ఈ కమిటీ సభ్యుల నియామకం. మాసిన తరువాత నేను విద్యామంత్రిని అభినందించలేకుండా వున్నాను ...

"కొత్తగా స్థాపించదలచిన విశ్వవిద్యాలయం స్వతంత్ర భారత పౌరులకు తిరుపతిలో అర్హత కలిగే ... ఈ కమిటీలో సభ్యులుగా నియమించాడు ఈ సభ్యులు అంతా కలిసి తయారుచేసిన ప్రకాళికను ఇప్పటి అసెంబ్లీ ఆమోదించ జాలదు.

"మన నం తివర్కం ఇంతకంటె ఈవాలింగా, వివేకంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. రైతుల పక్షంగా 'మారటోరియమ్' ప్రకటించడం ద్వారా మనం ప్రభుత్వం మనకంటె ప్రశంసించింది ఆంధ్రరాష్ట్రం సైతం గాను సీమలలోను, బస్తీలలోను నివసిస్తున్న వారికి "మారటోరియమ్" ప్రకటించవలెనని ఎవ్వరికీ వెంతబడదని అనిస్తున్నాను."

హైదరాబాద్ అసెంబ్లీ సమావేశం

సికిందరాబాదు, ఫిబ్రవరి 6—హైదరాబాద్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఈ నెల 22వ తేదీనుంచి మార్చి 31వ తేదీవరకు జరుగుతుంది.

23 రోజులు అధికార కార్యక్రమానికి, 8 రోజులు అనధికార చర్చలకు కేటాయించబడ్డాయి.

ముగ్గురు ముల్కీ లాండ్ కమీషన్ సభ్యులు ముగ్గురు ఎన్నుకోబడుతున్నారు.

174 మంది సభ్యులుగల హైదరాబాద్ అసెంబ్లీలో కాంగ్రెస్ శాసనసభా పార్టీ సభ్యులు స్పీకర్ మినహా 93 మంది కలరు. మిగిలిన 77 మంది ప్రతిపక్ష సభ్యులకు ... కాంగ్రెస్ ... ఐక్య ... కనిపిస్తున్నవి.

సూరత్ వద్ద పడవ ప్రమాదం

125 మంది మునిగిపోయారట

సూరత్, ఫిబ్రవరి 7—సహపరి పట్టానికి పదిమైళ్ళ దూరంలోవున్న పూర్ణా నదిలో నేడు పుదయం జరిగిన పడవ ప్రమాదంలో నూటికిపైగా జనం మునిగిపోయారని తెలుస్తున్నది. మునిగిపోయినవారిలో స్త్రీలు, పిల్లలు హెచ్చుగా వున్నారట.

యాత్రికులందరూ నిమ్నజాతికి చెందిన వారంట.

ఇంతవరకు 23 మంది రక్షింపబడ్డారు. వారందరినీ చికిత్సనిమిత్తం జాలాపూర్ ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా వుందనికూడా తెలుస్తున్నది.

కోలీహూనా, మూదిపలాలవారు పెళ్ళికో, దేనికో జాతరకోసం నదిలోని చిన్న ద్వీపానికి బయలుదేరారట. గాలులు పడవలు భీకరంగా యాత్రికులు చేర వేశాయి. పడవపడవ మునిగిపోయింది. దీనిలో 125 మంది యాత్రికులున్నారు. పోలీసులు, జాలర్లు తక్కినవారికోసం వెదుకుతున్నారు.

"సౌరాష్ట్ర, తిరిగి రాష్ట్రాల గవర్నర్లకు వలెనే హిమాచల్ ప్రదేశ్, వింధ్య ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్లకు కూడా ప్రత్యేక ఎలొవెన్సులు వుండాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

చేనేతవారికి ప్రత్యేకంగా ఆర్థిక సహాయ సంస్థ

ఇండియా వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెసు విజ్ఞప్తి

(మన విలేకరి) గుంటూరు, ఫిబ్రవరి 6—చేనేతవారి ఆర్థిక అవసరాలను తీర్చడానికిగాను ప్రత్యేకంగా ఆర్థికసంస్థను నెలకొల్పాలని, ఈ సంస్థలో తను కోటావాటాను చేనేత సంఘాలు తీసుకోనగలవని వివరిస్తూ, ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెసువారు నేడిక్కడ ఇండియా వాణిజ్యమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి అందజేసిన మెమోరాండంలో సూచించారు.

మగ్గానికి కనీసం 100 రూపాయల కాప్వర పోలీసు రిజర్వు ... చేనేత శిక్కాగే సహకార సంఘాలలోవున్న మగ్గాలకు 110 లక్షల రూపాయల పెట్టుబడి అవసరమని, దీనిని సెంట్రల్ బ్యాంకే ఇవ్వలేదని అందువల్లనే ప్రత్యేకంగా ఆర్థిక సహాయసంస్థ కావాలని తాము కోరుతున్నామని వివరించారు కూడా.

ఇప్పటికే ఏర్పాటైన రేడియు నూలు మిల్లులు కాక అదనంగా మిల్లులు నెలకొల్పడానికి సాధ్యపడనందున కుటీర పరిశ్రమల ప్రాతిపదికపై చిన్న చిన్న నూలు మిల్లులను నెలకొల్పడాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరినారు కూడా.

కొన్ని రకాల నేతను చేనేతకు రిజర్వు చేయాలని తాము ఆందోళన చేస్తున్నట్లు ... మిల్లు ... కనీసం 60 వంతులకు పరిమితం చేసుకుంటే ఇప్పుడు ఎదుర్కొంటున్న చేనేతవారికి పూర్తి సహాయం చేయడానికి గాను ఆంధ్రరాష్ట్రంలోనికి మిల్లు వస్త్రాల, ధోవతుల దిగుమతిని పూర్తిగా నిషేధించాలని కోరారు.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల మధ్య నెలకొల్పబడిన ... ఆయా రాష్ట్రాలలో వినియోగింపబడుతున్న నూలు కోటాను బట్టి సరిగా విభజింపబడలేదని తెలియజేశారు.

చేనేత అభివృద్ధిని రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని సెస్సు నిధిని అఖిల భారత చేనేత బోర్డు సలహాపై ఇండియా ప్రభుత్వం నిర్వహించాలని సూచించారు.

ఆర్థిక మాంద్యం వున్నప్పుడు చేనేత వస్త్రాల మార్కెటింగ్ చాలా కష్టంగా వుంటున్నది కనుక, కమోడిటీ (ఎగుమతుల) కార్పొరేషన్‌ల పద్ధతిలో రాష్ట్రాలలో లేదా కేంద్రంలో తగిన ఏర్పాట్లు చేసి, కనీసపు ధరలకు గ్యారంటీని ఇవ్వాలని కోరారు.

పశ్చిమ ఆసియాకు ఒక ఎమ్పోరియమ్ ... పంపించి అక్కడ మద్రాసు చేతిమగ్గాల అమ్మకానికి ఒక డిపో ఏర్పాటు చేయాలని సూచించారు.

చేనేత పరిశ్రమకు వసుపునే నిర్దేశ నిబంధనలకు వినియోగించే ఎత్తిపై విధించే దిగుమతి సుంకాన్ని ముదిరా ఇప్పించాలని, ఆ సొమ్మును రాష్ట్రాలకు ఇచ్చిన సహకార సంఘాలలోని చేనేత వారు వాడిన నూలుపై రిబేట్లు ఇవ్వడానికి వినియోగింప చేయాలని కోరారు కూడా.

పోలీసు రిజర్వు సిబ్బంది చేనేత నాయకులు శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ ... మూలకోట మల్లయ్య, ఆచార్య శ్రీ రంగ నాయకులు ... మంత్రిగారు రాగానే చేనేత కాంగ్రెసు నాయకులు శ్రీ ... తరఫున అధ్యక్షులకు పుష్పమాలలు సమర్పించారు. ... జిల్లా చేనేత కాంగ్రెసు తరఫున శ్రీ అక్కల కోటయ్యగారు మెమోరాండం సమర్పించారు. పంచాయతీబోర్డు తరఫున శ్రీ కొణంగి ... స్వాగతపత్రం సమర్పించారు.

సభకు చేనేత నాయకులు శ్రీ ... మంత్రిగారు సంకల్పించిన ... చేనేత పరిశ్రమకు ... చెప్పారు. తెలుగులో శ్రీ ప్రగడ కోటయ్యగారు తర్జుమా చేశారు.

"మీ మాతృభాష అయిన తెలుగులో మాటాడలేనందులకు చాలా విచారిస్తున్నాను. నాకు నాలుగు కాలాల నుంచి తెలుగు భాషతో సంబంధముంది ... తెలుసు. చేనేతవారి సమస్యలు ... పంచాయతీ బోర్డు తరఫున ... నాకు కొంత తెలుసు. ... చేనేతవారి దుస్థితి ... చాలా విషయమూ ... మార్గము ... మిల్లు బట్టలపైన సెస్సు విధించి చేనేత పరిశ్రమకు సహాయము చేయుటకు నిశ్చయించినాము ... సంఘములవారు ... కాదన్నారు. బట్టల నిరుద్యము ... కార్మికుల దుస్థితిని ... రూపాయలు వ్యయపరచ కేంద్రప్రభుత్వం నిశ్చయించినది. రాష్ట్ర ప్రభుత్వములకు ఈ డబ్బు కాక మరి కొంత ఇస్తాము ... ప్రయోజనములు పూర్తిగా ... సంవత్సరం ... చేనేత పరిశ్రమ అభివృద్ధి అనేక సమస్యలు ... చేనేతకు ... రాష్ట్ర ప్రభుత్వములకు ... ఈ సంవత్సరము ... కొంత పెరిగింది. ...

(మిగతా 6వ పేజీలో)

మంగళగిరిలో

మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు నేటి ఉదయం విజయవాడనుంచి ఇక్కడకు వచ్చారు. వారితో కేంద్ర వాణిజ్య సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్య, నెల్లూరుకి రామకృష్ణ, మస్తాన్ దర్శనంగార్లు, డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఎస్. సుబ్బయ్య, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ శ్రీనివాసరావుగారు.

విద్యలో వ్యాయామ ప్రాముఖ్యం

కర్నూలు సమావేశంలో గవర్నర్ ఉద్ఘాటన

కర్నూలు, ఫిబ్రవరి 7—"యువజనుల శారీరకాభివృద్ధి మానసిక, బుద్ధివికాసం కన్న అతి ముఖ్యం కాకపోయినా, వాటిలో ముఖ్యమైనది" అని గవర్నర్ త్రివేది నిన్న సాయంకాలం జరిగిన అంతర్ పూర్ రీజన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్సు అథ్లెటిక్ అసోసియేషన్ మూడవ ప్రాంతీయ ఆటపోటీల సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగంలో అన్నారు.

ఈ సమావేశం కోల్స్ మెమోరియల్ గ్రౌండ్సులో జరిగింది.

డిప్యూటీ చీఫ్ మినిస్టర్ శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తుది ఆటపోటీలను ప్రారంభించారు. ఆయన అటగాండ్ల నేషనల్ కేడెట్ కోర్ దళాల సైనిక వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, ఇది అనంతపురం ప్రాంతంలోని ఎలిమెంటరీ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు సంతోషపడవలసిన సమయమన్నారు. ఆటలు చదువులో అతి ముఖ్యమైనవి గనుక అటలలో శక్తిసామర్థ్యాలు అభివృద్ధిపరచుకోవాలని శ్రీ రెడ్డిగారు నూచించారు.

స్కూళ్ళ డివిజన్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎల్. బుల్లెయ్యగారు ప్రారంభంలో గవర్నర్ త్రివేదికి, ఇతర అతిథులకు స్వాగతం చెప్పారు. పోటీదారులలోని శక్తి సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఇతోధికంగా అవకాశాలు ఇవ్వాలని విద్యాధికారులు ఆలోచిస్తున్నారని ... గురువు ప్రాంతాలుగా ఏర్పాటు చేశారని తెలిపారు.

1951లో ఈ అథ్లెటిక్ అసోసియేషన్ నెలకొల్పబడింది. మొదటి సమావేశం కడపలో జరుపబడింది. ఆ ఎడవ సారి డి. ఎస్. రెడ్డి బంగారు పతకం కర్నూలు కోట్స్ మెమోరియల్ స్కూలు విద్యార్థి శ్రీ ఆర్. ... గారి సమావేశం ... ఈ సారి కూడా కర్నూలుజిల్లాకే ప్రాంతీయ ఛాంపియన్‌షిప్ లభించింది. డి. ఎస్. రెడ్డి బంగారు పతకం కాన్పు ... గాంధీ మెమోరియల్ హైస్కూలు విద్యార్థి మిస్టర్ ... మోహియిద్దీన్‌కు లభించాయి.

యువజన సమావేశాన్ని నూతనాంధ్ర రాష్ట్రం రాజధానిలో విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు ఈ నెల 6న తేదీన ప్రారంభించారు. యువజనులతో కూడా కర్నూలుజిల్లా విద్యార్థులకే డి. ఎస్. రెడ్డి బంగారు పతకాన్ని గెలిచారు.

గవర్నర్ హితవు

గవర్నర్ తన ప్రసంగంలో ఈ పుష్కరంలో ... సంతోషం ప్రకటిస్తూ, విద్యార్థులు గర్వపడాలని అభినందించి, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువ విజయాలు సాధించగలరని ఆశాభావం ప్రకటించారు. ... జిల్లా పోటీదారు ముందు ... కాలాన్ని ... ఇంకొక ... సాధించగలరని ఆశించారు ఆయన వ్యాయామ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ఇలా అన్నారు.

"విద్యలో వ్యాయామ ప్రాముఖ్యాన్ని వివరించ నక్కరలేదు. యువజనుల శారీరకాభివృద్ధి మానసిక, బుద్ధి వికాసం కన్న ముఖ్యం కాకపోయినా, వాటితో ముఖ్యమైనది. ఆంధ్రదేశంలో ... ఈ పద్ధతుల ... ఇస్తుంటే ... కొంత పెరిగింది ... అబలు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు.

(మిగతా 6వ పేజీలో)

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

10-2-54 సంచిక 64 పేజీలు వెల 4 అణాలు

ఇందులో

ఈ సంచిక నుంచి కొత్త శీర్షిక

"అణువునుంచి అంతరిక్షం వరకు" —శ్రీ "జీవన్"

ఈ వారం "బాలప్రభ" ప్రత్యేకత "బాటా" విషాద గాథ —మాస్టర్ విశ్వనాథ వెంకటరమణ

ఇవికాక, వాహనయోగం (హాస్య కథ) —శ్రీ జయంతి శ్రీరామమూర్తి

వార్ధక్యంలో విషాదం (కథ) —శ్రీ రామ్‌చంద్

పిల్లల పిచ్చి (నాటిక) —శ్రీ వ. గోపీచంద్

క్రికెట్ పోతే యేం?

—ఆర్థర్ మీకపకు శ్రీ పసల కృష్ణకుమార్ అనువాదం

ఊపిరిరాయడం. టేబుల్ క్లాత్ డిజైన్లు—(ప్రమదావనం)

"రాజే నా ప్రాణం"—సమీక్ష —"చిత్రప్రభ"

"చివరి పేజీ చిత్ర రచన"—ఇబిలేఖ —శ్రీమతి ఇందిరాదేవి

ఇంకా స్త్రీల రచనలు, చిత్రకళా ప్రదర్శనం చిత్రాలు, పెన్సిల్ క్రీడోత్సవ చిత్రావళి, కాలేజి విద్యార్థుల చిత్రాలు, బాలలకు వినోదకథలు, గేయాలు, రంగులచిత్రాలు, "..." మెరుపు కథ, తెలుపు-నలుపు సినిమాల, ఫోటో చిత్రాలు—ఎన్నో ఆకర్షణలు.



బజారో ఫంక్షా! బజారో స్వా!!
ఫోక్ ఫిబ్రవరి సంచిక వెలువడింది
విడిప్రతి 0-8-0 సం చందా 7-12-0
ఆంధ్రదేశంలో ఏజంట్లు లేనిచోట్ల ఏజెంట్లు కావాలి
వివరాలకు: 'ఫంక్షా' కార్యాలయం, 6 నంబరు రామచెట్టి వీధి, జి. టి. మద్రాసు

Iris Inks
రిసెర్చి కెమికల్ లేబొరేటరీస్, మద్రాసు-4 — బెంగుళూరు-3

E. S. L. C. 1954
E.S.L.C. LIFCO BOOKS
THE LIFCO TELUGU NOTES
(FULL NOTES & QS & ANS)
Price. Re 1-4: By Post Re. 1-14.
THE LIFCO ENGLISH NOTES
(FULL NOTES & QS & ANS)
Price: Re 1-4. By Post Re. 1-14
Branches of Venkatrama & Co or The Little Flower Co Madras-17 or M Damodaram & Co Appah Bldgs. 9 286 Esplanade G T Madras-1 or Higginbothams' Railway Bookstalls

లివరు వ్యాధికి గ్యారంటీ చికిత్స
లివరు వ్యాధియొక్క అన్ని దశలను చాల శాస్త్రీయంగా యిప్పటికి గల 20 సంవత్సరముల అనుభవముచేత గుర్తించి నివారణ చేయబడును. నాటికి సుమారు 60 కేసులు గ్యారంటీగా నయమగుచున్నవి. రోగిని స్వయముగా పరీక్షించి సలహాలు నివ్వబడును.
డాక్టరు ముసిపలె వెంకటేశ్వర్లు, H M B
కోదండరామ నిలయం, చీరాల, (గుంటూరు జిల్లా)

తెల్లబెల్లం (గర్) మందు
[illegible] చెడిపోయెదని రైతులారా చెడిపోకదు. [illegible] నీళ్ళు గాను చెడిపోయిన యెడల సరిచేయుటకు అమెరికా డాక్టర్ చే కనిపెట్టబడిన మందు తెప్పించినాము పరీక్షించవచ్చును
రత్న సోప్సు, హిందూపురం (ఆంధ్ర)

కుష్టు, తెల్లబొల్లి వ్యాధులకు నూతన చికిత్సా విధానం
లోపలికి, పైకి
30 రోజులు మందు వాడితే అది ఒక కోర్సు. బాగా ముదిరిన వ్యాధికి అవిధంగా కొన్ని కోర్సులు మందు వాడాలి. ఇండియాలో వివిధ ప్రాంతాలలో వున్నవారు
ఉచిత చికిత్స
పొందవచ్చును. కేవలం గుణ నిరూపణ కర్తవ్య బుద్ధితో ఈ సిద్ధౌషధం యివ్వబడును. రోగుల దైనందిన కృత్యాలకు ఎట్టి ఆటంకం వుండదు. వ్యాధి పూర్తి వివరాలు, రోగి పేరు, అడ్రసు యింగ్లీషులో వ్రాసి, కవరులో 15 రోజులలో మాకు పంపాలి. జాబులు రహస్యంగా వుంచబడును.
Paharpur Oushadhalaya,
An Institution for
The treatment of Leprosy & Leucoderma
Motijheel, Dumdum, Calcutta-28

ఇండియన్ పోస్టు అండ్ టెలిగ్రాఫు డిపార్టుమెంటు

మద్రాసు సర్కిల్,

పోస్టాఫీసు గుమాస్తాలు, ఆర్. ఎం. ఎస్. సార్టర్లు మున్నగువారి ఉద్యోగాల రిక్రూటుమెంటు గురించి, స్థానిక వార్తా పత్రికలలో సుమారు 1954 జనవరి 11, ఫిబ్రవరి 2 తేదీలలో ప్రచురింపబడిన నోటీసు చేసుకొనిన విషయములలో.

పై రిక్రూటుమెంటుకు, సడలింపబడిన 45 సం॥ల గరిష్ఠ వయోపరిమితి, 1950 లోపల ఇండియాకు ప్రవేశించిన నిర్వాసితుల అభ్యర్థులకుగూడ వర్తించును. ఈ తరగతుల అభ్యర్థులనుండి దరఖాస్తులు గూడ స్వీకరింపబడిన 28-2-54 తేదీలోగా ఆయా డివిజనల్ అధికారులచే నియమించబడును.

కె. వి. సేన్,
పోస్టు మాస్టర్ - జనరల్
మద్రాసు సర్కిల్

1954 ఫిబ్రవరి 8 సోమవారం
విజయ నామ సంవత్సర
మాఘ శుద్ధ పంచమి
పంచమి ప॥ 12.4 గంటలవరకు
రేవతి సా॥ 6.48 గంటలవరకు
వర్జ్యం ఉ॥ 7.45 నుంచి 9.13 గం॥ల

మాంట్రియల్, ఫిబ్రవరి 6—ఇండియా అర్ధ రచించిన 120 [illegible] విక్రయం [illegible] ప్రారంభం కాగలదని [illegible] ప్రకటించారు. [illegible] ముగిసిన గౌరవ మార్గ [illegible] నిర్ణయం చేశారు.

తిరుపతిలో యూనివర్సిటీ సంస్థాపనోద్దేశ్యం

ఆచార్య మామిడిపూడి రంగయ్యగారి విమర్శ

నెల్లూరు, ఫిబ్రవరి 1— నెల్లూరుజిల్లా డెమొక్రాటిక్ విద్యార్థుల సంఘ ప్రథమ సమావేశానికి ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు జనవరి 29వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం జరుపుతూ విద్యార్థులు రాజకీయాలతో, రాజకీయ పార్టీలతో సంబంధం పెట్టుకోరాదని సలహా యిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర డెమొక్రాటిక్ స్టూడెంట్సు యూనియన్ కార్యదర్శి శ్రీ వి. ఆర్. తూమాటిగారు మహాసభకు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జి. వి. యస్. గోవిందరావుగారు సభికులకు స్వాగతం చెప్పారు. జిల్లా యూనియన్ కార్యదర్శి శ్రీ వి. కృష్ణారావుగారు అధ్యక్షులను, ఉపన్యాసకులను పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు యూనియన్ పతాకము ఎగురవేశారు. తమ ప్రారంభోపన్యాసంలో ఆయన ఇలా చెప్పారు.

"దేశంలో యిలాంటి సంఘాలు అనేకం ఉన్నప్పటికీ వాటి విధానములు సక్రమమైనవి కావు. అందువల్లనే విద్యార్థుల దృష్టి యితర విషయాలపై కేంద్రీకరింపబడుతున్నది. విద్యార్జనపట్ల శ్రద్ధాసక్తులు సన్నగిల్లినవి.

"విద్యార్థులలో యిటీవల నూతన చైతన్యము గోచరమగుచున్నది. వారింతవరకు కేవలం పాఠశాల పాఠ్యగ్రంథాలు పరీక్షలతో కాలం వెళ్ళబుచ్చేవారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో గాంధీజీ పాఠశాలల బహిష్కరణ పిలుపునందుకొని అనేక విద్యార్థులు, కళాశాలలు వదలి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు.

"స్వాతంత్ర్యసిద్ధి పిమ్మట దేశంలో అనేక రాజకీయ పార్టీలు బయలుదేరినవి. పరిపాలన సక్రమంగా లోపరహితంగా జరుగుటలేదనే భావం ప్రజలలో వ్యాపించినది. ఎన్ని రాజకీయ పార్టీలు ఉద్భవించినవో అన్ని విద్యార్థి సంస్థలు కూడ బయలుదేరినవి. ఏదో ఒక రాజకీయ పార్టీతో ప్రమేయం పెట్టుకొని ఇన్ని విద్యార్థి సంఘాల స్థాపనకు ఉపక్రమించడం హర్షణీయం కాదు.

"ప్రజాస్వామ్యం అమలులో ఉన్న దేశాలలో అనేక పార్టీలు ఉండుట సహజమే. అధికారాన్ని హస్తగతం చేసుకొని, దాని నిలబెట్టుకోవడం వాటి ప్రథమ కర్తవ్యం. విద్యార్థులకు అలాంటి పరిణామాలతో నిమిత్తం లేదు. విద్యార్థి దశ దాటిన పిమ్మటవారు విభిన్న రాజకీయ సిద్ధాంతాలను క్షుణ్ణంగా గ్రహించి, ఏ సిద్ధాంతమైనా అంగీకరించి దానికై పాటుబడవచ్చు. కాని విద్యార్థిదశలో అట్టి ప్రభావమునకు లోబడితే విద్యార్థిగా తమ ధర్మము మరచి, విఫలమవుతారు."

"ముఖ్యంగా శాంతికాలంలో విద్యార్థులకు రాజకీయాలలో ప్రమేయం తగదు. దేశస్వాతంత్ర్యానికి భంగం వాటిల్లినపుడు, విప్లవం సంభవించినపుడు విద్యార్థులు కూడా ముందంజ వేయుట సహజమే.

"నేను భారతదేశంలో గల రాజకీయ పార్టీలలో కొన్నిటికి ప్రజాస్వామ్యంలో కించిత్తు విశ్వాసం కూడా లేదు. అట్టి పార్టీలతో సంబంధాలు కలిగియుండుట [illegible]. అలహాబాదు, బెనారస్ మొదలగు చోట్ల విద్యార్థులు క్రమశిక్షణా రహితంగా వ్యవహరించుట జరిగింది. కాబట్టి విద్యార్థులు రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా సంఘాలు నెలకొల్పి, వారి హక్కుల కొరకు పోరాటం సాగించడం క్షేమదాయకం.

"మన దేశంలో ఇటీవల హైస్కూళ్ళు కళాశాలల సంఖ్య పెరిగిందువల్ల విద్యావ్యాప్తి కూడా సక్రమమార్గాన జరుగుచున్నదని భావించుట పొరబాటు. ఈ నవీన విద్యాసంస్థలకు కావలసినన్ని హంగులు సమకూర్చబడుటలేదు. బోధనకూడా లోపరహితంగా జరుగుచున్నదని చెప్పడానికి వీలులేదు. నిజానికి మన విద్యావిధానమే లోపభూయిష్టమై వున్నది. వీటన్నిటి ఫలితంగా విద్యార్థుల ఆందోళన ప్రారంభమైనది.

ఇట్టి పరిస్థితులలో డెమొక్రాటిక్ స్టూడెంట్సు యూనియన్ వారు విద్యార్థులకు సహకరించి, సక్రమమార్గమున నడిపించుటకు పూనుకొనుట అభినందనీయమైన విషయము. వీరి ఈ ప్రయత్నములు జయప్రదం కాగలవని ఆశిస్తున్నాను."

తిరుపతి సభాధ్యక్షుల కోర్కెపై శ్రీ వెంకటరంగయ్యగారు తిరుపతిలో నెలకొల్పబడనున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయమును గూర్చి ఇలా అన్నారు:

"ఈ విషయంపై భిన్నాభిప్రాయము లున్నవి. ఏది ఎట్లున్నప్పటికీ [illegible] సర్కారులు, రాయలసీమ [illegible] ఆవేశాలు ప్రస్ఫుటంగా కానవస్తున్నప్పుడు ఈ విశ్వవిద్యాలయ స్థాపన [illegible] మరింత వృద్ధి కాగలదు.

"ద్రవ్య విషయంకూడా ఆలోచింపవలసి వున్నది. ఆంధ్ర ప్రభుత్వం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయనిధులపై ఆశలు పెట్టుకొని ఈ సంకల్పమును అమలు జరుపనున్నారు. విశ్వవిద్యాలయమునకు ఎంతో డబ్బు అవసరము [illegible] శ్రీ కోటేశ్వరరావుగారు [illegible] క్రొత్త విశ్వవిద్యాలయములో కేవలం కళలు మాత్రమే బోధింపబడుటకు ఏర్పాట్లు జరుగగలవని పేర్కొన్నారు. [illegible] విశ్వవిద్యాలయ స్వరూపమునకు [illegible] ఆర్థిక పరిస్థితులు బాగుపడేవరకు అంగా సుమారు పదేళ్ళ సంవత్సరాలపాటు విశ్వవిద్యాలయ సంస్థాపన ప్రశ్న వాయిదా వేయుట సముచితం. ఈలోగా రాయలసీమలోని కళాశాలలు ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధ సంస్థలుగా చేసి, స్కాలర్ షిప్పులకు కేటాయిస్తే [illegible] వినియోగించుట ఉత్తమము."

తిర్వాతి శ్రీ వి. ఆర్. తూమాటిగారు డెమొక్రాటిక్ స్టూడెంట్సు యూనియన్ ఆశయములు, ప్రణాళికలను గురించి చెప్పారు.

గత సంవత్సరం వేసవి కాలంలో ఈ యూనియన్ విద్యార్థులు 150 మంది గ్రామ్యవాటిక పాఠశాలల ప్రాంతాలలో పని చేయుటకు ఉద్యుక్తులై, పడినవారు అధికారుల ప్రోత్సాహం లభించకపోవడం కోల్పోయినున్నారు. అయినప్పటికీ నిరుత్సాహపడక ఈ విద్యార్థులు తాము చేయగలిగినది నిర్వహించారని చెప్పారు.

పిమ్మట డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డిగారు యూనియన్ కు అనుబంధంగా నెలకొల్పబడిన సాంఘిక సేవాసమితిని ప్రారంభోత్సవం జరిపారు. ప్రసిద్ధ నటులు శ్రీ కోటా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అడవి బాపిరాజు మెమోరియల్ ఆర్ట్సు గ్యాలరీకి ప్రారంభోత్సవం జరిపారు.

మహాసభలు జయప్రదంగా జరుగవలెనంటూ పలువురు ప్రముఖులు సందేశాలు పంపారు.

రెండవరోజు ఉదయం సర్వోదయ దినసందర్భమున విద్యార్థులు భగవద్గీత పారాయణం, స్మృతియజ్ఞం జరిపారు.

ప్రభుత్వోద్యోగుల వేషధారణ

స్వదేశీ వస్త్రాలకు ప్రాధాన్యమివ్వాలని హోంశాఖ సర్క్యులర్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 2—ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసేటప్పుడేమి, అధికార కార్యక్రమాలకు సంబంధించిన ఉత్సవాలు, విందులు మున్నగువాటిలో కేమి, ప్రభుత్వోద్యోగులు ధరించదగు దుస్తులను గురించి ఇండియా హోంశాఖా ఒక సూచన వెలువరిచేయిగా, ఒక సర్క్యులర్ పంపింది —

అధికారరీత్యా జరిగే ఉత్సవాలలో — వల్లని షేర్వాణీ, తెలుపు లేదా వివాదరంగుల చుడీదార్ పైజమాను ధరించాలి; లేదా మెడవరకు బొత్తాములుగల నల్లని పొట్టికోటును, తెలుపు లేదా వివాద రంగుగల బొజ్జను ధరించాలి.

వేసవికాలంలో షేర్వాణీ, కోటు కూడా తెల్లగా గాని, మీగడరంగు గాని వుండవచ్చు.

పూర్తిగా అధికార కార్యక్రమాలకు సంబంధించని ఉత్సవాలలోను, సాయంత్రం జరిగే లేటేటి విందులలోను ముదురురంగు లాంగ్ కోటు, నల్లని, లేదా తెలుపు బొజ్జను ధరించవచ్చు.

వేసవికాలంలో అయితే తెలుపు, లేదా మీగడరంగులో కోటును ధరించవచ్చు.

ఆఫీసులో పనిచేసేటప్పుడు ధరించే దుస్తులు:— మెడవరకు బొత్తాములు కల పొట్టికోటు, బొజ్జ. అయితే, యివి రెండూ ఒకే రంగులో వుండాలనే నిబంధన లేదు. వీటిలో ఏ ఒకటైనా తెలుపు రంగులో కాని, గోధుమరంగులో కాని వుండవచ్చు.

వేసవికాలంలో ఆఫీసులలో బుష్ షర్టులను ధరించవచ్చు.

ఈ దుస్తులన్నీ కూడా నూలువి కాని, సిల్కువి కాని, ఉన్నితో చేసినవి కాని కావచ్చు. కాని అన్ని స్వదేశీవి అయి వుండాలి. వడుకు నూలుతో చేసు గాలపై ఉండాలనే మరీ మంచిది.

అధికారపూర్వకమైన కార్యక్రమాలలోను, ఉత్సవాలలోను పాల్గొనే ఆఫీసర్లు వడుకనూలుతో చేసిన గాలపై నేయబడిన బట్టలనే ధరించాలని ప్రెసిడెంట్ కాంక్షిస్తున్నట్లు ఆఫీసర్లందరికీ తెలియజేయబడింది. ముఖ్యంగా ప్రెసిడెంట్ కూడా హాజరయ్యే ఉత్సవాలలో ఆఫీసర్లు ఈ నియమాన్ని పాటించాలని ఆయన అపేక్షిస్తున్నారు.

'విద్యావిధానంలో సంస్కరణ అవసరం'

31వ తేదీ ఉదయం పురమందిరంలో నవీనవిద్యావిధానంపై జరిగిన సభకు పలువురు కళాశాలాధ్యాపకులు ప్రసంగిస్తూ, ప్రస్తుతి విధానములో జాతీయ జీవితమునకు, సంప్రదాయాలకు అనుగుణంగా లేదని, అందువల్ల ఈ విధానములో మార్పులు కలుగవలెనని ఆశించుట సహజమని ఉద్ఘాటించారు.

విద్యార్థి కన్వెన్షన్ మూడవరోజున జరిగిన ఈ సభకు కావలి కళాశాల ప్రధానాచార్యులు శ్రీ యం. రామానుజరావు నాయుడుగారు అధ్యక్షత వహించారు.

ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు చర్చ ప్రారంభిస్తూ యిలా చెప్పారు:

"గత 20 సంవత్సరాలుగా దేశంలో ప్రస్తుతి విద్యావిధానము అన్ని దశలలోను అసంతృప్తికరంగా ఉన్నట్లు అభిప్రాయం ప్రబలియున్నది. ఈ అభిప్రాయమును పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వంవారు విశ్వవిద్యాలయ విద్యావిధానమును గూర్చి విచారణ జరుపుటకు రాధాకృష్ణన్ కమిటీ, సెకండరీ విద్యావిధానమును గూర్చి లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ నియమించారు. నూతన విద్యావిధానము రూపొందించుటలో పై రెండు కమిటీల అభిప్రాయాలు సిఫార్సులు మూలంగా ప్రాతిపదిక కావచ్చు.

"ఇతర రాష్ట్రాలలోకూడా ఈ విద్యావిధానమునుగూర్చి కొన్ని కమిటీలు విచారణ జరిపియున్నారు. ప్రస్తుతి విద్యావిధానం దేశీయ ప్రజల జీవితానికి, మన సంప్రదాయాలకు మార్పులకు సంబంధించినదిగాక పోవడమే దానిలోని గొప్పలోపం. ఈ విధానమును ఆనాటి ఆంగ్ల పరిపాలకులు తమ పరిపాలనకు అవసరమైన గుమాస్తాలను సృష్టించేందుకుగా అమలు జరిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాతకూడా ఆ విధానమును కొనసాగించుటవల్ల నిరుద్యోగ సమస్య విషమరూపం ధరించే పరిస్థితులు ఏర్పడినవి.

"మన రూపొందించబోవు నూతన విద్యావిధానమునకు క్రింది అంశములు ప్రాతిపదికగా ఉపకరించగలవు. మొదట విద్యార్థులకు సాంఘిక, నైతిక సౌందర్యములు ప్రబోధించే సాహిత్యము, శాస్త్రాలు, తిర్వాతి గాంధీజీ బేసిక్ విద్యావిధానం అనుసరించి విద్యాప్రణాళికలు. మూడవది ఆ విద్యావిధానము మన సంప్రదాయాలకు, [illegible] అనుగుణంగా రూపొందించబడవలెను. విద్యాభ్యాసము కేవలం ఉద్యోగాల కోసమను దురభిప్రాయము మన ప్రజలలో పోగొట్టాలి. ఏ వృత్తి అవలంబించినప్పటికీ, ఆ వృత్తిని గూర్చిన శాస్త్రజ్ఞానము ఆ సంపాదనలో అందుకోవడం నైపుణ్యాన్ని సంపాదించడం విద్యాద్వారా అభివృద్ధి సాధ్యమౌతుంది."

ఆంధ్ర ప్రభుత్వ అధికార, న్యాయశాఖల మంత్రి శ్రీ తిమ్మారెడ్డి [illegible] గారు మహాసభకు పంపిన ప్రత్యేక సందేశంలో యిలా పేర్కొన్నారు.

"ప్రాథమిక విద్యకు సంబంధించి వరకూ భారత ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. క్రొత్త విధానాలను గూర్చి విచారణ చేసి తగు సిఫార్సులు చేయవలసినదిగా ఆ కమిటీ వారిని ఆదేశించడం జరిగింది. [illegible] ఈ విధానం వ్యక్తిత్వం [illegible] క్రొత్త విధానం తల్లిదండ్రులకు, బిడ్డలకు మేలు చేస్తుంది."

శ్రీ ప్రగడ కోటయ్యగారికి ప్రధాని వద్దనుంచి జవాబు

నిడుదవోలు, ఫిబ్రవరి 1—ప్రభుత్వోద్యోగులు ధరించతగు వేషంగురించి కొన్ని సిఫార్సులు చేస్తూ ప్రధాని నెహ్రూయిటీవల పంపిన సర్క్యులర్ వల్ల ప్రజలు యిప్పుడు ధోవతులు, లాల్చీలు, తల పాగా మున్నగువాటి రూపంలో వినియోగిస్తున్న చేనేతవస్త్రాల వాడకం తగ్గిపోగలదని ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు ప్రధాని నెహ్రూకు వ్రాసిన జాబుకు సమాధానంగా ప్రధానికి పర్సనల్ అసిస్టెంట్ అయిన శ్రీ ఆర్. కె. గోవిల్ యిలా వ్రాశారు:—

"ప్రధాని నెహ్రూ సూచించిన వేషం ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసేటప్పుడు ధరించడానికి ఉద్దేశమైనది. అవి ధరించడానికైనా, మానడానికైనా వారికి స్వేచ్ఛవున్నది. వేషధారణ చాలావరకు శీతోష్ణ పరిస్థితులపై ఆధారపడివుంటుంది. ఇప్పటికే ఎక్కువ అతులలోవున్న యూరోపియన్ వేషానికి ప్రత్యామ్నాయంగా మాత్రమే యిది ఉద్దేశించబడింది. చేనేత పరిశ్రమపట్ల ప్రధానికి సానుభూతి వున్నది. దానిని అన్ని విధాల ప్రోత్సహించాలనే ఆయన కాంక్షిస్తున్నారు."

భద్రాచలం "ల్యాండ్ రోవర్" మద్రాసుకు తరలింపు

భద్రాచలం, ఫిబ్రవరి 3—గోదావరి వరదల పిమ్మట ప్రజలకు వైద్యసహాయం చేసే నిమిత్తం సాధిక గవర్నమెంట్ అసిస్టెంటు సర్జన్ కు అధీనంలో వుంచబడిన "ల్యాండ్ రోవర్"ను రాష్ట్రవిభజనానంతరం ఇటీవలనే మద్రాసుకు తరలింపబడినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రజానీకానికి సంతృప్తికరంగా ఉండగలదని ఆశిస్తున్నాను."

తిర్వాతి వెంకటగిరి రాజావారి కళాశాల ఆంగ్లభాషా శాఖ ప్రధానాచార్యులు శ్రీ [illegible] సుబ్రహ్మణ్యయ్యగారు ప్రసంగిస్తూ, కేటి [illegible] అంతర్జాతీయ [illegible] విద్యావిధానము [illegible] పేర్కొన్నారు. శ్రీ ఆర్. వి. సుబ్బారెడ్డిగారు (వి. ఆర్. కాలేజి సర్టిఫికెట్ అధ్యాపకులు) ప్రసంగిస్తూ నేటి విద్యావిధానములో మార్పు కోరడం సహజము, న్యాయమని పేర్కొన్నారు. విద్యాసంస్థలలో నైతిక విలువలు లేకపోవడం అసంపూర్ణము, సాంఘిక లోపించడం ఉపాధ్యాయులు, అధ్యాపకులు గాలివాలని విధానాలతో [illegible] ఇది నేటి విద్యావిధానం లోని గొప్ప లోపాలని చెప్పారు. ఈ [illegible] కళాశాలల ఫలితంతో విద్యార్థులకు [illegible] అని కూడా చెప్పారు.

శ్రీ జి. నల్లిభాయనరావుగారు బేసిక్ విద్యావిధానమును గూర్చి మాటాడారు. ఉపాధ్యక్షులుగు శ్రీ [illegible] గారు ప్రస్తుతి విద్యావిధానమును గూర్చి [illegible] విద్యాలయాలతో తాము ఏకీభవించలేమని చెప్పారు.

శ్రీ సి. వి. [illegible] రావు వందన సమర్పణతో సభ ముగిసింది.

పొగాకు పండించడంలో రైతుల సాధక బాధకాలు

—నాటు వేసిన నాటినుంచి, సరుకు అమ్ముకొనేవరకు

రచన
శ్రీ జి. నరహరి

పొగాకు పంట పండించటం అంటే ఒక పెద్ద జాతర. ఆగస్టునుంచి మొదలెట్టు కోవాలి. పొగవారు దిబ్బలకి మంచి పండిన మంచియెరువు గుళ్ళు యిసుకదిబ్బలు పొలంకు తీసుకుని బాగా దుక్కి దున్ని మళ్ళుచేసి విత్తనం వేస్తారు. ఈ దిబ్బలకు యెరువుకింద పొగయాకు, సూపరు, నీరు కలిపి వేసి రెండు నెలలపై చిలకు పోసుకుంటారు.

పొగ మొక్క వేసేటప్పుడు పెంపు గాదు అప్పటినుంచి చిద్దె నీరుపోసి దిబ్బపై మచ్చుగోతుం చేస్తారు. వానల మురుగుకు కుళ్ళిపోతుంది. దేనిమీద నిలువు వెడల్పు కాపలా కాయవలసిందే. తొలకరినుంచి దుక్కులు దున్ని ప్రతి యేకరాకు ఏడెనిమిది బళ్ళ పెంటపోగు యెంకాను సుమారు రెండుబస్తాల ఆయిలు కేకు, అమ్మోనియా [illegible] యెరువు తెచ్చి చేలో చల్లి [illegible] కొంతమంది పొగవారు దిబ్బలు పెట్టలేక అప్పటి ధరలలో బాపట్లలో, చీరాలలో, కావూరులలో నారుదిబ్బలు పెట్టినవారి దగ్గరనుంచి కొనుక్కుంటూ వారు. సాగుకు నారు కావలసి ఒకనికిరం లేదు. బాగా ముంచెత్తే వానలు కురిసి మొక్క వేసే సమయానికి చేలు పాగ కాదు. అయినా బాగా నాటు గిరాకీ అవుతుంది. అక్టోబర్ నెలలో [illegible] వానలు కురిసే లక్షణాలుంటే [illegible] మొక్కవేత ప్రారంభిస్తారు. అప్పుడు పొగవారికి చేతినిండా పని. ఎకరానికి నాలుగైదు కూలీలు అవసరం. సాధారణంగా ఎకరం చేయాలంటే మొక్క నాటే రోజున [illegible] వర్షం పడకపోతే మొక్క చనిపోతుంది. ఆ సమయంలో రైతులు దూరంనుంచి పొగవారు చేసుకొని యిక్కడి మనుష్యులు సిద్ధం చేసుకొని వచ్చిన వారు వచ్చిపడి చెడిపోకుండా నీరు పోయాలి. నాటుకు సరిపోయేంతమంది కూలీలను మాట్లాడుకుని నాగలి సరిపడ చేలో మొక్క వేయించుకోవాలి. మెట్ట ఊళ్ళలో తొలుదొలుత సంవత్సరం కుంట లేని గుంటలలో నీరులేక నీరుతో లెక్కించలేక మొక్క పడదు. నీరు తోలకానికి, పెట్టిన కూలీలను దున్ని తీయారుచేసి అమ్ముతోలిన నెలలు తెచ్చిన నారును సరిపుచ్చుకోవాలి. దానిలో లోటు యేర్పడినా మిగిలిన అన్నిటి మీదా పడవలసి వుంటుంది.

పంట తయ్యారీ

సుమారు పది యెకరాల వర్జీనియా పొగాకు పండించే రైతు ఒక బేరంగానో కాంట్రాక్టు మాట్లాడుకుంటారు. మూడు నెలలు మీద వ్యారింగు చేస్తే [illegible] ఆ దశలో [illegible] తాను వేసే కాలం బాలం పంపిణీ చేయాలి. అప్పుడు ఒక ప్రత్యేక విధానంగా నాటు మొంటూ పేర్చి వేసిన మొక్క బతికి ఉన్నదో లేదో చూసుకొని పడి చావులు తీసి వేసి రెండు మూడు పాట్లు తిరిగి నాటాలి. మొక్క సమంగా పడినప్పుడే వచ్చేరంగు పెంపకం, పడి చావులు యెక్కువ పడ్డ చేలో మధ్యం పొగ మొక్క వేసిన చేలో పది హేను యెరువై గోదావరిలో కలుపు తీయించాలి. సాధ్యమైనంతవరకు మొక్కలలో కలుపు చంపటానికి ప్రయత్నించాలి. వానలను బట్టి మొక్క ఎదలనుబట్టి చేలలో కొన్నిసార్లు కలుపు పెరుగుతుంది. పొగాకు వేస్తున్న చేలో పొగ మొక్క కోసేటప్పుడు యెరిగి వచ్చే మట్టి ఎదురుతుంది. మొక్క మొదట్లో కొన్ని ఎగుడుదిగుడు నేలలలో మొక్క పెంపు చెంది. చెమ్మ లేని గుంటలు గలిగి నేల [illegible] ఉంటుంది. ఎప్పటికప్పుడు చేలమీద పొలము వారే తిరిగి మళ్ళె తీసి కోటుకు పోతే తోట దెబ్బతింటుంది. మరిలేకుంటే, కొంత మంది మొక్కలు కోస్తారు. దేనికి దిగి ఎదుగుదల దుక్కులు దున్నుతారు. మరికొందరు చేసు కోవడం మొదలు తోట తోలు తాపు చెమ్మ యెక్కువైతే ఊరటు తోలుతారు. [illegible] చెలు యేపుగా పెరిగి సంచిలకు ఆపకుండా తోలితే అర్రిలో ఎల్లాగుంటుంది. [illegible] ఈ వేదవడపు మొక్కలు [illegible] కుంటూనే రైతు తెగులు [illegible] పని సమర్థవంతంగా [illegible] కార్మికులు ఏమైనా ఆఫీసులకు వెళ్ళిపోవాలి [illegible] ఒక్కొక్క రైతుకు ఈ పొగాకు తోటలు లాభసాటిగా సాగించలేని రైతు ఉద్యోగాలు [illegible] మిగిలి పెట్టడానికి పది పుట్టి పొగ కొట్టడానికి [illegible] సిద్ధపడతారు. ఈ ముదరకాలంలో దబ్బులేక పడే అవస్థ బాగా [illegible] పెట్టుబడి తింటుంది. కనుక ఎట్లాగో సొమ్ము కూడబెట్టుకుంటారు.

తోటలు గుంటపూలు పుట్టుకుంటే రైతులు [illegible] పొరబడి యెక్కిన [illegible] రైతులు [illegible] ఎండగా బాధించే చేలలో యిలాగ కొన్నట్లు ఆకు కింది ఆకు వేస్తాయి. గాలి తిరిగే విలువ కలిగించేవి తోటలు లొక్కి ఎక్కువగా [illegible] పొలం భారీ కొన్ని తోటలు [illegible] నియమించేదా [illegible] ఏ గ్రేడుకు ఎంత ఖర్చు [illegible] నాటినవి ప్రయోజనం లేదు. అట్లాంటి తోటలు సాధారణంగా ఎండు వర్జీనియా క్రింద తోలకానికి గుమ్మతావు.

క్యూరింగ్ సీజను

ఆకు విరుపు మొదలెట్టిన దగ్గరనుంచీ క్యూరింగ్ సీజను పైనపోయిందాకా ఊళ్ళలో పెద్ద తిరనాల కూలీలు సుమారు వారికి దగ్గరగా ఒక్కొక్కరు తాకట్టి ఆకు విరుపు, అల్లకం, గ్రంపను చేర్చటానికి ప్రతి బార్నుకు సుమారు మూడు మూడున్నర రెండుబళ్ళు పచ్చి పొగాకు ఎక్కిస్తారు. ఈ పొగాకుకూడా మొదట పైఆకులు తర్వాతే నోడులు తీసి పనుల బెట్టి పంపకుండా బర్నర్ లో ఒక్కొక్కసారి దూరంనుంచి తీసుకువస్తారు. ప్రాంతంలో కొందరు [illegible] ఆకు విరుపు సాగిస్తారు. కొన్ని ఆకులు పట్టుబడివారి చిన్న గ్రేడుకు తక్కువ ఖరీదు చేస్తారు. పెద్ద ఆకు దుండుకొని యింకోచోట ఆకులు పెంచుకోవటానికి ఉపయోగపడతాయి. ఈ పెద్ద గుత్తులు తీసి కట్టింపుచేసి ఆలకించేస్తారు. సింగిల్ బార్నను ఒకటికి సుమారు ఏడెనిమిది వందలు. అనుకూలంగానే ఏ పరిస్థితి అయినా పచ్చి ఆకునుండా గ్రేడు చేసి కొంచెం మిగులపండిన ఆకు కంద కట్టేలయినా, ముదురు రంగు ఆకుపై యెత్తులా అమర్చి, స్వారు ప్రాముఖ్యం తోలుకు తెచ్చిన ఆకు అలంకం పూర్తయేటప్పటికి అంద దీనికి పడుతుంది. అప్పుడు చల్లగాలి తోలే వేళ కూలీలు ఏ టొమేక్కొన్ని లెక్క పెట్టుకొని బార్నులలో ఆర్చి కర్రలు అమరుస్తారు. ఇంతలో మళ్ళీ బార్నులలో ఆకు దింపుకోటం తల్లి ఆ ఆకు సంపుకొని రాత్రి పిలిచి బెడతారు. [illegible] పూట ఏ వరకు గాలి పోయేది [illegible] పొయ్యి కింట్లో వారు బంపుకు తుమ్ము క్యూర్ అయిన పొగాకు కింపినట్లు గాలి కర్రలు తిప్పించి యుండేవారు.

బ్యారను ఖర్చులు

పొగాకు బార్నులలో బొగ్గు వేయటానికి రెండు బార్నులు ఉంటే యిద్దరు ఫైరుమెన్లు కావలసిందే. వీరికి నెలకు [illegible] రూపాయలు ఒక్కొక్కరి జీతం ఉండాలి. ఈయన పొగాకు క్యూరింగుకు నాణ్యత గాదు. ఎప్పుడు ఎంత వేడి పొగాకు వేగాలో, ఎన్ని డిగ్రీలలో ఎదపాలో, గాలిలోపలి తేమ తలుపు యెప్పుడు తీయాలో తెలిసిన అనుభవజ్ఞుడు ఆకు లక్షణాన్ని బట్టే క్యూరింగ్ చేస్తూ బార్నులో నలుమూలలా సమమైన వేడి ఎడపడం ఆయన ఉద్యోగం. పచ్చిపొగాకు రోజు రాత్రిలలో ఎక్కువ గాలి తోలకపోతే పొగాకు దెబ్బతింటుంది. బాగా క్యూరు అయిన పొగాకు తెల్లవారు కట్టలు కట్టడం పొగాకు చెక్కులకు పొరలు [illegible] అమ్ముకోగలగుతారు. ఎక్కువ అనుభవం గల ఆకుకొన్నవారు [illegible] అమ్మకాలు సాధారణంగా కొంతమంది కొనుగోలు [illegible] తాను పొగాకును గ్రేడ్ చేసే గాని మరో ఆకు కొంటుండి [illegible] బేరసారాల పద్ధతులు యెక్కువ చెక్కులు [illegible] సక్రమంగా గ్రేడింగ్ చేయించుకొని యెయ్యుల యిప్పుడిలో సాధారణంగా తొలి ఎదు లైనా అమ్ముకోటానికి ఎక్కువ ఇబ్బంది పడకుండా అమ్మగలగడం తోటి పెట్టుబడి తిరుగుతుంది. ఈ సమయంలో చిన్న రైతులకు [illegible] ఈ సమయంలో తొక్కుతుంటారు. ఈ అక్కడ [illegible] కొనుగోలుదారులు వచ్చి గ్రేడులను పెట్టి కొని ఎక్కువ ధరలకు [illegible] తీసుకుంటూ వుంటారు. ఆయా గ్రేడులను లాగా అక్కడక్కడ [illegible] మిగిలిన సరుకులు సమయానికి వచ్చి పరిస్థితి కొనుక్కుంటూ ఉండటం వుంటాయి. పంటలు చేతులు [illegible] చేయని రైతులు అమ్ముకొనేకాలం ఈ పంట బయటికి రావాలి.

సరుకు అమ్మకం

పరుకు మంచి దేవం ఉండాలి. బారా బండి శిక్షణ రైతు యాదు [illegible] తాను దాని తో పొగాకు [illegible] అప్పుడు కూలీలను పిలిచి [illegible] ఎ యమ్. టి. డి. వారి అవసరాలను అనుసరించేది సాధారణంగా [illegible] యెంచుకుని సుమారు [illegible] తూకే చెక్కులు ఎక్కువ తాను లోకల్ కంపెనీలకు అమ్ముతారు. సాధారణంగా [illegible] ఈ కొందరు చెక్కులు [illegible] అలంకం [illegible] బేనులో ఆకు యెక్కించటం [illegible] బటం చేయించుకుంటేనే ఆకు బాగుగా ప్రక్కకు పెట్టి గ్రేడింగ్ చేయించుకొని మెరుగైన ధరలో అమ్మితేనే సాగు ఖర్చు కొంత తగ్గి [illegible] కాని అమ్మకాలు సజావుగా రైతుకు గిట్టుబాటు ధరలు లభింపజేయడం ప్రభుత్వ బాధ్యత [illegible] తెలిసికొంటారు. కాని, ఆయా గ్రేడింగులు పడిగల సాధనాలు మాత్రం కల్పించడం లేదు.

కోడెలు పెంచిన బిడ్డ

తిరిగి మనిషిగా చేయడానికి శస్త్రచికిత్సలు అవసరమట

లక్నో, ఫిబ్రవరి 5—కోడెలు పెంచిన పిల్లవాడు "రామ్"ను ఇక్కడి బలరాంపూర్ ఆస్పత్రిలో కొంచెం తేరుకున్న పిమ్మట శస్త్రచికిత్సలు చేసి మళ్ళీ మనిషిగా చేయడానికి డాక్టర్లు నిశ్చయించారు.

"రామ్" ఇప్పటికి మనుష్యులవలె రెండు కాళ్ళమీద లేచి నిలబడి నడువలేడు. చేతులు కాళ్ళమీద వంగి జంతువులవలె నడుస్తున్నాడు.

ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. యన్. శర్మ సెంట్రల్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరికి ఇలా తెలియజేశారు:

"ఈ బాలునికి రెండేసి కొద్ది ఎముకలు పుట్టాయి. ఇవి అవసరమైతే శస్త్రచికిత్సలు చేయకుండానే తగ్గించుకుంటాయి గలవు.

"అప్పుడప్పుడు కొంత వారు మారేటప్పటికి అతను ఇప్పుడిప్పుడే కొంచెం అలవాటు పడుతున్నాడు. అతనిని అందుకని దానిని మనుష్యులలాగే [illegible] తాము చేతులతో కోటికి [illegible] పెరుగుతున్నాడు. అయితే అతను ఇంకా [illegible] మాటలేకపోతున్నాడు. మనుష్యులను మానని చిరాకుపడుతున్నాడు. అతను పరుగులు పెట్టి, నవ్వుతూ అతను తాపులు పడుతూ ఉన్నాడు. అయితే [illegible] కూడా."

"అతనికి మంచి [illegible] మాటలాడటం రాదు. 'పిల్లవాడు ఏమడిగినా' [illegible] కోపగించుకొని [illegible] పురుగాడు.

"[illegible] బాలుడు తోడేళ్ళ నివాసంగా [illegible] జిల్లాలలో [illegible] ప్రాంతంలో [illegible] తోడేళ్ళు [illegible] వంటి [illegible] పిల్లవాడు తోడేళ్ళ గుహలో వుంచి పెంచబడ్డాడు [illegible] ఎందుకు [illegible] బడినది మాత్రం తెలియడం లేదు."

బ్రిటిష్ శాస్త్రజ్ఞుని అభిప్రాయం

బొంబాయి ఫిబ్రవరి 6—ఈ సంవత్సరం లక్నో ఆస్పత్రిలో డాక్టర్లచే పరీక్షింపబడుతున్న వింత బాలుడు తోడేలుచేత పెంచబడినవాడే అని తాను విశ్వసిస్తున్నట్లు ప్రఖ్యాత బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు, జంతుశాస్త్రంలో విశిష్టుడు అయి ఎక్ ఫిలిప్ మాసన్ ఎక్ బాక్ పేర్కొన్నారు.

ఎవరైన ఆ బాలుని లక్నోలో చూసి [illegible] కూడా ఇక్కడికి వచ్చారు.

ఆ బాలుడు తిరిగి మనుష్యునివలె నడవగలడు కూడా.

గ్రామప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి

రోడ్ల కాంగ్రెస్ మహాసభ అధ్యక్షుని విజ్ఞప్తి

భువనేశ్వర్, ఫిబ్రవరి 6—ఇండియా రోడ్ల కాంగ్రెస్ 15వ వార్షిక సమావేశానికి మధ్యప్రదేశ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఆర్. కె. ఖట్టా అధ్యక్షత వహిస్తూ, గ్రామప్రాంతాలలోని రోడ్లను అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించారు.

ఇటీ ఆర్థిక ప్రణాళికలను అమలుపరచే ముందు గ్రామాలకు రోడ్లు నిర్మించవలసి అవసరమని, కేవలం ఇప్పుడున్న రోడ్లను అటు పక్కనా, యిటు పక్కనా అతి సమీపంలో వుండే కొన్ని గ్రామాలకైనా రోడ్లను నిర్మించడం అవసరమని ఆయన సూచించారు.

ఇక్కడ ఆ సమ్మేళనంలో విన్నించబడగల సామాన్యపు రోడ్లైనా నిర్మిస్తే, గ్రామాలకు పట్టణాలకు, మార్కెట్లకు అవసరంగా వెళ్ళడానికి వీలుంటుందని, యిందువల్ల అనేక ఆయనకి జీవితపు సౌకర్యాలు గ్రామీణులకు అందుబాటులోకి రాగలవని ఆయన అన్నారు.

ఆ మనవల్ల కొన్ని కొన్ని సులభమైన పరిశ్రమలు గ్రామప్రాంతాలలోకూడా నెలకొల్పడం సాధ్యమౌతుంది. అక్కడ కార్మికులు పట్టణాలలోకంటే తక్కువ ఖర్చుతో, ఎక్కువ ఆరోగ్యకరమైన జీవితం గడపగలరని [illegible] ప్రణాళికలకు [illegible] సంబంధించి వినియోగాలకు [illegible] మాటలను శ్రీ బ్యాలా చెప్పారు.

[illegible] ప్రాంతాలలోని రోడ్లను అభివృద్ధి పరచడం [illegible] ఎక్కువ డబ్బు [illegible] పరిమితం [illegible] ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కూడా ఆయన కోరారు.

[illegible] ఇక్కడ [illegible] ఇండియా [illegible] ప్రారంభోత్సవం జరిపారు.

కళింగం నుంచే పోవడంవల్ల కష్టం, ఆరికి ఎవరు ధనం, ముందేయి ఎంతరి తీరిపోయి. అరికి కార్మిక [illegible] అను వారి కాలం [illegible] వుండవచ్చునని ఎవి [illegible] కూడా.

శిశు సంక్షేమానికి సమన్విత కృషి

ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రబోధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3—ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ అఖిల భారత శిశు ఆరోగ్య మహాసభను ప్రారంభోత్సవం చేస్తూ, దేశంలోగల శిశువులను రక్షించుకోవడానికి సమగ్ర ప్రణాళిక [illegible] చేయాలి. కాగా ఆలోచించి ఒక పథకాన్ని రూపొందించుకొని ఆ ప్రకారం సమన్విత కృషి జరపాలని వక్కాణించారు. పిల్లలకు ఆరోగ్యదాయకమైన పరిసరాలు, [illegible] కల్పించడంతో పాటు, వికలాంగులైన శిశువులకు ఆసుపత్రులు నెలకొల్పడం [illegible] తర్వాత కొన్ని [illegible] ప్రెసిడెంట్ అన్నారు.

మహాసభ అధ్యక్షులు డాక్టర్ ఎ. వి. ఎస్. [illegible] శిశువుల ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని, పిల్లలకు వైద్య సౌకర్యాలు కల్పించాలని, [illegible] పరిమిత [illegible] కల్పించాలని అన్నారు.

[illegible] డాక్టర్లు [illegible] ప్రముఖులు [illegible] హాజరైనారు.

దేశంలోని [illegible] ప్రాంతాలనుంచి [illegible] మహాసభకు ప్రతినిధులు శిశు ఆరోగ్యానికి సంబంధించిన విషయాలపై గోష్ఠి [illegible] ఎనిమిదవ తేదీవరకు ఈ మహాసభ జరుగుతుంది.

[illegible] దేశంలో శిశు సంక్షేమ పద్ధతులను [illegible] ఆరోగ్య [illegible] ప్రారంభోత్సవం చేసింది.

కరనాలలో విద్యార్థుల కళాప్రదర్శనాలు

ఆంధ్ర సమస్యం [illegible] ప్రారంభోత్సవం

[illegible], ఫిబ్రవరి 6—[illegible] ఆంధ్ర [illegible] అధ్యక్షత్వం [illegible] శ్రీ [illegible] రెడ్డిగారు [illegible] ప్రదర్శనాలను [illegible] ప్రారంభించారు.

ఈ సందర్భంలో కర్నూలు మునిసిపల్ హైస్కూలులో ఏర్పాటు చేయబడినాయి.

అనంతపురం [illegible] విద్యార్థుల [illegible] ఆసోసియేషన్ వారి ప్రదర్శనాలు ఏర్పాటు చేయబడినాయి. [illegible] విద్యార్థులు [illegible] ప్రదర్శనాలలో పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్ శ్రీ యస్. [illegible] రెడ్డిగారికి స్వాగతం పలికారు.

విద్యాభివృద్ధికి ఎక్కువ ధనం కేటాయింపు

విద్యార్థి నాయకుని అభ్యర్థన

హైదరాబాదు, ఫిబ్రవరి 5—విద్యార్థి వృద్ధికి ఎక్కువగా కేటాయించాలని [illegible] విద్యార్థుల [illegible] మొదటి [illegible] సభలో ఒక [illegible] సమర్పించవలసినదని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. నర్సింగరావుగారు నేడిక్కడ ప్రకటించారు.

ఈ మొత్తం [illegible] విద్యార్థుల [illegible] ధనం [illegible] విద్యాసౌకర్యాల అభివృద్ధికి [illegible] ఎక్కువ ధనాన్ని కేటాయించాలని [illegible] శ్రీ రావుగారు తెలిపారు.

బాహుదా [illegible] ముక్కోణ

పంపకాల్లో [illegible]

[illegible], ఫిబ్రవరి 3—[illegible] ప్రజలకు [illegible] వైద్య [illegible] అనేక [illegible] సమస్యలు [illegible] పరిష్కరించాలని [illegible] ఆంధ్ర [illegible] నాయుడు [illegible] జరిగిన [illegible] చెప్పారు.

పాఠశాలల లక్షమందికి పైగా

పరుగు [illegible]

[illegible], ఫిబ్రవరి 6—[illegible] ప్రాంతాలనుంచి లక్షమంది [illegible] పుణ్య [illegible] స్నానం చేశారు.

అమెరికా విదేశ సహాయంలో కోత

నూరుకోట డాలర్లు

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 — ఈ ఏడాది విదేశ సహాయ కార్యక్రమంకోసం 350 కోట డాలరు మంజూరు చేయవలసిందని ఐసెన్‌హోవర్ ప్రభుత్వం కాంగ్రెసును కోరిందని మిస్టర్ స్టాస్సెన్ నేడు సెనెట్ విదేశాంగ సంబంధాల సంఘానికి తెలియజేశాడు.

వెనుకటి ఏడాదికోసం మంజూరు చేసిన సొమ్ము కంటె ఇది 100 కోట్ల డాలర్లు తక్కువ.

గొప్ప వేలం అమ్మకం

వరంగల్లులో, స్టేషన్ రోడ్డు మీద, వ్యాపార స్థలములలో వున్న ప్లాటులు, మున్సి. నెంబర్లు, 273, 274, 275 / 276 మరియు 277 నంబరు గలవి 12-2-54 తేదీ శుక్రవారం ఉ 10 గం. లకు వేలంలో అమ్మబడును. వరంగల్లు ఎంతో ధనం వ్యాపారం చేసే పట్టణమున సంపాదించు వివరములకు: మినర్వా లాండ్ & ప్రాపర్టీ ఏజన్సీస్, ఆటా బజారు, మహబూబ్ ఆక్సెస్ కాలేజీ, పత్తర్ ఘట్టి, హైదరాబాద్.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

రు 250/- మరియు రు 150/- జీతాలుగల విమానయాన డిప్లొమా గల డెవలప్‌మెంటు ఆఫీసర్లు కావలెను. యోగ్యతా పత్రాలతో దరఖాస్తులు పంపండి

Indian Dominion Airways Ltd.,
6/3 Madan Street, Calcutta 13

అమ్మకము

సుమారు 10 000 ఘ॥ అ॥ టేకు కలప అన్నిసైజులలోను బొబ్బిలి రైల్వేస్టేషను ఎదురుగుండా నిల్వ ఉంచబడి అమ్మకమునకు సిద్ధముగా ఉన్నది వివరములకు నెం. 7/485 ఎ, పామ్ గ్రోవ్, మహారాణిపేట పోస్టు; విశాఖపట్నం అడ్రసుకు వ్రాయుడు

వేలం అమ్మకం

చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, ముంగిళ్ళపూడి గ్రామంలో శేటు డాక్టర్ భాష్యం అయ్యంగారి చెందిన 1/30 వంతు వాటా పంట, పుంజ భూములు మద్రాసు అఫిషియల్ ట్రస్టీ ఇన్సాల్వెన్సీ (కండ రాళ్ళ అండ్ కో. రిసీవరు మెంటు ఆక్టు సెక్షను ప్రకారం. 1 వారిచే తిరుచానూరు గ్రామ చావడివద్ద 14-2-54 తేదీ ఉ. 10 గం. లకు వేలంలో అమ్మబడును.

టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు

1. విశాఖపట్టణం హైవేసు డివిజను ఎంజనీరువారి ఆఫీసులో 1954-55 సంవత్సరము జరగవలసిన కవర్న మెంటు రోడ్డుమరమ్మత్తు మెయింటెనెన్సు పనుల కు 24-2-1954 తేదీ మధ్యాహ్నము 2 గం వరకు సీలు చేసిన టెండర్లు తీసుకోబడును. ఆ రోజున 3.15 గం నుండి ఆ టెండర్లు విప్పబడును

2. పూర్తి టెండరు వివరములు, టెండరు ఫారములు వగైరాలు ఖరీదుకు సెటు 1 కి రూ. 5.0.0 మరియు 0.1.3 సేల్సుటాక్సు చొప్పున 1-2-54 మొదలు 23-2-54 తేదీ వరకు అఫీసు పనిచేయు దినములలో పైఅఫీసు మేనేజరుగారి వలన అమ్మబడును. ఈ సొమ్ము ఏ కారణము చేతను తిరిగి వాపసు ఇవ్వబడదు మరియొకరికి ట్రాన్స్‌ఫరు చేయబడదు. టెండరు ఫారములు ఏ పరిస్థితులలో నైనను 24-2-54 తేదీని అమ్మబడవు. ఆర్. ప్రభల,

డివిజను ఇంజనీరు, హైవేసు

విశాఖపట్టణం, 6-1-1954

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, అఫిషియల్ రిసీవరు వారి కోర్టులో

ఈ దిగువ కనపర్చిన యిన్సాల్వెంటుల రావలసిన బాకీలు 18-2-54 తేది ఉదయం 11 గంటలకు సదరు అఫిషియల్ రిసీవరు వారి కోర్టులో వేలం వేయబడును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును

1. I P నెం. I P 30/53 O R File/ I P 24/53 E. S C File ఇన్సాల్వెంట్లు పేర్లు: 1 శ్రీ పోసింశెట్టి సత్తెయ్య 2 ఊ సూర్యారావు 3 శ్రీ అంబటి రామమూర్తి 4 ఊ సుబ్బారావు 5 శ్రీ మోకా వెంకట్రావు పాతీను గ్రామం, తూర్పు విప్పర్రు, తణుకు తాలూకా- రావలసిన బాకీల మొత్తం రు. 26,49-11-6

2. I P 20/53 E S C. 1 శ్రీ అంబటి సత్యనారాయణ 2 యీ శేషారావు 3 శ్రీ వలవల నరసన్న, 4 పెన్మెత్స పెద్ద నారాయణ, పాతీను గ్రామం, తూర్పు విప్పర్రు, తణుకు తాలూకా- రావలసిన బాకీల మొత్తం రు 26,954-15-10

3. I P 13/53 D. C- శ్రీ బుర్రా వెంకటరత్నం, సాకిను గ్రామం పెరవలి. రావలసిన బాకీల మొత్తం రు 13 349-0-0

4. I P 16/53— శ్రీ వస్తవాడి వెంకట్రావు, సాకిను గ్రామం, తూర్పు విప్పర్రు, రావలసిన బాకీమొత్తం రు 1,434-11-0

పాకల రామారావు,
అఫిషియల్ రిసీవరు,
పశ్చిమ గోదావరిజిల్లా, అఫిషియల్ రిసీవరు వారి ఆఫీసు, ఏలూరు. 4-2-1954

రష్యా భద్రతకు హామీలు

ఆంగ్లో-సోవియెట్ మైత్రి సంధి కాలం పరిమితి పెంపుకు ఈడెన్ సంసిద్ధత

బెర్లిన్, ఫిబ్రవరి 6— సోవియెట్ యూనియన్ భద్రతకు నిజంగా దోహదకారి కాగలదని ముష్యూర్ మొలటాఫ్ అభిప్రాయపడేపక్షంలో ప్రస్తుతం అమలులో గల ఆంగ్లో-సోవియెట్ మైత్రి ఒడంబడిక గడువును ఇంకా పొడిగించడానికి బ్రిటన్ సిద్ధపడగలదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఆంథోని ఈడెన్ నేడు అన్నాడు.

బ్రిటన్ రష్యాలమధ్య 1942 మే నెలలో ఒక ఒడంబడిక జరిగింది దీని కాలపరిమితి 20 సంవత్సరాలు.

తన భద్రతను గురించి సోవియెట్ యూనియన్ పడుతున్న ఆందోళనను తగ్గించడానికి యింకా యితర మార్గాలు ఏవైనా వుంటే వాటినికూడా శ్రద్ధగా పరిశీలించగలమని మిస్టర్ ఈడెన్ అన్నాడు.

మొత్తం జర్మనీలో నిర్బంధంగా, విస్పష్టంగా ఎన్నికలు జరిపించడం విషయమై పాశ్చాత్యరాజ్యాలు చేసిన ప్రతిపాదనకు సమ్మతించవలసిందని ఆయన సోవియెట్ విదేశాంగమంత్రికి నేటి సమావేశంలో విజ్ఞాపన చేశాడు.

జర్మనీ తిరిగి ఆక్రమణకు ప్రతీకారం చెయ్యడానికి గాని, జర్మనీలో తిరిగి సైనికతత్వం విజృంభించడానికి గాని పాశ్చాత్యరాజ్యాలు తలపెట్టిన రక్షణ చర్యలు దారితీయవని తాను దృఢవిశ్వాసంతో యీడు పాశ్చాత్యరాజ్యాల తరపున చెబుతున్నానన్నాడు.

మిస్టర్ ఈడెన్ ఇంకా ఇలా అన్నాడు:- "మా రక్షణ చర్యలను ఎన్నటికీ దురాక్రమణ చర్యలుగా రూపొందనీయం జర్మన్ ప్రజలు ప్రజాస్వామిక ప్రియులనే నమ్మకం తనకు కలదని ముష్యూర్ మొలటాఫ్ అన్నాడు తన అభిప్రాయాన్ని వారు ఓటుద్వారా తెలియజేయడానికి మనం అంగీకరించలేమా? ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితి తగ్గి, శాంతి పరిష్కారం జరగడానికి వీలుగా తమకు ఇష్టమైన ప్రభుత్వాన్ని వారు ఎన్నుకోవడానికి అంగీకరించాలమా? తూర్పు పశ్చిమ జర్మనీల ప్రజలు ఏకమై తమకు కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో సహాయపడవలెనా? యూరోప్ భద్రతకు భంగం వాటిల్లకుండా జర్మనీకి స్వాతంత్ర్యమివ్వడమే మన సమస్యల ఆంతర్యం. మైత్రి రాజ్యసమితిలో జర్మనీకి సభ్యత్వమివ్వబడాలనే మేము ప్రతిపాదిస్తున్నాము."

మిస్టర్ ఈడెన్ కు ముందు ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ బిడా ప్రసంగిస్తూ ఈడెన్ ప్రణాళికకు ఒక సవరణను ప్రతిపాదించింది. జర్మనీలో ఎన్నికలను పర్యవేక్షించే ఉపసంఘంలో ఒక తూర్పు జర్మని సభ్యుడు, ఒక పశ్చిమ జర్మని సభ్యుడు మరో తటస్థరాజ్య మధ్యవర్తి వుండాలన్నాడు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం నాలుగు అగ్రరాజ్యాలకు జర్మనీ యివ్వవలసిన బాకీని కొట్టివేసి వన్ని పరిహారాన్ని తూర్పు, పశ్చిమ జర్మనీల బడ్జెట్ లలో నూరింట అయిదు వంతులకు తగ్గించి వేయవచ్చునని ముష్యూర్ మొలటాఫ్ సూచించాడు.

జర్మనీలో ఎన్నికలకు ముష్యూర్ మొలటాఫ్ చేసిన ప్రతిపాదన పాశ్చాత్య రాజ్యాలకు సమ్మతం కాదని అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ అన్నాడు.

మిస్టర్ ఈడెన్ ప్రణాళికకు అనుగుణంగానే తన ప్రతిపాదనలను చెయ్యవలసినదని ముష్యూర్ మొలటాఫ్ కు ఆయన విజ్ఞాపన చేశాడు కూడా.

ఆస్ట్రియా శాంతి ఒడంబడికపై సోమవారంనాటి రహస్య సమావేశానికి పిమ్మట నే తేదీని నిర్ణయించడానికి నలుగురు విదేశాంగ మంత్రులు అంగీకరించారు.

పరిష్కారానికి మాస్కో పథకం?

('ఆంధ్రపత్రిక' విలేకరి)

బెర్లిన్, ఫిబ్రవరి 6— పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు ముగ్గురు గాని, మొలటాఫ్ గాని తమ పట్టుదలను సడలించుకోనిపక్షంలో బెర్లిన్ సమావేశం ముగిసేటట్లుగానే భావించవచ్చు ఎన్నికలు లేకుండా మొత్తం జర్మనీకి తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకు ముష్యూర్ మొలటాఫ్ చేసిన ప్రతిపాదనను పాశ్చాత్య రాజ్యాలు తిరస్కరించింది తన పథకాన్నే మొలటాఫ్ పునరుద్ఘాటించడం చేసిన పిదప నిన్నటి సమావేశం నిరాశగానే ముగిసింది.

తన పథకాన్ని వ్యతిరేకించి పాశ్చాత్య రాజ్యాల విదేశ మంత్రులు పూర్తిగా తిరస్కరిస్తారని మొలటాఫ్ భావించలేదు బ్రిటిష్ పథకాన్ని మొలటాఫ్ తిరస్కరించడంతో రష్యా సమాధానపూర్వక వైఖరిపై పాశ్చాత్య రాజ్యాలు పెట్టుకొన్న ఆశలన్నీ పటాపంచలైనాయి.

రష్యా భద్రతకు తగు హామీలివ్వడానికి పాశ్చాత్య రాజ్యాలు సిద్ధపడితే జర్మనీలో నిర్బంధంగా ఎన్నికలు ద్వారా తూర్పుజర్మనీపైతన అధికారాన్ని వదులుకోవడానికి రష్యా అంగీకరించవచ్చు అయితే దీనికి, చైనాకు సమితిలో సభ్యత్వం యివ్వడానికి పాశ్చాత్య రాజ్యాలు దోహదం చెయ్యవలసి యుంటుంది కూడా పాశ్చాత్య రాజ్యాలు అంగీకరించవచ్చు కూడా.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం

అమెరికా పత్రికల విమర్శ

న్యూయార్క్, ఫిబ్రవరి 5— "క్రిస్టియన్ సైన్స్ మానిటర్" పత్రిక నేడు సంపాదకీయంలో అమెరికా పాకిస్తాన్‌కు ఇవ్వదలచిన ఆయుధ సహాయాన్ని ఇంకొకసారి పై వాటితో పాటు ఫిలిప్పీన్స్ విషయంలో వెనుకటికొమింటాంగ్‌కు చేసిన ఆయుధ సహాయంతో పోల్చి, అనిపూలో రాజకీయంగా నిర్మాణాత్మక విధానాలతోపాటు జరగని ఆయుధ సహాయం దుర్వినియోగం చేయడం కన్నా వ్యర్థమని పేర్కొని గుర్తించాలని హెచ్చరించింది.

ఆసియాలో కమ్యూనిజం ప్రతికూలోద్యమం ఆసియానుంచే బయలుదేరాలని పత్రిక హెచ్చరించింది. కమ్యూనిజం ప్రతికూలోద్యమం విషయంలో ఆసియా వారికి సలహా విధ్వంసంలో అమెరికా మితి మీరిన ప్రోత్సాహాన్ని చూపరాదని పత్రిక సలహా యిచ్చింది.

చాలసమర్థుడైన కమ్యూనిస్టు ప్రతికూలోద్యమ నాయకుడు రామన్ మాగ్సేసే ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ కూడా అమెరికా కీలుబొమ్మని అనిపించుకోకుండా చేయాలని పత్రిక సలహా యిచ్చింది.

ఇండియా-అమెరికా మైత్రి ఆవశ్యకత

ప్రధాని నెహ్రూతో కెనడా ప్రధాని సెయింట్ లారెంట్ చర్చించ గలడట

న్యూయార్క్, ఫిబ్రవరి 4— ప్రస్తుతం ఆసియా దేశాలలో పర్యటిస్తున్న కెనడా ప్రధాని సెయింట్ లారెంట్ న్యూఢిల్లీలో ఆగి ఇండియా ప్రధాని నెహ్రూతో సుదీర్ఘమైన చర్చలు జరపగలదని "క్రిస్టియన్ సైన్స్ మానిటర్" పత్రిక వ్రాసింది.

ఆసియా దేశాలకు బయలుదేరేయే ముందు ఇండియా సమస్యలను గురించి, ఆసియా సమస్యలను గురించి, స్వయంగా తెలుసుకోవాలనే కోరికను సెయింట్ లారెంట్ వెలిబుచ్చాడట.

ఆసియా ప్రజలపట్ల కెనడా మైత్రిని గురించి సెయింట్ లారెంట్ ప్రధాని నెహ్రూకు నచ్చచెప్పగలడని, అమెరికా వైఖరిని గురించి కూడా నచ్చచెప్పడానికి ప్రయత్నించగలడని ఈ పత్రిక వ్రాసింది

కెనడా ప్రధాని ఇండియా ప్రయాణానికి విశేష ప్రాధాన్యం ఉండగలదని భావించబడుతున్నది.

51 వ రోటరీజిల్లా గవర్నర్ చంద్రకాంత పరేఖ్ కరాచీలో శుక్రవారం నాడు జరిగిన రోటరీ సమావేశంలో ఉపన్యసిస్తూ ఇండియా పాకిస్తాన్ లలోని రోటేరియన్ లు సమావేశమై ఇంతవరకు తాము చేసిన కృషిని సమీక్షించుకొని రోటరీ లక్ష్యాలను ప్రచారం చేయడంలో ఎంతవరకు తాము కృతకృత్యులైనదీ నిర్ధారించుకోవాలని అన్నాడు

వాషింగ్టన్, ఫిబ్రవరి 5— విదేశాలకు సహాయం అందజేసే నిమిత్తం 350 కోట్ల డాలర్లను మంజూరు చేయవలసిందిగా ఈసారి జరిగే కాంగ్రెస్ సమావేశంలో ఐసెన్‌హోవర్ ప్రభుత్వం కోరగలదట.

కొరియాలో భారత సైన్యం స్వదేశ ప్రయాణసన్నాహం

జనరల్ తిమ్మయ్య ప్రభృతులకు సమితి సైన్యాధ్యక్షుల వీడ్కోలు

కాంతినగర్, ఫిబ్రవరి 6— కొరియాలో భారత రక్షకదళం, సైనికోద్యోగులు అక్కడి నుంచి తొలి నౌకపై స్వదేశానికి తరలి రావడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

లోగడ తమ ఉపయోగార్థం ఇచ్చిన లారీలను ఇతర వాహనాలను వీరు ఎవరివి వారికి అప్పగించి వేశారు.

భారత సైనికులు జలగోపాల్, జలదుర్గ, మహ్జూఫ్, అస్తారస్, ఎంప్రెస్ హాలోవ్ అనే అయిదు నౌకలపై ఇండియాకు తిరిగి వస్తున్నారు

ఈ నౌకలపై రాజపుటానా రైఫుల్స్ అయిదో పటాలం, 60 వ ఫీల్డ్ ఆంబ్యులెన్స్ దళం, ఇండియన్ రెడ్‌క్రాస్ దళం కొంతమంది సైనికోద్యోగులు మార్పిడి కమిషన్ ఉద్యోగులు వస్తున్నారు. ఈ ట్రూపుకు లెఫ్టినెంట్ కర్నల్ కలాన్ నాయకుడు.

సోమవారంనాడు ఉదయం రెండు శిబిరాలలో భారత సైనికులు విస్సెర్జ్కృతి మండలం నుంచి బయలుదేరుతున్నారు వారు పోల్ మీదుగా ఇంచాన్ రేవుకు చేరుకుని అక్కడినుంచి నౌకమీద ఇండియాకు బయలుదేరుతున్నారు

సమితి వీడ్కోలు

పాన్‌మున్‌జాన్, ఫిబ్రవరి 6— సమితి సర్వసేనాని జనరల్ జాన్‌హాల్, అమెరికా సైన్యం సేనాని జనరల్ మాక్స్వెల్ టేలర్, నేడు మార్పిడి కమిషన్ అధ్యక్షుడు జనరల్ తిమ్మయ్యకు, భారత రక్షకదళం సేనాని జనరల్ తోరాట్‌కు వీడ్కోలువిందు ఇచ్చారు.

అనంతరం జనరల్ హాల్ పోల్ నుంచి టోకియోకు వెళ్ళాడు.

ఆసియా వ్యవహారాలలో లంక బాధ్యత

తప్పక వకాదని ప్రధాని కొటెలవాలా ప్రకటన

కొలంబో, ఫిబ్రవరి 4— "దక్షిణ ఆసియా దేశాల ప్రధానుల సభకు నేను చేసిన ప్రయత్నం ఫలితాన్నిబట్టి దక్షిణ ఆసియా వ్యవహారాల నిర్వహణలో యితర దేశాలతోపాటు లంకకుకూడా తగుబాధ్యత కలదనే విశ్వాసం నాకు జనించింది" అని ప్రధాని సర్ జాన్ కొటెలవాలా లంక ఆరవ స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంగా సింహళ ప్రజల నుద్దేశించి రేడియోలో బ్రాడ్ కాస్ట్ చేసిన ప్రకటనలో పేర్కొన్నాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"మానవజాతికి సంబంధించిన వ్యవహారాలలో ఆసియా రాజ్యాలు ఈనాడు విపులమైన బాధ్యతను నిర్వహిస్తున్నవి ఆగ్నేయ ఆసియా ప్రధానుల సమావేశానికి ప్రతిపాదించడం ద్వారా మన ప్రాంతాలలోని ప్రజలలో నూతన చైతన్యోత్సాహాలను కలిగించడానికే నేను యత్నిస్తున్నాను. ఈ సమావేశానికై నేను చేసిన ప్రయత్నం ఫలించిన విధానం, ఇటీవల ఇండియాలో ప్రధానితో జరిపిన చర్చలు ఆసియా వ్యవహారాల నిర్వహణలో లంకకుకూడా అనల్పమైన బాధ్యత కలదనే విశ్వాసాన్ని నాకు కలిగించినవి. లంకలోని 80 లక్షల మంది ప్రజలు సమైక్యంగా, కష్టపడి మితవ్యయం పాటిస్తూ కృషిచేసే పక్షంలో మన భావి ఉజ్జ్వలమై వుండగలదని చెప్పడానికి సందేహం లేదు"

ఏప్రిల్ 28 న ప్రధానుల సభ

కొలంబో, ఫిబ్రవరి 3— లంక ప్రధాని సర్ జాన్ కొటెలవాలా ఆగ్నేయ ఆసియా దేశాల ప్రధానుల సభకు సూచించిన స్థలాన్ని, తేదిని అయిదు రాజ్యాలు ఆమోదించినవని నేడు అధికార పూర్వకంగా తెలుస్తున్నది

సమావేశం కొలంబోలో ఏప్రిల్ 28 వ తేదిని— సరిగా ఎలిజబెత్ రాణి పందర్శన ముగిసిన వారం రోజులకు ప్రారంభమౌతుంది.

న్యూయార్క్‌లో కాఫీధరలు విపరీతంగా పెరిగిపోవడంచేత తేయాకు వినియోగం పెరిగి ప్రజలలో మోజు పెరిగిందని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు.

దూరప్రాచ్యదేశాలలో కమ్యూనిజం వ్యతిరేక కూటం స్థాపనకు కృషి

—అమెరికాలో జపాన్ రాయబారి సూచన

క్లీవ్‌లాండ్ (ఓహియో), ఫిబ్రవరి 5— దూరప్రాచ్యంలో ప్రజాస్వామిక దేశాలతో కమ్యూనిజానికి వ్యతిరేకంగా ఒక ఆర్థిక సైనిక కూటాన్ని స్థాపించడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వాషింగ్టన్ లో జపాన్ మంత్రి మిస్టర్ రికూజో టకేమూ నేడు సూచించాడు.

స్వతంత్రంగా ఉన్న ప్రాచ్య దేశాలకు జపాన్ తప్పక సహాయం చేయగలదని ఆయన అన్నాడు.

ఈ దేశాలలో ఆర్థిక అభ్యుదయానికి కావలసిన భారీ యంత్రాలను దీర్ఘ కాలపు వాయిదాలమీద జపాన్ సరఫరా చేయగలదని, అవసరమైతే కొంతవరకు పెట్టుబడులు కూడా పెట్టగలదని ఆయన అన్నాడు

ఇందుకు కావలసిన పెట్టుబడిని సంపాదించడంలో పాశ్చాత్య ప్రజాస్వామిక రాజ్యాలు చాలా సహాయం చేయవచ్చునని, ఇందుకు ఒక సహకార ప్రణాళికను రూపొందించాలనికూడా ఆయన అన్నారు పరస్పర వాణిజ్యాభివృద్ధికి పరస్పర రక్షణకు, పరస్పర విజ్ఞానాభివృద్ధికి ఈ దేశాలు ఒడంబడికలు కుదుర్చుకోవాలని కూడా ఆయన అన్నాడు ఈ లక్ష్యసాధనకు ఇప్పటినుంచే కృషి జరగాలని ఆయన అన్నాడు.

రైతుల కమతాలు

ఆసామీలవారీగా వివరాల సేకరణకు ప్రయత్నం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— దేశంలో వ్యవసాయభూములు ఎవరెవ్వరికి ఎంతెంత భూమి వున్నదో తెలుసుకోవడానికి అవసరమైన వివరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఇండియా వ్యవసాయ శాఖవారు కోరినారని తెలుస్తున్నది.

ఈ లెక్కలను ఒక్కొక్క రైతుకు ఎంత భూమి వున్నది అన్న పద్ధతిలో తయారుచేస్తారు గ్రామకరణం అధికారంలో వున్న గ్రామంలో, తనకు కొన్ని గ్రామాలలో ఎంతెంత భూమి వున్నది ఆరా తీస్తారు ఎంతెంతభూమిఅన్నప్పుడు స్వంతంగాఎంత వున్నదీ, ఎంత భూమిపై జిరాయితీ హక్కును కలిగివున్నదీ కలిపి నిర్ణయిస్తారు శాశ్వతంగా, వంశపారంపర్యంగా అనుభవపు హక్కు వున్న భూములను జిరాయితీ హక్కుగల భూములుగా పరిగణిస్తారు. దీనిప్రకారం 'ఏ'కి చెందిన ఆస్తి 'బి' జిరాయితీ హక్కులో వున్నప్పుడు అది 'బి'కి చెందిన ఆస్తిగానే లెక్కలలో చేస్తారు ఇక స్వంత కమతం అన్నదానిలో స్వంత ఆస్తి, సంవత్సరం లేదా అంతకుమించి కౌలు కిచ్చుకున్న భూములు కూడా చేరివుంటవి.

ఈ లెక్కలన్నీ 1952-53 సంవత్సరానికి చెందినవిగా వుండాలి.

ఈ విధంగా లెక్కలు సేకరించడానికి గాను జనాభా లెక్కల తయ్యారీకి దేశాన్ని డివిజన్ లుగా విభజించినట్లుగానే విభజిస్తారు. ప్రతి డివిజను ఆయా రాష్ట్రాల సరిహద్దులకు సంబంధించిందిగా వుంటుంది.

ఈ విధంగా ప్రతి డివిజన్‌కు దాని వైస్థితిక పరిస్థితులు, భూస్వామ్య పద్ధతులను వివరిస్తూ ఉపోద్ఘాతంగా మెమొరాండాలు ముందు తయారుచేయాలి, ఆ తరువాత భూముల ఫలసాయం, లాండ్ రివెన్యూ, కౌలురేట్లుమొదలైన రకరకాల భూముల మధ్య తేడా చూపడానికి "స్కేలు"ను తయారుచేయాలని కూడా సూచించారట.

ఈ విధంగా ప్రమాణంగా పరిగణించదగిన ఎకరాలో వచ్చే మొత్తం ఆదాయం నిఖరాదాయం తెలుసుకోవడానికి కూడా పరిశీలనలు జరపించాలని కోరినారట.

గ్రామాల రికార్డులు, భూముల సర్వే వగైరాలనుగురించి కూడా పూర్తి వివరాలను కేంద్ర వ్యవసాయ శాఖవారు కోరినట్టు చెప్పబడుతున్నది.

లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధులు

నెహ్రూతో చర్చలకై ప్రయాణం

కొలంబో, ఫిబ్రవరి 6— లంక భారతీయుల పౌరసత్వ సమస్యా పరిష్కారానికై ఢిల్లీలో జరిగిన నెహ్రూ-కొటెలవాలా ఒడంబడికలోని కొన్ని విషయాల స్పష్టీకరణను కోరుతున్న లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధివర్గం శ్రీ ఎస్. తొండమన్ నాయకత్వంలో నేటి ఉదయం విమానంలో తిరుచినాపల్లికి బయలుదేరింది.

తిరుచినాపల్లినుంచి రైలులో వీరు తిరువేందరం వెళ్ళి ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొంటారు.

తుది క్షణంలో కస్టమ్స్ అధికారులు కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి మిస్టర్ సోమసుందరం ఆదాయపు పన్ను చెల్లించలేదనే ఆరోపణపై నిలిపివేశారు తాను ఏమీ చెల్లించవలసినదిలేదని, రేపైనా బయలుదేరుతానని ఆయన అన్నాడు

విమానాశ్రయంలో చాలాసేపు వుండగా తన్ను తుదిక్షణంలో నిలిపివేయటం పరవశం అక్రమమని ఆయన అన్నాడు ఈ సందర్భంలో విలంబనకు కినిసి ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం కెప్టెన్, కాంగ్రెస్ ప్రతినిధులతో విమానాన్ని బయలుదేరదీయడానికి నిరాకరించగా, తాను బయలుదేరుతున్నపని. కలిగిన అభ్యంతరాలను కాంగ్రెస్ ప్రతినిధులు వివరించి క్షమాపణ కోరుటమీదట కెప్టెన్ విమానాన్ని బయలుదేరదీశాడు

తొండమన్ విశ్వాసం

కాంగ్రెస్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎస్. తొండమన్ విమానాశ్రయంవద్ద ఒక ప్రకటన చేస్తూ లంకను నివాసంగా చేసుకొన్న భారతీయుల హక్కులకోసం కాంగ్రెస్ ఎప్పటికీ పోరగలదని, నెహ్రూ కొటెలవాలా ఒడంబడిక భారతీయుల సమస్యా పరిష్కారానికి ఎంతవరకు సహాయపడగలదో తెలుసుకొనగలగడానికే పండిట్ నెహ్రూ నుంచి కొన్ని విషయాలలో స్పష్టీకరణను కోరనున్నామని అన్నారు.

లంక జాతీయగీతం, జెండా

కొలంబో, ఫిబ్రవరి 6— ఇటుపైనలంకకు సంబంధించిన ప్రధాన కార్యక్రమాలన్నిటిలోను లంక జాతీయగీతాన్ని, లంక జెండాను మాత్రమే ఉపయోగించడానికి కొటెలవాలా ప్రభుత్వం నిర్ణయించింది

ఇంతవరకు లంక జాతీయగీతంతోపాటు బ్రిటిష్ జాతీయగీతం, లంక పతాకంతోపాటు బ్రిటిష్ పతాకంకూడా ఉపయోగించబడాలనే ప్రధాని సర్ జాన్ కొటెలవాలా నిర్ణయాన్ని లంక ప్రభుత్వ హోమ్ శాఖా మంత్రివర్గం అన్ని శాఖల అధికారులకు తెలియజేసింది.

పార్లమెంటులో స్థానాల హెచ్చింపు

లంక ప్రతినిధుల సభలో స్థానాల సంఖ్యను 95 నుంచి 135 కు హెచ్చించాలని నియోజకవర్గ నిర్మాణక సంఘం తాత్కాలికంగా ప్రతిపాదించింది ప్రస్తుత సంఖ్య నామినేటెడ్ చెయ్యబడిన ఆరుగురు సభ్యులు సహా 104 సభ్యుల సంఖ్య 110 మించరాదనే ప్రభుత్వం పార్లమెంటరీ పక్షం అభిప్రాయపడుతూవుంది

అభివృద్ధి ప్రణాళికలకు ఋణాలు

లంక అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు విదేశాలలో 60 కోట్ల రూపాయల

(మిగతా 3 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

ఋణం చెయ్యడానికి ప్రభుత్వానికి అధికారమిచ్చే శాసనాన్ని లంక ప్రతినిధుల సభ నిన్న ఆమోదించింది.

టీ తోటలకు వైర్‌లెస్ యంత్రాలు

కొలంబో, ఫిబ్రవరి 5— ఒక తోట నుంచి మరొక తోటకు వార్తలను పంపడానికి, అందుకొనడానికి, కార్మికుల ఆందోళన సందర్భాలలో పోలీసు సహాయం అందుకొనడానికి వీలుగా వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్లను ఏర్పాటు చేసుకోడానికి అనుమతించవలసిందిగా టీ తోటల యజమానులు ... ప్రభుత్వాన్ని కోరారు

పట్టు ఫ్యాక్టరీ స్థాపన

బొంబాయిలో పెక్కు మిల్లులు గల మిస్టర్ డి. ఎస్. ష్రాఫ్ నిన్న ప్రధాని సర్ జాన్ కొటెలవాలాను కలుసుకొని, లంకలో ఒక పెద్ద రేయన్ ఫ్యాక్టరీని స్థాపించడానికి గల అవకాశాలను గురించి చర్చించాడు.

చైనాకు సమితిలో సభ్యత్వం

ఆర్చిబాల్డ్ నై వివరణ

జెనీవా, ఫిబ్రవరి 4— సోవియెట్ యూనియన్ నుంచి చైనాను చీలదియ్యడానికి తొలి మెట్టుగా చైనాకు సమితిలో సభ్యత్వం ఇప్పించాలని బ్రిటిష్ హైకమిషనర్ లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్చిబాల్డ్ నై నేడిక్కడ పేర్కొన్నాడు

చైనీస్ రిపబ్లిక్‌ను కాదని చైనాకు సభ్యత్వమివ్వకపోవడం అవివేకమని ఆసియా ప్రజలు భావిస్తున్నారని కూడా ఆయన అన్నాడు

కొరియాలో సమితి చర్యలు దురాక్రమణ అని ఆసియా ప్రజలు అభిప్రాయపడ్డారని అందుచేతనే కొరియా యుద్ధంలో చైనా జోక్యాన్ని వారు సమర్థిస్తున్నారని అన్నాడు.

మొత్తంమీద ఆసియన్ ప్రజలు శాంతి కాముకులని యుద్ధాన్ని నివారించడానికి ఏ పని చేయడానికైనా సిద్ధపడతారని అన్నాడు.

కేమరూన్ల పరిపాలన

శ్రీ కృష్ణమీనన్ విమర్శ

న్యూయార్క్, ఫిబ్రవరి 6— మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వసంఘంలో పరాధీన ప్రాంతాలపై పాలకరాజ్యాల నివేదికను గురించిన చర్చలో ఇండియా, రష్యా ప్రతినిధులు బ్రిటిష్ ప్రభుత్వ విధానాలను విమర్శించారు

ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రసంగిస్తూ, కేమరూన్స్‌ను నైజీరియాతో కలపడం సంభవించనున్నందుకు నైజీరియా పార్లమెంటులో కేమరూన్స్ వాసులకు ప్రాతినిధ్యం కల్పించి వుండవలసేదని అన్నారు కేమరూన్స్‌లో నిరక్షరాస్యత నిర్మూలనకు గట్టి ప్రయత్నాలు చేయాలని కూడా ఆయన అన్నారు

చెన్నపురి

మద్రాసు, ఫిబ్రవరి 7— ట్రిప్లికేన్ నివాసి మహమ్మద్ గౌస్, అతని స్నేహితురాలు పి. మన్యమ్మ ఈ భవనాలకు ఎదురుగా మెరీనా బీచ్‌లో వుండగా వారిని కత్తితో బెదిరించి వారివద్దనున్న ఒక రిస్టువాచీని, ఉంగరాన్ని ఎవరో దోచుకున్నారు. ఈ సంగతి తెలియగానే ట్రిప్లికేన్ సబ్-ఇన్‌స్పెక్టర్ పోలీసు పక్కలతో [illegible] వచ్చారు. [illegible] పోలీసులు వెతుకుతున్నారు.

నిన్న రిప్పన్ భవనంలో భారత్ స్కౌట్స్, గైడ్స్ జిల్లా అసోసియేషన్ సమావేశం జరిగింది.

సిటీ యస్. జి. వోల సంఘంవారు "డెలివరర్స్" దినోత్సవం నిన్న జరిపారు.

శ్రీ యస్. కె. విశ్వేశ్వరరావుగారికి లండన్‌లో ఉన్నతోద్యోగం

గుంటూరు, ఫిబ్రవరి 2— సీనియర్ టొబాకో ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్. కె. విశ్వేశ్వరరావుగారు లండన్‌లోని ఇండియన్ హైకమిషనర్ కార్యాలయంలో వాణిజ్యశాఖ నిర్వాహకోద్యోగ పదవిని స్వీకరించే నిమిత్తం జనవరి 29 వ తేదీని ఓడలో లండన్ వెళ్ళారు

ఆయనకు టొబాకో గ్రేడింగ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది వీడ్కోలు యిచ్చారు. ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ మిస్టర్ పి. యల్. టాండన్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. యస్. రావుగారు ముచ్చటించారు. శ్రీ విశ్వేశ్వరరావుగారు ఉచితరీతిని సమాధానమిచ్చారు శ్రీ హెచ్ కృష్ణమూర్తిగారు వందన సమర్పణ చేశారు

జ్ఞాపకమున్నదా?

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డు నెం. 2 కు మీ ఎంట్రీలు పంపారా?

ఆఖరు ముగింపు తేదీ

11-2-54 గురువారం

పుండుపడి సలుపుతున్న పాదానికి జామ్-బక్‌తో బాధోపశమనం కలిగించండి.

Zam-Buk

[illegible]



జంతువుల కొవ్వు చేరలేదని హామీ కలది.

జామ్-బక్ మీ దగ్గర ఉంటే ఎప్పటికీ మేలే.

మందుల వ్యాపారులందరివద్ద లభిస్తుంది.

సోల్ ఏజంట్లు.. దాదా అండ్ కంపెనీ, జి. టి. మద్రాసు.



బొంబాయి: ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్సు అసోసియేషన్.

నిజాం డిప్యూటీ మంత్రుల ప్రమాణ స్వీకారం

సికింద్రాబాదు, ఫిబ్రవరి 7—హైదరాబాదు ప్రభుత్వం నియమించిన ఎనిమిది మంది డిప్యూటీ మంత్రులు నేటి సాయంత్రం రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. నిజాం రాజప్రముఖ్ వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

డిప్యూటీ మంత్రులుగా నేడు ప్రమాణ స్వీకారం చేసినవారు [illegible] లక్ష్మీబాయి శ్రీయుతులు శంకర్‌దేవ్, ఆరిగే రామన్నా [illegible], శ్రీనివాసరావు, [illegible] లీకర్, పి హనుమంతరావు, వి. రామారావు [illegible], ఎం ఎస్ రాజలింగం, [illegible] రావు గాంధీగారు. వీరిలో ఇద్దరు స్త్రీలు డిప్యూటీ మంత్రులుగా వున్నారు.

ఢిల్లీలోని రామలీలా మైదానంలో [illegible] ఏర్పాటు చేయడానికి ఆల్ ఇండియా ఖాదీ, గ్రామ పరిశ్రమల సంఘం ఏర్పాట్లు చేస్తున్నది.

ఇంకా సరిహద్దు గాంధీ నిర్బంధం—సర్క్యూట్ హౌస్‌లో

రావల్పిండిలోని బంధు మిత్రులను చూడడానికికూడా అనుమతించడం లేదట

పెషావర్ ఫిబ్రవరి 6—సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, తాను విడుదలయినందుకు అభినందిస్తూ పాకిస్తాన్ మిత్రులు పంపిన లేఖలకు జవాబుగా నేడు చేసిన ప్రకటనలో తాను రావల్పిండిలో సర్క్యూట్ హౌస్‌లో నిర్బంధంలో వున్నానని, పట్టణంలోని తన బంధుమిత్రులను చూడడానికి కూడా తనకు అవకాశం ఇవ్వడంలేదని తెలిపారు.

విదేశాలనుంచి తనకు అభినందన లేఖలు పంపిన బంధుమిత్రులకు జవాబు వ్రాయలేకపోతున్నందుకు తాను విచారిస్తున్నానని, దేశములోను విదేశాలలోను వున్న [illegible] మిత్రులను కలుసుకొనడానికి అనుమతి [illegible] వున్నా, ఇప్పుడు అనుమతి లేదని, కాగా, తనకు లభించిన ఏకైక సాధనమైన పత్రికల ద్వారా వారి అభినందనలకు కృతజ్ఞత తెలుపుతున్నానని అన్నారు.

"నేనింకా సర్క్యూట్ హౌస్ అనగా నిర్బంధంలో వున్నాను. రావల్పిండిలోని బంధుమిత్రులను చూడడానికి కూడా నాకు అనుమతి లేదు" అని అన్నారు.

తిరుపతి దేవస్థానం ఎస్టేటు సర్వే

రెవిన్యూబోర్డు ఉత్తరువు

కర్నూలు, ఫిబ్రవరి 5—[illegible] సర్వే సెటిల్మెంటు [illegible] గ్రామాలన్ని సర్వే చేయాలని, రెవిన్యూ సర్వే [illegible] తిరుపతి-తిరుమల దేవస్థానం [illegible] శ్రీ వెంకటేశ్వరస్వామి [illegible] భాగాన్ని, దాని [illegible] గ్రామాలను [illegible] సర్వే [illegible] చేయాలని రెవిన్యూబోర్డు ఈ ఉత్తరువు చేసింది.

తిరుపతి-తిరుమల దేవస్థానం ఎస్టేటులో [illegible] శ్వేతపురం, [illegible], సాంబయ్యపాలెం, [illegible] గ్రామాలనుకూడా [illegible] సర్వే చేయాలని రెవిన్యూబోర్డు ఈ తీర్పు చేసింది.

[illegible] బొంబాయి నగరంలోని [illegible] ద్వారా బంగారాన్ని దిగుమతి చేసిన [illegible] విధించాడు.

మద్రాసు జమీందారీల రద్దు చట్టం

అప్పీలును త్రోసివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—మద్రాసు ఎస్టేట్సు రద్దు చట్టం (1948) లోని [illegible] నిబంధనలు [illegible] సుప్రీంకోర్టు [illegible] తీర్పు చెప్పారు.

ఈ విషయమై [illegible] 1935 రాజ్యాంగచట్టానికి విరుద్ధంగా ఈ చట్టం చేయబడిందని అప్పెలెంట్ల తరపున వాదించబడింది.

మద్రాసు ఎస్టేట్సు రద్దు చట్టం 1948, [illegible] 1935 రాజ్యాంగ చట్టం ప్రకారం చేయడానికి అధికారం లేదని అప్పెలెంట్లు చేసిన వాదన సక్రమమైనది కాదని న్యాయమూర్తి శ్రీ ముఖర్జీ గారు తమ తీర్పులో పేర్కొన్నారు.

రాయలసీమ ప్రజా పరిషత్తు మహాసభ

ఫిబ్రవరి 17 వ తేదీని

కడప, ఫిబ్రవరి 6—రాయలసీమ ప్రజా పరిషత్తు ప్రథమ మహాసభ ఈనెల 17 వ తేదీన జరుగుతుందని ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ పి బసిరెడ్డిగారు తెలియజేస్తున్నారు. శ్రీ యం కె వి [illegible] గారు సభకు అధ్యక్షత వహిస్తారు. స్థానిక శాఖామంత్రి శ్రీ డి సంజీవయ్యగారు [illegible] ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ టి యన్. వెంకటసుబ్బారెడ్డి (యం యల్ ఏ) గారు పతాకోత్సవం చేస్తారు.

విషయనిర్ణయసభ 16 వ తేదీ రాత్రి జరుగుతుంది.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు సభలో పాల్గొంటారు.

రాయలసీమ శాసనసభ్యులు అందరు సభకు ఆహ్వానింపబడుతున్నారు.

రాజమండ్రి మునిసిపల్ బై-ఎలెక్షన్

డాక్టర్ జి. రాజారావుగారి ఎన్నిక

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 6—రాజమహేంద్రవరం మునిసిపాలిటీ 12 వ వార్డుకు జరిగిన బై-ఎలెక్షన్‌లో డాక్టర్ జి రాజారావుగారు 160 ఓట్ల మెజారిటీతో ఎన్నుకోబడ్డట్లు ప్రకటించబడింది. ఈయనతో పోటీ చేసినవారు శ్రీ ఆకుల సత్యనారాయణగారు. [illegible] ప్రజా-సోషలిస్టుపార్టీ బలపరచింది.

శ్రీ యస్ నరసింహారావుగారు [illegible] ఏర్పడ్డ ఖాళీకి ఈ బై-ఎలెక్షన్ జరిగింది.

డాక్టర్ రాజారావుగారికి 609 ఓట్లు వచ్చినవి. శ్రీ ఆకుల సత్యనారాయణగారికి 450 ఓట్లు వచ్చినవి.

ఉద్యోగులు

విశాఖపట్నం ఫిబ్రవరి 6—శ్రీ యస్. ఆర్. ఆంజనేయులు విశాఖపట్నం డిప్యూటీ [illegible] నియమింపబడ్డారు.

మెడికల్ ఆఫీసరు శ్రీ ఏ. వి శాస్త్రి [illegible] మెడికల్ స్పెషలిస్టుగా నియమింపబడ్డారు.

మెడికల్ అసిస్టెంటు శ్రీ యస్. రావు [illegible] మెడికల్ స్పెషలిస్టుగా నియమించనున్నారు.

మెడికల్ ఫర్మసిస్టు అసిస్టెంటు శ్రీ వి యస్ నరసింహమూర్తి అసిస్టెంటు మెడికల్ స్పెషలిస్టుగా నియమింపబడ్డారు.

ఫిబ్రవరి 12 వ తేదీనుంచి మూడు రోజులపాటు [illegible] కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ ఎన్నికల ప్రచారం నిమిత్తం పర్యటించనున్నారు.

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం. 2

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సులో వాడినపదాల అర్థము సరిగా గ్రహించగలిగితే పోటీదారులు సరియైన జవాబు తెలిసికొనుటకు ఎక్కువ అవకాశ ముంటుంది.

ఉదాహరణకు యీ వాక్యమును చూడండి "The Sun never rises in the west" అనగా సూర్యుడు పశ్చిమదిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు దానిలో ఎప్పుడూ జరుగదు అను మాటను ముఖ్యముగా గమనించవలెను సూర్యుడు పశ్చిమ దిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు అనుమాట మాటికి నూరు పాళ్లు నిశ్చయము కావున మాటికి నూరుపాళ్లు నిశ్చయమని సూర్యుడు పశ్చిమలో ఎప్పుడూ ఉదయించడు అను మాట వాడబడును.

ఒకానొక సంఘటనకు అవకాశమున్నదో లేదో అని తెలుపుటకు కొన్ని పదములు వాడబడును అట్టి పదములవల్ల పోటీదారులు ఆ సంఘటనకు అవకాశమున్నదో లేదో నూటికి ఇన్నివాళ్ళని అంచనావేసి తెలిసికొనగలుగుతారు. దానిని వివరముగా యీ క్రింద కొన్ని పదములు ఇవ్వబడినవి.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సు సమస్యలను పూర్తి చేయునప్పుడు పోటీదారులు యీ విషయమును మనస్సునందుంచుకొనవలెను.

ఎప్పుడూ జరుగదు	... ...		నిల్	పర్సెంట్
చాలా అరుదు	... ...	సుమారు	5	,,
అరుదు	... ...	,,	10	,,
ఎప్పుడో కాని	... ...	,,	20	,,
ఒకొక్కప్పుడు	... ...	,,	30	,,
ఎప్పుడో ఒకప్పుడు	... ...	,,	40	,,
తరచు	... ...	,,	50	,,
చాలా తరచు	... ...	,,	60	,,
సాధారణంగా	... ...	,,	70	,,
సర్వసామాన్యంగా	... ...	,,	80	,,
ఇంచుమించు ఎల్లప్పుడు	... ...	,,	90	,,
ఎల్లప్పుడు	... ...		100	,,

నిబంధనలు

ఎంట్రీ ఫారములలోని నియమావళిని కూడా చూడండి

1 అన్ని ఎంట్రీలు ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ ఎంట్రీ ఫారములలోనే పూర్తిచేసి పంపాలి. కోలంలోని ప్రతీ గడిలోను 1 లేక 2 అంకె స్పష్టంగా కనిపించేటట్లు సిరాతో వెయ్యాలి లేక సైపు చెయ్యాలి. పోటీదారు పేరు, ఇంటి పేరు, చిరునామా పతి ఎంట్రీ ఫారంపైన సిరాతో వ్రాయాలి.

కవరులో పంపే ఎంట్రీ ఫారములన్నీ ఆ పోటీకే చెందినవై వుండాలి. ఒకే పేరులో పంపాలి. అటువంటి ఎంట్రీల ప్రవేశ రుసుము ఒకే మనియార్డరుగా పంపవచ్చు. పోటీదారు పేరు, చిరునామా కవరు వెనుకవైపున వ్రాయాలి.

2 ఎంట్రీ రుసుము ఇండియన్ లేక బ్రిటిష్ పోస్టల్ ఆర్డరుల ద్వారా, మనియార్డరుల ద్వారా, లేదా స్క్వేర్ వర్డ్ నగదు రసీదుల ద్వారా పంపాలి. స్టర్లింగ్ రూపంలోపంపి తేరాదు. షిల్లింగ్ 6 పెన్సుల లెక్కను పంపాలి. పోస్టేజి బిళ్ళలుగాని, పోస్టు బిళ్ళలు అంటించిన పోస్టల్ ఆర్డరులు గాని అంగీకరించబడవు. పోస్టల్ ఆర్డరులను క్రాస్ చేసి, ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డ్సు, మద్రాసుకు చెల్లింపబడేట్లు వ్రాయవలెను. మనియార్డరులు ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డ్స్, స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్., ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాస్ 2. కు పంపాలి. మనియార్డర్ రసీదులు, పోస్టల్ ఆర్డరులు, లేదా స్క్వేర్ వర్డ్ నగదు రసీదులు ఎంట్రీ ఫారాలతో జతపరచి పంపుతూ, వాటిపై నున్న నెంబర్లను ఎంట్రీ ఫారాలలో అందుకోసం ప్రత్యేకించిన చోట వ్రాయాలి.

పోస్టు ద్వారా పంపబడని ఎంట్రీలన్నీ స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్ ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాస్-2 లోగాని, ఇతరత్రా ప్రకటించబడిన చోట్లగాని వున్న లోకల్ ఎంట్రీ బాక్సులలో పోనికి ముగింపు తేదీనాటి సాయంకాలం 4 గంటలలోగా వేయాలి. పోస్టు ద్వారా పంపే ఎంట్రీలన్నీ కడపటి ముగింపు తేదినాటి సాయంత్రం 6 గంటలకు అందాలి. ఈ ముగింపు తేదీలను పోటీ నిర్వహకుడు పొడిగించవచ్చు కాని, అటువంటి పొడిగింపులు-అలా పొడిగించబడిన తేదీలకు ముందుగా మద్రాస్‌లోని "ఆంధ్రప్రభ", "దినమణి" పత్రికలలో ప్రకటించబడగలవు. పోయినట్టి ఆలస్యంగా తెలియకుండా పోయినట్టి లేదా ఆలస్యంగా అందినట్టి ఎంట్రీలకు జవాబుదారీ వహించబడదు.

4. ఒక ఎంట్రీ కోలంలో ప్రతీ వరుస, తుడిచివేత, స్పష్టంగా కనిపించని అంకె, పెన్సిల్‌తో వేసిన అంకె, వికలం చెయ్యబడినది, ఒకదాని కొకటి మార్చబడినది లేదా వదిలి వేయబడినది తప్పు అంకెగా లెక్కించబడగలదు. మొదటి బహుమతి ఆఫీషియల్ ఆల్ కరెక్టు సొల్యూషన్‌తో సరిపోయే ఎంట్రీ పంపే పోటీదారుకు యివ్వబడుతుంది. అంటే ఎక్జామినేషన్ కమిటీవారు సమస్యలకు అత్యంత సముచితమైనవని నిర్ణయించే జవాబులు కలది ఆఫీషియల్ ఆల్ కరెక్టు సొల్యూషన్. ఆల్ కరెక్టు ఎంట్రీ లేకపోయిన పక్షంలో దానికి దాపునవున్న ఎంట్రీ పంపిన పోటీదారుకు మొదటి బహుమతి యివ్వబడుతుంది. ఒకరి కంటె ఎక్కువమంది ఆల్ కరెక్టు ఎంట్రీలు పంపిన సందర్భంలో మొదటి బహుమతి వారికి సమానంగా పంచబడుతుంది. రన్నర్సప్ బహుమతి సొమ్ము కాంపిటిషన్ ఎడిటర్‌కు సముచితమని తోచిన విధంగా, ఆయా పోటీదారులకు పంచబడుతుంది. ఒక పోటీదారు స్క్వేర్ వర్డ్సు పోటీలో ఒక్క బహుమతి మాత్రమే పొందగలడు.

5 స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్‌లో పని చేస్తున్నవారు ఈ పోటీలలో పాల్గొనడానికి అనుమతించబడరు.

6. ఈ నిబంధనలకుగాని, ఎంట్రీ ఫారాలపై ముద్రించబడివున్న నియమావళికి గాని అనుగుణంగా లేని ఎంట్రీ అనర్హంగా నిర్ణయించబడగలదు. ఒక పోటీదారు పంపిన ఎంట్రీ గురుగులు ఒక కవరులోనే పంపిన ఎంట్రీ కాలములు కన్నిటికి సరిపోని పక్షంలో ఆ ఎంట్రీలోని అటువంటి కోలములుగాని, అన్నీ గాని అనర్హంగా నిర్ణయించబడగలవు. ఈ స్క్వేర్ వర్డ్ పోటీకి సంబంధించిన అన్ని విషయాలలోను కాంపిటీషన్ ఎడిటర్ నిర్ణయమే తుది నిర్ణయమని, అదే న్యాయబద్ధమైన నిర్ణయమని స్పష్టముగా ఈ షరతుపైనే ఎంట్రీ పంపబడుతున్నట్లు పరిగణించాలి.

7 పోటీ నిబంధనల క్రింద నే స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్‌కు, ప్రతి పోటీదారుకు మధ్య కాంట్రాక్టు జరుగుతున్నది. ఈ కాంట్రాక్టు మద్రాసులోనే జరిగినట్లు, మద్రాసులోనే కొనసాగించవలసినట్లు ఎంచుకోవలసివుంది. ఈ పోటీ పరంగా ఏర్పడే ఏ సమస్యపైనైనా కోర్టులో వ్యాజ్యం వేయవలసివుంటే, అట్టి వ్యాజ్యాలు మద్రాస్ సివిల్ కోర్టులలో గాని, మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టులో గాని మాత్రమే జరగాలి. అటువంటి దావాలను అంగీకరించడానికి ఏ యితర కోర్టుకు అధికారం లేదు.

8. బహుమతికి సంబంధించిన క్లెయిము పరంగా, ఆ క్లెయిముకు గల కారణాలను సుస్పష్టంగా లిఖిత పూర్వకంగా వివరిస్తూ కాంపిటీషన్ ఎడిటర్‌కు స్క్వేర్ వర్డ్ పోటీ ఫలితాల బహుమతి పట్టిక ప్రచురించబడిన 15 రోజుల లోపుగా నోటీసు యివ్వనిదే క్లెయిము గల పోటీదారు దావా చెయ్యడానికి వీలు లేదు.

9. బహుమతుల పట్టిక ప్రచురించబడిన తేదీ నుంచి మూడు నెలలు దాటిన తర్వాత బహుమతి కోసం ఏ పోటీదారైన చేసే క్లెయిము-అట్టి క్లెయిము అదివరకే నిబంధంలో వుంటే తప్ప, స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్‌ను బద్ధం చేయజాలదు.

ముగింపు తేదిలు

మద్రాసులో లోకల్ ఎంట్రీపెట్టెలలో వేయుటకు **9-2-54** సా 4 గం లు

పోస్టులో పంపబడు ఎంట్రీలకు **11-2-54** సా. 6 గం. లు

ఎంట్రీలు ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం.2, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు, మద్రాస్-2 అడ్రెసుకు పంపవలెను

మొదటి బహుమతి రు. 23,000

ముగింపు తేదిలు:
మద్రాసులోని లోకల్ ఎంట్రీపెట్టెలలో వేయుటకు
9-2-54 మంగళవారం సాయంత్రం 4 గంటలు
పోస్టులో పంపు ఎంట్రీలకు
11-2-54 గురువారం సాయంత్రం 6 గంటలు

రు. 30,000 తప్పక గెలవండి

ఎంట్రీలను దిగువ అడ్రెసుకు పంపండి
ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం 2. ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2

రన్నర్సు-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) **రు. 7,000**

ఎంట్రీ రుసుములు:
ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లుగాని స్క్వేర్‌వర్డ్సు నగదు రసీదులుగాని మనియార్డర్లుగాని పంపండి మనియార్డర్ రసీదును ఎంట్రీతో జతపరచి పంపవలెను

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం. 2

		జవాబులు 1	జవాబులు 2
1.	వయస్సు మళ్ళినకొద్దీ బ్రహ్మచారికి ——మీద ఇష్టం సన్నగిలి పోవచ్చును!	వివాహం	ఒంటరి జీవితం
2.	—— లోపాలను ఎత్తిచూపటంవల్ల ఎప్పుడో కాని ఎక్కువ మేలు కలుగదు	వెక్కిరాగులవాని	మోటువాని
3.	అధికానురాగం గల భర్తలు తమ కుండే ——విషయంలో ఒక్కొక్కప్పుడు తమ భార్యలకు అపోహలు కలిగిస్తారు	అప్పు	ఆస్తి
4.	కొత్తగా పెత్తందారైన తోటివారు ——ఉంటే యోచనాపరులైన పనివాళ్లు సాధారణంగా అర్థం చేసుకుంటారు	తప్పులెన్నువాడుగా	జాగరూకుడుగా
5.	——తిట్టే ఆడదాన్నిచూస్తే, సహజంగా స్త్రీలంటే గౌరవం అధికంగాగలవాడు కూడ చిరాకు చూపుట కవకాశ ముండును	కేకలిస్తూ	ఎడతెగకుండా
6	అలసిపోయిన వ్యక్తి తఱచుగా—— ఉండును	పరధ్యానంగా	నిరుత్సాహంగా
7.	తన పనిమీద అధికమైన—— చూపే భర్తపై భార్య సానుభూతి చూపలేక పోవటం సంభవం	ఆసక్తి	అసంతృప్తి
8.	మనచేత చిక్కిన ఆటగాడు మరొకట్టి ——నప్పుడు, ఆ రెండవవాడు మనకు లోకువే అని సాధారణంగా భావిస్తాము	పిడించి	సాగదీసి
9.	చూడగా, ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పద్ధతి ——జీవితం సాగించటమే!	నిస్సారమైన	పరిపూర్ణమైన
10.	ఎప్పటికప్పుడు—— కోరేవానిలా కనబడే పనివానిపై యజమాని సహనం చూపలేకపోవటం సంభవం	అవకాశాలు	మార్పులు
11.	ఆత్మవిశ్వాసం లేకపోవటం, మానవుని ——తఱచుగా దోహదం చేస్తుంది	అపనమ్మకమునకు	పట్టుదలకు
12.	స్వార్థం గల——ఎప్పుడో కాని సుఖం ఉండదు.	జీవితమునకు	జాయకు
13.	దెబ్బతిని తల్లిదగ్గరకు పరుగెత్తి ——చిన్నకుఱ్ఱవాళ్లను చూసి తోడి బడిపిల్లలు రోతపడటం సంభవం	చాడీలుచెప్పే	అంగలార్చే
14.	సభనుండి —— గెంటివేయబడిన ఉపన్యాసకుడు తనకు చాలా అన్యాయం జరిగిందని కుమిలి పోవచ్చును!	తన్నులతో	కేకలతో
15.	ఔదార్యం గల జూదరి, ఆటలో —— చూపే ఆటగాని సొమ్మును కాజేయుటానికి తఱచు ఇచ్చగించడు	సాహసం	నిరుత్సాహం
16.	——కల్గిఉన్న దుండగీళ్ళు పోలీసులకు తఱచుగా గట్టి చిక్కు	తుపాకులు	గుండెనిబ్బరం
17.	చాలా——కల్గిన ఆట నేర్వటం సాధారణంగా కష్టం	నియమాలు	యుక్తులు
18.	—— అన్యాయం జరిగిన సందర్భాన్ని సుతిమెత్తని మనస్సుగలవాడు సాధారణంగా వెన్వెంట మరచిపోతాడు	తనవల్ల	తనకు

ఒక్కొక్క కాలం 8 అణాలు — అన్ని 18 ప్రశ్నలకు జవాబులు పంపండి.

1
2
3
4
5
6
7
8
9
10
11
12
13
14
15
16
17
18

ఒక్కొక్క కాలం 8 అణాలు — మీ జవాబులు 1 లేదా 2 అని వ్రాయండి.

నెం. 2

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనదిగాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను

పేరు ఇంటి పేరు శ్రీ / శ్రీమతి / మిస్ ....

చిరునామా ....

నేను దీనితో
పోస్టల్ ఆర్డర్లు / మణి ఆర్డరు రశీదు / స్క్వేర్‌వర్డ్సు నగదు రశీదులు నెం ....
రు. ...... అ ...... విలువగలవి జతపరచి పంపుచున్నాను

అఫీషియల్ సొల్యూషన్ 'ఆంధ్రప్రభ', 'దినమణి' లో 18 2 54 తేదీనాడున్ను, బహుమతుల జాబితా 21 3 54 తేదీ "దినమణి కదిర్" లోను, 24 3 54 తేదీ 'ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక' లోను ప్రకటింపబడును

ముఖ్య గమనిక

మీ ఎంట్రీలు తక్షణం పంపండి గడువు తర్వాత పంపిన ఎంట్రీలు పుచ్చుకోబడవు—రవాణాలో మీ యొక్క ఎంట్రీలు సకాలములో చేరక పోవచ్చును త్వరపడుట మంచిది.

సొల్యూషను, బహుమతుల జాబితా

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం 2 తాలూకు అఫీషియల్ సొల్యూషను దిగువ తెలిపిన ప్రకారం నియమ నిబంధనలకు లోబడి ప్రకటింపబడును.

18—2—54 ఆంధ్రప్రభ, దినమణి, జనసత్తా
28—2—54 దినమణి కదిర్
24—2—54 ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక

బహుమతుల జాబితా సంగ్రహంగా, 7.3.54 జనసత్తా వారపత్రికలోను, 21.3.54 దినమణి కదిర్‌లోను, 24.3.54 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలోను నియమ నిబంధనలకు లోబడి ప్రకటింపబడును

ప్రస్తుత మంత్రివర్గం పోతే, అభివృద్ధికి భంగం కలుగగలదు'

శ్రీ గోపాలరెడ్డిగారి హెచ్చరిక

కాకినాడ, ఫిబ్రవరి 6—"కాంగ్రెస్ సంస్థ మాత్రమే అశేష ప్రజానీకానికి కావలసిన శ్రేయస్సును సాధించి పెట్టగలదు. దేశానికి కాంగ్రెస్ చెయ్యవలసిన సేవ పూర్తికాలేదు ఇంకా ఎంతో కృషి చెయ్యవలసి వుంది" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న సాయంత్రం ఇక్కడ పురమందిరం ఆవరణలో జరిగిన సభలో చెప్పారు.

సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కళా వెంకటరావుగారు అధ్యక్షత వహించారు.

తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు శ్రీ గోపాలరెడ్డిగారికి స్వాగతం చెప్పారు.

శ్రీ కళా వెంకటరావుగారు అమెరికా-రష్యాల మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధాన్ని గురించి ముచ్చటించారు. పంచవర్ష ప్రణాళిక ఫలప్రదం కావాలంటే ధనాఢ్యులు పెట్టుబడి పెట్టాలని, కార్మికులు పరోపకార పూర్వకంగా కృషి చెయ్యాలని అన్నారు. అందరు కాంగ్రెస్‌ను బలపరచాలని, పంచవర్ష ప్రణాళికకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ గోపాలరెడ్డిగారు తమ ఉపన్యాసంలో దేశానికి నాయకత్వం వహించగల రాజకీయపార్టీ ఏది అనే విషయంలో అభిప్రాయభేదాలకు తావులేదని, నాయకత్వం వహించగలది ఒక్క కాంగ్రెస్సేనని వక్కాణించారు. కాంగ్రెస్ చెయ్యవలసిన పని పూర్తి కాలేదని, దేశానికి కాంగ్రెస్ చెయ్యవలసిన కృషి యింకా ఎంతో వున్నదని ఆయన అన్నారు. ఆంధ్రులు శ్రీ ప్రకాశం మంత్రివర్గాన్ని బలపరచవలసిందిగా ప్రబోధించారు. శ్రీ ప్రెసిడెంటు పరిపాలన రాకూడదని హెచ్చరించారు. ప్రెసిడెంటు పాలనవల్ల ఆంధ్రులకు తీరని నష్టం కలుగగలదని హెచ్చరించారు. ప్రకాశం ప్రభుత్వం లేకపోతే అభివృద్ధి ప్రణాళికలకు, ప్రాతిపదికలకు భంగం వాటిల్లగలదన్నారు.

మద్యనిషేధాన్ని గురించి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రస్తావించి, మద్యనిషేధం రద్దుకు కాంగ్రెస్ పార్టీ ఎంతమాత్రం అంగీకరించబోదని వక్కాణించారు.

సరిగా ఈ సమయంలో సభలో కొందరు కేకలు వేశారు. కాని శ్రీ గోపాలరెడ్డిగారు తన ఉపన్యాసం సాగించారు. మద్యనిషేధం విఫలం కాలేదన్నారు. త్రాగుడువల్ల వచ్చే ఆదాయంపై ఆధారపడ్డం అవినీతికరమైన పని అని చెప్పారు. పంచవర్ష ప్రణాళిక నిర్వహణలో అందరు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ తిరుమల రావుగారు వందన సమర్పణ చేశారు.

టెక్కలి, ఫిబ్రవరి 6—ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెస్ కార్యవర్గ ప్రత్యేక సమావేశం శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఈ నెల 11వ తేదీ ఉదయం 8 గంటలకు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. లక్ష్మణదాసు యం. యల్. ఏ. గారు తెలియజేస్తున్నారు. సమావేశానికి శ్రీ యన్. పి. వెంకట్రామా నాయుడుగారు అధ్యక్షత వహిస్తారు.

స్థానిక సంస్థలద్వారా పల్లెలలో జనశక్తి, ప్రకృతిసంపత్తి సద్వినియోగం

ఆంధ్రరాష్ట్ర పంచాయతీల సభలో శ్రీ రామమూర్తిగారి సూచనలు

పంచాయతి అధ్యక్షులను గౌరవంగా చూడాలని శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారి విజ్ఞప్తి

(మా విలేకరి) తెనాలి, ఫిబ్రవరి 7—

గ్రామాలలోని జనశక్తిని సుసంఘటితం చేయడానికి పంచాయతీల నిర్మాణం అత్యవసరం. అంతేకాదు. ఆయా ప్రాంతాల జనశక్తిని, ప్రకృతి సంపదను సమన్వయించి సద్వినియోగం చేయడానికి అనువుగా చట్టరీత్యా కాకపోయినా నిర్వహణా సౌలభ్యానికైనా జిల్లాబోర్డులకు పంచాయతీలకు మధ్య మరొక రకమైన సంస్థను ఏర్పాటు చేయడం అవసరమని" శ్రీ కొంతి రామమూర్తి పంతులుగారు నేడిక్కడ ఆంధ్ర రాష్ట్ర పంచాయతీల సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

"ఆంధ్రులు ఆవేశపరులు ఉత్సాహపరులు వారిలో మహచ్ఛక్తి నిండి నిబిడీకృతమై వున్నది. ఈ శక్తిని నిలుపుచేసి, తగిన రీతిని ప్రసారం చేసి సద్వినియోగపడేటట్లు కృషి చేయడంలోనే మనం కొరతపడి వున్నాము ఆ కొరతను స్థానిక సంస్థల ద్వారా తీర్చుకోవాలి" అని కూడా శ్రీ రామమూర్తిగారు సూచించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు సభికులకు ఆహ్వానం చెబుతూ పంచాయతీ బోర్డుల అధ్యక్షులపట్ల అధికారుల వైఖరిలో మార్పులు రావాలని నొక్కి వక్కాణించారు. గ్రామాలలో ప్రభుత్వం వసూలు చేసే పన్నులలో వాటావంతును పంచాయతీలకు జమకట్టాలని సూచించారు కూడా.

అధ్యక్షోపన్యాసం

శ్రీ రామమూర్తిగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు:—

ఆంధ్రరాష్ట్ర పంచాయతుల యూనియన్‌వారు ఈ ప్రథమ ఆంధ్రరాష్ట్ర పంచాయతుల మహాసభకు అధ్యక్షత వహింపవలసినదిగా నన్ను కోరినందుకు వారికి నా కృతజ్ఞతా పూర్వక వందనములు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రులు వాంఛించుచు వచ్చిన రాష్ట్ర నిర్మాణము మొన్న నేటకు ప్రారంభించినది. ఈ చిరానుభూతమైన స్వరాష్ట్ర పరిపాలనముయొక్క ఫలితములు ప్రాప్తమగుటకు ప్రజలు ప్రభుత్వము సర్వవిధముల కృషి చేయుటలో ఆశ్చర్యములేదు. ఆంధ్ర రాష్ట్రము ఎదుర్కొనుచున్న ప్రధాన సమస్యలలో పంచాయతు లొకటి. భారతదేశమున నున్న సమస్యలు రెండే రెండు ఒకటి వ్యవసాయకము, రెండవది గ్రామజీవనము. బ్రిటిషు పరిపాలనా కాలములో గ్రామజీవనము ప్రాతిపదికగాగల ప్రభుత్వ విధానము కేంద్రీకృతమై యుండేది. వీలున్నంతవరకు పై అంతిరవులలోనే పరిపాలన చక్కబెట్టి అక్కడ సాధ్యముకాని చిల్లర కార్యములకు మాత్రమే క్రింది అంతిరవులకు ఒప్పగించుట వారి పరిపాలనా విధానము. గ్రామకరణీకపు లెక్కలు, శిస్తులు వసూలు గ్రామ గ్రామమునకు చేయుట తప్పదు కాబట్టి అందుకు తగిన సిబ్బందిని గ్రామములలోను, చిన్న తిస్తాయిలో మకల పరిపాలనా యంత్రము కప్పటికప్పుడు తెలియజేయగల తగిన సిబ్బందిని మాత్రమే పోషించెడివారు. గ్రామములో నుండు అంతశ్శక్తిని ప్రజ్వలింప జేయగల గ్రామపంచాయతీ యేనాడో నిర్లక్ష్యము చేయబడినది. పరిపాలనాభివృద్ధి సర్వోన్ముఖముగా బ్రిటిషు పాలకులు దిగుమతి చేసిన పద్ధతులలో పై అంతిరవుల ద్వారా సాగుతూ వచ్చినది.

గ్రామపరిపాలన

ఈ శతాబ్ద ప్రారంభమునుండి ప్రజలు ప్రాచీన గ్రామపరిపాలనా విధానములను వెనుదిరిగి చూడసాగారు. ఆ కాలములో గ్రామజీవనము, యించుమించుగా, స్వయం సమృద్ధమై యుండెడిది. విదేశీయులు యీ దేశము నాక్రమించి, పరిపాలనా విధానంలో తమకు ఉచితమని తోచిన మార్పులు తెచ్చినప్పటికీ, గ్రామజీవనము మాత్రము యథాప్రకారముగ నడచుచుండెడిది. అంగ భారతీయ జీవిత విధానములో గ్రామము అణురూపమగుట సత్యదూరము కాదు. ఎన్ని తుపానుగాలులు చెలరేగినను ఈ అణుశక్తి అచంచలముగనే యున్నది. ఈ అణువులలోకూడ ఎట్టి మార్పులు వచ్చియుండలేదు. ప్రజలలో స్వపరిపాలనా శక్తి విజృంభించుటతో, గ్రామపరిపాలనను పోషించవలెనను ఆందోళనకూడ ప్రారంభమైనది.

పరిపాలనా నిర్మాణ పీఠమందగు గ్రామం నందలి ప్రకృతి శక్తులను, మానవ శక్తులను, చేతి కందుబాటులో నున్న ఇతర శక్తులను సులభపరచుకొనుట మాత్రమే కాక, వాటిని వృద్ధి చేసుకొనవలసి యున్నది. ఈ సందర్భంలోనే నేను గ్రామ పంచాయతుల గూర్చి ప్రసంగించదలచినాను.

"భారతీయ జీవితంలో ఈ నాడు ఒక పరిణామము ద్యోతకమగుచున్నది. పురాణ కాలంలో మనదేశం అత్యంత ప్రపంచ దేశములలో యే దేశమునకూ వెనుకబడలేదు. శాస్త్రములు సంధించి ఇతర దేశములలో అధునాతన పద్ధతులలో పురోగమించుచున్నప్పుడు, వాటి నెరుగని మన దేశం, పశ్చిమ దేశములతో అడుగు వేయలేకపోయింది. మన దేశంలో ప్రధాన వృత్తి వ్యవసాయం, యీ నాటికికూడా 100-కి 80 మంది అవ్వృత్తినే ఆధారంగా చేసుకుని జీవించుచున్నారు. అనగా, భూమిపై వత్తిడి యెక్కువైనది. ఏ కొద్దియంశాలో ఆశయం కాలవ వర్షపాయం సలవుగు చేస్తుంటే, తల ఒక్కొంటికి ముందుముందు ఆదాయము తగ్గిపోయింది. జీవిత ప్రమాణం పెంపు చేసుకొను అవకాశం లేకుండపోయినది. చిరకాలంనుండి భారతదేశం ముడి పదార్థములకు పుట్టినిల్లు. ఈ ముడిపదార్థములు ఇంగ్లాండు మొదలగు పశ్చిమ దేశములకు ఎగుమతి కాబడి పరిశ్రమలలో వినియోగింపబడుచున్నవి. వినూతన సంవత్సరములలో బియ్యం గోధుమ మొదలగు వ్యవసాయ పంటలను కొన్ని పారిశ్రామిక వస్తువులనుకూడ మనం విదేశములనుండి దిగుమతి చేసుకోవలసి వస్తున్నాం. ఈ పరిస్థితులు మారవలెనన్న మన ఆర్థిక మూలసూత్రములు, పద్ధతులే మారవలసి వున్నది. వ్యవసాయమునుండి వ్యవసాయక పారిశ్రామిక రంగమునకు మన ఆర్థిక విధానం మారవలసియున్నది. పంచవర్ష ప్రణాళికకు అనుసూచనలు మన రైతులు చేతులు ముడిచి పెట్టుకొని కూర్చున్నారు. కారణం వారికి వ్యవసాయకమునకు పనిలేదు; పారిశ్రామికమునకు పనిలేదు. గ్రామంలో, పనివారికి చేయుటకు పని లేదు. ఏ తేని చేయుటకు చేతిలో పనిముట్లు లేక పోయినవి. ప్రాచీన కాలపు పనిముట్లతో చేసే వారి శ్రామికుడు తనసీబట్టకంటె తక్కువ శక్తితో తయారగు మిల్లుబట్ట చౌకగా లభించుచున్నది. ఇప్పుడు ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయమును వృద్ధి చేయుచుండే గాక, చిన్నచిన్న పరిశ్రమల ద్వారాను, విద్యుచ్ఛక్తి ద్వారాను మన పరిశ్రమలను కూడ వృద్ధి చేసుకొనవలసి యున్నది. ఈ పద్ధతులలో ఉత్పత్తి వృద్ధియగుటయే గాక రైతు తిరిగి కాలమునకు పనిదొరికి, గ్రామస్థులకు ప్రకృతినుండి, మానవశక్తినుండి సాధ్యమైనంతవరకు ప్రతిఫలం లభించగలదు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

గ్రామాంతరకు తోడ్పాటు, సేద్యముతో పాటు గ్రామముపంటి ఆర్థిక...

...పంచాయతీ చొప్పున చేసుకొండని, అటువంటి గ్రామసమూహము ఒక్కొక్క గ్రామసేవకుడుండుట కద్దు. శాస్త్రీయము ఆధునిక విజ్ఞానము, ఆధునిక పద్ధతులను, సాంఘిక వ్యవస్థలలో కమ్యూనిటీ ప్రాజెక్టుల జాతీయ విస్తరణ ప్రణాళికల ద్వారా వచ్చు మార్పులను యెప్పటికప్పుడు సేకరించి గ్రామసీమలకు అందించుచుండుటకు సహకార సంఘము కూడ గ్రామములో కొక్కొక్కటి యుండుట కొన్ని కొన్ని గ్రామముల సమూహమునకు ఒక సహకార సంఘము నేర్పాటు చేయుట అవసరమైన ప్రాంతీయ వనరులను వినియోగించి, హెచ్చు సంపత్తిని, బహుళాభివృద్ధిని సమంజసము. అటువంటి పంచాయతీ గ్రామముల శక్తియుక్తులను సంఘటితపరచి, రోడ్లు, బావులు, రచ్చపట్టులు, గ్రామ పాఠశాలలు, ఆస్పత్రులు మొదలైన వాటికి సంబంధించిన అవసరములు తీర్చును. ప్రభుత్వమునుండి సహాయ సంపదల నందుకొనుచు అభ్యుదయ శక్తులను పురోగమింపజేయగలదు. ఈనాడు సర్వతోముఖాభివృద్ధి సాధించవలసిన ఆర్థిక, సాంఘిక జీవిత విధానము పార్శ్వకము కావలెనన్న పరిపాలనా సౌలభ్యము చేకూర్చును. గ్రామసీమల పునర్నిర్మాణ జరుగవలసి యున్నది.

స్థానిక సంస్థల స్వపరిపాలన పేరుతో తాలూకా బోర్డులు, జిల్లాబోర్డులు నిర్వహించబడుచున్నవి. ఈ నాడు మన అనుభవమునుబట్టి తాలూకా బోర్డులను వ్యక్తి దశిప్పి జిల్లా బోర్డులను నిర్వహించుకొనుచున్నాము. అభివృద్ధి కార్యక్రమములు నిర్వహించు ఉద్యోగులందరు జిల్లా కేంద్ర స్థానములోనే వుండి, జిల్లా కలెక్టరు నాయకత్వము క్రింద పనిచేయుచుండును.

స్థానిక స్వపరిపాలన

పై చెప్పిన పరిస్థితులలో జిల్లాబోర్డులు, పంచాయతీల మధ్య మరొక స్థానిక వ్యవస్థ యేదైనా వుండిన బాగుండును కొంత నేను పనిచేయుచుండి తోచుచున్నది. ఈ వ్యవస్థ యే రూపములో నుండవలెనో అందుకు సంబంధించిన కార్యక్రమములను తరిగా పరిగణించవలసి యున్నది కాని భూముల సాగుకు యేర్పాట్లు చేయుట;

...చిన్నగ్రామములకు చెందిన గ్రామసేవకుడు ఎంతో కొంత నిర్వహణను తమ కాయకష్టము యితర సహాయములతో వున్నారు దీనికి సహాయమును సమకూర్చుచున్నారు దీనికి వినుండి సహాయము, ప్రోత్సాహమును కూడ అందుకొనుచున్నారు. సాధింపగలిగిన మహా వారు ప్రారంభించిన సాంఘిక అభివృద్ధి పనులలో యే మాత్రము సహాయము ప్రభుత్వమునుండి వచ్చినను గ్రామస్థులు తాము పూర్తిగ నడుముకట్టి యెక్కడి కక్కడ తోడు వేసుకొనుటలోను, నూతనముగా త్రవ్వుకొనుటలోను, పాఠశాలలను నిర్మించుకొనుటలోను సహకరించుచున్నారు. ఈ విధముగా గ్రామము లోనున్న జనశక్తి సంఘటితము కావలెనన్న గ్రామ పంచాయతీ నిర్మాణము కావలెను. గ్రామస్థుల సమిష్టి కృషి పంచాయతీలో ప్రతిబింబించ వలెను. అప్పుడు నియమబద్ధమైన జనశక్తి సద్వినియోగము కాగలదు. ఆవేశపరులు, ఉత్సాహపరులు అయిన ఆంధ్రులలో మహచ్ఛక్తి నిండి నిబిడీకృతమైయున్నది ఈశక్తిని నిలుపుచేసి తగినటు ప్రసారము చేసి సద్వినియోగ పడునట్లు కృషి చేయుటలో కొరతపడి యున్నాము. ఈ నాడు ఆంధ్రరాష్ట్రము నకు అత్యవసరముగా కావలసినది ఆయా ప్రాంతములలో నున్న జనశక్తిని, ప్రకృతి శక్తిని వినియోగించుకుని వృద్ధిపరచగల గ్రామ పంచాయతీ.

అదనపు బాధ్యతలు

కేంద్రంలో ప్రారంభింపబడిన కమ్యూనిటీ ప్రాజెక్టులలో సూచించబడిన ఒకటి పెంచబడిన ప్రణాళికలలో సూచనలు నిర్ణయములు, యిప్పుడున్న నిధులకు తోడు యీ సంపాదించిన కూడా పంచాయతుల సహాయమును చెప్పుచున్నారు. గ్రామ పంచాయతీ సంఘ పరిపాలకు ఉత్పత్తి కాలకు పకాలికలను తయారుచేయుట; గ్రామ నిర్వహణను కాలలపు అర్థిక వనరులు వనరులను సంపాదించుట అనువైన తరుణములు తెలియజేయుట పబ్లిక్ కార్యక్రమముల ద్వారా లభించు సహాయమును యిస్తూ, గవర్నమెంటువారు యిచ్చు సహాయమును సంపాదించుట, ఉత్పత్తి పెంపుచేయుటకు, ఉత్పత్తి పనిముట్లను కేటాయించి వినియోగించుట ముఖ్యంగా భూములను సాగుకు తెచ్చుటకు తయారుచేయుట; భూమి భూములను సాగు మొదలుపెట్టుటకు నూతనము యుక్తమైన పద్ధతుల ద్వారా భూమి సాగుచేయుట మరి ఫలభరితము చేయుట;

సమం కాదు మన జాతీయ విస్తరణ ప్రణాళిక యిప్పుడు పైగా ప్రవర్ధమానమవుచున్నది. నాలుగు గ్రామముల కొక బాధ్యుడిగా తీసుకుని, వాటి అభివృద్ధికి గాను ఉద్యోగులను, అవసరపు ఆర్థిక సహాయాన్ని యిచ్చి ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో యెంతవరకు అభివృద్ధి సాధించవచ్చునో, ఎంతవరకు సాధించవలెనని జాతీయ ప్రణాళికలు కోరుచున్నవి. అక్కడ పని జరుగుచున్న చోట్ల, గ్రామ పంచాయతులను, జిల్లాబోర్డులను బోలిన యనుయోగ్యతగల సంస్థలేవో యుండుట చాలా అవసరము గదా! జాతీయ విస్తరణ ప్రణాళికను నిర్వహించు ఉద్యోగులుగల తాలూకాలో అభివృద్ధి సంఘముల నేర్పాటు చేసి, అంగబలము సేకరించుటకు స్థానిక ప్రజలు ముఖ్య ఎరగాయ అభివృద్ధి కార్యములను నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నవి. అందు నేతి నాడు సాధించవలెను గ్రామ పంచాయతీ, జిల్లాబోర్డుల మధ్య సంస్థనొకదానిని చట్టరీత్యా కాకపోయినా నిర్వహణ సౌలభ్యముకైనా జాతీయ విస్తరణ ఏర్పాటుల ప్రాంతములలో ఏర్పాటు చేయుట అవసరమని తోచుచున్నది.

పంచాయతుల విధులు

పంచాయతీ విధులు ఉన్న అవకాశములను పెంపుచేసుకొనుటకు, సౌకర్యములను వృద్ధిపరచుకొనుటకు, స్థానిక శక్తులను వినియోగించుకొనుటకు దృష్టి నిలుపవలెను. సాంఘిక, ఆర్థిక జీవితము గారించి యుప్పుడున్న వాటిని పరిలపరచుకొనుట కన్న పెంపు చేసుకొనుటకు దోహదము చేయవలెను. భారతదేశము అమూల్య సంపద నీరుకాదు విద్యుచ్ఛక్తి కాదు, అంగబలము వాడుకలో లేని జనబాహుళ్యము నేటి మన అనమానమైన సంపద సమృద్ధముగా నున్న జనబాహుళ్యమును వాడుకొను పద్ధతులు తెలియవచ్చుటజనాభా పెరిగిపోవుచున్నదనికొంగిపోవుట నేటు ఒక రివాజు అయిపోయినది. మనిషి విరియ దాయడే కాదు; ఉత్పత్తిదారుకు కూడా. అతనిలో బంధింపబడి వున్న శక్తికి ఏ భారము, చమురునుండి వచ్చు శక్తి సరికాదు. జనాభా బాహుళ్యంగా లేని దేశములలో నీరు, ఆవిరి, చమురు వినియోగించి ఇంతకంటె ఎక్కువ పనులు వృద్ధి చేసుకొనుచున్నారు. ఇండియా, చైనాలవంటి జనసంకీర్ణ దేశములలో జనశక్తిని తగినంత వరకు వినియోగించుకొనుట నేర్చుకోవలసి వున్నది. గ్రామ పునర్నిర్మాణ కృషిలో ఈ ప్రజాశక్తి పరికరములతో పాటు వ్యవసాయక, పారిశ్రామిక ఉత్పత్తి ఎంత అయినా చేయవచ్చును పురోభివృద్ధి కలగజేయవచ్చును అయితే ఈ స్థానిక ప్రజోత్సాహ శక్తిని అనువగు మార్గముల పెంపొందింపచేసుకోవలెను. పురోభివృద్ధి కలుగజేయవచ్చును. ఇది మన అనుభవము. ఏతే, ఆదినిలో కార్యదీక్ష పురికొల్పి నిబిడీకృతమైయున్న శక్తిని పూర్తిగా వినియోగించుకొనవలసి యున్నది. ఈ దేశములో మానవ స్వభావము గ్రహించి దానిని మనస్సు మేల్కొలుపు గాలాలు మనకొనవలెనో తెలుసుకొనుట చాల అవసరము. గ్రామములలో గానున్న ఆయా అవసరాలను తాము తీర్చుకొనియుండి కూడా తీర్చుకొను పాపులు మన మిగుల కాము నోర్పు వేయుంచవలెనో, మయ్యి త్రవ్వించవలెనో, పాఠశాలలు కట్టించి పెడుదునో పిటివను మోద పటిసములు పంపుకో నెడదే కాని తాము నూతను ఎనుసుకొనుటకు ఇప్పుడు మన దేశములో నిర్వహింపబడుచున్న కమ్యూనిటీ ప్రాజెక్టులవలన ప్రజల తిరిగి మేలు కొంతవరకు చూపవలసి కొత్త తిరిగి ఎబలుచున్నది. గ్రామస్థులు వేయుట, బావుల త్రవ్వుట, పాఠశాల కట్టుకొనుట తమ శక్తిని వినియోగము పెంచెడి ఆధారపడి కట్టు గ్రహించుచున్నారు వాటి నిర్వహణను తమ కాయకష్టము...

పంచాయతులకు కొన్ని పన్నుల విధించు అధికారము ఈయబడినవి. ఈ అధికారములు సరిగా అమలు జరిగినప్పుడు కాని, పంచాయతులు తమకు వప్పగింపబడిన విధులను సక్రమంగా నిర్వహించలేవు. ఇప్పుడున్న ఆర్థిక వనరులకుతోడు, ప్రభుత్వము, గ్రామసీమలలో భూమిశిస్తుపై సర్‌చార్జివంటి మొత్తములను కూడ, పంచాయతీ విధుల నిర్వహణకు కొంత పంచాయతీకి అప్పగించి పెట్టవలెను. ప్రాంతీయ అభివృద్ధికి తయారుచేయబడిన ప్రణాళికలలోని నిర్దేశింపబడిన విధులను అందుకు తగిన వ్యవస్థ అయిన పంచాయతీ ఆధీనములో పెట్టుట సమంజసము.

పంచాయతీ పరిపాలనా విధులతోకూడ ప్రభుత్వం చలాయించవలసిన దగుబడి నిర్మాణంలో యిప్పటివలె ఎన్నిక పద్ధతి యుండుటయే కాక గ్రామపంచాయతీ నిర్వహించదగు అభివృద్ధి కార్యక్రమములలో ప్రవేశముండి ఆ సహాయమునీయ సమర్థులైన వారిని పంచాయతీలలో గౌరవ సభ్యులుగా నామినేటు చేయుటకు అవకాశము కల్పించబడవలెను. ప్రాంతీయ అభివృద్ధి శాఖోద్యోగుల సలహా సహాయములుకూడ పంచాయతుల కందుబాటులోనుండవలెను.

నవభారతి రాజ్యాంగంలో కాంక్షించిన శ్రేయో రాజ్యస్థాపన ఆంధ్రరాష్ట్రంలో రావలెనన్న గ్రామపంచాయతీ ఉద్యమ పునర్నిర్మాణమునకు నేను చేసిన సూచనలు కొంత సహాయకారి కాగలవని నమ్ముచున్నాను."

ఆహ్వాన సంఘాధ్యక్షుని ఉపన్యాసం

ఆంధ్రరాష్ట్ర గ్రామ పంచాయతీల సంఘాధ్యక్షుడు శ్రీ నరసింహదేవర సత్యనారాయణ గారు మహాసభాధ్యక్షునికి ప్రతినిధులకు స్వాగతం ఇలా చెప్పారు:—"1950 సం॥ రపు నూతనచట్టం క్రింద వయోజన ఓటింగ్ పద్ధతిపై ఎన్నుకొనబడిన పంచాయతీల ప్రథమ మహాసభ ఇది. ఇట్టి అవకాశము కల్పించిన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం వారికి ధన్యవాదములు. నేడు పంచాయతీలను ఎదుర్కొనుచున్న అనేక విషయ సమస్యలను సాంగోపాంగముగా చర్చించి, గ్రామసీమలు ఆరోగ్యవంతముగా సౌభాగ్యవంతముగా అభ్యున్నతిని తీసికొనివచ్చుటకు మహత్తర కృషి జరుగవలసియున్నది. ఈ విషయాలన్నీ చర్చించుటకు ఈ మహాసభ ఏర్పాటు చేయబడినది."

ప్రాచీన కాలంలో గ్రామ పంచాయతీ పరిపాలనం ఎంతటి ఉన్నతస్థితిలో నున్నది, బ్రిటిష్ పరిపాలన వచ్చిన తరువాత అది ఏ విధంగా నాశనం చేయబడినది సమీక్షించి "విస్తృత భారతదేశ చరిత్రనుండి మనము మహత్తర అనుభవములు గ్రహించి, భావిభారతోదయమునకు నూతన పునాదులు వేసి తొల్లిటి ఔన్నత్యమును బడయుటకు కృతనిశ్చయులము కావాలని" శ్రీ సత్యనారాయణ గారు హెచ్చరించారు.

మహాత్మా గాంధీ భారతీ రాజ్యాలలో గ్రామములకు పంచాయతీలను పునాదిగా చేయదలచారని పంచాయతీల ద్వారా దేశములో రామరాజ్యమును నెలకొల్పదలచారు కాని నేడు భారత రాజ్యాంగ విధానంలో పంచాయతీలకు స్థానం లేకుండా చేయబడిందని ఆ అవస్థ ఉలలుగా పరిణమించబడుతున్నదని ప్రజా ప్రభుత్వ పరిపాలనము కేంద్రీకరణ పద్ధతి మాని వికేంద్రీకరణ పద్ధతిపై నుండి క్రిందకు మార్పు రావాలని, గ్రామపరిపాలనం గ్రామపంచాయతీలకు వికేంద్రీకరణ ద్వారా తిరిగి ఒప్పగించబడవలెనని, అప్పుడే గ్రామ పంచాయతీలు స్వతంత్ర రాజ్యాంగ పాలనా ఖండములుగా విరాజిల్లగలవని మహాత్ముని ఆదర్శము లక్ష్యము యిదే అని అన్నారు.

కాంగ్రెసు సంస్థ, కాంగ్రెసు అధినేతలు పంచాయతీ ఉద్యమమునకు బాసటగా విల్లడించుచున్నా కాంగ్రెసు ప్రభుత్వములు ప్రభుత్వోద్యోగులు పంచాయతీలపట్ల చూపవలసినంతగా ఆదరాభిమానములు చూపడం లేదని, ప్రభుత్వ విధానంలో దృక్పథము మారినా గాని, ఉద్యోగులలో మానసిక ప్రవృత్తి మారలేదని ఆ కమ్యూనిటీ ప్రాజెక్టు అధికారులు, జాతీయ విస్తరణ శాఖాధికారులు ఆ తీర్మానములలో, లక్ష్యములలో ప్రజా సామూహిక, ప్రజా సహకారము కాంక్షించుచూనే ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం ఇది దృశ్యమని విమర్శించారు.

1950 సం॥ పంచాయతీ శాసనంలో పుంతలు, పోరంబోకులు, సాముదాయక భూములు, చెరువులు, గ్రామ విహారములు, బాటలు, గ్రామకంఠములు, పచ్చికల బయళ్లు వగైరా గ్రామ పంచాయితీలకు సంక్రమింప జేయవలసినదిగా స్పష్టీకరింపబడినను, రెవెన్యూ అధికారుల తాఖీదులు మాత్రం ఇందుకు వ్యతిరేకంగా వున్నవని, పంచాయతి చట్టం 71వ సెక్షన్ ప్రకారం పంచాయితీలకు భూమి పన్ను, నీటి తీరువలలో 8వ వంతు చెల్లించవలెనని నిర్ణయం చేయబడినప్పటికీ, అమలులో మాత్రం సున్నాగా వున్నదని, పంచాయతీ అధ్యక్షులకు గాని, ఆఖరుకు జిల్లా పంచాయతీ ఆఫీసరుకు గాని, మండలాధికారుల వద్ద తగిన గౌరవ ప్రపత్తులు కూడా లభించడం లేదని, జిల్లా పురోభివృద్ధి కమిటీలలో గాని, కమ్యూనిటీ కమిటీలలో గాని వీరికి స్థానంలేదని, దీనికి కారణం నాన్ గజెటెడ్ ఆఫీసర వర్గములోనివారని, వీరికూడా అతి గౌరవ ప్రపత్తు లివ్వని యెడల ఉన్నతాధికారులతో సమానంగా యిష్టాయిష్టముగా పంచాయతీ హక్కులను సవరించగలరు" అని సత్యనారాయణ గారు సూచించారు.

గ్రామములలో ప్రభుత్వం వసూలు చేయు పన్నులన్నింటిలో వాటాగల వంతు పంచాయతీలకు జమకట్టినప్పుడే పంచాయతీలు ఆర్థిక స్వయంపోషకత్వం గలిగి వుంటాయని అన్నారు.

అగ్ని ప్రమాదంలో ముదుసలి దుర్మరణం

విజయనగరంతాలూకా గ్రామంలో దుస్సంఘటన

నీలావతి, ఫిబ్రవరి 1—విజయనగరం తాలూకా నీలావతి గ్రామంలో నిన్న సాయంకాలం అగ్ని ప్రమాదం జరిగింది. 67 ఇళ్ళు, 2 పశువుల శాలలు కాలిపోయాయి. ఈ ఇళ్ళన్నీ హరిజనులవి. నాడు ఆదివారం కావడం చేత యింటివద్ద మగవారు లేరు. పంటకు పోయారు. ఇరుకుగా వున్న సందులోంచి ఇళ్ళల్లోకి వెళ్ళి ఆడవారు ఆస్తి కాపాడుకో లేకపోయారు.

ప్రమాదంలో చిక్కుకుని 70 ఏళ్ళ ముసలమ్మ ఘోర మరణం పొందింది.

జీవితావసర వస్తువులన్నీ ఆహుతి అయిపోయాయి. సుమారు 100 రూపాయల వరకూ సొమ్ము కూడా తగలబడి పోయింది. గ్రామస్థులు వారికి కొంత సహాయం చేశారు.

(8 వ కాలం తరువాయి)

ఉ. 6.30 (రి; 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గాయనీమ. భూపాళరాగం...; ప్రసంగం; 7.0 తె వా; 7.15 గాయనీమ-శివభూపతియు. కావ్య పఠనము; విశేషాలు, ధరలు, రేడియో కార్యక్రమం, వాతావరణ; 8.0 భారతి సేకరణ పలుకులు: ప్రసంగం పి. వి. నరసింహారావు; 8.15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-30 వి. ఇందిరాదేవి (గీ; 8.30 టి. ఆర్. చెల్లం వకవర్తి 9.0 అం ఉ వా; 9.30 కాటికి హిందీ; 10.0 ఎన్. బి. దేక్ పాండే ఖ; 10.30 ప్రసార సమాప్తి

రేడియో

(ఫిబ్రవరి 9, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం. 7.0 (తె. వా) 7.15 మద్రాసు నుండి వార్తలు. 7.30 మద్రాసు వార్తలు; 8-0 అం. వా; మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - హిందీ పాఠం; మన చుట్టూగల ప్రాణికోటి. పురుగులను గీచే పద్ధతులు - ప్రసంగం: బి. ఎ. రామారావు. 1.0 మద్రాసు నుండి వార్తలు. 1.40 (హిం. తె వా) 2.0 మద్రాసు నుండి వార్తలు; 4.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు—భారతీయ చిత్రకళ. అలంకార సంపద—ప్రసంగం; బృంద గానము. పాఠశాల దినచర్య; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు - సాహిత్యములో ప్రాచీన నగరములు: హస్తినాపురము—ప్రసంగం; బృంద గానము - హిమవత్ప్రదేశములు: ఉదకమండలం - ప్రసంగం; సా॥ 5.30 ఎ. బాలాత్రిపురసుందరమ్మ (వీ; 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6.20 (రి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం - తెనాలి వారు. వాణిజ్యము; విశేషాలు; వ్యవసాయోత్పత్తి: కె. మంగరాజు—ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం—గీతావళి. బి. పాపారావు; 7.30 వాద్యబృందం; 7.45 (రి); 8.0 ఎ. బాలాత్రిపురసుందరమ్మ (వీ); 8.30 ఈమని వెంకటరమణమ్మ (గా); 9.0 అం. వా; 9.15 ప్రసంగం (అం); 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఏ: 211.3 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 ఎమ్. మన్మథసుందరం (గా); 8.0 (అం. వా); మ. 1.0 మహిళామండలి —మద్దూరి నారాయణ వక్ష్మి: పాట—ప్రసిద్ధ ద్విపద కావ్యములు పండితారాధ్య చరిత్ర— ప్రసంగం: బి. ఆదిలక్ష్మి: ధర్మ వేదిక: సినిమాలవల్ల నాటకాలకు నష్టం కలిగించా - చర్చ - పాల్గొనువారు: కొమ్మూరి పద్మావతీదేవి. టి. రత్నాదేవి; 1.30 (రి; 1.40 (హిం. వా; 1.50 (రి; 4-30 (రి; సా॥ 5.30 హూ హూ మనచ్ఛాస్త్రి హరి అమృతరామ శాస్త్రి (వయొలిన్) యుగళం; 6.0 (ఆం. వా - వారి ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (అం); 6.15 మధురా ఆర్. నాగరాజం; 7.0 (రి); 7.45 తిరువయ్యారు-తంజావూర్ టి. వి. నాందపిళ్లై (వీ); 9.0 (అం. వా); 9.15 హిందీపాఠం; 10.0 (రి); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ. 7.0 తె వా; 7.15 వాతావరణ సూచన; మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 హిం రి; 1.30 (అం. వా); 1.40 (రి; 1.50 తె వా; 2.0 విద్యా విన్యాసము; 3.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (రి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తె వా; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 వర్థమాన సమస్యలు: దివ్య... సమస్య - ప్రసంగం టి. వేణుగోపాలరావు 9.30 వి. ఎక్. శ్యామరావు, 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (రి; 7.0 తె వా; 7.15 ఆర్. చెల్లం వకవర్తి దీక్షితర్ కృతులు; 7.45 మ్యూజిక్ ఫర్ ...; 8.0 అం హిం. వా. 8.30 ఎ. బి. శేక్ పాండే (ఖవ్); 8.45 మ్యూజిక్ ఫ్రం ... (గీ); మ॥ 12.30 (రి. 1.0 మహిళాసమాజం - ఎర్రకోరంగం: వివాహవ్యవస్థ - పెండ్లి పాటలు: వి. ఇందిరాదేవి; గ్రహణములు, కర్పూర శ్రీ ... డాక్టర్ ప్రసంగం; 1.45 తె; 1.50 తె వా; సా॥ 5.30 ఎక్ బి. శేక్ పాండే ఖ); 5.40 న్యూహోన్ దేశం

(మిగతా 7 వ కాలంలో)

సజీవమైన శక్తి



మీరు గూడా వాటర్‌బరీస్ కాంపౌండుతో పొందండి

మీ రోజువారి ఆహారముతోపాటు మంచి రుచికరమైన వాటర్‌బరీస్ కాంపౌండును పుచ్చుకున్నచో, బహు సూక్ష్మ కాలములో సజీవమైన శక్తి ఉత్సాహములను మీరు పొందగలరని తెలుసుకొనెదరు. ఖనిజములు సవార్థములతో నిండి, వాటర్‌బరీస్ కాంపౌండు మీ శరీర శక్తిని వృద్ధిచేసి, అలసటను పోగొట్టి, దగ్గు పడిసెములనుంచి కాపాడును. పిల్లలకు పెద్దలకు చక్కటి ఆరోగ్యకరమగు టానిక్.



వాటర్ బరీస్ కాంపౌండ్

ఉమ్ములను శక్తివంతముగా మందను

NAS 42 53

భారీ కట్టడపు పనులకు మీరు అగ్రికోపై ఆధారపడండి!



అగ్రికో పనికితగిన పనిముట్లు!

భూమి సాగుపడికి త్రవ్వుటకు లేక ఆనకట్టలు కట్టుటకు మరి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమములకైనను అగ్రికో పనిముట్లు మీ అవసరములను తీర్చును. దృఢమై, సరియగు నిర్మాణముగల్గి అద్భుతముగా పనిచేయుట వేత ప్రతిచోట కంట్రాక్టర్లు వీటినే ఎన్నుకొనుచున్నారు

టాటా అగ్రికో పనిముట్లు

ది టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్



చదరపు ముఖపు పావెల్:
ఆ యస్. ఐ. కొలతల్లో హై కార్బన్ ఉక్కుతో తయారుచేసి గట్టిపరచి పదునుపెట్టినది.



పశ్చిమ భారత పార:
అద్భుతమైన దృఢత్వము, అతిశ్రేష్ఠ ఉపయోగిత వినియోగించుటకు వీలుగా ఒంటి రంపాలుగల పన్నుల



పికాసి:
రెండు రకముల గలవు. ఉక్కుతో తయారై దీర్ఘకాలము మన్నును.



గడ్డపార:
5 అ. 6 అం. పొడవు, 7/8" నుండి 1¼ అం. వ్యాసముగల హై కార్బన్ ఉక్కుతో తయారు చేయబడినవి.

హైదరాబాద్, విజయవాడ, మద్రాసులలో
కవిరాజ్ పండిట్ మస్తరామ్ శర్మ, వైద్య వాచస్పతి. (ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు)

ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు వారిని దిగువచోట్ల చూడండి
రాజ్ మహల్ హోటల్, 48, ఆక్సఫర్డు వీధి, సికింద్రాబాద్, ఫోన్: 7474
ప్రతినెల 10, 11 తేదీలలో
శిల్‌కస్ హోటల్: సుమతి బిల్డింగ్, గాంధీనగర్, విజయవాడ-2 ఫోన్: 286
ప్రతినెల 12, 13 తేదీలలో
అంబాసడర్ హోటల్: 151, మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్: 86923.
ప్రతినెల 14, 15 తేదీలలో
వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు. సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥ కు సంప్రదించండి. పై షెడ్యూలు గమనించి ఆ తేదీనవారి వైద్య సలహాను తీసుకోండి.
నవరత్న కల్ప వాడండి
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము. దిగువ జబ్బులకు అమోఘ నివారిణి: గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం వివర్ణమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము. ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.
ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, శేలం, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం క్యాంపుల అడ్రెసును, ఉచిత క్యాటలాగుకు వ్రాయండి.
Manager, NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India) Grams Navratna — Phone 401

ఆల్బో-సాంగ్

చిన్నలకు, పెద్దలకు అనుదిన ఆహారమునకు శాస్త్రీయమైన ఉపబలము.
★ రక్తమును అభివృద్ధి పరచును.
★ అద్భుతమయిన శక్తినిచ్చును.
★ జీర్ణశక్తిని పెంపొందించును.
కోరినవారికి వివరములు పంపబడును
J. & J. DeChane
RESIDENCY ROAD, HYDERABAD-DECCAN
ఆంధ్ర అండ్ మద్రాసుకు డిస్ట్రిబ్యూటర్లు:- పి. ఆర్ శేఖర్ అండ్ కంపెని, గుంటూరు 153, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు.

for Accuracy & Durability...
German Made
Simplex
ALARM TIME PIECE

No. 311
"సింప్లెక్సు" సరియైన వేళకు నిద్ర నుండి లేచే మీ సమస్యను సులభపరుస్తుంది. 3" తెల్లడయలు. రేడియం అంకెలు, ముల్లులతో, పూర్తిగా నికిలీ ప్లేటెడ్ కేసు. ఖరీదు రు. 20/- లు.
"ఆర్డర్‌తోపాటు రు. 5/- పంపండి"
L. BHAGAT & CO.
82 84, ABDUL REHMAN STREET BOMBAY 3
400, KALBADEVI ROAD BOMBAY 2

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

క్రీడాలోకం

అనంతపురం ప్రాంతీయ స్కూళ్ల వ్యాయామ క్రీడలు

కర్నూలు, ఫిబ్రవరి 7—అనంతపూర్ ప్రాంతం జిల్లాలలోని స్కూళ్ళ వ్యాయామ క్రీడలలో విన్నర్సు, రన్నర్సు వివరాలు క్రింద ప్రకటించబడుతున్నాయి:

(1) హాకీ-విన్నర్స్ చిత్తూరు, రన్నర్స్ అనంతపురం (2) వాలీబాల్-విన్నర్స్ చిత్తూరు, రన్నర్స్ ఉత్తరగుంటూరు (3) 100మీటర్లు-గులాం మొహిదీన్, కర్నూలు మొదటివాడు; మహమ్మద్ హనీఫ్ (కడప) రెండవవాడు; టి. వెంకట్రామయ్య (చిత్తూరు) మూడవవాడు. (4) 200 మీటర్లు-గులాం మొహిద్దీన్ (కర్నూలు) మొదటివాడు; ఏ సుబ్రహ్మణ్యం చిత్తూరు రెండవవాడు; ఎస్. సుబ్బారావు (దక్షిణ గుంటూరు) మూడవవాడు (5) 800 మీటర్లు-గులాం మొహిద్దీన్ మొదటివాడు; పి. రంగారెడ్డి (చిత్తూరు) రెండవవాడు; క. శేషురాజు (కడప) మూడవవాడు.

(6) లాంగ్ జంప్, గంగాధరం (చిత్తూరు) మొదటివాడు; ఎస్. సుబ్బారావు రెండవవాడు; పున్నయ్య, దక్షిణ గుంటూరు) మూడవవాడు. (7) హై జంప్-బాలకృష్ణ (చిత్తూరు) మొదటివాడు, అబ్దుల్ ఖాదర్ (కడప, క. రాధాకృష్ణమూర్తి, ఆర్. కృష్ణమూర్తి (ఉత్తర గుంటూరు) ముగ్గురూ రెండవ వర్త్త (8) పోల్ వాల్ట్—గంగాధరం (చిత్తూరు) మొదటివాడు, నయ్యాజ్ అహమ్మద్ (చిత్తూరు) రెండవవాడు; ఎమ్ ఎస్. శెట్టియా (కర్నూలు) మూడవ వర్త్త. (9) హాప్-స్టెప్ అండ్ జంప్—ఎస్. సుబ్బారావు మొదటివాడు; గంగాధరం, రెండవవాడు; పున్నయ్య మూడవవాడు. (10) షాట్ పుట్—సయ్యద్ అహమ్మద్ మొదటివాడు; మహమ్మద్ ఘౌస్ (కడప) రెండవవాడు; ఎస్. సుబ్బారావు మూడవవాడు. (11) రిలే—దక్షిణ గుంటూరు ఫస్టు, కడప, సెకండు; అనంతపురం థర్డు. (12) ఆల్ రౌండ్ ఇండివిడ్యుయల్ చాంపియన్ షిప్‌కు డి యస్. రెడ్డి మెడల్—గులాం మొహిద్దీన్ (కర్నూలు), (13) ఆల్ రౌండ్ జిల్లా ఛాంపియన్ షిప్పు-చిత్తూరు.

నిడదవోలులో బాడ్మింటన్ పోటీలు

13 వ తేదీనుంచి

(మన విలేకరి)

నిడదవోలు, ఫిబ్రవరి 3—నిడదవోలు అభ్యుదయ సమితివారిచే స్థానిక బోర్డు ఉన్నత పాఠశాల ఆటస్థలంలో జిల్లా బాడ్మింటన్ ఆటల పోటీలు జరుపబడుననీ, ప్రవేశ రుసుము టీము ఒక్కింటికి అయిదు రూపాయల చొప్పున వసూలు చేయబడుననీ, ఈ నెల 8 వ తేదీతో పోటీల ప్రవేశ రుసుము తీసుకొనుట ఆఖరనీ, 13 వ తేదీనుంచి ఆటల పోటీలు ప్రారంభమగుననీ, స్పోర్ట్సు సెక్రటరీ శ్రీ ఆర్. ఎస్. సత్యనారాయణ గారు తెలియజేస్తున్నారు.

రేపల్లె బాడ్మింటన్ పోటీలు

రేపల్లె, ఫిబ్రవరి 4—అఖిల భారత బాడ్మింటన్ పోటీలు యీ నెల 14 నుంచి యిక్కడ జరుగు సందర్భంలో మద్రాసు, మధుర, శ్రీరంగం పట్టణములవారు సీనియర్ టోర్నమెంట్సులో గెలిచినవారు ఒక్కరయినా ఆ టీములు మేజరు రౌండ్సులోనే ఆడవలసియుండునని టోర్నమెంటు కార్యదర్శి శ్రీ వి. యల్. నారాయణ గారు తెలియపరుస్తున్నారు.

ప్రభుత్వ విధానాలపై తీర్పు

ఈ ఎన్నికలద్వారా ప్రజలు ప్రకటించాలని కేరళ ఎన్నికలలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

కొట్టాయం, ఫిబ్రవరి 6—

రాష్ట్రాలలోను, కేంద్రంలోను జరుగుతున్న పరిపాలన మంచి చెడ్డలపై తీర్పు చెప్పే అవకాశం ఈ ఎన్నికలద్వారా కేరళ ప్రజలకు లభించిందని నేను కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ పేర్కొన్నారు. ఎన్నికల అనంతరంకూడ ప్రజలు కాంగ్రెస్‌ను బలపరచాలన్నారు.

ఉత్తరాది, దక్షిణాది సౌందర్యాలు కలిగిన వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, ఇదే మనదేశం ప్రత్యేకత అని శ్రీ నెహ్రూ అన్నారు.

"భారతమాతకు జై" అని అందరూ నినాదాలు చేస్తారు. భారతమాత అంటే ఎవరు? ఆమె స్వరూపమేమిటి? గుణగణాలేమిటి? ఈమెను నేను ఎక్కడ కనుగొనగలను అనే ప్రశ్నలతో నేను కొంతకాలం బాధపడ్డాను; అన్వేషించాను. చివరకు ఆమెను నేను మన ప్రాచీన గ్రంథాలలో, ప్రాచీన శిల్పకళాఖండాలలో, మన చరిత్రలో, సంప్రదాయంలో అటువంటి ప్రశస్తమైన అన్నిటిలోను భారతమాతను నేను కనుగొన్నాను." అని ఆయన అన్నారు.

ఇండియా అంటే భూగోళంలో ఒక భాగం మాత్రమే కాదని కేవలం ప్రత్యేకత వున్నదానిపై వుంటే అదట్టిది? ప్రపంచానికి భారతదేశం ఇవ్వగల సందేశం ఎట్టిది? అనే విషయాలను మనం ఆలోచించవలసి వున్నదన్నారు.

దేశంలోని నదులు, పర్వతాలు, రకరకాల ప్రజలు, వివిధ సంప్రదాయాలు ఇవన్నీ భారతమాతను తెలుసుకోడానికి ఉపయోగపడగలవని శ్రీ నెహ్రూ అన్నారు. ఇండియా ఒక మహత్తరమైన దేశమని ఆయనఅన్నారు ఆమె సౌభాగ్యం అద్వితీయమన్నారు కేవలం ఖాళీ మాపుల వల్ల ఈ బండారాన్ని చూడలేమని, పరిశోధక దృష్టితో పరిశీలించాలని ఆయన అన్నారు. వేలకొలది సంవత్సరాల చరిత్రను అనుభవానికి మనం వారసులన్నారు పరిశోధించే కొలదీ మనదేశ సౌభాగ్యం గురించిన క్రొత్త ఎంతో వెలుగులోకి వస్తున్నదన్నారు.

ఇదంతా సమగ్రంగా ప్రజలు తెలుసుకోవాలని, ముఖ్యంగా భావిబాధ్యతలను వహించవలసిన యువకులు భారతమాత నిజస్వరూపాన్ని గ్రహించాలన్నారు తమతరం ముగిసి పోతున్నదనీ, తరువాత భారత ప్రతిష్ఠను, సంప్రదాయాన్ని, భారతదేశ ప్రత్యేకతను కాపాడవలసిన వారు యువకులేనని, అందువల్ల వారు ఈ విషయాలన్నిటిని బాగా పరిశోధించి తెలుసుకోవాలని ఆయన అన్నారు

దేశ స్వాతంత్ర్యంకోసం గాంధీజీ నాయకత్వం క్రింద తాము జరిపిన పోరాటం గురించి శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. దేశస్వాతంత్ర్యంకోసం ఎంతో సంతోషంతో తాము కష్టాలు పడ్డామన్నారు ఉన్న దారిద్ర్యాలకోసం కష్టపడడంలో వుండే ఆనందం మరెందులోను వుండదన్నారు.

కష్టపడి స్వాతంత్ర్యాన్ని సంపాదించామేకాని, దానితో తమపని ముగియలేదని, ఇంకా సాధించవలసింది చాలకలదని ఆయన అన్నారు. గత 5 6 సంవత్సరాలుగా ఇండియా ఏ విధంగా పురోగమిస్తున్నదో ప్రపంచమంతా గమనిస్తి చూస్తున్నదన్నారు.

"రేపు ఇండియా ఏమి చేస్తుంది?" అనేది ప్రపంచానికి కొక ముఖ్యప్రశ్న అయిందని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు ఈ ప్రశ్న ప్రపంచానికి ఎంతముఖ్యమో ఇండియాకు కూడా అంతే ముఖ్యమని, రేపటి ఇండియాను నడిపించవలసిన మన యువకులకు ఇది మరీ ముఖ్య ప్రశ్న అని ఆయన అన్నారు. ఇటువంటి ఎన్నికల లాంటి చిన్న విషయాలలో సహితం పెద్ద సమస్యల దృష్ట్యానే మనం ప్రవర్తించాలన్నారు.

గత ఆరు సంవత్సరాలలోను ఇండియా సాధించిన ఫలితాలు మహత్తరమైనట్టివని వాటిని గురించి శ్రీ నెహ్రూ వివరించారు. ఈ ఎన్నికల ప్రాముఖ్యం గురించి చెపుతూ, ఏ సిద్ధాంతాలను, ఏ విధానాలను ప్రజలు బలపరుస్తున్నారో ఈ ఎన్నికలలో తేలవలసివున్నదన్నారు అనేక విషయాల దృష్ట్యా, ముఖ్య సమస్యల దృష్ట్యా కాంగ్రెసే ఈ ఎన్నికలలో విజయం పొందాలని తాను కోరుతున్నానన్నారు. ఎన్నికలలో ఉద్రేకాలు కలగడం సహజమని, క్షణికమైన ఉద్రేకాలకు లోబడి ప్రజలు ఎవరూ అనవసరంగా ప్రవర్తించకూడదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెసు ఎన్నికలలో గెలవాలని, కాంగ్రెస్ సంస్థ బలంగా వుండాలని తాను కోరుతున్నానన్నారు. అది దేశానికి, ప్రపంచానికి అవసరమన్నారు.

ఆ ప్రాంతపు ఒక బిషప్పు మలయాళం భాషలో జారీ చేసిన ఒక సర్క్యులరును గురించి చెపుతూ, మతానికి, రాజకీయాలకూ సంబంధం లేదని, ఆ బిషప్పు తప్పో ఒప్పో తన అభిప్రాయాన్ని తాను చెప్పే స్వాతంత్ర్యాన్ని కలిగివున్నాడన్నారు విశ్వాసానికి ప్రతిమతానికి ఒక ఆర్థిక మార్గం ప్రాతిపదికగా వుంటుందని, కమ్యూనిజం కూడా ఒక మతమేనని, దానిని కూడా కొందరు గుడ్డిగానే అనుసరిస్తున్నారని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఉదయమే తన కార్యక్రమాన్ని ప్రారంభించి అనేక బ్రహ్మాండమైన మహాసభలలో ప్రసంగించారు కాంగ్రెస్ అభ్యర్థులను బలపరచి కాంగ్రెస్ విజయానికి తోడ్పడవలసిందిగా ప్రజలను ఆయన కోరారు.

ఆంధ్రదేశంలో బాల భటోద్యమం

గ్రామాభివృద్ధికి దోహదం చేసేదిగా వుండాలని నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 5-గ్రామసంక్షేమ కార్యకలాపాలకు తోడుగా వుండేటట్లు స్కౌటింగ్ అండ్ గైడింగ్ కార్యకలాపాలు నిర్వహింపబడాలని నిన్న యిక్కడ రాజభవన్‌లో గవర్నర్ శ్రీ సి యం త్రివేది అధ్యక్షతను జరిగిన ఒక సమావేశంలో నిర్ణయించారు.

విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఒ పుల్లారెడ్డి, ఆంధ్రరాష్ట్రంలోని భారత్ బాయ్‌స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ డి యస్. రాజారావు గార్లు సమావేశానికి హాజరైన వారిలో వున్నారు

ముఖ్యంగా మురికిపేటలను బాగు చేయడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను, గ్రామ పంచాయతీ కార్యకలాపాలను కమ్యూనిటీ ప్రాజెక్టు అధికారుల పర్యవేక్షణ క్రింద పరస్పర సహకారంతో నిర్వహించబడతాయి

రాష్ట్రంలో స్కౌటింగ్, గైడింగ్ కార్యకలాపాలను తీవ్రతరం చేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం తగినంత ఆర్థిక సహాయం చేయగలదని కూడా తెలుస్తున్నది.

ఆయా విద్యాసంస్థలలోని అధికారులు ఈ నూతన పథకాన్ని సక్రమంగా అమలు జరిపేందుకు వీలుగా విద్యాశాఖ డైరక్టరు, పాఠశాలల డివిజనల్ ఇన్స్‌పెక్టర్లు తగు చర్యలు తీసుకుంటారు.

కర్నూలు ఆయుర్వేద వైద్యులసభ

కర్నూలు, ఫిబ్రవరి 5—కర్నూలులోని ఆయుర్వేద వైద్యులు నిన్న సాయంత్రం ఇచ్చట మేకంవారి సత్రంలో డాక్టరు జి గోపాలకృష్ణ గారి అధ్యక్షతను సమావేశమై తమ ఇబ్బందులను గురించి చర్చించనున్నారు. ఆయుర్వేద వైద్యమండలి తరఫున ప్రభుత్వంవద్దకు రాయబారం వచ్చిన శ్రీయుతులు క విష్ణువర్ధనరావు, జి. సుబ్రహ్మణ్యశాస్త్రి, కవిరాజ మోహన్ గార్లు ఆంధ్రదేశంలో రిజిష్టర్డు కవిరాజ వైద్యమండలి కార్యకలాపాలను గురించి సభలో ప్రసంగించారు.

ఏప్రిల్ నెలలో కర్నూలుజిల్లా ఆయుర్వేద వైద్యుల మహాసభను జరపాలని సమావేశంలో నిర్ణయించారు.

తూర్పు గోదావరిజిల్లా సహకార సంఘాలకు లిక్విడేటర్ల నియామకం

కర్నూలు, ఫిబ్రవరి 5—ఆంధ్ర ప్రభుత్వం అడిషనల్ జాయింటు రిజిస్ట్రార్ తూర్పు గోదావరి జిల్లాలోని సహకార సంఘాలను ఎత్తివేయడానికి ఈ దిగువ పేర్కొనబడిన వారిని లిక్విడేటర్లుగా నియమించారు.

రాజమండ్రి, అనంతవరం, అ ని డి. ఆత్రేయపురం, ముమ్మిడివరం, అమలాపురంలలోని ఉత్పత్తి, కొనుగోలు సహకార సంఘాలకు లిక్విడేటర్‌గా రాజమండ్రి డిప్యూటీ రిజిస్ట్రార్ నియమించబడినారు.

సామర్లకోట ఉత్పత్తి, కొనుగోలు సహకార సంఘం, పెదపూడి ఉత్పత్తి, కొనుగోలు సహకార సంఘం, గొల్లల మామిడి మార్కెటింగ్ సహకార సంఘం, కొత్తపల్లి ఉత్పత్తి, కొనుగోలు సహకార సంఘం అనువాటికి లిక్విడేటర్ గా కాకినాడ డిప్యూటీ రిజిస్ట్రార్ నియమించబడినారు

(1 వ పేజీ తరువాయి)

శుభలక్షణం కాని. వ్యాయామ క్రీడలకు తగినంత సౌకర్యాలు కొన్ని జిల్లాలలో లేవనే చెప్పవచ్చు. క్రమంగా విద్యాధికారులు, స్థానిక సంస్థలు ప్రతికూలంగా ఆటమైదానాలు ఏర్పాటు చేయగలరని ఆశిస్తున్నాను.

"విద్యార్థులు రేపటి పౌరులు విద్యార్థులు విద్య పూర్తి చేసుకొన్న తరువాత వివిధ జీవితరంగాలలో ప్రవేశిస్తారు. మీరు క్రీడా భూమిలో నేర్చుకొన్నవన్నీ అప్పుడు జీవితంలో అమలుపరచవలసివస్తుంది మీరిక్కడ క్రమశిక్షణ, సామరస్యంతో పనిచేయడం నేర్చుకున్నారు ఈ కఠిన శిక్షణను, సమైక్యాన్ని కలిసి కట్టుగా పని వినియోగించుకోవాలని, ఉత్తమ పౌరులు కాగలరని ఆశిస్తున్నాను. విద్యార్థులు ఉత్తమ పౌరులు కావడంమీదనే ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు ఆధారపడివుంది."

కార్యదర్శి శ్రీ డి ఎస్. రాజారావు వందన సమర్పణ చేశారు

గవర్నర్ సతీమణి శీలవతికుమారి త్రివేది గారు గెలుపొందినవారికి బహుమానాలు పంచి పెట్టారు

10 లక్షల మంది యాత్రికులు

కుంభమేళనుంచి తిరిగివెళ్లినారట

(మన విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—కుంభమేళకు వచ్చిన యాత్రికులలో ఇంతవరకు దాదాపు 10 లక్షల మంది రైళ్ళలో స్వగ్రామాలకు తిరిగి వెళ్ళారు.

నిన్న సాయంత్రం గంటకు ముగిసిన ప్రత్యేక రైళ్ళు బొప్పంత బయలుదేరి వెళ్ళింది గత మూడు రోజులలోను కుంభనగర్ నుంచి 217 ప్రత్యేక రైళ్ళు బయలుదేరి వెళ్ళినవి.

నేటి మధ్యాహ్నానికి ప్రయాగ స్టేషనులో 4,000 మంది, సంగం స్టేషనులో 500 మంది, అలహాబాద్ జంక్షన్‌లో 2,000 మంది మాత్రమే వున్నారు

అయితే, మీటర్ గేజ్‌లో మాత్రం ఇంకా రద్దీ తగ్గలేదు కాశీకి, అక్కడ గల స్టేషనులకు మీటర్ గేజ్ మార్గంలో వెళ్ళడానికి టిక్కెట్లు కొనుక్కున్న వారిని కూడా బ్రాడ్ గేజ్ ద్వారా పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఫిబ్రవరి 2 వ తేదీన కుంభమేళాకు విశేషంగా యాత్రికులు వచ్చారు. ఆరోజున 2,70,000 మంది కుంభనగర్‌కు వచ్చారు. ఆరోజు వచ్చిన ఇంత జనం ఎన్నడూ రాలేదు కుంభమేళనుంచి తిరిగివెళ్ళడానికి రద్దీ జోరుగా ఫిబ్రవరి 3 వ తేదీనే ప్రారంభమైంది. ఆరోజున 88 ప్రత్యేకరైళ్లు నడుపబడినవి మర్నాడు 88 ప్రత్యేక రైళ్లు ఫిబ్రవరి 5 వ తేదీన 95 ప్రత్యేక రైళ్లు నడుపబడినవి.

కుంభమేళాలో ఫిబ్రవరి 3 వ తేదీన తొక్కిసలాటలో మరణించినవారిసంఖ్య సరిగా ఎంతో నిర్ణయించగా ప్రభుత్వం ప్రకటించాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి సి జోషి నేడొక ప్రకటన చేశారు.

(1 వ పేజీ తరువాయి)

కులకు ఉపయోగము వివాద విషయముగా యీ సమస్య, ఈ ఉత్తరాది, దక్షిణాది అని వున్నది. మిల్లులకు, చేనేత పరిశ్రమకు వివాద విషయముగా వున్నా పరవాలేదు వివిధ ప్రాంతముల వివేక సమన్వయం కద్దుగా వున్నది.

వస్త్ర వివాదాల విషయంలో శ్రద్ధ పూనుకొని కొంత ధర ఎక్కువైనా విడి రోజులకు [illegible] దార్లు చేనేత బట్టను వుపయోగించేటట్టు కృషి చేయవలెను విదేశీ [illegible] దార్లలో విరుద్ధ అభిప్రాయం కలిగించకుండా చూడుకోవలెను అని చేస్తాము యనిచేస్తాము అని చెప్పు వుపన్యాసకుల మాటలు విని మోసపోరాదు. మీరు అనుకొన్నంతగా చేనేత సత్వరమే తీసుకొనక పోవుచున్నాము కాని, కొంత సహాయం చేయుచున్నాము 10 లక్షలనుంచి 5 కోట్ల వరకు పెంచి మీకు సహాయం చేయనిచ్చు యింది, ఇందులో మార్పులు అవసరమైన ఇంకా హెచ్చు చేయుటకు ప్రయత్నించుచుము. మీ చేనేత సహకార సంఘములలో నాటికి 33 మంది ఇప్పటికి మెంబర్లుగా చేరుకున్నారు కాని, అందరు సహకార సంఘములలో చేరాలి. సహకార సంఘముల వలనే [illegible] లాభం పొందుచున్నారు. అని పచరించి అందరు ఐక్యతతో తగిన కృషిచేసి సహకార సంఘములవల్ల పారిశ్రామికులకు హెచ్చు సౌకర్యములు కలుగునట్లు చేయవలెను. చేనేతబట్ట విదేశీ ఎగుమతులు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుచున్నది. చేనేత బట్ట విక్రయాలకు విదేశములలో దుకాణములు పెట్టి బట్ట విక్రయాలకు పూనుకొనుచున్నాము యిందువల్ల పరిశ్రమాభివృద్ధికి కొంత మట్టుకు వీలగును నూలు కంట్రోలు ధరలకు సహకార సంఘాల ద్వారా సప్లయి చేయుటకు ప్రయత్నించుచున్నాము పత్తికర హెచ్చువల్ల నూలుధరలు హెచ్చు అగుచున్నవి. మిల్లువారు నూలు ధర పెంచుచున్నారని మీరు అనుకొనుచున్నారు. నూలు ధర పెంచలేదు. పత్తిధర పెరిగింది. రు 300/- ల నుండి రు 700/- వరకు పత్తి పెరిగింది. ఇందువల్ల నూలు పెరిగినది. మిల్లులకు కంట్రోలు చేయగలను కాని, పత్తిపండించు రైతుకు కంట్రోలు చేయలేను. పత్తి ఉత్పత్తిదారునకు సరియైన ధర రానట్లయితే అందువల్ల చేనేత వారు నూలునకు హెచ్చుగా కొనవలసి వచ్చినది. మిల్లులు ధరలు కంట్రోలు చేసినా పరవాలేదు గాని పత్తి ఉత్పత్తిదారు కంట్రోలు చేయుట కష్టము నూలు కంట్రోలు రద్దుచేసినాము పరిస్థితులనుబట్టి మళ్లీ తిరిగినంత హెచ్చుధర పెరిగలేదు. [illegible] మీరు చికాకు పడవద్దు [illegible] తగినంత ధర వచ్చినా హెచ్చు లేదు [illegible] ప్రయత్నించుచున్నాము మార్కెటింగు [illegible] ప్రభుత్వవృద్ధికి తీసుకొని వచ్చిన వాటిని విచారించి తగు పద్ధతిని మార్పు చేస్తాము. పండిట్ నెహ్రూ చేనేత పరిశ్రమాభివృద్ధికి, దానికి [illegible] కల్పించుటకు ప్రయత్నించుచున్నారు మీకు తగిన సహాయము చేయుటకు ప్రయత్నించుచున్నాము [illegible]

"ఆ సభలో చేనేత పారిశ్రామికుల [illegible] మంత్రి [illegible] అభివందనాలు సమర్పించారు [illegible] మంత్రి గుంటూరు వెళ్ళారు.

నాగార్జున కొండ శిల్పాలు

నందికొండ ప్రాజెక్టు నిర్మాణంవల్ల ప్రమాదం రాకుండా కాపాడ్డం సాధ్యపడదని ఇంజనీర్ల అభిప్రాయమట

(మన విలేకరి) విజయవాడ, ఫిబ్రవరి 6—

నందికొండ ప్రాజెక్టు నిర్మాణంవల్ల నీట మునిగిపోగల నాగార్జునకొండ శిల్పాలను ముందుగానే త్రవ్వించి మరొక చోటికి చేర్చడం అసాధ్యమని ఇండియా ప్రభుత్వంనుంచి వచ్చిన నిపుణుల కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

అయితే, శిల్పాలను రక్షించడానికిగాను అక్కడ వున్న కొండలకు సిమెంటుగోడను కట్టి నాగార్జునకొండ శిల్పాలు వున్న ప్రాంతం నీటిలో మునిగిపోకుండా నివారించవచ్చునన్న సూచన జరిగినదని తెలుస్తున్నది కూడా.

నందికొండ ప్రాజెక్టును గురించి ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాల జాయింటు రిపోర్టు ఈ నెలాఖరులోగానే ప్లానింగ్ కమిషన్‌కు అందజేయబడగలవని, నాగార్జునకొండ శిల్పాలను గురించి, పురాతత్వ పరిశోధక శాఖవారి అభ్యంతరాలను గురించి ఇంజనీర్లు ఆందోళన చెందరని, ఈ విషయంలో తుది నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం చేయవలసి వుంటుందని ఇండియా ప్రభుత్వం వాటర్, పవర్ కమిషన్ సాంకేతిక నిపుణుడు శ్రీ బల్వంత సింగ్ నాగ్ నేడిచ్చట తెలియజేశారు.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణంవల్ల నాగార్జునకొండ శిల్పాలకు ముప్పు వాటిల్లకుండా వాటిని భద్రపరచడానికి తీసుకొనదగు చర్యలనుగురించి ఆలోచించేనిమిత్తం కేంద్ర, ఆంధ్ర, హైదరాబాద్, ప్రభుత్వాల పబ్లిక్ వర్క్సుశాఖల అధికారులు, పురావస్తుతత్వ పరిశోధక శాఖాధికారులు సమష్టిగా ప్రాజెక్టు స్థలాన్ని గురువారంనాడు పరిశీలించారు.

అనంతరం ఆ విషయమై చర్చించడానికి సమావేశం జరిగింది

ఇండియా ప్రభుత్వ, విద్యాశాఖ వారి ప్రోత్సాహంపై ప్రాజెక్టు స్థలాన్ని పైని పేర్కొన్న అధికారులు సమష్టిగా పరిశీలించడం జరిగింది.

నందికొండ ప్రాజెక్టువల్ల నాగార్జునకొండ శిల్పాలకు ప్రమాదం వాటిల్లగలదని పురావస్తుతత్వ పరిశోధకశాఖవారు అభ్యంతరం తెలుపగా ఇండియా ప్రభుత్వ విద్యాశాఖవారు ఆ విషయమై పరిశీలన జరిపించడం అవసరమని భావించారు.

కేంద్ర ప్రభుత్వ వాటర్ పవర్ కమిషన్ డైరక్టర్, సాంకేతిక నిపుణుడు శ్రీ బల్వంత్ సింగ్ నాగ్, ఆంధ్ర ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యార్, విజయవాడ స్పెషల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ జి ఎ నరసింహారావుగారు, హైదరాబాద్ ప్రభుత్వ నందికొండ ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇన్‌ఛార్జి మీర్ జాఫర్ ఆలీ, పురావస్తుతత్వ పరిశోధక శాఖ డైరక్టర్-జనరల్ సి. ఎ ఘోష్ (న్యూఢిల్లీ), విజయనగరం ఆగ్నేయ సర్కిల్ పురావస్తుతత్వ పరిశోధకశాఖ సీనియర్ గ్రేడ్ సూపరింటెండెంటు నందికొండ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించిన వారిలో కలరు.

శ్రీయుతులు రాయప్పచౌదరి (యం. పి.), కె సుబ్బారెడ్డి, (యం యల్. ఏ), కోనూరు కన్నయ్య (లోక్‌పార్టీ నాయకులు), పైనిపేర్కొన్న అధికారులవెంట వున్నారు.

పురావస్తు తత్వ పరిశోధక శాఖాధికారులు యిక్కడికి వచ్చి, యిక్కడనుంచి మోటారుకారులో మాచర్ల మీదుగా 'నాగార్జునకొండకు' వెళ్ళారు ప్రాజెక్టు స్థలాన్ని అధికారులు మూడు గంటలసేపు పరిశీలించారు. పిమ్మట అధికారులందరు కూర్చొని నాగార్జునకొండ ప్రాంతాన్ని రక్షించే మార్గాలు గురించి చర్చించుకున్నారు.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణ స్థలం ఇరువైపులా 600 అడుగుల ఎత్తున రెండు పెద్ద కొండలు వున్నవి ఈ రెండింటి మధ్యను అడుగున మూడు వేల అడుగుల వెడల్పు వుంది. మట్టంలో గ్రానైట్ రాళ్ళు వున్నవి కొండల శిఖరాల మధ్య అయిదువేల అడుగుల వెడల్పు వుంది ఆనకట్ట నిర్మాణానికి ఎంతో వీలుగా వున్నది.

హైదరాబాదు ప్రభుత్వం తరఫున నందికొండ ప్రాజెక్టు వ్యవహారాలను చూస్తున్న మీర్ జఫరాలీఖాన్, తమ ప్రాంతంలోవున్న నందికొండ గ్రామాన్ని చూపించారు ఇక్కడ నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి 115కోట్లు ఖర్చుకాగలదని, అందులో ఆంధ్రప్రభుత్వం 83 కోట్లు, హైదరాబాదు ప్రభుత్వం 32 కోట్లు పెట్టుకోవలసి వస్తుందని అంచనా వేశారు

ఈ ప్రాజెక్టు క్రింద ఆంధ్రరాష్ట్రంలో 14½ లక్షల ఎకరాలు, హైదరాబాదులో 5½ లక్షల ఎకరాలు సాగులోకి రావడమేకాక 168 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని కూడా ఉత్పత్తి చేయవచ్చు. ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల ఆంధ్రరాష్ట్రంలో 2 గ్రామాలు, 1,600 ఎకరాలు, హైదరాబాద్ వైపున 16 గ్రామాలు 30,000 ఎకరాలు మునిగిపోగలవు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరితంగా జరగాలని హైదరాబాదు ప్రభుత్వం కోరుకున్నదని, అందుకుగాను ఈ నెలాఖరులో జాయింటు రిపోర్టును ప్లానింగ్ కమిషన్‌కు అందజేసినప్పుడు పంచవర్ష పథకంలో రెండవ భాగంలో దానిని చేర్చడం జరుగుతుందని, జాయింటు రిపోర్టు రానప్పుడు ఇలా చేర్చడం భావించబడుతున్నది.

ఫలానాతేదీకి ఈ ప్రాజెక్టు విషయమై ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాల మధ్య జాయింటు ఒడంబడిక కుదరాలని ప్లానింగ్ కమిషన్ తరఫున గడువును పెట్టనందువల్లనే ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమౌతున్నదని భావించబడుతున్నది కూడా అయినప్పటికీ కృష్ణానది ప్రాజెక్టులన్నింటిని గురించి ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాల మధ్య తగు ఒడంబడికను సాధించడానికి పూనికతో కృషి సాగుతున్నట్లు చెప్పబడుతున్నది

కృష్ణానదికి సంబంధించిన సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులను వదిలివేసి వెంటనే నందికొండను నిర్మించాలని హైదరాబాద్ ప్రభుత్వం కోరుతున్నదని, కృష్ణాలోయ ప్రాజెక్టులలో భాగంగా నందికొండను సాధించాలని ఆంధ్ర ప్రభుత్వం కోరుతున్నదని తెలుస్తున్నది పురాతత్వశాఖవారి అభ్యంతరాలతో పాటు ఆంధ్ర, హైదరాబాద్‌ల మధ్య వున్న ఈ విధమైన అభిప్రాయభేదం కూడా నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డువస్తున్నట్లుగా తలంచబడుతున్నది. ఈ అభిప్రాయభేదాలను పరిష్కరించుకొని జాయింటు ఒడంబడికను తయారుచేయడానికిగాను ఆంధ్ర, హైదరాబాదు చీఫ్ ఇంజనీర్లు ఈ నెలలోనే సమావేశమౌతున్నారు కూడా.

పురాతత్వశాఖవారు చెబుతున్న అభ్యంతరాలను ఇంతవరకు రహస్యంగా వుంచడం జరిగినా, గుంటూరు జిల్లాలో యేలేశ్వరం అనేచోట నందికొండ నిర్మాణంవల్ల నాగార్జునకొండ ప్రాంతం నీట మునిగిపోకుండా కాపాడవచ్చునేమో పరిశీలించాలన్న ఉత్తరువులు జారీనట్లు తెలుస్తున్నది. అయితే నందికొండకు [illegible] మైళ్ళలోవున్న ఏలేశ్వరం వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ఆలోచనను 20 సంవత్సరాల కిందటనే హైదరాబాద్ ప్రభుత్వం విరమించింది కూడా.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణస్థలాన్ని ఇంజనీర్లు చూసి మధ్యాహ్నానికి ఇక్కడికి తిరిగి వచ్చిన తరువాత శ్రీ కె. కన్నయ్య చౌదరిగారు శ్రీ బల్వంత్ సింగ్ నాగ్‌కు, తదితర ఇంజనీర్లకు మెమొరాండాన్ని సమర్పించారు. త్వరలో ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు జాయింటు రిపోర్టును ప్లానింగ్ కమిషన్‌కు అందజేయాలని, పురాతత్వశాఖవారి అభ్యంతరాల కారణంతో ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకుండా చూడాలని ఈ మెమొరాండంలో కోరారు.

ఆర్థికాభివృద్ధి అధికోత్పత్తి

పంచవర్ష ప్రణాళికలో సాధించాలని శ్రీ గోపాలరెడ్డిగారి హితవు

కాకినాడ, ఫిబ్రవరి 6—భారతదేశం పరుల సహాయంపై ఆధారపడకుండా తన కాళ్ళపై నిలబడాలంటే పంచవర్ష ప్రణాళికను పూర్తిగా అమలుపరచడం ద్వారా ఆర్థికాభివృద్ధిని, అధికోత్పత్తిని సాధించడం అత్యంత ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న రాత్రి ఇక్కడ తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో చెప్పారు.

సమావేశానికి శ్రీ మొసలికంటి తిరుమలరావు (తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు)గారు అధ్యక్షత వహించారు.

ఆర్థిక వాంఛ లేకుండా కాంగ్రెస్ వారందరు త్యాగంతోను, క్రమశిక్షణతోను పంచవర్ష ప్రణాళికను అమలుజరుపడంలో కృషిచేయవలసిందిగా ఆయన ప్రబోధించారు

మద్యనిషేధాన్ని ఎక్కువ కట్టుదిట్టాలతో అమలుపరచాలని, గ్రామానికి స్వతంత్ర్యాన్ని దేశంలో ఏ మూలా లేకుండా చేస్తే కాంగ్రెస్ లక్ష్యం ఒకటి నెరవేరునట్లేనని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు.

కొత్తది!
తోముకోవటంతోనే
కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్టు
చిగుళ్లను గట్టిపరుస్తుంది





ఎర్రబడినవున్న చిగుళ్లలోని రక్తనాళములని క్లోరోఫిల్ గట్టిపరచ గలదని ఋజువైంది క్రమం తప్పకుండా, మృదువుగా కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్టుతో తోముకుంటే చిగుళ్లు గట్టిపడి, దృఢత్వం చేకూర్చడానికి క్లోరోఫిల్ వల్ల ఎంతగా ప్రయోజనం పొందవచ్చునో అంతా పూర్తిగా పొందడానికి మీకు సాధ్యం కాగలదు.
ఒకే ఒకసారి తోముకోవటంతోనే
నోటిలో జనించగల దుర్గంధాన్ని హరింపజేస్తుంది కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్టు అనేక సంవత్సరాలలో త్వరగా పని చేస్తుంది పూర్తిగా పనిచేస్తుంది అది చేసిన పరిశుభ్రత గంటల తరబడి వుంటుంది! అందుచేతనే తియ్యగా, నోటిని పరిశుభ్రంగా వుంచుకోడానికి రోజురోజుకు ఎక్కువ మందిలోగత కాలం మామూలుగా వాడుతున్నవి వదలివేసి కొత్త కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్టును వాడుతున్నారు.
ఇప్పుడు! క్రొత్త, సమగ్రమైన కాల్గేట్ విధానంతో క్లోరోఫిల్*టూత్‌పేస్టువల్ల పూర్తిలాభం
క్లోరోఫిల్ పూర్తిగా ఉపయోగించేటట్లు కాల్గేట్ ఎలా చేస్తుంది! క్లోరోఫిల్‌ను ప్రకృతియే తయారుచేసి, పచ్చని మొక్కలకు అందజేసి, అవిపచ్చగా పెరగడానికి దోహదమిస్తుంది కాని, ప్రకృతి ఉత్పత్తిచేసే ఈ క్లోరోఫిల్‌ను మనుష్యులు ఉపయోగించేటట్లు చేయవలసింది (నీటిలో కరిగిపోయే క్లోరోఫిలిన్స్‌ను తయారు చేయవలసింది) విజ్ఞానశాస్త్రమే అప్పుడుగాని చిగుళ్లను గట్టిపరచడానికి, దుర్గంధాన్ని తొలగించి శ్వాసను పరిశుభ్రం చేయడానికి, దంతక్షయాన్ని కలిగించే క్రిములను తొలగించడానికి అది ఉపకరించజాలదు
అందుచేతనే, ప్రత్యేకంగా ఒక విధానాన్ని రూపొందించుకోవడంలో కాల్గేట్‌కుగల అనుభవం, విజ్ఞత మీకు చాలా ముఖ్యం కొత్త కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్టువల్ల నిరపాయకరంగా క్లోరోఫిల్ వలని ప్రయోజనాలు పొందడానికి మీకు అవకాశం కలుగుతుంది గట్టి చిగుళ్లు అతితెల్లని మెరిసే ఆరోగ్యకరమైన పళ్ళు, పరిశుభ్రమైన శ్వాస, ప్రసాదించడంలో నిజమైన సహాయం కొరకు భోజనమైన వెనువెంటనే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్టువాడండి "హడావిడిగా తయారుచేయబడిన" మరొక రకం కాదు —అతి జాగ్రత్తగా ఉత్పత్తి చేయబడిన వస్తువు— ప్రపంచం మొత్తంలో దంత సంబంధమైన వస్తువుల ఉత్పత్తిలో ప్రసిద్ధి గాంచిన పెద్ద సంస్థ తయారుచేయగలిగిన మేలైన క్లోరోఫిల్ టూత్‌పేస్టు
దంత క్షయ క్రిమి సంహారిణి

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్టుతో పళ్లు తోముతున్నప్పుడు ప్రతిసారి—ప్రత్యేకంగా భోజనానంతరం తోముకున్నప్పుడు నోటిలో జనించి, పండ్లపై పెరుగును పళ్లపంకే అమ్లాలను ఉత్పత్తి చేసే క్రిములను అది చాలావరకు తగ్గించి వేస్తుంది



కొత్త ఆకుపచ్చని టూత్‌పేస్టు పరీక్షించి, గ్యారంటీ ఇస్తున్నది కాల్గేట్!

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 34
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: మంగళవారం
9-2-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807793

హిట్లరు వీలునామా వేలం

బెర్లిన్, ఫిబ్రవరి 8— ఈవా బ్రౌన్‌కు ఏడాదికి పన్నెండువేల రైష్ మార్కులు భరణం ఇవ్వాలని జర్మని మాజీ నియంత అడాల్ఫ్ హిట్లర్ 1938 లో స్వహస్తంతో వ్రాసిన వీలునామా వచ్చే నెలలో ఇక్కడ వేలం వేయబడనున్నది. ఇందుకు పాట 50 మార్కులతో ప్రారంభం కానున్నది. ఈవా బ్రౌన్‌ను హిట్లర్ ఆ తరువాత వివాహం చేసుకున్నాడు. హిట్లర్ తన ఆస్తినంతా నాజీ పార్టీకి దత్తం చేసిన సంగతి పాఠకులకు విదితమే.

నందికొండ ప్రాజెక్టునుంచి నందిగామ తాలూకా మినహాయింపు

హైదరాబాదు కోర్కెపై ఆనకట్ట ఎత్తు 566 అడుగులకు తగ్గింపు

సవరించబడిన పథకం ప్రకారం 14,70,000 ఎకరాలు సాగు

ఆంధ్ర చీఫ్ ఇంజనీర్ విశదీకరణ

కర్నూలు, ఫిబ్రవరి 8—

నందికొండ ప్రాజెక్టునుంచి నందిగామ తాలూకా ఆయకట్టును మినహాయించి డామ్ ఎత్తును కొంత తగ్గిస్తూ, కొత్త ప్రణాళిక నొకదానిని హైదరాబాదు ప్రభుత్వం అంగీకారం నిమిత్తం ఆంధ్ర ప్రభుత్వ చీఫ్ ఇంజనీరు పంపించినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదు ప్రభుత్వం త్వరలోనే ఈ పథకాన్ని పరిశీలించి అంగీకరించగలదని తాను భావిస్తున్నట్లు విలేకరులతో సంభాషిస్తూ ఆంధ్ర చీఫ్ ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ తెలిపారు.

ఇటీవల హైదరాబాదు చీఫ్ ఇంజనీరుతో జరిపిన సంభాషణలను గురించి విలేకరులు ప్రశ్నించగా శ్రీ వెంకటకృష్ణయ్యర్ క్రింది వివరాలు తెలిపారు:

"ఆ సమావేశంలో కొన్ని ప్రాథమిక సూత్రాలపై అంగీకారం కుదిరింది. దాని ననుసరించి ఒక కార్యక్రమాన్ని హైదరాబాదు ప్రభుత్వానికి పంపించాము కాని దానిలోని పులిచింతల, సిద్ధేశ్వరం రిజర్వాయరులను మినహాయిస్తూ హైదరాబాదు ప్రభుత్వం ఆ పథకాన్ని త్రిప్పిపంపింది. తిరిగి ఆ రెండు రిజర్వాయరులను కూడా చేర్చి మరొక ప్రణాళికను నేను పంపించాను. ఈ సంవత్సరంలో మరొక సారి నేను హైదరాబాదు చీఫ్ ఇంజనీరును కలుసుకోవలసి వుంటుం దనుకుంటున్నాను.

"కృష్ణానదిపై నిర్మించబడవలసిన ప్రాజెక్టు లన్నిటినీ ఒక్కటిగా తీసుకొని సాధ్యమైనంత మేరకు ప్రాంతానికి కృష్ణా జలంవల్ల లాభం చేకూర్చాలని ఆంధ్ర ప్రభుత్వం భావిస్తున్నది. కాని, హైదరాబాదు ప్రభుత్వానికి ఒక్క నందికొండ ప్రాజెక్టు సరిపోతుంది. అందుకని ప్రత్యేకంగా దానిని గురించే ఆ ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నది.

"నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతలలు ఈ మూడు ప్రాజెక్టులు నిర్మించబడితే హైదరాబాదు రాష్ట్రంలో మొత్తం 1,10,000 ఎకరాల భూమి, ఆంధ్ర రాష్ట్రంలో 50,000 ఎకరాల భూమి మునిగి పోతుంది. అందుచేతనే సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులను ఈ పథకంలో చేర్చడానికి హైదరాబాదు అంతగా సుముఖంగా లేదని తెలుస్తున్నది. హైదరాబాదు అవసరాలకు నందికొండ డామ్ 525 అడుగుల ఎత్తు కడితే సరిపోతుంది. కాని, అలా కట్టినందువల్ల ఆంధ్రరాష్ట్రానికి కలిగే ప్రయోజనం చాలా పరిమితంగా వుంటుంది.

"ఈ సందర్భంలో రూపొందించబడిన ప్రణాళిక ప్రకారం నందికొండ డామ్ 566 అడుగుల ఎత్తు వుంటుంది. అక్కడ నిల్వచేయబడే నీరు 14 లక్షల 70 వేల ఎకరాలకు సాగు చేస్తుంది. నందిగామ తాలూకా ఆయకట్టు పూర్తిగా పులిచింతల ప్రాజెక్టు క్రిందకు వస్తుంది. ఇలా చేయడంవల్ల నందికొండ డామ్ ఎత్తు [illegible] అడుగులు తగ్గించడానికి వీలుపడి కొన్ని కోట్ల రూపాయల ఖర్చు కలిసివస్తుంది.

"ఆంధ్రరాష్ట్ర [illegible] కృష్ణాపై కట్టే నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల ఈ మూడు ప్రాజెక్టులవల్ల సుమారు [illegible] లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది. దీనిలో నందికొండ క్రింద 14 లక్షల 70 వేల ఎకరాలు, పులిచింతల క్రింద 6½ లక్షల ఎకరాలు, సిద్ధేశ్వరం క్రింద నాలుగు లక్షల ఎకరాలు వుంటుంది.

హైదరాబాదు రాష్ట్రంలో నందికొండ ప్రాజెక్టు క్రింద 6,75,000 ఎకరాల భూమి కొత్తగా సాగులోకి వస్తుంది. లక్షాపై చిలుకు వేల ఎకరాలలో రెండవ పంట పండుతుంది.

నాగార్జున కొండ శిల్పాల సంరక్షణ

కేంద్రానికి ఇంజనీర్ల జాయింటు రిపోర్టు

కర్నూలు, ఫిబ్రవరి 8— నాగార్జున కొండ ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ భూగర్భంలో వున్న శిల్పాలను త్రవ్వించి మరొకచోట భద్రపరచడానికిగల అవకాశాలను పరిశీలించడానికిగాను కేంద్ర ఇంజనీర్లందరూ, లిఖిత పూర్వక ప్రకటనమీద సంతకాలు చేసి ఇండియా ప్రభుత్వానికి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించారు. ఈ ప్రకటనలో పేరుచేసిన సూచనలు రహస్యంగా వుంచబడుతున్నవి.

నాగార్జునకొండ ప్రాంతాన్ని పరిశీలించి ఈ రిపోర్టుపై సంతకాలు చేసిన ఇంజనీర్ల పేర్లు ఇవి.—

కేంద్ర జలవిద్యుత్ శాఖా డైరెక్టరు శ్రీ బల్వంతసింగ్ నాగ్, ఆంధ్రా చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్, విజయవాడ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జి ఎ. నరసింహారావు, నందికొండ ప్రాజెక్టు (హైదరాబాదు) సూపరింటెండింగ్ ఇంజనీరు మీర్ జాఫర్ ఆలీఖాన్, పురావస్తుశాఖ పరిశోధకశాఖ డైరెక్టర్ శ్రీ సి ఎ ఘోష్.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణంవల్ల నాగార్జునకొండ నీట మునిగిపోగలదని, అక్కడ ఇప్పటికి బయటపడిన 7, 8 ఆరామాలు కాక ఇంకా మరికొన్ని ఆరామాలు, స్తూపాలు భూగర్భంలో వుండవచ్చును. కనుక, వాటిని రక్షించడానికి ఆలోచించాలని పురావస్తుశాఖ పరిశోధకశాఖవారు కోరగా, ఈ ఇంజనీర్లు దానిని గురించి పరిశీలించాలని కేంద్ర విద్యాశాఖవారు ఈ [illegible] జారీచేశారు.

ఈ ప్రకారం నాగార్జునకొండ ప్రాంతాన్ని సందర్శించిన ఈ ఇంజనీర్లు, అక్కడ స్తూపాలకోసం త్రవ్వించడం చాలా కష్టమని అభిప్రాయపడినారట. ఒకవేళ అందుకు ప్రయత్నించినా నాలుగైదు సంవత్సరాలలో త్రవ్వడాన్ని పూర్తిచేసి అనుకొన్న ప్రకారం నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయించవలసి వుంటుందని అభిప్రాయపడినారట.

నాగార్జునకొండవద్దవున్న రెండుకొండలకు మధ్య సిమెంటు గోడను కట్టి నీట మునిగిపోకుండా చేయాలన్న సూచనను ఇంజనీర్లు ఆమోదించలేదట. దీనికి ఖర్చులు విపరీతంగా కాగలవని అభిప్రాయపడినారట కూడా.

నాగార్జునకొండ శిథిలాల పరిరక్షణ విషయమై పరిశీలనకు వచ్చిన శ్రీ బల్వంతసింగ్, వెంకటకృష్ణయ్యర్, తదితరులు

చైత్యంలో ఇంజనీరులు

తూర్పు బెంగాల్ సమస్యలు

కరాచీలో చర్చలకై గవర్నర్ రాక

కరాచీ, ఫిబ్రవరి 7— తూర్పు బెంగాల్‌కు సంబంధించిన సమస్యలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకై తూర్పు బెంగాల్ గవర్నర్ చౌదరి ఖలీకుజమాన్ నేడు ఢాకా నుంచి ఇక్కడికి వచ్చారు.

తూర్పు బెంగాల్ ప్రభుత్వ నిర్మాణం గురించి కేంద్ర ప్రభుత్వంతో ఆయన చర్చలు జరపగలరని రాజకీయవేత్తలు అంటున్నారు. వచ్చే మార్చిలో జనరల్ ఎన్నికలు జరగనున్నవి. కాని ఆ నెలాఖరుకు గాని కొత్త మంత్రివర్గం ఏర్పడజాలదు. ఈ లోగా తీసుకోవలసిన చర్యలను గురించి కేంద్ర మంత్రివర్గంతో తూర్పు బెంగాల్ గవర్నర్ చర్చిస్తారు.

"హరిజన్" పత్రికలు

బొంబాయి, ఫిబ్రవరి 7— బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షతన నవజీవన ట్రస్టు నేడిక్కడ సమావేశమై హిందీ, గుజరాతీ, ఇంగ్లీషు భాషలలో మరొక ఏడాదివరకు "హరిజన్" పత్రికా ప్రచురణను సాగించాలని నిర్ణయించింది.

ఏడాది తర్వాత మళ్ళీ అప్పటి పరిస్థితి పరిశీలించబడుతుంది. ఈ పత్రికను గాంధీజీ ప్రారంభించి నిర్వహించిన సంగతి పాఠకులకు విదితమే.

పశ్చిమ పంజాబ్‌లోని [illegible] జిల్లా ముల్తాన్‌లో మహిళాసభలపై నిషేధపు 144 వ సెక్షను క్రింద మేజిస్ట్రేటు జారీచేశాడని లాహోర్ వార్త.

మద్యనిషేధం రద్దుకు ఎ. పి. సి. సి. వైముఖ్యం

రామమూర్తి కమిటీకి ఈ నిర్ణయం స్వయంగా తెలుపడానికి శ్రీ చంద్రమౌళిగారి నియామకం

రాజకీయ బాధితుల కష్ట నిష్ఠూరాల దర్యాప్తుకు శ్రీ కళా వెంకటరావుగారు కన్వీనరుగా సంఘం ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 8—

ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధాన్ని రద్దుచేయరాదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని ఆంధ్ర ప్రభుత్వం నియమించిన మద్యనిషేధ విచారణ సంఘానికి స్వయంగా తెలుపడానికి ప్రధాన కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారిని నియమించింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు. కార్యవర్గ సభ్యులు 17 మంది, ప్రత్యేకాహ్వానితులు 14 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాల్గొన్నవారిలో ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మంత్రి శ్రీ కె కోటిరెడ్డి, శ్రీ ఎం తిరుమలరావు గార్లు కలరు.

[illegible] రాష్ట్రం, [illegible] ఆంధ్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల ద్వారా [illegible] పరిశీలించి తగు నివేదిక [illegible] శ్రీ కళా వెంకటరావు గారు కన్వీనరుగా ఒక సంఘం నియమించబడింది. [illegible] రాష్ట్రంలోని పరిస్థితిని కూడా శ్రీ కళా వెంకటరావుగారు పరిశీలించి నివేదిక అందజేయాలని కోరబడింది.

జిల్లాలలో వున్న బంజరు భూములను [illegible] ప్రభుత్వం భూములు లేని వారికి [illegible] పంచి పెట్టాలని కోరుతూ మరొక తీర్మానంలో కోరబడింది.

కుంభమేళాలో వసంత పంచమి

త్రివేణీ సంగమంలో 10 లక్షలమంది స్నానాలు

కుంభనగర్, ఫిబ్రవరి 8— నేడు వసంత పంచమి సందర్భంగా పది లక్షల మంది యాత్రికులు త్రివేణీ సంగమంలో స్నానాలు చేశారు.

[illegible] దట్టంగా పొగమంచు వ్యాపించి వుండగానే స్నానాలు [illegible] ప్రారంభమయ్యాయి.

ఆదివారంనాడు జరిగిన విషాద సంఘటన తర్వాత మేళా నిర్వాహకులు యాత్రికులకు అపాయం కలుగకుండా కట్టుదిట్టాలు చేశారు. సాధువుల ఊరేగింపు దారికి [illegible] కట్టబడ్డాయి. [illegible] బుల్డోజర్ల ద్వారా పూడ్చి వేయబడింది.

కొరియాలోని భారత రక్షక సైన్యం

స్వదేశానికి తొలిజట్టు పయనం

ఇంచాన్ (కొరియా), ఫిబ్రవరి 8— కొరియాలోని నిస్సైన్యీకృత తటస్థ మండలంలో అయిదున్నర మాసాలపాటు యుద్ధఖైదీల రక్షణను నిర్వహించిన భారతీయ రక్షక సైనికదళాలు నేడు స్వదేశానికి బయలుదేరి వెళుతున్నవి.

ఈ సందర్భంలో నేటి ఉదయం ఇచ్చటి రేవులో 1600 మంది భారతీయ సైనికులు నౌక ఎక్కారు.

ఈ సైనికుల తొలిజట్టు నిస్సైన్యీకృత మండలంనుంచి రెండు (టొయిన్)లలో కొరియా పశ్చిమతీరం గుండా ప్రయాణం చేసి ఇక్కడకు చేరింది. వీరిలో భారతీయ రెడ్‌క్రాస్ దళ సభ్యులు, తటస్థ దేశాలకు వెళ్ళగోరుతున్న మాజీ యుద్ధఖైదీలు 88 మంది కూడా వున్నారు.

కొన్ని మాసాల క్రిందట సోల్‌లో ఇండియాకు వ్యతిరేకంగా పెద్దపెట్టున ప్రదర్శనాలు జరుపబడినప్పటికీ, నేడు దక్షిణ కొరియాలో భారతీయ సైనిక దళాలు (టొయిన్)లలో ప్రయాణం చేస్తున్నప్పుడు ప్రతిచోట పౌరులు సైనికులు వారిపట్ల సుహృద్భావంతో వీడ్కోలు సూచకంగా చిరునవ్వుతో చేతులు ఊపారని మిత్రరాజ్యాల సైనికోద్యోగులు తెలియజేశారు.

ఈ (టొయిన్)లతో భారతీయులకు తోడుగా అమెరికన్ సైనికులు కూడా ప్రయాణం చేశారు. రైలు మార్గంలోని [illegible] వద్ద, వంతెనలవద్ద కమిటీ సైనిక దళాలు కాపలా వుంచాయి.

భారత సైనికులు నేడు మంచి ఉత్సాహంగావున్నారు. భారత రక్షక సైన్యానికి చెందిన కడపటి జట్టు ఫిబ్రవరి 21 వ తేదీనాటికి ఇండియా చేరగలదని భావించబడుతున్నది.

పార్లమెంటు సభ్యుడు రాజా అలీ అధ్యక్షుడుగా కొత్తగా అఖిల భారత [illegible] కాన్ఫరెన్సు కలకత్తాలో ఆదివారంనాడు స్థాపించబడింది.

5 సంవత్సరాల డిగ్రీ కోర్సు

అన్నామలై విశ్వవిద్యాలయంలో

కోయంబత్తూరు, ఫిబ్రవరి 7— అన్నామలై విశ్వవిద్యాలయం సిండికేట్ కమిటీ సమావేశంలో డిగ్రీకోర్సును నాలుగేళ్ళనుంచి ఐదేళ్ళకు, ఆనర్సు కోర్సును ఐదేళ్ళనుంచి ఆరేళ్ళకు పెంచడానికి నిర్ణయించింది. ఈ కొత్త పద్ధతి ఈ సంవత్సరం జూన్ నెలనుంచి అమలులోకి రాగలదని వైస్ ఛాన్సలర్ శ్రీ ముత్తయ్య చెట్టియార్ అన్నారు.

ఇండియాలో ధరలు

యుద్ధానికి పూర్వంవున్న స్థాయికిరావడం అసాధ్యమట

బాంకాక్, ఫిబ్రవరి 7— ఇండియాలో ధరలు యుద్ధానికి పూర్వం వున్న స్థాయికి రావడం అనేది సాధ్యపడదని అంతర్జాతీయ ద్రవ్యనిధివారు నేడు ప్రకటించబడిన తమ నివేదికలో స్పష్టం చేశారు.

"యుద్ధానికి పూర్వపు ధరల ప్రమాణం అనేది ఇక చారిత్రిక పరిశీలనకు ఉపకరించేదిగా మాత్రమే వుంటుంది. ధరల ప్రమాణ సూచికను తయారు చేయడానికి ఆధారంగా అది [illegible] ఉపయోగపడదు. అయితే, యుద్ధానంతరం వున్న ధరలను ఆధారంగా తీసుకొని ధరల సూచికను తయారుచేసినప్పుడు ఆర్థిక సమస్యలపై స్పష్టమైన ఆలోచనలు కొనసాగించడానికి మాత్రమే అది ఉపయోగపడు[illegible]" అని కూడా వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

వంశధారా ప్రాజెక్టు

సింగిడివద్ద రెగ్యులేటరు, గొట్ట దగ్గర రిజర్వాయర్ల నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 8—

శ్రీకాకుళం జిల్లాలో వంశధారా ప్రాజెక్టుకు సంబంధించి సింగిడి దగ్గర ఒక రెగ్యులేటరును గొట్టదగ్గర ఒక రిజర్వాయరును నిర్మించడానికి ఆంధ్రప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

వంశధారా ప్రాజెక్టు రిజర్వాయరు ఎక్కడ నిర్మించాలనే విషయంలో ఆ జిల్లా ప్రజలలో రెండు అభిప్రాయాలున్నాయి. రిజర్వాయరు స్థలాన్ని నిర్ణయించే బాధ్యత [illegible] ఇంజనీర్లకు విడిచిపెట్టాలన్న తీర్మానానికి ఉభయ పక్షాలను లోగడ ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, చీఫ్ ఇంజనీరు తీసుకువచ్చారు.

నేడు ఆంధ్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణ అయ్యర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టును పూర్వ ప్రణాళిక ననుసరించి నిర్మిస్తే ఒరిస్సా రాష్ట్రంలోని కొంతభాగం మునిగిపోతుందని ఒరిస్సా ప్రభుత్వం అభ్యంతరం పెట్టిందని, అందువల్ల ఇప్పుడు గొట్ట దగ్గర రిజర్వాయరు కట్టుకోవడం మంచిదని అన్నారు.

పాతపట్నం తాలూకాలో సభలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 8— వంశధార రిజర్వాయరును గొట్టవద్ద నిర్మించాలని రాజీగా నిర్ణయించబడిందనే వార్త పాతపట్నం తాలూకా ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నది. ఈ సందర్భంలో [illegible] వద్ద రిటైర్డు ఇంజనీరు శ్రీ హెచ్. సి. పాడిగారు అధ్యక్షతను 30 గ్రామాల ప్రజలు సభ చేసి గొట్టవద్ద రిజర్వాయరు నిర్మించరాదని, సింగిడి, గొట్ట, ముఖలింగాలవద్ద రెగ్యులేటరు నిర్మించాలని కోరుతూ తీర్మానాలు చేశారు. [illegible] కొమనపల్లి వద్ద కూడా 35 గ్రామాల ప్రజలు సభచేసి పై విధంగానే తీర్మానం చేశారు.

గొట్ట వద్ద రిజర్వాయరు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి అసంఖ్యాకంగా టెలిగ్రాములు పంపబడినవి.

కొరత ప్రాంతాల ప్రాజెక్టులకై అదనపు ద్రవ్యం

ఆంధ్ర ప్రభుత్వానికి ఢిల్లీ ఇంకా సమాధాన మివ్వలేదట

కర్నూలు, ఫిబ్రవరి 8— కొరత ప్రాంతాలలో అమలు జరపవలసిన ప్రాజెక్టుల నిమిత్తం [illegible] రూపాయలు కావాలని, లోగడ [illegible] ఆంధ్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసినా ఇంకా సమాధానం రాలేదని స్పెషల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. వెంకటకృష్ణయ్యర్ ఇక్కడ విలేకరులకు చెప్పారు.

కొరత ప్రాంతాలలో ప్రాజెక్టులను అమలుచేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలనుంచి కేంద్ర ప్రభుత్వమే స్వీకరిస్తుందని కొన్ని పత్రికలలో ప్రకటించబడిన వార్తలు నిజం కావని చెబుతూ, కొరత ప్రాంతాలలోని ప్రాజెక్టుల నిర్వహణా బాధ్యత మాత్రం కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖనుంచి ప్లానింగ్ కమిషన్‌కు బదిలీ చేయబడిందని ఆయన పేర్కొన్నారు.

ఏప్రిల్‌నుంచి కాశ్మీర్‌లో సుంకాల తొలగింపు

రైతుల సమావేశంలో ప్రధాని పునరుద్ఘాటన

భూమి శిస్తు, నీటి తీరువ వెంటనే తగ్గించబడుతుందని రైతులకు హామీ

జమ్ము, ఫిబ్రవరి 7— కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ నేడిక్కడ జరిగిన బ్రహ్మాండమైన రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఇండియాకు, కాశ్మీర్‌కు మధ్యనవున్న సుంకాల పద్ధతి వచ్చే ఏప్రిల్ నుంచి, తొలగించబడుతుందని పునరుద్ఘాటించారు. కాని ఏ తేదీనుంచి అనేది మాత్రం ఆయన స్పష్టపరచలేదు.

ప్రభుత్వ విధానాలను సమర్థిస్తూ ఇంతవరకు ఇంతటి రైతుల మహాసభ జరుగలేదు. ఈ సమావేశంలో 12 వేల మంది రైతులు పాల్గొన్నారు.

భూమిశిస్తు, నీటి తీరువ వెంటనే తగ్గించబడుతుందని ఆయన ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ప్రజల న్యాయమైన కష్టనిష్ఠురాలను తొలగించడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై వుంది. రాష్ట్రంలో ఆర్థిక స్వాతంత్ర్యం కలిగించబడుతుందని లోగడ కొన్ని సంవత్సరాల క్రితమే చేసిన వాగ్దానాలను నేడు పూర్తిచేసుకుంటున్నది.

"నిన్ననే రాజ్యాంగ నిర్ణయసభ ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ధ్రువీకరించింది. నిన్నటిరోజు కాశ్మీర్ చరిత్రలో అతి ముఖ్యమైన దినం. నిన్నటితో మనం మా ప్రత్యర్థుల దుష్ప్రచారాన్ని, కుట్రలను ధ్వంసం చేశాము."

భూమిశిస్తు ఎక్కువ వసూలు చేస్తున్నారనే రైతుల ఫిర్యాదును ఆయన ప్రస్తావించి ఇలా అన్నారు: "ఇదివరకు మామూలు శిస్తుకన్నా ఐదింతలు హెచ్చు శిస్తును వసూలు చేసేవారు. ఇక మీద నిర్వాసితుల భూములకు మామూలుకన్నా రెండింతలు మాత్రమే వసూలు చేయబడుతుంది. నీటి తీరువకూడా లోగడ వున్న మేరకు తగ్గించబడుతుంది. జమీందారు రైతులను బేదఖలీ చేయకుండా కట్టుదిట్టాలు చేయబడుతాయి."

ఇండియాలో ఆఫ్ఘన్ రాయబారి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— ఇండియాలో ఆఫ్ఘన్ రాయబారిగా సర్దార్ అబ్దుల్ హుస్సేన్ ఖాన్ అజీజ్ నియమించబడినట్లు నేడు అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

నెహ్రూ-కొటెలవాలా ఒడంబడిక

లంక భారతీయ సమస్య పరిష్కారానికి తొలిమెట్టు

తిరువేండ్రం, ఫిబ్రవరి 8— లంక భారతీయ సమస్య పరిష్కారానికి ఢిల్లీ ఒడంబడిక తొలి మెట్టు మాత్రమే నని ఇండియా ప్రధాని నెహ్రూ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

అయితే ఇందువల్ల లంక భారతీయుల సమస్యలన్నీ పరిష్కరించబడగలవని తాము ఇదివరకన్నడూ భావించలేదని కూడా ప్రధాని స్పష్టం చేశారు.

ఇప్పుడీ ఒడంబడిక వల్ల ఈ సమస్యా పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడానికి అనువైన వాతావరణం ఏర్పడగలదని తాము విశ్వసించామని కూడా ఆయన అన్నారు. ఇలాంటి సందర్భాలలో అంచెలంచెలుగా పురోగమించడమే మంచిదని ఆయన అన్నారు.

పాతగుడ్డలపై వారపత్రిక!

కరాచీ, ఫిబ్రవరి 7— "[illegible]" వారపత్రిక సింధులోని హైదరాబాదు నుంచి ప్రచురించబడుతున్నది. సంపాదకుడు నేడొక ప్రకటన చేస్తూ కాగితం కరువువల్ల ఇకనుంచి తన పత్రికను పాతగుడ్డలపై ప్రచురించ దలచినానని పేర్కొన్నాడు.

వారపత్రికకు ఇంతవరకు చందాదారులు చేరేదానికిగాను పాత గుడ్డలను పంపవలసిందిగా చందాదారులకు ఆయన వినతి చేశారు.

పాకిస్తాన్ పంజాబ్ రాష్ట్రానికి చెందిన [illegible] నిరసనగా ఆ రాష్ట్రంలోని ప్రముఖ నగరాలు, [illegible] రాష్ట్రం మొత్తంలో హర్తాళ్ జరిపారు.

ప్రజా-సోషలిస్టుపార్టీ పట్ల ప్రజాదరణ

డాక్టర్ లోహియా వివరణ

ఎర్నాకులం, ఫిబ్రవరి 7— ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ రామమనోహర్ లోహియా నేడిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, యునైటెడ్ ఫ్రంట్‌తో పార్టీ కుదుర్చుకొన్నది అనుకొని స్థానాల విషయంలో తప్ప ఇతర విషయాలలో కాదని వక్కాణించారు.

కేరళ రాష్ట్రప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని [illegible] ప్రజా-సోషలిస్టు పార్టీ [illegible] యునైటెడ్ ఫ్రంట్‌తో పార్టీ కుదుర్చుకొన్న ఒడంబడికలోని ఆంతర్యమిదేనని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా దేశాన్ని నడుపగల పార్టీ ప్రజా-సోషలిస్టు పార్టీయేనని, [illegible] ఆయన అన్నారు.

ఇటాలియన్ మంత్రివర్గనిర్మాణ కృషి

రోమ్, ఫిబ్రవరి 8— ఇటలీ ప్రెసిడెంట్ ఐనాడి కొత్త మంత్రివర్గాన్ని స్థాపించవలసిందిగా సిగ్నార్ మారియో స్కెల్బాను కోరగలరని తెలుస్తున్నది.

సీనాటర్ స్కెల్బా గృహమంత్రిగా ఇటాలియన్ పోలీసుశాఖను పటిష్ఠపరచారు.

కేశముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుమం
సౌంటలక్స
ప్రేమలీలా
నంజనగూడు-పండ్లపొడి
వ్యాకరిగారి ప్రసిద్ధమైన ఆయుర్వేద ఔషధములు
యునైటెడ్ కమ్మరిన, మద్రాస్-1

NO MOVING PARTS
మారె కదలెడి లేదు
ఈ అపూర్వమైన మైయర్సు పంపు పనిచేయటం చాల సౌదువు దీనికొరకు మనము ప్రత్యేకము శ్రద్ధ తీసుకొనవలసిన అవసరం లేదు తక్కువ ఖరీదు. దీర్ఘకాలం మన్నును. ఇబ్బంది లేకుండ పని చేయును.



MYERS EJECTO PUMPS
వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు లిమిటెడ్
45, అరుణాచెట్టి వీధి, మద్రాసు

పేడేలు నాయుడు గారికి ఘన సన్మానం

సరస్వతీ గానసభ వారిచే

కాకినాడ, ఫిబ్రవరి 7—కళాప్రపూర్ణ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు గారికి నేటి ఉదయం సరస్వతీ గాన సభ వారు ఘనసన్మానం చేశారు. ఆయన లక్ష్మీ భవనంవద్దకు రాగానే సరస్వతీ గాన సభ కార్యదర్శి శ్రీ యం. వి. శాస్త్రి గారు స్వాగతమిచ్చి వేదికవద్దకు తీసుకు వచ్చారు. శ్రీమతి అనసూయ, శ్రీమతి సీతాదేవిగార్లు నాయుడు గారికి నీరాజనమిచ్చారు. శ్రీ దాలిప శ్రీ పిచ్చిహరి గారు తమబృందంతో నాదస్వరం వాయించారు. శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు గారిని ఆశీర్వదించవలసిందిగా సరస్వతీ దేవిని ఆవాహన చేస్తూ, శ్రీ రజనీకాంతరావు గారు రచించిన గేయాన్ని శ్రీమతి అనసూయ, శ్రీమతి సీతాదేవి గార్లు గానం చేశారు.

వేదికమీద ఆసీనులైన శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు గారిని శ్రీ యం. వి. శాస్త్రి గారు పుష్పమాలాలంకృతుని చేశారు. తరువాతి ఆయనకు చందనం చర్చించేసి, పూలు సమర్పించి, కాలువ, వెయ్యినూట పదహార్లతో సత్కరించారు.

ఈ సందర్భంలో శ్రీ ఇ. కృష్ణఅయ్యర్ ప్రసంగిస్తూ, శ్రీ ద్వారం నాయుడు గారి గానకళా కౌశలాన్ని ప్రస్తుతించారు. ఆయనను సన్మానించడం గానకళను సన్మానించడమే నన్నారు.

పిమ్మట శ్రీ విస్సా అప్పారావు గారు, శ్రీ ద్వారం వారి ప్రజ్ఞను ప్రశంసిస్తూ మాట్లాడారు. శ్రీ కె. వి. ఉపేంద్రస్వామి గారు పేడేలు నాయుడు గారి విద్యాదాసి. ఎద్దాలు చూపారు. శ్రీయుతులు యం. తిరుమలరావు, శ్రీ రామభద్రరావు గార్లు మరికొందరు మాట్లాడారు.

వివాహ మహోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 7—టి. వి. యస్. అండ్ సన్సు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. యస్. రాజమ్ గారి తృతీయ కుమారుడు చిరంజీవి సి. ఆర్. గౌరుచంద్రన్ కు (సౌరసల్ ఆసెట్ అసిస్టెంట్ ఎక్కౌంట్స్ ఆఫీసర్ నాగపూర్) శ్రీ యస్. జగన్నాథన్ గారి పుత్రిక కుమారి ఇందుమతికి శ్రీ మాంటుకోసల్లో యీ ఆదివారం వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిపారు.

సవరణ

మద్రాసు, ఫిబ్రవరి 6—ఫిబ్రవరి 6 వ తేదీని పీఠాపురంసంస్థానపు దేవాలయాన్ని హిందూ దేవాదాయ చట్టం క్రిందకు తీసుకొనే డానికి ఆంధ్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఒక వార్త ప్రకటించబడింది.

ఈ వార్త ప్రకారం దేవాలయాన్ని గాక, పిఠాపురం తన యజమాయిషీ క్రిందకు తీసుకొనడానికి ఆంధ్ర ప్రభుత్వం యోచిస్తున్నదని తెలుస్తున్నది

గుజరాత్ లోని బ్రోచ్ జిల్లా గ్రామం వారియా మహాల్ లోని భూస్వాములు తమతమ భూములలో పరిరంటు ఒకవంతు భూదానయజ్ఞానికి దానమివ్వగలమని తెలియజేశారు.

ఆంధ్రపత్రిక

1954 ఫిబ్రవరి 9 మంగళవారం

పంచాయతులు

ఇండియా జనాభాలో నూటికి 85 వంతులు గ్రామీణులు కావడం చేత సరిగ్గా ముఖ్యంగా గ్రామాలు అభివృద్ధి చెంది తేనే దేశం బాగుపడేట్టు.

భారత దేశానికి ఒకప్పుడు గ్రామమే పునాది గ్రామ భాగ్యమే భారత సౌభాగ్యం. గ్రామాభ్యుదయమే ప్రభుత్వ లక్ష్యం.

కాని, రాను రాను పర రాజుల పాలనలో పరిస్థితి తల కిందులైంది పాశ్చాత్య నాగరికత పట్టణాలను పెంచి, పల్లెటూళ్ళను కుంగదీసింది కుటుంబాల్లు పడిలిపోయింది స్వయం సమృద్ధి విటికిపోయింది

పరిపాలన కేంద్రీకృతం కావడం చేత గ్రామాలకు వ్యక్తిత్వం నశించి శక్తిహీనంగా, శోభాహీనంగా, పెద్దమ్మకు పుట్టినింట్లుగా అవి పరిణమించినవి.

భారత దేశానికి గ్రామమే కీలకమని గ్రహించి స్వతంత్ర భారతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధోపాయాల ద్వారా గ్రామ పునరుద్ధరణకు పూనుకుంటున్నవి

యువజన ఓటింగు పద్ధతిపై 1950 లో మద్రాసు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామపంచాయతీలచట్టం గ్రామోద్ధరణ కార్యక్రమంలో ఒక భాగంగా చెప్ప వచ్చు.

పై చట్టం అమలు జరప బడిన తరువాత ఆంధ్ర దేశంలోగల మొత్తం 8,749 పంచాయతుల తరపున జరిగిన తొలి సమావేశం కావడం చేత మొన్న నెల్లూరులో శ్రీ కొండ రామమూర్తిగారి అధ్యక్షతకింద సమావేశమైన ఆంధ్రరాష్ట్ర గ్రామ పంచాయతుల మహాసభ ప్రాముఖ్యాన్ని ప్రత్యేకించి చెప్ప నక్కరలేదు.

గ్రామ పంచాయతి మొదలు ప్రజాప్రతినిధి సభవరకు భారత రిపబ్లిక్ పరిపాలన యావత్తు ప్రజాయత్తం కావడం చేత, సక్రమంగా నిర్వహించబడిన పక్షంలో భారత ప్రజానీకం స్వపరిపాలనలో సుశిక్షితం కావడానికి గ్రామ పంచాయతులు అనేక విధాల తోడ్పడ గలవు

ఇంతేగాక, పంచాయతుల నిర్వాహకులు ప్రజలతో దైనందిన సంబంధం కలిగి వుండడం వల్ల జనసామాన్యానికి పౌర విధులను పబోధించి బాధ్యతాయుతంగా చేయడానికి కూడా వీలున్నది.

అయితే గ్రామాములలో పూర్వవ్యవస్థ, ప్రాచీన సంపదాయం మారిపోవడం మూలంగా ఆధునిక పరిస్థితులకు అనుగుణ్యంగా వాటిని తిరిగి నిర్మించవలసిన అవసరం ఏర్పడుతున్నది

వ్యవసాయం గృహ పరిశ్రమలద్వారా ఆర్థికంగా గ్రామాలను స్వయంపోషకం కావించడమే గాక పట్టణాలలో ప్రజలకు లభ్యమయ్యే విద్య, విజ్ఞాన, వైద్య సాధనాలను వీలైనంతవరకు గ్రామసీమలకు విస్తరింప జేసినప్పుడే, ప్రజల దృష్టిని బస్తీలనుంచి పల్లెటూళ్ళకు మరల్చ సాధ్యం.

పై విధంగా గ్రామజీవితాన్ని ఆకర్షణీయంగా, అనుభవయోగ్యంగా చెయ్యడానికి ప్రస్తుతం మన రాష్ట్రంలోగల పంచాయతులు ఎంతవరకు చాలి ఉన్నవి అన్నది గ్రామపంచాయతుల పురోభివృద్ధిలో శ్రద్ధగలవారంతా యోచించదగు విషయం.

పంచాయతులు నిపుణంగా, బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించి ప్రజాదరణను పొందవలెనంటే వాటి కార్యక్రమ నిర్వహణకు చాలినంత ధనం, అధికారం రెండూ అవసరం.

ఈ రెండు విషయాలలో గ్రామ పంచాయతుల కష్టసుఖాలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి ప్రస్తుత చట్టంలో యథోచితమైన మార్పులద్వారా పంచాయతీ పరిపాలనకు సాయపడాలి.

ఇదిగాక, మైనర్ పంచాయతుల ఎన్నికలకు కూడా రహస్యమైన బాలట్ పద్ధతిని ప్రవేశ పెట్టడం పంచాయతులే వాటి అధ్యక్షులను ఎన్నుకొనడం — మొదలైన సమస్యలను గడచిన రెండు, మూడేళ్ళ అనుభవాన్ని బట్టి చక్కగా యోచించి తగు సంస్కరణలను చట్టంలో ప్రవేశ పెట్టవచ్చు

"పేరుకు పంచాయతులను సృష్టించారే గాని ప్రభుత్వ దృక్పథం మాత్రం పంచాయతుల విషయంలో పూర్వాంకంకంటె భిన్నంగా లేదు" అన్న విమర్శ స్థానిక స్వపరిపాలనలో ఆరితేరినవారి నోటికే వింటున్నాము.

ప్రభుత్వం అట్టి విమర్శకు హోటివ్వక పంచాయతులను పరిపుష్టం చేసి, వాటి పరిపాలన నిర్దుష్టంగా, నిపుణవంతంగా కొనసాగడానికి సర్వవిధాలా తోడ్పడాలి

వ్యవసాయ కూలీలకు బంజర్ల మంజూరు

రెవెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారికి విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 7—కృష్ణాజిల్లా వ్యవసాయకూలీసంఘం కార్యదర్శి, శాసనసభ్యుడు అయిన శ్రీ గంజి రామారావు, శాసనసభ్యుడు శ్రీ కాటగడ్డ రాజగోపాలరావు గార్లు నేడు ఆంధ్ర రెవెన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారిని కలుసుకొని, సాగుకి భూములు లేని వ్యవసాయ కూలీలకు భూములను ఇవ్వాలని కోరుతూ ఒక విజ్ఞాపనను సమర్పించారు.

తిరింకట్టు బంజరు, తిరింకట్టని బంజర్లు, సాముదాయిక ఉపయోగంలో లేని బంజర్లు ఉచితంగా వ్యవసాయ కూలీలకు ఇవ్వాలని వారు కోరారు ఉపయోగంలో లేని చెరువులు, కాలువలు పుంతలు, భూస్వాముల జమీందారుల భుక్తంలోగల బంజరు భూములు, లంకలు, రైల్వే పోరంబోకులు అడవుల బంజర్లు, రిజర్వు చెయ్యని అడవులు, దేవాలయ ఇనాం భూములుకూడ వ్యవసాయ కూలీలకు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు

హిందూ ధర్మాదాయ సంస్థవారి ఆధీనంలో వేలకొలది ఎకరాల భూమి వున్నదని, ఈ భూములను ధనవంతులు, పలుకుబడిగలవారు నామమాత్రపు కౌలుకు తీసుకొని, వాటిని తిరిగి ఎక్కువ మక్తాకు ఇతరులకు కౌలుకివ్వడం ఆనవాయితీగా వున్నదని వారు తెలియజేశారు ఈ భూములను ప్రభుత్వం తీసుకొని పేదలకిస్తే వారికింత అన్నం పెట్టినటు అవుతుందన్నారు.

పై తరగతుల భూములను వ్యవసాయ కూలీలకిచ్చేటప్పుడు (1 ఆ భూములను ఆక్రమించుకొనివున్న వారిలో ఎకరాలకు మించిన స్వంతభూములున్నవారి తే అట్టివారిని వరకు భూములనుంచి తొలగించాలని; 2 భూములు లేని రాజకీయ బాధితులకు భూములు మంజూరు విషయం చాలని 3) మార్కెట్ ధరకు భాగ్యంతటు లకు ఈ భూములను మంజూరు చేసే పుత్తులను రద్దు చెయ్యాలని మంత్రిని కోరారు

(8 వ కాలం తరువాయి)

ఏర్పాటుచెయ్యాలని కోరుతూ ఒక మెమోరాండం సమర్పించారు

ఆ జిల్లాకు 'గుండ్లకమ్మ జిల్లా' అని పేరు పెట్టాలని సూచించారు

ఈ తాలూకాలు వేర్వేరుజిల్లా కేంద్రాలకు దూరంగా వుండడంవల్ల వాటి విషయంలో అశ్రద్ధచెయ్యబడ్డదని, అన్ని తాలూకాలూ వెనుకబడివున్నవనీ, వీటితో ఒక క్రొత్తజిల్లా ఏర్పాటుచేసిన ఆర్థికంగా అభివృద్ధి కలుగవచ్చునని ఆయన అన్నారు

ఇదే విధంగా ఆంధ్ర ముఖ్యమంత్రి పర్సనల్ అసిస్టెంట్ కూడా శ్రీ రాఘవయ్యగారు ఒక మెమోరాండం సమర్పించారు.

బెర్లిన్ సమావేశం అధ్యక్షస్థానంలో "పరస్పర అవిశ్వాసం"

సంక్షేమరాజ్య స్థాపన లక్ష్యసిద్ధికి ప్రజాసహకారం

సహకరించడం అధికారుల విద్యుక్తధర్మమని హైదరాబాద్ ముఖ్యమంత్రి హితవు

యుగ సంధిలో అధికారులు, ప్రజలు పరస్పరం ఫిర్యాదులు చేసుకొనడం తప్పదని స్పష్టీకరణ

సికిందరాబాద్, ఫిబ్రవరి 7—

నేడిక్కడ ప్రారంభమైన జిల్లా కలెక్టర్ల, పోలీసు సూపరింటెండెంట్ల మహాసభలో ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ప్రసంగిస్తూ, సంక్షేమరాజ్యం నెలకొల్పడంలో నైతే నేమి, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సంపూర్ణ సామరస్యం కలిగించడానికైతే నేమి, జిల్లా అధికారులు ప్రజల సంపూర్ణ సహకారంకోసం ప్రయత్నించాలని హితవు చెప్పారు

18 నెలల క్రితం జరిగిన జిల్లా అధికారుల సమావేశం తర్వాత రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంతో చక్కబడి మామూలు పరిస్థితి ఏర్పడిందని, జెయిలులో ఒక్క డిటెన్యూ కూడా లేడని, రాష్ట్రమంతా ప్రశాంతంగా వుండడం సంతృప్తి కలిగిస్తున్నదన్నారు.

లోగడ వున్న ప్రభుత్వాలన్నిటికన్న విభిన్న పద్ధతిలో నెలకొన్న ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారుల దృక్పథం మారి వుండడం ఆయన ప్రస్తావించి, అధికారులే కాక, ప్రజలు కూడ తమ దృక్పథాన్ని మార్చుకుంటున్నారని ఇలా అన్నారు.

"ప్రజా ప్రభుత్వం నుంచి కొద్దిపాటి వ్యవధిలో ఎక్కువ కోరడం ప్రజాసామాన్యానికి పరిపాటి అయింది అత్యాశ్చర్యకరమైన మార్పులు చిటికెలో జరగాలని వారు ఆశిస్తున్నారు ప్రభుత్వం వారితో పాటు ఎంతో తొందరగా పురోగమిస్తున్నా వారికి సంతృప్తి కలుగదు కాని ప్రభుత్వం మాత్రం ప్రజలను చేయువదలదు కాని, ఇంతవరకు సాధించింది ప్రభుత్వానికి గాని ఆమాటకు వస్తే నాకుగాని సంతృప్తికరం కాకపోయినా, ప్రభుత్వోద్యోగులు సిగ్గుపడవలసిన అవసరం లేనంత అభివృద్ధే జరిగింది కాని, ఇతిమాత్రాన ఆత్మసంతృప్తి చెందనక్కరలేదు కూడా ఇంకా ఎంతో కృషి చేయవలసివుంది. మనం ఎంత చేసినా అభివృద్ధికి ఇంకా చేయవలసింది వుండనేవుందన్న సంగతి మనం విస్మరించకూడదు

"అధికారులపై తరచు చేసే ఫిర్యాదులలో చెప్పు నిరాధారాల సేన, అన్యాయమైనవి నేటి వాస్తవమే ప్రజలు తమకు సహకరించడంలేదని అధికారులు చెస్తున్న ఫిర్యాదులు కూడా వున్నవి కాని ఇవన్నీ యుగ సంధిలో తప్పనిసరిగా ఏర్పడే సమస్యలు కాని అధికారుల ప్రజల లక్ష్యం సుస్పష్టమైంది ఇరువురూ సంక్షేమ రాజ్యంకోసం పాటుపడుతున్నారు ఈ సంక్షేమ రాజ్యలక్ష్య సాధనలో దేశంలోని ప్రతివర్గం కర్తవ్యం వుండనేవుంది

"అధికారులు తాము ప్రభుత్వాధికారులైనా, మానవమాత్రులమని, పౌరులమని గుర్తుంచుకోవాలి విద్యసంస్కృతిగల వీరి బాధ్యత మరీ హెచ్చు కాగ, వారు తమ మానవ సహజధర్మాలను ప్రజాసహకారం పొందడంలోను, ప్రజా క్షేమంకోసం ప్రజల శక్తిని సమీకరించడంలోను వినియోగించుకోవాలి ప్రజలలో శక్తిసామర్థ్యాలు, సద్భావం విరాళంగా వున్నవి సందేహంలేదు వారి శక్తి సామర్థ్యాలు దేశక్షేమానికి సద్వినియోగం చేయాలి ప్రజలు తమ క్షేమంకోసం పాటుపడే రీతిగ అధికారులు ప్రోత్సహించాలి ఇదే అధికారులు, ప్రజలు చేతులు చేతులు కలిపి గమ్యం చేరడానికి రాజమార్గం"

పిదప మహాసభ వివిధ విషయాలను చర్చ విమర్శ చేసింది. మరల చర్చలు రేపు జరుగుతాయి.

మద్యనిషేధం రద్దుపై చర్చ

పంచాయతీ మహాసభలో గలభా

నెల్లూరు, ఫిబ్రవరి 8—ఆంధ్రరాష్ట్ర పంచాయతీల మహాసభ నేటి వుదయం తిరిగి ప్రారంభమైనప్పుడు కొంత గందరగోళం జరిగింది ముఖ్యంగా మద్యనిషేధాన్ని రద్దుచెయ్యాలన్న తీర్మానాన్ని కోవూరు పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ లీలా రెడ్డిగారు ప్రతిపాదించగానే గలభా ఎక్కువగా జరిగింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ యం. వెంకటరంగయ్య గారికి కార్యక్రమాన్ని కొనసాగించడం చాలా కష్టమైపోయింది. అధ్యక్షులు తీర్మానంపై సభ్యులవద్దనుంచి నోటిమాట వోటుకుతీసుకున్నారు. అధికసంఖ్యాకులు తీర్మానానికి అనుకూలంగా వోటు చేశారు కాని, తరువాత మద్యనిషేధం రద్దు సమస్య చాలా వివాదాస్పదమైనందువల్ల అవిషయం విరమించడం మంచిదని అధ్యక్షుడు సభ్యులకు హితవు చెప్పారు. అంతట ఉభయ పక్షాలవారు లేచి కేకలు పెట్టసాగారు కొంతిసేపటికి సభ్యులు శాంతించారు తరువాత మరికొన్ని తీర్మానాలు ఆమోదింపబడినవి.

డెలిగేటు రుసుముల ఎంత డబ్బు వసూలైనది తెలుపవలసిందిగా కొందరు పట్టుపట్టారు అంతట ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ఉగిరకలిని సమాధానమిచ్చి ప్రతినిధులు సమర్పించిన రుసుములు నెల్లూరు జిల్లాలో వసూలైన మొత్తం రు 11 వేలు వసూలైనదని ఆయన చెప్పారు నెల్లూరు జిల్లాలో సుమారు రెండు వేల వసూలైనవని బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ యం. గోపాలకృష్ణారెడ్డిగారు తెలియజేశారు అన్యాయంగా అన్న వద్దనే వున్నదన్నారు అంత త్వరలో ప్రతిని ఎన్నికలు జరిగిన తరువాతి ఆ సొమ్ము యిచ్చివేస్తానన్నారు.

చికాగో, ఫిబ్రవరి 6—1954లో మగుగురు భారతీయ విద్యార్థులకు రోటరీ ఫెలోషిప్‌లు ఇవ్వబడ్డాయని రోటరీ ఇంటర్నేషనల్ నేడు ప్రకటించింది.

ఫెలోషిప్‌లు పొందిన వారు వీరు: శ్రీమతులు ప్రతిమా ముఖర్జీ (అలహాబాద్), యం. యస్. లక్ష్మి (మదిరీపట్నం), శ్రీ కె. వరదరాజన్ (తిరుచిరాపల్లి).

ఫెలోషిప్ క్రింద్య విదేశాలలో ఒక్క సంవత్సరం విద్యాభ్యాసంకోసం 1,800 నుండి మొదలు 3,400 డాలర్లవరకు ధనసహాయం చేయబడుతుంది.

బియ్యం తెచ్చుకోవడంలో మద్రాసుదే ఆలస్యం

కృష్ణా గోదావరి జిల్లాలలో 40,000 టన్నులు రైలుస్టేషనలో నిల్వ పడివుందని ఆంధ్రప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 8—

మద్రాసుకు ఎగుమతి నిమిత్తం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలోని రైల్వేస్టేషన్లలో 40 000 టన్నులకు పైగా బియ్యం నిల్వపడి వుందనీ, మద్రాసు అధికారులు తనిఖీ పూర్తి చేసి సర్టిఫై చేయని కారణంగా అవి ఎగుమతి కాలేదనీ ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిచ్చట ప్రకటించారు

మద్రాసులో బియ్యం ధరలు పెరిగినందుకుగాను ఆంధ్ర ప్రభుత్వంపై కొందరు చేసిన విమర్శలు నిరాధారమైనవని కూడా ఆయన పేర్కొన్నారు.

తమకు ఎంత బియ్యం కావాలనీ, ఏధరకు కావాలో, ఎప్పటికి కావాలో అనే విషయాలపై మద్రాసు ప్రభుత్వం ఇంతవరకు ఆంధ్ర ప్రభుత్వానికి ఎట్టి లేఖ వ్రాయలేదని కూడా ఆయన స్పష్టం చేశారు ఇంకా యిలా తెలిపారు:

"మద్రాసు బియ్యం పంపడానికి ఆలస్యమైందంటే, అందుకు కారణం ఎగుమతికి సిద్ధం చేసిన సరుకును తనిఖీ చేసుకుని నాణ్యత విషయం పూర్తిచేడే అధికారులను మద్రాసు ప్రభుత్వం ఆలస్యంగా జనవరి నెలలో పంపడమే జనవరి నెలలో కంటె ఎక్కువ సరుకే పంపాము. ఫిబ్రవరి నెలలో సప్లయి చేసేది కూడా లోగడ అంగీకరించిన దానికంటె హెచ్చుగానే వుంటుంది

"ప్రభుత్వంద్వారాను, వ్యాపారస్తుల ద్వారాను మేము మద్రాసుకు ఇవ్వడానికి అంగీకరించిన రెండు లక్షల టన్నుల బియ్యం పూర్తిగా పంపడానికి వచ్చే నవంబరు వరకు మాకు గడువువుంది, మానూళ్ళ ముగిసి యింకా నిండా మూడు వారాలు కాలేదు. మామాట చెల్లిరామికోడానికి ఇంకా తొమ్మిది నెలల గడువుంది. ఈ లోగానే కేంద్ర బియ్యం నిలికి మా కోటాను చెల్లించ లేకపోయామని ఆరోపించడం పొరపాటు కాగలదు ఇందువల్ల అపార్థాలకు కూడా దారి తీస్తుంది.

"ప్రభుత్వం ఇప్పటికే 50 000 టన్నుల బియ్యం సేకరించింది మరో 20,000 టన్నులకు వర్తకులకు పర్మిట్లు యిచ్చింది నుంచీ మద్రాసుకు యివ్వ సంగీకరించిన మొత్తం సరకులో చాలవరకు అప్పుడే సేకరించ మన్నమాట ఇప్పుడు నిర్ణయించి లెవీ సేకరణకూడా అయిందిజరిగింది కాబట్టి నిర్ణీత కాలంలోగా మొత్తం సరుకు మద్రాసు పంపడానికి యిబ్బంది ఏమీ వుండదు

"ఈ ఏడాది ఆంధ్రలో సుమారు 20 లక్షల టన్నులబియ్యం పండినట్టు అంచనా వేయబడింది స్థానికంగా ప్రజల కొంత హెచ్చుగా వినియోగించుకున్నప్పటికీ ఈ సాలుకు యింకా మూడు లక్షల టన్నుల బియ్యం మిగులు వుంటుంది ఇప్పుడో, మరికొన్నాళ్ళకో ఈ మిగులు సరుకంతా మార్కెట్‌కు వచ్చితీరాలి ఆ కారణం నిల్వల మూలంగా సరుకు అందడంలో ఆలస్యం కాకుండా వర్తకులు తాము కొన్న దానిలో నూటికి 40 వంతులు ప్రభుత్వానికి యివ్వాలని ఉత్తరువులు చేయబడింది ఈ పన్ను ముందు జాగ్రత్త కోసం తీసుకున్నదే కాని కొందరంటున్నట్లుగా స్వచ్ఛంద ధాన్యసేకరణ విధానం విఫలమైందనేది మాత్రం కాదు

"గడచిన కొన్నివారాలలో సుమారు 60,000 టన్నుల బియ్యం కొంగిపోటుగా ఎగుమతులు వాటించబడి వుంటుంది ఇటీవల సరిహద్దులలో బియ్యం రవాణా పెట్టమంటు జరిపిన నిర్బంధాల ఫలితంగా కొంగరవాణా అరికట్టబడింది

"రైతులపై విధించబడిన లెవీ సామర్థ్యానా పడడానికి ఇష్టపడ లేదు మాత్రం కాబట్టి వారి నుండి ఎట్టి ఆర్డినెంటు లను కలగకపోతే వర్తకులకు సంబంధించిన ఉత్తరువుపై కొంత ఆందోళన గావచ్చు ఎందుకంటే వర్తకులు యిచ్చే బియ్యానికి సివిల్ సప్లయిస్ కమీషనర్ ధరలు నిర్ణయించాలని విధించబడింది. అవి యిప్పుడు బస్తా రు 19-12-0 చొప్పున నిర్ణయించబడే ధాన్యం ధరపై పెన్న ఎక్కువగా వుండదు ఓపెన్ మార్కెట్‌లో ధాన్యం బస్తా ఇప్పుడు రు 21 లు పైగా ధర వుంది వర్తకులకు సివిల్ సప్లయిస్ కమీషనర్ నిర్ణయించే ధర ఇంతకంటె ఖచ్చితంగా తక్కువే వుంటుంది.

"ప్రభుత్వానికి అమ్మే సరుకు విషయంలో వర్తకులు స్వల్పంగా నష్టపడవచ్చు కాని వారు తమ సరుకులో నూటికి 40 వంతులు మాత్రం ప్రభుత్వానికి ఇస్తారు ఇందుకు వచ్చే నష్టాన్ని మిగిలిన 60 వంతుల సరుకు అమ్ముకున్నప్పుడు పూడ్చుకుంటారు"

లక్నో, వచ్చే సంవత్సరం జూన్ నెలనాటికి ఉత్తర ప్రదేశ్‌లో 9100000 ఎకరాల భూమి సాగులోకి రాగలదని తెలుస్తున్నది. అప్పటికి 834 గొట్టపుబావులు 480 మైళ్ళ పంటకాలువలు అదనంగా త్రవ్వబడగలవట.

రోడ్డు-రెగ్యులేటర్ వంతెనకు శంకుస్థాపన

చీఫ్ ఇంజనీర్ కార్యక్రమం

కర్నూలు, ఫిబ్రవరి 8—కృష్ణా-గోదావరి రెగ్యులేటర్ వంతెనకు ఫిబ్రవరి 13 వ తేదీన, కారంపూడి వద్ద స్వర్ణముఖి ఆనకట్టకు ఫిబ్రవరి 14 వ తేదీన శంకుస్థాపనలు జరుగుతున్నవి

ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎన్. వెంకటకృష్ణయ్యర్ ఫిబ్రవరి 10 వ తేదీన కర్నూలునుంచి బెజవాడకు బయలుదేరివెళ్తారు మార్గమధ్యంలో ఆయన తిగ్గేశ్వరం వెళ్తారు. తిగ్గేశ్వరం ప్రాజెక్టును ఫిబ్రవరి 11 వ తేదీన పరిశీలిస్తారు అలాటి మధ్యాహ్నమే ఆయన నరసారావుపేటకు చేరుకొని తిర్మాయపాలెం ప్రాజెక్టును, ఎర్రగొండపాలెం ఆనకట్టను సందర్శిస్తారు.

12, 13 తేదీలలో బెజవాడలో వుండి ఫిబ్రవరి 14 వ తేదీన కారంపూడిలో స్వర్ణముఖి ఆనకట్టకు జరిగే శంకుస్థాపనోత్సవానికి హాజరవుతారు

ఫిబ్రవరి 15 వ తేదీన ఆయన సోమశిల ఆనకట్ట స్థలాన్ని, పెదబోధనం ప్రాజెక్టును పరిశీలిస్తారు ఫిబ్రవరి 16 వ తేదీన సాయంత్రం రిజర్వాయరును సందర్శించిన తర్వాత ఆ రాత్రికే ఆయన కొమ్మూరి గంటలకు చీఫ్ ఇంజనీర్ తిరిగి కర్నూలుకు చేరుకొంటారు

కంచాలమ్మ చెరువు నిర్మాణం

పవ్వే ఇదివరలో తగు ఏర్పాట్లు చేయాలని అభ్యర్థన

కడప, ఫిబ్రవరి 8—రాయచోటి తాలూకా కంచాలమ్మ చెరువు ఆయకట్టు రైతుల సమావేశం నిన్న శ్రీ సీతారామయ్య అధ్యక్షతన జరిగింది... అధికారుల ... గారి అధ్యక్షతన జరిగింది

కంచాలమ్మ చెరువు నిర్మాణాన్ని గురించి సుమారు 40 సంవత్సరాలనుంచి ఆందోళన జరుగుతున్నప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం ఏమాత్రమూ తీసుకోలేదనీ, ఆంధ్ర ప్రభుత్వం వారు 1954-55 సంవత్సరం బడ్జెటులో నైనా యీ చెరువు నిర్మాణానికి తగు ప్రత్యేకించాలని కోరుతూ తీర్మానించారు. రాయచోటి తాలూకా ఇరిగేషన్ సలహాదారుడు ప్రాంతంగా ఆంధ్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు శ్రీ నీలం సంజీవరెడ్డి గారిని అభ్యర్థించాలని నిర్ణయించారు.

రాయచోటి తాలూకాలో ఎక్కువ భాగం వ్యవసాయం బావులపై ఆధారపడి వున్నందున ప్రభుత్వం వారు ఈ తాలూకాలో విద్యుచ్ఛక్తి సరఫరాకు తగు చర్యలు వెంటనే తీసుకోవాలని కోరారు

ఈ తాలూకాలో తక్కావి రుణాల వసూల్లు ఒక సంవత్సరం వరకు వాయిదా వేయించాలని కోరారు.

గుండ్లకమ్మ జిల్లా ఏర్పాటు

ఆంధ్ర రెవెన్యూ మంత్రి వద్దకు రాయబారం

కర్నూలు, ఫిబ్రవరి 7—గుండ్లకమ్మ ప్రత్యేక జిల్లా సంఘం తరపున శ్రీ వి. వెంకటరామనర్సయ్యగారు ఆంధ్ర రెవెన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారిని నేడు కలుసుకొని, కర్నూలు జిల్లాలోని కంభం, మార్కాపురం తాలూకాలను, గుంటూరు జిల్లాలోని పల్నాడు, వినుకొండ తాలూకాలను, నెల్లూరు జిల్లాలోని పొదిలి, దర్శి, కనిగిరి తాలూకాలను చేర్చి మార్కాపురం కేంద్రంగా ప్రత్యేకంగా ఒక జిల్లాను

(మిగతా 8 వ కాలంలో)

బొంబాయి నగరం భావి

మహారాష్ట్ర, గుజరాత్ నాయకులకు ఏకాభిప్రాయం కుదరలేదట

బొంబాయి, ఫిబ్రవరి 8—బొంబాయి నగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చడం విషయమై చర్చించడానికి సమావేశమైన శ్రీయుతులు ఎస్. కె. పాటిల్, ఎన్. వి. గాడ్గిల్, బి. ఎన్. ఖారేగార్లు బొంబాయి నగర భవిష్యత్తును గురించి ఏకాభిప్రాయానికి రాలేకపోయారు తమ ప్రాంతంలోని సంయమంతో ప్రవర్తించాలనే హామీనిచ్చి విడిపోయారు

ఈ సమావేశం "లోకమాన్య" మరాఠీ దినపత్రిక సంపాదకుడు శ్రీ పి. వి. గాడ్గిల్ ఇంట్లో జరిగింది బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. శ్రీ నాదిలాల్ డి. పరీఖ్ ఎం. ఎల్. ఏ., శ్రీ ఎస్. ఎం. దహానూకర్ ముగ్గురువారు పాల్గొన్నారు

ఈ విషయమై ఏకాభిప్రాయానికిరావడం అసంభవమని, తెలుగుండింది బొంబాయిని ప్రత్యేకరాష్ట్రం చేయాలనే వారు గాని, నగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చాలనేవారు గాని వదులు

బొంబాయి నగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చాలనే విషయమై ఏర్పడిన వివాదం మరాఠీ, గుజరాతీ ప్రజల సద్భావన కాదని, కలవాటికి లేనివారికి మధ్య ఏర్పడినదని శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నిన్నరాత్రి ఇక్కడ మహిళా వికాస మండలిలో ప్రసంగిస్తూ పందర్భంలో అన్నారు.

నగరం సంయుక్త మహారాష్ట్రంలో చేరిస్తే తమ పలుకుబడి తగ్గుతుందని కొందరు వ్యాపారులు భావిస్తున్నారని, బొంబాయి రాష్ట్రాన్ని గొప్ప ప్రయత్నంగా విభజించే ఎత్తులో బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా నెలకొల్పాలని ఈ పేటుబడిదార్లు భావిస్తున్నారని ఆయన విమర్శించారు

బొంబాయి నగరాన్ని మహారాష్ట్రంలో చేరిస్తే దాని నిజమైన సంస్కృతికి నష్టం కలుగుతున్నదని కొందరు భయపడుతున్నారని, (ఈ కాస్మాపాలిటన్ సంస్కృతి పశ్చిమంలో వైభవోపేతమైన హోటల్స్ లో తిప్పురిక్కడా కనిపించవచ్చు, అలాటి సంస్కృతి వుండనే విషయం కూడా సాధ్యం... ప్రజలు ఒప్పుకోరు) అన్నారు.

ఇండో-పాక్ వివాద పరిష్కారానికి ముఖాముఖీ చర్చలు

లాభదాయకమని మహ్మద్ ఆలీఖాన్ ఆశాభావం

బొంబాయి, ఫిబ్రవరి 7— ఇండియాలో పాకిస్థాన్ హైకమిషనర్ రాజా ఘజ్నఫర్ ఆలీఖాన్ నేడిక్కడ "గ్రాండ్ హోటల్"లో జరిగిన ప్రముఖుల సమావేశంలో మాట్లాడుతూ, పరస్పర సద్భావంతో ముఖాముఖీ చర్చలు జరగడంవల్ల ఇండియా పాకిస్థాన్ విభేదాలు తొలగుతాయన్నాడు.

శ్రీ అమర్‌నాథ్ మిల్స్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ కన్వర్ రాజ్‌నాథ్ జరిపిన సన్మానం సందర్భంలో ఈ సమావేశం జరిగింది.

ఇండియా, పాకిస్థాన్ ప్రజలు ఇరువురూ పరస్పర సద్భావంతో మెలగవచ్చునన్న విశ్వాసంతోనే తను హైకమిషనర్ పదవిని స్వీకరించానని ఆయన అన్నాడు.

అమెరికా పాదిరీ ప్రతిఘటన

హైదరాబాద్, ఫిబ్రవరి 7— తన ప్రభుత్వం తలపెట్టిన ఆయుధ సహాయాన్ని అమెరికా పాదిరి డాక్టర్ ఇ. స్టాన్లీ జోన్స్ నేడిక్కడ ఒక సమావేశంలో ప్రతిఘటించాడు. కాశ్మీర్ సమస్య పరిష్కారం కానిదే పాకిస్థాన్‌కు ఆయుధ సహాయం చేయడంలోని పాటని తను గడచిన డిసెంబర్ 29 వ తేదీన అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు ఉత్తరం వ్రాశానని ఆయన అన్నాడు "న్యూయార్క్ టైమ్స్" పత్రికకు కూడా లేఖ వ్రాశానన్నాడు. తను ఈ ఆయుధ సహాయాన్ని బహిరంగంగా ప్రతిఘటిస్తున్నాడట.

"పాకిస్థాన్‌లో కూడా పెక్కుమంది ప్రజలు ఈ ఆయుధ సహాయానికి భయపడుతున్నారు. పాకిస్థాన్‌లో ఈ సహాయాన్ని సమర్థించేది ఒక్క "డాన్" పత్రిక. తక్కిన పత్రికలు ఆయుధ సహాయం ఉపయోగాన్ని గురించి అనుమానిస్తూ తెలిపాయి. నేను అమెరికాకు తిరిగి వెళ్ళిన తర్వాత ఆయుధ సహాయం విషయంలో ఇండియా, పాకిస్థాన్ ప్రజల భావాలను నా దేశంవారికి వివరిస్తాను" అని ఆయన అన్నాడు.

పాకిస్థాన్‌కు అమెరికా సహాయం

ఇండియాపట్ల స్నేహధర్మంకాదని మంత్రి శ్రీ త్యాగి విమర్శ

ముస్సూరీ, ఫిబ్రవరి 7— ఇండియా ప్రభుత్వం రక్షణ వ్యవస్థ శాఖా మంత్రి శ్రీ మహావీర్ త్యాగి నిన్న ఇక్కడ ముస్సూరీ మునిసిపాలిటీ వారు తనకు ఇచ్చిన సన్మానపత్రానికి జవాబు చెబుతూ, కాశ్మీర్ వివాదం పరిష్కారం కావడానికి అమెరికా పాకిస్థాన్‌కు ఆయుధ సహాయం చేయదని తను ఆశిస్తున్నానన్నాడు.

పాకిస్థాన్‌కు ఆయుధ సహాయం చేయడానికి అమెరికా నిర్ణయించడం ఇండియాపట్ల స్నేహధర్మం కాదని అంటూ ఇంకా యిలా అన్నాడు.

"యుద్ధ విరమణ రేఖకి ఈ వలావల చేరువలోనే సైన్యం వుండడాన్నిబట్టి ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య సంబంధ బాంధవ్యాలు ముట్టడికి సిద్ధంగా వుండడం. కనుక అమెరికా ఈ ఉభయ దేశాలకు మిత్రదేశం గనుక ఒక దేశంలో ఒక దానికి ఆయుధ సహాయం చేయడం వుచితం కాదు. ఇలా చేయడం అంతర్జాతీయ సూత్రాలకే భంగకరం.

"పాకిస్థాన్‌కు ఆయుధ సహాయం చేయడంవల్ల ఆగ్నేయాసియాలో యునైటెడ్ ఫ్రంట్‌ను నెలకొల్పాలనే అమెరికా ప్రణాళికకే భంగకరం. అమెరికాకు ఈ ప్రాంతంలో శాంతిని భంగపరచడానికి అధికారంలేదు

"శాంతి ప్రభుత్వానికి ప్రజల బలంతోను, సమైక్యంతోను నమ్మకం వుంది. తీక్షణ విషయంలో ఇతోధికంగా ప్రజలకు శిక్షణ ఇవ్వడం నిమిత్తం నేషనల్ క్యాడెట్ కోరును విస్తరింపడానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది. పెక్కు చోట్ల ప్రాంతీయ సైన్యం క్యాంపులు నెలకొల్పినందుకు ప్రజలు హర్షిస్తున్నారు"

విదేశ స్థావరాల ప్రజల విముక్తి

త్వరలో జరుగగలదని ఉపమంత్రి సూచన

పూనా, ఫిబ్రవరి 7— ఇండియన్ యూనియన్ హోంశాఖా మంత్రి శ్రీ బి. ఎస్. దాతార్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇండియాలోని విదేశ స్థావరాల ప్రజల విమోచన దినం పెక్కు మంది అనుకున్న దానికన్న ముందుగానే రాగలదన్నాడు. ఈ విదేశ స్థావరాలను విముక్తి చేయవలసిన అవసరాన్ని గురించి ఫ్రెంచి ప్రభుత్వానికి తెలుసునని, కాని, తొందరపడి ఏ చర్య తీసుకోదలచ లేదని ఆయన అన్నాడు. ఏ చర్య తీసుకున్నా ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణంగా వుండాలని కూడా ఆయన అన్నాడు

అమెరికా-పాకిస్థాన్ మిలిటరీ ఒడంబడికవల్ల యుద్ధం ఆసన్నమౌతుందని తను నమ్మడం లేదని, కాని, ఈ సంధివల్ల ఇండియా, పాకిస్థాన్ ప్రజల ఇద్దరిది పడడం మాత్రం నిశ్చయమని ఆయన అన్నాడు. ఇండియా ప్రభుత్వం పాకిస్థాన్‌తో గల వివాదాన్ని పరిష్కరించుకోవడానికి అన్ని విధాల ప్రజాస్వామిక విధానాన్ని అనుసరిస్తున్నదని. అంతే మాత్రాన పాకిస్థాన్ బెదిరింపులకు ఇండియా లొంగిపోతున్నట్టు కాదని అన్నాడు.

లావోస్ రాజధానికి 55 మైళ్లలో వియత్‌మిన్ సేనలు

స్థావరాలనుంచి ఫ్రెంచి దళాల ఉపసంహరణ

వియెంటైన్ (లావోస్), ఫిబ్రవరి 7— లావోస్ రాజధానీ నగరం లువాంగ్ ప్రబాంగ్ రక్షణకై దానికి ఉత్తరంగాను ఈశాన్యంగాను సుమారు 55 మైళ్ళ దూరంలో అనేక స్థావరాలలో నిల్పబడిన ఫ్రెంచి యూనియన్ సైనికదళాలు ఉపసంహరించుకోబడినట్టు నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించబడింది

పదిరోజులలో 125 మైళ్లు పురోగమించివచ్చిన 12,000 వియత్‌మిన్ సైన్యం ఎక్కడ వున్నదీ, ఏమి చేయనున్నదీ రెండు రోజులనుంచి ఫ్రెంచి సైనిక కార్యాలయానికి ఏమీ తెలియడం లేదు

ఈ వియత్‌మిన్ సైన్యం లావోస్ రాజధానిపై పెద్ద పెట్టున మరొకసారి దండెత్తడానికి ముందు విశ్రాంతి తీసుకుంటూ, తన సన్నాహాలను చేసుకుంటున్నట్టు భావించబడుతున్నది.

"లావోషియన్ ప్రజా విమోచన సైన్యం", ఫ్రెంచివారి ఆధీనంలో వున్న డియెన్ బియెన్‌ఫు, రాజధాని లువాంగ్ ప్రబాంగ్‌కు మధ్య వున్న ఉత్తర లావోస్ ప్రాంతానికి "శత్రువుల" బారినుంచి విమోచనం సాధించినట్టు నిన్న వియత్‌మిన్ రేడియో ప్రకటించింది.

ఫ్రెంచి సేనలు ధైర్యసాహసాలతో పోరాడినట్లు ప్రకటించబడిన వార్తలు కేవలం అభూత కల్పనలని తెల్పుతూ, నిజానికి లావోషియన్ ప్రజా సేనలను చూడగానే ఫ్రెంచి సేనలు పలాయనం చిత్తగించాయని ఈ రేడియో పేర్కొన్నది

క్రిందటి సంవత్సరంలో ఫ్రెంచి యూనియన్‌కు చెందిన 90,000 సైనికులు హతగాత్రులుగానో, యుద్ధానికి పనికిరాకుండా క్షతగాత్రులుగానో చేసివేయబడ్డారని చాంద్ర సంవత్సరాది పండుగ సందర్భంగా తన ప్రజలకిచ్చిన సందేశంలో వియత్‌మిన్ నాయకులు వివరించినట్టు "న్యూచైనా న్యూస్ ఏజెన్సీ" ప్రకటించింది.

ఇండో-చైనాలోని ఫ్రెంచి ఆక్రమిత ప్రాంతాలలో ఇతోధికంగా గెరిల్లా చర్యలకు పూనుకోవలసిందిగా వియత్‌మిన్ నాయకుడు డాక్టర్ హోచిమిన్ తన సందేశంలో ఉద్బోధించాడట.

ఇండో-చైనా సమస్య పరిష్కారానికి కృషి

బ్రిటన్, ఫ్రాన్సు, చైనాల మధ్య చర్చలు సంభవమని ఫ్రెంచి మంత్రి సూచన

కలకత్తా, ఫిబ్రవరి 7— ఇండో-చైనా సమస్యను గురించి చర్చించడానికి ఫ్రాన్సు, చైనీస్ రిపబ్లిక్, బ్రిటన్‌ల మధ్య సమావేశం జరగడం సంభవమని ఫ్రెంచి ఇండో-చైనా అసోసియేటెడ్ రాష్ట్రాల శాఖా మంత్రి మ్యుష్యూర్ జాకెట్ నిన్న ఇక్కడ సూచించాడు

సైగాన్‌నుంచి పారిస్‌కు తిరిగి వెళుతూ మ్యుష్యూర్ జాకెట్ నిన్న ఇక్కడ ఆగినప్పుడు స్టేట్స్‌మన్ ఆఫ్ ఇండియా విలేకరితో మాట్లాడుతూ, ఇండో-చైనాలో గౌరవప్రదంగా శాంతిని సాధించడమే ఫ్రెంచి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నాడు

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ఫ్రాన్సు ఇప్పుడొక కొత్త అంతర్జాతీయ పరిస్థితిని ఎదుర్కొనవలసి వున్నందున అది ఇండో-చైనాపై చర్చకు అగ్రరాజ్య పంచక సమావేశం పద్ధతిలో ఒక సమావేశం జరగాలని కోరుతున్నది.

"ఇండో-చైనాలో యుద్ధ విరమణ జరగడం ప్రస్తుతం బెర్లిన్‌లో జరుగుతున్న అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశం ఫలితంపై ఆధారపడి వుంటుంది.

"వియత్‌మిన్ నాయకుడు డాక్టర్ హోచిమిన్ తన శాంతి ప్రతిపాదనను రెండు మాసాల క్రిందట చేసి వుంటే ఫ్రాన్సు దానిని గురించి ఆలోచించి వుండేది. కాని, ఇప్పుడు ఆ తరుణం దాటిపోయింది. ఏమైనా, ప్రస్తుతం ఈ సమస్య పర్యవసానం బెర్లిన్ సమావేశంపై ఆధారపడివున్నది"

ఇండో-చైనాకు ఇతోధికంగా అమెరికన్ బాంబర్‌లు

వాషింగ్టన్, ఫిబ్రవరి 6— ఇండో-చైనాలో యుద్ధం కొనసాగిస్తున్న ఫ్రెంచి యూనియన్ సేనల సహాయార్థం అమెరికా రక్షణశాఖ అక్కడకు అదనంగా మరికొన్ని బాంబర్ విమానాలను, వైమానిక నిపుణులను పంపుతున్నట్టు నేడిక్కడ ప్రకటించబడింది.

ఫ్రెంచి సేనల సహాయార్థం అమెరికా అదనంగా యుద్ధసామగ్రిని కూడా త్వరితగతిని అక్కడకు తరలిస్తున్నదట

సిరియాపై ఇరాక్ ప్రతీకార చర్య

బాగ్దాద్, ఫిబ్రవరి 6— డమాస్కస్‌లోని ఇరాకీ మిలిటరీ అటాచిని సిరియన్ ప్రభుత్వం బహిష్కరించినందుకు ప్రతీకారంగా ఇరాక్‌లోని సిరియా మిలిటరీ అటాచీ కర్నల్ ఖాలిద్ దాగిస్తానీని వెంటనే ఇరాక్ నుంచి వెళ్ళిపోవలసిందిగా ఇరాకీ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

ఆగ్నేయ ఆసియా ఆర్థిక వ్యవస్థల సుస్థిరత

1953 పరిస్థితి సమీక్ష

బ్యాంకాక్, ఫిబ్రవరి 7— ఆసియా దేశాలు ఉత్పత్తిని పెంచుకొని తమ ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేసుకోవడంలో గత ఏడాది చాలా అభివృద్ధిని సాధించినవని అంతర్జాతీయ విజ్ఞానసమితివారు ఈ ఏడాది ప్రకటించిన రిపోర్టులో ప్రకటించారు. ఈ సమితి తాలూకు ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక కమిషన్ వారు తయారుచేసిన ఈ నివేదికలో 1953 లో జరిగిన కృషిని గురించి కేంద్రీకరించి పేర్కొనడం జరిగింది

కొరియా యుద్ధంవల్ల ఆర్థిక రంగంలో వచ్చిన ఉద్రిక్తత తగ్గింది. కొరియా యుద్ధానికి పూర్వాంకంకంటె కొంచెం హెచ్చుగానే ఆసియా దేశాల ఎగుమతులు 1953 ఉత్తరార్థంలో స్థిరపడిపోయినవి.

ఆహార పరిస్థితి దుర్భిక్షదశనుంచి ధాన్యాల మిగులుదశకు వచ్చింది. 1953 పంటలో బియ్యం ఉత్పత్తి నూటికి 7వంతులు పెరిగింది. యుద్ధాంతంనుంచి ఇంత అధికోత్పత్తి ఎప్పుడూ జరగలేదు.

ఎగుమతి చేసే సరుకుల ధరలు తగ్గినట్టు కనిపిస్తున్నా దేశంలో సరుకుల ధరలు కొంచెం హెచ్చుముఖం పట్టినవి. అయితే ఆసియానుంచి ఎగుమతి అవుతున్న ముడి సరుకుల ధరలు ఆ దేశాలు దిగుమతి చేసుకుంటున్న యంత్రాలు వగైరా పెట్టుబడి సరుకుల ధరలకంటె తక్కువగా పడిపోవడం గమనార్హం.

కలకత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గల 100 సంవత్సరాలనాటి బర్మీస్ పగోడాను పడగొట్టి తిరిగి కట్టాలని నిర్ణయించబడింది. దీని ఖర్చు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వమే భరిస్తుంది. అవసరమైన సాంకేతిక నిపుణుల కోసం బర్మా ప్రభుత్వాన్ని అవసరమైతే కోరుతుంది.

అమెరికన్ ఉద్యోగులలో కమ్యూనిస్టులు

రిపబ్లికన్‌ల అన్వేషణపై ట్రూమన్ ఆక్షేపణ

న్యూయార్క్, ఫిబ్రవరి 5— అమెరికా ప్రభుత్వోద్యోగులలో కమ్యూనిస్టుల వేటకు రిపబ్లికన్ ప్రభుత్వం సాగిస్తున్న అన్వేషణ అంతా పటి కపటనాటకమని మాజీ ప్రెసిడెంట్ హారీ ట్రూమన్ నేడిక్కడ ఒక విందులో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు

అమెరికా చరిత్రలోనే ఇట్టిది అపూర్వమని ఆయన అన్నాడు.

డెమొక్రాట్ల హయాంలోనే ప్రభుత్వోద్యోగుల భక్తివిశ్వాసాలు పరీక్షించబడి కమ్యూనిస్టులను పూర్తిగా ఏరివేయడం జరిగిందన్న సంగతి రిపబ్లికన్‌లకు పూర్తిగా తెలుసునని కూడా ఆయన అన్నాడు.

ఢిల్లీ ఒడంబడిక కల్పించగల సమస్యలు

ఇండియా ప్రధాని నెహ్రూతో త్రివేండ్రంలో లంక భారతీయ కాంగ్రెస్ నాయకుల చర్చలు

త్రివేండ్రం, ఫిబ్రవరి 8— లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధివర్గం నేడు ఇండియా ప్రధాని నెహ్రూను "గవర్నమెంటు హౌస్"లో కలుసుకుని దాదాపు గంటన్నరసేపు చర్చలు జరిపారు.

ఉభయ ప్రభుత్వాలచే త్వరలో ధృవపరచబడనున్న లంక భారతీయ ఒడంబడికకు సంబంధించిన పెక్కు సమస్యలను గురించి వీరు చర్చించారని తెలుస్తున్నది.

లంక భారతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఫిబ్రవరి 12 వ తేదీని కొలంబోలో జరిగినప్పుడు, వీరు ఇండియా ప్రధాని నెహ్రూతో తమ సంప్రతింపుల వివరాలను తెలియపరచగలరని తెలుస్తున్నది.

ప్రస్తుత పరిస్థితులలో చెప్పదగినదేమీ లేదని ప్రధాని నెహ్రూ సంభాషణల అనంతరం విలేకరులతో అన్నారు.

లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధివర్గం ప్రకటన

"లంక భారతీయ కాంగ్రెస్ తరఫున శ్రీ ఎస్. తొండమాన్, ఎ అజీజ్, కె రాజలింగం, ఎస్. సోమసుందరం గార్లు నేటిరాత్రి 10-30 గంటలకు లంక భారతీయ సమస్యపై ఢిల్లీ ఒడంబడికను గురించి పూర్తిగా చర్చించారు.

ఈ సందర్భంలో ఈ ఒడంబడికలోని అంశాల వివరణ కావాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానం, న్యాయంగా లంకలో నివసిస్తున్నప్పటికీ తమ పేరు వోటర్ల జాబితాలలోకి ఎక్కకపోవచ్చునని భయపడుతున్న వారి న్యాయమైన సందేహాలు, ప్రత్యేక నియోజక వర్గాలు, ఏ దేశపు పౌరసత్వం లేని ప్రజల స్థితిగతులు, పౌరసత్వ హక్కుల కోసం భారతీయులు పెట్టుకున్న దరఖాస్తుల నిరాకరణ, ఢిల్లీ ఒడంబడిక షరతులకు వక్రభాష్యం చెప్పడానికి గల అవకాశాలు, భారతీయులను ఏదో వంకపెట్టి నిర్బంధంగా స్వదేశానికి పంపించి వేయగల ప్రమాదం- వీటన్నింటిని గురించి తాము ఇండియా ప్రధానితో చర్చించామని లంక భారతీయ కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటన చేశారు.

ఈ సమస్యలపై ప్రధాని నెహ్రూ అభిప్రాయాలు ఫిబ్రవరి 12 వ తేదీని లంక భారతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి తెలియపరచబడగలవని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ఈ లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధులు శ్రీ ఎస్. తొండమాన్ నాయకత్వాన నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. ఈ ప్రతినిధివర్గంలో మిస్టర్ అజీజ్, యస్. నాయర్, కె రాజలింగం కూడా కలరు.

లంక కార్మికుల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. సోమసుందరంగారు ఆదాయం పన్ను చెల్లించలేదనే కారణంచేత విమానాశ్రయంలో నిలిపి వేయబడ్డారు. కాని, ఆయన పన్ను చెల్లించినట్టు సర్టిఫికేట్ చూపగానే నేటి వుదయం విడ్చిపెట్టారు

ఢిల్లీ ఒడంబడికపై లంక ప్రధాని చెప్పిన భాష్యాలవల్ల లంక భారతీయుల భయాందోళనలు ఇనుమడించాయని, అందుచేత ఈ ఒడంబడిక షరతులకు భాష్యం చెప్పే విషయమై ఏమైనా ఒడంబడిక కుదిరియుంటే లంక ప్రధాని నడిగి తెలుసుకోదలచామని ఇక్కడికి వచ్చిన వెంటనే ఈ ప్రతినిధివర్గం సభ్యుడు ఒకరు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు

లంక ప్రధాని ఈ ఒడంబడిక షరతులకు చెబుతున్న భాష్యంవల్ల ఒకటిన్నర లక్షలమంది లంక భారతీయుల సమస్య పరిష్కారమై ఏడు లక్షలమంది సమస్య అపరిష్కృతంగా మిగిలిపోవచ్చునని తాము భయపడుతున్నామని కూడా ఆ ప్రతినిధి అన్నాడు.

పైగా పౌరసత్వ హక్కులు లభించని భారతీయులు ఆర్థికమైన ఒత్తిడికి తట్టుకోలేక లంకను వదలిపోవలసి వస్తుందని తాము భయపడుతున్నామని కూడా ఆయన అన్నాడు

వీరు ఇక్కడి నుంచి ఫిబ్రవరి 10వ తేదీన మద్రాసు చేరుకుని అక్కడి నుంచి ఫిబ్రవరి 12 వ తేదీని కొలంబో వెళ్ళగలరని తెలుస్తున్నది.

ఢిల్లీ ఒడంబడిక ధ్రువీకరణ

కొలంబో, ఫిబ్రవరి 7— లంక భారతీయ సమస్యపై నెహ్రూ-కోటెలావాలా ఒడంబడికను లంక ప్రభుత్వం ధ్రువపరచడం తథ్యమని తెలుస్తున్నది

దీనిని లంక మంత్రివర్గం ఇదివరకే ఆమోదించింది. ఫిబ్రవరి 12 వ తేదీన యునైటెడ్ నేషనల్ పార్టీ పార్లమెంటరీ పక్షం సభ్యులు కూడా దీనిని ఆమోదించగలరని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు. బహుశా ఫిబ్రవరి 13 వ తేదీన ఉభయ ప్రభుత్వాలవారు ఈ ఒడంబడిక ధ్రువీకరణ పత్రాలను కొలంబోలో పరస్పరం మార్చుకోగలరని భావించబడుతున్నది.

ఈ ఒడంబడిక షరతులకు వివరణగా ఒక అనుబంధాన్ని చేర్చాలని మొదట్లో అనుకున్నారు కాని, ఇప్పుడా ఆలోచన విరమించబడినట్లు తెలుస్తున్నది.

భారత ప్రతినిధులకు టర్కీ ఆహ్వానం

శ్రీ మావలంకర్‌కు టర్కీ స్పీకర్ లేఖ

ఇస్తాంబుల్, ఫిబ్రవరి 6— ఇండియా పార్లమెంటరీ ప్రతినిధివర్గం టర్కీకి రావాలని టర్కీ గ్రాండ్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్ మిస్టర్ రఫిక్ కోరల్టన్ ఇండియా పార్లమెంటు ప్రజా ప్రతినిధుల సభ స్పీకరుకు లేఖ వ్రాశాడని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇండియాను నిరుడు టర్కీ పార్లమెంటరీ ప్రతినిధివర్గం దర్శించడం పాఠకులకు విదితమే.

ఇండియా పత్రికా ప్రతినిధులను ఆహ్వానించాలని కూడా టర్కీ ప్రెస్ బ్యూరో, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ నిర్ణయించింది.

"పట్టి నినాదాలకు బానిసలు కావద్దు"

—కేరళ ప్రజలకు శ్రీ నెహ్రూ ఉద్బోధ

త్రివేండ్రం, ఫిబ్రవరి 7— పెద్ద పెద్ద కబుర్లు, నినాదాలు తరచు మోసగించేవిగాను, ఆలోచనను అరికట్టేవిగాను వుంటాయని, వాటికి ప్రజలు దాసులు కాగూడదని నేడిక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

దేశంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ ఒక్కటే ప్రజాభ్యుదయం కోసం పాటుపడగల ఏకైక సంస్థ అని, కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు. గత సారికంటె ఇప్పుడు ఎన్నికలు ఎక్కువ సమర్థతతో నిర్వహించబడగలవని ఆశిస్తున్నానన్నారు

కాంగ్రెస్ వలంటీర్లు రౌడీయిజం ప్రదర్శిస్తున్నారని ఒక కమ్యూనిస్టు నాయకుడు తనకు వ్రాశాడని తెలియజేస్తూ, ఆ విషయం తనకేమీ తెలియదని శ్రీ నెహ్రూ అన్నారు. పైగా, కమ్యూనిస్టులే రౌడీయిజాన్ని ప్రదర్శిస్తున్నారని, ఒక కాంగ్రెస్ వలంటీరును చంపేశారని తనకు తెలియవచ్చిందన్నారు. ఏ పార్టీకూడా దౌర్జన్యాన్ని ప్రదర్శించడం తాను సహించనన్నారు

నిజానికి కమ్యూనిస్టులే దౌర్జన్యాన్ని ప్రదర్శించడంలో పేరుపొందారని, శాంతియుతంగా కార్యక్రమాలను నిర్వహించడంలో కాంగ్రెస్ వలంటీరు శిక్షణ పొందినవారని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు. కమ్యూనిస్టుల కార్యక్రమంలో దౌర్జన్యం ఒక భాగం అన్నారు. దౌర్జన్యాన్ని ఆరాధించే పార్టీ, మరొకరు దౌర్జన్యం ప్రదర్శిస్తున్నారని ఫిర్యాదు చెయ్యడం విపరీతంగా వున్నదన్నారు.

ఈ సందర్భంలో ప్రజలను ఉద్బోధిస్తూ, ఏ విధంగాను ప్రజలు భయపడగూడదని, నిర్భయంగా వుండడమే ఉత్తమ మానవ లక్షణమని, ఏ విషయంలోను, ఎవరూ ఉద్రిక్తులు కాగూడదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా, లేక జవాహర్‌లాల్ నెహ్రూగా తాను ఈ ఎన్నికల పర్యటనానికి వచ్చానని ఆయన అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థులలో కొందరు తనకు తెలుసునని, మరికొందరు తెలియదని, వీరందరి అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొంత వరకు తాను బాధ్యుడనని, అందువల్ల వారి విజయం పట్ల తనకు ఎక్కువ శ్రద్ధగలదని శ్రీ నెహ్రూ అన్నారు. ఇక్కడ అభ్యర్థులెవరు అన్నది. ముఖ్యం కాదని, సిద్ధాంతాలే ముఖ్యమని ఆయన అన్నారు.

తిరువాన్కూరులో విద్యావంతులు, వివేకవంతులు, ఆలోచనాపరులు అయిన ప్రజలతో ఇప్పుడు తాను మాట్లాడుతున్నానని చెపుతూ, ఈ విధంలోని ప్రజలంతా కబుర్లకంటె ఆలోచనకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు కాబట్టి, కొంచెంసేపు కబుర్లు ఆపి, ఆలోచన సాగిస్తానని శ్రీ నెహ్రూ అన్నారు. చల్లని సాయంకాలం నక్షత్రాలు, పండుగా చంద్రుడు తియ్యటి కాంతులను వల్లుతూ వుండగా ఆలోచనకిది మంచి సమయం అన్నారు.

ఇక్కడ ప్రకృతి ఇంత ప్రశాంతంగా వున్నది. కాని ప్రపంచంలో శాంతి లేదు. మానవుల హృదయాలలో మొదటే శాంతి లేదు" అని ఆయన పేర్కొన్నారు. "ప్రపంచంలో పెద్దయుద్ధం లేకపోయినా, అనేక చిన్నపోరాటాలు, మిలిటరీ చర్యలు జరుగుతున్నా యన్నారు. రేపేమి జరుగుతుందో తెలియని ఆందోళనతో ప్రజల హృదయాలు నిండివున్నా యన్నారు.

ఈలాగా నినాదాలతోను, భయంకరమైన పదజాలంతోను కొందరు ప్రజలను బెదరగొడుతున్నారన్నారు. "ఫాసిస్టులు' రైటిస్టులు' మొదలైన పదాలను ఇప్పుడు వాడడంలో అర్థంలేదన్నారు. ఆ పదాలు పుట్టినప్పుడు, ఒక ప్రత్యేక సందర్భంలో వాడబడి ఉండేవని, ఇప్పుడు ఈ దేశంలో వాటికి అర్థంలేదని ఆయన అన్నారు. "విప్లవకారుడు" అనే మాటను కూడ అదే అర్థం అన్నారు. 50 సంవత్సరాలకు పూర్వం, తాను కుర్రవాడుగా వున్నప్పుడు, బాంబులు వేసే కుర్రవాళ్ళను ఆ పేరుతో పిలిచేవారు. ఇప్పుడు ఎవరైనా ఎవరిమీదనైనా బాంబు వేస్తే అతణ్ణి రివల్యూషనరీ విప్లవకారుడు అంటారా? పెట్టె పరు వంటాను పిచ్చి ఆసుపత్రిలో చేర్పించాలంటారు" అని ఆయన పేర్కొన్నారు

ఒక్కొక్కప్పుడు విప్లవాలు ప్రతివిప్లవాలను తీసుకువస్తాయని, సమాజంలో విప్లవకరమైన మార్పులను అరికట్టే దౌర్జన్య చర్యలు- బాంబులు వెయ్యడం మొదలైనవి- ఇప్పుడు ప్రతివిప్లవ చర్యలు కావచ్చునన్నారు.

విప్లవమనే మాటను గురించి చెపుతూ, ఫ్రెంచి విప్లవం, దాని ఫలితాలుగురించి అందరికి తెలిసిందేనని, అటువంటి విప్లవాల కాలం గతించి పోయిందని శ్రీ నెహ్రూ అన్నారు. రష్యా విప్లవం కూడ ప్రాతబడిపోయిందన్నారు. ఆనాటి పరిస్థితులు ప్రపంచంలో ఈనాడు లేవన్నారు. ప్రతి దేశానికీ ఒక చరిత్ర, ఒక పరిస్థితి వుంటుందని, ఆ నాటి రష్యాలో వున్న ప్రత్యేక పరిస్థితులు విప్లవానికి దోహదం చేశాయని ఆయన అన్నారు. యుద్ధంలో పర్యవసానంగా వోడిపోయిన రష్యా విప్లవానికి దారి తీసిందన్నారు. "రైతులు శాంతికి వోటు చేశారు అని లెనిన్ అన్నాడు. రైతులు శాంతికి ఎలా వోటు చేశారు? పారిపోవడం ద్వారా. ఇప్పుడు అటువంటి పరిస్థితులు లేవు." అని శ్రీ నెహ్రూ అన్నారు. కాగా, పెద్ద పెద్ద మాటలకు, నినాదాలకు ప్రజలు దాసులు కాగూడదన్నారు

ప్రపంచ చరిత్రలో పెద్ద విప్లవం పారిశ్రామిక విప్లవమని, దానిని మించింది ఇంతవరకు లేదని ఆయన పేర్కొన్నారు. అంతకు పూర్వం అగ్ని చెయ్యడం కనిపెట్టడం ఒక విప్లవమని, తరువాత వ్యవసాయాన్ని కనిపెట్టడం మరో విప్లవమని ఆయన వివరించారు. అటువంటి ప్రతి విప్లవమూ మానవ సమాజాన్ని మారుస్తూ వచ్చిందన్నారు.

అణుశక్తి కాలంలో, అక్షరాస్యతా కాలంలో కూడా అతిశీఘ్రగమనంగల రవాణా సౌకర్యం గురించేమని, ఈలాగా ప్రపంచం ఎంత మారిందో అందరికీ తెలుసునని ఆయన అన్నారు. ఇప్పుడు మనం పరమాణు యుగంలో వున్నామని ఇదెక్కడికి తీసుకు వెళుతుందో తెలియదని అన్నారు.

వామపక్షం, కుడిపక్షం అనే పదాలకు ఇప్పుడు అర్థం లేదని శ్రీ నెహ్రూ అన్నారు. ప్రాత వ్యవస్థకే అంటిపెట్టుకొని వాలనుకునే "గోమారి" రకం మనుషులు కొందరు ఎప్పుడూ వుంటారని, వాళ్ళతో మనకు లెక్కలేదని ఆయన అన్నారు. ఇప్పుడు ప్రతిదేశం సంక్షేమ రాజ్యస్థాపననే ఆదర్శంగా పెట్టుకొన్నదన్నారు. ఆర్థిక, సాంఘిక సంస్కరణలకు పూనుకొన్నదన్నారు. కార్యక్రమాలలో తేడా ఉండవచ్చునని, అన్ని దేశాల ఆదర్శమూ ఇప్పుడు ఒక్కటేనని, ఈనాడు వామపక్షం, కుడిపక్షం అని తేడాలు తేవడంలో అర్థంలేదని ఆయన వక్కాణించారు. కేరళలో వామపక్షాల యునైటెడ్ ఫ్రంటులోని వామపక్షాలు వివిధ వ్యతిరేక సిద్ధాంతాలు కల పక్షాల కలగూరగంప అని ఆయన వివరించారు

ఈ నాలుగు రోజుల నుంచీ తాను ఈ ప్రాంతంలో అనేక రకాల జెండాలను చూస్తున్నానని అంటూ, అందులో ఎర్రజెండా ఒకటి-అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ఎర్రజెండా పట్ల తనకు గౌరవం కలదన్నారు. అది అంతర్జాతీయ కార్మికుల కష్టాలకు చిహ్నమన్నారు. దానిచరిత్ర ఏకోశాలు సంబంధించినట్టిదని, ఇండియాలోని దానికి ప్రత్యేకత ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు. అది భారతీయం కాదన్నారు.

సుత్తి, కొడవలి జెండా రష్యాకు చెందినట్టిదని, రష్యా జాతీయ జెండాగా దానిని తాను గౌరవిస్తానని, కాని, ఒక పార్టీకి గుర్తుగా అది ఇండియాలోకి ఎందుకు దిగుమతి చేయబడిందో తనకు తెలియకుండా వున్నదని ఆయన అన్నారు.

రష్యా మన మిత్రదేశం అని, మన మెప్పుడూ రష్యాకు మిత్రులుగానే వుండగోరుతున్నామని, కాని మనకు ఏమీ సంబంధం లేని ఆ జెండాను ఇక్కడికి దిగుమతి చేసి, కమ్యూనిస్టుపార్టీ గుర్తుగా దానిని నిలపడం అసమంజసమని ఆయన అన్నారు. ఇతర దేశాలతో మనం స్నేహంగా వుండడం వేరు, ఇతర దేశాలకు మనం బానిసలై పోవడం వేరు అని ఆయన అన్నారు. ఈ మానసిక బానిసత్వమే ఈ వామ పక్షాలలో ప్రదర్శితమవుతున్నదన్నారు. ఇతర దేశాలనుంచి భావాలను స్వీకరించవచ్చునని, వాటిని భారతీయం చేసుకోవలసి వున్నదని అన్నారు. కమ్యూనిస్టులు, వామపక్షాలు ఇప్పుడు దేశంలో వేర్లు లేని మొక్కలుగా వున్నారన్నారు. ఇతర దేశాలను గుడ్డిగా అనుకరించడం, ఇతర దేశాలకు మానసికంగా నౌకరీ చెయ్యడం క్షమించరానిదన్నారు. అటువంటి మానసిక దారిద్ర్యంవల్ల మన ఆలోచనాశక్తి, వ్యక్తిస్వతంత్రత చచ్చిపోగలదన్నారు.

69 సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రను గురించి, అది సాధించిన విజయాలను గురించి చెపుతూ, ప్రస్తుత పరిస్థితులలో దేశానికి కాంగ్రెసు ఒక్కటే సేవ చేయగల సంస్థ అని శ్రీ నెహ్రూ అన్నారు. సత్వరాభివృద్ధి కోసం విదేశ సహాయాన్ని స్వీకరించవచ్చునని, అయితే మనలో బలం లేకుండా విదేశ సహాయాన్ని స్వీకరించడం ప్రమాదకరమని, మన దేశాన్ని ఎవరూ, ఏమీ చెయ్యలేరని, భయపడేది ఎవరికీ అక్కర లేదని ఆయన పేర్కొన్నారు. అయినా, మనకు మనం బలపడవలసివున్నదన్నారు. దేశానికి బలం ఒక్క కాంగ్రెసే నన్నారు.

లక్షలకొలది ప్రజలు పాల్గొన్న అనేక సమావేశాలలో శ్రీ నెహ్రూ ఉపన్యసించారు. కాంగ్రెస్‌కే బలపరచవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆయుర్వేద వైద్యుల ప్రాతినిధ్యం

బొంబాయి, ఫిబ్రవరి 7— కేంద్ర ఆరోగ్య సలహా సంఘం సమావేశాలలో ఆయుర్వేదానికి సంబంధించిన సమస్యలు చర్చకు వచ్చినప్పుడల్లా ఆయుర్వేద వైద్యుల ప్రతినిధులు వుండేటట్లు చూడాలని అఖిల ఇండియా ఆయుర్వేదిక్ కాంగ్రెసు అధ్యక్షుడు నేడొక ప్రకటన చేశారు.

కొరియాపై ఏడు రాజ్యాల సమావేశం: బెర్లిన్ సభలో పాశ్చాత్య రాజ్యత్రయం సూచన

బెర్లిన్, ఫిబ్రవరి 7— కొరియా సమస్య పరిష్కార కృషిలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి చైనా, ఉభయ కొరియాలతో సహా ఏడు రాజ్యాల సమావేశం జరగాలని రేపు ఇక్కడ అగ్రరాజ్య చతుష్టయ సమావేశంలో మూడు పాశ్చాత్య రాజ్యాలు ప్రతిపాదించగలవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

రేపు అమెరికన్ ఆక్రమిత బెర్లిన్‌లోని మిత్రరాజ్యాల కంట్రోల్ కౌన్సిల్ భవనంలో జరిగే అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశంలో బహుశా ఫ్రాన్సు పై విధంగా ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టగలదట. రేపటి సమావేశానికి ఫ్రెంచి విదేశాంగ మంత్రి బిడా అధ్యక్షత వహిస్తాడు.

రేపటి చర్చ వివరాలు రహస్యంగా వుంచబడగలవనీ, సమావేశానంతరం టూకీగా ఒక అధికార ప్రకటన మాత్రం చేయబడగలదనీ తెలుస్తున్నది.

రేపటి సమావేశపు ఎజెండాలో ఈ క్రింది మూడు అంశాలు కలవు:

(1) ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితిని తొలగించడానికి చైనాతో సహా అగ్రరాజ్య పంచక సమావేశం జరగాలనే మొలటాఫ్ ప్రతిపాదన; (2) ఆయుధ విసర్జన సమావేశం జరగాలనే మొలటాఫ్ ప్రతిపాదన; (3) ఆస్ట్రియా శాంతిసమస్యపై చర్చ ఎప్పుడు ప్రారంభం కావాలనే సమస్య.

కొరియా సమస్యకు సంబంధించినంతవరకు, కొరియా యుద్ధంలో పాల్గొన్న రాజ్యాలకు ప్రాతినిధ్యంతో జరగవలసి వున్న కొరియా రాజకీయ సమావేశానికి ప్రత్యామ్నాయంగా ఏడు రాజ్యాల సమావేశం జరగాలని రేపు పాశ్చాత్య రాజ్యత్రయం ప్రతిపాదించ బోతున్నది.

యూనివర్శిటీలపై విమర్శల ఖండన

కాన్పూర్, ఫిబ్రవరి 7— యూనివర్శిటీలను పదేపదే విమర్శించే అలవాటు అత్యంత ప్రమాదభరితమైనదని, తరచు బాధ్యతారహితమైన విమర్శలకు గురిఅవుతున్న యూనివర్శిటీల విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశం పట్ల భక్తి ప్రపత్తులతో వ్యవహరించేందుకు అవకాశం వుండకపోవచ్చునని కూడా బీహార్ పబ్లిక్ సర్వీసు కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ అమరనాథ్ ఝా నేడిక్కడ పేర్కొన్నాడు.

అలహాబాద్ యూనివర్శిటీ పాత విద్యార్థి సంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నాడు

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ఉప్పిడి బియ్యం పాలిష్ చేయుటకు 24" గల పాత లేక క్రొత్త కోన్ కావలయును. ధర వివరములతో B. D. C. Ltd, Katpadi, (N. A. Dt.) కు వ్రాయుడు.

చిట్ టెండర్ నోటీసు

హైవేస్ డిపార్టుమెంటు

1954-55 వ సంవత్సరపు హైవేను రోడ్ల సంరక్షణ పనులకు గాను 24-2-54 వ తేదివరకు సీలు వేసిన టెండర్లు ఒంగోలు హైవేసు డివిజనల్ యింజనీయరువారి దఫ్తరులోని వారి ఆఫీసులో పుచ్చుకొనబడును. 24-2-54 వ తేది మధ్యాహ్నము 12 గంటలనుండి టెండర్లు విప్పబడును

టెండరు ఫారములు వగైరా వివరములు సెటు 1కి రు 5-1-3 పేజ్కు టాక్సుతో సహా తిరిగి వాపసు కాబడదు. ఖరీదు చెల్లించి 10-2-54 నుండి 23-2-54 వరకు ఆఫీసు పని చేయు కాలములో ఏ దినమునైనను ధరఖాస్తుమీద డివిజనల్ ఆఫీసు నందు పొందవచ్చును

నిర్ణీతమైన ఫారములో సరియైన యిన్‌కంటాక్సు అధికారివద్ద పొందిన యిన్‌కమ్‌టాక్సు వెరిఫికేషను సర్టిఫికేటును టెండరు ప్రథమ ధరావత్తు సొమ్ము చెల్లించి పొందిన చలానాయున్ను ప్రతి టెండరుతోను జతపరచవలయును. దీనికి విరుద్ధముగాయున్న టెండర్లు నిరాకరింపబడును.

(బషీర్ అహమ్మద్) హైవేస్ డివిజనల్ యింజనీరు, ఒంగోలు. 4-2-54.

టెండరు నోటీసు

అనకాపల్లి మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీకి 1954-55 సం. కు కావలసియున్న యీ దిగువ నుదహరించిన వస్తువులకు 18-2-54 తేదీ సాయంకాలం 4-30 గం. వరకు సదరు ఆఫీసులో యీ దిగువ సంతకం చేసిన వారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును గాన, సదరు టెండర్లు దాఖలు చేయదలచుకున్న వారు టెండరుతో యీ దిగువ నుదహరించిన ధరావతు ముందుగా యీ మునిసిపాలిటీలో కట్టవలెను. టెండరు ఖాయపర్చిన పిమ్మట సదరు టెండరుదారు యీ దిగువ నుదహరించిన ప్రకారం మరల ధరావత్తు కట్టవలెను. ఈ మునిసిపాలిటీలో నున్న నమూనా ప్రకారం రు 1-8-0 స్టాంపుపైన ఎగ్రిమెంటు వ్రాయవలెను. సదరు వస్తువుల శాంపిల్సు సీల్డు కవరులో పెట్టి పంపవలెను. టెండరు ఖాయపడిన ఆసామి కావలసిన వస్తువులు మునిసిపల్ ఆఫీసుకు తెచ్చి ఒప్పగించవలెను

వస్తువు పేరు	మొదటి ధరావత్తు	రెండవ ధరావత్తు
1. పరికడ్డీ	రు. 150/-	150/-
2. ఉలవలు	150/-	150/-
3. మొత్తని వరి తవుడు	150/-	150/-
4. వేరుశనగపిండి	100/-	100/-
5. కాలు వంచనుల పైజా యూత్ రువ్వ తట్టలు	30/-	20/-
6. కొబ్బరియాని చీపుర్లు వెదురుకర్రతో సహా	15/-	10/-
7. బాడి సున్నము	30/-	20/-
8. ఎ. డి వి. బళ్లు, మోటారు లారీ మరమత్తు చేయుట	25/-	15/-
9. ఏ డి వి. బళ్లు, మోటారు లారీ టైరులు, ట్యూబులు	30/-	20/-
10. పెట్రోలు	100/-	100/-

(సం.) సి. వి సుబ్బయ్య, కమీషనరు.

అద్దెకు

మద్రాసు, జార్జిటౌన్, నెం 36 37, అంగప్పనాయకన్ వీధిలో, మంచి వ్యాపార ప్రదేశంలోవున్న విశాలమైన రెండతస్తుల మేడ భాగాలుగా గాని, మొత్తంగాగాని అద్దెకు యివ్వబడును. వివరములకు. ఎం ఖలీల్ షిరాజ్ అండ్ సన్సు, 19, పుదుప్ప రోడ్డు, మద్రాసు-2 ఫోన్: 86864

మెషినరీ అమ్మకము

127/140 హా ప హారిజంటల్ ఆయిల్ యింజన్, 1 అండ్ 2 టన్నుల కెపాసిటీ ఉక్కుపోలా, వెల్డింగ్ సెట్టు, యితర మెషినరీ స్టాకునుండి కొనుడు. వివరములకు: S. S. Engineering Co., 'Dhannur', Sir P M Road, Bombay-1

టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు కొత్తవలస పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే 10-2-54 వ తేదీ పగలు 12 గంటల వరకు తీసుకొనబడును. ఆ సాయంత్రం 4 గంటలకు సీల్డు టెండర్లు టెండరుదారుల సమక్షములందు పంచాయితీ ఆఫీసులో తెరువబడును

1 పనిపేరు: డాబాలు రాజపాళెం నుండి పాలెం గ్రామమునకు సుమారు 1 మైలు మట్టి రోడ్డు వేయుట-

ఎస్టిమేటు రు. 5,000/-

డిపాజిటు రు 250/-

వివరములకు పంచాయితీ ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

అల్లూరి లక్ష్మీపతిరాజు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కొత్తవలస, వాల్తేరు ఆర్. ఎస్.

బహిరంగ వేలం నోటీసు

శ్రీ గోపాలకృష్ణా మోటారు (ట్రాన్స్‌పోర్టు) కంపెనీ లిమిటెడ్, విజయవాడ, తాలూకు మద్రాసు హైకోర్టు ఒ. పి. నం. 265/51 అప్లికేషను నెం 1921/53 యిలో హైకోర్టువారి ఉత్తరువుల ప్రకారం యీ దిగువ నుదహరించిన మూడు రూట్లలోని బస్సులను మూడు రూట్లులేని బస్సులను, విజయవాడలోని 22/377, "నందన హాలు" మిర్జాపూర్ రోడ్డు నందలి కంపెనీ ఆవరణలో 12-2-54 తేదీ ఉదయం 11 గంటలనుండి వేలం వేయబడును. వేలం షరతులు వేలం కాలమందు తెల్పబడును. సదరు వేలం బస్సులు రూట్లు కలిగినవి, రూట్లు లేనివి ఉన్నట్లు వేలం వేయబడును

విజయవాడ - తిరువూరు రూటు

MDK 714 ఫోర్డు 1944 మోడలు,
MDK 897 చవర్లెట్ 1945 మోడలు

తిరువూరు - విజయవాడ రూటు

MDK 959 ఫోర్డు 1946 మోడలు.

పర్మిటు లేని MDK 1820, MDK 1775 మారిస్ కమర్షియల్ 1949 మోడలు డీజిలు యింజను గల బస్సులు. MDK 1034 చవర్లెట్ 1946 మోడలు చాసిస్ బాడీ మాత్రం గల బస్సు. వేలం బస్సులను, వేలం వివరములను పైన తెలిపిన కంపెనీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) కె వి. వరసింహారావు, అడ్మినిస్ట్రేటరు,
శ్రీ గోపాలకృష్ణా మోటారు (ట్రాన్స్‌పోర్టు) కంపెనీ లిమిటెడ్, విజయవాడ. 26-1-54

క్రీడాలోకం

ఆంధ్రా సైకిలిస్టు అసోసియేషన్

కార్యవర్గం ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 6 — శనివారం సాయంకాలం ఇక్కడి గాంధీనగర్ మునిసిపల్ బిల్డింగ్సులో ఆంధ్రా సైకిలిస్టు అసోసియేషన్ యొక్క మొట్టమొదటి సభ శ్రీ ఆర్. సీతారామయ్య నాయుడు గారి అధ్యక్షతను జరుపబడింది. ఈ సమావేశంలో ఈ దిగువ సభ్యులు ఆంధ్రా సైకిలిస్టు అసోసియేషన్‌కు కార్యనిర్వాహకులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు: శ్రీ ఆర్. సీతారామయ్య నాయుడుగారు. ఉపాధ్యక్షులు: శ్రీ కె. ప్రకాశం శెట్టిగారు (కర్నూలు), శ్రీ పి. హెచ్. రామకోటయ్య గారు (విజయవాడ), శ్రీ పొన్నం వీరరాఘవయ్యగారు (విజయవాడ), శ్రీ బి. సుబ్బారాయుడు గారు (విజయవాడ).

గౌరవ కార్యదర్శి, కోశాధికారి: శ్రీ కొమ్మారెడ్డి పట్టాభిరామయ్య గారు.

గౌరవ సహాయ కార్యదర్శి శ్రీ పి. భోజరావుగారు.

కార్యనిర్వాహకవర్గ సభ్యులు: శ్రీ ముతులు సుబ్బారెడ్డిగారు (నెల్లూరు), శ్రీ పి. నారాయణమూర్తిగారు, పిఠాపురం, శ్రీ ఆర్. చిట్టిబాబు గారు, (చిత్తూరు జిల్లా), శ్రీ పి. రాములింగేశ్వర రావు గారు (అనకాపల్లి), శ్రీ వై. ఎమ్. కృష్ణారావు గారు.

అసోసియేషన్ నియమ నిబంధనావళిని తయారు చేయుటకు ఈ క్రింది సభ్యులతో ఒక కమిటీని ఎన్నుకొన్నారు: శ్రీ డి. ఆర్. గోపాల్, శ్రీ పి. భోజరావు, శ్రీ జి. యస్. ఆర్. మూర్తి గార్లు.

ఆంధ్రా ఒలింపిక్ అసోసియేషన్‌కు ఈ అసోసియేషన్‌ను అనుబంధ సంస్థగా చేర్చుటకు తీర్మానం చేయబడింది.

ఆంధ్రా సైకిలిస్టు అసోసియేషన్ తరఫున ఢిల్లీలో జరుగు ఆలిండియా ఒలింపిక్ పోటీలకు పోటీదారులను పంపించుటకు నిశ్చయింపబడినది. పోటీదారులు పూర్తి వివరములతో ఫిబ్రవరి 10వ తారీఖులోగా ఆంధ్రా ఒలింపిక్ అసోసియేషన్, విజయవాడ-2కు తెలియపరచవలెనని కన్వీనర్ ప్రకటిస్తున్నారు.

కాకినాడ కాలేజి ఆటల పోటీలు

కాకినాడ, ఫిబ్రవరి 8 — కాకినాడ ఇంజనీరింగ్ కాలేజి అథలెటిక్ అసోసియేషన్ వారు 'కాలేజి డే' సందర్భంగా ఫిబ్రవరి 12వ తేదీన ఆటలపోటీలు జరుపనున్నారు. ఈ వార్షిక క్రీడోత్సవానికి ఆంధ్ర డిప్యూటీ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. విజేతలకు బహుమతులు కూడా పంచిపెడతారు.

'కాలేజి డే' ఉత్సవాల సందర్భంగా తెలుగు, ఇంగ్లీషు నాటక ప్రదర్శనాలు, సంగీత సభలు, ముమ్మురంగా ఏర్పాటు చేయబడినవి.

కలకత్తా క్రికెట్ పోటీ

ఇండియాచే రెండవ ఇన్నింగ్స్

కలకత్తా, ఫిబ్రవరి 8 — ఇండియా ప్రైమ్ మినిస్టర్స్ ఎలివెన్ జట్టుకు, సిల్వర్ జూబిలీ ఓవర్ సీస్ జట్టుకు మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో ప్రైమ్ మినిస్టర్స్ జట్టు నిన్న మొదటి ఇన్నింగ్స్‌ను 150 పరుగులకు పూర్తి చేసింది. ఎస్. జి. షిండే, పి. ఆర్. ఉమ్రిగర్ బ్యాటు చెయ్యలేకపోయారు.

అంతకుముందు మొదటి ఇన్నింగ్స్ 361 పరుగులకు పూర్తి చేసిన సిల్వర్ జూబిలీ ఓవర్ సీస్ జట్టు ప్రధాని జట్టును రెండవ ఇన్నింగ్స్ కొనసాగించవలసిందని ఒత్తిడి చెయ్యక, తామే రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి నిన్న సాయంకాలం ఆట ఆపుచేసేసరికి నాలుగు వికెట్లు పోగొట్టుకొని 157 పరుగులు గావించింది.

ఎమ్మెట్ 0, సి. జె. బార్నెట్ 0, గిబ్ 19, శ్రీ ఆర్. సుబ్బారావుగారు 77 నాట్ ఔట్, బి. ఎ. బార్నెట్ 24, విదర్సన్ 29 నాట్ ఔట్, ఎక్స్ట్రాలు 7. రామ్‌చంద్ రెండు వికెట్లు, మన్కడ్, ముష్తాక్ ఆలీలు చెరి ఒక వికెట్టు పడగొట్టారు.

నేటి మధ్యాహ్న భోజన విరామ సమయానికి స్కోరు యిలా వుంది: జూబిలీ జట్టు (రెండవ ఇన్నింగ్సు) నాలుగు వికెట్లకు డిక్లేర్ చేయగా 157 పరుగులు. ప్రైమ్ మినిస్టర్స్ ఎలివెన్ జట్టు రెండవ ఇన్నింగ్స్ రెండు వికెట్లకు 134 పరుగులు.

ఇంగ్లండు, వెస్టు ఇండీస్ రెండవ టెస్టు

టౌన్, ఫిబ్రవరి 6 — ఇంగ్లండు, వెస్టు ఇండీస్ జట్లకు రెండవ టెస్టు పోటీ నేడు యిక్కడ ప్రారంభమైంది.

మొదట వెస్టుఇండీస్ బ్యాటింగ్ ప్రారంభించి సాయంకాలానికి ఐదు వికెట్లకు 258 పరుగులు గావించింది (వాల్కాట్ 147 నాట్ ఔట్, స్టైయర్స్ 71, అట్కిన్సన్ 18 నాట్ ఔట్, స్టాథమ్ రెండు వికెట్లు, బెయిలీ, లేకర్ చెరి ఒక వికెట్టు పడగొట్టారు)

రెండు జట్ల ఆటగాండ్ర పేర్లు:

వెస్టుఇండీస్: స్టాల్‌మేయర్, వారెల్, వాల్కాట్, హోల్ట్, వాలెన్‌టైన్, రామ్‌ధిన్, (ఫ్రాంక్ కింగ్, అట్కిన్సన్, క్లైర్ మెక్‌వాట్, స్టైయర్స్ జి గోమెజ్.

ఇంగ్లండు: లెన్ హట్టన్, విల్లీ వాట్సన్, పీటర్ మే, డెనిస్ కాంప్టన్, టామ్ గ్రావనే, (ట్రెవర్ బెయిలీ, గాడ్ఫ్రీ ఇవాన్స్, టోనీ లాక్, బ్రయన్ స్టాథమ్, జిమ్ లేకర్, ఛార్లెస్ పామర్.

చెన్నరాజధాని ఫుట్‌బాల్ పోటీలు

సదరన్ రైల్వే క్వార్టర్ ఫైనల్‌కు రాక

మద్రాసు, ఫిబ్రవరి 8 — ఇక్కడ ఎమ్. యు. సి. గ్రౌండ్సులో జరుగుతున్న చెన్న రాజధాని ఫుట్‌బాల్ పోటీలో క్వార్టర్ ఫైనల్ స్థానం చేరుకొన్నది.

నిన్న సదరన్ రైల్వే అథలెటిక్ అసోసియేషన్ జట్టు పురశైవాక్కం జట్టు సర్కిల్ స్పోర్ట్సును 6—1 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు వచ్చింది.

గుడివాడ కళాశాల ఆటల పోటీలు

గుడివాడ, ఫిబ్రవరి 4 — గుడివాడ కాలేజీ ఆధ్వర్యాన జరిగిన ఫుట్‌బాల్ ఆటల పోటీలలో విద్యార్థులు, విద్యార్థుల జట్టుకు, కాలేజీ స్టాఫ్ జట్టుకు నేడు జరిగిన పోటీలో స్టాఫ్ జట్టు 3-0 గోల్స్‌తో విద్యార్థుల జట్టును ఓడించింది. లెక్చరర్ గోపరాజు సాంబశివరావు, యస్. వి. రామేశ్వరరావు, యస్. యస్. మున్సి నారాయణస్వామి గార్లు ప్రశంసనీయంగా ఆడారు.

రాజమండ్రిలో గోల్డ్ కప్పు

విజేతలకు బహుమానాలు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 4 — హాట్జి ప్రీమియర్ మెమోరియల్ షీల్డ్ వారి ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన గోల్డ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు ఫైనల్సులో నిన్న విశాఖపట్నం స్పోర్ట్సుమన్ క్లబ్‌పై బెంగుళూరు బ్లూస్ వారు 3-1 గోల్సు తేడాతో విజయం పొందారు. బెంగుళూరు బ్లూస్‌కు పూర్తి నిమ్మయ్య 2 గోల్సు, కిష్టప్ప 1 గోలు చేయగా స్పోర్ట్సుమన్ టీము అప్పలమూర్తి ఒక గోలు చేశారు. "ఆంధ్రపత్రిక" ఈ వార్తను ఇదివరకే సంగ్రహంగా ప్రకటించింది.

ఆట ప్రారంభానికి ముందు కమిటీ అధ్యక్షుడు శ్రీ చిక్కాల రామయ్యగారు రెండు జట్లవారిని తూర్పు గోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ హసన్ సాహెబ్ గారికి పరిచయము చేశారు.

మొదటి అరగంటలో 2 జట్లవారూ చాలా జాగ్రత్తగా ఆడారు. ఆట ప్రారంభమైన 7వ నిమిషంలో కార్నర్ నుంచి కొట్టబడిన బంతిని బెంగుళూరు బ్లూస్ ప్లేయర్ శంకప్ప జయప్రదంగా విశాఖపట్నం గోలులోనికి కొట్టివేశాడు. వెంటనే విశాఖపట్నం సెంటర్ ఫార్వర్డు అప్పలమూర్తి బెంగుళూర్ బ్లూస్‌పై ఒక గోలు చేశాడు. మొదటి అరగంటలో రెండుజట్లవారూ చెరొక గోలు చేశారు.

రెండవ అరగంటలో ఆట చాలా మందంగా సాగింది. అయితే, బెంగుళూర్ ఫార్వర్డు ఆటగాండ్రు తిరిగి విశాఖపట్నం గోలుపై దాడి ప్రారంభించారు. మిగతా 2 గోల్సు చేయడం బెంగుళూరువారికి కష్టమనిపించలేదు.

పూర్వం మద్రాసు (గ్రాస్‌హాపర్స్) ఆటగాడు రమణారావు ఒక్కడే విశాఖపట్నం టీము తరఫున చెప్పుకోదగిన ఫార్వర్డు ఆటగాడుగా తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు.

ఆట అనంతరం రోటరీ క్లబ్ సాహెబ్ గారి అధ్యక్షత క్రింద జరిగిన సభలో కమిటీ కార్యదర్శి శ్రీ యస్. యస్. కలిమిరెడ్డిగారు టోర్నమెంటు కార్యక్రమ నివేదిక సమర్పించిన తర్వాత శ్రీమతి ఇక్బాల్ హుస్సేన్ గారు రెండు జట్లవారికీ బహుమతులు పంచిపెట్టారు. సెమీఫైనల్సులో ఓడిపోయిన రెండు జట్లలో గెలిచినవారికి శ్రీ చింతల పినిశెట్టిగారు ఒక గోల్డు కప్పు బహుకరించారు. అది కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ ఫుట్‌బాల్ క్లబ్బుకు యీయబడింది. సదరన్ రైల్వే టీముకు చెందిన తిరువాళం, బెంగుళూరు బ్లూసుకు చెందిన బాలసుబ్రహ్మణ్యం, విశాఖపట్నం స్పోర్ట్సుమన్ క్లబ్బుకు చెందిన రమణారావు, గూడూరు రైల్వేసుకు చెందిన లెఫ్టినెంట్ పండిట్ గార్లకు స్పెషల్ కప్పులు బహుకరించారు. ఎన్నో మంచి ఆటలు యిచ్చిన బృందాలు నెప్పుణ్యంతో ఆట నడిపించిన రిఫరీ పి. టి. కన్నియప్పన్ గారికి టోర్నమెంటు కమిటీవారు ఒక గడియారం బహుమానం యిచ్చారు. విశాఖపట్నం స్పోర్ట్సుమన్ క్లబ్ తరఫున కొండలరావు, జోగారావు, మురళీ, అప్పారావు, శంకరరావు, వరహాలు, సత్యం, జార్జి, అప్పలమూర్తి, రమణారావు, నూర్జహాన్ గారలు ఆడారు. బ్లూస్ తరఫున నారి, పుట్టా తిమ్మయ్య, రాజశేఖర్, బాలసుబ్రహ్మణ్యం, చిట్టిబాబు, బాలకృష్ణ, స్వామి, గంగప్ప, రాపు రామకృష్ణప్ప, ఎ. రాజశేఖర్ గార్లు ఆడారు. పి. టి. కన్నియప్పన్ గారు రిఫరీగా పని చేశారు. లైన్సుమెన్‌గా కుమార్, సత్యంగార్లు పనిచేశారు. (మ. వి.)

ఇండో - పాక్ సరిహద్దుల వ్యాపారం

ఢాకా, ఫిబ్రవరి 8 — తూర్పు పాకిస్తాన్‌కు, సరిహద్దులలోవున్న పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపురాలకు మధ్య వర్తక వాణిజ్యాలు జరగడానికి తగిన ఏర్పాట్లు చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సరిహద్దుల వ్యాపారం తగ్గడాన్ని గురించి పరిశీలించడానికి స్పెషల్ ఆఫీసరు నియామకం జరగగలదట.

దేశం ఆర్థిక అభివృద్ధికి కొత్త పన్నుల విధింపు

పంచవర్ష ప్రణాళిక నిర్వహణపై అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థవారి సూచనలు

"ఆంధ్రపత్రిక" కార్యాలయంనుంచి న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 —

రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పన్నులు విధించాలని, అభివృద్ధి ప్రణాళికలకు కాక ఇతరత్రా జరుగుతున్న ఖర్చులను తగ్గించుకోవాలని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థవారు గత ఏడాది ఇండియాకు పంపిన ప్రతినిధివర్గం ఇండియా ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో సూచించింది.

పంచవర్ష ప్రణాళికను కావలసిన సొమ్ము లభ్యం కావడాన్ని గురించి విమర్శిస్తూ వ్యక్తుల, కంపెనీలకూడా ఆదాయాన్ని ఎక్కువ చేసుకొని లాభాలు వృద్ధి చేసుకోగలిగే విధానాలను జాగ్రత్తగా ఆలోచించాలని వివరించారు.

సాంఘిక భద్రతకు, బీమా సదుపాయాలు పరిగెరా విస్తారంగా అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వ వ్యాపార సంస్థల ద్వారా చేస్తున్న సదుపాయాలకు ఎక్కువ రిజర్వుల మొత్తాలు కూడా పేర్కొన్నారు. 10 మందికి మించి పనిచేసే వర్తక వాణిజ్య సంస్థలలో సాంఘిక భద్రతను నిర్బంధం గావిస్తూ చెయ్యవలెనన్నారు.

వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న వారికి పూర్తికాలం పని దొరకడానికి గాను గ్రామీణ ప్రాంతాలలో చిన్న తరహా, మధ్యరకం పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచించారు కూడా.

ఈ రిపోర్టును ఇండియా ప్రభుత్వం వారి నివేదికలో "మన ఆర్థిక విధానాలు పంచవర్ష ప్రణాళిక ద్వారా సాధించిన అభివృద్ధిని గురించి స్వతంత్ర సంస్థ ద్వారా వచ్చిన ఈ నివేదికను" స్వాగతం చెప్పారు. అయితే, ఈ నివేదికలోని అభిప్రాయాలను ఇండియా ప్రభుత్వం కట్టుబడివుండదని స్పష్టం చేశారు. అయితే పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడిన ఆర్థిక, సాంఘిక లక్ష్యాలను సాధించడానికి తగు విధానాలను నిర్ణయించడంలో గల అభిప్రాయాలనుకూడా ఆలోచనలోకి తీసుకొంటామని సూచించారు కూడా.

అంతర్జాతీయ ద్రవ్యనిధి తరఫున వచ్చిన ప్రతినిధివర్గంలో పరిశోధనశాఖ డైరెక్టర్ మిస్టర్ బెర్న్‌స్టీన్, మిస్టర్ రిచర్డ్ గూడ్, మిస్టర్ మాకస్ ఫీడ్‌బర్గ్, సాంకేతిక సలహాదారు ఐ. జి. పటేల్ వున్నారు. 1953 మార్చిలో వీరు ఇండియాకు వచ్చి ఆనెలనుండి అధికారులు, అంధికారులు ఆర్థిక నిపుణులతో సంప్రదింపులు జరిపారు. వీరి నివేదిక ఈ రోజునే ఇక్కడ ఢిల్లీలోను అక్కడ వాషింగ్టన్‌లోను కూడా ప్రకటించారు.

పంచవర్ష ప్రణాళిక అమలుజరుపడానికి అవసరమైన అంతర్గతవనరులను గురించి వీరు జరిపిన పరిశీలనలో కింది అభిప్రాయాలను పేర్కొన్నారు —

దేశంలో తలసరి ఆదాయం తక్కువగా వున్నందున, దానిలో రాగల అభివృద్ధికూడా స్వల్పంగా వున్నందున పంచవర్ష ప్రణాళికకు అవసరమైన సొమ్ము సులభంగా సేకరించడం సాధ్యపడకపోవచ్చు ప్రజల ఆదాయంలో నూటికి పది పైబడి మిగిలినంత మదుపు చేయగల అభివృద్ధి కిందటి ఏడు సంవత్సరాలుగా కానరావడంలేదు. ఆ సౌకర్యం కలిగించే పరిస్థితులు కల్పించాలి. అందువల్లనే లభ్యంకాదు. కాని వ్యవస్థాపితంగా ఆదాయం చెల్లించే పన్నులు ఆదాయానికి మించి వ్యయం అయ్యేటట్టు చేయడం అవసరం. ఈ లక్ష్యం నెరవేరుతుంది కనుక అందుకు తగిన విధానాలను రూపొందించుకోవాలి. దీనితో పాటు స్మాల్ సేవింగ్స్, ఉద్యమాన్ని పెంపొందించడానికిగాను ఇంకా హెచ్చుగా గ్రామాలలోని పోస్టాఫీసులలో తగిన సదుపాయాలు చేయాలి. స్వల్ప మొత్తాలలో ఆదా చేసుకొనడానికి ఇంకా సదుపాయాలు హెచ్చు ప్రచారం చేయాలి.

కొత్త పన్నులు

అవసరంగా సొమ్ము సేకరించడంలో రాష్ట్రాలు చేస్తున్న కృషి చాలా నిరుత్సాహాన్ని కలిగిస్తున్నది. కొత్త పన్నులను ఇప్పటికైనా విధించి, అవసరమైన ఖర్చులను తగ్గించుకొనకపోతే, అసలు వీటి కోటా సొమ్మును సేకరించలేకపోవచ్చునన్న అనుమానం కలుగుతున్నది.

కొత్త పన్నులు విధించే సందర్భంలో 1, గత 10 లేక 15 సంవత్సరాలుగా పెరుగుతున్న ధరలు, రివెన్యూ అవసరాలతో సమానంగా పెరగని పన్నులు (2 పంచవర్ష ప్రణాళికకింద అవసరంగా చేకూరిన ఆదాయంలో వాటాగా రావలసిన పన్నులు చాలలేదు 3) అవసరమైన వాడకాలను అరికట్టేందుకు ఉద్దేశించిన పన్నులను పెంచడాన్ని గురించి యోచించాలని సూచించారు. విలువగా ఖర్చులు ప్రణాళికలు అమలు జరిగిన ప్రాంతాలలో అభివృద్ధి పన్నులు విధింపు నీటిపారుదలశాఖ సంస్థలు నిర్మాణాలు ప్రధానమైనవని పేర్కొన్నారు.

ప్రభుత్వం న్యాయంగా ప్రణాళికలు నిర్వహించవలసిన ఇండియావంటి వ్యవసాయక దేశానికి చాలా అవసరం. ప్రాథమిక అవసరాలను ఈ విధంగా తీర్చడం పారిశ్రామిక వ్యవసాయక రంగాలలో పెట్టుబడి పెట్టుబడుల ప్రధాన పాత్ర వహించగలవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

పారిశ్రామిక రంగంలో, విదేశాల్ని సమీపాలను, వాటాశ్రాంత ధ్యాలను పంచవర్ష ప్రణాళికలో తగిన ప్రాతినిధ్యాన్ని ఇవ్వడం జరిగిందని వివరించారు.

ఇండియావంటి పెద్దదేశంలో వాతావరణపరిస్థితులు దశాబ్దాల కాలంగా వుండగలవు కనుక అనుకోకుండా వచ్చే సంభవాలు దృష్ట్యా నిల్వచేయవలసిన పంటలకు అనుకూలమైన కాలం కలవు కనుక పంచవర్ష ప్రణాళిక గడువులో ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితి మెరుగుపర్చవలసిన నిల్వల్ని హెచ్చుగా చేర్చుకోవాలని అన్నారు. విదేశాలనుంచి ధాన్యాల దిగుమతులను తగ్గించుకొని ఆ విదేశమారకాన్ని ఇతరత్రా వాడుకోవడంతోపాటు ఆర్థిక పరిస్థితులలో విదేశ గోధుమల నుంచికూడా తగు ఏర్పాట్లు చేసుకుంటూ వుండాలన్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలలో తగిన ఒడంబడికలు జరగాలని సూచించారు.

విదేశ ఆర్థిక సహాయం

విదేశ ఆర్థికసహాయం ఇండియాకు హెచ్చుగా అవసరమని అది ప్రణాళిక పద్ధతిలో వస్తే హెచ్చు సహాయం జరుగుతుందని అన్నారు. అయితే, ఈ అప్పులు తీర్చడానికి చాలా కాలం పడుతుందని దాని తీర్పు దేశంలో వాడకాలు ఆటే పెరిగే అవకాశాలు లేవన్నారు.

యుద్ధానంతరం దేశంలో పరిమాణంగా సాగుతున్న ఇన్‌ఫ్లేషన్ అనేదాని ప్రభావాలు తెలియగా ఇక్కడి ఆర్థికవ్యవస్థను మూలంగా చేయగల ఖర్చు పరిమితంగా వుండాలని అనుకున్నారు. ఇది కొన్ని సందర్భాలలో ఆహారసంబంధమైన వాటికి దేశంలోనుంచి ఎగుమతి పెంచడం ద్వారా భవిష్యత్తులో రావలసిన ఆర్థిక పరిణామాలు తీర్పు వస్తున్నాయి దేశ ఆర్థికవ్యవస్థను నిర్ణయంచేయగల ఇన్‌ఫ్లేషన్ ప్రమాదం లేకుండా నే హెచ్చు మొత్తాన్ని పెంచగా పెంచవచ్చునన్నారు. అయితే, దేశంలో సంపాదన పెరగకుండా పెట్టుబడి మొత్తాలు ఇన్‌ఫ్లేషన్ పద్ధతులలో పెంచడంవల్ల ఈ సమస్య దెబ్బతినవచ్చు కనుక జాగ్రత్త చాలా అవసరమన్నారు. అయితే, కొంతవరకు నాణెము బడ్జెటులలో వ్యవహరించడం అవసరం కాగాలదని, అది ఆహార పరిస్థితులు అవసరంగా కాగల మొత్తం అనుకున్నాము. ధరలకు ఆధారాలని భారవృద్ధిని అరికడుతూ వుండగలదని చెప్పారు.

దేశంలో ఇంకొంతవరకు ఉపయోగించని నిల్వలు, పరిశీలించి తెలుసుకోగలిగే మార్గాలను సూచించారు. ఇవి కొన్ని పంచవర్ష ప్రణాళిక వల్ల ఆర్థికాభివృద్ధికి అవసరమైన పునాదులను ఏర్పాటుచేయవలసిన అవసరం చెప్పారు కూడా.

పోలీసు పేరుతో వ్యాపారికి టోపీ

కలకత్తా, ఫిబ్రవరి 7 — కలకత్తా పోలీసు ప్రధాన కార్యాలయం నెలకొనివున్న లాల్‌బజార్‌లోనే నిన్న ఒక మోసం జరిగింది.

ఒక మోసగాడు తను పోలీసునని చెప్పుకుంటూ, డిప్యూటీ కమిషనర్ కొన్ని సామానులు కొనదలచారని, వెచ్చించి ఏమేమి నమూనాలు కొన్నింటిని ఆఫీసుకు పంపమన్నారని ఒక లాలంవల వ్యాపారికి తెలిపాడు.

వర్తకుడు తన గుమస్తా వెంట వెండి సామాను పంపాడు. మోసగాడు గుమస్తా నుంచి ఆ సామాను తీసుకుని, "డిప్యూటీ కమిషనర్ ను చూపించి వస్తాను. ఇక్కడే వుండు" అని గుమస్తాను పోలీసు కార్యాలయ గేటు వాకిట్లో వుండమని లోపలికి వెళ్ళాడు. కాని, తిరిగి రాలేదు.

నిరుద్యోగ నిర్మూలనకు పారిశ్రామికాభివృద్ధి

డాక్టర్ రాధాకృష్ణ ఉపన్యాసం

ఖుర్జా, ఫిబ్రవరి 6 — దేశంలో భారీ పరిశ్రమలు, కుటీరపరిశ్రమలు అభివృద్ధి పొందినప్పుడే నిరుద్యోగ సమస్య పూర్తిగా పరిష్కారం కాగలదని, పరిశ్రమలు అభివృద్ధి పొందడానికి సాంకేతిక, శాస్త్రీయ విద్యలో శిక్షణ అవసరమని ఇక్కడ ఒక కాలేజీ స్నాతకోత్సవ సందర్భంలో మాట్లాడుతూ ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణ పేర్కొన్నారు.

ప్రస్తుతం మన విద్యా విధానం కేవలం గుమాస్తాలను తయారుచేసేదిగా వున్నదని, దాన్ని మార్చాలని, నవనవ జాతిని నిర్మించడానికి అవసరమైన విజ్ఞానాత్మక విద్యను నేర్పుతూ విద్యార్థులను బోధించాలని ఆయన ఉద్బోధించారు. కాగా నిరుద్యోగానికి అనుకూలంగా మన కార్యక్రమాలను రూపొందించుకోవాలన్నారు.

దేశ రక్షణ పరిశ్రమల సత్వరాభివృద్ధి సాధన

ప్రజలవద్దనుంచి ఋణసేకరణకు ఇండియా ప్రభుత్వం పూనుకోవచ్చునట

"ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయంనుంచి న్యూఢిల్లీ ఫిబ్రవరి 7 —

దేశరక్షణకు సంబంధించిన పరిశ్రమలను శీఘ్రంగా అభివృద్ధిచేసే నిమిత్తం ప్రజలవద్దనుంచి అప్పు తీసుకోవాలనే ప్రతిపాదనలను గురించి అత్యున్నతస్థాయిని అధికారులు పరిశీలిస్తున్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఇండియా సాయుధ బలాలను మరింత పటిష్టం సమర్థం చేయడానికి, దేశరక్షణావసరాలలో స్వయం సమృద్ధిని సాధించాలని? స్వయంసహాయంపైనే ఆధారపడాలని ప్రభుత్వం ఉపలక్షిస్తున్నదట.

పాక్, అమెరికాల సైనిక సంధివల్ల కలుగగల పరిణామాలను గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఇండియా ప్రభుత్వంకూడా పూర్తిగా చర్చించిందని కలిగిన కాంగ్రెసు చేసిన తీర్మానాలను ప్రభుత్వం సమీక్షించిందని తెలియవచ్చింది.

అత్యున్నతస్థాయిని చెయ్యబడ్డ నిర్ణయాలు త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలిస్తున్నవని, న్యూఢిల్లీలో జరుగుతున్న చర్చలను గురించి ప్రధాని నెహ్రూ ఎప్పటికప్పుడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తెలియజేస్తూనే వున్నారని విదితమవుతున్నది.

ఇండియా ప్రభుత్వం ఎక్కడ తీసికోవున్నదో "యిప్పుడే జోస్యం చెప్పడం సాధ్యంకాదు. తుది నిర్ణయం లేని యింతవరకు జాగరూకపోవడమే దీనికి కారణం. ఫిబ్రవరి 27వ తేదీన జరిగే బడ్జెటు ప్రసంగంలో ఇందుకు సంబంధించిన ప్రభుత్వ విధానాలను గురించి, ప్రణాళికలను గురించి ఏమైనా సూచన వుంటుందేమో చూడవలసివున్నది.

ఏమైనా, ప్రధాని నెహ్రూ విధానాన్ని ప్రతిపక్షాలు బలపరచగలవని ఆశించబడుతున్నది. అయితే, దేశాన్ని పటిష్టం చెయ్యడానికి ప్రభుత్వం తలపెట్టే చర్యలు—ఆర్థికమైనవి, యుద్ధపరమైనవి, అని బలపరచగలవో, లేవోననే విషయాన్ని రాజకీయ వర్గాలు, అధికార వర్గాలు యింకా చర్చిస్తున్నవి.

దేశ రక్షణకు అప్పు

పాకిస్తాన్‌కు, అమెరికాకు మధ్య సైనిక సహాయ సంధి జరుగనున్నందున ఇండియా ప్రభుత్వం, ఇండియా ప్రజలు మొత్తంమీద దేశ రక్షణావసరాల విషయంలో జాగ్రత్త వహించాలని తెలియజేయబడినది. పండిట్ నెహ్రూ తన దేశీకపటమైన పాక్-అమెరికాల సైనిక ఒడంబడికపట్ల ఆయన అవలంబిస్తున్న వైఖరిని మొత్తం దేశమంతా బలపరచడాన్ని బట్టి ఏదో విధంగా ఋణమివ్వడం ద్వారా నేమి, యితర విధానాల ద్వారానేమి సాయుధ బలాలను పటిష్టం చెయ్యడానికి ప్రజలందరు ఐక్యంగా, ఉత్సాహ పూర్వకంగా సన్నద్ధమౌతారని ఈ ప్రముఖులైన అధికారులు, అధికారులు భావిస్తున్నారు.

పాక్, అమెరికాల సైనిక సంధి విషయంలో ఇండియా ప్రజలలోను ఇండియాలోని వివిధ రాజకీయ పక్షాల మధ్యను

(మిగతా 4వ కాలంలో)

ఆసెసర్లతో కేసుల విచారణ

పద్ధతిని రద్దుచేయడానికి ఢిల్లీ యోచన

పూనా, ఫిబ్రవరి 6 — అసెసర్ల సహాయంతో కేసులను రద్దు చేయడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పూనా, కేంద్ర డిప్యూటీమంత్రి శ్రీ బి. ఎస్. దత్తార్ నేషనల్ బార్ అసోసియేషన్‌లో ఉపన్యసిస్తూ చెప్పారు.

స్థానిక పరిస్థితులను, భాషను తెలియని కారణాలవల్ల ఆసెసర్ల పద్ధతిని బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టారని అంటూ ఇప్పుడు జడ్జీలు, మేజిస్ట్రేటుగా దేశీయులు నియమింపబడుతున్నందున, భాషాసంబంధించిన చిక్కులు లేకుండా పోయినవన్నారు.

పాతే బాల సహాయంతో కేసుల విచారణ పద్ధతిని వుంచాలనే కేంద్రం అభిప్రాయపడుతున్నప్పటికీ, తుది నిర్ణయాన్ని ఆయా రాష్ట్రాలకు వదలివేస్తున్నదన్నారు.

పోలీసులకు ఇచ్చిన వాఙ్మూలం, లేదా నేరం చేసినట్లు అంగీకరిస్తున్న పత్రాన్ని సాక్ష్యంగా కోర్టులలో దాఖలుచేసే కానే ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా జరుగుతున్నదని, అయితే ఈ విషయం తొందరపడి తీసుకోవటం నని అన్నారు కూడా.

(7వ కాలం తరువాయి)

సంపూర్ణమైన సౌభాగ్యం కుదిరినట్లు గ్రహించవలెనని దీనినిబట్టి, ప్రజలు గుడుకు భావనలను నిర్వహించవలసి వుంటుందని ప్రభుత్వం హెచ్చరించాలని భావించబడుతున్నది.

పాక్, అమెరికాల సంధిపట్ల నిరసనగా ఆక్షేపణలు దేశాలు మధ్య పొందేదేశాలు ఎన్ని ప్రకటనలు చేసినా, వాటివల్ల ప్రయోజనం లేదని మీరూ వుంచదనే నిశ్చయించుకుంటున్నది. సెంట్రల్ అసెంబ్లీ భూభాగాలనే ఆశ్రయం పాకిస్తాన్‌లో భాగంగా వున్నది అని అమెరికాతో ప్రస్తుతం ఉపయోగపడుతున్నది. తులనాత్మకంగా మొదట్లో స్వల్పంగా వున్నది.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 8—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
నవరం చిల్లరధర	57	2	0
పాల్ల బంగారం	86	12	0
మూసా బంగారం	84	4	0
వెండి వందతులాలు	164	8	0
వెండి తులం 1.1	1	11	0

వేరుసెనగ గింజలు

531 తూములు	157	160.0.0
కేమవిరుపనూనె బజారు ధర —		
3% ఎస్.ఎస్.ఎ. రకం		315.0.0

కొబ్బరిమానే కాలంలో 37½ బాంక్

రాజా బేంక్	33.12.9
ఆరోస్ బేంక్	34.0.9
ఎవరెస్టు బేంక్	34.0.9

అనువం 500 కొనుగోలు	260.0.0
సెలమ్ లోటస్, స్వాన్ బేంక్ 37½	
పొనుల ధర్మ్యాల్లో సహ	21.0.9
పంచదార 2 ఆంథర్	
బ్రిటిష్ కోప్లర్ సుగర్	33.3.9
జ్యూనిట్ సుగర్	
223 పౌండ్ల బస్తా	82.0.9 82.4.9

బొంబాయి మార్కెట్

బొంబాయి ఫిబ్రవరి 8—

అమ్మకం పన్ను		రు. అ. పై.
పాల్ల బంగారం రకం	....	85.10.0
వెండి 100 తులం	....	161.0.0
నవరసు	....	56. 8.0

1954 ఫిబ్రవరి 9 మంగళవారం

విజయ నామ సంవత్సర మాఘ శుద్ధ షష్ఠి

షష్ఠి పగలు 9 గం 23 ని॥ లవరకు

అశ్విని పగలు 5.1 గంటలవరకు

వర్జ్యం తెల్ల 1.18 నుండి 2.47 వరకు, రాత్రి 1.57 నుండి 3.35 గంటలకు

OVER Rs.80,000 MUST BE WON

FIRST PRIZE Rs.60.000 FREE ENTRIES! RUNNERS-UP Rs. 20,000 EXTRA PRIZES FOR ALL ENTRANTS WITH UNDER FIVE ERRORS

SQUAREWORD D-23

CLUES ACROSS

3 Constant reprimands often make naughty child B—TTER (E or I)
4 It's usually because they are confident of success that people who seldom BE— do so (G or T)
5 Often the more experience a man has had the more able he is to —ARN a lot (E or Y)
7 Self-made man seldom likes to be reminded of time when he was L—D (A or E)
11 Knowing that his losing game will —ADDEN our opponent often makes us much less keen to win (M or S)
12 His being given notice by employer is often apt to make servant IN—OLENT (D or S)
14 Gentle rebuke seldom has much effect on child who is PE—T (R or S)
15 It sometimes pleases play-wright when rival's play DRA—S (G or W)
16 She's usually a conceited woman who seldom —EARS criticism of herself (B or F)

CLOSING DATE
(Subject to Rules and Conditions)
6 p.m. Thursday, March 4.
for Posted Entries.
which must be posted to
SQUAREWORD D-23,
EXPRESS ESTATES, MADRAS-2.

EASIER
This new type of entry form has been specially designed to make it still easier for you to enter — and to win!
Your first entry must be on the entry square itself, but your second and subsequent entries must be made in the columns provided, the MISSING LETTERS of your selections being inserted in the vertical columns opposite the appropriate clue numbers.

FREE ENTRIES
For your first SIX entries you are allowed TWO FREE entries, for your next THREE entries you are allowed ONE more FREE entry; and for EACH additional lot of THREE entries you send you are allowed TWO FREE entries. Thus, you can now send EIGHT entries for only Rs. 5/- TWELVE for Rs. 7/8/-, SEVENTEEN for Rs. 10/- and FIVE MORE entries for every additional Rs. 2/8/-

CLUES DOWN

1 How useful is the ability quietly to PRE—ENT an argument! (S or V)
2 Efficient workers are more likely than others to resent it when bosses TI—E them (M or R)
3 Often very hard to correct (BLUNDER or BOUNDER)
4 It's often those who lack BRA—N who belittle it (I or W)
6 Rival's success often makes —EALOUS man more so (J or Z)
8 Pity the rake who presses his suit when modern miss DETE—TS what he is! (C or S)
9 It's usually easy to —ETTLE opponent who knows little about the ruses of the game (N or S)
10 The more popular one is the harder it is sometimes to avoid getting —IXED up with engagements (F or M)
13 Heavy responsibilities often make man —OUR (D or S)

CUT HERE .... ENTRY FORM FOR SQUAREWORD D-23 .... CUT HERE

This Entry Form must be submitted complete and in the name of only one person. Unused entry columns must be cancelled in ink. Pencil entries are not allowed. Every two Re. 1/- entries entered by you entitle you to one Half Fee entry. If you enter only one Re 1/- entry you are not entitled to a Half-Fee entry. Free Entries are allowed as follows:
For your first six entries . . . TWO FREE entries
For your next three entries . . ONE FREE entry,
And for EACH additional lot of three entries . . . TWO FREE entries



Re. 1/- ENTRY No. 1.

ENTRY Nos →	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
FEE PER ENTRY →	1/-	/8/-	1/-	1/-	/8/-	FREE	FREE	1/-	1/-	/8/	FREE	1/-	1/-	/8/	FREE	FREE
INSERT THE MISSING LETTERS OF YOUR SELECTIONS AGAINST THE CLUE NUMBERS — CLUES ACROSS 3																
4																
5																
7																
11																
12																
14																
15																
16																
LEAVE THIS BLANK — CLUES DOWN 1																
2																
3																
4																
6																
(a) 8																
(b) 9																
(c) 10																
(d) 13																

D-23

I ENCLOSE HEREWITH
Money Order Receipts / Squareword Receipts / Postal Orders } Nos.
VALUE Rs .... As ......

D-23 In entering this Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Editor's decision as final and legally binding

SURNAME in ink and Block Letters Mr / Mrs / Miss } .... INITIALS........

ADDRESS .. ..

CUT ALONG THE DOTTED LINE

'పశుసంపద పెంపు గామస్థుల ముఖ్య కర్తవ్యం'

పశుగణాభివృద్ధిశాఖ డైరెక్టర్ ప్రబోధం

నిడుబ్రోలు, జనవరి 30—ఆంధ్ర పశుగణాభివృద్ధిశాఖ డైరక్టరు మేజరు టి మురారిగారు నిన్న సాయంకాలం ఇక్కడికి 4 మైళ్ళ దూరంలో వున్న మునిపల్లె గ్రామంలో నూతన పశు చికిత్సాలయానికి ప్రారంభోత్సవం చేశారు ప్రత్యేకించబడిన భవనంలో చికిత్సాలయం ప్రారంభించబడింది. డైరక్టరు గ్రామంలోకి రాగానే మునిపల్లె పంచాయతీ అధ్యక్షులు శ్రీ నాగళ్ళ బసవ నాగేంద్రప్రసాద్ గారు స్వాగతం చెప్పి పుష్పమాల వేశారు. బ్యాండు వాయిద్యాలతో డైరక్టరు చికిత్సాలయ భవనం వద్దకు తీసుకు రాబడినారు

సభకు గుంటూరు జిల్లా భారతసేవక సంఘ కార్యకర్త డాక్టరు పధుమారు వీరయ్యచౌదరిగారు అధ్యక్షత వహించారు.

మునిపల్లె పంచాయతీ తరఫున డైరక్టరుకు సన్మానపత్రం సమర్పించబడింది. శ్రీ పి బి పున్నయ్య చౌదరిగారు సన్మానపత్రం చదివి సమర్పించారు

డైరక్టరు అంగంలో చెప్పిన సమాచారాన్ని నిడుబ్రోలు పిటన్నరీ డాక్టరు శ్రీ పి. పాండురంగారావుగారు తెలుగులోకి అనువదించి చెప్పారు.

డైరక్టరు యిలా చెప్పారు:—

"మనదేశం పశుసమృద్ధికి ఆటపట్టు. ముఖ్యంగా పేరెన్నికగన్న ఒంగోలు జాతి ఉత్తమ పశువులు మనకున్నవి ఎక్కువ ఉష్ణోగ్రతగలిగిన దక్షిణ అమెరికాలోని మధ్యప్రాంతాలలోని దోమలకు, ఈగలకు తాళగలిగి బ్రతికిన జాతి ఒక్కటే ఒంగోలుజాతే అందుకనే దక్షిణ అమెరికాలో ఒక్కొక్క పశువు 50 వేల రూపాయలనుండి ఒకలక్ష రూపాయలవరకు ఖరీదు వున్నది. ఇట్టి జాతిని మనం కాపాడుకోలేకుండా వున్నాము. నానాటికీ మనజాతి పశువుల సంపద క్షీణిస్తున్నది. అమెరికాలో నేడు ఒంగోలు జాతి పశువులు వున్నవి. పశుసంపద క్షీణతకు కారణం..మనం వాటి పోషణలో తగుజాగ్రత్త వహించక పోవడమే; పుష్టికరమైన ఆహారాన్ని మనం వాటికి యివ్వలేక పోతున్నాము మనం పండించే ఆహార పదార్థాలలో బలం క్షీణించిపోతున్నది. ఎక్కువగా వాణిజ్యపంటలు పండిస్తున్నాము. ఇది పొరపాటు. "మంచి ఆహారము శక్తికి అవి మనజాలవు పాలు యివ్వలేవు; జాతి పెంపొందదు; రెండు పనులు..ఆటు పశు సంపద వృద్ధి కావడం, ఇటు పాడి సంపద వృద్ధి కావడం..దృష్టిలో పెట్టుకొని కుటీర పరిశ్రమగా పెంపు చేయాలని కోరుతున్నాను ముఖ్యంగా పశు చికిత్సాలయాలను గ్రామ గ్రామాలలోను వృద్ధిచేసి, పశువైద్య చికిత్సను పెంపు చేయాలని ప్రభుత్వం పూనుకొన్నది తద్వారా మన పశు సంపద దేశంలో వృద్ధి అవుతుంది. ఈ అవకాశాలను మీరు చక్కగా వినియోగించుకోవలసినదిగా కోరుతున్నాను" అన్యోన్యత, సహకారం, కృషివల్ల-అభివృద్ధి లభ్యపడుతుంది. మీరు వాటితో సహకరించ ప్రార్థిస్తున్నాను పశుసంపద గ్రామ సౌభాగ్యంలో ఒక భాగమే. పాడి, పంట వృద్ధిచేయుటని కోరుతున్నాను కోడెదూడను పెట్టలేదని ఆవులను అమ్ముతున్నారు అది పొరపాటు పుష్టికరమైన ఆహారాన్ని ఇస్తూ పశువులను చక్కగా మేపాలి కృత్రిమ పిండోత్పత్తి విధానం కే.వి.లేజీలో ఒక భాగము ఈ పిండోత్పత్తి విధానంవల్ల పశుసంపదను వృద్ధిచేయవచ్చు ఇలాంటి చికిత్సాలయాలు ఎన్నో కావాలి ప్రభుత్వం ఆర్థిక స్తోమతను బట్టి అన్ని సౌకర్యాలు కలుగజేస్తుంది"

కే.విలేజస్ ఫిష్ స్పెకర్ బి. బెంజమిన్ గారు కృత్రిమ పిండోత్పత్తి విధానంవల్ల కలిగే లాభాలను తెలియజేశారు

నిడుబ్రోలు హాస్పిటల్ కు మేలుజాతి ఆంబోతును బహూకరించిన శ్రీ కొప్పుల పూడి రంగారావుగారికి డైరక్టరుగారు ప్రభుత్వం తరఫున కృతజ్ఞతాపూర్వకంగా బంగారు పతకాన్ని బహూకరించారు.

అధ్యక్షుడు డాక్టర్ వీరయ్యచౌదరి గారు మాట్లాడుతూ, భారతసేవక సంఘం దేశాలను వివరిస్తూ పశుచికిత్సాలయాలు, ప్రసూతి కేంద్రాలు, గ్రామంలో కావలసిన సౌకర్యాలు ప్రతి గ్రామంలో సమష్టిగా చేసుకుంటూ, ప్రభుత్వ పంచవర్ష ప్రణాళికవల్ల పొందదగిన సహాయాన్ని ఈ సేవక సంఘం ద్వారా పొందవచ్చునని, గ్రామాలలో కమ్యూనిటీ ప్రాజెక్టుల ప్రణాళిక క్రింద అన్ని సౌకర్యాలు పొందడానికి ప్రజలు పూనుకోవాలని పలుకుతూ, మునిపల్లె పశుచికిత్సాలయం పై ప్రణాళిక ప్రకారం శాశ్వత చికిత్సాలయంగా తయారుచేసుకోవాలని కోరారు.

ఫిరంగిపురం పయనీరు సర్కిల్ శ్రీ ఎ వీరయ్యగారు, పి వి పున్నయ్యచౌదరి గారు జిల్లాపరిషత్తు ఆసనము శ్రీ ఆ పి శ్రీహరి నాయుడుగారు పశు పోషణలో తీసుకోవలసిన శ్రద్ధ, చికిత్సాలయాల ఆవశ్యకతలను గురించి పలు మాట్లాడారు శ్రీ పట్టిమాటి వెంకటసుబ్బయ్య గారు భారతసేవకసమాజ ఆశయాలను గురించి చెప్పారు

శ్రీ ఎక్ బి ఎక్. ప్రసాద్ గారు తర్వాత పున్నయ్యచౌదరిగారు అభివందనములు తెలియజేశారు.

"విశాలాంధ్ర నిర్మాణం వెంటనే జరగాలి"

వరంగల్ తాలూకా ఆంధ్రమహాసభ తీర్మానం

వరంగల్, జనవరి 27—వరంగల్ తాలూకా ఆంధ్రమహాసభ సమ్మేళనం రామాపురంలో 23,24 తేదీలలో జరిగింది ఈ సమ్మేళనంలో అన్నివర్గాల ప్రజలు అతి ఉత్సాహంతో పాల్గొని సమ్మేళనము విజయవంతం చేశారు రెండు రోజులపాటు జరిగిన ప్రతినిధుల సమావేశాలు జాతీయ ఐక్యతను ప్రతిబింబించాయి విశాలాంధ్ర స్థాపన జాతి పురోభివృద్ధికి అనేక సమస్యలపై తీర్మానాలు కూడా అంగీకరించబడినవి తీర్మానించబడ్డాయి ప్రధానంగా తెలంగాణా ఆంధ్ర మహాసభ కార్యవర్గ సభ్యులు అనుభవజ్ఞులైన శ్రీ ప్రభాకరరావు శ్రీ భూపతిరెడ్డి, ఆంధ్ర ఉద్యమాభివృద్ధికి ఎంతయో కృషిచేసి అకాలమరణానికి గురైన కీర్తిశేషులు శ్రీయుతులు పొల్కంపల్లి వెంకట్రామారావు, చెన్నమనేని వెంకట్రావు, దత్తాత్రేయశర్మ, నాగుల పల్లి కోదండరామారావు, జమలాపురం కేశవరావు సూరవరం ప్రతాపరెడ్డి, సింగ్యాల రామయ్యరావుగార్లకు తెలంగాంధ్ర మహాసభ ఉద్యమంలో అంకితభావముతో సేవచేస్తూ అనువుల్పించిన అమరవీరులైన శ్రీయుతులు కేతవల లక్ష్మీరెడ్డి, ఐసయ్య, రాంచంద్రం, దేవానందం గార్లకు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా సానుభూతిని వెలిబుచ్చుతూ సంతాపం తీర్మానించేశారు

హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్రస్థాపనల రంగాలకే ముఖ్య తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనపరచుకోవడానికి చేసిన తీర్మానాన్ని తీవ్రంగా నిరసిస్తు ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని విశ్వవిద్యాలయంలో తెలుగు, కన్నడము, మరాఠీ, ఉర్దూ భాషలలో బోధనా పద్ధతి ప్రవేశపెట్టాలని కోరుతూ తీర్మానించబడింది.

వరంగల్ లో విద్యార్థులపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ వరంగల్ పట్టణంలో వెంటనే ఫస్టు గ్రేడ్ కాలేజి నిర్మించాలని, సెకండ్ గ్రేడ్ కాలేజీలో మాతృభాషలో బోధనా పద్ధతి ప్రవేశపెట్టాలనే తీర్మానాలు ఆమోదం పొందాయి.

వరంగల్ తాలూకాలోని పరిశ్రమల దుస్థితికి ప్రతిబింబంగా ధనపురంలోని దివాలా తీసిన ఫ్యాక్టరీలను తెరిపించాలనే ప్రభుత్వం వెంటనే చిన్న పరిశ్రమలను రక్షించాలని తీర్మానించింది.

వరంగల్ తాలూకాలో ధర్మసాగరం, మడికొండ, పెండ్యాల, గండి రామారం లాంటి అనేక చిన్న పెద్ద చెరువులను పరిశీలించి వాటికి కావలసిన నీటి వనరులను అవకాశాలున్నచోట అనకట్ట రిజర్వాయర్లను వెంటనే నిర్మించి నీటి కొరతను, ఆహార కొరతను తీర్చాలని తీర్మానించింది.

వరంగల్, నల్లగొండ జిల్లాలలో 10 లక్షల ఎకరాలకు పైన నందికొండ ప్రాజెక్టు వల్ల సాగుకు రాగలిగే ముఖ్యమైన ప్రాజెక్టు నిర్మాణంపట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ఖోస్లాకమిటీసిఫారసును ఆధారం చేసుకొని నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చి, నిర్మాణానికి పూనుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానం చేయబడింది

కొత్వాల్ మొదటి రోజు 23వ తేదీ రాత్రి బహిరంగసభ శ్రీ చింతల రామకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. సభలో శ్రీ సర్వదేవభట్ల రామనాధంగారు, శ్రీ టి లక్ష్మీనరసింహారావుగారు నేటి విశాలాంధ్ర ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే విధానాన్ని తీవ్రంగా ఖండించారు. తదనంతరం శ్రీ అల్లూరి సీతారామరాజు బుర్రకథ చెప్పబడింది.

రెండవరోజు 26వ తేదీ రాత్రి బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. శ్రీ కొండోజు విరాచారిగారు అధ్యక్షత వహించారు సభలో శ్రీ యం పెండ్యాల రాఘవరావు, శ్రీ టి జగన్నాథరెడ్డి, శ్రీ పసాల్ గారు తీర్మానాలను ప్రజామోదానికి పెట్టి, ఆమోదం పొందారు. సభానంతరం సభాధ్యక్షులు శ్రీ కొండోజు వీరాచారి గారు ఉపన్యసిస్తూ, ఈనాడు 6, 7 సంవత్సరాల తర్వాత ఆంధ్ర మహాసభ కొత్త మార్పులతో జాతీయ పురోభివృద్ధికి, విశాలాంధ్ర లక్ష్యసాధనకు వర్గ, కుల, ప్రమేయం లేకుండా తిరిగి నిర్మించబడుతున్నందుకు తన హర్షాన్ని వెలిబుచ్చుతూ, పై ఆశయాలకై అన్నిపార్టీలు, వర్గాలు వారు తాత్కాలికంగా కాకుండా జాతీయ ఐక్యనివేశకను నిర్మించి, జాతీయ ఉద్యమాన్ని బలవత్తరం గావించి, నైజాము కద్దుచేసి, హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్రను స్థాపించాలని, ప్రజాశక్తి మంతా ఈ ఉద్యమాలకు అండదండగా నిలిచి పోరాడాలని కోరారు తదనంతరం ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పెండ్యాల రాఘవరావుగారు ప్రజలకు హృదయపూర్వక అభివందనాలు తెలిపారు తరువాత "సంభ్రమం" అనే చిన్న భాగవతం, కొన్ని నృత్యాలు ప్రదర్శింపబడ్డాయి

(4 వ కాలం తరువాయి)

నగరు బహుమతి దానికి ఇవ్వబడింది

ఇది హిందూపుర గ్రామ జీవితాని సంబంధించిన చిత్రం విజయనగరం చిత్రకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్ పైడి రాజు గారు

సోవియట్ రష్యాలో భారత చిత్రకళా ప్రదర్శనం ఏర్పాటు చేయబడినప్పుడు శ్రీ పైడి రాజుగారి చిత్రాలు కూడా ప్రదర్శింపబడ్డాయి సోవియట్ యూనియన్ కొన్నిటిని కొన్నది కూడా.

"మద్యనిషేధాన్ని రద్దు చెయ్యరాదు"

ఆంధ్ర ప్రభుత్వానికి కర్నూలు తాలూకా కాంగ్రెస్ కమిటీ సూచన

కర్నూలు, ఫిబ్రవరి 7—ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేయడానికి ఆంధ్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసినదిగా కర్నూలు తాలూకా కాంగ్రెస్ కార్యవర్గం శ్రీ కె బి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సమావేశమై తీర్మానించింది.

భూమిలేని ప్రతి కుటుంబానికి అయిదేసి యకరాల బంజరు భూమి యివ్వడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని హర్షిస్తూ కార్యవర్గం మరొక తీర్మానం చేసింది

పాకిస్థాన్, అమెరికా సైనిక సహాయం ఒడంబడికను ఈ సమావేశం నిరసించింది

'మద్యనిషేధ చట్టం రద్దుచేయాలి'

కృష్ణా జిల్లా లోక్ పార్టీ కార్యవర్గం హెచ్చరిక

విజయవాడ ఫిబ్రవరి 3—కృష్ణా జిల్లా కృషికార్ లోక్ పార్టీ కార్యవర్గ సమావేశం నిన్న విజయవాడ పార్టీ కార్యాలయంలో శ్రీ పెదర్ల వెంకటసుబ్బయ్య గారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ కొడాలి వెంకటేశ్వర్లు, శ్రీ పి అప్పలాచారి, శ్రీ అన్నే రాజయస్వామి శ్రీ వెంకటకృష్ణారావు, శ్రీ వల్లూరి కేశవరావు శ్రీ పి అచ్యుతుడు, శ్రీ పాలడుగు లక్ష్మయ్య, శ్రీ కానూరి జనార్దనరావు, శ్రీ చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

విజయవాడ, గన్నవరం, నందిగామ, బందరు తాలూకా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కూడా పాల్గొన్నారు.

శ్రీ యం. యన్. రాయ్ మృతికి సంతాపం ప్రకటించి, మద్యపాన నిషేధం పూర్తిగా విఫలమైనట్లు యీ కమిటీ విశ్వసిస్తున్నది కనుక మద్యనిషేధ చట్టాన్ని రద్దు గావించుటకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసినదిగా, మద్యనిషేధ పరిశీలన సంఘానికి విజ్ఞప్తి చేశారు

గౌతు లచ్చన్న గారిని కృష్ణాజిల్లాలో పర్యటనకు ఆహ్వానిస్తూ, ఫిబ్రవరి 15, 16, 17 తేదీలలో శ్రీ లచ్చన్న గారి పర్యటన కార్యక్రమాన్ని నిర్ణయించారు

రాజధాని నిర్ణయంపట్ల ఆంధ్ర ప్రభుత్వం అనుసరించిన ప్రజాస్వామిక వ్యతిరేకమైన పటువంటిన్ని, సంకుచితమైన విధానాన్ని ఈ కమిటీవారు నిశితంగా విమర్శించింది. అట్టి సందర్భంలో రాజీనామా చేసిన సర్దార్ గౌతు లచ్చన్న గారిని కమిటీవారు అభినందించారు

'నూతనవిద్యావిధానం రద్దుచేయాలి'

రేపల్లె తాలూకా టీచర్ల తీర్మానం

రేపల్లె, ఫిబ్రవరి 1—రేపల్లె తాలూకా టీచర్లు, టీచరు మేనేజర్ల మహాసభ నిన్న ఇక్కడ సాయి హిందూ ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీ మొవ్వలి సుబ్రహ్మణ్య శర్మగారి అధ్యక్షతన జరిగింది. అధ్యక్షుని తొలిపలుకుల తర్వాత కార్యదర్శి నివేదికను శ్రీ కొల్లూరి శేషగిరిస్వామి గారు సమర్పించారు

ఉపాధ్యాయులు ఇబ్బందులు, నూతన విద్యావిధానం వల్ల చిక్కులు, టీచర్లు, మేనేజర్లకు వుండవలసిన సంబంధాలు ఐదవ ఉపాధ్యాయ సంఘాలను సమ్మిళితం చెయ్యవలసిన ఆవశ్యకతను గురించి సభాసభ్యులు శ్రీయుతులు కొత్తపల్లి సీతారామయ్య (రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సమితి అధ్యక్షులు), తెంగిరాల హనుమంతరావు శర్మ, మైనేపల్లి శివరామయ్య, రామలింగయ్యగార్లు ప్రసంగించారు నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ మోపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీ మతి జె కమలమ్మ, కార్యదర్శిగా శ్రీ యమ్ పాలు, సహాయ కార్యదర్శిగా శ్రీ కె జీవరత్నంగార్లు, మరికొందరు కార్యవర్గ సభ్యులును ఎన్నుకోబడ్డారు

సెంటల్ ఫేకర్సు పేకర్లు, ప్రియుల్ని అమలు పరచాలని, నూతన విద్యావిధానం రద్దు చేసి, మూల విద్యావిధానం అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు సెకండరీ లలు తర్వాతి నూతన సిలబస్ లను విస్తరించుటకు అనేకమైన ఉపాధ్యాయులు వృత్తిలోనివారంతా వారికి, మరల సిలబస్ లను యివ్వాలని కోరారు

రాజోలు, ఫిబ్రవరి 3—వారహా ఆకు మచ్చ తెగులు రాజోలు తాలూకాలో చాల చోట్ల లద్దె పురుగు పట్టింది కొన్నికొన్ని మర్రి తోటలు ఆకు రాలిపోయి ...

వారహా పంట లేని ప్రదేశాలలో పైరు వేలకు కొంగలు పట్టింది ముఖ్యంగా ఈ యుగం పంట వంటి ... పంటకు ప్రమాదకరం ...

అనంతరం, పై మెట్టగాలి ... వచ్చే రోజుల్లో వర్షం పడితే ... పంటలకు మేలు ... అంచనా వేస్తున్నారు ...

బళ్లారి తాలూకాలోని ఆంధ్రప్రాంతాల సమస్య

మూడు మాసాలలోగా పరిష్కారం కానిచో సత్యాగ్రహోద్యమం ప్రారంభించాలని తాలూకా ఆంధ్రమహాసభలో నిర్ణయం

బళ్ళారి, ఫిబ్రవరి 8—

కనీసం బళ్ళారి తాలూకాలో తెలుగు ప్రజలు అత్యధికంగా నివసించే మూడు ఫిర్కాలనైనా ఆంధ్రరాష్ట్రంలో కలపడానికి అంగీకరించాలని మైసూరు ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న మోకాలో జరిగిన బళ్ళారి తాలూకా ఆంధ్రమహాసభలో తీర్మానించారు.

మూడు మాసాలలోగా మోకా, రూపనగుడి, బళ్ళారి, ఈ మూడు ఫిర్కాలను వదులుకోడానికి మైసూరు ప్రభుత్వం స్వచ్ఛందంగా అంగీకరించాలని, లేనిచో ప్రజలు తమ కోర్కెలను సాధించుకోడానికి పన్నుల నిరాకరణతో సహా ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవాలని మహాసభలో నిర్ణయించారు

బళ్ళారి ఆంధ్రుల రక్షణకు ప్రతికూలము, పక్షపాత భూయిష్టమునైన న్యాయమూర్తి మిశ్రా అవార్డును యూనియన్ ప్రభుత్వం పునఃపరిశీలించ తగు న్యాయం కలుగజేయాలని కూడా మరొక తీర్మానంలో కోరారు.

హార్పనహళ్ళి మెంబరు శ్రీ పైడి లక్ష్మయ్యగారు మహాసభకు అధ్యక్షత వహించారు మద్రాసు ప్రభుత్వ మాజీ విద్యామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు మహాసభను ప్రారంభించారు.

ఉస్మానియా యూనివర్శిటీ

హిందీ యూనివర్శిటీగామార్చాలని 'గుంటూరు విద్యార్థుల అభ్యర్థన

తెనాలి, ఫిబ్రవరి 2—ఉస్మానియా యూనివర్శిటీని హిందీ యూనివర్శిటీగా మార్చాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ 28 ఆదివారం యిక్కడ జరిగిన గుంటూరు జిల్లా డిస్ట్రిక్ట్ విద్యార్థి మహాసభలో తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర ప్రతికాంగ్రెసుకళాశాలసంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎన్ గోపాలకృష్ణమూర్తిగారు మహాసభను ప్రారంభిస్తూ, విద్యార్థులు రాజకీయాలనువదలి విద్యాభ్యాసానికే ప్రాధాన్యమివ్వవలసి విద్యాపరమైన లక్ష్యాలు తమకున్నవని పొందగలరని, అందుకు విద్యావిధానాన్ని నిరసించి ప్రయోజనం లేదని చెప్పారు. విద్యార్థి సంఘాలలో రాజకీయపార్టీల జోక్యం వుండరాదని, ప్రతి రాజకీయపార్టీకి అనుబంధంగా ఒక విద్యార్థిసంఘం వుండాలనుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు శ్రీ బుచ్చిరాజుగారు సభకు అధ్యక్షత వహించారు

మహాసభకు 200 మంది ప్రతినిధులు హాజరైనారు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బేమూరు చింపయ్యగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

భారతి రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డాక్టర్ యన్ రాఘవాచార్యులు, ప్రజాసోషలిస్టు నాయకులు శ్రీ అశోక మెహతా మున్నగు ప్రముఖుల సందేశాలు పంపారు శ్రీయుతులు యన్ వెంకటరావు తెనాలి డెమ్యున్సిపల్, వి కృష్ణారావు, యన్ బైరాగి మున్నగు ప్రముఖులు, పలువురు విద్యార్థులు సభలో ఉపన్యసించారు

స్కూల్ ఫైనల్ తరగతిలో డిటెన్షను రద్దు చేయవలసిందని ఆంధ్ర ప్రభుత్వాన్ని అర్థించినట్లూ, కాలేజీలలో కూడా రద్దు చేయాలని కోరుతూ తీర్మానించారు ప్రాథమిక విద్యావిధానం ఆంధ్రరాష్ట్రంలో అమలు జరుపరాదని, విద్యావిధానం పునర్వ్యవస్థీకరించడానికి విద్యావేత్తల కమిటీని నియమించాలనీ, గుంటూరులో పోలీసు కాల్పులో మరణించిన కొల్లిపాల పేరుతో విద్యార్థినీ కాలేజీ ఏర్పాటు చేయాలని, విద్యాసంఘాలలో హెచ్చుతున్న విద్యార్థులు తగలి గోలిగింద దానికి ఒకకమిటీని నియమించాలనీ, విద్యార్థిలు విద్యాసంఘాలు విశాలాంధ్రకోసం ఆందోళన సాగించాలని తీర్మానాలు చేయబడినవి. రాయలసీమ విశ్వవిద్యాలయం స్థాపించబడనున్నందుకు సభవారు హర్షం వెలిబుచ్చారు

నూతన సంవత్సరానికి శ్రీ యస్. వి యస్. నరసింహారావుగారు అధ్యక్షులుగాను, బి చింపయ్య ఉపాధ్యక్షులుగాను, కె నారాయణరావు కార్యదర్శిగాను, బి వెంకటేశ్వర్లు సహాయ్యులుగాను సంయుక్త కార్యదర్శులుగాను ఎన్నుకోబడినారు

రాత్రికి శ్రీ వి ఆర్. తూమాటి గారి అధ్యక్షతన రణరంగ చౌకులో బహిరంగ సభ జరిగింది.

శ్రీ పైడి రాజుగారి చిత్రానికి బహుమతి

విజయనగరం, ఫిబ్రవరి 4—ఆలిండియా ఫైన్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ వారి యీసారి వార్షిక యేర్పాటు చెయ్యబడిన ప్రదర్శనలో ఆర్టిస్టులకు బహుమతి ... ప్రదర్శనం చెయ్య ... చిత్రాల ... 210 రూపాయల ...

(మిగతా 8 వ కాలంలో)

"రైతుల ఋణాలకు మారిటోరియం ప్రకటించాలి"

గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గం అభ్యర్థన

తెనాలి, ఫిబ్రవరి 2.అప్పుల భారంతో కుంగిపోతున్న వ్యవసాయదారుల సహాయార్థం 'మారిటోరియం' ప్రకటించి, వారికి పరపతిసౌకర్యాలు కలుగజేయాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ మొన్న యిక్కడ జరిగినగుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ బి ఆదినారాయణ గారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

మద్యనిషేధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలుజరపాలనీ, ఉండవల్లి హైలెవెల్ ఛానెల్ ను పెదనందిపాడునుంచి గుంటూరు వరకు పొడిగించాలనీ, రేపల్లె, కొత్తపట్నం మధ్యనున్న బంజరు భూములను భూమిలేని పేదలకు సాగుకివ్వాలనీ కోరుతూ తీర్మానాలు చేయబడినవి

ఏప్రిల్ నెలలో రాజకీయ పాఠశాలలు నడపడానికిగాను ఏడుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించారు. కాంగ్రెసు ప్రచారం చేయడానికి, పల్నాడులో నంది కొండ ప్రాజెక్టు పథ జరుపడానికి, వెనుకబడిన జాతుల పరిస్థితులను అభివృద్ధి చేయడానికి, మార్చి 3, 4 తేదీలలో తెనాలిలో జిల్లా రాజకీయ వైజ్ఞానిక సభలు జరిపించడానికి విడివిడిగా కమిటీలు నియమించబడినవి

పొగాకు మార్కెట్ కమిటీలను రద్దుచేసి వాణిజ్య పంటల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు స్థాపించి వాటి ద్వారా విదేశాలలో మార్కెట్ సౌకర్యాలు సాధనకు కృషి చేయాలని మరొక తీర్మానంలో కోరారు

గుంటూరు వైద్యకళాశాల

జులై నుంచి మూడవ సంవత్సరం 'కోర్సు' ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 2—గుంటూరు వైద్యకళాశాలలో 1954 జులై నుంచి మూడవ సంవత్సరం కోర్సు పూర్తి సాధన సామగ్రితో తప్పక ప్రారంభించబడతుందని ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు నిన్న ఇక్కడ జరిగిన విలేకరుల ఒక ఇంటర్వ్యూలో చెప్పారు గుంటూరు వైద్య కళాశాల భవనాల నిర్మాణం త్వరితగతిని సాగుతున్నదనీ, ఆసుపత్రి అభివృద్ధికి భూమిని స్వాధీనం చేసుకునే కార్యక్రమం కూడా వేగంగా జరుగుతున్నదని మంత్రి తెలిపారు

"విశాఖపట్నంలో హైకోర్టు స్థాపించడం శ్రీబాగ్ ఒడంబడికకు విరుద్ధం కాదా?" అని ప్రశ్నించగా, కేవలం సౌకర్యం దృష్ట్యానే విశాఖపట్నం ఎంచుకోబడిందనీ, ఈ నిర్ణయానికి దేనినీ ప్రాతిపదికగా తీసుకోలేదనీ, వచ్చే అసెంబ్లీ సమావేశంలో విశాఖపట్నంలో హైకోర్టు స్థాపించాలనే తీర్మానం ప్రతిపాదింపబడగలదనీ ఆయన చెప్పారు

చెన్నరాష్ట్రంలో పూనమల్లిలో ఏర్పాటుచేసిన విధంగా గుంటూరు జిల్లా తాడికొండ గ్రామంలో శానిటరీ ఇన్స్పెక్టర్ల శిక్షణ యిచ్చే నిమిత్తం ఒక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపించే విషయమై ప్రభుత్వం శ్రద్ధగా యోచిస్తున్నదని మంత్రి వెల్లడించారు

ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ జీవి పున్నయ్యశాస్త్రి, డి. యస్. పి శ్రీ మహాదేవన్, ఆర్ డి ఓ శ్రీ పి సుబ్బయ్య, జిల్లా పంచాయతీ శాఖాధికారి శ్రీ పి భూపాలరావు, ఆరోగ్యశాఖాధికారి శ్రీ సుదర్శనరావు నాయుడు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చావలి సూర్యనారాయణ, శ్రీ డి శ్రీమన్నారాయణ చౌదరి, డాక్టర్ వి వీరయ్య చౌదరిగార్లు తదితరులు మంత్రిని సందర్శించి వివిధ విషయాలనుగురించి చర్చలు జరిపారు

రైల్వే సెలూన్ లో ఆంధ్రరాష్ట్ర హరిజన సేవకసంఘ కార్యదర్శి శ్రీ జేటి వెంకటపలపతి గారు మంత్రిని సందర్శించి, గుంటూరు జిల్లాలో హరిజన సంక్షేమ కార్యక్రమాలను గురించి చర్చించారు బేతపూడి గ్రామంలో హరిజనులకు యిండ్లు కట్టించడానికి ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి శ్రీ సంజీవయ్యగారు శ్రీ యస్ వి దలపతిగారిని కోరారు

హార్డ్ మెంటు సభ్యులు శ్రీ ఎన్ యస్ మూర్తిగారు మంత్రితో కూడా సమావేశం జరిపారు.

"విద్యార్థులకు రాజకీయాలు తగవు"

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి ఉద్బోధ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 2—"నేటి జాతి యువతకు, దేశానికి, సర్వత్రా ప్రపంచానికి పనికివచ్చే విధంగా విద్యార్థుల భవిష్యం వాలవైవున్నది" అంటూ ఆంధ్రవిశ్వవిద్యాలయము ప్రోఛాన్సలర్ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న శ్రీకాకుళం గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీ విద్యార్థుల సభలో ఉద్బోధించారు.

ఈ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం పి కరియప్పగారు అధ్యక్షత వహించారు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కె బాబు గోపాలరెడ్డిగారికి స్వాగతమిచ్చారు.

శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువు చాలించి ప్రపంచంలో కాలుపెట్టే ముందు కాలేజీలో వారు చదివే చదువు వ్యర్థం కాకుండా స్వార్థం నెరవేర్చుకొనేందుకు కృషిచేస్తున్నారు. మంది అలవాటు అలవర్చుకోవాలని, అప్పుడే వారు జీవన గమనంలో పురోగమించి, నవజీవనంతో కూడుకొన్న జాతిని నిర్మించి దేశాన్ని సుభిక్షంగా చెయ్యగలరని అన్నారు. కాబట్టి విద్యార్థులు ఫెకరేషన్ అని డెమోక్రాటిక్ అని, కాంగ్రెసు అని "విద్యార్థుల హక్కులకై పోరాడుతున్నాం" అని ఇక్కడ రాజకీయ వాదాలతో కాలయాపన చెయ్యకుండా చదువు యందు శ్రద్ధచూపి కృషి చెయ్యాలని ఉద్బోధించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు పోటీపరీక్షలు గురించి ప్రస్తావిస్తూ, కలెక్టర్లు, సబ్ కలెక్టర్ల ఉద్యోగాలు భారతదేశం మొత్తానికే కావాలన్నారు ముఖ్యంగా ఐ ఎ యస్ పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలి కాని, తెలుగు విద్యార్థులు మాత్రం పోటీపరీక్షలలో వ్యాపారం లేకుండా వున్నారని, దీనికి కారణం సరిగ్గా చదవకపోవడమేనని, ఆంధ్రరాష్ట్రం అవతరించింది. కనుక నవ్యాంధ్రరాష్ట్రాన్ని తీర్చిదిద్దే భారం విద్యార్థులదే కాబట్టి యువకులైన విద్యార్థులు జనసంఘంగా ఏర్పడి, ఒకదగ్గర చేరి, విశాల భావాలతో దేశంలో శాంతి, స్వాతంత్ర్యం-సమైక్యత విస్తరించే విధానాలు స్థాపించగలరని ఆశిస్తున్నానని అన్నారు

కాలేజీని గురించి శ్రీ గోపాలరెడ్డిగారు ముచ్చటిస్తూ, శ్రీకాకుళంలోగవర్నమెంటు ఆర్ట్సు కాలేజీస్థాపనకు కారకులైనవారిలో తానొకడనని, తాను విద్యార్థిగా వున్నప్పుడు, రమ్మలలో ఎలాగ వ్యాపించాయో ఆ రోజుల్లో కాలేజీ కట్టడానికి రెండులక్షలు యిచ్చారని ముఖ్యంగా శ్రీకాకుళంలో ప్రముఖులు దానం చేశారని కానికొందరు ప్రముఖ వ్యాపారులు ఆనాడు వేసిన చందాలు ఇంతవరకు యివ్వలేదనీ ఇస్తే వసూలు చేయవలసిన విషయమని, ప్రభుత్వం చేసిన సొమ్ము మేరకు యింకా 80 వేల సేకరించ వలసివున్నదని, 2 లక్షలు పూర్తిచేసే వచ్చే సంవత్సరం తప్పకుండా బి ఎ క్లాసు పెట్టబడతాయని నమ్ముతున్నానని అన్నారు

విద్యార్థి ప్రతినిధి చందా సమర్పణ చేశారు మ. వి.

కొవ్వూరులో సబ్-కోర్టు ఏర్పాటుకు విజ్ఞాపన

కొవ్వూరు, ఫిబ్రవరి 5—పశ్చిమగోదావరిజిల్లాలో రాజోలు ఏప్రిల్ 1 వ తేదీ నుంచి న్యాయ, కార్యనిర్వాహకశాఖల విభజనకు తగిన ఏర్పాట్లను సూచించేనిమిత్తం న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డిగారు కమిటీ సభ్యులు నిన్న మధ్యాహ్నానికి వచ్చారు శ్రీ యుత్ శ్రీ కె అప్పారావుగారు న్యాయవాద సంఘం పెద్దలు శ్రీ ఎం శ్రీరాములుగారు వారికి స్వాగతమిచ్చారు న్యాయమూర్తి ఆవరణలో తేనీటి విందు చేశారు కొవ్వూరులో సబ్-కోర్టు స్థాపించాలని కోరుతూ న్యాయవాది సంఘం తరఫున, వర్తకసంఘం తరఫున మెమోరాండమును సమర్పించబడింది.

స్థానిక ప్రభుత్వ కార్యాలయాల భవనాలను, కాపురకాల ... కాలనీలో నిర్మిస్తున్న పైవిధేయ భవనాలను న్యాయమూర్తి పరిశీలించి, అనంతరం, అచటి ప్రముఖులతో సంప్రదించారు ఇక్కడ అదనంగా ఒక సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు కోర్టు స్థాపించబడగలదని తెలుస్తున్నది.

(7 వ కాలం తరువాయి)

సీత గ్రా; 7-45 ఇత్తడిమ్యూజిక్, బృందం: ... ; 8.0 ఆం హిం వా, 8.30 జై. ఎస్. సివాజీ (ఖ); 8.45 ఇక్తమ్యూజిక్, బృందం: కవాలి; మ॥ 12.30 (రి); 1.0 (రి); 1.30 (రి); 1.40 (రి); 1.50 (తె వా); సా॥ 5.30 జ ఎస్. గోపాలుని; 6.0 'సాహిత్యవాహిని' టి సుబ్బారావు జయదేవ అష్టపదులు. పూర్వయోగ్యకావ్య పఠనం జి నరసింహారావు భజగోవిందం (శంకరాచార్య); 6.30 (రి; 6.40 స్థానిక పకటనలు, 6.45 గాయనీగీతావళి. ఎన్ నాగేశ్వరరావు బసవరాజ అప్పారావు రచనలు; 7.0 తె వా; 7.15 గాయనీ-యుగళమ్మకథ ... వింజమూరి శివరామరావు విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 ఇత్తడి మ్యూజిక్, బృందం: (రి); 8.15 జై. ఎస్. సహానీ (ఖ); 8.50 శంకరరావు (రి); 9.0 ఆం ఈ వా, 9.15 టి టి వ్రి; 10.30 ప్రసారం సమాప్తి.

రేడియో

(ఫిబ్రవరి 10, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ 6.55 స్వాగతం. 7.0 (తె. వా; 7.15 మద్రాసు రిలే: 7-30 మద్రాసు రిలే 8-0 ఆం. వా. మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - ఇంగ్లీషు పాఠం. ఎలా తయారవుతున్నాయి తొలి కో తయారయ్యే వస్తువులు ప్రసంగం: శాశ్వం రాములింగేశ్వరరావు పాఠశాల దినచర్య: 1.0 మద్రాసు రిలే, 1.30 మద్రాసు రిలే: 1.40 (హిం. తె వా; 2.0 మద్రాసు రిలే: 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు - శిలాకృతులద్వారా చరిత్ర, మైసూర్-ప్రసంగం: ముల్లంపల్లి సోమశేఖర శర్మ హిందీపాఠము; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు - ప్రఖ్యాత రాజవంశీయులు: గుప్త వంశీయులు - ప్రసంగం: పామిరెడ్డి, కథలు: ఆశ్వత్థామ పద్ధ ప్రతిజ్ఞ అదే వైకుంఠం ప్రసంగం; సా॥ 5.30 శ్రీ లక్ష్మీనారాయణశాస్త్రి (వ); 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 (రి; 6.30 గ్రామసీమల కార్యక్రమం - పుట్టలో నాగన్న జానపద గీతము విశేషాలేమిటి? సహకార పద్ధతి క్రయ విక్రయములు ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా)7.15 గాయనీల కార్యక్రమం-నారాయణ తీర్థుల నాటకదృష్టి ప్రసంగం; 7.30 (రి; 7.45 రాష్ట్ర పరిపాలనా విషయములు ప్రసంగం, 8.0 'మీనాకన్య' రచన వేమూరి వేంకట రామనాథం; 8.50 శ్రీ లక్ష్మీనారాయణశాస్త్రి (వ); 9.0 (ఆం వా; 9.15 (రి; 9.30 ప్రసారం సమాప్తి.

మద్రాసు ఎ: 911.3 మీటర్లలో ఉ 6.55 స్వాగతం. 7.0 వాద్యసమ్మేళనం. 7.30 జయదేవ కీర్తనలు: 8.0 (ఆం వా); 1.30 (రి); 1.40 (హిం. వా; 1.50 (రి); 4.30 (రి); సా॥ 5.30 కథలు (గా; 5.45 నవాబ్ జాన్ (సి); 6.0 (ఆం. వా,—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు ఆం; 6.15 మాలతీ దామోదర్, 7.0 (స్వా రి); 7.30 జంత్రవాద్య సమ్మేళనము 8.0 వి. సుబ్బస్వామి అయ్యర్ (వ); 9.0 (ఆం. వా; 9.15 ఎస్. వి నటరాజన్ వీణ; 10.30 ప్రసారం సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ 7.0 (తె. వా; 7.15 వాతావరణ సూచన మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (రి; 1.30 (ఆం. వా; 1.40 (రి; 1.50 తె. వా; 2.0 నిలయ విద్వాంసులు గోష్ఠి; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (స్వా. రి; 6.30 గ్రామసీమల కార్యక్రమం-ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7.0 తె. వా; 7.15 గాయనీల కార్యక్రమం: 8.0 మీనాకన్య రచన: డాక్టర్ వి. వి రామనాథం; 8.30 విజయలక్ష్మి, నటరాజన్; 9.45 (స్వా రి); 10.30 ప్రసారం సమాప్తి

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (రి; 7.0 (తె వా; 7.15 టి టి

(మిగతా 6 వ కాలంలో)

హైదరాబాద్, విజయవాడ, మద్రాసులపెట్టు



కవిరాజ్ పండిట్ ఈశ్వరదత్ శర్మ, వద్య వాచస్పతి. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు ఇండియాలో ఈ వ్యాధులలో ప్రతినెల పర్యటించేవారు వారిని దిగువచోట్ల చూడండి

తాజ్ మహల్ హోటల్: 88. అబ్బిడ్స్ రోడ్, సికింద్రాబాద్. ఫోన్: 7474 ప్రతినెల 10, 11 తేదీలలో

బర్కత్ హోటల్ సుమతి బిల్డింగ్, గాంధీనగర్, విజయవాడ-2 ఫోన్: 288 ప్రతినెల 12, 13 తేదీలలో

అంబాసిడర్ హోటల్: 151, మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్: 86923, ప్రతినెల 14, 15 తేదీలలో

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

ఉ॥ 7-30 నుండి మ॥12-30 వరకు సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥ కు సంప్రదించండి. పై విషయాలు గమనించి ఆరితేరినవారి వైద్య సలహాను తీసుకోండి.

నవరత్నకల్ప వాడండి

అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము, దిగువ జబ్బులకు అమోఘ నివారిణి: గుండె జబ్బులు, నరముల బలహీనత, శీఘ్ర సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము ఇవి తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.

ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, సేలం, కొల్లాయం, క్విలన్, ఎర్నాకులం క్యాంపుల అడ్రెసులు, ఉచిత క్యాటలాగుకు వ్రాయండి:

Manager, NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India). Grams Navratna — Phone: 401.

కుష్టు, తెల్లబొల్లి వ్యాధులకు నూతన చికిత్సా విధానం

(లోపలికి, పైకి)

30 రోజులు మందు వాడితే అది ఒక కొత్త బాగా ముదిరిన వ్యాధికి అదిరం గా మూడు రోజులు నుండి వాడాలి ఇండియాలో వివిధ ప్రాంతాలలో వున్నవారు

ఉచిత చికిత్స

వాండవమ్మరు కేవలం గుణ విరూపకయ్యే ఖర్చుకే ఈ సిద్ధౌషధం యివ్వబడును రోగుల దైనందిన కృతజ్ఞతలు ఎత్తి ఆటంకం వుండదు వ్యాధి పూర్తి వివరాలు, రోగి పేరు, అడ్రెసు యిండ్లీషులో వ్రాసి, కవరులో 15 రోజులలో మాకు పంపాలి బాబులు రహస్యంగా వుంచబడును

Paharpur Oushadhalaya, An Institution for The treatment of Leprosy & Leucoderma Motijheel, Dumdum, Calcutta-28.

జ్ఞాపకమున్నదా?

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ వర్డు నెం. 2 కు మీ ఎంట్రీలు పంపారా?

ఆఖరు ముగింపు తేదీ

11-2-54 గురువారం

మీకు దగ్గు మందినిమూ సారా అలెంబిక్ వారి గ్లికోడిన టెర్ప్ వసాకా సేవనతో పొందు మరుకట గుణమువే ఈ హెచ్చరిక సూచనను పాటించవచ్చు.



గ్లికోడిన్ టెర్ప్ వసాకా

అలెంబిక్ కెమికల్ వర్క్సు కంపెని లిమిటెడ్ బరోడా 3

GTV 88 2TU

★ చిత్రకళా ప్రదర్శనం, సంగీత మహాసభ, క్రీడోత్సవం ★



శ్రీ జి. వి. సుబ్బారావుగారి చిత్రం—మత్స్యకన్య

"రతి మన్మథులు"—చిత్రకారుడు శ్రీ ఎమ్. కృష్ణమూర్తి

మద్రాసు మ్యూజియంలో సౌత్ ఇండియన్ సొసైటీ ఆఫ్ పెయింటర్స్‌వారు ఏర్పాటుచేసిన చిత్రకళా ప్రదర్శనంలోని చిత్రాలు

"అలక"—శ్రీ పి. ఆర్ రాజుగారి చిత్రం

శ్రీ పి. ఆర్. రాజుగారి మరొక చిత్రం—'ఉష'

కేశాలంకరణ—చిత్రకారుడు శ్రీ జి. వి. సుబ్బారావుగారు



చిత్రకళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవంనాడు చిత్రాలను తిలకిస్తున్న శ్రీ విశ్వనాథం, రాజాజీలు

చిత్తూరు చిత్రకళా ప్రదర్శనంలోని ఒక చిత్రం. చిత్రకారుడు శ్రీ డి. ఎస్. రామారావు (ఆరవఫారం విద్యార్థి)



గత మంగళవారంనాడు మద్రాసులో ఆలిండియా హార్డుకోర్టు టెన్నిస్ స్త్రీల సింగిల్స్ ఫైనలులో ఓడిన మిస్ ఊర్మిళా థాపర్, గెలిచిన మిస్ రీటా దావర్.

చిత్తూరు చిత్రకళా ప్రదర్శనంలోని మరొక చిత్తరువు

కాకినాడ సరస్వతీ గానసభ స్వర్ణోత్సవ మహాసభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపినప్పటి ఫోటో

ఇండియాలో పర్యటిస్తున్న రష్యన్ కళాకారుల జానపద నృత్యాలు

అతికష్టమైన నృత్య భంగిమలు

ఫిపోలోవ్ సోదరీమణుల పాటకచేరి



ఆంధ్ర టెన్నిస్ ఆటగాండ్రు, నయిటె అఖిలభారత డబుల్స్ ఛాంపియన్‌లు శ్రీ బాల్జి శ్రీ విష్ణుమోహన్ గత బుధవారంనాడు చెన్నపురిలో జరిగిన ఆలిండియా టెన్నిస్ డబుల్స్ టోర్నమెంట్స్‌లో రన్నర్స్ అప్. వీరు కడపటి పోటీలో కృష్ణన్, అక్లిన్ హ్వాల్ (ఆస్ట్రేలియా)లచే ఓడించబడినారు

గత మంగళవారం మద్రాసులో ఆలిండియా హార్డుకోర్టు టెన్నిస్ పోటీలలో సింగిల్స్ ఫైనలులో గెలిచిన అక్లిన్ హ్వాల్ (ఆస్ట్రేలియా) ఓడిన శ్రీ ఆర్. కృష్ణన్. ఈ జంట బుధవారంనాడు డబుల్ ఫైనలులో ఆంధ్ర ఆటగాండ్రు శ్రీ విష్ణుమోహన్, శ్రీ బా గారలను ఓడించింది.

మీకు ఉపయోగం

చేతిపనులు అనే పుస్తకంలో ఆయుర్వేద మందులు, అత్తరులు, తలనూనెలు, తలవెంట్రుకలకు పెంచేవి, పప్పపంటి పోటుకు, శోభి, తామర, పిప్పులు, ముఖంమీద మొటిమలకు, మూలశంఖకు మందులు, రక్తాన్ని శుద్ధంచేసి బలాన్నిచ్చే మందులు, అజీర్ణం, సైత్యము పోవటానికి మందులు, సబ్బులు, స్నోలు, పౌడర్లు, విషాలకు విరుగుళ్లు, టూత్ పేస్టులు, పన్నీరు, వార్నీషులు, తాంబూల మాత్రలు, అగరువత్తులు, ఇలాంటివి 200 రకాలు అతి సులువుగా తయారుచేసుకొనే పద్ధతులు అందులో వ్రాయబడ్డాయి ఇది చాలా ఉపయోగకరమైనదిగా ఉన్నదని ...-8-52 తేదీన 'ఆంధ్రప్రభ' వ్రాసినది ఇది వి పి పోష్టు ఖర్చులతో రు 3-10-0 ప్రజాస్థాన్ బుక్ డిపో, మైలాపూరు, మద్రాసు అనే అడ్రసుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా ఒక పుస్తకం మీ యింటికి పంపబడును.

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

మేనేజింగు ఏజెంట్లు

ది సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్.,

మద్రాసు / మలయా

సర్వీసు

S. S. "జలగోపాల్"

షైరి సరకు 1954 మార్చి 3 వ వారం ప్రాంతంలో మద్రాసునుండి నాగపట్నం మీదుగా మలయా పోర్టులకు ప్రయాణం చేయనున్నది. సరిగా బైలుదేరు తేదీ ... త్వరలో ప్రకటింపబడును

ఏజంట్లు:

కే. పి వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,

41, లింగిచెట్టి వీథి, మద్రాసు.1 టెలిఫోన్, నెం 4972/3

Edited Printed and Published by NARLA VENKATESWAR RA the "Indian Express" Press Old Madras Club Compound, HOUSE, Mount Road, Madras

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 35
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: బుధవారం
10-2-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 801794

మలయాలో విప్లవకారులు
—ఇండొనీసియాకు పలాయనం

కౌలాలంపూర్, ఫిబ్రవరి 8—మలయా అడవులలో బ్రిటిష్ సేనల ధాటకు నిలువలేక కమ్యూనిస్టు విప్లవకారులు మలాక్కా మీదుగా ఇండొనీసియా లోని సుమత్రాకు పారిపోయి, అక్కడ తమ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొన్నారని ఒక అధికారవర్గంవారు రాయిటర్ విలేకరితో నేడు అన్నారు.

ఆసియా ఖండం మొత్తానికే విశిష్ట సంస్థ- గుంతకల్లు నూలు మిల్లు

ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామికులు స్వంతంగా నిర్మించుకున్న సంస్థకు మంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రారంభోత్సవం

చేనేతకు సుస్థిర భవితవ్యం చేకూరగలదని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారి విశ్వాసం

(మన విలేకరి) గుంతకల్లు, ఫిబ్రవరి 8—

ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లును కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ప్రారంభోత్సవం చేయడంతో చేనేత పరిశ్రమ చరిత్రలో నూతన ఘట్టం ప్రారంభం కావడమే కాక, సహకార శ్రేయోరాజ్య స్థాపన లక్ష్యమని ఆసియాలో ప్రప్రథమంగా నేడిచ్చట నిరూపితమైనది.

యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళిక క్రింద ప్రారంభమైన ఈ సహకార సంస్థ లోని వాటాలన్నీ (22 లక్షల రూపాయలు) దాదాపు 500 ప్రాథమిక సహకార సంస్థలలో సభ్యులుగా వున్న 5½ లక్షలమంది చేనేతవారికింద వుండడం, ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం వారు 15½ లక్షల రూపాయలను దీనికి ఇవ్వడం గమనార్హమైన విషయం. నూలు సప్లయిల కొరతవల్ల చేనేతవారికి ఏర్పడిన దుస్థితిని తొలగించడానికిగాను చేనేతవారే స్వయంగా ఈ నూలు మిల్లును నెలకొల్పుకోవడంతో దానికి విశేష ప్రాధాన్యత వచ్చింది.

ఆదిలో నెలకు 500 బేళ్ళ నూలును ఉత్పత్తి చేయగల ఈ మిల్లులో 700 మందికి ఉపాధి లభిస్తుంది కూడా.

ఈ మిల్లును కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు నేటి మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు అధ్యక్షత వహించిన సభలో ఆంధ్రప్రభుత్వం చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ మోనప్ప, సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ కె సుబ్రహ్మణ్యం నాయుడుగారు, మద్రాసు రిజిస్ట్రారు శ్రీ జె రాయన్ ప్రభృతులు పాల్గొన్నారు. సహకార సంఘాలనుంచి 400 మంది ప్రతినిధులు వచ్చారు. అనేకమంది అధికార, అనధికార ప్రముఖులు, సహకారోద్యమ కార్యకర్తలు, వణిక్ప్రముఖులు, అనేక చేనేత కుటుంబాలవారు ఈ ప్రారంభోత్సవానికి హాజరైనారు.

మిల్లు బోర్డు చెయిర్మన్ శ్రీ సోమప్పగారు కేంద్రమంత్రికి స్వాగతం చెబుతూ, సన్మానపత్రాన్ని సమర్పిస్తూ 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కావాలని విజ్ఞప్తి చేశారు. [ఈ భాగాలను విడిగా ప్రకటిస్తున్నాము. —ఎడిటర్]

మంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రారంభోపన్యాసం

మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు మిల్లును ప్రారంభోత్సవం చేస్తూ 1951 డిసెంబరులో ప్రధాని శంకుస్థాపన చేసిన మిల్లు నిర్మాణం పూర్తి చేయబడి దానికి ప్రారంభోత్సవం చేసే అవకాశం తనకు కలిగినందుకు సంతోషంగా వున్నదని అంటూ ఇలా చెప్పారు:—

"ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ మిల్లు ఇక్కడ ప్రారంభం కావడం నాకు సంతోషాన్ని కలిగిస్తున్నది. మన ప్రియ నాయకుడు, నా సన్నిహితమిత్రుడు అయిన శ్రీ ప్రకాశంగారి ముందు నిలబడి నేనిక్కడ మాట్లాడే అవకాశం కలిగినందుకు నా కెంతో సంతోషంగా వుంది. హృదయంలో వున్న కోర్కెను సిద్ధింపజేసుకొన్నవారు తన రాష్ట్రాన్ని సుస్థిరం చేసుకొనడానికి నాయకత్వం వహిస్తూ వుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నది.

"ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలనకు సంబంధించి సాంప్రదాయాలు కొన్ని నెలకొన్నా కొత్త రాష్ట్రానికి ఆదిలో ఏవో కొన్ని చిక్కులు వుండడం సహజం. అసలు కొత్తరాష్ట్రం పనిచేయడం సాధ్యమా అన్న ఆశ్చర్యం ఆదిలో మాకు కలిగింది. ఆదిలో వచ్చే చిక్కులన్నింటిని తొలగించుకొని, ఆంధ్ర రాష్ట్రాన్ని అభ్యుదయ పథానపటించిన ఆంధ్రకేసరి నిజంగా అభివందనీయుడు.

"ఇండియాలో, అందులోను దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్ర రాష్ట్రంలో సహా చేనేత వారి సమస్య తీవ్రంగా ఎదుర్కొన్నది అది పెద్ద సమస్య కావచ్చు కాని, ఆ సమస్య పరిష్కారం కాదని నేను చెప్పను. సకాలంలో వాటిని పరిష్కరించలేక పోయినందునే అది పెద్ద సమస్యగా తయారైనది. సంఘంలోని ప్రతి భాగానికి ఒకపని అప్పగించిపెట్టి అది

(మిగతా 2 వ పేజీలో)

మలాన్‌పై విశ్వాస రాహిత్య తీర్మానం ఓటమి

కేప్‌టౌన్, ఫిబ్రవరి 8—డాక్టర్ మలాన్ ప్రభుత్వంపై నేడు దక్షిణాఫ్రికా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు జాకొబస్ స్ట్రాస్ ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానానికి ప్రతికూలంగా 89 వోట్లు, అనుకూలంగా 60 వోట్లు రావడంవల్ల వీగిపోయింది.

జపాన్ ప్రధాని

త్వరలో ఇండియాకు రాక

టోకియో, ఫిబ్రవరి 8—జపాన్ ప్రధాని షిగేరు యోషిదా జపాన్‌పట్ల ప్రపంచ రాజ్యాల సుహృద్భావ సాధనకై పర్యటన జరుపదలిచాడు. ఈ పర్యటన కార్యక్రమంలో ఇండియా కూడా కలదు.

మే నెల 20 వ తేదీన టోకియో నుంచి బయలుదేరి 30 రోజులపాటు వివిధ దేశాలలోను ఆయన పర్యటిస్తాడని ప్రభుత్వానికి సన్నిహితంగా వున్న వర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం ఫిబ్రవరి 14 వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు జరుగగలదని ప్రకటించబడింది. పార్టీ నాయకుడు ప్రధాని నెహ్రూ దీనికి అధ్యక్షత వహిస్తారు.

1946 ఏప్రిల్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన ఫ్లయింగ్ ఆఫీసర్ రామచంద్రరావుగారి సేవలను ప్రశంసిస్తూ, ఆయన కివ్వబడిన ఫ్లయింగ్ క్రాస్ పతకాన్ని ఆయన కుమారుడు చిరంజీవి రవీంద్రకు (10 సంవత్సరాలు) మొన్న న్యూఢిల్లీలో ఇండియా వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ గిబ్స్ బహూకరించారు. ఈ బాలుడు కీర్తిశేషుడైన ప్రముఖ పత్రికా రచయిత శ్రీ కోటంరాజు పున్నయ్యగారి మనుమడు

చేనేత పరిశ్రమకు రంగు చీరల కేటాయింపు

—ఇండియా ప్రభుత్వం నిరాకరణ

కర్నూలు, ఫిబ్రవరి —9

అంచు ధోవతులతోపాటు రంగుచీరల తయారీని కూడా చేనేత పరిశ్రమకే కేటాయించాలనే ప్రతిపాదనకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయంచేసినట్టు తెలుస్తున్నది.

ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం వాణిజ్య, పరిశ్రమ శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు, ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు నిన్న గుంతకల్లులో చర్చలు జరిపారు. ఈ చర్చల సందర్భంలో ప్రధాన కార్యదర్శి శ్రీ బి. పుల్లారెడ్డిగారున్నారు.

శ్రీ పుల్లారెడ్డిగారు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, చేనేతపరిశ్రమవారు కోరే సహాయాన్ని చేయడానికి శ్రీ కృష్ణమాచారిగారు హామీ యిచ్చారని తెలిపారు.

ఈ సమస్య నూతన దృక్పథంతో పరిష్కరించబడుతుందని తెలుస్తున్నది. రంగు చీరల తయారీ చేనేత పరిశ్రమకు కేటాయించాలని ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని తిరిగి ప్రశ్నించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించి కేంద్ర ప్రభుత్వం అనుసరించబోయే నూతన విధానాలకు ఏదో రూపంలో ఆర్థిక సహాయం జరపడం ప్రాతిపదిక కాగలదని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు ఆంధ్ర రాష్ట్రంలో చేనేత పరిశ్రమ పరిస్థితిని వివరించి, వెంటనే అనుసరించవలసిన అత్యవసరమైన పరిష్కార విధానాలను సూచించారని తెలుస్తున్నది.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు తిరిగి ఢిల్లీకి వెళ్లిన తర్వాత తన సహచరులతో సంప్రతించిన మీదట దీర్ఘకాల, అల్పకాల సహాయ చర్యల విషయమై తుది నిర్ణయం ఈ నెలాఖరుకు జరుగగలదని తెలుస్తున్నది.

ఉత్పత్తిదారులకు ప్రత్యేకంగా పర్మిట్లు

సరుకుల ఎగుమతికి జారీచేయాలని ఢిల్లీని ఆంధ్ర ప్రభుత్వం కోరగలదట

కర్నూలు, ఫిబ్రవరి 9—ఉత్పత్తిదారులకు గాని, ఉత్పత్తిదారుల సంఘాలకు గాని ఎగుమతిపర్మిట్లు జారీచేసి, వారి సరుకులకు పూర్తిధరలు గిట్టుబాటయ్యేట్టు చూడాలని ఆంధ్ర ప్రభుత్వం ఇండియా ప్రభుత్వాన్ని కోరుతుందని తెలుస్తున్నది.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ సమావేశంలో పాల్గొనడం కోసం నిన్న ఢిల్లీకి బయలుదేరిన ఆంధ్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, వ్యాపారస్థులు స్థానికంగా ధరల పెరుగుదలను అరికట్టి అనువైనసమయంలో అమ్మాలని కాచుకు కూర్చున్నారని తెలిపారు.

ఆంధ్ర రాష్ట్రంలో తెలగం, మిర్చి, ఉల్లిపాయల ఉత్పత్తి అవసరానికంటే చాల హెచ్చుగా వున్నది గనుక వీటి ఎగుమతి కోటా ప్రత్యేకంగా నిర్ణయించాలని వాదిస్తానని కూడా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య ఆదివారంనాడు బిజాపూర్‌లో మాట్లాడుతూ ఇండియాలోని వివిధ రాష్ట్రాలను భాషా, పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యా పునర్విభజించడం అత్యవసరమని అన్నారు.

పాకిస్తాన్‌కు-అమెరికా ఆయుధాలు

ఇండియా ఎంత ప్రతిఘటించినా ఒడంబడిక తప్పదట

న్యూయార్క్, ఫిబ్రవరి 7—పాకిస్తాన్‌కు అమెరికా చేయదలచిన ఆయుధ సహాయం ప్రతిపాదనవల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడానికి వెళ్ళి వాషింగ్టన్ నుంచి నేడిక్కడికి తిరిగి వచ్చిన ఇండియా, అమెరికా నాయకులు ఇండియా ప్రభుత్వం ప్రతిఘటించినా అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధసహాయం చేయడానికి నిర్ణయించిందని నొక్కివక్కాణించారు.

అమెరికాలోని ఇండియా లీగ్ ప్రముఖుడు మిస్టర్ జె జె సింగ్ ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ముచ్చటిస్తూ, తాను, ఈ సమస్యలో అధికుదిగల మరి కొందరు అధికారులతోను, సెనెటర్లతోను సంభాషించామని, ప్రస్తుతం కరాచీలో జరుగుతున్న టర్కీ-పాకిస్తాన్ మిలిటరీ, సాంస్కృతిక సంధికి అనుబంధంగా త్వరలో అమెరికా-పాకిస్తాన్ మిలిటరీ పొత్తును గురించి ప్రకటన జరుగగలదని తాను ఆ సంభాషణలను బట్టి గ్రహించానని అన్నాడు.

అమెరికా-పాకిస్తాన్ మిలిటరీ ఒడంబడిక స్వరూపం ప్రకటించబడిన తర్వాత ఇండియాను ఆందోళన పడవలసిన అవసరం లేదని స్పష్టమౌతుందని అమెరికా ప్రభుత్వం భావిస్తున్నట్లుకూడా శ్రీ సింగ్ అన్నాడు. పాకిస్తాన్‌కు మిలిటరీ సహాయంతో కాశ్మీర్ పరిస్థితి చక్కబడగలదని వారు భావిస్తున్నారని, ఆయుధాలు దుర్వినియోగం కాకుండా తగు కట్టుదిట్టాలు వుంటాయని ఇతరవర్గాలవల్ల తెలుస్తున్నది. ఆయుధ సహాయం ప్రారంభంలో రెండున్నరకోట్లనుంచి పదికోట్ల డాలర్ల వరకు వుండగలదని కొందరు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

అమెరికాకు పాకిస్తాన్ హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 7—అమెరికా ఈ సమయంలో ఆయుధ సహాయాన్ని మానుకొనడంవల్ల పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని ప్రతిఘటిస్తున్న ఇండియా వంటి దేశాలకన్న హెచ్చుగా ప్రమాదం కలుగగలదని పాకిస్తాన్ హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేస్తే ఇండియా కమ్యూనిస్టులతో చేతులు కలుపుతుందనే మాట కేవలం బూటకమని పాకిస్తాన్ ప్రతినిధులు స్పష్టపరిచారట కూడా.

మరొక మిల్లు స్థాపనకు కేంద్రప్రభుత్వ సహాయం

ఆంధ్రా కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ అభ్యర్థన

(మన విలేకరి) గుంతకల్లు, ఫిబ్రవరి 8—

ఆంధ్రరాష్ట్రంలో సహకార పద్ధతిని మరొక నూలు మిల్లును నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం సహాయం చేయాలని ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు వారు నేడిచ్చట కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ కృష్ణమాచారి గారికి సమర్పించిన సన్మాన పత్రంలో విజ్ఞప్తి చేశారు.

ఈ సన్మాన పత్రాన్ని చెయిర్మన్ శ్రీ సోమప్పగారు చదివారు.

ఆంధ్రరాష్ట్రంలోని సహకార సంఘాలలో వున్న చేనేత మగ్గాలకు నెలసరిని 4000 నుంచి 5000 బేళ్ళ వరకు నూలు కావాలని, గుంతకల్లులోని మిలు నెలసరిని 500 నుంచి 850 బేళ్ళవరకు ఉత్పత్తి చేయగలదని కనుక సంఘాలలోని చేనేతవారికై నా స్వంత మిల్లుల నుంచి నూలు సప్లయి చేయడానికి ఇంకా కొన్ని మిల్లుల అవసరం కలదని వివరించారు కూడా.

ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు కంపెనీ సభ్యులు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కృష్ణమాచారి గారికి సమర్పించిన స్వాగతపత్రంలో కింది విధంగా పేర్కొన్నారు:—

"రెండవ ప్రపంచ యుద్ధ కాలంలోను ఆ తరువాతను కూడా నూలు కొంత హెచ్చుగా వుంది. సహకార సంఘాలలో వున్న చేనేతవారుకూడా ఇతరులతోపాటు అనేక కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చింది. కనీసం సహకారసంఘాలలోవున్న చేనేతవారికైనా తగినంత నూలు సప్లయికి గ్యారంటీ ఇవ్వాలన్న ఆలోచన చేనేత అభిమానులలో కలిగింది. చేనేతవారు స్వంతంగా నూలుమిల్లును నెలకొల్పడం సరైన మార్గమని తలంచారు. అయితే ఇందుకు అవసరమైన సొమ్మును చేనేతవారినుంచి సేకరించడం సులభం కానందున ఈ మిల్లును నెలకొల్పడంసులభసాధ్యంగా కనిపించలేదు. అయితే సహకారవేత్తల కృషి ఫలితంగా వెయ్యి చేనేత సహకార సంఘాల కలయికతో చెన్నరాష్ట్ర చేనేత సహకార సంఘం అనేది ఏర్పడి పని చేస్తున్నది. ఈ సంఘాలలో దాదాపు రెండు లక్షల మగ్గాలు వున్నవి. వానిలోని అన్ని వర్గాల వారు కలిసి సహకార పద్ధతిపై ఒకమిల్లును నెలకొల్పాలని 1946 లో నిర్ణయించారు. కాని, ఈఅని రూపానికిరావడానికి కొంత వ్యవధి పట్టింది. 1951 లో ఒక పథకం తయారై రాష్ట్ర ప్రభుత్వానికి పంపగా వారు ఆమోదించారు. 14.3.51 లో ఈ మిల్లును కో-ఆపరేటివ్ సొసైటీగా రిజిస్టర్ చేశారు. ఈ విధంగా గుంతకల్లులో ఆంధ్రా కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ నెలకొల్పబడింది. దానిలో చేనేత సహకార సంఘాలకు మాత్రమే ప్రవేశమిచ్చారు. వ్యక్తులకు, ఇతర రకాల సంఘాలకు ప్రవేశ మివ్వలేదు. దానికి ఆమోదం పొందిన 45 లక్షల రూపాయలలోను 22 లక్షల రూపాయలను ప్రాథమిక చేనేత సహకార సంఘాలు సమకూర్చినవి. 15½ లక్షలను చెన్నరాష్ట్ర చేనేత సహకార సంస్థ ఇచ్చింది. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కావడంతో దాని పెట్టుబడి యావత్తు ఆంధ్రలోని సంఘాలకు ట్రాన్స్‌ఫర్ చేసే ఏర్పాట్లు జరిగినవి.

"పత్తి ఉత్పత్తిలో గుంతకల్లు ప్రధాన కేంద్రం, దానికి రైలు, రోడ్డు సదుపాయాలన్నీ వున్నవి. అవసరమైన మేరకు విద్యుచ్ఛక్తి, నీరు, కార్మికులుకూడా అందుబాటులో వున్నవి. అందువల్లనే ఇక్కడ ఈ మిల్లును నెలకొల్పడానికి నిర్ణయం జరిగింది. భవిష్యత్తులో అభివృద్ధికి అనువుగా 60 ఎకరాల భూమిని మిల్లుకు సంపాదించాము. కార్మికులకు సకల సదుపాయాలతో కూడిన కాలనీని ఏర్పాటు చేయదలచాము. దీనికి 20.12.51 లో ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఇంతవరకు మిల్లు, వర్కుషాపు, గిడంగి, పవర్‌హౌస్, మెయిన్ ఆఫీసు, క్వార్టర్సు వగైరా

(మిగతా 2 వ పేజీలో)

పొగాకు నిల్వల విడుదలకు సీనియర్ ఆఫీసర్ నియామకం

విదేశాలలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడానికి ఢిల్లీ చర్య తీసికోనున్నట్టు మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వివరణ

ఇండియా ఆహార, ఆర్థిక, వ్యవసాయ, వాణిజ్యశాఖలచే సమస్య పరిశీలన

కర్నూలు, ఫిబ్రవరి 9—

ఇండియా వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, గుంటూరులో నిల్వవుండిపోయిన పొగాకుకు విదేశాలలో మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడం ఎంతవరకు సాధ్యమో పరిశీలించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం త్వరలోనే ఒక సీనియర్ ఉద్యోగిని నియమించనున్నదని పేర్కొన్నారు.

ఇందు నిమిత్తం ఇదివరకే మరి యిద్దరు ఆఫీసర్లను ఇండియా ప్రభుత్వం నియమించిందని ఆయన అన్నారు.

సికిందరాబాద్ మీదుగా ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళబోతూ, ఆయన పత్రికా విలేకరులతో యింకా కింది విధంగా అన్నారు.

"గుంటూరులో గల లోగ్రేడ్ పొగాకు విడుదల చేసే సమస్య అంత సులభమైనది కాదు. అదనులో కనక దీనిని పరిష్కరించి వుంటే యిప్పుడింత విషమ పరిస్థితి యేర్పడేది కాదు.

"ఆంధ్ర ప్రభుత్వం అంచనా ప్రకారం మూడు కోట్ల పౌండ్ల పొగాకు గుంటూరు గిడ్డంగులలో నిల్వవుండిపోయింది. ఇదివరకు పాత అనుభవాల దృష్ట్యా అమ్మిన పొగాకుధర యిప్పుడు ఒకటిన్నరఅణాలకు పడిపోయినా కొనేవారు లేరు.

"అమ్మకం కాకుండా నిల్వవుండిపోయిన సరుకును గురించి సరైన అంచనాలు లేవు. కొన్ని రాజకీయపక్షాలు ఈ నిల్వలనుగురించి అతిశయోక్తులు ప్రచారం చేస్తున్నాయి. దాదాపు ఆయిదుకోట్ల పౌండ్ల పొగాకు వరకు నిల్వవుండిపోయిందని ఒక పార్టీ అంచనా వేసింది. కేవలం తన రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే ఈ పార్టీ యిలా అంచనా వేసిందని వేరే చెప్పనక్కరలేదు.

"గుంటూరు పొగాకు మార్కెటింగ్ సొసైటీ జిల్లాలో ఉత్పత్తి అవుతున్న పొగాకులో కొంత భాగాన్ని మాత్రమే అమ్మి పెడుతున్నదని, తక్కిన దానిని కొంటున్న రైతులను గురించి, ఫ్యాక్టరీ కార్మికులను గురించి ఆందోళన పడుతున్నాను. ఈ సన్నకారు రైతుల పరిస్థితిని గురించి చెప్పాలంటే ఇండియా ప్రభుత్వం పరిశీలించవలసి వుంటుంది. గుంటూరు జిల్లాలో దాదాపు 18 గ్రేడ్ల పొగాకు ఉత్పత్తి చెయ్యబడుతున్నది. పైన సన్నకారు రైతులకు, వినియోగదార్లకు మధ్య అనేకమంది దళారీలు వుంటున్నారు. ఈ కారణాలవల్ల ఈ సమస్య మరింత క్లిష్టమవుతుంది.

"గడచిన అయిదు సంవత్సరాలలో వలె కాకుండా ఈ యేడు లోగ్రేడ్ పొగాకు విపరీతంగా ఉత్పత్తి చెయ్యబడింది. హై గ్రేడ్, లో గ్రేడ్‌ల పొగాకు నిష్పత్తి 20 80 గా వున్నది అదీకాక, పొగాకు మార్కెట్‌లో అయిదు సంవత్సరాల కొకసారి ధరలు పడిపోవడం కూడా కద్దు.

"ఢిల్లీకి వెళ్ళిన తర్వాత నా అభిప్రాయాలను కేంద్ర మంత్రివర్గంలోని నా సహచరులకు తెలియజేస్తాను. ఆహార, వ్యవసాయ, ఆర్థిక, వాణిజ్య శాఖలు ఈ సమస్యను పరిశీలించవలసి వుంది. నేను నిర్వహించే శాఖ పొగాకు ఎగుమతుల విషయంలో దృష్టి తీసుకోవలసి వుంది. తక్కిన శాఖలు ఎక్స్‌చేంజి కు సంబంధించి, ఉత్పత్తి, మార్కెటింగ్ విషయాలలో శ్రద్ధ తీసికొంటుంది."

రైలు ప్రమాదంలో 30 మంది దుర్మరణం

ఒక రోడ్డు కంకరబండి పట్టాలనుంచి తప్పిపోయిందట

బెనారస్, ఫిబ్రవరి 8—మిర్జాపూర్ జిల్లాలో చూనార్, రాబర్ట్స్‌గంజ్ రైల్వే లైనులో రోడ్డు కంకర తీసుకొని వచ్చే ఒక రైలుబండి నేడు మధ్యాహ్నం ఒక వంతెనకు చేరేముందు పట్టాలనుంచి ఎగిరి పడడం కారణంగా 30 మంది మరణించారని తెలుస్తున్నది.

ఈ ప్రమాదం జరిగినప్పుడు రైలుపై పని చేస్తున్న గ్యాంగ్ కార్మికులు రైలు వాగనుల మధ్య చిక్కుకొని దుర్మరణం పాలయ్యారని ఇక్కడికి వార్తలు చేరాయి.

ప్రజలకు ప్రధాని నెహ్రూ చెప్పిన నాల్గు సలహాలు

క్విలన్, ఫిబ్రవరి 8—

ఇండియా సమైక్యాన్ని భద్రంగా కాపాడవలసి వున్నదని, లేకపోతే దేశం ఛిన్నాభిన్నం కాగలదని నేను ఇక్కడ కంటోన్‌మెంటు మైదానంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

కమ్యూనిస్టు విధానాలను మనం ఏ కొంచెం అనుసరించబోయినా, దేశ సమైక్యం భగ్నమైపోగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశ సమైక్యాన్ని రక్షించగలిగే బలం హస్తగలది నేడు కాంగ్రెస్ ఒక్కటే నని, అందువల్ల ప్రజలంతా కాంగ్రెస్‌ను బలపరిచి, నిర్మాణ కార్యక్రమం ద్వారా శాంతికి, సౌభాగ్యానికి, అభ్యుదయానికి దోహదం చెయ్యాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

"మనం అంతా ఇప్పుడు చేనేత పని వార్లం. ఇండియా దేశ చరిత్రను అల్లుతున్నాం. ఈ అల్లిక పరిలో గ్రజలందరి మీద సమానమైన బాధ్యతే వుంది" అని ఆయన అన్నారు.

ప్రజలకు నాలుగు సలహా లిస్తున్నానని ఆయన అన్నారు.

(1) ఇండియా సమైక్యాన్ని బలపరచాలి (2) విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహించరాదు (3) రాజకీయ చర్యలు శాంతియుతంగా నిర్వహించాలి (4) దారిద్ర్యాన్ని, నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి పోరాడాలి.

దేశాన్ని ఛిన్నాభిన్నం చెయ్యడానికి కమ్యూనిస్టులు, ఇతర వామపక్షాలు, కుల పక్షాలు ప్రయత్నిస్తున్నాయని అంటూ, కమ్యూనిస్టు పార్టీ కేవలం అభివృద్ధి నిరోధక పక్షంగా తయారయిందని శ్రీ నెహ్రూ అన్నారు. భారత దేశంలోని ప్రతివానిని విముక్తించడం, రష్యాలోని ప్రతివానిని మెచ్చుకోవడం మన కమ్యూనిస్టులకు దినచర్య అయిందన్నారు.

కావలెను
స్క్వేర్‌వర్డ్ నగదు రశీదులు
స్టాకు చేయుటకు
అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను
రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను
కమీషన్ 10%
సొమ్ము ముందుగా పంపవలెను
పైకముతోసహా ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.
స్క్వేర్‌వర్క్స్ లిమిటెడ్, డిపార్టుమెంట్ సి. ఆర్.,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్ మద్రాసు-2

విజయ వారి
చంద్రహారం
ప్రతి ఆంధ్రుడు చూచి గర్వించదగిన చిత్రం...
నేడే చూడండి!

SULZER



రెడీ స్టాకునుండి

ఎక్కువ పనికి సులభముగా పని చేయు సల్జర్ పంపులు సైజు 8"x12", ఎలక్ట్రిక్ మోటార్లతోగాని, డీసెల్ ఇంజన్లతోగాని నడుపవచ్చును

VOLKART

మద్రాసు

High Fluidity
LIBERTY INK
అత్యో వశ్యము
16. BROADWAY-MADRAS-1

THE LITTLE
LIFCO
DICTIONARY
(ENG.-ENG.-TELUGU)

* Attractive Binding, 400 Pages.
* Many Useful Appendices.
* Rs 2-8; By Post Rs. 3-7.

Branches of Venkatrama & Co or The Little Flower Co, Madras-17 or M Damodaram & Co, Appah Bldgs., 9/286, Esplanade, G T Madras-1 or Higginbothams Railway Bookstalls

RADIO

COILED COIL LAMPS

FOR BETTER BRIGHTER LIGHTING

సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం

త్వరలో చెన్నపురికి రాక

మద్రాసు, ఫిబ్రవరి 7—తమ కళా నైపుణ్యంతో మద్రాసు నగర ప్రజల హృదయాలను చూరగొనే నిమిత్తం సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గంవారు త్వరలో ఇచ్చటకు రాబోతున్నారు వీరిలో ప్రముఖ గాయకులు, నృత్యకారులు, సంగీత విద్వాంసులు కలరు బొంబాయి, ఢిల్లీ, కలకత్తా నగరాలలో ఈ సోవియెట్ కళాకారులు ప్రదర్శనలు యిచ్చారు. ఈ మూడుచోట్ల పాటకి పుజనం, విమర్శకులు కూడా వీటిని చూచి హర్షించారు.

బ్యాలట్ కళకు రష్యా పుట్టినిల్లు ఈ కళ తరతరాలుగా రష్యాలో ధనికులచే పోషింపబడుతూ వచ్చింది ఇండియాలో కూడా ఈ రకమైన కళ పోషింపబడుతూ వుండేది. అక్టోబర్ విప్లవం తర్వాత కూడా రష్యాలో ఈ కళ అభివృద్ధి చెందింది. ఈ సందర్భంలో 175 సంవత్సరాల నుంచి సంగీత, నృత్య కళలలో మాస్కోలోని బోల్షాయ్ థియేటర్ చేస్తున్న అమోఘ కృషిని ప్రశంసించవలసి వుంది.

రష్యాలో ప్రాచీన బ్యాలట్ కంటే జానపద నృత్యం ప్రజల మన్ననలను ఎక్కువగా పొందింది.

ఇండియాకు వచ్చిన ఈ సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గంలో స్టాలిన్ బహుమతి పొందిన మిసర్ మాక్సిమ్ మైఖాయిలోవ్ వున్నాడు ఈయన రైతు కుటుంబంలో జన్మించాడు.

చెన్నపురిలో రష్యన్ కళాకారులు ఫిబ్రవరి 15, 17, 18 తేదీలలో మూడు ప్రదర్శనాలను ఇస్తారు.

విజయనగరంలో భూకంపం

విజయనగరం, ఫిబ్రవరి 9—ఒక్క నిమిషంలో ఇక్కడ భూమి రెండుసార్లు కంపించింది. మొదటిసారి భూమి కంపం 30 సెకనుల పాటు వుంది. రెండవసారి 15 సెకనులపాటు వుంది.

సూను మాసాలక్రితం యిట్టి సంఘటన ఇక్కడ జరిగింది. రామతీర్థం లోని చరిత్ర ప్రసిద్ధమైన బౌద్ధదేవాలయం వున్న కొండలో గంధకం వున్నదని, ఎప్పుడైనా అది ప్రేలగలదని యిచ్చటివారు గట్టిగా నమ్ముతున్నారు ఆ కొండ యిక్కడికి పదిమైళ్ళ దూరంలో వుంది.

జలంధర్‌లో సోమవారం నాడు పంజాబు గ్రంథోత్సవాలకు పంజాబు గవర్నర్ ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 10 బుధవారం

నందికొండ

నందికొండ ప్రాజెక్టు నిర్మాణం విషయమై ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య విభిన్నాభిప్రాయాలు లేవు. కృష్ణానదిపై కట్టవలసిన కొత్త ప్రాజెక్టులలో దాన్నే ముందుగా — ఇంతే కాదు. వెంటనే కూడా—ప్రారంభించాలని ఉభయ ప్రభుత్వాలు అంగీకరిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఒక నిర్ణయానికి తొందరపాటు చూపుతున్నది.

అయితే, నందికొండ ఆనకట్ట ఎత్తు విషయం మాత్రం ఇప్పటికీ ఖచ్చితంగా తెలలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన తమ తొలి పథకంలో హైదరాబాద్ ప్రభుత్వంవారు ఆనకట్ట ఎత్తు "ఎఫ్. ఆర్. ఎల్"కు పైన (ఫుల్ రిజర్వాయర్ లెవెల్‌కుపైన) 540 అడుగుల ఎత్తు వుండాలని సూచించారు. కాని, ప్రస్తుతం తమ అవసరాలకు 525 అడుగుల ఎత్తే సరిపోగలదని, అంటున్నారు. అయితే, ఆంధ్రరాష్ట్రానికి నందికొండ ప్రాజెక్టువల్ల పూర్తి ప్రయోజనం కలగాలంటే ఆనకట్ట ఎత్తు 590 అడుగులకు తగ్గరాదని ఖోస్లా కమిటీ అభిప్రాయపడింది. (నివేదికలో 50 వ పేజీ)

ఆనకట్ట ఎత్తు పెరిగినకొద్దీ ప్రాజెక్టుకై ఖర్చు పెట్టవలసిన మొత్తం పెరగగలదనడం నిర్వివాదం. కాని, తగు ప్రతిఫలం లభించగల పరిస్థితిలో అదనపు వ్యయానికి సంకోచించ నక్కర లేదు. నందికొండ ఆనకట్టను 590 అడుగుల ఎత్తుకు కట్టిన పక్షంలో—ఖోస్లా కమిటీ అంచనాల ప్రకారం—ఆ ప్రాజెక్టు కింద ఆంధ్రరాష్ట్రంలో కుడి కాల్వ క్రింద సాగుకాగల భూమి దాదాపు 25 లక్షల ఎకరాలు. (నివేదికలో 11వ పేజీ) పోతే ఆనకట్ట ఎత్తును 566 అడుగులకు పరిమితం చేస్తే, కొత్త ఆయకట్టు 15 లక్షల ఎకరాలకు మించదు. ఖోస్లా కమిటీ సూచించినట్లు 590 అడుగుల ఎత్తుకు కాక, 566 అడుగుల ఎత్తుకే ఆనకట్ట కట్టడంవల్ల కలిసివచ్చే ఖర్చు ఆరున్నరకోట్ల రూపాయలు మాత్రమే కాగలదట. ఖర్చులో ఆరున్నర కోట్ల తగ్గింపును చూచుకొని, పదిలక్షల యెకరాల కొత్త ఆయకట్టును వదులుకొనడం శ్రేయస్కరం కాబోదు. ఆరున్నరకోట్ల అదనపు ఖర్చు అంటే, అదనంగా చేరే ఆయకట్టుపై ఎకరానికి 65 రూపాయల చొప్పున మాత్రమే హెచ్చుఖర్చు దానిలో ఎక్కువ భాగాన్ని రైతులవద్ద "బెటర్‌మెంట్" పన్నుగా తేలికగా వుచ్చుకోవచ్చు.

అయినా, మరి 24 అడుగుల యెత్తుకు ఆనకట్ట కట్టడానికి అదనంగా ఆరున్నరకోట్లు ఖర్చు పెట్టడంకంటె 566 అడుగుల యెత్తుకు సమ్మతించడమే మంచిదని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. నిజమైతే, ఇది శోచనీయం. నందికొండవద్ద ఆనకట్ట యెత్తు పెంచడంవల్ల ఎక్కువ ఖర్చు కాగల పక్షంలో, ఎత్తు పెంపుదలవల్ల లాభం పొందేది మనమే కావున, అదనపు ఖర్చును మనమే భరిస్తాము. మనంపొందే అదనపులాభానికి మనమే అదనపుఖర్చు పెట్టుకొనగల పక్షంలో ఆనకట్ట యెత్తు ఎంతైనప్పటికీ హైదరాబాద్ ప్రభుత్వానికి అభ్యంతరం వుండనక్కరలేదు. పైగా, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులవల్ల హైదరాబాద్‌లో మునిగిపోయే సాగు లాయకు భూమి అధికం కావచ్చునేమోగాని, నందికొండవల్ల కలిగే ఈ ముంపు చాలా కొద్ది. పైగా, హైదరాబాద్ వైపున నందికొండవల్ల మునిగే సాగు లాయకు భూమి 29,472 ఎకరాలు మాత్రమని ఆ ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు అందజేసిన మెమోరాండమే పేర్కొంటున్నది. నందికొండవల్ల మునిగే దానిలో ఎక్కువ భాగం కొండల, అడవుల ప్రాంతమని ఖోస్లా కమిటీకూడా స్పష్టపరచింది. ఈ కారణాన కూడా అదనపు ఖర్చుకు మనం సిద్ధపడితే నందికొండ ఆనకట్ట యెత్తును పెంచడానికి హైదరాబాద్‌కు అభ్యంతరం ఏమీ వుండనక్కరలేదు.

అయినా, తగినంత ఆర్థిక స్తోమత లేదని కాని, మరొక కారణంవల్ల కాని, 566 అడుగులకే నందికొండ ఆనకట్ట యెత్తును పరిమితం చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయిస్తే, ముమ్ముందు దాని యెత్తును 590 అడుగులకు పెంచుకొనడానికి వీలుగా దానికి పునాదులు వగైరాలనైనా ఏర్పాటు చేయాలి.

కాగా, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టుల సంగతి: వాటివల్ల తమ ప్రాంతాలు కొంత ఎక్కువగా ముంపుకులోనైనప్పటికీ, సమష్టి క్షేమాన్ని కోరి వాటి నిర్మాణానికి హైదరాబాద్ ప్రభుత్వం ముమ్ముందు తప్పక సమ్మతించగలదనే ఆశిస్తున్నాము.

తుంగభద్ర, నందికొండ ప్రాజెక్టుల నిర్మాణంలో కొనసాగుతున్న—కొనసాగగల—సహకారం సిద్ధేశ్వరం, పులిచింతల విషయంలో కొరవడితే, అది ఆంధ్రజాతి భవితవ్యానికే ముప్పు తేగలదని హైదరాబాద్ ప్రభుత్వం తప్పక గుర్తించగలదనే మా విశ్వాసం.

మరొక విషయం: నందికొండ ప్రాజెక్టువల్ల నాగార్జునకొండ శిల్పావశేషాలకు దెబ్బ తగలగలదని భారత ప్రభుత్వ పురాతత్వశాఖవారు ఆందోళన చెందుతున్నారు ఈ సందర్భంలో ఒక విచారణసంఘాన్ని మొన్ననే వారు నాగార్జునకొండకు పంపించారు కూడా. చరిత్ర ప్రసిద్ధికెక్కిన నాగార్జునకొండ కళాక్షేత్రం తంపట్ల ప్రేమాభిమానాలలో ఆంధ్రులు ఎవ్వరికీ తీసిపోరు. కాని, ఏవో కొన్ని శిల్పావశేషాల పరిరక్షణకు లక్షోపలక్షల కర్షకుల భవితవ్యాన్ని పణంగా పెట్టడానికి వారు అంగీకరించరు. నాగార్జునకొండలో తవ్వకాలు చాలా వరకు ఇదివరకే పూర్తి అయినాయి ఇంకా జరగవలసి వుంటే, వాటిని రెండు, మూడేళ్లలోపల ముగించి, దొరికిన శిల్పాలన్నింటిని వేరొకచోటుకు తరలించుకోవచ్చు. ఆంధ్రరాష్ట్రానికి ఇప్పుడొక మ్యూజియం లేదు. నాగార్జున శిల్పాల తరలింపు పేరుతోనైనా, అట్టిది త్వరలో ఏర్పడితే అంతకంటె సంతసించదగ్గ విషయం వుండదు.

బర్మా, మణిపూర్‌ల సరిహద్దు సంభాషణలు

ఇంఫాల్, ఫిబ్రవరి 9—బర్మా, మణిపూర్‌ల ఉద్యోగుల సమావేశం మొకటిలో (ఉత్తర బర్మా) వద్ద ఫిబ్రవరి 10వ తేదీన జరగనున్నది. సరిహద్దు సమస్యలను గురించి వీరు చర్చించగలరని అతి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఆసియాలోనే విశిష్ట సంస్థ

(1 వ పేజీ తరువాయి)

సక్రమంగా నిర్వహింపబడేటట్టు చూడ్డం మన ధర్మం సంఘంలో చేనేతవారు నిర్వహించవలసిన పని వుంది కొన్ని సంవత్సరాలనుంచి, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కూడా చేనేతవారిని మనం నిర్లక్ష్యం చేశాము గత 18 నెలలుగా ఈ సమస్య పెద్దదిగా మనను ఎదుర్కొని వాదాపు పరిష్కారం కాదన్న భావాన్ని కలిగించింది. చిక్కులలో వున్నప్పుడు సులభమార్గాలలో పరిష్కారానికి మనం ప్రయత్నిస్తున్నాము: దీనివల్ల ప్రయోజనం లేదని నా అభిప్రాయం. చౌకగా మిల్లు వస్త్రాలు కొనేవారి చేత చేనేత వస్త్రాలకు సొమ్ము చెల్లింప చేయాలన్న పూర్వపు ఆలోచన అనేక దశాలు పరిశీలింపబడి త్రోసివేయడం జరిగింది ఇప్పుడు చేనేతవారికి ఆర్థిక సహాయం చేయాలన్న సూత్రాన్ని మనం అంగీకరించాము.

"మరొక విషయాన్ని కూడా మనం గుర్తించాలి 1953 వరకు చేనేతకు కేంద్రం నుంచి జరిగిన సహాయం సాలీనా పది లక్షలకు మించలేదు కాని, ఈ ఏడాది ఏదో ఒక రకంగా మూడున్నర కోట్లు సహాయం జరుగుతున్నది. ఇలా అంచమిచ్చి నేను చేనేతవారిని కొనడానికి ప్రయత్నిస్తున్నానని తలంచకండి. కాకపోతే వెనక చేసిన అశ్రద్ధకు ఇప్పుడు జుల్మానా చెల్లించుకుంటున్నామన్న మాట. ఆంధ్రరాష్ట్రానికి కేటాయించిన సొమ్ము నిధి చాలదని, ఇచ్చినది కూడా ఆలస్యంగా చేరిందని వారు చెప్పారు. ఈ విషయం శ్రీ ప్రకాశం గారితో తప్పకుండా చర్చిస్తాను. చేనేతవారి సముద్ధరణకు ఇంకా సొమ్ము అవసరమైతే దానిని సమకూర్చే మార్గాలను కనిపెట్టడానికి ఇండియా ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నిస్తుంది.

"ఇలాంటి పరిస్థితులలో ఈ మిల్లులకు ఈనాడు ప్రారంభోత్సవం చేస్తున్నాము తమ చరిత్రలలోను, తమ భవిష్యత్తులోను కూడా నూతన అధ్యాయానికి ఇది నాంది అని చేనేతవారు గుర్తించగలరని భావిస్తున్నాను. మన ప్రధాని పదే పదే చెబుతున్నట్టు సహకార శ్రేయోరాజ్య స్థాపనకు మనం కృషి చేస్తున్నాము త్వరితంగానే మన లక్ష్యం సిద్ధించగలదని నేను విశ్వసిస్తున్నాను ఇది తమ సుస్థిరతకు భంగం కలిగిస్తుందని ధనికవర్గాలు భావించకూడదు దేశంలో ఒక రాజకీయ పక్షానికి చెందిన మనం సంపదలను సమానంగాను, న్యాయంగాను పంపిణీ చేయాలని కోరుతున్నాము దీనిలో మనం నిష్పక్షపాతంగా కూడిన సోషలిస్టులము కాదు పరిణామవాదాన్ని చెప్తున్న సోషలిస్టులము ఉత్పత్తిదారుకు, వాడకందారుకు మధ్యగా వున్న అనేక మంది మధ్య వ్యాపారస్థులను తొలగించడానికి గాను ఇలాంటి సంస్థలను భవిష్యత్తులో ఇంకా కొన్నింటిని నెలకొల్పవలసివుంది. చేనేతవారి సమస్యల పరిష్కారానికి గాను న్యాయమైన ధరలకు నూలు సప్లయి చేసి, డిజైనులు వగైరాలలో సాంకేతిక సహాయం చేసి సహాయం చేయదలచాము. చేనేత వస్త్రాలను అధికమైన లాభాలు లేకుండా వాడకందార్లకు అమ్మకం చేయించే ఏర్పాట్లు చేయడం కూడా మనలక్ష్యంగా వుంది

"మధ్యవ్యాపారస్థులను, అధిక లాభార్జన పరులను తొలగించినప్పుడు చేనేతవారి సమస్యలు పరిష్కారం కాగలవని నేను భావిస్తున్నాను ఇందులో బటల మిల్లులతో మన కెలాంటి తగాదా రాదు ఈ విధంగా మిల్లులతో సంబంధం లేకుండా చేనేతవారి సమస్యలను మనం పరిష్కరించుకొగలము కూడా.

"శ్రీ సోమప్ప గారితో కలిసి ఎమ్మిగనూరు చేనేత వారి కాలనీని చూచాను చేనేత వారు తమ సరుకును అమ్ముకొనే సదుపాయం మాత్రమే కాక ఖస్తీలలో నివసించే "పక్షులకు" కన్నెర్ర చేసే గృహవసతినికూడా కూర్చారు. స్వల్ప వ్యవధిలోనే గుంతకల్లు మిలువంటి మిలులు నెలకొల్పడం మాత్రమే కాక ఎమ్మిగనూరు కాలనీలవంటివి అభివృద్ధి కావాలనికూడా కోరుకుంటున్నాను. చేనేతవారు తమ భవితవ్యాన్ని గురించి ఇంక ఆందోళన చెందరనే విశ్వసిస్తున్నాను. ఆంధ్రరాష్ట్రంలోని వారికి ఆంధ్ర ప్రభుత్వం సర్వవిధాలా సహాయం చేస్తుందని నమ్ముతున్నాను ఏవో కొన్ని రాజకీయ పార్టీల మాటలు నమ్మి మరొక మార్గాన వ్యవహరించవలదని కోరుతున్నాను.

"శ్రీ సోమప్పగారి వంటివారి సహాయంతో గుంతకల్లులో జరుగుతున్న ఈ కృషి ఫలప్రదం కాగలదనే ఆశిస్తున్నాను శ్రీ సోమప్పగారు సన్మానపత్రాన్ని చదువుతూ ఆర్థిక సహాయం కావాలని విజ్ఞప్తి చేశారు. ఆయనకు సమాధానం చెబుతున్నప్పుడు, కేంద్రంలో వున్న 14 మంది మంత్రులలోను నే నొక్కడనన్న విషయాన్ని మరిచిపోను. పరాసరిని నేనెలాంటి వాగ్దానాన్ని చేయను. అయితే, పతి మంచిపనికీ సహాయం జరుగుతుందని మాత్రం చెప్పగలను

"డబ్బు ఖర్చు చేయాలన్న కోర్కె వుండడానికి, ఆ డబ్బును కలిగివుండడానికి తేడావుంది. చేనేతవారి సమస్యలు క్రమక్రమంగా పరిష్కరిస్తూ వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని చేస్తూ వుండగలను. అయితే, ప్రభుత్వం సొమ్ము ధర్మం చేసే సొమ్ము కాదని చేనేతవారు కూడా గుర్తించాలి చేనేతవారు సహాయాన్ని కోరే హక్కు కలిగి వున్నారని ప్రభుత్వం గుర్తిస్తున్నది అయితే చేనేతవారు పని చేయాలి కోరే హక్కు మాకు వున్నదని గుర్తించాలి కూడా. పరస్పరం ఒకరినొకరు అర్థంచేసుకొని వ్యవహరించినప్పుడు సహకార

"పల్లెలలో కొంతకాలమైనా పనిచేస్తేనే ఇకమీదట డాక్టర్ ఉద్యోగం"

—ప్రధాని జవాహర్‌లాల్ సూచన

(మన ప్రత్యేక విలేకరి) తిరువేంద్రం, ఫిబ్రవరి 8—ఏ గ్రామ వైద్యశాలలోనైనా, కనీసం ఒక ఏడాదిపాటైనా పని చేసివుంటేనే తప్ప ఏ డాక్టరు ప్రభుత్వోద్యోగానికి అర్హుడు కాడనే ఒక నిబంధనను ఇండియా ప్రభుత్వం చేయదలచిందని నేడు ఉల్లూరులో వైద్య కళాశాల ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఈ నిబంధన క్రింద ఒక ఏడాదిపాటు గ్రామాలలో వైద్యసేవ చేసిన డాక్టర్లే ప్రభుత్వోద్యోగాలకు అర్హులవుతారని శ్రీ నెహ్రూ అన్నారు వైద్య విద్య ప్రమాణాలు తగ్గించబడడానికి వీలులేదని, అయితే గ్రామాలకు చవుకగా వైద్య సహాయాన్ని అందించడానికి ఏదో ఒకటి చెయ్యవలసి వున్నదని ఆయన అన్నారు

ఈ విషయంలో శ్రీ నెహ్రూ రెండు సూచనలు చేశారు. (1) ఒక డాక్టరు క్రింద కొన్ని గ్రామాలను వుంచడం, ప్రతి గ్రామాన్ని ఒక నర్సు ఆధీనంలో పెట్టడం; గ్రామ ప్రజల సాధారణ ఆరోగ్య విషయాలన్నిటిలోను నర్సు జాగ్రత్త తీసుకొంటుంది. కష్టమైన కేసులను డాక్టరు దగ్గరకు పంపిస్తుంది.

(2) గ్రామాలలో ఏదో విధమైన వైద్య శాలలను స్థాపించడం; కొన్ని గ్రామాలకొక కేంద్రం చొప్పున చికిత్సా కార్యక్రమాన్ని నిర్వహించడం

ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవం చాల వైభవోపేతంగా జరిగింది ఈ వైద్య కళాశాలకు కూడ ప్రధాని నెహ్రూయే 2½ సంవత్సరాల క్రితం ప్రారంభోత్సవం చేసి వున్నారు.

రాజప్రముఖ్‌తో కలిసి ఈ ఉత్సవ ఆవరణలోకి ప్రధాని రాగానే ఆయనకు ముఖ్యమంత్రి శ్రీ ఏ జె జాన్, ఇతర మంత్రులు, పర్లమెంటు జనరలు వారికి స్వాగతం ఇచ్చారు.

వైద్యశాలాలు, ఆసుపత్రి భవనాలు చాల గొప్పగా వున్నాయని చెపుతూ, వాటిలోనివదువు, చికిత్స అంతగొప్ప గానే వుంటాయని ఆశిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రస్తుతం తన ఎన్నికల పర్యటనను గురించి చెపుతూ, ఇలానే మరికొంత కాలం విశ్రాంతిలేకుండా తిరిగితే మా ఆసుపత్రిలో చేరవలసి వుంటుందన్నారు. (నవ్వు)

కేరళలో వసంతఋతువు తక్కువగా వుంటుందనుకొంటానని అంటూ, అప్పుడే ఇక్కడ వేసవి వచ్చినట్లే కనిపిస్తున్నదన్నారు ఉత్తర హిందూస్థానంలో వసంతఋతువు చాలఅందంగా,ఆనందంగా వుంటుందన్నారు ఫిబ్రవరినుంచే అక్కడ వసంతఋతువు ప్రారంభిస్తుందని అందుకే నేటి పంచమిని వసంతపంచమి అంటారని, ఇది చాల ఉత్సాహపూరితమైన పర్వదినమని, వివాహ ముహూర్తాలు నేడే ప్రారంభమవుతాయని, చాలసంవత్సరాల క్రితం తన వివాహంకూడ ఈ వసంతపంచమినాడే అయిందని శ్రీ నెహ్రూ అన్నారు. కాగా, ఈ ఉత్సవం చాల పవిత్రమైన రోజున జరుగుతున్నదన్నారు

గత కొద్ది రోజులుగా తాను రాజకీయాలను గురించే మాట్లాడుతున్నానని, ఇప్పుడిది ఒక విధమైన మానసిక విశ్రాంతి అయిందని ఆయన అన్నారు. ఆసుపత్రికి, కాలేజీకి శుభాకాంక్షలర్పించారు.

"శ్రేయోరాజ్య లక్ష్యం సులభంగా సిద్ధిస్తుంది

"ఈ మిలులో చేసిన సదుపాయాలు చాలా ప్రశంసనీయంగా వున్నవి. కార్మికులు వాటిని చక్కగా వినియోగించుకొని అధికోత్పత్తిని కొనసాగించాలని కోరుతున్నాను. లాభార్జన చేయాలన్న వాంఛలేని సంస్థలలో కార్మికులు ఎక్కువగంటలు పని చేయడంలో తప్పులేదు కూడా. నేను మంత్రిగా వున్నంతకాలం ఈ సంస్థ అభివృద్ధిని శ్రద్ధగా గమనిస్తూ వుంటాను"

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం గారి హామీ

ఆ తరువాత ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం గారు మాట్లాడుతూ చేనేతవారు అనేక చిక్కులలో బాధపడుతూ వున్నప్పుడు స్వంతంగా నూలు మిల్లును నెలకొల్పుకొనడం నిజంగా ప్రశంసనీయమన్నారు ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించలేదన్న భావంతో ఆంధ్రరాష్ట్రంలోని చేనేతవారు ఈ మధ్యను సత్యాగ్రహం ప్రారంభించారని తానుఅభిప్రాయపడుతున్నానని, గాంధీజీ నిర్మాణ కార్యక్రమంపై నమ్మకాన్ని కలిగివున్న ప్రధాని నెహ్రూ వంటివారి సహాయంతో చేనేతవారి సమస్యలను పరిష్కరించగలమని వాగ్దానం చేసి వున్నామన్నారు ఇతరుల ఖర్చుతో చేనేతవారు స్వయంగా ఇలాంటి మిల్లును నెలకొల్పుకొనడం గాంధీజీకెంతో సంతోషాన్ని కలిగించే విషయమన్నారు

వివిధశాఖలవారి సహాయంతో చేనేతవారి సహాయానికి తానొక పథకాన్ని తయారు చేసివున్నామన్నారు. ఆంధ్రరాష్ట్రంలో చేనేతవారి కష్టనష్టాలను గురించి ప్రధాని నెహ్రూకు ప్రాస్తూ తగు సహాయం ఇప్పించమని లేఖ వ్రాశామన్నారు చేనేతవారు బిచ్చగాళ్ళు కాదని, ప్రభుత్వం కనక వారికి సహాయం చేస్తే పనిచేసి ఉత్పత్తి చేయగలరని ఇండియా ప్రభుత్వానికి వివరించామని అంటూ ఆంధ్ర ప్రభుత్వం శక్తికొలది పూర్తి సహాయాన్ని చేయగలదని వాగ్దానం చేశారు సొమ్ము నిధిని ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసిన పద్ధతిని మార్చాలని ఆంధ్ర ప్రభుత్వం కోరగా కేంద్రం అందుకు సమ్మతించిందని ప్రకటించారు కూడా.

గుంతకల్లు మిల్లు అభివృద్ధికిగాను 15 లక్షలు సహాయం కావాలని కోరడానికి కేంద్రం కూడా అభ్యంతరం చెప్పదని, చేనేతవారి సొమ్ముతో నెలకొల్పిన నిధి నుంచి ఆ మొత్తాన్ని అప్పుగా ఇవ్వగలదన్న విశ్వాసాన్ని ప్రకటించారు.

ఈ మిల్లును నెలకొల్పడం ద్వారా మాత్రమే కాక, సమైక్యత వుంటే సొమ్మును సద్వినియోగం చేయవచ్చునని, మిగతవారిలో చూపించినందుకు అభినందించాలని ప్రకాశంగారు ఆశ్చర్యానికి (?) ముగింపు చేశారు

జనరల్ కంట్రాక్టర్ శ్రీ సి. (శ్రీ) వాసన్, ఇంజినీరు శ్రీ సి ఆర్. నారాయణరావు గార్లకు ట్రోఫీలు ఇవ్వబడినవి. ఆ తరువాత శ్రీ సోమప్పగారి అభినందనాలతో సభ సమాప్తమైనది.

ఆంధ్రప్రభుత్వపు ఖైదీల విడుదల ఉత్తర్వు

ఆంధ్రకోర్టులలో శిక్షితులైన పరరాష్ట్రీయులకు కూడా వర్తించగలదట

కర్నూలు, ఫిబ్రవరి 9—ఆంధ్రరాష్ట్రంలోని కోర్టులచే శిక్షించబడి, 1954 జనవరి 12 వ తేదీనాటికే ఆయా రాష్ట్రాలకు బదిలీచెయ్యబడ్డ ఖైదీలకుకూడ ఆంధ్ర ప్రభుత్వపు "ఖైదీల మొత్తం విడుదల" ఉత్తర్వు వర్తించగలదని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది

ఆయా ఖైదీల శిక్షలను రద్దు చేస్తూ ప్రతిపాదనలను పంపవలసిందిగాను, సదరు ఖైదీల విడుదలకు అవసరమైన వివరాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించవలసిందిగాను జైళ్ళ ఇన్‌స్పెక్టర్-జనరల్‌ను ప్రభుత్వం కోరిందట.

అప్పీళ్లు, రివిజన్ పిటిషనులు పెండింగులో వున్న కేసులకు కూడ ఈ విడుదల ఉత్తర్వు వర్తిస్తుంది అయితే ఖైదీల నిర్దోషిత్వాన్ని ఋజువు చేసుకోడానికి కోర్టులలో వాదన సాగించవలనుకొన్న వారిని ఈ ఉత్తర్వు బాధించదు

బోర్స్టల్, సర్టిఫైడ్ స్కూళ్ళ నుంచి పారిపోయిన బాల ఖైదీలకు కూడ-జనవరి 12 వ తేదీ నాటికే వారు శిక్షితులై వున్నట్లయితే—ఆంధ్ర ప్రభుత్వపు విడుదల ఉత్తర్వు వర్తిస్తుంది

వ్యవసాయ పరిశోధన

ప్రణాళికలకు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—వ్యవసాయంలోను, పశుపోషణలోను పరిశోధనలు సాగించడానికి తల పెట్టబడ్డ పెద్ద ప్రణాళికలను భారత వ్యవసాయ పరిశోధన సంస్థకు చెందిన ఆర్థిక స్థాయి సంఘం పరిశీలించింది. దాదాపు యీ ప్రణాళికలన్నీ ఆమోదించబడ్డాయి.

మరొక మిల్లు

(1 వ పేజీ తరువాయి)

రాల నిర్మాణం ఇప్పటికి పూర్తి అయినది. ఆమోద పద్ధతుల ప్రకారం మిల్లులో ఎర్‌కండిషనింగ్ ఏర్పాటు కూడా చేశాము.

"17,500 నుంచి 25,000 వరకు మరకదుర్లతో మిలును నడపడం లాభదాయకమని మేము తెలుసుకున్నాము ప్రస్తుతానికి ఈ మిలులో 11,024 మరకదుర్లను ఏర్పాటు చేసినా త్వరలోనే మరి 9,000 మరకదుర్లను నెలకొల్పదలచాము. మొత్తం 25,000 మరకదుర్లకు అనువుగా భవనాల నిర్మాణం జరిగింది.

"ఆంధ్రరాష్ట్రంలో సహకార సంఘాలలో వున్న చేనేత వారికి నెలసరిని 4000 నుంచి 5000 బేళ్ళ వరకు నూలు అవసరం, కాగలదు దీనిలో నూటికి 70 నంబరు 20 నంబరు, అంతకు తక్కువ నెంబరు నూలుగా వుంది. ఇక ఈ మిల్లులో రెండు షిఫ్టులు పనిచేస్తే నెలకు 500 బేళ్ళ నూలు తయారు కాగలదు. మరకదులను 20 వేలకు పెంచినప్పుడు 850 బేళ్ళ ఉత్పత్తి కాగలదు. కనీసం సహకార సంఘాలలోని మగ్గాలకైనా తగు మిల్లుల ద్వారా నూలును సప్లయి చేయగలగాలన్నది మా లక్ష్యం చేయుచున్న పరిశీలన చేనేత వారు ఈ లక్ష్యాన్ని సాధించడం చాలా కష్టం అందువలన కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని మేము కోరుతున్నాము వారి సహాయం మాకు వుంటే సహకార పద్ధతిపై మరొక మిలును త్వరలోనే ఆంధ్ర రాష్ట్రంలో మరొకచోట ఏర్పాటుచేయగలము ఈ మిలుల నూలును చేనేతవారికి మాత్రమే ఎప్పుడు చేరుతుంది జరుగుతుంది

"ఈ మిలులో ఇంకా జరగవలసిన పనులు కొన్ని వున్నవి వెంటనే అదనంగా 9,000 మరకదుర్లను ఏర్పాటు చేయాలి. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయాన్ని కోరగా, వారు దయతో సొమ్ము నిధినుంచి 15 లక్షల రూపాయలు అప్పుగా కేటాయించినందుకు అభినందనాలు చెబుతున్నాము కేంద్రం కూడా త్వరగా ఆమోదించి ఈ సొమ్మును మాకు అందుబాటు చేసి ఈ సంవత్సరంలోనే మా కార్యక్రమం పూర్తి కావడానికి సహాయపడాలని కోరుతున్నాము

"పోతే, మిలులో కార్మికుల గృహవసతిని సమకూర్చవలసి వుంది ముందుగా 5½ లక్షల ఖర్చుతో 200 ఇళ్ళు కట్టాలనుకున్నాము పారిశ్రామిక గృహవసతి ప్రణాళిక కింద కేంద్రం ఇందుకు సహాయం చేయాలని కోరాము నా సందర్శన నిర్ణయం పడాలని వారి సహాయం వెంటనే అందించడానికి చేకూరగలదు సొమ్ము లేకుండా చేకూరగలదు పోతే పోగా మా కార్మికుల గృహవసతి, త్వరలోనే అవసరం కాగల మిలు ఆఫీసు భవనానికి, నిపుణుల ఇండ్లకు మొత్తం మూడున్నర లక్షలు కావాలి. ఈ మొత్తాన్ని నిధినుంచి గ్రాంటుగా పొందినప్పుడు ఈ కార్యక్రమాన్ని కూడా పూర్తిచేయగలము మా ఈ విజ్ఞప్తిని సానుభూతితో పరిశ్రమల మంత్రి పరిశీలించాలని కోరుతున్నాము

"ఈ మిలును నెలకొల్పడంలో అనేక రకాలుగా సహాయపడిన ఇండియా ప్రభుత్వానికి, ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలకు, సహకారశాఖ ఉద్యోగులకు, ఇంజనీర్లకు, కంట్రాక్టర్లకు మా అభినందనాలు తెలియజేస్తున్నాము"

ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిలు దిగ్విజయం కావాలని కోరుతూ ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, ఆంధ్రా గవర్నరు శ్రీ త్రివేది, మధ్యప్రదేశ్ గవర్నరు డాక్టర్ పట్టాభి సీతారామయ్య, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశ్‌ముఖ్, ఒరిస్సా గవర్నరుగా నియమితులైన శ్రీ కుమారస్వామిరాజా, మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీ ప్రభృతులు సందేశాలు పంపించారు

మిల్లు జనరల్ మేనేజరు శ్రీ జోసెఫ్ రెడ్డిగారు ఈ సందేశాలను చదివి వినిపించారు

మైసూరు వ్యవసాయమంత్రి డాక్టర్ ఆర్. నాగన్నగౌడ్, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి, కార్మిక మంత్రి శ్రీ వి వి గిరి, గృహ నిర్మాణ శాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, హోం మంత్రి డాక్టర్ కాట్జూ, డిప్యూటీమంత్రులు శ్రీ యం. సి. షా, శ్రీ భోంస్లే, ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి, ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ డి రమాకాంతిరావు గార్లు కూడా సందేశాలు పంపించారు.

"15 రకాల బట్ట చేనేతకు విధిగా ప్రత్యేకించాలి"

స్టోర్స్ పర్చేజి కమిటీవారికి శ్రీ ప్రగడ కోటయ్యగారి విజ్ఞాపన

మద్రాసు, ఫిబ్రవరి 9—ప్రభుత్వావసరాలకు కావలసిన వివిధవస్తువులను కొనుగోలు చేయడంలో భారత ప్రభుత్వం అవలంబించదగు విధానాన్ని సూచించుటకై శ్రీ టి టి కోటక్ అధ్యక్షతన నియమించబడిన స్టోర్స్ పర్చేజి కమిటీ నిన్న సదరన్ రైల్వే మేనేజర్ కమిటీరూంలో సమావేశమై వాణిజ్య, సహకార, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులనుంచి సాక్ష్యాలను స్వీకరించింది.

ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య (శాసనసభ్యుడు)గారు స్టోర్స్ పర్చేజి కమిటీ సభ్యులను నిన్న సాయంకాలం కలుసుకొని బట్టల కొనుగోలు విషయంలో భారత ప్రభుత్వం అనుసరించదగు విధానాన్ని గూర్చి గంటన్నర కాలం చర్చలు సాగించారు ఈ చర్చలలో ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘ సాంకేతిక నిపుణులు శ్రీ మాడా నరసయ్యగారు కూడా పాల్గొన్నారు.

భారత ప్రభుత్వానికి కావలసిన వివిధ రకాల బట్టలలో 15 రకాల బట్టలను చేనేత మగ్గాలమీదనే తయారు చేయగలవని మిగిలిన బట్టలు కూడా చేనేత మగ్గాలపై సులువుగా తయారు కావడానికి అనువుగా మార్పులు చేయవలసి వుందని శ్రీ కోటయ్యగారు నివేదించారు.

శ్రీ కోటయ్యగారిచ్చిన సాక్ష్యంలో యింకా ఇలా చెప్పారు:—

"ఆస్పత్రులకు కావలసిన బ్యాండేజీ గాజ్ గుడ్డలను తయారుచేయడంలో చిక్కు లేదు. కాని, వాటిని చలవ చేయడంలో కొంత చిక్కు ఏర్పడుతున్నది. అందువల్ల ఈ రకాల కోరా గుడ్డలను చేనేత నుంచి తీసికొని, ప్రభుత్వం సొంతబాధ్యతపై చలవ చేయించుకొనాలి. చేనేతవరిశ్రమ ద్వారా దిశాకు 50 నుంచి 100 పోగుల నూలు కంటే అదనంగా అద్దడానికి ప్రస్తుతానికి సాధనాలు లేవు. అందువల్ల రంగు గుడ్డల "షేడ్"లో లెక్కకు రాని కొంత తేడా ఏర్పడుతున్నది. ఈ తేడాను పట్టించుకోకుండా రంగు గుడ్డలను తీసికోవాలి ప్రతి అంగుళానికి లెక్క ప్రకారం పేక పోగులు వేయడం అందరికీ సాధ్యపడదు కాని, సుమారు రు 100/-ల ఖర్చుతో ఒక సాధనాన్ని మగ్గములో ప్రవేశపెట్టి ఎప్పుడు లెక్క ప్రకారం ప్రతిఅంగుళంలో పేక పోగులు వేయవచ్చు

"అంతేగాక మరొక 50 రూపాయల ఖర్చుతో ఒక సాధనాన్ని ప్రవేశపెట్టినప్పుడు 40 గజాల పొడవు కలిగిన కొన్ని రకాల బట్టలను యివ్వడానికి వీలున్నది ఈ రెండు సాధనాలు ప్రభుత్వావసరములకు కావలసిన బట్టలు నేయడానికి మాత్రం వుపయోగపడతాయి అందువల్ల ప్రభుత్వం ఏటా ఎన్ని బటాలను సంఘాలనుంచి ఈ రకాల బట్టలను కొంటామని హామీ యివ్వాలి అంతేకాక బట్టల నిడివుల్లో నూలికి రెండు మూడు అంగుళాల తేడా తోమాతం చేనేత మగ్గాలపై తయారు చేయడానికి అనుకూలం వుండి. బట్టల రూకం సరిగ్గా వుపయోగించే గంజిపైన, నేతకు వుపయోగించే నూలు నెంబరు, నాణ్యంపైన ఆధారపడి వుంటుంది. ఖచ్చితమైన నెంబరు, తూకం గల నూలు సరఫరా చేస్తే చెప్పిన తూకం ప్రకారం బట్టను యివ్వడానికి సాధ్యపడుతుంది.

"భారత ప్రభుత్వం వాడకం చేసే బట్టలలో కొంత భాగమును చేనేతకు కేటాయించాలి ఆ కోటాను వివిధ రాష్ట్రాలలోని రాష్ట్ర చేనేత సహకార సంఘాల మధ్య పంపిణీ చేసి, ప్రాథమిక చేనేత సహకార సంఘాల ద్వారా తయారు చేయించాలి. నూలు ధరలు రోజు రోజుకు తీయగా మారుతూ వుంటాయి కాబట్టి సరియైన నెంబర్ల, తూకం, పురికల నూళ్ళను సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించాలి బట్టల యంత్రాలకు నూలు గిట్టింపు రేటుకు సరఫరా అవుచుండగా చేనేత వారికి శ్రామికులు గిట్టింపు పైన నూటికి కనీసం 25 రూపాయలు అదనంగా చెల్లించవలసి వస్తున్నందువల్ల, ధరలో గల ఆ తేడాను భారత ప్రభుత్వం బట్టల ధరలో అదనంగా చేర్చాలి బట్టల ధరలను నిర్ణయించడంలో చేనేత పారిశ్రామికులకు జీవన భృతికి సరిపడ వేతనం ముట్టేటట్లు చూడాలి ఉత్పత్తి చేయించి, సరుకులను ఒకచోటకు చేర్చి, ప్రభుత్వమునకు సరఫరా చేస్తున్నందున రాష్ట్ర చేనేత సహకార సంఘాల కు తగిన కమీషను ఇవ్వాలి. నూలు, చేనేత బట్టలపై విధించబడుతున్న అమ్మకం పన్ను తొలగించబడునట్లు చూడాలి, లేదా బట్టల ధరలో అమ్మకపు పన్నును చేర్చాలి.

"ప్రస్తుతం చేనేత మగ్గాలు నేయగలిగివున్న 15 రకాలను చేనేతకు కేటాయించి, మిగిలిన రకాల బట్టకూడా చేనేత మగ్గాలు నేయుటకు వీలుగా "స్పెసిఫికేషన్సు" సవరించి భారత ప్రభుత్వావసరాలకు కావలసిన మొత్తం బట్టలను చేనేతపరిశ్రమనుంచి తీసికోవడానికి ఏర్పాటులు చేయాలి. ఈ విధంగా చేయడంవలన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వాటి అవసరాలకు కావలసిన బట్టలను చేనేతనుంచి తీసికొనడానికి దారి ఏర్పడుతుంది, సంవత్సరంలో 8, 9 మాసాలపాటు నిరుద్యోగంతో అలమటిస్తున్న చేనేత పారిశ్రామికులకు కొంతలో కొంత సహాయం జరగడమే కాక, నిరర్థమైన కొన్ని రకాల బట్టల నేతకు అలవాటుపడి, తగిన ప్రావీణ్యం సంపాదించి, ప్రభుత్వాలకు సంతృప్తి కలిగించ కలిగిన విధంగా వారి బట్టల అవసరాలను తీర్చగలరు."

సవరణ

[నిన్నటి "ఆంధ్రప్రభ" మొదటి పేజీ మొదటి కాలంలో "నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టుల కింద హైదరాబాదులో 1,10,000 ఎకరాలు, ఆంధ్రలో 50,000 ఎకరాల భూమి నీటిలో మునిగిపోతుందని ఆంధ్ర చీఫ్ ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ చెప్పినట్లు పొరపాటున ప్రకటింపబడింది. సిద్ధేశ్వరం ప్రాజెక్టు కింద సుమారు 1,10,000 ఎకరాలు, పులిచింతల కింద 50,000 ఎకరాలు మునుగుతాయని, నందికొండ ప్రాంతం అంతా కొండ ప్రాంతమైనందున ఆ ప్రాజెక్టు కింద ఎంత మునిగేదీ అంచనా వేయబడలేదని చీఫ్ ఇంజనీరు తెలిపారు. పాఠకులు ఈ విషయం గమనింప కోరుతున్నాము. —ఎడిటర్]

టిబెట్ సరిహద్దులో సేనల కేంద్రీకరణ

వార్తలు నిరాధారమైనవని ప్రధాని నెహ్రూ ప్రకటన

త్రివేంద్రం, ఫిబ్రవరి 8—టిబెట్ సరిహద్దులో సేనలు కేంద్రీకరించబడినట్లు కొన్ని వర్గాలలో ప్రచారంలో వున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, ఇండియా-టిబెట్ సరిహద్దులో సేనలు కేంద్రీకరించబడినట్లు తన కెట్టి సమాచారం ఇంతవరకు అందలేదని ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

ఇండో-చైనాలో శాంతి సాధన

బెర్లిన్ సభలో బిదా కొత్త ప్రణాళికను సూచిస్తాడట

పారిస్, ఫిబ్రవరి 8—నేటి మధ్యాహ్నం జరగనున్న అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఫ్రెంచి విదేశాంగమంత్రి మున్స్యూర్ బిదా ఇండోచైనాలో శాంతిసాధనకు ఒక కొత్త ప్రణాళికను ప్రతిపాదించగలడని పేరిచ్చటి అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఫ్రెంచి యూనియన్‌లోని అసోసియేటెడ్ రాష్ట్రాలు వియత్‌నామ్, లావోస్, కంబోడియాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటుచేయబడాలని, దానికి బహుశా ఒక వియత్‌మిన్ ప్రతినిధికూడా ఆహ్వానించబడవచ్చునని మున్స్యూర్ బిదా సూచించవచ్చునట.

ఇండో-చైనాకు ఫ్రెంచి రక్షణమంత్రి పయనం

పారిస్, ఫిబ్రవరి 7—ఇండోచైనాలో వియత్‌మిన్‌లతో ఎనిమిదేళ్లుగా ఫ్రెంచి సేనలు కొనసాగిస్తున్న యుద్ధ పరిస్థితిని స్వయంగా పరిశీలించే నిమిత్తం ఫ్రెంచి రక్షణ శాఖామంత్రి మున్స్యూర్ రెనీప్లె వెన్ నేటిరాత్రి ఇక్కడనుంచి విమానంలో సైగాన్‌కు బయలుదేరి వెళ్ళాడు.

ఈయనతో ఫ్రెంచి సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ పాల్ ఈలీ కూడా వెళ్ళాడు.

పోప్ ఆరోగ్యం

వాటికన్, ఫిబ్రవరి 7—పోప్ పన్నెండవ పయస్ ఆరోగ్యం బాగా క్షీణించి వచ్చుటికీ నిన్న రాత్రి కొంచెం కులాసాగా నిద్రపోగలిగాడని ఆయన సొంత డాక్టర్ ప్రకటించాడు.

పోప్ ఉదర కోశం కొంత చక్కబడిందని, అయితే చాలా నీరసంగా ఉన్నాడని కూడా వివరించాడు.

గడచిన రెండు వారాలుగా పోప్ ఎక్కిళ్ళతో, కడుపులోపొట్టలతో తీవ్రంగా బాధపడుతున్న సంగతి పాఠకులకు విదితమే.

లావోస్ రాజధానిపైకి వియత్‌మిన్‌ల పురోగమనం

అగ్రగామి దళాలు అప్పుడే శివార్లను చేరినవట

సైగాన్, ఫిబ్రవరి 8—

వియత్‌మిన్ సేనలు నేడు లావోస్ రాజధానీ నగరం లువాంగ్ ప్రబాంగ్‌పైకి శరవేగంలో పురోగమించి వెళుతున్నవనీ, వియత్‌మిన్ అగ్రగామిదళాలు సువాంగ్ నది మార్గాన అప్పుడే రాజధాని శివార్లను చేరినవనీ నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

రాజధానికి ఉత్తరంగాను, వాయవ్యంగాను వున్న ప్రాంతాలలోని ఫ్రెంచి, లావోషియన్ సైనిక దళాలు వెంటనే ఆ ప్రాంతాలను ఖాళీచేసి, రాజధానికి చుట్టూ పదిమైళ్ళ దూరంలో కేంద్రీకరించబడినట్లు కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

రాజధాని రక్షణ ఏర్పాటులన్నీ పూర్తి చేయబడినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తాను కడవరకు రాజధానీ నగరంలోనే వుండడానికి నిశ్చయించుకున్నాననీ, లావోషియన్ సైన్యం కట్టకడపటి సైనికుడు నేలకు ఒరిగేవరకు కూడా నిలిచి రాజధానిని రక్షించగలదనీ లావోస్ రాజు సిసవాంగ్ వాంగ్ నిన్న ప్రకటించాడు.

దక్షిణ లావోస్‌లో కంబోడియా సరిహద్దుకు దాదాపు 37 మైళ్ళ దూరంలో వున్న అటోపెన్ పట్టణాన్ని వియత్‌మిన్ సైనికదళాలు ఆక్రమించుకున్నవనీ, ఆ కొద్ది వేల మంది పౌరులు నివసిస్తున్న ఆ పట్టణ రక్షణకై నిల్వబడిన ఫ్రాంకో-లావోషియన్ దళాలు దానిని ఖాళీచేసి, దానికి పశ్చిమంగా సుమారు 69 మైళ్ళ దూరంలో మీకాంగ్ నదిఒడ్డునగల పాక్సేను చేరినవనీ తొలివార్తలు తెల్పుతున్నవి.

ఆ ప్రాంతంలో వున్న మూడు వియత్‌మిన్ పటాలాలు ఇప్పుడు కంబోడియాపై దండయాత్ర జరుపగల అవకాశం లేకపోలేదని ఇచ్చటి ఫ్రెంచి సైనిక నిపుణులు అంగీకరిస్తున్నారు.

ఈ ఉత్తర లావోస్ పరిసరాల్లో ఫ్రెంచి వున్నత దుర్గం డియెన్ బియెన్ ఫూ సమీపంలో వున్న విమాన స్థావరంపై వియత్‌మిన్ శతఘ్ని దళాలు ఫిరంగిగుండ్ల వర్షం కురిపించినవనీ, దీని ఫలితంగా రెండు ఫ్రెంచి విమానాలు ధ్వంసమై పోయినవనీ వియత్‌మిన్ రేడియో ప్రకటించింది. ఫిబ్రవరి ఆరవ తేదీని ఒక ఫ్రెంచి విమానం కూలకూల్చబడిందట.

పాన్‌మున్‌జాన్ చర్చలు

సమితి ప్రతినిధిగా డీన్ స్థానే మరొకరి నియామకం సంభవమట

న్యూయార్క్, ఫిబ్రవరి 7—కొరియా రాజకీయ సమావేశం ఏర్పాటులపై పాన్‌మున్‌జాన్‌లో కొంతవరకు కొనసాగి, ప్రతిష్టంభన ఏర్పడిన ప్రాథమిక చర్చలలో సమితి ప్రతినిధివర్గ నాయకుడుగా వుంటున్న మిస్టర్ ఆర్థర్ డీన్ ఆ పదవినుంచి ఉపసంహరించుకోబడి, ఆయన స్థానే మరొకరు నియమించబడినట్లు అమెరికా త్వరలోనే ఒక ప్రకటన చేయవచ్చునని నేడిక్కడ తెలుస్తున్నది.

ఇటీవల అనేక దేశాల ప్రతినిధులు కొరియా సమస్యపై మిస్టర్ డీన్‌తో చర్చలు జరిపారు.

మిస్టర్ డీన్ ఉపసంహరణవల్ల ప్రాథమిక చర్చలను తిరిగి కొనసాగించడానికి కమ్యూనిస్టులకు ఇక ఎట్టి అభ్యంతరం వుండబోదని ఇచ్చటి పరిశీలక వర్గాలవారు భావిస్తున్నారు.

లంకలో విదేశ వాణిజ్య సంస్థల పెట్టుబడులు

ఇతోధిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వ నిర్ణయం

కాండీ, ఫిబ్రవరి 8—

రాజకీయమైన షరతులు, నిర్బంధాలు లేకపోతే విదేశీ పెట్టుబడులను తాము సంతోషంతో స్వీకరించగలమని, ఆ పెట్టుబడులపై కలిగే లాభాలను స్వేచ్ఛగా తమ దేశాలకు పంపించుకోనిస్తామని లంక ప్రధాని సర్ జాన్ కొటెలవాలా నేడు అన్నారు.

ఆసియా, దూర ప్రాచ్యాల ఆర్థిక సంఘం పదవ సమావేశాన్ని క్వీన్స్ హోటల్‌లో ప్రారంభించిన సందర్భంలోనే సర్ జాన్ కొటెలవాలా పైవిధంగా అన్నారు.

ఈ సమావేశానికి 24 దేశాలనుంచి 150 మందికి పైగా ప్రతినిధులు వచ్చారు.

ఆసియా, దూరప్రాచ్యాలలోని ఆర్థిక పరిస్థితిని దేశాలవారీగా సమీక్షించడమే ఎజెండాలోని ముఖ్యాంశం. ఈసమావేశం పదిరోజులపాటు జరుగవచ్చునని కొంటున్నారు.

దేశదేశాల లక్ష్యాలు మహోన్నత్వం ప్రాతిపదికగా గల అంతర్జాతీయ సహకారంవల్ల సాధించగలమనే తాము నమ్ముతున్నామని ఆయన అన్నాడు.

లంకకు విదేశీ పెట్టుబడుల ఆవశ్యకతను గురించి చర్చిస్తూ, విదేశీ పెట్టుబడిదారులకు సర్వవిధ సౌకర్యాలను సమకూర్చడానికి తమ పెట్టుబడులపై లాభాలను, ఆ తర్వాత పెట్టుబడిని తమ దేశాలకు పంపుకోనడానికి, సంస్థలను యథేచ్ఛగా నిర్వహించుకోనడానికి, సంస్థలను నడిపే విదేశీయులకు తాత్కాలిక నివాసానుమతిపత్రాలు నీయడానికి తాము అంగీకరించి, అనేకవిధాల సాయపడగలమని, దేశానికి ప్రత్యేకావసరాల సందర్భంగా ప్రత్యేక సౌకర్యాలను కలిగించడానికి కూడా సిద్ధపడగలమని ఆయన అన్నాడు.

పన్నులు మొదలైన వాటి విషయంలో కూడా సౌకర్యాలు కలిగించగలమన్నాడు.

విదేశీ పెట్టుబడిదారులు స్థానికంగా కూడా కొంత పెట్టుబడిని సేకరించడం తమకే మంచిదన్న సంగతిని గ్రహించగలగని, దిగుమతుల భారాన్ని తగ్గించి నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి దోహదమిచ్చే ఉత్పత్తుల విషయంలో ఏ సంస్థలైనా నెలకొల్పబడితే వాటికి ప్రత్యేక సౌకర్యాలను కలిగించడానికి తన ప్రభుత్వానికి అభ్యంతరం వుండబోదని కూడా ఆయన అన్నాడు.

ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను స్థాపించడానికి జనరల్ అసెంబ్లీ యోచిస్తున్నదని కూడా ఆయన అన్నాడు.

ఈ సమావేశం ఆసియా ఆర్థిక సమస్యలపై రేపు చర్చ జరుపుతుంది.

అధ్యక్షుడుగా దేశాయ్ ఎన్నిక

కాండీ, ఫిబ్రవరి 9—మిత్రరాజ్య సమితి ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఆసియా, దూరప్రాచ్యాల ఆర్థిక సంఘానికి ("ఈకాఫే") లంకలోని ఇండియా హైకమీషనర్ శ్రీ సి. సి. దేశాయ్ నేడు ఇండోనీసియన్ ప్రతినిధి ప్రొఫెసర్ జకోహాది కుసుమో స్థానే ఈ ఏడాదికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

బర్మీస్ ప్రతినిధి యు టిన్ పే ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

కోమిన్‌టాంగ్ ప్రతినిధి హాజరు కావడంపట్ల ఇండియాలోని సోవియట్ రాయబారి మున్స్యూర్ ఎం. ఏ. మెంషికోవ్ ఆక్షేపణ తెలుపుతూ, చైనీస్ రిపబ్లిక్‌ను ఆహ్వానించాలన్నాడు. దక్షిణ కొరియా వియత్‌నామ్‌ల ప్రాతినిధ్యం కూడా నక్రమమైనది కాదన్నాడు.

చైనీస్ రిపబ్లిక్‌ను ఆహ్వానించాలన్న ప్రతిపాదనను ఇండియా సమర్థించగా ఫిలిప్పైన్స్ వ్యతిరేకించి వచ్చే సమావేశానికి వాయిదా వేయాలంది. ఫిలిప్పైన్స్ ప్రతిపాదన వోటింగ్‌లో నెగ్గింది.

బ్యాంగ్‌కాక్‌లో కార్యాలయం

ఆసియా, దూరప్రాచ్యాల ఆర్థిక సంఘ కార్యాలయం బ్యాంగ్‌కాక్‌లోనే వుండగలదని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలోని ఆర్థిక సాంఘిక శాఖల సహాయ కార్యదర్శి మిస్టర్ జాక్లిన్ పైకాట్ నేడు అన్నారు.

ధగవదులలో ఒకరుకుమకుమ లేకుండా చెయ్యడానికి, ప్రత్యేక అభివృద్ధి నిధిని [illegible]

ఆస్ట్రియా శాంతి సంధిపై చర్చకు అగ్రరాజ్య విదేశమంత్రుల నిర్ణయం

బెర్లిన్, ఫిబ్రవరి 8—

అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రులు నేటి రహస్య సమావేశంలో శుక్రవారం లోపుగా ఆస్ట్రియా శాంతి ఒడంబడికను గురించి చర్చించడానికి నిర్ణయించారని నాలుగు గంటలసేపు జరిగిన సమావేశానంతరం ప్రకటించబడింది.

బెర్లిన్‌లో చర్చలకు తమ విదేశాంగ మంత్రి నాయకత్వాన ఆస్ట్రియన్ ప్రతినిధివర్గం రేపు బయలుదేరగలదని ఆస్ట్రియన్ ప్రభుత్వం వియన్నాలో ప్రకటించింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం నాటి నుంచి ఆస్ట్రియా అగ్రరాజ్య చతుష్టయం ఆక్రమణలో వున్నది. 1947 నుంచి ఆస్ట్రియా శాంతిసంధి పరిష్కారానికై విదేశాంగమంత్రుల డిప్యూటీలు 260 సమావేశాలు జరిపారు.

చైనాతో సహా అగ్రరాజ్య పంచక సమావేశానికి రష్యా చేసిన ప్రతిపాదనలు కూడా చర్చించబడినవని ఈ ప్రకటన తెలియజేస్తున్నది. అయితే, ఆ చర్చల వివరాలు సూచించబడలేదు.

ఈ సమావేశంలో ఆయుధ విసర్జనపై రష్యా చేస్తూవచ్చిన ప్రతిపాదనలను గురించి చర్చించినదీ, లేనిదీ పేర్కొనబడలేదు.

పన్నెండు సర్వసభ్య సమావేశాలకు పిమ్మటనే విదేశాంగ మంత్రులు యీ రహస్యం జరిపారు.

ఆయుధ విసర్జన సమస్యపై ప్రపంచ రాజ్యాల సభకు రష్యా ప్రతిపాదించే పక్షంలో దీనిని మిత్రరాజ్యసమితిలోనే చర్చించాలని చెప్పి తిరస్కరించడానికి పాశ్చాత్య రాజ్యాల విదేశాంగమంత్రులు ముందే నిర్ణయించుకొన్నారు.

ఒక వారం రోజులపాటు తూర్పు బెర్లిన్‌లోని సోవియట్ కార్యాలయంలో సంభాషణలు జరిగినమీదట విదేశాంగమంత్రుల సమావేశం యిటుపైన పశ్చిమ బెర్లిన్‌లోనే జరుగుతుంది.

తూర్పు జర్మనీలో అశాంతి

బెర్లిన్, ఫిబ్రవరి 8—నిర్నిబంధమైన ఎన్నికలకు మాకు అవకాశమీయని పక్షములో జూన్ 17 వ తేదీ నాటి సంఘటనలు తిరిగి సంభవించగలవని సోవియట్ విదేశాంగమంత్రి మున్స్యూర్ మోలటాఫ్‌ను హెచ్చరించే పోస్టరులు రాత్రి పోట్స్‌డాంలోని గోడలపై కనిపించినవి కాని, తూర్పు జర్మనీ పోలీసులు వాటిని తుడిచివేశారు.

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశం విఫలమైతే జరగదగు అసమ్మతి ప్రదర్శనలను అప్పటికప్పుడు అణచివేయడానికి కమ్యూనిస్టు ప్రభుత్వాధికారులు విపులమైన ఏర్పాట్లు చేశారు. తూర్పు బెర్లిన్‌లోని కమ్యూనిస్టు ప్రధాన కార్యాలయానికి ప్రదర్శనల విషయంలో జాగరూకత వహించవలసినదిగా యితర శాఖాకార్యాలయాలకు ఆదేశించవలసినదిగా ఉత్తరువు చెయ్యబడింది.

బ్రిటిష్ మోటారు నౌక "ఫెన్ మూర్" ఫిలిప్పీన్స్ ఆగ్నేయదిశలో వున్న ప్రాంతంలో శనివారం నాడు మునిగి పోయింది. [illegible] చెప్పబడినారు.

ఈజిప్ట్ పురోగమనం

జనరల్ నజీబ్ కృషికి సర్దార్ పణిక్కర్ ప్రశంస

సూయజ్‌పై ఒడంబడిక త్వరలో సంభవమట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

సూయజ్ మండలం భవితవ్య సమస్యా పరిష్కారానికై బ్రిటన్, ఈజిప్టులు మరొకసారి గట్టి ప్రయత్నం చేయగలవని తాను విశ్వసిస్తున్నట్లు ఇటీవలివరకు ఈజిప్టులో ఇండియా రాయబారిగా పనిచేసిన సర్దార్ కె. యం. పణిక్కర్ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో విశదం చేశారు.

ఉభయపక్షాల మధ్య ఒడంబడిక రిపోర్టు మాత్రం సిద్ధమవుతున్నదనీ, అయితే ఇప్పుడే పరిస్థితి క్లిష్టరూపం ధరించిందనీ, అంతమాత్రం చేత నిరాశ చెందవలసిన అగత్యమేమీ తనకు కనబడడం లేదనీ ఆయన వివరించారు.

మధ్య ప్రాచ్య దేశాలన్నీ కూడా సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పునస్సంపాదించుకోడానికి దీక్షతో కృషి చేస్తున్నవనీ, ఆధిపత్య సాధనకై అగ్రరాజ్యాలు వేస్తున్న ఎత్తుల ప్రభావం వాటిపై ఏదో ఒక రూపంలో కానవస్తున్నదనీ, తన భూభాగంపై బ్రిటిష్ సేనలు ఇప్పటికీ తిష్ఠవేసుకొని కూర్చొనడాన్ని ఈజిప్షియన్‌లు యావన్మంది కూడా తమ సంపూర్ణ స్వాతంత్ర్యానికి వ్యాఘాతంగా పరిగణిస్తున్నారనీ కూడా ఆయన అన్నారు.

ఈజిప్టులో విప్లవ ప్రభుత్వం నానాటికీ బలపడుతూ దేశాభ్యుదయకరములైన అనేక సంస్కరణలను సమర్థంగా అమలు జరుపుతున్నదనీ, ఈజిప్టు ఇండియా పట్ల అమిత స్నేహభావంతో వ్యవహరిస్తున్నదనీ ఆయన తెలియజేశారు.

ఈజిప్టులో విప్లవానికి కారణాలు

ఈజిప్టు ప్రస్తుత పరిస్థితిని గురించి వివరిస్తూ సర్దార్ పణిక్కర్ ఇలా అన్నారు.

"ఈజిప్టుకు సంపూర్ణ స్వాతంత్ర్య సాధనే అక్కడ బయలుదేరిన విప్లవోద్యమానికి ప్రధాన లక్ష్యం అయితే, పాత ఫ్యూడల్ వ్యవస్థను నశింపచేయడానికి, అవినీతికర శక్తులను నిర్మూలించి, కొన్ని రకాల నాయకత్వాన్ని తొలగించడానికి కూడా అది కంకణం కట్టుకున్నది.

"ఈజిప్టులో విప్లవ ప్రభుత్వం నానాటికి పటిష్టతర మవుతున్నది. అయితే అచ్చటి పరిస్థితి స్వరూపం ఇంకా పూర్తిగా స్పష్టపడలేదు. నజీబ్ ప్రభుత్వం ముందు మొదట రాజరికానికి, పెద్దపెద్ద భూస్వాములు, పాషాలు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫ్యూడల్ విధాన చిహ్నాలను నశింపచేసి పాత హయాంతో సంబంధించిన రాజకీయ పక్షాలను రద్దుగావించింది. కడకు మతావేశం ప్రాతిపదికగాగల ముస్లిం సోదర సంఘాన్ని సయితం చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించింది. ఈ విధంగా విప్లవ ప్రభుత్వం ఈజిప్టుపై పూర్తి కంట్రోల్‌ను సాధించింది.

ఆర్థిక సమస్యలు

"దేశంలో ఇతోధికంగా పంటలు పండించడానికి, నీటిపారుదల సౌకర్యాలను సమకూర్చడానికి, దేశాన్ని పరిశ్రమలమయం గావించడానికి గల అవకాశాలను నజీబ్ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది. ఈ సందర్భంలో అది బృహత్ప్రణాళికలను రూపొందిస్తున్నది కూడా.

"జనాభా పెరుగుదల ఈజిప్టుకు ఒక పెద్ద సమస్యగా పరిణమించింది. ఈజిప్టు జనాభా ఇప్పుడు రెండు కోట్లు. కాగా, దానిలో సేద్య యోగ్యమైన భూమి విస్తీర్ణము 14,000 చదరపు మైళ్ళు మాత్రమే వున్నది. కనుక పంటభూముల విస్తీర్ణాన్ని పెంచడానికి ప్రభుత్వం ఒక ఎత్తైన డామ్‌ను నిర్మించబోతున్నది. దీనిఫలితంగా అదనంగా సుమారు 30 లక్షల ఎకరాల భూమి వ్యవసాయయోగ్యంగా మారగలదని అంచనా వేయబడింది. ఈ ప్రణాళికను కార్యరూపం పొందించడానికి 20 కోట్ల పౌనులు వ్యయం కాగలదు. ఇది సరిగా ఎప్పుడు ప్రారంభించబడేదీ ఇంకా ఇదమిత్థంగా చెప్పడానికి వలను పడదు.

"ఇక, పరిశ్రమల అభివృద్ధికి సంబంధించి, ఈజిప్టులో ఒక ఉక్కు ఉత్పత్తి కర్మాగారాన్ని, ఎరువుల ఫ్యాక్టరీలను స్థాపింపజేయడానికి ప్రభుత్వం ఒక జర్మన్ సంస్థతో సంప్రతింపులు సాగిస్తున్నది.

కడు సమర్థులైన నాయకులు

"ఈజిప్షియన్ విప్లవ ప్రభుత్వ నాయకులు కడుసమర్థులు. తాము తలపెట్టిన పనిని పూర్తిచేసేవరకు నిద్రపోరు. కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న అన్ని దేశాలలో వలెనే ఈ సమస్యలన్నీ వారికి కొత్తవే. వారు క్రమంగా మంచి అనుభవం గడిస్తున్నారు.

"ఈజిప్టు ప్రెసిడెంట్ జనరల్ నజీబ్, ప్రధాని కర్నల్ నజీర్ కూడా మంచి భావనా పాటవం, గొప్ప శక్తిసామర్థ్యాలు గల ఉత్సాహవంతులు. దేశానికి శ్రేయోదాయకమని తాము నమ్మినదానిని వారు దీక్షతో అక్షరాల అమలుజరుపుతారు. జనరల్ నజీబ్ నిత్యోత్సాహి, స్నేహపాత్రుడు, నిరాడంబరజీవి. గాంధీమహాత్ముని అడుగు జాడలలో నడవడానికి సదా ప్రయత్నిస్తూ వుంటాడు. కర్నల్ నజీర్ కార్యదక్షుడు. విప్లవ ప్రభుత్వానికి ఈయన పట్టుకొమ్మ అని చెప్పవచ్చు. వీరు కొన్ని పొరపాటులు చేస్తే చేసివుండవచ్చు; ఇకముందు కూడా చేయవచ్చు, అయితే, తాము తలపెట్టిన కార్యాలను నిర్వహించడానికి ఇది ఒక్కటే మార్గం.

ఇండియా, ఈజిప్టుల మైత్రి

"ఇండియా విషయంలో ఈజిప్టు అతి మంచి కూడా స్నేహపూర్వక విధానానే అనుసరిస్తున్నది. రెండు దేశాల లక్ష్యాలు ఒకటే. భారతీయులు తమకు ఆప్త మిత్రులని ఈజిప్షియన్‌లకు చక్కగా

(మిగతా 4 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

తెలుసు, రాజకీయాలతో మతాన్ని ముడిపెట్టరాదని నవ ఈజిప్టుకూడా విశ్వసిస్తున్నది. ఈజిప్షియన్ ముస్లిం సోదర సంఘాన్ని నిషిద్ధ సంస్థగా ప్రభుత్వం ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. ఒకటిన్నర సంవత్సరాలు నేను ఈజిప్టులో గడిపినప్పటికీ ఏదో విదేశంలో వుంటున్నట్టు నాకెన్నడూ అనిపించలేదు. నాపట్ల ఈజిప్షియన్‌లు అమిత స్నేహాదరాలను ప్రదర్శించారు. ఈజిప్టు, ఇండియాల స్నేహ సౌహార్దంపైనే మధ్య ప్రాచ్యంలో సుస్థిరత, శాంతి ఆధారపడి వున్నవని అనేక ఈజిప్షియన్ వర్గాలకు చెందినవారు ప్రబలంగా విశ్వసిస్తున్నారు"

సూడాన్ భవితవ్యం

సూడాన్ భవితవ్యంపై తన అభిప్రాయాలను విశదీకరిస్తూ సర్దార్ పణిక్కర్ క్రింది విధంగా పేర్కొన్నారు:

"నేను కార్టూమ్‌లో చూసినదాన్ని బట్టి, సూడానీస్ నాయకులతో నేను జరిపిన చర్చలనుబట్టి, సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందడానికి అనువైన పరిస్థితులు ఇప్పుడు సూడాన్‌లో ఏర్పడివున్నట్లు నాకు నమ్మకం కుదిరింది. అయితే, సూడానీస్ ఈజిప్టుతో ఎట్టి సంబంధం పెట్టుకోరని గోరడం లేదని నా అభిప్రాయం కాదు. ఈజిప్టు, సూడాన్‌లకు నైలునది జలాలవంటి ఉమ్మడి ప్రయోజనాలు అనేకం కలవు. ప్రస్తుతం సూడాన్‌లో ప్రజాదరణ పొందుతున్న నాయకులందరు కూడా స్వదేశాభ్యుదయ సాధనకు కంకణం కట్టుకున్నట్టివారే.

"ఇప్పుడు సూడాన్‌లో సుమారు 29,000 మంది భారతీయులు నివసిస్తున్నారు. [illegible] ఉజ్జ్వల భవిష్యత్తు లభించగలదని నా విశ్వాసం." చెప్పబడినారు.

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్ట్‌తో
పయోరియా
నుండి కాపాడుకోండి

పయోరియాను రానివ్వకండి
ఫోర్‌హాన్స్
Forhans

బ్రాంకైటిస్ మూలంగా 'నా శ్వాసకోశాలలో మంట పుట్టింది' కాని
పెప్స్
శ్వాసబాధను, మంటను వెంటనే నివారించినవి

పెప్స్ టేబ్లెట్లు గొంతు రొమ్ము బాధోపశమన, నివారకశక్తులు కలవి, మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ వారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుక, శ్వాసమార్గంగుండా, శ్వాసకోశాలకు కొనిపోబడుతాయి, ఇలా అవి నేరుగా మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణిచివేస్తాయి, గొంతు పుండు బాధను ఉపశమింప జేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్‌ఫ్లుయెంజా, బ్రాంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.
PEPS
పెప్స్ గొంతు, రొమ్ము టేబ్లెట్లు
మందులమ్మేవారి అందరివద్దా లభిస్తాయి
సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాసు.


ఉల్లాసముగానుండుడు!
మృదువుగా నుండుడు!
సౌఖ్యముగా నుండుడు!
CHARMIS
ఉల్లాసముగా నుండుడు: స్నానము చేసిన పిమ్మట, శరీరమంతటను చార్మిస్ టాల్కమ్ పౌడర్ అద్దుకొనినయెడల మీరు ఎంతో ఉల్లాసముగా ఉందురు.
మృదువుగా నుండుడు: సున్నితమైన భాగములపై చార్మిస్ టాల్కమ్ పౌడర్ ఎక్కువగా అద్దుకొనినచో, దాని పొర వస్త్రమువలె మృదువుగా నుండి మీ శరీరము పెళుసుబారనీయదు.
సౌఖ్యముగా నుండుడు: స్వల్పవ్యయముతో సౌఖ్యమనుభవించుటకు చార్మిస్ టాల్కమ్ పౌడరును తరచుగాను విరివిగాను వాడుడు.
చార్మిస్
టాల్కమ్ పౌడర్
మనోహరముగా సుఖమునిచ్చు పరిమళముగలది
కాల్గేట్ వారి చార్మిస్ పరిమళ ద్రవ్యములలో ముఖమునకు ఉపయోగించుటకు అన్ని విధములైన శరీరములకును సంపూర్ణముగా తగియుండెడు, సర్వోపయుక్తమైనది ప్రసిద్ధమైన క్రీము, స్నోలు రెండు గలవు
CH-TPC/4



పెర్కిన్సు డీసెల్ యింజను నిస్సందేహంగాను, సమర్థంగాను తక్కువ నూనె ఖర్చుతో పనిచేయును. ఎక్కువ సమర్థంగా పని చేసేందుకును, యిబ్బంది లేకుండా లాభకరమైన సర్వీసుకు, గ్యాస్‌లైన్ సరుకుతో పోల్చి చూస్తే మైలుకు 3 అణాలు ఆదా చేసుకొనేందుకు, బస్సు డ్రయివర్లు అంగీకరించుటకు అధికంగా పెర్కిన్సు డీసెల్ యింజన్లు వాడుచున్నారు
PERKINS FOR PEP

Simpson & Co. Ltd
MADRAS-2
Branches:
OOTACAMUND—BANGALORE
TIRUCHIRAPALLI—SECUNDERABAD (Dn.)
అధికారం పొందిన డీలరు: శ్రీ కృష్ణా మోటార్ అండ్ యింజనీరింగ్ వర్క్సు, విజయనగరం; జార్జి ఓక్సు లిమిటెడ్, బెజవాడ, కోయంబత్తూరు, మధుర, డి. యస్. ఆటోమొబైల్స్, నెల్లూరు.

జ్ఞాపకమున్నదా?
ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్
పద్ధు నెం. 2 కు మీ ఎంట్రీలు
పంపారా?
ఆఖరు ముగింపు తేదీ
11-2-54 గురువారం

లయన్ డీసెల్
యింజన్, 8/10 హార్స్ పవర్



హారిజంటల్ టైప్ * వింగర్ ఫ్లైవీల్ *
నాలుగు స్ట్రోక్ * సొలిడ్ యింజక్షన్ *
1500/1750 RPM
శక్తి సరఫరాకు ఫ్లైవీల్ పూర్తి పరిభ్రమణముతో
బెల్ట్ డ్రయివ్ షాఫ్ట్ సగము వేగముతో నిచ్చును.
హిందూస్థాన్ మోటార్ కార్పొరేషన్ లిమిటెడ్
8 రాయల్ ఎక్స్చేంజి ప్లేస్ కలకత్తా; ఫ్యాక్టరీ ఉత్తరపారా
ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు:- కిసాన్ ఇంజనీరింగ్ కంపెనీ, ఏలూరు

ARMSTRONG SIDDELEY



ఆయిల్ యింజన్లు

మెషినరీలో దేనికైనను

మాకు వ్రాయండి

కే. ఎస్. శివ్‌జీ & కో.

178/79, బ్రాడ్వే, మద్రాసు.1.

"నూతన ప్రాథమిక విద్యా విధానం శ్రేయస్కరం"

ఇతరచోట్లకూడా మద్రాసు ప్రణాళిక అమలుకు కేంద్ర విద్యా సలహా సంఘం సిఫారసు

సెకండరీ విద్యావిధానంలో పెద్దమార్పులు జరగాలనికూడా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

చెన్నరాష్ట్రంలో అమలుపరచబడ్డ నూతన ప్రాథమిక విద్యా విధానం శ్రేయస్కరమైనదని, తాత్కాలిక చర్యగా దానిని అమలుపరచవచ్చునని కేంద్ర విద్యా సలహాసంఘం నేడు పేర్కొన్నది.

దేశానికి బేసిక్ విద్యావిధానమే ఉత్తమమని కేంద్ర విద్యా సలహా సంఘం అభిప్రాయపడినప్పటికీ, మద్రాసు ప్రభుత్వం అమలుపరచిన నూతన ప్రాథమిక విద్యా విధానంవంటి దానిని యితర రాష్ట్ర ప్రభుత్వాలుకూడా సరైన అజమాయిషీక్రింద అమలుపరచి, ఫలితాలు ఎలావుంటవో చూడాలని సిఫారసు చేసింది.

దేశంలోని సెకండరీ విద్యావిధానాన్ని సాకల్యంగా పునర్నిర్మించే నిమిత్తం సెకండరీ విద్యావిధాన సంఘం చేసిన సిఫారసులను కూడా కేంద్ర విద్యా సలహా సంఘం నేడు కొన్ని మార్పులతో ఆమోదించింది.

మద్రాసు నూతన విద్యావిధానం గురించి ఈ సంఘం చేసిన తీర్మానంలో యిలా వున్నది.—

"దేశంలోకల పిల్లల లో సాధ్యమైనంత ఎక్కువమందికి విద్య లభించేటట్టు చెయ్యడానికి మద్రాసు విద్యావిధానం ఒక గొప్ప యత్నం. ఇందువల్ల పిల్లలందరకు ప్రాథమిక విద్యకను గరపాలనే రాజ్యాంగ నిబంధన్ని పాలించడానికి ముది తోడ్పడ మిస్తుంది. పాఠశాలకు వెలుపల జరిగే పనిపాటలపై సరైన అజమాయిషీ విహిస్తే, పాఠశాలలో చదువుకొనే కాలం తగ్గించడంవల్ల పిల్లల చదువు కేమీ భంగం కలుగదు పాఠశాలలకు వెలుపల పిల్లలు బైటా చేసే పనిపాటలను మాత్రం ఎపులేకర్ కమిటీ చేసిన సూచనల ప్రకారం జాగ్రత్తగా అజమాయిషీ చేస్తూ వుండాలి వాటివల్ల కలిగే ఫలితాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వుండాలి

"అయితే ఈ పథకాలు తాత్కాలికంగా మాత్రమే శేమస్కరమనే విషయాన్ని ఈ సంఘం స్పష్టపరచదలచుకొన్నది పిల్లలందరికి విద్యాసౌకర్యాలు కల్పించడానికి ప్రస్తుతం డబ్బు లేనందువల్ల మాత్రమే ఇది అనుబంధపు చర్యగా వచ్చింది ఎప్పటికైనా బేసిక్ విద్యావిధానమే దేశానికి ఉత్తమమని ఈ సంఘం భావిస్తున్నది అన్ని విద్యాసౌకర్యం కల్పించడం సాధ్యమయ్యే వరకు యటువంటి విద్యావిధానాన్ని యితర రాష్ట్రాలు కూడా సరైన అజమాయిషీ క్రింద అమలు పరచి మార్గదర్శకం చూపించవలసిందని ఈ సంఘం సిఫారసు చేస్తున్నది"

సెకండరీ విద్యావిధానం

"సెకండరీ విద్యావిధాన పరిశీలక సంఘం చేసిన సిఫారసులను అమలుపరచడంలో ముందు తీసుకోవలసిన చర్యలు నిర్ణయించే నిమిత్తం నియమించబడ్డ ప్రతినిధుల సంఘం అందజేసిన నివేదికను కూడా కేంద్ర విద్యా సలహా సంఘం నేడు పరిశీలించి కొన్ని సూచనలు చేసింది సెకండరీ విద్యా విధానం విషయంలో ఈ సంఘం ఇలా పేర్కొన్నది.

"మొత్తం ఎనిమిది సంవత్సరాలు నమర్థితమైన ఎలిమెంటరీ (బేసిక్) విద్యాశిక్షణ, మూడు నాలుగు సంవత్సరాలు సెకండరీ విద్యా శిక్షణ కొనసాగాలని ఈ సంఘంసూచిస్తున్నది హ్యుమానిటీస్‌లోనూ సైన్సులోనూ, సాంకేతిక, వ్యవసాయ, వాణిజ్యాది విషయాలలోను, లలితకళలలోను, గార్హ స్థ్య శాస్త్రాలలోను వివిధ తరగతులు నిర్వహించబడాలి.

"ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా వున్న రాష్ట్రాలలో వాటిని వచ్చే యేడు సంవత్సరాలలోను బహుళ ప్రయోజన పాఠక సంస్థలుగా మార్చాలి ఈ కార్యక్రమాన్ని అనుభవపూర్వకంగా చేపట్టవలెను, గ్రామాల లోని పాఠశాలలలో వ్యవసాయ విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడాలి.

"హైస్కూళ్ళలో విభిన్న తరగతులను నిర్వహించడానికి వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటికి ఆర్థిక సహాయం చెయ్యాలి సాంకేతిక విషయాలలో విద్యాభ్యాసం చేసే ఉపాధ్యాయులు ఎక్కువగా వున్నారు కనుక, అట్టివారికి ప్రత్యేక జీతమివ్వాలి. "ఎకడమిక్ గ్రూప్"లో మాత్రమే కాక, కనీసం ఒక "సాంకేతిక గ్రూప్"లో నైనా శిక్షణ గరపే యేర్పాటువుంటే తప్ప కొత్త హైస్కూళ్ళకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ సామాన్యంగా గుర్తింపునివ్వకూడదు

"మంచి హైస్కూలు పెట్టబడడానికి వీలుగా పతి పాఠశాలకు ప్రారంభంలో 5,000 రూపాయల గ్రాంటు ఇవ్వాలి దీనిలో రెండు పాళ్ళు రాష్ట్ర ప్రభుత్వాలు, ఒక పాలు కేంద్ర ప్రభుత్వం భరించవచ్చు.

"ఇప్పుడున్న పరీక్షాపద్ధతిని మార్చడం కూడా అవసరం స్కూల్ ఫైనల్ తరగతిలో విద్యాభ్యాసం పూర్తి అయ్యేవరకు కూడా ఎటువంటి పరీక్షలు జరగకుండా వుండకుండా మంచిది సంవత్సరాంతాన జరిగే పరీక్షలకంటే, అప్పుడప్పుడు జరిగే పరీక్షలకే ప్రాధాన్యమివ్వాలి

"ఉపాధ్యాయులకు ట్రైనింగ్, ఫీజు, ఇమ్యూనిటీ సౌకర్యాలు ఒకే ప్రణాళిక కళ్లా లభించేటట్టు తగు పద్ధతిని రూపొందించాలి. "ట్రెయినింగ్ కాలేజీలలో మరియు చదువుతున్న వారి వద్ద జీతాలు పుచ్చుకో కూడదు.

"హైస్కూల్ విద్యార్థులు తమ అభిరుచినిబట్టి, తాము పొందిన శిక్షణనుబట్టి తగు ఉద్యోగాన్ని సంపాదించుకోడానికి వీలుగా ప్రతిరాష్ట్రంలో తగిన సిబ్బందిని యేర్పాటు చెయ్యాలి.

"ప్రభుత్వోద్యోగంలో పని చెయ్యడానికి అవకాశమిచ్చే గరిష్ఠ వయఃపరిమితిని తగ్గించాలని స్కూల్ ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారిని సామాన్యంగా ప్రభుత్వోద్యోగాలలో చేర్చుకోవచ్చునని సెకండరీ విద్యావిధాన పరిశీలక సంఘం చేసిన సూచనలను రాష్ట్ర ప్రభుత్వాలన్నీ పరిశీలించాలి.

"సెకండరీ విద్యావిధాన పరిశీలక సంఘం చేసిన సిఫారసులు ఎంతవరకు అమలు జరుగుతున్నవో పరిశీలించేనిమిత్తం కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రత్యేకంగా కొంత సిబ్బందిని యేర్పాటు చెయ్యాలి అవసరమైతే, దీనికి సహాయంగా వుండడానికి ఒక స్థాయి సలహా సంఘాన్ని కూడా నియమించాలి

బాలికల విద్య

"ఇక బాలికల విద్యావిషయం—గ్రామాలలోని అన్ని పాఠశాలలలోను సాధ్యమైన సందర్భాలలో పాఠశాలల నిర్వహణకు అవ అజమాయిషీదారులను నియమించాలని ఈ సంఘం సూచిస్తున్నది పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయుల స్థానాలను ఈ ఎడవులకు నియమించాలి పాఠశాలల ఆవరణలలోనే ఉపాధ్యాయులకు అద్దెలేకుండా గృహవసతి కల్పించాలి

"వచ్చే ఐదు సంవత్సరాలలోను విద్యావిషయంలో ఉపాధ్యాయులు కుండవలసిన అర్హతలను ఆయా విద్యాశాఖల వారు తగు విధంగా ఉపయోగించి పరిశీలించాలి.

"విద్యాభ్యాసం ముగిసేవేట్టు ఉపాధ్యాయులు కాలేజీ బాలికల వద్ద నుంచి ఏమి, ఎనిమిది తరగతుల గా జీతం పుచ్చుకో కూడదని, అంతేకాక ఉన్నత తరగతులలోను, ట్యూయిషన్ ఫీజులోను, సయి పెంపకూడాదన్నాలని ఈ సంఘం సూచిస్తున్నది"

ఈ సంఘం రేపు యూనివర్సిటీ విద్యా విధాన పరిశీలక సంఘం సిఫారసులను అమలు పరచడానికి తీసికోదగు చర్యలను పరిశీలిస్తుంది.

ఇనాం భూములు సమస్య పరిశీలన

శ్రీ కళా వెంకటరావుగారి నియామకం

విజయవాడ, ఫిబ్రవరి 8—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం రాజకీయ బాధితుల కమ నిర్ణయాలను తెలుసుకొనడానికి శ్రీ కళా వెంకటరావుగారు కన్వీనరుగా నియమించిన ఉపసంఘంలో శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, వేముల కూర్మయ్య, పి రంగారెడ్డి, పి హెచ్. మూర్తిరాజు, బి కృష్ణమూర్తి రావుగార్లు సభ్యులుగా నియమించబడ్డారు.

ఆంధ్రరాష్ట్రంలో ఇనాం భూముల సమస్యను పరిశీలించి, తగు పరిష్కార సూచనలను చేయాలని శ్రీ కళా వెంకటరావుగారిని కోరుతూ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం మరొక తీర్మానం చేయబడింది

విజయవాడ మునిసిపల్ చెయిర్మన్‌ను తొలగించడానికి మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రతిపాదనపై కార్యవర్గం చర్చలు జరిపింది.

మధ్యాహ్నం జరిగిన సమావేశంలో స్టేట్ కౌన్సిల్ అధ్యక్షులు గోపాల రెడ్డిగారు ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారితో సంప్రదించి నిర్ణయించడానికి అధికారమిస్తూ తీర్మానించబడింది.

డాక్టర్ రాధాకృష్ణన్

ఇండోర్, ఫిబ్రవరి 8—ఇండియా ఉపాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం స్పెషల్ విమానంలో ఇక్కడికి వచ్చారు. మధ్యభారత్ ముఖ్యమంత్రి మిశ్రీలాల్ గంగ్‌వాల్, ఉన్నత అధికారులు ఆయనను స్వాగతమిచ్చారు.

వైద్యసహాయ విస్తరణ

కేంద్ర వైద్యసంస్థ సమావేశంలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి అమృతకౌర్ సూచనలు

రాజకోట, ఫిబ్రవరి 8—వీలైనంత తక్కువలో వీలైనంత ఎక్కువ వైద్యసహాయాన్ని దేశంలో వైద్య సహాయాన్ని విస్తరింప జెయ్యవలసి వున్నదని, ఈ బాధ్యతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వహించాలని నేడు కేంద్ర ఆరోగ్య సంఘం 8వందవ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ఇండియా ఆరోగ్యశాఖా మంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ పేర్కొన్నారు.

కార్మికుల ప్రభుత్వ భీమావట్టం క్రింద గల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలకు, కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రణాళిక క్రింద గల ఆరోగ్య సేవా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆమె అన్నారు.

వైద్య సహాయం, ఆరోగ్య సంరక్షణ కృషిని విస్తరింపజెయ్యడానికి ప్రణాళికలు రెండూ ముందు ముందు బాగా ఉపకరించగలవన్నారు ఆర్థిక లోపం, మంచి శిక్షణపొందిన సిబ్బంది లేకపోవడం మొదలైన కష్టాలెన్నో వున్నాయని, అయినా వీటన్నిటినీ అధిగమించి ముందుకు పోవాలని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ యితర దేశానికీ కూడా వైద్య సహాయ విషయం లోను, చికిత్సా నైపుణ్యంలోను ఇండియా వెనుకబడరాదని చెపుతూ, సమగ్రంగా అభివృద్ధిపొందిన, సర్వతోముఖంగా వికసించిన వైద్య విధానాన్ని (మెడికల్ సర్వీస్‌ను) నిర్మించవలసిఉన్న లక్ష్యమని ఆమె వివరించారు.

వ్యాధి నివారణ, రోగ నిరోధం కార్యక్రమంకోసం సిబ్బందిని తయారు చేసే నూతన విధానం ఉత్తమమైందేనని అంటూ, అంతమాత్రంచేత మనం సంతృప్తిపడి వుండకూడదని ఆమె అన్నారు. మన ఆరోగ్య సంస్థలలో శాస్త్రీయ సాంకేతిక నిపుణులుగా వుండడానికి వైద్యేతరులకు మంచి శిక్షణ ఇవ్వవచ్చునని ఆమె సూచించారు. దానివల్ల గ్రామాలలోని డాక్టర్లకు కొంత పని రద్దీ తగ్గగలదన్నారు గ్రామ వైద్య విధానం, వ్యాధి నిరోధక కార్యక్రమం దీర్ఘకాల ప్రాతిపదికపై రూపొందించి వచ్చే పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసి వున్నదన్నారు. ఈ విషయంలో తొందరగా కార్యక్రమాన్ని రూపొందించవలసి వున్నదన్నారు.

దేశంలో వైద్య కళాశాలలు చాలవని రాష్ట్ర ప్రభుత్వాల క్రిందనే వున్నాయని, అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ విద్య విషయంలో కేంద్రం కూడా రాష్ట్రాలతో పాటు బాధ్యతను పంచుకోవాలని ఆమె అన్నారు ఉన్నత వైద్య విద్య విషయంలో దేశమంతటా కేవిన్యాల ప్రమాణాన్ని నిలపవలసిన బాధ్యత కేంద్రానిదే నన్నారు. కాగా ఈ విషయంలో అండర్ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల రెంటి విషయంలోను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక విధానాన్ని రూపొందించ లన్నారు.

విద్యా ప్రమాణం పడిపోకుండాను, వైద్య విద్యా అధ్యాపకుల సర్వీస్ నిబంధనలను అభివృద్ధి చేయబడే విధంగాను చర్యలు తీసుకోవలసి వున్న దన్నారు వైద్య సంస్థలలో సిబ్బంది, సాధన సామగ్రి లోటును తీర్చాలన్నారు ఈ అన్ని విషయాలలోను కేంద్రం తనవంతు బాధ్యతను తాను స్వీకరించగల దన్నారు.

దేశంలో నర్సింగు శాఖను అభివృద్ధి చెయ్యాలని, మంచి కుటుంబాలకు చెందిన ఉన్నత విద్యావతులను ఈ ఉద్యోగ ప్రజాసేవలోకి ఆకర్షించే విధంగా నర్సులకు జీత భత్యాలను, హోదాను పెంచాలని ఆమె ఉద్బోధించారు. పబ్లిక్ నర్సింగు సర్వీస్ వారి హోదాను పెంచడానికి వారికి గెజెటెడ్ ప్రతిపత్తి ఇవ్వబడాలన్నారు

కొత్తరకం రసాయనిక ఎరువులు

అమెరికానుంచి దిగుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6— ఇండియా, అమెరికా ప్రభుత్వాల మధ్య నేడు జరిగిన సప్లిమెంటరీ ఒడంబడిక ప్రకారం, యూరియా, అమ్మోనియం సల్ఫేట్, నైట్రేట్ ఎరువులు 5,000 టన్నుల చొప్పున అమెరికానుంచి ఇండియాకు దిగుమతి చేసి పరిశీలించి వాడకంచేసి ఫలితం చూడ్డానికి ఏర్పాటు జరిగింది ఈ ఎరువుల సేకరణ సప్లయికిగాను 1,150 వేల డాలర్లు ఖర్చు కాగలదు ఈ మొత్తాన్ని అమెరికా ప్రభుత్వం ఇవ్వగలదు కూడా ఈ ఒడంబడిక ప్రకారమే మరికొన్ని రకాల ఎరువుల దిగుమతికి ఏర్పాటు జరుగుతున్నది కూడా.

సమానత్వంకోసం పురుషులపై విప్లవం

పాకిస్తాన్ స్త్రీలకు ఆగాఖాన్ సందేశం

కరాచీ, ఫిబ్రవరి 7—పురుషులతో సర్వసమానత్వాన్ని సాధించడంకోసం పాకిస్తాన్ స్త్రీలు విప్లవాన్ని సాగించాలని, శుక్రవారం ప్రార్థనలో పాల్గొనే స్త్రీ పురుషులకు తేడా లేకుండా చెయ్యాలని ఆగాఖాన్ నేడు పాకిస్తాన్ స్త్రీల సంఘానికి పంపించిన సందేశంలో పేర్కొన్నారు ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో కూడా సమానత్వాన్ని సాధించడానికి వారు కృషి చేయాలని ఆయన ఉద్బోధించాడు. ఈ సందేశాన్ని ఆగాఖాన్ పత్ని చదివింది

స్త్రీలకు సైతం సమానత్వం లేనివారు పాశ్చాత్య యూరోప్ దేశాలకన్న, తురకుఆసియాలో ఇతర దేశాలకన్న పురోగామి వెనుకపడిపోగలరని ఆయన హెచ్చరించారు.

లక్నో, ఫిబ్రవరి 7—ఫిబ్రవరి మొదటి వారం కుంభమేళాలో జరిగిన దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులను గురించి దర్యాప్తు చేసే నిమిత్తం యుక్తప్రభుత్వంలో నియమించబడ్డ కమిటీ విచారణను నిర్వహించనున్నట్లు యు పి ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. మేళాలో జరిగిన యేర్పాట్లను గురించి కమిటీ విచారించి, యింతకంటె ఎక్కువ యేర్పాటు చేసి ఉండవలసి నటువంటి సమాచారాలను భవిష్యత్తులో నివారించవచ్చునోనేమో పరిశీలిస్తుంది.

డాక్టర్ గిబ్సు వారి

గాన్ బాత్ ఎక్ స్క్వార్

నోటి దుర్వాసన, చిగుళ్ల పుండ్లు చీము, నెత్తురు కారుట మొదలగు వ్యాధులకు వరమౌషధము సీసా రు 1-8-0

ఆంధ్రదేశమంతటా అమ్మబడుచున్నది

హోల్ డిస్ట్రిబ్యూటర్లు

Representatives for EZRA BROS, BOMBAY-1

జి ఆర్ వర్మ అండ్ కో,

తాడేపల్లి గూడెం.

ప్రకటన

విజయవాడ లబ్బీపేటలో నూతనముగా శ్రీ వెంకటేశ్వరా రైస్ అండ్ ఆయిల్ మిల్లు అను పేరుతో రెండు పెద్దమరలు, రెండు హాలర్లు, గిడ్డి, ఎలివేటర్లుతో సహా 40 హార్స్ పవర్ ఫ్లీటు యింజనుతో మోటారుతో అనుగ్రుబడిన రోజు 1కి 400 బస్తాల వరకు చేయుటకు తయారుగా ఉన్నది. దానిని 2 సం॥ అద్దెకు ఇచ్చుటకు ఈ నెల 15వ తేదీ ఎం. ఎం. నెం. 24/491 ఫ్యాక్టరీ ఆవరణలో పబ్లిక్‌గా వేలము వేసి యివ్వబడును. పాడదలచినవారు పాట సమయమునకు యితర వివరములకు ప్రొప్రయిటరును కలిసి తెలుసుకొనవలెను

పుచ్చా శివరామయ్య, ప్రొప్రయిటరు

కాన్వెంటు వీధి, విజయవాడ

1954లో మీ అదృష్టము



ఏ పువ్వు పేరైనా తెలుపుతూ, మీ పేరు అడ్రెసు వ్రాసి మాకు ఒక పోస్టుకార్డు పంపితే మీకు రు 1-4-0 లకు పోస్టేజి పేరు రాబోవు 12 నెలల ఫలితములు అనగా వ్యాపారంలో లాభనష్టములు, సర్వీసు ప్రమోషన్, ట్రాన్స్ఫరు, ఆరోగ్యం, వివాహం, సుఖము, జబ్బులు మున్నగు వివరాలు పంపుదుము మా రక్షణకు సూచనలు కూడ ఇవ్వబడును

Sri Swami Satyanarain Jyotish Ashram,
(APM). Nakoder (Punjab)

బహిష్టు

ఏ కారణం వలన యైనా కాలంగా నిలిచిపోయినా "మంజిరేవది" ని ఉపయోగిస్తే 24 గంటలలో నిరపాయంగా, సులభంగా బహిష్టు అవచ్చు అమోఘంగా పనిచేస్తుంది కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్న మెంటు రిజిష్టర్డు గ్యారంటీడ్ రు 6-0-0

'డంపట్ సఖి' నీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పనిచేస్తుంది నిరపాయమైనది, శాశ్వతఘన మిస్తుంది. రు. 6.0.0 లు. తాత్కాలిక గుణమిచ్చేది రు. 3.0.0 లు వి.పి. ఖర్చు రు. 1/- ప్రత్యేకం.

శక్తి "మదనవిలాస్ రసాయన్" నిస్సత్తువ, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మున్నగువాటిని ఆశ్చర్యకరంగా పోగొట్టుతుంది 7 రోజులు ఉపయోగిస్తే చాలు, సంపూర్ణ ఫలితాన్ని అనుభవింపవచ్చు వెల రు 3-0-0 ఇంగ్లీషులో నైనా వ్రాయుడు

Kaviraj C KABYATIRTHA,
70, Cornwallis Street Calcutta-6.
Stockists - Milton & Miller,
15, Broadway Madras

శ్రీ కుమారస్వామి రాజా

ఒరిస్సా గవర్నర్ పదవి స్వీకారానికి ప్రయాణం

విజయవాడ, ఫిబ్రవరి 9—ఒరిస్సా గవర్నర్‌గా నియమించబడిన శ్రీ పూసపాటి కుమారస్వామి రాజా గారు ఆ పదవిని స్వీకరించేందుకై రైలులో కటక్ వెళ్తూ నేటి ఉదయం ఇక్కడికి రాగా, రైల్వే స్టేషన్‌లో ఘన స్వాగతం ఇవ్వబడింది.

స్వాగతమిచ్చిన వారిలో ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, కళా వెంకటరావు, అల్లూరి సత్యనారాయణ రాజు గార్లు వున్నారు.

పత్రికా విలేకరులు సందేశాన్ని కోరగా, "నేను రాజకీయాలనుంచి తొలిగాను ఇంకా గవర్నర్ పదవిని స్వీకరించ లేదు క్షమించండి" అని శ్రీ కుమారస్వామి రాజా గారు అన్నారు.

నరసాపురం ఉత్సవాలు

యాత్రికులపై పన్ను విధింపు

కర్నూలు, ఫిబ్రవరి 8—పశ్చిమ గోదావరిజిల్లా నరసాపురంలోని లక్ష్మీనారాయణస్వామి ఉత్సవాలకు వచ్చే యాత్రికులపై యాత్రికుల ముందు వెనుక 7 రోజులు యాత్రికుల నుంచి పన్ను వసూలు చేస్తారు

సీమ్ బండ్లు (వెహికిల్స్) పై వచ్చేవారు ఒక్కొక్కరు 2 అణాలు, పడవలలో వచ్చే బండిపై వచ్చే వారు ఒక్కొక్కరు అణా చొప్పున పన్ను చెల్లించాలి మోటారుబండి కారుండాక ఉత్సవానికి వచ్చే బండు అణా చొప్పున టోలు కూడా చెల్లించాలి

పశ్చిమ పంజాబులోని మైల్‌పూర్‌లో కొత్తగా కట్టబడుతున్న నూతన గృహాల మేడ ఒకటి అకస్మాత్తుగా కూలిపోగా 8 మంది మరణించారు.

మొదటి బహుమతి రు. 23,000

రు. 30,000 తప్పక గెలవండి

రన్నర్సు-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ముగింపు తేదీలు:
మద్రాసులోని లోకల్ ఎంట్రీపెట్టెలలో వేయుటకు 9-2-54 మంగళవారం సాయంత్రం 4 గంటలు
పోస్టులో పంపు ఎంట్రీలకు 11-2-54 గురువారం సాయంత్రం 6 గంటలు

ఎంట్రీలను దిగువ అడ్రసుకు పంపండి
ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 2, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2

ఎంట్రీ రుసుములు: ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు గాని, స్క్వేర్‌వర్డు వేరువేరుగా గాని. పోస్టల్ ఆర్డర్లు గాని పంపండి. పోస్టల్ ఆర్డర్ నెంబర్లు ఎంట్రీలో వ్రాయవలెను.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 2

		జవాబులు 1	జవాబులు 2
1.	వయస్సు మళ్ళినకొద్దీ బ్రహ్మచారికి —— మీద ఇష్టం సన్నగిలి పోవచ్చును!	వివాహం	ఒంటరి జీవితం
2.	—— భోపాలను ఎత్తిచూపటంవల్ల ఎప్పుడో కాని ఎక్కువ మేలు కలుగదు	పెద్దబాగులవారి	మోటువారి
3.	అధికానురాగం గల భర్తలు తమ కుండే —— విషయంలో ఒక్కొక్కప్పుడు తమ భార్యలకు అపోహలు కలిగిస్తారు	అప్పు	ఆస్తి
4.	కొత్తగా పెత్తందారైన తెలివాడు —— ఉంటే యోచనాపరులైన పనివాళ్లు సాధారణంగా అర్థం చేసుకుంటారు	తప్పులెన్నువాడుగా	జాగరూకుడుగా
5.	—— చెట్టె ఆడదాన్ని చూస్తే, సహజంగా స్త్రీలంటే గౌరవం అధికంగాగలవాడు కూడ చిరాకు చూపుట కవకాశ ముండును	కేకరిస్తూ	ఎదిరిస్తూకుండా
6.	అలసిపోయిన వ్యక్తి తరుచుగా —— ఉండును	పరధ్యానంగా	విరుత్సాహంగా
7.	తన పనిమీద అధికమైన —— చూపే భర్తపై భార్య సానుభూతి చూపలేక పోవటం సంభవం	ఆసక్తి	అసంతృప్తి
8.	మనచేత చిత్తైన ఆటగాడు మరొకట్టి —— నప్పుడు, ఆ రెండవవాడు మనకు లోకువే అని సాధారణంగా భావిస్తాము	ఓడించి	పొగడితే
9.	చూడగా, ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పద్ధతి —— జీవితం సాగించుటమే!	విస్తారమైన	పరిపూర్ణమైన
10.	ఎప్పటికప్పుడు —— కోరేవారికి కనబడే పనివానిపై యజమాని సహనం చూపలేకపోవటం సంభవం	అవకాశాలు	మార్పులు
11.	ఆత్మవిశ్వాసం లేకపోవటం, మానవుని —— తరుచుగా దోహదం చేస్తుంది	అపనమ్మకమునకు	పట్టుదలకు
12.	స్వార్థం గల —— ఎప్పుడో కాని సుఖం ఉండదు	జీవితమునకు	జాయకు
13.	దెబ్బతిని తల్లిదగ్గరకు పరుగెత్తి —— చిన్నకుర్రవాళ్లను చూసి తోటి ఐడపిల్లలు రోతపడటం సంభవం	చాడీలుచెప్పే	ఆరిగాలొచ్చే
14.	సభనుండ —— గెంటివేయబడిన ఉపన్యాసకుడు తనకు చాలా అన్యాయం జరిగిందని కుమిలి పోవచ్చును!	తన్నులతో	కేకలతో
15.	ఔదార్యం గల జూదరి, ఆటలో —— చూపే ఆటగాని సామ్మును కాజేయుటానికి తరుచు ఇచ్చగించడు	సాహసం	విరుత్సాహం
16.	—— కల్గిఉన్న చుండగీళ్ళు పోలీసులకు తరుచుగా గట్టి చిక్కు	తుపాకులు	గుండెనిబ్బరం
17.	చాలా —— కల్గిన ఆట నేర్వటం సాధారణంగా కష్టం	నియమాలు	యుక్తులు
18.	—— అన్యాయం జరిగిన సందర్భాన్ని సుతిమెత్తని మనస్సుగలవాడు సాధారణంగా నెమ్మది మీద మఱచి పోతాడు	తనవల్ల	తనకు

ఒక్కొక్క కాలం 8 అణాలు — అన్ని 18 ప్రశ్నలకు జవాబులు పంపండి.

1																																	
2																																	
3																																	
4																																	
5																																	
6																																	
7																																	
8																																	
9																																	
10																																	
11																																	
12																																	
13																																	
14																																	
15																																	
16																																	
17																																	
18																																	

ఒక్కొక్క కాలం 8 అణాలు — మీ జవాబులు 1 లేదా 2 అని వ్రాయండి.

నెం. 2

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ నిబంధనలు నిజంగా పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు న్యాయమైనది గాను, చట్టబద్ధమైనదిగాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు శ్రీ / శ్రీమతి / మిస్ ....
ఇంటి పేరు

చిరునామా ....

నేను దీనితో

పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదు / స్క్వేర్‌వర్డు నగదు రశీదులు } నెం...........

రు.......... అ.......... విలువగలవి జతపరచి పంపుచున్నాను

ఆఫిషియల్ సొల్యూషన్ 'ఆంధ్రప్రభ' 'దినమణి' లో 18-2-54 తేదీనాడున్ను, బహుమతుల జాబితా 21-3-54 తేదీ "దినమణి కదిర్" లోను 24-3-54 తేదీ "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లోను ప్రకటించబడును.

పొగాకు వేలం పద్ధతి

రద్దుచేయాలని గుంటూరుమహాసభ తీర్మానం

విదేశాలలో మార్కెట్ల కోసం రాయబారవర్గాన్ని పంపగలమని మంత్రి శ్రీ కృష్ణమాచారి హామీ

గుంటూరు, ఫిబ్రవరి 8—

మార్కెటింగ్ యార్డులలో పొగాకు వేలం అమ్మకం పద్ధతిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ నిన్న యిచ్చట జరిగిన ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభలో తీర్మానించారు.

విదేశాలకు రాయబారవర్గాలను పంపి, నిల్వ పొగాకు విడుదలకు ప్రభుత్వం కృషి చేయగలదని మహాసభను ప్రారంభిస్తూ కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు వాగ్దానం చేశారు.

నిన్న సాయంత్రం గుంటూరు టొబాకో మార్కెటు కమిటీ ఆవరణలో ఆంధ్ర రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సభ ప్రథమ సమావేశం జరిగింది. సుమారు రెండువేల మంది పైగా వివిధ ప్రాంతాల నుండి ఉత్పత్తిదారులు, కూలీలు, వ్యాపారస్థులు హాజరైనారు. అందులో 300 మంది స్త్రీలు కూడా కలరు. హాజరైనవార్లలో ప్రముఖులు శ్రీ కల్లూరి చంద్రమౌళి, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ కాంతిరాజు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ రంగబ్రహ్మారావు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీ కుమారస్వామి, పొగాకు చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. యల్. టాండన్, పి. వి. కృష్ణయ్య చౌదరి, టొబాకో మార్కెటు కమిటీ ప్రెసిడెంటు కల్లూరి వీరయ్య, యస్. వి. యల్. నరసింహం (యం. పి.), శి. రామయ్య (యం. పి.), వావిలాల గోపాలకృష్ణయ్య (యం. యల్. ఏ.), కె. వెంకయ్య (యం. యల్. ఏ.), జి. యస్. హరి, బాచిన సుబ్బారావు, పుల్లెల రత్తయ్య, ఇండియన్ సెంట్రల్ టొబాకో కమిటీ కార్యదర్శి యం. యస్. పటేల్, ఆంధ్ర ప్రభుత్వ రెవిన్యూ కార్యదర్శి యం. టి. రాజా గార్లు, యింకా అనేక మంది ప్రముఖులు కలరు.

ప్రథమంలో పొగాకు మార్కెటు కమిటీ తరపున శ్రీ జి. యస్. హరిగారు మంత్రికి ఒక స్వాగత పత్రం సమర్పించారు.

ఆహ్వానసంఘ అధ్యక్షోపన్యాసము తరువాత శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి గారు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ డి. చింతామణి దేశముఖ్ గారి వద్దనుండి, చినూభాయి పటేల్, మోహన్ లాల్ పరీక్, డి. సి. షా, ఏ. సి. గుహ, రఫీ అహమద్ కిద్వాయి, ఆంధ్ర మంత్రి శ్రీ పట్టాభిరామారావు, శ్రీ ప్రకాశ కోటయ్య గార్లవద్దనుండి వచ్చిన సందేశాలు చదివారు.

తర్వాత శ్రీ రఘురామయ్య గారు మంత్రిగారిని ఎరుకపరచారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి గారి ప్రసంగం

జయజయధ్వానాల మధ్య మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు ఇలా ప్రసంగించారు: "నేను ఇచ్చటికి మీకు వాగ్దానాలు చేయుటకు రాలేదు. నేను ఒకడినే నే పరిపోదు. నేను మీ సమస్యలు అవగాహన చేసుకోడానికి వచ్చాను. ఈ సమస్యా పరిష్కారానికి ఎంతోమందినీ తృప్తిపరచాల్సి వుంది. పొగాకు సమస్య వ్యవసాయదారులకు, కూలీలకు, ఉత్పత్తిదారులకు, ఎగుమతిదారులకు, దిగుమతిదారులకు, యింకా ఎంతోమందికో సంబంధించిన విషయం. అందరికీ అనుకూలమైన పరిష్కారమార్గం లభించడం అంత సులభసాధ్యం కాదు.

"మనదేశంలో ఉత్పత్తియయ్యే పొగాకు ఈ దేశంలోనే ఖర్చు పడేటట్టయితే కొంతవరకు ఈ సమస్య పరిష్కారమై వుండేది. ఎగుమతి అంటే విదేశ వ్యవహారాలకు సంబంధించిన విషయం. దేశంలో వున్న నిరుద్యోగ సమస్య, దారిద్ర్యం ఒక కోణంలో ఎలా పరిష్కారం కావాలనో, ఈ సమస్య కూడా అలాగే ఒక విధంగా పరిష్కారమై కొంతమందికి లాభించేటట్టుగా చూస్తే మరికొందరికి అది విఘాతం కలిగిస్తుంది.

"ప్రభుత్వం పార్టీ అభిప్రాయం ప్రకారం మాత్రమే ప్రవర్తించదు. ఎక్కువ మంది యోగక్షేమం మనస్సులో వుంచుకొని ప్రవర్తిస్తుంది. విదేశ వ్యాపారస్తులగు ఐ. యల్. టి. డి. మొదలగు పెద్ద కంపెనీల చేతుల్లో వ్యాపారం కేంద్రీభూతమైనట్లు వున్నదని మీరంటున్నారు. వారితో సమానమైన వ్యాపారం చేసే స్వదేశీయులు లేనప్పుడు రైతుకు వారివల్ల నష్టం తప్పదు. అయినప్పటికీ యీ విదేశీ వ్యాపారస్తులు మన దేశీయుల ప్రాణాలతో చెలగాటమాడకుండా అరికట్టడానికి ప్రయత్నిస్తాను. నేను ఢిల్లీ వెళ్ళుటంతోనే ఇక్కడి అనుమానానికి కారణమైనటువంటి యీ విదేశీ కంపెనీల వారిని సంప్రదించి అనుకుంటాను. ప్రభుత్వం ఎవరిని చూచి భయపడదు. ప్రజలు ఓపిక చేయడానికి ఒప్పుకోరు అంటుంటే యీనాడు 300 మంది స్త్రీలు బహిరంగంగా వారి కష్టాలను చెప్పుకోడానికి బయటపడ్డారంటే ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలి. సాధారణంగా స్త్రీలు సరైన త్రోవలోనే ఆలోచించుతారు. వారికి రాజకీయాలతో అంతగా సంబంధం వుండదు. నిత్యావసరాలకు వారు ఆందోళన చేస్తారు. వీరికష్టాలను నా కష్టాలుగా భావించుచున్నాను. మిగతా మంత్రులతో సంప్రదించి తగురీతిని సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తాను."

తరువాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు ఇలా ప్రసంగించారు:

"పొగాకు ఉత్పత్తి వ్యాపారం అనేకమందిని పోషిస్తున్నప్పటికీ నా స్వంతం ఇంతకుముందు బాధపడుతున్న పరిశ్రమ ఇంకొకటి లేదు. కాఫీ, టీ పరిశ్రమలకు వలెనే పొగాకుకు కూడా ప్రభుత్వం వారు సమాన దృష్టితో చూడాలి.

"వేలం విధానం మంచిదే కాని నా అనుభవంలో చాలా చిక్కులు వచ్చాయి. [illegible] వేలం విధానంలో [illegible] గ్రేడు పొగాకు నీరు ఒక వంద మూరలు ఎక్కువ వచ్చినట్లు కనబడినా, మిగతా గ్రేడులలో రైతులకు చాలా నష్టం కలగడం జరుగుతున్నది. మొదటి రెండు మూడు రోజులు వుంటే, వాతావరణ పరిస్థితులవల్ల రెండవ గ్రేడు క్రింద మారుతుంది. అలాగే మరికొన్ని రోజులకు యింకా గ్రేడు తగ్గిపోతూ వుంటుంది. ముస్తాంమీద దివిపల్ల లాభం లేకపోగా కష్టాలు, చిక్కులు ఎక్కువైనాయి. ఈ పరిస్థితులన్నీ చూచిన తరువాత సత్రమంగా వేలం విధానం పనిచేయక పోవడంవల్ల రద్దు చేయడమే మంచిదని అభిప్రాయపడుతున్నాను. ఈ చిక్కులన్నీ పరిష్కారం అయ్యేవరకు వేలం విధానాన్ని నిలుపుదలలో వుంచాలి. ఈనాడు నూటికి 80 మందికి పైగా యీ విధానం ప్రాణకంటకంగా వున్నట్టు భావిస్తున్నారు."

తరువాత శ్రీ బాచిన సుబ్బారావు గారు క్రింది తీర్మానం ప్రవేశపెట్టగా శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు బలపరచారు. తీర్మానం ఏకగ్రీవంగా అంగీకరించబడింది. తీర్మానపాఠం యిలా వుంది:

"గత మూడేండ్ల నుండి గుంటూరు తాలూకాలో మార్కెటు కమిటీవారు నిర్వహిస్తున్న నిర్బంధ వేలం విధానం ఆచరణలో విఫలమయింది. ముఖ్యంగా గత సంవత్సరం సీజనులో యీ వేలం విధానం వలన గుంటూరు తాలూకా పొగాకు ఉత్పత్తిదారులకు చాలానష్టం వచ్చింది. ఆగస్టులో జరిగిన మార్కెటు కమిటీ ఎన్నికలలోను, కమిటీవారి ఉపసంఘ విచారణలోను యీ వేలం విధానాన్ని రైతులు తీవ్రంగా ప్రతిఘటించారు. మన పొగాకు ధరలు నిర్ణయించుటలో ఐ. యల్. టి. డి. వారికి మాత్రమే గుత్తాధికారం ఏర్పడి వున్నందువలన వేలం విధానంలో పోటీలు వచ్చుట అసంభవమని స్పష్టమైంది. కనుక ఐ. యల్. టి. డి. వారి గుత్తాధికారం తొలగించి పోటీగా కొనే వర్తకం ఏర్పాటు జరిగే వరకు వేలం విధానం రద్దు చేయాలని యీ సభవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుచున్నారు." ఈ తీర్మానంమీద శ్రీ కొల్లా వెంకయ్య (యం. యల్. ఏ.) గారు కూడా బలపరుస్తూ మాట్లాడారు.

తరువాత అచ్చటినుండి బయలుదేరి మంత్రిగారు ఏకాదండయ్య పంతులు హాలులో రాగా ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంటుగారైన శ్రీ ముత్తె వెంకట్రామ్, ఇండియన్ టొబాకో అసోసియేషన్ తరపున శ్రీ టి. పి. శాస్త్రయ్య, నేషనల్ ఛేంబర్ ఆఫ్ ఇండియన్ టుబాకో తరపున శ్రీ జి. యస్. హరిగార్లు మెమొరాండంలు సమర్పించారు.

జనుము రవాణాపై రైల్వేవార్కీలు హెచ్చుగా వున్నందువల్ల ఆంధ్రలో జనపమిల్లులు దెబ్బ తింటున్నాయనీ, రష్యా మున్నగు విదేశాలను పొగాకు ఎగుమతుల విషయమై శ్రద్ధ వహించాలనీ, పాతరకాల పొగాకుపై ఎక్సైజు సుంకం తగ్గించాలనీ, ఆముదంపై ఎగుమతి సుంకం తీసివేయాలనీ, మైకా ఇనుము పరిశ్రమలు నెలకొల్పాలనీ వాణిజ్య మండలివారు కోరారు. మిరపకాయలపై నిషేధం విధించాలనే సూచనకు అసమ్మతి తెలిపారు. బొగ్గుపై కంట్రోలు తొలగించాలన్నారు.

మార్కెట్ కమిటీ సమర్పించిన స్వాగత పత్రంలో, గుత్త వ్యాపారస్థుల సహాయ నిరాకరణం మూలంగా పొగాకు వేలం పద్ధతి తగిన ఫలితాలను సాధించలేకపోయిందనీ, రైతులకు వేలం పద్ధతి చాలా లాభకరమనీ, దానిని జయప్రదం చేయడానికి ప్రభుత్వం అన్నివిధాల తోడ్పడాలనీ కోరారు. రైతులకు యిబ్బంది కలిగించే ఎక్సైజు నిబంధనలను సవరించాలన్నారు.

ఇండియాలో పొగాకు వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరించాలని అఖిలభారత పొగాకు వాణిజ్యమండలివారు సూచించారు. ఐ. యల్. టి. డి. కంపెనీ వ్యాపారాన్ని నిర్దిష్ట పరిమితం చేసి, భారతీయ వర్తకులద్వారా వారికి కావలసిన పొగాకు తీసుకునేటట్టు నిబంధన యివ్వాలన్నారు. ప్రభుత్వం కూడా కొన్ని సిగరెట్ ఫ్యాక్టరీలను స్థాపించి పొగాకు నిల్వలను కొనుగోలు చేసి రైతులకు వర్తకులకు తోడ్పడాలని కోరారు.

స్వాగత పత్రాలకు సమాధానమిస్తూ మంత్రి యిలా అన్నారు:

"ఆంధ్ర దేశంలో వున్న సహజ సంపత్తుల [illegible] ఆంధ్ర దేశం అనేక విధాల అభివృద్ధి కాగలదు. దేశం బలపడగలదు. దేశానికి ఎక్కువ [illegible] మోక్షం అనేక విధాల ప్రభుత్వం పరిశోధనలు చేస్తున్నది. త్వరలోనే ఆంధ్ర దేశంలో ఎక్కడో ఫెర్రోమాంగనీసు యంత్రాలయం స్థాపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కంట్రోళ్ళ విధానంలో నాకు అంత నమ్మకం లేదు. పొగాకు వేలం విధానంలో ఉత్పత్తి దారులు బాధలు పడుచున్నట్టే బొగ్గు మొదలైన వాటిమీద వున్న కంట్రోళ్ళతో మరి కొంతమంది బాధపడుతున్నారు. త్వరలోనే ఆంధ్ర ప్రభుత్వంతో సంప్రతించి కేంద్ర ప్రభుత్వానికి నా నివేదికను సమర్పిస్తాను."

తరువాత మంత్రి జ్యూట్ మిల్లుకు వెళ్ళి అచ్చట ప్రొప్రయిటర్ జస్కరన్ భువల్కా యిచ్చిన ఘనమైన విందారగించి కర్నూలుకు బయలుదేరి వెళ్ళారు.

మహాసభ ఆమోదించిన మరికొన్ని తీర్మానాలు

ఇంకా క్రింది తీర్మానాలు కూడా మహాసభలో ఆమోదించబడినవి.

విదేశ కంపెనీల గుత్తాధికారానికి వ్యతిరేకంగా మన పొగాకుకు విదేశాల్లో మార్కెట్లు వెదకి సిగరెట్ ఫ్యాక్టరీలు నిర్మించి, రైతులకు అప్పులు, గోడౌన్, క్యూరింగ్ మున్నగు సౌకర్యాలు కలిగించి, కనీస ధరలు నిర్ణయం చేయాలని ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పొగాకు క్యూరుచేయు బ్యారన్లకు ఫ్యాక్టరీ చట్టమును వర్తింపచేయరాదని ప్రభుత్వాన్ని సభవారు కోరుతున్నారు.

దేశంలో ఉత్పత్తి చేయబడే పొగాకులో నూటింట యాభై వంతుల పైగా ఆంధ్ర దేశంలోనే పండించబడుతున్నందున ఇండియన్ సెంట్రల్ టుబాకో కమిటీ తదితర పొగాకు కమిటీలలో ఈ రాష్ట్రానికి నూటింట యాభైవంతుల ప్రాతినిధ్యం ఇస్తూ, దానిలో ఉత్పత్తిదారులకు ప్రాధాన్యత యివ్వాలి.

గత రెండు సంవత్సరముల నుండి అమ్మకంగాక తక్కువ గ్రేడుల పొగాకు చాలా ఎక్కువగా నిల్వ వుండి పోయినందున, ఆ నిల్వ పొగాకు అమ్మకంపై, లేక బాండు చేయబడిన దానిపై ఎక్సైజు డ్యూటీ చెల్లించుటకు నిర్ణయించిన కాలపరిమితిని 16 నుండి 36 మాసములవరకు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వంను సభవారు కోరుతున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన నిపుణులైన ఉద్యోగులతోను, అనక్తి అనుభవం గల అంధి కారులతోను కూడిన దర్యాప్తు సంఘము నొకదానిని నియమించి, పొగాకు ఉత్పత్తి అమ్మకం పరిశ్రమలకు చెందిన వివిధ సమస్యలపై సమాచారం సేకరించి, తగు సూచనలు కోరాలని కేంద్ర ప్రభుత్వం వారిని కోరుతున్నారు.

ఉత్పత్తిదారులకు కొద్ది లాభమున్నప్పటికీ అమ్మకము కాక నిల్వవుండిపోవు పరిస్థితులలో ఉత్పత్తిదారుల వద్దనుండి పొగాకును ప్రభుత్వమే కొనుటకు వీలుగాను కనీసధరలు నిర్ణయించవలెనని యీ సభవారు కోరుతున్నారు.

రైతు స్వంత ఉపయోగం నిమిత్తం ఎక్సైజు సుంకము నుండి మినహాయించే పొగాకు పరిమితి రైతు కుటుంబములోని వారికి, వారి పాలేర్లకు మనిషికి 75 తూలల వంతున పెంచవలసిందిగా యీ సభవారు కోరుతున్నారు.

గుంటూరులో వృథాగా పడివున్న, రీడ్రయింగ్ యంత్రాన్ని గుంటూరు మార్కెటింగ్ కమిటీకి ఉచితంగా యివ్వాలని ఇండియన్ సెంట్రల్ టొబాకో కమిటీని, ఆ రీడ్రయింగు యంత్రాన్ని నెలకొల్పడానికిగాను 5 లక్షల రూపాయలను మార్కెటు కమిటీకి మంజూరు చేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ మహాసభవారు తీర్మానించినారు.

వర్జీనియా పొగాకు పండించే రైతుకు కావలసిన పెట్టుబడి సహకార సంఘాలు, బ్యాంకుల ద్వారా లభించేటట్లు కేంద్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు పెట్టుబడి సొమ్ముగా యిచ్చి, ఒక "టొబాకో ఫైనాన్సు కార్పొరేషన్" ను స్థాపించి, స్వల్ప వడ్డీతో ఎకరాకు వందరూపాయల చొప్పున ఎక్సైజు డిపాజిటు ద్వారా ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు నెలలలో అప్పులివ్వ, తిరిగి మార్చి, ఏప్రిల్ నెలలలో వసూలు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సభవారు కోరుతున్నారు.

అన్ని [illegible] పొగాకు పైన ఒకే విధాల రేటుతో ఎక్సైజు డ్యూటీ విధించుటకు [illegible]

ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు, రెవిన్యూశాఖ కార్యదర్శి శ్రీ యం. టి. రాజుగారు తదితరులు కలిసి గుంటూరు సమీపంలోని పొగాకు చేలను పరిశీలించారు.

పొగాకు మార్కెట్‌లో ఏర్పడిన విషమస్థితి

కొత్త పంట రావడంతో తీవ్రతరం కాగలదట

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేకరి)

కర్నూలు, ఫిబ్రవరి 8—గుంటూరు మార్కెటులలో దాదాపు ఆరుకోట్ల పౌండ్ల హైగ్రేడ్ పొగాకు అమ్మకం కాకుండా నిల్వవుండి పోయినందువల్ల ఏర్పడ్డ విషమ పరిస్థితి, వచ్చే కొద్ది వారాలలోను మరి ఏడు కోట్ల పౌండ్ల కొత్త పొగాకు పంట రానున్నందువల్ల ఇంకా తీవ్రం కాగలదని ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ విలేకరులకు చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఈ ఏటిపంట కందటి రెండు సంవత్సరాలలో పండినంతగా వుండదు కాని, సామాన్యంమాత్రం ఎక్కువని చెప్పాలి.

"పొగాకు రైతుల పరిస్థితి, వ్యాపారస్థుల పరిస్థితి చాలా విషమంగా వున్నది కాని ఈ సమస్యను పరిష్కరించవలసింది కేంద్రప్రభుత్వమాత్రమే. పొగాకుకు విదేశీ మార్కెట్లను అన్వేషించే బాధ్యతను ఆంధ్రప్రభుత్వం వహించజాలదు.

"రష్యావంటి యితర దేశాలు మన పొగాకును విశేషంగా దిగుమతి చేసికోవచ్చు—కాని ఏకారణంవల్లనో అవి ఇండియానుండి పొగాకును దిగుమతి చేసికోడానికి సుముఖంగాలేవు. దురదృష్టవశాత్తు అంతర్జాతీయ మార్కెట్లను ఇండియా కంట్రోలు చెయ్యడం లేదు.

"పొగాకు పంటను ఇకముందు ప్రణాళికా బద్ధం చెయ్యడంవల్ల పరిస్థితి కొంత చక్కబడవచ్చు కాని, ఇందు నిమిత్తం తగు శాసనాలు చెయ్యాలని పొగాకు రైతులే కోరాలి తప్ప, ప్రభుత్వం తనంతతానుగా చర్య తీసుకోజాలదు."

వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తీర్మానం చెల్లనేరదని మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ ప్రకటన

పొగాకు వేలంపద్ధతి రద్దుచేయాలంటూ మహాసభ చేసిన తీర్మానం చెల్లనేరదని పేర్కొంటూ మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు అయిన శ్రీ కల్లూరి వీరయ్య చౌదరి, మహాసభ ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ బి. వి. శివయ్య గార్లు ఒక ప్రకటన చేశారు.

మహాసభకు రైతుల ప్రతినిధులు గాక వ్యాపారుల ప్రతినిధులు, కూలీలు చేరి సభనంతా గందరగోళంగా జరిపినారనీ, అందుచేత సభ కార్యక్రమాన్ని, తీర్మానాలను పరిగణించడానికే వీలులేదని ఈ ప్రకటనలో వీరు పేర్కొన్నారు. ఇదే విధంగా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ పుల్లెల రత్తయ్యగారు కూడా ఇంకొక ప్రకటన చేశారు.

జమ్మూలో లారీ ప్రమాదంలో ఏడుగురి మరణం

జమ్మూ, ఫిబ్రవరి 8—ఇక్కడికి 30 మైళ్ళ దూరంలో వున్న అఖ్నూర్ సమీపంలో రోడ్డుమీద వెళ్తున్న లారీ ఒకటి బోల్తాపడి 60 అడుగుల లోతున్న గుంటలో పడింది. అందులో వున్న వారు ఏడుగురు వెంటనే మరణించారు. 16 మందికి గాయాలు తగిలినవి.

ఈ లారీలో 24 మంది ప్రయాణీకులు వున్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రజా-సోషలిస్టుపార్టీ తిరిగి డాక్టర్ ఎస్. సి. ఛెటర్జీ అధ్యక్షుడుగా, డాక్టర్ పి. సి. ఘోష్ కార్యదర్శిగా ఎన్నుకుంది.

రేడియో

(ఫిబ్రవరి 11, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం, 7.0 (తె. వా); 7.15 మద్రాసు బి వలె, 7-30 మద్రాసు ఎ వలె; 8-0 (ఆం. వా); మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు – హిందీ పాఠం; స్థానిక పరిపాలన. కవిసమ్మేళన్ – ప్రసంగం. భట్టిప్రోలు సోమసుందరరావు. 1.0 మద్రాసు బి వలె, 1.30 మద్రాసు ఎ వలె; 1.40 (హిం. తె. వా), 2.0 మద్రాసు బి వలె; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు – జవాబా లెక్కలు అక్షరాస్యత–(ప్ర); గృహపరిశ్రమలు. ఆస్ట్రేలియా – (ప్ర); 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు – ఖ్యాతిగన్న రాజులు: రుద్రమదేవి–(ప్ర, ప్రశ్నలు, జవాబులు, ఆటపాటలు; సా॥ 5.30 రంప సుభద్రమ్మ (గా); 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వార్తా పఠనం, 6.20 (వి), 6.30 గ్రామసుల కార్యక్రమం–ఇలయే యశోదే: తరంగం–విశేషమేమిటి? వ్యవసాయగోష్ఠి–నిర్వహణ అలుమూరు శ్రీనివాసరావు–ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె వా); 7.15 గ్రామసుల కార్యక్రమం–గీతావళి: జి. బాబూరావు; 7.30 (వి); 7.45 పోటీ ఆటలసమీక్ష; 8.0 కాకాని వెంకట సుబ్రహ్మణ్యశర్మ (వి); 8.30 రంప సుభద్రమ్మ (గా), 9.0 (ఆం. వా); 9.15 గీతావళి: జి. బాబూరావు; 9.30 సరస్వతీ గానసభ కాకినాడ–గోల్డెన్ జూబిలీ మహోత్సవము: ఎమ్. ఎల్. వసంతకుమారి (గానము)–(కాకినాడనుండి రిలే); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 211.3 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 ఎస్. అనంతకృష్ణన్ (గా); 8.0 (ఆం వా); మ॥ 1.0 మహిళామండలి కార్యక్రమం; 1.30 (వి); 1.40 (హిం. వా); 1.50 (వి); 4-30 (వి); సా॥ 5.30 పి. ఎస్. గోవిందస్వామిపిళ్ళై (నా); 6-0 (ఆం. వా) – స్థానిక ప్రకటనలు, వాతావరణం, వార్తావర్తలు (ఆం); 6.15 కలాశీ పద్మనాభన్ (గా); 7.0 నిలయ విద్వాంసుడు (క్లా); 8.15 వి. దొరస్వామి అయ్యంగార్ (వీ); మద్రాసు ఎ కణ్ణన్ (మృ)–రాగం, తానం, పల్లవి, 9.0 (ఆం వా); 9.15 ప్రసంగం (ఆం), 9.30 కె. వి. నరోజ్; 10.0 (వి); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ. 7.0 (తె. వా); 7.15 వాతావరణ సూచన; మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (వి); 1.30 (ఆం. వా); 1.40 (వి); 1.50 (తె. వా); 2.0 నిలయ విద్వాంసుడు (వి); 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథ

(మిగతా 7 వ కాలంలో)

(8 కాలం తరువాయి)

మిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం, సా॥ 6.15 (వి); 6.30 గ్రామసుల కార్యక్రమం; 7.0 (తె. వా); 7.15 గ్రామసుల కార్యక్రమం; 7.30 అడ్డదారులు: సంస్కృతిక–ప్రసంగం, బి. ఎస్. శాస్త్రి; 7.45 (వి); 9-30 సరస్వతీ గానసభ కాకినాడ–గోల్డెన్ జూబిలీ మహోత్సవము' ఎమ్. ఎల్. వసంతకుమారి (గానము)—(కాకినాడ నుండి రిలే); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (వి); 7.0 (తె. వా); 7.15 గాందా క్యాయు అయ్యంగార్ (వీ); 7.45 భజన్; 8.0 (ఆం. హిం వా), 8-30 గోవిందరావ్ దానవే (ఖ); మ॥ 12.30 బ్యాండ్, గీత్; 1.0 శ్రీ సంసార్; 1.45 (వి). 1.50 (తె వా). సా॥ 5.30 గోవిందరావ్ దానవే (అలాప్, దుమ్రీ), 5.55 గీత్; 6.0 సాహిత్య కార్యక్రమం (హిం); 6.30 (వి); 6.40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ–పంచవర్ష ప్రణాళిక 'ఉద్యానవన కృషి'–ప్రసంగం, బి. వి. రామారావు; 7.0 (తె వా); 7.15 గ్రామసీమ–తెలుగు తోట: (ఉత్సల సత్యనారాయణాచార్య) కావ్యగానము; విశేషాలు, ధరలు, శేషటి కార్యక్రమం, వాతావరణం; 8.15 భజన్, గీత్; 8.25 గోవిందరావ్ దానవే (ఖ); 9.0 (ఆం ఉ వా); 9.30 ఉజ్వల ప్రణయిని: నాటిక–రచన: ఆతుకేంద్ర, 10.0 గాందా క్యాయు అయ్యంగార్ (వీ); 10-30 ప్రసార సమాప్తి.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

సుమారు 10,000 ఘ॥ అ॥ టేకు కలప అన్ని సైజులలోను బొబ్బిలి రైల్వేస్టేషను ఎదురుగుండా నిల్వ ఉంచబడి అమ్మకమునకు సిద్ధముగా ఉన్నది. వివరములకు: నెం. 7/485 ఎ. పాంగ్రోవ్, మహారాణిపేట పోస్టు, విశాఖపట్టణం అని వ్రాయుము.

రాజమండ్రి (పేపరు మిల్లుకు చెక్కోర్డువ చేరి) శీతంపేటలో ఫ్యాక్టరీలకు, సినిమా తదితరా యిండస్ట్రీలకు బాగా అనుకూలమైన సుమారు 2 ఎకరాల ఎత్తయిన స్థలము. వలయువారు: వాడ్రేవు వెంకట్రావు, దానవాయిపేట, రాజమండ్రి.

కావలెను

చిరకాలంనుంచి పనిచేస్తూ, ఇన్‌కంటాక్సు చెల్లిస్తున్న ఒక కంపెనీ తరపున టాయిలెట్ సామానుల సేల్సు ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయుటకు రు. 275/- లు మరియు అలవెన్సులమీద సేల్సు మేనేజర్లు కావలెను.

వివరములకు:
Delco Chemical works Ltd,
56, Bentinck Street,
Calcutta-1

ప్రకటన

25 బి. హెచ్. పి. మించిన రస్టన్ వారి ఆయిల్ ఇంజనుకు వెంటనే మమ్ము సంప్రదించండి: గ్రీవ్స్ కాటన్ అండ్ కో. లిమిటెడ్, 19, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1.

ప్రొద్దుటూరు ఆయిల్స్ అండ్ రిఫైనరీస్ లిమిటెడ్ కంపెనీ (under Liquidation) తాలూకు ఎక్స్‌పెల్లర్లు, స్పేర్ సామానులు 21-2-54 తేది ఆదివారం సాయంకాలం 3 గంటలకు పై కంపెనీ ఆఫీసువద్ద బహిరంగ వేలం వేయబడును. వస్తువుల వివరము, షరతులు మరియు ప్రత్యేక నోటీసులలో వివరముగ తెలుపబడినది. వేలములో పాల్గొనదలచినవారు కోరినచో నోటీసులు ప్రత్యేకంగా పంపబడును.

ఇట్లు,
ప్రొద్దుటూరు ఆయిల్స్ అండ్ రిఫైనరీస్ లిమిటెడ్.
1. శ్రీ కొప్పరపు సుబ్బారావు, ఎం. ఏ.
2. శ్రీ తిల్లం పుల్లన్నగుప్త.
3. శ్రీ సోమిశెట్టి కృష్ణమూర్తిశెట్టి.
4. శ్రీ శింగంశెట్టి చిన్న రామయ్యశెట్టి.
5. శ్రీ సోముల బళిరెడ్డి.
6. శ్రీ కొప్పర్తి రామలింగయ్యశెట్టి.
జాయింటు లిక్విడేటర్లు.

చిట్ టెండర్ నోటీసు

ఏజన్సీ డివిజనల్ ఇంజనీరు ఆఫీసు, రాజమండ్రి

రాజమండ్రి హైవేను ఏజన్సీ డివిజనుకు సంబంధించిన 1954-55 సంవత్సరపు హైవేను జిల్లాబోర్డు రోడ్లను మెయింటెన్సు పనులకు సీలు వేసిన టెండర్లు 25-2-54 తేదీన హైవేను రాజమండ్రి డివిజనలు ఇంజనీరుగారిచే, రాజమండ్రిలోని వారి ఆఫీసునందు 4 గంటలవరకు తీసుకొనబడును. వచ్చిన టెండర్లు ఆ రోజునే 4.15 గంటలకు తెరువబడును. ధరావతు చెలాను లేని టెండర్లు త్రోసివేయబడును.

టెండరు ఫారములు 22-2-54 తేదీ నుండి ఫారం ఒక్కటికి రు 5-1-3 (సేల్ టాక్సు కలుపుకొని) డివిజనల్ ఇంజనీరుగారి ఆఫీసులో ఆఫీసు సమయమందు అమ్మబడును.

పనుల వివరములు, వాటికి సంబంధించిన డిపాజిట్టు వివరములకు టెండరు పెట్టువారు డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసు నోటీసు బోర్డులోగాని, అసిస్టెంటు ఇంజనీరు నోటీసు బోర్డులలో గాని, [illegible]

డివిజనల్ ఇంజనీరు, హైవేను, ఏజన్సీ డివిజన్ రాజమండ్రి

ప్రకటన

కడప మునిసిపాలిటీ

1954-55 సంవత్సరమునకు కడప మునిసిపల్ గుత్తలు (మార్కెటు తప్ప) 19-2-54 తేదీ సాయంత్రం 3 గంటలకు మునిసిపల్ ఆఫీసులో కమీషనర్ వారిచే బహిరంగ వేలము వేయబడును. వివరములు మునిసిపల్ కమీషనరు గారినుండి తెలుసుకొనవచ్చును.

కమీషనర్.

నంద్యాల మునిసిపాలిటీ

ఇందుమూలమున తెలియజేయడమేమనగా 1954-55 సం॥రమునకు నంద్యాల పురపాలక సంఘమువారి స్వాధీనమందున్న మార్కెట్లు, మోటారు స్టాండులు, కబేలాలు, దుకాణములు మొదలగువాటి గుత్తల వేలములు 1954 సం॥రం ఫిబ్రవరి నెల 22 వ తేదీన మధ్యాహ్నం 2 గంటల లగాయతు మునిసిపల్ ఆఫీసునందు కమీషనరు గారిచే గాని లేక యిందు నిమిత్తము వారిచే నియమించబడిన వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. పై వేలముల షరతులు మొదలగునవి మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

యం. సీతారామస్వామి
కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, నంద్యాల, 6-2-54

డౌన్ కందుకూరు లక్ష్మణస్వామిశెట్టిగారి

యిందువల్ల అందరికిన్ని తెలియజేయడం యేమనగా నా జ్యేష్ఠ కుమారుడైన కందుకూరు జయముని గుప్తకున్ను, నాకున్ను మనస్పర్థలవల్ల జయముని గుప్త జాయింటు కుటుంబమునుండి వేరుపోయినాడు. నా యొక్క ముగ్గురు మైనరు కుమారులైన 1 శ్రీరామచంద్రయ్య గుప్త 2 శీతారామయ్య గుప్త 3 అంజనేయులు గుప్త యేక కుటుంబముగా వున్నాము కనుక అతడు కుటుంబము తరపున కుటుంబ ప్రయోజనార్థం మేనేజిమెంటు రుప్పుడు చేసినదిలేదు. నేనే కుటుంబ మేనేజరుగా వున్నాను. అతనివల్ల చేయబడిన యేలాటి వ్యాపారమునకుగాని అప్పులకు గాని మా జాయింటు కుటుంబము అస్తులపైన యేలాటి బాధ్యతలు వుండవని అందరు గ్రహించేది కందుకూరు లక్ష్మణస్వామిశెట్టి, తేది 2-2-54

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

సవరణలు గావింపబడిన 1920 సంవత్సరపు మద్రాసుజిల్లా మునిసిపాలిటీల ఆక్టు సెక్షన్ 78 (శ) ఉప ఉప క్లాజు 1) వ ప్రావిజో ననుసరించి కావింపబడిన ప్రకటన.

సవరణలు గావింపబడిన 1920 సంవత్సరపు మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టులోని సెక్షను 78 మరియు 81 లో సమకూర్చబడిన అధికారమును అనుసరించియు, ప్రొద్దుటూరు పురపాలక సంఘపు 1-2-1954 తారీఖుగల నెంబరు 601 గల తీర్మానమును అనుసరించియు, ప్రొద్దుటూరు పురపాలక సంఘమువారు 1.4.54 తారీఖునుండి ప్రొద్దుటూరు మునిసిపల్ హద్దులలో చేరిన అన్ని యిండ్లు, భూముల అద్దె విల్వలపై ఈ క్రింద వివరించిన రేట్లమేరకు లైటుపన్ను విధించుటకు ప్రతిపాదించుచున్నారు.

లైట్ల పన్ను

ఇండ్లు, భూముల సంవత్సర అద్దె విల్వలపై సంవత్సరమునకు నూటికి రూ 1-8-0 గావున లేక అర్థ సంవత్సరమునకు నూటికి రూ 0-12-0 చొప్పున సదరు పన్ను విధింపుపై 15-3-1954 తారీఖు లోపల ఎవ్వరైనా చేసెడు ఆక్షేపణలు దాఖలు చేయబడిన ఎడల ఆక్షేపణలైనను ప్రొద్దుటూరు పురపాలక సంఘము వారిచే ఆలోచించబడును, సవరణలు గావింపబడిన 1920 సంవత్సరపు మద్రాసు జిల్లా మునిసిపాలిటీల ఆక్టులోని సెక్షన్ 78 యొక్క ప్రావిజోలో సమకూర్చబడిన అధికారము ననుసరించి [illegible]

దస్కత్తు టి. హెచ్. రంగారావు
కమీషనరు, మునిసిపల్ ఆఫీసు, ప్రొద్దుటూరు, తేది 5-2-54



ప్రతి బిందువూ లెక్కలోకి వచ్చేదే

బావా సీరకట్టి, నూంచి విక్రేతాయి జల్లితే పుణ్యభూమి పుష్కలంగా పండుతుంది.

మీ సదుపాయం, భావిసంతతి సదుపాయం నిమిత్తం

సొమ్మును పొదుపుచేసి పెట్టుబడి పెట్టండి

హామీగల ఈ క్రింది సెక్యూరిటీలపై:

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు	రు. 100 పెట్టుబడికి 12 సంవత్సరాలలో రు 150/- లభించగలదు.
పది సంవత్సరాల ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్లు	సాలీనా 3½% వడ్డీ చెల్లింపు: 10 సంవత్సరాలు మూలధనానికి భద్రత.
పోస్ట్ ఆఫీసు సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్లు	రు. 10,000/- వరకు డిపాజిట్లపై 2% వడ్డీ చేర్చబడుతుంది (జాయింట్ అక్కౌంట్ల విషయంలో రు 20,000/- వరకు డిపాజిట్లపై)

లభించే వడ్డీపై భారతీయ ఆదాయపుపన్ను ఉండదు.

పొదుపు చేసిన స్వల్పాదాయంనుండి అధికసౌకర్యాలు

ఈ గొట్టపు నూతులు
హెచ్చుభూములను సాగుచేసి అధికాహారాన్ని ఒసగుతాయి

ఇంకా ఇతర వివరాలకు, లేక/మరియు ఈ పెట్టుబడులను గురించిన నిబంధనలకై నేషనల్ సేవింగ్స్ కమిషనర్ చేరట గోర్టన్ కాజిల్, సిమ్లా-3, వికాసానికిగాని, మీ రాష్ట్రంలోని రీజనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసరుకు గాని వ్రాయండి

A.C 8137



హైదరాబాదు రెజిమెంటు, మద్రాసువెలుపు
కవిరాజ్ పండిట్ మహదావ్ శర్మ, వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు ఇండియాలోని ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు వారిని దిగువచోట్ల చూడండి
రాజ్ మహల్ హోటల్: 88, అప్పుఫ్ఫు వీధి, సెకింద్రాబాద్, ఫోన్: 7474
ప్రతినెల 10, 11 తేదీలలో
శిల్ కమ్ హోటల్ సుమతి బిల్డింగ్, గాంధీనగర్, విజయవాడ.2 ఫోన్: 286
ప్రతినెల 12, 13 తేదీలలో
అంబాసిడర్ హోటల్: 151. మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్: 86923.
ప్రతినెల 14, 15 తేదీలలో
వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.
ఉ॥ 7.30 నుండి మ॥12.30 వరకు. సా॥ 4 నుండి రా॥ 7.30 గం॥ వ సంప్రదించండి. పై చెప్పబడిన తేదీలలో ఆనితేదీలవారి వైద్య సలహాను తీసుకోండి.
నవరత్నకల్ప వాడండి
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
దిగువ జబ్బులకు అమోఘ నివారిణి. గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విష మెక్కుట, ఉన్మాదము, అతిమూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము ఇవి తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.
ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, శేలం, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం క్యాంపుల అడ్రెసులు, ఉచిత క్యాటలాగులకు వ్రాయండి:
Manager, NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India) Grams Navratna — Phone 401

ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి గారి
పంచబాణ రసాయనము
ఇంద్రియ బలమునకు దివ్యమగు ఔషధము
20 రోజులకు 40 మాత్రలు రు. 10/-
సమస్త ఆయుర్వేద ఔషధములు దొరుకును. క్యాటలాగు ఉచితము.
ఆంధ్రరత్న ఆయుర్వేద నిలయం, బ్రాడీపేట, అరండల్ పేట పి. ఒ. గుంటూరు

కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్‌లో మాత్రమే
దంతముల మర్దనం, క్షాళనం, లోపల భాగములోను పూర్తిగా పరిశుభ్రమచేయుటకు సహాయపడు పేటెంటు అయిన "లస్టర్-ఫోమ్" గలదు ఇది దంత క్షయమును 80% తగ్గించును.
కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్ మాత్రమే
దంత క్షయమును, దుర్వాసనను కలిగించు సూక్ష్మజీవులను నూటికి 98 వంతులు తొలగించినట్లు నిర్ధారణచేసిన పరీక్షా ఫలితములను ప్రచురించినది.
కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్ మాత్రమే
వ్యాధి నిరోధనకారిగా పేరుపొందినది ... క్లోరోఫిల్‌కంటె 4 రెట్లు ఎక్కువ శక్తి గలదని ఋజువైన లిస్టరిన్ ఆంటిసెప్టిక్‌ను తయారుచేసినవారి పేరును కలిగియున్నది.
దీననే కొనుడు
లిస్టరిన్ టూత్ పేస్ట్ లస్టర్-ఫోమ్‌తో నిండియున్నది!

దీనిని నేడే కొనుడు!
2 సైజులలో లభించుచున్నది
పెద్దది రు 1/-
మిక్కిలి పెద్ద సైజు రు. 1/10/-
పన్ను అదనము

క్రీడాలోకం

1955 ఆసియా టెన్నిస్ పోటీలు

ఇండియాలో జరపడానికి సన్నాహాలు

మద్రాసు, ఫిబ్రవరి 8—1955 లో జరుగవలసిన ఆసియా టెన్నిస్ పోటీలు ఇండియాలోనే జరపడానికి ఆలిండియా లాన్ టెన్నిస్ అసోసియేషన్ నిర్ణయించింది.

ఇందుకు అంతర్జాతీయ లాన్ టెన్నిస్ ఫెడరేషన్ అధికారపూర్వకమైన అనుమతిని కోరుతున్నామని ఆలిండియా లాన్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణస్వామిగారు నేడు యిక్కడ ప్రకటించారు.

డేవిస్ కప్పు పోటీలలో పాల్గొనవలసిందన్న అహ్వానను ఇండియా అంగీకరించిందని ఆయన చెప్పారు. ఇండియా జట్టు క్రింది ఆటగాండ్ర నుండి ఎన్నుకోబడుతుందన్నారు: సుమంత్ మిశ్రా, నరేంద్రనాథ్, నరేష్ కుమార్, ఆర్. కృష్ణన్.

ఈసారి ఇండియా యూరోపియన్ జోన్ పోటీలలో పాల్గొంటుంది. ఇవి మే నాల్గవ తేదీనుంచి ప్రారంభమై జూలై 20కి పైనలు పూర్తి అవుతుంది.

ప్రధాని క్రికెట్ జట్టు విజయం

కామన్‌వెల్తుపై చివరి పోటీలో

కలకత్తా, ఫిబ్రవరి 9—ఇండియా ప్రధాని క్రికెట్ జట్టు సిల్వర్ జూబిలీ ఓవర్ సీస్ క్రికెట్ జట్టును నిన్న యిక్కడ నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది.

(ప్రధాని ఎలెవెన్ మూడు రోజులు జరిగిన ఈ పోటీని న్యాయంగా కామన్ వెల్తు జట్టే గెలుచుకునే స్థితిలో వుంది. ప్రధాని జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో తక్కువ పరుగులు ఎదుటి జట్టుకంటె 150 పరుగులకంటె తక్కువ చేసిన కారణాన రెండవ ఇన్నింగ్స్ వెంటనే ప్రారంభించవలసి వచ్చినప్పటికీ కామన్ వెల్తు జట్టు అందుకు ఒత్తిడి చెయ్యక తామే రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించింది. అంతేకాక రెండవ ఇన్నింగ్స్ త్వరగా డిక్లేర్ చేసి, మూడు రోజుల పోటీలో పూర్తిగా ఒకరోజు ప్రధాని జట్టు బ్యాట్ చేసేందుకు వీలు చూపింది.

పోటీ ముగిసేసరికి స్కోరు యిలా వుంది:

సిల్వర్ జూబిలీ ఓవర్ సీస్ ఎలెవెన్- మొదటి ఇన్నింగ్స్ 361.

ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవెన్- మొదటి ఇన్నింగ్స్-150.

సిల్వర్ జూబిలీ ఓవర్‌సీస్ ఎలెవెన్. రెండవ ఇన్నింగ్స్ నాలుగు వికెట్లకు డిక్లేర్ చేయగా 157.

ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవెన్- రెండవ ఇన్నింగ్స్-ఆరు వికెట్లకు 372 (రాయ్ 4, దాస్ గుప్తా 25, ముష్తక్ అలీ 60, మన్‌కడ్ 56, కన్ని 92, రామ్‌చంద్ 78 నాట్ ఔట్), బి. ఫ్రాంక్ 0. అమర్ నాథ్ నాట్ ఔట్ 4, ఎక్స్‌ట్రాలు 28. లాడర్, సి జె బర్నెట్, మార్టెల్, ఐవర్సన్ తలా ఒక వికెట్టు, వాట్కిన్స్ రెండు వికెట్లు సంపాదించారు. గూగ్లీ బౌలర్ అయిన ఐవర్సన్ 119 పరుగులిచ్చి కాని ఒక వికెట్టు పడగొట్టలేకపోవడం ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను చేసింది.)

ఇదే చివరి పోటీ.

కొత్త పరిస్థితులనుబట్టి విద్యావిధానంలో మార్పులు

లోగడ నియమించబడిన కమిషన్‌ల రౌండ్‌టేబిల్ సమావేశం జరపాలని

ఆంధ్ర కళాశాలల అధ్యాపకుల సభ సూచన

విజయవాడ, ఫిబ్రవరి 7—"విద్యా విధానంలో ఏ సంస్కరణ ఫలప్రదంగా అమలు జరపడానికైనా ఉపాధ్యాయుని సంపూర్ణ సహకారం చాలా అవసరం ఉపాధ్యాయునికి లేమి లేకుండా చేస్తేనే ఉపాధ్యాయుని తోడ్పాటు పూర్తిగా పొందడం సాధ్యం" అని నేడిచ్చట జరిగిన ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ అధ్యాపకుల సభకు అధ్యక్షత వహించిన శ్రీ సి బాలకృష్ణశాస్త్రి గారు వక్కాణించారు

ఆయన తన ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:

"విద్యా విధానంలో పెద్ద పెద్ద సంస్కరణలు ప్రవేశపెట్టబడుతున్న రోజు లివి ప్రస్తుత విధానం నూతనకాల పరిస్థితులకు అనుగుణంగా లేదని పెద్దలు, పిన్నలు అందరూ అంగీకరిస్తున్న విషయమే. కాని, వివిధ కమిషన్‌లు చేస్తున్న సిఫారసులు పరస్పరం సామరస్యం లేనివిగా వున్నవి ఇందుకు రాధాకృష్ణన్, లక్ష్మణస్వామి మొదలియార్, ఖేర్, సియులేకర్ కమిటీలతో రౌండ్ టేబిల్ సమావేశం ఏర్పాటు చెయ్యాలి ఇందుకు విద్యా మంత్రి పూనుకోవాలి వివిధ కమిటీలవారు కలిసి వివిధ దశలలో విద్యా విధానం ఏ విధంగా వుండాలో చర్చించుకోవాలి.

"ప్రథమ పంచవర్ష ప్రణాళికలోని 33 వ అధ్యాయంలో ప్లానింగ్ కమిషన్ విద్యా సంస్కరణలను గురించి చేసిన సూచనలు చాలా బాగా వున్నవి అయితే, యిప్పుడున్న లోపాలను తొలగించడానికి కొత్త పద్ధతులు అమలు పరచడానికి సూచించిన డబ్బు బహుస్వల్పంగా వుంది సహకారం, క్రమశిక్షణ, మనోవికాసం, సంగతి సందర్భాలు సరిగా అవగాహనం చేసుకుంటూ ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనడం ప్రజలలో ఎంత ఎక్కువగా వుంటే ప్రజాస్వామ్యం అంత ఎక్కువగా ఫలప్రద మవుతుంది 2,800 కోట్లకు 156 కోట్లు మాత్రమే విద్యాభివృద్ధికి కేటాయించబడినవి. నిజానికి, విద్యాభివృద్ధికే అగ్రస్థాన మివ్వవలసింది. ఉత్తమ పౌరులను తయారు చెయ్యగల విద్యావిధానాన్ని ఫలప్రదం చేసేందుకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనైనా తగినంత సొమ్ము కేటాయించబడగలదని ఆశిస్తున్నాను.

"యూనివర్సిటీ విద్యావిషయమై ప్రభుత్వం తగినంత శ్రద్ధ వహించక పోవడం శోచనీయం. జాతీయ జీవనం అభివృద్ధికీ, ప్రపంచంలో భారతదేశం ప్రతిపత్తి పెరగడానికి యూనివర్సిటీ చెయ్యగల కృషి సరిగా గుర్తించబడ లేదు.

"ఏ సంస్కరణ అయినా ఫలప్రదంగా అమలు జరగాలంటే ఉపాధ్యాయుని సహకారం అత్యవసరం. ఇందుకు ఉపాధ్యాయుడు లేమితో బాధపడకుండా చూడాలి అప్పుడుగాని ఉపాధ్యాయుడు తన శక్తియుక్తులన్నిటిని వినియోగించి సహాయం చేయగలడు. ఈ విషయం ప్రభుత్వం, యూనివర్సిటీ అత్యంతశీఘ్రంగా తెలుసుకోవాలి

"ప్రత్యేక పరీక్షలు పెట్టి కాలేజీలలో పెరిగిపోతున్న విద్యార్థుల సంఖ్యను పరిమితం చెయ్యడం, రకరకాల కోర్సులు ప్రవేశపెట్టడం, ప్రభుత్వోద్యోగాలకు పరీక్షలు ఏర్పాటు చెయ్యడం, ఏ భాషలో చదువు చెప్పాలనే విషయాన్ని గురించి నిర్ణయం చెయ్యడం విద్యా ప్రమాణాన్ని వృద్ధి చెయ్యడం విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించడం, హ్యుమానిటీస్‌కు యితోధికంగా ప్రోత్సాహించడం, ఒక కాలేజీ నుంచి మరొక కాలేజీకి, ఒక యూనివర్సిటీ నుంచి మరొక యూనివర్సిటీకి, ఒక దేశం నుంచి మరొక దేశానికి అధ్యాపకులను మార్పిడి చెయ్యడం—మున్నగు పెక్కు సమస్యలను మనం సముచితంగా పరిష్కరించవలసి వుంది.

"మన కాలేజీలలో చదువుతున్న విద్యార్థులలో తమ అభిరుచికి తగని చదువు చదువుకుంటున్నవారు అనేకమంది వున్నమాట నిజం. తమ భవిష్యత్తును గురించి స్థిరమైనయోచన, ధ్యేయంలేనివారు రెండింటో వున్నమాట కాదనడానికి వీలులేదు. వారందరికి సాంకేతిక విద్య, వృత్తి విద్య నేర్పడం ఉచితం. లేనివారు, లక్ష్యం లేనివారు కాలేజీలలో చేరడాన్ని నిరుత్సాహపరచాలి.

"ఉద్యోగాలలో పైకి రాదలచుకున్నవారికే డిగ్రీ ముఖ్యమని నిర్ణయించాలి. విద్యాబోధ విధిగా మాతృభాషలోనే జరగాలి

"విద్యార్థిదశ అమూల్యమైనదని, జీవితమంతటికి కావలసిన క్రమశిక్షణ, విద్యా సంపద విద్యార్థి దశలోనే పొందాలని, విద్యార్థి దశను వ్యర్థం చేసుకోరాదని విద్యార్థులు గ్రహించాలి విద్యార్థులలో నుంచే విజ్ఞానులు, సంఘ సేవా నాయకులు, ఉత్తమపౌరులు, మహాత్ములు బయలుదేరాలను వీరందరు దేశానికి అవసరం. విద్యార్థులు తమ కాలం, శక్తి వృథా పుచ్చరాదు విరామ కాలంలో విద్యార్థులు పరిశోధన విద్యాకేంద్రాలలో, సంఘసేవా కేంద్రాలలో పనిచెయ్యవచ్చు"

మహాసభ యస్. ఆర్. ఆర్. అండ్ సి వి ఆర్ కాలేజీలో జరిగింది ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అఫిలియేట్ చెయ్యబడ్డ వివిధ కళాశాలలనుంచి సుమారు 150 మంది ప్రతినిధులు సభకు హాజరైనారు.

అహ్వాన సంఘాధ్యక్షులు, యస్. ఆర్. ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ ఆయన శ్రీ యం. రాఘవాచారియర్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. విద్యావేత్తలను, ఉపాధ్యాయులను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పేర్కొన్నారు ప్రాంతీయ భాషలలో కాలేజీలలో విద్యాబోధ చెయ్యడం చేత ప్రపంచంలో జరుగుతున్న భావపరివర్తనంతో సంబంధం తెగిపోతుందన్న ఆరోపణ నిరాధారమైనదని ఆయన అన్నారు

కార్యదర్శి శ్రీ పి మాధవశర్మగారు నివేదిక సమర్పిస్తూ కొన్ని కాలేజీలనుంచి సహకారం లభించడంలేదని చెప్పారు.

అనంతరం ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రో ఛాన్సలర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉపన్యసించారు. విద్యార్థులలో క్రమశిక్షణ చాలా లోపించినదని, విద్యా ప్రమాణం తగ్గిపోతున్నదని, ఈ లోపాలను తొలగించడానికి వెంటనే పూనుకోవాలని ఆయన హెచ్చరించారు.

విషయ నిర్ణయ సభలో చెయ్యబడ్డ దిగువ తీర్మానాలు మహాసభలో ఆమోదించబడినవి:

తంజావూరులోని సరస్వతీ గ్రంథాలయంలోని తెలుగు పుస్తకాలన్నింటిని ఆంధ్రరాష్ట్రానికి తెప్పించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని, ఆంధ్రా యూనివర్సిటీని కోరారు.

కాలేజీల భవనాలకు కావలసిన సామగ్రి సగంధరలకు యిప్పించవలసిందని, గ్రాంటులు పూర్తిగా యిప్పించవలసిందని అర్థించారు.

రాధాకృష్ణన్ కమిషన్ సిఫారసుల

(మిగతా 2 వ కాలంలో)

(4 వ కాలం తరువాయి)

మేరకు అధ్యాపకుల సర్వీసు నిబంధనలను సంస్కరించవలసిందిగా అభ్యర్థించారు.

మధ్యనిషేధాన్ని రద్దు చెయ్యరాదని విజ్ఞప్తి చేశారు.

ఈ అసోసియేషన్‌ను రిజిస్టర్ చెయ్యడానికి, కార్యవర్గ సభ్యులను 15 మందివరకు పెంచడానికి నిర్ణయించారు.

ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్ల జీతాలు వంద రూపాయలతో ప్రారంభించాలని, అధ్యాపకుల బిడ్డలకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలని, ఉపాధ్యాయులకు ఇళ్ల అద్దె అలవెన్సు లిప్పించాలని, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేశారు

ఫస్టు గ్రేడ్ కాలేజీలలో సెకండ్ గ్రేడ్ లెక్చరర్ పదవులను రద్దు చెయ్యాలని యూనివర్సిటీని కోరారు.

అఫిలియేటెడ్ కాలేజీలలోని అధ్యాపకుల, ఇన్‌స్ట్రక్టర్ల జీతాల స్కేళ్ళను మార్పు చేస్తూ సిఫారసులు చెయ్యడానికి యూనివర్సిటీ గ్రాంటుల కమిషన్‌కు అధికారం ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

పోస్టు గ్రాడ్యుయేటు డిగ్రీ పరీక్షలకు ప్రయివేటుగా వెళ్లడానికి అనుమతించవలసిందిగా సూచిస్తూ వేరొక తీర్మానం చేశారు

వచ్చే మహాసభ నరసరావుపేటలో జరపడానికి నిర్ణయించారు

నూతన సంవత్సరానికి దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది: శ్రీ చిటూరి బాలకృష్ణశాస్త్రిగారు అధ్యక్షులు. శ్రీ పి మాధవశర్మగారు కార్యదర్శి. మరి పది మంది సభ్యులు

యూనివర్సిటీ విద్యను గురించి గోష్ఠి జరిగింది. గోష్ఠిలో శ్రీయుతులు డాక్టర్ టి రామారావు, ఎ పురుషోత్తం, యం రాఘవాచారిగార్లు పాల్గొన్నారు

ప్రపంచ వైజ్ఞానిక సంపదని గ్రంథాల ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది.

గ్రామ పరిపాలన వ్యవస్థ

సర్వతోముఖాభివృద్ధి సాధన నిమిత్తం నిజాం కలెక్టర్ల సభలో నిర్ణయాలు

కౌలుదారీ చట్టం అమలులో విశేష శ్రద్ధ వహించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచన

సికిందరాబాద్, ఫిబ్రవరి 8—గ్రామసీమల పరిపాలన అన్నివిధాల అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని నేడిక్కడ సమావేశమైన జిల్లా కలెక్టర్ల, పోలీసు సూపరింటెండెంట్ల మహాసభలో నిర్ణయించబడింది.

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు నేడు కూడా ప్రసంగిస్తూ, కౌలుదారీ చట్టాన్ని ఏ దృష్టితో అసెంబ్లీ ఆమోదించిందో అదే దృష్టితో, ఉత్సాహంతో కౌలుదార్ల, చిన్న భూస్వాముల స్థితి గతులు చక్కబరచవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

పంచవర్ష ప్రణాళిక కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమ సామూహిక్యాన్ని కమ్యూనిటీ ప్రాజెక్టుల, జాతీయ విస్తరణ కార్యక్రమం కింద జరుగుతున్న పనుల ప్రాధాన్యాన్ని మహోద్యమ స్వభావమును వివరిస్తూ ఈ కార్యక్రమం ప్రస్తుతం వున్న విభేదాలను పరిష్కరించడంలో తోడ్పడగలదని తెలుపబడింది అభివృద్ధి కార్యక్రమంలో ప్రోత్సాహమివ్వడానికి ఈ తరువాత గ్రామలకు అపూర్వ కృషి చేసే డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు బహుమతులివ్వాలని నిర్ణయించబడింది.

ముఖ్యమంత్రి హితవు

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు తమ ఉపసంహారోపన్యాసంలో గ్రామాభ్యుదయం జిల్లా అధికారుల కృషి మీదే హెచ్చుగా అధారపడి వున్నదన్నారు సహకార క్షేమరాజ్య సంస్థాపన అనే కల నిజంకావడం జిల్లా అధికారులు గ్రామీణులకు ఇచ్చే ప్రోత్సాహ, నాయకత్వాలపై హెచ్చుగా ఆధారపడి వుందన్నారు. నవ భారత నాయకులు నిర్దేశించిన పథకాలను అనుసరించి గ్రామ సీమల రూపే మార్చివేయడానికి అధికారులు ఇతోధికంగా కృషి చేయాలని అన్నారు.

ఇండియా ప్రెసిడెంట్ ఆమోదం పొందిన కౌలుదారీ చట్టంలోని మార్పులను ముఖ్యమంత్రి ప్రస్తావించి, భూమి సంస్కరణలో ఈ చట్టం చాల పెద్ద ముందడుగు అన్నారు "దున్నేవానికే భూమి" అనే నినాదం ఈ చట్టం ద్వారా చాలవరకు అమలులో పెట్టబడిందని, ఇప్పటి వ్యవసాయార్థిక వ్యవస్థ పాడుకాకుండా చూడడానికి ఇప్పటి కమతాల పద్ధతి అవసరంగా, అనుచితంగా విచ్ఛిన్నం కాకుండా చూడవలసివచ్చినా, ఈ చట్టంవల్ల వ్యష్టి, సమష్టి అవసరాలు చాలవరకు పూరించబడ్డాయన్నారు

రాష్ట్ర ప్లానింగ్‌శాఖా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు గ్రామీణాభ్యుదయ కమ్యూనిటీ ప్రాజెక్టులకింద, జాతీయ విస్తరణ ప్రణాళిక కింద ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు మహోత్సాహంతో తోడ్పడుతున్నందుకు సంతోషం ప్రకటించారు. ప్రజలు అనుకున్నదానికన్న విశేషంగా తోడ్పడుతున్నారని, కమ్యూనిటీ ప్రాజెక్టులవల్ల కలుగుతున్న వస్తలాభాలదృష్ట్యా ఈ ప్రణాళికను మరికొన్ని ప్రాంతాలకు విస్తరింపజేయాలనికూడా వారు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నారని మంత్రి అన్నారు.

ప్రజా సామాన్యం సహాయంతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం జరుపుతున్న కృషికి కమ్యూనిటీ ప్రాజెక్టు, జాతీయ విస్తరణ పథకాలు, కార్యక్రమాలు నిదర్శనమని, జిల్లా అధికారులు పతి విషయంలోను ప్రజల సలహాలు తీసుకోవాలని ఆయన సలహా యిచ్చారు.

కర్నూలులో స్టేడియమ్ నిర్మాణం

మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 8—కర్నూలులో స్టేడియమ్ నిర్మించాలని కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ నేడు నిశ్చయించింది ఇది కట్టడానికి ఒక లక్ష రూపాయల వ్యయం అవుతుందని అంచనా వేశారు ఇందులో సగం ప్రభుత్వం భరించాలని, మిగతా సగం అప్పుగా మంజూరు చేయాలని కౌన్సిల్ ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఆంధ్ర గవర్నరు సూచనను అనుసరించి ఒక ఆరోగ్య ప్రదర్శనశాలను ప్రారంభించాలని కూడా కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. ప్రజారోగ్య సూత్రాలను గురించి, సాంఘిక విషయాలను గురించి ప్రజలకు తెలియజేయడానికి ఈ ప్రదర్శనశాల ఉద్దేశింపబడింది. దీనిని నెలకొల్పడానికి 4 వేల రూపాయల ఖర్చు అవుతుంది

రైల్వేస్టేషన్ నుంచి బిగ్గా ఫ్యాక్టరీ దాకా సిటీ బస్సురూటును పెంచాలని రీజియనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు చేసిన సూచనను మునిసిపల్ కౌన్సిల్ ఆమోదించింది.

మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు

కర్నూలు, ఫిబ్రవరి 8—కాకినాడలోని పి ఆర్. కాలేజీలోని ఎక్సెల్షియర్ యూనియన్ సాంస్కృతికోత్సవాలను ఫిబ్రవరి 13 వ తేదీన విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి పి పట్టాభి రామారావుగారు ప్రారంభిస్తారు.

కర్నూలునుంచి ఆయన ఫిబ్రవరి 12 వ తేదీ సాయంత్రం విజయవాడకుబయలుదేరి వెళ్తారు. ఫిబ్రవరి 13 వ తేదీకి ఆయన కాకినాడ చేరుకొని, సరస్వతీ గానసభ స్వర్ణోత్సవాల సందర్భంలో జరిగనున్న కవి సమ్మేళనంలో పాల్గొంటారు ఫిబ్రవరి 15 వ తేదీ ఉదయం ఆయన కర్నూలుకు తిరిగి చేరుకొంటారు.

మంత్రి శ్రీ కోటిరెడ్డి

శ్రీకాకుళం జిల్లాలో పర్యటన

కర్నూలు, ఫిబ్రవరి 8—రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు నిన్న ఇక్కడనుంచి బయలుదేరి విజయవాడ వెళ్ళారు. అక్కడ నుంచి ఇచ్ఛాపురం వెళ్ళి, 10 వ తేదీన ఉద్దానం కవిటి సోంపేట, మందసాలను, ఫిబ్రవరి 11 వ తేదీ కోపల్లి, చీపురు, టెక్కలి, నంది బొమ్మాలి, విడతాడు. 12 వ తేదీన కొండ బీమపురంలో ఆంధ్రరాష్ట్ర రైతు సమావేశానికి, టెక్కలిలో హరిజన సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు 13 వ తేదీన పోలవరం కొమ్ము సరియపల్లి, బొజ్జి, లోవ, జన్నంజి, నరసన్నపేట వెళ్ళి, శ్రీకాకుళంలో జిల్లా కాంగ్రెసు సేవకుల సభలో ఉపన్యసిస్తారు. 14 వ తేదీన పొందూరు, రాజాం, రామభద్రపురం, సాలూరు, బొబ్బిలి వచ్చి, విజయనగరం మీదుగా 15 వ తేదీకి విజయవాడవచ్చి, 16 వ తేదీకి కర్నూలు వస్తారు.

ఈ పర్యటనలో ఇచ్ఛాపురం, కవిటి సోంపేట, మందస, చీపురు, నంది బొమ్మాలి, పోలవరం, జన్నంజి, నరసన్న పేట, శ్రీకాకుళం, పొందూరు, రామభద్రపురం, సాలూరు సభలలో రివిన్యూ మంత్రి ఉపన్యసిస్తారు.

జనరల్ స్వదేశీ స్టోర్సు

మద్రాసు, ఫిబ్రవరి 8—ఎస్‌ప్లనేడ్‌లో హైకోర్టు భవనాలకు ఎదురుగా 369 వ నంబరు భవనంలో జనరల్ స్వదేశీ బట్టల స్టోర్సు నేడు ప్రారంభించబడింది. రెండు, మూడు లక్షల పెట్టుబడితో ఈ స్టోర్సు మెసర్సు ఎ జె గుప్త అండ్ బ్రదర్సు ఎ యం. ఖైతాన్ మేనేజింగ్ ఏజంటు కింద ప్రారంభించబడింది ఈ స్టోర్సు ప్రారంభోత్సవానికి మద్రాసు పరిశ్రమల మంత్రి డాక్టర్ యు కృష్ణారావు, "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" మేనేజింగ్ ఎడిటర్ శ్రీ రామనాథ గోయెంకాగార్లు, ప్రముఖ వర్తకులు హాజరయ్యారు. శ్రీ గుప్తాగారు అతిథులకు స్వాగతమిచ్చారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 9—

అమ్మకం పన్ను	రు.	అ	పై
సవరం చిల్లరధర	57	2	0
ఫాట్లా బంగారం	86	14	0
మూసా బంగారం	84	4	0
వెండి వందతులాలు	163	0	0
వెండి తులం 1.3	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	159	160.0.0
వేరుసెనగనూనె బజారు ధర —		
3% ఎస్ ఎస్ ఎ. రెడీ		310.0.0
కొబ్బరినూనె కాలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		33.12.9
అశోక్స్ బ్రేండ్		34.0.9
ఎవరెస్ట్ బ్రేండ్		34.0.9
ఆముదం 500 తిరుపట్టూరు		260.0.0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రేండ్ 37½ పౌనుల, డబ్బాలో నవతా		21.0.9
పంచదార 2 అందర్,		
బ్రిటిష్ రిఫైన్‌డ్ సుగర్		83.8.9
జర్మనీ బీట్ సుగర్ (223 పౌనుల బస్తా	82.0.9	82.4.9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 9—

అమ్మకం పన్ను		రు అ పై
ఫాట్లా బంగారం రెడీ	....	85.12.0
వెండి 100 తులం	....	161.1.0
సవరను	....	56. 8.0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 8—

నేటి ఓపెనింగ్	—	34 27
నేటి క్లోజింగ్	—	34 18

1954 ఫిబ్రవరి 10 బుధవారం
విజయనామ సంవత్సర
మాఘ శుద్ధ సప్తమి
సప్తమి ఉ॥ 6.53 గంటలవరకు
అష్టమి తె॥ 4.37 గంటలవరకు
భరణి సా॥ 3.19 గంటలవరకు
వర్జ్యం రా॥ 2.31 నుండి 4.6 గం॥కు

ఆంధ్ర రేడియో ఇంజనీరు కార్యాలయం

మద్రాసు, ఫిబ్రవరి 8—ఆంధ్ర రేడియో ఇంజనీరు కార్యాలయం అడయారులోని క్రిసెంటు పార్కు వీధిలో 15 వ నంబరు భవనంలో నుంచి 3 వ నంబరు భవనంలోనికి ఫిబ్రవరి 8 వ తేదీన మార్చబడింది.

బెంగాల్ బెల్టింగ్
మీ పరిశ్రమకు సమర్థత చేకూర్చనీయండి
బెంగాల్ బెల్టింగులు శ్రేష్ఠమైన ముడి సామానులతో సాంకేతిక నిపుణుల పరిశీలన క్రింద తయారు చేయబడి, అనేక సంవత్సరముల పరిశోధనానుభవముల ప్రయోజనము కలిగియున్నవి ఎటువంటి దుర్ఘట పరిస్థితులలో గూడ చిరకాలము తృప్తికరముగా పని చేయునట్లు తయారుచేయబడినవి.
● బెంగాల్ హోస్ — మా ఉత్పాదకులలో మరియొకటి అదేమాదిరి నమ్మకమునకు, బాగా పనిచేయుటకు ప్రసిద్ధి గాంచినది.
బెంగాల్ బెల్టింగ్ వర్క్సు లిమిటెడ్
2, డల్‌హౌసీ స్క్వేర్ ఈస్టు, కలకత్తా-1.
ఫోన్: సిటీ 1951 & 1952 Gram BEBELWOR, Calcutta.



లల్లారాం
స్థాపితము 1928
ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన
ఇనుప పెట్టెలు - ఉక్కు బీరువాలు క్యాషు బాక్సులు
లల్లారాం అండ్ కో
వెలగలేటివారి వీధి, విజయవాడ-1



నొప్పితో అవస్థనా?
"నోవెయిన్"
దానిని వెంటనే గుణపరచును.
ఒక కలకత్తా కెమికల్ తయారీపు
సోల ఏజంట్లు.. దాదా అండ్ కంపెనీ, జి. టి. మద్రాసు.

RAYS THAT CURE





వ్యాధిని నిర్మూలించగల జి. ఇ. కిరణాలు
రోయింటజెన్ ఎక్స్‌రే కిరణాల ప్రసారాన్ని కనిపెట్టిన ఏడాదికే, అంటే (1896) లో ప్రజల ఉపయోగార్థమై ఎక్స్‌రే ట్యూబ్‌ను, ఆటోమాటిక్ వ్యాక్యూమ్ ఆటాచిమెంట్లను జనరల్ ఎలెక్ట్రిక్ అందజేసింది 1913 లో జి ఇ పరిశోధన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ డబ్ల్యు డి కూలిడ్జ్ శాస్త్రీయ పద్ధతిపై ఎక్స్‌రేను వినియోగించే హాట్ కాథోడ్ ట్యూబ్‌ను కనిపెట్టారు. అప్పటినుంచి పరిశోధనలలో సాధించబడిన వందలాది విజయాలవల్ల రేడియోగ్రఫీ, వ్యాధుల చికిత్సను శాస్త్ర పరిశోధనలకు ఉపకరించగల అనేకరకాల ఎక్స్‌రే యంత్రాలను జనరల్ ఎలెక్ట్రిక్ ఉత్పత్తిచేసింది దంతచికిత్స కుపయోగించే 60-కిలో ... ట్యూబ్ ... క్యాన్సర్ చికిత్సకు ఉపకరించగల 70-మెవ్ సింక్రోట్రాన్ శాస్త్రీయ పరిశోధనల కుపకరించగల 100-మెవ్ బిటాట్రాన్ లేక 300-మెవ్ సింక్రోట్రాన్ ...సాటిలేని ప్రసిద్ధమైన వస్తువుల అంతరం రేడియోలజిస్టులు కలలు కంటున్నదని చెప్పదగిన ఎంపీరియల్ టేబుల్‌ను జనరల్ ఎలెక్ట్రిక్ పరిశోధనశాల కనిపెట్టింది. నేడు ఇండియా మొత్తంలో 3 000 పైగా జి. ఇ. ఎక్స్‌రే పరికరాలు పనిచేస్తూ, వ్యాధిగ్రస్తులకు, దుర్బలులకు జి ఇ పరిశోధనలవల్ల చేకూరుతున్న మేలును అందచేస్తున్నవి
మీరు విశ్వసించవచ్చు
GENERAL ELECTRIC USA
ఇంటర్నేషనల్ జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
బొంబాయి కలకత్తా బెంగుళూరు న్యూఢిల్లీ లక్నో అహమ్మదాబాద్ మద్రాసు

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, 2 Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 36
8 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: గురువారం
11-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807795

రష్యాకు యాటం శతఘ్ని

మాస్కో, ఫిబ్రవరి 9—సోవియెట్ యూనియన్ సైతం యాటం గోళాలను ప్రయోగించగల అనేకరకాల శతఘ్నులను తయారు చేసినట్లు తెలుస్తున్నది. ఇవి ఇటీవల యూరోపియన్ రష్యా ప్రాంతంలో జరిగిన ఆయుధ విన్యాసాలలో వాడుక చేయబడినవట.

"మద్యనిషేధంపై ఎ.పి.సి.సి. తీర్మానంతో మాకు సంబంధంలేదు"

నివేదిక పరిశీలనలో ప్రభుత్వానికి అది అడ్డురాదని ముఖ్యమంత్రి ప్రకాశంగారి ప్రకటన

"ఆ తీర్మానం కాంగ్రెసుపార్టీకి సంబంధించినది మాత్రమే"

("ఆంధ్రప్రభ కార్యాలయంనుంచి") కర్నూలు, ఫిబ్రవరి 10—

మద్యనిషేధాన్ని కొనసాగించాలని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానం ఆంధ్ర ప్రభుత్వాన్ని ఏ విధంగా బంధించదని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నేడిచ్చట ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధం అమలు జరుగుతున్న తీరును గురించి దర్యాప్తు చేస్తున్న శ్రీ రామమూర్తి కమిటీవారి నివేదికను తెనకులోచించి విధంగా ప్రభుత్వం పరిశీలించడంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు చేసిన తీర్మానం ఏవిధంగాను అడ్డురాదని కూడా ప్రకాశం పంతులుగారు స్పష్టం చేశారు.

ఆ తీర్మానం కేవలం కాంగ్రెసు పార్టీ వ్యవహారమేనని, కాంగ్రెసులో సంస్కరణలను గురించి బొంబాయి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ చెబుతున్న విషయాలవంటిదే ఇది కూడా నని అంటూ "శ్రీ పాటిల్ వ్యక్తిగతంగా తన అభిప్రాయాన్ని చెబుతున్నాడు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కూడా తన భావం చెప్పింది." అన్నారు.

చేనేత పరిశ్రమ

గుంతకల్లులో ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుకు ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో ఆ సంస్థ ప్రాధాన్యాన్ని గురించి, చేనేతపరిశ్రమను గురించి 3, 4, 5 పేజీలలో ప్రత్యేక వ్యాసాలను నేడు ప్రచురిస్తున్నాము.

పాకిస్తాన్ ప్రధానితో సమావేశం

ఎప్పుడు జరిగేది చెప్పలేనని బేగంపేట విమానాశ్రయంలో ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ అభిభాషణ

"మహమ్మద్ అలీ ఉత్తరాలను నేను ఇంతవరకు చూడనేలేదు"

హైదరాబాద్, ఫిబ్రవరి 10—

భారత ప్రధాని పండిట్ నెహ్రూ కేరళ యూనియన్ నుంచి విమానంలో ఢిల్లీకి వెళ్లుతూ నేడు ఇక్కడ బేగంపేట విమానాశ్రయంలో విమానం ఆగిన సందర్భంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తను పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ అలీతో ఎప్పుడు సమావేశమయ్యేది చెప్పలేనని, మహమ్మద్ అలీ తనపేర వ్రాసిన వుత్తరాలను చూడ లేదని అన్నారు.

పండిట్ నెహ్రూ కేరళ యూనియన్‌లో ఎన్నికల ప్రచారం ఆపడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

పర్యటన ముగిసిన మీదట ఆయన నేడు తిరిగి ఢిల్లీకి వెళుతున్నారు.

తన కేరళ యూనియన్ ఎన్నికల ప్రచార పర్యటన బాగా జరిగిందని, కాని, చాల అలసిపోయానని ఆయన అన్నారు.

ఆయన కొద్దిగా అలసిపోయినట్లు కనిపించాడు. ఆయన తన తలనిండి గాంధీ టోపీని తీసి, "చూడాగా, ఇది తిరువాన్కూరు ఎండ కొట్టు" అన్నారు ఆయన నవ్వుతూ.

అల్పాహారం తర్వాత ఆయన ఒంటిగంటకు ఢిల్లీకి బయలుదేరారు.

పండిట్ నెహ్రూను విమానాశ్రయంలో హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా వెంకట రంగారెడ్డి గారు, మంత్రులు, డిప్యూటీ మంత్రులు, ప్రిన్స్ ఆఫ్ బేరార్, మిస్ పద్మజానాయుడు మున్నగువారు స్వాగతమిచ్చారు.

ముఖ్యమంత్రి తన ఎదురుకునే డిప్యూటీ మంత్రులు శ్రీమతి లక్ష్మీబాయి మున్నగువారిని ప్రధాని నెహ్రూకు పరిచయం చేశారు. పండిట్ నెహ్రూ వారికి కేటాయించిన పోర్టుఫోలియోలు యున్నారు వాటిని గురించి వాకబు చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు అదే విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

"పాక్-అమెరికా సంధికి ఇండియా భయపడదు"

ఇక మనం స్తబ్ధతనుంచి మేల్కొని దేశాన్ని బలపరచుకోవాలని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

అలెప్పీ, ఫిబ్రవరి 9—

"పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధసహాయం చెయ్యడంవల్ల నేనేమీ భయపడడంలేదు. పైగా, అది మనకొక హెచ్చరికలా, మనలను స్తబ్ధతనుంచి మేల్కొలుప గలిగితే నేను చాల సంతోషిస్తాను" అని నేడు ఇక్కడ బీచిలో జరిగిన ఒక మహాసభలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ వక్కాణించారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధసహాయం వల్ల వ్యక్తిగతంగా మనకేమీ భయం లేక పోయినా, అది కొన్ని క్లిష్ట సమస్యలకు కారణమవుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. ఆసియాకు పశ్చిమ రాజ్యాలను తిరిగి అది చప్పిస్తున్నదని, ఆ విషయంలో తాను ఆందోళనపడుతున్నానని ఆయన అన్నారు. ఈ విధంగా పశ్చిమ రాజ్యాలు తిరిగి ఆసియాకు రావడం ఆసియా భవిష్యత్తుకు చాల ప్రమాదకరమన్నారు. అంతేగాక అది ఇండియాకు, పాకిస్తాన్‌కు కూడ చెడ్డదేనన్నారు.

"అయితే, ఇది మనకొక సవాలు సంకల్పంనుంచి, స్తబ్ధతనుంచి మనల్ని అది మేల్కొలుపగలిగితే అందుకు నేను సంతోషిస్తాను. మనల్ని లేపే, ముందుకు తోసే పరిస్థితులు లేక చిన్నచిన్న విషయాలలో మనం పేచీలు పడుతున్నాం. మనం మేల్కొనగలిగితే, ఇది మంచికే వచ్చిందన వచ్చు. మనం మేలుకుంటామనే విశ్వాసం నాకుంది. అందువల్ల ఈ పాకిస్తాన్‌కు అమెరికా సహాయం గొడవను నేను లెక్క చేయ్యను" అని శ్రీ నెహ్రూ అన్నారు.

"నా దేశానికి వ్యతిరేకంగా ఆయుధ బలం సమీకరించబడితే, దాని ఫలితంగా నా దేశం సమైక్యంకావడం, నా ప్రజలు క్రమశిక్షితులు, నిర్భయులు కావడం తప్పదు. సమైక్యంగా, క్రమశిక్షణతో మనం నిలబడితే మన దేశాన్ని సమస్త ప్రపంచం ఒక్కటై ఎదిరించి కూడా ఏమీ చెయ్యలేరు" అని ఆయన ఉద్ఘాటించారు.

ఇది బలానికి సంబంధించిన సమస్య అని, మనం మన దేశాన్ని బలపరుచుకోవలసి వున్నదని ఆయన అన్నారు. బలంపైనుంచి ఆయుధాలను దిగుమతి చేసుకోవడంవల్ల బలం కాదని, పారిశ్రామిక బలం, ఆ యంత్రాలు అభివృద్ధి, వర్తకులు, ఆర్థిక పుష్టి, ఇవన్నీ బలానికి మూలాధారాలని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఇతర దేశాలనుంచి ఆయుధాలను తెచ్చుకుంటే మనం ఆ దేశాలపై ఆధారపడవలసి వుంటుందని, అది నిజమైన బలం కాదని, ఆ ఆయుధాలను మనమే ఉత్పత్తి చేసుకోవడం నిజమైనబలమని ఆయన అన్నారు. ఎక్కువపని, ఎక్కువ ఉత్పత్తి, మరీ ఎక్కువ పని ఇకే దేశానికి బలమన్నారు.

ఇతర దేశాల సహాయం మన స్వాతంత్ర్యానికి ఆటంకం కారాదన్నారు. తన మంత్రం తా ఈ ఉన్నతి సమస్యల మీద లగ్నమై వున్నదని, ఎన్నికలను తాను ప్రాధాన్యత ఇవ్వనని, దేశంలోని 36 కోట్ల ప్రజలు ఎలా వర్ధిల్లుతారనే విషయంపై తన మనస్సు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జాగ్రత్తగా ఆలోచించి ఈ రథాన్ని ప్రజలు నడపాలన్నారు.

సోషలిస్టు కేరళీకి చెందిన ఒక విప్లవ కాంగ్రెసు ఓటు చెయ్యవలసిందిగా తమ పార్టీ సలహా ఇచ్చాదని ఒక ప్రజా-సోషలిస్టు నాయకుడు చెప్పిన విషయాన్ని జవాబిస్తూ, ఎన్నికలలో ఆ సహకారం పుచ్చుకోవడాయని, దేనిని హరిగా నమ్మడానికి విలువలేదని శ్రీ నెహ్రూ అన్నారు. ఏమన్న కూడా ఇండియా పొందిందని, తన యుద్ధం వచ్చిన సలహాలు తనవారికిస్తున్నారు హెచ్చు ఆయనవున్నదని అన్నారు. మతాన్ని రాజకీయాలకు ముడి పెట్టకూడదన్నారు.

ఇండో-చైనా సమస్యపై చైనాతో సంభాషణలు

ఫ్రెంచి విదేశాంగ మంత్రి షరతులు

బెర్లిన్, ఫిబ్రవరి 9— ఇండో-చైనా సమస్యపై చైనాతో సంభాషణలకు సమావేశం ఏర్పాటు చేయబడాలని (కిందటి వారంలో) తాను చేసిన సలహాను ఫ్రెంచి విదేశాంగమంత్రి బిడాల్ నేడు నాలుగు రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో స్పష్టీకరించాడు.

కొరియాపై సమావేశంలో పాల్గొనడానికి అంగీకరించడం ద్వారా పెకింగ్ ప్రభుత్వం ముందుగా తన చిత్తశుద్ధిని ప్రదర్శించవలసి వున్నదని, ఫ్రాన్సు ఇండో-చైనాపై చైనాతో సంభాషణలలో పాల్గొనగలదని ఆయన చెప్పినట్లు జేరాక్ నమ్మకమైన వర్గాలు చెప్పాయి.

నాలో పు సంభాషణలలో ఫ్రెంచి యూనియన్‌లోని మూడు అసోసియేట్ రాష్ట్రాలు (లావోస్, కాంబోడియా, వియత్నాం) కూడా పాల్గొనడానికి పెకింగ్ ప్రభుత్వం సమ్మతించాలని ఆయన తన మనసును ప్రస్తావించాడట కూడా.

బొంబాయి రాష్ట్రంలో బియ్యం రేషనింగ్ రద్దు కాగలదట

బొంబాయి, ఫిబ్రవరి 9— బొంబాయి రాష్ట్రంలో బియ్యం రేషనింగ్ ఏప్రిల్ నాటి, రద్దు కాగలదని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

తక్కిన తిండి గింజలన్నిటిపైన లాగడం కంట్రోల్స్ రద్దు చెయ్యబడినాయి. ఈ కంట్రోల్ రద్దు విధానం సఫల్యం ప్రితిరం గానే సాగించడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం బియ్యం రేషనింగ్‌ను కూడా రద్దు చెయ్యనున్నదట. దాంతో, 11 సంవత్సరాలుగా అమలులో వున్న కంట్రోల్ స్వస్తి పూర్తిగా స్వస్తి జరుగుతుం దన్నమాట.

రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి అధికమై సంవత్సరమును, జాపనీస్ వరిసాగు పద్ధతిని అవలంబించినచోట్ల ఎక్కువ పంట పండించినందువల్లను ఈ చర్య తీసికోబడుతున్నది.

ఫజల్ అలీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9— రాష్ట్ర పునర్విభజన కమిషన్ నియమించబడిన కమిషన్ అధ్యక్షుడు మిస్టర్ ఫజల్ అలీ నేడిక్కడికి వచ్చాడు కమిషన్ తక్కిన సభ్యులిద్దరు పండిట్ కుంజ్రూ, సర్దార్ కె. ఎం. పణిక్కర్ ఇదివరకే ఇక్కడికి వచ్చారు.

వీరు వారిక్కడ, సౌకర్యాలు మున్నగు వాటి విషయంలో కేంద్ర ప్రభుత్వ మంత్రులు లాగా పరిగణించబడుతారు.

పశ్చిమ బెంగాల్‌లో పాక్ పోలీసుల అక్రమ ప్రవేశం

ఇద్దరు భారతపౌరులపై దౌర్జన్యం

కలకత్తా, ఫిబ్రవరి 9—ముగ్గురు సాయుధులైన పాకిస్తాన్ పోలీసులు నిన్న రాత్రి ఇండియన్ యూనియన్ ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించి, ... ప్రాంతంలోని ఇద్దరు భారత పౌరులను కొట్టారని పోలీసు సమాచార కార్యాలయానికి చేరినవార్తలవల్ల తెలుస్తున్నది.

పాకిస్తానీలు తమ ప్రాంతానికి తిరిగి వెళ్ళినట్లు వివరాలు తెలియలేదు.

బొంబాయిలో ఇంగ్లీషు భవిష్యత్తు

బొంబాయి, ఫిబ్రవరి 9— బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షత క్రింద నేడు బొంబాయి రాష్ట్ర తెలిద్దీని (పేరుబా) సమావేశమైంది. స్కూళ్ళలో ఇంగ్లీషు బోధన వ్యతిరేకంగా ప్రజా శ్రేణుల ఆందోళన తీవ్రరూపం దాల్చింది.

వచ్చే సంవత్సరంనుంచి ఆంగ్లో-ఇండియన్, నాన్-ఏషియాటిక్ స్కూళ్ళు మినహా తక్కిన అన్ని (ప్రాథమిక, సెకండరీ స్కూళ్ళ) బోధనాభాషగా ఇంగ్లీషు రద్దు చేయబడగలదని బొంబాయి ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటనను ఉపసంహరించ బడాలని ఈ సంఘం కోరుతున్నది.

మధ్యప్రదేశ్ ప్రజా-సోషలిస్టు పార్టీ అధ్యక్షునిగా శ్రీ వి. యస్. దండేకర్ ఎన్నుకోబడినారు.

వియత్‌మిన్ సేనల పురోగమనం

పారిస్, ఫిబ్రవరి 9—

తిరిగింతో పురోగమిస్తున్న వియత్‌మిన్ అగ్రగామి దళాలు లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్‌కు నేడు 12 మైళ్ళ దూరంలో మాత్రమే వున్నట్లు నేడిక్కడ చేరిన వార్తలు తెల్పుతున్నవి.

నిన్నటి వార్తలలో ఈ కమ్యూనిస్టు సేనలు రాజధానికి 25 మైళ్ళ దూరంలో వున్నట్లు తెలుపబడింది.

లువాంగ్ ప్రబాంగ్ రక్షణ పట్టాలు పట్టుకులలో కొనసాగుతున్న వని, రాజధాని నుంచి పౌరులకు నిరాకరించి లావోస్ రాజు సిసవాంగ్ వాంగ్ రక్షణకోసం ప్రత్యేకంగా భూగర్భంలో ఒక రక్షణాగారం నిర్మించబడిందని తెలుస్తున్నది.

అన్నాం రాజధాని నగరానికి 155 మైళ్ళ దూరంలో వున్న కొంటూను పట్టణం ...

సైగాన్‌కు ఫ్రెంచి రక్షణ మంత్రి రాక

సైగాన్, ఫిబ్రవరి 9—

ఫ్రెంచి కమిషనర్-జనరల్ మిస్టర్ మారిస్ డిజీన్‌తోను, ఇండో-చైనాలోని ఫ్రెంచి యూనియన్ సైన్యం సేనాని జనరల్ నవారేతోను సంప్రతింపులు జరిపే నిమిత్తం ఫ్రెంచి రక్షణశాఖామంత్రి మిస్టర్ రెనె ప్లేవెన్ పారిస్ నుంచి నేడిక్కడకు వచ్చారు.

మిస్టర్ ప్లేవెన్ అసోసియేట్ రాష్ట్రాలు లావోస్, కాంబోడియా, వియత్నాం నాయకులతో కూడా చర్చలు జరుపుతారనీ, ఆయన ఇండో-చైనాలో రెండు వారాలపాటు వుండగలరని తెలుస్తున్నది.

ఇండో-చైనా యుద్ధంలో విజయసాధనకు అసోసియేట్ రాష్ట్రాలకు స్వాతంత్ర్య ప్రదానం అత్యంత అవసరమని మిస్టర్ ప్లేవెన్ నేడిక్కడ చెప్పారు.

ఆరోగ్య కేంద్రాలలో పనికి స్వల్పకాల శిక్షణ: రాష్ట్ర మంత్రుల ప్రాతికూల్యం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) రాజ్‌కోట, ఫిబ్రవరి 9—

ఆరోగ్య సహాయక కేంద్రాల అభ్యర్థులకు స్వల్పకాల శిక్షణ గరపాలనే నూతన పథకాన్ని పెక్కు రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్యమంత్రులు నేడిక్కడ జరిగిన కేంద్ర వైద్యపరిశోధక సంఘ సమావేశంలో ప్రతికూలించారు.

దేశంలో అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు, హకీములు, హోమియోపతి వైద్యులు, అర్హతలున్న కాంపౌండర్లు చాలామంది వున్నారని, తగు సహాయం చేస్తే వారే ఈ కార్యకలాపాలను ప్రశంసగా నిర్వహించగలరని ఈ మంత్రులు వాదించారట.

రిజిస్టర్డ్ ప్రాక్టీషనర్ల నిర్వచనం గురించి కూడా నేడు చర్చించబడింది. ఆయుర్వేద వైద్యులు, నేను రిజిస్ట్రరు చెయ్యడని ప్రాక్టీసును ప్రమాదకరమైన దోషాలను ఎవరికి ఇవ్వకూడదని ఆ దేశంచాలవే విషయంలోఅన్ని రాష్ట్రాలవారు ఏకాభిప్రాయానికి వచ్చారు.

దేశం మొత్తంపై కల వైద్యుల స్థితిగతులను గురించి, శిక్షణాలను గురించి పరిశీలించే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని కేంద్ర ఆరోగ్య పరిశోధన సంఘం నేటి సమావేశంలో సిఫారసు చేసింది.

ఉద్యోగార్థ్యా ప్రతిని నిరోధించే విషయాన్ని, ఒక రాష్ట్రంలోని డిగ్రీలును మరొక రాష్ట్రంలోకి వెళ్ళకుండా వివేచించే విషయాన్ని పరిశీలించే నిమిత్తం మరొక కమిటీని నియమించాలని కూడా సూచించబడినట్లు తెలుస్తున్నది.

నర్సుల విషయమై పరిశీలించడానికి నియమించబడే కమిటీలో యు. పి., పశ్చిమ బెంగాల్, పంజాబ్, అస్సాం, బొంబాయి, ఒరిస్సాల ఆరోగ్యశాఖా మంత్రులు (లేదా ప్రతినిధులు) వుంటారు. మద్రాసు ఆరోగ్యశాఖామంత్రి ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు.

ఉద్యోగ నివారణ కమిటీకి పశ్చిమ బెంగాల్ ఆరోగ్యమంత్రి శ్రీ ఎ. డి. ముఖర్జీ అధ్యక్షులుగా వుంటారు సౌరాష్ట్ర, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, మద్రాసుల ఆరోగ్యశాఖామంత్రులు సభ్యులుగా వుంటారు.

నర్సుల శిక్షణ ఆంగ్లభాషలో గరపబడడంవల్ల తగినంతమంది అభ్యర్థులు లభించడం లేదని, హిందీలోగాని, దేశభాషలలో గాని ఈ శిక్షణ యిస్తే ఇంకా ఎక్కువమంది నర్సులు తయారుకావడానికి అవకాశముంటుందని వివిధ రాష్ట్రాల మంత్రులు నేటి సమావేశంలో సూచించారు.

క్రిందటి సంవత్సరం ఈ పరిశోధన సంఘం సమావేశం హైదరాబాద్‌లో జరిగినప్పుడు చెయ్యబడ్డ తీర్మానాలు ఎంతవరకు అమలు జరిగినాయో ప్రారంభంలో రాజకుమారి అమృత్ కౌర్ సమీక్షించారు.

నిజాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

జనార్దన్‌రావు, సీతయ్య, సావనీకర్ల నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 8—

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. వి. రంగారెడ్డిగారు నేడు మరి ముగ్గురు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను నియమించారు. లోగడ మరి నలుగురిని నామినేట్ చేయడం పాఠకులకు విదితమే.

కొత్తగా నియమించబడినవారు వీరు:- శ్రీయుతులు జనార్దన్‌రావు దేశాయ్, కొత్తూరు సీతయ్య, బాబాసాహెబ్ సావనీకర్ గార్లు.

అధ్యక్షునితోపాటు కార్యవర్గ సభ్యుల సంఖ్య 21 వుండాలి వీరిలో 12 మంది ఎన్నుకోబడినవారు, ఎనిమిది మంది అధ్యక్షునిచేత నామినేట్ చేయబడినవారు వుంటారు. అధ్యక్షుడు ఎనిమిదో సభ్యుని త్వరలో నామినేట్ చేస్తారు.

కర్నూలు, ఫిబ్రవరి 10— మొన్న సాయంకాలం ఆదోని పట్టణం బజారులో పెట్రోల్ బంక్, పెద్దబట్టల దుకాణం, సోడా ఫ్యాక్టరీ, ప్రభాకర్ టాకీస్ లవద్ద దారుణమైన అగ్నిప్రమాదం జరిగింది ఒక కాఫీ హోటలు, కొన్ని దుకాణాలు, ఇళ్ళు నష్టపడ్డాయి. అగ్నిమాపకదళంవారు సమయానికి వచ్చి, ఎక్కువ నష్టం కలుగకుండా రక్షించారు.

పెప్సూ ఎన్నికలలో పార్టీల బలాబలాలు

పాటియాలా, ఫిబ్రవరి 9— కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ నెహ్రూ త్వరలో పెప్సూలో ఎన్నికల పర్యటనను ప్రారంభించనుండడంవల్ల ఇప్పుడు ఇక్కడ పోటీ పడుతున్న పార్టీలన్నీ తమతమ బలాలను కూడదీసుకోవడంలో నిమగ్నమై వున్నాయి.

ఈ ఎన్నికలలో మొత్తం 60 స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీయే.

మొత్తం 33 స్థానాలకు అకాలీ కూడి (శాదాసింగ్) పక్షం, 24 స్థానాలకు అకాలీ వామపక్షం, 10 స్థానాలకు కమ్యూనిస్టు పక్షం, 4 స్థానాలకు సోషలిస్టుపార్టీ, 11 స్థానాలకు జనసంఘ్ అభ్యర్థులను నిలబెడుతున్నాయి 139 మంది స్వతంత్రులుకూడ పోటీ చేస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితిని బట్టి కాంగ్రెస్ అధిక సంఖ్యలో విజయం పొందగలదని భావించబడుతున్నది.

విశాఖకు ప్రెసిడెంట్ రాక

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అండమాన్ దీవుల నుంచి ఢిల్లీకి తిరిగి వెళుతూ నాటిలో ఈ నెల 17న రేవు ఉదయం విశాఖపట్టణానికి వస్తారు.

25,000 మంది సెకండరీ స్కూళ్ల ఉపాధ్యాయుల సమ్మె

—పశ్చిమ బెంగాలు రాష్ట్రంలో

కలకత్తా, ఫిబ్రవరి 10— పశ్చిమ బెంగాల్‌లోని సుమారు 2,500 సెకండరీ స్కూళ్ళకు చెందిన 25,000 మంది ఉపాధ్యాయులు నేడు సమ్మె చేశారు.

ఇరవన్ని ప్రభుత్వేతర పాఠశాలల ఈ సమ్మె కారణంగా ఈ స్కూళ్ళలో చదువుకుంటున్న సుమారు 10 లక్షల మంది బాలబాలికల చదువు నిలిచి పోయింది.

అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘం ఈ సమ్మెను నడుపుతున్నది. ఉపాధ్యాయుల ఉద్యోగ పరిస్థితులను అభివృద్ధి పరిచే విషయంలో తగు చేసేటంతా ప్రభుత్వం చెయ్యగలదని, సమ్మె చేయ వద్దని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ చేసిన విజ్ఞప్తి నిరర్థకమయింది.

ఉపాధ్యాయులకు నెలకు 35 రూపాయల వంతు ఇవ్వాలని, సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు సూచనల ప్రకారం ఉపాధ్యాయుల జీతాలు సవరించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

నేడు కలకత్తాలోను, జిల్లాలలోను చాల సెకండరీ స్కూళ్ళు, మిడిల్ స్కూళ్ళు మూయబడి వున్నాయి

ఈ సందర్భంలో వామపక్షాలు బహిరంగసభలు, ఊరేగింపులు జరపడంద్వారా పరిస్థితిని తమ చేతులలోకి తీసుకోడానికి ప్రయత్నిస్తున్నారు. రేపటికి కొన్ని ఊరేగింపు కార్యక్రమాలు రూపొందించబడుతున్నాయి

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ విద్యావిధానంపట్ల నిరసన తెలపడానికి సార్వత్రిక సమ్మె జరపవలసిందిగా ఉపాధ్యాయ సంఘం కలకత్తా పౌరులకు విజ్ఞప్తి చేసింది.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ సింగ్ కాశీలో చెరుకు ఉత్పత్తిదారుల సభలో ముగ్గురు ప్రసంగించాడు ఉప్పవ్వపెన్స్తా ఇప్పుడు వున్న ధర మణుగు రూపాయి అయిదణాలనుంచి రూపాయి ముప్పావలా కాను పెంచేదాకా చెరుకును అమ్మకూడదని హెచ్చరించాడు.

సంగ్రహ ప్రకటనలు

బంగారు వస్తువుల వేలం నోటీసు

క్రీ.శ. వర్ణ సర్పభూషలైన శ్రీ టి. వి. వెంకటసామి, మర్చంటు, 3/370, నాల్గుగోడ్డు, హిందూపురం. వద్దనుండు తు 6-13-0 తాకట్టుల రెండు పోయువుల ముడికైను, 2 మణుగులు తు 3-3-0 గల బాంగ్రీ కైను, బకాయి కాలముగా వుంచి విడిపించనందున 13-3-54 శనివారం సా 4 గం. లకు పై వస్తువులు మా ఆఫీసు ఆవరణములో వేలం వేయబడునున్నామని ఇందు మూలముగా తెలియజేయడమైనది. కే. మాధవరావు, ఏజంటు, ది కేనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేటు లిమిటెడ్, హిందూపురం 3.2.54.

ఆంధ్రా పబ్లిక్ సర్వీసు కమిషన్

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల లోని కొండజాతుల (Aboriginal Tribes) కు చెందినవారిని లోయర్ సెకండరీ గుమాస్తాల (స్టెనోగ్రాఫర్లు) గా పైన చెప్పిన జిల్లాలలోని ఏజన్సీ ట్రాక్టులలో నుండు ఆఫీసులలో నియమించుటకు ఆంధ్రా పబ్లిక్ సర్వీసు కమిషన్ నిశ్చయించింది. యస్. యస్. యల్. సి (SSLC) పరీక్షలో సెక్షనువారీ మార్కులు వచ్చినవారు కూడా ఈ ఉద్యోగములకు అప్లికేషను పెట్టుకొనవచ్చును. దీనికి ఏ విధమైన వ్రాత పరీక్షగాని, నోటి పరీక్ష గాని లేదు.

స్త్రీలు కూడ పై జాతికి చెందిన వారైతే ఈ ఉద్యోగములకు అప్లికేషను పెట్టుకొనవచ్చును.

తాత్కాలిక ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగములో పనిచేసినవారు (ఎ ఎక్స్ సర్వీసు చెందిన వారు) బర్మా, ఇండియా సర్వీసులో పనిచేసినవారు, డిఫెన్సు సర్వీసు నుంచి తొలగించబడిన వారు ఈ ఉద్యోగములకు పై జాతికి చెందిన వారైనచో వయస్సు విషయములో కొంత ప్రత్యేకత చూపబడును. 1950-51 లో సైన్యము నుండి తీసివేయబడి పై జాతికి చెందినవారైనచో చదువు విషయములోనూ, వయస్సు విషయములోనూ కొంత ప్రత్యేకత చూపబడును.

1954 మార్చి మొదటి తేదీలోపల అప్లికేషనులు కమిషను ఆఫీసుకు చేరవలెను. దీనికి సంబంధించిన మిగతా విషయములూ, అప్లికేషను ఫారము కావలసిన వారు సెక్రటరీ, ఆంధ్రా పబ్లిక్ సర్వీస్ కమిషన్, నం 6, కాదర్ నవాజ్ ఖాన్ రోడ్డు, నుంగంబాక్కం, మద్రాస్-6 కు కవరు మీద వ్రాయబడినట్లయితే పంపబడును.

ఈ చిరునామా వ్రాయబడిన కవరు అంగుళముల పొడవైనదై ఉండి, ఒక అణా స్టాంపు అతికించబడి యుండవలెను.

ప్రకటన

నా కక్షియుంటు చదలవాడ రామచంద్ర, ఫ్లెల్. యం. పి. ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా రంప చోడవరం గ్రామంలో గవర్నమెంటు డాక్టరున్నూ, చదలవాడ అగ్రహారం ప్రస్తుతం ఏలూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసులో గుమాస్తాగా నున్నవారున్నూ నాకు యిచ్చిన సంజాయిషి ప్రకారం యిచ్చే నోటీసు.

శాస్త్రీ యింట్లు యిద్దరున్నూ శేటువదల వారు భాస్కరరావు బి.ఏ బి.ఎల్ యున్నూ జాయింటు హిందూ కుటుంబ మెంబర్లు.

వారు ముగ్గురూ ఏలూరు రామచంద్రరావు పేటలో వెంపడపూడివారి వీధిలో టి. ఎస్. నెం. 40-409 / 2392-1 గల పెంకుటిల్లున్నూ అందుకు సంబంధించిన ఖాళీ స్థలమున్నూ ఆనగా యింటితో తెలియు, పర్మిట్ షెడ్యూలు-దాఖలా ఆస్తి చెందియున్నది.

వరకు ఆ స్త్రీ వారు ముగ్గురు శ్రీమతి జానుకుల నాగభూషణమ్మ గార్కి కయ పత్రముకు నిశ్చయించి 16-3-54 తారీఖున క్రయ అగ్రిమెంటు వ్రాసి యిచ్చి అందుకింద వారు ముగ్గురు రు 1000/- బయానాగా ముఖ అడ్వాన్సుగా యిచ్చినారు.

దివిమిలాను నా కక్షియుంట్లు తమ్ముడు భాస్కరరావు వారితో కలిసి రాకపోవుట చేత నా కక్షియుంట్లు పుధియుట మ్యాతిమే షెడ్యూలు దాఖలా యింట్లో 2/3 వంతు మాతిమే నాకిక్రియ మైనర్ పద్యనేదా 27-6-54 తేదిన వ్రాయింది యిచ్చినారు.

నా కక్షియుంట్లు తమ్ముడు భాస్కరరావు 9-53 తారీఖున వివాహము కాక, ఎవరి చిరునామా వ్రాయక చనిపోయినాడు. ఆ యినను నా కక్షియుంట్లు జాయింటు యుంటా స్థితిలోయున్న వాటా నా కక్షియుంట్లు సంక్రమించినది.

లేట్ భాస్కరరావు ఎట్టి విల్లు కాని యుంకు జాయింటు ఆస్తిలో వాటాను ఏ ఆన్యాక్రాంతం చేయలేదు.

అయినా ఆ విధముగా ఎవరికైనను అన్యాక్రాంతం చేసినను విల్లునామా వాసినవారు ఏలూరు రామచంద్రరావు పేట వెంపడపూడివారి వీధిలో యున్న జానుకుల నాగభూషణమ్మ గారి యీ ప్రకటనయైన దినములలోగా తెలియపర్చి వారి హక్కులు స్థిరపర్చుకోవలెను.

అట్లు కాని యెడల నా కక్షియుంట్లు వదులే సవాలు తమ్ముడు భాస్కరరావు డ్యూలు దాఖలా ఆస్తిలో 1/3 వంతు హక్కుల నాగభూషణమ్మగారికి క్రయ క్రమయిన పాత్రముగా వ్రాసియివ్వగలవారు.

షెడ్యూలు దాఖలా ఆస్తి వివరం: దక్షిణం రాజవీధి పడమరలో పాటి యింటి స్థలం ఉత్తరం వాడ హరి రావెన్న గారి యింటి హద్దులయిన్నీ 678 ఖ గల కుటీర యిల్లు ఖాళీ స్థలం సహా.

కే. వెంకటరావు బి.ఏ.బి.ఎల్. ఏలూరు, 1.2.54

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 11 గురువారం

అపూర్వ సంస్థ

నిన్న గుంతకల్లులో ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు స్థాపనతో చేనేత పరిశ్రమ చరిత్రలోనే నూతనాధ్యాయం ప్రారంభమైంది. సహకార పద్ధతులపై చేనేత పరిశ్రమకు నూలుమిల్లు నెలకొల్పబడడం భారత దేశంలోనే కాదు, ఆసియాఖండం మొత్తానికే అపూర్వమని చెప్పవచ్చు.

తెలుగు దేశంలో చేనేత పారిశ్రామికుల సమస్యలు ఎంతో తీవ్రరూపం దాల్చింది. చిరకాలంగా వారి తిరుగుబాటు జరుగుతున్న ఆందోళన వల్లనే గాక శాసనసభ వారు కొనసాగించిన సత్యాగ్రహం చేకూడా విశదమైంది.

తెలుగుదేశం మొత్తంపై మూడు లక్షలకు పైగా చేనేత మగ్గాలున్నవి. నేంవత్సరం పొడుగునా ఈ మగ్గాలన్నిటికి చాలినంత నూలు లభ్యం కావడమే ఒక ప్రధాన సమస్య.

గుడ్డల మిల్లులకు గిట్టుబాటుకు కావలసినంత నూలు లభ్యమవుతుండగా చేనేత పారిశ్రామికులు, హెచ్చు రేటుకు చెల్లించుకోవలసి రావడమే గాక వారికి కావలసిన నాణ్యమైన నూలు సరియైనంత దొరకడం లేదు.

మిల్లుల పోటీకి తట్టుకుని చేనేత పరిశ్రమ తన కాళ్ళపై తాను నిలబడడానికి చేనేత పరిశ్రమకుగాను ప్రత్యేకంగా ఒక నూలుమిల్లు ఆవసరమన్న భావం సమష్టి మద్రాసు రాష్ట్రంలో ఇప్పటికే కొన్ని సంవత్సరాలుగా కితమే ఏర్పడింది.

ఆంధ్రరాష్ట్ర స్థాపన జరిగిన అచిర కాలంలోనే ఆ సంకల్పం నెరవేరడం, 1951 డిసెంబర్‌లో భారత ప్రధాని నెహ్రూ పండితునిచే శంకుస్థాపన చేయబడిన గుంతకల్లు నూలుమిల్లు నిన్నటితో సర్వాంగ సంపన్నంగా రూపొందడం ఆనందదాయకం.

తెలుగు దేశంలోని చేనేత మగ్గాలకు నూలు సరిఫరా దూర ప్రదేశాలలోని మిల్లుల వల్ల జరుగుతుండడం చేత రవాణా ఖర్చులు, దళారీల లాభాలు చేరి తెలుగుదేశపు చేనేత పారిశ్రామికులు తాము కొనే నూలుకు హెచ్చుధర చెల్లించవలసి వస్తున్నది.

తెలుగు ప్రాంతంలోనే నూలు మిల్లు ఏర్పడడంతో పై ఖర్చులు కొంతవరకు తగ్గవచ్చు. అంతేగాక, తెలుగుదేశంలో కల్లా ఎక్కువగా ఎత్తిపోతల రాయలసీమలో, అన్నివైపులకు రైలు రహదారీ సౌకర్యాలు గల గుంతకల్లులో మిల్లు స్థాపించబడడం కూడా ముఖ్యంగా సముచితం.

చేనేత సహకార సంఘాల ద్వారా ప్రస్తుతం సేకరించబడిన ధనంతో గుంతకల్లు మిల్లులో 11 వేల కదుళ్లను మాత్రం ఏర్పాటు చేయడానికి వీలయింది. రెండు వేలు పెట్టి ఏవ చేసినా ఇప్పటి సాధన సంపత్తితో అక్కడ నెలకు 500 బేళ్ళకు పైగా నూలు ఉత్పత్తి కాదట.

మిల్లు లాభదాయకంగా నడుపబడడానికి కనీసం 25,000 కదుళ్లు అవసరమున్న అభిప్రాయంతో ఆ గుగు అనుకూలంగా ధనసహాయం జరిగింది.

కదుళ్ల సంఖ్యను కనీసం 20 వేలకు పెంచడానికైనా మరో 15 లక్షల రూపాయలు మిల్లుకు వెంటనే కావలసి వుంటుంది. ఆంధ్ర వాటాకు రావలసిన సెస్సు నిధినుంచి ఈ మొత్తం అప్పుగా మంజూరు చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం కావించిన శిఫారసును కేంద్రం ఆమోదించడానికి అభ్యంతరం ఉండదని నమ్ముతున్నాము.

అయితే మరొక విషయం. గుంతకల్లు మిల్లులోని కదుళ్ళ సంఖ్యను 20 వేలకు పెంచినా నెలకు 850 బేళ్లకు మించి నూలు ఉత్పత్తికాదు.

ఆంధ్రరాష్ట్రంలో సహకార సంఘాలలో చేరినవారికే నెలకు అదనపు వరకు నాలుగు వేల బేళ్ళ నూలు కావలసి వుంటుంది. తెలుగు జిల్లాలలో మొత్తం మూడులక్షల మగ్గాలలో సహకార సంఘాలలో చేర్చబడినవి 1,10000 మాత్రమేనని తెలుసుకున్నప్పుడు ప్రస్తుతం స్థాపించబడిన మిల్లువల్ల నూలు సరిఫరా సమస్య ఏంతవరకు పరిష్కారం కాగలదో గ్రహించవచ్చు.

తెలుగు దేశంలో ఇప్పుడున్న మిల్లుల ద్వారా ఉత్పత్తి అయ్యే నూలుపోను, మొత్తం మూడు లక్షల మగ్గాలకు సరిపడిన నూలుకు నాలుగు నుమారు పదికోట్ల రూపాయలు ఆంధ్రరాష్ట్రం ఇతర ప్రాంతాలకు చెల్లిస్తూ ఉండవచ్చునని అంచనా కట్టబడింది.

నూలు సరిఫరా విషయంలో తెలుగు దేశాన్ని స్వయం సమృద్ధంగా చేయాలన్నా, తెలుగునాడులోని మూడు లక్షల మగ్గాలకు అవిరళంగా నూలు సరిఫరా జరగాలన్నా రాయలసీమలోనూ, పత్తి పండించే ఇతర సర్కారు జిల్లాలలోనూ మరికొన్ని నూలు మిల్లులను నెలకొల్పాలి.

అది జరిగేలోపుగా గుంతకల్లు మిల్లు బోర్డు అధ్యక్షులు శ్రీ సోమప్పగారు కేంద్ర పరిశ్రమల మంత్రికి విన్నవించినట్లు సహకార పద్ధతిపై మరొక మిల్లును స్థాపించడానికైనా ప్రభుత్వం వెంటనే తోడ్పడాలి.



"కాశ్మీర్ రాజ్యాంగ సభ నిర్ణయం చట్ట విరుద్ధం"

రాజ్యాంగసభ కాశ్మీర్ మొత్తానికి ప్రాతినిధ్యం వహించదని కూడా పాక్ ప్రధాని ఆరోపణ

సిల్హెట్, ఫిబ్రవరి 9— కాశ్మీర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరడం విషయమై కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ తీసుకున్న తీర్మానం రద్దు చేయవలసిందిగా పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ నేడు భారత ప్రధానిని కోరాడు.

కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ నిర్ణయం ఢిల్లీ ఒడంబడికకు భద్రతా సంఘం తీర్మానానికి ప్రతికూలమని ఆయన అన్నాడు.

ఈ నిర్ణయం సక్రమంగా ఎన్నుకున్న సంస్థగాని, యావత్కాశ్మీర్ ప్రాతినిధ్యం వహించే సంస్థగాని చేసింది కాదని మిస్టర్ ఆలీ విమర్శించాడు.

"కాశ్మీర్ సమస్య శాంతియుతంగా పరిష్కరించాలని మనం వాంఛిస్తున్నాము. ఇలా శాంతియుతంగా పరిష్కారం కావాలని నేను భారతదేశాన్ని పదే పదే కోరుతున్నది. మన దౌర్బల్యంవల్లనని భావించకూడదు. పాకిస్తాన్ భయపడి ఎవరికి లొంగదు.

"ఉభయదేశాల మధ్య సంబంధ బాంధవ్యాలు సామాన్య పూర్వకంగా కొనసాగడం ఉభయదేశాలకూ శ్రేయస్కరం. దీనివల్ల రెండు దేశాల మధ్య వ్యాపారాలు మామూలుగా సాగి అభివృద్ధికి అవకాశం కలుగుతుంది" అని ఆలీ అన్నాడు.

కాశ్మీర్ చర్చలు ఆపాలని

డాన్ పత్రిక సలహా

కరాచీ, ఫిబ్రవరి 9— ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని కాశ్మీర్ రాజ్యాంగ సభ ధృవపరచడం దుర్నయమని, కేవలం ప్రహసనమని కొంచెంత పుణ్యం వలదని ఆంగ్ల దినపత్రిక 'డాన్' నేడు వ్యాఖ్య చేసింది.

"యధావిధిగా ఒడంబడికకు స్పష్టంగా ప్రతికూలంగానూ, కిల్లోలాన్ని తిరిగి రేపదగ్గ ఖైదీని గారువున్న విశ్వసనీయత, ప్రమాదభరిత ప్రతిపాదనలు ఒక వైపు జరుగుతుండగా, ఈ ప్లెబిసైట్ చర్చలవల్ల ఏమైనా లాభం వుంటుందా అని మేము నాయకులను ప్రశ్నిస్తున్నాము. ఎదిరిపక్షం హేతువాదాన్ని, సభ్యతను అనుసరించరాదని నిర్ణయించుకున్నప్పుడు వాదోపవాదాలు లాభదాయకం కాదనే మా విశ్వాసాన్ని పునరుద్ఘాటన చేస్తున్నాము.

యూనియన్ ప్రవేశాన్ని నిరాకరించాలని న్యూయార్క్ టైమ్స్ సూచన

న్యూయార్క్, ఫిబ్రవరి 8— ఇండియన్ యూనియన్‌లో ప్రవేశం విషయమై కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణసభ చేసిన నిర్ణయాన్ని తోసివేయాలని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక నేడు సంపాదకీయంలో ఎలహా యిచ్చింది. ఈ నిర్ణయం, న్యాయంగా పరిష్కారం కావలసిన కాశ్మీర్ వివాదాన్ని మరింత క్లిష్టం చేస్తుందని ఆ పత్రిక విన్యసించింది. పత్రిక ఇంకా ఇలా అన్నది:

"పాకిస్తాన్‌కు ఇండియా ఉద్దేశాలపట్ల, కొన్ని క్రమంపట్లగల అనుమానాలను ఈ నిర్ణయం తీవ్రతరం చేయగలదు. లోకడ దాకా మహారాజా నిరంకుశంగా, తరువాత చేసిన ఇండియన్ యూనియన్ ప్రవేశం ప్రకటనను న్యాయశాస్త్రరీత్యా నిర్ణయం వసుత్తున్నదని గనుక చేసిన కొన్ని వర్గాలవారు కట్టుగా భావిస్తున్నారు. ఏమైనా ఈ నిర్ణయాన్ని సిసలైన ప్లెబిసైట్ ప్రత్యామ్నాయమని న్యాయంగా పరిగణించడానికి అవకాశం లేదు."

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ సమస్య

రాష్ట్ర రాజ్యాంగ సభ నిర్ణయంతో మారిందేమీ లేదని

కుంజ్రూ వివరణ

అంబాలా, ఫిబ్రవరి 7— పార్లమెంటు సభ్యుడు పండిట్ హృదయనాథ కుంజ్రూ నేడిక్కడ అంబాలా ట్రేడ్ సర్కిల్‌లో ప్రసంగిస్తూ, ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణ సభ తుదిసారిగా ఆమోదించినప్పటికీ, ఇండియా ప్రభుత్వం పరిస్థితం నైతికంగా ఎంత బలపడుతున్నప్పటికీ, కాశ్మీర్ అంతర్జాతీయ సమస్య అయిపోవడానికి వీలులేదని అన్నాడు.

రాజ్యాంగ నిర్మాణ సభ నిర్ణయం చేసినప్పటికీ, ఇండియా, పాకిస్తాన్ ప్రధానుల ఒడంబడిక ప్రకారం—పాకిస్తాన్ నిష్పక్షపాతంగా ప్లెబిసైట్ జరుపడానికి అవకాశాలు కలిగించవని పక్షం లేకపోవచ్చు. నైతికంగా ప్లెబిసైట్ జరుపవలసిన అవసరం వుందని తను భావిస్తున్నానన్నాడు.

మిత్రరాజ్య సమితి నుంచి కాశ్మీర్ సమస్యను తొలగించడం ఉచితమా అని ప్రశ్నించగా, ఒక నిర్ణయం జరిగే వరకు అప్పటివరకు సమస్యను ఎలా ఉపసంహరించడమో తనకు తెలియదని, ఉభయపక్షాలు కోరినప్పుడే ఉపసంహారణ సాధ్యమౌతుందని ఆయన అన్నాడు.

పాకిస్తాన్ ఇతర దేశాలతో ఏ లాటి ఒడంబడికలు జరుపుతున్నా భారతదేశం అడ్డు పెట్టజాలదని, కాని, అమెరికా ఆయుధ సహాయంవల్ల కలిగే ప్రమాదాలను ఇండియా ఎలుగెత్తి చాటాలని, పాకిస్తాన్ అమెరికాతో మిలిటరీ బాంధవ్యం కలిగించుకొందానికే నిశ్చయించేపక్షంలో ఇండియా లోనే కాక, బర్మా, లంక, ఇండొనీషియా, ఈజిప్టు, ఇతర అరబ్ దేశాలలో కలిగే పరిణామాలను కూడా ఎత్తిచూపాలని, నిర్ణయానికి గానాలని ఆయన అన్నాడు.

80 ఏళ్ళనాటి సుంకాలకు స్వస్తి

కాశ్మీర్ ప్రజల సంతోషం

జమ్ము, ఫిబ్రవరి 8— కాశ్మీర్‌లో సుంకాల పద్ధతి రద్దు చేయబడుతుందని ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ చేసిన ప్రకటనపట్ల రాష్ట్రమంతటా హర్షం ప్రకటించబడింది.

జమ్ము వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ గిర్ధారిలాల్ అనంత్ ప్రభుత్వం తీసుకొన్న ఈ చర్యను ప్రశంసిస్తూ ప్రధాని బక్షీకి, ఆర్థిక శాఖా మంత్రికి తంతులు పంపాడు.

సుంకాల పద్ధతి 80 సంవత్సరాలుగా రాష్ట్రంలో అమలులో వుంది. కాశ్మీర్ ప్రజలు ఆర్థిక స్వాతంత్ర్యం కొంతమేరకు సంపాదించారని, వారి వల్ల స్వాతంత్ర్యం ... శ్రీ అనంత్ "అంతా వీటిదే" ఇన్నాళ్ళు అన్నాడు. దీనివల్ల సంస్థాన ప్రజల జీవనస్థాయి పెరిగి,

ఉక్కు యంత్రాగారం స్థలనిర్ణయ సమస్య

భిలాయ్‌లో స్థాపించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం పునరుద్ఘాటన

నాగపూరు, ఫిబ్రవరి 8— కొత్త ఉక్కు యంత్రాగారాన్ని భిలాయ్‌లో నిర్మించాలని పునరుద్ఘాటిస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రధాని నెహ్రూకు నాల్గవ సారిగా ఒక మెమొరాండాన్ని అందజేసినట్లు తెలియవస్తున్నది.

భిలాయ్‌లో ఈ యంత్రాగారాన్ని స్థాపించడానికి వ్యతిరేకంగా చేయబడిన వాదంలలో నిజంలేదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నదట. ఉక్కు యంత్రాగారం స్థాపనకు, దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధం కలదని, ఇవి జాతీయమైన ఆశయాన్ని దృష్టిలో వుంచుకొని ఉక్కు యంత్రాగారాన్ని స్థాపించేస్థలాన్ని నిర్ణయించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం సూచించిందట.

వీటన్నిటి దృష్ట్యా ఉక్కు యంత్రాగారం స్థాపనకు భిలాయ్ కేంద్రం ప్రదేశమని, ఇక ఇతర ప్రదేశంలోకంటె కూడా ఇక్కడ స్థాపించాలన్నపోవడం లభ్యత మైందని మెమొరాండంలో పేర్కొనబడిందట.

ఈ మెమొరాండానికి ప్రధాని నెహ్రూనుంచి జవాబు వచ్చిన పిమ్మట రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులు ప్రధాని నెహ్రూను కలుసుకొని ఈ విషయాన్ని గురించి సవివరంగా చర్చించడానికి ఢిల్లీ వెళతారని భావించబడుతున్నది.

మధ్య ఆఫ్రికా సమాఖ్య

శాలిస్బరీ, (దక్షిణ రొడీషియా), ఫిబ్రవరి 9— ఉత్తర, దక్షిణ రొడీషియాలను, న్యాసాలాండును మధ్య ఆఫ్రికా ఫెడరేషన్‌గా రూపొందించడంపట్ల ఫెడరల్ అసెంబ్లీ సభ్యులు పెక్కుమంది తమ వ్యతిరేకాన్ని తెలియజేశారు. అన్ని జాతుల వారికి సమాన హక్కులు యివ్వాలని, ఓటుహక్కు యివ్వాలని అన్నారు.

లెజిస్లేటివ్ పార్టీగా కాంగ్రెసు సంస్థ పునర్నిర్మాణం

శ్రీ యస్. కె. పాటిల్ సూచన

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 8— కాంగ్రెసు సంస్థను పునర్నిర్మించవలసిన ఆవశ్యం వుందని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంట్ శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ సూచించాడు.

పాత కాంగ్రెసు వ్యవస్థ రూపుమాసిపోవలసి వుందని, ఎన్నిక కాంగ్రెసు లెజిస్లేటివ్ పార్టీ రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ చెప్పారు.

కాంగ్రెసు పార్టీలో ప్రస్తుతం వున్న ద్వంద్వ విధానం వల్ల ఎట్టి ప్రయోజనం చేకూరలేదని, పైగా ఇతర దేశం లోని రాష్ట్రాలలో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు, కాంగ్రెసు పార్టీకి చెందిన ముఖ్యమంత్రుల మధ్య అనివార్యమైన అపోహలు కల్పించినదని, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంట్లు, ముఖ్యమంత్రుల మధ్య జరిగే నామమాత్రమైన సంప్రదింపులు నిష్ప్రయోజన కరమైనవని, అవాంఛనీయమైనవి కావని శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

వీటన్నిటి దృష్ట్యా నియోజకవర్గాల ద్వారా పనిచేసే లెజిస్లేటివ్ పార్టీలుగా కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మించబడాలని, ఇలా పునర్నిర్మించబడిన కాంగ్రెసు పార్టీ ఇంగ్లండు, అమెరికా లాంటి ప్రజాస్వామిక దేశాలలో గల రాజకీయ పార్టీలను పోలివుంటుందని శ్రీ పాటిల్ అన్నారు.

కాంగ్రెస్ మంత్రులు విధాన విధేయులతో వ్యవహరించాలని, తామే సర్వజ్ఞులమనుకొని దురహంకారపూరితులు కావలదని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంట్ తెలిపారు.

పార్టీ విపక్షాలు లేకుండా ప్రతిపాదనల పట్ల కాంగ్రెసు ప్రభుత్వం విజ్ఞతతో వ్యవహరించాలని ఆయన అన్నారు.

మావ్-మావ్ సంస్థపై బ్రిటిష్ ఎం. పి. ల విమర్శ

దానికీ, జాతీయోద్యమానికీ సంబంధంలేదట

లండన్, ఫిబ్రవరి 9— కీన్యాలో పర్యటన ముగించుకు వచ్చిన అయిదుగురు పార్లమెంటు సభ్యులు నేడు బ్రిటిష్ వలస శాఖామంత్రి ఆలివర్ లిటిల్‌టన్‌ను కలుసుకుంటున్నారు.

ఈ ప్రతినిధి వర్గానికి లేబర్ పార్టీ సభ్యుడు మిస్టర్ ఆర్థర్ బాటమ్లీ, కన్సర్వేటివ్ సభ్యుడు మిస్టర్ వాల్టర్ ఇలియట్ నాయకత్వం వహించారు.

ఆఫ్రికన్ల రాజకీయ స్వాతంత్ర్యం కోసం కృషి చేస్తున్న ఆఫ్రికన్ జాతీయోద్యమానికి మావ్-మావ్ దౌర్జన్యకారుల సంస్థకు ఎట్టి సంబంధం లేదన్న సంగతి గుర్తించడం అవసరమని వీరు పేర్కొన్నారు.

మావ్-మావ్ సంస్థ పేరుతో కీన్యా భూను, ... కొంతలు, హంతకులు తమ స్వప్రయోజనాలను సాధించుకుంటున్నారని వీరు అన్నారు.

మావ్-మావ్ దౌర్జన్యకారులను మట్టు పెట్టినా, ఆఫ్రికన్ రాజకీయ సంస్థలను నాశనంచేయరాదని కార్మిక పక్ష సభ్యుడు మిస్టర్ బాటమ్లీ అన్నాడు.

మావ్-మావ్ సంస్థను నాశనం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి సమంజసమైనదని మిస్టర్ ఓ. జి. డేవిస్ (ప్రస్తుతం నిర్బంధంలో వున్న కీన్యా ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షుడు) జోమో కెన్యాటా ...ని ఆయన ప్రకటించాడు.

కీన్యాలో పరిస్థితి ఎంతో విషమంగా వున్నదని అన్నాడు.

కీన్యాలో ఆఫ్రికన్లను అన్యాయంగా శిక్షించి, ముకాణాల దగ్గర నుంచి బాలుడు పంపించి చంపివేసినట్లు వచ్చిన ఆరోపణలను గురించి న్యాయశాస్త్ర నిపుణులచే దర్యాప్తు చేయించాలని కోరుతూ మిస్టర్ ఫెన్నర్ బ్రాక్వే నేడు వలసశాఖా మంత్రి లిటిల్‌టన్‌కు ఒక లేఖ వ్రాశాడు.

వాణిజ్య వ్యాపారాలు అభివృద్ధి కాగలవని ఆయన అన్నాడు.

ఇక్కడి పత్రికలు ఈ ప్రకటనను ప్రముఖంగా ప్రత్యేక సంచికలు ప్రకటించాయి.

కీన్యాలో విషమపరిస్థితి

వచ్చేవారంలో అఖిలపక్ష సభ

నైరోబీ, ఫిబ్రవరి 8— కీన్యాలో ప్రస్తుతం ఏర్పడివున్న విషమపరిస్థితిని పాస్పమైనంత త్వరలో కుదుర్చుటంపై విషయమై ఆలోచించడానికి కీన్యాలో అన్ని జాతుల ప్రతినిధులతో ఒక అఖిల పక్ష మహాసభ వచ్చేవారం జరుగనున్నది.

ఈ సమావేశాన్ని యూరోపియన్ రాజకీయ సంఘం "ఎలక్టెడ్ యూరోపియన్స్" ఏర్పాటు చేస్తున్నది. ... సమస్యలను పరిష్కరించడానికి ... ద్వారా ప్రభుత్వం ... కృషిని గురించి కూడా ఈ సమావేశంలో చర్చ జరుగగలదట.

కేరళలో కాంగ్రెసుకు అఖండవిజయం

శ్రీ నెహ్రూ అంచనా

తిరువేండ్రం, ఫిబ్రవరి 8— తిరువాన్కూరు-కొచ్చిన్ (కేరళ రాష్ట్రం) ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండవిజయం సిద్ధించగలదని నేడు పత్రికా విలేకరులకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ నాలుగు రోజుల అనుభవాన్నిబట్టి, ఎన్నికల ఫలితాలు ఎలా వుండగలవో చెప్పవలసిందిగా ఒక విలేకరి ప్రశ్నించగా, ఆ విషయం ఇప్పుడే చెప్పడం కష్టమని, అయితే తాను గమనించిన విషయాలను బట్టి అత్యధిక మైన మెజారిటీతో కాంగ్రెస్ విజయం పొందగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు జవాబు చెప్తూ, నా పర్యటనకి ఈ ఎన్నికలు అఖిలభారత రాజకీయ రంగంలో ఎట్టి మార్పును తేజాలవని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే, మానసికంగా ఈ ఎన్నికల ఫలితం నా మటుకు అఖిలభారత రంగంపైనా పడగలవన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు నిరసిస్తున్నారా హర్షిస్తున్నారా అని విషయంలో ఈ ఎన్నికలు ఒక తీర్పును చెప్పగలవన్నారు.

ఇక్కడ కమ్యూనిస్టులు ఎన్నికలలో కలుసుకొంటున్నారని ఒక రిపోర్టు అందుకోలేదని, ... పొందతగిన శ్రీ నెహ్రూ పేర్కొన్నారు ప్రభుత్వోద్యోగులు మాత్రమే ఎన్నికలలో పాల్గొనకూడదన్నారు.

కమ్యూనిస్టులు పార్లమెంటరీ కార్యక్రమానికి దిగారు కాబట్టి, ఈ ఎన్నికలలో వారు గెలిస్తే ప్రభుత్వాన్ని నిర్వహించే అవకాశం వారికి ఇవ్వబడగలదా అని ప్రశ్నించగా, అట్టి అవకాశం ఇవ్వడానికి తాను కాదని, రాజ్యాంగమే అట్టి అవకాశాన్ని కలిగిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

వారు సభ్యులు గెలిస్తే, వారు ప్రభుత్వాన్ని సాధించడానికి అనుమతించబడరని, అప్పుడు ప్రెసిడెంటు పరిపాలన తప్పదని శ్రీ రాజగోపాలాచారి, శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పినట్లు ప్రకటించబడినదని శ్రీ నెహ్రూ దృష్టికి తేవడగా, అటువంటి ప్రకటన ఏదీ తాను చెయ్యలేదని శ్రీ కృష్ణమాచారి తనతో చెప్పారని శ్రీ నెహ్రూ అన్నారు. రాజ్యాంగం క్రింద ఎన్నికల ఫలితాలు గౌరవించబడగలవని, రాజ్యాంగమే అగౌరవించబడితే అది వేరే విషయమని శ్రీ నెహ్రూ అన్నారు.

నెహ్రూ పర్యటన ముగింపు

ఎర్నాకులం, ఫిబ్రవరి 9— తిరువాన్కూరు-కొచ్చిన్ స్టేట్‌లో ఆరు రోజులుగా జరుగుతున్న తన ఎన్నికల పర్యటనను ముగించుకొని నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెహ్రూ ఇక్కడికి వచ్చారు.

ఆయన ఈ ఆరు రోజులలోను మొత్తం 1,000 మైళ్ళు మేర పర్యటించారు. అలెప్పీ నుంచి ఎర్నాకులం వరకు ఆయన దారి పొడుగునా నేడు ప్రజలు తండోపతండాలుగా నవ్వజేశారు జయజయధ్వానాలతో ఆయనకు వీడ్కోలు ఇచ్చారు.

లక్షల కొలది ప్రజలు ఆయన ఉపన్యాసాలు విన్నారు. ఆయన పర్యటన ఆద్యంతం ప్రదర్శమయింది. శ్రీ నెహ్రూ పర్యటన విశేషాలనుబట్టి చూస్తే, కేరళలో కాంగ్రెస్ అత్యధిక సంఖ్యలో విజయం పొందగలదని చెప్పడానికి అభ్యంతరం ఏమీ లేదు.

నెహ్రూ ఢిల్లీ ప్రయాణం

ఎర్నాకులం, ఫిబ్రవరి 10— ప్రధాని నెహ్రూ నేటి ఉదయం 8.20 నిముషాలకు ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ నేటి ఉదయం ప్రత్యేక విమానంలో బొంబాయి నుంచి కేరళకు బయలుదేరారు. కేరళలో ఆయన 6 రోజులపాటు పర్యటించగలరట.

విదేశాల పెట్టుబడికి ప్రతిబంధకం

ఆదాయపు పన్ను విధానమని బ్రిటిష్ హైకమిషనర్ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 8— బ్రిటిష్ పెట్టుబడిదారులు ఇటు ఇండియాలో నూ అటు ఇంగ్లాండులో నూ ఆదాయపు పన్నును చెల్లిస్తున్నారు. ఈ విధానాన్ని గురించి ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ మిస్టర్ అలెగ్జాండర్ నేటి ఉదయం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ఈ విధానం బ్రిటిష్ పెట్టుబడి ఇండియాకు రావడానికి ప్రతిబంధకం కాదా అని విలేకరి ప్రశ్నించగా ఇటువంటి విధానాన్ని పెట్టుబడిదారులు గాని, మరెవ్వరైనా గాని హర్షించరని మిస్టర్ అలెగ్జాండర్ చెప్పారు.

ఈ సమస్యపై ఒడంబడికకు రావడానికి ఉభయులూ కొన్ని న్యాయమైన దిక్కులు ఎన్నుకోవలసి వుందని ఆయన అన్నారు.

నాగపూర్ అడ్వకేట్ శ్రీ ... నాగపూర్ హైకోర్టు జడ్జిగా ప్రమాణస్వీకారం చేశారు.



ఆచరణలో శ్రేయోరాజ్య లక్ష్యసాధన

సహకార సూత్రంపై గుంతకల్లులో నూలు మిల్లు విస్తారు గాథ

నూలు మిల్లుకు ప్రారంభోత్సవం చేసిన కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు

శ్రీ యం. సోమప్ప

గుంతకల్లులో నూలుమిల్లుకు శ్రీ కృష్ణమాచారి ప్రారంభోత్సవం జరపడం చేనేత చరిత్రలో ... మని చెప్పవచ్చు. చేనేత పరిశ్రమ నిర్మాణ యుక్తంగా లేనందున నానాటికి ... అతుల్యమైన వచ్చిన చేనేత పారిశ్రామికులకు ఇకనుంచి నూలు ... స్వయంపోషకమైన ... ఈ సహకార నూలుమిల్లును నెలకొల్పడమనేది ఈ దేశ చరిత్రలో నూతన ఘట్టాన్ని ప్రారంభిస్తున్నదనడం అతిశయోక్తి కానేరదు. ఇండియాలో చేనేత వంశపారంపర్యంగా గల కొందరికోట్లమంది చేనేతవారి కమతకేసితంలో ఈ మిల్లు నూతన ఆశారేఖలను కలిగించింది.

చేనేత పారిశ్రామికునికి, అసలు మిల్లు నూలు కోసం రాట్నంమీద కాకుండా మిల్లులమీద ఆధారపడే స్థితి ఏర్పడినప్పటినుండి [illegible] దేశంలోని మిల్లు నూలును కేవలం వస్త్రాల మిల్లులకోసం నిల్వ చేయడంతో ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో చేనేతవారి నూలు సరఫరా తగ్గిపోయింది. చేనేత మగ్గాలపై ఆధారపడిన వారి బ్రతుకు దుర్భరమైపోయింది.

[illegible] మిల్లులపట్ల పక్షపాతం చూపే విధానాన్ని అనుసరించడం వల్లను, చేనేతవారికి తగినంతగా నూలు సరఫరాలు దొరకక చేనేతవారిలో నిరుద్యోగం ప్రబలింది. యుద్ధకాలంలో చేనేతవస్త్రాల ధరలు కూడా హెచ్చినవి. అందువల్ల నూలుకొరత ఎప్పటికన్నా వస్త్రాలకు గిరాకీ పెరిగింది. [illegible] చేనేత [illegible] చివరి దశలో చేనేత పరిశ్రమ ప్రయోజనాలకు, మిల్లు వస్త్రాలపై ప్రత్యేకంగా నియంత్రణ ఏర్పాటు జరిగింది.

అయితే చేనేతవారికి అవసరమైన నూలును నిరంతరం సరఫరా చేసే మిల్లు ప్రత్యేకంగా వారికోసం ఏర్పాటు చేసే [illegible] చేనేత మగ్గాలకు ప్రత్యేకంగా నూలు మిల్లులు ఉండాలన్న [illegible] అనుభవం ఎలాగున్నా సమస్య ఇంకా మిగిలిపోయింది.

ఇలాంటి నూలుమిల్లును రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు నిర్వహించడం [illegible] దక్షిణ భారతంలో [illegible] దక్షిణ భారతంలో తొలిసహకారనూలు మిల్లును ప్రారంభించే గౌరవం కూడా [illegible]

శ్రీ యం. సోమప్ప

కాక ఆంధ్రరాష్ట్రంలోని మూడు నూలు మిల్లులుండి కూడా [illegible]

ఆంధ్రరాష్ట్రంలో మూడు లక్షల చేనేత మగ్గాలకు అవసరమైన పత్తి ఆంధ్రలోనే ఉత్పత్తి అవుతున్నది. [illegible] తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో [illegible] పండించవచ్చు.

ఆంధ్రరాష్ట్రానికి నూలు దిగుమతుల అవసరం లేకుండా చేయాలంటే ఒక [illegible]

మిల్లుల ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి ప్రకాశంగారు

ఆంధ్రరాష్ట్రానికి దక్కింది. శేషించిన మద్రాసు రాష్ట్రం చేనేత సహకార సంఘంవారు కూడా త్వరలోనే తిరునల్వేలిలో ఇకేవిధంగా సహకారం పద్ధతిని నూలుమిల్లును ప్రారంభించడానికి పథకాన్ని సిద్ధం చేస్తున్నారు. ఇంకా అనేక రాష్ట్రాలు కూడా ఇలాగే చేయగలవని [illegible] ఇది చాలా సమంజసమైన పద్ధతి కూడా.

ఆంధ్రరాష్ట్రంలో దాదాపు మూడు లక్షల చేనేత మగ్గాలు వున్నవి. వీటికి నెలకు ఆరులక్షల కట్టల నూలు—అంటే 15,000 బేళ్ల పత్తి కావాలి. ఈ నూలు సప్లయి ప్రస్తుతానికి మద్రాసు, బొంబాయి, మైసూరుల నుంచి రావడమే [illegible] దీనికి [illegible] తగా తయారు చేయవలసి వుంటుంది.

ఇప్పుడు గుంతకల్లులో 11,000 కదురులతో (24,000 కదురులు ఏర్పాటు చేసే సమయానికి) [illegible] మిల్లు [illegible] ఆంధ్రరాష్ట్రం [illegible] 15 వ వంతు [illegible]

"పారిశ్రామికంగా [illegible] ఆంధ్రరాష్ట్రంలో సహకార ప్రాతిపదికపై మొట్టమొదటి మిల్లు [illegible] అందులోను దాదాపు [illegible]

(మిగతా 5 వ పేజీలో)



[illegible] శ్రీ టి. టి. కృష్ణమాచారి ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం తదితరులు

చేనేత చరిత్రలో నవ శకారంభం: గుంతకల్లు మిల్లు ప్రాధాన్యం

శ్రీ సి. జోసఫ్ రెడ్డి

శ్రీ సి. జోసఫ్ రెడ్డి

బి. ఎ. బి. ఎల్.

చేనేత వారికోసం నూలు మిల్లును నెలకొల్పాలన్న [illegible] 1946 లో [illegible] రాష్ట్ర చేనేత సహకార సంఘం [illegible] 1,000 వాటాలు [illegible] లక్షల మగ్గాలు చేరి వున్నవి [illegible] చేనేత సహకార సంఘాలు వాటాదారులుగా చేరి, సహకార పద్ధతిని నూలుమిల్లును నెలకొల్పాలని 1948 లో ఒక తీర్మానం రూపొందింది. [illegible] గుంతకల్లులో ఈ మిల్లు నెలకొల్పబడింది [illegible] కేంద్రంగా వుంది [illegible] చేనేత [illegible] 45 లక్షల [illegible] 50 [illegible] మూడు నెలలలోనే ప్రాథమిక చేనేత సహకార సంఘాలు [illegible] సంఘం అధ్యక్షుడు శ్రీ యం. సోమప్ప గారు [illegible] రాష్ట్ర చేనేత సహకార సంఘంవారు 15½ లక్షలు ఇచ్చారు ఆంధ్రరాష్ట్రం [illegible]

[illegible] ఆంధ్రలో [illegible] చేస్తూ అనుకూలమైన ఆర్థిక ఏర్పాటు చేయబడినవి.

ఈ మిల్లు 60 ఎకరాల ఆవరణలో కట్టబడింది [illegible] మిల్లు అభివృద్ధికి, కార్మికులకు [illegible] కూడా ఈ ఆవరణ [illegible] మిల్లు [illegible] మిల్లు ఈ [illegible] సంబంధించిన [illegible]

(ప్రధాని పండిట్ [illegible] 26.12.51న)

(మిగతా 5 వ పేజీలో)



గుంతకల్లు నూలుమిల్లుకు ప్రారంభోత్సవం జరుపుతున్న ఇండియా వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి

"కో ఆప్ - లూం"



గుంతకల్లు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో విశేషంగా [illegible] ఆంధ్ర హాండ్ లూం వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ వారి ప్రారంభోత్సవ శుభ సమయమున మిల్లు మేనేజి మెంటుకు [illegible] పూర్వకమైన అభినందనలు అందచేస్తున్నారు.

ఈ మిల్లులలో తయారయ్యే నూలు, ఇప్పుడు [illegible] కో-ఆపరేటివ్ మిల్లునుండియే [illegible] ఆంధ్రరాష్ట్రంలోని దాదాపు 20,00,000 చేనేతవారు కలలుగన్న చిరకాల వాంఛ తీర్చగలదు.

[illegible] వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీవారిచే తయారు చేయబడిన గొప్ప రకము చేనేత వస్త్రములు ఆంధ్రరాష్ట్రములోని మా ఎంపోరియములు అన్నిటిలోను లభించును.

చేనేత వస్త్రములమీదనున్న "కో ఆప్-లూం" అనే ముద్ర మన్నికకే కాక, మితి వ్యయానికిగూడ గ్యారంటీ యున్నది.

చేనేత పరిశ్రమలో వున్నంతమంది లక్షోపలక్షల జనం, మన దేశంలో ఏ యితర పరిశ్రమలోను లేరు. విజానికి మనలో ప్రతి పన్నెండుమందిలో ఒకడు జీవనానికి చేనేత పరిశ్రమమీద ఆధారపడి యున్నాడు.

టాటా స్టీల్ ప్రాడక్ట్సు, రాయవరప్పాడు, విజయవాడవద్ద
(బీహైవ్ ఫౌండ్రి యింజనీరింగ్ వర్క్సు ఎక్స్టెన్, ఫోన్ 327)
దిగువ వాటిని తయారుచేయుదురు
డీలర్లకు, అసెంబ్లర్సుకు, వర్తకులకు ఉక్కు సామగ్రి వ్యవసాయ పరికరాలు ఉక్కు కట్టడములు, గేట్లు, గ్రిల్సు, ఓవర్ హెడ్ లైన్ పరికరాలు, ఫెన్సింగ్, కాస్ట్ - ఐరన్ కాస్టింగులు.
ఆధునిక యింజనీరింగ్ పరికరాలతో ఫ్యాక్టరీ అమర్చబడింది
ప్రొప్రయిటర్లు: ఇండియన్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ కంపెనీ, లిమిటెడ్.
బీహైవ్ ఫౌండ్రి యింజనీరింగ్ వర్క్సు
"బీహైవ్ బిల్డింగ్సు" 95 బ్రాడ్వే, మద్రాసు - 1
ఫోన్: 2020. Grams "Lucky"
వ్యాపారం 1907 లో స్థాపింపబడింది
"ఖాతాదారుల సంతృప్తియే మా వ్యాపార లక్ష్యము.

పెయింట్లు
ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్ గుంతకల్లుకు
పెయింట్లు సప్లయిచేసిన వారు
స్థాపితము: 1913. ఏ. భాష్యం అండ్ కో ఫోన్. 3547.
నం. 11 వెంకటాచల మొదలివీధి, పి టి మద్రాసు.
స్టాకిస్టులు. జిల్ మిల్, జిల్ కో, తదితర ప్రత్యేకరకాలకు
ఏజంట్లు: ఎల్ఫిన్ స్టన్ పెయింట్ & కలర్ మాన్యుఫాక్చరింగ్ కం॥ బొంబాయికి
"ఎప్కో" ప్రాడక్టులకు.

ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్



నిర్మించినది
శ్రీ సి. శ్రీనివాసన్, యింజనీరింగ్ కంట్రాక్టరు,
ప్రొప్రయిటరు: శ్రీనివాస్ బ్రిక్ వర్క్సు,
నం 5, లజ్ చర్చి రోడు, మైలాపూరు, మద్రాసు.
ఆఫీసు 85273 ఫ్యాక్టరి 55080

మెసర్సు ట్వీడేల్స్ అండ్ స్మాలే (1920) లిమిటెడ్

రాక్ డేల్ - ఇంగ్లండ్
వారిచే తయారుచేయబడిన
ప్రత్తి విడదీసే తయారు చేసే, నూలు వడికే యంత్రాల సప్లయిదార్లుగా మేము ఈ శుభ సమయమున
ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, గుంతకల్లు
వారితో సహకరించుటకు గర్విస్తున్నారు.
ఇండియన్ టెక్స్టైల్ ఇంజనీర్సు లిమిటెడ్
143 మౌంట్ రోడ్ - పో. బా. నెం. 91 - బొంబాయి - 1

చేనేతవారికి ప్రత్యేకంగా బ్యాంకి - ఆవశ్యకత వివరణ

మద్రాసు రాష్ట్రంలో - కో [illegible] సహకార [illegible] 1904 లో సహకార సంఘాల [illegible] చేనేత పారిశ్రామికులకు కూడా సహకార సంఘాల ద్వారా కొంత ప్రయోజనం కల్పించాలని చాలాకాలం క్రిందట ఆలోచించబడింది. అప్పట్లో చేనేత పారిశ్రామికులు నూలు, రంగులు మొదలైనవి పరపతి మీద కొనుక్కోవటానికి, కావలసిన పరపతి సౌకర్యాలు కలిగించుటకు అవసరమైన పరపతి సహకార సంఘాలు నిర్మాణం చేయబడినవి కాని ఈ పరపతి సంఘాలు [illegible]

చేనేత పారిశ్రామికులు సన్నని గుడ్డల వ్యాపారంలో, పరపతి [illegible] కొనుక్కోవటానికి [illegible] చేనేత పారిశ్రామికుల బట్టలు విక్రయించడానికి [illegible] చేనేత పారిశ్రామికులకు [illegible] చేనేత సహకార సంఘాలు [illegible] బ్యాంకుల నుంచి యిచ్చిన బకాయిలను కూడా చెల్లించలేదు.

ఈ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని 1935 వ సంవత్సరములో ఏర్పాటుచేసిన మద్రాసు రాష్ట్ర చేనేత సహకార సంఘం క్రమంగా అభివృద్ధి చెందింది.

పాటికట్టుకు క్షేమనిధి, వాటాలు, [illegible] రూపాయలలో [illegible] లక్షల రూపాయలు [illegible] జిల్లా సహకార బ్యాంకుల నుంచి [illegible] ప్రాథమిక చేనేత సహకార సంఘాలు 1952-53 సంవత్సరం చివరకు జిల్లా బ్యాంకుల యిచ్చిన అప్పులు [illegible] లక్షల రూపాయలు అనగా ప్రాథమిక చేనేత సహకార సంఘాలు [illegible] 14 లక్షల రూపాయల మేరకు జిల్లా బ్యాంకులు [illegible] విధాలా ఉపయోగించుకోలేదు.

నిజానికి జిల్లా సహకార బ్యాంకులు ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు [illegible] రైతుల పరపతి అవసరాలను తీర్చుటకు కూడా చాలినంత [illegible] జిల్లా సహకార బ్యాంకులకు లేదు. ప్రాథమిక చేనేత సహకార సంఘాలు సంతృప్తికరంగా పని చేయాలని ఆశించినప్పుడు, వాటికి అవసరమగు పెట్టుబడి కల్పించుటకు ప్రయత్నించాలి.

శ్రీ

ప్రగడ కోటయ్య

(యం. యల్. ఎ)

చేనేత పారిశ్రామికులకు సహాయపడలేక పోయినవి. చేనేత పారిశ్రామికుడు సహకార సంఘం నుంచి తీసికొన్న బాకీ [illegible] చెల్లించకలిగి వుండేవాడు కాదు.

చేనేత పారిశ్రామికులకు పెట్టిన బాకీలను వసూలు చేయడానికి సంఘాలు ఇప్పుడు [illegible] బాకీలను వసూలు చేయడానికి [illegible] (ప్రారంభము) కాగానే పరపతి సంఘాలనుంచి చేనేత పారిశ్రామికులు క్రమంగా [illegible] చేనేత పారిశ్రామికులకు పరపతి సౌకర్యాలు కలిగించటానికి ప్రయత్నించడం [illegible] అభిప్రాయముతో సహకారశాఖ వచ్చింది. అందువల చేనేత సహకార పరపతి సంఘాలు సంతృప్తికరంగా పని చేయలేకపోయినవి.

ఈలోపుగా చేనేత పరిశ్రమకు క్రమంగా మిలుల పోటీ తీవ్రతరం కాజొచ్చింది. చేనేత పారిశ్రామికులలో నిరుద్యోగం పెరిగింది. బట్టల యంత్రాల పోటీనుంచి చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించాలన్న ఆందోళన ప్రారంభమైంది.

ప్రాథమిక సంఘాలు

భారత దేశంలోని చేనేత పరిశ్రమకు ఆర్థికంగా సహాయపడుటకై 5 సంవత్సరాలపాటు ఏటా 5 లక్షల రూపాయల గ్రాంటును యిచ్చుటకు ఇండియా ప్రభుత్వం 1934 లో అంగీకరించింది. ఈ గ్రాంటునుంచి మద్రాసుకు ఏటా 70 వేల రూపాయల వరకు వచ్చింది. ఈ 70 వేల రూపాయల సహాయంతో రాష్ట్రంలో వున్న లక్షలాది చేనేత పారిశ్రామికులకు సహాయపడుట [illegible] ప్రభుత్వం [illegible] ఆలోచించి వుంటుంది. అప్పట్లో మద్రాసు పరిశ్రమల డైరెక్టరుగా వున్న [illegible] రామకృష్ణ ఐ. సి. యస్) గారు చేనేత పారిశ్రామికులను క్రమంగా సహకార సంఘాలలో చేర్చి, నూలు, ఎరువు, తీరావు [illegible] బట్టల అమ్మకం విషయాలలో సహాయపడటం బాగా వుంటుందని సూచించారు.

చేనేత పారిశ్రామికులను సహకార సంఘాలలో చేర్చాలన్న వాదముకు చూపబడిన కారణాలు, రెండు.

మద్రాసు రాష్ట్రంలో వెయ్యి ప్రాథమిక చేనేత సహకార సంఘాలు స్థాపించబడినవి. రెండు లక్షలకు పైగా చేనేత పారిశ్రామికులు సహకార సంఘాలలో చేరినారు. కాని, మద్రాసు రాష్ట్ర విభజనతోపాటు, మద్రాసు రాష్ట్ర చేనేత సహకార సంఘం కూడా విభజించబడింది. 1953 సెప్టెంబరు 14 వ తేదీన ఆంధ్ర రాష్ట్ర చేనేత సహకార సంఘం రిజిష్టరు చేయబడి, పని ప్రారంభించింది. ఈ ఆంధ్ర రాష్ట్ర చేనేత సహకార సంఘానికి 636 ప్రాథమిక చేనేత సహకార సంఘాలు అనుబంధంగా వున్నాయి. ఈ సంఘాలలో యిప్పటికి చేరివున్న చేనేత పారిశ్రామికులు ఒక లక్ష [illegible] ఈ సంవత్సరంలో యింకా కొన్ని వేలమంది చేనేత పారిశ్రామికులు చేరుటకు వీలుగా ప్రభుత్వం వారు [illegible] ఇవ్వడానికి అంగీకరించింది.

మెంబర్లకు పని

చేనేత పారిశ్రామికులకు పూర్తిగా సహాయం జరగాలంటే చేనేత సహకార సంఘం తన మెంబర్లకు పూర్తి పని కల్పించాలి. ఈ పని చేనేత సహకార సంఘం చేయగలిగినప్పుడు సహకారోద్యమం విజయవంతం కాగలదు.

చేనేత సహకార సంఘాలతో ఎప్పుడు [illegible] బట్టలను అప్పుడే అమ్మగలిగితే సభ్యులకు పూర్తిపని దొరుకుతుంది. కాని చేనేత బట్టలు [illegible] సంవత్సరం పొడవునా అమ్మకం కావు. కొన్ని మాసాలలో అమ్మకం అధికంగాను, కొన్ని మాసాలలో [illegible] అమ్మకం కాక నిలిచిపోతుంది. ఆంధ్రదేశములో వరిపంట వచ్చింది లగాయతు వైశాఖ మాసం చివరవరకు చేనేత బట్టల అమ్మకం హెచ్చుగా వుంటుంది. కారణము ఈ కాలములోనే రైతులకు పంట చేతికి వస్తుంది. ఇతర పరిపాటులు చేసికొనేవారి చేతిలో కొంత డబ్బు వుంటుంది. పైగా శుభకార్యాలు హెచ్చుగా జరిగే కాలము ఆ తర్వాత మరల 6 మాసాలపాటు చేనేత బట్టల వ్యాపారం మాంద్యంగానే వుంటుంది. పరిస్థితులన్నీ అనుకూలంగా వుంటే చేనేతబట్టల వ్యాపారం పెరిగింగా ఎటువుంది మిలుబట్టల పోటీవల్ల చేనేత బట్టల వ్యాపారంలో ఎప్పుడు మాంద్యం వస్తుందో, ఎప్పుడుగిరాకీవస్తుందో చెప్పడం ప్రస్తుతం కష్టం.

కాబట్టి కనీసం రెండు మూడు నెలలు వరుసగా పనిచేయడానికి సహాయం పెట్టుబడి ప్రాథమిక సహకార సంఘాల చేతిలో వున్నప్పుడే, సంఘంలో చేరిన సభ్యులకు పూర్తిగా పనిచెయ్యడానికి వీలుంటుంది. అంటే మగానికి కనీసం రు 200 ల పెట్టుబడి కావాలి (రెండు నెలలకు) ఆ ప్రకారం రాష్ట్రంలో వున్న ప్రాథమిక సహకార సంఘాలలో చేరివున్న 1,10,000 మగాలకు వరుసగా రెండు నెలలమేరకు పని చెయ్యాలంటే, రు 2,20,00,000 ల పెట్టుబడి కావాలి కాని రు 63 [illegible] ప్రాథమిక సంఘాలకు వున్న పెట్టుబడి [illegible]

సంఘాల నిధులు

ప్రాథమిక చేనేత సహకార సంఘాలు [illegible]

రెండు మూడు కోట్ల రూపాయలు పెట్టుబడి కావలసివున్న (ప్రాథమిక సంఘాలకు) జిల్లా బ్యాంకులు యిచ్చిన పెట్టుబడి 23 లక్షల రూపాయలు ఇందుకుతోడు మరో 23 లక్షల రూపాయలు 1953-54, 1954-55 సెస్సు నిధినుంచి యివ్వడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించినప్పటికి అంగా అప్పటికి మొత్తం 50 లక్షల రూపాయల పెట్టుబడి సమకూరుతుంది.

బ్యాంకి అవసరం

ఇండియా ప్రభుత్వం పెట్టుబడికింద యివ్వదలచిన 23 లక్షల రూపాయలు సహాయముతో చేనేతసహకార సంఘాలకు పెట్టుబడి సౌకర్యములు కలిగించుటకై [illegible] సహాయం, శేషా రాష్ట్ర చేనేత బ్యాంకును నెలకొల్పడం మంచిది అందులో యీ 23 లక్షల రూపాయలను ఇండియా ప్రభుత్వము వాటా ధనముగా జమకట్టవలెను. ప్రాథమిక చేనేత సహకార సంఘాలు యితర సంఘాలలో డిపాజిటు చేసిన 33 లక్షల రూపాయలను రాష్ట్ర చేనేత బ్యాంకులో జమకట్టవలెను, అంతేకాదు—మరికొంత వాటాల రూపములో యివ్వగలవు సెస్సు నుంచి ప్రతియేటా ఇండియా ప్రభుత్వవు వాటా రూపముగా 10 లక్షల రూపాయలను జమకట్టాలి రాష్ట్ర ప్రభుత్వం కూడా కొన్ని వాటాలను తీసికోవాలి. ఈ విధంగా రాష్ట్ర చేనేత బ్యాంకు యొక్క పెట్టుబడి ప్రభుత్వ సహాయముతో యితర బ్యాంకుల నుంచి అప్పులు పొందటానికి వీలవుతుంది క్రమంగా అవసరమగు ఆర్థిక వనరుల సమకూర్చుకోగలదు అప్పుడు ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు పెట్టుబడి సమస్య చాలవరకు సంవత్సరాలలో పూర్తిగా పరిష్కారము అవుతుంది. ఈ అదను దాటితే ఇండియా ప్రభుత్వము యొక్క ఆర్థిక సహాయం లభించదేమో యిబ్బంది వుంది కాబట్టి రాష్ట్రం చేనేత బ్యాంకును నెలకొల్పుటకు ఆంధ్ర ప్రభుత్వం వెంటనే తగు కృషి చేయాలి.

చివరకు గుంటకల్లు సహకార నూలు మిలు క్రమంగా అభివృద్ధి చెందుటకు కూడా ప్రాథమిక చేనేత సహకార సంఘాలు పూర్తిగా పనిచేయాలి. పెట్టుబడి సౌకర్యము లేనిచో ప్రాథమిక చేనేత సహకార సంఘాలు పనిచేయజాలవు. ప్రస్తుతం ప్రాథమిక సంఘాలలో లక్షకు పైగా మగాలున్నప్పటికి 25 వేల మగాలకు కూడా పని లభించుటకు లేదు [illegible] సరుకును విక్రయించడానికి సంఘాలలో పెట్టుబడి లేకపోవడమే.

రిజర్వేషన్ సమస్య

[illegible] చేనేత పరిశ్రమకు కొన్ని రకాల బట్టల తయారును [illegible] భారతదేశమంతటా ఆందోళన జరుగుతున్నప్పటికీ మన భారత పరిశ్రమల మంత్రి గారికి మాత్రం "రిజర్వేషన్" ఎడ్ల నమ్మకం లేదని తెలుస్తున్నది.

చేనేత పారిశ్రామికులకు సర్వీసడు యిచ్చి చేనేత సమస్యలను పరిష్కరించగలమని పరిశ్రమల మంత్రి ఆలోచిస్తున్నట్లు [illegible] వల ఆయన చేస్తున్న ప్రసంగాల వలన తెలుస్తున్నది. ఆయనకు రిజర్వేషన్లలో నమ్మకం లేకుంటే మాత్రమే, 'రిజర్వేషన్' చేనేత పరిశ్రమకు లాభదాయకం కాజాలదని ఆధిపాలన ఎటువంటి పరిశీలనా నిజా [illegible] నియమించబడింది. చేనేతకు [illegible] రకాల నిర్ణయానికి [illegible] కమిటీ ఆలోచించి [illegible] కమిటీ [illegible] రాలేదు, కమిటి [illegible] ఏమి నిర్ణయం చేస్తుందో చూడాలి. అప్పటు [illegible]



గుంటికల్లు నూలు మిల్లులోని బ్లోరూమ్

"సాటిలేని మేటి సంస్థ"

ఆంధ్రా కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుకు పెక్కుమంది పెద్దల శుభాకాంక్షలు

చేనేతవారు సహకార పద్ధతిపై స్వయంగా గుంతకల్లులో నెలకొల్పుకొన్న ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిలు సాటిలేని మేటిసంస్థ అని పలువురు [illegible] ఆది దినదినాభివృద్ధి గాంచాలని కోరుతూ పలువురు పెద్దలు ఆ మిల్లు ప్రారంభోత్సవ సమయంలో శుభాకాంక్షలు పంపారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ ఆశీర్వాదం

ఇండియా ప్రెసిడెంట్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ క్రింది సందేశం పంపారు:—

"ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిలుకు ప్రారంభోత్సవం జరుగుతున్న ఈ సమయంలో ఈ మిల్లుకు అవసరమైన మూలధనాన్ని పూర్తిగా సేకరించి ఆంధ్ర చేనేత సహకార సంఘాలకు నా అభినందనాలు తెలియజేస్తున్నాను. చేనేతవారు సహకార ప్రాతిపదికపై ఈ విధంగా సమైక్యంతో కృషి చేయడాన్ని ప్రోత్సాహించవలసివుంటుంది. చేనేత పరిశ్రమ ముఖ్యంగాను, ఆంధ్ర రాష్ట్రంలో ప్రధానంగాను అభివృద్ధి చెందడానికి, ఈ మిలు సహాయపడగలదని భావిస్తున్నాను. ఈ మిలులు సత్వరం అభివృద్ధి కావాలని కోరుతున్నాను"

గవర్నర్ పట్టాభి

మధ్యప్రదేశ్ గవర్నరు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు క్రింది సందేశాన్ని పంపించారు:—

"చేనేతవారు స్వంతంగా నూలు మిల్లును నెలకొల్పుకొనగలగడం, దానిలో [illegible] వారి స్వంతానిదిగా వుండి వారి పరిశ్రమకే ముడిసరుకుగా అందుబాటు కావడం నిజంగా ఆనందదాయకం. ఇది జయలక్ష్మిని వివరించాలని కోరుకుంటున్నాను"

డాక్టర్ రాధాకృష్ణన్

ఇండియన్ యూనియన్ వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ క్రింది సందేశం పంపించారు:—

"గుంటికల్లులో మీ మిలుకు ప్రారంభోత్సవం జరుగుతున్నందుకు ఎంతో సంతోషంగా వుంది. ప్రారంభోత్సవ సభ దిగ్విజయం కావాలని సహకార ప్రాతిపదికపై పని చేస్తున్న మీ మిలు రాష్ట్ర చేనేత పారిశ్రామికులకు, మొత్తం దేశానికి సహాయం చేయగలదని కోరుతున్నాను"

శ్రీ రాజగోపాలాచారి

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు పంపిన సందేశ మిది —

"గుంటికల్లులో స్వయంగా నూలు మిల్లును నిర్మించుకున్న చేనేత వారికి నా శుభాకాంక్షలు. వస్త్రాల విషయంలో ప్రధాన సమస్యను అన్నిటి [illegible] దీనికి ప్రతి ఒక్కరు శక్తికొలది సహాయం చేయుదురు గాక."

గవర్నరు శ్రీ త్రివేది

ఆంధ్ర గవర్నరు శ్రీ సి యం త్రివేది పంపిన సందేశ మిది:—

"గుంటికల్లులో ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిలుకు ఈ రోజున మన ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం గారి అధ్యక్షతన ఇండియా వాణిజ్యమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు ప్రారంభోత్సవం చేస్తున్నారని తెలుసుకొని చాలా సంతోషించాను. ఇది సాటిలేని పారిశ్రామిక సంస్థ. దీనికి కావలసిన పెట్టుబడి 40 లక్షల రూపాయలు పూర్తిగా చేనేత సహకార సంఘాలు సమకూర్చినవి. కేవలం సహకార ప్రాతిపదికపై నెలకొల్పబడిన యిటువంటి నూలు మిలు ఇండియా మొత్తంమీద ఇదే ఎంతో శ్రద్ధగాదీని అభివృద్ధిని [illegible] ఈ శుభ సమయంలో నేను మిలు దిగ్విజయం కావాలని కోరుతూ నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను"

శ్రీ సి. డి. దేశముఖ్

ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ సి డి దేశముఖ్ పంపిన సందేశం:—

"ఇండియాలో ప్రప్రథమంగా చేనేత సహకార సంఘంద్వారా ఇలాంటి సంస్థను నెలకొల్పుతున్నందుకు ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు వారికి నా అభినందనాలు తెలియజేస్తున్నాను. ధనివ్యక్తుల్లేం మరింత పూనికతో [illegible] ఆర్థిక వ్యవస్థలో అత్యున్నతంగా వున్న సహకార అభ్యుదయ కృషిలో ఈ మిల్లు మార్గదర్శి"

శ్రీ కుమారస్వామిరాజా

ఒరిస్సా గవర్నరుగా నియమితులైన శ్రీ పి ఎస్. కుమారస్వామి రాజా గారి సందేశ మిది:—

"నాకు ఎంతో అభిమానం వున్న సహకారోద్యమం ఫలితంగా మీ నూలుమిల్లు నెలకొల్పబడి ప్రారంభోత్సవం జరుగుతున్నదన్నప్పుడు నాకు ఎంతో ఆనందం కలిగింది మనందరి లక్ష్యం గావున్న సహకార [illegible] సహకార సేవా భావంతో అందరూ వ్యవహరించడానికి మీ సంస్థ ఆదర్శం కాగలదని కోరుకుంటున్నాను

మన ప్రియమైన ప్రధాని [illegible] సంస్థను శంకుస్థాపన చేయడం భారతీయుల ప్రతినిధి [illegible] శ్రీ ప్రకాశం గార్లు ప్రారంభోత్సవ సమయంలో మీ సంస్థను ఆశీర్వదించడాన్ని బట్టి మీకు దిగ్విజయం తప్పదని ధైర్యంగా చెప్పగలను. సహకారోద్యమంలో మీరు చేస్తున్న కృషి ఫలప్రదం కావాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను"

శ్రీ రమాకాంతరావు

ఆంధ్ర రాష్ట్ర చేనేత సహకార సంఘం (విజయవాడ) అధ్యక్షుడు శ్రీ శి రమాకాంతరావుగారు మిలు మేనేజరు శ్రీ కో శీఫ్ రెడ్డిగారికి పంపిన సందేశం.

"నాకు దరలు ఆదుగా వున్న సమయంలో మిలు ప్రారంభిస్తున్నది ఈ మిల్లు నిర్మాణానికి, త్వరగా ప్రారంభించడానికి నూలు [illegible] చేనేత పారిశ్రామికులు మీ [illegible] శ్రీ [illegible] సోమప్పగారికి అభినంద

చేనేతవారి కర్తవ్యము

[illegible] చేనేతకు [illegible] "రిజర్వేషన్" [illegible] చేనేత పారిశ్రామికుల మద్దతు చాలవరకు తొలగిపోతుంది.

నాలు తెలియజేస్తున్నాను. భగవత్కృపతో ఈ మిలు దినదినాభివృద్ధిని గాంచుగాక"

శ్రీ పట్టాభిరామారావు

ఆంధ్ర ప్రభుత్వం పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. బి పి పట్టాభిరామారావుగారు పంపిన సందేశ మిది

"ఈ రోజునే ఢిల్లీలో కేంద్ర విద్యా సలహా సంఘ సమావేశాలలో పాల్గొనుచున్నందున, మీ ఆహ్వానాన్ని అంగీకరించి సభలో పాల్గొనలేకున్నందుకు విచారిస్తున్నాను. ప్రారంభోత్సవం జయప్రదం కావాలని కోరుతున్నాను"

శ్రీ కర్మార్కర్

ఇండియా వాణిజ్యమంత్రి శ్రీ డి పి కర్మార్కర్ టెలిగ్రాంద్వారా క్రింది సందేశాన్ని పంపించారు:—

"మీ ఆహ్వానం అందింది. ప్రారంభోత్సవం దిగ్విజయం కావాలని కోరుతున్నాను"

డాక్టర్ నాగన్నగౌడ్

మైసూరు వ్యవసాయమంత్రి డాక్టర్ ఆర్. నాగన్నగౌడ్ గారు పంపిన సందేశమిది:—

"మీ ఆహ్వానానికి అభివందనాలు ఇతర పనులవల్ల సభకు హాజరు కాలేకపోతున్నందుకు విచారిస్తున్నాను. సభ జయప్రదం కావాలని కోరుతున్నాను"

శ్రీ సంజీవరెడ్డి

ఆంధ్ర ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు పంపిన సందేశ మిది —

"మీ కృషి ఇంత త్వరగా ఫలప్రదమైనందుకు నా కెంతో సంతోషంగా వుంది. సహకార ప్రాతిపదికపై ఇలాంటి సంస్థలు ఇండియాలో నెలకొల్పబడడానికి ఇదే ప్రథమం ఇతర రాష్ట్రాలు మిమ్ములను అనుసరించగలవని భావిస్తున్నాను మీ రంతా కలిసి దీనిని దిగ్విజయంగా నిర్వహించగలరని నమ్ముతున్నాను మన ప్రియనాయకులు శ్రీ ప్రకాశం పంతులు, శ్రీ టి టి కృష్ణమాచారి గార్ల ఆశీర్వచనాలను కూడా మీరు పొందడం హర్షనీయం"

శ్రీ వి. వి. గిరి

ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖా మంత్రి శ్రీ వి. వి. గిరిగారు పంపిన సందేశం:—

"మన వాణిజ్య మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు మీ మిల్లును ప్రారంభోత్సవం చేయడం, మన ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు ఆ సభకు అధ్యక్షులు గా వుండడం నా కెంతో సంతోషాన్ని కలిగిస్తున్నది. పెద్దలందరి ఆశీర్వచనాలను పొందుతున్న ఈ మిలు దినదినాభివృద్ధి గాంచగలదన్న విశ్వాసం నాకు వున్నది ప్రారంభోత్సవం దిగ్విజయం కావాలని కోరుతున్నాను"

శ్రీమతి దుర్గాబాయి

ప్లానింగ్ కమిషన్ సభ్యురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ క్రింది సందేశం పంపారు.—

"గుంతకల్లులో ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిలుకు ప్రారంభోత్సవం జరుగుతున్న ఈ శుభసమయంలో నా శుభాకాంక్షలను అందజేస్తున్నాను"

ఇతరుల సందేశాలు

మిలు [illegible] ఆహ్వానానికి అభినందనాలు తెలియజేస్తూ, ప్రారంభోత్సవంలో పాల్గొనలేకపోతున్నందుకు విచారిస్తూ, సభ దిగ్విజయం కావాలని కోరుతూ క్రిందివారు కూడా సందేశాలు పంపారు.

ఇండియా ప్రభుత్వం హోం శాఖామంత్రి డాక్టర్ కైలాష్‌నాథ్ కట్జూ, సమాచార శాఖామంత్రి శ్రీ కేశవ [illegible] ఆర్థిక శాఖా డిప్యూటీ మంత్రి శ్రీ మణిలాల్ షా, మద్రాసు వ్యవసాయ మంత్రి [illegible] పరిశ్రమల మంత్రి డాక్టర్ యు కృష్ణారావుగార్లు

Phone 4831 Grams 'Bobbins'

మాడరన్ బాబ్బిన్ కంపెని, లిII

మహాత్మా గాంధీరోడ్డు, చిలిపాం.

నేతపరిశ్రమకు అన్ని విధములైన దారం కొయ్యలు, కొయ్య పరికరాలు తయారు చేయువారు.

ఒకే విధంగా ఖచితంగా వుండేందుకు గ్యారంటీ యివ్వబడును.

డిజైనులలోను, పనిలోను ఈ శ్రేణుమైనవి

అభినందనలు

గుంతకల్లు ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సుకు, వాటి ప్రారంభోత్సవ శుభ సమయములో నా హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అందజేస్తున్నాను

పేర్ల నాగిరెడ్డి,

కడప గ్రామ్య కార్డి వ్యాపారి దారు,

పరయుడు, యర్రగుంట్ల, కడపజిల్లా.

ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సుకు

పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, హై టెన్షన్, ఓపెన్ స్విచ్ గేర్సు, లైట్ & పవర్ ఇన్‌స్టలేషన్



అమర్చినది

సేతూరాం త్యాగరాజన్ అండ్ కో.,

ఇంజనీర్లు - మద్రాసు-1

టెక్స్‌టూల్ కంపెనీ లిమిటెడ్

ఫ్యాక్టరీ: గణపతి: కోయంబత్తూరు.

పోస్టు బాక్సు నెం 221. కోయంబత్తూరు.

ఇండియాలో

కాటన్ స్పిన్నింగ్ మిల్సుకు కంప్లీట్ కాపిటల్ మెషినరీ

తయారుచేయు

ప్రత్యేక మాన్యుఫాక్చరర్లు.



మోడల్ 6714— పూర్తి స్టెయిన్‌లెస్ స్టీల్‌కేసు వాటర్‌ప్రూఫ్ (స్క్రూ-లాక్) అన్‌బ్రేకబుల్ స్ప్రింగ్-గ్లాసు, 10 జ్యూయల్సు, షాక్ ప్రూఫ్ సుందరమైన పరుగుకాల డయల్స్, ముద్ద ప్లాస్టిక్ స్ట్రాప్-రు 220/-

ఇదేరకం—చిన్న సెకండ్సు హ్యాండ్ కూడా Ref 6713-రు. 200/-

"అదివరకుకంటే నేడు విలువకే ఎక్కువ ప్రాధాన్యము"

ప్రపంచములో ధరలు క్రమముగా పెరుగుచున్నకొద్దీ ఎక్కువ మంది ప్రజలు వారిడబ్బుకు సరియగు విలువగల వస్తువులను కొనుటకు అంతకు పూర్వముకన్నను నేడు ఎక్కువగా ఆరాటపడుచున్నారు.

అయితే గడియారములో విలువ ఏమిటి? ఖచ్చితముగా పైముచూపుట, చెడిపోకుండుట మరియు చూచుటకు ఇంపుగా నుండుటయే. యీ లక్షణములన్నియు టిస్సాలో గలవు ....ఇంతకు మించిన మంచి గడియారములను మీరుచూడరు.

Tissot

SINCE 1853

CH ABRLC I o D, CLIVE BUILDING, CALCUTTA
69, HORNBY ROAD, BOMBAY.

ST/4A

రాయలసీమ మిల్సు లిమిటెడ్

ఆదోని.

చేనేత అవసరాలను తీర్చేందుకు రాయలసీమలో స్థాపింపబడిన ప్రముఖమగు స్పిన్నింగ్ మిల్లులు

మేనేజింగ్ ఏజంటు:

రాయలసీమ డెవలప్‌మెంట్ కంపెనీ,

రాయనగర్, ఆదోని.

సెక్రటరీ [illegible]

శ్రీ హెచ్ సీతారామరెడ్డి, బి. ఎ., బి. ఎల్.

కావలెను

స్క్వేర్‌వర్ల్డ్ నగను రశీదులు

స్టాకు చేయుటకు

అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను

కమీషన్ 10%

సొమ్ము ముందుగా పంపవలెను

చెక్కుతోనైనా ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీ యార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.

స్క్వేర్‌వర్ల్డ్ లిమిటెడ్, డిపార్టుమెంట్ సి. ఆర్.,

ఎస్ప్లెనేడ్ [illegible] మద్రాసు-2

"స్వీయ చరిత్ర" - తెలుగులో

ఇంతవరకు వెలువడినవాటి సమీక్ష

"త్రిశ కథ తాను వ్రాసుకొనుట చాల్ల విషయమైనది. అంతకంటె సంగమం కాదు. తాను గురించి మానని చేసుకొని తన హృదయమును దాని పెంచుకు స్మృతి చేసికొనిన చదువుల చేయులకు ములుకులవలె నుండును" అబ్రహామ్ కౌలి

మహాపురుషుల చరిత్రలు మనకు మార్గదర్శకములు. అందుచే అవి అత్యంత పవిత్రములు. ఈ చరిత్రలు మన జీవితంలో అనేకవిధముల ఉన్నతపథానికి మనలను తీసుకొనిపోవును. మనలో అనేకమంది మహాపురుషులు ఉద్భవించారు. ... [illegible]

ఒకజాతి చరిత్ర దాని వీరుల చరిత్రలలో నే ఉన్నదని కార్లైల్ చెప్పిన వాక్యం ... [illegible]

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

... [illegible]

పంతులుగారు తమ కాలంలో పత్రికా సంపాదకులుగా, విద్యావేత్తగా, మహానాయకుడుగా, మహారాష్ట్ర దేశంలోనూ, ... [illegible]

పంతులుగారి స్వీయచరిత్ర ఆనాటి సాంఘిక చరిత్రగాకే గాక, కవితావంతమైన కావ్యంగా కూడా పరిగణింపబడింది. ... [illegible]

జగన్నాథశాస్త్రి

"స్వీయచరిత్రము" 1916, రాంభొట్ల జగన్నాథశాస్త్రిగారు ... [illegible]

దిరిశద్దకోటయ్య

స్వీయచరిత్రము: 1923, ... [illegible]

వీరేశలింగం

స్వీయచరిత్రలలో మొదట పేర్కొనదగినది శ్రీ కందుకూరి వీరేశలింగంగారి స్వీయచరిత్రము (1913 ... [illegible]

తిరుపతి కవులు

"జాతక చర్య" 1931 ఈ గ్రంథంలో ... తిరుపతి వెంకట కవులు ... [illegible]

రాయసంవారు

"ఆత్మచరిత్రము" (1933) వెంకటశివుడుగారు ... [illegible]

వల్లూరివారు

"సూర్యనారాయణీయము" 1933 వల్లూరి సూర్యనారాయణరావుగారు బందరులో ... [illegible]

చిలకమర్తి

స్వీయచరిత్రము — 1945 ... [illegible]

ఆంధ్రకేసరి

"నా జీవితయాత్ర" (పథమభాగము) ... ఆంధ్రకేసరి ప్రకాశంగారు ... [illegible]

జాషువ

"నాకథ" 1951 ... [illegible]

వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

"పక్తాలు ప్రాకారం": 1951. శాస్త్రి గారు ... [illegible]

శ్రీ దర్శి చెంచయ్య

"నేను—నా దేశం". 1952 శ్రీ దర్శి చెంచయ్యగారు ... [illegible]

దేశభక్తుడు

స్వీయచరిత్ర: 1952. కొండ వెంకటప్పయ్య గారు ... [illegible]

డాక్టర్ కేసరి

నా చిన్ననాటి ముచ్చట్లు — డాక్టర్ కె. యన్. కేసరి ... [illegible]

... [illegible]

ఇటలీలో జరిగిన "ఆంధ్రశ్రీ" బిరుదు — జరిగిన దేహసౌందర్య పోటీలలో గెలుపొందిన శ్రీ కె. దండపాణి

(ఢిల్లీ, ఫిబ్రవరి 17 — ... [illegible])

"బ్రతుకును చీల్చుకు వచ్చిన చిత్రం"

సారథి వారి

"అంతా మనవాళ్లే!"

చిత్రంపై ఆంధ్ర ప్రముఖుల అభిప్రాయాలలో కొన్ని మచ్చుతునకలు.

కొత్త మార్గం తొక్కింది

"... [illegible] ... సారథి వారి "అంతా మనవాళ్లే" ... [illegible]"

— గౌ॥ శ్రీ కె. వి. రామయ్యగారు, ... [illegible]

అరుదుగా వచ్చే ఉత్తమ చిత్రాలలో ఒకటి

"... [illegible] ..."

— ఆచార్య ఎన్. జి. రంగా

అవినీతిని నిర్మూలించే చిత్రం

"...... [illegible] ... ఈ చిత్రం ... [illegible]"

— శ్రీ బెజవాడ గోపాలరెడ్డి,
ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు

బ్రతుకును చీల్చుకు వచ్చిన చిత్రం

"... [illegible] "అంతా మనవాళ్లే" ... [illegible]"

— శ్రీ నార్ల వెంకటేశ్వరరావు,
"ఆంధ్రప్రభ" సంపాదకులు.

ఈ కథవల్ల ఆత్మ వికసించిన ఆనందం

"... [illegible] ..."

— శ్రీ గోరా శాస్త్రి.

చిన్న పెద్దలకు ఎరుక వచ్చే కథ

"...... [illegible] ..."

శ్రీ మోటూరి సత్యనారాయణ,
... [illegible]

పాత చిత్రాలకు కొత్త పాఠం

"... [illegible] ..."

— శ్రీ హెచ్. ఎమ్. రెడ్డి.

అసభ్యపు వేషాలు, మితిమీరిన హాస్యం లేవు

"... [illegible] ..."

— శ్రీ ... [illegible]

సంపూర్ణ ఉత్తర దేశయాత్రలు

45 క్షేత్రములు — 52 రోజులు

విజయవాడ నుండి 15—3—51 తేదీని బయలుదేరును.

రెండు పూటలు భోజనము, రెండు పూటలు కాఫీతో సహా

సెకండ్ క్లాసు టిక్కెట్టు 1 కి రూ 355.

... [illegible]

వివరములకు ... [illegible]

శ్రీ గుహగుహ యాత్రా స్పెషల్, 17/18, గాంధీనగరం విజయవాడ 2



మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ, ... మద్రాసు 1.

ఎక్కువకాలపు మలబద్ధాన్ని మాయంచేస్తుంది
BROOKLAX
బ్రూక్‌లాక్స్

కుష్ఠారి
ఖావాజీగారి వరప్రసాదం
SRI RAMAYOGI AYURVEDASRAMAM
సమస్త చర్మవ్యాధులకు బ్రహ్మాస్త్రము
గుణము లేదని ఋజువు చేయువారికి రు 1,116/- బహుమానము
— పథ్యము లేని గొప్ప మందు —
కుష్టు, బొల్లి, రాగివర్ణ మేహ పొడలు లేక మచ్చలు, సవా మేహ వల్లపొడలు, కరి మేహము, దురద, తామర, చర్మము మొద్దుబారి తిమ్మిరి, చురుకు మొదలగునవి సంజీవిగా కుదిర్చి బలమిచ్చును.
నెల మందు సీసా రు 5-0-0
శ్రీ రామయోగి ఆయుర్వేద నిలయం పిఠాపురం, తూ|| గో|| జిల్లా.

బహిష్టు
"దేవీ పిల్స్" (Regd No CDL/666) ఏ కారణమువల్లనైనను ఎన్నినెలలుగా ఆగిన బహిష్టును గ్యారంటీగా వెంటనే జారీచేయును. వేనవేల మంది తృప్తిపొందియున్నారు. గ్యారంటీగల ఔషధము సకల మందును వాడి మోసపోకుండి. రు (Ordinary) రు 8 8 0 కొన్ని నెలలుగా ఆగిన వారికి (Special) రు 10 8 0 వి. పి. ప్రత్యేకము
గర్భనిరోధం
సంతానముకోరనివారికి స్పెక్ ఎట్స్ (Regd No 266) 12 రోజులు సేవించిన శాశ్వతముగా 8 సం లకు గర్భము కలుగదు. ఋతుస్రావము మామూలుగా జరుగుచుండును. వేనవేల్మంది తృప్తిపొందియున్నారు. గ్యారంటీగల ఔషధము (స్పెక్ జెల్లీ) వాడినచో శాశ్వతముగా సంతానము కలుగదు. రు 12 8 0 రెండవ 6 8 0 వి. పి. ప్రత్యేకము.
SEENU & COMPANY
POST BOX NO 1638 MADRAS 1

కేమల్ ఇంక్
కెమ్లిన్ లిమిటెడ్, బొంబాయి 28.

బహిష్టు!
ఆగినదా? కలవర పడవద్దు. కుమారి మాత్రలు అతిశీఘ్ర కాలములో ఎన్ని నెలలనుండి ఏ కారణమువల్లనైనను ఆగిపోయిన బహిష్టును మరల జారీచేయును. నిరపాయకరమైనది. సాదా రూ. 3/- స్పెషల్ 5/-. స్పెషల్ ఎక్‌స్ట్రా 8/- వి. పి. వి ప్రత్యేకము
Mrs. P. DEVEE F.D.S. (M.A.)
Calcutta-40
దొరుకు చోటు —
INDO-MEDICAL SUPPLIES,
39, Vaidyanadha Mudali Street
Madras-1

AT LESS THAN HALF PRICES
Wrist watches made by famous Swiss factories.
WRIST WATCH, Pocket Watch, Time Piece. Each Guaranteed 5 Years.

Pocket Watch (Austria) ~~24/-~~ 10/-
Foreign Alarm Timepiece ~~30/-~~ 14/-
Superior Alarm Timepiece ~~35/-~~ 16/-
No. 601 Size 7½
15 Jewels Rolled Gold ~~75/-~~ 36/-
15 Jewels „ 20 microns ~~90/-~~ 40/-
No. 602 Size 10½
15 Jewels Waterproof ~~80/-~~ 38/-
17 Jewels Waterproof ~~90/-~~ 44/-
21 Jewels Waterproof ~~120/-~~ 60/-
No. 603 Size 6½
15 J. chrome case Miraj ~~42/-~~ 20/-
15 Jewels Rolled Gold ~~52/-~~ 25/-
15 Jewels Rolled Gold ~~70/-~~ 32/-
PIONEER WATCH Co
POST BOX NO. 11428 CALCUTTA

వ్యాసపీఠం

గీతాభూమిక

శ్రీ అరవిందుల రచనం—అనువాదకులు శ్రీ చిలుకూరుపల్లె నారాయణరెడ్డిగారు వెల రు 2-0-0. ప్రాప్తిస్థానం.—శ్రీ అరవింద బుక్ డిస్ట్రిబ్యూటింగ్ ఏజన్సీ, నెం 36 బి మౌంట్ రోడ్డు, మద్రాసు-2

శ్రీ అరవిందులు జాతీయోద్యమంలో పాల్గొంటున్న రోజులలో జైలునుంచి విడుదల అయినవిమ్మట "ధర్మ" అనే వంగభాషా పత్రికలో భగవద్గీతపై వ్యాసావళి ప్రకటించారు. గీతలోని రెండవ అధ్యాయంవరకు మాత్రమే వ్రాయబడ్డ ఈ వ్యాసాలు "ప్రథమ, ద్వితీయ, తృతీయ కల్పాలు"గా ఈ పుస్తకంలో పొందుపరచబడ్డాయి.

ఆటు పిమ్మట కొన్నాళ్ళకు పుదుచ్చేరి నుంచి ప్రచురిస్తూ వచ్చిన "ఆర్య" పత్రికలో శ్రీ అరవిందులు వరుసగా ఆరు సంవత్సరాలపాటు విపులమైన గీతావ్యాఖ్యలు ప్రకటించారు. అందులోని ప్రథమ వ్యాసం కూడా ఈ "గీతాభూమిక"లో చతుర్థకల్పంగా చేర్చబడింది.

పాఠకులు ముందుగా ఈ చతుష్కల్పాన్ని చదవడం మంచిది— మొదటి కల్పాలలోని అధ్యాయాలను అవగాహన చేసికోడానికి అది ఎంతో ఉపకరిస్తుంది. అసలు గీతను ఏల చదవాలో, ఎలా చదవాలో యిందులో విపులీకరించబడింది.

పూర్వపు భాష్యకారులందరు భగవద్గీతను ఏదో ఒక విశేష దార్శనిక మతవాదానికి ప్రమాణ గ్రంథాన్ని చెయ్యడానికే శ్రమపడుతూ వచ్చారు. చివరకు గాంధిమహాత్ముడు కూడా తాను అవలంబిస్తున్న అహింసా ధర్మాన్నే గీత బోధిస్తున్నదని నిరూపించాడు. ఇట్టి విభిన్నములైన టీకలను బట్టే, భగవద్గీత ఏ ఒక దార్శనిక మతాన్నీ బలపరచడం లేదని స్పష్టమౌతున్నది.

అద్వితీయ పరబ్రహ్మంనుంచి ఈ జగత్తు పుట్టిందని భగవద్గీత అంగీకరించినా దానిని అద్వైత మనడానికి వీలులేదు. త్రిగుణమయి అయిన మాయను గురించి గీత చెప్పినప్పటికీ,అది మాయావాదాన్ని ఆమోదించినట్లు ఎంచడానికి వీలులేదు. అద్వితీయ పరబ్రహ్మమునకు సంబంధించిన పరాప్రకృతి అయిన జీవుడు తిరిగి బ్రహ్మమునందే ఐక్యమౌనని నొక్కిచక్కాణించక, బ్రహ్మమునందు వసించునని చెప్పినంత మాత్రాన భగవద్గీత మతం విశిష్టాద్వైతమనడానికి కూడా వీలులేదు.

పురుషప్రకృతి సంయోగముచే సంసారం యేర్పడుతున్న దనే విషయం అంగీకరించినా, అది సాంఖ్యంకాదు. శ్రీ కృష్ణుడు పూర్ణ భగవానుడని, పురుషోత్తముడని, బ్రహ్మముకంటె భిన్నుడు కాదని చెప్పినా అది వైష్ణవధర్మ గ్రంథం కాదు.

దార్శనిక మతవాద యుద్ధంలో ఏ ఒక పక్షం వారో తమ ఆయుధంగా ప్రయోగించడానికి భగవద్గీత లిఖింపబడలేదని చెబుతూ, ఆ కాలమున ప్రచలితమౌతున్న నమస్తమతముల, నమస్తవాదముల ఉదారమైన-గభీరమైన సమన్వయం దానిలో మనకు గోచరిస్తుందని శ్రీ అరవిందులు ఈ అధ్యాయంలో నిరూపించారు.

కాని, ప్రాచీన ధర్మ గ్రంథాలలో బంధించబడడానికి మానవుడు సమ్మతించడు. అనేక నూతన ప్రవంతులు మనలో ప్రవహిస్తున్నాయి. వర్తమాన కాలంలో కేవలంవల్ల శక్తిపూర్ణములైన ఆవిష్కరణములు బయల్పడుతున్నాయి. అత్యంత పురాతన కాలమందలి గుప్త రహస్యాలు నూతన కాంతులతో మన సమ్ముఖాన తిరిగి ప్రకాశిస్తున్నాయి. వీటిని మనం నిర్లక్ష్యం చెయ్యడం అసంభవం.

కనకనే పూర్వకాలంలో జరిగిన సమన్వయాన్ని పునాదిగా చేసికొని, భావి విరాట్ సమన్వయానికి పూనుకోవాలని శ్రీ అరవిందులు నిర్దేశిస్తున్నారు. ఈ ప్రయత్నంలో భగవద్గీత సాహాయ్యం అమోఘమైనదని నిరూపిస్తున్నారు.

వంగదేశంలో జాతీయోద్యమ సమయాన ఆయన రచించిన గీతాభూమికకు తదనంతరం పుదుచ్చేరిలో "ఆర్య" పత్రికలో వ్రాసిన గీతావ్యాసాలకుగల భేదం—మొగ్గకు, ప్రఫుల్లమైన పుష్పానికి గల ప్రభేదం తప్ప, వస్తుతః ఎటువంటి వ్యత్యాసం కనబడదు. అనువాదకులు పేర్కొన్నట్లు దీనివిలువ దీనికి వుండ నేవున్నది. దీంతోపాటు, రెండవదైన "గీతావ్యాసాలు" అనే బృహద్గ్రంథాన్ని కూడా ప్రచురించడానికి ప్రకాశకులు సంకల్పించుకోడం ముదావహం.

—యోగానంద.

రైన్ నదీతీరంలో

రచన: శ్రీ కొమ్మలగడ్డ వేంకటరామకృష్ణయ్య గారు. ఇది ఇదివరకే "ఆంధ్రప్రభ"లో సీరియల్ గా ప్రచురించబడి, యిప్పుడు పుస్తకరూపంలో వెలువడింది. ప్రసిద్ధ హాస్యరచయిత టర్కిన్ క్వేవ్ కథ "అన్నా"ను అనుసరించి వ్రాయబడిన యీ నవలలోని కథ రమాకాంతరావు అనే ఒక బెంగాలీ యువకుడు ప్రపంచ పర్యటన చేస్తూ, జర్మనీలోని రైన్ నదీ తీరంలోని క్వెంక్ పట్టణంలో గోరింక్ అవస్థలు. వింతగా కలుసుకొంటాడు. కాశ్మీర యువతినితో, రమాకాంతుల హృదయంలో నాటికి తెలియకుండానే చిగిర్చిన ప్రేమ, వివిధ సంఘటనల [illegible] ఫలితంగా వారి హృదయాల్లో [illegible] తెలిసి [illegible] కాడా వెంటనే విడ్డిపోవలేక, వింత వేళ్ళిపోయిన తర్వాత అమెక్లై ఎలిగించి,

ఆ మధుర సంఘటనల సంస్మృతితో తెరని ఆశలలో, ఊటచిక్కని వెతలలో రమాకాంతుడు ఎలా కాలం వెళ్ళబుచ్చినాడో వివరించే మధుర ప్రణయ గాథ యిది.

(క్రౌన్ సైజు 80 పేజీలు వెల పన్నెండణాలు దొరుకుచోటు కిశోర్ పబ్లికేషన్స్ 29, రంగయ్యమ్మ కోయిల్ స్ట్రీట్, రాయపేట, మద్రాసు-14

శబ్ద ప్రపంచం

రచన శ్రీ వేమరాజు భానుమూర్తి గారు. ఆ ఉంతా శబ్దమయం శబ్దం లేనిదే లోకమే లేదు. పుంస్కోకిల మధుగానం లగాయతు ప్రళయకాల ఘోర గంభీర ఫెళఫెళ లార్భాటముల వరకూ ఎన్నెన్నో రకాల శబ్దాలు, ఎన్నెన్నో విధాల తెల్లవారి లేచింది మొదలు మళ్ళా నిద్రపోయేవరకు మన చెవిని పడుతూనే వుంటాయి. కేవలం మన చెవి విన జాలని శబ్దాలు కూడా అనేకం ఈ ప్రపంచంలో ఉన్నాయి. అసలు శబ్దం అనగా ఏమిటి, విజ్ఞానంలో ఒక ముఖ్యమైన భాగం అది ఒక ప్రత్యేక శాస్త్రంగానే అభివృద్ధి చెందింది. రేడియో ఎలా పని చేస్తుంది? టెలిఫోన్ వింత ఏమిటి? టెలిగ్రాఫ్ కథ ఏమిటి? గ్రామఫోన్ రహస్యం ఏమిటి? పిలిపేటి పాట సంగీతం ఏమిటి? శబ్దం సాయంతో ప్రమాదాల సంగతి ముందుగా ఎలా తెలుసుకుంది? శబ్దంతో శస్త్రచికిత్స సంగతి తెలుసా?—ఇలాగ శబ్ద ప్రపంచంలోగల లక్ష వింతలన్నీ లైన్సు సంగతి ఏమీ తెలియనివారికి సైతం సుబోధమైన భాషలో రచితమైన ఈ పుస్తకం చాలా విజ్ఞానదాయక మనడం నిస్సందేహం.

వెల ఒక రూపాయి; ప్రాప్తిస్థానం విజ్ఞాన సాహితీ ప్రచురణలు, మద్రాసు-5 వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు—1

సాహిత్యంలో సర్పం

రచయిత: శ్రీ ఎం. ఎస్. శాస్త్రి బి. ఎస్ సి. (ఫార్మసీ). పుటలు. 89 మూల్యం: ఒక్క రూపాయి. ప్రాప్తిస్థానం: జయనికేతన్, తాడేపల్లిగూడెం. బ్రాంచి: మద్రాసు-7.

సామెతలు, జాతీయాలు జాతిచరిత్రను తెలుపుతాయి. మానవ సంఘం పరిసర స్థావర జంగమాదులతో పరిచయం కలిగి కొద్దికొత్త భావాలనూ, భాషనూ సంపాదించుకుంటుంది. ఇవే క్రమంగా జాతీయాలూ, సామెతలూ అయి నిలిచిపోతాయి. ఇలా పెక్కు సామెతలకూ, జాతీయాలకూ కారణమైనవాటిలో పాము ఒకటి.

పాములకు మన జాతితో సంబంధించిన వివిధ విషయాలను, శ్రీ శాస్త్రిగారు దీనిలో సమకూర్చారు. "దీపని"లో శ్రీ మల్లంపల్లి శర్మగారన్నట్లు శ్రీ శాస్త్రిగారు ఇలాటి ఉపయోగకరమైన గ్రంథములు ఎన్నో వ్రాసి భాషాసేవ చేయగలరని ఆశిస్తున్నాము.

నీతిదీపిక

రచయిత: శ్రీ "సత్యకవి". పుటలు: 29 మూల్యం: ఆరణాలు. ప్రాప్తిస్థానం జయనికేతన్, పబ్లిషర్స్, మద్రాసు-7.

ఇది సంస్కృత "చాణక్యనీతి"శ్లోకాలకు అనువాదం. అనువాదం కందాలు, ఆటవెలదులు, గీతాలతో చక్కగా నడిచింది. పుస్తకం తుదను లఘుటీక కలదు. మచ్చుకొక పద్యం:

కొండెకాడును బాముకు కూరు లంచు,
కొండెకాడె క్రూరు మిక్కిలి కూరతమువ,
పాము మంత్రంబుచే గట్టువడును, కొండెకాడు మందౌషధములకు గట్టువడడు

పసిపిల్లలకూడ కంఠస్థం చేయదగిన మంచి పద్యాల పుస్తక మిది.

—రామచంద్ర

ప్రత్యభిజ్ఞా హృదయ

(కన్నడము)

క్షేమరాజు సంస్కృత భాషలో రచించిన ప్రత్యభిజ్ఞా హృదయమనే గ్రంథాన్ని శ్రీ జె రుద్రప్ప ఎం. ఎ ఎల్ ఎల్ బి రిటైర్డ్ జిల్లా జడ్జి గారు కన్నడ భాషలో భాషానువాదం వ్రాశారు. భరతఖండంలో శైవ సిద్ధాంతం అనేకశాఖలతో, అనేక పద్ధతులలో ప్రబలినది. ఈ శైవ సిద్ధాంతం అతిప్రాచీనమైనదని చెప్పటానికి ఏమీ సందేహంలేదు. తమిళ దేశంలో శైవసిద్ధాంతము అనే పేరుతోను, కర్ణాటక దేశంలో వీరశైవము అనే పేరుతోను, వంగదేశంలో శాక్తసంప్రదాయము అనే పేరుతోను, ఈ శైవసిద్ధాంతమే కాశ్మీర దేశంలో ప్రత్యభిజ్ఞా దర్శనము అనే పేరుతోను వ్యాప్తిపొందింది. ఈ విభిన్న ప్రదేశాలలోని శైవసంప్రదాయాలలో కొన్ని భేదాలు ఉన్నా, మూలతత్వంలో మాత్రం విటికన్నిటికి ఏకత్వమున్నది.

వీటి అన్నిటిలోను కాశ్మీర శైవాద్వైత సిద్ధాంతంలో ఒక విశిష్టత వున్నది. ఈ సిద్ధాంతము విజ్ఞానులను తృప్తిపరచకలిగింది. అందుకు కారణమేమిటి, అంటే, ఈ ప్రత్యభిజ్ఞా దర్శనం భేదాభేదవాదాన్ని అంగీకరిస్తుంది. ఈ సిద్ధాంతంలో అభేదవాద, భేదాభేదవాద భేదవాదాలనే మూడు కాల తర్కశాస్త్ర సిద్ధాంతాలను పరస్పర విరోధంలేని రీతిగా ఒక చక్కని సమన్వయం ఈ సిద్ధాంత నిర్మాతలు కుదిర్చారు. ఈ ఘట్టం ఏ ఇతర వైదిక సంప్రదాయము యొక్క కూడా కనబడదు.

ఈ సంప్రదాయములో ఉన్న మరొక విశేషమేమిటంటే, శైవ, శాక్త సంప్ర

న్యాయశాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు గుడివాడ విచ్చేసినప్పుడు బార్ అసోసియేషన్ వారు సన్మానించారు

దాయాలలోని భేదాన్ని తొలగించి, శక్తి శివునికన్న భిన్నమైంది కాదనే విరూపణ.

ఈ దర్శనములో ఉపనిషత్తుల బ్రహ్మవిద్యా సంప్రదాయము, శబ్ద బ్రహ్మవాదుల పరా, పశ్యంతీ, మధ్యమా వైఖరీ, రూప చతుర్విధ శక్తి ఉపాసనా క్రమాన్ని సాధన పద్ధతిలో ప్రాణాయామాది విషయాలను, బహునేర్పుతో తనలో ఇముడ్చుకొన్నది. ఇటువంటి ప్రత్యభిజ్ఞాదర్శనము తత్త్వజిజ్ఞాసువులహృదయాలను ఆకర్షించకలుగడంలో ఆశ్చర్యమేమీ లేదు.

ఈ సంప్రదాయ గ్రంథాలలో క్షేమరాజ విరచితమైన ప్రత్యభిజ్ఞా హృదయం ఒక ఉత్తమగ్రంథం. దీన్ని ఇదివరకే ఇంగ్లీషువారు. కిర్కినవారు తమ భాషలలోకి అనువదించుకున్నారు. తమిళం, తెలుగు మొదలైన భాషలలో కూడా ఈ గ్రంథం అనువాదం వచ్చినది.

ఇప్పుడు శ్రీ రుద్రప్పగారు ప్రత్యభిజ్ఞా హృదయానికి కన్నడ భాషలో చక్కని భావానువాదం రచించి కన్నడ శైవ సాంప్రదాయకులకు ఒక క్రొత్త రీతిని పరిచయ పరిచారు.

వీరి అనువాదంలో విశిష్టత వుంది. ఈ గ్రంథంలో మొత్తం ఇరవై సూత్రాలున్నై. వీటికి సులభమైన కన్నడ భాషలో చక్కని వివరణం వ్రాశారు. మూలసూత్రాల అనువాద భాగం క్రౌను సైజులో 79 పేజీల గ్రంథం అయింది. ఇది ప్రధాన గ్రంథం. దీనికి ముందుగా 72 పేజీల ఉపోద్ఘాతం వ్రాశారు. దీనిలో ప్రత్యభిజ్ఞా దర్శనాన్ని ఆ మూలాగ్రం వివరించారు. చిత్స్వరూపం, బింబ ప్రతిబింబ న్యాయం మొదలైన అనేక శీర్షికల క్రింద దర్శన విషయాలను విభాగించి వివరించారు. ఉపోద్ఘాతాన్ని చదవడంతోనే ప్రత్యభిజ్ఞాదర్శనం పూర్తి స్వరూపం బోధపడుతుంది. ఆ వెంట ప్రధాన గ్రంథం చదవటంవల్ల యిక బోధపడనివిషయమనేదే వుండదు. గ్రంథం చివరభాగంలో మూలసూత్రాలలోని అన్ని పారిభాషిక పదాలకు విపులమైన అర్థ వివరణ యిచ్చారు.

సాంకేతిక, సంప్రదాయ, శాస్త్ర గ్రంథాలను వ్రాసేవారందరూ యీ పద్ధతిని అనుసరిస్తే, పాఠకుడు సులభంగా ఆ గ్రంథస్థ విషయాన్ని సంశయ రహితంగా అవగాహన చేసుకోగలుగుతారు.

ఇటువంటి విశిష్టమైన రీతిలో గ్రంథ రచన చేసి, శ్రీ రుద్రప్పగారు ధన్యవాద పాత్రులు. క్రౌన్ సైజులో 190 పేజీలు కల యీ గ్రంథం వెల సాధారణ ప్రతి రు 2-8-0, క్యాలికో ప్రతి రు 3-8-0 ప్రాప్తి స్థానాలు: శ్రీ జె రుద్రప్ప, రిటైర్డ్ జిల్లా జడ్జి, నెం 112 4వ క్రాస్ రోడ్డు, గాంధీనగర్, బెంగుళూరు—2

—సుబ్బరాయశాస్త్రి

పోతుగడ్డ

రచన: శ్రీ వానిరెడ్డి భావన్నారాయణ రావు విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ, క్రౌన్ 119 పేజీలు, వెల 1-8-0

ఇది ఏకపద్యాల నాటకం. అసాధారణమైన ఇతివృత్తాన్ని అసహజమైన పరిస్థితుల్లో నడిపించకంవల్ల రచయిత ప్రతిభ ఈ నాటకంలో వ్యక్తంకాలేదు. విషం మాదిరి అయింది.

శ్రీ రామకృష్ణాంజలి, చిత్తప్రబోధ, దక్షిణేశ్వరీ స్తవము, అనుభవానందము

ఇవి నాలుగు పుస్తకాలు శ్రీ అనుభవానందస్వామిజీ కృతులు. క్రౌన్ సైజులో సరిపోయిన పేజీలు, వందలాది పద్యాలు కలవి, వెల రెండేసి అణాలు. ప్రచురణ శ్రీ అనుభవానంద గ్రంథమాల, బాపట్ల.

నాటికల పెటిక

రచన తాయారుపలి సోమయాజుల విజయనగరం, క్రౌన్ 9[illegible] పేజీలు వెల రూపాయి

హాస్యరస ప్రధానమైన 5 నాటికల సంపుటి ఇది. నాటికలు బాగున్నాయి.

కమ్యూనిష్టులూ—సాహిత్యం

రచయిత శ్రీ కొత్తపల్లి రంగారావు అనుకోన ప్రచురణలు, అమృతలూరు గుంటూరుజిల్లా (లేదా) విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ, క్రౌన్ 70 పేజీలు వెల 0-12-0

[illegible] శాస్త్ర ప్రాధాన్యమూ మనుష్యులలో ముఖ్యంగా సామాజిక అర్థ వ్యవస్థ ఆధారపడి వుంటాయి-అనే భావాన్ని ఆధారపడి వ్రాయబడ్డ వ్యాసాల సంపుటి ఇది. సామా

జిక ఆర్థిక వ్యవస్థా, మానవుని నిత్యజీవిత యిందకాంక్ష ఒకటి కావు కళా సృష్టిక మూలమైన మానవ హృదయ మూ వేదనను గుర్తించని సాహిత్య విమర్శను విలువలేదు

నవచైనా

నవచైనా వ్యవసాయ సంస్కరణలు (చట్టం పరిష్కరణ) అనువాదం శ్రీ కంభంపాటి సత్యనారాయణ, ఎం ఏ) విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ, క్రౌన్ 71 పేజీలు, వెల 10 అణాలు

చైనాలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత, భూస్వామిక విధానాన్ని రద్దుచేసి, భూమి పంపక విధానాన్ని అమలుపరిచింది. ఆ సందర్భంలో (1950 లో) ప్రభుత్వం చేసిన నిర్ణయాలు ఈ గ్రంథంలో పొందుపరచబడ్డాయి. రాజకీయ వాదులంతా చదువదగిన పుస్తకం ఇది.

ఆసియాలో రైతాంగ విప్లవం

అనువాదం. శ్రీ కృష్ణ, నగారా ప్రచురణలు, అరండేల్ పేట, గుంటూరు, క్రౌన్ 41 పేజీలు వెల 6 అణాలు.

(బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రాచ్య సంఘానికి అధ్యక్షుడైన జాక్ వాడిస్ వ్రాసిన వ్యాసానికిది అనువాదం. తెలుసుకోవలసిన సంగతులు ఇందులో చాల వున్నాయి.

ధన్యజీవి

రచన: శ్రీ చిలుకూరి లక్ష్మీప్రతిశాస్త్రి మార్కండేయపేట (వయా) నిడదవోలు, క్రౌన్ 41 పేజీలు, వెల రూపాయి

గద్వాల రాజాస్థానంలోని హనుమప్ప స్వామి భక్తిని కీర్తించే పద్యకావ్యం ఇది పద్యాలు ధారాళుత్వ కలిగివున్నాయి

బ్రహ్మవిద్య

రచన: శ్రీ పి ఎస్ స్వామి, మూలపేట, నెల్లూరు, క్రౌన్ 46 పేజీలు వెల రూపాయి.

ఇది ఏమీ తోచక వ్రాసిన పుస్తకంగా కనిపిస్తుంది. చదవడం, వ్రాయడం చేతనైనవారికి ఈ కాలంలో పుస్తకాలు వ్రాయడంకంటె తేలికపని మరేదీ లేదనడానికి ఇదొక నిదర్శనం

ఉపాహారం

రచన. శ్రీ సామవేదం వెంకట శాస్త్రి పాణి, శ్రీ కృష్ణమణిమాల, పొన్నూరు, క్రౌన్ 42 పేజీలు, వెల రూపాయి

ఇది ఖండకావ్య సంపుటి. మంచి కాగితాలపై అందంగా ముద్రించబడింది

బాలనీతి శతకము

రచన శ్రీ వాకాటి పెంచలరెడ్డి; పి ఎల్. రెడ్డి అండ్ కో, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరుజిల్లా, క్రౌన్ 21 పేజీలు వెల 5 అణాలు.

ఈ పుస్తకంలో 111 మంచి నీతి పద్యాలు కలవు

నా వీణ

రచన: నాసిపరెడ్డి, కవికోకిలా పబ్లికేషన్సు, నెల్లూరు, క్రౌన్ 79 పేజీలు, వెల 8 అణాలు

ఇది సుమారు 30 గేయాల సంపుటి కొన్ని పాటలు, కొన్ని భావాలు బాగున్నాయి. తెలుగుభాషను సహజమైన యమకాద్యాలు, పాటలను ముఖ్యమైన ఆయతాలోధ్యాలు ఈ సంపుటిలో ఒక లోపంగా కనిపిస్తుంది.

—భీమన్న.

నారదభక్తిసూత్రములు

అనువాదకులు. శ్రీ దొడ్ల వెంకటరామ రెడ్డిగారు, కావలి

ముక్తికి జ్ఞానం సాధనం జ్ఞానసిద్ధికి భక్తి ప్రతిపాదించిన మార్గాలలో భక్తియోగం కూడావున్నది భక్తి సాధనంతో దర్శకునివృత్తైతవా రి దశలో పొంది ఇతిహాసాలలోను, లౌకిక గాథలలోను కనబడుతున్నాయి

ఈ నిష్కామ మోక్ష సాధనమైన భక్తియొక్క విశేష విధానాన్ని లోకానికి తెలుపుటకు నారదుడు భక్తి సూత్రాలను రచించాడు

ఆ తరువాత శ్రీ నారదసూత్రాలను [illegible] మార్గాన్ని, దాని విశేషాన్ని కొన్ని సూత్రాల [illegible] ఈ సూత్రాలే నారదభక్తి సూత్రాలు

ఆ విశేషాన్ని కొంతకాలం క్రితం శ్రీ త్యాగీశానంద స్వామివారు బులెటిన్లో వ్రాసిన వ్యాఖ్యానం వ్రాశారు. ఇప్పుడు శ్రీ దొడ్ల వెంకటరామరెడ్డిగారు శ్రీ త్యాగీశానంద

స్వామివారి యిచ్చిన వ్యాఖ్యానాన్ని సొంతంగా అనుగ్రహం చేసుకొని తెలుగులో అనువాదం చేశారు

ప్రతి సూత్రానికీ విపులమైన వివరణం వున్నది. అవసరమయినప్పుడు భగవద్గీత నుంచి, భాగవతం మొదలైన గ్రంథాల నుంచి శ్లోకాలను ఉదాహరించారు. వాటిని వివరించారు. వాటిలోని అర్థం యీ సూత్రాలలో యే విధంగా చెప్పడం జరిగిందో చక్కగా నిరూపించారు. భాష బహుసరళంగా వుంది. ప్రతి సూత్రాన్ని ప్రత్యేకంగా చర్చించి, శంకా సమాధానాల రూపంగా నిర్ణయం తేల్చి "దీని ప్రవచనాన్ని స్వామిని" అని శంకలకు ఆస్కారం లేకుండా చేశారు

కొంతకాలం క్రితం, శ్రీ కాండి ల్యభక్తి సూత్రాలను శ్రీ నిర్వికల్పానంద స్వాములవారు శ్రీ రామకృష్ణమఠం, తెలుగు అనువాదం వ్రాశారు

ఇప్పుడు శ్రీ వెంకట రామరెడ్డిగారి నారదభక్తి సూత్రాల తెలుగు అనువాదాన్ని శ్రీ రామకృష్ణ మఠంవారు మైలాపూరు, మద్రాసు-4 ప్రచురించారు

భక్తి అనే మాటలోని అర్థమేమిటో, దానిని పూర్వులు సంప్రదాయబద్ధంగా యే విధంగా అనుష్ఠించి ముక్తిని పొంద గలిగారో కూలంకషంగా అవగాహన చేసుకోవడానికి యీ గ్రంథం సర్వవిధాల సహాయకారి కాగలదనడంలో యేమీ సందేహంలేదు. కాగితం, అచ్చుపని ఉత్తమంగా వున్నవి. క్రౌను సైజులో 310 పేజీలున్నవి. ఖరీదు రు 3-0-0 ప్రాప్తిస్థానం: శ్రీరామకృష్ణ మఠం, మైలాపూరు, మద్రాసు, 4

చెన్నరాష్ట్రం ఆహార సమస్యలు

చెన్నరాష్ట్రంలో గత అయిదారు సంవత్సరాలుగా ఆహార ధాన్యాల కొరతి ఏర్పడడంతో అందుకు సంబంధించిన సమస్యల పరిశీలనలు పలుమార్లుగా జరిగినవి. వీనిలో మద్రాసు ప్రభుత్వం ఆర్థిక సలహాదారుగా వున్నప్పుడు డాక్టర్ నటరాజన్ 1950 లో చేసిన పరిశీలన ప్రధానమైనదిగా చెప్పవచ్చు "ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఇన్ మద్రాస్ స్టేట్" అన్న పేరుతో 1951లో మద్రాసు ప్రభుత్వం ప్రచురించిన ఈ "మోనోగ్రాఫ్" రెండవ ముద్రణ కూడా రావడాన్నిబట్టి దీని విశిష్టతను గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దీని ప్రాప్తిస్థానం"సూపరింటెండెంట్ గవర్నమెంట్ ప్రెస్ మద్రాసు, మద్రాసు" వెల రెండు రూపాయలు.

ఆంధ్ర వాణిజ్యమండలి బులిటిన్

1953 డిసెంబరు 30 వ తేదీన జరిగిన ఆంధ్ర వాణిజ్యమండలి రజతోత్సవ సభల విశేషాలు, పెద్దల ప్రసంగాలతో "ఆంధ్ర వాణిజ్య మండలి ఇన్ ఫర్మేషన్ బులిటిన్" 77 పేజీల సచిత్రంగా మండలి కార్యాలయంవారు ప్రచురించారు. దేశ ఆర్థిక సమస్యలు, ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక సమస్యలు గురించి జరిగిన "విద్వద్గోష్ఠి" లోని ప్రసంగాలు కూడా దీనిలో "రకాన్చ" చేశారు. ఆర్థిక విషయాలలో అభిరుచిగల పఠితలకు యిది ఎంతగానో పనికివచ్చే దగిన దిగా వున్న ది "బులిటిన్."

—నరసింహారావు

1954 లో విశ్వ అదృష్టం

రచన: శ్రీ సత్యప్రకాశ్ జోషి నవ[illegible] [illegible] బృహస్పతి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

ముఖ్యమైన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

వారు 1954 లో కలిగిన [illegible] [illegible] [illegible] శ్రీ జోషి గారు [illegible] "1954 లో విశ్వ అదృష్టం"—అన్న పుస్తకం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] క్రౌన్ సైజు 70 పేజీలు, వెల పన్నెండు అణాలు. ప్రాప్తిస్థానం కిశోర్ పబ్లికేషన్స్, 29 రంగయ్యమ్మ కోయిల్ స్ట్రీట్, రాయపేట మద్రాసు-14

ఢంకా గాంధీ స్మారక సంచిక

"ఢంకా" మాస పత్రిక ఫిబ్రవరి సంచిక గాంధీ స్మారక సంచికగా వెలువడింది. ఇందులో బాపూజీపై వ్యాసాలు గేయాలతోపాటు మామూలు శీర్షికలు, టాగూరు కథ కాబూలీవాలా ముద్రించబడి వున్నవి 52 పేజీల సంచిక వెల 0-8-0 ప్రాప్తిస్థానం 6, సుంకురామా చెట్టి స్ట్రీట్, జార్జిటౌన్, మద్రాసు-1.

నారసింహ లేహ్యము
బంగారుతో చేసిన మేహము, ఆశక్త, విస్తృతశ, క్షయ, అమూల్యమైన బలమును విశ్వవృద్ధిని కలిగించును 20 రోజుల డబ్బు రు 3-4-0 పోస్టేజి ఆ 15.
ఏ. ఏ అండ్ కో, "ఆయుర్వేదసమాజం" పిడిపెపి నెల్లూరుజిల్లా

కుష్ఠు బొల్లి
చికిత్సగ్యారంటీ కేట్లాగుఉచితం
రు1000 బహుమానం
గుణములేదని ఋజువు చేయువారికి
జయరాం & కో
పసలపూడి రామచంద్రపురం తాలూకా తూ|| జిల్లా

వెంకట్రామ అండ్ కో.,
జనరల్ బుక్ స్టోర్సు అండ్ షో రూమ్
మెయిన్ రోడ్డు - విజయవాడ-1
సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ భాషలలో మత, ఆర్థిక, రాజకీయ, చారిత్రిక, వైజ్ఞానిక, వేదాంత గ్రంథములు, వివిధ ప్రచురణకర్తలచే ప్రచురింపబడిన గ్రంథము లన్నియూ ఒకేచోట దొరకు ఏకైక ఆంధ్ర సంస్థ.
పూర్వగాథాలహరి
రచన: శ్రీ వేమూరి శ్రీనివాసరావు, బి ఏ, బి ఎల్. గారు
పూర్వగాథలలోని ప్రతి విషయమునకు అంతరార్థ, పూర్వార్థము తెలుపబడింది. వెల రూ 12/-
శ్రీమదాంధ్ర మహాభాగవతము
పోతనామాత్య కృతము
విద్వాన్ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులుగారి లఘుటీకతో నాలుగు భాగములు రెండు భాగములు ఒక్కొక్కటి రూ 4/- నాలుగో భాగము రూ. 4/8.
శ్రీ కృష్ణ రామాయణం
కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారిచే సంస్కృత రామాయణ మునకు చక్కని అనువాదము. వెల: రూ 8/-
శ్రీ శంకర విజయం
కవితా భూషణ, విద్వాన్ బ్రహ్మశ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి గారి రచన. పద్యకావ్యము. వెల: రూ 5/-
లైబ్రరీలకు, ప్రతివారికి అవసరముగా వివిధ రకముల పుస్తకముల కేటలాగుకు నేడే వ్రాయండి

కేశ రక్షణకి, శోభకి రామ్‌చంద్
బ్రిల్‌క్రీమ్ BRYLCREEM
సూచించేది

టెస్ట్ క్రికెట్ ప్రవీణుడు రామ్‌చంద్ వంటి దురుకైనవారు సర్వోత్కృష్ట కేశసాధనమగు బ్రిల్‌క్రీమ్‌నే వాడుదురు
ఎందుకంటే బ్రిల్‌క్రీమ్ జుట్టుని దిద్ది మెరుగిచ్చి రోజల్లా నీటుగా వుంచుతుంది
ఎందుకంటే బ్రిల్‌క్రీమ్ శాస్త్రపద్ధతిని సాధించిన ఓషధులు కలవటంచే చుండ్రు ఏర్పడక, జుట్టు నెరియుట రాకుండా కాపాడుతుంది.
ఎందుకంటే బ్రిల్‌క్రీమ్ వంటికి వర్తించేస్తుంది అందులో జిగురు లేదు —తల చర్మము మీద మురికి చేరి అట్టకట్ట నియ్యదు
* మీరు అసలైన బ్రిల్‌క్రీమ్‌నే కొనాలని గుర్తుంచుకోండి
ఎక్కువ కుటుంబములు ఏయితర కేశశృంగార సాధనముకన్నా బ్రిల్‌క్రీమ్‌నే వాడుతున్నారు
BRL. 9110

రేడియో

(ఫిబ్రవరి 12, శుక్రవారం)

విజయవాడ: 337.1 మీటర్లలో ఉ 6.55 ప్రార్థన; 7.0 (తె. వా); 7.15 మద్రాసు నివేదిక: 7.30 మద్రాసు వార్త. 8-0 (ఆం. వా). మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు – సాహిత్యం; కుసుమ: నాటిక – సంగీతపాఠం: 1.0 మద్రాసు నివేదిక: 1.30 మద్రాసు వార్త; 1.40 (హిం. తె. వా). 2.0 మద్రాసు నివేదిక; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు – కాలమానము కొలత, సంవత్సరము: బాబిలోనియా–(ప్ర); హిందీ పాఠం: 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు – ఏలా పనిచేస్తారు: హార్పర్ హైలెట్ – (ప్ర. కె. చాచ్ చంద్రావతి; పాటకథ: కొంగ, ఎండ్రకాయ; కదంబార్ణవము: నాడీమండలం-డాక్టర్ (ప్రసంగం. సా॥ 5.31 అద్దేపల్లి వీరరాఘవులు (వా); 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వార్తల వివరణ. 6.20 (ఇ; 6.30 (గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె. వా). 7.15 (గ్రామస్థుల కార్యక్రమం–(గ్రామాయణం: కిష్కింధాకాండం: సీరియల్ కథ–రచన: ఆరుద్ర; 7.30 అంతరాలు–రచన: దంటు వెంకటరమణ; 7.45 సరస్వతీ గానసభ కాకినాడ–గోల్డన్ జూబిలీ మహోత్సవం: తిమ్మంగుడి శ్రీనివాసయ్యర్ (గానము)–(కాకినాడనుండి రిలే); 8-0 జోస్యుల విశ్వనాథం (గా, 8.30 అంబడిపూడి శ్రీరామమూర్తి (వ. 9.0 (ఆం. వా). 9.15 మద్రాసు వార్త; 9.30 సరస్వతీ గానసభ కాకినాడ–గోల్డన్ జూబిలీ మహోత్సవము: అవిష్కరణ మహోత్సవం–డాక్టర్ బి వి కేస్కర్–(కాకినాడనుండి రిలే); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఏ: 211.3 మీటర్లలో ఉ 6.55 ప్రార్థన; 7.0 వాద్యసమ్మేళనం. 7.30 క. ఎస్ లక్ష్మి, జె. రుక్మిణి (గా); 8.0 (ఆం. వా); మ॥ 1.30 (వి); 1.40 (హిం. వా); 1.50 (వి), 4-30 (వి); సా 5.30 డి లలిత (మయూరం విశ్వనాథ శాస్త్రి కృతులు); 6-0 (ఆం. వా)–స్థానిక ప్రకటనలు, వాతావరణం, వార్తల వివరణ (ఆం); 6.15 సి జి నిత్యానందం, సి. జి. పద్మానందం (వ్ల); 7.0 (వ్లూట్); 7.30 (వి; 7.45 ఏకే క త్యాగరాజ భాగవతర్ (గా), వి సేతు రామయ్య (వ), కోయంబత్తూర్ రామస్వామి (మృ); 9.0 (ఆం. వా); 9.15 ప్రసంగం (ఆం); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ 7.0 (తె. వా); 7.15 వ్యాఖ్యానం సూక్తులు. మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (వి); 1.30 (ఆం. వా); 1.40 (వి); 1.50 (తె. వా); 2.0 విద్యార్థులకు (వ); 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (వి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం–సుభాషితములు, నీలా టీ రేవు: (స్త్రీలకు), పెన్నెలపతం: జానపదగీతం; ముచ్చటలు – లఘుకథానిక; లోక సంగ్రహము; రాజకీయ సారము, (ప్ర)–ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.45 సరస్వతీ గానసభ కాకినాడ గోల్డన్ జూబిలీ మహోత్సవము: తిమ్మంగుడి శ్రీనివాసయ్యర్ (గానము) – (కాకినాడ నుండి రిలే): 9.30 సరస్వతీ గానసభ కాకినాడ–గోల్డన్ జూబిలీ మహోత్సవం. అవిష్కరణ మహోత్సవం – డాక్టర్ బి వి కేస్కర్ — (కాకినాడనుండి రిలే); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (వి; 7.0 (తె. వా); 7.15 సి. భువనేశ్వరి; 7.45 సుశీలా వ్యాపారి. భజన్; 8.0 (ఆం. హిం వా). 8-30 పి ఎస్. లేక్ పాండే (భ; 8.45 సుశీలా వ్యాపారి (గీ); మ॥ 12.30 వి; 1.0 (వి). 1.50 (తె వా). సా॥ 5.30 సుశీలా వ్యాపారి (భ గీ); 5.45 ఎల్ రాయన్న (గా); 6.30 వి); 6.40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ–వీరరసము కన్నడ సాహిత్యములో–ప్రసంగం: జి రామకృష్ణశర్మ; 7.0 (తె వా: 7.15 గ్రామసీమ–గీతావళి: ఎమ్ వెంకటనరసింహాచారి; విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 జాతీయతత్వ–ప్రసంగం. ఆర్. నరసింహారావు: 8.15 గీతావళి. ఎమ్ వెంకట నరసింహాచారి; 7.30 సి భువనేశ్వరి; 9.0 (ఆం. ఉ వా). 9.30 మాధవరావు (భ). 9.45 వి ఆయాచారి (వీ). 10.30 ప్రసార సమాప్తి.

వెనుకబడిన జాతుల సంఘం భవనానికి భూమి

బాపట్ల, ఫిబ్రవరి 2—ఆంధ్ర ప్రభుత్వ సహకార శాఖామాత్యులు శ్రీ డి సంజీవయ్యగారు నిన్న ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. వెనుకబడిన జాతుల వ్యవసాయసంఘం తరపున సదరు సంఘాధ్యక్షులు శ్రీ బాపట్ల వెంకయ్యగారు మంత్రికి ఒక సన్మాన పత్రాన్ని సమర్పించారు.

బాపట్లలో వెనుకబడిన జాతుల వ్యవసాయ సంఘానికి భూములను గ్రామ లోగడ ఇచ్చిన దిరిశాలమ్మ సంగతి సన్మానపత్రంలో ప్రస్తావించబడింది.

మంత్రి ప్రత్యుత్తరం చెబుతూ, హరిజనులు, గిరిజనులు... పెట్టుబడి ... సేవారికి ... ఐక్యతా భూములను మంజూరు చేసినదని, ఇటువంటి సహకార సంఘాలకు మంత్రి మే ... యిస్తుందని చెప్పారు.

"నందికొండ ప్రాజెక్టు నిర్మాణం తథ్యం"

గుంటూరు సభలో కేంద్రమంత్రి శ్రీ కృష్ణమాచారిగారి అభయం

గుంటూరు, ఫిబ్రవరి 7—నందికొండ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఆంధ్ర ప్రజల అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టిలో వుంచుతుందని నిన్న సాయంకాలం ఇచ్చట టౌన్ హాలులో మునిసిపల్ కౌన్సిల్ వారు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానం చెబుతూ యూనియన్ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి విశదం చేశారు.

శ్రీమతి వై. సరోజినీదేవి (పార్వతి) పతి (పాలించి) మైంది. శ్రీ టి యస్. గాంధీ చౌదరిగారు సన్మాన పత్రాన్ని చదివి వాణిజ్యమంత్రి శ్రీ కృష్ణమాచారిగారికి సమర్పించారు. ఆ సన్మానపత్రంలో ఈ పట్టణంలోని హైస్కూలులో చదువుకున్న శ్రీ కృష్ణమాచారిగారు ఇపుడింతి మహోన్నత పదవిలో వుండటం పట్టణవాసులకు గర్వకారణమన్నారు.

ఈ పట్టణం యింత ముఖ్యమైనదైనా మద్రాసుతో ఈ స్థిర ప్రాంతాన్ని కలిపే ముఖ్య రైల్వేలైనుపై లేదనీ, విజయవాడ వరకు మీటరుగేజి మూలంగా ఈ పట్టణం కలకత్తా, హైదరాబాదు నగరాలతో కలుపబడుతున్నదనీ, గుంటూరు నుంచి విజయవాడకు యిప్పటి మీటరుగేజి ప్రక్క బ్రాడ్ గేజి వేయుటకు కేంద్ర ప్రభుత్వంవారు సమ్మతిస్తే ఈ పట్టణ ప్రజలకు చాలా ప్రయోజనం కలుగుతుందనీ పేర్కొన్నారు.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణం మూలంగా నాగార్జునకొండలోని శిల్పఖండాలన్నీ మునిగిపోగలవన్న భయం ప్రభుత్వానికి కలుగుతున్నట్లున్నదనీ, ఆ శిల్పఖండాలను భద్రపరచడానికి ఒక మ్యూజియం ఏర్పాటుచేసే విషయంలో ఈ పురపాలక సంఘంవారు బాధ్యత వహించగలరనీ ఇంకా త్రవ్వి తీయవలసిన శిల్పసంపద వుందనుకుంటే ఆ పని వెంటనే పూర్తిచేసి బహుజన ప్రయోజనకరమగు ప్రాజెక్టు నిర్మాణానికి వెంటనే పూనుకోవాలని కోరారు.

ఈ తాలూకా పొగాకు ఉత్పత్తికి, వ్యాపారానికి కేంద్రం, పొగాకు మార్కెటింగ్ కమిటీవ్యారాకే యిచ్చటి రైతులు తమ పంటను విధిగా అమ్మకోవలసినందున చాలా కష్టనష్టాలు పడుతున్నారు. అందువల్ల వెంటనే ఈ కమిటీని రద్దుచేయాలి లేదా జిల్లాఅంతటను ఈ కమిటీ యాజమాన్యంకిందకు తీసుకురావాలని కూడా సన్మానపత్రంలో సూచించారు.

మంత్రి సమాధానమిస్తూ, గుంటూరు విద్యావిజ్ఞాన కేంద్రం కాబట్టి దాని ప్రాముఖ్యాన్ని ఎవరు తీసివేయలేరన్నారు. నందికొండ ప్రాజెక్టు విషయంలో రాష్ట్రవాసుల అభిప్రాయాలను కేంద్రప్రభుత్వం మన్నించగలదన్నారు. నాగార్జునకొండ వద్దనున్న శిల్పసంపదను అచ్చటినుండి తరలించి ఇంకొకచోట మ్యూజియం నెలకొల్పడం అవసరమైతే ఆ మ్యూజియం గుంటూరులోనో, ఇంకొకచోటనో ఏర్పాటుచేసే విషయమై ప్రభుత్వం ఆలోచించగలదన్నారు.

పొగాకు విషయంలో ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచించగలదన్నారు.

శ్రీ జి. వి. సుబ్బయ్య శాస్త్రిగారు వందనాలు సమర్పిస్తూ, మంత్రులకు, నవరత్నాల సన్మానపత్రాలు సమర్పించడం తమ పక్షమైన కోర్కెలు. ఆకోర్కెలు ప్రభుత్వానికి తెల్పడానికే నన్నారు. అవకాశం వున్నంతవరకు ఆ కోర్కెలు తీర్చడానికి ప్రభుత్వం కృషి చేయగలదని నమ్మకంతో సన్మానపత్రాలు సమర్పించడం సత్సంప్రదాయమైందన్నారు. శ్రీ కృష్ణమాచారిగారు తమ కోరికలను సావధానంగా విని, తగిన కృషి చేస్తామని వాగ్దానం చేయడం చాలసంతోషమన్నీ కలిగించిందన్నారు.

మార్చి ఆఖరులోగా పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని అభ్యర్థన

వినుకొండ, జనవరి 30—వినుకొండ తాలూకా నందికొండ ప్రాజెక్టు మహాసభ గుంటూరు పొగాకు మార్కెట్ చైర్మన్ శ్రీ కల్లూరి వీరయ్యగారి అధ్యక్షతన వినుకొండ పట్టణంలో నిన్న సాయంత్రం జరుపబడినది. నందికొండ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులగు శ్రీ పట్టికొండ రామయ్య చౌదరిగారు సభను ప్రారంభించారు.

ఆంధ్ర రాష్ట్ర కృషీకార్ లోక్ పార్టీ కార్యకర్త సభ్యులు శ్రీ యస్. విజయ రాజకుమార్ మాట్లాడుతూ, వినుకొండ, పల్నాడు, దర్శి, ఛాదిలి మొదలు గాగల మెట్టతాలూకాలు అనాదినుండి కరువు కాటకాలకు గురియై అన్నివిధాల వెనుకబడ్డ ప్రాంతము లైనప్పటికీ ప్రభుత్వ దృష్టిలో ఇదివరకు తగు కాలమయిపోవడం శోచనీయమనీ వినుకొండ తాలూకా ప్రజలు తగినంతి ఆందోళనచేసి నందికొండ నిర్మాణము త్వరలో సాధించుకోవాలని చెప్పారు.

నందికొండ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు శ్రీ కోనూరికన్నయ్య గారు మాట్లాడుతూ, గుంటూరు, నెల్లూరు జిల్లాల మెట్ట తాలూకాలలో రాయలసీమలో వలెనే 20" అంగుళముల వర్షము మాత్రమే కురియుచున్నదనీ, ఆంధ్ర మంత్రివర్గం ఈ ప్రాంతీయ ప్రజల శ్రేయస్సుకు ఈ ప్రాజెక్టుల నిర్మాణము విషయములో శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణమువలన, నాగార్జునకొండ లోయ మునిగిపోవునది వాస్తవమనీ, అట్టి యెడల ప్రాచీన కళా సంస్కృతులకు ఎటిరి... మువాటిల కనీ, ఎప్పుడు మ్యూజియం ... శిల్పాలను, శాసనాలను, శిలలు, ఆంధ్ర రాష్ట్రములో అనువైన చోటు ఉంచవచ్చునని ... గారు కొంత లోయ ... పొందు నందికొండ ప్రాజెక్టును ఐదవ

తెలుగునాడు

కాళహస్తి కాళహస్తి బోర్డు ఉన్నత పాఠశాల మాధ్యమిక తరగతుల స్పెషన్ ఇండియల్ సేవింగ్ గ్రూపు శ్రీ వి పున్నయ్య నాయుడు (డిప్యూటీ కలెక్టరు మేనేజరు, కాళహస్తి) గారి అధ్యక్షతను జరిగిన సభలో ఏర్పాటుచేయబడింది. సభలో శ్రీయుతులు యస్ శ్రీహరిరెడ్డి జిల్లా నేషనల్ సేవింగ్స్ (ఆర్గనైజరు, పి గోపాలయ్య (ప్రధానోపాధ్యాయులు) పి ఈశ్వరయ్యశెట్టి (నేషనల్ సేవింగు స్కీము ఏజంటు) గార్లు పాల్గొన్నారు.

గూడూరు గూడూరు స్త్రీల కుటీర పరిశ్రమ సహకార సంఘ వార్షికోత్సవ సమావేశం శ్రీమతి ఎర్రంరెడ్డి లక్ష్మీదేవమ్మగారి అధ్యక్షతన జరిగింది 1954వ సంవత్సరానికి డైరెక్టర్లుగా శ్రీమతులు నక్కా రంగనాయకమ్మ, వేంకమ్మ పద్మావతమ్మ, ఎర్రంరెడ్డి లక్ష్మీదేవమ్మ, ఏ సీతారామమ్మ, పుష్పగిరిజానకమ్మ గార్లెన్నుకోబడ్డారు. వీరిలో అధ్యక్షురాలుగా శ్రీమతి నక్కా రంగనాయకమ్మ గారిని, కార్యదర్శినిగా శ్రీమతి ఎర్రంరెడ్డి లక్ష్మీదేవమ్మ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

• • •

గూడూరు పట్టణంలో "సాహిత్య సమ్మేళనం" ప్రారంభోత్సవం సభ 1వ తేదీ సాయంత్రం మునిసిపల్ హైస్కూల్ లో శ్రీ పూడి వీరరాఘవయ్యగారి అధ్యక్షతన జరిగింది శ్రీ వీరరాఘవయ్య, శ్రీ గుద్దేటి వీరసుబ్రహ్మణ్యం, శ్రీ అల్లూరి రంగారెడ్డిగార్లు ప్రసంగించారు (కింది సభ్యులతో కూడిన పర్యవేక్షణవర్గం నిర్ణయించబడింది. శ్రీ పసుపులేటి శిద్దయ్య నాయుడుగారు(మునిసిపల్ చైర్మన్), శ్రీ పూడి వీరరాఘవయ్యగారు (మునిసిపల్ వైస్ చైర్మన్) శ్రీమాన్ కాండూరి కృష్ణమాచార్యులుగారు శ్రీ అల్లూరి రంగారెడ్డిగారు, శ్రీ సి సి సుబ్బయ్యగారు. సమావేశంలో శ్రీ జి సుబ్బరామిరెడ్డి హైస్కూలు విద్యార్థి) రచించిన "ఏది న్యాయము" అను నాటకమును ప్రదర్శించుటకు తీర్మానించబడినది.

గుంటూరు భారత స్కౌట్స్ గైడ్స్ అరండల్ ట్రూపు ఎనిమిదవ వార్షికోత్సవం గత గురువారంనాడు శ్రీ ఎస్ వి ఎల్. నరసింహం (ఎం. వి) గారి అధ్యక్షతన మాజేటి గురవయ్య హైస్కూలులో జరిగింది. ఉదయం డాక్టరు ఆచంట లక్ష్మీపతి రావుగారు స్కౌటు పతాకమును ఆవిష్కరించారు శ్రీ కేతి వెంకటాచలపతి, సంకా వెంకటరంగారావుగార్లు ఉపన్యసించారు అతిథులకు బాలభటసంఘంవారు టీపార్టీ విందుతో సత్కరించారు సాయంత్రం శ్రీ ఎస్. వి. ఎల్ నరసింహంగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీనివాస అయ్యంగార్ (ట్రూప్ లీడర్) వార్షిక నివేదిక చదివారు అధ్యక్షులు మాట్లాడుతూ బాలభటులు రాజకీయాలతో సంబంధంలేకుండా దివ్యమయిన కృషి చేస్తున్నారన్నారు. శ్రీ పరిగి వెంకటరామారావుగారు కూడా ఉపన్యసించారు. బాలభటుల వినోద ప్రదర్శనాల అనంతరం శ్రీ శ్రీనివాస అయ్యంగార్ వందన సమర్పణతో సభ ముగిసింది

పెరవలి పెరవలిఫిర్కా పంచాయతీ అధ్యక్షుల సమావేశం పెరవలి ట్రావెలర్సు బంగళాలో తణుకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ బోళ్ల వరద శ్రీరామారావుగారి అధ్యక్షతను జరిగింది 22పంచాయతీల అధ్యక్షులుహాజరయ్యారు పంచాయతీ చట్టం ననుసరించి నూటికి పదివంతులు ఆదాయాన్ని స్థానిక సంస్థల ఇన్ స్పెక్టర్ అనుమతితో ఖర్చుచేయుటకు అనుమతిఇవ్వవలసినదిగానూ, గ్రామాలలోని చేపల పాటలను పంచాయతీయే జరుపుటకు అధికారమివ్వవలసినదిగానూ, కోర్టు మర్యాదు విషయంలో హైకోర్టుకు మిడిపెట్టకుండా స్థానిక సంస్థల ఇన్ స్పెక్టర్ తో సంబంధాలు ఏర్పాటు చేయవలసినదిగానూ, ఒక్కొక్క ఫిర్కాకు ఒకహైజీన్ సూపర్ వైజరును నియమించుట ద్వారా పనులు త్వరిత గా పూర్తి చేయవచ్చునని తీర్మానించారు

కొంకీ ఆంధ్రజాతికి చిరవిస్మయం, కష్టాలు కలుగునని చెప్పారు

తాను జనవరి 16వ తేదీ ఆంధ్రరాష్ట్ర గవర్నరు శ్రీ సి యం. త్రివేదిగారిని కలుసుకొని నందికొండ ప్రాజెక్టు నిర్మాణము విషయములో ఆంధ్ర ప్రభుత్వము జారు పత్వరచర్యలు తీసుకొనవలెనని కోరినామనీ, గవర్నరుగారు నందికొండ ప్రాజెక్టు వల్ల లాభం పొందేవారు అభివృద్ధి పన్ను చెల్లించవలసి వుంటుందని చెప్పగా, ఆ విషయములో ప్రభుత్వముతో సహకరించుటకు నందికొండ ప్రాజెక్టు కమిటీ తయారుగ నున్నదని తెలిపామన్నారు

సభాధ్యక్షులైన శ్రీ కల్లూరి వీరయ్యగారు, రెండేళ్ళపాటు ఈ నందికొండ ఉద్యమము నిరామము లేకుండా సాగించినందుకు, నందికొండ ప్రాజెక్టు కమిటీవారిని అభినందించారు. గుంటూరు జిల్లాలో ఎక్కువ బీదప్రాంతమైన వినుకొండ తాలూకా నందికొండ ప్రాజెక్టు నిర్మాణమువలన సస్యశ్యామలం కాగలదన్నారు

ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలు నందికొండ ప్రాజెక్టు జాయింటు రిపోర్టును కాలవిలంబన జరుగకుండ వెంటనే ప్లానింగు కమిషను పంపాలనీ, కేంద్ర పురావస్తుశాఖవారి వ్యతిరేకతను పాటించక భారతదేశ ఆహార కొరతను, యుక్తంగా నియ్యపు కొరతను దృష్టియందుంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్లానింగు కమిషన్ వారు నందికొండ ప్రాజెక్టును రాబోవు మార్చి ఆఖరులోగ పంచవర్ష ప్రణాళిక రెండవ భాగములో చేర్చి నిర్మాణప్రారంభం ప్రారంభించాలని కోరుతూ సభలో తీర్మానించారు.

వేదివెన్ను తణుకు తాలూకా వేదివెన్ను గ్రామంలో ప్రజా–సోషలిస్టు పార్టీ అధ్యక్షత్వాన నేతాజీ సుభాష్ బోసు వర్ధంతి జరుపబడింది. చిట్టూరి సూరన్నగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో మందరపు కామేశ్వరరావు, కీని రామారావు, పి సూర్యనారాయణరాజుగార్లు ఉపన్యసించారు.

"మద్యనిషేధం రద్దుచేయాలి"

కడప న్యాయవాదుల తీర్మానం

కడప ఫిబ్రవరి 6—నిన్న జరిగిన కడప న్యాయవాద సంఘ సమావేశంలో మద్యపాన నిషేధ చట్టం సరిగా అమలు జరుపబడలేదనీ, చట్టం ఉద్దేశ్యాలు ఏమాత్రం నెరవేరకపోవుటయే గాక, దొంగ దురభ్యాసం శ్రీలను పిల్లలను కూడా పట్టుబడి, లంచగొండితనమును దారితీస్తూ వున్నదనీ, మద్యపాన నిషేధచట్టం అమలు జరుపుటకు ప్రజల తోడ్పాటు ఏమాత్రంలేదనీ, వెంటనే ఆ చట్టమును రద్దు చేయవలెనని కోరుతూ తీర్మానించారు

ఆజాద్ హిందీ విద్యాలయం ప్రమాణపత్ర వితరణోత్సవం

కడప, ఫిబ్రవరి 3—కడప ఆజాద్ హిందీ విద్యాలయం వారి ఆధ్వర్యాన హిందీ ప్రమాణపత్రి వితరణోత్సవం శ్రీ దక్షిణాంధ్ర మండల హిందీ ఆర్గనైజర్ శ్రీ చంద్రభట్ల అప్పన్నశాస్త్రి గారి అధ్యక్షతను గత బుధవారంనాడు జరిగింది

స్థానిక గవర్నమెంటు కళాశాల హిందీ లెక్చరర్ శ్రీ క. గాదప్ప, తెలుగు పండితులు శ్రీ వెల్లాల సుబ్బయ్య శ్రీమతి సరస్వతమ్మ, శ్రీమతి లోకమ్మ గార్లు హిందీభాషా ప్రాశస్త్యాన్ని గురించి ఉపన్యసించారు శ్రీరామకృష్ణ హైస్కూలు హిందీ పండితుల్లు శ్రీ టి సూర్యనారాయణగారు తెలుగు, సంస్కృతము, హిందీ భాషలకు గల సన్నిహిత సంబంధాలను వివరించారు

తరువాత పదిహేనుమంది కార్యనిర్వాహక సమితితోకూడిన ఒక హిందీ ప్రేమీ మండలిని సభవారు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు (ప్రేమీమండలికి శ్రీ క గాదప్పగారు అధ్యక్షులుగాను, శ్రీ మునగా అన్నయ్య శెట్టి గారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ టి హనుమంత రెడ్డి, శ్రీమతి పి లోకమ్మ గారు కార్యసహాయ కార్యదర్శులుగాను, శ్రీ పి.వి. సుబ్బరాయులు గారు కోశాధ్యక్షులు గాను ఎన్నుకోబడినారు.

పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను, గత హిందీ పరీక్షలలోఉత్తీర్ణులైన వారికి ప్రమాణపత్రాలను అధ్యక్షులు పంచారు.

హిందీ లెక్చరర్ శ్రీ గాదప్పగారి హిందీ కవితాగానంతోను, శ్రీ క చలమయ్యగారి అభివందనాలతోను సభ ముగిసింది.

గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

పోలీసు బందోబస్తును నిరసిస్తూ తీర్మానం

గుడివాడ, జనవరి 30—గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నేటి సాయంకాలం కౌన్సిల్ హాలులో చైర్మన్ శ్రీ కోగంటి వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగింది. సమావేశానికి 22 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు

ఎజెండాలోని అంశాలు చర్చకు రాకపూర్వమే డాక్టర్ సూరపనేని శ్రీరాములు గారు లేచి సమావేశం పోలీసు బందోబస్తుతో జరపడం కౌన్సిల్ గౌరవానికి భంగకరమనీ, అందుకు నిరసనగా సమావేశాన్ని వాయిదా వేయాలనీ తీర్మానాన్ని ప్రతిపాదించగా శ్రీ పోలాని దేవయ్యగారు బలపరిచారు. ఈ తీర్మానం పై వోటింగు తీసికొనగా 2 వోట్ల మెజారిటీతో నెగ్గినందున సమావేశాన్ని వాయిదా వేశారు

గత 25వ తేదీన జరిగిన బడ్జెటు సమావేశం కూడ బడ్జెటు ఆమోదించకపూర్వమే వాగ్వివాదాలతో ముగిసింది

మద్యనిషేధ విచారణ సంఘం రాక

మద్యనిషేధ పరిశీలక కమిటీసభ్యులు నేటి మధ్యాహ్నం ఉయ్యూరు నుండి ఏలూరు వెళుతూ గుడివాడకు వచ్చిన సందర్భంలో మాజీ గీతపనివారు దాదాపు 200 మంది కృష్ణా జిల్లా మాజీ కల్లుగీత పారిశ్రామిక కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ మద్దు కోటేశ్వరరావు గారి నాయకత్వాన కమిటీ సభ్యులను కలిసికొని మద్యనిషేధాన్ని తొలగించవలసిందిగా కోరుతూ మెమొరాండం సమర్పించారు

బొంబాయి, ఫిబ్రవరి 2—ప్రసిద్ధ ఆంధ్ర నటకులు శ్రీ యస్. పి రాజారావు నాయుడుగారు జనవరి 20వ తేదీని కాలధర్మం చెందారు

శ్రీ రాజారావు నాయుడుగారు ఏలూరు వాస్తవ్యులు ఈయన వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఈయనకు భార్య, ఒక కుమార్తె వున్నారు.

కొండజాతి ప్రజల దుర్భర కష్టాలు

వెంటనే నివారించాలని శ్రీ గౌతు లచ్చన్న గారి అభ్యర్థన

పార్వతీపురం, ఫిబ్రవరి 6—లెజిస్లేచర్ కృషికార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

"శ్రీకాకుళం జిల్లా జలంత్రా ప్రాంతంలోని కొండజాతి ప్రజలు తిరు–కష్టాలను వివరిస్తూ నాకు అనేక విజ్ఞప్తులు అందజేశారు. మురాదారులు, పెద్ద వ్యాపారస్తులవల్ల కొండజాతి ప్రజలకు కలుగుతున్న బాధలను గురించి, ఇతరత్రా భూములు మాపకుండా ప్రభుత్వం 'పోడు' వ్యవసాయాన్ని నిషేధించడం వల్ల కలుగుతున్న కష్టాలను గురించి వారు వివరించారు

"పోడు వ్యవసాయం చేసేందుకు చాలా మందిపై కేసులు పెట్టబడి అమాయకులైన కొండజాతులవారికి శిక్షలు విధించబడినట్లు తెలిపారు

"కొండజాతులలో ఈ పోడు వ్యవసాయం అనాదిగా వస్తున్నది వారికి అన్ రిజర్వు అడవులలోని బంజరు భూములు సాగుకిచ్చి జీవనాధారం చూపకుండా పోడు వ్యవసాయం నిషేధించడం వల్ల ఫారెస్టు అధికారుల అవినీతి, లంచగొండితనం, దోపిడీలకు అమాయకులైన కొండజాతి ప్రజలు గురి అవుతున్నారు. కొండప్రాంతాలలో గుత్త వ్యాపారం నిషేధించబడినప్పటికీ కొండజాతి ప్రజల అడవి పంటలను వారు యిష్టం వచ్చిన ధరలకు దోచుకోవడం మాత్రం లేదు సమీప గ్రామాలలోని వడ్డీ వ్యాపారస్తులు కొండజాతివారి భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్నట్లు మురాదారులు బలవంతంగా వెట్టిచాకిరీ చేయించుకొంటున్నట్లు కూడా ఫిర్యాదులు చేశారు. పై కారణాలవల్ల కొండజాతి ప్రజలలో అసంతృప్తి, నిరాశ వ్యాపించుతున్నాయి

"కొండజాతి వారికి వైద్య, విద్యా సౌకర్యాలు, రాదారి సౌకర్యాలుకూడా లేవు కాబట్టి ఈ ప్రాంతంలో మధ్యయుగాల నాటి పద్ధతులను నిర్మూలించడానికి వెంటనే గట్టి చర్య తీసుకోవాలి

"కాబట్టి కొండజాతులవారు నివసించే ప్రతి తాలూకాలోను కనీసం రెవిన్యూ ఇన్ స్పెక్టర్ హోదా గల ప్రత్యేకాధికారిని నియమించి వారి జనాభా లెక్కలు, బంజరు భూముల లెక్కలు సేకరించి సాగుకు భూములు యివ్వడానికి నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ అధికారులు బహుళార్థ సహకారసంఘాలను స్థాపించి మార్కెట్ సౌకర్యాలు కల్పించి మురాదారీ పద్ధతి నుంచి, గుత్త వ్యాపారుల పద్ధతి నుంచి కొండజాతులవారిని విముక్తి చేయాలి

"రాబోవు మార్చి నెల ఆఖరులోగా పై చర్య తీసుకొని పక్షంలో కొండజాతివారు తమ హక్కులకోసం విధిలేక శాంతియుతమైన సత్యాగ్రహం ప్రారంభించవలసివస్తుంది. ఈ సందర్భంలో ఉదయించే పరిస్థితులన్నిటికీ ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది."

మద్యనిషేధం కట్టుదిట్టంగా అమలు జరపాలని అభ్యర్థన

విజయవాడ, ఫిబ్రవరి 8—పేదల సేద సంక్షేమ (సేయువ్వ దృష్ట్యా మద్యనిషేధ చట్టాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు జరపాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న యిచ్చట విజయవాడ పట్టణ, యువజన కాంగ్రెసు సమావేశంలో తీర్మానించారు.

సమావేశానికి శ్రీ బి. బ్రహ్మయ్య గారు అధ్యక్షత వహించారు సుమారు 200 మంది యువజన కాంగ్రెసు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు

హర్యామనిస్తు ఉద్యమ నాయకుడైన శ్రీ యం యన్ రాయ్ గారి మృతికి సభలో సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు.

విశాలాంధ్ర సత్వర సాధనకు కృషి

విజయవాడ సభలో సరిహద్దు ఆంధ్రుల తీర్మానం

విజయవాడ, ఫిబ్రవరి 8—ఆంధ్రరాష్ట్రం సరిహద్దులలోగల వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు తెలుగువారి ప్రతినిధులు నేటిరాత్రి ఇచ్చట గొప్ప బహిరంగసభ జరిపి, వెంటనే విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే కోరికను హృదయపూర్వకంగా బలపరచడానికి నిర్ణయించారు ఇందుకోసం తాము సాగించే కృషికి ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ తోడ్పడాలని కోరుతూ తీర్మానించారు.

విశాలాంధ్ర మహాసభ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన ఈ సభకు అఖిల భారత మహిళా సభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి బి కామేశ్వరమ్మగారు అధ్యక్షత వహించారు.

విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రసంగిస్తూ, భాషా ప్రాతిపదికగా రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యను ఫజల్ ఆలీ కమిషన్ పరిశీలించగలదనీ, ప్రధానంగా తెలుగు మాతృభాషగా వుండి, ఏక భూఖండంగా వున్న వివిధ ప్రాంతాలను ఒకటిగా చేర్చి, విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయవలసిదిగా ప్రభుత్వానికి సిఫార్సు చేయగలదని ఆశిస్తున్నానన్నారు.

సత్వర విశాలాంధ్ర సాధనకై వివిధ ప్రాంతాలకు చెందిన తెలుగు ప్రజలందరు ఫజల్ ఆలీ కమిషన్ ఎదుట సాక్ష్యమివ్వడానికి సిద్ధంకావాలని శ్రీ కాళేశ్వరరావుగారు హెచ్చరించారు. ఆంధ్రభూమిలో ఖనిజసంపదలు, జలం, తదితర వనరులు సమృద్ధిగా కలవనీ, విశాలాంధ్ర భారత దేశంలోని పెద్దరాష్ట్రాలలో ఒకటి కాగలదనీ ఆయన వక్కాణించారు.

పొగాకు ఎక్సైజు నిబంధనల సవరణ

ఉత్పత్తిదారుల అభ్యర్థన

గుంటూరు, ఫిబ్రవరి 8—రైతులలో హెచ్చుమంది నిరక్షరాస్యులు గనుక 1944 సంవత్సరంలో ఎక్సైజు చట్టం క్రింద జారీచేయబడిన 15, 16 19, 27, 34, 36, 37 నిబంధనల ప్రకారం వారు నిర్వర్తింపవలసిన విధులనుండి, వారిని మినహాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇచ్చట జరిగిన రాష్ట్రపొగాకు ఉత్పత్తిదారుల మహాసభలో తీర్మానించారు.

టి. కె. 3 ఫారంమీద నికర తూకంగాక అంచనా తూకమునే నమోదుచేయుటకు అనుమతించాలని కోరారు

పబ్లిక్ బాండెడ్ వేర్ హౌసులలో దాచుకొన్న పొగాకు ఉత్పత్తిదారులు టి. 6 బాండులు కట్టవలసిన అవసరం లేకుండా చేయాలనీ, ప్రతి మార్కెట్ స్థలములోను ఒక పబ్లిక్ బాండెడ్ వేర్ హౌసు ఏర్పాటు చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

తమ పొగాకును రీ డ్రయింగు చేసి బేళ్లు కట్టుకొనదలచుకొన్న ఉత్పత్తిదారులకు, వారు కట్టుకొన్న బేళ్లను ప్యాకింగు ఆవరణములకు తిరిగి తీసికొనిపోవుటకు అనుమతించాలని కోరారు.

సెంట్రల్ ఎక్సైజు చట్టం క్రింద ఉత్పత్తిదారులు వాడవలసిన అన్ని ఫారములు, రిజిస్టరులు రవాణా పర్మిట్లు ఆంగ్లభాషలోను ప్రాంతీయ భాషలలోను సరఫరా చేయాలన్నారు

ఎక్సైజు చట్టం క్రింద పొగాకును ప్రాథమిక అమ్మకం దశనుండి, రైతున్న దశవరకు ఎక్సైజు చేయవలసిన పన్ను పూర్తిగా నిర్ణయించి ప్రకటించాలనీ, ఉత్పత్తిదారుల స్వంత ఆవరణలో కట్టిన బేళ్లను అగ్ మార్క్ గ్రేడుల ప్రకారం సర్టిఫై చేయాలని కోరుతూ తీర్మానించారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 10—

అమ్మకం పన్ను	రూ.	అ	పై.
పవన్ చిల్లర ధర	87	4	0
పాటా బంగారం	87	0	0
మూసా బంగారం	86	4	0
వెండి వందతులాలు	163	0	0
వెండి తులం 1.8	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	145	150.0.0
వేరుసెనగనూనె బజారు ధర —		
3% ఎక్ ఎస్.ఎ కతీ		300.0.0
కొబ్బరినూనె కాలంకు 37½ కాండి		
రాజా (కేండి		33.8.9
అశోక్స్ (కేండి		34.0.9
ఎవరెను (కేండి		34.0.9
ఆముదం 500 దిగుమతులు		260.0.0
సేలమ్ లోటస్, స్పెక్ (కేండి		37½
పొగాకు, దఫ్తాలో వటా		21.0.0
పంచదార 2 అంబర్		
బ్రిటిష్ రిఫైన్డ్ షుగర్		83.8.0
జప్పని వైట్ షుగర్		
223 పౌనుల జస్తా	81.4.9	81.8.9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 10—

అమ్మకం పన్ను	రూ. అ. పై.
పాట్లా బంగారం తతి	85.12.0
వెండి 100 తులం	161 5.0
సవరిను	56.10.0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 8—

నేటి ఓపెనింగ్ —	34.18
నేటి క్లోజింగ్ —	34.23

1954 ఫిబ్రవరి 11, గురువారం
విజయనామ సంవత్సర
మాఘ శుద్ధ నవమి
నవమి రా॥ 2.35 గంటలవరకు
కృత్తిక ప॥ 1.50 గంటలవరకు
వర్జ్యం తె॥ 5.5 నుంచి 6.37 గంటలకు

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన భూదాను కార్యక్రమంవల్ల ఈ సంవత్సరం రెండు కోట్ల రూపాయలు ఆదా కాగలవని ముఖ్యమంత్రి పండిట్ గోవింద వల్లభపంత్ కాశీలో సోమవారంనాడు వెల్లడించారు.

హైదరాబాదు, విజయవాడ, మద్రాసులలో

కవిరాజ్ పండిట్ మురారిలాల్ శర్మ, వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు ఇండియాలో మహానగరములలో ప్రతినెల పర్యటించుచుందురు వారిని దిగువచోట్ల చూడండి

తాజ్ మహల్ హోటల్ 88, అన్నపూర్ణవీధి, సికింద్రాబాద్, ఫోన్: 7478 (ప్రతినెల 10, 11 తేదీలలో
విక్టరీ హోటల్ మునిసి బిల్డింగ్, గాంధినగర్, విజయవాడ-2 ఫోన్: 286 (ప్రతినెల 12, 13 తేదీలలో
అంబాసిడర్ హోటల్ 151 మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్: 86928 (ప్రతినెల 14, 15 తేదీలలో
వారు వేరేకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు
ఉ॥ 7.30 నుండి మ॥12.30 వరకు, ఉ॥ 4 నుండి రా॥ 7.30 గం॥ వరకు సంప్రదించవలెను. పై వెద్యాలు గమనించి అతి తేలికగా వైద్య సలహాను తీసుకోండి.

నవరత్నకల్ప వాడండి
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము దిగువ జబ్బులకు అమోఘ నివారిణి
గుండె జబ్బులు, నరముల బలహీనత, శ్లేష్మ సంబంధమైన వ్యాధులు, క్షయ మిడుపు మెక్కుటు, ఉబ్బసము, అజీర్తి, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు అద్భుతమైన ఔషధం ఇటువంటి ఔషధముల్లోకెల్ల ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.
ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, సేలం, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం క్యాంపుల అడ్రెసుకు, ఉచిత క్యాటలాగుకు వ్రాయండి
Manager, NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India) Grams. Navratna — Phone 461


ఇంకా 2 వారాలు కొత్త సం. తగ్గింపుధరలు స్విస్ వాచీలు 5 సం. గ్యారంటీ. పక్కా రోల్డుగోల్డు వాచి రు 23/-
P Bhawan, Box No. 10833, Calcutta

శ్రీ రామకృష్ణా యాత్ర సర్వీసు కంపెనీ - ఏలూరు
కాశీయాత్ర  స్పెషల్
40 క్షేత్రములు 50 రోజులు
ఏలూరు నుండి 7–3–54 తేదీన బైలుదేరును.
కొన్ని సీట్లు మాత్రమే వున్నవి త్వరపడుడు.
3వ క్లాసు టిక్కెట్టు 1కి భోజనంతో సహా రు. 285/- లు
సికింద్రాబాద్, పండరీపురం, పూనా, బొంబాయి, నాసిక్, ముత్రాడ్ (సిర్డి) ఉజ్జయిని ఆగ్రా, మథురా, ఢిల్లీ, హరిద్వారం, లక్నో, అయోధ్య, ప్రయాగ, కాశీ, కలకత్తా, పూరీ మొదలగు పుణ్యక్షేత్రములు.
వివరములకు:- జంగా దేవరాజు తూరావారి వీధి, ఏలూరు, ప॥ గో॥ జిల్లా

ది భారత లక్ష్మి బ్యాంకు లిమిటెడ్
(స్థాపితం: 1929) (పెద్యూల్డు: 1946)
రిజిష్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం - సెంట్రల్ ఆఫీసు, మద్రాసు
సేవింగ్స్ డిపాజిట్లు: సం॥ కు నూటికి రు 3-8-0 మొదలు రు. 4-0-0 వరకు వడ్డీ రేట్లతో అంగీకరింపబడుచున్నవి.
మూడు సం॥ల క్యాష్ సర్టిఫికెట్లు: రు. 100/- లు విలువ గలవి రు. 89/- లకును; రు 10/- ల విలువ గలవి రు. 9/- లకును జారీ చేయబడుచున్నవి.
పార్టు నోటిసు డిపాజిట్లు, కాలు డిపాజిట్లు, కరెంటు, సేవింగ్సు అక్కౌంట్లు మీద వడ్డీ రేట్లకు మాకు వ్రాసిన బడయగలరు
అన్ని విధములయిన బ్యాంకింగు వ్యవహారములు జరుపబడును. వివరములకు మా కార్యాలయములందు విచారింప ప్రార్థన.

"లక్స్ టాయిలెట్ సబ్బు ఎంతో తెల్లనైనది, ఎంతో శుద్ధమైనది మరియు దాని నురగ ఎంతో మెత్తగాను, సువాసనగాను నుంటుంది..."
అని నిరూపారాయ్ చెప్పుచున్నది



నిరూపారాయ్ ఇంకా ఈలాగున చెప్పుచున్నది: శుద్ధమైనటువంటియు, తెల్లనైనటువంటియున్నైన లక్స్ టాయిలెట్ సబ్బు మాత్రమే నా చర్మమును పూర్తిగా శుద్ధము చేయుచున్నది అది ఎందుచేతనంటే దాని సమృద్ధిమైన మీగడవంటి నురగ చర్మ రంధ్రములలో లోతుగా వెళ్లి చర్మముయొక్క స్వాభావిక సౌందర్యమును వెలిబి చర్మమునకు అమృతమైన ప్రకాశత్వమును యిచ్చును మరియు శుద్ధమైనటువంటియు, తెల్లనైనటువంటియునైన ఈ సబ్బు నా శరీరముమీద వదిలిపెట్టు సువాసనకూడ నాకు మిక్కిలి ఇష్టము"
ఇండియాలో తయారుచేయబడినది
"...అందువలననే నేను నా చర్మ సౌందర్యమునకు లక్స్ టాయిలెట్ సబ్బును ఎన్నుకొంటాను."
సినిమా తారలలో పదిమందిలో తొమ్మిదిమంది లక్స్ వాడుదురు
LTS 410 X72 TL

యూరప్ రక్షణకు రష్యా కొత్త ప్రణాళిక

మొలటాఫ్ ప్రతిపాదించనున్నాడట

బెర్లిన్, ఫిబ్రవరి 9— యూరప్ భద్రతకు తాను ఒక కొత్త పథకాన్ని రేపటి అగ్రరాజ్య చతుష్టయం సమావేశంలో ప్రతిపాదిస్తానని సోవియెట్ విదేశాంగమంత్రి మెస్యూర్ మొలటాఫ్ అన్నట్లు ఒక ఫ్రెంచి ప్రతినిధి నేటి రాత్రి యిక్కడ పేర్కొన్నాడు.

ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గించడగు విషయాలపైన కమ్యూనిస్టు చైనాతో సమావేశంపైన చర్చించడానికి విదేశాంగ మంత్రులు గురువారంనాడు తిరిగి రహస్య సమావేశం జరుపుతారని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

నలుగురు విదేశాంగ మంత్రులు నేటి సమావేశంలో జర్మనీ సమైక్యసాధన సమస్యపై తమ వాదోపవాదాలను పునః ప్రారంభించారు. నిన్న సాయంత్రం కూడా ఈ సమస్యపైనే చర్చ జరిపారు.

నేటి సమావేశం పశ్చిమ బెర్లిన్‌లో మిస్టర్ ఆంథొనీ ఈడెన్ అధ్యక్షతను జరిగింది.

ఆస్ట్రియా శాంతి ఒడంబడికపై చర్చలు ప్రారంభించవలసిందన్న నలుగురు విదేశాంగ మంత్రుల ఆహ్వానంపై ఆస్ట్రియన్ విదేశాంగ మంత్రి డాక్టర్ లియోపొల్డ్ ఫిగిలుం నలుగురు విదేశాంగ మంత్రులతో నేడు వియెన్నానుంచి యిక్కడకు విమానంలో వచ్చారు.

చైనాతో చర్చలు

చైనాతోసహా అగ్రరాజ్య పంచకం సమావేశం విషయమై రష్యా చేసిన ప్రతిపాదనలను అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ నిన్నటి రహస్య సమావేశంలో తిరస్కరించాడని సమావేశ వర్గాలవారు నేడు అన్నారు.

మరొక రహస్య సమావేశం జరపడమా మానడమా అనే విషయంలో కూడా వీరు అంగీకారానికి రాలేక పోయారు. జర్మనీ సమస్యను ఏ విధంగా యింపరిష్కరించవలెనని వేదికూడా నిర్ణయించలేకపోయారని వీరు అన్నారు.

"మర మెదడు"

లండన్, ఫిబ్రవరి 8— వాతావరణం నమూనాలమైనప్పుడు వైర్‌లెస్ సందేశాలలో దొర్లే తప్పులను పట్టుకొని, వెంటనే సరిదిద్దగల "మరమెదడు"ను లండన్‌లోని "కేబుల్ అండ్ వైర్‌లెస్" లిమిటెడ్ సంస్థకు చెందిన ఇంజనీర్లు తయారుచేశారు.

ఎలెక్ట్రానికల్ విభాగాల ద్వారా పనిచేసే ఈ యంత్రం చిన్న టైప్ మెషీన్ అంత వుంటుంది. ఇది ఇప్పుడు లండన్‌కు సిడ్నీకి ఆస్ట్రేలియా మధ్య, లండన్‌కు కేప్‌టౌన్ దక్షిణాఫ్రికాకు మధ్య నడిచే రేడియో సర్క్యూట్లపై ప్రయోగించబడి పరీక్షించబడుతున్నది.

టెలిప్రింటర్ మెషీన్లతో జతపరచి వినియోగిస్తే ఈ యంత్రం వార్తలోని ప్రతి అక్షరాన్ని పరిమాణిస్తే తప్పు ఏదైనా వుంటే అది అప్పుడే ముఖుపే దానిని సరిదిద్దివేస్తుందట. తప్పును కనిపెట్టి దిద్దడానికి దానికి ఒక్క సెకండ్ చాలునట. టెలిప్రింటర్ మెషీన్ల వద్ద పనిచేసే ఆపరేటర్లకు ఈ పనిని చేయడానికి కొన్ని నిమిషాలు పడుతుంది.

తూర్పు పాకిస్తాన్‌లో గవర్నర్ పరిపాలన

ఎన్నికల తర్వాత నూరుల్ అమీన్ ముఖ్యమంత్రి కాకపోవచ్చునట

కరాచీ, ఫిబ్రవరి 9—తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి మిస్టర్ నూరుల్ అమీన్ ఆ రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిలో వుండక పోవచ్చునని ఇక్కడ అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మిస్టర్ అమీన్ ఎంత తద్దంటున్నా ఇప్పటి తూర్పు బెంగాల్ అసెంబ్లీ రద్దు చేయబడుతున్నది. నూతన మంత్రివర్గం నెలకొనే వరకు గవర్నర్ పరిపాలన నెలకొల్ప బడుతున్నది.

పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ ఈ విషయమై తాత్కాలికంగా జరుగవలసిన ఏర్పాట్లకు సమ్మతించాడట కూడా.

మిస్టర్ నూరుల్ అమీన్ తూర్పు బెంగాల్‌లోనే కాక, కేంద్రంలోనూ పలుకుబడి కోల్పోవడంవల్లనే గవర్నర్ పరిపాలన ఏర్పడనున్నదని తెలుస్తున్నది. నిజానికి ఎప్పటిమా నూరుల్ అమీన్ అంటే గిట్టని ప్రధాని మహమ్మద్ ఆలీ ఆయన పలుకుబడి తగ్గిస్తాడనే ఉద్దేశంతోనే లాగడ కేంద్రప్రభుత్వ మంత్రిగా నియమించ దలిచాడు నూరుల్ అమీన్‌ను. పార్టీనుంచి తొలగిస్తే లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా ఆయనను ఎన్నుకోకపోతే ముస్లింలీగ్ ఎన్నికల్లో గెలుస్తుందని పలువురు ప్రధాని మహమ్మద్ ఆలీవద్దకు రాయబారం వెళ్ళారు. మహమ్మద్ ఆలీ ఇక్కడ జరిగిన పెక్కు సభలలో ప్రసంగిస్తూ, ప్రజలకు ఇష్టంలేకపోతే నూరుల్ అమీన్‌ను తను సమర్థించనని పేర్కొన్నాడు అన్నాడు.

గవర్నర్ పరిపాలనకు మరొక కారణం ఏమిటంటే, మార్చి 14వ తేదీతో తూర్పు బెంగాల్ అసెంబ్లీ గడువు ముగుస్తుంది. ఎన్నికలు కేవలం మార్చి ఆఖరుకుగాని ముగియవు. మార్చి నెలలోగా బడ్జెటు ఆమోదించడం అవసరం గనుక గవర్నర్ పరిపాలన తప్పనిసరి అయింది.

ఆగ్నేయ ఆసియాదేశాల పరిశ్రమలకు సహాయం

యునైటెడ్ కమర్షియల్ బ్యాంకి కొత్త ప్రణాళిక

రంగూన్, ఫిబ్రవరి 9— ఆగ్నేయ ఆసియా దేశాల అభివృద్ధికి తోడ్పడగల కొత్త రకాల ఆర్థిక సహాయ సంస్థలను స్థాపించే విషయమై యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలోచిస్తున్నది.

రంగూన్‌లో ఈ బ్యాంకి నూతన భవనాలకు ప్రారంభోత్సవం సందర్భంలో బ్యాంకి మేనేజింగ్ డైరక్టర్ శ్రీ బి.టి. ఠాకూర్ ఈ సంగతి ప్రకటించాడు.

ఈ భవనాలకు బర్మా ప్రధాని థాకిన్ నూ ప్రారంభోత్సవం జరిపాడు.

ఈ ప్రారంభోత్సవానికి బర్మా మంత్రులు, విదేశాల రాయబారులు, ఇండియా, బ్రిటన్ రాయబారులు, బర్మా యూనియన్ బ్యాంకి గవర్నర్, పెక్కుమంది బ్యాంకర్లు, వర్తకులు హాజరైరి. నూతన భవనాలపైన, పుస్తకాలపైన, ఇనుపపెట్టెలపైన పవిత్రమైన మంత్రోదకాన్ని చల్లుతుండగా తిలకించారు.

స్థానిక వాణిజ్యాభివృద్ధికి తోడ్పడటంలో నేమి, స్థానిక ప్రజలనే ఉద్యోగులుగా నియమించి, వారికి శిక్షణ కల్పించడంలో నేమి ఈ బ్యాంకి అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను ప్రధాని నూ ప్రశంసించాడు.

ఈ బ్యాంకి మేనేజింగ్ డైరక్టర్ శ్రీ బి.టి. ఠాకూర్ ప్రసంగిస్తూ, పదేళ్ళలో ఇది అత్యంత ప్రధానమైన బ్యాంకిగా వర్ధిల్లిందని, ఇది ఇండియాలో స్థాపించబడినప్పటికి ఏయే దేశాలలో పనిచేస్తున్నదో ఆయా దేశాలన్నింటికి చెందిన బ్యాంకిగా పరిగణింపబడాలని అన్నాడు.

ఈ బ్యాంకి అంతర్జాతీయ సంస్థ అని, మొత్తం ఆగ్నేయ ఆసియా దేశాలన్నింటికి పూర్తిగా సహాయం చేయదలచిందని వివరించాడు.

ఈ బ్యాంకి డైరక్టర్లు శ్రీ హిమ్మత్‌సింగ్ కా, శ్రీ ఎ.కె. లాహూడా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొనడంకోసం రంగూన్‌కు వచ్చారు.

సాయంత్రం బ్యాంకితరఫున చేయబడిన విందుకు 500 మంది వచ్చారు. విందులో బర్మా ప్రధాని, మంత్రులు, ప్రధాన న్యాయమూర్తి, సైన్యాధిపతి, రాయబారులు, జడ్జీలు, ప్రభుత్వ కార్యదర్శులు, వర్తకులు, పుర ప్రముఖులు వారి వారి భార్యలతో సహా వచ్చారు.

రష్యన్ ప్రతినిధులకు కొటెలవాలా హెచ్చరిక

లంక కమ్యూనిస్టులతో ఎట్టి చర్చలు జరపరాదని

కొలంబో, ఫిబ్రవరి 7—లంక కమ్యూనిస్టులతో ఏ విధమైన సంప్రతింపులు జరపరాదని ఆసియా మహాప్రాచ్యాల ఆర్థిక సభలో పాల్గొనడానికి వచ్చిన రష్యన్ ప్రతినిధులకు లంక ప్రధాని సర్ జాన్ కొటెలవాలా నేడు హెచ్చరించాడు.

కొంతమంది సోవియెట్ ప్రతినిధులు స్థానిక కమ్యూనిస్టులతో తమ హోటల్ గదులలో మంతనాలు సాగిస్తున్నట్లు తనకు తెలియవచ్చిందని, లంకలో కమ్యూనిజం అధికారానికి రావడం సంభవిస్తే అది తన మరణానికి పిమ్మటనే అని సర్ జాన్ కొటెలవాలా అన్నాడు.

"రష్యా నుంచి డబ్బు తీసుకొని లంకకు ద్రోహం చెయ్యడానికి పనుపుయేని వారి నెందుకు మీరు అనుసరిస్తారు?" అని ప్రజలను ఆయన హెచ్చరించాడు కూడా.

జాతీయ ఆదాయంపై త్వరలోనే నివేదిక

("ఆంధ్రపత్రిక" ఢిల్లీ కార్యాలయంనుంచి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—1948-49వ సంవత్సరపు జాతీయ ఆదాయమును గురించి తుది నివేదికను సిద్ధపరచడానికి—అంటే పూర్తిగా కొండెర్చ విలంబం జరిగినిమ్మట—జాతీయ ఆదాయాల సంఘం వచ్చేవారం యిక్కడ సమావేశమౌతున్నది.

ఇటలీలో కొత్త మంత్రివర్గం

పార్టీలతో సీనార్ సెల్బా సంప్రతింపులు

రోమ్, ఫిబ్రవరి 9—ఇటలీలో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయ్యడం నిమిత్తం ప్రెసిడెంట్ లుయిగి ఎయినాడీ మాజీ దేశీయ మంత్రి మిస్టర్ మారియో సెల్బాను ఆహ్వానించాడు. క్రిస్టియన్ డెమొక్రాట్లు, సోషల్ డెమొక్రాట్లు, లిబరల్, రిపబ్లికన్ పార్టీలు పాల్గొనగల ఈ మంత్రివర్గానికి 590 మంది సభ్యులుగల పార్లమెంటులో 16 వోట్ల మెజారిటీ లభించగలదని కొందరు అనుకుంటున్నారు.

మంత్రివర్గంలో స్థానాల పంపిణీ విషయమై సీనార్ సెల్బా నేటి సాయంత్రం లిబరల్, సోషల్ డెమొక్రాట్ పార్టీలతో చర్చించాడు.

పార్లమెంటులో ప్రభుత్వాన్ని బలపరిచినప్పటికీ రిపబ్లికన్ పార్టీ మంత్రివర్గంలో చేరేదీ, లేనిదీ ఇంకా తేలలేదు.

మూడు సంవత్సరాలుగా ఏ మంత్రివర్గంలోను చేరని సోషల్ డెమొక్రాట్లు ఆర్థిక, కార్మిక శాఖలను, మరొకశాఖ యివ్వాలని పట్టుపడుతున్నారు.

లిబరల్ పార్టీకి విద్యా, న్యాయ, వాణిజ్య, నౌకా శాఖలు ఇవ్వవచ్చునని భావించబడుతున్నది.

సీనార్ సెల్బా కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తున్న సమయంలోనే కమ్యూనిస్టులు (పోరాటం) దేశంలోని పారిశ్రామిక ప్రాంతాలలో సమ్మెలు జరుపుతున్నారు.

ఇండియాలో విదేశీయ స్థావరాలు

దేశభద్రతకు ప్రమాదకరమని ప్రకటన

అక్రోపాన్, ఫిబ్రవరి 7—దేశభద్రతకు, స్వాతంత్ర్యానికి, అభ్యుదయానికి ఇండియాలోని విదేశీయ స్థావరాలు ప్రతిబంధకాలని మహారాష్ట్ర (ప్రజా-సోషలిస్టు పార్టీ) నేడిక్కడ తెలియజేసింది.

విదేశీయ వలసపత్యంనుంచి ఈ ప్రాంతాలను విముక్తి కలుగజేయడం అంటే కొంతవిపన్న కార్యక్రమంలో మిగిలిపోయిన భాగాన్ని పూర్తి చేయడమే నని ప్రజా-సోషలిస్టు పార్టీ ప్రకటించింది.

గోవా స్వాతంత్ర్య పోరాటంలో మహారాష్ట్ర చేరాలని మహారాష్ట్ర ప్రజా-సోషలిస్టు పార్టీ మహాసభలో తీర్మానించబడింది.

గోవాలో ప్రజా సత్యాగ్రహోద్యమానికి ఏర్పాట్లు

బొంబాయి, ఫిబ్రవరి 8— గోవాలో త్వరలో సత్యాగ్రహోద్యమం ప్రారంభించబడగలదని గోవా నేషనల్ కాంగ్రెసు ప్రెసిడెంట్ మిస్టర్ పీటర్ ఆల్వేర్స్ తెలియజేశాడు.

గోవాలో విముక్తోద్యమ సమస్య నానాటికీ తీవ్రతరమవుతున్నదని ఆయన అన్నాడు.

ఇండియా హోంశాఖ మంత్రి డాక్టర్ కట్జూ నాగపూర్‌లో పారిశ్రామిక వ్యవసాయిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపడానికిగాను మంగళవారం నాడు అక్కడికి చేరాడు.

ఉత్తర కొరియాకు యుద్ధవిమానాల చేరవేత

—సమితి సైనిక కార్యాలయం ఆరోపణ

మున్సాన్, (కొరియా), ఫిబ్రవరి 9— ఉత్తర కొరియాకు నౌకలలో అక్రమంగా యుద్ధవిమానాలను చేరవేయడం ద్వారా కమ్యూనిస్టులు యుద్ధవిరమణ ఒడంబడికకు విఘాతం కలిగిస్తున్నారని మిత్రరాజ్యసమితి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ఆరోపించింది.

కొరియా యుద్ధవిరమణ పాలక సైనిక సంఘం నేడు తటస్థరాజ్యాల యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘానికి అందజేసిన ఈ లేఖలో సమితి సైనిక కార్యాలయం పై విధంగా ఆరోపించింది. ఈ విషయమై పూర్తిగా దర్యాప్తు జరప వలసిందిగా ఈ కార్యాలయం పర్యవేక్షణ సంఘాన్ని కోరింది కూడా.

మేజర్-జనరల్ జె.సి. లేసీ ఈ లేఖను వ్రాశాడు. ఉత్తరకొరియాలోని తొమ్మిది విమానాశ్రయాలకు కమ్యూనిస్టులు అదనంగా కొత్త విమానాలను చేరవేశారని, వారు మంచూరియానుంచి రోడ్డు, రైలు మార్గాలద్వారా యుద్ధసామగ్రిని అక్రమంగా రవాణా చేస్తున్నారని కూడా ఆయన ఆరోపించాడు.

యుద్ధంలో పాల్గొన్న ఉభయ పక్షాలలోను ఎవరూకూడా కొరియాకు అదనంగా సైనికులను గాని యుద్ధసామగ్రిని గాని చేరవేయరాదని యుద్ధవిరమణ ఒడంబడిక విధిస్తున్నది. కొరియాకు వచ్చే సైనికులు, యుద్ధసామగ్రి కూడా యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘం ఆధ్వర్యంక్రింద వుంచబడిన నిర్ణీతమైన రేవుల గుండా మాత్రమే రావలసి వున్నది.

యుద్ధవిరమణ ఒడంబడికకు విరుద్ధంగా విమానాలు కల్పించబడినట్లు పేర్కొనబడిన ప్రదేశాలకు మూడు తనిఖీ ఉద్యోగుల జట్లను పంపించి పూర్తిగా దర్యాప్తు చేయించవలసిందిగా జనరల్ లేసీ కోరాడు. ఈ తనిఖీలు, దర్యాప్తులు ఈ లేఖ అందిన 48 గంటలలోగా ప్రారంభం కావాలని, ఆ ప్రాంతాలలో తనిఖీ జట్లు కనీసం ఒక నెలరోజుల వరకు, అవసరమైతే అంతకంటె ఎక్కువ కాలం నిర్విఘ్నంచబడాలనీ ఆయన సూచించాడు కూడా.

ఒడంబడికకు పూర్తిగా విఘాతకరమని దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి ప్యోన్ యంగ్ టాయ్ నేడు నిందారోపణ చేశాడు.

ఈ ఖైదీలు బలవంతంగా చైనాకు పంపబడరని దక్షిణ కొరియాకు స్పష్టమైన హామీ యివ్వబడాలని, వారిలో గల 74 మంది ఉత్తర కొరియన్ యుద్ధఖైదీలు, వారు కోరుతున్న ప్రకారం వారిని శాశ్వత పౌరులుగా పరిగణించడానికి నిరాకరించే పక్షంలో దక్షిణ కొరియాకు అప్పగించి వేయవలెనని ఆయన ప్రకటించాడు కూడా.

మార్పిడి కమిషన్ తుది నివేదిక

సమితి, ఉత్తరాది సైనిక కార్యాలయాలకు తాను సమర్పించవలసిన కడపటి నివేదికను ఆమోదించడానికి యుద్ధఖైదీల మార్పిడి కమిషన్ బహుశా రేపు సమావేశం కాగలదని ఒక భారతీయ సైనిక ప్రతినిధి నేడు విశదం చేశాడు.

ఈ నివేదికను రూపొందించడానికి నియమించబడిన ఉపసంఘం తన పనిని నేడు పూర్తి చేయగలదని తెలుస్తున్నది.

హత్యానేరం మోపబడిన యుద్ధఖైదీల సమస్య

శిబిరాలలో తోటి యుద్ధఖైదీలను హత్య చేసినట్లు నేరారోపణ చేయబడి ప్రస్తుతం భారత రక్షక సైన్యం ఆధీనంలో వుంటున్న 17 మంది చైనీస్, కొరియన్ ఖైదీలు భారత సేనలు స్వదేశానికి తిరిగి వెళ్ళి పోవడానికి ముందు, అనగా ఫిబ్రవరి 21వ తేదీ లోపున సమితి సైనిక ప్రధాన కార్యాలయానికి తిరిగి అప్పగించి వేయబడవలెననీ, పిమ్మట తరవాత దక్షిణ కొరియాకు అప్పగించబడగలరని నేడిచ్చటి అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇన్చాన్‌నుంచి భారత సైనికుల నౌకపయనం

పోల్, ఫిబ్రవరి 9—భారత రక్షక సైన్యానికి చెందిన 1,600 మంది సైనికులను ఎక్కించుకొని బ్రిటిష్ సైనిక నౌక "అస్టూరియాస్" నేటి ఉదయం ఇక్కడ నుంచి మద్రాసుకు బయలుదేరింది. తక్కిన 4,400 మంది భారత సైనికులు కూడా త్వరలోనే ఇక్కడ నుంచి స్వదేశానికి బయలుదేరగలరు.

నేడు బయలుదేరిన నౌకపై తటస్థ దేశాలకు పోయేతున్న 88 మంది యుద్ధఖైదీలు కూడా ఇండియాకు తీసుకుపోబడుతున్నారు.

దక్షిణ కొరియా ఆరోపణ

భారత రక్షక సైన్యం యుద్ధఖైదీలను ఇండియాకు తరలించడం యుద్ధ విరమణ

కీన్యాలో మరొక మావ్‌మావ్ సేనాని వధ

బ్రిగేడియర్ "బాటూ"

నైరోబీ, ఫిబ్రవరి 7—ఈ వారంలో మరణశిక్ష విధించబడిన మావ్‌మావ్ సేనాని జనరల్ చైనా అనుచరుడైన బ్రిగేడియర్ బాటూను కీన్యా రక్షకభటులకు చెందిన సైనికులు సంహరించినట్లు సైనిక ప్రధాన కార్యస్థానం ప్రకటించింది.

కిరాటీనాలో జరిగిన సంఘర్షణలో 17 మంది దౌర్జన్యవాదులు మరణించినట్లు కూడా ప్రకటించబడింది. ఈ సంఘర్షణలో ఒక యూరోపియన్ కూడా మరణించాడట.

ఢిల్లీ ఒడంబడికపై లంక భారతీయ కాంగ్రెస్ వైఖరి

నెహ్రూ సమాధానం రాగానే నిర్ణయింపబడగలదట

త్రివేండ్రం, ఫిబ్రవరి 9—పౌరసత్వ సమస్యపై ఇండియా, సింహళాల మధ్య జరిగిన ఒడంబడిక షరతులపై ప్రధాని పండిట్ నెహ్రూతో సంభాషించి తమ సందేహాలను తీర్చుకొనడానికై వచ్చిన లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధులను సన్మానించడానికి నేటి సాయంకాలం యిక్కడ బహిరంగసభ జరిగింది.

త్రివేండ్రం మేయర్ శ్రీ టి. కృష్ణపిళ్లై అధ్యక్షత వహించారు.

లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎస్. తొండమన్, తదితర నాయకులు లంక భారతీయుల సమస్యను వివరిస్తూ, నైతికంగా సహాయం తమకు సమకూర్చవలసిందని ఇండియా ప్రజలకు విజ్ఞాపనం చేశారు.

లంకలోని భారతీయులకు నిరాకరించబడిన మానవస్వత్వాలకోసమే లంక భారతీయ కాంగ్రెస్ పాటుపడుతున్నదని, ఈ సందర్భంలో తాము కృషిని ఇంకా కొనసాగిస్తామని శ్రీ ఎస్. తొండమన్ అన్నాడు. దేశం అభ్యుదయానికై పాటుపడిన ప్రజలకు మానవస్వత్వాలను ఏ ప్రభుత్వం నిరాకరించజాలదనీ, ఈ హక్కుల విషయంలో, మానినా తాము లంక ప్రభుత్వ సౌభాగ్యానికై విశ్వాసం కలిగివుంటూ యింకా కృషిని కొనసాగిస్తూనే వుండగలమనీ ఆయన అన్నాడు.

లంక భారతీయుల ప్రాథమిక హక్కులకు గాని ప్రత్యేక హక్కులను చేకూర్చ కోరం లేదని, నెహ్రూ-కొటెలవాలా ఒడంబడిక భారతీయుల సమస్యను పరిష్కరించబోదని, ఏ మైనప్పటికీ తమ సందేహాలకు పండిట్ నెహ్రూ యిచ్చిన సమాధానాలను బట్టి ఒడంబడిక విషయంలో లంక భారతీయ కాంగ్రెస్ వైఖరి నిర్ణయించబడగలదనీ కూడా ఆయన అన్నాడు.

లంకకు అక్రమంగా వలస

మద్రాసు, ఫిబ్రవరి 9—లంకకు అక్రమంగా వలస వెళ్ళడానికి ప్రయత్నించిన 22 మందిని ఒక లారీతో సహా వలస శాఖాధికారులు స్థానిక పోలీసుల సహాయంతో ట్యుటికోరిన్‌కు 20 మైళ్ళ దూరంలోని ములక్కాడువద్ద అరెస్టు చేశారని నేడు ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది. దళారీ అరెస్టుకు పిమ్మట ఒక తుపాకి, 12 తూటాలు కూడా స్వాధీనపరుచుకోబడినవట.

వాషింగ్టన్, ఫిబ్రవరి 7—భగవంతుని పట్ల విశ్వాసమే మనిషి అన్నివిధాల ధైర్యస్థైర్యాలను కలిగించగలదని నిరూపించగల చర్యలకు లోకం పూనుకోవాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు అన్నాడు.

అమెరికన్ లీజన్ ఆధ్వర్యాన జరిగిన రేడియో టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొంటూ లీజన్ కార్యక్రమం ఈ సూత్రాన్నే నిరూపిస్తున్నదని ఆయన అన్నాడు.

రు. 32,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 25,000

రన్నర్స్-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 3

		జవాబులు 1	2
1.	చిటికి మాటికి చీవాట్లు పెట్టటం కొంటె బిడ్డను తఱచు ___	బాగుచేయును	పెడసరిని చేయును
2.	ఎప్పుడో కాని ___ వాళ్ళు, ఫలిస్తుందన్న నమ్మకం ఉండబట్టే సాధారణంగా ఆ పని చేస్తుంటారు	ప్రాధేయపడని	పందెం వేయని
3.	తఱచు అనుభవం సంపాదించిన కొద్దీ మానవుడు అధికంగా ___	అర్జన చేయగలడు	కథలు చెప్పగలడు
4.	స్వయం కృషివల్ల వృద్ధికి వచ్చినవాడు, తన ___ స్థితిని జ్ఞప్తికి తేవటం ఎప్పుడోకాని ఇచ్చగింపడు	బాల్య	పరాధీన
5.	ఆటలో ఓటమి మన ప్రత్యర్థిని ___ అని తెలుసుకుంటే, తఱచు, మనం గెలుచుకోవాలనే పూనిక ఎక్కువ సడలి పోవచ్చును	వెక్కిరించును	కుంగదీయును
6.	యజమానిచే బర్తరపు నోటీసు ఇవ్వబడటం సేవకుని తఱచు ___ చేయుట సంభవం	పోమరిని	పొగరుబోతును
7.	మెత్తని మందలింపు ___ అయిన బిడ్డ విషయంలో ఎప్పుడోకాని ఎక్కువ ఫలితం ఇవ్వదు	పొగరుబోతు	పీడాకారి
8.	తన ప్రత్యర్థి వ్రాసిన నాటకం ___ ఎన్నప్పుడు నాటక కర్తకు ఒక్కొక్కప్పుడు ముదావహం	విసుగెత్తించేదిగా	జనరంజకంగా
9.	తనమీది విమర్శకు ఎప్పుడోకాని ___ స్త్రీ సాధారణంగా స్వాతిశయ పరురాలు	సహనం చూపలేని	భయపడని
10.	వాదమును తొణకకుండా ___ నేర్పు ఎంత ప్రయోజనకారి!	ప్రతిపాదింపగల	నివారింపగల
11.	యజమానులు ___ ఇతరుల మాట ఎలా ఉన్నా, సమర్థులైన పనివాళ్ళు ఎక్కువగా రోషపడవచ్చును	గడియారంపై కన్నువేసినప్పుడు	ఆయాసపెట్టినప్పుడు
12.	___ చక్క దిద్దటం తఱచు అతికష్టం	పొరపాటును	అసత్య ప్రవర్తనని
13.	తఱచు ___ లోపించిన వాళ్ళకే, అదంటే చిన్నచూపు	బుద్ధిబలం	కండబలం
14.	ప్రత్యర్థి విజయం ___ అయిన మనిషిని మఱింత రెచ్చగొడుతుంది	అసూయాపరుడు	ఉత్సాహవంతుడు
15.	నవనాగరికపు పడుపుతన స్థితిని ___ తరువాత కూడా ఆమెకోసం వెంపరలాడే వ్యసనపరుని చూచి జాలిపడాలి!	పసికట్టిన	గర్హించిన
16.	సాధారణంగా ఆటలోని యుక్తులు తెలియని ప్రత్యర్థిని ___ సులువు	ఉడికించటం	ఓడించటం
17.	ఎవరికైనా పలుకుబడి హెచ్చినకొద్దీ సమావేశాల విషయంలో ___ తప్పించుకోనటం ఒక్కొక్కప్పుడు కష్టతర మౌతుంది	చిక్కుకోనకుండా	పొరపాటుపడకుండ
18.	భారమైన బాధ్యతలు మానవుని తఱచు ___ చేయును	మూతి ముడుచుకొనునట్లు	చెమటలుకారునట్లు

ఎంట్రీ కాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం
ప్రశ్నల నెంబరు 1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. ఆ సమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగా వ్రాసి పంపవచ్చును.

ముగింపు తేదీలు: 2-3-54 తేదీ సా 4 గం. లు మద్రాసులో లోకల్ ఎంట్రీ పెట్టెలలో వేయుటకు. 4-3-54 సా. 6 గంటలు పోస్టులో పంపే ఎంట్రీలకు.

పోస్టులో పంపు ఎంట్రీలు ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 3. ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2 అడ్రసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు: ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్ పజిలు నగదు రశీదులు, లేదా మనీ ఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ ఆంధ్రప్రభ, దినమణి లోను, "జనశక్తి" లోను 11-3-54 తేదీ ప్రకటించబడును. బహుమతుల జాబితా ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక లో 7-4-54 తేదీ నాడున్నూ, జనశక్తి వార పత్రిక లో 4-4-54 తేదీ నాడున్నూ, "దినమణి కదిర్" లో 11-4-54 నాడున్నూ ప్రకటించబడును.

నెం. 3

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు శ్రీ / శ్రీమతి / మిస్ ....

ఇంటిపేరు

చిరునామా ....

నేను దీనితో పోస్టల్ ఆర్డర్లు, మనీ ఆర్డరు రశీదులు, స్క్వేర్‌వర్డు నగదు రశీదులు నెం. ....

రూ. .... విలువగలవి జతపరచి పంపుచున్నాను

ఉత్తమ తరగతి నూలు ఉత్పత్తికి గుంతకల్లు మిల్లులోగల సౌకర్యాలు

రచన
శ్రీ సి. ఆర్. నారాయణరావు

ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు నిర్మాణం విషయంలో—1945లో టెక్స్‌టైల్ పరిశ్రమాభివృద్ధి కోసం ఇండియా ప్రభుత్వం నియమించిన యుద్ధానంతర ప్లానింగ్ కమిటీ ఏర్పరచిన ప్రమాణాలు దృష్టిలో వుంచుకోబడ్డాయి.

ఈ మిల్లుల నిర్మాణంలో వీలైనంతవరకు ఆ ప్రమాణాలను నిలపడానికి ప్రయత్నం జరిగింది.

రాయలసీమవంటి వేడి ప్రదేశంలో మిల్లు సిబ్బందికి, పనికి రాలకు, సరుకుకు అనుకూలమైన పరిస్థితులు, సౌకర్యాలు కల్పించబడ్డాయి.

ఈ భవనాలలో 24,000 కదుర్లను అమర్చ తగిన ఫ్లోరూం వసతికి అవకాశం కల్పించబడింది.

నిర్మాణంలో గోడలకు ఉపయోగించిన నల్లరాయి ఇక్కడకు అయిమైళ్ళ దూరంలో గల క్వారీలనుంచి తీసుకురాబడింది.

ఫ్యాక్టరీలో అంతటా వెలుతురు ప్రసరించడానికి వీలుగా రూఫింగ్, లైటింగ్ సౌకర్యాలు సమకూర్చబడాయి. ఆధునిక వియన్ వైర్‌గ్లాస్ గ్లాసు ఉపయోగించబడింది. తగుపు పూయబడ్డ ఉక్కు కిటికీల ద్వారా వెలుగు లోపలికి ప్రసరింపజేయబడుతున్నది. ఎల్లప్పుడూ ఫ్యాక్టరీలో కావలసినంత గాలి ఆడేటందుకు అనువైన వెంటిలేటర్లు అమర్చబడ్డాయి తెల్ల కడపరాళ్ళతో కప్పబడింది.

మిల్లులో 72-200 అడుగుల బ్లోరూము, 150-200 అడుగుల కార్డింగ్ రూము కలవు స్పిన్నింగ్ హాలు వైశాల్యం 150-200 అడుగులు దానికి వేరే 50-200 అడుగుల రీలింగ్ హాలు కలదు. కార్డింగ్, స్పిన్నింగ్ శాఖల మధ్య 26 అడుగుల వెడల్పు సందు కలదు. దీనిని వర్కుషాపుగా వాడుకొంటారు.

బ్లోరూముకు కొద్దిపాటి దూరంలో ఒక పత్తి గోదాం వుంది. దీని అంతర్భాగం 2,50,000 ఘనపుటడుగులు ఈ గోదాం పూర్తిగా అగ్ని ప్రమాదానికి అతీతమైనట్టిది.

వైశాలగల కార్యాలయంలో ఏర్పడే మగ్గం కతులు మొదలైన వాటికోసం ఒక కర్మాగారం నెలకొల్పబడింది. మిల్లుకు సంబంధించి ఒక పవర్ హౌస్ కాంట్రాక్ట్, ... నెలకొల్పబడింది. అందులో వంటకు, భోజనశాలకు తగిన సామాగ్రి,

దానికి, పదార్థాల నిలువకు కావలసిన వసతులన్నీ కల్పించబడ్డాయి. ఆధునికమైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయబడ్డాయి.

"ఇకముందు దేశంలో కాటన్ ప్రత్తి మిల్లులను నిర్మించేటప్పుడు కార్మికులు బాధపడకుండా పని చెయ్యడానికి కావలసిన గాలి, వెలుతురు, చల్లదనం, పరిశుభ్రత, వ్రాలి నుంచి ధూళి నుంచి తగు జాగ్రత్తలు—మొదలైన సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వవలసివుంది"—అని యుద్ధానంతర ప్లానింగ్ కమిటీ తన నివేదికలో పేర్కొని వుంది.

ఎక్కువ వేగంగా తిరుగుతూ, నాణ్యమైన నూలును తయారుచేసే ఆధునిక యంత్రాలలో శీతోష్ణ పరిస్థితిని అందుకు తగినట్టుగా అదుపు చెయ్యవలసి వుంటుంది తగినంత తేమను కలిగించవలసి వుంటుంది. దారం నాణ్యంగా రావడానికి, గట్టితనానికి, ధూళి లేకుండా వుండడానికి ఈ తేమ అవసరం అందువల్ల ఈ మిల్లుకు సంబంధించి బ్లో రూము, ప్రిపరేటరీ, స్పిన్నింగ్, రీలింగ్ శాఖలలో ఎయిర్ కండిషన్ యంత్ర సౌకర్యాలు కలిగించబడ్డాయి. చల్లని గాలిని మిల్లులోకి వ్యాపింపజేసే యంత్ర సౌకర్యాలు నెలకొల్పబడ్డాయి ఏ శాఖలో ఎంత చల్లదనం, తేమ కావాలో అంతా సృష్టించే యంత్ర వసతి కల్పించబడింది.

మిల్లు నిర్మాతలు

శ్రీ సి. శ్రీనివాసన్, మద్రాసు, జనరల్ కంట్రాక్టరు. శ్రీ సి. ఆర్. నారాయణరావు, స్పిన్నింగ్ ఇంజనీరు, జనరల్ సూపర్ విజన్.

మెస్సర్స్ రిచర్డ్సన్ అండ్ క్రుడ్డాస్ లిమిటెడ్—స్టీల్ వర్క్సు, రూఫింగ్, గ్లేజింగ్; మెస్సర్స్ సేతురాం త్యాగరాజన్ అండ్ కో, మద్రాసు, పవర్ సబ్ స్టేషన్, లైటింగ్ ఏర్పాట్లు; ఏషియాటిక్ ఎలక్ట్రిక్ (ఇండియా) లిమిటెడ్ బొంబాయి హెచ్. టి., ఎల్. టి. స్విచ్ బోర్డులు హ్యూమిడిఫికేషన్ ప్లాంట్:

ఇండియన్ టెక్స్‌టైల్సు ఇంజనీర్స్ లిమిటెడ్ బొంబాయి. టెక్స్‌టైలు మిషనరీ;

బిలోన్ ఫౌండ్రీ, మద్రాసు—గొట్టాల సప్లయి, వాటి ఏర్పాట్లు; వికము ఇంజనీరింగ్ కంపెనీ—ఎయిర్ కండిషనింగ్ ఏర్పాట్లు; ఇంగ్లిష్ ఎలక్ట్రిక్ కంపెనీ; మద్రాసు—ట్రాన్స్‌ఫార్మర్లు సప్లయి (క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ మద్రాసు—మోటార్లు, స్టార్టర్లు; ఫిలిప్స్ ఎలక్ట్రిక్ కంపెనీ ఇండియా, లిమిటెడ్—లైటింగ్ ఫిట్టింగ్స్, టెక్స్ టూల్స్ కంపెనీ లిమిటెడ్ కోయంబత్తూరు—...ల సప్లయి, డబ్ల్యు హెచ్ బ్రాడీ అండ్ కంపెనీ లిమిటెడ్. మద్రాస్—ఆగ్జిలియరీ ఎక్విప్‌మెంట్; జోలరు మెక్‌లీన్స్ లిమిటెడ్—ఏ కోటెక్స్ కాట్స్; శ్రీ సి. ఎస్. వెంకటశాస్త్రి—సివిల్ కంట్రాక్టరు ప్రతినిధి.

మిల్లు సిబ్బంది

జనరల్ మేనేజరు—శ్రీ జోసెఫ్ రెడ్డి. ఆఫీసు మేనేజరు—శ్రీ వి. ఎ. జోసెఫ్.

లోకల్ సూపర్‌విజన్—ఎ. ఎస్. రాజు.

ఎలక్ట్రికల్ సూపర్‌విజన్—శ్రీ డి. వెంకటరామన్.

స్పిన్నింగ్ మాస్టర్—శ్రీ వై. ఎన్. నరసింహం అసిస్టెంటు స్పిన్నింగ్ మాస్టర్ శ్రీ బి. ఎన్. రెడ్డి

ఎలక్ట్రికల్ ఇంజనీర్—శ్రీ ఎ. యల్లమంద.


ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లోని పవర్ హౌస్

ఆంధ్రరాష్ట్రంలో చేనేత పరిశ్రమ

కొత్తనూలు మిల్లుల స్థాపనద్వారా సముద్ధరణకుగల అవకాశాలు

శ్రీ పి. సూర్యనారాయణ (బి. ఏ)

ఆంధ్రరాష్ట్రంలో ఇప్పటికి 5 నూలు మిల్లులు వున్నవి అందులో రెండు ఆదోనిలోను, ఒకటి గుంటూరులోను, ఒకటి పండలపాకలోను, ఒకటి రాజమహేంద్రవరంలోను వున్నవి వీటిలో మొత్తం 33,548 మరకదుర్లు వున్నవి. ఇవన్నీ ముతకనెంబర్ల నూలు ముఖ్యంగా 20 నెంబరు నూలును ఉత్పత్తి చేస్తున్నవి. ఒక్కొక్క మరకదురుకు 4 ఔన్సుల నూలు తయారౌతుందనుకుంటే, నెలలో 26 రోజులు రెండు షిఫ్టులు పనిచేస్తే సాలీనా ఏలాలేదన్నా 43,335 వేల పౌనుల నూలు ఆంధ్ర రాష్ట్రంలో ఉత్పత్తి కాగలదు ఈ నూలు యావత్తు ఆంధ్రదేశంలోని చేనేతమగ్గాలు వాడుకుంటున్నవని అంచనావేస్తే 20 నెంబరు నూలు ఒక పౌనుంచి ... గజాల గుడ్డ తయారౌతుందని అంచనావేస్తే

ఆంధ్రరాష్ట్రంలో దాదాపు 13 005 వేల గజాల చేనేత వస్త్రాలు తయారౌతున్నవని చెప్పవచ్చు ఇక మన జనాభాకు తలసరి 16½ గజాల గుడ్డ వంతున లెక్కవేస్తే దాదాపు 3085½ లక్షల గజాల వస్త్రాలు అవసరమని అంచనా వేయవచ్చు.

ఆంధ్రరాష్ట్రంలోని చేనేత మగ్గాల వివరాలు ఇలావున్నవి.—

జిల్లా	మగ్గాల సంఖ్య
అనంతపురం	20,759
చిత్తూరు	29 757
కడప	31 232
కర్నూలు	14 970
ఆంధ్ర బళ్ళారి	21 496
నెల్లూరు	23 222
గుంటూరు	48,007
కృష్ణ	13 334
పశ్చిమ గోదావరి	18,530
తూర్పు గోదావరి	31 5-6
విశాఖపట్నం	22,382
శ్రీకాకుళం	21 5-9
	3,05,920

ఈ మగ్గాలకు నెలకు కనీసం 20 పౌనుల నూలు అవసరం అనుకుంటే సాలీనా 73½ లక్షల పౌనుల నూలు అవసరమని అంచనా వేయవచ్చు. ఈ అంచనాలలో హెచ్చుతగ్గులు వుండవచ్చు కాని దీనివల్ల ఒక్క విషయం మాత్రం స్పష్టమౌతున్నది ఆంధ్రప్రాంతంలోని నూలు మిల్లులు ఉత్పత్తి చేస్తున్న దాదాపు 43½ లక్షల పౌనుల నూలు ఆంధ్రలోని చేనేతమగ్గాల అవసరాలను నూటికి దాదాపు 6 వంతులు మాత్రమే తీరుస్తున్నదని చెప్పవలసి వుంటుంది ఈ లెక్కను పౌను నూలు కనీసధర 1-8-0 వుంటుందనుకుంటే ఆంధ్రరాష్ట్రం సాలీనా తన చేనేతమగ్గాల అవసరాలు తీర్చడానికి దాదాపు 10కోట్ల రూపాయల నూలును దిగుమతి చేస్తున్నదని స్పష్టపడుతున్నది.

ఆంధ్రరాష్ట్రానికి గుడ్డలమిల్లులు లేవు. కనక ఇతర రాష్ట్రాలనుంచి వస్త్రాలను దిగుమతి చేసుకోవలసి వుంటున్నది. మనం సాలీనా 3,085½ లక్షల గజాలు అవసరమని అంచనా వేశాము. మన చేనేత మగ్గాలు 2937½ లక్షల గజాలను తయారుచేస్తున్నవనికూడా స్థూలంగా లెక్కవేయవచ్చు అయితే వీటన్నింటిని ఆంధ్ర ప్రాంతమే వాడుకోవడంలేదు ఇతర ప్రాంతాలకుకూడా ఎగుమతి చేస్తున్నది కనుక మన చేనేత వస్త్రాల ఎగుమతులను, ఇతర రాష్ట్రాలనుంచి తెచ్చుకుంటున్న మిల్లు వస్త్రాల దిగుమతులను సరిపోతున్నవని అనుకుంటే, కేవలం నూలు దిగుమతులకింద సాలీనా పది పదకొండు కోట్ల రూపాయలు ఆంధ్రరాష్ట్రం నుంచి బయటికి పోతున్నది.

పత్తి ఉత్పత్తి

ఆంధ్రరాష్ట్రంలో పత్తిపంట సాగవున్నది 1950-51 అంచనాలు ఇలా వున్నవి:—

జిల్లా	ఏకర్లలో పత్తి
శ్రీకాకుళం	90
విశాఖపట్నం	330
తూర్పు గోదావరి	570
పశ్చిమ గోదావరి	..
కృష్ణా	430
గుంటూరు	5 970
కర్నూలు	18,900
ఆంధ్ర బళ్ళారి	24 167
అనంతపురం	13 500
కడప	5 450
నెల్లూరు	3 880
చిత్తూరు	...
	72 387

దీనినిబట్టి ఆంధ్రరాష్ట్రంలో పండుతున్న పత్తిలో హెచ్చుభాగం రాయలసీమలో పండుతున్నదని స్పష్టపడుతున్నది ఆంధ్రదేశంలో టెక్స్‌టైల్ పరిశ్రమ అభివృద్ధికి, ఆ మాటకు వస్తే, పారిశ్రామికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి సప్లయి చాలా అవసరం. ఇప్పుడు ఆంధ్రరాష్ట్రంలో థర్మల్ స్టేషన్లనుంచి విద్యుచ్ఛక్తి సప్లయి జరుగుతున్నందున, హైడ్రో ఎలెక్ట్రిక్ (హైడల్) స్కీములనుంచి విద్యుచ్ఛక్తిని హెచ్చు ఖరీదు అవుతున్నది త్వరలోనే తుంగభద్ర నుంచి రాయలసీమకు, మాచ్‌ఖండ్ నుంచి సర్కారు జిల్లాలకు హైడ్రో విద్యుచ్ఛక్తి సప్లయి కానున్నందున ఆంధ్రరాష్ట్రంలో టెక్స్‌టైల్ మిల్లులకు ప్రోత్సాహం వుంటుందనే భావించవచ్చు.

కొత్త నూలు మిల్లులు

ఆంధ్రరాష్ట్రంలో కొన్ని నూలు మిల్లులు నెలకొల్పినప్పుడు ఆంధ్ర చేనేత పరిశ్రమకు కొంత లాభం కలుగుతుంది ఈ మిల్లులు నెలకొల్పడానికి అనువైన ప్రాంతాలను గురించి ముందుగా పరిశీలించాలి. అధికంగా పత్తిపంటను ఉత్పత్తి చేస్తున్న రాయలసీమ జిల్లాలకు సహజ సౌకర్యాలు ప్రత్తి సప్లయి వున్నవి త్వరలోనే తుంగభద్ర విద్యుచ్ఛక్తికూడా సప్లయి కాగలదు అంతే కాదు రాయలసీమ ప్రజానీకానికి హెచ్చుగా పని చూపించే ఏర్పాట్లు రాష్ట్రం చేయవలసి కూడా చాలా అవసరం. అదికాక ఆంధ్ర రాష్ట్రంలో హెచ్చుభాగం పొట్టి పింజపత్తి ఉత్పత్తి అవుతున్నందున రైతులకు మంచి లాభం రావడంలేదు మిల్లుల దగ్గరలో పొడవు పింజ పత్తి పండించడానికి రైతులకు ప్రోత్సాహం కలుగుతుంది అప్పుడే రాయలసీమలోని కొన్ని ప్రాంతాలు లక్ష్మీవంటి రకాల పొడుగు పింజపత్తిని పండిస్తున్నవి కూడా

రాయలసీమ తరువాత, రాజమహేంద్రవరానికి ఈ స్థిరంగా కొన్ని నూలుమిల్లులు ప్రారంభించడానికి అవకాశాలు వున్నట్లు కనిపిస్తున్నది. వీటికి కావలసిన విద్యుచ్ఛక్తి మాచ్‌ఖండ్ నుంచి లభ్యం కాగలదు కూడా ఇలా నూలు మిల్లులు నెలకొల్పబడినప్పుడు డెల్టా ప్రాంతాలలో కూడా రైతులు ఉత్సాహంగా పత్తిని పండించగలరు తంజావూరు డెల్టాలో రైతులు మూడవపంటగా పత్తిని పండిస్తున్నారు. మెట్టలో పండే పత్తికంటె మాగాణిలో పండే పత్తి నాణ్యంగా వుంటుంది కనక రైతులకు మంచి అవకాశాలు కాగలవు రాయలసీమలో తుంగభద్ర ప్రాజెక్టుకింద కూడా మేలురకం పత్తిని పండించవచ్చు విశాఖజిల్లాలో ఎక్కడో ఒకచోట నూలు మిల్లు నెలకొల్పబడినప్పుడు మధ్య ప్రదేశ్‌లోని ఛత్తీస్ ఘడ్ ప్రాంతాల నుంచి కూడా పత్తి సప్లయిలను పొందవచ్చు.

ఇలా నూలు మిల్లులు నెలకొల్పడానికి అవసరమైన మూలధనం కూడా యధాశక్తంగా ప్రభుత్వం ... జిల్లాల వారీగా కేటాయించవలసి వున్నది. వీటిని ఉపయోగించుకున్నప్పుడు ఆంధ్ర రాష్ట్రంలోని చేనేతవారికి పూర్తి పని చూపవచ్చు కూడా [ఆంధ్ర వాణిజ్య మండలి ప్రత్యేక సంచిక నుంచి]

నవశకం

(3 వ పేజీ తరువాయి)

చేనేత కంపెనీ స్థాపన చేశాయి ఇప్పటికి పూర్తి చేయబడిన భవనాలలో మెయిన్ మిలు, వర్కుషాపు, గోడవున్, పవర్ హౌస్, కాంటిన్, గేట్లు—వగైరాలు వున్నవి.

ఈ మిల్లులో మరో విశేషం ఏమంటే ఆధునిక పద్ధతులపై ఏర్ కండిషన్ ఏర్పాటుచేయటం మెయిన్ ప్లాంట్‌లో మిలు గో 11,024 స్పిండిలింగ్ మరకదుర్లు వున్నవి. హోమాయి స్టుబ్బర్, ఇంటర్‌ఫ్లో కమిక్ ఫాసెట్ సిద్ధం ప్రకారం ఏర్పాటు చేశారు ఈ మిషనరీని (యం. ఎస్. టీడ్‌లిక్ అండ్ ప్లాట్ లిమిటెడ్ శాకిలేటన్ రాస్‌డేల్, మాంచెస్టర్) బ్రిటిష్ కంపెనీ తయారుచేసింది.

మిలు డిజైను, నిర్మాణ బాధ్యత శ్రీ సి. ఆర్. నారాయణరావు బి. ఇ., ఎ. యం. ఐ. ఇ. చార్టర్డ్ ఇంజనీర్ ఇండియా, కన్సల్టింగ్ ఆర్కిటెక్ట్, మద్రాసు గారికి అప్పగించి పెట్టబడింది యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళిక కింద 11,000 మరకదుర్లను ఇండియా ప్రభుత్వం కేటాయించింది ఇప్పటికి, 24 000 మరకదుర్లు అమర్చడానికి అనువైన ఏర్పాట్లు చేశాము మరకదుర్లను పెంచడానికిగాను కేంద్ర ప్రభుత్వం 15 లక్షల రూపాయలను అప్పుగా ఇవ్వాలని ఆంధ్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేసింది అందువల్ల 1954 జనవరినుంచి 40,000 మరకదుర్లతో మిల్లు పని చేయనున్నదని ఆశించవచ్చును.

రోజుకు మూడు షిఫ్టులు పనిచేస్తే ఈ మిల్లులో రోజుకు 530 పౌన్ల నూలు అంతో ఉత్పత్తి కాగలదు పూర్తిగా మరకదుర్లు ఏర్పాటు చేసినప్పుడు ఉత్పత్తి 850 బేళ్ళకు పెరుగుతుంది. ఈ నూలు యావత్తు ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘానికి అప్పగించబడుతుంది.

ఈ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు 4½ లక్షల రూపాయలు ఖర్చుతో 200 ఇళ్ళను కట్టడానికిగాను పారిశ్రామిక గృహవసతి పథకంకింద సబ్సిడీగా కొంత సహాయం చేయమని ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము

మిలు వున్నచోటునే మిల్లు మేనేజ్‌మెంటు ఆధునికమైన ... నిర్వహించడానికికూడా ఒక పథకం వుంది. దీనికి కేంద్రం సహాయం వచ్చినప్పుడు ఆ పథకం అమలు జరుపబడుతుంది. ... సుమారు 1,6,000 రూపాయలు ... ఇండియా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నారు

నూలు కొరకు చేనేతవారు పడుతున్న కష్టాలు ఈ మిల్లు ప్రారంభంవల్ల తొలగిపోగలవని ఎంతో ఆశపడుతున్నారు.

ఆంధ్రరాష్ట్రంలో చేనేత పరిశ్రమ భవిష్యత్తు ★★

శ్రీ
కె. సుబ్రహ్మణ్యం నాయుడుగారు
(ఆంధ్ర సహకార సంఘాల రిజిస్ట్రార్)

ప్రపంచయుద్ధం తర్వాత చేనేత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రాధాన్యం వహిస్తున్నది అనేకమంది ప్రజలకు ఇది వృత్తిగా ఉపకరిస్తున్నది ప్రాచీనకాలంలో ఒకప్పుడు భారతదేశంలో అతి సన్నని, నాణ్యమైన వస్త్రాలు తయారయ్యేవనే విషయంకూడా జగద్విదితమే. కాని బ్రిటిష్ పాలన వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిపోయింది ఇంగ్లండ్ బట్టలను యితర దేశాలనుంచి దిగుమతి చేసుకోవడం మొదలుపెట్టింది ఇటువంటి చిక్కులు మిల్లుల పోటీలు ఎన్ని వున్నప్పటికీ చేనేత పరిశ్రమ వల్ల వృత్తికి వివిధ దేశాలకు వస్త్రాల ఎగుమతి జరుగుతూ వుండడం చాలా గొప్పసంగతి

ఆర్థిక మద్రాసు రాష్ట్రంలో 8,41,000 చేనేత మగ్గాలలోను 2,32,000—అంటే దాదాపు నూటికి 33 వంతులు—ఆంధ్రరాష్ట్రంలో వున్నాయి చేనేత పరిశ్రమను సహకార ప్రాతిపదికపై పునర్నిర్మించడానికి చిరకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి 1935 లో రాష్ట్ర చేనేత సహకారసంఘం యేర్పాటు చెయ్యబడింది.

ఆంధ్రరాష్ట్రం యేర్పడ్డ తర్వాత ఆంధ్ర చేనేత సహకారసంఘం ఏర్పాటు చెయ్యబడింది ఇది ప్రాథమిక చేనేత సహకార సంఘాల సమాఖ్య అన్నమాట ఇది చేనేత కార్మికులకు నూలు పంపకం చేస్తూ, వారు నేసియిచ్చే వస్త్రాలను అమ్మకం చేసిపెడుతూ, ఇందుకు గాను వారికి వేతనాలివ్వడమే ఈ సహకార సంఘాల కర్తవ్యం.

1952 ఏప్రిల్‌లో దేశం మొత్తంపై టెక్స్‌టైల్ వ్యాపారంలో మాంద్యం యేర్పడింది ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోవడమే దీనికి కారణం ఈ మాంద్యం చేనేతపరిశ్రమలో కూడా ఏర్పడింది. ఇందువల్ల చేనేతవస్త్రాల నిల్వలు పెరిగిపోవడం, చేనేత కార్మికులకు తగినంతగా పనిపాటలు లేకపోవడం జరిగింది

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా ప్రస్తుత విషమస్థితిలో చేనేత పరిశ్రమను సహాయం చెయ్యడానికి తగు విధాల ప్రయత్నిస్తున్నాయి ఈ విషయంలో కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చేస్తున్న కృషి చాలా ఫలవంతమైనది ఇండియా ప్రభుత్వం చేనేత పరిశ్రమ ఉద్ధరణకు తీసుకొంటున్న చర్యలను సంగ్రహంగా నైనా ఈ వ్యాసంలో పొందుపరచడం సాధ్యంకాదు మిల్లు వస్త్రాలపై సెస్సు విధించడం, ఆ డబ్బుతో చేనేత పరిశ్రమకు సబ్సిడీ యివ్వడం, చేనేత సమస్యలపై ప్రభుత్వానికి సలహాలిచ్చే నిమిత్తం అఖిల భారత చేనేత సలహా సంఘాన్ని నియమించడం, చేనేత పరిశ్రమాభివృద్ధికి తలపెట్టబడ్డ ప్రణాళికలను అమలుపరచడం—ఇవి కొన్ని చర్యలు.

ఆంధ్రప్రభుత్వంకూడా ఆంధ్ర చేనేత సహకారసంఘానికి 20 లక్షల రూపాయలిచ్చి, నిల్వ వుండిపోయిన వస్త్రాలను కొనడానికి తోడ్పడింది

చేనేతకు కొన్ని వస్త్రాలను కేటాయించాలనే విషయమై వాదోపవాదాలు జరుగుతున్నాయి ఇది కేవలం ఆర్థిక సమస్యకాదు ఖాదీ టెక్స్‌టైల్ పరిశ్రమ, కుటీరపరిశ్రమలకు కూడా స్థానం వుండేటట్లు మనం శ్రద్ధవహించవలసి వున్నది.

తర్వాత టెక్స్‌టైల్ విచారణ కమిటీ నియమింపబడింది మన ఆర్థిక వ్యవస్థలో బట్టల పరిశ్రమలోని వివిధ శాఖలకు బట్టల మిల్లులు, పవర్ మగ్గాలు, చేతి మగ్గాలు మున్నగువాటికి యివ్వవలసిన స్థానాన్ని గురించి, అవసరమనుకుంటే ఆయా శాఖలకు కొన్ని ప్రత్యేక రకాల ఉత్పత్తిని కేటాయించే విషయాన్ని గురించి ఈ కమిటీ సూచనలు చేస్తుంది. ఇందు కోసం చేనేత వారు ఆతురంగా ఎదురు చూస్తున్నారు

చేనేత బట్టలకు మార్కెట్లు దొరకకపోవడం ఒక పెద్ద సమస్యగా వుంది తిరిగి మగ్గాల మధ్యవర్తుల ప్రజల కొనుగోలు శక్తిపై చేనేతబట్ట అమ్మకం ఆధారపడి వుంటున్నది. ఆంధ్ర చేనేత సహకార సంఘంవారు అనేకచోట్ల అమ్మకం డిపోలు నిర్వహిస్తున్నారు. కొత్తగా మరికొన్ని డిపోలు తెరవబోతున్నారు. సంచారి డిపోల ఏర్పాటు, ప్రదర్శన శాలల నిర్వహణ, ప్రచారం మున్నగువాటి ద్వారా కూడా అమ్మకాలను ప్రోత్సహించవలసి వుంది. ఇండియా ప్రభుత్వం ప్రత్యేకంగా మార్కెటింగ్ ఆఫీసరును నియమించడం, మధ్య ఆసియా దేశాలలో చేనేత బట్టల విక్రయ నిమిత్తం అమ్మకం డిపోలు ఏర్పాటు చేయదం గమనార్హమైన విషయం.

ఏమైనా కేవలం బయటి సహాయంతో ఏ పరిశ్రమగాని రక్షింపబడదు చేనేత పరిశ్రమకూడా క్రమబద్ధం చేయవలసిన తరుణం వచ్చింది. ఒక పద్ధతి, విధానం లేకుండా పరిశ్రమను విస్తరింపజేసే ప్రయోజనం లేదు. చేమగ్గాల సంఖ్యను కంట్రోల్ చేసి లైసెన్సు పద్ధతిద్వారా వంశపారంపర్యంగా వృత్తిలో వున్న వారికి శిక్షణ యివ్వడం అవసరం.

ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం, ప్రతి మనిషికి ఉత్పత్తి హెచ్చించడం, నాణ్యం అభివృద్ధి చేయడం, మేలురకం పనిముట్ల వినియోగం ప్రోత్సహించడం—మున్నగు చర్యలు తీసుకోవాలి పెడల్ మగ్గాలు ఉపయోగిస్తే చేగాని ఖర్చులు తగ్గి, బట్ట ఉత్పత్తి హెచ్చదు. ఈ విధంగా చేనేత పరిశ్రమను పునర్వ్యవస్థీకరించడానికి కొంతకాలం పట్టవచ్చు. ఆదిలో నూతన విధానాలకు పారిశ్రామికులు వ్యతిరేకించినా, వాటివల్ల మంచిఫలితాలు లభించడంతో వారి ప్రాతికూల్యం నశించిపోయింది. కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఈ పునర్వ్యవస్థీకరణ త్వరితంగా సాగిపోగలదని ఆశిస్తాను.

యుద్ధకాలంలో న్యాయమైన ధరలకు చేనేతవారికి నూలు సప్లయి చేయడం దుస్తరమైపోయింది ఆ నాటి అనుభవాలే గుంతకల్లులో ఈ సహకార నూలు మిల్లును స్థాపించడానికి కారణమైనవి. ఈ మిల్లుల నిర్మాణానికి 40 లక్షల రూపాయలకు పైగా ఖర్చు అయింది ప్రస్తుతం 11,000 కదుళ్ళు వున్నాయి ఇంకా 9 వేల కదుర్లు అమర్చడానికి ఏర్పాట్లు చేయబడినాయి

ఇండియా మొత్తంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో సహకార పద్ధతిపై స్థాపింపబడిన నూలుమిల్లు యిదిఒక్కటే 1951 డిసెంబరునెలలో భారత ప్రధాని నెహ్రూ ఈ మిల్లుకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం, యూనియన్ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగార్ల ఆశీస్సులతో 1954 ఫిబ్రవరి 8వ తేదీన మిల్లులు పని ప్రారంభించాయి ఈ మిల్లులు జయప్రదం కావడంపైనే ఆంధ్ర దేశ సహకారోద్యమ నాయకులు కోరుతున్న విధంగా మరొక మిల్లు ఇలాంటిది స్థాపించడం సాధ్యమవుతుంది.

నిరీతమైన తేదీకి నిశ్చితమైన సరుకును అందజేసే పద్ధతిని జరిగే వ్యాపారానికి బొంబాయిలో ఫిబ్రవరి 8 వ తేదీన శ్రీ పురుషోత్తం దాస్ ఠాకూర్ దాస్ ప్రారంభోత్సవం జరిపారు.

ఇండియాలో ఇంగ్లీషు భాషకున్న స్థానం

శ్రీ కె. యం. మున్షీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—"ఇంగ్లీషు భాష మనది. ఈ దేశంలో ఆంగ్ల భాషను నిర్లక్ష్యం చేయడం నేరం అవుతుంది" అని ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. యం. మున్షీ గారు నేడిచ్చిన రేడియో ప్రసంగం చేస్తూ ప్రకటించారు.

"ఇంగ్లీషు భాష భవితవ్యం" అన్న శీర్షికపై మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా తెలిపారు

"భారతవర్ష ప్రసంచేశాన్ని ఏకీకృతం చేయడానికి చరిత్ర మనకు ఈ మహా ఆయుధాన్ని ప్రసాదించింది. దీనికి మనం రుణపడి ఉన్నాము. మన ప్రాచీన సంప్రదాయానికి, భారతికి దోహదం చేసినవారమవుతాము. ఇంగ్లీషు భాష మనది దీని సహాయంతో మనం యావత్తు ప్రపంచంలో వ్యవహరించగలం కాబట్టి ఇప్పటి భాషను ఈ దేశంలో మనం ఉపేక్ష చేయడం నేరం కాగలదు.

"అయితే ఇంగ్లీషు భాషకు ఇండియాలో ప్రాముఖ్య స్థానం ప్రస్తుతం లేకపోవచ్చు. భారతదేశ సాంప్రదాయిక, రాజకీయ భవితవ్యం హిందీపై ఆధారపడివుంది హిందీ మన జాతీయ భాష. దీనిపై రాజకీయ భవితవ్యం ఆధారపడి వుండవడానికి ఒక కారణం వుంది. నవీన పరిస్థితులలో మనగలగడానికి రాజకీయ సౌష్ఠవం, సమైక్యత అవసరం. శక్తి గొప్ప శక్తి ప్రజలలో విజ్ఞానం, జాతీయ ఆశయాలపట్ల సమష్టి దృక్పథాన్ని పెంపొందించగల ఒక భాష లేనిదే సాధ్యపడదు. భారతదేశం నిలవడానికి హిందీ భాష భారతీయ భాష కావలసివుంది. కాబట్టి హిందీభాషకు ప్రచారం చేయడానికి గల ఎట్టి అవకాశాన్ని అయినా జారవిడువ కూడదు.

"కాని ఇంగ్లీషు భాష గాని, హిందీ భాష గాని మాతృభాషకు ప్రత్యామ్నాయ భాష కాజాలదు. మన నాళ్ళ సంబంధాలన్నీ దానిలోనే పెనవేసుకొని వున్నాయి. మన అనుభవాన్ని వ్యక్తపరచుకొనడానికి ఇది సహజమైన సాధనంగా నిలిచివుండాలి

"అయితే ఇంగ్లీషు భాష స్థానంలో క్రమేపి హిందీని ప్రవేశపెట్టాలి దీనికి, ఇంగ్లీషు భాషను, పరిస్థితులను గమనించకుండా తుడిచిపెట్టాలనే దానికి భేదం వుంది ఏ విధిని రంగంనుంచీ కూడా ఇంగ్లీషు భాషను విడిచేయరాదు"

(3 వ పేజీ తరువాయి)

లను చేర్చడానికి అవకాశాలు వుండడం నిజంగా అదృష్టమేనని చెప్పాలి ఈనాడు ఇంకా ఇలాంటి మిల్లుల అవసరం ఎంతైనా వుంది

"తిరునల్వేలిలో (ప్రారంభం కానున్న) సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లుకు 10 లక్షల రూపాయల అప్పును ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది. నూలు వ్యాపారంలో మధ్య దళారీలను తొలగించడానికి, సహకార పద్ధతులపై నూలు మిల్లులను నెలకొల్పడానికి అనుమతించడంద్వారా మాత్రమేకాక దేశం అంతటా ఇలాంటి మిల్లులు నెలకొల్పబడడానికి ఉదారంగా గ్రాంటులను కూడా ఇండియా ప్రభుత్వం మంజూరు చేయాలని కోరుతున్నాను."

శిరోజముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుమం
కాంటలక్స
ప్రేమలీలా
నంజనగూడు-పండ్లపొడి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు
మద్రాసు-1

మద్రాస్ - ప్రభాత్‌లో
విజయవంతముగా నడచుచున్నది !
తెలాది ప్రజలు ఆనందించుచున్నారు!
— ఈస్టిండియావారి —
పక్కయింటి అమ్మాయి
* అంజలి * రేలంగి
నటించిన ఉత్తమ హాస్య చిత్రము
రోజూ 3 ఆటలు
సా. 2.15; 6.15; రా. 9.30 గం.

క్రీడాలోకం

రెండు కొత్త భారత రికార్డుల స్థాపన

సైక్లింగ్‌లో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—ఇక్కడ జరుగుతున్న ఢిల్లీ రాష్ట్ర ఆటల పోటీలలో వేగంగా సైకిల్ నడపడంలో రెండు అఖిల భారత రికార్డులు అధిగమించబడినాయి.

నార్దర్న్ రైల్వే ఆటగాడు దర్శన్ సింగ్ 4,000 మీటర్ల సైకిల్ పందెంలో పాల్గొని ఆ దూరాన్ని ఐదు నిమిషాల 54 సెకండులలో పూర్తి చేశాడు. ఇంతవరకు భారతీయ రికార్డు ఐదు నిమిషాల 55 ద సెకండులు.

ఇంద్రప్రస్థ కాలేజి ఆటగాడు శ్యామ్‌లాల్ 1,000 మీటర్ల సైకిల్ పందెమును ఒక నిమిషం 31.1 సెకండులలో పూర్తి చేశాడు. ఈ తరగతి పందెమునకు భారతీయ రికార్డు ఒక నిమిషం 39 సెకండులు.

బాలికలచే రెండు రికార్డుల స్థాపన

బొంబాయి, ఫిబ్రవరి 8—ఇక్కడ జరుగుతున్న బొంబాయి రాష్ట్ర అమెచూర్ అథలెటిక్ పోటీలలో ఇద్దరు బాలికలు జూనియర్స్) రెండు వ్యాయామ క్రీడలలో అఖిల భారత స్త్రీల రికార్డులను అధిగమించారు అవి యివి:

(బ్రాడ్ జంప్: మహారాష్ట్ర బాలిక క్లిఫిన్ (క్లాస్-16 అడుగుల 8¼ అంగుళాలు (నేషనల్ రికార్డు 16 అడుగుల 4 7/8 అంగుళాలు)

షాట్ పుట్: కిరీదార్ష్ బర్-32అడుగుల 4 అంగుళాలు (నేషనల్ రికార్డు 31 అడుగుల 10½ అంగుళాలు).

తపాలా పనివారల ఆటల పోటీలు

చెన్నపురిలో 13, 14 తేదీలలో

మద్రాసు, ఫిబ్రవరి 9—అఖిల భారత తంతి, తపాలా పనివారల చతుర్థ వార్షిక క్రీడోత్సవం ఫిబ్రవరి 13, 14 తేదీలలో చెన్నపురిలోని కార్పొరేషన్ స్టేడియమ్‌లో జరుగుతుంది.

ఇండియా రహదారి శాఖా మంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ 13వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు. మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ ఫిబ్రవరి 14 న విజేతలకు బహుమతులు సమర్పిస్తారు.

భారతదేశం మొత్తంనుంచి దాదాపు 200 మంది ఈ క్రీడోత్సవంలో పాల్గొంటారని తెలుస్తున్నది.

బ్రిడ్జిటౌన్ టెస్టు

వాల్కాట్ చే 220 పరుగులు

బ్రిడ్జిటౌన్, ఫిబ్రవరి 9—ఇంగ్లండు, వెస్టు ఇండీస్‌లకు మూడుదోజులుగా యిక్కడ జరుగుతున్న రెండవ టెస్టు క్రికెట్ పోటీలో నిన్న వెస్టు ఇండీస్ ఆటగాడు వాల్కాట్ తమ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 220 పరుగులు గావించాడు.

నేటికి ఆట ముగిసేసరికి స్కోరు యిలా వుంది.

వెస్టు ఇండీస్: మొదటి ఇన్నింగ్స్-383 స్టైడ్మూ 71, వాల్కాట్ 220. స్టాదామ్ మూడు వికెట్లు, లేకర్ నాలుగు వికెట్లు సంపాదించారు)

ఇంగ్లండు: మొదటి ఇన్నింగ్స్ తొమ్మిది వికెట్లకు 181 పరుగులు. హట్టన్ 72 పరుగులు చేశారు).

టేబిల్ టెన్నిస్‌లో ఉన్నత శిక్షణ

చెన్నపురిలో ఏర్పాట్లు

మద్రాసు, ఫిబ్రవరి 8—రాజకుమారి అమృతకౌర్ స్పోర్ట్స్ శిక్షణ పథకం ననుసరించి బ్రిటిష్ టేబిల్ టెన్నిస్ ప్రవీణుడు బ్రియన్ కెన్నెడీ చెన్నపురిలో 32 మంది సీనియర్, 16 మంది జూనియర్ టేబిల్ టెన్నిస్ ఆటగాండ్రకు ఉన్నతి శిక్షణ నివ్వడానికి ఏర్పాట్లు పూర్తి చెయ్యబడినవి. త్యాగరాయనగర్‌లోని నేషనల్ ఫైన్ ఆర్ట్స్ క్లబ్బు భవనంలో శిక్షణ జరుగుతుంది.

పై శిక్షితులలో ఒక్క మద్రాసువారే కాక ఆంధ్ర, హైదరాబాద్, మైసూరు వారలు కూడా కలరని చెప్పబడుతున్నది.

విశాఖలో పాకీ పనివారి సమ్మె విరమణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 7—లేబర్ కమీషనర్ శ్రీ పి ఆర్. రెడ్డిగారు మధ్యవర్తిగా వ్యవహరించి సమాధానం కుదిర్చిన ఫలితంగా మునిసిపల్ పాకీపనివారు నేడు సమ్మె విరమించి, పనిలో ప్రవేశించారు.

పాకీపనివారికి నెలకు ఒక రూపాయి చొప్పున ఇళ్ళ అద్దె అలవెన్సు యివ్వవలసిందని లేబర్ కమీషనర్ చేసిన సూచనను మునిసిపల్ అధికారులు అంగీకరించారు. ప్రభుత్వం వుత్తరువు జారీ చేసినప్పటినుంచి ఆ ప్రకారం లెక్కకట్టి యివ్వడానికి కూడా మునిసిపాలిటీ అధికారులు సమ్మతించారు.

ఈ సందర్భంలో మునిసిపల్ చెయిర్మన్, ఎగ్జిక్యూటివ్ అధికారులు, ఆరోగ్యశాఖ సిబ్బంది సమ్మెను నివారింప చెయ్యడానికి కృషిచేసిన్న శ్రద్ధకు కార్మికులు హర్షించారు."

యూనివర్సిటీల సక్రమ నిర్వహణకు రాధాకృష్ణన్ కమిషన్ సిఫారసులు

—కేంద్ర విద్యా సలహాసంఘం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—కేంద్ర విద్యా సలహాసంఘం నేడిక్కడ తుది సమావేశం జరిపి, యూనివర్సిటీ విద్యావిధానంలో చెయ్యతగు సంస్కరణలను, విద్యార్థులలో తిరిగి క్రమశిక్షణ పెంపొందించడానికి తీసికోదగు చర్యలను సిఫారసు చేసింది.

యూనివర్సిటీ విద్యా విధాన పరిశీలక సంఘం చేసిన సిఫారసులను ఈ సంఘం స్థూలంగా ఆమోదించింది.

యూనివర్సిటీల నిర్వహణకు సంబంధించిన సిఫారసులలో, యూనివర్సిటీ సెనెట్, సిండికేట్, ఎకడమిక్ కౌన్సిల్ పునర్నిర్మాణం జరగాలని సూచించబడింది. వైస్-ఛాన్సెలర్ నియామకానికి అవలంబించతగు విస్పష్ట విధానం కూడ సూచించబడింది.

యూనివర్సిటీలకు సంబంధించిన అజమాయిషీ సంఘాలు అనపేక్షణీయవర్గాల పలుకుబడికి లోనుకాకూడదని యూనివర్సిటీ విద్యావిధాన పరిశీలక సంఘం నొక్కి వక్కాణించింది. సెనేటు సభ్యులలో మూడింట రెండు వంతుల మంది అధ్యాపకులై వుండాలని, ఒక వంతుమందే మాత్రం బయటివారుండాలని చెయ్యబడ్డ సూచనను సలహాసంఘం ఆమోదించింది. అఫిలియేటెడ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ అందరు సెనెట్‌లో ఎక్స్-అఫిషియో సభ్యులుగా వుండాలని, సాధ్యమైతే ప్రతి కాలేజీ నుంచి ఒక్కొక్క సీనియర్ అధ్యాపకునికి కూడా స్థానం కల్పించాలని, సిండికేట్ సభ్యుల సంఖ్య 17 కి మించకుండా వుండేటట్టు చర్యతీసికోవాలని సూచించబడింది.

సాధ్యమైనంతవరకు ఎన్నికల పద్ధతిని నివారించి, సెనెట్‌కు, సిండికేట్‌కు, ఎకడమిక్ కౌన్సిల్‌కు "రొటేషన్ పద్ధతి" ప్రకారం సభ్యులను నియమించాలన్నది మరొక ముఖ్యమైన సిఫారసు చెయ్యబడింది.

మరింత సమర్థులైనవారు అధ్యాపక వృత్తినివరించేటట్టు చెయ్యడానికి యూనివర్సిటీలలోను కాలేజీలలోను పనిచేసే అధ్యాపకులకు భీమా సౌకర్యాలను, వసతి సౌకర్యాలను, వారి పిల్లలకు విద్యా సౌకర్యాలను కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలి.

విద్యార్థులకు హాస్టల్స్ కట్టడానికి ఏటా రెండు లక్షల రూపాయల చొప్పున, అత్యవసర సిబ్బంది నిమిత్తం గృహవసతి కల్పించడానికి ఏటా లక్ష రూపాయల చొప్పున వచ్చే అయిదు సంవత్సరాలపాటు ప్రతి యూనివర్సిటీకి వడ్డీలేని ఋణంగా యివ్వాలనే దీర్ఘ కాలిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆమోదించవచ్చునని కూడా సిఫారసు చెయ్యబడింది. యూనివర్సిటీలకిచ్చే గ్రాంట్లు మురిగిపోనిపద్ధతిని వుండాలని, అయిదు సంవత్సరాల కొకసారి వీటిని సమీక్షిస్తూ వుండాలని సూచించబడింది.

విద్యార్థుల క్రమశిక్షణ

విద్యార్థులలో నానాటికీ క్రమశిక్షణ తగ్గిపోతున్నందుకు, స్వైరవిహారం పెరిగిపోతున్నందుకు గల కారణాలను వివరిస్తూ ఇండియా విద్యాశాఖ కార్యదర్శి సిద్ధపరచిన నివేదికను సలహాసంఘం పరిశీలించింది.

ఉత్తమాదర్శాల ప్రేరణ లేకపోవడం, ఆర్థికమైన చిక్కులు ఎక్కువ కావడం, ఉపాధ్యాయుల దుస్థితి మూలంగా వారు విద్యార్థులకు నాయకత్వం వహించలేకపోవడం, విద్యా సమస్యలపైన ఉపాధ్యాయులకు అజమాయిషీ లేకపోవడం, అసమర్థులైనవారు ఉపాధ్యాయ వృత్తిని వరించడం—ఇవే నేటివిద్యార్థుల ప్రవర్తనకు మూలకారణాలుగా భావించబడినాయి.

ఈ చిక్కుల నివారణకు నివేదికలో చెయ్యబడ్డ సూచనలను సలహా సంఘం ఆమోదించింది. ఉపాధ్యాయుల ప్రతిపత్తిని, ప్రతిష్ఠను యినుమడింప చెయ్యడానికి ఎక్కువ జీతా లివ్వాలనికూడా సిఫారసు చేసింది.

ప్రతి యూనివర్సిటీలోను మూడు ఆచార్య పీఠాలను నెలకొల్పాలని, ఆయా విషయాలలో ఉత్తమాధికారులైన వారికే ఈ పదవులను నియమించాలని, ఇటిపదవుల యేర్పాటువల్ల యూనివర్సిటీలలో పనిచేసే అధ్యాపకులు ఇంకా ఎక్కువ కృషి చేసేటట్లు ప్రేరణ వుండగలదనికూడా నివేదికలో సూచించబడింది.

హాస్టల్స్, క్రీడాస్థలాలు మున్నగుసౌకర్యాలను అభివృద్ధిపరిచే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సులభమైన వడ్డీలపై ఋణమివ్వాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇందునిమిత్తం ప్రజల వద్దనుంచి అప్పు తీసుకోవాలి.

అఖిల భారత ముద్రాపకుల మహాసభ

ఉదకమండలం, ఫిబ్రవరి 4— అఖిల భారత ముద్రాపకుల సంఘంవారి రెండవ మహాసభ కలకత్తాలో ఫిబ్రవరి 28 వ తేదీ నుంచి మార్చి 2 వ తేదీ దాకా జరుపబడుతుందని నేడిచ్చట తెలియవచ్చింది. పశ్చిమ బెంగాల్ గవర్నరు డాక్టర్ హెచ్. సి. ముఖర్జీగారు మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారు. ఫిబ్రవరి 28, మార్చి 20 తేదీల మధ్య ఒక ప్రదర్శనంకూడా నిర్వహించ బడుతుంది (ప్రథమ మహాసభ 1950 జనవరిలో బొంబాయిలో జరిగింది.

విద్యార్థులలో సృజనాత్మక శక్తి

వికాసానికి విశ్వవిద్యాలయాలు కేంద్రాలు కావాలని

మౌలానా ఆజాద్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—దేశంలో విద్యా సంస్కరణలకు ఒక ప్రణాళికను రూపొందించవలసిందిగాను, ఆలస్యం లేకుండా అమలుపరచడానికి తగిన విధానాలను సూచించవలసిందిగాను నేడు కేంద్ర విద్యా సలహాసంఘాన్ని ఇండియా విద్యా శాఖామంత్రి మౌలానా ఆజాద్ కోరారు.

ఈ సలహాసంఘం 21 వార్షిక సమావేశంలో మాట్లాడుతూ, కాలేజీ దశలోను, స్కూలు దశలోను కూడా విద్యా సంస్కరణ చాలా అవసరంగా వున్నదని ఆజాద్ పేర్కొన్నారు. గత డిసెంబరునుంచి అమలులోకి వచ్చిన "యూనివర్సిటీ గ్రాంటుల కమిషన్" కార్యక్రమం మీద విశ్వవిద్యాలయ విద్యా సంస్కరణ ఆధారపడివున్నదని ఆయన అన్నారు. ఆ కమిషన్ ప్రారంభించంచే తీవ్రంగా కృషి చెయ్యడం ప్రారంభించిందన్నారు.

ఇంకా మంచి అర్హతలు, సంతృప్తికర అధ్యాపకులు లభించకుండా విశ్వవిద్యాలయ విద్య అభివృద్ధిపొందదని ఆయన అన్నారు. విద్యార్థులకు సరియైన నాయకత్వంలో శిక్షణ ఇవ్వడానికి అధ్యాపకులు మంచి ప్రవర్తన, శీలం కలవారుగా వుండాలని ఆయన అన్నారు.

మొట్టమొదటగా యూనివర్సిటీ అధ్యాపకుల పరిస్థితి నిబంధనలను అభివృద్ధిచేసే సమస్యనే గ్రాంట్సు కమిషన్ చేబట్టిందని, ఆ కమిషన్ సిఫారసులను తాను ఆమోదించానని విద్యామంత్రి పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయ విద్యాకమిషన్ వారు శాస్త్రీయం చేసిన సిఫారసులను త్వరితగా అమలుపరిచేటందుకు సూచనలు చెయ్యడానికి, సెకండరీ విద్యాకమిషన్ సిఫారసులను పరిశీలించడానికి కేంద్ర సలహాసంఘం నియమించిన రెండు ఉపసంఘాల కార్యక్రమాన్ని మంత్రి సమీక్షించారు.

సెకండరీ విద్యావిధానాన్ని పూర్తిగా పునర్నిర్మాణం చెయ్యడానికి ఒక కాల పరిమితిని నిర్ణయించాలని ఆయన కోరారు. 20 సంవత్సరాలలో దీనిని సాధించాలన్నది తన వ్యక్తిగతాభిప్రాయమన్నారు. పాఠ్యక్రమంలోను, పరీక్షా విధానంలోను మార్పులు రెండేళ్లలో జరగాలన్నారు.

క్రమశిక్షణా రాహిత్యం, అశాంతి విద్యార్థులలో ఎక్కువగా పెరుగుతున్నవని అంటూ, అందుకు గల కారణాలను నిర్మూలించాలని, శాంతికి, ప్రజాసాత్మిక శక్తి వికాసానికి, నాయకత్వం అభివృద్ధికి విశ్వ విద్యాలయాలను కేంద్రాలుగా చెయ్యాలని ఆయన ఉద్బోధించారు.

భారత్ సేవక్ సమాజ్ లక్ష్యాలు

మంత్రి శ్రీ నందా నిర్వచనం

పావాపురీ (బీహార్) ఫిబ్రవరి 7—ఇండియా ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ భారత్ సేవక్ సమాజ్ తాలూకు అఖిలభారత సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, అందరికీ పనిపాటులు కల్పించడం, అందరికి ఉన్నతజీవన ప్రమాణం కల్పించడం, నైతికంగాను, సాంస్కృతికంగాను అందరికీ వికాసం కల్పించడం—ఇవే భారత్ సేవక సమాజ్ లక్ష్యాలని పేర్కొన్నారు.

రామరాజ్యమన్నా, సర్వోదయమన్నా, శ్రేయోరాజ్యమన్నా యిదేనని ఆయన అన్నారు.

సోషలిస్టులు, కమ్యూనిస్టులు చెప్పేదానికంటే ఈ సమాజ్ సాధించే లక్ష్యం ఉత్తమమైనదని కూడా ఆయన అన్నారు.

శ్రీ నందా యింకా యిలా అన్నారు:

"అట్టడుగున వుండే గ్రామల స్థాయినుంచి ప్లానింగ్ ప్రారంభించడానికి ఒక ప్రయత్నంగా ఈ సమావేశం యేర్పాటు చేయబడింది. ఇండియాలోని అపారమైన అంగబలాన్ని, సాధనసంపదను పూర్తిగా వినియోగించుకొని, వారందరికి పనిపాటులు కల్పించడానికి, ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠం చెయ్యడానికి ప్లానింగ్ ఉద్దేశించబడింది."

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పెప్సూ ఎన్నికల సందర్భంగా నేడొక ప్రకటనచేస్తూ, వోటర్లందరూ కాంగ్రెసు అభ్యర్థులకే వోటు ఇచ్చి, రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వస్థాపనకు సహకరించాలని వినతిచేశారు.

ఈ వినతిగల కరపత్రాలు అచ్చువేసి ప్రతి నియోజకవర్గంలోను విరివిగా పంచిపెట్టబడగలవు.

పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వ చిహ్నాలు

నజీర్ అహమ్మద్ హెచ్చరిక

లాహోర్, ఫిబ్రవరి 6—జమాయితే ఇస్లామి సలహాదారు నజీర్ అహ్మద్ ఖాన్ నేడు అలజడుల విచారణ సంఘం ఎదుట సాక్ష్యం ఇస్తూ పాకిస్తాన్‌లో రాజకీయ నాయకులు అనేక లక్షల మంది ప్రజల ధర్మనిరతిని నిర్మూలించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించాడు.

ఇప్పటి కొన్ని లక్షణాలనుబట్టి పాకిస్తాన్ సైనిక నియంతృత్వం వైపు పయనిస్తున్నట్లు కనబడుతున్నదని ఆయన అన్నాడు.

బ్రిటిష్ గయానా సహాయనిధి

బొంబాయి పార్టీలో 50 వేల రూపాయలు వసూలు

బొంబాయి, ఫిబ్రవరి 7—బ్రిటిష్ గయానా జాతీయోద్యమం సహాయార్థం శనివారంనాడు ఇచ్చటి బరోడా ప్యాలెస్‌లో ఏర్పాటు చెయబడిన పెద్ద పార్టీలో 50 వేల రూపాయలకు పైగా విరాళాలు సేకరించబడ్డాయి.

ఈ సదుద్యమానికి ఔదార్యంతో పెద్ద పెద్ద విరాళాల నిచ్చినందుకు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె పాటిల్ బొంబాయి పౌరులను అభినందించాడు.

పార్టీకి అనేకమంది పౌరప్రముఖులు హాజరైనారు.

వ్యవసాయ పరిశోధనల ఫలితాల సమగ్ర సమీక్ష

వెంటనే జరగాలని యూనియన్ వ్యవసాయ మంత్రి పంజాబ్‌రావ్ దేశముఖ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—భారత దేశంలో ప్రస్తుతం వ్యవసాయ పరిశోధనలకున్న ఏర్పాట్లను పూర్తిగా పరిశీలించి, నూతన కార్యక్రమాన్ని రూపొందించవలసిన ఆవశ్యకతను గురించి యూనియన్ వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశముఖ్ నేడు నొక్కి వక్కాణించారు.

భారత వ్యవసాయ పరిశోధక సంఘం స్థాయి సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ రెండవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇవ్వబడినందువ వ్యవసాయ పరిశోధనల ప్రణాళికలను కొత్తగా రచించడం అవసరమని, ఈ సందర్భంలో గడచిన ఇరవైయైదు సంవత్సరాలుగా జరిగిన కృషిని సమీక్షించాలని అన్నారు.

వైజ్ఞానిక పరిశోధనల ఫలితాలను రైతులకు అందచేయడానికి, వ్యవసాయోద్యోగులు పూనికతో ప్రయత్నాలు చేస్తున్నందున, ఈ కృషి ప్రాధాన్యం ఇనుమడించిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తమవంతు బాధ్యతలను నిర్వర్తించడానికి, నిర్వహణ వ్యయంలో తమ వంతు వాటాను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వాలు నిరాకరించినచో అవలంబించవలసిన విధానాలను గురించి కూడా చర్చించాలని డాక్టర్ దేశముఖ్ అన్నారు.

ఇప్పుడీ కమిటీ ఆమోదం నిమిత్తం ప్రతిపాదించబడిన ప్రణాళికలన్నీ స్థూలంగా పరిశీలించబడినవేనని వీటిని అమలు జరపడానికి కావలసిన డబ్బును గురించి కూడా ఆర్థిక వ్యవహారాల ఉపసంఘం పరిశీలించిందని, అందుచేత వీటిని పాలకవర్గం ఆమోదించడానికి వీలుగా ఈ స్థాయి సంఘం అవసరమైన చేర్పులు, మార్పులు చేయాలని ఆయన అన్నారు.

అనంతరం 1954-55 బడ్జెట్ అంచనాలనుగురించి భారత వ్యవసాయ పరిశోధక సంఘం కార్యదర్శి సభ్యులందరికీ వివరించారు. ఈ సంవత్సరం వ్యవసాయాభివృద్ధికి పశుగణాభివృద్ధికి తయారు చేయబడిన ప్రణాళిక లన్నింటిని స్థాయి సంఘం ఆమోదించింది.

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కమిటీ భూసారరక్షక సంఘం అని రెండుకమిటీల నియామకాన్ని ఆమోదించింది.

ఈ ప్రణాళిక లన్నింటిని పాలకవర్గం ఆమోదించి ధ్రువపరచవలసి వున్నది.

ఈ పాలక వర్గానికి డాక్టర్ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ అధ్యక్షుడు. ఇందులో యూనియన్ ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప, రాష్ట్రాల వ్యవసాయ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, వ్యవసాయశాఖ కార్యదర్శి హెచ్. ఎం. పటేల్, శ్రీ క ఆర్. దామ్లె సభ్యులు.

పఖ్తూనిస్తాన్‌కు స్వాతంత్ర్యం

శాంతియుతంగా సాధించడం కాబూల్ లక్ష్యమని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6—ఆఫ్ఘన్ సాంస్కృతిక రాయబారవర్గం నాయకుడు డాక్టర్ అలీ అహమద్ ఖాన్ పోపల్ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ, పఖ్తూనిస్తాన్ సంప్రతింపులు మున్నగు శాంతియుత విధానాల ద్వారా స్వాతంత్ర్యం సంపాదించడం ఆఫ్ఘనిస్తాన్ సుస్థిర విధానమన్నాడు.

ఇరుగు పొరుగు దేశాలతో సన్నిహిత మైత్రితో మెలగడం తన దేశం విదేశాంగ విధానమని వివరించాడు.

ఆఫ్ఘనిస్తాన్‌కు రష్యాతో సన్నిహిత సంబంధం కలదని, రెండు దేశాలకూ పరస్పరం వస్తు వినిమయ వ్యాపార శక్యతలదని ఆయన వివరించాడు.

బులవాయో (దక్షిణ రొడీషియా) ఫిబ్రవరి 7—నేడు ఇక్కడ జరుగవలసి వున్న ఆఫ్రికనుల బహిరంగ సభను ఇతర సమావేశాలు ప్రభుత్వం నిషేధించిన సందర్భంలో శాంతి భద్రతల రక్షణ కోసం ప్రత్యేక పోలీసు దళాలు పిలిపించబడ్డాయి.

పిల్లవాడు కనుబడుటలేదు

కిన్నమ వెంకటరమణయ్య అను వాని కొమార్డు 14 సం॥ వయస్సు 5-ఫారం చదువుచున్న అబ్బాయి, జనవరి 15 తేదీనుండి కనబడుటలేదు. చామనచాయ రంగు, ముఖమున రెండు కత్తిగాట్లు, క్రాపింగు కలిగి ఉంటాడు. ఇతని ఆచూకి యిచ్చినవారికి రు 10 లు బహుమానము, స్వయముగా పిలుచుకొని వచ్చినవారికి ఖర్చులతోకూడా బహుమానము యివ్వబడును. కిన్నమ రామానాయుడు, కమ్మపాలెం, కోవూరు తా. నెల్లూరు జిల్లా.

బహిరంగ వేలం

చిత్తూరు హోల్ సేల్ కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్, చిత్తూరు 1950 వ మాడల్ రెండు టోవర్ ట్యూరర్‌ను పై స్టోర్సు హెడ్ ఆఫీసు భవన ఆవరణమున 27-2-54 వ తేదీ శనివారము మధ్యాహ్నము 2-30 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.
సముటకు పై స్టోర్సుకు వ్రాయుడు
ఆర్. సాధుమునిరెడ్డి,
అధ్యక్షులు,
చిత్తూరు, 31-1-1954.

కావలెను

మా పరిశ్రమలను అమ్ముటకు నెలకు రు. 150/- లు జీతము, కమీషన్ మీద ఏజంటు కావలెను ఉచితమైన షరతులకు రు. 6/-లకు వి పి పి ద్వారా శాంపిల్ పెట్టెకు వ్రాయండి Panchamrit Bhawan, P B 10833, Calcutta-9

ఆంధ్రప్రభ ప్రకటన

గుంటూరుజిల్లా, చెరుకుపల్లిలో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లకు అమ్మకపు చెరుకుపల్లి మెయిన్ రోడ్డు వర్తకులి న్యూస్ ఏజంటు, శ్రీ ఆర్. ఎ. వి. శాస్త్రి 1-2-54 నుండి శ్రీ రాంపల్లి శ్రీరామమూర్తిగారికి బదులు ఏజంటుగా నియమింపబడెను.

మేనేజరు, "ఆంధ్రప్రభ", మద్రాసు.



సంగ్రహ ప్రకటనలు

కావలెను

మా పంచాయతీబోర్డు స్కూలుకు ఒక హైయర్ గ్రేడు ట్రైనింగు తెలుగు ఉపాధ్యాయుడు కావలెను. జీతము గవర్నమెంటు స్కేలు ప్రకారము ఇవ్వగలము వివరములకు: ప్రెసిడెంటు, చంబర్ల్సపల్లి పంచాయత్, కౌశిగెరెపోస్టు, హోసూరు.

అమ్మకమునకు

మోరిస్ కమర్షియల్, కామర్ లాడ్జి ట్రక్కులకు అసలైన విడిభాగాలు మావద్ద దొరకును. వివరములకు:

రిలయన్సు ట్రేడింగు కంపెనీ,
3. జనరల్ పాటర్సు రోడ్డు, మద్రాసు-2

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 37
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శుక్రవారం
12-2-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఆంధ్రప్రభ
ఎడిటర్: న్యార్ల వెంకటేశ్వరరావు

గ్రహమండలయాత్ర

న్యూయార్క్, ఫిబ్రవరి 10—చంద్రుడు, కుజుడు వగైరా గ్రహాలకు ప్రయాణాలు అనతికాలంలోనే సాధ్యం కావచ్చునని సోవియట్ వైజ్ఞానికులు విశ్వసిస్తున్నారు. చంద్రలోకానికి ఒక స్ట్రాటోస్ఫియర్ విమానాన్ని పంపడానికి అనువైన పరిస్థితులను ఆధునిక విజ్ఞానం కల్పించిందని కూడా వీరు అభిప్రాయపడుతున్నట్లు టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఆంధ్రరాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ స్కీములు

వచ్చే రెండేళ్లలో 182 పథకాల అమలుకు యోచన

శ్రీ సంజీవరెడ్డిగారి వివరణ

అర్ధశతాబ్దిలో సాధించినంత అభివృద్ధిని రెండు, మూడేండ్లలోనే సాగించడానికి కృషి

కర్నూలు, ఫిబ్రవరి 10—

తొలి పంచవర్ష ప్రణాళిక గడువులోపలనే మొత్తం 6 కోట్ల 17 లక్షల ఖర్చుతో 182 మైనర్ ఇరిగేషన్ స్కీములను అమలుజరపాలని ఆంధ్ర ప్రభుత్వం యోచిస్తున్నది. నేటి రాత్రి ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రంనుంచి ఒక బ్రాడ్ కాస్టు ప్రసంగం చేస్తూ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ నీల సంజీవరెడ్డిగారు పై విషయం వెల్లడించారు.

శ్రీ సంజీవరెడ్డిగారి బ్రాడ్ కాస్టు ప్రసంగం పూర్తి పాఠమిది:

"నీటి పారుదల వసతివున్న పొలం అటువంటి వసతిలేని పొలంకన్న రెండు, మూడు రెట్లు యెక్కువ పండుతుంది కాబట్టి, అధిక ఆహారోత్పత్తికై నీటి పారుదలను అభివృద్ధి చెయ్యడం చాలా అవసరం. దేశంలోని ప్రతి ప్రాంతమూ యీ విషయానికి ఇప్పుడు యిదివరకెప్పుడూ లేనంత ప్రాధాన్యమును చూపడానికి ఇదే కారణం.

1946 లో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అప్పటి వరకూ ఆచరణలోవున్న పాత విధానాన్ని విసర్జించి, రైతు క్షేమానికి, దేశ క్షేమానికి ఉపయోగపడే విధానాన్ని [illegible] నీటి పారుదల స్కీములను, వాటిమీదవచ్చే రాబడినిబట్టి అమలుజరిపేవారు. కేవలం రాబడినే దృష్టిలో పెట్టుకోనడంవల్ల, రైతుల అవసరాలకుగానీ, అధిక ఆహారోత్పత్తి లక్ష్యాలకుగానీ ప్రాముఖ్యం ఉండేదికాదు. రక్షణ ప్రత్యేక లాభాలు లేకపోయినా, ముఖ్యంగా దేశసౌభాగ్యానికి, రైతుల అవసరాలకూ అధిక ఆహారోత్పత్తి, దోహదం చేసేటట్లైతే చాలు. ఈ ప్రణాళికలను అమలుజరుపవచ్చు నని కాంగ్రెసు ప్రభుత్వం నీటి పారుదల విషయమై అవలంబించిన నూతన విధానం ఎక్కడ సాగుకు నీరు లభించినంత కావాలో, యెక్కడ స్కీములను అమలుజరపడానికి వీలు ఉన్నవో, యెక్కడ నేల సాగుకు అనువో, అక్కడల్లా యీ నూతన విధానం అమలు జరుగుతూ, దేశాన్ని కరువుల పరంపరనుంచి తప్పించడమే ప్రభుత్వోద్దేశం.

కృష్ణా, గోదావరి డెల్టాప్రాంతాల్లో ఇరవై లక్షల ఎకరాలకుపైగా సాగవుతున్నది. కాలం బాగావుంటే, ఆంధ్రదేశ ప్రజలందరికీ ఈ డెల్టాలపంటే చాలు. కాని ఈ కొత్త నీటిపారుదల అభివృద్ధి కార్యక్రమంయొక్క లక్ష్యం రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలోనూ ఆహారోత్పత్తికి తగిన వనరులను ఏర్పరచడం. క్షామంవల్ల దెబ్బతినే ప్రాంతాల్లో యిటి ఏర్పాటును సమకూర్చడం చాలా అవసరం. క్షామప్రదేశం అనేదే మన రాష్ట్రంలో ఉండకూడదు.

కృష్ణా, గోదావరి, పెన్నా నదుల నీటి పారుదల ప్రాజెక్టులు అమలుజరిగి డాలిక చాలా సంవత్సరాలు పట్టుతుంది. కృష్ణా, గోదావరి డెల్టాలు పూర్తిగా అభివృద్ధి చెందడానికి అనేక పుష్కరాలు పట్టినవి. ఇలాంటి పెద్ద పెద్ద పనులను సంబంధించిన స్కీములవల్ల స్థిరమైన ప్రయోజనాలు చేకూరేవ నేమాట నిజమే కాని, కేవలం ఆయా తాలనే అనుసరించే అభివృద్ధి కార్యక్రమం, ఆ పనులను మా ప్రాంతాల్లోవున్న ప్రజానీకానికి అంతతృప్తిని, ఉత్సాహాన్ని కలిగించదు. ఈ అసంతృప్తిని తొలగించి, అన్ని ప్రాంతాల్లోని ప్రజలనూ, ఉత్సాహంతో పురికొల్పడానికి, ఆయా ప్రాంతాలలో నీటి సదుపాయాలకు చిన్న చిన్న స్కీములనూ, చెరువుల అభివృద్ధి కార్యక్రమాలనూ అమలుజరపడానికి పూనుకోవడం అత్యవసరం. ఇంతియుకుండు అశక్యమూ [illegible] ప్రాంతాల్లో ఇక్కడ [illegible] అత్యంత [illegible] అయితే, నీటి పారుదల స్కీము లను పేరికి వాటిని పూర్తిగా సంబంధం లేకుండా అమలుజరపవలసి వస్తుంది, పెక్కుగా [illegible] ప్రణాళిక ప్రకారం [illegible] అవసరం. అప్పుడు అభివృద్ధి ఒకదానికొకటి పొంతనలేకుండా పురోగమిస్తుంది. [illegible] 1953-55 లో [illegible] కమిటీ [illegible] సంప్రదించి తయారు చేసింది.

ఈ ప్రణాళికలో చేర్చబడిన పెద్ద స్కీములివి:—గుంటూరుజిల్లాలో రొంపేరు మురుగు స్కీము, నెల్లూరుజిల్లాలో రాళ్ళపాడు స్కీము రెండవ ఘట్టం, అనంతపురంలో ఎగువ పెన్నారు, భైరవాని తిప్ప ప్రాజెక్టులు, మైసూరుకు చేర్చబడిన ప్రాంతంలోని తుంగభద్ర ప్రాజెక్టు ఈ స్కీములను విడివిడిగా వివరిస్తాను.

రొంపేరు మురుగు స్కీము పధమట కృష్ణా జిల్లాలో యిప్పటి ముదుగుపోయే అవకాశాలను అభివృద్ధిపరచి జిల్లాలో పొలాలను ముంపునుండి రక్షిస్తుంది. 1946 లో ఆరంభింపబడిన ఈ స్కీము 1955 లో పూర్తి కావచ్చు. 12,375 టన్నుల ఆహార ధాన్యాలు అధికంగా పండుతవి అదనంగా 10,000 ఎకరాల సాగులోకి వస్తవి మురుగు కాల్వల పరిచయం, వెడల్పు చేయడం 100 కి అర్వై పాళ్లు పూర్తి అయినవి. మూడు వంతెనల నిర్మాణం ముగిసింది. రైల్వే వారు నిర్మించవలసిన రెండు వంతెనల్లో ఒకటి పూర్తి అయింది. మిగతా పనులు వచ్చే సంవత్సరం కొనసాగింపబడతవి.

నెల్లూరులో రాళ్ళపాడు ప్రాజెక్టు ఇప్పటి మోపాడు, మాచవరం చెరువులకు నీటిపారుదల వసతిని అధికం చేయడానికే, అదనంగా 2,826 ఎకరాలను సాగులోకి తీసుకొని, రావడానికి, నీరుపారుదల కోటలవద్ద మన్నేరునది కడ్డంగా ఆనకట్టను నిర్మించే ఘట్టం అధిక ఆహారోత్పత్తి కార్యక్రమంకింద పూర్తి చేయబడింది. ఈ ఆనకట్టకు సుమారు ఆరుమైళ్ళ ఎగువన యిదే నదికి అడ్డంగా మరొక జలాశయాన్ని నిర్మించటం ఈ ప్రాజెక్టు రెండవ ఘట్టం 1949 లో పని ఆరంభమై యిప్పుడు కాల్వలను తివ్వడం మురుగ్గా సాగుతున్నది కొన్ని ప్రాంతాల్లో గండ్ల నిర్మాణం పూర్తి చేయబడింది. పెద్దకాలవ పల్లం కాలవలు, వీటికి సంబంధించిన పనులన్నీ పూర్తి చేయబడినవి. వెంకంపేట, జనగలపల్లి, సీతారామపురం పక్కకాల్వల పనులు 1954 లో పూర్తి కావచ్చు, ఇందుమూలంగా సంపత్సరానికి అదనంగా 4,038 టన్నుల చొప్పున ఆహార ధాన్యాలు పండుతవి.

ఎగువ పెన్నారు (ప్రాజెక్టు: అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకాలోని పేరూరు గ్రామ సమీపాన పెన్నారు నదికడ్డంగా ఒక జలాశయాన్ని నిర్మించి, దానికి కుడి పక్కన పదిమైళ్ళ పొడుగున ఒక కాల్వ తవ్వడం ఈ ప్రాజెక్టు సంబంధించిన పని. 1951 లో ఆరంభమైంది ఆరువేల ఎకరాలకు సాగు సదుపాయం కలుగుతుంది. ఈ ప్రాంతాలు తరచు అనావృష్టికి, క్షామానికి గురిఅవుతూ ఉంటవి. ఈ ప్రాజెక్టు కర్నూలుకు పై రాబడికి మాత్రమే కాదు [illegible] ప్రజలకు [illegible] ఉపకరిస్తాయి. [illegible] పనులు నడిపిస్తాయి. ప్రభుత్వ సహాయం ఎంతైనా [illegible] ఈ ప్రాజెక్టు వల్ల ఈ నిధికిచ్చే [illegible].

ఈ ప్రణాళికకు అవసరం అనుకున్న ఖర్చు రు. 84 లక్షలు. ఎదమ వైపు మట్టి ఆనకట్ట ఎత్తు నేయబడింది. మిగతా పనులు ముమ్మరంగా సాగుతున్నవి. పక్క కాలువ పని కూడా మమ్మరంగా సాగుతున్నది. 1955 లో ప్రాజెక్టు పని పూర్తి కావచ్చు. అదనంగా యేడాదికి యూను వేల టన్నుల ఆహారధాన్యాలు పండగలవు.

భైరవానితిప్ప (ప్రాజెక్టు: అనంతపురం జిల్లా, కల్యాణదుర్గం తాలూకా భైరవానితిప్ప గ్రామానికి పైగా నాగరి కడ్డంగా జలాశయాన్ని నిర్మించి, కుడిపక్క కాల్వ పందొమ్మిది మైళ్ళు, ఎడమపక్క కాల్వ [illegible] గోళ్ళ [illegible] యీ ప్రాజెక్టు లక్ష్యం [illegible]

(మిగతా 2 వ పేజిలో)

ఖైదీలకు క్షమాభిక్ష

హైకోర్టు విధులలో జోక్యం లేదని న్యాయమూర్తుల తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 11—

ఆంధ్రరాష్ట్రంలో అన్ని తరగతులకు చెందిన ఖైదీల నందరిని ఆంధ్ర ప్రభుత్వం క్షమించి విడుదల చేయడంవల్ల హైకోర్టు విధులలో జోక్యం కల్గించుకొన్నట్లు కానేరదని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ పి. గోవిందమీనన్, శ్రీ పి. చంద్రారెడ్డిగార్లు నేడు విడి విడిగా ఒకేరకమైన తీర్పు ఇచ్చారు.

ఆంధ్ర ప్రభుత్వం విడుదలచేసిన కొంత మంది ఖైదీలకు సంబంధించిన కేసు లు మద్రాసు హైకోర్టులో విచారణకు వచ్చి నప్పుడు ఆంధ్ర ప్రభుత్వం సర్వ క్షమాపణ కిందకు రాదా అని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించిన సంగతి పాఠకులకు విదితమే. దీనిపై ఆంధ్ర అడ్వకేట్-జనరల్ వాదనలను విన్న తర్వాత న్యాయమూర్తులు ఈ విధంగా చెప్పారు.

నూతన రాష్ట్రావతరణ సందర్భంలో గాని, మరే ఇతర సంతోషపూరితమైన సమయంలో గాని ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటివి విడుదల చేయబడినటు అడ్వకేట్-జనరల్ చూపలేకపోయా సక్రమమైనదా అన విషయాన్ని నిర్ణయించేది ప్రభుత్వంలో ఒక భాగమైన కార్య నిర్వాహక శాఖకు చెందినవారని, అయితే ఎవరైనా తాము నిర్దోషులమని హైకోర్టు ద్వారా ఋజువు చేసుకొనడానికి ఇదేమీ అడ్డురాదని న్యాయమూర్తి శ్రీ పి. గోవిందమీనన్ గారు చెప్పారు.

రాజ్యాంగంలోని 161 వ సూత్రం ప్రకారం, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని 401 వ సెక్షన్ ప్రకారంకూడా శిక్ష విధించబడిన ఖైదీలను విడుదల చేయడానికి అధికారం కలదని, శిక్షలను విధించే అధికారం హైకోర్టుకు మిగిలే ఉన్నదికాబట్టి ఇందుమూలంగా హైకోర్టు విధులలో జోక్యం కల్గించుకొన్నట్లుకాదని, దీని ఫలితంగా అప్పీలులో వున్న కేసులు అవసరమైతే విచారించబడుతాయని న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డిగారు తెలిపారు.

ఇటలీలో కొత్త మంత్రివర్గం

సీనార్ సెల్బా ప్రధానిగా

రోమ్, ఫిబ్రవరి 10—ఇటలీ కొత్త ప్రధాని సీనార్ మారియో సెల్బా నేడు క్రిస్టియన్ డెమొక్రాట్లు, లిబరల్సుతో కొత్త మంత్రివర్గం జాబితా తయారుచేసి, దానిని అంగీకరించుకోసం ప్రెసిడెంట్ ఐనాడీని కలుసుకొన్నారు.

సీనార్ సెల్బా లిబరల్సు పార్టీలున్నా, కమ్యూనిస్టులున్నా ఎంతిమాత్రం కట్టడు.

కొత్త మంత్రివర్గంలో 14 మంది క్రిస్టియన్ డెమొక్రాట్లు, ముగ్గురు లిబరల్ పక్షీయులు ఉంటారు.

రష్యాలో యాటం బాంబుల నిలవలు

స్వీడిష్ పత్రిక అంచనా

స్టాక్ హోమ్, ఫిబ్రవరి 10—సోవియట్ యూనియన్ ఏడాదికి నూరు యాటం బాంబులను లేదా యాటమిక్ గోళాలను తయారుచేస్తూ వుండవచ్చునని స్వీడిష్ రక్షణశాఖ పత్రిక నేడు ప్రకటించింది.

ఇప్పటికే సోవియట్ రష్యాలో అనేక వేలదల యాటమిక్ ఆయుధాలు తయారు చేయబడినాయని, 1960 నాటికి ఈ నిలవలు పదిరెట్లు పెరగవచ్చునని ఈ పత్రిక అంచనా వేసింది.

అయితే, అమెరికాకు ఇప్పటికే మేటికై గాయాటంబాంబులుండవచ్చునని,1960 నాటికి ఇదికూడా పదిరెట్లుఅయినా పెరగవచ్చునని, బ్రిటన్ నిలవలు మాత్రం క్రమంగా పెరుగుతున్నప్పటికీ అంత లెక్కలోకి రీను కొదగినవి కావని ఈ పత్రిక వ్రాసింది.

గాంధేయసిద్ధాంతాల పరిశోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గాంధీ విచార పరిషత్తు ఏప్రిలులో వచ్చే మే నెలలో ఒక వేసంగి శిబిరాన్ని నిర్వహిస్తుంది.

గవర్నరుతో ముఖ్యమంత్రి సంప్రదింపులు

కర్నూలు, ఫిబ్రవరి 11—నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం గారు రాజభవన్ లో గవర్నర్ శ్రీ త్రివేదిని కలుసుకొని మాట్లాడారు.

న్యూఢిల్లీలో జరుగనున్న గవర్నర్ల సమావేశంలో ఉత్పన్నం కాగల సమస్యలకు సంబంధించిన అంశాలపై వారు చర్చ జరిపినట్లు ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాల వారి ద్వారా తెలియవస్తున్నది.

ఆంధ్రప్రభ

మనవి

కృష్ణా రెగ్యులేటర్ - రోడ్డు - బ్రిడ్జికి 13 వ తేదీ శనివారంనాడు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు శంకుస్థాపనోత్సవం జరుపుతున్నందున ఆరోజుకు ప్రత్యేక వ్యాసాలతోను, చిత్రాలతోను అనుబంధాన్ని "ఆంధ్ర ప్రభ" అందజేయ దలచింది. అందువేత మామూలుగా ప్రతి ఆదివారం వెలువడే "ఆదివారపు సంచిక" రేపే అనగా 13 వ తేదీ శనివారం నాడే వెలువడుతుంది దీని వెల రెండణాలు ఆదివారం నాడు మామూలు దిన పత్రిక ప్రకటించబడుతుంది దాని వెల అణా మాత్రమే. పాఠకులు ఇది గమనించాలని మనవి.

మేనేజర్.

ఇరాక్ రాజు ఫైజల్ పాక్ పర్యటన విరమణ

అమెరికా-పాకిస్తాన్ సైనికసంధికి నిరసన

(మన విలేఖరి)

లండన్, ఫిబ్రవరి 10—ఇరాక్ రాజు ఫైజల్ పాకిస్తాన్ పర్యటనను విరమించుకున్నారు.

అమెరికా, పాకిస్తాన్ల మధ్య సైనికసంధికి ఏర్పాట్లు జరుగుతున్నందుకు నిరసనగానే తన పర్యటనను ఇరాక్ రాజు విరమించుకొన్నారు. పరాయి దేశపు రాజుకు తగిన గౌరవ మర్యాదలతో ఆయనకు స్వాగతమివ్వడానికి పాకిస్తాన్ ఇప్పుడు ఏర్పాట్లు చేస్తున్నవి. సైనిక దళాల పెరేడ్ రిహార్సల్ కు కూడా ఉత్తరువులు జారీ చేయబడినవి.

ఇంతకు ముందు ఒకసారి ఇరాక్ రాజు తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు అప్పుడు అందుకుగల కారణాన్ని ఆయన చెప్పలేదు.

అమెరికానుంచి ఆయుధ సహాయం పొందడానికి సౌదీ అరేబియా నిరాకృతి

లండన్, ఫిబ్రవరి 10—

మరొక ప్రపంచ యుద్ధం రాకుండా నివారించడానికి తన యావచ్ఛక్తిని వినియోగించి కృషి చేయగలనని క్రెమ్లిన్ నేటి రాత్రి ప్రతిజ్ఞ చేసింది.

సమస్త ప్రపంచ జాతుల మధ్య శాంతి సుహృద్భావాలను సాధించడమే సోవియట్ విదేశాంగ విధానానికి ప్రధాన ప్రాతిపదిక అని నేడు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలో ఉద్ఘాటించబడింది.

అయితే, తన భద్రత రక్షణ దృష్ట్యా సాయుధబలాల అభివృద్ధి కృషిని సోవియట్ యూనియన్ యథాప్రకారం కొనసాగించడం అత్యంత అవసరమని 9,000 పదాలతో కూడిన ఈ ప్రణాళికలో హెచ్చరిక చేయబడింది కూడా.

సోవియట్ వార్తాసంస్థ "టాస్" చే ప్రకటించబడిన ఈ ప్రణాళికలో తన సరిహద్దులలోను, విదేశాలలోను రష్యా అనుసరిస్తున్న విధానం సమీక్షించబడింది వచ్చే మార్చి 14 వ తేదీన సుప్రీం సోవియట్ పార్లమెంటుకు జరుగనున్న ఎన్నికల సందర్భంగా ఇప్పుడీ ప్రణాళిక ప్రకటించబడింది

ఈ ప్రణాళికలో ఇంకా క్రిందివిధంగా పేర్కొనబడింది.

"దురాక్రమణపరుల బెదిరింపులకు మేము భయపడము. అయితే, మా ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, మొత్తం ప్రపంచంలోని ప్రజల శ్రేయస్సు దృష్ట్యా మేము మున్ముందు శాంతిసాధనకై పట్టుదలతో కృషి చేయగలం.

"ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో కొంతేనే శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కారం సాధ్యం కాబోని వివాదగ్రస్త సమస్య లేదని లేవనే మేము గాఢంగా విశ్వసిస్తున్నాము"

మాస్కో, ఫిబ్రవరి 7—ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్న ఇరవై నాలుగు మంది బ్రిటిష్ వాణిజ్య ప్రతినిధులు నేడు స్టాలిన్ గ్రాడ్ కు వెళ్లారు.

యూరప్ రక్షణకై అర్ధశతాబ్దికి విస్తరించగల

శాంతి ఒడంబడిక

మొలటాఫ్ కొత్త పథకం వివరాలు

ఒడంబడికలో అమెరికాకు స్థానం లేదట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) బెర్లిన్, ఫిబ్రవరి 10—

తమ రాజకీయ వ్యవస్థలు వేరైనప్పటికీ యూరప్ లోని దేశాలన్నీ ఒక యూరోపియన్ సమష్టి రక్షణ ఒడంబడిక చేసుకోవడానికి అనువుగా సోవియట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ మొలటాఫ్ నేటి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశంలో నిర్దిష్ట ప్రతిపాదనలు చేశాడు.

జర్మనీ సమైక్యమయ్యేవరకు తూర్పు, పశ్చిమ జర్మన్ ప్రభుత్వాలు సమాన హక్కులతో ఈ ఒడంబడికలో పాల్గొనవలెనని, ఒడంబడికలో సంతకాలు చేసిన రాజ్యాలు ఒకదానిపై మరొకటి ముట్టడి గానీ, బెదిరింపులను గాని, బలప్రయోగానికి గాని పూనుకోనబోవని హామీ నివ్వగలవని ముష్యూర్ మొలటాఫ్ తన ప్రతిపాదనలలో పేర్కొన్నారు.

పశ్చిమ యూరప్ రక్షణలో పాల్గొంటున్న అమెరికా ఈ ఒడంబడిక పంధ ర్భంగా పేర్కొనబడలేదు.

యూరపులోని రాజ్యాలు మరికొన్ని రాజ్యాలకు వ్యతిరేకంగా కూటములుగా ఏర్పడకుండా వాంచాలని, యూరోపియన్ రాజ్యాలన్నీ తమ సమష్టి రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ముష్యూర్ మొలటాఫ్ అన్నారు

అయితే, పాశ్చాత్య రాజ్యాలకు ఆమోదయోగ్యం కాగలనిసిమ ప్రతిపాదనలు ముష్యూర్ మొలటాఫ్ యింతవరకు చెయ్యకపోవడానికి కారణమేమని చాలామంది ప్రశ్నిస్తున్నారు.

ఇండో-చైనాలో ఫ్రెంచివారు ప్రస్తుతం పరాజయాలను ఎదుర్కొంటున్నందున యింతవరకు అమెరికా, బ్రిటన్ లతో కలిసి పెక్క [illegible] ఫ్రాన్సు విదేశాంగమంత్రి మ్యూసూర్ బిదాల్ విశదీకరణను పదమూడు అన్నింటిపై సోవియట్ విదేశాంగమంత్రి భావిస్తున్నారు

పశ్చిమ, తూర్పు యూరోపియన్ రాజ్యాలు జర్మనీ సమస్యా పరిష్కారమే ముఖ్యమైనదిగా భావిస్తున్నవని సైన్యగొంపప్పటికీ నిజానికి ముఖ్య సమస్య జర్మనీకాదు జర్మనీ సమస్యపై చర్చ వాయిదా పడినా ఇబ్బందిలేదు

ఆసియాలోని సమస్యల పరిష్కారమే రష్యాకు, పాశ్చాత్యరాజ్యాలకు ముఖ్యం అయినందున నాల్గు గంటలపాటు [illegible] పెట్టుల ముష్యూర్ మొలటాఫ్ ఆగ్నేయ [illegible] జరిగిన నేటి సమావేశం వాయిదా పడ్డది.

ఏదేశాలనుంచి ప్రమాదం సంభవించినప్పటికీ తమ సైన్యాలను కొనిరావడానికి రష్యాకు, పాశ్చాత్యరాజ్యాలకు కూడా అనుకూలం వుండగలదని ముష్యూర్ మొలటాఫ్ అన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు తూర్పు, పశ్చిమ జర్మనీలలో పోలీసుబలాలు వుండవచ్చునని, ఈ ఒడంబడిక అమలు జరగడాన్ని పర్యవేక్షించే సంఘాలను తూర్పు, పశ్చిమ జర్మనీలలో ఏర్పాటు చెయ్యవచ్చు నని, ఈ ఒడంబడిక యూరప్ లో దురాక్రమణను, శాంతికి ప్రమాదాన్ని నివారించడమే [illegible] దానికి ప్రత్యేకించబడ్డదని, యూరోపియన్ సైన్య నిర్మాణానికి పాశ్చాత్యరాజ్యాలు చేస్తున్న ప్రయత్నానికి ప్రత్యామ్నాయంగానే ఈ ఒడంబడిక పురోగమించబడ్డదని కూడా ముష్యూర్ మొలటాఫ్ అన్నాడు

డల్లెస్ ప్రాతికూల్యం

యూరప్ రక్షణకు సోవియట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ మొలటాఫ్ ప్రతిపాదించిన ప్రణాళిక మూలంగా పశ్చిమ యూరప్ పశ్చిమ యూరప్ లో విశేష నాగరకత విదేశీ దండయాత్ర ప్రమాదం ఏర్పడగలదని అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ అన్నారు

పాశ్చాత్యరాజ్యాలు అట్లాంటిక్ ఒడంబడికను వదలివేయబోవని, అవి ఆక్రమించడానికి మొలటాఫ్ ప్రణాళిక తోడ్పడకూడదని [illegible] అన్నారు.

స్వతంత్ర సమైక్య జర్మని అవతరణకు పెట్టుల ఎన్నికల ప్రభుత్వంలో [illegible] వరకు ఏదిఏమైనా సైనిక ఒడంబడిక చేసుకొనకుండా వుండడానికి నాలుగు అగ్రరాజ్యాలు ఒడంబడాలని ఒక రేడియో పదమూడు చేసిన సూచనను, బ్రిటిష్ కామన్సు సభ నేడు తిరస్కరించింది.

కేంద్ర జర్మన్ ప్రభుత్వం శాంతి ఒడంబడికకు [illegible] ప్రణాళిక [illegible] ఒడంబడికలు ఏవైనా చేసుకొనడానికి అవకాశం వుండగలదని బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ సెల్విన్ లాయిడ్ అన్నారు.

వివరాలు

ఈ ఒడంబడికప్రకారంగా ఏర్పాటుకాగల ఈ సంఘాలకు అమెరికా, చైనాలు పరిశీలకులుగా తమ ప్రతినిధులను పంపవచ్చునని జర్మని సమైక్యమై, శాంతి ఒడంబడికను [illegible] కార్యాలను [illegible] ఆరంభంలో [illegible] సంహరించబడాలని, జర్మనీలో ఏభాగానికి సాపోంగ్ నా సెకు అన్నారు.

జకార్తా, ఫిబ్రవరి 10—మలయా కమ్యూనిస్టు పార్టీ తన ప్రధాన కార్యాలయాన్ని మలయానుంచి ఇండోనేషియాకు మార్చినట్లు సింగపూర్ నుంచి వచ్చిన వార్తలు నిజంకావని, ఇండోనేషియా సైన్యాలు తూర్పు మలయా ప్రాంతాన్ని ఆక్రమిస్తున్నట్లు వచ్చిన వార్త [illegible] ఉపప్రధాని సాపోంగ్ నా సెకు అన్నారు.

మరొక యుద్ధ నివారణకు శక్తివంచన లేని కృషి

ఎన్నికల ప్రణాళికలో సోవియట్ రష్యన్ కమ్యూనిస్టుపార్టీ వాగ్దానం

వాషింగ్టన్, ఫిబ్రవరి 10—

సాయుధ బలాలను ఆధునిక పద్ధతులపై వృద్ధి చేసుకోవాలనీ నిమిత్తం ఆయుధ సహాయం చెయ్యగలమని అమెరికా ప్రభుత్వం చేసిన సూచనను సౌదీ అరేబియా తిరస్కరించిందని నేడిక్కడ అధికార అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

అమెరికన్ ఉద్యోగులు సూచించిన ఆయుధ సహాయం ఒడంబడికపై విధిపరిస్తు సౌదీ అరేబియా రాజుకు ఆమోదయోగ్యంగా లేదని అమెరికన్ రాయబారికి తెలియజేశారు. ఆరబ్ దేశాలు సౌదీ అరేబియాను అధినాయకంగా [illegible]

పెక్కు నెలలపాటు రహస్యంగా సంప్రతింపులు జరిగిన తర్వాత సౌదీ రాజు తన నిరాకరణ తెలపడం అమెరికా విదేశాంగశాఖ ఉద్యోగులను విస్మయం కలిగించింది. మధ్య ప్రాచ్య ప్రాంతీయ రక్షణను గట్టి బందోబస్తుచేసి, అక్కడగల పలు దేశాలతో కమ్యూనిస్టు వ్యతిరేక కూటమికు దానిని యేర్పరచాలని అమెరికా చేస్తున్న ప్రయత్నాలకిది పెద్ద వ్యాఘాతంగా తగిలింది.

కాని, సౌదీ అరేబియా వర్గాలవల్ల ఈ పథకానికి పూర్తిగా వైఫల్యం పొందే అవకాశం ఏమీ ఏర్పడలేదు సౌదీ రాజు నిరాకరణకు బలి ఆయనకు వచ్చేటట్లు ఒడంబడిక బలాలు త్రిప్ప ప్రాయుధ వద్దు

సౌదీ రాజు ఈ సూచనను ఇప్పుడు నిరాకరించినప్పటికీ, ధహ్రాన్ వద్దగల పెద్ద విమానాశ్రయాన్ని అమెరికా కూడా వినియోగించడానికి వీలుగా సౌదీ అరేబియాలో లోగడ జరిగిన ఒడంబడికకు అంతరాయం మేమీ వుండదని, అది 1961 జూన్ 18 వ తేదీ వరకు అమలులో వుండగలదని అభిజ్ఞులు చెబుతున్నారు

ఆరబ్ లీగ్ లో సౌదీ పక్షముగా కలిసి ఈజిప్టుకు, బ్రిటిష్ ప్రభుత్వానికి సూయజ్ కాలవమండలం గురించి జరుగుతున్న వివాదంవల్లనే సౌదీ అరేబియా యిట్టి వైఖరిని అవలంబించిందని తెలుస్తున్నది.

ఈ సమస్య అరబ్ ప్రపంచానికి ఎంతోమహత్తరమైనపుడు పాశ్చాత్య రాజ్యాలతో పొత్తు పెట్టుకోవడని కొన్ని

సైనిక రక్షణకాల యితర్లన్యానని కిందటి నెలలో "న్యూయార్క్ టైమ్సు" పత్రిక ఒకవార్త ప్రకటించింది.

పాకిస్తాన్, టర్కీ, ఇరాక్, సౌదీ అరేబియా, పర్షియా వుండుతాల కొత్త ప్రాంతీయ రక్షణ కూటమిలో ఈ రెండు దేశాలు సభ్యత్వం వహించవచ్చు నని కూడా ఆ వార్తలో వున్నది.

అయితే ఇరాకు కాని, యుద్ధం ప్రపంచానికి కాని హాని కలిగించగల ఏ ఒడంబడికను చేసుకోరాదని సౌదీ అరేబియా అప్పుడు ప్రకటించింది కూడా.

పండిట్ నెహ్రూకు మహమ్మద్ ఆలీ లేఖ

కాశ్మీర్ రాజ్యాంగసభ నిర్ణయాన్ని నిరసించాలని

కరాచి, ఫిబ్రవరి 10—పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ ఆలీ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు ఒక లేఖ వ్రాస్తూ ఇండియన్ యూనియన్ లో విలీనం కారణం ప్రజావసరాలు ఇటీవల కాశ్మీర్ రాజ్యాంగసభ చేసిన నిర్ణయాన్ని నిరసించవలసిందిగా ఆయనను కోరినారని తెలుస్తున్నది.

ప్రస్తుతం తూర్పు బెంగాల్ లో పర్యటిస్తున్న పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ ఆలీ నిన్న సిల్హెట్ లో ఈ విషయంగా ఒక ప్రకటన చేసిన సంగతి పాఠకులకు విదితమే.

రామమూర్తి యాత్రాస్పెషలు
40 క్షేత్రములు కాశీ యాత్ర 52 రోజులు
19.2.54 తేదీన బెజవాడనుంచి బయలుదేరి అన్నవరం, సింహాచలం, పూరి, కలకత్తా, గయ, కాశీ, హరిద్వారం, ఢిల్లీ, బొంబాయి, పండరీపురం, [illegible] చలం యాత్రలు సేవించి బెజవాడ చేరును
2 పూటల భోజనంతోసహా రైలు టిక్కెట్టు రు. 280/-
1 పూట భోజనంతోసహా రైలు టిక్కెట్టు రు. 240/-
స్వంతి సామానుతో వంటమనిషి రైలు టిక్కెట్టు రు. 200/-
12 [illegible] పిల్లలకు అర్ధటిక్కెట్టు
వివరములకు ఆరైకురుకట్టా రామమూర్తి, [illegible] గాంధీనగర్ [illegible]

పగులగొట్టుచున్న తలనొప్పియా?

సారిడన్‌ను పుచ్చుకోండి

దీనిలో యాస్పిరిన్‌గాని, మత్తు మందులుగాని లేవు-పుచ్చుకొన్నతరువాత నిరుత్సాహపరచే లక్షణములు కలుగవు సారిడన్ నొప్పిని పోగొట్టును!

ఇదిగో మీకు అవకాశం

మాది జీవితం, అగ్ని, మోటార్, మిస్ లేనియస్ భీమాల వ్యాపారంచేసే కాంపోజిట్ ఆఫీసు ఇటీవలి మా వ్యాల్యుయేషన్ రిపోర్టునుబట్టి చూచినచో మితవ్యయంగా నిర్వహింపబడుచున్న సంస్థయని తెలియగలదు మా జీవిత పాలిసీ హోల్డర్లు బోనసుల వరాలుగా లాభాలు పొందుతారు మా ఖాతా దారు లందరికీ వ్యక్తిగతంగా సేవ చేయడం మాకుపరిపాటి

పర్ పెర్మనెంట్ రెన్యూవల్ కమిషనుల రూపంలో మేము మా సేల్స్‌మన్‌కు నిరంతర సంబంధం కలుగజేస్తున్నాము సేల్స్ మెన్‌ను రిక్రూటుచేసి, ఎన్నుకొని శిక్షణ ఇవ్వగలవారు మాకు కావలెను. సరియైనవారికి జీవితాంతంవరకు మాతో సంబంధం కలిగివుండే అవకాశం చిక్కుతుంది.

హిందూస్తాన్ ఐడియల్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, (ఇండియాలో 1935 లో స్థాపింపబడింది) మచిలీపట్టణం.

సెంట్రల్ ఆఫీసు: పో. బా. నెం. 1601, 32/33, లింగిచెట్టి వీధి, మద్రాసు-1

ఇండియా గవర్నమెంటు

సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు

వేలం నోటీసు

1954 మార్చి 21 నుండి 1955 ఫిబ్రవరి 28 వరకు దిగువ చెట్ల ఫలసాయమును అనుభవించుటకు విశాఖపట్టణం విమానాశ్రయంవద్ద 2-3-54 ఉ|| 10 గం||కు విశాఖపట్టణం ఏరోడ్రోం ఆఫీసరుగారి ఆఫీసువద్ద మొత్తంగా గాని, ఒక్కొక్కటిగా గాని బహిరంగ వేలంలో అమ్మబడును.

"సుమారు 2,500 తాటిచెట్లు, 830 మామిడిచెట్లు, 65 సపోటా, 9 కుంకుడు, 12 చింత, 180 కొబ్బరి, 2 పనస, 90 జీడి మామిడి, 8 మునగ, 5 బటావియా, 10 గులాబి-జామిన్, 24 జామచెట్లు

ఏరోడ్రోం ఆఫీసుతో ఏర్పాటుచేసుకొని చెట్లను తనిఖీ చూసుకోవచ్చును పాటు పెటదలచినవారు వేలం ప్రారంభానికి ముందు ధరావతు సొమ్ము క్రింద రు 100/- డిపాజిట్టు కట్టవలెను గెలుపొందని పాటదారులకు వేలం తరువాత యీ సొమ్ము వాపసు చేయబడును సివిల్ ఏవియేషన్ డైరక్టరు జనరల్ గారి ఆమోదమునకు లోబడి అమ్మకం జరుగును వారి తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను వుంటుంది షరతులు, నిబంధనలు గురించిన మిగతా వివరాలు ఏరోడ్రోం ఆఫీసరు ఆఫీసు నుండి పొందవచ్చును

ఆర్. పి. ఓ. సెన్నార్,
ఏరోడ్రోం ఆఫీసరు, విశాఖపట్టణం.
సివిల్ ఏరోడ్రోం, విశాఖపటణం

ఒరిస్సా గవర్నర్

శ్రీ కుమారస్వామి రాజాగారిచే ప్రమాణస్వీకారం

కటక్, ఫిబ్రవరి 10—ఒరిస్సా గవర్నర్‌గా నియమితులైన శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు నేడు ప్రమాణస్వీకారం చేశారు ఒరిస్సా ప్రధానన్యాయమూర్తి శ్రీ లింగరాజ్ పాణిగ్రాహిగారు రాజభవన్‌లో ఆయనచే ప్రమాణస్వీకారం చేయించారు ఈయన పూర్వం గవర్నర్‌గా వున్న మిస్టర్ ఫజల్ అలీ రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ చెయిర్మన్‌గా నియమించబడ్డారు.

శ్రీ రాజాగారు సతీమణితో సహా మద్రాసు నుంచి నేడిక్కడికి వచ్చారు ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్. కృష్ణచౌదరిగారు, ఇతర అధికారులు, అనధికారి ప్రముఖులు ఈయనకు స్వాగతమిచ్చారు.

ప్రమాణస్వీకారోత్సవానికి ముందు ఒరిస్సా మిలిటరీ పోలీసులు సైనిక వందనం చేశారు

గోడను ఎదురుకుల ప్రతిఘటనవల్ల గాను జోధపూర్‌లో ఉద్యోగం వాదాపు విరమించిన కమిటీ తను ప్రభుత్వం వార్తావాలు వేసిందన్న ప్రసారం రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ జయనారాయణ్ వ్యాస్ ఖండించారు.

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 12 శుక్రవారం

విచారణ సంఘాలు: ప్రభుత్వ వైఖరి

మద్యపాన నిషేధాన్ని విరమించడమా? సవరించడమా? లేక సాగించడమా?— ఈ ప్రశ్నలపై సమగ్ర విచారణ తర్వాత తగు సూచనలు చేయడం నిమిత్తమే ఆంధ్ర ప్రభుత్వం శ్రీ రామమూర్తి కమిటీని నియమించింది. ప్రజ్ఞావంతులని, పరిపాలనానుభవం కలవారని, నిజాయితీపరులని, నిష్పాక్షికంగా నివేదించగలవారని ఈ కమిటీలోని ముగ్గురు పెద్దలకు ఈ గురుతర బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది తమకు వేరే పనులున్నా, తమ కాలం అమూల్యమైనదైనా, ఆంధ్రరాష్ట్రానికి ఈ విషయంలో కూడినంత సేవ చేద్దామనే సదుద్దేశంలోనే వారు కమిటీ సభ్యులుగా పనిచేయడానికి సమ్మతించారు.

తమ కివ్వబడిన వ్యవధి అతి స్వల్పమైనా, శ్రమను పాటించక అన్ని ప్రాంతాలలో పర్యటనచేసి, అందరి అభిప్రాయాలను రామమూర్తి కమిటీ వారు తెలుసుకున్నారు. తెలుసుకున్న మీదట, తమ నివేదికను సిద్ధపరుస్తున్నారు కూడా త్వరలో—బహుశా మరి రెండు, మూడు రోజులలోనే—వారు దాన్ని ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

ఏ యే సూచనలను రామమూర్తి కమిటీ తన నివేదికలో చేయనున్నదో ముందుగానే ఎవ్వరికీ తెలియదు. ఏమైనా అది చేయగలిగింది సూచనలనే కాని, ఆదేశాలను కాదు తనకు మనస్కరిస్తే ప్రభుత్వం నివేదికలోని అంశాలకు పూర్తిగా సమ్మతించవచ్చు; లేదా, పూర్తిగా తిరస్కరించవచ్చు. ఇదీ కాకపోతే కొన్ని అంశాలకు సమ్మతించి, మరి కొన్నింటిని తిరస్కరించవచ్చు. ఈ విషయంలో ప్రభుత్వానికి సంపూర్ణమైన స్వేచ్ఛ వున్నది

కాని, అసలు నివేదిక వెలువడకముందే దాన్ని బుట్టదాఖలు చేయమన్నామనే ధోరణిలో ప్రకటనలు చెయ్యడం ప్రభుత్వ సభ్యులైన వారికి—విశేషించి ఉప ముఖ్యమంత్రికి—భావ్యం కానేరదు అయినా శ్రీ సంజీవరెడ్డిగారు "ముప్పైఏ సంవత్సరాలపాటు మద్యనిషేధంకోసం ఆందోళన సాగించిన కాంగ్రెసు మద్యనిషేధ విధానాన్ని రద్దు పరచడం కల్ల" అంటూ మొన్న జగ్గయ్యపేట సభలో ఉద్ఘాటించారు ఏ. పి. సి. సి అధ్యక్షులుగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఇదే ధోరణిలో పలుకుతున్నప్పటికీ అది వేరే విషయం. ఆయన ఆంధ్ర ప్రభుత్వ సభ్యుడు కాదు; రామమూర్తి కమిటీ నియామకంతో ఆయన కెట్టి సంబంధం లేదు కూడా. పోతే తామే రామమూర్తి కమిటీని నియమించిన ప్రభుత్వానికి ఉప ముఖ్యమంత్రిగా వుండికూడా శ్రీ సంజీవరెడ్డిగారు ఆ కమిటీ నివేదిక ఇంకా చేతికి అందకముందే మద్యనిషేధం కొనసాగింపును సిఫారసు చేస్తే తప్ప అది బుట్టదాఖలు కానున్నదని ధ్వనించడం—సబబేనా—ఎంత మాత్రం భావ్యం కాదు.

ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చి, దాన్ని అమలుజరపడం కోసమే కమిటీ నియామకం తతంగాన్ని చేస్తున్నదని అనడం వలె—ఈ ధ్వని వచ్చేటట్లు ఈమధ్య స్వామి సీతారామ్ గారు ఒక శోచనీయ ప్రకటన చేశారు—నివేదికను చూడనైనా చూడకుండా, అది తాము కోరినవిధంగా సూచనలు చేస్తే తప్ప, దాన్ని తిరస్కరించగలమని చెప్పడం కూడా విచారణ సంఘాన్ని, దానిలోని సభ్యులను అగౌరవపరచడం తప్ప వేరు కాదు నిజానికి ఈసారి రామమూర్తి కమిటీ సభ్యుల "అనుభవం" తర్వాత, మున్ముందు ఆంధ్ర ప్రభుత్వం కమిటీలలో పని చేయడానికి అనర్హులైన పెద్దలు సంకోచించవచ్చు.

అయితే, ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు రామమూర్తి కమిటీపట్ల సముచిత వైఖరిని అవలంబించడం ఎంతైనా ముదావహ విషయం. ఆ కమిటీ నివేదిక వచ్చేవరకు ఆగి, దాన్ని సూచనలను పరిశీలించి తనకు ఉచితమనితోచిన నిర్ణయాన్ని ప్రభుత్వం చేయగలదని నిన్న కూడా పంతులుగారు పునరుద్ఘాటించారు. ఇది ఆ కమిటీని గౌరవించడమే కాక, ప్రభుత్వం తనను తాను గౌరవించుకొనడం కూడా.

మద్యనిషేధం కొనసాగాలా, లేదా అనే సమస్యను మేమిప్పుడు చర్చించడం లేదు మేము చెప్పగోరుతున్నది విచారణ సంఘాల పట్ల ప్రభుత్వ వైఖరిని గురించి మాత్రమే. నివేదిక వచ్చేవరకు వేచివుండి, దాన్ని సాదరంగా, సముచితంగా, సమగ్రంగా పరిశీలించడానికైనా సంసిద్ధత చూపలేని పరిస్థితిలో విచారణ సంఘాలను నియమించడం ప్రజాధనాన్ని వృథాచేయడం తప్ప వేరు కాదు

పెప్సూలో ఎన్నికలు

మెజారిటీ స్థానాలను గడించడానికి కాంగ్రెసు కృషి

పాటియాలా, ఫిబ్రవరి 8—పెప్సూలో రెండవసారి సాధారణ ఎన్నికలు ఇక పదిరోజులలో ప్రారంభం అవుతాయి ఈ రాష్ట్రపు అసెంబ్లీ సభ్యుల సంఖ్య 60 1952 జనవరిలో లాగానే ఇప్పుడుకూడా ఈ రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడుతుందా అని రాజకీయ పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు

ఏ కారణాల వల్ల రాజకీయ అస్థిరత ఏర్పడిందో అవే పరిస్థితులు యింకా మిగిలివున్నాయి పెప్సూ కంతటకూ నాయకత్వం వహించగల ఒకేఒక పార్టీ లేదు వివిధ పార్టీలు ఎన్నికలకోసమని ఒడంబడికలు కుదుర్చుకొన్నాయి కొత్తగా ఏర్పడిన ఈ సంబంధాలు నిలుస్తాయనే హామీ కనిపించడం లేదు

పెద్ద రాజకీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెసు మాత్రమే సుసంఘటితంగా పటిష్ఠంగా వుంది ఈ పార్టీ అన్ని నియోజకవర్గాలలోనూ పోటీ చేస్తున్నది స్పష్టమైన మెజారిటీ గడించగలనని కాంగ్రెసు పార్టీ దృఢంగా విశ్వసిస్తున్నది.

కర్నూలులో సర్వోదయ కార్యకర్తల సమావేశం

కర్నూలు, ఫిబ్రవరి 10—మద్యనిషేధాన్ని రద్దు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యల గురించి యోచించేనిమిత్తం సర్వోదయ ఉద్యమ ప్రధాన కార్యకర్తల సమావేశం ఫిబ్రవరి 17, 18 తేదీలలో ఇక్కడ జరుపబడుతుంది.

ఈ సభకు ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డ ఆచార్య ధర్మాధికారి, శ్రీమతి పుష్పాబెన్‌గార్లు సమావేశానికి హాజరవుతారని భావింపబడుతున్నది

ఆంధ్ర సర్వోదయశాఖ తరఫున ఈ దిగువ పేర్కొనబడ్డవారు సమావేశానికి హాజరుకానున్నారు: శ్రీయుతులు మోతే నారాయణరావు, స్వామి సీతారామ్, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, చెరుకువాడ వెంకట నరసింహం, వల్లూరు సుబ్బారాయుడు, ఉన్నవ గోపాలకృష్ణయ్య, కె. రామలింగారెడ్డి, అల్లూరి లక్ష్మీనారాయణ, ఉప్పులూరి వెంకటకృష్ణయ్య, [illegible] బ్రహ్మం, [illegible] శ్రీరాములు, [illegible] వెంకటకృష్ణయ్య, [illegible] రాజా కృష్ణమరాజా, కొలిపాక ఆనందరామ [illegible] వర్మ, లింగం రాజగోపాలరావు గార్లు.

ఇండియాలో రసాయనిక పరిశ్రమలు

స్థాపించడానికి జపాన్ సంసిద్ధత

బొంబాయి, ఫిబ్రవరి 10—ఇండియాలోని ప్రైవేటు పెట్టుబడుల సహకారం ద్వారా ఇండియాలో ప్రధానమైన రసాయనిక పరిశ్రమలను స్థాపించడానికి జపాన్ ఉత్సాహపడుతున్నదని నేడు ఇక్కడ జపాన్ వైద్య, రసాయనిక ద్రవ్య రాయబారవర్గం నాయకుడు మిస్టర్ ఫుసాజో ఇంటా ప్రకటించాడు

తనకు కావలసిన ముడిపదార్థాలను ఇండియాయిస్తే, అందుకు ప్రతిగా వస్తు మార్పిడి పద్ధతిలో ఔషధాలను, రసాయనిక ద్రవ్యాలను జపాన్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నదని ఆయన అన్నాడు

జపాన్‌లోని ఔషధ నిర్మాణ కర్మాగారాలలో తయారయ్యే మందులు ప్రపంచంలోని ఏ దేశం మందులకు తీసిపోవన్నాడు ఇండియా విద్యార్థులు జపాన్ వైద్యశాలల్లోను, ఔషధకర్మాగారాలలోను శిక్షణ పొందవచ్చునన్నాడు.

8 మంది సభ్యులుగల ఈ రాయబారవర్గం ఢిల్లీకి వెళ్ళి అక్కడ రసాయనిక పరిశ్రమల స్థాపన విషయంలో ఇండియా ఆరోగ్య మంత్రితో సంప్రదించగలదు

జపాన్‌లో మోటారుకార్ల పరిశ్రమ

జపాన్ లో 1953 లో మొత్తం 46,167 మోటారుకార్ల ఛాసిస్‌లు నిర్మించబడినట్లు జపాన్ ఆటోమొబైల్ ఇండస్ట్రీ అసోసియేషన్ నివేదిక తెలుపుతున్నది 1952లో 38,964 ఛాసిస్ నిర్మించబడ్డాయట

1953 లో జపాను 1,089 మామూలు కార్లను, 9 చిన్న కార్లను ఎగుమతిచేసింది 1952 లో ఈ సంఖ్య క్రమంగా 849,6 మాత్రం

1953లో 18,443 గాసొలైన్ బస్సు, 9,018 డీసెల్ బస్సు నిర్మించబడ్డాయి

"పత్రికా ప్రకటనలు కొంతకాలం మానేస్తాను"

శ్రీ సంజీవరెడ్డిగారి అభిభాషణ

నర్సరావుపేట, ఫిబ్రవరి 9—డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కర్నూలునుంచి కారులో 8వ తేదీ రాత్రి 9 గంటలకు ఇచ్చటికి వచ్చారు ఆయన విజయవాడకు వెళుతూ రాత్రి ఇచ్చట మకాం చేశారు.

రహదారీ బంగళాలో మిత్రులు, అభిమానులు ఆయనను కలుసుకున్నారు ఈ రోజు ఉదయం ఇచ్చటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటు స్థానిక అధికారులతో శ్రీ సంజీవరెడ్డిగారు కొంతసేపు మాట్లాడారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడవలసిందని కోరగా తీవ్రంగా బయలుదేరే సన్నాహంలో వున్నందువల్ల వీలుపడదని, పైగా కొంతకాలంవరకు పత్రికా ప్రతినిధులతో సమావేశాలుగాని, పత్రికా ప్రకటనలు గాని విరమించదలచానని ఆయన చెప్పారు

వచ్చేరోజు రాత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి ఆతిథ్యాన్ని స్వీకరించారు ఉదయం 8 గంటలకు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారితో కలిసి విజయవాడకు వెళ్ళారు.

ఆంధ్ర దేశంనుంచి మద్రాసుకు బియ్యం

త్వరితంగా రప్పించడానికి అధికారుల సమాలోచనలు

మద్రాసు, ఫిబ్రవరి 10—ప్రస్తుతం మద్రాసులో బియ్యంధర హెచ్చుగా వున్నందున దానిని తగించేనిమిత్తం ఆంధ్ర దేశంనుంచి సుమారు 72,000 టన్నుల బియ్యాన్ని త్వరితంగా రవాణా చేయించి మద్రాసు మార్కెట్టుకు నింపివేసే విషయమై నేడు సెక్రటేరియట్‌లో ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాల అధికారులు సమావేశమై చర్చించారు

మద్రాసు ప్రభుత్వం కోసం ఆంధ్ర ప్రభుత్వం సేకరించిన బియ్యం రవాణాకు సిద్ధంగా వున్నదనీ, ఇదికాక ప్రైవేటు వర్తకులకు కూడా 34,000 టన్నుల ఎగుమతికి పర్మిట్లు యివ్వబడినాయనీ తెలుస్తున్నది

మార్కెట్‌లో న్యాయమైన ధరలకు బియ్యం అమ్మేనిమిత్తం ట్రిప్లికేన్ అర్బన్ కో-ఆపరేటివ్ సొసైటీకి కూడా ఎగుమతి పర్మిట్ యివ్వాలని మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది మద్రాసులోని చౌక డిపోలకు కూడా బియ్యం సప్లయి చేయాలని మద్రాసు ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది

రవాణా త్వరితంగా జరగడానికి గాను వివిధ కేంద్రాలలో బియ్యం తనిఖీ అధికారులను వెంటనే నియమించాలని ఆంధ్ర ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

నేటి సమావేశంలో మద్రాసు వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఏ. గోపాలస్వామి, ఇండియా ఆహారశాఖ డైరెక్టర్ మిస్టర్ మహబూబ్ [illegible], మద్రాసు సివిల్ సప్లయి కమిషనర్, ఆంధ్ర రెవిన్యూబోర్డు మెంబరు శ్రీ యం. వి. రాయ్ గార్లు పాల్గొన్నారు.

ఏ ఒక భాషకు మెజారిటీ లేని జిల్లాలు 12 కలవట

—పశ్చిమ, దక్షిణ, మధ్య భారతాలలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—

ఇండియాలోని దక్షిణ, పశ్చిమ, మధ్య ప్రాంతాలలో—గ్రేటర్ బొంబాయితో కూడా కలుపుకొని—మొత్తం 12 జిల్లాలలో ఏ ఒక భాష మాట్లాడేవారుకూడా అధిక సంఖ్యాకులుగా లేరని భాషలవారీగా యిక్కడవున్న జనాభా లెక్కల పరిశీలనవల్ల తెలియవచ్చింది.

ఇండియాలోని తూర్పు ఉత్తర మండలాలకు సంబంధించిన జనాభా లెక్కలు భాషలవారీగా యిక్కడ లభించలేదు

పై చెప్పిన 12 జిల్లాలు తప్ప ఈ ప్రాంతాలలోని తక్కిన జిల్లాలన్నీ మరాఠీ, గుజరాతీ, తెలుగు, తమిళ, కన్నడ, మళయాళం, హిందీ భాషా ప్రాంతాలలో ఏదో ఒకదానిలో చేరేవే

ఏ ఒక భాష మాట్లాడేవారు కూడా అధిక సంఖ్యాకులుగా లేని జిల్లాలివి — గ్రేటర్ బొంబాయి, దక్షిణ కెనరా, నీలగిరి, మద్రాసు, కూర్గ్, బెంగుళూరు, మైసూరు, బీదర్ (హైదరాబాద్), బస్తర్, బేతుల్, నిమార్ (మధ్యప్రదేశ్), నిమార్, ధార్, ఝాబువా (మధ్యభారత్)

ఝాబువాలో చాలామంది "భీల్" అనే కొండజాతివారిభాష ఎక్కువ వాడుకలో వున్నది.

మరాఠీ భాష మాట్లాడేవారు బొంబాయి, హైదరాబాద్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో, 1,16,727 చదరపుమైళ్ళ విస్తీర్ణంకల ప్రాంతంలో వున్నారు ఈ ప్రాంతాలలోగల జనాభా 2,88,84,572 కాగా, వీరిలో నూటికి 80 వంతులమంది మరాఠీలు

గుజరాతీలు బొంబాయి, సౌరాష్ట్ర, కచ్ రాష్ట్రాలలో 71,311 చదరపుమైళ్ళ ప్రాంతంలో వున్నారు ఈ ప్రాంత జనాభా 1,61,01,754 కాగా, వీరిలో నూటికి 94 వంతులమంది గుజరాతీలు.

ఇలాగే మద్రాసు, మైసూరు, హైదరాబాద్ రాష్ట్రాలలో 1,05,306 చదరపుమైళ్ళ ప్రాంతంలో తెలుగువారున్నారు ఈ ప్రాంతంలోగల 3,12,75,636 మందిలోను నూటికి 85 వంతులమంది తెలుగువారు

తమిళులు మాత్రం ఒక మద్రాసు రాష్ట్రంలో మాత్రమే 49,490 చదరపుమైళ్ళ ప్రాంతంలో వున్నారు. ఈ ప్రాంతంలోని మొత్తం జనాభాలో 2,89,15,427 మందిలోను నూటికి 82 వంతుల మంది తమిళులు

మైసూరు, బొంబాయి, హైదరాబాద్ రాష్ట్రాలలో, 64,304 చదరపుమైళ్ళ ప్రాంతంలోగల 14,678,751 మందిలోను నూటికి 72 వంతుల మంది కన్నడుగు లున్నారు

మద్రాసు, కేరళ రాష్ట్రాలలో 14,988 చదరపు మైళ్ళ ప్రాంతంలోగల 1,40,38,767 మందిలో నూటికి 69 వంతుల మంది మళయాళీలు వున్నారు

మధ్యప్రదేశ్, మధ్యభారత్ భోపాల్, వింధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని 1,31,38 చదరపుమైళ్ళ ప్రాంతంలోగల 2,2470 23 మందిలోను నూటికి 85 వంతులమంది హిందీ మాట్లాడేవారు.

గ్రేటర్ బొంబాయిలోగల 28,39,270 మందిలోను నూటికి 44 వంతుల మంది మరాఠీలు అంటే తక్కిన భాషలు మాట్లాడేవారికంటే వీరే ఎక్కువన్నమాట. వీరితర్వాత గుజరాతీలు వస్తారు మొత్తం జనాభాలో వారు నూటికి 18 వంతులమంది వున్నారు. ఉర్దూ మాట్లాడేవారు నూటికి పదివంతుల మంది వున్నారు ఇతర భాషలు మాట్లాడేవారు నూటికి 28 వంతులవరకు వున్నారు

బెంగుళూరు జనాభాలో నూటికి 49 వంతులమంది కన్నడిగులు, 18 వంతుల మంది తెలుగువారు, 17 వంతుల మంది తమిళులు, పదివంతులమంది హిందుస్థానీ మాట్లాడేవారు వున్నారు

బీదర్‌లో (హైదరాబాద్) నూటికి 39 వంతులమంది మరాఠీలు, 25 వంతుల మంది కన్నడిగులు, 16 వంతుల మంది ఉర్దూ మాట్లాడేవారు, 15 వంతులమంది తెలుగువారు వున్నారు.

బస్తర్ (మధ్య ప్రదేశ్) జనాభా 9,13,74 మంది. ఇక్కడ ఎక్కువగా కొండ జాతివారి భాషలు వాడుకలో వున్నవి నూటికి 29 వంతుల మంది హల్బీ 27 వంతుల మంది గోండీ 20 వంతుల మంది మురియా భాషలు మాట్లాడుతారు

ఇక తెలుగువారు అధిక సంఖ్యాకులుగావున్న జిల్లాలేవో, వాటిలో తెలుగువారు ఎంతమందివున్నారో క్రింద వివరించబడింది.

తెలుగువారు—ఆంధ్రరాష్ట్రం—అనంతపురంలో నూటికి 79 వంతులమంది, చిత్తూరులో 74 వంతులమంది, కడపలో 87 వంతుల మంది, తూర్పు గోదావరిలో 97 వంతుల మంది, పశ్చిమ గోదావరిలో 97 వంతుల మంది గుంటూరులో 93 వంతుల మంది, కృష్ణాలో 94 వంతులమంది. కర్నూలులో 86 వంతుల మంది, నెల్లూరులో 91 వంతులమంది, శ్రీకాకుళంలో 89 వంతుల మంది, విశాఖపట్నంలో 96 వంతులమంది వున్నారు

మైసూరు—కోలారులో నూటికి 54 వంతుల మంది

హైదరాబాద్—హైదరాబాద్‌లో నూటికి 53 వంతుల మంది మహబూబ్‌నగర్‌లో 84 వంతులమంది, [illegible] 88 వంతుల మంది [illegible] 94 [illegible] వంతుల మంది, [illegible] వంతుల మంది, [illegible] వంతుల మంది, [illegible] బాద్ 82 వంతుల మంది

మైనర్ ఇరిగేషన్

(1 వ పేజీ తరువాయి)

వున్న ఆయకట్టుకు వందల ఎకరాలతో కలుపుకొని మొత్తం ఎనిమిది వేల ఎకరాలకు ఈ ప్రాజెక్టు వలన నీటి సరఫరా చెయ్యవచ్చును ఇందు అంచనా వెయ్యబడిన ఖర్చు మాటకేమి లక్షలు సాగులోకి వచ్చే ప్రాంతాలు రాయదుర్గం, కల్యాణదుర్గం తాలూకాలకు చెందినవి ప్రాజెక్టు పూర్తియైన తర్వాత ఏడాదికి పదిహేను వందల టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండగలవు 1951 లో ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరిగినా, మైసూరు రాష్ట్రంలో ముంపు అయ్యే భూమి విషయంలో ఆ ప్రభుత్వంతో ఒడంబడిక కుదరకపోవడంవలన పని సాగలేదు ఒకటి రెండేండ్లలో ప్రాజెక్టు అమలుపరచడం ఆరంభం కావచ్చు

ఇక తుంగభద్ర ప్రాజెక్టు విషయం ఆంధ్ర రాష్ట్రం యేర్పడే దాని కి ముందు మద్రాసు రాష్ట్రంలో ఆరంభించిన వివిధ ప్రయోజనాలు కలిగిన స్కీము తుంగభద్ర ప్రాజెక్టు ఒక్కటే కాని, ఆంధ్రరాష్ట్ర అవతరణానంతరం యీ ప్రాజెక్టు స్వరూపంలో మార్పు వచ్చింది ప్రాజెక్టు ప్రధాన కార్యక్రమ ప్రాంతం బళ్ళారి జిల్లా హాస్పేట తాలూకాలోనిది కావడం వలన అది మైసూరుకు చెందింది ఈ ప్రాజెక్టు క్రింద మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు కర్నూలు జిల్లాలోని ఆలూరు, ఆదోని, పత్తికొండ తాలూకాలలో 1,57,924 ఎకరాలు సాగులోకి వస్తవి మొత్తం ఖర్చు 21.5 కోట్లు అంచులో ఆంధ్ర రాష్ట్రపువాటా పన్నెండుకోట్ల రూపాయలకు పైగా వుంటుంది ప్రాజెక్టు పూర్తియైన తరువాత, డెబ్భైఆరువేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది ఆంధ్రరాజధాని కర్నూలులో వినియోగింపబడుతున్న విద్యుచ్ఛక్తి అంతకుపూర్వం ఉన్న దానికంటే మూడురెట్లు అన్నమాట మాచ్‌ఖండ్ వల్ల యింకా ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. అంతేకాక, గ్రామీణ పరిశ్రమలు విద్యుచ్ఛక్తితో మరల పుంజుకోగలవు కాయకష్టాన్ని తగ్గించే యంత్రాల ఉపయోగానికి వీలవుతుంది దీనివల్ల గ్రామ జీవితంలోని విసుగూ, నైరాశ్యం తొలగిపోయి, ఆరోగ్యమూ, ఉత్సాహమూ, ఆనందమూ ఇనుమడిస్తాయి

అనకట్టకూ అనకట్ట పై గోడకూ విద్యుచ్ఛక్తి ఉత్పత్తికీ, నీటి పాయుదలకూ సంబంధించిన పనులన్నీ పూర్తి అయినవి. కింది కాల్వ దిగువ, కర్నూలు వైపు పనులు చురుగ్గా సాగుతున్నవి హైలెవల్ కెనాల్ నీటిపాయుదల విధానం పని పూర్తి అయింది దిగువ యింకా సాగుతున్నది హైలెవల్ ఆక్విడెక్టువరకు, పవర్ కాల్వకూ క్రింది కాల్వకూ నీరు వదలి పెట్టబడింది

ఆంధ్రరాష్ట్రం యేర్పడిన తర్వాత నూతన ప్రభుత్వం నీటిపాయుదలకు గురించి,—వాటికి సంబంధించిన ప్రాజెక్టులను గురించి సమీక్ష చేసి, అన్ని ప్రాంతాలకు ముఖ్యంగా అనావృష్టికి, క్షామానికి లోనయ్యే ప్రాంతాలకు నీటిపాయుదల వసతులను సమకూర్చడానికిగానూ, రాష్ట్రంలోని వనరులను సరిగా పూర్తిగా వినియోగపరిచేదానికిగానూ ఒక సమగ్రమైన ప్రణాళికను తయారుచేసింది.

తుంగభద్ర హైలెవల్ కెనాల్, క్రొత్తగండికోట, కడప-కర్నూలు కాల్వ అభివృద్ధి, సిద్ధేశ్వరం, నందికొండ, వంశధార, పులిచింతల మొదలైన స్కీములను మొదటి రెండవ పంచవర్ష ప్రణాళికలలో చేర్చవలసిందిగా 1953 నవంబర్‌లో యీ ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌ను కోరింది గోదావరిపైని నిర్మించే ప్రాజెక్టును కూడా వీటితోపాటు సిఫార్సు చేసియున్నారు ఆ స్కీముపేరు యేదో ఇంకా నిర్ధారణ కాలేదు అప్పటి ఉద్దేశం, మనకు ముఖ్యమైన ప్రాజెక్టును గురించి, అందుకు అనేక విధాలుగా అవసరమయ్యే సహాయం గురించి ప్లానింగ్ కమీషన్ విశదపరచి, వివరంగా ప్రణాళికలను తరువాత పంపాలనీ అనుకున్నాము ప్రస్తుతానికి మన ప్రాయ యిది. ఫలితాలు తక్షణమే సాధించుకోలేము డబ్బు, యంత్రాల అందుబాటు వగైరా అనేక ముఖ్య విషయాలపై యీ ప్రాజెక్టుల నిర్మాణం ఆధారపడి ఉంది నదీలోయలు కేవలం రాష్ట్ర పరిధుల్లోనే లేవు కాబట్టి, కొన్ని సందర్భాల్లో యితర రాష్ట్రాలతో ఒడంబడికలు కుదుర్చుకోవలసి వుంటుంది పైగా కొన్ని స్కీములకు భారీ యెత్తు పెట్టుబడి, నిర్మాణం అవసరం. అందుకు కేంద్ర సహాయము కావలెను

కృష్ణానది ప్రాజెక్టుగానూ, ఇతర ప్రాజెక్టు [illegible] సిద్ధేశ్వరం [illegible] పులిచింతల ప్రాజెక్టు [illegible] పెట్టుబడికి కేంద్ర సహాయం అవసరం.

కృష్ణా గోదావరుల జలాలను ఉత్తమంగా వినియోగించే విషయమై పరిశీలన జరుపవలసినదని ప్లానింగ్ కమీషన్ ఆదేశించింది ఖోస్లా కమిటీ కృష్ణా, గోదావరి, పెన్నా నదుల అభివృద్ధిని మూడు ఘట్టాలుగా యోచించింది, సిఫార్సు చేశారు. కృష్ణానది విషయంలో సిద్ధేశ్వరంవద్ద ఒకటి, నందికొండవద్ద ఒకటి, పులిచింతలవద్ద ఒకటి ఆనకట్టలు నిర్మింపబడాలని, యీ మూటిని మూడు ఘట్టాలుగా పూర్తిచేయాలని సూచించారు మొదటి ఘట్టమైన నందికొండ ప్రాజెక్టుతోపాటు పెన్నారు ఆనకట్ట, కావలి కనుపూరు కాల్వలు, మద్రాసు కాల్వ—వీటి పని కూడా ఆరంభించాలి నందికొండ ప్రాజెక్టు హైదరాబాదుతో కలిసి నిర్మించాలి ఈ సిఫార్సులను ప్లానింగ్ కమిషన్ చర్చించి, యింకా పరిశీలన జరగాలని నిర్ణయించింది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు జి. సి. కెనాల్ అభివృద్ధి, నందికొండ కుడిప్రక్క కాల్వ, పులిచింతల స్కీములు విషయమై పరిశీలనలు జరుపబడి, ఫలితాలు ప్లానింగ్ కమిషన్‌కు తెలియజేయబడినవి ప్రాజెక్టు మీద పని ఆరంభమయ్యే ముందు, ఆర్థిక, సాంకేతిక వ్యాసాలు, నిర్మాణ కార్యక్రమాలు-వీటి విషయంలో రాష్ట్ర కేంద్రములు రెండూ తీర్మానించి నిర్వహించవలసింది నిర్ణయింపబడుతుంది ప్లానింగ్ కమిషన్, కేంద్ర ప్రభుత్వాల సహాయంతో త్వరలో కృష్ణా ప్రాజెక్టు ఒకటిగాని, యింకొకటిగాని ఆరంభం కావచ్చు

భారతదేశ అర్థశాఖ ఆదేశం ప్రకారం 1-10-53 నుంచి తుంగభద్ర ప్రాజెక్టు పని తుంగభద్ర బోర్డు నిర్వహిస్తున్నది ప్రాజెక్టు సంబంధించిన విద్యుచ్ఛక్తి, సాగు విషయాలను మన ముఖ్యంగా హైలెవల్ ఛానల్ పరిశోధన మంజూరు చేయబడింది పరిశోధన పూర్తికాగానే ప్లానింగ్ కమీషన్, కేంద్ర ప్రభుత్వాల సంప్రదింపులతో యీ స్కీము అమలు జరుపబడుతుంది పాదులో కృష్ణా ఆనకట్ట నిరుపయోగంగా సముద్రంలోకి ప్రవహించిపోయే అధిక జలాలన్నింటా సద్వినియోగం చేయడమే యీ ప్రాజెక్టుల లక్ష్యం.

కృష్ణా రెగ్యులేటర్

కృష్ణా రెగ్యులేటర్-రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి ఆనకట్ట భద్రతకు, దాని క్రింద వున్న పది లక్షల ఎకరాల సాగు సంరక్షణకు మన ప్రభుత్వం యిప్పటికే ఆ కట్టపై ఒక రెగ్యులేటర్‌తో కూడిన వంతెన నిర్మాణాన్ని 1953 డిసెంబరులో కేంద్ర ప్రభుత్వ ఆమోదాన్ని అపేక్షించి మంజూరు చేసి, పని సాగించడానికి చీఫ్ ఇంజనీరుకు అనుమతి నిచ్చింది. 13వ తేదీన మన ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు ఈ రెగ్యులేటర్-రోడ్డు బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తున్నారు ఈ స్కీముకు ఖర్చు అంచనా రెండు వందల డెబ్భై నాల్గు లక్షల రూపాయలు ఇందులోను తమ ఖర్చు అంచనా రూ 61.17 లక్షలు. ఇది దేశ మార్గాలకు సంబంధించినది కాబట్టి ఈ ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. ఇందు మూలంగా అదనంగా లక్ష ఎకరాల భూమి సాగులోకి వస్తుంది ఆంధ్ర దేశానికి అక్షయపాత్ర అయిన కృష్ణా డెల్టాలోని లక్షల ఎకరాలకు అదనంగా ఇరవై ఐదువేల టన్నుల ఆహారధాన్యాలు పండగలవు ఈ స్కీము పంచవర్ష ప్రణాళికలో భాగంకాదు కాని, అభివృద్ధి దృష్ట్యా యిది చాలా ముఖ్యమైన కార్యక్రమం వచ్చే రెండేండ్లలో ప్రణాళికలో యిది చేర్చబడింది.

తుంగభద్ర ప్రాజెక్టు క్రింద సాగవలసిన ప్రాంతం నీటిని పూర్తిగా వినియోగించుకునే స్థితిలో ఉన్నందువలన తుంగభద్ర జలాశయంలోని మిగిలిన నీటికి తాత్కాలికంగా కృష్ణా డెల్టాలో రెండవ పంటకు గాను ఉపయోగించడం మంచిదని తోచింది ఈ తాత్కాలికపు ఏర్పాటువలన యెక్కి హెచ్చుగా యెప్పుడు ప్లానింగ్ కమిషన్ అంగీకారంతో యీ కార్యక్రమాన్ని వెంటనే అమలుజరుపవలసినదని ప్రభుత్వం చీఫ్ ఇంజనీరుకు ఉత్తర్వు చేసింది ఇందుమూలంగా రెండవపంట పండే భూమి లక్ష ఎకరాలు తక్కువ వుండదు

1953 సెప్టెంబర్ లో వరదల మూలంగా కనివిని ఎరుగనంతగా గోదావరి మూడు జిల్లాలలో పంట నష్టమైంది ఈ సందర్భంలో వరద దెబ్బతిన్న పొలాలకుగాను 1363 ఫసలీలో రెండవపంట సాగుకు నీరు వదలవలసిందిగా ప్రభుత్వం గోదావరి జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వు లిచ్చింది మామూలుగా వసతులులేని, దెబ్బతిన్న ప్రాంతాలకు ముందుగా నీటి వసతి సమకూర్చాలని కూడా కలెక్టర్లకు చెప్పడమైనది

అనావృష్టికిగాని, లేక క్షామానికిగాని లోనగు ప్రాంతాలను శాశ్వతంగా రక్షణ కల్పించడానికిగాను తగిన కార్యక్రమానికి జాతీయ పంచవర్ష ప్రణాళిక నలభై కోట్లను కేటాయించింది. మన రాష్ట్రానికి కేటాయించబడిన మొత్తం ఆయిదు కోట్ల రూపాయలు. ఈ కార్యక్రమంలో కె. సి. కెనాల్ అభివృద్ధి స్కీము, ఆ పైన్నెయేరు చిన్న, మధ్యరకం నీటిపారుదల స్కీములను చేర్చవలసిందిగా ప్రభుత్వం సిఫారసు చేసింది.

ఇక మైనర్ ఇరిగేషన్ సంగతి—జాతీయ ప్రణాళికలో ఇందుకుగాను 1953-54 సంవత్సరాలకు 30 కోట్ల రూపాయలు కేటాయించబడింది ఈ కార్యక్రమం క్రింద రాష్ట్రాలకు కేంద్రం రుణాల ద్వారా తోడ్పడుతుంది ఈ ప్రణాళిక కరువు కాలంలో [illegible] చిన్న స్కీములు పూర్తిగా అభివృద్ధి [illegible] రాష్ట్రానికి [illegible] సంవత్సరాలలో ఈ కార్యక్రమాల కన్నిటికీ సుమారు [illegible] కోట్ల రూపాయలవరకు ఖర్చుపెట్టాలని సంకల్పం. గత శతాబ్దాలలో సిద్ధించినదానికన్న రెండురెట్లు మూడురెట్లు వచ్చేకొలది సంవత్సరాలలో సాధించాలని మన సంకల్పం క్రొత్త స్కీములక్రింద సాగును పూర్తిగా అభివృద్ధి చేసే విషయంలో రాష్ట్ర ప్రజలు హృదయపూర్వకంగా సహకరిస్తేనే ఈ స్కీముల సంపూర్ణ ప్రయోజనం అనుభవించగలుగుతాం దీనికి [illegible] ఆర్థిక [illegible]. ఇదే [illegible]"

(అఖిలాండియా రేడియో విజయవాడ వారి సౌజన్యంతో).

ఆంధ్రలో ఖాదీ, కుటీర పరిశ్రమల అభివృద్ధి

కర్నూలు ఫిబ్రవరి 11—అఖిలభారత ఖాదీ కుటీర పరిశ్రమల అభివృద్ధిబోర్డు సలహాదారు డాక్టర్ బి. నటరాజన్ నేటి ఉదయం ఇక్కడ చీఫ్ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారిని కలుసుకొని ఆంధ్రలో కుటీర పరిశ్రమలను, ముఖ్యంగా ఖాదీ పరిశ్రమకు ప్రోత్సాహం ఇచ్చే విషయమై చర్చించారు.

ఆ తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డిగారిని కలుసుకొని ఇదే విషయంలో డాక్టర్ నటరాజన్ సంప్రదించారు

ఖాదీ, కుటీరపరిశ్రమల అభివృద్ధికి డాక్టర్ నటరాజన్ సూచనలు ద్వారా ఆంధ్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించగలదట

రాజకీయ బాధితులకు భూముల సమస్య

చాలా స్వల్పమైనది

ముఖ్యమంత్రి అభిభాషణ

కర్నూలు, ఫిబ్రవరి 10—ప్రముఖ ప్రజలు, పత్రికల్ని ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా రాజకీయ బాధితులకు భూముల మంజూరు సమస్య చాలా స్వల్పమైనది నేడు ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశంగారు విలేకరులతో అన్నారు.

రాజకీయ బాధితులకు భూములు మంజూరుచేసే పూర్వవిధానాన్ని పునరుద్ధరించాలని కోరే ఉద్దేశంతో రాష్ట్ర కాంగ్రెసు రాజకీయబాధితుల స్థితిగతులను విచారణ చేస్తుందనే విషయంపై మీ అభిప్రాయమేమిటని విలేకరులు అడగ్గా ముఖ్యమంత్రి పై విధంగా తెలిపారు.

భూములేని పేదలందరికీ భూములు ఇచ్చే సమస్యే చాలా పెద్దదని, ఏ ఒక వర్గంవారిని గురించో ప్రత్యేకంగా ఆలోచించడానికి వీలులేదనీ అన్నారు. ఈ విషయములో ఆంధ్ర ప్రభుత్వం స్వతంత్ర విధానాన్ని అనుసరించగలదనీ పూర్వం మద్రాసు రాష్ట్రంలో అనుసరించబడిన విధానాలతో దానికి సంబంధం లేదనీ కూడా ముఖ్యమంత్రి తెలిపారు.

ఉపాధ్యాయుల సమ్మె

ఇద్దరకు గాయాలు

కలకత్తా, ఫిబ్రవరి 11—పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో విస్తృత ప్రాతిపదికపై ఉపాధ్యాయుల సమ్మె నేడు కూడా కొనసాగుతున్నది.

సమ్మెకట్టిన ఉపాధ్యాయులు తీవ్రంగా పికెటింగు చేస్తుండడంవల్ల ప్రభుత్వ పాఠశాలలు కూడా నేడు చాలాభాగం మూయబడివున్నాయి

ఒక స్కూలు నుంచి విసరబడ్డ రాళ్ళ వల్ల సెంట్రల్ కలకత్తాలో పికెటింగు చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు గాయపడ్డారు

ప్యారీ కంపెనీ ఉద్యోగుల సమ్మె

మద్రాసు, ఫిబ్రవరి 10—ప్యారీఅండ్ కంపెనీ ప్రధాన కార్యాలయానికి చెందిన ఉద్యోగులు, గుమాస్తాలతో సహా 450 మందికి పైగా నేడు సమ్మె చేశారు. బోనస్ వేతనాలు, భత్యాలను గురించి, సెలవులకు సంబంధించిన నిబంధనలను గురించి పునరాలోచించాలని వారు కోరుతున్నారు

కార్యాలయం ముందు పికెటింగ్ శాంతియుతంగా జరిగింది. పనివారిలో నూటికి 25 వంతుల మంది సమ్మెలో చేరకుండా నేడు పనిలోనికి వచ్చారు.

ఈ సమ్మెను గురించి చెబుతూ పనివారి ప్రతినిధి ఒకరు ఇది "గెల్లా" సమ్మె అని తెలిపారు.

నిరుద్యోగుల పరిస్థితి

కొంచెం మెరుగు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—1953 డిసెంబర్‌లో నిరుద్యోగులకు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజ్ ద్వారా కొంచెం ఎక్కువ ఉద్యోగాలు లభించాయి ఈ నెలలో ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి కార్యాలయాలలో నమోదు కాబడిన వారి సంఖ్య 1,25,817. ఇందులో 15,215 మందికి ప్రభుత్వ శాఖలలోనూ, ప్రయివేట్ సంస్థలలోనూ ఉద్యోగాలు దొరికాయి.

అయినా, మొత్తంమీద పరిస్థితి అంత మెరుగు కాలేదు పోయిన ఏడాది చివరి రోజుల నాటికి ఉద్యోగాలకోసం ఎదురు చూస్తున్న వారి సంఖ్య 5,22,360 కాగా వుంది.

సాగర్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సోమవారం నాడు జరుగుతుంది. వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ స్నాతకోపన్యాసం చేస్తారు.

నిజయవాడ, బుర్హానుపురు, విరాజ్ ఎంటిటి మరాదిత్ శ్రీ వద్ద నాదస్వతి ప్రహంచ పవిత్ర గాంధీ నవరత్నకల్ప కనిపెట్టినవారు ఇండియాలో ను బృహత్కరిములలో ప్రతినెల పర్యటించి చెదిగ వారిని దిగువచోట్ల చూడండి

విల్సన్ హోటల్ సుపతి బిల్డింగ్, గాంధీనగర్, విజయవాడ-2 ఫోన్. 286 ప్రతినెల 12, 13 తేదిలలో

అంబాసడర్ హోటల్ 151 మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్. 86923 ప్రతినెల 14, 15 తేదిలలో

వారు తేదీకు సరిగా హాజరుయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

ఉ॥ 7.30 నుండి మ॥12.30 వరకు సా॥ 4 నుండి రా॥ 7.30 వరకు సంప్రదించండి పై పేద్యాలు గురించి ఆరితేరినవారి వైద్య సలహాను తీసుకోండి.

నవరత్న కల్ప వాడండి

అతి క్షయము, తెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము దిగువ జబ్బులకు అమోఘ నివారిణి

గుండె జబ్బులు, నరముల బలహీనత, శీతసంబంధమైన వ్యాధులు, రక్తం విరేచనాలు, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం. ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.

ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూరు, కోయంబత్తూరు, కొట్టాయం, క్విలన్, శేలం, ఎర్నాకులం క్యాంపుల అడ్రెసులు, ఉచిత క్యాటలాగుకు వ్రాయండి

Manager NAVRATNA KALPA PHARMACY Jullundur City (India) Grams Navratna — Phone 401

ఏక్షణంలోనైనా లువాంగ్ ప్రబాంగ్‌పై ముట్టడి తథ్యం

శరవేగంతో వియత్‌మిన్‌దళాల పురోగమనం

సైగన్, ఫిబ్రవరి 10—వియత్ మిన్ ఆక్రమణదళాలు నేడు లావోస్ రాజధాని నగరం లువాంగ్ ప్రబాంగ్ ప్రాకారాలను శరవేగంతో సమీపిస్తున్నవి ఇక ఏక్షణంలోనైనా ముట్టడి ప్రారంభం కావచ్చునని. కడవరకు నిలిచి పోరాడడానికి నగరరక్షక సేనలు శీఘ్రగతిని సన్నాహాలను పూర్తి చేస్తున్నవనీ అక్కడనుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నవి.

దక్షిణ లావోస్‌లోని పాక్సే కు తూర్పుగా 40 మైళ్ళ దూరంలో వున్న హూయిూ కాంగ్ ను నిన్న ఫ్రెంచి దళాలు ఖాళీ చేసి వెనుకకు వచ్చివేశాయి

ఫ్రెంచి సేనాని కర్నల్ బౌవర్ డీ క్లేవర్ లువాంగ్ ప్రబాంగ్ సంరక్షణ ఏర్పాటులను నేటి రాత్రి వ్యాపంగా తనిఖీ చేసి వాటిని ప్రబలతరంగా చేయడానికి శ్రద్ధగా తగు చర్యలు తీసుకుంటున్నాడు.

ఈ సందర్భంలో లేలాడితుంది స్థానిక ప్రజలు ఫ్రెంచి దళాలకు తోడ్పడుతున్నారట.

బ్రిటిష్, అమెరికన్ సైనిక నాయకుల ఆందోళన

లావోస్‌లో సైనికపరిస్థితి క్రమంగా విషమించిపోతున్నందుకు మిక్కిలి ఆందోళన చెందుతూ ఆ ప్రాంతంలోని బ్రిటిష్ అమెరికన్ సైనికాధికారులు ఫ్రెంచి సేనానులతో చర్చలు జరపడానికి సైగాన్‌కు బయలు దేరి వస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇన్నాటి అమెరికన్ శాశ్వత సైనిక పతినిధివర్గ నాయకుడు జనరల్ జాన్ డేనియల్‌తో ఫ్రెంచి రక్షణమంత్రి స్టీవెన్ అప్పటికి ముఖ్యమైన చర్చలు జరుపగలరని ఇక్కడ అధికారరీత్యా ధ్రువపరచబడింది మిస్టర్ స్టీవెన్ దూరప్రాచ్యంలోని అమెరికన్ వైమానిక దళాధిపతి జనరల్ ఆటో వేలెండ్‌తోను, దూరప్రాచ్యంలోని బ్రిటిష్ సర్వసేనాని జనరల్ సర్ చార్లెస్ లోవెన్‌తోను కూడా సంప్రదింపులు జరుపగలడట.

వియత్‌మిన్ రేడియో ప్రకటన

నామ్‌హా నది పొడుగునా గల లోయ యావత్తును కూడా వియత్‌మిన్ సేనలు 'విమోచనాన్ని' సాధించాయనీ, లువాంగ్ ప్రబాంగ్‌కు ఈశాన్యంగా 40 మైళ్ళలో నామ్‌సువాంగ్ నది ఒడ్డున గల పాక్ సెంగ్‌ను అవి ఫిబ్రవరి 9వ తేదీన ఆక్రమించుకున్నవని నేడు వియత్‌మిన్ రేడియో ప్రకటించింది. కొత్తగా 'విమోచనం' సాధించబడిన ప్రాంతం ఇప్పుడు లావోస్ రాజధానికి 12 మైళ్ళవరకు విస్తరించిందని ఈ ప్రకటనలో వివరించబడింది

ముట్టడికి వియత్‌మిన్ సేనాని తటపటాయింపు?

పారిస్, ఫిబ్రవరి 10—ఫ్రెంచి సేనలచే పెద్ద నాయకుల స్థావరంగా మార్చివేయబడిన లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్‌పై ముట్టడి చేయడానికి ఇండో-చైనాలోని వియత్‌మిన్ సేనాని జనరల్ గియాప్ గియాప్ నేడు కొంచెం తటపటాయిస్తున్నట్లు తెలుస్తున్నది.

రాజధానికి ఈశాన్యంగా 50 మైళ్ళ దూరంలో నిశ్చితమైన్న వియత్‌మిన్ సైన్యం దానిపై ఒక్క పెట్టున ముట్టడి చేయడానికి ఇంకా అనుకూలం నిరీక్షిస్తున్నది

నగరానికి ఆనుకుంది పశ్చిమ్యాలలో మూర్గంలో వున్న స్థానిక శిబిరాన్నిను గెరిల్లాలు 1,500 మంది మాత్రం ఫ్రెంచి రక్షణ ఏర్పాటులు ఎంత ప్రబలంగా వున్నవో తెలుసుకోడాని చిన్న చిన్న దాడులు జరిపి చూస్తున్నారు

ఈ స్థితి ఇండో-చైనాలో ఇటీవల యుద్ధం విరమణం ధరించినప్పటినుంచి, ఎన్నడూ లేని తీవ్రంగా ఉన్నది. వియత్‌మిన్ దళాల ముందంజను నిరోధించడానికి సంప్రదింపులు ప్రారంభం కావాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు

లావోస్‌లో భూదగ్గ విధానం

ప్రిన్స్ సవాంగ్ ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 8—లువాంగ్ ప్రబాంగ్‌పై వియత్‌మిన్ దండయాత్ర గురించి సైనాయంది దక్షిణ దిశగా తమ సేనలను నిర్వహించి ప్రయోగించడానికి శత్రువుల సన్నాహాలు కూడా ముమ్మరం గా సాగుతున్నవి. గృహాత్రి కాలంలో ఒక భాగమైన వంటిని లావోస్ యువరాజు ప్రిన్స్ సవాంగ్ నేడు ఇక్కడ పేర్కొన్నారు

లావోషియన్ సైనిక దళాలు, ప్రజలు కూడా 'భూదగ్గ విధానాన్ని' అనుసరిస్తారని, ఈ సందర్భంలో వారు నామ్‌హా నది కట్టల వెంట గల ఆహార గిడ్డంగులు తగులబెట్టి రాజధానిని నగరాన్ని చేయబోతున్నారని ఆయన వివరించారు.

రాజధానికి ఈశాన్యంగా 35 మైళ్ళ దూరంలో గల నామ్‌హా నది లోయ భారీ జనాభాకేంద్రాలు, పశ్చిమ ప్రాంతాలు సైన్యాలు ముట్టడికి వచ్చినవి కొన్ని ప్రాంతాలను ఎదుర్కోవలసి వచ్చింది. నాటి నుండి లువాంగ్ నదిలో ఎగువ లభ్యమయ్యే ఉత్పత్తి దళాలకు సరఫరా చేసి లువాంగ్ ప్రబాంగ్‌లో సన్నాహాలు జరుగుతున్నవనీ, రాజధానిని విడిచి వచ్చింది.

పర్షియాకు బ్రిటిష్ నిపుణుల రాక

తిరిగి ఉత్పత్తి అవకాశాల పరిశీలన సందర్భంగా

లండన్, ఫిబ్రవరి 8—పర్షియాలో మూడు సంవత్సరాలుగా పనిపాటలు లేక అలా వుండిపోయిన అబడాన్ పెట్రోల్ కర్మాగారాలను, దక్షిణ పర్షియాలోని పెట్రోల్ కర్మాగారాలను తిరిగి నడిపి పెద్ద ఎత్తున పెట్రోల్ ఉత్పత్తి చేయవలసి ఎంత వ్యయం, ఎంత కాలం అవసరం కాగలదో పరిశీలించే నిమిత్తం 20 మంది బ్రిటిష్, అమెరికన్ టెక్నీషియన్ల జట్టు రేపు ఇక్కడినుంచి పర్షియాకు బయలుదేరనుంది.

ఎనిమిది బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి, డచ్ పెట్రోల్ కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే వీరు ఒక వారం రోజులపాటు పరిశీలిస్తారని, వీరిలో అందరు గనులను నిర్వహించిన ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీకి చెందిన అనుభవ నిపుణులు కలరని తెలుస్తున్నది.

గత శనివారం యిక్కడకు వచ్చిన అమెరికన్ పెట్రోల్ నిపుణుడు మిస్టర్ టోర్కిల్డ్ రిబర్ పర్షియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ అబ్దుల్లా ఎంటెజాంతో పెట్రోల్ సమస్య పరిష్కారాన్ని గురించి చర్చించాడని టెహరాన్ రేడియో నేడు ప్రకటించింది

పర్షియన్ పెట్రోల్ పరిశ్రమను తిరిగి యథాపూర్వంగా నిర్వహించడానికి, ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీకి పరిహారం యివ్వడానికి అవసరమైన చర్యలు త్వరలో జరుగగలవనుకొంటున్నారు.

లండన్‌కు రిబర్ ప్రయాణం

టెహరాన్, ఫిబ్రవరి 9—అంతర్జాతీయ పెట్రోలు నిపుణుడు మిస్టర్ టోర్కిల్ రిబర్ పర్షియా పెట్రోల్ సమస్యల సలహాదారుగా పర్షియన్ పెట్రోల్ అమ్మకం బోర్డు డెరక్టరు మిస్టర్ అబ్బాస్ పర్షియాలో నేడు విమానంలో లండన్‌కు బయలుదేరి వెళ్ళాడు.

మిస్టర్ రిబర్ టెహరాన్‌కు రావడానికి యిది రెండవసారి. ఇదివరకు డాక్టర్ ముసాదిక్ అధికారంలో వున్నపుడు ఒకసారి వచ్చాడు.

మిస్టర్ రిబర్ మూడు రోజులలో తిరిగివచ్చి అబడాన్ పెట్రోల్ కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించ డానికి ఎంత ధనం, ఎంత మంది టెక్నీషియనులు అవసరమయ్యేది పర్షియన్ ప్రభుత్వానికి తెలియజేస్తాడు.

టెహరాన్‌కు రష్యారాయబారి పునరాగమనం

టెహరాన్, ఫిబ్రవరి 9—పర్షియాలోని సోవియట్ రాయబారి అంటోని లావ్రెంటియేవ్ నేడిక్కడకు తిరిగి వచ్చాడు.

అర్థిక సమస్యలపైన, సరిహద్దు వివాదాలపైన పర్షియన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతూ మధ్యలో 40 రోజుల క్రిందట ఈయన తన ప్రభుత్వంతో సంప్రదింపులకై ఆకస్మికంగా మాస్కోకు బయలుదేరి వెళ్ళిపోయాడు

పర్షియా, రష్యాల మధ్య ఆ సంప్రతింపులు ఈసారి త్వరలోనే తిరిగి కొనసాగించబడగలవని తెలుస్తున్నది.

ఇండో-చైనాకు సహాయంపై ఐసెన్‌హోవర్ వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 10—ఇండో-చైనాలో ఫ్రెంచివారి సహాయానికై అమెరికా తీసుకుంటున్న ప్రతి చర్య కూడా ఆ ప్రాంతంలో అమెరికా యుద్ధంలో చిక్కుకొనకుండా వుండే పద్ధతిలో తీసుకోబడుతున్నదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో విశదం చేశాడు

ఇండో-చైనాకు పంపబడిన 200 మంది అమెరికన్ టెక్నీషియన్లు అక్కడ ఫ్రెంచి వారికి అమెరికా సప్లయి చేసిన విమానాలను, యుద్ధసామాగ్రిని వినియోగించడం ఎలాగో తర్ఫీదు నివ్వడానికి మాత్రమే పంపబడ్డారనీ, వారు అక్కడనుంచి వచ్చే జూన్ నెలలో ఉపసంహరించుకోబడగలరు గనక అక్కడ అమెరికా యుద్ధంలో చిక్కుకొనగల అవకాశ మేమీ లేదనీ ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా వివరించాడు.

వియత్‌నామ్ ప్రభుత్వ సైన్యంలో విద్రోహులు

అమెరికా ప్రతినిధిచే అసత్య వార్తల ఖండన

వాషింగ్టన్, ఫిబ్రవరి 9—వియత్‌నామ్ ప్రభుత్వ సైన్యానికి చెందిన సైనికులు సైన్యాన్ని విడిచిపెట్టి పారిపోయి వియత్‌మిన్ సైన్యంలో చేరుతున్నట్లు అమెరికన్ వర్గాలనుంచి వస్తున్న వార్తలలో ఎక్కడా నూనవ్రాయంగా సైనా లేదని అమెరికా విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నేడిక్కడ పేర్కొన్నాడు.

దక్షిణ వియత్‌నామ్‌లోని మైథోలో ఇటీవల 30 చిన్న పొరఠాలు, రక్షణదుర్గాలు వియత్‌మిన్ సేనలకు అప్పగించి వేయబడినట్లు ఇటీవల వెలువడిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ వాటిని అప్పగించిన సైనికులు వియత్‌నామ్ ప్రభుత్వ సైన్యానికి చెందినవారు కారనీ, వారు సైనానూయమంది కంటె ఎక్కువ వుండరనీ ఇతడు అన్నాడు

అమెరికా ఇప్పుడు ఇండో-చైనాకు సహాయాన్ని హెచ్చిస్తున్నదని ఇతడు విశదం చేశాడు కూడా (యు పి ఏ)

శ్రీ ఏ. బి. పంత్ బదిలీ

నైరోబీ శ్వేతవర్గాల విషప్రచారం

నైరోబి ఫిబ్రవరి 10—నైరోబీలో ఇండియా హైకమీషనర్ శ్రీ అప్పా సాహెబ్ పంత్ ఢిల్లీ విదేశాంగ శాఖకు బదిలీ చేయబడినప్పటినుంచీ ఇక్కడ అందరూ ఆ విషయాన్ని గురించే అందరూ మాట్లాడుతున్నారు

ఆయనను వెనుకకు పిలిపించవలసిందని కెన్యా ఎవ్వరూ ఎటి విజ్ఞప్తులు చేయలేదని బ్రిటన్, ఇండియా ప్రభుత్వాలు ప్రకటించినప్పటికీ ఇందుకు సంబంధించిన వివాదం ఇంకా సమసిపోలేదు. ఈ విషయమై శ్వేతవర్గాలవారు ఇప్పటికీ దుష్ప్రచారం చేస్తున్నారు

అసలు పంత్ ఏమంటే శ్రీ పంత్ తన పదవి కాలపరిమితి ముగిసిన తరువాత దాదాపు రెండున్నర సంవత్సరాలపాటు అక్కడే పదవిలో ఉన్నాడు ఇందుకు కారణం ఇక్కడి భారతీయులు, ఇండియా ప్రభుత్వం కూడా ఈయన చాలా కాలం ఉండాలని కోరడమే

స్వదేశానికి జగన్ ప్రయాణం వాయిదా

లండన్, ఫిబ్రవరి 9—బ్రిటిష్ గయానా మాజీ ప్రధాని డాక్టర్ జగన్, విద్యామంత్రి మిస్టర్ బర్న్‌హామ్ స్వదేశానికి తిరిగి వెళ్ళేటప్పుడు ట్రినిడాడ్‌లో ఆగుదామని అనుకొన్నారు. ఆ కాలని ప్రభుత్వం బ్రిటిష్ కాలనీల వ్యవహారాల శాఖామంత్రి నేడు తెలియజేసింది.

ట్రినిడాడ్ ప్రభుత్వం గూర్చి వారికి వారిలో కొన్ని గంటలసేపు శరణార్థులు గా ఆగడానికి సమ్మతించింది. కాగా, డచ్ గయానాలో కూడా ఆగుటకు వీలు లేదని అప్పటి ప్రభుత్వం తెలియజేసింది

అందుచేత ఈ బ్రిటిష్ గయానా నాయకులిద్దరు స్వదేశానికి కేవలము బి. ఒ. ఎ. సి. విమానంలో ప్రయాణాన్ని వాయిదా వేసుకోవలసి వచ్చింది.

అమెరికాలో పత్రికల బాధ్యత

"కొలంబస్ లెడ్జర్" ఎడిటర్ వివరణ

సికిందరాబాద్, ఫిబ్రవరి 9—"యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని పత్రికలు పెద్ద సవాలును ఎదుర్కొంటున్నాయి ఈ సవాలు నిజంగా భయంకరం. శాంతి. ఆ పేరు పసంత విన దూర్చి అమెరికాను, అమెరికా విన దూర్చి ప్రపంచానికి వివరించవలసి వున్నది — అర్థం చేసుకోవాలి" అని నేడిక్కడ "ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్" ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో "కొలంబస్ లెడ్జర్" (దక్షిణ అమెరికా) సంపాదకుడు మిస్టర్ రాబర్ట్ డబ్ల్యు బ్రౌన్ అన్నాడు

హైదరాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ శ్రీ ఆర్ ఎస్ నాయక్ అధ్యక్షత వహించారు మిస్టర్ బ్రౌన్ ఇలా ప్రసంగించారు:

"అమెరికా దినపత్రికలలో విదేశవార్తలు చాల కొద్దిగా వుంటాయి 16 పుటల వార్తాపత్రికలలో విదేశవార్తలు నాలుగు కాలాలు మాత్రమే వుంటాయి అమెరికాలో వార్తాపత్రికలు సగటున 32 పుటలు ప్రచురిస్తాయి ఈ పుటలలో సుమారు 60 అడ్వర్టైజ్‌మెంట్లకే పోతాయి నేను 1,800 మైళ్ళు దినపత్రికలను గురించి మాట్లాడుతున్నాను గాని 'న్యూయార్క్ టైమ్స్' వంటి పత్రికలను గురించి కాదు విస్తారాత్మకంగా యున్నవి. తర్వాత యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా పత్రికలలో రాజకీయ వార్తలపట్ల అభిరుచి హెచ్చింది కాని నేను కమ్యూనిటీ సర్వీస్ పట్ల, దుర్బలుల పై, బలవంతులు దౌర్జన్యం జరుగకుండాను, వెనకబడిపోయిన జాతిని రాజకీయముల విషయంలో ను, ప్రపంచవ్యవహారాలలోను పత్రికలు శ్రద్ధ వహిస్తున్నాయి

"కొన్ని సంవత్సరాల క్రితం కొందరు ప్రముఖ్యులకోసం గాలివార్తలని వాటిపై పత్రికాధిపతులు అంగీకరించరాదు. ఎవరిలో వసించిన విషయముపై వరాహవిక్రమాలు (దా...)

"యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా...

బ్రిటిష్ ప్రభుత్వంతో సహాయ నిరాకరణం

ఈజిప్టు నవ విదేశాంగ విధానం ప్రాతిపదిక

కయిరో, ఫిబ్రవరి 10—ఈజిప్టు ఒక కొత్త విదేశాంగ విధానాన్ని రూపొందించడం సందర్భంలో తమ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి ఇటీవల కయిరోకు వచ్చిన ఢిల్లీ, కరాచీ, మాస్కో, లండన్, వాషింగ్టన్ లలోని ఈజిప్షియన్ రాయబారులు సంప్రతింపులను పూర్తి చేసుకొని తమతమ స్థానాలకు తిరిగి వెళుతున్నారు. నవ విదేశాంగ విధానాన్ని గురించి ఈ రాయబారులు క్షుణ్ణంగా తెలుసుకొని వెళుతున్నారు.

ఈజిప్టు నవ విదేశాంగ విధాన స్వరూపం అధికారరీత్యా ఇంకా బహిర్గతం చేయకపోయినా, దానికి బ్రిటన్‌తో సహాయ నిరాకరణం ప్రాతిపదికగా వున్నట్లు విశ్వసనీయ వర్గాలవారు సూచిస్తున్నారు.

కొత్త విధానం అమలులోకి రావడంతో మొత్తం పాశ్చాత్య రాజ్యాలతో తను ఈజిప్టు సహకారంలో మార్పులు రాగలవనీ, మిత్రరాజ్యసమితిలో అరబ్ రాజ్యాల వ్యవహారాల విషయంలో ఈజిప్టు అనుసరించగల వైఖరిలో ఈ విధానం స్పష్టం కాగలదని తెలుస్తున్నది.

ఈ కొత్త విధానం ఫలితంగా సూయజ్ కాలువ మండలంలోని బ్రిటిష్ సేనలు పూర్తిగా వేరుచేసివేయబడగలవట. తమ అనుమతి లేందే సూయజ్ మండలంలో దిగ్బంధం వేసుకొని వున్న బ్రిటిష్ సేనలకు ఆహార పదార్థాలను ఎవరూ సప్లయి చేయరాదని ఈజిప్షియన్ ప్రభుత్వం ఇదివరకే శాసించింది.

కొత్త సహాయ నిరాకరణ విధానం అమలులోకి రావడంతోనే బ్రిటిష్ సేనలకు వస్తుసామగ్రి సప్లయి చేయడానికై పెట్టుబడి నిరాకరించబడగలవు బ్రిటిష్ వారివద్ద కొలువు చేయవలదని స్థానిక కార్మికులు కూడా శాసించబడగలరు.

ఈ సహాయ నిరాకరణ విధానం క్రమంగా బ్రిటిష్‌వస్తు బహిష్కరణకు దారితీయగలదేమో మునుముందు వేచి చూడవలసి వున్నదని విశ్వసనీయ వర్గాలవారు పేర్కొంటున్నారు

ఈజిప్టుకు రష్యావారి సహాయ వాగ్దానం

ఈజిప్టులో పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో సహాయం చేయడానికి రష్యా వాగ్దానం చేసిందనీ, అన్ని వివరాలపైన అంగీకారం కుదురగల పక్షంలో కొన్ని ప్రాజెక్టులను రష్యాయే నిర్మించి పెట్టవచ్చునని ఈజిప్షియన్ దేశీయోత్పత్తిశాఖామంత్రి మేజర్ సలీం నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో విశదం చేశాడు.

మేజర్ సలీం వివరణ

ఈజిప్టు కొత్త విదేశాంగ విధానాన్ని మేజర్ సలీం ఇలా వివరించాడు:

"ఆర్థికంగాను, రాజకీయంగాను మాకు సహాయం చేయగల సమస్త రాజ్యాలతోను—అవి ప్రపంచంలో ఏ రాజ్యకూటానికి చెందినవైనా సరే సహకరించడానికి అనువుగా కొన్ని అవగాహనలోన్యమైన చర్యలను మేము తీసుకున్నాము అయితే ఈజిప్టు ప్రాచ్యరాజ్యాలకు గాని, పాశ్చాత్యరాజ్యాలకుగాని ఉపగ్రహ రాజ్యంగా వుండడానికి మాత్రం ఎన్నడూ సమ్మతించబోదు.

"ఈజిప్టు కొత్త విదేశాంగ విధానాన్ని మీరు తటస్థవిధానం అనవచ్చు, దానిని మరే పేరుతోనైనా పిలువవచ్చు"

ఈ సందర్భంలో ఈజిప్టు తీసుకోదల చిన చర్యలను గురించి మేజర్ సలీం వివరించలేదు గాని, కమ్యూనిస్టు చైనాను గుర్తించడం ప్రసక్తిమాత్రం దానిలో లేదని సూచించాడు

ఈ విధానం ప్రకారం ఈజిప్టు నేడు ప్రపంచంలో ఏర్పడివున్న రెండు పక్షిక్షరాజ్యకూటాలలోను దేనిలోనూ చేరదు కోరుకుంది. రెండింటికీ చెందిన రాజ్యాలన్నింటితోను సమాన ప్రతిపత్తి విధి వ్యవహరిస్తుంది.

రష్యాతోను, తక్కిన తూర్పు యూరోప్ దేశాల రాజ్యాలతోను ఈజిప్టు ఆర్థిక సహాయ విషయమై సంప్రతింపులు కొనసాగిస్తున్నదని తెల్పుతూ, రాజకీయంగా ఈ స్థితి పెట్టుబడి మాత్రం అది సహించబోదని మేజర్ సలీం పేర్కొన్నారు కూడా

సూయజ్ సమస్యపై బ్రిటన్‌తో ఒడంబడిక కుదిరినా, సాధారణ సమస్యల్లో సంప్రతింపుల ద్వారా ఆ సమస్య పరిష్కరించుకోవడానికి ఈజిప్టు ఇప్పటికి సిద్ధంగా వున్నదన్నారు.

సూయజ్ సమస్య సక్రమంగా పరిష్కరించుకొనకపోతే పాశ్చాత్య రాజ్యకూటం నుంచి దూరం కావడానికి అవసరమైన చర్యలను ఈజిప్టు తీసుకోగలదని బ్రిటన్‌ను, పాశ్చాత్య రాజ్యాలను హెచ్చరించడానికే మేజర్ సలీం పై ప్రకటన చేసినట్లు అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు

బ్రిటన్‌కు బలపరిచే పాశ్చాత్య రాజ్యాలకు కూడా ఈజిప్టు తన సహాయ నిరాకరణ విధానాన్ని విస్తరింపజేయగలదని విదే...

ఫ్రాన్సు దురుణగా ప్రభుత్వాన్ని నిరాకరించి...

ప్రాన్సుకు ఫరూక్ పయనం

రోమ్, ఫిబ్రవరి 11—ఈజిప్టు మాజీ రాజు ఫరూక్ టూరిన్ నుంచి బుధవారం రాత్రి కారులో ఫ్రాన్సుకు బయలుదేరి వెళ్ళాడు.

దక్షిణ ఆసియాలోని అమెరికా ప్రతినిధులు

కొలంబోలో సమావేశం

కొలంబో, ఫిబ్రవరి 10—దక్షిణ ఆసియా, సమీప ప్రాచ్యదేశాలలోని అమెరికన్ రాయబారులు ఫిబ్రవరి 12, 13 తేదీలలో సింహళంలోని నువారా ఎలియాలో సమావేశం కానున్నారు

అమెరికన్ విదేశాంగశాఖలో సమీప ప్రాచ్య, దక్షిణ ఆసియా వ్యవహారాల శాఖాధికారి మిస్టర్ జాన్ డి. జెర్నిగాన్, లంకలోని అమెరికన్ రాయబారి మిస్టర్ ఫిలిప్ కె. గోపి, ఇండియాలోని రాయబారి మిస్టర్ జార్జి వి. అలెన్, ఆఫ్ఘనిస్థాన్‌లోని రాయబారి మిస్టర్ అంగస్ వార్డ్, బర్మాలోని రాయబారి మిస్టర్ విలియం జె. సిబాల్డ్, పర్షియాలోని రాయబారి మిస్టర్ లాయ్ డబ్ల్యు హెండర్సన్, పాకిస్థాన్‌లోని రాయబారి మిస్టర్ హోరేస్ ఏ. హిల్డ్రెత్ లు ఈ సమావేశంలో పాల్గొంటారు

మద్రాసుకు అలెన్ రాక

మద్రాసు ఫిబ్రవరి 10—ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ జార్జి వి. అలెన్, బర్మాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ విలియం సిబాల్డ్ కొలంబోకు వెళుతూ నేడు యిక్కడకు వచ్చారు వీరు రేపు మధ్యాహ్నం కొలంబో వెళతారు

బర్మాషెల్ కంపెనీవారి కొత్తరకం పెట్రోలు

మద్రాసు, ఫిబ్రవరి 10—బర్మాషెల్ కంపెనీ వారు ఇండియాలో కొద్ది రోజులలో ఒక కొత్తరకపు పెట్రోలును విడుదల చేయబోతున్నారు మోటారు పరిశ్రమలో దీనివల్ల అద్భుతమైన మార్పులు కలుగగలవట బర్మాషెల్ కంపెనీ చెన్నపురి శాఖ మేనేజర్ మిస్టర్ ఆర్. రాంసే నేడు పత్రికా విలేకరుల సమావేశంలో ముచ్చటిస్తూ, ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ పెట్రోలు ప్రస్తుతం గల మోటారు కార్ల ఇంజన్లకు అధిక శక్తి ఇవ్వగలదని, తక్కువ వ్యయంతో ఇంజన్లను తీరాయి చేయడానికి ఇది తోడ్పడుతుందని మిస్టర్ రాంసే చెప్పారు

'ప్రీఇగ్నిషన్', 'స్పార్క్‌ప్లగ్ ఫెయిల్యూర్' అను దోషాలవల్ల ప్రస్తుతం మోటారు ఇంజను శక్తిని నష్టపోతున్నవనీ, ఈ రెంటికీ విరుగుడుగా రాబోయే పెట్రోలులో ప్రత్యేకంగా ఒక కొత్త పదార్థం కలదని, దీనిపేరు 'ఇగ్నిషన్ కంట్రోల్ అడిటివ్' అని ఆయన వివరించారు

మోటారిస్టులను ఈ కొత్త పెట్రోలును వాడడంవల్ల ఎక్కువ ఖర్చు కాదు ఇంగ్లాండు, అమెరికా, నెదర్లాండ్సులలో గల బర్మాషెల్ పరిశోధనా కేంద్రాలలో ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో జరుపబడిన పరిశోధనవల్ల ఇది కనుగొనబడింది. సిలిండర్ వాల్సులో లేదా గా ముండే గల కార్బన్ పదార్థాలు వుండడం వల్లనే 'ప్రీఇగ్నిషన్' గాని, 'స్పార్క్‌ప్లగ్ ఫెయిల్యూర్' గాని జరుగుతున్నదని, వీటిని నివారించడానికి పరిశోధన శాఖవారు కృషి చేశారని మిస్టర్ రాంసే తెలిపారు

ఈ కొత్తరకం పెట్రోలువల్ల కలుగగల అనుకూల్యమైన సదుపాయాలను గురించి ఆయన ఇలా చెప్పారు

"ఇంజను చాలా బాగా పనిచేస్తుంది ఎక్కువ మైళ్ళు పోవడానికి కావలసిన శక్తి వస్తుంది. స్పార్క్‌ప్లగ్గులు ఎక్కువ కాలం పనిచేస్తాయి కొత్తకార్లు ప్రారంభంలో కొన్ని వేల మైళ్ళు ప్రయాణం చేసిన తర్వాత సాధారణంగా 'ప్రీ-ఇగ్నిషన్' లాంటి దోషాలవల్ల తోలిక శక్తి కోల్పోతున్నాయి ఇప్పుడు ఈ పెట్రోలు తోడ్పడుతుంది వాటికి కొత్త ఇంజన్ల తోలిక శక్తి తిరిగి కలుగజేస్తుంది ఇది బర్మాషెల్ కంపెనీవారు కంపెనీ అని పిలువబడే పెట్రోలు ఇది బర్మాషెల్ కంపెనీకి చెందిన పంపుల వద్దనే లభిస్తుంది."

నేవ్ర మేనేజర్ మిస్టర్ డబ్ల్యు ఆర్. వుడ్ కూడా సమావేశానికి హాజరయ్యారు.

రష్యాలో భారీ ఎలెక్ట్రికల్ సామగ్రి ఆర్డర్లు సంపాదించే నిమిత్తం లండన్ నుంచి త్వరలో రెండు బ్రిటిష్ వాణిజ్య బృందాలు మాస్కో వెళ్ళనున్నాయి.

ప్రపంచ సమస్యలను... పత్రికా పతినిధుల గోష్ఠిలో... పత్రికలు ప్రజల పాతినిధ్యం వహించవలసి ఉన్నది కారణం

ఆగ్నేయాసియాలో భారతీయ సంస్కృతి ప్రభావం

డాక్టర్ రఘువీర వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 8—ఆగ్నేయాసియా ప్రజలు ఇండియాతో తమకు గల సాంస్కృతిక సంబంధాలను గర్వపడుతున్నారని నేడు భారతీయ సంస్కృతి అంతర్జాతీయ అకాడమీ డైరక్టర్ డాక్టర్ రఘువీర ఇక్కడ దర్బార్ హాలులో "ఆగ్నేయాసియాలో భారతీయ సంస్కృతి" అన్న విషయముపై మాట్లాడుతూ పేర్కొన్నారు

ఆగ్నేయాసియా దీవులన్నిటినీ తాను సందర్శించాననీ, అక్కడి ప్రజల జీవిత చరిత్రలో దేవాలయాల శిల్పకళలో ఆచారాల్లోను మొదలు అంత్యక్రియల వరకు ప్రతి విషయంలో భారతీయ సంస్కృతి కనిపిస్తుందని ఆయన అన్నారు

రెండువేల సంవత్సరాలకు పూర్వం ఈ దీవుల భాషలపై భారతీయ సాహిత్య ప్రభావం బాగా పడిందని, బోర్నియో సెలిబిస్ దీవులలోని భాషలలో భారతీయ పదజాలం, ముఖ్యంగా సంస్కృత పదజాలం అమితంగా కలదని ఆయన అన్నారు.

ఇండోనేసియాలో తన ఆరు మాసాల పర్యటనలోను భారతీయ గ్రంథాలు నుండి ఉత్తేజం పొందిన గ్రంథాలు 1,600 సేకరించ గలిగానని ఆయన అన్నారు బోర్నియోలో సంస్కృతి శిలాశాసనాలు వ్రాయబడ్డ ఒక శాసనంలో భారతీయ స్వరూప స్వభావాలు చిత్రించబడి వున్నాయన్నారు

ఇండోనేసియాలో వివాదాస్పదంగా వుండే శబ్దాలే అక్కడ కూడా వివాదాస్పదంగా వున్నాయన్నారు.

ఈ దేశాలలో, ముఖ్యంగా బర్మాలో ప్రతి ముఖ్యప్రాంతానికి రెండు రకాలైన...

దక్షిణాఫ్రికా రైళ్లలో భారతీయులపయనం

ప్రభుత్వం అమలు జరిపిన నిర్బంధాల వివరణ

కేప్‌టౌన్, ఫిబ్రవరి 9—శ్వేతజాతివారు మాత్రమే ప్రయాణం చేయడానికి కేటాయించబడిన రైలుపెట్టెలలో భారతీయులు ప్రయాణం చెయ్యడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతి పత్రాలు కొన్ని సంవత్సరాలకు పూర్వమే రద్దు చేయబడినవని ప్రభుత్వ రవాణాశాఖామంత్రి నేడు పార్లమెంటులో పేర్కొన్నాడు

ప్రత్యేక ప్రయాణాల మీద కొన్నిటప్పుడు, లేకపోతే అరుదుయైన ప్రయాణాల లో తప్ప, శ్వేతేతరులు ఆ రైలుపెట్టెలలో ప్రయాణానికి అనుమతించ బడుతున్నారని కూడా ఆయన అన్నాడు.

సికిందరాబాద్, ఫిబ్రవరి 10—"కొలంబస్ లెడ్జర్" అనే పత్రిక సంపాదకుడు మిస్టర్ రాబర్ట్ డబ్ల్యు బ్రౌన్ గౌరవార్థం హైదరాబాద్ పత్రికా సంపాదకులు ఒక విందు చేసినప్పుడు ఆయన ప్రసంగిస్తూ, పాకిస్థాన్‌కు అమెరికా సైనిక సహాయం చెయ్యడం సమర్థనీయమేననీ, అది ఇండియా వ్యతిరేక లాభాలను ఉద్దేశించి జరిగిన ఒడంబడిక అని అన్నారు

పేరు వున్నాయనీ, అందులో ఒకటి స్థానిక భాషలోను, ఒకటి సంస్కృతంలోను వున్నాయని ఆయన అన్నారు

భారతీయ సంస్కృతి మడగాస్కర్ నుంచి ఫిలిప్పైన్ దీవులవరకు వ్యాపించివున్నదన్నారు

అతిథులకు తాంబూలం అర్పించడం, నృత్యంచేసే వనితలు మాలతీ మంజరులు ధరించడంవంటి ఎన్నో భారతీయ పూర్వాచారాలు నుమత్రా దీవిలో కలవన్నారు.

రావల్‌గాన్

గ్లూకోజు, మంచిపాలు, చక్కెర వీటితో తయారై, చేతితో తాకబడక, యంత్ర సహాయంవలన ప్యాకింగ్ కాబడినవి.

'రావల్‌గాన్' మిఠాయిలూ, టాఫీలూ గత పది సంవత్సరములుగా ప్రసిద్ధిచెందినవి

ఉచిత బహుమతుల కేటలాగ్ కోసం వ్రాయండి

నెమిచంద్ పారస్‌మల్ అండ్ కో.,

128-ఏ, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు-3

జె. కె. లక్ష్మణరావు, కుప్పం, చిత్తూరు జిల్లా

చిత్తూరు జిల్లాలోని కుప్పం ఏరియాకు పి.ఎస్.జి. ప్రాడక్టులకు డిస్ట్రిబ్యూటర్లు.



"అనవసరమైన బరువు తొలగించుటకై నేను క్రూషెన్ ఉప్పును సేవించినాను రెండు వారముల కంటె ఏ పొయాలు తొందరగా తగ్గిందని నేను చాలా సంతోషించినాను 5 వారములు పూర్తి కాగానే 10 పౌ తగ్గిపోయినది కో. క్రూషెన్ సేవించుటకు మునుపు నాకు మొద్దుగా ఉండెను ఇప్పుడు నేను ఆరోగ్యంగా ఉన్నాను. నేను తేలిగ్గా ఉన్నాను నేను క్రూషెన్ సేవించడం దానికే సేవింపుడు ప్రశంస చేసెదను" — కె. జి

ఎప్పుడయితే దేహములోని అవయవములు పనిచేయక పోవుటతో అప్పుడు శరీరం కాగా మిగిలిన పిప్పుడు పదార్థం పోక చేరిక్రొవ్వు బారిపోవును క్రూషెన్ వీనిని కరిగించి మలమూత్ర కోశములను క్రమపద్ధతిలో పని చేయునట్లు శుభముగ నుంచును క్రమేణ బరువు తగ్గి క్రొవ్వు మాయమగును ప్రతిరోజు పొద్దున క్రూషెన్ ను సేవించిన మీరు ఎక్కువ బరువు లేకుండ చురుకుగా ఎన్నటికీ వుండ గలరు

క్రూషెన్ ఆరోగ్యముగాను, హాయిగాను వుండుటకు సహాయపడును

కావలెను

స్వీర్‌వర్త నగదు రశీదులు

స్టాకు చేయుటకు

అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ 20 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను

కమీషన్ 10%

సొమ్ము ముందుగా పంపవలెను

పైకము కొరకూ ఆర్డర్లు (మనీ ఆర్డరు ద్వారా అయితే మనీ ఆర్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.

స్వీకర్స్ లిమిటెడ్, డిపార్టుమెంట్ సి. ఆర్.,

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్　　మద్రాసు-2

ఆంధ్రప్రభ ప్రకటన

గుంటూరుజిల్లా, చెరుకుపల్లిలో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లను అమ్ముటకు చెరుకుపల్లి మెయిన్ రోడ్డు నందలి న్యూస్ ఏజంటు, శ్రీ ఆర్. ఎ. సి. శాస్త్రి 1.2.54 నుండి శ్రీ రాంపల్లి శ్రీరామమూర్తిగారికి బదులు ఏజంటుగా నియమింపబడెను

మేనేజరు, "ఆంధ్రప్రభ", మద్రాసు.



సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

షుమారు 10,000 పుల్ అటే కలప అమ్మబడును. విశాఖపట్నం ఎనుములకు తీరదు వివరములకు ... మహారాణి పేట, విశాఖపట్నం

టెండరు నోటీసు

పశువుల ఆహారం సప్లయి - డెయిరీ ఫారం - ... 1954-1955

1.4.1954 నుండి ఒక సంవత్సరం పశువుల ఆహారం సప్లయి చేయుటకు 15.3.54 సా॥ 4.30 గంటల వరకు టెండర్లు ... డెయిరీఫారం, ... విశాఖపట్నం వారికి కోరబడుచున్నవి

టెండరు ఫారములు ... చెల్లించి సూపరింటెండెంటు నుండి పొందవచ్చును ...

సూపరింటెండెంటు,

డెయిరీ ఫారం, విశాఖపట్నం

వేలము నోటీసు

అమలాపురం మునిసిపాలిటీ

1954-55 సంవత్సరమునకు అమలాపురం మునిసిపల్ మార్కెట్టు, బస్సు స్టాండు ... 25-2-54 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు అమలాపురం మునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలము వేయబడును ... కమీషనరు,

మునిసిపల్ ఆఫీసు, అమలాపురం

ఆయుర్వేద, యునానీ వైద్య విధానాలలో శిక్షణ

దేశం మొత్తంపై ఒకే విధమైన కోర్సును నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచన

రాజకోట్, ఫిబ్రవరి 10—

ఆయుర్వేద యునానీ వైద్య విధానాలలో శిక్షణ గరపడానికి మొత్తం దేశానికి ఒకే విధమైన కోర్సు వుండాలని, అయిదేళ్ల పాటు ఆ కోర్సు నిర్వహించబడాలని కేంద్ర ఆరోగ్య పరిశోధక సంఘం నేడు రాష్ట్ర ప్రభుత్వాలన్నిటికీ సిఫారసు చేసింది.

మూడు రోజులనుంచీ జరుగుతున్న ఈ సంఘం సమావేశం నేటితో సమాప్తమయింది.

ఈ సంఘం చేసిన తీర్మానంలో ఇంకా ఇలా వున్నది:—

"సైన్సు సబ్జెక్టులు తీసుకొని ఇంటర్మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మాత్రమే ఈ డిగ్రీ కోర్సులలో ప్రవేశమివ్వాలి. ఇంతేకాక, ఆయుర్వేదంలో శిక్షణ పొందగోరే వారికి సంస్కృతం, యునానీలో శిక్షణ పొందగోరే వారికి అరబ్బీ లేదా పర్షియన్ భాష బాగా వచ్చి వుండాలి.

"దేశంలో ఇప్పుడున్న సంస్థల పత్రి పత్తిని రాష్ట్ర ప్రభుత్వాలు పెంచాలి. శిక్షణ విధానం గున్నతి ప్రమాణాల ప్రకారం ప్రవర్తిల్లేటట్టు మాడాలి. అధ్యాపకుల పరిస్థితి కూడా పెంచాలి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సహకారంతో సాధ్యమైనచోట్ల ఆయుర్వేదంలో పరిశోధనలు సాగించాలి."

హోమియోపతి

ఇక హోమియోపతిలో శిక్షణకు కూడా ఒకే కోర్సు వుండాలని ఈ సంఘం సిఫారసు చేసింది. అంటే నాలుగున్నర సంవత్సరాల కోర్సు అన్నమాట. దీనిలో కూడా సైన్సు సబ్జెక్టులతో ఇంటర్మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రవేశమివ్వాలని సూచించబడింది.

'ఇప్పుడున్న హోమియోపతి కాలేజీల పరిస్థితిని పెంపొందించాలని, కలకత్తాలో ఉన్నతి ప్రమాణాలను అనుసరించి ఒక సంస్థను నెలకొల్పే విషయమై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరిశీలించాలని, బొంబాయిలోని హోమియోపతి కాలేజీని పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ గరపడానికి వీలుగా అభివృద్ధి సూచాలని కూడా ఈ సంఘం సిఫారసు చేసింది.

దేశీయ వైద్య విధానాల ప్రకారం వైద్యం చేసే ప్రాక్టీషనర్లు కనుబద్ధం చేసే విషయమై ఈ సంఘం ఒక తీర్మానం చేస్తూ, పేరు రిజిస్టరు చెయ్యబడ్డవారు ఆయుర్వేదం, యునానీ, హోమియోపతి వైద్య విధానాలలో సహా ఏ విధానం ప్రకారం కూడా వైద్యం చెయ్యకూడదని నిషేధించే నిమిత్తం ఇండియా ఆరోగ్యశాఖ ఒక

ప్రభుత్వోద్యోగులకు వైద్యసహాయం

ప్రత్యేక సమసాయం ఏర్పాటు

('ఆంధ్ర పత్రి' విలేకరి)

రాజకోట, ఫిబ్రవరి 10—ఇండియా ఆరోగ్యమంత్రి రాజకుమారి అమృతకౌర నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, అన్ని తరగతుల ప్రభుత్వోద్యోగులకు, వారి కుటుంబాలకు ప్రత్యేక వైద్య సౌకర్యాలు కల్పించబడనున్నవని ప్రకటించారు. వైద్యశాలే ముఖ్యలు వచ్చి, వైద్య సాహాయం చేస్తారట. ఈ పథకాల ప్రకారం ఆయా తరగతుల ఉద్యోగులు తమతమ చేతులలు అనుసరించి నెలకు 12 రూపాయలకు మించకుండా, ఎనిమిది అణాలకు తగ్గకుండా చెల్లించవలసి వుంటుంది. ఇక వారికి పరిపూర్ణ వైద్య సౌకర్యాలన్నీ ఉచితంగా కల్పిస్తుంది.

ప్రస్తుతానికి ఈ పథకాలను ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఢిల్లీలో అమలుపరచబడనుందని, అక్కడ కలిగే ఫలితాలనుబట్టి మిగిలిన ప్రాంతాలలో కూడా అమలుపరచబడగలదని ఆమె అన్నారు.

ఈ పథకాల క్రింద పనిచేసే డాక్టర్లకు పెద్ద జీతాలే యివ్వబడతవని కూడా ఆమె అన్నారు.

మరొక ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ, ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు ప్రాక్టీసు చెయ్యకూడదనే తాను విశ్వసిస్తున్నాననీ, కాని కొన్ని రాష్ట్రాలలో వైద్యులకిచ్చే వేతనాలు మరీ తక్కువగా వున్నందువల్ల వెనువెంటనే అమలులో పెట్టడం సాధ్యం కాదని అన్నారు.

ఫజల్ అలీ కమిషన్ అధికారాలు

విస్తరింపజేయబడాలని డాక్టర్ లంక సుందరంగారి విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 9—ఫజల్ అలీ కమిషన్ దర్యాప్తు సంఘమేగాని, సరిహద్దు నిర్ణయ సంఘం కాదని, ఈ కమిషన్ దర్యాప్తు సూత్రాలను ప్రభుత్వం సవరించవలసివున్నదని లోకసభలో గేరింటలో కల్లోలం రేకెత్తగలదని నేడు అఖిలభారత భాషా రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు డాక్టర్ లంక సుందరంగారు ఒక హెచ్చరిక చేశారు.

బీహార్-ఒరిస్సా సరిహద్దు తగాదా కారణంగా లోహద సర్దా కెల్లా సమావేశంలో జరిగిన కొట్లాటను ఈ దాహరిస్తూ ఆ సమావేశాన్ని ఏర్పాటు చెసిన శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు దెబ్బలు పడవలసి వచ్చిందని, అందుకు కారణం గూండాయిజమేనని డాక్టర్ లంక సుందరం ప్రకటించారు.

ఫజల్ ఆలీ కమిషన్ పని ప్రారంభం కాబోతున్నదని, ఇప్పుడు దాని కార్యక్రమం అవకాశాన్ని విస్తరింపజేయవలసిన అవసరం కలదని ఆయన అన్నారు. కొన్ని ప్రాంతాలలో ఎదిరిహద్దులను నిర్ణయించే అధికారం కూడా ఈ కమిషన్‌కు ఇవ్వబడాలన్నారు.

బెంగాల్-బీహార్, బీహార్-ఒరిస్సా, ఒరిస్సా-ఆంధ్ర, ఆంధ్ర-తమిళనాడు, ఆంధ్ర-కన్నడ, కన్నడ-మహారాష్ట్ర సరిహద్దులను గురించి తగాయిదాలు కలవన్నారు.

కమిషన్ దర్యాప్తు బహిరంగంగా జరగాలని, అన్నిరకాల అభిప్రాయాన్ని కమిషన్ సేకరించవలెనని, త్వరగా దేశంలో ప్రభుత్వం అవసరాలకనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఉద్యోగాలిస్తామని మోసపు ప్రకటనలు

నమ్మవద్దని ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక

తిరువేంకం, ఫిబ్రవరి 9—మోసపు కంపెనీల పేర్లతో మోసపు ఉద్యోగాలు ఇవ్వగలమని పత్రికలలో మోసపు ప్రకటనలు చేస్తున్న వారి ఎత్తుగడలు ప్రజలకు వెల్లడి చేయాలని పోలీసు ఐ.జి.పి. ప్రకటన చేశారు.

ఇటీవల కలకత్తాలో అనేక మోసపు కంపెనీలు ప్రారంభించి ఆ కంపెనీల పేర్లతో అప్లికేషన్లు, సూటుకేసుల ముద్దులు ఉద్యోగాలు ఇవ్వగలమని పెద్ద పత్రికలలో ప్రకటనలు చేస్తూ కొందరు మోసం చేస్తున్నారని, దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను దబ్బు సంపాదనకు వినియోగించుకోడానికి అన్ని రాష్ట్రాలలో వారు ఏజన్లను వేస్తున్నారని పేర్కొని, ఇట్టి పత్రికలకు గాను డబ్బు పంపించడం గాని, కంపెనీల కోసం గాని కొనడం మున్నగు పనులు చేయవలదని ప్రజలను హెచ్చరించారు.

Iris Inks
ఐరిస్ ఇంక్
రిసెర్చి కెమికల్ లేబొరేటరీస్,
బసవనగుడి — బెంగుళూరు-3

ఈ అధునిక చికిత్స
జలుబులను నివారించుటకు
2 విధములుగా పనిచేయును!

పూర్వమువలె ఇప్పుడు జలుబులను మీరు ఎక్కువ త్వరితముగా నివారింప వచ్చును. మీ శిశువు రొమ్ము మీదను, గొంతు మీదను, వీపు మీదను విక్స్ వేపోరబ్‌ను పడుకుండు సమయమందు కొంచెము రుద్దుడు. ఈ అధునిక ఔషధము దాని దేశములో ప్రఖ్యాతి గాంచినది. కారణమేమనగా ఇది జలుబులను రెండు విధములుగా పనిచేసి నివారించును.

1. గుణపరచుదిసి ఎచ్చదనము రొమ్మునొప్పికి స్వస్థతనిచ్చును

శక్తివంతముగా పనిచేయు విక్స్ వేపోరబ్ చర్మముద్వారా వ్యాపించి, రొమ్ము పడితే మును వెదలించును. అంతేగాక అట్లు పని చేయునప్పుడే

2. దీని సువాసన శ్వాసమార్గమును శుభ్రపరచును.

విక్స్ వేపోరబ్ యొక్క సువాసన జలుబుయొక్క శక్తివంతముగా పనిచేయును. మీ శిశువు రాత్రిసమయమంతయు దీని వాసనను పీల్చుకొనును. దీనివలన ముక్కుడు బిగించుట తగ్గి, గొంతునొప్పి ఉపశమించును. ఇది దగ్గును కూడా నివారించును. కడుగా మరునాటి ఉదయమునకే జలుబులో ఎక్కువ భాగము నయమగును.

కొంచెము రుద్దుడు ..

విక్స్ వేపోరబ్
"విక్స్" మరియు "వేపోరబ్" ఇవి ట్రేడ్ మార్కులు. 319

ఆంధ్ర-మైసూరు సరిహద్దు

నిర్ణయ సంఘాన్ని వెంటనే నియమించాలని కేంద్రానికి నిజలింగప్ప విజ్ఞప్తి

బెంగుళూరు, ఫిబ్రవరి 10— ఫజల్ ఆలీ కమిషను బహుశా కర్ణాటక రాష్ట్ర నిర్మాణ సమస్యనే మొట్టమొదట గా ఎత్తుకోగలదని, ఈ సందర్భంలో కర్ణాటక ప్రాంతంలో ఆ పర్యటన చేయగలదని కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప పత్రికా విలేకరులకు చెప్పారు.

కర్ణాటక రాష్ట్ర నిర్మాణంపై ఈ కమిషన్ తాత్కాలిక నివేదికను సమర్పించవచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

మైసూరులోను, కర్ణాటకలోను సంయుక్త కర్ణాటక నిర్మాణం కోసం ప్రజలు తహతహలాడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ఫజల్ ఆలీ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ సిఫారసులను, నివేదికలను త్వరిత్వరగా అందజేయాలని, ఈ కమిషన్ త్వరలో నేతన కృషిని ముగించడానికి తోడ్పడాలని ఆయన కోరారు.

మైసూరు, ఆంధ్రరాష్ట్రాలమధ్య సరిహద్దుల నిర్ణయానికి ఒక కమిటీని నియమించవలసిందిగా కేంద్రాన్ని కోరుతూ తాను మైసూరు ముఖ్యమంత్రికి వ్రాశానని ఆయన వెల్లడించారు.

పరిపాలనా సౌకర్యాలను నిర్లక్ష్యం చెయ్యకుండగనే, రాష్ట్రాలు ఎక్కువగా భాషా ప్రాతిపదికపై నిర్మించవచ్చునని ఆయన అన్నారు. ఉత్తరాదిని ఇప్పుడు గల హిందీ ప్రాంతాలను 5 లేక 6 రాష్ట్రాలుగా విభజించవచ్చునన్నారు. దక్షిణ మధ్యఇండియాలను తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్ర, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలుగా పునర్నిర్మించాలన్నారు.

దేశంలోని ప్రస్తుతపు 29 స్టేట్సును పటిష్టమైన 15 రాష్ట్రాలుగా పునర్నిర్మించవచ్చునని ఆయన పేర్కొన్నారు. (సు వి)

మరే భాషా ప్రాంతాలవారికైనా సరే మైసూరు స్వాగతం ఇవ్వగలదని నేడు బొంబాయి రాష్ట్రంలోని కన్నడ ప్రాంతాలలో పర్యటన చేసి తిరిగి బెంగుళూరు చేరుకొన్న మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

తాను పర్యటించిన ఈ నాలుగు జిల్లాల ప్రజలలోను సంయుక్త కర్ణాటక ఏర్పాటు కావాలనే కోరిక ఈ ప్రాంతంలోని 55 లక్షల మంది ప్రజలకు తీవ్రంగా వున్నదని, ఈ కోరిక తీర్చబడాలని, అందువల్ల అనుకుంగా ఫజల్ అలీ కమిషన్ తాత్కాలిక నివేదికను సమర్పించగలదనే తాను ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఆలస్యం జరిగేకొలది అసంతృప్తి పెరగగలదన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి ఆశాభావం

హుబ్లీ, ఫిబ్రవరి 9—కన్నడ భాష మాట్లాడే ప్రజలకేగాక, ఇష్టపడి వచ్చి

కాశ్మీర్ రాజ్యాంగసభ నిర్ణయం పట్ల హర్షం

ప్రకటిస్తూ స్టేట్ ప్రజల తీర్మానాలు

మరి ఈ సమస్య ముగిసిందని హిందూమహా సభ కార్యదర్శి శ్రీ దేశపాండే ప్రకటన

శ్రీనగర్, ఫిబ్రవరి 10—

ఇండియాలో కాశ్మీర్ చేరికను ధ్రువపరుస్తూ లోగడ కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు చేసిన నిర్ణయంపట్ల స్టేట్ మొత్తం మీద హర్షం వెలిబుచ్చబడింది.

కాశ్మీర్ జాతీయ సభను చెందిన సంఘాలన్నీ కూడా సదరు నిర్ణయాన్ని హర్షించాయి.

కాశ్మీర్ భవిష్యత్తు గురించి ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్న అస్థిరత్వానికి స్వస్తి చెప్పినందుకు నేడు కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తుకు జాతీయ పక్షాన కర్ తాలూకా సంఘం అభినందించింది. కిసన్ సుంకాలను రద్దుచేస్తూ కాశ్మీర్ ప్రధాని చేసిన ప్రకటన పట్ల ఈ సంఘం సంతోషాన్ని ప్రకటించింది.

కాశ్మీర్‌ను, కష్టపడి సంపాదించిన ఇండియా స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి సరిహద్దు ప్రజలు ఎట్టి త్యాగాన్నయినా సరే చెయ్యాలని, కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాన్ని పూర్తిగా బలపరుస్తున్నారని ఊరిపయన్‌లో జరిగిన బహిరంగ సభలో తీర్మానించబడింది.

స్టేట్‌లోని న్యాయవాదులంతా ఈ నిర్ణయాన్ని ఆమోదించారు. శ్రీ శంకర్ న్యాయవాది సంఘం అధ్యక్షుడు మిస్టర్ ఎ. కె. సరూ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఇండియాను ఏర్కొన్న అధికారాన్ని కాశ్మీర్‌ను విస్తరింపజేయడం ఒక్క న్యాయవాదులకే గాక కాశ్మీర్ ప్రజలందరికీ సంతోషకరమైన విషయమని అన్నారు. సుస్థిరం ఇష్టానిష్టాలనుంచి వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ఈ చర్య రక్షిస్తుందన్నారు.

అఖిల భారత హిందూ మహాసభ కార్యదర్శి శ్రీ దేశపాండే ఢిల్లీనుంచి ఒక ప్రకటన చేస్తూ, కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు నిర్ణయాల్ని అభినందించారు. ఇక కాశ్మీర్ సమస్య అనేది లేదన్నారు.

ఇక కాశ్మీర్ సమస్యను గురించి మిత్రరాజ్య సమితి ప్రతినిధులతో గాని, పాకిస్తాన్ ప్రతినిధులతో గాని సంప్రదించడానికి ఇండియా అంగీకరించ కూడదని అంగీకరిస్తే కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు కాశ్మీర్ ప్రజలను అగౌరవ పరిచినట్టే అవుతుందని ఆయన హెచ్చరించారు.

పెబిసైట్ ద్వారా ఎదైనా రాష్ట్రం భవిష్యత్తును నిర్ణయించడానికి ఇండియా రాజ్యాంగంలో అవకాశం లేదని, విడిపోవడానికి వీలులేని రాష్ట్రాలతో కూడినదే ఇండియా యూనియన్ అని కాశ్మీర్ స్టేట్ భవిష్యత్తును అయోమయస్థితిలో పెట్టే ప్రయత్నం రాజ్యాంగ విరుద్ధమని ఆయన హెచ్చరించారు.

హైకోర్టు తీర్మానానికి ఒకే సవరణ

కర్నూలు, ఫిబ్రవరి 10—1954 జూన్ నుంచీ ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును విశాఖపట్నంలో నెలకొల్పాలనే తీర్మానానికి యిప్పటివరకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాత్రమే ఒక సవరణ ప్రతిపాదించడానికి నోటీసు యిచ్చారట.

హైకోర్టును గుంటూరు విజయవాడ ప్రాంతంలో కాని, గుంటూరులో కాని నెలకొల్పాలని ఈ సవరణ సూచిస్తున్నది.

అసెంబ్లీ ఫిబ్రవరి 22 వ తేదీన ఉదయం 11 గంటలకు సమావేశం కావాలని స్పీకర్ నిర్ణయించారు. అజెండా మాత్రం యింకా నిర్ణయం కాలేదట.

బెంగుళూరులోని అఖిలభారత పౌర విమానశాఖ ఉద్యోగులు సంక్రాంతి నాడు కార్మికుల దినోత్సవం జరిపారు.

డి. పి. మిశ్రా తిరిగి కాంగ్రెసులో చేరగలడా?

రాయపూర్, ఫిబ్రవరి 9—మధ్యప్రదేశ్ మాజీ హోం శాఖా మంత్రి, ఇప్పుడు ఆ రాష్ట్రంలోని ప్రజాపార్టీ నాయకులలో ముఖ్యుడు అయిన డి. పి. మిశ్రా తిరిగి కాంగ్రెసులో చేరడానికి యోచిస్తున్నాడు.

కాంగ్రెసేతరు లందరూ కాంగ్రెసులో తిరిగి చేరాలని కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ చేసిన విజ్ఞప్తిపై ఆయన భావమేమిటో వివరించాలని కోరుతూ ఆయనకు శ్రీ మిశ్రా ఒక లేఖ వ్రాశాడు.

గోవా నుంచి వచ్చే వారిపై కస్టమ్స్ నిబంధనల నసులు జరపాలని ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు హర్షించాడు.

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 10—

నేటి ఓపెనింగ్	—	34.30
నేటి క్లోజింగ్	—	34.32

1954 ఫిబ్రవరి 12 శుక్రవారం
విజయనామ సంవత్సర
మాఘ శుద్ధ దశమి

దశమి రా॥ 12.53 గంటలవరకు
రోహిణి ప॥ 12.42 గంటలవరకు
వర్జ్యం సా॥ 5.9 నుంచి 7.42 గం॥కు

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 11—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
సవరం చిల్లరధర	57	4	0
పాట్లా బంగారం	87	6	0
రూపా బంగారం	85	8	0
వెండి వందతులాలు	163	8	0
వెండి తులం 1కి	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	146	150.0.0
వేరుసెనగనూనె బజారు ధర —		
3% ఎఫ్ ఎఫ్ ఎ రెడీ		300.0.0
ఆవ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా (బేండ్		33.8.9
ఆరోన్స్ (బేండ్		34.0.9
ఎవరెన్స్ (బేండ్		34.0.9
ఆముదం 500 తిరుపత్తూరు		260.0.0
సేలమ్ లోటస్, స్వాన్ (బేండ్ 37½ పౌనుల, డబ్బాతో సహా		21.0.9
పంచదార 2 అండర్		
(బ్రిటిష్ రిఫైన్డ్ సుగర్		83.8.9
జర్మనీ బీట్ సుగర్ (224 పౌనుల బస్తా)	81.8.9	82.0.9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 11—

అమ్మకం పన్ను		రు. అ. పై.
పాట్లా బంగారం రెడి	....	86.11.0
వెండి 100 తులం	....	161.7.0
సవరను	....	56.14.0

రు. 32,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 25,000

రన్నర్స్-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డు నెం: 3

		జవాబులు 1	2
1.	చిటికి మాటికి చీవాట్లు పెట్టటం కొంటె బిడ్డను తఱచు___	బాగుచేయును	పెడసరిని చేయును
2.	ఎప్పుడే కాని ___ వాళ్ళు, ఫలిస్తుందన్న నమ్మకం ఉండబట్టే సాధారణంగా ఆ పని చేస్తుంటారు	ప్రాధేయపడని	పందెం వేయని
3.	తఱచు అనుభవం సంపాదించిన కొద్ది మానవుడు అధికంగా ___	ఆర్జన చేయగలడు	కథలు చెప్పగలడు
4.	స్వయం కృషివల్ల వృద్ధికి వచ్చినవాడు, తన ___ స్థితిని జ్ఞప్తికి తేవటం ఎప్పుడోకాని ఇచ్చగింపడు	బాల్య	పరాధీన
5.	ఆటలో ఓటమి మన ప్రత్యర్థిని ___ అని తెలుసుకుంటే, తఱచు, మనం గెలుచుకోవాలనే పూనిక ఎక్కువ సడలి పోవచ్చును	పెత్తిత్తింపును	కుంగదీయును
6.	యజమానిచే బర్తరఫు నోటీసు ఇవ్వబడటం సేవకుని తఱచు ___ చేయుట సంభవం	సోమరిని	పొగరుబోతును
7.	మెత్తని మందలింపు ___ అయిన బిడ్డ విషయంలో ఎప్పుడోకాని ఎక్కువ ఫలితం ఇవ్వదు	పొగరుబోతు	పిడకారి
8.	తన ప్రత్యర్థి వ్రాసిన నాటకం ___ ఉన్నప్పుడు నాటక కర్తకు ఒక్కొక్కప్పుడు ముదావహం	విసుగెత్తించేదిగా	జనరంజకంగా
9.	తనమీది విమర్శకు ఎప్పుడోకాని ___ స్త్రీ సాధారణంగా స్వాతిశయ పరురాలు	సహనం చూపలేని	భయపడని
10.	వాదమును తొణకకుండా ___ నేర్పు ఎంత ప్రయోజనకారి!	ప్రతిపాదింపగల	నివారింపగల
11.	యజమానులు ___ ఇతరుల మాట ఎలా ఉన్నా, సమర్థులైన పనివాళ్ళు ఎక్కువగా రోషపడవచ్చును	గడియారంపై కన్నుంచినప్పుడు	ఆయాసపెట్టినప్పుడు
12.	___ చక్కదిద్దటం తఱచు అతికష్టం	పొరపాటును	అసత్య ప్రవర్తకుని
13.	తఱచు ___ లోపించిన వాళ్ళకే, అదంటే చిన్నచూపు	బుద్ధిబలం	కండబలం
14.	ప్రత్యర్థి విజయం ___ అయిన మనిషిని మఱింత రెచ్చగొడుతుంది	అసూయాపరుడు	ఉత్సాహవంతుడు
15.	నవనాగరికపు పడుమతన స్థితిని ___ తరువాత కూడా ఆమెకోసం, వెంపరలాడే వ్యసనపరుని చూచి జాలిపడాలి!	పసికట్టిన	గుర్తించిన
16.	సాధారణంగా ఆటలోని యుక్తులు తెలియని ప్రత్యర్థిని ___ సులువు	ఉడికించటం	ఓడించటం
17.	ఎవరికైనా పలుకుబడి హెచ్చినకొద్ది సమావేశాల విషయంలో ___ తప్పించుకొనటం ఒక్కొక్కప్పుడు కష్టతర మౌతుంది	చిక్కుకొనకుండా	పొరపాటుపడకుండ
18.	భారమైన బాధ్యతలు మానవుని తఱచు ___ చేయును	మూతి ముడుచుకొనునట్లు	చెలచెదిలాడునట్లు

ఎంట్రీకాలం నెంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం

ప్రశ్నల నెంబర్లు: 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది అసమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నంబరుకు యెదుట.చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగావ్రాసి పంపవచ్చును.

ముగింపు తేదీలు:
2-3-54 తేదీ సా 4 గం. లు
మద్రాసులో లోకల్ ఎంట్రీ పెట్టెలలో వేయువారికి
4-3-54 సా. 6 గంటలు
పోస్టులో పంపే ఎంట్రీలకు.

పోస్టులో పంపు ఎంట్రీలు "ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డ్ నెం. 3, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2" అడ్రెసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు
ఇండియన్ లేదా బ్రిటీష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్ వర్డు నగదు రశీదులు, లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫీషియల్ సొల్యూషన్ "ఆంధ్రప్రభ", "దినమణి" లోను, "జనశక్తి" లోను 11-3-54 తేదీ ప్రకటింపబడును. బహుమతుల జాబితా "ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక" లో 7-4-54 తేదీ నాడున్నూ, "జనశక్తి వార పత్రిక" లో 4-4-54 తేదీ నాడున్నూ, "దినమణి కదిర్" లో 11-4-54 నాడున్నూ ప్రకటింపబడును.

నెం. 3

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఫాయవైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు శ్రీ / శ్రీమతి / మిస్ ...
ఇంటిపేరు.
చిరునామా ...

నేను దీనితో
పోస్టల్ ఆర్డర్లు
మనీ ఆర్డరు రశీదులు
స్క్వేర్ వర్డు నగదు రశీదులు
నెం. ...
రు. ... విలువగలవి జతపరచి పంపుచున్నాను

ఉద్యోగులు

కర్నూలు, ఫిబ్రవరి 8—ఆంధ్ర ప్రభుత్వం ఈ దిగువ పేర్కొనబడిన వారిని రెండు ఏళ్ళపాటు సంద్యాల అదనపు జిల్లా మేజిస్ట్రేట్లుగా నియమించింది. ఈ ఉత్తరువు జనవరి 25 వ తేదీనుంచి అమలులోనికి వస్తుంది: శ్రీ జె. పద్మనాభరావు, శ్రీమతి వై. రుక్మిణి బాయి, శ్రీయుతులు యన్. తిమ్మప్ప, యస్. యం. రహీమ్ తుల్లా, పి. రామకృష్ణారెడ్డి, కె. సుబ్బలాల్ పండాజ్ గార్లు.

నెల్లూరుజిల్లా, కావలి హానరరీ బెంచి మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామారావు పంతులుగారు తమ పదవికి రాజీనామా చేశారు. ఈయన స్పెషల్ మేజిస్ట్రేటు అధికారాలను కూడా పొంది వున్నారు. వీటిని ఆంధ్ర ప్రభుత్వం ఉపసంహరించుకొంది.

కాకినాడ గానకళా పరిషత్తులో శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు గారికి సన్మానం

శ్రీ ఎస్. ఎస్. వాసన్ గారి అధ్యక్షతను శ్రీ బి యన్. రెడ్డిగారికి సన్మానం

“రిపబ్లిక్ డే”- మరికొన్ని చోట్ల మహోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 11.—రిపబ్లిక్ ఉత్సవాలను గురించిన వార్తలు స్థలాభావంచేత మునుపటివలె ప్రకటించ లేకపోయినాము. ఇప్పటికే చాలా విలంబన జరిగింది అందుచేత ప్రధాన కేంద్రాలను చెందినవాటిని మాత్రమే ప్రచురించి తక్కిన వాటిని వదిలి వేయక తప్పడం లేదని తెలుపడానికి చింతిస్తున్నాము. —ఎడిటర్

జనవరి 26 వ తేదీ ఉదయం 8-30 గంటలకు ఆర్ట్సు కాలేజీ వద్ద యూనివర్సిటీ కాలేజీల ప్రిన్సిపాల్ శ్రీ కె రంగధామారావు గారు జాతీయ పతాకను ప్రతిష్ఠించారు. రిపబ్లిక్ ఉత్సవ కార్యక్రమం ఆంధ్రా యూనివర్సిటీ యూనియన్ ఆధ్వర్యాన జరుపబడింది. పతాక ప్రతిష్ఠ చేసిన తరువాత శ్రీ కె రంగధామారావుగారు రిపబ్లిక్ ఉత్సవ విశేషాన్ని గురించి ఉపన్యసించారు.

సాయంత్రం 4-30 గంటలకు ఎలెక్షన్ స్క్వేర్ వద్ద బహిరంగ సభ జరుపబడింది శ్రీ వై. శంకరరావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎస్. మీనాక్షిసుందరం, బి. సర్వేశ్వరరావు, పి వేణుగోపాలరావు, డి. వి కృష్ణమూర్తి, కె యస్. ఆర్. జి. ప్రసాద్ గార్లు ఉపన్యసించారు.

ఆంధ్రా యూనివర్సిటీ యూనియన్ కార్యదర్శి శ్రీ టి. వి. యస్. ఆర్. క్షీరసాగర్ వందన సమర్పణ చేశారు.

ఏలూరులో

రిపబ్లిక్ ఉత్సవ సందర్భంలో ఉదయం జిల్లా రిజర్వు పోలీసు మైదానంలో పోలీసుల విన్యాసాలు జరిగినవి. జిల్లా జడ్జి శ్రీ నటరాజన్ జాతీయ పతాకను ప్రతిష్ఠించారు. తిరువాత ఆయన పోలీసుల సైనిక వందనం అందుకున్నారు.

విస్తృత జెండా జట్టే అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది శ్రీయుతులు శేకూరు సుబ్రహ్మణ్యం (యం పి), కె చెన్నబసప్ప, సంజీవయూర్తి రావు, యం ఏ బషీర్ గార్లు ఉత్సవ విశిష్టతను గురించి ప్రసంగించారు. వారు పౌరధర్మాలను గురించి తెలియజేశారు. సభకు అధికారులు, అనధికారులు, విద్యార్థులు అసంఖ్యాకంగా హాజరైనారు. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టబడింది

పెదఆవటపల్లెలో

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా పెద ఆవటపల్లె గ్రామంలో ఇండియన్ రిపబ్లిక్ వార్షికోత్సవ శుభదినమున యువకులు, పెద్దలు, అధికారులు, అనధికారులు, మహిళలు, బాల, బాలికలు నూతన వస్త్రధారులై ప్రార్థనలు చేసి, జాతీయ నాయకులను గురించి ముచ్చటించారు శ్రీ కొమ్మరాజు వెంకట కృష్ణయ్యగారి హాలులో “జాతీయ నాట్యమండలి” విజయవాడ వారిచే “కురుక్షేత్రము” అను నాటకం ప్రదర్శింపబడింది.

చీరాలలో

చీరాలలో అన్ని సంస్థలు, రిపబ్లిక్ కార్యాలయాల మీద, పాఠశాలల మీద త్రివర్ణ జాతీయ పతాకములు ఎగురవేయబడినవి. గవర్నమెంటు ఆసుపత్రి మీద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ. వి బాబు గారు జాతీయ పతాకము ఎగురవేసి వందనం స్వీకరించారు. అందరికి మిఠాయి పంచి పెట్టారు.

వి యల్. టి. డి సాఫ్ అసోసియేషన్ కార్యాలయంమీద చీరాలమునిసిపల్ కమిషనర్ శ్రీ పి నాగభూషణం నాయుడు గారు జాతీయ పతాకం ఎగురవేశారు

కాంగ్రెసు సేవకులు శ్రీ చల్లా వీరరాఘవయ్యశాస్త్రిగారు దివ్వెల వారి బజారులో వున్న గాంధీ మహాత్ముని శిలావిగ్రహమునకు, దేశ నాయకుల పటములకు పూజలు చేసి, పులిహోర నైవేద్యము పెట్టి అందరకు పంచిపెట్టారు జాతీయ పతాకం ప్రతిష్ఠించారు

మునిసిపల్ ఆఫీసుకు ఎదురుగా ఖాళీ స్థలములో భారతీయ జనసంఘ, విద్యార్థి పరిషత్ సంయుక్త ఆధిపత్యమున శ్రీ గోలి వెంకటసుబ్బారావు గారి అధ్యక్షతన సభ జరిపారు.

చిన్నగంజాంలో

చిన్నగంజాంలో ఉప్పు ఫ్యాక్టరీలో సాల్టు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ప వెంకయ్యగారి అధ్యక్షతను రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరుపబడినది. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. విద్యార్థులకు ఆటల పోటీలు జరిగాయి జాతీయ జండా ఎగురవేశారు.

పేరాలలో

ఈ పూరి రైతు ప్రముఖులు ప్రముఖ భూస్వామి శ్రీ పంగులూరి నరసింహారావు చౌదరిగారు రిపబ్లిక్ దినోత్సవం జరిపారు అనేకమంది విద్యార్థుల సమక్షంలో శ్రీ చౌదరి గారు తమ భవనంమీద త్రివర్ణపతాకము ఎగురవేసి బడి పిల్లలకు పలకలు మిఠాయి, బలపములు, పండ్లు, పంచిపెట్టారు.

ఖరగ్‌పూర్‌లో

రైల్వే వర్క్‌షాపులోను, ఆంధ్ర భవనంలోను వేడుకలు జరిగినవి ఆంధ్ర కాంగ్రెస్ ప్రతినిధి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, కళ్యాణి కాంగ్రెస్ మహాసభ నుంచి తిరిగి వచ్చేటప్పుడు యిచ్చట టౌన్ కాంగ్రెస్ వారు, ఆంధ్ర భవన కమిటీ వారి అభ్యర్థనపై ఆయన ఇచ్చట దిగారు

ఈ పట్టణమున గల అన్ని ఆంధ్ర పార్టీలు, సమాజాలు శ్రీ గోపాలరెడ్డిగారికి స్వాగతమిచ్చాయి ఆయనను స్థానిక రైల్వే ఆఫీసర్లు కూడా కలుసుకొన్నారు మధ్యాహ్నం ఆంధ్ర భవనంలో శ్రీ గోపాలరెడ్డిగారు మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవం చేశారు శ్రీ గోపాలరెడ్డిగారు రిపబ్లిక్ ఉత్సవాన్ని గురించి ఆంధ్రుల కర్తవ్యాన్ని గురించి విపులంగా చెప్పారు శ్రీ నాగంటి నలపతిరావు గారు మార్కండేయరావు గారు పట్టణ కాంగ్రెస్ ప్రతినిధి జనాబ్ ముంతాజ్ సాహెబ్ గారు ఉపన్యసించారు. జనగణ పాటతో సభ ముగిసింది

యలమంచిలిలో

సర్వోదయ కార్యక్రమం యలమంచిలి బోర్డు హైస్కూల్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ ముజుందారు సత్యనారాయణమూర్తిగారి ఆధ్వర్యాన జరుపబడింది విద్యార్థులు గ్రామంలోను, పరిసర గ్రామాలలోను బియ్యం వస్త్రాలు ధనం సేకరించారు హైస్కూల్ లో సూత్రయజ్ఞం, గీతాపారాయణ బాపూజీ ఆత్మశాంతికై గాను ప్రార్థనలు గావింపబడినవి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి జగన్నాథ రాజు గారి నాయకత్వం ఎలిమెంటరీ స్కూల్ బాలురు నగర సంకీర్తన చేశారు హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీ బయ్యా సూర్యనారాయణమూర్తి శ్రీ ఇకుమ అమ్మనీడి రావు గార్ల యాజమాన్యాన హైస్కూల్ ఆవరణలో 2000 నిడదలకు అన్నదానం జరిగింది వస్త్రాలు దానం చేయబడినవి

ఈ సందర్భంలో రాయవరం హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు బియ్యం సేకరించి 600 మంది నిదలకు అన్నదానం చేశారు

భీమవరంలో

భీమవరం తాలూకా కాంగ్రెసు కమిటీ యాజమాన్యాన రిపబ్లిక్ వారోత్సవంలో భీమవరం తాలూకా అంతటా సంచార కార్యక్రమం ఏర్పాటు చెయబడింది కార్యక్రమాన్ని అనుసరించి 29 వ తేదీన ఆకివీడులో శ్రీ భాట్ల శ్రీరాములు గారి విగ్రహం వద్ద పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గుడిమెళ్ళ రంగరాజుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది సభాధ్యక్షులు శ్రీ [illegible] రాజుగారు మాట్లాడుతూ, భారతదేశానికి [illegible] కాంగ్రెసు ఆ స్వాతంత్ర్యాన్ని చేకూర్చగలదనీ స్వాతంత్ర్యం సంపాదించిన కాంగ్రెసు గత ఏడేండ్లలోను అనేక మహా ప్రమాదాలను ఎదుర్కొని, ధనిస్వామ్య భావాన్ని తీర్చిదిద్దుటకు చేస్తున్న కృషిని వివరించారు తర్వాత శ్రీ దోనేపూడి రాజా లక్ష్మీబాయమ్మగారు కాంగ్రెసు దేశానికి చేసిన త్యాగాలను పేర్కొంటూ, కాంగ్రెస్ సంపాదించిన స్వాతంత్ర్యాన్ని ప్రజలు నిలుపుకోవలసిన బాధ్యతను గురించి చెప్పారు ఆంధ్ర రాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కొప్పుల సత్యనారాయణగారు కూడా చెప్పారు

భీమవరం తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మల్లారెడ్డి శేషగిరిరావు గారు గత ఏడేండ్లలో కాంగ్రెసు చేసిన కృషిని సమీక్షిస్తూ, భారతదేశంలో కాంగ్రెసు స్థానాన్ని ఆక్రమించగలిగిన పార్టీలు దేశ భద్రతను, ప్రజల శాంతిని, అభివృద్ధిని కాంక్షించి, బాధ్యతతో మెలగవలసిన అవసరం కలదని, దేశాన్ని సుభిక్షం చేయుటకు తలపెట్టిన పంచవర్ష ప్రణాళిక అమలుపరచుటలో ప్రభుత్వానికి ప్రజలు సహకారం చేయాలని వక్కాణించారు సభానంతరం కలివారపేట కాపురస్థులు బాపూజీదళం వారు మహాత్మాగాంధీ జీవితచరిత్ర బుర్రకథ చెప్పారు.

కాళహస్తిలో

కాళహస్తి పట్టణంలో రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరుపబడింది ప్రభుత్వ కార్యాలయాలపైనను, స్థానిక సంస్థలపైనను జాతీయపతాకము లెగురవేయబడినవి

బోర్డు ఉన్నత పాఠశాలలో బాలబాలికలు, ఉపాధ్యాయులందరు సమావేశమైనారు. జాతీయపతాకం ఎగురవేయబడిన తర్వాత శ్రీయుతులు ఏ వి రాఘవయ్య, పి. గోపాలయ్య, ప్రధానోపాధ్యాయులు, తదితరోపాధ్యాయులు స్వాతంత్ర్యం గురించి ప్రసంగించారు.

జాతీయ పతాకం క్రింద మనం మన భారతజాతి గౌరవ ప్రతిష్ఠలు యినుమడింపజేసికొనవలెనని ప్రబోధించారు సాయంత్రం రెడ్ స్క్వేర్ వద్ద కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యమున శ్రీ పి బాలగంగయ్య అధ్యక్షతను సభ జరుపబడెను శ్రీయుతులు పి. వెంకటగోపాలం, పి వేంకటప్పయ్య గార్లు ఉపన్యసించారు

మనం జరుపుచున్న రిపబ్లిక్ దినోత్సవం సంపూర్ణ స్వాతంత్ర్యం పొందినట్లు కాదు రిపబ్లిక్ ఇండియా అయినప్పటికీ బ్రిటిష్ కామన్వెల్తులో సభ్యులుగా వున్నది వారికి మనపై పెత్తనం వున్నది ప్రతి సంవత్సరం 210 కోట్ల రూపాయలు [illegible] యితర దేశములకు దాటిపోవుచున్నది

నిడుబ్రోలులో

ఇక్కడ హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు రిపబ్లిక్ ఉత్సవం వైభవంగా జరిపారు [illegible] విద్యార్థులు [illegible] పతాకం [illegible] ఉపాధ్యాయులు [illegible] చింతలపూడి శేషగిరిరావు గారు జాతీయ [illegible] రిపబ్లిక్ దిన ప్రాముఖ్యంగూర్చి ఉపన్యసించారు [illegible] దేశ [illegible] అభివృద్ధిని సమీక్షించారు [illegible] స్వాతంత్ర్యము నిలుపుకొను బాధ్యత విద్యార్థుల భుజస్కంధములపై కలదని, విద్యార్థులందరు [illegible] విజ్ఞానము, ఆరోగ్యము, చారిత్ర్యము రూపుమాపి, సాటి దేశములతో భారతదేశం సమాన ప్రతిపత్తి గడించునట్లు కృషి చేయవలెనన్నారు పతాకవందనము [illegible] భారత ప్రభుత్వ అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్ పటమును బండిపై ఊరేగించారు. గుంటూరు జిల్లా ఇంటర్ స్కూల్ స్పోర్ట్సులో హైస్కూలు విద్యార్థులు ఇటీవల గెలిచిన వెండి కప్పులనుగూడ బండిపై నుంచి ఊరేగించారు [illegible] మేళ తాళములతో [illegible] వైభవంగా జరిగింది విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టబడింది

మంగళగిరిలో

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో పంచాయితీ బోర్డువద్ద శ్రీ కె వి రత్నం, ని క హైస్కూలు వద్ద ప్రధానోపాధ్యాయులు శ్రీ డి రత్నం గాంధీ చౌకువద్ద ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామికుల [illegible] శ్రీ [illegible] గిరి కాంతి రావు గారు జాతీయ పతాకం [illegible] గురించి చెప్పారు ప్రజలంతా ఐక్యతతో దేశ అభివృద్ధికి కృషి చేయవలయునని ఉద్బోధించారు స్థానిక ప్రభుత్వ ఆఫీసుల మీద పతాకాలను ప్రతిష్ఠించి పతాకదినం చేశారు

పట్టణంలో జాతీయ పతాకాలు పలుచోట్ల ప్రతిష్ఠింపబడినవి విద్యార్థులు జాతీయ గీతములతో పట్టణమంతా పూరేగింపు జరిపారు సాయంత్రం నేతాజీ పార్కులో బహిరంగసభ జరిగింది సభకు శ్రీ యం వి రామయ్య అధ్యక్షత వహించారు స్వాతంత్ర్యదిన ప్రాముఖ్యత, కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన దేశఅభివృద్ధిని గూర్చి ఉపన్యసించారు.

మదనపల్లెలో

మదనపల్లె స్థానిక పంచాయితీ ఆవరణములో పట్టణ కాంగ్రెస్ యాజమాన్యాన భారత రిపబ్లిక్ దినోత్సవం జరిపారు బహిరంగసభకు శ్రీ ఎన్. రాధాకృష్ణగారు అధ్యక్షత వహించారు. శ్రీ యం వి పాపన్న గుప్తా (జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు) గారు ఉపన్యసిస్తూ, ప్రభుత్వం స్వాతంత్ర్యం సంపాదించి నప్పటినుంచి సాధించిన కార్యాలను గురించి చెప్పారు శ్రీయుతులు వి ఎ వేదాంతాచారి, టి జి గుప్త గార్లు తదితరులు ఉపన్యసించారు శ్రీ సి. దాస్. కార్యదర్శి అభివందనాలతో సభ ముగిసింది. (మ వి)

ఒంగోలులో

శ్రీ యం. వి రాజంగారు ఏర్పాటు చేసిన సభకు శ్రీ యం. తిరుపప్ప (ఆర్. డి ఓ) గారు అధ్యక్షత వహించారు. శ్రీ సున్నా పున్నయ్య (జర్నలిస్టు సంఘాధ్యక్షులు), మహాత్ముని జీవితమును గురించి, ఉపన్యసించారు

శ్రీ తాతా లక్ష్మీనరసింహం (మునిసిపల్ చైర్‌మన్) గారు, మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు గారల చిత్రపటాలు ఆవిష్కరించారు.

శ్రీ యం వి రాజంగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

గూడూరులో

స్థానిక మాధ్యమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ సంఘం యాజమాన్యాన రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరుపబడింది ఉపాధ్యాయులు, విద్యార్థులు అతి ఉత్సాహంగా ఉత్సవములో పాల్గొన్నారు హిందీ టీచరు శ్రీ బొమ్మలూరి జగన్మోహనరావు గారు జెండా ఎగురవేశారు తరువాత శ్రీ నాగభూషణరావు గారు, శ్రీ జగన్మోహనరావు (హిందీ పండిట్) గారు రిపబ్లిక్ దినోత్సవ విశేషాన్ని గూర్చి ఉపన్యసించారు సభ జయప్రదంగా ముగిసినది సభానంతరం ఫలాహారములు పంచిపెట్టబడినవి

కాకినాడలో

రిపబ్లిక్ ఉత్సవ సందర్భంలో శ్రీ [illegible] మెమోరియల్ బ్యాడ్మింటన్ టీమ్ స్థాపించినారు

టీమను సంగీత సాహిత్య చిత్రకళా పోషకులు కాకినాడ యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్బు అసోసియేషన్ అధ్యక్షులు [illegible] గారిని కెప్టెన్‌గా ఎన్నుకొన్నారు

బంతి ఆటలో ఇతర దేశాలలో కూడా ఖ్యాతిగాంచిన ఆంధ్రుడు శ్రీ మామిడిపల్లి అప్పారావు (కాకినాడ) గారిని ఈ టీమ్ తరఫున సన్మానం చేయుటానికి అంగీకరించారు

కలకత్తా ఆంధ్రుల సభ

ఇండియన్ రిపబ్లిక్ దినోత్సవం కలకత్తా ఆంధ్ర సోదర సంఘం ఆధ్వర్యాన జరుపబడింది సంఘభవనం వైభవంగా అలంకరింపబడింది ఉదయం పాఠశాల భవనం వద్ద శ్రీ జి రాజా రావు పంతులుగారు పతాక ప్రతిష్ఠాపనం జరిపారు అనంతరం [illegible] గంటలకు శ్రీ గున్నాల వెంకటస్వామి గారి అధ్యక్షతన [illegible] ఆవరణలో సభ జరుపబడింది శ్రీ [illegible] గారు ఉపన్యసించారు శ్రీమతి ఎ వి లక్ష్మీదేవిగారు ఆంధ్ర మహిళామండలి (కార్యదర్శిని) ఉపన్యాసమిస్తూ, [illegible] మహిళలు [illegible] పురుషులు సహకారం [illegible] చేశారు శ్రీ [illegible] కృష్ణారావు గారి వందన సమర్పణతో నాటి కార్యక్రమం ముగిసింది

మరికొన్ని గ్రామాలలో

వామ్మెనంపాడు, కనిశల్లు, మార్టేరు, సప్పం, ఆత్మకూరు, నందికొట్కూరు, కైకలూరు, రాయకోటి, నాయుడుపేట, దండమూడి, ప్రత్తిపాడు, రాజమండ్రి, నాగలమర్తి, బచ్చన్నపేట, వెంకటపతి రాజా కండ్రిక, ఘనపురం, తుంగతుర్తి సూర్యాపేట తాలూకా, రామయంపేట, కమ్మవారిపాలెం (నర్సరావుపేట), కాకరపర్రు, పెదను, తెనాలి, రామచంద్రపురం, ముమ్మనపల్లి, పుత్తూరు, ధర్మవరం, తొర్రేడు, ఏలూరు, అమృతలూరు, చెరుకుపల్లి, పద్దమూరు, సోమలింగపాలెం, దేవేంద్రపాడు, మచిలీపట్నం (వరంగల్లు), ములకలపల్లి, కొణకంచి, చుండుపల్లె, ప్యాపిలి, పాటూరు, పున్యాలవాడ, తిరుత్తని, గుంతకల్లు, విజయవాడ, టిటాఘర్, రాయదుర్గం, వీరవాసరం, అండలూరు, దమునపల్లి, కొన్ని గ్రామాలలో కూడా రిపబ్లిక్ ఉత్సవాలు జరిగినవి.

దేవాలయాలపై ప్రభుత్వం పెత్తనం

సుప్రీంకోర్టులో మద్రాసు ప్రభుత్వం అప్పీలు త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9—మద్రాసు ప్రభుత్వం హిందూ దేవాదాయ ధర్మాదాయాల చట్టంలో కొన్ని అంశాలు చెల్లనేరవని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీలును సుప్రీంకోర్టు నేడు త్రోసివేసింది.

ఈ చట్టంక్రింద రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన ఉపసంహరించుకొనబడగలదని మద్రాసు అడ్వొకేట్-జనరల్ హామీ ఇచ్చినమీదట నే సుప్రీంకోర్టు తన తీర్పును తెలియపరచింది.

చిదంబరంలో శ్రీ సభానాయగర్ దేవాలయానికి ధర్మకర్తలను తొలగించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను నియమించినందుకు మద్రాసు ప్రభుత్వంపై ధర్మకర్తలైన దీక్షితార్ల తరఫున ఈ దావా దాఖలు చేయబడింది ఈ దేవస్థానానికి వీరే అర్చకులు కూడా.

అనేకమంది సుప్రసిద్ధ డాక్టర్లచే ప్రశంసింపబడినది.
ఎల్లప్పుడు వాడండి. కోల్‌డెక్స్
జలుబులు, దగ్గు, ఇన్‌ఫ్లూయంజా వగైరాలకు,
నేడే కోల్‌డెక్స్‌కొని వాడండి ప్రతిచోటా దొరుకుతుంది
ఆంధ్రకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
నేషనల్ సేల్సు అండ్ సర్వీస్ (సదరన్) లిమిటెడ్
విజయవాడ - 2

ప్రకటన
మెసర్సు కామినేని ఫార్మింగ్ కార్పొరేషన్
వార్ఫ్ రోడ్, గుడివాడ.
ప్రఖ్యాతి చెందిన
డేవిడ్ బ్రౌన్
ట్రాక్టర్ల అమ్మకులుగా పశ్చిమ గోదావరి, కృష్ణా మరియు గుంటూరు జిల్లాలలో నియమింపబడియున్నారు.
మరియు



అనేక క్రొత్త లక్షణములతో గూడిన
డేవిడ్ బ్రౌన్ 25
ప్రవేశపెట్టబడియున్నది
సోల్ ఏజంట్లు:
మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్,
బొంబాయి.

3 దేశాల ప్రజలు వ్రాస్తున్నారు



అయినా వారు అందరూ చెప్పేది ఒక్కటే!
ASPRO ‘ఆస్ప్రో’
శీఘ్రతరంగా తలనొప్పులను నివారిస్తుంది
‘ఆస్ప్రో’ కుగల శక్తివంతమైనట్టి సత్వరబాధా నివారణగుణాన్ని గురించి మీరు, నేను ఆనకమేగాదు—యావత్ ప్రపంచమూ అదేమాట అంటున్నది. బాధ జ్వరసంబంధమైన జలుబులు, ఇంకా ఎన్నో ఇతర వ్యాధులను ఉపశమనం చేయడానికి. అట్లు పని చేస్తున్నా, దానిని సేవిస్తున్న కుటుంబీకులకు ఎట్టివిధంగా నిరపాయంగా ఉంటోంది. [illegible] తలనొప్పి వచ్చినప్పుడు 2 బిళ్లలను సేవించి ఆస్ప్రో ఎంత త్వరగా [illegible] పరిశీలించండి.
అందుకే ప్రపంచమంతటా 100 కుపైగాటిన దేశాలలోని ప్రజలు నిత్యం 60,000,00 ‘ఆస్ప్రో’ బిళ్లలు సేవిస్తున్నారు
ఇదంతో
తలనొప్పి, జలుబులు, గొంతువుండు జ్వరం, నరాల లాగుట వంటి నొప్పులు హస్తపాదాల లోని కీళ్లవాపు నొప్పులు [illegible] బాధల నివారణ సిద్ధం
నేడే ఒకప్యాకెట్టునుకొని బాధలను పారదోలండి జ్వరాన్నికూడా ఆస్ప్రో నిర్మూలిస్తుంది!



243-TEL
డిస్ట్రిబ్యూటర్లు: నుక్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లిమిటెడ్, బొంబాయి — కలకత్తా — మద్రాసు

త్వరగా నురగను తెచ్చు సన్‌లైట్ బాధకుండ తెల్లగాను మరియు ప్రకాశవంతముగాను ఉతుకును

నేను అదృష్టవంతుడను ఎందుకనగా నా భార్య సన్‌లైట్ సబ్బుతో నా బట్టలను ఉతికి రక్షించును సన్‌లైట్ యొక్క చాల ఎక్కువైనటువంటియు, త్వరగా పనిచేయునటువంటియునైన నురగ మలినమునంతటిని బట్టలను బాధకుండ పోగొట్టును ఈ విధముగా నా బట్టలు చాల కాలముండును. అందువలన నా ఖర్చు తగ్గును

మీరు సన్‌లైట్ సబ్బుతో బట్టలను సులభముగా ఉతుకుటచే మీకు ఎక్కువ తీరిక ఉంటుంది సన్‌లైట్ యొక్క చురుకైన నురగ మలినమును బయటికి తరిమివేసి రంగు బట్టలను మిక్కిలి ప్రకాశవంతముగా జేయును.



సన్‌లైట్ సబ్బు
బట్టలను కాపాడును • శ్రమను తగ్గించును • ఖర్చును తగ్గించును
S. 220-X52 TT
ఇండియాలో తయారు చేయబడింది

'కొడాక్' ఫిల్మ్

ప్రతి చిత్రం పూర్తిగా రాణింపజేస్తుంది

'కొడాక్' ఫిల్మ్ కెమేరాలో తగిలిస్తే మంచి ఫలితాలు వస్తాయని విశ్వాసం వుంటుంది ఎందుచేతంటే, ప్రతివివరమూ, మెరిసే వెలుగులోదికావి లేదు నీడలోవిదికావి, స్పష్టంగా విశ్వసనీయంగా గ్రహించబడుతుందని మీకు తెలుసు.



వెరిక్రోమ్. తళతళలాడే స్నాప్స్ బహిరంగ స్థలాల్లో తియ్యడానికి లక్షలాది చిత్రకారులు ఉపయోగిస్తారు.



ప్లస్-ఎక్స్. తేటగా స్ఫుటంగా చిత్రాలు వస్తాయి. చిన్న నెగటివ్ నుండికూడా పెద్ద ఎన్లార్జిమెంట్స్ వస్తాయి.



సూపర్-ఎక్స్ఎక్స్ ...బ్రూలోకాని, దీపపువెలుగులోకాని చిత్రాలకు ఉపయోగిస్తుంది.

● రెండుఫిల్మ్ రోల్స్ కొనడం మంచిది — ఒకటి కెమేరాలో తగిలించి రెండోది అదనంగా వుంచుకోవచ్చు. ఏమంటారా మళ్లీ ఎప్పుడు అనుకోకుండా ఫోటో తియ్యవలసి వస్తుందో ఏం తెలుస్తుంది

కొడాక్ లిమిటెడ్
(ఇంగ్లాండ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడినది)
బొంబాయి – కలకత్తా – ఢిల్లీ – మద్రాస్
K 2028

చిత్రకోట ఉబ్బసం మందు
(రిజిస్టర్డు)

17-2-1953 తేది పూర్ణిమనాడు దీనిని ఒక మోతాదు తీసుకుంటే భయంకరమైన ఉబ్బస వ్యాధి శాశ్వతంగా నయమవుతుంది. వెంటనే వ్రాయండి.

Kr Badrinath Singh,
Shubh Chintak Karyalaya,
Chitrakot, Dist. Banda U P

అతిమూత్ర వ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెర పోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారు అరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇంజక్షన్ మాత్రమే ఇవిస్తారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రం అయటం వెతలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే దారుణం. కుటుంబు కంటిపోర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ చారమ్ ఆయుర్వేద శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యు ముఖము నుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గింది. అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యంలేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము. 50 బిళ్ళల బుడ్డి ఖరీదు రు 8-12-0 లు ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రిసెర్చి లేబరేటరి, (A.H)
పోస్టుబాక్సు నెం 587, కలకత్తా

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the 'Indian Express' Press Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

క్రీడాలోకం

ఇండియాలో క్రికెట్ క్రీడాభివృద్ధి

రజతోత్సవ సభలో డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డురజతోత్సవం నేడు ఇక్కడ రోషనారా క్లబ్బులో జరిగింది. ఈ క్లబ్బు ఢిల్లీలో కల్ల అతి పురాతనమైనది. దీని ఆధ్వర్యానే ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు స్థాపించబడింది.

నేటి ప్రారంభోత్సవ సభలో ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రోషనారా క్లబ్‌కు క్రికెట్ బోర్డువారు బహూకరించిన ఒక కళాత్మకమైన పర్యేరమును ఆవిష్కరించారు.

ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, ఇండియాలో క్రికెట్‌కు గట్టి పునాది పడిందని, ఈ క్రీడ శాశ్వతంగా నిలచిపోగలదని పేర్కొన్నారు. క్రికెట్ ప్రమాణాన్ని పెంచడానికి, ఇప్పటికంటె ఇతోధికంగా ప్రచారం కావడానికి తీవ్రకృషి సాగించాలని ఉద్బోధించారు.

నేటి ఉత్సవానికి ఇండియా సర్వసేనాని జనరల్ రాజేంద్ర సింహ్‌జీ విజయనగరం మహరాజ్ కుమార్, బోర్డు మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, ధజతోత్సవ సందర్భంలో ఇండియా సందర్శించిన సిల్వర్ జూబిలీ ఓవర్ సీస్ కామన్‌వెల్త్ క్రికెట్ జట్టు కెప్టెన్ బెన్ బార్నెట్, మేనేజర్ జార్జి డక్‌వర్త్ మున్నగువారు హాజరైనారు.

బెన్ బార్నెట్ ప్రసంగిస్తూ, ఇండియా అంతటా తమపట్ల చూపబడిన స్నేహ సహకార సద్భావాలకు కృతజ్ఞత వెలిబుచ్చారు. టెస్టు పోటీల గురించి ప్రస్తావించి, గెలుపోటములతో నిమిత్తంలేకుండా తాము పాల్గొన్నామని, తాము ఓడిపోయినందుకు కారణం ఇండియా జట్టు తమకంటె మంచి కాంబినేషన్ ప్రదర్శించడం కావచ్చునన్నారు.

ఇంతకుముందు బోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ జె సి. ముఖర్జీ డాక్టర్ రాధాకృష్ణన్‌కు స్వాగతంచెబుతూ, ఇండియాలో క్రికెట్ మరింత వ్యాప్తి కావడానికి బోర్డువారు కృషి చేయడంకోసం ప్రభుత్వం తప్పక ధనసహాయం చేయాలని అర్థించారు.

ఉదయం రోషనారా క్లబ్బులో శ్రీ ముఖర్జీ పతాకోత్సవం జరిపారు.

బ్రిడ్జిటౌన్ టెస్టు

ఈసారికూడా వెస్టుఇండీస్ గెలిచే సూచన

బ్రిడ్జిటౌన్, ఫిబ్రవరి 10—ఇంగ్లండు, వెస్టుఇండీస్‌లకు యిక్కడ జరుగుతున్న రెండవ టెస్టు క్రికెట్ పోటీలో వెస్టు ఇండీస్‌కే విజయావకాశం కన్పిస్తున్నది.

నేడు (పోటీ వాల్గవరోజున) ఆట ఆపు చేసేసరికి వెస్టు ఇండీస్ రెండవ ఇన్నింగ్సులో ఒక్క వికెట్టు మాత్రమే పోగొట్టుకొని 272 పరుగులు గావించింది. అంతకు ముందు ఇంగ్లాండు మొదటి ఇన్నింగ్సులో 181 పరుగులకే ఆల్ ఔట్ అయింది.

వెస్టు ఇండీస్ మొదటి ఇన్నింగ్సులో 383 పరుగులు గావించిన విషయం పాఠకులకు విదితమే.

ఆంధ్రరాష్ట్ర కుస్తీ, బరువు ఎత్తు పోటీలు

తెనాలిలో ఫిబ్రవరి 14 న

తెనాలి, ఫిబ్రవరి 10—పదవ ఆంధ్ర అమెచూర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రథమ ఆంధ్ర అమెచూర్ కుస్తీ పోటీలు ఫిబ్రవరి 14న తెనాలిలో సత్యనారాయణ టాకీసు ఆవరణలో పుచ్చయ్యారు పహిలాజా గారి అధ్యక్షతను జరుగుతవి. దండెములు, బస్కీలు, సూర్యనమస్కారములు, యోగాసనాలలో కూడా పోటీలు జరుగుతున్నవి.

వీటిలో పాల్గొనగోరువారు 13వ తేదిలోగా శ్రీ కాశీవిశ్వనాథంగారికి (తెనాలి) దరఖాస్తులు పంపవలెను.

బందరు విద్యార్థుల ఆటల పోటీలు

శ్రీ డి. సత్యనారాయణగారికి ఛాంపియన్‌షిప్

బందరు, ఫిబ్రవరి 7— ... వారం రోజులుగా జరుగుచున్న బందరు హిందూ కళాశాల ఆటల పోటీలు నిన్న సాయంకాలంతో జయప్రదంగా ముగిసినవి. బహుమతి ప్రదాన సభకు కాలేజీ కమిటీ అధ్యక్షులు శ్రీ జంధ్యాల వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ... శ్రీరాములు గారు బహుమతులు అందజేశారు.

ఈ యేడు విద్యార్థినుల పౌరక్రాక్షం నిమిత్తంకముల ఆటల పోటీలు ప్రారంభింపబడినవి. పలువురు విద్యార్థినులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

అధ్యాపకులకై ఏర్పరచిన క్రికెట్, టెన్నిసు, బాడ్‌మింటన్, రింగ్ టెన్నిసు, చదరంగం మున్నగు పలు ఆటలలో పలువురు పాల్గొన్నారు.

ఈ ఏడు నాలుగు ఈవెంట్లతోపాటు జైస్-ఛాంపియన్‌షిప్ ... బహుమతి పొందారు. శ్రీ డి. సత్యనారాయణ ఛాంపియన్...

స్వర్ణముఖి ప్రాజెక్టు ప్రారంభోత్సవం

డిప్యూటీ ముఖ్యమంత్రిచే ఫిబ్రవరి 14 వ తేదీన

కాళహస్తి, ఫిబ్రవరి 10—కాళహస్తిలో స్వర్ణముఖి ప్రాజెక్టు శంకుస్థాపనోత్సవం ఈ నెల 14 వ తేదీ ఉదయం 10 గంటలకు ఆంధ్ర ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు చేస్తారు. ఆంధ్ర ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ శ్రీ యల్. వెంకటకృష్ణ అయ్యర్, ఇతర ఇంజనీరింగ్ ప్రముఖ నాయకులు ఉత్సవంలో పాల్గొనగలరట.

శ్రీ ఏ బలరాంరెడ్డిగారు మంత్రికి విందు చేస్తారు.

16 వ తేదీన శ్రీ డి. సంజీవయ్య (హరిజనశాఖామాత్యులు) గారు గూడూరు నుంచి వెంకటగిరికి వెళ్ళి, అప్పటినుంచి యిక్కడికి మధ్యాహ్నం రాగలరని తెలుస్తున్నది. సాయంత్రం కాళహస్తి పంచాయితీవారు మంత్రి సంజీవయ్యగారికి సన్మానం చేస్తారని తెలుస్తున్నది.

చెన్నపురిలో సర్వోదయ దినోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 10—మద్రాసు నగర సర్వోదయ సమితి తరఫున ఫిబ్రవరి 12 వ తేదీని సర్వోదయ దినోత్సవం (గాంధీజీ అస్థినిమజ్జనం దినోత్సవం) పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ కార్యాలయానికి ఎదురుగా గల బీచ్‌లో జరుపబడుతుంది.

ఆ రోజున సాయంత్రం 4.30 నుండి 5.15 గంటలదాకా భజన, తర్వాత 6 గంటలవరకు ప్రార్థన, నూలువడకడం ఉంటాయి. వీటి తర్వాత 6.15 గంటలకు శ్రీమతి అమ్ముతి రామనుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను బహిరంగ సభ జరుగుతుంది. మద్రాసు మంత్రి శ్రీ కె రాజారామ్ నాయుడు, ఠక్కర్ బాబా విద్యాలయం కార్యదర్శి శ్రీ యల్. యన్ గోపాలస్వామి గార్లు ఉపన్యసిస్తారు.

గాను, శ్రీ వై ఏసుదాను జైస్-ఛాంపియన్‌గాను గెలుపొందారు.

పోటీలలో గెలుపొందినవారు:

విద్యార్థినులు: క్రికెట్ బంతి విసరుట:—వై. అనసూయ, మ్యూజికల్ చైర్సు—కె. నిర్మల.

కాలేజీ ఉద్యోగులకు 100 మీటర్ల పరుగు—డి. నల్లయ్య

కాలేజీ సిబ్బంది: 200 మీటర్ల పరుగు..ఎ పి. డి. విల్సన్ స్లో సైకిల్:—వేదాంతం రామచంద్రరావు. చక్ ఏండు పైబడిన అధ్యాపకులకు నడక—అద్దేపల్లి సుందరరావు. పాత విద్యార్థులు, గౌరవ ప్రేక్షకులు:—టగ్ ఆఫ్ వార్. గౌరవ ప్రేక్షకులు.

విద్యార్థుల పోటీలు:

110 మీటర్ల హర్డిల్సు: డి సత్యనారాయణ, పోల్ వాల్టు వి. రాజారావు, లాంగ్ జంపు డి సత్యనారాయణ, షాట్ పుట్ ఎస్. భాస్కరరావు, 4×100 మీటర్ల రిలే రామకృష్ణ అండ్ పార్టీ, 100 మీటర్ల పరుగు డి. సత్యనారాయణ డిస్కస్ త్రో యం. వెంకటేశ్వర్లు, హాప్ స్టెప్ అండ్ జంప్ డి. సత్యనారాయణ, జావలిన్ త్రో కె ఏసుదాను, 200 మీటర్ల హర్డిల్సు డి. సత్యనారాయణ, హైజంప్ చిలుకోటిరామచంద్రరావు 200 మీటర్ల పరుగు డి. సత్యనారాయణ, మైలు పరుగు కె ఏసుదాను, 4×400 మీటర్ల రిలే వి రాజారావు అండ్ పార్టీ, 800 మీటర్ల పరుగు, ఎ. శివాజీరావు, 400 మీటర్ల పరుగు, డి సత్యనారాయణ, టగ్ ఆఫ్ వార్ కె. తుకారాం అండ్ పార్టీ, స్లో సైకిల్ రేస్. వి. సీతాపతిరావు పాతవిద్యార్థులు. 400 మీటర్ల పరుగు, కె రాధాకృష్ణమూర్తి, ఎల్లరకూ 1500 మీటర్ల పరుగు, పి వెంకటరావు బందరులోని అన్ని హైస్కూళ్ళ విద్యార్థులకు 800 మీటర్ల పరుగు పి వెంకటేశ్వరరావు

కాలేజి లెక్చరరు, గేమ్సు కమిటీ కార్యదర్శిఅయిన శ్రీ యం వీరభద్రరావు గారు యీ ఏటి కాలేజీ ఆటల విషయిక నివేదికను చదివారు. (మ. వి)

కంచికచర్లలో ఆటల పోటీలు

కంచికచర్ల, ఫిబ్రవరి 9—స్థానిక కల్చరల్ క్లబ్ యాజమాన్యాన ఫిబ్రవరి 26, 27, 28 తేదీలలో నందిగామ తాలూకా చెకుగాను, వాలీబాల్ పోటీలు కంచికచర్లలో జరుపబడుతవి. పోటీలలో పాల్గొన దలచిన టీములు 20 వ తేదీలోగానే కంచికచర్ల కల్చరల్ క్లబ్బు కార్యదర్శి పేర దరఖాస్తులు పంపవలెను.

ముస్తాబాదలో

ముస్తాబాద, ఫిబ్రవరి 9—గన్నవరం తాలూకా ముస్తాబాద గ్రామంలో నిన్న సాయంకాలం పాత హైస్కూలు బిల్డింగు ఆవరణలో "నిన్న యిక్ క్లబ్" వారి బ్యాడ్‌మింటన్ డబుల్సు పోటీ జరిగినవి.

మహేంద్రనాథ్, శాయూరావు లు రాధాకృష్ణరావు, చంద్రశేఖరరావుల పై 20.18, 21.14 పాయింట్లతో గెలుపొందారు.

పరిసోహం ముందుగల యీ "న్యూయంగ్ క్లబ్"ను శ్రీ సింధ్యాల వెంకటేశ్వరరావుగారు (హైస్కూలు కమిటీ సెక్రటరీ) మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించారు.

ఆటల క్షేత్రంలో యీ క్లబ్ చాల కృషి చేస్తున్నది.

"వెంటనే బుడమేరు ప్రాజెక్టు నిర్మాణం"

ఆంధ్ర ప్రభుత్వానికి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 3—విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ ఎ కాళేశ్వరరావు గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"కృష్ణానదిమీద విజయవాడవద్ద ఆనకట్టను కాపాడుటకును, ఆంధ్రదేశపురం హాచాటి నాకర్యాలను వృద్ధి చేయుటకును, రెగ్యులేటరును, రోడ్డు వంతెనను సత్వరంగా నిర్మాణం గావించుటకు శ్రద్ధ వహించినందుకు, పనిని ప్రారంభించనున్నందుకు ఆంధ్ర స్టేట్ ప్రభుత్వానికి ఆంధ్రప్రజలధన్యవాదాలు. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు ఈ నెల 13 వ తేదీన దానికి శంకుస్థాపన మహోత్సవం జరుపడం చాలా ముదావహం. ఆంధ్రదేశంలోని ఆహారఉత్పత్తి దీనివలన స్థిరపడి కొంతవృద్ధికూడ అవుతుంది."

"కాని, నిని నొకర్ త్రిపాజెక్టు క్రింద ఎన్నటకు వీలులేదు నూరు సంవత్సరాల కిందట కృష్ణాగోదావరి నదులమీద కాటన్ దొరగారు ఆనకట్టలను నిర్మించినారు. అందులో కృష్ణానదిమీద ఆనకట్ట పూర్తిగా చెడిపోయి చిలుపడి మిక్కిలి అపాయకరమైన స్థితిలోకి వచ్చినది. దానికి ఏవో కొన్ని తాత్కాలికపు మరమ్మతులు జరిపి రెండు సంవత్సరాలు మద్రాసు ప్రభుత్వం కాలం గడిపింది. భగవంతుని దయవల్లనే పదకొండు లక్షల క్యూసెక్కుల కృష్ణా డెల్టా కాపాడబడింది కాని, వేరుకారణంలేదు. తక్షణం రెగ్యులేటరు కట్టుటలో నే తప్పు ఆనకట నిలువ నేరదని వెంకటకృష్ణయ్యరు కమిటీ గట్టిగా సిఫారసు చేసెంది. శ్రీ రాజగోపాలాచారి గవర్న్మెంటు తగిన శ్రద్ధవహించక నూతనంగా వచ్చుచున్న ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వముదికి యీ పనిని నెట్టినారు.

"ఇప్పుడు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం దీనిని నిర్మించడానికి పూనుకోవడంవల్ల తెలుగు ప్రజలు కృతజ్ఞులము. కాని, యీ రెగ్యులేటరు రోడ్డు బ్రిడ్జి విషయం యావదాంధ్ర దేశానికి సంబంధించిన ఆహారసమస్యకు, రవాణాసౌకర్యాలకూ సంబంధించినది. అంతే కాని, ఇది కేవలం కృష్ణాజిల్లాకు గాని, కృష్ణా-గుంటూరు జిల్లాలకు గాని సంబంధించినది కాదు. వీటి నిర్మాణం చేసేంతమాత్రంచేత కృష్ణా జిల్లాలో అత్యవసరంగా నిర్మాణం గావించవలసిన చిన్న ప్రాజెక్టులను కేవలం వదలివేయడం సమంజసంగాని, న్యాయంగాని కాదు.

"ఇప్పుడు అన్ని జిల్లాలకు చిన్న ప్రాజెక్టులు చేసినారు కాని, కృష్ణాజిల్లాకు ఒక్కటయినా వేయనేలేదు. ముఖ్యంగా బుడమేటి స్కీము చాలా అవసరమయింది. ఎన్ని సంవత్సరాలనుంచో, దాని విషయమై ప్రణాళికలు జరుగుతూ వస్తున్నాయి. ఎస్టిమేట్లుకూడా తయారైనవి. ఎప్పటికప్పుడు అమలులోకి వస్తుందని అందరు ఆశిస్తున్నారు. ప్రతి సంవత్సరం బుడమేటివరదలవలన అనేక వేల యకరాలు మునిగిపోవుచున్నవి. విజయవాడలో వుత్తరపు వైపునున్న పొలాల గృహాలన్నీ వందల కొలది మునిగిపోవుచున్నవి. జననష్టం కూడా కలుగుచున్నది. ఆస్తి, పైరు, పశుసంపద నిమిత్తమేలేదు. ఇట్టి అత్యవసరమైన బుడమేటి స్కీము ఆంధ్ర స్టేటు ప్రభుత్వము ఎందుకు వెనుక వెట్టినదో, ఎందుకు తన ప్రాజెక్టుల్లో చెప్పలేదో పూహించ శక్యంగాకున్నది.

"బుడమేటి స్కీములో మూడు భాగాలు కలవు. అందులో ఒకభాగం బుడమేటినుంచి కాలువత్రవ్వి ఆనీటిని కృష్ణానదిలోకి మళ్ళించడం ఇందువల్ల క్రింది ప్రదేశానికి ముంపు బాధ తప్పిపోగలదు. కాల్వ పొడుగునా భూములకు కొంతవరకు నీటివసతి కూడా కలుగుతుంది. దీనికి సుమారు 20 లక్షలు ఖర్చు అంచనా వేయబడినది. రెండవ భాగం బుడమేటి పొడుగున కట్టలను బలపరచి బుడమేటి ముంపునుంచి ప్రక్క భూములను కాపాడేది. మూడవది కొన్ని వేల యకరాలకు నీటిసప్లయి చేసేవిధంగా బుడమేటి పైభాగంలో ఒక రిజర్వాయర్ కట్టడం. ఈ మూడు భాగాలకు కలిపి ఒక కోటిన్నర రూపాయలు ఖర్చవుతుందని తెల్పారు.

"ఈ స్కీము పూర్తిగా తయారైవున్న స్కీము ఇప్పటికయినను దీనిని కూడా తమ అత్యవసర స్కీములలోచేర్చి వెంటనే పని ప్రారంభించి వీలయినంత త్వరగా పూర్తి చేయించాలని కృష్ణాజిల్లా ప్రజల తరఫున ఆంధ్ర ప్రభుత్వాన్ని వేడుతున్నాను."

నందికొండ ప్రాజెక్టు

నందిగామ తాలూకాను మినహాయించబోమని ఉప ముఖ్యమంత్రి ప్రకటన

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 10-ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న ఉదయం ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ నందికొండ ప్రాజెక్టునుంచి నందిగామ తాలూకాను మినహాయించబోమని ప్రకటించారు.

సభకు శ్రీ వి రమేశ చంద్రదాదిగారు అధ్యక్షత వహించారు. అంతకుముందు శ్రీ సంజీవరెడ్డిగారిని బ్యాండుమేళంతో ఊరేగింపులో పట్నం వీధులలో త్రిప్పినారు. ఉప ముఖ్యమంత్రి స్థానిక హరిజన వాడకు దాని పరిసరాలు... హరిజన వాడలో ఒక కంకరప్రాంతం పరిశీలించి ప్రతిష్ఠాపన చేశారు.

సభా ప్రదేశంలో పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు జెండా ఎగురవేశారు. హరిజనుల తరఫున, చేనేతవారి తరఫున ఉపముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించబడినవి.

తర్వాత శ్రీ సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ, ప్రాజెక్టుల విషయంలో తమ ప్రభుత్వం శ్రద్ధగా కృషి చేస్తున్నదని, అయితే పెద్ద ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్థిక సహాయం కోరామని, ఇకవరకే కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన సహాయంతో కొన్ని చిన్న ప్రాజెక్టులు నిర్మింపబడిచాయని, ఇంకా పది కోట్ల ఖర్చుచేస్తే 20 ప్రాజెక్టులు అదనంగా నిర్మించగలమని పని రోజుల క్రితమే ఢిల్లీకి వ్రాశామని తెలిపారు. చెరువుల మరమ్మతులకు దేశం మొత్తానికి 30 కోట్ల రూపాయలను యూనియన్ ప్రభుత్వం కేటాయించినదని, ఆ సొమ్ములో మనకు వచ్చేవాటా పెట్టి చెరువులు మరమ్మతు చేయించగలమని అన్నారు.

విచ్ఛిన్నకుల ప్రచారానికి మోసపోక అందరూ ప్రభుత్వాన్ని బలపరచాలని, ఇతర దేశాలు 50 ఏళ్ళలో సాధించలేని అభివృద్ధిని మన దేశం పదేళ్ళలో సాధించగలదని అన్నారు

కేంద్ర ప్రభుత్వం ఆదేశంమేరకు నందికొండ ప్రాజెక్టు విషయంలో ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల చీఫ్ ఇంజనీర్లు సంయుక్త నివేదిక తయారుచేస్తున్నారని, అది ఇంకా పూర్తికాలేదని. ఈలోగా నందికొండ నుంచి నందిగామ తాలూకా మినహాయించబడిందనే వార్తలను నమ్మవద్దని ఉపముఖ్యమంత్రి హెచ్చరించారు. నందిగామ తాలూకాను మినహాయిస్తూ హైదరాబాద్‌తో ఆంధ్ర ప్రభుత్వం ఎన్నిటికీ ఒడంబడిక చేసుకోబోదని ప్రభుత్వం తరఫున తాము హామీ యిస్తున్నామన్నారు

మద్యనిషేధాన్ని గురించి మంత్రి ప్రస్తావిస్తూ, మద్యపాన నిషేధంకోసం కాంగ్రెసు 30 ఏళ్ళుగా కృషి చెస్తున్నదనీ, దానిని ఈనాడు తమ చేతులు రద్దుచేయడానికి అంగీకరించలేమని వివరం చెశారు ప్రజలు సహకరించకపోతే చట్టం ఎలా అమలుజరుగుతుందని ప్రశ్నించారు మద్యనిషేధం రద్దుచేసి ఆదబ్బుతో స్కూళ్ళు ప్రాజెక్టులు నిర్మించాలని కమ్యూనిస్టులు, లోక్ పార్టీవారు చేస్తున్న ప్రచారాన్ని మంత్రి విమర్శించారు తెలుగు తాలూకాలలో ప్లెబిసైట్ తీసుకుంటే మద్యనిషేధాన్ని ప్రజలు వద్దనేది, కావాలనేది తేలగలదన్నారు

మద్యనిషేధం రద్దు చేయరాదని రాష్ట్ర కాంగ్రెసు తీర్మానించిందనీ, ఇన్నాళ్ళు కృషిచేసి ఇప్పుడు మా అంతే మేమే నిషేధాన్ని రద్దుచేయలేమని ఢిల్లీకి నివేదించగలమనీ శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తెలిపారు.

తుంగభద్ర నీటిని గుంటూరు జిల్లాలో రెండవ పంటకు వదలినప్పటికీ ఆ జిల్లావారు ఆ నీటిని ఉపయోగించుకోలేకపోయారని మంత్రి పేర్కొన్నారు.

శ్రీకాకుళం న్యాయవాద సంఘంనుంచి 17మందిరాజీనామా

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10—ఇటీవలలో జరిగిన శ్రీకాకుళం న్యాయవాదుల సమావేశంలో, 'కార్యవర్గాన్ని ఎన్నుకొనడంలో వోటింగ్ పద్ధతిని గురించి అధ్యక్షుడు శ్రీ పి. విశ్వనాథంగారు దిచ్చిన రూలింగ్‌కు నిరసనతెలుపుతూ 17 మంది సభ్యులు సంఘ సభ్యత్వానికి రాజీనామా చేశారు రహస్య బాలెట్ పద్ధతి నికాకుండా చేతులెత్తడం ద్వారానే వోటింగ్ జరగాలని అధ్యక్షుడు రూలింగ్ యిచ్చారు.

రాజీనామా చేసినవారిలో సీనియర్ సభ్యులు కూడా వున్నారు.

రేడియో

(ఫిబ్రవరి 13, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ. 6.55 స్వాగతం, 7.0 (తె. వా); 7.15 మద్రాసు రిలే; 8-0 (ఆం. వా); మ॥ 1.0 మద్రాసు రిలే, 1.30 మద్రాసు రిలే; 1.40 (హిం. తె. వా), 4.0 వనితావాణి -గృహజీవితములో ఆరోగ్యన్యాయులు పుక్కింటివారితో-ప్రసంగం, ఎమ్ సుశీల, శిశావాద్యము-అందరూ అంటున్నారు కుటుంబపథకము అంటే ఏమిటి? ప్రసంగం, ఎస్. సి. తివేణి-కొత్త వంటకములు, సా॥ 5.30 టి జి ఎస్. వీరరాఘవాచారి (గా), 6.0 శ్రోతల ఉత్తరాలకుజవాబులు, 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6.20 (రి; 6.30 గ్రామస్థుల కార్యక్రమం-శివభారతము: కావ్యగానము, విశేషాలేమిటి? ఆరోగ్యంతలో మార్పు: యజమాని, రైతు-చర్చ: ఎస్. రామకృష్ణరావు, డాక్టర్ ముక్తేవి శ్రీరంగాచార్యులు - ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా), 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 (రి); 8-0 టి. జి. ఎస్. వీరరాఘవాచారి (గా); 8.30 యామిని సరోజిని (గా; 9.0 (ఆం. వా), 9.15 ప్రసంగం (ఆం; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ ఢిల్లీ నుండి రిలే) – (శా. సం). మాణిక్ వర్మ, మర్ పత్ హూ జేన్ ఖాన్; 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 311.3 మీటర్లలో ఉ. 6.55 స్వాగతం, 7.0 వాద్యసమ్మేళనం, 7.30 ఎమ్ డి. పార్థసారథి (గా); 8.0 (ఆం. వా), మ॥ 1.0 మహిళామండలి-ఏకాంతములో: రవీంద్రగీతం, బాపూజీ పవిత్రమహిళలు. మాగంటి అన్నపూర్ణాదేవి -ప్రసంగం, ఎవ్. సుబ్రహ్మణ్య; వివిధ దేశముల వివాహపద్ధతులు, ఉత్తరదేశము-ప్రసంగం, లీలా లక్ష్మణరావు, 1.30 రి; 1.40 (హిం. వా), 1.50 (రి), 2.15 జయలక్ష్మి జగన్నాథన్; 2.45 (రి; సా, 5.30 లలితాబాయ్ కామన్న (వీ, 6-0 (ఆం. వా)-స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6.15 ఎస్. ముత్తుమీనాక్షి, 7.0 (స్వర; 7.45 జంత్రసమ్మేళనం; 8.0 (రి; 8.15 రామ్మూర్తి కృష్ణన్; 9.0 (ఆం. వా); 9.15 జానమ్మా డేవిడ్, కె వి. జానకి, 10.0 (రి); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ. 7.0 (తె. వా); 7.15 వాతావరణ సూచన, 7.30 బాలానందం-నిర్వహణ: బ్యాపతి కామేశ్వరి; మ॥ 1.0 రి), 1.30 (ఆం వా), 1.40 (రి), 1.50 (తె. వా); 2.0 విలయ విద్యార్థులకు (వీ); సా॥ 6.15 (రి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె వా), 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 అపూర్వరాగములు: లలిత-ప్రసంగం, ఈయని శంకరశాస్త్రి; 9.15 విజయవాడ రిలే; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ (ఢిల్లీ నుండి రిలే); 11.0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (రి); 7.0 (తె. వా); 7.15 ఎ. ఆర్. వెంకటరామన్; 7.45 మార్క్యూస్ మాత్యూస్ (గీ; 8.0 (ఆం. హిం. వా), 8-30 ఫాతిమా సుల్తానా (ఘ; 8.45 మార్క్యూస్ మాత్యూస్ (గీ); మ॥ 12.30 (రి); 1.0 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి (వ; 1.30 (రి), 1.50 (తె వా), సా॥ 5.30 ఎ. ఆర్. వెంకటరామన్; 6.30 (రి); 6.40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ-రవీంద్రనాథ రామాయణం ద్విపద కావ్యపఠనము, టి శేషాచారి, 7.0 (తె వా); 7.15 గ్రామసీమ-భజనగోష్ఠి: డి శ్రీహరి, బృందం; విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం, 8.15 ఫాతిమాసుల్తానా (ఘ; 8.30 క్వాయుమ్ హుసేన్ (సా; 8.45 మార్క్యూస్ మాత్యూస్ (గీ, 9.0 (ఆం. ఉ వా), 9.30 నేషనల్ ప్రోగ్రామ్ (ఢిల్లీనుండి రిలే), 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు, ఫిబ్రవరి 11— త్యాగరాయ నగర్‌లోని మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ కార్యాలయంలో ఫిబ్రవరి 13 వ తేదీ సాయంత్రం 6 30 గంటలకు మిసెస్ జె యం. లోభోప్రభు యజమానులు కొనుగోలుదార్లు అన్న శీర్షికపై ప్రసంగిస్తారు శ్రీ డి. యస్. శాస్త్రిగారు అధ్యక్షత వహిస్తారు.

★ ఆంధ్రలోను, దక్షిణదేశంలోను ★
★ త్వరలో రానున్నది. ★

★ వినోద్ వారి
నాగులు చవితి
(హిందీ) ★
(NAAG PANCHAMI)

నటించినది.
* మనహర్ దేశాయ్,
* నిరూపరాయ్,
* బిపిన్ గుప్త,
* దుర్గా ఖోటె.

థియేటర్లకు, తేదీలకు వేచియుండండి
రాజ్ శ్రీ రిలీజ్

సంఘం, బంధువులు, నా ముఖం చూస్తే అశుభమన్నారు.

ఈ చిత్రం చూచిన వారందరు కాదన్నారు.

మరి మీరు!

2 వ వారం

ఒడిస్సి – గుంటూరు
మినర్వా – కాకినాడ

త్వరలో
మారుతీ – విజయవాడ
ప్రభాత్ – విశాఖపట్టణం
శ్యామల – రాజమండ్రి

• రూప్ కమల్ వారి
భాగ్యవాన్
హిందీ
నవయుగ రిలీజ్

నవ వికసిత పుష్పం వలె తాజాగా, మనోహరంగా ఉండండి



హమాం టాయిలెట్ సబ్బును వాడుడు

హమాం క్రొత్తసువాసన కంది...మరియు ఎక్కువ కాలం మన్నునుకూడా

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
టాటా తయారు



ANDHRA PRABHA, MADRAS. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd No M 3938

SASWATA NIKETANAM



ఆంధ్రప్రభ

"కృష్ణా రెగ్యులేటర్ - రోడ్డు బ్రిడ్జి" ప్రత్యేక సంచిక

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 80779

సంపుటి 17 * సంచిక 38 * శనివారం * 13-2-1954 * 12 పేజీలు వెల: రెండణాలు

కృష్ణ ఆనకట్ట చరిత్ర - రెగ్యులేటర్ వల్ల సిద్ధించగల ప్రయోజనాలు

శ్రీ యల్. వెంకటకృష్ణయ్యార్
[ఆంధ్ర ప్రభుత్వం చీఫ్ ఇంజనీరు]

వింధ్యకు దక్షిణంగా ప్రవహించే గొప్ప నదులలో కృష్ణానది ఒకటి. దక్షిణాపథంలో గొప్పవైన గోదావరి, కృష్ణా, కావేరి నదులు మూడూ పడమటి కనుమలలో పుట్టుచున్నవి. కృష్ణా గోదావరులు బొంబాయి రాష్ట్రంలోను, కావేరి కూర్గులోను పుట్టినవి. ఈ మూడు నదులూ కలిసి పడమర కనుమలలోని 33?,000 చతురపు మైళ్ళ వైశాల్యం గల ప్రాంతంనుంచి నీరు సప్లయి అవుతున్నది. దీనిలో సుమారు మూడవ వంతు ప్రవాహ ప్రాంతం గోదావరికి చెందినది. కృష్ణానదికి నీరు సప్లయిచేసే ప్రాంతం సుమారు 97 000 చతురపు మైళ్ళ వైశాల్యం వుంటుంది. కావేరికి 26 000 చతురపు మైళ్ళ వైశాల్యం నుంచి నీరు పారుదల అవుతున్నది.

కృష్ణానది బొంబాయి, హైదరాబాదు, ఆంధ్రరాష్ట్రాల గుండా ప్రవహించి సముద్రానికి చేరుతున్నది. మైసూరు రాష్ట్రంలోని పశ్చిమ కనుమలలో పుట్టిన తుంగభద్ర కృష్ణకు ప్రధానమైన ఉపనది. కర్నూలుకు 40 మైళ్లు తూర్పుగా కృష్ణానది నల్లమల పర్వత పంక్తిలో ప్రవేశించి 200 నుంచి 700 గజాల వెడల్పు గల ఒక వక్కని ఇరుకైన లోయగుండా ప్రవహిస్తూ విజయవాడ వద్ద కృష్ణా జిల్లా మైదానంలో పడుతుంది. కృష్ణా గుంటూరు జిల్లాల అభివృద్ధికై ఇక్కడనే నదికి ఒక అనకట్ట కట్టడం సాధ్యమని పూర్వపు ఇంజనీర్లు అభిప్రాయపడినారు.

వేసవిలో కృష్ణానది ప్రవాహం చాలా తక్కువగా, సెకనుకు 100 ఘన అడుగులు మాత్రం వుంటుంది. కాని ఈ ప్రవాహం బాగా వరద వచ్చినపుడు 7700 రెట్లు హెచ్చవుతుంది. పూర్వకాలంలో కృష్ణా జిల్లాలో నీటి పారుదల సౌకర్యం చాలా స్వల్పంగా వుండేది. 30 నుంచి 50 వేల ఎకరాలభూమికి మాత్రం నీటి పారుదల సౌకర్యం కలిగివుండేదని అంచనా వేయబడింది. కృష్ణానది నుంచి సహజసిద్ధమైన పూటా ప్రవాహాలుగా ఏర్పడిన బుడమేరు, పుల్లేరు, తుంగభద్ర కొంపేటుల క్రింద ఈ భూమి సాగు అవుతూ వుండేది. వీటిలో మొదటిది ... ఈ తీరంగా ఉప్పుటేరులో కలిసి సముద్రంలో పడుతున్నది. చివరిది చినగంజాం సమీపంలో సముద్రంలో కలుస్తున్నది.

18 వ శతాబ్దం చివరి భాగంలో తొలిసారిగా కృష్ణానది పైకి అధికారుల దృష్టి మళ్ళింది. 1792 93 లో మేజర్ బీట్సన్ అనే ఆయన ఈ నదికి ఆనకట్ట కట్టి కాల్వలు త్రవ్వించి ఇరువైపుల గల మెట్ట భూములకు సాగుచేయ వచ్చునని అభిప్రాయపడినాడు. ఆయన ఇలా చెప్పినాడు: "కృష్ణానదిపై నిర్మించబడే అనకట్టవల్ల చాలా లాభం కలుగుతుంది. దీనివల్ల బెజవాడ ఏలూరు పట్టణాలమధ్యగల ప్రదేశమంతటికీ ఇంకా తూర్పున్న ప్రదేశానికి అన్ని ఋతువులలోను నీరు సప్లయి చేయవచ్చు. ఈ నీటిని గుంటూరు సర్కారులోకి కూడా ప్రవహింపజేస్తే అచ్చట బాగా పలంగా వుండే తూర్పు ప్రాంతంలో వరి పండించవచ్చు."

తంజావూరు జిల్లాలో తాను గడించిన అనుభవాన్ని పురస్కరించుకొని ఆయన ఈ నిర్ణయానికి వచ్చారు. ఆయన లేఖలోని ఒక పేటు మెంటులో ఈ విషయాన్ని సోదాహరణంగా ఇలా పేర్కొన్నారు: "తంజావూరు జిల్లాలోను, బాగా నీటి పారుదల సౌకర్యం గల యితర ప్రాంతాలలోను వలె ఈ ప్రాంతంలో ఏడాదికి రెండు గాని ఇంకా ఎక్కువగాని పంటలు పండించవచ్చు." ఆయన ఇంకా యిలా చెప్పారు: "ఇలాంటి నిర్మాణాలు నేను చూచాను. శ్రీరంగపట్నంవద్ద 15 మైళ్ళ దూరంలో కావేరినదికి మూడు ఆనకట్టలు వున్నాయి. వీటినుంచి నదికి ఇరువైపుల చాలా ప్రాంతం వరి సాగు చేయబడుతున్నది."



నేడు (13 వ తేదీని) కృష్ణ రెగ్యులేటర్ రోడ్డు బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తున్న ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు



కృష్ణపై ఆనకట్ట కట్టిన సర్ ఆర్థర్ కాటన్

పైనూరాం ఫలితంగా కృష్ణానదిపై ఆనకట్టకుగల అవకాశాల పరిశోధనకు మేజర్ బీట్సన్‌ను ప్రభుత్వం నియోగించింది. ఇచ్చటకూడా ఆయన కావేరినదినే ఆదర్శంగా తీసుకున్నారు. ఆయన ఇలా పేర్కొన్నారు:

"తంజావూరు ఆనకట్టను, కావేరినదిపై గల ఇతర ఆనకట్టలను నేను చూచాను. ఈ నదీజలాన్ని చాలా తెలివితేటలతో ఉపయోగించుకోవడం వల్ల రాజా ఆధీనంలోవున్న దేశమంతా సారవంతమవుతున్నది."

కేవలం జయం సాధించాలనే సంకల్పబలంతో ఒక మహాకార్యం నిర్వహించబడింది అనే విషయం దృష్టికి తెస్తూ మేజర్ బీట్సన్ ఒక లేఖలో ఇలా వ్రాశారు: "ఇలాంటి మహాకార్యాల నిర్వహణకు అవరోధాలుగా పరిణమించే కొన్ని విషయాలను నేను ప్రభుత్వ దృష్టికి తేవలసి వుంది. ముఖ్యంగా ఇలాంటి నీటికి సంబంధించిన పనులలో లెవెల్స్ తీయడానికి సరిపోయిన పరికరాల అవసరం హెచ్చుగా వుంది. ప్రస్తుతం మన వద్ద రెండు "లెవలింగ్" పరికరాలు మాత్రం వున్నాయి. ఇందులో ఒకటి గవర్నర్-జనరల్ ... మార్క్విస్ ఆఫ్ కారన్‌వాలీస్ వారు ఇచ్చారు. రెండవ దానిని బెంగాల్ ఎస్టాబ్లిష్‌మెంటుకు చెందిన కలనల్ కేథున్ ఇచ్చారు. కాని దానిని తిరిగి పంపవలసిందిగా కలనల్ కోరినారు. కాబట్టి దానిపై మనం ఆధారపడడానికి వీలులేదు. కాని నేను 1792 ఫిబ్రవరిలో యూరోపు నుండి ఒక ఎంపిక పరికరాలు చెప్పించి సర్వే ప్రారంభించవలసిందిగా ఉత్తరువు చేయుటకుంది."

ఈ విధంగా కాండేకంకు 'లెవలింగ్' పరికరాలతో 8509 చతురపు మైళ్ళ విస్తీర్ణం సర్వే చేయబడిందంటే ... ఆధునిక ఇంజనీర్లు భావితరాలవారుకూడా దీనిని ఆదర్శంగా తీసుకోవచ్చు.

1792 లో ఈ సర్వేలు జరిగిన తర్వాత పని నిలిచిపోయింది. 1832 33 సంవత్సరంలో మద్రాసు రాష్ట్రంలో చాలా భాగం తీవ్రక్షామానికి గురిఅయింది. కృష్ణా గుంటూరు జిల్లాలకుకూడా ఈ కరువు వచ్చింది. ఇలాంటి ప్రమోదకరమైన పనులకు మంజూరు చేయడానికి ఇప్పుడు మాదిరిగానే అప్పుడుకూడా ఈ కార్యంపై పనిచేస్తున్న అధికారులు చాలా కృషి చేయవలసి వచ్చినట్లు క్రింది విషయం ద్వారా తెలుస్తుంది. వారిలా వ్రాశారు:

"ఈ కార్యంవల్ల దేశానికి శాశ్వతమైన మహోపకారం జరుగుతుంది. బెజవాడవద్ద నదికి ఆనకట్ట కట్టించడంవల్ల రెండువైపుల విశాలమైన భూములకు నీటిపారుదల సౌకర్యం ఏర్పడుతుంది. అందువల్ల క్షామం శాశ్వతంగా నివారించబడి కాలమనుకూలించని ప్రతికూలించినప్పటికీ కూడా వరి పండించడానికి వీలవుతుంది. బెజవాడకు సీతానగరం కొండకు మధ్యగా నిరంతరం ప్రవహించే నీరు అనేక చదరపు మైళ్ళ వైశాల్యంలో వరి పండించడానికి సరిపోతుంది."

అయితే ఇప్పుడున్న ఆనకట్ట స్కీముకు సర్ ఆర్థర్ కాటన్ సహాయంతో కెప్టెన్ లేక్ పరిశోధనలు జరిపారు. అప్పుడు కాటన్‌దొర గోదావరి ఆనకట్ట పనిలో సివిల్ ఇంజనీరుగా వుండేవారు. వీరి పరిశోధనల పిమ్మట కూడా చాలా కాలం స్కీము మంజూరు కాలేదు. కాటన్‌దొర ఇక ఓర్పు పట్టలేక ప్రభుత్వానికి ఇలా వ్రాశారు:

"నేను స్థానికాధికారిని గనక నాకు అప్పగించబడిన డివిజన్‌లో వుండే చెడ్డలను గురించి ప్రభుత్వానికి నేనే బాధ్యత వహించవలసి వుంటుంది. కాబట్టి ఈ డివిజన్ క్షేమం దృష్ట్యా అత్యవసరమని నేను భావించే విషయాలపై నా అభిప్రాయాలను నా ప్రత్యేక విధులకులోబడి ప్రభుత్వానికి నివేదించడం నా ధర్మం. డివిజన్ శ్రేయస్సే కాక, మొత్తం ప్రజలు జీవించడానికే ఆధారభూతమైన ఈ కార్యంలో జరుగుతున్న ఆలస్యానికి నా అధిక్షేపణ తెల్పకపోతే నేను నావిధినుంచి తప్పినవాడను కాగలను. ఈ విషయాన్ని పరిశీలించవలసినదిగా తగినంత గట్టిగా ప్రభుత్వంవారిని ప్రార్థించని పక్షంలో ఈ విలంబనకు నా నిర్లక్ష్యమే కారణమనే ఆక్షేపణకు గురికాక తప్పదు. గుంటూరు ప్రాంతం అనేక విపత్తులకు గురిఅయింది. అట్టి ప్రాంతానికి అతిముఖ్యమై ప్రభుత్వం వారు చాలా కాలం క్రిందటనే పరిశోధనలకు ఉత్తరువు చేసిన ఈ కార్యం నిర్వహణను ఇంకా ఆలస్యం జరగడానికి నేను బాధ్యుడను కావలదలేను. అట్టి బాధ్యత నుంచి విముక్తుడను కావడానికే ఈ లేఖ వ్రాస్తున్నాను."

యస్ వెంకటకృష్ణయ్యార్

ఈ లేఖ ఫలితంగా అప్పుడు గోదావరి ఆనకట్ట నిర్మాణంలో కాటన్ గారికి సహాయకుడుగా పనిచేస్తున్న కెప్టెన్ ఆర్‌ను 1851 లో కృష్ణ ఆనకట్ట పనికి నియోగించారు. తర్వాత 1852లో ఆనకట్ట నిర్మాణం ప్రారంభించబడి, 1855 లో పూర్తి చేయబడింది.

... 60 అడుగుల ... దూరం ... మొత్తం 49 ఫర్లాంగులకు ... నిర్మించే విధంగా మొదట నిర్ణయించబడింది. కాని ... నీటి ప్రవాహానికి ...

(మిగతా 6 వ పేజీలో)



కృష్ణ ఆనకట్టలో ఒకభాగం నిర్మాణం ... దృశ్యం



కృష్ణానదిపై విజయవాడ వద్ద గల ఆనకట్ట

ప్రకాశం పంతులుగారు

విజయవాడకు ప్రయాణం

కర్నూలు ఫిబ్రవరి 11—ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు రేపు ఉదయం కారులో ఇక్కడినుంచి విజయవాడకు ప్రయాణం చేయడానికి కార్యక్రమం వేసుకున్నారు.

విజయవాడ దగ్గర కృష్ణా రెగ్యులేటర్-రోడ్డు వంతెన నిర్మాణానికి 13 వ తేదీన ఆయన శంకుస్థాపన మహోత్సవాన్ని జరుపుతారు. తరువాత ... 14 వ తేదీ సాయంత్రానికి కర్నూలుకు తిరిగి వస్తారు.

ఆంధ్రదేశ సౌభాగ్యానికి పెట్టని కోట: శ్రీ సంజీవరెడ్డి శుభ సందేశం

కర్నూలు, ఫిబ్రవరి 12—కృష్ణారోడ్డు-రెగ్యులేటర్ బ్రిడ్జికి శంకుస్థాపనోత్సవం సందర్భంలో 'ఆంధ్రప్రభ' ప్రత్యేక సంచికకు ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ క్రింది సందేశం పంపించారు:

'ఆంధ్రరాష్ట్రం అవతరించిన అనతికాలంలోనే ఇంతటి బృహత్తరమైన నిర్మాణాన్ని ప్రారంభించగలిగినందుకు మాకెంతో ఆనందంగా వున్నది. రాష్ట్రంలోని 12 లక్షల ఎకరాల సేద్యపు భూమి మాత్రా మన దేశపు సువాఙసంపదే అయినందున ఈ నిర్మాణం జాతీయ శ్రేయస్సు దృష్ట్యా అత్యంత ప్రధానమైనదని నా అభిప్రాయం. కృష్ణ ఆనకట్ట భద్రతపైనే ఆంధ్రదేశపు సౌభాగ్యం చాలా వరకు ఆధారపడి వున్నది. అయినందువల్ల ఈ నిర్మాణానికి పూనుకొనడం మా ప్రప్రథమ కర్తవ్యంగా మేము భావించాము. ఈ పని రెండున్నర సంవత్సరాలలో పూర్తి చేయబడగలదని నేను విశ్వసిస్తున్నాను.'



కృష్ణ ఆనకట్ట నమూనా పూర్తి అయిన తరువాత సీతానగరం ... నుంచి కానవచ్చే దృశ్యం

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్, రాజమండ్రీ వారి



డాక్టర్ నరసింహదేవర కామేశ్వరరావుగారి
హోమియోపతి గ్రంథములు పునర్ముద్రితములైనవి
... చికిత్స, హోమియోపతి ఔషధ సహాయ గుణదీపిక ... చికిత్స
కామేశ్వర హోమియోపతిక్ పబ్లికేషన్సు.
ఆలమూరు, తూర్పు గోదావరి జిల్లా

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు—మచిలీపట్టణము

సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంటు

1 రు. 10 ఆపైని మొత్తములతో సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంటు ప్రారంభింపవచ్చును

2 వారమునకు రు 500/ వరకు సొమ్ము అక్కౌంటులోనుండి తీసికొనవచ్చును. చెక్కు ద్వారా సొమ్ము తీసికొనుట ఒక ప్రత్యేక సౌకర్యం

3 సంవత్సరమునకు రు 100 కి రు 2½ వ వడ్డీ నెలవారి కనీసపు మొత్తముపై రు 15 000/- వరకు వడ్డీ ఇవ్వబడును

పిల్లలమర్రి రామసంప్రసూర్తి
ఎం ఏ సి ఎ ఐ బి,
జనరల్ మేనేజర్

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 13 శనివారం

పర్వదినం

ఆంధ్రావనికి తక్కిన సహజ సంపదలు అన్నీ ఒక ఎత్తు, ప్రకృతి ప్రసాదించిన మహానదాలు గోదావరీ కృష్ణ తుంగభద్రలు మూడూ ఒక ఎత్తు.

చరిత్ర కనువిప్పినది మొదలు ప్రాచీ నాంధ్రజాతి విజ్ఞాన నాగరికతలు కళా సాహిత్యాలు వ్యాపార వాణిజ్యాలు వేయేల మహోజ్వలమైన ప్రాచీనాంధ్ర విభవం సమస్తం పై మూడు జీవనదుల నంటిపెట్టుకుని వర్ధిల్లిందనడం అతిశయోక్తి కాజాలదు.

పడమటి కనుమలలో తనువు దాల్చి బొంబాయి హైదరాబాదు రాష్ట్రాలలో పర్యటన సల్పి తెరగు మార్గాన్ని నందన వాటికగా చేసి విజయవాడ సమీపాన సముద్రుని చేరుకుంటున్న కృష్ణవేణమ్మ తల్లి కొత్త సొమ్ములు తొడుగుకొనడం చేత తెనుగు వారికి నేడు పర్వదినం.

విజయవాడవద్ద కృష్ణానదిపై రెగ్యులేటర్ రోడ్డు బ్రిడ్జికి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారిచే నేడు శంకుస్థాపన మహోత్సవం జరుగుతున్నది.

1792 లో మేజర్ బీట్సన్ కృష్ణ ఆనకట్టను తలపెట్టిన పక్షంలో దక్షిణాదిని కావేరి నదిపై కట్టబడిన ఆనకట్టల అనుభవంతో కాలీచాలని వరిపైరుతో ఆ ప్రజ్ఞానిధి విస్మృతి పరిశోధనలను కొనసాగించెదని ...

... ఆనకట్ట నిర్మాత సర్ ఆర్థర్ కాటన్ కృష్ణ ఆనకట్ట విషయమై కూడా అప్పటి ప్రభుత్వాన్ని తొందరపెట్టిన పక్షంలో కాటన్ దొర కృషి ఫలితంగా కెప్టెన్ ఆర్ 1852లో ప్రారంభించి 1855 లో ఆనకట్ట నిర్మాణం పూర్తి చేయని పక్షంలో కృష్ణానది నీటిలో ఇప్పటివలె నూటికి ఆరు పాళ్ళయినా వ్యవసాయ వినియోగం కాకుండా సాగేదే.

కృష్ణా జిల్లాలో ప్రస్తుతం 12 లక్షల ఎకరాల భూమిని సస్యశ్యామలం చేస్తున్న ఈ ఆనకట్ట నిర్మాణం నుంచి గాక అప్పుడప్పుడు దానికి జరిగిన మార్పులు చేర్పుల వల్ల క్రమంగా వృద్ధి చెందింది.

మరొక సంవత్సరంతో కృష్ణా ఆనకట్టకు నూరేళ్ళ ఆయుర్దాయం నిండుతుంది. అంతేగాక ఆనకట్టకు పెరిగిన కొద్దీ నీటి సంభారాన్ని పెద్దగా వదలిపెట్టడం తాత్కాలిక ... కలిగించేది ...

అయితే 1952 లో ఆనకట్ట మరమ్మతుల నిర్మాణ సందర్భంలో జరిగిన సంఘటన ప్రభుత్వ దృష్టిని తప్పనిసరిగా ఆకర్షించింది. రెగ్యులేటర్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణాన్ని ఆవార్యం చేసింది.

రెగ్యులేటర్ నిర్మాణం వల్ల ... నేడు ఆంధ్రకోస్తా వాసికి,

ముఖ్యంగా ఆయకట్టులో దాదాపు సగభాగానికి రెండవ పంటకు నీరు అందించడానికి సాధ్యం కాగలదు.

ఈ రెగ్యులేటర్ తోపాటు రోడ్డు బ్రిడ్జిని కూడా నిర్మాణం చేయడం వల్ల ఖర్చు చాలా వరకు కలిసిరావడమే గాక ప్రజల రాకపోకలకూ సరకుల రవాణాకు సౌలభ్యం ఏర్పడి ఆంధ్రుల వాణిజ్య పరిశ్రమాభివృద్ధికి ఎంతో దోహదకారి కాగలదు.

కృష్ణానది దక్షిణోత్తర ఖండాలను రెంటినీ ఏకం చేయడమే గాకుండా హైదరాబాదును ఆంధ్రరాష్ట్రానికి మరింత దగ్గరకు తేవడంవల్ల కూడా ఈ వంతెన ఆంధ్రరాష్ట్రానికి అత్యంత ప్రయోజనకారి.

ఈ రెగ్యులేటర్ రోడ్డు బ్రిడ్జిని ఇదివరలో పది పదిహేను సంవత్సరాల కిందటనే నూచించి నాకు సాధ్యం గాకున్నా నేటికి తన విరమణానంతరం నే ప్రారంభించదలచిన ఆంధ్ర ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ శ్రీ యల్ వెంకటకృష్ణయ్యగారిని ఈ విశ్వాసానికి నాయకుడిని రాష్ట్ర ప్రభుత్వాలను అభినందిస్తున్నాము.

తెలుగు జాతి ప్రకృతి సంపదల సమీకరణకు ఇది తొలిమెట్టు ఇకపై కృష్ణా గోదావరులపై నిర్మించబడగల ప్రాజెక్టులన్నీ పూర్తియైన పిమ్మట తెలుగు తల్లి పైరు పాటలలో పచ్చిక బయళ్ళతో శోభామయం కాగలదు.

మద్రాస్ ప్లాజాలో

విజయవంతముగా దడుచున్నది! తెలాది ప్రజలు ఆనందించుచున్నారు!

—— ఈస్టిండియావారి ——

పక్కయింటి అమ్మాయి

* అంజలి * రేలంగి

ఒటించిన శ్రీ సైను పొన్న చిత్రము

రోజూ 3 ఆటలు

సా 2 15 6 15 రా 9 30 గం

కావలెను

ఉత్తర హిందూస్థానంలోని సుప్రసిద్ధమైన బిస్కట్ అండ్ కన్ఫెక్షనరీ మాన్యుఫాక్చరర్లకు దక్షిణ ఇండియాలో మద్రాసు మధురై తిరుచినాపల్లి, మైసూరు, హైదరాబాద్ ఇతర ముఖ్య నగరాలలో స్టాకిస్టు ఏజంటు కావలెను. అనుభవ వివరాలతో దిగువ అడ్రసుకు వ్రాయండి. బాక్సు నెం 104 కేరాఫ్ 'ఆంధ్రప్రభ' మద్రాసు 2

ఆంధ్రనాటక కళాపరిషత్తు

ఏప్రిల్ రెండవ వారంలో

గుడివాడ ఫిబ్రవరి 8—ఆంధ్ర నాటక కళా పరిషత్తు ... సమావేశం 7 వ తేది ... జరిగింది. శ్రీ పసల సూర్యచంద్రరావు, శ్రీ ... శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావు గారు హాజరైనారు.

శ్రీ రావి యజ్ఞనారాయణరావు (అధ్యక్షులు), శ్రీ నారాయణచంద్రరావు (ప్రధాన కార్యదర్శి), శ్రీ గోపాలరెడ్డి (గౌరవ సభ్యులు) గారు ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యులుగా ... ఎన్నికైనందుకు అభినందించారు.

అనివార్య కారణాలవల్ల ... పరిషత్తు ప్రయత్నాలు ఫలించవందున ... ఏప్రిల్ రెండవ వారంలో ... ప్రదర్శనలు జరుపుటకు తీర్మానించారు. నాటక ప్రదర్శనల పోటీలలో పాల్గొనదలచిన సమాజాలవారు ఫిబ్రవరి 25వ తేదిలోగా దరఖాస్తులు పంపుటకు అవకాశం ఇచ్చారు.

సమాజాల ప్రాథమిక ప్రదర్శనాలను పరిశీలించడానికి శ్రీ పసల సూర్యచంద్రరావు శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావు శ్రీ ఐనమూరి సీతారామారావు శ్రీ ... సంఘం ఏర్పాటు చేశారు. వీరి పరిశీలన నివేదిక మార్చి 30 వ తేదీకి సిద్ధం చేయవలెనని కోరారు.

ఇకముందు పరిషత్తుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ 'ఆంధ్ర నాటక కళాపరిషత్తు' గుడివాడ ... అను అడ్రసులో జరుపవలెనని కోరారు.

అమలాపురంలో మార్వాడి హత్య

అమలాపురం, ఫిబ్రవరి 12—ఇక్కడి వడ్డీ వ్యాపారం చేసే మార్వాడి ... ఫిబ్రవరి 11 వ తేదీ రాత్రి ... హత్య చేయబడ్డాడు.

... అంగుళాల ... లోపల ప్రవేశించారు ...

బొంబాయి ఫిబ్రవరి 10—ఇండియా ... బొంబాయి ... వివరాలు ...

'మద్యనిషేధాన్ని రద్దు చేస్తే ప్రభుత్వంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం వుండదు'

-డిప్యూటీ ముఖ్యమంత్రి హెచ్చరిక

నెల్లూరు ఫిబ్రవరి 12—"మద్య నిషేధాన్ని రద్దుచేసే ప్రభుత్వంతో కాంగ్రెసుకు సంబంధం వుండదు. కాంగ్రెసుకు కొన్ని ఆశయాలు వున్నవి. వాటికి కట్టుబడి వుండడానికే కాంగ్రెస్ నిశ్చయించుకున్నది" అని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు.

సభ నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన జరుపబడింది. సభకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"మద్య నిషేధం ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే సంబంధించిన ప్రత్యేక సమస్యగా పరిగణించరాదు. మద్య నిషేధాన్ని రద్దుచేసే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు ... సమీక్షించాలి. కాంగ్రెసు కొన్ని ఆశయాలున్నవి. వాటిని బహిష్కరించే మంత్రి పదవికి తిరిగి కాంగ్రెస్ ఆశయాలకే కట్టుబడి ఉంటారు.

"మద్యనిషేధాన్ని అమలు పరచడంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించడం లేదు. కొందరు తాగినందువల్ల వారిని కఠినంగా శిక్షించడం, గ్రామస్థులందరిపైన సాముదాయక జరిమానాలు విధించడం అవసరం. పోలీసులను ... చూపినా ఫలితం లేదు. అందుకు నేను అధ్యక్షుడను."

శ్రీ ప్రకాశం మంత్రివర్గం పడిపోతే ఆంధ్రరాష్ట్రం అభ్యుదయం కుంటుపడుతుందని శ్రీ సంజీవరెడ్డి గారు హెచ్చరించారు. ... దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ... చేసిన సేవలు ... శ్రీ సంజీవరెడ్డి గారు ... ఆంధ్ర ప్రభుత్వం సంకల్పించిన ప్రణాళికలను అమలు పరచవలసిన బాధ్యత ... గత 30 సంవత్సరాలలో సాధించలేని ... కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందని ... అభివృద్ధి కార్యక్రమాల ... పూర్తి చేయవలెనని అయన సూచించారు.

భూములు లేని వారికి, హరిజనులకు బంజరు భూములు పంచిపెట్టే ప్రణాళిక రూపొందించబడుతున్నదని శ్రీ సంజీవరెడ్డిగారు తెలియజేశారు. పంచాయతీ ప్రాతిపదికలో ... ఆమోదం పొందాలని ఆయన అన్నారు.

భారతీయ కమ్యూనిస్టుల చర్యలను, వారి కార్యక్రమాలను శ్రీ సంజీవరెడ్డి గారు విమర్శించారు.

సామ్రాజ్యాధిపత్యం గల ఏకైక పార్టీ అయిన కాంగ్రెస్ స్థానం ఆక్రమించిందని అంతా అభిప్రాయపడుతున్నారని కూడా ఆయన చెప్పారు. దేశంలో ఎన్నికలు వస్తే కాంగ్రెసుకు కమ్యూనిస్టు పార్టీ పోటీ ఇవ్వగలదని ... ప్రజలకు కాంగ్రెస్ను బలపరచాలని ... శాంతియుతంగా ప్రజలకు సేవ చేయగల పార్టీ ఒక్క కాంగ్రెసే అన్నారు.

ఖాదీ పరిశ్రమ అభివృద్ధి

బోర్డు సలహాదారు సూచనలు

కర్నూలు ఫిబ్రవరి 12—ఇండియా ప్రభుత్వం ఈ ఏడాది అఖిల భారత ఖాదీ కుటీర పరిశ్రమల బోర్డునుంచి 65 లక్షల రూపాయల విలువగల ఖాదీని కొంటున్నదని ఇతోధికంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఖాదీని కొనవలసిందని బోర్డు సలహాదారు డాక్టరు బి నటరాజన్ గారు ... తెలియజేశారు.

ఇండియా ప్రభుత్వం లోగడ 4 కోట్ల రూపాయల విలువగల ఖాదీబట్టను మాత్రమే కొంటూ వుండేదని ఆయన అన్నారు.

సాలీనా 3 కోట్ల రూపాయల విలువగల ఖాదీ తయారు చేయబడుతున్నదని ముఖ్యంగా నిరుద్యోగ నివారణార్థం ఖాదీ అభివృద్ధి ప్రణాళిక ... ఈ ఏడాది ఖాదీ కుటీర పరిశ్రమల అభివృద్ధికి 12 కోట్లు ఖర్చు పెట్టబడుతుందని, డాక్టర్ నటరాజన్ గారు చెప్పారు.

మిల్లు బట్ట అమ్మకంపై సెస్సు విధింపు వల్ల వసూలైన మొత్తంలో మూడవ భాగం దాదాపు 3 కోట్ల వరకు ఖాదీ అభివృద్ధి బోర్డుకు వ్యయపరచబడుతుందని మిగతా భాగం చేనేత పరిశ్రమకు కేటాయించబడుతుందని ఖాదీ ఉత్పత్తి ప్రతి గ్రామానికి ... బోర్డు పథకం ... ఆంధ్రకు వచ్చే భాగం ...

ఈ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఖాదీపై ఆధారపడి వుంటుంది ... ఖాదీ అభివృద్ధికి ... నుంచి ఐదు కోట్లదాకా కేటాయించబడిందని, ఈ ఏడాది ఇది 9 కోట్లవరకు పెరగవచ్చునని ఇండియా అంతటా ఖాదీ కుటీర పరిశ్రమల అభివృద్ధి ఈ ఏడాది 12 కోట్లు ఖర్చు పెట్టాలని అంచనా వేయబడిందని డాక్టర్ నటరాజన్ తెలిపారు.

శ్రీ ప్రకాశం పంతులుగారు మహాత్మా గాంధీ గారి అనుచరులలో ఒకరని ఖాదీ అభివృద్ధిపట్ల ఆయన అత్యంత ఆసక్తి కలిగివున్నారని, ఆంధ్రలో ఖాదీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించమని ఆయన సూచించారని ఇట్టి ప్రణాళికను రూపొందించడానికి ముందు రాష్ట్రంలోని ఖాదీ పరిశ్రమను గురించి సమీక్ష జరిపాలని డాక్టరు నటరాజన్ చెప్పారు.

లావోస్ రాజధానిపై వియత్మిన్ల విజృంభణ

గెరిల్లాల ప్రతిఘటనకు ఫ్రెంచి కమాండో దళాల తరలింపు

పారిస్ ఫిబ్రవరి 11—లావోస్ రాజధాని లువాంగ్ (ప్రబాంగ్ రక్షణ సన్నాహాలు ఎంత బలంగా వున్నవో తెలుసుకోడానికి ఆ నగరానికి అయిదు నుంచి పది మైళ్ళ దూరంలో వుండి చిన్న చిన్న దాడులు జరుపుతున్న 1 500 మంది వియత్మిన్ గెరిల్లాలను ఎదుర్కొనే నిమిత్తం ఫ్రెంచి కమాండో దళాలు నగరానికి ... పురోగమిస్తున్నట్లు ఇక్కడికందిన తెలుస్తున్నది.

12 000 మంది వియత్మిన్ సైన్యం వాయవ్యాన ఉన్న రాజధాని పైకి పురోగమిస్తున్నదనే వార్తలు ఫ్రెంచి క్షేత్రం వెల్లడించాయి. ఈ సైన్యం రాజధానికి 25 మైళ్ళలో వున్నదట.

ఈ వియత్మిన్ సైన్యం రాజధాని పైకి విజృంభించి వస్తున్నది.

లువాంగ్ ప్రబాంగ్కు ఆగ్నేయంగా 130 మైళ్ళ దూరంలో ... జార్స్ మైదానంలోని ... వద్ద ఫ్రెంచి సైనికదళాలు భారీ చేశాయి.

ఇండియాలో భూస్వామ్య సంస్కరణలు

ప్లానింగ్ కమిషన్కు ఆచార్య రంగా విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11—గ్రామీణ ప్రదేశంలో అమలులో వున్న వివిధ భూస్వామ్య వ్యవస్థలలో రైతాంగ యాజమాన్యం పద్ధతే అత్యుత్తమమైనదని ఆధునిక ప్లానింగ్ కమిషన్ ఈ ప్రస్తుత వ్యవస్థను ప్రాతిపదికగా ... ఆచార్య రంగా గారు నేడు ప్లానింగ్ కమిషన్కు ఒక విజ్ఞప్తి చేశారు.

నేడు ఆచార్య రంగాగారు క్రింది ప్రకటన చేశారు.

"బొంబాయి రాష్ట్రంలో బరోడా జిల్లాలో భూములను సాగుచేస్తున్న రైతుల స్థితిగతులను గురించి భూస్వామ్య వ్యవస్థను గురించి భారత వ్యవసాయ పరిశోధన సంఘం దర్యాప్తు చేసింది. ఈ దర్యాప్తు ఫలితంగా రైతాంగ యాజమాన్యం క్రింద అధికోత్పత్తి జరిగిందని తరువాత కౌలు ... భూములలో ... తెలిసింది.

దీనిబట్టి రైతాంగ యాజమాన్యం వుండే భూస్వామ్యమే భారతదేశంలో సార్థకమైనదని భారత కిసాన్ సమ్మేళనం చేస్తున్న వాదం ఎంత ఎమునదిగా మైనదో నిరూపితమవుతున్నది. నిజానికి మన వ్యవసాయ భూములలో నూటికి 80 వంతులు రైతాంగ యాజమాన్యం పద్ధతి క్రిందనే వున్నది.

అందుచేత ఈ పద్ధతిని పూర్తిగా ప్రోత్సహించడం అవసరం కాగా చేసి ప్లానింగ్ కమిషన్ ఈ విధానంపట్ల ప్రాతి ... మార్చివేయాలి.

గాంధీజీ ప్రార్థనా ప్రసంగాల సేకరణ

లిపికారులకు ఆహ్వానం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11—గాంధీజీ ప్రార్థనా ప్రసంగాలను ఆలించి నోట్సు తీసుకొని ... వేసి ... వారు ... గాంధీ స్మారక నిధికి ... రైసు గావున్నారు ...

ఆ ప్రసంగాలు 1947 మే 1948 జనవరి 30 తేదీల మధ్య గాంధీజీ ప్రార్థనా ప్రసంగాలన్నిటినీ సేకరించాలని ...

సోషలిస్టు సంస్థా కాంగ్రెసు మాత్రమే

శ్రీ అనంతశయనం అయ్యంగార్ అభిప్రాయం

... ఫిబ్రవరి 12—... శ్రీ అనంతశయనం అయ్యంగారు ...

కాంగ్రెసులో చేరవలసిందిగా శ్రీ ప్రకాశం గారిని ... కాంగ్రెస్లోకి తిరిగి రావలసిందిగా కోరారని శ్రీ అయ్యంగారు చెప్పారు.

దేశంలో ... జాతీయం చేయవద్దని ... జాతీయం చేయబడకుండా వున్నాయని ఆయన అన్నారు.

తూర్పు బెంగాల్కు గవర్నర్ పాలన

వార్తలు అసత్యాలని మహమ్మద్ అలీ ఖండన

ఢాకా ఫిబ్రవరి 10—మార్చి 15 వ తేదీ నుంచి తూర్పు బెంగాల్లో గవర్నర్ పరిపాలనను ప్రారంభించాలని నిర్ణయం జరిగిందని పత్రికలలో ప్రచురించబడిన వార్తలు పూర్తిగా అసత్యాలని పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ అలీ నేడు ప్రకటన చేశారు.

ముస్లింలీగ్ ... ఇలాంటి వదంతులను ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 13 వ తేదీన తూర్పు బెంగాల్ మంత్రులతోను తూర్పు బెంగాల్ ... ప్రధాని ... సమావేశం జరుపనున్నారు.

కాశ్మీర్ ... ఆరోపణ ... తూర్పు బెంగాల్ ... ప్రధాని పదవికి రాజీనామా ...

ఇండో-చైనాకు దక్షిణకొరియన్ సేనలు

పంపాలని జనరల్ హల్ సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 11—ఇండో చైనాలో వియత్మిన్ లకు వ్యతిరేకంగా యుద్ధాన్ని కొనసాగిస్తున్న ఫ్రెంచి యూనియన్ సేనలకు సహాయంగా దక్షిణ కొరియన్ సేనలు కూడా పంపబడితే కొంత లాభం చేకూరగలదని కొరియాలోని మిత్రరాజ్య సమితి సర్వసేనాని జనరల్ జాన్ హల్ ఇక్కడ చెప్పినారు.

అమెరికా రక్షణ శాఖాధికారులతో సంప్రతింపుల నిమిత్తం ఈ నెల 10 నుంచి ఇక్కడ వున్నారు. ... వైట్ హౌస్లో ప్రెసిడెంట్ ఐసెన్హోవర్ను కలుసుకొన్న పిమ్మట జనరల్ హల్ పై విధంగా ప్రకటించారు.

ఇండో చైనా యుద్ధంలో ఫ్రెంచి యూనియన్ సేనలలో ... మిత్రులతో పోరాడడానికి ఒకటి రెండు డివిజన్ల కొరియన్ సైన్యాన్ని పంపగలవని దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్ రీ ... ఇటీవల ... జనరల్ హల్ అన్నారు.

అమెరికా ఆయుధ సహాయం

పాక్ ఆరేబియా నిరాకరణకు కారణాలు

లండన్ ఫిబ్రవరి 11—పాక్ ఆరేబియాలో అమెరికా ఆయుధ ... నిరాకరించడానికి ... కారణాలు ...

... అమెరికా ...

యూరప్ రక్షణకు రష్యా ప్రణాళిక

సోవియట్ ప్రతిపాదనల ప్రాతిపదిక

బెర్లిన్ ఫిబ్రవరి 11—... ప్రతిపాదనల ... సోవియట్ విదేశాంగ మంత్రి మొలటోవ్ ... ప్రకటించారు.

ఆంగ్లో-జపనీస్ వాణిజ్య సంధి

కామన్సులో అవిశ్వాస తీర్మానం ఓటమి

లండన్ ఫిబ్రవరి 10—ఇటీవల జపాన్తో ... బ్రిటిష్ ప్రభుత్వాన్ని విమర్శించే ప్రతిపక్షం ... తీర్మానం 31 ఓట్ల మెజారిటీతో ఓడిపోయింది.

బ్రిటిష్ జౌళి ... సంస్థలు ... ఈ ఒప్పందం ... చేస్తున్నదని ఈ తీర్మానంలో ... లేబర్ పార్టీ ... ఈ తీర్మానం 10 ఓట్ల మెజారిటీతో ఆమోదించబడింది.

లండన్ ఫిబ్రవరి 10—... బ్రిటిష్ ... ప్రభుత్వ ...

మావ్ మావ్ నిర్మూలనకు ఎర్స్కైన్ కొత్త చర్యలు

సైన్యానికి యూరపియనుల సమీకరణ

నైరోబీ ఫిబ్రవరి 11—మావ్-మావ్ ఉద్యమ నిర్మూలన చర్యలను తీవ్రం చెయ్యడానికి, ఫీలుగా కెన్యాలోని ప్రభుత్వ సైనికులకు సెలవు రద్దు చెయ్యబడగలదని తూర్పు ఆఫ్రికా సర్వసేనాని జనరల్ సర్ జార్జి ఎర్స్కైన్ నేటి రాత్రి ప్రకటించాడు.

18 నుంచి 45 ఏళ్ళ వయస్సు లోపు యూరోపియనులను సైన్యంలో సమీకరించడానికి ఉత్తర్వు చెయ్యబడవచ్చునని ఆయన నిన్న రాత్రి కెడియో లో అన్నాడు.

తాను తీసుకోనిందిన కొత్త చర్యలు మావ్ మావ్ ఉద్యమాన్ని పూర్తిగా నిర్మూలించడానికి తోడ్పడగలవనే విశ్వాసం వ్యక్తపరిచాడని సైనిక సమీకరణ శాఖాధికారి కెర్నల్ మెర్విన్ కౌలీ రాజీనామా చెయ్యగా గవర్నర్ సర్ ఎవెలిన్ బారింగ్ ఆ రాజీనామాను అంగీకరించక ఉద్యోగం కొనసాగించవలసినదిగా ఆదేశించాడని జనరల్ ఎర్స్కైన్ అన్నాడు.

మావ్ మావ్ దౌర్జన్య నిర్మూలన కృషి అంతగా ఫలించలేదని కొందరు తెల్లవారు అన్నారని అది నిజం కాదని ఇటీవల ఉద్యమం గట్టి దెబ్బలు తిన్నదని అయన అన్నాడు.

ఉద్యమ నిర్మూలన చర్యలకు తాను తీవ్రం చేసాగి అయితే శాంతం పరిస్థితి ఎటువంటిదో తెలిసిన వారి సహాయం అవసరమని ఆయన అన్నాడు.

రష్యన్ కూటానికి అమెరికన్ ధాన్యాలు

ఎగుమతికి ప్రభుత్వం షరతు

వాషింగ్టన్ ఫిబ్రవరి 10—అమెరికాలో ఎక్కడికక్కడిగా మిగిలిన వ్యవసాయ ఉత్పత్తులను రష్యన్ కూటానికి చెందిన రాజ్యాలకు అమ్మడానికి ఒక షరతుపై అమెరికా ప్రభుత్వం ఆమోదించింది.

ఇలా సోవియట్ కూటానికి చెందిన రాజ్యాలకు ఎగుమతి చేయబోయే ఈ సరకును ముందుగా అమెరికన్ ఎగుమతి వ్యాపారులు బహిరంగంగా బజారులో కొనాలన్నదే ఆ షరతు.

అంతేగాని గవర్నమెంటు గిడ్డంగులలో నిలువవుంచబడిన సరకును సోవియట్ కూటానికి ఎగుమతి చేయరాదని అమెరికా వాణిజ్యశాఖా మంత్రి సింక్లయర్ వీక్స్ ప్రకటించిన ఎగుమతి విధానంలో వివరించబడింది.

భారతీయులపై ఫిర్యాదులు లేవు

లండన్, ఫిబ్రవరి 10—కెన్యాలోని భారతీయుల గురించి ఫిర్యాదులేవీ లేవని ... పార్లమెంటులో వలసరాజ్యాల శాఖ మంత్రి ... హోప్కిన్సన్ ... ఫిర్యాదులు అందలేదన్నాడు.

బ్రిటిష్ ప్రధాని పదవీ విరమణ

చర్చిల్ ఎప్పటికోసా అనవే రేపట

బొంబాయి ఫిబ్రవరి 11—బ్రిటిష్ ప్రధాని సర్ విన్స్టన్ చర్చిల్ తన పదవి నుంచి విరమించుకొనబోతున్నట్లు ఇంతవరకు ఎక్కడినుంచీ అందలేదని బ్రిటిష్ హైకమిషనర్ ... ఇక్కడ అన్నారు.

ఇకనుంచి కేవలం ... వచ్చిన బ్రిటిష్ హైకమిషనర్ అనర్హమైన వార్తలను ... పత్రికలు ... ప్రస్తావించారు.

ఇండియా పారిశ్రామిక సమస్యలు

ప్రిన్స్టన్ (న్యూజెర్సీ) ఫిబ్రవరి 11—ప్రపంచంలో ఉత్పత్తిని పెంపొందిస్తున్న ప్రముఖ దేశాలలో ఇండియా ఒకటిగా ఉన్నదని ప్రిన్స్టన్ యూనివర్సిటీ ప్రొఫెసర్, భూగర్భశాస్త్ర పరిశోధకుడు ప్రొఫెసర్ ఎడ్వర్డ్ ... ప్రకటించారు.

ఈ పారిశ్రామిక ... ప్రజల ... అభివృద్ధి ... అవకాశం కలదని ఆయన అన్నారు.

అయితే, పరిశ్రమల ... ముఖ్యంగా ... సుదీర్ఘమైన ... మార్గం ... చెప్పారు.

బ్రిటీష్ యుగాంతంలో ... ప్రకటించారు ... బ్రిటిష్ అభిప్రాయపడ్డారు.

సంయుక్త మహారాష్ట్ర నిర్మాణ సమస్య

బొంబాయి ఫిబ్రవరి 8—మహారాష్ట్ర బెరార్, నాగపూర్ మరాఠ్వాడా ప్రాంతాలలోని అన్ని పక్షాల వారితో విస్తృతమైన సంయుక్త మహారాష్ట్ర సమితి ఫజల్ అలీ కమిషన్ ను అందజేయాలని ... సమావేశమైన సంయుక్త మహారాష్ట్ర పరిషత్ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

కాని వ్యక్తులుగాని సంస్థలుగాని ప్రత్యేకంగా మెమొరాండం అందజేయడాన్ని కార్యవర్గం నిషేధించలేదు. కాని వేరుగా మెమొరాండం అందజేసే పక్షంలో మహారాష్ట్ర పరిషత్ అనుసరించిన ప్రధాన సూత్రాలను అనుసరించాలని కోరబడింది.

ఫజల్ అలీ కమిషన్ కు అందజేసే మెమొరాండం సిద్ధపరచడానికి పూనా గోఖలే ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ డైరక్టర్ ప్రొఫెసర్ డి ఆర్ గాడ్గిల్ అధ్యక్షతన 12 మందితో ప్రత్యేక సంఘం నియమించబడింది. బొంబాయి నగరంతో సహా సంయుక్త మహారాష్ట్ర నిర్మాణాన్ని గురించి మెమొరాండంలో తెలుపబడుతుంది.

బొంబాయి అసెంబ్లీ స్పీకర్ శ్రీ డి కె కుంతే అధ్యక్షతన జరిగిన సభ్యులలో ఒక పరిషత్ సంఘం ... బడింది.

శ్రీ శంకరరావ్ దేవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అన్ని పక్షాల ప్రతినిధులు కాంగ్రెస్, పి యస్ పి పెజంట్స్ వర్కర్స్ పార్టీ హిందూమహాసభ వారు హాజరైనారు.

బొంబాయిలోని కేంద్ర కార్యాలయం మరాఠ్వాడా మహావిదర్భ బొంబాయి నగరం, బెల్గాం—కార్వార్, థానా, డాంగ్స్—థాణా—ధరంపూర్ ప్రాంతాలలో ప్రాంతీయ సంఘాలు నెలకొల్పాలని, ఈ సంఘాలు ముఖ్యంగా నెలకొల్పితే పరిషత్ పక్షాన సంయుక్త మహారాష్ట్ర ప్రచారం కొనసాగించడానికి అవకాశం వుంటుందని తెలుపబడింది. బొంబాయి నగరంతోపాటు సంయుక్త మహారాష్ట్రం నెలకొల్పాలనే ప్రతిపాదన విధివిధానాలు ప్రకటించాలని నిర్ణయించబడింది.

ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులలో కింది పేర్కొన్న వారు కలరు: బొంబాయి మంత్రులు శ్రీ ... ఎస్ హిరే వై బి చావన్ మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ... మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దినకరరావ్ నారాయణ్ బొంబాయి అసెంబ్లీ స్పీకర్ శ్రీ డి కె కుంతే ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ ఎస్ ఎం జోషి పి ఎస్ పి మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ జి గోరే మున్నగు వారు.

మెమొరాండం సిద్ధపరచడానికి నియమించబడిన ప్రత్యేక సంఘంలో సభ్యులైన నాయకులు శ్రీ ఎస్ ఎ డాంగే మున్నగువారు కలరు.

'బొంబాయి నగరం మహారాష్ట్రంలోనిదే'

బొంబాయి, ఫిబ్రవరి 8—సంయుక్త మహారాష్ట్ర పరిషత్ అధ్యక్షుడు శ్రీ శంకర్ రావ్ దేవ్ ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఎందరు మహారాష్ట్రం నెలకొనే ఎక్కడ ఎంత బొంబాయి ఎవ్వరికి దానితో ... కోరలేదన్నారు ... బొంబాయి వెలవని గుజరాత్ ఎన్నటూ అనలేదని, కొందరు ...

... ఇక్కడ ... పెద్ద నమ్మకం ... బొంబాయి ... అన్నారు.

స్వప్రయోజన పరులే బొంబాయి భవిష్యత్తును గురించి వాదవివాదాలు లేవదీస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ దేవ్ రేపు ఇక్కడ జరుగనున్న సంయుక్త మహారాష్ట్ర మహాసభలో పాల్గొనడంకోసం ఇక్కడికి వచ్చారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"బొంబాయి నగరం ఎవరి సొంతం అనే ప్రశ్న ఆ ప్రస్తుతం. నగరం ఏ ప్రాంతంలో నిది అనేదే ప్రశ్న. దానికి సమాధానం 'బొంబాయి నగరం మహారాష్ట్ర ప్రాంతంలో వున్నది' అనేదే. ...

"బొంబాయి ఏకైక ... సంయుక్త రాష్ట్రం ... సురాష్ట్ర ... వాదం ... ఆయన ... బొంబాయి రాష్ట్రాలు ... కావచ్చు."

ఈ సభకు సభాధ్యక్షత వహించిన ... సంయుక్త మహారాష్ట్ర నిర్మాణ ... భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణం ... ప్రజా ... బొంబాయి ... వాదాలు ... సాధించగలవన్నారు.



1893 నుంచి నేటివరకు అయిదు అంచెలుగా జరిగిన కృష్ణ ఆనకట్ట అభివృద్ధిని వివరించే చిత్రం

ఆయకట్టు పెరిగినకొద్దీ ఆనకట్టకు తగిలిన దెబ్బలు

1925 నుంచి 1952 వరకు జరిగిన మార్పులు

కృష్ణ ఆనకట్టను కేవలం నది ఇసుక మట్టంపైన నిర్మించారు 1852–1855 లో దీని నిర్మాణం జరిగింది. కృష్ణా డెల్టాను గురించి వాల్ష్ వ్రాసిన చరిత్ర చూస్తే, డెల్టా అవసరాల దృష్ట్యా ఆనకట్ట ఎత్తును మూడు అడుగులు పెంచడానికి 1893 లో ప్రయత్నం జరిగినట్టు తెలుస్తున్నది. దీని నిర్మాణంతో ఆనకట్ట దెబ్బతిన్నదని అందువల్ల అదనంగా పెంచిన ఆనకట్ట భాగాన్ని ఆ మరు సంవత్సరంలోనే పడగొట్టి దించివేయడానికి అనువుగా వుండే మూడు అడుగుల తలుపులను (షట్టర్లు) ఏర్పాటు చేశారని కూడా గమనించవచ్చు.

ఆనకట్ట అసలు గోడలో కూడా పగులువుంది. అయితే అది ఎక్కడ వున్నదీ చెప్పబడలేదు కాని, ఇప్పుడున్న నాల్గవ పెట్టు తలుపుల వున్న ప్రాంతంలో ఆ పగులు వుండవచ్చు. రికార్డులబట్టి చూస్తే నదిమట్టం ఈ ప్రాంతంలోనే కొంత లోతుగా వున్నదని, ఆనకట్ట పునాదులకు మాతులు తీసినప్పుడు, దానిని ఇసుకతో పూడ్చడం జరిగినదనికూడా తెలుస్తున్నది.

ఆనకట్టపైన ఏర్పాటు చేసినవి ఆటోమాటిక్ తలుపులు అంటే నది నీటిమట్టం నీటిపై కొన్ని అంగుళాలు పెరగగానే వాటంతట అవి ఆనకట్టపైన పడిపోయి, నీటిమట్టం ఆనకట్టపైన ఏ ఒక అడుగో వున్నప్పుడు మనుష్యులు వచ్చి నిలబెట్టే వరకు అలాగే పడివుంటవి.

ఈ ఆనకట్ట కింద తూర్పు పడమట డెల్టాలలో 5 లక్షల 80 వేల ఎకరాల ఆయకట్టు ఆదిలో ఉద్దేశించబడింది. ఇప్పుడు దీనికింద దాదాపు 11 లక్షల ఎకరాలు సాగు అవుతున్నది ఆనకట్టపై ఏర్పాటుచేసిన మూడు అడుగుల తలుపులు చాలవని, 1913-14 ప్రాంతాలలో తెలుసుకున్నారు మిస్టర్ రీడ్ అనే ఆయన కృష్ణా రిజర్వాయర్ (ప్రాజెక్టుకు దర్యాప్తులు కొనసాగిస్తూ, డెల్టా అవసరాల దృష్ట్యా తలుపుల ఎత్తును 5 అడుగులకు పెంచడం అవసరమని 1908 లోనే చెప్పాడు. కృష్ణా రిజర్వాయరు నీటిని క్రమంగా వినియోగించుకోవాలంటే తలుపులెత్తును 7 అడుగులవరకు పెంచవచ్చునన్నాడు అప్పుడు ఆ విషయాన్ని ఆలోచనలోకి తీసుకోలేదు. అయితే,ఆయకట్టు పెంచడాన్ని పరిమితం చేయడానికిగాను నియమించబడిన ఒక కమిటీ 1917 లో ఈ విషయాన్ని పైకితీసింది చివరకు 1922 లో ఇప్పటి ఆరడుగుల ఎత్తు తలుపులను ఏర్పాటుచేయాలని నిర్ణయం జరిగి 1923-25 లో వాటి ఏర్పాటు పూర్తిచేయబడింది. ఆ నాటినుంచి ఆనకట్టకు, తలుపులకుకూడా మరమ్మతులు జరుగుతూ వచ్చినవి. వీటన్నింటిని పరిశీలించగా కింది విషయాలు తెలియవచ్చినవి.

1926 లో సీతానగరంవైపున కొనకు పోయింది 250 అడుగుల పొడవున రాతి గోడ కొట్టుకు పోయింది. ఒకటి, రెండు "యాపరన్"లు దెబ్బతిన్నవి 1927 లో మూడవది కూడా కొంత దెబ్బతిన్నది. మరమ్మతులు జరిగినవి. ఆ సంవత్సరం లోనే మూడవ 'యాపరన్' దెబ్బతిని, అంతకు ముందు మరమ్మతులలో పట్టిన గోడ బయటపడింది. అప్పుడు అక్కడ కొన్ని మరమ్మతులు చేశారు.

1940-41 లో ఆరునుంచి ఎనిమిదివరకు గల తలుపుల మధ్య యాపరన్‌లు దెబ్బతిన్నవి అప్పుడు నీటి ప్రవాహం జోరును తగ్గించడానికి కొన్ని ఏర్పాట్లు చేశారు అ ఏడాదే 22, 23 తలుపులదగ్గర కూడా కొన్ని కొత్త ఏర్పాట్లు చేశారు.

1946 నాల్గవ యాపరన్ దెబ్బతిన్నది ఐదు, ఎనిమిది తలుపులవద్ద కోతపడింది.

1947 లో ఒకటి, రెండు పెట్టుల మధ్యను మూడవ యాపరన్‌వద్ద దెబ్బతిన్నది. 1948 లో వీటిని మరమ్మతు చేశారు

1949 లో ఒకటి, రెండు పెట్టులమధ్య వున్న భాగం కొట్టుకుపోయింది. రెండు మూడు యాపరన్‌లు దెబ్బతిన్నవి. వీటిని కూడా మరమ్మతు చేశారు.

1950 వరదలలో నాలుగు తలుపులు పూర్తిగా వంగిపోయినవి. 15 పాపులు వంకరలు తిరిగిపోయినవి. వీటినికూడా మరమ్మతు చేయించారు.

(మిగతా 5 వ కాలంలో)

19 వ శతాబ్దం మధ్య వరకు–కృష్ణా గుంటూరు జిల్లాలలోని సారవంతమైన భూములు తరుచుగా క్షామపీడిత మౌతూవుండేవి మహానది కృష్ణవల్ల ఈ ప్రాంతానికి ఇరిగేషన్ సదుపాయాలు హెచ్చుగా లేకపోగా, దాని వరదలవల్ల పంటలు ఆస్తులు విపరీతంగా నష్టపోయి, కరువు కాటకాల బాధలు అనుభవించవలసివచ్చేది. ఈ నదీ జలాలను సద్వినియోగం చేసి, బీదరికాన్ని, కరవు కాటకాలను పారద్రోలడానికి, ఈ ప్రాంతం అభివృద్ధికి ఆ శతాబ్దం మధ్యలోనే ఆలోచనలు జరిగినవి. ఇప్పటి కృష్ణ ఆనకట్ట, దాని కాల్వలు, వరద ప్రమాద నివారణకు ఏటి కట్టల ఏర్పాటు 1852-1855 మధ్య దాదాపు రెండు కోట్ల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేయబడింది గోదావరి ఆనకట్ట నిర్మాణాన్ని అప్పుడే పూర్తిచేసిన సర్ ఆర్థర్ కాటన్ కృష్ణ ఆనకట్టను డిజైను చేయగా కాప్టెన్ ఓర్ దానిని నిర్మించాడు. ఈ ఆనకట్ట నిర్మాణంతో ఈ ప్రాంతం ఆశించిన దానికంటె హెచ్చుగా అభివృద్ధి చెందింది.

ఆదిలో ఐదు లక్షల ఎకరాలకు ఉద్దేశించిన ఈ ఆనకట్టకింద ఆయకట్టు 1923 నాటికి 8 లక్షల ఎకరాలకు పెరిగి, ఆరు అడుగుల తలుపులు ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు దాదాపు 11 లక్షల ఎకరాల ఆయకట్టు వున్నందున నీటి సప్లయికి ఈ తలుపులు కూడా చాలడంలేదు ఈ ఆయకట్టుకు పూర్తిగా నీరు సప్లయి చేయాలంటే ఏడెనిమిది అడుగుల నీటి మట్టాన్ని నిలబెట్టగల తలుపులు అవసరం అందువల్ల ఇప్పుడున్న ఆరు అడుగుల తలుపులకు బదులు 8 అడుగుల తలుపులు ఏర్పాటుచేయడం, లేదా అందుకు తగిన ఇతర వుపాయాలు చేయడం అవసరమైంది.

కాని 1925 లో ఆరడుగుల తలుపులు ఏర్పాటుచేసిన నాటినుంచి ఆనకట్ట దెబ్బతింటూ వస్తున్నది. (ఈ వివరాలను వేరుగా ప్రకటిస్తున్నాం, ఎడిటర్) అంతే కాదు, తలుపులపైనుంచి నీటి ప్రవాహం దూకుతున్నందున ఆనకట్ట దిగువ భాగం నానాటికీ లోతుపడి ఆనకట్ట భద్రతకు ప్రమాదం తెస్తున్నది కూడా.

ఇప్పుడున్న ఆరు అడుగుల తలుపులను ఎత్తడానికి ఆదిమయంత్రం ఉపయోగిస్తున్నారు. దీని ఏర్పాట్లను చాలా జాగ్రత్తగా చూడవలసి వుంటుంది. తలుపులు ఎత్తడానికి ఆధునికమైన ఏర్పాట్లు జరగాలని, రెగ్యులేటర్ నిర్మించాలని 1935 లోనే శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ గారు ఆలోచించారు. ఇప్పుడు ఆంధ్ర



1952 సెప్టెంబరు 10 వ తేదీన కృష్ణానది ఆనకట్టవద్ద ప్రమాదం సంభవించిన చోటు. ఇక్కడనే శ్రీ వేపా కృష్ణమూర్తి ప్రభృతులు మరణించారు



కృష్ణా ఆనకట్ట ప్రమాదం గురించి దర్యాప్తు జరిపిన సంఘం. ఎడమనుంచి కుడికి, శ్రీ కె. శ్రీనివాసన్ (అప్పటి కృష్ణాజిల్లా కలెక్టర్) శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ (అప్పటి మద్రాసు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు). శ్రీ రంగనాథన్ (అప్పటి మద్రాసు రెవిన్యూ బోర్డు సభ్యుడు), శ్రీ ఏ. ఆర్. వెంకటాచారి (అప్పటి మద్రాసు చీఫ్ ఇంజనీరు)

చారు అందుకు పి. డబ్ల్యు. డి. వారు నిజంగా గర్వపడవచ్చు

రెగ్యులేటర్ ఆవశ్యకత

ఆనకట్టను పూర్తిగా మరమ్మతు చేయడం జరిగినప్పుడు ఇంకా రెగ్యులేటర్ నిర్మాణం దేనికన్న ప్రశ్న వస్తుంది కనక కింది విషయాలను కూడా చెప్పడం అవసరమౌతున్నది.

ఇప్పుడున్న ఆనకట్టపైన ఆరు అడుగుల ఎత్తున తలుపులు నిలపడానికి అనువైన విధంగా ఆనకట్ట నిర్మాణం జరగలేదని పైన వివరించాము ప్రతి సంవత్సరంఆనకట్ట దెబ్బతింటూ వుండడం, ఆనకట్ట దిగువ భాగం నానాటికి లోతు కావడం వల్ల తలుపులు పెట్టడం సముచితం కాదని తేలుతున్నది. అదీ కాక తలుపుల "ఆపరేషన్"లో అనేక రకాల చిక్కులు, ప్రమాదాలు వున్నవి ఇప్పుడున్న ఆరు అడుగుల తలుపులు ఎలాగూ ఆయకట్టుకు చాలడం లేదు కనక ఇంకా ఎత్తు తలుపులు ఎలాగూ ఏర్పాటు చేయాలి అయితే, ఎనిమిది అడుగుల ఎత్తు తలుపులు పెట్టినప్పుడు అంతటి జలభారాన్ని ఆనకట్ట తట్టుకోనలేదు. కనక ఇప్పటి ఆనకట్టపై ఎనిమిది అడుగుల నీటిని నిలబెట్టగల మరొక ఏర్పాటు ఏర్పాటు జరగవలసివుంది. అది రెగ్యులేటర్ లేదా బ్యారేజ్ మాత్రమే కాగలదు;

ఒకవేళ ఎనిమిది అడుగుల ఎత్తున తలుపులు ఏర్పాటుచేయనప్పుడు ఇప్పుడున్న తలుపులమీదుగా రెండడుగుల నీరు పొర్లిపోతూ వుంటుంది ఆలోచనలో వున్న రిజర్వాయర్ల నుంచి నీటి సప్లయి జరిగితే ఎగువ భూములన్నీ సాగులోనికి వచ్చినప్పుడు, తిరు వంతు కృష్ణనీటిని ఇతర రాష్ట్రాలు కూడా పూర్తిగా వినియోగించుకున్నప్పుడు తలుపుల పైనుంచి ఇంత నీటిని వృథా పోనివ్వడం అసాధ్యమౌతుంది. కనక నదిలోని చివరి బొట్టు నీటిని కూడా వాడుకోవాలంటే ఎనిమిది అడుగుల ఎత్తు తలుపులు ఏర్పాటు చేయక తప్పదు. కనక 10 అడుగుల ఎత్తున ఎలాగైనా బ్యారేజ్ లేదా రెగ్యులేటర్ నిర్మాణం అవసరమని దీనివల్ల స్పష్ట పడుతున్నది. తలుపులతో వున్న ఆనకట్ట వల్ల జరిగే నీటి నష్టమని, దీనిలో వుండే ప్రమాదాలు లేకుండా చేసేదానికే బ్యారేజ్ లేక రెగ్యులేటర్ అంటారు. దీనివల్ల కింది లాభాలు వుంటవి.

ఎక్కువ నీటి నిల్వచేసి కాల్వలకు వదలవచ్చు. దీని వల్ల హెచ్చుభూమిని, ముఖ్యముగా ఎత్తయిన భాగాలలో వున్న భూములను సాగు చేయించవచ్చు. కాల్వలకు ఎక్కువ నీటిని వదిలి డెల్టాలో నాట్లను త్వరితంగా పూర్తిచేయించవచ్చు. ముఖ్యంగా కాల్వలకు చివరగా వుండే ముంపుకు లోనయ్యే భూములలో ముందుగా నాట్లు పడేటట్లు చేసి పంటలను ముంపు ప్రమాదాన్నుంచి కాపాడవచ్చు. పోతే అనేక లక్షల ఎకరాలకు ఆనకట్ట భద్రతను గురించి ఆందోళన ఇక వుండదు.

రెగ్యులేటర్–రోడ్డు వంతెన

ఈ విధంగా రెగ్యులేటర్ అవసరమన్న విషయం ధ్రువపడినప్పుడు దానితో రోడ్డు వంతెనను కూడా కలిపి నిర్మించడం వాంఛనీయమని తెలుసుకో వచ్చు. ప్రధాన

(మిగతా 7 వ పేజీలో)

★ రెగ్యులేటర్ -ఆవశ్యకత వివరణ

ప్రభుత్వం ఇరిగేషన్ చీఫ్‌ఇంజనీర్ గావున్న ఈ వెంకట కృష్ణయ్యర్ గారు అప్పుడు బెజవాడ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగా వుండేవారు రెగ్యులేటర్ ను, వంతెనను కలిపి కట్టడానికి ఇప్పుడు తయారైనటువంటిడిజైను నే ఆయన తయారుచేసి 62 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేసి ప్రభుత్వానికిపంపారు. కాని, అప్పటికి పని జరగలేదు కాని, ఆ తరువాత సంఘటనలు, చివరకు ఇప్పుడు జరుగుతున్న నిర్మాణాన్ని బట్టి ఆయన పథకం ఎంత సముచితమైనదో తెలుసుకోవచ్చు. తిరిగి 1952 లో కృష్ణ ఆనకట్ట దర్యాప్తు సంఘం అధికారి చెయిర్మన్‌గా వుండి, కృష్ణా డెల్టా రక్షణకుగాను రెగ్యులేటరు, రోడ్డు వంతెన నిర్మాణంవల్లనే శాశ్వత సహాయం జరగగలదని తన పూర్వపు యోచనను శ్రీ కృష్ణయ్యర్ గారు పునరుద్ఘాటన చేశారు ఈ నాడు అందుకు సంబంధించిన డిజైనును తయారుచేసి, త్వరగా దానిని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరే అవకాశం కూడా ఆయనకే వచ్చింది పి డబ్ల్యు డి వారు చేసిన సూచనను ఆంధ్ర ప్రభుత్వం ఆమోదించి తొలి ప్రణాళిక గా దీనిని మంజూరు చేసింది. దేవుడు మేలు చేస్తే శ్రీ వెంకట కృష్ణయ్యర్ గారే రెగ్యులేటర్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేయగలరు.

రెగ్యులేటర్ పూర్వగాథ

కృష్ణ రెగ్యులేటర్ నిర్మాణం మంజూరు కావడానికి ముందు జరిగిన పూర్వగాథ కొంత తెలుసుకోవడం అవసరం 1952 మే నెలలో ఆనకట్టపై తలుపులు ఎత్తివుంచినప్పుడు, కట్టకు మరమ్మతులు జరుగుతూ వుండగా, వరదలు వచ్చే సమయం కాని సమయంలో, అనుకోనంతగా నదికి వరద వచ్చింది. తలుపుల సీలలు తప్పించడానికి

(3 వ కాలం తరువాయి)

కనక ఆరు అడుగుల తలుపులు ఏర్పాటు చేసిననాటినుంచి ప్రతి సంవత్సరం ఆనకట్ట దెబ్బతింటూ వచ్చింది కనక, ఈ రకం తలుపులు దీనికి పనికిరావని చెప్పుకోవచ్చు అంతేకాదు ఈ మధ్యను కొన్ని సంవత్సరాల నుంచి ఆనకట్టపైన ఏడున్నర అడుగుల ఎత్తున నీటిని నిలబెడుతున్నందున ఆనకట్టకు ఇంకా ఎక్కువ దెబ్బ తగలడం సహజం తెరుచుగా ఆనకట్టకు తగులుతూ వచ్చిన దెబ్బలను దృష్టిలోవుంచుకున్నప్పుడు 1952 మే నెలలో వచ్చిన బ్రహ్మాండమైన వరదలవల్ల ఆనకట్ట దెబ్బతిని వుంటుందని అయితే నకాలంలో తలుపులను దించి వేసి వుంటే ఇప్పుడు జరిగినంత పెద్ద ప్రమాదం సంభవించి వుండేది కాదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

1952 లో కృష్ణ ఆనకట్ట ప్రమాదాన్ని పరిశీలించిన శ్రీ కృష్ణయ్యర్ కమిటీ నివేదికలోని భాగాలే ఈ వ్యాసం).

మరమ్మతు చేశారు. చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారి నాయకత్వాన, శ్రమించి పనిచేసే ఆయన ఆఫీసర్లు ఎంతో ఉత్సాహంగా, కొత్త కొత్త పద్ధతులను అనుసరించి అతి త్వరగా ఈ మరమ్మతులను పూర్తి చేశారు. దానికంటే ముందుగా, అంటే మూడు నెలలో, అంచనాల కంటె అయిదు లక్షలు తక్కువ ఖర్చుతో అంటే 40 లక్షలలో ఈ మరమ్మతులు జరిపారు ఈ మరమ్మతులను ప్రభుత్వమే స్వయంగా మూడు నుంచి ఆరువేలవరకు కార్మికులను సమీకరించి, రాత్రింబవళ్లు పని చేయించి కూడా అవకాశం లేనంత త్వరితంగా నది పొంగింది. దానితో తలుపులను దింపడం సాధ్యపడలేదు. దానితో కట్టకు నీటితాకిడి హెచ్చి, దాదాపు 11 చోట్ల గండ్లుపడినవి ఇది జరిగింది మే నెలలో. జూన్ నెలలో మామూలుగా వరదలు వచ్చే సమయానికి సాధ్యమైనన్ని మరమ్మత్తులు త్వరితంగా పూర్తిచేయబడినవి

కృష్ణానది ఆనకట్ట ప్రమాదంలో మరణించిన సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వేపా కృష్ణమూర్తిగారు

కాని 1952 సెప్టెంబరులో తిరిగి వరదలు వచ్చినవి పాతగండ్లు తిరిగి బయట పడినవి. కొత్త గండ్లు కూడా పడినవి వాటిలో ఒక గండివల్ల ఆనకట్ట గోడ కూడా తెగింది. దానిని పూడ్చడానికి ప్రయత్నిస్తుండగా జరిగిన ప్రమాదంలో సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వేపా కృష్ణమూర్తిగారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ డి కృష్ణమాచార్యులు గారు, అసిస్టెంటు ఇంజనీరు శ్రీ జాన్ గారు, ఆనకట్ట సూపరింటెండెంట్ శ్రీ సీతారామయ్య గారు కొందరు మేస్త్రీలు, లస్కర్లు, కార్మికులు మొత్తం 8 మంది ఆసువులను కోల్పోయారు.

ఆనకట్టగోడకు 130 అడుగుల వెడల్పున, 30 అడుగుల లోతు నపడిన ఈ గండిని 2 వారాలలో "కాఫర్ డామ్" పద్ధతిని పూడ్చివేసి, 11 లక్షల ఎకరాలలో తలలు వాల్చివున్న పంటలను సకాలంలో కాపాడారు ఈ గండిని త్వరగా పూడ్చివుండకపోతే దాదాపు 7 లక్షల ఎకరాలలో పంట మాడిపోవడం జరిగేది అంటే 14 కోట్ల రూపాయల ఖరీదు చేసే పక్షి లక్షల టన్నుల బియ్యం పంటపోయేదన్నమాట అంతేకాదు గోడకు మూడు, నాలుగు అడుగుల చొప్పున పెరుగుతూ వచ్చిన ఈ గండిని త్వరితంగా పూడ్చివుండకపోతే గండి వెడల్పు ఇంకా పెరిగేది వీటన్నింటిని 1952-53 లో పూర్తిగా

1952 సెప్టెంబరులో కృష్ణఆనకట్టకు పడిన గండిని పూడ్చడానికిగాను ముందుగా పంట్లనుముంచి, అటుతరువాత గండిపూడ్చారు. అలాంటి వాటిలో ఒక పంటును ముంచుతున్న దృశ్యం ఈ ఫోటోలోనిది

కృష్ణలోయ - సస్యశ్యామల సంభరిత

డాక్టర్

కె. యల్. రావు

ఆంధ్రదేశానికి రెండు జీవనదులు–గోదావరి, కృష్ణ—వున్నవి. కృష్ణ నది బొంబాయిలోని మహాబలేశ్వరంవద్ద పుట్టి, 250 మైళ్లు ప్రవహించి కర్నూలు జిల్లాలోని సిద్ధేశ్వరంవద్ద ఆంధ్రదేశంలో ప్రవేశించింది. అక్కడనుంచి తెలుగు గడ్డపై 250 మైళ్ళు ప్రవహించి సముద్రంలో పడుతున్నది.

ఆంధ్రదేశంలో కృష్ణ ప్రవహిస్తున్న 250 మైళ్ళలోను, సిద్ధేశ్వరంనుంచి నందికొండవరకు గల దూరం 120 మైళ్ళు ఇది అడవుల ప్రాంతం. నందికొండనుంచి పులిచింతలవరకు గల దూరం 30 మైళ్ళు ఇది కొండల ప్రాంతం. పులిచింతలనుంచి విజయవాడ ఆనకట్టవరకు దూరం 40 మైళ్ళు విజయవాడ ఆనకట్టనుంచి పులిగడ్డ (దివి సీమ) వరకు గల 40 మైళ్ళు మైదాన ప్రాంతం పులిగడ్డవద్ద పాయలుగా 15 మైళ్ళు ప్రవహించి సముద్రంలో కలుస్తున్నది.

కృష్ణానది ఉపనదులలో కొయనా, భీమ, పర్ణ, ఘటప్రభ, తుంగభద్ర, మలప్రభ, ఎర్ల, దూద్‌గంగ ముఖ్యమైనవి విజయవాడవద్ద తీసిన లెక్కలను బట్టి నదిలో 29½ లక్షల ఎకరపు అడుగుల నీరు ఘాయంగా ప్రవహించగలదని నిర్ణయించబడింది.

కృష్ణానదికి ఇరు పార్శ్వాలలోను సాలీనా 60 దుక్కులకు మించిన వర్షం పడదు కనుకనే కృష్ణానదీ జలాన్ని వినియోగించుకోవడానికి దాని కిరువైపుల వారు ఆతురతతో వున్నారు నదిలో ఘాయంగా ప్రవహించే నీటిలో నూటికి 24 వంతులు బొంబాయికి, 28 వంతులు హైదరాబాద్‌కు, 47 వంతులు ఆంధ్రకు, ఒక వంతు మైసూరుకు కేటాయించబడినవి ఇప్పుడు బళ్లారిలోని 7 తాలూకాలు మైసూరుకు అప్పగించబడినందున ఈ కేటాయింపులలో కొద్ది పాటి సవరణ జరగవలసివుంది.

కృష్ణానదిపైన, దాని ఉపనదులపైన ఇప్పటికే కొన్ని ఆనకట్టలు నిర్మింపబడివున్నవి. కొన్ని నిర్మాణంలో వున్నవి బొంబాయిలో ఘటప్రభ ఆనకట్ట, హైదరాబాద్‌లో తుంగభద్ర ఆనకట్ట, రాజోలిబండ రిజర్వాయరు, వైరదిండి పాలయర్ ఆనకట్టలు, మైసూరులో తుంగ రిజర్వాయరు, భద్రరిజర్వాయరు ఆంధ్రలో తుంగభద్ర, సుంకేశల విజయవాడ ఆనకట్టలు వున్నవి ఇవికాక ఇంకా అనేక ప్రాజెక్టులు తలపెట్టబడినవి ఇందులో బొంబాయిలో కొయనా ఆనకట్ట, హైదరాబాదులో ఎగువ కృష్ణ ఆనకట్ట, భీమ ఆనకట్ట, నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల ఆనకట్టలు వున్నవి.

ఆంధ్రరాష్ట్రంలో కృష్ణానదిపై వున్న ఆనకట్ట విజయవాడ వద్ద వున్న గొప్పకోట ఆర్ కాటన్ సలహాపై అతి తక్కువ ఖర్చుతో (2 కోట్ల 23 లక్షలు) 1852—1855 మధ్య ఇది నిర్మింపబడింది. దీనికింద దాదాపు పది లక్షల ఎకరాల పారివాపంట సాగవుతున్నది.

విజయవాడ ఆనకట్టకు, నదికి ఉత్తర దక్షిణాలు రెండు వైపులా కాలువలు త్రవ్వించారు. ఈ ఆనకట్ట పొడవు ఆరు ఫర్లాంగులు. దీనిమట్టం హెచ్చించడం అవసరమని తోచగా 1935 లో ఆరడుగుల ఎత్తు షట్టర్లు ఏర్పాటుచేశారు తూర్పు డెల్టాలో 1,160 చదరపు మైళ్ళు, పశ్చిమ డెల్టాలో 950 చదరపుమైళ్ళు సాగు అవుతున్నది.

తూర్పు డెల్టాలోని ఏలూరు కాలువ కృష్ణనీటిని గోదావరితో కలుపుతున్నది పశ్చిమ డెల్టాలోని కొమ్మమూరు కాలువ బకింగ్ హామ్ కాలువతో కలుస్తున్నది ఇరిగేషన్‌కు, సరుకుల రవాణాకు కూడా ఈ కాలువలు ఉపయోగపడుతున్నవి

దివి సీమలో డీజిల్ ఇంజనుల ద్వారా కృష్ణ నీటిని తోడి ఆ నీటి సరఫరాతో అక్కడ భూములను సాగు చేయిస్తూ వుండేవారు 1935 లో పులిగడ్డవద్ద కాంప్‌బెల్ అక్విడెక్టునుకట్టి, కృష్ణ తూర్పు కాలువను ఈ అక్విడెక్టు మీదుగా తీసికొని వెళ్ళి, దివిసీమకు కాలువ త్రవ్వించారు ఈ కాలువ యిప్పుడు దివిసీమకు సరిపడిన నీటిని సప్లయి చేస్తున్నది ఈ కాలువకూడా సరుకుల రవాణాకు ఉపయోగిస్తున్నది. ఈ కాంప్‌బెల్ అక్విడెక్టు ఇండియాలో వున్న వాటి అన్నింటిలోనికి పొడవైనది 16 అడుగుల వెడల్పుగల రోడ్డు, నాలుగు అడుగుల వెడల్పుగల కాలిబాటకూడా దానిమీద వున్నవి. కాలువకు అయిన ఖర్చు 58 లక్షలు. లాభం నూటికి 7.7 వంతులు.

మొత్తం కృష్ణానది కాలువలన్నింటిలోను ఏడాదిలో 10 మాసాలపాటు నీరు వుంటుంది. 16 కోట్ల 35 లక్షలు ఖరీదు చేసేసరుకు 1½ లక్షల 59 వేలు ఖరీదు చేసే కలప రవాణా చేయడమే కాక రెండు లక్షలమంది ప్రయాణీకులకు కూడా ఈ కాలువ ఉపయోగిస్తున్నది.

తూర్పు కాలువ పోను మిగతా అన్ని కాలువలకింద 9,30 000 ఎకరాలు సాగు అవుతుంది, దీనికి అయిన ఖర్చు 2 కోట్ల 28 లక్షలు దీనిపై వస్తున్నలాభం నూటికి 19,20 వంతులు.

విజయవాడ ఆనకట్టపై ఇప్పుడు కొంత నీరుపొర్లి పోతున్నది ఇలా పొర్లిపోతున్న నీటిని కూడా వ్యర్థంకాకుండా వినియోగించుకోవడానికిగాను ఆనకట్టకు ఎగువన రెగ్యులేటర్ కట్టాలి ఇప్పుడున్న కాలువలకు పూటుగా నీరు సరఫరా కావలెనంటే ఇప్పటి ఆనకట్టపై ఏడున్నర అడుగుల ఎత్తున నీటిమట్టం వుండాలి ఆనకట్టకు ఇప్పుడున్న షట్టర్ల ఎత్తు ఆరు అడుగులు మాత్రమే. అందుచేత రెగ్యులేటర్ కడితే కాలువలకు పూర్తిగా నీటిని సప్లయి చేయవచ్చు.

ఈ రెగ్యులేటర్ పై రోడ్డు కూడా వుండి రాకపోకలకు సదుపాయంగా వుంటుంది రోడ్డుతో సహా రెగ్యులేటర్‌ను నిర్మించడానికి కావలసిన ఖర్చు రెండున్నర కోట్లు కాగలదని అంచనా వేయబడింది.

"విక్రమ" ట్రాక్టరు ట్రెయిలర్లు



బాడి – బలిష్టముగాను, పూర్తిగాను వెల్డుచేయబడినవి

మోయగల బరువు–2 టన్నులనుండి 5 టన్నులవరకు

చక్రాలు–2 లేక 4

సామానులు దింపుటలో–సాధారణ రకము, లేక మూడువైపులకు వంగునవి.

లేక వెనుకకు మాత్రమే వంగునవి.

ఉపయోగము—వ్యవసాయమునకు మరియు ఇతర పరిశ్రమలకు

తయారుచేయువారు

విక్రమ ఇంజనీరింగు కంపెని

అడయార్ వర్క్సు

లాటిన్ బ్రిడ్జి రోడ్డు - - అడయార్ - - మద్రాసు - 20

ఆంధ్రదేశంలో అన్ని ప్రాంతాలయందును సేల్సు డిపోలు గలవు.



(శ్రేష్ఠమైనది—గ్యారంటీ గలది

రోజా పుష్పం

మార్కు

అగ్గిపెట్టెలనే

కొనండి.

తయారు చేయువారు:

1 పోప్ డి కింగ్ మాచ్ ఫ్యాక్టరి, కోయిల్‌పట్టి.

2 ది ఈస్టు ఇండియా మాచ్ ఫ్యాక్టరి, కోయిల్‌పట్టి.

రేడియో రూపకం

ఓ కళాస్వరధార! ఓ కృష్ణవేణీ!

యమ్. ఎస్. కళ్యాణి-జంప

ఓ రసాంగోదయ, ఓ ఆంధ్రహృదయ
ఓ కళాస్వరధార, ఓ కృష్ణవేణి
నీ హిమాద్రివృష్టి గిరుల్లో అంద
వేద కాలము నాటి ఆది ప్రత్యూష
శిశుమూర్తి ఆరంభించు సుధానృష్టి
జాలికించు నురుగు వెన్నెల పాలనవ్వు

రవళించి తూగాడు రాలిరెమ్మలను
దిగజారు నెలవంక సొగసు బిందులుగ
ఈ లేత తెరగల స్వాత్యాల కదలు
అప్సరోంగనల విన్యాస శిల్పములు
ఓ రసాంగోదయ, ఓ ఆంధ్రహృదయ,
ఓ కళాస్వరధార, ఓ కృష్ణవేణి

మాలోవ్స్-జంప

చూపులో, నూవ్వులో, ఆపుకోలేక
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
శ్రీనా ...

కాళిదాసాది సత్కవుల గానములు
ఓ రసాంగోదయ, ఓ ఆంధ్రహృదయ,
ఓ కళాస్వరధార, ఓ కృష్ణవేణి
నీ పార్శ్వములను శయనించు మా సేతు
ముక్తిదుమ నీ చిత్రము త్రైపన్ జుబర
లోక కోటి తారక లుదయించినటులు
వెలుగు గ్రొందళములై గిలిగింత లిడును.
నీ శిశిరములు జీర్ణంతు మా మేను
మా లోన నీ కంకణాలు జీర్ణించునో!

అర్థిమే కాని యీ అనుభూతి మమ్ము
అద్వైత కైవల్యములు లావరించు
ఓ రసాంగోదయ, ఓ ఆంధ్రహృదయ,
ఓ కళాస్వరధార, ఓ కృష్ణవేణి
మధు రధుంగ, నా పాదలు నీ యెదుట

వినిపించి, విడుచు నావేడి కన్నీరు
నీరైన నీ గుండెలో రాలినపుడు
మూర్తి తల్లిగ నెంత క్షోభించినావు,
నాకు నేనే వేదనల గాలినపుడు
నా భగ్నజీవిత మేఘ మోహు కొమ్మలను
హేమంత నిశ కౌగిలించు చందమున
నా దుఃఖ హృదయమ్ము నోదార్చినావు
ఓ రసాంగోదయ, ఓ ఆంధ్రహృదయ,
ఓ కళాస్వరధార, ఓ కృష్ణవేణి
విలయకాలారంభ వేళలయందు

తాండవేశ్వర పాదతాడనమ్ములకు
నిలుపోలు పెలయేటి నిమ్నలాంబువులు
పులకించి, యెంతో యుప్పొంగిపోయె నట
ఆ మహోత్పత్తి విన్యాసమ్ములందు
సుమ్ము తైతై నీవు నుప్పొంగినావ
శివజటాజూట విస్ఫుల్లింగములు
గాంగనిర్ఝర నాట్యకళ నేర్చినావ
ఓ రసాంగోదయ, ఓ ఆంధ్రహృదయ,
ఓ కళాస్వరధార, ఓ కృష్ణవేణి!
పసిబొమ్మ బంగారు మిసిమి పూరేకులు
మెఱుపు విరిసేసి పకువమ్ముపోలె
నీ లాస్యరేఖలో నీ శివత్వము
సమర నైరంతర్యమ్ము నందు లోలేదు
వలపులో, వెతలలో, బ్రతుకులో, నీకె
మదుపూజ లొనరె తేర్పయితె నొందెదమో!
నీ తీపి పాటలో నీడగా నొదిగి,
ప్రత్యేకపు సాయుజ్య మొందెదమో!

పశ్చిమ సముద్రానికి నలభై మైళ్ళ తూర్పున అతిసుందరమైన మహాబలేశ్వర ప్రాంతంలో జనించినది కృష్ణవేణి—దివ్యనది.

సతారా జిల్లాలోనే పశ్చిమ కనుమలలో ఉయ్యాల లూగి 'కోయనా' అనే చెలికత్తె వలన నడుమ నేర్చి కొండలు దిగి 'సాంగ్లీ' రాజ్యం చేరుతుంది.

ఇక్కడే 'వర్ణానది' తనతో తోడు కాగా పంచగంగను చేరు ఉత్సాహంతో, వడివడిగా ప్రవహిస్తుంది. పంచగంగతో కలసిన కృష్ణవేణి అంతటా 'బీజాపుర'ము మీదుగా నేటి హైదరాబాదు ప్రాంతంలోకి ప్రవేశిస్తుంది

నిజాం రాష్ట్రంలో నే కృష్ణవేణి రాతి గుండెలు కల ప్రౌఢ ఇక తెలుగు తోడుగా 'భీమ', తుంగభద్రలు చేరినవా 'ఒకటి జగము లు వడకుం' అన్న సామెత సార్థకమై వర్ష ఋతువునందు ఈ దివ్యనది ప్రవహించు ప్రదేశము మిక్కిలి కలగుండుగును. కృష్ణానది, హైదరాబాదు, కర్నూలు, గుంటూరు జిల్లాలకు సరిహద్దు నియమిస్తూ నల్లమల శ్రేణి చేరుతుంది. నల్లమల చెంచువారు నివసించు రిమ్యప్రదేశము చెంచులు ప్రకృతి బిడ్డలు అమాయకులు అసత్యమాడుటగాని, మోసము చేయుటగానీ ఎరుగనివారు తమ దేశము మాటునకు వచ్చిన వారిని ఆదరించి తమ శక్తికొలది మర్యాదచేస్తారు పండుగలలోను, పెండ్లి సమయాల్లోను ఆడువారు, మగవారు కలసి నాట్యమాడుతూవుంటారు

కృష్ణవేణి నల్లమల ప్రాంతాల్లోంచి వడివడిగా ప్రవహించి 'షజీరాబాద్' వద్ద 'మూసీ'నదిని తనలో కలుపుకుంటుంది ఇదివరకు బొంబాయి సీమలో 300 మైళ్ళ పయనం చేసిన ఈ నది నిజాంరాష్ట్రంలో 400 మైళ్ళు నడుస్తుంది ఇక్కడనుంచి తూర్పు కనుమలు చేరి దక్షిణముఖమై ఆంధ్రదేశం ప్రవేశిస్తుంది ఆంధ్రదేశం పుణ్యభూమి, ఆంధ్రభాష తేనెసోన తనగీతి సఖిలజాతుల పాటకులుగా దిద్ది వర్ధిల్లిన తెలుగువాణి, తెనపోటుల విరోధతండంబులకు సహింపనివిగా మెరిసిన తెలుగుశక్తి, తన యందములో ప్రాంతజనులకు అభిరుచివాసన నేర్పినందిన తెలుగు రేఖ, తన వేశికలు వసుంధరను సస్యశ్యామలను చేయ వెలగిన తెలుగుభూమి, అన్నదాత మనోవిధి నావహింప జ్ఞప్తి కెలయించుచున్నాము చావలేదు, చావలేదు ఆంధ్రుల మహోజ్జ్వల చరిత్ర హృదయములుజిల్చిచవుదుముచవియులారా!

పల్నాటిసీమ చేరడంతోనే నాగులేరు, తన వీరకథను చెప్పుకోడానికి కృష్ణతో కలుస్తుంది

నాగులేటి పతిబింబువులోనూ పల్నాటి వీరుల పౌరుషము యిప్పటికీ ప్రవహిస్తూంది పల్నాడు, నాగసాని వీరవిహారము చేసిన ప్రదేశము. బ్రహ్మనాయుని రాజభక్తి, బాలచంద్రుని శౌర్యము, ప్రజ్వరిల్లిన వీరభూమి

పల్నాడునుండి ప్రయాణమై ఈ పుణ్యనది కొండవీడును తాకుతుంది. కొండవీటిలో నే ప్రతిచెట్టు, ప్రతిగుట్ట రెడ్డిరాజుల నాటి శౌర్యము, దర్పము చాటుకుంది.

పరరాజ పరదుర్గ పరవైభవ శ్రీల
గొనకొని విడనాడు కొండవీడు,
పరిపంథి రాజన్య బలముల బంధించు
గురువెన యుక్కితాడు కొండవీడు,
ముసురురాజులకును మోహంబుబుట్టించు
కోమటిమించిన శోభ కొండవీడు.
నటుల విక్రమకళా సాహసంబొనరించు
కుటిలాత్ములకు గాడు కొండవీడు,
జనసమూహ ఏక సామంత సరసవీర
భటనటానేక హాటక ప్రకటగంధ
సింధురార్భటు మోహన శ్రీలదనరు
మూర్తి నమరావతికి నీడు కొండవీడు,

అంతేకాదు కొండవీటి పెదకోమటి వేమారెడ్డి ఆస్థానమందు విద్యాధికారి గానూ, కవిశ్వముకుగాచుండిన కవిసార్వభౌముడు శ్రీనాథుడు ఆంధ్ర నైషధకర్త మహాభోగి కస్తూరి వాసనలగానీ కానబడిన వాడు. హేమభక్తినమందు భోజనము అతివాడు కాలకశమునకవులకు రూఢిఅయిన పేదరికము అనుభవించాడు

కవిరాజు కంఠంబు కౌగలించెను గదా
పురవీధి నెదురెండ పొగడదండ,
సార్వభౌముని భుజాస్తంభ మెక్కెనుగదా
నగరి వాకిట నుండు నల్లగుండు,
ఆంధ్ర నైషధ కర్త యంఘ్రి యుగ్మంబున
దగిలి యుండెనుగదా నిగళయుగము
వీరభద్రారెడ్డి విద్వాంసుముంజేతి
వియ్యమందెను గదా వెదురుగొడియ,

కృష్ణవేణమ్మ కొనిపోయె నింత వలను
బిలబిలాక్షులు తినిపోయె దిలలు పెసలు
బొడ్డుపలెను గోడేటి మోసపోతి
నెట్టు చెల్లింతు సుంకంబు లేదు నూర్లు

సుమారు 1800 ఏండ్ల క్రితము, ఇప్పటి గుంటూరు నగరానికి 20 మైళ్ళ దూరంలో కృష్ణానది ఒడ్డున అమరావతి ఒక గొప్ప పట్టణమై విలసిల్లి వుండెను ఆ కాలమున బౌద్ధులైన ఆంధ్రులు నిర్మించిన వుత్తమ శిల్పములు యిప్పటికిని కనబడుతున్నవి అమరావతిలో అశోక చక్రవర్తి కాలములో నిర్మింపబడిన బౌద్ధ స్తూపము లోక ప్రసిద్ధము. అమరావతికి పశ్చిమంగా ధరణికోట, ఆంధ్ర రాజులకు ధాన్యకటకము అమరావతిశిల్పములలోని విగ్రహాలు పిన్నవైనా ఎంతో సౌకుమార్యమును చూపుతుంటాయి ఆభరణాల్లోనూ, శిల్ప భంగిమములలోనూ, తిలకట్టులలోనూ యివి అజంతా శిల్పాన్ని కూడా పోలి వుంటాయి తరువాతి కొంతకాలానికి వచ్చిన కాలివాహన శిల్పమునూ సువ్యక్త మవుతూ వుంటుంది ఈ శిల్పములో వాగ్నిజునాచార్యులనాటి మహాశక్తి గోచరిస్తూంటుంది అమరావతి శిల్పములో, విన్యాస లాలిత్యము, విన్నాణము, గంభీరశక్తి పూర్ణముగా ఆంధ్ర శిల్పులు వెదజల్లినారు

శ్రీ కృష్ణవేణీ కల్యాణ ప్రవృత్తరంభపల కాంతినే సన్యవంతెంబులై శ్రీ కేదారములై తెగసిన విజయలక్ష్మి కేళిబంధంబులై
ఓ రసాంగోదయ, ఓ ఆంధ్రహృదయ
ఓ కళాస్వరధార, ఓ కృష్ణవేణి
విలయ కాలారంభ వేళలయందు
దాండవేశ్వర పాద తాడనమ్ములకు
నిలుపోలు సెలయేటి నిమ్నలాంబువులు
పులకించి, ఎంతో యుప్పొంగి పోయెనట
ఆ మహోత్పత్తివిన్యాసమ్ము లందు
సున్న తైతై నీవు నుప్పొంగినావొ
శివజటాజూట విస్ఫులింగములు
గాంగనిర్ఝర నాట్యకళ నేర్చినావ

ఆధునిక యుగంలో గొప్ప విశేషము నదిపై ఇచటి ఆనకట్ట దీని వాడుపు 6ఫర్లాంగులు ఇటనుండి చీలికలైపారే కాలువల ద్వారా కృష్ణవేణి జలములు లక్ష్మ చదరపు మైళ్ళ మేర వ్యాపించియున్న భూములను సస్యశ్యామలాలు చేస్తున్నవి

అర్జునుడు తపస్సుచేసిన పర్వతము అను ప్రసిద్ధి యిుంద్ర కీలాద్రి చల్లని మాపులు గల కనకదుర్గాదేవికి నిలయము నేడు ఇచటికి పడమట నున్న ఈ ఆనకట్ట నవవర్షాగమ సమయమున చూడ ముచ్చటగా నుండును.

విజయవాడనుండి 20 క్రోసుల తూర్పున నది రెండు పాయలుగ చీలింది మరికొంత దూరమున హంసలదీవి పవిత్రమైన త్రివేణి సాగరం సంగమం

కృష్ణా తరంగ పంక్తిన్ ద్రొక్కి త్రుళ్ళింతి నాంధ్ర నౌకలు నాట్య మాడునాడు,
ఇంటింట దేశి సాహిత్య దీపములతో నాంధ్ర తేజస్సు రాపాడునాడు,
సుకుమార శిల్ప ప్రపంచమునందు నాంధ్ర వైపుణి పంతిమాడునాడు
సమరసేనావ్యూహ జయపతాకల క్రింద నాంధ్ర పౌరుషము చెండాడునాడు,
చూచి సంతోషమున తల లూచి, గర్వమూచి ఆంధ్రపుత్రీ పుత్రు లందకలరు
కాంతి, నందాకలేమ విశ్రాంతి మరుక కంకణ విసర్జనల కిది కాల మగునె?

[ఆల్ ఇండియా రేడియో మద్రాసు కేంద్రం వారి సౌజన్యంతో]

కృష్ణా రెగ్యులేటర్-రోడ్డు-బ్రిడ్జి పూర్తి అయిన తరువాత, (చిత్రకారుని ఊహా చిత్రం)

రెగ్యులేటర్ పైగా మీటర్‌గేజ్ రైలుమార్గం- ఢిల్లీ ఆలోచన

విజయవాడ రైల్వే వంతెనపై బ్రాడ్‌గేజ్, మీటర్‌గేజ్ రైళ్ల రాకపోకలతో రైల్వే ప్రయాణాలు ఆలస్యమౌతున్నందున, ఆ వంతెనపై రద్దీని తగ్గించడానికిగాను మీటర్ గేజ్ రైలు మార్గాన్ని కృష్ణా రెగ్యులేటర్ పైగా ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను గురించి ఇండియా ప్రభుత్వం రైల్వే శాఖవారు ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తున్నది.

జిల్లాకు ఒక పాలిటెక్నిక్ సంస్థ

నెలకొల్పాలని నెల్లూరు జిల్లా విద్యార్థి మహాసభ అభ్యర్థన

నెల్లూరు ఫిబ్రవరి 10—

నెల్లూరు, జిల్లా డెమొక్రాటిక్ మహాసభ గతి ఆదివారంనాటి కార్యక్రమంతో ముగిసింది ఆదివారం సాయంత్రం జరిగిన సభకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు

మిస్టర్ ఆర్ ఎ అన్సారీ ప్రసంగిస్తూ నేటి దేశ కాల పరిస్థితులలో ఇంగ్లీషు ప్రాముఖ్యాన్ని గూర్చి చెప్పారు శ్రీ జి పార్థసారధి గారుకూడా మాట్లాడిం పిమ్మట సభాధ్యక్షులు యిట్టి సభలు ఏర్పాటు చేసినందుకు డెమొక్రాటిక్ స్టూడెంట్సు యూనియన్ వారిని అభినందించారు విద్యార్థులు రాజకీయముల జోలికి పోరాదని సలహాయిచ్చారు తదుపరి శ్రీ పద్మనాభం బృందంవారు 'ద్రోహం' అను నాటిక ప్రదర్శించారు

రెండవరోజు ఉదయం సర్వోదయ దిన సందర్భమున విద్యార్థులు భగవద్గీత పారాయణం సూత్రయజ్ఞము జరిపారు నాటి సాయంత్రం స్థానిక వి ఆర్ కాలేజిలోని ఆంధ్రభాషా శాఖ ప్రధానాచార్యులు శ్రీ డి వి కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ దుర్గా రామమూర్తిగారు ప్రసంగిస్తూ, విద్యాబోధన మాతృభాషలోనే జరుగా లన్నారు.

కావలి కళాశాల అధ్యాపకులు శ్రీ భుజంగరాయ శర్మగారు 'ఆధునిక కవిత్వము' గూర్చి ఉపన్యసించారు

శ్రీ టి ప్రకాశరాయుడు (తెనాలి) గారు మాట్లాడుతూ విద్యాబోధన మాతృభాషలోనే జరగాలని వచించారు.

సభాధ్యక్షులు విద్యాబోధనకు మాతృభాషకన్నా మించిన సాధనం లేదని అన్నారు.

నాటి రాత్రి శ్రీ నారాయణ (విద్యార్థి) ఆంధ్ర దేశంలోని వివిధ ప్రాంతీయుల ఉచ్చారణ, పోకడలు ప్రదర్శించి సభ్యులను ఆనందపరవశులను చేశారు చిరంజీవి సి. రామమోహనరెడ్డి పాటలు పాడి మెప్పుపొందాడు.

మరో రోజు ఉదయం "నవీన విద్యావిధానం" అను విషయముపై గోష్ఠి జరిగినది. మహాసభలు ప్రారంభ సమయమున విద్యార్థులు యేర్పాటు చేసిన ఆదవి బాపిరాజు మెమోరియల్ ఆర్ట్సు గ్యాలరీకి శ్రీ కోటా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ప్రారంభోత్సవం జరిపారు

డాక్టర్ యం వి కృష్ణారెడ్డిగారు సాంఘిక సేవాసమితికి ప్రారంభోత్సవం జరిపారు

నూతన సంవత్సరమున క్రిందివారు జిల్లా కమిటీ కార్యకర్తలుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ డి బాలకృష్ణారెడ్డి (అధ్యక్షుడు) మిస్టర్ దేవదాస్ (ఉపాధ్యక్షుడు) మిస్టర్ ఆర్ ఎ రావూఫ్ (కార్యదర్శి) మోహనరెడ్డి (సహాయ కార్యదర్శి), టవున్ కమిటీ శ్రీ చెంచయ్య అధ్యక్షుడు, శ్రీ సి జి కృష్ణారావు - కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు

డిటెన్షన్ విధానం రద్దు పరచినందుకు, తిరుపతిలో ప్రత్యేకంగా విశ్వవిద్యాలయము ఏర్పాటు చేసినందుకు ఆంధ్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు జిల్లాకు ఒక పాలిటెక్నిక్ కళాశాల నెలకొల్పవలెనని, నెల్లూరులో బి యిడి (టెయినింగ్ కోర్సు) ప్రారంభించవలెనని కోరారు

మద్రాసు కళాశాలలలోను, ఆస్పత్రులలోను ఆంధ్రులకు తగు సౌకర్యములు కల్పించవలసిందిగా అర్థించారు ప్రాథమిక విద్యా విధానము రద్దుచేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధ మొనర్చి, దేవస్థానము డబ్బుతో తిరుపతిలో శిసిడెన్షియల్ యూనివర్సిటీ నెలకొల్పవలసిందిగాను, డాక్టర్ సి ఆర్ రెడ్డి కమిటీ సిఫార్సులు అమలు జరుపవలసిందిగాను, గుంటూరులో ఆయుర్వేద్య ప్రారంభించవలసిందిగాను విజ్ఞప్తి చేశారు.

న్యాయవాది వృత్తికి విజయ సూత్రాలు

జోధ్‌పూర్, ఫిబ్రవరి 10—ఇండియా హోం మంత్రి డాక్టర్ కైలాస్‌నాద్ కట్జూ నేడిక్కడ జస్వంత కాలేజి లా సొసైటీలో మాట్లాడుతూ, న్యాయవాది వృత్తికి విజయసూత్రాలను క్రిందివిధంగా నిర్వచించారు.—

"యదార్థానికి కట్టుబడి వుండండి. న్యాయశాస్త్రాన్ని తు చ తప్పకుండా అనుసరించండి, ప్రతిశక్షి న్యాయవాది నోడిపోయిన తర్వాత మౌనం వహించండి!" ఇవే ఆ మూడు సూత్రాలు

క్రిమినల్ లాయర్లు అపరాధ పరిశోధక నవలలు చదువుతూ వుండాలని, అపరాధ పరిశోధన అనేది పూర్తిగా శాస్త్రం కానప్పటికీ దానిని తెలుసుకోడం అవసరమేనని కూడా డాక్టర్ కట్జూ అన్నారు

ఢిల్లీనుంచి కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ శుక్రవారం నాడు అంబాలా వచ్చి పెప్సూ ఎన్నికలలో ప్రచారం చేయడానికి వెళ్లారు.

కాలింపాంగ్‌లో భూకంపం

కాలింపాంగ్, ఫిబ్రవరి 11—గం రాత్రి 9 గంటల 50 నిమిషాలకు కాలింపాంగ్‌లో రెండు సెకండ్లపు భూమి కంపించింది అయితే, ఆస్తి నష్టంగాని, జననష్టంగాని సంభవించినట్లు వార్తలేమీ రాలేదు

కలకత్తా దక్షిణ శివారులలోని మహేశాల శివారులోని ఒక బంగారు నగలషాపు నంలో శుక్రవారంనాడు గోపెడదొంగలు పడి ఒకరిని వధించి, మరొకరిని గాయపరిచి నగలతో పారిపోయారు.

సంగ్రహ ప్రకటనలు

ఆంధ్రా పబ్లిక్ సర్వీసు కమిషన్

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల లోని కొండజాతుల (Aboriginal Tribes) కు చెందినవారిని లోయర్ డివిజన్ గుమాస్తాల (క్లార్కులు) గా పైన పేర్కొనబడిన జిల్లాలలోని ఏజన్సీ ప్రాంతాలలో నుండు ఆఫీసులలో నియమించుటకు ఆంధ్రా పబ్లిక్ సర్వీసు కమిషన్ నిశ్చయించింది యస్ యస్ యల్ సి (SSLC) పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినవారు కూడా ఈ ఉద్యోగములకు అప్లికేషను పెట్టుకొనవచ్చును దీనికై ఏ విధమైన వ్రాత పరీక్షగాని, నోటి పరీక్షగాని లేదు

స్త్రీలు గూడ పై జాతికి చెందినవారైనచో ఈ ఉద్యోగము కు అప్లికేషను పెట్టుకొనవచ్చును

తాత్కాలిక ప్రభుత్వ ఉద్యోగము, యుద్ధములో పని చేసినవారు, పైన చెప్పిన జాతికి చెందినవారు కూడా పూర్వపు ఒక్కట్ ప్రభుత్వంలో పనిచేసినవారు, డిపార్టుమెంటులలోనుండి తీసి వేయబడిన సివిలియన్ ఉద్యోగస్థులు పైజాతికి చెందినవారైనచో వయస్సు విషయములో కొంత ప్రత్యేకత చూపబడుదురు 1950-51 లో సర్వీసు నుండి తీసివేయబడి పైజాతికి చెందిన వారైనచో చదువు విషయమునూ, వయస్సు విషయమునూ కొంత ప్రత్యేకత చూపబడును

1954 మార్చి మొదటి తారీఖులోపల అప్లికేషనులు కమిషను ఆఫీసుకు చేరవలెను. దీనికి సంబంధించిన మిగతి విషయములూ, అప్లికేషను ఫారమూ కావలసినవారు "సెక్రెటరీ, ఆంధ్రా పబ్లిక్ సర్వీస్ కమిషన్, నం 6, కాదర్ నవాజ్ ఖాన్ రోడ్డు, నుంగంబాకం, మద్రాసు-6" కు తమ చిరునామా వ్రాయబడినట్టియూ, కావలసినంత స్టాంపులు అతికింపబడియున్నట్టియూ కవర్లను పంపవలెను

మరా చిరునామా వ్రాయబడిన కవరు 9 అంగుళములు పొడవైనదిగా ఉండి, ఒక అణా స్టాంపు అతికింపబడి యుండవలెను

ప్రకటన

వైద్యుల ఒకలింగు

1 వారములో వైద్యులకు కావలసిన విషయము లన్నియు (ఇంజక్షను, మైనర్ సర్జరీతో సహా) ప్రాక్టికల్‌గా బోధపబడును కోర్సు 1 ఫిబ్రవరినుండి ప్రారంభింపబడును వివరములకు 4 అణాల స్టాంపు లిక్కలంపవలెను ఆయుర్వేద విద్యాస్థానం, పోస్టు, జమ్మలమడక (కర్నూలు)

మర్ఫీ రేడియోలు

రేడియో గ్రాములు - నగదుకు గాని, నెలసరి వాయిదాల మీదగాని (సిటీలో మాత్రమే) యివ్వబడిన, వాడిన సెట్లు మార్చుకొనవచ్చును

జే ఓ ఫోన్ కంపెనీ,
13 మెంట్ రోడ్, (సెంట్రల్ వద్ద) మద్రాసు 3

బహిరంగ వేలము

మా స్వంత శాఖ్యతవిధాద 5-3-54 తేదీ ఉదయం గం 9 లు లగాయితు వేలం వేయబడును వేలంపరతులు వేలం టైంలో తెలుపబడును వేలంలో పాడ దలచినవారు రు 200/- లు డిపాజిట్టు కట్టవలెను (1) చెవర్‌లెట్ బొంబాయి బాడీ, 1948 మోడల్ 35 సీట్లు, 199 అం విలువేసు గల లైను బస్సు టెంపరరీగా పశ్చిమ గోదావరి జిల్లాలో తిరుగుచున్నది (2) ఫోర్డు సిటీ టైపు, 1945 మోడల్, 26+10 సీట్లు గలది (3) ఫోర్డు 1944 మోడల్ లారీ మంచి కండిషనులో తిరుగుచున్నది (4) ఒక కండెం చేసిన డాడ్జిబస్ యింజను లేకుండా (5) యింకా యితర మోటారు సామానులు కూడా వేలం వేయబడును కనుక కావలసినవారు యీ దిగువ అడ్రసుకు వచ్చి చూచుకోవచ్చును ఇంకా బట్టి షుషి వేయబడు కూడా యివ్వబడును

గంగరాజా సుబ్బారావు,
9/197, కొత్తపేట మార్కెట్టువద్ద,
విజయవాడ-1

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా రేటూరు గ్రామ పంచాయితీ యేరియాలో 'స్ట్రీటు లైటింగు ఆర్టికిల్సు' నిమిత్తము రు 3,000-0-0 లకు సీలు టెండర్లు 22-2-54 తేదీ సాయంకాలము 4 గంటలలోపల రేటూరు పంచాయితీ ఆఫీసులో ప్రసిడెంటు గారికి దాఖలు చేసుకొనవలెను. ఇతర వివరములను ఆఫీసు కాలములో తెలుసుకొనవలెను.

(సం) డి రంగారావు, ప్రెసిడెంటు,
రేటూరు పంచాయితీ, 9-2-54

కోర్టు నోటీసు

అనంతపురం డి॥ ము॥ కోర్టులో
ఎస్ సి నెం 375/53

కొంతె నరసింహారెడ్డి — వాది
1 ఛకారి పకీరప్ప } ప్రతివాదులు
2 గుగ్గో అప్పమ్మ

పై నెంబరులో వాది 1 వ ప్రతివాది, రెండవ ప్రతివాదికి వ్రాసి యిచ్చిన ప్రామిసరినోటును ట్రాన్సుఫర్ పొంది రు 254/- లకు 1 వ ప్రతివాదిపైన దావా తెచ్చినారు పై దావా 15-2-54 తేదీకి వాయిదా వేసినారు ఆక్షేపణ వున్న వాయిదా రోజు ఉదయం 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవచ్చును లేకున్న ఎక్సపార్టీగా విచారించి తీర్మానించబడును అని తెలియచేయడమైనది అ వెంకటస్వామి, వాది అడ్వొకేటు

ప్రకటన

తెలుగు జ్యోతిష, సాముద్రిక, వ్యవసాయ, వర్తక, వ్యాపార మాసపత్రికకు కాపీ లమ్ముటకు, ఎడ్వర్టైజుమెంట్లు కాన్వాసింగుకు చందాదారులను చేర్చుటకు ఏజెంట్లు కావలెను. పాలుచందారు రు 6/- మేనేజరు: 'గాండీవం' మద్రాసు - 14

టెండరు నోటీసు

26-2-54 వ తేదీ సాయంత్రము 4 గం॥లకు ఈ దిగువ నుదహరించిన పనులకు కావలసిన పరికరములకు శీలు వేసిన టెండర్లు కర్నూలు జిల్లా, ఆలూరు తాలూకా ఆలూరు పంచాయితీ కార్యనిర్వహణ ప్రయోగిచే స్వీకరించబడును. కావున టెండర్లు దాఖలు చేసుకొనే వారలు ఆ పనులకు యెదురుగా చూపింపబడిన సొమ్మును ధరావత్తుగా చెల్లించి రసీదు పొందవలయును ఇతర వివరములు యీ క్రింద సంతకము చేసిన వారివద్ద నుండి పొందవచ్చును.

1	మెయిన్ బజారురోడ్డుకు తారురోడ్డువేయుట ఎస్టిమేటు విలువ రు 2300/- ప్రథమ ధరావత్తు రు 125/-	
2	సిమ్సన్ మాడల్ రబ్బిష్ బండి 6×4¼'×2¼' (ఒకటి)	నూరు రూపాయలు కలయినా టెండరుకు రు 5/- ధరావత్తు
3	చేతితోలాగు ముతికె నీళ్లు తీయు బండి 100 గాలన్లు కలది (ఒకటి) (సిమ్సన్ మాడల్)	
4	నీళ్లబండి సిమ్సన్ మాడల్ 100 గాలన్లు కలది (ఒకటి) (సిమ్సన్ మాడల్)	
5	సిమెంటు సామాను	
6	ఫర్నిచరు	
7	రెమింగ్టన్ టైపు మిషన్ (ఒకటి) డబల్ బారు న్యూ మాడల్	
8	గోడకు తాను (డమ్ము లతో) టైంపీసు అలారం గలది (ఒకటి)	
10	పెట్రోమాక్సు లైటు (ఒకటి)	

(సం) ఆర్ వి బాలకిష్టయ్య,
పంచాయితీ కార్యనిర్వాహకు
అధికారి, ఆలూరు 9-2-54



కృష్ణ-మహాబలేశ్వర్ వద్దనుంచి, సాగర సంగమంవరకు

నదులపై వంతెనలు - సుప్రసిద్ధమైన కొన్నింటి చిత్రాలు

1894 లో థేమ్స్‌నదిపై లండన్ వద్ద నిర్మించబడిన టవర్ బ్రిడ్జి. ఓడలు వెళ్ళేటప్పుడు అందుకు అనువుగా ముడుచుకొనే ఏర్పాట్లు దీనిలో కలవు.

ఆవన్ నదిపై బ్రిస్టల్ దగ్గర నిర్మించబడిన బ్రూనెల్ సస్పెన్షన్ వంతెన

బ్రిటన్‌లో ఉప్పుటేరులో నిర్మించబడిన పెద్ద వంతెన. పైనాకు ఇటువంటివి ఎగుమతి చేయబడ్డాయి



నెల్లూరుజిల్లాలో పుగలూరువద్ద జాతీయ రహదారుల అభివృద్ధి ప్రణాళిక క్రింద నిర్మించబడిన పెద్ద వంతెన



అమెరికాలో, మేరీల్యాండ్ రాష్ట్రంలో చిసాపీక్ అఖాతంపై నిర్మించబడిన వంతెన. ప్రపంచంలో అతి పొడుగైన పెద్ద వంతెనలలో ఇది ఒకటి



మధుర దగ్గర నిర్మించబడిన వైగై కాజ్ వే



లాట్టస్ వంతెన సమీపంలో చెంగల్పట్టు జిల్లాలో నిర్మించిన వంతెన

కృష్ణకు రెగ్యులేటర్-బ్రిడ్జి

శంకుస్థాపన ఉత్సవానికి ఏర్పాట్లన్నీ పూర్తి అయినవట

విజయవాడ, ఫిబ్రవరి 12—

రేపు మధ్యాహ్నం సరిగా 1-50 గంటలకు ఇక్కడ కృష్ణా బ్యారేజికి శంకుస్థాపన మహోత్సవం జరపడానికి అవసరమైన ఏర్పాట్లన్నీ అధికారులు పూర్తి చేసి వుంచారు.

ఆంధ్ర రాష్ట్రం అవతరించిన పిమ్మట ప్రభుత్వం తరఫున ఇలాంటి మహోత్సవం జరపడం ఇదే తొలిసారి. ఉత్సవానికి హాజరు కావలసిందిగా కోరుతూ అనేక మంది ప్రముఖ వ్యక్తులకు ఆహ్వానాలు పంపబడినవి. రెండు వేలమందికి వసతి నిచ్చే పెద్ద పందిరిని ఉత్సవప్రదేశంలో నిర్మించారు. గుంటూరు వైపునగల నదికట్టపై ఆనకట్టకు సీతానగరం చివరన రెగ్యులేటర్‌కు శంకుస్థాపన చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం పంతులుగారు మీట నొక్కినంతనే పునాదులలో యంత్రసాధనాలతో కాంక్రీటు దట్టించే విధంగా ఏర్పాట్లు చేయబడుతున్నాయి. రేపు మధ్యాహ్నం సరిగా గం 1.50 లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన మహోత్సవం జరుపుతారు.

ఈ ఉత్సవానికి పి. డబ్ల్యు. శాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. ఆర్థిక మంత్రి శ్రీ టి. విశ్వనాథం, రెవిన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, చీఫ్ సెక్రటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డి, పోలీసు ఐ. జి. శ్రీ పి. కె. మోనప్ప, డి. ఐ. జి. సి. ఐ. డి. శ్రీ ఎ. కె. [illegible]యార్ గార్లు ఇతర శాఖల ప్రధానాధికారులు ఉత్సవానికి హాజరు కాగలరని ఆశిస్తున్నారు.

ఈ ఉత్సవం 1½ గంటసేపు జరుగుతుంది. విజయవాడ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావు గారు, ఇతర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, వారి సిబ్బంది సహాయంతో స్పెషల్ డ్యూటీపై ఉన్న వారికి సంబంధించిన ఏర్పాట్లన్నీ చేస్తున్నారు. చీఫ్ ఇంజనీరు శ్రీ యస్. వెంకటకృష్ణయ్యర్ నేటిమధ్యాహ్నం వచ్చి ఏర్పాట్లను తనిఖీ చేశారు.

భూదాన యజ్ఞానికి 300 యకరాల విరాళం

కడపతాలూకా గ్రామస్థుని ఔదార్యం

కడప, ఫిబ్రవరి 11— ఆంధ్ర రాష్ట్ర భూదాన యజ్ఞానికి భూములు సేకరించే నిమిత్తం ఆంధ్రాశ్రమం ధర్మకర్త శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారు, కడపజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ [illegible] రెడ్డిగారు, శ్రీ కె. [illegible]గారు, శ్రీ [illegible] కొండారెడ్డిగారు కడప తాలూకాలో కొన్ని గ్రామాలలో సంచారం చేశారు. వారు ఇంతవరకు సుమారు 400 యకరాలదాకా కడప తాలూకాలో సేకరించారు.

కడప తాలూకా చింతకొమ్మదిన్నె ఫిర్కా [illegible]పురం గ్రామవాసి శ్రీ [illegible]గారు ఒక్కరే 300 యకరాలు భూదాన యజ్ఞానికి దానమిచ్చారు.

ఈ నెల 19 వ తేదీన అఖిలభారత భూదాన యజ్ఞ కమిటీ సభ్యులు శ్రీ [illegible]గారు, శ్రీ [illegible]గారు, శ్రీ [illegible]గారు కడపజిల్లాలో పర్యటన చేస్తారు.

కడపజిల్లాలో 10,000 యకరాలు సేకరించవచ్చునని వారు అంచనా వేసుకుంటున్నారు.

ఆంధ్రరాష్ట్రానికి ఉప్పు సప్లయి

మద్రాసు, ఫిబ్రవరి 11—1954 లో జనవరి నుంచి మార్చివరకు గల మూడునెలల కాలానికి క్రింది విధంగా ఉప్పు సప్లయి కేటాయించబడినట్లు ఆంధ్ర రాష్ట్ర కంట్రోల్డు సరుకుల డైరెక్టర్ ఆంధ్ర వాణిజ్య మండలికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

వ్యవసాయేతర పనులకు 760 టన్నుల సాంకర్డు ఉప్పు. వ్యవసాయ పనులకు 200 టన్నుల సాంకర్డు ఉప్పు. 100 టన్నుల ఉప్పు ముక్కలు వగైరా, [illegible] 102 టన్నుల సాంకర్డు ఉప్పు, దూదిపరిశ్రమలకు 1445 టన్నుల ఉప్పు తయారుచేసే [illegible] 179 టన్నులు, ముడిఉప్పు [illegible] 377 టన్నులు సాంకర్డు ఉప్పు.

కృష్ణానది-ప్రాచీనాంధ్ర వైభవం

నేటికీ ఆంధ్రుల పురోభివృద్ధికి పట్టుకొమ్మ

ఆంధ్రజాతి ప్రాచీన మహాత్మ్యం కృష్ణవేణిలో ప్రతిబింబిస్తుంది. సువిశాలమైన సామ్రాజ్యాల అభ్యుదయ, పతనాలనేకం కృష్ణానది-పరిసరాల్లో సంభవించాయి. క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దిలోనే కృష్ణానదికి ఉత్తరభాగంలో వింధ్య పర్వతంవరకే గాక, పురాతన మగధ సామ్రాజ్యంలో కొంతభాగాన్ని కూడా కలుపుకొని పరిపాలించిన శాతవాహనులు నేటి కృష్ణాజిల్లాలో కృష్ణవేణి తీరానగల శ్రీకాకుళాన్ని రాజధానిగా చేసుకొన్నారు. కొంతకాలం తరువాత పరిపాలనా సౌకర్యంకోసం రాజధానిని ప్రతిష్ఠానపురానికి మార్చారు. చారిత్రక సుప్రసిద్ధిగాంచిన విజయనగర సామ్రాజ్యం కృష్ణ ఉపనది తుంగభద్ర ఒడ్డునే స్థాపించబడింది. విజయనగర సామ్రాజ్యం కృష్ణకు దక్షిణంగా ఇటు రామేశ్వరసేతువు పర్యంతం, అటు ఉత్తరంగా కటకంవరకు వ్యాపించిన సంగతి సుప్రసిద్ధమే. ఆనాడు దక్షిణ భారతమంతటా కళా సాహిత్యాలు పరాకాష్ఠనందినవి. కృష్ణదేవరాయలవారి ఆస్థానంలో అలసాని పెద్దనాది అష్టదిగ్గజాల భాషా సేవలచే ఆంధ్ర సాహిత్యం నవవికాసం కాంచింది. ఆంధ్ర శిల్ప నాట్యం విజయనగర దేవాలయ కుడ్యాలలో అద్భుతంగా భాసించింది. మొత్తంమీద ఆంధ్ర జాతికి [illegible] సువర్ణయుగమని చెప్పవచ్చు.

పుణ్యక్షేత్రాలు

కృష్ణానదీతీరాన అనేక పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు వెలసినవి. వీటన్నిటిలోకి కర్నూలు మండలంలోని శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయం అతి ప్రధానమైంది. ఈ క్షేత్రం పవిత్రత కేగాక, ప్రకృతి రామణీయకతకు కూడా పేరు పొందింది. [illegible], శ్రీకాకుళం, విజయవాడలలో అనేక పుణ్యక్షేత్రాలు వెలసినవి.

కృష్ణ ఎడమవైపు విజయవాడవద్దగల కొండపైనే అర్జునుడు తపస్సు చేసి పాశుపతాస్త్రాన్ని బడసినట్లు పురాణ ప్రసిద్ధం. కృష్ణాతీరంలోనే [illegible] పూర్వం ఆరవ శతాబ్దంనాటి అమూల్యమైన నాగార్జునకొండ శిల్పనిధులు లభించినవి. అక్కడనే [illegible] మాన్యుడైన నాగార్జునుడు బౌద్ధధర్మానికి సంబంధించిన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాడు. చైనా-టిబెట్టులనుంచి సయితం యాత్రికులు, బౌద్ధభిక్షుకులనేకులు ఈ విశ్వవిద్యాలయానికి వచ్చి పోతుండేవారు. అదేవిధంగా గుంటూరు తాలూకాకు చెందిన అమరావతికూడా బౌద్ధ చిహ్నాలకు ప్రసిద్ధికెక్కింది.

నదీజలాల ఉపయోగం

నేటికికూడా ఆంధ్రజాతి పురోభివృద్ధి చాలావరకు కృష్ణానదిపై ఆధారపడివుంది. ఇంతపెద్ద పరిమాణంగల ఇతర నదులకంటెకూడా ఈనది ప్రజోపయోగానికి అనుకూలంగా వుండడం మంచి విశేషమనవచ్చు. సేద్యానికి యోగ్యమైన భూములకు నీరు అందించడంలో ఈ నది గణనీయమైన అనుకూల్యాలు కలిగివున్నది. ప్రస్తుతం నూటికి ఆరుపాళ్ళు మాత్రమే ఈనది జలాలను ఉపయోగించుకుంటున్నాము. తక్కిన జలాన్నంతా వినియోగంలోకి తేవడానికి ప్రణాళికలు సిద్ధంగా వున్నవి.

సుమారు [illegible] నుంచి విజయవాడ ఆనకట్టపై వారి కృష్ణనీటిని బట్టి మాత్రంగా కృష్ణానదిలో 1715 శతకోటి ఘనపుటడుగుల నీరు నిరంతరంగా లభ్యం కాగలదని తేలింది. కృష్ణానది నీటినిగాని, దాని ఉపనదుల జలాలనుగాని మూడు ప్రదేశాలలో తెలుగుదేశం వాడుకొంటున్నది. మొదటిది హాస్పేటకు సమీపంలో మల్లాపురంవద్ద తుంగభద్ర రిజర్వాయర్ నుంచి; ఇక్కడ తుంగభద్ర ఎగువ, దిగువ కాల్వలద్వారా బళ్ళారి, అనంతపురం, కడప, కర్నూలుజిల్లాలలోని 6,80,000 ఎకరాల భూమికి నీరు అందగలదు.— ఇందులో మైసూరులో చేర్చబడిన ప్రాంతం కూడా కలిసివున్నది. రెండవది, సుంకేశుల ఆనకట్ట. దీనిద్వారా కడప, కర్నూలు జిల్లాలలో 3 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు లభిస్తుంది. మూడవది, విజయవాడ ఆనకట్ట ద్వారా కృష్ణా డెల్టాలో 12 లక్షల ఎకరాలకు నీరు అందజేయబడుతున్నది.

వివిధ రాష్ట్రాలలో ప్రస్తుతం వినియోగమవుతున్న నీటిని మినహాయించగా, ఇంకా కృష్ణా నదిలో 970.5 శతకోటి ఘనపుటడుగుల నీరు వాడుకకు మిగిలివుండవచ్చునని అంచనా వేయబడింది. ఇందులో ఆంధ్రరాష్ట్రం వంతు 470 శ.కో.ఘ.అ. లుగల నీటిని ప్లానింగ్ కమిషన్ [illegible]చింది. భూమి సాగుదలకు గానీ, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికిగానీ ఈ నీటి నంతా సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల రిజర్వాయర్లలో నిలవ చెయ్యడానికి సంకల్పించబడింది.

ఈ స్కీము కింద కర్నూలు, కడప, గుంటూరు, నెల్లూరుజిల్లాలలో 30 లక్షల ఎకరాల మొదటి పంటకు, కృష్ణా, పెన్నారు డెల్టాలలోని 8 లక్షల ఎకరాలకు రెండవపంటకు నీరు అందజేయవచ్చును. ఈ స్కీములకు మొత్తం రు 189.23 కోట్లు ఖర్చు కాగలవని అంచనా వేయబడింది.

తక్కిన స్కీములతో పాటు విజయవాడవద్ద ఆనకట్టను బ్యారేజి నిర్మాణం ద్వారా మరి నాలుగు అడుగులు పెంచి నీటిలో ఒక్క చుక్క కూడా వృథాపోకుండా వినియోగం చెయ్యడానికి ఉద్దేశించబడింది. ప్రస్తుతం వుండే 11 లక్షల ఎకరాల డెల్టా ఆయకట్టుకు నీటి సరఫరాను సుస్థిరం చెయ్యడమే ఈ నిర్మాణం ముఖ్యోద్దేశమైనప్పటికీ, దీనివల్ల ఈ ఆయకట్టులో మరొక లక్ష ఎకరాలకు కూడా నీరు లభించే అవకాశమున్నది. అందుచేత ఆహారోత్పత్తి ఆమేరకు అధికం కాగలదు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి చాలినంత ఉత్పత్తి కావడం లేదు. ఆధునిక పద్ధతిపై రాష్ట్రం అభివృద్ధి చెందడానికి విద్యుచ్ఛక్తి చాలా అవసరం. చౌకగా విద్యుచ్ఛక్తి లభించినప్పుడే ఆంధ్రదేశపు ప్రకృతి సిద్ధమైన సంపదను వృద్ధి చెయ్యడానికి సాధ్యపడుతుంది. ఆంధ్రదేశానికి రాష్ట్రమేర్పడ్డ సరఫరా చాలా తక్కువ. [illegible] తెచ్చుకొనే రాష్ట్రపు దొరకు ఎక్కువ వెల చెల్లించవలసి వస్తుంది. అందుచేత పారిశ్రామికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి చాలా అవసరం.

కృష్ణానదిపై డాములు నిర్మించి వాటి ద్వారా చౌకగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి, లక్షలాది ఎకరాలకు నీటిని అందజెయ్యడానికి ఏర్పాటు చెయ్యవచ్చు. తుంగభద్ర రిజర్వాయర్ నుంచి 45 వేల కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి కావడానికి ప్రస్తుతం వీలున్నది. ఎగువ వైపున ఎగువ, దిగువ కాల్వలద్వారా మరికొంత విద్యుత్తు ఉత్పత్తి కాగల అవకాశంకూడా ఉన్నది.

ఇదిగాక ఆంధ్ర ప్రభుత్వం తయారుచేసిన ప్రణాళికల ననుసరించి సిద్ధేశ్వరంవద్ద 30 వేల కిలోవాట్లు, నందికొండవద్ద 70 వేల కిలోవాట్లు, పులిచింతలవద్ద 30 వేల కిలోవాట్లు, హైడెల్ పవర్‌ను సంవత్సరం పొడుగునా ఉత్పత్తి చేయవచ్చును. అంతేగాక పెన్న, నందికొండ డాముల నుంచి సంవత్సరంలో అప్పుడప్పుడు మరికొంత విద్యుత్తును పుట్టించవచ్చు.

ఆంధ్రదేశంలోని సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల హైడెల్ పవర్ స్కీములు, మైసూరు రాష్ట్రంలోని శివసముద్రం, జాగ్ పవర్ స్టేషన్‌లు, మద్రాసు రాష్ట్రంలోని పైకారా, మోయార్, పాపనాశం, మెట్టూరు హైడెల్ స్టేషన్‌లు, త్వరలో పూర్తికానున్న మాచ్‌ఖండ్ స్టేషన్ ఇవన్నీ కలిసి దక్షిణదేశం మొత్తానికి విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో గొప్ప కోటగా తయారై, దక్షిణ భారతంలో, విశేషించి ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధికి అత్యంతం తోడ్పడగలదు.

విజయవాడ, మద్రాసుపిలుపు

కవిరాజ్ పండిట్. దుర్గాదత్ శర్మ. వైద్య వాచస్పతి. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు వారిని దిగువచోట్ల చూడండి

వెల్‌కమ్ హోటల్: సుమతి బిల్డింగ్, గాంధినగర్, విజయవాడ.2 ఫోన్: 286 ప్రతినెల 12, 13 తేదీలలో

అంబాసడర్ హోటల్: 151. మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్: 86923. ప్రతినెల 14, 15 తేదీలలో

వారు వేళకు సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

ఉ॥ 7.30 నుండి మ॥12.30 వరకు. సా॥ 4 నుండి రా॥ 7.30 గం॥ కు సంప్రదించండి. పై షెడ్యూలు గమనించి [illegible] వైద్య సలహాను తీసుకోండి.

నవరత్నకల్ప వాడండి

అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

దిగువ జబ్బులకు అమోఘ నివారిణి: గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం [illegible], [illegible], ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము.

ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం. ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది.

ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూరు, కోయంబత్తూరు, కొట్టాయం, క్విలన్, శేలం, ఎర్నాకులం క్యాంపుల అడ్రసులకు, ఉచిత క్యాటలాగుకు వ్రాయండి:

Manager, NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India). Grams: Navratna. — Phone: 401.

కె. మోహన్ బ్రదర్సు ఆఫసర్స్ నస్యము మేలైనది



కె. మోహన్ బ్రదర్సు మద్రాసు-21

కుష్ఠు ★ బొల్లి

తగ్గిరా మేహపచ్చలు, పెర్మ, [illegible] వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "[illegible]" గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

మీకు 14 రోజులలో ఆరోగ్యవంతమైన

మెక్లీన్ తెల్ల దంతాలు

అందమైన మెక్లీన్ తెల్ల దంతాలు కలిగియున్నామనే సంతృప్తిని, సంతోషాన్ని పొందండి. అంతేకాక ఆరోగ్యవంతమైన దంతాలనుకూడా పొందేమని సంతుష్టిచెందండి. 14 రోజులు, ఉదయము, రాత్రి సమయములలో మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టుతో బాగాపళ్లుతోముకోనండి. అద్భుతంగా కలిగినమార్పు చూచి మీలో మీరే ఆశ్చర్య పోగలరు. మెక్లీన్స్‌లో కలసిన ఒక ప్రత్యేక పదార్థం, పళ్ళమీద గారను తొలగించి, దంతాలను, సహజమైన తెల్లదనముతో మెరయునట్లు చేయును. మీ దంతాలు ఎంతో ఆకర్షణీయముగా వుండును. మీ నోరు ఎంతో శుభ్రముగాను, హాయిగాను వుండును

క్లోరోఫిల్‌తో కూడా దొరుకుతుంది. ప్రపంచములో సర్వోత్తమమైన మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు. ఇప్పుడు ప్రకృతి సిద్ధమైన దుర్గంధ నివారిణియగు క్లోరోఫిల్ చేర్చబడి లభించుచున్నది

మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టు

MTY-34 TEL

బ్రూక్లిన్ వంతెన: ప్రపంచంలో ఇంజనీర్లకు పాఠాలు చెప్పగల అత్యద్భుత నిర్మాణం

అమెరికాను వంతెనలలో కెల్లా ప్రతి వారికీ యాత్రా కేంద్రంగా పరిణమించిన బ్రూక్లిన్ వంతెన 70 సంవత్సరాల క్రితం ప్రజల రాకపోకలకు తెరువబడింది. ఆ రోజున దీనికి ప్రారంభోత్సవం ఎంతో వైభవోపేతంగా జరిగింది. పరిసర ప్రాంతాలన్నింటికి సెలవుదినంగా పరిగణించబడింది. ఇది ఇంజనీరింగ్ శాస్త్రానికి ఘన విజయమని ప్రపంచ ప్రఖ్యాతులైన ఇంజనీర్లు ఎందరో దీనిని ప్రశంసించారు.

దీని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆనాటి అమెరికా ప్రెసిడెంట్ చెస్టర్ ఆర్థర్, న్యూయార్క్ గవర్నర్ గ్రోవర్ క్లీవ్‌లాండ్ పాల్గొన్నారు. సైనిక విన్యాసాలు జరిగాయి. నదిలో పడవలన్నింటి పైన సంతోష సూచకంగా పతాకాలు

రచన
హేరీ గిల్‌రాయ్

ఎగురవేయబడ్డాయి. శతఘ్నులు మ్రోగించబడ్డాయి. రాత్రి అంతా బాణాసంచాతో ఆకాశమంతా మెరుగు వెలిగిపోయింది. ఒక్కొక్క సెంటు చెల్లించి వంతెన మీదుగా నడచిన ప్రతిపాదచారి దగ్గరనుంచి వసూలు చేయగా 24 గంటలలో 250,000 మంది ఆయన్నారు దానిని దాటినట్లు లెక్క తేలింది.

ఈ వంతెన కట్టకపూర్వం 1880 లో ఈదవలమీద దాటవలసి వచ్చేది. ఇందుకు ఎంతో అలస్యమయ్యేది. ఇంకా శీతాకాలంలో అయితే గంటల కొలది అయ్యేది. పైగా ఈ వంతెన అమెరికన్ ఇంజనీర్ల అద్భుత నిర్మాణ కౌశలానికి అమోఘ చిహ్నమని ప్రజలు భావిస్తున్నారు. మానవులకు సాధ్యం కాదనుకున్న అసాధ్య కట్టడాలను సైతం వారు నిర్మించగలరనడానికి ఇది ప్రబల సాక్ష్యంగా నిలిచివుంది. దీని నిర్మాణానికి పదమూడు సంవత్సరాలు పట్టింది. ఇరవై ఆరు సంవత్సరాలపాటు ఇది కట్టాలా అక్కరలేదా అన్న సంగతిని గురించి వాదోపవాదాలు జరిగాయి.

ఈ వంతెన నిర్మాణానికి కావలసిన ప్రణాళికలను జాన్ రోబ్లింగ్ 1857 లో తయారుచేశాడు. ఈయన జెర్మన్ రాయల్ పాలిటెక్నిక్ లో చదివి సివిల్ ఇంజనీర్ పట్టాన్ని పొందాడు. ఆ రోజుల్లో ఆయన అమెరికాలో పెద్ద పేరు పొందిన ఇంజనీరు. ఈయన ప్రణాళికను అమలు జరపడంకోసం ఒక ప్రత్యేక కంపెనీ స్థాపించబడింది.



బ్రూక్లిన్ వంతెన మాన్‌హట్టన్ దీవిపై పునుంచి కనబడే ఇంకొక దృశ్యం. ప్రపంచ ఇంజనీర్లకు పాఠాలు నేర్పే అమోఘ నిర్మాణం



బ్రూక్లిన్ వంతెన, న్యూయార్క్ వైపు నుంచి కనబడే దృశ్యం. ఇది కట్టి డెబ్బై సంవత్సరాలైంది

ఇందుకు కావలసిన పెట్టుబడిలో న్యూయార్క్ వాసులు 1500 000 డాలర్ల వాటాలు కొన్నారు. బ్రూక్లిన్ తరఫున 3,000,000 డాలర్ల వాటాలు ఖరీదు చేయబడ్డాయి.

1869 లో ఒకసారి ఈ ఇంజనీర్ జాన్ రోబ్లింగ్ ఒక పడవమీద నిలబడి, ... కాలు నలిగిపోయింది. ఆ తరువాత ఆయన కుమారుడు వాషింగ్‌టన్ రోబ్లింగ్ వంతెన నిర్మాణ బాధ్యతను స్వీకరించాడు. పిమ్మట మూడు సంవత్సరాలకు ఆయన న్యూయార్క్ వైపున నదిమట్టానికి 78 అడుగుల లోతున నదిగర్భంలో పనిచేస్తుండగా "కైసన్ వ్యాధి" సోకి మంచంపట్టాడు. ... కర్నల్ రోబ్లింగ్ బ్రూక్లిన్ లోని కొలంబియా కొండగుట్టలమీద ఒక గదిలో కూర్చొని దూరదర్శిని యంత్రం సాయంతో 11 సంవత్సరాలపాటు ఈ నిర్మాణ కృషిని నాయకత్వం వహించాడు. ఈ కాలంలో ఆయనకు భార్య ఎమిలీ వారెన్ రోబ్లింగ్ ఎంతో సహాయం చేసింది.

భద్రత పాటించేయడం కోసం ఆగిన ప్రయంగా ఇంజనీరింగ్ విద్యను అభ్యసించింది.

ఈ రోబ్లింగ్ దంపతులతోపాటు అనేక వేలమంది సాహసవంతులు నిర్మాణ కుశలులైన అనేక వేలమంది కార్మికులు ఈ వంతెన కట్టడానికి అహర్నిశలూ కష్టపడ్డారు. వేళ్ళు కొంకర్లుపోయే ఎడి శీతాకాలంలోను, నిప్పులు చెరిగే మండు వెండలలోను కూడా వారు విశ్రాంతిగా నిలబడి కట్టడాన్ని సాగించారు. ... చెలరేగి అనేకమంది కార్మికులను తమ పాటున పెట్టుకున్నాయి. పైనుంచి బండలు దొర్లిపడగా అనేకమంది వాటి క్రిందపడి పిప్పి అయిపోయారు. మొత్తంమీద ఈ వంతెన కట్టుతున్నప్పుడు ఇరవై నిండు ప్రాణాలు ఆహుతి అయిపోయాయి.

ఆఖరుకు 1883 మే 24 వ తేదీనాటికి వంతెన నిర్మాణం పూర్తిఅయింది. వారందరి త్యాగం సఫలమైంది. 294 అడుగుల ఎత్తున జాన్ రోబ్లింగ్ కలలను సాక్షాత్కరింపచేస్తూ రెండు స్తంభాలు గోథిక్ శిల్ప సంప్రదాయంలో నిర్మించబడ్డాయి. 1922 లో దీని నిర్మాణం కొంత దెబ్బతింది. అందుచేత దీనిమీద నుంచి రైళ్ళుపోవడం, ట్రాలీకార్లు పోవడం తొలగించి ఆరు వరసలుగా 70,000 మోటారు కార్లు ఒక్క రోజులో ఈ వంతెన మీదుగా ఏక కాలంలో జరిగేటట్టు చేయాలని న్యూయార్క్ పబ్లిక్ వర్క్సు కమిషనర్ నిర్ణయించాడు. ఇందుకోసం అవసరమైన పనులన్నీ జరుగుతున్నాయి. వాటిని కొనసాగించడంకోసం డాక్టర్ స్టీన్‌మన్ నియమించబడ్డాడు. ఇక రెండుమూడు నెలలలో ఈ మరమ్మతులన్నీ పూర్తి కానున్నాయి. ఈయన అయిదు సంవత్సరాలు కష్టపడి "వంతెన నిర్మాతలు" అనే శీర్షికతో రోబ్లింగ్స్‌ను గురించి ఒక ఉద్గ్రంథాన్ని రచించాడు.

ఈయన చిన్నప్పుడు ఈ "బ్రూక్లిన్ వంతెన" పరిసరాలలోనే పెరిగి దాని అందానికి ముగ్ధుడై పెద్ద అయిన తరువాత వంతెన నిర్మాత కావాలని కలలు కన్నవాడే ఈ స్టీన్‌మన్. ఈయన ఇప్పుడు సస్పెన్షన్ వంతెనల నిర్మాణాన్ని గురించిన ప్రమాణంగా భావించతగిన ప్రజ్ఞాశాలి.

ఈ వంతెనను మాచి ఇంజనీర్లు చాలా

బ్రూక్లిన్ వంతెన నమూనా ఇది న్యూయార్క్ పట్టణంలో ఈస్ట్ రివర్ పై నిర్మించబడింది. ప్రపంచంలో "సస్పెన్షన్" వంతెనల నిర్మాణానికి ఇది నాంది

విషయాలు నేర్చుకోవలసి వుంటుందని డాక్టర్ స్టీన్‌మన్ అభిప్రాయపడుతున్నాడు.

1 కేబుల్ తీగలు: 1876 లో కర్నల్ రోబ్లింగ్ వంతెన నిర్మాణంకోసం ఉక్కు తీగ కావాలని కోరాడు. ఇది నిజంగా గొప్ప సంగతే. అప్పట్లో ఉక్కు తీగ కోరడం అంత ధైర్యమైనది కాదని కొందరి అభిప్రాయం. ఈ ఉక్కు తీగకు ఆయన తుతుకాగం పూర్తి పెట్టించాడు. ఆ తరువాత 20 సంవత్సరాల్లకు విలియమ్స్‌బర్గ్ వంతెన నిర్మించబడుతున్నప్పుడు ఈ సంగతి మరచి ఉక్కు తీగల చుట్టూ "డక్ క్లాత్" చుట్టబెట్టారు. కాని, చాలా తీగలు తుప్పు పట్టాయి.

2 కేబుల్ తీగ ఏది కూడా లంగరు వేసే స్థలంలో పాతి పెట్టలేదు. తాపీ పని చేసినప్పుడు దాని మధ్య ఇరుపుమన్నాలను బిగించి తీగలు వాటికి కట్టారు. ఆ తరువాతి ఇంజనీర్లు ఇట్టి కట్టుదిట్టమైన పనులు ఏవీ చెయ్యక పోవడంతో చాలా భాగం తుప్పు పట్టడం ప్రారంభించాయి.

3 ఈ వంతెన గట్టిగా, కట్టుదిట్టంగా వుండేటట్టు నిర్మించబడింది. గట్టిగా గాలి వీచడంవల్ల "ఎస్పెన్షన్" వంతెనలకు ప్రమాదం కలుగుతుందని తెలుసుకుని రోబ్లింగ్‌లు వాతావరణం రాయికికి అనుగుణంగా వంతెను నిర్మించారు. ఆ తరువాతి ఇంజనీర్లు ఈ సంగతిని గమనించకుండా తేలికపాటి వంతెనలను నిర్మించడం మంచిదని అభిప్రాయపడ్డారు. కాని, 1940 లో టకోమా నారోస్ వంతెన గంటకు 42 మైళ్ళ వేగంతో గాలి వీచేసరికి కూలిపోయింది. దీనివలనే రోబ్లింగ్స్ ఇంజనీరింగ్ ప్రతిభ ఎంత గొప్పదో చెప్పవచ్చు.

"ఈ వంతెన నిర్మాణం జరిగిన తరువాతనే సస్పెన్షన్ వంతెనలు నిర్మించడం ఎలాగో ప్రపంచం నేర్చుకుంది" అని కూడా డాక్టర్ స్టీన్‌మన్ అన్నాడు.

—"న్యూయార్క్ టైమ్స్" సౌజన్యంతో

అమెరికాలో మరికొన్ని పెద్ద వంతెనలు ★★★

యునైటెడ్ స్టేట్స్ (అమెరికా) లో ముఖ్యమైన రహదారులపై పెక్కు తావులలో నిర్మించబడిన వంతెనలు అమెరికన్ ఇంజనీర్ల ప్రతిభను, శిల్ప సౌందర్య తృష్ణను మంచి నిదర్శనాలు. సంప్రదాయ సిద్ధంగా వస్తున్న ఇంజనీరింగ్ సిద్ధాంతాలను, మరింత పటిష్టంగా అమలుపరచి, కొత్త విధానాలను జోడించి, మామూలుగా దొరికే వస్తువులకే కొత్త ఉపయోగాలు కనిపెట్టి ఉక్కు, సిమెంటు మిళితం చేసి నదులపైన, అఖాతాలపైన రోడ్లకు కలుపుతూ బ్రహ్మాండమైన వంతెనలను నిర్మించారు.

దేశం సువిశాలమైనందున, ఎక్కడికక్కడ భౌగోళికమైన పరిస్థితులు మారుతున్నందున అమెరికా అంతటా అనేక రకాలైన వంతెనలు నిర్మించబడ్డాయి. ఇప్పుడు దేశంలో దాదాపు 7,04,000 వంతెనలున్నాయని అంచనా వేయబడింది. దరిహంమీద వీటి పొడుగు 8775 మైళ్ళు.

వంతెనలు నిర్మించడంలో అనేక రకాల కొత్త కొత్త విధానాలు వాడుక చేయబడ్డాయి. కాని, అన్నింటిలోకి ముఖ్యమైనది ఉక్కుకు బదులుగా అల్యూమినియమ్ మిశ్రమ లోహాన్ని వాడుక చేయడం. 1946 లో న్యూయార్క్ రాష్ట్రంలో ఒక వంతెనను నిర్మించే ఇంజనీర్లు నూరు అడుగుల పొడుగు 53,000 పౌనుల బరువుగల అల్యూమినియమ్ మిశ్రమ లోహాన్ని వాడుకచేశారు. ఉక్కుకంటే ఇది 75 000 పౌనులు బరువు తక్కువ కావడంతో ఒక్క "క్రేన్" (బరువు ఎత్తే యంత్రం) తోనే ఈ అల్యూమినం వంతెనను స్వస్థానంలో సరిగా అమర్చడానికి వీలైంది.

పిట్స్‌బర్గ్ నగరంలో మరొక వంతెన పీఠాన్ని సరిచేయడానికి కూడా అంతకుముందే అల్యూమినం మిశ్రమ లోహాన్ని వాడుకచేశారు. ఫలితంగా ఈ వంతెన బరువులో 700 టన్నులు తగ్గింది. అందుచేత ... అవసరం లేకుండా ... ఈ వంతెన ... కలిగింది.

మన్నికకు లోటు రాకుండా నిర్మాణ వ్యయం తగ్గించడం ఎలాగని అనే విషయమై అనేక దశాబ్దాలుగా అమెరికన్ ఇంజనీర్లు కృషి చేస్తూనే వచ్చారు. న్యూయార్క్, న్యూజెర్సీ రాష్ట్రాలను కలుపుతూ నిర్మించబడిన జార్జి వాషింగ్‌టన్ వంతెన, కాలిఫోర్నియాలోని గోల్డెన్ గేట్ వంతెన "ఎస్పెన్షన్" రకానికి చెందిన పెద్ద వంతెనలు.

గోల్డెన్ గేట్ వంతెన ప్రధానమైన స్పాన్ పొడుగు 4200 అడుగులు. ప్రపంచంలో బంధులు లేకుండా ఇంత పొడుగు ఒకే "స్పాన్" ఉన్న వంతెన మరొకటి లేదు. ఇది శాన్‌ఫ్రాన్సిస్కో అఖాతం మీద నిర్మించబడింది. దీని ఎత్తు ఒకచోట 220 అడుగులు. ఎగువ న్యూయార్క్ పట్టణం నుంచి హడ్సన్ నదిమీదుగా నిర్మించబడిన జార్జి వాషింగ్‌టన్ వంతెన పైభాగమంతా బరువైన లోహంతో నిర్మించబడింది. రైలు, రోడ్డు రవాణా రెండింటిని భరించడానికి అనువుగా ఇది నిర్మించబడింది. దీని "స్పాన్" నాలుగు, మూడడుగుల "కేబుల్స్" మీద నిలబడింది. దీని స్తంభాలకు పునాదులు చాలా లోతుగా వేయబడ్డాయి.

పశ్చిమ అమెరికాలో బంజరు సాగు కార్యక్రమం క్రింద అమెరికన్ ఇంజనీర్లు బ్రహ్మాండమైన "ఇన్‌వర్టెడ్ సైఫన్ ట్యూబ్" రకం వంతెనను నిర్మించారు. న్యూరివర్ డెల్టాలో ఆల్ అమెరికన్ కాలువనీటిని యితర ప్రాంతాలకు తరలింపచేయడం కోసం ... అడుగుల ఉక్కు గొట్టాలను ఈ వంతెన నిర్మాణంలో వాడుకచేశారు. ఈ గొట్టాలలో ఒకచోట ఆరు అడుగుల క్రిందకు దిగి, తిరిగి పైకి ఆరు అడుగుల ఎక్కువ అమర్చబడ్డాయి. ఈ పద్ధతివల్ల నీరు నాలుగువైపులా బాగా ప్రవహించి కాలిఫోర్నియా లోయలలో బంగారు పంటలు పండిస్తున్నది.

అమెరికాలోనున్న మొత్తం 7,04 00) వంతెనలలోను 5 11,638 రూపాయల ...

గాద, 1 91 500 రైలు కోచ్‌మీద నిర్మించబడ్డాయి. ఈ వంతెనలను నిర్మించడంలో అమెరికన్ ఇంజనీర్లు ఉక్కుతోను, సిమెంటులోను అద్భుతమైన అనితరసాధ్యములైన ఘన కార్యాలను సాధించారు.

అల్యూమినం మిశ్రమ లోహాన్ని వాడుక చేయడంలో ఈ అమెరికన్ ఇంజనీర్లు మామూలుగా ఉక్కు నిర్మాణాలకు నియోగించే పద్ధతులనే వాడుకచేశారు. అయితే "రివిట్లు"లను బిగించడంలో మాత్రం వేరే విధానాలను అవలంబించారు.

తేలికగా ఉండడం, అంటు త్రుప్పు పట్టకుండా ఉండడం వగైరా మంచి లక్షణాలు గల అల్యూమినం ఏనాటికైనా వంతెనల నిర్మాణానికి ఉపయోగపడగలదని ఆశతో అమెరికన్ ఇంజనీర్లు గడచిన 50 సంవత్సరాలుగా పరిశోధనలు చేస్తూ వచ్చారు. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో ఉక్కు అంతటి శక్తిమంతమైన అల్యూమినం మిశ్రమ లోహాన్ని వారు తయారు చేయగలిగారు. ఇప్పుడు చదరపు అంగుళానికి 50,000 పౌనులు ఒత్తిడికి తట్టుకోగల అల్యూమినం మిశ్రమ లోహాలను అనేక రకాలవి ఉత్పత్తి చేయబడుతున్నాయి. వైజ్ఞానిక పరిశోధన విక్రమించిన కొలది ఇవి చౌకగా గిట్టుబాటు అవుతున్నవి కూడా. 1933 లో పిట్స్‌బర్గ్ లో వంతెన నిర్మాణానికి ఈ అల్యూమినం మిశ్రమలోహం వాడబడింది.

మన్నికకు లోటు రాకుండా సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో వంతెనలను అందంగా, దృఢంగా నిర్మించాలని అమెరికన్ ఇంజనీర్లు అనేక తరాలుగా జరుపుతూ వచ్చిన కృషి ఫలితం మరికొంత గోల్డెన్ గేట్ వంతెన, శాన్‌ఫ్రాన్సిస్కో—ఓక్‌లాండ్ (ట్రాన్స్ బే) వంతెనలు, జార్జి వాషింగ్‌టన్, వైట్‌స్టోన్ వంతెనలలో కానవస్తుంది.

ఇంజనీరింగ్ కౌశలం దృష్టితో చూచినప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కో దగ్గర "గోల్డెన్ గేట్" వంతెన అత్యుత్తమమైనదని చెప్పాలి. దీనిలో ముఖ్యమైన స్పాన్ పొడుగు 4,200 అడుగులు. బంధులు లేకుండా ఇంత పొడుగు ఒకే స్పాన్ ఉన్న వంతెన ప్రపంచంలో ఇదొకటే. దీని నిర్మాణానికి 80,000 మైళ్ళ తీగ వాడబడింది.

ఈ వంతెన నిర్మాణానికి ప్రణాళికలను తయారు చేయడంలో ఇంజనీర్లు దీని నిర్మాణానికి వంగే ఉక్కును వాడుక చేయవలసిన అవసరాన్ని గుర్తించారు. తుపాను గాలులవల్లనూ భూకంపాల ఒత్తిడికి కూడా ఆగవలసి వుంటుందనే సంగతిని గుర్తించారు. ఇందుకోసం కార్బన్ ఉక్కును, సిలికాన్ ఉక్కును వాడుకచేశారు. ఇందులో కొన్ని తీగల మందం 7/8 అంగుళం మాత్రమే. ఇవి చదరపు అంగుళానికి 18000-24000 పౌనుల ఒత్తిడికి తట్టుకునేటట్లు పెనవబడింది. దీని నిర్మాణం 1937 మే నెలలో పూర్తిచేయబడింది.

శాన్‌ఫ్రాన్సిస్కో - ఓక్‌లాండ్ అఖాతం పై వంతెను నిర్మించడంలో అమెరికన్ ఇంజనీర్లు అనేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది అయిదు స్తంభాలమీద నిర్మించబడింది. ప్రపంచంలో ఉన్న పొడుగాటి సస్పెన్షన్ వంతెనలలో ఇది ప్రధానమైనది. దీని నిర్మాణానికి 7,60,00 000 డాలర్లు ఖర్చు అయింది.

ఇందులో మూడోవంతు ఈ స్తంభాల నిర్మాణానికే ఖర్చు అయింది. ఇక్కడ నీరు ఎక్కువలోతుగా ఉండడంచేత, వడి ఎక్కువగా ఉండడంచేత ఈ స్తంభాలను గట్టుమీదే నిర్మించి ఆ తరువాత లోపలకు దింపారు. వీటిని నూరు అడుగుల లోతు వరకూ దింపవలసివచ్చింది. అలాగే న్యూయార్క్‌లో జార్జి వాషింగ్‌టన్ వంతెన స్తంభాలనుకూడా లోతునీటిలో వేయవలసివచ్చింది. ఈ వంతెన 'స్పాన్' పొడుగు, దానిబరువు, నాలుగు 'కేబుల్స్' వీటన్నింటితో సహా ఇది ఒక అపూర్వమైన నిర్మాణమని చెప్పకతప్పదు.

న్యూయార్క్‌లో ఈస్ట్ రివర్ పై నిర్మించబడిన వైట్ స్టోన్ బ్రిడ్జి పొడుగు 8000 అడుగులు. దీని సెంటర్ స్పాన్ 2300 అడుగులు. ఇది ఎంతో అందమైన వంతెన అని 1939 లో అమెరికన్ ఉక్కు నిర్మాణాల సంస్థ బహుమానం ఇచ్చింది. ఈ సంస్థ ఏటేటా అందమైన నిర్మాణాలకు బహుమానాలు ఇస్తూవుంటుంది. ఆ తర్వాత తుపాను దెబ్బకు ఇది కూలిపోకుండా బాగా కట్టుదిట్టాలు చేశారు.

ఇవి కాకుండా ఇంకా అనేక రకాల వంతెనలు అమెరికాలో వున్నాయి. వీటిని నిర్మించడంలో ఇంజనీర్లు ప్రత్యేక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఇలాంటి వాటిల్లో కాలిఫోర్నియాలోని పిట్ రివర్ బ్రిడ్జి ఒకటి. ప్రపంచంలోని ఎత్తయిన వంతెనలలో ఇది ఒకటి.

కొత్త వంతెన ★

విశాలాంధ్రలో వర్తక వాణిజ్యాల అభివృద్ధికి ఇతోధికావకాశాలు

కృష్ణానది ఆంధ్రదేశాన్ని దాదాపు రెండు సమభాగాలుగా విభజిస్తున్నది. కృష్ణ, ఉభయ గోదావరులు, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు గల ఉత్తర ఖండం పశ్చిమంగా హైదరాబాదు రాష్ట్రాన్ని, ఉత్తర దిక్కున ఒరిస్సా రాష్ట్రాన్ని ఆనుకొని వున్నది. కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, గుంటూరు, నెల్లూరు జిల్లాలు గల దక్షిణ ఖండం పడమట మైసూరు రాష్ట్రాన్ని, దక్షిణాన మద్రాసు రాష్ట్రాన్ని అంటుకొని వున్నది.

కర్నూలు మొదలుకొని దివి లంకవరకు ఆంధ్రలో కృష్ణ ప్రవహించే ప్రదేశంలో ఎక్కడగానీ ఉత్తర, దక్షిణ ఖండాలను కలిపే రోడ్డు బ్రిడ్జి ఒక్కటి కూడా లేదు.

కృష్ణ ఆనకట్టమీద ప్రక్కన కృష్ణ మీదుగా పోయే (గాండ్రుంక) రోడ్డు ఒక్కటే చెప్పదగిన రహదారి. ఇదయినా సంవత్సరంలో కృష్ణలో నీరున్న ఏడెనిమిది నెలలు రాకపోకలకు నిరుపయోగం. అందుచేత ఈ రోడ్డు సాయం మాత్రంగా వుండడమే గాని, మనుషుల రాకపోకలకు, సరుకు రవాణాకు రైలుమార్గం, పడవలే ప్రస్తుతం ప్రధాన సాధనాలు.

ఇక కాలువల ద్వారా సరుకు రవాణా సౌకర్యాల విషయం ఆలోచిస్తే ప్రస్తుతం కృష్ణ, గోదావరి నదుల కాల్వలు మూడు జిల్లాలను పూర్తిగాను, ఒక జిల్లాను కొంతభాగం పరిమితమై వున్నవి. తక్కిన రాష్ట్రంలో కాలవలు లేవు. బకింగ్‌హాం కాలవ నెల్లూరు జిల్లాను తక్కిన జిల్లాలతో సంబంధం కలగజేస్తుంది నిజమే. కాని, దానిని రాకపోకలకు అనువుగా చేయడానికి ఎంతో ఖర్చు చెయ్యవలసి వుంటుంది. అసలే అది తరుచుగా పూడిపోతూ వుంటుంది. అందుచేత అది అంత ఉపయోగకారి కాదు. పోతే, రైలు మార్గం ఒక్కటే దూరప్రయాణాలకు గాని, సరుకుల రవాణాకు గాని ప్రధాన సాధనం. అందుచేత ముఖ్యమైన సరుకులు, విశాల ప్రజలకు ఖర్చు, కాలాన్ని

యొక్క పరిశీరాలు తీర్చి తేరిగా చేరవేసేందుకు రైళ్ళలో వాగనులు లభించడం కష్టసాధ్యం. రైళ్ళపై వత్తిడి తగ్గించడానికి కృష్ణా నదిపై ... రోడ్డు బ్రిడ్జిని నిర్మించడమొక్కటే మార్గం.

అవసరమైనప్పుడు మిలిటరీ సామానులను, సైనికులను, పరిశీరాలను శీఘ్రంగా చేరవేయడానికి ఉపకరించడంచేత కూడా ఈ రోడ్డు బ్రిడ్జి చాలా ముఖ్యమైంది. విజయవాడనుంచి హైదరాబాదుకు, విశాఖకు, మచిలీపట్నానికి, మద్రాసుకు, రాయలసీమకు అన్ని వైపులకు చక్కని రోడ్లు ఉండడంచేత ఎగుమతి, దిగుమతులకు గాని, గున్న పరిశీరాల చేరవేతకు గాని ఎక్కువ సౌకర్యం ఏర్పడగలదు.

దగ్గరగా వుండే రేవునుంచి ఎగుమతి దిగుమతుల రాకపోకలకు, ధాన్యం, పొగాకు మొదలైన అవసరపు సరుకులు హైదరాబాదువంటి ఇతర రాష్ట్రాలకు చేరవేయడానికేమి ఈ బ్రిడ్జి ప్రజలకు చాలా ఉపయోగపడగలదు. ఇక మనుషుల రాకపోకల విషయంలో కూడా ప్రస్తుతం రైళ్ళలోగల జనసమ్మర్దం తగ్గడానికి ఇది తోడ్పడుతుంది. ఇన్ని కూడా కలిసివచ్చేటట్లు చేస్తుంది సైనికులు, యుద్ధ పరికరాల రాకపోకల సౌకర్యాలను వృద్ధిచెయ్యడంచేత అనేక విధాలైన పన్నులద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని వృద్ధిచెయ్యడంవల్ల ప్రభుత్వానికి కూడా ఈ బ్రిడ్జి నిర్మాణం చాలా ఉపయోగకరం.

ఈ కృష్ణ వంతెన నదికి దక్షిణంగా వున్న నేషనల్ హైవేతో చేర్చడానికి సీతానగరం కొండ నానుకొని ఒక రోడ్డు నిర్మింపబడుతుంది. పడమటి డెల్టా మెయిన్ కెనాల్ పై ఒక వంతెన నిర్మించబడుతుంది కూడా. ఇక నదికి ఉత్తరాన విజయవాడ వైపున ఏటిగట్టు పై మూడు మైళ్ళ వరకూ నేషనల్ హైవే ఏర్పాటు చేసి దానిని బందరు కాలవ పైకట్టే వంతెన ద్వారా తీసుకొనిపోయి గుంటూరు వద్ద ఇప్పుడున్న పెద్ద రోడ్డుకు చేర్చబడుతుంది. వంతెన ఎగువ ... హైవాగానికి బా...—మచిలీపట్నం రోడ్డును కలిపే మరో రోడ్డుకూడా నిర్మించబడుతుంది.

రెగ్యులేటర్ ప్రాధాన్యం

(1 వ పేజీ తరువాయి)

కాగలదని భావించిన కారణంగా తర్వాత కెప్టెన్ ఆర్ ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని వదిలివేశారు. కాని, ఇలా వదిలివేయడంలో పొరపాటు చేసినట్టు 1854లో కెప్టెన్ ఆర్ గుర్తించారు. అందుకని 1 లక్ష 51 వేల ఖర్చుతో నదిపై ఒక కొయ్య వంతెను నిర్మించడం ప్రారంభించారు. ఈ కొయ్య వంతెన నిర్మింపబడుతుండగానే 1857 లో సిపాయి తిరుగుబాటు వచ్చింది. అందువల్లనూ ఈ వంతెన నిర్మాణం 1859 లో విరమించబడి నిర్మించింతవరకు హాల్బి వేయబడింది. దీనిపై అప్పటి ఇండియా ప్రభుత్వం క్రింది విధంగా పేర్కొన్నది:

"మద్రాసు ప్రభుత్వం పరస్పర విరుద్ధమైన సిఫార్సులు చేసిందనే ఆరోపణ స్వయంగా తెస్తుకుంది. 1855 లో ఒక పని చేయాలని గట్టిగా సిఫార్సు చేసి, దానిపై చాలాడబ్బు ఖర్చుపెట్టించిన తర్వాత 1859లో ఆ పని అనవసరమని సిఫార్సు చేసింది."

ఆనాటి ఇంజనీర్లు ఆనకట్టపైన వంతెన కట్టాలనే అభిప్రాయం శాశ్వతంగా విరమించబడిందనే భావించారు. భావితరాలవారు దానిని తిరిగి పైకి తెస్తారనుకోలేదు. ఈ ఆనకట్ట ఎత్తు తగినంత లేదని 1890 లోనే ఇంజనీర్లు కనిపెట్టారు. తర్వాత ఏమీ కాలేదు. రాతి ముక్కలతో నాలుగు నుంచి ఆరు అడుగుల ఎత్తువరకు తగినంత నీరు నిలిపే నిమిత్తం రోడ్డకట్టుతూ వచ్చారు. ఇలా పని ఏటా ఆనకట్ట ఎత్తు పెంచడం పెద్ద శ్రమ కాగా దరిమిలా ఆ పని విరమించారు.

కాని, ఆనకట్ట ఎత్తును ఒక అడుగు పెంచి, దానిపై మూడేసి అడుగుల ఎత్తు పలకలను అమర్చడానికి వీలుగా అక్కడక్కడ స్తంభాలు నిర్మించారు. తిరిగి 1894 లోనే ఈ స్తంభాలను తీసివేసి ఆనకట్ట పొడుగునా రెండు అడుగుల ఎత్తుగల కొత్త కట్టను ... దీనివల్ల ఆనకట్టకు ఆనకట్ట చరాలకు చాలా నష్టం కలిగింది. 1896 లో ఈ రోడ్డను పూర్తిగా తీసివేశారు. ... ఆనకట్టపై ... నిర్మించబడింది. ఆనకట్టకు ... నష్టం గోడల్లకాని, రైలు ...

వంతెనవల్లకూ అనే విషయంపై చాలా కాలం వాదోపవాదాలు జరిగాయి. తుదకు 1897 లో ఆనకట్టపై కట్టబడిన గోడ పనగొట్టబడి మూడు అడుగుల ఎత్తు మట్టాన్ని అమర్చబడినవి. మొట్టమొదట ఇట్టి మట్లు ఈ దేశంలో లేటా హాడామ్ అమర్చబడినవి. అందుచే వీటిని బీట్రా మట్లని అంటారు. ఈ మట్లు అమర్చడం 1898 లో పూర్తి అయింది. 1923-25 వరకు ఆనకట్టకే వుండేది. తర్వాత ఇప్పుడున్న జీస్టాప్ మట్లు అమర్చబడినవి.

కాని, తర్వాత స్వల్పకాలంలోనే ఆనకట్ట క్రింద ఆయకట్టు చాలా హెచ్చినందున ఆరు అడుగుల ఎత్తు మట్లున్నా కూడా ... నీరు సప్లయి చేయడం అసాధ్యంగా కన్పడింది. అందుచే కాల్వలు పుష్కలంగా నీరులాగే నిమిత్తం ఈ మట్లపైన అరుగు ... ఎత్తున కూడా నియమింపబడినవి. ఈ విధానమే ఉందని తెలిసిన 1952 ... నిర్మించబడుటకు కారణమైంది.

అవసరంకొద్దీ మట్లపైన అడుగున్నర ఎత్తువరకు నీరు పొంగనిచ్చే విధానం అసంతృప్తికరంగా వున్నందువల్ల శాశ్వతమైన ఏదో తీసుకోవాలని గుర్తించబడింది. అందుకోసం ప్రప్రథమంగా 1939 లో రెగ్యులేటర్ కట్టాలనే సూచన చేయబడింది. 1942 లో ఈ సూచన ప్రభుత్వం పరిశీలనకు పంపబడింది. కాని, ప్రపంచయుద్ధం జరుగుతున్న మూలంగా చాలా కాలం వాయిదా వేస్తూవచ్చారు. ఈలోగా చాలా యితర సూచనలు కూడా ఆలోచించబడినవి. తుదకు ఇప్పటి మాదిరివేర అడుగుల ఎత్తు గల మట్లను అమర్చాలని సూచించబడింది. ఈ మట్లకోసం ... తయారు చేసే కంపెనీలతో ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా ప్రారంభించబడినవి. ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతుండగానే 1952 నాటి ... ప్రవేశించింది. అప్పుడు రెగ్యులేటర్ కట్టడమే అన్నిటికంటే ఉత్తమవిధానమని ఆలోచించబడింది. ... నీటిని అవసరం మేరకు నిలుపుకోగలగడమే గాక ఆనకట్ట పైగా అవతలి నుంచి ఇవతలికి నిర్మాణ రోడ్డు వంతెన కట్టడానికి కూడా వీలుపడుతుంది. ఇప్పుడు ఆనకట్ట ప్రక్కనే బరువుగా వెళ్ళే రోడ్డు రాకపోకలకు బొత్తిగా వాలువం లేదు కూడా.

రెగ్యులేటర్ ద్వారా కృష్ణా తూర్పు డెల్టాలో ఏడు లక్షల ఎకరాలు, పశ్చిమ డెల్టాలో ఏడు లక్షల ఎకరాలు సాగు కాగలదని 1948 లో అంచనా వేయబడింది. తర్వాత దానిని మొత్తం 7 లక్షల 30 వేల ఎకరాలకు పెంచినారు. కాని ఆరు అడుగుల మట్లు అమర్చినప్పటినుంచి ఆయకట్టు తీవ్రతరంగా హెచ్చుతూ వచ్చింది. ఇప్పుడే మట్ల క్రింద 11 లక్షల ఎకరాలు కృష్ణా డెల్టాలో సాగు అవుతున్నది. ఇంకా హెచ్చు భూమికి కూడా నీరు ఇవ్వాలని కోరుతున్నారు. వెంటనే సాగులోకి తేతగినవి కనీసం ఒక లక్ష ఎకరాల భూమి యింకా వుంటుంది. దీనంతటికీ రెండవ పంట నీటిని హెచ్చుకాలం నీరు సప్లయి చేసే విధంగా రెగ్యులేటర్ ప్లానుమార్పు చేయబడింది. వదికే ఎగువన్న రిజర్వాయర్ సాయంతో ... భూమిలో ... మరో ఆరు లక్షల ఎకరాలలో రెండవ పంట వేయడం కూడా సాధ్యమవుతుంది.

ఈ స్కీముకు సుమారు 2½ కోట్లు ఖర్చు. సరిగా చెప్పాలంటే రెండు కోట్ల 71 లక్షల రూపాయలు అంచనా వేయబడింది. దీనిలో 45 లక్షల రూపాయలు రోడ్డు వంతెనకు, ... కాలువల పైన వంతెనకు ఖర్చు అవుతుంది. 1 లక్ష 75 వేలు తాపనికి, 40 లక్షలు బ్యారేజికి అయ్యే మొత్తం అవుతుంది. స్తంభానికి స్తంభానికి మధ్య 40 అడుగుల దూరం వుంది. ఆఖారులో 13 అడుగుల ఎత్తుగల మట్లు అమర్చబడతాయి. మొత్తం అలాంటి 72 మట్లు వుంటాయి. వీటికి క్రింద ఆనకట్టకు యిరువైపుల 20 అడుగుల పొడవు వెడల్పుగల సిమెంటు తూములు కూడా వుంటాయి. ఈ రెగ్యులేటర్ నిర్మాణం ... పని చేయవలసిన పరిస్థితులలో పూర్తిగా యంత్రాల సహాయంతో మట్లు ఎత్తడం, దింపడం జరుగుతుంది. ఆనకట్ట పై ఈ వరకుంది అవతలికి విద్యుచ్ఛక్తి మీటరు నొక్కుతూ ఒక మనిషి ... నిమిషంలో మట్లన్నీ పైకి లేస్తాయి.

మన జాతీయ రహదారిలో ఈ రోడ్డు వంతెన ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించబడుతుంది. గోదావరి నదిమీద కూడా పూర్తిగా వంతెన నిర్మించబడినపుడు కన్యాకుమారినుంచి మహానది వరకు ... ప్రయాణాలు సాగించగలుగుతాయి. నిర్మాణం యావత్తు ఇంచుమించు సిమెంటు కాంక్రీటులో జరుగుతుంది. స్తంభాలకు ప్రవాహవేగాన్ని తట్టుకుని నిలిచే నిమిత్తం, అందంకోసం కూడా ... ఉపయోగించబడుతుంది. మట్లు ఉక్కుతో నిర్మింపబడతాయి. రెగ్యులేటర్ ప్రవాహంలోని వస్తు సామగ్రులన్నీ ఈ సంవత్సరం పూర్తిగా తయారు చేయాలని ఉద్దేశించబడింది.

భగవంతుని కృపవల్లనుంచి 1957 లో వరికి వరదలు వచ్చే నాటికి నుంచే నిర్మాణం యావత్తు పూర్తి కాగలదని ఆశింపబడుతున్నది.

రామతీర్థ బ్రాహ్మీ స్పెషల్ నం 1 తైలము

ఆయుర్వేద ఔషధం (రిజిస్టర్డు)
జుట్టు రాలిపోవుటను ... జ్ఞాపకశక్తి హెచ్చించును. కంటి చూపు బాగుపరచును. సుఖ నిద్ర పట్టించును.
తెల్లబడిన వెంట్రుకలను నల్లబరచును. వెంట్రుకలు రాలుట ఆపును.
అన్ని ఋతువులలోను, స్త్రీ పురుషులందరికిని ఉపయోగించును.
రు. 3-8 పెద్దసీసా, రు. 2/- చిన్నసీసా ఎల్లెడల అమ్మబడును. పోస్టేజి, మరియు ప్యాకింగు కలుపుకొని పెద్దసీసా రు. 5-13, చిన్నసీసా రు. 3-13.
విశిష్ట యోగాసనములు మాత్ర పటము రు. 1-8-0 మనియార్డరు చేసినవారికి పంపబడును.
శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్, బొంబాయి-14, సెంట్రల్ రైల్వే. టెలిఫోన్: 62899.

సిద్ధమకరధ్వజము
నరములకు పటుత్వము, శరీరపుష్టి, బలము కలుగ జేయును.
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
అలమూరు పోస్టు, చింతలూరు, తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్రదేశమందలి ముఖ్య పట్టణములలో మా బ్రాంచీలు కలవు

ఆంధ్ర దేశములో ప్రసిద్ధి పొందినది.



V. ABDUL JABBAR SAHIB SONS, VELLORE.

అమ్మకము

రెడీ స్టాకునుండి రెష్టన్ హారిజంటల్ యింజను 11 బి హెచ్ పి 14 బి హెచ్ పి లాంగ్ డోనుకు ఇంకను త్వరలో డెలివరీకి హారిజంటల్ వైట్లు లతో 25 హా ప కలిని-డోంకను

వివరములకు

గ్రీవ్సు కాటన్ అండ్ కో లిమిటెడ్

19 సెకండ్ లైన్ బీచ్,

జీ టి మద్రాసు

గవర్నమెంటు ఉద్యోగాలు

దిగువ జిల్లాలలో కమ్యూనిటీ ప్రాజెక్టులకు 45 టెంపరరీ విలేజి గ్రైడ్సు ఉద్యోగాలకు 28-2-54 తేదీ వరకు దరఖాస్తులుకోరబడుచున్నవి

తూర్పుగోదావరిజిల్లా 21

కర్నూలు-కడపజిల్లాలు 24

గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలనుండి వచ్చు దరఖాస్తులు తూర్పుగోదావరి ప్రాజెక్టుకు, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలనుండివచ్చు దరఖాస్తులు కర్నూలు-కడపజిల్లాల ప్రాజెక్టుకు తీసుకోబడును

అర్హతలు

ఎస్ ఎస్ ఎల్ సి పూర్తిచేసినవారు లేక యూరోపియన్ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్టు పూర్తిచేయవలెను లేదా ఏదేని యూనివర్శిటీ తాలూకు మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసుకావలెను లేదా ఇండియన్ ఆర్మీ స్పెషల్ సర్టిఫికేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ పొందియుండవలెను లేదా రాయల్ ఇండియన్ నేవీ పరీక్ష ... క్లాసులో ప్యాసుకావలెను

(ఎక్సుసర్వీస్ అభ్యర్థుల విషయంలో ఒకటి రెండుసంవత్సరాలు ఒకపదవిలో పనిచేసియున్నట్లయితే అవి ఈ త్రిమ అర్హతగా పరిగణించబడును)

వయస్సు:

1-2-54 తేదీకి 21 సంవత్సరములు వయస్సు పూర్తిచేసివుండవలెను అయితే అదేనాటికి 1-2-54 వ సం||ల వయస్సు పూర్తియై వుండకూడదు. ఎక్సు సర్వీస్ మెన్ విషయంలో వారి వయస్సు లెక్కించునప్పుడు వారి మిలిటరీ సర్వీసు కాలము తీసివేయబడును,

జీతము

మామూలు అలవెన్సులలో నెలకు జీతము రు 45-3-60-3-80 లు ... రు. 60/- మినిమం ప్రారంభింపబడును,

అర్హతలలోగాని, వయస్సులోగాని ఎగ్జెంప్షన్ యివ్వబడదు గవర్నమెంటు ఉద్యోగులు, కమ్యూనిటీ ప్రాజెక్టులలో పనిచేస్తున్న ట్రెయినింగుకాని విలేజి గ్రైడ్సు కూడ ఈ ఉద్యోగములకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును

అభ్యర్థులు యింటర్ వ్యూకు ఒక సెలెక్షన్ కమిటీ ఎదుట హాజరు కావలెను ఏదరు యింటర్ వ్యూ సెంట్యాలలోగాని పోస్టల్ కోటలోగాని ... ఇంటర్ వ్యూకు వచ్చుఅభ్యర్థులకు ఎట్టి ప్రయాణ అలవెన్సున్నూ యివ్వబడదు

సెలెక్టుఅయిన అభ్యర్థులు తూర్పు గోదావరిజిల్లా, పెదాపురంలో విలేజి గ్రైడ్సు ట్రెయినింగు సెంటరువద్ద ఆరు నెలలపాటు స్పెషల్ కోర్సు ట్రెయినింగు పొందవలెను ట్రెయినింగుకు చేర్చుకోబడిన ప్రతి అభ్యర్థియున్నూ, కమ్యూనిటీ ప్రాజెక్టుల స్కీము అమలుజరుగు పూర్తికాలం వరకు గవర్నమెంటులో పనిచేయడాని ఒక బాండు వ్రాసియివ్వవలెను

(ట్రెయినింగు కాలములో అభ్యర్థులకు నెలకు రు. 45/-లు స్టయిపెండు యివ్వబడును తృప్తికరంగా ట్రెయినింగు పూర్తిచేసినతరువాత, కమ్యూనిటీ ప్రాజెక్టుల స్కీము అమలుజరుగు పూర్తికాలమునకు అభ్యర్థులు స్కీముక్రింద పనిచేయంలేని లేదా యొకలవారికి చెల్లించబడిన స్టయిపెండు సొమ్ము యావత్తు వాపసు చేయవలెను

దరఖాస్తులు నిర్ణీతఫారములలో పంపవలెను వాటితో ట్రెజరు చేసిన రు 2/-ల ఇండియన్ పోస్టల్ ఆర్డరు జతపరిచి పంపవలెను దరఖాస్తులను గవర్నమెంటు అసిస్టెంటు సెక్రటరీ, డెవలప్ మెంటు డిపార్టుమెంటు, కర్నూలు అడ్రెసుకు పంపవలెను

దరఖాస్తు ఫారములు గవర్నమెంటు అసిస్టెంటు సెక్రటరీ, డెవలప్ మెంట్ డిపార్టుమెంటు, కర్నూలునుండి ప్రాతిమూలకమైన దరఖాస్తునుమీద స్వంత అడ్రెసు వ్రాసి, స్టాంపు అంటించిన కవరుపంపి పొందవచ్చును అట్టి కవరుపంపని దరఖాస్తులు అంగీకరింపబడవు ఈ దరఖాస్తులను గురించి, సెలెక్షన్ గురించి, ఫలితములగురించి ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు దరఖాస్తులో స్వంతంగా అటెంటికేటు చేయబడిన సర్టిఫికెట్ల కాపీలుమాత్రమే దరఖాస్తులకు జత పరచవలెను సర్టిఫికెట్ల ఒరిజినల్సు పంపితే అవి తిరిగి వాపసు చేయబడవు పదరు ఒరిజినల్ సర్టిఫికెట్లులను వాపసు చేసేనిమిత్తం వ్రాయు ఉత్తరములు గూడ గమనింపబడవు.

టి ప్రభాకరరావు,
డైరెక్టర్ ఆఫ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్సు అండ్ ఎక్సు-అఫిషియో జాయింట్ సెక్రటరీ, గవర్నమెంటు, డెవలప్ మెంట్ డిపార్టుమెంటు కర్నూలు

చిన్నకథ బ్రతుకు బాట

రచన
శ్రీ కేతినీడి నరసింహారావు

ఆ అర్ధరాత్రి, ఆకాశం నలుమూలలా ఎటుచూచినా కారుమేఘాలు కమ్ముకొని వున్నాయి దూరంగా మెరుపులు ... బ్రహ్మరాక్షసుల్లా, నల్లగా వికృతంగా కనిపిస్తున్నాయి ... పకపకమంటున్నట్లు, ఆ గుట్టల మధ్య నక్షత్రాలు మిలమిలా మెరుస్తున్నాయి కటిక చీకటి గుండా చలిగాలులు 'రియ్య్, రియ్య్' మంటూ మూలుక్కొని వస్తున్నాయి మార్గానికిరువైపుల వున్న చెట్లపైనుంచి వస్తున్న రకరకాల పక్షుల ప్రతిధ్వనులు ఆ కొండల్లో కలిసిపోతున్నాయి ఆ అంధకారాన్ని చీల్చుకుంటూ రైలు వేగంగా పరుగెత్తుతోంది. గోపాలం తల గిరుగిరు తిరుగుతోంది.

తన మీద ఎన్నో ఆశలు పెట్టుకుని, తండ్రి, అన్నగారు ఈసారి తనను పరీక్షకు పంపారు. తను ఈసారి కూడా పరీక్షలు సంతృప్తికరంగా వ్రాయలేకపోయాడు అది తన లోపం కాదు అహోరాత్రులూ అన్నాహారాలు మాని చదివాడు ఏకాగ్రచిత్తంగా పరీక్ష 'ప్యాసయ్యాను' అనిపించుకుందాం అనుకున్నాడు.

పరీక్షలైన ఆ ఎండ తన ఆశలన్నీ నిరాశలైనవని తెలుసుకున్న వ్వడు గోపాలం ఎంతో కృంగిపోయాడు.

సంతోషంతో ఎదురువచ్చి "ఎలా రాశావురా?"—అని అడిగే తండ్రికి తను ఏమని చెబుతాడు? తన ముఖాన్ని పసికట్టి ఉగ్రుడై మాటీ అన్నగారి ముందు తను ఏముఖం పెట్టుకుని నిలుచోగలుగుతాడు? అన్నగారు ఎంతకాలమని సంసారాన్ని పోషిస్తాడు? ... తనపై భవిష్యత్తు పెట్టుకుని ఎదురుచూసే వృద్ధులైన తల్లిదండ్రులగతేం కాను? ఈ ట్రెయిన్ లోనే ఎక్కడికైనా పారిపోతే ..ఎక్కడికి పోవాలి? ఎలా బతకాలి? తనకు ఉద్యోగం ఎవరిస్తారు? కష్టాలకు లొంగి పిరికి పందై పారిపోవడమేనా? కాదు కాదు మళ్లా ధైర్యంతో వాటి నెదుర్కోవాలి! జీవితాన్ని జయించాలి!

• • •

తెల్లవారుతూనే ఇంట్లో అడుగు పెట్టాడు గోపాలం అనుకున్నట్లు తండ్రి ఎదురువచ్చి అడక్కే అడిగాడు "ఎలా రాశావురా?" అంటూ ఆ తంతో "బాగానే రాశాను నాన్నా"- లేని నవ్వు తెచ్చుకుని జవాబిచ్చాడు గోపాలం

"ఈ తడవ కూడా ప్యాసు కాకపోతే ఇక నీ బ్రతుకింతే."

ఆఫీసు కెళ్తూ కోపంగా అన్నాడు అన్నగారు "శుభమా అంటూ వాడు పరీక్ష రాసి వస్తే ...వాణ్ణి అలా తిడతావెందుకురా" అంది తల్లి

సెలవులు గడిచేకొలదీ గోపాలం హృదయంలో ఆరాటం అధికం కాజొచ్చింది ఆ కాస్త రిజల్ట్సు కూడా వస్తే తానా ఇంట్లో ఎలా వుండగలుగుతాడు? ఏమో అదృష్టవశాత్తూ తను ప్యాసు కాకూడదూ? అదృష్టం! ఆ పదం ఎలాగుంటుందో అతని జీవితంలోనే ఎరుగడు అయినా రాసినవాడు తనకు తెలియదూ? సరిగా రాయకుండా తనకు మార్కులు ఎలా వస్తాయి? ఇన్నిసార్లు పరీక్ష తప్పావని వాళ్ళకు జాలిగా వాళ్ళు కరుణించి తనకు మార్కులు వేస్తారా? క్షణంతా అతని ఊహ!... ఆహ్! పిచ్చి!! భ్రమ!!!

2

ఈ రోజు పరీక్ష ఫలితాలు వచ్చాయి అన్నగారు పేపరు తీసుకని ఇంటికి వచ్చాడు "వాడి జన్మలో ప్యాసవ్వలేడని నేముందే చెప్పాను వాడి బతుకింతే ఏడవదు! ఇక ఎంతని చదివిస్తాడు వాణ్ణి!"- కోపంతో పేపరు తండ్రిముందు విసిరి అన్నాడు "దౌర్భాగ్యుడు! నా కడుపున చెడబుట్టాడు వాడి ముఖంవాడు చూపించద్దనండి!"

గద్గదిక స్వరంతో కేక వేశాడు తండ్రి

గదిలో మంచంపై పరుండి సర్వం వింటున్న గోపాలానికి, తండ్రి అన్న ఆమాటలు శూలాల్లా గుచ్చుకున్నాయి "అవును .. నేను .. దౌర్భాగ్యుణ్ణి! తండ్రి కడుపున చెడబుట్టాను, లేకపోతే ఏనాడో ప్యాసయ్యేవాడిని"అనుకున్నాడు.

తరువాత కాలచక్రం ... రెండు కాగితాలు చిరిగిపోయాయి- కాని, ఇంతవరకూ గోపాలం తండ్రికి ఎదురుగా రావడంగాని, అతని ముఖాన్ని చూడ్డంగాని జరగలేదు వేళకు తల్లిగాని, వదినగారుగాని పిల్చినంత అన్నం పెడుతున్నారు "ఆకలి లేదు ఈ పూటకు ..."—అంటే ... ఏదేవో చెబుతారు తనమీద ఎన్నెన్నో ఒట్లు పెట్టుకుంటూ, అవ్యక్తమైన బాధ పొందుతూ, ఎవరికోసమో తింటున్నట్లు మనన పడుతూ ఎందుకో తింటాడు అలా బయటకు పోతాడు.

తండ్రికి జబ్బుచేసింది కొడుకు పరీక్ష పోవటం ఒక ప్రధాన కారణమే జరిగింది అతన్ని ఇంకా కృంగదీసింది పెద్దకొడుకు ఒక్కొక్కనికెంత ఎంతని చేస్తాడు ... తనవల్ల లోపం లేకుండా డాక్టర్ని పిలిపించి జాగ్రత్తగా చూపించాడు ... కాని ఆ జబ్బు ముదిరి కుదుటపడలేదు ఆ ముసలివాడు ... శాశ్వతంగా కన్నుమూశాడు.

తండ్రి మరణంతో గోపాలం జీవితంలో ఒక అధ్యాయం ముగిసింది గోపాలం కష్టాలలో మరో నూతనాధ్యాయం ప్రారంభమైంది కష్టాలకాలం ... తన బతుకు ... కష్టాలు అతన్ని పట్టుకుని కదలాడుతాయి కానీ గోపాలం ఒక దృఢ నిశ్చయానికి వచ్చాడు ... వాటికి ఎదురు తిరిగిపోవాలనుకుంటే అవి మరల్ని తిరుముకోవాలనుకున్నాడు అయినా కష్టాలకు ... తనలో ఎక్కడుంది? జీవితానికి ఎందుకు లొంగిపోవాలి? జీవిత పోరాటంలో తుది విజయాన్ని అందుకోవాలనుకున్నాడు ఎంతో గుండె ధైర్యంతో కష్టాలమీద కత్తి కట్టాడు జీవితం మీద యుద్ధం ప్రకటించాడు

అనుదినం అన్నగారి మాటలు ... వదినగారి, ఓదార్పులు గోపాలానికి అలవాటై పోయాయి తల్లి వృద్ధాప్యంగా ... అందులోనూ ఆమె యెదుట మాట్లాడానికి అవకాశం లేకపోయెను— కాని కొడుకు యొక్క అగాధమైన బాధ ఆమెకర్థం కాకపోలేదు — కానీ ఆమె ఏం చేయగలుగుతుంది? ... రెండు కన్నీటి బిందువులు విడిచేది, అంతే.

తన మీద ప్రత్యేకమైన ప్రేమ లేకపోయినా, తండ్రి ముఖం చూపనయినా అన్నగారు ఇంతకాలం తనను భరించాడు. కానీ తను మాట దక్కించుకోలేకపోయాడు. పొట్టలు గడవడమే కష్టమైన ఈ రోజుల్లో యింక తనను యెందుకు చదివిస్తాడు? "ఆఖరి దాన్ని అన్నయ్యా! ఈసారి గట్టిగా చదువుతాను ఏదో కష్టపడి ఈ ఒక్కసారి ..."—అంటూ తను ఏ ముఖం పెట్టుకుని అడుగుతాడు? అడగడానికి తనలో ధైర్యం ఎక్కడుంది? ఈసారి ప్యాసవుతానని గ్యారంటీ ఏమిటి? "యిన్నిసార్లు వెలిగెట్టలేని వెధవ్ ఈసారి వెలిగెట్టేస్తావన్న నమ్మకమేమిటి?"—అని అన్నయ్య అడిగితే తానిచ్చే సమాధానం ఏమిటి?

"దౌర్భాగ్యుడు! నా కడుపున చెడబుట్టాడు. వాడి ముఖాన్ని నాకు చూపించద్దనండి!"—అన్న తండ్రిమాటలు ఇంకా అతనికి శూలాల్లా గుచ్చుకుంటూనే వున్నాయి తండ్రి—ఎంత ఉన్నతి మానవుడు? ఎంత అభిమానధనుడు! తనముఖాన్ని చూడనని, చూడకుండానే కన్ను మూశాడు

అవును నిజంగా తను దౌర్భాగ్యుడు. తన తండ్రి కడుపున చెడబుట్టాడు.

3

ఒకరోజు గోపాలం గదిలో పడుకుని ఏదో తీవ్రంగా ఆలోచిస్తున్నాడు అన్నగారు భోజనం చేస్తూ, వదినతో అంటున్నాడు, "అలా సోమరిపోతు గా యింట్లో ఎంత కాలమని వుంటాడు ఏదైనా ఉద్యోగం వెతుక్కోమను"

అన్నగారన్న ఆ మాటలు గోపాలం గుండెల్లో ఈటెల్లా దూసుకుపోయాయి ఎందుకో ఒక్కసారి మనిషి కంపించి పోయాడు అన్నగారు ఇవ్వాళ తనను బయటకు పొమ్మంటే తన గతేమిటి? తను ఎలా బ్రతికేది? అన్నగారు తనను సోమరిపోతు అనడం తప్పా? పనీ పాటా లేకుండా కూర్చుని తిండి తినేవాడు సోమరిపోతు కాకుండా ఏమవుతాడు? ఉద్యోగం? ఎక్కడ వెతుక్కోవాలి? పరీక్ష పోయిన తనకు ఎవరిస్తారు?

అన్నగారు ఆఫీసు కెళ్లిపోయిన తరువాత, వదినగారు గోపాలందగ్గరకు వచ్చి "భోజనం వడ్డించాను లే నాయనా!"—అంది

"ఆకలి లేదంటేను వదినా!" అన్నాడు గోపాలం "నీ కెందుకాకలి లేదో నాకు తెలుసు! ఆయన పరికోపిష్టి మనిషి అన్న సంగతి నీకు తెలుసు కదా గోపాలం! అలాంటప్పుడు నువ్వు కూడా అలావుంటే ఎలాగ? ఆయన కోపం వచ్చినప్పుడే కాని లేకపోతే, నువ్వు అంటే యెంతో యిష్టం ఆయనికి ... ఇంతకీ ఏం చేస్తాం నాయనా! పరిస్థితులకు అతీతులం కాదు కదా! లే భోజనం చేద్దువు గాని నువ్వు లేకపోతే. నా మీద వట్టే!"

ఇక వదినగారికి బదులు చెప్పలేకపోయాడు గోపాలం, స్నానం గానే ఆమె వెనకాల వెళ్ళాడు ఎందుకు తిన్నాడో, ఎలా తిన్నాడో తనకే తెలియదు మొత్తం మీద తిన్నాడు అదే కావాలి వదినగారికి గోపాలం తింటే తను తిన్నట్లుగా భావిస్తుంది

ఎందుకూ తనంటే వదినగారికి అంత అపేక్ష? ఎందుకూ తనపై యీ అంతులేని ఆదరణ? ఆ వదినగారి స్వభావం కూడా మరొలా వుంటే ఈ పరిస్థితులలో తన గతి ఏమయ్యేది? భగవంతుడు ప్రతి వ్యక్తికి ఎవరినో ఒకరిని దారి చూపిస్తాడు ఎవరిమీదో ఒకరిమీద ఎంతో వాత్సల్యం సృష్టించగల్గుతాడు! లేకపోతే ఈ కష్ట సాగరంలో ... మానవుడు జీవించలేకపోయేవాడేమో!

గోపాలం ఉద్యోగం వెతుక్కోవడం కోసం బయలుదేరాడు. ఎదురున్న ప్రతివారి దగ్గరకు వెళ్ళాడు లాభం లేకపోయింది కనుపించిన ప్రతి స్నేహితుని కదిపి చూశాడు ఫలితం శూన్యం కానీ, వారి హేళనలకు గురి అయ్యాడు "ఏమిటిరా బ్రదర్! ఏ పిచ్చి! గ్రాడ్యుయేట్సే ఉద్యోగాలు లేక గాడిదల్లా వీధులవెంట తిరుగుతుంటే నీకూ, నాకూ ఉద్యోగం ఎవరిస్తారురా?"—అనేవారు గోపాలం ఎంతో చిన్నబోయేవాడు.

అంతకంటూ తన బాల్య స్నేహితుడు ... మాత్రం ... ప్రదర్శించుకున్నాడు. ... ఆయన ఎలా ...

... జీవితంలో కష్టాల ... వాటికి నుంచి లొంగిపోకూడదు అన్న పట్టుదలతో నిరీక్షించాలి! ... చిన్న ఉద్యోగం దొరికినా చాలు ఎందుకైనా మంచిది. ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ చేంజ్ ఆఫీసులో నీ పేరు రిజిస్టర్ చేయించు" అన్నాడు

నారాయణ మాటలు గోపాలంలో ఎంతో మార్పుతెచ్చాయి. అతని కళ్ళు తెరిపించాయి. అంధకారమయమైన తన జీవితంలో ఆశాజ్యోతిలా ప్రత్యక్షమయ్యాడు నిజంగా నారాయణ!

ఆ మరునాడు ఉదయం పోయి ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ ఆఫీసులో తనపేరు రిజిస్టర్ చేయించి వచ్చాడు గోపాలం.

4

ఆ తరువాత నెల రోజులు ఎలాగో దుర్భరంగా గడిపాడు ఈ నెల రోజుల్లోనూ అన్నగారు విసుక్కోవడం గోపాలానికి ఎక్కడా వినిపించలేదు తన ఉద్యోగ ప్రయత్నాలు వదిన అన్నయ్యతో చెప్పిందేమో అనుకున్నాడు

ఒక రోజు ఉదయం తన పేర ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ చేంజ్ ఆఫీసు నుంచి ఒక కార్డు వచ్చింది గోపాలం సంతోషానికి మేరలేక పోయింది ఆనందంతో వణుకుతున్న చేతులతో ఆ కార్డు గట్టిగా పట్టుకుని చూశాడు అందులో, రైల్వే గేట్ మెన్ పోస్టులు ఖాళీగా వున్నాయని, జీతం కరువు బత్తెంతో సహా నెలకు 76 రూపాయలు ముట్టుతుందని, నువ్వు ఇంటర్వ్యూకు విజయవాడ వెళ్ళవలసిందని రాసివుంది

గోపాలం ఒక క్షణం ఆలోచించాడు ... మూడేళ్ళు పోయిన తరువాత అంతకంటే ఏం ఉద్యోగం వస్తుంది? అయాచితంగా లభిస్తున్న యీ ఉద్యోగాన్ని ఎందుకు కాలదన్నుకోవాలి? కాలదన్నుకుని తనేం చేసేదేమిటి? అన్నగారి చిరాకులు భరిస్తూ జీవచ్ఛవంలా తానీ యింట్లో వుండవలసిందేనా?

ఇంటర్వ్యూ సమయం ... అన్నగారి జీతం తక్కువే కదా? అలాంటప్పుడు తానీ ఉద్యోగాన్ని అంగీకరించడంలో తప్పేమిటి? ఇక ఉద్యోగం అర్హతానర్హతలా! హాం! ఎవరికి కావాలి ఆ రోజుల్లో అర్హతానర్హతలు? కావలసింది డబ్బు, సంపాదన! అదిలేకపోతే మనిషి జీవచ్ఛవం! జీవచ్ఛవం కాదు, నిజం శవం!! ... శవం!!! అలా కాదని ఎవరంటారు?

నెలకు 76—రూపాయల జీతం ... ముందు పైకి పోవడానికి అవకాశం కూడా వుంటుంది ఎందుకు కాదనాలి ఆ ఉద్యోగాన్ని తను?

గోపాలం ఆ ఉద్యోగం చేయడానికే నిశ్చయించుకున్నాడు కానీ ముందు— విజయవాడ ఇంటర్వ్యూకు వెళ్ళడానికి కనీసం పది రూపాయలైనా కావాలి! ఆ డబ్బు ఎవరిదగ్గర ఎవరిస్తారు తనకి? ... అని వదినగారితో అంటూవుంటే గోపాలం విన్నాడు. అలాంటప్పుడు తను ఎలా అడుగుతాడు? ఒకవేళ నోరు తెరచుకుని అడిగినా ఎక్కడనుంచి తీసుకొస్తాడు అన్నగారు?

ఒకటవ తారీఖు రావాలంటే ఇంకా పది రోజులు గడువుంది. ఆ ఒకటవ తారీఖు కోసం ఆ రోజు వచ్చే జీతంకోసం-ఇంకా యెన్ని ఖర్చులు, ఎంతమంది అప్పులవాళ్లు ఎదురు చూస్తున్నారో!

అయినా, తనకు అప్పటివరకూ టైము ఏది? రెండు రోజుల్లో విధిగా వెళ్ళితీరాలి! తప్పదు

మెల్లగా వదినగారి దగ్గరకు వెళ్ళి నుంచున్నాడు గోపాలం ఆమె వంట చేసుకుంటున్నది అలా తలెత్తిచూచి,—"ఏం నాయనా! గోపాలం! ఇలా వచ్చేవ్?" అని అడిగింది

గోపాలం కార్డు చూపించాడు ఆమెకు ఇంగ్లీషు రానందున తిరిగి "ఏమిటి?"—అంది.

"రైల్వేలో గేట్ మెన్ ఉద్యోగాలు ఖాళీగా వున్నాయట విజయవాడ ఇంటర్వ్యూకి రమ్మన్నారు నెలకు 76 రూపాయల జీతం" అన్నాడు

"మంచిది నాయనా ఏ ఉద్యోగమైతే .. భగవంతుడు నేటికి దయదల్చాడు" ఆమె సంతోషంతో అంది.

"అవును వదినా! ...ఇంటర్వ్యూకి విజయవాడ .."

అతడు పూర్తి చేయకుండానే ఆమె అంది

"వెళ్లాలి? ...డబ్బు కావాలి కదూ!"

"అవును ...వదినా!"

"ఎంత కావాలి?"—ఆమె తిరిగి ప్రశ్నించింది.

"కనీసం పది రూపాయలన్నా కావాలి."

"ఎప్పుడు వెళ్లాలి?"

"రేపు లేదా ఎల్లుండి ప్రొద్దున్నే వెళ్లాలి!"

"సరలే గోపాలం! అలాగే వెళ్దువు గాని"

ఆమె తిరిగి వంటపనిలో నిమగ్నమైంది గోపాలం ఆలోచిస్తూ అలాగే నిలబడిపోయాడు అన్నయ్యదగ్గర డబ్బు లేదని తనకు తెలుసు ఎలాగూ ... ఆమె మనసును నొప్పించడానికి కాకపోతే ఆమె ... కనుక్కోగలదు?

"వదినా!"—అని పిల్చాడు గోపాలం తిరిగి

"ఏం నాయనా?"—అంటూ వచ్చింది

"అన్నయ్య దగ్గర డబ్బు లేదు అన్నయ్యను మాత్రం అడగొద్దు వదినా"

"అడగనులే డబ్బుగొడవ నీకెందుకు? నీ ప్రయత్నాల్లో నువ్వుండు."

గోపాలం యింక మారు చెప్పకుండా అక్కడ నుండి వెళ్ళిపోయాడు

ఆ మరునాడు మధ్యాహ్నం మూడు గంటలకు గోపాలం పడుకొని ఏదో ఆలోచిస్తుండగా వదినగారు వచ్చి 'గోపాలం!' అని పిలిచింది అతడు వెంటనే లేచికూర్చుని "ఏం వదినా?"—అని అడిగాడు

"ఇదిగో నాయనా! పది రూపాయలు రేపుఉదయాన్నే విజయవాడ వెళ్ళిరా"—అంది

గోపాలం నిశ్చేష్టుడైపోయాడు తన కళ్ళను నమ్మలేకపోయాడు వదినగారి చేతిలోని పచ్చని పదిరూపాయల నోటు గాలికి రెపరెపలాడుతోంది.

"ఎక్కడిది వదినా ఈ డబ్బు?"—అతను ఆశ్చర్యంగా ప్రశ్నించాడు

"ఎక్కడిదైతే నీకెందుకు? నీకు కావలసింది పది రూపాయలేగా తీసుకో గోపాలం"—ఆమె చేయిచాపి అందివ్వబోయింది.

గోపాలం వదినగారి చేతిలోని నోటు అందుకున్నాడు ఎందుకో కలకలలాడే ఆమె చేయి ఆ క్షణంలో బోసిగా కనిపించింది గోపాలం పరికించి చూశాడు ఒక్కసారి అతని మనసు గతుక్కుమంది "ఎంతపని చేశావు వదినా? చేతి బంగారు గాజు నమ్మి."

"లేదు, గోపాలం! పక్కింటివారిదగ్గర పెట్టి ఓపదిరూపాయలు తెచ్చాను డబ్బు అందిన తరువాత తిరిగి తెచ్చుకోవచ్చు"

"ఎంత వాత్సల్యం వదినా నీకంటే! తల్లి కంటే ఎక్కువగా ఆదరిస్తున్నావ్! నీ ఋణం ఎలా తీర్చుకోగలను వదినా!"—అతని కళ్ళు చెమ్మగిల్లాయి

"ఇందులో ఆదరించడమేముంది, గోపాలం! మా శాపాలేమో నా ... నీకు తల్లియున్నా, తండ్రియున్నా మేమే"

"ఏమో వదినా! నిన్ను జన్మజన్మలకు మర్చిపోలేను"

"పిచ్చి నాయనా! యిక నీ ప్రయత్నాల్లో నువ్వుండు"—గోపాలం అక్కడ నుంచి వెళ్ళిపోయాడు.

5

ఆ మరునాడు ఉదయం గోపాలం ఇంటర్వ్యూకి విజయవాడ వెళ్ళాడు అదృష్టవశాత్తు అతడు ఆ ఇంటర్వ్యూలో సెలెక్టు అయ్యాడు ఆ తరువాత మెడికల్ ఎగ్జామినేషన్ లో కూడా సెలక్టు అయ్యాడు.

అతన్ని ఒక చిన్న-స్టేషన్ పక్కనున్న గేటువద్ద గేట్ మెన్ గా నియమించారు

గోపాలం సంతోషానికి మేరలేకపోయింది ఆనందంతో అతని శరీరం పులకరించింది హృదయం గంతులేసింది ఇదంతా వదినగారి చలువ అనుకున్నాడు

అతని అంధకార జీవితంలో మరల ప్రభాతమైంది ఎన్నాళ్ళనుంచో తను కష్టాల నుంచి గట్టెక్కుతున్నాడు తన ఆశలు ఫలిస్తున్నాయి మనోవాంఛలు తీరబోతున్నాయి జీవిత పోరాటంలో తుది విజయం. జీవితాన్ని జయించా ననుకున్నాడు

గోపాలం వెంటనే ఇంటికి తిరిగి వచ్చి ... "అమ్మను నాతో తీసుకు వెళతాను" అన్నాడు అన్నగారితో "మంచిది అలాగే" అన్నాడు అన్నగారు

ఆ మరునాడు ఉదయం తల్లిని తీసుకుని ప్రయాణమయ్యాడు గోపాలం వదినగారి దగ్గరకు వెళ్ళి ఆమెవద్ద సెలవు తీసుకుంటూ "వెళ్ళివస్తానొదినా! నిన్ను జన్మజన్మలకు మరువలేను తల్లిలా ఆదరించావ్" అన్నాడు

"నీలాంటి యోగ్యుడైన మరిదిని పొందిన నేను అదృష్టవంతురాలను గోపాలం! నువ్వు ఎక్కడైనా సుఖంగా జీవించడమే నాకు కావలసింది వెళ్ళిరా నాయనా! నువ్వు సుఖంగా జీవించాలి!"

ఆ యిద్దరి కళ్ళు ఒక్కసారి అశ్రుపూరితాలయ్యాయి —గోపాలం వెళ్ళిపోయాడు వదినగారు నిశ్చలంగా అలా నిలబడి పోయింది

• • •

గోపాలం ఉద్యోగంలో చేరి సంవత్సరమయింది. ఈ సంవత్సర కాలం అతడు జీవితాన్ని ఎంతో ప్రశాంతంగా గడిపాడు తల్లికి తను ఏ లోటూ రానీయక అన్నివిధాలా ఆమె సుఖాన్నే ప్రధానంగా యెంచి జాగ్రత్తగా చూస్తున్నాడు

—కాని ఆమె వృద్ధురాలయ్యేకొలదీ ఆమెను ఏదో ఒక కోరిక గాఢంగా కృంగదీస్తుంది. ఆ కోరిక ఆమె అనేకసార్లు కొడుక్కి చెప్పింది కానీ అతను ఆమాటలు అంతగా పట్టించుకోలేదు

ఒక రోజు ఉదయం 8 గంటల బండి అప్పుడే వెళ్ళిపోయింది తిరిగి మధ్యాహ్నం 12 గంటలవరకూ బండిలేదు గోపాలం మంచంపై పడుకుని ఏదో పుస్తకం చదువుతున్నాడు ఆమె మెల్లగా అతని పక్కచేరి "ఏంరా గోపాలం! నాకు ... కావాలి? ఏదో ఆయువు పోయేటప్పటికి ఇంత కాలం నీకోసం బ్రతికాను నువ్వు ఏదో ఒక యింటివాడవు కావడం మాసి ఆనందంగా కళ్లు మూస్తాను"—అంది "ఇప్పుడేం అంత తొందర వచ్చింది అమ్మా? పెళ్ళి చేసుకుంటాలే ఏమిటో!

అయినా నీపిచ్చి కాని నేనేవ ఈ ఉద్యోగానికి నాకు పిల్ల నెవరిస్తారమ్మా?" చదువుతున్న పుస్తకాన్ని మూసివేసి ... జవాబిచ్చాడు గోపాలం

"ఎంత మాట అన్నావురా ... పిల్లనెవరిస్తారు. ఏదో లేనింటి పిల్లని-నుంచిపిల్లని చూసి చేసుకుంటేసరి, వాళ్లు మనకు పిలూలా వస్తాయా?"

"అయినా యిప్పటికే ఆలస్యం అయింది కాకపోతే ... ఇలా జాగ్రత్తగా పనిచేస్తే తప్పకుండా ప్రమోషన్ వస్తుంది అప్పుడు చూదాం .."

తల్లి యిక మాటాడలేదు గోపాలం తిరిగి పుస్తకం తెరిచాడు

జీవితాన్ని జయించాను కష్టాల మీద కత్తికట్టి వాటిని తుదముట్టించి తుది విజయం అందుకున్నాను అనుకున్న గోపాలం ఊహాలన్నీ ఒక్కసారి తారుమారయ్యాయి అతను కట్టుకున్న ఆశాసౌధాలు పేకముక్కల్లా విలవిలా కూలిపోయాయి

వారం రోజులనుంచి తల్లి తీవ్రమైన జబ్బుతో బాధపడుతోంది ఆ పల్లెటూరులో తగిన డాక్టర్లు కూడా లేరు ఏదో పేరుకే ఒక చిన్న డాక్టరు మాత్రం వున్నాడు, గోపాలం అతని చేతే ట్రీట్ మెంట్ చేయిస్తున్నాడు ... అన్నగారికి ... జాబు వ్రాశాడు.—కానీ జవాబు రాలేదు

ఒక రోజు రాత్రి, ఆరోజు అమావాస్య "ఈ అమావాస్య ఘడియలు దాటిపోతే బతికి బయటపడుతుంది" అన్నాడు డాక్టరు ఆ రోజు రాత్రి ఆమె చాలా ప్రమాదస్థితిలో వుంది మనిషి ఏ మాత్రం స్పృహలో లేదు మూలుగులు వలవరింతలు

గోపాలం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తల్లికి ఉపచర్యలు చేస్తున్నాడు ఆమెను తదేకదృష్టితో చూడడం తప్ప అతడు తక్కిన విషయాలను పూర్తిగా మర్చిపోయాడు

—ఇంతలో బయట ఆకాశం బద్దలవుతున్న భీకర ధ్వని—బయటకు వచ్చి చూశాడు

ఆ రెండు కళ్ళు చెదరిపోయాయి గుండెలపై అగ్నిపర్వతాలు బద్దలవుతున్నాయి తన కళ్ళను తను నమ్మలేకపోయాడు అతని కళ్ళముందు ప్రదేశం గిఱ్ఱున తిరుగుతోంది హాహాకారాలతో జనం చెదరిన కాకుల్లా ...—వికృతంగా పడివున్న కళేబరాలు-మూలుగుతున్న వికలాంగులు, ... ఆ ప్రదేశంతో పాటు గిఱ్ఱున తిరుగుతున్నాయి

—కొంచెం ముందుకు నడిచాడు.

"రైలు యాక్సిడెంట్" అంటున్నారు ఎక్కడెక్కడో జనంలో ఒక కారు వచ్చి ... అందులోని జనం కకావికలై చెదిరిపడివున్నారు ఆ కారు ... రైలు పెట్టెలోని వారికి కూడా తీవ్రమైన గాయాలు తగిలాయి

"దీనంతటికీ కారణం—గేటు వేయక పోవడం ముందు ఆ గేట్ మెన్ ని అరెస్టు చేయండి!"—అని కేకలు పెట్టారు కొందరు.

వెంటనే యిద్దరు పోలీసువాళ్ళు గేట్ మెన్ గోపాలాన్ని అరెస్టుచేసి, ... పెట్టుకుని తీసుకుపోతున్నారు

"జీవితాన్ని జయించలేకా? ..."—అని గోపాలం నోటివెంట సన్నగా వెలువడిన మాటలు ఆ పోలీసువాళ్ళు సరిగా విన్నారో లేదో కాని, ఎవరో కేకలు పెట్టుకుని పరుగెత్తుకు రావడం చూసి వెనక్కి తిరిగారు.

"పాపం! ఆ గేట్ మెన్ ..తల్లి ..చని పోయింది!"—అన్నాడు ఆ పరుగెత్తుకొచ్చిన మనిషి

"ఆఁ అమ్మా!"—అంటూ స్పృహ తప్పి పడిపోయాడు ఆ పోలీసువాళ్ళమధ్య గోపాలం.



విజయవాడవద్ద కృష్ణానదిపైగల రైల్వేబ్రిడ్జి

★ ★ రెగ్యులేటర్

(8 వ పేజీ తరువాయి)

జాతీయ రహదారిగావున్న మద్రాసు—కలకత్తా గ్రాండ్ ట్రంక్ రోడ్డు ఇప్పుడు విజయవాడ వద్ద కృష్ణ ఆనకట్ట మీదుగా పోతున్నది. ... సంవత్సరంలో ఏడెనిమిది నెలలు రాకపోకలు బంద్ అవుతున్నవి అన్ని కాలాలలోను ప్రయాణాలకు అనువుగాను, పరిశ్రమ వాణిజ్యాలు దేశరక్షణ సదుపాయాల దృష్ట్యాను కృష్ణానదికి ఒక రోడ్డు వంతెన నిర్మించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది ఇప్పటి ఆనకట్ట వద్ద రెగ్యులేటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారౌతూవుండగానే రైల్వే వంతెనకు దిగువభాగంలో ఈ రోడ్డు వంతెను నిర్మించాలన్న ప్రతిపాదన జరిగింది ఇలా చేసినప్పుడు గ్రాండ్ ట్రంక్ రోడ్డును చాలా దూర్పు చేయవలసి వుంటుంది. వంతెనక, రైల్వేయాజమాన్యానికి రెండువైపులా ... కాల్వలను ... తిరిగి నిర్మించవలసి వుంటుంది వీటికి ... 60 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేశారు.

ఇగా రోడ్డు వంతెనను వేరుగా కాక రెగ్యులేటర్ తో చేర్చి కట్టడం ఖర్చు తక్కువౌతుంది రెగ్యులేటర్ నిర్మాణానికి స్తంభాలమీద రోడ్డు వంతెనకూడా ఏర్పాటు చేయడం, గ్రాండ్ ట్రంక్ రోడ్డును దూర్పు చేయవలసిన అవసరం వుండదు ఇప్పుడున్న రోడ్డులు కాల్వల వంతెనలు వాడుకోవచ్చు అందువల్ల ఖర్చులు తగ్గిపోతున్నాయి ... రెగ్యులేటర్ తో కలిపి వంతెనను కట్టించడంవల్ల అదనంగా 47½ లక్షలు ఖర్చు మాత్రమే కాగలదు ఇప్పుడున్న అనకట్టను. దానికి సంబంధించిన ఇతర కట్టడాలను పూర్తిగా వినియోగించుకొనడం జరుగుతుంది కనుక మొత్తం ... కోటి 91 లక్షల రూపాయలతో ఈ రెగ్యులేటర్-రోడ్డు బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవచ్చు. ... అవసరాలను అనుగుణంగా జరుగుతున్న ...

ఈ రెగ్యులేటర్ నిర్మాణానికి మొత్తం మూడు సీజనులలో డిసెంబర్ మధ్యనుంచి మే నెల మధ్య వరకు ఒక సీజను, పూర్తి చేయడం జరుగుతుంది దీనికి కావలసిన ... పి డబ్ల్యు డి శాఖ వారి ...

సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలకు విద్యుచ్ఛక్తి

శ్రీకాకుళం ఫిబ్రవరి 9—సోంపేట తాలూకా కృషీకార్ లోక్ పార్టీ సమావేశం 7 వ తేదీని సోంపేట పట్టణం లోక్ పార్టీ కార్యాలయంలో శ్రీ ... గారి అధ్యక్షతను జరిగింది.

... ప్రభుత్వం వారు తలపెట్టిన ... విద్యుచ్ఛక్తిని సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలకు ... పరచవలసిందిగాను మందస ఈ స్థానం ప్రాంతాలలో ... సోంపేట తాలూకాలో 136 ... పనిని ... ప్రారంభించవలసిందిగాను తీర్మానాలు చేశారు.

శ్రీయుతులు లక్ష్మీనారాయణ పాణిగ్రాహి, త్రిపురాన కేశవరావు, ... లక్ష్మీనారాయణ, సింధిరి రామస్వామి, దువ్వు ఎర్రయ్య గార్లతో, ఒక కమిటీకూడ ఎన్నుకోబడింది ఎదురు కమిటీ ... గ్రామీణ సంఘాలను ... అధికారం ఇవ్వబడింది.

తరువాత, ... పనివారికి, ... పరిమాణాలన్న నిర్ణయం జరిగింది

కౌతా స్టీల్ ప్రాడక్ట్సు, రామవరప్పాడు

(కృష్ణాజిల్లా)

(లీషైన్ ఫౌండ్రి యింజనీరింగ్ వర్క్సు శాఖ)

ఫోన్ : 337

దిగువ వాటిని తయారుచేయుదురు.

..., ..., ..., గేట్లు, గ్రిల్సు, ఓవర్ హెడ్ లైన్ పరికరాలు, ఫెన్స్, ...

... ఫ్యాక్టరీ ...

స్టోన్ వేర్ పైపులు

... భూమి లోపలి మురుగు కాల్వలకు

(డాల్మియా ...)

డాల్మియా సిమెంటు (భారత్) లిమిటెడ్

డాల్మియాపురం - డిస్ట్రిక్టు తిరుచిరాపల్లి

Misc 121

కృష్ణా నదిమీద రెగ్యులేటరు, బ్రిడ్జి నిర్మాణంతో సాగు చేయదగిన ఏరియా హెచ్చును అందువల్ల భూములనుండి ... ఫలసాయము అధికపరచుకోవడానికి

'ట్రోటప్' బ్రాండ్ ఎరువులనే వాడండి

వివరములకు.

మైసూర్ ఫర్టిలైజర్ కంపెనీ

31-ఏ, నార్తు బీచి రోడ్డు మద్రాసు-1

పెట్టర్

ఇంజన్లు, విడిభాగాలు

మావద్ద దొరకును.

పట్టాభిరాం అండ్ కో.,

379, నేతాజీ రోడ్డు - పి. ఓ. బాక్సు 1618

మద్రాసు - 1.

గ్రహస్థితి:

వృషభంలో గురువు; మిథునంలో కేతువు, తులలో శని; వృశ్చికంలో కుజుడు, ధనుస్సులో రాహువు, కుంభంలో సూర్య, బుధ, శుక్రులు; చంద్రుడు, మిథున, కర్కాటక, సింహ, కన్యలలో.

అంగారకుడు 15, 16 తేదీలలో మందగాను, 17, 18, 19 తేదీలలో తేజోగాను నడుస్తుంది.

వేరుశనగపప్పు మొదలైన ధరలలో 15,16 తేదీలలో పెరుగుదల వచ్చే సూచనలున్నవి.

తారాబలం-చంద్రబలం

1954 ఫిబ్రవరి 14 వ తేదీ ఆదివారంనుంచి ఫిబ్రవరి 20 వ తేదీ శనివారంవరకు

మేషం : [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా.]

గడచిపోయిన కొన్ని వారాలకన్నా యీ వారం చాలావరకు తృప్తికరంగా కనబడుతుంది. ప్రారంభించిన ప్రతి ప్రయత్నంలోను, అనుకూల సూచనలు కనబడుతవి. ఒక నాటి విరోధులు కూడా మీకు సాయం చేయడానికి సిద్ధంగా వుంటారు. వృత్తి వుద్యోగాలలో, ఆదాయం, గౌరవం పెరుగుటకు స్థానం మార్పులు కూడా కాగల అవకాశాలున్నవి స్థిరాస్తిని, విలువగల వస్తు వాహనాలను వృద్ధి చేసుకొనగలరు. ఈ వారంలో మధ్యకాలంలో కుటుంబంలోని అప్తుల అనారోగ్యం మొదలైన కొన్ని చికాకులవల్ల కుటుంబంలో అసౌఖ్యంగా వుంటుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత జరిగే సూచనలు, కనబడుతవి. మీరు మీ ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తగా వుండండి విద్యార్థులకు జయప్రదంగా వుంటుంది. 17, 18, 19 తేదీలలో ఆకస్మాత్తుగా లాభం; అధికారులవల్లఅనుకూల వార్తలు, ప్రయాణాలు.

వృషభం : [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2, పా.]

ఈ సమయంలో మీరు మీ ఆరోగ్యం విషయమై యెక్కువ జాగ్రత్త కలిగి వుండాలి. నరాల బలహీనత వల్ల, శ్లేష్మ ప్రకోపం వల్ల దేహంలో బాధలు యేర్పడుతవి ఇప్పుడు



మీరు అతి అవసరమైన దూర ప్రయాణాలు చేయవలసిన అవసరం కూడా యేర్పడుతుంది. వృత్తి, వ్యాపారాలలో కొద్ది రోజుల క్రిందట యేర్పడిన చిక్కులు ఒక మిత్రుని సహాయంతో తొలగిపోయి అభివృద్ధికి దారి యేర్పడుతుంది. వారం ఆరంభంలో దూరపు పుణ్యక్షేత్ర ప్రయాణాలు సాగుతవి. స్థిరాస్తి లావాదేవీలు అనుకూలంగా పరిష్కారానికి వస్తవి పేచీలు తీరిపోయి కొంత పెద్ద మొత్తపు డబ్బు చేతిలోకి వస్తుంది. అధికారుల వల్ల, వ్యవహార సందర్భాలలో సహాయం జరుగుతుంది. పిల్లల శుభకార్య ప్రయత్నాల సందర్భంలో ఇంతకుముందు కనబడిన ఆటంకాలు తొలగి పోతవి. అన్ని విషయాలలోను, ధన, మనుష్య సహాయాలభిస్తవి విద్యార్థులకు అనుకూల కాలం; 18, 19, 20 తేదీలలో వ్యవహార అనుకూలత, పిల్లల మూలకంగా సంతోషం, సంఘ గౌరవం.

మిథునం : [మృగశిర, 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారంలో మీ ధనాదాయం ఎంతో తృప్తికరంగా వుంటుంది. ఒకప్పుడు, చేతిలోకి వస్తుందని నమ్మి ఆశపెట్టుకొని, తరువాత, రాదనుకొని నిరాశపొందిన ఒక



పెద్ద మొత్తపు డబ్బు అప్రయత్నంగా చేతిలోకి వస్తుంది. ఈ వారంలో మీరు మీ స్థిరాస్తిని వృద్ధి చేయగలుగుతారు. స్థిరాస్తి, వాహనాలు, వస్త్రాలు, నగలు మొదలైనవికూడా సంపాదించుకొంటారు. వారం చివరరోజులలో ఒకరిద్దరు బంధువులతో విరోధాలు యేర్పడి, కోర్టు వ్యవహారాల దాకా పోవలసిరావచ్చు. పిల్లల శుభ సంతోష కార్యాలు చేతిలోకి కలిసి వస్తవి; ఈ సందర్భంలో త్రిప్పట, అశాంతి యేర్పడుతవి. అయినా అనుకొన్న విధంగా పనుల పూర్తిఅవుతవి, అప్పులు ఇచ్చి, పుచ్చుకొనే సంబంధంగల వ్యవహారాలు కూడా ఒకరిని పట్టుతవి అతి ఉష్ణంవల్ల అనారోగ్యం చేస్తుంది. విద్యార్థులకు జయప్రదమైన కాలమే కాని, శ్రమ యెక్కువ. 18, 19, 20 తేదీలలో రాజగౌరవం; మరి వివాహాలలో విజయం; పుణ్యకార్యాలు నెరవేరడం.

కర్కాటకం : [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]

భగవంతుని దయవల్ల యేవిధంగానూ అపాయంగానీ, నష్టంగానీ రావు; కాని, చివరనిమిషందాకా, ప్రతి చిన్న ప్రయత్నానికీ, కొండకొనమీదికి క్రిందినుంచి



తీసుకుపోవడానికి చేసినంతి ప్రయత్నంచేసి గెలుపుపడడం జరుగుతుంది. చిట్ట చివరకు, ప్రయత్నం చేయునిదానినుంచి అధిక్యాన్ని గా ఆ పనులు నెరవేరుతవి వృత్తి, వ్యాపారాలలో హోదా పెరుగుతుంది డబ్బు రాబడికూడా పెరుగుతుంది. కాని, చాలా కొద్ది పెరుగుదల వస్తుంది కోర్టు కచేరీ వ్యవహారాలలో ఆలస్యం జరిగి మనస్సుకు ఆందోళన కలుగుతుంది. పిల్లలవల్ల తాత్కాలికంగా కొద్ది శ్రమ, ఖర్చులు భరించవలసి వస్తుంది పుణ్యకార్యాలు నెరవేరుతవి విద్యార్థులకు కొంతవరకు అనుకూలకాలమే. 14, 15 16 తేదీలలో దొంగలభయం; అప్తులతో విరోధాలు, శ్రమకరమైన ప్రయాణాలు

సింహం : [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ప్రతి ప్రయత్నాన్నీ ఎంతో శ్రమతో ముందుకు సాగించవలసివస్తుంది చిన్న మొన్నటిదాకా మీకు మిత్రులవలె వుండి, మీకు సాయం చేస్తూవున్న వారు

తరువాయిప్పుడు కినబడరు. మీరు కష్టపడుతూవున్నా దూరంనుంచి చూస్తూ పూరుకుంటారేగాని, దగ్గరకైనా రారు. వృత్తి వ్యాపారాలలో కొద్దిపాటి అభివృద్ధి కనబడినా, డబ్బు రాబడిలో యేమీ పెరుగుదల రాదు. ఖర్చులు, లోడగకన్నా యెక్కువ అవుతవి. మాట పట్టుదలలు పెరిగి, కోర్టువ్యవహారాలదాకా పోవలసిన అవసరాలు కొన్ని యేర్పడుతవి ఏమైనా ఓర్పు వహించి, మనస్సుకు అశాంతి పెరగకుండా చూచుకొనడం అవసరం అధికారులవల్ల అనుకూలం వుండదు భార్య, పిల్లల ఆరోగ్యం తృప్తికరంగా వుండదు. విద్యార్థులకు అనుకూలకాలం కాదు 14, 15, 16 తేదీలలో ధనాదాయం; పెద్దఖర్చులు; పుణ్యకార్యాలు.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

వృత్తి, వ్యాపారాలలో శ్రమ యెక్కువగా వుంటుంది. పాటివారితోను, క్రిందివారితోనువివాద ప్రసంగాలు యేర్పడతవి. నైతికంగా, ఈ వారం ఆకస్మాత్తుగా తృప్తికరమైన శ్రమ



లేని డబ్బు రాబడి కనబడుతుంది సరాస్తికొనడం మొదలైన ఆస్తి, ఆదాయవృద్ధి కార్యకలాపాలకోసం పెద్ద ఖర్చులు కూడా చేస్తారు. సౌఖ్యాలు తక్కువ. బంధు, మిత్రులకోసం కూడా ఈ వారం విశేషంగా డబ్బు ఖర్చుఅవుతుంది. ఆరోగ్యం బాగుండక వాతదోషంవల్ల జబ్బులు చేస్తవి కోర్టు వ్యవహారాలలో అనుకూల సూచనలు కనబడవు. పిల్లల మూలకంగా యీ వారం శుభసంతోషాలు అనుభవిస్తారు మీ కండ్లకు జబ్బు చేయకుండా చూచుకొనండి. విద్యార్థులకు కొంత జయప్రదంగానే వుంటుంది 14, 15, 16 తేదీలలో ఆదాయం పెరుగుతుంది అధికార్లతో వివాదాలు తీరి, వసూలవుతవి

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

కుటుంబ విషయాలలో ఈ వారం అంతగా తృప్తికరంగా వుండదు. నిత్యము యేదో ఒక విధమైన చికాకు అనారోగ్యం అసంతృప్తి మొదలైనవి కలుగుతూ వుంటుంది. డబ్బు



ఖర్చులు అంతుండదు వృత్తి, వ్యాపారాలలో కొంతవరకు బాగానే వుంటుంది. గౌరవం ఎక్కువ, ఆదాయంకూడా పెరుగుతుంది. పట్టుదల వ్యవహారాలకు పోకుండావుంటే కొంతవరకు మంచిదని లభిస్తుంది. చట్టావ్యాపారం, లాటరీవంటి పనులలో శిరశేదిగరాదు. స్థిరాస్తి అభివృద్ధి చేసుకొనే అవకాశాలు వస్తవి ఆ అవకాశాలను శ్రద్ధతో వుపయోగించుకొంటే మంచిది. పిల్లల శుభకార్యాలు కూడా కలిసివస్తవి. విద్యార్థులకు ఉపయోగకరమైనకాలం. 17, 18, 19 తేదీలలో వృత్తిలో అభివృద్ధి సూచనలు కోర్టు వ్యవహారాలలో అనుకూలవార్తలు

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]

వృత్తి, వ్యవహారాలలో ఈ వారం చాలా జయప్రదంగా వుంటుంది. ఇతరుల సహాయం లేకుండా, స్వశక్తితో అనేక వ్యవహారాలను, పెద్ద ప్రయత్నాలను సాధించగలుగుతారు. కచేరీలలోను జనసంఘంలోను, మీమాట నిరాటంకంగా చెల్లుబడి



అవుతుంది. కుటుంబంలో శుభసంఘటనలు జరుగుతవి బంధు మిత్రులు స్నేహితులు యెక్కువగావస్తారు స్థిరాస్తి క్రయవిక్రయ కార్యకలాపాలు తృప్తికరంగానె వేరుతవి ఒక్క విషయ మేమిటంటే, సౌఖ్యం వేసివుండదు తిరిక అనేవి కబడదు; కుటుంబంలోని వారు కొందరు దబ్బుకు నిరుపయోగంగా ఖర్చుచేయడానికి చూస్తారు, ఈ విషయంలో జాగ్రత్తగా వుండండి విద్యార్థులకు ప్రోత్సాహకరంగా వుంటుంది 14 15, 16 తేదీలలో వ్యవహార విజయం, త్రిప్పట, పుణ్యకార్యాలు

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పా.]

గ్రహబలం అనుకూలంగావున్నప్పుడు మీ ఆలోచనలు చాలా సులభంగా కార్యరూపం పొందుతవి; అనుకూలం గానే వున్నప్పుడు, మీరు చేసే ప్రయత్నాలు యేవీ నెరవేరవు ఈ వారం



గ్రహబలం తగినంత అనుకూలంగా లేనందున స్థిరాస్తి కొనడం, వస్తువాహనాలు కొనడం మొదలయిన ప్రయత్నాలు ఏదో అందుబాటులోకి రావు అంతిమాత్రంచేత నిరుత్సాహపడవద్దు కొద్దిరోజులు ఓపిక పట్టండి డబ్బు రాబడివిషయంలో ఈ వారం తృప్తికరంగానే వుంటుంది వృత్తి, ఉద్యోగాలలో కొందరివల్ల యేర్పడేచిన్న చిక్కులను తొలగించుకొని, లోగడకన్నా పై మెట్టుకు పోగలుగుతారు. కోర్టు వ్యవహారాలలో ఈ వారం అంతగా అనుకూలత లేకపోయినా విద్యార్థులకు కొంతవరకు శుభకాలమే 17, 18, 19 తేదీలలో ధనలాభం; ఇతర గ్రామాలనుంచి శుభ, లాభవార్తలు: అధికారులవల్ల అనుకూలత

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఖర్చులను తగ్గించుకొని డబ్బు విషయంలో కొంత జాగ్రత్తగా వుండడం అవసరం. ప్రస్తుతం గ్రహబలం అనుకూలంగా వున్నందువల్ల ఇప్పుడు మీ ఆదా

యంలో లోటు వుండదు కాని, ముందు జాగ్రత్త విషయమై కూడా ఇప్పటినుంచే శ్రద్ధ వహించడం అవసరం. ఆరోగ్యం గురించికూడా శ్రద్ధగా వుండవద్దు. "ఇదిఫలానా అనారోగ్యం" అని నిరూపించడానికి అవకాశం లేని అస్వస్థతలు ఏర్పడుతూ వుంటవి వృత్తి ఉద్యోగాలలో ఈ వారం ఇంకా ఎక్కువ అభివృద్ధి సూచనలు కనబడుతవి కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి ఇంతకుముందు ఏర్పడివున్న కోర్టు వ్యవహారాలు కొంత అనుకూలంగా పరిష్కారం అవుతవి విద్యార్థులకు ఎక్కువ మంచికాలం. 17, 18, 19 తేదీలలో నిరుత్సాహం; పెద్ద ఖర్చులు; ప్రయాణాలకు ఆటంకాలు

కుంభం : [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

అనేక విధాల ఇది అనుకూలమైన కాలం. మీరు మనస్సులో తలపెట్టే ఆలోచనలు ప్రయత్నం లేకుండానే మీ



బిద్దకు కార్యరూపం తో వస్తవి, ఇటువంటి సమయంలో మీరు ధైర్యంతో దగ్గరకు వచ్చిన అవకాశాలను వినియోగించుకొనడం అవసరం ప్రస్తుతం డబ్బు విషయంలో కొద్దిగా ఇబ్బంది కనబడుతుంది; కాని, ఆ యిబ్బంది దాటడానికి కూడా యెప్పటికప్పుడు దారులు యేర్పడుతూ వుంటవి వ్యాపారం, వృత్తులలో స్థిమితం, శాంతి యేర్పడుతవి ఆదాయంకూడా కొద్దిగా పెరుగుతుంది శుభ, పరోపకార కార్యాలు నెరవేరుతవి. కోర్టు వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది స్థిరాస్తి సంపాదనకు మరికొంత కాలం ఆటంకం వుంటుంది. విద్యార్థులకు అనుకూలకాలం. 16, 17, 18 తేదీలలో అశాంతి, స్త్రీలవల్ల నష్టకష్టాలు; వృత్తిలో శ్రమ అధికం

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం. ఉత్తరాభాద్ర, రేవతి]

కొంతకాలం నుంచీ, మీరు పడుతూవున్న శ్రమ ఇప్పటి నుంచి క్రమంగా తగ్గిపోయి, జీవితంలో



కొన్ని మార్పులు రాగల సూచనలు కనబడుతవి ఎప్పుడో మేలు కలుగుతుందనే ఆశతో ఎంతో కాలంనుంచి భరిస్తూవున్న శ్రమకు తగినలాభ ఫలితం లభించే రోజులు చాలా దగ్గరలో వున్నవని నమ్మవచ్చు కొద్దిరోజులపాటు ఓర్పుతో వుండండి ఈ వారం ఖర్చులు యెక్కువ, డబ్బు ఇబ్బంది కూడా యెక్కువగానే వుంటుంది. శరీర సౌఖ్యం తక్కువ; అయితే మనతృప్తి తగ్గదు గౌరవ, మర్యాదలు పెరుగుతవి కోర్టు వ్యవహారాలలో శుభవార్తలు వింటారు. పిల్లల శుభకార్యాలు కలిసివచ్చే సూచనలున్నవి ఆరోగ్యం సరిగావుండదు విద్యార్థులకు జయప్రదమైన కాలం. 15, 16 17 తేదీలలో డబ్బురాబడి, పుణ్యకార్యాలు; లాభవార్తలు.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి

147, మింట్ స్ట్రీటు, మద్రాసు 1

అండన్, ఫిబ్రవరి 10—లంక గవర్నర్ జనరల్ లార్డ్ సోల్‌బరీ భార్య లేడీ సోల్‌బరీ నిన్న లండన్‌లోని వెస్ట్‌ఎండ్ ఒక చోట పడిపోయి విడుతూవుండగా ఒక బస్సు ఢీకొని తీవ్రంగా గాయపడింది నిటి రాత్రికూడా ఆమెకు ఇంకా స్పృహ రాలేదని, ఆమె పరిస్థితి మిక్కిలి ఆందోళనకరంగా వున్నదని ఆస్పత్రి అధికార్లు తెలియజేశారు

రూపవాణి

ఆసియాలో చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి ★★

1949 లో నేను తొలిసారిగా చైనాకు వెళ్ళినప్పుడే ఆసియా, మధ్యప్రాచ్య దేశాలలో ఫిలిం పరిశ్రమను గురించి తెలుసుకొనడానికి అవకాశం కలిగింది ఆ సంవత్సరం ఆగస్టులో చైనీస్ ప్రజాప్రభుత్వం పురోగమించడంలో మాలోకేరళ హాంగ్ కాంగ్‌కు మార్చివేయబడింది.

1952 లో తిరిగి ప్రాచ్యదేశాలను మోషన్ పిక్చర్ సంస్థ ప్రతినిధిగా సందర్శించాను నాలుగు మాసాలపాటు సాగించిన పర్యటన సందర్భంగా హాంగ్ కాంగ్, మలయా, బర్మా, సింహళం, పాకిస్తాన్, ఇండియాల లోని స్టుడియోలను దర్శించాను.

హాంగ్ కాంగ్

హాంగ్ కాంగ్ లో ఏడు ఫిలిం స్టుడియోలు వున్నాయి సాలుకు 200 ఫీచర్ చిత్రాలు తయారుచేస్తారు మాండరిన్ లేక కాంటోనీస్ భాషలో తయారవుతాయి షాంగ్ హై చైనీస్ రిపబ్లిక్‌కు వశం కావడానికి పూర్వం అక్కడనుంచి అనేకమంది నటీనటులు హాంగ్ కాంగ్‌కు వచ్చేశారు ఆగ్నేయ ఆసియాలోని పెక్కు దేశాలలో చైనీస్ నివసిస్తున్నందున ఈ చిత్రాలు బాగా చలామణీ అవుతాయి

అమెరికాలోకూడా యీ చిత్రాలకు గిరాకీ వుంది. న్యూయార్క్ చైనీస్ ఫిలిం ఎక్ఛేంజి సాలుకు 76 ఫిల్ములు తీసుకొంటుంది

కాంటోనీస్ భాషలో తయారయ్యే చిత్రాలకు సగటున 4,000 నుంచి 10,000 పౌనులవరకు ఖర్చవుతుంది ఇది 7,000నుంచి 9000 అనుగులవరకు నిడివి కలిగివుంటాయి మాండరిన్ భాషలో తయారయ్యే చిత్రాల నిర్మాణానికి ఎక్కువ కాలం, ఎక్కువ వ్యయం అవుతుంది ఇంగ్లండులో ప్రదర్శించబడిన "సాంగ్స్ ఆఫ్ ఏ ఫర్‌బిడన్ సిటీ" వంటి చిత్రాలకు మరింత వ్యయం రూకుంది మాండరిన్ భాషా చిత్రాలకు సగటున 18 నుంచి 20 వేల పౌనులవరకు ఖర్చవుతుందట

సింగపూర్ లో స్టూడియోలు ఇటీవలనే చిత్రనిర్మాణం ప్రారంభించాయి మలయా జనాభాలో సగంమంది చైనీసే కనక కాంటోనీస్ భాషలోని చిత్రాలకు ఇక్కడ గిరాకీ ఎక్కువ.

సింగపూర్ లో మూడు స్టుడియోలు వున్నాయి 1952 లో 30 ఫీచర్ చిత్రాలు తయారైనాయి. అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, ఈజిప్టులనుంచి సింగపూర్‌కు అనేక చిత్రాలు వస్తుంటాయి మలయా ఫెడరల్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక ఫిలిం యూనిట్ పని చేస్తూవుంది.

బర్మా

బర్మాలో గత 30 సంవత్సరాలుగా చలనచిత్ర నిర్మాణం కొనసాగుతూ వుంది ఇప్పటికీ అక్కడ సైలెంట్ చిత్రాలు తయారవుతాయి 1,70,00,000 జనాభా గల బర్మాలో మార్కెట్ బహు చిన్నది సైలెంట్ చిత్రాలపై రాబడి 5000 పౌనులు, టాకీ చిత్రాలపై 18 000 పౌనులు మించదు ఉన్న స్టుడియోలు 10 కంపెనీలు 24.

పాకిస్తాన్

దేశ విభజనకు పిమ్మట పాకిస్తాన్‌లో ఫిలిం పరిశ్రమ సరిగా కొనసాగడంలేదు. విభజనకుపూర్వం లాహోరు ఒక కేంద్రంగా వుండేది, విభజనసమయంలో రేగిన కల్లోలంలో అక్కడి స్టుడియోలు దెబ్బతిన్నాయి యిప్పటికీ అక్కడ నాలుగు స్టుడియోలు ఉన్నాయి. కాని, పాకిస్తాన్ అవతరణకు పిమ్మట నాలుగేళ్ళలోనూ 12 చిత్రాలు మాత్రమే తయారైనాయి. లాహోర్ నుంచి చాలామంది నటీనటులు యిప్పుడు ఇండియాకే వచ్చివున్నారు. 1952లో కరాచీలో రెండు చిన్న ఫిలిం స్టుడియోలు నిర్మించబడాయి తగిన సాధనసంపత్తి లేని ఆ స్టుడియోలలో చిత్రనిర్మాణం సరిగా కొనసాగడం లేదు.

సింహళం

సింహళంలో రెండు స్టుడియోలు వున్నాయి మద్రాసునుంచి టెక్నీషియనులు గొనిపోబడ్డారు. అయితే అక్కడి మార్కెట్ చిన్నది కనక తమిళంలో కూడా ఆ సింహళీస్ చిత్రాలను డబ్ చేయించి దక్షిణ భారతదేశంలో విడుదల చెయ్యడానికి యత్నిస్తున్నారు సింహళ చిత్ర నిర్మాతలు

ఇండియా

చిత్ర నిర్మాణంలో హాలీవుడ్ తరవాతి స్థానం ఇండియాదే ఇండియాలో తయారయ్యే చిత్రాలతో కొన్ని విదేశాలనుంచి వచ్చే ఉత్తమ చిత్రాలతో సమానమైన విశిష్టతతో విలసిలుతూ వుంటాయి కొన్ని చెత్త చిత్రాలు కూడా మొత్తం 73 సంస్థ యోలు వున్నాయి వీటిలో కొన్ని సమగ్ర సాధన సంపత్తి కలది ఎయిర్ కండిషన్ చెయ్యబడ్డవి మిగిలినవి అంతంత మాత్రం వున్నవి

ఇండియాలో మొత్తం 3 100 సినిమాలు వున్నాయి విటిలో సుమారు 90 భారతీయ చిత్రాలనే ప్రదర్శిస్తాయి సాలీనా 170 చిత్రాలు విడుదల అవుతాయి మూడు నెలలు మొదలు మూడేళ్ళవరకు ఒక చిత్రం ప్రదర్శించబడవచ్చు

ఇండియాలో అనేక భాషలు వాడుకలో వున్నాయి అయితే ముఖ్యమైనవి హిందీ, బెంగాలీ, తమిళ, తెలుగు భాషలలోనే ఎక్కువగా చిత్రాలు తయారవుతాయి చిత్ర నిర్మాణానికి కేంద్రాలు బొంబాయి, కలకత్తా, మద్రాసు పరిశ్రమ ఆర్థిక మూలాన్ని నిర్ణయించేదటూ వుంది ఒక్కొక్క కేంద్రంలో ఆర్థిక మూలాన్నికి కొన్ని కొన్ని కారణాలున్నాయి

బెంగాలీ చిత్రాలు దేశవిభజనకు పూర్వం 6 కోట్లమంది బెంగాలీలు చూసే వారు, లాభదాయకంగా వుండేవి అయితే తూర్పు పాకిస్తాన్ మార్కెట్ పోవడంతో రెండు లక్షల రూపాయల వ్యయాన్ని మించిన చిత్రం తయారుచెయ్యడానికి నిర్మాతలు సాహసించలేక పోతున్నారు కలకత్తాలో 14 స్టుడియోలున్నాయి

బొంబాయిలోని 26 స్టుడియోలు ప్రధానంగా హిందీచిత్రాలనే తయారుచేస్తాయి

టెక్నికలర్, గేవాకలర్ లలో చిత్రనిర్మాణంకూడా జరుగుతూవుంది కొన్ని స్టుడియోలు స్వంతచిత్రాలను తిప్పు యితర చిత్ర నిర్మాతలకు అవకాశమిస్తున్నవి వున్నాయి కొన్ని కేవలం ఫైనాన్సులు అద్దెకివ్వడమే గాని స్వంతంగా చిత్రాలు తయారుచెయ్యవు ఒక సినిమా నిర్మాణం కెమెరా రికార్డింగ్ మొదలైన సౌకర్యాలతో అద్దెకు యివ్వడానికి 50 మొదలు 75 పౌనుల వరకు తీసుకొంటాయి

మంచి హిందీ చిత్రం నిర్మించడానికి 50,000 పౌనులు (సుమారు ఏడు లక్షల రూపాయలు) కు తక్కువ కాదు టెక్నీషియనులలో కొందరు ప్రపంచంలోని ఏ దేశంలోని ఉత్తమ టెక్నీషియనులకైనా తీసిపోనివారున్నారు పెక్కు సుడియోలకు లేబరేటరీలుకూడా వున్నవి

దక్షిణాదిలో

తమిళం, తెలుగు మాట్లాడే ప్రజలకు మద్రాసు స్టుడియోలు, అంతేగాక మరో భాషలలోను చిత్రాలు తయారుచేస్తాయి మద్రాసులో 15 సినిమా కళ 14 సుడియోలున్నాయి

డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీలు అనేకం వున్నాయి కొన్ని స్టుడియోలు సిలోన్, కొలంబో, మైసూరు, మద్రాసులలోకూడా వున్నాయి ఆసియా దేశాలలో జాతీయ చైతన్యం తోపాటు విపులమౌతూ వుంది ప్రతి దేశంలోని స్టుడియోలు తమ భాషలలో కేగాక, విదేశాలలో సరఫరాకు కూడా చిత్రాలను తయారుచేస్తున్నవి "బిదిమాటో గాఫ్ రిక్లకీ లోని

(జాక్ పాల్ వ్యాసం ఆధారంగా)

చిత్రజగతి

బొంబాయి దినకర్ చిత్రవారి 'తక్క' చిత్రం విడుదల చెయ్యబడింది సులోచన, చంద్రకాంత్, చిత్రరంజన్, మున్నగువారు నటించిన చిత్రమిది.

విమలరాయ్, సజ్జన్‌లతో బొంబాయి చకోర్ పిక్చర్స్‌వారు 'రనియా' అనే చిత్రం తయారుచేస్తున్నారు చందులాల్ జైన్ ఈ చిత్రానికి దర్శకుడు

మహిమా, మహీపాల్, సతీష్‌లు నటించిన డోగ్రా ఫిలింస్ వారి 'ఖోజ్' చిత్రం మార్చి మాసారంభంలో మద్రాసులోని జయశ్రీ పిక్చర్స్‌వారి ద్వారా విడుదల కాబోతోంది

విదేశాలలో జెమిని చిత్రాల ప్రదర్శన

ప్రత్యేక సంస్థ ఏర్పాటు

మద్రాసు, ఫిబ్రవరి 10—జెమినీ చిత్రాలను విదేశాలలో ప్రదర్శించడంకోసం జెమినీ స్టూడియోసుకు అనుబంధ సంస్థగా 'జెమినీ ఇంటర్నేషనల్' ను ఏర్పాటు చేసినట్లు ఆ స్టూడియోస్ అంతర్జాతీయ ప్రదర్శన శాఖాధికారి శ్రీ ఎం వి పార్థసారథి పత్రికా ప్రతినిధులతో చెప్పారు

విదేశాలలో భారతీయ చలనచిత్రాల ప్రదర్శనకు గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం యిటీవల ప్రపంచ పర్యటనజరిపి వచ్చిన శ్రీ పార్థసారథి గారు భారతీయ చిత్రాల ప్రదర్శనకు విదేశాలలో అనేక అవకాశాలు కలవని విశ్వాసం తమకు కలిగిందన్నారు. భారత దేశం సంపాదించిన సుకింది అది సాధించిన అభివృద్ధిని గురించి, దాని లక్ష్యాలను గురించి తెలుసుకొనడానికి విదేశాల ప్రజలు ఎంతో ఉత్సుకతతో వున్నారని, పాశ్చాత్య చిత్రాలకు చెప్పదగిన అనుకరణలు గాక బాగుండే భారతీయ చిత్రాలను వారు తప్పక ఆదరిస్తారని ఆయన అన్నారు.

విదేశాలలో ప్రదర్శనకు వీలుగా భారతీయ చిత్రాలలో కొన్ని మార్పులు చెయ్యడం అవసరమని, సంభాషణలు ఇంగ్లీషులో వుండాలనీ, వాటిని విదేశీయులు మాట్లాడడమే మేలనీ, ఇంగ్లీష్ భాష మాట్లాడని దేశాలలో చిత్రం ఏ భాషలో తయారైనదో ఆ భాషనే వుండనిచ్చి, ఆ దేశం భాషలో సబ్—టైటిల్స్ ప్రవేశ పెట్టడం అవసరమని ఆయన అన్నారు

విదేశాలలో ప్రదర్శించబడే చిత్రాలలో సంగీతం పాలు తక్కువగా వుండాలనీ, నేపథ్యగానాన్ని వారు హర్షించరనీ, టెలివిజన్‌కు అలవాటుపడ్డ అమెరికనులు కొత్తదనం ఏదైనా వుండంటేనే సినిమా చూస్తున్నందున భారతీయ చిత్రాలు వారిని తప్పక ఆకర్షించగలవనీ అన్నారు.

ఎనిమిది వారాల లోపుగా బ్రిటన్, అమెరికాలలో 'చంద్రలేఖ' విడుదల కాబోతున్నదని, జెమినీ స్టూడియోస్ యిటుపై తయారయ్యే ప్రతి చిత్రం విదేశాలలో ప్రదర్శనకుగల అవకాశాల దృష్ట్యా కూడా తయారుకాగలవనీ భారతీయచిత్రాలంటే పశ్చిమ జర్మనీ, స్కాండినేవియన్ దేశాల ప్రజలలో ఉత్కంఠ మరింత హెచ్చు అని శ్రీ పార్థసారథిగారు అన్నారు.

దేశం అంతటా జరిగిన ఇండియన్ రిపబ్లిక్ దినోత్సవాలను చూపే ఇండియన్ న్యూస్ రివ్యూ చిత్రం ఈ నెల ఆయువతేదీనుంచి ప్రదర్శించబడుతూ వున్నది దీనిలో కల్యాణి కాంగ్రెస్ దృశ్యాలు కూడా కలవు

తూర్పు బెర్లిన్‌లో ఫిలిం ప్రదర్శనోత్సవం

ఇండియాకు ఆహ్వానం

బొంబాయి, ఫిబ్రవరి 5-తూర్పు బెర్లిన్‌లో యీ సంవత్సరం జూన్ నెలలో జరగనున్న అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవంలో పాల్గొనవలసినదిగా పశ్చిమ బెర్లిన్ సెనెట్ ఇండియా ప్రభుత్వం ఫిలింస్ డివిజన్‌ను ఆహ్వానించింది

ఫ్రెంచి రివీరాలోని కాన్స్‌లో మార్చి నెలలో జరగనున్న అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవానికి ఫిలింస్ డివిజన్ అప్పుడే నాలుగు డాక్యుమెంటరీ చిత్రాలను ఎన్నుకొంది

- అవి. రివర్ ఆఫ్ హోప్ (దామోదర్ లోయస్కీము ఆధారంగా తయారైనది), మ్యూజిక్ ఆఫ్ ఇండియా ఫీచర్ ఫ్యామెస్ ఇన్ ఇండియా, లాండ్ ఆఫ్ ఎన్ లైట్‌మెంట్ (భారతీయ సంస్కృతికి బీహార్ ప్రాచీన కేంద్రమని సూచించే చిత్రం).

కిషోర్ సాహూ నిర్మించిన మయూర్ పంఖ్ ను పంపడానికి కూడా ఇండియా ప్రభుత్వం ఆమోదించింది.

ఇండియా ఆర్థిక విధానం

అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రతినిధివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—ఇండియాకు విదేశీ పెట్టుబడులు విదేశాల ఆర్థిక సహాయం చాలా అవసరమని అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రతినిధివర్గం చేసిన సూచన యిలాగా పంచవర్ష ప్రణాళికలోని ఆర్థిక ప్రాతిపదికలో ముఖ్యమైన మార్పు లేమీ చెయ్యనక్కరలేదని పాంచ్ కమిషన్ వర్గాలవారు భావిస్తున్నారు

పంచవర్ష ప్రణాళికను పూర్తిగా అమలు పరపడానికి అవసరం కాగల 2 069 కోట్ల రూపాయలలో సుమారు 800 కోట్ల రూపాయలవరకు విదేశాలనుంచి పొందవలసివుంటుందని ప్రణాళికలోనే అంచనా వెయ్యబడిందని, దీనిలో ఇప్పటివరకు 230 కోట్లు లభించిందని, ఇక మిగిలినది కూడా లభించడం విదేశీయ సంసిద్ధతపైన, సహృదయతపైన ఆధారపడుతుందని ఏరు చెబుతున్నారు

ఏమైనా ఇండియా ఆర్థిక విధానం సమంజసమైనదనే విషయం వీరి నివేదికవల్ల విశదపడిన మైనట్లు భావించబడింది

ప్రయివేట్ పరిశ్రమలకు ఆర్థిక సహాయం

ప్రపంచ బ్యాంకి సూచనల పట్ల సుముఖత్వం

బొంబాయి, ఫిబ్రవరి 8—ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గం వారి సూచనలను ఇండియా వారి కామర్స్ వర్తక ఆమోదించగల అవకాశాలు చాలా ఆశాజనకంగా వున్నట్లు కనిపిస్తున్నది భారతదేశంలోని ప్రయివేట్ పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేసే సంస్థలలోవారు కొన్ని ప్రతిపాదనలు చేసిన సంగతి పాఠకులకు విదితమే.

వీటిని గురించి ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గం వారు గత నాలుగు నెలల లోగా బ్యాంకర్లతోనూ, ఇన్సూరెన్సు కంపెనీల ఉన్నతోద్యోగులతోనూ చర్చలు జరిపారు. నిరుపాత్రిమిక ఆర్థిక సంఘం స్థాపన విషయమై సుముఖత్వం ప్రదర్శించినట్లు ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గం తెలియజేశారు

ఈ ప్రతిపాదనను ఇండియా ప్రభుత్వం ఆమోదించినట్లు విశ్వసించబడుతున్నది.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో ముఖ్యంగా విదేశ వ్యాపారాభివృద్ధి దృష్ట్యా భారతదేశానికి ఏ పరిశ్రమ అనుకూలమైనదనే అన్నవి వయాన్ని తెలుసుకోవడానికి ప్రపంచ ప్రతినిధివర్గంవారు ప్రయత్నించింది నట్లు తెలుస్తున్నది

కుంభనగర్, ఫిబ్రవరి 10—నిన్న ఒక్క రోజున ఇక్కడ నుంచి 62109 మంది ప్రయాణీకులు బయలుదేరి తమతమ గ్రామాలకు వెళ్ళారు

నిన్న ఒక్కరోజున మామూలు రైళ్ళు, 29 స్పెషల్ రైళ్ళు కూడా నడుపబడినవి.

వ్యాసపీఠం

ప్లానింగ్ కమిషన్ కరపత్రాలు

పంచవర్ష ప్రణాళిక ప్రాతిపదికలను చిన్నపిల్లలకు బోధపరచడానికి గాను 'ఇండియాస్ ప్లాన్' అన్నశీర్షిక కింద 72 పేజీల పుస్తకాన్ని ఇంగ్లీషులో కేంద్ర ప్రభుత్వం సమాచార శాఖవారు ప్రచురించారు 12-16 సంవత్సరాల మధ్య వయస్సు కల పిల్లలకు సుబోధకమగు భాషలో, 12 అధ్యాయాలలో, భావస్ఫోరకమైన చిత్రాలతో వున్న ఈ పుస్తకం పిల్లలే కాకుండా పెద్దలుకూడా చదవడానికి ఉత్సాహాన్ని కలిగిస్తున్నట్లుగా వుంది తీరలోనే అన్ని ప్రాంతీయ భాషలలోను ఇంత ముచ్చటగా దీనిని ప్రభుత్వం ప్రచురించ గలదనే ఆశిస్తున్నాము

తొలి పంచవర్ష ప్రణాళిక పథకాలను వివరిస్తున్న కింది ఇంగ్లీషు కరపత్రాలు కూడా మా కార్యాలయానికి చేరినవి

(1 అవర్ ప్లాన్; (2) ఇంటరియం కంపెన్‌సేషన్ స్కీము (3 ఇండస్ట్రియల్ పోలసీ, 4 ఫైనాన్సింగ్ ది ప్లాన్; 5, బిల్డింగ్ ఫర్ టుమారో

20 పేజీలు మొదలు 50 పేజీల వరకు వున్న ఈ కరపత్రాలకు నాలుగు అణాలు మొదలు అర్ధరూపాయి వరకు ధర పెట్టారు వాటి ప్రాప్తిస్థానం: కేంద్ర సమాచార శాఖ, ఢిల్లీ.

గత మూడు సంవత్సరాలలోను పంచవర్ష ప్రణాళికకింద వివిధ రంగాలలో జరిగిన కృషిని సమీక్షిస్తూ, ప్లానింగ్ కమిషన్ వారు "ప్రోగ్రెస్ ఆఫ్ ది ప్లాన్" అన్న పేరుతో 137 పేజీల గ్రంథాన్ని కూడా ప్రచురించారు దీనివెల రూపాయి

రాజధాని రథన

ఆంధ్ర రాజధాని నిర్ణయం సందర్భంలో ఆరు నెలలపాటు సాగిన ప్రకాంపనల సమీక్ష చేస్తూ శ్రీ యం హనుమంతరావుగారు "రాజధాని రథనకు కారణం లేవనెత్త" అని 40 పేజీల కరపత్రాన్ని వారు విశాలాంధ్ర ప్రచురణాలయం—విజయవాడ వారు ప్రచురించిన దీని వెల 0.4.0

ప్రాథమిక పరీక్షక్

(హిందీ)

మధుర సౌరాష్ట్ర హైస్కూల్ హిందీ పండితులు వేదాంతభూషణ, రా. భా ప్రవీణ, ప్రచారక్ విద్వాన్ ఎ సుబ్రహ్మణ్యం గారున్నూ, రాష్ట్ర భాషా విశారద ఎన్ కె మహాదేవన్ ఎల్. ఎం ఇ గారున్నూ హిందీ ప్రాథమిక పరీక్షా పాఠ్యగ్రంథాలకు విస్తృతమైన నోట్సు రచించారు. ఖరీదు రు 1.8.0 లు

మధ్యమా పరీక్షక్

హిందీ

విద్వాన్ ఎ సుబ్రహ్మణ్యం గారున్నూ, రాభా విశారద యన్. కె మహాదేవన్ గారున్నూ హిందీ మధ్యమా పరీక్ష పాఠ్యగ్రంథాలకు వ్రాసిన నోట్సు (వ్రాసి వున్నారు ఖరీదు రు 2.6.0 పై రెండు పుస్తకాలలోను, ప్రశ్నలు, భావాలు కఠిన పదార్థాలు మొదలైన అన్నీ వున్నాయి. ఈ రెండు పుస్తకాలకు ప్రాప్తిస్థానం. మదన్ ప్రకాశన్ మందిర్ 171 లక్ష్మణ మొదలియార్ కాంపౌండు, రామ్ నగర్ మధురై

వయోజన - లేక - సాంఘిక విద్య

రచయిత మద్దూరి వెంకట్రామారావు మూర్తి, బి ఏ డిప్ ఇన్ ఎడ్ జిల్లా విద్యాధికారి

గ్రామీణ ప్రజానీకానికి విద్యావ్యాప్తి అవసరం ప్రభుత్వం పట్టుదలతో పథకం చేస్తున్న తరుణంలో విద్యావ్యాప్తికి యేర్పడి అవసరం యెక్కువ, అందువల్ల అవకాశాలు కూడా యెక్కువగానే వుంటాయి ఈ సమయంలో సంఘ ప్రజలు అందరూ సమైక్యకృషి చేయాలి గ్రంథకర్త యీ గ్రంథంలో వయోజన విద్యావ్యాప్తికి వుపయోగపడు విషయాలలో యితర దేశాలవారు చేసిన కృషి, పొందిన ఫలితం, మనదేశంలో దీనిని అమలు జరుపవలసిన పద్ధతులు సమగ్రంగా విశ్లేషణాత్మకంగా చర్చించారు ప్రతి పౌరుడూ యీ గ్రంథాన్ని చదివి, తనను, తన తోడివారిని విద్యావంతులనుగా చేసుకొనడంలో ఒక కార్యక్రమం నిర్ణయించుకోవచ్చు

పుస్తకం ఖరీదు రు 2.0.0 గ్రంథకర్త పేర వ్రాస్తే పుస్తకాలు లభిస్తవి

శ్రీ మాలికా రామాయణము

పట్టాభి ప్రణీతము

ఈ గ్రంథం విజయనగరం కాముని పరవస్తువారి ప్రచురణం

ఈ మాలికా రామాయణాన్ని, ఉత్తమ ఆంధ్రకవులు-1 కవిత్రయిశీ శ్రీ ఆకుండి వేంకటశాస్త్రిగారు, బాలకాండము, 2 సాహిత్య విశారద, ఉభయభాషాప్రవీణ, కవిశేఖర శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి గారు అయోధ్యాకాండము, 3 శ్రీ వేదుల సత్యనారాయణ కవిరాజుగారు ఆరణ్యకాండము, 4 కవితాభోజ శ్రీ చింతలపూడి నరసింహరావు గారు కిష్కింధాకాండము, 5 శ్రీ మాదా వేంకటేశ్వరకవి గారు సుందరకాండము, 6 ఆత్మానందకవి శ్రీ ఉప్మాక నారాయణమూర్తి బి ఏ ప్లీడరు, గారు యుద్ధకాండము రచించారు

కావ్యమంతా వృత్తమాలికలలో సాగించారు. అందరు నిర్మాతలూ—ఒక్కొక్క కాండం ఒక్కొక్క మాలికలో రచించారు. కవితా రంగంలో ఒక కవన శ్రేణి ఇంత కనువిందు చేసినా కవితారసజ్ఞత పని వాడకుండా, సౌష్ఠవం చెడకుండా సర్వాలంకార శోభితంగా నిలిచింది.

బాల, అయోధ్యా కాండలలో 'మ' కారప్రాస, అరణ్య, కిష్కింధా, సుందరకాండలలో 'ర' కారప్రాస, యుద్ధ కాండలో 'న' కారప్రాస

కావ్యంలో "న (ణ)" ప్రాస యతోదిత స్థానాలలో అమరినవి. డెమ్మీ సైజులో 159 పేజీలున్న ఈ పద్యకావ్యం మూల్యం, రూ 2.0-0 ప్రాప్తిస్థానం: బ్రహ్మశ్రీ ఉప్మాక నారాయణమూర్తిగారు, బి ఏ వకీలు), పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా.

ముక్తిమార్గం

(గీతా సారసహితం)

గ్రంథకర్త శ్రీ చిల్లకోట లక్ష్మీనరసింహమూర్తి శర్మ (గీతా ప్రచారకులు) గారు ఇది గీతా ఆశ్రమ ప్రచురణాలలో 3 వది ఈ గ్రంథంలో అన్ని మతాలవారికీ సరిపడేటట్టు వుండే భగవన్నామాలను వారు సంకీర్తన పద్ధతిని, దానిని పయోగించి, సాధకులు అనుష్ఠించవలసిన నియమాలను, భాగవతంలోనుంచి కొన్ని భక్తిరస ప్రధాన ప్రార్థన పద్యాలను కూర్చారు ఇంతేగాకుండా, పద్దెనిమిది అధ్యాయాల గీతాశాస్త్రాన్ని నిత్యమూ పారాయణ చేయలేని, అర్థం తెలుసుకోలేనివారు కూడా ముక్తి మార్గంలో నడవడానికి వీలుగా ఉండేటందుకు శ్రీ శ్రీరంగం సూర్యనారాయణ కవిగారు రచించిన "గీతార్థసార కీర్తనము" అనే 18 చరణాల పాటకూడా యీ పుస్తకంలో వుంది. ముక్తికాములకు అవశ్య పఠనీయ గ్రంథం. క్రౌను సైజున 151 పేజీలున్నవి. ఖరీదు రు 1.4.0. శ్రీ బొంతా అప్పలసుబ్బారావు గారు (బి.ఏ.బి. ఎల్., వకీలు,) గీతా ప్రచారక సంఘం శ్రీకాకుళం (శ్రీకాకుళంజిల్లా) అని వ్రాస్తే పుస్తకాలు లభిస్తవి.

మొరాకోలో ఫ్రెంచి విధానం

జనరల్ ఫ్రాంకో విమర్శ

మాడ్రిడ్, ఫిబ్రవరి 10—స్పానిష్ మొరాకో గ్రాండ్ విజీర్ నాయకత్వంలో వచ్చిన కొందరు మొరాకన్ నాయకులను నిన్న కలుసుకొన్నప్పుడు ఫ్రెంచి మొరాకోలో జరుగుతున్న దౌర్జన్యాలను జనరల్ ఫ్రాంకో విమర్శించాడు.

మొరాకో సుల్తాన్‌ను పదభ్రష్టుని చేసి ఫ్రెంచివారు కొత్త సుల్తాన్‌ను నియమించిన పిదప స్పానిష్ మొరాకోలోని మూరిష్ నాయకులు కొత్త సుల్తాన్ అధికారంతో తమకు నిమిత్తం లేకుండా ఫ్రెంచి మొరాకో నుంచి స్పానిష్ మొరాకోను చీలదీయ మంటున్నారు.

స్పానిష్ మొరాకో ప్రజలు ఫ్రెంచివారి చర్యలపట్ల ఆక్షేపణ తెలియజేయడంలో విచిత్రమేమీ లేదని జనరల్ ఫ్రాంకో అన్నాడు.

ఫ్రాంకో విమర్శించినా, మొరాకోలో స్పానిష్ విధానం అంత ఎక్కువ మార్పు పొందకపోవచ్చునని యిక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

నైగీరియా రాష్ట్రాలకు విడిపోయే హక్కు

కొత్త రాజ్యాంగంలో క్లాజు చేర్పబడలేదట

లండన్, ఫిబ్రవరి 10—ఇటీవల లాగోస్‌లో జరిగిన సమావేశంలో నిర్ణయించబడిన విధంగానే నైగీరియా కొత్త రాజ్యాంగంలో రాష్ట్రాలకు విడిపోయే హక్కునిచ్చే క్లాజు చేర్పబడలేదని ఆ సమావేశంపై అధికారికంగా నేడు వెలువడిన నివేదిక తెలుపుతున్నది.

నైగీరియాలోని రాష్ట్రాలకు విడిపోయే హక్కు విషయమై పశ్చిమ రాష్ట్రంలోని 'యాక్షన్ గ్రూప్' సమావేశంలో పరిశీలనకు ఒక మెమొరాండం అందజేసింది.

లాగోస్ రేవు పట్టణాన్ని రాజధానిగా నిర్ణయిస్తూ పశ్చిమ ప్రాంతంతో సంబంధం లేకుండా విడదీసే పక్షంలో తాము విడిపోగలమని సమావేశానికి ముందుగా పశ్చిమ రాష్ట్రం బెదిరించింది.

సమావేశంలో లాగోస్ సమస్యను గురించి ఏ ప్రతినిధివర్గం ప్రస్తావించలేదని, మెమొరాండంపై చర్చకు పిమ్మట రాష్ట్రాలకు విడిపోయే హక్కునిచ్చే క్లాజు కొత్త రాజ్యాంగంలో చేర్పకపోవడానికే నిర్ణయించబడిందనీ నేడు వెలువడిన నివేదిక తెలుపుతున్నది.

అగ్రరాజ్య పంచకం సభ

చర్చ దూరప్రాచ్య సమస్యలకే పరిమితమై వుండాలని పాశ్చాత్య రాజ్యాల సూచన

బెర్లిన్, ఫిబ్రవరి 11—చైనాతోసహా అగ్రరాజ్య పంచకం సమావేశం వేసవికాలంలో జరగాలన్న మొలటాఫ్ ప్రతిపాదనను గురించి నేడు నాలుగున్నర గంటలపాటు చర్చించిన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులు రేపు మరొక రహస్య సమావేశం జరపడానికి నిర్ణయించారు.

ఎజెండాలోని కడపటి అంశమైన ఆస్ట్రియా శాంతిసంధిని గురించి చర్చించడానికి పూర్వమే ఈ రహస్య సమావేశం రేపు జరుగుతుంది.

దూరప్రాచ్య సమస్యలకు మాత్రమే చర్చ పరిమితమై వుండే పక్షంలో చైనాతో సమావేశానికి అంగీకరించగలమన్న పాశ్చాత్యరాజ్యాల సూచనకు సోవియెట్ విదేశాంగమంత్రి మొలటాఫ్ ఇంకా స్పష్టమైన సమాధానమీయలేదని సమావేశ వర్గాలవారు అన్నారు.

ప్రపంచంలో ఉద్రిక్తతకు సంబంధించిన అంశాలన్నిటిపైన మొత్తంమీద చర్చ జరగాలనే రష్యనులు కోరుతున్నారు.

రేపు మరొక రహస్య సమావేశం జరగగలదన్న ప్రకటననుబట్టి ఉభయ పక్షాలవారి మధ్య సమాధానానికి అవకాశం లేనంత తీవ్ర పరిస్థితి ఏర్పడి వుండలేదని పరిశీలకులు భావిస్తున్నారు.

క్రిందటి సోమవారంనాటి రహస్య సమావేశంలో పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు చైనీస్ రిపబ్లిక్‌తో జరిగే అగ్రరాజ్య పంచకం సభలో ముఖ్యంగా కొరియా, ఇండో-చైనా సమస్యలను మాత్రమే చర్చించాలని సూచించారు.

వచ్చేవారంలో జరిగేదగు సమావేశ కార్యక్రమాన్ని శనివారంనాడు సమావేశమై ఏర్పాటు చెయ్యవలసిందిగా విదేశాంగ మంత్రులు నిపుణులకు సూచించారు.

విదేశాంగ మంత్రులు శనివారంనాడు కూడా సమావేశం కాగలరనుకుంటున్నారు.

ఆస్ట్రియా సమస్యపై చర్చ

బెర్లిన్, ఫిబ్రవరి 12—ఆస్ట్రియా శాంతి ఒడంబడికపై విదేశాంగ మంత్రులు నేటి మధ్యాహ్నం సమావేశమైనప్పుడు ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసి తొమ్మిది సంవత్సరాలైనప్పటికీ ఒడంబడిక లేకుండా కొనసాగుతున్న ఆక్రమణను...

కొరియాలోని భారత రక్షక సైన్యం

ఇండియాకు రెండవ జట్టు పయనం

ఇంచాన్ (కొరియా), ఫిబ్రవరి 11—కొరియాలోని భారత రక్షక సైన్యానికి చెందిన రెండవ జట్టు నేడు పాన్‌మున్‌జాన్ నుంచి ట్రెయిన్‌లలో ఇక్కడకు వచ్చింది.

ఈ జట్టు సభ్యులు నేటి మధ్యాహ్నం ఇక్కడనుంచి "మగాఫతి" అనే నౌకలో హాంగ్‌కాంగ్, సింగపూర్‌ల మీదుగా బయలుదేరి, బహుశా ఫిబ్రవరి 23వ తేదీ ప్రాంతానికి మద్రాసు చేరతారు.

తటస్థ దేశాలకు పోనున్న యుద్ధ ఖైదీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—మార్పిడిని నిరాకరిస్తూ తటస్థ దేశాలకు పోనున్న చైనీస్, కొరియన్ యుద్ధ ఖైదీలు మొత్తం 88 మంది ఢిల్లీలో వుంచబడగలరని నేడిక్కడ తెలుస్తున్నది.

భారత రక్షక సైన్యం తొలి జట్టుతో కూడా ఇండియాకు తీసుకొని రాబడుతున్న ఈ ఖైదీలలో 29 మంది ఇండియాలో స్థిరపడాలని కోరుతున్నారనీ, తక్కినవారు తాము ఏ దేశానికి వెళ్ళవలసిందీ ఇంకా సరిగా నిర్ణయించుకోలేదనీ తెలుస్తున్నది.

వీరి భవితవ్యాన్ని ఇండియా ప్రభుత్వం మిత్రరాజ్య సమితితో సంప్రతించి నిర్ణయించేవరకు వీరు ఢిల్లీలోనే వుండగలరట.

భద్రతా సంఘానికి ఈజిప్టు ప్రతినిధి

కైరో, ఫిబ్రవరి 10—ఇటీవల ఇండియాలో పర్యటించి తిరిగి వచ్చిన ప్రఖ్యాత ఈజిప్షియన్ పత్రికా రచయిత డాక్టర్ మహమ్మద్ అజ్మీ భద్రతా సంఘానికి ఈజిప్టు ప్రతినిధిగా నియమింపబడినట్లు నేడిక్కడ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

భద్రతాసంఘంలో, సూయజ్ కాలువలో నౌకల ప్రయాణాలకు సంబంధించి ఇజ్రాయెల్ చేసిన ఫిర్యాదుపై జరిగే చర్చలో ఈయన పాల్గొంటారు. ఈయన ఇక్కడ నుంచి రేపు న్యూయార్క్‌కు బయలుదేరి వెళుతున్నారు.

తూర్పు జర్మనీలో అశాంతి సూచనలు

ఎక్కడా కానరాలేదని పత్రికా రచయిత ప్రకటన

హాలే (తూర్పు జర్మనీ), ఫిబ్రవరి 11—గత సంవత్సరం జూన్ 17వ తేదీని కార్మికుల తిరుగుబాటుకు పిమ్మట సైనికంగా బందోబస్తు చెయ్యలేదుగాని అశాంతి ఆందోళనలు మాత్రం ఎక్కడా కానరాలేదని రాయిటర్ ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నాడు.

ఈ విలేకరి ఇంకా ఈ విధంగా తెలుపుతున్నాడు—

"సోవియెట్ ఆక్రమణలోని తూర్పు జర్మనీలో 150 మైళ్ళవరకు కారులో వెళ్ళినాను యిష్టమొచ్చినంత దూరం దానికి తూర్పు జర్మన్ ప్రభుత్వం అనుమతించింది. "కార్మికుల అశాంతికి కేంద్రాలను కొన్ని ల్యూనా కెమికల్ వర్క్సును, హాలేనగరాన్ని నేను సందర్శించాను.

"పాశ్చాత్య రాజ్యాల పత్రికా విలేకరిని తూర్పు జర్మనీలో యింత స్వేచ్ఛగా ప్రయాణం చెయ్యనీయడానికి యిదే మొదటిది.

"ల్యూనాకు వెళ్ళి తిరిగి వచ్చేలోపుగా నాకు పదిమంది పోలీసులు మాత్రమే ఒకచోట కనిపించారు.

"ప్రతిచోట స్త్రీలు పిల్లలు, వృద్ధులు మాత్రమే దుకాణాలలో ఏదో కొంటూ, కనిపించారు.

"ల్యూనా ఫ్యాక్టరీల వెలుపల రాత్రిపూట కాపలా వుంటుందన్నారు. కాని, నేను వెళ్ళినప్పుడు నాకు అక్కడ ఎవరూ కనిపించలేదు.

జర్మనీలో సోవియెట్ ప్రాజెక్టులకు అనుకూలంగా కార్మికుల సంతకాలు చేసిన కాగితాలను చూశాను కార్మికులు తమకు తామే సంతకాలు చేశారని యిష్టం లేనివారు చెయ్యలేదని రాజకీయ సమావేశాలకైనా ఎవరైనా యిష్టం వుంటేనే రావచ్చుననీ అన్నారు.

నగరిలో మశూచి ముగురిమరణం

నగరి, ఫిబ్రవరి 9—ఇక్కడ మశూచి వ్యాధి ఉధృతంగా వ్యాపిస్తున్నది ఇప్పటికే ఎనిమిదిమందికి వ్యాధి సోకింది. వారిలో ముగ్గురు చనిపోయారు. ఆరోగ్యశాఖాధికారులు వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నారు.

ఇటీవల యిక్కడ ప్రారంభమైన కలరా వ్యాధి తగ్గుముఖం పట్టింది.

దేశంలో ఉప్పు పంట

లైసెన్సులేని భూమి పరిమితిని 10 నుంచి 2½ ఎకరాలకు తగ్గించడానికి నిర్ణయం

(మన ఢిల్లీ కార్యాలయం నుంచి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—లైసెన్సు లేకుండా ఉప్పు పండించే కొండ్ర పరిమితిని ఇంతకు 10 ఎకరాలనుంచి 2½ ఎకరాలకు తగ్గించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ నిర్ణయం 12 నెలలలో అమలు పరచబడగలదట.

1948 లో ఉప్పు లోటు ఏర్పడినప్పుడు, ఏ వ్యక్తి అయినా లైసెన్సు లేకుండా 10 ఎకరాల నేలలో ఉప్పు పండించుకోవచ్చునని ఇండియా ప్రభుత్వం అనుమతి నిచ్చింది. అయితే, ఈ అనుమతిని చాలమంది దుర్వినియోగం చేసి, వ్యక్తికి 10 ఎకరాల చొప్పున ఎక్కువ నేలలో భారీ యెత్తున ఉప్పును ఉత్పత్తి చెయ్యడం ప్రారంభించారు.

గాంధీ-ఇర్విన్ ఒడంబడిక ప్రకారం ఉపయోగం కోసం మాత్రమే ప్రజలు ఉచితంగా ఉప్పు పండించుకోవచ్చునని చెప్తున్నది ఫ్యాక్టరీ ఉప్పుతో పోటీగా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చెయ్యబడే ఉప్పు కొన్ని ప్రమాణాలకు లోబడవలసి వుంది ఉప్పు పన్నును చెల్లించవలసికూడా వుంది.

ఈ పరిస్థితులలో లైసెన్సులు గల ఫ్యాక్టరీ యజమానులు, తమ ప్రాంతీయ రాష్ట్రాలు చేసిన విజ్ఞప్తులను పురస్కరించుకొని పై నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం చేసినట్లు తెలుస్తున్నది.

పదేసి ఎకరాలలో లైసెన్సులు లేకుండా ప్రస్తుతం ఉప్పును పండిస్తున్నవారు లైసెన్సులు తీసుకోడానికి, లేక నేల పరిమితిని 2½ ఎకరాలకు తగ్గించుకోడానికి వీలుగా ఈ నిర్ణయం ఏడాది గడువుపై అమలులోకి రావాలని నిర్ణయించబడిందట.

కుటీర పరిశ్రమల నిపుణుల రాక

ఇండియాలో చిన్న చిన్న పరిశ్రమలను, గృహపరిశ్రమలను అభివృద్ధి చెయ్యడానికి కేంద్ర ప్రభుత్వపు ప్రణాళిక సందర్భంలో ఉత్తర ఇండియాలో పర్యటిస్తున్న అమెరికన్ స్వీడిష్ నిపుణులు త్వరలో బొంబాయి మద్రాసు రాష్ట్రాల పర్యటనకు బయలుదేరుతున్నారు.

కుటీర పరిశ్రమల కోసం ఒక శిక్షణ సంస్థను నెలకొల్పే ప్రతిపాదన ఆలోచనలో కలదు.

ఈ విదేశీ నిపుణులు మెస్సర్స్ రేమండ్ మిల్లర్, శెల్ఫ్ వెన్స్, రాయి అలెగ్జాండర్, సీక్ హాగ్ శెక్, హన్స్ గూడ్స్ టార్మ్ నేడు ప్రధాని నెహ్రూతో విందారగించారు.

ఉక్కు కర్మాగారం

ఎక్కడ నెలకొల్పాలనే విషయం సోమవారం నిర్ణయించబడగలదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—కొత్త ఉక్కు కర్మాగారం ఎక్కడ నెలకొల్పబడేదీ స్థల నిర్ణయం సోమవారం జరుగగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ఆదివారం జరగగల మంత్రివర్గ సమావేశంలో పాల్గొనవలసిందిగా పశ్చిమ బెంగాల్, బీహారు, ఒరిస్సా, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రులు నలుగురూ ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డారు. తమ తమ ప్రాంతాలలో ఈ కర్మాగారం నెలకొల్పబడాలని ఈ నాలుగు రాష్ట్రాలు కోరుతున్నాయి.

ఈ కర్మాగారాన్ని ఒరిస్సాలోని రూర్కెలాలో నెలకొల్పబడడం మంచిదని జర్మన్ నిపుణులు సిఫారసు చేసివున్నారు ముడిపదార్థాలు, శ్రమశక్తి, విద్యుచ్ఛక్తి మొదలైనవి చవుకగా లభించే అవకాశం వుండడం వల్లనే ఆ స్థలాన్ని వారు సిఫారసు చేశారు.

అయితే, జర్మన్ నిపుణుల సిఫారసుకు వ్యతిరేకంగా మధ్య ప్రదేశ్ ఆందోళన లేవదీసింది. ప్రాంతీయ వాదులకు బలవల్లనే వీరి హక్కులు ఉపేక్షించబడ్డాయని అది పేర్కొంటున్నది.

మొత్తంమీద ఈ కర్మాగార స్థాపనలో అన్ని రాష్ట్రాల అంగీకారాన్ని సంపాదించడానికి ప్రయత్నం జరుగుతున్నది అయినా, జర్మన్ నిపుణుల సిఫారసులను వదులుకోవడం బహుశా వుండకపోవచ్చునంటున్నారు.

వ్యవసాయాభివృద్ధి మార్గాల పరిశోధన

కొత్త ప్రణాళికలకు కోటిరూపాయలు మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—వ్యవసాయాభివృద్ధికి, పశువాభివృద్ధికి నిర్దేశించబడిన పరిశోధన ప్రణాళికలకు భారత వ్యవసాయ పరిశోధక సంఘం కార్యవర్గం నేడు ఒక కోటి రూపాయలను మంజూరు చేసింది

భారత వ్యవసాయ పరిశోధక సంఘానికి చెందిన ఆర్థిక స్థాయీ సలహా సంఘం ఈ ప్రణాళికలను ఈనెల 8 ఆమోదించినవి దేశంలోని వేర్వేరు రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో ఇవి నిర్వహించబడగలవని తెలుస్తున్నది

ఆసియా రాజ్యాలకు రష్యా సహాయం

బేషరతుగానే జరగగలదని మెన్షికోవ్ వివరణ

కాండీ, ఫిబ్రవరి 11—ఆసియా దూరప్రాచ్యాల ఆర్థిక సభలో పాల్గొనడానికి వచ్చిన సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు మిష్యూర్ మెన్షికోవ్ నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ప్రసంగిస్తూ బయటి దేశాలకు రష్యా వాగ్దానం చేసిన సాంకేతిక సహాయానికి ఎట్టి షరతులు లేవని, ఆ సహాయానికి బదులుగా తాము ఎట్టి సౌకర్యాలను కోరబోమని అన్నాడు

ఆసియా దూరప్రాచ్య దేశాలు సహాయం కోరితే బాహాటంగా సహాయం చేస్తే, అలా సహాయం చేసే దేశం సహాయం పొందే దేశాల నుంచి రాజకీయం గాగాని, ఆర్థికంగాగాని, ఇతర తాగాని ఎట్టి సౌకర్యాలను కోరరాదనే సోవియెట్ యూనియన్ విశ్వసిస్తున్నదని మిష్యూర్ మెన్షికోవ్ అన్నాడు

ఇండియా, పాకిస్తాన్ బర్మా, ఇండోనీసియా, లంక, ఆఫ్ఘనిస్థాన్, థాయ్‌లెండ్, జపాన్, ఫిలిప్పైన్స్, నేపాల్, మలయా, బ్రిటిష్ బోర్నియోల ప్రతినిధులు వచ్చే అక్టోబర్ మాసప్రాంతంలో రష్యాకు వచ్చి అక్కడి పరిశ్రమాభివృద్ధిని పరిశీలించవలసిందిగా తాను చేసిన ప్రతిపాదనను అధికారపూర్వకమైన ఆహ్వానంగా భావించవచ్చునని కూడా ఆయన అన్నాడు

అమెరికా, రష్యాల వాదం

అమెరికా ఆర్థికంగా విషమస్థితి నెదుర్కొంటున్నదా లేదా అన్న సమస్యపై బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులకు, సోవియెట్ ప్రతినిధికి మధ్య నేడు వాదోపవాదాలు జరిగాయి

అమెరికా ఆర్థికంగా ఎట్టి క్లిష్టస్థితిని ఎదుర్కొనడం లేదని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ ఫిలిప్ కోప్ చేసిన ప్రకటనకు సోవియెట్ ప్రతినిధి మిష్యూర్ మెన్షికోవ్ నేటి సమావేశంలో సవాల్ చేస్తూ గత సెప్టెంబర్‌లో అమెరికాలో జరిగిన సమావేశంలో 300 మంది ప్రతినిధుల సమక్షంలో ఈ అంశం అంగీకరించబడ్డదన్నాడు.

అమెరికన్ ప్రతినిధి మిస్టర్ మెరిల్ గోనిక్ సమాధానమిస్తూ తాను కూడా ఆ సమావేశంలో పాల్గొన్నానని అమెరికాలో ఆర్థిక మాంద్యం మాట రాలేదనీ, ఒక వేళ సొంతం అయినా వంతులవరకు మాంద్యాన్ని ఎదుర్కొనదగు చర్యలు గైకొనబడవచ్చునని భావించబడ్డదని అన్నాడు

ఇండియా సూచన

కాండీ, ఫిబ్రవరి 10—ఆసియా దూరప్రాచ్య దేశాలకు విదేశాల నుంచి ఇతోధికంగా సహాయం అందాలని నేటి ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘ సమావేశంలో ఇండియా ప్రతినిధి శ్రీ కె. బి. లాల్ అన్నారు

ఈ సహాయం త్వరలో అందని పక్షాన ఆసియా దూరప్రాచ్యాలలోని దేశాలు ప్రస్తుత జీవన ప్రమాణాన్ని నిలుపుకోజాలవని, ఆసియా దూరప్రాచ్య దేశాలకు సహాయం చెయ్యడానికి సిద్ధపడుతున్న రష్యా యింకా సముదారమైన ప్రతిపాదనలు చెయ్యాలని, ఇండియాలో జనాభా హెచ్చుదలకుతగిన ఉత్పత్తిలేక దారిద్ర్యం ఏర్పడడమే ప్రధాన సమస్యగా వున్నదని శ్రీ కె. బి. లాల్ అన్నారు

ఈ ప్రతిపాదనను రష్యా చిత్తశుద్ధితో చేసిందనే తాను తలపోస్తున్నానని అమెరికన్ ప్రతినిధి అన్నాడు

చెకోస్లోవేకియా ప్రతినిధి ప్రసంగించడానికి లేవగానే సోవియెట్ ప్రతినిధి మిష్యూర్ మెన్షికోవ్ సమావేశం నుంచి వెళ్ళిపోయి, ఆ ప్రసంగం పూర్తికాగానే వచ్చాడు

మైసూరు బడ్జెట్టు

ఈసారి కోటిన్నర లోటు రాగలదట

బెంగుళూరు, ఫిబ్రవరి 11—మైసూరు రాష్ట్రం 1954-55 బడ్జెట్‌లో దాదాపు కోటిన్నర రూపాయలలోటు వుండగలదని తెలుస్తున్నది.

ఈసారి ప్రభుత్వం పెద్ద పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు, పరిశ్రమ, విద్యుచ్ఛక్తి అభివృద్ధి ప్రణాళికలు తలపెట్టడం వల్ల ఇంత లోటు కలుగుతుందని తెలుస్తున్నది

బళ్ళారి జిల్లాలో పైరి వేటు పెట్టబడితో పరిశ్రమ నెలకొల్పడానికి ఆలోచన జరుగుతున్నది. బళ్ళారి జిల్లాలో మాత్రమే రెండున్నర లక్ష ఎకరాల నల్ల రేగడి భూమి వున్నది. ఇంతేకాక, ఈ కొత్త జిల్లాలో చక్కెర, పొగాకు, వనస్పతి మున్నగు పరిశ్రమలు నెలకొల్పడానికి, ఖద్దరు, ఇన్ని మున్నగు కుటీరపరిశ్రమలను నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి

6 లక్షల టన్నుల బర్మా బియ్యం దిగుమతి

ఒడంబడికపై త్వరలో సంతకాలు జరుగగలవట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—ఈ ఏడాదిలో బర్మానుంచి ఆరులక్షల టన్నుల బియ్యం దిగుమతి చేసుకోనబడుతుందని ఇందుకోసం ఇండియా బర్మా ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒడంబడికపై త్వరలో సంతకాలు జరుగగలవని భావించబడుతున్నది

ఈ విషయాన్ని సూచిస్తూ నిల్వ చేయడం కోసం ఈ బియ్యం దిగుమతి చేసుకోబడుతున్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

ఈ బియ్యం ధర విషయం సూచించబడలేదు. కాని, 40 కోట్ల రూపాయల విలువగల బియ్యం దిగుమతి చేసుకొనబడుతుందని భావింపబడుతున్నది

బర్మా ప్రభుత్వంతో ప్రయివేట్ వ్యాపారులు నేరుగా జరపడానికి అధికారం ఇవ్వబడలేదని తెలుస్తున్నది

దంత వైద్యంలో పరిశోధన

యునైటెడ్ బ్రేవర్సు కంపెనీచే విద్యార్థి వేతనం బహూకరణ

మద్రాసు, ఫిబ్రవరి 9—బొంబాయిలోని యునైటెడ్ బ్రేవర్సు లిమిటెడ్ కంపెనీవారు దంతశాస్త్రంలో పరిశోధన జరిపే నిమిత్తం ఈ ఏడాది విద్యార్థి వేతనాన్ని బహూకరిస్తారు ఈ వేతనం పేరు 'గిబ్స్ డెంటల్ రీసెర్చి స్కాలర్ షిప్పు'. గత రెండు ఏళ్ళలో కూడా ఈ విద్యార్థి వేతనం బహూకరించబడింది.

ఈ కంపెనీవారికి 'గిబ్స్ యస్. ఆర్. టూత్ పేస్టు' డిస్ట్రిబ్యూటర్లుగా వున్నారు ప్రారంభంలో విద్యార్థి వేతనం రెండు ఏడాదికి 5 వేల రూపాయలు ఇవ్వబడాయి 1953లో ఇది 7,500 రూపాయలకు పెంచబడింది

ఈ ఏడాదిలో కూడా అదే మొత్తం బహూకరించబడుతుంది అఖిల భారత దంతవైద్యుల సంఘం తొమ్మిదవ మహాసభ బొంబాయిలో ఫిబ్రవరి 14వ తేదీన జరుగుతుంది ఈ మహాసభను బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జి దేశాయ్ ప్రారంభిస్తారు విద్యార్థి వేతనం బహూకరణ విషయం ఈ సభలో ప్రకటించబడుతుంది అఖిలభారత దంతవైద్యుల సంఘానికి ఈ సొమ్ము ఇవ్వబడుతుంది దంతరోగాల గురించి పరిశోధన జరపడానికి ఇది వినియోగించబడుతుంది పరిశోధన కార్యక్రమాన్ని నిర్వహించడానికి దంతవైద్య నిపుణులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీ నియమించబడింది. పరిశోధనకు అవసరమైన సమాచారం చాలా స్వీకరించబడింది. దీని ఆధారంతో రెండు వ్యాసాలు తయారు చేయబడ్డాయి ఈ వ్యాసాలు మహాసభలో చదువబడతాయి

ఇండియాలో విద్యా విధానాభివృద్ధి కృషి

అమెరికాలో భారతీయ ఉపాధ్యాయుల పర్యటన

న్యూయార్క్, ఫిబ్రవరి 9—విద్యా విధానం అభివృద్ధికి ఇండియా తలపెట్టిన పథకాలకు అమెరికా అంతట ఉపాధ్యాయవర్గాలలో విశేషమైన ఆసక్తి కలిగించింది

ఇండియాలో సెకండరీ పాఠశాలల పునర్నిర్మాణానికి తగు సిఫారసులను చేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం నియమించిన ఒక ఉపాధ్యాయులసంఘం ఈ కొత్త ప్రణాళికల సందర్భంగా అమెరికాలో పర్యటిస్తూ అక్కడి పాఠశాలలను సందర్శిస్తున్నది

ఈ ప్రణాళిక నిర్వహణకు ఫోర్డ్‌సంస్థ గ్రాంటు ద్రవ్యాన్ని మంజూరు చేసినప్పటికీ మునుపూర్తిగా ఇండియానుసంబంధించినదే. విద్యా విధానం అభివృద్ధికి సంబంధించిన యిటువంటి ప్రాజెక్టు యింతవరకు ఎక్కడా తలపెట్టబడలేదని ఒక నిపుణుడు అన్నాడు.

ఈ జట్టులో శ్రీ ఎస్. వి. రాజ్‌ఖోవా (జోర్హాట్), డాక్టర్ ఇ. ఏ. పైరన్ (ఢిల్లీ), ఎస్. ఎస్. పన్నడికర్ (బొంబాయి), మిస్టర్ కె కురువిల్ల జాకబ్ (మద్రాసు) కలరు.

ఇండియాలోని ఉన్నత పాఠశాలలలో గరపబడుతున్న విద్యా విధానాన్ని వీరు ఏడువారాల పర్యటనలో పరిశీలించారు. డెన్మార్క్, బ్రిటన్‌లు దర్శించారు. యిప్పుడు అమెరికన్ ఉన్నతపాఠశాలలలోని విద్యా విధానాన్ని, ఉపాధ్యాయుల శిక్షణ విధానాన్ని పరిశీలిస్తున్నారు.

రెండు నేపాలీ గ్రామాల దగ్ధం

ఖట్మండూ, ఫిబ్రవరి 10—తూర్పు నేపాల్‌లోని మహోత్తిరి జిల్లాకు చెందిన రెండు గ్రామాలను కోపోద్రిక్తులైన 2,500 మంది ప్రజలు గత వారంలో తగులబెట్టారని ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది ఈ రెండు గ్రామాలలోను మొత్తం 500 గుడిసెలు వున్నవి ఈ గుడిసెలలో దొంగలకు బందిపోట్లకు ఆశ్రయమివ్వబడుతున్నదన్న అనుమానంతో కోపోద్రిక్తులైన ప్రజలు ఆ గుడిసెలన్నింటినీ తగులబెట్టారు. దీనిని గురించి వెంటనే విచారణ జరపాలని నేపాల్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

(11 వ పేజీ తరువాయి)

అవసరమైనచో విచారణ కమిటీవారు మద్య నిషేధం రద్దును సిఫారసు చేయగలరని నేను ఆశిస్తున్నాను

"అలా కానందున ప్రభుత్వం లేని ప్రతిష్ఠ కోసం ప్రాకులాడడమే ప్రధానంగా పెట్టుకుని మద్యనిషేధాన్ని కొనసాగించడానికి నిర్ణయించే పక్షంలో గీతకానివారు తమ జీవనాధారాన్ని నిలబెట్టుకోడానికి గానూ స్వయంగా మద్యనిషేధం అంతం చేయడానికి అవసరమైనచర్యలన్నీ తీసుకోవలసి వస్తుంది"

ఇండియాలో పారిశ్రామిక కార్మికుల సంక్షేమం

యజమానుల బాధ్యతను గురించి బొంబాయి కార్మికశాఖామంత్రి శ్రీ షా ఉద్బోధ

మద్రాసు, ఫిబ్రవరి 11—సంఘ శ్రేయస్కర కార్యక్రమాలలో పరిశ్రమలు ఒక భాగమని, సాంఘిక సంతృప్తికి పరిశ్రమలు ఎంతవరకు తోడ్పడుతున్నాయనే దానినిబట్టే వాటి మంచి చెడ్డలు నిర్ణయించబడగలవని నేడు అఖిల భారత కార్మిక సంక్షేమ అధికారుల సంఘం ద్వితీయ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ బొంబాయి లేబర్, ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ శాంతిలాల్ షా పేర్కొన్నారు.

అభివృద్ధినిగాని, దివాలాను గాని పరిశ్రమల యజమానులు, కార్మికులు కలిసే అనుభవించవలసి వుంటుందని శ్రీ షా అన్నారు ఉభయ పక్షాలు తమ తమ లోటుపాటులను సర్దుబాటు చేసుకొంటూ పురోగమించడమే మన సంక్షేమ రాజ్యాంగపు లక్ష్యమన్నారు.

నిరుద్యోగ నిర్మూలనకు ప్లానింగ్ కమిషన్ రూపొందించిన 11 సూత్రాల ప్రణాళిక అన్ని రాష్ట్రాలకు అందజేయబడిందన్నారు

ఈ సమావేశం రాజాజీ హాలులో జరిగింది. సమావేశాన్ని మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ ప్రారంభించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు మిస్టర్ హంటర్ ప్రతినిధులకు స్వాగతం చెప్పారు సంయుక్త గౌరవ కార్యదర్శి శ్రీ శంకర్ మంత్రులు, ఉన్నతాధికారుల సందేశాలను చదివారు

సమావేశానికి ఇండియా మొత్తంమీద 300 మంది ప్రతినిధులు హాజరైనారు సమావేశం తమిళప్రార్థనాగీతంతో ప్రారంభమైంది రేపు 14వ తేదీవరకు ఈ సమావేశం జరుగుతుంది.

గత సంవత్సరం ఏప్రిల్ నెలలో బొంబాయిలో ప్రథమ సమావేశం జరిగిననాటినుంచీ ఇంతవరకు ఈ సంఘం చేసిన పనిని అధ్యక్షుడు శ్రీ షా సమీక్షించారు ఆధునిక పారిశ్రామిక విధానాలను దేశంలోను, ఫ్యాక్టరీలలోను కూడ కష్ట సమస్యలను కలిగిస్తున్నాయని ఆయన అన్నారు ఇండియాలో కార్మికవర్గం క్రమబద్ధంగా అభివృద్ధిపొందలేదని, కార్మికుల గృహవసతి విషయంలో చెయ్యవలసినంత చెయ్యబడలేదని ఆయన అన్నారు కార్మిక సంక్షేమ కార్యక్రమాలన్నిటినీ ఏకీకరించి పెద్దయెత్తున విస్తరించబడాలని, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం నిర్మాణాత్మకంగా కృషి చెయ్యాలని ఆయన ఉద్బోధించారు; ముఖ్యంగా కార్మిక సంక్షేమాన్ని ప్రభుత్వం సంరక్షిస్తుందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగినట్లుగా పారిశ్రామిక యజమానులు ప్రవర్తించాలని ఆయన పేర్కొన్నారు.

కుంభమేళా విషాద సంఘటన

యు. పి. గవర్నర్ విజ్ఞప్తి

లక్నో, ఫిబ్రవరి 11—నేడు ఉత్తరప్రదేశ్ శాసనసభల సంయుక్త సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ గవర్నర్ శ్రీ మున్షీ ఉపన్యసించిన సందర్భంలో ముఖ్యంగా కుంభమేళాలో జరిగిన దారుణ సంఘటన ప్రస్తావించాడు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న జాగ్రత్తలు, చేసిన ఏర్పాట్లు వివరించి, ఇంతగా చేసినప్పటికీ అతిఘోర విషాదకర సంఘటన జరగడం మరింత సంతాపకరమని ఈ ఉపన్యాసంలో శ్రీ మున్షీ పేర్కొన్నాడు

ఈ సంఘటనకు గల కారణాన్ని విచారించడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీతో పూర్తిగా ప్రజలు సహకరించాలని ఆయన వినతి చేశాడు

బర్మాషెల్ కొత్తరకం పెట్రోలుకు గిరాకీ

బొంబాయి, ఫిబ్రవరి 11—బర్మాషెల్‌వారు కనిపెట్టిన కొత్తరకం ఐ. సి. ఏ. పెట్రోలుకు చాల గిరాకీగా వున్నదని బర్మాషెల్ జనరల్ మార్కెటింగ్ మేనేజరు మిస్టర్ జె. ఎఫ్. సెన్కిర్ నేడు పత్రికా ప్రతినిధులతో అన్నాడు దీనికి అమెరికాలోకూడా చాల గిరాకీ వుందని ఆయన అన్నాడు.

మార్పిడి పొందని 88 మంది యుద్ధ ఖైదీల భవితవ్యం

సమితి సెక్రటరీ-జనరల్‌కు ఇండియా లేఖ

మిత్రరాజ్యసమితి కార్యాలయం, ఫిబ్రవరి 11—మార్పిడిని నిరాకరిస్తూ తటస్థ దేశాలకు పోనున్న 88 మంది కొరియా యుద్ధఖైదీల సమస్య, కొరియాలో యుద్ధఖైదీల శిబిరంలో తోటి ఖైదీలను హత్య చేసినట్లు నేరారోపణ చేయబడిన 17 మంది ఖైదీల విచారణ సమస్య ఇండియా మిత్రరాజ్య సమితి సెక్రటరీ-జనరల్ డాక్టర్ హామర్ షెల్డ్ దృష్టికి తెచ్చినట్లు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నాడు.

ఈ సమస్యలపై సెక్రటరీ-జనరల్ సమితి న్యాయశాస్త్ర సలహాదారుల సలహా కోరినట్లు తెలుస్తున్నది.

తాను సూచించినట్లు జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడివుంటే ఇండియా బహుశా ఈ సమస్యలను చర్చకు ప్రతిపాదించివుండును

ప్రస్తుతం సమితి వర్కింగ్ కమిటీ సంఘంలో ఇండియా ప్రతినిధిగా వున్న శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ సమస్యలపై సెక్రటరీ-జనరల్‌కు వేరువేరుగా రెండు లేఖలు వ్రాశాడు శ్రీ మీనన్ నిన్న డాక్టర్ హామర్ షెల్డ్‌ను కలుసుకున్నారు కూడా, నిన్న ఆదరిమంతమున కొన్ని కామన్వెల్త్ దేశాల ప్రతినిధులతోను, కొన్ని యూరోపియన్ దేశాల ప్రతినిధులతోను సంప్రతింపులు జరిపాడు

మిత్రరాజ్యసమితి బాధ్యత

తటస్థ దేశాలకు పోనున్న 88 మంది యుద్ధఖైదీల సమస్యకు సంబంధించినంతవరకు, వారిని స్వీకరించడానికి ఏయే తటస్థ దేశాలు సిద్ధంగా వున్నాయో తెలుసుకోవలసిన బాధ్యత ప్రధానంగా మిత్రరాజ్యసమితిది వున్నదనీ, ఆయా దేశాలకు వారిని పంపించడానికి తగు ఏర్పాటు చేయడానికి తాను సంసిద్ధంగా వున్నాననీ ఇండియా సెక్రటరీ-జనరల్ హామర్ షెల్డ్‌కు స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది

పోతే, హత్యానేరం ఆరోపించబడిన 17 మంది యుద్ధఖైదీల విషయంలో యూఎన్, సాని పట ఉభయ సైనిక కార్యాలయాలు విభిన్న వాదనలు ప్రదర్శిస్తున్నందున పరిస్థితి కొంత క్లిష్టంగా వున్నట్లు తెలుస్తున్నది పైగా ఈ హత్యా విచారణలో సాక్ష్యం చెప్పవలసి వున్న కొందరు సాక్షులను విడిచిపెట్టివేశారని మండలానికి రావివ్వడానికి సమితి సైనిక కార్యాలయం నిరాకరిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

హత్యానేరం మోపబడిన ఖైదీలు

శిబిరంలో తోటిఖైదీలను హత్య చేసినట్లు నేరారోపణ చేయబడిన 17 మంది చైనీస్, ఉత్తర కొరియన్ యుద్ధఖైదీలు ఫిబ్రవరి 23వ తేదీని భారత రక్షక సైన్యం చే సమితి సైనిక కార్యాలయానికి అప్పగించి వేయబడగలరని తమకు హామీ యివ్వబడినట్లు దక్షిణ కొరియన్ రక్షణశాఖా మంత్రి అడ్మిరల్ సోన్ వాన్ ఇల్ నేడు సోల్‌లో పత్రికా విలేకరుల గోష్ఠిలో వివరణ చేశారు.

అయితే, ఆ హామీని తమకు ఎవరిచ్చినదీ మాత్రం ఆయన తెల్పలేదు

యుద్ధ విరమణ సంధికి విఘాతాల సమస్య

సోల్, ఫిబ్రవరి 11—ఉత్తర కొరియాకు అదనంగా విమానాలను, యుద్ధసామగ్రిని చేరవేయడం ద్వారా కమ్యూనిస్టులు యుద్ధ విరమణ ఒడంబడికకు విఘాతం కలిగించినట్లు ఆరోపణ చేస్తూ ఈ విషయాన్ని గురించి ఉత్తర కొరియాకు తనిఖీ జట్లను పంపించి వెంటనే దర్యాప్తు చేయించవలసిందిగా కోరుతూ సమితి సైనిక ప్రధాన కార్యాలయం చేసిన విజ్ఞప్తిని కొరియా యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘం తోసిపుచ్చినట్లు నేడు అధికారికొత్యా ప్రకటించబడింది

పాకిస్తాన్, ఫిబ్రవరి 11—పశ్చిమ పాకిస్తాన్ పెట్రోల్ శుద్ధి కర్మాగారాన్ని తిరిగి యథాపూర్వకం పని చేయించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించడానికి ఫ్రాన్సు నుంచి బయలుదేరిన 20 మంది పెట్రోల్ నిపుణులు నిన్న ఇక్కడకు వచ్చారు



బాధ తలనొప్పి జలుబు మరియు జ్వరంనుండి తక్షణం నివారణపొందుటకు

కావలెను

స్క్వేర్‌వర్త్ నగను రశిములు

స్టాకు చేయుటకు

అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ. 50 కు తక్కువకాకుండ అర్డర్లు పంపవలెను

కమీషన్ 10%

సొమ్ము ముందుగా పంపవలెను

పెకముకోరవలె అర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.

స్క్వేర్‌వర్త్ లిమిటెడ్, సిపాయ్‌మెంట్ సి. అర్.,

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్   మద్రాసు-2

నష్టపరిహారం లేకనే దున్నేవానికి భూమి

నిజాం అసెంబ్లీలో పి.డి.ఎఫ్. ప్రతిపాదించనున్న తీర్మానం

సికిందరాబాద్, ఫిబ్రవరి 9—దున్నేవానికి భూమి నష్టపరిహారం లేకుండా చెందేట్లు భారత రాజ్యాంగం 31 వ సూత్రంలో సవరణ చేయాలని హైదరాబాద్ అసెంబ్లీ కోరుతున్నది. అనే తీర్మానాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించనున్నట్లు పి.డి.ఎఫ్ అసెంబ్లీ పార్టీ నేడు స్పీకరుకు నోటీసు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలోను, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలలోను నాన్-గెజిటెడ్ ప్రభుత్వోద్యోగుల, ఉపాధ్యాయుల సంతానానికి ఉచితంగా శిక్షణ ఇవ్వాలని, రొక్కం రూపంగా వృత్తుల కిచ్చే గ్రాంటులను రద్దు చేయాలని, చేనేత కార్మికులకు గ్రాంటులు, అప్పు మంజూరు చేసి, చేనేత వస్త్రాల వ్యాపారానికి తగు సౌకర్యాలు కల్గించాలని, మరి మూడు తీర్మానాలను కూడా పి.డి.ఎఫ్ ప్రతిపాదించనున్నది.

నిజాం గెజెటెడ్ ఆఫీసర్ అరెస్టు

సికిందరాబాద్, ఫిబ్రవరి 9—హైదరాబాద్ ఎలెక్ట్రిసిటీ శాఖ తాలూకు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి చెందిన 25 వేల రూపాయలను దుర్వినియోగం చేశారనే ఆరోపణతో ఒక గెజెటెడ్ ఆఫీసర్, ఐదుగురు ఇతర ఉద్యోగులు నేడు అరెస్టు చేయబడ్డారు.

అభ్యుదయ సాహిత్యం

తెలంగాణా రచయితల గోష్ఠి

హైదరాబాద్, ఫిబ్రవరి 7—తెలంగాణా రచయితల సంఘం తరఫున నేటి సాయంకాలం రెసిడెన్సీ రోడ్డులో నున్న హైదరాబాద్ హిందీ ప్రచార సంఘ కార్యాలయంలో అభ్యుదయ సాహిత్య చర్చాగోష్ఠి జరిగింది. గోష్ఠికి అభినవ పోతన శ్రీ వానమామలై వరదాచార్యులు గారు అధ్యక్షత వహించారు. ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం శ్రీయుతులు దాశరథి, సి. నారాయణరెడ్డి, బి. రామరాజు, మల్లవరపు విశ్వేశ్వరరావు, వేమూరి ఆంజనేయశర్మ, బాధర్, భాగి, గిడుతూరి సూర్యం, హీరాలాల్ మోరియా, డి. రామలింగం, ఆళ్వారుస్వామి, యం. ఆర్. నరసింహారావు, మాదిరాజు రంగారావు, ఇరువంటి కృష్ణమూర్తి, అబ్బరాజు శర్మ, చల్లి కార్జున్, శివరామశర్మ, ఉపద్రష్ట కృష్ణమూర్తి, కులశేఖరరావు, మంగయ్య మున్నగువారు చర్చలో పాల్గొన్నారు.

రచయితల సంఘ అధ్యక్షులు శ్రీ దాశరథి చర్చను ప్రారంభిస్తూ, ముఖ్యంగా రెండు విధములైన సాహిత్యం దేశంలో ఉద్భవిస్తున్నది. ఒకటి కళాత్మకమైన సాహిత్యం. రెండు పరిస్థితులను, సమస్యలను చిత్రించే సాహిత్యం. ఇవి రెండూ అవసరమేనని అన్నారు.

సాహిత్య ప్రయోజనం

తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారు ప్రసంగిస్తూ, ఆధ్యాత్మిక విషయంలో ముందు ఆత్మవిషయం తెలుసుకొని తరువాత ప్రపంచంతో వ్యక్తికి గల సంబంధాన్ని నిర్ణయించుకొన్నట్టే సాహిత్య విషయంలో కూడా అసలు సాహిత్యం ఏమిటో తెలుసుకోవాలన్నారు.

శ్రీ బాధర్ గారు మాట్లాడుతూ, సాహిత్యం వ్యక్తిలో అంతర్భూతమైనది కాని సాధనం చేసేది కాదన్నారు.

శ్రీ భాగి నారాయణమూర్తి గారు ప్రసంగిస్తూ, కాలం మార్పుతో మనుష్యుల అవసరాలు మారుతూ ఉంటాయని, వాటిని గుర్తించినవారు అభ్యుదయవాదులు కారని అన్నారు.

తర్వాత శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావు గారు, శ్రీ గిడుతూరి సూర్యంగారు, శ్రీ హీరాలాల్ గారు మాట్లాడారు.

అధ్యక్షుడు తుదిపలుకు చెప్పిన పిమ్మట రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. నారాయణరెడ్డిగారి కృతజ్ఞతాభివందనలతో గోష్ఠి సమాప్తమైంది.

హైదరాబాద్ సెంట్రల్ జైల్ ఖైదీలకు రిమిషన్ మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 10—హైదరాబాద్ సెంట్రల్ జైల్ ఖైదీలకు ఐదు వందలమందికిపైగా జైల్ నిబంధనల ప్రకారం ఒక నెల రిమిషన్ మంజూరు చేయబడింది. దీని ఫలితంగా 50 మందికిపైగా ఖైదీలు త్వరలో విడుదల చేయబడతారు. ఈ విషయాన్ని నేడు ప్రకటిస్తూ, హైదరాబాద్ హోం మంత్రి శ్రీ డి. జి. బిందూ గారు జైళ్లను ఖైదీలను దిద్దుకొనే గృహాలుగా మార్చి వెయ్యాలని చెప్పారు.

శ్రీ ప్రకాశంగారితో అనంతశయనంగారి చర్చ

కర్నూలు, ఫిబ్రవరి 11—పార్లమెంటు డిప్యూటీ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు ఢిల్లీ వెళుతూ, నేడు ఇక్కడికి వచ్చి ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం గారిని కలుసుకొని మాట్లాడారు. నియోజకవర్గ నిర్ణయ ప్రతిపాదనలకు, ముఖ్యంగా చిత్తూరుజిల్లాలోని తిన సొంతి నియోజకవర్గానికి సంబంధించిన విషయాలనుగురించి ఆయన మాట్లాడినట్లు తెలుస్తున్నది.

వివిధ భాషా ప్రాంతాల జానపదనృత్యగీతాలు

అఖిల హైదరాబాద్ హిందీ ప్రచార సమ్మేళనంలో ప్రదర్శనం

హైదరాబాద్, ఫిబ్రవరి 10—ఈ నెల 13, 14 తేదీలలో స్థానిక విద్యాపీఠ సంఘం భవనంలో అఖిల హైదరాబాద్ హిందీ ప్రచార సమ్మేళనం జరుగుతుంది మహామహోపాధ్యాయదత్తా వాసుదేవ్ పోత్దారుగారు అధ్యక్షత వహిస్తారు. కేంద్ర ప్రభుత్వ మంత్రి డాక్టర్ కేస్కర్ సమ్మేళనం ప్రారంభిస్తారు.

13 వ తేదీ స్వామి రామానందతీర్థ సభికులకు ఆహ్వానిస్తారు. కార్యదర్శి, మంత్రి డాక్టర్ మేల్కోటే నివేదిక చదివిన తర్వాత, సాహిత్య ప్రదర్శన వివరాలను గురించి శ్రీ ఆర్. ఎం. జోషీ గారు ప్రసంగించిన మీదట, సాహిత్య ప్రదర్శనానికి ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు ప్రారంభోత్సవం జరుపుతారు. హిందీసమ్మేళనాన్ని కేంద్రమంత్రి శ్రీ కేస్కర్ గారు ప్రారంభిస్తారు. పిదప విషయ నిర్ణయసభ ఎన్నిక జరుగుతుంది.

రాత్రి సిద్దయ్య పురాణిక్ గారు జానపద గీతోత్సవాలను గురించి ప్రసంగిస్తారు మైసూరు విద్యాశాఖామంత్రి శ్రీ ఎ. జి. రామచంద్రరావు గారు జానపద గీతోత్సవానికి ప్రారంభోత్సవం జరుపుతారు పిదప కోలాటం, లావణి, కాలజ్ఞానం, మున్నగు కన్నడ జానపద గీత ప్రదర్శనం జరుగుతుంది. పిదప జానపద నృత్య ప్రదర్శనం—బుర్రకథ, జానపద స్త్రీ, సోది, సింహాద్రి అప్పన్న, బతుకమ్మ నృత్యం, జానపదగీతాలు.

14 వ తేదీ ఉదయం 8.30 కు శ్రీ మోటూరి సత్యనారాయణగారి అధ్యక్షతన సాహిత్య సమ్మేళనం జరుగుతుంది "కల్పనా" సంపాదకులు శ్రీ భవానీ ప్రసాద్ మిశ్ర ఆధునిక హిందీ సాహిత్యంలోని వివిధ రీతులను గురించి, శ్రీ సేతు మాధవరావు గారు ఆధునిక మరాఠీ సాహిత్యంలోని వివిధ రీతులను గురించి ప్రసంగిస్తారు.

మధ్యాహ్నం విషయనిర్ణయ సభాసమావేశం జరుగుతుంది.

సాయంత్రం 3.0 గంటలకు సాహిత్య సమ్మేళనం రెండవ సమావేశం జరుగుతుంది. శ్రీ మాస్తి వసింగరావు గారు ఆధునిక కన్నడ సాహిత్యంలోని వివిధ రీతులను గురించి, శ్రీ దాశరథి కృష్ణమాచారిగారు ఆధునిక తెలుగు సాహిత్యంలోని వివిధ రీతులను గురించి, డాక్టర్ హమీదుద్దీన్ ఖాదర్ "జోర్" ఉర్దూ సాహిత్యంలోని వివిధరీతుల, పద్ధతులను గురించి చెప్పెస్తారు.

సాయంత్రం హిందీ ప్రచార సమ్మేళనం తీర్మానాలు జరుగుతుంది.

రాత్రి హిందీ జానపద గీతోత్సవం—ఆల్హా, హోలీ నృత్యం, ఫాగ్, భజన్, చక్కీకా గీత్, ఝూలేకా గీత్.

మరాఠీ జానపద గీతోత్సవం, పోవాడా, లావణీ, భజన్.

ఉర్దూ జానపద గీతోత్సవం—లోరీ, షాదీకా గీత్, కవాలీ.

గుంతకల్లుజిల్లా

ఏర్పాటును గురించి ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి అభిభాషణ

గుంతకల్లు, ఫిబ్రవరి 10—ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు గుంతకల్లులో మాలుమిల్లు స్థాపన సందర్భంలో యిక్కడికి వచ్చినప్పుడు ఆయనను గుంతకల్లు జిల్లా నిర్మాణ కార్యాచరణ సంఘంవారు కలుసుకొని గుంతకల్లు జిల్లా నిర్మాణావశ్యకతను తెలియజేశారు. ఈ విషయాన్ని గురించి అనేక వివరాలు తెలియజేస్తూ, వారు ప్రచురించిన కరపత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పించారు.

వారు చెప్పినది ముఖ్యమంత్రి విని ఆ విషయమై పరిశీలన చేస్తున్నామని సమాధానం చెప్పారు.

సత్తెనపల్లి హైస్కూలు రికగ్నిషన్ రద్దు

గుంటూరు, ఫిబ్రవరి 9—గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సత్తెనపల్లిలోని యస్. యస్. యస్. బి. వి యస్. జి. హైస్కూలు రికగ్నిషన్ వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి రద్దు కాగలదని ప్రకటించారు. దీనికి కారణమేమని ఆ హైస్కూలు హెడ్ మాస్టర్ శ్రీ యం. యస్. సుబ్బయ్యశాస్త్రి గారిని ప్రశ్నించగా స్కూలు మేనేజిమెంటు వారు స్కూలు భవనాలను, ఆట స్థలాలను, స్కూలు ధనం స్కూలు పేర పెట్టకుండా తమ పేరిట వుంచుకొనడమే ఇట్టి చర్యకు ముఖ్య కారణమని చెప్పారు.

శాంతిమహాసభ వాయిదా

గుంటూరు, ఫిబ్రవరి 9—కాకినాడలో ఈ నెల 13, 14 తేదీలలో జరగవలసి వున్న అఖిలభారత శాంతి కౌన్సిల్ మహాసభ ఏప్రిల్ నెలకు వాయిదా వేయబడినదని ఆంధ్రరాష్ట్ర శాంతిసంఘం అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు తెలియజేస్తున్నారు.

లోగడ నిర్ణయించినతాటికి డాక్టర్ కిచ్లూ మున్నగు నాయకులు సభకు రాజాలమని తెలిపినందున సభ వాయిదా వెయ్యవలసివచ్చిందని శ్రీ గోపాలకృష్ణయ్య గారు చెబుతున్నారు.

హైదరాబాద్లో కాంగ్రెస్ తిరుగుబాటు దారులు

తిరిగి ప్రవేశించే విషయమై ఉపసంఘం పరిశీలన

సికిందరాబాద్, ఫిబ్రవరి 10—హైదరాబాదులో గత సాధారణ ఎన్నికల సందర్భంలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేసినందుకు సంబంధిత పార్టీనుంచి తొలగించబడిన కాంగ్రెసు వాదులు తిరిగి తాము కాంగ్రెసులో చేరనిమిత్తం పెట్టుకొన్న దరఖాస్తులను హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు ఉపసంఘం ఒకటి త్వరలో పరిశీలిస్తుందని తెలుస్తున్నది.

ఇటీవల కొత్తగా ఏర్పాటు చేయబడిన హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం తొలిసారిగా శ్రీ కె. వి. రంగారెడ్డిగారి అధ్యక్షతను నేడిక్కడ సమావేశమై ఈ నిర్ణయాన్ని చేసింది.

పశ్చాత్తాపం ప్రకటిస్తూ గత సాధారణ ఎన్నికలలో ఎదురు తిరిగిన కాంగ్రెసువాదులనుంచి కొన్ని దరఖాస్తులు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి అందినట్లు ప్రకటించబడింది. ఇలా దరఖాస్తు పెట్టుకొన్న వారిలో స్వతంత్ర అభ్యర్థులుగా శాసనసభకు ఎన్నికైనవారు కూడా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ ఎదురు తిరిగిన కాంగ్రెసు వాదులను తిరిగి చేర్చుకునే విషయమై ఉపసంఘం తన సూచనలను కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు పంపిస్తుంది. తుది నిర్ణయాన్ని కేంద్ర సంఘం చేస్తుంది.

హైదరాబాద్లో బావుల త్రవ్వకం

సికిందరాబాద్, ఫిబ్రవరి 10—హైదరాబాద్ విద్యామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే గారు ఢిల్లీలో ఇటీవల జరిగిన కేంద్ర విద్యా సలహా సంఘం సమావేశంలో పాల్గొన్న తర్వాత నేడిక్కడికి తిరిగి వచ్చారు.

యూనియన్ ఆహారమంత్రి మిస్టర్ కిద్వాయి గారిని తాను కలుసుకొని నూతనంగా బావులు త్రవ్వే విషయంలో రూపొందించబడిన ప్రణాళికను గురించి చర్చించానని ఆయన తెలిపారు. ఈ ప్రణాళికను అనుసరించే నిమిత్తం అమెరికా సహాయ ప్రణాళిక క్రింద ఇండియా ప్రభుత్వం 30 లక్షల రూపాయలను కేటాయించింది.

హైదరాబాదులో ఒక్కొక్క బావికి 4,500 రూపాయలు ఖర్చు కాగలదని, ఇండియా ప్రభుత్వం కేటాయించిన సొమ్ముతో 1000 బావులను త్రవ్వడం సాధ్యం కాదని, 750 బావులను త్రవ్వడానికి అనుమతి ఇవ్వాలనీ, లేకపోయే పక్షంలో ఇంకా ఎక్కువ మొత్తాన్ని కేటాయించాలని తాను తెలియజేశానని చెప్పారు.

ఈ విషయాన్ని పరిశీలిస్తానని మిస్టర్ కిద్వాయి చెప్పినట్లు తెలుస్తున్నది.

స్టేట్సు కౌన్సిల్ సభ్యుని మరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 11—స్టేట్స్ కౌన్సిల్ సభ్యులు శ్రీ పురాణ్ మల్ ఎస్. లాహోటిగారు గత రాత్రి గుల్బర్గా నుంచి పూనాకు కారులో వెళుతుండగా దారిలో హృద్రోగంవల్ల స్వర్గస్థులైనట్లు నేడిక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి తెలియవచ్చింది. ఈయన వయస్సుసుమారు 48 సంవత్సరాలు.

హైదరాబాద్లో పారిశ్రామిక గృహనిర్మాణం

సికిందరాబాద్, ఫిబ్రవరి 10—హైదరాబాద్ రాష్ట్రంలో పారిశ్రామిక గృహనిర్మాణంలో సాధించబడిన అభివృద్ధిని పరిశీలించడానికి యూనియన్ గృహనిర్మాణశాఖ మంత్రి సర్దార్ స్వరణ్సింగ్ మార్చినెల్లో వస్తారని హైదరాబాద్ విద్యామంత్రి శ్రీ ఎక్బోటే తెలియజేశారు. గ్రామ, పట్టణ ప్రాంతాలలోగల మురికి ప్రాంతాలను అభివృద్ధిపరిచేనిమిత్తం తగినంత సొమ్మును మంజూరు చేయబడగలదని యూనియన్ మంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆరు విద్యా ప్రణాళికల గురించి తాను కేంద్ర విద్యాశాఖ ఉద్యోగులతో చర్చించానని శ్రీ ఎక్బోటే తెలియజేశారు.

కోయంబత్తూరులో టెక్స్టైల్ పరిశోధన

కోయంబత్తూరు, ఫిబ్రవరి 11—కోయంబత్తూరులో టెక్స్టైల్ పరిశోధనసంస్థ స్థాపనకు అవసరమైన ప్రణాళిక రూపొందించబడి, బొంబాయిలోని కాటన్ టెక్స్టైల్ నిధి కమిటీకి దాఖలు చేయబడినట్లు నేడు తెలియవచ్చింది.

మాంచెస్టరులోని షర్లే సంస్థను పోలివుండే ఈ సంస్థ స్థాపనకు 36 లక్షల రూపాయలు ఖర్చు కాగలదట. ఇందుకు దక్షిణాదిమిల్లులు 7 లక్షలు విరాళం యిచ్చాయి. మరి మూడు లక్షలు సేకరించబడితే టెక్స్టైల్ నిధి కమిటీ మిగిలిన మొత్తం ఇవ్వగలదట. అప్పుడు పని ప్రారంభించడానికి అవకాశం కలుగుతుంది.

తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధి

కర్నూలు, ఫిబ్రవరి 11—రాయలసీమ అభివృద్ధి బోర్డు సమావేశంలో, దానికి కమిషనర్ గా పనిచేస్తున్న శ్రీ వై. పిచ్చిరెడ్డి తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టు అభివృద్ధికి ప్రత్యేకాధికారిగా నియమించబడ్డారు. ఈయన కార్యాలయము ఆదోనిలో వుంటుంది.

కాశ్మీర్లో ఇండియా అధికార పరిమితి

రాజ్యాంగ నిర్మాణ సభలో రాజ్యాంగ రచనా సంఘం సమర్పించిన నివేదికపై చర్చ

జమ్ము, ఫిబ్రవరి 11—కాశ్మీర్ రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడు, కాశ్మీర్ రెవెన్యూ మంత్రి మీర్ ఖాసిం, నేడు కాశ్మీర్ లో ఇండియా యూనియన్ అధికార పరిమితిని నిర్వచిస్తూ నేడు రాజ్యాంగరచనా నివేదికను రాజ్యాంగ నిర్మాణసభకు అందజేశారు.

రాజ్యాంగ నిర్మాణసభ అధికారుల తోను, ప్రేక్షకులతోను కిటకిటలాడిపోయింది.

ఈ నెల 9 వ తేదీన రాజ్యాంగ నిర్మాణం ఆమోదించిన పౌరసత్వం, ప్రాథమిక స్వత్వాల సలహాసంఘం సిఫార్సులను అనుసరించి భారత రాజ్యాంగం రెండు, మూడు భాగాలు కాశ్మీర్ కు వర్తింపజేయడంలో జరుపవలసిన మినహాయింపులను, మార్పులను మీర్ ఖాసిం రచనా సంఘం సూచించింది.

రాజ్యాంగ రచన కార్యక్రమం గురుతరం గనుక దానికి కొంత వ్యవధి కావాలని రచనా సంఘం సూచించింది.

నివేదిక అనుబంధంలో ఇండియన్ యూనియన్ లో కాశ్మీర్ ప్రవేశాన్ని ధ్రువపరుస్తూ రాజ్యాంగ నిర్మాణ సభ చేసిన నిర్ణయాన్ని ప్రస్తావించి, ఇండియన్ యూనియన్ కు కాశ్మీర్ విషయంలోగల అధికార పరిమితిని స్పష్టపరచి, లోగడ పేర్కొన్న రెండు నివేదికల సిఫార్సులమేరకు ఆ అధికార పరిమితి, సంస్థానానికిగల విశిష్టాధికారాల దృష్టితో నిర్వచించాలని ఖాసిం సంఘం సూచించింది. భూమి సంస్కరణలు, సంస్థాన స్థిరనివాసుల యోగక్షేమాలు మున్నగు ప్రధాన విషయాలకు పెక్కు రక్షణలు సూచించబడ్డాయి.

జమ్ము-కాశ్మీర్ రాజ్యాంగ చట్టంలో మార్పులు సూచించే బిల్లు త్వరలో సిద్ధపరచబడుతూంది.

సూచించబడిన సవరణలు

నివేదిక పీఠికలో భారత రాజ్యాంగంలో చేయవలసిన సవరణలు క్రింది విధంగా సూచించబడ్డాయి.

"భారతరాజ్యాంగం 361 వ సూత్రంతో ఈ సూత్రం నిబంధనలు ఇతర రాజ్య ప్రముఖులకులాగే కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ కు కాశ్మీర్ రాజ్యాంగ నిబంధనలకు భంగకరం కానిరీతిగా వర్తించాలనే మరొక క్లాజు జోడించు పరచాలి.

"350 వ సూత్రంలో మరి రెండు క్లాజులు—అంతరంగ కల్లోలంవల్లగాని, ప్రమాద పరిస్థితులు కారణంగాగాని ఇండియన్ యూనియన్ ప్రభుత్వం ప్రకటించే అత్యవసర పరిస్థితి, కాశ్మీర్ కు 356 వ సూత్రం విషయంలో మినహా రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన, ఇష్టం లేనిదే వర్తింప జేయరాదు."

నివేదిక చదివిన తర్వాత రాజ్యాంగ నిర్మాణ సభ సమావేశం శనివారానికి వాయిదా పడింది. శనివారం నివేదికపై చర్చలు ప్రారంభం కాతాయి.

నివేదికలో శ్రీయుతులు గిరిధారీలాల్ డోగ్రా, మీర్ ఖాసిం, డి. పి. ధార్, గులాం రసూల్ రేంజు, హర్బాన్స్ సింగ్ "ఆజాద్" సంతకాలు చేశారు.

కాశ్మీర్ రాజ్యాంగసభ తీర్మానం

నెహ్రూ నిరాకరించాలని పాక్ విదేశాంగమంత్రి విజ్ఞప్తి

కరాచీ, ఫిబ్రవరి 10—కాశ్మీర్ రాజ్యాంగ సభ తీర్మానాన్ని నెహ్రూ నిరాకరించాలని పాకిస్తాన్ విదేశాంగ శాఖామంత్రి మిస్టర్ జఫ్రుల్లాఖాన్ కోరారు.

1951 మార్చి 30 వ తేదీ భద్రతా సంఘం తీర్మానంలో—కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు ఇండియాతో కాశ్మీర్ చేరికకు సంబంధించి ఎట్టి చర్య తీసుకున్నా అట్టి చర్య చట్టసమ్మతంగా పరిగణించబడదని పేర్కొనబడివున్నదన్నారు.

ఈ రాజ్యాంగ పరిషత్తు నిర్మాణంవల్ల భద్రతా సంఘంయందుగల నమ్మకం భంగం కాజాలదని ఇండియా కూడా హామీ నిచ్చివున్నదన్నారు.

ఈ పరిస్థితిలో నిన్న పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మదాలీ కోరినట్లు శ్రీ నెహ్రూ ప్రకటన చేస్తారని విశ్వసిస్తున్నానని జఫ్రుల్లా ఖాన్ పేర్కొన్నారు.

ఒకవేళ కాశ్మీర్ రాజ్యాంగ సభ కాశ్మీర్ చేరికను ఆంగీకరించినా, కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించే హక్కు దానికి లేదని, ప్లెబిసైట్ ద్వారా మాత్రమే దాన్ని నిర్ణయించవలసి వున్నదని ఆయన అన్నారు.

పారిశ్రామిక గృహ నిర్మాణం

కేంద్రంచే కోటి రూపాయల మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—1953-54లో పారిశ్రామిక గృహ నిర్మాణ ప్రణాళిక క్రింద 4,907 గృహాల నిర్మాణానికి గాను కేంద్ర ప్రభుత్వం డిసెంబర్, జనవరి నెలలలో 1,18,44,935 రూపాయల గ్రాంటులను మంజూరు చేసింది.

ఇందులో హైదరాబాదుకు మంజూరు చెయ్యబడ్డ మొత్తం 59 94,000 రూపాయలు. ఇందులో సగం గ్రాంటు, సగం అప్పు. ఈ మొత్తాన్ని 2,220 ఒంటి గది ఒంటి అంతస్తు గృహాల నిర్మాణానికి ఉపయోగిస్తారు. ఈ గృహాలలో 520 హైదరాబాదులోను, వరంగల్, గుల్బర్గా నాందేడ్ లలో సమంగా 900 గృహాలను, ఔరంగాబాద్, ఖమ్మం, రాయచూర్, లాటూర్ లలో సమంగా 800 గృహాలను నిర్మిస్తారు.

పంజాబ్ గ్రామాలలో పోలీసు అత్యాచారాలు

ఆచార్య రంగాగారి విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—పార్లమెంటు సభ్యులు, అఖిలభారత కృషీకార్ లోక్ పార్టీ నాయకులు అయిన ఆచార్య రంగాగారు నేడొక ప్రకటనచేస్తూ, రోహతక్ జిల్లాలో 18 గ్రామాలలో జనవరి 19, 25 తేదీల మధ్య పోలీసులు చేసిన అల్లరిని గురించి బైట పెట్టారు.

ఎవరో తప్పించుకు తిరుగుతున్న నేరస్తులను గురించిన భోగట్టాను సేకరించే మిషతో ఈ పోలీసులు ఆ గ్రామాలలో జొరబడి అల్లరి చేశారని, చాలమంది స్త్రీలమీద అత్యాచారాలు జరపడానికి కూడా వాళ్లు పాల్పడ్డారని రంగా గారు పేర్కొన్నారు.

ఈ సందర్భంలో రోహతక్ న్యాయవాది సంఘం తయారుచేసిన నివేదికను ఉదహరిస్తూ స్వాతంత్ర్య పోరాటకాలంలో బ్రిటిష్ వాళ్ళు మనపై చేసిన అత్యాచారాలు తలపుకు వస్తున్నాయని రంగాగారు పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలపట్ల కొందరు ప్రముఖ కాంగ్రెసు నాయకులు, ఇతరులు నిరసనను తెలియజేసి వున్నారని, ఈ విషయాన్ని పంజాబ్ ప్రభుత్వం ఇక ఉపేక్షించడానికి వీలులేదని ఆయన అన్నారు. నిష్పక్షపాతమైన విచారణ జరపబడాలన్నారు.

రేపు రంగాగారు రోహతక్ జిల్లా ప్రముఖులతోకూడిన ఒక రాయబార వర్గాన్ని యూనియన్ హోంమంత్రి డాక్టర్ కట్జూ దగ్గరకు తీసుకు వెళుతున్నారు.

పల్లె పల్లెకు తంతి, తపాలా సౌకర్యాలు

-యూనియన్ మంత్రి జగ్జీవన్రాం హామీ

మద్రాసు, ఫిబ్రవరి 12—

ప్రజావసరాలను తీర్చే నిమిత్తం అదనపు తపాలా ఆఫీసులను నెలకొల్పినట్లే టెలిఫోన్ ఆఫీసులను, టెలిగ్రాఫ్ ఆఫీసులను నెలకొల్పే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని ఇండియా రహదారుల శాఖా మంత్రి శ్రీ జగ్జీవనరాం నేడు ఇక్కడ గోఖలేహాలులో అఖిల భారత తపాలా పనివారు, లోయర్ గ్రేడ్ (ఆర్. ఎమ్. ఎస్.) సిబ్బంది సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

గ్రామీణ ప్రజల అవసరాలను తీర్చడం కోసం అదనపు తపాలా ఆఫీసులను స్థాపించడం కోసం తాము కృతనిశ్చయులమై ఉన్నామని ఆయన అన్నారు.

యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ టి. ఎస్. రామానుజం మంత్రికి స్వాగతమిచ్చారు.

ఈ సందర్భంలో 14 పేజీల మెమొరాండం సమర్పించారు. అందులో పెన్షను ప్రమోషను వగైరా అన్నింటికి సంబంధించి నియమావళిని ఉదారంగా సడలించాలని కోరబడింది. అదనపు డిపార్టుమెంటల్ తపాలా కార్యాలయాల స్థాపనపట్ల తమ వైముఖ్యాన్ని వెల్లడించారు.

మద్రాసు మేయర్ శ్రీ బి. పరమేశ్వరన్ సభకు అధ్యక్షత వహించారు.

మద్రాసు సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ వి. పి. సేన్ ప్రసంగిస్తూ యుద్ధానంతరం తంతి తపాలా శాఖ ఉద్యోగుల సామర్థ్యం తగ్గిపోయిందనడం సమంజసం కాదని అన్నారు.

ఆఫీసర్లతో సంపూర్ణంగా సహకరిస్తున్నందుకు ఆయన యూనియన్ ప్రెసిడెంట్ రామానుజం గారిని, యూనియన్ సభ్యులను అభినందించారు.

శ్రీ జగ్జీవనరామ్ ప్రసంగిస్తూ అదనపు తపాలా ఆఫీసుల స్థాపనను ఈ సంఘంవారు వ్యతిరేకించడం తనకు ఎంతో విచారాన్ని కలిగించిందని, వాటి స్థాపన వల్ల గ్రామాలలోని పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించినట్లవుతుందని అన్నారు.

జీతాలు పెంచాలని చాలాసార్లు తనకు విన్నవించబడిందని, అయితే, దేశం ఆదాయం, ఈ శాఖ ఆదాయం పెరగనిదే అట్టిది సాధ్యం కాదని అన్నారు. ఇట్టి కోరికలను చేసేటప్పుడు సాధారణంగా దేశం ఆర్థిక పరిస్థితిని కూడా గమనించాలని హితవు గరిపారు.

అదనపు తపాలా ఆఫీసులను స్థాపించడం వల్ల సిబ్బంది ఏమాత్రం తగ్గించబడరని ఆయన హామీ ఇచ్చారు. తాను అధికారంలో ఉన్నంతకాలం, ప్రతి గ్రామానికి తపాలా సౌకర్యాలను కల్పించాలన్న తన విధానంలో ఎట్టి మార్పు రాబోదని ఆయన నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా అమలు జరపడం వల్ల తంతి తపాలా శాఖకు అదనంగా 50 లక్షల రూపాయలు మాత్రం నష్టం వచ్చినప్పటికీ, ప్రతి గ్రామానికి తపాలా సౌకర్యం అందుబాటులో ఉండగలదని అన్నారు.

వ్యయ పునర్విధానం దృష్ట్యా అదనపు డిపార్టుమెంటల్ తపాలా ఆఫీసులను ఏర్పాటు చేయడం అవసరమైందని, అలాగే అదనపు టెలిఫోన్ ఆఫీసులు, టెలిగ్రాఫ్ ఆఫీసులను తాము స్థాపించదలచామని, వాటివల్ల రిటైరైన తంతి శాఖ ఉద్యోగులకు పనులు లభించడమేకాక, ప్రజలకు చౌకగా ఇట్టి సౌకర్యాలను కల్పించడానికి వీలవుతుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు హెచ్చు జీతాలు ఇచ్చినందున రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు కూడా, రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులను గమనించకుండా హెచ్చు జీతాలు అడుగుతున్నారని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఫిర్యాదు చేస్తున్నారని, ఇంతకీ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు హెచ్చు వేతనాలు కోరేటప్పుడు దేశం ఆర్థికవ్యవస్థను దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

తపాలా శాఖల సమాస్తాలు గా నియమించేటప్పుడు ఒక చిన్న పరీక్ష పెడతామని, ఇది అవసరమని అన్నారు.

తపాలాశాఖ ఉద్యోగులందరు నిజాయితీగా చిత్తశుద్ధితో పని చెయ్యాలని ఉద్బోధించారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎమ్. కృష్ణ అభివందనాలతో సభ ముగిసింది.

దేశంలో వివిధ ప్రాంతాలలో ఉన్న రకరకాల తంతి తపాలా ఉద్యోగుల సంఘాలను పరిస్థితులకు అనుగుణంగా సంస్కరించే విషయమై కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం రహదారులశాఖా మంత్రి శ్రీ జగ్జీవనరామ్ నిన్న పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయంలో తనను చూడవచ్చిన పెక్కు సంఘాల ప్రతినిధులకు తెలియపరిచారు. వీరందరూ ఆయనకు విలాసక మెమొరాండం సమర్పించారు.

చెన్నపట్టణంలో సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసుకోసం ప్రత్యేక భవనాన్ని నిర్మించే విషయమై కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో వున్నదని కూడా శ్రీ జగ్జీవనరాం తెలియపరిచారు.

శ్రీ జగ్జీవనరాం నిన్న మెమోరియల్ హాలులో మద్రాసు సర్కిల్ తంతితపాలా శాఖ ఉద్యోగుల చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

నిన్న సాయంత్రం రిప్పన్ భవనాలలో మద్రాసు మేయర్ శ్రీ బి. పరమేశ్వరన్ గారి అధ్యక్షతను యూనియన్ రహదారుల మంత్రి శ్రీ జగ్జీవనరామ్ కు పౌర సన్మానం జరిగింది. ఈ సభకు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి గారు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, పుర ప్రముఖులు పెక్కుమంది వచ్చారు.

నేటి ఉదయం శ్రీ జగ్జీవనరాం సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారిని కలుసుకొని పదిహేను నిమిషాలసేపు సంప్రతించారు.

శ్రీ జగ్జీవనరాం నిన్న ఉదయం ఖరగ్ పూర్ నుంచి మెయిలులో ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనకు సెంట్రల్ స్టేషన్లో ఘన స్వాగతం ఇవ్వబడింది. ఇక్కడ వారు రాజభవన్లో గవర్నర్ శ్రీప్రకాశ అతిథిగా వుంటున్నారు.

నూతన విద్యా విచారణ సంఘాధ్యక్షునికి మెమొరాండం

బందరు, ఫిబ్రవరి 9—బందరు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ పింగళి వెంకట లక్ష్మీనరసింహారావు గారు నూతన ప్రాథమిక విద్యా విచారణ సంఘ అధ్యక్షునికి ఒక మెమొరాండం అందజేశారు. అందులో నూతన విద్యా విధానాన్ని గురించి పెక్కు సూచనలు చేశారు.

విద్యుచ్ఛక్తి కంపెనీల స్వాధీనం

మద్రాసు చట్టం చెల్లదని సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—మద్రాసు ఎలెక్ట్రిసిటీ సప్లయి అండర్ టేకింగ్స్ చట్టం (1949) చెల్లదని సుప్రీంకోర్టు కాన్ స్టిట్యూషన్ బెంచి నేడు తీర్పు ఇచ్చింది.

ఈ విషయమై మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాజమండ్రి విద్యుచ్ఛక్తి సప్లయి కంపెనీ చేసిన అప్పీలును ఆమోదిస్తూ, భూమి స్వాధీనానికి తగు శాసనాలను చేయడానికి రాజ్యాంగం అధికారమిచ్చింది కాని, ఫెడరల్ శాసనసభకు కాని, రాష్ట్ర శాసనసభలకు కాని, వ్యాపార, పారిశ్రామిక సంస్థలను స్వాధీనం చేసుకునే అధికారం ఇవ్వలేదని, పై రెండు విధాల శాసనసభలు అట్టి శాసనాలను చేయాలంటే గవర్నర్-జనరల్ అందుకు సమ్మతించాలనికూడా ఈ తీర్పులో చెప్పబడింది.

ఇట్టి చట్టాన్ని చేయడానికి గవర్నర్-జనరల్ అనుమతి పొంది వుండాలని, గవర్నర్-జనరల్ తనకున్న విచక్షణాధికారాలను వినియోగించుకొని ఈసందర్భంలో పై చట్టాన్ని చేయడానికి మద్రాసు శాసనసభకు అనుమతి ఇచ్చినట్లు సూచింపబడలేదనీ, కాబట్టి ఇట్టి చట్టం చేయడానికి మద్రాసు శాసనసభకు అధికారం లేదని న్యాయమూర్తి శ్రీ దాస్ తన తీర్పులో పేర్కొన్నారు.

ఆస్థానకవికి సన్మానం

విజయనగరం కళాశాల ఉత్సవాల సందర్భంలో

విజయనగరం, ఫిబ్రవరి 3—విజయనగరం మహారాజా వారి కళాశాలలో గత 31 వ తేదీన ప్రిన్సిపాల్ శ్రీ ఎ. యస్. నారాయణగారి అధ్యక్షత క్రింద ఆంధ్ర విజయోత్సవాల సందర్భంలో సభ జరిగింది. శ్రీ దామెర్ల వెంకటరావు గారు ఆంధ్రుల పూర్వచరిత్ర, ప్రస్తుత కర్తవ్యాలను గుర్తించి ఉపన్యసించారు. పిమ్మట కళాశాల ఉపాధ్యాయులు "అనాథల లాడ్జి" అనే నాటికను ప్రదర్శించారు. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారి "దాంపత్యం" అనే నాటిక ప్రదర్శింపబడింది.

మరునాటి సభకు కళాశాల ఆంగ్ల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సుబ్బారావు గారు అధ్యక్షత వహించారు. ఆంధ్ర మహిళా సంఘ విద్యావతులు శ్రీమతి వి. వరలక్ష్మమ్మ గారు మహిళలకు సంఘంలో గల స్థానాన్ని గురించి ఉపన్యసించారు. పిమ్మట ఆచార్య ఆత్రేయగారు వ్రాసిన "కళకోసం" అనే హాస్యరస ప్రధాన నాటికను కళాశాలలో పాఠ్యకులు 'మయసభలో దుర్యోధన' ఏకపాత్రాభినయమును అతి చాకచక్యంగా ప్రదర్శించారు.

మూడవనాటిసభకు మాజీమంత్రి డాక్టర్ యం. వి. కృష్ణారావు గారు అధ్యక్షత వహించారు. కళాశాల ఆంధ్రభాషా ప్రధాన పండితులు శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు గారు ఉపన్యాసకులకు సభికులకు పరిచయం చేశారు. ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారికి కళాశాల విద్యార్థి సంఘంవారు తగు రీతిని సన్మానం చేశారు. పిమ్మట శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు ఉపన్యసించారు. కళాశాల ఆంధ్రవిశ్వవిద్యాలయ సంఘ కార్యదర్శి, కళాశాల నాటకసంఘ కార్యదర్శి, సోషల్ సర్వీస్ లీగ్ కార్యదర్శి తమ నివేదికలను చదివారు. తరువాత శ్రీ పిరిశెట్టి శ్రీరామమూర్తి గారి "అన్నా చెల్లెలు" అనే నాటకం ప్రదర్శించబడింది.

మూడురోజుల కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ శ్రీ ఎ. యస్. నారాయణ గారికి, వారికి సహాయం చేసిన శ్రీ కె. వి. సుబ్బారావు శ్రీ వి. వెంకటరావు, శ్రీ వి. లక్ష్మణరావు గార్లకు విద్యార్థులు కృతజ్ఞత తెలిపారు.

ఈజిప్షియన్ సైనిక ప్రతినిధి వర్గ సభ్యులు బుధవారంనాడు ఒక ప్రత్యేక విమానంలో సికిందరాబాద్ కు వచ్చారు.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 12—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
నవరం చిల్లరధర	57	6	0
పాత్రా బంగారం	88	4	0
మూసా బంగారం	86	8	0
వెండి వందతులాలు	164	8	0
వెండి తులం 1.1	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	150	155.0.0
వేరుసెనగనూనె బజారు ధర —		
3% ఎక్స్.ఎక్స్.ఎ. డెడ్		305.0.0
కొల్పిరి నూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బేంక్		33.8.9
అశోక్ బేంక్		34.0.9
ఎవరెస్ట్ బేంక్		34.0.9
అనుబంధం 500 తియకట్టు		250.0.0
సేలమ్ లోటస్, స్వాన్ బేంక్ 37½		
పౌనుల, దబ్బాతో సహా		81.0.9
పంచదార 2 అండర్,		
బ్రిటిష్ క్రిస్టల్ షుగర్		83.8.9
జెర్మనీ బీట్ షుగర్		
223 పౌనుల బస్తా	81.8.9	82.0.9

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 11—

నేటి ఓపెనింగ్	— 34.84
నేటి క్లోజింగ్	— 34.34

1954 ఫిబ్రవరి 13 శనివారం
విజయనామ సంవత్సర
మాఘ శుద్ధ ఏకాదశి
ఏకాదశి రా॥ 11.43 గంటలవరకు
మృగశిర ప॥ 11.56 గంటలవరకు
వర్జ్యం రా॥ 8.12 నుండి 9.41 గం॥కు

చిన్నాపురం గ్రామంలో ఘోరహత్య

అనుమానంపై కొందరి అరెస్టు

బందరు, ఫిబ్రవరి 11—ఇచ్చటకు ఆరు మైళ్ళ దూరంలో గల చిన్నాపురం గ్రామం పొలాలలో తలలేని మానవశరీరం పడివున్నదని వార్త తెలిసి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ సుబ్బారావు, సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీ జగన్నాథరావు, తాలూకా సబ్-ఇన్ స్పెక్టర్ శ్రీ రంగనాయకులు గార్లు కొంత పోలీసు బలంతో మొన్న ఉదయం మొండెం పడివున్న ప్రదేశానికి వెళ్ళి విచారించారు.

ఆ శవం తోట సత్యనారాయణ అనే కాపుకులస్తునిదని, ఆ మొండెం తన భర్తదేనని ఆతని భార్య గుర్తించినదనీ తెలుస్తున్నది. శవం రెండు చేతులమైన చాలా గాయాలు కలవట. ఎడమచంకలో ఒక రంధ్రం పడివుందట.

ఈ సందర్భంలో పోలీసులు కొందరిని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది. శిరస్సుజాడ ఇంకా తెలియలేదు.

కుశస్థలి నదికి ఆనకట్టలు

నగరి, ఫిబ్రవరి 11—కుశస్థలి నదీ జలముల మహాసభ శ్రీ వై. వి. కృష్ణారావు (ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి) గారి అధ్యక్షతను నిన్న సాయంత్రం స్థానిక శాంతమార్కెట్టులో జరిగింది.

శ్రీ బి. రామలింగారెడ్డి గారు, శ్రీ పి. నారాయణగారు ప్రసంగిస్తూ, కుశస్థలి నదీ నీటి వనరులవల్ల రైతాంగానికి కలిగే వుపయోగాలను తెలియజేశారు.

కుశస్థలినదికి నాలుగు చోట్ల ఆనకట్టలు కట్టించి, వాటి ద్వారా చెరువులకు నీరు సరఫరా చేయవలెనని, ఈ ఫిర్కాలలో విద్యుచ్ఛక్తి విస్తరణ ప్రణాళికను అమలు జరుపవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. సభకు పెక్కుమంది రైతులు వచ్చి పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
17-2-54 సంచిక 64 పేజీలు వెల 4 అణాలు
ఇందులో
మాణిక్యం-మసిబొగ్గు (విజ్ఞాననాటిక) —శ్రీ ఏ. వి. రెడ్డి
విందు హృదయాలు (కథ) —మిస్ సోగి రియాజ్
సవతి తల్లి (కథ) —శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ
పోస్టాఫీసు (స్కెచ్) —శ్రీ మోటూరి వెంకటేశ్వరరావు
కాంచన (బర్మా జానపద గాథ) —శ్రీ కె. రామచంద్రరావు
సోవియెట్ కళాకారుల వైజ్ఞానిక ప్రదర్శనలు —(చిత్రాలు)
పెరల్ బక్, పిల్లల బొమ్మలు —(ప్రమదావనం)
చిత్రాలలో చెంపో —(చిత్రప్రభ)
"చివరి పేజీ చిత్ర రచన" కమల-విమల —శ్రీ కోటేన్
ఇంకా పాటలతో ఆటలు, హాస్యపు కథలు, చిక్కు ప్రశ్నలు, వర్ణ, వ్యంగ్య, రేఖా చిత్రాలు, గొలుసుకట్టు, అణువు నుంచి అంతరిక్షం వరకు, "స్వర్గానికి నిచ్చెన" పెదకథ, సీరియల్, తెలుపు-నలుపు, తెలంగాణా చిత్రావళి, మరెన్నో ఆకర్షణలు.

"గుంటూరు గొప్పతనం ఎవ్వరు పోగొట్టలేరు"

హిందూ హైస్కూలు పూర్వ విద్యార్థుల సభలో శ్రీ టి.టి. కృష్ణమాచారిగారి ఉద్ఘాటన

గుంటూరు, ఫిబ్రవరి 7—నిన్న సాయం కాలం ఏ కా ఢంబ ప్య్రాంతము హాలులో హిందూ హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘ సమావేశం జరిగింది. సుమారు 2,000 మంది పూర్వ విద్యార్థులు సమావేశమైనారు. ఉపన్యాసం-జాతీయ గీతాలు-వందనం, ఆటలు జరిగాయి.

సాయంత్రం జరిగిన సమావేశానికి ఇండియా ప్రభుత్వ వ్యాపార పరిశ్రమల మంత్రి టి. టి. కృష్ణమాచారిగారు అధ్యక్షత వహించారు. పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహరావుగారు శ్రీ టి. టి. కృష్ణమాచారిగారిని, శ్రీ కొత్త రఘురామయ్యగారిని, ఇతర ప్రముఖ పాత విద్యార్థులను ఆహ్వానిస్తూ ఇలా ప్రసంగించారు:—

"ఈనాడు ఈ విద్యా సంస్థ చరిత్రలో గొప్ప పర్వదినం. ఒకానొకప్పుడు అనగా 1909 సంవత్సరంలో ఆడపిల్లలాగ ఒకజడ వేసుకొని, రిక్షాబండిలో ఈ స్కూలుకు వస్తుండే ఒక ఎర్రని అబ్బాయి ఈనాడు ఇండియా ప్రభుత్వంలో ప్రముఖ స్థానం వహించి, ఈ సంస్థను చూడడానికి రావడం అపూర్వ భాగ్యం. ఇలాంటి మహాభావయోధులను ఈ మాతృసంస్థ తయారు చేసింది. దినదిన ప్రవర్ధమానమగు మ ఎన్నో వేలమంది యోధులను దేశంలోనికి ఈ సంస్థ పంపింది. వీరందరు తిరిగి మాతృసంస్థను యేదో విధంగా సహాయం చేసి ఇంకా వృద్ధిలోనికి తీసికొని వచ్చేందుకు బాధ్యత వహించి పనిచేయ్యాలి"

తరువాత శ్రీ కొత్త రఘురామయ్యగారు పాత విద్యార్థులను ఉద్దేశించి కొన్ని సలహాలు యిచ్చారు. హైస్కూలు హెడ్ మాస్టర్ పూర్వ విద్యార్థులను స్వాగతమిస్తూ, ఈ సంస్థ ఈ సంవత్సరం తన 94 వ వార్షికోత్సవం జరుపుకుంటుందని, ప్రతి విద్యార్థి మాతృసంస్థను మనసులో వుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తరువాత శ్రీ అన్నంరాజు సీతాపతిరావుగారు హైస్కూలు మేనేజిమెంటు తరఫున పాత విద్యార్థులకు స్వాగతమిస్తూ, 60 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ సంస్థ నేడు 6,000 మంది విద్యార్థులతో కళకళలాడుతున్నదని, హైస్కూలు కాలేజి అవడమే కాక, ఉపశాఖలుగా బ్రాడీపేటలో మార్కెట్ గుంటయ్య హైస్కూలు, బాలికా హైస్కూలు, పట్టాభిపురం మిడిల్ స్కూలు (పాఠం భించబడి విద్యార్థులతో) కళకళ యున్నవని తెలిపారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ఇలా ప్రసంగించారు:

"46 సంవత్సరముల క్రిందట నేను 18 మాసాలు ఈ స్కూలులో చదువుకున్నాను. ఆ నాటికీ ఈ నాటికీ గుంటూరులో యెంత మార్పు వచ్చిందో, ఈ విద్యాసంస్థలో కూడా అంత మార్పు వచ్చి అభివృద్ధి చెందింది. గుంటూరు గొప్పతనం ఆనాటి నుంచి ఈనాటి వరకు వేను వింటూనే వున్నాను. మరిచిపోవటం మరిపు రావున్నది. నేను మంత్రి నయినందుకు ఉత్సాహం లేదు. సాధారణంగా మంత్రి పల్లకీ మోసేవాడేగాని పలుకు యెక్కేవాడు కాదు. మంత్రిత్వం వల్ల పరపతి చేకూరుతుందనే కొంత విశ్వాసం వుంది. మంత్రిత్వం వచ్చిన తర్వాత యేమీ పని చెయ్యలేక పోవడం వల్ల కలిగే నిస్సారం కలుగుతుంది. మంత్రిత్వం లేకపోయినా మంచి లక్షణాలు గల వారు దనిపించుకుంటే మంత్రిత్వంకంటే ఉన్నతమైన పదవి లభించినట్లే.

గుంటూరు పౌరులు తమకు రాజధాని రాలేదని చింతపడ నవసరంలేదు. ఇది గొప్ప విజ్ఞాన కేంద్రం, కొండా వెంకటప్పయ్య పంతులు, ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు మొదలగు మహోన్నత యోధులకు జన్మస్థలము, గొప్ప రాజకీయ[illegible]ము, వ్యాపారాలలో పేరు గాంచింది. ఇక్కడ గుంటూరు ప్రాముఖ్యం ఎవరు తీసివేయగలరు? రాజధాని వచ్చినా, రాకపోయినా గుంటూరు అన్నివిధాల ముఖ్యస్థానంగా భావించబడక తప్పదు. ఈనాటి ఆంధ్ర రాష్ట్రములో ప్రభుత్వం రాజకీయాలతో పరితపిస్తున్నది. నాకు గుంటూరుతో సన్నిహిత సంబంధము కలిగినందుకు ఎంతో గర్వపడుచున్నాను"

మరికొన్ని ఉపన్యాసాల తరువాత కార్యదర్శి శ్రీ వై. విశ్వనాథంగారు అభివందనాలు తెల్పారు.

రాత్రికి పూర్వ విద్యార్థులందరికి శ్రీ కత్తూరి[illegible] గారు విందు చేశారు. శ్రీ కృష్ణమాచారి కూడా విందుకు హాజరైనారు. [illegible] ఫ్యాక్టరీ మిల్ ప్రొప్రయిటర్ శ్రీ జన్నాబత్తుల విందు చేశారు.

బహిరంగసభలో ప్రసంగం

తరువాత గుంటూరు నగర కాంగ్రెసు వారు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శ్రీ కృష్ణమాచారిగారు ప్రసంగించారు. శ్రీ కొత్త రఘురామయ్య గారు సభకు అధ్యక్షత వహిస్తూ, శ్రీ కృష్ణమాచారిగారు పార్లమెంటులో కేంద్ర[illegible]లో రాజకీయ నిపుణులలో ఒకరైనారని, నిత్యం వ్యవహారాలలో వీరికి స్పష్టమైన అభిప్రాయాలు కలవని, తారతమ్యము వ్యాపార రంగాలలో కూడా అందరిచేత చెప్పబడుతున్నారు.

తరువాత శ్రీ కృష్ణమాచారిగారు ఇలా ప్రసంగించారు:

"నాకు మంత్రిత్వం దొరికినందుకు కూడా...

తెలుగునాడు

తిరుపతి తిరుపతిలోని యేనాది కాలనీలో శ్రీ వెంకటేశ్వర సాంఘిక సేవాసమితి వారు స్వయంగా నిర్మించిన వయోజన రిపాత్రి పాఠశాల ప్రారంభోత్సవం తిరుపతి మునిసిపల్ ఛైర్మన్ శ్రీ వి రామిరెడ్డిగారు గతవారం ప్రారంభోత్సవం చేశారు. సభకు పురపాలక సంఘ సభ్యులు శ్రీ వై. యస్. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ యస్. రామారావుగారు సాంఘిక సేవాసమితి వారి కృషిని తెలియజేశారు. శ్రీ జగన్నాథ రావుగారు నివేదిక చదివారు. సమితి కార్యదర్శి శ్రీ ఎల్. కృష్ణయ్యగారు వందనం సమర్పించారు.

విశ్వవిద్యాలయ వార్షిక ఇంగ్లీషు పోటీలలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థి శ్రీ పి. జె. కాంటే మొదటి బహుమతి పొందారు. ఈ పోటీ ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు జరిపారు.

బందరు జనవరి 31 తేదీ న సాయంకాలం 4 గంటలకు బందరు శ్రీ కంది కామాక్షి కాశీ కాంబ దేవస్థానంలో పెదతవ్వ హైస్కూలు ప్రధానాంధ్ర పండితులు శ్రీ గున్నేపల్లి అక్షయలింగ కవిగారి అధ్యక్షతను తెనాలి వాస్తవ్యులు శ్రీ కోలవెన్ను పరబ్రహ్మ కవిగారికి ఆలయ ట్రస్టీ కమిటీ వారిచే సన్మానం చేయబడింది. శ్రీయుతులు కవిరత్న శ్రీరాం వీరబ్రహ్మకవి, కవిశేఖర గుంటూరు రాఘవశర్మ, ఉభయభాషా ప్రవీణ కోగంటి దుర్గా మల్లిఖార్జునరావు, బాలకవి కోలవెన్ను లక్ష్మణాచార్యులు, కృత్తివెంటి వెంకటేశ్వరరావు గార్లును, పురవాసులును సభకు వచ్చారు. శ్రీ పరబ్రహ్మకవిగారు వారిచే రచింపబడిన ఆశ్చిల్ప కావ్యమునందలి కొన్ని భాగాలు చదివి సభ్యులనానందింపజేశారు. బందరు పుర విశ్వబ్రాహ్మణ సంఘంవారు కవిగారికి రు. 116/-లు సమర్పించి సన్మానించారు. శ్రీ కోగంటి దుర్గా మల్లిఖార్జునరావుగారు కవిత్వ లక్షణములగూర్చి ఉపన్యసించారు. కవిగారిని గూర్చి వారు వ్రాసిన పద్యములు చదివారు.

సత్తెనపల్లి సత్తెనపల్లి తాలూకా ఆంధ్ర వైద్యమండలి డాక్టర్ రత్నాకరం శ్రీరామాచార్యులుగారి అధ్యక్షతను గత ఆదివారం సమావేశమై గత సంవత్సరం నివేదికను అంగీకరించి, వైద్య పరిశోధన గురించి అనేక తీర్మానాలు చేశారు. కార్యదర్శి డాక్టర్ శ్రీ [illegible]గారు వందన సమర్పణ చేశారు.

పిప్పర ఆంధ్ర పశుసంవర్ధక పథకం శాఖాధికారి శ్రీ బషీర్ అహ్మద్ ఇటీవల పిప్పరు గ్రామం వచ్చినపుడు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి (ఆంధ్ర ప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు) పశువుల ఘంటసాల[illegible]సుమారు 125 పశువులకు వతస్నించింది. 12 సంవత్సరాలుగా పిప్పరలో జరిగిన పశుగణాభివృద్ధి-పశువ్యాధులనుండి రక్షణకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను గురించి చెప్పారు.

అలంపురం తాడేపల్లిగూడెం తాలూకా అలంపురం గ్రామంలో శ్రీ పొత్తూరి గోవిందరాజు గారి ఇంటివద్ద గత ఆదివారం తాలూకా ఆంధ్ర వైద్యమండలి రాజవైద్య సర్వసభ్య సమావేశము, శ్రీ త్రిశేషులు శ్రీ పొత్తూరి సత్తిరాజు గారి స్మారక సభ జరుపబడినవి. శ్రీ పమ్మి చిన వెంకయ్యగారు అధ్యక్షత వహించారు. తాలూకాలోని ఆయుర్వేద వైద్యులందరి పేర్లను, వైద్య విశేషములను, చిరునామాలను సేకరించి ఒక సంపుటిగా ప్రచురించుటకును ఫిబ్రవరి నెలాఖరులోగా సభ్యులను చేర్పించుటకును తీర్మానాలు చేశారు. త్రిశేషుల రాజవైద్య శ్రీ పొత్తూరి సత్తిరాజుగారి మృతికి సంతాపం తెలిపి, వారి ఆత్మకు శాంతిని కోరుతూ తీర్మానించారు. తాలూకా మండలి కార్యదర్శి శ్రీ కూచి వెంకట సుబ్బారావుగారు వందన సమర్పణ చేశారు.

ఇంటూరు తెనాలితాలూకా ఇంటూరు గ్రామంలో గల కె. వి. హైస్కూలు భవనంలో గత ఆదివారం నాడు శ్రీ పొన్నెకంటి శ్రీరాములుగారి తైలవర్ణ చిత్రాన్ని పండిత తుమ్మల సీతారామమూర్తిచౌదరి గారు ఆవిష్కరించారు. శ్రీ తుమ్మల బసవయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. గుంటూరు వాస్తవ్యులు శ్రీ బి శ్రీనివాసరావుగారు చిత్రపటాన్ని బహూకరించారు. ఆవిష్కరణకు ముందు పతాకోత్సవం జరిపి శ్రీరాములుగారి పటాన్ని వూరేగించారు.

చెన్నూరు బందరు తాలూకా చెన్నూరు హైస్కూలు విద్యార్థి కాంగ్రెసు కార్యకర్తలు గత శుక్రవారం సమావేశమై నూతన సంవత్సరమునకు శ్రీ యర్రంశెట్టి వెంకన్నగారిని హైస్కూలు విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. జిల్లా విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొల్లు రాధాకృష్ణారెడ్డి గారు విద్యార్థి కాంగ్రెసు, ఆశయాలను, కర్తవ్యాలను ప్రబోధించారు. తరువాత జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు ఉపన్యసించారు.

గుంటూరుతో సంబంధం వుంది. స్వరాజ్యం రాకముందు ఇండియాలో ఏ కాస్త పాటయం భాగా కనిపించింది. కాని, తరువాత కనబడం లేదు. ప్రతివారికి యేదో విధమైన అసంతృప్తివుండడమే ఇందుకు కారణం. అది తప్పని నేననను. కాని, నిర్మాణాత్మకమైన విమర్శ చాల అవసరం. అసంతృప్తి అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది. వీటితో పాటు నాకు కూడా అనేక విషయాలలో అసంతృప్తి వుంది. స్వరాజ్యం వచ్చిన తర్వాత మన ముఖ్య భయాలు యొక్క వైఖరి

"విదేశ వ్యవహారాలలో మన రాష్ట్రీ విధానం చాల బాగుంది. ఆసియాకు మనం నాయకులం కావాలని గాని, ఐరోపా వ్యవహారాలలో మనం మధ్యవర్తులం కావాలని గాని ఆశ లేదు. అంతమాత్రంతో మనకు ఆపదలు రావనుకొనడానికి వీలు లేదు. పాకిస్తాన్‌తో మన కున్న అభిప్రాయభేదాలు ఎలా వున్నా వారితో స్నేహం పెంపొందించుకోడానికి యెంతో ప్రయత్నిస్తున్నాము. పాకిస్తాన్ అభివృద్ధి అవుతూవుండడం మనకు అసూయ లేదు. కాని, ఈనాడు పాకిస్తాన్ అమెరికాతో మిలిటరీ సంధి చేసుకుంటుండడంతో అమెరికాలు యేర్పడుతున్నాయి దీనితో యుద్ధం మన నాటి ముందుకు వచ్చినట్లు భావిస్తున్నాము. పాకిస్తాన్‌లో వైమానిక స్థావరాలు అమెరికా యేర్పరుస్తుంటే, మరొకవైపు యుద్ధమే వస్తే యుద్ధం మన పాలిమేరల మీదనే జరుగుతుందన్న మాట. ఈ విషయం పరిణామాలను మాత్రమే కాక [illegible] మనం కూడా తగిన సిద్ధంలో వుండాలి. దేశంలో యెంతో ఐకమత్యం వుండాలి. ఇది అంతా యితరుల మీద దాడికి కాదు. మన సంరక్షణకొరకే ఇతర గ్రూపుల అమెరికా మీద ఆగ్రహం తెచ్చుకొని మరొక రాజ్యంతో అలాంటి సంధి చేసుకొంటే లాభం లేదు ఎట్టి పరిస్థితులలో కూడా మనము మనలను సంరక్షించుకోవటమే ముఖ్యమైన విషయం.

"పారిశ్రామికంగా మనం ఎంతో అభివృద్ధి చెందాలి మనం ఏ దేశంమీద ఆధారపడకుండా ట్రాక్టర్ల నిర్మాణం చేసుకోగలగాలి. యంత్రాలను, విమానాలను తయారుచేయాలి. దేశంలోని ప్రతి ఒక మానవుడు తన సంపూర్ణ హృదయపూర్వకమైన సహకారం యివ్వాలి, అవసరమైన త్యాగాలు చేయడానికి సిద్ధంగా వుండాలి. స్వల్ప విషయాలలో భేదాభిప్రాయాలు మరచిపోవాలి. ఐకమత్యం పెంపొందించుకోవాలి.

"చేనేతవారి విషయం ఒకమాట చెప్పదలచాను. వారి దుస్థితిని కాదనేవారు లేరు. కాని, నివారణ మార్గాలు అనేకంగా వున్నాయి. నేను మంత్రిగా వచ్చినతరువాత దక్షిణ భారతదేశానికి పనిలక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం గ్రాంటు ఇచ్చింది. కాని, రిజర్వుబ్యాంకు ద్వారా 3 కోట్ల 50 లక్షలు సుంకాలు చేసింది. అవసరమైతే యింకా ఇవ్వడానికి సిద్ధంగా వుంది. దానితో వారి సమస్యలన్నీ పరిష్కారం కావు. కొంత వ్యవధి ఇస్తే కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి పరిశోధనవిధానం ఆలోచిస్తుంది"

అభివందనాలతో సభ ముగిసింది.

ఈ పూటయం శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు, శ్రీ కొత్త రఘురామయ్య గారు, శ్రీ యస్. వి. యల్. నరసింహం గారు కలసి గుంటూరు స్త్రీల కళాశాల, కోటటి కచే, శారదా నికేతన బాలికా హైస్కూలు, ఎ. సి. కాలేజి మొదలగు సంస్థలను దర్శించి [illegible] విందు స్వీకరించారు.

"ఇందేశమ్మ వాక ప్రాజెక్టు నిర్మించాలి"

ఏటికొప్పాక సభలో అభ్యర్థన

యలమంచిలి, ఫిబ్రవరి 5—ఇచ్చటికి సమీపంలో గల ఏటికొప్పాక గ్రామంలో నిన్న ఉదయం డాక్టర్ లంక సుందరం యం. పి., శ్రీ పప్పల బాపునాయుడు (యం. యల్. ఎ. గార్లను) గ్రామ పంచాయతి ప్రెసిడెంట్ శ్రీ కె గోవిందరావు గారు, లక్క పరిశ్రమ యూనియన్ వారు స్వాగతమిచ్చి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాలనుండి 1,000 మంది రైతులు సభకు హాజరైనారు.

సభకు అధ్యక్షత వహించిన బాపునాయుడుగారు మాటాడుతూ, ఇందేశమ్మవాక రిజర్వాయర్ నిర్మాణంకోసం తాను, తనకు ఎక్కువ శక్తివంచన లేకుండా పాటు పడెదనని వాగ్దానం చేశారు. లక్కపని వారు తమ యిబ్బందులు తెలియజేస్తూ, తాము తయారుచేసిన సరుకులను సహకార పద్ధతిని ప్రభుత్వమే తీసికొని ఎగుమతి చేసి, రక్షణ కల్పించవలసిందిగా కోరారు. ఏటికొప్పాక పంచదారమిల్లు కార్మికులకు అధికారుల ఆశ్రయ వైఖరిని తెలియజేశారు.

డాక్టర్ లంక సుందరంగారు మాట్లాడుతూ, వారి కష్టాల నివారణకు వెంటనే తగిన చర్యతీసికొంటామన్నారు. లక్కపనివారికి సరపరా అవుతున్న లక్క నిషయంలో జరుగుతున్న అక్రమాలను నిరసించి, అటువారిపై తగు చర్య తీసికొంటామన్నారు. ఇందేశమ్మ వాక ప్రాజెక్టు నిర్మాణం జరగకపోవడం శోచనీయమన్నారు. తాలూకా కె. ఎల్. పార్టీ కార్యదర్శి శ్రీ పిన్నా కన్నయ్య నాయుడుగారి ప్రసంగం పిమ్మట సభ ముగిసింది. భోజనానంతరం నాయకులు వారి ప్రాంతం మొదలు అచ్చుటనుండి నాయుడుగారి గ్రామానికి వెళ్ళారు.

గుంటూరు, ఫిబ్రవరి 9—పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారు, ఆంధ్ర ప్రభుత్వ రవిన్యూ కార్యదర్శి శ్రీ యం టి రాజుగారు ఈ పట్టణం వచ్చిన సందర్భంలో వారికి శ్రీ నాసరి శ్రీ మన్నారాయణ చౌదరిగారు తమ యింట విందు చేశారు. పట్టణంలోని అనేక ప్రముఖులు [illegible] విందులో పాల్గొన్నారు.

భార్యను హత్య చేసినట్టు తమకు అడ్వొకేటుపై కేసు

కొప్రేస్తూ జడ్జి తీర్పు

ఏలూరు, ఫిబ్రవరి 8—"ముద్దాయి హైకోర్టు ఆమె అస్థిరాలు కనుక తన పేరుకు కాబోవాలనే అభిప్రాయం పెట్టుకొన్నా గర ఆమె మరణానంతరం కస్తూరీబాయి తేసంమాను సామ్రాజ్యాన్ని, ఇతరుల సామ్రాజ్యాన్ని నమ్ముతున్నారు, ముద్దాయి నాసరి గౌరవ ప్రముఖులనుబట్టి, గత్యంతరం లేక భార్యపై కిరసనాయిలు పోసి, ఆమెను నిప్పంటించింది గాయనపడ్డ అనేకకారణాల ఫలితం" అంటూ పశ్చిమ గోదావరి జిల్లా సెషన్సు జడ్జి శ్రీ కె. వి. కృష్ణారావు నాయుడుగారు అభిప్రాయపడుతూ, ముద్దాయి తణుకు కోర్టులో ప్రాక్టీసు చేస్తున్న అడ్వొకేటు టి. కె. భాస్కరరావు గారిమీద ఇండియన్ పీనల్ కోడ్ 302 సెక్షన్ క్రింద తెచ్చిన హత్యకేసును కొట్టివేసి, ముద్దాయి నిర్దోషి యని విడుదలచేస్తూ నేడు తీర్పు నిచ్చారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కేసు వివరాలు ఇవి:

"ముద్దాయి టి. కె. భాస్కరరావు తణుకు కోర్టులో అడ్వొకేటుగా ప్రాక్టీసు చేస్తున్నాడు. 1942 లో చనిపోయిన కస్తూరీబాయిని వివాహం చేసుకొని అప్పటి నుంచి ఆమెతో కాపురం చేస్తున్నాడు. అతని మామగారు జె. కామరాజు చాలా ఆస్తి వుంది. ఇద్దరు కుమార్తెలు—చనిపోయిన కస్తూరీబాయి, హైమవతీదేవిగారు ఉన్నారు. హైమవతి 1943 లో చనిపోవడానికిముందు తన ఆస్తిలో ఇద్దరు కుమార్తెలకు చెరి 16 యకరాల భూమిని సర్వహక్కులతో యిస్తూ ఒక వీలునామా వ్రాశాడు. తన భార్యకు తన కుమార్తెల కొడుకులలో నెవ్వరికైనా దత్తత చేసుకొనే అధికారం యిచ్చి, ఆ దత్తత కుమారుడు తన మిగిలిన సుమారు 90 ఎకరాల భూమికి హక్కుదారుడై అనుభవించాలని మరణులతో ఆ వీలులో ఉదహరించారు.

"కాని, అతని భార్య దత్తత చేసుకొనక ముందే 1944 లో చనిపోయింది. దాని ఫలితంగా వివాహం కాని అతని కుమార్తె హైమవతీదేవికి సదరు 90 ఎకరాల భూమి సంక్రమించింది. అప్పటినుంచి ముద్దాయి హైమవతీదేవిని పెళ్ళి చేసుకోవాలని ప్రయత్నం చేస్తూ, తన భార్య కస్తూరీబాయిచేత హైమవతీదేవిని పెళ్ళి చేసుకోవడానికి అంగీకరించమని ఒత్తిడి చేసేవాడు. దానికి ఆమె అంగీకరించలేదు. హైమవతీదేవి కూడా అంగీకరించలేదు, అందుచేత ముద్దాయి తన భార్యకు అన్నం పెట్టకుండా చేసుకోడానికి గాను 1951 మే నెల 19 వ తారీఖున తెల్లవారకట్ల సుమారు 5 గంటలప్పుడు తన భార్య కస్తూరీబాయి మీద కిరసనాయిలు చల్లి, ఆమెకు నిప్పు అంటించాడు. ఆ కారణంగా ఆమె తణుకు ఆసుపత్రిలో అదేదినమే చనిపోయింది.

"ఇది తెలియగానే చనిపోయిన కస్తూరీబాయి మేనమామ యస్. సుబ్బారావుగారు (పి. డబ్ల్యు. 1.) తణుకు వచ్చి పోలీసులకు రిపోర్టు చేశారు. పోలీసువారు మేనమామ హాజరుపరచిన చాలా మంది సాక్షులను, మొత్తం సుమారు 50 మందిని విచారించి, కేసు ఆత్మహత్యకు సంబంధించినదని తృప్తిపడక ముందు దర్యాప్తు నిరమించుకొన్నారు. అంతమైతే కేసు మూసి వార్సీలకు బంధువులు అయిన డాక్టర్ [illegible] గారు కలిసి జిల్లా సూపరింటెండెంటు గార్లకు పిటిషన్లు పెట్టారు. దాని కూడా దర్యాప్తు చేశారు. అప్పుడు కూడా ముద్దాయిమీద ఏ విధమైన సాక్ష్యం రాలేదు.

"కాని అప్పటిలో తణుకులో స్పెషల్ సబ్-మేజిస్ట్రేటుగా పనిచేస్తున్న శ్రీ యం. వి. నరసింహారావుగారు ముద్దాయి తన భార్యనుమీద కిరసనాయిల్ చల్లి నిప్పంటించాడనే రిపోర్టులను విని, తుంటిట ద్వారా దర్యాప్తు చేసి, కావలసిన విషయాలను సేకరించి ముద్దాయిమీద ఈ కేసును దాఖలు చేశారు"

ముద్దాయి తాను హైమవతీదేవిని పెళ్ళి చేసుకోవాలని అనుకోలేదని, అందుకోసం ఆమెను బలవంతం చేయలేదని, తన భార్యను అందుకు అంగీకరించవలసిందని బలవంతపెట్టడం గాని చేసి వుండలేదని, తాను కేసు చేయలేదని, తన భార్యకు మానసికంగా చాలా బాధ పడుతుండేదని, ఆమెకు ఫిట్సు వస్తుండేవని, ఆ బాధ భరించలేక ఆత్మహత్య చేసుకొందని వాదించబడింది.

అపిసర్లు ఏకగ్రీవంగా ముద్దాయి నేరం చేయలేదని అభిప్రాయపడ్డారు.

సెషన్సు జడ్జి అపిసర్ల అభిప్రాయంతో ఏకీభవిస్తూ, కేసులోని సాక్ష్యాన్ని బట్టి కూడా ముద్దాయి తన భార్యకు నిప్పంటించి, తద్వారా ఆమెను హత్య చేశానని అభిప్రాయానికి రావడానికి సరియైన కారణాలు, ఆధారాలు లేవని చెప్పుతూ పైవిధంగా ముద్దాయి నిర్దోషి అని కేసును కొట్టివేసి, విడుదల చేశారు.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జె లక్ష్మన్నగారు, ముద్దాయి తరపున శ్రీయుతులు ఆర్. వి. రామారావు నాయుడు, వి. విశ్వేశ్వరరావు, యం వి. లక్ష్మణరావుగారు వాదించారు.

ఆస్ట్రేలియా వాలోని మిస్ మూర్ జడ్డ విడిచి సుహోరాణి ఎలిజబెత్ ను, ఆమె భర్త ఎడింబరో ప్రభువు అత్యంత ఘన స్వాగతం ఇవ్వబడింది.

మద్యనిషేధ చట్టం వైఫల్యం

శాసనసభ్యుని విశదీకరణ

తెల్లూరు, ఫిబ్రవరి 9—శ్రీ జె సి. కొండయ్యగారు (యం. యల్. ఎ. ఆత్మకూరు) మద్య నిషేధ నివారణ సంఘం వారి ప్రణాళిక సవరణ మీదుగా, ఈ చట్టం ప్రధానోద్దేశమైన ప్రజారోగ్యం అలవాటు పోవడం గాని, కల్లు త్రాగుబోతుల సంఖ్య తగ్గడం గాని జరగలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో నిరోధ పంస్థలు, ప్రజా సేవకులు అనేకులు యేకాభిప్రాయం కలిగి వున్నారని కూడా శ్రీ కొండయ్యగారు తెలియజేశారు.

అంతేగాక ప్రభుత్వం చేసిట అయిలు జరుపబడే చోటాలలో ఏదైనా పూర్తిగా తృణీకరించబడదని మాతేరా ఉల్లంఘించబడదని జరిగినదంటే, అక్కడి మద్యనిషేధ చట్టం మీరని ప్రత్యేకంగా పేర్కొనవలసిన పనిలేదు. ప్రభుత్వానికి కళంకం ఆపాదించడాని ప్రతిష్ఠ మంటకలుపుతుంది కూడా ఈ చట్టమేనని శ్రీ కొండయ్యగారు తెలియజేశారు.

ఇట్టి పరిస్థితులలో ఈ చట్టాన్ని రద్దు చేయుటకు వ్యతిరేకత కనబరుస్తున్న కాంగ్రెసు వారిలో యదార్థదృష్టి లోపించిందనీ, వారు ఈ సమస్యను కాంగ్రెసు పూర్వ ప్రతిష్ఠతో ముడిపెడుతున్నారని విమర్శించారు.

శ్రీ కొండయ్యగారు తమ సమాధానంలో యింకా ఇలా తెలియజేశారు.

"త్రాగుడు దురభ్యాసమేగాక, అవినీతికర మైనపని అని నేను అంగీకరించుటకు సందేహించను. కాని, ప్రజల నైతిక స్థాయిని పెంపొందించుటకు చట్టముల ఉపకరించవని నా అనుభవపూర్వక విశ్వాసం. ఈ తాగుడు వ్యసనమునకు నేటి సాంఘిక, ఆర్థిక పరిస్థితులు మూలకారణమై వుండగా, వాటి పరిష్కారము చేయబడకుండ యిట్టి చట్టములద్వారా నైతిక ప్రభోధమునకు పూనుకోవడం నేల విడిచి సాము చేసినట్లున్నది. ప్రజా జీవిత ప్రమాణాలలో అభివృద్ధికర మార్పులు రానిదే యిట్టి చట్టాలు అనవసరము కాజాలవు.

"ఇక మద్యనిషేధ చట్టము ఫలితాలు పరిశీలించినచో, దాని వలన ప్రత్యేకమై లెక్కించతగలవారు మాత్రం బాగుపడి వుండవచ్చు. కాని, ఈ చట్టంవల్ల అనేకులు తమ శీలంభ్రష్టతని కోల్పోయి, నిరుద్యోగులైనారు. అంతేగాక దొంగసారా తయారీ చేయుటలో అనేక విషతుల్యమైన పదార్థములు ఉపయోగించడమువల్ల పెక్కుమంది అకాల మృత్యువాతి పడుతున్నారు

"ఈ దొంగసారా, కల్లు తయారు చేయుటలో ప్రజలకు, మద్యనిషేధ శాఖ ఉద్యోగులకు ఎన్నదగ్గ లంచ పరిపూర్ణ సహాయ సహకారాలు కలిగినవి. ప్రభుత్వము మీదనే నింద పరువు మోపగించవచ్చు ద్మారు. నాయకుల్లో నెలకు కొంతరని జై లుకు పంపుతుంటారు.

"ఈ కారణములవల్ల మద్యనిషేధం పూరిగా సఫలమైనట్లే. దీనిని గురించి అసెంబ్లీలో చర్చలు జరిగినవి. ప్రజాభిప్రాయం ప్రస్పుటంగా కానవస్తున్నది. అయినప్పటికీ విచారణ సంఘమంటూ ఒక దానిని ప్రారంభించారు. ఈ చట్టమును వెంటనే రద్దు చేయుటకు నిపారసు చేయవలసినదిగా విచారణ కమిటీ వారిని కోరుచున్నాను."

కాంగ్రెసు వైఖరి

శ్రీ జి. లచ్చన్నగారి విమర్శ

విశాఖపట్నం, ఫిబ్రవరి 10—కృషికార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ జి లచ్చన్నగారు క్రింది ప్రకటన చేస్తున్నారు

"మద్యనిషేధంకు విచారణ సంఘం, ప్రదేశ్ కాంగ్రెసు రామమూర్తి కమిటీ నివేదించడానికి నిశ్చయించినట్లు పత్రికలలో మాత్రమే కాకుండా చాలా ఆశ్చర్యం కలిగింది. మద్యనిషేధం విఫలమైందని అందరూ అంగీకరించినప్పటికీ వాస్తవ పరిస్థితులను చూసిచేయకుండా కేవలం ఏదో ప్రతిష్ఠ కోసం ప్రాయశ్చిత్తం కోసమే ఈ నిశ్చయం చేసినట్లు కనబడుతున్నది.

"ఇంతేకాక విచారణకమిటీవారు ఎట్టి సిఫార్సులు చేసినప్పటికీ మద్యనిషేధం ఎత్తివేయవలసి [illegible] పట్టుదలతో ప్రభుత్వం భావించినట్లు కనబడుతోంది. శ్రీ సంజీవరెడ్డిగారు వివిధ సభలలో అన్నట్లు ప్రకటించబడింది. మద్యనిషేధం రద్దుచేయడానికి ఏ పి. సి. సి తీర్మానించగలదన్న ఫంక్షనలకే తెలిసినట్లే కాంగ్రెసు పార్టీ అధికారం క్రిందవున్న ప్రభుత్వం మద్యనిషేధం విషయంలో తన విధానాన్ని మార్చుకొనదని దృఢంగా విశ్వసించడంతో ప్రజలను మోసగించడం తప్ప లేదు. ఈ విచారణ కమిటీని నియమించిన మొదటనే ఒక వైపు కమిటీ తన విచారణ సాగిస్తుండగానే ఉప ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మద్యనిషేధం రద్దుకు వ్యతిరేకంగా ప్రసంగించడం ప్రభుత్వం స్వయంగా నియమించిన కమిటీని అవమానించడం కాక మరేమిటి?

"వ్యక్తిగత సంభాషణలలో కాంగ్రెసు వారితో సహా ప్రతివారు మద్యనిషేధం విఫలమైందని, చాలా చెడ్డఫలితాలను కూడా కలిగాయని అంగీకరిస్తూనే వున్నారు.

"మద్యనిషేధంవల్ల వేలాది గీత పనివారు జీవనాధారంపోయి పస్తులతో కాలక్షేపం చేస్తూ కష్టాలు పాలవడమే కాక అవినీతి. ప్రభుత్వ చట్టాల పట్ల అగౌరవం ప్రబలిపోయిన విషయం అందరికీ తెలిసినదే కాబట్టి మరింత అవినీతి వ్యాపింపచేయకముందే ఎవరికోసమైతే ఈ చట్టం చేయబడిందో, వారి కేసుల్ని దృష్ట్యా మద్యనిషేధం [illegible]

(మిగతా 9 వ పేజీలో)

కంబం తాలూకాలో నీటి వనరులు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిశోధన

గిద్దలూరు, ఫిబ్రవరి 1—శ్రీ పిడతల రంగారెడ్డి యం. యల్. ఎ., కర్నూలుజిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిస్టర్ హెచ్. అహమ్మద్ ఖరీఫ్ ఖాన్ మార్కాపురం సబ్-డివిజనల్ ఆఫీసర్ శ్రీ సుబ్బారావు గార్లు గత సోమవారంనాడు తాలూకాలోని నీటి వాయిదల ప్రణాళికలను తీరుగా పరిశీలన గావించారు.

కంచిపల్లి దగ్గర పుల్ల ఎనుమలేటి కరకట్టమట్టం పెద్దది చేయడానికి నిర్ణయించబడింది.

మోహిద్దీన్ పురం గ్రామం దగ్గర జంపలేరు ప్రవాహం పంటపొలాలపై తెళ్ళకుండా కట్టు వేసి అనకట్ట కట్టవలసి వుంటుందని, అందులకు తగు చర్యలు గైకొనుటకు సిఫార్సు చేయగలమని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెలియజేశారు.

బలిజేపల్లి దగ్గర వాగుకు కట్టవేసే స్కీము అంత ఉపయోగకరంగా వుండక పోవచ్చునని భావించారు.

జంపాల అగ్రహారం చెరువుకు, మోత్కుండం, కొట్టికొండ చెరువులకు కండ్లు పూడ్చి, ఆ చెరువుల పునరుద్ధరణ వంటకే జరుగునటుల ప్రభుత్వానికి సిఫార్సు చేయగలరని తెలుస్తున్నది.

ఎనుములేయబడు గుండ్లమోటుదగ్గర ఆనకట్ట స్కీము అత్యంత ఉపయోగకరమైనదని భావించబడింది. దీనిని విశదంగా పరిశోధనలు జరిపిస్తామని ఇంజనీర్ తెలిపారు. పనికి తేవడానికి ప్రస్తుతమున్న మూడు శతవలను మరమ్మతు చేయిస్తామన్నారు.

సంజీవరావుపేట క్రొత్తచెర్వు నిర్మాణం త్వరలో జరుగవచ్చునని తెలుస్తున్నది. ఇటీవల శ్రీ పి. రంగారెడ్డి ఎం. ఎల్. ఎ. గారు ఉపముఖ్యమంత్రికి ఇచ్చిన మెమొరాండం ఫలితంగా ఇప్పుడీ పరిశోధనలు జరిగినట్లు తెలుస్తున్నది.

ముదిరాజ మహాసభ

45 బస్తీ కమిటీల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 7—జనవరి 31 వ తేదీన ముదిరాజ మహాసభ ప్రధాన కార్యాలయంలో ముదిరాజ మహాసభ 45 బస్తీ కమిటీల కార్యకర్తల సమావేశం జరిగింది. మే నెలలో జరగనున్న ముదిరాజ మహాసభను జయప్రదంగా జరుపవలసిన విషయములపై చర్చ జరుపబడినది. కార్యకర్తలకు కార్యక్రమం తెలుపబడింది.

శ్రీ కె. [illegible] కార్యదర్శి ఉపన్యసిస్తూ, ముదిరాజ మహాసభ కాలపరిస్థితులననుసరించి కొంతవరకు మార్పు పొందుచున్నదని, ఏవిధంగా పాతకాలపు తమ పైర్య శౌర్యాలతో విలువకట్టాలని పెంచుకుని ముదిరాజ్ వంశాభివృద్ధి చేసుకోవాలని, అదేవిధంగా ముదిరాజ విద్యావికాసమునకు హాస్టల్‌ను సంపాదించుటకై ప్రయత్నం జరుపవలసి ఉన్నదని కోరారు.

ముదిరాజ సహకోరులలో సంఘటనను చేకూర్చి పెంపొందించుటకై అధిక సంఖ్యాకులుగా ముదిరాజ సభలో చేరి సభను బలపరచవలసిందని కోరారు.

శ్రీ కృష్ణాస్వామి, ఆహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ వి వెంకటస్వామి, శ్రీ వి. కట్టయ్యగార్లు ప్రసంగించారు.

"ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల పదవులను రద్దు చెయ్యాలి"

శ్రీకాకుళం జిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘం సూచన

శ్రీకాకుళం, ఫిబ్రవరి 5—శ్రీకాకుళం జిల్లా పంచాయతీల ప్రథమ మహాసభ జనవరి 27 వ తేదీని రాజాంలో జరిగింది డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఆర్. యల్. నరసింహం (యం. యల్. ఎ.) గారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీకాకుళంజిల్లా గ్రామ పంచాయతీ బోర్డుల అధ్యక్షుల సంఘం నెలకొల్పబడింది. దానికి క్రింది పేర్కొన్న పత్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ వై. వి. నరసింహామూర్తిగారు అధ్యక్షులు; శ్రీ వి. స్వామిబాబుగారు ఉపాధ్యక్షులు; శ్రీ వి. యస్. ఆర్. పట్నాయక్ గారు కార్యదర్శి; శ్రీయుతులు కె వి. సత్యనారాయణ, ఎ. సత్యనారాయణ, సాబుకుదీన్, రాతిరాజు బహద్దూర్, ఎ నరసింహులు గార్లు సభ్యులు.

పంచాయతీలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల పదవులను రద్దు చెయ్యవలసిందిగా కోరుతూ సభలో తీర్మానం చేశారు. మరి కొన్ని తీర్మానాలు చెయ్యబడినవి.

శ్రీకాకుళం సంఘ సేవకుల సభ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 3—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, ఆంధ్ర సోషల్ వెల్ ఫేర్ లీగ్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మొన్న యిచ్చట వివిధ అభ్యుదయ సంస్థల సేవకుల సమావేశంలో ప్రసంగించారు.

కళెక్టర్ కరియప్ప, చెయిర్మెన్ శ్రీ లక్ష్మీనారాయణ, రాష్ట్రీ రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ కాంతిశాస్త్రి, గవర్నమెంటు ఆస్పత్రి సోషల్ సర్వీస్ లీగ్ ప్రతినిధులు భానుమూర్తి, శ్రీ అదిశేషువు గార్లు ఇందులో పాల్గొన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు వర్కర్లతో ముచ్చటిస్తూ, ఈ సందర్భాన్ని విలేకరిగా ఆంధ్రా సోషల్ వెల్ ఫేర్ సంఘ కాలవ్యవహారస్థి బాగుంటుందన్నారు వర్కర్లు నిర్మాణాత్మకమైన కార్యాలు చేయడానికి కృషి చేయాలన్నారు. పల్లెప్రజలలో చైతన్యం కలిగించి మనకు సహాయపడేటట్లు చేసుకోవాలన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో—ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో "యాస్"ఆనే జబ్బువల్ల పేలాది ఆమాయకప్రజలు బాధపడుతున్నారనీ, దానిని అరికట్టడానికి ఒక ఉద్యమం నడపడానికి కలెక్టర్ కరియప్పగారు పంపిస్తున్నారని, ఈ మహాకార్యంలో సహాయపడుతున్న వివిధ అభ్యుదయ సంస్థలను శ్రీ గోపాలరెడ్డిగారు ప్రశంసించారు.

శ్రీమతి పొన్నమ్మ కరియప్పగారు వందన సమర్పణ చేశారు.

(8 కాలం తరువాయి)

గాయనీమణి-భీష్మ ప్రతిజ్ఞ: పురాణము-కె. అమరనాథశాస్త్రి; 7.0 (తె. వా.; 7.15 గాయనీమణి-గీతావళి: పి కృష్ణమూర్తి; విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 మాలతీ పద్మనాభరావు; 9.0 (ఆం. ఈ. వా.; 9.30 వి. వి. పళంకర్ (ఖ్యాల్ జోగ్ కౌన్స్, తుమ్రి); 10.15 ఎమ్. జనార్దన్ (వీణ); 10.30 ప్రసార సమాప్తి.

రేడియో

(ఫిబ్రవరి 14, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో: 6.55 ప్రారంభం: 7.0 (తె. వా.; 7.15 మద్రాసు విభాగం; 7.30 మద్రాసు ఎ వరె; 8-0 ఆం. వా. ఈ 1.0 మద్రాసు విభాగం; 1.30 మద్రాసు ఎ వరె; 1.40 (హిం. తె. వా. 4.0 రామ్మెల్లు-విన్యాసం: విలువ పూసి వెంకటేశ్వర[illegible]; వా 5.30 దిబ్బాడ చిట్టి (కా); 6.0 గీతావళి: రామవరపు నారాయణరావు; 6.15 గ్రామ పాటలలు, వాతావరణం. 6.20 (6; 5.30 (గాయకుల కార్యక్రమం-పల్నాటి వీరచరిత: బుర్రకథ-మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి, బృందం; 7.0 (తె. వా). 7.15 గాయకుల కార్యక్రమం - పల్నాటి వీరచరిత్ర (రెండవభాగం; 7.30 విమర్శ-బుర్రకథ విశేష కార్యక్రమం. రథం: "హితశ్రీ"; 8.0 మహావాద్య వెంకటప్పయ్యశాస్త్రి (గా). పి పుల్ల[illegible] (వి., మహాదేవ భాగవతుల [illegible] (మ), అల్లు రాదు గోపాలం (ఘటం); 9.0 ఆం. వా. 9.15 గీతావళి: తాతవర్తుల నారాయణరావు; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 311.3 మీటర్లలో: 6.55 ప్రారంభం, 7.0 వాద్య సమ్మేళనం; 7.30 (తె); 8.0 (ఆం. వా.; ఈ 1.0 ఎస్. రాజలక్ష్మి-ఎ. వి. ఆర్. తాతయ్య గోష్ఠి వరం, 1.30 (తె; 1.40 (హిం. వా; 1.50 తె; 2.10 తె; 3.0 టి. ఎ. వెంకట రామ అయ్యర్ (గా., ధిక్కార గోపాలకృష్ణన్ (వ., తంజావూర్ ఆర్. రాధాకృష్ణస్వామిపిళ్ళై (మృ); 4-30 (తె; 5.30 వి. వి. థామస్ (గా; 6-0 (ఆం. వా)-స్థానిక ప్రకటనలు, వాతావరణం, ఆం; 6.15 వి. ఖ్యాతులు: 6.45 ఇ. రామసంధ్ర చెట్టియార్ (గా); 7.30 (తె; 7.45 పార్వతీ మహాదేవన్; 9.0 ఆం. వా; 9.35 నిలయవిద్వాంసులు గో; 9.45 (తె; 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో: 7.0 తె. వా; 7.15 భాగవతము సూచన; ఈ 1.30 ఆం. వా; 1.40 (తె; 1.50 తె. వా; 2.0 నిలయ విద్వాంసులు వీణ; 2.15 ఆటవిమపు-విన్యాసం: వ్యాపతి రాఘవరావు; వా 6.10 (తె; 6.30 గాయకుల కార్యక్రమం; 7.0 తె. వా; 7.15 గాయకుల కార్యక్రమం: 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8.30 చిత్తూరు సుబ్రహ్మణ్య పి; 9.45 టి. జయమ్మాళ్, టి. బాలసరస్వతి; 10.0 శ్రోతలు కోరిన పాటలు; 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో: 6.55 (తె; 7.0 తె. వా; 7.15 మంగళ పద్మనాభ రావు; 7.45 అజీజ్ రహమాన్ (వ); 8.0 (ఆం. హిం. వా; 8.30 వి. వి. వరంకర్ (ఖ్యాల్, ఆర్కెస్ట్రైవ్; 8.45 అజీజ్ రహమాన్ (వ; 9.0 పిల్లల కార్యక్రమం; 9.45 బాలవినోదం కార్యక్రమం; ఈ 12.30 (తె; 1.0 వి. వి. వశంకర్ (ఖ్యాల్, గాత్ హారింగ్, ఫైరవ్; 1.30 (తె), 1.50 (తె. వా); 2.0 హుమాయూన్ కె అఫ్జాల్; వాటిక-రవళు: జి ఎస్. ఖురాల్ కర్-విన్యాసం: ఎమ్. కె. సుజాత; వా 5.30 ఎమ్. జనార్దన్ (పి; 6.45 అజీజ్ రహమాన్ (వ. వా); 6.30 హేమంత్ కుమార్; 6.40 స్థానిక ప్రకటనలు; 6-45

(మిగతా 7 వ కాలంలో)

"మీ డబ్బుకు పరిశుభ్రమైన తాజా టీ ని ఎక్కువగా తెచ్చుకొనండి"

అని, తెలివైన ఈ దక్షిణాది యిల్లాలు చెప్పుచున్నది.

మీరు కొనే బ్రూక్ బాండ్ టీ నేర్పుయిన మేళవింపు, చెమ్మచొరనీయని ప్యాకింగ్ తో తేయాకు తోటలనుండి దుకాణములకు త్వరితముగా సరఫరాచేయుటచేత తాజాగానూ అతి శుభ్రముగానూ యుండును.

ఎల్లప్పుడు కొనండి

బ్రూక్ బాండ్ ప్యాకెట్ టీ

BB 16 K

క్రీడాలోకం

పాకిస్తాన్‌కు ఇండియా క్రికెట్ జట్టు

వచ్చేనెల వెళ్ళడం లేదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—వచ్చే నెల పాకిస్తాన్‌లో పర్యటించడానికై ఒక అధికార క్రికెట్ జట్టును పంపించవలసిందని పాకిస్తాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డు చేసిన అభ్యర్థనను నేడు యిక్కడ సమావేశమైన ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యవర్గం ఆమోదించజాలక పోయింది.

లండన్‌లో లాంకషైర్ లీగ్ క్లబ్బుల తరపున క్రికెట్ పోటీల్లో పాల్గొనడానికై ఇండియా ఆటగాళ్ళు చాలా మంది ఇంగ్లండు వెళ్ళవలసి వున్నందున పాకిస్తాన్ కోరికను నెరవేర్చలేక పోయినట్టు కార్యవర్గం తెలియజేసింది.

బ్రిడ్జిటౌన్ టెస్టు

బ్రిడ్జిటౌన్, ఫిబ్రవరి 11—ఇంగ్లండు, వెస్టు ఇండీస్‌లకు యిక్కడ ఐదురోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలో వెస్టు ఇండీస్ రెండవ ఇన్నింగ్సును త్వరగా—రెండు వికెట్లకు 292 పరుగులు గావించి—డిక్లేర్ చేసినందున ఇంగ్లండు ఓటమిని నివారించుకొనేందుకు ఇంకా 280 పరుగులు మాత్రమే చెయ్యవలసివుంది. ఆటకు ఒకరోజు పూర్తిగా వ్యవధి వుంది. ఏడు వికెట్లు చేతిలో వున్నాయి కూడా.

ఐదవరోజు ఆట ముగిసేసరికి స్కోరు యిలావుంది:

వెస్టు ఇండీస్-మొదటి ఇన్నింగ్సు-383

ఇంగ్లండు-మొదటి ఇన్నింగ్సు-181.

వెస్టు ఇండీస్-రెండవ ఇన్నింగ్సు-రెండు వికెట్లకు డిక్లేర్ చేయగా-292.

ఇంగ్లండు-రెండవ ఇన్నింగ్సు-మూడు వికెట్లకు 214.

భారతజాతీయ క్రీడోత్సవం

1000 మందికి పైగా పాల్గొంటారట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—మార్చి నాల్గవ తేదీనుంచి పదవ తేదీవరకు యిక్కడ నేషనల్ స్టేడియమ్‌లో జరుగనున్న జాతీయ ఆటల పోటీలలో ఇండియా మొత్తం నుంచి రాగల ఆటగాండ్రు 1000 మందికి మించి పాల్గొన గలరని ఆశించ బడుతున్నది.

ఇంతవరకు ఒలింపిక్ ఆటలపోటీలుగా వ్యవహరించబడిన ఈ క్రీడోత్సవాన్ని తొలిసారి సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు నిర్వహిస్తున్నది.

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నాల్గవ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు. ముగింపు రోజు సభకు ప్రధాని పండిట్ నెహ్రూ అధ్యక్షత వహిస్తారు.

ఆసియా క్రీడోత్సవానికి, ప్రపంచ ఒలింపిక్ పోటీలకు ఆటగాండ్రను ఈ సందర్భంలోనే ఎన్నుకొంటారట.

"భారత్ శ్రీ" (మిస్టర్ ఇండియా) దేహ సౌందర్య పోటీలు కూడా జాతీయ క్రీడోత్సవంతో పాటు ఏర్పాటు చేయబడుతున్నది.

ఒంగోలులో కుస్తీ పోటీలు

ఒంగోలు, ఫిబ్రవరి 8—ఒంగోలు కుస్తీ పోటీల కమిటీవారు నిన్న సాయంత్రం శ్రీ జయలక్ష్మీ విలాస భవనంలో సమావేశమై, ఒంగోలు మునిసిపాలిటీవారు ఏప్రిల్ నెలాఖరున జరుపనున్న పశు, పారిశ్రామిక, వస్తుప్రదర్శనముల సందర్భములో కుస్తీ పోటీలనుకూడా విశాలాంధ్ర యువకులకు జరుప నిశ్చయించారు.

పైకు సీపోటీలు నాలుగు తరగతులుగా, (1. 100 పౌనులనుండి 115 (2) 125 (3 135 (4) 145 పౌనులు, అంతకు పై తూకములో వచ్చువారికి కుస్తీలు జరిపి, బహుమతులు కమిటీ ఇచ్చునట్లున్నూ, ప్రత్యేక నిపుణత చూపినవారికి ప్రత్యేక బహుమానము లిచ్చునట్లున్నూ తీర్మానించారు. (మ. వి.

కావలిలో ఆటల పోటీలు

కావలి, ఫిబ్రవరి 11—కావలి కళాశాల విద్యార్థులకు జరిగిన ఆటల పోటీల ఫలితాలు దిగువ పేర్కొనబడినాయి:

ఫుట్ బాల్:—(ఫైనల్స్) దేవదాసు టీముపై గోపాల్ టీము 1.0 గోలుతో గెలిచినది.

హాకీ:-గోపాల్ టీమును సుబ్రహ్మణ్యం టీము 4.0 గోలులతో ఓడించి సెమీఫైనల్సుకు వచ్చినది. మస్తాన్ రెడ్డి, పుల్లయ్య చెరి ఒక గోలు, సుబ్రమణ్యం 2 గోలులు స్కోరు చేసినారు. పైముగ్గురు చాల చాకచక్యముతో ఆడినారు.

10 వ తేదీ బాస్కట్ బాల్:- శాస్త్రి టీమ్ మస్తాన్ టీమును 8.0 పాయింట్లతో ఓడించినది. పుల్లయ్య 2, శాస్త్రి 1, రాఘవులు 1. స్కోరు చేసి సెమీఫైనల్సుకు వచ్చారు.

11 వ తేదీ సెమీఫైనల్సు:— రెడ్ ఓట్ టీము శాస్త్రి టీము 3- పాయింట్లతో ఓడించినది శాస్త్రి, పుల్లయ్యలు చాల చాకచక్యముతో ఆడినారు.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras



విజయవాడలో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధ కళాశాలల అధ్యాపకుల మహాసభకు వచ్చిన ప్రతినిధులు

బందరులో సంస్కృతీ మహోత్సవాలు

హిందూ కళాశాల విద్యార్థి సంఘం యాజమాన్యాన

బందరు, ఫిబ్రవరి 8—హిందూ కళాశాల విద్యార్థి సంఘం యాజమాన్యాన కాలేజి ఆవరణలో ఇటీవల మూడు రోజులు సాంస్కృతిక మహోత్సవాలు వైభవంగా జరుపబడినవి.

జనవరి 22 సంస్థాపన దినోత్సవం. నాటి ఉదయం ప్రిన్సిపాల్ శ్రీ గౌరీనాథ శాస్త్రి గారు పతాకోత్సవం జరిపారు. 1856 వ సంవత్సరంలో స్థాపింపబడిన ఈ విద్యాలయం పొందిన పరిణామాన్ని గూర్చి, ఈ సంస్థ ఆంధ్రావనికి చేసిన సేవను గూర్చి శ్రీయుతులు చిట్టా బాలకృష్ణశాస్త్రి, పుచ్చా శివరామకృష్ణయ్య, అంబడిపూడి సోమావధానిగార్లు మున్నగువారు ముచ్చటించారు.

సాయంకాలం నవ్యాంధ్ర పార్లమెంటు-ఆంధ్ర శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగింది. మద్యనిషేధ చట్టం రద్దు చేయుపక్షమనే తీర్మానం చర్చింపబడింది.

పలువురు అధ్యాపకులు, విద్యార్థులు చర్చలలో పాల్గొన్నారు.

ప్రశ్నోత్తర సమయమున, చర్చ సందర్భమున స్పీకర్ పార్లమెంటరీ సంప్రదాయములనుగూర్చి సభ్యులకు తెలియజేశారు.

అనంతరం గోపాలకృష్ణయ్య గారు ఆంధ్రరాష్ట్రం-పునరభివృద్ధి కావలసిన మార్గాలనుగూర్చి ముచ్చటించారు. ప్రస్తుతం వికాసు పడుతున్న పార్టీ బలాల విషయం వదలి, రాష్ట్ర ఆర్థిక స్తోమత బలపడటానికీ, భూసంస్కరణ, విద్యాసంస్కరణలను స్వీకరించుగా ప్రవేశ పెట్టడానికీ మధ్య తరగతి ప్రజానీకం ఎక్కువ శ్రద్ధ వహించా అన్నారు.

23 వ తేదీ శనివారం ఉదయం గుంటూరు క్రిస్టియన్ కాలేజి లెక్చరర్ డాక్టర్ కె. వి. వి. లియము భారతీయ సంస్కృతిని గూర్చి ఉపన్యసించారు. సభకు హిందూ కాలేజి కామర్సు లెక్చరర్ శ్రీ వి. ఆర్. కృష్ణశాస్త్రి గారు అధ్యక్షత వహించారు.

అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ ప్రొఫెసరు శ్రీ రాయప్రోలు వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను కవితా గోష్ఠి జరిగింది. ఆంధ్ర సాహిత్యంలో కాలానుగుణంగా కలుగుతూ వచ్చిన పరిణామాలను గూర్చి చెప్పారు. శ్రీ కవికొండల వెంకటరావుగారు వివిధ కాలాలలో తాము రచించిన పలురీతుల రచనలను వినిపించారు. హిందూ కళాశాల తెలుగు పండితులు శ్రీ యడవల్లి ఆదినారాయణగారు, విద్యార్థులు వేమూరి దుర్గాప్రసాదరావు, కోసు ప్రసాదరావు గార్లు తమ తమ రచనలను గానం చేశారు.

సాయంత్రం గుడివాడ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఎఫ్. త్యాగరాజు గారు ఇంగ్లీషు వాఙ్మయము - దాని అందచందములు—మన జాతీయ నాయకులపై వాని ప్రభావములనుగూర్చి ఉపన్యసించారు. హిందూ కాలేజీ ఇంగ్లీషు లెక్చరర్ శ్రీ ఉన్నవ గోపాలకృష్ణ గోఖలే గారు అధ్యక్షత వహించారు.

తరువాత సాహిత్య గోష్ఠి సాగింది. శ్రీ కొడాలి ఆంజనేయులుగారు అధ్యక్షులు. శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య గారు కథానికలు- వాని పుట్టుపూర్వోత్తరాలను గూర్చి, ఆంధ్రావనిలోని పేరెన్నికగన్న కన్నడుల విశిష్ట లక్షణములగూర్చి ప్రస్తావించారు. ఆంధ్ర జాతీయకళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీ పువ్వాడ శేషగిరిరావు గారు హిందూ కళాశాలలో ట్యూటరు శ్రీ తెన్నేటి పూర్ణచంద్రరావు గారు తమ తమ రచనలను వినిపించారు.

కడపటి రోజు సభకు శ్రీ కాశీనాధుని పూర్ణ మల్లికార్జునుడుగారు అధ్యక్షత వహించారు. శ్రీ కుమ్మద్దాలి మధుసూదనరావు గారు (కాలేజీ లెక్చరర్) సూర్యకుటుంబాన్నిగూర్చి మాటాడారు. శ్రీ పెంగిలి పరుకు రాముయ్యగారు "ఆంధ్రదేశ ఖనిజ సంపద"ను గూర్చి ఉపన్యసించారు. శ్రీమతి దుర్గాకాంబాదేవి (అధ్యాపకురాలు) నేటి యువకులను తమ కర్తవ్య దీక్షకై ఉద్బోధించారు.

ఆదివారం శ్రీ త్యాగరాజ ఆరాధన దినమగుటచే సాయంకాలం శ్రీ నందూరి శ్రీరామమూర్తిగారి పాటకచ్చేరీ జరిగింది.

మూడురోజులూ ఒక అరగంట కాలము విద్యార్థి సంఘ వాద్యబృందము ఆర్కెస్ట్రా కాలక్షేపము జరిపారు. మొత్తంమీద ఏడు నాటికలు విద్యార్థి నాట్యమండలి వారిచే ప్రదర్శింపబడినవి. నాట...

"సమ్మెలవల్ల ప్రయోజనం లేదు"

మునిసిపల్ పనివారికి హితవు

కర్నూలు, ఫిబ్రవరి, 10—ఆలిండియా మునిసిపల్ పనివారి సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వాల్మీకి (యం. పి.) తమ దక్షిణ భారత పర్యటన సందర్భంలో యిచ్చటకు వచ్చి ఆంధ్ర దేశంలోని వివిధ మునిసిపాలిటీలలోని పీసులూడ్చే పనివారి కోర్కెలను గురించి ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం గారితో చర్చించారు.

ఇచ్చట గల పీసు లూడ్చే పనివారిని, పాకీపనివారిని శ్రీ వాల్మీకి కలుసుకుని అందరు ఐకమత్యంగా వుండాలనీ, సమ్మెలకు దిగవద్దనీ, గాంధేయ విధానాలద్వారా కోర్కెలను సాధించుకోవాలని హితబోధ చేశారు.

పీసులూడ్చే పనివారి సమస్యలను పరిశీలించి తగు సూచనలు చేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక కమిటీ నియమించాలన్నారు.

షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు సహాయం

కర్నూలు, ఫిబ్రవరి 10— విద్యార్థి వేతనాలు, బోర్డింగ్ గ్రాంటులు యివ్వనికారణంగా రాష్ట్రంలో అనేకమంది షెడ్యూల్డు తరగతులకు, వెనకబడిన జాతులకు చెందిన విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని నిలిపివేయవలసి వచ్చిందనీ, ఈ విషయంలో ప్రభుత్వం తగు సహాయం చేయాలని ఆంధ్ర ప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. నాగప్పగారు ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారి వద్దకు రాయబారం వెళ్ళి నివేదించారు. అంతకుముందు శ్రీ నాగప్పగారు హరిజన సంక్షేమశాఖ డైరక్టరు శ్రీ ప్రభాకరరావు నాయుడు గారిని సందర్శించి సంభాషించారు.

షెడ్యూల్డు తరగతులకు, వెనకబడిన జాతులకు చెందిన విద్యార్థులలో అస్వస్థత వారికి ఆర్థికసహాయం చేసేవిషయంలో హరిజన సంక్షేమశాఖ మంత్రి చేసే సూచనలను ప్రభుత్వం సుముఖంగా పరిశీలించగలదని శ్రీ నాగప్పగారికి ఆర్థికమంత్రి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ బడ్జెట్టు

చెయిర్మన్, వైస్-చెయిర్మన్ లేని సమావేశంలో త్రోసివేయబడ్డ వైనం

గుడివాడ, ఫిబ్రవరి 9—గుడివాడ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేటి సాయంకాలం చెయిర్మన్, వైస్-చెయిర్మన్‌లు హాజరు కానందున కౌన్సిలర్ శ్రీ పోలాని దేవయ్యగారి అధ్యక్షతన జరిగింది. 24 మంది సభ్యులలోను చెయిర్మన్ పార్టీ సభ్యులు 11 మంది సమావేశానికి హాజరు కాలేదు.

ఎజెండాలోని చర్చనీయాంశాలైన గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ 1953-54 రివైజ్డు బడ్జెటు ఎస్టిమేటు, 1954-55 జనరల్ బడ్జెటు ఎస్టిమేటు, 1953-54 ప్రాథమిక విద్య రివైజ్డు బడ్జెటు ఎస్టిమేటు, 1954-55 ప్రాథమిక విద్య బడ్జెటు ఎస్టిమేటు నిరాకరిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

తీర్మానాన్ని డాక్టర్ సూరపనేని శ్రీరాములు గారు ప్రతిపాదించగా, శ్రీ కొంకి ధర్మారావు గారు బలపరిచారు.

ఈ నెల 14 వ తేదీన గుడివాడకు రానున్న ఆపొజిషన్ ప్రతిపక్ష నాయకులు, సెనేట్ సభ్యులు అయిన శ్రీ తరిమెల నాగిరెడ్డి గారికి మునిసిపాలిటీ తరఫున పౌర సన్మానం చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

చెయిర్మన్ పార్టీకి మెజారిటీ లేదన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఇండియా దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షుడు శ్రీ రామ్ బొంబాయినుంచి ఒక ప్రకటన చేస్తూ మానవజాతిని చరిత్రలో నూతన యుగానికి చేర్చడమే సమాజం లక్ష్యమని పేర్కొన్నారు.

కాలంలో ప్రాచీనాం మానవజాతికి పనికొచ్చే మందికి బహుముఖములు ప్రకటింపబడినవి.

విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ టి. వి. ఆర్. చౌదరి వందనములు సమర్పించారు.

ఆంధ్రలో పంచవర్ష ప్రణాళికకు సవరణలు

మొత్తం వ్యయంలో తొమ్మిది కోట్లు పెంపు: ఇతోధిక సహాయానికై కేంద్రానికి అభ్యర్థన

కర్నూలు, ఫిబ్రవరి 12—

తొలి పంచవర్ష ప్రణాళిక సవరించబడిన అంచనాల ప్రకారం ఆంధ్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలక్రింద 60 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని నిర్ణయించబడింది.

మొదట్లో ఈ అంచనా 51 కోట్ల రూపాయలు మాత్రమే కాని రాష్ట్ర విభజన తరువాత ఆంధ్ర ప్రభుత్వం తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ (హా జె క్టు) వ్యయం 3 కోట్ల రూపాయలు, మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు క్రింద 3½ కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు పెట్టవలసి వచ్చింది.

నవుషి రాష్ట్రంలో మొత్తం మీద 140 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి వుండగా రాష్ట్ర విభజన నాటికి (1953 అక్టోబర్ 1 29 కోట్ల రూపాయలు ఆంధ్రలో ఖర్చు పెట్టబడినట్లు తెలుస్తున్నది. ఆంధ్రకు తయారు చేయబడిన రివైజ్డు అంచనాల ప్రకారం పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోగా ఆంధ్ర ప్రభుత్వం ఇంకా 31 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టవలసి వున్నది.

పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి సిఫారసు చేయబడిన ఎనిమిది ప్రధాన ప్రాంతీయ ప్రణాళికలతోబాటు గడువు ముగిసేలోగా తుంగభద్ర ప్రాజెక్టును, మాచ్‌ఖండ్ ప్రాజెక్టును పూర్తిచేయాలని ఆంధ్రప్రభుత్వం వాంఛిస్తున్నది.

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు, ఇటీవల ఢిల్లీలో యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్‌ను కలుసుకుని తుంగభద్ర, మాచ్‌ఖండ్ ప్రాజెక్టులను విజయవాడ దగ్గర కృష్ణానదిపై ఆనకట్ట (బ్రిడ్జి) నిర్మించడానికి ధనసహాయం చేయవలసిన ఆవశ్యకతను గురించి మాట్లాడారు ఈ సంప్రతింపులలో శ్రీవిశ్వనాథం గారితోపాటు ఆంధ్ర ప్రభుత్వం ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రావు అభివృద్ధి శాఖ కార్యదర్శి, శ్రీ ఆర్. ప్రసాద్ గార్లు కూడా పాల్గొన్నారు.

ఈ ప్రణాళికలను అమలు జరపడానికి ధన సహాయం చేయవలసిన అవశ్యకతను గురించి శ్రీ విశ్వనాథంగారు కేంద్ర ఆర్థిక మంత్రికి గట్టిగా నచ్చచెప్పినట్లు తెలుస్తున్నది. వచ్చే ఏడాది కేంద్ర ప్రభుత్వం ఎంత ధన సహాయం చేయగలదో త్వరలోనే తెలియగలదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఆంధ్రప్రభుత్వ ప్రతినిధి ఇంకా ఇలా అన్నారు:

"ఆంధ్రరాష్ట్రంలో కొరత ప్రాంతాలలో ఇదే ఎనిమిది మున్సిపాలిటీ సెంటరు నిర్మాణానికి లోకడ మంజూరు చేసిన అయినకోటి రూపాయలు కాకుండా ఇతర కంపెనీలకు రూపాయలను అయినా అదనంగా మంజూరు చేయవలసిందని ఆంధ్రప్రభుత్వం యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. కోశవదకశాలోవున్న ఆంధ్రరాష్ట్రం ఆదాయం తక్కువగా వుండడంచేత ఈ ఆదనపు మొత్తాలను మంజూరు చేయాలని వాదు వాదించారట.

ఈ ప్రణాళికలను అమలుజరపడానికి ఆయ్యే వ్యయంలో సంభాగం పూర్తిగా, గ్రాంటుగా యివ్వాలని మిగతాభాగం సడ్డీలేని రుణంగా మంజూరు చేయాలని కూడా వీరు సూచించారట.

ఈ ఇదనై ఎనిమిది ప్రణాళికలను అమలు జరపడంకోసం మొత్తం 9.37 67 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

రాష్ట్రంలో కొరత ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రణాళికలన్నీ అవసరమని వీరు శ్రీ విశ్వనాథంగారు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు నచ్చచెప్పారట.

రాష్ట్ర విభజన దృష్ట్యా పంచవర్ష ప్రణాళికను మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వాల మధ్య విభజించవలసి వచ్చినందున, ఆంధ్రలో అభివృద్ధి ప్రణాళికలను అమలు జరిపేవిషయమై ఢిల్లీలో ఉభయ ప్రభుత్వాల మంత్రుల మధ్య, కార్యదర్శుల మధ్య చర్చలు జరిగాయి.

సవరించబడిన ప్రణాళిక ప్రకారం కొత్త నిర్మాణంకోసం పదికోట్ల రూపాయల సొమ్ము కేటాయించబడింది. ఆంధ్ర ప్రభుత్వం ఇందులో 2.61 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మిగిలిన వ్యయంలో కొత్త అభివృద్ధికి ప్రణాళికలను తయారు చేసింది.

ఈ ప్రణాళికలు పూర్తిగా కొత్తవి కావని, సమష్టి రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిపెట్టేసిన, డబ్బులేక వీటి ఇంతవరకు అమలుజరపలేదని, ఇప్పుడు ఇవి పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినవని వివరించబడింది. ఈ ప్రణాళికలలో ఇప్పటి కొరతను అభివృద్ధి పరచడానికి కొత్త కోడ్లు, వంతెనలు నిర్మించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడంకోసం తగు సహాయం చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది.

కేసుల హౌసింగ్ అభివృద్ధికి ఇండియా ప్రభుత్వం 17 కోట్ల రూపాయలను ప్రత్యేకించింది. అందులో నుంచి ఆంధ్రరాష్ట్రానికి ఒక కోటి రూపాయలు కేటాయించబడ్డాయి.

వివిధ రాష్ట్రాల అవసరాలను గురించి రాష్ట్ర ఆర్థిక మంత్రులతో యూనియన్ ఆర్థిక మంత్రి సంప్రదింపులు జరిపుతున్నారు. ఆయన తమ నిర్ణయాలను త్వరలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించవలదట. వాటి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లలో అవకాశాలు కల్పించుకోవలెను.

పంచవర్ష ప్రణాళికకోసం రాష్ట్ర ప్రభుత్వం దాఖలుచేసిన 8 మేజర్ ప్రాజెక్టుల గురించి కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరిగాయి. ఒకటికంటె ఎక్కువ రాష్ట్రాలకు సంబంధించిన నందికొండ, సిదేశ్వరం, పులిచింతల, తుంగభద్ర ఎగువ కాలువ మొదలైనవాటి విషయంలో తుది నిర్ణయాలు జరగడానికి ప్లానింగ్ కమిషన్‌కు కొంతకాలం పట్టవచ్చు.

గండికోట విషయంలో దర్యాప్తు పూర్తి అయి, ప్లానింగ్ కమిషన్‌కు సిఫారసు చెయ్యబడింది. వంశధారా ప్రాజెక్టు విషయంలో త్వరలోనే ప్రతిపాదనలు పంపబడగలవట.

కొన్ని పెద్ద ప్రాజెక్టులు కృష్ణాజిల్లాలకు సంబంధించినవి. వ్యవసాయశాఖామంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పిన ప్రకారం, కృష్ణానదిపై ఒకటి, లేక అంతకుమించి ప్రాజెక్టులు ప్లానింగ్ కమిషన్ సహాయంతో అతి త్వరలోనే ప్రారంభించబడవచ్చును.

తుంగభద్ర, మాచ్‌ఖండ్, కృష్ణా రిజర్వు లేటర్ ప్రణాళికలకు సహాయ పడటం ఇప్పుడున్న విధానాన్ని కేంద్రప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తున్నది. ఒకటి కాని, అంతకుమించిగాని భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకుంటే అందుకు కేంద్ర సహాయం వచ్చే ఏడాదిలో వుండగలదా, వుంటే ఎంత వుండగలదు అన్నవిషయమై ఏమీ చెప్పడానికి వీలులేదు. ప్రస్తుత సూచనలనుబట్టి అటువంటి అవకాశం తక్కువగా కనిపిస్తున్నది. ఈ రమేశ్ ప్రాజెక్టుల అన్నీ కాకపోయినా, అధికభాగం అయినా వచ్చే పంచవర్ష ప్రణాళికను మాత్రాన్నా అభిప్రాయం కూడా కనిపిస్తున్నది.

ఈ ప్రణాళికల నిర్వహణ కోసం ఎలా తీసుకోవాలని దిగులు ఉంటుంది... ఆంధ్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ చేసే సూచనలలో అభివృద్ధి పన్ను విధించడం, ప్రజలనుండి అప్పు తీసుకోవడం ద్వారా ధన సేకరణ మొదలైనవి కలవు. అభివృద్ధి పన్ను విధానం విషయం పరిశీలించడానికి ఆంధ్ర ప్రభుత్వం ఇప్పటికే ఆలోచిస్తూ వున్నది.

మద్యనిషేధాన్ని కొనసాగించడమో, రద్దు చెయ్యడమో నిర్ణయించుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వానికే ప్లానింగ్ కమిషన్ విడిచిపెట్టి వుంది. మద్యనిషేధం విషయంలో కొందరు మిలిగా విన్నట్టు 1951 లో ఆ సామాను కేంద్రం కోరినది. మద్యనిషేధం సమష్టి రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినటువంటి కాబట్టి, ఈ విషయంలో ఆంధ్రకు కేంద్రం ఇవ్వగల సలహా ఏమీ లేదు.

వర్తకులు ఖరీదు చేసిన ధాన్యంలో ప్రభుత్వానికి కోటా

ఇవ్వాలన్న ఉత్తరువుకు నిరసన

నిడదవోలు, ఫిబ్రవరి 10—నిడదవోలు వర్తక సంఘం ఇటీవల సమావేశమై శ్రీ మండ వెంకన్నగారి అధ్యక్షతను సమావేశమై శివిధాన్యం సేకరణలో ఆంధ్ర ప్రభుత్వం వర్తకులను, మిల్లర్లను కూడా కొంత కోటా యివ్వాలని జారీ చేసిన ఉత్తరువును రద్దు చెయ్యాలనీ, వర్తకులు, మిల్లర్లు ధాన్య సేకరణకు ఏ విధంగానూ ఏమీ యివ్వలేమనీ, సైగా ప్రభుత్వం అవలంబించిన ఈ విధానం సాక్షి వర్తకాలకి గొడ్డలి పెట్టు కాగలదని తీర్మానించారు.

సమావేశానికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ టాక్స్ ఆఫీసర్ శ్రీ వై. వి. రామచంద్రరావుగారు కూడా వచ్చారు. సంఘ కార్యదర్శి శ్రీ జి వీరన్నగారు సంఘ కార్యకలాపాలను గురించి సింహావలోకనం చేస్తూ, ఈ సంఘం అమ్మకంపన్ను ద్వారా ప్రభుత్వానికి అధిక ఆదాయాన్ని చేకూర్చి పెట్టడంలో ఏ విధంగా సహాయం చేయుచున్నది చెప్పారు.

డిప్యూటీకమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఈ సంఘ నిర్మాణానికి తగు సలహాలిచ్చి తోడ్పడినందుకు వారి సభినందిస్తూ తీర్మానం చేశారు.

కాకినాడ, రాజమండ్రి - మొదలగు చోట్ల అపరాలను కొందరు వర్తకులు అమ్మకం పన్ను ఎగగొట్టే ఉద్దేశంతో అమ్ముతున్న విధానంపట్ల తమ అసంతృప్తిని వెల్లడిస్తూ, ఆయా ప్రదేశాలలో కూడా వర్తకుల అమ్మకాలపై తగు అజమాయిషీ వుండేలాగున, ప్రభుత్వం ఇటువంటి వర్తక సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

పిమ్మట కార్యదర్శి శ్రీ జి వీరన్న గారి వందనములతో సభ ముగిసింది.

గోదావరి జిల్లాలలో దొంగతనాలు

అనుమానంపై నలుగురి అరెస్టు

పాలకొల్లు, ఫిబ్రవరి 10—8 వ తేదీ రాత్రి ఉండవల్లి బండ వెంకడు, వాడవల్లి చిన్నిగాడు, జంగిలి అబద్ధం అనే వారిని, కొంగర తీ వాలు చెయ్యడంలో వారికి సహాయపడిన ఆరోపణపై విశ్వబ్రాహ్మణుడు కానూరి రామమూర్తిని అరెస్టు చేశారు. సదరు రామమూర్తి వద్దనుంచి రు. 800/-ల రొఖ్ఖం పోలీసులు వశపరచుకున్నారు.

గోదావరి జిల్లాలలో జరిగిన పెద్ద దొంగతనాలతో ఆరెస్టు చేయబడ్డవారి సంబంధమున్నట్లు అనుమానించబడిందట.

సబిన్‌స్పెక్టర్ శ్రీ జె. శ్రీరామమూర్తి గారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రులకు పౌరసన్మానం

కడప కౌన్సిల్ తీర్మానం

కడప, ఫిబ్రవరి 11—నేడు జరిగిన కడప మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షతన సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ సి. ఎ. తిమ్మారెడ్డి, దేవాదాయ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డి, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యలకు సన్మానం ఈ నెల 17 వ తేదీన సమర్పించడానికి తీర్మానించారు.

సమావేశానికి చెయిర్మన్ జనాబ్ మహమ్మద్ రహంతుల్లా సాహెబ్ అధ్యక్షత వహించారు.

మంత్రులు శ్రీయుతులు సంజీవరెడ్డి, సి. తిమ్మారెడ్డి, కె కోటిరెడ్డి, యస్. ఎంజీవయ్య గారు కడపలో 17 వ తేదీన జరుగబోయ్యే రాయలసీమ ప్రజాపతినిధుల మహాసభకు వస్తున్నారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డిగారు 17 వ తేదీన కడపలో జరిగే కడపజిల్లా విద్యార్థి కాంగ్రెసు మహాసభను ప్రారంభోత్సవం కూడా జరుపుతారు. కడపజిల్లా కాంగ్రెసు మహాసభ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్ర పంచాయతీ మహాసభ

జమాఖర్చు వివరాలు

నెల్లూరు, ఫిబ్రవరి 11— ఆంధ్రదేశ పంచాయతీల మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ తిక్కవరపు సత్యనారాయణ మూర్తిగారు ఇలా తెలియజేస్తున్నారు:

"7,8 తేదీలలో ఆంధ్రరాష్ట్ర పంచాయతీల మహాసభ నెల్లూరు పురమందు శ్రీ కొండి రామమూర్తిగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగింది. సభకు 1795 మంది ప్రతినిధులు హాజరైనారు.

ఆహ్వాన సంఘంవారి లెఖ్ఖల ప్రకారం 1,795 మంది ప్రతినిధి రుసుము చెల్లించి మహాసభకు హాజరైనారు. ప్రతినిధి రుసుము రూ 5/-లు గా నిర్ణయించబడింది. ఆహ్వాన సంఘంవారికి ప్రతినిధి రుసుము మిందుజనితో 8,975 రూపాయలు జమ వచ్చింది. ప్రతినిధులలో నెల్లూరుమండలం వారు 256 మంది సభ్యులు కలరు. పత్రికలలో 3500 మంది ప్రతినిధులు సభకు హాజరైనారని ప్రకటించినప్పటికీ, ప్రతినిధి రుసుము మిందుజనితో రూ 7,500/ లు ఆహ్వాన సంఘంవారు వసూలు చేసి వుందురని అపోహపడుచున్నట్లు తెలుస్తున్నది. ఇది వాస్తవం కాదు.

"సభకు ప్రతినిధి రుసుమే కాక ఈ సంస్థకు అనుబంధంగా చేరిన పంచాయతీలన్నీ రు 5/-లు అనుబంధ రుసుము చెల్లించవలసి వున్నది. ఇట్లు చెల్లించిన పంచాయతీలకు పంచాయతీ మాసపత్రిక ఉచితంగా పంపబడగలదు.

"మహాసభకు హాజరైనవారిలో 444 పంచాయతీలు అనుబంధ రుసుము చెల్లించి వుండలేదు. ప్రతినిధి రుసుము, అనుబంధ రుసుము చెల్లించినవారి సంఖ్య 1,351. మహాసభ ప్రతినిధులు 1,795 అయినప్పటికీ ఆంధ్రదేశ పంచాయతీల యూనియన్ సభ్యులు 1351 గా వున్నారు. ఇందుమూలంగా చెల్లించబడిన అనుబంధ రుసుము, ప్రతినిధి రుసుము కలసి రు 15,730/- లు పదిహేను వేల ఏడు వందల ముప్పది మాత్రమే వసూలైనది. 3500 మంది ప్రతినిధులు సభకు హాజరైనారని ప్రకటించుటచే ఆహ్వాన సంఘం వారికి ప్రతి పంచాయతీ నుండి రు 10/- లు చొప్పున రు3500/-లు రావలెను అనుకొనవని అపోహపడడానికి అవకాశం కలిగింది. కాని, అన్ని పంచాయతీలు అనుబంధ రుసుము చెల్లించవలసిన నిర్బంధం గవర్నమెంటు జీ. ఓ ప్రకారం లేదు. అందుచే చెల్లించి వుండలేదు.

"ఆహ్వానసంఘం వారికి ప్రతినిధి రుసుము, అనుబంధ రుసుముల క్రింద రు 15,730/- లు మాత్రమే వసూలు అయినది. ఇందులో నెల్లూరుమండలంలోని పంచాయతీల అనుబంధరుసుము, మహాసభకు ప్రతినిధిరుసుముల మిందుజనితో శ్రీ యం. గోపాలకృష్ణారెడ్డి గారికి అధ్యక్షుల వృత్తి ప్రకారం రు 2515/-లు వసూలైంది. సదరు సొమ్ము 19 వ తేదీన అధ్యక్షులకు చెస్కుపూర్వకంగా ఇచ్చారు. నెల్లూరు సభ ఏర్పాటు నిమిత్తం రు 653-12-0 లు వ్యయపరిచి జమాఖర్చులిచ్చారు. ఆహ్వాన సంఘంవారు జమాఖర్చు లెక్కలను ఆడిట్ చేయించి ప్రకటించి పంచాయతీలకు పంపుతున్నారు.

"ఆంధ్రస్టేట్ పంచాయతీ యూనియన్ నిబంధనావళిని సవరించడానికి మహాసభవారు అడ్‌హాక్ కమిటీని నియమించారు. యూనియన్ కాలూను సొమ్ము పూర్తిగా రాజమహేంద్రవరం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలోను నిలువ చేయబడింది. వ్యక్తులవద్ద ఏ మాత్రము నిలువ వుంచబడలేదు. అపోహలు తొలగించుటకు, మరియు ప్రతినిధులను పరిటించుటకు ఈ సంగతి తెలుపవలసి వచ్చింది."

ఏజెన్సీ ప్రాంతాలలో వరద బాధితులకు సహాయం

శ్రీ రామకృష్ణ మిషన్ కృషి

భద్రాచలం, ఫిబ్రవరి 5—భద్రాచలం తాలూకాలో 50 మైళ్ళ మేర గల మన్యం ప్రాంతం గ్రామాలలోని వరద బాధితులకు శ్రీ రామకృష్ణ మిషన్‌వారు ఇప్పటికి 2,700 దుప్పట్లు, 500 నాయుడు చీరలు ఉచితంగా పంచారు నూకనూరు తాలూకా నర్స పేర్లో మిషన్ కార్యాలయం ఈ వారంలోనే 22 గ్రామాలవారికి మరొక 400 దుప్పట్లు 100 చీరలు మరియు కూడా పంచారు దుమ్ముగూడెం ఫిర్కాలో మస్తర్ పరిహారం లో, లాభార్థులను గుర్తించి గ్రామాలలో కూడా ఇలాగే దుప్పట్లు, చీరలు మున్నగు పంచడానికి నిర్ణయించారు.

ముత్తరపాడు ఈ రెండు తాలూకాల లోని వరద బాధితులకు శ్రీ రామకృష్ణ మిషన్‌వారు యిప్పటికి 3100 దుప్పట్లు, 500 చాపలు ఉచితంగా పంచారు. 20 విశాఖపట్నం తాలూకాలో నర్సీపట్నం గాని, లాంటి ద్వారా గాని మిగిలిన సొకర్యాలు లేని ప్రాంతాలలో 1,000 కుటుంబాలకు సహాయం పంపవలసివుంది. రెండవ ఈ నెలాఖరులోగా సహాయం పంపబడుతుంది.

హైదరాబాదు, ఫిబ్రవరి 11—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషను మేయర్‌గా శ్రీ పూనకర్ ఎస్. లాహోటి ఎన్నికైనారు. హైదరాబాదు కార్పొరేషను ఎన్నికలలో ఎవరూ పోటీ చేయలేదు.

ఈ హుందా పదవి ఆయన తన సంప్రదాయాలను కాపాడు భారతీయ ఆధ్వర్యంలో ఉండునని తెలియజేస్తున్నారు.

జండు

హెపో ఫెర్రమ్

(HEPO FERRUM)

రక్తనాళములకు బలము కలుగ జేయుటలోను, జీర్ణశక్తిని పెంపొందించుటలోను, రక్తక్షయమును నివారించుటలోను పురాణజ్వరములను పోగొట్టుటలోను అద్వితీయమైనది. ఇంతేగాక నూతన రక్తమును, బలమును వృద్ధిచేయును.

ధర 2 ఔ. 2-0-0, 4 ఔ. 3-14-0 6 ఔ. 5-12-0.

ఆంధ్రదేశమునందలి జండు ఏజంట్ల వద్దనున్ను, ఇతర మందుల షాపుల లోను దొరుకును.

హాస్పెవర్ అండ్ కో.. 113, నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3.

బ్రాంచి:- 10/94, మెయిన్ బజారు రోడ్డు, విజయవాడ.

ZANDU

కుష్ఠు-బొల్లి

చికిత్స గ్యారంటీ*కేట్లాగు ఉచితం

రు1000లు బహుమానం

గుణముకేకని ఋజువు చేయువారికి

జయరాం & కో

పసలపూడి.

రామచంద్రపురం తాలూకా, తూ గో జిల్లా.

నారసింహ లేహ్యము



బంగారుతో చేరినది. మేహము, నిస్సారుక, విస్మృతులు, శుక్లనష్టము, అతిమూత్రం హరించి అమితమైన వీర్యవృద్ధిని కలిగించును. 20 తులములు రు. 3-4-0. పోస్టేజి అదనం.

వి. వి. ఎ. అండ్ కో.. "ఆయుర్వేదనమాజం" పేరిదేపి :: నెల్లూరుజిల్లా

బహిష్టు!



ఆగినదా కలవరపడవద్దు. మన కుమారి మాత్రలు అతిశీఘ్ర కాలములో ఎన్ని రోజులనుండి ఏ కారణమువల్లనైనను ఆగిపోయిన బహిష్టును మరల జారీచేయును. నిరపాయకరమైనది. సాదా రూ. 3/- స్పెషల్ 5/-, స్పెషల్ ఎక్స్ట్రా 8/- వి. పి. పి. ప్రత్యేకము

Mrs. P. DEVEE F.D.S. (M.A.) Calcutta-48.

దొరుకుచోటు:—

INDO-MEDICAL SUPPLIES, 29 Vaidyanadha Mudali Street, Madras-1

AT LESS THAN HALF PRICES

Wrist watches made by famous Swiss factories. WRIST WATCH, Pocket Watch, Time Piece, Each Guaranteed 5 Years.



Pocket Watch (Austria) ~~24/-~~ 10/-

Foreign Alarm Timepiece ~~30/-~~ 14/-

Superior Alarm Timepiece ~~25/-~~ 16/-

No. 501 Size 7¾

15 Jewels Rolled Gold ~~78/-~~ 38/-

15 Jewels ,, 20 microns ~~90/-~~ 40/-

No. 502 Size 10½

15 Jewels Waterproof ~~80/-~~ 38/-

17 Jewels Waterproof ~~90/-~~ 44/-

21 Jewels Waterproof ~~130/-~~ 60/-

No. 503 Size 6¾

5 J. chrome case Mirage ~~32/-~~ 20/-

5 Jewels Rolled Gold ~~38/-~~ 25/-

15 Jewels Rolled Gold ~~70/-~~ 32/-

PIONEER WATCH Co

POST BOX NO 11428 CALCUTTA

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 16 సంచిక: 7
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: ఆదివారం
14-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

SARASWATA NIKETANAM * VETAPALEM *
807798

భారత సంస్కృతి విశిష్టత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—మానవజాతి సంస్కృతి అంతా వ్యవసాయమే నని నిన్న ఒక ప్రఖ్యాత విజ్ఞాని తనతో చెప్పినట్లు డాక్టర్ రాధాకృష్ణన్ గారు ప్రకటించారు. తనకు తెలిసిన సంస్కృతి అంతా వ్యవసాయమే నని మన ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్పగారు విరుగు విరామం లేకుండా చెబుతున్నారని, గట్టిగా ఆలోచిస్తే ఈ మాట నిజమే ననిపిస్తున్నదని కూడా అన్నారు. వేటమాంసంతో పొట్ట నింపుకునే ఆది మానవుడు బుడు వెరిగి పంట పండించగలగడంతో అతనిలో సంస్కృతి వికాసానికి అవకాశం కలిగిందన్నారు.

ఆంధ్ర రాష్ట్రావతరణ తర్వాత మొట్టమొదటి పెద్ద ప్రాజెక్టు

కృష్ణ రెగ్యులేటర్-రోడ్డు బ్రిడ్జికి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారిచే శంకుస్థాపన

లక్షల ఎకరాలకు అదనంగా నీటి పారుదల సౌకర్యం

(మన ప్రత్యేక విలేకరి) విజయవాడ, ఫిబ్రవరి 13—

కృష్ణా రెగ్యులేటర్ నిర్మాణానికి 80 సంవత్సరాల వయస్సుగల ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నేడిచ్చట శంకుస్థాపన చేయడంతో ఆంధ్ర దేశ ఆర్థికాభ్యుదయానికి పునాది పడింది. ఆంధ్రరాష్ట్రం జాతీయ రహదార్ల చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైనది.

నేటి ఉదయం పదకొండు గంటలకు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారి అధ్యక్షతను శంకుస్థాపన మహోత్సవ సభ ప్రారంభమైనది. ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా నిర్మింపబడిన 10 అడుగుల ఎత్తు వేదికపై ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు, అసెంబ్లీ స్పీకరు శ్రీ ఎన్. వెంకటరామయ్యగారు, శాసనసభ్యులు శ్రీ కె. రాజగోపాలరావు, శ్రీ యల్. పావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఎస్. వి. నరసింహరావు, శ్రీమతి తమ్మా కోటమ్మ రెడ్డిగార్లు, శ్రీ యడ్లపల్లి అయ్యదేవర కాళేశ్వరరావు, మునిసిపల్ చెయిర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు, శ్రీమతి అమ్మన్న రాజాగార్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావుగార్లు ఆసీనులైనారు. ఆంధ్రా పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. కె. మోనప్ప, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ నంబియార్ (సి. ఐ. డి.), డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఉత్తరం) మిస్టర్ రాన్‌సన్, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ టి. పి. వైద్యనాథన్, గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎన్. రామేశన్, గుంటూరు డి. ఎస్. పి. శ్రీ జి. ఎ. మహాదేవన్, కృష్ణా డి. ఎస్. పి. శ్రీ రామయ్యగార్లు కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

వేడిగాలి వీస్తున్నా, తీవ్రంగా ఎండ కాస్తున్నా లెక్కచేయక దాదాపు పదివేలమంది ప్రజలు ఈ సభలో పాల్గొన్నారు.

సభ జయప్రదం కావాలని కోరుతూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగార్లు సందేశాలు పంపించారు.

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు ఇక్కడకు రాగానే పుష్పమాలలు వేశారు. చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారు రెగ్యులేటరుకు సంబంధించిన అనేక నమూనా చిత్రాలను, వాటి వివరాలను ముఖ్యమంత్రికి చూపించారు.

చీఫ్ ఇంజనీర్ వివరణ

చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారు తమ ప్రారంభోపన్యాసంలో ఇలా అన్నారు:—

"నూతన రాష్ట్రంలో క్రొత్త నిర్మాణాలకు ఇది నాందిగా వుంది. సర్ ఆర్థర్ కాటన్ ఉద్దేశించిన ఇరిగేషన్ నిర్మాణాలకు ధిటైన చేయూతనివ్వడానికి మాత్రమే కాక ఇంకా ఇతోధిక అభివృద్ధికిగాను ఈ పథకం ఉద్దేశింపబడింది. ఈ ఆనకట్ట నిర్మాణం జరిగి ఈనాటికి సరిగా 99 సంవత్సరాలు. వచ్చే ఏడాది శతవార్షికోత్సవం జరిగేనాటికి ఈ రెగ్యులేటర్ నిర్మాణంకూడా పూర్తి చేయబడి, దాని చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమౌతుంది.

"రెండు సంవత్సరాలకిందట వచ్చిన వరదలలో ఆనకట్ట దెబ్బతినడంవల్ల నేకాక దేశం కొత్తగా సాగుచున్న అభ్యుదయ కృషి దృష్ట్యా ఈ రెగ్యులేటర్, రోడ్డు వంతెన నిర్మాణం త్వరితం చేయబడింది.

"కృష్ణ లోయలో మనం ఇంకా అనేక రిజర్వాయర్లను నిర్మించవలసివుంది. అవన్నీ పూర్తిచేయబడిన తరువాతే అమెరికాలోని టి. వి. ఎ. తరువాత మనది రెండవస్థానం కాగలదు. వాటితో ఇరిగేషన్ పెరిగి, విద్యుచ్ఛక్తి పుష్కలంగా లభ్యమై ఆంధ్రరాష్ట్రం పారిశ్రామిక అభ్యుదయాన్ని పొందగలదు. ఈనాటి మన ఉత్సవానికివున్న పూర్వగాథ ఇది.

"నూతన అభ్యుదయసాధనకు ఈ నాడు పునాది పడుతున్నది. ఇటువంటి ఉత్సవానికి ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులు గారు ప్రారంభోత్సవం చేయడంలో విశేషం వున్నది. ఈనాటి కృషి యావత్తు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు దూరదృష్టితో, త్వరితంగా తగిన చర్యలు తీసుకున్నందున సాధ్యమైంది. ఈ పనిని ప్రారంభించడానికి ఆయనకు గల అభ్యుదయకరమైన భావాలే కారణం. ఆంధ్రరాష్ట్రాన్ని అభ్యుదయ పథంపై పునః కొనిపోవడానికే మనం ఈనాడు ఇలా సమావేశమైనాము."

ఆ తరవాత విజయవాడ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ జి. ఎ. నరసింహారావుగారు కృష్ణ ఆనకట్ట పూర్వచరిత్రను వివరించారు. రెగ్యులేటరు ఆవశ్యకతను తెలియజేశారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు రెగ్యులేటరుకు శంకుస్థాపన చేస్తూ, కృష్ణా గోదావరి నదులపై ఆనకట్టలు కట్టించిన సర్ ఆర్థర్ కాటన్ కృషిని ప్రశంసించారు. ఈ ఆనకట్టలవల్ల అనేక లక్షల ఎకరాల బంజరు భూములు సాగులోనికి వచ్చి ఈ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందినవన్నారు.

రెగ్యులేటర్ పథకాన్ని తయారు చేయడానికి చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారు చేసిన కృషిని వివరిస్తూ ఈ పథకం పూర్తికావడంతో ఆహార ధాన్యాల అధికోత్పత్తి జరగగలదని అన్నారు.

గత ఏడాది వరదలలో ఆనకట్టకు పడిన గండిని పూడ్చడానికి ప్రముఖపాత్ర వహించిన శ్రీ వేపా కృష్ణమూర్తి గారు, తదితర ఇంజనీర్లను కొనియాడుతూ, ఈ రెగ్యులేటర్ నిర్మాణమే వారికి తగిన స్మారక చిహ్నంగా వుండిపోగలదన్నారు. వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు తమ అధ్యక్షోపన్యాసంలో నూతన ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలలో ఇది మొదటిది కనుక, ఈరోజు తమ జీవితాలలో చిరస్మరణీయం కాగలదని అన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుతూ నూతనరాష్ట్రం ప్రారంభించనున్న అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇది నాందికాగలదని అంటూ ప్రభుత్వంతో సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కృష్ణా రెగ్యులేటరు నిర్మాణం 1956 జూన్ నాటికి పూర్తి కాగలదని అంచనా వేశారు. దీనికింద 11 లక్షల ఎకరాలకు పుష్కలంగా నీరు సప్లయి కావడమే కాక అదనంగా మరి లక్ష ఎకరాలను సాగులోకి తెలుస్తుంది కూడా.

మద్రాసు—కలకత్తా జాతీయ రహదారిలో సంవత్సరం పొడవున ప్రయాణాలకు అడ్డు వస్తున్న మూడు అవరోధాలలోను ఒకటి ఈ రెగ్యులేటర్-రోడ్డు వంతెన నిర్మాణంతో తొలగిపోతుంది. పోతే, గోదావరి, పెన్నా నదికి కూడా వంతెనలను ఇంకా కట్టవలసి వుంది.

అగ్రరాజ్య పంచకం సభపై మరొక రహస్య సమావేశం

బెర్లిన్‌లో విదేశాంగ మంత్రుల నిర్ణయం

బెర్లిన్, ఫిబ్రవరి 12—

జెనీవాలో సహా అగ్రరాజ్య పంచకం సమావేశం విషయమై ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించే నిమిత్తం అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నాలుగవ సారిగా రహస్య సమావేశం జరపడానికి నేడు నిర్ణయించారు.

ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గించడసు అవశ్యాలపై అగ్రరాజ్య పంచకం సమావేశం జరపాలన్న మొలటాఫ్ ప్రతిపాదనను, అట్లీ తప్ప కేవలం ఆసియా సమస్యలకే పరిమితమై వుండాలన్న పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనను సమన్వయించే ప్రయత్నం స్వల్పంగా ఫలించినట్లు భావించవచ్చునని, అలా కుంటే పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు సమాలోచనలను విరమించుకొని వుండే వారని సమావేశ వర్గాలవారు అన్నారు.

ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గించడసు చర్యలపై కొరియా, జెనీవాలో ముఖ్యంగా ముందు కొరియా సమస్యపైచర్చ ఏర్పాటు చేయాలని, ఆ సమావేశం ఫలప్రదమైతే తొమ్మిది సంవత్సరాలుగా సాగుతున్న ఇండో చైనా యుద్ధంపై సమావేశం జరిపించవచ్చునని పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు భావిస్తున్నారు.

విదేశాంగ మంత్రుల రహస్య సమావేశం రేపు ఉదయం జరగవచ్చు నన్నారు.

ఆస్ట్రియా శాంతి ఒడంబడిక

క్రమసాయిదాకు మోలటాఫ్ సూచన

బెర్లిన్, ఫిబ్రవరి 12—ఆస్ట్రియా ఒడంబడికను తన డిప్యూటీలకు పంపిస్తూ, మూడు మాసాలలోగా ముసాయిదాను సిద్ధం చేయవలసి ఆదేశించాలని సోవియెట్ విదేశాంగమంత్రి మొలటాఫ్ నేడు ప్రతిపాదించారు.

నాలుగు అగ్రరాజ్యాల డిప్యూటీలు ఆస్ట్రియా ఒడంబడిక విషయంలో గత ఆరు సంవత్సరాలలోను 260 సమావేశాలు జరిపారు.

ఆస్ట్రియా విషయంలో ఏ చర్చ నా వియెన్నాలోనే జరగాలని, బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్, అమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ డల్లెస్ ఒడంబడిక ముసాయిదాలో యింతే సమాధానం కుదరని అయన అంశాలపైన విదేశాంగ మంత్రులు చర్చ పూర్తి చెయ్యాలని మిస్టర్ ఈడెన్ అన్నాడు.

ఆస్ట్రియన్ విదేశాంగమంత్రి డాక్టర్ లియోపోల్డ్ ఫిగ్ స్వయంగా నలుగురు విదేశాంగ మంత్రులకు ఒక విజ్ఞాపన చేస్తూ, అన్ని పక్షాలవారు సద్భావం చూపితే, ఆస్ట్రియా స్వతంత్ర రాజ్యమై విదేశీ ఆక్రమణనుంచి విడివడగలదని అన్నాడు.

జర్మనీతో శాంతి ఒడంబడిక జరిగే వరకు వియెన్నా మినహా ఆస్ట్రియాలో ఆక్రమణ సైన్యాలు వుండగలవని, పాశ్చాత్య రాజ్యాల రక్షణ సన్నాహాలలో చేరబోనని ఆస్ట్రియా వాగ్దానం చెయ్యాలని మిస్టర్ మొలటాఫ్ అన్నాడు.

ఆస్ట్రియా భూభాగంలోని జర్మన్ ఆస్తులకు 15 కోట్ల డాలర్ల ధరకు రూపంలో గాక, వస్తు సామగ్రి రూపంలో యివ్వడానికి రష్యా సమ్మతించగలదని మిస్టర్ మొలటాఫ్ అన్నాడు.

ట్రియెస్ట్ సమస్యపై రష్యాతో సంప్రదింపులకు పాశ్చాత్య రాజ్యాలు అంగీకరించాలని కూడా ఆయన అన్నాడు.

జెనీవాలో సమావేశానికిగాని, జర్మనీ సమస్యపైగాని ఒడంబడిక కుదరకున్నా ఆస్ట్రియా శాంతి ఒడంబడికపై సమాధానం కుదరవచ్చునని ఆశించిన పాశ్చాత్య రాజ్యాల పరిశీలకులు మొలటాఫ్ సూచనలు తమ ఆశలను త్రుంచివేశాయని అన్నారు.

ఆస్ట్రియా శాంతి సంధిపై మిస్టర్ మొలటాఫ్ చేసిన ప్రతిపాదనలు పాశ్చాత్య రాజ్యాలు తప్పక తిరస్కరించగలవని యిక్కడి రాజకీయ వర్గాలవారు అన్నారు.

దూరప్రాచ్య సమస్యలపై జెనీవాలో సమావేశం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, ఫిబ్రవరి 13—దూరప్రాచ్య సమస్యలపై ఏప్రిల్ 15వ తేదీని అగ్రరాజ్య చతుష్టయం జెనీవాలో సమావేశం జరిపి, చైనాను ఆహ్వానించాలని పాశ్చాత్య రాజ్యాలు ప్రతిపాదించినట్లు బెర్లిన్ నుంచి వచ్చిన వార్తపట్ల యిక్కడి రాజకీయ వర్గాలవారు ఆసక్తి వెలిబుచ్చారు.

కుంభనగర్‌లోని కంట్రోల్ రూమ్‌లో పుష్కరకాలం నాడు కుంభమేళాలో జరిగిన దుర్ఘటనగురించి దర్యాప్తును విచారణ సంఘం ప్రారంభించింది.

లావోస్ రాజధానిపైకి దండెత్తి వెడుతున్న వియత్‌మిన్ సైన్యం

పరిసర అరణ్యాలలోకి మాయం కాగా ఫ్రెంచివారి సందిగ్ధ పరిస్థితి

సైగాన్, ఫిబ్రవరి 12—ఇండోచైనాలో వియత్‌మిన్ సర్వసేనాని జనరల్ గుయెన్ గియాప్ ఉత్తర లావోస్‌లో ఇకముందు తాసెటి చర్య తీసుకోదల్చుకున్నాడో తెలియనీయకుండా ఫ్రెంచివారిని తిరిగి సందిగ్ధావస్థలో పెట్టాడు.

ఆయన నాయకత్వంక్రింద లావోస్ రాజధాని నగరం లువాంగ్ ప్రబాంగ్ పైకి పురోగమించి వస్తున్న వియత్‌మిన్ సైన్యంలో అత్యధిక భాగం తిరిగి అడవులలో మాయమైంది.

ఈ సైన్యం లువాంగ్ ప్రబాంగ్‌కు అప్పుడే 25 మైళ్ళ దూరంలోకి వచ్చిందని నిన్న రాత్రి ప్రకటించిన ఫ్రెంచి సైనికాధికారులే అది సరిగా ఇప్పుడు ఎక్కడ వున్నదో తమకు తెలియడం లేదని నేడు ఒప్పుకుంటున్నారు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక పరిశీలక సంఘం

కరాచీకి ఎంతెంత సహాయం, ఏ విధంగా జరుగవలెనో నిర్ణయించడానికి

వాషింగ్టన్, ఫిబ్రవరి 12—

ఇండియా ప్రతిఘటనను సరకుగొనక, పాకిస్తాన్‌కు తగినంతగా సైనిక సహాయాన్ని చేయడానికే అమెరికా నిర్ణయించిందని అమెరికన్ రాజకీయ శాఖకు చెందిన ఉద్యోగులు నేడిక్కడ వెల్లడించారు.

పాకిస్తాన్ సైనిక దళాలను పరిశీలించి, వాటికి ఏ రకం మిలిటరీ సామగ్రి ఎంతెంత కావలెనో నిర్ణయించేందుకై అమెరికన్ సైనిక పరిశీలక సంఘం ఒకటి త్వరలోనే పాకిస్తాన్‌కు వెళ్లనున్నదని కూడా వారు వివరించారు.

పాకిస్తాన్, టర్కీల మధ్య దేశరక్షణ, ఆర్థిక, సాంస్కృతిక సమస్యలకు సంబంధించిన విస్తృతమైన ఒడంబడికపై సంతకాలు జరిగిన పిమ్మటగాని పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం గురించి అధికార ప్రకటన వెలువడక పోవచ్చునని కూడా వీరు చెప్పారు.

అమెరికా ప్రోద్బలంతో ఈ రెండు దేశాలు ఒడంబడిక విషయమై రహస్యంగా సమాలోచనలు జరుపుతున్నవని, కొద్ది రోజులలో ఒడంబడిక కుదిరినట్లు అధికార పూర్వకంగా ప్రకటన వెలువడవచ్చునని కూడా వీరు అన్నారు.

అమెరికన్ నౌకాదళం కేవలం మర్యాదకోసమే ఇస్తాంబూల్ వెళ్తున్నదని వాషింగ్టన్‌లో ప్రకటించబడింది.

హైదరాబాద్ అసెంబ్లీకి తీర్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 12—ఫిబ్రవరి 22వ తేదీనుంచి ప్రారంభం కానున్న హైదరాబాద్ అసెంబ్లీ బడ్జెట్టు సమావేశానికి 72 [illegible] ప్రతిపాదించబడినవి.

పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ సభ్యుడు ఒకరు పాకిస్తాన్-అమెరికా సంధిని గురించి చర్చించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

చేనేత పరిశ్రమకు ఆర్థికంగా ప్రభుత్వం సహాయం చేయాలన్న ఇంకొక అనధికార తీర్మానం బ్యాలెట్‌లో ముందు వచ్చింది.

నెహ్రూ పునరుద్ఘాటన

పాటియాలా, ఫిబ్రవరి 12—ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు పెప్సూలో ఎన్నికల ప్రచారసభలలో ఉపన్యసిస్తూ పాకిస్తాన్-అమెరికా సైనిక సంధిని ప్రస్తావించి, అవి రెండూ స్వతంత్ర దేశాలని, అవి తమ యిష్టంవచ్చినట్లు స్వేచ్ఛగా వ్యవహరించుకోవచ్చునని, అందులో తప్పేమీ లేదని అన్నాడు.

అయితే, ఆసియాభవిష్యత్తును దృష్టిలో వుంచుకొని ఈ సమస్యను పరిశీలిస్తే ఇది కేవలం తప్పిదమని తేలగలదని, ఆ రెండు దేశాల ఉద్దేశ్యమేమైనా దాని సంతగా పరిగణించడానికి వీలు లేదని అన్నాడు.

ఇండియాకు సంబంధించినంతవరకు ఈ ఒడంబడిక ఫలితంగా ఉత్పన్నించగల ఏ పరిస్థితినైనా ఎదుర్కోడానికి అది సిద్ధంగావాలని, ఇండియా శక్తివంతమైతేగాని ఇది సాధ్యంగాదని, దేశం సమైక్యంగా వుండకపోతే శక్తివంతం కాజాలదని, అందుచేత ప్రజలు సమైక్యమై, దేశాన్ని శక్తివంతం చేయాలని కూడా అన్నాడు.

పాక్ చర్యకు ఆలీఖాన్ సమర్థన

కరాచీ, ఫిబ్రవరి 12—పాకిస్తాన్ సైనికబల సంపత్తి వృద్ధి పొందనిదే ఆర్థిక, సాంఘిక రంగాలలో అది పురోభివృద్ధి గాంచజాలదని, అప్పుడుగాని పాకిస్తాన్ భవిష్యత్తు సుస్థిరం కాజాలదని ఆగాఖాన్ సమాయడు ఆలీఖాన్ అన్నాడు.

ఇక్కడినుంచి బయలుదేరి బొంబాయి వెళ్ళబోతూ రేడియో పాకిస్తాన్‌కు ఆయన ఇచ్చిన సందేశంలో పైవిధంగా అన్నాడు.

ఇరాక్ రాజు పాకిస్తాన్ పర్యటన

కరాచీ, ఫిబ్రవరి 11—ఇరాక్ రాజు ఫైజల్ మార్చినెలలో ఎప్పుడో పాకిస్తాన్‌కు రానున్నాడని ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఆదిలో జనవరి 18వ తేదీకి రావాలని అనుకున్నాడట. కాని, పాకిస్తాన్-అమెరికా సైనిక ఒడంబడిక జరుగుతున్నందున నిరసనగా ఆయన ఈ పర్యటన విరమించుకున్నాడని ఇటీవల వదంతులు వ్యాపించినవి.

టర్కీకి అమెరికా నౌకాదళం రాక

రష్యా నిరసన

మాస్కో, ఫిబ్రవరి 10—ఇస్తాంబుల్‌కు అమెరికా నౌకాదళం రావడానికి టర్కీ అనుమతించడం మాంట్రూ ఒడంబడికను టర్కీ ధిక్కరించడమేనని పేర్కొంటూ అందుకు నిరసన తెలుపుతూ రష్యా రక్షణశాఖ పత్రిక రెడ్‌స్టార్ నేడొక వ్యాసం ప్రచురించింది.

సంగీత సంప్రదాయాల రక్షణ

ఆంధ్రుల విధి అని ఇండియా మంత్రి డాక్టర్ కేస్కర్ హెచ్చరిక

కాకినాడ, ఫిబ్రవరి 13—"ఆంధ్ర జాతికి ఒక విశిష్టత వుంది. ఆంధ్రులు తమ వ్యక్తిత్వాన్ని ప్రదర్శించుకోవడానికి అవకాశం లభించింది. పరంపరాగతమైన తమ ఉత్కృష్ట సంప్రదాయాలకు ఒక క్రమరూపమిచ్చి కాపాడుకోవాలి," అని ఇండియా ప్రభుత్వ రేడియో, సమాచార శాఖల మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ సరస్వతి గానసభ స్వర్ణోత్సవ మహాసభకు సందేశం పంపారు.

మంత్రి డాక్టర్ కేస్కర్ సభకు ప్రారంభోత్సవం చెయ్యవలసి వుండె. కాని, అస్వస్థత కారణంగా ఆయన రాలేకపోయినారు. ఆయన తన ఉపన్యాసాన్ని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ ద్వారా పంపారు. శ్రీ రాజగోపాలన్ మంత్రి కేస్కర్ ఉపన్యాసాన్ని చదివారు.

మంత్రి కేస్కర్ తన ఉపన్యాసంలో ఇలా తెలియజేశారు:—

"స్వర్ణోత్సవం చేసుకుంటున్న సరస్వతీ గానసభకు నా అభివందనలు. సరస్వతీ గానసభ చరిత్ర తెలుసుకొని సంతోషించాను. ఆంధ్రదేశంలో గాన విద్యాభివృద్ధికి సరస్వతీ గానసభ గొప్ప కృషి చేసింది. ఇకముందు సరస్వతీ గానసభ బహుళ వ్యాప్తంగా గానకళకు సేవ చెయ్యగలదని ఆశిస్తున్నాను.

"దక్షిణాది సంగీత సభలు, ఆ సభలకు వచ్చే శ్రోతలు అనుసరించే సంప్రదాయాలు చాలా ముచ్చటగా వున్నవి. ఉత్తరాదివారికి యిక్కడి పద్ధతి బాగా అలవడలేదు. ఈ విషయంలో ఉత్తరాది పరిస్థితి నిరుత్సాహకరంగా వుంది. అందుకనే, అవకాశం చిక్కినప్పుడల్లా నేను దక్షిణాది

(మిగతా 4 వ కాలంలో)

రైలు ప్రమాదంలో ఇద్దరి మృతి; ఇద్దరికి గాయాలు

—పిడుగురాళ్లవద్ద దారుణ సంఘటన

మద్రాసు, ఫిబ్రవరి 12—నేటి ఉదయం మాచర్లనుంచి గుంటూరుకు వెళుతున్న ప్యాసింజర్ రైలుకు నడికుడి-పిడుగురాళ్ల స్టేషన్ల మధ్య ప్రమాదం సంభవించిన సందర్భంలో ఇద్దరు వెంటనే మరణించారు. మరి ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

7 వ తేదీనుంచి రైలు పట్టాలవద్ద పడిపోయి వున్న ఒక గూడ్సు వాగన్‌ను ప్యాసింజర్ పెట్టె (ఇంజన్ వెనుకవున్నది) ఢీకొనగా ప్రమాదం సంభవించినట్లు చెప్పబడుతున్నది.

పెట్టెలు, కడ్డీలు విరిగిపోయినవి. గాజు పట్టర్లు ఫుట్‌బోర్డు కూడా పాడయిపోయినవి.

ఇక్కడికి వచ్చిన వార్తలను బట్టి ఫుట్‌బోర్డులమీద ప్రయాణం చేస్తున్న వారిలో ఇద్దరు వెంటనే చనిపోయినారు. మరి ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి. గాయపడ్డవారు చికిత్స నిమిత్తం గుంటూరు ఆసుపత్రికి తీసుకపోబడినారు. రైలు కట్టపై రాకపోకలకు కలిగిన అవరోధం నేటి మధ్యాహ్నం తొలగించబడింది.

కర్నూలు, ఫిబ్రవరి 12—నగరి నుంచి రేణిగుంటకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయడానికి ఏర్పాట్లు చేయాలని, నగరి నదికి ఆనకట్టను కట్టాలని పార్లమెంటు డిప్యూటీ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజలు యత్నించి ఆనకట్టలను నిర్మించుకుంటే అవి కొట్టుకొని పోతున్నాయని, శాశ్వతమైన ఆనకట్టను నిర్మిస్తే నదికిరువైపుల 60 నుంచి 80 దాకా చెరువులకు నీరు పుష్కలంగా సప్లయి కాగలదని, తద్వారా 10 నుంచి 15 వేల యకరాల దాకా భూమి సాగు కాగలదని ఆయన అన్నారు.

మద్యనిషేధ విచారణ సంఘం కార్యక్రమం పూర్తి

—రేపే నివేదిక సమర్పణ

కర్నూలు, ఫిబ్రవరి 13—శ్రీ ఎస్. వి. రామమూర్తిగారి అధ్యక్షతను ఆంధ్రప్రభుత్వం నియమించిన మద్యనిషేధ పరిశీలక సంఘం సభ్యులు ఈ నెల 15వ తేదీన కర్నూలుకువచ్చి ఆ రోజునే ప్రభుత్వానికి తమ నివేదికను అందజేయగలరని తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ కమిటీ వారు తమ నివేదికను తయారుచేస్తున్నారని చెప్పబడుతున్నది.

విశాఖపట్నం ఏజన్సీ సెషన్స్ కోర్టు

కర్నూలు, ఫిబ్రవరి 12—విశాఖపట్నం ఏజన్సీ సెషన్స్ డివిజన్ సెషన్స్ కోర్టు విశాఖపట్నంలో గాని, విశాఖపట్నం జిల్లాలో మరెక్కడైనాగాని సమావేశం కావచ్చునని ఆంధ్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఆదోని, ఆలూరు తాలూకాలు కర్నూలుజిల్లా కోర్టు, తాత్కాలిక సబ్-జడ్జి కోర్టుల అధికారం క్రిందకు తీసుకోవాలని ఆంధ్ర ప్రభుత్వం ఆదేశించింది.

కాంగ్రెసులో తిరిగి ప్రవేశం

శ్రీ ప్రకాశంగారికి శ్రీ అయ్యంగార్ ఆహ్వానం

కర్నూలు, ఫిబ్రవరి 12—ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం పంతులుగారిని తాను కలుసుకొని రాష్ట్రంలో ప్రజాస్వామిక పార్టీలను సమైక్య పరచవలసిన ఆవశ్యకత గురించి చర్చించానని, ఆయన, తన సహచరులతో సహా కాంగ్రెసులో సంపూర్ణంగా తిరిగిచేరి నాయకత్వం వహించాలని కోరానని పార్లమెంటు డిప్యూటీ స్పీకరు శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ నేడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ చెప్పారు.

కాంగ్రెసు తప్ప మధ్యరకంగా ఇతర ప్రజాస్వామిక పార్టీలకు స్థానం లేదని, కాంగ్రెసు పార్టీయే సోషలిస్టు విధానాలను అవలంబిస్తున్నదని, రవాణాపరిశ్రమలాంటి కీలకపరిశ్రమలు చాలా జాతీయం చేయబడినవని, ఈ కార్యక్రమం ఇంకా విస్తరింపబడక పోవడానికి కారణం సమర్థులైన ఉద్యోగులు లేక పోవడమే తప్ప మరొకటి కాదని శ్రీ అయ్యంగార్ తెలిపారు.

(8 కాలం తరువాయి)

సంప్రదాయాలలో సంబంధం పెట్టుకుంటూను.

"భారత దేశంలో యిప్పుడు రాజకీయ, సాంస్కృతిక పునరుజ్జీవనం జరుగుతున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అన్నిరంగాలలో పునర్నిర్మాణ కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. సాంస్కృతిక పునరుజ్జీవనం లేకుండా జాతి పునరుజ్జీవనం సమగ్రం కాజాలదు. ప్రాంతీయ సంగీత సంప్రదాయాలు, ముఖ్యంగా ఆంధ్రుల సంప్రదాయాలు మహోన్నతమైనవి. వాటిని కాపాడుకొనడం, వ్యాప్తి చెయ్యడం, వ్యాపింప చెయ్యడం మన విధి."

మంత్రి డాక్టర్ కేస్కర్‌కు సరస్వతీ గాన సభవారు సమర్పించిన స్వాగత పత్రాన్ని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ రాజగోపాలన్ స్వీకరించారు.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
2-54 సంచిక 64 పేజీలు వెల 4 అణాలు
ఇందులో
[illegible]-మసిబొగ్గు (విజ్ఞాననాటిక) —శ్రీ ఏ. వి. రెడ్డి
[illegible]హృదయాలు (కథ) —మిస్ సాగర రియాజ్
[illegible] (కథ) —శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ
[illegible] (స్కెచ్) —శ్రీ మోటూరి వెంకటేశ్వరరావు
బర్మా జానపద గాథ) —శ్రీ కె. రామచంద్రరావు
కళాకారుల వైజ్ఞానిక ప్రదర్శనలు —(చిత్రాలు)
పిల్లలకి బొమ్మలు —(ప్రమదావనం)
టెంపో —(చిత్రప్రభ)
చిత్ర రచన" కమల-విమల —శ్రీ కోపేన్
"ఆదింతో అటలు, పొడుపు కథలు, చిన్న ప్రశ్నలు, 2వ కాల్ప, రేఖా చిత్రాలు, గొయిసుకలు, అమెపు నుంచి 7వ కాల్ప టవలో శీరసు, "స్వరానికి ఏమైనా" మెరవడ, సీరియల్, సీలు వేసిన), రింగణా చిత్రావళి, మరెన్నో ఆకర్షణలు
25-2-54

జయలక్ష్మి యాత్రా స్పెషల్ - రాజమండ్రి
(స్థాపితం: 1937)
(29 వ యాత్ర)
బదరినాధ్ - బ్రహ్మకపాల
ఉత్తరదేశ యాత్ర
24—3—1954 తేదిని
స్పెషల్ ట్రయిను బయలుదేరును.
బదరినాధ్‌లో ప్రథమ జ్యోతి దర్శనము చూడనగును.
బదరీనాధ్, బ్రహ్మకపాల, ఉత్తరదేశ యాత్రలకు
3 వ క్లాసు టిక్కట్టు, భోజనము, బస్సు చార్జీలు సహా రు. 355/-.
ఉత్తరదేశ యాత్రకు
3 వ క్లాసు టిక్కట్టు, భోజనముతో సహా రు. 255/-.
పూర్తి వివరములకు, మా సహాయకులవద్ద గాని, లేక మాకు గాని వ్రాసి తెలుసుకొనుడు.
చిరునామా: యాత్రా స్పెషల్, రాజమండ్రి.
ఆర్గనైజరు, కె. యస్. యస్. శాస్త్రి, సీతంపేట, రాజమండ్రి.

కుష్ఠారి

భావాజీగారి వరప్రసాదం

సమస్త చర్మవ్యాధులకు బ్రహ్మాస్త్రము
గుణము లేదని ఋజువు చేయువారికి
రు 1,116 - బహుమానము
— పథ్యము లేని గొప్ప మందు —
తామర, బొల్లి, రాగివర్ణ మేహ పొడలు లేక మచ్చలు, పవా మేహ నల్లపొడలు, కరిమేహము, దురద, బొబ్బ, శొత్తము మొదలగువాటి తిమ్మిరి, మురుకు, కుందలగునవి సంజీవినిగా పనిచేసి బలమిచ్చును.
నెల మందు సీసా రు 5-0-0
శ్రీ రామకోటి ఆయుర్వేద నిలయం
పిఠాపురం, తూ॥గో॥ జిల్లా.

SEMCA
MIRIO ARC LAMP
CARBONS

For
● Steady light of highest intensity
● Excellent light distribution on the screen
● Far reaching economy

SOLE SELLING AGENT
XACA (INDIA) LTD.
GOPAL NIVAS LOHAR CHAWL
BOMBAY 2

(బ్రాంచి: సాకా (ఇండియా) లిమిటెడ్, 167, మౌంట్ రోడ్డు, మద్రాసు.

కడుపులోని అస్వస్థతకు

ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'

ఈ గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును.

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టర్డు ట్రేడ్ మార్కులు

(3 వ కాలం తరువాయి)

రాజమండ్రినుంచి విజయవాడకు బదిలీ చేయబడ్డారు.

చిత్తూరులోని గవర్నమెంటు ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీలో వున్న అసిస్టెంటు సర్జన్ డాక్టర్ పి శేషగిరిరావు అదే ఆసుపత్రిలో అసిస్టెంట్ సర్జన్ గా నియమించబడ్డారు.

కడపలోని గవర్నమెంటు ఆసుపత్రిలో రిజర్వుడ్యూటీలో వున్న అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సి భాస్కర్ రెడ్డి అదే ఆస్పత్రిలో అసిస్టెంట్ సర్జన్ గా నియమించబడ్డారు. డాక్టర్ టి. వెంకటాయులు చెట్టి అదే ఆసుపత్రిలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ గా బదిలీ చేయబడ్డారు. డాక్టర్ ఎల్. శివయ్య రాజీనామా చేశారు.

అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి కనకరాజు సెలవు ముగింపుకు విశాఖపట్నంలోని గవర్నమెంటు ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీలో వుంటారు.

మద్రాసు మెడికల్ కాలేజీలో టి డి డి. కోర్సులో శిక్షణ పొందుతున్న అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఆర్ బంగారురాజు పూర్తయిన తర్వాత గుంటూరులోని హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీలో ఉంటారు.

రివిన్యూశాఖ సూపరింటెండెంటు శ్రీ ఎస్ ఎస్ కర్మాకర్ ఆంధ్ర రివిన్యూబోర్డు (సప్లయిస్) అసిస్టెంటు కార్యదర్శిగా ప్రమోట్ చేయబడ్డారు.

కంట్రోలు కమొడిటీస్ స్టేట్ డైరక్టర్ కాటన్ కంట్రోలు ఆర్డరు (1950, ప్రకారం లైసెన్సింగ్ అథారిటీ వున్న అధికారాలను నిర్వహించడానికి ఆంధ్ర ప్రభుత్వం అధికారం ఇచ్చింది ఇలాగే పరిశ్రమలు వాణిజ్యశాఖ అసిస్టెంట్ డైరక్టర్ కాటన్ కంట్రోల్సు ఆర్డర్ (1950) లోని 20 వ క్లాజు ప్రకారం చెందగల అధికారాలను నిర్వహించడానికి ఆంధ్ర ప్రభుత్వం అధికారం ఇచ్చింది.

ఆంధ్రప్రభ
—ఎక్స్‌ప్రెస్ న్యూస్‌పేపర్సు లిమిటెడ్—
1954 ఫిబ్రవరి 14 ఆదివారం

వ్యవసాయ పరిశోధన

"తొట్టతొలుత మానవుడు కొయ్యను నాగలిగా మలిచినప్పుడు అతడు దానినొక గొప్ప పరిశోధనగా భావించి ఉండకపోవచ్చు, కాని, మన సభ్యతలో అది విప్లవకరమైన మార్పు తెచ్చిపెట్టింది.

"కేవలం వర్షపాతంపై ఆధారపడకుండా వుండడానికీ, వరదల ప్రమాదాన్నుంచి రక్షించుకోడానికి ఇండియాలో ఏనాడో నదులపై ఆనకట్టలు కట్టబడినవి; కాలవలు త్రవ్వబడినవి. గ్రీకు చరిత్రకారులు వ్రాసిన పుస్తకాలను బట్టి ఇండియాలో చంద్రగుప్త మౌర్యుడు నిర్మించిన ఆనకట్టలు మొదలైనవి క్రీస్తుశకం 150 వరకు కూడా చెక్కుచెదర లేదు"

భారత వ్యవసాయ పరిశోధక సంఘం పరీక్షలలో కృతార్థులైన పట్టభద్రులకు స్నాతకోపన్యాసం చేస్తూ ఇండియా ఉపాధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పైవిధంగా మాట్లాడారు.

వేదకాలంనుంచీకూడా భారతీయులు వ్యవసాయంలో ఆరితేరినప్పటికీ, భారతీయ సభ్యత ప్రధానంగా వ్యవసాయంపై, జనపదాలపై ఆధారపడినప్పటికీ ఆధునిక యుగంలో మాత్రం వైజ్ఞానికంగా తక్కిన దేశాలతోపాటు మనదేశం వృద్ధి పొందలేక పోయింది.

ఈనాటికీకూడా మన రైతులు తరతరాల క్రిందటి పనిముట్లను, ఎరువులను, వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్నారే గాని అధునాతన శాస్త్రవిధానాలద్వారా అభివృద్ధిని చూపలేకున్నారు.

రైతు యోగక్షేమం గురించి ప్రభుత్వం తగు శ్రద్ధ పుచ్చుకొనకపోవడం, రైతాంగంలో విశేషభాగం నూతన విధానాలను అమలు జరపలేని దుర్భర దారిద్ర్యంలో మునిగివుండడమే ఇందుకు కారణాలు. కాని, రైతుకు వ్యవసాయంలో శ్రద్ధ లేకపోవడం గానీ, నవీన పద్ధతులను అతడు గ్రహించలేకపోవడంగానీ ఎంతమాత్రం కాదు.

బ్రిటిష్ పరిపాలనలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ కళాశాలలు నామమాత్రంగా ఉంటూ వచ్చినవే తప్ప, వాటి ప్రయోజనాలను ప్రజ లంతగా పొందలేదు.

డైరక్టర్ మొదలుకొని డిమాన్‌స్ట్రేటర్ వరకు వ్యవసాయ శాఖోద్యోగులకు రైతులతో సన్నిహిత సంబంధం వుండేదికాదు. వ్యవసాయ విద్య నభ్యసించిన విద్యార్థులు ప్రభుత్వోద్యోగాల కోసం పాకులాడడమే గాని తాము అభ్యసించిన విద్యను అనుభవంలోకి తెచ్చేవారు కారు.

స్వతంత్ర భారతదేశంలో ఇప్పుడిప్పుడే ఈ పరిస్థితి కొంతవరకు మారే సూచనలు కనుపిస్తున్నవి.

రెండవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి ఇదివరకటికంటె విశేష ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యవసాయోత్పత్తి, పంటల సంరక్షణ, పశుపోషణ, మైనర్ ఇరిగేషన్, భూసారరక్షణ, అడవుల కాపుదల మొదలైన వివిధ శాఖలలో ప్రతి గ్రామానికి ప్రణాళికలను తయారుచేసి వాటిని అమలు జరపడానికి సంకల్పించబడింది.

వ్యవసాయ పరిశోధనల ప్రణాళికలను కొత్తగా రచించడం అవసరమనీ, గత 25 సంవత్సరాలుగా ఈసందర్భంలో జరిగిన కృషిని సమీక్షించాలనీ భారత వ్యవసాయ పరిశోధక సంఘం స్థాయి సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, యూనియన్ వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశముఖ్ మొన్న హెచ్చరించారు.

పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ఇవ్వబడిన ప్రాముఖ్యం దృష్ట్యా ఈ పని అవసర మన్నమాట నిజమే. కాని, అంతకంటె ముఖ్యంగా ఇంతవరకు జరిగిన పరిశోధనల ఫలితాలను మన దేశ పరిస్థితులకు అన్వయింపజేసి, ఆ పరిజ్ఞానాన్ని జనసామాన్యానికి అందుబాటులోకి తేవడం చాలా అవసరం.

డాక్టర్ రాధాకృష్ణన్ వ్యవసాయ పట్టభద్రుల సభలో నుడివినట్లు వ్యవసాయ విజ్ఞానం యావత్తు కళాశాలలలో, పరిశోధనా సంస్థలలో పేరుకుపోయి ప్రయోజనంలేదు. పట్టభద్రులకూ, రైతులకూ మధ్య ఏర్పడిన గండి పూడిపోవాలి.

ఇటీవల భారత ప్రధాని నెహ్రూ తిరువాంకూర్-కొచ్చిన్ రాష్ట్రంలో ఒక వైద్యకళాశాల ప్రారంభోత్సవ సందర్భంలో ఉపన్యసిస్తూ గ్రామ వైద్యశాలలలో కనీసం సంవత్సరంపాటు పనిచేసిన డాక్టరులే ప్రభుత్వోద్యోగాలకు అర్హులుగా ఇండియా ప్రభుత్వం నిబంధన కావించనున్నదని సూచించారు.

వైద్య విద్య విషయంలోనే ఇది అవసరమని లోచినప్పుడు వ్యవసాయ విద్యకు సంబంధించి ఇట్టి విధానం అంతకంటె అభిలషణీయమని చెప్పవచ్చు.

అయితే, వ్యవసాయ పట్టభద్రులను గ్రామసీమలకు వినియోగించినంత మాత్రాన ఎక్కువ ప్రయోజనంవుండదు. వారి పరిజ్ఞానాన్ని అనుభవంలోకి తెచ్చి, దానివల్ల ప్రత్యక్షంగా రైతు వృద్ధి పొందడానికి అవసరమైన సాధనాలను పరిస్థితులను కూడా ప్రభుత్వం సమకూర్చాలి.

(4 వ పేజీ తరువాయి)

వసా నాకున్నది అది అట్లుండగా, అసలు తెలుగు గ్రంథమే ఇప్పుడు దుర్లభమైనది ప్రతులన్నీ అమ్ముడుపోయింది. ఉన్న కొన్ని ప్రతులను మితిమీరిన లాభానికమ్ముతూవున్నారు. ఆ గ్రంథాన్ని ఎట్టయాపురం రాజావారి అనుమతితో సంపాదించి శోధించి మరల ముద్రించే భారం సామాన్యం కాదు. కాని యీ సభవారి ఆదరువున్నదయెడల అది అసాధ్యం కాదు ఇట్టి కార్యానికి ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ తప్పక సహాయపడగలదు. పరక తప్పదని మనవి చేయడానికి అనుజ్ఞ వేడుచున్నాను.

"సంగీత లక్ష్యలక్షణాలలో ఉండే సంప్రదాయాలు, వాటికి కలిగే విరోధాలు వాటి భేదాలు, వాటిని సమన్వయ చేసే పద్ధతులు, కొత్త నియమాలు, కొత్త రచనల విలువలు, ఇత్యాది విషయాలను కూలంకషంగా విమర్శించి సర్వజనీనంగా నిర్ణయించే పునకార్యం ఈనాడు ప్రారంభించిన యీ పండిత పరిషత్తు ఉత్తరోత్తరంగా చేయబోతూ వున్నది. దాని అభ్యుదయానికి ఇక్కడ సమావేశమైన, కాని, పిన్నలంతా మంగళాశాసనాలు చేయ వేడుతూన్నాను.

రాజకీయాలు ఎట్లున్నా, లలితకళలలో సంగీతంలో ఆంధ్రులకుండే వైశిష్ట్యం విశేషమైనదని ఆంధ్రేతరులు కూడా అంగీకరిస్తారు. తొందరలేని మనోభావాలతో విచారించి ఈ సంగీతపరిషత్తు తరుణంగా పనిచేయగలదని ఆశిస్తున్నాను.

అసహాయస్థితిలోవున్న ఆంధ్ర సాహిత్య పరిషత్తును ఇన్నేండ్లుగా రక్షించి, అనేక గ్రంథములు సమకూర్చి, విలువైన మెరుపుగల పత్రికను నడిపిన తెలుగు సాహిత్యసేవకులు చేసిన కృషికి వారిని నేను అభినందిస్తున్నాను. ఈ పూర్వ కీర్తులను కలిగిన యీ గాన సభకూడా కర్ణాటక సంగీతంగ మంచి చేయబోవు సేవ నిర్విఘ్నంగా సాగి గా చిరంతరంగా ఉండగలదు."

"నవభారతాన్ని తీర్చి దిద్దే బాధ్యత మీ పైనే వుంది"

కాకినాడ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపముఖ్యమంత్రి ఉద్బోధ

కాకినాడ, ఫిబ్రవరి 13—"ఇంజనీరు కాబోతున్న మీరే నవభారతంయొక్క ఆకృతిని దిద్దవలసివుంది భారతమాత అభ్యుదయం మీపైనే ఆధారపడివుంది. ఆమె సౌందర్య సౌభాగ్యాలలో విలసిల్లేటట్లు చేయండి" అని ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న సాయంత్రం కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ సభకు అధ్యక్షతవహిస్తూ విద్యార్థులనుద్దేశించి ఉద్బోధించారు.

పట్టణంలోని పలువురు ప్రముఖులు, అధికారులు ఉత్సవాలలో పాల్గొన్నారు. అతిథులందరిని తేనేటి పానీయంతో సత్కరించారు. తర్వాత శ్రీ సంజీవరెడ్డిగారు పొట్టి శ్రీరాములుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

తర్వాత విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ జి వి. రఘునారెడ్డి ఉపముఖ్యమంత్రికి స్వాగతపత్రం సమర్పిస్తూ, కాలేజి భవనాల నిమిత్తం 25 లక్షల రూపాయలు గ్రాంటు యివ్వాలని స్వాగతపత్రంలో కోరారు ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశన్ గారు కాలేజి వార్షికనివేదికను చదివారు. కళావిభాగపు నివేదికను శ్రీ ఇంద్రమోహన్ చదివారు తర్వాత సభకు పూర్వం జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఉపముఖ్యమంత్రి బహుమతులు పంచారు.

తమకు స్వాగతమిచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞత తెలుపుతూ శ్రీ సంజీవరెడ్డిగారిలా ప్రసంగించారు.

ఎక్కడకు వెళ్ళినా ముందుగా నేను విద్యార్థులచేత కలుసుకుంటాను దేశభవిష్యత్తు వారిపైనే ఆధారపడివుంది. నదీలోయ ప్రాజెక్టుల నిర్మాణంపైన, వ్యవసాయాభివృద్ధిపైన మనభావి అభ్యుదయం ఆధారపడివుంది ఇవంతా ఇంజనీర్ల సహకారంతోనే సాధ్యమవుతుంది.

"మనకు స్వాతంత్ర్యం సిద్ధించి ఎంతో కాలం కాలేదు. ఈ స్వల్పకాలంలోనే మనం చాలా సాధించారు. మనకు గొప్ప నాయకత్వం లభించినందువల్లే యిది సాధ్యమైనది.

"పాతకాలపు ఇంజనీర్లకు గల అపకీర్తిని యువకులైన ఇంజనీర్లు పోగొట్టాలి ఆంధ్ర ఇంజనీర్లు పరదేశాలలోగా ఆంధ్రదేశాన్ని ఆదర్శ రాష్ట్రంగా చేయడానికి అహరహం కృషి చేస్తున్నారు వారికి నా అభినందనాలు. మన నదీలోయ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అయినపుడు భారత వర్షం తిరిగి అన్నపూర్ణ అవుతుంది.

"ఈ కార్య సాధనకు మనం ఎవరి సహాయమైన స్వీకరిస్తాము మనకు అమెరికన్ డాలర్లు కావాలి, రష్యనుల సాంకేతిక నైపుణ్యం కావాలి, చైనీయుల మైత్రి కావాలి ప్రజలందరికీ తిండి బట్టసమకూర్చడమే మన ప్రధాన సమస్య ఈ సమస్యను మనందరం కలిసి పరిష్కరించాలి కాబోయే ఇంజనీర్లపైన దేశ భవితవ్యం ఆధారపడివుంది"

యూనియన్ వైస్ ప్రెసిడెంటు వందన సమర్పణ చేస్తూ దేశాభ్యుదయ సాధనకు తమ సహకారం పూర్తిగా లభించగలదని హామీ యిచ్చారు.

తర్వాత ఉపముఖ్యమంత్రి మునిసిపల్ కార్యాలయానికి వెళ్ళి సన్మానపత్రం స్వీకరించారు చెయిర్మన్ శ్రీ సి వి కె రావు (యం. యల్ ఏ) గారు కౌన్సిలర్ల పక్షాన శ్రీ సంజీవరెడ్డి గారికి పరిచయం చేశారు. సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ, కాకినాడ ఆంధ్రుల కళా సంస్కృతులకు కేంద్రమనీ, ఆంధ్రప్రజాజీవితంలో ఈ పట్టణానికి ప్రత్యేక వ్యక్తిత్వం కలదని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తర్వాత కోంమండల్ భవనాలలో శ్రీ యం. తిరుమలరావుగారు శ్రీ సంజీవరెడ్డిగారికి విందు చేశారు పిమ్మట సరస్వతీ గాన సభ స్వర్ణోత్సవ సందర్భంలో జరుగుతున్న సంగీతం చేసిన శ్రీ సంజీవరెడ్డిగారు హాజరైనారు అద్భుత నిర్వాహకుల అధ్యక్షతన సంగీత పోటీలలో గెలుపొందిన వారికి ఉపముఖ్యమంత్రి బహుమతులు పంచారు గానకళపట్ల బాలబాలికలు చూపుతున్న ఆసక్తిని ప్రశంసించారు.

ముఖ్యమంత్రి వద్దకు రైస్ మిల్లర్ల రాయబారం

కర్నూలు, ఫిబ్రవరి 12—పన్నెట్ల ఫీజును టికి 50 వంతులవరకు తగ్గించాలని కోరుతూ ఉదిలిపట్నం రైస్ మిల్లర్ల సంఘంవారు ఆంధ్ర ముఖ్యమంత్రికి ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

ఎగుమతి ఫీజుగా రూపాయకు 12 అణాలను, సర్ చార్జిగా రూపాయకు ఆరు అణాలను నిర్ణయించడంవల్ల నిజంగా ఆంధ్రనుంచి మద్రాసు రాష్ట్రానికి ఎగుమతులను నిషేధించినట్లే అయిందని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రాతిపదికను మెంటు ధరను పెంచాలని మెమొరాండంలో పేర్కొనబడింది.

శుక్రవారం నాడు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో కుంభమేళా దురంతం విషయమై శ్వేతపత్రం చర్చలో గవర్నర్ ప్రసంగంలోని విషయాలను గురించి అసెంబ్లీలో చర్చించరాదని ఎవరో, కాగా ముఖ్యమంత్రి అధ్యక్షుడిని చెప్పారు విధ్వంసకులు విషయాలు తెలియజేస్తే దర్యాప్తు జరిపి తగు చర్య గైకొనగలమని హామీ యిచ్చారు.

రెగ్యులేటర్ నిర్మాణంతో కృష్ణాడెల్టాకు పూర్తిభద్రత

ఆధునిక ఆంధ్రదేశంయొక్క సంపత్ సమృద్ధి, విజ్ఞాన అభివృద్ధి గురించి చరిత్రకు ప్రాతఃస్మరణీయుడైన సర్ ఆర్థర్ కాటన్ దొర మహోపకారపూరితమైన కార్యాన్ని గురించి ప్రారంభించవలసి వస్తుంది తెలుగు దేశానికి కాటన్ దొర చేసిన మేలు తెలుగువారెవరూ మరువలేరు. కాటన్ దొర ప్రస్తుత కృష్ణా, గోదావరి జిల్లాల్లో పర్యటించినప్పుడు ఎంతో ఫలవంతమైన భూమివున్నప్పటికీ ప్రజలుపడే పాట్లు చూచి కరుణాంతరంగ హృదయుడై వారని చెపుతారు ప్రస్తుతపు జిల్లాలలో కొన్ని ప్రాంతాలవారు కరువుకాటకాలలో గోంగూర, గుమ్మడికాయ తిని, ప్రజలు కడుపునింపుకొనే వారని పెద్దవారు చెప్తూ వుండేవారు.

కరువుకాటకాలు ఏర్పడిన ఈ భూప్రదేశాన్ని నేడు, సస్యశ్యామలంగాచేసి, జ్ఞానదీప్తులకు ఆహార వ్యవహారాలకు దేశంలో మిన్నగా రూపొందించిన గొప్పతనం కాటన్‌దొరదే. ఆయన ప్రారంభించిన గోదావరి ఆనకట్ట 1890 లోను, కృష్ణ ఆనకట్ట 1898 లోను పూర్తి అయినాయి. 1918 దాకా ఆనకట్టలు పెంచడానికి ప్రయత్నాలు జరిగాయి. తత్ఫలితంగా 23,31,000 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభించింది ఇంత నీటి పారుదల సౌకర్యాన్ని కలుగజేయడానికి ఆనాటిలలో ఖర్చుపడిన మొత్తం గోదావరి మీద రు 2,10,00,000 లు. కృష్ణమీద రు 2,86,09,000 లు మాత్రమే దీనిమీద పెట్టిన పెట్టుబడి ప్రభుత్వానికి ఎప్పుడో వాపసులభించింది ఇన్ని రోజులనుంచీ గోదావరి మీద నూటికి 12.1, కృష్ణా జిల్లామీద నూటికి 15.7, కృష్ణా తూర్పు వైపు కాల్వ మీద నూటికి 7.8 రాబడి వుంటూనేవుంది. ఇంత రాబడి ప్రభుత్వానికి కలగడమే కాకుండా ఆంధ్రదేశానికి అంతటికీ ఈ రెండు జిల్లాలూ ధాన్యాగారాలుగా పరిణమించినాయి. ధాన్యాగారాలు గానూ, విద్యాగారాలు గానూ రూపొందుతున్నాయి.

నీటిపారుదల సౌకర్యాలు మాటుకొని ఎన్నో లక్షల కుటుంబాలు అటు పూర్వాంధ్రం నుంచీ ఇటు పశ్చిమాంధ్రం నుంచీ తండోపతండాలుగా వచ్చి ఈ జిల్లాలో నివాసం ఏర్పరచుకొన్నారు. ఈ త్రిరాంధ్రం నుంచి వచ్చిన కుటుంబాల సంఖ్య కూడ తక్కువైనదేమీ కాదు. ఈనీటి పారుదలసౌకర్యాలవల్లగోదావరీ జిల్లాలో నివసించే ప్రజల జనసమ్మర్ధము మైలుకు వేయికంటే మించింది. ఇంత జనసమ్మర్ధము ఒక్కకేరళ దేశంలో తప్ప మరెక్కడా లేదు. కావేరీ జిల్లాలో 700 కంటే ఎక్కువలేదు. కృష్ణాజిల్లాలో 800 వరకూ జనసమ్మర్ధం హెచ్చింది ఇంతి పరోపకారియైన ఈ రెండు జిల్లాలనూ రాబోయే భయాలనుండి తప్పించి ఉపయోగకారిగా చేయడం ప్రజాప్రభుత్వ కర్తవ్యధర్మమని చెప్పవలసిన అవసరంలేదు ఆ రోజులలో లభించిన యంత్రాల సహాయంతోను, మనుష్యుల సహాయంతోను, రాళ్ళు, రప్పల సహాయంతోను కట్టిన ఆనకట్టలు సంతత ప్రవాహినియైన కృష్ణా వరదల తాకుడుల రుద్రతనుంచి దండలకొలది నదీంవాలనుంచి ప్రవాహాన్ని అందుకొంటూ పొంగి పొరలుతూ మహాకాయముగా రూపొందే శక్తిసంపన్నమైన కృష్ణానదీమతల్లి ప్రవాహపుపోట్లకు దుర్భేద్యమని ఊహించివారు ఎంతో భారపాటు పడినుంటాలి ఈ ఆనకట్టను బలపర్చడానికి చేసిన ప్రయత్నాలు చాలా తక్కువని చెప్పాలి. బలపర్చడానికిచేసిన ప్రయత్నాలకు బదులు ఈ ఆనకట్టలద్వారా ఎక్కువ ఉపయోగాన్ని ఎక్కువ ప్రయోజనాన్ని, లాభాన్ని పొందడానికి మనం ఎంత ప్రయత్నం చేశామో ఈ ఆనకట్టలమీద ఏర్పరచిన వంతెనలు, ముఖ్యంగా ఎత్తుపెరిగిన పట్టణ దీనికి తార్కాణం. ఈ పట్ణాల బయళ్ళలపల్ల ప్రవాహాల పోట్లవల్ల కొట్టుకొనిపోయి ప్రజలను అన్నాహారపానీయాలను కల్పించే కృష్ణానది ఆనకట్ట విచ్ఛిత్తియయింది. నేడు తిక్కలు రెండు ఆంధ్రదేశపు ఇంజనీర్లలో మిన్నయని పేరుపొందిన సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వేపా కృష్ణమూర్తిగారిని, వారితోపాటు కొంతమంది నిపుణులనూ కృష్ణానది బలించింది. ఈ బలి ఇచ్చిన తరువాతిగానీ ఈ ఆనకట్టను బలపరిచే విషయాన్ని గురించి మనం మేలుకోలేక పోయినాము ఈ తరుణంలో శ్రీ వేపా కృష్ణమూర్తిగారికి ఆంధ్రదేశం నివాళు అర్పించాలి.

కృష్ణమీద వంతెన కట్టవలెనని ఒక అభిప్రాయం కేంద్ర ప్రభుత్వానికి ఎంతో కాలంనుండే వుంది ఎన్నోసార్లు అంచనాలు వేయబడినాయి పాతులు తిరిగి రెగ్యులేటర్ నిర్మాణ ప్రస్తుతి రెగ్యులేటరు వంతెనతో పాటు వారిని చేర్చింది. దానిని కూడా కొన్ని ప్లానులను తయారుచేశారు. రెగ్యులేటరుంతో కేంద్ర ప్రభుత్వం కృష్ణా నదిమీదా వుచ్చుకులు జరిగినాయి. మొత్తం మొంటుగా ఒకటి రెండుసార్లు కూడా చేసిన ప్రశ్నలకు బదులుగా 60 లక్షలరూపాయలదమ్మును కేటాయించి నట్లు గాకూడా కేంద్ర పథకం చెప్పించి ఆనకట్ట బందోబస్తును గురించి చర్చలు చేసేటప్పుడు ప్రభుత్వం కృష్ణనదిమ కట్టే వంతెనను గురించిన ప్లాను లనుకూడా దీనితో జతపర్చాలి కృష్ణమీద ప్రస్తుతం కట్టబడే వంతెన అఖిల భారతీయ స్థాయిది, యాత్రాదృష్టితోను, ఆహార, వస్తుసామగ్రి రాకపోకల దృష్టితోనూ చాలా అవసరమైంది. గత యుద్ధ సమయంలో ఈ వంతెన లేనందువల్ల సైనిక ఉద్యోగులు పడిన కష్టాలు మనం ఇంకా మరచి పోలేదు. ఇంతేకాకుండా సంవత్సరానికి 9 మాసాలు కృష్ణకు ఇరుపక్కలవారూ రాకపోకలకు పడే ఇబ్బందులు కూడా చాలా హెచ్చు ఈ వంతెన కృష్ణ ఆనకట్టకు శాశ్వతి బందోబస్తుతో కూడా జతపరచినందులకు ఆంధ్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలను మనం ఎంతైనా అభినందించాలి ఆంధ్రప్రభుత్వం ఏర్పడిన తరువాతి అత్యవసరమైన ఈ కృష్ణా రెగ్యులేటరు వంతెనను మొదట ప్రారంభించడానికి పూనుకోనడం కూడా చాలా సార్థకమైన విషయం వయోవృద్ధులున్నూ, ప్రజాహితచింతకులున్నూ, మన ప్రధానులున్నూ, అయిన శ్రీ ప్రకాశంగారు స్వయంగా శంకుస్థాపన చేయడానికి పూనుకోనడం ఎంతైనా శుభసూచకం.

కృష్ణ హిందూ దేశపు నదులన్నిటిలోనూ ఎంతో ఫలితాన్ని చ్చేదీ, ప్రయోజనకారియైనదీ, కృష్ణా రెగ్యులేటరు వంతెన కృష్ణానదిని ఆధునిక ఇంజనీర్ల సహాయంతో ప్రయోగాలకోసం ఉపయోగించుకోనడానికి చేసే ప్రయత్నాలలో ప్రథమ ప్రయత్నంగా ఏర్పడాలి

దీనివలనవాళ నందికొండ, పులిచింతల, సిద్ధేశ్వరం రిజర్వాయర్లు కూడా కడితే దేశంలో ఆ మూలాగ్రంగా ధన, ఐశ్వర్యాన్ని అందించే సామర్థ్యం మధ్యాంధ్ర దేశానికి కలుగుతుంది ఈ రెగ్యులేటరు వంతెనవల్ల కృష్ణా జిల్లాకు ఎన్నో మేళ్లు కలుగవచ్చు ఇదివరకు కంటె ముందుగా నీరు లభించడం, పెద్ద కాల్వల ద్వారా ఎక్కువ నీరు ప్రవహించి, నీరు సరియైన కాలంలో జిల్లాలోని అన్ని భాగాల వారికి సమానంగా పంచడానికి తగిన అవకాశాలు కలగడం ముఖ్యమైనవి. ఈ రెగ్యులేటరు వంతెనవల్ల ఒక లక్ష కంటె ఎక్కువ ఎకరాలకు నీరు కొత్తగా లభిస్తుందని కూడా తెలుస్తున్నది కృష్ణకులె గోదావరికి కూడా ఒక రెగ్యులేటరు బ్రిడ్జి ఏర్పడితే హిందూ దేశమును వేరుపరిచే ఈ రెండు నదులకూ వంతెన ఏర్పడి దేశానికి ఎంతో మేలు కలుగవచ్చు

శ్రీ
మోటూరి సత్యనారాయణ

నాగపూరులో ఆంధ్రక్లబ్

'సావనీర్' సంచిక సమర్పణ

నాగపూరు, ఫిబ్రవరి 8—నాగపూరు ఆంధ్రక్లబ్ అభివృద్ధికి శ్రీ ఒ వి రంగారావుగారు చేసిన కృషిని డాక్టరు యం బి నియోగి, నాగపూరు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆర్. కాసనేంద్రరావు, శ్రీ కె సి. రావు నాయుడుగార్లు ప్రశంసించారు ముఖ్యంగా ఆంధ్ర క్లబ్ చరిత్రను వివరిస్తూ, చిరకాలం సంస్మరణీయంగా ఉండగల ఒక ప్రత్యేక సంచికను స్వయంగా తయారుచేసి క్లబ్ పట్ల ఆయనకున్న శ్రద్ధాసక్తులకు చిహ్నంగా దానికి సమర్పించినందుకు వారు శ్రీ రావుగారిని అభినందించారు.

ఈ సందర్భంలో ఆంధ్ర క్లబ్ తో జరిగిన సమావేశానికి అనేకులు హాజరయ్యారు. వీరిలో పెక్కుమంది స్త్రీలు కూడా వున్నారు. డాక్టరు నియోగిగారు మాట్లాడుతూ, శాశ్వతమైన విలువగల ఇట్టి సంచికను రూపొందించడంలో గల సాధకబాధకాలను తానే స్వయంగా ఎదుర్కొన్నానని కనుక సిద్ధమైన శ్రీ రావుగారి సాహసాన్ని కొనియాడారు ఆంధ్రులు, మధ్యప్రదేశ్ ప్రజలమధ్య సాంస్కృతిక సంబంధాలు పెంపొందడానికి ఇది తోడ్పడగలదన్నారు.

ఈ సంచికలో క్లబ్ చరిత్రతోపాటు ఆంధ్ర సంస్కృతి గురించి తెలియజేయబడింది.

మధ్యప్రదేశ్ గవర్నరు ప్రయివేట్ కార్యదర్శి శ్రీ యస్. సుబ్బారావు, శ్రీ ఎల్. యం. ఎస్. దాస్ గార్లు సమావేశానికి హాజరయ్యారు.

ఈ ఉత్తమమైన కృషి సల్పినందుకు న్యాయమూర్తి శ్రీ ఆర్. కాసనేంద్రరావుగారు, శ్రీ రంగారావుగారిని అభినందించారు శ్రీ కె సి రావు నాయుడుగారు కూడా ప్రశంసించారు. క్లబ్ తరపున ఉపాధ్యక్షుడు శ్రీ ఏ.వి. రాయుడుగారు కృతజ్ఞత తెలిపారు.

కర్నూలులో సర్వోదయ ఉత్సవం

కర్నూలు, ఫిబ్రవరి 13—కర్నూలు పట్టణం హిందీప్రచార సంఘంవారు, ఖాదీ, గ్రామోద్ధరణ బోర్డువారు ఏర్పాటు చేసిన సర్వోదయ ఉత్సవ సందర్భంలో 25 590 గజాల నూలు తీశారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 12వ తేదీవరకు ఈ ఉత్సవం జరిగింది. మొత్తం వందమంది, వారిలో హెచ్చుమంది మహిళలు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు ఉత్సవం చివరి రోజున గాంధీపార్కులో బహిరంగసభ జరిగింది. కర్నూలు పట్టణ కాంగ్రెసు సంఘం కార్యదర్శి అధ్యక్షత వహించారు. శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, శ్రీ కానుల చిన తిమ్మయ్య, శ్రీమతి యల్. సరస్వతీదేవి, శ్రీ బి రాజ్యలక్ష్మి గార్లు మహాత్ముని జీవితవిశేషాలు, ప్రబోధాలను గురించి ముచ్చటించారు శ్రీ దశరథరామయ్యగారు అభినందనలు చెప్పి ఉత్సవం సందర్భంలో తీసిన నూలును బోర్డువారికి అప్పగించివేశారు.

పజల్ ఆలీ కమిషన్

సమావేశాలు ప్రారంభం

("ఆంధ్రపత్రిక" కార్యాలయం నుండి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12—రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం తొలి సమావేశం నేడిక్కడ జరిగింది సంఘం అధ్యక్షుడు మిస్టర్ ఫజల్ ఆలీ, ఇద్దరు సభ్యులు పండిట్ హెచ్. ఎన్ కుంజ్రూ, సర్దార్ పణిక్కర్ గార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియన్ యూనియన్ రాష్ట్రాల పునర్నిర్మాణాన్ని గురించి తమకు అందజేయబడిన పరిశీలనాంశాలు, అందుకు సంబంధించిన చారిత్రిక వివరాలు, నేటి పరిస్థితులు. అందుకు సంబంధించిన అన్ని ముఖ్య విషయాలను గురించి నేడు చర్చించినట్టు తెలుస్తున్నది.

తమకు అప్పగింత పెట్టబడిన బాధ్యత నిర్వహించడానికి అనుసరించవలసిన పద్ధతులు, సమాచార సేకరణ, ప్రజాభిప్రాయం సేకరించడం. మొదలగు విషయాలను గురించి పరిశీలించినారట కూడా.

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సభ్యుల సమావేశాలు వరసగా కొన్నిరోజులపాటు జరగగలవని తెలుస్తున్నది కూడా.

తిరుపతి యూనివర్శిటీ

రెసిడెన్షియల్‌గా వుండే బాగుననీ శ్రీ అనంతశయనం

తిరుపతిలో రెసిడెన్షియల్ యూనివర్శిటీని నెలకొల్పితే తమ అవసరాలు తీరగలవన్ని సంతృప్తి తనకు కలిగినదన్నారు. ఈ యూనివర్శిటీ స్థాపనకు త్వరలో తీసిన చర్యలు తీసుకున్నందుకు హర్షాన్ని ప్రకటించారు కూడా.

కర్నూలు, ఫిబ్రవరి 13—పార్లమెంటు డిప్యూటీ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారిని కలుసుకున్న వెంటనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ

ఉద్యోగులు

కర్నూలు, ఫిబ్రవరి 13—రంగ్యాల కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్ (ఆడిట్) నందికొట్కూరు తాలూకాలోని బ్రాహ్మణకొట్కూరు క్రిస్టియన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిక్విడేటరుగా నియమింపబడ్డారు

ఆఫిషియేటింగ్ డిప్యూటీ సూపరింటెండెంటు (తిరుపతి) శ్రీ యం. రంగారెడ్డి పాసిక్యూషన్స్ డైరెక్టర్ గా నియమింపబడ్డారు

అనంతపురం జిల్లా పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ బి యస్. నారాయణస్వామి నాయుడు తిరుపతి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా ప్రమోట్ చేయబడ్డారు.

నెల్లూరు జిల్లా కలెక్టర్, అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు శ్రీ డి. బసవరాజు ఫిష్ సెక్రటేరియట్‌లో తేదీ మకుటల డిప్యూటీ సెక్రటరీగాను, స్పెషల్ ఆఫీసర్ గాను పనిచేస్తారు

బళ్లారి సర్కిల్ ఫారెస్టు కన్సర్వేటర్ శ్రీ ఎన్ రఘునాథరావుకు మే 9వ తేదీ దాకా సెలవు మంజూరు చేయబడింది.

గోదావరి లోయర్ డివిజన్, ఫారెస్టు అసిస్టెంటు కన్సర్వేటర్, వర్కింగ్ ప్లాన్స్ ఆఫీసరు శ్రీ పి శ్రీనివాసరావు బళ్లారి సర్కిల్ ఫారెస్టు కన్సర్వేటర్‌గా ప్రమోట్ చేయబడారు.

శ్రీ హెచ్ రామచంద్రరావు కాంట్రాక్టు పద్ధతిపై ఇంకొక ఏడాదిపాటు 1955 జనవరి 17) గ్రాసు పెక్యూలియర్గా నియమించబడ్డారు

మదనపల్లె సబ్-కలెక్టర్ రావుసాహెబ్ శ్రీ సి ఆర్. కృష్ణస్వామి (ఐ ఏ ఎం) రెవిన్యూశాఖలో గవర్నమెంటు స్పెషల్ అండర్-సెక్రటరీగా వుంటారు

పార్వతీపురం సబ్-కలెక్టర్ శ్రీ బి సి. గంగోపాధ్యాయ (ఐ ఏ ఎస్) విజయవాడ సబ్-కలెక్టరుగా ఉంటారు

కృష్ణాజిల్లా ఆఫీషియేటింగ్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్ రామయ్య పుల్లయ్య ఫిబ్రవరి 15 వ తేదీనుంచి కొలువు సెలవుపాటు సెలవు మంజూరు చేయబడింది

విద్య, ఆరోగ్య, స్థానిక స్వపరిపాలన శాఖలలో గవర్నమెంటు డిప్యూటీ సెక్రటరీ శ్రీ సి మాదప్ప (ఐ ఏ ఎస్.) నెల్లూరుజిల్లా అడిషనల్ మేజిస్ట్రేట్ గా పనిచేస్తారు

హోంశాఖ డిప్యూటీ సెక్రటరి మిస్టర్ పి సి జేకబ్ ఆరోగ్య, విద్య, స్థానిక పరిపాలన శాఖలో గవర్నమెంటు డిప్యూటీ సెక్రటరిగా పనిచేస్తారు.

కడప డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ సి వెంకటరత్నంకు మూడు మాసాలపాటు సెలవు మంజూరు చేయబడింది.

అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ ఎం రాజారావు ఏలూరు డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరుగా తాత్కాలికంగా ప్రమోట్ చేయబడ్డారు.

శ్రీ సి వెంకటేశ్వర్లు కడప డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరుగా ప్రమోట్ చేయబడ్డారు.

తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ చీఫ్ అక్కౌంటెంట్ శ్రీ జి గన్నీర ఫిబ్రవరి 1 వ తేదీనుంచి ఆరు రోజుల సెలవు మంజూరు చేయబడింది. అనంతరం తిరిగి ఆడిట్ శాఖలో పనిచేస్తారు.

అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ టి కవ

(మిగతా 1 వ కాలంలో)

ACC
సిమెంటు

కృష్ణా రెగ్యులేటర్-రోడ్డు వంతెన శంకుస్థాపనోత్సవ శుభసమయమున ఆంధ్రరాష్ట్రమునకు ఏ. సి. సి. అభినందనలు అందజేస్తున్నారు

★

సిమెంట్ అనగా ప్రజలకు ఎక్కువ సుఖమయ జీవితము. ఏ. సి. సి. ఇంకను ఇతోధికముగా శ్రేష్ఠమైన సిమెంటును తయారుచేయుచునే యుందురు

★

సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.,
దిగువ కంపెనీకి సేల్సు మేనేజర్లు
అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

అజంతా ఆలేఖ్య సంపద

మానవజాతిని కరుణాతరంగితం చేసే కళామందిర సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం కృషి

[ఈ వ్యాసంలోని రేఖా చిత్రాలన్నీ అజంతా కుడ్య చిత్రాలకు ప్రతిబింబాలు "ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక"కు వివిధ చిత్రకారులు వీటిని పంపించారు. వారికి కృతజ్ఞతతో వీటిని ఇక్కడ ప్రచురిస్తున్నాము.

—ఎడిటర్]

భారత దేశంలోనే కాదు యావత్ప్రపంచంలోని చిత్రకారులందరి హృదయాలను నేరచూరలిస్తున్న అజంతా ఆలేఖ్యాలను కాలం పెడుతుని సరికి చూపులకు ఎరకానీయుండా కాపాడడానికి భారత ప్రభుత్వం పురావస్తు శాఖ వారు ఆ మోహుక్పని సల్పుకున్నారు.

అజంతా ఆలేఖ్యాల అందచందాలు ఎంతటి అత్యున్నత స్థాయివో తెలుసుకొంటేనే గాని వాటి కివ్వదు తలిగిన ప్రమాదాన్ని మనం గుర్తించలేము. అజంతా గుహలలోని చిత్రాలలో పలి కొత్తవి ఇప్పటికి 13 వందల సంవత్సరాలవి కాగా, అతి ప్రాచీనమైనవి అంతకన్నా వెయ్యేళ్ళనాటివి. కాలపు దెబ్బలు కొంతవాటి తగ్గినా, రామణీయక మహిమాపదకి మూర్తిమత్తై అలరారిన ఈ చిత్రాలు శాశ్వతంగా సాటిలేని ప్రపంచానుభవపు కమ్మదనాన్ని మన కు ఏహ్య ప్రాస్తాయిగా అందజేస్తున్నవి.

అజంతా గుహలు 250 అడుగుల విశాలమైన పొడవైన కొండ ఉపరంపై అర్ధచంద్రాకారంగా తొలచబడ్డాయి. అజంతా గుహలంగం ముందున్న ప్రకృతి వెలువిలో మోహులు దేహన్నాయి. వర్షరుతువులో పచ్చగా కనులపండువుగా వుంటుంది దీని ప్రక్కనుంచి కిందుగావారే వాఘోరానదీ జలంపై పడిన వెలుతురు గుహలలోకి ప్రతిఫలించి, చిత్రాలకు కొత్తదనం సంతరిస్తుంది ఈ గుహామందిరాలలో కొన్ని 80 చదరపు అడుగులవరకు వుంటాయి. వీటిలో భిత్తుల మీద, మిద్దె లోభాగాలమీదేగాక, పెద్ద పెద్ద స్తంభాలమీదకూడా చిత్రరచనలకు తగిన భిత్తికల్పన కనిపిస్తుంది. ఈ కుడ్యాలపైనే గత శతాబ్దాల అజ్ఞాత కళాకారులు బుద్ధభగవానుని లీలలను, సందేశాలను, సర్వభూతదయకు తార్కాణాలను అసంఖ్యాకంగా చిత్రించారు.

అజంతా గుహాలయం ఒక ప్రపంచం వాటిలో విశాలమైన సమష్టికి ప్రపంచదృష్టి ప్రస్ఫుట మౌతుంది మధ్య యుగాల యూరోపియన్ ఏన్నాడ భావపు ఛాయలు సోకని అజంతా రమణి ప్రకృతి రమణీల్ని పరవశపరచే ఆకర్షంగా గలది అజంతా వృక్ష లతాదులు, జంతు సంతతి ఆ చిత్రకారుల వాత్సల్యానికి నిదర్శనాలు ఆమరిని జీవితం—తీగనుంచి, మొగడనుంచి, అరవిరి మొగ్గనుంచి సంపూర్ణ పరిపుల్లనం వరకు—అన్ని అవస్థలలోను అతి రమ్యంగా చిత్రించబడింది పక్షులు, క్రిమి కీటకాలు, హిస్ర జంతువులు అతి సహజంగా గీయబడ్డాయి అజంతా కళాకారుని మహా తపస్వి అయిన గౌతమ బుద్ధుడు ప్రపంచాన్ని నిన్వసించినవాడు కాడు, ఏకాకి అసలేకాడు నిత్య నూతనంగా వికసిస్తున్న ప్రపంచ ప్రజానీకం మధ్యన ఎల్లప్పుడూ మసలేవాడు అజంతా చరిత్రకారుల కొక అమూల్య చరిత్ర అక్కడి చిత్రాలలో కనిపించే వాస్తువు, ఆహారాలు, ఆభరణాలు, ఆసనాలు, పాత్రలు—అన్ని చరిత్రకారులకు కొంగు బంగారమైన రికార్డు కళను అశాశ్వతత నుంచి శాశ్వత మహిమా స్థాయికి, కార్యాల ప్రయోజనక దృష్టికి అందజేసే హంగులన్ని అజంతా కుడ్య చిత్రాలలో వున్నాయి. ఆజంతా కళాకారుల కుంచెకు అందనివంటూ లేవు అది మానవుని శరీరాన్ని శరీర శాస్త్రజ్ఞుని వలె అస్థి, ధమనీగణనతో చిత్రించింది మరొకచోట చూపర మనస్సును ప్రవాహింపజేసే భంగిమలు కదుకుశలతతో రంగరించింది ఇంత ఎందుకు, మానవుని జీవిత యాత్ర-తల్లి ఒడిలో ద్వోబూపులాడుతూ చన్ను కుడిచే పాపాయి, ఆటలలో లీనమైన అర్భకుడు, ఎమ్మని కామనలతో పొంగే వయసు కాడు, ఐహికవాంఛలనుంచి వైముఖ్యం, దేహాత్మలను అనిచించేసే తపస్సులో విజ్ఞానం పొందిన విజేత, తన జ్ఞానాన్ని తోటి జనానికి, పంచిపెట్టి తరింపజేయదలచిన పరమత్యాగి—ఇవన్నీ సహజ వర్ణాలతో చిత్రించి ధన్య మని పించుకుంది ఈ దివ్యానుభవం ఇహలోకానికి అవతరించి, సామాన్య మానవుల జీవితాన్ని తరుణామయం చేయదలచుకున్నదే ఆ జంతా అమూల్యకళ విశిష్టత బౌద్ధమతం ఆసియా ఖండం—ఆసియా, దక్షిణాగ్నేయ సముద్రతీర దేశాలలోను జగదీవిటిగా వెలిగిన వేయేండ్లూ, ఆగాగతులసింహదేశానికి కళ ఒడి చిత్రకారుని కుంచె కళామయ పవాన్ని తెచ్చాయి దీని ఫలితంగా అజంతా సంప్రదాయం సుదూర దేశాలలో వేళ్ల తన్నుకుంది. ఆఫ్ఘానిస్తాన్ లోని బామియా, లంకలోని సిగిరియా గుహాచిత్రాలు, టిబెట్ నేపాల్ దేశాలలోని చిత్తరువులు, చైనాలోని టుంగ్ హ్వాంగ్ గుహా మందిరాలు, జపాన్ లోని హోరియుజి గుహాలు అజంతా సంప్రదాయ వ్యాప్తికి నిదర్శనాలు

బోధిసత్త్వ పద్మపాణి

పరిరక్షణ కార్యక్రమం

ఈ చిత్రాలు పెట్లుపెట్లుగా రాలిపోవడానికి ప్రధాన కారణం, వీటిని చిత్రించిన భిత్తి పరదర్మలో చేరిన అరనిమాడ ... మున్నగువాటికి పేరుగు పట్టడం ఈలాంటి సందర్భంలో పురుగుతిని చిత్రాలు రాలి పోకుండా రక్షణ ఏర్పాటుచేయబడింది, రాలిపోతున్న చిత్రాల అంచులు మొదట రాల్చివేసి, దూళిని యంత్ర సాధనాల ద్వారా ఊదివేసి, తర్వాత ఆ గోకి వేయబడిన భాగాలలో స్పిరిట్ లో రంగరించిన లక్కను బ్రష్షులతో పూసి భద్రపరచబడుతున్నవి. తర్వాత వాటిపై చిత్రాలతో సాదృశ్యంగల రంగులు కలిపిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పూతపూయబడుతున్నది

చిత్రాలు రాలిపోకుండా వాటిపై మస్లిన్ బట్టలు వజ్రంతో అతికించబడ్డాయి దీనివల్ల చిత్రాలున్న గోడభాగ బలపడుతుంది ఈ పొర మళ్లింతలాపుగావుంటుంటుందని పోయేటట్టుంచే "కాన్వాన్" గోడకూ, చిత్రాలున్న పొరకూ మధ్యభాగంలో సిరంజితో పూడబడుతుంది తర్వాత ఆ చిత్రాన్ని ఒక అట్టతో గోడకు అదిమిబెట్టి దానికి వెదుర్లు ఆసరాగా నిలబెడతారు 12 గంటల తర్వాత వెదుళ్ళను, అట్టను తీసివేస్తారు చిత్రపుపొర గోడకు గట్టిగా అతుక్కుపోతుంది చిత్రపుపొర పలుచనిదైతే గోడకూ, ఆ పొరకూ మధ్య స్పిరిట్ లో రంగరించిన లక్కగాజు సిరంజీల ద్వారా పూడబడుతుంది

1819 లో ఈ గుహలు తొలిసారిగా జనదృష్టికి వచ్చినప్పుడు, చిత్రాలపై కల్గాల తరబడిగా దుమ్ము పేరుకొనివుంది. వీటిని రక్షించడానికి అంతకుముందు వారు వాసిన వార్నిషు ఒక్కొక్కచోట సరిగా రెనందున ఒక్కొక్కచోట చిత్రాలపై వార్నీషుతోపాటు దుమ్ము పేరుకొని, చిత్రాలు కనుమరుగైపోయాయి ఇలాటి చిత్రాలను స్పిరిట్ తో కడిగి, రంగులేని లక్కపూతతో గట్టిపరుస్తున్నారు ఈ పద్ధతి చిత్రాలను రక్షించడం మాత్రమేకాదు, ఈ రంగులపై ఎంతో మెరుపునిచ్చి కొల్పరుంగా చేస్తుంది.

ఈ చిత్రాలకు మరొక శత్రువు వర్షం. కొండ శిలలపై పడిపోవడంవల్ల గుహాలయాలు పురికి, సిమి కారడంవల్ల చిత్రాలుద్యాయి చెమ్మగిల్లి చిత్రాలు రాలిపోయే ప్రమాదం వుంది ఈ చెమ్మను రాలిపోకుండా అక్కడక్కడ చిన్నచిన్న సిందాలు చేసి, వానను చెమ్మగిల్లి సిమి చిత్రాలపై వ్యాపించకుండా ఆ సిందాలద్వారా కిందికి జారిపోయేటట్టు ఏర్పాట్లు చేయబడ్డాయి వానవల్ల గుహాలయాలనుస్థి కొండ ప్రవాహం కొట్టుకొని పడిపోవడమూ జరిగితీరింది

కొండలపై కురిసే వాన కొన్ని గుహల ముంగిళ్ళలోపడి, జల్లుకు గుహా స్తంభాలు, మెట్లు

వాటి పై భాగపు చిత్రాలు పాడవుతున్నాయి. ఈ ప్రమాదం నివారించడానికి, వాన నీరు గుహల ముంగిళ్ళలోపడకుండా రేటిని మళ్ళించడానికి గుహలపై కాలువలు తవ్వబడ్డాయి ఈ కాలువలు కొండలలో తొలచబడ్డాయి కాని, కొండను సమ్మెటలతో పగలగొట్టడం ద్వారా తవ్వలేదు. పగులుగొడితే, అదుర్లకు గుహలోని చిత్రాలు రాలిపోతాయనే భయంతో ఈ విధంగా చేయబడింది.

గుహలలోని శిల్పాలుకూడా కాపాడబడుతున్నాయి ఈ శిల్పాలను సబ్బు నీళ్ళతో కడిగి వడలని మంచితో నవాసాంగం పూత పూస్తారు ఇటీవల ప్రత్యేకంగా నియమింపబడిన శిల్పి భిన్నమైన శిల్పాలు, ద్వారబంధాలు, స్తంభపు బోదెలు, స్తంభాలు మున్నగువాని రేఖా చిత్రాలు సిద్ధపరుస్తున్నారు వీటన్నిటి పరిశీలన పూర్తయిన తర్వాత భిన్నమైన శిల్ప భాగాలను ఎంత చక్కగా పూరించడానికి వీలవుతుందో అంత కృషి జరుగుతుంది.



ఉమా

బంగారం కవరింగు నగలు ఉపయోగించండి.



క్యాటలాగు ఉచితం

ఉమాగోల్డు కవరింగు వర్క్సు,

ఉమామహల్ :: ఎంటిలిజటం



సమస్త చర్మవ్యాధులకు బ్రహ్మాస్త్రము

గుణము లేదని ఋజువు చేయువారికి రు 1,116 - బహుమానము

— పథ్యము లేని గొప్ప మందు —

కుష్టు, బొల్లి, రాగివర్ణ మిహా పొడలు లేక దురదలు, పక్షవాత వల్ల పాదలు, కాళ్ళ మొద్దుబారి తిమ్మిరి, చురుకు మొదలగువాటి కి సంజీవిని గా ...

కెల మందు సీసా రు 5-0-0

శ్రీ రామయోగి ఆయుర్వేద నిలయం

పిఠాపురం, తూ॥గో॥ జిల్లా.

"సాహిత్యంలో ఉన్నత ప్రమాణాలకు ఒరవడి పెట్టాలి" భారత సాహిత్య పరిషత్తు కర్తవ్యంపై ఆజాద్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12—నూతనంగా నెలకొల్పబడ్డ భారత సాహిత్య పరిషత్తును ఇండియా విద్యామంత్రి మౌలానా ఆజాద్ ప్రారంభోత్సవం చేస్తూ, సాహితీవేత్తలు తమతమ రంగాలలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పాలని ప్రజల అభిరుచులను సంస్కరించడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి అనేక మంది సాహితీవేత్తలు ఈ ఉత్సవానికి హాజరైనారు

పరిషత్తు అధ్యక్షుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అస్వస్థతగా వున్నందువల్ల, వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ సభలో అధ్యక్షత వహించారు.

"ఈ పరిషత్తు సాహిత్య ప్రపంచంలో ప్రశంసనీయమైన కృషి చెయ్యాలంటే ప్రాచీన యుగంలోని శక్తిని తిరిగి సంపాదించడం అవసరం ఆ శక్తితో యిప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన భావ ప్రపంచాన్ని సృష్టించాలి అట్టిసాహిత్య సృష్టిసార్వజనీనమై ప్రపంచ వ్యవస్థ స్థాపనకు దారితీయగలదు" దని డాక్టర్ రాధాకృష్ణన్ గారు అన్నారు

విద్యామంత్రి మౌలానా ఆజాద్ ప్రారంభోపన్యాస మిస్తూ యిలా అన్నారు :

"ఈ సాహిత్య పరిషత్తు ఎందుకు ఉద్దిష్టమయిందో మనకుస్పష్టంగాతెలిసివుండడం అవసరం సాహితీవేత్తలుగాగుర్తించ తగినవారికి పరిషత్తు కొన్ని ప్రమాణాలను నిర్ణయించడం అవసరమని నా అభిప్రాయం సాధ్యమైనంత ఉన్నత ప్రమాణాలను నెలకొల్పినప్పుడే ఈ పరిషత్తు తన ఆశయాన్ని సఫలం చేసికొంటుంది ఆ ప్రమాణం తగ్గిపోతే పరిషత్తు నిరర్థక మౌతుంది.

"ప్రజల అభిరుచులను సంస్కరించి, సారస్వతాన్ని సార్థకం చెయ్యడమే ఈ పరిషత్తు లక్ష్యం ఉన్నత ప్రమాణాలను నెలకొల్పినప్పుడే యిది సాధ్యమౌతుంది. అప్పుడే రచయితలు ఉత్తమ సాహిత్య సృష్టికి పూనుకొంటారు.

"ఈ విషయంలో ఫ్రెంచి సాహిత్య పరిషత్తు ఆదర్శాన్ని మనం అనుసరించాలి 1635 లో 14 వ లూయీ నెలకొల్పబడ్డ పరిషత్తులో యిప్పటికీ 40 మంది సభ్యులే వుంటారు. ఈ సంఖ్యను హెచ్చించడానికి ఈ పరిషత్తు ఈ నాటికీ నిరాకరిస్తున్నది ఫ్రాన్సు మొత్తంమీద ఈ పరిషత్తులో సభ్యత్వం వహించే అవకాశ మివ్వబడేది 40 మందికి మాత్రమే. ఎంత ప్రసిద్ధులైన సాహితీవేత్తలైనా ఖాళీ వచ్చేవరకు వేచి వుండవలసిందే భారత సాహిత్య పరిషత్తుకూడా యిటువంటి ప్రమాణాలను నెలకొల్పుకుంటే కాని, అదిపెట్టుకొన్న లక్ష్యాన్ని సాధించలేదు.

"అయితే, ఈ సాహిత్య పరిషత్తులో సభ్యులు మాత్రమేకాక, "ఫెలోస్" కూడా వుంటారు ఫ్రెంచి సాహిత్యపరిషత్తులో సభ్యులు మాత్రమే వుంటారు భారతీయ సాహిత్యపరిషత్తులో సభ్యులు కావడానికి యిదమిత్థమైన ప్రమాణాలేవీ నిర్ణయింపలేదు సాహితీవేత్తగా ప్రసిద్ధిచెంది, సాంస్కృతిక వృద్ధికి కృషిచేసిన వారికి సభ్యత్వం లభిస్తుంది కాని పరిషత్తులో "ఫెలో" కావడానికిమాత్రం ఫ్రెంచి పరిషత్తులోవలెనే, కొన్ని ప్రమాణాలు నిర్దేశింపబడ్డాయి వాటి ప్రకారం ఎన్నుకోబడ్డవారికే ఆ పదవి లభిస్తుంది.

"సాహిత్య పరిషత్తులో "ఫెలోస్" సంఖ్య 21 కి మించకూడదని మాత్రం నిర్ణయం జరిగింది అంతే విధిగా 21 మంది "ఫెలోస్" వుండాలని అర్థంకాదు ఏ సందర్భంలోనైనాకూడా 21 మందికంటె మించి వుండకూడదన్న మాత్రమే దీని తాత్పర్యం

"సంగీతనాటక పరిషత్తులో 30 మంది ఫెలోస్ వుంటే ఎక్కువవుతుంది అనుకుంటూ ఆవడని నిర్ణయించబడింది కాని, నిజంగాపున్నది ఏడు గురు మాత్రమే సాహిత్యపరిషత్తులో ఇంకా తక్కువవుతుంది వుంటే మంచిదని నా అభిప్రాయం

"రాజ్యాంగంలో పేర్కొనబడ్డ 14 ప్రధాన దేశభాషల ప్రతినిధులు పరిషత్తులో వున్నారు రాష్ట్రాలు, విశ్వవిద్యాలయాలు, ప్రతినిధులు ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు కూడా వున్నారు వీరుకాక, ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ నామినేట్ చేసినవారు ఎనిమిది మంది వున్నారు"

పరిషత్తులో ఇంగ్లీష్ భాషకు కూడా స్థానమివ్వబడ్డ విషయమై ప్రస్తావిస్తూ, మౌలానా ఆజాద్ యిలా అన్నారు :

"ఆంగ్లభాషలో ప్రసిద్ధులైన గొంతమంది రచయితలను చేర్చుకోకపోతే పరిషత్తు అసమగ్రమౌతుంది గడచిన 150 సంవత్సరాలలో మనలో అనేకమంది ప్రసిద్ధ రచయితలు తమ భావాలను ఆంగ్లంలో ప్రకటిస్తూ వచ్చారు అందువల్ల దానిని నిర్లక్ష్యం చెయ్యలేము

"రాజ్యాంగంలోని షెడ్యూలులో పేర్కొనబడ్డ 14 దేశ భాషలలోను ప్రతి భాషలోను వాయబడ్డ ఉత్తమ గ్రంథానికి ప్రతి సంవత్సరం 5,000 రూపాయలు బహుమతి నివ్వడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించింది.

"ప్రతి రచయితకైనా ఈ బహుమతి ఒకసారి మాత్రమే యివ్వబడుతుంది దీని కోసం ఎవరూ దరఖాస్తు పెట్టుకోనక్కరలేదు క్రొత్త గ్రంథాలన్నిటినీ సాహిత్యపరిషత్తు పరిశీలించి తన సిఫారసులు చేస్తుంది ఈ మొదటి బహుమతులు ఈ సంవత్సరాంతంలో ప్రకటించబడగలవని ఆశిస్తున్నాను

"పండిట్ నెహ్రూ ఈ పరిషత్తుకు అధ్యక్షులుగా నియమింపబడింది ఆయనే ఎవాని అయినందువల్ల కాదు—ఆయన కూడా ఒక

"పరిషత్తుకు కావలసిన ధన సహాయం దేశ ప్రారంభంలో మొదట ప్రభుత్వం సమకూర్చడం ప్రభుత్వం లక్ష్యం. కాని, సృజనాత్మక సాహిత్య సృష్టిచేసే బాధ్యతమాత్రం ప్రభుత్వానిది కాదు

"నెపోలియన్ ఒకసారి అన్నాడట:—ఫ్రాన్సులో కవులు లేరని వింటున్నాను. దేశీయ వ్యవహారాల మంత్రి ఏమి చేస్తున్నాడు ?"అని.

"పద్యాలు వ్రాసే వాళ్ళకు ప్రభుత్వం సబ్సిడీలిస్తే యివ్వవచ్చునేమో కాని, కవులను సృష్టించలేదు అందుకనే ఈ పరిషత్తు స్వయం నిర్ణయాధికారం కలిగి వుండాలని చెబుతున్నాను."

అనంతరం భాషా రాష్ట్రాల విచారణ సంఘం సభ్యుడు, మళయాళంలో గొప్ప పండితుడు అయిన సర్దార్ కె ఎమ్ పణిక్కర్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయ పరిషత్తులను కూడా నెలకొల్పడం అవసరమని, ఇంగ్లీష్ కు ప్రస్తుతం పరిషత్తులో స్థానం ఏర్పడినా, ఎల్లకాలం ఈ పరిస్థితి కొనసాగడం మంచిదికాదని అన్నారు.

ప్రస్తుత కార్యక్రమంలో ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ...

అనంతరం డాక్టర్ రాధాకృష్ణన్ గారు పరిషత్తు కార్యకలాపాలను గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు —

"దేశంలోని వివిధ ప్రాంతీయ భాషలలో జరిగిన ముఖ్యమైన సృజనాత్మక సాహిత్య సృష్టిని ఈ పరిషత్తు గమనించవలసివుంటుంది దేశంలో సృజనాత్మక సాహిత్య సృష్టి జరగాలంటే పరిషత్తు పూర్తిగా స్వయం నిర్ణయాధికారం కలిగివుండాలి ఇతరుల అధికారానికి లోబడకూడదు

"మన కార్యకలాపాలన్నీ యంత్రాలే తీరుగా నడిచిపోతే మారిపోయినట్లు. భావశక్తి కుంటుపడిపోతుంది ధ్యాననిష్ఠకు తావలేని వారు ఉత్తమ రచనలు చెయ్యలేరు

"ఈ పరిషత్తులో ఇంగ్లీషుకుకూడా స్థానం ఇవ్వడం గమనార్హమైన విషయం భారతదేశంలో జరిగిన సాంస్కృతిక పునరుజ్జీవనం చాలావరకు పాశ్చాత్య సంస్కృతి ప్రభావంవల్ల ఏర్పడినట్టిదే ఇది ఆంగ్లభాషద్వారా కలిగింది. మౌలానా ఆజాద్ చెప్పినట్లు టాగూర్, గాంధీజీ, శ్రీ అరవిందయోగి, పండిత్ నెహ్రూ ప్రభృతుల రచనలమూలంగా పరిషత్తు భాషలో ఇంగ్లీషుకు కూడా చేర్చడం సమర్థనీయమౌతున్నది.

వైజ్ఞానిక యాత్ర

కర్నూలు, మార్చి 12— గూడూరు ప్రాథమికోపాధ్యాయులు ఆరు రోజులపాటు వైజ్ఞానిక యాత్ర జరిపారు వీరు హంపీలోని విజయనగర సామ్రాజ్యపు శిథిలాలను, హోస్పేటలోని ఎంపరార ఫ్యాక్టరీని, బళ్ళారి కోటను, పాలిటెక్నిక్ స్కూల్, గవర్నమెంటు బేసిక్ టీచర్సు ట్రెయినింగ్ స్కూల్, సెంట్రల్ జైల్, దుర్గా దేవాలయం మున్నగు వాటిని సందర్శించారు వీరియాత్ర మార్చి 11 వ తేదీతో పూర్తయింది. స్కూళ్ళ జూనియర్ డిప్యూటి ఇన్ స్పెక్టర్ శ్రీ యల్. రామచంద్ర రావుగారు ఈ యాత్రను నిర్వహించారు.

యూరప్ రక్షణ ఒడంబడిక

బెల్జియం ధ్రువీకరణ

బ్రసెల్స్, మార్చి 12—యూరోపియన్ రక్షణ వ్యవస్థ ఒడంబడికను బెల్జియన్ సెనెట్ నేడు ధ్రువపరచింది దీనిని పార్లమెంటు దిగువ సభ ఇదివరకే ధ్రువపరచింది

ఇప్పటికి ఈ ఒడంబడికను ధ్రువపరచిన దేశాలలో బెల్జియం రెండవది మొదటిది హాలెండు పశ్చిమ జర్మని దీనిని సంపూర్ణంగా ధ్రువపరచవలసివున్నది

లగ్జెంబర్గ్, ఇటలీ, ఫ్రాన్సు దేశాలు దీనిని ఇంకా ధ్రువపరచవలసి వున్నది

సాధ్యమైనంత త్వరలో దీనిని ధ్రువపరచే బిల్లును ప్రతిపాదించగలమని ఇటలీ ప్రధాని స్కెల్బా ప్రకటించారు.

ఫ్రాన్సులో దీనికి సంబంధించిన బిల్లు ఇంకా కమిటీ దశలోనే వుంది ఆఖియ సభలో దీనిపట్ల ప్రాతికూల్యం చాలా హెచ్చుగా వుంది.

ఈజిప్షియన్ పోలీసు ఉద్యోగి కాల్చివేత

ఇస్మాయిలియాలో మిస్సంభవము

ఇస్మాయిలియా, మార్చి 12—ఇక్కడ బ్రిటిష్ సైనికులు, ఈజిప్షియన్ కార్మికులకు మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించిన ఒక ఈజిప్షియన్ పోలీసు కెప్టెన్ కాల్చివేయబడ్డాడు

ఈయన బౌతిక దేహాన్ని ఇద్దరు బ్రిటిష్ సైనికులు బ్రిటిష్ సైనిక స్థావరం వద్దనుండి తీసుకుపోయారట.

ఈ మరణము పై ఈజిప్టులో తాకిడి చెంది వేలాది వివరాలు తెలిసిన బ్రిటిష్ సైనికాధికారులు, ఈజిప్షియన్ పోలీసు సమస్యలు, స్థితి దర్యాప్తు చేస్తున్నారు.

అమెరికాలో యాటంబాంబుల పాటవం పరీక్ష

250 మందికి రేడియో ధార్మిక శక్తి సోకలేదు

వాషింగ్టన్, మార్చి 11—మార్షల్ దీవులలో ఇటీవల అమెరికా యాటం ఆయుధాల పాటవాన్ని పరీక్షించినప్పుడు అణుధూళి వల్ల 250 మంది యాటమిక్ రేడియో ధార్మిక శక్తి ప్రసారానికి గురియైనారని నేడు అమెరికా అణుశక్తి సంఘం ప్రకటించింది

మార్చి 1 వ తేదీన పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో అమెరికా యాటం ఆయుధాల పాటవం పరీక్ష ప్రారంభమైంది ఇది నేడు ప్రకటించబడింది

వీరెవ్వరికీ హాని కలిగినట్లు లేదు. అందరూ కులాసాగానే వున్నారని కూడా నేటి ప్రకటనలో పేర్కొనబడింది

ఈ యాటమిక పరీక్షలు పూర్తి అయిన తరువాత వారు స్వస్థలాలకు పంపివేయబడగలరని కూడా వివరించారు.

నౌకా శాఖలోనే ముఖ్యంగా దర్యాప్తు

వాషింగ్టన్, మార్చి 11—అమెరికన్ ప్రభుత్వ ప్రాంగణంలో కమ్యూనిస్టుల ప్రవేశాన్ని గురించి దర్యాప్తు చెయ్యడానికి నియమించబడ్డ మెకార్థీ సంఘంలో సైనికశాఖ సంబంధ విషయాలలోనే ముఖ్యంగా దర్యాప్తు జరుగవలసివున్నది అమెరికా సైనికశాఖ మంత్రి మిస్టర్ రాబర్ట్ స్టీవెన్సన్ తనను బాధించినట్లు ఆరోపించే కొన్ని విషయాలను రిపబ్లికన్ సెనెటర్ మెకార్థీ నిరాకరించి ...వికి కమిటీ ఉద్యోగి మిస్టర్ షీన్ ను ఆర్మీవాళ్ళు ఇతర సైన్యంలో ఆయనకు విషయాలను మాత్రమే నియమించవలసిందిగా కోరినట్లు తెలిపారు.

చల్లదనమునకు అన్నిటికన్న శ్రేష్ఠమైనది



ఫోనెక్సు పంకాలు

ఇంటను, టేబిల్, కాలింగ్, పెడస్టల్ ఎక్జాస్టు పంకాలుకూడ దొరకును.

EWI LTD

RM.S. & CO., LTD.
16 BROADWAY.... MADRAS 1

బ్రాంచి: 10 75, హాస్పిటల్ రోడ్డు, విజయవాడ-1.

ఆంధ్రదేశంలో వ్యాయామ క్రీడల శిక్షణ కేంద్రాల ఆవశ్యకత

శ్రీ అయినా పుల్లయ్య
(ఆంధ్ర వ్యాయామ కళాశాల ఉపాధ్యాయులు)

జాతి జీవితంలో అథ్లెటిక్స్ (వ్యాయామ క్రీడలు), అత్యంతగా ముఖ్యమైన పరిశ్రమ ఉన్నత స్థానమాక్రమించి యున్నదనడం వివాదగ్రస్తమైన విషయం కాదు. కొద్ది మందికి మాత్రమే గాక ప్రజాబాహుళ్యమునకే పరిమితమగు నిట్టి స్పోర్ట్సుకు తన శక్తులను వినియోగించి ప్రోత్సహించ వలసి వున్నది. వ్యక్తిగతమైన పోటీ పద్ధతుల రాజ్యములో ట్రాకు ఫీల్డు పోటీలు ఒక విశిష్ట స్థానం ఆక్రమించి వున్నవి. ఇవి పూర్తిగా శీలమునందు ప్రజాస్వామ్యము. ఇది మానవునకు తన అధీనంలో తానుండు నటుల బోధించుట, తోటి మానవులతో మెలగగల ప్రవర్తన నూదించుట, కంఠ రములు బుద్ధి పెంపొందుటకు తగు అవకాశము లొసంగగలుట మొదలగు ఘనతరమైన లక్షణములతో విజ్ఞలను కూడా ఒప్పించి యున్నవి.

మానవజాతికి ఈ పోటీలయందుగల అభిలాషను ప్రాచీన గ్రీసు శిక్షకుల వాఙ్మయమందు, శిల్ప విద్యయందు గుప్తపరచబడిన ఒలింపిక్ ఆటల నిర్మాణ కార్యక్రమమునందు కాంచగలరు. ఏదో ఒక విధమైన రూపంలో చరిత్రకు అందని శతాబ్దములకు పూర్వంనుంచియు ఇవి ఉనికిలో వుండవచ్చు.

ఒక శిక్షితుడు హామర్‌ను 'హై' పాయింట్‌లో మంచికోణములో వదిలివేయడం, ఆయన పాదముల కదలిక ఈ చిత్రంలో గమనించతగ్గవి

విద్య, కళ, వేదాంతం, ఉత్తమ యుగములు, (ప్రకృతి సౌందర్యమునకాసక్తి) మొదలగువాటికి మార్గదర్శకమైన విజ్ఞాన జాతివల్ల ఈ ఒలింపిక్ ఆటలు ఉద్భవించినటుల యథార్థ విషయం అని గుర్తింపదగినదదికూడా గ్రీకులు ఈ పోటీలను ఎందుకు ప్రారంభించారో చరిత్ర తెల్పుట లేదనుకొంటాను. అయినప్పటికి జాతి బుద్ధి కుశలత, వినోద విజ్ఞానం, ఉల్లాసకష్టములను వ్యక్తం జేయుచున్నది. కనుక వారు పరుగెత్తుట, ఎగురుట, విసరుట, ప్రసన్న స్వభావం గలిగి వినోదం కొరకు చేయుచు ఆనందించుచుండెడివారని ఎలు ...

ట్రాకు ఫీల్డు పోటీలు దేహ పరిశ్రమ క్రీడలన్నింటిలో సాహాదకరమై, శిష్టమై, ఒక ప్రత్యేక స్థానము కలిగి యున్నది. ప్రసన్న స్వభావం గలిగి చిత్తవృత్తిని అనుసరించి రెండింట్లకు అభీష్టకీలంకే ఇట్టివి ఉద్భవించినవి.

ఇట్టి పోటీలు ప్రజాదరణ పొందుచు దినదినాభివృద్ధి గాంచుచున్నవి. ఈ ట్రాకు ఫీల్డు క్రీడలు ప్రాథమిక కార్యకలాపములు పరుగెత్తుట, నడచుట, ఎగురుట, విసరుట, మొదలగునవి మానవులు శతాబ్దములనుంచి ఒకరి నొకరు అధిగమించవలెనను కోరుకతో తర్ఫీదు పొందుచు వచ్చిరి. ప్రకృతి కాలం అత్యాశ్చర్యకరమైన, మానవ జాతికి సాధ్యమా అను సందేహం కల్పించు రికార్డులకు విజ్ఞానవంతమైన శిక్షణ పద్ధతులు, అభివృద్ధి చెందిన విధానములు కారణాలుగా సూచించవచ్చు.

ప్రస్తుతం మా క్రీడారంగములయందు అమెరికాదేశం ముందంజ వేయుచున్నది. ప్రభుత్వ ప్రోత్సాహం, విజ్ఞానవంతమైన శిక్షకులు, ప్రజల ఆదరణ, శీతోష్ణస్థితి, పెక్కు శిక్షణ కళాశాలలు దీనికి బలీయమైన కారణములు. అధికార పట్టిక ప్రకారం మన దేశము ప్రపంచంలో 29 వ స్థానమును, అమెరికా ప్రథమ స్థానము నాక్రమించి యున్నవి. మన జన సంఖ్య, శీతోష్ణస్థితి పరిస్థితులు, ద్రవ్య సాధనములను ఇంచుక పరీక్షించిన మన దేశస్థానము సంతోషకరమైనది కాదు. ముప్పదిమూడు కోట్ల జనాభా కలిగిన ఈ దేశం ఈ కార్యకలాపాలలో అభివృద్ధికరమైన ఫలితాలను చూపవలసి వున్నది.

భారతదేశంనందున్న ఈ పోటీల సంస్థ ఎమెట్యూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా. ఈ క్రీడల అభివృద్ధికి పద్ధతులను తయారు చేసి కార్యక్రమం నూతనరీతులను అనుకరించి మెరుగు పెట్టుటకై ప్రయత్నించుచున్నది. ఇట్టి ఈ సంస్థ నిర్మాణ కార్యక్రమమునకు ప్రభుత్వం ప్రాపుగా నుండవలసిన ఆవశ్యకత ద్యోతకమగుచు ఎథలెటిక్ ట్రైనింగ్ క్యాంపులు శిక్షణ కేంద్రములు ఏర్పాటు చేసి, ఉత్సాహవంతులను, క్రీడాభిమానులను గౌరవ అధ్యాపకులుగా తయారు చేయుట, అంకితమైన పోటీదారులకు (స్టార్ అథలెటిక్స్) శిక్షణనొసంగుట, ఈపోటీలను ఉన్నత స్థాయిలో నడపుటకు అఫీషియల్సుగా తయారుచేయుట ఇట్టి కేంద్రముల ఆశయములు.

ఇట్టి ఈ త్రిముఖాశయములు గలిగి, అనేక విషయముల విలువలను ... జాతీయాభివృద్ధి కాలవాలమైన నిర్దుష్ట పథకమునుమొదలుపెట్టి నిర్విఘ్నముగ కార్యక్రమం నడుపుటకు విశేష శ్రమకు లోనగుట ప్రశంసాపాత్రం. అగ్రశ్రేణికి చెందిన పోటీదారులకు, క్రీడాభిమానులకు నూతనోత్సాహం నొసంగి, విశేష భక్తి గౌరవములతో విట్టి విద్యలనభ్యసింపవలసినదిగా జేసి, అభివృద్ధికర మార్గంద్వారా జాతి సౌష్ఠవమునకు తోడ్పడుచున్న ఇట్టి సంస్థ విద్యుక్త ధర్మము నిర్వహించుచున్నదనుట నిశ్చయము. ఇట్టి కార్యక్రమమును ఈ పై సంస్థ గత మూడు లేక నాలుగు సంవత్సరములనుంచి నడుపుచున్నది. ఇట్టి కృషి ఎంతయు హర్షింపదగినది. దీని కార్య నిర్వాహకులకు ప్రభుత్వం, ప్రజ ఆదరాభిమానములు చూపి చేయూతనొసంగి ఈ ప్రణాళికను సఫలీకృతం జేసినచో జాతి ఘన ఫలితములను, అధిక గౌరవములు పొందుట నిశ్చయం.

ఈ సంస్థవారు ప్రప్రథమమున ఇట్టి శిక్షణ కేంద్రమును 1950 లో పాటియాలాలో నడిపిరి. 1951 లో కసౌలి, 1952-53 లో అజ్మీర్ లో తిరిగి నడుపుచూ వచ్చిరి. దీని విశిష్టతను గుర్తించి రాష్ట్ర పోటీ సంఘాలు (స్టేట్ అథ్లెటిక్ అసోసియేషన్) పురపాలక సంఘములు తదితర సంస్థలు శిక్షణ కేంద్రాలను నడుపుటకు విశేష కృషి సల్పి జయం పొందుచున్నారు. మధ్యప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ నేవరిలో(?) 1953 మే 27 నుంచి జూన్ 13 వరకు స్త్రీలతో సహా 82 మందికి శిక్షణ నిచ్చింది. జంషెడ్ పూర్ లో టాటా ఐరన్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారు 70 మందికి శిక్షణ నిచ్చారు. బెంగుళూరు కార్పొరేషన్ వారు సెప్టెంబరు 1953 లో స్త్రీలతో సహా 80 మందికి శిక్షణ నొసంగారు. నేషనల్ డిఫెన్స్ ఎకాడమీవారు డెరాడూన్‌లో 1953 అక్టోబరులో 70 మందికి శిక్షణ నిచ్చారు. లక్నో వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ పంజాబు పోలీసు, విశ్వవిద్యాలయ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నొసంగుచున్నారు.



డేరాడూన్‌లో వ్యాయామ క్రీడలలో శిక్షణకేంద్రం నడిపిన గౌరవ అధ్యాపకులు

ఇట్లు గత సంవత్సరంలో ఇన్ని శిక్షణ కేంద్రములు నడుపబడుట ముదావహం. ఈ కేంద్రములన్నిటిలోను ఆనరరీ కోచెస్, విశేష్యంగా గౌరవ తర్ఫీదుదారులుగా పనిచేయుచు శిక్షణ నొసగుచు వచ్చారు.

ఇట్టి అధ్యాపకుల ఉత్సాహం, శక్తి కొనియాడదగినది. దీనికి తోడు ప్రొఫెషనల్ కోచెస్ కూడ మన దేశములో లేకపోలేదు. అట్టివారి కృషికూడ గుర్తింపబడుట చాల సంతోషం. అట్టివారు మిస్టర్ యం. యస్. రూసో (ఆంధ్రుడు), మిస్టర్ నిరంజన సింగు అను ఇద్దరు మాత్రమే యీనాడు మన దేశములో వున్నారు. వీరుకూడా ఈ పోటీల పరిభాషను, శాస్త్ర పరిజ్ఞానమును శ్రద్ధవహించి శ్రమచేయుటవలన మన దేశము ప్రపంచ యోగ్యతను అతిశీఘ్రముగనే పొందగల్గునుట యథార్థ విషయం.

ఇంక నేషనల్ స్పోర్ట్సు క్లబ్ ఆఫ్ ఇండియావారి ప్రోద్బలముతో వచ్చిన రాజకుమారి స్పోర్ట్సు కోచింగ ప్రణాళిక కూడ ఈ పోటీల ప్రమాణము వృద్ధి చేయుటకే ఉద్దేశింపబడినది. ఈ స్కీము క్రింద నే మిస్టర్ యం. యస్. రూసో (ఆంధ్రుడు) నియోగింపబడి, ఢిల్లీలో సర్వీసెస్సులో నున్న పోటీదారులకు ప్రత్యేక శిక్షణ నొసంగుచు వచ్చే మార్చి నెలలో జరగబోవు అఖిలభారత పోటీలకును, మే నెలలో మనీలాలో జరగబోవు ఏషియన్ పోటీలకు తయారు చేయుచున్నారు. కాని ఒక్క కోచ్ ఢిల్లీలో దాదాపు 70 మంది గల్గిన యీ శిక్షణ కేంద్రమునకు తగిన న్యాయము చేయ లేదు. వ్యక్తిగతముగా ప్రత్యేక దృష్టితో తర్ఫీదు నిచ్చుటకు తగిన అవకాశము చాల తక్కువని క్రీడాభిమానులు తలంచుచున్నారు. అయినను పరిశీలన స్థల (శిక్షణ) నడుపుచున్న మిస్టర్ యం. యస్. రూసోకు ఘనఫలితములు చేకూరు గాక.

ఎమెచూర్ ఎథలెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నడుపుచున్న యీ శిక్షణ కేంద్రములలో 1953-54 డిసెంబరు 22 నుండి 1954 జనవరి 9 వరకు నేషనల్ డిఫెన్సు ఎకాడమీ, డెరాడూన్‌లో జరిగిన శిక్షణ కేంద్రము చాల పెద్దది. దాదాపు 70 మంది శిక్షణ పొందియున్నారు. అందులో దాదాపు 5 మంది అధ్యాపకులుగా (కోచెస్) శిక్షణపొంది పరీక్షలకు హాజరు అయినారు. ప్రతి రాష్ట్రమునుంచి విద్యావంతులు, ఈ రంగములో పనిచేయుచు ఆసక్తిగల అధ్యాపకులు పలువురు వచ్చి శిక్షణ పొందినారు. సంస్థల తరఫున హాజరు అయినారు. ఆంధ్ర రాష్ట్రముకూడ ... సెక్రటరీవారి నివేదికలో ఈ సంవత్సరం శిక్షణ కేంద్రము పెక్కు విద్యావంతులను, అనుభవజ్ఞులను నలుమూలల నుంచి ఆకర్షించినది. ఇట్టి భారతీయ సంస్థ ప్రోత్సహించిన ప్రజాదరణ పెంపొందుచున్నదనుటకు నిదర్శనమని, విజ్ఞానవంతులకు ఈ కేంద్రాలు నిలయమైనప్పుడే శాస్త్రీయ పద్ధతులకు, పరిభాషకు పస్నె వచ్చునని, లోగడ నడిపిన కేంద్రము లన్నింటికంటె ఇట్టి పెక్కు విజ్ఞానవంతుల కూడికయే దీని ప్రత్యేకతయని తెల్పియున్నారు.

ఈ శిక్షణ కేంద్రము డిసెంబరు 22 వ తేదీన సాయంత్రం డాక్టర్ సాంధీ(?) ప్రారంభోత్సవం గావించారు. వీరి సంస్థ కార్యకమునుకు సెక్రటరీ ఉత్సాహమును కొనియాడారు. శిక్షణపొందుటకు వచ్చినవారిని గురించి మాటాడుతూ పలువురు ఉత్సాహవంతులైన విద్యావంతులకు ఆటపట్టయి ఈ కేంద్రం కొనియాడదగిన దన్నారు. శిక్షణ కాలమునందు అత్యంత విజ్ఞానమును గడించి తిరిగి వెళ్ళి తమతమ ప్రాంతములలో త్రికరణశుద్ధితో, ఉత్సాహంతో ఆదరణలో పెట్టుటకు ప్రయత్నించి భారతదేశంలో ఈ పోటీలకు బలీయమైన పునాదులు వేసి, దేశమును తారాపథమునకు తీసికొని వెళ్లుటకు నిష్కామ మనోవృత్తితో నిరంతరం సేవ చేయవలసినదని సలహానిచ్చియున్నారు.

ఇట్టి శిక్షణ కేంద్రములవలన నూతన పద్ధతులన్నీ శీఘ్రంగా వ్యాప్తిలోనికి వచ్చి ఉన్నత స్థాయి చేరుటకు అవకాశము ఉంటుంది. ఈ గౌరవ అధ్యాపకుల శక్తి సామర్థ్యములను శిక్షితులకు ప్రదర్శించవచ్చును అవి వారి మనస్సులో ప్రతిమలవలె నిలచి అభివృద్ధి చేసికొనుటకు పురికొల్పుచుండును. ఈ అధ్యాపకులు తమ సర్వజ్ఞతను గ్రంథ ముఖమున వెల్లడించుటకంటె ఇట్టి కేంద్రములందు విద్య నభ్యసింపగోరి విచ్చేయు విద్యావంతులకు వివాద రూపమునను, శాస్త్ర పరిజ్ఞాన సూత్రముల వలనను ఆ పరిభాష బహువిధముల ప్రదర్శించి ఒప్పించగలిగిన పరిపూర్ణత చేకూరుతుంది. ఉత్సాహవంతులైన విద్యార్థులు ఈ శిక్షణ కేంద్రముల నుంచి అసాధారణ నైపుణ్యాను గ్రహించి, తమతమ ప్రాంతములందు శాస్త్రీయ పద్ధతులతో ప్రజా సామాన్యమునకు ఉపకరించెడిరీతిని అవలంబించి, సర్వ శక్తులు గలిగిన వ్యక్తులకు తర్ఫీదు నొసంగుటకు నమ్మకంతో ప్రయత్నించ గలరు. బుద్ధి కెంతిరోగ(?) క్రమ దిద్దుకొని నూతన పద్ధతులను కనిపెట్టి శిక్షణనొసంగి స్టాండర్డ్సును పెంపొంద జేయుదురు.

ఎ. ఎ. యఫ్. ఐ. యిట్టి కార్యక్రమును విజయవంతంగా నడపగల్గుట ఎంతయు ముదావహం. 1953 లో పెక్కు చోట్ల ఈ తర్ఫీదు కేంద్రాలవల్ల (కోచింగ్ క్యాంప్స్) శ్రమ చేయు పోటీవారులలో స్టాండర్డ్ చాలవరకు అభివృద్ధి గాంచినదని రిపోర్టులద్వారా తెలియవచ్చుచున్నది.

ఇట్టి కార్యక్రమాలను విజయవంతంగా జరుపుటకు కేవలం సంస్థల బలం చాలదు. ప్రభుత్వ సహాయం ఆవశ్యకం.

(ప్రజాసంఘముల నిర్దుష్టమైన కార్యక్రమం కలిగి ప్రభుత్వ సహాయంతో స్వజాతిని తారాపథమునకు నడుపగలుగుట అతి సులభము.

రెండుకోట్ల జనాభా గల ఆంధ్రావనియందు యిట్టి కార్యక్రమము కుంటుపడి పోయింది. ప్రాంతీయమే లేదనవచ్చు. "కలగూరగంప" రాష్ట్రంలో పడివున్న ఫలితంగా ఆంధ్ర జాతీయ క్రీడారంగం అపారనష్టమునకు లోనైనదనుట నిర్వివాదాంశం. దేశంలో యితర రాష్ట్రములు నేటియందు అత్యధిక కృషి సల్పి ప్రపంచ యోగ్యతకు సమీపములో నున్న నేటి లలో స్వరాష్ట్ర (ప్రజలైన ఆంధ్రులు) ప్రారంభదశలో నున్నారనుట నిశ్చయం. మనసి మద్రాసు రాష్ట్రంలో ఇంతకాలం నుంచియున్న తెలుగు జిల్లాలను మిగతా తమిళ, మళయాళ జిల్లాలతో పోల్చిచూచిన యెడల మన జిల్లాలు యీ క్రీడారంగమునందు చాల వరకు వెనుకబడి వున్నవన్న విషయం తెలగలదు. అవకాశాలు, తగిన ప్రోత్సాహం లేక యీ జాతి ఇతరరంగంలో తీవ్రంగా దెబ్బతిన్నది. నేను ఆంధ్రజాతి స్వతంత్ర జాతి. జాతిని పునరుద్ధరించి వీర్యవంతమును గాను, కీర్తివంతమును గాను తయారుచేయవలసి యున్నది. ఇతర రాష్ట్రములతో క్రీడారంగమునందు సమాన ప్రతిపత్తి అతి శీఘ్ర కాలములో పొంది కలుగుటకు ప్రజా ప్రభుత్వము, ప్రజాసంస్థలు అభ్యుదయ పథకములను సృష్టించి, జాతి నిర్మాణ కార్యక్రమమును నిర్విఘ్నముగా నడుప వలసిన ఆవశ్యకత యెంతైనా వుంది.

గుండు విసరడంలో ఒక శిక్షితుడు హెచ్చు ఎత్తుని చూపుతున్నాడు, ఆయన పాదముల స్థలాలు గమనించతగ్గవి

వ్యాసపీఠం

★★ భారతదేశంలో బౌద్ధమత ప్రభావం ★★

భారతీయ తత్త్వశాస్త్రము:

ప్రపంచవిఖ్యాతి గాంచిన తత్త్వశాస్త్రవేత్త డాక్టర్ ఎస్. రాధాకృష్ణ ఆంగ్లభాషలో రచించిన భారతీయ తత్త్వశాస్త్రమనే ఉద్గ్రంథాన్ని శ్రీ బులుసు వెంకటేశ్వర్లుగారు ఆంధ్రంలో అనువదించారు.

సృష్టి రహస్యాన్ని, మానవజీవిత పరమ లక్ష్యాన్ని అన్వేషిస్తూ, వివిధ కాలాలలో విభిన్న మత సత్యాలు గల మహోద్గ్రంథాలు భారతి భూమిలో ప్రచలించిన దార్శనిక సిద్ధాంతాలను, వాటిలోని సాదృశ్య వైదృశ్యాలను ఈ గ్రంథంలో రాధాకృష్ణ పండితుడు సమీక్షించి, ఆయా ప్రత్యేక సిద్ధాంతాల విశిష్టతలను తేటతెల్లం చేశారు. ముఖ్యంగా ఏ ప్రత్యేక దార్శనిక సిద్ధాంతం పట్ల గాని, విరోధ వైరస్య భావాలకు చోటీయక పోవడమేగాక ఆస్తిక, నాస్తిక తత్త్వ విశేషాలన్నిటినీ పరామర్శిస్తూ, దేశ కాల పాత్రానుగుణమైనవాటి నిశిష్టతలను విస్పష్టం చేస్తూ భారతజాతికి సహజమైన సమరస దృక్పథాన్ని రాధాకృష్ణ పండితులు ఈ గ్రంథంలో హెచ్చుగా ప్రదర్శించారు.

కేవలం తత్త్వశాస్త్ర గ్రంథంగానే కాకుండా, భారతీయ నాగరికత పరిణామాన్ని నిరూపించే చారిత్రక గ్రంథంగా కూడా ఇది ఉపకరిస్తుంది. భారతజాతి ఆలోచనా ప్రవాహం, ఆచార పరంపర, ఆయా కాలాలలో ఏ విధంగా పరిణమించినదీ, వివిధములైన తాత్త్విక సిద్ధాంతాల ఆవిర్భావానికి, జీవిత విధానాల ఆవిష్కరణకు ప్రోది చేసినదీ కూడా కొంతవరకు తెలుసుకోడానికి ఈ గ్రంథం తోడ్పడుతుంది.

ఈ గ్రంథంలోని వైదిక యుగానికి సంబంధించిన భాగం శ్రీ బులుసు వెంకటేశ్వర్లుగారు ఇదివరకే తెలుగులో ప్రచురించారు. ఇది ద్వితీయ భాగం. ముఖ్యంగా బౌద్ధమత ధర్మ తత్త్వాల స్వరూప స్వభావాలు ఈ భాగంలో విపులంగా పరిశీలింపబడినవి.

బౌద్ధమతం పుట్టినచోట గిట్టి విదేశాలలో ప్రాధాన్యానికి వచ్చిందనీ, దీనికి కారణం బుద్ధుని ఉపదేశాలకు బ్రహ్మజ్ఞానం మూలాధారం కాకపోవడమేనని డాక్టర్ రాధాకృష్ణ పండితులు దీనిలో సూచించారు. అయితే, బుద్ధునికి పరతత్త్వాన్ని గురించి తెలియకపోలేదని, దేశ కాల పాత్రలనుబట్టి దానిని గురించి మౌనం వహించడమే లోకహితంగా అతడు భావించాడని నిరూపించారు కాని, సత్యపదార్థం ఒకటి కలదని అంగీకరించి ప్రచారం చేసిన మహాయాన బౌద్ధమతం కూడా ఇక్కడ శాశ్వతరూపాలు లేకుండా పోవడానికి గల కారణమేమో స్పష్టం చేయలేదు.

రాధాకృష్ణ పండితుల ఈ వాదాన్ని కూడా అనువాదకులు తమ భూమికలో అంగీకరించలేదు. అసలు పరతత్త్వమే తెలియక పోవడమే బుద్ధుని మౌనానికి హేతువుగా భావించడం యుక్తమని అనువాదకులు వాదించారు. ఇంతే కాదు, బుద్ధుడు మానవ మానసశాస్త్రజ్ఞుడని, తత్త్వ ప్రమాణజ్ఞాన సభిజ్ఞుడని కూడా సూచించడానికి సాహసించారు.

తమ ఆస్తిక్యం మాత్రమే సత్యమనీ, ఇతర మతస్థులనీ విశ్వసించేవారికి ఇట్టి వాదన సహజమే కావచ్చు. అయితే, పరబ్రహ్మ జ్ఞానంతో పరస్పరమై, శ్రుతి ప్రమాణాధారకమైన వైదికమతంపై బౌద్ధమతం శతాబ్దుల తరబడి ప్రాబల్యం కలిగి వుండడం ఎలా సంభవించింది? అసలు ప్రాచీనార్ష వైదికమతం శ్రుతిప్రోక్తమైన కర్మకాండతో సహా భారతభూమిలో యథాతథంగా నిలిచి వుందని చెప్పడానికి పరిశోధకుల పరిమిత సత్యం, అవిచ్ఛిన్నమైన చరిత్ర దేశకాలబద్ధం కాలేదా? నిజానికి నేటి మానవ సంఘంలో బుద్ధుని అనుయాయుల సంఖ్య వైదిక మతానుయాయుల సంఖ్యకంటె అనేక రెట్లు హెచ్చుగా వున్నదికదా? తుదకు భారతభూమిలో కూడా శ్రుతిప్రమాణాన్ని నిరాకరించే ముస్లిం, క్రైస్తవ మతాలు ... పువ్వులు(?) ... మైన విస్తారము కలవా?

అశోకుని మరణానంతరం హిందూ రాజులు పటుదలతో కొనసాగించిన వైదిక మత పునరుజ్జీవన కృషి ఇక్కట బౌద్ధమత పతనానికి కారణం కావచ్చు. కాని అసలు బౌద్ధమతం భారత భూమిలో నశించినదనడంకంటె దాని ముఖ్య ధర్మాలన్నీ భారతజాతి జీవితంలో కలిసి జీర్ణమై గా నిలిచియున్నాయి యీనాడు వున్నది. ఇందులో రాజకీయ ప్రచారం ఏమీలేదు. అంతర్యామిగా, మహాపురుషునిగా భావించి నిఖిల భారతజాతి ఈ నాటికీ బుద్ధుని పూజిస్తున్నది. ఆ మహాపురుషుని అవతారంగా చిత్రించ ప్రయత్నించడం ... హోమంగా భావించే హిందువులు కోట్ల సంఖ్యలలో వున్నారు.

రాధాకృష్ణ పండితుడు రచించిన ఈ ఉద్గ్రంథం ప్రాచ్య, పాశ్చాత్య దేశాల ప్రజల ఆదరాభిమానాలను మారగొని ఆయా భాషలలోకి ఎన్నడో పరివర్తితమైంది. ఇప్పటికి నా తెలుగు జాతికి దీనిని అందివ్వగలిగిన శ్రీ బులుసు వెంకటేశ్వర్లుగారు ప్రశంసనీయులు. శేషించిన భాగం కూడా త్వరలో ప్రకటించగలరని ఆశింతాము. మూలమే సవిపించేటంతటి ధారాళమైన శైలిలో ఈ అనువాదం నడిచింది. తెలుగు జాతి అంతా దీనిని అభినందించి ఆదరించగలగడం నిస్సందేహం. 550 పేజీల ఈ గ్రంథం వెల ఐదు రూపాయలు. ప్రతులకు అనువాదకుని పేర "రామారావు పేట, కాకినాడ"కు వ్రాయాలి

—వి. యస్. ఎస్.

తెలుగుకోపం, బంగారుసంకెల

రచన: డాక్టర్ కొర్రపాటి గంగాధరం, బాపట్ల. వెల. రు. 1-2-0లు.

ఇది స్త్రీ పాత్రలు లేకుండా గదింపబడిన రెండు వినోద నాటికలు. దీంట్లో రంగాలంకరణ కూడా తక్కువే. ఇవి ఇదివరకే విద్యార్థులతో, అమెచ్యూర్సులో బాగా ప్రచారంలోకివచ్చి అనేకసార్లు ప్రదర్శింపబడిన నాటికలు. ఇవి రెండూ నిజానికి వేర్వేరు నాటికలు అయినా రెండింటిని కలిపి ఒకే కాలంలో ప్రదర్శించడానికి వీలుండడం వీటి ప్రత్యేకత. సంభాషణలు హాస్యధోరణిలో చకచకా నడిచాయి.

గ్రామసేవ

రచన: పసుమర్తి యజ్ఞనారాయణ శాస్త్రి. మోపిదేవిపోస్టు, దివితాలూకా, కృష్ణాజిల్లా. వెల 1-8-0.

ఇది అయిదంకాల నాటకం. స్వతంత్ర భారతదేశంలో ప్రజలు చేయవలసిన పనులు, వాటిని చేసేపద్ధతులు, ఆదర్శసిద్ధికోసం పాటుపడడంలో ఎదుర్కొనవలసి వచ్చే ఇబ్బందులు, వాటి పరిష్కారానికి అనువైన విధానాలు అన్నింటిని గ్రామ నాయకుల పాత్రలో తక్కువగా ప్రాణాయ శ్రీ శాస్త్రిగారు, ఈ ప్రబోధాత్మక ప్రచార నాటకంలో.

మద్యుతునకలు

(కథలు)

రచన: వి. వి. రత్నం. ఎదురుపల్లి, మన్యం(?), రేలంగి, పశ్చిమ గోదావరి జిల్లా, వెల ఒక రూపాయి.

పరిపక్వత, ఆత్మాభిమానం, శిక్షావాలా మానభంగం, కొత్తకాపు, వినుకేదలు, ధిక్కతి, వాంరాయిడ పోతడ, ఎడుకీత మందికి?, అభాగ్యురాలు, మాయదారి కాలం అని పన్నెండు కథలు ఉన్నాయి. గ్రామాలలో తగాదాలు, పేదల ఇబ్బందులు, ధనికుల దౌర్జన్యం మున్నగు తరగతి వారి మనస్తత్వం అన్నింటి "మద్యు" ఈ "మద్యుతునకల"లో మనకు లభిస్తుంది. రచన సాఫీగా ఉంది.

బ్రాహ్మ ధర్మముయొక్క మతము, విశ్వాసము

శ్రీ పరిదా కాంతిబోసు సంపాదితమై తెలుగు అంకగామలో ... సాధారణ బ్రహ్మసమాజం వారిచే ప్రచురించబడిన ఈ దివ్య గ్రంథాన్ని సుప్రసిద్ధ బ్రహ్మసమాజ మతప్రచారకులు శ్రీ వాలపర్తి నరసింహంగారు —ఎడిటర్, నగ్నసాగరి(?), అరండల్ పేట, గుంటూరు తెలుగులోకి అనువదించారు. ఆధునిక యుగ ధర్మాన్ని జరుస్తున్న మొట్టమొదట నాటి, చిరకాలగాథ ... భారతీయత్వను ప్రబుద్ధ మొందించిన బ్రహ్మసమాజమును గురించి సంగ్రహంగా తెలియజెప్పడంకోసం ఈ పుస్తకం రచింపబడింది. అనువదించబడింది. పాఠకులకు సులభంగా తెలిపేసిందిగం(?) ఇందలి విషయం ప్రశ్నోత్తర రూపంగా బోధింపబడింది.

పాఠకులలో జిజ్ఞాసను కలిగించడానికి ఈ పుస్తకం ఉపయోగపడగలదు. కలిగిన జిజ్ఞాసను సంతృప్తి పరచుకోడానికి ఉద్గ్రంథాలు కలవు. పుస్తకం వెల నాలుగు అణాలు.

ప్రార్థనలు — ధ్యానములు

పుదుచ్చేరిలోని శ్రీ అరవిందాశ్రమం మాతృశ్రీ ఆంగ్ల రచనలకు శ్రీ రూపనగుడి నారాయణరావుగారి ఆంధ్రానువాదం. భగవంతుని ప్రాపించుకోను దలచిన వారికి ఈ గ్రంథం సాయపడగలదు. ఐహిక సౌఖ్య సాధనలోలగాలని, సుఖాలు కలగాలని దేవుని ధ్యానించగోరేవారికే, ప్రార్థనలో ఆవేశం ముఖ్యంగా మని భావించేవారికి ఈ పుస్తకం ఎక్కువగా ఉపకరించకపోవచ్చు. ఆవేశాన్ని అదుపులో పెట్టుకొనగలిగి, సర్వేశ్వరుని సాంగత్యం పొందడమే పరమపథం, అత్యంత ప్రధానం అని విశ్వసించి, సాధన పథంలో ఎదురుపడే కష్టాలను ధీరవృత్తితో ఎదుర్కొనే పంపిణి కలవారికి ఈ గ్రంథం విశేషంగా తోడ్పడగలదు. పుస్తకం వెల రు 1/8/-. ప్రకాశకులు: శ్రీ చీకలపాడుపర్తి నారాయణరెడ్డి గారు. గ్రంథం దొరుకుచోటు: అరవింద బుక్సు డిస్ట్రిబ్యూటర్స్ ఏజెన్సీ, 33 బి దూకాట్ స్ట్రీటు, మద్రాసు—2

వెంకట్రామ అండ్ కో

జనరల్ బుక్ స్టోర్సు అండ్ షోరూమ్, విజయవాడ.

సంస్కృతాంధ్ర, హిందీ, ఇంగ్లీషు భాషలలో మత, ఆర్థిక, రాజకీయ, చారిత్రక విషయములపై వివిధ గ్రంథములు లభ్యమగు సంస్థ

ఆశ్చర్య రామాయణం (40 రామాయణముల సారం) రామయణ కేసరి శ్రీ లక్కావఝల వేంకటకృష్ణ శాస్త్రిగారిచే సంస్కృత శ్లోకములు, ఆంధ్ర తాత్పర్య సహితము, బాలకాండ 1-వ భాగం రు 2 4; 2-వ భాగం రు 4/-; అయోధ్య కాండం 1-వ భాగం రు 1/12, 2-వ భాగం రు. 2/4, కిష్కింధ కాండం రు. 2/-; సుందర కాండం రు 3/-; యుద్ధకాండం రు 5/-, అరణ్య కాండం రు. 2/-; ఉత్తర కాండం రు 3/-.

భవిష్య పురాణం శ్రీ విద్వాన్ కస్తూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితులుగారు తేట తెనుగులో రచించిన కొత్త వచన పురాణము వెల రు 3/-.

వేదభూమి విమర్శ గ్రంథము రచన శ్రీ అమృతని వేంకటాచలపతి రావుగారు. ప్రపంచములో హిందూదేశముయొక్క ఆధిక్యత సిద్ధాంతీకరించు ఉద్గ్రంథము వెల రు 3/-.

జాతక చంద్రికా "కళ్యాణప్రభ" అను ఆంధ్రవ్యాఖ్యానం. శ్రీ వేంకటేశ్వర దైవజ్ఞులుగారిచే వెల రు 2/-.

లక్ష్మీవాస్తుసార సంగ్రహము రచన శ్రీ కలగర నాగభూషణం వెల రు 2/-.

వసంతకుసుమాకరము.
మధుమేహము (DIABETES)
అతిమూత్రము మొదలగు వ్యాధులను
పోగొట్టి బలము నిచ్చును
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము.
ఆలమూరు పోస్టు, చింతలూరు, తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశములోని ముఖ్య పట్టణములలో బ్రాంచీలు కలవు

రామతీర్థ బ్రాహ్మీ స్పెషల్ నెం. 1 తైలము
ఆయుర్వేద ఔషధం
రిజిస్టర్డు
బట్టతల పోగొట్టును జ్ఞాపక శక్తి హెచ్చించును కంటి చూపు బాగుపరచును. సుఖ నిద్ర పట్టించును.



వెంట్రుకలు నల్లబడును.
చుండ్రుకలు రాలుట ఆపును.
అన్ని వయస్కులకు స్త్రీ పురుషులందరికి ఉపయోగించును.
రు. 4-8 పెద్దసీసా, రు 2/- చిన్నసీసా ... పోస్టేజి. ... పెద్దసీసా రు 5-14, చిన్నసీసా రు. 3-13
వివిధ యోగాసనములు మూర్త పటము రు 1-8-0 మనియార్డరు చేసినవారికి పంపబడును
శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్, బొంబాయి-14. సెంట్రల్ రైల్వే. టెలిఫోన్: 62099

బ్రూక్లాక్సు
మిమ్ము ఒకరాత్రిలో చక్కపరచును
బ్రూక్లాక్సు చాకొలెట్లవలె కనబడి రుచిగా వుండును అయితే కడుపులో మెలిపెట్టక లోపలి మలినము యావత్తు అది విరసాయంగా తప్పక వెడలగొట్టును అది కుటుంబ భేదిమందు పిల్లలకు, పెద్దలకు మంచిది. ఎరుపుఅట్ట పెట్టెలో బ్రూక్లాక్సునే అడగండి.
విరేచన బద్ధకమును పోగొట్టుటకు నాజూకైన అమోఘ పద్ధతి!



వెస్టుమినిస్టర్ లేబరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి ప్రొడక్టు.
ఏజంట్లు:
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
33-ఏ, ఆర్మీనియన్ వీధి, మద్రాసు O M A—11

స్వయంకృషితో గ్రామాభ్యుదయం

పంచాయతీలు సాధించాలి
నెల్లూరు సభలో పలువురి సూచనలు

నెల్లూరు, ఫిబ్రవరి 9—"పంచాయతీ ఎన్నికలలో పోటీదారుల మధ్య ఏర్పడిన స్పర్థలు ఎన్నికలు పరిసమాప్తమైన తర్వాత కూడా సమసిపోవడంలేదు. దీని పర్యవసానంగా పంచాయతీ పరిపాలన సంపూర్ణంగా ఫలప్రదం కావడంలేదు" అని స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు మొన్న బుధవారం ఇచ్చట జరిగిన ప్రథమ ఆంధ్రరాష్ట్ర పంచాయతీల మహాసభలో చెప్పారు. ఆయన యింకా ఇలా అన్నారు.

"నాకు గత 16 సంవత్సరాలుగా గ్రామ జీవితంతో సంబంధం కలదు. నేటి పంచాయతీబోర్డుల పరిపాలనను గూర్చి నా అభిప్రాయం ముఖ్యంగా లేదు. ఇందుకు పంచాయత్ బోర్డులు, ప్రభుత్వం కూడా కారణం కావచ్చు.

"క్రొత్త పంచాయతీ చట్టం అమలులోకి వచ్చిన ఈ రెండేండ్ల అనుభవ దృష్ట్యా దానిని సవరించుటలో మీ అందరికీ సలహాలు పాటించబడగలవు. ఈ సవరణల విషయమై నా అభిప్రాయాలకు, మీ సూచనలకు ఎక్కువ తేడాలేదు. నేటి పరిపాలనా విధానంలో కొన్ని మార్పులు చేయవలసి వున్నది. ఈ పంచాయతీల శాఖ సిబ్బంది సగభాగం తగ్గించి, తద్వారా లభించగల ద్రవ్యం పంచాయతీల అభివృద్ధి పనులకు వినియోగించవచ్చు.

"నీటికి, మాటికి ప్రభుత్వంపై గాని, చట్టములపై గాని ఆధారపడి లాభం లేదు. చిన్న పనులు, స్వల్ప విషయాలు పంచాయతీ బోర్డులు స్వయం కృషితో, స్థానిక వనరుల సహాయంతో పూర్తి చేసుకోవచ్చు. ఇంతేకాక ప్రభుత్వం అంటే పరాయివారిదనే భావం తొలగిపోవాలి.

"పంచాయతీ బోర్డు సభ్యులు, అన్ని తరగతుల గ్రామ సామాన్యులతో పనుల నిర్వహణకు ముందంజవేసి, మార్గదర్శకంగా మెలగాలి."

మహాసభకు శ్రీయుతులు వై. సుబ్బారెడ్డి (ఇన్‌చార్జి లోకల్ బోర్డ్సు ఇన్‌స్పెక్టర్), కె. రామకృష్ణయ్య చౌదరి (రీజినల్ ఇన్‌స్పెక్టర్-విజయవాడ), కె. వెంకటాద్రి చౌదరి (రీజినల్ ఇన్‌స్పెక్టర్-చిత్తూరు), జిల్లా కలెక్టర్ శ్రీ డి. బసవరాజుగార్లు మున్నగు అధికారులు హాజరైనారు. సభ ఏర్పాటు చేయబడిన పురమందిరంలో స్థలాభావం వల్ల అనేకులు ప్రతినిధులు హాలు వెలుపల వుండిపోవలసి వచ్చింది. దీనివల్ల కొంత కలవరం బయలుదేరగా, ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు ప్రతినిధులకు క్షమాపణ చెప్పుకొన్న మీదట గోల అణిగింది.

నెల్లూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ప్రసంగిస్తూ ఎన్నికల నాటి క్రోధావేశాలు ఎన్నికల తర్వాత సమసిపోయింగాని స్థానిక సంస్థల పరిపాలన లాభదాయకంగా సాగటానికి వీలులేదని చెప్పారు. సమష్టి ప్రయోజనం దృష్ట్యా వ్యక్తిగతమైన స్పర్థలను విడనాడవలెనని అన్నారు. ప్రతి చిన్న పనికీ ప్రభుత్వంపై ఆధారపడుట తగదని, అనేక విషయాలలో పంచాయతీ బోర్డులు స్వయం కృషితో ముందుకు పోవచ్చునన్నారు. పన్నుల విషయంలో సాధారణంగా ప్రజలు పన్నుల హెచ్చింపును వ్యతిరేకులైనప్పటికీ, వాటివల్ల సత్ఫలితాలు కలిగినపుడు ఆ వ్యతిరేకత తగ్గిపోగలదన్నారు. పంచాయతీ బోర్డుల ఆర్థికాభివృద్ధికి కొంతకు చేపల ఏలం మొదలగువాని ఈ సంపదలను వదిలి పెట్టడం అవసరమని సూచించారు.

ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్య దేశాలలో స్వయంకృషి, పరస్పర సహాయం, సహకారములు ప్రజాజీవిత వికాసానికి పునాదులని చెప్పారు. నేటి కాలంలో ప్రతిచిన్న విషయానికి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకోవడంతో ప్రభుత్వాధికారులు తమ ముఖ్య బాధ్యతలను వదలిపెట్టి ఈ చిన్న విషయాలపై దృష్టి కేంద్రీకృతం చేయవలసి వస్తున్నదని చెప్పారు. గ్రామాలలో పన్నులు విధించుటకు శక్తి అంతకు మించిన సహాయం, సహకారాలు ఇతర విధాల పంచాయతీ బోర్డులు పొందవచ్చునని సూచించారు. పంచవర్ష ప్రణాళికలో గ్రామాభివృద్ధికి అవకాశాలు లేవు. దీనికి కారణం ఆ ప్రణాళిక రచయితలకు గ్రామాల పరిస్థితులతో సంబంధం లేకపోవడమే. కాబట్టి పంచాయతీ బోర్డుల వారు తమ, తమ గ్రామాల అభివృద్ధికి తగిన ప్రణాళికలు తయారు చేయవలసివున్నదని ఉద్బోధించారు.

పాలకొల్లులో సంగీత సభలు

పాలకొల్లు, ఫిబ్రవరి 13—శ్రీ కనకదుర్గా మహిళా సంఘంవారి ఆధ్వర్యాన ఇటీవల శ్రీ త్యాగరాజ సంగీత సభలు వైభవంగా జరిగినవి. విశాఖపట్నం, పెనుగొండ, భీమవరం, పాలకొల్లు పట్టణాలలో గాయకీమణులు, గాయకులు పాల్గొన్నారు. ఈ మూడు రోజులు పట్టణ స్త్రీలు, చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చిన స్త్రీలు అతిఉత్సాహంగా సభలకు హాజరైనారు. స్థానిక ఆంధ్రా బ్యాంకు ఏజంటుగారి సతీమణి, శ్రీ హరి నారభూషణంగారి కుమారి అయిన శ్రీమతి [illegible] సీతామహాలక్ష్మమ్మ, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీమతి [illegible] అప్పారావుగారి [illegible] శ్రీమతి [illegible] మొదటిసారిగా [illegible] సభలను వైభవంగా జరిపించిరి.

కరికాడు, వేలుకాడు గ్రామాలలో పంటల నష్టం

శిస్తు వసూళ్లు నిలుపుదల చెయ్యాలని విజ్ఞాపన

నెల్లూరు ఫిబ్రవరి 8—సూళ్లూరుపేట తాలూకాలోని పూర్వపు ఎస్టేటు గ్రామాలైన కరికాడు, వేలుకాడు గ్రామాల రైతులవద్దనుంచి శిస్తు బకాయిల వసూళ్ళకు జారీచేయబడిన డిమాండు నోటీసులు, ఈసంవత్సరం పంటల జప్తుకు యివ్వబడిన ఉత్తరువులు తాత్కాలికంగా నిలుపుదల చేయవలయునంటూ సూళ్లూరుపేట తాలూకా [illegible] శ్రీ పిల్లేటి గోపాలకృష్ణారెడ్డి గారు యిటీవల మద్రాసులో రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఉన్నిథన్ గారికి సమర్పించిన మెమోరాండంలో కోరారు. రెవిన్యూబోర్డు సభ్యులు మెమోరాండంలోని విషయాలను గూర్చి పరిశీలించగలమని, [illegible] సమాధాన మిచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ గోపాలకృష్ణారెడ్డిగారు యిచ్చిన మెమోరాండంలోని సంగతులివి:

"పై రెండు గ్రామాలు వెంకటగిరి జమీందారీలోవి. ఈ గ్రామాలకు చుట్టూ ఉప్పుసరులు కలవు. నీటి వనరులు లేకపోవడం 1356 ఫసలీలో అధిక వర్షాల వల్ల అనేక ప్రాంతాలు నీటి మునిగిపోవడం, పంటలు మురిగి పోవడం సంభవించింది. ఈ విషయం వెంకటగిరి రాజావారికి తెలుపుకొనగా వారు ఎస్టేటు అధికారుల ద్వారా విచారణ జరిపించి ఆ ఫసలీకి శిస్తు రెమిషన్ యివ్వబడగలదని రైతులకు తెలియజేసినారు.

"1357, 58 ఫసలీలలో కూడా అనావృష్టివల్ల, పంటలు పాడైపోవడంవల్ల తిరిగి ఎస్టేటు అధికారులు ఈ రెండు ఫసలీలకు శిస్తు రెమిషన్ యివ్వబడగలదని తెలియపరిచారు.

"1359 నుండి 1362 ఫసలీల వరకు కూడా ఈ రెండు గ్రామాలలో పంటలు ఫలించకుండుటం ప్రభుత్వంవారు సమగ్రవిచారణ జరిపి ఈ ఫసలీలకుకూడా శిస్తు రెమిషన్ మంజూరు చేశారు.

"పరిస్థితు లిట్లుండగా, యిపుడు 1356 నుండి 1358 ఫసలీల శిస్తుల బాకీలు చెల్లించవలసిందిగా ప్రభుత్వం డిమాండు నోటీసులు, పంటల జప్తుకు ఆర్డర్లు జారీ చేస్తున్నారు. గత ఏడెనిమిదేండ్లుగా పంటలు ఫలించకపోవడం, ఈసంవత్సరం ఫలింపు ఆశకూడా ఎక్కువగా లేకపోవడంవల్ల అనేక కుటుంబాలవారు ఈ రెండు గ్రామాలనుండి వలస పోయారు. కాబట్టి ఈ డిమాండు నోటీసులు, జప్తు ఆర్డర్లు నిలుపుదల చేయవలసిందిగా ప్రార్థించడమైనది.

"అంతేగాక నాన్ డెల్టా ప్రాంతంలో వున్న ఈ రెండు గ్రామాలలోని మాగాణి శిస్తు రేటును గూర్చి, ప్రక్క నున్న గ్రామాలలోని రేట్లతో పోల్చి విచారణ జరిపించి, న్యాయం కలుగజేయవలసి వున్నది."

శ్రీ లచ్చన్నగారికి నిధి సమర్పణ

రేపల్లె తాలూకా లోక్‌పార్టీ కార్యకర్తల నిర్ణయం

రేపల్లె, ఫిబ్రవరి 8—రేపల్లె తాలూకా కృషికార్ లోక్‌పార్టీ కార్యకర్తల సమావేశం మొన్న కిసాన్‌నగర్‌లో శ్రీ యార్లగడ్డ శ్రీకృష్ణంగారి అధ్యక్షతను జరిగింది. పార్టీలో వచ్చిన ఒడుదుడుకులను సవరించుకొని, పార్టీ అభివృద్ధికి అందరు కృషి చెయ్యాలని అధ్యక్షులు శ్రీ పరుచూరి వెంకటరత్నం, కార్యదర్శి శ్రీ పరుచూరి కుమారరాజాగారు చెప్పారు. శ్రీ ముండ్రు జెన్నుగారు, వ్యవసాయకూలీల విషయంలో పార్టీ చెయ్యవలసిన కార్యక్రమాన్ని గురించి చెప్పారు. ఈ తాలూకాలో అన్ని ప్రకోద్యమాల [illegible] పనిచేసి, అనేక [illegible] శ్రీ మేకేని లక్ష్మయ్య, శ్రీ చావలి బాలసుందరంగార్ల మృతికి సంతాపం తెలుపుతూ, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియపరుస్తూ తీర్మానించారు.

శ్రీ లచ్చన్నగారు పార్టీ ఆదేశాన్ని అనుసరించి తమ మంత్రి పదవికి రాజీనామా చేసినందులకు అభినందిస్తూ తీర్మానించారు.

ఇంకను బంజరుభూములను సాగు చేస్తున్న బీదలకు వెంటనే పట్టాలివ్వాలని, బంజరులను వేలం వెయ్యాలనే జీ. ఓ. ను వెంటనే రద్దు పరచాలని, మద్యనిషేధంవల్ల ఏమాత్రం ఉపయోగం లేనందున మద్యనిషేధ శాసనాన్ని వెంటనే రద్దుపరచాలని, ప్రతి ఫిర్కాకు వైద్యశాలను విధిగా పెట్టవలెనని, డాక్టర్ వేజళ్ళ శ్రీరాములుగారి దేశీయ పశువైద్యశాలను ప్రభుత్వం వెంటనే రికగ్నైజు చేయాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

శ్రీ లచ్చన్నగారు ఈ తాలూకాను సంచారం రానున్న సందర్భంలో వారికి నిధి సమర్పించుటకు [illegible], చింతపేటు గ్రామాలలో ప్రతి గ్రామంనుండు 116లు వసూలు చేసి ఇచ్చుటకు కార్యకర్తలు తమ నిశ్చయాన్ని వెల్లడించారు.

శ్రీ కానరాజు కృష్ణమూర్తి (పెనుమూడి) గారు స్వయంగా రూ 116లు ఇచ్చుటకు వాగ్దానం చేశారు. తరువాత వ్యక్తులు రూ 51, 30, 20 వంతున ఇచ్చుటకు వాగ్దానములు చేసినారు. ఈ నిధి వసూలు చేయుటకు శ్రీయుతులు కొల్లిపర వీరరాఘవయ్య, వేములపల్లి సీతారామయ్య, కొనసరాజు కృష్ణమూర్తి, ఉమ్మల వెంకటప్పయ్య, [illegible] రాజా, [illegible] లక్ష్మయ్య, [illegible] నిధి [illegible] విరాళాలు వసూలు చేయగలరని కార్యదర్శి శ్రీ పరుచూరి వెంకటరత్నంగారు వివరించారు.



ఇటీవల గుం[illegible]లో భారతి సన్మాన సంఘంవారు షేక్ ఫరీద్ కవిగారికి సన్మానం చేసినప్పటి ఫోటో

తెలుగునాడు

పాలకొల్లు: పాలకొల్లు మునిసిపల్ హైస్కూలు 51 వార్షికోత్సవం మునిసిపల్ చెయిర్మన్ డాక్టర్ శ్రీ పోలిశెట్టి వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. మాజీ చెయిర్మన్ శ్రీ బాళ్ళ వెంకటసుబ్బారావుగారు ఉత్సవాన్ని ప్రారంభించారు. కౌన్సిలర్ శ్రీ పతి వెంకాయమ్మ సహాయనిధి బహుమతులు పంచిపెట్టారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, శ్రీ కె. కృష్ణమాచార్యులు వార్షికం నివేదిక చదివారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ యస్. రామమూర్తి, శ్రీ భూపతిరాజు వెంకటరాజుగుప్త, శ్రీ ముత్యాల సుబ్బారాయుడు గారలు ప్రసంగించారు. ఆటల పోటీలు జరిగినవి.

• • •

పాలకొల్లు మునిసిపల్ హైస్కూలు పూర్వవిద్యార్థి సంఘసమావేశం 7వ తేదీన శ్రీ ముత్యాల సుబ్బారాయుడుగారి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ ఈదల సూర్యనారాయణగారు వార్షిక నివేదికను చదివారు. హైస్కూలుకు చాలినంత సామాను, సామగ్రి, ఆటస్థలం, మూత్రశాలలు, టిఫిన్ షెడ్డు ఏర్పాటు చేయించవలసిందిగా మునిసిపాలిటీవారిని కోరుతూ తీర్మానించారు. ఇచ్చట సాంకేతికశిక్షణ గరిపే కళాశాల స్థాపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల కుర్తాళంలో శ్రీ శివకరు రామానంద భారతీ స్వామివారి అధ్యక్షతను జరిగిన మహాసభలో 'విద్వత్ కవిరత్న' 'శైవజ్ఞమణి' అను బిరుదులు పొందిన స్థానిక వాస్తవ్యులు శ్రీ ముత్యాల సుబ్బారాయుడుగారికి సన్మానపత్రం సమర్పించి శాలువను బహూకరించారు. శ్రీ సి. హెచ్. నారాయణరావుగారుకూడా, వెండి సింహతలాటం కలిగిన బెత్తంను బహూకరించారు. ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

[illegible]యూరు: ఇచ్చటి అల్లూరు వెంకట నారాయణరాజు బోర్డు హైస్కూలు వార్షికోత్సవం 5వ తేదీని శ్రీ పిన్నమనేని దివుసుబ్బరాజుగారి అధ్యక్షతను జరిగింది. రకరకాల ఆటల పోటీలు ఏర్పాటు చెయ్యబడినవి. పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంచిపెట్టారు. రాత్రి నాటకాలు, నాటికలు ప్రదర్శించబడినవి. హెడ్మాస్టర్ శ్రీ డి. వెంకటరత్నంగారి అభినందనములతో వార్షికోత్సవము ముగిసింది.

నిడదవోలు: నిడదవోలు అభ్యుదయ సమితి సర్వసభ్య సమావేశం 7వ తేదీన సమితి అధ్యక్షులు శ్రీ విశాల కోటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. 1954 జనవరి ఆఖరువరకు జమాఖర్చులు ఆమోదింపబడిన పిమ్మట సమితి ఆధ్వర్యాన "బాలభారతి" అనే పిల్లల సంఘమును నెలకొల్పుటకు తీర్మానించారు. దాని నిర్వహణకు శ్రీ రాళ్ళబండి సత్యనారాయణమూర్తి గారిని నియమించారు.

చీరాల: ఇచ్చట రెడ్డిగారి వీధిలో 5వ తేదీసాయంకాలం "శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ క్లబ్"ను స్థాపించి, దాని ప్రారంభోత్సవం చేశారు. క్లబ్‌కు అధ్యక్షులుగా శ్రీ [illegible] కోటారెడ్డిగారు, కార్యదర్శిగా శ్రీ వి. [illegible] గారు, కోశాధికారిగా శ్రీ గొట్టుముక్కల ఆనందరావుగారు, గౌరవ సెక్రటరీగా శ్రీ ఏ. వి. సుబ్బారావుగారు ఎన్నుకోబడ్డారు.

రాజంపేట: రాజంపేట తాలూకా పంచాయతీ బోర్డు అధ్యక్షుల కార్యవర్గ సమావేశం 5వ తేదీన శ్రీ నీలకంఠ [illegible] రెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. తాలూకా పంచాయతీబోర్డు అధ్యక్షుల సంఘం [illegible] చేయుటకు [illegible] కార్యదర్శి మిస్టర్ ఇస్మాయిల్ ([illegible]) తగిన సూచనలు చేశారు. ఈ నిబంధనలను ఆమోదించుటకుగాను ఈ నెల 25వ తేదీన తాలూకా అధ్యక్షుల సభ జరపడానికి కార్యవర్గం తీర్మానించింది.

శ్రీకాకుళం: శ్రీకాకుళం గవర్నమెంటు ట్రెయినింగ్ స్కూలు వార్షికోత్సవం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వీరభద్రస్వామి గారి అధ్యక్షతను 5వ తేదీని వైభవంగా జరిగింది. ఈ సందర్భంలో విద్యార్థులకు అన్ని రంగాలలోను పోటీలు జరుపబడినవి. అందులో విజయం పొందిన వారికి అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు. గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీ లెక్చరర్ శ్రీ హరి ఆదిశేషువుగారు విద్యార్థులకు హితోపదేశం చేశారు. స్కూలు అసిస్టెంటు శ్రీ బి. రామారావు ధన్యవాదములతో వార్షికసభ ముగిసింది. అనంతరం వినోద కాలక్షేపం జరిగింది.

తిరుపతి: తిరుపతి పంచాయితీ బోర్డుకు శ్రీయుతులు కాసరం సంజీవరెడ్డి, శీలపల్లి సీయ్య, యస్. రామాచారి పి, మునసామి రెడ్డి, పి. వెంకటరెడ్డి, ఎం. మునికృష్ణయ్య గార్లు ఎన్నుకోబడ్డారు.

పిల్లల సాహిత్యానికి ఇతోధిక ప్రోత్సాహం

చిలకలూరిపేట సభలో శ్రీ కె. సభాగారి సూచనలు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 7—మూడు రోజులనుండి ఇక్కడ జరుగుతున్న ఆంధ్రాభ్యుదయోత్సవాల సందర్భంలో నేటి సాయంకాలం శ్రీ పోతుకూచి బ్రహ్మన్న శాస్త్రిగారి అధ్యక్షతను సాహిత్య సభ జరిగింది. చిత్తూరుజిల్లా కళాపరిషత్తు కార్యదర్శి శ్రీ కె. సభాగారు పిల్లల సాహిత్యంను గురించి ఉపన్యసించారు.

"పిల్లలకోసం వ్రాసే సాహిత్యం పంచతంత్రంలాంటి కథలతో వుండాలి. అది విద్యార్థులలోని వ్యావహారిక భాషలో వుండాలి. కథలు విస్మయం కలిగించాలి గాని, అవి భూతాలు, దయ్యాలతో భయపెట్టి, మూఢ విశ్వాసాలను కలిగించేవిగా వుండరాదు. కథలు బొమ్మల వివరణలతో ప్రచురించడం చాలా అవసరం. బొమ్మల సాహిత్యంలో విద్యార్థులు మీదట్టి మనకు అవకాశం ఎక్కువగా వున్నది.

బాలసంఘాలతో పాటు బాలగ్రంథాలయాలు విరివిగా కావాలని, అందులో బాలసారస్వత గ్రంథాలనుంచి బాలసారస్వత పత్రికలుకూడా ఉంచాలని, [illegible] పత్రికలు పిల్లలు వ్రాసిన రచనలకు ఎక్కువ చోటునిచ్చి వినియోగించాలని ఆయన అన్నారు.

పాలకొల్లులో సబ్-మేజిస్ట్రేటుకోర్టు

స్థాపించాలని వాణిజ్యమండలి విజ్ఞప్తి

పాలకొల్లు, ఫిబ్రవరి 10—పాలకొల్లు వర్తక వాణిజ్యమండలివారు శ్రీ భూపతిరాజు వెంకటరాజు గుప్తగారి అధ్యక్షతను సమావేశమై, పశ్చిమ గోదావరిజిల్లాలో వ్యాపార [illegible] సందర్భంలో పాలకొల్లులో సబ్-మేజిస్ట్రేటు కోర్టు ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతూ ఆ కోర్టుకు ఆఫీసు భవనం రెండు సంవత్సరాలవరకూ అద్దె లేకుండా యివ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఉపముఖ్యమంత్రికి తిరుపతి కౌన్సిల్ పౌరసన్మానం

తిరుపతి, ఫిబ్రవరి 10—ఈ రోజు సాయంత్రం జరిగిన తిరుపతి పురపాలక సంఘ అత్యవసర సమావేశంలో సోమవారంనాడు తిరుపతికి రానున్న ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి పౌరసన్మానం చెయ్యడానికి తీర్మానించడమైనది. సభకు సంఘాధ్యక్షులు శ్రీ పి. యస్. గురవారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

కలకత్తాలోని రాష్ట్రభవన్‌కు ఈశాన్య దిశలో [illegible] బంగ్లా [illegible] నేలదిపోయినవి.

రాజధాని సమస్యపై ప్రజాభిప్రాయం

ఎప్పటికైనా నెగ్గితీరుతుందని శ్రీ లచ్చన్నగారి అభిభాషణ

నరసరావుపేట, ఫిబ్రవరి 3—ఆంధ్ర కృషికార్ లోక్‌పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ కిల్లి అప్పలనాయుడు యం. యల్. ఎ., శ్రీ కొల్లి హనుమంతరావు చౌదరి, శ్రీ జి. ఎల్. నాయుడుగార్లు మున్నగువారు నరసరావుపేట తాలూకా పర్యటన [illegible] జలుమూరు గ్రామాల సభలలో పాల్గొని, మొన్న సాయంకాలం నరసరావుపేటకు రాగా గ్రామస్థులు శ్రీ లచ్చన్నగారికి పూలదండలు వేసి, స్వాగతం పలికారు. విద్యార్థులతో ఊరేగిస్తూ [illegible] రాలయంవద్ద ఏర్పాటు చేసిన సభకు తీసుకొని వెళ్ళారు. విద్యార్థులతోపు గొంచిలి చంద్రశేఖరరావు లచ్చన్నగారికి [illegible] చేశారు.

నరసరావుపేట తాలూకా కృషికార్ లోక్‌పార్టీ కార్యదర్శి శ్రీ జి. ఎల్. నాయుడుగారు, శ్రీ లచ్చన్నగారికి స్వాగతం చెబుతూ, పార్టీకోసం మంత్రిపదవికి రాజీనామా చేసి, ఆంధ్ర రాజకీయాలలో నీతిమార్గాలు పటిష్ఠించిన శ్రీ లచ్చన్న గారిని ప్రశంసించారు. శ్రీ కిల్లి అప్పలనాయుడుగారు సభకు అధ్యక్షత వహించారు. తాడురాపల్లి గ్రామస్థులు శ్రీ లచ్చన్నగారికి [illegible] సమర్పించగా, దానిని తాలూకా కృషికార్ పార్టీ నిధికి శ్రీ లచ్చన్నగారు యిచ్చివేశారు.

తదుపరి శ్రీ గౌతు లచ్చన్నగారు ఉపన్యసిస్తూ, ఆంధ్రరాజధాని సమస్యపై లోక్‌పార్టీ నిశ్చయాలను బలపరిచారు. ఆంధ్ర ప్రజలు అధికాంశం విజయవాడ-గుంటూరు ప్రాంతమే రాజధానిగా వుండాలని కోరుతున్నారనీ, కాని, కొంతమంది శాసనసభ్యులను వశపరుచుకొని ప్రభుత్వం మెజారిటీ సంపాదించి ఈ సూచనను త్రోసిపుచ్చిందనీ, అంతమాత్రాన ప్రజాభిప్రాయం ఓడిపోలేదనీ, ఎప్పటికైనా ప్రజాభిప్రాయమే నెగ్గకమానదనీ చెప్పారు. ఈనాందారీ రైతుల రక్షణకు వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం తగుశాసనం చేసేట్లు చూడగలమన్నారు.

రాపూరు తాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం

గూడూరు, జనవరి 30—రాపూరు తాలూకాలోని పంచాయతీబోర్డు అధ్యక్షుల సమావేశం రాపూరులో డిప్యూటీ పంచాయతీ [illegible] డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్ సమక్షంలో శ్రీ గూడూరు సుబ్బారెడ్డి (సైదాపురం) గారి అధ్యక్షతను యిటీవల జరిగింది.

రాపూరు తాలూకా పంచాయతీ యూనియన్‌కు శ్రీ గూడూరు సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగను, శ్రీ వేమూరు ఈశ్వరయ్యనాయుడుగారు ఉపాధ్యక్షులుగను, శ్రీ గంగిశెట్టి వెంకటరత్నం నాయుడుగారు కార్యదర్శిగను, శ్రీ పాలకొండ రామిరెడ్డిగారు సంయుక్త కార్యదర్శిగను, శ్రీ కోపూరు యానాదయ్య, శ్రీ కలిమి రామలింగయ్య, శ్రీ వి. బేజిమెన్, శ్రీ పున్నాత నారప నాయుడు, శ్రీ నిరపల్లి సుబ్బారెడ్డి గార్లు కార్యవర్గ సభ్యులుగను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

అసెంబ్లీ స్పీకర్‌కు సన్మానం

బాపట్ల ఫిబ్రవరి 8—నిన్న సాయంకాలం బాపట్ల న్యాయవాది సంఘంవారు ఆంధ్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి గారి గౌరవార్థం న్యాయవాది సంఘం కార్యాలయంలో అల్పాహార విందు చేశారు.

ఆ సందర్భంలో జరిగిన సభకు న్యాయవాది సంఘం అధ్యక్షులు శ్రీ [illegible] మల్లి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ వెంకట్రామయ్య చౌదరిగారు, కీర్తిశేషులు శ్రీ మాధవపెద్ది కాళిదాసు, పంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. బాపట్ల న్యాయవాదులు తమకు చేసిన గౌరవానికి శ్రీ వెంకట్రామయ్య చౌదరిగారు [illegible] సమాధానం చెప్పారు.

శ్రీ వెలపూడి సుబ్బారావు పంతులు గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

సరిహద్దు తాలూకాలలో ధాన్యం రవాణా

నిర్బంధాలు తొలగించాలని అభ్యర్థన

చిత్తూరు, ఫిబ్రవరి 8—ఆంధ్రరాష్ట్ర కృషికార్ లోక్‌పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పి. రాజగోపాల్ నాయుడుగారిలా వ్రాస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్రంనుంచి యితర రాష్ట్రాలకు వడ్లు, బియ్యం, ఎగుమతి చేయరాదని ఆంధ్ర ప్రభుత్వం నిషేధిస్తూ సరిహద్దు తాలూకాలలో ఒక గ్రామంనుంచి మరొక గ్రామానికి కూడా ఉద్యోగస్థుల అనుమతి లేనిదే ధాన్యాన్ని రవాణా చేయకూడదని ఉత్తరువులు చేసివున్నది. సరిహద్దులలో ధాన్యాల దొంగరవాణాను అరికట్టడానికి ఈ ఉత్తరువులు చేయబడినవని ప్రభుత్వం అంటున్నది.

"ఈ నిషేధపు ఉత్తరువులవలన సరిహద్దు తాలూకాలలో చాలయిబ్బందులు కలుగుతున్నవి. ప్రస్తుతం రైతులు శిస్తులు కట్టవలసియున్నది. వెంటనే ధాన్యాలు అమ్ముకొంటేగాని శిస్తులు కట్టడానికి వీలులేదు. ఇంతవరకు చాలమంది రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లకు ఈ ఉత్తరువులు చేరివుండలేదు. ఈ ఉత్తరువులను గూర్చి ప్రజలలో విరివిగా ప్రచారం చేయబడివుండలేదు. ఈలోగా ధాన్యాలు విక్రయించడానికి తీసుకొని వచ్చిన రైతులపై చాల చోట్ల కేసులు పెట్టివున్నారు.

"ఇందువల్ల రైతులలో చాల అలజడి ప్రబలిపోతున్నది. మరల కంట్రోల్స్ యుగం పునరావృతం చేయబడుతున్నదని ప్రజలు భయపడిపోతున్నారు. ఈ ఉత్తరువులవల్ల అప్పుడే సరిహద్దు తాలూకాలలో ధరలు చాల పడిపోయినవి అంటే ప్రభుత్వం రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో ధరలు పడగొట్టడానికి కారణభూతమయిందన్నమాట.

"ఈ సరిహద్దు తాలూకాలన్నీ ఇంత వరకు కరవుదెబ్బతిని వున్నవి. ఇప్పుడే రైతులు తమ మొదటి పంట కోసుకొన్నారు. కళ్ళంలోని గింజలు యింటిలోనికి వచ్చినవో లేదో [illegible] రైతులమీద [illegible] బడినవి. ఇది చాల అక్రమం.

"ఫిర్కా అంతా తిరుగుతున్న రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు కోసం రైతులందరూ పని వదలి తిరగాలని ప్రభుత్వం శాసించడం చాలా విచిత్రమైనది. ఈ ఉత్తరువులు వెంటనే రద్దు గావించి రైతులపై పెట్టబడిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

"సరిహద్దులలో ధాన్యాల దొంగరవాణాను ఆపాలంటే చెకింగ్ పెంచాలి. రవాణాను ఆపడం లాంటి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి గాని, ఈ విధంగా మాల రైతుల్ని యిబ్బందులలో పెట్టరాదని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను."

"ఓటింగు హక్కును సక్రమంగా వినియోగించాలి"

శ్రీ ఖాసా సుబ్బారావుగారి ఉద్బోధ

మద్రాసు, ఫిబ్రవరి 8—"దేశంలోని సమస్యలన్నీ పరిష్కారం కాగలవు అనుకుంటే, ప్రజలు తమకున్న ఓటింగు హక్కును విజ్ఞతతో నిర్వహించాలి. అన్యమైన పలుకుబడికి లోను కాకూడదు" అని "స్వతంత్ర" సంపాదకులు శ్రీ ఖాసా సుబ్బారావుగారు నిన్న ఇచ్చట చెప్పారు.

ట్రిప్లికేన్‌లోని కేసరి హైస్కూలు విద్యార్థి అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అధికారం శాసనసభ పరం చేయబడిందని, అయితే ఎవరైనా శాసనసభ్యుడు కావడానికి ఓటరు ఎన్నిక కావలసి వుందని, కాబట్టి అంతిమ అధికారం, వాస్తవమైన సంపూర్ణాధికారం ప్రజలచేతులలో వుందని శ్రీ సుబ్బారావుగారు తెలిపారు.

పరిపాలనలో కాంగ్రెసుకున్న అనుభవం వారిలోని పాటిదేనని, తప్పులు చేయటం ద్వారా వారు ఎక్కువగా నేర్చుకొంటూ వున్నారని శ్రీ సుబ్బారావుగారు అన్నారు.

బ్రిటన్‌లో జీవన వ్యయ ప్రమాణాన్ని వృద్ధిపొందించుకొనడానికి తోడ్పడిన [illegible] ప్రణాళికను ఆయన వివరించారు. ధనికులపై హెచ్చుపన్ను విధించబడింది. వున్నవారికందరికీ ఎక్కువ ఉద్యోగాలు సృష్టించబడినాయని, కాని, ఇండియాలో అపరిమితమైన జనాభావల్ల కొన్ని ఉద్యోగాలు మాత్రమే వున్నాయని శ్రీ సుబ్బారావు గారు చెప్పారు.

శ్రీమతి యస్. లీలావతిగారు వక్తను స్వాగతమిచ్చారు.

శ్రీ ఎస్. శంకర అయ్యర్‌గారు వందన సమర్పణ గావించారు.

ఆంధ్ర యూనివర్సిటీ

డాక్టరేట్ బిరుద ప్రదానం

వాల్తేరు, ఫిబ్రవరి 10—శ్రీ నరసింగరావు తిరుపతి ఎమ్. ఎ., ఎస్సి., గారికి డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టాన్ని, శ్రీ బి. విశ్వనాథం ఎమ్. ఎ., గారికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాన్ని ప్రసాదించడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ నిర్ణయించినట్లు రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామి గారు నేడు ప్రకటించారు.

కుమారి కమలకు 'నాట్య కళా కౌముది' బిరుదు ప్రదానం

శ్రీ వాసన్ చే

కాకినాడ, ఫిబ్రవరి 11—కాకినాడ సరస్వతీ గానసభ స్వర్ణోత్సవ సందర్భంలో 8వ తేదీ రాత్రి కుమారి కమల నృత్య ప్రదర్శనం ఏర్పాటు చెయ్యబడింది.

సభకు కళాభిజ్ఞులు, కవులు, గాయకులు, రచయితలు పలువురు హాజరైనారు. వారిలో కొందరు శ్రీయుతులు ఇ. కృష్ణఅయ్యర్, కాటూరి వెంకటేశ్వరరావు, దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, పాలగుమ్మి పద్మరాజు, విస్సా అప్పారావు, ద్వారం వెంకటస్వామినాయుడు, మొసలికంటి తిరుమలరావు, కాకినాడ చెయిర్మన్ సి. వి. కె. రావు, పైడా వెంకటనారాయణ గార్లు.

శ్రీ ఇ. కృష్ణయ్యర్ ప్రఖ్యాత ఫిల్మ్ ప్రొడ్యూసర్ శ్రీ వాసన్ గారిని సరస్వతీ గానసభవారి తరఫున కుమారి కమలకు బిరుదు పత్రాన్ని సమర్పించవలసిందిగా కోరారు. కమల నాట్యకళా ప్రావీణ్యాన్ని శ్రీ కృష్ణఅయ్యర్ ప్రశంసించారు.

శ్రీ వాసన్‌గారు ప్రసంగిస్తూ నృత్యం సోమరితనాన్ని ప్రేరేపిస్తుందని రాజాజీ చెప్పిన విషయాన్ని ప్రస్తావించి, కుమారి కమల ప్రదర్శనం చూచిన తర్వాత ఆయన అభిప్రాయంతో ఏకీభవించలేక పోతున్నానన్నారు. ప్రగాఢమైన దీక్ష, కఠోరమైన సాధన, పరిశ్రమ లేనిదే అట్టి కళా ప్రావీణ్యం పొందడం సాధ్యం కాదని తెలుస్తున్నదన్నారు.

స్వర్ణోత్సవ కార్యక్రమాలను చూచిన తరువాత ఆంధ్ర రాజకీయ రాజధాని ఏ పట్టణంలో వున్నప్పటికీ సాంస్కృతిక రాజధాని కాకినాడేనన్న విషయమై తనకెట్టి సందేహం లేదని శ్రీ వాసన్ గారు చెప్పారు.

శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు గారు ముఖ్య అతిథి శ్రీ వాసన్ గారికి, తదితరులకు వందనం చెప్పారు. ఆయన కుమారి నృత్యకళా కౌశలాన్ని ప్రస్తుతించారు.

శ్రీ వాసన్‌గారు కుమారి కమలకు "నాట్య కళా కౌముది" బిరుదు యిచ్చారు. ఆమెకు బిరుదు పత్రాన్ని అందమైన రజిత పాత్రలో పెట్టి బహూకరించారు. పిమ్మట మిస్ [illegible] శాస్త్రి కుమారి కమలకు పూలమాల వేసి సత్కరించారు.

తిరుపతిలో అఫిలియేటింగ్ యూనివర్సిటీ

శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచన

తిరుపతి, ఫిబ్రవరి 10—పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ ఈ రోజు తిరుపతిలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ తిరుపతిలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయుటకు నిశ్చయించినందుకు ఆంధ్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, అఫిలియేటింగ్ సంస్థగా వుండదగునన్నారు.

మద్యనిషేధం విషయమై ముచ్చటిస్తూ మద్యనిషేధ విచారణ సంఘాన్ని ప్రభుత్వం నియమించినందుకు ఆశ్చర్యం ప్రకటించారు.

రాజ్యాంగం మేరకు ప్రతిరాష్ట్రంలో కూడా విశేష చట్టాన్ని అమలు పరచవలసి వుండగా అమలులో వున్న చట్టాన్ని రద్దు చెయ్యడానికి ప్రయత్నించడం చట్టవిరుద్ధమని అన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం మద్యనిషేధ చట్టాన్ని తీవ్రంగా అమలుజరుపుటకు చర్య తీసుకోవలసి వున్నదన్నారు.

భోపాల్ చీఫ్ కమిషనర్ భగవాన్ సహాయ్ [illegible] తర్వాత భోపాల్ శాసనసభా సమావేశాన్ని ప్రారంభోత్సవం జరుపుతూ రాష్ట్రంలో భూమి సంస్కరణలను అమలుజరపాలని సూచించాడు.

బ్రూక్‌లాక్సు
మిమ్ము ఒకరాత్రిలో
చక్కపరచును

బ్రూక్‌లాక్సు చాకొలెట్టువలె కనబడి రుచిగా నుండును. అయితే కడుపులో మెలిపెట్టక లోపలి మలినము యావత్తు అది విరసాయంగా త్వరిత వెడలగొట్టును. అది కుటుంబ [illegible]. పిల్లలకు పెద్దలకు మంచిది. ఎరుపుఅట్టపెట్టెలో బ్రూక్‌లాక్సునే అడగండి.

విరేచన బద్ధకమును పోగొట్టుటకు నాజూకైన అమోఘ పద్ధతి!



వెస్టుమినిస్టర్ లేబొరేటరీస్ లిమిటెడ్, లండన్‌వారి ప్రొడక్టు.
ఏజంట్లు:
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
99-ఏ. ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
OMA—11

డాక్టర్ నరసింహదేవర కామేశ్వరరావుగారి
హోమియోపతి గ్రంథములు పునర్ముద్రితములైనవి
[illegible], దీర్ఘవ్యాధుల చికిత్స; హోమియోపతీ ఔషధ సహాయ గుణదీపిక; [illegible] మంజరి; [illegible] సూక్ష్మవైద్యము ద్వాదశలవణ చికిత్స; చికిత్సా దర్పణము, క్షయరోగము-చికిత్స
కామేశ్వర హోమియోపతిక్ పబ్లికేషన్సు,
అలమూరు, తూర్పు గోదావరి జిల్లా

a BEAUTY soap!



కిరిలో స్వాభావికమైన క్లోరోఫిల్ చేరియున్నది

కాల్కెమికో వారి మార్గో సబ్బు అదర్శమైన టాయిలెట్ సబ్బు. ఇది దుర్వాసన పోగొట్టు వేపనూనెతో ఒక ప్రత్యేక పద్ధతిన తయారు చేయబడినది మంచి నురుగ నిచ్చును. శీతాకాలంలోకూడ దేహమును మృదువుగా నుంచును. ఎంతటి సున్నితమైన చర్మానికైనా నిరపాయమైనది. దీనిలో క్లోరోఫిల్ చేర్చబడింది దానివలన ఉల్లాసకరముగా చిరకాలము నిలిచియుండి స్నానానంతరము హాయినిసగు కలిగించును.

MARGO SOAP
THE ORIGINAL NEEM OIL SOAP

స్నానానంతరము [illegible] వాడండి
[illegible] ప్రకాశము కలిగించును
THE CALCUTTA CHEMICAL CO.LTD. CALCUTTA-29
మద్రాసు ఆఫీసు 5/149, బ్రాడ్వే, మద్రాసు.

క్రీడాలోకం

వెస్టు ఇండీస్‌కు రెండవ విజయం

ఇంగ్లండుపై జరిపిన టెస్టు పోటీలలో

బ్రిడ్జిటౌన్ ఫిబ్రవరి 12—ఇంగ్లండు వెస్టు ఇండీసులకు ఆయా జోజ టౌన్ గా యిక్కడ జరిగిన రెండవ టెస్టు క్రికెట్ పోటీలో "ఆంధ్రపత్రిక" సూచించినట్లు వెస్టు ఇండీస్ జట్టే గెలుపొందింది ఈసారి 181 పరుగుల తేడాతో వెస్టు ఇండీస్ విజయం పొందింది

కింగ్ స్టన్‌లో జరిగిన మొదటి టెస్టు పోటీని కూడా వెస్టు ఇండీస్ గెలుచుకొన్న విషయం పాఠకులకు విదితమే

రెండవ టెస్టు ముగిసేసరికి స్కోరు యిలా వుంది

వెస్టు ఇండీస్-మొదటి ఇన్నింగ్సు 383

ఇంగ్లండు-మొదటి ఇన్నింగ్సు-181

వెస్టు ఇండీస్ రెండవ ఇన్నింగ్సు రెండు వికెట్లకు డిక్లేర్ చేయగా 292

ఇంగ్లండు - రెండవ ఇన్నింగ్సు-313 (హటన్ 77, మే 62 కాంప్టన్ 93 గ్రావెన్ వాట్ ఔట్ 64)

సైక్లింగ్ పోటీలకు మద్రాసు జట్టు

పల్లావో నాయకత్వం

మద్రాసు ఫిబ్రవరి 13—ఢిల్లీలో భారతజాతీయ క్రీడోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయబడుతున్న జాతీయ సైక్లింగ్ పోటీలకు మద్రాసు మిసర్ జి సి పల్లావో నాయకత్వం క్రింద ఒక జట్టును పంపుతున్నది ఈయనయిరుకు జానుచ్‌లో జరిగిన ప్రపంచ సైక్లింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న విషయం పాఠకులకు విదితమే

మద్రాసు జట్టులో క్రింది సభ్యులు వుండగలరు

పల్లావో (కెప్టెన్) ఫెర్నాండెజ్, బి ఎస్ మణి ఎఫ్ మోహన్ సి శఠగోపాల్ ఆర్ కన్నన్, కె అర్ముగం, డి పలని, పి హరీక్

నటేకర్, శేర్

ప్రపంచ బాడ్మింటన్ పోటీలలో పాల్గొంటారట

బొంబాయి ఫిబ్రవరి 12—ఇండియా బాడ్మింటన్ చాంపియన్ శ్రీ నందకుమార్ ఎమ్. నటేకర్, ప్రపంచ ఆటగాండ్రలో పదవవాడుగా పరిగణించబడుతున్న యు పి ఆటగాడు శ్రీ తిలోక్‌చాంద్ శేర్ మార్చి 10 నుంచి 13 వ తేదీవరకు గ్లాస్గో స్కాట్లండు)లో జరుగనున్న ప్రపంచ బాడ్మింటన్ ఇర్విటేషన్ పోటీలలో పాల్గొనబోతున్నారు వీరు ఫిబ్రవరి 13 వ తేదిన బొంబాయినుంచి లండన్‌కు విమానంలో ప్రయాణమౌతారు.

"ప్రభుత్వంతో సహకరించండి"

వర్తకులకు యూనియన్ డిప్యూటి ఆర్థికమంత్రి విజ్ఞప్తి

కాన్పూరు, ఫిబ్రవరి 7— ఆర్థిక సాంఘిక, పారిశ్రామిక వ్యవసాయక రంగాలలో అభ్యుదయ సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వంతో దేశంలోని వర్తకులందరు సంపూర్ణంగా సహకరించాలని ఇండియా డిప్యూటి ఆర్థికమంత్రి శ్రీ మన్నీలాల్ సి షా గారు నేడు విజ్ఞప్తి చేశారు

మిసర్ ఏ డి ష్రాఫ్ కమిటి పన్నుల పద్ధతి కమిటిల నివేదికలకోసం ప్రభుత్వం వేచియుందని ఇవి అందిన పిమ్మట వీటి దృష్ట్యా దేశంలోని యావత్తు పన్నుల గురించి పరిశీలించగల అవకాశం ప్రభుత్వానికి ఏర్పడుతుందని శ్రీ షా తెలిపారు

వ్యాపారులు తమ ఆదాయాలను గురించి వివరాలను అధికారులకు సరిగా తెలియజెయ్యాలని బకాయీలను త్వరగా చెల్లించి ప్రభుత్వానికి తగిన ఆదాయాన్ని చేకూర్చాలని ఇండియా డిప్యూటి ఆర్థికమంత్రి విజ్ఞప్తి చేశారు

కన్యా తీర్థంలో శివలింగ ప్రతిష్ఠ

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 12—ప్రొద్దుటూరుకు సుమారు ఏడు మైళ్ళ దూరాన వున్న పెన్నానది తీరాన నేడు "కన్యా తీర్థం" పుణ్యక్షేత్రంలో శివలింగ ప్రతిష్ఠా మహోత్సవం శ్రీ మల్లికేల గోపయ్యగారి ఆధ్వర్యాన జరుపబడింది.

గత సోమవారము నుంచి కలశ ప్రతిష్ఠాపన, జపహారాయణ అభిషేక పూజాది కార్యక్రమాలు, భజనలు కాలక్షేపాలు ఉపన్యాసాలు సంగీత సభలు జరుపబడినవి

ఈ మహోత్సవమును చూచి ఆనందించడానికి పెక్కు నుండి ప్రజలు ఈ గ్రామానికి వచ్చారు. ఈ పురాతన దేవాలయాన్ని పునరుద్ధరించడానికై ధనికులు భక్తులు యథాశక్తి సహాయం చేస్తున్నారు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras

పంచవర్ష ప్రణాళిక అమలుకు కొత్త పన్నులు

రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ సూచన

("ఆంధ్రపత్రిక" కార్యాలయం నుంచి) న్యూఢిల్లీ ఫిబ్రవరి 12—

ఇండియన్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ఈ ఏడాది తమ బడ్జెట్లులను తయారు చేసుకొంటున్న సందర్భంలో పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను సాధించడానికిగాను తమ ఆదాయాలను పెంచుకొనవలసిన అవసరాన్ని ఉద్ఘాటిస్తూ ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ టి వి కృష్ణమాచారిగారు రాష్ట్రాలన్నింటికీ లేఖలు పంపించారు

పంచవర్ష ప్రణాళిక క్రింద తిరుగ కేటాయింపబడిన పథకాలను పూర్తిచేయడానికి అవసరం కాగల ఆదనపు మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో వుంచుకొని తమ బడ్జెట్లులను తయారు చేసుకొనగలవని తలంచబడుతున్నది కూడా

పంచవర్ష ప్రణాళిక క్రింద రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పన్నులద్వారా 230 కోట్ల రూపాయలను సేకరించవలసి వుంది గత రెండు సంవత్సరాలలోను కొన్ని రాష్ట్రాలు తమ రివెన్యూను పెంచడానికి తగు చర్యలు తీసుకున్నవి. అయితే పంచవర్ష ప్రణాళిక గడువులో ఉద్దేశించిన పథకాలను పూర్తిచేయడానికి పన్నులను పెంచాలంటే ఇంకా కొన్ని చర్యలు తీసుకొనడం అవసరమని తలంచబడుతున్నది కూడా

కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ప్రణాళికలోని కోర్కెల ప్రకారం సొమ్మును సమకూర్చడమే కాక రాష్ట్రాలకు చేయవలసిన సహాయాన్ని కూడా చేసింది. నిరుద్యోగ సమస్యా నివారణకుగాను పంచవర్ష ప్రణాళికలలో పెంచిన ఖర్చులలో కొంత భాగాన్ని తా నివ్వడానికి కూడా కేంద్రం సిద్ధపడింది.

అయినప్పటికి తాజా అంచనాలనుబట్టి రాష్ట్ర ప్రభుత్వాల కోశాగారాలు రివెన్యూలలో దాదాపు 60 70 కోట్ల రూపాయల లోటు వున్నదని దీనిని అదనపు పన్నులద్వారా రాబట్టాలని తలంచబడుతున్నది ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పక దృష్టిలో పెట్టుకోవాలని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి టి కృష్ణమాచారిగారు తమ లేఖలో హెచ్చరించారట

కళాకారులు పెట్టే తాకట్టు, వాకట్టులు

కోర్టు ఫీజు మినహాయిస్తూ కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయం

జమ్ము ఫిబ్రవరి 12—కళాకారులు కులవృత్తులవారు చిన్న చిన్న వ్యాపారులు తాకట్టు వాకట్టులకు దాఖలు చేసే పత్రాలపై కోర్టు ఫీజు నిమిత్తం చేయరాదని కాశ్మీర్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది

రాజ్యాంగ సభ నిర్ణయం ధ్రువీకరణ

శ్రీనగర్, ఫిబ్రవరి 12—జాతీయ మహాసభ వర్కింగు నేడు సమావేశమై కాశ్మీర్ రాజ్యాంగ సభ ఇండియన్ యూనియన్‌లో ప్రవేశాన్ని ఖాయపరుస్తూ చేసిన నిర్ణయాన్ని ధ్రువపరిచారు

ఈ సభకు బక్షి గులాంమహమ్మద్ అధ్యక్షత వహించారు.

యూనియన్ ప్రవేశాన్ని ధ్రువపరిచినందుకు రాజ్యాంగ సభ వారిని శ్లాఘిస్తూ అనేక మంది ఈ సభలో ప్రసంగించారు పాకిస్థాన్ అమెరికా సైనిక సంధిని ప్రతిఘటిస్తున్న ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను ప్రశంసిస్తూ ప్రజాస్వామిక వాదిగా ఆయన సాగిస్తున్న ప్రతిఘటనను హర్షించారు

కాశ్మీర్ స్వాతంత్ర్యాన్ని పరిరక్షణ చేసేందుకు ఎంతటి త్యాగాన్ని అయినా చేయడానికి తాము సంసిద్ధులం కాగలమని వివరిస్తున్న తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు

చెప్పినది విని, తెలుసుకోవటం

అంతేగాని మాట్లాడటం విద్యార్థులకు తగదని డాక్టర్ కట్జూ హితవు

జోధపూర్ ఫిబ్రవరి 9—మనస్సును నిర్మలం గాను శరీరాన్ని ఆరోగ్యంగాను వుంచుకోవడం పౌరులకు అత్యవసరమని ఈ దిక్కు జరిగిన ఎన్‌సిసి సభలో ఇండియా హోం శాఖామంత్రి డాక్టర్ కైలాస్ నాథ్ కట్జూ అన్నారు

విద్యార్థులు దేశసేవా నిరతితో వ్యవహరించాలని రాజకీయాలనుంచి వైదొలగాలని మాత్రమే కాక ... చెప్పినదే లక్ష్యమే అయినా దానినిసమచిం గాఎనియోగించుకోవడం అవసరమని కూడా ఆయన అన్నారు

ప్రథమ ద్వితీయ సంగ్రామాల రెండింటిలోను సమయం వచ్చినప్పుడు కత్తిపట్టి శాంతి కాలంలో తిరిగి యథాప్రకారం విద్యాభ్యాసంలో మునిగిన బ్రిటిష్ అమెరికన్ విద్యార్థుల మనకు మార్గదర్శకులు కాగలరని కూడా ఆయన అన్నారు

ఆంధ్రలో కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలు

కొత్తగా మరి అయిదుప్రాంతాల చేర్పుకు ప్రభుత్వం యత్నం

కర్నూలు, ఫిబ్రవరి 12—ఆంధ్రలో కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమం అమలు జరుగు ప్రాంతాలసంఖ్యను 22 నుంచి 27కు పెంచే విషయమై తాము చేసిన సూచనకు కేంద్ర కమ్యూనిటీ ప్రాజెక్టుల నిర్వాహక సంస్థనుంచి అనుకూలమైన సమాధానం రాగలదని ఆంధ్ర ప్రభుత్వం ఆశిస్తున్నది

ప్రభుత్వం యీ వరకే ఎన్నుకొన్న 27 ప్రాంతాలలో రాష్ట్రంలో ఫిర్కా అభివృద్ధి ప్రణాళికలు అమలు జరుగుతున్న 50 కేంద్రాలుగాక మరి రెండు ప్రాంతాలు కూడా కలవు అందులో ఒకటి కర్నూలు తాలూకాలోను, మరొకటి కంభం తాలూకాలోను వున్నవి

కమ్యూనిటి ప్రాజెక్టు కార్యక్రమ నిర్వహణకు ఎన్నుకొనబడిన ప్రాంతంలో ఫిర్కా అభివృద్ధి ప్రణాళిక కూడా అమలు జరుగుతున్న సందర్భంలో ఈ ఫిర్కా అభివృద్ధికాలు లోని వానికే కొత్త కార్యక్రమానికి కూడా వినియోగించడంవల్ల కొంత వ్యయం ఎని పొదుపు కలిసిరాగలదని భావించబడుతున్నది

కర్నూలు కడప కమ్యూనిటీ ప్రాజెక్టు ఏకకాలంలో అమలుజరపడం అసాధ్యంగా కనిపించినందున ప్రస్తుత ప్రాంతాన్ని ఆంధ్ర ప్రభుత్వం రెండు ప్రాంతాలుగా విభజించింది

కుంభమేళాలో మృతులు

దాదాపు నాలుగు వందలేనని యు పి ముఖ్యమంత్రి ప్రకటన

లక్నో, ఫిబ్రవరి 11—ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పండిట్ గోవిందవల్లభ్ పంత్ నేడు అసెంబ్లీలో ప్రసంగిస్తూ, కుంభమేళా దుర్ఘటనలో మరణించినవారు దాదాపు నూరు. వాలుగు వందల మంది వుంటారని అంటూ వారి కుటుంబాలవారికి సానుభూతి తెలిపారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ సింగ్, యునైటెడ్ పార్టీ నాయకుడు శ్రీ ఖాలేలుషా సంతాపం ప్రకటించారు

ఈ కుంభమేళా విషాద సంఘటనపై చర్చ జరగాలని ప్రతిపాదించబడిన రెండు అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనలు ఈ చర్చ గవర్నర్ ప్రసంగంపై చర్చలలో రావచ్చునన్న కారణంగా స్పీకరు తోసిపేశారు

సోక్‌బరీ సతి పరిస్థితి

లండన్ ఫిబ్రవరి 12—ఒక బస్సు ఢీకొనడంవల్ల ప్రమాదానికి లోనై మూడు రోజులుగా స్మారకం తప్పి పడివున్న తన పతిని చూడడానికి లంక గవర్నర్ జనరల్ లార్డ్ సోల్‌బరీ నేడు విమానంలో లండన్‌కు వెళుతున్నాడు

"దేశాభ్యుదయ సాధనకు కాంగ్రెస్‌కే మీ వోటు"

పెప్సూ ప్రజలకు కాంగ్రెస్ ప్రెసిడెంట్ విజ్ఞప్తి

పాటియాలా ఫిబ్రవరి 12—

మతం పేరుతో లంచగొండితనాన్ని కాడి చర్యలను, ఆవేశాన్ని రెచ్చగొట్టడం ద్వారా ఎన్నికలలో విజయాన్ని సాధించదలచిన పార్టీలకు వోటు చేయవద్దని కాంగ్రెస్ ప్రెసిడెంట్ పండిట్ నెహ్రూ నేడు హెచ్చరించారు

పెప్సూలో రెండు రోజులపాటు ఎన్నికల ప్రచారాన్ని సాగించే నిమిత్తం పండిట్ నెహ్రూ నేడు ఇక్కడకు వచ్చారు

గడచిన కొలది సంవత్సరాలుగా రాష్ట్రంలో జరిగిన సంఘటనలు శోచనీయ పరిస్థితులకు దారితీయగలవని అన్నారు

పండిట్ నెహ్రూ నేడు రాజపురా సిరహింద్ దోరాహాలో ఎన్నికల సభలలో ప్రసంగించారు ఎన్నికలలో నెగడం కోసం కొన్ని రాజకీయ పక్షాలు లంచగొండితనాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఇందువల్ల పెప్సూ రాష్ట్రానికి చెడ్డపేరు రాగలదని హెచ్చరించారు పెప్సూ రాజకీయాలలో హిందూ మహాసభ జనసంఘ విధానాలను విమర్శిస్తూ వీటిని అనుసరిస్తే ఇండియా అంతా బాల్కన్ రాష్ట్రాలవలె చిన్నచిన్న ముక్కలుగా చీలిపోవచ్చునని ఆయన అన్నారు. శాంతి సుభిక్షాలు ఆధారాలుగా చేయగలవారికి కాంగ్రెస్ మాత్రమే అని పండిట్ నెహ్రూ అన్నారు.

పంజాబీ రాష్ట్ర నిర్మాణ వాంఛను గురించి ప్రస్తావించి ఉన్నతాంతకారణాలు పంజాబీ విషయాన్ని గురించి పూర్తిగా పరిశీలించగలవని, ఇలాంటి విషయాలపై రాజకీయ వేత్తలు బాధ్యతాహీనంగా ప్రసంగించడం శోచనీయమని అన్నారు

శాంతియుత వాతావరణంలో జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలను కొనసాగించడమే కాంగ్రెస్ లక్ష్యమని అని ఆయన వివరించారు

తామే దేశంలోని ఐక్యతను కోరడం లేదని అయితే మతాతత్వవాదులు ఎదిరించడానికి మాత్రం కృతనిశ్చయులమై వున్నామని అన్నారు

కాంగ్రెస్‌కే వోటు చేయవలసిందని ఆయన ప్రజలను ఉద్బోధించారు

కాంగ్రెస్ ప్రెసిడెంట్ నెహ్రూను పెప్సూ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ రఘువీర్‌సింగ్ 100 రూపాయలు నిధి బహూకరించారు రాజపురా సిరహింద్ పట్టణాలు, గ్రామాలలో ముఖ్యంగా 5000 రూపాయలు విలువగల నిధులు సమర్పించబడ్డాయి

అంబాలాకు ఆగమనం

అంబాలా ఫిబ్రవరి 12—పండిట్ నెహ్రూ పెప్సూలో రెండు రోజులపాటు ఎన్నికల ప్రచారంచేసే నిమిత్తం పాటియాలకు విమానంలో నేడు ఇక్కడకు వచ్చారు విమానాశ్రయంలో పెప్సూ కాంగ్రెస్ ప్రముఖులు ఆయనకు స్వాగతమిచ్చారు

కొంచెంసేపు విశ్రాంతి తీసుకొన్న పిమ్మట పండిట్ నెహ్రూ రాజపురాకు వెళ్ళారు

చెప్పినది వినడం, అది తెలుసుకోవడం మాత్రమే గాని మాట్లాడం కాదని

ఆదోనికి సెషన్సు కోర్టు

ఈ 15 వ తేదీనుంచి రెండు నెలలపాటు ఏర్పాటు

కర్నూలు, ఫిబ్రవరి 13—ఆదోనిలో తాత్కాలికంగా ఫిబ్రవరి 15 నుంచి రెండు నెలలపాటు అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ సెషన్సు కోర్టును ప్రారంభించడానికి నిర్ణయం జరిగింది దీని అవసరాన్ని ప్రాథమిక విచారణను కర్నూలుజిల్లా సెషన్సుజడ్జి శ్రీ టి హెచ్ యం సదాశివయ్యగారు పూర్తి చేశారు

నైజాంలో కస్టమ్సు రద్దు

రాగల నష్టం భర్తీచేయడానికి ఇండియా ప్రభుత్వం నిరాకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 12—

హైదరాబాదు ప్రభుత్వం మార్చి 31 వ తేదీనాటికి సంస్థానంలోని అన్నిరకాల కస్టమ్సు సుంకాలను రద్దు చేస్తున్నందున వచ్చిన నష్టాన్ని భర్తీ చేయడానికిగాను రెండు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం కావాలని చేసిన విజ్ఞప్తిని ఇండియా ప్రభుత్వం నిరాకరించినట్లు తెలుస్తున్నది

సౌరాష్ట్రమైనంత త్వరలో సే తమ ప్రాంతాలలో ఎగుమతి దిగుమతి సుంకాలను రద్దుచేయనున్న రాజస్థాన్ సౌరాష్ట్ర వంటి రాష్ట్రాలకు కూడా సుంకాల రద్దువల్ల వచ్చిన నష్టాన్ని భర్తీ చేయడానికి అనువుగా ఆర్థికసహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగాలేదని చెప్పబడుతున్నది కస్టమ్సు సుంకాల రద్దువల్ల వచ్చిన నష్టాన్ని ఇతర మార్గాల ఆదాయం తీయడంద్వారా భర్తీ చేసుకోవాలని ఇండియా ప్రభుత్వం సూచిస్తున్నదట కూడా

మురికి పేటల అభివృద్ధి ప్రణాళిక

కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వాలు తయారుచేసిన మురికిపేటల పట్టణాలలోని కార్మిక నివాస ప్రాంతాల) అభివృద్ధి ప్రణాళికలను నిర్వహించడానికిగాను అప్పులు ఇచ్చే పథకం వివరాలను కేంద్ర ప్రభుత్వం గృహవసతి శాఖవారు పూర్తి చేస్తున్నారని తెలుస్తున్నది అనేక రాష్ట్ర ప్రభుత్వాలు పంపించిన ప్రణాళికలను వీరు పరిశీలించారట ఈ ప్రణాళికలకు అప్పులు కొరకు సిఫారసులు కావాలని ఈ రాష్ట్రాలు కోరినవి

పంచవర్ష ప్రణాళికలో గృహవసతులకుగాను కేటాయించిన 38½ కోట్ల రూపాయలలోను ప్రతి సంవత్సరం కొంత మొత్తాన్ని మురికిపేటల భూములను స్వాధీనం చేసుకొనడానికి వాటిలో పున్న పాత కొంపలను పడగొట్టడానికి అవసరమగు పెట్టుబడికి అప్పులుగా కేంద్రం ఇవ్వాలని ప్లానింగ్ కమిషన్ సూచించింది కూడా

ఈ ఏడాది మురికిపేటల అభివృద్ధి ప్రణాళికకు గాను తమకు 50 లక్షల రూపాయలు కావాలని హైదరాబాదు ప్రభుత్వం కోరినదని స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే నేడు హైదరాబాదులో పత్రికా విలేఖరులతో చెప్పారు. 1953 54 పారిశ్రామిక గృహవసతి ప్రణాళికల క్రింద తమకు 60 లక్షల రూపాయలను కేంద్రం ఇచ్చిందని ఈ సొమ్ముతో 10 వేల గృహాలను వచ్చే సెప్టెంబరు నాటికి పూర్తి చేయించగలమని చెప్పారు కూడా

జాతీయ విస్తరణ ప్రణాళికలు

కర్నూలు ఫిబ్రవరి 11—ఆంధ్ర రాష్ట్రంలో జాతీయ విస్తరణ బ్లాకుల సంఖ్యను 22 నుంచి 27 కు పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిపై కేంద్రం త్వరలో తగు నిర్ణయాన్ని ప్రకటించగలదని తెలుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు కేంద్ర అధికారులను కలుసుకొని తమ ప్రతిపాదనను పూర్తిగా అంగీకరించవలసిందిగా కోరారట

ఆంధ్రలో ఫౌంటెన్ కలాల పరిశ్రమ

కుటీర పరిశ్రమల కేంద్ర సంఘంచే సహాయం

కర్నూలు ఫిబ్రవరి 12— ఆంధ్ర ఫౌంటెన్ కలాల పరిశ్రమ అఖిలభారత ఖాదీ కుటీర పరిశ్రమల అభివృద్ధి బోర్డు నుంచి సహాయాన్ని పొందగలిగే విధంగా కుటీర పరిశ్రమల జాబితాలో చేర్చబడవచ్చునని, ఈ పరిశ్రమ కలిగి కోస్తున్న ఉద్యోగ సౌకర్యాల దృష్ట్యా బోర్డు ప్రోత్సాహం యిస్తుందని బోర్డు సలహాదారు డాక్టర్ నటరాజన్ గారు నేడిక్కడ తెలిపారు

ఆంధ్రలో ప్రస్తుతం కొంతమంది వ్యక్తిగత పారిశ్రామిక వేత్తలు తక్కువ ఎత్తున ఫౌంటెన్ కలాలను తయారుచేస్తున్నారని ఆయన అన్నారు

ఆంధ్రలోని నేషనల్ ఫౌంటెన్ కలాల ఉత్పత్తిదారుల సంఘంవారు డాక్టర్ నటరాజన్ గారిని కలుసుకొని ఆంధ్రలో ప్రజలకు అవసరమైన కలాలను తాము తయారు చేస్తున్నామని, దేశంలోని ఇతర ప్రజలకోసం ఎక్కువ కలాలను తయారుచేయడానికి సహాయం చేయాలని విజ్ఞప్తిచేశారు

ఆంధ్రలో ఈ పరిశ్రమ 1932 లో ప్రారంభించబడిందని బజార్లలో కనిపించే విదేశీయ కలాలకంటె ఈ కలాలు నుంచి శ్రేష్ఠమని చెబుతూ ఈ పరిశ్రమను మహాత్మాగాంధి ఆశీర్వదించారని జపానులో ఫౌంటెన్ కలాల పరిశ్రమ కుటీరపరిశ్రమగా గుర్తించబడింది, ఈ పరిశ్రమకు అవసరమైన ముడిసరుకు మన దేశంలో కలదు కాని ఉత్పత్తి చేయబడిన సరుకు అమ్ముడు పోవడమే సమస్యగా వుంది, పైగా విదేశీయ పోటీని ఎదుర్కోవలసి వుందని ఇండియాలో విదేశీ కంపెనీలవారు తమ ఫ్యాక్టరీలను ప్రారంభించారని డాక్టర్ నటరాజన్ తెలిపారు

అగ్గిపెట్టె పరిశ్రమ

విజయాల అగ్గిపెట్టె పరిశ్రమవారు ఇండియాలో కావలసిన సరుకులో నూటికి 50 వంతులవరకు తయారు చేస్తున్నారని అయితే ఇకముందు వారు తమ ఉత్పత్తిని పెంచుకొనకుండా వుండడానికి అగ్గి రంగానికి అగ్గిపెట్టె పరిశ్రమకు కావలసిన యంత్ర పరికరాలు చాలా చిన్నవని తక్కువ పెట్టుబడితో ఈ పరిశ్రమను ప్రారంభించవచ్చునని కావున ఇది కుటీర పరిశ్రమగా అభివృద్ధి చెందడానికి చాలా వీలున్నదని అగ్గిపెట్టె పరిశ్రమకు సహాయం చేయడానికి ఒక స్కీము రూపొందించబడిందని డాక్టర్ నటరాజన్ గారు చెప్పారు

నియోజకవర్గ పునర్నిర్మాయక సంఘం

కర్నూలు ఫిబ్రవరి 12—నియోజకవర్గ పునర్నిర్మాయక కమిటీవారు ఆంధ్రరాజధాని ఫిబ్రవరి 25 వ తేదీని సమావేశం కాబోతున్నారు

రెండు మూడు రోజులలో వీరు ఆంధ్రలోని పార్లమెంటు నియోజక వర్గాలను గురించి తమ ప్రతిపాదనలను ఆంధ్ర ప్రభుత్వానికి పంపిస్తారని తెలియవచ్చింది ఆంధ్రరాష్ట్రానికి వీరు వచ్చి విన్న తర్వాత ఈ ప్రతిపాదనలు ప్రకటించబడతాయి

మోటారుబండ్ల నంబరు ప్లేట్లలో మార్పు

కర్నూలు ఫిబ్రవరి 13—ఆంధ్రరాష్ట్రంలో మోటారుబండ్ల నంబరుప్లేట్ల మీద వుండే అక్షరాలలో ఇకనుంచి "ఎమ్" అక్షరానికి బదులు ఇప్పుడు "ఎ" అక్షరం వుంచాలని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది ఇప్పుడు ఆయా జిల్లాలలో ఈ క్రింద అక్షరాలు క్రింది విధంగా మార్చబడతాయి అనంతపురంలో ఎ డి ని చిత్తూరులో ఎ డి సి, కడపలో ఎ డి డి తూర్పు గోదావరిలో ఎ డి యి పశ్చిమ గోదావరిలో ఎ డి ఎఫ్ కృష్ణాజిల్లాలో ఎ డి కె కర్నూలులో ఎ డి ఎల్ నెల్లూరులో ఎ ఎ డి ఎన్ విశాఖలో ఎ డి వి శ్రీకాకుళంలో ఎ డి ఎస్, గుంటూరులో ఎ డి జి

క్వెంక్ ఫిబ్రవరి—ఇ కోమా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ... ప్రకటన చేస్తూ, తిరువాన్‌కూర్-కొచ్చిన్ యూనియన్ ఎన్నికలలో ... నిరాకరణ ... కాంగ్రెస్ ... ఎందుకు పాట్లు పాటు ... అభ్యర్థులను ఓడించాలని హెచ్చ...

రైల్వే ఆదాయం తగ్గుదల

—గత ఏడాదికంటె నూటికి 2 వంతులు

["ఆంధ్రపత్రిక" కార్యాలయం నుంచి] న్యూఢిల్లీ ఫిబ్రవరి 12—

1952-53 లో ఇండియన్ రైల్వేల ఆదాయం గత ఏడాదికంటె నూటికి రెండువంతులు ముఖ్యంగా ప్రయాణీకుల సంఖ్య తగ్గిందున తగ్గిపోయినట్లు రైల్వేబోర్డువారి వార్షిక నివేదికనుబట్టి తెలుస్తున్నది

రైల్వేలలో ప్రయాణీకుల వల్ల ఆదాయం తగ్గినా సరుకుల రవాణావల్ల ఆదాయం మాత్రం అనుకోకుండా రూపాయలవరకు పెరిగింది

1951-52 లో రైల్వేల మొత్తం ఆదాయం 291 కోట్ల 14 లక్షలు కాగా 1952-53 లో ఆదాయం 272 కోట్ల 31 లక్షలుగా వుంది ఖాతిగా లోటు కనిపించడానికి కారణం రైల్వే శాఖల నాయకత్వంలో ఈ మధ్య వ్యవసాయం జరిగిన మార్పు ఒక కారణంగా చెప్పబడుతున్నది 1952 ఏప్రిల్‌నుంచి రైల్వేబోర్డు ... రవాణా చేస్తున్నట్లు కాతాలలో ప్రానెంచడం అనుండి 16 కోట్ల 31 లక్షల రూపాయలు ఆదాయం తగ్గినట్లు కనిపించింది

ప్రయాణీకుల సంఖ్య నూటికి 3 9 వంతులు తగ్గింది ఒక్క ఎక్ కండిషన్ తరగతులలో మినహా మిగిలిన అన్ని తరగతుల ప్రయాణీకుల సంఖ్య తగ్గింది ఎక్ కండిషన్ పెట్టెల ప్రయాణించే రైల్వే సంఖ్య నూటికి 31 వంతులు పెరిగింది తరగతులవారు క్రింది తరగతులలో ప్రయాణం చేయడం గత ఏడాదికి వలెనే ఈ ఏడాది కూడా హెచ్చుగానే జరిగినట్లు కనిపించింది

1951 52 లో అన్ని రైల్వేలలోను 1951-53 లో 118 44 లక్షలవుండి ప్రయాణం చేశారు అంటే ప్రయాణీకుల సంఖ్య నూటికి 3 9 వంతులు తగ్గినదన్న మాట గత రెండు సంవత్సరాలుగా ప్యాసింజరు రైళ్ళు 38013 లక్షల మైళ్ళు కాగా ఈ ఏడాది 39503 లక్షల మైళ్ళుగా వున్నవి అంటే నూటికి 8 9 వంతుల తగ్గుదల వున్నదన్నమాట

ఇ ప్రయాణీకులనుంచి ఆదాయం గత ఏడాది 111 కోట్ల 42 లక్షలు కాగా ఈ ఏడాది 101 కోట్ల 87 లక్షలు అంటే ఏరెండింటి ఆదాయం తగుదల నూటికి 8 6 వంతులు

సరుకుల రవాణాక్రింద గత ఏడాది 153 కోట్ల 95 లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది 143 కోట్ల 80 లక్షల ఆదాయం వచ్చింది అంటే వానికింత తగుదల నూటికి 3 9 6 6 వంతులు

"రైల్వేల ఆదాయం వాటిపై జరిగే వ్యాపారాలు బటివుంది అని కూడా దేశంలోని ఆర్థిక పరిస్థితులపై ఆధారపడివుంటుంది అంతర్జాతీయ వ్యాపారంలో కూడా ఈ ఏడాది కొంత మాంద్యం కనిపించింది" అని కూడా తమ నివేదికలో రైల్వేబోర్డువారు ప్రకటించారు

ఎందుకుల దిగుమతులవిషయంలో ... 33 నవ్వటికి ఎగుమతి మొత్తం ... ఎగుమతులు పెరిగి దిగుమతులు తగ్గాయి

తిరుపతి యూనివర్సిటీ

నెలాఖరుకు ఉపసంఘ నివేదిక

కర్నూలు ఫిబ్రవరి 12—తిరుపతి యందుకై విశ్వవిద్యాలయ సంస్థాపన సమస్యను విచారించడానికి నియమించబడిన మంత్రివర్గ ఉపసంఘం ఫిబ్రవరి 28 వ తేదీనాటికి నివేదికను తయారుచేయనున్నది విద్యామంత్రి శ్రీ యస్ బి పి పట్టాభి రామారావుగారు నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మంత్రివర్గ ఉపసంఘం సమర్పించగల నివేదికపై తదనంతరం మంత్రివర్గం నిర్ణయం చేయగలదన్నారు

అంతర్విశ్వ విద్యాలయాల విద్యా విధాన సలహాసంఘం సమావేశాలకు హాజరై నేడే విద్యామంత్రి ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు ఈ సమావేశాలలో అనేక నిర్ణయాలు జరిగినవని, అయితే తమ పరిస్థితులను బట్టి వాటిని అమలు జరుపుకొనడమా లేదో రాష్ట్రాలకే వదలి వేయబడిందని కూడా ఆయన అన్నారు.

మద్రాసు ప్రభుత్వంవారి సవరించబడిన ప్రాథమిక విద్యా ప్రణాళికను గురించి అడుగగా, ఈ సమస్యను పరిశీలించేందుకై ఆంధ్రప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నియమించిందని, ఆ సంఘం ఇందును గురించి పరిశీలించి, ఈ నెలాఖరుకు నిర్దుష్టమైన సూచనలు చేయగలదని తా ననుకుంటున్నానని అన్నారు

లారీక్రింద విద్యార్థి దుర్మరణం

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 11—నేటి పునయం దర్గాబజారు వీధియందు జయన్న అనే విద్యార్థి (వయస్సు సుమారు 14 సంవత్సరాలు) ప్రమాదవశాత్తు లారీక్రింద పడి తక్షణం మరణించాడు లారీ డ్రైవరును స్థానిక పోలీసులు అరెస్టుచేశారు దర్యాప్తు చేస్తున్నారు

పట్టణంలో లారీలను చాలా వేగంగా నడపడాన్ని అధికారులు నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 13—

అమ్మకం పన్ను	రు.	అ	పై.
సవరం చిల్లర ధర	57	6	0
ప్యాకా బంగారం	88	0	0
మూసా బంగారం	86	8	0
వెండి వందతులాలు	163	8	0
వెండి తులం 1.1	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	151	155.0.0
వేరుశెనగనూనె బజారు ధర —		
3% ఎస్ ఎస్ ఎ రిడీ		305.0.0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		33. 8.9
అశోక్స్ బ్రేండ్		34.0.9
ఎవరెస్టు బ్రేండ్		34.0.9
ఆముదం 500 తియపక్తూలు		245.0.0
సేలమ్ లోటస్, స్నేక్ బ్రేండ్ 37½		
పౌనుల, డబ్బాలో సహా		21.0.9
పంచదార (2 అండర్)		
బ్రిటిష్ రిఫైన్డ్, సుగర్		83.8.9
జర్మన్ బీట్ సుగర్		
(223 పౌనుల బస్తా)	81.8.9	82.0.9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 13—

అమ్మకం పన్ను	రు. అ పై.
ప్యాటా బంగారం రెడీ	.... 87. 2.0
వెండి 100 తులం	.. 161.12.0
సవరను	.... 57. 0.0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్ ఫిబ్రవరి 12—

నేటి ఓపెనింగ్	—	34 39
నేటి క్లోజింగ్	—	34.47

1954 ఫిబ్రవరి 14 ఆదివారం
విజయనామ సంవత్సర
మాఘ శుద్ధ ద్వాదశి
ద్వాదశి రా॥ 11.3 గంటలవరకు
ఆర్ద్ర ప॥ 11 27 గంటలవరకు
వర్జ్యం రా॥ 11 42 నుంచి 1 10 గం॥

విజయవాడలో సినిమాహాలు అద్దెకు

విజయవాడ గవర్నరుపేటలో నూతనముగా నిర్మించిన సినిమాహాలు(బాల్కనీ కూడా కలదు) సినిమాహాలుగా నడుపుకొనుటకుగాని ఆఫీసు గోడౌనులకుగాని అద్దెకు యివ్వబడును

సినిమాహాలు వైశాల్యం	6 000 చ॥అ॥	
బిల్డింగులు	„	2 000 „
ఖాళీస్థలము	„	6 400 „

వివరములకు - వీగం షరీఫ్
గవర్నరుపేట విజయవాడ-2

రామమూర్తి యాత్రా స్పెషలు

40 క్షేత్రములు కాశీ యాత్ర 52 రోజులు

19 2 54 తేదీన విజయవాడనుంచి బయలుదేరి అన్నవరం, సింహాచలం, పూరి, కలకత్తా గయ, కాశీ, హరిద్వారం, ఢిల్లీ బొంబాయి పండరీపురం, భద్రాచలం యాత్రలు సేవించి బెజవాడ చేరును.

2 పూటల భోజనంతోసహా రైలు టిక్కట్టు రు. 280/-

1 పూట భోజనంతోసహా రైలు టిక్కట్టు రు. 240/-,

స్వంత పాకాన్నతో వండుకొనువారి రైలు టిక్కట్టు రు. 200/-

12 సం॥ లోపు పిల్లలకు అర్ధచార్జీ

వివరములకు అర్గనైజరు కళా రామమూర్తి ఎం వి సల్లమువసంపు రాజమండ్రి.

కుంభమేళ స్నానము, మహాశివరాత్రి, కాశీలో ప్రాప్తించును



వాటర్ బరీస్ కాంపౌండుతో పొందండి

మీ రోజువారి ఆహారమునకు తోడుగా వాటర్ బరీస్ కాంపౌండుమచేర్చి భుజించినచో మీబలం వృద్ధియై అలసట దగ్గు పడిసెము మొదలైన జబ్బులను నిరోధించు శక్తి హెచ్చును ఇది మీ కవసరమైన సౌష్టవ నిరోధ శక్తిని అదనంగా నిచ్చు పుష్టికర పదార్థములతో నిండియున్న విటమిన్ టానిక్

వదలిష్టమగు ఆరోగ్యమును వృద్ధిచేయుటకు బిడ్డలకు సహకారిగా వాటర్ బరీస్ పేరుగాంచినది సేవించుటకు మిక్కిలి రుచికరమైనది నేడే కొనండి!



వాటర్ బరీస్ కాంపౌండ్

మిమ్ములను శక్తివంతులుగా నుంచును

ఫ్రెంచి కలోనియలిజం వెర్రితలలు

సమితి ఉపసంఘంలో ఇండియా విమర్శ

న్యూయార్క్, ఫిబ్రవరి 11—మిత్ర రాజ్య సమితి ధర్మకర్తృత్వాధికార సంఘంలో ఫ్రెంచి కామెరూన్స్ పరిపాలనపై చర్చ జరుగుతున్న సందర్భంలో ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఫ్రెంచి కలోనియలిజాన్ని తీవ్రంగా విమర్శించారు.

"తన ఆధిపత్యంలోని దేశం నుంచి ఏ పరిస్థితిలోను వైదొలగడానికి ఫ్రాన్సు ఇష్టపడదని నిరూపించేనిదర్శనాలు అనేకం వున్నాయి. ఉదాహరణకు ఇండియాలో పుదుచ్చేరి, ఇతర ప్రాంతాలు, ఉత్తరాఫ్రికాలో మొరాకో, టునీసియాలు కలవు. లెబనాన్, సిరియాలు 20 ఏళ్ళుగా తీవ్ర పోరాటం సాగించిన పిమ్మటగాని వాటికి స్వాతంత్ర్యం లభించలేదని" ఆయన అన్నారు.

కామెరూన్స్ ప్రతిపత్తిని మార్చడానికి ఫ్రెంచి పార్లమెంటుకు అధికారం లేదని, కాటికి స్వాతంత్ర్యం నిరాకరించిన ఫ్రాన్సు చర్య ధర్మకర్తృత్వ ఒడంబడికకు వ్యతిరేకమనీకూడా ఆయన అన్నారు.

సంగ్రహ ప్రకటనలు

పబ్లిక్ నోటీసు

ఇందుమూలమున తెలియపరచుట యేమనగా, మెసర్సు ఎస్. వజీరవేలు మొదలియార్, 314/1 వాల్ టాక్సురోడ్డు, పి. టి. మద్రాసుకు చెందిన శ్రీ ఎస్. వజీరవేలు మొదలియార్ 13.1.54 తేదీ చనిపోయిన సందువల్ల, సదరు వ్యాపారం అదే పేరుతోను, స్టయిలుతోను అదే స్థలమున పార్టనర్‌షిప్ ఫరముగా జరుగుతున్నది. సదరు పార్టనర్‌షిప్ ఫరము మద్రాసులోని రిజిస్ట్రార్ ఆఫ్ ఫరమ్స్ వద్ద సక్రమంగా రిజిస్టరు చేయబడినది. ఈ ఫరములోని భాగస్థులు: ఆయన సమారెలు ఎస్. వి. కమలాబాయి, ఎస్. వి. భారతిదేవి, ఆయన అల్లుళ్ళు పి. వేలాయుధం మరియు టి. ఎస్. చంద్రశేఖరన్, ఆయన మనుమలు మోహన్ మరియు భోగేశ్వరి యింకా యితరులు ఎస్. ముత్తుస్వామి పిళ్ళె, పార్వతీ అమ్మాళ్ యిద్దరు. పై ఫరం విర్మాణం మార్పుకు ఎవరికైనా ఆక్షేపణ వున్న యెడల వాటిని ఈ నోటీసు తేదీ నుండి మూడు వారాలలోగా న్యూఢిల్లీ లోని చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్సు ఎక్స్‌పోర్ట్సుకు పంపుకోనవలెను.

టి. ఎస్. చంద్రశేఖరన్,
మేనేజింగ్ పార్టనర్, మద్రాసు, 11.2.54.

ప్రకటన

25 ఏ. హెచ్. పి. మించిన క్రూడ్ ఆయిల్ ఆయిల్ యింజన్లకు వెంటనే మమ్ము సంప్రదించండి: గ్రీవ్సు కాటన్ అండ్ కో. లిమిటెడ్, 19, సెకండ్ లైన్ బీచి, మద్రాసు.1.

వైద్యుల ట్రయినింగు

1 మాసములో వైద్యులకు కావలసిన విషయము లన్నియు (ఇంజక్షను, మైనర్ సర్జరీతో సహా) ప్రాక్టికల్‌గా చూపబడును. క్లాసు 1 మార్చినుండి ప్రారంభింపబడును. వివరములకై 4 అణాల పోస్టేజీ స్టాంపులంపవలెను. ఆయుర్వేద విద్యాస్థానం, పోస్టు, జమ్మగుంట (దక్షిన్)

నోటీసు

బాపట్ల మునిసిపాలిటీ

బాపట్ల మునిసిపల్ లైబ్రరీ ఉపయోగ నిమిత్తం షుమారు రు. 1,000/- లు విలువ గల ఇంగ్లీషు, తెలుగు పుస్తకములు కావలసి యున్నవి. కనుక సదరు వ్యాపారస్తులు జారి వారి వ్యాపార వరతులు, కేటలాగులతో సహా వివరములు 20.2.54 లోగా యీ ఆఫీసుకు తెలుపవలయునని తెలియ చేయడమైనది. పుస్తకముల వివరములు ఆఫీసువద్ద తెలుసుకొనవచ్చును. లిస్టులు కలవు.

యస్. వి. జగ్గారావు,
కమీషనరు, 10-2-54

టెండరు నోటీసు

భీమ్యూరు బోను లగాయతు మాదిక గూడెం వరకు మెటలు రోడ్డు వేయుట సందర్భములో అందుకు కావలసిన మెటీరియల్సు, సోలింగు రాళ్ళు, మెటలు వగైరాలు సప్లయిచేయుటకు గాను 19.2.1954 తేదీ సా|| 3 గం. ల లోగా సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి పంపుకోనవలెను. సప్లయి చేయవలసిన మెటీరియల్సు మొత్తము విలువ షుమారు రు. 16,000/- సదరు సీల్డు టెండర్లు 19.2.54 తేదీ సా|| 4 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే విప్పబడును. ఇతర వివరములు, టెండరు కండిషనులు వగైరాలు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ఏ. వీరాస్వామి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
భీమ్యూరు పంచాయతీ, 10.2.54.

చిట్ టెండర్ నోటీసు

ఒంగోలు హైవేస్ డిపార్టుమెంటు సవరణ

"ఆంధ్రప్రభ" 7.2.54 తేదీ 4వ పేజీ 2వ కాలంలోను, 9.2.54 తేదీ 3వ పేజీ 7వ కాలంలోను ప్రచురింపబడిన పై ప్రకటనలో 24.2.54 తేదీ సా|| 4 గం. వరకు సీలు చేసిన టెండర్లు పుచ్చుకొనబడుననియు, 25.2.54 తేదీ ఉ|| 12 గం. ల నుండి టెండర్లు విప్పబడుననియు చదువుకోవలెను.

ఇండో-చైనా యుద్ధానికి దక్షిణ కొరియన్ సేనలు

డాక్టర్ సింగ్మన్ రీ వాగ్దానాన్ని అమెరికా, ఫ్రాన్సులు తిరస్కరించవచ్చునట

వాషింగ్టన్, ఫిబ్రవరి 12—

ఇండో-చైనాలో వియట్‌మిన్ సేనలకు వ్యతిరేకంగా పోరాడడానికి దాదాపు ఒక డివిజన్ సైన్యాన్ని సప్లయి చేయగలనని దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్ రీ చేసిన వాగ్దానాన్ని అమెరికా, ఫ్రాన్సులు తిరస్కరించవచ్చునని నిన్న రాత్రి ఇక్కడి అధికారవర్గాలవారు విశదం చేశారు.

డాక్టర్ రీ పైవిధంగా వాగ్దానం చేసినట్టు నిన్న వెలువడిన వార్తలను వాషింగ్టన్‌లోని విశ్వసనీయ రాజకీయ వర్గాలవారు ధ్రువపరిచారు. ఈ విషయాన్ని గురించి డాక్టర్ రీ మిత్రరాజ్యసమితి సర్వసేనాని జనరల్ జాన్ హల్‌తో చర్చించినట్టు నిన్నటివార్తలలో కలదు. ఇండో-చైనాకు దక్షిణకొరియా సేనలను పంపడంవల్ల కొంత ప్రయోజనం చేకూరగలదని నిన్న జనరల్ హల్ పత్రికా విలేకరుల గోష్ఠిలో పేర్కొన్నాడు.

అయితే, ఇండో-చైనా యుద్ధానికి దక్షిణ కొరియన్ సేనల తరలింపువల్ల దక్షిణకొరియా సైనిక స్తోమతి సన్నగిలడమే కాక, ఇండో-చైనాపై చైనా దండయాత్ర ప్రమాదం ఇనుమడించగలదు కూడానని ఇక్కడి అధికారవర్గాలవారు విశ్వసిస్తున్నారు. ఇండో-చైనా యుద్ధం ప్రపంచయుద్ధంగా మారడానికి దారితీయగల ఎట్టిచర్య తీసుకోబడరాదని ఫ్రాన్సు ఆదినుంచికూడా కోరుకుంటున్నందున అది సింగ్మన్ రీ ప్రతిపాదనను తప్పక త్రోసి పుచ్చగలదనికూడా వీరు పేర్కొంటున్నారు.

దక్షిణ కొరియా అధికారరీత్యా ఫ్రాన్సుకు పైవిధంగా ఎట్టి ప్రతిపాదనను చేసివుండలేదని ఫ్రెంచి రాయబారికార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి విశదం చేశాడు.

మిత్రరాజ్యసమితి సైనిక ప్రధాన కార్యాలయం ఇనపడిక్కే, వియట్‌మిన్‌లతో పోరాడే నిమిత్తం ఒక డివిజన్ సైన్యాన్ని ఇండో-చైనాకు తరలించడానికి తన ప్రభుత్వం సుముఖంగా వున్నదని దక్షిణ కొరియన్ విదేశాంగ మంత్రి ప్యున్ యంగ్ టాయ్ నేడు సోల్‌లో అధికారరీత్యా ప్రకటించాడు.

నేడు ప్రెసిడెంట్ రీతో సంభాషించిన పిమ్మట పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, కొరియా ఇండో-చైనాకు సేనలను పంపగలదని డాక్టర్ రీ సమితి సర్వసేనాని జనరల్ హల్‌కు వాగ్దానం చేసినట్టు మిస్టర్ ప్యున్ విశదం చేశాడు.

సమితి సైనిక కార్యాలయం యోచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 12—ఇండో-చైనా యుద్ధంలో ఫ్రెంచి యూనియన్ సేనలకు సహాయంగా పాల్గొనడానికి కోరితే తన సేనలను పంపగలనని దక్షిణకొరియా చేసిన వాగ్దానాన్ని గురించి ప్రస్తుతం సమితి సైనిక ప్రధాన కార్యాలయం శ్రద్ధగా యోచిస్తున్నట్టు నేడిక్కడ అమెరికా విదేశాంగ కార్యాలయం ప్రకటించింది.

ఇంతకుమించి వేరెట్టి వివరాలను తెల్పడానికి ఈ కార్యాలయం ప్రతినిధి నిరాకరించాడు.

ధర్మకర్తృత్వ సంఘంలో టోగోల్యాండ్ సమస్య

బ్రిటిష్ ప్రతినిధితో శ్రీ కృష్ణమీనన్ వాగ్వాదం

న్యూయార్క్, ఫిబ్రవరి 11—నేడిక్కడ మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి సర్ అలన్ బర్న్సు, ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ కూడా ఆగ్రహావేశంతో తీవ్ర వాదోపవాదాలకు దిగారు. కాని, సమావేశం పూర్తి అయ్యే ముందు వీరుభయులు పరస్పరం క్షమార్పణ చెప్పుకున్నారు కూడా.

బ్రిటిష్, ఫ్రెంచి టోగోల్యాండ్ లమధ్య సరిహద్దు అచ్చటి ప్రజల మధ్యగల సాన్నిహిత్యం ప్రాతిపదికగా ఏర్పాటు చేయబడిందా, లేక బ్రిటన్, ఫ్రాన్సులమధ్య జరిగిన ఒడంబడిక ప్రాతిపదికగా ఏర్పాటు చేయబడిందా? అని శ్రీ కృష్ణమీనన్ ప్రశ్నించడంతో ఈ వాగ్వాదం ప్రారంభమైంది.

ఈ విషయంలో బ్రిటను చిత్తశుద్ధిని గురించి ఇండియా ప్రతినిధికి వద్ద లేవనెత్తే కర్తవ్యం సర్ అలన్ అన్నాడు.

అంతట శ్రీ కృష్ణమీనన్ కోపంతో "నాకు నమ్మకం కుదిరిన విషయం ఏమిటో ఆయనకు తెలియదు. నేనిప్పుడు కాలనీ దేశపు పౌరుడను కాను" అని సమాధానం చెప్పాడు.

ఇలాగే వాగ్వాదం పెరిగి పోవడంతో సభాధ్యక్షుడు డాక్టర్ మిగుయెల్ రాఫేల్ ఉర్క్విడియా (ఎల్ సాల్వడార్) జోక్యం కలిగించుకొని అనవసరంగా ఘర్షణ పడవలదని వారిద్దరినీ వారించగా, ఉభయులు పరస్పరం క్షమార్పణ చెప్పుకున్నారు.

16 వ తేదీన అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీలలోని భారతీయ విద్యార్థులు గురుదేవుడు రవీంద్రుని నాటకం "చిత్ర"ను ప్రదర్శిస్తారు.

మొరాకో భవితవ్యం

అరబ్ రాజ్యాల సూచన

కైరో, ఫిబ్రవరి 11—మొరాకోలో స్పెయిన్ తన కంట్రోల్ క్రింద కేవలం మొరాకన్ సభ్యులతో జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించగల పక్షంలో దానిని అరబ్ ప్రభుత్వాలన్నీకూడా గుర్తించగలవని బాధ్యతగల ఒక అరబ్ నాయకుడు నేడిక్కడ ప్రకటించాడు.

మొరాకో విషయమై స్పెయిన్, ఫ్రాన్సుల మధ్య బయలుదేరిన విభేదాలను తమకు లాభసాటిగా వినియోగించుకోడానికి అరబ్ రాజకీయనాయకులు ప్రయత్నిస్తున్నట్టు ఇక్కడి పరిశీలక వర్గాలవారు విశ్వసిస్తున్నారు.



కలకత్తాలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సెక్రటేరియట్ వద్ద సమ్మె సాగిస్తున్న 3,000 మంది ఉపాధ్యాయులను ముందుకు కదల నివ్వకుండా నిలిపివేసిన పోలీసులు

బర్మాకు ఎగుమతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—బర్మాకు ఎగుమతులను సాగించేవారు సర్ట్‌ఫికేట్‌లను దాఖలు చేయాలన్న ఉత్తరువును 1954 మార్చి 31 వ తేదీవరకు అమలు జరుపకుండా ఉండడానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ బర్మా అంగీకరించినట్టు రంగూన్‌నుంచి ఇక్కడకు చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఈ విషయాన్ని వివరిస్తూ ఇండియా ప్రభుత్వం వాణిజ్య పారిశ్రామికశాఖ నేడొక ప్రకటన చేసింది.

నెహ్రూ-కోటెలవాల ఒడంబడిక : లంక గవర్నర్-జనరల్ ఆమోదం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) కొలంబో, ఫిబ్రవరి 13—పౌరసత్వ సమస్యపై ఇండియా-సింహళాల మధ్య జరిగిన ఒడంబడికను లంక తాత్కాలిక గవర్నర్-జనరల్ నేడు ధ్రువపరిచాడు. లంక ప్రభుత్వ పార్లమెంటరీ పక్షం నిన్ననే దీనిని ఆమోదించింది.

నేటి మధ్యాహ్నం 12 గంటలకు లంక తాత్కాలిక గవర్నర్-జనరల్ శ్రీ సి. నాగలింగం ఒడంబడికపై సంతకం చేశారు. ఇదే సమయంలో ఢిల్లీలో కూడా ప్రెసిడెంట్ ప్రసాద్ ఈ ఒడంబడికను ధ్రువపరచి వుండవచ్చు ననుకొంటున్నారు.

ఈ సంగతి అధికారపూర్వకంగా సాయంత్రం రేడియోలో ప్రకటించబడగలదని ప్రభుత్వం ఈ ఒడంబడికను ప్రకరణ పత్రాల మార్పు ఫిబ్రవరి 19 వ తేదీన ఉభయదేశాల రాజధానులలోను హైకమీషనర్ల ద్వారా జరుగగలదని తెలుస్తున్నది.

ఒడంబడికలోని క్లాజులను వివరిస్తూ ప్రధాని సర్ జాన్ కొటెలవాలా అందజేసిన మెమోరాండం దృష్ట్యా లంక పార్లమెంటరీ పార్టీ ఒడంబడికను గురించి నిన్న సమగ్రంగా చర్చించి ఆమోదించిందని తెలుస్తున్నది.

ఒడంబడికను మంత్రివర్గం యీవరకే ఆమోదించింది.

పార్లమెంటరీ పార్టీ సమావేశానికి కొన్ని గంటలు ముందుగానే సభ్యులకు అందజేయబడిన ప్రధాని మెమోరాండం రెండువారాల క్రితం మంత్రివర్గానికి ఒడంబడిక షరతులను వివరించిన ధోరణిలోనే వుంది.

ఒడంబడికలో భాషను సంబంధించిన షరతు ప్రభుత్వ భాషా విధానాన్ని మార్చడానికి నిర్దేశించబడలేదని, తమిళ, సింహళ భాషలే దేశంలో అధికార భాషలుగా వుండగలవని మెమోరాండం పేర్కొన్నది.

గత శతాబ్దంలో బ్రిటిష్‌వారు లంకలో తోటలు వేసినప్పటినుంచి భారతీయుల సమస్యను వివరిస్తూ, యింతకుముందు లంక ప్రభుత్వ ప్రధాన పదవులు నిర్వహించిన యిరువురు ప్రముఖుల ప్రతిపాదనలు లండన్‌లో నెహ్రూకుచేసిన సూచనలు నెహ్రూల సమాలోచనలుకూడా ప్రధాని పేర్కొన్నాడు.

పౌరసత్వ కానవసరంగా లంకలోని భారతీయులకు పాకిస్తానీలకు లంక ప్రభుత్వం పౌరసత్వం యిస్తుందని ఇండియా ప్రభుత్వంకూడ స్వదేశానికి తిరిగి రానిచిన భారతీయుల నమోదుకు ఏర్పాట్లు చేస్తుందని, ఒడంబడిక పరంగా పెక్కుమంది భారతీయులు ఆ తర్వాత లంక పౌరసత్వం లభించని పక్షంలో ఇండియా పౌరసత్వమైనా లభించగలదనే ఆశతో యిందు ఇండియా పౌరులుగానే నమోదు పొందవచ్చునని, ఇండియా పౌరులుగా నమోదు పొందడానికి వీలుగా లంక ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలతో ప్రోత్సహించగలదని మెమోరాండం సూచిస్తున్నది.

లంక పార్లమెంటులో ప్రత్యేక వోటరుల జాబితా పరంగా కేటాయించబడే స్థానాల సంఖ్య విషయమై ఇండియా ప్రధానితో సంప్రతించబడగలదని పౌరసత్వ దరఖాస్తుల పరిష్కారం పూర్తి అయిన పిదపనే భారతీయులకు పార్లమెంటులో ప్రాతినిధ్యం సమస్య ఉదయించగలదని మెమోరాండంలో ప్రధాని వివరించాడు.

భారతీయ కాంగ్రెస్ కార్యవర్గం చర్చ

కొలంబో, ఫిబ్రవరి 12—ఫిబ్రవరి ఏడవ తేదీన ప్రధాని పండిట్ నెహ్రూను త్రివేంద్రంలో కలుసుకొన్న లంక భారతీయ కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. తొండమన్ కాంగ్రెస్ కార్యవర్గం ప్రత్యేక సమావేశం నేటి సాయంకాలం జరిగినపుడు తాను జరిపిన చర్చలపై నివేదికను అందజేస్తు వాటిని వర్ణించాడు. సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

పార్టీ కాంగ్రెస్‌లో చర్చ

కొలంబో, ఫిబ్రవరి 11—ఆగ్నేయ ఆసియా ప్రధానులసభ దృష్ట్యా నేమి ఇండియా సింహళాల ఒడంబడిక దృష్ట్యా నేమి, అధికారంలో వున్న యునైటెడ్ నేషనల్ పార్టీ కాంగ్రెస్ సమావేశం ఫిబ్రవరి 19 వ తేదీన జరిగినపుడు లంక విదేశాంగ విధానం సమీక్షించబడగలదని తెలుస్తున్నది.

కాంగ్రెస్‌లో చర్చకు రాగల తీర్మానాలను పార్టీ కార్యవర్గం నేటి ప్రత్యేక సమావేశంలో ఆమోదించింది.

లంక పౌరులు కానివారి ఉనికి మూలంగా ఏర్పడుతున్న ఆర్థిక, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యవసర చర్యలను గైకొనాలని, అభివృద్ధి ప్రణాళికల నిర్వాహణను త్వరగా కొనసాగించాలని, విద్యావంతులైన నిరుద్యోగులకు వృత్తి కల్పించాలని, బుద్ధ జయంతిని మహా వైభవోపేతంగా జరపాలని కోరుతూ కార్యవర్గం తీర్మానాలను ఆమోదించింది.

నెహ్రూ హామీ

కొలంబో, ఫిబ్రవరి 11—లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధివర్గం సభ్యుడుగా త్రివేంద్రం వెళ్ళి నేటి సాయంకాలం ఇక్కడకు తిరిగి రాగానే మిస్టర్ అబ్దుల్ అజీజ్ 'ఆంధ్రప్రభ' విలేకరితో ప్రసంగిస్తూ, ఢిల్లీ ఒడంబడిక నిర్వహణంలో వాస్తవిక నిర్ణయాన్ని చెయ్యబోదనే పండిట్ నెహ్రూ తమకు హామీ యిచ్చాడని అన్నాడు.

తాము అడిగిన ప్రశ్నలన్నిటికీ విపులంగా జవాబిస్తూ, ఆగ్నేయ ఆసియా పరిస్థితి దృష్ట్యా ఒడంబడిక విషయంలో ఏర్పడే అంతర్జాతీయ పరిణామాలను గురించి కూడా ఆయన చర్చించారని మిస్టర్ అజీజ్ పేర్కొన్నాడు.

పార్లమెంటులో ప్రాతినిధ్యం

కొలంబో, ఫిబ్రవరి 13—పౌరసత్వ సమస్యపై ఇండియా సింహళాల మధ్య జరిగిన ఒడంబడిక పరంగా భారతీయులకు లంక ప్రతినిధుల సభలో కాబుగైదు స్థానాలు ప్రత్యేకించబడవచ్చునని లంక నియోజకవర్గ నిర్ణయాధికార సంఘం నేడు తాత్కాలికంగా నిర్ధారణ చేసింది.

ఈ సందర్భంలో నియోజకవర్గాల నిర్ణయం పౌరసత్వం దరఖాస్తుల పరిశీలనకు పిమ్మట జరగాలని సంఘం అన్నది.

ఢిల్లీ ఒడంబడిక పరంగా ఈ పరిశీలన రెండేళ్లలో ముగియవలసివుంది.

'డెయిలీ న్యూస్' ప్రశంస

కొలంబో, ఫిబ్రవరి 13—లంకప్రభుత్వ పార్లమెంటరీ పార్టీ ఢిల్లీ ఒడంబడికను నిన్న ధ్రువపరచడంపట్ల 'డెయిలీ న్యూస్' పత్రిక నేడు సంపాదకీయ వ్యాసంలో హర్షం వెలిబుచ్చింది.

ఒడంబడిక ఉభయదేశాల వివాద పరిష్కారానికి అనుగుణంగా వున్నదని కూడా ఈ పత్రిక అన్నది.

నజీబ్‌తో చర్చలకు చర్చిల్ వైముఖ్యం

లండన్, ఫిబ్రవరి 12—సూయజ్ కాలువ మండలం భవితవ్యంపై కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం ఈజిప్టు ప్రెసిడెంట్ జనరల్ నజీబ్‌ను లండన్‌కు ఆహ్వానించి ప్రధాని ఆయనతో చర్చలు జరపాలని లేబర్ పార్టీ సభ్యుడు మిస్టర్ వుడ్రో వ్యాట్ నిన్న కామన్సు సభలో చేసిన సూచనను ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ త్రోసిపుచ్చాడు.

"మీ సూచనవల్ల ప్రయోజనం కలుగుతుందనుకోను" అని ప్రధాని చర్చిల్ సమాధానం చెప్పాడు.

"ఎందుచేత?" అని లేబర్ సభ్యులు ప్రశ్నించగా "అది అంత టూకీగా చెప్పడానికి వీలులేదు. ఈ కథ అంతా మొదటి నుంచీ చెప్పవలసి వస్తుం"దని ఆయన అన్నాడు.

ఫరూక్ సేకరించిన కళాఖండాల వేలం

పాత పోస్టుబిళ్లలకు గిరాకీ

కైరో, ఫిబ్రవరి 12—ఈజిప్టు మాజీ రాజు ఫరూక్ సేకరించిన కళాఖండాల వేలం నేడిక్కడ ప్రారంభమైంది.

ఆయన భద్రపరచిన అపరూపమైన 19 వ శతాబ్దపు ఈజిప్షియన్ పోస్టుబిళ్ళలను వేలం వేయగా 15,306 ఈజిప్షియన్ పౌనులు వచ్చింది.

"సూయజ్ నుంచి బ్రిటిష్ సేనలు వైదొలగాలి"

సూడాన్ ప్రధాని ఉద్ఘాటన

ఖార్తూం, ఫిబ్రవరి 12—సూయజ్ కాలువ మండలం నుంచి బ్రిటిష్ సేనలు పూర్తిగా వైదొలగి పోయేవరకు సూడాన్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించినట్టు కాబోదని సూడానీస్ ప్రధాని మిస్టర్ ఇస్మాయిల్ ఎల్ అజారీ నేడిక్కడ ఉద్ఘాటించాడు.

సూడాన్‌కు స్వపరిపాలనాధికారం, స్వయం నిర్ణయాధికారం ప్రసాదించబడడానికి అనువుగా బ్రిటన్, ఈజిప్టుల మధ్య ఒడంబడిక జరిగి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేయబడిన సభలో ఉపన్యసిస్తూ ప్రధాని అజారీ ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు:

"ఈజిప్టు నిస్వార్థ కృషికి ప్రత్యుపకారంగా సూడాన్ దానికి విశ్వాసపాత్రంగా వుండగలదు.

"సూయజ్ మండలంలో ఇంపీరియలిజం తిష్ఠవేసుకొని వుండడం సూడాన్ స్వాతంత్ర్యానికి ప్రమాదకరమే కాగలదు."

ధూమపానం: శ్వాసకోశంలో కేన్సర్ వ్యాధి

లండన్, ఫిబ్రవరి 12—ధూమపానానికి శ్వాసకోశంలో కేన్సర్ వ్యాధి బయలుదేరడానికి సంబంధం కలదని ఒక బ్రిటిష్ వైద్య నిపుణుల్ల సంఘం నిర్ణయించినట్టు ఆరోగ్యశాఖామంత్రి మిస్టర్ మెక్‌లియోడ్ ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా నేడు కామన్సులో విశదం చేశాడు.

అయితే, పొగత్రాగుడు ఊపిరి తిత్తులలో కేన్సర్ బయలు దేరడానికి ఏ విధంగా ఎంతవరకు దారితీస్తుంది అనే విషయం మాత్రం ఇంకా నిర్ధారణ కాలేదట.

ధూమపానం, ముఖ్యంగా సిగరెట్లను కాల్చడం ఈ మహావ్యాధికి దారితీయగల ప్రమాదం వున్నందున పొగత్రాగవలదని వచ్చువారిని హెచ్చరించడం మంచిదని ఈ నిపుణులసంఘం తన నివేదికలో పేర్కొన్నది.

కాగా, ఆరోగ్యశాఖామంత్రి కామన్సులో పై ప్రకటనను చేసిన సమయంలో శ్వాస త్రాగుడువల్ల ఊపిరితిత్తులలో కేన్సర్ వస్తుందనడానికి తగిన ఆధారంలేదని బ్రిటన్‌లోని పొగాకు కంపెనీలన్నీ కలిసి ఒక సంయుక్త ప్రకటనను చేశాయి.

ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న ఈజిప్షియన్ రాయబారవర్గ నాయకుడు మహమ్మద్ సిద్దికీ మహమ్మద్ అంపెక్స్ పూనాలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈజిప్టు స్వయం నిర్ణయం హక్కుపట్ల కొంత ప్రజలకు పూర్తిగా సానుభూతి కలదన్నారు.

పుస్తు ప్రాంతాల ఏకీకరణ

పాకిస్తాన్‌కు ప్రతికూలం కాదని సమద్‌ఖాన్ పునరుద్ఘాటన

కరాచీ, ఫిబ్రవరి 11—బలూచిస్తాన్ గాంధీ ఖాన్ అబ్దుస్ సమద్ ఖాన్ నేడు కెట్టాలో తొలిసారిగా పత్రికా ప్రతినిధులగోష్ఠిలో ముచ్చటిస్తూ, పుస్తు మాతృభాషగాగల ప్రాంతాలను ఒక రాష్ట్రంగా నెలకొల్పాలని కోరడం పాకిస్తాన్ ప్రతికూలంగా పరిగణించరాదని పునరుద్ఘాటన చేశాడు.

పఠానులనుగుప్పిట్లో పెట్టుకొనడంకోసం బ్రిటిష్ అధికారులు ఒకే పుస్తు భాషా ప్రాంతాన్ని కొండజాతి ప్రాంతాలని, ఏజన్సీలని, సరిహద్దు ప్రాంతాలని, స్థిరపడిన ప్రాంతాలని, వాయువ్య రాష్ట్రాన్ని, బలూచిస్తాన్‌ను చీలదీశారని, ఈ కృత్రిమమైన సరిహద్దులు తొలగితే పఠాన్‌లకు లాభం హెచ్చుగా కలిగి, పాకిస్తాన్ కూడా బలపడుతుందని ఆయన అన్నాడు.

రష్యాతో వాణిజ్య ఒడంబడికలు

మద్రాసు, ఫిబ్రవరి 12—విదేశాలలో వర్తక సంస్థలతో జరుపుతున్న కాంట్రాక్టులు, ఇండియాలో విదేశ ప్రతినిధులు ధ్రువపరచిన గ్యారంటీలు అన్నీ కూడా ఇండియాలో కోర్టుల ఆధిపత్యానికి లోబడి ఉంటాయని వివరిస్తూ ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ నేడు దేశంలో వర్తక మండలులన్నింటికీ తెలియపరచింది.

అయితే, ప్రస్తుతపు రష్యా-ఇండియా వాణిజ్య ఒడంబడిక ననుసరించి, తాను గ్యారంటీచేయని వాణిజ్యపు కంట్రాక్టులకు తాను బాధ్యుడను కాజాలనని రష్యన్ వాణిజ్య ప్రతినిధి తెలియపరచాడని ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ నేడు ప్రకటించింది.

శుక్రవారం నాడు కాన్పూర్‌లో గాంధీజీ శ్రాద్ధదినం జరుపబడింది.

యజమానికి, కార్మికులకు సామరస్య సంబంధాలు

పనివారికి ఉల్లాసంగా వుండే పరిస్థితులను కల్పించాలని శ్రీ రాజగోపాలాచారి సూచన

మద్రాసు, ఫిబ్రవరి 12—

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడిక్కడ అఖిల భారతి కార్మిక సంక్షేమ ఉద్యోగుల సంఘం రెండవ వార్షిక మహాసభ రెండవ రోజు సమావేశంలో ప్రసంగిస్తూ, కార్మికులు తమ పనులను చేసుకు నేటప్పుడు ఉల్లాస పరిస్థితులను కల్పించవలసిందని విజ్ఞప్తి చేశారు.

రాజాజీ హాలులో జరిగిన ఈ సభలో దాదాపు ఒకగంటసేపు ప్రసంగిస్తూ, యజమానులకు కార్మికులకు మధ్య నిరంతరాయంగా జరుగుతూ వుండే సంఘర్షణలకు ఏకైక నివారణోపాయాన్ని సూచించారు.

శ్రమ విభజన ఇప్పుడు ఒక కొలికి చేరుకున్నదని, ఈ పరిస్థితులలో తాము చేస్తున్న పనిపట్ల కార్మికులకు ఎట్టి ఉత్సాహం లేకుండా పోతున్నదని రాజాజీ అన్నారు.

కార్మికులలో ఇప్పటి అలసత్వాన్ని తొలగించి తమ పనిపట్ల నిత్యోత్సాహాన్ని రేకెత్తించాలంటే చాలా పనులను తిరిగి సమ్మిళితంచేసి, సంతోషంగా ఉండడానికి వారికి అన్ని విధాలా అవకాశాలు కల్పించాలని ఆయన ఉద్బోధించారు. ఏ వేరో విడి భాగాలను విడిగా విడి కాకుండా మొత్తం స్వరూపాన్ని ఏకంగా ఉత్పత్తి చేసే విధానాన్ని అనుసరించాలని కూడా ఆయన అన్నారు.

ఈ ఫ్యాక్టరీలన్నీ కార్మికులకే చెందగలవని చెప్పడంలో ప్రయోజనం ఏమీ లేదని, తమకు ముట్టేజీతాలు మాత్రమే తమ స్వంతమని ఆ కార్మికులకు తెలుసునని కూడా రాజాజీ అన్నారు.

నేటి సమావేశానికి ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు కూడా వచ్చారు.

కార్మికులకు, యజమానులకు మధ్య నిరంతరాయంగా సంఘర్షణలు జరుగుతూనే వున్నాయని, ఈ సమస్య, ఎప్పటికప్పుడు తాత్కాలికంగా పరిష్కరించబడినట్టు కనబడినప్పటికీ తిరిగి తలఎత్తుతూనే వున్నదని రాజాజీ అన్నారు.

ప్రపంచ త్వరిత గతిని మారిపోతున్నదని, అసలు జీవితమంటేనే విభిన్నశక్తుల సంఘర్షణ అని రాజాజీ అన్నారు.

మానవులకి సంతోషాన్ని సౌఖ్యాన్ని ప్రసాదించడానికి వినియోగపడగల వస్తువులను ఉత్పత్తి చేయడానికి తామందరూ కృతనిశ్చయాల మయ్యామని, ఇందుకు పరస్పర సహకారం చాలా అవసరమనే సంగతి కొంచెం ఆలస్యంగా అయినప్పటికీ గుర్తించడం జరిగిందని అన్నారు.

ఇప్పటి పరిస్థితులలో మానవుల మధ్య పరస్పర సహకారాన్ని సాధించడానికి ఉత్తమ మార్గం భారీ ప్రమాణంలో ఉత్పత్తులను తగ్గించుకోవడమేనని ఇందువల్ల అసూయలు, యుద్ధాలు కలగడానికి అవకాశం ఉండదని, అందువల్ల మానవజాతి ఇప్పటికంటె ఎక్కువ సుఖపడగలదని రాజాజీ అన్నారు.

అయితే, వెనకటి రోజులు తిరిగి రావు కనుక భారీ పరిశ్రమలను త్రోసి రాజనడం కష్టం కనుక మానవులమధ్య పరస్పర సహకారాన్ని సాధించడానికి ఉత్తమ మార్గాలను అన్వేషించవలసి వున్నదని అన్నారు.

కార్మికులు, యజమానుల మధ్య పరస్పర సహకారాన్ని సాధించడంకోసం ఇప్పటికి అనేకమంది అనేక విధానాలను సూచించారని అన్నారు. చేసిన పనినిబట్టి జీతాలు చెల్లించడం మంచిదని కొంతకాలం సూచించబడగా కొంతకాలం అయ్యేవరకే అందువల్ల మేలుకన్న కీడే ఎక్కువ అయిందని, ఆ తరువాత లాభాలలో వాటాలు పంచిపెట్టడంవల్ల మేలు కలుగుతుందని ఆశించగా, అందువల్ల కూడా ఎట్టి ప్రయోజనం లేకపోయిందని, బోనస్‌లు ఇవ్వడంవల్ల ఒకటి రెండు సంవత్సరాలు సత్ఫలితాలు కలిగినప్పటికీ ఇప్పుడది కరువుభత్యంవలె శాశ్వత భాగమైపోయిందని వివరించారు.

ఏమైనప్పటికీ పరిశ్రమలలో తాను బానిసలను మాత్రమే కాని భాగస్వాములను కాదని, తమకు జీతాలు కార్మికులు మాత్రమే తమ స్వంతమని గుర్తించారు.

కుటీర పరిశ్రమలలో కార్మికులకు తమ కృషి ఫలితాలను చూచి గర్వించే మహదవకాశం కలదని, భారీ పరిశ్రమలలో అట్టి అవకాశం కార్మికులకు లేకపోలేదని అన్నారు.

కార్మికులకు తాము చేస్తున్న పనియందు ఉత్సాహం కలిగే పరిస్థితులను కల్పించాలని ఉద్బోధించారు. ఈ కృషిలో కార్మిక సంక్షేమశాఖ ఉద్యోగులు కార్మికుల మనస్తత్వాన్ని కనిపెట్టి వారికి పనిలో ఉల్లాసాన్ని కల్పించాలని అన్నారు.

అనంతరం వివిధశాఖల సమావేశాల అధ్యక్షులు ప్రసంగించారు.

ఆరోగ్యం, కార్మిక సంక్షేమ కృషి శాఖ అధ్యక్షులు డాక్టర్ యు. కృష్ణారావుగారు ప్రసంగిస్తూ, ఫ్యాక్టరీలలో ఎక్కడ తొక్కిడి లేకుండా చూడాలని అన్నారు.

మేనేజిమెంటు, పరిశ్రమలలో శిక్షణ శాఖ సమావేశానికి అసోసియేటెడ్ సిమెంట్స్ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ కర్నల్ హనీ అధ్యక్షత వహించారు.

బెంగుళూరులో ఇండియా టెలిఫోన్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఆర్. నటరాజన్ ప్రసంగిస్తూ, జీతాల నిర్ణయాన్ని గురించి మాట్లాడారు.

పరిశ్రమలలో యజమానులు, కార్మికులసంబంధాలనుగురించి ఇండియన్ అల్యూమినం కంపెనీ లిమిటెడ్ సిబ్బంది శాఖ మేనేజర్ శ్రీ పి. ఎస్. కృష్ణపిళ్ళైగారు ప్రసంగించారు.

అనంతరం ఈ సమావేశం రేపు ఉదయం 9.30 కి వాయిదా పడింది.

చెన్నపురి

మద్రాసు, ఫిబ్రవరి 13— ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవ రెడ్డిగారు ఫిబ్రవరి 15 వ తేదీ సాయంత్రం 4-15 గంటలకు వివేకానంద కాలేజి సెంట్రల్ హాలులో ఉపన్యసిస్తారు. ప్రొఫెసరు జి. వి. వి. సుబ్బారావుగారు అధ్యక్షత వహిస్తారు. వివేకానంద కాలేజి, తెలుగు భాషాసమితి వార్షికోత్సవం సందర్భంలో ఈ సభ ఏర్పాటు చేయబడింది.

ఆంధ్ర గవర్నమెంటు ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంఘం ప్రారంభోత్సవం ఫిబ్రవరి 15 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నుంగంబాక్కం, లిట్లాండ్ గేట్ రోడ్డులోని 20 వ నంబరు భవనంలో జరుగుతుంది. ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

చెన్నపురి ఆంధ్ర మహాసభ సభ్యులు ఫిబ్రవరి 14 వ తేదీ సాయంత్రం 6 గంటలకు మ్యూజియం థియేటరులో "పెళ్ళి తాంబూలాలు" అను తెలుగు సాంఘిక నాటకాన్ని ప్రదర్శిస్తారు.

అఖిలభారత సినీ టెక్నీషియన్ల కౌన్సిల్ సభ్యులుగా కొత్తగా ఈ దిగువవారు నామినేట్ చేయబడ్డారు. వెస్టరన్ ఇండియా సినిమాటోగ్రాఫర్స్ సొసైటీ (బొంబాయి) తరపున శ్రీ నితిన్ బోసు, శ్రీ కృష్ణగోపాల్ గార్లు, బెంగాల్ సినీ టెక్నీషియన్ల సంఘం తరపున శ్రీ పశుపతి ఛటర్జీ, శ్రీ మధుశీల్ గార్లు. వీరితో కార్యవర్గం సభ్యులు మొత్తం 13 మంది అయ్యారు. ఇంకా ఇతర సినీ టెక్నీషియన్ల సంఘాల ప్రతినిధులు కూడా నామినేట్ చేయబడతారు.

ఎస్. ఆర్. పి. డి. హైస్కూలు విద్యార్థులు ఫిబ్రవరి 14 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆర్మీనియన్ వీధిలోని సెయింట్ మేరీ హాలులో ఓల్డ విద్యార్థుల విధి సహాయార్థం "కరుణామయి" అను తెలుగు నాటకాన్ని ప్రదర్శిస్తారు.

మద్రాసు గవర్నరు శ్రీ శ్రీప్రకాశ, సోవియెట్ కళాకారుల సమక్షాన ఫిబ్రవరి 14 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు అడయారులోని కళాక్షేత్రంలో శ్రీమతి రుక్మిణీదేవిగారు భరతనాట్యం ప్రదర్శిస్తారు.

మద్రాసు గవర్నరు శ్రీ శ్రీప్రకాశగారి సమక్షాన రాజాజీహాల్లోని కళామండపంలో ఫిబ్రవరి 15 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు రష్యన్ బ్యాలెట్, జానపద నృత్యాలను ప్రదర్శిస్తారు.

శ్రీకాకుళం ప్రజాపార్టీ కమిటీ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 6— నేడు ఇచ్చట ఆంధ్ర ప్రజాపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పులిశెల సీతారామయ్యగారు ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాకుళం పట్టణ ప్రజాపార్టీ అడ్హాక్ కమిటీ ఏర్పడినది. ఈ క్రిందివారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడ్డారు:— శ్రీ బరాటం వెంకట రమణయ్య శెట్టి (అధ్యక్షులు), శ్రీ టి. నీలాద్రిరావు (ఉపాధ్యక్షులు) శ్రీ చల్లా అనంతం, శ్రీ లంక సూర్యప్రకాశరావు గార్లు (కార్యదర్శులు), మరి ఏడుగురు సభ్యులు. ఫిబ్రవరి 14, 15 తేదీలలో ఆంధ్రరాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని శ్రీకాకుళం ఆహ్వానించడానికి పై కమిటీ తీర్మానించింది.

కావలెను
స్క్వేర్‌వర్ధ్ నగదు రశీదులు
స్టాకు చేయుటకు
అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను
రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను
కమీషన్ 10%
సొమ్ము ముందుగా పంపవలెను
పైకముతోవహా ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.
స్క్వేర్‌వర్ధ్స్ లిమిటెడ్, డిపార్టుమెంట్ సి. ఆర్.,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్ మద్రాసు 2

బహిష్టు ఆగినదా?
"దేవీ మాత్రలు" (Registered by the Central Drugs Laboratory Govt of India under No. ODL/888) ఏ కారణమువల్లనైనను, ఎన్నినెలలుగా నైనను ఆగిన బహిష్టును అతిశ్రమముగాను గ్యారంటీగాను అతిసులభముగాను వెంటనే జారీచేయును. వేనవేల ప్రశంసాపత్రములు పొందిన గ్యారంటీగల దివ్యఔషదము. నకిలీ మందులను వాడి మోసపోకుడు. ధర (Ordinary) రు. 8-8-0. (Special) కొన్నినెలలుగా ఆగిన వారికి రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకము.
గర్భనిరోధం
"ప్రెక్ పిల్సు" (Regd. No. 266) సంతానము కోరనివారు 12 రోజులు సేవించిన శాశ్వతముగా 6 సం॥లకు గర్భముకలుగదు. బహిష్టు మామూలుగా వొస్తూవుంటుంది. వేనవేల ప్రశంసాపత్రములు పొందిన గ్యారంటీగల ఔషదము. ధర రు. 12-0-0. వి. పి. పి. ప్రత్యేకము.
SEENU & CO., P.B. 1638( )MADRAS-1.



ఇటీవల నెల్లూరులో ప్రథమ ఆంధ్రరాష్ట్ర పంచాయితీల మహాసభకు వచ్చిన ప్రతినిధులు

కర్ణాటకం, హిందూస్థానీల సంప్రదాయాల సామరస్యం

సాధించడానికి ఇతోధికంగా కృషి జరగాలని కాకినాడ సరస్వతీ గానసభ ప్రథమ పండిత పరిషత్తులో శ్రీ అనంతకృష్ణ శర్మగారి విజ్ఞాపన

కాకినాడ, ఫిబ్రవరి 13—

"నిజం చూడబోతే సంగీతకళ భాషల హద్దులను మీరింది. భాషలో నే ఇంచుమించుగా పుట్టి పెరిగినా, దాని నిర్బంధాలన్నిటినీ ఇది క్రమంగా వదిలించుకున్నది. భావాలను వెలువరించడంలో భాష చేతకాక నిలిచినప్పుడు, సంగీతం తన పని మొదలుపెట్టుతుందని భావుకులంటారు." అని నిన్న శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు కాకినాడ సరస్వతీ గానసభ మొదటి పండిత పరిషత్తుకు అధ్యక్షత వహించి చేసిన ఉపన్యాసంలో చెప్పారు.

ఆయన తన ఉపన్యాసంలో ఇలా తెలియజేశారు:—

"అసాధారణమైన ఈ అధ్యక్షతా గౌరవాన్ని నాకు ప్రసాదించిన మీకందరికీ నా అనంత ధన్యవాదాలు, నమస్కారాలు సమర్పిస్తున్నాను. ఏబది సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా సంగీతకళకు సేవ చేస్తూవున్న శ్రీ సరస్వతీ గానసభ వారు సువర్ణమహోత్సవాన్ని జరిపే శుభసమయంలో సంగీత విద్వత్పరిషత్తు ఒకటి ప్రారంభించి నడిపే ప్రయత్నం చేసింది. ఇది చాలా అభినందనీయమైన విషయం. ఇట్లు ప్రారంభమైన ఈ పరిషత్తు ఉత్తరోత్తరా భరతఖండంలో భారత సంగీతకళకు స్థానమూ విలువా అసాధారణంగా సంపాదించి పెట్టగలదని దేశమంతా ఆశతో ఎదురుచూస్తూ వున్నదంటే అందులో వింత యేమీలేదు; అట్టి నమ్మకం కలవారిలో నేను ఒకణ్ణి.

"కవిత్వం, చిత్రకర్మ, నాట్యం, నృత్యం, శిల్పం మొదలైన మహాకళలకు సంకేతముకే మితి కలదు. ఉన్న వస్తువులను వ్యక్తులను, కథలను, సందర్భాలను ఆధారంగా తీసుకొని, ఉండగలిగినవాటిని ఊహించి, ఉండదగినవాటిని భావించి చేసే పనులవి. కనుక ఏదో ఒక భాష, మతం, జాతి, ఇత్యాది కంచెలకు లోబడే అవి నడవవలసివుంది. సంస్కృతభాష తెలియనివానికి వాల్మీకి వ్యాసాదులలోని రసికత్వం ప్రభావం సుగ్రహం కాదు. ఇదే మతం, జాతి, వ్యక్తి మొదలైన సంకేతాలమీద ప్రజల పరిచయం, అభిమానం, ద్వేషం, ఈ నాటికీ ఇత్యాది భావాల ప్రాకయించే ఆయా కళల వస్తువు వ్యాపిస్తుంది. కాని, ఈ సంకేతాల సంకర్యం తీసుకోగలిగింది సంగీతం మొక్కటే. సంప్రదాయక్రమంగా శోధించుకొని తెలుసుకొన కలిగిన ధన్యాత్ములు కొందరు అన్ని కళలయందును ఈ స్వాతంత్ర్యాన్ని సాధించుకోగలరు. కాని, ప్రజాసామాన్యానికి అలాంటి ఆత్మస్వాతంత్ర్యాన్ని తక్కిన అన్ని కళలకంటే సంగీతం త్వరగా అందించగలదు.

"సంగీతానికి మొదటి మూలద్రవ్యం నాదం. పరిశీలనలో తెగిపోగల నాదాన్ని విన్నప్పుడు, ఎవరికైనా ఎప్పటికైనా చెవి, ఆపక్కవాలి విశ్రాంతి సంభవిస్తుంది. భిన్నభావాలకు కల పరస్పర సంవాదం ఈశ్వర సంకల్ప సిద్ధమై మనల నాకర్షిస్తుంది. షడ్జం ఆధారంగా తీసుకొని అంతర గాంధారమో పంచమమో పలికితే ఆ రెంటికీ కల అసాధారణ సౌహార్దాన్ని తెలిసీ యో తెలియకో అనుభవించి ఆనందించే ప్రకృతి అందరికీ కలదు. ఇట్టి సంగీతానికి రెండవ మూలవస్తువైన లయమూ నిన్న మొన్నటాన మనలను తనప్రక్కకు తిప్పుకోగలదు. ఈ రెంటి సమ్మేళనంవల్ల సిద్ధమయ్యేది ఒక వింత ప్రపంచం. దీనిలో అక్షరమయమైన శబ్దాలు లేవు, వాటితో సంకేతింపబడిన అర్థాలూ లేవు. కనుక ఆ శబ్దార్థాలతో తెలుసుకోగలిగిన జాతి, వ్యక్తి గుణము, క్రియ మొదలైన భేదాలుండవు. దానికలంగా ఇది మనది, ఇది ఇతరులది, ఇది పుణ్యం, ఇది పాపం, ఇత్యాది లౌకిక భావాలు దేనికీ ఇందులో చోటు లేదు. ఇందులో మనమంతా గ్రహించేది ఒకటే: అనిర్వచనీయమైన, అనుభవైకవేద్యమైన 'అమృతా మూర్తయః కలాః' అని భవభూతి చెప్పిన పరమార్థ ప్రతీకం. కళలకన్నిటికీ ఇదే పరమార్థమైనా సంగీతంలో దీనిని సాధించినంత సులభంగా స్వచ్ఛంగా తక్కినవాటిలో సాధింపలేము అనుట సత్యం. ఈ రహస్యం తెలుసుకొని గమనించే ప్రాచీన భారతీయ దివ్యదృష్టులు ఈ కళను సర్వజనీనంగా సర్వతోముఖంగా వ్యాపింపజేసిరి. శుభాశుభ కార్యాలు, వృత్తులు, వేడుకలు అన్నిటికీ సంగీతంతో సంబంధం కల్పించుకొనిరి. నాద కాల లయముల మరుగులో మెరుగులొలచి చూచి, చూపి, ప్రజాజీవితంలో ఈ కళకొక స్థిరమైన గౌరవాన్ని ఆత్మీయతను స్థాపించిరి. నాట్య శిల్ప సాగరాలు కూడా, రెండు వందలయేండ్లు తిప్పను చేరి తక్కిన భారతీయ శాస్త్రాలనూ కళలనూ ఎంతో పాడుచేసినా, ఈ కళను కదలించలేక పోయింది. దీని మూలమంత దృఢమైనది, దీని శక్తి అంతబలమైనది. బండి గురువింద రీతిగా ఈ కళ కొండంత మృదువుకో అంత కఠినమైనది. కొండలలోని గంధశిలలను కూడా మెత్తనిగా చీల్చి ప్రవాహమూ పాలయూ పెరిగెను.

"కాని, ఇటీవల దీనిబలం కొంత శిథిలమైనది. ఎంత దృఢమూలమైన చెట్టయినా దేవుడు వర్షించక, మనుష్యులు పోషించక పోతే ఉజ్జీవనంగా ఉండగలదు? పూర్వాచార్యులు ప్రసాదించిన భావసామ్రాజ్యం మూలాని కొన్ని యేండ్లుగా మనవారు దీనియందలి ప్రతి లోపాలను గొంతవాన్ని బహిరంగంగా చూపుకొనడానికి సిద్ధపడుతూ వుండేవారు. హృదయాన్ని మరుపుకొని ఈ కళను నిందించినవారూ, నిరుత్సాహపరిచినవారూ ఎందరో మనవారే ఉండిరి. ఇప్పుడూ అందరూ లేకపోలేదు. దేవుడు మంచి స్వాతంత్ర్యమునను ప్రసాదించినా, మనవారికింకా సంగీతమందు ఆత్మీయతా శ్రద్ధా, దానికి దోహదంచేసే ఉత్సాహమూ తిరిగినంత పుట్టలేదు. శిథిలమైన ఆత్మగుణ సూత్రాలను సరిదించే ప్రయత్నాలు చాలక ప్రతిపనికీ స్వార్థదృష్టి పెరిగి రాజకీయ, సాంఘిక రంగాలలో విద్యల విశిగా పరిక్రించే అవకాశాలూ, అనుకూలాలూ ఎక్కువ కావడం చేతను, చిన్న చిన్న పక్షాలమైనా గుంపులమీదా సహజంగానో కృత్రిమంగానో యేర్పడిన అభిమానాలు ఉద్రేకాలను పొంది ఉదుకెత్తించడం చేతను, మన దేశంలో ఇప్పుడు త్యాగబుద్ధి సామాన్యంగా మందగించింది. త్యాగం లేనిది తపస్సు సాధ్యం కాదు. తపస్సు చేయనిది యే కళా స్వాధీనం కాదు: మరి సంగీతంవంటి కళ అలౌకికమైన కళ మాట చెప్పనక్కర లేదు.

కర్ణాటక, హిందూస్థానీ విభేదాలు

"విశ్వజనీనంగా హృదయాన్ని సంస్కరించే శక్తి సంగీతానికి మున్నంత మరే కళకూ లేదు గదా. అటువంటి దానినే ఇప్పుడు వివిధ దేశకాల్పనికులుగా ప్రిమించి చీలికలుగా చేసుకొనుండడం మనం చూస్తున్నాము. దేశ దేశాలలో మూల మూలలలో వున్న గానరీతులన్నింటినీ ఏకముఖం చేసి పరస్పర రమణీయంగా ఒక కళగా దిద్దితీర్చిన మహనీయులు భరతమతంగాదులు: వీరు మన మార్గసంగీతాన్ని దేశీసంగీతానికి త్యాగం చేయడానికైనా సిద్ధపడినవారు; శాస్త్రం విపులంగా రచించినా లక్షణానికంటే లక్ష్యమే ఈ కళలో ముఖ్యమని నిర్ణయించి చూపిన ఉదారహృదయులు వారు. ఐనా ఇటీవల శతాబ్దాలుగా భారతసంగీతకళలో హిందూస్థానీ-కర్ణాటకం అని రెండు భిన్నమార్గాలేర్పడినవి. ఆ పేర్లు రూఢి కెక్కినంతవరకు ఏ ప్రాచీన లక్షణ గ్రంథంలోనూ కానరావు. రెంటికీ మూలలొకటైనా లౌకికమైన అభిమాన విశేషంవల్ల స్థూలంగా కొంత భేదం ఏర్పడింది. రెంటికీ, హిందూస్థానీ పద్ధతిలో నాదము ఎక్కువగా సాధింపబడుతుంది. కర్ణాటక సంప్రదాయంలో లయను ఎక్కువగా సాధిస్తారు. దీని ఫలంగా దానిలో శుద్ధస్వరాలూ దీనిలో గమకబద్ధస్వరాలూ ఎక్కువ ప్రచారం సంపాదించుకొన్నవి. హిందూస్థానీ కంటే మన సంప్రదాయం ప్రాచీనమైనదనీ, పవిత్రమైనదనీ, కొందరనుకోవడం అవిచార రమణీయమైన మాట. ఈ రెండు సంప్రదాయాలూ అనూచానంగా ఎంతో పరస్పరం ఇచ్చి పుచ్చుకొన్నవి. ఇప్పటికీ యిచ్చుపుచ్చుకొనే అవసరం సమీపానికి వస్తున్నది. ఇటువంటి సమయంలో కర్ణాటక సంప్రదాయంలో చిక్కులు పెరిగిన మూలాన చీలికలూ పీలికలూ కలిగే అపాయం గోచరిస్తూ ఉన్నది. దీనికి ముఖ్యమైన మూలం ఈ సంప్రదాయంలో తెలుగు పాటలే యెక్కువ వ్యాప్తిగలిగి వుండడం. తెలుగువారికది గర్వకారణమైంది. 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని యెవడో ఎప్పుడో అన్నాడు. "దేశభాషలందు తెలుగు లెస్స" అన్న పాతమాట వుండనే వున్నదిగదా. ఇటలీభాష నెరిగిన తెలుగువారెందరున్నారో నాకు తెలియదు. మరి మన దేశభాషలందైనా తగినంత పరిచయం కలిగినవారిలో తెలుగును పోల్చిచూచుకోగలవారు ఆంధ్రదేశంలో ఎక్కువమంది ఉండరు. ఇతర భాషల విషయంలో ఆంధ్రుల కున్నంతటి అలక్ష్యమూ, ఉదాసీనతా సామాన్యంగా తక్కినవారికి లేదనుకుంటాను. అట్టిస్థితిలో పై రెండు మాటలూ సమయుంపచ్చినా, రాకున్నా పారాయణంచేసి పరితృప్తిపడేదే మనలో చాలా వాడుకైనది. సంగీతానికి తెలుగువంటి భాష లేదంటూ వుండడమూ పరిపాటి. ఇందువల్ల కర్ణాటకులూ, అరవవారూ ఉద్దేశించి త్యాగరాజస్వామి మొదలగు వారి రచనలకే తెలుగు నేర్చుకొని బహిష్కరించే పనులున్నూ చేస్తున్నారు. అసలు ఈ పేరే కర్ణాటకం కాబట్టి, 'కేకాలకాలంనుంచీ పేరెరిగిన నాదవిద్య అంతా మేము చేసి చేసి మాకు లీనమిచ్చింది' అని భుజాలు తట్టుకుంటున్నవారూ ఉన్నారు. అందరికంటే కావ్యకోయిలు ఆరవవారు. అక్షరములకై రాజాగారి పుణ్యాన్న చల్లగా ఆ విశ్వాసం పరిమళంలో తమిళము తెప్పు తక్కిన భాషల పాటలకే చోటులేక చేసినారు. అనూచానంగా తమదే ఒక సంగీతపద్ధతి ఉండేదని యే కాలపు మాటనో యుక్తులు పన్ను కొని ఊహిస్తున్నారు.

"నిజం మాటలో కే సంగీతకళ భాషల హద్దులను మీరింది. అంటే భాషలవల్లనే ప్రతీక మతం, జాతి, కులం ఇత్యాది మేడలన్నీ మీరినట్లు మాటేకదా. భాషతో నే ఇంచుమించుగా పుట్టి పెరిగినా దాని నిర్బంధాలన్నింటినీ ఇది క్రమంగా వదిలించుకొన్నది. భావాలను వెలువరచడంలో భాష చేతగాక నిలిచినప్పుడు సంగీతం తన పని మొదలు పెట్టుతుందని భావుకులంటారు. నిజమే. పాట విన్నప్పుడు వచ్చే అనుభవాలను మాటలతో వ్యాఖ్యానం చేయబోయేది వ్యర్థమైన అవివేక ప్రయాస. కాని, సంస్కారం చాలని శ్రోతలపాలికి సంగీతం శ్రవణేంద్రియ తృప్తికి మాత్రం ఉపయోగిస్తుంది. భావమయంగా చేసిన రచనకు రాగతాళాలు వట్టి వన్నెపూతలుగా మాత్రం వారు గ్రహిస్తారు. కాబట్టి సంగీతకళ అట్టివారి తృప్తికి కొంత భక్తో, శృంగారమో, నర్మమో నీతో బోధించే కావ్యరచనను ఇంకా అప్పుడప్పుడు ఆశ్రయిస్తుంది. ఇది అట్టి అపక్వహృదయుల విషయంలో అదిమాటే అనుగ్రహమే కాని దీనుకాదు. కాని కళాసికుల, తపస్వుల, ముఖ్యధర్మం, అట్టి అపక్వుల బుద్ధినీ, హృదయాన్నీ క్రమంగా ఉత్తరోత్తర వికాసింగా సంస్కరించడమే తప్ప వారి అంతస్తుకు దిగి, వారు కోరింది మాత్రమిచ్చి, దక్షిణ తీసుకొని పోవడం కాదు. జీవనార్థంగా కళ నుపయోగించుకోడం దోషం కాదు. కాని, కళాకోవిదులు పరాయణం మాత్రం లోకోజ్జీవనానికై లోకసంగ్రహం చేయదగును. పూర్వకాలపు సంగీతవిద్వాంసులందరూ తమ విద్యతో జీవించినవారే. వారు ద్రవ్యం తీసుకొని చేసిన కచ్చేరీలకంటే రామోత్సవాలు, కృష్ణోత్సవాలు, గణపతి నవరాత్రులు, దేవీ నవరాత్రులు, ప్రదోష పూజలు మొదలైన పర్వ వేళలలో భగవత్ప్రీతిగా పరార్థంగా ఇంటా బైటా చేసిన కచ్చేరీలు ఎన్నింటో యెక్కువ. సంగీత కళలను పట్టి సంతసాగుగా మారుస్తున్నారు. "సంగీత రసపీయూషపై వాత్మం భరితో దితో" అను సిద్ధాంతం వారు మన్నించి ఆదరించింది. నరికమమైనా ఎరుగని సామాన్యజనానికి ఈ రూపంగా వారు కలిగించిన సంస్కారం అసాధారణమైనది. ఇట్టి చిత్తవృత్తి సంగీతవిద్వాంసులలో ఇప్పుడు ముందగించింది. రసిక ప్రజలలోను రమ సహజమైన స్థూలాభిరుచిని గంభీరంగా, విశాలంగా పెంచుకోవలెనే ఉత్కంఠకూడా క్షీణించింది. ఓడదగినమైన కర్మ రేతో వారూ, ఇంద్రియక చాపల్యంతో వీరూ, నూతనత్వాన్ని వెతుకుతున్నారు. సౌందర్యములను అన్వేషించే అవశ్యకతా, ఓర్పూ, సాధనా విద్వాంసులలో కరువౌతూవున్నది. అది వచ్చినప్పుడు హృదయ సంవాదం చూపే సంస్కారం కలవారు రసికులలో కరువౌతున్నారు. అపవాద భూతులైన కొందరు పెద్దలను వదలితే ఇప్పటి సంగీతకళకు ఇదిసామాన్య స్థితి. రేడియోవారి దర్శాన ఇప్పుడు ఇదివరకటికంటే సంగీతకళ ఎక్కువ విరివిగా ప్రసరించింది. వేలకొలదిగా గాయకులూ, వాదకులూ తయారౌతున్నారు.

"కాని, రేడియోవారు అనేక కారణాలచేత ఈ కళలలో పెరుగుతూ వుండే పల్లవులాన్ని అరికట్ట లేకున్నారు. సర్కారువారిచే ఈ కార్యము ఎప్పటికీ తృప్తికరంగా సాగదని మొదటే మనవిచేసినాను. నా లేకాదర్శాన్ని చేయవలసినా గంభీరు సూత్రాలూ, నియమాలూ, గమనికలూ అడ్డు తగులక మానవు. అందులో ప్రజాసత్తాక రాజ్యాంగం కల యీ కాలంలో ఆశక్తులుకే యెక్కువ. ఒక విషయం మీద పక్షపాతం చూపితే తక్కిన విషయాల వారికందరికీ అతృప్తి, అసూయా బహిరంగంగా పెరిగిపోతుంది. పూర్వకాలంలో కూడా రాజులే కళల పోషణాన్ని స్థాపించిరనుకోవడం కూడా పూరా నిజం కాదు. స్వతంత్రులైన రాజులందరికీ కళలలో గాని, శాస్త్రాలలో గాని సూక్ష్మ గ్రహణ శక్తి వుండేదనలేము. వారికి ద్రవ్యమూ, ఔదార్యమూ, స్వతంత్రమూ వుండేవనికనుక, తమకు తృప్తి నిచ్చిన వారికి చక్కగా కనకాభిషేకాలు చేసి పోషించిరి. కాని, ఆ అదృష్టం ఏ కొందరికో దక్కు విద్వాంసులందరికీ లభించలేదు. రాజులలో పరిష్కారం మందిని కలవారొక్కరైతే అపక్వసంస్కారులూ, అల్పసంస్కారులూ లెక్కకుమించి ఉండిరి. అట్టివారి పోషణలో కలసిన విద్వజులూ, కళలూ, అపక్వంగానే, అల్పంగానే ఉండక తీరలేదు. సంగీతకళలోనే శృంగారపదాలూ, జావళ్ళూ, యక్షగానాలూ పిచ్చిపిచ్చిగా పచ్చిపచ్చిగా తెలుగులో ఎందరు కవుల ప్రాబల్యాలుగానో పెరిగిపోయినవి గమనించిరి. వారికి ఈ మాట పత్రికా పరిచయం చక్కబోదు. మరి ఆ కాలములోనూ అన్నికళలకే సంగీతకళకు కూడా మహోన్నతదశను సంపాదించినవారు ప్రజలలో లోకకల్యాణ దృష్టిగల రసికపుణ్యులైనవారే. త్యాగరాజు, ముద్దుస్వామి దీక్షితులు మొదలైన మహానుభావులు సాధించిన కళాసిద్ధులకు ఏ రాజుగానీ కారణం కాదు కనుక నేను గూడా ఆవిధమైన అభ్యుదయాన్ని సంగీతానికి సంపాదించగలవారు ఈ సరస్వతీ గానసభా సమూలవంటి స్వార్థత్యాగులైన మహనీయులే.

"ఈ సభవారు ఆంధ్రదేశంలో మద్రాసు సంగీత పరిషత్తువంటి పరిషత్తు ఒకటి స్థాపించే ప్రయత్నం చాలా అభినందనీయమైంది. 26 సంవత్సరాలకు పైబడి మద్రాసు పరిషత్తువారు సంగీతకళకు చేసిన, చేస్తూవున్న సేవ, అందుకై వారు చూపుతూవుండే ఓర్పూ, సాహసం అసాధారణమైనది. వారి ననుకరించేటి వారి గౌరవానికీ, మన ఉచితజ్ఞతకూ సాక్షి కాగలదు. మనకు అచంచలమైన స్వాభిమానంకలదు. కావ్యరంగంలో మాకే చోరవ అమితంగా కలదు, సాంప్రదాయంగా, చారిత్రకంగా సాధించిన అసాధారణ కళాసిద్ధి కలదు. సమయం వచ్చి ఎంతకైనా సిద్ధపడే త్యాగశక్తి కలదు. తెలిసి తెలియలో ఎవరికీ తీసిపోని తీవ్ర కలదు. హాసముతో కూడిన ఆత్మవిశ్వాసం కలదు. సంపుకుమనే ఆత్మ సంస్కారమొకటి మనలో కొదువ తక్కువ అని చెప్పక తీరదు. అది చాలినంత లేకపోతే జీవితంలో ఎక్కడగాని తపస్పరాయణం గోచరించదు, తిపస్సు సిద్ధించదు. సహజమైన ఇంద్రియచాపల్యాలు మాత్రం ప్రబలించి కొన్ని రుచులు మనుష్యులను ఆడించగలవంతే. ఆంధ్రులలో ఈ లోపం కూడా చాలా ఇటీవల సంభవించిందేమో నానమ్మిక. కాకపోతే సంగీతకళాప్రపంచ మొకదానిలోనే అన్నమయ్య, త్యాగరాజు, క్షేత్రయ్యవంటి తపస్సిద్ధులు పుట్టే సంభవం లేదు. అనేకులలో కూడా శ్రీ హరినాగభూషణం పంతులుగారు, వేంకటస్వామి నాయుడుగారు, కీ॥ శే॥ రామకృష్ణయ్య పంతులుగారు వంటి తపోనిష్ఠ లవతరించినారంటే దానికి కారణం మనలో అనూచానంగా వేరూని వచ్చిన ఆనయము సంప్రదాయమే అనకతీరదు. ఈ సదయము నిష్ఠ చాలక పోవడం చేతనే ఆంధ్రులలో సామాన్యంగా మా రాయలసీమ వారిలో ముఖ్యంగా, సంగీతకళయందు అభిమానమూ, రుచి, వ్యాసంగమూ ప్రోత్సాహమూ పల్చనైపోయింది.

"ఈ కారణంచేతనే మనవారికి సామాన్యమైన హిందూస్థానీ పలుకుబళ్ళమీదా, ఏదో స్థానికవి చేసిన సినిమా వినసులమీదా మోజు బలిసిపోయింది. హిందూస్థానీ పద్ధతిమీద నాకు గౌరవానికి కొదవలేదు. అందులో అబ్దుల్ కరింఖాన్, బడేగులాం అలీఖాన్ వంటి మహాతపస్వుల పాటూ, వాయింపు విని పరవశమైనవారిలో నేను ఒకణ్ణి. కర్ణాటకమూ హిందూస్థానీ పరస్పరం ఇతోధికంగా సహకరించుకొంటూ కట్టకడపట రెండూ భేదంలేక కలిసిపోవలెనని కలలు కనేవాణ్ణి నేను. కాని నాట్య కృతులు వ్యాసంగంచేసే మాటు మృదంగం 'తిదిగిణతోం' లను వర్ణించి విద్వాంసుల మనుకొనేవారూ, వారిని మెచ్చుకొని కరతాళధ్వనులు చేసేవారూ కర్ణాటక సంప్రదాయంలో వున్నట్లే, తీయగా పాడి స్వరాలను శ్రుతిలో చేర్చి, మేళాన్ని మీరిన అన్యస్వరాలు కలుపుతూ రెండు అర్థంతాలు లేని తానాలు విసరితే హిందూస్థానీ అయిపోయిందని తృప్తిపడే గాయకులూ, శ్రోతలూ, అక్కడా ఇక్కడా కలరు. చలిపిడత్తులు కర్ణాటకం త్వరలో చెప్పితే చెవుల చాపల్యం హిందూస్థానీ తీరుస్తుంది. ఆ కంటికోమా ఇంద్రియాధీనం కాబట్టి హిందూస్థానీ త్వరగా ఆకర్షిస్తుంది. ఉత్తర హిందూస్థానానికి సమీపంగా ఉండడంవల్ల ఆంధ్రదేశం కొంచెం ఎక్కువగా ఆకర్షితులకు తలవొగ్గింది. కాని, యిప్పటికి రేడియో, సినిమాల వ్యాప్తిచేత భరతఖండమంతా అదే స్థితికి వస్తూవుంది. ఐనా 'ఆలిండియా రేడియో' వారు ఆ చాపల్యం రచనల వ్యాప్తిని చాలమట్టుకు నిరుత్సాహపరిచి పుణ్యం కట్టుకొంటున్నారు. కాని, అంతకంటే ఎక్కువ వారినుంచీ యేమను దూతకం ప్రజాధర్మం కాదని మంచిచేస్తిని. మరి సినిమావారు మొత్తంమీద వ్యాపారులు. లాభదృష్టి వారికి తప్పనిది. ప్రజలను సులభంగా ఆకర్షించేది వారి లాభసాధనం. లౌకిక లాభ్యం కాంక్ష కూడా వారికి యెందుకొంతవున్నా అందుకు సంతోషించవలసిందే కాని అది చాలదని ఆగ్రహించి ఫలంలేదు. విని ఆనందించే ప్రజల వివేకం సంస్కృతిమైతే సినిమావారూ తమంతవారిని తృప్తిపరచే మెట్లుకు ఎక్కితీరుతారు. సినిమావారు మాత్రమే కాదు కళను స్వలాభానికై, జీవికకై వినియోగించుకొన్నవారంతా అంతే. ఇటువంటి సంస్కరణ భారమంతా రసికపండితనిరూఢమైన ఈ సరస్వతీ గానసభవంటి సంస్థలమీదనే ఇప్పుడున్నది.

సంగీత గ్రంథాల ప్రచురణ

"ఈ పనికి సహాయంగా సంగీత లక్ష్య లక్షణ గ్రంథాలు ప్రకటించే భారం మీకటున్నది. ఆంధ్రదేశమునందే తెలుగులోను సంస్కృతమందూ పుట్టిన ప్రాచీన లక్ష్యలక్షణ సంహితలెన్నో ఇంకా వెలుగు చూడక అనేక ప్రాచ్య భాండాగారాలలో మూలుగుతూ వున్నవి. ముద్రణభాగ్యమునిన స్వరమేళకళానిధి, రాగవిబోధం మొదలైన మహాగ్రంథాలు తెలుగు టీకతో దేశమంతటా వ్యాప్తి కల్పింపవలసియున్నది. అహోబిలుని సంగీత పారిజాతమూ మాదిరి తెలుగు లక్షణగ్రంథాలు ఎన్నో మరల సంస్కరించి శోధించి ప్రకటింపవలసియున్నవి. సంస్కృతాంధ్ర భాషలందున్న కీర్తనలు, పాటలు, పదాలు, యక్షగానాలు మొదలైన వాఙ్మయాన్ని రాగ తాళాల సంకేతాలతో సంపాదించి ప్రచురించే మహాకార్యం, ముఖ్య కార్యం, చేపట్టి నిర్వహించే కార్యకర్తలకై వేచియున్నది. ఇదివరకే ఎంతో గేయ వాఙ్మయం దిక్కువిచారించే నాథుడు లేక నశించిపోయింది. ఉన్నదానికైనా ఉద్ధరించేది ఇప్పుడు మన కర్తవ్యధర్మం. ఈ విషయంలో శ్రీ పి. సాంబమూర్తి, వి. రాఘవన్, టి. వి. సుబ్బారావు మొదలైన మహనీయులు చేసిన, చేయుచున్న ఉపకారం తెలుగువారు మరవరానిది. ఈ సందర్భంలో సంగీత సంప్రదాయ ప్రదర్శినిని కూర్చి ఒక్కమాట ప్రత్యేకంగా చెప్పవలసి యున్నది. ఇదివరలో ఎన్నో చోట్ల ఈ మంది దొరికే జాడ. ఐనా అది పుంజుకొని చేయవలసియున్నది. ప్రాచీన లక్షణ గ్రంథాల విలువంతా ఇందుమూలంగా దౌర్లభ్యమైంది. ఇప్పటి సంగీత లక్ష్య సంప్రదాయానికి దానివల్ల కలిగే ఉపకారం పరంపరగానే తప్ప సాక్షాత్తుగా స్వల్పం. "సంగీత సంప్రదాయ ప్రదర్శిని" అట్టిది కాదు, సంప్రదాయంతో కలిసి ఇప్పుడున్న లక్ష్యలక్షణాలను సర్వంగా వివరించడంలో ఆ గ్రంథకర్త సుబ్బరామదీక్షితులు, ఏకాంగిగా, ఏకాగ్రంగా చేసిన పరిశ్రమ, సాధించిన సిద్ధి సాటిలేనిది. పూర్తిగా తమిళులైనా తెలుగు నేర్చుకొని ఆయన రచించిన ఆ మూడు సంపుటాల గ్రంథం, అరవం, కన్నడ, మళయాళం మొదలైన అన్ని దేశ భాషలలోను అనువాదం చేసి ప్రకటించవలసిన ఆవశ్యకత తొలగలేదు. ప్రాజ్ఞులైన సర్కారువారు ఆ మహాకార్యానికి కావలసిన ద్రవ్యసహాయం చేయగలరనే ఆశ

(మిగతా 2 వ పేజీలో)

రేడియో

(ఫిబ్రవరి 15, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం; 7.0 (తె. వా) 7.15 మద్రాసు నుండి; 7.30 మద్రాసు నుండి; 8-0 (ఆం. వా) మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు — మన పురాణ స్త్రీలు: లీలావతి—ప్రవ. ఎస్. రామాచారి, బృందగానం; 1.0 మద్రాసు నుండి; 1.30 మద్రాసు నుండి; 1.40 (హిం. వా); 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు—కడలిసంపద: తిమింగిలాలు, సొర్రచేపలు; కథ్యకథ: ఉత్తర, అర్జునుడు, వ్యాఖ్యానసహితం; సా॥ 5.30 హరికథ: శంకరరావు నరసింహాచార్య (గా); 6.0 సంగీతశిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6.20 వాద్యబృందం; 6.30 గ్రామస్థుల కార్యక్రమం—అందగాడా: జానపదగీతం; విశేషాలేమిటి; ఆముక్తమాల్యద—ప్రసంగం, వి. వి. ఆర్. అప్పారావు—ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా). 7.15 గాయకుల కార్యక్రమం—రామనామభజనావళి: గోష్టి గానము: 7.30 వి; 7.45 అందుకే కలిగె అవస్థతి; తెలుగునాట్య—డాక్టర్ ప్రసంగం; 8.0 సంగీతం—హరికథాకాలక్షేపం: అన్నాబత్తుల చిత్రి; 9.0 (ఆం. వా) 9.15 ప్రసంగం (ఆం); 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 311.3 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 జి. వి. పట్టమ్మాళ్ (గా); 8.0 (ఆం. వా); మ॥ 1.30 వి; 1.40 (హిం. వా) 1.50 వి; 4.30 (వి); సా॥ 5.30 మీనాక్షిసుందరం రామస్వామి (గా); 6.0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం (ఆం); 6.15 సేలం నటరాజన్ (వీ); 7.0 వి; 7.50 (వి); 8.30 ఎస్. ఎ. సుందరం; 9.0 (ఆం. వా); 9.15 నాటిక (హిం); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ. 7.0 తె. వా; 7.15 వాతావరణ సూచన; మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం; 12.30 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (మా వి); 1.30 (ఆం. వా) 1.40 (వి); 1.50 తె. వా; 2.0 విద్యార్థులకు (గా); 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (వి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 తె. వా; 7.15 గాయకుల కార్యక్రమం; 7-30 ఆంత్రసమ్మేళనం; 8.0 ఆర్. ఎన్. శ్రీనివాసన్; 9.15 వసంతిరస్కి — సంగీతరూపకం; 9.30 వి. కృష్ణమూర్తిశాస్త్రి (గో), కల్యాణస్వామినాథన్ (వీ), కల్యాణి ఎ. రామనాథన్ (మ్); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు: 411.0 మీటర్లలో ఉ. 6.55 (వి); 7.0 (తె. వా) 7.15 వి. ఆర్. భవనం; 7.45 అమీర్‌సుల్తాన్ ఖతీ ఘ; 8.0 (ఆం. హిం. వా); 8-30 క్యార్ట్ హానీసేన్ (మ); 8.45 అమీర్‌సుల్తాన్ ఖతీ ఘ; మ॥ 12.30 వి; 1.0 ఘ; 1.10 (వి), 1.50 (తె వా); సా॥ 5.30 హైన్, ఎన్. గురుస్వామి రావ్; 6.30 (వి); 6.40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ—పాఠ్యసమితి; 7.0 (తె వా); 7.15 గాయనీమ—స్వాతి పరిణయం (కొంత భాగం); విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 ప్రసంగం (హిం); 8.15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8.20 అమీర్‌సుల్తాన్ ఖతీ ఘ; 8.30 క్యార్ట్ హానీసేన్ (ఖయాల్); 9.0 (ఆం. ఈ. వా); 9.30 వి. ఆర్. భవనం; 10.30 ప్రసార సమాప్తి.

ప్రభుత్వం కొంత విరాళ మిస్తున్నప్పటికీ ఫిలిప్పీన్ వైమానిక సంస్థలు విపరీతంగా నష్టాన్ని పొందుతున్నవని నివేదికలో ప్రమాణించబడింది. ఆ సంస్థలు అంతర్జాతీయ వైమానిక మార్గాలను నిర్వహించకుండా వాటి వైమానాలు రద్దు చేయడానికి ఫిలిప్పీన్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఇంటివద్ద ఉతుకు పనిని తేలిక చేయును
501 సబ్బుల నుండి సమృద్ధిగా వచ్చు నురుగు బట్టల గుడ్డలోనికి తిన్నగా పోవు కొనిపోయి మురికిని యంత్రజాలము వలె తొలగించును.
ఈ సబ్బులవల్ల యింటివద్ద గుడ్డలను ఉతుకుట ఎంతో తేలిక మరియు హాయి కూడా.
501
ఉతుకు సబ్బులు

ఇవి టాటా తయారీలు — ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్
బొంబాయి: ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్సు అసోసియేషన్

Regd No M 3938
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి 17 సంచిక 39
6-పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
15-2-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 807799

పిల్లల క్షయ ఆసుపత్రులు

క్రొత్త ఢిల్లీ, ఫిబ్రవరి 14—పిల్లలకోసంగాను రెండు క్షయ ఆసుపత్రులను త్వరలో ప్రారంభించడానికి నిర్ణయించబడింది. ఇందులో ఒకటి ఢిల్లీలోని కుతుబ్ మినార్ సమీపంలోని క్షయ నివారణ కేంద్రంలోను, మరొకటి ఎయిమ్స్ దక్షిణాదిన మదనపల్లెలోను నిర్మించబడగలవు. ఇటువంటి ఆసుపత్రులు ఇండియాలో ఇంతవరకు లేవు. ఇందుకు నిధి విషయమై అంతర్జాతీయ శిశుసంరక్షణ నిధివారితో సంప్రదింపులు సాగించబడుతున్నవి.

స్వర్ణముఖి ప్రాజెక్టుకు శ్రీ సంజీవరెడ్డిగారిచే శంకుస్థాపన

7056 ఎకరాలలో సాలీనా 3500 టన్నుల అదనపు వరిపంటకు అవకాశం

కాళహస్తి తాలూకాకు క్షామ ప్రమాద నివారణ

చిన్న ఇరిగేషన్ స్కీములకు కేంద్రం 5 కోట్లు ఇవ్వగలదని డిప్యూటీ ముఖ్యమంత్రి వివరణ

కాళహస్తి, ఫిబ్రవరి 14—

ఘనపాఠుల వేదఘోషల మధ్య ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఇక్కడ స్వర్ణముఖనది ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

శ్రీ సంజీవరెడ్డిగారు గూడూరునుంచి ఇక్కడకు రాగానే ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతమివ్వబడింది. శ్రీ రెడ్డిగారు ఆంధ్ర అసెంబ్లీకి ఈ నియోజకవర్గంనుంచే ఎన్నుకోబడిన సంగతి పాఠకులకు విదితమే. ఈ శంకుస్థాపన మహోత్సవం నిమిత్తం ఇక్కడ పెద్ద పందిరి వేయబడింది.

ఆంధ్ర ప్రభుత్వం చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ గారు స్వర్ణముఖి ప్రాజెక్టు ప్రణాళికను వివరిస్తూ కాళహస్తి తాలూకాలో సేద్యపు సౌకర్యాలను కల్పించడానికి యిది ఉద్దేశించబడిందని చెప్పారు.

అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ శేషావతారంగారు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఆఫీసర్లు సిబ్బంది తిరుపతి ప్రాగతమిస్తూ చిత్తూరు చరిత్రలో ఇది శుభదినమని అన్నారు.

గడచిన ఆరేడు సంవత్సరాలుగా వరుసగా వర్షాలు కురవక పోవడంచేత ప్రజల కష్టాలు ఎక్కువైపోయాయి. పైగా ఆనకట్ట లేకపోవడంచేత నదిలో నీరు వృధా అయిపోతున్నది. అందుచేత ఆనకట్ట నిర్మించి నీటిని నిలువ చేయవలసిన అవసరం ఏర్పడింది.

ఈ ఆనకట్ట 728 5 అడుగుల పొడుగున మధ్యలో 506 5 అడుగుల దూరం, మూడు అడుగుల "ఫాలింగ్ షట్టర్లు" ఏర్పాటుతో నిర్మించబడనున్నది. ఇందువల్ల 73173 క్యూసెక్కుల నీరు నిలువ కాగలదు.

ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల మొత్తం 7056 ఎకరాల సాగుబడికి నీటి వసతులు లభించగలవు. ఇందువల్ల 3500 టన్నుల వరిపండగలదు. వీటి విలువ 8,75,000 రూపాయలు.

అచిర కాలంలోనే ఈ ప్రాంతం ప్రజలకు ఈ ప్రాజెక్టు నిర్మాణం వలని ప్రయోజనాలు అందుబాటులోకి రాగలవు అన్నారు.

స్టేట్సు కౌన్సిల్ సభ్యులు శ్రీ అన్నారెడ్డి బలరామరెడ్డిగారు ప్రసంగిస్తూ, ఈ ప్రణాళిక ప్రాధాన్యాన్ని వివరించి, దీనిని మంజూరు చేయడంలో మద్రాసు అసెంబ్లీ మాజీ సభ్యులు శ్రీ శాతాచారి శ్రీ నాలమురి నాయుడు గార్ల ప్రత్యేక కృషికి ధన్యవాదాలు సమర్పించారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ, చిన్న చిన్న ఇరిగేషన్ ప్రణాళికలను సాధ్యమైనంత త్వరితగతిని జరిపడమే ప్రభుత్వం అభిమతమని అన్నారు. రాష్ట్రంలో "రిపేర్" అయేలోగా సాధ్యమైనన్ని హెచ్చు ప్రణాళికలు అమలు జరిగేటట్లు చూడాలని మన ఇంజనీర్లు కూడా కృతనిశ్చయులై వున్నారు. మంత్రులు సైతం ఇందుకు పూనికతో పని చేస్తున్నారు. అయితే ధనాభావం కారణంగా అంతా త్వరితగతిగా అమలు జరగడానికి వీలుకాలేదు. కేంద్ర ప్రభుత్వం కూడా అయిదు కోట్ల రూపాయలు సహాయం చేయదలచుకుంది. పండిట్ నెహ్రూ ఈ విషయమై ఎంతో సానుభూతిని ప్రదర్శించారు. అయితే ఆయన కూడా ఆర్థిక పరిస్థితిని గురించి ఆలోచించ వలసివున్నది.

ఈ స్వర్ణముఖి ప్రాజెక్టును రాజాజీ ప్రభుత్వ కాలంలో చేపట్టి ఈ మంత్రులలో ఒకరు దీనికి శంకుస్థాపన చేయవలసి వుంది. ఇన్నిరోజులుగా ఈ ప్రాంతం అభివృద్ధి తిరుపతి కాళహస్తి దేవస్థానం మరిచిపోయినప్పటికీ—శ్రద్ధ చేయబడింది.

ఈ ప్రాంతం అభివృద్ధికి ఆంధ్ర ప్రభుత్వం సర్వవిధాల సహాయం చేయగలదని హామీ ఇస్తున్నాను అనికూడా అన్నారు.

శ్రీ శేషావతారం గారి వందనసమర్పణతో సభ ముగిసింది.

కేరళ యూనియన్ ఎన్నికలు ప్రారంభం

తిరువేంద్రం, ఫిబ్రవరి 14—తిరువాన్కూరు-కొచ్చిన్ యూనియన్ అసెంబ్లీ ఎన్నికలు రేపు ప్రారంభమై ఈ నెల 26వ తేదీకి పూర్తవుతాయి.

రాష్ట్రంలో మొత్తంలో 8 31,000 వోటర్లున్నారు. మొత్తం 117 స్థానాలలో 115కు కాంగ్రెసు 38కి ప్రజా సోషలిస్టులు 36 కు కమ్యూనిస్టులు, 12 కు రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీవారు, 16 కు తమిళనాడు కాంగ్రెసువారు, జనసంఘ్ ఒక స్థానానికి పోటీ చేస్తున్నాయి.

పంథమేళా దురంతంలో మరణించిన వారి పట్ల సంతాపం తెలపడానికై ఆదివారంనాడు అలహాబాద్‌లో సంతాప ప్రదర్శనలు జరుపబడినవి.

కృష్ణా కెనాల్ బ్యారేజ్‌కి శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు



శంకుస్థాపన జరిగిన గుర్తుగా బిగించబడిన శిలా ఫలకం

రెండవ పంచవర్ష ప్రణాళికకు మొత్తం పెట్టుబడి 7000 కోట్లు

విదేశ ఆర్థిక సహాయం హెచ్చుగారాగలదని ఢిల్లీవర్గాల ఆశాభావం

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

రెండవ పంచవర్ష ప్రణాళిక్రింద మొత్తం 7 000 కోట్ల రూపాయలు—తొలి పంచవర్ష ప్రణాళిక మొత్తంకంటె మూడు రెట్లు—పెట్టుబడి పెట్టబడుతుందని అభిజ్ఞవర్గాల ద్వారా నేడిచ్చట తెలియవచ్చింది.

ఇంత పెద్ద మొత్తాన్ని కోటాగా నిర్ణయించడాన్నిబట్టి దేశంలో అందుబాటులోవున్న పెట్టుబడులకు తోడు విదేశ ఆర్థిక సహాయాన్ని కూడా పొందడానికి ఇండియా ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నట్లుగా చెప్పడం జరుగుతున్నది.

తొలి పంచవర్ష ప్రణాళికలో మూడవ సంవత్సరం పూర్తి అవుతూ వుండగానే రెండవ పంచవర్ష ప్రణాళిక స్వరూపస్వభావాలను గురించిన ఆలోచనలు జరుగుతున్నవి కూడా.

ప్రస్తుతం ఇండియాలోని వివిధ ప్రాంతాలలో పర్యటన చేస్తున్న ప్రపంచబ్యాంకి ప్రతినిధివర్గం వారు ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించాలని అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. ఈ ఆర్థిక సహాయ సంస్థకు విదేశీయులు ఇండియా ప్రభుత్వం ఇండియాలోని పెట్టుబడిదారులు కూడా నిధులను సమకూర్చగలరట.

ఇదివరకే ప్రభుత్వం ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పాలన్న ఆలోచనతో వున్నందున ఢిల్లీ అధికారవర్గాలు కూడా ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గం సూచనకు సుముఖత్వాన్ని ప్రకటించినట్లు తెలుస్తున్నది.

గత కొన్ని సంవత్సరాలుగా వచ్చిన విదేశ ఆర్థిక సహాయం కంటె హెచ్చు సహాయం వచ్చినప్పటికీ దేశంలోని ఈ అదనపు మొత్తాన్ని సమీకరించడం తప్పని సరి కాగలదని అంటున్నారు కూడా. ఈ విధంగా అవసరమైన నిధులను సేకరించడంలో కొన్ని రాష్ట్రాలు తమ ఆర్థిక స్థితిని నిరూపించుకోవడం మాట అలా వుంచి అందుబాటులో వున్న నిధులను కూడా పూర్తిగా వినియోగించుకోలేక పోవడం కూడా జరుగుతున్నది. తొలి పంచవర్ష ప్రణాళిక క్రింద అంచనా వేసిన ఖర్చుకు ఈ నాటివరకు జరిగిన ఖర్చుకు మధ్యవున్న తేడాను చూస్తే ఈ విషయం స్పష్టం కాగలదు కూడా.

తొలి పంచవర్ష ప్రణాళిక 1951-52 లో ఖర్చు 260 కోట్లు, 1952-53లో 323 కోట్లు ఇక ఈ ఏడాదికి కోటా 413 కోట్లు అయితే ఆర్థిక మంత్రి శ్రీ దేశ్‌ముఖ్ ఈ ఏడాది బడ్జెట్‌ను ప్రతిపాదించినప్పుడు ఈ ఖర్చు 360 కోట్లకు మించి వుండదని భావించబడుతున్నది. దీనినిబట్టి తొలి పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోను వెయ్యి కోట్లు ఖర్చు జరగాలని అంచనా వేయగా వాస్తవంగా జరిగిన ఖర్చు 933 కోట్లు మాత్రమే నని తెలుస్తున్నది.

కొత్త బడ్జెట్టు

ఈ ఏడాది గత ఏడాదికంటె హెచ్చుగానే లోటు బడ్జెట్ ప్రతిపాదించడం జరిగినా, చెప్పినంత ఖర్చు మాత్రం జరగదని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నవి. ఈ విధంగా తొలి ప్రణాళిక క్రింద ఖర్చులు అనుకున్నంతగా జరగనందున, రెండవ ప్రణాళిక క్రింద హెచ్చు మొత్తాల ఖర్చును కోటాలుగా నిర్ణయించడం జరుగుతున్న దనడం పరిశీలకుల కుతూహలాన్ని పెంచుతున్నది. ఇది ఇలా వుండగా ప్లానింగ్ కమిషన్ వారి ఆశాపూరిత పథకాలు జయప్రదం కావడానికి సంబంధించిన రెండు విషయాలను పరిశీలకులు గమనిస్తున్నారు. అందులో మొదటిది పన్నుల వర్గాలు ఎంతవరకు వివేకవంతంగా ఉన్నాయి, ఈ రెండింటి మీదనే ప్రణాళిక జయాపజయాలు ఆధారపడివుంటాయని భావిస్తున్నారు కూడా.

కుటీర పరిశ్రమల అభివృద్ధికి పెద్ద పరిశ్రమల కంట్రోలు

అహ్మదాబాదు ఫిబ్రవరి 13—ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ జి. యల్. నందా నేటి సాయంత్రం ఇక్కడ ... అన్నారు. "కుటీర పరిశ్రమల అభివృద్ధికి పెద్ద పరిశ్రమలు అవకాశం కలిగించాలి" అన్నారు.

పాటిని తగించడానికిగాను భారీ పరిశ్రమల పై కొన్ని రకాల కంట్రోలును ప్రభుత్వం అమలు జరుపగలదని సూచించారు.

"కుటీర పరిశ్రమలు చిన్నతరహా పరిశ్రమల లోటుపాటు ఏమిటో మాకు తెలుసు. వాటిని తొలగించడానికి శక్తి కొలది కృషి జరుగుతుంది" అని కూడా మంత్రి శ్రీ నందా అన్నారు.

స్వదేశీ వస్తువులపై అభిమానం వుండాలని చెబుతూ ఖరీదు ఎక్కువగా వున్నప్పటికీ స్వదేశంలో తయారు చేయబడిన వస్తువులనే కొంటె గ్రామీణ పరిశ్రమలలో తయారైన వస్తువులను ప్రభుత్వం హెచ్చుగా వాడి, వాటిని ప్రోత్సహించాలని కూడా అన్నారు. అఖిల భారత ఖాదీ కుటీర పరిశ్రమల బోర్డును చట్టబద్ధమైన సంస్థగా చేయాలన్న ఆలోచన కలదని కూడా సూచించారు.

పచ్చే రెండు సంవత్సరాలలోను అధికోత్పత్తిని సాధించి దేశంలో పెద్ద బట్టలను పెంచి రెండవ పంచవర్ష ప్రణాళికను పెద్ద మొత్తంతో ప్రారంభించడానికి అనువుగా అవిరళ కృషి జరగవలసి వుంటుందని చెప్పారు. వచ్చే రెండు సంవత్సరాలలోను తొలి ప్రణాళికను ఆశించినట్లు పూర్తిచేయడానికి ప్రయత్నించ వలసిఉన్నది అన్నారు. పరిశ్రమలకు సౌకర్యాలు కల్పించ వలసి వుంటుం దన్నారు.

రెండవ పంచవర్ష ప్రణాళికను గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు—

"గ్రామాలలోని వారికి పని కల్పించేటట్లు చేయడానికిగాను గ్రామాల్లో తగు సంస్థలను మనం నెలకొల్పాలి. కుటీర పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని కూడా చేయవలసి వుంటుంది." తొలి ప్రణాళికలో చాలా స్వల్పమైనది, రెండవ ప్రణాళికను పెద్ద ఎత్తున ప్రారంభించవలసి వుంటుంది కూడా అన్నారు.

మైసూరు మేళా ప్రారంభం విరామంలో పెట్టుబడి తగిన ప్రతిఫలం రావలసిన ఆవశ్యకత ఏర్పడిందని, ఇందుకు నిర్మించే ప్రాజెక్టులకు తక్కువ ఖర్చులతో సాగగలవని భావిస్తున్నా మన్నారు.

మంత్రి శ్రీ నందా నేటి సాయంత్రం ఇక్కడ ... విలేకరులతో అన్నారు.

భూసార సంరక్షక సంస్థ ఏర్పాటు

రాష్ట్రాలకు సహాయం చేయడానికై

కర్నూలు ఫిబ్రవరి 13—భూసారసంరక్షణకుగాను ప్లానింగ్ కమిషన్ సూచించిన ప్రకారం కేంద్రంలో ఒక బోర్డును ఏర్పాటుచేయడానికి సంబంధించి తీర్మానం మొన్న ఆంధ్ర గెజెట్‌లో ప్రకటింపబడింది. తగిన సిబ్బందితోను నిధులతోను ఈ బోర్డును ఇండియా ప్రభుత్వం నెలకొల్పుతున్నది. ఈ బోర్డు కార్యకలాపాలు క్రింది విధంగా వుంటవి—

(1) భూముల వినియోగాన్ని క్రమబద్ధం చేయడం, (2) అడవులను పెంచి వాటిని సక్రమంగా వినియోగించుకోవడం (3) భూములను దున్నడంలోను, ఎరువుల వాడకంలోను పంటలు పండించడంలోను గిరుకు వదిలి పెట్టడంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం (4) కట్టలు కాల్వలు వగైరాల ద్వారా ఇరిగేషన్ వసతులను పెంచి అందుబాటులో వున్న నీటిని సద్వినియోగం చేయడం.

ఆయా రాష్ట్రాలలో ఇందుకు సంబంధించిన కృషి జరుగుతున్నా దేశం మొత్తంమీద ఒక పథకం ప్రకారం అభివృద్ధి జరగడం లేదు. ఇప్పుడీ కేంద్ర సంస్థ ద్వారా రాష్ట్రాలకు తగిన సహాయం చేస్తారు. నిపుణులకు తగిన తర్ఫీదు కూడా ఇస్తారు.

ఈ బోర్డులో క్రిందివారు సభ్యులుగా వుంటారు: కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి (చైర్మన్), ఆహార శాఖ కార్యదర్శి, కేంద్ర వ్యవసాయ పరిశోధక డైరెక్టర్, అటవీ శాఖ ఇన్స్పెక్టర్ జనరల్, కేంద్ర జల విద్యుచ్ఛక్తి శాఖ ప్రతినిధులు.

చైనా-రష్యా మిత్రత్వ సంధి వార్షికోత్సవం

మావో-మాలెంకోవ్ సందేశం

లండన్ ఫిబ్రవరి 13—రష్యా చైనాల మధ్య మిత్రత్వం శాశ్వతంగా వుంటుందని మాస్కో రేడియో ప్రకటించింది. చైనా ప్రధాన మంత్రి మాలెంకోవ్ చైనా కమ్యూనిస్టు నాయకుడు మావో సేటుంగ్ కు చైనా-రష్యా మిత్రత్వ సంధి వార్షికోత్సవం సందర్భంలో ఒక సందేశం పంపించారు.

చైనా రష్యా ప్రజల స్నేహంతో ప్రపంచ శాంతికి ఎంతో తోడ్పడుతుందని కూడా మావో ఆ సందేశంలో పేర్కొన్నారు.

బెర్లిన్‌లో మోలటావ్ హత్యకు కుట్ర?

న్యూయార్క్, ఫిబ్రవరి 13—మొన్న గురువారంనాడు బెర్లిన్‌లో అమెరికన్ ఆక్రమణ మండలంలో తిని గౌరవార్థం జరిగిన విందు పోటీలో పాల్గొనవలసి వున్న రష్యా విదేశాంగమంత్రి మొలటోవ్‌ను హత్య చేయడానికి కుట్ర జరిగినట్లు న్యూయార్క్ "డెయిలీ న్యూస్" పత్రిక ప్రకటించింది.

కొంతమంది రష్యన్ కమ్యూనిస్టులు, తూర్పు పశ్చిమ జర్మనీల పోలీసులు కలిసి ఎన్నిరకాల మిత్రరాజ్యాల అధికారులు రష్యన్ అధికారులు తీసుకున్న బందోబస్తు చర్యల ఫలితంగా విఫలమైపోయినట్లు ఈ పత్రిక ప్రకటించింది.

బుధవారంనాడు గురువారంనాడు మిస్టర్ మొలటోవ్‌కు ఆకాశరామన్న ఉత్తరాలు చాలా వచ్చాయట. బ్రిటిష్ సెక్యూరిటీపోలీసులు ఒకపర్యాయం బెర్లిన్ హోటల్ నుంచి న్యూయార్క్‌కు జరిగిన ట్రంక్ టెలిఫోన్ సంభాషణను రహస్యంగా విని దానినిబట్టి ఇది వరకే తెలిసికొన్నట్టుకూడా ఈ పత్రిక ప్రకటించింది.

తొడేలు పెంచిన పిల్లవాడు

ఆపరేషన్ నిమిత్తం ఎక్స్‌రే ఫోటో

లక్నో ఫిబ్రవరి 13—తోడేలు పెంచిన పిల్లవాడు రామును నేడు ఎక్స్‌రే తీశారు. శస్త్రచికిత్స అవసరమేమో చూడడం కోసం ఈ ఎక్స్‌రే తీయబడింది.

ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. ఎన్. శర్మ నేను ప్రతికా ప్రతినిధులతో మునుపటియా రాము పూర్తిగా పక్కుకాన్ని ఎక్స్‌రే తియబడినవన్నారు.

రామును ముందుకన్న మనుష్యులతో నెలుతురు చూస్తే భయం తగ్గుతున్నదని డాక్టర్ అన్నాడు.

తిరువాన్కూర్-కొచ్చిన్‌కు పంపబడిన బ్యాలెట్ పత్రాలు పెన్నానదిలో దొరికినవట

కర్నూలు, ఫిబ్రవరి 13—

కడప సమీపంలో పెన్నానదినుంచి ఒక లక్ష బ్యాలట్ కాగితాలను పోలీసులు బైటికి తీసినట్లు నేడిక్కడికి వార్త వచ్చింది. ఈ బ్యాలెట్ కాగితాలు కేరళలో ఎన్నికలకోసం ఉద్దేశించబడినవిగా భావించబడుతున్నది.

త్వరలో కేరళలో జరుగుతున్న ఎన్నికలకోసమని 20 పెట్టెల బ్యాలట్ కాగితాలను ఎన్నికల కమిషన్ పంపించిందట. అందులో 17 పెట్టెలు మాత్రమే చేరాయని మొన్న ఫిబ్రవరి 11వ తేదీన తిరువేంద్రంనుంచి ఒక వార్త తెలియజేసివుంది. తక్కినమూడు పెట్టెలు పోయినట్లుగా భావించబడింది.

రైలులో ముగ్గురు వ్యక్తులు ఒక పెట్టెను కొంగిలించారని అందులో బట్టలో, లేక విలువగల సామగ్రీ వుంటుందని భ్రమపడి ఆ విధంగా ఆ పెట్టెను కొంగిలించారని, ఆ తరువాత అందులో బ్యాలెట్ కాగితాలుండడంవల్ల వాటిని పెన్నానదిలో పారేసివుంటారని తెలుస్తున్నది.

ఈ కేసును కడపజిల్లా స్పెషల్ సి. ఐ. డి. శాఖ పట్టుకొన్నది. ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. తక్కిన ఇద్దరు ఇంతవరకు దొరకలేదు.

తాళ్ళపొద్దుటూరు సమీపం లోని వంకనూరులోను, ఆ దగ్గర గ్రామాలలోను మరికొన్ని బ్యాలట్ పేపర్లు పట్టుకోబడినట్లు కడపనుంచి వచ్చిన ఒక వార్త తెలుపుతున్నది.

కమ్యూనిస్టుల విధానం ఖండన

క్విలన్ ఫిబ్రవరి 12—కమ్యూనిస్టు పార్టీ ప్రవేశం రష్యాలోను కొమ్మలు చైనాయాలోను గల ఒక వింత వృక్షమని నేడు ఇక్కడ కేరళ ఎన్నికల సందర్భంలో మాట్లాడుతూ శ్రీ ఎస్. కె. పాటిల్ పేర్కొన్నారు.

కాంగ్రెసు మొదటినుంచి సాధించిన విజయాలను గురించి చెపుతూ దేశస్వాతంత్ర్యాన్ని మనం సంరక్షించుకోవాలంటే కాంగ్రెస్‌కే వోటివ్వాలి, కాంగ్రెస్‌నే బలపరచాలని ఆయన ప్రజలను కోరారు. రష్యా చైనాల పాలకులకు తాము వేసే కమ్యూనిస్టుల మనకు దేశభక్తిని గురించి బోధించ నక్కరలేదన్నారు. మనం కమ్యూనిస్టులను ఇండియాకు శత్రువులుగా గుర్తించవలసివున్నారు. అలపన్న రష్యా కమ్యూనిస్టులే కోరుతుందన్నారు. కాంగ్రెస్‌కు వోటివ్వడం అంటే అభ్యుదయానికి వోటివ్వడమే నన్నారు.

ఉత్తర రైల్వే రెండవ తరగతి ఉద్యోగుల తిరుపుం న్యూఢిల్లీలో శనివారంనాడు ఏర్పాటు చేయబడిన పత్రికా విలేకరుల గోష్టిలో రైల్వేలలోని గెజిటెడ్ ఉద్యోగులను రెండవ తరగతి ఉద్యోగులుగా పరిగణించాలని సూచించారు.

ఆఫ్ఘన్ సాంస్కృతిక రాయబార వర్గం

కాశీలో ఘనస్వాగతం

బెనారస్, ఫిబ్రవరి 13—భారత దేశంలో పర్యటన జరుపుతూ ఇక్కడికి వచ్చిన ఆఫ్ఘన్ సాంస్కృతిక రాయబారవర్గానికి బెనారస్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనస్వాగతమిచ్చారు.

వైస్ ఛాన్సలర్ ఆచార్య నరేంద్రదేవ్ వారికి స్వాగతం చెబుతూ, భారత దేశానికి ఆఫ్ఘనిస్థాన్‌కుగల స్నేహ సంబంధాలను ప్రస్తావించి ఆఫ్ఘనిస్థాన్ కేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఆశ్రయ మిచ్చినందుకు భారతీయులెన్నటికీ విస్మరించలేరన్నారు. స్వాతంత్ర్య ప్రియులైన ఆఫ్ఘన్‌ల పట్ల భారతీయులకు అత్యంత ప్రీతి విశ్వాసాలు కలవని ఉభయదేశాలు సన్నిహితం కావడానికి కారణమని అన్నారు.

ఇండియా ఆఫ్ఘనిస్తాన్ లే కాక, పొరుగు దేశాలన్నీ శాంతి ప్రేమలతో స్వాతంత్ర్యం అనుభవించే సమయం రాగలదన్నారు.

రాయబారవర్గ నాయకుడు, ఆఫ్ఘన్ విద్యాశాఖ డిప్యూటీమంత్రి డాక్టర్ అలీ అహమద్ ఖాన్ పోపాల్ ప్రసంగిస్తూ ఈ రెండు దేశాలు ఉభయులకూ ప్రపంచంలో శాంతి నెలకొల్పడానికి ఎంతో తోడ్పడగలవని ఆఫ్ఘనిస్థాన్ నిజానికి ఇండియాతో ఎంతో సాన్నిహిత్యం వున్నదని అన్నారు. సాంస్కృతిక సంబంధాలు వృద్ధి పొందాయని అక్కడి ప్రజలు రాయబారవర్గాలకు ఘనస్వాగతమిచ్చారని తమ దేశానికి పాకిస్థాన్‌తో సంబంధాలు ప్రస్తుతాని అధ్వాన్నంగా లేనప్పటికీ ఉత్తరోత్తర అభివృద్ధి కాగలవని ఆశిస్తున్నామన్నారు.

భారతదేశం ఆఫ్ఘన్ సాంస్కృతిక రాయబారవర్గం ఎట్టిమార్పు ఆదరం ప్రదర్శించినందుకు తమ కృతజ్ఞతలు తెలిపి, ఆఫ్ఘను స్వదేశం తిరిగి వెళ్ళగానే దానిని మరువమని అన్నారు.

రాయబారవర్గానికి పుర ప్రముఖులు తేనీటి విందు ఏర్పాటు చేశారు. వివిధ విశ్వవిద్యాలయము ఫైన్ ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ కాలేజీవారు కొన్ని ప్రదర్శనలిచ్చారు.

మద్యనిషేధ సమస్యపై ఏ. పి. సి. సి. తీర్మానం

నెహ్రూతో సంప్రతించినమీదటనే చేశారట

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, ఫిబ్రవరి 14—

ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధ సమస్యను గురించి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారు కల్యాణి కాంగ్రెసు మహాసభలో కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూతో సంప్రతింపులు జరిపి వచ్చారని ఆ సంభాషణలను దృష్టిలో వుంచుకొనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఈమధ్యను విజయవాడలో సమావేశమై మద్యనిషేధాన్ని కొనసాగించాలన్న తీర్మానం చేసినదని నేడిచ్చట తెలియవచ్చింది.

మద్యనిషేధాన్ని రద్దు చేయరాదని ఫిబ్రవరి 8న తేదీన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానాన్ని ఆంధ్రప్రభుత్వం మద్యనిషేధశాఖా మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారికి అందజేయడానికిగాను ప్రదేశ్ కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ ఎ. సర్వోత్తమ నాయుడుగారు నేడిచ్చటికి వచ్చారు. మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు కాకినాడనుంచి రేపు ఇక్కడికి రానున్నారు. ఆయన రాగానే శ్రీ సర్వోత్తమ గారు కలుసుకొని ఏ.పి.సి.సి. తీర్మానాన్ని అందజేయనున్నారు.

మద్యనిషేధ విధానాన్ని పరిశీలించిన శ్రీ రామమూర్తి కమిటీ వారు కూడ ఇక్కడికి వచ్చి తమ నివేదికను ఆంధ్ర ప్రభుత్వానికి అందజేస్తున్నారు కూడా.

"కాళీ బ్రాండ్"

స్టెయిన్‌లెస్ ఉక్కు సామానులు

అన్నిరకములైన గృహోపయోగ కాంతివంతమైన ఉత్తమమైన తయారీ
గ్యారెంటీ చేయబడును

తయారు చేసినది

శ్రీ ఎం. వి. ఎం. స్టోర్సు

కుంభకోణం ... కుంభకోణం ఎస్. ఐ.

అన్ని జిల్లాలకు ఏజెంట్లు కావలెను ... వ్రాయవలెను

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వరు నెం 2

నెంబరు	సొల్యూషన్
1	ఒకటి (1)
2	ఒకటి (1)
3	రెండు (2)
4	ఒకటి (1)
5	రెండు (2)
6	రెండు (2)
7	రెండు (2)
8	ఒకటి (1)
9	ఒకటి (1)
10	రెండు (2)
11	ఒకటి (1)
12	ఒకటి (1)
13	ఒకటి (1)
14	రెండు (2)
15	ఒకటి (1)
16	ఒకటి (1)
17	ఒకటి (1)
18	ఒకటి (1)

బహుమతుల జాబితా సంగ్రహంగా 7-3-54 'ఆంధ్ర' వారపత్రికలోను, 21-3-54 'ఆంధ్రపత్రిక' [illegible] లోను, 24-3-54 'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రికలోను వివరముగా నిబంధనలకు లోబడి ప్రకటించబడును.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకమునకు

ప్లాట్ కమర్షియల్, [illegible] ట్రక్కులకు అవసరమైన విడిభాగాలు మాకడ దొరకును. వివరములకు:

తిరుపతి ట్రేడింగు కంపెనీ, 2, జనరల్ పాటర్సు రోడ్డు, మద్రాసు-2

101 రకముల చేనేత కలర్ షర్టింగు వివిధ డిజైనులలో దొరకును. వివరములకు:

101, ఎన్. [illegible], [illegible] (ఎస్. ఐ.)

వేలము నోటీసు

1954-55 సంవత్సరమునకు పెద్ద మాంసపు, మాంసపు, సంతమార్కెట్లు, పశువధశాలలు, బండిస్టాండ్లు మరియు బస్ స్టాండు, [illegible] వేలము కమీషనరుగారిచే మునిసిపల్ ఆఫీసులో 25-2-54 తేదీ పగలు 2 గంటలకు వేలం వేయబడును.

వివరములకు ప్రకటన చూడుడు.

(సం) కే. [illegible] రావు, కమీషనరు.

ఆదవాని మునిసిపాలిటీ, 9-2-54.

టెండరు నోటీసు

తెనాలి తాలూకా, [illegible] పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారిచే 19-2-54 తేదీ సాయంత్రం 3 గంటలలోగా యీ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పనుల యొక్క వైనము	ఎస్టిమేట్లు రు.	డిపాజిట్లు రు.
1. 6 చోట్ల తూములు (ప్రక్క కట్టడములు) కట్టుట	710/-	35/-
2. 7 చోట్ల తూములు (ప్రక్క కట్టడములు) కట్టుట	800/-	40/-
3 చెయ్యి తూముతక్క [illegible] కట్టుట	850/-	45/-
4 16 చోట్ల నుండి వెలుగు సిమెంటు తూములు వేయుట	573/-	30/-
5 4 చోట్ల నుండి వెలుగు సిమెంటు తూములు వేయుట	201/-	10/-
6 3 చోట్ల నుండి వెలుగు సిమెంటు తూములు వేయుట	330/-	15/-
	3,464/-	175/-

[illegible] అంజయ్య, ప్రెసిడెంటు, [illegible] 11-2-54

నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు [illegible] క్రింది పరీక్షలకు [illegible] తేదీలలో జరుగును [illegible]

10-3-54 ఇంటర్మీడియేట్ పరీక్ష

22-3-54 మెట్రిక్యులేషన్ పరీక్ష

బి. ఏ., బి. ఎస్ సి., బి. కాం.

ఓరియంటల్ టైటిల్సు పరీక్ష, ప్రిలిమినరీ

[illegible] పరీక్ష

సంగీతంలో డిప్లమా పరీక్ష

27-3-54 ఓరియంటల్ టైటిల్సు పరీక్ష ఫైనల్

8-4-54 బి. ఒ. ఎల్. పరీక్ష (అనుమతి)

కే. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు.

యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 9-2-54

బాపూజీపట్ల ఆంధ్రుల భక్తిశ్రద్ధలు

వివిధ జిల్లాలలో

విజయనగరం, ఫిబ్రవరి 10 — ఇటీవల [illegible] విజయనగరంలో శ్రీ [illegible] శ్రీ [illegible] గార్ల ఆధ్వర్యాన [illegible] 5-10 గంటలకు [illegible] విద్యార్థులచే [illegible] జరుపబడెను. [illegible] బాపూజీ జీవితకథ [illegible] కార్యక్రమం ముగిసింది.

పుత్తూరులో

పుత్తూరు బోర్డు హైస్కూలు వారి [illegible] జాతీయ పతాకం [illegible] శ్రీ సుబ్రహ్మణ్యంగారు [illegible] గాంధీజీ బుర్రకథ చెప్పారు. శ్రీ డి. "శ్రీనివాసరావు గాంధీజీ ప్రియగీతాలు" వైష్ణవ జనతో" "రఘుపతిరాఘవ" మొదలైన పాటలచే సంకీర్తనం చేయించారు. అందరు "రాంధున్" పాడుతూ గాంధీజీ పటాన్ని ఊరేగించారు. సభకు అధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు [illegible] ఏర్పాటు చేసిన వారు శ్రీ [illegible] గారు.

నిడదవోలులో

నిడదవోలు [illegible] సభలో [illegible] గాంధీజీవర్ధంతి జరుపబడింది. [illegible] రెండు గంటల [illegible] షేక్ నాగూరుసాహెబ్ అధ్యక్షతను సభ జరిగింది.

[illegible] శ్రీ [illegible] నారాయణశర్మగారు [illegible] 'రఘుపతిరాఘవరాజారాం' గీతమును [illegible] పాడారు. [illegible] శ్రీ [illegible] గాంధీజీ చెప్పిన పదునెనిమిది నిర్మాణ కార్యక్రమ సూత్రాలను గురించి చెప్పారు. గాంధీగారు భగవద్గీతను తన తల్లిగాను, రామనామమును తన జీవితమును, రాట్నమును తన ప్రాణముగాను భావించి సాధన చేశారనీ, ఆ విధంగానే మనమంతా ఆయన అడుగుజాడలను అనుసరించవలెననీ ఉద్బోధించారు.

[illegible] గాంధీగారు ప్రపంచ శాంతిదూతగా మన దేశంలో జన్మించారనీ, ప్రజలు మాటలలో కాక, చేతలలో ఆయన నిర్మాణ కార్యక్రమాన్ని అనుసరించాలనీ చెప్పారు. తర్వాత ఎం. ఎస్. రాయి వృత్తికి సంతాపం తెలుపబడింది.

మదనపల్లెలో

మహాత్మా గాంధీ స్మారక దినోత్సవ సందర్భంలో మదనపల్లె సరస్వతీ ఇన్‌స్టిట్యూట్ వారు ప్రార్థనలు చేశారు. ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కె. [illegible] గారు గాంధీజీ రచనలను చదవాలని, గాంధీజీ అనుసరించిన అహింసా పద్ధతిని [illegible] అప్పుడే గాంధీ ఆత్మకు శాంతి కలుగగలదన్నారు. మహాత్ముని ఆత్మశాంతికై ప్రార్థనలు చేశారు. (మ. వి.)

చీరాలలో

[illegible] ఏ. వి. సోమయాజులు, [illegible] గాంధీజీ [illegible] నివాళి అర్పించారు. [illegible] కేంద్రములో [illegible] ప్రార్థనలు చేశారు.

ఆమన [illegible] శ్రీ [illegible] పలువురు [illegible] గాంధీ మహాత్ముని [illegible]

విజయవాడలో

[illegible] 6 గంటల నుండి [illegible] 10 గంటలవరకు [illegible] శ్రీమతులు [illegible] శ్రీ [illegible] 400 మందికి పైగా [illegible] అన్నదానం చేయబడింది.

[illegible] మహాత్ముని పటంతో పుర వీధులగుండా గొప్ప ఊరేగింపు జరిగింది. [illegible] కార్యక్రమం [illegible] శ్రీ [illegible] అధ్యక్షతను సభ జరిగింది. శ్రీయుతులు [illegible] శ్రీ [illegible] వేములపల్లి [illegible]

ఉపాధ్యాయులకు వృత్తిపన్ను మినహాయింపు

కోవెలకుంట్ల తాలూకా ఉపాధ్యాయ సంఘం తీర్మానం

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 7 — కోవెలకుంట్ల తాలూకా ప్రాథమికోపాధ్యాయ మహాసభ కోవెలకుంట్ల బోర్డు ఎలిమెంటరీ స్కూలులో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ [illegible] గారి అధ్యక్షతన జరిగింది. సభకు జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ కె. వి. [illegible], తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ కె. [illegible] గార్లు హాజరయ్యారు. వివిధ సెంటర్లనుండి ప్రతినిధులు 120 మంది ఉపాధ్యాయులు వచ్చారు.

జిల్లా సంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎం. నారాయణగారు జిల్లా రావని నాయకులకు ఉపాధ్యాయులకు [illegible] పరిచారు.

అధ్యక్షులు శ్రీ [illegible] గారు ఉపన్యసిస్తూ, ఉపాధ్యాయుల కోర్కెలను [illegible] వివరించారు. ఉపాధ్యాయ వృత్తిని [illegible] భావించవలసిన అవసరాన్ని [illegible] వివరించారు.

జిల్లా అధ్యక్షులు శ్రీ కె. వి. [illegible] గారు జిల్లా సంఘం సాధించిన లాభాలను [illegible] వివరించారు. [illegible] జిల్లా మహాసభను [illegible] వృత్తిపన్ను ఉపాధ్యాయులకు రద్దు చేయాలని [illegible]

శ్రీ కె. వి. సుబ్బయ్యగారు తాలూకా సంఘం ఉపాధ్యాయుల హక్కుల రక్షణకై [illegible] కృషిని సమీక్షించి, ఉపాధ్యాయుల సంఘ శక్తిని [illegible] వివరించారు.

నూతనవిద్యా పరిశీలక సంఘంలో ప్రాథమిక ఉపాధ్యాయ వర్గాన్ని నియమించనందుకు విచారం వెలిబుచ్చి, శ్రీయుతులు [illegible] రాజా రామకృష్ణయ్య, [illegible] వెంకటరావుగార్లను పరిశీలక సంఘంలో ప్రాతినిధ్య మివ్వాలని కోరుతూ తీర్మానించారు.

నూతన విద్యావిధానంలో బడి దినాలు 220 మాత్రం వుండవలెనని డైరెక్టర్ తెల్పి నప్పటికీ బోర్డువారు 240 బడి దినాలు మాత్రమే [illegible] 20 దినాలను వేసవి కాలపు సెలవులలో కలపవలెనని బోర్డు విద్యాశాఖాధికారిని కోరుతూ తీర్మానించారు.

బేసిక్ ట్రెయినింగ్ పొందిన ఉపాధ్యాయులు ఎక్కువ పని చేసినా [illegible] ఇవ్వవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘానికి ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు. శ్రీ కె. [illegible] (అధ్యక్షులు), శ్రీయుతులు జె. యస్. దేవదానం, యం. [illegible] (ఉపాధ్యక్షులు); శ్రీ యం. [illegible] (ప్రధాన కార్యదర్శి), శ్రీయుతులు వి. కె. రామసుబ్బయ్య, కె. సి. రంగప్పగార్లు (సహాయ కార్యదర్శులు); కె. [illegible] ఖాన్, పి. వి. సుబ్బరాయ్, యన్. సుబ్బయ్య, ఎ. పుల్లన్న, బి. కంబగిరిరాజు, బి. పార్వతమ్మ, ఎ. [illegible] గార్లు సభ్యులు.

రాజకీయ బాధితులకు భూముల సమస్య

బుకపట్నం, ఫిబ్రవరి 12 — ఆంధ్రరాష్ట్ర రాజకీయ బాధితుల సాధకబాధకాల సంఘ విచారణ సభ్యులు శ్రీ [illegible] కృష్ణమూర్తి ఇలా ప్రకటన చేశారు:

"ఫిబ్రవరి 20వ తేదీ విజయవాడలో అప్పటి వరకు ప్రభుత్వం జారీచేసిన [illegible] రాజకీయ బాధితుల భూములు [illegible] గురించి విచారించ [illegible] రాజకీయ బాధితులు [illegible] పరిస్థితులను [illegible] ఎం. ఎల్. ఏ. [illegible] కోరుతున్నాను" (మ. వి.)

[illegible] శ్రీ [illegible] గారు మహాత్ముని [illegible] కార్యదర్శి శ్రీ [illegible] తెలిపారు.

సత్తెనపల్లిలో

గాంధీ మహాత్ముని వర్ధంతి [illegible] శ్రీమతి [illegible] గాంధీ [illegible] శ్రీ [illegible] శ్రీ పులిపాటి [illegible] శ్రీ [illegible] బాపూజీ [illegible] గాంధీ చౌక్‌లో శ్రీ [illegible] శ్రీ [illegible] గాంధీ చౌక్‌లో జరిగిన [illegible] వివరించారు.

జనవరి 23వ తేదీ [illegible] కళాశాల [illegible] జరుపబడింది.

సోవియట్ సంస్కృతి రాయబారవర్గ సభ్యులు శనివారం నాడు చెన్నపురి రాగా మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో స్వాగత మివ్వబడినప్పటి ఫోటో

సోవియెట్ సాంస్కృతిక రాయబారవర్గం రాక

చెన్నపురి సెంట్రల్ స్టేషన్‌లో ఘనస్వాగతం

మద్రాసు, ఫిబ్రవరి 14 — నిన్న ఇక్కడికి వచ్చిన సోవియెట్ సాంస్కృతిక రాయబారవర్గానికి సెంట్రల్ స్టేషన్‌లో ఘనస్వాగత మివ్వబడింది.

సాంస్కృతిక రాయబారవర్గం స్పెషల్ (బొంబాయి నిన్న సాయంకాలం 5 గంటలకు సెంట్రల్ స్టేషన్ ప్లాట్‌ఫారం మీదికి రాగానే "ఇండో-సోవియెట్ మైత్రి జిందాబాద్", "లాంగ్ లివ్ సోవియెట్ కల్చరల్ మిషన్" అనే నినాదాలతో స్టేషన్ ప్రతిధ్వనించింది.

రాయబారవర్గం నాయకుడు, సోవియెట్ యూనియన్ సాంస్కృతికశాఖ డిప్యూటీమంత్రి మిస్టర్ ఎన్. ఎన్. బెస్పలోవ్ ముందుగా రైలునుండి దిగారు. రాయబారవర్గ సభ్యులకు మద్రాసు పీస్ కౌన్సిల్, ఇండో-సోవియెట్ కల్చరల్ అసోసియేషన్, మద్రాసు డెమొక్రాటిక్ యూనియన్, తమిళనాడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, దక్షిణ భారత కళాకారుల సంఘం, తమిళనాడ్ కమ్యూనిస్ట్ పార్టీ — మున్నగు వివిధ సంఘాల పక్షాన పుష్పమాలలు వేశారు.

సాంస్కృతిక రాయబారవర్గాన్ని మంత్రులు శ్రీయుతులు ఎం. భక్తవత్సలం, సి. సుబ్రహ్మణ్యంగార్లు, డాక్టర్ జె. సి. కుమరప్ప, డాక్టర్ ఆర్. ఎం. అలగప్ప చెట్టియార్, శ్రీ లాల్‌చంద్ దాదా, గవర్నర్ పక్షాన కెప్టెన్ బోపయ్యగార్లు స్వాగత మిచ్చారు.

శ్రీయుతులు కామాక్షి కుమారమంగళం, మణిలి కందస్వామి వి. పాపేశ్వరన్, ఎ. ఎస్. కె. అయ్యంగార్, ఆర్. రాధాకృష్ణన్, ఎస్. బి. ఆదిత్యన్, ఆర్. పార్థసారథి, శ్రీమతి తారా చెరియన్ మున్నగు వారుకూడా హాజరయ్యారు.

ఈ రాయబారవర్గంలో ప్రసిద్ధ గాయకులు, సితారా నిపుణులు, బ్యాలెట్ నటులు మున్నగువారు కలరు. సోవియెట్ ఆర్ట్ ఎకాడమీ అధ్యక్షుడు మిస్టర్ ఎ. ఎమ్. గెరాసిమోవ్ కూడా ఈ రాయబారవర్గంలో కలరు.

సోవియెట్ ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు చెందిన మిస్ టకోవా, బోల్షాయి థియేటర్ స్టేట్ డైరెక్టర్ మిస్టర్ [illegible] విమానం మీద నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చారు.

ఇండియా విదేశాంగ శాఖకు చెందిన ఇద్దరు ఉద్యోగులు శ్రీ బి. కె. అహూజా, శ్రీ బి. కె. గోయల్, మద్రాసులో ఇండియా రాయబారవర్గం సెక్రటరీ శ్రీ పి. ఎస్. [illegible] ఈ రాయబారవర్గం వెంట వచ్చారు.

పోలీసువారు రైలు స్టేషన్ వద్ద మంచి బందోబస్తు చేశారు.

స్టేషన్ ఇవతల కాచుకొనివున్న అసంఖ్యాక కార్మికులు హర్ష నినాదాలు చేశారు. రాయబారవర్గం వారు హోటల్ ఒషియానిక్ కు వాల్ టాక్స్ రోడ్డు మీదుగా వెళ్ళారు.

నేడు నీవు మహాబలిపురం వెళ్ళారు. [illegible] రేపు సాయంకాలం [illegible] మద్రాసు కార్పొరేషన్ పౌరసన్మానం జరుపబడుతుంది.

రాయబారవర్గం రాజభవన అతిథిగా వుంటారు.

కొందరు కళాకారులు

వివిధ జాతుల మధ్య సుహృద్భావం, పరస్పర స్నేహ సంబంధాలను [illegible] ఆ జాతుల మధ్య సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి పరచుకోవడం ఒక మార్గమని తెలుసుకుంటూ, ఇండియా ఆహ్వానంపై సోవియెట్ ప్రభుత్వం ఈ సాంస్కృతిక రాయబారవర్గాన్ని ఇండియాకు పంపింది. [illegible] సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధి వర్గం వారు గత మాసంలో ఇండియాకు వచ్చారు.

సోవియెట్ సంగీతంలో బ్యాలెట్ వతి ఒకరు కూడా ప్రముఖపాత్ర వహించుతుంది.

బోల్షాయ్ థియేటరుకు చెందిన బ్యాలెట్ నాట్యకాలలో శిక్షణపొందిన ప్రముఖతారా మారియా ప్లిసెట్స్కాయ కూడా ఈ ప్రతినిధి వర్గంలో వుంది. ఈ బ్యాలెట్ నర్తకి నటనాచాతుర్యానికి, గాంధర్వానికి, ఎటువంటి ఆట మైదంలాగా సాగే అంగాంగ విన్యాసాలకు మంచి పేరు. ముఖ్యంగా ఆమె 'హంస' [illegible] విన్యాసాలు, మనోజ్ఞమైన హంసనృత్యంలో ఆమె భారతదేశంలో ప్రఖ్యాతమైన అభినందన పత్రాన్ని పొందింది.

భారతీయుల హృదయాలను మరొక్కసారి కొన్ని మరొక ప్రఖ్యాత రష్యన్ నర్తకి ఆమె [illegible] శ్రీమతి తన నాట్యకళతో ఉర్రూతలూగిస్తుంది [illegible] మంత్రి ముగుపుగా తేలికని బృందగాన నైపుణ్యం, ఆ శైలి నాట్యాల దర్శనీయం కల ఈమె భారతీయ నృత్యాలతో ప్రేక్షకులను ఆకర్షించ గలదు.

మరొక గాయకి కిర్గిజియా రిపబ్లిక్ గాయని [illegible] భారతీయ భాషాగీతాలలో వాలు పాడుతూ [illegible] గీతాలను పాడి [illegible] శ్రోతలను తన్మయులను చేశారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రదర్శనంలో భారతీయ జాతీయ గీతాల బృందగానంలో ఆమె [illegible] భారతీయ గీతాన్ని ఆలపించారు. [illegible] శ్రోతలు అత్యంత ఆనందంతో [illegible]

ఆంధ్రదేశంలోని భూపాలిపాటల బానీలను శ్రీ హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ రచించిన "గోల్కొండ" రష్యన్ వాయిదాల [illegible] అత్యద్భుతంగా [illegible] హిందీ పాటలను అతి సరళంగా, భాషాజ్ఞానంతో [illegible] పాడుతున్న [illegible] భారతీయుడే [illegible] అన్నంతటి భ్రాంతి కల్గింది.

కలకత్తాలో సన్మానం

కలకత్తా, ఫిబ్రవరి 7 — సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గంవారి గౌరవార్థం శనివారం సాయంత్రం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరపున ఆ రెండు సందర్భాలలో సన్మానసభ ఏర్పాటు చేయబడింది. రాష్ట్ర మంత్రులు, ఉభయ శాసనసభల సభ్యులు, పార్లమెంటు సభ్యులు, విదేశ రాయబార వర్గ ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు ఈ సభకు హాజరయ్యారు.

బ్యారక్‌పూర్‌లోని గాంధీఘాట్‌ను, బేలూరులోని రామకృష్ణ దేవాలయాన్ని సోవియెట్ కళాకారులు నిన్న సందర్శించారు.

అంధ్రరాష్ట్రంలో పంటలు

ఆంధ్ర ప్రభుత్వ ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 13 — ఆంధ్రరాష్ట్రంలో పంటలు బాగానే వున్నాయని ఆంధ్ర సమాచారశాఖ డైరెక్టరు ప్రకటించిన నివేదిక మూలమున తెలుస్తున్నది. జనవరి 15వ తేదీకి ముందుగా గల పక్షం రోజులలోని పంటల పరిస్థితులను గురించి సమీక్ష చేస్తూ ఈ నివేదిక ప్రకటించబడింది. ఆ నివేదికలో ఇంకా యిలా వుంది;

వర్షం:— ఈ పక్షం రోజులలోను ముఖ్యంగా తూర్పుగోదావరి, చిత్తూరు జిల్లాలలో తప్ప మిగిలిన జిల్లాలలో వర్షం లేదు. కడప, నెల్లూరు జిల్లాలలో అతి స్వల్పంగాను, చిత్తూరుజిల్లాలో స్వల్పంగాను వర్షం పడింది. కృష్ణ, [illegible] జిల్లాలలో అతి స్వల్పంగా తప్ప మిగతా జిల్లాలలో వర్షం పడలేదు.

పంటలు:— శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో వరిపంట మామూలుగా వుంది. విశాఖపట్నం, అనంతపురం, కర్నూలు జిల్లాలలో వరిపంట బాగా తక్కువగా వుంది. చిత్తూరుజిల్లాలో వరిపంట బాగా లేదు. గుంటూరుజిల్లాలో మామూలుగా వుంది.

శ్రీకాకుళం జిల్లాలో జొన్న మామూలుగా పండింది. విశాఖపట్నం, చిత్తూరు జిల్లాలలో జొన్న బాగా పండింది. తూర్పు గోదావరి, కర్నూలు, నెల్లూరు, కడప జిల్లాలలో బాగా పండింది. అనంతపురం జిల్లాలలో మామూలుగా పండింది.

విశాఖపట్నం జిల్లాలో రాగి పంట బాగానే పండింది.

విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలలో సజ్జ బాగానే పండింది.

తిరుపతి యూనివర్సిటీకి మైసూరు సహాయం

మైసూరు కాంగ్రెసు అధ్యక్షుని సూచన

తిరుపతి, ఫిబ్రవరి 9 — నిన్న సాయంత్రం మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ [illegible] తిరుపతి టౌన్ బ్యాంకు డైరెక్టరు శ్రీ టి. [illegible] గోవిందస్వామి శెట్టిగారు తేనీటి విందు చేశారు.

ఆ సమయంలో మాట్లాడుతూ, తిరుపతి పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ పి. [illegible] గారు తిరుపతిలో యేర్పడబోయే శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి మైసూరు ప్రభుత్వం, మైసూరు ప్రజలు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ పి. ఆర్. నాయుడు [illegible] శ్రీ [illegible] గారి గుణాలను కొనియాడారు. తిరుపతి ధర్మశిఖర బోర్డు [illegible] ఏర్పాటు చేసినట్లు మైసూరు ప్రజలకు కూడా అందులో స్థానం కల్పించాలని ఆంధ్రప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ [illegible] గారు మాట్లాడుతూ తమకు ఇచ్చిన విందుకు కృతజ్ఞత తెలిపారు. తిరుపతిలో నెలకొల్పబోయే విశ్వవిద్యాలయంలో మైసూరు మహారాజా గారి, మైసూరు ప్రభుత్వం గారి ఒక్కొక్క శాఖలు నెలకొల్పవచ్చునని, కొత్త విశ్వవిద్యాలయానికి [illegible] ఇతోధికంగా సాయపడగలరని మైసూరు మహారాజా గారే వున్నారని అన్నారు. తిరుపతి చాల పరిశుభ్రంగా వున్నదని మెచ్చుకున్నారు.

కేంద్ర ప్రభుత్వానికి తిరుత్తని తమిళుల వినతి

తమ ప్రాంతాలను చెన్నరాష్ట్రంలో చేర్చాలట

తిరుత్తని, ఫిబ్రవరి 7 — నిన్న సాయంకాలం స్థానిక పంచాయతీ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ కె. ఎం. [illegible] మొదలియార్ అధ్యక్షతన పంచాయతీ బోర్డు ప్రాంగణంలో తమిళుల బహిరంగసభ జరిగింది.

పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ టి. [illegible] మాట్లాడుతూ తిరుత్తని పంచాయతీ బోర్డు ఏ లోపాలూ ప్రజలకు చేయకుండా పరిపాలన సక్రమంగా సాగుతున్నదని, తిరుత్తని ప్రజలు ప్రభుత్వానికి ఎన్ని కష్టాలున్నా పంపించాలని, వాటిని అరికట్టడానికి భయం లేదని అన్నారు.

శ్రీ కె. వినాయకం ఎం. ఎల్. ఏ. గారు ఇలా అన్నారు: తిరుత్తని తమిళులు ఇటీవల పత్రికలలో ప్రచురించబడ్డ వార్తలను చూచి భయపడవలసిన అవసరం లేదని, ఆంధ్రులు కోరినట్లు తిరుత్తని ప్రాంతాన్ని ఆంధ్రలో చేర్చాలనే వాదన [illegible] మద్రాసు ప్రభుత్వం, ఈ ప్రాంతాల గురించి కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు కలిసి ఒక ఒప్పందానికి వచ్చి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని [illegible] ప్రాంతాల [illegible] తమిళ పత్రికలు [illegible] తెలియని ఆంధ్ర పత్రికలు [illegible] చేసిందని [illegible] ప్రాంతాలను [illegible] తిరుత్తని ప్రాంతం [illegible] ఆంధ్ర ప్రభుత్వం [illegible] ఆంధ్ర ప్రభుత్వం [illegible] ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం గారి [illegible] ఆ ఉద్దేశ్యం [illegible] ఆంధ్రకు పోయినందువల్ల [illegible] తిరుత్తని ప్రాంతాలను [illegible] కేంద్రాని [illegible]

గాదాలతో ప్రజలను ఆ వార్తలను నమ్మి ఆందోళన చెందకండి. ఆంధ్ర ప్రభుత్వాన్ని మనం ఈ వివాదం పరిష్కారం చేయాలని కోరుదాము. అలా పరిష్కార మార్గం కానప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుదాము. కేంద్ర ప్రభుత్వం కూడా పరిష్కారం చేయకపోతే మనం పట్టీలాగే మనం ఆందోళన సాగిద్దాము."

"తిరుత్తని ప్రజలు ఆంధ్రలో చేరితే ఏ రకమైన కష్టాలు అనుభవిస్తారో వారికే ఇప్పుడే తెలుస్తున్నది. ఆంధ్ర రాష్ట్రంలో ధాన్యం ధరలు పడిపోయి ఆంధ్ర రైతాంగం నానా కష్టాలు అనుభవిస్తున్నారు. చెన్నరాష్ట్రంలో ధాన్యం ధరల వల్ల రైతు ఎలాంటి కష్టాలకు గురికాకుండా సుఖజీవనం చేస్తున్నారు. కాని ఇప్పుడైనా ఈ విషయాన్ని తేల్చుకొని ప్రజానీకం అంతా మద్రాసులో చేరడానికి సమ్మతించాలి. ఆంధ్ర ప్రభుత్వం [illegible] చెన్నరాష్ట్రం [illegible] జిల్లా బోర్డులను [illegible] మద్రాసు [illegible] తెలుపుతూ తీర్మానం చేసింది" అన్నారు.

శ్రీ ఇ. ఎస్. త్యాగరాజన్, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం ప్రభృతులు వ్యక్తిగా మాట్లాడారు [illegible]

[illegible] ప్రాంతాలను [illegible] తిరుత్తని [illegible] ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. సభ [illegible] ముగిసింది. (మ. వి.)

దేవనాగరిలిపి ప్రచారం

హిందీ మాతృభాష కానివారే చేయాలని పికమని కేస్కర్ సలహా

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 — [illegible] సభలో [illegible] డాక్టర్ [illegible] హిందీ [illegible] ప్రాంతాల హిందీ అభిమానులు [illegible] దేవనాగరి లిపికి ప్రాముఖ్యం ఇవ్వాలని కోరారు.

ఏక లిపిని అందరూ వాడకపోవటం వల్ల భాషల [illegible] అభివృద్ధి కలుగుతుందని అన్నారు.

డాక్టర్ కేస్కర్ అధ్యక్షత వహించిన సభకు రాజాజలందరూ [illegible] ఈ సందర్భంలో ఇలా చెప్పారు —

"హిందీ జాతీయభాషగా అవిష్కరించబడింది గనుక, దేశమంతటా దానిని ఆమోదించడం అందరి కర్తవ్యం, కొందరు అనుకున్నట్లుగా హిందీ 15 సంవత్సరాల లోగా ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించు [illegible] హిందీ వాడుక పెరిగి [illegible] హిందీ వాప్తికి పూనుకోవాలి [illegible] అలాంటి పద్ధతి శాశ్వతంగా వుండదు"

సమ్మేళనం జరుపుదం [illegible] మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు పంపిన సందేశం [illegible]

మైసూరు బళ్ళలో దేవనాగరిలిపి

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య గారు పంపిన సందేశంలో మైసూరు రాష్ట్రంలోని పాఠశాలలలో కన్నడ లిపితో పాటు దేవనాగరి లిపిని కూడా నేర్పాలని [illegible] సంవత్సరం [illegible] ప్రభుత్వం [illegible]

భారత భాషలన్నిటికీ దేవనాగరి లిపిని [illegible] అన్నారు.

నర్సారావుపేట, ఫిబ్రవరి 13 — ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం పంతులు గారు విజయవాడ నుండి [illegible] 8 గంటలకు కారులో [illegible] పెట్రోలు [illegible] శ్రీ హనుమంతరావు గారు [illegible] ముఖ్యమంత్రి [illegible] ప్రజలు చాలా ఉత్సాహంగా వున్నారు.

లకీ

గాజు సామానులు

మేలరకపు తెల్లని గాజు బుడ్లు, [illegible] మరియు [illegible] [illegible] మాకు [illegible] "& [illegible]"

LUCKY GLASS WORKS.

Prop KHIMJEE HANSRAJ,

165 Lower Chitpore Road. CALCUTTA

దక్షిణ రైల్వే

బెజవాడలో శాకాహార ఫలహార శాలను పాల, వెన్న కాచిన నెయ్యి సప్లయి చేయుటకు టెండరు

దక్షిణ రైల్వే శాకాహార ఫలహారశాలకు 1-4-54 తేది నుండి ఒక సంవత్సరం పాలు, వెన్న కాచిన నెయ్యి సప్లయి చేయుటకు [illegible] టెండర్లు [illegible]

(ఎనిమిది [illegible] 80 [illegible] [illegible]

[illegible]

[illegible] 3-3-1954 [illegible] అంగీకరింప [illegible]

టెండరు 1 రు 350/- (మూడువందల యాభై రూపాయలు) డిపాజిట్ [illegible] 11-3-54 తేది [illegible] రైల్వే [illegible] "ఫలహారశాలకు పాల, వెన్న కాచిన నెయ్యి సప్లయి [illegible] టెండరు" [illegible] 15-3-54 తేది [illegible] టెండర్లు [illegible]

[illegible] టెండర్లు [illegible] అంగీకరింపవలసిన బాధ్యత రైల్వేవారికి లేదు. కంట్రాక్టు ఒకరికి గాని, ఒకరికంటె ఎక్కువమందికి గాని యిచ్చుటకు రైల్వేవారికి అధికారం కలదు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,

మద్రాసు, 10-2-54

ఆంధ్రప్రభ ప్రకటన

కడపజిల్లా, మునిసిపాలిటీ తదితర [illegible] ... 13-2-54 నుండి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు శ్రీ టి. పి. లక్ష్మయ్య బదులు, న్యూస్ ఏజంటు, శ్రీ [illegible] సుబ్రహ్మణ్యం దక్షిణ ఏజంటుగా నియమింపబడెను.

శ్రీకాళహస్తి, [illegible] 13-2-54 నుండి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు శ్రీ [illegible] బదులు [illegible] న్యూస్ ఏజంటు, శ్రీ [illegible] గోపాలరావు ఏజంటుగా నియమింపబడెను.

కావలెను

[illegible] ("ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "దినమణి", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లను అమ్ముటకు ఏజంటు కావలెను.

మేనేజరు,

"ఆంధ్రప్రభ", మద్రాసు.

1954 ఫిబ్రవరి 15 సోమవారం

విజయనామ సంవత్సర

మాఘ బహుళ త్రయోదశి

[illegible] 10.53 గంటలవరకు [illegible] 11.53 గంటలవరకు [illegible] 8-10 నుండి 9-40 [illegible]

అమెరికా-రష్యా పరమాణుశక్తి చర్చలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 13—అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ నేడు రష్యా విదేశాంగమంత్రి మొలొటాఫ్‌తో కలుసుకొని శాంతియుత ప్రయోజనాలకు పరమాణుశక్తి వినియోగించే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ యొక్క ప్రణాళికను గురించి చర్చించారు. ఈ సమస్యపై వివరాలు ఈ విధంగా సంప్రతించటం ఇది రెండోసారి. ఈ విషయమై చర్చలు సంతృప్తికరంగా సాగుతున్నట్లు చెప్పబడుతున్నది.

ప్రస్తుతం ఈ సంప్రతింపులు రష్యా, అమెరికాల మధ్య జరుగుతున్నప్పటికీ సమయానికి బ్రిటన్‌ కూడా వాటిలో పాల్గొంటుందని మిస్టర్ డల్లెస్ బ్రిటిష్ ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

బ్రిటన్‌లో పరమాణుశక్తి ఉత్పత్తికి ప్రయివేట్ సంస్థ

లండన్, ఫిబ్రవరి 13—బ్రిటన్‌లో పరమాణుశక్తి ఉత్పత్తి విషయాలు అనుభవం చేయడానికి ఒక ప్రయివేట్ సంస్థను స్థాపించే విషయమై నేడు పార్లమెంటుకు బ్రిటిష్ ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించింది. ఈ బిల్లు ప్రకారం వేర్వేరు శాఖలలో పనిచేస్తున్నవి ఈ నూతన సంస్థకు ఎప్పిన్ సే్కెక్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడగలరని తెలుస్తున్నది.

పరమాణుశాస్త్రజ్ఞుల మహాసభ

ఆన్ అర్బార్, ఫిబ్రవరి 13—యూటమిక్ ఇంజనీరింగ్ సమస్యలను గురించి చర్చించడానికి దాదాపు 14 దేశాలనుంచి వేయిమంది పరమాణుశాస్త్రజ్ఞులు ఈ సమావేశంలో పాల్గొంటారని తెలుస్తున్నది. జూన్ 20 వ తేదీనుంచి 25 వ తేదీవరకు ఇది మిషిగాన్‌లో జరుగుతున్నది. దీనిలో అర్జంటీనా, బెల్జియం, కెనడా, గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్సు, ఇండియా, ఇటలీ, మెక్సికో, నెదర్లాండ్స్, నార్వే, స్వీడన్, యూగోస్లావియా, అమెరికా పరమాణు శాస్త్రజ్ఞులు పాల్గొంటున్నారు.

రాష్ట్రాల పునర్విభజన సంఘం పరిశీలనకు నియమించబడిన ఫజల్ అలీ కమిటీ న్యూఢిల్లీలో తొలిసారిగా సమావేశం జరిపినప్పటి ఫొటో. కుడినుంచి ఎడమకు:— సర్దార్ కె. యం. ఫణిక్కర్, సభ్యుడ్ (సభ్యుడు) ఫజల్ ఆలీ (అధ్యక్షుడు) హృదయనాథ కుంజ్రూ (సభ్యుడు), పి. సి. చౌధురి

వచ్చేవారంలో బెర్లిన్ సంభాషణల సమాప్తి

—విదేశాంగమంత్రుల నిర్ణయం

బెర్లిన్, ఫిబ్రవరి 13— తమ సమావేశాన్ని వచ్చేవారంలో ముగించడానికి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నేడు నిర్ణయించారు. ఈ సమాలోచనలు జనవరి 25 వ తేదీనుంచి కొనసాగుతున్నవి.

సమావేశాన్ని ముగించే తేదీని నిర్ణయించే విషయంలో ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ, కడపటి సమావేశం గురువారం జరగవచ్చునని కొందరు భావిస్తున్నారు.

తమ నిపుణుల సలహా ననుసరించి విదేశాంగ మంత్రులు వచ్చే మూడు రోజులలోను జరగవలసిన సమావేశాల కార్యక్రమాన్ని ఆమోదించారు. రేపు మధ్యాహ్నం ఆస్ట్రియా సమస్యపై జరుగనున్న సమావేశం కూడా ఈ కార్యక్రమంలో వుంది.

విదేశాంగ మంత్రులు తిరిగి సోమవారం నాడు రహస్య సమావేశం జరుపుతారు. ఈ రహస్య సమావేశంలో ఎజెండాలోని మొదటి అంశం ప్రకారం సమావేశాన్ని గురించి చర్చిస్తారు. జర్మనీ, యూరప్ రక్షణ సమస్యలను గురించి మంగళవారం మధ్యాహ్నం సమావేశంలో చర్చ జరుగుతుంది.

మిగిలిపోయిన అంశాలపైన, చైనాతో సహా అగ్రరాజ్య పంచకం సభ జరగాలన్న రష్యా ప్రతిపాదనపైన వ్యావహారిక సమావేశంలో బెర్లిన్ సభ పూర్తి కావచ్చు.

పరమాణుశక్తితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

విలియమ్ పెన్నీ ఆశాభావం

టొరాంటో, ఫిబ్రవరి 12—పరమాణుశక్తితో నడుపబడే బ్రహ్మాండమైన విద్యుచ్ఛక్తి కర్మాగారాలు స్థాపించబడగలవని, అందువల్ల 50 సంవత్సరాలలో ప్రపంచం చాలా మారిపోగలదని బ్రిటిష్ పరమాణుశక్తి నిపుణుడు సర్ విలియమ్ పెన్నీ అన్నాడు.

యాటంబాంబుల నుంచి పూర్తి రక్షణ ఏమీ లేనేలేదని అన్నాడు. యాటంబాంబుల ప్రయోగించినప్పుడు కలిగే నష్టం అంతా ఆయా బస్తీల నిర్మాణంపై ఆధారపడి వుంటుందని అన్నాడు.

జపానీస్ పట్టణాలు ఎక్కువ భాగం కర్రతో నిర్మించబడ్డాయి కనుకనే అంత నష్టం కలిగిందని, టొరాంటో వంటి పాశ్చాత్య పట్టణానికి అంత నష్టం వుండకపోవచ్చునని ఆయన అన్నాడు.

బ్రిటన్‌లో కొనుగోలు పన్ను

తగ్గించబోమని బట్లర్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 11—పార్లమెంటులో తాను వచ్చే ఏప్రిల్‌లో ప్రతిపాదించనున్న బడ్జెట్‌లో ఒక రహస్యాన్ని నేడు వెల్లడిస్తూ తాను వినదగినట్లు చెప్పాడని, బ్రిటిష్ కోశాగారమంత్రి మిస్టర్ ఆర్. ఏ. బట్లర్ దిగుమతి వ్యాపార్లలో ఆశాభంగాన్ని కలిగించాడు.

తన బడ్జెట్‌లో కొనుగోలు పన్నులో ఎట్టి మార్పులు లేవని ఆయన నేడు కామన్సు సభలో వివరణ చేశాడు. వాణిజ్య వర్గాలలో ఈ విషయమై సందిగ్ధ పరిస్థితి నాటుకొని హెచ్చు పోతున్నందున దానిని తొలగించడానికే తాను సంపూర్ణ వివరణగా పై విధంగా స్పష్టమైన ప్రకటన చేయవలసి వచ్చిందని ఆయన వివరించాడు.

కాశ్మీర్ రాజ్యాంగసభ అధికారాలు

పాకిస్తాన్ ప్రచారం వేస్తున్న అపోహల ఖండన

జమ్ము, ఫిబ్రవరి 13—కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణ సభ నేడు ఆరంభమైన సమావేశంలో రాజ్యాంగ సభకు గల అధికారాల విషయమై చర్చలు సాగుతున్నాయని వాయిదా వేసింది.

సభ విధేయతకు సంబంధించిన సమావేశాలు ఆరంభించగా రాజ్యాంగ సభకు గల అధికారాలు అస్పష్టంగా మిగిలాయన్న అభిప్రాయాన్ని నేటి సమావేశాన్ని పురస్కరించుకొని పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నది. శ్రీ బక్షీగా ప్రశంసిస్తూ, ఈ నివేదిక కాశ్మీర్ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు ప్రతిబింబమని ఇంకా కాశ్మీర్ ల సంబంధ బాంధవ్యాలు దృఢతరం చేసిందని అన్నాడు.

ఆశ్రితావస్థకు స్వస్తి

శ్రీ బక్షీగా ఇంకా ఇలా అన్నాడు:— "కాశ్మీర్ భావి భారతదేశంతో కలిసివుండడంతో సురక్షితంగా వుంటుందని విశ్వసిస్తున్నాము. పెక్కు సంవత్సరాలుగా మన ఆర్థికాభివృద్ధిని కుంగదీస్తున్న ఆశ్రిత పరిస్థితికి నేడు మనం స్వస్తి చెప్పాము. మన శత్రువులు మన స్వాతంత్ర్య పునరుద్ధారణ అంగీకరించడంలేదు మనలను భారతదేశంతో కలిపే విషయాలను వారు శంకిస్తున్నారు కూడా.

"నేను మన సర్వతో ముఖాభివృద్ధికి మార్గం సుగమం అయినదిగనుక మనమిక ఇతరుల ప్రచారానికి మోసపోనక్కరలేదు.

'పిపుల్స్ డే'

కాశ్మీర్ రాజ్యాంగం ఆమోదించే రోజును సెలవుదినంగా పరిగణించాలని సభలో తీర్మానం ఆమోదించబడింది. ప్రధాని బక్షీ ప్రతిపాదను సమర్థించాడు.

ఇండియాకు బర్మా బియ్యం

రంగూన్ ఫిబ్రవరి 13—ఆ లక్షల టన్నుల బర్మా బియ్యాన్ని ఇండియాకు అమ్మడానికి ఒడంబడిక కుదిరింది. ఈ ఒడంబడిక వారం పై ఢిల్లీలో త్వరలో సంతకాలు జరుగుతున్నవి.

ఈ బియ్యంతో బర్మా ఇండియాకు ఇవ్వవలసిన అప్పు పూర్తిగా తీరిపోతుందని భావించబడుతున్నది. ఇంకను ఇరుపక్షాల వారు నమ్ముతున్నారట.

1937లో బర్మా వేరుపోయినప్పుడు ఇండియా ప్రభుత్వం తన అప్పులు వారి చేత ఒకటి చేసినందుకు సంబంధించిన అప్పు ఇది.

ఈ ఒడంబడిక కుదిరినందుకు బర్మా వర్తకులు ఎంతో ఆనందాన్ని ప్రకటించారు. ఇందువల్ల బియ్యం వ్యాపారం దెబ్బతిన్నదని, కొత్త పంట ధరలు పడిపోతాయన్న ప్రముఖ వర్తకులు, వాణిజ్య ప్రతినిధులు కూడా అభిప్రాయపడుతున్నారు.

జలంధర్‌లోని స్థానిక కమ్యూనిస్టు పార్టీ పత్రిక "నయాజమానా" కార్యాలయం పై పోలీసులు దాడి చేశారు.

ఇండో-చైనాలో యుద్ధ విరమణ సమస్య

వియత్‌మిన్‌లు చేయగల ఎట్టి సూచనను అయినా, ఫ్రాన్సు శ్రద్ధగా యోచించగలదట

హ్యానోయ్ [illegible], ఫిబ్రవరి 13—

ఇండో-చైనాలో యుద్ధవిరమణకు వియత్‌మిన్‌లు చేయగల ఎట్టి ప్రతిపాదనను గురించి అయినా శ్రద్ధగా ఆలోచించడానికి ఫ్రాన్సు సుముఖంగా వున్నదని ఇండో-చైనాలోని ఫ్రెంచి కమిషనర్-జనరల్ ముష్యూర్ మారిస్ డిజిన్ నేడిక్కడ ప్రకటించాడు.

ఇండో-చైనాలో యుద్ధ విరమణకు వియత్‌మిన్‌లు చేసిన ఎట్టి ప్రతిపాదనను గురించి అయినా శ్రద్ధగా ఆలోచించడానికి ఫ్రాన్సు సుముఖంగా వున్నదని ఇండో-చైనాలోని ఫ్రెంచి-కమిషనర్-జనరల్ ముష్యూర్ మారిస్ డిజిన్ నేడిక్కడ ప్రకటించాడు.

ఫ్రాన్సే ముందుముందుగా యుద్ధవిరమణ ప్రతిపాదనలు చేయగలదని వినబడిన వార్తలలో సత్యంలేదని ఖండిస్తూ, వియత్‌మిన్‌లు చేసే ప్రతిపాదనలపై తన నిర్ణయాన్ని తెలుపడానికి ముందు ఫ్రాన్సు మూడు అసోసియేటెడ్ రాష్ట్రాలతోను సంప్రతించగలదని ఆయన స్పష్టం చేశాడు.

పత్రికలలో కొద్ది రోజులు గడపడానికి ఇక్కడకు వచ్చిన ముష్యూర్ డిజిన్ నేడు పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పై విధంగా చెప్పాడు.

యుద్ధంలో వియత్‌మిన్‌లకు చైనీస్ సైనికదళాలు తోడ్పడుతున్నట్లు వినబడుతున్న వార్తలను పత్రికలవారు అడుగగా ఖండించాడు. వియత్‌మిన్ సేనలకు చైనా కొంతమంది సాంకేతిక శాస్త్ర నిపుణులను, విమాన విధ్వంసక శతఘ్నులను, ఇతర యుద్ధ సామగ్రిని మాత్రమే సప్లయి చేస్తున్నదని, అది వారికి విమానాలను సప్లయి చేయడం లేదని, ఇండో-చైనాలో యుద్ధాన్ని గురించి మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేయకుండా కేవలం అంతరంగిక వ్యవహారంగా పరిగణించి, దానిని ఇండో-చైనాకు మాత్రమే పరిమితం చేయడమే ఫ్రాన్సు అభిమతమని, లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్‌ను ముట్టడించడానికి పురోగమించి వస్తున్న వియత్‌మిన్ సైన్యం ఫ్రెంచి విమానదాడుల వాటి తాకిడికి తిరోగమించడం తథ్యమని ముష్యూర్ డిజిన్ పత్రికలకు వివరించాడు.

ఇండో-చైనాలో శాంతి సాధనకు రాయబారాలు జరగాలని, చెప్పేందుకు తన సంసిద్ధతను విల్లెకిన్స్ ఫ్రెంచి పక్షం ఒక ప్రకటన చేయడం ఇదే ప్రథమం.

థాయ్ సరిహద్దులో చైనీస్ సైనికోద్యోగుల అరెస్టు

బ్యాంగ్‌కాక్, ఫిబ్రవరి 12—థాయ్‌లెండ్-బర్మా సరిహద్దులలోని కొండ ప్రాంతాలలో గెరిల్లాలుగా పనిచేస్తున్న ఆయుధధారులైన చైనీస్ జాతీయ సైనికోద్యోగులను నేడు థాయ్ పోలీసులు అరెస్టు చేశారు.

థాయ్ ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారులను హత్యచేయడానికి ఇటీవల జరిగిన కుట్రను ఈ ఉద్యోగులు నాయకులై పేరేపించినట్లు ఆరోపించబడుతున్నది.

పెషావర్‌లో నెహ్రూ పర్యటన

పటియాల, ఫిబ్రవరి 13—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెహ్రూ నేడు పెప్సూలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ, పెప్సూకు గల సమస్యలను అన్నిటిని పరిష్కరించుకోవాలంటే ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నికలలో బలపరచాలని ఉద్బోధించారు.

పాటియాలానుంచి విమానంలో నేటి ఉదయం శ్రీ నెహ్రూ ఇక్కడికి వచ్చారు. పెప్సూలోని కేంద్ర, దక్షిణ ప్రాంతాలలో సుమారు 300 మైళ్ళమేర ఆయన పర్యటన చేయవలసి వుంది.

నెహ్రూ ప్రసంగించిన ప్రతి సభా ప్రాంగణంలోను అనిర్వచనీయ ఉత్సాహం నెలకొని వుండడం విశేషం. బస్సీలో ఇక్కడ క్రొత్తగా నిర్మించిన వంతెనపై సుమారు 15,000 మంది జనం ఆహ్వానించారు. 100 మంది బంగారు పతకములు అందుకున్నారు.

ఇండియా ప్రభుత్వం 72 కోట్లతో నిర్మించవలెనని ఉద్దేశించిన ఎక్కడ ప్రాజెక్టునైనా విధిగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పరిశీలించి, తాను ఆమోదం పొందినట్లు పకీర్ మిట్టకుంటి ప్రాంతాల సందర్శనకు నాయకుడు మాట్లాడుతూ, పనులు కొన్ని వివరాలు ఇవ్వబడ్డాయి.

కొరియా సమస్యపై జినీవాలో చర్చ

పాశ్చాత్యరాజ్యాల సూచన

బెర్లిన్, ఫిబ్రవరి 13—కొరియా సమస్యలో పాల్గొన్న యుద్ధ రాజ్యాలు, చైనాతో సహా జినీవాలో సమావేశమై కొరియాను గురించి చర్చించాలని, ఇండో-చైనా యుద్ధంలో పాల్గొన్న రాజ్యంగా పరిగణించడమూ లేక తటస్థరాజ్యంగా పరిగణించడమూ కాకుండా చైనాను సమస్యను చర్చించేందుకు వచ్చిన రాజ్యంగా పరిగణించాలని పాశ్చాత్య రాజ్యాల విదేశాంగమంత్రులు నేడు ప్రతిపాదించారు.

ఈ సూచనను యథాతథంగా గాని, కొంచెం మార్పులతో గాని ముష్యూర్ మొలొటాఫ్ ఆమోదించవచ్చునని, అదే జరిగితే బెర్లిన్ చర్చలలో ఏకైక మిగిలే ఫలితం కావచ్చునని సమావేశ వర్గాలవారు అన్నారు.

ముందు కొరియా సమస్యపై చర్చ జరిగితే అతర్వాత ఇండో-చైనాను గురించి చర్చించవచ్చునని పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు సూచించగా రెండు సమస్యలను ఒకే సమావేశంలో చర్చించకుండా వుండాలని ముష్యూర్ మొలొటాఫ్ అన్నాడని ఈ వర్గాలవారు అన్నారు.

అగ్రరాజ్య చతుష్టయానికి బదులు కొరియా సమస్యపై చర్చకు సమావేశానికి అగ్రరాజ్య పంచకమే ప్రతిపాదించడం రష్యా ప్రతిపాదనకు ప్రత్యామ్నాయం కాగలదని ముష్యూర్ మొలొటాఫ్ అన్నాడు.

ప్రపంచ వ్యవహారాల చర్చలో తనకు పాత్ర వివక్ష ఇవ్వలేవడంలేదని ముష్యూర్ మొలొటాఫ్ పెంగ్ ఉద్దేశించి పిలుపు వుందవచ్చునని పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు భావిస్తున్నారు.

(4 వ పేజీ తరువాయి)

అధికారాలు వారసత్వ హక్కుగా ప్రధానమంత్రి చేతిలో వుంటున్నాయి. మూడేళ్ళ క్రిందం జరిగిన విప్లవం పర్యవసానంగా ఆ యుద్ధ కారాలు ప్రధానమంత్రి నుంచి తొలగించబడ్డాయి.

ఈ యుద్ధ కారాలు ప్రధాన మంత్రులకు చెలిగిస్ చేయబడాయని, ఇప్పుడు తిరిగి అవి తీసుకోబడ్డాయని, కేవలం రాజే ఇప్పుడు నాటివీ చెలాయిస్తాడని ఈ ప్రకటన పేర్కొంటున్నది.

ఇప్పుడు రాజు అధికారం క్రింద మంత్రులుగాని, ఉద్యోగులుగాని దేశముయొక్క అధికారాలు చేపట్టబడ్డాయి. చట్టం కింద రాజు చేయవలసిన పనులు చేయుటకుగాను జరగవలెనని ప్రకటించబడింది.

కోరిన సౌకర్యాలిచ్చినప్పటికీ ఆస్ట్రియా శాంతి సంధిపై చర్చకు మొలొటాఫ్ తిరస్కృతి

బెర్లిన్, ఫిబ్రవరి 13—

ఆస్ట్రియాకు స్వాతంత్ర్యాన్నిచ్చి తొమ్మిది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆక్రమణను స్వస్తి చెప్పే శాంతిసంధిపై తక్షణమే ఒడంబడికను సాధించాలని ఉద్దేశంతో పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు రష్యా కోరిన సౌకర్యాలన్నిటికీ ఒప్పుకొన్నప్పటికీ, ఒడంబడికపై చర్చను ముష్యూర్ మొలొటాఫ్ నిరాకరించాడని ఒక బ్రిటిష్ ప్రతినిధి నేడు అన్నాడు.

ఆస్ట్రియన్ విదేశాంగమంత్రి డాక్టర్ లియొపాల్డ్ ఫిగ్ల్ విజ్ఞప్తికి ప్రత్యుత్తరమిస్తూ విదేశాంగమంత్రులు ప్రసంగించిన పిదప సమావేశానికి అధ్యక్షతవహించిన బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్, ఆస్ట్రియన్ ఒడంబడికలో ఇంకా అంగీకారం కుదరవలసిన అంశాలపైన చర్చ ప్రారంభించదామని, ఆ మొదట విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్, ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిడాల్ అంగీకరించగా మొలొటాఫ్ నిరాకరించాడని ఈ ప్రతినిధి అన్నాడు.

ఆస్ట్రియాకు శాంతిరిస్తూ, ఇంకా చాలాకాలం ఆక్రమణ కొనసాగించడానికే నిర్ణయించబడిన మొలొటాఫ్ ప్రణాళికను పాశ్చాత్యరాజ్యాల విదేశాంగ మంత్రులు తిరస్కరించక చేయగలిగింది ఏమీలేదని, 1938 నుంచీ ఆస్ట్రియా కోరుతున్న స్వాతంత్ర్యాన్నిచ్చి, చర్చలు ముగించవలసిందిగా వారు మొలొటాఫ్‌ను విజ్ఞప్తి చేయవచ్చునని పాశ్చాత్యరాజ్యాల ప్రతినిధులు అన్నారు.

డల్లెస్ విమర్శ

ఆస్ట్రియా సమస్యలో అంతర్జాతీయంగా టెక్నికల్ సమస్యలు చర్చించడానికి అమెరికా అంగీకరించాలని అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్ అన్నాడు.

ఆస్ట్రియా ఒడంబడిక పూర్తికావున్న పరిస్థితిలో మొలొటాఫ్ చేసిన ప్రతిపాదనలు ఆ దేశాన్ని హింసాత్మక ఆక్రమించుకొన్నట్టి పరిస్థితిలో పెడుతున్నవని, జర్మనీ సమస్య పరిష్కారమై, అక్కడి జాతీయ సైన్య నిర్మాణం జరిగేవరకు ఆస్ట్రియాకు శాశ్వతంగా ప్రమాదం తప్పదు అయితే మొలొటాఫ్ సూచన ఎంతమాత్రం దిక్కులేనియుంగా లేదని మిస్టర్ డల్లెస్ అన్నాడు.

రాబోయే రెండు గంటల చర్చ తరువాత సమావేశం రేపు మధ్యాహ్నానికి వాయిదా వేయబడింది.

ఉత్పత్తుల హెచ్చింపు

యూరపియన్ రాజ్యాలకు ఆర్థిక సంఘం సూచన

పారిస్, ఫిబ్రవరి 11—తమ జీవన ప్రమాణాన్ని అభివృద్ధి చెయ్యడానికేమి, డాలర్ అవసరాలు తీర్చుకోవడానికేమి ఉత్పత్తులను హెచ్చించడమే మార్గమని యూరప్ ఆర్థిక సహకార సంఘం నేడు 18 యూరోపియన్ రాజ్యాలను హెచ్చరించింది అన్నది.

అయితే, ఈ ఉత్పత్తి వృద్ధి సాధ్యం కావలెనంటే, అమెరికా, యూరప్‌ల మధ్య చెల్లింపుల సందర్భంగా కొన్ని ఏర్పాట్లు అవసరం కావచ్చునని కూడా ఈ సంఘం హెచ్చరించింది.

బినా వైఖరికి మంత్రివర్గం ఆమోదం

పారిస్, ఫిబ్రవరి 13—ఇండో-చైనాలో శాంతి స్థాపనకు చర్చలు జరపాలని బినా వైఖరిని అనుసరించి అగ్రరాజ్యాల చర్చలు జరపాలని ఆయన కోరినట్లు చెప్పే సందర్భంలో బినా వైఖరిని ఫ్రెంచి ప్రభుత్వం నేడు ఆమోదించింది.

"ఎంత్రి స్థిరమైన పరిస్థితులలో"—అని విశేషణం తగిలించబడినప్పటికీ, ఈ ప్రకటనను విశేష ప్రాధాన్యంకలదిగా అధికార వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

గొప్పదనగా సాటిలేనిదని మహా భావం 32 ఏండ్లకు పెట్రోలునందు గొప్ప అభివృద్ధి

ఇండియాలో బర్మాషెల్ మరియు బి. ఓ. సి. వంపువద్ద ఐ. సి. ఎ (I C A) కలిగిన పెట్రోల్ ఇప్పుడు మీకు లభించును. మోటార్లు పొందియుండు వారి కందరి కొక ముఖ్యమైన వార్త మరియు ఈ ప్రచార మెందుకనగ, షెల్ వారు నూతనముగా కనిపెట్టిన వస్తువును గూర్చి కావలసినంత వివరాలు తెలియజేసిన, మీరు కొను వస్తువు ఎట్టిదని ఆ సమయానికి మీకు బోధపడును.

ఈ అక్షరాలు, ఐ. సి. ఎ. (I C A) అనగా ఇగ్నిషన్ కంట్రోల్ అడిటివ్ (Ignition Control Additive.) అని అర్థము. 1923 లో టెట్రా ఎథిల్‌లెడ్ (tetraethyl lead) ప్రవేశపెట్టి నప్పటినుంచి, యిప్పుడు షెల్ రసాయనిక శాస్త్ర పరిశోధకులచే కనిపెట్టబడిన, నిస్సందేహంగా అమోఘమైన ఫలితం మీ ఇంజను పవరును తగ్గించు రెండు దారుణ మగు లోట్లను నిర్మూలించడంలో ఐ. సి. ఎ (I C A) సాటి లేనిదని నిరూపింపబడ్డది.

ఇంజను పవరు తగ్గుటకు రెండు ముఖ్య కారణాలు?

మీ ఇంజను ఎంత బాగుగ పనిచేస్తున్నదని మీరు అనుకొన్నప్పటికీ, క్రొత్తగ కొన్ని కారుపలె మనాయాసముగ ఇంజను నడువజాలదు. అందుకు కారణం ఇంజను పనిచేయు ప్రతి సమయములో కంబషన్ చాంబర్సులో నిలువవైన మసికి పోగుచేయును. ఈ పోగైనది ఎఱ్ఱగా కాలి, పెట్రోలు గాలి చేరిన మిశ్రమము, ప్రతి కంబషన్ చాంబరునకు, సకాలమునకు ముందుగ నే అగ్ని పుట్టించునట్లు చేయును. అంటే స్పార్కు అగ్ని పుట్టించే ముందు నిప్పు అంటుకొనును. అనగా ఇంజను పనిచేయుటకు సిద్ధము కాకమునుపే నిప్పును పుట్టించును. దీనినే ప్రి-ఇగ్నిషన్ (pre-ignition)—అని అనెదరు. ఇది మీ ఇంజను పూర్తిగా అన్ని గుఱ్ఱాల పవరుతో పని చేయుటకు ఆటంకపరచును. మరియు ప్రి-ఇగ్నిషన్ (pre-ignition) వలన కలుగు నష్టం యేమనగ మీ కారుకు హానిని చేకూర్చును.

మీరు మైదానంలో గొప్పదైన కారును నడుపు నప్పుడుకూడ అప్పుడప్పుడు అకస్మాత్తుగా అగ్ని పుట్టుట మీకుకూడ బహుశా మామూలే యాంత్రికమగును. దీనికి కారణం, స్పార్కింగ్ ప్లగ్గులలో నిలువైన మైల పోగు చేయుట చే షార్ట్ సర్క్యూట్ (short-circuits) అయి నిప్పు పుట్టకుండుటయే కారణము. ఈ విధంగా అగ్ని పుట్టడంచేత పెట్రోలు తరుగును, పవరు తగ్గిపోవును.

ఐ. సి. ఎ (I C A) ఏమి చేయును?

అపరిమితమగు నూతనధారిణి కాక ఐ సి. ఎ. (I C A) (షెల్, బి. ఓ. సి. పంపులవద్ద మాత్రమే) కంబషన్ చాంబర్సులో నష్ట మగుటకు నిలువ యగుకట్టిదాని నిమూర్చించి, అట్టి పరిస్థితిని పోగొట్టును. ఐ. సి. ఎ. (I C A) తో కూడిన మీ పెట్రోలు ఇతరుల పెట్రోలు పనిచేయలేనంతటి కార్యాన్ని నిర్వర్తించగలదు. ప్రథమము నిలువైన మసిచే అగ్ని పుట్టుటను ఆపును. మరియు ప్రి-ఇగ్నిషన్ (pre-ignition) కాకుండ చేయును. అంతే కాకుండ నిలువైన వస్తువుల గుణాన్ని మార్చి స్పార్కింగ్ ప్లగ్గులో షార్ట్ సర్క్యూట్‌ను ఆపును. ఐ. సి. ఎ. (I C A) తో పెట్రోల్, క్రొత్తది లేక పవర్ పోయిన ఇంజనులు, క్రొత్త కార్లకు గల నున్నితమగు లక్షణాలను చాలా కాలం నిలుపు కోవడానికి అవకాశమిచ్చును. ఐ. సి. ఎ. (I C A) తో కూడిన పెట్రోలును వాడినట్లయితే మున్నితముగ పరుగు, ఎక్కువ మైలేజీ మరియు స్పార్కింగ్ ప్లగ్ అధిక కాలం పనిచేయుట సిద్ధించును.

I C A

"LICENSED UNDER 'SHELL' PATENTS"

(షెల్ పేటెంట్ల క్రింద లైసెన్సు పొందబడినది)

అనుభవం గల మోటార్ల సొంతదార్లకు

1. కంబషన్ చాంబర్లలో మైల నిలువైన ప్రి-ఇగ్నిషన్ (pre-ignition) సిద్ధించును. ఇందువలన ఇంజనులో నష్టము జరుగుట లేదు, క్రమం తప్పి పోవడం మీరు తెలిసికొనుట కష్టము. దీనిని పరిశోధించుటకు పట్టి నట్లయితే ప్రి-ఇగ్నిషన్ pre-ignition వలన ఇంజనుకు చాల హాని సంభవించును.

2. స్పార్కింగ్ ప్లగ్ సాధారణంగా పనిచేయు నప్పుడు విద్యుచ్ఛక్తి సెంటర్ ఎలక్ట్రోడ్ (central electrode) వద్ద చేరును. 5,000 నుంచి 10,000 ఓల్టుల అధిక పరిచి కొంతవరకు నిప్పుకొనుటకై పనిచేయును. పెట్రోల్ గాలి చేరిన మిశ్రమం నిప్పు పుట్టించి సిలిండరులలో పేల్చును క్రమముగా నిప్పు నుండును ఇంజను సున్నితంగా నుండి, పవరును సమంగా నుండునటుల చేసి, క్రమంగా తిరుగు సమయానికి ఇంజను సిలిండరులలో నిప్పును పుట్టించుటకు సిద్ధపడేలా పవరును ఇచ్చును.

3. ఐ. సి. ఎ (I C A) ఈ నిలువైన పదార్థాల గుణాలను గాఢముగ పనిచేయును [illegible] ఎలక్ట్రికల్ కండక్టర్స్ electrical conductors వలె పనిచేయకుండ చేయును ఐ. సి. ఎ (I C A) పెట్రోల్‌లో వుండు ఇంజనును ఎప్పుడును పూర్తి పవరుతో పనిచేయునట్లు చేయుటే కాక, నిలువైన వస్తువుల మూలాన ప్రి-ఇగ్నిషన్ pre ignition కాకుండా మరియు షార్ట్ సర్క్యూట్ చేయకుండా మొదలగు అవస్థలు పోగొట్టును.

4. ఐ. సి. ఎ (I C A) ఇగ్నిషన్ కంట్రోల్ అడిటివ్ Ignition Control Additive—అని షెల్ వారు ప్రత్యేకంగా ట్రికెసిల్ ఫాస్ఫేట్ (tricresyl phosphate) చేరికతో తయారుచేయబడెను. ఇది ఇంజను పవరు తగ్గించు రెండు గొప్ప లోపములను పోగొట్టును ఐ. సి. ఎ (I C A) తో నింపబడిన పెట్రోలులో గొప్ప మార్పు వచ్చింది.

బర్మా-షెల్ ... భారత జీవితంలో ఒక భాగమైయున్నది

హుబ్లీ ఇంపీరియల్ బ్యాంకి ఏజెంటు ఇంట దొంగతనం

22౦ తులాల బంగారం అపహరణ

హుబ్లీ ఫిబ్రవరి 13—శని 10 వ తేదీ రాత్రి స్థానిక ఇంపీరియల్ బ్యాంక్ ఏజెంటు ఇంటిలో దొంగలుపడి 20 000 రూపాయల ఖరీదుచేయగల 325 తులాల బంగారాన్ని ఎత్తుకొనిపోయారని, ఇంపీరియల్ బ్యాంకి సొమ్మని తెలుస్తున్నది

బ్యాంకి ఏజెంటు శ్రీ ఎస్ ఎస్ జోషీ ఆరోజు సాయంత్రం హావెరీ నుంచి ఈ బంగారాన్ని తీసికొని వచ్చినాడని ఇంటికి తిరిగినరికి ప్రొద్దుపోయినందున ఆ బంగారాన్ని బ్యాంకిలో కటలేక దానిని ఒక సంచిలో పెట్టి ప్రక్కకింద పెట్టుకొని పడుకున్నాడని తెల్లవారేసరికి అది పోయిందని తెలుస్తున్నది. హుబ్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఈ వార్త విని ఇంపీరియల్ బ్యాంకిలో ఖాతాలువున్న వ్యాపారులు ఆందోళన చెందారు.

హిందీలో సాంకేతిక పదావళి

కేంద్ర విద్యాశాఖ ఉపసంఘం కృషి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13— కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖలో హిందీ విభాగం తరపున అయిదు వేలఅయిదువందల సాంకేతిక పదాలను హిందీలో అర్థాలను తయారుచేసి నిపుణుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి పంపించారు ఇవి లెక్కలు ఫిజిక్స్ కెమిస్ట్రీ బాటనీ, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన సాంకేతిక పదాలు వీటిని విజ్ఞానులు పండితులు కలకత్తాకోవిదులతో కూడిన ఉపసంఘం సిద్ధంచేసింది ఇప్పటికే ఈ ఉపసంఘం 15 వేల సాంకేతిక పదాలకు అర్థాలను రూపొందించినదట వాటిని వాడకం చేయడానికి పెక్కు విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వాలు తమ సంసిద్ధతను వెల్లడించినవట

ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్టు సమావేశం ఫిబ్రవరి 26 వ తేదీనుంచి మార్చి 31 వ తేదీ వరకు జరుగుతుంది

జాతీయ సంగీతోత్సవం

మార్చి 26 నుంచి 31 వరకు ఢిల్లీలో జరపడానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13—మార్చి 26 వ తేదీనుంచి 31 వ తేదీవరకు జాతీయ సంగీతోత్సవాలను ఢిల్లీలో ఏర్పాటు చేయాలని అఖిలభారత సంగీత నాటక అకాడమీ నిర్ణయించింది ఇందులో దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి 60 మంది ఉద్దండులైన సంగీత పండితులు గాయకులు వాద్యకారులు పాల్గొనగలరని భావించబడుతున్నది ఈ సంగీతోత్సవం ఆఖరురోజున ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్ ద్వారా హిందూ, కర్నాటక సంగీతపండితులలో అగ్రగణ్యులైనవారికి పతకాలను బహూకరిస్తారు

ఈ సంగీతోత్సవం సందర్భంలో జంత్రగాత్రాలలో హిందూస్థానీ కర్నాటక సంగీత సంప్రదాయాలతోబాటు జానపద గేయ సంప్రదాయాన్నికూడా శ్రోతలకు చూపెడతారట

నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ శాసనంలో మార్పులు

—త్రిభువన్ రాజు ప్రకటన

ఖాట్మండూ, ఫిబ్రవరి 13— నేపాల్ తాత్కాలిక ప్రభుత్వానికి సంబంధించిన న్యాయ చట్టంలో ప్రధానమైన మార్పులు కొన్ని నేడు ప్రకటించబడ్డాయి

ఇదివరకు ఎన్నుకోబడవలసి వున్న రాజ్యాంగ నిర్మాణసభ నేపాల్ కు ఒక రాజ్యాంగాన్ని నిర్మించేవరకు ప్రస్తుతం ఒక తాత్కాలిక రాజ్యాంగ చట్టం ద్వారా నేపాల్ లో ప్రజాస్వామిక ప్రభుత్వం కొనసాగించబడుతున్నది 1951 ఏప్రిల్ లో ఈ చట్టం ప్రకటించబడింది

కేసు చెయ్యబడిన రాయల్ ప్రొక్లమేషన్ లో వీలైనంత త్వరలో రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జరపడానికి తీవ్రంగా కృషి చేయబడగలదని త్రిభువన్ రాజా ప్రకటించారు. అందుకే నేపాల్ సుప్రీం కోర్టు ఏర్పాటు కొన్ని త్రిభువన్ రాజా అధికారాల విషయంలో కొన్ని అనుమానాలను రేకెత్తించగా, వాటిని నేటి ప్రకటనలో ఆయన తొలగించారు కార్యనిర్వాహక, శాసన నిర్మాణ న్యాయ పరిపాలన విభాగాలలో తుది నిర్ణయం అధికారం తనదే నని ఆయన ప్రకటించారు

నేపాల్ తాత్కాలిక చట్టం (మూడవ సవరణ) చట్టం, నేపాల్ సుప్రీం కోర్టు (రెండవ సవరణ) చట్టం, నేపాల్ శాసనాల (వివరణ) చట్టం నేడు ప్రకటించబడ్డాయి

ఈ చట్టాలవల్ల ముఖ్యంగా కలిగే ఫలితాలలో ముఖ్యమైనది నేపాల్ సుప్రీం కోర్టు అధికారాలు తగ్గించి గత సంవత్సరాలనుంచి నేపాల్ లో కార్యనిర్వాహక శాసన నిర్మాణ న్యాయపరిపాలన అధికా

(మిగతా 3 వ పేజీలో)

అస్పృశ్యతా నివారణ

బొంబాయి ప్రభుత్వం కొత్త పథకం

బరోడా, ఫిబ్రవరి 13—అస్పృశ్యతా నిర్మూలనకు ఒక నవ్యమైన పద్ధతిగా తమ కుటుంబాలలో తమ బిడ్డలతోపాటు షెడ్యూల్డు జాతులకు చెందిన నాని బిడ్డలను కూడా పెంచేటట్లు సవర్ణ హిందువులను ప్రోత్సహించడానికి బొంబాయి ప్రభుత్వం ఒక కొత్త ప్రణాళికను ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

ఈ పథకం ప్రకారం షెడ్యూల్డ్ జాతులకు చెందిన బిడ్డను పెంచదలుచుకున్న సవర్ణ కుటుంబాలకు ఆ బిడ్డను పెంచడానికి అయ్యే ఖర్చును, నెలకు 20 రూపాయలకు మించకుండా ఇవ్వబడుతుంది

ఇండియాలో ఉక్కు ఉత్పత్తి

సాలీనా ఆరు లక్షల టన్నులు పెరగగల అవకాశాలు

కలకత్తా ఫిబ్రవరి 13—ఇండియాలో 1958 నాటికి సాలీనా 20 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి కాగలదని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగారు ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్స్టిట్యూట్ కు చెందిన ఉక్కు సమస్యల పరిశీలక సంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు ఇప్పుడు ఆలోచనలో వున్న పథకాల కింద సాలీనా ఆరులక్షల టన్నుల ఉక్కు అధికోత్పత్తి కాగలదని అన్నారు

ఈ మధ్యనే ప్రభుత్వం నెలకొల్పదలచిన ఉక్కు ఫ్యాక్టరీలో సాలీనా మూడున్నర లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి కాగలదు కూడా

కుంభమేళాలో జరిగిన దారుణసంఘటన పట్ల విచారం తెల్పుతున్న తీర్మానాన్ని ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు అందరూ నిలబడి మౌనం వహించి ఆమోదించారు

మత్స్య పరిశ్రమ అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వం కమిటీ నియామకం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13—దేశంలో పెక్కు ప్రాంతాలలో స్థాపించబడిన మత్స్య పరిశ్రమ సంస్థలు, పరిశోధన కేంద్రాలలో జరుగుతున్న కృషిని సమీక్షించి, గత అయిదు సంవత్సరాలకు ఒక ప్రణాళికను నిర్మించడంకోసం కేంద్ర ప్రభుత్వం ఎక్స్ పర్ట్ ఫిష కమిటీని నియమించింది

కేంద్ర ఇండియా ప్రభుత్వం మత్స్య పరిశ్రమ శాఖ సలహాదారు అధ్యక్షుడుగా వుంటారు. కేంద్ర ప్రణాళికాధికారి, డాక్టర్ ... సభ్యులు

మధ్యభారత్ ప్రజా సోషలిస్టు పార్టీ కార్య నిర్వాహక సభ్యుల సమావేశం గ్వాలియర్ లో వచ్చే మార్చి మాసంలో గల మొరేనాలో ఆదివారం నాడు జరుగుతున్నది అది సోమవారం నాటికి వాయిదా వేయబడింది

SRI SASWATA NIKETANAM

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం. 3

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సులో వాడినపదాల అర్థమును సరిగా గ్రహించగలిగితే పోటీదారులు సరియైన జవాబు తెలిసికొనుటకు ఎక్కువ అవకాశ ముండును

ఉదాహరణకు యీ వాక్యమును చూడండి The Sun never rises in the west అనగా సూర్యుడు పశ్చిమదిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు దానిలో ఎప్పుడూ జరుగదు అను మాటను ముఖ్యముగా గమనించవలెను సూర్యుడు పశ్చిమ దిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు అనుమాట నూటికి నూరుపాళ్ల విశ్వాసము కావున నూటికి నూరుపాళ్ల విశ్వాసముననప్పుడు సమస్యలలో ఎప్పుడూ జరుగదు అనుమాట వాడబడును

ఒకానొక సంఘటనకు అవకాశమున్నదో లేదో అని తెలుపుటకు కొన్ని పదములు వాడబడును

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సు సమస్యలను పూర్తి చేయునపుడు పోటీదారులు ఈ విషయమును మనస్సునందుంచుకొనప్రార్థన

ఎప్పుడూ జరగదు	Never
చాలా అరుదు	Very rarely
అరుదు	Rarely
ఎప్పుడో కాని	Seldom
ఒక్కొక్కప్పుడు	Sometimes
ఎప్పుడో ఒకప్పుడు	Not often
తఱచు	Often
చాలా తఱచు	Very often
సాధారణంగా	Usually
సర్వసామాన్యంగా	As a rule
ఇంచుమించు ఎల్లప్పుడు	Virtually always
ఎల్లప్పుడు	Always

నిబంధనలు

ఎంట్రీ ఫారములలోని నియమావళిని కూడా చూడండి

1 అన్ని ఎంట్రీలు ఇండియన్ లాన్ గ్వేజి స్క్వేర్ వర్డ్ ఎంట్రీ ఫారములలోనే పూర్తిచేసి పంపాలి. కోలంలోని ప్రతీ గడిలోను 1 లేక 2 అంకె స్పష్టంగా కనిపించేటట్లు సిరాతో వెయ్యాలి. లేక సైపు చెయ్యాలి. పోటీదారు పేరు, ఇంటి పేరు చిరునామా ప్రతి ఎంట్రీ ఫారంపైన సిరాతో వ్రాయాలి కవరులో పంపే ఎంట్రీ ఫారములన్నీ ఆ పోటీకే చెందినవై వుండాలి ఒకే పేరుతో పంపాలి. అటువంటి ఎంట్రీల ప్రవేశ రుసుము ఒకే మనియార్డరుగా పంపవచ్చు పోటీదారు పేరు, చిరునామా కవరు వెనుక వైపున వ్రాయాలి

2. ఎంట్రీ రుసుము ఇండియన్ లేక బ్రిటిష్ పోస్టల్ ఆర్డరుల ద్వారా, మనియార్డరుల ద్వారా, లేదా స్క్వేర్ వర్డ్ నగదు రసీదుల ద్వారా పంపాలి స్టర్లింగ్ రూపంలోపంపితే రూపాయకు 1 షిల్లింగ్ 6 పెన్నీల లెక్కను పంపాలి. పోస్టేజి బిళ్ళలుగాని, పోస్టు బిళ్ళలు అంటించిన పోస్టల్ ఆర్డరులు గాని అంగీకరించబడవు. పోస్టల్ ఆర్డరులను క్రాస్ చేసి, ఇండియన్ లాన్ గ్వేజి స్క్వేర్ వర్డ్స్, మద్రాస్ కు చెల్లింపబడేట్లు వ్రాయవలెను మనియార్డరులు ఇండియన్ లాన్ గ్వేజి స్క్వేర్ వర్డ్స్, స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్, ఎక్స్ప్రెస్ ఎస్టేట్స్, మద్రాస్ 2. కు పంపాలి మనియార్డర్ రసీదులు, పోస్టల్ ఆర్డరులు, లేదా స్క్వేర్ వర్డ్ నగదు రసీదులు ఎంట్రీ ఫారాలతో జతపరచి పంపుతూ వాటిపైనున్న నెంబర్లను ఎంట్రీ ఫారాలలో అందుకోసం ప్రత్యేకించిన చోట వ్రాయాలి

3. పోస్టు ద్వారా పంపబడిన ఎంట్రీలన్నీ స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్ ఎక్స్ప్రెస్ ఎస్టేట్స్, మద్రాస్ - 2 లోగాని, ముద్రిత ప్రకటించబడిన చోట్లగాని వున్న లోకల్ ఎంట్రీ బాక్సులలో స్థానిక ముగింపు తేదినాటి సాయంకాలం 4 గంటలలోగా వేయాలి పోస్టు ద్వారా పంపే ఎంట్రీలన్నీ కడపటి ముగింపు తేదినాటి సాయంత్రం 6 గంటలకు అందాలి ఈ ముగింపు తేదీలకు పోటీ నిర్వాహకులు పొడిగించవచ్చు కాని, అటువంటి పొడిగింపులు ఆ పొడిగించబడిన తేదీలకు ముందుగా మద్రాస్ లోని "ఆంధ్రప్రభ" "దినమణి" పత్రికలలో ప్రకటించబడగలవు పోయినట్టి ఆచూకీ తెలియకుండా పోయినట్టి లేదా ఆలస్యంగా అందినటి ఎంట్రీలకు జవాబుదారీ వహించబడదు

4 ఒక ఎంట్రీ కోలంలో ప్రతి మార్పు, తుడిచివేత, స్పష్టంగా కనిపించని అంకె, పెన్సిల్ తో వేసిన అంకె వికలం చెయ్యబడినవీ, ఒకదానితో కటి మార్చబడినవీ లేదా వదిలి వేయబడినవీ తప్పు అంకెగా లెక్కించబడగలదు మొదటి బహుమతి అఫీషియల్ ఆల్ కరెక్టు సొల్యూషన్ తో సరిపోయే ఎంట్రీ పంపే పోటీదారుకు యివ్వబడుతుంది అంటే ఎడ్జుడికేషన్ కమిటీవారు సమస్యలకు అత్యంత సముచితమైనవని నిర్ణయించే జవాబులు కలదే అఫీషియల్ ఆల్ కరెక్టు సొల్యూషన్ ఆల్ కరెక్టు ఎంట్రీ లేకపోయిన పక్షంలో దానికి దాపునవున్న ఎంట్రీ పంపిన పోటీదారుకు మొదటి బహుమతి యివ్వబడుతుంది. ఒకరి కంటె ఎక్కువమంది ఆల్ కరెక్టుఎంట్రీలు పంపిన సందర్భంలో మొదటి బహుమతి వారికి సమానంగా పంచబడుతుంది రన్నర్సప్ బహుమతి మొత్తం కాంపిటిషన్ ఎడిటర్ కు సముచితమని తోచిన విధంగా, ఆయా పోటీదారులకు పంచబడుతుంది. ఒక పోటీదారు స్క్వేర్ వర్డ్స్ పోటీలో ఒక్క బహుమతి మాత్రమే పొందగలరు

5 స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్ లో పని చేస్తున్నవారు ఈ పోటీలలో పాల్గొనడానికి అనుమతించబడరు.

6 ఈ నిబంధనలకుగాని, ఎంట్రీ ఫారాలపై ముద్రించబడివున్న నియమావళికిగాని అనుగుణంగా లేని ఎంట్రీ అనర్హంగా నిర్ణయించబడగలదు ఒక పోటీదారు పంపిన ఎంట్రీ రుసుముకు మించి పంపిన ఎంట్రీ కాలముల విషయంలో పోటీదారు పక్షంలో ఆ ఎంట్రీలోని అటువంటి కోలములు గాని అన్ని గాని అనర్హంగా నిర్ణయించబడవచ్చు ఈ స్క్వేర్ వర్డ్ పోటీకి సంబంధించిన అన్ని విషయాలలోను కాంపిటిషన్ ఎడిటర్ నిర్ణయమే తుది నిర్ణయమని, అదే న్యాయబద్ధమైన నిర్ణయమని స్పష్టముగా ఈ షరతుపైనే ఎంట్రీ పంపబడుతున్నట్లు పరిగణించాలి

7 పోటీ నిబంధనల క్రింద నే స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్ కు, ప్రతి పోటీదారుకు మధ్య కాంట్రాక్టు జరుగుతున్నది ఈ కాంట్రాక్టు మద్రాసులోనే జరిగినట్లు, మద్రాసులోనే కొనసాగించవలసినట్లు ఎంచుకోవలసివుంది ఈ పోటీ పరంగా ఏర్పడే ఏ సమస్యపైనైనా కోర్టులలో వ్యాజ్యం వేయవలసివుంటే అట్టి వ్యాజ్యాలు మద్రాస్ సివిల్ కోర్టులలో గాని, మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టులో గాని మాత్రమే జరగాలి అటువంటి దావాలను అంగీకరించడానికి ఏ యితర కోర్టుకు అధికారం లేదు

8 బహుమతికి సంబంధించిన క్లెయిము పరంగా, ఆ క్లెయిముకు గల కారణాలను సుస్పష్టంగా లిఖిత పూర్వకంగా వివరిస్తూ కాంపిటిషన్ ఎడిటర్ కు స్క్వేర్ వర్డ్ పోటీ ఫలితాల బహుమతి పట్టిక ప్రచురించబడిన 15 రోజుల లోపుగా పోటీదారు యివ్వని దే క్లెయిము గల పోటీదారు దావా చెయ్యడానికి వీలు లేదు

9 బహుమతుల పట్టిక ప్రచురించబడిన తేది నుంచి మూడు నెలలు దాటిన తర్వాత బహుమతి కోసం ఏ పోటీదారైన చేసే క్లెయిము-అట్టి క్లెయిము అదివరకే వివాదంలో వుంటే తప్ప, స్క్వేర్ వర్డ్స్ లిమిటెడ్ ను బద్ధం చేయజాలదు

ముగింపు తేదిలు

మద్రాసులో లోకల్ ఎంట్రీపెట్టెలలో వేయుటకు **2-3-54** సా 4 గం లు

పోస్టులో పంపబడు ఎంట్రీలకు **4-3-54** సా గం లు

ఎంట్రీలు ఇండియన్ లాన్ గ్వేజి స్క్వేర్ వర్డ్సు నెం.2, ఎక్స్ప్రెస్ ఎస్టేట్సు, మద్రాస్-2 అడ్రెసుకు పంపవలెను

రు. 32,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు 25,000

రన్నర్స్ - అప్ (మూడు అంతకంటె తక్కువ తప్పులకు) **రు 7,000**

ఇండియన్ లాన్‌గ్వేజ స్క్వేర్‌వర్డు నెం. 3

		జవాబులు 1	జవాబులు 2
1	చిటికి మాటికి చీవాట్లు పెట్టటం కొంటె బిడ్డను తఱచు ___	బాగుచేయును	పెడసరిని చేయును
2	ఎప్పుడో కాని ___ వాళ్ళు, ఫలిస్తుందన్న నమ్మకం ఉండబట్టే సాధారణంగా ఆ పని చేస్తుంటారు	ప్రాధేయపడని	పందెం వేయని
3	తఱచు అనుభవం సంపాదించిన కొద్దీ మానవుడు అధికంగా ___	అర్జన చేయగలడు	కథలు చెప్పగలడు
4	స్వయం కృషివల్ల వృద్ధికి వచ్చినవాడు, తన ___ స్థితిని జ్ఞప్తికి తేవటం ఎప్పుడోకాని ఇచ్చగింపడు	బాల్య	పరాధీన
5.	ఆటలో ఓటమి మన ప్రత్యర్థిని ___ అని తెలుసుకుంటే, తఱచు, మనం గెలుచుకోవాలనే పూనిక ఎక్కువ సడలి పోవచ్చును	వెక్కిరింపును	కుంగదీయును
6	యజమానిచే బర్తరఫు నోటీసు ఇవ్వబడటం సేవకుని తఱచు ___ చేయుట సంభవం	పోమనని	సాగరుబోతును
7	మెత్తని మందలింపు ___ అయిన బిడ్డ విషయంలో ఎప్పుడోకాని ఎక్కువ ఫలితం ఇవ్వదు	సాగరుబోతు	పెడాకారి
8	తన ప్రత్యర్థి వ్రాసిన నాటకం ___ ఉన్నప్పుడు నాటక కర్తకు ఒక్కొక్కప్పుడు ముదావహం	విసుగెత్తించేదిగా	జనరంజకంగా
9	అనుమాది విమర్శకు ఎప్పుడోకాని ___ స్త్రీ సాధారణంగా స్వాతిశయ పరురాలు	సహనం చూపలే	భయపడని
10	వాదమును తొణకకుండా ___ నేర్పు ఎంత ప్రయోజనకారి!	ప్రతిపాదింపగల	నివారింపగల
11	యజమానులు ___ ఇతరుల మాట ఎలా ఉన్నా, సమర్థులైన పనివాళ్ళు ఎక్కువగా రోషపడవచ్చును	గడియారంపై కన్నుంచినప్పుడు	ఆయాసపెట్టినప్పుడు
12	___ చక్క దిద్దటం తఱచు అతికష్టం	పొరపాటును	అసత్య ప్రవర్తన
13.	తఱచు ___ లోపించిన వాళ్ళకే, అదంటే చిన్నచూపు	బుద్ధిబలం	కండబలం
14.	ప్రత్యర్థి విజయం ___ అయిన మనిషిని మఱింత రెచ్చగొడుతుంది	అసూయాపరుడు	ఉత్సాహవంతుడు
15	నవనాగరికపు పడుచుతన స్థితిని ___ తరువాత కూడా ఆమెకోసం వెంపరలాడే వ్యసనపరుని చూచి జాలిపడాలి!	పసికట్టిన	గర్హించిన
16	సాధారణంగా ఆటలోని యుక్తులు తెలియని ప్రత్యర్థిని ___ సులువు	ఉడికించటం	ఓడించటం
17	ఎవరికైనా పలుకుబడి హెచ్చినకొద్దీ సమావేశాల విషయంలో ___ తప్పించుకోవటం ఒక్కొక్కప్పుడు కష్టతరమౌతుంది	చిక్కుకొనకుండా	పొరపాటుపడకుండ
18	భారమైన బాధ్యతలు మానవుని తఱచు ___ చేయును	మూతి ముడుచుకొనునట్లు	చిటచిటలాడునట్లు

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	/8/	/8/	/8/	/8/	ఉచితం	/8/	/8/	/8/	/8/	ఉచితం	/8/	/8/	/8/	/8/	ఉచితం	/8/	/8/	/8/	/8/	ఉచితం
సమస్యలు 1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది ఆ సమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగా వ్రాసి పంపవచ్చును

ముగింపు తేదిలు

2-3-54 తేదీ సా 4 గం లు

మద్రాసులో లోకల్ ఎంట్రీ పెట్టెలలో వేయుటకు

4-3-54 సా 6 గంటలు

పోస్టులో పంపే ఎంట్రీలకు.

పోస్టులో పంపు ఎంట్రీలు ఇండియన్ లాన్ గ్వేజి స్క్వేర్ వర్డ్ నెం 3 ఎక్స్ప్రెస్ ఎస్టేట్సు మద్రాసు2 అడ్రెసుకుపంపవలెను.

ప్రవేశ రుసుములు

ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు. స్క్వేర్ వర్డుకనగదురశీదులు,లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ "ఆంధ్రప్రభ", దినమణి లోను, "జనసత్తా" లోను 11 3 54 తేదీ ప్రకటింపబడును. బహుమతుల జాబితా "ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక" లో 7 4 54 తేదీ నాడున్నూ "జనసత్తా వార పత్రిక" లో 4 4 54 తేదీ నాడున్నూ "దినమణి కదిర్" లో 11 4 54 నాడున్నూ ప్రకటింపబడును.

నెం. 3

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు (ఇంటిపేరు) శ్రీ / శ్రీమతి / మిస్ ....

చిరునామా ....

నేను దీనితో

పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదులు / స్క్వేర్‌వర్డు నగదు రశీదులు | నెం

రూ॰ అ॰ విలువగల జవాబులు [పంపుచున్నాను

ముఖ్య గమనిక

మీ ఎంట్రీలు తక్షణం పంపండి గడువు తర్వాత పంపిన ఎంట్రీలు పుచ్చుకోబడవు— రవాణలో మీ యొక్క ఎంట్రీలు సకాలములో చేరక పోవచ్చును త్వరపడుట మంచిది

సొల్యూషన్సు, బహుమతుల జాబితా

ఇండియన్ లాన్ గ్వేజి స్క్వేర్ వర్డు నెం 3 కాలూకు అఫీషియల్ సొల్యూషను దిగువ తెలిపిన ప్రకారం నియమ నిబంధనలకు లోబడి ప్రకటింపబడును

11—3—54 ఆంధ్రప్రభ, దినమణి జనసత్తా 21—3—54 దినమణి కదిర్

17—3—54 ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక

బహుమతుల జాబితా సంగ్రహంగా 4 4-54 జనసత్తా వారపత్రికలోను, 7 4-54 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలోను, 11 4-54 దినమణి కదిర్ లోను నియమ నిబంధనలకు లోబడి ప్రకటింపబడును

లేఖలు

మడకశిర తాలూకాకు కృష్ణ కమిషన్

అయ్యా,

మూడు సంవత్సరాల నుండి క్షామంతో ఆర్థిక మాంద్యంతో దెబ్బతిని కటిక దరిద్రాన్ని అనుభవిస్తున్న మడకశిర తాలూకాను ప్రభుత్వం క్షామ తాలూకాగా ప్రకటించి కృష్ణ కమిషన్ యిచ్చి శిస్తుల వసూళ్ళను నిలుపుదల చేయకపోవడం చాలా విచారకరం. అనంతపురం జిల్లాలో అన్ని తాలూకాలకు అన్ని విధాల సాయం కల్పించి మడకశిర, కల్యాణదుర్గం ధర్మవరం తాలూకాలకు కృష్ణ కమిషన్ గాని శిస్తుల నిలుపుదలగాని చేయనందుకు ప్రజలలో ఆందోళన పెచ్చు పెరుగుతున్నది.

ఈ అనంతపురం జిల్లా ఉద్యానవనమని వాసిగాంచిన మడకశిర తాలూకా నేటికి కీర్తి ప్రతిష్ఠలను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నది. ఈ తాలూకాలో నాటికి యాభై మంది మద్య తరగతి కుటుంబాలవారు, మరి యాభై మంది కూలీలు ఈ తాలూకా పూర్తిగా వర్షం మీదనే ఆధారపడి వున్నది. చెరువులు గాని, బావులు గాని లేవు. ప్రతి ఏడు వరా భావంవల్ల ఈ తాలూకా చాలా దెబ్బతింటున్నది.

మూడు సంవత్సరాలుగా వర్షాలు సకాలంలో కురియక పంటలు పోయినందున రైతులు చాలా కష్టపరిస్థితులు ఏర్పడినవి. ఈ యేడు వర్షాలు వచ్చినప్పటికీ సకాలానికి రాక వేరుశెనగ పంటలు నాశనమైనవి. జొన్నలు, పప్పు ధాన్యాలు పూర్తిగా చెడిపోయినవి.

ప్రభుత్వం అన్ని తాలూకాలకు సాయం చేసి, ఈ తాలూకాను చేయకపోవుట చాలా విచారకరం. పంటలలో, జల వనరులలో ఒప్పారే హిందూపురానికి కమిషన్ ఇచ్చి క్షామానవాటికి గా వున్న ఈ తాలూకాను ఇవ్వనందుకు ప్రజలలో ఆందోళన హెచ్చుచున్నది. ప్రభుత్వం వెంటనే శిస్తు వసూళ్ళను తీసికొని మడకశిర కల్యాణదుర్గం, గుత్తి తాలూకాలకు కమిషన్ ఇచ్చి, శిస్తు వసూళ్ళు నిలుపుదల చేయాలని ప్రార్థిస్తున్నాను.

మేకలవాయి గోవిందరెడ్డి, (విద్యార్థి కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు), మడకశిర

ఆంధ్రలో దేశీయ వైద్య పాఠశాల

అయ్యా!

ఆంధ్రలో దేశీయ వైద్య శిక్షణాలయం నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయం చేసినట్లుగా పత్రికాముఖమున తెలుసుకొని సంతోషించినాము కాని, ఆ సంతోషముతో పాటే ఒక విధమైన దిగులు కూడా కలుగుచున్నది. కారణము—పాతికేండ్ల మద్రాసు దేశీయ వైద్యకళాశాల చరిత్ర! నేటికీ కేవలం మా హక్కులకై స్వల్ప విషయాలలో కూడా పోరాడవలసి వస్తున్నది! కావున, ఆంధ్రప్రభుత్వం తొందరపడి ...

విశాఖపట్నంలో హైకోర్టు

ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించాలని శాసనసభ్యులకు శ్రీకాకుళం కౌన్సిల్ విజ్ఞాపన

శ్రీకాకుళం, ఫిబ్రవరి 13—విశాఖపట్టణంలో హైకోర్టు ఏర్పాటు చేయడానికి ఎదురైన విశ్రయించినందుకు హర్షం ప్రకటిస్తూ విన్న చేయిర్మన్ శ్రీ ఇప్పిలి లక్ష్మీనారాయణ గారి అధ్యక్షతన జరిగిన శ్రీకాకుళం మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

శాసనసభ్యులందరు ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరచవలసినదిగా తీర్మానంలో కోరారు.

శ్రీకాకుళం, విశాఖ జిల్లాల శాసనసభ్యులు అందరూ సంఘీభవించి హైకోర్టు స్థాపన విషయమై ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని శాసనసభ్యులెల్లరు బలపరచి చేయూతనిచ్చి హర్షించి కృషి చెయ్యవలసినదిగా కౌన్సిల్ సభ్యులు అభ్యర్థించారు.

పచ్చయప్ప కళాశాల ఆంధ్ర సమితి వార్షికోత్సవం

మద్రాసు ఫిబ్రవరి 13— పచ్చయప్ప కళాశాల ఆంధ్రసమితి వార్షికోత్సవం ఫిబ్రవరి 12 వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు కళాశాల భవనమునందు ప్రిన్సిపాల్ శ్రీ ఆర్ కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరుపబడింది. ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చెయిర్మన్ శ్రీ సి వివేకానంద మూర్తిగారు వివిధ పోటీలలో పాల్గొన్న వివిధ కళాశాలల విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ సి వివేకానంద మూర్తిగారు ఉపన్యసిస్తూ విద్యార్థులు విద్యార్జనతోబాటు క్రమశిక్షణ అలవరుచుకోవాలని రాజకీయాలతో నిమిత్తం లేకుండా విజ్ఞాన సాధనయే తమ ప్రధాన ఆశయంగా పరిగణించాలని వక్కాణించారు.

పచ్చయప్ప కళాశాల సమితి విద్యార్థి చెయిర్మన్ శ్రీ బి వి నరసింహులుగారి వందన సమర్పణతో సభ సమాప్తమైంది.

అన్ని విషయాలను సాకల్యంగా విచారించి, స్థిరచిత్తంతో కార్యక్రమానికి దిగడం ఎల్లరకు శ్రేయోదాయకమని నా మనవి. ఇందుకు కవసరమైన ప్రణాళిక ఒకటి రూపొందించుటలో కేవలం ప్రజారోగ్యశాఖ సహాయమే కాక, యల్ ఐ యం వైద్యసంస్థ సహాయాన్ని, దేశీయ వైద్య కళాశాలను మద్రాసులో నెలకొల్పుటలో ప్రఖ్యాతి వహించిన కెప్టెన్ జి శ్రీనివాసమూర్తి ప్రభృతుల సలహాలను గౌరవిస్తూ ... ప్రభుత్వ మభ్యర్థించవలసి వున్నదని ఆశిస్తాను.

—పోచిరాజు అనంతపద్మ నాభరావు, (కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర యల్ ఐ యం సంఘం) బందరు

(పశ్చిమ గోదావరి) పంచాయితీ మహాసభలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ నరసింహ దేవర సత్యనారాయణగారి ఉపన్యాసం

తెలుగునాడు

ఏలూరు గత ఆదివారం నాడు ఏలూరు బ్రాంచి ప్రెస్ వర్కర్స్ యూనియన్ 8 వ వార్షికోత్సవం శ్రీ గారపాటి సత్యనారాయణ (యం యల్ ఏ) గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ కె యల్ నరసింహం (యం పి) గారు సభను ప్రారంభించారు. తూర్పు గోదావరిజిల్లా కార్మిక నాయకులు శ్రీ జి బాలాజీదాసు గారు జెండా ప్రతిష్ఠాపన చేశారు. ఆంధ్ర ప్రభుత్వ ప్రెస్‌లో ఆంధ్ర కార్మికులకే స్థానం ఇవ్వాలని ఆంధ్రలో ప్రెస్ కార్మికులలో తీవ్రంగా పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను గురించి విచారించడానికి ప్రభుత్వం ఒక త్రైపాక్షిక కమిటీని వేయాలని కోరుతూ తీర్మానించారు. రాజమండ్రి పేపరు మిల్లుకు అధునిక యంత్రసామగ్రిని తెప్పించి మంచికాగితం తయారు చేయించి తక్కువ ధరకు సప్లయి చేసి ఒడుదుడుకులలో నున్న ప్రెస్ పరిశ్రమకు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సాయంత్రం కేపిటల్ హాలులో బహిరంగ సభ జరిగింది. శ్రీ గారపాటి సత్యనారాయణ గారు అధ్యక్షత వహించారు. శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, శ్రీ వి కె వల్లభరావు, శ్రీ కె యల్ నరసింహం మున్నగువారు ఉపన్యసించారు.

మార్టేరు హిందీ ప్రేమీ మండలి చతుర్థ వార్షికోత్సవ సభ రాజమండ్రి పురపాలక సంఘాధ్యక్షులు డాక్టర్ ఎ బి నాగేశ్వరరావు గారి అధ్యక్షతను గత ఆదివ తేదిని జరిగింది. ప్రేమీమండలి ఉపాధ్యక్షులు శ్రీ వి కొండా రెడ్డిగారు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ చేబ్రోలు నరసింహంగారు సభను ప్రారంభిస్తూ చీనా, జపాను మొదలైన పాశ్చాత్య దేశాల్లో ఇంగ్లీషుకు ఎంత స్థానముందో మన దేశంలో కూడా అంతే స్థానం యివ్వాలన్నారు. డాక్టర్ నాగేశ్వరరావు గారు తమ అధ్యక్షోపన్యాసంలో కేవలం ప్రభుత్వం మీదనే ఆధారపడకూడదని, స్థానిక ప్రజలు హిందీని వ్యాపింపజేయుటలో అత్యధిక సహాయం చెయ్యాలని కోరారు. కార్యదర్శి నివేదిక పిమ్మట హిందీలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు అధ్యక్షులు బహుమతులు, యోగ్యతా పత్రాలు యిచ్చారు. హిందీ నాట్యమండలి వారు పూజారీ, హకీమీర్సి (హిందీ) బలవంత బ్రాహ్మణ్యం (తెలుగు) అనే నాటికలు ప్రదర్శించారు.

పెనుమంట్ర తణుకు తాలూకా పెనుమంట్ర గ్రామ రజక జన సేవాసంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ చాటపర్తి రామమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. రాష్ట్ర రజక జన సేవాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు గారు ఉపన్యసించారు. తర్వాత జిల్లా రజక మహాసభలు త్వరలో ఇక్కట జరుపడానికి నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఒక చెరువును వృత్తికొరకు ప్రత్యేకించాలని, సర్వీసు ఈనాములకు పట్టాలివ్వాలని, పేదరికంతో ... ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

మామిడూరు తణుకు తాలూకా మామిడూరు గ్రామ రజక జన సేవాసంఘ సర్వసభ్య సమావేశం గత ఆదివారం నాడు శ్రీ చాటపర్తి రామమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్రరాష్ట్ర రజకజనసేవా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు గారు ఉపన్యసించిన పిమ్మట వృత్తిచెరువులు సంపాదించుటకు ప్రభుత్వం వద్దకు విల్లే రాయబారవర్గంలో పంపిస్తుండగా చేరటానికి నిర్ణయిస్తూ, సర్వీసు ఈనాములకు పట్టాలివ్వాలని నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

మధూరు నిడదవోలు ఫిర్కా మధూరు గ్రామ ప్రజా గ్రంథాలయ సభ్యులు గత నెల 19 వ తేదీన శ్రీ ఉండవల్లి పురుషోత్తమాచార్యులు గారి అధ్యక్షతను సమావేశమై క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీ జీగల కృష్ణారావు గారు (అధ్యక్షులు), శ్రీ పులవర్తి వెంకటరాజు గారు ఉపాధ్యక్షులు, శ్రీ గంగిశెట్టి వెంకటేశ్వర్లుగారు (కోశాధికారి), శ్రీ బంగారు రామయ్య, కానూరి తాతాచార్యులు, ఉండవల్లి ఉపాధ్యాయులు, పిల్ల సుబ్రహ్మణ్యం, గన్నమని తాతారావు గార్లు.

నిడదవోలు ఆభ్యుదయ సమితి తృతీయ వార్షికోత్సవం జనవరి 24, 25, 26 తేదీలలో జయప్రదంగా జరిగాయి. ఉపన్యాస వేదికకు 'విజ్ఞాన మందిరం' అనీ, మండపానికి 'మంగిపూడి వెంకటశర్మ మండపం' అనీ పేర్లు పెట్టారు. రెండవరోజు ఉపన్యసించిన శ్రీ నటరాజ రామకృష్ణ ఏడిద కామేశ్వరరావు గార్లకు జనాబ్ సయ్యద్ ముక్తదీర్ గారు సమితి తరఫున ఖద్దరు శాలువలతో గౌరవించారు.

నిడదవోలులోని విజ్ఞాన కళాశాల ద్వాదశ వార్షికోత్సవము గత 26 వ తేదీన ప్రిన్సిపాలు శ్రీ కస్తూరి సూర్యప్రకాశరావు గారి అధ్యక్షతను జరిగింది. విద్యార్థినులు శ్రీమతి గంగాకుమారి సీతాకుమారి జాతీయ గీతాలు త్యాగరాజ కృతులు పాడిన పిమ్మట సహాధ్యక్షులు శ్రీ సూర్యప్రకాశరావు గారు కళాశాల చరిత్రను వివరించారు. తంగుటూరు ...శ్రీ వాజపేయాజుల వెంకటేశ్వర్లుగారు నాదబ్రహ్మోపాసన ఎట్లు ముక్తి సాధనమో వివరిస్తూ ఉపన్యసించారు. సదస్యులకు వందన తాంబూల ఫల సమర్పణ అనంతరం సభ ముగిసింది.

నిడదవోలు ఆర్యవైశ్యసంఘ తృతీయ వార్షికోత్సవం జనవరి 24 వ తేదీన శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు గారి అధ్యక్షతను జరిగింది. భారతీయ వైశ్య సంపాదకులు శ్రీ అన్నవరపు సుబ్బారావు గుప్త ఎ చెట్టి, వైశ్యమిత్ర సంపాదకులు శ్రీ కొడికొండ నరసింహంగార్లు ఉపన్యసించారు. నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి భాస్కరరావు, ఉపాధ్యక్షులు శ్రీ కోట సుబ్బారావు, కార్యదర్శి శ్రీ కె సత్యానందం, సహాయ కార్యదర్శి, శ్రీ కె పద్మనాభం, కోశాధికారి శ్రీ మండపల్లి వీరనాగయ్య, సహాయకోశాధికారి శ్రీ కమిని ... గార్లు, మరి 15 మంది సభ్యులు కూడా ఎన్నుకోబడినారు. 23 వ తేదీన సంఘం ఆధ్వర్యాన దిపర్తికి జరిపారు.

రేపల్లె శ్రీ ఉప్పద్రష్ట సూర్యనారాయణ బి ఎ, బి ఎల్, గారు రచించిన దీపయాత్రి పిల్లల నవల రచించిన శ్రీ కోన నరసింహ శాస్త్రి గార్ని సన్మానించుటకు 1 వ తారీఖు నాడు బాలానంద గోష్ఠి వారి వసతి భవనంలో జరిపారు. ప్రారంభంలో శ్రీ నరసింహశాస్త్రి గారికి గంధ తాంబూలం, కర్పూరహారతులతో సన్మానించి, శ్రీ శాస్త్రి గారిని గోష్ఠి సభ్యులకు పరిచయం చేశారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టిన తర్వాత శ్రీ శాస్త్రి గారు తాము రచించిన కర్పూర దీపయాత్రి పిల్లల నవలను చదివి వినిపించారు.

రేపల్లెలోని గాంధీనగరు విద్యార్థులు బాపూజీ విద్యార్థి విజ్ఞానసమితి పేరుతో ఒక సంఘాన్ని స్థాపించుకున్నారు. యీ సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ పద్మలచంద్రశేఖరం, కార్యదర్శిగా శ్రీ బొమ్మకంటి చిరంజీవి రామమోహనరావు, కోశాధికారిగా శ్రీ ... గార్లు ఎన్నికైనారు. మరికొందరు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

రామవరం పందలపాక శ్రీ వెంకట కృష్ణా టాకీసు నూతన భవన ప్రారంభోత్సవం చేయుటకు విచ్చేసిన చలనచిత్ర నిర్మాతలు, దర్శకులు అయిన శ్రీ బి ఎన్ రెడ్డి గారు, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీ ... నారాయణబాబు గారు సుప్రసిద్ధ కథానికా రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజు గారు ప్రముఖులు పాఠశాలను విచ్చేశారు. పాఠశాలలో అలంకృతమైన విశేషవేదికపై వీరికి స్వాగతం చేసి, ప్రధానోపాధ్యాయులు శ్రీ దేవులపల్లి పద్మనాభశాస్త్రి గారు అతిథులను సభ్యులకు విద్యార్థులకు పరిచయం చేశారు. ... విద్యార్థులకు విజ్ఞానం కలిగించు సినిమాలు తీయాలని ... ఉపన్యసించారు.

మంజులూరు హత్యాకేసు

ముద్దాయిలను విడుదలచేస్తూ బందరు అడిషనల్ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటు తీర్పు

బందరు, ఫిబ్రవరి 13—గత ఆగస్టు నెలలో జరిగిన మంజులూరు హత్యకేసును గూర్చి బందరు అడిషనల్ సెకండ్ క్లాస్ మాజిస్ట్రేటు శ్రీ బాలకోటయ్య గారు తీర్పు చెబుతూ ముద్దాయిలందరిని విడుదల చేశారు.

నిందితుల చెయ్యబడ్డవారిలో మునిసిపల్ ఎలెక్ట్రికల్ సూపర్‌వైజర్ కే హను మంతరావు గారుకూడా వున్నారు. సంఘటన జరిగినప్పుడు తాముకూడా లేనని ఆ ముద్దాయి వాదించారు.

ప్రాసిక్యూషన్ కేసును రుజువు చేయలేకపోయినదని మేజిస్ట్రేటు తన తీర్పులో పేర్కొన్నారు.

మా తిరుమే ఉపాధ్యాయులు మాదిరిగా పని చెప్పేవారని మా తిరుమే మాదిరిగా సమాజిసీల పిలవనుపకరించే విద్యావిధము ఏర్పాటు ఉండాలి. తమకు చాల ఉత్సాహం వున్నదన్నారు.

భీమవరం పశ్చిమ గోదావరి భీమవరం కళాశాల విద్యార్థి సమితి వార్షికోత్సవం 10 వ తేదీన కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఇ లక్ష్మీనాథరావు గారి అధ్యక్షతను జరిగింది. సమితి కార్యదర్శి శ్రీ పోలిశెట్టి సీతారామస్వామి గారు కార్యదర్శి నివేదికను చదివారు. శ్రీ నటరాజ రామకృష్ణ గారు "భరతనాట్యం" అన్న శీర్షికపై ఉపన్యసించారు. బలికికళల పోటీలలో పాల్గొని జయం పొందినవారికి శ్రీ రామకృష్ణ గారు బహుమతులు పంచిపెట్టారు. వినోద కార్యక్రమాల అనంతరం 'కన్యాశుల్కం' నాటకం ప్రదర్శించబడింది.

మడపపల్లె ఇక్కడి శ్రీ సమీపంలో గల రెంటచింతల గ్రామ వయోజన విద్యాకేంద్రం వారు 11 వ తేదీన శ్రీమతి అర్ కమలమ్మ (ప్రభుత్వ స్త్రీల వయోజన పాఠశాల ఉపాధ్యాయురాలు) గారి అధ్యక్షత క్రింద సమావేశం జరిపారు. ఈ కేంద్రం లో నిర్వహించే విద్య నభ్యసించే స్త్రీలు, పురుషులు పలువురు హాజరయ్యారు. ప్రార్థనానంతరం శ్రీమతి కృపామణి గారు ఉపన్యసిస్తూ వయోజనులకు విద్య ఎంతో అవసరమని చెప్పారు. అధ్యక్షురాలు ఉపన్యసిస్తూ స్త్రీలకు విద్య ఎంతో అవసరమని, వారి భావిపౌరుల అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. పిమ్మట వయోజన స్త్రీలకు, డిప్యూటీ ఇన్‌స్పెక్టరు గారిచే ఏర్పాటు చేయబడిన బాలల్ని పంచిపెట్టారు. విద్యార్థులు హుస్సేను శ్రీ ఎస్ రామప్ప గారి అభినందనాలతో సభ ముగిసింది.

రాయమర్గం శ్రీ జయంతి రామచంద్రప్పలుకు చెందిన, శ్రీ జయంతి వెంకట రామప్ప గారి కుమారుడు శ్రీ రాధాకృష్ణమూర్తి గారు దానాపుర సంపత్తులు జ్యోతి ఫుల్ లో బెస్ట్ ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణులై 9 వ తేదీన రాయదుర్గం వచ్చిన సందర్భంలో పుర ప్రజలు ఆనంద స్వాగతమిచ్చారు. సాయంత్రం మిలు ఆవరణలో శ్రీ రాధాకృష్ణమూర్తి గారి మిత్రులు తేనీటివిందు ఏర్పాటు చేశారు.

వేంపల్లె ఫిబ్రవరి 7 వ తేదీ సాయంత్రం స్థానిక ఉన్నత పాఠశాల ఆటల వార్షికోత్సవం జరిగింది. రాజంపేట ప్రధాన ఆంధ్ర పండితులు శ్రీ కె నాగలింగశాస్త్రి గారు ఉపన్యసించారు. ముఖ్య కడప ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి హలిబర్టన్ సాహెబ్ గారు అధ్యక్షత వహించారు. వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులు ఆదమమే నొప్ప ఉదరతరం చేశారు. పాఠశాల ఆవరణంలో 6 గంటలకు శ్రీ చావలి లక్ష్మీనరసయ్య గారు పతాకావిష్కరణోత్సవం జరిపారు. బహిరంగ సభలో ప్రధానోపాధ్యాయులు శ్రీ జి సీతారామశాస్త్రి గారు పాఠశాల వివరాలను నివేదించారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. సభలో విద్యార్థులు ... ప్రదర్శించారు.

రాజధాని సమస్యపై కాంగ్రెసు నాయకుల ఎత్తులు

శ్రీ జి లచ్చన్న గారి విమర్శ

కొంపెల్లెం, ఫిబ్రవరి 12—నిన్న ఉదయం కట్టమూరు గ్రామంలో బహిరంగ సభలో ఉపన్యసించటంతో ఆంధ్ర కృషికార్ లోక్ పార్టీ ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీ లచ్చన్న గారి తూర్పు గోదావరి జిల్లా పర్యటన ప్రారంభమైంది. ఆంధ్ర కె పి కె ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ రాఘవదాసు అఫీసు సెక్రటరీ శ్రీ గాంధీరావు గార్లతో కలిసి శ్రీ లచ్చన్న గారు నిన్న రాత్రి ఎనిమిది గంటలకు అంకాపురం చేరి తిరుగుప్రయాణం చేశారు.

నిన్న కట్టమూరు కాట్రావులపల్లి, రాజానగరం గ్రామాల్లోనూ సభలు జరిగాయి. గ్రామాలలో జరిగిన బహిరంగ సభలలో శ్రీ లచ్చన్న గారు ఉపన్యసించిన ఈ గ్రామాలలో ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. రాజానగరం, చిత్రపోలు గ్రామాల్లో ఉపన్యసించిన పిమ్మట గోదావరిజిల్లా పర్యటన ముగించి రాత్రి కోస్తా గ్రామాలకు బయలుదేరి వెళతారు.

నిన్న ఉదయం కట్టమూరులో జరిగిన బహిరంగసభకు శ్రీ గోకిన చంద్రరావు గారు అధ్యక్షత వహించారు. తూర్పు గోదావరిజిల్లా లోక్ పార్టీ కార్యదర్శి శ్రీ కాకరాల కామేశ్వరరావు గారు శ్రీ లచ్చన్న గారి పర్యటన వుద్దేశాలను వివరించారు. శ్రీ టి రాఘవదాసు గారు ఉపన్యసిస్తూ, గ్రామీణ ప్రజల అభ్యుదయం కోసమే లోక్ పార్టీ ఆచార్య రంగా గారి నాయకత్వాన కృషి చేస్తున్నదన్నారు. రైతుల మధ్య, కూలీల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొన్న పుడే గ్రామాలు అభివృద్ధి చెందగలవనీ, కాని కమ్యూనిస్టులు ఆ దిశగా మధ్య విభేదాలను రెచ్చగొడుతున్నారని చెప్పారు.

పిమ్మట శ్రీ లచ్చన్న గారు ఉపన్యసిస్తూ ... తాత్కాలిక రాజధానిగా తిరుపతిని లోక్ పార్టీ ఎందుకు ప్రతిపాదించిందో వివరించారు. తరువాత ప్రజాస్వామిక పద్ధతుల మధ్య ఐకమత్యం కోసం ఏ పరిస్థితులలో కర్నూలుకు అంగీకరించవలసివచ్చిందో తెలిపారు.

ఇప్పుడు ఆంధ్ర ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా కర్నూలులోని తాత్కాలిక రాజధానిని శాశ్వత రాజధానిగా చేయడానికి ప్రభుత్వం ఎత్తులు వేస్తూ ఆంధ్ర ప్రజలలో చీలికలు తెస్తున్నదని విశాఖ శ్రీకాకుళం జిల్లాల ప్రజలను మోసగించడానికై విశాఖపట్నంలో శాశ్వత రాజధాని అనే తీర్మానం ప్రతిపాదింప జేసి వోడిపోయేట్లు చేసిందని అన్నారు.

కమ్యూనిస్టులతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని పడగొట్టడమే తన లక్ష్యమైతే ఎన్నికల పిమ్మట మద్రాసులో రాజాజీ ప్రభుత్వంగాని, ఇప్పుడు ఆంధ్రలో శ్రీ ప్రకాశం ప్రభుత్వం గాని అసలు ఏర్పడే వుండేవి కావన్నారు.

బంజరు భూములకు పేదలైనవారికి ఏడేసి ఎకరాల చొప్పున పంచుతారని జేమాటలు నమ్మవద్దనీ, ఈ భూముల మంజూరు సమస్యలో అనేక చిక్కులు కలవనీ ముందుగా కుటుంబ జీవితానికి అవసరమైన ఆదాయం ఎంతో నిర్ణయించి భూసారాన్నిబట్టి అంతే ఆదాయం వచ్చే భూమిని మంజూరు చేయవలసి వుంటుందని శ్రీ లచ్చన్న గారు తెలిపారు. ఏమైనా రైతులు, వ్యవసాయకూలీలు పరస్పరం సహకరించుకొనడంపైనే అభివృద్ధి ఆధారపడి వుందన్నారు.

మద్యనిషేధం విఫలమైందనీ, దానివల్ల ప్రజలలో దొంగసారాయి తయారీ, అమ్మకాలు ఎక్కువైనాయనీ ... కాబట్టి కాలానికి తగిన సవరణలు చేయాలనీ, తేనీరు ... ప్రారంభించాలనీ హెచ్చరించారు.

అనంతరం శ్రీ లచ్చన్న గారు కాట్రావులపల్లి గ్రామం వెళ్ళగా అక్కడ ప్రముఖులు స్వాగతమిచ్చి పూరేగింపుగా సభా ప్రదేశానికి తీసుకువెళ్ళారు. శ్రీ వీరభద్రరావు గారు సభకు అధ్యక్షత వహించారు. పురజనుల తరఫున యువజన కాంగ్రెసు తరఫు స్వాగత పత్రాలు సమర్పించబడినవి. శ్రీ ప్రకాశం గారి ప్రభుత్వం సుస్థిరంగా వుండాలంటే కాంగ్రెసు లోక్ పార్టీల మధ్య ఇక సహకారం నెలకొనాలని స్వాగత పత్రాలలో పేర్కొన్నారు.

శ్రీ లచ్చన్న గారు సమాధానమిస్తూ కాంగ్రెసుతో సహకరించాలనే పుట్టినదన్నారు. లోకసభ రాజాజీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మా పార్టీ అనుకూలంగా సహకారం ఇవ్వడంలో అనుభవించిందనీ, తిరిగి ఆంధ్రలో కాంగ్రెసు అసోసియేట్ సభ్యులుగా చేరి శ్రీ ప్రకాశంగారి మంత్రివర్గం ఏర్పడడానికి తోడ్పడి కాంగ్రెసు కోరిక తీర్చామని మూసిపూర్ కాంగ్రెసు పూర్తిగా అభ్యుదయ ఉద్దేశాలతో విధానాలను అనుసరించటంలో విఫలమై వచ్చింది, అవకాశం లేకుండా పోయిందన్నారు. తమ అసోసియేట్ సభ్యత్వాన్ని కాంగ్రెసు నాయకులు స్వార్థంకోసం ఎలా వినియోగించుకున్నారో శ్రీ లచ్చన్న గారు వివరిస్తూ ఇప్పటికే నా కాంగ్రెసు మీద నుంచి ఎదురు దాడి మొదలుపెట్టకున్నారు ...

అక్కడినుంచి శ్రీ లచ్చన్న గారు ఇర్రిపాక వెళ్ళి శ్రీ జి చంద్రరావు గారి అధ్యక్షతను జరిగిన సభలో ఉపన్యసించారు. తర్వాత రామచంద్రపురంలో శ్రీ దర్బా అప్పారావు గారి అధ్యక్షతను సభ జరిగింది. కాండ్రకోట గ్రామంలో శ్రీ కుమ్మరపల్లి సత్యనారాయణ మూర్తి గారు శ్రీ లచ్చన్న గారికి గౌరవాభ్యాగం విందు చేశారు.

"ప్రభుత్వం ఆహారవిధానం రద్దుచెయ్యాలి"

వెనుకటి విధానమే శ్రేయస్కరమని గుంటూరుజిల్లా రైస్‌మిల్లర్ల వినతి

గుంటూరు, జనవరి 8—గుంటూరు జిల్లా రైస్ మిల్లర్ల మహాసభ శ్రీ తెల్లాకుల జాలయ్య గారి అధ్యక్షతన నిన్న ఉదయం గుంటూరులో శ్రీ కన్యకా పరమేశ్వరీ ధర్మ సత్రంలో జరిగింది. సభకు పరిసర ప్రాంతాల నుంచి ప్రతినిధులు వచ్చారు. తెనాలి శ్రీ యడ్ల బలరామ చౌదరిగారు, తెనాలి సర్కిల్ ... వ్యాపారులు ... లక్ష్మణస్వామి, శ్రీ కామేశ్వరరావు భోగేశ్వరరావు ... అప్పిరెడ్డి గార్లు.

ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం ప్రొక్యూర్‌మెంటు వల్ల గోపాలవల్ల వర్తకులకు కలుగుతున్న కష్టనష్టాలను గురించి ముచ్చటించారు. అందుపై అధ్యక్షులు శ్రీ తెల్లాకుల జాలయ్య గారు ఈ సమస్యలను గురించి తీర్మానాలు చేయడానికి దిగువ పేర్కొన్న సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు —

ఉపసంఘం సభ్యులు: శ్రీ యలమర్తి శ్రీరాములు చౌదరిగారు తెనాలి, శ్రీ వడ్లమూడి సత్యనారాయణ గారు, రేపల్లె, శ్రీ జె వి కృష్ణారావు గారు గుంటూరు, శ్రీ పోలిశెట్టి లక్ష్మణస్వామి గారు చీరాల.

మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి సమావేశం ప్రారంభించగానే ఉపసంఘంవారు తయారు చేసిన తీర్మానాలు అధ్యక్షునికి అందజేయబడినవి. అంతట అధ్యక్షులు సదరు తీర్మానాలను చదివి వినిపించారు.

ఉపసంఘం తీర్మానాల సారాంశం: ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన ధాన్యం ప్రొక్యూర్‌మెంటు విధానం పూర్తిగా వ్యాపారులను బంధించి వారివద్ద వున్న ఎరువులలో నూటికి 40 వంతులు తీసుకోవడం ప్రభుత్వం లోకడ చేసిన ప్రకటనకు కేవలం విరుద్ధంగా నున్నది. బ్లాక్ మార్కెట్టు వ్యాపారానికి దిగక నేరుగా వ్యాపారం చేయదలచుకొన్న వ్యాపారస్తులకు యిప్పటి మాన్యు కేవలం గొడ్డలిపెట్టు కాగలదు కనుక ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేయాలి.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడక పూర్వం మునుపు అమలులో వున్న ఆహార విధానం రైతులకు, వ్యాపారస్తులకు అనుకూలంగా వున్నది కనుక, ఇకముందు కూడా ఆ విధానమునే అమలుజరుపవలసిందిగా ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

జిల్లాలోని కొన్ని మిల్లులకే ఏజెంటులుగా తీసుకొని వున్నారు. అది నిష్పాక్షికంగా లేదు గనుక అన్ని మిల్లులవారిని ప్రాతినిధ్యంగా ఏజెంటులుగా తీసుకోవాలి.

ప్రభుత్వం ప్రొక్యూర్ చేసే ధాన్యం ఆడించి బియ్యం డెలివరీ చేయుటకు ఎక్కువ అభ్యంతరములు లేవని తెలియజేశారు.

ఈ విషయాలు పై మూడు రాష్ట్రాల సమావేశంలో తయారుచేసి ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళడానికి అవసరమైన ఉత్తరువులు పొందుటకు, చర్చలు జరుపుటకు అధ్యక్షునికి, కార్యదర్శికి, ఉపసంఘ సభ్యులను ఎన్నుకోవడమైనది.

అధ్యక్షులు మాట్లాడుతూ, దేశం ...

స్కూళ్లలో హిందీకి ఇతోధిక ప్రాధాన్యం

ప్రొద్దుటూరు సభలో సూచనలు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 5—ఇటీవల స్థానిక పురపాలకోన్నత పాఠశాలయందు పుర ప్రముఖులు విద్యార్థుల హిందీ ప్రచారకులు శ్రీ సి నారాయణ రెడ్డి గారి అధ్యక్షతన సమావేశమైనారు.

శ్రీ వి శంకరరావు గారు హిందీ భాషను దక్షిణ దేశంలో ధీరిగా ప్రచారం చేయవలసిన అవశ్యకతను గురించి మాట్లాడారు.

శ్రీ వి శేషా నాయుడు గారు ప్రభుత్వ యాజమాన్యం పాఠ్యపథకాలలో తప్పనిసరిగా హిందీని యస్ యస్ యల్ సి పరీక్షకు నిర్బంధంగా చేయవలసిన అవశ్యకతను చెప్పారు.

రాయలసీమ హిందీ ఆర్గనైజర్ శ్రీ అప్పన్న శాస్త్రి గారు హిందీ భాష పరిచయం కేంద్ర ప్రభుత్వ శాఖలలో పని చేయువారికి నిర్బంధంగా చేయనున్నారని కేంద్రభాష అయినందున హిందీ నేర్చుకోవడం సులభమని భాషావ్యాప్తికి 'హిందీ ప్రేమీ మండలి'' ఎంతో అవసరమని వక్కాణించారు.

అనంతరం హిందీ పండితురాలు శ్రీమతి విమలా దేవి గారు మాట్లాడారు.

హిందీభాషను ప్రభుత్వోద్యోగులు నైజంగా నేర్చుకొనుట అవసరమని అధ్యక్షులు శ్రీ సి నారాయణ రెడ్డి గారు ధ్వనించారు.

శ్రీ యస్ మునిరాజు గారు మాతృభాష సంస్కృతం అభ్యసించి హిందీ నేర్చుకొనడం చాలా సులభమన్నారు. "హిందీ ప్రేమీ మండలి" సహాయంతో పుర ప్రజలు విజ్ఞాన వికాసముల పొందవలెనని సూచించారు.

తరువాత "హిందీ ప్రేమీ మండలి"కి శ్రీ సి నారాయణ రెడ్డి గారు అధ్యక్షులుగాను, శ్రీ వి శంకరరావు గారు కార్యదర్శిగాను, శ్రీ పి వి రంగారెడ్డి గారు సహాయ కార్యదర్శిగాను, శ్రీ ఎస్ మునిరాజు గారు కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి. పట్టణంలోని పలు కేంద్రములందు హిందీ తరగతులను నడుపుటకు నిర్ణయించారు.

ఈ సంవత్సరంలో స్థానిక పంచాయతీల క్రింద అమలు జరిపేందుకు 3300 స్థానాలను రీజనల్ ప్రభుత్వం ఆమోదించిందని చెప్పారు.

... సహకరించవలసినదిగా సూచించారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు.

దిగువ తీర్మానాలను ఆమోదించారు.

సర్వతోముఖాభివృద్ధి సాధించుటకు ఈ సంవత్సరం శిస్తు ... చెల్లించిన రైతుల వద్దనే సహాయం చేయాలి.

తిరిగి తాలూకా 1953 అక్టోబరు వరకు వడ్డీతో కలిపి చెల్లించి, తిలవబడిన పంటలకు దరిదాపు వడ్డీ తిరుగుబడి కూడా కలిపి చెల్లించవలసినదిగా కోరడమైనది.

ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఆహార విధానం అమలుపరచిన రైతులకు ప్రభుత్వం అన్యాయమే విధానం బయలుదేరింది. ప్రభుత్వానికి ఆదాయం నష్టం చేసి అమ్మకం ధనం ... 50 లక్షల రూపాయలకు ధరలు తగ్గించాలని ...

జయభారత్ యాత్రా సర్వీస్, కాకినాడ

8వ కాశీ-బదరీ-బహ్మకపాల యాత్రలు

స్పెషల్ కేరేజీలు 29-3-54 తేదీని బెజవాడ నుండి బయలుదేరును

కాశీ యాత్ర 45 క్షేత్రములు	50 రోజులు ప్రయాణము
బదరీ యాత్ర 60 క్షేత్రములు	65 రోజులు ప్రయాణము
కాశీ యాత్ర 3 పూటలు భోజనముతో	రు. 250-0-0
" 1 "	రు. 215-0-0
స్వయముగా వండుకొనువారికి	రు. 175-0-0

బదరీ యాత్రకు బస్సు, భోజనముతో సహా పై చార్జీలకు రు 100-0-0 అదనం బదరీ ప్రథమ జ్యోతి దర్శనమునకు ఏర్పాటు క్షేత్రములు అధికము. చార్జీలు తక్కువ, సదుపాయములు హెచ్చు. గాన త్వరపడి సీటు 1 కి రు. 25-0-0 ఎడ్వాన్సు చెల్లించి మీ సీట్లను బుక్ చేసుకొనవలెను

సహాయకులు: మాంధాత సుబ్బారావు, గంజాంవారి వీధి, కాకినాడ

ప్రొప్రైటరు: దువ్వూరి సూర్యనారాయణ, బోడావారి వీధి, కాకినాడ

పాత్రుడుగారి **బాల సంజీవిని (Regd)**

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టరు పిళ్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు

19 దక్షిణ మాడ వీధి మైలాపూరు మదరాసు

ఫోను నెం 85254

బ్రాంచి:—1 సారంగపాణి కోవిల తూర్పు వీధి, కుంభకోణము

అన్ని మందుల షాపులలోను దొరకును

లక్ష్మి ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

హెడ్డాఫీసు : ఢిల్లీ

సుప్రసిద్ధమైన జీవిత భీమా సంస్థ

ఆస్తులు	రు 6,50,00,000 పైగా
అమలులో వున్న మొత్తం భీమాలు	రు 24,70,00,000 "
చెల్లించిన క్లెయిములు	రు 1,62,00,000 "

31-12-1952 నాటికి గత వాల్యుయేషనులో డిక్లేరు చేసిన బోనసు

అమలులో వున్న ప్రీమియం పాలిసీలమీద సాలుకు	రు 1,000/- లకు
యావజ్జీవిత పాలిసీలకు	రు 11/-
ఎండోమెంటు	రు 9/-

గౌరవాభ్యాగుకు: బ్రాంచి మేనేజరు, ఇన్స్యూరెన్సు కంపెనీ లి., 105 ఆర్మేనియన్ వీధి, మద్రాసు 1

బ్రాంచి మేనేజరు, లక్ష్మి ఇన్స్యూరెన్సు కంపెనీ లి 10/2, దివాన్ బహదూర్ రోడ్డు ... కోయంబత్తూరు



మాజ్డా దీపములు

ఎక్కువ కాలము ప్రకాశవంతముగా వెలుగును.

ఇండియాలో తయారు చేయబడుచున్నవి

AIX 123A TG

కావలెను

స్క్వేర్‌వర్త్ నగను రశీదులు

స్టాకు చేయుటకు

అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను

కమీషన్ 10

సొమ్ము ముందుగా పంపవలెను

పేకముతోసహా ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి

స్క్వేర్‌వర్త్ లిమిటెడ్, పిరాస్టేటు మెంట్ సి. ఆర్.,

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్   మద్రాసు-2

ధాతువర్ధని

శుక్లము మూత్రముతో గాని, కలిగా గాని నష్టమగుటను నివారించును. శుష్కించిన ధాతువును వృద్ధిపొందించును. మేహము, నిక్కాళ, నిస్సత్తువ, శుక్లనష్టము, అతి మూత్రము, ధాతునష్టమువలనకలుగు కార్శ్యం, కీళ్ళ నొప్పులు హరించును. గుండెకు బలము నిచ్చును. రక్తవృద్ధిని చేయును. సీసా రు. 4-12-0 వి పి ఛార్జి రు. 1/- అడ్వాన్సుగా పంపవలెను.

ఇండియన్ మెడిసన్ హౌస్
లక్ష్మీ టాకీసు రోడ్డు, విజయవాడ-2

గవర్నమెంటు ఉద్యోగాలు

దిగువ జిల్లాలలో కమ్యూనిటి ప్రాజెక్టులకు 45 టెంపరరీ విలేజి గైడ్సు ఉద్యోగాలకు 28-2-54 తేదీ వరకు దరఖాస్తులుకోరబడుచున్నవి

తూర్పుగోదావరిజిల్లా 21
కర్నూలు-కడపజిల్లాలు 24

గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలనుండి వచ్చు దరఖాస్తులు తూర్పుగోదావరి ప్రాజెక్టుకు, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలనుండివచ్చు దరఖాస్తులు కర్నూలు-కడపకెనాల్ ప్రాజెక్టుకు తీసుకొనబడును.

అర్హతలు:

ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తిచేయవలెను. లేదా యూరోపియన్ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్టు పూర్తిచేయవలెను. లేదా స్టేటు యూనివర్సిటీ తాలూకు మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసుకావలెను. లేదా ఇండియన్ ఆర్మీ స్పెషల్ సర్టిఫికేటు ఆఫ్ ఎడ్యుకేషన్ పొందియుండవలెను. లేదా రాయల్ ఇండియన్ నేవీ పరీక్ష అడ్వాన్సుడు క్లాసులో ప్యాసు కావలెను

(ఎక్సుసర్వీస్ అభ్యర్థుల విషయంలో ఒకటి రెండు సంవత్సరాలు ఓకపదంలో పనిచేసివున్నట్లయితే అది ఉత్తమ అర్హతగా పరిగణింపబడును)

వయస్సు:

1-2-54 తేదీకి 21 సంవత్సరములు వయస్సు పూర్తిచేసివుండవలెను. అయితే అదేనాటికి 1-2-54 35 సం॥ల వయస్సు పూర్తిఅయి వుండగూడదు. 'ఎక్సు సర్వీస్ మెన్' విషయంలో వారి వయస్సు లెక్కించునప్పుడు వారి మిలిటరీ సర్వీసు కాలము తీసివేయబడును)

జీతము:

మామూలు అలవెన్సులతో నెలకు జీతము రు. 45-3-60-2-80 లు (అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్లు రు. 60/- మీద ప్రారంభింపబడుదురు)

అర్హతలలోగాని, వయస్సులోగాని ఎగ్జెంప్షన్ యివ్వబడదు. గవర్నమెంటు ఉద్యోగులు, కమ్యూనిటీ ప్రాజెక్టులలో పనిచేస్తున్న ట్రెయినింగుకాని విలేజి గైడ్సు కూడ ఈ ఉద్యోగములకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

అభ్యర్థులు యింటర్వ్యూకు ఒక సెలెక్షన్ కమిటీఎదుట హాజరు కావలెను సదరు ఇంటర్వ్యూ సంధ్యాలలోగాని, పాలల్ గోటలలోగాని జరుగును. ఇంటర్వ్యూకు వచ్చుఅభ్యర్థులకు ఎట్టి ప్రయాణ అలవెన్సున్ను యివ్వబడదు.

సెలెక్టుఅయిన అభ్యర్థులు తూర్పుగోదావరిజిల్లా, పెద్దాపురంలో విలేజి గైడ్సు ట్రెయినింగు సెంటరువద్ద ఆరు నెలలపాటు స్పెషల్ కోర్సు ట్రెయినింగు పొందవలెను. ట్రెయినింగుకు చేర్చుకొనబడిన ప్రతి అభ్యర్థియున్ను, కమ్యూనిటీ ప్రాజెక్టుల స్కీము అమలుజరుగు పూర్తికాలం వరకు గవర్నమెంటులో పనిచేయుటానికి ఒక బాండు వ్రాసియివ్వవలెను.

(ట్రెయినింగు కాలములో అభ్యర్థులకు నెలకు రు. 45/-లు స్టయిపెండు యివ్వబడును. తృప్తికరంగా ట్రెయినింగు పూర్తిచేసినతరువాత, కమ్యూనిటీ ప్రాజెక్టుల స్కీములు అమలుజరుగు పూర్తికాలమువరకు అభ్యర్థులు స్కీముక్రింద పనిచేయవలెను లేనియెడల వారికి చెల్లించబడిన స్టయిపెండు సొమ్ము యావత్తు వాపసు చేయవలెను.

దరఖాస్తులు నిర్ణీతఫారములో పంపవలెను. వాటితో క్రాసు చేసిన రు 2/-ల ఇండియన్ పోస్టల్ ఆర్డరు జతపరిచి పంపవలెను. దరఖాస్తులను గవర్నమెంటు అసిస్టెంటు సెక్రటరీ, డెవలప్ మెంటు డిపార్టుమెంటు, కర్నూలు అడ్రెసుకు పంపవలెను

దరఖాస్తు ఫారములు గవర్నమెంటు అసిస్టెంటు సెక్రటరి, డెవలప్ మెంట్ డిపార్టుమెంటు, కర్నూలునుండి వ్రాతమూలకమైన దరఖాస్తుమీద స్వంత అడ్రెసు వ్రాసి, స్టాంపు అంటించిన కవరుపంపి పొందవచ్చును. అట్టి కవరుపంపని దరఖాస్తులు అంగీకరింపబడవు ఈ దరఖాస్తులను గురించి, సెలెక్షన్ గురించి, ఫలితముల గురించి ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. దరఖాస్తులలో సక్రమంగా అటెస్టుచేయబడిన యోగ్యతాపత్రముల కాపీలుమాత్రమే దరఖాస్తులకు జతపరచవలెను. సర్టిఫికెట్ల ఒరిజినల్సు పంపినయెడల అవి తిరిగి వాపసు చేయబడవు సదరు ఒరిజినల్ సర్టిఫికెట్టులను వాపసు చేసేనిమిత్తం వ్రాయు ఉత్తరములు గూడ గమనింపబడవు.

టి. ప్రభాకరరావు,
డైరెక్టర్ ఆఫ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్సు అండ్ ఎక్సు-అఫీషియో జాయింట్ సెక్రటరి, గవర్నమెంటు, డెవలప్ మెంట్ డిపార్టుమెంటు, కర్నూలు.

టర్కీ-పాకిస్తాన్ సంధి

అమెరికా చేయనున్న సైనిక సహాయానికి పైపూత మాత్రమేనని అభిజ్ఞుల సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

అమెరికా-టర్కీలమధ్య, టర్కీ-పాకిస్తాన్ లమధ్య మిలిటరీ ఒడంబడిక పర్యవసానంగానే పాకిస్తాన్ కు అమెరికా సహాయం జరుగుతుందన్న సత్యం అమెరికా-పాకిస్తాన్ మిలిటరీ ఒడంబడిక ఫలితాలను తీసివెయ్యాలదని ఇక్కడ రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

ఈ ఒడంబడిక రెండు ముస్లిందేశాల మధ్యంనే భావాన్ని పాకిస్తాన్ ప్రజలలో కలిగించి, వారికంట్లో దుమ్ము కొట్టడానికి మాత్రమే టర్కీ—పాకిస్తాన్ ఒడంబడిక వార్త సృష్టించబడిందని అంటున్నారు.

టర్కీ, పాకిస్తాన్ లు రెండూ ఒడంబడిక వివరాలను సిద్ధం చేస్తున్నాయని. వాటిని పరిశీలించి, టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక దృష్ట్యా పాకిస్తాన్ కు మిలిటరీ సహాయం చేసే విషయాన్ని అమెరికా పరిశీలిస్తుందని లోగడ వచ్చిన వార్తలను అమెరికా స్టేట్ శాఖ చేసిన ఒక ప్రకటన బలపరుస్తున్నది.

పాకిస్తాన్ కు అమెరికా ఒక మిలిటరీ సర్వే దళాన్ని పంపగలదన్న విషయాన్ని అమెరికా ఉద్యోగ వర్గాలు ధ్రువపరుస్తున్నారు. పశ్చిమ రాజ్యాలు కోరినప్పుడు సిద్ధపడడానికి వీలుగా పాకిస్తాన్ సైన్యాలకు ఎటువంటి ఆయుధాలు అవసరమో అమెరికా మిలిటరీ నిపుణులు నిర్ణయించగలరట.

అమెరికా స్టేట్ శాఖ ప్రకటన దృష్ట్యా అమెరికా-పాకిస్తాన్ ల మధ్య మిలిటరీ ఒడంబడిక ప్రశ్నే లేదని, టర్కీ—పాకిస్తాన్ లమధ్య ఒడంబడిక సంస్కృతికి సంబంధించింది మాత్రమేనని ఇక్కడ ఇండియాలోని పాకిస్తాన్ హైకమిషనర్ లోగడ చేసిన ప్రకటనలోని నిజంలేదని తెలుస్తున్నది.

టర్కీ-పాకిస్తాన్ మిలిటరీ ఒడంబడిక సిద్ధమై, సంతకాలకు తయారుగా వున్నట్టు తెలుస్తున్నది. ఈవిషయంలో గత సంవత్సరమే పాకిస్తాన్ గవర్నర్-జనరల్ సేనాధిపతి అంకారా వెళ్ళినప్పుడు వివరాలు నిర్ణయించుకోవడం జరిగిందట.

మార్చిలో ప్రకటన

ఢాకా, ఫిబ్రవరి 13—పాకిస్తాన్ కు అమెరికా ఆయుధ సహాయం గురించి మార్చి మొదటివారంలో తానొక ప్రకటన చెయ్యగలనని నేడు పత్రికా విలేకరులతో పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మదాలీ చెప్పారు.

ఈ సహాయం విషయంలో అమెరికా మిలిటరీ పర్యేదళం పాకిస్తాన్ కు వస్తుందన్న విషయం తనకు తెలియదన్నారు.

అమెరికా వుద్దేశం

న్యూయార్క్, ఫిబ్రవరి 13—టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక ఏ కారణం చేతనైనా చెడిపోయినా, పాకిస్తాన్ సైన్యాన్ని అధునికం చెయ్యడానికి అమెరికా తోడ్పడదని అమెరికా స్టేట్ శాఖ వుద్దేశంగా ఇక్కడ చెప్పబడుతున్నది. ఈ నిర్ణయానికి కారణ మేమంటే, ఈ పరిస్థితిలో పాకిస్తాన్ కు అమెరికా సహాయం మానివేస్తే అదిశ్రీ నెహ్రూకు విజయంగా పరిణమించే అవకాశం వుండడమే, తూర్పు—పడమర ప్రచ్ఛన్న యుద్ధంలో ఇండియా ఏ పక్షాన్ని చేరకుండా వున్నది. దానికి విజయం సిద్ధిస్తే దాని పలుకుబడిలో వుండే తటస్థకూటం బలపడగలదు. ఇది అమెరికాకు ఇష్టంలేదు అందువల్ల ఏమైనా సరే పాకిస్తాన్ కు అమెరికా సహాయం చేసి తీరుతుందనే ఇక్కడ భావించబడుతున్నది. పాకిస్తాన్ కు ఆయుధాల సరఫరా వల్ల ఇతర ఆసియా దేశాలు కూడ రష్యా దక్షిణ సరిహద్దులలో రక్షణకోసం పాకిస్తాన్, టర్కీల వంక చూడగలవని భావించబడుతున్నది ఇప్పుడు ఇండియాకు వున్న నాయకత్వం మధ్య ప్రాచ్యంలో అప్పుడు పాకిస్తాన్ కు రాగలదని చెప్పబడుతున్నది.

కాశ్మీర్ సమస్య తిరిగి భద్రతా సంఘం ముందుకు వస్తే, దానిని తమకు అనుకూలంగా చేసుకోడానికి ఇక్కడి పాక్ ప్రతినిధులు ప్రచారం ప్రారంభించారు ఈ సమస్య మళ్ళీ చర్చకు వస్తే అమెరికా-పాకిస్తాన్ మిలిటరీ సంధి సమస్యను రష్యా ప్రతినిధులు ఎత్తవచ్చును కాబట్టి ఇప్పుడు కాశ్మీర్ సమస్య భద్రతా సంఘం ముందుకు రాగూడదనే అమెరికా కోరుతున్నట్టు తెలుస్తున్నది.

టర్కీ-పాకిస్తాన్ ల మధ్య సమిష్టిరక్షణ ఒడంబడిక కుదిరిన వెంటనే పాకిస్తాన్ కు అమెరికా ఆయుధాలు ఎగుమతి కావాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించిందన్న వార్త ఈ విధంగా నేడు ప్రాముఖ్యానికి వచ్చింది.

టర్కీ-పాకిస్తాన్ సంబంధాలు

పాక్ ప్రధాని ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 14—టర్కీ-పాకిస్తాన్ ల మధ్య త్వరలోనే "రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక" ఒడంబడిక కుదరగలదని తాను ఆశిస్తున్నానని నేడు పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మదాలీ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఇదివరకే ఒక మైత్రీ ఒడంబడిక ద్వారా తమ ఉభయ దేశాలు ఆత్మీయస్నేహం బంధించబడి వున్నాయని ఆయన అన్నాడు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—సోమవారం నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంటు బడ్జెటు సమావేశాలను ప్రెసిడెంట్ ప్రారంభోపన్యాసం హిందీలో చేస్తారు. దాదాపు 15 నిముషాలలో ప్రెసిడెంట్ ప్రారంభోపన్యాసం పూర్తి అవుతుంది: ఇదివరలోవలెనే ఈ ఉపన్యాసం ఇంగ్లీషు తర్జుమాను ప్రెసిడెంట్ చదవరు కూడా.

ప్రెసిడెంట్ ప్రసాద్ తన ప్రారంభోపన్యాసంలో కింది విషయాలను గురించి ప్రస్తావిస్తారని భావించబడుతున్నది:—

కుంభమేళాలో విషాద సంఘటన; దేశంలో ఆహారధాన్యాల అధికోత్పత్తి; పంచవర్ష ప్రణాళిక కింద జరిగిన కృషి; కొరియాలో భారత సైన్యాల కృషి; ఇండియా-లంక ప్రధానుల మధ్య ఒడంబడిక; పాకిస్తాన్ కు అమెరికా మిలిటరీ సహాయం;

సోమవారం నుంచి దాదాపు మూడు నెలలపాటు జరిగే ఈ పార్లమెంటు సమావేశాలలో ఫిబ్రవరి 17, 18 తేదీలలో ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చ జరుగుతుంది. ప్రెసిడెంట్ ప్రసంగం పూర్తి కాగానే అభినందన తీర్మానాన్ని కాంగ్రెసు సభ్యు లొకరు ప్రతిపాదిస్తారు

ప్రెసిడెంట్ ప్రసంగం పూర్తికాగానే పార్లమెంటు ఉభయ సభలు వెంటనే వేర్వేరుగా సమావేశం కాగలవు. అప్పుడు ఆయాసభల కార్యదర్శులు ప్రెసిడెంట్ ప్రసంగం పూర్తిపాఠాన్ని సభవారియెదుట వుంచుతారు.

ఫిబ్రవరి 19 వ తేదీన రైల్వే బడ్జెట్టు ప్రతిపాదన జరుగుతుంది. దానిపై మార్చి ఒకటి, రెండు, నాలుగు తేదీలలో చర్చ జరుగుతుంది. ఆ తరువాత నాలుగురోజులు డిమాండుల ప్రతిపాదన, వాటిపై చర్చ, ఆమోదం, అప్రాప్రియేషన్ బిల్లు ప్రతిపాదన వగైరాలు జరుగుతవి.

ఫిబ్రవరి 27 వ తేదీ సాయంకాలం అయిదు గంటలకు 1953-54 బడ్జెట్టు ప్రతిపాదన జరుగుతుంది. ఆ సాయంకాలమే ఫైనాన్సు బిల్లును కూడా ఆర్థిక మంత్రి ప్రతిపాదిస్తారు. మార్చి నెలాఖరులోగా బడ్జెటు ఆమోదింపబడే అవకాశం వుండదు కనక, అప్రాప్రియేషన్ బిల్లుతో సహా గ్రాంటులను ఆమోదించాలని మార్చి 9 వ తేదీన సభవారిని కోరడం జరుగుతుంది.

బడ్జెటుపై సామాన్య చర్చ మార్చి 10, 11, 12, 15, 16 తేదీలలో జరుగుతుంది. ఆ తరువాత 18 సమావేశాలలో డిమాండులపై వోటింగ్ తీసుకుంటారు. ఏప్రిల్ 12 వ తేదీ నాటికి అప్రాప్రియేషన్ బిల్లు ఆమోదింపబడుతుంది.

సోమవారంనాడు ప్రారంభమవుతున్న పార్లమెంటు సమావేశాలు మే నెల 15 వ తేదీతో సమాప్తమవుతుందికనక, అత్యంత ప్రధానమైన బిల్లులపై చర్చకు ఇక నెలరోజులు మాత్రమే మిగులుతుంది ఈ బిల్లులలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణ, పత్రికా చట్టం గడువును రెండు సంవత్సరాలు పొడిగించడం ముఖ్యమైనవిగా ప్రధానంగా వున్నవి.

రేపల్లె, ఫిబ్రవరి 12—అఖిల భారత ఖాదీ గ్రామోద్యోగ బోర్డు తిరిగి పునస్థాపింపబడిన శాఖా సంఘానికి దాని వసతి గృహంలో శ్రీ డాక్టరు. వెంపటి సూర్యనారాయణగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సంఘం స్వయంగా వడికిన వారి నూలుకు నేయుటకుగల మజూరీలో సగం భరిస్తుందని, రాటం ఖరీదులో రు 2-8-0 తగ్గించి అమ్ముతుందని, గుడ్డ అమ్మకంలో రూపాయికి 3 అణాలు కమీషన్ ఇస్తుందని సంఘాధికారి శ్రీ గొల్లపూడి సుబ్రహ్మణ్యంగారు సభలో తెలిపారు. తరువాత అందరికి చందన తాంబూల ఫలాదులతో సత్కరించినారు.

ఉద్యోగులు

కర్నూలు, ఫిబ్రవరి 12—

గుంటూరు జాయింటు రిజిస్ట్రార్ శ్రీ యం. చలపతినాయుడు ఎస్యూరెన్సు రిజిస్ట్రార్ గా నియమించబడ్డారు.

శ్రీ ఎం. వెంకటస్వామికి మూడు వారాలపాటు సెలవు మంజూరు చేయబడింది.

మచిలీపట్నం జాయింటు సబ్-రిజిస్ట్రార్ శ్రీ కె భుజంగరావు తూర్పుగోదావరి ఎస్యూరెన్సు రిజిస్ట్రార్ గా నియమించబడ్డారు. శ్రీ పదవిలో పనిచేస్తున్న శ్రీ వై. నారాయణమూర్తికి మూడు వారాలపాటు సెలవు మంజూరు చేయబడింది.

అనంతపురం సబ్-జడ్జి శ్రీ ఆర్. భాస్కరరావు జిల్లా మేజస్ట్రేటు గా పని చేస్తారు.

శ్రీ వి. లక్ష్మి గుంటూరు జిల్లాజడ్జిగా నియమించబడా

కృష్ణా రెగ్యులేటర్-రోడ్డు-బ్రిడ్జి శంకుస్థాపనోత్సవ సందర్భంలో డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో నివేదికను సమర్పిస్తున్న చీఫ్ ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యార్

బావుల కింద సాగుబడికి ఇతోధికంగా సౌకర్యాలు

వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి పథకం

("ఆంధ్రపత్రిక" కార్యాలయం నుంచి) కర్నూలు, ఫిబ్రవరి 14—

బావులకింద ఇరిగేషన్ సదుపాయాలు పెంచడం ద్వారా వచ్చే అయిదు సంవత్సరాలలోను ఇప్పుడు బావులకింద సాగుఅవుతున్న 4½ లక్షల ఎకరాలను 10 లక్షల ఎకరాలవరకు పెంచవచ్చునని ఆంధ్ర ప్రభుత్వం వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు ఆల్ ఇండియా రేడియో విజయవాడ కేంద్రంనుంచి ఉపన్యసిస్తూ నొక్కివక్కాణించారు.

ప్రభుత్వమే స్వంత ఖర్చులమీద బావులను త్రవ్వించి, నీటి తీరువా వసూలు ద్వారా ఆ సొమ్మును రాబట్టవచ్చునని కూడా ఆయన పేర్కొన్నారు.

ఆహారోత్పత్తి కార్యక్రమంలో ఇరిగేషన్ బావులు ప్రధానపాత్రను నిర్వహిస్తున్నవని, ఈ బావులవల్ల పూర్తిప్రయోజనాన్ని చాకచక్యంగా రైతులు పొందేటట్టు చేయడానికిగాను విద్యుచ్ఛక్తిని రైతులకు అందుబాటు చేయాలని సూచించారు కూడా. మాచ్ ఖండ్ నుంచి వచ్చేఏడాది, తుంగభద్రనుంచి 1956-57లోను విద్యుచ్ఛక్తి సప్లయి కావడంతో ఆంధ్రలో బావులకింద ఇరిగేషన్ పెంపగలదన్నారు. అయితే, ఇప్పటినుంచి విద్యుచ్ఛక్తి సప్లయికి అవసరమైన లైనులను ఏర్పాటు చేయవలసి వుంటుందన్నారు కూడా.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు తమ రేడియో ప్రసంగంలో ఇలా అన్నారు:—

"రాయలసీమలో లక్షా 30 వేల బావులు వున్నవి. బావి లోతు, వెడల్పు భూమినిబట్టి ఒక్కొక్క బావికి రూ 150 మొదలు 20 వేల రూపాయల వరకు ఖర్చు కాగలదు. ప్రభుత్వం పెట్టే గంజి కేంద్రాలు, ప్రభుత్వం నిర్వహించే కరువు పనుల కంటె కూడ ఈ బావులే రైతులకు స్థైర్యాన్ని కలిగిస్తవి.

"మన దేశంలో వ్యవసాయానికి వున్న ప్రాధాన్యత దృష్ట్యా, కేవలం వ్యవసాయ సదుపాయాలకోసం విద్యుచ్ఛక్తి సప్లయి జరగాలి నదులనుంచి నీటిని తోడుకొనడానికి కూడా విద్యుచ్ఛక్తి అవసరం కాగలదు. మాచ్ ఖండ్, తుంగభద్రలనుంచి విద్యుచ్ఛక్తి విరివిగా లభ్యమైనప్పుడు లిఫ్టు ఇరిగేషన్ కు మరింత ప్రోత్సాహం వుంటుంది. రాయలసీమలో తాగడానికి, ఇరిగేషన్ కు కూడా బావుల నీరు ప్రాణావసరం. అక్కడ సకాలానికి వర్షాలు కురవడంకూడా కరువైనది కనుక, అక్కడ బావుల అవసరం చాలా హెచ్చుగా వుంది.

"బావులను తీయడంలో అనేక కష్టాలున్నాయని కావడమే కాక విపరీతంగా ఖర్చులు చేయవలసి వస్తుందికూడా. రాయలసీమలో ప్రయాణం చేస్తూవుంటే పాడుపెట్టబడిన బావులు అనేకం చూడవచ్చు వాటిలో ఒక్కొక్క దానిని తీయడానికి అనేక వేలు ఖర్చు జరిగి వుంటుంది

"ఈ బావులు తీసిన భూమి రాతిదిగా వుంటే పగలగొట్టవలసివచ్చేది. భూమి మెత్తగా వుంటే బావి కట్టడాలు నిలిచేవి కావు. ఇవన్నీ చేయడం సామాన్య రైతులకు సాధ్యపడదు. అయినప్పటికీ రైతులు లెక్కచేయక బావులుత్రవ్వుతారు దీనికింద రెండు మూడు ఎకరాల మెట్టభూమి వుంటుంది. దాని ఖరీదు ఎకరా వంద రూపాయలైనా వుండదు అయినప్పటికి చెడు కాలంలోనైనా తిండికి కావలసిన పంట పండించుకోవాలంటే ఒక్కొక్క బావికి కనీసంగా పది వేలు అయినా పెట్టుబడి పెట్టాలి.

"బావులతో లిఫ్టు ఇరిగేషన్ మాగాణి పంటలు పండించవచ్చునని చెబితే సర్కార్లలో ఆశ్చర్యాన్ని ప్రకటించారు. కాల్వలు, చెరువులకింద మామూలుగా ఒక పంట, అక్కడక్కడా రెండుపంటలు వాసు పండిస్తారు. ఇక బావులకింద చాలవరకు రెండు పంటలు, కొన్ని ప్రాంతాలలో మూడుపంటలు పండుతవి. రెండుమూడు ఎకరాలు బావి కింద సాగుచేసే భూవసతి వుండి స్వయంపోషకులుగా వున్న రైతులు కూడా వున్నారు.

"సాంప్రదాయంగా వాడుతున్న మోట బావి లేదా కపిల బావికి సంబంధించిన ఏర్పాట్లను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించవలసి వుంది. ఈ విధంగా సాగు చేయడాన్ని అభివృద్ధి చేయాలన్నది ఇంకా ప్రభుత్వ నిపుణుల దృష్టికి రాలేదు కూడా.

"ఆయిల్ ఇంజనులు, ఎలక్ట్రిక్ మోటార్లు రావడంతో బావులకింద ఇరిగేషన్ పద్ధతిలో పెద్దమార్పు వచ్చింది ఒక చిత్తూరు తాలూకాలోనే దాదాపు 1500 ఆయిల్ ఇంజనులు రైతులకు వున్నవి."

"ఆయిల్ ఇంజనులు కొనడానికి రైతులకు ప్రభుత్వం అప్పులు పెడుతున్నది. కొన్ని సందర్భాలలో ఆయిలు ఇంజనులు ఇస్తున్నది. అయినప్పటికీ ఈ విధంగా నాటికి ఒకవంతుగా మాత్రమే రైతుల అవసరాలను ప్రభుత్వం తీర్చ గలుగుతున్నది.

"ఈమధ్యనే ఇరిగేషన్ బావులు, పంపులు సప్లయిగురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధవహిస్తున్నవి. అధికాహారోత్పత్తికి, ఎక్కువ భూమిని సాగుకిందకు తీసుకొని రావడానికిగాను, అప్పుగా ఇచ్చే మొత్తంకాక అదనపు ఖర్చులకుగాను ఒక్కొక్క బావికి 300 రూ మొదలు 700 రూ వరకు సబ్సిడీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్నది. రాష్ట్రంలో పాతబావులను లోతు చేయడానికి, దాదాపు 16,000 క్రొత్త బావులను త్రవ్వడానికిగాను మొత్తం కోటి 53 లక్షల రూపాయలు ఖర్చుచేసింది కూడా."

"ఈ సహాయం వల్ల బీడు భూములకు నీటి సదుపాయం కలిగి ఆహార వినియమంలో స్వయం సమృద్ధికి అవకాశం ఏర్పడుతుంది. పంచవర్ష ప్రణాళికలో ఆర్టిజాన్ బావులు ఫిల్టర్ పాయింట్లు వంటి నీటి వనరులకు ఎక్కువ ప్రాధాన్యమివ్వబడింది. ఫిల్టర్ పాయింట్లను దిన్నె, పెన్న ఏటి బండ్లలో నెలకొల్పడం జరిగింది. వీటినుంచి నీరు తోడడానికి ఆయిలు ఇంజనులను, ఎలెక్ట్రిక్ మోటార్లను వాడాలేగాని, పరంపరగా వచ్చే మోటకాదు ఫిల్టర్ పాయింటును నూరు రూపాయలు మొదలు ఐదువందల రూపాయలవరకు ఖర్చుతో నెలకొల్పవచ్చు.

"ఫిల్టర్ పాయింట్లను నెలకొల్పడం కృష్ణా-గోదావరి నదీ గర్భాలలో ప్రయత్నించబడింది. ఉత్తరంలో వంశధార నుంచి దక్షిణాన పాలార్ వరకుగల నదుల లోయలలో ఫిల్టర్ పాయింట్లు నెలకొల్పడానికి అవకాశం వుంది.

"ఆర్టిజాన్ బావుల నిర్మాణానికి కొంత ఖర్చు ఎక్కువవుతుంది. వాటికోసం కనీసం ఐదు వందల అడుగుల వరకు, కొన్ని కొన్ని చోట్ల అంతకన్నా హెచ్చుగా త్రవ్వవలసి వుంటుంది. ప్రభుత్వం మాత్రమే ఇలాంటి బావుల నిర్మాణానికి పూనుకొని, నీటి తీరువ వసూలు చేయగలిగి వుంటుంది.

"రాయలసీమలోను, నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరుల మెట్టప్రాంతాలలో ఆర్టిజాన్ బావుల నిర్మాణానికి గల అవకాశాల పరిశీలన జరుపడం ఇప్పుడు అవసరం.

వర్షాలపై ఆధారపడే భూములలో చెరువుల నీళ్ళు వల్లగా వుంటాయి తాగడానికి పనికిరావు. గ్రామీణులు మంచి నీటికోసం పూరింపుంది అవసరమైన వేర్వలసి వుంటుంది. ఆర్టిజాన్ బావులు బళ్ళారి, అనంతపూర్, కడప, కర్నూలు, గుంటూరు జిల్లాల్లోని నుంచి నీటి సమస్యలను పరిష్కరించగలవు ఈ ఆర్టిజాన్ బావులు లక్ష, రెండు లక్షల ఖర్చుతో కట్టే చిన్న ప్రాజెక్టు ఇచ్చినన్ని నీటిని ఇస్తున్నాయి. ఆర్టిజాన్ బావులు నెలకొల్పడంవల్ల ఆంధ్రదేశంలోని ఖనిజాలు భూగర్భం ఎంతెంత వున్నదీ కూడా తెలుసుకొనడానికి సాధ్యం కాగలదు.

"పంటలకు నీటిసరఫరా కల్పించే బావుల తవ్వకం పెద్దఎత్తున ఎండ కాలంలో ప్రారంభం కాగలదు.

"ఇటీవల ఏర్పడిన చరిత్రాత్మకమైన కరువు సందర్భంలో కొంత లోతు త్రవ్వితే నీరు దొరుకుతుందని మిలిటరీ దళాలు రుజువు చేశాయి. నీరు దొరకక నిరాశతో వున్న ప్రాంతాలలో ఈ మిలిటరీ దళాలకృషి నీరు వెదకడంలో ఎంతో ఆశను కలిగించాయి భూగర్భాలలో నీరు వున్నదనే నూతనాశ రైతులకు దీనివల్ల ఏర్పడింది.

"ఎడ్ల కపిలతో నీరు తోడడం, ఆయిల్ ఇంజనుల ఎలెక్ట్రిక్ మోటార్లతో నీరు తోడడంవల్ల ఒక్క చిత్తూరు జిల్లాలో మాత్రం ఖర్చు నిష్పత్తి క్రమంగా 10.5:1 దీనివల్ల కనీసం 60 లక్షల రూపాయల దుబారా అరికట్టవచ్చు.

"1955 లో మాచ్ ఖండ్ నుంచి, 1956-57 లో తుంగభద్ర ప్రాజెక్టు నుంచి విద్యుచ్ఛక్తి మనకు లభించడంతో ముందు ముందు మంచి అనుభవించగలిగే అవకాశముంది. ట్రాన్స్ మిషన్ లైన్స్ నెలకొల్పడం విషయంలో మనం తగు శ్రద్ధ వహించవలసివుంది. తుంగభద్ర నీరు వదలిన వృధా దానిని వాడుకోనడానికి భూములు సిద్ధంగా లేనట్లే, ఈ రెండు ప్రాజెక్టులనుంచి విద్యుచ్ఛక్తి లభించినప్పుడు దానిని వాడుకోకుండా వదలిపెట్టే పరిస్థితి కలుగకూడదు

"ఆంధ్రదేశంలో ప్రస్తుతం 4,50 000 యకరాల భూమి బావులకింద సాగవుతున్నది. వచ్చే ఐదు సంవత్సరాలలోను దీనిని పది లక్షల యకరాలకు పెంచవచ్చు. మన రాష్ట్రం ఇతోధికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి కాగలదని ఆశిస్తున్నాను."

ఉస్మానియాలో జర్నలిజం కోర్సు

హైదరాబాద్, ఫిబ్రవరి 14—వచ్చే సంవత్సరం నుంచి జర్నలిజం డిప్లొమా కోర్సులను ప్రారంభించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ వైస్-ఛాన్సలర్ కు అధికారమిచ్చింది.

పాఠ్యక్రమం ఇండియానాలోని బట్లర్ యూనివర్సిటీ జర్నలిజం శాఖాధ్యక్షుడు డాక్టర్ డిఫారెస్ట్ ఓడెల్ సహాయంతో నిర్ణయించబడుతుంది. ఈయన వచ్చే ఏప్రిల్ లో ఇక్కడికి రానున్నాడు ఈయన రెండేళ్ళ వరకు ఉచితంగా పనిచేయడానికి న్యూయార్క్ లోని వరల్డ్ లిటరసీ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసింది దీనికి అవసరమైన పరికరాలకోసం వరల్డ్ లిటరసీ ఆర్గనైజేషన్ కొద్దిగా డబ్బుకూడా మంజూరు చేసింది.

రేడియో

(ఫిబ్రవరి 16, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ 6-55 స్వాగతం; 7-0 (తె. వా; 7-15 మద్రాసు రిలే; 7-30 మద్రాసు రిలే, 8-0 (ఆం. వా) మ॥ 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు - హిందీపాఠం; అడుగులోనున్న ప్రకృతి. లీవర్-(ప్ర). ఎస్. వెంకటురత్నం; 1-0 మద్రాసు రిలే; 1-40 (హిం. తె. వా; 2-0 మద్రాసు రిలే; 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు సాహిత్యములోని నాయికలు: మండోదరి-ప్రసంగం, బోయి భీమన్న; సంగీత లక్షణములు: కాలక్షేప సంగీతము-ప్రసంగం; పాఠశాల దినచర్య; 4-0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు - సాహిత్యంలోని పూర్వపురాణాలు: ఫోటోలు-ప్రసంగం. జె. ఫుకుహొ తం; బృందగానం; సా॥5-30 చెంబోలు వెంకటశాస్త్రి (వీ; 6-0 సంగీత శిక్షణ; 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 రి; 6-30 గ్రామసుల కార్యక్రమం-తెనాలితాలు: వార్ధి తెం, విశేషమేమిటి? వ్యవసాయగోష్ఠి - నిర్వహణ: కె సుబ్బమూర్తి-ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె వా) 7-15 గ్రామసుల కార్యక్రమం-గీతావళి: జె వి. రాఘవులు; 7-30 వాద్యబృందం; 7-45 రి; 8-0 చెంబోలు వెంకటశాస్త్రి (వీ; 8-30 పి. రమణమూర్తి (గా); 9-0 (ఆం. వా; 9-15 ప్రసంగం (ఆం); 9-30 ప్రసారం సమాప్తి.

మద్రాసు ఏ: 441.3 మీటర్లలో ఉ 6-55 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం. 7-30 ఎస్. కళ్యాణరామన్ (గా); 8-0 (ఆం. వా); మ॥ 1-0 మహిళామండలి-అందముగా రామాయణకీర్తన, (ప్రసిద్ధ ద్విపద కావ్యములు, వరదరాజు రామాయణం-ప్రసంగం, వై. సరోజినీదేవి, సుప్రభాతం ప్రిన్సు: మానసిక ప్రవృత్తి-డాక్టర్ ప్రసంగం; 1-30 (రి; 1-40 హిం. వా; 1-50 (రి; 4-30 పాశ్చాత్య సంగీతం; సా 5-30 పుదుక్కోట కళ్యాణ్ (వ); 6-0 (ఆం. వా) - సాయంత్ర ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-15 టి. శ్రీనాథక; 7-0 స్టూ. రి; 7-45 తిరువిచ్చవెలంజాపూర్ లక్ష్మీనారాయణ భాగవతర్; 9-0 ఆం. వా; 9-15 హిందీపాఠం; 10-0 (స్టూ. రి; 10-30 ప్రసారం సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ 7-0 (తె. వా; 7-15 వాతావరణ సూచన. మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1-0 (స్టూ రి; 1-30 (ఆం. వా) 1-40 (రి; 1-50 (తె. వా; 2-0 విలయ విద్యాంసుడు (సా); 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6-15 (రి; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 సాహిత్య శృంగాటకము: మనుచరిత్రము - చర్చ: పిలకా గణపతిశాస్త్రి, బులుసు వేంకటరమణయ్య; 9-30 వి. పార్థసారథి; 10-30 ప్రసారం సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-55 (రి; 7-0 (తె. వా; 7-15 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ (గా; 7-45 జహూర్ అలీ, బృందం (కవాలి, 8-0 (ఆం. హిం వా; 8-30 ఖయాల్; 8-45 జహూర్ అలీ, బృందం (కవాలి; మ॥ 12-30 రి; 1-0 మహిళాసమాజం-ప్రపంచ శాంతిస్థాపనలో: స్త్రీల ప్రత్యేకపాత్ర-ప్రసంగం; గీతావళి; ఆర్. జానకీదేవి-అజంతా స్త్రీ ప్రసంగం; రచన: డి. వి. రమణాచార్యులు; కలియుని పట్నాల నాటిక-రచన; 'అమృత'; 1-40 (రి), 1-50 (తె. వా); సా॥ 5-30 ఖయాల్; 5-45 జహూర్ అలీ, బృందం (కవాలి; 6-30 (రి; 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ - జానపద సాహిత్యము: హిందీలో-ప్రసంగం, ఎమ్. వెంకటాచారి; 7-0 (తె వా; 7-15 గ్రామసీమ-సామగానము: లక్ష్మీకాంతయ్య; విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8-0 సికిందరాబాద్ లోని సాంకేతిక శిక్షణ కేంద్రం-ప్రసంగం. ఎమ్ వి సుబ్బారావు; 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-20 గీతావళి: ఆర్. జానకీదేవి; 8-30 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్; 9-0 (ఆం. ఉ. వా); 9-30 నాటిక (రే, 10-0 ఖయాల్; 10-30 ప్రసారం సమాప్తి.

ఉన్మాదము
వైద్యశాస్త్రములో మిక్కిలి సమస్యగాచెప్పబడు బాధలో ఉన్మాదము
* బుద్ధిలోపము, అలవాట్లలోని వింతలు.
* పిచ్చిమాట
* విచారము, వ్యాకులత.
* జ్ఞాపకశక్తి నశించుట.
* అతిశయము
* ఆత్మనిగ్రహశక్తి కోల్పోవుట.
* భ్రమలు, అపోహలు, భ్రాంతి-

ఇవి ఉన్మాద లక్షణములు
వాటిని మొదలంట రూపుమాపుటకు
ప్రపంచ ఖ్యాతిగాంచిన
నవరత్న కల్ప
వాడండి ఇది వజ్ర వైడూర్య మరకత మాణిక్యాది నవరత్నముల మిశ్రమము.

కనిపెట్టినది
విరాజ్ పండిట్
ముక్తారామ్ శర్మ,
వైద్య వాచస్పతి.

వివరములకు వ్రాయండి:
Manager, NAVRATNA KALPA PHARMACY Jullundur City (India). Grams Navratna — Phone 401.

Iris Inks
ఐరిస్ ఇంక్స్
రిసెర్చి కెమికల్ లేబొరేటరీస్,
మద్రాసు-4 — బెంగుళూరు-3

పృథ్వీ ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్

నోటీసు

గుంటూరులో మా బ్రాంచి మేనేజరు శ్రీ పాటూరి సూర్యనారాయణ గారి ఉద్యోగము 1-2-54 నుండి విరమింపబడినది. కావున మా కంపెనీ తరఫున వ్యవహరించుటకు వారికి ఎట్టి అధికారము లేదు వారు చేయు లావాదేవీలకు కంపెనీ బాధ్యత వహించదు. మా కంపెనీతరఫున వారితో ఎవరైనా వ్యవహరించిన, వారు తమ స్వంత బాధ్యతమీద చేసినవారగుదురు.

టి. ఎస్. స్వామినాథన్,
జనరల్ మేనేజరు,
మద్రాసు, 13-2-54.

సి. కే. సేన్ అండ్ కో లిమిటెడ్
ఆయుర్వేద ఔషధములు, అనవములు, ఆరిష్టలు, తైలములు, ఘృతములు, దేశీయ ఔషధములు, సిరప్పులు- వగైరా 1878 నుండి తయారు చేయువారు.

చ్యవనప్రాశ
దగ్గులు, జలుబులకు సిద్ధౌషధము. కఫమును ఖండించును, బలహీనపరచు ఊపిరితిత్తులు, గుండె, నరముల జబ్బు మున్నగు వాటికి గూడ అమూల్యమైనది.

మకరధ్వజ
హిందూ వైద్య శాస్త్రములో సర్వరోగములనునివారించు చింతామణి మా మకరధ్వజ అనుపమానమైనది ఇది శుద్ధముగా తయారు చేయబడిన అత్యుత్తమ ఔషధము.

జబాకుసుం హౌస్,
కలకత్తా-12.

తిరువాన్కూర్-కొచ్చిన్ యునైటెడ్ స్టేట్సుకు సోల్ డిస్ట్రిబ్యూటరు: కవిరాజ్ మెడికల్ హాల్, తిరువల్ల, టెంపుల్ రోడ్డు, కొట్టాయం, యు. ఎస్. టి. సి.
హోల్ సేల్ ఏజంటు:
హనుమాన్ డ్రగ్ స్టోర్సు,
రేపల్లె గుంటూరు జిల్లా.

జయలక్ష్మి యాత్రా స్పెషల్ - రాజమండ్రి
(స్థాపితం: 1937) (29 వ యాత్ర)



బదరీనాథ్ - బ్రహ్మకపాల
ఉత్తర దేశ యాత్ర



24—3—1954 తేదీని స్పెషల్ ట్రయిను బయలుదేరును.
బదరీనాథ్ లో ప్రథమ జ్యోతి దర్శనము చూడనగును
బదరీనాథ్, బ్రహ్మకపాల, ఉత్తరదేశ యాత్రలకు
3 వ క్లాసు టిక్కెట్టు, భోజనము, బస్సు చార్జీలు సహా రు. 355/-
ఉత్తరదేశ యాత్రకు
3 వ క్లాసు టిక్కెట్టు, భోజనముతో సహా రు. 255/-
పూర్తి వివరములకు, మా సహాయకులవద్ద గాని, లేక మాకు గాని వ్రాసి తెలుసుకొనుడు.
ఇట్లు,
అస్మదీయుడు,
యాత్రాపార్టీ,
రాజమండ్రి
కె. యల్. యన్. శాస్త్రి,
సీతంపేట, రాజమండ్రి

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUBHOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 807800

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 40
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: మంగళవారం
16-2-1954

500 కోట్లు: ఇండియాలో క్షయవ్యాధి నిర్మూలనకు అవసరమట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— [illegible] 100 కోట్ల రూపాయలు [illegible]

పార్లమెంట్ బడ్జెట్టు సమావేశాల ప్రారంభం - ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రారంభోపన్యాసం

మనతోపాటు మానవకోటికే ఇది అగ్నిపరీక్షా సమయమని హెచ్చరిక

ఆంధ్రదేశం అంతటికీ పుష్కలంగా విద్యుచ్ఛక్తి

అచిరకాలంలోనే అందజేయగలమని శ్రీ సంజీవరెడ్డిగారి ప్రకటన

ఆంధ్ర ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ల సంఘానికి ప్రారంభోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 15 —యావత్తు ఆంధ్రరాష్ట్రమంతటికీ ఇంజనీర్ల సహాయంతో [illegible] వున్న ఆంధ్ర రాష్ట్రం అమిత వేగంగా అభివృద్ధి పొందగలదని తాను విశ్వసిస్తున్నానని ఆంధ్ర గవర్నమెంట్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ల సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రకటించారు.

ఆయన ఇంకా యిలా చెప్పారు:

"ఆంధ్రదేశంలో వున్న నదులు మిక్కిలి శక్తివంతమైనవి. కాని ఇవి ఇంకా సంపూర్ణంగా వినియోగించబడలేదు.

"చవకరకమైన విద్యుచ్ఛక్తిని అతి త్వరలో మనం తయారుచేయగలము. ఆంధ్రదేశం అంతటికీ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని చీఫ్ ఇంజనీరు ఆశయంగా పెట్టుకొన్నారు, ఆయన తన పదవిని విరమించేలోపలే ఈ ఆశయం సిద్ధించగలదు.

"[illegible] విషయాలలో ఆంధ్రరాష్ట్రం ఇతర రాష్ట్రాలకంటె వెనుకబడివున్నమాట వాస్తవమే. దానికి నేను విచారపడను. ఎందు చేతనంటే మనకున్న చిక్కులను అతిక్రమించి త్వరలో మన ఆశయాలను సాధించగలమని ఇతరులకు ఋజువు చేయడానికి ఇది చక్కని అవకాశం కలుగజేసింది. ఆంధ్ర ఇంజనీర్లు అంకితభావంతో కృషిచేస్తే ఆంధ్రరాష్ట్రం దేశంలో ప్రథమ ఉత్తమ రాష్ట్రంగా అభివృద్ధి పొందగలదని నావిశ్వాసం.

"పారిశ్రామికంగా మనం నిజంగా వెనుకబడే ఉన్నాము. కాని విద్యుచ్ఛక్తి పుష్కలంగా ఉత్పత్తి చేయబడిన పిమ్మట పారిశ్రామికరంగంలో కూడా మనం వెనుకబడి ఉండడానికి కారణం కనిపించదు. వ్యవసాయాభివృద్ధికోసం విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని కోరుతూ నేను వెళ్ళిన ప్రతిచోట ప్రజలు నాకు విజ్ఞాపనపత్రాలు అందజేశారు. అయితే ప్రభుత్వానికున్న పరిమితమైన అవకాశాలను గురించి నాకు తెలుసు. మన ఆర్థిక పరిస్థితి అంత బాగాలేదు. అయినా, మనకు సంకల్పబలం కనక ఉంటే మన అవసరాలలో ఎంత కావలసిన ధనాన్ని మనం సంపాదించగలము. ఈ అవసరాలకోసం ధనం కావాలని మనం ప్రజలకు చెప్పితే వారు వెంటనే అందుకొని సహాయం చేస్తారు. గంగాజలాన్ని భూమిమీదకు తెచ్చిన భగీరథునివలె పాతాళగంగనుంచి యువకులైన ఆంధ్ర ఇంజనీర్లు విద్యుచ్ఛక్తిని తేవాలి. అత్యంత శక్తివంతమైన నదులు, అపారంగా ఉత్పత్తి కాగల విద్యుచ్ఛక్తి సహాయంతో ఆంధ్రరాష్ట్రం ఇండియాలోకెల్ల ప్రథమ ఉత్తమ రాష్ట్రం అవుతుంది.

"ఆంధ్రరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి [illegible] తదితరరంగాలలో కూడా అభివృద్ధి సాధన [illegible] ఆంధ్రరాష్ట్రం భవితవ్యంపట్ల నేను చాలా ఆశాజనకమైన భావాన్ని కలిగివున్నాను. మనం అభివృద్ధి పొందుతున్నాము. ముందుకు పోగలగడానికి మనం సంకల్పించుకున్నాము."

శ్రీ బి. ఆర్. సోమయాజులు (ఆంధ్రప్రభుత్వపు ఎలక్ట్రిసిటీ శాఖ చీఫ్ ఇంజనీరు)గారు ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి స్వాగతపత్రం సమర్పించారు.

నూతనంగా ఏర్పడ్డ ఆంధ్రరాష్ట్రంలో వ్యావసాయిక, పారిశ్రామిక, సాంఘిక ఆర్థిక రంగాలలో అభివృద్ధి బలవత్తరసంపన్నమైన శ్రీ సంజీవరెడ్డిగారి చేతులలో కలదని శ్రీ సోమయాజులుగారు పేర్కొన్నారు. ఈ రంగాలలో విద్యుచ్ఛక్తి నిర్వహించవలసిన పాత్ర అతి ప్రధానమయినదని చెప్పారు.

ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుతం విద్యుచ్ఛక్తి ఏ పరిస్థితిలోవున్నదో [illegible] పరిశీలన చేస్తూ, సుమారు 62,000 చదరపు మైళ్ళ వైశాల్యం, 2,00,00,000 జనాభాగల రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి మనిషికి ఏడాదికి 5 యూనిట్లు చొప్పున మాత్రమే వినియోగించబడుతున్నదని ఆయన అన్నారు. మద్రాసు రాష్ట్రంలో మనిషికి, ఏడాదికి 19 యూనిట్లు చొప్పున ఖర్చుపెడుతున్నదని, దీనిని బట్టి ఆంధ్రరాష్ట్రం ఎంత వెనుకబడి వున్నదో గ్రహించవచ్చునని అన్నారు. దేశంలో కొన్ని ఇతర రాష్ట్రాలలో ఏడాదికి తలకు 44 యూనిట్ల చొప్పున కూడా విద్యుత్తు వినియోగించుకోబడుతున్నదన్నారు. ఇండియా మొత్తంమీద సరాసరి వాడకం 14 యూనిట్లు. ఈ దృష్టితో చూచినా యీ యూనిట్లు చాల తక్కువ. కొన్ని ఇతర దేశాలలో 5,000 యూనిట్ల చొప్పున విద్యుత్తు వినియోగించబడుతున్నది.

మన రాష్ట్రంలో గల 16,000 గ్రామాలలోను ప్రస్తుతం 250 మాత్రమే విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలిగివున్నాయి.

"మన రాష్ట్రంలో 5 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయ్యడానికి అవకాశాలు కలవు. మాచ్ ఖండ్, [illegible] కేంద్రాల నుంచి, సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల, తుంగభద్ర ఇరిగేషన్ విద్యుత్ కేంద్రాల నుంచి ఈ శక్తిని ఉత్పత్తి చేయవచ్చును.

ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ నెల్లూరులలోని ఆవిరి కేంద్రాల నుంచి 24,000 కిలోవాట్లు శ్రీకాకుళం విశాఖపట్నం కాకినాడ, రాజమండ్రి విజయవాడ, మదనపల్లి, కడప, ప్రొద్దుటూరు, తాడిపత్రి అనంతపురం, నంద్యాల, కర్నూలులలోని డీసెల్ కేంద్రాలలో 11,900 కిలోవాట్లు శక్తి ఉత్పత్తి అవుతున్నది. హైడ్రో ఎలక్ట్రిక్ శక్తిలో ఎక్కువ భాగం 1700 కిలోవాట్లు మైసూరు స్టేట్ నుంచి, 3,400 కిలోవాట్లు మద్రాసు స్టేట్ నుంచి సరఫరా అవుతున్నది.

రెండు హైడ్రో ఎలక్ట్రిక్ (ప్రాజెక్ట్) స్థలు నిర్మాణంలో వున్నాయి. అందులో మాచ్ ఖండ్ (ప్రాజెక్ట్) ఉత్పత్తి శక్తి 51,000 కిలోవాట్లు. ఇందులో సగం వచ్చే యేడాది ఉపయోగంలోకి వస్తుంది. తుంగభద్ర ప్రాజెక్టు ఉత్పత్తి శక్తి 36,000 కిలోవాట్లు. అందులో సగం 1957 నాటికి ఉపయోగంలోకి వస్తుంది. మాచ్ ఖండ్ ప్రాజెక్టు శక్తిలో నాటికి 70 వంతులు తుంగభద్ర ప్రాజెక్టు శక్తిలో 80 వంతులు ఆంధ్ర రాష్ట్రానికి చెందుతుంది.

ఆంధ్రలో పై ప్రణాళికలకు సంబంధించినంతవరకు, విద్యుచ్ఛక్తి అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలో 25 కోట్ల రూపాయలు ప్రత్యేకించబడ్డాయి. ఈ కార్యక్రమం ప్రణాళికను అనుసరించి సాగుతున్నది. దీని పూర్తి అభివృద్ధికి రెండవ పంచవర్ష ప్రణాళికలో అవకాశం కల్పించబడవలసి వుంది.

ప్రస్తుతం రాష్ట్రంలో 4 విద్యుచ్ఛక్తి ప్రాంతాలు కలవని శ్రీ సోమయాజులుగారు అన్నారు. (1) మాచ్ ఖండ్ ప్రాంతం. ఇందులో ఆరు కోస్తా జిల్లాలు కలవు. ఈ ప్రాంతానికి మాచ్ ఖండ్ శక్తి వచ్చే సంవత్సరానికి అందగలదు. (2) తుంగభద్ర ప్రాజెక్ట్ ప్రాంతం. ఈ ప్రాంతంలో కడప, కర్నూలు, అనంతపురం, బళ్ళారిలోని 3 తాలూకాలు కలవు. (3) నెల్లూరు చిత్తూరు జిల్లాల ప్రాంతాలు. ఈ పంచవర్ష ప్రణాళిక ముగిసే నాటికి ఈ ప్రాంతాలు ఒకదానితో ఒకదానికి సంబంధం కలపబడగలదని ఆయన అన్నారు.

ఈ శాఖ వ్యాపారశాఖ అని, దీనిపై పెట్టే పెట్టుబడికి ఆదాయాన్ని తెస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ శాఖ 24 [illegible]

(మిగతా 2 వ పేజీలో)

జాతీయ, అంతర్జాతీయ సంఘటనల సంగ్రహ సమీక్ష

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 —

నూతన సంవత్సరం ఒక విధంగా ఎంత ఆశాజనకమై వున్నదో మరొక విధంగా అంత భయావహమై కూడా వున్నదని ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ ఇండియా పార్లమెంట్ ఆరవ సమావేశాన్ని ప్రారంభిస్తూ వక్కాణించారు.

శాంతిసాధనలో ముందడుగు వెయ్యగలమని, యితర విజయాలు కూడా సాధించగలమని ఒక పక్క నమ్మకం కలుగుతున్నప్పటికీ, మనం, మనతోపాటు తక్కిన ప్రపంచం కూడా ఎన్నో అగ్నిపరీక్షలను ఎదుర్కోవలసి రాగల సూచనలు కూడా మరొక పక్కన కనబడుతున్నవని ఆయన పేర్కొన్నారు.

మనతోపాటు మానవకోటికే నేను [illegible] విషయం [illegible] ప్రారంభించిందని, గతంలో వలెనే ఇకముందు కూడా భారత జనత గాంధీజీ సూత్రాలను అనుసరించడం ద్వారానే దేశ శ్రేయస్సును, ప్రపంచ శాంతిని మనం సాధించగలమని ఆయన అన్నారు.

కొరియాలోని మాధ్యస్థ కమిషన్‌లో పనిచేసిన భారతీయ సైనికులను, ఉద్యోగులను ఆయన ప్రశంసించారు.

కిందటి పార్లమెంట్ సమావేశం ముగిసినప్పటినుంచీ జరిగిన జాతీయ, అంతర్జాతీయ సంఘటనలను గురించి ప్రెసిడెంట్ సమీక్షిస్తూ, దేశం మొత్తంపై ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందిందని, ఆహార పరిస్థితి చాలా సంతృప్తికరంగా వున్నదని, స్వయంసమృద్ధి లక్ష్యం దిశగా దేశం పురోగమిస్తున్నదని, పారిశ్రామికోత్పత్తి అధికమవుతున్నదని, నదీలోయ ప్రాజెక్టుల పని సంతృప్తికరంగా జరుగుతున్నదని అన్నారు.

ప్రతిపక్షాల గైర్‌హాజర్

పార్లమెంట్‌లోని ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ప్రెసిడెంట్ ప్రసాద్ నేడు ప్రారంభించినప్పుడు కమ్యూనిస్టు సభ్యులు, సోషలిస్ట్ అండ్ [illegible] పార్టీ సభ్యులు, హిందూ మహాసభ సభ్యులు గైర్‌హాజరయ్యారు.

కుంభమేళా విషాద సంఘటన పట్ల ప్రభుత్వం తరఫున విచారం తెలిపేందుకే తాము గైర్‌హాజరవుతామని కమ్యూనిస్టు నాయకులు నిన్ననే ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ తన ప్రసంగంలో ఈ విషాద సంఘటన గురించి ప్రస్తావిస్తూ, కుంభమేళా నిమిత్తం యు. పి. ప్రభుత్వం సంతృప్తికరమైన యేర్పాట్లు చేసినప్పటికీ, అమావాస్య రోజున ఒక చిన్న పొరపాటు వల్ల తొక్కిసలాట ఎక్కువై పోయి అనేకమంది చనిపోయారని, ఈ విషాద సంఘటన అనేకమందిని దుఃఖంలో ముంచిందని అన్నారు. "మృతులైనవారి బంధువులకు నా తరపున, నా తరపున కూడా సానుభూతి తెలుపుతున్నాను" అని ఆయన తెలియజేశారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించే నిమిత్తం ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు సభాభవనానికి కోలాహలంతో రాజలాంఛనాలతో వచ్చారు. మధ్యాహ్నం పంటిగంటన్నర కావస్తుండగా, పార్లమెంట్ భవన ప్రాంగణంలో ఆయన కోచ్ నుంచి దిగి, అశ్వారూఢులైన తన అంగరక్షక దళ సభ్యులిచ్చిన సైనిక వందనాన్ని స్వీకరించారు.

ప్రజా ప్రతినిధుల సభ స్పీకర్ శ్రీ మావలంకర్, స్టేట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు, ప్రజా ప్రతినిధుల సభ నాయకుడు ప్రధాని నెహ్రూ ఆయనకు స్వాగతమిచ్చి, ఈ [illegible] సెంట్రల్ హాలుకు తోడ్కొని వెళ్ళారు.

ప్రెసిడెంట్ ప్రారంభోపన్యాసం పూర్తి పాఠం ఇది:—

"పూర్తిగా ఒక సంవత్సరం గడచిపోయిన పిమ్మట, పార్లమెంట్ నూతన సమావేశంలో మీకు స్వాగతం చెప్పడానికి నేనిక్కడకు వచ్చాను. గడచిపోయిన సంవత్సరంలో మీరు [illegible] సమస్యలను పరిశీలించవలసి వచ్చింది; నూతన [illegible] బాధ్యతలను నిర్వహించవలసివచ్చింది. ఈ సమస్యలలో అనేకం ఇంకా అపరిష్కృతంగానే వున్నాయి [illegible]

ఎవరెస్ట్ శిఖరారోహణంకూడా గత సంవత్సరమే జరిగింది. ఆ సమయంలో ఈ విజయం సాధించినవారిలో మన దేశీయుడైన తెన్సింగ్ కూడా ఒకడు వుండడం గొప్ప సంగతి.

"అంతర్జాతీయ రంగంలో వివిధ ఆవేశాలు, భయాలు అలాగే వున్నాయి కాని, ఏదో ఒక పరిష్కారమార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నాలు అవిచ్ఛిన్నంగా జరుగుతూనే వున్నాయి. ఈ కృషి వల్ల ఈ ఆవేశాలు తగ్గిపోగలవని, పశ్చిమ మండలాలలోను, మూలప్రాచ్యంలోను కూడా ఏదో ఒక పరిష్కారం మార్గం లభించగలదని ఆశిస్తున్నాను.

"ప్రపంచంలోని అన్ని దేశాలపట్లను శాంతి సుహృద్భావపూర్వక విధానాన్ని ఇండియా ఇప్పటికీ అవలంబిస్తున్నది. శాంతి సాధనకు తాను తోడ్పడం చెయ్యగలిగిన తోడ్పాటును [illegible] హించడానికి ఇండియా [illegible] కూడా. కొరియాలో మాధ్యస్థ కమిషన్ అధ్యక్షపదవిని స్వీకరించడానికి ఇండియా సమ్మతించి, యుద్ధఖైదీల భవిష్యత్తు తేలేవరకు వారిని తన పరిరక్షణలోకి తీసికోడానికి రక్షణ సైన్యాన్ని పంపింది.

"దురదృష్టవశాత్తు యుద్ధవిరమణ ఒడంబడికలోని విధానమంతా అమలుజరగలేదు. అందువల్ల క్లిష్టమైన పరిస్థితి ఏర్పడింది.

"కొన్ని రోజులలోనే ఇక మాధ్యస్థ కమిషన్ తన కార్యకలాపాలను పూర్తి చేస్తుంది. భారతీయ రక్షణదళంలోనివారు కూడా ఇండియాకు తిరిగి వస్తున్నారు. కొరియా సమస్యలలోని ప్రధాన వివాదాంశాలు యింకా పరిష్కారం కాలేదు. ఈ అపరిష్కృత అంశాల పరిష్కారానికిమిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ద్వారా కాని యితర విధాలకాని కృషి జరగగలదనే ఆశిస్తున్నాను.

"ఈ సందర్భంలోనే, మాధ్యస్థ కమిషన్‌లో పనిచేసిన మన దేశీయులెల్లరికీ— ఆఫీసర్లను, సైనికులకు కూడా నన్నుగాను, నిష్పక్షికంగానూ పనిచేసినందుకు నా తరపున, నా తరపున ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

"కొన్ని సందర్భాలలో అపార్థాలు కలుగుతున్నప్పటికీ ఇతర దేశాలతో ఇండియా సంబంధాలు స్నేహపూర్వకంగానే వున్నాయి. టిబెట్ విషయంలో ఉభయ దేశాలకు సంబంధించిన అంశాలను గురించి నా ప్రభుత్వ ప్రతినిధులు ప్రస్తుతం చైనా ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. మిగిలివున్న సమస్యలు పరిష్కారానికి ఈ చర్చలు తోడ్పడగలవని నాకు పూర్తిగా ఆశవుంది.

"నేపాల్ రాజ్యాంగంతో, [illegible] చాలా ఇతర దేశాలతో భారతదేశం వర్తక ఒడంబడికలు చేసుకున్నది.

"గత సంవత్సరంలో నా ప్రధాని, పాకిస్తాన్ ప్రధానికీ మధ్య సమావేశాలు జరిగినవి. ఈ సమావేశాలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగినవి. ఉభయ దేశాల మధ్య చాలా కాలంగా వివాదాస్పదంగా వుంటున్న వివిధ విషయాలపై [illegible] ఏర్పడడానికి ఈ సమావేశాలు తోడ్పడినవి. ఈ సందర్భంలో కొంత అభివృద్ధి కన్పడినప్పటికీ, మరికొంత అభివృద్ధి సాధించడానికి ఆటంకంగా ఇటీవల దురదృష్టవశాత్తు కొన్ని పరిస్థితులు ఉదయించాయి.

"చిరకాలంగా వివాదాస్పదంగావున్న అంశాలలో [illegible] ఒడంబడికలకు [illegible] ఇవి పరిష్కరించడానికి [illegible]

ఆకోయుద్ధ [illegible]

(మిగతా 2 వ పేజీలో)

కృష్ణానది రెగ్యులేటర్-రోడ్డు బ్రిడ్జికి ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు శంకుస్థాపనోత్సవం చేసినప్పటి పూజాదృశ్యం

"మద్యనిషేధం రద్దును కాంగ్రెసు వాదిగా ప్రతిఘటిస్తాను"

—డిప్యూటీ ముఖ్యమంత్రి పునరుద్ఘాటన

మద్రాసు, ఫిబ్రవరి 15—

ఆంధ్ర ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధం రద్దుకు జరిగే ప్రతి ప్రయత్నాన్ని కాంగ్రెసు వాదిగా తాను ప్రతిఘటించి తీరగలనని నొక్కి వక్కాణించారు.

"మద్యనిషేధాన్ని గురించి ప్రజల అభిప్రాయం ఎలా వున్నప్పటికీ, మద్యనిషేధ విధాన పరిశీలక సంఘం ఎలాంటి సిఫార్సులు చేసినప్పటికీ మద్యనిషేధం రద్దును కాంగ్రెసువాదిగా ప్రతిఘటించి తీరతాను" అని కూడా అన్నారు. మద్యనిషేధ విధాన పరిశీలక సంఘంవారు పూర్తిగా పరిశీలనలు జరిపి, తమ సూచనలు చేయగలరని తాను భావిస్తున్నానని, ఆ కమిషన్ సూచనలు మద్యనిషేధాన్ని గురించి కట్టుదిట్టంగా అమలు జరిపించడానికి సహాయపడగలవని ఆశిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డిగారు ఇలా అన్నారు:

"మద్యనిషేధం రద్దు చేయాలన్న ఆదేశం అంటూ రావాలంటే అది కాంగ్రెసు సంస్థనుంచి మాత్రమే రావాలి. మద్యనిషేధం రద్దు అన్నది సాంఘికంగా అత్యవసరం. దానికి కాంగ్రెసు కట్టుబడివుంది కూడా. దీనిని పునరుద్ఘాటన చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఈ మధ్యనే తీర్మానం చేసింది.

"ఆంధ్రదేశంలో దొంగ సారాయి కాయడం విస్తృతంగా జరుగుతున్నమాట నిజమని నేను అంగీకరిస్తాను. మద్యనిషేధానికి వ్యతిరేకంగా ప్రచారం వున్నమాట కూడా నిజమే. అయినప్పటికీ మద్యనిషేధం రద్దును కాంగ్రెసు వాదిగా నేను ఒప్పను.

"మద్యనిషేధం రద్దు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెరుగుతుందని అభిప్రాయంలో నేను ఏకీభవించను. కాంగ్రెసు కట్టుబడివున్న మద్యనిషేధాన్ని రద్దు చెయ్యడంగానే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక స్థోమతను పెంచడానికి అనేక మార్గాలు లేకపోలేదు. మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దు చెయ్యాలని కాని, కట్టుదిట్టంగా అమలు జరపాలని శ్రీ రాయ కమిటీ సూచించాలని (ప్రతి) కాంగ్రెసు వాది ఆశిస్తున్నాడు కూడా."

మద్య నిషేధ పరిశీలక సంఘం నివేదిక

17 వ తేదీన ప్రభుత్వానికి సమర్పణ

మద్రాసు, ఫిబ్రవరి 15—మద్యపాన నిషేధ విధాన పరిశీలక సంఘంవారు తమ నివేదికను ఫిబ్రవరి 17 వ తేదీన కర్నూలు వెళ్ళి ఆంధ్ర ప్రభుత్వానికి అందజేస్తారు.

ఆంధ్ర రెవిన్యూ బోర్డు ఆఫీసులో ఏర్పాటు చేయబడిన తమ కార్యాలయంలో గత నెల రోజులుగా సమావేశాలు జరుపుతూ వున్న ఈ కమిటీ సభ్యులు రేపు రాత్రికి కర్నూలు బయలుదేరి వెళుతున్నారు.

కమిటీ చెయిర్మన్ శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నివేదిక రచన పూర్తి చేశామని, ప్రభుత్వానికి అందజేసే ముందు కర్నూలులో దానికి తాము ఎంతకాలం చేయగలమని అన్నారు.

ఈ రిపోర్టు ఎప్పుడు ప్రకటించబడుతుందన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, దానిని ఎప్పుడు ఎలా ప్రకటించాలనే విషయాన్ని ప్రభుత్వం నిర్ణయించుకోవాలని అన్నారు. నివేదికలోని విషయాలను గురించి ప్రస్తావించడానికి నిరాకరించారు.

మద్యనిషేధాన్ని గురించి కొందరి సాక్ష్యాన్ని రికార్డు చేశామని, ప్రభుత్వం రికార్డులను కూడా పరిశీలించామని, తమ ప్రశ్నావళికి అనేక వర్గాలవారు సమాధానాలు పంపించారని, రాయలసీమ, కోస్తా ప్రాంతాలలో ప్రత్యేకించి కొన్ని జిల్లాలు, నెల్లూరు వంటి పక్క జిల్లాలలో కూడా పర్యటించామని చెప్పారు.

కర్నూలు, కడప, కృష్ణ, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలలోని కొన్ని గ్రామాలను అక్కడక్కడా సందర్శించి, అక్కడి ప్రజల సాక్ష్యాన్ని రికార్డు చేశామని అన్నారు. [illegible] పూర్తిగా [illegible]

"ప్రభుత్వం మా పరిశీలనకు [illegible] విషయాలపై [illegible] ఇవి:—

ఈ కమిటీలో శ్రీ రామమూర్తిగారు కాక మిగిలిన సభ్యుల పేర్లు ఇవి:—

జస్టిస్ సి. సత్యనారాయణ, శ్రీ ఎస్. రంగనాథంగారు, శ్రీ ఆర్. వేంకటేశ్వర్లు రెవిన్యూ బోర్డు అసిస్టెంటు సెక్రటరీ కమిటీ కార్యదర్శి.

అఖిల భారత రికార్డ్ [illegible] కార్యదర్శి శ్రీ యన్. సుబ్రహ్మణ్యం 11 వ తేదీన [illegible] విమానంలో బయలుదేరి కెనడా వెళ్ళారు.

పాక్-అమెరికాల సైనిక ఒడంబడిక వివరాలు

ఒక్కటొక్కటే బయటపడుతున్నట్టు పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—

ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ, పాకిస్తాన్-అమెరికాల సైనిక సంధికి సంబంధించిన విషయాలు పూర్తిగా కాకపోయినా ఒక్కటొక్కటే బయటపడుతున్నవని పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వం పరిస్థితిని జాగ్రత్తగా కనిపెట్టి చూస్తున్నదని ఆయన తెలియజేశారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశం ప్రారంభం కాబోయే ముందు యేర్పాటు చెయ్యబడ్డ ఈ పార్టీ సమావేశం 25 నిముషాలసేపు మాత్రమే జరిగింది.

అత్యవసర మంత్రివర్గ సమావేశం జరుగవలసివున్నందున ప్రధాని నెహ్రూ, ఆయన సహచరులైన యితర మంత్రులు త్వరగా వెళ్ళిపోవలసి వచ్చింది.

కొరియా సమస్య

ప్రధాని నెహ్రూ తన సమీక్షలో కొరియా సమస్య, ఆగ్నేయ రాజ్య విదేశాంగ మంత్రుల సంభాషణలు, ఇండియా-సింహళాల ఒడంబడిక, టిబెట్ సమస్యపై చైనా ప్రభుత్వంతో ప్రస్తుతం జరుగుతున్న సంప్రతింపులు, ఆఫ్రికా ఖండ ప్రాంతాలలోని పరిస్థితి, కెన్యా, మొదలైన రాష్ట్రాలలో తాను యిటీవల జరిపిన ఎన్నికల పర్యటనలు మున్నగు విషయాలను గురించి ప్రస్తావించారు.

కొరియా సమస్యనుగురించి మాట్లాడుతూ పండిట్ నెహ్రూ యిలా అన్నారట:—

"భారతీయ సైన్యాలన్నీ ఫిబ్రవరి 22 వ తేదీ నాటికి కొరియానుంచి బయలుదేరి వస్తాయి. కోటి యుద్ధఖైదీల హత్యచేశారనే ఆరోపణలపై విచారణ చెయ్యవలసివున్న యుద్ధఖైదీల సమస్య ఇంకా పరిష్కారం కావలసి వున్నది.

"విచారణ విషయంలో మాధ్యస్థ కమిషన్‌తో సహకరించడానికి మిత్రరాజ్య సమితి సైనిక కార్యాలయం నిరాకరించింది. ఉత్తర సౌత్‌లు కాని దక్షిణ సౌత్‌లు కాని [illegible] నిరాకరించింది.

"కనక, ఇట్టి విచారణ జరగవలసివున్న ఖైదీలను ఏమి చెయ్యాలనే విషయమై మాధ్యస్థ కమిషన్ ప్రస్తుతం యోచిస్తున్నది. వారిని తిరిగి మిత్రరాజ్యసమితి కార్యాలయానికి అప్పగించడానికి నిశ్చయిస్తే, వారు చేసిన నేరాలను గురించి విచారణ జరిపి, శిక్షించవలసిందని సూచన కూడా చెయ్యబడుతుంది. కాని, మిత్రరాజ్యసమితి ఈ విచారణ జరుపుతుందో లేదా అనేది సందేహాస్పదము."

బెర్లిన్ చర్చలు

బెర్లిన్ సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ, ఈ సందర్భంలో ఎక్కువ కృషి జరిగినట్టు కనబడదని పండిట్ నెహ్రూ చెప్పారట.

ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోని సంఘటనలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇటీవల ప్రభుత్వం తీసికొన్న చర్యలవల్ల [illegible] [illegible] ప్రస్తుతం సంతృప్తికరంగానే వున్నదని పేర్కొన్నారట.

కెన్యా, దక్షిణ ఆఫ్రికాలలోని [illegible] కల పరిస్థితులను గురించి చెబుతూ, ఆఫ్రికా ప్రజలు ప్రదర్శించిన ఐకమత్యం, సహనం ప్రశంసనీయమని ఆయన అన్నారు. [illegible]

కుంభమేళాలో జరిగిన విషాద సంఘటనను గురించి ప్రస్తావిస్తూ, అక్కడ ఏర్పాట్లు కట్టుదిట్టంగానే జరిగినవని, కాని ఈ సంఘటనకు అసలు కారణం [illegible] జనాన్ని నియంత్రించలేకపోవడమేనని, 1000 మంది చనిపోయినారని చెప్పడం కేవలం అతిశయోక్తి అని, బహుశా 400 మంది చనిపోయి వుండవచ్చునని, ఈ విషయంలో విచారణ జరుగుతున్నదని తెలియజేశారు.

[illegible] కాంగ్రెస్ పార్టీలోని 612 మంది సభ్యులలోను 242 మంది నేటి సమావేశానికి హాజరైనారు.

ప్రారంభంలో ప్రజా ప్రతినిధుల సభ సభ్యుడైన కర్నాక్ అబ్బెంగ్ నాయుభారా, [illegible]

హత్యానేరారోపణ చేయబడిన యుద్ధఖైదీలు

మాధ్యస్థ కమిషన్‌కు ఉత్తరాది ప్రతినిధి ఆక్షేపణ

లండన్, ఫిబ్రవరి 14 —కిరిణంలో తోటి యుద్ధఖైదీలను హత్యచేసినట్టు నేరారోపణ చేయబడిన 17 మంది ఖైదీలను సమితి సైనిక ప్రధాన కార్యాలయానికి తిరిగి అప్పగించి వేయడానికి మాధ్యస్థ కమిషన్ ఆలోచిస్తున్నదని నింవాంగ్‌లో చెయ్యబడిన ఉత్తరాది సైనిక ప్రధాన కార్యాలయాల ప్రతినిధి జనరల్ లీ సాంగ్ [illegible] కమిషన్ అధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమ్మయ్యకు తీవ్రంగా ఆక్షేపణ తెలియజేశారు.

ఈ 17 మంది యుద్ధఖైదీలను కూడా సమితి సైనిక కార్యాలయం ఆదేశంపై తమ తోటి ఖైదీలను హత్యచేసినట్టు నిరూపించడానికి ప్రబలమైన సాక్ష్యాధారాలు కలవని, ఈ హంతకులను శిక్షింపజేయకుండా ఉపేక్షించడం ద్వారా మాధ్యస్థ కమిషన్ పవిత్రమైన తన బాధ్యతను నిర్వర్తించక పోవడమే కాక, సమితి సైనిక కార్యాలయం చేతులకు పూర్తిగా లొంగిపోయి హంతకులను దానికి అప్పగించివేయడానికి సమ్మతించడం అన్యాయమని [illegible] ఆక్షేపణ తెలుపుతూ జనరల్ లీ పేర్కొన్నారు.

కనుక ఆ ఖైదీలను నిర్బంధంలోనే వుంచి, వారిపై నేర విచారణ జరిపించి వారికి శిక్షలు విధింపజేయాలని, ఈ విషయంలో న్యాయవిరుద్ధంగా చేతులు తీసుకోవడానికి ఇప్పటికీ దానికి తాను అవకాశం యివ్వబోమని జనరల్ లీ స్పష్టం చేశారు కూడా.

మాధ్యస్థ కమిషన్ నివేదిక

పాన్ ముంజోమ్, ఫిబ్రవరి 15— యుద్ధఖైదీల మాధ్యస్థ కమిషన్ నేటి ఉదయం [illegible] సమావేశమై తాను సమితి ఉత్తర [illegible] కార్యాలయాలకు పంపిన [illegible] నివేదికపై [illegible] 15 [illegible] సాగించింది.

[illegible] సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

[illegible] మంది యుద్ధఖైదీలతో [illegible] భారత [illegible] సైన్యానికి చెందిన [illegible]

దక్షిణ కొరియన్ సైనిక హెచ్చరిక

[illegible] కొనసాగింపు

[illegible], ఫిబ్రవరి 14—[illegible]

[illegible]

[illegible] శ్రీ [illegible] ప్రశాంతమాలి [illegible] తెలుపుతుంది.

ఆంధ్ర స్టేట్ లెజిస్లేచర్
సెక్రెటేరియేట్, కర్నూలు.

1951 ప్రజా ప్రాతినిధ్యం చట్టం ఎలెక్షన్ నిబంధనలు, ఎలెక్షన్ పిటీషన్లు లోని 3వ రూలుతో కలిపి, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం, సెంట్రల్ ఆక్ట్ XLIII ఆఫ్ 1951 సెక్షన్ 39, సబ్-సెక్షన్ 3, క్రింద దిగువ పబ్లిక్ నోటీసు ఇవ్వబడింది.

ఆంధ్ర స్టేట్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైన సభ్యులచే కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు తాలూకు రెండేండ్ల ఎన్నికకు సంబంధించిన పబ్లిక్ నోటీసు.

స్టేట్సు కౌన్సిలులో ఖాళీ ఏర్పడు స్థానాలను పూర్తి చేసే నిమిత్తం, ఆంధ్ర స్టేటు లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నుకోబడిన సభ్యులు, 29-3-54 లోగా సభ్యులను ఎన్నుకోవలసినదిగా కోరబడినందువల్ల, సదరు ఎన్నికకు రిటర్నింగు ఆఫీసరునైన జి. వి. చౌదరి అను నేను, దిగువ ప్రకటన చేస్తున్నాను.

పబ్లిక్ నోటీసు

(1) ఎన్నుకోబడవలసిన సభ్యుల సంఖ్య నాలుగు.

(2) నామినేషన్ కాగితములు అభ్యర్థి గాని ... లెజిస్లేటివ్ అసెంబ్లీ బిల్డింగులో దిగువ సంతకం చేసినవారి ఆఫీసువద్ద డెలివరీ చేయవలెను. వారు అనివార్యమైన పరిస్థితులలో రానప్పుడు సదరు ఆఫీసువద్ద అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసరుకు డెలివరీ చేయవలెను. సదరు నామినేషన్ కాగితములు 1-3-54 తేదీ గాని, అంతకు ముందు గాని ఉ. 11 గం. లు మొ 3 గం. ల మధ్య దాఖలు చేయబడవలెను.

(3) నామినేషన్ పేపరు ఫారములు పైన తెలిపినవారి ఆఫీసులలో 15-2-54 నుండి 1-3-54 వరకు, ఉ. 11 గం. లు మొ. 3 గం. ల మధ్య పొందవచ్చును.

(4) కర్నూలు లెజిస్లేటివ్ అసెంబ్లీ బిల్డింగువద్ద రిటర్నింగ్ ఆఫీసరు గారి ఆఫీసులో 5-3-54 ఉ. 11 గం. లకు నామినేషన్ పేపర్లు పరిశీలింపబడును.

5. ఎన్నికకు పోటీ జరిగే పక్షంలో, 22-3-54 తేదీ పోలింగు జరుగును. పోలింగు జరిగే వేళలు తరువాత ప్రత్యేకంగా తెలియజేయబడును.

జి. వి. చౌదరి, రిటర్నింగ్ ఆఫీసరు,
లెజిస్లేటివ్ అసెంబ్లీ బిల్డింగు,
కర్నూలు, 15-2-54.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

లెక్కలు లేక సైన్సు ట్రైనింగుతో బి. గ్రాడ్యుయేటు 1954 ఏప్రిల్ నెల చివరివరకు పనిచేయుటకు కావలెను. అనుభవమునుబట్టి పర్మినెంటు కావచ్చు. లోకల్ బోర్డు స్కేలు ఇవ్వబడును. దరఖాస్తు, హెడ్మాస్టరు, ... హైస్కూలు, ... నరసరావుపేట, గుంటూరు జిల్లా, కు పంపవలెను.

మెషినరీ అమ్మకము

127/140 హె. ప. హారిజంటల్ ఆయిల్ ఇంజన్, 1 అండ్ 2 టన్నుల కెపాసిటీ క్రేన్లు, వెల్డింగ్ సెట్లు, ఇతర మెషినరీ స్టాకునుండి దొరకును. వివరములకు :-
S. S. Engineering Co. 'Dhannur', Sir P. M. Road, Bombay-1

టెండరు నోటీసు

20-2-54 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు గోపాడ గ్రామ పంచాయతీ ఏరియాలోని ఈ దిగువ పేర్కొనబడిన పనులకు కంట్రాక్టుపని చేయుటకు సీలు వేసిన టెండరు, గోపాడ గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తీసికొనబడును. ప్రతి టెండరు 100 కి 5/- రు. ల ... ధరావతుతో దాఖలు కావలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1 ... రిపేరు చేయుట రు. 875/-
2. ... రిపేరు చేయుట రు. 250/-

(సం) వి. పున్నయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గోపాడ పంచాయతీ, 12-2-54

నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు

దిగువ తెలిపిన రాబోవు పరీక్షలు వాటి ఎదుట ఇచ్చిన తేదీలలో జరుగును. ఈ పరీక్షలకు దరఖాస్తులు పెట్టిన అభ్యర్థులు, వారు సెలెక్టు చేసుకొన్న సెంటర్లకు పరీక్షకు మూడు రోజులు ముందుగా వెళ్లి, ఆయా సెంటర్లకు సంబంధించిన నిర్ణీత టిక్కెట్లు పొందవలెను.

10-3-54 ఇంటర్మీడియేట్ పరీక్ష.
22-3-54 మెట్రిక్యులేషన్ పరీక్ష
బి. ఏ., బి. ఎస్. సి., బి. కాం.,
ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (లిఖితం).
... ప్రవేశ పరీక్ష.
సంగీతంలో డిప్లమా పరీక్ష
27-3-54 ఓరియంటల్ టైటిల్సు పరీక్ష (ఫైనలు)
2-4-54 పి. ఓ. ఎల్. పరీక్ష.
(అనుమతిని)
కే. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 9-2-54.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— ... కిరోసిన్ ... ఈ నిర్ణయం ఫిబ్రవరి 15వ తేదీనుంచి అమలులోకి వస్తుంది.

ఆంధ్రప్రభ
1954 ఫిబ్రవరి 16, మంగళవారం

స్వర్ణముఖి ప్రాజెక్టు

ఆంధ్ర దేశంలో కృష్ణ, గోదావరులకు సంబంధించిన పెద్ద ప్రాజెక్టులు నిర్మించి ఆహారోత్పత్తిని వృద్ధి చెయ్యడం ఎంత అవసరమో, నీటి కొరత చేత తరుచు కాటక బాధకు లోనగు ప్రాంతాలలో చిన్న చిన్న ప్రాజెక్టులు నెలకొల్పి ప్రజలకు నీరందజెయ్యడం కూడా అంత ప్రధానం.

విజయవాడ వద్ద కృష్ణానదిపై రెగ్యులేటర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చే శంకుస్థాపన జరిగిన మరునాటి దినమే చిత్తూరు జిల్లాలోని కాళహస్తి సమీపంలో స్వర్ణముఖి ప్రాజెక్టుకు ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం సల్పడం సంతోషదాయకం.

స్వర్ణముఖి ప్రాజెక్టు ఇదివరకే మంజూరు కాబడిన స్కీమై ఉండవచ్చు. ఏడు వేల పైచిలుకు ఎకరాలకు మాత్రం నీరు అందించే చిన్న ప్రాజెక్టు కావచ్చు. అయినా, ఒక్క చుక్క కూడా నీరుపుట్టక చీటికి మాటికి కరువు, కాటకాలకు ఆకరమయ్యే ప్రదేశాలలో పరిమిత ప్రయోజనం గల నిర్మాణాలకు సయితం విలువ అధికం.

చిత్తూరు జిల్లాలో చెరువుల కింద జరిగే వ్యవసాయం ఎక్కువభాగం వర్షజలంపై ఆధారపడిపున్నది కొన్ని చెరువులకు మాత్రం కాలువల మూలంగా నీరు అందుతున్నా వరదలు వచ్చిన తెగిపోవడం చేత ఆ ప్రాంతపు చెరువులకు నదులవల్ల విశేష ప్రయోజనం అనుకుడం లేదు.

ఈ సంవత్సరం వరుణ దేవుడు కరుణించి కొంచెం నల్లని మబ్బు చూపాడు గాని, గడచిన ఆరేడు సంవత్సరాలుగా రాయలసీమతో పాటు చిత్తూరు జిల్లాలో కూడా వర్షాలు లేక ప్రజలు పడ్డ అవస్థ చెప్పతరం కాదు.

అందుచేత చిన్న ఆంధ్ర అభివృద్ధి శాఖామాత్యులచే శంకుస్థాపన చేయబడిన స్వర్ణముఖి ప్రాజెక్టు ఏడు డెబ్బది నెలలలోనే ముగిసి, రాగల సంవత్సరానికే అనుభవ యోగ్యం కాబోవడం మరింత ముదావహం.

చిత్తూరు జిల్లాలో, ముఖ్యంగా జమీందారీ గ్రామాలలో అనేక వందల చెరువులు మరమ్మత్తులు లేక పాడుపడి పూడ్చుకుపోయి ఉన్నవి. వాటిని ఉద్ధరించిన పక్షంలో మహా నదుల నీరు అవసరం లేకుండానే ప్రతి గ్రామం ఆహార స్వయంసమృద్ధిని సాధించుకోగలదు.

ఇదేవిధంగా చిత్తూరు జిల్లాలోనే గాక, ఇతర తెలుగు జిల్లాలలో కూడా చిన్న చిన్న ఇరిగేషన్ స్కీములవల్ల లాభం పొందగల ప్రాంతాలు చాలా ఉన్నవి.

నీటివసతి లేని ప్రాంతాలలో మొత్తం 2 లక్షల ఎకరాల కొత్త భూమిని సాగుకిందికి తేగలిగి, ఇంచుమించు 50 వేల ఎకరాలకు నీటి సరఫరాను స్థిరపరచడానికి సన్నాహం చేస్తూ 28 స్కీములను ఆంధ్ర ప్రభుత్వం సిద్ధం చేసినట్లూ, వాటి అమలు నిమిత్తం 9 కోట్ల 96 లక్షల రూపాయల ఋణాన్ని కేంద్రం నుంచి కోరుతున్నట్లూ తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి చిన్న స్కీములకు గాను 5 కోట్ల రూపాయల ఋణాన్ని ఇదివరకే కేటాయించింది.

నూతనాంధ్రరాష్ట్రం ఆదినుంచి అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొనవలసి రావడంచేత పై అభ్యర్థనను కేంద్రం సానుభూతితో తిలకిస్తుందనే ఆశిస్తున్నాము.

థాయ్ వలంటీర్ సేనకు అమెరికన్ ఆయుధాలు

సంప్రతింపులు
కొనసాగుతున్నవట

బ్యాంగ్ కాక్, ఫిబ్రవరి 14 — ప్రభుత్వ సైన్యానికి తోడుగా వుంచే నిమిత్తం అమెరికన్ ఆయుధ సహాయంతో దేశ రక్షణ సైన్యాన్ని ఒక లక్షనుంచి ఎన్నో లక్షలతో నిర్మించడానికి థాయ్‌లెండ్ నిశ్చయించింది.

ఈ వలంటీర్ రక్షణ సైన్యానికి అత్యంత ఆధునికములైన ఆయుధాలను, సైనిక సామగ్రి సప్లయి చేయవలసిందిగా థాయ్ ప్రభుత్వం అమెరికాను కోరింది కూడా. ఈ సైన్యానికి శిక్షణ 1955 సంవత్సరారంభం నాటికి పూర్తి చేయబడగలదట.

థాయ్ సైన్యానికి సహాయం విషయమై ఆ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుగుతున్నవని అమెరికన్ రాయబారి విలియం డొనోవన్ విశదం చేశాడు.

లంక పౌరస్వత్వం ఒడంబడిక

ఢిల్లీ, కొలంబోలలో ధ్రువీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 — లంక భారతీయుల సమస్యపై ఇండియా సింహళ ప్రధానుల మధ్య జనవరి 18 వ తేదీని జరిగిన ఒడంబడికను ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేటి రాత్రి ధ్రువపరిచారు.

ఇండియా ప్రభుత్వం తరఫున ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ ఒడంబడిక ధ్రువీకరణ పత్రంపై న్యూఢిల్లీలో సంతకం చెయ్యగా లంక ప్రభుత్వం తరఫున కొలంబోలో ఆ దేశం తాత్కాలిక గవర్నర్ జనరల్ జస్టిస్ శ్రీ సి. నాగలింగం సంతకం చేశారు.

ఇండియా పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టబడగల ఈ ఒడంబడికను గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చర్చించవచ్చు ననుకుంటున్నారు.

ఒడంబడిక అమలుకు సంపూర్ణ సహకారం

లంక భారతీయ కాంగ్రెస్
నిర్ణయం

కొలంబో, ఫిబ్రవరి 13 — భారతీయుల సమస్యపై ఇండియా సింహళ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒడంబడికను లంక ప్రభుత్వం అమలుజరపడంలో సంపూర్ణంగా సహకరించడానికే లంక భారతీయ కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

ఇండియా లంకల ప్రభుత్వాలు ఒడంబడికను అధికార పూర్వకంగా ధ్రువపరిచడానికి ఒకగంటకు ముందుగానే ఈ నిర్ణయం జరిగింది.

ఒడంబడిక న్యాయంగా అమలు జరుపబడేటప్పుడే దానిలక్ష్యం నెరవేరగలదని, లంక ప్రధాని చిన్న ... ప్రసంగాలు, ... ఇండియా పౌరులుగా నమోదు చేయడానికి భారతీయులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పరచబడవలెనని ... ప్రకటించడానికి వ్యతిరేకంగా కార్యవర్గం ...

ఇండియా పౌరులుగా నమోదు కానివారు లంకనుంచి ఇండియాకు డబ్బు పంపుకొనే సౌకర్యాన్ని ఉపసంహరించడం, ఇండియాకు ప్రయాణం చెయ్యకోరేవారు ఇండియా లంకల పాస్‌పోర్టులలో ఏదో ఒకటి కలిగి వుండాలనడం దీనికి తార్కాణంగా కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది.

ప్రధాని సక్ కాక్ ... మెసర్స్ ఎస్. తొండమన్, ఎం. అబ్దుల్ అజీజ్, ... సుందరం, రాజలింగం, ... ఎస్. నాయర్, వేలుపిళ్లలతో కాంగ్రెస్ కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించింది కూడా.

నిర్మాణ కార్యకర్తల సభ వాయిదా

కర్నూలు, ఫిబ్రవరి 15 — ఈ నెల 17, 18 తేదీలలో కర్నూలులో జరుగవలసిన నిర్మాణ కార్యకర్తల సభను 21, 22 తేదీలకు వాయిదా వేశారు.



నాడు ఆకాశ గంగ: నేడు పాతాళ గంగ

"నాడు భగీరథుడు గంగను తెచ్చి ప్రఖ్యాతి కాంచాడు. మనకు ప్రస్తుతం పాతాళంనుంచి నీరు తెచ్చే భగీరథులు కావాలి"
—స్వర్ణముఖి ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు

ఆంధ్రులకు విద్యుచ్ఛక్తి

(1వ పేజీ తరువాయి)

ప్రాజెక్టులపై మరి 9 కోట్లు పెట్టబడ్డాయని, వాటిపై ఇంకా 20 కోట్లు పెట్టవలసివున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ శాఖ తెస్తున్న ఆదాయం 104 లక్షల రూపాయలని, నికరాదాయం 15 లక్షలని విశదీకరించారు.

ఈ డిపార్టుమెంటుకు సంబంధించిన క్రింది ముఖ్యవిషయాలను ఈ సందర్భంలో మన ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకో దలచాను.

1. మనకు కావలసిన ధన సహాయం కేంద్ర ప్రభుత్వం దగ్గరనుంచి, కొలంబో ప్రణాళిక నిధులనుంచి ఇండియా—అమెరికా సాంకేతిక సహాయ నిధులనుంచి లభించవచ్చు. పంచవర్ష ప్రణాళిక క్రింద 2½ కోట్ల రూపాయల అభివృద్ధి నిధినుంచి 29 లక్షల రూపాయల వ్యయంతో కొన్ని థర్మల్ స్టేషన్ల నిర్మాణానికి సంబంధించిన సూచనలను ఇటీవల పంపించాము. ఇంకా కొత్త సబ్‌స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు కావలసిన పరికరాలను ఇండో-అమెరికన్ సాంకేతిక సహాయనిధినుంచి 210 లక్షల రూపాయల సహాయంకోసం ప్రతిపాదనలు చేశాం.

కర్మాగారాల ప్రాజెక్టు కేంద్రాల గ్రామసీమలలో విద్యుచ్ఛక్తి వ్యాపనకోసం కూడా కేంద్ర ప్రభుత్వంనుంచి ధనసహాయాన్ని అర్థించవచ్చు.

ఈ సందర్భంలో పరిశీలిస్తే, మద్రాసు రాష్ట్రానికి అప్పుడే కొంత సహాయం లభించిందికూడా.

తుంగభద్ర ప్రాజెక్టునుంచి విద్యుచ్ఛక్తి లభించేవరకు, రాయలసీమ అభివృద్ధికోసం మైసూరునుంచి ఇంకాధికంగా విద్యుచ్ఛక్తిని సంపాదించవలసి వున్నది. ఇప్పుడు లభిస్తున్న 1720 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి పూర్తిగా వినియోగింపబడుతున్నది.

2. చిత్తూరు జిల్లాకు విద్యుచ్ఛక్తి సరఫరాను పరిశీలిస్తే మద్రాసు రాష్ట్రంతో ఒక ఒడంబడికను కుదుర్చుకోవలసి ఉంది. ఇక్కడ కూడా అదనంగా విద్యుచ్ఛక్తి కావలసివుంది. ఇందుకోసం మైసూరు, మద్రాసు ప్రభుత్వాలతో శాశ్వత ప్రాయి సంప్రతింపులు వెంటనే ప్రారంభించబడాలి.

3. మాచ్‌ఖండ్ హైడ్రో థర్మల్ విద్యుత్ పథకం పూర్తి అయ్యేవరకూ విశాఖపట్టణంలోను, తుంగభద్ర హైడ్రో థర్మల్ పథకం పూర్తి అయ్యేవరకు ... ఇంజనీరు ... క్రింద కార్యాలయాలు ... నెలకొల్పబడాలి. 1954-55లో ఈ రెండింటి నిర్మాణాన్ని ప్రారంభించడం అవసరం.

4. 1954-55లో ఎన్నో ప్రాజెక్టు సంస్థలను ప్రభుత్వం స్థాపించబోతోందట. ... ఉద్యోగాలను విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కల్పించడానికి వీలవుతుంది.

5. ప్రస్తుతం ఈ శాఖ ఇంజనీరింగ్ విభాగంలోను, అక్కౌంటింగ్ విభాగంలోను సిబ్బంది చాలా తక్కువగా వుంది. ఈ సిబ్బంది ... పని చేస్తున్నప్పటికీ, పంచవర్ష ప్రణాళికను పూర్తిగా అమలుజరపడం దుస్సాధ్యం. అందుచేత సిబ్బంది నియామకానికి, ఈ శాఖ సంస్కరణకు ప్రభుత్వానికి పంపబడిన ప్రతిపాదనలు సాధ్యమైనంత త్వరలో మంజూరు చేయబడాలి.

6. ఇది ప్రధానంగా సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువగా కావలసిన శాఖ. కనుకనే ఇది పెరుగుతున్నది. అందుచేత ... ఇంజనీర్ల ... శిక్షణ ... ఇంజనీర్లకు ... ద్వారా ఇవ్వవలసివుంది.

అలాగే ఇతర రాష్ట్రాలలోను, కేంద్ర ప్రభుత్వంలోను పనిచేస్తున్న సమర్థులైన ఇంజనీర్లను పత్యేకంగా మన రాష్ట్రానికి పిలిపించాలి.

ఇప్పుడు శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపుతున్న ఈ ఆంధ్ర ప్రభుత్వం ఎలెక్ట్రికల్ ఇంజనీర్ల సంఘం 1954 జనవరి 4వ తేదీన అవతరించింది. ఆంధ్రరాష్ట్రం అవతరించడానికి ముందు వారంతా మద్రాసు రాష్ట్ర సంఘంలో వుండేవారు. ఇందులో ఇప్పుడు 150 మంది సభ్యులున్నారు.

ఈ సంఘం ఇంజనీర్ల హక్కుల రక్షణకే కాక డిపార్టుమెంటు సామర్థ్యంగా పనిచేసేటట్లు చూడడానికి కూడా కృషి చేస్తుంది. సభ్యుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి ప్రయత్నాలు చేస్తుంది. దీనికి ఆంధ్రప్రభుత్వం సర్వవిధాల సహాయం చేయగలదనే విశ్వాసం మాకున్నది" అని చెప్పి శ్రీ వి. ఆర్. నారాయణాలు గారు ఈ సంఘానికి ప్రారంభోత్సవం జరుపవలసిందని శ్రీ సంజీవరెడ్డిగారిని కోరారు.

ప్రెసిడెంట్ ప్రసంగం

(1వ పేజీ తరువాయి)

పరిష్కారానికి దారితీసే త్రోవ చూపగా ఉపకరించింది. పొరుగుదేశాలతో స్నేహ పూర్వకమైన సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోడానికే నా ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తున్నది. అందువల్లనే లంక, బర్మా దేశాలతో భౌగోళికంగా నాకున్న దేశాలు అనేకమేర్పడిన సాంస్కృతికంగా కూడా చిరకాలంగా సన్నిహిత సంబంధాలు కలిగివున్నాయి.

"పశ్చిమ ఆసియా రాజ్యాలతోను, ఈజిప్టుతోను సన్నిహిత స్నేహ సహకారాలతో వ్యవహరిస్తున్నాం. సూడాన్ ఎన్నికలకు మన ఎలక్షన్ కమిషనర్ చెయిర్మన్‌గా అంగీకరించబడి అక్కడ ఎన్నికలు జయప్రదంగా జరిగినందుకు సంతోషంగావుంది. సూడాన్ స్వపరిపాలిత దేశం అయినందుకు శుభాకాంక్షలు. చిరకాలంగా ఆ దేశాలను గురించి అంతే, ప్రస్తుతం అనేక సమస్యలున్నా ఆ దేశాల అభివృద్ధికి కాంక్షిస్తున్నాం. సూడాన్ స్వపరిపాలన దిశగా నడవడానికి కావలసిన విఘ్నాలు కాగలవు.

"కిందటిసారి నేను ఈ సభలో ఉపన్యసించిన పిమ్మట మనదేశంలో ఒక కొత్త రాష్ట్రం అవతరించింది. ఈ కొత్త రాష్ట్రానికి సాధ్యమైనంత త్వరలో అవసరమైన సాధనాలను ఆశిస్తున్నాను.

"ఇండియాలో రాష్ట్రాల పునర్విభజన సమస్యను పరిశీలించేందుకు ఒక కమిషన్‌ను నియమించింది. సమస్యను అన్ని వైపుల నుండి పరిశీలించేందుకు కమిషను ... ఇది చారిత్రాత్మక ప్రాముఖ్యంగల సమస్య. మొత్తం దేశ క్షేమంకు ఆయా ప్రాంతాలలో నివసించే ప్రజల క్షేమానికి దోహదమిచ్చే రీతిని ఈ సమస్యను పరిశీలించవలసి వుంది. ఈ కమిషన్ కృషి అందరు ఎదురుచూస్తున్నారు.

"తిరువాన్కూరు కొచ్చిన్, పెప్సూ రాష్ట్రాలలో జనరల్ ఎన్నికలు జరుగుతున్నవి. పెప్సూలో రాష్ట్రపతి పరిపాలన తిరిగి ఎన్నికలు జరిగేవరకు స్వయంగా పరిపాలనాభారం వహించవలసి వచ్చింది.

"ప్రథమ పంచవర్ష ప్రణాళిక సగంకాలం గడిచిపోయింది. కొన్ని విషయాలలో ఆశించినంత అభివృద్ధి కన్పించకపోయినా, సమస్యలను ఎదుర్కొనడానికి ... ప్రణాళికను పూర్తిగా నిర్వహించదలచుకున్నాము.

"1953 ఆక్టోబరులో ... అభివృద్ధి ఆక్రమించింది.

కూడా సంతృప్తికరంగా వుంది. విటికి ప్రజలు చేసిన సహాయం చాలా ప్రోత్సాహకరంగా వుంది. ముఖ్యంగా ఇది సంతోషించదగిన విషయం.

"పారిశ్రామికంగాను ఇతరంగాను కూడా ఉత్పత్తి తిరిగినది హెచ్చినప్పటికీ నిరుద్యోగం హెచ్చుగా వున్నందున నా ప్రభుత్వానికి ఆందోళనకరంగా వుంది. ఎక్కువమందికి పనులు కల్పించే నిమిత్తమై ప్రథమ పంచవర్ష ప్రణాళికను సవరించడానికి ప్లానింగ్ కమిషన్ పూనుకున్నది.

"కుటీర పరిశ్రమల అభివృద్ధికి నా ప్రభుత్వం ప్రత్యేక ప్రాముఖ్యం యిస్తున్నది. అఖిల భారత ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు, చేనేతబోర్డు చేతి వృత్తుల బోర్డుల కృషి ఫలితంగా త్వరలోనే తగు ఫలితాలు లభించగలవని ఆశించబడుతున్నది.

"నదీలోయ ప్రాజెక్టుల నిర్మాణంలో సంతృప్తికరమైన అభివృద్ధి సాధించబడింది. కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం అప్పుడే పూర్తి చేయబడింది. ఫలితాలు కూడా లభిస్తున్నవి. కోసి, కొయినా, కృష్ణ, రిహాండ్, చంబల్ ప్రాజెక్టులు అయిదు కొత్తగా పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినవి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాజెక్టుల పని ప్రారంభించడానికి వీలుగా వాటికి సంబంధించిన కొన్ని ప్రాథమిక ఏర్పాట్లు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోబడినవి. కోసీ ప్రాజెక్టు విషయంలో నేపాల్ ప్రభుత్వంతో ఒప్పందం ప్రారంభించబడినది.

"దేశంలో ఆర్థిక పరిస్థితి మెరుగైనదని అభివృద్ధి చెందుతూ వస్తున్నది. 1952-53లో అంతకుముందు సంవత్సరంలో కంటె 50 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండినవి. ఈ ఏడాదికూడా పంటల పరిస్థితి బాగా నే వుంది. ఆహార పరిస్థితిలో అభివృద్ధి చాలా సంతృప్తికరంగా వుంది. స్వయం సమృద్ధి లక్ష్యాన్ని నెరవేర్చడానికి దేశం త్వరితంగా పురోగమిస్తున్నది.

"పరిశ్రమలలో కూడా ఉత్పత్తి హెచ్చుగా సాగుతున్నది. ముఖ్యంగా వస్త్రాలు, కాగితం, రసాయన ద్రవ్యాలు, ... మొదలైన పరిశ్రమలలోను చాలా భాగం ఇంజనీరింగు పరిశ్రమలలోను ఉత్పత్తి అధికంగా జరుగుతున్నది. పారిశ్రామిక ఉత్పత్తి సూచిక 1952లో 129 వుండగా 1953లో 134 వుంది. యుద్ధానంతరం అత్యధికోత్పత్తి సాధించబడిన సంవత్సరం యిదే. ఉక్కు ఉత్పత్తిని విస్తరింపజేయడానికి, కొత్త ఇనుము, ఉక్కు కర్మాగారం నెలకొల్పడానికి ప్రణాళికలు సిద్ధం చేయబడుతున్నవి.

"ఇదివరకు సివిల్ విమానం ఎక్కువగా వుండేది ప్రైవేటుకంపెనీల ... జాతీయం ... విమాన సర్వీసులను నిర్వహించడానికి రెండు కార్పొరేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. ... దేశాలకు కూడా విమాన సర్వీసులను నడపాలనే సంకల్పమున్నది.

"గత సంవత్సరం రైల్వేల శతాబ్ది ఉత్సవం, టెలిగ్రాఫ్ శతాబ్ది ఉత్సవం జరిగాయి. రైల్వేల అభివృద్ధి క్రమేణా సాగుతున్నది. ... ప్రత్యేకంగా ... చేయబడుతున్నది. ... ప్రాంతాలలోను ఎక్కువ చెయ్యబడ్డాయి.

"గృహనిర్మాణ సమస్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నది. దేశవిభజన జరిగిననాటినుంచి నిర్వాసితుల గృహవసతి నిమిత్తం మొత్తం 72 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టబడినవి. ...

(ఇంకావుంది)

తిరుపతి యూనివర్సిటీ

వచ్చే ఏడాదికి తప్పక ఏర్పడగలదని శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం

మద్రాసు, ఫిబ్రవరి 15—వచ్చే విద్యా సంవత్సరానికి తిరుపతిలో ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం తప్పక నెలకొల్పబడగలదని ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ చెప్పారు.

తిరుపతి యూనివర్సిటీ ఏ రకమైనదిగా వుండాలనే విషయంలో విదగాయం తీసుకోవలసి వున్నది. అఫిలియేటింగ్ యూనివర్సిటీగానా లేక రెసిడెన్షియల్ యూనివర్సిటీగానా అనే విషయంలో ఇంకా తుది నిర్ణయాలు జరగలేదనికూడా చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డిగారు నిన్న సాయంకాలం కాళహస్తినుంచి ఇక్కడికొచ్చారు. నేటి ఉదయం ఆంధ్ర ప్రభుత్వం అనేకాధికారులను కలుసుకొని అనేక విషయాలపై సంప్రతింపులు జరిపారు. నేటి సాయంకాలమే ఇక్కడినుంచి కారులో బయలుదేరి తిరుపతి వెళుతున్నారు.

ఆంధ్రనుంచి బియ్యం ఎగుమతులు

ప్రభుత్వం కోటా పూర్తి అయిన తరువాత స్వేచ్ఛగా రవాణాకు అనుమతి

మద్రాసు, ఫిబ్రవరి 15—ఈ సంవత్సరం జరిగిన ఒడంబడిక ప్రకారం మద్రాసుకు లక్ష టన్నులు, తిరువాన్కూర్-కొచ్చిన్‌కు లక్ష టన్నుల బియ్యం కోటాను సప్లయి చేసిన తరువాత ఆంధ్రప్రభుత్వం స్వేచ్ఛగా బియ్యం ఎగుమతికి అనుమతించవచ్చునన్న ఆశాభావాన్ని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ వెలిబుచ్చారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఏమైనప్పటికీ, ఆంధ్రరాష్ట్రంనుంచి బియ్యం ఎగుమతులపై చాలా తక్కువ కంట్రోలును అమలుజరపాలని ఆంధ్ర ప్రభుత్వం కోరుతున్నది. కాకపోతే ధరను గురించి మాత్రమే చిక్కుగా వుంది. దానికి ఇదమిత్థమైన ఏర్పాట్లు ఏవో కొన్ని చేయాలి."

"ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి గతించిన బియ్యం ఆంధ్రలో వున్నది. ... కాకపోతే ... ఉన్నప్పటికీ ... రవాణా సదుపాయాలు ... లేనందుకు ... తీవ్రంగా ... జరగడం లేదు."

ఆంధ్ర రాజధానికి ప్రత్యేకంగా పోలీసు జిల్లా

నేడే ప్రారంభోత్సవం

కర్నూలు, ఫిబ్రవరి 15—ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం కర్నూలు పట్టణానికి, దాని పరిసర ప్రాంతాలకు ప్రత్యేక పోలీసు జిల్లాగా ఏర్పాటు చేయబడి, ఆ ఆఫీసును నేడిక్కడ ప్రారంభోత్సవం జరిగింది.

కర్నూలు జిల్లా ... పోలీసు ... ప్రాంతాలలో ... కర్నూలు ... పోలీసు ... ఏర్పడిన ... త్వరలోనే ... ఆఫీసులను నియమించనున్నారు కూడా.

చెన్నపురి

మద్రాసు, ఫిబ్రవరి 15—మైసూరు మహారాజా శ్రీ జయచామరాజ వడయార్ బహదూర్ గారు ఫిబ్రవరి 20వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు మైలాపూర్ ... భవనానికి శంకుస్థాపన జరుపుతారు. ఈ శంకుస్థాపనోత్సవం మద్రాసు హైకోర్టు ఆవరణలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను జరుగుతుంది.

• • •

ఆకాశవాణిలో సంగీత గోష్ఠులు ఫిబ్రవరి 17వ తేదీ ఉదయం 8.30 గంటలకు శ్రీమతి ... దేవి జయంత్యుత్సవం జరుపబడుతుంది. సంగీతకళానిధి ... దేవాచార్ గారు అధ్యక్షత వహిస్తారు.

• • •

శ్రీమతి ... దేవిగారి గానవార్షికోత్సవం సందర్భంలో ఫిబ్రవరి 16వ తేదీ సాయంత్రం 7 గంటలకు కళాక్షేత్రంలో శ్రీ వాగీశ్వర చక్రవర్తి, శ్రీ టి. ఎన్. రాజరత్నంగార్ల సంగీత కచ్చేరీ జరుగుతుంది.

• • •

నాట్య ... ప్రత్యేక ప్రదర్శనం ఫిబ్రవరి 16వ తేదీ రాత్రి ... గంటలకు ... స్టూడియోలో దక్షిణ ... కళాకారుల వినోద ప్రదర్శనం జరుగుతాయి.

స్టేట్స్ కౌన్సిల్‌కు బై-ఎలక్షన్‌లు

ఆంధ్రలో నామినేషనులు మార్చి 1వ తేదీ వరకు

కర్నూలు, ఫిబ్రవరి 14—స్టేట్స్ కౌన్సిల్‌కు ఆంధ్ర అసెంబ్లీనుంచి జరగవలసిన బై-ఎలక్షన్ నామినేషనులు దాఖలు చేయడానికి తుదిగడువుగా మార్చి 2వ తేదీని ఎలక్షన్ కమిషను నిర్ణయించారు. ఈ ఎన్నిక మార్చి 29 నాటికి పూర్తికావాలని కూడా ఆదేశించారు.

స్టేట్స్ కౌన్సిల్‌కు ఆంధ్ర అసెంబ్లీనుంచి నలుగురు సభ్యులను ఎన్నుకోవలసివుంది. ఈ ఎన్నిక కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం న్యాయశాఖవారు కిందివిధంగా ప్రకటించారు.

నామినేషనులకు తుదిరోజు మార్చి 1, నామినేషన్ల పరిశీలన మార్చి 5, ఉపసంహరణ 8, ఎన్నికలు మార్చి 22.

ఈ ఎన్నికలు నిర్వహించడానికి రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ జి. వి. చౌదరిగారు ఫిబ్రవరి 15 నుండి మార్చి 1వ తేదీవరకు ప్రభుత్వం సెలవులు తప్ప ప్రతిరోజు ఉదయం 11 నుండి సాయంకాలం 3 గంటలలోగా నామినేషనులు తీసుకొనగలరు రిటర్నింగ్ ఆఫీసరు గెజెట్ ప్రకటన చేశారు కూడా.

రెండు సంవత్సరాల కొకదఫా స్టేట్స్ కౌన్సిల్‌కు జరిగే ఎన్నికలు ఈ ఏడాది కింది రాష్ట్రాలలో జరుగుతాయి కూడా. (అంకెలు ఆయా రాష్ట్రాలనుంచి ఎన్నిక కావలసిన అభ్యర్థుల సంఖ్య.)

ఆంధ్ర 4, అస్సాం 2, బీహార్ 7, బొంబాయి 5, మధ్యప్రదేశ్ 4, మద్రాసు 6, ఒరిస్సా 3, పంజాబు 3, యు. పి. 10, బెంగాల్ 5, హైదరాబాదు 4, మధ్యభారత్ 2, మైసూరు 2, రాజస్థాన్ 3, సౌరాష్ట్ర 1.

స్టేట్స్ కౌన్సిల్‌లో ఈ రాష్ట్రాలకు చెందిన ఈ 61 మంది సభ్యుల సభ్యత్వం ఏప్రిల్ 2వ తేదీతో రద్దు అవుతుంది. వీరి స్థానే కొత్తవారి ఎన్నిక మార్చి 29 లోగా జరగవలసివుంది.

పార్టీ కేంద్ర పాలిత రాష్ట్రాలనుంచి కూడా ఖాళీ సీటులకు ఎన్నికలు జరగాలని ప్రకటించబడింది.

కూర్గ్ 1, కచ్ 1, మణిపూర్ 1, వింధ్య ప్రదేశ్ 2.

మొత్తం ఈ 65 సీట్లకు బై-ఎలక్షన్లు మార్చి 15 తేదీలు ప్రారంభమై మార్చి 22వ తేదీకి పూర్తికాగలవు.

హైదరాబాదు కాంగ్రెసు అభ్యర్థుల పేర్లు

హైదరాబాదు, ఫిబ్రవరి 14—స్టేట్స్ కౌన్సిల్‌కు హైదరాబాదునుంచి ఈ దఫా ఎన్నికకావలసిన నలుగురు అభ్యర్థుల పేర్లను ... కాంగ్రెసు ... నిర్ణయించడం ... తీసుకున్నది.

స్టేట్స్ కౌన్సిల్ అభ్యర్థిత్వంనుంచి రిటైర్ కాగల సభ్యుల పేర్లు ఇవి:

శ్రీయుతులు ... సయ్యద్ ... కొండా వెంకటరంగారెడ్డి; జె. హెచ్. సుబ్బయ్య, ... రావు.

శ్రీ ... హైదరాబాదునుంచి స్టేట్స్ కౌన్సిల్‌కు ... కూడా.

ఈ స్థానాలకు అభ్యర్థులుగా కిందివారిని ప్రదేశ్ కాంగ్రెసు ఉపసంఘం నిర్ణయించి పంపుతున్నది.

శ్రీయుతులు ... సర్దార్ (అన్నపల్లి), అక్బర్ అలీఖాన్, జె. హెచ్. సుబ్బయ్యగార్లు. ఈ పేర్లను కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆమోదించవలసివున్నది కూడా.

హైదరాబాదు అసెంబ్లీలో శ్రీ సుబ్బయ్యగారు అభ్యర్థులుగా వున్న ... శ్రీ ... ఎన్నిక జరిగేటట్లు తెలుస్తున్నది.

ఈ బై-ఎలక్షన్‌లు ప్రత్యేక సమావేశంలో జరగనున్నవి.

ఆస్ట్రియా శాంతి సంధికి మోలటాఫ్ ప్రణాళిక: పాశ్చాత్యదేశాల నిరాకృతి

—బెర్లిన్ చర్చలు విఫలం కాగలవా?

బెర్లిన్, ఫిబ్రవరి 14 —

జర్మనీ శాంతి ఒడంబడిక కుదిరేవరకు నాలుగు అగ్రరాజ్యాల సేనలు ఆస్ట్రియాలో ఉండాలన్న రష్యన్ ప్రతిపాదనను మూడు పాశ్చాత్యరాజ్యాల విదేశాంగమంత్రులు నిరాకరించారు.

ఆస్ట్రియన్ శాంతి ఒడంబడికలో ఇంకి జర్మనీ నుండి ... ఆస్ట్రియాతో ... అంగీకారం ... సంబంధం లేని నాలుగు ... మిస్టర్ ఈడెన్ వివరించాడు.

ట్రియెస్టె సమస్య పరిష్కారం, జర్మనీ సమైక్యత, శాంతి ఒడంబడిక, యూరపియన్ సైన్య నిర్మాణ పథకానికి ... అట్లాంటిక్ ఒడంబడికకు ... అసంబద్ధమైన మాటలు పెట్టుతున్నాడనికూడా విమర్శించాడు.

(ఆస్ట్రియన్ సమస్యను ఆస్ట్రియా శాంతి సంధితో సంబంధం లేకుండా చేసి దానిని నాలుగు అగ్రరాజ్యాల కోరికపై సమితి ... ప్రస్తావించాలనికూడా సూచించాడు.

ఆస్ట్రియా వైఖరి

నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆస్ట్రియా సమస్యపై జరుగుతున్న చర్చలో ... ఆస్ట్రియా విదేశాంగమంత్రి డాక్టర్ ఫిగిల్ తమ దేశంలో ఆక్రమణ సేనలు ఉండాలని రష్యా చేసిన సూచనను నిరాకరించారు.

తన స్వాతంత్ర్యాన్ని తిరిగి సాధించుకోవడంకోసం, ఆక్రమణ సేనలను దేశంనుంచి పంపివేయడంకోసం ఆస్ట్రియా శాంతి ఒడంబడిక ప్రకారం ఎట్టి త్యాగం చేయడానికైనా సిద్ధపడగలదని డాక్టర్ ఫిగిల్ అన్నాడు.

ఆస్ట్రియన్ ప్రజలందరూ శాంతి స్వాతంత్ర్యాలను వాంఛిస్తున్నారని, అన్నారు.

గురువారంనాడు ఆస్ట్రియన్ శాంతి సంధిపై సంతకాలు జరగాలని మిస్టర్ డల్లెస్ ... మిస్టర్ ఈడెన్, మిస్టర్ బిడా ... అన్నారు.

ఆస్ట్రియన్ సమస్యపై ఇది విదేశాంగ మంత్రుల మూడవ చర్చ.

ఆస్ట్రియా తన పరిహద్దులలో విదేశీ సైనిక స్థావరాలు ... విదేశీ సైనిక నిపుణులచే తన సేనలకు శిక్షణ ఇప్పించరాదని ... మిస్టర్ మోలటాఫ్ పట్టుబట్టాడు. శాంతిసంధి కుదిరిన 90 రోజులలోగా ఆక్రమణ సేనలు ఉపసంహరించబడాలని ... మోలటాఫ్ సూచించాడు.

"ఈ సేనల ఉపసంహరణ ... రాజ్యాలతో ఆస్ట్రియా ఒడంబడికలు ... ఆస్ట్రియా శాంతిసంధిపై సంతకాలు జరగాలి ... ప్రత్యేక ఒడంబడిక కుదుర్చుకోవాలి.

ఈ సందర్భంలో రష్యా చేసిన ప్రతిపాదనలు ... పాశ్చాత్యరాజ్యాలవారు ... అన్నారు."

ఆస్ట్రియా శాంతిసంధిపై ...

"సూయజ్ నుండి బ్రిటిష్ సేనలు వైదొలగాలి"

సూడానీస్ ప్రధాని హెచ్చరిక

ఖార్టూం, ఫిబ్రవరి 13 — బ్రిటిష్ సేనలు సూయజ్ కాలువ ప్రాంతంనుంచి పూర్తిగా ఉపసంహరించబడనిదే సూడాన్ స్వాతంత్ర్యం ... సూడాన్ ప్రధాని మిస్టర్ ఇస్మాయిల్ ఎల్ అజారీ ... ఒక బహిరంగ సభలో చెప్పాడు.

సూడాన్ ఆంగ్లో-ఈజిప్టు యుక్త ఒడంబడిక ... సూడాన్ స్వాతంత్ర్యానికి ... ఆయన అన్నాడు.

సూయజ్ కాలువ ప్రాంతంలో సామ్రాజ్యవాదులు ... సూడాన్ స్వాతంత్ర్యానికి భద్రత లేదని ఆయన అన్నాడు.

"నైల్ లోయ సమైక్యం కావాలి", "స్వతంత్ర సూడాన్ వర్ధిల్లాలి" అనే నినాదాల మధ్య సమావేశం ముగిసింది.

ఈ స్త్రీ (ప్రెసిడెంట్) లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నర్ ఉపన్యాసానికి ... తీర్మానాన్ని శనివారం నాడు ఆమోదించింది.

మోలటాఫ్ హత్యకు ప్రయత్నం

వార్త నిరాధారమని పశ్చిమ బెర్లిన్ పోలీసుల ప్రకటన

బెర్లిన్, ఫిబ్రవరి 14 — రష్యా విదేశాంగ మంత్రి మోలటాఫ్ హత్యకు ... జరిగినట్లు వచ్చిన వార్తలు ... పోలీసులు ప్రకటించారు.

పశ్చిమ బెర్లిన్‌లో ఉన్నంతకాలం మోలటాఫ్ ప్రాణాలకు ఎట్టి ముప్పు రాదని ఆయన అన్నారు.

స్వీడన్ ఉపాసన?

రష్యా విదేశాంగమంత్రి మోలటాఫ్‌తో ప్రపంచ శాంతి స్థాపనను గురించి చర్చించడానికి బెర్లిన్‌లోని రష్యన్ రాయబారి కార్యాలయంలో ఆయనకు ... స్వీడిష్ పౌరుడు మిస్టర్ హిన్‌బర్ ... రష్యన్ అధికారులకు ... స్వీడన్ తెలియచేసినట్లు పత్రికల వార్త ...

మిస్టర్ హిన్‌బర్గ్‌ను వైద్య చికిత్సకు స్వదేశానికి ... బెర్లిన్‌లోని రష్యన్ అధికారులకు నమ్మించింది.

లావోస్ రాజధానికై యుద్ధం ప్రారంభం

ఫ్రెంచి రక్షణమంత్రిచే రక్షణ ఏర్పాట్ల తనిఖీ

లువాంగ్ ప్రబాంగ్ (ఇండో-చైనా), ఫిబ్రవరి 14 —

లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్ రక్షక సైన్యానికి చెందిన శతఘ్నులు, తూర్పుదిశనున్న కొండ ప్రాంతంనుంచి నగరాన్ని సమీపిస్తున్న వియట్‌మిన్ సైనికదళాలపై నిన్న తొలిసారిగా కాల్పులు జరిపాయి.

ఫ్రెంచి రక్షణ మంత్రి మిస్టర్ ప్లెవెన్ ... లావోస్ రక్షణ ఏర్పాట్లను ... తనిఖీ చేశారు.

లువాంగ్ ప్రబాంగ్‌కు ... సందేహం లేదని ... చెప్పారు.

ప్రజలను ... వియట్‌మిన్ సేనలు ... లువాంగ్ ప్రబాంగ్ ... రక్షణ ... మంత్రి తనిఖీ చేశారు.

లువాంగ్ ప్రబాంగ్ శతఘ్నులు ... వియట్‌మిన్‌లపై ... 24 గంటలలోగా ... రక్షణ ఏర్పాటులను తనిఖీ చేశారు.

... వియట్‌మిన్‌ల ... ఫ్రెంచి ... ప్లెవెన్ ...

రాజుతో ప్లెవెన్ సమావేశం

ప్లెవెన్, మిస్టర్ ... లావోస్ రాజు ... సమావేశం ...

... ఫ్రెంచి ...

ఫ్రెంచిసేనలచే ఒక పట్టణం పునరాక్రమణ

సైగాన్, ఫిబ్రవరి 14 — ... లావోస్ ... ఫ్రెంచి ... వియట్‌మిన్ ...

అమెరికాపై ప్లెవెన్ నిందారోపణ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 14 — ...

ఫ్రాన్సుకు దక్షిణ కొరియా వాగ్దానం

... ఫిబ్రవరి 14 — ... ఫ్రెంచి ...

... ఫిబ్రవరి 13 — ఇండో-చైనా ...

ఆసియా దేశాల సమైక్యత ప్రభావం

ఆఫ్రికాకు ఆశా సోపానం — శ్రీ పంత్ ఉద్బోధ

నైరోబీ, ఫిబ్రవరి 14 — ... ఆఫ్రికా ... 800 ... హాజరైనారు.

"మీరు ... నా ... భావిస్తున్నాను." అని ... ఆఫ్రికాలోని పాకిస్తాన్ హైకమిషనర్ నవాబ్ సిద్దిక్ ఆలీఖాన్ అన్నారు.

ఆఫ్రికా స్వతంత్రరాజ్యం గా ... ఆయన అన్నారు.

శ్రీ పంత్ ... ఇండోనీషియా, బర్మా, ఇండియా, పాకిస్తాన్‌లలో ప్రస్తుతం నెలకొన్న ... ప్రభావం ఆఫ్రికాపై కూడా ప్రసరించగలదు. ... ఆఫ్రికాలో ... మార్పుల ఫలంగా తూర్పు ఆఫ్రికాలో ... కామన్‌వెల్త్‌లో ... స్వతంత్ర రాజ్యాలు అవతరించగలవు. ... భారతీయులకు సలహా ఇచ్చారు."

కెన్యా న్యాయసంఘ ... మిస్టర్ ... శ్రీ అప్పాసాహెబ్ పంత్ ... ఆఫ్రికనులు ... అన్నారు.

కొరియా సమస్యపై జెనీవాలో సమావేశానికి రష్యా సమ్మతి

అయితే, అది అగ్రరాజ్య పంచకం సభగానే జరగాలని మోలటాఫ్ ఎదురు ప్రతిపాదన

బెర్లిన్, ఫిబ్రవరి 14 —

కొరియా సమస్యపై ఏప్రిల్ 15వ తేదీన జెనీవాలో సమావేశం జరగాలన్న పాశ్చాత్యరాజ్య విదేశాంగమంత్రుల ప్రతిపాదనను సోవియట్ విదేశాంగమంత్రి మిస్టర్ మోలటాఫ్ అంగీకరించాడని, అయితే చైనాతో సహా అది అగ్రరాజ్య పంచకం సమావేశంగా జరగాలని పట్టుబట్టాడని తెలియుచున్నది.

... ప్రపంచ రాజ్యంగా ... పాశ్చాత్యరాజ్య విదేశాంగ మంత్రులు ... చైనాను ... ప్రపంచ రాజ్యంగా ... భావిస్తున్నది.

కొరియా సమస్యపై జెనీవాలో సమావేశం ... అగ్రరాజ్యాలన్నిటిని ఆహ్వానించాలని ... విదేశాంగ మంత్రులు ... వారిని చర్చించవలసిన అన్నారు.

దక్షిణ చైనా సముద్రంలో బ్రిటిష్ నౌకా విన్యాసాలు

సింగపూర్, ఫిబ్రవరి 14 — ... విమానాలు, అమెరికన్, ఫ్రెంచి నౌకలు 23 దక్షిణ చైనా సముద్రంలో ... నౌకా విన్యాసాలు జరుపగలవని తెలియుచున్నది.

బికనీర్ ప్రజానీకానికి ... నారాయణ్ వ్యాస్ అన్నారు.

రాజనీతిజ్ఞులలో అగ్రగణ్యుడు నెహ్రూ

చైనీస్ సేనాని జోహారు

కాంతికార్ (కొరియా), ఫిబ్రవరి 14 — ... చైనీస్ సేనాని జనరల్ టింగ్ ... నెహ్రూ జోహారు అర్పించాడు.

నేను కేసాంగ్‌లో ... భారతీయ ప్రతినిధివర్గ ... భారత రక్షక సైన్యం ... జనరల్ టింగ్, ... భారత ప్రభుత్వాన్ని ప్రజలు ... కూడా.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "... హిందూదేశంలో మార్షల్ ... భారత ప్రధాని ... ప్రపంచ శాంతి ... మహత్తర కృషి ..."

జోర్డాన్ లోయ అభివృద్ధి ప్రణాళిక

అరబ్ రాజ్యాల సంఘం పరిశీలన

కైరో, ఫిబ్రవరి 14 — జోర్డాన్ ... అరబ్ రాజ్యాల ... పరిశీలిస్తున్నది.

... లెబనాన్, సిరియా ... మిస్టర్ జాన్సన్ ... అరబ్ రాజ్యాలు ... ఈ పత్రికలు ఉద్ఘాటించవలసిన ...

కరాచీ, ఫిబ్రవరి 14. ... పాకిస్తాన్‌లో ... అక్కడి ... ఒక ... వార్త తెలుపుతున్నది.

... ఆశ్రిత ... పాకిస్తాన్ ... చైనీస్ ప్రజలు ఎంతైనా అభినందిస్తున్నారు."

తెలుగు ... ఆదరించి ... మార్షల్ తిమ్మయ్య ... భారత ప్రభుత్వం ... భారత సైనికుల ... కాంక్షిస్తూ ... కావాలని ... అభినందించారు."

OVER Rs.80,000 MUST BE WON

FIRST PRIZE Rs.60,000 | FREE ENTRIES! | RUNNERS-UP Rs. 20,000 | EXTRA PRIZES FOR ALL ENTRANTS WITH UNDER FIVE ERRORS

SQUAREWORD D-23

CLUES ACROSS

3 Constant reprimands often make naughty child B—TTER (E or I)

4 It's usually because they are confident of success that people who seldom BE— do so (G or T)

5 Often the more experience a man has had the more able he is to —ARN a lot (E or Y)

7. Self-made man seldom likes to be reminded of time when he was L—D (A or E)

11. Knowing that his losing game will —ADDEN our opponent often makes us much less keen to win (M or S)

12 His being given notice by employer is often apt to make servant IN—OLENT (D or S)

14 Gentle rebuke seldom has much effect on child who is PE—T (R or S)

15 It sometimes pleases play-wright when rival's play DRA—S (G or W)

16 She's usually a conceited woman who seldom —EARS criticism of herself (B or F)

CLOSING DATE

(Subject to Rules and Conditions)

6 p.m. Thursday, March 4, for Posted Entries.

which must be posted to SQUAREWORD D-23, EXPRESS ESTATES, MADRAS-2.

EASIER

This new type of entry form has been specially designed to make it still easier for you to enter — and to win!

Your first entry must be on the entry square itself, but your second and subsequent entries must be made in the columns provided, the MISSING LETTERS of your selections being inserted in the vertical columns opposite the appropriate clue numbers.

FREE ENTRIES

For your first SIX entries you are allowed TWO FREE entries; for your next THREE entries you are allowed ONE more FREE entry; and for EACH additional lot of THREE entries you send you are allowed TWO FREE entries. Thus, you can now send EIGHT entries for only Rs. 5/. TWELVE for Rs. 7/8/-, SEVENTEEN for Rs. 10/- and FIVE MORE entries for every additional Rs. 2/8/-!

CLUES DOWN

1. How useful is the ability quietly to PRE—ENT an argument! (S or V)

2. Efficient workers are more likely than others to resent it when bosses TI—E them (M or R)

3 Often very hard to correct (BLUNDER or BOUNDER)

4. It's often those who lack BRA—N who belittle it (I or W)

6. Rival's success often makes —EALOUS man more so (J or Z)

8. Pity the rake who presses his suit when modern miss DETE—TS what he is! (C or S)

9 It's usually easy to —ETTLE opponent who knows little about the ruses of the game (N or S)

10 The more popular one is the harder it is sometimes to avoid getting —IXED up with engagements (F or M)

13 Heavy responsibilities often make man —OUR (D or S)

CUT HERE .... ENTRY FORM FOR SQUAREWORD D-23 .... CUT HERE

This Entry Form must be submitted complete and in the name of only one person. Unused entry columns must be cancelled in ink. Pencil entries are not allowed. Every two Re. 1/- entries entered by you entitle you to one Half Fee entry. If you enter only one Re 1/- entry you are not entitled to a Half-Fee entry. Free Entries are allowed as follows:

For your first six entries . . TWO FREE entries

For your next three entries . . ONE FREE entry;

And for EACH additional lot of three entries . . . . TWO FREE entries



Re. 1/- ENTRY No. 1.

ENTRY Nos. →	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
FEE PER ENTRY →	1/-	/8/-	1/-	1/-	/8/-	FREE	FREE	1/-	1/-	/8/-	FREE	1/-	1/-	/8/-	FREE	FREE
INSERT THE MISSING LETTERS OF YOUR SELECTIONS AGAINST THE CLUE NUMBERS — CLUES ACROSS 3																
4																
5																
7																
11																
12																
14																
15																
16																
LEAVE THIS BLANK — CLUES DOWN 1																
2																
3 (a) (b) (c) (d)																
4																
6																
8																
9																
10																
13																

D-23

I ENCLOSE HEREWITH

Money Order Receipts / Squareword Receipts / Postal Orders } Nos.

D-23 In entering this Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Editor's decision as final and legally binding.

SURNAME in ink and Block Letters Mr. / Mrs / Miss .... INITIALS ....

VALUE Rs. .... As. ....

ADDRESS ....

CUT ALONG THE DOTTED LINE

OFFICIAL SOLUTION OF SQUAREWORD D-22.

The Adjudication Committee met on 14th February to discuss the clues of Squareword D-22. They were agreed that the most apt answers to the clues were as shown in the square below, which thus is the Official Solution.



For the convenience of competitors who sent more than one entry — and who thus entered column-wise — we give the Official Solution column-wise:—

Clues Across. No. 6, S; No. 7, B; No. 8, N; No. 11, P; No. 12, T; No. 15, R; No. 16, P; No. 17, B; No. 18, D.

Clues Down. No. 1, G; No. 2, J; No. 3, L; No. 4, A; No. 5, H; No. 9, G; No. 10, N; No. 13, L; No. 14, H.

The prize-list, which may be abridged according to space available, will be published in all editions of the Sunday Standard dated March 14. If it is found possible to publish the prize-list earlier, we shall do so.

బెర్లిన్ సంప్రతింపుల వైఫల్యం?

లండన్, ఫిబ్రవరి 14 — నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల మధ్య ప్రస్తుతం బెర్లిన్‌లో జరుగుతున్న సంప్రతింపులు విఫలం కావచ్చునని లండన్‌లో అధికారవర్గాలు ... పత్రికలలో చాలాభాగం సూచించాయి.

అయితే ఇప్పటి సంప్రతింపులు నాంది గా ... సమావేశాలు ...

పశ్చిమ జర్మనీలో పాశ్చాత్యరాజ్యాల సేనలు ... ఆస్ట్రియా ... సేనలను ఉపసంహరించుకోవడానికి ...

అటామిక్ ఆహ్వానం

ప్రస్తుతం బెర్లిన్ సంప్రతింపుల ... జర్మనీ సమస్యపై ... పాశ్చాత్యరాజ్యాల ... కూడా ...

ప్రస్తుతం బెర్లిన్ సంప్రతింపుల ... సమావేశం ...

పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయుల స్థితిగతులు

విచారణకు కమిటీ నియమించబడుతున్నదట

కలకత్తా, ఫిబ్రవరి 14 — సెకండరీ పాఠశాలలలోని ప్రస్తుత పరిస్థితులను గురించి, విద్యార్థుల అభ్యుదయ ఏర్పాటును గురించి దర్యాప్తు చేసేనిమిత్తం ఒక కమిటీని నియమించడానికి నిశ్చయించినట్లు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఇరువురు ప్రముఖశ్రేణి విద్యావేత్తలు దీనిలో సభ్యులుగా వుంటారు. ఒక హైకోర్టు జడ్జి దీనికి అధ్యక్షత వహిస్తారు. నియామకం జరిగిన తర్వాతి మూడు నెలలలోగా ఈ కమిటీ తన నివేదికను అందచేయ్యాలి.

అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ సత్యప్రియ రాయ్ ఈ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, అసలు సమస్యను పెడదోవ పెట్టేందుకే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రాయ్‌తో సంప్రతింపుల వైఫల్యం

కలకత్తా, ఫిబ్రవరి 13 — బెంగాల్ లోని సెకండరీ ఉపాధ్యాయుల సమ్మెను ప్రారంభించిన అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘం నాయకులు నేడు ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్‌తో సంప్రతించిన తరువాత సమ్మెను కొనసాగించాలనే నిర్ణయించారు.

ఈ సమ్మె ప్రారంభమై ఇప్పటికి నాలుగు రోజులైంది.

డాక్టర్ రాయ్ ఉపాధ్యాయ నాయకులను పిలిపించి దాదాపు గంటన్నర సేపు చర్చలు సాగించారు. ఈ చర్చను గురించి ఉపాధ్యాయసంఘం కార్యదర్శి ఇలా అన్నారు —

"డాక్టర్ రాయ్‌తో మా సంప్రతింపులు ఏమీ అంత సంతోషప్రదంగా జరుగలేదు. మా కోరికలు ఒక్కదానిని కూడా డాక్టర్ రాయ్ సమ్మతించలేదు అందుచేత సమ్మె కొనసాగవలసిందే."

దీనిపై ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ఏమీ వ్యాఖ్యానించలేదు.

బెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 13 — బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి.సి. రాయ్ నేటి రాత్రి ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో సమ్మె చేస్తున్న ఉపాధ్యాయుల కోరికలను తను సమ్మతించలేకపోయానని స్పష్టంచేశారు. అయితే సెకండరీ ఉపాధ్యాయులకోసం ఈ ఏడాది అదనంగా 30 లక్షల రూపాయల గ్రాంటు ఇవ్వడానికి బెంగాల్ ప్రభుత్వం సిద్ధపడిందని, ఇంతకన్న ప్రభుత్వం ఎక్కువ ఏమీ చేయజాలదని వివరించారు.

మూడు రోజులనుంచి రాజభవన్ దగ్గర తిష్ఠ

కలకత్తా, ఫిబ్రవరి 13 — కలకత్తాలో సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల సమ్మె నేడు నాలుగవ రోజున కూడా కొనసాగించబడుతున్నది.

వీరందరూ నేడు కూడా రాజభవన్‌కు తూర్పు వైపు వీధిలో తిష్ఠ వేసుకు కూర్చున్నారు. ఈ వీధి చుట్టూ పోలీసు కాపలా ఏర్పాటు చేయబడింది.

మధ్యాహ్న కాలపు మండు టెండలో ఈ ఉపాధ్యాయులు అలాగే ఓపికగా తిష్ఠ వేసుకు కూర్చున్నారు. వీరిని కాపలా కాస్తూ పోలీసులూ అలాగే నిలబడ్డారు. గడచిన 46 గంటలుగా వీరు అలా కూర్చుని వున్నారు.

ఈ ఉపాధ్యాయుల సమ్మెపట్ల ప్రజలు నానాటికీ హెచ్చు సానుభూతిని ప్రదర్శిస్తున్నారు.

ఈ విధంగా రోడ్డుమీద తిష్ఠ వేసుకు కూర్చున్నవారి సంఖ్య రెండు వేలవరకు వుంటుంది.

ప్రభుత్వం తమ మొరాలకించి న్యాయం చేకూర్చేవరకు తాము యిలాగే తిష్ఠ వేసుకు కూర్చోదలచామని ఈ ఉపాధ్యాయుల ప్రతినిధి ఒకరు అన్నారు.

ఇప్పటికే ఈ వ్యవహారం చాలాదూరం వచ్చిందని, ప్రభుత్వం ఇంతలో తన వైఖరిని మార్చుకోబోవడంలేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు స్పష్టం చేశారు.

సమ్మె చేస్తున్న ఉపాధ్యాయులపట్ల సానుభూతి సూచకంగా కలకత్తాలోని బజారు, దుకాణాలు నేటికి మూసి వేయబడే వున్నాయి.

నిన్న నగరంలో పెక్కు వామపక్షాలవారు సమ్మె చేస్తున్న ఉపాధ్యాయుల కోరికలను బలపరచడానికి పెద్ద బహిరంగసభను జరిపారు.

ఈ సమ్మెను గురించి చర్చించడానికి ప్రతిపక్షం ప్రతిపాదించిన తీర్మానాలను కార్పొరేషన్ నిరాకరించడంతో కలకత్తా కార్పొరేషన్ నుంచి కాంగ్రెసేతరులైన కౌన్సిలర్లు "వాకౌట్" చేశారు.

ఉపాధ్యాయుల సమ్మెను బలపరుస్తూ, హౌరా కార్పొరేషన్ నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘానికి నేడు ఒక లేఖ వ్రాశారు.

రాజభవన్ సమీపంలో తిష్ఠ వేసుకు కూర్చున్న ఉపాధ్యాయులకు విద్యార్థుల వలంటీర్లు టీనీరు, మంచినీరు సరఫరా చేశారు. వీరి నుద్దేశించి ఉపాధ్యాయుల నాయకులు మైకులద్వారా ప్రసంగించారు. ఎండ తగులకుండా గొడుగులు వేసుకున్నారు.

దూరం బోయేవారు దగ్గరనుంచి ఈ ఉపాధ్యాయుల సహోద్యోగం … వసతులు చేయబడ్డాయి. విద్యార్థులు వారికి ఆహార పదార్థాలను అందచేశారు.

ఆలిండియా ఫిలిం ఫెడరేషన్

కొత్త అధ్యక్షునికి సన్మానం

మదరాసు, ఫిబ్రవరి 14 — ఇండియా ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షునిగా ఎన్నుకోబడినందుకు గౌరవ సూచకంగా నిన్న సాయంత్రం శ్రీ ఎస్. ఎస్. వాసన్‌ను దక్షిణ ఇండియా ఫిలిం వాణిజ్య మండలి వారు మైలాపూర్‌లోని ఫైన్ ఆర్ట్స్ క్లబ్‌లో విందు చేశారు.

మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. నారాయణయ్య ఇండియా ఫిలిం ఫెడరేషన్‌కు అధ్యక్షునిగా ఎన్నుకోబడినందుకు శ్రీ వాసన్‌ను అభినందించారు. 1933-34 లో ఫిలిం ఛేంబర్ అధ్యక్షునిగా ఆయన … దక్షిణాదినుంచి … ఎన్నికైన మొదటి ఫిలిం ప్రముఖుడు శ్రీ వాసన్. శ్రీ వాసన్ ఇప్పుడు అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డ ఇండియా ఫిలిం ఫెడరేషన్ స్థాపించబడి మూడేళ్ళు అయిందని, ప్రభుత్వంతో, పరిశ్రమను ప్రాతినిధ్యం వహించే ఏకైక సంస్థగా ఇది … ఫిలిం పరిశ్రమ నిపుణులు … శ్రీ వాసన్ దానిని విజయానికి నడిపించగలరని తాము విశ్వసిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమ శ్రీ వాసన్‌కు బాసటగా నిలవగలదన్నారు.

ఇటీవలనే కేంద్ర సినిమా బోర్డు ప్రాంతీయ సలహాదారుగా వున్న శ్రీ కె. శ్రీనివాసన్ ఫిలిం ఫెడరేషన్ కార్యదర్శిగా చేరినట్లు శ్రీ రామయ్య ప్రకటించారు.

ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి ఉపాధ్యక్షుడు శ్రీ టి. అశ్వత్థనారాయణ వాసన్‌ను అభినందిస్తూ, ఆయనతో తమ మండలి సర్వవిధాలా సహకరిస్తుందన్న వాగ్దానం చేశారు.

శ్రీ వాసన్ కృతజ్ఞత చెబుతూ ఇండియా ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షునిగా తన ఎన్నికకు అనేక విధాల తోడ్పడింది దక్షిణ ఇండియా ఫిలిం వాణిజ్య మండలి వారేనని అన్నారు.

ఈ మండలిలో తాను సభ్యుడనై వుండకపోతే, ఇండియా ఫిలిం ఫెడరేషన్‌కు తాను అధ్యక్షునిగా ఎన్నుకోబడి వుండే వాణ్ణి కానని శ్రీ వాసన్ అన్నారు. అందుకు ఈ మండలికి తాను కృతజ్ఞుణ్ణి అన్నారు.

ఫిలిం పరిశ్రమ సమస్యలు అనంతంగా వున్నాయని, తన అధ్యక్ష పదవి ఏడాది కాలంలోను ఈ సమస్యలన్నీ పరిష్కరించబడడం కష్టమని ఆయన అన్నారు. అయినా తాను పరిశ్రమకు నిరుత్సాహం కలిగించనన్నారు.

ఫిల్ముల నిడివికి సంబంధించిన నిబంధనలను గురించి చెపుతూ, తన అభిప్రాయం విమర్శకుల భావాన్ని అర్థంచేసుకోవడానికి ఈ దేశానికి ఆరేళ్ళు పట్టిందని శ్రీ వాసన్ అన్నారు. విమర్శకుల మాట అలావుంచి, పరిశ్రమను, ప్రజలను, ప్రభుత్వాన్ని కూడ తాను సంతృప్తిపరచవలసి వచ్చిందన్నారు. ఫిల్ములు ఎంత వినోదకరంగా వుండగలిగితే అంత నిడివిగా వుండవచ్చునన్నారు. నిడివిగల ఫిల్మును ఉత్పత్తి చేసే నిర్ణయాన్ని ప్రొడ్యూసరుకే విడిచిపెట్టాలి గాని, మరెవరికీ విడిచిపెట్టకూడదన్నారు. ప్రజలు దాన్ని ఆమోదిస్తే ఆమోదిస్తారు, త్రోసివేస్తే త్రోసివేస్తారు. ఫిల్ములను చూడవలసిందిగా ప్రజలు బలవంతపెట్టబడరుగదా. కాగా, ఫిల్ము నిడివిపై నిర్బంధానికి తన అభ్యంతరం అది పరిశ్రమ అభివృద్ధిని అరికడుతుందనేదే నని శ్రీ వాసన్ అన్నారు.

ఫిలిం ఉత్పత్తి ఒక కళ అని, దానిపై నిర్బంధాలు పనికిరావని ఆయన అన్నారు. ఫిల్ములు వినోదం మాత్రం కలిగించాలని లోగడ తాను చెప్పినదాన్ని కొందరు అపార్థం చేసుకొన్నారని ఆయన అన్నారు. 40 సంవత్సరాలనుంచి ఫిల్ములు ప్రజలకు వినోదాన్ని చేకూర్చేవిగానే వున్నాయన్నారు. ఈ పరిశ్రమ ప్రజలకిచ్చే "బోనస్" వినోదమేనన్నారు. ఫిలిం ఉత్పత్తిదార్లు విద్యాబోధకులు కారన్నారు. ఫిల్ము ఉత్పత్తిదార్లు విద్యాబోధకులైతే, విద్యమీద పన్ను లేదు కాబట్టి, ఫిల్ములపై పన్ను వుండకూడదన్నారు. ప్రజలు "నందనార్", "అవ్వయార్" వంటి చిత్రాలను కోరుతున్నారని శ్రీ వాసన్ అన్నారు.

"కాగా ఫిలిం నిర్మాతలు కేవలం వినోదం కల్పించేవారేనని నా అభిప్రాయం. నిజానికి ఎక్కువపక్షం ఫిలిములు లక్షల కొలది ప్రజల వినోదానికే నిర్మించబడుతున్నాయి. మనోవికాసం అనుషంగికం. ఇండియా నేడు ప్రపంచంలో ఫిలింలు నిర్మించే దేశాలలో అగ్రగణ్యమని నేను ధైర్యంగా చెప్పగలను. గడచిన 40 సంవత్సరాలుగా ప్రభుత్వంనుంచి ఏ సహాయం లేకనే ఫిలిం పరిశ్రమను దాని కార్యకర్తలే అభివృద్ధి పరచారు. ఈ పరిశ్రమలో … నష్టపడి పని చేసే వారున్నారు. ఈ కార్యకర్తలు ప్రజలకు మనోవినోదం కలిగించడమే కాక, … పన్ను చెల్లిస్తున్నారు. కాగా అధికారవర్గాలు ఈ పరిశ్రమ ఇప్పటి పరిస్థితిని పరిశీలించాలని కోరుతున్నాను. ఫిలిం నిర్మాతలు హెచ్చు లాభాలు సంపాదిస్తున్నారని మంత్రులు చెప్పడం సులభమే కాని, గడచిన పది సంవత్సరాలుగా భారతదేశంలోని బ్యాంకుల నుంచి అప్పు తీసుకోలేకపోతుండడం గమనించదగిన విషయం. ఇండియాలోని బ్యాంకులు ఫిలిం నిర్మాతలకు … బజానా ఇవ్వరు … లాభాలు సంపాదిస్తున్నారనడం అసలు సంగతులు తెలుసుకోకనే. ఫిలింపరిశ్రమలో పెట్టుబడి పెట్టినవారిలో నూటికి 90 మంది నష్టపడుతున్నారు. అయినా, నూటికి తొంభై మంది కొత్తవాళ్ళు దీనిలోకి దిగడం వల్ల ఈ పరిశ్రమ పెరుగుతూనే వుంది.

"తామేమో విద్యాదానం చేస్తున్నామని ఫిలిం నిర్మాతలు చెప్పుకోవడంలేదు. అది కేవలం వాదం కోసమే. నిజానికి వారు ప్రజలకు వినోదం కల్పించేవారే. వినోదపు పన్నులు మునిసిపాలిటీలు మొదట సర్కారు లపై విధించాయి. ప్రభుత్వాలు కూడా మేము కళాకారుల పని చేస్తున్నామని మాత్రం అంగీకరించాలి. ఫిలిం నిర్మాతలు విద్య, సంస్కృతి విషయక చిత్రాలనునిర్మిస్తే వాటిపై పన్ను విధించరాదు. విద్యాదాయకమైన ఫిలిములపై పన్ను విధించడం న్యాయంకాదు. వినోదచిత్రాలు విద్యాదాయకమైనవి కావని సంస్కృతిని ప్రతిబింబించవని విమర్శకులు అనడానికి అవకాశంలేదు. మనదేశంలో నిర్మించిన చిత్రాలు బాగులేవని విమర్శించడంగాని, మనదేశంలో చూపబడే విదేశ చిత్రాలతో పోల్చడంగాని ఉచితం కాదు. విదేశాలలోని పరిస్థితులు వేరు. ఇక్కడి పరిస్థితులు వేరు. ఇక్కడ "నేరాల చిత్రాలను" నిర్మించడం అసంభవం. మన దేశంలో నిర్మించబడిన చిత్రాల యోగ్యతను విమర్శించడం మానివేయాలి.

"ఫిలిం నిర్మాతలు వినోదదాయకులని సహోకమారు నొక్కి చెబుతున్నాను. వారు ప్రజలకు వినోదం కల్పించాలన్నది అందరూ అంగీకరించిందే. గడచిన 40 సంవత్సరాలుగా మనదేశంలో ఫిలింపరిశ్రమ చేసిన సేవను ప్రజలకు ఇచ్చిన "బోనస్" గా పరిగణించాలి. విమర్శకులు దీనికి ధన్యవాదాలర్పించాలి. లేక పోతే నిర్మాతలపై విధిస్తున్న పన్నును నిరసన తెలపాలి. ఫిలిం పరిశ్రమ ఏటా 12 కోట్ల పన్ను చెల్లిస్తున్నది. ఫిలిం పరిశ్రమ సాంఘిక పరిశ్రమ అని ఇండియా మంత్రి డాక్టర్ కేస్కర్ అన్నదానితో ఏకీభవిస్తున్నాను. కాని, ఈ పరిశ్రమను ప్రభుత్వం చేసిన సహాయం మేమెరిగి ఈ పరిశ్రమను … ఎరిగిలించాలని కోరుతున్నాను."

ఫిలిం ఫెడరేషన్‌లో సభ్యులు ఎన్నుకొనే … సభ ఇది … అయ్యా ఖండించారు.

శ్రీ టి. వి. సుందరంగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

"మన నదీ జలాల సక్రమ వినియోగంద్వారా రాష్ట్రానికి సుభిక్షం సాధించాలి"

— శ్రీ సంజీవరెడ్డిగారి అభిభాషణ

నగరి, ఫిబ్రవరి 15 — "ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే రెండు ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభం కావడం ప్రశంసనీయం. వ్యర్థమౌతున్న మన నదీజలాలను సద్వినియోగం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని 'అన్నపూర్ణ'కు నిలయంగా చెయ్యాలి" అని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు స్వర్ణముఖి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సందర్భంలో చెప్పారు.



స్వర్ణముఖి ప్రాజెక్టు స్థలాన్ని తెలిపే మ్యాపు

స్వర్ణముఖి ప్రాజెక్టు శంకుస్థాపనోత్సవ వార్త ఆంధ్రపత్రిక నిన్ననే ప్రకటించింది. దాని వివరాలు ఇలా తెలుస్తున్నవి.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి శ్రీ కె. ఆర్. … స్వామి రెడ్డిగారి నాయకత్వాన … నీటి వనరుల గురించి ఒక మెమోరాండం సమర్పించబడింది. శ్రీ పి. వై. … స్వామి మొదలిగారి నాయకత్వాన … గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయించవలసిందిగా ఒక వినతిపత్రం సమర్పించబడింది. తర్వాత వివిధ సంస్థల తరఫున రైతులు అనేక వందలమంది మంత్రికి పెక్కు వినతి పత్రాలు సమర్పించారు.

మంత్రి వినతిపత్రాలు స్వీకరించి, పత్రాలు సమర్పించినవారు చెప్పిన సంగతులు సావధానంగా విని, ఉచిత రీతిని సమాధానమిచ్చారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని మేళతాళాలతో రహదారి బంగళా వద్దనుంచి ఒకటి రెండు ఫర్లాంగుల దూరంలోవున్న స్వర్ణముఖి ప్రాజెక్టు స్థలానికి తీసుకొని వచ్చారు.

మంత్రి మొట్టమొదట స్వర్ణముఖి ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ ఉపన్యసిస్తూ సభికులకు మంత్రి గారిని పరిచయం చేశారు.

తర్వాత శ్రీ ఎ. బలరామరెడ్డిగారు కాళహస్తి ప్రజల తరఫున స్వాగతం చెబుతూ ఇలా చెప్పారు:

"ఇరవై ఏడు సంవత్సరాలనుంచి దుర్భిక్షానికి గురి అయిన ఈ తాలూకాకు నేటి స్వర్ణముఖి ప్రాజెక్టు శంకుస్థాపనోత్సవంతో ఒక నూతనశకం ప్రారంభమయింది. 1946 వ సంవత్సరంనుంచి నేను కన్న కలలు ఈనాడు ఫలించినవి. ఇందులకు తాలూకా ప్రజలందరూ కృతజ్ఞులు. ఈ స్కీమువల్ల 7,100 ఎకరాలకు లాభం కలుగునున్నట్లు ప్రస్తుతం లెక్కలు తయారు చేయ్యబడినవి.

"జనవరి 19 వ తారీఖున చీఫ్ ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యరుగారు ఈ తాలూకాలో పర్యటించిన సందర్భంలో ఆనకట్ట ఎత్తును పెంచవలసిందిగా కోరాగా, వారు వెంటనే తగు చర్యలు తీసుకొని ఆనకట్ట ఎత్తును మరి మూడు అడుగులను పెంచవలసినట్లు ఏర్పాట్లు చేసినందులకు వారికి తాలూకా ప్రజలందరి తరఫున వందనములు సమర్పించారు.

"కాళింగి స్కీము కూడా త్వరలో ప్రారంభం కాగలదు. ఈ ప్రాంతంలో కొన్ని మెట్టప్రాంతాలు ఉన్నవి. అటువంటి ప్రదేశాలు ఆంధ్రదేశంలో మరెక్కడా ఉండవని నా అభిప్రాయం. సమితి ఆదాయం చాల తక్కువగా వున్నందువల్ల ఎక్కువ పనులు చేయలేకపోతున్నాను. మల్లినుడుగు, చెంబేడు ప్రాంతాలకు ఎక్కువ మేళ్ళు చేస్తున్నారని కొందరభిప్రాయపడుతున్నారు. అలా అనుకోవడం పొరపాటు. అన్ని ప్రాంతాలకు … చెయ్యవలసి ఉంది. జమీందారీ గ్రామాలలో కొన్ని వందల చెరువులు మరమ్మతులు లేక పాడుపడి వున్నవి. వాటి మరమ్మతులు చెయ్యడం అత్యవసరం. రైతులు కొంత ఓపికపడితే వారినాటికి అవసరములైన పనులన్నీ పూర్తికాగలవు."

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంకుస్థాపనోత్సవం చేస్తూ ఇలా ఉపన్యసించారు.

"ఈ స్కీమును గురించి శ్రీ టి. టి. ఎస్. తాతాచారి, శ్రీ నాదమునిరెడ్డిగారు చాలా శ్రద్ధ తీసుకొని పనిచేశారు. వారికి నా సంపూర్ణ అభినందనలు అర్పించవలసి వున్నది.

"ఇది నిజానికి పెద్ద స్కీముగాను చిన్నదే. విజయవాడ వద్ద కృష్ణానదిపై రెగ్యులేటర్ కట్టడానికి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు శంకుస్థాపనోత్సవం జరిపారు. అది ఆంధ్రదేశానికే పెద్ద స్కీము. దానివల్ల ఆంధ్రదేశానికి కలిగే ప్రయోజనం చాల హెచ్చు. దీనికి 2 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించబడుతున్నది. 11 లక్షల ఎకరాలకు నీరు సరఫరా అవుతున్నది. మన రాష్ట్రంలో అది ఒక పెద్ద స్కీము.

"మనం రాష్ట్రం వచ్చిన అనతి కాలంలోనే యింతంత పెద్ద పెద్ద స్కీములను మనం తలపెట్టడం ప్రశంసించవలసిన విషయం. ముఖ్యంగా మన రాష్ట్రంలోని నదులలోని నీరు వృథాగా సముద్రంపాలు కాకుండా ఆనకట్టలు కట్టించి, వాటివల్ల ఎక్కువ ప్రయోజనాలు పొందాలి. ఇప్పటి స్వర్ణముఖి ప్రాజెక్టు పని ప్రారంభించి ఇప్పటికి రెండు నెలలైనది. నేడు శాస్త్రోక్తంగా మాత్రమే శంకుస్థాపనోత్సవం జరుపబడింది. ఈ ప్రాజెక్టుపని ఏడెనిమిది నెలలలో పూర్తి కాగలదని ఇంజనీర్లు తెలియజేస్తున్నారు. ఇంత శీఘ్రంలో ఇంజనీర్లు వాటిని పూర్తిచేసి యివ్వడంలో మనందరం వారిని అభినందించవలసి వున్నది.

"నాడు భగీరథుడు గంగను ఆకాశంనుంచి అవనిమీదికి దింపి ప్రజోపకారం చేశాడు. నేడు మనం పాతాళంనుంచి నీరు తెప్పించగల భగీరథులు కావాలి.

"నేను ఈ తాలూకానుంచి అసెంబ్లీ సభ్యునిగా ఎన్నుకోబడిన సంగతి మీకందరికీ తెలును. అప్పట్లో - అంటే ఎన్నికల సందర్భంలో ప్రచారం జరిగినప్పుడు నేను ఎవరికీ గాని ఎట్టి హామీలు ఇవ్వలేదు అందువల్ల నా మిత్రులకు చాల నిరుత్సాహం కలిగింది. అప్పట్లో కొందరు మిత్రులు ఈ స్వర్ణముఖి ప్రాజెక్టు ప్రసక్తి తీసుకొనివచ్చారు. అటువంటివి నా దగ్గర తీసుకొనివస్తే మీరు నాకు వోట్లు యివ్వద్దని ఖచ్చితంగా చెప్పివేశాను. అయితే, ఆఖరుకు మీకు నా శక్తివంచన లేకుండా సాయపడతానని మాత్రం చెప్పాను.

"విద్యుచ్ఛక్తి చాల అవసరం. తుంగభద్రనుంచి, కడప కాలువనుంచి రాయలసీమకు ఎక్కువ సౌకర్యాలు ఏర్పడే సూచనలున్నాయి. రాయలసీమలో అన్ని జిల్లాలకంటే ఒక్క చిత్తూరు, అనంతపురం జిల్లాలకు … కాళహస్తి … నుంచి గాని, మరి ఎందు నుంచి గాని … రెండు మూడు మాసాలలో విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదు. మా చీఫ్ ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ చాలా సమర్థులు. … మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్థికంగా సహాయపడాలని కోరుతున్నాం. 5 కోట్ల రూపాయలు యివ్వమన్నారు. నేను 10 కోట్ల రూపాయలు యివ్వమని అడిగి వున్నాను."

ప్రతి మానవునికి పెద్ద ఆశయాలు వుండడం మంచిదని, చీఫ్ ఇంజనీరు కావడం కష్టం కాని ఏ డిగ్రీలు లేకుండా పొందగలిగింది మంత్రి పదవే అని ఛలోక్తిగా అన్నారు.

ఉపముఖ్యమంత్రి యింకా ఇలా అన్నారు:

"మంత్రి పదవులు శాశ్వతం కావు. మంత్రిపదవులలో వున్నప్పుడు ఇటువంటి మంచి పనులు చేసి వెళ్ళాలి. మనకు ముఖ్యంగా దైవబలం కావాలి. మానవుడు ఎన్ని ప్రయత్నాలు చేసినా దైవబలం లేనిదే ముందుకు పోలేడు. నా ఎన్నికల సందర్భంలో ఒక గ్రామంలో ఒక మంచి నీరు బావి కావాలని అడిగారు. ప్రస్తుతం నాకు ఆ గ్రామంపేరు జ్ఞాపకంలేదు. పాపం ఆ గ్రామంలో నిజంగా ఒక్క బావి కూడా లేనిమాట నిజమే. ఒక్కసారి ఈ తాలూకా మొత్తం తిరిగి నా వల్ల సాధ్యమైనంతవరకు సాయపడగలనని మాత్రం హామీ యిస్తున్నాను.

"అసెంబ్లీలో కూడ కొందరు ప్రశ్నించారు, మీరు ఎన్ని పర్యాయాలు కాళహస్తికి వచ్చారు అని. వారికి నేను సరియైన సమాధానాలు యిచ్చాను.

"ఆంధ్రరాష్ట్రం మొత్తంమీద బాగుపడితేనే మనకు మేలు. ఆంధ్రరాష్ట్రం ప్రారంభంలో స్వర్ణముఖిని ప్రారంభించుతుంది. … స్వర్ణముఖి నది శ్రీకాళహస్తి … వున్నది. … మన రాష్ట్రంలో ప్రవహించే ఎన్నో నదుల నీరు వృథాగా సముద్రంపాలు కాకుండా ఆనకట్టలు కట్టించి రాష్ట్రాన్ని అన్నపూర్ణ నిలయంగా చెయ్యాలి.

"గ్రామాలలో ముఖ్యంగా ఐకమత్యం అవసరం. లేనిపోని తగాదాలు పెట్టుకోకుండా వుంటే లాభం చేకూరు. మీ క్షేమం మీ చేతులలో వుంది."

స్వాగతోపన్యాసం

అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ శేషాచలంగారు సభ్యులకు స్వాగతం చెబుతూ ఇలా తెలియజేశారు:—

"ఆంధ్రరాష్ట్రంలోని ఈ ప్రాంతమునకు, ప్రత్యేకించి చిత్తూరు జిల్లాకు, అతి ప్రధానమైన స్వర్ణముఖి ఆనకట్ట ప్రారంభోత్సవ సందర్భమున పబ్లిక్ వర్క్స్ శాఖ ఉద్యోగుల సిబ్బంది పక్షమున మీకు స్వాగతం యిచ్చుచున్నాను.

"ఈ ఆనకట్ట స్వర్ణముఖి నదిపై నిర్మింపబడును. స్వర్ణముఖి, శేషాచల పర్వతముల దక్షిణ శిఖరములలో జన్మించు పవిత్రమైన నది. అది చంద్రగిరి, కాళహస్తి, తాలూకాల గుండ ప్రవహించి బంగాళాఖాతమున కలియుచున్నది. ఈనది ఈశాన్య నైరుతి ఋతుపవనములనుండియు లాభమును పొందుచున్నది. అయినను, ఈ నదిలో వరదలు విస్తరించి రోజులకొలది యుండవు. ఈ ప్రాంతమున విరివిగనున్న వర్షాధారపు చెరువుల సహాయమున వ్యవసాయము సాగుచున్నది. అందులో కొన్ని చెరువులు మాత్రమే ఏటికాలువలమీద ఆధారపడియున్నవి. వరదలు చప్పున తగ్గిపోవుచుండుటవలన, ఈ ప్రాంతపు చెరువులకు నీటిసరఫరా చేయుచున్న ఈ కొద్ది ఏటికాలువలనుండియు తగినంత ప్రయోజనమును సాధించుటకు వీలులేకున్నది; సాగు నీటి వసతులను వృద్ధి చేయవలసిన అవసరమెంతయైన నున్నది. … ఆరేళ్ళ సంవత్సరములనుండి వర్షములు లేకపోవుట వలన పరిస్థితి మరింత విషమించినది. ఆనకట్టలు మొదలగువాని మూలమున ఏటి నీటిని సద్వినియోగం చేసికొనవలసిన యవసరము ఎంతయేని కలదు.

"ఈ ప్రణాళికను అమలు జరుపుటకు ముందు అనేక పథకాలను … చూడగా అత్యుత్తమమగు … ప్రయోజనకారిగాను ఎంచి ఈ కార్యక్రమము ప్రారంభింపబడినది. … ఆనకట్ట ప్రదేశము … చెంబేడు కాలువకు 550 అడుగుల ఎగువ వున్నది.

"1948 వ సంవత్సరం ఏప్రిల్ 28 వ తేదీని జారీ అయిన జి. ఓ. నెంబరు 1487 యం. యస్. పి. డబ్ల్యు. లో మంజూరు చేయబడిన సిబ్బంది ఈ ఆనకట్ట నిర్మాణమునకు సంబంధించిన ఆయవ్యయములన్నింటిని పరిశీలించి ప్రణాళికలను, అంచనాలను నివేదించగా, 1952 మే 29 వ తేదీగల జి. ఓ. యం. యస్. నెంబరు 2345 పి. డబ్ల్యు. లో ప్రభుత్వమువారు నిర్మాణమునకుగాను 6,47,065 రూపాయలు మొత్తం మంజూరు చేసినారు.

"ఈ ప్రణాళిక ప్రకారము 726½ అడుగుల పొడవుగల బెడ్ రెగ్యులేటరు నిర్మింపబడును. దానిమధ్యభాగము 506½ అడుగుల పొడవున 3 అడుగుల జారుడు తలుపులు (షాలింగుషట్టర్లు) అమర్చబడును. ఈ ఆనకట్టకు కుడిప్రక్కన ఒక పెద్దతూము కట్టబడును. వీనికి 7 అడుగుల పొడవు 4 అడుగుల ఎత్తుగల ఆయకట్టు తూముండును. ఈ పెద్దతూము గుండా … తూములు ఆనకట్టలో … అడుగులతో కట్టబడును. పెద్దతూము నుండి ఒక కాలువ త్రవ్వి, … కాలువను కలుపుదురు. … ఈ ప్రణాళికలో భాగములుగా యున్నవి. అప్పుడు చెంబేడు కాలువ ఎక్కువ జల ప్రవాహమును కొనిపోగలదు. ఈ ప్రణాళిక వలన 7, 8 కాలువలక్రింద … చెరువులు లాభమును పొందగలవు.

"మొత్తం పారుదల విస్తీర్ణము 7056 లేక 7100 ఎకరములు. … చెరువులు నింపి, ప్రవహింపజేసి … చెరువులను కూడా … లభించగలదు. ఈ పథకం క్రింద 710 ఎకరముల భూమికి నీరు సరఫరా అవును. 8,75 000 రూపాయల ఖరీదు చేయు 3,500 బస్తాల బియ్యం దీని మూలముగ లభించగలదు.

"ఈ ప్రణాళిక సంపూర్ణ ప్రయోజనము ఈ ప్రాంతీయులు అతి త్వరలోనే పొందగలరని ఆశించబడుతున్నది."

నేటి ఉత్సవానికి వందలమంది స్త్రీలు పురుషులు వచ్చి పాల్గొన్నందుకు … మంత్రిగారు తమ ఉపన్యాసాన్ని ముగించారు. ఉత్సవం 11 గంటలకు ముగిసింది.

కాళహస్తికి ఒకటి రెండు ఫర్లాంగుల దూరంలో నిర్మిస్తున్న స్వర్ణముఖి ప్రాజెక్టు వద్ద ఈ ఉత్సవం ఏర్పాటు చేయబడింది. అచ్చట ప్రత్యేకంగా నిర్మించబడిన పందిరిలో శోభాయమానంగా రంగురంగుల కాగితాలతోను పచ్చ తోరణాలతోను అలంకరించబడిన పందిరిలో ఈ మహోత్సవం జరుపబడింది. నేటి మహోత్సవానికి ఇంజనీర్లు, జిల్లాలోని శాసనసభ్యులు, అధికారులు అనధికారులు ప్రముఖులు, చిత్తూరు జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ ఎస్. పి. వెంకటరామానాయుడు గారు, రైతులు, స్త్రీలు కొన్ని వేలమంది పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిగారికి శ్రీ ఎ. బలరామరెడ్డిగారు విందు చేశారు. విందులో పెక్కుమంది ప్రముఖులు పాల్గొన్నారు. కాళహస్తినుండి మంత్రిగారు … గంటలకు బయలుదేరి కారులో చెన్నపురి వెళ్ళారు.

ప్రాజెక్టు పని చురుకుగా సాగుతున్నది. శ్రీయుతులు ఎస్. సత్యనారాయణ, డబ్ల్యు. వి. రామారావు (ఇంజనీర్లు), గార్ల ఆధ్వర్యాన పని జరుగుతున్నది. నేడు ఉత్సవంలో పాల్గొన్న ప్రజల ముఖాలు ఉత్సాహంతో కళకళలాడుతున్నవి.

శ్రీ సంజీవరెడ్డిగారు కాళహస్తి నియోజకవర్గం అసెంబ్లీ సభ్యులు కాబట్టి ఈ తాలూకాలోని రైతాంగమే గాక యితర సంస్థలవారు వందలాదిగా వచ్చి తమ కోర్కెలను విన్నవించుకొంటూ వినతిపత్రాలు సమర్పించారు. మంత్రిగారు వారి వినతిని సావధానంగా విని తగురీతిని సమాధానమిచ్చారు.

చెరువు పేరు	ప్రస్తుతపు సాగుబడి విస్తీర్ణము (యకరములలో)	ఎక్కువ సాగుబడి కానున్న విస్తీర్ణం (యకరములలో)
ఎగువ కొణాతనేని చెరువు	311.46	140.00
దిగువ కొణాతనేని చెరువు	244 03	35 00
సురుపలపాలెం చెరువు	113 42	50.00
నెలంబల్లి చెరువు	363 09	100.00
లింగమనాయుడిపల్లి చెరువు	200 00	30.00
ఈతల రేగడి చెరువు	214 45	57.90
పుంబాక చెరువు	759.95	200 44
చెంబేడు చెరువు	1502 18	502.77
పెళ్ళకూరు చెరువు	511.57	150.00
పెద్ద కన్నలి చెరువు	1270 00	....
మొత్తం	5790.15	1266.10

మదరాసు లాకాలేజి ఆంధ్ర విద్యార్థి సమితి

మదరాసు, ఫిబ్రవరి 8 — మదరాసు లాకాలేజి, ఆంధ్ర విద్యార్థి సమితివారు మదరాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ పి.వి. రాజమన్నార్ గారి సమక్షాన ఫిబ్రవరి 8 వ తేదీని మ్యూజియం థియేటర్ లో శ్రీ డి. నరసరాజుగారు రచించిన నాటకం అను నాటకాన్ని ప్రదర్శించారు.

ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు, ఆంధ్ర ఉద్యోగులు తదితర ప్రముఖులు ప్రదర్శనానికి హాజరయ్యారు.



లేఖలు

ధాన్యం లెవీ

ఆర్యా!

"ఆంధ్ర ప్రభుత్వం ఈ నెల ఆరవ తేదీ జారీచేసిన ఉత్తర్వు ప్రకారం ఆంధ్రదేశంలోని మిగులు జిల్లాలలో పది ఎకరాలు, అంతకు మించిన భూవసతి కలిగి వున్న పట్టాదారుల వద్దనుంచి, సాగులో వున్న ప్రతి ఎకరం మాగాణికి రెండు బస్తాలు 4 మణుగులు చొప్పున నిర్బంధ లెవీ వసూలు పద్ధతిని ప్రవేశపెట్టడం, రైతులను లేనిపోని బాధలకు నిర్బంధంగా లోను చేయడమే.

అన్ని మిగులు జిల్లాలలోను, సాధారణంగా, డిసెంబరు ఆఖరుకు, లేదా జనవరి మొదటి వారాంతానికి వరి పంటల నూర్పుడు పూర్తి అయినవి. రైతులవద్ద ధాన్యం వున్నప్పుడు, ప్రభుత్వం 'లెవీ' పద్ధతి ప్రకారం వారు ధాన్యాన్ని సమర్పించ గలిగినప్పుడు ప్రభుత్వం 'లెవీ' అమలుజరుపబడదని, రైతులు తమకు ఇష్టం వచ్చినవారికి తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని ప్రకటించారు.

ఇల్లు చేరిన ధాన్యాన్ని వెంటనే, అమ్మకపోతే తమ జీవితావసరాలను తెంచేర్చుకోలేని కొంత బీదరైతులు తమకు ఇష్టం వచ్చినప్పుడు ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే లెవీ పద్ధతులను దృష్టిలో పెట్టుకొని, తమ ధాన్యాన్ని నిలవ బెట్టుకొనడానికి శక్యంకాదు కనుక, నూటికి సుమారు డెబ్భైమంది రైతులు గ్రామాలలో, తమ ధాన్యాన్ని ఫ్యాక్టరీలకో, లేక సొంత వ్యాపారస్థులకో విక్రయించి, ఆ పైకాన్ని కూడా తమ నిత్యావసరాలకు వినియోగించుకొన్నారు.

ఒకటిన్నర నెలల తరువాత ఇప్పుడు ఆంధ్రప్రభుత్వం ఈ 'లెవీ'పద్ధతిని ప్రవేశపెట్టడంలో, రైతులు ఏ విధంగా ప్రభుత్వ కోటాను సమర్పించగలరో తెలియకున్నది.

తమవద్ద మిగులుగా వున్న ధాన్యము కంటె అప్పుడే విక్రయించిన రైతులు, ప్రస్తుతం సొంత వ్యాపారస్థుల దగ్గర ఎక్కువ ధరకు, బ్లాక్ మార్కెట్టు ధరకు కూడా కొని వారు ప్రభుత్వానికి తక్కువ ధరకు, 'లెవీ' ప్రకారం, ఇయ్యవలసిన ధాన్యాన్ని భర్తీ చేయాలా? ఈ 'లెవీ' పద్ధతినే, ప్రభుత్వం ముందుగా తలపెట్టి, ప్రవేశపెట్టి వుంటే, బీదరైతులు ఇన్ని బాధలకు గురికావలసిన కారణం వుండేది కాదు.

ఇకముందైనా, ఆంధ్ర ప్రభుత్వం, అమలు చేయబోయే క్రొత్త పద్ధతియందు రైతులకు సమాధానించేలాగు వుంటాయని ఆశిస్తున్నాను.

—బి. రాజగోపాలరెడ్డి,
ప్రొద్దుటూరు, 12.2.54.

ఆంధ్రప్రభ ప్రకటన

కడపజిల్లా, ముద్దనూరులో తన బాధ్యత మీద 16.2.54 నుండి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు శ్రీ టి. వి. లక్ష్మయ్య బదులు, న్యూస్ ఏజంటు, శ్రీ చవటపల్లి సుబ్రహ్మణ్యం చెట్టి ఏజంటుగా నియమింపబడెను.

శ్రీకాకుళంజిల్లా, బొబ్బిలిలో తన బాధ్యతమీద 1..2.54 నుండి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు శ్రీ రావిరాజు బాపిరాజు బదులు బొబ్బిలి, వెలమవీధిలోని న్యూస్ ఏజంటు, శ్రీ కోటగిరి గోపాలరావు ఏజంటుగా నియమింపబడెను.

కావలెను

ఒరిగి పూరు (...రైల్వేలో) "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "దినమణి", "దినమణి కదిర్", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లను అమ్ముటకు ఏజంటు కావలెను.

మేనేజరు,
"ఆంధ్రప్రభ", మద్రాసు.

Alembic
గ్లైకోడిన్ టెర్ప్ వసాకా
• నమ్మకమైన దగ్గు మందు

సౌందర్య పోషణకై ప్రతిసారి మీరు కూటికూరా CUTICURA ను వాడండి
సువాసన గల, ఔషధ యుక్తమైన ఈ సబ్బును టాయిలెట్‌గా కూడా వాడవచ్చు
ఇది చర్మాన్ని సంపూర్ణంగా శుభ్రపరిచి, చర్మంమీది మచ్చలను త్వరలోనే నివారిస్తుంది.

555
కూటికూరా సోప్
CUTICURA SOAP

పాలకొల్లు మునిసిపల్ బడ్జెటు ఆమోదం

ప్రభుత్వం నుంచి లక్షన్నర అప్పుకు అభ్యర్థన

పాలకొల్లు, ఫిబ్రవరి 5—పాలకొల్లు మునిసిపలు కౌన్సిలు చెయిర్మన్ డాక్టరు పోలిశెట్టి వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమై రివైజ్డు బడ్జెటును, 1954-55 బడ్జెట్టు అంచనాలను ఆమోదించింది. 16 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరైనారు.

ప్రారంభంలో శ్రీ బంగారు అప్పారావు, బంగారు విశ్వనాథం, కేసా సూర్యనారాయణ మూర్తి, గాదె వెంకట రామయ్య, ఆభోతుల రామన్న గార్లు కలిసి బడ్జెటు రిపోర్టు సరిగా అర్థమగునట్లు పంచకుండా వున్నందున సరియైన కాపీలు యిప్పించి ఒక వారంలో బడ్జెటు మీటింగు నాయిదా వేయాలని ప్రతిపాదించగా 5-11 వోట్లతో తీర్మానం ఓడిపోయింది. తర్వాత బడ్జెట్టును చర్చించి ఆమోదించారు.

1954-55 సంవత్సరం ప్రారంభంలో లోటు రు. 57,103 లు, ఆదాయం రు. 2,92,162 లు, ఖర్చు రు. 2,54,256 లు. కాగా, 1954-55 సంవత్సరిముగను లోటు రు. 19,197 లుగా బడ్జెటులో చేర్చబడింది.

1953-54 సంవత్సరములో హైకోర్టు డిపార్టుమెంటువారికి తాగునీళ్లు వేసినందుకు చెల్లించవలసినది. రు. 12,183 లు, పి. డబ్ల్యు. డి. వారికి దిగమ్రు కాలవ రివిట్ మెంటు రు. 5,692 కు మొత్తం రు. 17,875 చెల్లించుట ఆపుచేసి ఆ మొత్తం క్రొత్త మరమ్మతుకు రు. 10,000 లు, పాకీపనివారికి యింట్ల అద్దె అలవెన్సు 1-4-53 లగాయతూ రు. 7,875 లు చెల్లించడానికి తీర్మానించారు.

1953-54 సంవత్సరం లోటు రు. 57,103 లు, నీటిపన్నుల అక్కౌంటులో వున్న నిల్వనుంచి మార్చుకొనుటకు ప్రభుత్వం అనుమతించాలని కోరుతూ తీర్మానించారు.

పన్నుల విషయంలో జనరల్ టాక్సు అక్కౌంటునుంచి 5 1/8% నీటి సరఫరా అక్కౌంటునుంచి 5% స్కావెంజింగు అక్కౌంటునుంచి 1% అర్థ సంవత్సరిమునకు మార్పు చేసుకొనుటకు అనుమతి కోరుతూ తీర్మానించారు. ఇందువల్ల రు 52,906 లు ఆదాయంవస్తుంది.

1954-55 సంవత్సరానికి రు. 1,50,000 లు అప్పుగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈవిషయమై ప్రభుత్వంవారితో మాట్లాడుటకు చెయిర్మన్‌ను, కమీషనరును కౌన్సిలరు శ్రీ బోడిశెట్టి నూర్యారావుగారిని రాయభారం పంపుటకు తీర్మానించారు.

ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 1—ప్రొద్దుటూరు పురపాలక సంఘ జరూరు సమావేశం నేటి ఉదయం చెయిర్మన్ శ్రీ జూటూరు వెంకటసుబ్బయ్య శ్రేష్ఠి గారి అధ్యక్షతన జరిగింది. రు 1911.5 లకు మునిసిపల్ ఆస్పత్రి ఇండెంటును మంజూరు చేశారు.

నూతనంగా బిల్డింగ్సు ఇన్‌స్పెక్టరును నియమించే వరకు ప్రస్తుతపు టౌను ప్లానింగ్ బిల్డింగ్ సూపర్‌వైజర్ పదవీకాలాన్ని పొడిగించుటకును, ప్రస్తుతము పనిచేస్తున్న ఇద్దరు బిల్ కలెక్టర్ల పదవిని మరొక సంవత్సరంపాటు పొడిగించుటకు కూడా ఆమోదించారు.

లైటింగు పన్ను 1954-55 సంవత్సరం నుంచి విధించడానికి కౌన్సిలు సమ్మతించారు.

పన్నుల వసూలు విషయమై ఎక్కువ శ్రద్ధ జూపవలెనని, కాలవిలంబం జరిగిన పక్షంలో కౌన్సిలర్లను సర్‌చార్జి చేయవలసివచ్చునని జనాబ్ సయ్యద్ ఖాసింగారు సూచించారు.

కడపలో శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్‌లో 17 వ తేదీ బుధవారము ఉదయం 10 గంటలకు జిల్లా నిర్మాణ కాంగ్రెసు సభను శ్రీ ఆర్. నుల్లికార్జున రెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రరాష్ట్ర ఉపప్రధాన మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సభను ప్రారంభిస్తారు.

తెలుగునాడు

తాడిపత్రి అయినకలేటి సాయంత్రం స్థానిక హైస్కూలు ఆవరణలో శ్రీ యోగాకేంద్రం ఉన్నతి ప్రాథమిక పాఠశాలలోను శ్రీ రామానందయోగిగారు యోగ ప్రదర్శనం గావించారు. న్యాయవాదులు, పెద్దలు, పుర ప్రముఖులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, పాలకవర్గం సుమారు 3000 మంది ప్రదర్శనానికి హాజరయ్యారు. శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డిగారు యోగిగార్ని పరిచయంచేసి, శ్రీ యోగిగారు పతంజలి యోగశాస్త్ర విద్యలో గడించిన అనుభవాలను, వారి జీవిత చరిత్రను వివరించి చెప్పారు. తర్వాత శ్రీ యోగిరాజు పతంజలి యోగసాధన ఫలితంగా తాము గుండెను ఆపుచేయగలనని చెప్పి, ప్రదర్శనం వచ్చిన డాక్టర్లచే పరీక్ష గావించారు. నౌళి, ఉడ్యాణి, గజకరణి, శతి, ధౌతి, రేచక, పూరక, కుంభకాలు మొదలగువాని ప్రదర్శించి, వాటి ఫలితాలను మానవుడు ఏ విధంగా పొందగలడో, తెలియజేశారు. తరువాత పురపాలక సంఘ సభ్యులు శ్రీ యోగిగారికి పుర ప్రజల తరఫున ఖాదీ వస్త్రాలంకృతులం జేశారు.

రేపల్లె పంచాయతీబోర్డువారు మట్టిరోడ్డు ముందుగా వేయుటకు 36 వేల రూపాయలు మంజూరుచేసి పని ప్రారంభించారు. ఈ పని అతిత్వరగా జరగడానికి లారీలతో రాత్రింబగళ్ళు మట్టితోలించి చాలా వరకు రోడ్డు పూర్తిచేశారు.

• • •

రేపల్లెలో ఈ మధ్య మశూచి ఉధృత రూపాన్ని ధరించిన కారణంవల్ల స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. అంకారావు గారు పట్టణంలో 2,500 మందికి టీకాలు వేసి, మురుగు ప్రదేశాలలోను రహదారుల మీదను ఆరోగ్య సంబంధమైన చర్యలు శ్రద్ధగా తీసుకొన్నమీదట ఇప్పటికి మశూచి పూర్తిగా తగ్గిపోయింది.

గుంటూరు ఆంధ్ర రాష్ట్రంలోని మోటారుబంక్ యజమానులు, ఆటోమొబైల్ అసోసియేషన్ సభ్యులు గత బుధవారంనాడు శ్రీ కె. వి. రెడ్డి గారి అధ్యక్షతను ఇక్కడ సమావేశమై ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా 'ఆటో మొబైల్ అసోసియేషన్' ఏర్పాటు చేయాలని నిశ్చయించి, ఈ విషయం పరిశీలించి తగు సూచనలు చేయడానికి ఒక ఉపసంఘాన్ని నియమిస్తూ తీర్మానించారు.

కురుమద్దాలి గతవారం గుడివాడ డిప్యూటీ కలెక్టర్ శ్రీ సి. రామలింగేశ్వరరావుగారి అధ్యక్షతన హరిజనోత్సవం జరిగింది. శ్రీ గుర్రపుపల్లి రామబ్రహ్మం, తిరువళ్ళూరి వెంకయ్యదాసు, తాడిశెట్టి వీరాంజనేయులు మొదలగువారు మాట్లాడారు. మద్యనిషేధ శాసనం వల్ల తమ సంసారాలు బాగుపడ్డాయనీ, ఈ శాసనం అమలులో వుండడం ఈ శ్రేయమని హరిజనులు కలెక్టరుగారు ప్రశ్నించగా చెప్పారు.

గుడివాడ స్థానిక న్యాయవాదులు శ్రీ అల్లూరి ధర్మారావుగారి అధ్యక్షతను సమావేశమై, మద్యనిషేధ చట్టం అమలులో అంతకాలం ప్రజల జీవిత పరిమాణం ఏమీ బాగుపడ లేదని, పోగా అవినీతి ఎక్కువయిందని, కాబట్టి దానిని రద్దుపరచడం న్యాయమని ప్రభుత్వానికి సలహా యిస్తూ తీర్మానించారు. శ్రీ యం. యస్. రాయ్ గారిమృతికి సంతాపం వెలిబుచ్చారు. గుడివాడ సబ్ కోర్టు 3 వ వార్షికోత్సవం జరుపుటకు నిర్ణయించారు.

•

భారతి సమితి నూతన కార్యవర్గంగా అధ్యక్షుడు శ్రీ తిపిరేన్ని వెంకటసుబ్బయ్య, కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గామల్లిఖార్జున రావు, కోశాధికారి శ్రీ జాస్తి వెంకట నరసయ్య, సంయుక్త కార్యదర్శులు శ్రీరాం [illegible] బ్రహ్మకవి, శ్రీ కొత్త భావయ్యచౌదరి గార్లను ఎన్నుకొన్నారు.

తాడేపల్లిగూడెం బోర్డు హైస్కూలు

అష్టమ వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 10—బోర్డు హైస్కూలు అష్టమ వార్షికోత్సవం 9 వ తేదీన పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరు జిల్లా బోర్డు ప్రెసిడెంటు అయిన శ్రీ జి వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతను జయప్రదంగా జరుపబడింది.

జిల్లాబోర్డు మాజీ అధ్యక్షులు పతాకోత్సవం చేశారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ సింహాద్రి సుబ్బారావు గారు స్కూలు నివేదికను, భవన నిర్మాణ సంఘ నివేదికను దాని కార్యదర్శి డాక్టరు తేతలి సత్యనారాయణమూర్తిగారు చదివారు. పెదప జిల్లా విద్యాశాఖాధికారి మెహబూబ్ ఆలీఖాన్ గారు విద్యార్థులకు హితబోధ వాక్యాలు పలికారు.

అధ్యక్షుడు తమ ప్రసంగంలో హైస్కూలు 8 సంవత్సరములలో చెందిన అభివృద్ధిని ప్రశంసించారు. స్కూలు ఆవరణలో రాజకీయాల ప్రశంస ఎవ్వరునూ తేరాదని విద్యార్థులు ఉపాధ్యాయుల వద్ద, తల్లిదండ్రుల వద్ద వినయముగా నుండి విద్య అభ్యసించవలెనని నొక్కిచెప్పి, ఆంధ్ర విద్యార్థులు శుభ్రంగా వృద్ధిలోనికి రాగలరని వారు చెప్పారు.

తర్వాత శ్రీ ముకుంల కొవ్వలి గోపాలరావు, బండ్ల బాపిరాజు, డాక్టరు పంకెన రామదాసు గార్లు, జిల్లాబోర్డు సభ్యురాలు శ్రీమతి హైమావతిగారు విద్యార్థులకు హితోపదేశం చేస్తూ మాట్లాడారు.

అనంతరం శ్రీ యం. నారాయణచెట్టి గారు వక్తృత్వములలోను, సంగీతములలోను, వ్యాసములకు, ఆటలలోను, స్పోర్ట్సులోను, విజేతలకు బహుమతులు యిచ్చారు.

రాత్రి 7 గంటల నుండి తిరుపతి రామానుజ సూరిగారి గానము బాలబాలికలచే [illegible] వెంకటరత్నమ్మ బృందము, [illegible] బాలికలచే "సత్యం వధ[illegible]" [illegible] శ్రీ సింహాద్రి సుబ్బారావు గారి అభినందనములతో కార్యక్రమము ముగిసింది.

శ్రీ బ్రహ్మాండం కుటుంబరావుగారి కాలధర్మం

కొవ్వూరు, ఫిబ్రవరి 8—కాంగ్రెస్ ఉద్యమంలో [illegible] పేరుపొందిన శ్రీ బ్రహ్మాండం కుటుంబరావుగారు నిన్న 54 వ ఏట కాలధర్మం చెందారు.

ఈయన 1927 వ సంవత్సరంలో [illegible] 27 సంవత్సరాలపాటు [illegible] 1934 [illegible] మిత్రులు, బంధువులు మునిపల్లనున్నారు.

ప్రసిద్ధ నటుని కాలధర్మం

శ్రీ యస్. పి. రాజారావు నాయుడుగారు

బొంబాయి, ఫిబ్రవరి 10—ఆంధ్రదేశమందు సుప్రసిద్ధ నటుడైన శ్రీ యస్. పి. రాజారావు నాయుడుగారు జనవరి 20 వ తేదీన హఠాన్మరణము చెందినని వార్త తెలియగానే యిచ్చట అంధేరీలో సాహితీ సామాజికులు సమావేశమై సంతాపసభ జరిపారు. శ్రీ తాండ సుబ్రహ్మణ్యం గారు సభకు అధ్యక్షత వహించారు. ఆయన ఇలా చెప్పారు:

"చిటుచిన్నప్పుడు శ్రీ రాజారావు నాయుడుగారికి నటుడనాలి, వృత్తిచేత ఈయన స్కూల్ మేస్టరు. ఈయనకు నాటకకళయందు దత్తంత అభిరుచి. స్వయంకృషితో ఉత్కృష్టమైన నటన అలవరచుకొన్నారు. శ్రీ బంకా కనకలింగేశ్వరరావు గారి ప్రభాత్ థియేటర్సుకు హృదయమంటివారు. సుప్రసిద్ధ నటులలో పేరు జీవితం తుదకు బలిచేసుకొన్న నటావతంసుడు శ్రీ రాజారావు.

"దుర్యోధనుడుగా మాపిన అహంభావం, శ్రీయాలుడుగా మాపించిన భక్తిభావము స్వప్నమర్యాంతరి భేదం కనుపించును. అట్టి మహానటుడు ఆంధ్రదేశమునకు తిరిగి దొరకడు. తెలుగు కళాలక్ష్మికి యిది [illegible] అన్ని శ్రీ రాజారావు నాయుడు గారి అకాలమరణమునకు మన అందరం ఎంతో విచారించవలసినదే. ఈ తరుణమున వారి ఆత్మకు శాంతి చేకూర్చ పరమేశ్వరుని ప్రార్థించుచూ వారి కుటుంబమునకు మన సాహితీసంస్థ తరఫున సానుభూతి తెలుపుచూ శ్రద్ధాంజలి సమర్పించుచున్నాము.

శ్రీ బండారు వెంకటేశ్వరరావు గారు, [illegible] ప్రసంగించిన తరువాత సానుభూతి తీర్మానముతో సభ ముగిసింది.

తిరుపతి యూనివర్సిటీ కమిషన్ సభ్యులు

మన విలేకరి

తిరుపతి, ఫిబ్రవరి 9—ఆంధ్ర మంత్రివర్గం ఈ సంఘం, తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గాను పథకాలు తయారుచేయుడానికి నియమించిన సంఘసభ్యులు శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు, శ్రీ [illegible] రావుగార్లు తమ పథకాలను ప్రభుత్వానికి సమర్పించడానికి ముందు తిరుపతికి రానున్నట్లు తెలుస్తున్నది.

(7 వ కాలం తరువాయి)

8; మ 12.30 (వీ); 1.0 (వీ); 1.10 (వీ); 1.50 తె. వా. సా 5.30 ఎ ప్రైడేస్; 6.0 సాహిత్యవాహిని పద్యపఠనం [illegible] తెలుగులు నుండి అనువాదం [illegible] శాస్త్రి [illegible]; 6.30 (వీ); 6.40 [illegible]; 6.45 గాయనీమ - గీతాంజలి; [illegible] శాస్త్రి [illegible] 7.0 తె. వా. 7.15 [illegible] 8.50 [illegible] 9.0 ఆం. వా. 9.30 [illegible] 10.30 ప్రసార సమాప్తి.

ఉపాధ్యాయ-పండిత పరిషత్తు

చిత్తూరు మండల శాఖ వార్షికోత్సవం

కాళహస్తి, ఫిబ్రవరి 7—రాష్ట్రోపాధ్యాయ పండిత పరిషత్తు చిత్తూరు జిల్లా పక్షపు వార్షికోత్సవం కాళహస్తి రాజాభవన ప్రాంగణంలో శ్రీ తిరుపతి వెంకటేశ్వర కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ జి. చిన్నా రెడ్డిగారి అధ్యక్షతన నిన్న జరిగింది. ఈ సందర్భములో స్వర్గీయ కవి వర్ధంతి, కాళహస్తి సంస్థాన విద్వాంసులు శతావధాని, పరం భారతి కర్తయైన శ్రీ శతఘంటం వెంకట రంగయ్య శాస్త్రులవారి వర్ధంతి ఉత్సవాలు కూడా జరుపబడినవి.

శ్రీ త్యాగరాయ బృందం వారిచే సంగీత ప్రదర్శనం, పిమ్మట శ్రీ టి. ఆర్. [illegible] నాయుడు (జిల్లా విద్యాశాఖాధికారి) గారు సభను ప్రారంభించారు.

శ్రీ జి. తిరువేంగడసూరిగారు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బూరుగు రామానుజులు రెడ్డిగారిని, శ్రీ వాయసు గారిని, శ్రీ చిన్నారెడ్డిగారిని, ప్రేక్షకులకు పరిచయం చేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ వి. వి. చలం గారు సభికులకు స్వాగతం చెప్పారు.

శ్రీ సదాశివ రెడ్డి, శ్రీ చల్లా లక్ష్మీనారాయణ శాస్త్రి తమ రచనలను చదివి శ్రోతలను ఆనందంపజేశారు. శ్రీ సచ్చిదానందంగారు, ధూర్జటి, శతఘంటం కవుల జీవిత కవితా విశేషాలను పేర్కొన్నారు.

శ్రీ గడియారం వేంకట శేషశాస్త్రి గారు రామాయణంలోని వివాదగ్రస్తమైన కొన్ని సమస్యలపై ప్రస్తావిస్తూ తాము వ్రాసిన పద్యాలను వినిపించారు. శివభారతంలోనివి కూడా కొన్ని పద్యాలను చదివి వినిపించారు.

తరువాతి పుట్టపర్తివారు ప్రసంగిస్తూ, కవిత కాలమును బట్టి మారుచుండుట అవసరమనీ, వాఙ్మయం కాలము ననుసరించునేగాని, కాలము వాఙ్మయాన్ని అనుసరించదనీ, భాషలలో హెచ్చుతగ్గులు లేవని చెప్పారు. తరువాతి తమ "మేఘ సందేశం" లోని కొన్ని భాగములను రమణీయంగా చదివి వినిపించారు.

తరువాతి శ్రీ పింగళిరాజుగారు, కాళిదాసు కావ్యాలలోని గొప్పతనాన్ని విశదీకరించారు.

కాళహస్తి పంచాయతీ బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. రాఘవులు గారు, అధ్యక్షులు శ్రీ రామానుజులు రెడ్డిగారికి శ్రీ వేంకటశేషశాస్త్రి గారికి, శ్రీ పుట్టపర్తి వారికి ఆహ్వానసంఘం తరఫున కాశ్మీరు శాల్వలను, శ్రీ సుబ్రహ్మణ్య శర్మ గారికి పీతాంబరాలను బహూకరించారు.

పరిషత్తు తరఫున శ్రీ రామానుజులు రెడ్డిగారికి "భాషాభూషణ" బిరుదము ప్రసాదించబడింది. అతిథుల ప్రత్యుత్తరానంతరము, కాళహస్తి పౌరుల తరఫున శ్రీ యం. యస్. రావు గారున్ను, శ్రీమతి చెజ్జ రామమ్మ గారున్ను, కృతజ్ఞత తెలిపారు.

అధ్యక్షుని తుదిపలుకు లైన పిమ్మట ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ సి. ఈశ్వరయ్య శెట్టి వందన సమర్పణ చేశారు. చిత్తూరు మండల పరిషత్తుకు క్రిందివారిని కార్యనిర్వాహకవర్గంగా యెన్నుకున్నారు: విద్వాన్ శ్రీ జి. తిరువేంగడ సూరిగారు (అధ్యక్షులు), విద్వాన్ శ్రీ కే. శివరామయ్య, విద్వాన్ బి. నరసింహారెడ్డి గార్లు (కార్యదర్శులు), విద్వాన్ శ్రీ పి వెంకటరామా రెడ్డి, శ్రీ శ్రీనివాసరావు, కే. సుబ్రహ్మణ్యంరావు, శ్రీ టి. కన్నయ్య గార్లు సభ్యులు.

శ్రీ అనంతశయనం అయ్యంగారి ఉపన్యాసం

పార్లమెంటు డిప్యూటీస్పీకర్ అనంతశయనం అయ్యంగార్ కాళహస్తి బహిరంగ సభలో, శ్రీ ఎ. బలరాం రెడ్డి ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతన జరిగినసభలో ప్రసంగిస్తూ, ప్రయోజన వోటింగు పద్ధతి, [illegible] తర్వాత, ఎన్నికలలో [illegible] 20 వేలు మొదలు, 30 వేలు రూపాయలవరకు ఖర్చుచేయవలసి రావడం ముఖ్యంగా వుందన్నారు. ఈ జిల్లాలో [illegible]

పండిట్ నెహ్రూ [illegible] అందరు బలపరచాలని కోరారు.

పాత కడపలో [illegible]

కడప, ఫిబ్రవరి 11— [illegible]

బందర్-బెజవాడ మధ్య పెద్ద పడవలకాల్వ

ప్లానింగ్ కమిషన్‌కు సూచన

బందరు, ఫిబ్రవరి 5— నిన్న సాయంకాలం స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాల కామర్సు అసోసియేషన్ ఆధ్వర్యాన విజయవాడ కాలేజి లెక్చరర్ శ్రీ డి. వి. కృష్ణయ్యగారు "ఆంధ్రదేశంలో ప్లానింగ్" ను గూర్చి ఉపన్యసిస్తూ, పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన బహువిధ వినియోగ ప్రణాళికలను గూర్చి వివరించారు. ఇంగ్లండులో మాంచెస్టర్, లివర్పూలు కాల్వను పోలి, బందరు సముద్రరేవు నుండి విజయవాడవరకూ పెద్ద పడవలు ప్రయాణించగల కాల్వను త్రవ్వించిన ఆంధ్రదేశం ఎంతయో అభివృద్ధి చెందగలదని చెప్పారు. శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి గారు అధ్యక్షత వహించారు. శ్రీ రాజారావు గారు వందనము అర్పించారు.

ఒంగోలు జిల్లా ఏర్పాటు

మునిసిపల్ కౌన్సిల్ విజ్ఞాపన

ఒంగోలు, ఫిబ్రవరి 11—ఒంగోలు పురపాలక సంఘం అత్యవసర సమావేశం నిన్న శ్రీ తాతా లక్ష్మీనరసింహస్వామి (చెయిర్మన్) గారి అధ్యక్షతను జరిగింది.

క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది:

"పరిపాలన వసతికై ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం రెండు జిల్లాలను ఏర్పాటు చేసే సందర్భంలో ఈ పురపాలక సంఘంవారు చేస్తున్న దిగువ సలహాను ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ఆలోచనకు పంపుటకు తీర్మానించడమైంది.

"గుంటూరు జిల్లాలోని ఒంగోలు, వినుకొండ తాలూకాలు, నెల్లూరు జిల్లాలోని కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలు, కర్నూలు జిల్లాలోని కంభం, మార్కాపురం తాలూకాలు కలిపి ఒక కొత్త జిల్లాగా పరిగణించి, ఆ జిల్లాకు ఒంగోలును ముఖ్యపట్టణంగా చేయవలసినదిగా కోరడమైంది."

తీర్మానాన్ని ఆంధ్ర ముఖ్యమంత్రికి, డిప్యూటీ ముఖ్యమంత్రికి, అందుకు సంబంధించిన యితర ఆఫీసర్లకు పంపుటకు గూడా తీర్మానించబడింది.

తర్వాత క్రొత్తగా చార్జి తీసుకున్న మునిసిపల్ కమిషనర్ శ్రీ పి గురుకృష్ణయ్య చెట్టిగారు మాట్లాడుతూ, తాను జనవరి 29 వ తేదీని చార్జి తీసుకొన్న తర్వాత, ఒంగోలు పట్టణం అన్నివీధులు చూడగా, అనారోగ్యకరమైన పరిస్థితులు కనుపించినవని, మురుగు కాల్వలు, దుర్వాసన, దోమల బాధ యెక్కువగా వున్నదని, ఈ పట్టణ అభివృద్ధి విషయంలో తాను హెల్తు ఆఫీసర్ కలిసి చర్చించి, నిర్వహించే పనులలో ఈ పురపాలక సంఘ సభ్యులు సహకరించవలెనని, ముఖ్యంగా సిమెంటు రోడ్లు, మురుగు కాల్వలు మార్కెట్టుకు వసతులు, డ్రైనేజి స్కీము, నీటి సప్లయి స్కీము పూర్తి చేయవలెనని, డ్రైనేజి, నీటి సప్లయి స్కీములకు కావలసిన డబ్బు, ప్రభుత్వం నుండి సగం విరాళంగాను, సగం అప్పుగాను పొందవచ్చునని మునిసిపల్ సంఘ సభ్యులకు విజ్ఞప్తి గావించారు.

ఒంగోలు ప్రాంతీయ అభివృద్ధి సంఘం ఒంగోలు మునిసిపల్ పి. వి. ఆర్. స్కూల్‌లో 7 వ తేదీ సాయంకాలం శ్రీ పుష్పలపాటి సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన సమావేశమై శ్రీ గంటాం రాఘవరావు [illegible] కార్యదర్శిగా ఎన్నుకున్నారు. [illegible]

ఇసుకపల్లిలో కలరావల్ల ముగ్గురు మృతి

[illegible] ఫిబ్రవరి 12— [illegible]

రేడియో

(ఫిబ్రవరి 17, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ 6.55 స్వాగతం. 7.0 తె. వార్త 7.15 [illegible]; 7.30 [illegible]; 8.0 ఆం. వార్త. మ 12.30 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు — ఇంగ్లీషు పాఠం; [illegible]; 1.0 [illegible]; 1.30 [illegible]; 1.40 హిం. తె. వా. 2.0 [illegible]; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు [illegible]; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు [illegible]; సా 5.30 [illegible]; 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6.20 [illegible]; 6.30 గాయకుల కార్యక్రమం [illegible]; 7.0 తె. వా. 7.15 గాయకుల కార్యక్రమం [illegible]; 7.30 [illegible]; 7.45 ఆంధ్రాభ్యుదయం [illegible]; 8.0 సిద్ధేంద్రయోగి [illegible]; 8.50 [illegible]; 9.0 ఆం. వా. 9.15 [illegible]; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 341.3 మీటర్లలో ఉ 6.55 స్వాగతం. 7.0 నాదస్వర సంగీతం. 7.30 సి. హెచ్. వి. కామేశ్వరశర్మ (వీ); 8.0 ఆం. వా; మ 1.30 [illegible]; 1.40 హిం. వా; 1.50 [illegible]; 4.30 (వీ); సా 5.30 [illegible]; 6.0 ఆం. వా. — స్థానిక ప్రకటనలు, వాతావరణం. వాణిజ్య వార్తలు ఆం; 6.15 [illegible]; 7.0 [illegible]; 7.30 [illegible]; 8.0 [illegible]; 9.0 ఆం. వా. 9.15 [illegible]; 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 370.3 మీటర్లలో ఉ. 7.0 తె. వార్త 7.15 వాతావరణ సూచన. మ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (వీ); 1.30 (ఆం. వా) 1.40 (వీ); 1.50 తె. వార్త 2.0 [illegible]; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా 6.15 (వీ); 6.30 గాయకుల కార్యక్రమం; 7.0 తె. వార్త 7.15 గాయకుల కార్యక్రమం; 7.45 [illegible]; 8.0 [illegible]; 8.30 [illegible]; 10.0 [illegible]; 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ 6.55 (వీ); 7.0 తె. వార్త 7.15 [illegible]; 7.45 వి. శంకరరావ్ [illegible]; 8.0 ఆం. హిం. వా; 8.30 [illegible]; 8.45 వి. శంకరరావ్.

(మిగతా 4 వ కాలంలో)

For High Performance
ఈ మేయర్సు ఆటోమేటిక్ [illegible]
MYERS AUTOMATIC ELECTRIC PUMPS

వాటర్ సప్లయి స్పెషలిస్టు లిమిటెడ్
45, తంబుచెట్టి వీధి, మద్రాసు

పాదముల గజ్జి
3 రోజులలో నయమగును
మీకు తెలియకుండానే మీ పాదములకు గజ్జి, తెల, మంట, అధికంగా వున్నదా? చర్మము పగిలి, పొట్టులేచి, నెత్తురు కారుతుంటుందా? ఈ చర్మవ్యాధులకు నిజమైన కారణము సామాన్యంగా [illegible] పాదాలు, సింగపూర్ గజ్జి, [illegible] మున్నగువాటిని [illegible] ఒక విధమైన క్రిమిజాతి. ఆ క్రిములను సంహరించినగాని యీ బాధలు తొలగవు. [illegible] నిక్సోడెర్మ్ (NIXODERM) అనే మందు 7 నిమిషములలో గజ్జిని ఆపును. 24 గంటలలో క్రిములను చంపును. 3 రోజులలో తిరిగి చర్మము మామూలుగా బాగుపడును. నిక్సోడెర్మ్ (NIXODERM) అమోఘంగా పనిచేయును. పాదములమీద గజ్జినే కాక అది శరీరముమీద [illegible] గజ్జి, [illegible] మొటిమలు, అక్కి, బొబ్బలు, తామర మున్నగువాటిని కూడా కుదుర్చును. లేనిచో ఖాళీ అట్టపెట్టె పంపిన మొదల సొమ్ము వాపసు చేయబడును. మీ కెమిస్టును నిక్సోడెర్మ్ (NIXODERM) అడగండి.
Nixoderm నిక్సోడెర్మ్ గ్యారంటీ మీ చర్మవ్యాధులకు రక్షణ.

కావలెను
స్క్యోర్‌వర్త్ నగను రశీదులు
స్టాకు చేయుటకు
అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను
రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను
కమీషన్ 10%
సొమ్ము ముందుగా పంపవలెను
పేరుకు కోరుతూ అర్జను (మనీ ఆర్డరుద్వారా అయితే మనీ ఆర్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.
స్క్యోర్‌వర్త్ లిమిటెడ్, డిపార్టుమెంట్ ఎ. ఆర్.,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్, మద్రాసు-2



కేశవర్ధని ఆ 14. సాంపూ ఆ 14. అందరు దినుసువారి దగ్గర లభిస్తాయి.
దీ సౌత్ ఇండియా కెమికల్సు, క్రాస్ కట్ రోడ్, కోయంబుత్తూరు తయారుచేయునది.

క్రీడాలోకం

కర్నూలులో బాలికలకు ఆటల పోటీలు

డిప్యూటీ ముఖ్యమంత్రి సతిచే ప్రారంభోత్సవం

కర్నూలు, ఫిబ్రవరి 14—నిన్న సాయంకాలం ఇక్కడ సెంట్ జోసెఫ్స్ బాలికా పాఠశాల వ్యాయామ క్రీడల దినోత్సవం జరుపబడింది.

ఈ ఉత్సవానికి ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారి సతీమణి శ్రీమతి నాగరత్నమ్మ గారు అధ్యక్షత వహించారు.

వ్యాయామ క్రీడలలో బాలికలు ఎక్కువగా పాల్గొనాలని, వ్యాయామం వారి శరీర నిర్మాణానికి, ఆరోగ్యానికి ఎక్కువగా తోడ్పడుతుందని శ్రీమతి నాగరత్నమ్మ గారు ఉపోద్ఘాటించారు.

పాఠశాల కరెస్పాండెంటు మదర్ ఫెర్డినాండ్ అధ్యక్షురాలికి, అతిథులకు స్వాగతం చెప్పారు.

హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ ఆన్ సిసీలియా, స్కూల్ అసిస్టెంట్ కుమారి ఎమ్. జె. మేరీ, వ్యాయామ విద్యాబోధకురాలు సిస్టర్ జోసెఫైన్ గారలు విద్యార్థినులలో వ్యాయామ విద్యాసక్తి పెంపొందించడానికి స్కూలు అధికారులు తీసుకొన్న చర్యలను వివరించారు.

వివిధ పోటీలలో గెలుపొందిన వారి పేర్లివి:

రింగ్ త్రో—పి. మేరీ, బాలన్స్ వాక్—ఓ. శ్యామల, త్రెడింగ్ ది నీడిల్—బజ శేషమ్మ, అబ్‌స్టకిల్ రేస్—జె. సరోజ, గీత, స్కిప్పింగ్—సురయ బేగం, ఎమ్. సుబ్బులక్ష్మి, బాలమ్మ, శాక్ రేస్—ఎమ్. కమల, మ్యూజికల్ ఛెయిర్స్—కె. బాల.

తపాలా ఉద్యోగుల క్రీడోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 15—నాల్గవ అఖిల భారత తంతి తపాలా శాఖోద్యోగుల క్రీడోత్సవం నిన్న కార్పొరేషన్ స్టేడియమ్‌లో మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ బహుమతులు పంచిపెట్టడంతో సమాప్తమైనది.

జట్లకు జరుపబడిన పోటీలలో 59 పాయింట్లతో మద్రాసు ప్రథమ స్థానం 36 పాయింట్లతో ఢిల్లీ ద్వితీయ స్థానం సంపాదించినవి.

వ్యక్తి ఛాంపియన్‌షిప్ పురుషులలో ఆల్‌రౌండర్ (ఢిల్లీ, 13 పాయింట్లు) గెలుచుకోగా బర్నశాస్ (మద్రాసు, 11 పాయింట్లు)ద్వితీయ స్థానం సంపాదించారు. స్త్రీలఛాంపియన్‌షిప్‌ను ఎన్. హోఫ్లాండ్ (మద్రాసు) గెలుచుకున్నది. ఎ. బియో (బెంగాల్) ద్వితీయులుగా వచ్చారు.

మొత్తం 136 మంది ఆటగాండ్రు, 14 మంది ఆటకత్తెలు ఈ క్రీడోత్సవంలో పాల్గొన్నారు.

ఈ సంవత్సరం జూన్ 20వ తేదీన మిచిగాన్‌లో శాంతిసాధనకై యాటంశక్తి నుపయోగించే విషయమై చర్చలు జరపడానికి అంతర్జాతీయ సమావేశం ఒకటి జరుగనున్నది. దీనిలో ఇండియా కూడా పాల్గొంటున్నది.

చెన్నరాజధాని ఫుట్‌బాల్ పోటీలు

సదరన్ రైల్వే జట్టు సెమిఫైనలుకు రాక

మద్రాసు, ఫిబ్రవరి 14—ఇక్కడ జరుగుతున్న చెన్నరాజధాని ఫుట్‌బాల్ పోటీలు నేడు సెమి ఫైనల్ ఘట్టం చేరుకొన్నవి.

నేడు జరిగిన రెండు క్వార్టర్ ఫైనలు పోటీలలో గ్రాండ్ హోటల్, మద్రాసు స్పోర్టింగ్ యూనియన్‌ను 3-0 గోలులతోను, సదరన్ రైల్వే, బెంగుళూరు జి. యి. ఎస్. స్పోర్ట్స్ క్లబ్బును 2-0 గోలులతోను ఓడించినవి. గ్రాండ్ హోటల్, సదరన్ రైల్వే జట్లు సెమి ఫైనలులో పోటీ చేస్తవి.

రంజీ పోటీలకు మద్రాసు జట్టు

మద్రాసు, ఫిబ్రవరి 15—బొంబాయిలో ఫిబ్రవరి 20 నుంచి మద్రాసు, బొంబాయి జట్లకు జరుగనున్న రంజీట్రోఫీ సెమి ఫైనల్ పోటీకి మద్రాసు జట్టుకు తుదిసారిగా క్రింది ఆటగాండ్రు ఎన్నుకోబడినారు.

ఆల్బా, భావనారాయణన్, రామచందన్, చక్రవర్తి, గోపీనాథ్, సారంగపాణి, వైద్యనాథన్, మురుగేశ్, కణ్ణన్, బాలసుబ్రహ్మణ్యం.

రిజర్వులు: కె.వి. లక్ష్మీనారాయణన్, ఎన్. పి. కుమార్.

కామన్‌వెల్తు జట్టు తిరుగు ప్రయాణం

బొంబాయి, ఫిబ్రవరి 13—ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు రజతోత్సవాల సందర్భంగా ఇండియాలో నాలుగు నెలలు పర్యటించిన కామన్‌వెల్తు ఆటగాండ్రు నేడు తమ తమ దేశాలకు బయలుదేరి వెళ్ళారు.

జట్టు మేనేజర్ డకోవర్త్, సభ్యులు శ్రీ ఆర్. సుబ్బారావుగారు, ఎమ్మెట్, గిబ్, లోకర్, వాట్కిన్స్, డెత్, ఎడ్రిచ్, మార్షల్, ఫైచర్, సి. బార్నెట్, డి. బారిక్‌లు ఓడలో ఇంగ్లండు వెళ్ళారు. ఐవర్సన్, మాలినక్‌లు ఓడలో ఆస్ట్రేలియా వెళ్ళారు. జట్టు కెప్టెన్ బెన్ బార్నెట్, సామ్ లాక్స్టన్ ఆస్ట్రేలియాకు బయలు దేరడం నిమిత్తం కలకత్తా వెళ్ళారు.

జార్జి డకోవర్త్ ఓడలో ఎక్కేముందు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ ఆటగాడు గులాం అహమ్మద్ టీము కెప్టెను గాను, బౌలర్ గాను చూపిన ప్రతిభా విశేషాలను విశేషంగా కీర్తించాడు.

రాష్ట్రాల ఎగువ శాసనసభలకు ఎన్నికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—ఎగువ శాసనసభలు వున్న క్రింద రాష్ట్రాలలో ఖాళీ కాగల కౌన్సిల్ స్థానాలకు వాటి అసెంబ్లీల నుంచి బై-ఎలెక్షన్లు జరగాలని ఆయా రాష్ట్రాలకు ఎలెక్షన్ కమిషన్ ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఎన్నికలు పూర్తికావలసిన తుదిరోజు: బీహారు ఏప్రిల్ 26, బొంబాయి, మద్రాసు ఏప్రిల్ 16, పంజాబు ఏప్రిల్ 24, యు. పి. ఏప్రిల్ 30, మైసూరు ఏప్రిల్ 7.

ఆయా రాష్ట్రాల లెజిస్లేటివ్ కౌన్సిల్ నుంచి రిటైర్ కాగల సభ్యుల వివరాలు ఇవి:—

బీహారు 24, బొంబాయి 24, మద్రాసు 17, పంజాబు 13, యు. పి. 24, మైసూరు 14.

సంగీత విద్వాంసురాలు ఓల్గా కవెన్స్కాయా

నర్తకి మాయా లెసిన్ కయా

ప్రపంచకళా భాండారంలో ఇండియాభాగం

విశేషంగాకలదని సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం నాయకుని ప్రశంస

మద్రాసు, ఫిబ్రవరి 15—విశ్వకళా భాండారానికి భారతీయ కళలు తేనంతగా తోడ్పడినాయని సోవియెట్ సాంస్కృతిక వ్యవహారాల డిప్యూటీ మంత్రి, సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం నాయకుడు మిస్టర్ ఎన్. ఎన్. బెస్పలోవ్ నిన్న ఇక్కడ ప్రస్తుతించాడు.

సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గంవారి గౌరవార్థం మద్రాసు మేయర్ శ్రీ బి. పరమేశ్వరన్ గారు నిన్న సాయంకాలం సన్మాన సభ ఏర్పాటు చేశారు.

భారతదేశంలో ప్రతిభావంతమైన, రమ్యమైన సంగీత నృత్యాలను సందర్శించి తాము ఎంతో ముగ్ధులమయ్యామని సోవియెట్ డిప్యూటీ మంత్రి చెప్పారు.

సంస్కృతి, కళలు బీదప్రజలకు అందుబాటులో ఉండాలని శ్రీ పరమేశ్వరన్ అన్నారు.

సన్మాన సభకు ప్రజాప్రతినిధులు పలువురు హాజరయ్యారు. మద్రాసు మేయరు, డిప్యూటీ మేయరు, కమిషనర్ డిప్యూటీ కమిషనర్ రష్యన్ కళాకారులకు స్వాగతం ఇచ్చారు. సోవియెట్ ప్రతినిధులు కాంచీపురంనుంచి తిరిగి వెంటనే ఉల్లాసంగా అలంకరించబడిన రెండు గజాలు వారికి స్వాగతం చెప్పాయి.

రిపబ్లిక్ దినోత్సవంనాడు తాము ఢిల్లీలో ఉన్నామని, అక్కడ తాము చూచిన ప్రతిప్రదర్శనం తమ హృదయాలలో ఎంతగానో హత్తుకొనిపోయిందని, ఇది తమ స్మృతిపథంలో కలకాలం నిలిచి వుంటుందని, కళారాధనే తమ ఆశయం అని, అందుచేతనే భారతదేశంలోని సంగీత నృత్యకళలపట్ల తాము ప్రత్యేకమైనఆశక్తి కలిగివున్నామని, దేశంలోని చరిత్రాత్మకమైన ప్రదేశాలనుకూడా తాము సందర్శిస్తామని మిస్టర్ బెస్పలోవ్ తెలిపాడు.

మరే ఇతరప్రదేశంలోని ప్రజలకంటె కూడా మద్రాసు ప్రజల సాంఘిక, సాంస్కృతిక జీవనాన్ని చూచి సోవియెట్ ప్రతినిధులు పరితృప్తి చెందారని ప్రాచీన భారతీయ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతిరూపమైన నగరాన్ని చూడబోతున్నట్లుగా మద్రాసుకు వస్తూ వారు భావించారని ఇండియాలోని సోవియెట్ రాయబారివర్గపు ప్రతినిధి రాలు గిటానొవ్స్కీ "ఆంధ్రప్రభ" విలేకరితో ముచ్చటిస్తూ చెప్పింది.

కళాక్షేత్రంలో భరతనాట్య ప్రదర్శనం

సోవియెట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం వారి గౌరవార్థం శ్రీమతి రుక్మిణీదేవి గారు నిన్న సాయంత్రం కళాక్షేత్రంలో హృదయంగమమైన భరతనాట్యాన్ని, కథాకళి, జానపద నృత్యాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనాలకు పలువురు హాజరయ్యారు. ప్రదర్శనాల అనంతరం అతి రమ్యంగా ప్రదర్శించిన యువకళాకారులను సోవియెట్ ప్రతినిధులు అభినందించారు.

ఆంధ్ర జిల్లా కలెక్టర్ల సమావేశం

19, 20 తేదీలలో

కర్నూలు, ఫిబ్రవరి 14—ఆంధ్రరాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల సమావేశం ఫిబ్రవరి 19, 20 తేదీలలో అసెంబ్లీ భవనంలో జరగనున్నవి. ఆంధ్ర మంత్రులు వివిధ శాఖల కార్యదర్శులు రెవిన్యూబోర్డు సభ్యులు కూడా ఈ సమావేశాలలో పాల్గొనబోతున్నారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి, ధాన్య సేకరణ, భూముల కేటాయింపు, మద్యనిషేధం జాతీయ విస్తరణ కార్యక్రమం కమ్యూనిటీ ప్రాజెక్టుల నిర్వహణ, జిల్లా బోర్డులు మొదలగునవి ఈ సమావేశాలలో చర్చనీయాంశాలుగా వున్నవి.

జిల్లా కలెక్టర్లను కలుసుకొనడానికిగాను 19వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు టీపార్టీని, గవర్నరు శ్రీ త్రివేది విందును ఏర్పాటు చేశారు కూడా.

మద్రాసు అసెంబ్లీ సమావేశం

మద్రాసు, ఫిబ్రవరి 14—మద్రాసు ఉభయశాసన సభల సమావేశం ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ఛాంబర్‌లో జరుగుతుంది. మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ ఉపన్యసిస్తారు.

ఆంధ్రలో వైద్య, ఆరోగ్య సహాయ దళాల శిక్షణ

విశాఖ వైద్య కళాశాలలోను, సింహాచలం ఆరోగ్య కేంద్రంలోను ఏర్పాటుకు నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 15—విశాఖపట్నం వైద్య కళాశాలలోను, సింహాచలం ఆరోగ్యకేంద్రంలోను సహాయ వైద్య, ఆరోగ్య శిక్షణ దళాల తరగతులను నడపడానికి లోగడ రాజ్‌కోటలో సమావేశమైన కేంద్ర ఆరోగ్య సంస్థ నిశ్చయించింది.

నిన్న రాజ్‌కోటనుంచి ఇక్కడికి వచ్చిన ఆంధ్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్య గారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మొదటి సంవత్సరం ఆంధ్రలో 24 మందికి శిక్షణ ఇవ్వబడగలదని, శిక్షణ కాలం పరిమితి 3 సంవత్సరాలని తెలియజేశారు ఈ కార్యక్రమం కోసం 200 మందికి శిక్షణ ఇవ్వబడగలదన్నారు. ఈ శిక్షణ ఉద్దేశం గ్రామాలకు ఇతోధిక వైద్య సదుపాయాలను కలిగించడమే నన్నారు.

శిక్షణ పొందిన ఒక్కొక్క వర్కరు క్రింద ఏడేసి గ్రామాలు వుంచబడగలవు అటువంటి ఆరుగురు వర్కర్లకు ఒక మెడికల్ ఆఫీసరు నియమించబడగలడు. అంటే 30 గ్రామాలకొక మెడికల్ ఆఫీసరు నొప్పున నియమించబడగలరన్నమాట. వర్కర్లు ప్రథమ చికిత్స, టీకాలు, వ్యాధినిరోధక చర్యలు, చిన్నచిన్న వ్యాధులకు చికిత్సలు చేయగలరు.

ఈ ప్రణాళిక క్రింద జరిగే ఖర్చులో సగం కేంద్రం భరిస్తుంది. రెండు ఖర్చులో నూటికి మొదటి సంవత్సరం 66 2/3 వంతులు, రెండో సంవత్సరం 50 వంతులు, మూడో సంవత్సరం 33 1/3 వంతులు కేంద్రం భరిస్తుంది. ఆ తర్వాత ఈ ప్రణాళిక బాధ్యత అంతా రాష్ట్ర ప్రభుత్వాలదే.

ఇండియాతో మరింతగా సన్నిహిత సంబంధాలు

ఈజిప్షు పత్రికా రాయబారవర్గం ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—"ఇండియాలో మా పర్యటన కార్యక్రమం పూర్తి కావడంతోనే మేము తిరిగి మా దేశానికి వెళ్ళిపోవలసి వస్తున్నందుకు నాకు చాల విచారంగా వుంది. కైరోలో అత్యవసరమైన పని తగలడం వల్ల మేము వెళుతున్నాం. తిరిగి మళ్ళీ ఈ దేశానికి రావాలని నాకు చాల అభిలాషగా వుంది. ఇండియాలో ప్రతిచోట ఎంతో అభివృద్ధి కనిపిస్తున్నది. దీనిని జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం కలదు" అని రాత్రి ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ ఈజిప్షు పత్రికా రాయబార వర్గం సభ్యురాలు మిసెస్ ఎమినా ఎల్ సయీద్ పేర్కొన్నారు.

"నేను 1946 లో ఒకసారి ఇండియాను వచ్చివున్నాను. ఆనాటికీ, నేటికీ బ్రహ్మాండమైన మార్పు కనిపిస్తున్నది. నిజంగా నేనిప్పుడు ఇండియాను క్రొత్తగా చూస్తున్నట్లుగా వుంది" అని కూడా ఆమె పేర్కొన్నారు.

1946 లో ఇక్కడ చూచినా కష్టం, దుఃఖం కనిపించాయని, ఇప్పుడు తానొక నూతన జాతిని చూస్తున్నానని ఆమె అన్నారు. ఇండియా అతి వేగంతో పురోగమిస్తున్నదని అంటూ, ఈజిప్టులో తాముకూడా అభివృద్ధికోసం కన్నపడి కృషి చేస్తున్నామని. ఇండియా శాంతి సందేశాన్ని అందుకోడానికే పాటుపడుతున్నామని ప్రకటించారు. ఇండియా, ఈజిప్టు దేశాలు రెండూ అతి ప్రాచీనమైన నాగరికత కలిగినట్టివని, ఈ రెండు దేశాల అన్యోన్యతకు అనేక కారణాలు కలవని ఆమె ఉద్ఘాటించారు. సఖ్యత, స్నేహ సంబంధాల బాంధవ్యం క్రింద ఉభయదేశాలు కలిసి పురోగమించగలవన్నారు.

కరాచీ, ఫిబ్రవరి 14—35 లక్షల పౌనుల విలువగల యంత్రసామగ్రి రాలను బ్రిటన్ దగ్గరనుంచి ఖరీదు చేయడానికి నిన్న బ్రిటన్‌తో కాంట్రాక్టులపై సంతకాలు జరిగినవని యిక్కడి బ్రిటిష్ వాణిజ్య కమిషనరు నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కుంభమేలా విషాద సంఘటన

దర్యాప్తు ప్రారంభం

కుంభనగర్, ఫిబ్రవరి 15—కుంభమేలాలో జరిగిన విషాద సంఘటనను దర్యాప్తు చేయడానికి శ్రీ కమలకాంత వర్మ అధ్యక్షతను నియమింపబడిన ప్రత్యేక కమిటీ నేటి ఉదయం ఇక్కడ సమావేశమై ఇంకా ఇక్కడ మకాం వేసివున్న కొందరు సాక్ష్యాన్ని తీసుకున్నది.

ఈ కమిటీలోని ఇద్దరు సభ్యులు డాక్టర్ పన్నాలాల్, శ్రీ ఎ. పి. మిత్ర గార్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

డాక్టర్ లోహియా విమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 14—కుంభనగర్ లో ఎన్ని అకులుల జాగాను కొన్ని వందలు లేదా వెయ్యిమంది "అతి ముఖ్యులు, ధనికుల"కు కేటాయించిరీ, అనేక లక్షల మంది యాత్రికులకు ఎన్ని అకులుల జాగాను మాపివేసిరీ వివరించాలని కోరుతూ ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రామమనోహర లోహియా నేడొక ప్రకటన చేశారు. అతి ముఖ్యులకోసం ప్రత్యేకించిన ప్రాంతాన్ని బందోబస్తులో వుంచడానికి ఎంతమంది పోలీసులను ఎలా వినియోగించినదీ చెప్పాలని కూడా కోరారు. అసలు పోలీసుల హడావిడి లేకుండావుంటే ఉత్సవం మామూలుగా జరిగిపోయేదన్నారు కూడా.

కమ్యూనిస్టు పార్టీ నాయకుని ప్రకటన

కుంభమేలాలో విషాద సంఘటనలలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పార్లమెంటు ఉభయ సభల జాయింటు సమావేశంలో తాము పాల్గొనడం లేదని పార్లమెంటులోని కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు శ్రీ పి. సుందరయ్య గారు నేడొక ప్రకటన చేశారు. ఆయన తన ప్రకటనలో ఇలా అన్నారు కూడా:—

"కనీవినీ ఎరగనంతగా జరిగిన ప్రాణనష్టానికి తమ బాధ్యతలేదని ప్రభుత్వం ఎంతగా చెప్పదప్పటికీ అతి ముఖ్యులుగా పరిగణింపబడు, అందులోను ప్రెసిడెంటు, ప్రధాని, అనేక రాష్ట్రాల గవర్నర్లు, మంత్రుల సముదాయాలు, సౌకర్యాల కోసం పెద్దసంఖ్యలో పోలీసులను నియమించడం కుంభమేలాలో ఇంత దారుణ ప్రమాదం జరగడానికి ప్రధాన కారణమన్న విషయాన్ని కప్పిపెట్టలేదు. ఒక వైపున మహావిషాదం జరిగినా, ఈ పెద్దలందరికి అప్పుడే పెద్దపెట్టున విందును, సన్మానాన్ని యు. పి. గవర్నరు శ్రీ మున్షీ ఏర్పాటు చేయడం సిగ్గుచేటైన విషయం."

యు. పి. ముఖ్యమంత్రి విజ్ఞప్తి

లక్నో, ఫిబ్రవరి 13—యు. పి. అసెంబ్లీలో గవర్నరు ప్రసంగంపై రెండురోజులపాటు జరిగిన చర్చకు ముఖ్యమంత్రి పండిట్ పంత్ సమాధానం చెబుతూ కుంభమేలాలో జరిగిన విషాద సంఘటనను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకొనడానికైనా ఎవరికైనా నేనె వుండాలన్నారు. ఇతరులు కష్టాలలో వున్నప్పుడు వినోద క్రీడలలో మునిగి తేలాలన్న తత్వం అధికారంలో వున్నవారికి లేదని రాజకీయ పార్టీలు గుర్తించాలన్నారు.

1300 ఎకరాల విస్తీర్ణంలో, 40 లక్షల మంది ప్రజలు ప్రతి అంగుళం స్థలాన్ని ఆక్రమించి వుండగా పోలీసులను ఎక్కడో ఒకచోట కట్టుదిట్టంగా వుంచడం సాధ్యపడలేదని దాదాపు 3,500 మంది పోలీసులు అక్కడ వున్నారని, వారంతా తోపులాట అన్ని ప్రాంతాలకు వ్యాపించకుండా అరికట్టడంలో వారు ఎంతో ప్రశంసనీయంగా వ్యవహరించారని అన్నారు కూడా.

యు. పి. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆర్థిక మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ప్రతిపక్షంవారి విమర్శలకు సమాధానం చెబుతూ కుంభమేలా విషాద సంఘటనను రాజకీయ ప్రయోజనాలకోసం వినియోగించుకొనడానికి ప్రయత్నించడం అమానుషమని విమర్శించారు.

పత్తికొండ తాలూకాలో అశోకుని శిలాశాసనం

—రాజుల మందగిరిలోని కొండపై

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—కర్నూలు జిల్లాలోని పత్తికొండ తాలూకాలో రాజుల మందగిరి అనే గ్రామంవద్ద అశోక చక్రవర్తి శిలాశాసన మొకటి లభించినట్లు ఇండియా ప్రభుత్వం పురావస్తుశాఖ పరిశోధనశాఖ నేడు ప్రకటించింది.

ఈ గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయం వున్నకొండపై లభించిన ఈ శాసనం బ్రాహ్మీ లిపిలో వున్నదట.

ఈ శాసనంలో 15 పంక్తులు వున్నవని, వాటిలో కొన్ని శిథిలమైనవని, అయినా మొత్తం అర్థాన్ని గ్రహించడానికి వీలుగానే వున్నదని, ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

ఎర్రగుడి శిలాశాసనానికి ఇది కేవలం నకలుగానే వున్నదట. తల్లిదండ్రుల పట్లను పెద్దల పట్లను, ఉపాధ్యాయుల పట్లను విధేయతతో మెలగుతూ వారికి సేవ చెయ్యాలని అశోక చక్రవర్తి తన ప్రజలకు చేసిన ఉద్బోధ ఈ శాసనంలోవున్నది.

సరిగా 25 సంవత్సరాల కిందట అశోకుని శిలాశాసనాలన్నీ కూడా ఎర్రగుడి గ్రామంవద్ద లభించినాయి ఇదిప్పుడు—బొంబాయి లైనుమీదగల గుత్తికి ఎనిమిది మైళ్ళ దూరంలో వున్నది.

ఇండియా ప్రభుత్వం పురావస్తుశాఖ పరిశోధక శాఖ తాలూకు సహాయకోద్యోగి గ్రామాలలో అన్వేషణ సల్పుతూండగా ఇది లభించింది.

ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఉద్యోగాలు

నిజాం మంత్రి డాక్టర్ మేల్కోటే హామీ

సికిందరాబాద్, ఫిబ్రవరి 13—హైదరాబాద్ పబ్లిక్‌వర్క్సు మంత్రి డాక్టర్ జి. ఎస్. మేల్కోటే నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఏదో ఒక ప్రాజెక్టులో వృత్తి కల్పించడానికి నిశ్చయించినాము అన్నారు. పంచవర్ష ప్రణాళిక క్రింద ఎన్నో స్కీములు నిర్వహించడానికి ఎందరో ఇంజనీర్లు అవసరమై వుండగా, వారిని వ్యర్థంగా వుండనివ్వడంలో అర్థంలేదని ఆయన అన్నారు.

యువకులకు ఇంజనీరింగ్ విద్యయందు ఆసక్తి కలిగించడంకోసం రాజధానిలోను, జిల్లాలలోను ఇంజనీరింగ్ మ్యూజియంలు నెలకొల్ప దలచామని కూడా ఆయన తెలిపారు.

తన శాఖలో ఇంతవరకు పరిష్కారం కాని వ్యవహారాలు వెంటనే పరిష్కరించి, కార్యనిర్వహణ సక్రమంగా జరగడం కోసం చర్యలు జరపడానికి ఈ నెలాఖరులో ఇంజనీర్ల సమావేశం జరుపుతున్నారు.

కేరళ ఎన్నికలు ప్రారంభం

20 నియోజకవర్గాలలో ప్రశాంతంగా పోలింగ్

ఎర్నాకులం, ఫిబ్రవరి 15—తిరువాన్కూర్-కొచ్చిన్‌లో నేడు ఎన్నికలు ప్రారంభమైనవి. మొత్తం 117 సీట్లలోను 20 సీట్లకు నేడు పోలింగ్ జరుగుతున్నది. 8 లక్షల 21 వేలమంది వోటర్లు 21 మంది ప్రతినిధులను ఎన్నుకొనడానికి గాను నేటి ఉదయం నుంచి ఉత్సాహంగా పోలింగ్ స్టేషన్లకు వచ్చి వోట్లు వేస్తున్నారు. ఉదయానికే నూటికి 25 వంతుల వోట్లు పోలు అయినవని ఉదయం పదకొండు గంటల వరకు ఏ పోలింగ్ స్టేషన్‌వద్ద ఎలాంటి సంఘటనా జరగలేదని, పోలీసులు గస్తీ తిరుగుతున్నారని వోటింగ్ ప్రశాంతంగా జరిగిపోతున్నదని వార్తలు వచ్చినవి కూడా.

కర్నూలు పోలీసు సూపరింటెండెంటు

కర్నూలు, ఫిబ్రవరి 15—కర్నూలు పట్టణాన్ని, కర్నూలు తాలూకా ప్రాంతాన్ని చేర్చి ప్రత్యేకంగా పోలీసుజిల్లాను ఈ నెల 15వ తేదీ నుంచి ఏర్పాటుచేసిన ఫలితంగా కర్నూలు పోలీసు సబ్-డివిజను రద్దుచేసి, కర్నూలు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ కె. రామకృష్ణశెట్టిగారిని పెనుకొండ సబ్-డివిజన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

మద్రాసు సంగీతకళాశాల అష్టమ వార్షికోత్సవము 14-2-54 తేదీ సాయంకాలము 5.30 లకు కళాశాల ఆవరణమునందు సంగీత కళానిధి శ్రీ ముసిరి సుబ్రమణ్యయ్యర్ గారి అధ్యక్షతను జరుపబడుతుంది.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 15—

అమ్మకం పన్ను	రూ.	అ.	పై.
నవరసు చిల్లరధర	57	8	0
పాటా బంగారం	88	6	0
మూసా బంగారం	86	10	0
వెండి వందతులాలు	164	0	0
వెండి తులం 1.1	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	152	150.0.0

వేరుసెనగనూనె బజారు ధర:—

3½ ఎస్.ఎస్.ఎ. రకి	30.0.0

కొబ్బరినూనె కొలంలో 37½ పౌండ్

రాజా బేంక్	33.8.0
అశోక్ బేంక్	34.0.0
ఎవరెస్ట్ బేంక్	34.0.0
ఆముదం 500 వీశెపట్టులు	245.0.0
సేలమ్ లోటస్, స్వాన్ బేంక్ 37½ పౌనుల, డబ్బాలో సహా	21.0.0

పంచదార (2 అందర్)

బ్రిటిష్ రిఫైన్డ్ సుగర్	53.8.0
జర్మన్ వీట్ సుగర్ (224 పౌనుల బస్తా)	81.8.0 82.0.0

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 15—

అమ్మకం పన్ను	రూ. అ. పై.
పాటా బంగారం తులి	88.0.0
వెండి 100 తులం	162 5.0
నవరసు	57.6.0

1954 ఫిబ్రవరి 16, మంగళవారం
విజయనామ సంవత్సర
మాఘ శుద్ధ చతుర్దశి
చతుర్దశి రా॥ 11.7 గంటలవరకు
పుష్యమి ప॥ 12.35 గంటలవరకు
వర్జ్యం: రా॥ 2-3 నుంచి 3.47 గంటలకు

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్,
(అస్పార్ లైన్)

ఈ క్రింద నుదహరింపబడిన స్టీమర్లు కలకత్తా రేవునుండి ఆయా తేదీలలో బయలు దేరి ప్రయాణీకులను, సరకులను రంగూన్, మలయా, హాంకాంగ్, జపాను రేవులకు నియామకంగా తీసుకొనిపోవును.

స్టీమరు పేరు	కలకత్తానుండి బయలుదేరు తేదీ
అరోనస్	25.2.1954
సాంగోలా	25.3.1954
సర్దానా	23.4.1954

ఇతర వివరములకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలిసికొనవచ్చును.
ది కోరమండల్ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్నం-1.



మద్రాసు ఏజంట్లు: కె. రాంనన్ అండ్ కంపెనీ (1916). 226, పూనమల్లి హైరోడ్డు, మద్రాసు-3.

ఎందరో విచారించారు

జీవిత రహస్యాలు అనే పుస్తకాన్ని ముందుగానే చదివి వుంటే, వారి జీవితాలు పాడయి ఉండేవి కావని ఎందరో విచారించారు. మీ జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే, జీవిత రహస్యాలు అనే పుస్తకాన్ని మీరు తప్పకుండా చదివి తీరాలి. ఈ క్రింది ఉత్తరాలను చదివితే దాని విలువ మీకే తెలుస్తుంది.

మనోవ్యాధి వదలినది

రంగోటి వెంకట రాజేశ్వర రావుగారు, తమ్మవరం వీధి, కాకినాడ. యిట్లు వ్రాసినారు: "మీ జీవిత రహస్యాలు ఒకసారి చదివే సరికే మనోవ్యాధులు వదలిపోయినవి. ఎన్నిసార్లయినను చదువ దగుతూనే ఉంది."

జ్ఞాన నేత్రము

డాక్టరు వి. కామరాజుగారు, దార్లపూడి, విశాఖ జిల్లా. యిట్లు వ్రాశారు: "అమూల్యమగు విషయాలు బహు ప్రయాసతో సేకరించి పాఠకులకు మున కందజేసి జ్ఞాన నేత్రమును విప్పుటకై యొనర్చిన మీ కృషి నిరుపమానము."

ఇది రక్షణి

జి. పూర్ణచంద్ర రావుగారు, గరికపర్రు, కృష్ణాజిల్లా. యిట్లు వ్రాశారు "జీవితాన్ని బాగా వినియోగించుకోవటానికి యిది రక్షణి వంటిది. నేను అనేక పుస్తకాలు చదివితిని గాని అవి ఏవీ కూడ మీ పుస్తకమంత గొప్పగా లేవు.

అందరికీ అవసరం

టి. యస్. రామచంద్రమూర్తిగారు, దానవాయిపేట, రాజమండ్రి. యిట్లు వ్రాశారు "మీ పుస్తకములోని అత్యంత ఉపయోగకరమైన సంగతులు తెలుసుకొని పూర్తిగా సంతృప్తి నొందితిని. అందరూ తెలుసుకోవలసిన యీ విషయాలు నా కింతవరకు బాగా తెలియనందుకు చాలా ఆశ్చర్య పడ్డాను.

అందరివద్ద ఉండతగ్గవి

బి. వెంకటరెడ్డిగారు, ప్రొద్దుటూరు, కడప జిల్లా. యిట్లు వ్రాశారు: "మీ జీవిత రహస్యాల పుస్తకము ప్రతివారివద్ద ఉండవలసినదని తెలుస్తూను. ఇంత మంచిది నేను యెక్కడా చూడలేదు."

చక్కని సలహాలు

బి. యస్. రామమూర్తిగారు, ప్రగడపుత్తి, శ్రీకాకుళం జిల్లా. యిట్లు వ్రాశారు: "ప్రజాక్షేమమునుకోరి వ్రాసిన అనేక అమూల్య విషయాలను, చక్కని సలహాలను మీ జీవిత రహస్యాల పుస్తకములో చదివి సంతుష్టిపోయాను."

ఆఖరి సలహా

పై విధంగా చదివినవారు, వారంతటవారు వ్రాసినవి, మనకు మూడు వేల ఉత్తరాలు మా ఆఫీసుకు స్వయంగా వచ్చినవారు చూడవచ్చు. ఈ పుస్తకాన్ని చదివి జీవితాన్ని బాగు చేసుకొన్నవారు అనేకమంది వున్నారు. ఈ పుస్తకంలోని ప్రతి పేజీ కూడ విలువైన విషయాలతో మిమ్ము ఆశ్చర్యపరుస్తుంది. దీనిని మీరు కొనలేని స్థితిలో ఉంటే, ఇదివరకు కొన్నవారి వద్ద ఒకసారి తీసుకొని తప్పకుండా చదవండి. దీని ఖరీదు వి. పి. పోస్టు ఖర్చులతో సహా రు. 3-8-0 మాత్రమే. దీనితోబాటు, సీమ దేశాలలో ఉండే అందాల యువతుల ఫోటోల పుస్తకము కూడ ఉచితముగా పంపబడును. ఈ పుస్తకాన్ని మీరు కూడ వి. పి. పోస్టు ద్వారా సంపాదించుటకు "ప్రజాస్థాన్ బుక్ డిపో, 12, చిదంబరస్వామి 3వ వీధి, మైలాపూరు, మద్రాసు" అనే ఎడ్రస్సును మర్చిపోకుండా ఒక ఉత్తరాన్ని యిప్పుడే వ్రాయండి.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
* * * *
సంపుటి: 17 సంచిక: 41
8 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: బుధవారం
17-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 86780)

యాటంబాంబుల నుంచి అమెరికా రక్షణకు సన్నాహాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 15—ఈ పరమాణుశక్తి యుగంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు యాటంబాంబుల దాడులవల్ల ప్రమాదం లేకుండా అమెరికన్ సైనిక ప్రధాన కార్యాలయానికి ఒక సురక్షిత స్థావరం ఇక్కడకు 65 మైళ్ళ దూరంలో వున్న పర్వత గర్భంలో నిర్మించబడినట్లు అమెరికా రక్షణ శాఖకు చెందిన ఒక ప్రతినిధి నేడు వివరం చెశాడు.

మద్యనిషేధం జయప్రదం కాలేదని రామమూర్తి కమిటీ నివేదిక

కల్లు, సారాలకు రేషనింగ్ పద్ధతిని అమలు జరపాలని సూచన

"మద్యపానాన్ని పరిమితం చేసే చర్య కూడా మద్యనిషేధమే"

మద్రాసు, ఫిబ్రవరి 16—

ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధం జయప్రదంగా అమలు జరగలేదని, కల్లు, సారాలను "బహిరంగంగా, పరిమితంగా" అమ్మకం చేసే పద్ధతిలో ఇప్పటి విధానాన్ని సవరించి అమలు జరిపించాలన్న ఏకగ్రీవ నిర్ణయానికి శ్రీ రామమూర్తి కమిటీవారు వచ్చారని అతి విశ్వసనీయ వర్గాలద్వారా నేడు తెలియవచ్చింది.

మద్యనిషేధం అనేది "త్రాగే మద్యాన్ని ... పాకలలో అమ్మకాలను పరిమితం చేసేదిగా మాత్రమే" వుండాలని మద్యనిషేధ విధాన పరిశీలక సంఘంవారు రేపు ఆంధ్ర ప్రభుత్వానికి సమర్పించనున్న నివేదికలో సుస్పష్టం చేసినారట కూడా.

ఆంధ్రరాష్ట్రంలో ఈ విధంగా కల్లు సారాయిల రేషనింగ్ పద్ధతి ప్రవేశపెట్టినప్పుడు "వీటి అమ్మకాలనివ్వరు వీటి (త్రాగుడుకు అలవాటుపడిన వా)రివరు" ప్రభుత్వానికి పూర్తి కంట్రోలు వుంటుందన్న అభిప్రాయంతో ఈ కమిటీవారు పై సూచనలు చేసినారని తెలుస్తున్నది కూడా.

తాము సూచించిన పద్ధతికింద స్త్రీలు, పిల్లలు త్రాగుడుకు అలవాటుపడకుండా చేయవచ్చునని, చివరకు మగవారు కూడా ఇంటివద్ద త్రాగడానికి లేదా ఇంటిలో కల్లు సారాలను నిల్వ చేసుకోవడానికి వీలులేకుండా చేయవచ్చునని కూడా ఉదాహరించారట.

విదేశీ మద్యాలను ఇప్పటివలెనే పరిమితంగా అమ్మకం చేయిస్తూ వుండాలని, అయితే, వానిని సులభమైన పర్మిట్లు పద్ధతిలో అమలు జరపాలని కూడా కమిటీవారు సూచించినట్లు తెలుస్తున్నది.

శ్రీ రామమూర్తి కమిటీవారు ఈ నిర్ణయాలకు రావడానికి పూర్వం ఆంధ్ర రాష్ట్రంలో మద్యనిషేధం అమలు జరుగుతున్న తీరును సమగ్రంగా దర్యాప్తు చేశారు. కొన్ని ప్రాంతాలకు బహిరంగంగాను, రహస్యంగాను కూడా వెళ్ళి ప్రజలను కలుసుకొని, అన్నివర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకొనడమే కాక సాక్ష్యాన్ని రికార్డు చేశారు కూడా. శ్రీ రామమూర్తిగారు వృద్ధులైనా అనేక దఫాలు రాత్రి చాలా పొద్దుపోయేవరకు గ్రామాలలో వుండి, అరుగుల మీద కూర్చొని సాక్ష్యాన్ని రికార్డు చేయించారు కూడా.

కింది కారణాలవల్ల ఈ కమిటీవారు ఈ సూచనలు చేశారట:—

మద్యనిషేధం అమలు జరపడంలో విపరీతంగా అవినీతి, లంచగొండితనం పెరిగిపోవడం; మద్యనిషేధంవలదని ప్రజలు కోరడం.

ఈ కమిటీ నివేదిక రేపే ఆంధ్ర ప్రభుత్వానికి అందజేయబడుతుంది. మద్యనిషేధ సమస్యపై ఆంధ్ర మంత్రివర్గంలో రెండు రకాలైన అభిప్రాయాలు కలవని పాఠకులకు విదితమే.

పి. ఎస్. పి. నుంచి రాజీనామా

ఇద్దరు మలబారు పార్లమెంటు సభ్యులచే

త్రివేండ్రం, ఫిబ్రవరి 15 — మలబారులో ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు శ్రీ కె. వి. దామోదరన్ మీనన్, ఎ. కె. దామోదరన్ గార్లు తమ పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

తమ రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు ఆచార్య కృపలానీకి అందజేస్తూ పార్టీ మలబారు శాఖ ఐక్యకేరళ నిర్మాణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న వైఖరికి నిరసనగా తాము రాజీనామా చేస్తున్నట్లు వారు తెలియజేశారట. పశ్చిమతీర రాష్ట్రం ... మలబారు పి. ఎస్. పి. ... చేస్తున్న ప్రచారం ఐక్యకేరళ ఉద్యమాన్ని భగ్నం చెయ్యడానికే అని వారు ఆరోపించారట. అదీగాక కాశ్మీర్ సమస్య, అమెరికా-పాకిస్తాన్ ఆయుధసంధి - మొదలైన విషయాలలో కేంద్ర పి. ఎస్. పి. ... తమకు నచ్చడం లేదనికూడా వారు పేర్కొన్నారట.

వీరు కె. ఎం. పి. టిక్కెట్టుపై ఎన్నుకోబడి, పి. ఎస్. పి. లో చేరినవారు. ఇప్పుడు స్వతంత్ర సభ్యులుగా వుండగలరట. అంతకు పూర్వం శ్రీ దామోదర మీనన్ కాంగ్రెస్‌లో ఎ. ఐ. సి. సి. సభ్యుడుగాను, కే. పి. సి. సి. కార్యదర్శిగాను చాలాకాలం వున్నవాడు.

కేరళ ఎన్నికలలో పోలింగు విశేషాలు

త్రివేండ్రం, ఫిబ్రవరి 15 — నేడిక్కడ ... సాధారణ ఎన్నికల పోలింగు ... వోటర్లలో నూటికి 80 నుంచి 90 మందివరకు తమ వోటింగు హక్కును వినియోగించుకొన్నట్లు తెలుస్తున్నది. నేడు పోలింగు 20 స్థానాలకు జరిగింది. అందులో పోటీ రద్దీగా వున్న ఎర్నాకులం, నరక్కాల్, కొట్టాయం, తిరువల్ల నియోజకవర్గాలలో నూటికి 90 వరకు వోట్లు పోలు అయినవి. తక్కిన నియోజకవర్గాలలో కూడ పోలింగు అధికంగానే వుంది. నూటికి 60 వోట్లకు తక్కువగా పోలు అయిన నియోజకవర్గం ఏదీ లేదు.

ఈ 20 నియోజకవర్గాల పోలింగు కార్యక్రమంలో విశేషమేమిటంటే పురుషులకంటె అధిక సంఖ్యలో స్త్రీలు వోటుచేయ్యడం.

పోలింగ్ చాల శాంతియుతంగా, క్రమబద్ధంగా జరిగింది. ఉదయం 7 గంటలకే పోలింగు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు సరిగా ముగించబడింది.

తీవ్రమైన పోటీ గల, ప్రముఖ నాయకులు ... గల కేంద్రాలలో కూడ కాంగ్రెస్‌కు విజయావకాశాలు కలవని పేర్కొనబడుతున్నది.

పెప్సూలో ఎన్నికల ప్రచారం

వచ్చేవారంలో పోలింగ్ ప్రారంభం

పాటియాలా, ఫిబ్రవరి 15 – పెప్సూలో వచ్చేవారం ఎన్నికల ప్రారంభం కానున్నది.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ...గా నేటినుంచి ప్రచారానికి ప్రారంభించినది. ప్రధాని నెహ్రూ ... గురుముఖి భాషలలో అనేక లక్షల ప్రతులను ముద్రింపజేసి పంచిపెడుతున్నది. కాంగ్రెసు సాధించిన విజయాలను వివరిస్తూ 42 పేజీల కరపత్రాన్ని కూడా ప్రచురించింది.

వచ్చే మూడు రోజులలోను పంజాబు కాంగ్రెసు మంత్రులు, నాయకులు పర్యటనకు వస్తున్నారు. ప్రధాని నెహ్రూ కూడా మహేంద్రగఢ్ జిల్లాలో పర్యటనకు గాను ఒకరోజు వస్తున్నారు.

అకాలీదళంవారు కూడా పండిట్ నెహ్రూ పర్యటనచేసిన ప్రాంతాలలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. అతివాద అకాలీదళంవారు, కమ్యూనిస్టుపార్టీవారు తమ అఖిల భారత నాయకులను ఎన్నికల ప్రచారానికి ఆహ్వానించారు. పంజాబీ భాషా రాష్ట్ర నిర్మాణం, భూసంస్కరణలు, రాజప్రముఖ్ పదవి రద్దు వారి ప్రచారంలో ప్రధానాంశాలుగా వున్నవి.

జనసంఘంవారు కాంగ్రెసుపార్టీ ఈ దఫా ... మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయలేదని విరివిగా ప్రచారం చేస్తున్నారు.

గత సంవత్సరం ఫిబ్రవరి 27 వ తేదీన పాకిస్తాన్ రక్షణ చట్టంకింద కరాచీలో అరెస్టు గావించబడిన అహ్రార్ నాయకులు సయ్యద్ అతుల్లా షా, ముల్తాన్ ... అహ్రారీలు లాహోర్‌లో సోమవారంనాడు విడుదల చేయబడినారు. వీరిద్దరూ అహమ్మదీయ ఉద్యమంలో అరెస్టు గావించబడినవారే. మాంట్ గోమరీ జైలునుంచి ఈ ఉద్యమ నాయకుడు గాజీ సిరాజుద్దీన్ మునీర్ కూడా విడుదల చేయబడినారు.



సోవియట్ సంస్కృతి రాయబారవర్గం చెన్నపురి వచ్చిన సందర్భంలో ట్రిప్లికేన్ లోని కళామండపంలో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనంలో వారికి స్వాగతం చెబుతున్న మద్రాసు గవర్నర్

కెన్యా రాజ్యాంగ సమాలోచనలు

తమ్ము పిలవనందుకు ఆఫ్రికన్ సభ్యుల ఆక్షేపణ

నైరోబి, ఫిబ్రవరి 14—రాజ్యాంగ చట్టంపరంగా యోచిస్తున్న మార్పుల విషయమై గవర్నర్ ఎవిలిన్ బారింగ్ కు, యూరోపియన్, ఆసియన్ అనధికార సభ్యులకు మధ్య ప్రస్తుతం జరుగుతున్న చర్చలలో పాల్గొనవలసినదిగా తాము ఆహ్వానించబడనందుకు కెన్యా శాసనసభలోని ఆరుగురు ఆఫ్రికన్ అనధికార సభ్యులు నేడు ఆక్షేపణ తెలియజేశారు.

యూరోపియనులకు, ఆసియనులకు కూడా కెన్యా మంత్రివర్గంలో స్థానమివ్వడానికి వీలుగానే రాజ్యాంగం మార్పు యోచనలు జరుగుతున్నవని, ఒక ఆఫ్రికనుకు కూడా మంత్రివర్గంలో స్థానం వుండవచ్చునని యిటీవల కొన్నివారాలుగా వదంతులు వ్యాపించి వున్నవి.

ఈ సంభాషణలలో యింతవరకు ఒడంబడిక ఏదీ కుదరక పోయినప్పటికి వీటి విషయమై త్వరలోనే సవివరంగా ఒక ప్రకటన జారీకాగలదని అనుకొంటున్నారు.

కామెరూన్స్‌లో ఫ్రెంచిపాలన

ఇండియా విమర్శ అక్రమమని పిగ్నాన్ ప్రకటన

న్యూయార్క్, ఫిబ్రవరి 15—కామెరూన్స్‌లో ఫ్రెంచిపరిపాలనపై ఇండియా చేసిన విమర్శ అక్రమమైనదని మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో ఫ్రెంచి ప్రతినిధి మున్యూర్ లియోన్ పిగ్నాన్ నేడు అన్నాడు.

కామెరూన్స్‌లో ఫ్రాన్సు ... విధానాన్ని పాటిస్తున్నదని ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ క్రిందటి వారంలో విమర్శించారు.

బైఠాయింపు సమ్మె చేస్తున్న బడి పంతుళ్ల అరెస్టు

—కలకత్తాలో 300 మందికి పైగా

కలకత్తా, ఫిబ్రవరి 16—

ఈ నెల 11 వ తేదీ నుంచి ఓల్డుకోర్టు హౌస్ వీధిలో తిష్ఠవేసి, బైఠాయింపు సమ్మె చేస్తున్న సెకెండరీ స్కూళ్ల ఉపాధ్యాయులపై నేడు ఉదయం పోలీసులు అకస్మాత్తుగా పడి 300 మందికి పైగా వారిని (ఉపాధ్యాయులను) అరెస్టు చేశారు. అరెస్టు చేయబడినవారిలో 50 మంది ఉపాధ్యాయినులు కూడా కలరు.

అసెంబ్లీ ప్రాంతంలో 144 వ సెక్షన్ విధించిన వెంటనే పోలీసుదళం ఓల్డ్ కోర్టు హౌస్ వీధికి, వీధినుంచి ఉపాధ్యాయులను తొలగించాలనే వుత్తరువుతో పంపబడింది. పోలీసులు హఠాత్తుగా ఉపాధ్యాయులపైబడి, 15 నిమిషాలలో వారి వద్దవున్న వస్తువులను ధ్వంసం చేశారు.

పోలీసులు దాడిచేసినది రాత్రి రెండుగంటలకు. కారుచీకటి కూడా. పోలీసులు తమపై బడి, తమ సహచరులను వ్యానులలో తోస్తుండగా వుపాధ్యాయులు నినాదాలు చేశారు.

పోలీసులు దాడి చేసినప్పుడు అఖిల బెంగాల్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి అక్కడ లేరు.

వుపాధ్యాయులను వెళ్ళగొట్టిన తర్వాత, అక్కడ ఇదివరకు కనివిని ఎరుగని 108 గంటల బైఠాయింపు వల్ల ఏర్పడిన చెత్తచెదారాన్ని తొలగించడానికి మునిసిపాలిటీవారు వెంటనే నియమించబడ్డారు. ఆరిటాకులు, కుండలు, కిళ్ళీ జోళ్లు, నారపీచు, చాపలు మున్నగునవి వానలలోకి చేర్చబడ్డాయి.

తెల్లవారుజామున 3.0 గంటలకు టాక్సీలు, పోలీసు వానులు వీధులలో విపరీతంగా తిరుగసాగాయి. అప్పటికి వుపాధ్యాయుల బైఠాయింపు సమ్మె చిహ్నాలైనా కనిపించలేదు.

అరెస్టు చేయబడిన వారిలో కొందరు లాల్ బజార్ పోలీసు స్టేషనుకు తీసుకుని పోబడ్డారు. ఈ పోలీసు స్టేషను లోను, మరొక స్టేషను లోను ఎక్కువ మందిని నిర్బంధంలో పెట్టడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి.

ఉపాధ్యాయులపై రాకపోకలకు నిరోధం కలిగించారనే నేరం ఆరోపించబడింది.

ప్రముఖ రాజకీయ నాయకుల అరెస్టు

ప్రభుత్వం నేడు మధ్యాహ్నం ఉన్నత పోలీసు అధికారుల అత్యవసర సమావేశం జరిపింది. నేడు ఉదయంనుంచి కీలక ప్రదేశాలలో పోలీసులు కాపలా వున్నారు. అసెంబ్లీ, రాజ్‌భవన్ పరిసరాలలోను తీవ్రంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

పోలీసులు నేడు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద పెక్కుమంది రాజకీయ నాయకులను అరెస్టు చేశారు. లెజిస్లేచర్

(మిగతా 7 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

కమ్యూనిస్ట్ పార్టీ డిప్యూటీ లీడరు శ్రీమతి మణికుంతలాకౌల్ అరెస్టు చేయబడింది. మరి డజనుమంది కమ్యూనిస్టు కార్యకర్తలు కూడా అరెస్టు చేయబడ్డారు.

అసెంబ్లీ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబసు, పి. ఎస్. పి. నాయకుడు శ్రీ నరేన్ దాస్ మున్నగు ప్రముఖుల ఇళ్ళు సోదా చేయబడ్డాయి.

వివిధ వామపక్ష ప్రతినిధులతో ఏర్పడిన టీచర్స్ స్ట్రగుల్ కో ఆర్డినేషన్ కమిటీ నేడు మధ్యాహ్నం పోలీసు కాపలా హెచ్చుగావున్న మైదానంలో బహిరంగ సభ జరుపనున్నది. ఈ సమావేశం తర్వాత అసెంబ్లీవైపు గొప్ప వూరేగింపు జరుగుతుంది.

నేడు పోలీసులు బైఠాయించిన వుపాధ్యాయులను చెదరగొట్టడంతో ఏడు రోజులుగా ఆగిపోయిన రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.

ఇండియా ఆర్థిక మంత్రి ఆఫీసులో అగ్నిప్రమాదం

ఫైల్సు, కర్రసామగ్రి వగైరా కాలిపోయాయట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—కేంద్ర ప్రభుత్వం సెక్రటేరియట్ భవనం లోని ఆర్థికశాఖా మంత్రి కార్యాలయంలో నేడు వుదయం ఏర్పడిన అగ్నిప్రమాదంలో ఎనిమిది అగ్నిమాపక యంత్రాలు గంటకు పైగా పోరాడి మంటలను ఆర్పివేశాయి.

ఎలెక్ట్రిక్ కరెంట్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఏర్పడిన ఈ అగ్నిప్రమాదం వల్ల సెక్రటేరియట్ భవనం మొదటి అంతస్తు లోని ఈ కార్యాలయంలో కర్రలతో కట్టిన నాలుగు గదులను దగ్ధమైపోయి, ఆఫీసు ఫైల్సు, కర్రసామగ్రి కాలిపోయిందని తెలుస్తున్నది.

అగ్నిప్రమాదం తెల్లవారు జామున 2.10 గంటలకు జరిగింది. 3.30 గంటలకు గాని మంటలు ఆరలేదు.

నష్టం వివరాలింకా తెలియవు.

ప్రపంచ శాంతి రక్షణకు ఫ్రాన్సు సూచించిన పథకం

బెర్లిన్ చర్చలు కొంతవరకు ఫలించినవట

బెర్లిన్, ఫిబ్రవరి 15—

చైనీస్ రిపబ్లిక్ సహా అగ్రరాజ్య పంచకం సభ జరపడం విషయమై సోవియట్, పాశ్చాత్యరాజ్యాల విదేశాంగ మంత్రుల రహస్య సమాలోచనలు "శాంతివరకు ఫలించినవనీ" అయితే జర్మనీ, ఆస్ట్రియాల సమస్యలపై ముఖ్యమైన విభేదాలు యథాపూర్వంగా వున్నవనీ సమావేశవర్గాలవారు అన్నారు.

చైనాతో సమావేశం విషయమై బుధవారంనాడు ఉదయం మరొక రహస్య సమావేశం జరపడానికి విదేశాంగ మంత్రులు నిర్ణయించుకొన్నారు. సమావేశం గురువారంనాడు పూర్తి అవుతుంది.

యూరప్ రక్షణకు తాను ప్రతిపాదించిన ప్రణాళిక అట్లాంటిక్ ఒడంబడికకు వ్యతిరేకంగా ఉద్దేశించబడినది కాదని ... మున్యూర్ మోలటాఫ్ నేడు అనేక సార్లు అన్నాడు.

నేటి మధ్యాహ్నం జర్మనీ సమస్యపై చర్చ పునఃప్రారంభమైనప్పుడు పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు మోలటాఫ్ పథకాన్ని తిరిగి తిరస్కరించారు.

జర్మనీ సమైక్య స్వాధీనత నిర్నిబంధమైన ఎన్నికల నిర్వహణకు తాను ప్రతిపాదించిన ప్రణాళికకు యిప్పటికీ కట్టుబడి వుండగలదని విదేశాంగమంత్రి అన్నాడు.

యూరప్ సమష్టి రక్షణకు మోలటాఫ్ ప్రతిపాదించిన ప్రణాళికను ఫ్రెంచి విదేశాంగ మంత్రి మున్యూర్ బిదా తిరస్కరిస్తూ ప్రపంచంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఒక చతుస్సూత్రి పథకాన్ని ప్రతిపాదించాడు.

ఆ పథకంలోని సూత్రాలివి:

మొదటిది: సమష్టి రక్షణకు ఏ చర్యలైనా తీసుకోవలసింది మిత్రరాజ్య సమితి. సమితి ప్రణాళికలకు లోబడి కేవలం రక్షణమే లక్ష్యంగా ఏవైనా సంస్థలు ఏర్పడవచ్చు.

రెండవది: ఇటువంటి ప్రాంతీయ రక్షణ సంస్థల విషయంలో నైసర్గిక పరిస్థితుల పరంగా పరిమితులు విధించబడరాదు. నిజానికి రష్యా భూభాగం యూరోప్ ఖండందాటి వ్యాపించివుంది.

మూడవది: యూరోపియన్ సమస్యల పరిష్కారం మొత్తంమీద ప్రపంచంలో శాంతిభద్రతల రక్షణకు దోహదకారకంగా, యూరోపియన్ సమస్యల పరిష్కారానికి వీలుగా ముందు గత యుద్ధం ఫలితంగా ఏర్పడ్డ పరిస్థితులను చక్కబరచడం అవసరం. వీనికి జర్మనీ శాంతి పరిష్కారం ఆస్ట్రియా శాంతి ఒడంబడిక ముఖ్యం.

అట్లాంటిక్ ఒడంబడికను రద్దు చేయించడానికేగాని, దానిపై చర్చకోసం గాని తాను బెర్లిన్ రాలేదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ మోలటాఫ్‌తో అన్నాడు.

అట్లాంటిక్ ఒడంబడిక రక్షణ కాబోదన్న సంగతిని దృష్టిలో పెట్టుకొనే యూరోప్ రక్షణకు రష్యా ఏ ప్రతిపాదనలనైనా చెయ్యవచ్చునని, తన దేశానికి, స్వాతంత్ర్యానికి హామీ నివ్వే ప్రతిపాదనలను వేటినీ తాను త్రోసివేయబోనని మిస్టర్ ఈడెన్ అన్నాడు.

"అట్లాంటిక్ ఒడంబడికను ఏవిధంగానైనా భగ్నం చెయ్యడానికే మున్యూర్ మోలటాఫ్ ఉద్దేశించినట్లు తెలుపబడుతున్నది. మోలటాఫ్ ప్రతిపాదించిన ప్రణాళికలో అమెరికాకు యూరప్ రక్షణలో స్థానం లేదు. తన ప్రభుత్వం ప్రమాదకర పరిస్థితి తెచ్చిపెట్టుకోవలసిందని నేను మోలటాఫ్‌కు చెప్పలేదు. పైగా ఆంగ్లో-సోవియట్ మైత్రి ఒడంబడిక కాలపరిమితిని పొడిగించడానికి రెండుసార్లు సంసిద్ధతను తెలియజేశాను. రష్యాపై యుద్ధానికి జరిగే ... ఆంగ్లో-సోవియట్ ఒడంబడిక పరంగా తమకు గల బాధ్యతను ..." అనికూడా మిస్టర్ ఈడెన్ అన్నాడు.

మోలటాఫ్ కొత్త సూచన

బెర్లిన్, ఫిబ్రవరి 15—యూరప్ రక్షణకు ప్రతిపాదించిన ప్రణాళికపరంగా పరిశీలకులుగా అమెరికన్, చైనీస్ ప్రతినిధులను పాల్గొనాలన్న తొమ్మిదవ క్లాజును వదిలివేయడానికి తాను సిద్ధంగా వున్నానని సోవియట్ విదేశాంగ మంత్రి మున్యూర్ మోలటాఫ్ నేటి విదేశాంగ మంత్రుల సమావేశంలో అన్నాడు.

యూరప్ రక్షణ ఒడంబడిక స్థానే యూరప్ రక్షణ ప్రణాళిక అవసరమని మున్యూర్ మోలటాఫ్ అన్నాడు. అయితే తన పథకం అట్లాంటిక్ ఒడంబడికకు అనుగుణంగా వున్నదీ లేనిదీ చెప్పలేదు.

తన పథకంలో పేర్కొన్న విధంగా తూర్పు, పశ్చిమ జర్మనీలలో నాలుగు రాజ్యాల కంట్రోల్ సంఘాలను స్థాపించడానికి బదులు రెండు కంట్రోల్ సంఘాలనే ఏర్పాటు చెయ్యవచ్చునని, తూర్పు జర్మనీలోని కంట్రోల్ సంఘం రష్యా ఆధ్వర్యంలోను, పశ్చిమ జర్మనీలోని కంట్రోల్ సంఘం పాశ్చాత్యరాజ్యాల ఆధ్వర్యంలోను వ్యవహరించవచ్చునని ఆయన అన్నాడు.

ఇండో-చైనాకు అమెరికన్ బాంబర్ల తరలింపు

టోకియో, ఫిబ్రవరి 15—తన కార్యాలయం ఇండో-చైనాకు తేలికరకం బాంబర్ విమానాలను పంపుతున్నట్లు దూరప్రాచ్యంలోని అమెరికన్ వైమానిక దళాధిపతి జనరల్ ఆటో పి. వేలెండ్ నేడిక్కడ వివరం చెశాడు.

ఈయన క్రిందటి వారంలో ఒకసారి ఇండో-చైనాకు వెళ్ళి వచ్చాడు.

ఇండో-చైనాకు అప్పుడే 12 బి-26 బాంబర్లు ఒక నౌకలో తరలించబడ్డాయని, ఒకటిరెండు క్రిందటి శనివారంనాడు దూరప్రాచ్యంలోని అమెరికన్ స్థావరం నుంచి బయలుదేరి వెళ్ళాయనీ, సుమారు 250 మంది అమెరికన్ వైమానిక నిపుణులు కూడా అక్కడకు పంపబడ్డారనీ వేలెండ్ వివరం చెశాడు.

ఫ్రెంచి దళాలచే ఒక స్థావరం పునరాక్రమణ

సైగాన్, ఫిబ్రవరి 15—లువాంగ్ ప్రబాంగ్ కు దక్షిణ దిశనుంచి రహస్యంగా చొచ్చుకొని లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్ కు ఈశాన్యంగా 12 మైళ్ళ దూరంలోకి వచ్చిన అనేక వియట్‌మిన్ ప్రభుత్వ దళాలతో ఫ్రెంచి యూనియన్ దళాలు నేడు తలపడి ... పోరాడాయి. ఉభయపక్షాలకు కూడా విశేషంగా నష్టాలు సంభవించినట్లు ఫ్రెంచి సైనిక కార్యాలయం ప్రకటించింది.

అయితే, లువాంగ్ ప్రబాంగ్‌ను ముట్టడించడానికి పూర్తి యుద్ధసన్నద్ధంగా వున్న వియట్‌మిన్ ప్రధాన సైన్యం ఇంకా లావోస్ కు ఈశాన్యంగా దాదాపు 30 మైళ్ళ దూరంలో వున్నదట.

హనోయ్‌కి ఆగ్నేయంగా 22 మైళ్ళ దూరంలో నిన్న ఎర్రనదిలో ప్రయాణం చేస్తున్న ఒక ఫ్రెంచి నౌకల కాన్వాయ్‌పై వియట్‌మిన్ దళాలు తీవ్రమైన దాడి జరిపినట్లు హనోయ్ నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

మధ్య అన్నాంలో ప్రస్తుతం వియట్‌మిన్‌ల ఆధీనంలో వున్న కాంటూం కు ఆగ్నేయంగా 25 మైళ్ళ దూరంలో గల రక్షణదుర్గం ప్లెయ్‌బాను ఫ్రెంచి సేనలు పునరాక్రమించుకున్నట్లు నేడు ఫ్రెంచి సైనిక కార్యాలయం ప్రకటించింది.

ఫ్రెంచి యూనియన్ దళాలు నిన్న ఒకచోట జరిపిన మూడు దాడులను వియట్‌మిన్ సేనలు తిప్పికొట్టి వేసినవనీ, ఈ సందర్భంలో ఫ్రెంచివారికి విపరీత నష్టాలు సంభవించాయనీ నేడు వియట్‌మిన్ రేడియో ప్రకటించింది.

అపహృత వనితల పునరుద్ధరణ

ఇండియాకు పాకిస్తాన్ ప్రతిపాదన

లాహోర్, ఫిబ్రవరి 16—అపహృత వనితల పునరుద్ధరణ సమస్యపై ఇండియాకు త్వరలో నిర్దిష్టమైన ప్రతిపాదనలను పాకిస్తాన్ పంపగలదని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. రేపు ఈ విషయమై చర్చించడానికి రెండుదేశాల ఉన్నతోద్యోగుల సమావేశం ఇక్కడ జరుగుతున్నది.



క్షౌరపనికి చురుకుగా పనిచేయును

SAVILLES

Cutanit

టంగ్‌స్టెన్ కార్బైడ్ బసియుల్లు మరియు బిపేలు

స్టాకునుంచి

VOLKART

పి.బి. బాక్సు 45, మద్రాసు

THE LITTLE
LIFCO
DICTIONARY
(ENG.-ENG.-TELUGU)

* Attractive Binding; 400 Pages.
* Many Useful Appendices.
* Rs. 2-8; By Post. Rs. 3-7.

Branches of Venkatrama & Co., or The Little Flower Co., Madras-17 or M. Damodaram & Co., Appah Bldgs., 9/286, Esplanade, G. T., Madras-1 or Higginbothams' Railway Bookstalls.

High Fluidity
LIBERTY INK
అత్యవశ్యము
16. BROADWAY-MADRAS-1

19-2-54 శుక్రవారం
బ్రహ్మాండమైన విడుదల
అశోక్ - మద్రాస్
ఈ సంవత్సరపు అత్యుత్తమమైన సంగీతపు రొమాన్సు దృశ్యము

రమాన్
(హిందీ)
(ద్రిక్ అండ్ లాహోర్‌లో ప్రఖ్యాతి గడించిన జెమిని దివాన్ చే తయారు కాబడినది.
తారాగణము: మీనా, కరన్ దివాన్, ఓంప్రకాశ్, మజ్ను, మరియు పూర్ణిమ
డైరక్షన్: హిరన్ బోస్
సంగీతము: వినోద్
కేంద్రములు: మెజెస్టిక్ - బెంగుళూరు; శేష్‌మహల్ - విజయవాడ; పేలెస్ - విశాఖపట్టణము; పాలెస్ - కాకినాడ.
మరు ప్రదర్శనము రంజిత్ — మైసూరు
అతి త్వరలో జంరుద్ — హైదరాబాద్
జె. యఫ్. డి. కంపెనీవారి రిలీజు

బర్మాషెల్‌వారి తాజా పెట్రోలు

ప్రజాభిమానం పొందిందని మిస్టర్ షైలర్ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 16 — బర్మాషెల్ చీఫ్ మేనేజరు మిస్టరు జె. ఆర్. సి. షైలర్ నేటి ఉదయం బొంబాయినుంచి విమానంలో ఇక్కడికివచ్చారు. ఆయన కూడా ఆయన సతీమణికూడ వచ్చింది. విమానాశ్రయంలో వారికి బర్మాషెల్ మద్రాసు బ్రాంచి మేనేజరు మిస్టర్ ఎస్. ఆర్. రాంసే, ఆయన సతీమణి స్వాగతం ఇచ్చారు.

ఐ. సి. ఏ. (ఇగ్నిషన్ కంట్రోల్ అడిటివ్) అనే పేరుగల పదార్థమైన ఈ క్రొత్త రకం పెట్రోలును ఈమధ్యనే బర్మాషెల్ మార్కెట్‌లో పెట్టింది. ఈ సందర్భంలో మిస్టర్ షైలర్ మద్రాసు రావడంలో ప్రాముఖ్యత కలదు.

ఈ తాజా పెట్రోలుగురించి ప్రశ్నించబడి, ప్రకటనలో దానిని గురించి చెప్పినదంతా నూటికి నూరుపాళ్లు సత్యమేనని మిస్టర్ షైలర్ అన్నారు. బొంబాయిలో అది అప్పుడే ప్రజాభిమానాన్ని పొందిందని, విజయవంతం అయిందని ఆయన పేర్కొన్నారు.

ఫిబ్రవరి 21 వ తేదీన మిస్టర్ షైలర్ తిరుచీకి బయలుదేరతారు. అక్కడినుంచి ఆయన కోయంబత్తూరుకు, ఉదకమండలానికి వెళతారు.

తిర్వాతి కొచ్చిన్, ఎర్నాకుళం మీదుగా తిర్వాతి ఆయన 27 వ తేదీకి బొంబాయి తిరిగి వెళతారు.

మద్రాసు, ఫిబ్రవరి 15 — ఇంకో సౌరాష్ట్ర ... ఆగాసిమ్మకు నెల 17వ తేదీ బుధవారం రాత్రి 9.30 నిమిషాలకు ... హోటల్ ... విందు చేయడానికి నిశ్చయించారు. ఆ సందర్భంలో ప్రసిద్ధ కళాకారులచే ... ప్రదర్శన జరిగగలదు.

ఆంధ్రప్రభ
సంపాదకుడు: నార్ల వెంకటేశ్వరరావు

1954 ఫిబ్రవరి 17, బుధవారం

ఆంధ్రలో విద్యుచ్ఛక్తి

ఇండియా మొత్తంమీద వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతికేవారు నూటికి 80 మంది అయితే ఆంధ్రదేశంలో అట్టివారిసంఖ్య ఇంకా అధికం.

ఆధునిక కాలంలో దేశ సంపద వృద్ధి చెందడానికీ, ప్రజల జీవన ప్రమాణం పెరగడానికీ, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడానికీ, వ్యవసాయంపై ఒత్తిడి తగ్గించి, చిన్న పెద్ద పరిశ్రమల ద్వారా ప్రజలకు వృత్తులు కల్పించాలి.

పెద్ద పట్టణాల్లో భారీ పరిశ్రమలను, మధ్యరకపు బస్తీ ప్రాంతాల్లో రెండవరకపు చిన్న పరిశ్రమలను, గ్రామసీమల్లో కుటీర పరిశ్రమలను, స్వయం సమృద్ధినీ ప్రోత్సహించవచ్చు.

అయితే, పరిశ్రమాభివృద్ధికి ప్రధానంగా కావలసింది విద్యుచ్ఛక్తి. తెలుగు దేశానికి రాక్షసిబొగ్గు సరఫరా కూడా తగినంత లేకపోవడం చేతనూ, ప్రాజెక్టుల మూలంగా పుష్కలంగా విద్యుచ్ఛక్తిని పుట్టించుకోడానికి దేవుడిచ్చిన నదులుండడం వల్లనూ మానవ ప్రయత్నంతో విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవాలి.

ఆంధ్ర ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంఘం ప్రారంభోత్సవ సభలో నిన్నటిదినం ప్రసంగించిన ఆంధ్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ శాఖ ఛీఫ్ ఇంజనీర్ శ్రీ బి. ఆర్. సోమయాజులుగారు వక్కాణించినట్లు ఇండియాలోని ఇతర ప్రాంతాలతో పోల్చినప్పటికే విద్యుచ్ఛక్తి వాడుకలో ఆంధ్రప్రాంతం ఎంత వెనకబడివుందో గ్రహించవచ్చు.

ఇండియాలో కొన్ని రాష్ట్రాలలో సాలుకు సగటున తలకు 44 యూనిట్ల విద్యుత్తు వినియోగం అవుతున్నది. ఆంధ్ర ప్రాంతం వేర్పడినప్పటి పరిశిష్ట మద్రాసు రాష్ట్రంలో తలకు 19 యూనిట్లు; 1953 అక్టోబరుకు పూర్వం సమష్టి మద్రాసు రాష్ట్రంలో 10 యూనిట్లు.

అయితే, 62 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణం కలిగి, రెండు కోట్ల జనాభాగల ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం ఏడాదికి తలకు 5 యూనిట్లకంటె తక్కువ విద్యుత్తు వాడబడుతున్నది.

సంవత్సరానికి మనిషి ఒకటింటికి సగటున 5000 యూనిట్లు వాడుకునే విదేశాల సాదృశ్యం మనకక్కరలేదు అధిమపక్షం ఇండియా మొత్తంమీద సగటు ప్రమాణం 14 యూనిట్ల వరకైనా ఆంధ్రదేశంలో విద్యుత్ సరఫరా లేకపోవడాన్ని గమనించాలి.

ప్రస్తుతం నిర్మించబడు ... మాచ్‌ఖండ్, తుంగభద్ర స్కీములనుంచి ఆంధ్ర ప్రాంతానికి రాగల వాటావల్లనేమి, సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల మొదలైన ఇతర స్కీముల ద్వారానేమి మొత్తం 5 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఆంధ్రరాష్ట్రం అంతటా పరిశ్రమలకు వృద్ధి చెయ్యడానికి అవకాశమున్నది.

కాని, ఈ స్కీములన్నిటినీ తీసికొనిరావడానికి ... విద్యుచ్ఛక్తి ... గాకుండా ... మున్నెట్టు ... అవసరం.

ఈ ప్రాజెక్టు ప్రారంభించబడిన స్కీములన్నిటి ... మాచ్‌ఖండ్, తుంగభద్ర స్కీములవల్ల సరఫరా కాగల విద్యుచ్ఛక్తి అధికంగా ఉండగలదని, పది సంవత్సరాలలో వ్యాపారం చేసుకొనవలసిన విద్యుచ్ఛక్తి, తిన్నగా ఐదు సంవత్సరాల్లోనే పూర్తిచేయడంవల్ల ధర తగ్గడమే గాక నూతన రాష్ట్రాభివృద్ధికి అధికంగా తోడ్పడగలదని ఛీఫ్ ఇంజనీర్ శ్రీ సోమయాజులుగారు సూచించారు.

ఆంధ్రలో పరిశ్రమాభివృద్ధికి ముఖ్యంగా విద్యుచ్ఛక్తి సరఫరా అవసరాన్ని అభివృద్ధి శాఖామంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కూడా గుర్తిస్తుండడం చేత మాచ్‌ఖండ్, తుంగభద్ర స్కీములు అచిరకాలంలో పూర్తికావడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం చేరెండవ పంచవర్ష ప్రణాళికలో తగుమైన ఏర్పాట్లు చేయించాలి.

కేంద్ర ప్రభుత్వం నుంచేగాక, కొలంబో ప్రణాళిక నిధి, ఇండో-అమెరికన్ సాంకేతిక సహాయనిధి మొదలైన వాటి నుంచికూడా వీలైనంత ధనాన్ని సేకరించి అన్ని స్కీములను అమలుజరిపిన పక్షంలో ఆంధ్రదేశంలోని వేలకొలది గ్రామాలకు విద్యుచ్ఛక్తిని వ్యాపింప చెయ్యవచ్చు.

నదిలోయ ప్రాజెక్టుల కంట్రోల్ బోర్డులు

ఇతోధికాధికారాలను కల్పించాలని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — హీరాకుడ్ వంటి పెద్దపెద్ద నదిలోయ ప్రాజెక్టుల నిర్మాణంలో విలంబనను, అక్రమాలను తగ్గించే నిమిత్తం కంట్రోలు బోర్డులకు ఇతోధికాధికారాలను కల్పించాలని ఇండియా ఆడిటర్ జనరల్ సిఫారసు చేశారు.

కిందటి సంవత్సరం జూలైలో హీరాకుడ్ పరిశీలించిన శ్రీ వి. నరహరిరావుగారు ఇండియా ప్రభుత్వానికి డిసెంబర్ నెలాఖరున ఒక నివేదిక అందజేస్తూ, అంత పెద్ద ప్రాజెక్టుపై ఆధిపత్యం వహిస్తున్న చీఫ్ ఇంజనీర్‌కు కొన్నికొన్ని చిన్న విషయాలలో అధికారాలు లేవని, పేర్కొన్నారు.

హీరాకుడ్ ప్రాజెక్టుపై పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ అందజేసిన ఆరవ నివేదికపై తీసికోబడ్డ చర్యలను వివరిస్తూ, సెంట్రల్ కౌన్సిల్‌కు ప్రభుత్వం నేడు అందజేసిన మెమొరాండంలో పైచెప్పిన ఆడిటర్-జనరల్ నివేదికకూడా పొందుపరచబడింది.

కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం

ప్రజా సహకారం విశేషంగా లభిస్తున్న సూచనలు

మద్రాసు, ఫిబ్రవరి 15 — ఇండియాలో ఫోర్డ్ ఫౌండేషన్ అధినేత మిస్టర్ డగ్లస్ ఎన్‌స్మింగర్ నేటి సాయంత్రం తిరువేండ్రంనుంచి యిక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయన 'ఆంధ్రప్రభ' విలేకరితో మాట్లాడుతూ, కమ్యూనిటీ ప్రాజెక్టులలో పని చేస్తున్న సిబ్బందితో ప్రజలు చూపుతున్న సహకారం చాలా సంతృప్తికరంగా వున్నదని, ఇందువల్ల చాలా సత్ఫలితాలే కలుగగలవని తాను ఆశిస్తున్నానని అన్నారు.

కేవలం కొన్ని ప్రాజెక్టులలో పనిమందకొడిగా జరుగుతున్నంతమాత్రంచేత ఈ కార్యక్రమాన్ని విమర్శించడం తగదని, మొత్తం దేశాన్ని దృష్టిలో పెట్టుకొని చూస్తే ఈ విషయమై తగినంత అభివృద్ధి జరిగినట్లు తెల్సుతున్నదని కూడా ఆయన అన్నారు.

భారత రక్షక సైన్యం

సింగపూర్‌కు రోలిజము రాక

సింగపూర్, ఫిబ్రవరి 16 — కొరియాలోని భారత రక్షక సైన్యానికి చెందిన కోలిజము 1,500 మంది ... ఈ రోజు ... "... ..." ... స్వదేశానికి ... సింగపూర్ చేరారు.

[illegible] ... సింగపూర్‌లోని ఇండియా ... శ్రీ ఎస్. కె. ... సింగపూర్ కౌన్సిల్ ... వారికి ... స్వాగతమిచ్చారు.



ఆంధ్రదేశం అచిరకాలంలో విద్యుత్కాంతులతో వెలిగిపోగలదన్న ధోరణిలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్రరాష్ట్రం ఎలెక్ట్రికల్ ఇంజనీర్ల సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రసంగించారు.

అప్పులపాలైన బీదలకు మారటోరియం ద్వారా సాయం - ఆంధ్ర ప్రభుత్వంవారి ఆలోచన

"ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి కర్నూలు, ఫిబ్రవరి 15 — వ్యవసాయేతర వర్గాలలో తక్కువ ఆదాయాలతో బ్రతుకుతూ ఋణగ్రస్తులైవున్నవారికి కొంత వెసులుబాటు చూపడానికిగాను మారటోరియం ప్రకటించాలన్న ప్రతిపాదన ఆంధ్రప్రభుత్వం ఆలోచనలో కలదని తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రజల ఋణబాధానివారణకు తగిన సూచనలు చేయడానికి ఈ మధ్యను నియమించబడిన మంత్రివర్గ ఉపసంఘం ఈ ప్రతిపాదనకు సంబంధించిన చట్ట సంబంధమైన విషయాలను ప్రస్తుతం పరిశీలింపజేస్తున్నదని తెలుస్తున్నది.

అసలు ఈ విధంగా మారటోరియం ప్రకటించడానికి రాష్ట్ర శాసనసభకు అధికారం వున్నదా లేదా అన్నది కూడా పరిశీలనలో గలదు.

వ్యవసాయాభివృద్ధి

ఢిల్లీ అధికారులతో అమెరికన్ నిపుణుల చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — అమెరికా సాంకేతిక సహాయసంస్థ నిపుణులకు, ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ కమ్యూనిటీ ప్రాజెక్టుల నిపుణులకుమధ్య ఈ నెల 16 నుంచి 19 వ తేదీవరకు ఇక్కడ సమావేశాలు జరగనున్నవి. ఇండియాలో వ్యవసాయాభివృద్ధికి జరగవలసిన సహాయాన్ని గురించి వీరు చర్చిస్తారు.

జపాన్ పద్ధతిలో వరిసాగుకు ప్రోత్సాహం, జనాభా అవసరాలదృష్ట్యా వ్యవసాయోత్పత్తి, వ్యవసాయ విద్య, పరిశోధనలు, ఎరువుల పరిశోధన, ఎరువుల వాడకం ప్రదర్శనాలు, వ్యవసాయ సమాచారం విస్తరణ సమస్యలు కూడా చర్చనీయాంశాలుగా వున్నవి.

కొబ్బరిచెట్లకు తెగుళ్ల నివారణ

కొబ్బరి చెట్లకు తెగుళ్లు తగలకుండా చేయడాన్ని గురించి ఇండియాలో ఇకనుంచి పరిశోధనలు జరగనున్నవి. ఢిల్లీలోని వ్యవసాయ పరిశోధన శాఖ నిపుణుడు శ్రీ టి. వి. వెంకటరామన్ ఇందుకు నియమింపబడినారు. త్వరలో నే దక్షిణభారతదేశంలో కొబ్బరి తోటలు విరివిగా వున్న ఒకచోట పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ పరిశోధనలు కేవలం ఇండియాకు మాత్రమే కాక పసిఫిక్ ప్రాంతం అంతటికీ సహాయపడగలవని చెప్పబడుతున్నది కూడా.

విజయవాడ రేడియో కేంద్రంలో తేలిక సంగీతం ప్రసారం

విజయవాడ, ఫిబ్రవరి 15 — ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రంలో తెలుగులో తేలిక సంగీతాన్ని పాడడానికి ఒకదళం త్వరలో ఏర్పాటు చేయబడునని రేడియోశాఖ డిప్యూటీ డైరక్టరు జనరల్ శ్రీ ఒ. వి. రామకోటి నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

విజయవాడ రేడియో కేంద్రాన్ని నాలుగురోజులపాటు తనిఖీ చేసిన తర్వాత శ్రీ రామకోటిగారు నేటి రాత్రి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు. ఆంధ్ర ప్రజల అవసరాలను ప్రస్తుతం పరిమితమైన శక్తిగల రేడియో కేంద్రం తీర్చడం లేదనే వాదనను తాను అంగీకరిస్తున్నానని తెలిపారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఇందుకోసం తగు సదుపాయం చేసుకొనబడగలవని తాను ఆశిస్తున్నానని అన్నారు.

బర్మాలో స్థిరపడిన భారతీయుల ... బర్మానుంచి ఇతర దేశాలతో ... సంబంధాలు ... చర్చించారు.

లక్నోలో రైల్వే రిసెర్చి కేంద్రం

పండిట్ పంత్ చే ప్రారంభోత్సవం

లక్నో, ఫిబ్రవరి 12 — ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్ నేడు ఇక్కడ రైల్వే టెస్టింగ్ అండ్ రిసెర్చి సెంటర్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ, రైల్వేలలో ప్రమాదాల నివారణకు ఎల్లప్పుడూ తగు జాగ్రత్త వహించాలని, అత్యంత సామర్థ్యంతో రైల్వేలు నిర్వహించబడాలని అన్నారు.

సాంకేతిక వ్యవహారాలలో అభ్యుదయాన్ని సాధించడం కోసం నిరంతరం వైజ్ఞానిక పరిశోధనలను సాగించవలసి వుంటుందని, దేశాభ్యుదయానికి రైల్వేలు అతి ముఖ్యసాధనం కనుక రైల్వే వారికి, ఇంజనులు ప్రయాణీకుల పెట్టెలు విశేషంగా అభివృద్ధిపరచబడాలని అన్నారు.

ప్రజలు రైల్వే పనివారితో పూర్తిగా సహకరించవలసి వున్నప్పటికీ వారు కూడా తాము లక్షలాది ప్రజల అవసరాలను తీర్చాలన్న బాధ్యతను గుర్తించి వ్యవహరించాలని ఆయన ఉద్బోధించారు.

ఈ కేంద్రం అమ్మన్నరలక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడింది. ఇందులో "ఫ్యూయల్" ను గురించి, ఇంజనుప్పాళ్లను వాటి విభాగాలను సంబంధించిన పరిశోధనలు జరుపబడతాయి.

రైల్వేలు కేవలం రవాణాసాధనాలు మాత్రమే కాకుండా ఒక ప్రాంతం ప్రజలు మరొక ప్రాంతంవారితో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోవడానికి ఒకసాధనం, వారిని గురించి మరొకరు తెలుసుకోవడానికి ఉపకరించగలవని కూడా శ్రీ గోవిందవల్లభ్ పంత్ అన్నారు.

దేశ విభజన తరువాత రైల్వేలు చాలా దెబ్బతిన్నవని, అయితే భారత రైల్వేలు ఈ దెబ్బను తట్టుకొని తగు బాధ్యతలను అత్యంత ప్రశంసనీయంగా నెరవేర్చవని అన్నారు.

రైల్వేబోర్డు చెయిర్మన్ శ్రీ పి. సి. భద్వార్ ప్రసంగిస్తూ భారత రైల్వేలు విపులమైన పరిశోధనలను సాగించవలసి వున్నవని అన్నారు. రైల్వే ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన కట్టుదిట్టాలను గురించి కూడా ఇక్కడ పరిశోధనలు జరుగగలవని అన్నారు.

ఆస్ట్రియన్ ప్రతినిధివర్గం నిరాశ

బెర్లిన్, ఫిబ్రవరి 15 — ఆస్ట్రియాతో శాంతిసంధిని గురించి ప్రస్తుతం బెర్లిన్‌లో సమాలోచనలు సాగిస్తున్న నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులకు, ఆస్ట్రియన్ విదేశాంగమంత్రి మధ్య ఒక ఒడంబడిక కుదిరే అవకాశమేమీ కనబడడం లేదని ఇక్కడకు వచ్చిన ఆస్ట్రియన్ ప్రతినిధివర్గం అభిప్రాయ అన్నారు.

జర్మనీతో శాంతిసంధి కుదిరేదాకా ... ఆస్ట్రియా ... సైన్యాలను ... ప్రతిపాదనను ... ఆస్ట్రియన్ ప్రతినిధి ... నిరసించారు.

అయితే, మోలటాఫ్ తన వైఖరిని

ఇక ఇండియాతో ఘనిష్ఠ సంబంధం

లాంఛనాలు పూర్తయ్యాయని కాశ్మీర్ ప్రధాని బక్షీ ప్రకటన

జమ్ము, ఫిబ్రవరి 15 — కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ రాజ్యాంగ రచనా సంఘం ప్రధానాంశాలపై ప్రసంగిస్తూ, ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశమునే తిరుగులేనివిధాన్ని రాజ్యాంగ నిర్మాణసభ ధ్రువపరచడంతో మనం లాంఛనాలన్నిటినీ పూర్తి చేశామని అన్నారు.

"కాశ్మీర్ చరిత్రలో ఇండియన్ యూనియన్ ప్రవేశమునే అధ్యాయం పాకిస్తాన్ దుండగుల ముట్టడిని ప్రతిఘటించి మాతృదేశాన్ని రక్షించడంలో ప్రాణాలు బలిచ్చిన వేలకొలది వీరుల రక్తంతో రచితమైంది. రాష్ట్ర ప్రజలు భారత ప్రజల, నాయకులతో శాశ్వతంగా చేతులు కలిపారు.

"భారత ప్రజలు కాశ్మీర్ ప్రజలకు ఇంతవరకు అండగా వున్నారు. ఇకముందు ఈ రాజ్యాంగ నిర్మాణసభ చేసిన నిర్ణయాల తర్వాతకూడా వారు తమ బాధ్యతలను కర్తవ్యాన్ని నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను" అని అన్నారు.

ఆయన ప్లెబిసైట్ ప్రసక్తిదెచ్చి ఆరు సంవత్సరాల క్రితం భారత ప్రభుత్వం ప్లెబిసైట్ జరపాలన్నప్పుడు పాకిస్తాన్ నాయకులు పట్టించుకోలేదని, కాశ్మీర్ ప్రజలు ఆరు సంవత్సరాలపాటు కాచుకొని వున్నారని, ఈ అనిశ్చిత పరిస్థితిని సహించలేరని, కాగా, యూనియన్ ప్రవేశాన్ని ధ్రువీకరించారని అన్నారు.

కొత్తరకం స్టుడ్‌బేకర్ ట్రక్కు

మద్రాసు, ఫిబ్రవరి 15 — విన్ ఇంజన్ తో కూడిన కొత్తరకం స్టుడ్‌బేకర్ ట్రక్కు నేడు రత్నయ్య మోటారు కంపెనీ కార్యాలయంలో ప్రదర్శింపబడింది. (2 ఆర్ 28 సీరీస్ హెవి డ్యూటీ 120 బి. హెచ్. పి. స్టుడ్‌బేకర్)

షో రూమ్ వైభవోపేతంగా అలంకరించబడింది.

స్టుడ్‌బేకర్ ట్రక్కు తరగతికి చెందిన ఇతర రకాలు కూడా చూపించబడ్డాయి. పికప్ వాన్, స్టేషన్ వ్యాగన్, పిక్-అప్, డంపర్, ఆల్-స్టీల్ ఆల్ వెల్ డెక్ బస్సులు ఉన్నాయి.

స్టుడ్‌బేకర్ కంపెనీవారు ప్రత్యేకంగా తయారుచేసిన విన్ ఇంజన్ శక్తిసామర్థ్యాలను గురించి ఉద్యోగులు పత్రికా విలేకరులకు ఇలా చెప్పారు:—

"రక్షణశాఖవారి కఠినమైనపరీక్షలలో ఈ ఇంజను విజయం పొందింది. ప్రస్తుతం ఇవి ప్రజావసరాలకోసం విడుదల చేయబడుతున్నాయి. కఠినమైన రోడ్లపై ఇవి బాగా ఉపకరిస్తాయి. దీనితోపాటు పెట్రోలుకూడా ఎక్కువ పట్టదు. విడి ఇంజన్ భాగాలను హిందూస్తాన్ మోటారు కంపెనీవారు తయారు చేస్తున్నారు. వచ్చే మూడు ఏళ్ళలో హిందూస్తాన్ మోటారు కంపెనీవారు స్వదేశీ ట్రక్కును తయారు చెయ్యగలరు."

ఆంధ్రదేశంలో ఉష్ణోగ్రత

మద్రాసు, ఫిబ్రవరి 15 — ఆంధ్రదేశంలోని ఉష్ణోగ్రతి గురించి ఈ విధంగా ప్రకటించబడింది.

పొడిగాలి వీయుంది. కోస్తా ఆంధ్రదేశంలో పగటి ఉష్ణోగ్రతి మామూలుకంటె హెచ్చుగా ఉంటుంది. రాయలసీమలో ఇంకా శీతంగా వుంటుంది. కోస్తా ఆంధ్రదేశంలోనూ రాయలసీమలోనూ ... మామూలుకంటె హెచ్చుగా ఉంటుంది.

మామూలుకోవడానికి అనుగుణంగా (కమిషన్) నుంచి కొత్త ఆదేశాలు ఏమైనా అందాలని వేచి చూడాలని వారు అన్నారు.

"మద్యనిషేధాన్ని కాంగ్రెసు సమర్థించదు"

మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు మెమొరాండం

కర్నూలు, ఫిబ్రవరి 15 — కాంగ్రెసు మద్య నిషేధానికి కట్టుబడి వున్నదని తన ఎన్నికల ప్రణాళికలలోను, రాజ్యాంగంలోను, తీర్మానాలలో కూడా కాంగ్రెసు పార్టీ నొక్కి వక్కాణించింది. కనక కొన్ని రాజకీయ పార్టీలు, కొందరు స్వప్రయోజనపరులు కోరినట్లు మద్యనిషేధాన్ని రద్దు చేయడాన్ని కాంగ్రెసు సమర్థించదు" అని వివరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ కె. పార్థసారథిగారు నేడొక మెమొరాండాన్ని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తరపున స్వయంగా మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారికి అందజేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, కాంగ్రెసు పార్టీనాయకుడు శ్రీ సంజీవరెడ్డిగార్లకు చెప్పిన సలహాప్రకారం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం మద్యనిషేధాన్ని కొనసాగించాలన్న తీర్మానాన్ని చేసినదని ఈ మెమొరాండంలో పేర్కొన్నారు కూడా. మద్యనిషేధం రద్దును కాంగ్రెసు సమర్థించడం అంటూ జరగదని స్పష్టపరచారు కూడా.

మద్యనిషేధం రద్దు కూడదని కంభం తాలూకా కాంగ్రెసు తీర్మానం

గిద్దలూరు, ఫిబ్రవరి 11 — నిన్న సాయంత్రం కంభం తాలూకా కాంగ్రెసు కార్య నిర్వాహకవర్గ సమావేశం శ్రీ మోపిదలవెంకయ్యగారి అధ్యక్షతన జరిగింది.

మద్యపాన నిషేధం రద్దు చేయకూడదనీ, ప్రజా సేవకుల సహకారంతో శాసనం అమలు జరిగేటట్లు సవరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కంభంతాలూకాలో శిథిలావస్థలో వున్న చెరువులను వెంటనే మరమ్మతు చేస్తూ క్రొత్తగా చెరువులు నిర్మించుటకు గల అవకాశాలను పరిశోధించాలని కోరారు.

బంజరు భూముల సమస్యను సత్వరమే పరిష్కరించాలని, వ్యవసాయ యోగ్యమైన అటవీ భూములనుకూడా భూమి లేని రైతులకు సాగుకు యివ్వాలని కోరారు.

కార్మిక సంఘాల గుర్తింపు సమస్య

లేబర్ ఆఫీసర్ల వైఖరి

మద్రాసు, ఫిబ్రవరి 15 — అఖిలభారత లేబర్ ఆఫీసర్ల సంఘం ద్వితీయ వార్షిక మహాసభ నేటితో సమాప్తమైంది. ఈ సభ ఇక్కడ మూడు రోజులనుంచి జరుగుతున్నది. వచ్చే ఏడాది కౌన్సిల్‌కు చైర్మన్‌గా బొంబాయి కార్మిక మంత్రి శ్రీ శాంతిలాల్ హెచ్. షా, వైస్-చైర్మన్‌గా మద్రాసు కార్మిక మంత్రి డాక్టర్ యు. కృష్ణారావుగార్లు ఎన్నుకొనబడ్డారు.

వివిధ ఉపకమిటీలు సూచించిన ప్రతిపాదనలను కొన్ని మార్పులతో నిన్న సాయంత్రం మహాసభ ఆమోదించింది.

వేతనాల కేంద్ర సలహాసంఘం నిర్మాణం పట్ల హర్షం ప్రకటించబడింది. వర్క్స్ కమిటీ విధులను నిర్వచించాలని ఒక కమిటీ సూచించింది.

దేశంలో పోటీ కార్మిక సంఘాలు ఉండడం దృష్ట్యా, ఒక కార్మిక వాదంలో రాయబారాలు జరపడానికి ఒకే ఒక ప్రతినిధి వర్గాన్ని నిర్ణయించడానికి ఒక ఉపకమిటీ సూచించింది. ఆ విధానానికి సంబంధించి కార్మికులలో అత్యధికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాన్ని తప్పక గుర్తించాలని కమిటీ పేర్కొన్నది.

రష్యన్ కళాకారుల నృత్యగాన ప్రదర్శనం

చెన్నపురిలో

మద్రాసు, ఫిబ్రవరి 16 — నిన్న సాయంత్రం ఇక్కడ రష్యన్ సాంస్కృతిక రాయబారివర్గంవారు ఇచ్చిన మొదటి నృత్యగాన ప్రదర్శనాన్ని బట్టిచూస్తే అంగవిన్యాసం వారికి అభినయ మాత్రమే గాక అదే ఒక కళగా కనిపిస్తుంది. స్వరగాంభీర్యం, శరీరసౌష్ఠవం తోడుకాగా — సంప్రదాయసిద్ధమైన మధుర గానంతో, లయబద్ధమైన మనోహర నృత్యంతో రష్యన్ కళాకారులు రెండు గంటలపాటు వేలకొలది మద్రాసు సభికులను ఆనందంలో ఓలలాడించారు.

తిరువళ్ళిక్కేణి జాతీయ బాలికోన్నత పాఠశాలలోని కళామంటపంలో జరిగిన ఈ ప్రదర్శన ప్రారంభంలో రష్యా జాతీయ గీతం, భారత జాతీయ గీతం గానం చేయబడ్డాయి. కళామంటపం వేదికకు ఇరుపక్కలా రష్యా జాతీయపతాక, భారత జాతీయపతాక ఎగురవేయబడ్డాయి.

మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ రష్యా సాంస్కృతిక రాయబారి వర్గంవారికి స్వాగతం చెపుతూ, రష్యాతో ఇండియాకు గల పాతతి, సాంస్కృతిక సంబంధాలను గురించి వివరించారు. రాజకీయ సిద్ధాంతాలలో భేదాలను గురించి కొందరు చెపుతూవుంటారని, కళకు అటువంటి భేదాలేమీ లేవని, రాజకీయాలు ప్రజలను విడదీస్తే, కళ సమైక్యం చేస్తుందని శ్రీ శ్రీప్రకాశ్ పేర్కొన్నారు. భారతదేశం మీద టాల్‌స్టాయ్ రచనల ప్రభావాన్ని ప్రశంసించారు.

రష్యా సంస్కృతి శాఖ డిప్యూటీ మంత్రి, రాయబార వర్గ నాయకుడు అయిన మిస్టర్ ఎస్. ఎన్. బెస్పాలోవ్ జవాబు చెపుతూ, రష్యా, భారత దేశాల కళలను పరస్పరం పరిశీలించుకోవాలని అన్నారు. ఇండియాలో తాము ఎక్కడికి వెళితే అక్కడ ప్రభుత్వము, ప్రజలు అమితమైన ఆదరణ చూపుతున్నారని, ఘనమైన స్వాగతాలు ఇస్తున్నారని, తమకు చాల ఆనందం కలుగుతున్నదని ఆయన అన్నారు. రష్యాలో రవీంద్రనాథ్ టాగూరు గ్రంథాలు చదువుతున్నట్లే ఇండియాలో టాల్‌స్టాయ్ గ్రంథాలు చదువుతున్నారని రష్యా ప్రజలు ఆశిస్తున్నారన్నారు.

గవర్నరు శ్రీప్రకాశ ఆంగ్ల ప్రసంగాన్ని రష్యన్ భాషలోను, మిస్టర్ బెస్పాలోవ్ రష్యన్ ప్రసంగాన్ని ఆంగ్లభాషలోకి మదాం శివోటినా తెనిగిస్తూ వెళ్ళింది.

తరువాత ప్రదర్శనం ప్రారంభమయింది.

అజర్‌బైజాన్‌కు చెందిన నటుడు, గాయకుడు మిస్టర్ గషీక్ బీబు తోఫ్ తన అద్భుతగాన మాధుర్యంచే శ్రోతలను సమ్మోహితులను చేశారు. తారస్థాయిలో గానంచేస్తూ, తృటిలో మంద్రంలో పాడుతూ, ఆయన ఒకే పాట కంఠాన్ని కోకిలవలె, కిన్నెరవలె (మోయించాడంటే అతిశయోక్తి ఏమీలేదు. ఆయన గానపద్ధతి భారతీయ సంప్రదాయానికి చాలదగ్గరలో వినిపించింది. దక్షిణాది శ్రోతలకు విదేశీయమనిపించలేదు.

భావయుక్తంగా, రసభరితంగా ఆయన తన పాటలను పాడుతూ, మధ్య మధ్య ఒకటి రెండు తమిళ పాటలను వినిపించడంతో ఎభిమానం యావత్తు మైమరచిపోయింది.

మాస్కో మిఖైలోవ్, ఫీమోడోవ్ క్యారెక్టర్ల ప్రదర్శన బాగావుంది.

నృత్య ప్రదర్శనలలో మకరం తుఘురోవా "ఉజ్ బెక్ పట్టు నేత" నాట్యం మనోరంజకంగా వుంది. ఆమె ఈ ప్రక్క సందర్భంలో చేస్తున్న "కృష్ణా శ్రేవణ" గుజరాతీ నృత్యం ప్రేక్షకులను కలిగింతలు పెట్టింది.

మాయా ప్లిసెట్‌స్కాయా నాట్యరమణీయం. యూరీ గోఫ్‌మన్ ఆమెతోడుగా నటించాడు. ఆమె "హంస అవసానదశ" నృత్యం అద్భుతంగావుంది.

ఇంకా ఎన్నో రకాల ఆటపాటలలో, వాద్య సంగీతంలో రష్యన్ తెళా కారులు మొత్తం మీద సభికులను ఆనంద తెమ్మెరలో ముంచెత్తారు. వాద్యాలలో తెప్పెట వాద్యం చక్కగా వుంది. మహమ్మద్ ఇక్బాల్ రచించిన ప్రసిద్ధ హిందూస్థానీ గీతం "సారే జహాసే అచ్చా హిందూస్తాన్ హమారా" అనే దాన్ని పాడుతూ మిస్టర్ రషీద్ "హిందీ హై హమ్" అని ... సాగుర కళాల స్థాయిలలో ఉచ్చరించినప్పుడు శ్రోతల శరీరాలు పులకితాలై సమరోత్సాహం వెల్లువలై ప్రవహించింది. మిస్టర్ రషీద్, మాక్సిం మిఖైలోవ్ లోనూ శాలిన్ బహుమానాలను పొందిన కళాకారులు.

తెలుగు దేశపు పదపాటను, సుమిత్ర పాటను పోలిన బాణీలో పాడిన "ఓల్గా పడవపాట" "ఠీపాంగ్" రష్యా కళాకారులను శ్రోతలను సన్నిహితం చేశాయి.

తెలుగుదేశపు దంపుళ్ళ పాటను, ముఖ్యంగా రాయలసీమ పిండి విసురు పాటను అచ్చంగా అనుకరించ అనిపించే రష్యా జానపదగీతం రంగురంగుల విదేశ దుస్తులతో తెలుగు పడుచులే పాడుతున్నట్టనిపించింది.

ఉక్రైన్ వినూతనృత్యం మన కోలాట బొమ్మలాటలోని కేళిగొబ్బి, కన్నడదేశ భాగవతాలలోని సాంకేతిని తలపుకు తెచ్చాయి.

కోస్తానుంచి కొంతకాలంగా ఇక్కడికి ... బంగారాన్ని చేరవేస్తున్న వారిని కార్వార్ వద్ద కస్టమ్సువారు పట్టుకొన్నారని, ఇంత ఎక్కువ దొంగబంగారం పట్టుబడ్డ సందర్భాలు ఇంతవరకు లేవని హుబ్లీ వార్త.

బ్రిటిష్ గయానాలో ట్రాక్టరు ప్రమాదం

ఏడుగురు భారతీయుల దుర్మరణం

జార్జిటౌన్ (బ్రిటిష్ గయానా), ఫిబ్రవరి 14—నిన్న ఇక్కడ ఒక ట్రాక్టరు చెరుకు తోటలకు కార్మికులను తీసుకు వెళుతూ దారిలో ఒక కాలువలో తలక్రిందులుగా పడిపోయిన ఫలితంగా దానిలో వున్న ఏడుగురు భారతీయులు మరణించారు. వీరిలో నలుగురు స్త్రీలు, ముగ్గురు పురుషులు కలరు. మరొక 17 మంది గాయ పడ్డారు.

ట్రాక్టరు డ్రైవరు మాత్రం నిరపాయంగా తప్పించుకొని బయట పడ్డాడు.

ఈ ప్రమాదాన్ని గురించి విచారణ జరిపించడానికి బ్రిటిష్ గయానా గవర్నరు ఒక సంఘాన్ని నియమిస్తున్నాడు.

కొత్తపార్టీ స్థాపనపట్ల ఉద్యోగుల ఆందోళన

తాత్కాలిక శాసనసభ సభ్యుడు, ట్రేడ్ యూనియన్ నాయకుడు అయిన మిస్టర్ ఛార్లస్ కార్టర్ "గయానా లేబర్ పార్టీ" అనే పేరుతో ఒక కొత్త రాజకీయపక్షాన్ని స్థాపించినందుకు ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగివర్గాలవారు ఆందోళన ప్రకటిస్తున్నారు.

కాలనీ ప్రజల జీవనవ్యయ ప్రమాణాలను హెచ్చించడానికి కొత్త పన్నుల విధానం, చెరుకుతోటలను సమాజపరం చేయడం అవసరమని తాను విశ్వసిస్తున్నట్లు ఈ కొత్తపార్టీ తన ప్రణాళికలో పేర్కొన్నది.

కాంచన్ జంఘా అధిరోహణ

అనుమతికి సర్ జాన్ హంట్ అభ్యర్థన

వాషింగ్టన్, ఫిబ్రవరి 15—గడచిన మే నెలలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన సర్ ఎడ్మండ్ హిల్లరీ తిరిగి రెండు నెలల్లో ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కదలచానని ప్రకటించాడు.

హిల్లరీ, సర్ జాన్ హంట్‌లు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నుంచి నేషనల్ జాగ్రఫిక్ సంఘంవారి హబ్బర్డ్ బహుమతిని పొందిన పిమ్మట, పత్రికా విలేకరుల సమావేశంలో పై విషయాన్ని వెల్లడించారు.

సర్ జాన్ హంట్ ఇంకా క్రింది విధంగా అన్నాడు.

ఇదివరకు నేను హిమాలయ పర్వతాలకు వెళ్ళినప్పుడు మానవపాదాల్ని పోలిన అడుగు జాడలను చూచాను. 'మంచు మనిషి' వున్నమాట నిజమే. ఒకచోట ఈ మంచు మనిషి 80 అడుగులనుంచి క్రిందికి దూకిన ఆనవాళ్ళు కూడా చూచాను.

"ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కడంకంటె కూడా కాంచన్ జంఘా శిఖరాన్ని ఎక్కడం బహుశా కష్టమని అనుకుంటాను. ఈ శిఖరాన్ని ఎక్కడానికి అనుమతి యివ్వవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

మైసూరు ప్రభుత్వం తలపెట్టిన ఈనాములరద్దు బిల్లును ప్రతిఘటిస్తూ బొంబాయిలోని కన్నడిగులు సోమవారం సాయంత్రం బహిరంగ సభ జరిపి తీర్మానం చేశారు.

సింగ్మన్ రీ బుర్రలో తొలిచిన కొత్త పురుగు

ఆసియా రాజ్యాల మధ్య సంధికై ప్రయత్నం

("ఆంధ్రప్రభ" లండన్ కార్యాలయం) లండన్, ఫిబ్రవరి 15— దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్ రీ బుర్రలో కొత్త పురుగు తొలిచింది. అమెరికా సహాయం లభించినా, లభించక పోయినా "స్వాతంత్ర్య ప్రియులైన ఆసియన్‌ల" మధ్య మిత్రత్వ సంధిని సాధించడానికి ఈసారి ఆయన ప్రయత్నించబోతున్నాడట. ఈ సంధిలో దక్షిణ కొరియా, ఫార్మోజా, వియత్‌నామ్, లావోస్, కంబోడియా, బర్మాలకు సభ్యత్వం వుండగలదట.

ఈ కొత్త విధానం వివరాలను గురించి చర్చించడానికి డాక్టర్ రీ తనకు అత్యంత విశ్వాస పాత్రుడైన జనరల్ చోయ్ దక్షిన్‌ను ఫార్మోజాకు, తక్కిన ఆగ్నేయ ఆసియా దేశాలకు రాయబారిగా పంపించాడు. ఈ విధానం ప్రకారం దక్షిణ కొరియా ఇండో-చైనాకు, చైనీస్ కమ్యూనిస్టులతో పోరాడే తక్కిన "సోదర ఆసియన్‌లకు" సహాయంగా సేనలను పంపగలనని వాగ్దానం చేస్తుంది. డాక్టర్ రీ "ఆసియన్ మిత్రత్వ సంధిలో చేరవలసిందిగా జపాన్‌ను ఆహ్వానించబోడు గనక ఈ ప్రణాళికను అమెరికా విదేశాంగ కార్యాలయం, ముఖ్యంగా అమెరికా సంయుక్త యుద్ధతంత్రి కార్యాలయం బలపరచ బోవని తెలుస్తున్నది.

అయితే, ఈ మిత్రత్వ సంధిని మరొక బృహత్ప్రణాళికలో భాగంగా చేయడానికి దక్షిణకొరియా ప్రెసిడెంట్ సమ్మతించగల పక్షంలో, ఆయన తలపెట్టిన ఈ ఆసియన్ అభివృద్ధి నిరోధకుల కూటానికి నైతికంగాను, వస్తురూపంలోను కూడా సహాయం చేయగలమని అమెరికాలోని కొందరు రిపబ్లికన్ నాయకులు ఆయనకు వాగ్దానం చేశారట. చాంగ్ కై-షేక్ అవినీతి పరుడని స్పష్టంగా నిరూపితమై పోవడంతో అమెరికన్ ప్రజలు ఆయనను ఇంక అభిమానించబోరని తెలిసిపోయి నందున ఈ రిపబ్లికన్‌లు ఇప్పుడు తమ ధనాన్ని సింగ్మన్ రీకి పెట్టుబడి పెడుతున్నారు.

అమెరికా "ముద్దు బిడ్డ"

ఇండో-చైనాలో ఫ్రెంచివారి సహాయానికి పదాతిదళాలను పంపబోమని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ స్పష్టంచేసినప్పటికీ, అమెరికా "ముద్దుబిడ్డ" గా చాంగ్ కై-షేక్ స్థానే తాను పరిగణించబడాలని ప్రయత్నిస్తున్న సింగ్మన్‌రీ ఇండో-చైనాలో ఫ్రాన్సుకు అదనపు సహాయ సేనలు అత్యవసరంకాగల తరుణం తప్పక రాగలదనీ, అప్పుడు దక్షిణ కొరియన్ సేనలను పంపినట్టయితే ఐసెన్ హోవర్ తప్పక సంతోషించగలడనీ ఆశతో ఎదురుచూస్తున్నట్టు తెలుస్తున్నది.

అమెరికా కొరియాలోని తన సేనలను క్రమంగా తగ్గించి వేసుకుంటున్న సమయంలోనే ఆగ్నేయ ఆసియాలోని వివిధ రంగాలకు తన సేనలను పంపడానికి డాక్టర్ రీ ఉత్సాహిస్తున్నందున, ఉత్తర కొరియన్‌లు, చైనీస్ కొరియాలో తిరిగి యుద్ధాన్ని ప్రారంభించ గలరనే వాదం ఆధార రహితమైనదని తెలుస్తున్నది.

దూర ప్రాచ్యంలో శాంతి భద్రతల రక్షణ

సింగ్మన్ రీ వైఖరిపై "లండన్ టైమ్స్" వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 15—ఇండో-చైనాలో ఫ్రెంచివారి సహాయార్థం తన సేనలను పంపగలనంటూ దక్షిణ కొరియా ప్రెసిడెంట్ ఇటీవల చేసిన వాగ్దానం తప్పక తిరస్కరించ బడాలని "లండన్ టైమ్స్" పత్రిక నేడు సూచించింది.

ఈ పత్రిక ఇంకా క్రిందివిధంగా వివరించింది:

"ఈ సారి, దూరప్రాచ్యంలో శాంతి భద్రతల రక్షణ ప్రణాళికలో ఆసియా దేశాలు ఇతోధిక పరస్పర సహకారం భావంతో పాల్గొనేటట్టు చేయడం విషయమై పునరాలోచించ వలసి వుంటుంది. ప్రెసిడెంట్ రీ ఇటీవల ఆకస్మికంగా, ఇబ్బంది కలిగించే విధంగా చేసినవాగ్దానం, ప్రపంచ వ్యవహారాలపై చిన్న చిన్న రాజ్యాలకు సొంత అభిప్రాయాలు కొన్ని వుంటాయని మరొకసారి జ్ఞప్తికి తీసుకు రావడానికి చక్కగా ఉపకరిస్తుంది. కిందటి వేసవిలో కొరియాలో యుద్ధ విరమణను మొండిగా ప్రతిఘటించడంద్వారా డాక్టర్ రీ ఈవిషయాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చాడు, ఇప్పుడు ఆకస్మికంగా ఈ వాగ్దానాన్ని ప్రకటించడంద్వారా, ఇండో చైనాలో విషమపరిస్థితిని గురించి వాషింగ్టన్, పారిస్, లండన్‌లు శ్రద్ధగా ఆలోచించడానికి అంతరాయం కల్పించాడు.

"కాగా, సింగ్మన్‌రీ ఇండో-చైనాకు తన సేనలను పంపడంవల్ల అక్కడ ఫ్రెంచి వారికి కొంత ఒత్తిడి తగ్గగలమాట నిజమే అయినప్పటికీ, ప్రమాదానికి ఆలవాలమైన కొరియా, ఇండో-చైనాలకు ఈ విధంగా సంబంధం ఏర్పరచడంవల్ల అది ప్రపంచ యుద్ధానికి దారితీయగల దనడానికెట్టి సందేహంలేదు."

కాశ్మీర్ సమస్యను భద్రతా సంఘం చర్చించనున్నదా?

మిత్రరాజ్యసమితి కార్యాలయం, ఫిబ్రవరి 15—కాశ్మీర్ సమస్యపై త్వరలోనే భద్రతా సంఘం చర్చ జరపనున్నదనే విషయం గురించి తమ కేమీ తెలియదని మిత్రరాజ్యసమితి వర్గాలవారు నేడిక్కడ వక్కాణించారు. కాని, తూర్పు పాకిస్థాన్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో చెయ్యబడుతున్న ప్రసంగాలలో ఇందుకు విరుద్ధమైన సూచనలు కనబడుతున్నవని 'ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా' ప్రత్యేక విలేకరి తెలియజేస్తున్నాడు.

కాశ్మీర్ రాజ్యాంగ రచనాసంఘం నివేదిక

ఏకగ్రీవంగా ఆమోదం

జమ్ము, ఫిబ్రవరి 15—రాజ్యాంగ రచనా సంఘం నివేదికను కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయసభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. సభ్యులు సుదీర్ఘ హర్ష నినాదాలు చేశారు.

ఈ నివేదిక ప్రాతిపదిక సూత్రాల సంఘం, ప్రాథమిక హక్కుల, పౌరసత్వాల సలహాసంఘం చేసిన సిఫార్సుల ప్రకారం సిద్ధపరచబడ్డాయి.

నేడు రాజ్యాంగ నిర్ణయసభ సమావేశానికి మొత్తం 75 మంది సభ్యులలో 64 మంది హాజరయారు. హాజరు కాని వారిలో ఆరుగురు డిటెన్షన్‌లో వున్నవారు.

ఇండియన్ యూనియన్ రాజ్యాంగంలో తగు సవరణలు చేయడంకోసం నివేదిక తాలూకు 11 పుటల పీఠికను ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికి అందజేయడంకోసం రాష్ట్రప్రభుత్వానికి అధికారమిచ్చిన తర్వాత సమావేశం కాల పరిమితి లేకుండా వాయిదా వేయబడింది.

బొంబాయికి కరన్‌సింగ్ రాక

బొంబాయి, ఫిబ్రవరి 15—కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ యువరాజ్ కరణ్‌సింగ్ నేడు కాశ్మీర్‌నుంచి ఇక్కడికి వచ్చాడు. ఈయన ఇక్కడ 10 రోజుల పాటు వుంటాడు.

బొంబాయిలో వున్న 400 మంది కాశ్మీర్ పౌరులు, కాశ్మీర్ ప్రభుత్వ వ్యాపార ప్రతినిధి డాక్టర్ ఎస్. ఎస్. నిషాత్ మున్నగువారు ఆయనకు సెంట్రల్ స్టేషనులో స్వాగత మిచ్చారు.

1947-48 సంవత్సరంలో కాశ్మీర్‌పై దాడి జరిగినపుడు వారిని ప్రతిఘటిస్తూ నేలకొరిగిన వీరుల సంస్మరణార్థమై నాషేరా, ఝూంగర్, రాజౌరీలలో స్మారక చిహ్నాలకు ఫిబ్రవరి 18వ తేదీన పశ్చిమ రంగం సేనాని జనరల్ కుల్వంతసింగ్ ఆవిష్కరణోత్సవం జరుపుతాడు.

జాగ్రత్తమైన ఆసియా ఖండంలో చైనా ప్రాధాన్యం

—సోవియెట్ ప్రధాని మాలెంకోవ్ వివరణ

మాస్కో, ఫిబ్రవరి 15— ఆసియా సమస్యలాటలకు కేంద్రం కాదనీ, అది ప్రస్తుతం సర్వశక్తి సమన్వితమై విలసిల్లుతున్నదనీ సోవియెట్ ప్రధాని మిస్టర్ మాలెంకోవ్ నిన్న రాత్రి ఇక్కడ స్పష్టంచేశాడు.

చైనా, రష్యాలమధ్య మిత్రత్వసంధి జరిగి నాలుగేళ్లు పూర్తిఅయినసందర్భంలో నిన్న రాత్రి ఇచ్చటి చైనీస్ రాయబారి కార్యాలయంలో జరిగిన విందులో ప్రసంగిస్తూ, అంతర్జాతీయ వ్యవహారాలలో చైనా తన అభ్యున్నతస్థానాన్ని అలంకరించేవరకు ప్రపంచంలో శాంతిఅనేది వుండబోదనీ, అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితి తొలగబోదనీ ఆయన హెచ్చరిక చేశాడు.

చైనీస్ రిపబ్లిక్ అవతరణతో జాగృతమైన ఆసియాఖండంలో ఒక నూతనశకం ఆరంభమైందని ఆయన పేర్కొన్నాడు.

చైనా, సోవియెట్ యూనియన్‌ల మధ్య సుదృఢతర స్నేహానుబంధం శాశ్వతంగా వుండాలని కోరాడు.

దూరప్రాచ్యంలో స్టాస్సెన్ పర్యటన

టోకియోకు రాక

టోకియో, ఫిబ్రవరి 14—ఆగ్నేయ ఆసియా దేశాలలో పక్షం రోజుల పాటు పర్యటన చెయ్యడానికి అమెరికా విదేశ వ్యవహారాలశాఖాధికారి మిస్టర్ హెరాల్డ్ స్టాస్సెన్ నేడు విమానంలో యిక్కడకు వచ్చాడు.

హాంగ్‌కాంగ్, ఇండో-చైనాలోని కొన్ని ప్రాంతాలను దర్శిస్తానని, ఈ నెలలోనే మనిలాలో జరగనున్న ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ దూరప్రాచ్య దేశాల డైరెక్టరుల సమావేశానికి హాజరు కావడమే తన రాక ముఖ్యలక్ష్య మని ఆయన అన్నాడు.

కొరియా, ఫార్మోజాలనుకూడా దర్శిస్తాననీ, ఫిబ్రవరి 27వ తేదీనాటికి తాను స్వదేశం చేరుకొంటాననీ మిస్టర్ స్టాస్సెన్ అన్నాడు.

నేషనలిస్టు చైనా ప్రెసిడెంట్ పదవి

చాంగ్‌కు కోమింటాంగ్ కార్యవర్గం అభ్యర్థన

తైపే (ఫార్మోజా), ఫిబ్రవరి 15— నేషనలిస్ట్ చైనా ప్రభుత్వానికి ఈసారి కూడా ప్రెసిడెంట్‌గా వుండవలసిందిగా జనరలిజమో చాంగ్ కై-షేక్‌ను కోరడానికి కోమింటాంగ్ పార్టీ కేంద్ర కార్యవర్గం నేడు ఏకగ్రీవంగా నిశ్చయించింది. వచ్చే నెలలో ప్రెసిడెంట్ పదవికి ఎన్నిక జరగవలసి వున్నది.

తిరిగి తానే ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడడం తనకు ఇష్టంలేదనీ, ఈసారి ఆపదవికి ఏ పార్టీకి చెందని అభ్యర్థిగా డాక్టర్ హ్యూ షియా నామినేట్ చేయబడాలని తాను కోరుతున్నాననీ జనరలిజమో చాంగ్ కై-షేక్ ఇంతకుముందు చేసిన సూచనను కేంద్ర కార్యవర్గం త్రోసిపుచ్చింది.

చైనా నడిగడ్డపై "కరపత్రాల దాడి"

తైపే (ఫార్మోజా), ఫిబ్రవరి 14— చైనా నడిగడ్డపై గల నగరాలన్నింటిలోను మిక్కిలి పెద్దదైన షాంగ్‌హైపై నిన్న రాత్రి చైనీస్ నేషనలిస్టు విమానాలు మూడుకోట్ల కరపత్రాలను వెదజల్లి ఫార్మోజాలోని తమ స్థావరానికి నేటి ఉదయం సురక్షితంగా తిరిగివచ్చినట్టు నేడిచ్చటి చైనీస్ నేషనలిస్టు విశ్వసనీయ వర్గాలవారు విశదం చేశారు.

కడచిన ఆయిదేళ్ళలోను చైనా నడిగడ్డపై ఇంత పెద్దపెట్టున ఇట్టి "కరపత్రాలదాడి" ఎన్నడూ సాగించబడలేదనీ, చైనా రష్యాలమధ్య మిత్రత్వ సంధి జరిగి నిన్నటికి నాలుగేళ్లు పూర్తిఅయిన సందర్భంలో ఈ చర్య తీసుకోబడిందనీ వీరు వివరించారు.

ప్రపంచంలోని కొలది అందమైన ఓడలలో ఒకటని పేరు పొందిన అమెరికన్ ప్రయాణీకుల నౌక ఫిబ్రవరి 24వ తేదీని 410 మంది అమెరికన్ యాత్రికులతో బొంబాయికి వచ్చి మార్చి మూడవ తేదీ వరకు వుంటుందని యీ యాత్రికులలో 300 మంది ఢిల్లీ, ఆగ్రా, కాశీ, కాంచీ, జైపూర్, ఔరంగాబాద్, మద్రాసు, మైసూరు, మధురలను దర్శిస్తారనీ బొంబాయి వార్త.

దంతము తెల్లగానున్నంతమాత్రమున

పయోరియా

రాదని అనుకోగూడదు

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టునువాడి

మీ ఆరోగ్యమును కాపాడుకొనండి

పయోరియాను రానివ్వకండి.

ఫోర్‌హాన్స్

పంజాబ్ నేషనల్ బ్యాంక్

లిమిటెడ్

(స్థాపితము : 1895)

హెడ్డాఫీసు : 8, అండర్‌హిల్ రోడ్డు, ఢిల్లీ.

పూర్తిగా బ్యాంకింగ్, ఎక్స్‌ఛేంజి సర్వీసులు చేయబడును

మొత్తము 300 ఆఫీసులు

మరియు

ప్రపంచ మంతటను కరెస్పాండెంట్లు ఈ బ్యాంకు కలిగియున్నది.

31-12-1953 నాటికి

డిపాజిట్లు : రు. 65 కోట్లు పైగా

ఆస్తులు : రు. 79 కోట్లు పైగా

బి. యన్. పురి, జనరల్ మేనేజరు.

తలనొప్పి?

త్వరితంగా అనాసిన్ తీసుకోండి



2 బిళ్ళలుగల ప్యాకెట్ మరియు 32 బిళ్ళలుగల డబ్బాలందు.

బాధ, తలనొప్పి, జలుబు మరియు జ్వరంనుండి తక్షణం నివారణపొందుటకు

టర్కీ-పాకిస్తాన్ సంధి

రెండు రోజులలో కరాచీనుంచి ప్రకటన

అంకారా, ఫిబ్రవరి 15—పరస్పర సహాయ ఒడంబడికను కుదుర్చుకొనే నిమిత్తం టర్కీ పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య అచిరకాలంలో రాయబారాలు ప్రారంభం కాగలవని, ఈ విషయమై త్వరలోనే ఒక అధికార ప్రకటన వెలువడగలదని తెలుస్తున్నది.

ఈ ఒడంబడిక లోగడ టర్కీ, గ్రీసు యుగోస్లావియాలమధ్య జరిగిన బాల్కన్ ఒడంబడిక ధోరణిలోవుండగలదని టర్కిష్ విదేశాంగ శాఖకు సన్నిహితులైన అభిజ్ఞ వర్గాలనుంచి తెలుస్తున్నది.

ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో పరస్పర సహకారానికి, రక్షణ సమస్యలలో పరస్పర సంప్రతింపులకు ఇందులో అవకాశం కల్పించబడగలదట.

ఇందుకు సంబంధించిన రాయబారాలు కరాచీలో జరుగగలవని తెలుస్తున్నది.

నిబంధనలు తుది స్వరూపం దాల్చినవట

కరాచీ, ఫిబ్రవరి 15—పాకిస్తాన్-టర్కీ రక్షణ ఒడంబడిక నిబంధనలు ఇప్పటికే తుది స్వరూపం దాల్చాయని సాధారణంగా విశ్వసనీయ వర్గాలనుంచి తెలుస్తున్నది.

పాకిస్తాన్ మంత్రివర్గం నేడు ఏడు గంటలపాటు సమావేశమై కొన్ని చిన్న మార్పులతో ఒడంబడిక మతులకు తుదిరూప మిచ్చిందని తెలుస్తున్నది. మంత్రివర్గం తూర్పు బెంగాల్ ఎన్నికలను గురించే ఎక్కువగా చర్చించిందని ఈ వర్గాల వారు అంటున్నారు.

అంకారాలో పాకిస్తాన్ ప్రతినిధివర్గం వున్నప్పటికీ రాయబారి లేడు గనుక ఈ ఒడంబడికలో సంతకాలు కరాచీలోనే జరుగుతాయని కూడా. టర్కీ రాయబారి మాత్రం కరాచీలో వున్నాడు.

ఈ ఒడంబడికను గురించి ప్రభుత్వ ప్రకటన 48 గంటలలోగా జరుగుతుందని ఒక వర్గంవారు, ఈ నెల 19వ తేదీకి జరుగుతుందని మరికొందరు అంటున్నారు.

బ్రిటిష్ పత్రికల విమర్శ

లండన్, ఫిబ్రవరి 14—ఇతర ఆసియా దేశాలలోను, ముఖ్యంగా ఇండియాలోను నిరసన తెలుపబడినప్పటికీ పాకిస్తాన్‌కు సైనిక సహాయం చెయ్యడానికి అమెరికా నిశ్చయించుకొన్నట్టు అమెరికన్ రాజకీయ వర్గాలవారు చేసిన పునరుద్ఘాటనను "స్పాక్ట్స్‌మన్" అనే బ్రిటిష్ పత్రిక

ఇరాక్, సిరియాల వివాదం

తన మధ్యవర్తిత్వాన్ని కోరలేదని ఈజిప్ట్ స్పష్టీకరణ

కెయిరో, ఫిబ్రవరి 14—లెబనాన్ అధ్యక్షుడు కామిల్లీ హమోని, ఇరాక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ ఫదిల్ జమాలీల మధ్య బీరూట్‌లో ప్రస్తుతం జరుగుతున్న చర్చలలో పాల్గొనవలసిందిగా ఈజిప్టు ఆహ్వానించబడలేదని ఈజిప్షియన్ ప్రభుత్వ జాతీయ శ్రేయోభివృద్ధి శాఖామంత్రి మేజర్ సలీమ్ నేటి రాత్రి అన్నాడు.

డాక్టర్ జమాలీ యిటీవల అమ్మాన్‌కు వెళ్లి అరబ్ రాజ్యాలకు, ముఖ్యంగా సిరియాకు ఇరాక్‌కు మధ్యగల సంబంధాలపై ఒక సందేశాన్ని జోర్డాన్ రాజుకు అందజేశాడనీ, పశ్చిమ సిరియాలో యిటీవల సంభవించిన అల్లర్లకై ఇరాక్ సిరియాల సంబంధాలు విషమించాయనీ ఆయన అన్నాడు.

రష్యా బాంబర్ విమానబలగం

వాషింగ్టన్, ఫిబ్రవరి 14—రష్యా ఇటీవల నిర్మించిన భారీబాంబరు విమానాలు రెండింటి బొమ్మలను అమెరికా పత్రిక "ఏవియేషన్ వీక్" ప్రచురించింది. వీటిలో రెండు రకాలు ఉత్తర రష్యాలోని స్థావరాలలో నిలపబడినవట.

ఇవి చాలా ఎత్తునుంచి కూడా ఫోటోలను తీయగలవని, మామూలు జెట్ విమానాలకంటె ఎక్కువ దూరం ప్రయాణం చేయగలవని, ఇవి గంటకు 465 మైళ్ళ వేగంతో ప్రయాణం చేయగలవని కూడా ఈ పత్రిక ప్రకటించింది.

ఈజిప్టు ప్రభుత్వానికి, కొన్ని బ్రిటిష్ కంపెనీలకు మధ్యగల ఒడంబడిక త్వరలో ముగియనున్నదని ఈజిప్షియన్ వాణిజ్య మంత్రి హస్సాన్ బోగ్దాదీ అన్నాడని కెయిరో రేడియో ప్రకటించింది.

ఇండియాకు అమెరికా సహాయం

మాజీ రాయబారి బౌల్స్ సూచన

చికాగో, ఫిబ్రవరి 15—ఇండియాలో మాజీ అమెరికా రాయబారి మిస్టర్ చెస్టర్ బౌల్స్ నేడిక్కడ ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వం తన పంచవర్ష ప్రణాళిక చివర కలిగే లోటును పూడ్చుకొనడంలో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా తోడ్పడాలని సూచించాడు.

1956 లో ఈ పంచవర్ష ప్రణాళిక ముగిసే వేళకు ఇండియా ద్రవ్యనిధిలో 40 కోట్ల డాలర్ల లోటు ఏర్పడుతుందని, ప్రజాస్వామికంగా ఇండియా భవితవ్యం ఈ ప్రణాళికపై ఆధారపడి వుందని అన్నాడు.

ఆసియా ప్రజలకు తను ఉత్తమ జీవన ప్రమాణాన్ని నెలకొల్పుతానంటే తనని ఇండియా, చైనాలు పోటీ పడుతున్నవన్నాడు.

ప్రజాస్వామ్యాన్ని ఆదర్శంగా పెట్టుకున్న ఇండియా చైనా కమ్యూనిజాన్ని ప్రతిఘటిస్తుందని అంటూ ఇంకా ఇలా అన్నాడు.

"చైనాలో సోవియెట్ యూనియన్‌లోని నియంతృత్వానికి సన్నిహితంగా వున్న నియంతృత్వం ద్వారా కొత్త సవాలొకటి తలఎత్తింది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు మొత్తంకంటే తమ విధానమే త్వరితగతిని ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించ గలదని చైనా ఆసియా ప్రజలకు తెలుపుతున్నది. ఇది ఆసియాలో కమ్యూనిస్టుల సవాలు. ఇది చాల పెద్ద సవాలు.

"ఇండియా పంచవర్ష ప్రణాళిక చదువుతుంటే ఎంతో ఉత్సాహంగా వుంటుంది. దీని ముగింపు గడువు 1956 ఏప్రిల్. ఇండియాలో కొత్త ఎన్నికలు తర్వాత కొన్ని నెలలకు ఆరంభమవుతాయి. కాగా, ఈ పంచవర్ష ప్రణాళిక సాఫల్యవైఫల్యాలు వచ్చే ఎన్నికలలో ప్రధాన విషయం కాగలదు. ఈ పంచవర్ష ప్రణాళిక తర్వాత భారతదేశం ఆహార విషయంలో స్వయం సమృద్ధం కాగలదు.

ప్రస్తుతం భారతదేశం విదేశాలనుంచి 30, 40 కోట్ల [illegible] ఆహారధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నది. ఆహార విషయంలో స్వయంసమృద్ధి ఎప్పుడైతే, ఈ డబ్బునంతా పరిశ్రమలకు పెట్టుబడిగా వెచ్చించవచ్చు."

చికాగో యూనివర్సిటీ చర్చలలో జరిపిన ఈ ప్రసంగం రేడియో ద్వారా ప్రసారం చేయబడింది.

జమ్ము, ఫిబ్రవరి 15—పర్మిట్ లేకుండా యుద్ధ విరమణ రేఖను దాటి పాకిస్తాన్ ప్రాంతానికి వెళ్ళివచ్చిన [illegible] ఆరోపణ చేయబడి [illegible] డిప్యూటీ [illegible] ఖాన్ [illegible] ఈ ఖైదీకి జయిలులో స్పెషల్ క్లాస్ ఇవ్వబడింది.

మీ ప్రియ భోజన పదార్థములు తుషార్‌తో చేయబడినవి

తుషార్

వనస్పతి

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్

కర్నూలు, సౌత్ ఇండియా

ASP-TI-1/54

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఐహికాముష్మిక సుఖములందు

దాతలకు సదవకాశం

రామకోటి సహిత శ్రీరామ స్మరణతో పూర్తియైన ఆధ్యాత్మిక గ్రంథమునకు పోషకులై శాశ్వత కీర్తిపొందుడు. రాజపోషకులు, పోషకులు, అభిమానులు, చందాదారులని భక్తబృందము 4 భాగములుగ విభజింపబడును.

శ్రీరామ చంద్రునకు అంకిత మిచ్చియుండు సీతా స్వయంవర ప్రబంధమునుండి

షష్ఠ్యంతము లారుపద్యములలో మూడు

క. శ్రీరామ చంద్రమూర్తికి
నారాయణునకు, వినీల నవ దేహునకున్
బౌరాణిక కవి నుతునకు
వారాశిశయాకరునకు వనజాక్షునకున్.

క. సీతానాథునకు, జన
ప్రాతస్స్మృత చరితునకు రామునకు మహా
పాతక హరునకు, శ్రీ సా
కేత పురనివాసునకు, సుకీర్తియుతునకున్.

క. భరతాగ్రజునకు, దశరథ
వర తనయునకు, రవివంశ వర్ధనునకు, శ్రీ
వరునకు, వైకుంఠ పతికి [మణికిన్.
హరికి, గురునకు, ధరణిగల హీరపు

సీ. రామాయణ కావ్యరత్నాకరంబైన మహా
మహులు [illegible] వాల్మీకి యీ మహిని గలరె?
భాగవతంబును బరిపూర్ణముగ వ్రాయ
పోతన కవివంటి పుణ్యు గలరె?

....

తే. ప్రకటకవుల నామంబు లీరాజ్యమందు
నిఖిల జనహృదయంబులనిండియుండ
[illegible]
కనుక కావ్యంబువ్రాయ [illegible]

వ. ఇది అయిదాశ్వాసముల భక్తిరస ప్రబంధము. శ్రీరామ జననము, సీతాజననము, సీతా రాముల వర్ణనము, సీతా స్వయంవరము. కల్యాణము [illegible] విరాడ 1857 పద్యములతో పూర్తియైనది.

శివ ధనుర్భంగమునకు ముందు పంచమాశ్వాసమునుండి

క. ఈ నవయుగమున యీశ్వరుడే
[illegible]
[illegible]
[illegible]

క. [illegible]
[illegible]
[illegible] [శ్రీ రామ
[illegible]

వ. ఇట్లు జానకి స్వయంవర మండపాంతర పీఠంబున నుండి సోపానంబులు మెల్ల మెల్లన దిగి శాల్మలీమీద నడుగిడి వచ్చు నప్పుడు.

సీ. పసిడి యీ నెల నేతపని పీనినుకొంగు
[illegible] జీరులాడ
హంస మదిలుగల యందుకొనలు మూడు
మెల్ల మెల్లన జారి మెఱయ కాల్వ
వలపల డాపల స్నెలతి విద్యలు తోడు
విడ వెడ నడకలు నడచి రాగ
[illegible] మాణిక్య పరిపూర్ణ కాంతితో
మకుట భాగ మమిత మహిమ నలర
వేలాడు వైడూర్య విస్తార దీప్తిచే
[illegible]
వజ్రమ్ము [illegible]
[illegible]

తే. [illegible]
[illegible]
[illegible]
[illegible]

ఉ. వచ్చి యిలాతనూజ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

వైచెను రాముని కంఠ సీమపై.
సహజపాండిత్య భక్తి పోతనవలె గురు
ముఖమునగాక స్వయం కృషిచే స్వతం
త్రవిద్యతో పట్టుపడిన కవితా ధార
యెటుల కక్కింది కందమే తార్కాణం.

క. [illegible] [రా
[illegible] [ము
[illegible]

విశేషాంశము :— శబ్దాలంకారముల తోపాటు చతుసంఖ్యలు గల ఉపమాన, ఉత్ప్రేక్ష, శ్లేష, స్వభావోక్తి, అతిశయోక్తి, ఇత్యాది అలంకారములు గ్రంథమునందు నిండి యున్నవి.

మనవి:—మంగళప్రద మీ గ్రంథము చదువుచున్న వారికి భగవద్గీతవలె ఆత్మ శాంతి నిచ్చును. ప్రతి యింటను సీతా రాముల కల్యాణము చేయుచుండు రామ సుందరి సుభాషిత పూర్తిపఠించపడగలది. పురాణ హరికథా కాలక్షేపములకు దగినట్లు సులభ శైలిలో నున్నది. వ్రాతప్రతి రూపమున నుండు 400 పుటలు గల ఈ కావ్యమును ముద్రింపించవలసిన భారము మాతృభాషా సేవా పరాయణులగు ఆంధ్రప్రభుత్వముపై గలది. గ్రంథ ముద్రణము కొఱకు రాజపోషకులు భద్రాచల యాత్రికులు విస్తలు తోడ్పడి సీతా రాముల కల్యాణము జరుగునంత కాల మాచంద్రార్కముగ కీర్తినొందుదురని ప్రార్థన. శ్రీరామనవమి మహోత్సవములలో భాగవతులందరు పఠింపవలసిన అవకాశమును కానివ్వకుడు.

గమనిక:—శ్రీరామ కల్యాణ గ్రంథముద్రణమునకు విరాళము లిచ్చువారిపేర్లు నాయధేయము క్రమముగ నాటి ప్రకటింపబడును. గ్రంథమూల్యము రు 5/-లు పంపిన వారిని చందాదారులుగ భావించి ముద్రిత గ్రంథము పంపబడును. కనుక మని యార్డరుపారము క్రింద వివరి పై పునకూడ మీ అడ్రసులు వ్రాసి పంపవలెను. లేక రిజిస్టరు కవరు ద్వారానైన తెలుపవలెను. ధన్యవాదాలకు దాతలు ఫోటోలతో సహా పంపవచ్చును. పంపిన శ్రీమంతులు మహారాజ పోషకులుగ నెంచి వారి చిత్రపటములు గ్రంథమునందు మొదట ముద్రింపబడి వివరములతో నామములు ప్రకటింపబడును.

భక్తజన విధేయుడు, కవి, దేవిరెడ్డి నాగిరెడ్డి. చిన్నమ్మవ్వాల, ముద్దనూరు పోస్టు, కడప జిల్లా.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

మర్ఫీ రేడియోలు

రేడియోలు రేడియోగ్రాములు - నగదుకు గాని, నెలసరి వాయిదాల మీద గాని (సిటీలో మాత్రమే) యివ్వబడును, పాడిన సెట్లు మార్చుకొనవచ్చును.

జే. ఒ. ఫోన్ కంపెనీ,
13 మింట్ వీధి, (సెంట్రల్ వద్ద) మద్రాసు 3.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా పెదగాదెలవర్రు గ్రామ పంచాయతీ తాలూకు 1953-54 సం॥కు మైనరు పనులు చేయుటకుగాను యీ క్రిందివారిచే ది 22-2-54 తేదీ సాయంత్రము 3-30 గంటల వరకు సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. ప్రతి టెండరుదారును రు 5% చొప్పున డిపాజిట్ చెయ్యవలెను. పని వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

పంచాయతీ ఆఫీసు, పెదగాదెలవర్రు. (సం) ఆరెమంద రామయ్య, ప్రెసిడెంటు.

ఆంధ్రప్రభ ప్రకటన

కడపజిల్లా, ముద్దనూరులో తనబాధ్యతమీద 16-2-54 నుండి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు శ్రీ టి. పి. లక్ష్మయ్య బదులు, న్యూస్ ఏజంటు, శ్రీ చవటపల్లి సుబ్రహ్మణ్యం చెట్టి ఏజంటుగా నియమింపబడెను.

శ్రీకాకుళంజిల్లా, బొబ్బిలిలో తన బాధ్యతమీద 16-2-54 నుండి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", 'ఆంధ్రప్రభ', "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లను అమ్ముటకు శ్రీ రాచిరాజు బాపిరాజు బదులు బొబ్బిలి, వెలమవీధిలోని న్యూస్ ఏజంటు, శ్రీ కోటగిరి గోపాలరావు ఏజంటుగా నియమింపబడెను.

కావలెను

ఖరగ్‌పూరు (ఈస్టరన్ రైల్వే)లో "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "దినమణి", "దినమణి కదిర్", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లను అమ్ముటకు ఏజంటు కావలెను.

మేనేజరు, "ఆంధ్రప్రభ", మద్రాసు.

కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్‌లో మాత్రమే

దంతముల మర్దనను, ప్రక్కలను, లోపల భాగములోను పూర్తిగా పరిశుభ్రముచేయుటకు సహాయపడు పేటెంటు అయిన "లస్టర్-ఫోమ్" గలదు. ఇది దంత క్షయమును 60% తగ్గించును.

కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్ మాత్రమే

దంత క్షయమును, దుర్వాసనను కలిగించు సూక్ష్మజీవులను నూటికి 98 వంతులు తొలగించినట్లు నిర్ధారణచేసిన పరీక్షా ఫలితములను ప్రచురించినది.

కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్ మాత్రమే

వ్యాధి నిరోధనకారిగా రెండుపరములు మంచి అనుమానమైన ప్రఖ్యాతిగాంచి, క్లోరోఫిల్‌కంటే 4 రెట్లు ఎక్కువ శక్తి గలదని ఎన్నబడిన లిస్టరిన్ ఆంటిసెప్టిక్‌ను తయారుచేసినవారి పేరును కలిగియున్నది.

దీనినే కొనుడు
లిస్టరిన్ టూత్‌పేస్ట్ లస్టర్-ఫోమ్‌తో నిండియున్నది!



దీనిని నేడే కొనుడు!

2 సైజులలో లభించుచున్నది.
పెద్దది: రు. 1/-
మిక్కిలి పెద్ద సైజు: రు. 1/10/-.
పన్ను అదనము

క్రీడాలోకం

హైద్రాబాద్‌లో నేషనల్ హాకీ పోటీలు

19 జట్లులు పాల్గొంటవట

హైదరాబాద్, ఫిబ్రవరి 15—వచ్చే మార్చి 14 వ తేదీనుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో ఇండియా మొత్తంనుంచి 19 జట్లులు పాల్గొననున్నవి.

హైదరాబాద్‌లో నేషనల్ హాకీ పోటీలు జరపడం యిదే ప్రథమం.

ఈ పోటీలకుగాను హైదరాబాద్ స్టేట్ హాకీ అసోసియేషన్ బ్రహ్మాండమైన సన్నాహాలు జరుపుతున్నది. 25,000 మంది ప్రేక్షకులు పట్టే ఒక స్టేడియమును ప్రత్యేకంగా ఈ పోటీలకోసం జింఖానా గ్రౌండ్స్‌లో (సికింద్రాబాద్) ఏర్పాటు చేస్తున్నది. ఆట స్థలంలో మెత్తటి గడ్డి పెంచడానికి ఇప్పటికే అప్పుడే 8,000 రూపాయలకు పైగా ఖర్చుపెట్టింది.

హైదరాబాద్ ప్రభుత్వం హాకీ అసోసియేషన్‌కు 20,000 రూపాయల ఋణం కూడా మంజూరు చేసింది.

ఫైనలుకు రైల్వే జట్టురాక

చెన్నరాజధాని ఫుట్‌బాల్ పోటీలలో

మద్రాసు, ఫిబ్రవరి 16—నిన్న యిక్కడ చెన్నరాజధాని ఫుట్‌బాల్ సెమీ ఫైనలు పోటీలో మద్రాసు జట్టు సదరన్ రైల్వే (గ్రాస్ హాపర్స్)ను 2-1 గోలులతో ఓడించి ఫైనలుకు వచ్చింది.

రైల్వే జట్టులో క్రింది ఆటగాండ్రు కలరు: వేలాయుధం, మల్లిక్, లేమూర్, రంగస్వామి, గుణనాథన్, రాఘవన్, లోకనాథన్, జోసఫ్ దొరైరాజ్, తణికాచలం, రాజేంద్రన్, గంగరాజ్.

కర్నూలు ఆటలపోటీలు

కర్నూలు, ఫిబ్రవరి 15—స్థానిక గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజి వార్షిక క్రీడోత్సవం ఫిబ్రవరి 13 వ తేదీన మిస్టర్ అబ్దుల్ ఖుద్దూస్ అధ్యక్షతను జరిగింది. కళాశాల వ్యాయామవిద్యాధ్యాపకుడు మిస్టర్ పి. సామ్యూల్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది. వివిధ పోటీలలో గెలుపొందిన వారి పేర్లు:

100 మీటర్ల పరుగు—పి. నాగరాజారావు, 200 మీటర్ల పరుగు పి. నాగరాజారావు, 400 మీటర్ల పరుగు—పి. నాగరాజారావు, 800 మీటర్ల పరుగు—డి. సామ్యూల్, హై జంప్—భాస్కర్ ధర్మరాజ్, లాంగ్ జంప్—జి. పుల్లారెడ్డి, క్రికెట్ బాల్ త్రో—పి. నాగరాజారావు. స్త్రీలకు-80 మీటర్ల పరుగు-పి. రాజేశ్వరి.

ఛాంపియన్ ఆటగానిగా శ్రీ పి. నాగరాజారావుగారు నిర్ణయించబడినారు.

కొత్త రికార్డులు

2 మైళ్ళ పరుగులో

న్యూయార్క్, ఫిబ్రవరి 13—రెండు మైళ్ళ పరుగు పోటీలో (ఇన్‌డోర్) హరేస్ ఆష్లెన్ ఫెల్టర్ నేడు కొత్త ప్రపంచ రికార్డు స్థాపించారు. ఈయన ఈ దూరాన్ని ఎనిమిది నిమిషాల 50.5 సెకండులలో పరుగెత్తాడు.

షాట్‌పుట్‌లో

లాహోర్, ఫిబ్రవరి 14—ఇక్కడ జరుగుతున్న పాకిస్తాన్ ఒలింపిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో 23 జాతీయ రికార్డులు, 13 ఆసియా రికార్డులు అధిగమించబడినాయి.

ఇండియాకు పోలీసుకు చెందిన ఇషర్ సింగ్ సీసపు గుండును 46 అడుగుల 11½ అంగుళాల దూరానికి విసరి ఇప్పటి ఆసియా రికార్డును అధిగమించారు.

100 మీటర్ల పరుగులో

పూనా, ఫిబ్రవరి 13—ఇక్కడ జరుగుతున్న దక్షిణ భారత సైనికుల ఆటల పోటీలలో పూనా సబ్ ఏరియా ప్రతినిధి గాబ్రియల్ 100 మీటర్ల దూరాన్ని 10.4 సెకండులలో పరుగిడి కొత్త భారతీయ రికార్డు సాధించారు. ఇప్పటివరకు భారతీయ రికార్డు 10.6 సెకండులు.

220 గజాల సుఖవీతలో

కొలంబస్ (ఓహియో), ఫిబ్రవరి 12—220 గజాల సుఖవీతలో నేడు యిక్కడ ఒలింపిక్ ఈతగాడు ఫోర్డ్ కొనొ కొత్త ప్రపంచ రికార్డు స్థాపించారు. ఈయన ఈ దూరాన్ని రెండు నిమిషాల 4.8 సెకండులలో ఈదాడు. పూర్వపు రికార్డు రెండు నిమిషాల 5 సెకండులు.

ఇతర వార్తలు

మదరాసు - బొంబాయిలకు బొంబాయిలో ఫిబ్రవరి 20 నుంచి జరుగనున్న రంజీ ట్రోఫీ పోటీకి, మద్రాసు జట్టుకు శ్రీ ఎమ్. బాలకృష్ణన్ కూడా ఎన్నుకోబడినారు.

రంజీ ట్రోఫీ [illegible] బెంగాల్, [illegible] బెంగాల్ గెలుపొందింది.

పాకిస్తాన్ క్రికెట్ ఆటగాడు అబ్దుల్ హఫీజ్ కర్దార్ "ఇనాగురల్ టెస్ట్

ప్రాంతీయతత్వాలకు స్వస్తి చెప్పడానికి విశాలాంధ్ర

రాయలసీమ ప్రజాపరిషత్తు ప్రథమ సభలో శ్రీ యం. కె. వి. రెడ్డిగారి అధ్యక్షోపన్యాసం

ప్రాంతీయ తత్వాన్ని రూపుమాపడానికి విశాలాంధ్ర సాధనం అత్యుత్తమ విధానమని శ్రీ యం. కె. వి. రెడ్డి (బారిష్టర్) గారు 17 వ తేదీని కడపలో జరుగనున్న రాయలసీమ ప్రజాపరిషత్తు ప్రథమ మహాసభకు తమ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

ఆయన ఉపన్యాస పాఠమిది:

"ఆంధ్రరాష్ట్రావతరణ అనంతరం జరుగుతున్న ప్రప్రథమ రాయలసీమ మహాసభావేశమిది. రాయలసీమ-ఉత్తర సర్కారుల మధ్యవున్న విభేదాలు సమసిపోబట్టే మనం ఐక్యతతో ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించుకోగలిగినాము. ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానిక రంగాలలో వెనుకబడిన ఈ రాయలసీమ అభివృద్ధికై రెండు సంఘములు వేర్వేరుగా కార్యక్రమాన్ని సాగిస్తూ వచ్చినాయి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత కొందరు పెద్దలు పూనుకొని ఐక్యతతో పటిష్ఠమైన ఒకే సంఘాన్ని నియమించటం మంచిదని రాయలసీమ మహాజనసభ, మహాసభ సంయుక్తంగా సమావేశమై పరిషత్తును ఏర్పరచి అచిరకాలంలోనే ఈ మహాసభను జరుపటం ముదావహం.

"ఈ రాయలసీమ పరిషత్తు ఏకైకలక్ష్యం రాయలసీమ సర్వతోముఖాభివృద్ధి మాత్రమేనని అందరూ గమనించాలి. కాని, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టాలని మాత్రం కాదు. ఆంధ్రులలో ఐకమత్య సాధనకు ఈ పరిషత్తు అన్నివిధాలా కృషి చేయగలదని నేను హామీ ఇస్తున్నాను. పవిత్రమైనట్టి శ్రీబాగ్ ఒడంబడికను మన్నిస్తూ శ్రీ ప్రకాశం శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభృతులు రాయలసీమలో ఆంధ్ర రాజధానిని నెలకొల్పేందుకు తోడ్పడినారు. వారికి, సహకారమొసంగిన సర్కారు జిల్లాల శాసనసభ్యులకు నా ధన్యవాదాలు.

"మన ముందున్న విశాలాంధ్ర సమస్యను గురించి కేంద్ర ప్రభుత్వం ఉన్నతాధికార విచారణ సంఘాన్ని నియమించటంచేత మన మంతా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం వచ్చింది. ఇప్పుడు ఏర్పడిన రాష్ట్రంతో తృప్తిపడేందుకు వీలు కాదు. ఈ ప్రాంతీయ తత్వాన్ని మన ఆంధ్రులలో రూపుమాపాలంటే అందు కొక విశాలాంధ్ర స్థాపనే సరియైంది. అటు హైదరాబాదు రాష్ట్రం లోని తెలంగాణను, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలోని తెలుగు ప్రాంతాలను కూడా మనం కలుపుకొన్ననాడే సమగ్రాంధ్ర రాష్ట్రం భారత దేశంలో రెండవ పెద్ద రాష్ట్రంగా ఏర్పడి భారత రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించగలదు. అందుల కిందరు ఇప్పటి నుండే కంకణబద్ధులు కావాలని ప్రార్థిస్తున్నాను.

"ఆంధ్రజాతిలో వుండినట్టి అనైక్యత, తాత్సారముల వల్లనే బళ్ళారి మైసూరు రాష్ట్రానికి చెందవలసి వచ్చింది. మద్రాసునుకూడ పోగొట్టుకున్నాము. ఈ సంఘటన ఆంధ్రజాతికి ఒక మాయనిమచ్చ వంటిదని విన్నవిస్తున్నాను. బళ్ళారి తాలూకా, పట్టణం లోని ఆంధ్రులు చాల ధైర్యముతో, సాహసముతో ఆందోళన సాగిస్తూనే వుండుట మెచ్చుకోతగ్గది. ఆంధ్ర దేశంలోని అన్ని ప్రజాసంస్థలవారు, ఆంధ్రప్రభుత్వము భాషారాష్ట్ర విచారణ సంఘంపై ఒత్తిడి తీసుకొనివచ్చి బళ్ళారి సమస్య పునర్విచారణకు వచ్చేటట్లు చూడాలి, అవసరమైతే మనం ఎంతటి త్యాగాలైనా చేయుటకు సిద్ధపడి బళ్ళారిని ఆంధ్రరాష్ట్రంలో కలిపేంతవరకు పోరాటం సాగించాలని కోరుతున్నాను.

"రాయలసీమ ప్రజాపరిషత్తు లక్ష్యం ఏ రాజకీయ పార్టీలతోటి సంబంధం లేకుండా రాయలసీమ సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయటమే నని మీకు మరొక మారు విజ్ఞప్తి చేస్తున్నాను.

"ఆంధ్రజాతిలో ఐక్యతను గట్టి పునాదుల మీద నిర్మించి, రాయలసీమ ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానికావసరాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి రాయలసీమ నుండి క్షామదేవతను పారద్రోలి, దారిద్ర్యాన్ని నిర్మూలించడమే ఈ పరిషత్తు దృఢసంకల్పం. అందుకు పార్టీ, మత, రాజకీయ తత్వాలకు అతీతంగా అందరు ఈ సంస్థకు తోడ్పడాలని ప్రార్థిస్తున్నాను. నేడేర్పడిన ఆంధ్ర మంత్రివర్గంలో ప్రముఖపాత్ర వహిస్తున్న రాయలసీమ ప్రజానాయకులగు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ కోటిరెడ్డి, శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ సంజీవయ్య ప్రభృతుల సహకారంతో రాయలసీమ పురోభివృద్ధి జరిగి తీరగలదని నా నిశ్చితాభిప్రాయము.

"ఇంతవరకు యిరువురు రెండు సంఘాలు వున్నప్పుడు రాయలసీమ అవసరాలను ప్రభుత్వం గమనించేట్లు చేయటానికి అనేకమైన రాయబారాలు జరిపి తీర్మానాలు చేసి పంపుతూండినాము, వాని వల్ల ఇంతవరకు ముందు జరుగవలసిన ప్రయోజనం జరుగలేదు. రాయలసీమనుగురించి దీర్ఘకాలిక శాశ్వత క్షామ నివారణాన్ని సాధించలేక పోయాము. కావలసిన ప్రాజెక్టులనుకూడా సాధించలేకపోయాము. కాని, ఇప్పుడు ప్రత్యేకంగా మనకొక రాష్ట్రం ఏర్పడింది. రాయలసీమను తక్షణావసరాలేవో తెలుపుతూ, వాటి ప్రాధాన్యతను వివరిస్తూ ప్రభుత్వానికి ఒక విజ్ఞాపనను సమర్పించాలి. అందులకు మన మొక అనధికార నిపుణుల సంఘాన్ని ఏర్పరచటం ఉత్తమమని సూచిస్తున్నాను.

"రాయలసీమ ఆర్థికాభివృద్ధికి ప్రాజెక్టులు, పరిశ్రమలు చాల ముఖ్యమైనవి. ఆంధ్ర మంత్రివర్గంవారు రాయలసీమలోని ప్రాజెక్టుల విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపించినందులకు వారెంతైనా అభినందనీయులు. కడప-కర్నూలు కాల్వను విస్తృత పరచుట, తుంగభద్ర ఎగువ కాలువ, గండికోట ప్రాజెక్టు, కంచాలమ్మ చెరువు, పగిడేరు ప్రాజెక్టు, స్వర్ణముఖి మొదలైన పథకాలను కేంద్ర ప్రణాళిక సంఘంవారి క్షామ ప్రాంతపు పథకాల క్రింద అనుమతించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రభుత్వం వారు ఇప్పటికప్పుడే సూచించి వున్నారు. సాధ్యమైనంత త్వరలో పై పేర్కొన్నట్టి ప్రాజెక్టు లన్నీ అనుమతించబడగలవని ఆశించవచ్చును. అయితే నందికొండ ప్రాజెక్టు కారణంగా రాయలసీమలో శాశ్వత క్షామనివారణకు ముఖ్యపథకమైన సిద్ధేశ్వరం ప్రాజెక్టును ఆంధ్రప్రభుత్వం వెనుకకు నెట్టడం అంతభావ్యం కాదు. ఈ మాట నేననటంవల్ల రాయలసీమవాసులు నందికొండ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారనుకోగూడదు. సాధ్యమైతే రెంటిని ఒకేమారే ప్రారంభించాలని కోరుతున్నాను. కర్నూలు, కడపజిల్లా ప్రాంతాలలో దాదాపు ఎనిమిది లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కలిగించే సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ఆంధ్రప్రభుత్వం అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని నా మనవి.

ఖనిజసంపద అభివృద్ధికి భారీ పరిశ్రమలు

"దాదాపు 63,000 చదరపుమైళ్ళ విస్తీర్ణంగల ఆంధ్రదేశంలో భూగర్భ పరిశోధనం 20,000 చదరపుమైళ్ళవరకే జరిగింది. రాయలసీమ ఖనిజాలకు కాణాచి. ఈ ప్రాంతాన్ని అంతా భూగర్భపరిశోధన చేయించి, తేలబోయే ఖనిజాలకు అవసరమైనట్టి భారీ పరిశ్రమలను ఇక్కడ స్థాపించాలి. అందులో తక్షణమే ఇనుము, సిమెంటు, రంగుల ఫ్యాక్టరీలను ఎంతమాత్రం ఆలస్యం లేకుండా ఆంధ్రప్రభుత్వం స్థాపించేందులకు ఉపక్రమించాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రభుత్వం దగ్గర ధనం లేదని మనకు తెలును. అలాంటి పరిస్థితులలో కేంద్రం సహాయాన్ని పొందటంగాని, లేదా మరీ అవసరమని అనిపిస్తే విదేశపు పెట్టుబడులను గాని ఆహ్వానించి పరిశ్రమలు ఇక్కడ నెలకొల్పితే రాయలసీమ భావిభాగ్యోదయానికి ఎంతో ఉపయోగం కాగలదు.

"రాయలసీమలో వ్యవసాయాభివృద్ధి కావాలన్నా, పారిశ్రామికాభ్యుదయం సాధించాలన్నా హైడ్రో ఎలెక్ట్రిసిటీ అవసరమెంతైనా వున్నది. అందుకుగాను రెండు మూడు సంవత్సరాలలో పూర్తి కాబోయే తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిసిటీని సాధ్యమైనన్ని ప్రాంతాలకు పంపిణీ చేయడమే కాక, సిద్ధేశ్వరం ప్రాజెక్టు మూలంగా ఉత్పత్తి కాబోయే 1,25,000 కిలోవాట్లు ఎలెక్ట్రిసిటీతో రాయలసీమలో అనేక విధములైన సౌభాగ్యాలు కలిగించి, రాయలనాటి సౌభాగ్యాన్ని ఈ ప్రాంతం మరల అనుభవించేట్లుగా చేయాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వ్యవసాయదారుల సౌకర్యం కొరకు నాడు పండించే పంటలకు సరియైన ప్రతిఫలం వచ్చేందులకు వీలుగా సకాలంలో విదేశాలకు ఎగుమతులు జరిగేట్లు మాత్రమే గాక వ్యవసాయదారుల సంఘాలను, మార్కెటింగ్ సొసైటీలను ప్రభుత్వం ప్రోత్సహించగోరుతాను. అటులనే కడప జిల్లా రాజంపేట, కోడూరు ప్రాంతాలలో అధికంగా పండుతూండే ఫలములకు దేశంలో మంచి మార్కెట్టు వచ్చేందులకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలి. ఆ ప్రాంతం రైతుల ఆర్థికాభివృద్ధికి పూనుకోవటం కూడా ముఖ్యమని నా సూచన.

"ఆంధ్ర ప్రభుత్వంవారు ఇటీవల తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని తీర్మానించడం [illegible] కాలలు కలదిగా చేసేందుకు వీలు లేదంటు[illegible]న్నారు. ఒకే భాషా ప్రాంతానికి రెండు విశ్వవిద్యాలయాలుండటం నేడేమీ అసహజం కాదు. విస్తృతమైన తెలుగుగడ్డలో ఒకే ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిషత్తు కార్యభారమంతా నెరవేర్చటమంటే అంత సులభమేమీ కాదు. అందుచేత తిరుపతిలో స్థాపింపబోయే విశ్వవిద్యాలయాన్ని అనుబంధ కళాశాలలు కలదిగానే చేస్తూ, నెల్లూరు జిల్లానుకూడా దీనికే చేర్చి విద్యావిషయకంగా వెనుకబడివున్న ఈ ప్రాంతాలలో వైజ్ఞానికాభివృద్ధి కలిగించేందుకు ప్రభుత్వం పూనుకోగలదని నా విశ్వాసము.

"ఇటీవల కరువులతో చితికిపోయిన రైతుకుటుంబాలపై సానుభూతితో ప్రభుత్వం ప్రవర్తించాలని కోరుతున్నాను.

"నా ఉపన్యాసం ముగించేముందు ఈ సంస్థ ఆంధ్రదేశంలో ఐక్యతను సాధించి, సమగ్రాంధ్ర నిర్మాణానికి పూనుకోగలదని ఆశిస్తున్నాను. రాయలసీమవాసుల క్షేమానికి అవసరమైన చర్యలు తీసుకొని, మన వాంఛలు ప్రభుత్వం దృష్టిని ఆకర్షించేట్లు చేయుటకే ఈ పరిషత్తు ఏటా ఇటువంటి సమావేశాలు జరుపగలదని తెలుపుతున్నాను. ఇది రాయలసీమకంతా ప్రాతినిధ్యం వహించగల ఏకైక ప్రజాసంస్థగా వర్ధిల్లేట్లు ముఖ్యంగా విద్యావంతులు, కార్మికులు కృషి చేయుదురు గాక!"

"మ్యాగ్నాకార్టా" అనే గ్రంథం [illegible]

విజయవాడలో [illegible] ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. కాలేజి జూనియర్ జట్టుకు, సీనియర్ జట్టుకు క్రికెట్ పోటీ జరుగగా జూనియర్ జట్టు గెలుపొందినట్లు విజయవాడ వార్త.

హరిజనాభ్యుదయ సాధన మార్గాలు

శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచనలు

మద్రాసు, ఫిబ్రవరి 14—హరిజనాభ్యుదయ సాధనకు ఇదివరకు రవాణా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ గారు నేడిచ్చట మూడు అంశాలతో కూడిన ఒక ప్రణాళికను సూచించారు.

నగరంలోని హరిజన సంఘాల తరఫున ఏర్పాటు చేయబడిన సన్మాన సభలో మాట్లాడుతూ, నిరాశ చెందేదానికి బదులు హరిజనులు వర్ణవివక్షతలను నిర్మూలించడంకోసం, భూమి పంపకంకోసం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో ప్రజాస్వామిక విధానాన్ని అవలంబించేటట్లు చూడడంకోసం విప్లవాన్ని తేవడానికి కృషి చెయ్యాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ గారు ఉద్బోధించారు.

సక్రమంగా అభివృద్ధి పొందడానికి బహుముఖంగా ప్రతిబంధకాలను ఎదుర్కొనవలసి వస్తున్నదని, నిరుద్యోగ నివారణ, గృహనిర్మాణం లాటి సమస్యలపైన కేంద్రప్రభుత్వం తగు శ్రద్ధవహించాలని హరిజన సంఘాలు కోరాయి.

హరిజన సమస్య స్థానిక సమస్య కాదని, అది మిక్కిలి తీవ్రమైన జాతీయ సమస్య అని, వ్యక్తిబలంపైనే జాతిబలం ఆధారపడి ఉందని, దేశంలో ఏ వర్ణమైనా దీనదిగా ఉంటే ఆ దేశమే దీనదిగా ఉంటుందని, భారతదేశాభివృద్ధికోసం చెయవలసినది చాలా ఉందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ గారు తెలిపారు.

హైకోర్టు తీర్మానం

ఇద్దరు గుంటూరు సభ్యులచే సవరణ ప్రతిపాదన నోటీసులు

కర్నూలు, ఫిబ్రవరి 15—ఆంధ్ర హైకోర్టును గుంటూరులో నెలకొల్పాలని కోరుతూ వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం తీర్మానానికి సవరణలు ప్రతిపాదించడానికి శ్రీ ఎన్. వి. యల్. నరసింహారావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు నోటీసు ఇచ్చారు.

1954 జూన్ 18 నుంచి ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును విశాఖపట్నంలో నెలకొల్పాలన్న తీర్మానం ప్రతిపాదనకు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నోటీసు ఇచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

దానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు గుంటూరు, విజయవాడ లేదా గుంటూరులో హైకోర్టు ప్రధాన కార్యాలయాన్ని నెలకొల్పాలన్న సవరణ ప్రతిపాదనను ముందుగా నోటీసు ఇచ్చారు.

ఆంధ్ర హైకోర్టు గుంటూరులో నెలకొల్పాలని సూచిస్తున్న రెండవ సవరణ ప్రతిపాదనను శ్రీ నరసింహారావుగారు నోటీసు ఇచ్చారు. ఇంతవరకు ఈ రెండు సవరణలు మాత్రమే అసెంబ్లీ సెక్రటేరియట్‌కు వచ్చినట్లు తెలుస్తున్నది.

తిరుపతి [illegible] నెల 7 వ తేదీన తిరుపతి వెంకటేశ్వర [illegible] కళాశాల [illegible] శ్రీ టి. కె. వి యస్. సుబ్బాచార్యులు వందన సమర్పణం చేశారు.

మద్రాసు సంగీత కళాశాల

అష్టమ వార్షికోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 15—మద్రాసు సంగీత కళాశాల ఎనిమిదవ వార్షికోత్సవం 14వ తేదీ సాయంకాలం, సంగీతకళానిధి శ్రీ ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్ గారి ఆధ్వర్యాన జయప్రదంగా జరిగింది.

కళాశాల అర్కెస్ట్రాతో సభ ప్రారంభమైంది. తరువాత కళాశాల విద్యార్థినులు ఒకా బృందం, ఫిడేలు బృందములు ప్రదర్శించారు. "ఎందరో మహానుభావులు" అను పంచరత్న కృతిని గాత్రబృందం వారు పాడారు. తరువాత "గ్రహభేదము-గోచర దృశ్యము"ను కళాశాల విద్యార్థినులు ప్రదర్శించారు. ఒక్కొక్క స్వరమునకు ఒక్కొక్క రంగు యిచ్చి ఒక్కొక్క స్వరమును ఆధార షడ్జముగ చేసినపుడు వెనుక స్వరములు వెనుకనే నిలబడి ఆయా హంగులను తిరిగేట్లు చేసి ప్రేక్షకులను ఆనందింపజేశారు. ఇంత కష్టమైన, శాస్త్రబద్ధమైన అంశమును ఇంత సులభంగా ప్రదర్శించినందులకు కళాశాల నిర్వాహకులను శ్రోతలు అభినందించారు.

శ్రీ ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ గారు అధ్యక్షోపన్యాసంలో కళాశాల విద్యార్థినులకు ఇంతటి చక్కటి శిక్షణ యిచ్చిన ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. సి. పార్థసారథి, శ్రీమతి ద్వారకా పార్థసారథి గార్లకు అభినందనములు తెలియజేశారు. తరువాత శ్రీ శ్యామా శాస్త్రిని, శ్రీ బొబ్బిలి కేశవయ్యగారికిని జరిగిన సంగీతసమరం ప్రదర్శించబడి ప్రేక్షకుల మనస్సులు మారుగొన్నది.

ఈ కళాశాల నుండి గవర్నమెంటు టెక్నికల్ సంగీత పరీక్షలకు కూర్చుని ఉత్తీర్ణులైన బాలికలకును, నెలవారీ సభలలోను, వారవారము జరుగు పరీక్షలలోను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానము లందిన బాలికలకు అధ్యక్షులచే బహుమానప్రదానం జరిగింది. త్యాగరాజా గ్రూప్ బాలికలచే బాలూ బ్రదర్స్‌చే చిత్రింపబడిన శ్రీ త్యాగరాజు చిత్రము బహూకరింపబడింది.

కళాశాలా ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. సి. పార్థసారథి గారి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

కాశ్మీర్ బ్యాంకి

జాతీయం చేయాలని అభ్యర్థన

శ్రీనగర్, ఫిబ్రవరి 15—జమ్మూ-కాశ్మీరు బ్యాంకును జాతీయం చేయవలసిందిగా కాశ్మీర్ వాణిజ్య సంఘల ప్రతినిధులు, న్యాయవాదులు కలిసి ప్రభుత్వానికి ఒక మెమొరాండం సమర్పించారు. ఇందులో ప్రభుత్వానికి, ప్రజలకు కూడా మేల్లు వుండాలని వారు సూచించారు.

కాంగ్రెస్ సభ్యులను చేర్పడానికి కృషి

కార్యకర్తలకు శ్రీ గోపాలరెడ్డిగారి ఆదేశం

నెల్లూరు, ఫిబ్రవరి 15—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"కాంగ్రెస్ సభ్యులను చేర్పించే గడువు ఫిబ్రవరి ఆఖరువరకు అఖిల భారత కాంగ్రెసువారు పొడిగించారు. జిల్లాలలో 1953 వ సంవత్సరంలో కాంగ్రెస్ సభ్యులను చేర్చలేదు. అందువల్ల కాంగ్రెస్ సభ్యులందరు, కాంగ్రెస్ వర్కర్లతోడనే ఈ పనికిపూనుకొని సభ్యులను చేర్చవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెస్ ఎన్నికలలో పోటీ చెయ్యదలచినవారు కార్యకర్త సభ్యులుగా చేర రూ 11/-లు వెంటనే చెల్లించవలసివున్నది. ఈ పేక్షింలక జిల్లాలలో వున్న కాంగ్రెస్ వారందరూ ఈ పనిలో తోడనే నిమగ్నులు కావలసిందిగా హెచ్చరిస్తున్నాను."

దొంగ నాణెముల తయారి

ముద్దాయికి మూడేళ్ల కఠిన శిక్ష

నెల్లూరు, ఫిబ్రవరి 15—దొంగ నాణెములను తయారు చేయుటలో మరి యిద్దరు ముద్దాయిలతో కుట్రచేసినట్లు, అందుకు అవసరమైన సామగ్రి దగ్గర ఉంచుకొన్నట్లు నేరం మోపబడిన పొంగూరు వెంకటేశ్వర్లును నెల్లూరు అసిస్టెంట్ సెషన్సు జడ్జి శ్రీ పి. మోహనరావు గారు విచారించి, మూడేండ్లు కఠినశిక్ష విధించారు.

తక్కిన ఇద్దరు ముద్దాయిలు కొండాచారి, రామాచారిపై గల అభియోగాలను సంతృప్తికరమైన సాక్ష్యం లభించలేదని వారిని విడుదల చేశారు.

ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు మిస్టర్ ఆర్. ఎం. అన్సారీ, ముద్దాయిల తరఫున [illegible] మిస్టర్ మహమ్మద్ హైదర్ హుస్సేన్ వాదించారు.

మద్రాసులోని సెంట్రల్ కర్నాటక సంగీత కళాశాలలోని లెక్చరర్ శ్రీ కళ్యాణ కృష్ణ భాగవతార్ ఢిల్లీలోని [illegible] క్రీడోత్సవంలో ఆదివారంనాడు వీణ కచేరీ చేశారు.

For Accuracy & Durability...



Simplex
German Made
ALARM
TIME
PIECE



నం. 311

"సింప్లెక్సు" సరియైన వేళకు నిద్ర నుండి లేచే మీ సమస్యను సులభ పరుస్తుంది. 3" తెల్లడయలు. రేడియం అంకెలు, ముల్లులతో, పూర్తిగా నికెల్ ప్లేటెడ్ కేసు. ఖరీదు రు. 20/- లు.

"ఆర్డర్‌తో పాటు రు. 5/- పంపండి"

L. BHAGAT & CO.
82-84, ABDUL REHMAN STREET, BOMBAY 3.
400, KALBADEVI ROAD, BOMBAY 2.



ఇప్పుడు మీకు శక్తి వున్నప్పుడే

మీ దేశ భవిష్యదభివృద్ధికై సోపానాలు నిర్మించండి

10 సంవత్సరాల ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్లలో మీ సొమ్మును పెట్టుబడి పెట్టి, మీ [illegible] ప్రణాళికలో [illegible] ఆర్థిక, వ్యాపార [illegible] చేయుటకు [illegible]

పెట్టుబడి పెట్టండి

సుభిక్షమైన కాలానికై ఏర్పాటు చేసుకొండి

[illegible] ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్లు [illegible]

పది-సంవత్సరాల ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్లలో

ఇండియా ఐశ్వర్యాభివృద్ధి ప్రణాళికకు తోడ్పడండి

ఇంకా ఇతర వివరాలకు మరియు/లేక ఈ పెట్టుబడులనుగురించిన వివరణల నిమిత్తం నేషనల్ సేవింగ్స్ కమిషనర్ [illegible] లేక మీ రాష్ట్రంలోని రీజినల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసరుకు వ్రాయండి

AC 511-T6

హిందూ ధర్మశాస్త్ర సంస్కరణకు ప్రాధాన్యం

ప్రభుత్వమిస్తున్నదని ప్రెసిడెంట్ అభిభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — హిందూధర్మశాస్త్ర సంస్కరణకు, న్యాయశాస్త్ర సంస్కరణకు ఇండియా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు పార్లమెంటు బడ్జెట్టు సమావేశ ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు.

(ప్రెసిడెంట్ ప్రసంగాన్ని చాలావరకు "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. మిక్కిన భాగం కింద పొందుపరచబడింది —ఎడిటర్)

ప్రెసిడెంట్ ప్రసాద్ తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు:—

"1954-55 వ ఆర్థిక సంవత్సరపు ఇండియా ప్రభుత్వం ఆయవ్యయాల అంచనాల పట్టిక మీముందు త్వరలోనే అందజెయ్యబడుతుంది.

"కిందటి పార్లమెంట్ సమావేశం ముగిసిన తర్వాత ఏడు ఆర్డినెన్సులు జారీ చెయ్యడం అవసరమయింది. వీటిలో రెండు ఆర్డినెన్సులు మీ పరిశీలనలో వున్న బిల్లులకు సంబంధించినవి. శాసనాల రూపంలో వుండవలసిన యిటువంటి బిల్లులను మీరు పరిశీలించి, ఆమోదించవలసి వుంటుంది.

"మీ పరిశీలనలో ప్రస్తుతం 28 బిల్లులున్నవి. వీటిలో కొన్నిటిపై సెలెక్టు కమిటీలు తమ నివేదికలను అందజేసినాయి. మరికొన్నిటిని ఇంకా సెలెక్టు కమిటీలు పరిశీలిస్తున్నాయి. వాటి సిఫారసులు త్వరలోనే మీకు అందజెయ్యబడుతాయి. వీటిలో హిందూ ధర్మశాస్త్ర సంస్కరణకు సంబంధించినవి కూడా వున్నాయి. వీటికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యమిస్తున్నది. ప్రజాశ్రేయస్సుకు సంబంధించిన యితర బిల్లులు కూడా ఈ సమావేశంలో ప్రతిపాదించబడుతాయి.

"న్యాయశాస్త్రంలో కూడా కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తొందరపడుతున్నది. న్యాయపాలనం శీఘ్రంగా, అధికవ్యయం అవసరం లేకుండా జరిగేటట్లు చెయ్యడానికి ఈ సంస్కరణలు ఉద్దిష్టమైనాయి.

"ఈ మాసారంభంలో అలహాబాద్ లోని కుంభమేళా వద్ద ఒక విషాద సంఘటన జరిగింది. అపూర్వమైన ఈ జన సమ్మేళనం నిమిత్తం సంతృప్తికరమైన ఏర్పాట్లు చెయ్యడానికి యు.పి. ప్రభుత్వం చాలా శ్రమపడింది. కాని, అమావాస్య రోజున ఒక చిన్న పొరపాటువల్ల తొక్కిసలాట జరిగి అనేకమంది మృతులయ్యారు. ఆనందోత్సాహాలకు భంగం కలిగించిన ఈ దుర్ఘటన అనేకులను సంతాపంలో ముంచింది. మృతులైన వారి బంధువులకు మా తరఫున, నా తరఫున సానుభూతి సంతాపాలు తెలుపుకుంటున్నాను"

పాకిస్తాన్‌నుంచి వలస

చట్టం 7 వ సెక్షన్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — 1949 పాకిస్తాన్ నుంచి వచ్చే వలస కంట్రోల్ చట్టంలోని 7 వ సెక్షన్ భారత రాజ్యాంగ సూత్రం 19 (1) (ఇ) ప్రకారం భారత పౌరస్వత్వం విరుద్ధం గనుక భారత రాజ్యాంగం 13 (1) సూత్రం ప్రకారం చెల్లదని నేడు ఇండియా సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషనల్ బెంచి మెజారిటీ తీర్పు ఇచ్చింది.

పాకిస్తాన్‌నుంచి వచ్చే వలస కంట్రోల్ చట్టం ప్రకారం భారతదేశంనుంచి ఎవరినన్నా తొలగించడానికి అధికారమిచ్చే ఈ 7 వ సెక్షన్‌పై అప్పీలు చేయగా పై విధంగా తీర్పు ఇవ్వబడింది.

పాట్నాలో ఎలెక్ట్రిక్ సప్లయి కంపెనీలో సమ్మెలు జరుగుతూ కంపెనీ ఆవరణలోనికి అక్రమంగా ప్రవేశించినారన్న నేరానికి 42 మంది కార్మికులకు పాట్నా మేజిస్ట్రేటు నెలేసి రోజులు శిక్షలు విధించాడు.

కుంభమేళా సంఘటనపై పార్లమెంటులో తర్జన భర్జనలు

అడ్జర్నుమెంటు ప్రతిపాదనలను స్పీకర్ నిరాకరించగా ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — కుంభమేళాలో జరిగిన విషాద సంఘటనపై చర్చకుగాను నోటీసు ఇచ్చిన అడ్జర్నుమెంటు ప్రతిపాదనలను స్పీకరు నిరాకరించడంతో ప్రజా ప్రతినిధుల సభలోని కమ్యూనిస్టు, హిందూ మహాసభ సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

ఈ అడ్జర్నుమెంటు తీర్మానాల ప్రతిపాదనగాను శ్రీమతి రేణుకా చక్రవర్తి కమ్యూనిస్టు, శ్రీ వి. జి. దేశపాండే హిందూ మహాసభ, ఆచార్య కృపలానీ ప్రజా-సోషలిస్టు ప్రభృతులు నోటీసు ఇచ్చారు.

కమ్యూనిస్టులు, హిందూ మహాసభ పక్షాల పార్టీ సభ్యులు వాకౌట్ చేసిన తరువాత ప్రజా-సోషలిస్టు నాయకుడు ఆచార్య కృపలానీ మాట్లాడుతూ, తమ పార్టీ సభ్యులు వాకౌటులో పాల్గొనకపోయినప్పటికీ, వాకౌట్ చేసినవారికివలెనే అభిప్రాయపడుతున్నారన్నారు.

ప్రధాని నెహ్రూ ప్రకటన

ప్రెసిడెంట్ ప్రసంగం తరువాత ప్రజా ప్రతినిధుల సభ, స్టేట్ కౌన్సిల్ వేర్వేరుగా సమావేశమైనవి. ప్రజా ప్రతినిధుల సభ కార్యదర్శి ప్రెసిడెంట్ ప్రసంగాన్ని సభవారికి అందజేసిన తరువాత ప్రధాని నెహ్రూ కుంభమేళా విషాద సంఘటనను గురించి కింది ప్రకటన చేశారు:—

"ఈ విషాద సంఘటనలో అసువులు కోల్పోయినవారి పట్ల మాత్రమే కాక అనేక విధాలుగా బాధలు పడినవారందరి పట్ల సానుభూతిని ప్రకటించి, ఆ సంఘటనపై విచారాన్ని ప్రకటించడంలో ఈ సభలో సభ్యులు అందరూ మాత్రమే కాక, ఇతరులు కూడా మనతో ఏకీభవించగలరనడంలో నాకెలాంటి అనుమానమూ లేదు. మహాదారుణమైన ఈ సంఘటనను గురించి నేను వివరాలు చెప్పడానికి ఇది సమయం కాదు. కారణం ఏమంటే, ఒక ప్రముఖ కమిటీ దీనిని గురించి దర్యాప్తు చేస్తున్నది. ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని గురించి తగు చర్యలు తీసుకుంటున్నది.

"ఇక్కడ వున్న మనలో కొందరు కుంభమేళా ప్రాంతంలో అప్పుడువున్నారు. ఈ సంఘటన జరిగినప్పుడు నేను కూడా అక్కడ వున్నాను. వాస్తవానికి ఆ సమయంలో నేను కోటమైన వున్న వసారాలో నిలబడి దూరంగా బ్రహ్మాండంగా వున్న జనసమూహాన్ని చూస్తూ వున్నాను. దాదాపు 40 లక్షలని అంచనా వేయబడిన ఆ జన సందోహాన్ని చూసినవారు ఆ దృశ్యాన్ని ఎన్నటికీ మర్చిపోలేరని భావిస్తున్నాను. ఇలాంటి సమయంలో, అంతమంది అక్కడ గుమిగూడినప్పుడు అనేకమంది అసువులను కోల్పోయిన ఈ దుస్సంఘటన జరగడం నిజంగా విచారాన్ని కలిగిస్తున్నది.

"ఆ విషాద సంఘటనకు కారణాలైన సంగతుల జోలికి నేనిప్పుడు పోదలచలేదు. అయితే, మన విచారాన్ని, సానుభూతిని ప్రకటించి, ఆ తరువాత మన కార్యక్రమాన్ని ప్రారంభించడం సముచితమని అనుకుంటున్నాను."

ఆ తరువాత స్పీకరు కూడా ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు. పిమ్మట రెండు నిముషాలసేపు సానుభూతి సూచకంగా సభవారు లేచి నిలబడ్డారు.

ఆ తరువాత పార్లమెంటు సభ్యుడు సర్దార్ ఆత్మసింగ్ చౌధరి మరణానికి విచారసూచకంగా మరి రెండు నిముషాలసేపు సభవారు లేచి నిలబడ్డారు.

అడ్జర్నుమెంటు తీర్మానాలు

అటుపిమ్మట స్పీకరు సభా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, కుంభమేళా సంఘటనను గురించి మొత్తం మూడు అడ్జర్నుమెంటు తీర్మానాలు వచ్చినవన్నారు. ఈ సంఘటన జరిగినది యు. పి. లో కనక అది ఆ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత కాని కేంద్రానికి సంబంధంలేదని, ఈ సంఘటనను గురించి యు. పి. ముఖ్యమంత్రి ఇదివరకే తగు ప్రకటన చేసి వున్నారని, అప్పుడే ఒక దర్యాప్తు సంఘం కూడా నియమింపబడినదని, కనుక ఈ అడ్జర్నుమెంటు తీర్మానాలను ఆమోదించడం అవసరం కాగలదేమో చెప్పుమని తీర్మాన ప్రతిపాదకులను కోరారు.

దీనిపై శ్రీమతి రేణుకా చక్రవర్తి, శ్రీ దేశపాండే మాట్లాడుతూ, ఈ విషాద సంఘటన యు. పి. లో జరిగినా, అది జాతి అంతటికీ సంబంధించిన వ్యవహారమని, రైల్వేవారు ప్రత్యేకంగా ఏర్పాట్లు చెయడం మాత్రమే కాక ప్రెసిడెంట్, ప్రధాని, అనేక మంది మంత్రులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారన్నారు.

ఆచార్య కృపలానీ యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు చూపకలరని కేంద్రం కూడా ప్రచారం చేసిందని, రైలు పెట్టెలపైన కూడా ఎక్కి ప్రయాణాలు చేసి కొందరు చనిపోయారని, ఇందులో కేంద్రానికి కూడా బాధ్యత కలదని అన్నారు.

ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ మాట్లాడుతూ, ఇండియా సైన్యానికి చెందిన ఇంజనీర్లు అక్కడ వంతెనలు వగైరాలు కట్టారని, అవసర పరిస్థితులలో సహాయార్థంగాను కొందరు సైనికులను కూడా రిజర్వులో వుంచారని ప్రెసిడెంట్ ప్రసంగంలో కూడా దీనిని గురించి ప్రస్తావించారు కనక కేంద్రం బాధ్యత కలదన్నారు.

డాక్టర్ లంకసుందరం, శ్రీ ఎన్. సి. చటర్జీలు మాట్లాడుతూ ప్రెసిడెంట్ జారీ చేసిన రెండు ఆర్డినెన్సులకింద పన్నులు వసూలు చేసి యాత్రికులకు సదుపాయాలు చేశారు. కనక కేంద్రానికి బాధ్యత కలదన్నారు. డాక్టర్ ఎన్. బి. ఖరే మాట్లాడుతూ, కేంద్రానికి సంబంధం లేకపోతే సభవారు విచార సూచనగా ఎందుకు నిలబడవలసివచ్చిందో చెప్పాలన్నారు.

దానిపై స్పీకర్ రూలింగ్ ఇస్తూ సభ్యులు చెప్పిన కారణాలనుబట్టి చూచినా ఈ విషాద సంఘటనలో కేంద్రానికి సంబంధం లేదని, అడ్జర్నుమెంటు తీర్మానాలను త్రోసివేస్తున్నానని చెప్పారు.

ఆ వెంటనే డాక్టర్ ఖరే లేచి 'నిరసనగా వాకౌట్ చేస్తున్నా'నని ప్రకటించారు. ఆయన వెంటనే హిందూ మహాసభ సభ్యులు, కమ్యూనిస్టు సభ్యులు బయటకు వెళ్ళిపోయారు.

ప్రెసిడెంట్ ప్రసంగం వినడానికి పార్లమెంటు ఉభయ సభలు సమావేశమైనప్పుడు వారు సభకు హాజరు కాలేదు కూడా.

తరువాత సభ మంగళవారం మధ్యాహ్నంవరకు వాయిదాపడింది.

స్టేట్స్ కౌన్సిల్‌లో

కుంభమేళా విషాదసంఘటనలో మరణించినవారిపట్ల సానుభూతిని ప్రకటిస్తూ, చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని స్టేట్స్ కౌన్సిల్ నేడు ఆమోదించింది. సంతాప సూచకంగా రెండు నిముషాలసేపు సభవారు లేచి నిలబడినారు కూడా.

నేడు స్టేట్స్ కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమైనప్పుడు ప్రధాని నెహ్రూ ఈ సంఘటనను గురించి ప్రజాప్రతినిధుల సభలో చేసిన ప్రకటననే చేశారు. దీనిపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్యగారు మాట్లాడుతూ, కుంభమేళా సంఘటన దర్యాప్తుకు నియమించబడిన ఈ సంఘంలో అనధికార సభ్యులు లేనందున ఆ సంఘం నియామకాన్ని గురించి చర్చించాలన్నారు.

దీనిపై చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ అది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయమన్నారు.

పిమ్మట కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా జాతి అంతటికి సంబంధించిన ఈ విషయంపై పార్లమెంటు వెంటనే చర్చించాలన్నారు.

శ్రీ సి. జి. కె. రెడ్డి (పి. ఎస్. పి) మాట్లాడుతూ, ఉదయాన జరిగిన ఈ సంఘటనను గురించి సాయంకాలం నాలుగు గంటలకు అక్కడవున్న ప్రధానికి తెలియవచ్చినమాట నిజమేనా అని ప్రశ్నించగా, నాలుగు కావడానికి ఇంకా అయిదు నిముషాలు వుండగా తెలియవచ్చినదన్నారు.

ఆనాడు జరిగిన మహాదారుణ సంఘటనను గురించి ఇప్పుడు ఉద్రేకపడినందువల్ల ప్రయోజనం లేదన్నారు. యు. పి. ప్రభుత్వంకూడా చక్కని కమిటీని, ప్రభుత్వంతో సంబంధం లేనివారితో నియమించినదని అంటూ, ప్రతి పక్షంవారు ఉద్దేశ్యాలు ఎలాంటివైనప్పటికీ ఈ విషయంపై ఇంత శ్రద్ధ చూపుతున్నందుకు వ్యక్తిగతంగా తనకెంతో సంతోషం కలుగుతున్నదన్నారు.

దీనిపై పండిట్ కుంజ్రూ ఈ కమిటీని గురించి అలహాబాదులో తీవ్రమైన అసంతృప్తి కలదని ప్రధానికి తెలుసునా అని ప్రశ్నించగా తెలియదని పండిట్ నెహ్రూ అన్నారు.

శ్రీ హెచ్. డి. రాజా మాట్లాడుతూ ఆ కమిటీ నివేదికపై చర్చకు సభవారికి అవకాశమివ్వగలమన్న వాగ్దానాన్ని ప్రధాని చేయాలన్నారు. అందుకు తాను అడ్డుపడబోనని, ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చలో సభ్యులు ఈ విషయాన్ని గురించి ప్రస్తావించవచ్చునని అన్నారు కూడా.

యు. పి. స్పీకరు రూలింగ్

లక్నో, ఫిబ్రవరి 15 — కుంభమేళా సంఘటనపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యుల ఉపన్యాసాలను హెచ్చుగాను, ఇతరుల ఉపన్యాసాలను తక్కువగాను అమృత్ బజార్ పత్రిక ప్రకటించడం "కావాలని వార్తలను తొక్కిపట్టడం" గా తాను పరిగణించవలసి వస్తుందని స్పీకరు శ్రీ ఎ. జి. ఖేర్ నేడు రూలింగ్ ఇచ్చారు. కాంగ్రెసు పార్టీ చీఫ్ విప్ శ్రీరామ నరేశ్ శుక్లా శనివారంనాడు అసెంబ్లీలో దీనిని గురించి పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకొని రాగా నేడు ఈ రూలింగ్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరఫు ఉపన్యాసాలను తక్కువగా ప్రకటించాలన్న ఉద్దేశ్యం ఆ పత్రికకు లేదని తమకు ఆ పత్రికనుంచి లేఖ వచ్చినదని కూడా చెప్పారు. జర్నలిస్టులకు సంపాదకీయాలలో వ్యాఖ్యానించే హక్కు, అపోహ కలిగించని విధంగా అసెంబ్లీ ఉపన్యాస భాగాలను ఎంపిక చేసే హక్కు కలదని కూడా ఈ సందర్భంలో స్పీకరు చెప్పారు.

విదేశీ పంచదార దిగుమతి

ఇండియా ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — దేశంలో పంచదారా కొరతను తీర్చడానికిగాను వెంటనే విదేశాలనుంచి పంచదారను దిగుమతి చేయాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

దీనిని గురించి కేంద్ర ఆహార, వ్యవసాయశాఖవారు నేడొక ప్రకటన చేస్తూ, ఏప్రిల్ నెలలో ఇండియాకు చేరగల పంచదారను ముందుగా ప్రభుత్వం తీసుకోగలదని అన్నారు. విదేశ పంచదార సప్లయిలకు సంబంధించిన బేరాన్ని గురించి కేంద్ర వ్యవసాయశాఖ సహాయ కార్యదర్శికి తెలియజేయవచ్చునని ఈ ప్రకటనలో వివరించారు కూడా.

బీహారులోని 27 పంచదార ఫ్యాక్టరీలకు చెరుకు సప్లయి నిలిపివేస్తూ సమ్మె చేయాలన్న ఉద్దేశ్యం వాయిదా వేయబడినట్లు పాట్నానుంచి వార్త వచ్చింది.

ఢిల్లీ, ఫిబ్రవరి 15 — పాకిస్తాన్ తయారుచేసిన తొలి ఓడ వచ్చే సంవత్సరం మధ్యన జలప్రవేశం చేస్తుందని బ్రిటన్‌లో పాకిస్తాన్ హైకమిషనర్ మిస్టర్ ఎం. ఎ. హసన్ ఇస్పహానీ నేడిక్కడ రోటరీ క్లబ్బులో తెలిపాడు.

చతుర్వర్ష నౌకా నిర్మాణ ప్రణాళికలో మొదటి ఘట్టం 1955 కు పూర్తి కాగలదని అన్నాడు.

మైనర్ ఇరిగేషన్

రాష్ట్రాలు ప్రారంభించగల స్కీముల ఖర్చులలో సగం కేంద్రం భరిస్తుందట

("ఆంధ్ర పత్రిక" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 15— రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న వాటిలో తను ఆమోదంపొందిన మైనర్ ఇరిగేషన్ స్కీములు, చెరువుల, కాలువల మరమ్మతు, అడవుల అభివృద్ధి పథకాలు, పశువైద్య సదుపాయాలు, పశువైద్య సదుపాయాలువంటి ప్రణాళికల ఖర్చులో సగం ఇండియా ప్రభుత్వం భరించగలదని తెలుస్తున్నది.

ఈమధ్యనే ఢిల్లీలో జరిగిన ఇండియా వ్యవసాయ పరిశోధక సంస్థ సమావేశంలో పాల్గొనివచ్చిన ఆంధ్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై వాటికి సంబంధించిన ఆంధ్ర ప్రభుత్వం పథకాలను పంపించమని కోరివున్నారని తెలియజేశారు కూడా.

పశుసంపదాభివృద్ధికిగాను "గోసదనాలు" ఏర్పాటును ప్రోత్సహించాలని వ్యవసాయ పరిశోధక సంస్థవారు నిర్ణయించారని వీటి ఖర్చులో నూటికి 50 లు మొదలు 75 వంతులవరకు ఇండియా ప్రభుత్వమే భరించగలదని తెలియజేశారు కూడా.

పంటల అంచనాకు కమిటీల నిర్మాణం

ప్రతి రాష్ట్రంలోను పండే పంటలను సరిగ్గా అంచనా వేయడానికిగాను ప్రత్యేకంగా కమిటీలను నియమించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానం జరిగిందట. పంటల పరిస్థితులు, చేతికి రాగల పంటలను సరిగ్గా అంచనా వేయడంలో ఈ కమిటీలు రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయపడగలవని తెలంచబడుతున్నది.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఢిల్లీలో వుండగా కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారిని కూడా కలుసుకొని గుంటూరు జిల్లాలోని పొగాకు ఉత్పత్తిదారుల కష్టనష్టాలను గురించి కూడా చర్చించారు. పొగాకు ఉత్పత్తిదారుల సహాయానికి ఏవో కొన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాణిజ్య మంత్రి వాగ్దానం చేసినారట కూడా.

పశు సంపద పెంపుకు కృత్రిమ పిండోత్పత్తి కేంద్రాల స్థాపన

ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి అభిభాషణ

నెల్లూరు, ఫిబ్రవరి 10 — స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు బుచ్చిరెడ్డిపాలెంలో గత వారంలో పశువైద్య ప్రథమ చికిత్సా కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ పశుపోషణపట్ల శ్రద్ధ చూపవలసిందని విజ్ఞప్తి చేశారు. రైతులు తమకు అవసరమైనన్ని పశువులను మాత్రమే ఉంచుకొని వాటిని సంతృప్తికరంగా పోషించవలెనని ఆయన సూచించారు.

నోవేయ్యు (గ్రామంలో క్షీరకేంద్రం ప్రారంభించే విషయమై మున్సిటీవారు ప్రజలు యిచ్చే కేంద్రాన్ని స్థాపించడానికి, దానిని నిర్వహించడానికి పూనుకొంటే పక్షంలో ప్రభుత్వం సాంకేతిక సహాయం చేయగలదన్నారు. కృత్రిమ పిండోత్పత్తి కేంద్రాలు కోస్తా జిల్లాలలో ఏర్పాటు చెయ్యడం చాలా అవసరమని, అయితే గ్రామాలను ఒకటి చొప్పున యిస్తే కేంద్రాలు ఏర్పాటు చేయవలసి వున్నదని అన్నారు. ప్రభుత్వం ఈ విషయమై సానుభూతితో పరిశీలించగలదని అన్నారు.

బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ మేదసాని గోపాలకృష్ణారెడ్డిగారు మంత్రి స్వాగత పత్రం సమర్పిస్తూ, నోవేయ్యులో క్షీరకేంద్రము, కృత్రిమ పిండోత్పత్తి కేంద్రం స్థాపించాలని, నేటి పశువైద్య ప్రథమ చికిత్సా కేంద్రాన్ని పశువైద్యశాలగా మార్చాలని గ్రామ ప్రజలు 5 వేల రూపాయలు విరాళం యిచ్చుటకు సిద్ధంగా వున్నారని తెలియజేశారు.

సభాధ్యక్షులు, ఆంధ్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ డైరెక్టరు మేజర్ డి. మురారిగారు ఉపన్యసిస్తూ మన దేశంలో పశుసంపద ఎక్కువగా ఉన్నప్పటికీ దాని ద్వారా లభించగల ఫలితాలు మిక్కిలి తక్కువన్నారు. నిరుపయోగమైన పశువుల భారాలను త్వరగా వదిలించుకుంటే, ఉపయోగకరమైన పశువుల ద్వారా ఎక్కువ లాభము పొందవచ్చునని చెప్పారు. అనేకులలో పశువుల మేతకు గల అవకాశములను విస్తృతం చేయాలని సూచించారు. ఈ విషయంలో పశుపోషణపట్ల బుచ్చిరెడ్డిపాలెం రైతులు ముందంజ వేయగలరని ఆశిస్తున్నామని, తమ డిపార్టుమెంటువారు చేయగలిగిన సహాయం అంతా చేయగలరని అన్నారు.

ఆత్మకూరు చెరువు

ఈ ప్రారంభోత్సవమునకు పూర్వం మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఆత్మకూరు గ్రామం సందర్శించారు. అక్కడ జరిగిన ఆత్మకూరు తాలూకా పంచాయతీల మహాసభకు అధ్యక్షత వహించారు.

మంత్రికి ఆత్మకూరు తాలూకా శాసనసభ్యులు శ్రీ జి. సి. కొండయ్యగారు కరటంపాడువద్ద స్వాగతమిచ్చారు. ఆ గ్రామ పంచాయతీ బోర్డు తరఫున శ్రీ అక్కపనాయుడు, కన్నయ్యగారలు మంత్రిగారికి పూలమాలలువేసి స్వాగతపత్రం సమర్పిస్తూ గ్రామ చెరువు అభివృద్ధిని గురించి నివేదించారు.

సాయంత్రం ఆత్మకూరులో జరిగిన బహిరంగ సభలో శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రసంగించారు. గ్రామస్థుల తరఫున చెరువు అభివృద్ధిని గూర్చి, హరిజన సేవాసంఘం తరఫున హరిజనులకు నివేశన స్థలముల గూర్చి, బట్టేపాడు మొదలగు గ్రామాలకు రోడ్డు నిర్మాణాన్ని గూర్చి శ్రీ జి. సి. కొండయ్యగారు మంత్రికి తెలియజేశారు. ఈ అభ్యర్థనలు సానుభూతితో పరిశీలించగలమని మంత్రిగారు జవాబు యిచ్చారు.

నెల్లూరులో డెమొక్రాటిక్ విద్యార్థుల తరఫున శ్రీ సి. జి. కృష్ణారావుగారు మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారిని కలుసుకొని ఒక మెమొరాండం యిచ్చారు. అందులో విద్యార్థుల సమస్యలను గూర్చి, ప్రాథమిక ఉపాధ్యాయుల జీతములను పెంచవలసిన ఆవశ్యకతను గూర్చి, సత్వర విశాలాంధ్ర స్థాపనకు జరుగవలసిన కృషిని గూర్చి పేర్కొన్నారు.

ఇంగ్లీషు పాఠశాలలలో ఆంగ్లేతర విద్యార్థుల ప్రవేశం

బొంబాయి ప్రభుత్వం ఉత్తరువు చట్టవిరుద్ధమని హైకోర్టు తీర్పు

బొంబాయి, ఫిబ్రవరి 15 — ఆంగ్లో-ఇండియన్ విద్యార్థులు తప్ప మిగతా విద్యార్థులెవ్వరూ ఇంగ్లీషులో విద్యాబోధన గరపే పాఠశాలలలో ప్రవేశించరాదని బొంబాయి ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు చట్టవిరుద్ధమైందని నేడు బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. సి. చాగ్లా, న్యాయమూర్తి శ్రీ దీక్షిత్ గార్లు తీర్పు చెప్పారు.

ఈ ఉత్తరువు అమలు పరచకుండా నిలిపివెయ్యాలని కోరుతూ హైకోర్టు బొంబాయి ప్రభుత్వానికి ఒక "రిట్" జారీచేసింది.

రాజ్యాంగానికి సంబంధించిన ఒక ముఖ్యవిషయం ఇందులో ఇమిడివుంది కాబట్టి బొంబాయి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనవచ్చునని న్యాయమూర్తులు తీర్పు ఇచ్చిన తర్వాత అడ్వకేట్-జనరల్ మిస్టర్ అమీన్ ప్రకటించారు.

బొంబాయి ప్రభుత్వం ఉత్తరువు రాజ్యాంగంలోని 29 వ సూత్రంలోని 2 వ క్లాజుకు, 337 వ సూత్రానికి కూడా విరుద్ధంగా ఉందని బొంబాయి హైకోర్టు తీర్పు ఇచ్చింది.



సంగ్రహ ప్రకటనలు

నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటీ

(1) వారపు మార్కెట్టు, (2) దిన మార్కెట్టు, (3) పశువుల మార్కెట్టు, (4) బండ్ల స్టాండు, (5) మోటారు స్టాండు, (6) గొడ్డెలను వధించు స్థలము, (7) గో సంబంధమైన జంతువులను వధించు స్థలములయందు రుసుము వసూలు చేయు హక్కును, మరియు (8) పశువుల మార్కెట్టులోని రబ్బిషు, పేడను ప్రోగు చేసుకొను హక్కును, (9) నగరములోని పశువుల పేడను, (10) గొడ్డెలను వధించు స్థలములోని రబ్బిషును, (11) గో సంబంధమైన జంతువులను వధించు ప్రదేశములోని రబ్బిషును, (12) నగరములోని పంది పేడను ప్రోగు చేసుకొను హక్కును మున్సిపల్ ఆఫీసు బిల్డింగులో 25-2-54 తేది మ॥ 2 గంటలకు, దరిమిలా రోజులలోను క్రింద సంతకము చేసినవారిచే గాని, లేక వారివద్ద నుండి అధికారము పొందినవారిచే గాని బహిరంగముగా వేలం వేయబడును.

వేలము షరతులు, తదితర వివరాలు దరఖాస్తు ద్వారా తెలిసికోవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, పాలకొల్లు, ప. గో. జిల్లా. తేది. 10-2-54 — (సం) యస్. రామమూర్తి, కమీషనరు.

ముజరాయి కమీషనరు ఆఫీసు, మైసూరు - బెంగుళూరు. టెండరు నోటీసు నెం. యమ్. 5/795/53-54 తేది. 5-2-54/10-2-54

తిరుమలైలో ధర్మానికి ఉపయోగించుటకుగాను సరుకులను (Ginsi Articles) ఒక సంవత్సరము (1-4-54 నుండి 31-3-55 వరకు) సప్లయి చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు ముజరాయి కమీషనరు ఆఫీసు, న్యూ పబ్లిక్ ఆఫీసులు, బెంగుళూరుకు తే 1-3-54 దినాటికిగాని, లోగాగాని చేరునట్లు కోరబడుచున్నవి. టెండరు ప్రతితోటి రు. 100/-లు చారిటీసు పేష్కారు చంద్రగిరిలోని సబ్-ట్రెషరీలో గాని లేక తిరుపతిలోని మైసూరు స్టేటు చారిటీస్ వారి పేష్కారుగారి ఆఫీసులో గాని, కట్టినట్లు డిపాజిటు రసీదును దాఖలుపరచి పంపవలయును. డిపాజిటు పైకమును చాలముందుగా ముజరాయి కమీషనరు, మైసూరు - బెంగుళూరుకు పంపవచ్చును. మిగతా వివరములను మైసూరు స్టేటు చారిటీస్ వారి పేష్కారు ఆఫీసు, గాంధి రోడ్డు, తిరుపతి, నుండి పొందవచ్చును.

(అనుమతిని)

తిరుపతి. 12-2-54 — బి. ఆర్. నారాయణరావు, పేష్కారు, మైసూరు స్టేటు చారిటీస్.

అమ్మకమునకు

101 రకముల చేనేత కలర్ మర్సింగు వివిధ డిజైనులలో దొరుకును.

వివరములకు: 101, ఎస్. కుప్పుస్వామి మొదలియార్, ఈరోడ్డు (ఎస్. ఐ.)

ప్రకటన

కడప జిల్లాబోర్డు అధీనములో యుండు రాయచోటి తాలూకాలోని (1) సుండుపల్లె (2) గాలివీడు (3) చిన్నమండెం (4) వీరబల్లె (5) కోంపేట (6) బాలతిమ్మాయపల్లె గ్రామములలో వారపు సంత మార్కెట్టులో 1-4-1954 నుండి 31-3-1955 వరకు సుంకము వసూలు చేయు హక్కును 1-3-1954 తేది పగలు 10 గంటలకు రాయచోటి బోర్డు హైస్కూలులో వేలం వేయబడును.

స్పెషల్ ఆఫీసరు, డిస్ట్రిక్టు బోర్డు, కడప.

బదరీ యాత్రా ప్రత్యేక రైలు

ఉత్తర దేశ దివ్య క్షేత్రము లన్నియు సందర్శింప జేయబడును. లోకకళ్యాణమై, విశ్వశాంతి కాంక్షించియూ, 4-8-54 తేది మొదలు 14-8-54 వరకు 250 మంది ఋత్విజులచే కోటి హవనములు బదరీ నారాయణను (యు. పి.లో) జరుపబడు "శ్రీసుదర్శనకోటి హవన మహా క్రతువు"ను సందర్శింపజేయుటకై ఏర్పాటుచేసిన ప్రత్యేక రైలు 3-7-54 న మద్రాసులో బయలుదేరి సింహాచలం, పూరీ, కలకత్తా, గయా, కాశీ, ప్రయాగ, చిత్రకూటము, అయోధ్య, నైమిశారణ్యములను చూచుచు 23-7-54 న ఋషీకేశము చేరును. అనటి నుండి బదరీలో క్రతువును సేవించుకొని తిరిగి 29-8-54 న ఋషీకేశము బయలుదేరి, కురుక్షేత్రము, ఢిల్లీ, మధుర, బృందావనం, ఆగ్రా, ఔరంగాబాదు, నాగపూరు మీదుగా 9-9-54 న మద్రాసు సెంట్రల్ చేరును.

మొత్తము 67 దినములు; సుమారు 5,000 మైళ్ళు ప్రయాణము ఇదిగాక నేరుగా హృషీకేశం వెళ్ళి అనటి నుండి బదరీ క్రతువునందలి క్రతువు సేవించుకొని తిరిగి హృషీకేశమునకు వచ్చి అనటి నుండి నేరుగా తిరిగివచ్చే అవకాశం కూడా కలదు.

క్రతువుయొక్క గాని, ప్రత్యేక రైలు యొక్క గాని పూర్తి వివరములకు:— శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘము, (రిజిష్టర్డు) విజయవాడ—1





ప్రపంచ ప్రజాస్వామిక శాంతి కాంగ్రెస్

పాల్గొనడానికి కాంగ్రెస్ వాదులకు అనుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — ప్రపంచ ప్రజాస్వామిక శాంతి కాంగ్రెస్‌లో చేరడానికి కాంగ్రెస్ వాదులకు అభ్యంతరం ఏమీ లేదని అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతా ఒక సర్క్యులర్ పంపించారు.

ఈ ప్రపంచ ప్రజాస్వామిక శాంతి కాంగ్రెస్‌ను పార్టీ సభ్యుల చేత ఏర్పాటు చేయబడిన సంస్థగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల చేత ఏర్పాటు చేయబడినదే.

కొన్ని రాజకీయ పక్షాల ప్రయోజనం కోసం జరుగుతున్న శాంతి ఉద్యమంలో కాంగ్రెస్ వాదులు పాల్గొనరాదని నిషేధిస్తూ ఇదివరకు సర్క్యులరు కొంత కాలం ముందు జారీ చేయబడివున్న సంగతి అందరికీ తెలిసిందే.

లండన్‌లో అణుశక్తి సాధించిన సామ్రాజ్య శాస్త్రవేత్త విలియర్ పెర్కిన్ పట్టి వారిందాను బొంబాయి వచ్చారు. ఈ సందర్భంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బొంబాయిలో ఒక సాంకేతిక విద్యాలయాన్ని నెలకొల్పి, దానిని సొంతంగా నిర్వహించాలని ఆశయంగా పెట్టుకున్నాడు.

ఇండియాలో ఇంజనీర్ల దళాలు

ఇంజనీర్ల సభలో సూచనలు

కలకత్తా, ఫిబ్రవరి 15 — కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మొదలైన వారి సూచనల ప్రకారం, భారతీయ పరిశ్రమలు బాగా అభివృద్ధి చెంది, పాశ్చాత్య పరిశ్రమలకు పోటీగా ఉండగలిగే స్థాయికి అనుకూలంగా సాంకేతిక నిపుణులను తయారు చేయవలసిన అవసరాన్ని సూచించారు. అందుకు అవసరమైన మార్గాలను సూచించాలని ఇండియా ఇంజనీర్లను కోరారు.

ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ 34వ వార్షికోత్సవం సందర్భంలో ఆయన ఉపన్యసిస్తూ, పారిశ్రామిక అభివృద్ధి జరిగి తీరాలని, అందులో వెనకాడకూడని మార్గాన్ని అంటూ వుండవలసి వుందని అన్నారు.

భారతీయ సమస్యలు, ఆనకట్టల నిర్మాణం మొదలైన వాటిలో ఇండియా ఇంజనీర్లు ఎంతో ప్రశంసనీయంగా వ్యవహరించారని, అయితే పరిశ్రమలు, సాంకేతిక సమస్యలకు సంబంధించిన ఇంజనీరింగ్‌లో ఇంకా తగు నైపుణ్యాన్ని చూపించవలసి ఉందని అన్నారు కూడా.

ఈ సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన లయం ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ జనరల్ విలియమ్స్ మాట్లాడుతూ శాంతి సమయంలో ప్రాజెక్టుల నిర్మాణానికి, అత్యవసర సమయాలలో దేశరక్షణకు ఉపయోగపడే ఇంజనీరింగ్ దళాలను ఇండియాలో ఏర్పాటు చేయాలని సూచించారు కూడా.

మానవుని శాంతి సౌఖ్యాల వికాసానికి దోహదం

సాంఘిక విజ్ఞాన శాస్త్రాభ్యాసం కాగలదని డాక్టర్ రాధాకృష్ణ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — ఆగ్నేయాసియా దేశాలలో సాంఘిక విజ్ఞాన శాస్త్రాల బోధన పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని, ఈ ప్రపంచ సాంఘిక సమితి అధ్యక్షుడు, ఇండియా ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఉపన్యసించారు.

ఆగ్నేయాసియా దేశాలలో సాంఘిక విజ్ఞాన శాస్త్ర బోధనపై రౌండ్ టేబుల్ సమావేశం ప్రారంభోత్సవం చేస్తూ, ప్రపంచాన్ని వినాశనం నుంచి రక్షించాలంటే ప్రపంచం లోని అగ్రరాజ్యాలు అనుమానంతో చూడటం మానివేసి స్నేహంగా సాగిపోయే దేశాలుగా ఒకదానితో ఒకటి కలిసిపోవాలని డాక్టర్ రాధాకృష్ణ అన్నారు. మనం పెరగడానికి, స్వాతంత్ర్యం పరిరక్షించుకోవడానికి, సుఖశాంతులు అనుభవించడానికి సాంఘిక విజ్ఞాన శాస్త్రం మనకు తోడ్పడాలని ఆయన అన్నారు.

పాకిస్తాన్, బర్మా, ఇండొనేషియా, థాయిలాండ్, మలయా, సింగపూర్, సింహళం, ఇండియా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ సమావేశం 5 రోజుల పాటు కొనసాగగలదు.

ప్రపంచ సాంఘిక సమితి 7వ సమావేశం తీర్మానాన్ని అనుసరించి ఈ సమావేశం ఏర్పాటు చేయబడిందని అంటూ: సాంఘిక విజ్ఞాన శాస్త్రాలలో ఆర్థిక, రాజకీయ శాస్త్రాలు, సాంఘిక శాస్త్రం, సాంఘిక మానవశాస్త్రం, సాంఘిక మనస్తత్వ శాస్త్రం కలవని, వీటి బోధన వివిధ విధాల ఇవ్వబడాలని, ఈ శాస్త్రాలే సమాజాన్ని బాగా అర్థం చేసుకోడానికి మనకు అవకాశం ఇవ్వగలవని డాక్టర్ రాధాకృష్ణ అన్నారు. సంఘాన్ని, భౌతిక ప్రపంచాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ప్రతి వారికి కలదన్నారు.

సంప్రదాయం, మతం మొదలైన నాటికి ఎక్కువ పట్టింపు కావడం తప్పని అవసరమని, అయితే ఈ అవసరాల స్వరూపం ఒక్కొక్క కాలంలో

(మిగతా 7వ పేజీలో)

మొక్కలపై సంగీత ప్రభావం

చిదంబరం, ఫిబ్రవరి 14 — ఇండియా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్ రాం నిన్న అన్నామలై విశ్వవిద్యాలయంలోని తోటను (బొటానికల్ గార్డెన్స్‌ను) దర్శించి, అక్కడ మొక్కలపై సంగీతానికి గల ప్రభావాన్ని కనుగొనే నిమిత్తం జరుగుతున్న పరిశోధనలను పరిశీలించారు.

ఈ పరిశోధనలు విజయవంతమైతే, సంగీతం సహాయంతో మనం పంటలను అధికంగా పండించడానికి వీలవుతుందని మంత్రి అన్నారు.

ఒక విధమైన గడ్డి సహాయంతో కొన్ని రకాల తెగుళ్లను నాశనం చేసే పరిశోధనలు కూడా ఈ తోటలలో జరుగుతున్నాయి.

మద్రాసు జిల్లా బోర్డుల చట్టానికి సవరణ బిల్లు

మద్రాసు ఫిబ్రవరి 15 — మద్రాసు జిల్లా బోర్డుల చట్టానికి 1954 సవరణగా ప్రవేశపెట్టబోయే బిల్లు నేడు ఒక అసాధారణ గెజెట్టులో ప్రచురించబడింది. జూన్ 30వ తేదీ దాకా జిల్లా బోర్డుల స్పెషల్ ఆఫీసరులు ఆ పదవిలో ఉండే గడువును పెంచడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ఒరిస్సాలో ఉక్కు యంత్రాగారం స్థాపన-ఢిల్లీ నిర్ణయం

72 "ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయమునుండి న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — కోట్ల రూపాయల ఖర్చుతో ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన కొత్త ఉక్కు యంత్రాగారాన్ని ఒరిస్సాలోని రూర్కెలాలో నెలకొల్పడానికి నేడు నిర్ణయం జరిగింది.

ఈ నిర్ణయాన్ని ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి రేపు ప్రజా ప్రతినిధుల సభలోను, స్టేట్స్ కౌన్సిల్‌లోను కూడా ప్రకటిస్తారు.

నేటి మధ్యాహ్నం మంత్రివర్గం రమారమి గంటలసేపు సమావేశమై చర్చ జరిపిన పిమ్మట ఈ నిర్ణయం చేసింది. పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఒరిస్సా ఆర్థిక మంత్రి ఈ మంత్రివర్గ సమావేశానికి హాజరై తమ తమ రాష్ట్రాలలోనే ఈ ఉక్కు యంత్రాగారాన్ని నెలకొల్పడం లాభదాయకమౌతుందని వాదించారు.

కాని చివరకు అక్కడ కావలసిన ముడి పదార్థాలు రూర్కెలాలోనే కలిసి ఉండటం వల్ల అక్కడే నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించింది. జర్మన్ ప్రతినిధులు కూడా ఈ స్థలాన్నే సిఫారసు చేశారు. కలకత్తా పరిశ్రమలన్నిటినీ దేశంలోని వివిధ ప్రాంతాలకు వ్యాపింపచేయడం అవసరమనే భావంతో కూడా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది.

అయితే, మధ్యప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ ప్రాంతంలో ఖనిజ సంపద అపారంగా ఉన్నందువల్ల ఈ ప్రాంతంలో వెంటనే దర్యాప్తు చేయించి, ఏయే పరిశ్రమలను అక్కడ నెలకొల్పడానికి అనువుగా వుంటుందో కనుగొనాలని కూడా ప్రభుత్వం నిర్ణయించిందట.

ప్రాథమిక విద్యాలయాలలోను, సెకండరీ విద్యాలయాలలోను నిర్బంధంగా సంస్కృతం, భౌతిక విజ్ఞాన శాస్త్రాలను బోధనా విషయాలుగా ప్రకటించి, నిర్బంధంగా సైనిక శిక్షణ కూడా గరపవలెనని ఉత్తరప్రదేశ్ సమాచారశాఖామంత్రి శనివారం నాడు కాన్పూర్‌లో అన్నారు.

ఇండియా జాతీయ ఆదాయం

కమిటీ రిపోర్టుపై సంతకాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — ఇండియా జాతీయ ఆదాయం మదింపు కమిటీవారు తాము ఏకగ్రీవంగా తయారు చేసిన నివేదికపై నిన్ను సంతకాలు చేశారు. త్వరలోనే ఈ నివేదిక ఇండియా ప్రభుత్వానికి అందజేయనున్నారు.

ప్రొఫెసర్ మహలనోబిస్ అధ్యక్షతన 1949లో నియమింపబడిన ఈ కమిటీ 1951 మే నెలలో తాత్కాలిక నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. అప్పటికే ఇండియాలో తలసరి ఆదాయం సంవత్సరానికి రూ. 255 అని అంచనా వేశారు. ఈ కమిటీలో ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుగార్లు సభ్యులుగా వున్నారు.

సింగపూర్ పత్రికా కార్యాలయం ఉద్యోగుల సమ్మె

సింగపూర్, ఫిబ్రవరి 15 — సింగపూర్‌లోని ఆంగ్ల దినపత్రిక "స్ట్రెయిట్స్ టైమ్స్"ను బహిష్కరించవలసిందిగా 50 టేడ్ యూనియనుల ప్రతినిధులు సమావేశమై తీర్మానించారు. ఒక ఉద్యోగి బర్తరఫ్ పట్ల ఆక్షేపణగా ఆ పత్రికా కార్యాలయంలోని ఉద్యోగులు అంతా వారం రోజులుగా సాగిస్తున్న సమ్మెలోని కొత్త పరిణామం ఇది.

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డ్సు నెం. 3

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సులో వాడినపదాల అర్థమును సరిగా గ్రహించగలిగితే పోటీదారుడు సరియైన జవాబు తెలిసికొనుటకు ఎక్కువ అవకాశ మున్నది.

ఉదాహరణకు యీ వాక్యమును చూడండి "The Sun never rises in the west" అనగా సూర్యుడు పశ్చిమదిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు దానిలో ఎప్పుడూ జరుగదు అను మాటను ముఖ్యముగా గమనించవలెను. సూర్యుడు పశ్చిమ దిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు అనుమాట నూటికి నూరుపాళ్లు నిశ్చయము. కావున నూటికి నూరుపాళ్లు నిశ్చయమునునప్పుడు సమస్యలలో ఎప్పుడూ జరుగదు అనుమాట వాడబడును.

ఒకానొక సంఘటనకు అవకాశమున్నదో లేదో అని తెలుపుటకు కొన్ని పదములు వాడబడును.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సు సమస్యలను పూర్తి చేయునపుడు పోటీదారుడు ఈ విషయమును మనస్సునందుంచుకొనప్రార్థన.

ఎప్పుడూ జరగదు	...	...	Never
చాలా అరుదు	...	...	Very rarely
అరుదు	...	...	Rarely
ఎప్పుడో కాని	...	...	Seldom
ఒక్కొక్కప్పుడు	...	...	Sometimes
ఎప్పుడో ఒకప్పుడు	...	...	Not often
తరచు	...	...	Often
చాలా తరచు	...	...	Very often
సాధారణంగా	...	...	Usually
సర్వసామాన్యంగా	...	...	As a rule
ఇంచుమించు ఎల్లప్పుడు	...	...	Virtually always
ఎల్లప్పుడు	...	...	Always

నిబంధనలు

ఎంట్రీ ఫారములలోని నియమావళిని కూడా చూడండి

1. అన్ని ఎంట్రీలు ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డ్ ఎంట్రీ ఫారములలోనే పూర్తిచేసి పంపాలి. కోలంలోని ప్రతీ గడిలోను 1 లేక 2 అంకె స్పష్టంగా కనిపించేటట్లు సిరాతో వెయ్యాలి. లేక సైపు చెయ్యాలి. పోటీదారు పేరు, ఇంటి పేరు, చిరునామా ప్రతి ఎంట్రీ ఫారంపైన సిరాతో వ్రాయాలి. ఒక కవరులో పంపే ఎంట్రీ ఫారములన్నీ ఆ పోటీకే చెందినవై వుండాలి. ఒకే పేరుతో పంపాలి. అటువంటి ఎంట్రీల ప్రవేశ రుసుము ఒకే మనియార్డరుగా పంపవచ్చు. పోటీదారు పేరు, చిరునామా ఏవరు వేసినా వ్రాయాలి.

2. ఎంట్రీ రుసుము ఇండియన్ లేక బ్రిటిష్ పోస్టల్ ఆర్డరుల ద్వారా, మనియార్డరుల ద్వారా, లేదా స్క్వేర్ వర్డ్ ఎంట్రీ రసీదుల ద్వారా పంపాలి. షిల్లింగ్ నాణెంలలో పంపేవారైతే 1 షిల్లింగ్ 6 పెన్సుల లెక్కను పంపాలి. పోస్టేజి బిళ్లలు గాని, పోస్టు బిళ్లలు అంటించిన పోస్టల్ ఆర్డరులు గాని అంగీకరించబడవు. పోస్టల్ ఆర్డరులకు క్రాస్ చేసి, ఇండియన్ లాన్ గ్వేజి స్క్వేర్ వర్డ్సు, మద్రాసుకు చెల్లింపబడేట్లు వ్రాయవలెను. మనియార్డరులు ఇండియన్ లాన్ గ్వేజి స్క్వేర్ వర్డ్సు, స్క్వేర్ వర్డ్సు లిమిటెడ్, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాస్ 2. కు పంపాలి. మనియార్డర్ రసీదులు, పోస్టల్ ఆర్డరులు, లేదా స్క్వేర్ వర్డ్ ఎంట్రీ రసీదులు ఎంట్రీ ఫారాలతో జతపరచి పంపుతూ, వాటిపైన ఉన్న నెంబర్లను ఎంట్రీ ఫారాలలో అందుకోసం ప్రత్యేకించిన చోట వ్రాయాలి.

3. పోస్టు ద్వారా పంపబడని ఎంట్రీలన్నీ స్క్వేర్ వర్డ్సు లిమిటెడ్, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2 లోగాని, ముద్రితమై ప్రకటించబడిన చోట్లగాని వున్న ఎంట్రీ బాక్సులలో వానికి ముగింపు తేదీనాటి సాయంకాలం 4 గంటలలోగా వేయాలి. పోస్టు ద్వారా పంపే ఎంట్రీలన్నీ కడపటి ముగింపు తేదీనాటి సాయంకాలం 6 గంటలకు అందాలి. ఈ ముగింపు తేదీలను పోటీ నిర్వాహకులు కావలసినచో పొడిగించవచ్చును. అటువంటి పొడిగింపులు అలా పొడిగించబడిన తేదీలను ముందుగా మద్రాస్‌లోని "ఆంధ్రప్రభ", "దినమణి" పత్రికలలో ప్రకటించబడగలవు. పోయినట్టి ఆలస్యంగా అందిన ఎంట్రీలకు జవాబు దారీ వహించబడదు.

4. ఒక ఎంట్రీ కోలంలో ప్రతి స్క్వేర్‌లో తుడిచివేసి, స్పష్టంగా కనిపించని అంకె, పెన్సిల్‌తో వేసిన అంకె, వికలం చెయ్యబడినది, ఒకదాని కొకటి మార్చబడినది లేదా వదిలి వేయబడినది తప్పు అంకెగా లెక్కించబడగలదు. మొదటి బహుమతి అఫిషియల్ ఆల్ కరెక్టు సొల్యూషన్‌తో సరిపోయే ఎంట్రీ పంపే పోటీదారుకు ఇవ్వబడుతుంది. అంటే ఎక్జామినేషన్ కమిటీవారు సమస్యలను అత్యంత సముచితమైనవని నిర్ణయించే జవాబులు కలదే అఫిషియల్ ఆల్ కరెక్టు సొల్యూషన్. ఆల్ కరెక్టు ఎంట్రీ లేకపోయిన పక్షంలో దానికి సాపుదన్ను ఎంట్రీ పంపిన పోటీదారుకు మొదటి బహుమతి యివ్వబడుతుంది. ఒకటి కంటె ఎక్కువ మంది ఆల్ కరెక్టు ఎంట్రీలు పంపిన సందర్భంలో మొదటి బహుమతి వారికి సమానంగా పంచబడుతుంది. రన్నర్సప్ బహుమతి నూటికి కాంపిటిషన్ ఎడిటర్‌కు సముచితమని తోచిన విధంగా, ఆ కోవ పోటీదారులకు పంచబడుతుంది. ఒక పోటీదారు స్క్వేర్ వర్డ్సు పోటీలలో ఒక్క బహుమతి మాత్రమే పొందగలరు.

5. స్క్వేర్ వర్డ్సు లిమిటెడ్‌లో పని చేస్తున్నవారు ఈ పోటీలలో పాల్గొనడానికి అనుమతించబడరు.

6. ఈ నిబంధనలకు గాని, ఎంట్రీ ఫారాలపై ముద్రించబడివున్న నియమావళికి గాని అనుగుణంగా లేని ఎంట్రీ అనర్హంగా నిర్ణయించబడగలదు. ఒక పోటీదారు పంపిన ఎంట్రీ రుసుములు, ఒక కవరులోనే పంపిన ఎంట్రీ కాలములు కన్నిటికీ సరిపోని పక్షంలో ఆ ఎంట్రీలోని అటువంటి కోలములు గాని, అన్ని గాని అనర్హంగా నిర్ణయించబడగలవు. ఈ స్క్వేర్ వర్డ్ పోటీకి సంబంధించిన అన్ని విషయాలలోను కాంపిటిషన్ ఎడిటర్ నిర్ణయమే తుది నిర్ణయమని, అదే న్యాయబద్ధమైన నిర్ణయమని స్పష్టముగా ఈ షరతుపైనే ఎంట్రీ పంపబడుతున్నట్లు పరిగణించాలి.

7. పోటీ నిబంధనల క్రిందనే స్క్వేర్ వర్డ్సు లిమిటెడ్‌ను, ప్రతి పోటీదారుడు మధ్య కాంట్రాక్టు జరుగుతున్నది. ఈ కాంట్రాక్టు మద్రాసులోనే జరిగినట్లు, మద్రాసులోనే కొనసాగింపవలసినట్లు ఎంచుకోవలసివుంది. ఈ పోటీ పరంగా ఏర్పడే ఏ సమస్యపైనైనా కోర్టులలో వ్యాజ్యం వేయవలసివుంటే, అట్టి వ్యాజ్యాలు మద్రాస్ సివిల్ కోర్టులలో గాని, మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టులో గాని మాత్రమే వేయగాలి. అటువంటి దావాలను అంగీకరించడానికి ఏ ఇతర కోర్టుకు అధికారం లేదు.

8. బహుమతికి సంబంధించిన కేసును పరంగా, ఆ కేసు యొక్క గల కాలాలను సుస్పష్టంగా లిఖితపూర్వకంగా వివరాలు కాంపిటిషన్ ఎడిటర్‌కు స్క్వేర్ వర్డ్ పోటీ ఫలితాలు బహుమతి పత్రిక ప్రకటించబడిన 15 రోజుల లోపుగా పోటీదారు తెలియజేసినదే కేసుగల పోటీదారు దావా చెయ్యడానికి వీలు లేదు.

9. బహుమతుల పత్రిక ప్రచురించబడిన తేది నుంచి మూడు నెలలు దాటిన తర్వాతి బహుమతి కోసం ఏ పోటీదారైనా చేసే క్లెయిములను [illegible] స్క్వేర్ వర్డ్సు లిమిటెడ్ బద్ధం చేయరాదు.

రు. 32,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 25,000

రన్నర్స్-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం. 3

		జవాబులు 1	జవాబులు 2
1.	చిటికి మాటికి చీవాట్లు పెట్టటం కొంటె బిడ్డను తరుచు ___	బాగుచేయును	పెడసరిని చేయును
2.	ఎప్పుడో కాని ___ వాళ్ళు, ఫలిస్తుందన్న నమ్మకం ఉండబట్టే సాధారణంగా ఆ పని చేస్తుంటారు	ప్రాధేయపడని	పందెం వేయని
3.	తరుచు అనుభవం సంపాదించిన కొద్దీ మానవుడు అధికంగా ___	ఆర్జన చేయగలడు	కథలు చెప్పగలడు
4.	స్వయం కృషివల్ల వృద్ధికి వచ్చినవాడు, తన ___ స్థితిని జ్ఞప్తికి తేవటం ఎప్పుడోకాని ఇచ్ఛగింపడు	బాల్య	పరాధీన
5.	ఆటలో ఓటమి మన ప్రత్యర్థిని ___ అని తెలుసుకుంటే, తరుచు, మనం గెలుచుకోవాలనే పూనిక ఎక్కువ సడలి పోవచ్చును	వెక్కిరించును	కుంగదీయును
6.	యజమానిచే బర్తరఫు నోటీసు ఇవ్వబడటం సేవకుని తరుచు ___ చేయుట సంభవం	పోనుదిని	పొగరుబోతును
7.	మెత్తని మందలింపు ___ అయిన బిడ్డ విషయంలో ఎప్పుడోకాని ఎక్కువ ఫలితం ఇవ్వదు	పొగరుబోతు	పిడాకారి
8.	తన ప్రత్యర్థి వ్రాసిన నాటకం ___ ఉన్నప్పుడు నాటక కర్తకు ఒక్కొక్కప్పుడు ముదావహం	విసుగెత్తించేదిగా	జనరంజకంగా
9.	తనమీది విమర్శకు ఎప్పుడోకాని ___ స్త్రీ సాధారణంగా స్వాతిశయ పరురాలు	సహనం చూపలేని	భయపడని
10.	వాదమును తొణకకుండా ___ నేర్పు ఎంత ప్రయోజనకారి!	ప్రతిపాదింపగల	నివారింపగల
11.	యజమానులు ___ ఇతరుల మాట ఎలా ఉన్నా, సమర్థులైన పనివాళ్ళు ఎక్కువగా రోషపడవచ్చును	గడియారంపై కన్నుంచినప్పుడు	ఆయాసపెట్టినప్పుడు
12.	___ చక్కదిద్దటం తరుచు అతికష్టం	పొరపాటును	అసత్య ప్రవర్తనని
13.	తరుచు ___ లోపించిన వాళ్ళకే, అదంటే చిన్నచూపు	బుద్ధిబలం	కండబలం
14.	ప్రత్యర్థి విజయం ___ అయిన మనిషిని మరింత రెచ్చగొడుతుంది	అసూయాపరుడు	ఉత్సాహవంతుడు
15.	నవనాగరికపు పడుచుతన స్థితిని ___ తరువాత కూడా ఆమెకోసం వెంపరలాడే వ్యసనపరుని చూచి జాలిపడాలి!	పసికట్టిన	గుర్తించిన
16.	సాధారణంగా ఆటలోని యుక్తులు తెలియని ప్రత్యర్థిని ___ సులువు	ఉడికించటం	కిడించటం
17.	ఎవరికైనా పలుకుబడి హెచ్చినకొద్దీ సమావేశాల విషయంలో ___ తప్పించుకొనటం ఒక్కొక్కప్పుడు కష్టతరమౌతుంది	చిక్కుకొనకుండా	పొరపాటుపడకుండ
18.	భారమైన బాధ్యతలు మానవుని తరుచు ___ చేయును	మూతి ముడుచుకొనునట్లు	చిరచిరలాడునట్లు

ఎంట్రీకాలం నంబర్లు		1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము		-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం
ప్రశ్నల నంబర్లు	1																				
	2																				
	3																				
	4																				
	5																				
	6																				
	7																				
	8																				
	9																				
	10																				
	11																				
	12																				
	13																				
	14																				
	15																				
	16																				
	17																				
	18																				

పైన చూపబడిన సమాధానములు జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. అసమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్న యెడల ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్న యెడల, ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగా వ్రాసి పంపవచ్చును.

ముగింపు తేదీలు:

2-3-54 తేదీ సా 4 గం. లు.

మద్రాసులో లోకల్ ఎంట్రీ పెట్టెలలో వేయడానికి

4-3-54 సా. 6 గంటలు

పోస్టులో పంపే ఎంట్రీలకు.

పోస్టులో పంపు ఎంట్రీలు "ఇండియన్ లాన్ గ్వేజ స్క్వేర్ వర్డ్ నెం. 3, ఎక్స్‌ప్రెస్ ఎస్టేటు, మద్రాసు-2" అడ్రెసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు:

ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్ వర్డ్సు నగదు రశీదులు, లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ "ఆంధ్రప్రభ", "దినమణి" లోను, "జనశక్తి" లోను 11-3-54 తేదీ ప్రకటింపబడును. బహుమతుల జాబితా "ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక" లో 7-4-54 తేదీ నాడున్నూ, "జనశక్తి వార పత్రిక" లో 4-4-54 తేదీ నాడున్నూ, "దినమణి కదిర్" లో 11-4-54 నాడున్నూ ప్రకటింపబడును.

నెం. 3

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటిషన్ ఎడిటర్ తీర్పు ఫైనలైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

నేను దీనితో పోస్టల్ ఆర్డర్లు, మనీ ఆర్డరు రశీదులు, స్క్వేర్ వర్డ్సు నగదు రశీదులు నెం. ....

రు. .... విలువగలవి జతపరచి పంపుచున్నాను.

పేరు: శ్రీ / శ్రీమతి / కుమారి ....

ఇంటిపేరు ....

చిరునామా ....

మద్యనిషేధం వద్దు

రాజోలు తాలూకా

ప్రజా-సోషలిస్టు పార్టీ అభ్యర్థన

రాజోలు, ఫిబ్రవరి 10 — [illegible] తాలూకా [illegible] ప్రజా-సోషలిస్టు పార్టీ [illegible] సమావేశం [illegible] శ్రీ [illegible] సీతారామయ్య [illegible] అధ్యక్షతన జరిగింది.

మద్యనిషేధం [illegible] చేయాలని [illegible] రాజ్యాంగ [illegible] రామయ్యగారు [illegible] కోరారు.

ప్రపంచ [illegible] అంబేద్కర్ [illegible] శ్రీ [illegible] రాయ్ [illegible] ఎంతో [illegible] పలికినారు.

మద్రాసు, ఫిబ్రవరి 15 — [illegible] ప్రధాన న్యాయమూర్తి శ్రీ [illegible] గారు ఢిల్లీ నుంచి [illegible] ఎక్స్‌ప్రెస్‌లో [illegible] ఫిబ్రవరి 26 వ తేదీని వస్తారు.

వైస్ ప్రెసిడెంట్ ప్రసంగం

(6 వ పేజీ తరువాయి)

ఒక్కొక్క విధంగా [illegible] అంటూ, రాజకీయ సిద్ధాంతాలు విధానాలు కూడా మానవుని స్వభావాన్ని బట్టి ప్రవర్తించును బట్టి మారుతుంటాయని ఆయన చెప్పారు. పూర్వపు [illegible] విధానానికి, తరువాతి ప్రజాస్వామిక విధానానికి ఆయా కాలాలలోని మానవ ప్రవృత్తే కారణమన్నారు [illegible] విరుద్ధమైన సిద్ధాంతాలను [illegible] పుని స్వభావంలో [illegible] విరుద్ధ లక్షణాలే ఉన్నాయి.

ప్రపంచ చరిత్ర గురించి చెప్తూ, కాలాన్ని అనుసరించి [illegible] నిజమే అయినా, [illegible] ప్రతిభ ద్వారా భావిలో [illegible] ఆయన అన్నారు, అందుకు రూసో, మార్క్స్ లను ఆయన ఉదాహరించారు.

మనిషి శరీరమూ, మనస్సూ మాత్రమే కాదని, ఆత్మను కూడా [illegible] కోవాలని, ప్రకృతి, సాంఘిక విజ్ఞానశాస్త్రాలు మానవుని శరీరాన్ని, మనస్సును మాత్రమే [illegible] ఆత్మను విడిచిపెడుతున్నాయని, [illegible] యుక్తమైన [illegible] చరిత్ర [illegible] తెలియకపోవడానికి కారణం ఇదే [illegible] ఆయన అన్నారు. [illegible] విజ్ఞానశాస్త్ర [illegible] డాక్టర్ రాధాకృష్ణ పేర్కొన్నారు.

అయితే, [illegible] విలువ [illegible] విజ్ఞాన శాస్త్ర అభ్యాసంవల్ల మానవుని [illegible] గెలదన్నారు.

ప్రపంచ [illegible] అవసరమని, [illegible] పేర్కొన్నారు.

[illegible]

ఆంధ్ర సంక్షిప్త లిపి ప్రబోధకుని సన్మానం

ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ [illegible]

ఏలూరు, ఫిబ్రవరి 11 — [illegible] కౌన్సిల్ [illegible] శ్రీ [illegible] అధ్యక్షతన జరిగింది. [illegible] శ్రీ [illegible] సత్యనారాయణ [illegible] ఆంధ్ర సంక్షిప్త లిపి [illegible] అభినందిస్తూ, [illegible] తీర్మానించారు.

శ్రీ [illegible] రాజు [illegible] తీర్మానాన్ని ప్రతిపాదించారు. కౌన్సిల్ వారు తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

తీర్మానం ఆంగీకరించిన తరువాత శ్రీ సత్యనారాయణ గారిని సన్మానించే నిమిత్తం [illegible] కార్యక్రమాన్ని [illegible] కౌన్సిల్ సమావేశాన్ని సన్మానసభగా మార్చివేశారు.

చైర్మన్ శ్రీ వెంకట్రామయ్య గారు శ్రీ సత్యనారాయణ గారికి స్వాగతమిచ్చి [illegible] కౌన్సిల్ తరఫున [illegible] పూలమాల వేసి, [illegible] బహూకరించారు [illegible]

"శ్రీ సత్యనారాయణ గారు [illegible] ప్రజలకు [illegible] దేశంలో [illegible] ఆంధ్ర సంక్షిప్త లిపి [illegible] ఆంధ్ర దేశానికి, ఆంధ్ర భాషకు, ఆంధ్రులకు [illegible] సేవ చేసిన శ్రీ సత్యనారాయణ గారిని అభినందించి, సత్కరించటం మన ముఖ్య కర్తవ్యం."

శ్రీ [illegible] సత్యనారాయణ గారు [illegible]

"[illegible] ఏలూరు [illegible] 1897 [illegible]"

[illegible]

పాలకొల్లు హరిజనవాడకు అగ్ని ప్రమాదం

[illegible]

నీటిపారుదల ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు, చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణ అయ్యర్ స్వర్ణముఖి ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించినప్పుడు తీసిన ఫొటో

రాపూరు తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరా

పంచాయతీల సంఘం కార్యవర్గం వినతి

నెల్లూరు, ఫిబ్రవరి 10 — రాపూరు తాలూకా పంచాయతీల సంఘ కార్యవర్గ సమావేశం 6 వ తేదీన నెల్లూరులో జరిగింది.

ఈ తాలూకా మైనర్ ఇరిగేషన్ వనరులు [illegible] శ్రీ [illegible] రెడ్డి, ఏలూరి [illegible] కంరి శెట్టి వెంకటరత్నం, ఎలశి వెంకురెడ్డి, పోల కొండ రామిరెడ్డి గార్లతో ఉపసంఘం నియమించారు.

ఈ తాలూకాలో మెట్ట పైరులకు [illegible] విద్యుచ్ఛక్తిని త్వరలో సరఫరా చేయుటకు ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

రాపూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టిక్కెట్టుపై శాసనసభ్యునిగా ఎన్నుకోబడిన శ్రీ దండమూడి [illegible] రామయ్యగారు రాజధాని సమస్యపై [illegible] తీర్మానించారు.

[illegible]

ఉపాధ్యాయులకు జీతాల హెచ్చింపు

మంత్రి తిమ్మారెడ్డిగారికి విజ్ఞప్తి

నెల్లూరు, ఫిబ్రవరి 10 — స్థానిక [illegible] పాఠశాలలో [illegible] శ్రీ [illegible] అధ్యక్షతన [illegible] మునిసిపల్ [illegible] ఉపాధ్యాయుల [illegible] 1933 [illegible] 60 [illegible] కోరారు.

కృష్ణాజిల్లా హోమియోపతి వైద్యుల సమావేశం

[illegible] ఫిబ్రవరి 5 — [illegible] డాక్టర్ [illegible] కృష్ణ [illegible] శ్రీ [illegible] 1116 [illegible] తీర్మానించారు.

[illegible] యాత్రికులపై పన్ను

[illegible] ఫిబ్రవరి 11 — [illegible] యాత్రికులపై పన్ను విధించవలసిన లేదు. [illegible]

ఒంగోలు కేంద్రంగా కొత్త జిల్లా

ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి అభ్యర్థన

ఒంగోలు, ఫిబ్రవరి 15 — ఒంగోలు ముఖ్యపట్టణంగా గుంటూరు జిల్లాలోని ఒంగోలు, బాపట్ల, నర్సారావుపేట, వినుకొండ తాలూకాలను, కర్నూలు జిల్లాలోని మార్కాపురం తాలూకా, నెల్లూరు జిల్లాలోని కనిగిరి, దర్శి, పొదిలి, కందుకూరు తాలూకాలను కలిపి కొత్త జిల్లా ఏర్పాటు చేయాలని నర్సారావుపేట నుంచి కర్నూలుకు వెళ్తూ గత రాత్రి యిక్కడ ఆగిన ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం గారికి ఒంగోలు పౌరులు, చుట్టుపక్కల గ్రామాల ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

చైర్మన్ శ్రీ తాతా లక్ష్మీనరసింహ స్వామి, డాక్టర్ జి. రాఘవాచార్యులు, [illegible] సీతారామయ్య నాయుడు, అద్దంకి వెంకటకృష్ణయ్య, వి. సి. కేశవరావు [illegible] ముఖ్యమంత్రిని సందర్శించి ఆ విధంగా విజ్ఞాపన చేశారు.

12 లక్షల జనాభాతో ఒంగోలు [illegible] అభివృద్ధి [illegible]

[illegible]

సంఘసేవా సంస్థలకు సహాయం

కేంద్ర వెల్ఫేర్ బోర్డు కమిటీ పర్యటన

[illegible] ఫిబ్రవరి 12 — [illegible] కమిటీ [illegible] 1954 [illegible] 25 లక్షలు [illegible] 813 [illegible] 430 [illegible] 17 లక్షల [illegible] తెలిపారు.

ఈ కమిటీ [illegible] 21 వ తేదీన [illegible], 22 వ తేదీన [illegible], 23 వ [illegible], 24, 25 తేదీలలో [illegible], 27 వ [illegible], [illegible] 1 వ తేదీన [illegible] వస్తారు.

గ్రామ [illegible] అభివృద్ధి [illegible] స్వర్గం

తగరని శ్రీ అచ్యన్నగారి హెచ్చరిక

[illegible] ఫిబ్రవరి 12 — [illegible] కాంగ్రెస్ [illegible] చెందిన [illegible] కాంగ్రెస్ అభ్యుదయ [illegible] పార్టీ సహకరించలేకపోతున్నదన్నారు. కాంగ్రెసు [illegible] ప్రజలలో అసంతృప్తి, నిరాశ వ్యాపించినవని, [illegible] కారణం కావచ్చునని అన్నారు.

ఇటీవల లోక్ పార్టీ నుంచి రాజీనామా ఇచ్చిన శ్రీ కె. వి. రామేశంగారు [illegible] సంపాదించిన [illegible] రాజీనామా [illegible] అని శ్రీ అచ్యన్న గారు పేర్కొన్నారు. ప్రజాస్వామిక [illegible] రాజీనామా [illegible] శ్రీ అచ్యన్న గారు వివరించారు.

ఏడు సంవత్సరాల శిశువు బాలాయిలను కూడా ఒకేసారి [illegible] రాక తప్పదని, [illegible] సూచించారు.

శ్రీ వి. వి. రమణ (యం. పి.) గారు సభకు అధ్యక్షత వహించారు. సభకు ముందు గ్రామస్థులు శ్రీ అచ్యన్న గారికి గొప్ప స్వాగతమిచ్చి [illegible] సమర్పించారు.

ప్రారంభంలో శ్రీ ఎటి [illegible] నాయుడు గారు [illegible] శ్రీ అచ్యన్న గారు [illegible] మద్యనిషేధం [illegible] ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకూడా [illegible] శ్రీ సీతయ్య నాయుడు గారు [illegible]

(7 వ కాలం తరువాయి)

"[illegible] ప్రభుత్వ [illegible] బలపరచాలి"

శ్రీకాకుళం జిల్లాలో రెవిన్యూ మంత్రి ప్రబోధం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 — [illegible] శ్రీ [illegible] 13 వ తేదీన [illegible]

మంత్రి [illegible] గా ఈ జిల్లాలో పర్యటిస్తున్నారు.

వారి వెంట కలెక్టరు [illegible] శ్రీ [illegible] ఎస్. పోలీసు సూపరింటెండెంటు శ్రీ నారాయణరావు గారు, శ్రీ [illegible] కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. సీతారామస్వామి గారు, జిల్లా కార్యదర్శి శ్రీ టి. [illegible] గారు, తదితరులు వున్నారు.

మంత్రి ఈ జిల్లాలోని ఈనాం రైతుల సమస్యలను పరిశీలిస్తున్నారు.

శ్రీ [illegible] లక్ష్మీనరసింహం ఎం. ఎల్. ఏ గారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. మునిసిపల్ చైర్మన్ శ్రీ [illegible] లక్ష్మీనారాయణ గారు సన్మాన పత్రం సమర్పించారు. వచ్చే సంవత్సరం నుంచి ఆర్ట్సు కాలేజీని ఫస్టుగ్రేడ్ కాలేజీగా మార్చవలసిందని, హరిజన కాలనీ, మార్కెట్టు నిర్మించడానికి అప్పు యివ్వవలసిందని సన్మానపత్రంలో కోరారు.

సన్మానపత్రానికి మంత్రి సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"విశాఖపట్నంలో హైకోర్టు స్థాపించడానికి ఈ జిల్లా ప్రజలందరు చాలా సుముఖంగా వున్నట్లు నేను వార్తాపత్రికలలో తెలుసుకొన్నాను. ఇందుకు నేను ఈ జిల్లా ప్రజలను అభినందిస్తున్నాను. హైకోర్టు స్థాపనవిషయమై ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరచవలసిందిగా ఈ జిల్లా శాసనసభ్యులపై [illegible] ఒత్తిడి తీసుకురావాలి."

తరువాత రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికస్థోమతను గురించి ప్రసంగించి వచ్చే సంవత్సరం బడ్జెట్టులో దాదాపు రెండుకోట్ల 70 లక్షల రూపాయల లోటు రాగలదన్నారు. ఈ లోటును భర్తీ చెయ్యడానికి ఇరిగేషన్ [illegible] ధనం సంపాదించడానికి ప్రభుత్వం అనేక విధాల ఆలోచిస్తున్నదని చెప్పారు. ఇరిగేషన్ సౌకర్యాలను పొందిన [illegible] జిల్లాలలో ప్రజల వద్దనుంచి ప్రత్యేకంగా [illegible] చేయ్యబడుతుందని, [illegible] ఆదాయాన్ని [illegible] జిల్లాలలో [illegible] మంత్రి తెలియజేశారు.

[illegible] శ్రీమతి [illegible] రాజకీయ [illegible] కృషి చేయాలని [illegible] ప్రజాస్వామ్యం [illegible] ఏర్పాటు కాగలదని ఆయన చెప్పారు.

హైకోర్టు స్థాపన విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని శాసనసభ్యులందరూ బలపరిచేటట్లు, [illegible] ప్రజలు [illegible] తీసుకురావాలని కోరారు. ఈ విషయంలో పార్టీ విభేదాలను [illegible]

మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ కె. గణపతిరావు గారు వందన సమర్పణ చేశారు.

రేడియో

(ఫిబ్రవరి 18, గురువారం)

విజయవాడ : 357.1 మీటర్లలో ఉ. 6.55 [illegible] 7.0 [illegible] 7.15 [illegible] 7.30 [illegible] 9.0 [illegible] (12.30) [illegible] పాఠశాల విద్యార్థులకు — [illegible]; [illegible] : [illegible] 1.0 [illegible] 1.30 [illegible] 1.40 [illegible] 2.0 [illegible] 2.15 [illegible] పాఠశాల విద్యార్థులకు—[illegible] అభినయం: [illegible] పి. ఎస్. శాస్త్రి; [illegible] : [illegible] 4.0 [illegible] పాఠశాల విద్యార్థులకు—[illegible] : [illegible] శ్రీరంగనాథం; ఆటపాటలు : [illegible] శ్రీ [illegible]; సా॥ 5.30 [illegible] 6.0 సంగీతశిక్షణ, 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6.20 (8); 6.30 గానుగుల కార్యక్రమం — [illegible] ఏకాంక నాటికలు — [illegible] ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం — గీతావళి: బందా కనకలింగేశ్వరరావు; 7.30(8); 8.0 చేబ్రోలు [illegible] శాస్త్రి (వీ; 8.30 గుమ్మలూరి వెంకటసుబ్బమ్మ; 9.0 ఆం. వా; 9.15 గీతావళి; బందా కనకలింగేశ్వరరావు; 9.30 ప్రసారం సమాప్తి.

మద్రాసు ఏ : 411.3 మీటర్లలో ఉ. 6.55 స్వాగతం; 7.0 వాద్యసమ్మేళనం. 7.30 ఎ. సుందరేశన్ (గా); 8.0 (అం. వా); మ॥ 1.0 మహిళామండలి-నవ్వరా తిమ్మడా: పాట-అబ్బురమా: [illegible] శేరు [illegible] ప్రసంగం, కొడవటిగంటి [illegible]; లాభకరమైన కళలు : రంగులు, అద్దకములు—ప్రసంగం: 1.30 (8); 1.40 హిం. వా; 1.50 (8); 4.30 (8); సా॥ 5.30 ఎస్. ఎస్. మధురమ్మ[illegible] (గా); 6.0 (ఆం. వా.)— స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం; 6.15 వి. ఆర్. [illegible]: 7.0 నిలయ విద్వాంసులు (క్లా; 8.15 తిరుచ్చి [illegible] 9.0 ఆం. వా); 9.30 (స్లా. 8); 10.0 (8); 10.30 ప్రసారం సమాప్తి.

మద్రాసు బి : 270.3 మీటర్లలో ఉ. 7.0 తె. వా; వాతావరణ సూచన: 7.15 (8); మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (8); 1.30 ఆం. వా; 1.40 (8); 1.50 తె. వా; 2.0 నిలయ విద్వాంసులు (ప; 2.15 ఉన్నత పాఠ[illegible]

(మిగతా 5 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

[illegible] పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 స్థానిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (8); 6.30 [illegible] కార్యక్రమం; 7.0 తె. వా; 7.45 (8); 9.30 నిలయ విద్వాంసులు (వే; 10.0 (8); 10.30 ప్రసారం సమాప్తి.

హైదరాబాద్ : 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (8); 7.0 తె. వా; 7.15 [illegible] ఎస్. చంద్రశేఖరన్ (వే; 7.45 అబ్దుస్సుకూర్ (గా; [illegible] సంగీతం; 8.0 (ఆం. హిం. వా; 8.30) బాలకృష్ణ[illegible]; 8.45 ఎమ్ [illegible]; మ॥ 12.30 (8; 1.0 శ్రీనివాస్; 1.45 (8); 1.50 తె. వా). సా॥ 5.30 బాలకృష్ణ[illegible]; 5.45 అబ్దుస్సుకూర్ [illegible]; 6.0 [illegible] కార్యక్రమం ఉ; 6.30 (8); 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 [illegible] ప్రజానీక: అపర్ణ—(ప; 8. [illegible] శాస్త్రి; 7.0 తె. వా; 7.15 [illegible] కార్యక్రమం, ఎన్. [illegible] శాస్త్రి; [illegible] వాతావరణం; 8.0 [illegible]; 8.15 బాలకృష్ణ[illegible]; 8.45 ఎస్. [illegible]; 9.0 ఆం. ఉ. వా; 9.30 ఎ [illegible] 9.50 (8); 10.0 టి. ఎస్. చంద్రశేఖరన్ (వే; 10.30 ప్రసారం సమాప్తి.

సర్వరోగ నివారిణి

[illegible]

నవరత్న కల్ప

[illegible] ఉచితంగా పంపబడును. వివరములకు వ్రాయుండి:

Manager, NAVRATNA KALPA PHARMACY, Jullundur City. (India). Grams: Navratna — Phone: 401.

కావలెను

ఉత్తర హిందూస్థానంలోని మిక్కిలి పెద్దమైన బిస్కట్ అండ్ కన్ఫెక్షనరీ మాన్యుఫాక్చరర్లకు దక్షిణ ఇండియాలో మద్రాసు, మధురై, తిరుచానూరు, మైసూరు, హైదరాబాద్ తదితర ముఖ్య నగరాలలో స్టాకిస్టు ఏజంటు కావలెను. అనుభవ వివరాలతో దిగువ అడ్రసుకు వ్రాయండి. బాక్సు నెం. 104, కేరాఫ్ "ఆంధ్రప్రభ", మద్రాసు-2.

1954లో మీ అదృష్టము

ఏ పుష్పం పేరైనా తెలుపుతూ, మీ పేరు అడ్రెస్సు వ్రాసి మాకు ఒక పోస్టుకార్డు పంపి తే మీకు రు. 1-4-0 కు పోస్టేజి వేరు

రాబోవు 12 నెలల ఫలితములు అనగా, వ్యాపారంలో లాభనష్టములు, పరీక్షలు, ప్రమోషన్, ట్రాన్సుఫరు, జననం, వివాహం, సుఖము, జబ్బులు మున్నగు వివరాలు పంపుదుము. మా రత్నముకు సూచనలు కూడ ఇవ్వబడును.

Sri Swami Satyanarain Jyotish Ashram, (A.P.M.). Nakoder (Punjab)

కావలెను

స్వ్యోర్‌వర్త్ నగను రశీదులు

స్టాకు చేయుటకు

అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను

కమిషన్ 10%

సొమ్ము ముందుగా పంపవలెను

పెకముకోసము ఆర్డర్లు (మనీఆర్డరుద్వారా అయితే మనీ యార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.

స్వ్యోర్‌వర్త్స్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ సి. ఆర్.,

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్ మద్రాసు-2

లైఫ్ బాయ్ సబ్బు

ప్రతిదిన మలినములోని క్రిములనుండి మిమ్ములను కాపాడును

L. 245-X72 TL ఇండియాలో తయారుచేయబడినది

రాష్ట్ర సౌభాగ్య సాధన

విద్యార్థుల కర్తవ్యాన్ని వివరిస్తూ వివేకానంద కాలేజీలో శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ఉపన్యాస

మద్రాసు, ఫిబ్రవరి 16—ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న సాయంత్రం వివేకానంద కాలేజి తెలుగు అసోసియేషన్ సమావేశంలో అంతిమోపన్యాసము ఇస్తూ విద్యార్థులు పార్టీ రాజకీయాలలో కాని, యితర రాజకీయాలలో కాని పాల్గొనకుండా దారిద్ర్య నిర్మూలనము లక్ష్యంగా నిర్మాణాత్మక కృషిని సాగించాలని ఉద్బోధించారు.

ఆ కాలేజి ప్రిన్సిపల్ శ్రీ జి. వి. వి. సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

తెలుగు అధ్యాపకుడు శ్రీ ఎస్. ధర్మవత్సలంగారు ఉపముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. రామసుబ్బారెడ్డిగారు వార్షిక నివేదిక చదివారు.

శ్రీ సంజీవరెడ్డిగారు తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:—

"ఆంధ్ర రాష్ట్రాభివృద్ధి సాధనకు పెద్ద ప్రణాళికలు తలపెట్టబడినాయి. ఇదివరలో అయితే మనం వేరెవరో ప్రభుత్వం మీద యితరులపై నింద వేసినాము. ఆంధ్రరాష్ట్ర స్థాపనతో అభ్యుదయ సుభిక్షాలను సాధించవలసిన కర్తవ్యం మనపైనే పడింది. అది కాభివృద్ధికి కాని, గ్రామాభివృద్ధికి కాని అవసరమైన ముడి పదార్థాలకు ఆంధ్రదేశంలో కొరత లేదు. ప్రజలు మాత్రం సమైక్యమై, నూతన రాష్ట్రాభివృద్ధికి సముత్సాహంతో కృషి చెయ్యవలసి వుంటుంది.

"స్వాతంత్ర్యం పొందిన తర్వాత గడచిన అయిదారు సంవత్సరాలలోను మనం సాధించిన అభివృద్ధిని చూచి నిజంగా గర్వపడవచ్చు. కాని, ప్రజల దారిద్ర్యం ఇంకా అలాగే వున్నది. వారి కొనుగోలు శక్తి పెరగలేదు. వారి పరిస్థితిని యింకా చక్కబరచవలసి వున్నది. ఆంధ్రలోని వివిధ రాజకీయ పక్షాలకు విభిన్న సిద్ధాంతాలు ఉన్నప్పటికీ, అవన్నీ కూడా ప్రజాహితాన్నే కోరడం హర్షదాయకమే.

"ఆంధ్రరాష్ట్రం దేశంలో భాషా ప్రయుక్తంగా నిర్మించబడ్డ తొలిరాష్ట్రం. అందువల్ల భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సూత్రం ఆచరణయోగ్యమైనదేనని, అందువల్ల దేశ సౌభాగ్యం పెంపొందుతుందని రుజువు చెయ్యవలసిన బాధ్యత మనపై వున్నది.

"ఆంధ్రరాష్ట్రంలో పరిపాలనా నిర్వాహకుల అవసరం చాలా వున్నది. కనుక, పరిపాలనాదక్షత పొందడానికి విద్యార్థులు శ్రద్ధగా కృషి చేయాలి."

శ్రీ సుబ్బారావుగారు మాట్లాడుతూ విద్యార్థులు తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, సత్పౌరులు కావడానికి ప్రయత్నించాలని ఉద్బోధించారు.

తెలుగు అధ్యాపకుడు శ్రీ జి. శ్రీరామమూర్తిగారు మాట్లాడుతూ యిలా అన్నారు.

"తిరుపతిలో నెలకొల్పబడగల యూనివర్సిటీకి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అని పేరు పెడితే బాగుంటుందని నా అభిప్రాయం. చెన్నపురిలోని ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలోని తెలుగు గ్రంథాలను ఆంధ్రరాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతానికి మార్చే యేర్పాటు చేయాలని ఆంధ్ర ప్రభుత్వానికి నా విజ్ఞాపన. అందువల్ల ఆంధ్ర విద్వాంసులు సదుపాయం పొందడానికి వీలవుతుంది. తెలుగు భాషా సారస్వతాల అభివృద్ధికి ఆంధ్ర ప్రభుత్వం ప్రోత్సాహమివ్వగలదని ఆశిస్తున్నాను."

ప్రారంభంలో కాలేజి జూనియర్ విద్యార్థుల తరఫున శ్రీ జి. ఉమాకాంతశర్మగారు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులకు శుభాకాంక్షలను తెలిపారు. సీనియర్ విద్యార్థుల తరఫున శ్రీ బి. జంగంరెడ్డిగారు తగురీతిని సమాధానమిచ్చారు.

శ్రీ ఎన్. బి. రాజేంద్రప్రసాద్ గారు వందనసమర్పణ చేశారు.

కర్నూలు, ఫిబ్రవరి 14-ఉస్మానియా కాలేజీ సోషల్ సర్వీసు లీగు సభ్యులు ఫిబ్రవరి 12 వ తేదీన ఇక్కడికి 5 మైళ్ళ దూరంలో వున్న బండి తింద్రపాడు గ్రామం వెళ్ళారు. కార్యదర్శి శ్రీ బి. వెంకటస్వామి గారు గ్రామస్థులతో ముచ్చటిస్తూ వీధులను శుభ్రంగా వుంచుకోవలసిన ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు బజార్లను వూడ్చి, రోజూ ఇలా వూడ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హరిజనవాడకు వెళ్ళి వారిలో కూడా ప్రబోధం చేశారు. సాయంకాలం జరిగిన సభలో మిస్టర్ అఫీజుద్దీన్, శ్రీ నాగేశన్, శ్రీ వల్లభరావు గార్లు ఉపన్యసించారు.

సోవియెట్ సాంస్కృతిక రాయబారవర్గం



అడయారులోని కళాక్షేత్రాన్ని సోవియెట్ కళాకారులు సందర్శించిన సందర్భంలో కళాక్షేత్రంలోని బాలికలు నృత్య ప్రదర్శనం జరిపారు. తదనంతరం వారందరూ కలిసి తీయించుకున్న ఫోటో



కళామండపంలో సోవియెట్ కళాకారులు జరిపిన ప్రదర్శనాలలో ఒకటి

లంచగొండితనం ఆరోపణల కొట్టివేత

పేరాల కరణంపై

చీరాల, ఫిబ్రవరి 5—పేరాల కరణం శ్రీ రావుల లోకనాథం పంతులుగారిపై కొందరు చేసిన లంచగొండితనం ఆరోపణలను రెవిన్యూ బోర్డు కొట్టివేస్తూ, అనారోగ్యం కారణంగా ఉద్యోగానికి అనర్హుడని జిల్లా కలెక్టర్ చేసిన ఉత్తరువును ధ్రువపరచింది.

లంచగొండితనం ఆరోపణలు నిరాధారమైనవని రుజువైన కారణంగా సస్పెన్షన్లో వుంచిన కాలానికి, అనగా 1948 సెప్టెంబర్ 2 వ తేదీ నుంచి 1950 అక్టోబర్ 6 వ తేదీవరకు పూర్తి జీతం యివ్వవలెనని కూడా రెవిన్యూబోర్డు ఉత్తరువు చేసింది.

దుగ్గిరాలలో పసుపు పంట పరిశోధన కేంద్రం

వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి ప్రకటన

అనంతపురంలో నూనెగింజల పరిశోధన కేంద్రం కూడా త్వరలో స్థాపించబడగలదట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) కర్నూలు, ఫిబ్రవరి 16 — దుగ్గిరాలలో గుంటూరుజిల్లా పసుపుపంట పరిశోధన కేంద్రాన్ని, అనంతపురంలో నూనెగింజల పరిశోధన కేంద్రాన్ని ప్రభుత్వం త్వరలోనే నెలకొల్పనున్నదని వ్యవసాయశాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

కేంద్ర వ్యవసాయ పరిశోధన సంఘ సమావేశానికి హాజరై వచ్చిన ఆయన నేడే ఢిల్లీనుంచి తిరిగి వచ్చారు. శ్రీ తిమ్మారెడ్డిగారు ఇంకా క్రింది విషయాలు తెలిపారు.—

"ఆంధ్రరాష్ట్రంలో వ్యవసాయం, అడవులు, పశుసంపద-వీటి అభివృద్ధి సాధనకు సంబంధించిన ప్రతిపాదనలను గురించి నేను ఇండియా వ్యవసాయ శాఖామంత్రి డాక్టర్ పి. దేశ్‌ముఖ్‌తోను, ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ కృష్ణప్పతోను చర్చించాను. నూతన ఆంధ్రరాష్ట్రానికి సహాయపడాలని కేంద్రప్రభుత్వం చాలా ఆతురత చూపుతున్నది. ప్రతిపాదనలు అందజెయ్యవలసిందని వారు ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు. కాని, యింకా క్రొత్తగా యేర్పడ్డ రాష్ట్రం కావడంవల్ల ప్రతిపాదనలింతవరకు సిద్ధం కాలేదు.

"తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలోని భూములను సాగులోకి తీసికొని వచ్చే నిమిత్తం బుల్‌డోజర్లను, ట్రాక్టర్లను పంపడానికి ఢిల్లీలోని కేంద్ర ట్రాక్టర్ల సంస్థ సమ్మతించింది. ప్రస్తుతం జిల్లాలోకల బుల్డోజర్లను తెప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. రిజర్వాయర్‌లో నీరు వున్నప్పటికీ దానిని వినియోగించుకొనే స్థితిలో భూములు లేకపోవడమే దానికి కారణం. ప్రాజెక్టు ప్రాంతాన్ని సాగులోకి తీసికొని వచ్చే ప్రణాళికను తుదిసారి పరిశీలించడం ఫిబ్రవరి 19, 20 తేదీలకు పూర్తి అవుతుంది. అంటే, జిల్లా కలెక్టర్లు, మంత్రులు సమావేశం కావడానికి పూర్వమే ఇది పూర్తి అవుతుందన్నమాట.

"చెరువుల అభివృద్ధి, కాలవల మరమ్మత్తులు మున్నగు మైనర్ ఇరిగేషన్ ప్రణాళికలకు కేంద్రప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యమివ్వనున్నది. ఇటువంటి ప్రణాళికలు ఒక్క రాయలసీమలోనే దాదాపు 10,000 వరకు వున్నాయి.

"రైతులకు ఎరువులను సరఫరా చెయ్యడమే కాక, వారు పండించే పంటకు మార్కెటింగ్ సౌకర్యాలు కూడా కల్పించాలని ఢిల్లీ సమావేశం అంగీకరించింది.

"మిరపకాయలు, వేరుసెనగలు, ఉల్లిపాయలు ఎగుమతి చెయ్యడానికి ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా కోటా నిర్ణయించాలని, ఆంధ్ర రాష్ట్రంనుంచి ఎగుమతి చెయ్యతగ్గ వేరుసెనగ కోటాను సీజన్‌కు ముందుగానే ప్రకటించాలని నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరాను. ఈ సూచనను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది."

రాజంపేట తాలూకాలో భన్సాలీ పర్యటన

రాజంపేట, ఫిబ్రవరి 15—ఆచార్య భన్సాలీ, స్వామిసీతారాం గారు కడప జిల్లాలో "భూదానయజ్ఞ యాత్ర" సందర్భంలో ఈ నెల 19 వ తేదీనుంచి రాజంపేట తాలూకాలో పర్యటన చేస్తారు.

ఫిబ్రవరి 21 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బొంబాయి లెజిస్లేటివ్ కాన్ఫరెన్స్ సమావేశానికి [illegible] తీర్మానాలు ప్రతిపాదించబడనున్నవి.

విపణివీధి

నవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 16 —

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
నవరం దిల్లధర	53	0	0
ఫాస్టా బంగారం	89	4	0
నూరా బంగారం	87	0	0
వెండి వరహాలు	164	8	0
వెండి తులం 1.1	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	155	158.0.0
వేరుసెనగనూనె బజారు ధర:—		
ఎస్.ఎన్.ఎ. రెడీ		310.0.0
కొబ్బరినూనె కాలంలో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		33.8.9
ఆఫోర్స్ బ్రేండ్		34.0.9
ఎనరు బ్రేండ్		34.0.9
ఆముదం 500 తెనప్వలు		245.0.0
సెలమ్ ఆలబర్, స్పేన్ బ్రేండ్ 37½		
పాలు కర్పూరం పహా		21.0.9
పంచదార 2 అంకర్		
బ్రిటిష్ రిఫైన్డ్ సుగర్		34.8.9
జర్మన్ రిఫ్ సుగర్		
223 పౌండ్ల బస్తా		83.0.9

అకోలా మార్కెట్

అకోలా, ఫిబ్రవరి 16—

వేరుసెనగపప్పు రెడీ 163.0.0, ఫిబ్రవరి రు. 157.0.0; మార్చి 168.0.0; వేరుసెనగనూనె రెడీ రు. 14-13.0; ఫిబ్రవరి రు. 14.12.9; మార్చి 15.3.0. వేరుసెనగపిండి రెడీ రు. 207. మార్చి 211 ఏప్రిల్ 215. గుత్తి వేరుసెనగకాయ 6.10.0, కోనుముక్కల్ 6.-.0.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 16—

అమ్మకం పన్ను		రు అ పై.
పాస్టా బంగారం రెడీ	....	88.13.0
వెండి 100 తులం	....	163 8.0
నవరను	....	57 10.0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 15 —

నేటి ఓపెనింగ్	—	34.48
నేటి క్లోజింగ్	—	34.40

1954 ఫిబ్రవరి 17, బుధవారం

విజయనామ సంవత్సర మాఘ శుద్ధ పూర్ణిమ

○ పూర్ణిమ రా॥ 11.5½ గంటలవరకు
ఆశ్లేష ప॥ 1.45 గంటలవరకు
వర్జ్యం రా॥ 2.35 నుండి 4.18 గం॥ ల

ఐ. సి. ఎ. యొక్క వివరం ICA

"LICENSED UNDER 'SHELL' PATENTS"

(IGNITION CONTROL ADDITIVE)

ఆంగ్ల భాషలోని ఏ అక్షరమును జ్ఞాపకముంచుకొనడం అవసరం లేదు. ఐ. సి. ఎ. (I. C. A.) అను అక్షరములు చాల ముఖ్యమైనవి. దీని పూర్తిపేరు ఇగ్నీషన్ కంట్రోల్ అడిటివ్ (IGNITION CONTROL ADDITIVE)... షెల్‌వారు ప్రత్యేకంగా కనిపెట్టి తయారుచేసినట్టిది. ఇంజను పవరు తగ్గించు రెండు గొప్ప దారుణాలను పోగొట్టును. దీనికి కారణం, ప్రి-ఇగ్నీషన్ (pre-ignition) స్పార్కింగ్ ప్లగ్ క్రమం తప్పుట. ఇంజనులో క్రమేణ నిలువ పోగు చేరడంచేత ఈ లోట్లను కలిగించును.

ఇగ్నీషన్ కంట్రోల్ అడిటివ్ (Ignition Control Additive.) బర్మా-షెల్ అమ్మకం బోట్లను, షెల్ మరియు బి. ఓ. సి. పంపు నందు మాత్రమే మీకు ఐ. సి. ఎ. (I. C. A.) తో కూడిన పెట్రోలు దొరకును. ఐ. సి. ఎ. (I. C. A.) మీకు ఎక్కువ పవరు, అధిక మైలేజీ, సునాయాసమగు పరుగు మరియు స్పార్కింగు ప్లగ్ ఎక్కువ రోజులు పనిచేయుటకు కారణ హేతువని నమ్మండి.

రెండు పూర్తిగ నిండిన టాంకుల పెట్రోల్ తో చాలంజీ చేయుచున్నాము.

మీ టాంకును ఐ. సి. ఎ. (I. C. A.) తో కూడిన పెట్రోల్‌తో నింపండి. ఇది బర్మా-షెల్ అమ్మకం దుకాణాల వద్దను, షెల్, మరియు బి.ఓ.సి. పంపుల వద్దను దొరకును. మీకు మంచి ఫలితం కావాలంటే మీ టాంకులో కారు నడపునప్పుడు పాతికభాగం మాత్రమే పెట్రోలు నిండి యుండవలెను. మరియు ఐ. సి. ఎ. (I. C. A.) తో కూడిన పెట్రోల్ మొట్టమొదట నింపునప్పుడు ఇతర సాధారణమైన పెట్రోల్ కార్బన్ నిలువై యుండును. కాబట్టి రెండవ తూరి మీరు పెట్రోల్ నింపునపుడు ఐ.సి.ఎ (I. C. A.) తో కూడినదై యుండవలెను. అప్పుడు మీ కారులోని కలిగిన మార్పు మీకు తెలియగలదు. క్రొత్తదిగా ఉన్నప్పుడు, లేక ఓవర్ ఆయిల్ అయి మీకు తిరిగి వచ్చినప్పుడు ఎలా ఇంజను పనిచేస్తుందో అంతకంటే ఉన్నతంగా నడపడం, ఎక్కువ పవరుతో పనిచేయడం మీరు గుర్తించగలరు. సునాయాసంగా నడవడం అంటే తక్కువ అరుగుడు మరియు తక్కువ తరుగుడని మీకు తెలిసిన విషయమే. మీ కారు ఐ. సి. ఎ. (I. C. A.) తో బాగుగ పనిచేయుచున్నదంటే ఒక గాలనుకు ఎక్కువ మైలేజి యిచ్చునని అర్థం.

దీనిని ప్రయత్నించి - నిర్ధారణ చేసుకొనండి

ఐ. సి. ఎ. (I. C. A.) అనగా ఏమి?

ప్ర: ఐ. సి. ఎ. (I C A) అనగా ఏమి?
జ: ఐ. సి. ఎ. (I C A) ఇంజనుకై వాడు పెట్రోలుతో కలిపిన నూతనవస్తువు. ఇది బర్మా-షెల్ వారు, పూర్వం ప్రత్యేకంగా విమానాల ఇంజనులకు, అవి బయలుదేరు సమయాలలో అనవసరంగా నిప్పు పుట్టడం ఆపడం కోసరం వాడుచుండిరి. ఇప్పుడు మోటారు పెట్రోలుతో కలసి ఇండియాలో, షెల్ మరియు బి. ఓ. సి. పంపువద్దను మాత్రమే దొరకును.

ప్ర: ఐ. సి. ఎ. (I C A) ఏమి చేయును?
జ: స్పార్కింగ్ ప్లగ్ లోను, కంబషన్ చాంబరులోను నిలువైన అనవసర పదార్థాల స్వభావాన్ని మార్చివేయును. అనగా హాని చేకూర్చనీయకుండ చేయును. ఐ. సి. ఎ. (I C A) ను కనుగొనుట పూర్వం, కంబషన్ చాంబరులో నిలువయైన వస్తువులు, వేడై ఎఱ్ఱగా కాలి, పిస్టను కదలుటకు సమయం కాక మునుపే మిశ్రమంతో అగ్ని పుట్టించుచున్నది. దీనిని ప్రి-ఇగ్నీషన్ (pre-ignition) అని అనెదరు. మరియు యీ నిలువైన అనవసర పదార్థాలు స్పార్కింగ్ ప్లగ్‌తో చేరి షార్ట్ సర్క్యూట్ అగుచుండెను. ఇప్పుడు ఐ. సి. ఎ. (I C A) ఇట్టి నిలువైన వాటిని హాని చేకూర్చలేని స్థితికి మార్చును. ఈ విధంగా ఇంజను పవరు తగ్గించు రెండు దారుణాలను ఆపును.

ప్ర: ఐ. సి. ఎ. (I C A) పరీక్షింపబడినదా?
జ: ఎక్కువ మైళ్ళు ప్రయాణం మరియు అన్ని విధాల కష్టతరములగు రహదారుల చేసి పరీక్షింపబడినది.

ప్ర: ఐ. సి. ఎ. (I C A) క్రొత్త కార్లకు ఏమి చేయును?
జ: క్రొత్త కార్లను ప్రథమమునగల పవరును అలాగే ఉండునట్లు చేయును, క్రొత్త కార్లు కొన్ని వేల మైళ్ళు నడుపగానే దానికి నూటికి పదిహేను పాళ్ళు (15%) సున్నితమైన క్రొత్తటి గుణాన్ని పోగొట్టుకొనును. దీనికి ముఖ్య కారణం: ప్రి-ఇగ్నీషన్ (pre-ignition) మరియు అనవసరంగ నిప్పు పుట్టడం. ఇప్పుడు ఐ.సి.ఎ. (I C A) ఈ గొప్ప లోటులను పోగొట్టును. కారును క్రొత్తదిగానే అనిపించి, ఎక్కువ కాలము పనిచేయునట్లు చేయును.

ప్ర: పాతకార్ల విషయమేమి?
జ: ఐ. సి. ఎ. (I C A) వాటి పవరును తిరిగి తెప్పించి, వాటికి నూతన జీవితమొసగును. మీ కారు అనేకమైళ్ళు నడుపబడినప్పటికిన్నీ, ఐ. సి. ఎ. తో కూడిన మా పెట్రోలును ఉపయోగించినట్లయితే మీ కారును మీరు నూతన శక్తిని ఇవ్వగలిగెదరు. (రెండు పూర్తిగ నిండిన టాంకుల పెట్రోలు వాడిన పిదప దీనివలన కలుగు ఆశ్చర్యకరమైన మార్పును గుర్తించగలుగుదురు.

ప్ర: ఐ. సి. ఎ. (I C A) లభించుట షెల్‌వారివద్ద మాత్రమేనా?
జ: అవును. ప్రపంచమంతటను షెల్‌వారివద్దనే లభించును. ఐ. సి. ఎ. (I C A) లోకల శక్తివంతమగు వస్తువుల కూర్పు మా పెట్రోల్‌లో చేర్చబడినది. ఇతర పరిశోధనలచే [illegible] కనిపెట్టబడినను దీనిని కూడా కనిపెట్టి షెల్‌వారి ప్రత్యేక తయారింపని నిర్ధారణ చేయుచున్నది.

ఐ. సి. ఎ. (I. C. A.) తో నింపి దాని మార్పును గుర్తించండి.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 42
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: గురువారం
18-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807802

అట్లాంటిక్ అగాధాల అన్వేషణ

డాకర్, ఫిబ్రవరి 16—ఫ్రెంచి నావికాదళానికి చెందిన ఇద్దరు ఆఫీసర్లు కమాండర్ జార్జి హౌట్ విల్, కమాండర్ పియర్ విల్మ్‌తో కలిసి ఒక "బాతీ స్కేఫ్" యంత్రం సహాయంతో అట్లాంటిక్ సముద్ర గర్భంలో 23,621 అడుగుల మేరకు లోపలికి దిగి కొత్త రికార్డు స్థాపించారు. అంతకు పూర్వం సముద్రాంతర్భాగాల అన్వేషణకు, నియమ్యుడైన [illegible] బార్టన్ పసిఫిక్ మహాసముద్రంలో 10,334 అడుగుల లోతుకు వెళ్ళిన సంగతి పాఠకులకు విదితమే.

ఫిబ్రవరి ఆఖరిలోగా నందికొండ విషయమై నివేదికలు

ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలనుంచి ఢిల్లీకి చేరగలవట

అయితే, వాటిని తాము యథాతథంగా ఆమోదించనక్కరలేదని శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—

నందికొండ ప్రాజెక్టును గురించి ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు ఈ నెలాఖరులోగా తమ నివేదికలను అందజేయగలవని ఆశించబడుతున్నట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జై సుఖ్‌లాల్ హాథీ నేడు ప్రజాప్రతినిధుల సభలో వక్కాణించారు.

ఈ విషయమై ప్రస్తావించింది శ్రీ కొత్త రఘురామయ్యగారు. నిన్న ప్రెసిడెంట్ చేసిన ప్రారంభోపన్యాసంలో కృష్ణా ప్రాజెక్టులను గురించి చెయ్యబడ్డ ప్రస్తావనకు ప్రాధాన్య మేమైనా కలదా? అని ఆయన ప్రశ్నించారు.

ప్లానింగ్ కమిషన్ సూచించిన అయిదు ప్రణాళికలలోను ఒకటైన కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టును గురించి ప్రస్తావించబడిందని శ్రీ హాథీ చెప్పారు.

"ఖోస్లా కమిటీ నందికొండ ప్రాజెక్టు నే విస్పష్టంగా సిఫారసు చేసినప్పటికీ, కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టుకే యిప్పుడు ప్రాధాన్యమివ్వబడుతున్నదా?" అని ప్రశ్నించగా శ్రీ నందా జోక్యం కల్పించుకొని యిలా అన్నారు:—

"ప్రభుత్వోద్దేశం అది కానే కాదు. ఆయా ప్రభుత్వాలు మరికొన్ని విషయాలపై దర్యాప్తు చేయించాలని ఖోస్లా కమిటీ సూచించింది. ఈ దర్యాప్తులు దాదాపు పూర్తికావచ్చినాయి. లోగడ జరిగిన నిర్ణయాలకు విరుద్ధంగా ఏమీ జరుగదు."

"ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు అందజేయగల నివేదికలను ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తుంది. అయితే, మేము ఆ నివేదికలను యథాతథంగా ఆమోదించనక్కరలేదు."

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక

ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా నేడు ప్రజాప్రతినిధుల సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చతగు ప్రాజెక్టులను గురించి ప్లానింగ్ కమిషన్ ఇంతవరకు నిర్ణయమేమీ చెయ్యలేదని, ఈ విషయమై జాబితాలు పంపవలసిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కోరిందని అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను గురించి సాకల్యంగా ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నదనీ, ఈ విషయమై త్వరలోనే తగు దర్యాప్తు తీసికోబడగలవని, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ప్రణాళికలను గురించి ప్రతిపాదనలు పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడ్డవని, వాటిని ఒక ప్రత్యేక సంఘం పరిశీలిస్తుందని కూడా ఆయన అన్నారు.

తేయాకు ఉత్పత్తి

1951లో దాదాపు 63 కోట్ల పౌనుల తేయాకు, 1952లో 62 కోట్ల పౌనుల తేయాకు ఉత్పత్తి కాగా, 1953లో దాదాపు 60 కోట్ల 80 లక్షల పౌనుల తేయాకు మాత్రమే ఉత్పత్తి చెయ్యబడినట్లు అంచనాలు వేశారని శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పారు.

సోవియెట్ సైనికబలగం

లండన్, ఫిబ్రవరి 16—1950 నుంచి రష్యా సాయుధ బలాల సంఖ్య 1,50,000 నుంచి 47,50,000కు పెరిగినట్లు నేడు బ్రిటిష్ పార్లమెంటులో ఒక ప్రశ్నకు జవాబుగా సూచించబడింది.

అలాగే తూర్పుయూరోపులో రష్యా అనుయాయి రాజ్యాల బలం 1,20,000 నుంచి 11,90,000 వరకు పెరిగినట్లుకూడా తెలియపరచబడింది.

విశాఖపట్నంలో హైకోర్టు స్థాపనకు సదుపాయాలు

ఆర్థిక మంత్రి, చీఫ్ సెక్రటరీల పరిశీలన

కొత్తగా 400 ఇండ్లు కట్టడానికి ఆంధ్ర ప్రభుత్వం యోచన

విశాఖపట్నం, ఫిబ్రవరి 17—ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారితో కలిసి ఇవ్వటికేవచ్చి, హైకోర్టు ఏర్పాటుకు లభ్యంకాగల భవనాలు, బంగళాలు ఆకేతం పరిశీలించారు.

గవర్నరుకు వేసవిబస ఏర్పాటుకుగాను లక్ష్మీమహల్ నుమూడుసంవత్సరాలపాటు తీసుకోనడాన్ని గురించి ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు చీముడుమహారాణితో సంప్రతింపులు జరిపారు లక్ష్మీమహల్‌ను గవర్నరు బసకు అనుకూలంగా ఏర్పాటు చేయడానికి లక్షా 75 వేలు ఖర్చు కాగలదని ప్రభుత్వం ఇంజనీర్లు అంచనా వేశారు. ఈ మొత్తంలో కొంతే చీముడు మహారాణి భరించి, భవనానికి మరమ్మత్తులు చేయించాలన్నా విషయమై సంప్రతింపులు జరిగినవని అందుకు ఆమె అంగీకరించలేదని తెలుస్తున్నది.

విశాఖపట్నంలో వేసవి మకాం ఏర్పాటు చేసుకోవాలని గవర్నరు కోరినప్పుడు పట్టణంలో ఇతరంగా కొన్ని భవనాలు అందుబాటులో కలవని చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారు అభిప్రాయపడుతున్నారట కూడా. (మ. వి.)

400 గృహాల నిర్మాణానికి యోచన

కర్నూలు, ఫిబ్రవరి 17—1954 జులై నుంచి ఆంధ్ర హైకోర్టు విశాఖపట్నంలో ఏర్పాటు కాగలదు కనుక హైకోర్టు సిబ్బందికి, లాయర్లు, వారి గుమాస్తాలకు గాను మూడు నాలుగు వందల గృహాలను అక్కడ నిర్మించాలని ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. వీటిని జులై లేదా ఆగస్టు నాటికి సిద్ధం చేస్తారు.

ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు నేడిచ్చట పత్రికా విలేకరులతో మాటాడుతూ హైకోర్టు, దాని ఆఫీసులకు సంబంధించినంతవరకు అవసరానికి మించినన్ని భవనాలు అందుబాటులో కలవన్నారు. హైకోర్టును కలెక్టరు ఆఫీసులో నెలకొల్పవచ్చునని, కలెక్టరు ఆఫీసు మార్చడానికి అవసరమైన ఏర్పాట్లు చేయవలసి వుంటుందన్నారు.

ఇక హైకోర్టు జడ్జీలందరికీ గృహవసతి అందుబాటులో వున్నదని, దానికోసం వెతికివలసిన అవసరం లేదన్నారు. హైకోర్టు సిబ్బంది, లాయరు వారి సిబ్బందికి సంబంధించినంతవరకు 150 మంది లాయర్లకు, వారి సిబ్బంది, హైకోర్టు సిబ్బందికి 250 మందికి గృహవసతి చూపాలని, వీరిలో వందమందికి పట్నంలో వసతి చూపవచ్చునని, అవసరంగా మూడు నాలుగు వందల ఇండ్లు కడితే సరిపోతుందని అన్నారు.

పశ్చిమ జర్మనీ ఇండియా వాణిజ్య సంధి

బాన్, ఫిబ్రవరి 16—పశ్చిమ జర్మనీ వాణిజ్య ఒడంబడికపై నేడు ఇక్కడ సంతకాలు జరిగాయి. దీనిపై ఇండియా రాయబారి శ్రీ ఎస్. దత్ సంతకం చేశారు. ఇది 1954 ఫిబ్రవరి 1 నుంచి 1955 జనవరి 31వ తేదీవరకు అమలులో ఉంటుంది.

ఆగ్నేయ ఆసియా ప్రధానుల సభ

లంక కమ్యూనిస్టు నాయకుని సూచన

కొలంబో, ఫిబ్రవరి 17—త్వరలో ఇక్కడ జరుగనున్న ఆగ్నేయ ఆసియా ప్రధానుల సమావేశానికి చైనాను కూడా ఆహ్వానించాలని లంక పార్లమెంటులో ప్రముఖ కమ్యూనిస్టు సభ్యుడు మిస్టర్ పీటర్ కెనేమాన్ నిన్న ఇక్కడ కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ సూచించాడు.

లంక భారతీయ సమస్యపై నెహ్రూ-కొటెలవాలా ఒడంబడిక ముందంజ కాదని విమర్శించారు.

మందుల ప్రకటనలపై కంట్రోలు

బిల్లుకు స్టేట్స్ కౌన్సిల్ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—అద్భుత గుణాలు కలవని చెప్పబడే మందుల గురించి, కొన్ని రకాల ఔషధాల గురించి చేయబడే కొన్ని బాపతుల ప్రకటనలను నిషేధించడానికి, కంట్రోలు చెయ్యడానికి ఉద్దేశించబడ్డ బిల్లును నేడు స్టేట్స్ కౌన్సిల్ ఆమోదించింది.

సభలోని యావన్మంది ఆమోదాన్ని ఈ బిల్లు పొందినప్పటికీ, అభ్యంతరకరమైన ప్రకటనలను ఇది పూర్తిగా నిషేధించేదిగా లేదని, విషతుల్యమైన మందులతో ప్రజల్ని మోసంచేసే వారి ఆటకట్టించేదిగా లేదని కొందరు సభ్యులు విమర్శించారు.

ఈ బిల్లుపై మూడు గంటలసేపు చర్చ జరిగింది. చర్చకు జవాబిస్తూ, నమ్మకమైన మందులను ఈ బిల్లు బాధించదని, ఏ వైద్య విధానంపట్లగాని, ఏ మాంత్రిక చికిత్సలపట్లగాని పక్షపాతం చూపబడదని ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అన్నారు.

కృత్రిమమైన మందులను చెయ్యడం, అమ్మడం నిషేధించడానికి త్వరలోనే ఔషధచట్టానికి తగిన సవరణ ప్రతిపాదించగలనని ఆమె వెల్లడించారు.

లోగడ కొన్ని వ్యాధుల మందులను గురించిన అసభ్యమైన ప్రకటనలు విస్తారంగా వెలువడుతున్నాయని, అటువంటి ప్రకటనలను ఆపడమే ఈ బిల్లు ఉద్దేశమని ఆమె చెప్పారు. ఈ కేంద్ర శాసనానికి రాష్ట్రాలు అంగీకరించడం ముదావహమన్నారు.

బిల్లుపై జరిగిన చర్చలో శ్రీ కె. రామారావుగారు మాట్లాడుతూ, కృత్రిమ ఔషధాల తయారీ ఒక జాతీయ పరిశ్రమగా తయారైయున్నదని అన్నారు. నేరస్థులకు ఆయన సూచించిన శిక్షలు బిల్లు ప్రతిపాదిస్తున్నదని, ఈ శిక్ష చాల తక్కువ అని ఆయన అన్నారు. బిల్లును బలపరిచారు.

శ్రీ హెచ్. డి రాజా, కిషన్‌చంద్, డాక్టర్ చార్దంగ్, డాక్టర్ సోభే వైద్యవాద్ రాత్, శ్రీమతి మోనా హెన్స్మన్, శ్రీమతి లీలావతి మున్షి, శ్రీ దేవ్ గిరికర్, ప్రొఫెసర్ కానేగాల్లు చర్చలో పాల్గొన్నారు.

బిల్లు మూడవరీడింగు సమయంలో శ్రీ పి. సుందరయ్యగారు మాట్లాడుతూ, తమకు మంత్రచికిత్సలో నమ్మకంవున్నదని న్యాయశాఖామంత్రి ప్రకటించడాన్ని విమర్శించారు.

"ఆధికారంలో వున్నవారు తమ వ్యక్తిగత విశ్వాసాలను తమ మనస్సులలోనే వుంచుకోవాలి. కనీసం అధికారంలో వున్నంతకాలమైనా వారు అలా చెయ్యాలి. వారు తమ సొంత విశ్వాసాలను ప్రకటించి ప్రజల మనస్సులను కలుషితపరచడం భావ్యంకాదు" అని శ్రీ సుందరయ్యగారు అన్నారు.

అంతకుముందే చర్చలో జోక్యం కలిగించుకొని మంత్ర చికిత్సలో తమకు నమ్మకం కలదని, నిజంగా ఆటలవంటి చికిత్స చేసిన్నట్లు కొందరు [illegible] శ్రీ బిశ్వాస్ చెప్పుకొని వున్నారు.

ఇండియాకు వచ్చే పాకిస్తానీలు

విదేశ ప్రయాణం పొరకం

కరాచి, ఫిబ్రవరి 16—[illegible] ఇండియాకు [illegible] విదేశ ప్రయాణ [illegible] పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇంత [illegible] పాస్‌పోర్టు [illegible] నిర్ణయించిన్నట్లు తెలుస్తున్నది.

కలకత్తా కాల్పులలో ముగ్గురి మరణం

నిషేధాజ్ఞలను ధిక్కరించి, ఉపాధ్యాయుల సమ్మె సందర్భంలో ఊరేగింపు

కలకత్తా, ఫిబ్రవరి 16—

పశ్చిమ బెంగాల్ రాష్ట్రమంతటా ఏడు రోజులుగా సాగుతున్న ఉపాధ్యాయుల సమ్మె సందర్భంగా ఇక్కడ జరిగిన ప్రభుత్వ ప్రతికూల ప్రదర్శనాలను, అల్లరిని అణచడానికి అశ్వారూఢులైన పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి, కాల్పులు సాగించగా ముగ్గురు మరణించారు; 60 మంది క్షతగాత్రులయ్యారు.

నగరంలో శాంతిరక్షణ నిమిత్తం పోలీసులకు తోడ్పడడంకోసం ప్రభుత్వం సైనికులను ఆహ్వానించింది. కలకత్తా నగరమంతటా వెంటనే 144 వ సెక్షన్ విధించబడింది.

సమ్మె చేస్తున్న ఉపాధ్యాయులు నేడు సాయంకాలం అసెంబ్లీ ముందున్న నిషిద్ధ ప్రాంతంలో ప్రవేశించడానికి ప్రయత్నించినప్పుడు చెప్పరానంతి అల్లర్లు జరిగాయి.

పెక్కుచోట్ల నిప్పంటించబడింది. ప్రభుత్వపు బస్సులు కాల్చివేయబడ్డాయి. ట్రాంకార్లకు నిప్పంటించబడింది. దుండగులు పోలీసులలాఠీచార్జిని, బాష్పవాయు ప్రయోగాన్ని లెక్కపెట్టకుండా, దుకాణాల తలుపులను, హోటళ్ళ గాజుతలుపులను ధ్వంసం చేశారు. ఒక చెత్తలారీని కాల్చివేశారు.

అల్లరిమూక ఆరు ప్రభుత్వం బస్సులను కాల్చివేసిందని, 20 బస్సులను ధ్వంసం చేసిందని, దీనివల్ల నగరంలో రాకపోకలకు భంగం కలిగిందని, పలువురు దుండగులతో సహా 44 మంది అరెస్టు చేయబడ్డారని ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

మిలిటరీవారి తోడ్పాటుతో పోలీసులు అర్ధరాత్రికి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయినా, పోలీసు బందోబస్తు మరి కొంతకాలం వరకు కొనసాగుతుంది.

అల్లరు జరిగిన ఆరు గంటలలోను అగ్నిమాపకదళ కేంద్రానికి 28 సార్లు పిలుపు వచ్చింది. అల్లరిమూక దౌర్జన్యం కారణంగా అగ్నిమాపకదళంవారు 12 పిలుపులను మన్నించలేక పోయారు. అల్లర్లలో ఒక ఫైర్ ఇంజను ధ్వంసం చేయబడిందని, ముగ్గురు దళంవారు క్షతగాత్రులయ్యారని ఫైర్ బ్రిగేడ్ అధికారి అన్నాడు.

జనం గుంపును పోలీసులు పెక్కు చోట్ల తరిమారు. కాని, చెదురుగా పెక్కు చోట్ల అల్లర్లు జరిగాయి. రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. వ్యాపారం బాగా దెబ్బతిన్నది.

చౌరంగీ ప్రాంతంలో ప్రదర్శకులుకొందరు పక్కనవున్న యు. ఎస్. ఐ. ఎస్. కార్యాలయం వున్న మెట్రోపాలిటన్ ఇన్సూరెన్సు హౌసు మున్నగు భవనాలపై ఇటుకలు విసరడం మున్నగు దౌర్జన్యాలు జరిపినప్పుడు పోలీసులు కాల్పులు సాగించారు.

నగరం ఉత్తర ప్రాంతంలోను, దక్షిణ ప్రాంతంలో కొన్నిచోట్ల అల్లర్లు వ్యాపించాయి. దక్షిణ ప్రాంతంలో ఒక చోట ఎలెక్ట్రిక్ తీగెలు తెంపివేయడం కారణంగా ఆ ప్రాంతమంతా చీకటి మయమైంది.

ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎస్. ఎన్. రాయ్ పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు ఉన్నతోద్యోగులతో అత్యవసర సమావేశం జరిపారు. ఈ సమావేశంలో కొందరు మిలిటరీ ఉద్యోగులుకూడా పాల్గొన్నారని తెలుస్తున్నది. ఈ సమావేశం జరిగిన వెంటనే పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి ఉత్తర ప్రాంతానికి మిలిటరీవారు లారీలలో బయలుదేరారు.

పోలీసులతో సంఘర్షణ

కోటి సాయంకాలం రాజ్‌భవన్ ప్రాంతం వైపు మూలలలో 20 వేలమంది ఉపాధ్యాయుల పూరేగింపును పోలీసులు అసెంబ్లీ ప్రాంతానికి వెళ్ళనీయకుండా నిరోధించినప్పుడు సంఘర్షణ జరిగింది. పోలీసులు బాష్పవాయుప్రయోగం చేసి అరగంటలో ఊరేగింపును చెదరగొట్టారు. ఊరేగింపు లోని కొందరు పోలీసులపై ఇటుకలు విసిరారు.

సమ్మె చేస్తున్న ఉపాధ్యాయుల పక్షాన దుకాణాలుగా అసెంబ్లీ భవనంముందు ప్రదర్శనాలు జరుపడంకోసం వచ్చిన ఈ ఊరేగింపుకు పి. ఎస్. పి. నాయకుడు డాక్టర్ సురేష్ బెనర్జీ, మరికొందరు వామపక్ష నాయకులు శ్రీ సుబోధ్ బోస్ (ఎం. ఎల్. ఏ) మున్నగువారు నాయకత్వం వహించారు. అసెంబ్లీ ప్రాంతంలో 144 వ సెక్షన్ విధించబడినందున పోలీసులు ఊరేగింపును ఆపి, నాయకులను అరెస్టు చేశారు. దీనితో సంఘర్షణ ప్రారంభమైంది.

అసెంబ్లీలో వాకౌట్

అసెంబ్లీ వెలుపల కాల్పులు, బాష్పవాయువు ప్రయోగాలు జరుగుతుండగా అసెంబ్లీ చర్చలలో పాల్గొనడం అసంభవమని ప్రతిపక్ష సభ్యులు, ఇరువురు మినహాగా తక్కిన స్వతంత్ర సభ్యులు నేడు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

అంతకుముందు ప్రతిపక్షానికీ, ప్రభుత్వ పక్షానికీ చెందిన పలువురు, పూరేగింపును పోలీసులు ఆపిన స్థలానికి వెళ్ళి 144 వ సెక్షన్ ఉల్లంఘించవద్దని, ముఖ్యమంత్రి ఉపాధ్యాయులకు కొత్త సౌకర్యాలు ప్రకటించాడని తెలిపి, వారికి నచ్చచెప్పడానికి ప్రయత్నించి, విఫలులయారు.

చీఫ్ విప్‌తోపాటు తిరిగి వచ్చిన కమ్యూనిస్టు సభ్యుడు బంకిం ముఖర్జీ ప్రసంగిస్తూ ఊరేగింపును అసెంబ్లీ పరిసరాలకు రావడానికి అనుమతించివుంటే కాల్పుల వరకు పరిస్థితి వెళ్ళివుండదన్నాడు. ఉపాధ్యాయులకు కలిగించే కొత్త సౌకర్యాలను గురించి ముందుగానే ప్రకటన జరిగివుంటే బాగుండేదని అన్నాడు.

ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ జవాబు చెబుతూ, ఇతర దేశాలలోను పార్లమెంటు సమావేశం జరుగుతున్నప్పుడు ఈలాటి నిర్బంధం విధించడం ఆచారమన్నాడు. పోలీసులు ప్రభుత్వం వుత్తరువులను పాలించడం విధ్యుక్త ధర్మమన్నాడు. ప్రజలు బుద్ధిపూర్వకంగా చట్టాన్ని వుల్లంఘించడానికి ప్రయత్నిస్తే చట్టం యథాశక్తిగా అమలుపరచక తప్పదన్నాడు. ఉపాధ్యాయులు తన సూచనలకు అనుకూలంగా ప్రవర్తించే పక్షంలో పరిస్థితి అనుకూలమని తనకు నమ్మకం కలిగితే, వుపాధ్యాయుల విడుదలను గురించి ఆలోచిస్తానన్నాడు.

ఉపాధ్యాయులకు కొత్త సౌకర్యాలు

వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఎయిడెడ్ స్కూలు ఉపాధ్యాయులకు నెలకు 17-8-0 కరువుభత్యం ఇవ్వబడుతుందని

(మిగతా 2 వ పేజీలో)

"నా ఢిల్లీ ప్రయాణం సఫలమైంది"

ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 17—"ఆంధ్ర ప్రభుత్వానికి 350 లక్షల అప్పు సంపాదించడానికి నేను చేసిన ఢిల్లీ ప్రయాణం సఫలమైంది" అని ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు నేడు పత్రికా విలేకరులకు చెప్పారు.

1953-54 ఉత్తరార్థంలో పెట్టుబడుల ఖాతాలో కనిపించిన 381 లక్షలలోటును భర్తీచేయడానికిగాను ఈ అప్పు ఉద్దేశించబడింది.

"మనం కోరేది అప్పు కనుకను, కొత్త రాష్ట్రం ఆదిలో వచ్చిన చిక్కులను పరిష్కరించుకోనడానికి ఈ సహాయాన్ని కోరుతున్నాము. కనక వారు నిరాకరిస్తారనుకోనడం తగదు" అని కూడా ఆర్థిక మంత్రి అన్నారు.

మద్యనిషేధ సమస్య

జిల్లాకలెక్టర్ల అభిప్రాయాలుకూడా తెలుసుకొనగలరట

కర్నూలు, ఫిబ్రవరి 16—శుక్ర, శని వారాలలో ఇక్కడ సమావేశం కానున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో, తమ జిల్లాలలో మద్యనిషేధం అమలును గురించి స్పష్టమైన అభిప్రాయాలను చెప్పాలని జిల్లా కలెక్టర్లను కోరడం జరుగుతుందని తెలుస్తున్నది.

మద్యనిషేధాన్ని సంతృప్తికరంగా అమలు జరపడం లేదన్న ఫిర్యాదులు ప్రభుత్వానికి చేరినవని తెలుస్తున్నది. దీనిపై వేజిల్లా కలెక్టర్ల అభిప్రాయాలు తెలుసుకోవాలన్న నిర్ణయానికి ఆంధ్ర ప్రభుత్వం వచ్చినట్టు తెలుస్తున్నది.

ఏ. పి. సి. సి. సమావేశం

శ్రీ రామమూర్తి కమిటీ చేసిన సూచనల దృష్ట్యా మద్యనిషేధ సమస్యపై ఇంకా చర్చలు జరపడానికిగాను ఆంధ్ర అసెంబ్లీ సమావేశాల సమయంలోనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం కర్నూలులో సమావేశం కాగలదని తెలుస్తున్నది.

ప్రభుత్వానికి నివేదిక సమర్పణ

కర్నూలు, ఫిబ్రవరి 17—మద్యనిషేధ విధాన దర్యాప్తు సంఘం చైర్మన్ శ్రీ ఎన్. వి. రామమూర్తిగారు, సభ్యులు జస్టిస్ సత్యనారాయణరావు, శ్రీ నీలం రంగనాథంగారు నేడిచ్చటికి వచ్చి మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారికి తమ నివేదికను స్వయంగా అందజేశారు. ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం, ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగార్లనుకూడా వీరు కలుసుకున్నారు.

ఆంధ్ర అసెంబ్లీకి గవర్నమెంట్ విప్

కర్నూలు, ఫిబ్రవరి 16—1954 ఫిబ్రవరి 15వ తేదీనుంచి అసెంబ్లీలో గవర్నమెంటు విప్ పదవిని ఆంధ్ర గవర్నర్ నేడు ఏర్పాటు చేశారు.

అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ విప్‌గా వున్న శ్రీ పికశల రంగారెడ్డిగారు ఈ పదవికి నియమింపబడినారు.

అమెరికా విదేశాంగ మంత్రితో ఇండియా రాయబారి చర్చలు

దూరప్రాచ్య సమస్యల పరిష్కారానికి అగ్రరాజ్య పంచకం సమావేశావకాశాలపై

న్యూయార్క్, ఫిబ్రవరి 16—అమెరికాలో ఇండియా రాయబారి శ్రీ గగన విహారీలాల్ మెహతా నిన్న వాషింగ్టన్‌లో అమెరికా తాత్కాలిక విదేశాంగ మంత్రి వాల్టర్ బిడెల్ స్మిత్‌ను కలుసుకొని చైనాతో సహా అగ్రరాజ్య పంచకం సమావేశాన్ని జరపడానికి గల అవకాశాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

సుమారుగా జరిగిన ఏకాంత ప్రసంగాలు ఈ ఇంటర్వ్యూ జరిగిందని అయితే సంభాషణల వివరాలేమీ తెలియలేదని భారత రాయబార కార్యాలయ వర్గాలవారు అన్నారు.

ఇండో చైనా, కొరియా సమస్యల పరిష్కారానికిగాను అగ్రరాజ్య పంచకం సమావేశం జరగాలని బెర్లిన్ సమావేశంలో సోవియట్ రష్యా చేసిన సూచనను గురించి నాలుగు రాజ్యాల విదేశాంగ మంత్రులు చర్చలను గురించి వీరు సంప్రతించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతానికి, జెనీవాలో ఏప్రిల్ 15 వ తేదీన అగ్రరాజ్య పంచకం సమావేశం జరగాలని ప్రతిపాదించబడిన సంగతి పాఠకులకు విదితమే.

పాకిస్తాన్‌కు అమెరికా అయుధ సహాయం ప్రతిపాదనను గురించికూడా శ్రీ మెహతా ఈ సందర్భంలో మిస్టర్ స్మిత్‌తో చర్చించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం ఇక్కడవున్న శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న సమితిలో అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు మిస్టర్ హెన్రీ కాబట్ లాడ్జ్‌తో సంప్రతించాడు.

శ్రీ కృష్ణమీనన్ సమితిలో ప్రముఖ దేశాల ప్రతినిధివర్గాల నాయకులందరినీ కలుసుకొని సంప్రతింపులు జరుపుతున్నారు. కాని వాటి వివరాలేమీ తెలియరాలేదు.

కాళహస్తిలో స్వర్ణముఖి ప్రాజెక్టుకు ఢిల్లీనాటి ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి (?) శంకుస్థాపన చేసినప్పటి ఫోటో

కర్నూలులో ఆసుపత్రి అభివృద్ధి

ఆంధ్ర ప్రభుత్వంచే ప్రతిపాదనల మంజూరు

కర్నూలు, ఫిబ్రవరి 17—కర్నూలులో హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిని అభివృద్ధిపరచడానికి సూచించబడిన ప్రతిపాదనను ఆంధ్రప్రభుత్వం మంజూరు చేసింది. దీని ప్రకారం ఆసుపత్రిలోని మంచాల సంఖ్య 154 నుంచి 200 వరకు పెంచబడుతుంది. ఇందుకవసరమైన నాన్-మెడికల్ సిబ్బంది కూడా మంజూరు చేయబడింది. వీటికి సంబంధించిన అంచనాలు విడిగా తెలియజేయబడినతర్వాత కావలసిన సొమ్ము ఇవ్వబడుతుంది.

ఈ ఏడాదిలో ఆసుపత్రిని విస్తరింపగా అభివృద్ధిపరచే నిమిత్తం వినియోగించడానికి ఒక లక్ష రూపాయలు కూడా ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

సంగ్రహ ప్రకటనలు

కనబడుటలేదు

నా భార్య మేత్రి అంబికమ్మ వయస్సు 55 నల్లగా షుమారు 4½ అడుగుల ఎత్తు వంగిపోయిన నడుము; పండ్లు ఊడిపోయి వని మతి చాంచల్యముచే షుమారు 10 రోజుల క్రిందట ఇల్లు వదలిపోయినది. పై గుర్తులుగల ఆమె ఆచూకీ తెల్పి అప్ప చెప్పిన వారికి ఖర్చులు యిచ్చి 25 రూపాయలు బహుమతి యివ్వగలవాడను.

ఇట్లు, మేత్రి లక్ష్మయ్య, భట్టిప్రోలు, రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లా, 15-2-54.

అమ్మకము

మోరిస్ కమ్మెర్షియల్. కామర్ డాడ్జి ట్రక్కులకు అసలైన విడిభాగాలు మావద్ద దొరకును. వివరములకు:

రిలయన్సు ట్రేడింగు కంపెనీ, 3. జనరల్ పాటర్సు రోడ్డు, మద్రాసు-2.

గమనిక

పామిడ్రి గ్రామం కలవడి బాలయ్యా కొమారుడు సుబ్బయ్య. నా తమ్ముడు కల్లవడి నాగప్ప 9-1-54 తేదీలు నిస్సంతానై గతించినాడు యితనికి భార్య సహా లేదు. వక వుంపుడు కత్తె కోమటి కులస్తురాలు విధవ బాలమ్మ అను ఆమె వున్నది. యితనికి రెండు యిండ్లు తరీ భూములు వున్నవి. యివి మా పితురార్జితము ఆస్తులు. యివి నాకు చెందవలెను. యిట్లు వుండగా యితని చుట్టమైన పైకవిన బాలమ్మ యితడు గతించు కాలములో నిలువపరము వుంచి యుండిన షుమారుపది వేలు రు. 10000/-లు రూపాయలు వరకు నాకు చేరవలసిన చరాస్తులు అపహరించినదే కాక స్థావరాస్తులను అమ్మను యితర అన్యాక్రాంతము చేయు చెడ తలంపుతో వున్నట్టు నాకు తెలియ వచ్చినది. యిట్లు వీటిని యీమె వినియోగము చేయను అధికారము కాని హక్కుగాని లేదు. నాగప్ప కాయిలా వున్నప్పుడు యీమె యితని లోబరచు కొని యితని విడచి పోకుండా వుండు లాగున యితని మనస్సు చెడి యేమైనా దస్తావేజులు వ్రాయించుకొని వుంటే అవి చెల్ల నేరవు. అది నాగప్ప స్వబుద్ధిలో వ్రాయించినవి కావు గనుక బాలమ్మనుండి యెవ్వరు సదరు ఆస్తులు కొనగూడదు. మరియే విధమైన దస్తావేజులు పొంద కూడదు. యిట్లు వుండిన్నీ బాలమ్మతో షరీకై ఆమెతో దస్తావేజులు పొందిన యెడల ముందు నా తెకరారు వున్నదని హెచ్చరిక. కల్లవడి సుబ్బయ్య.

నోటీసు

మద్రాసు-స్మాలుకాజెస్ కోర్టులో దావా నెం. 9499 ఆఫ్ 1953

వి. యం. రాధాకృష్ణ చెట్టి & కో-వాది.
వారణాశి పరమానందరావు, వెంకటేశ్వర గుడి వీధి, బెరహంపూరు — ప్రతివాది.

ఆఖలు నష్టము చేయుటకుగాను అడ్వాన్సుగా యిచ్చిన రు. 50/-లు ఖర్చులతో రాబట్టుకొనుటకు గాను వేయబడిన పై దావా 1-3-1954 తేది 3 వ జడ్జీ కోర్టులో వ|| 10-45 గం||లకు విచారణకు వాయిదా వేయబడినదని ప్రతివాదికి తెలుపబడ మైనది.

కె. తిరువెంకటాచారి, వాది అడ్వకేటు.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు దావా నెం. 8970 ఆఫ్ 1953

వాది: జి. వెంకటేశం చెట్టి, ఎదిరి ప్రతివాది: కె. శ్రీరాములయ్య, ప్రొప్రయిటరు, రాధాకృష్ణ ప్రేమ్‌వర్క్సు, మెయిన్ రోడ్, విశాఖపట్టణము, ఆంధ్రా స్టేటు.

ప్రతివాదికి ఇందుమూలమున తెలియ పరుచుత యేమనగా ప్రతివాది కోర్టులో హాజరై, క్లెయిమును వాదించుకుంటే తప్ప లేని ఎడల పై కేసులోని మొత్తం రు 218-0-0 లకు, మరియు ఖర్చులతో 26-2-54 తేది పగలు 10-45 గం||లకు 3 వ జడ్జీగారిచే ప్రతివాదిపైన ఎక్సుపార్టీ డిక్రీ చేయబడును. (సం) సుబ్రహ్మణ్యం అండ్ రాజగోపాల్, వాది వకీళ్లు.

1954 ఫిబ్రవరి 18. గురువారం
విజయ నామ సంవత్సర మాఘ బహుళ పాడ్యమి
పాడ్యమి రా|| 1-5 గంటలవరకు
మఖ ప|| 3-20 గంటలవరకు
వర్జ్యం రా|| 11-59 నుంచి 1-43 గం||కు

పండితుల ట్రెయినింగ్ పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఫిబ్రవరి 14—1954 జనవరిలో జరిగిన పండితుల ట్రెయినింగు పరీక్షలకు రాజమండ్రిలోని గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజీనుంచి హాజరైన వారిలో ఈ దిగువనంబర్లుగలవారు ఉత్తీర్ణు లయ్యారు.

ప్రథమశ్రేణి:—2, 6, 18.
ద్వితీయశ్రేణి:—1, 3 నుంచి 5 వరకు, 7, 9 నుంచి 17 వరకు, 19 నుంచి 21 వరకు.

వైఖానస ఆగమ పరీక్షలు

తిరుపతి, ఫిబ్రవరి 16—శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాల ఆధ్వర్యాన ఈ సంవత్సరం మార్చి నెలలో, తిరుపతిలోను, విజయవాడలోను, మునిపల్లోను వైఖానస ఆగమంలో పరీక్షలు జరుగునని, వైఖానస ఆగమ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. వెంకట రామానుజ స్వామి గారు తెలియజేస్తున్నారు.

ఆంధ్రప్రభ
(ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు)
1954 ఫిబ్రవరి 18, గురువారం

బులుబూచికం

పాకిస్తాన్ కాశ్మీర్‌పై దురాక్రమణకు పాల్పడినప్పటికీ కూడా కాశ్మీర్ పరిష్కారం విషయంలో ఇండియా మొదటి నుంచి సమాధాన మార్గాన్నే అనుసరిస్తూ వచ్చింది.

న్యాయరీత్యా గాని, చట్ట ప్రకారం గాని తన ప్రవర్తన అనిందితమై వుండడంచేతనే కాశ్మీర్ సమస్యను మిత్రరాజ్య సమితికి నివేదించడానికి ఇండియా ఎంతమాత్రం సంశయించలేదు.

అయితే, మిత్రరాజ్యసమితి, భద్రతా సంఘాలు స్వప్రయోజనపరాయణులైన పాశ్చాత్య రాజ్యాంగవేత్తల పరస్పర కలహాలకు నిలయాలు కావడం చేత ఆ రేళ్ళనుంచీ కాశ్మీర్ సమస్య వగ దేగడానికి బదులు ఆనాటి కానాడు మరింత క్లిష్టం కావడం సంభవించింది.

దురాక్రమణ దోషానికి పాల్పడిన పాకిస్తాన్‌ను, చట్ట సమ్మతంగా కాశ్మీర్ రక్షణకు పూనుకున్న ఇండియాను ఒకే విధంగా పరిగణించి, పాశ్చాత్య రాజ్యాల వారు అంతర్జాతీయ రాజకీయ చదరంగంలో కాశ్మీర్‌ను పావుగా ఉపయోగించుకో దలచినట్టు విశదం కావడం చేత కాశ్మీర్ ప్రజలు తమ భవిష్యత్తు విషయంలో సహనాన్ని, మిత్రసమితి న్యాయ పక్షపాతంలో విశ్వాసాన్నీ కోల్పోవడం వింత కాదు.

దీనికితోడు, పాకిస్తాన్ అమెరికా ఆయుధ సహాయాన్ని పొందబోవడమేమి, దానికి తొలిమెట్టుగా టర్కీతో ఒడంబడిక కుదుర్చుకోవడమేమి పాకిస్తాన్‌పట్ల కాశ్మీర్ ప్రజలకుగల అనుమానాలు మరింత ధృవపడినవి.

ఈ పరిస్థితులలో కాశ్మీర్ ప్రజలు మిత్రరాజ్యసమితి పరిష్కారానికి ఎదురుచూడక, తమ ప్రజాపరిమత్సభ ద్వారా ఇండియన్ యూనియన్‌లో చేరడానికే నిర్ణయించుకోవడం అసహజం గానీ, ఆక్షేపణీయం గానీ కాదు.

కాని, పాకిస్తాన్ ప్రభుత్వానికి, దానిని వెనుక వేసుక వస్తున్న "న్యూయార్క్ టైమ్సు" వంటి అమెరికన్ పత్రికలకు మాత్రం కాశ్మీర్ ప్రజా పరిమత్సభ నిర్ణయం మహాపచారంగా కనుపిస్తున్నది.

కాశ్మీర్ ప్రజా పరిమత్తు నిర్ణయాన్ని ఇండియా ప్రధాని కాదనవలెననీ, వారలా చేయని పక్షంలో భద్రతా సమితి ఇండియాను ఈ విషయమై మందలించాలనీ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సర్ మహమద్ జఫరుల్లా ఇటీవల ప్రకటించారు.

ఇదే ధోరణిలో కాకపోయినా ఇంతకంటె కొంచెం మృదువుగా మార్చి నెల ఆఖరు లోపల ఇండియా, పాకిస్తాన్ ప్రధానుల సంప్రతింపులు జరగని పక్షంలో ఢిల్లీ ఒడంబడికలో నిర్దేశించబడిన కాశ్మీర్ ప్లెబిసైట్ కార్యక్రమం తలకిందులు కాగలదని ఇండియాలో పాకిస్తాన్ రాయబారి మిస్టర్ ఘజనఫరాలీఖాన్ హెచ్చరిస్తున్నారు.

జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం సక్రమ ప్రజా ప్రతినిధి ప్రభుత్వం కానందు అనవరతం ఆర్భాటం చేసే పాకిస్తాన్ రాజ్యాంగ నేతలు కాశ్మీర్ ప్రజా పరిమత్తు నిర్ణయానికి ఇంతగా ఆందోళన చెందడం ఎందు చేతనో!

అదేమైనప్పటికీ ఒకప్రక్కన ఇండియా అభిమతాన్ని—ఒక్క ఇండియా మాత్రమేమి, దానితోపాటు ఆసియా ఖండంలో, మధ్యప్రాచ్యంలో అనేక రాజ్యాల ప్రాతికూల్యాన్ని—లెక్కచేయక అమెరికాతో సైనిక ఒడంబడికకు సిద్ధపడిన పాకిస్తాన్ "ఢిల్లీ ఒడంబడిక"ను గురించీ, "ఇండియాతో సంప్రతింపుల"ను గురించీ మాట్లాడడం హాస్యాస్పదమే కాదు, బులుబూచికం.

పరస్పర సంప్రదింపులలో, సమరస పరిష్కారంలో విశ్వాసం లేనివాడనీ, బాహుబల ప్రదర్శనంపైనే ఆధారపడేవాడనీ తన ప్రవర్తనచేత నేగాక, ఇటీవల తాను చేసిన ప్రకటనలవల్ల కూడా పాక్ ప్రధాని రుజువు చేసుకోనలేదా?

ఇండియా, పాకిస్తానుల మధ్య నిర్యుద్ధ సంధికి పండిట్ నెహ్రూ సూచనను పాక్ ప్రధాని క్రీగంటనైనా చూడలేదు సరిగదా, "ఇండియా, పాకిస్తానుల ఆయుధ బలం సమానమైన కొలది ఉభయదేశాల సంబంధాలు కూడా చక్కబడగలవు; ఇండియా సైనికబలం మాకంటె అధికం కావడంచేత ప్రస్తుతం మాకు ఉభయులకు సమాధానం పొసగదు" అని మిస్టర్ మహమ్మదలీ ఒక విదేశ పత్రికా ప్రతినిధితో చెప్పిన మాటలకు అర్థమేమిటి?

సమాధాన మార్గానగాక, సైనిక బలాధిక్యతవల్ల వ్యవహారాలను పరిష్కరించుకోడానికి నిశ్చయించి, తదనుగుణంగా అమెరికాతో, టర్కీతో ఆయుధ సహాయానికి రాయబారాలు కొనసాగిస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వం "ఢిల్లీ ఒడంబడిక"ను గురించీ, ఇండియా, పాకిస్తాన్ ప్రధానుల సంప్రదింపులను గురించీ ప్రస్తావించడంలో గల చిత్తశుద్ధిని ప్రపంచం గుర్తించకపోదు.

కాశ్మీర్ ప్రధాని మిస్టర్ బక్షీ గులాం వక్కాణించినట్టు టర్కీ, అమెరికాలతో సైనిక ఒడంబడికలద్వారా బాహుబల ప్రదర్శనంతో పాకిస్తాన్ కాశ్మీర్‌ను కబళించడానికి ఉద్దేశిస్తున్నదనడానికి పాక్ ప్రధాని ప్రకటనలే చాలు, వేరే సాక్ష్యమక్కరలేదు. కాని, అమెరికన్ తయారీ ఎంత తిన్నా— కాశ్మీర్ ప్రజాభిమతానికి విరుద్ధంగా పాకిస్తాన్ దానిని వశపరచుకోనడం సాధ్యమా అన్నది వేరే విషయం.

వేసంగిలో నీటి ఎద్దడి నివారణకు చర్య

ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ చే ఉపసంఘం నియామకం

ఏలూరు, ఫిబ్రవరి 16— నిన్న మధ్యాహ్నం జరిగిన ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో వేసంగిలో నీటి ఎద్దడివల్ల ప్రజలకు కలుగగల ఇబ్బందులను నివారించడానికి అనుసరించదగు చర్యలను గురించి చర్చించారు.

పబ్లిక్, ప్రయివేటు బావులకు పూడిక తీయించడానికి నిర్ణయించబడింది. ఏలూరు కాలువ గర్భంలో కొత్తగా బావులు త్రవ్వించడానికి కూడా నిశ్చయించబడింది. జనసమ్మర్దం ఎక్కువగా వున్న ప్రాంతాలలో, వీధులలో కుళాయిలు ఏర్పాటు చెయ్యడానికి తీర్మానించబడింది.

ఈ సందర్భంలో ఈ స్కీముల వివరాలు రూపొందించడానికి ఉపసంఘం నియమించబడింది.

బొంబాయి హార్బర్‌లో క్రేన్‌లవద్ద పనిచెస్తున్న 800 మంది కూలీలు, క్రేన్‌లను నడిపే 400 మంది సాంకేతిక కార్మికులు మంగళవారం నాడు సమ్మె ప్రారంభించినందున నౌకలను ఎగుమతి, దిగుమతులు నిలిచి పోయినవి.

ఆంధ్ర ప్రభుత్వం బడ్జెటు లోటు

1953-54 ఉత్తరార్ధం అంచనాలలో తగుదల

కర్నూలు, ఫిబ్రవరి 16—ఆంధ్ర ప్రభుత్వం 1953-54 ఉత్తరార్ధం బడ్జెటులో పెట్టుబడుల కాతాను రాగలదని అంచనా వేసిన 350 లక్షల రూపాయల లోటు పునఃపరిశీలించి చేసిన అంచనాలలో చాలవరకు, దాదాపు కోటి రూపాయలకు పైగా తగ్గిపోయిందని ఆంధ్రప్రభుత్వం ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులతో చెప్పారు.

ఆదిలో తయారు చేసిన అంచనాలు హడావిడిగా గతఏడాది మార్చి నెలలో తీసిన లెక్కలను ఆధారంగా తీసుకొని తయారు చేయడం జరిగినందున వాటిని తాత్కాలికమైన అంచనాలుగా భావించవలసి వుంటుందన్నారు. ఇప్పుడు పునః పరిశీలనచేసిన లెక్కలను బట్టిమాస్తే ఆదిలో కనిపించినంత లోటు రాకపోవచ్చునన్నారు కూడా.

అదీకాక మంజూరు చేయబడిన అనేక పెట్టుబడి ప్రణాళికల పూర్తి మొత్తాలను చాలవరకు వినియోగించుకోవడం జరగలేదని, అందువల్లనే బడ్జెట్ లోటు కోటి రూపాయల వరకు తగ్గిపోయినదని కూడా చెప్పారు.

ఆస్తి-అప్పుల విభజన

1953 సెప్టెంబర్ 30 వ తేదీ నాటి మద్రాసుప్రభుత్వం కాతాలు పూర్తికానందున ఆంధ్ర, మద్రాసు, మైసూరుల మధ్య ఆస్తి-అప్పుల విభజనకు ఇంతవరకూ ఆలస్యం జరుగుతూ వున్నట్టు తెలుస్తున్నది. ఈ కాతాలు తయారైన తరువాతకాని ఆస్తి-అప్పుల విభజనకు సంబంధించిన సూత్రాలను అమలు జరపడం అన్న సమస్య ఏర్పడదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు కూడా.

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నేడు ప్రకటించాడు. తక్కిన పాఠశాలల ఉపాధ్యాయులకు తాత్కాలికంగా ఇచ్చే కరువుభత్యం ఐదురూపాయల నుంచి 10 రూపాయలకు పెంచబడుతుందన్నాడు.

ఉపాధ్యాయులు నెలకు 35 రూపాయల కరువుభత్యం కావాలని కోరారు.

244 మంది రిమాండు

నేడు ఉదయం అరెస్టు చేయబడినవారిలో అఖిల బెంగాల్ టీచర్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సత్యప్రియరాయ్, కలకత్తా యూనివర్సిటీ సెనెట్ సభ్యురాలు, సెకండరీబోర్డు సభ్యురాలు శ్రీమతి అనిలాదేవి, 242 మంది ఉపాధ్యాయులు జైయిలులో రిమాండులో వుంచబడ్డారు. వీరిపైన రాకపోకలకు నిరోధం కల్పించారనే నేరం ఆరోపించబడింది. అరెస్టు చేయబడినవారిలో వున్న బాలబాలికలను పోలీసు డిప్యూటీ కమిషనర్ విడుదల చేశారు.

కార్యదర్శి ఖండన

శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేసినందుకు ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ మనోరంజన్ సేన్ గుప్త నిరసన తెలిపాడు. అరెస్టు చేయబడిన ఉపాధ్యాయులు విడుదలై వారి వాంఛలు పూరించబడే వరకు శాంతియుతంగా ఉద్యమం జరుగుతూనే వుండగలదని ఆయన అన్నాడు.

ప్రభుత్వ ఆదరుసనీతికి ఉపాధ్యాయులు బెదరిపోరని, రాజ్ భవన్, తూర్పు గేటు వద్దవు పాధ్యాయుల కొత్త దళాలు ధర్నా చేయడమే దీనికి నిదర్శనమని, రేపటికి నరికొత్త దళాలు కూడా వస్తాయని అన్నాడు.

కమ్యూనిస్టు ఎం. ఎల్. ఎ. లకు స్పీకరు రక్షణ

తమను పోలీసులు అరెస్టు చేయకుండా వుండడం కోసం బడ్జెటు సెషన్ ముగిసే వరకు అసెంబ్లీ ఆవరణలోనే వుండడానికి అనుమతించాలని ప్రముఖ కమ్యూనిస్టు ఎం. ఎల్. ఎ. శ్రీ జ్యోతి బసు, శ్రీ రాణేన్ సేన్ స్పీకరును కోరారు. స్పీకరు శ్రీ ఎస్. కె. ముఖర్జీ వారి అభ్యర్థనను మన్నించాడు.

నగరంలో పాక్షికంగా హర్తాళ్

నిన్న రాత్రి ప్రభుత్వ ప్రతికూలంగా ప్రారంభమైన అల్లర్లను అణచడానికి పిలిపించబడిన ఉక్కుటోపీల సైనికులు శాంతిని నెలకొల్పడంలో చాల కృషి చేశారు. కాని, ఇంకా మామూలు పరిస్థితి ఏర్పడలేదు. రాకపోకలు ఇంకా సక్రమంగా జరగడం లేదు. నూటికి 60 వంతులు మాత్రమే మామూలు పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. కొన్నిచోట్ల దుకాణాలు మూయబడ్డాయి.

నగరమంతటా 144 వ సెక్షన్ విధించబడడంవల్లను, లాల్ పూర్ నుంచి ఆదనంగా సాయుధ పోలీసుదళాలు నియమించబడ్డాయి.

ఉపాధ్యాయుల ఉద్యమ సంఘం నేడు ముఖ్యమంత్రిబసకు ఎదుటవున్న వెల్లింగ్టన్ స్క్వేర్‌లో బహిరంగ సభ జరుపబోతున్నదని ప్రకటించినందున, పోలీసులు చట్ట భంగం కలుగకుండా, ఈ స్క్వేర్‌ను ఆక్రమించుకున్నారు.

ఆల్ పార్టీ టీచర్సు సర్వీసు కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షతనమే గుప నగరంలోని కొన్ని ప్రాంతాలలో హర్తాళ్ జరుపబడింది.

నగరంలో ప్రైవేటు బస్సులు తిరుగుతున్నప్పటికీ, అల్లర్ల మూలంగా నిన్న 16 ట్రాములు హౌసా స్క్వేర్‌లో ఆపవేయబడిం ట్రాములు నేటి వుదయానికి కూడా అక్కడనే వున్నాయి. ఉపాధ్యాయుల పట్ల సానుభూతి కలవారు గుంపులు గుంపులుగా బజార్లలో తిరుగుతూ దుకాణాల వద్ద పికెటింగ్ జరుపుతున్నారు. పోలీసులు బౌబజార్ ప్రాంతంలో ఆయుగురిని అరెస్టు చేశారు.

మెడికల్ కాలేజీ ప్రాంతంలో ట్రాంకారులను తొలగించడానికి కొంత యూనియన్ చేసిన ప్రయత్నాన్ని పోలీసులు సకాలంలో వచ్చి అరికట్టారు.

లంక భారతీయుల పౌరసత్వపు దరఖాస్తులు

పరిష్కారానికి ప్రత్యేకోద్యోగి నియామకం

కొలంబో, ఫిబ్రవరి 16—లంక పౌరసత్వంకోసం దరఖాస్తు పెట్టిన 250000 మంది భారతీయుల దరఖాస్తులను త్వరితగతిని పరిష్కరించడంకోసం లంక ప్రభుత్వం ఎనమండుగురు సూపర్‌వైజర్లను ఈ నెలాఖరులోగా నియమించుతున్నట్టు తెలుస్తున్నది.

ఈ ఆఫీసర్లు ఆయా తోటలకు వెళ్ళి, పరిస్థితులను పరిశీలించి దరఖాస్తుదార్ల పేర్లు నమోదు కార్యక్రమంలో సహాయపడగలరని తెలుస్తున్నది.

లంక ప్రభుత్వం హెచ్. ఇ. టెనెక్కూన్‌ను లంక పౌరుల రిజిస్ట్రేషన్ కమిషనర్‌గా నియమించింది. ఈయన త్వరలోనే పదవీ స్వీకారం చేయనున్నాడు.

ఢిల్లీ ఒడంబడికపై కోటెలెవాలా వ్యాఖ్య

కొలంబో, ఫిబ్రవరి 15—లంక భారతీయ సమస్య సముచిత పరిష్కారానికి ఉత్తమ మార్గం భారతదేశపు సుహృద్భావాన్ని సంపాదించడమేనని, ఢిల్లీ ఒడంబడికలో ఇట్టి సుహృద్భావ ప్రదర్శనకు విశేష అవకాశాలు కలవని లంక ప్రధాని సర్ జాన్ కోటెలెవాలా నేటిరాత్రి ఇక్కడ అఖిలలంక మహాభిక్కు వర్ధిలో ప్రసంగిస్తూ, తెలియపరిచాడు. ఇండియాకు పోనొల్లని భారతీయులు లంకలో తొమ్మిది లక్షలమంది కలరని, వారి సమస్యను పరిష్కరించడంలో ఇండియా సుహృద్భావమూ సహకారమూ కావాలని ఆయన అన్నాడు.

లంక భారతీయ కాంగ్రెస్ గడచిన శనివారంనాటి తీర్మానంలో ఢిల్లీ ఒడంబడికను పూర్తిగా ఆమోదించక పోయినప్పటికీ, దానిని అమలుపరచడానికి మనస్ఫూర్తిగా సహకరించగలదని లంక భారతీయ కాంగ్రెస్ ప్రతినిధి ఒకరు స్పష్టం చేశారు.

కీన్యా గవర్నర్ తొలగించబడాలని

శ్వేతజాతుల పట్టుదల

నైరోబీ, ఫిబ్రవరి 16—కీన్యాలో స్థిరనివాసం ఏర్పరుచుకున్న శ్వేతజాతులలో అతివాదుల ప్రతినిధివర్గం ఒకటి మొన్న శనివారంనాడు గవర్నర్ సర్ ఎవలిన్ బేరింగ్‌ను కలుసుకొని ఆయన వెంటనే తన పదవికి రాజీనామా ఇవ్వాలని కోరారట. న్యాయశాఖామంత్రి జాన్ వ్యాట్‌ను కూడా తొలగించాలని వీరు కోరారట.

కీన్యా గవర్నర్ సర్ ఎవలిన్ బేరింగ్ లోగడ దక్షిణాఫ్రికాలో ఇండియా ఏజెంటు-జనరల్‌గా పనిచేసిన శ్రీ శ్రీనివాస శాస్త్రిగారి చేతిక్రింద పనిచేసినవాడు. ఈయన అంటే కీన్యాలో భారతీయులకు గౌరవాభిమానాలు మెండు.

మావ్‌మావ్ సభ్యులకు ఆయుధాల సరఫరా

ఆరోపణలపై కీన్యా శాసన సభ సభ్యుని ఖండన

నైరోబీ, ఫిబ్రవరి 15—కీన్యాలోని ఆసియనులు మావ్‌మావ్ సభ్యులకు రహస్యంగా ఆయుధాలు విక్రయిస్తున్నారన్న ఆరోపణ ఎంతమాత్రం నిజం కాదనీ, ఈ ఆరోపణ చేస్తున్న 'ఆఫ్రికనులు' దీనిని ఋజువు చేయ్యాలని కీన్యా శాసనసభలోని ఆసియన్ సభ్యుడు డాక్టర్ ఎస్. జి. హస్సాన్ నేడు మావ్‌మావ్ చర్యలనిర్మూలనకు నియమించబడిన యూరోపియన్, ఆఫ్రికన్, ఆసియన్, అరబ్ సభ్యుల సంఘ సమావేశంలో పేర్కొన్నాడు.

ఈ సమావేశానికి మిస్టర్ విల్‌ఫ్రెడ్ హావిలాక్ అధ్యక్షత వహించాడు.

కీన్యాలో అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన తర్వాత 16 మాసాలలోను నాలుగు జాతుల సభ్యులు సుమారు 120 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అత్యవసర పరిస్థితిని త్వరలో ముగించడానికి వీలైన చర్యలను యోచించడానికి అన్ని జాతుల సభ్యులతోను ఒక స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చెయ్యడానికి సమావేశం నిర్ణయించింది.

నైరోబీ చుట్టూ పోలీసు బందోబస్తు

2,000 మంది వీరులతో మావ్-మావ్ నాయకుడు దీరన్ కిమాథి నైరోబీపై దాడి జరపబోతున్నట్టు 'ఆకాశ రామన్న' నుంచి వచ్చిన టెలిగ్రాఫ్ వార్తను అలక్ష్యం చెయ్యక పోలీసులు, సైనిక దళాలు నైరోబీ ప్రవేశమార్గాలలో తనిఖీస్థానాలు, రోడ్ బ్లాకులు ఏర్పాటు చేశారు.

వాస్తు సూత్రాల పరిష్కృతికి జాతీయ సంస్థ నిర్మాణం

త్వరలో జరగగలదని ఇండియా వర్క్సు శాఖామంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—దేశంలోని వాస్తు సూత్రాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం త్వరలోనే ఒకజాతీయ వాస్తు సంస్థను నెలకొల్పుతున్నదని నేడు మిత్రరాజ్యసమితి గృహనిర్మాణ, కమ్యూనిటీ అభివృద్ధి నిపుణులగోష్ఠి తుదిసమావేశంలో మాట్లాడుతూ ఇండియా వర్క్సు శాఖా మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ వెల్లడించారు.

పట్టణాలలో గృహనిర్మాణం విషయంలో మన వాస్తు సూత్రాలు సవరించబడవలసివున్నాయని ఈ గోష్ఠి సూచించిందని, ఈ విషయంలో చర్య గైకొనడానికి ఇండియా చాలకాలంగా ఆలోచిస్తూనే వున్నదని ఆయన పేర్కొన్నారు.

గృహ నిర్మాణంలో సోదాకోసం ఒక పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పాలని ఈ గోష్ఠిచేసిన సూచన గురించి చెపుతూ, ఇండియా కేంద్ర పరిశోధన సంస్థ ఈ పని చేస్తున్నదని మంత్రి అన్నారు. పరిశోధనకు, పరిశోధన ఫలితాలు అమలు పరచబడడానికి మధ్య ఎంతో అంతరం వుంటున్నదని, ఈ అంతరాన్ని అధిగమించడానికి కూడ ఇండియా చర్యతీసుకొన్నదని ఆయన అన్నారు. పరిశోధన ఫలితాలను వాస్తవంగా అమలు పరచడానికి, అనగా—అతి నూతన భావాల ప్రకారం ఇళ్ళు కట్టడానికి ఒక సంస్థను ఇండియా ప్రభుత్వం నియమించి వున్నదన్నాడు.

గృహ నిర్మాణాన్ని, కమ్యూనిటీ అభివృద్ధిని క్రమబద్ధంగా చెబట్టి ఆ కార్యక్రమాలను బాధ్యతతో అన్ని దేశాలు ముందుకు తీసుకు పోతున్నట్టు లోగడ సమితి చేసిన తీర్మానాల వల్ల, గృహ పరిస్థితిపై జరిగిన చర్చల వల్ల వెల్లడయిందని ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సమితి ఆర్థిక, సాంఘిక శాఖ అసిస్టెంట్ సెక్రటరీ-జనరల్ మిస్టర్ పికాట్ పేర్కొన్నాడు.

వాస్తుసూత్రాల సవరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—గృహనిర్మాణం, కమ్యూనిటీ అభివృద్ధి విషయంలో ఇక్కడ జరిగిన మిత్రరాజ్యసమితి గోష్ఠిలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వాస్తు సూత్రాలను తరచు సవరిస్తూ వుండాలనే నిర్ణయం చెయ్యబడింది.

ఈ గోష్ఠిలో ప్రపంచం నలుమూలల నుంచీ గృహ నిర్మాణనిపుణులు అనేక మంది పాల్గొన్నారు.

ప్రపంచంలో మొత్తంమీద గృహ నిర్మాణ సూత్రాలు ఒకే రకంగా వున్నాయని ఈ గోష్ఠిలో పేర్కొనబడింది. అయితే ఈ సూత్రాలు సాధారణ మానవుల అందుబాటులో లేవని, అందువల్ల చవుకరకం ఇళ్ళ నిర్మాణానికి ప్రోత్సాహం లభించలేదని భావించబడింది.

కాగా, వాస్తు సూత్రాలు తరచు స్థానిక పరిస్థితులను అనుసరించి మార్పు చెయ్యబడుతూ వుండాలని, దేశానికంతకూ ఒకే రకం సూత్రాలు కాక, జిల్లా కొక పద్ధతి సూత్రాల చొప్పున రూపొందించబడాలని తీర్మానం చెయ్యబడింది. ఇళ్లు సౌకర్యంగా, సురక్షితంగా, ఆరోగ్యదాయకంగా వుండడానికి మార్గదర్శకంగా మాత్రమే వాస్తు సూత్రాలు వుండాలని అభిప్రాయం వెల్లిబుచ్చబడింది. పట్టణంలోని భూములకు, ప్రాంతీయ ప్లానింగుకు సంబంధించిన అనేక సిఫారసులను ఈ గోష్ఠి చేసింది. పట్టణాల, గ్రామాల అభివృద్ధికి సంబంధించిన సూచనలను అనేకం చేస్తూ, ఇరుకుగా వున్న ప్రస్తుత పట్టణాలు పునర్నిర్మించబడాలని వక్కాణించింది.

పట్టణ, ప్రాంతీయ ప్లానింగులో శిక్షణ తరగతులను ప్రారంభించాలని ఈ గోష్ఠి కోరింది. ఈ శిక్షణను విద్యా సంస్థల పాఠ్యక్రమంలో ఒక భాగంగా చేర్చాలన్నది. ఆగ్నేయాసియాలో ప్రతి దేశంలోను, స్టేట్‌లోను ప్లానింగ్ పాఠశాలలు నెలకొల్పబడాలన్నది.

అపహృతుల సముద్ధరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—అపహృతుల స్వాధీనం, చట్టం గడువును 1955 మే 31 వరకు పొడిగించడానికి ఒక బిల్లును నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఏ. కె. చందా ప్రతిపాదించాడు.

అపహృతులైన స్త్రీ, పురుషులు ఇంకా చాలమంది సముద్ధరింపబడవలసి వున్నారని, అందువల్ల ఈ కార్యక్రమం మరికొంత కాలంపాటు జరుగవలసి వున్నదని ఆయన పేర్కొన్నాడు.

1947 నాటి షిప్పింగ్ కంట్రోల్ చట్టాన్ని మరి రెండు సంవత్సరాల పాటు పొడిగించడానికి డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ ఒక బిల్లును ప్రతిపాదించాడు. ఆ చట్టం ఈ మే 31 తో ముగుస్తుంది.

కుంభనగర్ ఫిబ్రవరి 15—కుంభనగర్ సంఘటనల దర్యాప్తు సంఘంవారు ఫిబ్రవరి 3 వ తేదీన కుంభమేళాకు ఊరేగింపుగా వచ్చిన అనేకమంది మహంతుల సాక్ష్యాలను, వాఙ్మూలాలను నేడు రికార్డు చేశారు.

మైనర్ రేవుల అభివృద్ధి

తీర ప్రాంత రాష్ట్రాలకు సమితి నిపుణుల సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11—ఇండియాకు గల 3,000 మైళ్ళ తీరరేఖలోను 37 చిన్న రేవుల అభివృద్ధికి సూచనలు చేస్తూ ఇద్దరు మిత్రరాజ్య సమితి నిపుణులు సమర్పించిన నివేదిక ఇప్పుడు ప్రకటించబడింది. ఆ నిపుణులు గత సంవత్సరం ఈ రేవులన్నిటిని పరిశీలించి వున్నారు.

ఈ రేవులలో 15 బొంబాయిలోను, 10 మద్రాసు, ఆంధ్రరాష్ట్రాలలోను, 7 సౌరాష్ట్రంలోను, 3 కచ్చిలోను, ఒకటి కేరళలోను, ఒకటి ఒరిస్సాలోను కలవు.

ఇవన్నీ మైనర్ (చిన్న) రేవులుగా వాడుకలో వున్నప్పటికీ, సమితి నిపుణులు వీటిని మూడు తెరగతులుగా విభజించారు. (1) ఏడాదికి లక్ష టన్నుల సరుకు వ్యాపారం చేసిన, మరో విధంగా ముఖ్యమైన మధ్య తెరగతి రేవులు; (2) వెయ్యి టన్నుల సరుకుకు తక్కువ వ్యాపారం చెయ్యని చిన్న రేవులు; (3) ఉపరేవులు (సబ్-పోర్ట్సు). ఈ ఉపరేవులు 150 వరకు కలవు.

పశ్చిమతీరంలోని కాండ్లా, బొంబాయి, కొచ్చిన్ రేవుల్ని, తూర్పు తీరంలోని కలకత్తా, విశాఖపట్నం, మద్రాసు రేవుల్ని గురించి ఈ నివేదికలో ఎత్తుకోబడలేదు. ఈ ఆరు పెద్ద రేవులు కేంద్రం ఆధిపత్యంలో వున్నాయి.

ఈ చిన్న రేవుల అభివృద్ధికి కావలసిన తవ్వోడల వంటి యంత్రాలను, పరికరాలను కేంద్రీకరించడం ఇప్పట్లో సాధ్యం కాదని, అయినా బొంబాయికి ఉత్తరాన గల రేవులకు ఒక కేంద్రం, దక్షిణాది (తూర్పు తీరంతో కలుపుకొని) రేవులకు ఒక కేంద్రం వుండడం మంచిదని ఈ నివేదిక సూచించింది. మధ్య తెరగతి రేవు అయిన మంగళూరును అభివృద్ధి చెయ్యడం విషయంలో మంగళూరు-మాల్పేల మధ్య గల గుణాగుణాలను చర్చించింది.

మైనర్ రేవుల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలది కాబట్టి, తీరప్రాంత రాష్ట్రాలు తగిన రేవు శాఖలను నెలకొల్పాలని ఈ నివేదిక సిఫారసు చేసింది.

ఒరిస్సాలో ఉక్కు యంత్రాగారం

పార్లమెంటులో ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—71 కోట్ల రూపాయల వ్యయంతో ఒరిస్సాలోని రౌరకెల్లాలో ఉక్కు యంత్రాగారాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు నేడు ప్రజా ప్రతినిధుల సభలో ప్రకటించారు.

మధ్యప్రదేశ్‌లోని ఖనిజసంపదను వినియోగించే విషయమై ప్రభుత్వం యింకా దర్యాప్తు చెయ్యనున్నదని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం సంప్రతించిన సాంకేతిక ప్రవీణులు కూడా రౌరకెల్లానే సూచించారని, బీహార్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలను సందర్శించి, అక్కడ గల ఆయా స్థలాలను పరిశీలించి, అటుపిమ్మట జర్మనీలోని ప్రవీణులతో కూడ సంప్రతించిన పిమ్మటనే వారీ సూచన చేశారని, ఈ సిఫారసును ఇండియా ప్రభుత్వం పరిశీలించిందని, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతినిధులు చెప్పిన దంతా విన్నతర్వాత ఈ సిఫారసుతోనే ప్రభుత్వం ఏకీభవించిందని శ్రీ కె. సి. రెడ్డి చెప్పారు.

ఈ ఉక్కుయంత్రాగారాన్ని నెలకొల్పే నిమిత్తం రౌరకెల్లా స్టేషన్ సమీపాన గల 60 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని స్వాధీనం చేసికోడానికి ఒరిస్సా ప్రభుత్వం నోటీసు ఇచ్చినట్టు కటక్ నుంచి వార్త చేరింది.

సరిహద్దు గాంధీపై నిర్బంధాల రద్దు

పశ్చిమ పంజాబ్‌లో తిరగడానికి అనుమతి

కరాచీ, ఫిబ్రవరి 16—సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పై విధించబడిన నిర్బంధాలను తొలగిస్తూ నేడు పాక్ ప్రధాని వుత్తరువు చేశాడు.

సరిహద్దు గాంధీ పశ్చిమ పంజాబ్‌లో స్వేచ్ఛగా తిరగడానికి అనుమతి ఇవ్వబడింది.

రావల్పిండిలో తను ఇంకా నిర్బంధంలోనే వున్నానని గఫార్ ఖాన్ ఇటీవల పత్రికా ప్రతినిధులతో అనడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

యూరప్ సమష్టి రక్షణకు రష్యా పథకం

అట్లాంటిక్ సంధికి ప్రతిగా ఉద్దేశించబడలేదా?

బెర్లిన్, ఫిబ్రవరి 16— నేడిక్కడ జరిగిన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశంలో చర్చించబడిన అత్యంత ముఖ్యమైన ఒక అంశాన్ని గురించి అమెరికన్ ప్రతినిధివర్గ సభ్యుడు మిస్టర్ హెన్రీ సూయడాన్, బ్రిటిష్, ఫ్రెంచి, రష్యన్ ప్రతినిధులు చేసిన దానికి విరుద్ధముగా ఒక ప్రకటన చేశారు.

"యూరోపియన్ రాజ్యాల 50 ఏళ్ళ రక్షణసంధి జరగాలని ప్రతిపాదించడంలో ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణ సంస్థపై కత్తికట్టడానికి అది వినియోగించ బడాలని మీ ఉద్దేశమా?" అని ఫ్రెంచి విదేశాంగ మంత్రి మిస్టర్ బిదా అడిగిన సూటి ప్రశ్నకు "ఎంతమాత్రం కాదు" అని సోవియట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటాఫ్ నేడు నిర్ద్వంద్వంగా సమాధానం చెప్పినట్టు ఈయన పేర్కొన్నారు.

పైగా, తాను సూచించిన యూరోప్ సమష్టి రక్షణ ప్రణాళిక, జర్మన్ సైనిక వాదాన్ని తిరిగి విజృంభింప జేయడానికి ఉద్దేశించబడిన యూరోప్ రక్షణ సంస్థకు వ్యతిరేకంగా పుంతగలదని మిస్టర్ మొలటాఫ్ స్పష్టం చేశాడట.

మిస్టర్ బిదా మిస్టర్ మొలటాఫ్‌ను ఈ క్రిందివిధంగా రెండు ప్రశ్నలు వేశాడట:

(1 రష్యా ప్రతిపాదించిన యూరోపియన్ రాజ్యాల రక్షణ సంధి క్రింద తూర్పు యూరోపియన్ రాజ్యాల మిత్రకూటం యథాతథంగా కొనసాగగలదు గనక, ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణ సంస్థ కూడా కొనసాగడానికి అనుమతించబడగలదా?

(2) ప్రస్తుతం విభజించబడివున్న తూర్పు పశ్చిమ జర్మనీల మధ్య కొరియాలో జరిగిన సంఘటనలవంటి సంఘటనలు సంభవిస్తే ఏమి చెయ్యాలి? దురాక్రమణ ఎవరు జరిపినట్టానే విషయమై యూరోపియన్ రాజ్యాలమధ్య ఏకాభిప్రాయం కుదరడం సాధ్యమేనా?

యూరోప్ ఖండాన్ని తక్కిన ప్రపంచం నుంచి వేరుచేసి దానికి మిస్టర్ మొలటాఫ్ ఇప్పుడు సూచించిన ప్రణాళిక వంటిది యూరోప్ స్థిర, శాశ్వత శాంతికి ప్రపంచముపైన ఆధిపత్యం సాధించడానికి దారి తీసినదని మిస్టర్ బిదా పేర్కొన్నాడట కూడా.

ప్రపంచ రాజ్యాలు తమ ఆయుధాలను తగ్గించుకొనే వరకు సుస్థిర శాంతి ఆశించ వుండబోదని ఫ్రాన్సు విశ్వసిస్తున్నది. అందుచేతనే, అది ఆయుధ విసర్జనం జరిగే వరకు అమెరికాతో, తక్కిన యూరోపియన్ రాజ్యాలతో మైత్రిని కొనసాగిస్తుంటూ ఆత్మరక్షణ గావించుకోవ గోరుతున్నది.

పిమ్మట, మిస్టర్ మొలటాఫ్ మాట్లాడుతూ జర్మనీనుంచి విదేశ సేనలు ఉపసంహరించుకో బడాలని పునరుద్ఘాటించాడు.

యూరోపియన్ రాజ్యాలమధ్య 50 ఏళ్ళ సంధి జరగాలనే తన ప్రతిపాదనకు పాశ్చాత్యరాజ్యాలు సవరణలను ప్రతిపాదిస్తే వాటినిసుంచి శ్రద్ధగా ఆలోచించ గలవన్నాడు.

యూరోప్ రక్షణ ఏర్పాట్ల నుండి అమెరికాను, కెనడాను పూర్తిగా బహిష్కరించడానికే సోవియట్ ప్రతిపాదం బుద్ధిపూర్వకంగా ఉద్దేశించబడిందని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్ విమర్శించాడు.

ప్రపంచ రక్షణకు ఒక సమష్టి రక్షణ ప్రణాళిక అవసరమని పాశ్చాత్యరాజ్య త్రయం కోరుతున్నదనీ, దానిని సాధించడానికే అవి చాలా కాలంనుంచి అనేకవిధాల ప్రయత్నిస్తున్నదనీ అమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ డల్లెస్ అన్నాడు.

రష్యా సూచించిన యూరోప్ సమష్టి రక్షణ ప్రణాళిక ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణ సంస్థకు వ్యతిరేకంగా ఉద్దేశించబడిందా, లేదా? అనే ప్రశ్నకు అవుననిగాని, కాదనిగాని సరాసరి సమాధానమివ్వకుండా తప్పించుకోడానికి మిస్టర్ మొలటాఫ్ నేటి మధ్యాహ్నం జర్మనీ సమస్యపై జరిగిన చర్చను అపుచేసి సమావేశాన్ని వాయిదా వేశాడని సమావేశానంతరం ఒక బ్రిటిష్ ప్రతినిధి పేర్కొన్నాడు.

9 క్రిస్టియన్ పాఠశాలల దగ్ధం

కీన్యాలో మావ్-మావ్‌ల దుశ్చర్య

నైరోబీ, ఫిబ్రవరి 16—కీన్యా పర్వత శ్రేణి దక్షిణ లోయలో ఉన్న ఎంబూ రిజర్వు ప్రాంతంలో తొమ్మిది క్రిస్టియన్ పాఠశాలలను మావ్-మావ్ పార్టీ సభ్యులు తగులబెట్టి వేశారని బ్రిటిష్ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

అయితే, ఎవ్వరికీ ప్రాణ నష్టం కలుగలేదు.

ఈ రిజర్వులో మరో ప్రాంతంలో దౌర్జన్యవాదులు ఒక హోంగార్డును చంపివేశారు.

ఒక అడవిలో వెనుకబాటులో దాగివున్న దౌర్జన్యవాదులు పెక్కుమందిని బ్రిటిష్ సైనికులు సంహరించారు.

దౌర్జన్య చర్యలు సాగించినందుకు ముగ్గురు కికుయూలు, ఇద్దరు ఎంబూలు, ఒక మెరూవాని ఆఫ్రికన్ నేడు నైరోబీలో ఉరి తియ్యబడ్డారు.

ఈజిప్షియన్ సైనిక ప్రతినిధి వర్గం

ప్రధాని నెహ్రూతో చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 — ఇండియాలో పర్యటించడానికి వచ్చిన ఈజిప్షియన్ సైనిక ప్రతినిధివర్గం సభ్యులు నేడు ప్రధాని నెహ్రూను కలుసుకుని చర్చలు జరిపారు. తరవాత వీరు ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్‌ను కూడా కలుసుకున్నారు.

ఈ ప్రతినిధివర్గంవారు ఇండియాలో రెండు వారాల పాటు పర్యటించి, వివిధ ప్రాంతాలలోగల సైనిక, నౌకా, వైమానిక స్థావరాలను, శిక్షణ కేంద్రాలను దర్శించి నిన్న ఇక్కడకు తిరిగి వచ్చారు.

నిన్న సాయంకాలం వీరి గౌరవార్థం రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. కె. వెల్లోడి, ఆయన భార్య ఇచ్చటి జింఖానా క్లబ్‌లో విందు చేశారు.

ఈ విందుకు, ఇటీవలివరకు ఈజిప్టులో ఇండియా రాయబారిగా పనిచేసి ప్రస్తుతం ఫజల్ అలీ కమిటీలో సభ్యునిగా వున్న సర్దార్ కె. ఎమ్. పణిక్కర్, విదేశాంగ కార్యాలయం కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, ఇండియా యుద్ధతంత్ర కార్యాలయాధికారులు, ఇంకా అనేకమంది ప్రముఖులు హాజరైనారు.

ఈ జిప్షియన్ ప్రతినిధివర్గంవారు రేపు ఇక్కడనుంచి ఈజిప్టుకు తిరిగి వెళుతున్నారు.

ఆంగ్లో-జపనీస్ వాణిజ్య ఒడంబడిక

యూనియన్ నాయకుల అసమ్మతి

లండన్, ఫిబ్రవరి 15 — బ్రిటన్‌లో నూలు, బట్టల మిల్లులలో పనిచేసే 2,80,000 మంది కార్మికుల యూనియన్ నాయకులు నేడు బ్రిటిష్ బోర్డు ఆఫ్ ట్రేడ్ ప్రెసిడెంట్ మిస్టర్ థార్నీ క్రాఫ్ట్సు, కోశాంగ శాఖ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిని కలుసుకొని ఆంగ్లో-జపనీస్ వాణిజ్య ఒడంబడికను గురించి తమ అసమ్మతిని తెలియజేశారు.

ఈ ఒడంబడిక ఫలితంగా లాంకషైర్ కార్మికుల శ్రేయస్సుకు భంగం కలుగకుండా ప్రభుత్వం తగుశ్రద్ధ వహించాలని వీరు అన్నారు.

బ్రిటిష్ పార్లమెంటు సభ్యుల జీతాలు

పెంచాలని ఉపసంఘం సూచన

లండన్, ఫిబ్రవరి, 16 — బ్రిటిష్ పార్లమెంటు సభ్యుల జీతాలను ఏటా వేయి పౌనులనుంచి ఇంకా పెంచాలని పార్లమెంటులో అఖిలపక్షాల ప్రతినిధులతో ఏర్పడిన ఒక ఉపసంఘం సూచించింది.

పార్లమెంటు సభ్యులకు పెన్షనులు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేయాలని ఈ నివేదికలో సూచించబడింది.

సంగ్రహ ప్రకటనలు

- టెండరు

మా పంచాయతీ ఏరియాలో 2,600/- రూపాయలకు ఒక పాయిఖానా కట్టుటకు టెండర్లు కావలయును 28-2-54 వ తేదీ లోగా టెండర్లు పంపేవారు పై అడ్రసుకు పంపవలెను. అన్ని వివరములు వలయువారు పదరు ఆఫీసులో వర్కింగు టైములో వచ్చి తెలుసుగొనవలెను.

(సం.) కోటని హనుమంతప్ప,
ప్రెసిడెంటు, హరివనం పంచాయతీబోర్డు,
ఆదోని తాలూకా, కర్నూలు జిల్లా.

వేలం అమ్మకం

దక్షిణ చాందా అడవి డివిజన్, చాందా (యం. పి.) వారి బల్లార్షా లోని అడవి డిపార్టుమెంటు డిపోవద్ద టేకు వేలము అమ్మకము.

తేదీ:—24-2-54 నుండి 26-2-54 వరకు మరియు అవశ్యమైనచో పరిమిలా రోజులలో.

కాలము:— ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి ప్రారంభము.

బల్లార్షాలో పరిమాణము:

టేకు & వివిధమైన	ఘ. అడుగులు	
మొద్దులు	సుమారు	25,000
టేకు కోయబడినవి	"	30,000
వివిధమైన శ్లీపర్లు	"	1,500

అల్లపల్లి/పెరిగుండము రేంజీల లలో అడవి డిపోలలో

వివిధమైన మొద్దులు	"	70,000

ఎక్స్ జగూందా అహేరి అడవియొక్క డిపోలు గ్రామ డిపోలలో

టేకు మొద్దులు	"	30,000

పాటలు పెంచదలచినవారు పాటలు పెట్టుటకు ముందు రు. 500/- కొన్నిటుండు ఎర్నెస్ట్ డిపాజిట్ ధరావతుగా కట్టవలయును.

వేలములో గెలుపు పొందినవారు పాట పాడిన మొత్తములో 25% వేలము ముగియగానే కట్టవలయును. మిగతా ఒక నెల లోపల చెల్లింపవలయును.

మిగతి వివరాలకు క్రింద సంతకము చేసినవారికి వ్రాయండి:

జి. వి. కపూర్‌ఖకర్,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
దక్షిణ చాందా డివిజన్.

ఆస్ట్రియా సమస్యపై బెర్లిన్ చర్చలలో ప్రతిష్టంభన

శాంతి సంధి పాఠంలో తన సవరణల ఉపసంహరణకు మొలటాఫ్ నిరాకృతి

బెర్లిన్, ఫిబ్రవరి 16 —

ఆస్ట్రియా శాంతి సంధిని గురించి నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు నేడు జరిపిన చర్చల ఫలితంగా పరిస్థితిలో గణనీయమైన మార్పు ఏమీ లేదని ఒక బ్రిటిష్ ప్రతినిధి వివరించారు.

అయితే, ఆస్ట్రియాపై తమ చర్చలు ఇంతటితో వెంటనే ముగించివేయాలని విదేశాంగ మంత్రులు భావించడం లేదు. గురువారంనాడు ఆఖరు సమావేశంలో కూడా వారు ఈ విషయమై చర్చించవలసి ఉన్నారు.

ఆస్ట్రియా శాంతి సంధి పాఠంలో గత వారం తాను ప్రతిపాదించిన సవరణలను ఉపసంహరించుకోడానికి ముష్యూర్ మొలటాఫ్ నిరాకరించాడనికూడా ఆయన అన్నాడు.

ఆస్ట్రియాలో విదేశసేన ఉండాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకొని ఆస్ట్రియా శాంతి సంధిపై సంతకాలు చేయవలసిందని ఆస్ట్రియా, బ్రిటన్‌లు విజ్ఞప్తి చేశాయి.

ఆస్ట్రియా విదేశాంగమంత్రి డాక్టర్ ఫిగిల్ ప్రసంగిస్తూ ఆస్ట్రియా శాంతి సంధి పాఠానికి ముష్యూర్ మొలటాఫ్ సవరణలను తన ప్రభుత్వం ఆమోదించజాలదని స్పష్టంచేశాడు. ఆక్రమణ సైన్యం అలాగే ఉండడంవల్ల శాంతిసంధి వల్ల ఆస్ట్రియాకు ఏటి ప్రయోజనం కలుగబోదని ఆయన అన్నాడు.

అయితే, ఆస్ట్రియా తన గడ్డపై విదేశీయ శక్తికి ఎట్టి స్థావరాలను కల్పించబోవడం లేదని, సైనికంగా విదేశీయుల పలుకుబడిలో ఉండబోదని లోగడ తన ప్రభుత్వం ఇచ్చిన హామీని పునరుద్ఘాటించాడు.

డాక్టర్ ఫిగిల్ వాదాన్ని మిస్టర్ ఈడెన్ సమర్థించాడు.

మొలటాఫ్ ప్రతిపాదనలు దూరస్థంతిలో ఆస్ట్రియా శాంతిసంధిపై సంతకాలు జరుగుతాయనే ఆశకు అవకాశం కన్పించదని ఆయన అన్నాడు.

మొలటాఫ్ కొత్త సూచన

నేటి సమావేశం ముగియనున్న తరుణంలో ముష్యూర్ మొలటాఫ్ ఒక కొత్త సూచన చేశాడు. దీని ప్రకారం, శాంతి సంధి అంతరం ఆస్ట్రియానుంచి ఆక్రమణ సైన్యాన్ని ఉపసంహరించే విషయమై 1955 లోగా నాలుగురాజ్యాలవారు తిరిగి ఆలోచించవచ్చునని ప్రతిపాదించబడింది.

అయితే, పాశ్చాత్యరాజ్యాలవారు ఈ సూచనను తిరస్కరించి ఆస్ట్రియా శాంతి సంధిపై ప్రస్తుత పాఠాన్ని ఆమోదించవలసిందిగా మొలటాఫ్‌కు విజ్ఞప్తిచేశారు.

యూరప్‌లో శాంతి భద్రతల రక్షణ దృష్ట్యా, నేటి సమావేశంలో ముష్యూర్ మొలటాఫ్ తన ప్రతిపాదనలు వేటినీ మార్చుకోలేదని సోవియెట్ ప్రతినిధి ఒకడు అన్నాడు.

ఆస్ట్రియా శాంతిసంధిపై బెర్లిన్‌లో సంతకాలు చేయడానికి అనువుగా రష్యన్ ప్రతిపాదనలు ఉద్దేశించబడినవని కూడా ఈయన అన్నాడు.

మొలటాఫ్ కొత్త ప్రతిపాదనకు అసలు ప్రతిపాదనకు ఎట్టి తేడా లేదని, ఇందువల్ల ఆస్ట్రియా ఆక్రమణను ఎప్పుడు తుదముట్టించాలనే విషయమై ఆలోచనను 18 మాసాలవరకు వాయిదా వేయడం జరుగుతున్నదని బ్రిటిష్ ప్రతినిధి ఒకడు వ్యాఖ్యానించాడు.

ఎడినోవర్‌తో డల్లెస్ చర్చ

అమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ డల్లెస్ నేడు పశ్చిమ జర్మనీ చాన్సలర్ ఎడినోవర్‌ను కలుసుకొని ఆయనకు నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల చర్చలను గురించి తెలియపరచినట్లు తెలుస్తున్నది.

కొరియా ప్రతిసంధి పరిష్కారానికి తమ ప్రణాళికలను ముష్యూర్ మొలటాఫ్ చే ఆమోదింపజేయడానికి పాశ్చాత్య రాజ్యాలవారు నిన్నటి రహస్య సమావేశంలో ఒక కొత్త ప్రతిపాదనను చేసినట్లు తెలుస్తున్నది.

మొలటాఫ్ ప్రతిపాదనలపై డలెస్, ఈడెన్‌లు చేసిన విమర్శలను ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ బిడాల్ కూడా సమర్థించాడు.

జర్మనీ, ఆస్ట్రియా సమస్యలపై నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల మధ్య ఎట్టి ఏకాభిప్రాయం కుదరనప్పటికీ ఈ చర్చలు రేపు గురువారంనాడు ముగించడానికి అవకాశం ఉంటుందనే తాము ఆశిస్తున్నామని రష్యన్ ప్రతినిధి తెలియపరచాడు.

రహస్య సమావేశం

బెర్లిన్, ఫిబ్రవరి 17 — అగ్రరాజ్య పంచకం సమావేశం జరపడానికి గల అవకాశాలను గురించి చర్చించే నిమిత్తం నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు నేడు రహస్యంగా సమావేశమయ్యారు.

అయితే ఈ విషయమై త్వరలో ఏకాభిప్రాయం కుదిరే అవకాశాలు తక్కువగా ఉన్నవని బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

అయితే ఇండో-చైనా యుద్ధాన్ని ఎలాగైనా తుదముట్టించాలని తహతహపడుతున్న ఫ్రెంచి వారు మాత్రం

ఈజిప్టులో పన్నుల హెచ్చింపు

విదేశీయ వ్యాపార సంస్థలకు విషమ స్థితి

కైరో, ఫిబ్రవరి 15 — దిగుమతులపై పన్నులు విపరీతంగా హెచ్చిస్తూ ఈజిప్షియన్ ప్రభుత్వం నిన్న చేసిన ప్రకటన ఫలితంగా బ్రిటిష్ వాణిజ్య సంస్థలతో సహా ఈజిప్టులోని అనేక విదేశీయ వాణిజ్య సంస్థలు ఇప్పుడు అత్యంత విషమ పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చింది.

30 ఏళ్ళ క్రిందట ఇక్కడ స్థాపించబడి దిగుమతి వ్యాపారం చేస్తున్న ఒక బ్రిటిష్ ఓక్‌స్ట్రయిల్ వాణిజ్య సంస్థ అధికారులు నేడు అత్యవసర సమావేశం జరిపారు. సమావేశానంతరం కంపెనీకి చెందిన ఒక ప్రతినిధి తమ వ్యాపారాన్ని మూసివేయడానికి నిశ్చయించుకున్నట్లు తెలియజేశారు.

పన్నులు ముఖ్యంగా మోటారు కారులు వగైరా విలాస వస్తువులపై దిగుమతి పన్నులు నూటికి 30 నుంచి 80 వంతుల వరకు హెచ్చించబడినట్లు ఈజిప్షియన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఇండో-చైనాలో సైనిక పరిస్థితి సంతృప్తికరమట

వియత్‌మిన్‌ల విజయాలు నామమాత్రమని సెనేట్ ఉపసంఘంలో బెడెల్‌స్మిత్ వివరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 16 —

ఇండో-చైనాలో సైనిక పరిస్థితి "సంతృప్తికరంగా" వున్నదనీ, అక్కడ ఇటీవల కమ్యూనిస్టులు సాధించిన విజయాలు నామమాత్రమైనవే గాని చెప్పుకోదగినంత గొప్పవి కావనీ ఐసెన్‌హోవర్ ప్రభుత్వానికి చెందిన ముఖ్య సైనిక, రాజకీయ సలహాదారులు నేడు అమెరికన్ సెనేట్ విదేశాంగ వ్యవహారాల సంఘానికి తెలియపరచారు.

నేడు జనాంతికంగా జరిగిన ఈ సంఘ సమావేశంలో అమెరికా సంయుక్త యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు అడ్మిరల్ ఆర్థర్ రాడ్‌ఫర్డ్, తాత్కాలిక విదేశాంగ మంత్రి మిస్టర్ వాల్టర్ బెడెల్ స్మిత్ ఈ విధంగా హామీ యిచ్చారు.

అమెరికన్ సైనికులు అవసరంగా ఇండో-చైనా యుద్ధంలోనికి ఈడ్చబడతారేమోననీ, ఇండో-చైనా యుద్ధం కడకు ప్రపంచ యుద్ధంగా మారగలదేమోననీ ఈ సంఘ సభ్యులు విశేషంగా ఆందోళన ప్రకటించారు.

నేటి సమావేశానంతరం సెనేట్ విదేశాంగ వ్యవహారాల సంఘం తాత్కాలిక అధ్యక్షుడు సెనేటర్ అలెగ్జాండర్ స్మిత్ క్రిందివిధంగా ఒక ప్రకటన చేశాడు:

"ఇండో-చైనాలో ఇటీవల కమ్యూనిస్టులు సాధించినట్లు చెప్పబడుతున్న విజయాలు నామమాత్రమైనవే గాని చెప్పుకోదగినంత గొప్ప వేమీ కావనీ, వాటికి సంబంధించిన ప్రకటనలు అతిశయోక్తులతో కూడిఉన్నవనీ తాత్కాలిక విదేశాంగ మంత్రి నేడు స్పష్టం చేశాడు. ప్రస్తుతం బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల సమావేశం జరుగుతున్న సమయంలో విషమ పరిస్థితి ఏర్పడిన వాతావరణాన్ని కల్పించే నిమిత్తమే వియత్‌మిన్‌లు పై విధంగా హడావుడి చేస్తున్నారే గాని వారు సైనికంగా ఎట్టి ఘనవిజయాలను సాధించి వుండలేదని ఆయన వివరించాడు."

ఇండో-చైనాకు అమెరికన్ పదాతి సైనికులను తరలించే ఉద్దేశం ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదనీ, అమెరికా ఫ్రాన్సుతో చేసుకున్న ఒడంబడిక ప్రకారం అచ్చటి ఫ్రెంచియూనియన్ సేనల సహాయార్థం ఆయుధ సామగ్రినీ, ధనాన్నీ, సాంకేతిక నిపుణులను పంపుతే చాలుననీ మిస్టర్ బెడెల్ స్మిత్ హామీ యిచ్చాడు.

లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్‌ను తాము విజయవంతంగా రక్షించగలమనే అచ్చటి ఫ్రెంచిసేనానులు, లావోషియన్ నాయకులు విశ్వసిస్తున్నారని అడ్మిరల్ రాడ్‌ఫర్డ్ వివరణం చేశాడు.

అమెరికా మరొక మహాయుద్ధంలో దిగవలసిన అవసరం లేనిపద్ధతిని ఇండో-చైనాలో వియత్‌మిన్‌లను ఓడించే నిమిత్తం ఫ్రెంచివారికి తగు సహాయం అందజేయడానికి గల మార్గాలను అన్వేషించడానికి నేటి సమావేశం ఏర్పాటు చేయబడింది.

ఇండో-చైనాలో ఫ్రెంచివారు ఓడిపోవచ్చునని ఆందోళన చెందుతున్న వాషింగ్టన్ వర్గాలవారు ఈ యేడు ఫ్రెంచివారికి, స్థానిక ఫ్రెంచి యూనియన్ సేనలకు సహాయంగా నూరు కోట్ల డాలర్లవరకు వెచ్చించబడాలని సూచిస్తున్నారు.

ఇండో-చైనాలో పర్యటన పూర్తి అయిన పిమ్మట అచ్చటి సైనిక పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం ఒకసారి వాషింగ్టన్‌కు రావలసిందిగా ఫ్రెంచి రక్షణ శాఖామంత్రి మిస్టర్ ప్లీవెన్‌ను అమెరికా ప్రభుత్వం ఆహ్వానించినట్లు పారిస్‌నుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది.

అయితే, ఇండో-చైనాలో పరిస్థితిని మిస్టర్ ప్లీవెన్ వెంటనే తన మంత్రివర్గానికి నివేదించవలసి వున్నందువల్ల ఈ ఆహ్వానాన్ని ఆమోదించకపోవచ్చునని తెలుస్తున్నది. మిస్టర్ ప్లీవెన్‌తో ఇండో-చైనాలో పర్యటన చేస్తున్న ఫ్రెంచి యుద్ధ

(మిగతా 4 వ కాలంలో)

తూర్పుబెంగాల్ ఎన్నికలు

రాష్ట్రంఅంతటిలో దౌర్జన్యాలు చెలరేగడంవల్ల కాలపరిమితిలేకుండా వాయిదా పడవచ్చునట

ఢాకా, ఫిబ్రవరి 15 — ఢాకా రాజకీయ వర్గాలలో ఆందోళనం, అస్థిరత్వం బాగా వ్యాపించింది. ఎన్నికలు కాలపరిమితిలేకుండా వాయిదా వేయబడవచ్చునని, లేక సైన్యం అధిపత్యంక్రింద ఎన్నికలు నిర్వహించబడవచ్చునని పుకార్లు ఇక్కడ సర్వత్రా వ్యాపించివున్నాయి.

ప్రధానమంత్రి మహమ్మదాలీ జిల్లాలలో తన మూడవసారి పర్యటనను ముగిస్తూ మొన్న 12, 13 తేదీలలో ఇక్కడ రెండు ప్రధానమైన సమావేశాలను జరిపారు. అందులో మొదటిది అధికార సమావేశం, ముస్లింలీగ్ నాయకులు అందులో పాల్గొన్నారు. అది 7 గంటలపాటు జరిగింది. రెండవ సమావేశంలో తూర్పు బెంగాల్ సైనిక శాఖ అధికారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎన్నికల కమిషనర్, పోలీసు సి. ఐ. డి. అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం మూడు గంటలపాటు జరిగింది.

ఈ రెండు సమావేశాలకు అత్యధికమైన ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది. ఈ సమావేశాల అనంతరం పత్రికా విలేకరులతో ప్రధానమంత్రి మాట్లాడుతూ, తూర్పు బెంగాల్‌లో అన్ని పార్టీలు స్వేచ్ఛగా ఎన్నికలలో పాల్గొనడానికి తగిన పరిస్థితులు ఇంకా ఏర్పడలేదని అన్నారు. ఈ ప్రకటనకు కూడా ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది.

కొన్ని వారాలుగా ఇక్కడ వ్యక్తులకు, పార్టీలకు దెబ్బకొట్టే దౌర్జన్య సంఘటనలు జరుగుతూవచ్చాయి. ముస్లింలీగ్ సమావేశాలను చెదరగొట్టడానికి ప్రతిపక్ష వర్గాలు క్రమబద్ధమైన చర్యలు సాగిస్తున్నాయి. పోలింగురోజు దగ్గరపడుతున్న కొద్దీ దౌర్జన్యాలు రాష్ట్రం అంతటా పెచ్చు పెరుగుతాయనే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి సైనిక పరిపాలనకు, ఎన్నికలు వాయిదా పడడానికి దారి తీయవచ్చు.

ఎన్నికల ప్రచారాన్ని, పోలింగును శాంతియుతంగా సాగించే నిమిత్తం సైనిక సహాయాన్ని పొందాలన్న సూచన సాకల్యంగా పరిశీలించబడిందని తెలుస్తున్నది. పోలీసులకు సైన్యం సహాయపడిన సందర్భాలు ఇదివరలో వున్నాయి. అయినా, సాధారణ ఎన్నికలను నిర్వహించడానికి సైన్యాన్ని పిలవడమా అని తటపటాయించబడుతున్నదట.

సింధు ముఖ్యమంత్రి ఎన్నిక

సింధు ముఖ్యమంత్రి పీర్ ఖాదా అబ్దుల్ సత్తార్ ఒక్కడే సింధు అసెంబ్లీకి మక్సూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశాడు. రేపు మధ్యాహ్నం అనంతరం ఆయన పోటీలేకుండా ఎన్నుకోబడినట్టు ప్రకటించబడగలడు.

ఆస్లో, ఫిబ్రవరి 16 — నార్వేలో సోవియెట్ రాయబారి కార్యాలయమోద్యోగి మిస్టర్ బి. ఎస్. మెషి వింటినోవ్‌ను నార్వే పోలీసులు నడిబజారులో నిలబెట్టి మర్యాదలాడి, విద్రోహచర్యలను ప్రోత్సహిస్తున్నందుకు దేశాన్ని విడిచి వెళ్ళవలసిందని ఆదేశించినందుకు సోవియెట్ రాయబారి కార్యాలయం నేడు నార్వే విదేశాంగ శాఖకు తన ఆక్షేపణ తెలియపరచింది.

స్పెయిన్‌కు అమెరికా సైనిక సహాయం

కార్టజీనాకు యుద్ధ సామగ్రితో తొలి నౌక రాక

కార్టజీనా, ఫిబ్రవరి 15 —

నేడిక్కడ "నాక్స్ వెస్సర్క్ విక్టరీ" అనే నౌకనుంచి అమెరికన్ ఎమ్-47 టాంకులు తొలిసారిగా దింపబడడంతో స్పెయిన్‌కు అమెరికా వాగ్దానం చేసిన సైనిక సహాయం అందింపు ప్రారంభమైంది.

ఈ నౌక అమెరికానుంచి టాంకులను, లారీలను, రవాణా సాధనాలను, ఇతర సామగ్రిని తీసుకువచ్చింది. ఇవన్నీ సూపర్ రైల్వే ట్రక్కులతో ఎక్కించబడి ఇక్కడ నుంచి సైనిక స్థావరాలకు తరలించబడుతున్నవి.

హార్బరులో ఈ సరుకు దింపబడుతున్నప్పుడు స్పెయిన్‌లోని అమెరికా రాయబారి మిస్టర్ జేమ్స్ డన్, జర్మనీ నుంచి వచ్చిన 12 మంది అమెరికన్ సైనిక నిపుణులు పరిశీలించారు. విదేశాలనుంచి స్పెయిన్‌కు సైనిక సామగ్రి రావడం అనేక సంవత్సరాల తరువాత ఇదే ప్రథమం.

ఈ స్పానిష్ నౌకా స్థావరంలో నేడు స్పెయిన్‌కు ఈ అమెరికన్ యుద్ధ సామగ్రి అప్పగింత జరిగిన సందర్భంలో రాయబారి మిస్టర్ డన్, స్పానిష్ నౌకాదళ అధిపతి జనరల్ జువాన్ విగాన్ ప్రసంగించారు.

అమెరికానుంచి స్పెయిన్‌కు సైనిక సహాయాన్ని మునుముందుగా తెచ్చిన నౌక "నాక్స్ వెసర్క్ విక్టరీ" అని, ఇంతటినుంచి కొన్ని మాసాలవరకు క్రిందటి సెప్టెంబర్‌లో జరిగిన ఒడంబడిక ప్రకారం అమెరికన్ నౌకలు యుద్ధ సామగ్రిని, అన్ని సహాయాన్ని తెస్తూ స్పానిష్ రేవులకు చేరుతాయని మిస్టర్ డన్ పేర్కొన్నాడు.

అమెరికా స్నేహపూర్వకంగా పంపిన ఈ సైనిక సామగ్రిని పాశ్చాత్య రాజ్యాల రక్షణకై స్పెయిన్ కృతజ్ఞతతో స్వీకరిస్తున్నదని జనరల్ విగాన్ అన్నాడు.

స్పెయిన్‌లో విమాన స్థావరాల నిర్మాణం

తొలిదశలో అమెరికా 1360 లక్షల డాలర్ల వ్యయపరుస్తుందట

వాషింగ్టన్, ఫిబ్రవరి 15 — స్పెయిన్‌లో విమాన స్థావరాల నిర్మాణానికి తొలిదశలో అమెరికన్ వైమానిక శాఖ 1360 లక్షల డాలర్లకు పైగా వ్యయ పరచడానికి ఆలోచిస్తున్నట్లు నేడు అమెరికన్ కాంగ్రెసుకు చెందిన ఒక ఉపసంఘం ప్రకటించింది.

(6 వ కాలం తరువాయి)

తంత్రి కార్యాలయాధ్యక్షుడు ఆయన స్థానే వాషింగ్టన్‌కు వెళ్ళవచ్చునట.

లావోస్ రాజధానికి ఉత్తరంగా భీషణ యుద్ధం

పారిస్, ఫిబ్రవరి 16 — లావోస్ రాజధాని లువాంగ్ ప్రబాంగ్‌కు ఉత్తరంగా ఫ్రెంచి యూనియన్, వియత్‌మిన్ బలాలు భీషణంగా యుద్ధం చేస్తున్నవని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

రాజధానికి ఉత్తరంగా మెకాంగ్ నదిని దాటిన వియత్‌మిన్‌లకు, ఫ్రెంచి యూనియన్ బలాలకు మధ్య నేడు సంఘర్షణ జరిగినదని, హౌయ్‌గ్యాన్‌కు [illegible] ఉత్తర వియత్‌నామ్‌లో [illegible] ఫ్రెంచి కార్యాలయ [illegible] వియత్‌మిన్ [illegible] నష్టపడ్డదని ఈ ప్రకటన తెలుపుతున్నది.

లువాంగ్ ప్రబాంగ్‌కు అయిదుమైళ్ళ దూరంలో వియత్‌మిన్ సేనలు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 16 — లావోస్ రాజధాని నగరం లువాంగ్ ప్రబాంగ్‌కు అయిదు మైళ్ళ దూరంలో వున్న [illegible] ఫ్రెంచి స్థావరంపై తమ సేనలు క్రిందటి శనివారం దాడి జరిపినట్లు నేడు వియత్‌మిన్ రేడియో ప్రకటించింది.

పది నిమిషాలసేపు తీవ్రంగా పోరాటం జరిగినపిమ్మట అచ్చటి ఫ్రెంచి యూనియన్ [illegible] అక్కడ తమ సేనలకు ఆయుధాలు, మందుగుండు విశేషంగా పట్టుబడినవని ఈ ప్రకటనలో వివరించబడింది. [illegible] 14 మంది ఖైదీలుగా పట్టుబడ్డారట.

గృహిణికి కూడ అవసరమే



గృహములో వాస్తవముగా నమ్మకమైన విల్‌సన్ వాక్‌ఓఫిల్ ఫౌంటెన్ పెన్నులను వాడుట కొన్ని సమయములలో అవసరమై యుండును — జాబులు వ్రాయుటకు, ఖర్చు పద్దులను టూకీగా వ్రాసుకొనుటకు, లెక్కలను, బజారు జాబితాలు వ్రాసుకొనుటకు, ఇటి శ్రేష్ఠమైన పేనా ఒక దానిని ఇంట్లో వ్రాసుకొనుటకు సాధ్యము కలిగి ఉండండి.

విల్‌సన్ కలం: వాక్‌ఓఫిల్ - ఏరోఫిల్
ప్లంజ్ ఫిల్లర్
లెవర్ ఫిల్లర్
డ్రాపర్ ఫిల్లర్
దొరకును

Wilson VacOfil Pen
REGD.

విల్సన్ 'జూనియర్' వాక్‌ఓఫిల్ (ప్లాస్టిక్) అలాయ్ మొన పాళీతో రు. 3-12	విల్సన్ 'మేజర్' వాక్‌ఓఫిల్ (పెట్యలాయిడ్) ఇరిడియం మొనపాళీతో రు. 5-12	విల్సన్ 'డీలక్స్' వాక్‌ఓఫిల్ (పెట్యలాయిడ్) 14 క్యా. గోల్డు పాళీతో రు. 8-12	విల్సన్ 'అడ్మిరల్' వాక్‌ఓఫిల్ (పెట్యలాయిడ్) 14 క్యా. పెద్ద పైజా గోల్డుపాళీ రు. 12-8

Sole Distributors for India
KIRON & CO. LTD. 73-75, CHHIPI CHAWL, NEAR ZAVERI BAZAR, BOMBAY-2. BRANCHES IN CALCUTTA & MADRAS



నేడు కొంతంగా కనిపించిన బాధే రేపటికి కొంతంత ముదిరి దుఃఖకారణం కావచ్చు. భోజనానంతరం వచ్చే బాధలను ఎన్నడూ అశ్రద్ధ చేయకూడదు. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్‌తో వాటిని వెంటనే పారద్రోలండి. అతి మృదువైన ఈ పౌడరు కోమలమైన జీర్ణకోశానికి బాగా వశమును కలిగించి, ఆమ్లత్వాన్ని విరిచివేసి, బాధను నివారిస్తుంది. అనేక వేలమంది వారికి కావలసినంత ఆహారాన్ని ఇష్టంవచ్చినప్పుడు తిని, ఆనందంగా జీర్ణింపకొడానికి ఇది తోడ్పడింది. కాని, మీరు "Alex. C. Maclean" అనుసంతకం వున్న జగత్ ప్రసిద్ధమైనట్టి అసలైన వరుకునే జాగ్రత్తగా పరిశీలించి స్వీకరించాలి.



ఒక్క మోతాదు
వెంటనే నివారిస్తుంది
కడుపు నొప్పుల
కడుపు ఉబ్బరం
గుండె మంట
ఆమ్లత్వం, వికారం
అజీర్ణ సంబంధ మైనవి.

మెక్లీన్

బ్రాండ్ స్టమక్ పౌడర్ ఎల్లప్పుడు ఒక సీసాను అందు బాటుగా ఉంచుకొండి.

వ్యాపార వివరాలకు: జె. ఎల్. మోరిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్,
P. O. బాక్సు 6527, బొంబాయి. P. O. బాక్సు 387, కలకత్తా
P. O. బాక్సు 1370 మద్రాసు.

MSY-8-TEL

దినదినమునకు ఇంక స్వచ్ఛమైనటువంటియు, ఇంక మనోహరమైనటువంటియునైన చర్మము

కేడిల్‌తోగూడిన రెక్సోనాతో ఈ అద్భుతమైన మార్పును మీరు తెచ్చుకొంటారు

రెక్సోనాయొక్క కేడిల్‌తోగూడుకొన్న నురగను మీ చర్మముమీద మెల్లగా రుద్ది తరువాత కడిగివేయండి. మీ చర్మము దినదినమునకు ఇంక మృదువుగాను, ఇంక మెత్తగాను అగుటను మీరు చూస్తారు. మరియు మీరు క్రొత్త ఆకర్షణను తెచ్చుకొంటారు.

రెక్సోనా ఇది ఒక్కటే కేడిల్‌తో గూడిన సబ్బు

★ చర్మమును పోషించేటటువంటియు, చర్మమును మెత్తగాచేయునటువంటియునైన నూనెల ఒక ప్రత్యేక మిశ్రమమునకు రిజిస్టర్డ్ పేరు

రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్ వారి కొరకు ఇండియాలో తయారుచేయబడినది

R.P. 117-X72 TL

బాహుదానది ప్రాజెక్టు నిర్మాణం

శీఘ్రంగా అమలు పరచాలని రెవిన్యూ మంత్రికి విజ్ఞాపన

కవిటి, ఫిబ్రవరి 15 — రెవిన్యూ శాఖా మాత్యులు శ్రీ కడప కోటిరెడ్డిగారు 9 వ తేదీని రాత్రి సుమారు 11 గంటలకు శ్రీకాకుళంనుంచి కారులో ఇచ్ఛాపురం వచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జనాబ్ సాయుతుద్దీన్ సాహెబ్, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి. కె. వి. జగన్నాథంగారు తదితర ప్రముఖులు మంత్రికి, ఆయన సతీమణి శ్రీమతి కడప రామసుబ్బమ్మగారికి స్వాగతమిచ్చారు.

10 వ తేదీని పగలు 8 గంటలకు శ్రీ ఆకిసీల్లా నిరావు రెడ్డి (యం. ఎల్. ఏ.) గారి అధ్యక్షతను ఇచ్ఛాపురం డాక్ బంగాళాలో బహిరంగసభ జరుపబడింది. ఈ సభలో మంత్రికి ఇచ్ఛాపురం పంచాయతీబోర్డు తరపున చెయిర్మన్ జనాబ్ సాయుతుద్దీన్, తాలూకా, పట్టణ కాంగ్రెస్ సంఘాల తరపున తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి. కె. వి. జగన్నాథంగారు, కార్యదర్శి శ్రీ బి. నరసింహులుగారు సన్మానపత్రాలు చదివారు. బాహుదా ప్రాజెక్టును శీఘ్రంగా అమలుపరచాలని కోరారు. ఉద్దానం, కొళిగాం రోడ్డు మరమ్మత్తు చేయవలెనని, రైతుల భూములకు పరిహారం మిద్దవలెనని చెసినవారికి అమ్మకపు పన్ను తొలగించవలెనని, ఇచ్ఛాపురంలో డ్రైనేజి స్కీముకు డబ్బు మంజూరు చేయవలెనని, ఇచ్ఛాపురంలో ప్రసూతి ఆసుపత్రికి డాక్టరును వెంటనే నియమించవలసిందని, పలవంక నుంచి గొల్లగండి వరకు నున్న సముద్ర ప్రాంతమునకల "గొల్లామణి గెడ్డ" గెంటనే మరమత్తు చేసినపక్షంలో ముంపును బాధపోవుటయే గాక అదనంగా మరి 2 వేల ఎకరాలు బంజరు భూములు సాగులోకి వస్తాయని, తాలూకా బోర్డులు నిర్మించాలని, ఈ తాలూకాలో తివ్వానదీ ప్రాజెక్టు నెలకొల్పాలని, మద్య నిషేధాన్ని కటు దిట్టం చేయవలెనని, కొన్ని తాలూకాలో కొన్ని పోట్ల వైద్య సదుపాయాలు చేయవలెనని మంత్రిని కోరారు.

మంత్రి తగు రీతిని సమాధానమిచ్చారు.

తరువాత శ్రీమతి కడప రామసుబ్బమ్మ గారు ఆంధ్రదేశంలో గల వివిధ పార్టీల సిద్ధాంతాలను గురించి విపులంగా ఉపన్యసించారు. కాంగ్రెస్‌ను బలపరచవలెనని సభికులను కోరారు.

అనంతరం లొద్దపుట్టి శ్రీ ఆకి సీలాద్రి రావు రెడ్డి (యం. ఎల్. ఏ.) గారితో ఇచ్ఛాపురం మీదుగా కవిటి సాయంత్రం సుమారు 4 గంటలకు చేరుకున్నారు. రాజపురంలో గ్రామ ప్రజలు సన్మానించారు. వారితో శ్రీ యల్. లక్ష్మణదాసు (యం. యల్. ఏ.), శ్రీ బి. కూర్మన్న, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి, శ్రీ టి. యస్. గుప్తగార్లు తదితర స్థానిక నాయకులు కలరు.



ఆంధ్రప్రభ ప్రకటన

కడపజిల్లా, ముద్దనూరులో తనబాధ్యతమీద 16.2.54 నుండి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు శ్రీ టి. పి. లక్ష్మయ్య బదులు, న్యూస్ ఏజంటు, శ్రీ చవటపల్లి సుబ్రహ్మణ్యం శెట్టి ఏజంటుగా నియమింపబడెను.

శ్రీకాకుళంజిల్లా, బొబ్బిలిలో తన బాధ్యతమీద 15.2.54 నుండి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లను అమ్ముటకు శ్రీ రాచిరాజు బాపిరాజు బదులు బొబ్బిలి, వెలమపేటలోని న్యూస్ ఏజంటు, శ్రీ కోటగిరి గోపాలరావు ఏజంటుగా నియమింపబడెను.

కావలెను

తెల్గింగ్ పూరు (తెలంగాణ రైల్వే)లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, "ఆంధ్రప్రభ", "దినమణి", "దినమణికదిర్", వినంగప్రభ సచిత్ర వారపత్రిక" లను గొనదగు ఏజంటు కావలెను.

లను కూ చేసిరి. మేనేజరు,
"ఆంధ్రప్రభ", మద్రాసు.

'విద్యార్థిదశలో రాజకీయాల జోలికి పోతగదు'

మంత్రి శ్రీ కోటిరెడ్డిగారి హితవు

టెక్కలి, ఫిబ్రవరి 15 — "కమిటీ నియమించుకొండి. మీ ఉపాధ్యాయులు, మీ శ్రేయోభిలాషులు చెప్పినట్టు నడుచుకొండి. విద్యాభ్యాసం చేసే కాలంలో రాజకీయాలజోలికి పోకండి. జీవితంలో విద్యార్థిదశ అయాల్యమైనది. దేశమాత మీనుంచి ఎంతో ఆశ పెట్టుకున్నది. బతుకు తెరువుకోసం ఏదో ఒక ఆఫీసులో చేరి ఉద్యోగం చెయ్యటమే మీ విద్యాభ్యాసానికి లక్ష్యం కాదు." అని రెవిన్యూ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు 12వ తేదీ మధ్యాహ్నం యిక్కడ స్థానిక హైస్కూలులో శ్రీకాకుళం జిల్లా బోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర (యం. యల్. ఏ.) గారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ విద్యార్థులనుద్దేశించి చెప్పారు.

ఈ సందర్భంలోనే స్కూలుకు కొత్తగా నిర్మించబడ్డ నున్న 'బ్లాక్'కు రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారి సతీమణి శ్రీమతి రామసుబ్బమ్మగారు శంకుస్థాపన చేశారు.

ఉత్సవానికి శాసన సభ్యులు శ్రీయుతులు ఆర్. యల్. నరసింహం, యల్. యల్. దాస, హెచ్. యస్. డొర, కె. వెంకటనారాయణ, పి. సుబ్బయ్యగార్లు, సబ్ కలెక్టరు శ్రీ డబ్ల్యు. నరసింహరాజు, యస్. శేషగిరిరావు (జిల్లా ఇంజనీర్), కృష్ణమాచారి (శ్రీకాకుళం జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్ పర్సనల్ అసిస్టెంటు), బెండి కూర్మన్న, కోటగిరి సీతారామస్వామి, టి. యస్. గుప్తగార్లు పాల్గొన్నారు.

భవనానికి శంకుస్థాపన చెయ్యవలసిందిగా శ్రీ కృష్ణమాచారిగారు శ్రీమతి కడప రామసుబ్బమ్మగారిని కోరారు. సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కోటిరెడ్డిగారికి; శ్రీమతి రామసుబ్బమ్మగారికి సన్మాన పత్రాలు సమర్పించారు.

"స్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ వై. కృష్ణమూర్తిగారు స్కూలు కార్యక్రమాన్ని తెలియజేశారు స్కూలుకు ఆట స్థలం, యిప్పించవలసిందని, హాస్టల్ ఏర్పాటు చేయవలసిందని, స్కూలును కాలేజిగా మార్చవలసిందని కోరారు.

శ్రీమతి రామసుబ్బమ్మగారు తమ ఉపన్యాసంలో విద్యార్థులు, వినయ విధేయతలు నేర్చుకోవలసిందని, క్రమశిక్షణ అలవరచుకొనవలసిందని ప్రబోధించారు.

మంత్రి కోటిరెడ్డిగారు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొరగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఆయన గుణగణాలను ప్రశంసించారు. స్కూలుకు స్థలమిప్పించే విషయమై ఆలోచిస్తామన్నారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ డబ్ల్యు. నరసింహరాజుగారు వందన సమర్పణ చేశారు.

పంచాయితీలకు అధికారాలు, బాధ్యతలు

ఇతోధికంగా యివ్వదగునని మంత్రి శ్రీ కోటిరెడ్డిగారి అభిభాషణ

టెక్కలి, ఫిబ్రవరి 15 — పి సెంటు రోడ్డు నిర్మించడానికి, ప్రసూతి ఆసుపత్రి స్థాపించడానికి, శిశు సంరక్షణ కేంద్రాన్ని నెలకొల్పడానికి 50 వేల రూపాయలు అప్పు యివ్వవలసిందిగా టెక్కలి పంచాయితీ బోర్డువారు రెవిన్యూ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారికి 12 వ తేదీ పురమందు స్వాగత పత్రం సమర్పిస్తూ అర్థించారు. సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు కోర్టును శ్రీకాకుళంనుంచి టెక్కలికి మార్చవలసిందిగా కూడా కోరారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు వచ్చినవారిలో శ్రీమతి కడప రామసుబ్బమ్మ (మంత్రి శ్రీ కోటిరెడ్డిగారి సతీమణి) గారు, శ్రీ హెచ్. యస్. డొర (యం. యల్. ఏ.) శ్రీ పోతుల గున్నయ్య (యం. యల్. ఏ.) డబ్ల్యు. నరసింహరాజు (సబ్ కలెక్టర్) కూడా వున్నారు.

మంత్రి స్వాగత పత్రానికి సమాధానం చెబుతూ పంచాయితీ బోర్డుకు అప్పుతీర్చగల స్తోమతువుంటే అప్పు యిప్పించే విషయం ఆలోచిస్తామన్నారు.

పట్టణాలలోకి పల్లెలనుంచి హెచ్చు మంది వచ్చి నివాస మేర్పరచుకొనడంవల్ల పట్టణాలలో జన సమ్మర్దం ఎక్కువై పోతున్నదని, దీనిని నివారించడానికి పల్లెలలో పట్టణవాసపు సౌకర్యాలు కల్పించడం మంచిదని మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు చెప్పారు.

పంచాయితీలు పన్నులు ఏ విధంగా విధించవలసినో స్థూలంగా సూత్రాలు విధించతగునని, పన్నులు విధించడం, వసూలు చెయ్యడం రెవిన్యూశాఖకు అప్పగించవచ్చునని మంత్రి అన్నారు.

పంచాయితీలకు యితోధికంగా అధికారాలు, వాటితోపాటు బాధ్యతలు అప్పగించవలసేది తమ అభిమతమని ఆయన తెలియజేశారు. చిన్న పంచాయితీలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించరాదని కూడా తమ అభిప్రాయమని చెప్పారు. మునిసిపాలిటీలకు, పెద్ద పంచాయితీలకు మాత్రమే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించతగునన్నారు.

ఇటీవల నిపిలేశ్వరపురం మార్కెటింగ్ సొసైటీ గిడ్డంగి భవనాలకు సహకారశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు, ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారితో కలిసి ప్రారంభోత్సవం జరిపారు

ఆంధ్రదేశంలో చిన్న రేవుల అభివృద్ధి

ప్రభుత్వం యోచిస్తున్నదని మంత్రి శ్రీ విశ్వనాథం గారి అభిభాషణ

తెనాలి, ఫిబ్రవరి 15 — ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇక్కడికి శనివారం సాయంత్రం విజయవాడనుంచి వచ్చారు. ఆయనకు రహదారి బంగళా వద్ద జిల్లాకలెక్టర్ శ్రీ యస్. రమేశన్, దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ శ్రీ పి. వి. యల్. వి. ప్రసాదరావుగారు అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ యస్. వేణుగోపాలరావుగారు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు మిస్టరు వి. శేకర్, ఆంధ్ర ప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ యం. కామేశ్వరరావుగారు, మరి కొందరు స్వాగతమిచ్చారు.

స్థానిక సబ్‌కోర్టులో తెనాలి న్యాయవాదుల సంఘం తరపున సంఘం అధ్యక్షులు శ్రీ పి. హెచ్. శివరామయ్య చౌదరిగారు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

కోర్టులలో న్యాయవాదులు విలుచో డానికి కూడా తగిన స్థలం లేకుండా వున్నదని, చోటు లేని కారణంచేత ఎక్కువ పేపు న్యాయవాదులు నిలబడ్డం గౌరవప్రదంగా లేదని మంత్రికి విన్నవించారు. కోర్టులలో న్యాయవాదులకు ప్రత్యేక భవనం వుండాలని, పుస్తక మైన గ్రంథాలయం ఏర్పాటు చెయ్యాలని, కక్షిదారులు కూర్చోడానికి వసతి కల్పించాలని కూడా ఆర్థికమంత్రికి తెలియజేశారు. సబ్‌కోర్టు వున్న ఆవరణలోనే జిల్లా మున్సిఫు కోర్టు ఏర్పాటు చెయ్యవలసిందిగా అర్థించారు.

శ్రీ జి. రంగనాయకులు చౌదరిగారు మంత్రికి స్వాగతం చెబుతూ, తెనాలి మునిసిపల్ బాలికా పాఠశాలను స్వాధీనం చేసుకొని, దానిని కాలేజీగా మార్చదగునని సూచించారు. గుంటూరు జిల్లాలోని వాడరేవు, నిజాంపట్నం రేవులను అభివృద్ధి చెయ్యడం అవసరమని కూడా ఆయన చెప్పారు.

మంత్రి శ్రీ విశ్వనాథంగారు తన సమాధానంలో ఇలా చెప్పారు:

"న్యాయపాలనకు తార్కాణం తీర్పు లివ్వడమే కాదు. తీర్పులు చెప్పడంతో న్యాయం జరిగినట్లు భావించతగదు. న్యాయం ఏ విధంగా జరిగింది, కక్షిదారుడు తను న్యాయం పొందడానికి ఆది నుంచి తుదివరకు ఎట్టి విధానం అవలంబించవలసి వచ్చింది. అన్న విషయాలు కూడా చాలా ముఖ్యం. ఇందుకు అనుసరింపబడే కార్యక్రమం ఎటువంటి దన్న అంశం కూడా ప్రధానమే. ఈ విషయంలో బాధ్యత ఏ ఒక్కరిదో కాక ఈ శాఖకు చెందినవారందరిది."

మునసబు కోర్టుకు భవనాల నిర్మాణం విషయమై మంత్రి ప్రస్తావించి, కొంత కాలం ఓపిక పట్టవలసిందిగా పలకాలు యిచ్చారు. ఆంధ్ర ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థికంగా ఆయా పనులు కలుగు అనుకూల పరిస్థితిలో లేదని చెప్పారు.

తెనాలి న్యాయవాద సంఘం అధ్యక్షులు శ్రీ శివరామయ్య చౌదరిగారు తన సొంతఖర్చుతో న్యాయవాదుల సంఘానికి గది కట్టించి యివ్వడానికి అంగీకరించినందుకు మంత్రి అభినందించారు. అందుకు కావలసిన స్థలం పబ్లిక్ వర్క్సు శాఖావారి కానుకలతో సంప్రదించి యివ్వడానికి వాగ్దానం చేశారు.

గుంటూరు జిల్లాలోని చిన్న రేవులను అభివృద్ధి చేసే విషయమై ముచ్చటించి, ఆంధ్ర దేశంలోని చిన్న రేవులన్నిటిని అభివృద్ధి చెయ్యడానికి పెద్ద ప్రణాళిక ఒకటి ఆలోచనలో వున్నదని, నిజాంపట్నం, వాడరేవుల విషయమై కూడా శ్రద్ధ వహించబడగలదని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ విశ్వనాథంగారు శ్రీయుతులు ఎ. హెచ్. భావయ్య చౌదరి, యన్. రామయ్య చౌదరిగార్లను ఇంటర్వ్యూ యిచ్చారు. ప్రజాపార్టీ వర్కర్లను కలుసుకున్నారు.

తెనాలి మ్యునిసిపల్ శ్రీ యస్. వెంకటప్పయ్యగారు పట్టణంలో అభివృద్ధి ప్రణాళికలను అనుసరించి నిర్వహణకు స్థానికంగా నిధులు సేకరించడానికి అనుమతించవలసిందిగా మంత్రిని కోరారు. ఆయన...

ప్రస్తుత ధాన్య సేకరణ విధానం: రైతుల ఆందోళన

మంత్రులకు తాడేపల్లిగూడెం రైతుల విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 13 — ఆంధ్ర ప్రభుత్వ నూతన ధాన్యసేకరణ విధానం పట్ల తమ తీవ్ర ఆందోళన తెలియజేస్తూ స్థానిక వాణిజ్య మండలివారు నిన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి, సేద్య విద్యాయమంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారికి విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు. విజ్ఞప్తి పత్రాలలో ఇలా తెలియజేశారు:

"ప్రభుత్వం ఇటీవల ఆహారవిధానం విషయమై ప్రవేశపెట్టిన చట్టంవల్ల 8 ఎకరాలు కల ప్రతివ్యాపారి 400 మణుగుల ధాన్యంగాని, 300 మణుగుల బియ్యంగాని ఖరీదు చేసినచో నూటికి 40 వంతులు ప్రభుత్వ సేకరణ కింద ఇవ్వవలసి వున్నది. అందుచేత వర్తకులంతా ద్వితీయ మే గాక సరైన ధరలకు ధాన్యం, బియ్యం ఖరీదు చేయలేకపోతున్నారు. ఈ నూతన విధానం చాలా అసంతృప్తికరంగా వున్నది.

"ఈ సంవత్సరం పంట నిరుకుంటే కృత్యంగా పండుటచే ధరలు పడిపోతినవి. వర్తకులవల్ల రైతును నష్టము కలుగవచ్చునని ప్రభుత్వం భావించి, వచ్చిన ధాన్య సేకరణ విధానాన్ని అయిలపరుస్తూ, మదరాసు ప్రభుత్వానికి 2 లక్షల టన్నులు సప్లయి చేయుటకు వాగ్దానమిచ్చింది. దానికి మిల్లర్లను సేకరణ ఏజెంటుగా నియమించింది. కాని, ప్రభుత్వపు రేటుకు రైతులు ధాన్యం అమ్మకుండా ఎక్కువ ధరకు వేచి వున్నారు. అందుచే ప్రభుత్వం అమలులోనికి తెచ్చిన నిర్బంధ ధాన్యసేకరణ ప్రకారం ప్రతి పది యకరాలకు మించిన రైతు ఒకటికి 2 బస్తాల చొప్పున ప్రభుత్వానికివ్వవలెను. కావున మద్రాసు కివ్వవలసిన 2 లక్షల టన్నులు ఇవ్వవచ్చునని భావించుచున్నది.

"కాని, వర్తకులు తాము కొన్న ధాన్యంలో నూటికి 40 వంతులు ఇవ్వడంలో న్యాయం లేదు. 2 లక్షల టన్నుల కోటాను సేకరించే ధాన్యం చాలదనుకొన్నప్పుడు యకరానికి 2 బస్తాలకంటే పెంచుకొనవచ్చు. కాని, ప్రభుత్వ సేకరణకు ధాన్యం అమ్మిన అంతరం రైతు అమ్మగా ఖరీదు చేసిన వర్తకుడు నూటికి 40 వంతులివ్వవలెను అనుట అన్యాయమని విజ్ఞాపన చేసుకొంటున్నాము. మా విజ్ఞప్తిని న్యాయదృష్టితో పరిశీలించి పరిష్కరించమని ప్రార్థిస్తున్నాము."

విజ్ఞాపన పత్రమును శ్రీయుతులు వలంపు గున్నేశ్వరరావు, వెలగల దానిరెడ్డి వగైరా వర్తక ప్రముఖులందరూ మంత్రికి సమర్పించారు.

చీరాల, ఫిబ్రవరి 8 — మొన్న మహోదయ పుణ్యపర్వదినానికి అనేక లక్షల మంది యాత్రికులు వాడరేవువద్ద సముద్రంలో స్నానం చేయడానికి వచ్చారు.

బాపూజీస్మారక సంఘంవారు, పేరాల ఆంధ్రరత్న మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు యస్. రమణారావు, శంఖు పేరయ్య గార్ల నాయకత్వమున యాత్రికుల సౌకర్యార్థమై ప్రశంసనీయమగు సేవ చేశారు. శంఖు పేరయ్యగారు, తదితరులు వారి సేవలో తప్పిపోయిన సుమారు 3 ఏండ్ల లోపు బాల బాలికలు 60 మందిని తల్లిదండ్రులకు అప్పజెప్పారు. రు. 100/-ల విలువగల పోయిన వస్తువులు తెచ్చి యిచ్చారు.

విషయమై ఆలోచిస్తానని మంత్రి అన్నారు.

మంత్రి శ్రీ విశ్వనాథంగారు ఆ సాయంత్రం స్థానిక కళాశాలలు సందర్శించారు. అక్కడ ఆయనకు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వేదవ్యాస శ్రీరాములుగారు స్వాగతమిచ్చారు. కాలేజీకి టిక్కెటుమంజూరు చెయ్యవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

తరువాత మంత్రి కేదీయ యూనియన్ ఒక విందు కుటీరం సందర్శించారు. అక్కడ ఆయనకు బాలరాజు మహర్షి స్వాగతమిచ్చారు.

శ్రీ యం. బాబూరావుగారు మంత్రికి ... సమర్పించారు. ... మంత్రి అర్థం చేశారు.

అనంతపురంజిల్లాలో 500 ఎకరాల భూదానం

త్వరలో కడపజిల్లాలో ప్రచారకుల పర్యటన

కర్నూలు, ఫిబ్రవరి 15 — ఆంధ్రదేశ భూదాన యజ్ఞసమితి సంచాలక్ శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డిగారు ఇలా వ్రాస్తున్నారు.

"జనవరి 26 వ తేదీనుంచి సమితి సభ్యులు అనంతపురం జిల్లాలో పర్యటన జరిపారు. ఈ సందర్భంలో 500 యకరాల భూమి సేకరించబడింది. భూదాన యజ్ఞసమితి సభ్యులు అనంతపురం, హిందూపురం, మడకశిర, పెనుగొండ ధర్మవరం, తాడిపత్రి గుత్తి, గుంతకల్లు తాలూకాలలో పర్యటించి, బహిరంగ సభలలో ఉపన్యసించారు.

"ఫిబ్రవరి 21 వ తేదీనుంచి కడపజిల్లాలో పర్యటన ప్రారంభం అవుతుంది. ఈ పర్యటనలో శ్రీయుతులు ప్రభాకర్ జీ, స్వామి సీతారామ్, సుబ్రహ్మణ్యం, నేని వెంకట నలపతి, రామానందయోగి, బాలరాజు మహర్షి, చెరుకువాడ వెంకటనరసింహంగార్లు పాల్గొంటారు.

"కడప జిల్లాలో 10 వేల యకరాల భూమిని సేకరించాలని నిశ్చయించబడింది. నిర్మాణ కార్యకర్తలందరు, భూస్వాములు ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కడపజిల్లాలో పర్యటన కార్యక్రమం ఇలా ఉంది: ఫిబ్రవరి 23 తలమంచి, పడ్డిరాల. తొడేయుస్, జమ్మలమడుగు ఫిబ్రవరి 24 ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25 పులివెందల, ఫిబ్రవరి 26 యూ చేస్, ఫిబ్రవరి 27 బద్వేల్, ఫిబ్రవరి 28 పోరుమామిళ్ళ కలశపాడు."

కడప జిల్లాలో భూదానయజ్ఞ యాత్ర

అనంతరాజంపేట, ఫిబ్రవరి 11 — ఈ నెల 4 వ తేదీనుండి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రావుల సుబిరెడ్డిగారు, అనంతరాజంపేట వాసులు శ్రీ వి. సీతబ్రహ్మం, సున్నపు కొండారెడ్డి శేషశర్మ మున్నగువారు, కడప తాలూకాలో శ్రీ జాకీర్ ఖాన్ రామచంద్రరావుగారితో కలిసి సూదవారిపురం, రామరాజుపల్లె, ఛాకరాపేట, చింతకొమ్మ దిన్నె మున్నగు గ్రామాలు వెళ్ళి, భూదానయజ్ఞాన్ని గురించి తెలియజేశారు. కొందరు భూస్వాములు భూమిని దానం చేయడానికి అంగీకరించారు. సిద్ధవటం తాలూకాలో కూడా ప్రచారం సలిపారు. శ్రీ వెంకటసుబ్బయ్య (యం. యల్. ఏ) గారుకూడా ఈ ఉద్యమంలో తోడ్పడ్డారు.

కమలాపురం తాలూకాలో ఏకరకట్ట, ఉప్పలూరు, కోడూరు గ్రామాలలో, ఈ ప్రచారం జరిగింది తెలియజేశారు. ప్రొద్దుటూరు తాలూకాలో కూడా ప్రచారం గావింపబడింది. ఈ వారిమూడురోజుల ప్రచారంలో సుమారు 12 వందల ఎకరాలు సేకరింపబడగలవని అంచనా వేయబడింది. ఈ భూదానయజ్ఞ యాత్ర బృందం ఇకనే తాలూకాలో ప్రచారానికై వెళ్ళారు.

కడప, కృష్ణా జిల్లాలలో రోడ్ల ఏర్పాటు

కర్నూలు, ఫిబ్రవరి 13 — గుంటూరు జిల్లాలోని తెనాలి తాలూకాలోని అంగలకుదురు గ్రామంలో, ... తాలూకా ... గ్రామాలకు గృహవసతి ... భూములు స్వాధీనం చేసుకొనటానికి ... ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

కడపజిల్లా ... తాలూకా ... రోడ్డు ... కృష్ణాజిల్లా ... తాలూకా ... భూములు స్వాధీనం చేసుకొనడానికి కూడా ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

కర్నూలు మ్యునిసిపల్ ఇంజనీరుల మధ్య వివాదం

ఇంజనీరును బదిలీచేయాలని సూచిస్తూ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

కర్నూలు, ఫిబ్రవరి 15 — కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ ... మునిసిపల్ ఇంజనీరు ... రావుగారిని బదిలీ చేయాలని ఆంధ్ర ప్రభుత్వానికి సూచిస్తూ తీర్మానించింది.

మునిసిపల్ చెయిర్మన్ ... సింహారెడ్డి, మునిసిపల్ ఇంజనీరు ... వెంకటేశ్వరరావుగార్ల మధ్య ... చెలాయించవలసిన అధికారాలను గురించి భేదాభిప్రాయం ఏర్పడటం మూలంగా ఈ చర్య తీసుకోబడినట్లు తెలుస్తున్నది.

మునిసిపల్ చెయిర్మన్ పట్ల ఈ రోజగి అహంకారంతో అవిధేయంగా ఎన్నసారి చాడని మునిసిపల్ కౌన్సిల్ పరిగణించింది. సమావేశానికి హాజరైన 22 మంది సభ్యులు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు. మునిసిపల్ చెయిర్మన్ సమావేశంలో పాల్గొనలేదు. వైస్-చెయిర్మన్ సభా వేశాన్ని నిర్వహించారు.

మునిసిపల్ కౌన్సిల్‌కు చెయిర్మన్ ఒక లేఖ వ్రాశారు. ఈ లేఖలో ఆయన ఇలా తెలియజేశారు:

"ఫిబ్రవరి 11 వ తేదీని నేను నాలుగు రోడ్లు సందర్శించడానికి వెళ్ళాను. అక్కడ జరుగుతున్న మరమ్మత్తుల గురించి ఫిర్యాదు చేయగా పరిశోధించడానికి వెళ్ళాను. నేను పాతబస్తీని పరీక్ష చేయడానికి ఇంజనీరు అర్థించారు. ఆ ప్రదేశానికి రావడానికి ఆయన నిరాకరించారు. ఆయన నిరాకరించడానికి కారణం చెప్పారు. వారి దగ్గర నుంచి హాజరు పట్టీని ఇంజనీరు ... ఇవ్వమని ఇంజనీరును కోరాను, వారు ... ఆయన ఇదివరకు మునిసిపల్ కౌన్సిలర్లు ... హాజరు పుస్తకాలు కూడా ... ఉన్నారు."

ఈ పరిస్థితిని వివరిస్తూ, ఇంజనీరు ఇలా ప్రకటించారు: "ఈ సకాలంగా హాజరు పట్టీని తీసుకొనడంవల్ల ఇక్కడ జరుగుతున్న పనిలో ప్రతిబంధకం ఏర్పడగలదని నేను చెయిర్మన్‌కు వినయపూర్వకంగా విజ్ఞప్తిచేశాను. ఈ పనికోసం ప్రత్యేకంగా నియమింపబడిన వ్యక్తులు ఉన్నారని చెప్పాను. అయితే అప్పుడు చెయిర్మన్ తన అధికారం లాగబడి నేను ప్రవర్తించాలని ఆదేశించారు. అప్పుడు నేను చెయిర్మన్ సక్రమంగా వ్యవహరించాలని సూచించాను."

ఆ సంఘటన కార్యక్రమానికి మునిసిపల్ చెయిర్మన్, కౌన్సిలర్లు అక్షతులుగా వున్నారని, ఇంజనీరు ఈ సందర్భంలో కమిషనర్‌కు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

ఇంజనీరును బదిలీ చేయాలనే తీర్మానాన్ని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. కమిషనర్ నివేదిక వచ్చేవరకు ఈ విషయాన్ని నిలిపి ఉంచాలనే సవరణ త్రోసివేయబడింది.

విద్యుచ్ఛక్తి సంస్థల స్వాధీన చట్టం

హైకోర్టు రద్దుచేసిన పర్యవసానం: ఆంధ్ర ప్రభుత్వం యోచన

కర్నూలు, ఫిబ్రవరి 16 — మద్రాసు విద్యుచ్ఛక్తి సంస్థల (స్వాధీన) చట్టం 1949 చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడంవల్ల తలెత్తిన సమస్యలను గురించి ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు పరిశీలించుచున్నవి.

... అమలులో వున్న ఇండియా ... 1935 లోని 104 వ సెక్షన్ ... విద్యుచ్ఛక్తి కారాలను విని యోగించి ... ఎలక్ట్రిసిటీ సంస్థలను స్వాధీనం చేసుకొనడానికి అనుమతి ఇవ్వలేదన్న కారణంతో సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఈ చట్టం కింద, మద్రాసు రాష్ట్రం ... విద్యుచ్ఛక్తి సంస్థలను స్వాధీనం చేసుకొన్నది. మరికొన్నింటిని స్వాధీనం చేసుకొనే ప్రయత్నంలో ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలున్నవి.

చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన చట్టం వంటి దానిని తిరిగి శాసనంగా ఆమోదించే పరిస్థితులలో చిన్న ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పు ఉభయ ప్రభుత్వాలకు వర్తిస్తుంది కనుక, ఉభయ ప్రభుత్వాలు తీసుకొనగల చర్యలు ఒకే విధంగా వుండగలవని ప్రభుత్వ ప్రతినిధి యొకరు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రాప్తి పొందినచోటం ఆంధ్రప్రభుత్వం పరిశీలించున్నదట కూడా.

(8 వ కాలం తరువాయి)

కార్యక్రమం; 9.30 ఘంటసాల వెంకటేశ్వరరావు — ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి ... 9.50 (స్థా. కే); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ : 411.0 మీటర్లలో ఉ॥ 6.55 కే; 7.0 తె. వా; 7.15 క. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్ (గా; 7.45 ముంతాజ్ ప్రధాన్ (ఫ్లు); 8.0 (ఆం. హిం. వా; 8.30 భోంసూకులక్ష్మి ఖ; మ॥ 12.30 కే; 1.0 కే; 1.50 తె. వా). సా॥ 5.30 ముంతాజ్ ప్రధాన్ (ఫ్లు); 5.45 ఎక్. జి. దివాన్ (సి; 6.30 కే; 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గాయనీమ — "సారంగంలో పురుకలు"; ఆహ్వానము లేని అతిథి — ప్రసంగం, భాగి నారాయణమూర్తి; 7.0 తె. వా; 7.15 గాయనము — గీతావళి: డి. సుశీల, డి. త్రిపురసుందరి; విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 సబురుకు నాటకకర్త: ధన్వంతరి కృష్ణమాచార్యులు — ప్రసంగం, ఎక్. వి. ఎస్. వెంకటాచార్యులు; 8.15 డి. సుశీల, డి. త్రిపురసుందరి; 8.30 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్ (గా; 9.0 ఆం. ఈ. వా; 9.30 ఎక్. జి. దివాన్ (సి); 9.45 భోంసూకులక్ష్మి ఖ; 10.15 ఎక్. జి. దివాన్ (సి); 10.30 ప్రసార సమాప్తి.

రేడియో

(ఫిబ్రవరి 19, శుక్రవారం)

విజయవాడ : 357.1 మీటర్లలో ఉ॥ 6.55 ప్రారంభం; 7.0 (తె. వా; 7.15 మద్రాసు విరతి; 7.30 మద్రాసు వరకే; 8-0 ఆం. వా; మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు — రాజవంశములు: కర్ణాటకనవాబులు — ప్రసంగం, వై. విఠల్ రావు; సంగీతపాఠం; 1.0 మద్రాసు విరతి; 1.30 మద్రాసు వరకే; 1.40 (హిం. తె. వా. 2.0 మద్రాసు విరతి; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు-సైంటిఫిక్ వ్యాక్సీన్ ... — ప్రసంగం, డాక్టర్ వి ఎస్. శర్మ; హిందీ పాఠం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు — జాగ్రతి, కుశలం, మర్యాద: ప్రయాణం చేయ్యాన్న పద్ధతు — ప్రసంగం, మాలతీ చందూర్; పాటకథ: కోతి, జున్నుముక్క; శరీర శాస్త్రము: రక్తసంచార మండలము — డాక్టర్ ప్రసంగం; సా॥ 5.30 బాలిక త్రి లాలాజీ రావు (వా; 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 కే; 6.30 గ్రామసుల కార్యక్రమం — చూకాకిడ్డగుడ్డులు. సీలాటి రేపు: (స్త్రీలకు); వెన్నెలపథం; ఖాంపకేతం; ముచ్చటలు, కమ్మతుడులు; పాలేరు పరిశీయను ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా; 7.15 గ్రామసుల కార్యక్రమం — రంగుల రామప్ప, గిరిజ: పిలుపు పాల — బాల ప్రపంచ వార్తలు. పద్యాలు — బాలవర్తి రాజు, బుర్రకథ వివ్వాహం: తిప్పుదేవి సాధు అమ్మ; 7.30 ఆకాంతి: నాటిక — రచన: విజయూరి శివరామారావు: 7.45 (స్థా. కే); 8.0 శ్రీ వెంకటేశ్వర శాస్త్రి (గా; 8.30 త్రిపురనేని శ్రీరామమూర్తి (వ; 9.0 ఆం. వా; 9.15 వాద్యబృందం; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఏ : 311.3 మీటర్లలో ఉ॥ 6.55 ప్రారంభం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 వి. మాలతి (గా); 8.0 (ఆం. వా); మ॥ 1.30 కే; 1.40 (హిం. వా; 1.50 కే; 4.30 (కే); సా॥ 5.30 ఎస్. రంగనాయకి (గా; 6.0 (ఆం. వా) — స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు ఆం; 6.15 వి. సోమసుందరం; 7.0 స్థా. కే; 7.30 కే; 7.45 కే. బృంద, టి. ముక్త (గా), అభిరామసుందరి (వ), కో. యంబత్తూరు ఎక్. రామస్వామి (మృ); 9.0 (ఆం. వా; 9.30 ప్రసంగం (ఆం); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి : 270.3 మీటర్లలో ఉ॥ 7.0 తె. వా; వాతావరణ సూచన; 7.15 (కే); మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (కే); 1.30 (ఆం. వా; 1.40 (కే); 1.50 (తె. వా); 2.0 నిలయ విద్వాంసుడు వ; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (కే); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల

(మిగతా 7 వ కాలంలో)

వైభవోపేతంగా త్యాగరాజ ఉత్సవాలు

చీరాలలో

చీరాల, ఫిబ్రవరి 8 — చీరాల వెంకటూరు పంతులుగారి యింటిముందు వేసిన విశాలమగు పందిరిలో రాజమండ్రి కళాభివర్ధనీ పరిషత్ అధ్యక్షులు, బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతన గత శుక్రవారం మొదలు బుధవారం వరకు శ్రీ త్యాగరాజ, నారాయణదాస, మహాత్మాగాంధీ వార్షికోత్సవాలు జయప్రదంగా జరుపబడినవి. సభలో మైక్ ఏర్పాటు చెయ్యబడింది. మొదటి రోజున త్యాగరాజ, నారాయణదాస్, గాంధీ పటాలు ఊరేగించబడినవి.

సభాధ్యక్షులకు, పేక్షకులకు గాయక వాద్య మండలి తరపున మండలి సంయుక్త కార్యదర్శి శ్రీ కూర కొండమూరి వరదాచార్యులుగారు స్వాగతం చెప్పారు. ఆంధ్రదేశములో సుప్రసిద్ధ భాగవతాచార్యులు, పండితులు, గాయకులు, పాల్గొన్నారు. శ్రీయుతులు వజ్ఝా సత్యనారాయణశాస్త్రి, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, జమ్మలమడక మాధవరామశర్మ, ... వెంకట్రామశాస్త్రి, శ్రీమతి గురుప్రసాద ఇందుమతీదేవి, ... రామయ్యగారు, పోతుకూచి వెంకటాచల శాస్త్రి, ... శ్రీమతి ... లక్ష్మీ ... పోతుకూచి ... కాశ్రీ ..., పులియ ... చీరాల ... గార్లు, తదితరులు ఉత్సవాలలో పాల్గొన్నవారిలో ముఖ్యులు.

త్యాగరాజ ఉత్సవాలు జయప్రదంగా సాగుటకు తోడ్పడినవారలకు, వాద్యకులకు మండలి అధ్యక్షులు శ్రీ ... నాయుడు ... గారు ... అర్పించారు. ఈ ఉత్సవాల ... గా జరుపుటకు ... మండలి కార్యదర్శి శ్రీ ... చీరాల వెంకటూరు గారు వారలకు, ... లకు విజ్ఞప్తి గావించారు. ... ఏర్పాటు ... మండలి ... ప్రసార సమాప్తి ... సమాప్తి చేయబడినది.



కావలెను

స్క్వేర్‌వర్త్ నగదు రశీదులు

స్టాకు చేయుటకు

అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను

కమీషన్ 10%

సొమ్ము ముందుగా పంపవలెను

నెకమునకోవహా ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీ యార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.

స్క్వేర్‌వర్త్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ సి. ఆర్.,

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్ మద్రాసు-2

సమష్టి ప్రయోజన సాధనకు కృషి

నర్సరావుపేటలో ముఖ్యమంత్రి హితవు

నర్సరావుపేట, ఫిబ్రవరి 14—ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఈ రోజు ఉదయం పది గంటలకు విజయవాడనుంచి వచ్చారు. శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు పంతులు గారిని దర్శించి మాట్లాడారు. తర్వాత చెయిర్మన్ శ్రీ నాగసరపు కృష్ణమూర్తి, కౌన్సిలర్లు శ్రీయుతులు జె. ఎ. నరసింహం, పి. జగన్నాథం గార్లు, స్థానిక పత్రికా విలేకరులు ముఖ్యమంత్రితో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు.

శ్రీ జె. అప్పల నరసింహంగారు మంత్రి గారికి గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోని కొన్ని తాలూకాలను కలిపి ఒక జిల్లాగా ఏర్పాటుచేసి, వెనుకబడిన ప్రాంతం క్రింద పరిగణించి దీనిని ప్రభుత్వం అభివృద్ధి పరచాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ మునిసిపాలిటీకి సంబంధించిన అనేక విషయాలు మనవి చేస్తూ పట్టణమునకు తాత్కాలిక, శాశ్వత నీటి ప్రణాళికల ఆవశ్యకతను గురించి చెప్పి, ప్రభుత్వ సహాయం కొంత విజ్ఞప్తి చేశారు.

నూతన జిల్లాలో ఫుంతగల ప్రదేశములను చూపించగల పటాన్ని ముఖ్యమంత్రికి యిచ్చారు.

ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, నూతనరాష్ట్రం పురోభివృద్ధికొరకు స్వార్థ రహితంగా అందరు కృషిచేయవలసిందని అశేష ప్రజానీకం అభివృద్ధి కాంక్షించే స్నేహపూర్వక ఆదేశం ప్రకారం తాము ఈ పదవిలోకి ప్రవేశించానని చెప్పారు.

12వ తేదీన నెల్లూరులో శ్రీ సంజీవరెడ్డిగారు మద్యనిషేధంపై వెలిబుచ్చిన అభిప్రాయం పంతులుగారి దృష్టికి తేగా ఆయన ప్రభుత్వానికి ఒక నిర్దిష్టమైన విధానం కలదని, వ్యక్తిగతాభిప్రాయాలతో ప్రమేయం లేదని, సంజీవరెడ్డిగారు కూడా మొదటినుంచి ఎంతో పరోద్ధ్యతితోను, సద్భావముతోను నడుస్తున్నారని, కాగా కేవలం పత్రికా ప్రకటనపై ఆధారపడి ఏవో చెప్పరాదని, పత్రికలవారు వార్తలు ప్రకటించడంలో ప్రజలలో కొంచెం చికాకు కలిగిస్తున్నారని అన్నారు.

తర్వాత మంత్రి అభివృద్ధి ప్రణాళికలను గురించి మాట్లాడుతూ ఆంధ్రకు ఈ చివరి నుంచి ఆ చివరివరకు కొన్ని కోట్ల రూపాయలతో ఎన్నో ప్రణాళికలు అమలు జరుపబోతున్నామని అవి పూర్తి అయితే ప్రజలకు కరువులనేవి వుండవని అన్నారు. పంతులుగారు మధ్యాహ్నం స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారి ఆతిథ్యం స్వీకరించి సాయంత్రం ... గంటలకు ఒంగోలు మీదుగా కర్నూలుకు వెళ్లారు.

శ్రీ చిదంబరనాథ మొదలియార్ మృతి

ప్రసిద్ధ తమిళ విద్వాంసుడు

తెన్ కాశి, ఫిబ్రవరి 16—సుప్రసిద్ధ తమిళ విద్వాంసులు, కంబరామాయణంపై పెక్కు విమర్శ గ్రంథాలు రచించినవారు అయిన శ్రీ టి. కె. చిదంబరనాథ ముదలియార్ తమ 73వ ఏట నేడు కుర్తాలంలో కీర్తిశేషులయ్యారు.

ఈయన మాజీ విద్యాశాఖా మంత్రి శ్రీ కుమారస్వామి రెడ్డియార్ కాలంలో జస్టిస్ పార్టీవారు. మొదటినుంచి కూడా తమిళ సాహిత్యానికి సేవ చేసినవారు. ఈయన తన కుమారుడు శ్రీ తీతాంప్పన్(?) కాలధర్మం చెందిన తర్వాత కుర్తాలంలో స్థిరనివాసం ఏర్పరచుకుని సాహిత్యారాధనకే జీవితం వినియోగించారు. ఈయన రచించిన కంబరామాయణం విమర్శ గ్రంథం గడచిన అక్టోబర్‌లో ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి అధ్యక్షతన జరిగిన సభలో ప్రచురించబడింది.

గవర్నర్ శ్రీ ప్రకాశ మున్నగువారు ఈయన కాలధర్మానికి సంతాపం ప్రకటించారు.

కడప జిల్లాలో శివరాత్రి ఉత్సవాలు

యాత్రికులకు ఆరోగ్యశాఖాధికారి హెచ్చరిక

కడప, ఫిబ్రవరి 16—కడప జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సి. రామచంద్రరావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"ఈ సంవత్సరం మార్చినెల మొదటి వారంలో, కడప జిల్లా బద్వేలి తాలూకా కిందిమల్లాయపల్లెలోను, రాజంపేట తాలూకా అత్తిరాల గ్రామంలోను శ్రీమహాశివరాత్రి వుత్సవం, రాయచోటి తాలూకా అనంతపురం గ్రామంలో గంగమ్మజాతిర జరుగుతాయి. మన మూడు ప్రక్కల జిల్లాలలోను, మన రాష్ట్రంలోని కొన్ని తదితర ప్రాంతములలోను, కలరా వ్యాధి వుంది. ముందు జాగ్రత్తగా వుత్సవాలకు రాదలచినవారు ప్రయాణపు దినమునకు కనీసం ఏడు రోజులు ముందుగా, తమ గ్రామంలో ప్రజారోగ్య శాఖోద్యోగులవద్ద కలరా సూది మందు ఇంజక్షను వేయించుకొని, సర్టిఫికెట్టు పొంది తమ వెంట తెచ్చుకోవలసినదిగా ఇందు మూలంగా హెచ్చరించడమైనది."



మద్రాసులోని వివేకానంద కాలేజి తెలుగు విద్యార్థి సంఘం ఈ సంవత్సరానికి జరిపిన తుది సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉపన్యసించారు

చేతిపనులలో శిక్షణ

గ్రామాలలో సంచార శిక్షకులను నియమించాలని నిజాం మంత్రి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 16—హైదరాబాద్ వాణిజ్యపరిశ్రమ శాఖా మంత్రి శ్రీ వినాయక్ రావ్ విద్యాలంకార్ నేడిక్కడ గ్రామపరిశ్రమ శిక్షణ కేంద్రంలో కొత్తశాఖలకు ప్రారంభోత్సవం జరుపుతూ, కుటీరపరిశ్రమల అభివృద్ధి విషయంలో మనం సంతృప్తిపడడం తగదని, కుటీరపరిశ్రమలలో తయారయ్యే వస్తువుల నాణెం పెరగడానికి ప్రయత్నించనంతవరకు వాటి మనుగడకు ప్రభుత్వ సహాయం కోరడం వ్యర్థమని హెచ్చరించారు.

చేతితో చేసిన వస్తువులు చూడడానికి మాత్రమే కాక, మన్నికకూడా బాగా రావాలని, అంతేకాక అవి గిరాకీతో అమ్మడం కూడా అవసరమని అన్నారు. మిల్లులను రద్దుచేయాలని కొన్ని రకాలు చేతి పనులకు ప్రత్యేకించాలని కోరడం ప్రయోజనకరం కాదని అన్నారు. ఈ యంత్ర యుగంలో ఇలా కోరడం హాస్యాస్పదమన్నారు.

కుటీర పరిశ్రమలవారు వాద వివాదాలను మాని, తమ వస్తువుల గుణగణాలను అభివృద్ధి పరచే ఆధునిక పరికరాలను వాడాలని, కుటీర పరిశ్రమల విషయంలో జపాన్ వారు అవలంబిస్తున్న విధానాలను అనుసరించాలని సలహా ఇచ్చారు. జపాన్‌లో ప్రతి కుటుంబం ఒక రకం సరకులను తయారుచేస్తూ కార్మిక సమస్యలు రాకుండా చేస్తున్నదన్నారు.

హైదరాబాద్ రాష్ట్రంలో యంత్ర సహాయంతో నడుపబడే పరిశ్రమలసరసనే కుటీర పరిశ్రమలు అభివృద్ధి అయ్యేవిధంగా ప్రణాళికను సిద్ధపరచాలని ఆయన సూచించారు. ఈ విషయమై గ్రామ పరిశ్రమల శిక్షణ కేంద్రం తీవ్రంగా ఆలోచించాలని ఆయన అన్నారు.

శిక్షణ పొందినవారు గ్రామప్రాంతాలలో పర్యటన జరిపి, అక్కడి చేతిపనులవారికి అభివృద్ధికరమైన విధానాలను తెలుపడానికి సంచార వ్యాసు సర్వీస్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.

సమావేశం ప్రారంభంలో వాణిజ్య పరిశ్రమశాఖ డైరెక్టర్ శ్రీ కె. విద్యాసాగర్ మంత్రికి స్వాగతం చెబుతూ, ఈ శిక్షణకేంద్రాన్ని క్రమంగా సెంట్రల్ పాలీటెక్నిక్ పద్ధతిని సంపూర్ణ సంస్థగా రూపొందించడం ప్రభుత్వం వుద్దేశమన్నారు.

ఈ సమావేశానికి వాణిజ్య పరిశ్రమ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ విరూపాక్షప్ప, కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగం, మున్నగువారు హాజరయ్యారు.

వాణిజ్య, పరిశ్రమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్. వి. రావ్ గారి వందన సమర్పణతో సమావేశం సమాప్తమైంది.

శ్రేయోరాజ్యస్థాపన

నెక్కొండలో శ్రీ మహాదేవసింగ్‌గారి వివరణ

నెక్కొండ, ఫిబ్రవరి 11—"పరిపూర్ణ ప్రజాస్వామిక వ్యవస్థను నెలకొల్పి గ్రామ శ్రేయోరాజ్యాన్ని స్థాపించటానికి ప్రజా-సోషలిస్టుపార్టీ ఒక్కటే సమర్థమైంది." అని సంస్థాన మజ్దూర్ సంఘ నాయకులు శ్రీ బి. యస్. మహాదేవసింగ్ గారు నేడిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో చెప్పారు.

నెక్కొండ ఫిర్కా ప్రజా-సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పాటు చేయబడిన ఈ బహిరంగ సమావేశానికి దాదాపు 3000 మంది ప్రజలు, 50 మంది ప్రతినిధులు ఫిర్కాలోని ఇతర గ్రామాలనుంచి వచ్చారు. శ్రీ ఏపూరి కృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ మహాదేవ సింగ్ తమ ఉపన్యాసంలో నిజమైన ప్రజాస్వామికం ప్రజల చేతులలో పరిపాలన ఉన్నప్పుడే సాధ్యమౌతుందని, అందుకు పంచాయతీలను స్థాపించి, పరస్పర సహకారం ద్వారా, గ్రామ సంపదలో ఎక్కువభాగం గ్రామాభ్యుదయ కార్యక్రమాలకు వినియోగించడం ద్వారా కిసాన్ మజ్దూర్ ప్రజాపరిపాలనను ఏర్పాటుచేయుటే పి. యస్. పి. లక్ష్యమని అన్నారు.

కమ్యూనిస్టుల, కార్యవిధానాన్ని వివరిస్తూ వారిని దేశశత్రువులుగా శ్రీ మహాదేవసింగ్ వర్ణించారు.

శ్రీయుతులు పి. నరసింగరావు, యం. నరసింహారావు గార్లు మాట్లాడుతూ అధికారుల అండ చూసుకొని భూస్వాములు పేదరైతులపై చేసే అకృత్యాలను విమర్శించారు. దేశానికి రైతే వెన్నెముక గావున రైతు శ్రేయస్సుకై కృషిచేసే పి. యస్. పి.ని బలపరచవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షోపన్యాసానంతరం శ్రీ పి. దామోదరరెడ్డిగారి ధన్యవాద సమర్పణతో సభ పరిసమాప్తమైంది.

శ్రీ మహాదేవసింగ్ సికింద్రాబాదు నుంచి రైలులో ఇచటికి రాగానే దాదాపు 200 మంది వాలంటీర్లు, స్థానిక కార్యకర్తలు నెక్కొండస్టేషనులో వారికి ఘనస్వాగతమిచ్చారు. ఫిర్కా పి. యస్. పి. కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీ మహాదేవసింగ్ శంకుస్థాపన చేశారు.

వివిధ కార్యక్రమాల అనంతరం ఫిర్కా మహాసభలు శ్రీ కె. రాముగారి జాతీయ గీతాలతో సమాప్తమైనవి.

హిందీ వ్యాప్తికి మంత్రివర్గాలు

ప్రత్యేకంగా నెలకొల్పాలని హైదరాబాద్ సభ అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 15—దేశంలో హిందీ భాషా వ్యాప్తికి కేంద్రంలోను, రాష్ట్ర ప్రభుత్వాలలోను ప్రత్యేక మంత్రులశాఖను నియమించాలని ఇక్కడ జరిగిన అఖిల హైదరాబాద్ హిందీ సమ్మేళనసభలో కోరుతూ తీర్మానించబడింది.

హైదరాబాద్ ప్రభుత్వం హిందీలోను ప్రాంతీయ భాషలైన తెలుగు, మరాఠీ, కన్నడాలలోను కార్యకలాపాలు జరపాలని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది.

దేశమంతటా సంస్కరించబడిన దేవనాగరిలిపిని వాడాలని తీర్మానించబడింది.

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల మధ్య సరిహద్దులు

కమిషన్ నియమించాలని విజ్ఞప్తి

హుబ్లీ, ఫిబ్రవరి 16—ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలమధ్య సరిహద్దులను నిర్ణయించడానికి కమిషన్ నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి వెంటనే వ్రాయాలని మైసూరు ప్రభుత్వాన్ని కోరుతూ కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ నియమించిన బళ్ళారి సరిహద్దు కమిటీ నతవారంలో ఆకోనిలో సమావేశమై తీర్మానించింది. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఉభయ రాష్ట్రాల మధ్య భాషా ప్రాతిపదికపై సరిహద్దులను ఏ పరిమితిని ఆధారంగా తీసుకొని నిర్ణయించాలనే అంశంపై గల విభిన్నాభిప్రాయాలను కమిటీ పరిశీలించింది. తుదకు కర్ణాటక కాంగ్రెస్ దృక్పథం ప్రకారం గ్రామాన్ని కొలబద్దగా తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. అయితే భౌగోళిక పరిస్థితులను సరిగా గమనించాలని కమిటీ తెలియజేసింది. అయినా ఈ విషయంపై ప్రజల అభిప్రాయాన్ని, ఆర్థిక, పరిపాలనా సౌలభ్యాలను గురించి కూడా తెలుసుకోవాలని చెప్పబడింది.

ఆంధ్ర ప్రభుత్వం నియమించిన విధంగా సరిహద్దు ప్రాంతాలలోని ప్రజల వివరాలను భాషాప్రాతిపదికపై సేకరించడానికై మైసూరు ప్రభుత్వం కూడా ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని కమిటీ సూచించింది.

రష్యన్ కళాకారులకు మద్రాసు గవర్నరు సన్మానం

మద్రాసు, ఫిబ్రవరి 17—సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గంవారి గౌరవార్థం మద్రాసు గవర్నరు శ్రీ శ్రీప్రకాశగారు నిన్న సాయంత్రం రాజభవన్‌లో గొప్ప సన్మానసభ ఏర్పాటు చేశారు. సభకు 200 మందికి పైగా అతిథులు వచ్చారు. వీరిలో రాష్ట్రమంత్రులు ఆంధ్ర, మద్రాసు ఉన్నత ప్రభుత్వోద్యోగులు, నగరంలోని రాయబార వర్గాల ప్రతినిధులు, పుర ప్రముఖులు, తదితరులు వున్నారు.

తంగమణి బృందంవారు, కుమారి వైజయంతీమాల, శ్రీ గోపీనాథ్ గార్లు భరతనాట్యాన్ని ప్రదర్శించి శ్రోతలను ఆనందపరిచారు.

నిన్న ఉదయం రాయపేటలోని సంగీత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి బాలసరస్వతి గారు ఇచ్చిన భరతనాట్య ప్రదర్శనానికి రష్యన్ కళాకారులు హాజరయ్యారు. మద్రాసు మంత్రులతో సహా పలువురు ప్రదర్శనానికి వచ్చారు.

భరతనాట్యంవిశిష్టతనుగురించి మద్రాసు మంత్రి డాక్టరు యు. కృష్ణారావుగారు వివరించారు. సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం నాయకుడు బెస్పలోవ్ భరతనాట్యాన్ని కొనియాడుతూ ప్రదర్శన నిర్వాహకులకు కృతజ్ఞత తెలిపారు.

విశాఖ నౌకాడిపోల ఉద్యోగుల సమ్మె

స్టేట్స్ కౌన్సిల్‌లో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—రక్షణ శాఖ ఫ్యాక్టరీలలోని పారిశ్రామిక కార్మికులకు శాశ్వతంగా కేడర్ ఏర్పాటు చేయాలన్న సూత్రానికి ఇండియా ప్రభుత్వం ఆమోదించిందని రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సతీశ్ చంద నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో శ్రీ మజుందారు ప్రశ్నకు సమాధానంగా, చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలు సేకరించబడుతున్నవన్నారు కూడా.

విశాఖపట్నంలోని నౌకా దళానికి చెందిన డిపోల సివిల్ ఉద్యోగులు మార్చి 15 నుంచి సమ్మె చేయతలపెట్టి నోటీసు ఇచ్చారని అంటూ మీరు తిరిగి పని ఇవ్వాలని చెబుతున్న నలుగురిలోను ఒకరు నడత సరిగా లేదనందున, మిగిలిన ముగ్గురిని "పోలీసు రిపోర్టులు" వ్యతిరేకంగా వున్నందున తొలగించాలని, వీరంతా తాత్కాలికంగా నియమింపబడిన ఉద్యోగులేనని అన్నారు కూడా.

సి. టి. ఐ. వార్తాసంస్థలో పనిచేస్తున్న వారి కోర్కెలను గురించి సభవారు చేసిన చర్చకు దురుద్దేశ్యాన్ని అంటగడుతూ ఆ సంస్థ చెయిర్మన్ వార్తావార్త సమావేశంలో ప్రసంగించడాన్ని గురించి శ్రీ బి. రాత్ అడిగిన ప్రశ్నకు డాక్టర్ రాధాకృష్ణన్ సమాధానం చెబుతూ ఆ చెయిర్మన్ తనకు తెలియజేస్తూ సభవారికి దురుద్దేశ్యాన్ని అంటగట్టే యోచన లేదని వివరించినట్టు చెప్పారు.

చిత్తూరు జిల్లాలో వివాద ప్రాంతాలు

తమిళులకు అరసు కజగం నాయకుల హెచ్చరిక

తిరుత్తని, ఫిబ్రవరి 12—నిన్న ఉదయం తమిళ అరసుకజగం నాయకులు శ్రీ ఎం. పి. శివజ్ఞానగ్రామణి (ఎం. ఎల్. సి.), యిచటకు వచ్చి శ్రీ వినాయకం పక్షీయులతో కలిసి పుత్తూరు తాలూకాలోని ఏకాంబరకుప్పం గ్రామానికి వెళ్ళారు. సరిహద్దు నిర్ణాయక సంఘం వచ్చినప్పుడు తమిళులు తీసికోవలసిన చర్యలను గురించి వారు కొన్ని సలహాలిచ్చారు. ఢిల్లీకి మరొకసారి రాయబారం వెళ్లాలన్నారు. లోగడ నెహ్రూ చేసిన వాగ్దానం ప్రకారం చిత్తూరు జిల్లాలోని వివాద ప్రాంతాలను పరిష్కరించడానికి సరిహద్దు నిర్ణాయకసంఘం నియమింపని యెడల తిరుత్తని నివాసి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యంగారు ఆమరణ ప్రాయోపవేశదీక్ష వహింపబోవునట్లు చెప్పినారని తెలుస్తున్నది. (ఆ. వి.)

సంగీత, నాట్య కళలలో శిక్షణకు కళాశాల

స్థాపించాలని కాకినాడ సంగీతమహాసభ నిర్ణయం

కాకినాడ, ఫిబ్రవరి 15—లక్ష్మీ భవనంలో సరస్వతీ గానసభ స్వర్ణోత్సవ సందర్భంలో ఏర్పాటుచేసిన సంగీత మహాసభ నేటి ఉదయం 10 గంటలకు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారి అధ్యక్షతను సమావేశమైంది. సమావేశానికి ముందు సభవారి కోరికపైన శ్రీ శర్మగారు అన్నమయ్య కీర్తనలను మహోత్సుకంగా గానం చేశారు. సభవారి తరఫున శ్రీ ద్వారం భావనారాయణరావు గారు శ్రీ శర్మ గారికి సంగీత సాహిత్యములందుగల పాండిత్య ప్రతిభలను ఉగ్గడించారు. అనుపరి సంగీత సభా సమావేశం ప్రాయశ్చిత్తాన్ని తెచ్చి, సమావేశ కార్యక్రమం నడిపింపవలసినదిగా శర్మగారిని కోరారు.

సమావేశానికి శ్రీయుతులు విస్సా అప్పారావు, ద్వారం వెంకటకృష్ణయ్య నాయుడు, ద్వారం వెంకటస్వామి నాయుడు, మునుగంటి వెంకటరావు, వేదమూర్తి కృష్ణమూర్తి, కోలంక వెంకటరాజు మొదలైన పలువురు విద్వాంసులు, స్థానిక సంగీతజ్ఞులు, పుర ప్రముఖులు వచ్చారు. కొంతసేపు చర్చలు సాగిన పిదప క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి:

సరస్వతీ గానసభ ఆశయమున కనుగుణంగా సంగీత, నాట్యములలో సక్రమ పద్ధతిని ఎక్కువగా విద్యాబోధనకు అవసరమైన పరిస్థితులను కల్పించుటకు ఒక సంగీత కళాశాలను, దానికనుబంధంగా సంగీత పాఠశాలను స్థాపించాలి.

సంగీత కళాశాలను స్థాపించి నడపుటకు అవసరమగు వివరములను పరిశీలించి, తెలియజేయుటకై శ్రీ యమ్. వి. శాస్త్రి గారు కన్వీనర్‌గా దిగువ పేర్కొన్న వారితో ఒక ఉప సంఘమును ఏర్పరచుటకు తీర్మానించడమైనది:

సంగీత కళానిధి శ్రీ పి. వి. సుబ్బారావు, ప్రొఫెసర్ పి. సాంబమూర్తి, సంగీత కళానిధి డాక్టరు ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీ యి. కృష్ణయ్యర్ గార్లు.

ఈ సభ పరిపుద్దేశములను పెంపొందించుటకై దిగువ పేర్కొన్నవారు ఒక పటిష్ఠుల సంఘాన్ని అవసరం వెంబడిని క్రొత్తవారిని చేర్చుకొనే అధికారంతో ఒక సంవత్సరం పాటు ఏర్పరచుటకు తీర్మానించడమైనది:—

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీ పి. వి. సుబ్బారావు, శ్రీ పి. సాంబమూర్తి, శ్రీ విస్సా అప్పారావు, శ్రీహరి నాగభూషణం, శ్రీ చిలకలపూడి వేంకటేశ్వరశర్మ, శ్రీ పోలవరపు రామచంద్రరావు, శ్రీ శ్రీపాద పినాకపాణి, శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు, శ్రీ మునుగంటి వెంకటరావు, శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరి, శ్రీ తిరుమల నల్లాన్ చక్రవర్తుల వెంకటనారాయణాచారి, శ్రీ వింజమూరి వరదరాజయ్యంగార్, శ్రీ ద్వారం భావనారాయణరావు, శ్రీ నోరి నాగభూషణం, శ్రీ ఆదిభట్ల సత్యనారాయణమూర్తి, శ్రీ యి. కృష్ణయ్యర్, శ్రీ అయ్యంకి తాండవకృష్ణ, శ్రీ నటరాజ రామకృష్ణ, శ్రీ బందా కనకలింగేశ్వరరావు, శ్రీ మంగిపూడి రామలింగశాస్త్రి, శ్రీమతి నాళం సుశీలాదేవి, శ్రీమతి వింజమూరి సీతాదేవిగారు.

ఆంధ్రదేశ మంతటికీ కేంద్రంగా ఈ సంగీత విద్యా విషయములలో వ్యవహరించుటకు తగు చర్యలు తీసుకోవలసిందని సరస్వతీ గానసభ వారిని ఈ సమావేశమైన వారు కోరారు.

చర్చలలో శ్రీయుతులు విస్సా అప్పారావు, మునుగంటి శ్రీరామమూర్తి, శ్రీ మంగిపూడి రామలింగశాస్త్రి, శ్రీ నల్లాన్ చక్రవర్తుల వెంకటరంగాచార్యులు, శ్రీ శ్రీరంగం నారాయణ బాబు మొదలైనవారు పాల్గొన్నారు. సమావేశానంతరం శ్రీ ద్వారం భావనారాయణరావు గారు అధ్యక్షులకు, ఉపన్యాసకులకు కృతజ్ఞత తెలుపుతూ, విద్వాంసులందరకు గౌరవనీయమైన మద్రాసు మ్యూజిక్ అకాడమీ సంస్థవలె ఈ కాకినాడ సరస్వతీ గానసభను ఆంధ్ర సంగీత విద్వాంసులందరు మన్నించవలసిన అవసరములను, అలా చేయుటలో గల ఔచిత్యం వివరించి చెప్పారు. విద్వాంసులు యావన్మంది హృదయపూర్వక సహకార సానుభూతులవల్ల ఈ సభకు ముందుముందు ఇతోధికమైన గౌరవప్రపత్తులు చేకూరగలవని, ఈ సభవల్ల మాత్రం ఆంధ్రదేశమంతటా సంగీతరంగంలో నవచైతన్యం వెల్లివిరిసి అచిరకాలంలోనే ఆంధ్రులు తిరిగి అత్యున్నత శిఖరాలను అందుకోగలరని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ అనంతకృష్ణశర్మగారు తమకీ గౌరవస్థానం లభింపజేసిన సరస్వతీ గానసభవారికి కృతజ్ఞత తెలియజేస్తూ, ఈ నాటి సభ ఆంధ్రదేశంలో జరుగబోతున్న సంగీత సర్వతోముఖాభివృద్ధికి కేవలం నాందిగా భావిస్తున్నామని అన్నారు.

తదనంతరం కార్యదర్శి శ్రీ యమ్. వి. శాస్త్రిగారు ఈ సమావేశాలలోని ముఖ్యోద్దేశం, ఎంతటి ఉదాత్తమైన ఆశయాలతో ఈ కార్యక్రమం ఏర్పరచినదీ వివరించి చెప్పారు. ఏర్పాటులలో లోటుపాట్లు ఏమైనా ఉంటే మన్నించవలసినదిగా కోరారు. శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి ఉపసంహార వాక్యాలతో సభ సమాప్తమైంది.

సంగీత పోటీలు

సరస్వతీ గానసభ, స్వర్ణోత్సవాల సందర్భంలో జరిపిన సంగీత పోటీ పరీక్షలలో దిగువ పేర్కొన్నవారు ఉత్తీర్ణులైనట్టు తీర్పరులచే నిర్ణయించబడి, బహుమానములను నిన్న సాయంత్రం జరిగిన సంగీతసభలో ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు యిచ్చారు.

స్త్రీలు: మొదటి బహుమానం—కుమారి తుండా మాణిక్యం (వీణ), కుమారి బలిజేపల్లి మీనాక్షి (వైలెన్), కుమారి మొక్కపాటి లలితాదేవి (గాత్రం). రెండవ బహుమానం—కుమారి సమ్మెలూరి పద్మ (వీ), కుమారి చాగంటి విజయలక్ష్మి (వై), శ్రీమతి డి. కాంతం (గా).

పురుషులు: మొదటి బహుమానం—శ్రీ ఇవటూరి విజయేశ్వరరావు (వై), శ్రీ వాసా పద్మనాభం (గా). రెండవ బహుమానం—శ్రీ కోమండూరు కృష్ణమాచార్యులు (వై), శ్రీ కోడే కృష్ణమూర్తి (గా).

అదనంగా ప్రత్యేక బహుమానములు వీణలో కుమారి తిరుమల రామకుమారి, వయోలిన్‌లో శ్రీ పాణికి... దాచారి; గాత్రంలో కుమారి కూచిమంచి సత్యవతి, శ్రీ కె. కృష్ణరావులకు యివ్వబడినవి.

ఉద్యోగులు

కర్నూలు, ఫిబ్రవరి 15—శ్రీ జె. సాంబశివరావు గారిని కడప సెషన్సు జడ్జీగా బదిలీ చేయబడ్డారు.

గుంటూరు సెషన్సు జడ్జి శ్రీ జి. నాగిరెడ్డి కృష్ణా సెషన్సు జడ్జీగా పని చేస్తారు. శ్రీ టి. ఎస్. సి. శ్రీనివాస వరదాచారి సర్వీసునుంచి రిటైరవుతారు.

శ్రీ ఉప్పులూరి సత్యనారాయణను విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు పశుశాఖ మేజిస్ట్రేటుగా ఆంధ్ర ప్రభుత్వం నియమించింది. ప్రధాన కార్యాలయం విశాఖపట్నంలో ఉంటుంది.

ఈ మున సాక్షుల సాక్ష్యాన్ని స్వహస్తంతో ఇంగ్లీషులో వ్రాయాలని ఆంధ్ర ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తిని తూర్పుగోదావరిజిల్లా పశుశాఖ మేజిస్ట్రేటుగా ఆంధ్రప్రభుత్వం నియమించింది.

శ్రీ డి. బసవరాజు

రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌కు సమర్పించే నిమిత్తం లెక్కలను, సాక్ష్యాన్ని సేకరించడానికి హోంశాఖలో అదనపు డిప్యూటీ కార్యదర్శిగానూ, స్పెషల్ ఆఫీసర్ గానూ నియమించబడిన శ్రీ డి. బసవరాజు నేడు తన పదవిని స్వీకరించారు.

మధ్యప్రదేశ్ పార్లమెంట్ సభ్యుని ఎన్నిక రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15—కేంద్ర ప్రభుత్వానికి సప్లయిలు చేసే ఒక కంట్రాక్టులో భాగం వున్నందున మధ్యప్రదేశ్‌లో భండరా నియోజకవర్గం నుంచి శ్రీ చతుర్భుజ విఠల్ దాస్ ప్రజాప్రతినిధుల సభకు ఎన్నిక కావడం చెల్లదని నాగపూర్ ఎన్నికల ట్రిబ్యునల్ చెప్పిన తీర్పుపై వచ్చిన అప్పీలును సుప్రీంకోర్టు నేడు త్రోసివేసింది.

ఈ ద్విసభ్య నియోజకవర్గం ఎన్నికకు నామినేషన్ వేసిన శ్రీ రంగారాంభావకే షెడ్యూల్డ్ తరగతులకు చెందలేదన్న కారణంతో నామినేషన్ త్రోసివేయడం కూడా అక్రమమని సుప్రీం కోర్టువారు తీర్పు చెప్పారు.

పూనా నగరానికి తూర్పుగా 993 మైళ్ళ దూరంలో మంగళవారం ఉదయం 7.57 నిమిషాలకు భూకంపం సంభవించినట్టు సిస్మోగ్రాఫ్‌లో రికార్డు అయింది.







19-2-54 శుక్రవారం
ప్రఖ్యాతమైన విడుదల
అశోక్ - మద్రాస్
ఈ సంవత్సరపు అత్యుత్తమమైన ఎంగిలిష్ కొత్త చిత్రము

రమ్మాన్
హిందీ
ఆర్ట్ అండ్ లవర్స్ ప్రఖ్యాతి గడించిన నటుడు దర్శకత్వం చేయడం జరిగింది.
తారాగణము: సురైయా, కరన్ దివాన్, ఓంప్రకాశ్, మనోరమ, మరియు పూర్తి సమ్మేళనం
సంగీతము: వినోద్
కేంద్రములు: మెజెస్టిక్ - మద్రాసు; శేష్‌మహల్ - విజయవాడ; ప్యాలెస్ - విశాఖపట్టణం; ప్యాలెస్ - కాకినాడ
రాబోవు చిత్రము: రంజిత్ — మైసూరు
అతి త్వరలో జయంత్ — హైదరాబాద్
జే. యఫ్. ఫి. కంపెనీవారి రిలీజు

క్రీడాలోకం

హైదరాబాద్‌లో స్త్రీల హాకీ పోటీలు

హైదరాబాదు, ఫిబ్రవరి 16— నాలుగు 14 వంది ప్రాంతీయ జట్లు పాల్గొనే షిప్ పోటీలు జరుగుతున్న హైదరాబాదు నగరంలోనే అఖిల భారతీయ స్త్రీల హాకీ పోటీలు కూడా జరుగబోతున్నవి.

ఈయేడు స్త్రీల హాకీ పోటీలు హైదరాబాద్‌లో జరపడానికి హైదరాబాద్ స్టేట్ విమెన్స్ హాకీ అసోసియేషన్ తాత్కాలికంగా కేసు అంగీకరించింది. పోటీల తేదీలు త్వరలో ప్రకటించబడుతాయి.

పటేల్ బాడ్మింటన్ పోటీలు

ఫైనలులో హైదరాబాద్ విజయం

హైదరాబాదు, ఫిబ్రవరి 14— ఆలిండియా పటేల్ బాడ్మింటన్ కప్ పటేల్ పోటీ నేడు ఇక్కడ హైదరాబాద్, మధ్య ప్రదేశ్‌లకు జరిగింది. హైదరాబాద్ మూడు మ్యాచీలు గెలుచుకోగా మధ్య ప్రదేశ్ ఒక్కటీ గెలుచుకోలేకపోయింది.

మరికొన్ని కొత్త రికార్డుల స్థాపన

ఒకమైలు పరుగులో

ఈస్ట్ లాన్సింగ్ మిచిగన్, ఫిబ్రవరి 16— వెస్ సాంటీ అనే అమెరికన్ 10 రాత్రి యిక్కడ ఒకమైలు పరుగులో (ఇండోర్) కొత్త ప్రపంచ రికార్డు స్థాపించారు. ఈయన స్టేడియమ్‌లో ఈ మారాన్ని నాలుగు నిమిషాల 4.9 సెకండ్లలో పరుగెత్తారు. ఇంతవరకు ప్రపంచ రికార్డు నాలుగు నిమిషాల 5.3 సెకండులు.

440 గజాల పరుగులో

మెల్బర్న్, ఫిబ్రవరి 16— 440 గజాల పరుగులో 70 ఏళ్ళుగా వున్న ప్రపంచ రికార్డును హెర్బ్ మెకెన్లీ అనే జమైకా జాతీయుడు నేడు యిక్కడ అధిగమించాడు. 47.3 సెకండులలో ఈ మారాన్ని ఆయన పూర్తి చేశాడు.

1884లో ఈ మారానికి టామ్ మెలాన్ (ఐర్లాండు) సాధించిన రికార్డు ఇప్పటిదానికంటే 3/10 సెకండులు ఎక్కువ.

తిరుపతిలో స్త్రీల క్రీడోత్సవం

తిరుపతి, ఫిబ్రవరి 16— తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్త్రీల కళాశాల ఆటలపోటీ కతివారం జరిగింది. తిరుపతి జిల్లామునసబ్ శ్రీ బి. రామిరెడ్డిగారు అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు. ప్రిన్సిపాల్ శ్రీమతి రంగనాయకమ్మగారు స్వాగతమిచ్చారు. మిస్ విలాకుమార్ వార్షిక నివేదకను చదివారు. కార్యదర్శి మిస్ జోన్ వందన సమర్పణతో ఉత్సవం ముగిసింది.

వివిధ పోటీలలో గెలుపొందినవారు: పరుగు 75 మీటర్లు: యం. పద్మావతి 1, సి. శ్యామల 2. 45 మీటర్లు: యం. పద్మావతి 1, హరిప్రియ 2. హాటాటలో గెదరంగ్: ఇందిర 1, యం. శేషమ్మ 2; త్రిప్ అండ్ స్పూన్ రేస్: శ్యామలా సరోజిని 1, పి. కుప్పమ్మ 2; సేక్ రేస్: సక్కుబాయి 1, జి. రుక్మిణి 2, స్కిప్పింగ్ రేస్: సి. శ్యామల 1, విశాలాక్షి 2. త్రీలెగ్ రేస్: సక్కుబాయి, సరోజిని 1 శ్యామలా సరోజిని సుబ్బమ్మ 2; అబ్స్టకిల్ రేస్: కుప్పమ్మ 1 శ్యామలా సరోజిని 2. మ్యూజికల్ చైర్: యం. పద్మావతి 1, పి. సరోజిని 2, బాల్ త్రో: విశాలాక్షి 1, వినాయకమ్మ 2. మెమొరి టెస్ట్: జి. కె. వసుమతి 1, కె. యస్. ఆర్. సౌందరవల్లి 3 (ను. వి.)

తమ్మణిలో విద్యార్థులకు ఆటల పోటీలు

తిరుత్తణి, ఫిబ్రవరి 12— స్థానిక బోర్డు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిన్న ప్రారంభమైనవి.

ఫుట్‌బాల్: గోవిందప్ప టీముకున్నూ, [illegible] టీముకు జరిగిన పోటీలో గోవిందప్ప టీము 7 గోలుల తేడాతో గెలిచింది.

డి. గోవిందప్ప డి. నరసింహులు ఎస్. నరసింహులు మొదలగు విద్యార్థులు చాలినేర్పుతో ఆటల ప్రేక్షకుల మన్ననలు పొందారు.

ఈ ఆటల పోటీలు యింకా రెండు వారాలపాటు జరుగుతవని తెలుస్తున్నది. (ను. వి.)

కావలిలో

కావలి, ఫిబ్రవరి 13— కావలిలో జరుగుతున్న ఆటల పోటీలలో యీ కొన్నింటి ఫలితాలు:

12వ తేదీ బాస్కెట్ బాల్—(ఫైనల్) శాస్త్రి టీము రాధా టీముపై 12-1 [illegible] గెలిచింది. బృందములో శాస్త్రి 3 గోల్స్ చేసినారు. రాధా టీములో ఎన్. ఎస్. రావు [illegible] చాలా బాగా ఆడినారు. శాస్త్రి టీములో [illegible] చాలా నేర్పుతో ఆడినారు.

ఆర్డినెన్సులు జారీచేసే అధికారాల వినియోగం

పార్లమెంటులో సభ్యుల విమర్శ

ప్రభుత్వం రాజ్యాంగ లక్ష్యాన్ని త్రోసిరాజు చెయ్యడంలేదని మంత్రుల సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— పార్లమెంటు సమావేశాలు జరుగుతూవుండగ తరుణంలో ప్రెసిడెంటు ఆర్డినెన్సులను జారీచేసి ప్రభుత్వం రాజ్యాంగ లక్ష్యాన్ని త్రోసి రాజు చేసిందని, పార్లమెంటు హోదాను సంకుచిత పరచిందని నేడు ప్రజాప్రతినిధుల సభలో చెయ్యబడ్డ ఆరోపణలను ఇద్దరు మంత్రులు శ్రీ సి. డి. దేశముఖ్, డాక్టర్ కట్జూలు ఖండించి ప్రభుత్వ చర్యను సమర్థించారు.

ఇద్దరు స్వతంత్ర సభ్యులు డాక్టర్ ఎ. కృష్ణస్వామి, డాక్టర్ లంక సుందరం గారలు ఈ విషయమై ప్రస్తావించగా రెండు గంటలసేపు చర్చ జరిగింది.

అసాధారణ పరిస్థితులు యేర్పడినప్పుడు మాత్రమే ఆర్డినెన్సులు జారీచెయ్యాలని స్పీకర్ శ్రీ మావలంకర్ చెబుతూ, పార్లమెంటరీ వ్యవస్థనంతో కాక చక్కని పార్లమెంటరీ సంప్రదాయాలను పొందపడిపేదే దృష్టితో సభ్యులీ విషయాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు.

మంత్రి శ్రీ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ ఎంతో తీవ్రంగా పరిశీలన జరిపిన పిమ్మటనే ప్రతి ఆర్డినెన్సు జారీచెయ్యబడుతూ వచ్చిందని, ప్రభుత్వం నిషేధించగా ప్రవర్తిస్తున్నదని అన్యాపదేశంగా చెప్పడానికి ఈ చర్చ ఉద్దేశమైతే అది మరొక విధంగా జరగడం మంచిదని పేర్కొన్నారు.

ప్రతి ఆర్డినెన్సు బాగోగులను గురించి ప్రభుత్వానికి సలహా లివ్వే నిమిత్తం ఒక పార్లమెంటరీ కమిటీని నియమించాలని డాక్టర్ కృష్ణస్వామి చేసిన సూచనను డాక్టర్ కట్జూ నిరాకరిస్తూ, ప్రభుత్వం తన పరిపాలనా బాధ్యతలను ఆ విధంగా పంచి ఇవ్వజాలదని పేర్కొన్నారు.

ప్రెస్ చట్టం కాల పరిమితిని పొడిగించే ఆర్డినెన్సుపై జరిగిన విమర్శలను గురించి చెబుతూ, తాను చిత్తశుద్ధితోనే ఈ చర్య తీసికొన్నారని డాక్టర్ కట్జూ ప్రకటించారు.

డాక్టర్ కృష్ణస్వామి (స్వతంత్ర-మద్రాసు) చర్చను ప్రారంభిస్తూ యిలా అన్నారు—

"ఇంతటి పార్లమెంటు సమావేశం ముగిసిన తర్వాత ఈ సమావేశం ప్రారంభమయ్యే లోగా ఏడు ఆర్డినెన్సులు జారీ చెయ్యబడ్డాయి అంటే సగటున వారానికొక ఆర్డినెన్సు అన్నమాట. ఇందువల్ల సభవారి హక్కులను కుంచించబడ్డాయి. రాజ్యాంగంలో నిర్దేశించబడ్డ ప్రకారం యిటువంటి పరిస్థితులను లోబడి ప్రెసిడెంటు ఆర్డినెన్సులను జారీచెయ్యవచ్చు. అవి— 1. పార్లమెంటు సమావేశాలు జరుగుతూ వుండని తరుణమై వుండాలి. 2. పార్లమెంటు సమావేశం ముగిసిన తర్వాత విపరీత విపత్కర పరిస్థితి యేర్పడివుండాలి. 3. తిరిగి పార్లమెంటును సమావేశపరచడానికి వ్యవధిలేనంత తీవ్రమైన పరిస్థితిగా దానిని ప్రభుత్వం భావించాలి.

"ఇప్పుడు జారీచెయ్యబడ్డ ఆర్డినెన్సులన్నీ రాజ్యాంగరీత్యా క్రమబద్ధములేనని వాదించవచ్చు కాని, రాజ్యాంగంలోని ఆంతర్యానికి, రాజ్యాంగలక్ష్యానికి అవి అనుగుణంగా వున్నవా లేదా అన్నదే యిప్పటి ప్రశ్న. ఈ విషయాన్ని చర్చించడానికి పార్లమెంటుకు కాక మరెవరికి అధికారమున్నది?"

"కాని, ప్రెస్ చట్టం కాలపరిమితిని పొడిగించే నిమిత్తం ఆర్డినెన్సును జారీచెయ్యడం చాలా అసందర్భంగా వున్నది. కొత్తగా ఏదో విపరీత విపత్కర పరిస్థితి యేర్పడినందువల్ల కాక, కాలపరిమితి తీరిపోతున్న ఒక చట్టం మరికొంత కాలం అమలు జరిగేటట్లు చెయ్యడానికి ఈ ఆర్డినెన్సు జారీ చెయ్యబడింది."

అంతట మంత్రి శ్రీ దేశ్‌ముఖ్ జోక్యం కల్పించుకొని, ఈ ఆర్డినెన్సుకు ప్రత్యామ్నాయంగా బిల్లు ప్రవేశపెట్టబడినప్పుడు ఈ చర్చ జరగవచ్చునని ఇలా ఒక్కొక్క ఆర్డినెన్సు బాగోగులను గురించి చర్చిస్తుంటే చాలాసేపు పడుతుందని పేర్కొన్నారు.

స్పీకర్ రూలింగ్

అంతట స్పీకర్ శ్రీ మావలంకర్ మాట్లాడుతూ, ఇది రాజ్యాంగ సంబంధమైన సమస్యకనుక స్థూలంగా చర్చ జరపడం సమంజసమని తాను భావిస్తున్నానని, అసలు ఆర్డినెన్సులు జారీచేసే అధికారం పరిమితిని వుంచడం అపేక్షణీయమా కాదా— అనే విషయం మాత్రమే పరిశీలించాలి తప్ప, ఏదో ఒక ప్రత్యేక ఆర్డినెన్సును గురించి ఈ సందర్భంలో చర్చ జరపవద్దని పేర్కొన్నారు.

శ్రీ దేశ్‌ముఖ్ తిరిగి మాట్లాడుతూ, ఈ బడ్జెటు సమావేశం ముగిసిలోపల ఈ చర్చ జరిగివుంటే అంత చిక్కు వుండేదని, అప్పటి ఆర్డినెన్సుల స్థానంలో బిల్లులు ఆమోదించబడుతాయని, ప్రతి ఆర్డినెన్సు బాగోగులను గురించి వివరంగా చర్చించే

[illegible]

అవసరం వుండదని, ఇప్పుడే ఈ విషయమై ప్రస్తావన జరగడంవల్ల ప్రతి ఆర్డినెన్సును గురించి ప్రభుత్వం సమర్థించుకొంటూ రావలసి వస్తున్నదని అన్నారు.

తాను మరి చెప్పవలసింది లేదని, ఆర్డినెన్సులు జారీచేసే అధికారాలను గురించి స్థూలంగా పరిశీలించవచ్చునని శ్రీ మావలంకర్ అన్నారు.

డాక్టర్ కృష్ణస్వామి మాట్లాడుతూ ప్రెస్ చట్టం కాలపరిమితిని పొడిగించడానికి, ప్రెస్ కమిషన్ ఈ విషయాన్ని సూచిస్తూ పరిశీలించవలసివున్నదని కాంగా చెప్పబడిందని, ఆ కారణంచేతనే అసలు చట్టాన్ని పొడిగించకూడదనికూడా వాదించవచ్చునని అన్నారు.

కొందరు పార్లమెంటు సభ్యులతో స్పీకర్ అధ్యక్షతకింద ఒక కమిటీని నియమిస్తే, ప్రభుత్వం జారీచెయ్యదలచిన ఆర్డినెన్సుల బాగోగులను అది పరిశీలిస్తుందని, అయితే, అది యిచ్చే సూచనలను స్వీకరించడానికైనా, నిరాకరించడానికైనా ప్రభుత్వానికి స్వేచ్ఛ వుంటుందని అన్నారు.

డాక్టర్ లంక సుందరంగారు మాట్లాడుతూ కుంభమేళా సందర్భంలో చర్చను నిరోధించడానికి ఆర్డినెన్సు జారీ చెయ్యడం అనుచితమని, దీనిని జారీ చేసే అధికారం ప్రభుత్వానికి వున్నదా లేదా అనే విషయాన్ని తాను చర్చించడం లేదని, ప్రజా ప్రతినిధుల సభ చర్చ జరిపి ఆమోదించవలసిన బిల్లును మారుగా హఠాత్తుగా ఈ ఆర్డినెన్సును జారీ చెయ్యడం ఏమి సబబని తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు.

ప్రొఫెసర్ హీరేన్ ఎన్. ముఖర్జీ (కమ్యూనిస్టు-పశ్చిమ బెంగాల్) మాట్లాడుతూ, దేశ కోశాన్ని కంట్రోల్ చెయ్యడానికి పార్లమెంటుకు గల అధికారం సంకుచిత పరచబడిన మాట నిజమేనని, ప్రభుత్వం ఇదుగు విధానం ప్రకటించి, ఇటువంటి శాసన నిర్మాణ కార్యక్రమాన్ని ఎప్పుడు జారీ రూపకల్పన తో రూపొందించుకోవాలని అన్నారు.

ప్రభుత్వం ఇంతంత తొందరగా ఆర్డినెన్సుల రూపంలో శాసనాలు నిర్మించకుండా చక్కని సంప్రదాయాలు నెలకొల్పడం అవసరమని శ్రీ ఎన్. సి. ఛటర్జీ (హిందూ మహాసభ (బెంగాల్)) అన్నారు.

శ్రీ ఎ. బి. గాంధీ (కాంగ్రెస్-బొంబాయి) మాట్లాడుతూ, నింద మూపవలసిన ప్రభుత్వంపైనే త్రోసివేయుకం భావ్యం కాదని, అనేక బిల్లులు పరిశీలనలో వున్న వుండగా వాటిపై చర్చ ముగియ వచ్చునని ఆర్డినెన్సులు జారీచెయ్యవలసిపచ్చిందని, పన్ను విధించే నిమిత్తం ఆర్డినెన్సులు జారీచెయ్యడానికి రాజ్యాంగం ప్రకారం ప్రెసిడెంటుకు అధికారం కలదని అన్నారు.

డాక్టర్ ఎస్. ఎస్. జయసూర్య (పి. డి. యఫ్.-హైదరాబాద్), పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ (కాంగ్రెస్-పంజాబ్)లు కూడా ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ, పన్నులు విధించే నిమిత్తం ఆర్డినెన్సు జారీ చెయ్యడానికి, పార్లమెంటు చేత శాసనం చెయ్యడానికి వ్యత్యాసమేమీ లేదని, రెండుకూడా శాసనాలుగానే పరిగణించబడతాయని అన్నారు.

కుంభమేళా సందర్భంలో చర్చ విధించాలనే నిర్ణయం డిసెంబర్ చివర వారానికి కాని జరగలేదని, కుంభమేళాలో జరిగిన ఈ స్థిర ప్రమాద స్థలాలలో విలంబం జరిగినందువల్లనే ఇంత అలస్యమయిందని, పార్లమెంటు నిర్ణయించేది తలంపు ప్రభుత్వానికి లేదని, అయితే, అసాధారణ పరిస్థితులు యిందుగానే ప్రభుత్వం ఈ రాజపథం పాటించారని ఆయన అన్నారు. చర్చ త్రోసివేసి ప్రభుత్వం నిర్బంధంతో వ్యవహరించకం లేదనే ఆరోపణలు సభ్యులు చేస్తున్నప్పుడు కలిపి ఉన్నారని, దానిని తాను ఖండిస్తున్నానని అన్నారు.

అనంతరం డాక్టర్ కట్జూ మాట్లాడుతూ ప్రెస్ చట్టం కాలపరిమితిని పొడిగించడం విషయమై తాను చేసిన సలహా స్వీకరించబడలేదని తాను చిత్తశుద్ధితోనే ఈ చట్టం తీసుకొన్నానని, పార్లమెంటు కార్యకలాపాలు లేనప్పుడు ఆర్డినెన్సు జారీ చెయ్యబడడం తాను యిదేమని తలంపుగా అన్నారు.

ఆర్డినెన్సులను జారీచేసేటప్పుడు పార్లమెంటరీ కమిటీతో సంప్రదించాలని డాక్టర్ కృష్ణస్వామి చేసిన సూచనను తాను అంగీకరించలేనని, ప్రభుత్వం తన బాధ్యతలను, అధికారాలను యితరులకు పంచి యివ్వజాలదని, రాజ్యాంగంలోని యిచ్చబడ్డ అధికారాన్ని ప్రభుత్వం వినియోగించుకోవలసి వుంటుందని, సభ్యులకు అని [illegible]

పా. బొంబాయి—13వ తేదీ వి. పి. ఎన్. [illegible] టీము, [illegible] టీముపై జరిగిన [illegible] అయింది. [illegible]

గత సోమవారంనాడు మద్రాసులో ఆంధ్ర ఎలక్ట్రికల్ ఇంజనీర్ల అసోసియేషన్‌ను డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో ఇంజనీర్లను శ్రీ రెడ్డిగారికి పరిచయం చేస్తున్న చిత్రం

ఉద్యోగావకాశాలలో వచ్చిన మార్పుల పరిశీలన

కాకినాడను ఒక కేంద్రంగా తీసుకొనడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు ప్రకటన

"ఆంధ్రపత్రిక" కార్యాలయం నుంచి, కర్నూలు, ఫిబ్రవరి 17— ఉద్యోగ సదుపాయాలు, పని చేయడానికి గల అవకాశాలలో వస్తూవుండే మార్పులను తెలుసుకొనడానికి కేంద్ర ఆర్థిక శాఖవారు దేశం మొత్తంమీద జరిపిస్తున్న ద్రవ్యా స్థలాలలో బస్తీలకు సంబంధించిన సర్వేలో కాకినాడను ఒక కేంద్రంగా నిర్ణయించారని ఇండియా కార్మిక శాఖ ఎంప్లాయ్‌మెంట్ లైజాన్ ఆఫీసరు శ్రీ ఎస్. వి. రామానుజంగారు నేడిక్కడ ప్రకటించారు.

దేశంలో నిరుద్యోగాన్ని గురించి సరిగ్గా అంచనా వేయడానికి అవసరమైన లెక్కలు అందుబాటులో లేవని, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలో రిజిస్టరు చేసుకున్న అంకెలు సూలంగా, అప్పటి పరిస్థితిని తెలియజేసినా యథాతథమే వుంటున్నవనికూడా శ్రీ రామానుజంగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ఆంధ్రరాష్ట్రం నెలకొల్పబడినయీ నెలలలోను "స్థిరత్వం" వున్న ఉద్యోగ సదుపాయాలలో ఇప్పటికు మార్పులు వచ్చిన సూచనలు కనిపిస్తున్నవన్నారు. ఆంధ్రరాష్ట్రంలో హెచ్చునుండికి పని లభించే అవకాశాలు కలవని అంటూ కొత్తగా అనేక అభివృద్ధి ప్రణాళికలు అమలుజరగడం, కొత్త పరిశ్రమలు స్థాపించబడటం, ప్రభుత్వంలో అనేక పదవికి ఉద్యోగాలు దొరకడంవల్లనే ఈ మార్పు కనిపిస్తున్నదన్నారు.

అనేకాల విజయవాడవద్ద కృష్ణా రిస్క్ లేబర్ నిర్మాణం, గుంతకల్లులో నూతన మెయిల్ స్థాపన, ఆంధ్రా హోస్టల్ సర్కిల్‌లో కొత్త ఉద్యోగాలు, సాయుధ పోలీసు దళాలను కొత్తగా రిక్రూట్‌మెంట్, రైల్వేల పునర్నిర్మాణం వస్త్రాల వల్ల కూడా హెచ్చునుండికి పని దొరికగలదన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో మొత్తం 18 ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలు కలవని, రాష్ట్రావతరణ జరిగినాటి నుంచి రిజిస్టరు చేయబడిన 15,307 మందిలోను 1045 మందికి పని చూపించగలిగినవని, 1953 డిసెంబర్ ఆఖరుకు పని కావాలని రిజిస్టర్లలో పేరు చెప్పించుకున్నవారు 25,671 గలరని, వీరిలో 9016 మంది గుమాస్తా పనులు, విద్యా సంబంధమైన ఉద్యోగాలు కావాలంటున్నారని, 1792 మంది సైన్యం పనులు, 13,060 మంది సైన్యం వదిలిపని అవసరం లేనివారులు కోరుతున్నారని అంటూ ఇలా అన్నారు.

"పని కావాలని వచ్చిన వారిని మొత్తం 18 రకాలుగా విభజించారు. రాష్ట్రంలో పనిచేయడానికి సిద్ధపడు తున్నవారి తరహాలకు అనుగుణంగా ఈ రకాలను వర్గీకరణ చేశారు. వీరిలో సూతికి 42 మంది కాయకష్టం చేయగలవారుగాను, 37 మంది విద్యావంతులు లేదా సాంకేతిక విద్యావంతులుగాను ఉన్నారు. [illegible] పని చేసినవారు వున్నారు. సూతికి సుమారు 18 మంది మెకానిక్‌లుండగా, కాని పని [illegible] సైన్యంలో మాజీలైన అవసరం లేదని దేశంలో విద్యావంతులు సుమారు 80 మంది వున్నారని. మిగిలిన సూతికి 18 మంది తమ చెప్పలేరు. అంతేకాదు పనులనుండే మారు ఎక్కువ గా వున్నారని, [illegible]"

[illegible] పని చూపడం సులభం కావచ్చునని అంటూ అవసరమైనంత మంది సుశిక్షితులు దేశంలో లభించడం లేదని, అందువల్ల టెక్నికల్ స్కూళ్ళను పెంచాలని అన్నారు.

[illegible] ప్రస్తుతం ఆర్థికంగా వెనకబడి వున్నారని అన్నారు.

ఇటువంటి సమాచారం [illegible] జరిగాను. [illegible] రేంటికి వాయిదా వేశారు.

కేంద్ర కార్మిక శాఖ నడుపుతున్నదని, అలాంటిని ఆంధ్ర రాష్ట్రంలో మూడు, కాకినాడ, అనంతపురం, గుంటూరులలో కలవని అక్కడ 414 మంది శిక్షణ పొందుతున్నారని అన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో ఒక ప్రాంతంలో ఎక్కువమంది, మరొక ప్రాంతంలో తక్కువమంది పని చేయడానికి వున్నారని, తాము నివసించే చోట కాక మరొక ప్రాంతంలో పని చేయడానికి చాలామంది ఇష్టపడనందున కూడా అనేక చిక్కులు వస్తున్నవన్నారు. ఒక ప్రాంతం లోనివారు మరొక ప్రాంతంలో పని చేయడానికి నిరాకరించడం కనిపిస్తున్నదని కూడా అన్నారు.

పని చేయడానికి సిద్ధపడేవారు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి పయనించి చేయడానికి అనువుగా రకరకాల సహాయాలు చేస్తూ, విదేశాలలో ఈ సమస్యను పరిష్కరించారని అంటూ మన దేశంలో సాంఘిక సాంప్రదాయాలు అనేకాలు, జీవిత వ్యవహారంలో గల ప్రత్యేకత, వివిధ భాషల దృష్ట్యా ఈ సమస్యా పరిష్కారానికి అనేక చిక్కులు వస్తున్నవన్నారు. గ్రామాల ప్రాంతాలలో కాయకష్టం చేయడం కంటె ఆఫీసులలోను, ఇళ్లలోను పని చేయడాన్ని చాలామంది కోరుకున్నందున, ఇలాంటి వారికి పని చూపడం కష్టమవుతున్నదని, ఈ విషయంలో ప్రజలు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలకు సహాయం చేసి వాటిద్వారా తమకు అవసరమైన వారిని పొందాలని కోరారు.

దేశంలో నిరుద్యోగ సమస్య అన్ని పార్టీల దృష్టిని ఆకర్షించడమే కాక నిరుద్యోగం పెరగకుండా అరికట్టాలన్న వాంఛ అందరిలోను కలదని ముందు సాలీనా అయిదు లక్షల మందికి పని చూపించి, అర్థకాభివృద్ధి ద్వారా సాలీనా పది లక్షలమందికి పని చూపాలన్న లక్ష్యంతో రెండవ పంచవర్ష ప్రణాళిక తయారు కానున్నదని: అందువు ప్లానింగ్ కమిషన్ ఇప్పటినుంచి తగు కృషి చేస్తున్నదని అన్నారు. ఇందులో ఒక భాగంగానే దేశం మొత్తంమీద ఉద్యోగ వసతులకు సంబంధించిన సర్వేను జరిపిస్తున్నారని వివరించారు కూడా.

శ్రీ రామానుజంగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వుండగా అనంతపురం సబ్-రీజనల్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసరు శ్రీ వి. ఆర్. కె. తిలక్, కర్నూలు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసరు శ్రీ అప్పారావుగారు కూడా వున్నారు.

ఆ స్నేహితుల ప్రభుత్వం బుధవారంనుంచి తమ దేశానికి దిగుమతి కాగల వస్తువులపై దిగుమతి సుంకాన్ని హెచ్చిస్తూ మంగళవారంనాడు ఒక ప్రకటన చేసింది.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 17—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
సవరం చిల్లరధర	53	8	0
పాట్లా బంగారం	90	2	0
నూపా బంగారం	83	4	0
వెండి వందతులాలు	167	8	0
వెండి తులం 1.3	1	11	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు	153	155.0.0

వేరుసెనగనూనె బజారు సరి—

3% ఎస్.ఎస్.ఎ. రెడీ	308	310.0.0

కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్

రాజా (బేంక్	33. 4.9
ఆశోక్స్ (బేంక్	33.12.9
ఎవరెస్ (బేంక్	33.12.9
ఆముదం 500 తిరుపత్తూరు	240.0.0

సేలమ్ బోటన్, స్టాక్ (బేంక్ 37½ పౌనుల డబ్బాలో సహా 21.0.9

పంచదార (2 అందర్.

బ్రిటిష్ రిఫైన్డ్, సుగర్	86.8.9

జర్మనీ బీట్ సుగర్ 223 పౌనుల బస్తా 85.0.9

ఆదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 17—
వేరుసెనగపప్పు రెడీ 161.0.0; ఫిబ్రవరి రు. 155. 8.0; మార్చి 166.0.0; వేరుసెనగనూనె రెడీ రు. 14-6.0; ఫిబ్రవరి రు. 14.6.0; మార్చి 15-11.0; వేరుసెనగపిండి రెడీ రు. 207; మార్చి 210 ఏప్రిల్ 213. గుత్తి వేరుసెనగకాయ 6.7.0, కోంమండల్ 6.10.0.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 17—

అమ్మకం పన్ను		రు. అ. పై.
పాట్లా బంగారం రెడీ	....	88.7.0
వెండి 100 తులం	....	165.15.0
సవరను	....	57. 2.0

న్యూయార్కు ప్రత్తి (మార్చి)

న్యూయార్కు ఫిబ్రవరి 16—

నేటి ఓపెనింగ్	—	34.44
నేటి క్లోజింగ్	—	34.33

బదరీయాత్ర - కాశ్మీర్‌యాత్ర
ఉత్తరదేశయాత్ర

66 రోజుల ప్రయాణము గాబట్టి, ఏ స్పెషల్ యెక్కువ సదుపాయముగ నుండునో గమనించి మరీ ఆ స్పెషల్‌లో ప్రయాణము చేయ ప్రార్థన.



టూరిస్టు కేరేజి నెంబరు సి. హెచ్. 1308
బ్రహ్మాండమైన ఏర్పాట్లతో, హరికథా పురాణ కాలక్షేపములతో
స్పెషల్ టూరిస్టు కేరేజీలలో
లక్ష్మీయాత్రా స్పెషల్‌వారి 6 వ ఉత్తర దేశయాత్ర
14-4-1954
ఉదయము శుభ ముహూర్తమున రాజమండ్రి నుండి బయలుదేరును.
60 క్షేత్రములు 66 రోజులప్రయాణం 5000 మైళ్లభూప్రదక్షిణం
ఉత్తర దేశ యాత్రకు
రైలు టిక్కట్టు, భోజనము, టి, కాఫీలతో సహా రు. 300-0-0 లు
బదరీయాత్రకు బస్సు, భోజనమునకు రు. 150.0-0 లు అవసరము
కాశ్మీర్‌యాత్రకు బస్సు, భోజనమునకు రు. 150.0-0 లు అవసరము
గమనిక:— మాది (యాత్రికులకు గాను ప్రత్యేకించబడిన) స్పెషల్ టూరిస్టు కేరేజి గనుక, బండి నడచుచున్నను పెట్టెలోనే వంట, భోజనము, టి, కాఫీ రెండు పూటలు తప్పక ఏర్పాటు చేయబడును. ఇతర మామూలు మూడవ క్లాసు పెట్టెకాదు. మేము తక్కువ యాత్రికులను తీసుకవెళ్ళేదము గాబట్టి మీకు ఎక్కువ సదుపాయములు యివ్వగలము. పస్టు క్లాసులో ప్రయాణము చేసినను యింత సదుపాయము, హాయి మీకు దొరకదు. 56 గురు యాత్రికులను మాత్రమే తీసుక వెళ్ళేదము గాన, త్వరపడి యాత్రికుని 1 కి రు. 50.0-0 చొప్పున యీ దిగువ యడ్రసుకు అడ్వాన్సులు పంపి కావలసిన సీట్లు రిజర్వు చేసుకొనవలెను.

తంతి: లక్ష్మీప్రెస్, రాజమండ్రి.
పూర్తి వివరములకు వ్రాయండి. మేనేజరు, లక్ష్మీప్రెస్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి.



పాలీమార్ సూపర్‌లాక్
సింథటిక్ ఎనామెల్
SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., LTD.
Post Box 136 Madras 1
Stockists
SRIPADA NARASIMHAM BROS.,
KAKINADA, VIZAGAPATAM, VIZIANAGRAM, BEZWADA, RAJMUNDRY

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.

సంపుటి: 17 సంచిక: 43
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శుక్రవారం
19-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807803

రాజధానీ, హైకోర్టుల నిర్ణయంలో మధ్యకోస్తా జిల్లాలకు అన్యాయం

మంత్రులు కుట్ర పన్నుతున్నారనే భావం ప్రజలకు కలగడం క్షేమం కాదని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి హెచ్చరిక

హింసద్వారా అహింసా ధర్మస్థాపన

అహమదాబాద్, ఫిబ్రవరి 17– అహింసా సిద్ధాంతాన్ని అనుసరించడానికి హింసామార్గాన్ని అవలంబించిన ఇద్దరు కుర్రవాళ్ళను కేడు పోలీసులు అరెస్టు చేశారు.

వీధుల్లో విచ్చలవిడిగా తిరిగే కుక్కలను మునిసిపల్ అధికారులు పట్టుకొని విషం పెట్టి చంపడం హింసా కార్యాలలో కూడు కొన్న పని అని ఈ కుర్రవాళ్ళు భావించి, అందుకు తమ నిరసన తెలిపే నిమిత్తం ఆ కుక్కలకు తీసుకుపోవడానికి వెళ్ళిన పాకీ పనివారిని కొట్టారట. ఈ సంఘటన మొన్న ఆదివారం జరిగింది. ఆ కుర్రవాళ్ళను పోలీసులు అరెస్టు చేసి, న్యాయంగా ప్రభుత్వ సేవకులను కొట్టిన నేరానికి కేసు పెట్టారు.

ఎక్కువ పన్ను చెల్లించే ప్రాంతాన్ని నిర్లక్ష్యం చెయ్యడం తగదని హితవు

విజయవాడ, ఫిబ్రవరి 15—

పన్నుల రూపంలో రాష్ట్ర కోశానికి ఎక్కువ డబ్బు చెల్లిస్తున్న మధ్య కోస్తా జిల్లాలను నిర్లక్ష్యం చేసి, రాజధానిని, హైకోర్టును, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను తమలో తాము పంచుకోడానికి రాయలసీమకు, విశాఖపట్నానికి చెందిన మంత్రులు కుట్రలు పన్నుతున్నారనే అభిప్రాయం కోస్తా ప్రజలకు కలగనివ్వవద్దని విజ్ఞప్తి చేస్తూ, విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడొక ప్రకటన చేశారు.

దీనిలో ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"కృష్ణానదిపై కొత్తగా [illegible] వంతెన నిర్మాణాన్ని కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు మహాప్రసాదంగా భావించడంలేదు. అది ఏనాడో నిర్మించవలసింది. కాని, దానిని నిర్మించే బాధ్యత, అవకాశం కొత్తగా ఏర్పడ్డ ఆంధ్ర ప్రభుత్వానికి దక్కినాయి.

"విశాఖపట్నంలో హైకోర్టును నెలకొల్పడానికి అక్కడ 400 కొత్త భవనాలను నిర్మించాలని తెలుస్తున్నది.

"విశాఖపట్నంలో అయితే కావలసిన్ని భవనాలున్నాయని, అదనపు ఖర్చు లేకుండా హైకోర్టును అక్కడ నెలకొల్పవచ్చునని యింతవరకు చెబుతూ వచ్చారు. పైగా, రాజధాని కర్నూలులో వుండగా, హైకోర్టును విశాఖపట్నంలో నెలకొల్పడం శ్రీ [illegible] సూచించలేదు."

చిత్తూరు జిల్లాలోని ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలను మధ్య కోస్తా జిల్లాల విషయంలో కూడా ఆంధ్ర ప్రభుత్వం [illegible] పాటిస్తున్నది. ఆ ప్రాంతానికి న్యాయం కలగజేసే ప్రయత్నమేమీ జరగడంలేదు.

"ప్రభుత్వం నేటి తీరునాను కూర్చింది [illegible] మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు ఏలూరులో [illegible]. ఈ భారంలో చాలాభాగం మధ్య కోస్తా జిల్లాలదే. ఇక్కడ పన్నులు చెల్లించే వారి న్యాయమైన [illegible] రాజధానిని, హైకోర్టును, ప్రభుత్వ కార్యాలయాలను విభిన్న ప్రాంతాలకు [illegible] మధ్యకోస్తా జిల్లాలకు ప్రభుత్వం న్యాయం చేసితీరాలి.

"నేటిని రాయలసీమకు, విశాఖపట్నానికి చెందిన మంత్రులు తమలో తామే పంచుకోడానికి కుట్ర పన్నుతున్నారనే అభిప్రాయం కలగడం మాత్రం క్షేమకరం కాదు."

యుద్ధ ఖైదీల మార్పిడి కమిషన్ రద్దుకు నిర్ణయం

ఫిబ్రవరి 21 అర్ధరాత్రినుంచి అమలు జరగాలని మెజారిటీ సభ్యుల తీర్మానం

పాన్‌ముంజన్ (కొరియా), ఫిబ్రవరి 18—

కొరియా యుద్ధ ఖైదీల మార్పిడి కమిషన్ ఫిబ్రవరి 21 వ తేదీ అర్ధరాత్రి రద్దు చేయబడాలని కమిషన్‌లోని మెజారిటీసభ్యులు నేడు నిర్ణయించారు.

అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ కె. ఎస్. తిమ్మయ్య (ఇండియా) ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని స్వీడన్, స్విట్జర్లండ్ ప్రతినిధులు బలపరిచారు.

ఈ తీర్మానం న్యాయశాస్త్ర విరుద్ధమైనదని, అది తీవ్ర పరిణామాలకు దారి తీయవచ్చునని [illegible] పోలెండ్, చెకోస్లోవేకియాల ప్రతినిధులు ప్రతిఘటించారు.

ఈ కమిషన్‌లో అయిదు తటస్థ రాజ్యాలు (ఇండియా, స్వీడన్, స్విట్జర్లండ్, పోలెండ్, చెకోస్లోవేకియాలు) ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

నేటి ఉదయం మార్పిడి కమిషన్ సమావేశం 75 నిమిషాలసేపు జరిగింది.

నేటి మధ్యాహ్నం జరిగిన కమిషన్ కట్టకడపటి సమావేశంలో, మార్పిడి కమిషన్ సమితి, ఉత్తరాది సైనిక ప్రధాన కార్యాలయాలు రెండింటికీ శనివారం నాడు పంపించవలసిన తుది నివేదిక పాఠం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఈ సమావేశానంతరం జనరల్ తిమ్మయ్య పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, మందహాసంతో, "ఇంటిలో పని వుంది" అన్నారు.

హత్యానేరం చేసిన యుద్ధ ఖైదీలు

సమితి సైనిక ప్రధాన కార్యాలయానికి అప్పగింత

మున్సాన్, ఫిబ్రవరి 18—తోటి యుద్ధ ఖైదీలను హత్య చేసినట్లు నేరారోపణ చేయబడిన 17 మంది కమ్యూనిస్టు వ్యతిరేక యుద్ధ ఖైదీలను భారత రక్షక సైనిక దళాలు నేడు సమితి సైనిక ప్రధాన కార్యాలయానికి అప్పగించివేశారు.

ఈ కోర్టు విచారణ సందర్భంలో సాక్షులుగా వున్న మరో [illegible] ఖైదీలను కూడా నేడు వారికే అప్పగించడం జరిగింది.

ఈ యుద్ధ ఖైదీలపై కేసు విచారణకు [illegible]

ప్రాజెక్టు ప్రాంతాలకు పార్లమెంటు సభ్యుల యాత్ర

డాక్టర్ రాధాకృష్ణన్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—పార్లమెంటు సభ్యులు తాము సందర్శించిన ప్రభుత్వ న్యాయాలు, పారిశ్రామిక సంస్థలనుగురించి చాలా ప్రశ్నలు వేసేటట్లయితే వారిని అట్టి సంస్థలకు పర్యటనకు పంపడం అంత వాంఛనీయం కాదని స్టేట్స్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ గారు నేడు సూచించారు.

శ్రీమతి సావిత్రి నిగమ్ (యు.పి. కాంగ్రెస్) సెంట్రల్ ఎక్సైజు ఫ్యాక్టరీని, దామోదర్ లోయ కార్పొరేషన్ పనులను కొంతమంది పార్లమెంటు సభ్యులతో కలిసి సందర్శించిన ఈ రెండు ప్రాంతాలను గురించి ఆమె ఎట్లాంటి ప్రశ్నలు వేసింది.

అంతట డాక్టర్ రాధాకృష్ణన్ గారు ఈ ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్న మంత్రిని ఉద్దేశించి ఇలా అన్నారు: ఇన్ని ఇబ్బందులున్నప్పుడు పార్లమెంటు సభ్యులను ఈ ఫ్యాక్టరీలకు తీసుకువెళ్ళడం వాంఛనీయమా?

(పత్రిక)

గత సంవత్సరం మిల్లుల ద్వారా [illegible] కాశ్మీర్ ప్రభుత్వం [illegible] కాశ్మీర్ లో సైనికులకు పంపిణీ చెయ్యడానికి కలిగినంత ఆహారాన్ని సేకరించి [illegible] 90 వేల రూపాయలు బోనస్ చెల్లించడానికి కేంద్ర ఇండియా ప్రభుత్వం నిశ్చయించిందని కాశ్మీర్ [illegible]

ఆంధ్రకు 17 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు

ప్లానింగ్ కమిషన్ ఆమోదించినట్లు పార్లమెంట్‌లో ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

ఆంధ్ర రాష్ట్రంలోని కొరత ప్రాంతాలను శాశ్వతంగా అభివృద్ధి పరచే నిమిత్తం 1954–55, 1955–56 సంవత్సరాలకు ప్లానింగ్ కమిషన్ తాత్కాలికంగా 17 మైనర్ ఇరిగేషన్ ప్రణాళికలను ఆమోదించినట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీ మంత్రి నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో శ్రీ కె. సూర్యనారాయణగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఆమోదించబడ్డ ప్రణాళికలివి —

శ్రీకాకుళంజిల్లా:— నాగావళి నదిపై [illegible], పంచనాయకుల చెరువు ప్రణాళికలు, [illegible] ప్రణాళిక, నీలకంఠాపురం ఆనకట్ట ప్రణాళిక.

నారాయణపురం ఆనకట్ట ప్రణాళిక

విశాఖపట్నంజిల్లా:— [illegible] ప్రణాళిక.

తూర్పు గోదావరిజిల్లా:— బండకట్టు ప్రణాళిక.

నెల్లూరుజిల్లా:— [illegible] చెరువు ప్రణాళిక, పాలేరు చెరువు ప్రణాళిక, [illegible] ప్రణాళిక.

చిత్తూరుజిల్లా:— మల్లిమడుగు ఆనకట్ట ప్రణాళిక, పెద్దలగండి ప్రణాళిక.

కడపజిల్లా:— [illegible] ప్రణాళిక, కర్నూలు-కడప కాల్వల అభివృద్ధి పథకం.

అనంతపురం జిల్లా:— ఈ తేకు పాలెం, విద్యారణ్య స్వామి చెరువు ప్రణాళిక.

ఇంజనీర్ల కొరత

ముక్తి మొత్తైన సాంకేతిక ప్రవీణులు కొరతగా వున్నందువల్ల ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి సాంకేతికుల పని నిలిచిపోవని, అవసరమైతే సమర్థులైన రిటైర్డ్ ఇంజనీర్లను కూడా స్వీకరిస్తామని ప్లానింగ్ శాఖ [illegible]

(మిగతా 2 వ పేజీలో)

హైదరాబాద్‌లో తెలుగు

9 జిల్లాల, 8 తాలూకాలలో కోర్టు భాషగా నిర్ణయిస్తూ ప్రభుత్వం ప్రకటన

సికింద్రాబాద్, ఫిబ్రవరి 17—

హైదరాబాద్ స్టేట్‌లో ప్రాంతీయ భాషలుగా వున్న తెలుగు, మరాఠీ, కన్నడ భాషలు మూడు 1954 మార్చి 1 వ తేదీ నుంచి ఆయా ప్రాంతాలలో కోర్టు భాషలుగా చెలామణీ కాగలవని నేడు జారీ చెయ్యబడ్డ ఒక హోంశాఖ ప్రకటన తెలుపుతున్నది.

సాధారణంగా తెలంగాణా అని పిలువబడే ప్రాంతంలో, అనగా హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలతో సహా 9 జిల్లాలలో ఆ తేదీ నుంచి తెలుగు కోర్టుభాష కాగలదు.

అంతేగాక, మూడు కర్నాటక జిల్లాలలోని 7 తాలూకాలలోను, మరాఠీ జిల్లాలోని ఒక తాలూకాలోను కూడా తెలుగు కోర్టు భాష కాగలదు.

మరాఠీ, కన్నడ భాషలు కూడా ఆయా ప్రాంతాలలో కోర్టుభాషలు కాగలవు.

హైదరాబాద్ నుంచి స్టేట్స్ కౌన్సిల్‌కు ఎన్నికలు

సికిందరాబాద్, ఫిబ్రవరి 16—

హైదరాబాద్‌కు సంబంధించి స్టేట్స్ కౌన్సిల్‌లో ఖాళీపడనున్న 4 స్థానాలకు హైదరాబాద్ అసెంబ్లీ సభ్యులచే మార్చి 22 వ తేదీని ఎన్నికలు జరుగగలవు.

పదవీవిరమణ చేయనున్న సభ్యులు: శ్రీ కొండా నారాయణప్ప, శ్రీ ఖాన్ నన్నీగారు (కాంగ్రెస్), శ్రీ కె. హనుమంతయ్య, [illegible] (ఇండిపెండెంట్), శ్రీ వి.వి. సోమరావు (సోషలిస్ట్ పార్టీ).

ఈ సీటులకు నామినేషనులు మార్చి 1 వ తేదీలోగా దాఖలు చెయ్యాలి. అసెంబ్లీ కార్యదర్శి శ్రీ ఎమ్. హనుమంతరావు రిటర్నింగ్ ఆఫీసరుగా నియమించబడ్డారు.

ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ఎంపిక చేయలేదు. నవాబ్ [illegible] ఆలీఖాన్, [illegible] శ్రీ [illegible]. సుబ్బయ్య (ఇండిపెండెంట్) [illegible]

నేపాల్‌కు ప్రెసిడెంట్ ప్రసాద్ సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— నేడు 13 వ తేదీని జరుగుతున్న నేపాల్ జాతీయ దినోత్సవ సందర్భంలో తమకున్న ఆదరాభిమానాలు ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఒక సందేశం పంపించారు. నేపాల్ ప్రజలకు ఇండియా ప్రజల శుభాకాంక్షలు అందజేశారు. నేపాల్ అభ్యుదయాన్ని ముఖ్యాశీస్సులతో కోరారు.

పార్లమెంట్ నుంచి కమ్యూనిస్టుల వాకౌట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయుల సమ్మెవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చ జరిపే నిమిత్తం నేడు ప్రజా ప్రతినిధుల సభలో ప్రతిపాదించబడ్డ అర్జంటు మోషను తీర్మానాలను స్పీకర్ త్రోసిపుచ్చినందుకు కమ్యూనిస్టు సభ్యులు, మరికొందరు సభ్యులు నిరసన తెలుపుతూ వాకౌట్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కావాలి", "[illegible]" అని వారు నినాదాలు చేశారు కూడా.

మూడు రోజుల లోపల సభనుండి కమ్యూనిస్టులు వాకౌట్ చెయ్యడం ఇది మూడవసారి.

నాల్గు కలహ హెచ్. కె. ముఖర్జీ, శ్రీమతి రేణు చక్రవర్తి అర్జంటు మోషన్ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఇది విద్యకు, శాంతిభద్రతలకు సంబంధించిన సమస్య కనుక, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించింది కాదని, కనుక దీనిని త్రోసి పుచ్చుతున్నానని స్పీకర్ చెప్పారు.

స్టేట్స్ కౌన్సిల్‌లో అనుమతి

స్టేట్స్ కౌన్సిల్‌లో మాత్రం కలకత్తా సంఘటనలను గురించి చర్చించడానికి తాను రేపు అనుమతిస్తానని అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ గారు ప్రకటించారు.

విద్య, శాంతిభద్రతలకు సంబంధించిన సమస్య రాష్ట్ర ప్రభుత్వాలదే అయినా, ఈ విషయమై సభ్యుల కున్న అభిప్రాయాలను ఇతర [illegible] తెలియజేయడానికి అవకాశమిస్తానని ఆయన అన్నారు.

కలకత్తా, ఫిబ్రవరి 17—[illegible] [illegible]

విశాఖపట్నంలో హైకోర్టు స్థాపనకు ఏర్పాట్లు

త్వరలో ప్రభుత్వానికి చీఫ్ సెక్రటరీ నివేదిక

కర్నూలు, ఫిబ్రవరి 18—హైకోర్టు స్థాపనకు విశాఖపట్నంలో గల వసతులను గురించి, ఇతర ఏర్పాటును గురించి చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పుల్లారెడ్డిగారు త్వరలో ప్రభుత్వానికి ఒక నివేదిక అందజేస్తారు.

ఈ సందర్భంలో న్యాయశాఖా మంత్రి శ్రీ టి. విశ్వనాథం, చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారు, విశాఖ జిల్లా కలెక్టర్ విశాఖపట్నంలోగల కొన్ని భవనాలను పరిశీలించారు. హైకోర్టు మార్పు చేయడానికి ఏర్పాటును గురించి కూడా విచారించారు.

హైకోర్టు స్థాపన ఏర్పాట్ల పరిశీలన సందర్భంలోనే తాను ఇటీవల గుంటూరు వెళ్ళినట్లుగా [illegible] శ్రీ పుల్లారెడ్డిగారు అంటున్నారు. తాము ప్రత్యేకంగా ఒక పనిమీద గుంటూరు వెళ్ళలేదన్నారు.

జార్జిటౌన్‌కు జగన్ పునరాగమనం

జార్జిటౌన్ (బ్రిటిష్ గయానా), ఫిబ్రవరి 17—[illegible] [illegible]

మద్యనిషేధం సవరణ

శ్రీ సంజీవరెడ్డిగారి సుముఖత్వం

కర్నూలు, ఫిబ్రవరి 18—ఇప్పుడు అమలు జరుగుతున్న మద్యనిషేధ చట్టంలో సవరణలు, అని అంతే [illegible] శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఆంధ్రప్రభ విలేకరితో చెప్పారు.

[illegible]



రు. 50/- బహుమానం

ఈనెల 11 వ తారీఖున నా మేలిజాతి కోళ్లగూళ్ళ యొక్క గూడు నుండి కనబడుటలేదు. వయస్సు 20 నెలలు నుండి దానికి పుష్టిగా వుంటాయి. చెవుల్లో మచ్చ రాళ్ళ కాడలు కొంచెం వక్రతవురించు కనబడుతాయి. విడిగా పనుస్తాడు. ఆచోకి తెలిపినవారికి రు. 50/- బహుమానం. ప్యాటలాది సీన్పు, ఏకెద (రామచంద్రపురం తాలూకా).

సంగ్రహ ప్రకటనలు

అమ్మకమునకు

101 రకముల చేతికి కలర్ వస్త్రింకు వివిధ డిజైనులలో కొరకును.

వివరములకు

101. ఎస్. కుప్పుస్వామి ముదలి కూర్, సూళ్ళూరు, ఎస్. ఐ.

కిడిసాగర నుండి 5/6 హెచ్. పి హెచ్. యమ్ జి. మరియు 12 హెచ్. పి. సప్లై ఇంజను తగ్గింపబడిన ధరలకును, అన్నిరకముల ఆయిల్ ఇంజనులను పరిపోవు విడిభాగములను కొరకును వ్రాయుడి.

ది బ్రిటిష్ & ఈస్టర్న్ ఇంజనీరింగు కో., 16 జనరల్ ప్యాటర్సన్స్ రోడ్ మద్రాసు-2 (గ్రామ్స్: బ్రిటిష్ ఫోన్: 85227)

నోటీసు

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు దావా నం. 8933 ఆఫ్ 1953

వాదులు: వల్కన్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

ప్రతివాది: కె. ఎస్. భైరవమూర్తి, టీచర్, బోర్డు హైస్కూలు, బి. చెరుకువాడ, వయా ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా.

ప్రీమియములు యివ్వవలసిన బాపతు రు. 175.14-6 ఖర్చులతో రాబట్టుకొనే నిమిత్తం వేయబడిన పై దావా 22.2.54 ఉ. 10.45 గంటలకు 3 వ కోర్టు యెదుట విచారణకు వాయిదా వేయబడింది. ఆ రోజు ప్రతివాది హాజరు కానిచో అతని పరోక్షముననే డిక్రీ యివ్వబడును.

వి. ఎస్. శ్రీనివాసరావు, వాదులతరపు అడ్వొకేటు.

11. లా చేంబర్సు, హైకోర్టు, మద్రాసు

మున్సిపల్ ఆక్టు కోడు నిబంధన 177 కింద

కమీషనరు, కాకినాడ మున్సిపాలిటీవారి నోటిఫికేషను

కాకినాడ మున్సిపల్ కౌన్సిలువారి, కార్యనిర్వాహణ అధికారిచె 1954-55 పంచత్సరముకు మార్కెట్టులలోను, బండ్లు మరియు బస్సులు నిలుపు ప్రదేశములలోను, కబేళాలలోను ఫీజులు వసూలు చేయు హక్కులను 8-3-54 ది ఉదయం 8 గంటల మొదలు, దరిమిలా రోజులలోను, కౌన్సిలుచే గాని లేక కంట్రాక్టు కమిటీచే గాని ధృవపరచుటకు లోనుగా, కాకినాడ మున్సిపల్ ఆఫీసులో బహిరంగ వేలము వేయబడును. పాటలు పెటదలచినవారు డిప్యూటీ తహసీల్‌దారు హోదాకు తగ్గని అధికారివద్ద నుండి సాల్వెన్సీ సర్టిఫికేటును 3 రోజులకు ముందుగా దాఖలు పరచవలెను. వేలము పాటలు పాడువారు పాటలు పెట్టుటకు ముందు కట్టవలసిన సైకమును డిపాజిటు చేయవలెను. కాకినాడ మున్సిపల్ ఆఫీసు పనిచేయు కాలములో వేలముల షరతులు, తదితర షరతులు మున్సిపల్ ఆఫీసులో చూడవచ్చును. లేక ముందుగా వ్రాసి పొందవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, కాకినాడ, తేది. 6-2-54 } యస్. సుబ్బారావు, కమీషనర్ కాకినాడ మున్సిపాలిటీ.

టెండరు నోటీసు

జిల్లా పోల్ట్రీ ఫారము, కడపలోని కోళ్లు మొదలగు జంతువులకు 1954-55 కు మేత సప్లయి

జిల్లా పోల్ట్రీ ఫారము, కడపలోని కోళ్లు మొదలగు జంతువులకు 1-4-54 నుండి 31-3-55 వరకు మేత సప్లయి చేయుటకు గాను, జిల్లా వెటెరినరీ ఆఫీసరు, కడపవారు సీల్డు టెండర్లను 5-3-1954 సాయంత్రం 3 గంటలవరకు కోరుచున్నారు.

పరిమాణముల షెడ్యూలు, టెండరు ఫారములతో కూడిన టెండరు షరతులను, డిస్ట్రిక్టు వెటెరినరీ ఆఫీసరు నుండి 2 ఫారములు గల సెట్టు 1 కి రు. 5-1-3 లు కట్టి పొందవచ్చును. టెండరు ఫారములు మార్చుటకు వీలులేదు.

జిల్లా వెటెరినరీ ఆఫీసు, ఆఫీసరు, కడప.

కృష్ణాజిల్లా నందివాడలో శ్రీ కోదండ రామస్వామి ఆవరణలోని యీ దిగువ పేర్కొనబడిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు 1-3-54 సాయంత్రము 5 గంటలవరకు మానేజింగు ట్రస్టీ గారిచే తీసికొనబడును. ప్రతి టెండరు రూ 100 కి రూ. 5/- చొప్పున ధరావతు దాఖలు చేయవలెను. తదితర విషయములు మానేజింగు ట్రస్టీ గారివల్ల తెలిసికొనవచ్చును. 2-3-54 తేదీన టెండర్లు అసిస్టెంటు కమీషనరు గారిచే తెరువబడి ధృవపరచబడును.

నాభా కట్టుటకు	రు.	10,700/-
మెట్లు కట్టుటకు	,,	670/-
పేట్లు	,,	160/-

నందివాడ, 16-2-54. } (సం) నందివాడ వాసుదేవ పరబ్రహ్మమూర్తి, మేనేజింగు ట్రస్టీ.

జనపనారా పరిశ్రమ పరిశీలన సంఘానికి అన్వాంత జనపనారా ఉత్పత్తి దారుల సంఘం సమర్పించిన మెమొరాండంలో ఆన్వాంలో ఉత్పత్తి అయ్యే జనపనారా నాణ్యతను పెంపొందించడానికి మార్గాలు సూచించబడినవట.

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 19 శుక్రవారం

తక్షణ కర్తవ్యం

పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన అయిదు క్రొత్త ప్రాజెక్టులలో కృష్ణానది ప్రాజెక్టు ఒక్కటనీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాజెక్టుల పని ప్రారంభించడానికి వీలుగా వాటికి సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు కొన్ని చేయబడుతున్నవనీ ఇంజినీరు అధ్యక్షులు మొన్న ప్లానింగు మెంబరు ప్రారంభోపన్యాసంలో పేర్కొన్నారు.

ఆమరునాటిదినం పార్లమెంటులో శ్రీ కొత్త రఘు రామయ్యగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ ఖోస్లా కమిటీ సూచన ననుసరించి నందికొండ ప్రాజెక్టు విషయంలో ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు కొనసాగిస్తున్న దర్యాప్తులు దాదాపు పూర్తి కావచ్చినవనీ, పై రెండు ప్రభుత్వాలు సమర్పించే నివేదికలను కేంద్రం పరిశీలించగలదని ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా వివరించారు.

అంతే కాదు; ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు అందజేసే నివేదికలను యథాతథంగా ఆమోదించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై లేదని కూడా శ్రీ నందా ఆ సందర్భంలో వెల్లడించారు.

లోగడ మా సంపాదకీయంలో వ్రాసినట్లు కృష్ణానదికి సంబంధించిన ప్రాజెక్టులలో నందికొండకు ప్రాముఖ్య మిచ్చి, వెంటనే దాని నిర్మాణానికి పూనుకోవాలన్న విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేటికీ అభిప్రాయ భేదం లేదు.

ఎటొచ్చీ ఆనకట్ట ఎత్తు ఖోస్లా కమిటీ సూచించిన విధంగా 590 అడుగులు ఉండవలెనా, లేక ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య అంగీకరించబడినట్లు ఇటీవల వెలువడిన వార్త ననుసరించి 566 అడుగులు ఉండవలెనా అన్నదే నిర్ణయం కావలసిన విషయం.

ఈ నిర్ణయాన్ని స్థానికాభిమానాలకు గాని, తాత్కాలిక ప్రయోజనాలకుగాని లొంగిపోగల రాష్ట్ర ప్రభుత్వాధికారులకు, వారి సలహాదారులకు వదిలిపెట్టక దేశక్షేమాన్ని గమనించి, సమగ్రదృష్టితో పరిశీలించగల భారత ప్రభుత్వ ప్రవీణులకు వప్పజెప్పడమే అన్నివిధాలా సమంజసం.

ప్రాజెక్టువల్ల పూర్తి ప్రయోజనం కలగడానికి ఆనకట్ట ఎత్తు 590 అడుగులు ఉండవలెనని ఖోస్లా కమిటీలోని సాంకేతిక ప్రవీణులు ఏ కారణాలను బట్టి శిఫారసు చేశారో, అదే విధంగా ప్రాజెక్టు ఎత్తు పెంచడానికి కావలసిన 6¼ కోట్ల రూపాయల అదనపు ఖర్చుకు లోభించి పది లక్షల ఎకరాల భూమిని బీడు పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎంతమాత్రం సమ్మతించదని గట్టిగా నమ్ముతున్నాము.

ఆనకట్ట ఎత్తు పెరుగుదలకు అదనపు వ్యయముక్కటే హైదరాబాదుకు గల ఆటంకమైన పక్షంలో (అది తప్ప వేరే కారణం కనిపించదు) ప్రాజెక్టును విస్తరింపచెయ్యడం వల్ల లాభం పొందే ఆంధ్ర ప్రభుత్వం ఆ వ్యయాన్ని భరించవచ్చునని ఇదివరకే మేము సూచించాము.

ఇటీవల నందికొండ ప్రాజెక్టును గురించి ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రభుత్వ ఆర్థికమంత్రి, అభివృద్ధిశాఖా మాత్యులూ అయిన శ్రీ సంజీవరెడ్డి గారు నందిగామ తాలూకాను నందికొండ ప్రాజెక్టునుంచి మినహాయించడానికి సమ్మతించవని స్పష్టం చెయ్యడం వల్ల ఆనకట్ట ఎత్తు విషయంలో ఖోస్లా కమిటీ సూచనను ఆంధ్ర ప్రభుత్వం సుముఖమనని విశ్వసిస్తున్నాము.

కోట్లకు కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టువల్ల నుకూర ప్రాంతాలవారు సయితం లాభం పొందుతూ వుండగా, తమ పొరుగునే మహానదిని పెట్టుకొని దాని ఫలితాలను తాము అనుభవించ లేనందుకు నందిగామ తాలూకా ప్రజలు కుందడం సహజమే గదా!

ఇక, నందికొండ ప్రాజెక్టు నిర్మాణం నాగార్జునకొండ శిల్పావశేషాలకు హానికరమని భారత ప్రభుత్వ పురాతత్వ శాఖవారు తెల్పిన ఆక్షేపణ కూడా సమర్థనీయం కాదు.

నాగార్జునకొండ వద్దగల బౌద్ధ ఆరామాలు, చైత్యాలు, స్తూపాలు వగైరాను చాలా భాగం ఇదివరకే త్రవ్వివేయడం జరిగింది. అవసరమైతే వాటి పునాదులు, గోడలు మొదలైన వాటిని అక్కడి నుంచి పెకలించి అదేప్రకారం మరొక స్థలంలో నెలకొల్పుకో వచ్చు.

ప్రజాక్షేమం దృష్ట్యా బహుళ ప్రయోజనాన్ని సాధించి పెట్టగల నందికొండ ప్రాజెక్టు సమగ్ర నిర్మాణానికి ఆర్థిక సంబంధమైన ఆటంకం గాని, పురాతత్వ శాఖవారి ఆక్షేపణగాని అడ్డు రాకూడదనీ, రాష్ట్ర ప్రభుత్వాల నివేదికల పరిశీలనను త్వరలో ముగించి ఖోస్లా కమిటీ సిఫారస్ మేరకు కేంద్రం ప్రాజెక్టు నిర్మాణాన్ని అనుమతించాలనీ కోరుతున్నాము.



మద్యపాన నిషేధాన్ని గురించి రామమూర్తి కమిటీ సమర్పించిన నివేదికపై త్వరలో ఆంధ్ర మంత్రివర్గం ఒక నిర్ణయం చెయ్యాలి.

మద్యనిషేధ విధాన భవితవ్య నిర్ణయం

మూడు నాలుగు రోజులలో మంత్రివర్గ సమావేశం

కర్నూలు, ఫిబ్రవరి 18—మద్యనిషేధ విధాన పరిశీలక సంఘం నివేదికను పరిశీలించడానికిగాను మూడు నాలుగు రోజులలో ఆంధ్ర మంత్రివర్గం సమావేశమై ఎప్పుడు ఆ నివేదికను ప్రకటించేదీ లేనిదీ తుది నిర్ణయం జరుగగలదట.

మద్య నిషేధశాఖ మంత్రి శ్రీ ఎన్. బి. పి. పట్టాభి రామారావుగారు నేడు "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో ఆ నివేదికను ప్రకటించాలనే తాను కోరుతున్నానన్నారు. అయితే, మంత్రివర్గం సమావేశమై నివేదికను పరిశీలించిన తరువాతే మాత్రమే అది సాధ్యపడగలదన్నారు కూడా. (మ. వి.)

జిల్లా కలెక్టర్ల సమావేశం

నేడే కర్నూలులో ప్రారంభం

కర్నూలు, ఫిబ్రవరి 18—ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రప్రథమంగా రెండు రోజులపాటు రేపటినుంచి ఇక్కడ ప్రారంభమవుతున్న జిల్లా కలెక్టర్ల సమావేశానికి గవర్నరు శ్రీ త్రివేది ప్రారంభోత్సవం చేస్తారు. ఆ తరువాత ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు కూడా ఉపన్యసిస్తారు. శనివారం సాయంకాలం డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ఉపన్యాసంతో సమావేశాలు సమాప్తం కాగలవు.

అసెంబ్లీ హాలులో రేపు ఉదయం పదకొండు గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో పాటు మంత్రులు, చీఫ్ సెక్రటరీ, రివెన్యూ బోర్డు సభ్యులు, ఇద్దరు చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగు ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కమ్యూనిటీ ప్రాజెక్టుల డైరక్టర్ కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఈ సమావేశాలలో కింది తొమ్మిది విషయాలు చర్చనీయాంశాలుగా వున్నవి:

ధాన్య సేకరణ, ఆహార విధానం; బీదలకు బంజరు భూములు కేటాయింపు; అధికార భాషగా తెలుగు (ప్రోత్సాహం); గ్రామాధికారుల వంశపారంపర్యం, చట్టం సవరణ; జాతీయ విస్తరణ కార్యక్రమం, కమ్యూనిటీ ప్రాజెక్టులు; జిల్లాబోర్డుల పరిపాలన; మద్యనిషేధం; శాంతిభద్రతలు.

కేరళ ఎన్నికలు

మరి 20 సీట్లకు పోలింగ్ ప్రారంభం

తిరువేంద్రం, ఫిబ్రవరి 17—తిరువాన్కూర్-కొచ్చిన్‌లో నేడు మొత్తం 17 నియోజకవర్గాలలో మొత్తం 20 సీట్లకు పోలింగ్ ప్రారంభమైంది. ఇక్కడ వోటర్ల సంఖ్య 8,07,319. ఈ నియోజక వర్గాలలో మొత్తం ముగ్గురు మంత్రులు పోటీ చేస్తున్నారు అందులో ప్రముఖ కాంగ్రెసు మంత్రి శ్రీ నీలాయన్ నాయర్‌తో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ యం. యన్. గోవిందన్ నాయర్ పోటీ చేస్తున్నారు. మరొక నియోజకవర్గంలో తిరువాన్కూరు తమిళ్నాడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు పోటీ చేస్తున్నాడు.

అన్ని నియోజకవర్గాలలోను ఉదయానికే నూటికి 50 వంతుల వోట్లు పోలయినట్లు వార్తలు వచ్చినవి కూడా.

పండిట్ నెహ్రూ

పెప్సూలో ఎన్నికల ప్రచారం సమాప్తి

నర్నాల్, ఫిబ్రవరి 16—కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ మూడవ దఫాగా నేడు పెప్సూకు వచ్చి పంజాబ్, రాజస్థాన్‌ల మధ్య లంకగా వున్న పెప్సూకు చెందిన మహేంద్రగర్ జిల్లాలో ఎన్నిక ప్రచారం చేసి పెప్సూలో తన పర్యటనను సమాప్తం చేశారు.

ఇసుకతోను, కొండగుట్టలతోను వున్న మార్గంవెంట అనేక బస్తీలు, గ్రామాలలో పండిట్ నెహ్రూ పర్యటనచేసి నవభారత నిర్మాణానికి నడుం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మార్గం పొడుగునా గ్రామీణులు ప్రధానికి ఘనమైన స్వాగతం ఇచ్చారు. నర్నాల్ నుంచి స్పెషల్ రైలు మీద బయలుదేరి పర్యటనను ప్రారంభించారు. ఈ జిల్లాలోని 562 గ్రామాల ప్రజలు కదలి వచ్చారా అన్నంతగా గ్రామీణులు పండిట్ నెహ్రూ సందేశం వినడానికి వచ్చారు.

ఈ పర్యటన సందర్భంలో దద్రి అనే చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా ప్రధాని ప్రారంభోత్సవం చేశారు.

కెనడా ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—కెనడా ప్రధాని లూయీ సెంట్ లారెంట్ ఫిబ్రవరి 21 వ తేదీన కరాచీనుంచి ఇక్కడికి వస్తున్నాడు. అయిదురోజులపాటు ఇండియాలో పర్యటిస్తాడు.

వచ్చిన రోజునే ప్రధాని నెహ్రూను కలుసుకొని, మర్నాడు మర్యాద కోసం విదేశాంగశాఖా మంత్రి కార్యాలయంలో తిరిగి నెహ్రూను కలుసుకొని, ఆటు పిమ్మట, ప్రధాని చేసే విందుకు హాజరవుతాడు.

పార్లమెంటు పరమావేశంలో కూడా ఆయన ఉపన్యాసించనున్నాడు.

(1 వ పేజీ తరువాయి)

డిప్యూటీమంత్రి నేడు స్టేట్ కౌన్సిల్‌లో చెప్పారు.

ప్రాజెక్టుల పూర్తి [illegible] ఎన్ని [illegible] సేకరించబడుతున్నవని, అయితే [illegible] ఇంజనీర్లను [illegible] ఏర్పాటు చెయ్యడానికి కేంద్రం ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు.

కోడులు, ఎద్దులు, ఆవులు, ఆవు పెయ్యలు [illegible] అపరాహ్ణం [illegible] భోపాల్ అసెంబ్లీ [illegible] వారింకావడు ఆమోదించింది.

రైతుల పంటలకు మార్కెట్ సదుపాయాల అభివృద్ధి

ఆంధ్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్య మివ్వగలదని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి ప్రకటన

(మన విలేకరి) అనంతపురం, ఫిబ్రవరి 18—

వ్యవసాయదారుల ఆర్థిక ఉపపత్తిని పెంచే ప్రణాళికలకు ఆంధ్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇవ్వగలదని వ్యవసాయాన్ని లాభదాయకమైన వృత్తిగా చేయడానికి ప్రభుత్వం శక్తివంచనలేకుండ కేంద్రీకరించగలదని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడిచ్చట నొక్కి వక్కాణించారు.

రైతులకు అవసరమైన మార్కెటింగ్ సదుపాయాలు, పరపతి సౌకర్యాలు కలిగించి, కళ్ళంలోనే ఏకోవకొక ధరకు అమ్ముకోనే అవసరంలేకుండా చేసి రైతు పండించే పంటలకు గరిష్ఠమైన ధరలు వచ్చేటట్టు చేయడానికి ప్రభుత్వం పూనుకోగలదని, ఈ ఏర్పాట్లలో కేంద్రం సహాయం కూడా వుంటుందని వ్యవసాయ మంత్రి అన్నారు.

అనంతపురం మార్కెట్ కమిటీ వారి మార్కెట్ యార్డు గిడ్డంగి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేస్తూ, రైతుల పట్ల వెంకటి ప్రభుత్వాలు శ్రద్ధ చూపలేదని, ప్రజా ప్రభుత్వాలు ఇక రైతుల శ్రేయస్సును విస్మరించలేవని అంటూ ఇలా అన్నారు:—

"వచ్చే కొన్ని సంవత్సరాలలో బస్తీ అవసరాలను పెంకకు నెట్టి, గ్రామీణ ప్రాంతాలకు అవసరమైన ప్రధాన సదుపాయాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగితే ప్రభుత్వాన్ని ప్రజలు అపార్థం చేసుకొనరాదని కోరుతున్నాను. వ్యవసాయాభివృద్ధి జరగాలన్నా, ఆహారంలో స్వయం పోషకులం కావాలన్నా, రైతుల పంటలకు మార్కెట్ మాపి మంచి ధర వచ్చేటట్లు చేయాలన్నా, మిగులు సరుకులను విక్రయించ చేసుకోవాలన్నా ప్రతి గ్రామానికి, ప్రతి సరుకుకు క్రమబద్ధమైన మార్కెట్లు అనేక ఏర్పాటు చేయడం అవసరమని నా అభిప్రాయం. ఈ విధంగా మార్కెట్‌లు ఏర్పాటు చేయడానికి, పరిశోధనల ఫలితాలను రైతుకు అందుబాటు చేయడానికి, కేంద్రం తగు విధంగా రాష్ట్రాలకు సహాయం చేయడానికి సిద్ధపడుతున్నది. ఈ అవకాశాలన్నింటినీ వినియోగించుకోవాలన్న ఆదుర్దాలో నేను వున్నాను. కాని మన రాష్ట్రం కొన్ని నెలల కిందటనే ఏర్పడింది. దీనికి డబ్బు కొంతగా వుంది. కనక వీటన్నింటిని అమలు జరపడానికి కొంత వ్యవధి కావాలంటున్నారు. అయినప్పటికీ కూడా కేంద్రం సహాయంతో క్రమబద్ధమైన మార్కెట్‌లను ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

"చిన్నచిన్న రైతులు తమ సరుకులను తప్పనిసరిగా పెద్ద ఉత్పత్తిదారులకు వ్యాపారస్థులకు తక్కువ ధరకు అమ్ముకోవలసి వస్తున్నది. రైతుల పంటలకు తక్కువ ధరలు రావడానికి ఇదే కారణం. ఇది పంటలు వ్యాపారస్థుల చేతిలోకి పోయి వాడకానికి అవసరమైన సమయను చెప్పి హెచ్చు ధరలు గాదబడుతున్నారు. క్రమబద్ధమైన మార్కెట్లను ఏర్పాటుచేస్తే వప్పుడు ఇలాంటివి జరగవు. వీటికి ప్రభుత్వం సర్వసహాయం చేస్తుంది. కనుక రైతులు వీటిని శక్తిగా ఉపయోగించుకోవాలి.

"అవసరమైతే ఎరువులు, మేలురకం విత్తనాలు, రైతులకు అవసరమైన సామగ్రులు వగైరాలు అమ్మకంచేసే బాధ్యతలను కూడా మార్కెట్ కమిటీలకు అప్పగించే పెట్టడం జరుగుతుంటుంది. మీ మార్కెట్ కమిటీ వారు జిల్లా మొత్తంమీద క్రమబద్ధమైన మార్కెట్‌లను నెలకొల్పడానికి ప్రయత్నించడం చాలా హర్షనీయం. ఇలాంటి సత్ప్రయత్నాలన్ని విఫలం కానివ్వరాదని [illegible] కోరుతున్నాను."

అనంతపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ యం. నారాయణప్ప [illegible] ఎన్నిటికో స్వాగతం చెబుతూ తాడిపత్రి, కదిరి, గుంతకల్లు, హిందూపురంలలో వేరుసెనగ, పత్తిపంటలకు రెగ్యులేటెడ్ మార్కెట్‌లను ప్రారంభించాలనుకుంటున్నామని, వాటికి అవసరమైన భూములు సమకూర్చాలని, త్వరితంగా కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెండు లక్షలు, కేంద్ర మార్కెట్ విత్తనాల సంఘం నుంచి 40 వేలు వడ్డీలేని అప్పుగా ఇవ్వాలని కోరానని, ఆ మొత్తాలను వెంటనే ఇప్పించాలని కోరారు.

మంచి ధరలు వచ్చేవరకు వేచివుండి సరుకు అమ్ముకోవడంలో రైతులకు పరపతి సదుపాయాలు చేయడానికి అవకాశాన్ని ఇమ్మర్జన్సీ మార్కెటింగ్ చట్టం ఇవ్వడం లేదని, ఈ లోపాన్ని సవరించడం అవసరమని సూచించారు కూడా.

శ్రీ జి. నరసింహమూర్తి గారు మార్కెట్ కమిటీ నివేదికను చదువుతూ, తొలి అధ్యక్షులుగా వున్న వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యాచార్యుల గారు, తొలి గౌరవ కార్యదర్శి శ్రీ కె. ఎస్. రాఘవేంద్రరావు గార్లు చేసిన కృషిని అభినందించారు. 1950 లో స్థాపించబడిన ఈ కమిటీ పై ఇద్దరి కృషివల్ల అభివృద్ధి చెందినదని, ఆ తరువాత కార్యదర్శిగా వచ్చిన శ్రీ ఎ. బి. ఆదిశేషారెడ్డిగారు క్రమబద్ధమైన మార్కెట్లను ప్రోత్సహించి అభివృద్ధి చేశారని వివరించారు.

సభ జయప్రదం కావాలని కోరుతూ ఆంధ్ర సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ కె. సుబ్రహ్మణ్యం గారు, మైసూరు వ్యవసాయమంత్రి డాక్టర్ నాగన్నగౌడ్ ప్రభృతులు సందేశాలు పంపించారు.

కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. వెంకటనారాయణప్ప గారి అభివందనాలతో సభ ముగిసింది.

గ్రామాలలో ఇరిగేషన్ సదుపాయాలకు విద్యుచ్ఛక్తి కావాలని, ట్యాంకులు, పంపుసెట్లు సమకూర్చుకు సరుకులకు ఎరువుల సాధువు ఏర్పాటు చేయాలని, గ్రామాలనుంచి మునిసిపాలిటీలకు వచ్చే బండ్లపై పన్ను లవసూలు చేయరాదని, పంచదార ఫ్యాక్టరీలకు కావాలని, కావాలని తాడిపత్రినుంచి మంచినీటి సదుపాయం కావాలని, కరువు సమయంలో సేకరించిన కంకర వగైరాలతో రోడ్లు వేయించాలని అనేకులు గ్రామస్థుల తరఫున మంత్రికి విజ్ఞప్తి చేశారు.

పాక్ మంత్రి ఇంటిముందు నిర్వాసితుల దీక్ష

కరాచీ, ఫిబ్రవరి 15—500 నిర్వాసిత కుటుంబాలు వారు ఆక్రమించుకున్న ప్రాంతంనుంచి తొలగించాలనే ఉత్తరువు అమలు జరుపరాదని కోరుతూ పాకిస్థాన్ నిర్వాసితుల శాఖామంత్రి మియాఅబ్దుల్ ఖయ్యూంషా ఇంటి యెదుట నిర్వాసితులు [illegible] ఎన్ని [illegible] చేశారు.

నిర్వాసితులను ప్రస్తుతం వున్న స్థలాలను ఖాళీచేసి మరొక స్థలానికి వెళ్లాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ సందర్భంలో మూర్ఛ ఇంకా లేదా జరుగలేదు.

రష్యన్, భారతీయ కళా సంప్రదాయాలు

మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు అభిభాషణ

మద్రాసు, ఫిబ్రవరి 18—రష్యా సంస్కృతీ రాయబారవర్గం వారు గతి సాయంత్రం అణ్ణామలై హాలులో రెండవ కళా ప్రదర్శనాన్ని ఇచ్చారు.

ఈ ప్రదర్శనంలో గలినా ఫిలీనా, విక్టర్ ఎవ్‌లాఫ్‌లు చేసిన "రష్యన్ స్టొడ్యాన్సు" సభికుల్ని ఆనంద పరిచింది. తక్కిన విషయాలు మొత్తంమీద మొదటి ప్రదర్శనలో మాదిరిగానే వున్నాయి.

ఈ సందర్భంలో మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ, రష్యా కళాకారులు కలిగిస్తున్న వినోదానికి సంతోషాన్ని ప్రకటించారు.

నిన్న రష్యాకళాకారులు కుమారి కమల భరతనాట్య ప్రదర్శనను చూచి ఆనందపరవశులైనారు. కుమారి కమల చెల్లెలు రాధకూడ కొన్ని ప్రదర్శనలిచ్చింది.

నిన్న ఉదయం మిస్ తారాచౌధురీ భారతీయ నృత్యకేంద్రాన్ని రష్యా కళాకారులు దర్శించారు. భారతీయ నృత్యకళను గురించి అనేక విషయాలను వారు ఆమెనడిగి తెలుసుకొన్నారు.

దక్షిణ ఇండియా సంస్కృతీ, కళా, సంగీతాలను సంబంధించిన అమూల్య వస్తువులు గతిరాత్రి రష్యా రాయబారవర్గం వారికి హోటల్ డి ఏంజెల్‌లో జరిగిన సన్మానం సందర్భంలో బహూకరించబడ్డాయి.

ఇండో సోవియట్ కల్చరల్ అసోసియేషన్ తరఫున మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ గారు ఈ బహుమతులను అందజేశారు.

రష్యా, భారత దేశాల కళా సంప్రదాయాలలో వైవిధ్యం ఉన్నప్పటికీ వైవిధ్యం కలదని, ఈ ఉభయదేశాలు ఒకదానినుంచి మరొకటి నేర్చుకోవలసింది చాలా కలదని శ్రీ రాజమన్నార్ గారు పేర్కొన్నారు.

రష్యా రాయబారవర్గంవారికి ఇవ్వబడిన బహుమతులలో మహాకవి భారతి పాటల రికార్డులు, తిరుక్కురళ్ గ్రంథం ప్రతులు, కొన్ని వాద్యవిశేషాలు మొదలు కూడగలవు. తమిళ జానపద నృత్యాలలో ఉపయోగించబడే రెండు కర్రముగ్గులు [illegible] శ్రీ ఎస్. ఎస్. వాసన్ బహూకరించారు.

భరతనాట్యంపై రష్యన్ కళాకారుల శ్రద్ధాసక్తులు

మద్రాసు, ఫిబ్రవరి 17—ప్రస్తుతం మద్రాసులో వున్న సోవియట్ సంస్కృతి రాయబారవర్గం [illegible] 15 మంది [illegible]

[illegible]

[illegible] తెలుసుకున్నారు.

[illegible]

"టాగూర్ చిత్రాలకు ఆయన ప్రజ్ఞ ప్రతిఫలిస్తున్నది"

పండిట్ నెహ్రూ ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—విశ్వకవి సంస్థాపకుడైన రవీంద్రనాథ టాగూర్ చిత్రించిన చిత్రకళ ప్రదర్శనానికి నిన్న భారత ఉపాధ్యక్షుడు పండిట్ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

1928-30 సంవత్సరాల మధ్య చిత్రాలు వేయడం మొదలుపెట్టారు టాగూర్ ఈ కళాభ్యాసం చేశారు.

పండిట్ నెహ్రూ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ టాగూర్ చిత్రములలో భావవ్యక్తీకరణ చాలా ప్రబలంగా వుంటుందని, తాను కళాకారుడు కాకపోయినప్పటికీ, చిత్రములలో ఆ మహాకవి ప్రజ్ఞ వ్యక్తమైనట్లు తాను చెప్పగలనని అన్నారు.

విశ్వభారతి ఆధ్వర్యం కింద ఢిల్లీలోని శాంతినికేతన్ ఆశ్రమ సంఘంవారు ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు. విదేశ రాయబారులు, ఇతర ప్రభుత్వోద్యో [illegible]

టాగూర్ చిత్రించిన మొత్తం 2,000 చిత్రాలలో 91 మాత్రమే [illegible] ప్రదర్శించబడ్డాయి.

[illegible] ఈ ప్రదర్శనం [illegible] "నా చిత్రములను [illegible]" అని టాగూర్ [illegible] వాక్యం [illegible].

ఇది లోగడ విదేశాలలో ప్రదర్శించబడ్డవే.

ఆంధ్ర రెడ్‌క్రాస్ సొసైటీ కార్యనిర్వాహకవర్గం

కర్నూలు, ఫిబ్రవరి 17—రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు, ఆంధ్ర గవర్నర్ శ్రీ సి. యం. త్రివేదిగారు ఆనరరీ కార్యదర్శిగా కర్నూలు డి. ఎం. ఒ. డాక్టర్ కె. రాజమన్నార్ గారిని, ఆనరరీ జాయింట్ కార్యదర్శిగా డాక్టర్ ఇ. శ్రీనివాస రెడ్డిగారిని, ట్రెజరర్‌గా శ్రీ బి. పి. శేషాద్రిగారిని, కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా శ్రీ టి. ఎస్. రఘునాథ రెడ్డి (మదనపల్లె) గారిని నామినేట్ చేశారు.

వీరే ఆంధ్ర రాష్ట్రం సెయింట్ జాన్సు యాంబులెన్సు అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా నామినేట్ చేయబడ్డారు. పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ పి. కె. మోనప్ప, డాక్టరు సి. హనుమంతరావు (గుంటూరు) గార్లు సెయింట్ జాన్సు అంబులెన్సు అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా నామినేట్ చేయబడ్డారు.

ఆంధ్రరాష్ట్రం రెడ్‌క్రాస్ సొసైటీ కార్యనిర్వాహకవర్గం తరచుగా సమావేశం కావడం కష్టమనే దృష్టితో దైనందిన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఈ దిగువ పేర్కొనబడినవారితో రాజధానిలో ఒక వర్కింగు కమిటీని అక్కడున్న ఏర్పాటు చేశారు: శ్రీమతి కుసుమ త్రివేది, శ్రీమతి టి. హెచ్. యం. సదాశివయ్య, శ్రీమతి పి. లక్ష్మణాకే, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ ఎస్. ఆర్. క్వరార్, శ్రీ డి. ఆర్. సుందరం, శ్రీ డి. ఎస్. బాబూరావు గార్లు.

పెప్సూలో పోలింగ్

8 సీట్లకు ఎన్నిక సమాప్తం

పాటియాలా, ఫిబ్రవరి 18—పెప్సూ ఎన్నికలలో మూడవరోజు పోలింగ్ నేడు మొత్తం 8 నియోజకవర్గాలలో 10 సీటుకు ప్రారంభమైంది. ఇక్కడ మొత్తం 42 మంది పోటీ చేస్తున్నారు. ఈ సీట్లలో వోటర్ల సంఖ్య 8 లక్షలు.

పెప్సూ అసెంబ్లీలోని 60 సీట్లకు కాంగ్రెస్‌పార్టీ తరఫు అభ్యర్థులు నిలబెట్టింది. మిగిలిన అకాలీ పార్టీవారు 33 సీట్లకు అతివాద అకాలీ పార్టీవారు 22 సీట్లకు, జనసంఘం 11 సీట్లకు, హిందూ మహాసభ 7 సీట్లకు, కమ్యూనిస్టు పార్టీ 10 సీట్లకు, పెప్సూ రామ్‌రాజ్ పార్టీ 14 సీట్లకు, ఇతర మొత్తం 131 మంది అభ్యర్థులు ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

[illegible]

ఇండియాకు ప్రధాన న్యాయమూర్తి

మూడు రోజుల తేదీన మద్రాసు హైకోర్టు సందర్శనం

[illegible], ఫిబ్రవరి 17—ఇండియా చీఫ్ జస్టిస్ శ్రీ మెహర్‌చంద్ మహాజన్ [illegible] తేదీన ఇక్కడికి వస్తారు. [illegible] తేదీన ఆయన మద్రాసు హైకోర్టు [illegible].

[illegible] కొన్ని [illegible].

[illegible] తేదీకి తిరిగి ఢిల్లీ వెళ్ళడానికి బయలుదేరి వస్తారు.

పచ్చే జూన్‌లో పదవినుంచి విరమించడానికి బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నిర్ణయం

—పదవిని ఈడెన్‌కు అప్పగించగలడట

("ఆంధ్రపత్రిక" లండన్ కార్యాలయం) లండన్, ఫిబ్రవరి 16— బ్రిటిష్ రాణి ఎలిజబెత్ కామన్‌వెల్త్ దేశాలలో పర్యటనను ముగించుకొని వచ్చే జూన్‌లో స్వదేశానికి తిరిగి రావడంతోనే ఆమెకు స్వాగత మివ్వడానికి జరిగే మహోత్సవాలకు నాయకత్వం వహించిన పిమ్మట ప్రధాని పదవినుంచి విరమించడానికి సర్ విన్‌స్టన్ చర్చిల్ నిశ్చయించుకున్నాడు.

సర్ విన్‌స్టన్ స్థానే మిస్టర్ ఈడెన్ ప్రధాని పదవిని స్వీకరించగలడనీ, ఈ విషయంలో ఇక ఎట్టి అనుమానం లేదనీ అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

చర్చిల్ రాజీనామా యివ్వడంతోనే బ్రిటిష్ మంత్రివర్గంలో చిన్న చిన్న మార్పులు జరగగలవనీ, ఈ సందర్భంలో ప్రధాని పదవిని స్వీకరించే మిస్టర్ ఈడెన్‌కు, చర్చిల్ విషయంలో వలె లార్డ్ పుల్లన్, లార్డ్ మాంక్టన్ ప్రభృతులు సలహాదారులుగా పని చేయవలసిన ఆవశ్యం వుండబోదనీ కూడా తెలుస్తున్నది.

వచ్చే వేసవిలో ప్రధాని పదవినుంచి విరమించడానికి సర్ విన్‌స్టన్ చర్చిల్ నిర్ణయించుకోవడాన్ని బట్టి, ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితిని తొలగించే నిమిత్తం తాను, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, సోవియెట్ ప్రధాని మిస్టర్ మాలెంకోవ్ కలిసి ముఖాముఖి చర్చలు జరిపాలనే తన సూచనను కార్యరూపం పొందించడానికి ప్రయత్నించడంవల్ల ప్రయోజనం వుండబోదని ఆయన భావిస్తున్నట్లు స్పష్టమౌతున్నది.

చర్చిల్ తన మనస్సును మార్చుకోవడానికి బెర్లిన్‌లో జరుగుతున్న అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల సమావేశం పాలి ప్రధాన కారణమని పరిశీలకులు విశ్వసిస్తున్నారు. బెర్లిన్ సమావేశంవల్ల సత్ఫలితాలు కలగగలవని ఆయన పెట్టుకున్న ఆశలు ఫలించే అవకాశాలు ఇప్పుడు పూర్తిగా సన్నగిలినట్లే, పాశ్చాత్య రాజ్యాలపట్ల సోవియెట్ విధానంలో అణుమాత్రం కూడా మార్పు రాలేదని బెర్లిన్ సమావేశంలో నిరూపితమైనట్లు వైట్‌హాల్ పరిగణిస్తున్నది.

తన విధులను నిర్వహించడానికి తగు దార్ఢ్యం వున్నట్లు తాను తోచినంత కాలం ప్రధానిగా వుండడానికి సర్ విన్‌స్టన్ నిశ్చయించుకున్నట్లు జనవరి 23 వ తేదీని ఒక వార్తా సంస్థ ప్రకటించింది. బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశంతో అంతర్జాతీయ వ్యవహారాలలో ఒక నూతనఘట్టం ప్రారంభమైనందున ప్రస్తుత సమయంలో ప్రపంచ ఉద్రిక్త పరిస్థితిని తొలగించడానికి తనకు చేతనైనంతగా తోడ్పడాలని ప్రధాని చర్చిల్ హృదయపూర్వకంగా వాంఛిస్తున్నట్లు ఆయనకు సన్నిహితులైన వారిద్వారా తెలియవచ్చిందని అప్పుడు ఆ వార్తా సంస్థ వివరించింది కూడా.

మార్పిడి నిరాకరించిన యుద్ధఖైదీలు

సింగపూర్‌లో స్థిరపడడానికి 12 మంది నిర్ణయం

సింగపూర్, ఫిబ్రవరి 17— కొరియా యుద్ధం విరమించబడిన పిమ్మట స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి నిరాకరించిన 12 మంది చైనీస్ యుద్ధఖైదీలు సింగపూర్‌లో స్థిరనివాసం ఏర్పరచుకోడానికి తమకు అనుమతి నివ్వవలసిందిగా నేడు కోరారు.

వీరు, మార్పిడిని నిరాకరించి తటస్థదేశాలకు పోగోరుతున్న తక్కిన 76 మంది యుద్ధఖైదీలు స్వదేశానికి తిరిగి వెళుతున్న భారత రక్షక సైన్యం తాలూకు తొలిజట్టుతో కలిసి "అస్టూరియాస్" అనే బ్రిటిష్ నౌకలో నిన్న ఇక్కడకు వచ్చారు.

చైనీస్ వేషంలిస్తు స్థావరమైన ఫార్మోజాకు తిరిగి వెళ్ళడానికి ఎందుకు నిరాకరించారని ప్రశ్నించగా ఈ చైనీస్ యుద్ధఖైదీల ప్రతినిధి, "కమ్యూనిస్టు చైనాకంటె నేషనలిస్టు చైనాయే మెరుగని మాకు తెలుసు. అయినా మేము ఇంకా తటపటాయిస్తున్నా"మని చెప్పి యిచ్చేశారు. తీరా ఫార్మోజాకు వెడితే చైనీస్ నేషనలిస్టులు తమను సూత్రధారులుగా పరిగణిస్తారేమోనని వీరు భయపడుతున్నారట.

సింగపూర్‌లో స్థిరపడవలెనని తెల్పుతూ ఈ ఖైదీల వద్దనుంచి తమకు ఇంతవరకు ఎట్టి దరఖాస్తులు వచ్చి వుండలేదని సింగపూర్ శాంతి భద్రతల రక్షణ శాఖ డైరెక్టర్ మిస్టర్ ఎ. ఇ. శాల్టెన్ వివరించారు.

దక్షిణ కొరియా సైన్యాభివృద్ధికి సింగ్మన్ రీ ప్రకటన

సోల్, ఫిబ్రవరి 17— ఉత్తర కొరియా నుంచి చైనీస్ కమ్యూనిస్టులను పారదోలి కొరియా సమైక్యాన్ని సాధించడానికి దక్షిణ కొరియా సాయుధ బలాలను ప్రబలతరంగా పెంపొందించుకోవడం తమ ప్రథమ కర్తవ్యమని ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ నేడిక్కడ ప్రకటించాడు.

స్వాతంత్ర్యప్రియ దేశాలలో వీలైనన్ని దక్షిణ కొరియన్ లెగేషన్‌లను స్థాపించడానికి ప్రయత్నించగలననికూడా ఆయన వివరించారు.

బర్మా ప్రధాని ఇండొనేసియా పర్యటన

రంగూన్, ఫిబ్రవరి 16— బర్మా ప్రధాని థాకిన్ నూ త్వరలోనే ఇండొనేసియాలో పర్యటన చేయగలడని నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

ఇండొనేసియాకు రావలసిందని ఇండొనేసియా ప్రధాని డాక్టర్ అలీశస్త్రో మిద్జోజో పంపిన ఆహ్వానాన్ని థాకిన్ నూ ఆమోదించాడు.

బ్రిటన్‌లో జారె 15 వ తేదీలోపల ఆహారపదార్థాలపై పూర్తిగా కంట్రోల్ రద్దు చేయబడగలదని బ్రిటిషు వాణిజ్య మంత్రి కామన్స్‌లో ప్రకటించబడింది.

సూడానుకు సైనిక సహాయం

ప్రెసిడెంట్ నజీబ్ వాగ్దానం

కైరో, ఫిబ్రవరి 16— సూడానీస్ పార్లమెంటు ప్రారంభోత్సవసందర్భంలో ఈజిప్టు సూడానీస్ రక్షణ బలాలకు అయుధ శిక్షణ విమానాలను, వేయి మంది సైనికులను ఎరువుగా అయిన సామగ్రి అందజేయగలదని ప్రెసిడెంట్ జనరల్ నజీబ్ నేటి రాత్రి ఇక్కడ ప్రకటించాడు.

"దక్షిణాదిని వున్న మా సోదరుల సంరక్షణాదిం సూచకంగా మేము యిందు ఆర్థికంగా సైనిక సహాయం అందజేయగల"మని కూడా ఆయన వాగ్దానం చేశారు.

సూడానీస్ పార్లమెంటు మార్చి 1 వ తేదీని ప్రారంభోత్సవం జరుగుతుంది.

ఈ ఉత్సవానికి ప్రతినిధులను పంపవలసిందిగా ఈజిప్టు, తక్కిన అరబ్ లీగ్ రాజ్యాలను, బ్రిటన్, అమెరికా, ఇండియా, పాకిస్తాన్, లంక, అబిసీనియాలను సూడాన్ గవర్నర్-జనరల్ సర్ రాబర్ట్ హోవే ఆహ్వానించాడు.

హేగ్, ఫిబ్రవరి 15— వచ్చే అవసరాలు కాలంలో నెదర్‌లెండ్స్‌లో తొలిసారిగా అమెరికన్ విమానబలాలు అటే పెట్టబడగలవని నెదర్‌లెండ్ రక్షణమంత్రి మిస్టర్ కార్నెలిస్ స్టాఫ్ నేడు అన్నాడు.

చైనాతో సమావేశంపై బెర్లిన్ సమాలోచనలలో ఒడంబడిక సంభవం?

బెర్లిన్, ఫిబ్రవరి 17— మహానాడు వారాలుగా సాగిన సమాలోచనలలో యింతవరకు ఏ నిర్ణయం కుదరని ఎజెండాలోని మూడు ప్రధానాంశాల పైన రేపటి తుది సమావేశంలో చర్చ జరపడానికి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నేడు నిర్ణయించారు.

బ్రిటిష్, అమెరికన్ విదేశాంగమంత్రులు మూస్ప్రాచ్య సమస్యలపై చైనాతో సమావేశానికి అంగీకరించవచ్చుననే ఆశలు నేడు బలంగా కలిగాయి. ఈ సమస్యపై రేపు ఉదయం రహస్య సమావేశంలో చర్చ జరుగుతుంది.

రేపు మధ్యాహ్నం జరిగే సర్వసభ్య సమావేశంలో ఆస్ట్రియా శాంతి ఒడంబడికను గురించి, అపైన జర్మనీ, యూరప్ రక్షణ సమస్యలనుగురించి విదేశాంగ మంత్రులు చర్చిస్తారు.

నేడుకూడా జర్మనీ సమస్యపై చర్చ సాగింది కాని ఏ నిర్ణయం జరగలేదు.

సమావేశం రేపటితో ముగియవలసి వున్నప్పటికీ చర్చలు యింకా కొనసాగగలవని, తుదిక్షణంలో సోవియెట్ ప్రతినిధులు ప్రతిపాదించడానికి అవకాశం లేకపోలేదని పాశ్చాత్యరాజ్యాల ప్రతినిధులు అన్నారు.

జర్మనీ సమస్యపై నేడు మూడున్నర గంటలపాటు చర్చ జరిగిన సందర్భంలో అర్ధశతాబ్దంపాటు అమలు వుండగల యూరప్ రక్షణ ఒడంబడికను 14 రాజ్యాల ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికకు ప్రతిగానే భావించుకోవచ్చునని సోవియెట్ విదేశాంగ మంత్రి సూచించారు.

తూర్పు, పశ్చిమ జర్మనీల సంబంధాలను చక్కబరచడానికి అవసరమైన మార్గాలను గురించి చర్చించే నిమిత్తం అందరు జర్మన్ పక్షములే వుండగల కమిటీ నియామకం విషయంలో ముష్యూర్ మొలటాఫ్ కొత్త ప్రతిపాదన చేశారు.

తూర్పు, పశ్చిమ జర్మనీలలోని పోలీసు బలం విషయంలోను, ఆ బలం వుపయోగించదగు ఆయుధాల విషయంలోను నాలుగు అగ్రరాజ్యాల మధ్య ఒడంబడిక కుదరడం అవసరమని ఆయన అన్నాడు.

ఆస్ట్రియా శాంతి సంధిపై రష్యా చేసిన ప్రతిపాదనలకు పాశ్చాత్యరాజ్యాలు గత ఐదు సంవత్సరాలుగా చేస్తూవచ్చిన ఆక్షేపణలను వదిలివేయడంవల్ల ఈ సమావేశంలో ఆస్ట్రియా ఒడంబడికపై సంతకాలు సంభవం కావచ్చునని ముష్యూర్ మొలటాఫ్ నిన్న అన్నాడు.

ఆస్ట్రియాలో విదేశాలు స్థావరాలు నిర్మించుకోడానికి అవకాశం మివ్వబడదన్న ఆస్ట్రియన్ విదేశాంగమంత్రి ఫిగ్ల్ ప్రకటనపట్ల ఆయన సంతృప్తిని వెలిబుచ్చాడు.

ఆస్ట్రియా విషయంలో ఏమి చెయ్యదలచినది 1955 దాకా ఆపి పెట్టడం సమంజసం కాదని ముష్యూర్ బిదా అన్నాడు.

అయితే బెర్లిన్ సభలో సాధించబడ్డ విజయాలు ఇంతవరకు ప్రచురించబడలేదని ఏవి?

మరొక సమావేశం జరపడానికి తేదీ నిర్ణయించబడిందని, యిది దానికి నాందిగా ఉపకరించిందని విశ్వసించడానికి తగిన కారణాలున్నాయి.

విదేశాంగమంత్రులమధ్య యిప్పటికి వున్న విభేదాలు మరి మూడుమాసాలలో యింకా తగ్గిపోవచ్చు. ఏమైనా బెర్లిన్ సభ ప్రతిష్టంభనను తొలగించింది. అయితే రాజకీయంగా పరిస్థితులు పూర్తిగా చక్కబడలేదు.

సోవియెట్ రాయబార కార్యాలయంలో పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు నేటిరాత్రి మొలటాఫ్‌తో విందారగించినప్పుడు మొలటాఫ్ కొత్త ప్రతిపాదనలు గురించి చర్చించవచ్చునని ఒక ఫ్రెంచి ప్రతినిధి అన్నాడు.

కొరియాపై అగ్రరాజ్య పంచక సమావేశం

—అవకాశాలపై బెర్లిన్‌లో ఆశాభావం

బెర్లిన్, ఫిబ్రవరి 17— ప్రత్యేకంగా ఆసియా ఖండానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి చైనాతో సహా అగ్రరాజ్య పంచక సమావేశం జరగగలదనే తాము పూర్తిగా ఆశిస్తున్నామని నేడిక్కడ అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల రహస్య సమావేశం పూర్తి అయిన పిమ్మట ఫ్రెంచి ప్రతినిధులు వివరించారు.

అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నేటి ఉదయం తూర్పు బెర్లిన్‌లోని సోవియెట్ రాయబార కార్యాలయంలో సమావేశమై జనాంతికంగా చర్చలు జరిపారు. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితిని తొలగించడానికి తీసుకోవలసిన చర్యలు అనే ఎజెండాలోని మొట్టమొదటి అంశంపైన, చైనాతోసహా అగ్రరాజ్య పంచక సమావేశం జరగాలనే మిస్టర్ మొలటాఫ్ ప్రతిపాదనపైన చర్చలు జరిగాయి.

నేటి రహస్య సమావేశానంతరం అమెరికన్ ప్రతినిధులు కూడా తాము ఇంతవరకు పదర్శిస్తున్న నిస్పృహను విడిచి కొంత ఆశాభావాన్ని ప్రకటించారు.

నేటి సమావేశంలో చర్చల వరిల్లిపై వ్యాఖ్యానించడానికి బ్రిటిష్ ప్రతినిధులు నిరాకరించారు.

కొరియా, ఇండో-చైనా సమస్యలను గురించి చర్చించే నిమిత్తం చైనాతో సహా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఏదో ఒక మార్గం అన్వేషించబడగలదని ఫ్రెంచివారు ఆదినుంచి కూడా ఆశాభావంతో వున్నారు.

ఇట్టి సమావేశం ఏప్రిల్ 15 వ తేదీని జెనీవాలో జరగాలని పాశ్చాత్య రాజ్యాలు సూచించాయి. అయితే, ముందుముందుగా అగ్రరాజ్య చతుష్టయానికి, చైనాకు మధ్య సమావేశం ఏర్పాటుచేయబడాలని సోవియెట్ విదేశాంగ మంత్రి పట్టుపట్టారు. ఇప్పుడు బెర్లిన్ సమావేశం విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఎలాగ? దానిలో ఆసియా సమస్యలపై జరిగే చర్చలలో ఏయే రాజ్యాలు పాల్గొనాలి? అనే విషయాలను నిర్ణయిస్తుంది.

నున్న ప్రకారం ఇక్బాన్ రేపు సూక్ష్మంగా చేర్చడానికి తనసైన్యం కృతనిశ్చయమై వున్నదనీ, ఈ విషయంలో అవసరంగా జోక్యం కలిగించుకొనే వారిపై "తగు చర్య" తీసుకోబడగలదని అమెరికన్ అష్టమ సైన్యం సేనాని జనరల్ మాక్స్‌వెల్ టైలర్ నేడు దక్షిణ కొరియన్ రక్షణ శాఖా కార్యాలయానికి స్పష్టం చేశాడు.

ఇండియా నిర్ణయంపట్ల ఉత్తరాది వారి ప్రాతికూల్యం

కొరియాలోని యుద్ధఖైదీల శిబిరంలో లోగడ తమతోడి ఖైదీలను హత్య చేసినట్లు నేరం ఆరోపించబడిన 17 ఖైదీలను విచారణ జరిపి శిక్ష విధించకుండా తిరిగి సమితి సైనిక కార్యాలయానికి అప్పగించడానికి ఇండియా చేసుకున్న నిర్ణయాన్ని తాను ఎంతమాత్రం ఆమోదించజాలనని నేడు ఉత్తరాది సైనిక కార్యాలయం తెలియపరిచింది.

ఆ ఖైదీలను నిర్బంధంలోవుంచి, విచారణ జరిపి శిక్ష విధించాలనీ, ఇందుకు భిన్నమైన చర్య ఏదైనా అక్రమమే కాగలదనీ ఉత్తర కొరియన్ సేనాని జనరల్ లీ శాంగ్ చో నేడొక సందర్భంలో మార్పిడి కమిషన్ అధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమ్మయ్యకు వ్రాసినలేఖలో పేర్కొన్నాడు.

హాంగ్‌కాంగ్‌కు భారత సైనికదళాల రాక

కొరియానుంచి స్వదేశానికి తిరిగి వెళుతున్న భారత రక్షక సైన్యానికి చెందిన రెండవ జట్టు నేడు "మొఖఫర్" అనే నౌకలో హాంగ్‌కాంగ్‌కు వచ్చారు. ఈ నౌకలో 1,500 మంది భారత సైనికు లున్నారు.

వీరికి హార్బర్‌లో స్థానిక బ్రిటిష్ సైనికాధికారులు, అచ్చటి భారత సహాయక కమిషనర్ శ్రీ పి. ఆర్. ఎస్. మణి స్వాగతమిచ్చారు.

మేజర్-జనరల్ థొరాట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— కొరియాలో భారత రక్షక సైన్యానికి సేనానిగా పనిచేసిన మేజర్-జనరల్ థొరాట్ స్వదేశానికి తిరిగిరాగానే ఆయనకు ఒక పదవి ఢిల్లీ జన్‌పై ఆధిపత్యం ఇవ్వబడగలదని తెలుస్తున్నది.

ఈయన కొరియానుంచి భారత రక్షక సైన్యం కడపటి జట్టుతో ఇండియాకు తిరిగి రాగలరు.

భారతరక్షక సైన్యం నిష్క్రమణ

దక్షిణ కొరియా జోక్యం కలిగించుకోబోదట

సోల్, ఫిబ్రవరి 17— స్వదేశానికి తిరిగి వెళ్ళిపోతున్న భారత రక్షక సైనికదళాలు కొరియాలోని నిస్సైనీకృత తటస్థమండలం నుంచి ఇక్బాన్ రేపు తరలివెళ్ళడానికి ఇకముందు కూడా దక్షిణ కొరియా ఎట్టి అంతరాయం కలిగించబోదని దక్షిణ కొరియన్ విదేశాంగ మంత్రి ప్యున్ యుంగ్ టాయ్ నేడిక్కడ ప్రకటించాడు.

ఇంకమూను తీసుకొని పోబడుతున్న 76 మంది కొరియన్ యుద్ధఖైదీల యోగక్షేమానికి జవాబుదారీ వహించగలనని ఇండియా ప్రభుత్వం స్పష్టమైన హామీ నిచ్చే వరకు ప్రస్తుతం కొరియాలో మిగిలివున్న భారత రక్షకసైన్యం సభ్యులకు దేశాన్ని విడిచి వెళ్ళడానికి అనుమతి యివ్వబడదని దక్షిణ కొరియన్ ప్రావోస్ట్ మార్షల్ జనరల్ వాన్ యంగ్ డక్ నిన్న ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

తమతో తీసుకువెళుతున్న కొరియన్ యుద్ధఖైదీల యోగక్షేమం విషయమై భారత సైనికాధికారులు అమెరికన్ల ద్వారా నానా హామీ నిచ్చారని, వారిని లిఖితపూర్వకంగా యివ్వమని కోరగా భారత అధికారులు ఇంకా సమాధానమివ్వలేదని మిస్టర్ ప్యున్ నేడిక్కడ పత్రికా విలేకరులతో వివరించారు కూడా.

జనరల్ టైలర్ హెచ్చరిక

భారత రక్షక సైన్యం నిష్క్రమణ [illegible] నిస్సైనీకృత తటస్థమండలంనుంచి [illegible]

పసిఫిక్ రక్షణ సంస్థ

జనరల్ క్లార్క్ సూచన

న్యూయార్క్, ఫిబ్రవరి 17— ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణ సంస్థ నమూనాపై ఏకీభావం ప్రాతిపదికగా ప్రధాన కార్యాలయంతో పసిఫిక్ రాజ్యాల రక్షణసంస్థ స్థాపించబడాలని లోగడ కొరియాలో ఐక్యరాజ్య సమితి సైన్యాల సేనానిగా పని చేసిన జనరల్ మార్క్ క్లార్క్ నేడు సూచించారు.

"కొద్దియుద్ధ" మేగజైన్‌లో నేడు ప్రచురించబడిన ఒక వ్యాసంలో, కమ్యూనిస్టు దురాక్రమణనుంచి తమ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలనే రాజ్యాలన్నింటిని [illegible] ఈ వ్యాసంలో విన్నవించారు. [illegible]

బెర్లిన్ చర్చలు సాధించిన విజయం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేకరి)

బెర్లిన్, ఫిబ్రవరి 17— ఆస్ట్రియా శాంతి సంధిపై సైతం బెర్లిన్ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరేటట్లు చెప్పడానికి అవకాశం లేదని నేడు మరొకసారి స్పష్టం చేయబడ్డది.

ఆస్ట్రియాలో నాలుగురాజ్యాల ఆక్రమణను కొనసాగించడం విషయమై 1955లో పునరాలోచించాలని సూచిస్తూ సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మొలటాఫ్ ఒక సవరణను ప్రతిపాదించాడు.

జర్మనీ శాంతి ఒడంబడికపై సంతకాలు జరిగేవరకు ఆస్ట్రియా ఆక్రమణ కొనసాగడం అవసరమని మొలటాఫ్ పట్టుపట్టగా, ఆస్ట్రియాకు స్వాతంత్ర్యాన్ని నిరాకరించే ఏ ప్రతిపాదనకైనా తాము అంగీకరింపజాలమని ఆస్ట్రియన్ విదేశాంగ మంత్రి, పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు తెలియజేశారు.

దీనిబట్టి ఏ ఒక్క సమస్యపైనా కూడా నిర్ణయానికి రాకుండానే బెర్లిన్ సమావేశాలు గురువారంనాటితో పూర్తి కాగలవని చెప్పవచ్చు. అయితే, బెర్లిన్ సభ సాధించిన విజయం లేదా లేదా? లేకపోలేదు.

విదేశాంగ మంత్రుల మధ్య పెక్కు రహస్య సమావేశాలు జరిగాయి. అనేక సార్లు అంతరంగిక సమాలోచనలు జరిగాయి.

పరస్పర విశ్వాసానికి, ఉత్పత్తి విధానాలకు ఏకీభావం [illegible] మొలటాఫ్, ఇతరుల మధ్య చర్చలు జరిగాయి. చర్చల విషయంలో [illegible] వెలువడుతున్న పుకార్లు ఎలా వున్నప్పటికీ, ఎటువంటి విషయాలలో ఒక విధమైన ఏకాభిప్రాయం ఏర్పడినట్లు కనిపిస్తున్నది.

1945 ను పిమ్మట యుద్ధ ప్రథమాదం [illegible] అంగీకరిస్తున్నారు. సమావేశం [illegible] పశ్చిమ జర్మనీలోను, తూర్పు జర్మనీలోను మాత్రం స్వతంత్రంగా ప్రకటించబడ్డాయి.

బ్రిటన్‌లోని జనపనార పరిశ్రమ

తిరిగి వ్యక్తిపరం చేయడానికి టోరీప్రభుత్వం నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 16— లోగడ లేబర్ ప్రభుత్వంచే జాతీయం చేయబడిన జనపనార పరిశ్రమను ఏర్పాటు జరిగిన వెంటనే వ్యక్తులపరం చేయబడగలదని చర్చిల్ మంత్రివర్గం నేడు ప్రకటించింది.

పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం నేడు వెల్లడించింది.

రష్యా-కెనడా వాణిజ్యం

అట్టావా, ఫిబ్రవరి 16— కెనడాలోని సోవియెట్ రాయబారి మిస్టర్ డి. యస్. చురాహిన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కెనడాతో తక్షణమే వాణిజ్యం నెలకొల్పుకొనే విషయమై చర్చలు జరపడానికి రష్యా సంసిద్ధం గాకలదని అన్నాడు.

అనేక సంవత్సరాలుగా ఈ రెండు దేశాల మధ్య అసలు వ్యాపారమేమీ జరగడమే లేదు.

వాణిజ్య విషయాలు పరిశీలించడానికై ఒక నెలలోపుగానే రష్యన్ రాయబారి కార్యాలయంలో వాణిజ్య ప్రతినిధి నియమించబడనున్నాడు.

రష్యాలోని పట్టణాలలో వీధులను ఫొటోలు తియ్యడానికి విదేశ విలేకరులకు అనుమతి ఇవ్వబడగలదని రష్యన్ విదేశాంగశాఖ 13 వ తేదీని ప్రకటించింది. అయితే, వీరు సైనిక కేంద్రాలను, రైల్వే జంక్షన్లను ఫొటోలు తియ్యరాదని వివరించబడింది.

హత్యానేరం ఆరోపించబడిన యుద్ధఖైదీలు

సమితి సైనిక కార్యాలయానికి అప్పగింతకు జనరల్ తిమ్మయ్య నిర్ణయం

శాంతినగర్ (కొరియా), ఫిబ్రవరి 16— కొరియాలోని యుద్ధఖైదీల శిబిరంలో లోగడ తోడి ఖైదీలను హత్యచేసినట్లు నేరం ఆరోపించబడిన 17 మంది ఖైదీలను, వారికి సంబంధించిన పత్రాలను ఫిబ్రవరి 18 వ తేదీని అప్పగించి వేయగలనని మార్పిడి కమిషన్ అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ కె. ఎస్. తిమ్మయ్య నేడు మిత్రరాజ్య సమితి సైనిక ప్రధాన కార్యాలయానికి తెలియపరిచాడు.

ఈ 17 గురు ముద్దాయిలు హత్య చేసినట్లు దరియాప్తులో పూర్తిగా నిరూపితమైందనీ, సైనిక న్యాయస్థానంలో వీరిపై విచారణలో, తటస్థమండలానికి సాక్షులున్నవారిని పంపక, సహకరించడానికి సమితి సైనిక కార్యాలయం నిరాకరించినందుకు ఆక్షేపణ తెల్పుతూ వీరిని అప్పగించి వేస్తున్నానని ఈ సందర్భంలో వ్రాసిన లేఖలో ఆయన స్పష్టంచేశాడు.

19-2-54 నుండి జ్ఞాపకముంచుకొనవలసిన చిత్రం

రాళ్ళను కరిగించు మధురమధురమైన 10 పాటలతో ఈ యేటి మేటిచిత్రం.

"రత్తన్" "లాహోర్" నిర్మించిన జైమినిదివాన్ నూతనసృష్టి చూడండి.



రహస్ (హిందీ)

నటించినది: మీనా, కరన్‌దివాన్, ఓంప్రకాశ్, పూర్ణిమ, మజ్ను, కక్కూ.

దర్శకత్వం: హీరేన్ బోస్ [దాసి ఫేమ్]

సంగీతం: వినోద్

పాటలు: అజీజ్ కాశ్మీరి

రోజూ 3 ఆటలు

అశోక — మద్రాసు   మెజస్టిక్ — బెంగుళూరు
శేష్‌మహల్ — విజయవాడ   సెలెక్టు — విశాఖపట్టణం
ప్యాలెస్ — కాకినాడ

త్వరలో: జంరుదీ — హైదరాబాద్, రంజిత్ — మైసూరు

జి. ఎఫ్. డి. కంపెని రిలీజ్

కీళ్లనొప్పి చేత

నేను బలహీనంచేత అవస్తపడుచుంటిని ఇప్పుడు నేను కులాసాగా ఉన్నాను.

ముఖ్యంగా నేను చెప్పవలసిందేమంటే నేను క్రూషన్ సాల్ట్సు ఉపయోగించడంచేత నాకు ఆశ్చర్యమైన గుణం కలిగింది. చాల సంవత్సరాలనుండి నేను వాయువు నొప్పులతో (రొమాటిజమ్) బాధపడుచుంటిని. నేను ఎన్నోరకాల మందులు తీసుకొన్నాను గాని నాకు నయం కనిపించలేదు. అయితే క్రూషన్ సాల్ట్సు క్రమంగా వాడుతూ వచ్చినప్పటినుండి నాకు పూర్తిగా అపూర్వ గుణం కనిపించింది. ప్రస్తుతం నేను మునుపటివలె హాయిగా ఉన్నాను. ఎ. ఆర్.

ఎప్పుడైతే దేహంలోని పెద్ద మలాశ్రయములు ప్రతిరోజు బయటికి పోవడం తప్పుతుందో, అప్పుడు ఆ అసుద్ధమంతా విషంగామారి బాధపెట్టగలదు. ఇదే వాయువు నొప్పులకు (రొమాటిజమ్)కు కారణం. క్రూషన్ సాల్ట్సు యొక్క ఆరువిధాలు ముఖ్యమైన ఉప్పులు దేహ అంతర్భాగములలో ప్రతి అవయవం బాగుగ పనిచేయునట్లుచేసి, విషంగా మారిన అసుద్ధాన్ని బయటికి గెంటును. ప్రతిరోజూ ఒక చిటికెడు క్రూషన్ సేవించి, దేహ అవయవములు క్రమముగా బాగుగ నుండును. వీటిని సక్రమంగా సేవించుచుంటే రొమాటిజమ్ వాయువు నొప్పి తిరిగి ఎప్పుడు రాజాలదు.

క్రూషన్ ప్రతి మనిషికి ఆరోగ్యకరము గాను, హాయిగాను సుఖముగాను సహాయపడును.

K. S. A. I.

వ్యాపారులకు, తదితరమైనవారికి మాయొక్క విన్నపము

దిజానకిరామ్ మిల్సు లిమిటెడ్

రాజపాలయం

మాయొక్క రకము నెంబర్లలో ముందువలె మా రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు "జె. ఎం."ను చక్కగా గమనించి సరసమైన గాడాలు, ఇతర రకములు కొనవలెనని ప్రార్థన.

గమనిక:— తక్కువ ఖరీదుకు చేనేత బట్టలలో కాలెండరు తయారుచేసి యివ్వబడును.

పెర్టుసిన్

TAESCHNER

60 సంవత్సరాల నుండి

దిగువ వాటికి అమోఘ నివారిణి

* కక్కువాయి దగ్గులు
* ఉబ్బసం దగ్గులు
* రొమ్ముదగ్గులు

మున్నగునవి

infa

infa LTD., P.O. BOX 1041, BOMBAY 1

దిభారతలక్ష్మీ బ్యాంకు లిమిటెడ్

(స్థాపితం: 1929) (డివిడెండ్లు: 1946)

రిజిస్టర్డు ఆఫీసు: మచిలీపట్టణం — సెంట్రల్ ఆఫీసు: మద్రాసు

సీజన్ డిపాజిట్లు: సం॥ కు నూటికి రు. 3-8-0 మొదలు రు. 4-0-0 వరకు వడ్డీ రేట్లతో అంగీకరింపబడుచున్నవి.

మూడు సం॥ల క్యాష్ సర్టిఫికెట్లు: రు. 100/- ల విలువ గలవి రు. 89/- లకును; రు. 10/- ల విలువ గలవి రు. 9/- లకును జారీ చేయబడుచున్నదిను.

షార్టు నోటీసు డిపాజిట్లు, కాలు డిపాజిట్లు, కరెంటు, సేవింగ్సు అకౌంట్లు మీద వడ్డీ రేట్లకు మాకు వ్రాసిన బడయగలరు.

అన్ని విధములయిన బ్యాంకింగు వ్యవహారములు జరుపబడును. వివరములకు మా కార్యాలయములందు విచారింప ప్రార్థన.

మా సర్కీటులో మంచి సాము ద్రవ్యము, నమ్మకము కలిగినది

వివరాలకు వ్రాయండి:

పి. ఎస్. జి. ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్. పీలమేడు పి. ఓ. — కోయంబత్తూరు

గార్డెన్ పుస్రాప్ అండ్ కో., (మద్రాసు) లిమిటెడ్

1/21, వాల్టాక్స్ రోడ్డు, జి. టి. మద్రాసు

చెంగల్పట్టు, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా, నెల్లూరు, విశాఖపట్టణం జిల్లాలకు పి ఎస్ జి ప్రొడక్ట్సుకు డిస్ట్రిబ్యూటర్లు.

లావణ్యము, లాలిత్యము, కోమలశోభ కొరకు

ఆఫ్గన్ స్నో

ప్రాగ్దేశములలో అగ్రగణ్యమైన సౌందర్య క్రీమ్



ESP

Patanwala

for PERFUMES AND COSMETICS

ESP-R/4A TELEGU

క్రీడాలోకం

ఆంధ్రరాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

హెవీ వెయిట్ తరగతిలో శ్రీ సి. హెచ్. శేషగిరిరావుగారి విజయం

తెనాలి, ఫిబ్రవరి 16— ప్రథమ ఆంధ్ర రాష్ట్ర ఒలింపిక్ ఎమెచూర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు (కిందటి ఆదివారం) యిక్కడ గోపాల్ టాకీసుహాలు ఆవరణలో శ్రీ మైదా సుబ్బరామయ్య (నెల్లూరు) గారి అధ్యక్షతను జరిగింది. దండేయుబు వంటి కసరత్తుల (ప్రదర్శనం ఎగ్జిబిషన్ పోటీలు) కూడా ఇదే సందర్భంలో జరిగింది.

శ్రీ మైదా సుబ్బరామయ్య గారు (నెల్లూరు) ఈ పుత్సవానికి అధ్యక్షత వహించారు. శ్రీ వెండమూరి రాజగోపాల్ గారు పోటీల నిర్వహణలో చాలా తోడ్పడ్డారు.

"వ్యాయామశ్రీ" పత్రికా సంపాదకులు ఒలింపిక్ పతాకను ఎగురవేశారు.

విజేతలకు శ్రీ సుబ్బరామయ్యగారు బహుమతులు పంచిపెట్టారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ కె. విశ్వనాథంగారి వందన సమర్పణతో ఉత్సవం సమాప్తమైంది.

పోటీలలో గెలుపొందినవారు: (తరగతి వారీ)

బాంటమ్ వెయిట్: (1) శ్రీ కె. సుబ్బారావు. 2. శ్రీ కె. దండాసి; ఫెదర్ వెయిట్: (1) శ్రీ ఎన్. రామస్వామి, (2) శ్రీ బి. బాలారావు; మిడిల్ వెయిట్ (1) శ్రీ వి. వెంకటేశ్వరరావు; లైట్ వెయిట్: 1 శ్రీ ఎ. పి. సింగా. 2) శ్రీ ఆర్. సూర్యనారాయణ; హెవీ వెయిట్ (1) శ్రీ సి. హెచ్. శేషగిరిరావు (2) శ్రీ శ్రీనివాస చౌదరి.

యోగాసనాలు: 1) శ్రీ సి. హెచ్. హనుమంతరావు (2) శ్రీ జి. రాధాకృష్ణమూర్తి; దండెములు-(1) శ్రీ టి. రామారావు గుప్త. 2 శ్రీ సంపత్ విరేశలింగం; మల్ల్య సముష్కారములు: 1. శ్రీ టి. రామారావు, 2 శ్రీ సి. హెచ్. హనుమంతరావు.

శరీర సౌష్ఠవం: (1) శ్రీ కె దండాసి, (2) శ్రీ టి రామారావు గుప్తా.

హైద్రాబాద్ సైక్లిస్టులు

జాతీయ పోటీలకు ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 17— ఢిల్లీలో జరుగనున్న జాతీయ (క్రీడోత్సవంలో) సైక్లింగ్ పోటీలలో పాల్గొనడం నిమిత్తం హైదరాబాద్ సైక్లింగ్ అసోసియేషన్ వారు ఎస్. హబీబ్ సలీమ్ కెప్టెన్, కె. రామస్వామి, దయానందం గారలను పంపుతున్నారు.

మిస్టర్ ఎస్. ఎన్. జీలాని వీరికి మేనేజర్ గా వ్యవహరిస్తారు.

పి. యస్. పి. కేంద్ర కమిటీ సభ్యుని రాజీనామా

కమ్యూనిస్టులతో ఎన్నికల పొత్తుకు నిరసన

బొంబాయి, ఫిబ్రవరి 17— తిరువాన్కూర్-కొచ్చిన్ యూనియన్ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీతో ప్రజా-సోషలిస్టుపార్టీ పొత్తుకలిసినందుకు నిరసనగా ప్రజా-సోషలిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, ట్రేడ్ యూనియన్ ఉద్యమ నాయకులలో ముఖ్యుడు అయిన జి. జి. మెహతా పార్టీనుంచి రాజీనామా చేశాడు.

సంగ్రహ ప్రకటనలు

భూమి అమ్మకం

ఏలూరు-జంగారెడ్డిగూడెం సిమెంటు రోడ్డు ఆనవ మైలుకు సమీపంలో మొత్తం సుమారు 40 ఎ భూమిలో వున్న రాతి కట్టడపు నూతిసహా అమ్మకంకు వున్నది. కొత్తగా రాతోవు పాత్తెర్ల్ (రెండవున్నది. పోటీ ప్రెస్టీజ్ పశు ప్రమైం ఎవదో పేల. వీలుగా అమ్మకంకు సిద్ధముగావున్నది. కావలసినవారు దిగువ చిరునామా వారుల విచ్చేసి వివరములు తెల్సుకొనవచ్చును.

కోడూరు కృష్ణయ్య,
మెయిలు ఏజెంటు, పవరుపేట, ఏలూరు
దె పద్మనాభం, 6/248, బ్రాహ్మణవీధి, విజయవాడ-1.

ప్రకటన

భూదాన యజ్ఞానికి కడప తాలూకా చింతకొమ్మదిన్నె ఫిర్కా యాదవాపురం గ్రామమునకు శ్రీ నాగరెడ్డి గారు యాదవాపురంలో తమ ముద్దారు అనుభవ యాదవాపురం గ్రామంలో 300 యకరాలు దానము యిచ్చినట్లు 13-2-1954 తేదీ 'ఆంధ్ర పత్రిక'లో ప్రచురించినారు. సదరు నాగరెడ్డికి పదరు గ్రామములో సంపూర్ణ హక్కు ఎన్నడున్నూ లేదు. ఆయి దానము ఇచ్చుటకు అతని అధికారములేదు. ఇతర గ్రామములోన్నైను అట్టి దానము చెల్లదు.

సయ్యద్ జమాలుబాషా,
సయ్యద్ పీర్ బాషా,
సయ్యద్ హుసేన్ బాషా,
యాదవాపురం గ్రామములందురు.

పాక్-అమెరికా మిలిటరీ ఒడంబడిక విషయమై పార్లమెంట్ సభ్యుల ఆందోళన

ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చలో కుంభమేళా విషాద సంఘటనను గురించి తీవ్రమైన విమర్శలు

("ఆంధ్ర పత్రిక" కార్యాలయమునుండి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— లోకసభ ప్రజాప్రతినిధుల సభలోను, స్టేట్సు కౌన్సిల్ లోను ప్రెసిడెంట్ ప్రసంగంపై జరిగిన చర్చలలో పాల్గొన్న సభ్యుల ఉపన్యాసాలలో అమెరికా-పాకిస్థాన్ మిలిటరీ ఒడంబడిక దృష్ట్యా ఇండియా రక్షణ బలాలను పెంపొందించుకోవడం అవసరమన్న సూచన ప్రధానాంశంగా వుంది.

అమెరికా-పాకిస్థాన్ మిలిటరీ ఒడంబడిక వల్ల ఇండియాకు రాగల ఫలితాలను ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యలను గురించి ఎవరికి తోచిన సూచనలు వారు చేసినప్పటికీ, ఆ మిలిటరీ ఒడంబడిక ఫలితాలు ఇండియాపై ఎలా వుండగలవన్న విషయంలో సభలోని అన్నివర్గాలు గమనియమైన ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసినవి.

ప్రెసిడెంట్ ప్రసంగానికి అభివందనాలు తెలియజేసే తీర్మానానికి ప్రజా ప్రతినిధులు దాదాపు ఇరువు సవరణలు— దేశం ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగ సమస్య, పాకిస్థాన్ కు అమెరికా మిలిటరీ సహాయం వగైరా సమస్యలను గురించి చర్చించడానికి గాను ప్రతిపాదింపబడినవి.

డాక్టర్ లంకసుందరం (స్వతంత్ర-ఆంధ్ర) గారు ఒక సవరణ తెస్తూ, అమెరికా-పాకిస్థాన్ మిలిటరీ ఒడంబడిక వల్ల ఇండియాకు రానున్న ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి గాను కేంద్రంలోను రాష్ట్రాలలోను కూడా సర్వపక్ష ప్రభుత్వాలను ఏర్పాటుచేసి జాతినంతటినీ సమీకరించవలసిందని అభిప్రాయాన్ని ప్రకటించడం జరిగింది.

ప్రెసిడెంట్ ప్రసంగానికి అభివందనాలు తెలుపుతున్న తీర్మానాన్ని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జె. హెచ్. శేకపాండే ప్రతిపాదిస్తూ, దేశం మొత్తంమీద పరిస్థితులను గమనిస్తే, పంచవర్ష ప్రణాళికకింద ద్విగుణీకృతమైన అభివృద్ధి జరుగుతున్నదని స్పష్టపడగలదన్నారు.

కుంభమేళా విషాద సంఘటనను గురించి ప్రస్తావిస్తూ, దేశంలో సంభవించే ప్రతి విషాద సంఘటనను తమ స్వార్థంకోసం వినియోగించుకొనడానికి కొన్ని వర్గాలు పనిగా పెట్టుకున్నవన్నారు. ఇలాంటి దానివల్ల ఫలితం వుండదని వారు త్వరలోనే గుర్తించగలరని కూడా చెప్పారు.

శ్రీ వి. డి. త్రిపాఠి (కాంగ్రెస్-యు.పి.) తీర్మానాన్ని బలపరుస్తూ వివిధరంగాలలో దేశం అనేక విధాలుగా అభివృద్ధి చెందినదన్నారు. శ్రీ టేక్ చంద్ (కాంగ్రెస్-పంజాబు) కేవలం రక్షణ దృష్ట్యా మాత్రమే కాక, ఆర్థికదృష్ట్యాను, శత్రు సరిహద్దులకు భంగం కలగకుండా చేయడానికి గాను హిమాలయ ప్రాంతాలలో గట్టి బందోబస్తులను ప్రభుత్వం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎన్. సి. ఛటర్జీ (హిందూ మహాసభ) కుంభ-మేళా విషాదసంఘటనను గురించి వెంటనే రాష్ట్రీయ ముఖ్యమంత్రి తెలియక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదన్నారు. కుంభమేళాను జాతీయ ఉత్సవంగా పరిగణించి కేంద్రమే తగిన ఏర్పాట్లు చేయవలసిందన్నారు. ఈ సంఘటనను గురించి దర్యాప్తు చేయడానికి నియమింపబడిన కమిటీపై ప్రజలకు విశ్వాసం లేదన్నారు.

అమెరికా-పాకిస్థాన్ మిలిటరీ ఒడంబడికను గురించి ప్రస్తావిస్తూ, దేశంలోని యువకులందరికీ మిలిటరీ శిక్షణ ఇప్పించాలన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్ ఇండియాకు వచ్చినప్పుడు మిలిటరీ సహాయాన్ని ఇవ్వగలమని సూచించగా నిరాకరించడానికి కారణం మేమే చెప్పాలన్నారు. పంచవర్ష ప్రణాళిక అమలుజరపడాన్ని కొంతకాలం నిలిపివేసి ఆ నిధులతో రక్షణ బలాలను పెంచాలని కోరారు.

శ్రీ హెచ్. వి. పటాస్కర్ (కాంగ్రెసు-బొంబాయి) అమెరికానుంచి మిలిటరీ సహాయాన్ని పొందడంలో ఆసియా దేశాలు జాగ్రత్తగా వుండాలని హెచ్చరించారు. సోవియెట్ దేశాలకు వ్యతిరేకంగా తమ ఆయుధాలను ఇచ్చి ఆసియా వాసులను నిలబెట్టాలని అమెరికా చూస్తున్నదని కూడా అన్నారు. అమెరికా మిలిటరీ సహాయాన్ని ఆమోదిస్తే పాకిస్థాన్ తన గోతిని తాను త్రవ్వుకున్నట్టు కాగలదని, కనుక మిలిటరీ సహాయాన్ని అంగీకరించవలదని విజ్ఞప్తి చేశారుకూడా.

శ్రీ చోయిత్రాం గిద్వానీ (పి. ఎస్. పి. బొంబాయి) ఇలాంటి విషయాలలో అధికారంలో వున్న పార్టీ, ఇతర పార్టీలన్నింటి సహకారాన్ని పొందవలసి వుంటుందన్నారు. కుంభమేళా విషాద సంఘటనకు కారకులైనవారిని, వారెంత పెద్దవారుగా వున్నప్పటికీ, పదవినుంచి తొలగించివేయాలని నొక్కి వక్కాణించారు. ఈ విషాద సంఘటనను గురించి వెంటనే రాష్ట్ర అధిపతులకు తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని కూడా అన్నారు.

శ్రీ రాధేలాల్ వ్యాస్ (కాంగ్రెసు-మధ్యప్రదేశ్) అమెరికా ఆయుధ సహాయాన్ని పొంది ఇండియాను దురాక్రమణ చేయాలన్న ఆలోచన పాకిస్థాన్ కు వుంటే అది చాలా అపోహపడుతున్నదని చెప్పవలసి వుంటుందన్నారు.

ప్రొఫెసర్ డి. సి. శర్మ (కాంగ్రెసు-పంజాబు) రక్షణ బలాలను పెంచడానికి గాను పంచవర్ష ప్రణాళికను నిలిపివేయాలని అనడం శోచనీయమన్నారు. ప్రణాళికను కొనసాగించవలసిందేనని, తమ రక్షణను కాపాడుకొనగల శక్తి ఇండియాకు కలదని, అమెరికా-పాకిస్థాన్ మిలిటరీ ఒడంబడిక వల్ల జాతీయ సమైక్యత మరింత దృఢపడినదని అన్నారు. పాకిస్థాన్ సవాలును ఎదుర్కొనడానికి గాను ఇండియా సర్వ విధాల సంసిద్ధంగా వుండాలన్నారు.

ఆచార్య కృపలాని తీవ్ర విమర్శ

ప్రధాని నెహ్రూ సమర్థన

ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ మాట్లాడుతూ, కుంభమేళా విషాద సంఘటనను గురించి తీవ్రంగా విమర్శించారు:

ఈ విమర్శలలో స్పీకర్ జోక్యం కలిగించుకొని సభ్యుని విమర్శలు, కొన్ని మతవర్గాలను కించపరచేవిగా వున్నందున వాటిని పత్రికలలో ప్రచురించరాదన్నారు. మరొక సందర్భంలో రాష్ట్ర గవర్నర్లను గురించి సభ్యులు విమర్శించరాదన్న రూలింగ్ ఇచ్చారు. ఈ రెండు సందర్భాలలోను ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని సభ్యులుగా ఆచార్య కృపలానీకి సభలో విమర్శించే హక్కు కలదని సమర్థించారు.

కాంగ్రెసు వాదులు తమ పూర్వపు ఆశయాలను విస్మరించి, కుంభమేళాలో తాము కూడా వున్నామని పదిమందికి తెలియచెప్పుకొనడానికి, లేదా రాజకీయ ప్రయోజనాలను సాధించడానికి ప్రయత్నించారని ఆచార్య కృపలాని విమర్శించారు.

ఆచార్య కృపలానీ విమర్శలలో ఉపయోగించిన కొన్ని పదాలను హిందూ మహాసభ సభ్యులు తీవ్రంగా అభ్యంతరాన్ని తెలియజేయగా, ఆ పదాలను ఉపయోగించడానికి ఆచార్య కృపలానీకి హక్కు కలదని ప్రధాని నెహ్రూ చేసిన సమర్థనకు చాలామంది కాంగ్రెసు సభ్యులు, అనేకమంది ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

డిప్యూటీస్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు ఇస్తున్న రూలింగ్ లకు ఆచార్య కృపలానీ నిరసన తెలియజేస్తూ, ఇక "కోరుకుంటూ కూర్చోని వెళ్ళిపొమ్మని కూడా చెప్పండి" అన్నారు.

ఆచార్య కృపలానీ తన ఉపన్యాసం ప్రారంభంలో కుంభమేళా విషాద సంఘటనను గురించి కేవలం సానుభూతి ప్రకటించి ప్రయోజనం లేదన్నారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని, అందుకోసం "మనం చేస్తున్న తప్పు ఏమిటి?" అన్న ఆలోచన జరగాలని అన్నారు. ఈ విషాద సంఘటనను కొందరు రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారనే ఆరోపణకు అర్థం లేదన్నారు. ఇలాంటి జాతీయవిషాద సంఘటన జరిగినప్పుడు, పార్టీ అభిమానాలు ఎలావున్నా, ప్రజా ప్రతినిధిగా వున్న ప్రతి ఒక్కరు తమ భావాలను చెప్పక తప్పదన్నారు.

గంగానదిలో స్నానం చేసినంతమాత్రాన పాపాలన్నీ కొట్టుకొని పోగలవన్న భావాలు ఇదివరలో కాంగ్రెసు వాదులకు లేవని, దిగంబరులుగా పూరేగే నాగసాధువులను గురించి పవిత్రంగా పరిగణించేవారు కూడా కాదన్నారు.

దీనిపై స్పీకర్ జోక్యం కలిగించుకొని ఇది ఒక మతవర్గాన్ని విమర్శించడంగా వున్నదన్నారు. తాను చెప్పేది పూర్తిగా విన్న తరువాత లోపం వుంటే ఉపసంహరించుకొనగలనని ఆచార్య కృపలానీ అన్నారు.

ఆ తరువాత ఆచార్య కృపలానీ ఉపన్యాసానికి సభ్యులు పదేపదే అడ్డు తగులుతూ వచ్చారు. కొన్ని మాటలను రికార్డునుంచి తొలగించాలని స్పీకరు రూలింగ్ ఇచ్చారు. దీనిపై సభానాయకుడు పండిట్ నెహ్రూ జోక్యం కలిగించుకొని అస్పృశ్యతనుగురించి విమర్శించడానికి ఎంతహక్కు సభ్యులకువున్నదో దానిని గురించికూడా అంతే వున్నది. కనక ఈ రకమైన విమర్శలలో తప్పులేదన్నారు.

ఆ తరువాత ఆచార్య కృపలానీ తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ, కాంగ్రెసు వాదులు తమ పాత ఆశయాలను వదులుకొని, ప్రభుత్వ ప్రతినిధులుగా "అతి ముఖ్యులుగా" తమ పెద్ద పెద్ద పటాటోపాలతో ఆ కుంభమేళాకు వెళ్ళారని, ఇదివరకు ఇలా వెళ్ళినా ఇంతటి హంగామా జరగలేదని అన్నారు. చివరకు ఒక రాష్ట్రం గవర్నరు పెద్దహంగామాతో సాధువులు, నాయకులున్న శిబిరాలకు కూడా వెళ్ళి పత్రికలు, తీర్మానాలు చేయించారన్నారు.

దీనికి డిప్యూటీస్పీకర్ అభ్యంతరం చెబుతూ గవర్నర్లను గురించి సభలో తీర్మానం లేకుండా నిందాపూర్వకంగా మాట్లాడరాదన్నారు. దీనికి కృపలానీ సమాధానం చెబుతూ తాను వాస్తవంగా జరిగిన విషయాలు చెబుతున్నందున నింద ఏమీ లేదన్నారు.

దీనిపై సభలో జరిగిన వాదోపవాదాలను చూసి సభా నాయకుడు పండిట్ నెహ్రూ జోక్యం కలిగించుకొని "వారు రాష్ట్రాలకు అధిపతులుగా వున్నారన్నంతమాత్రాన వారిని గురించి ప్రస్తావించకుండా వుండలేము. ఆ విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి" అన్నారు.

దీనిపై శ్రీ ఎన్. సి. ఛటర్జీ మాట్లాడుతూ సభలో తమకు నిర్ణయాలు చేసేది సభా నాయకుడా లేక స్పీకర్ గా వున్న వారా అని ప్రశ్నించారు. ఇంతలో డిప్యూటీ స్పీకర్ రూలింగ్ ఇస్తూ రాష్ట్ర గవర్నర్లు, రాజప్రముఖులను గురించి ప్రస్తావన చేయరాదన్నారు.

ఆ తరువాత ఆచార్య కృపలానీ తన ఉపన్యాసంలో కాంగ్రెసు వాదులు మతవాదులవుతూ రాజకీయ ప్రయోజనాలను ఏవిధంగా సాధించుకుంటున్నారని, (ప్రభుత్వం కూడా ఇందుకు ప్రచారం చేస్తున్నదని), ఇందుకు కుంభమేళా విషాద సంఘటన, తిరువాన్కూర్-కొచ్చిన్ ఎన్నికలు నిదర్శనమని విమర్శించారు.

తరువాత హిందూమహాసభ నాయకుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ మాట్లాడుతూ ఆచార్య కృపలానీ ఉపన్యాసమే ఒక విషాద సంఘటనగా పేర్కొన్నారు.

ప్రజా-సోషలిస్టు నాయకుడు కేవలం ఒక సభ అయినా ప్రతిపక్ష సంఘములో వున్నందున పాపపరిహారం కాగలదని అంటూ కుంభమేళాలో సరైన ఏర్పాట్లు చేయనందుకు అధికారులను విమర్శించారు.

శ్రీ ఉమాశంకర్ (స్వతంత్ర, ఒరిస్సా) మాట్లాడుతూవుండగా సభ వాయిదా పడింది.

స్టేట్స్ కౌన్సిల్ లో

స్టేట్స్ కౌన్సిల్ లో ప్రెసిడెంట్ ప్రసంగానికి అభివందనాలు తెలియజేసే తీర్మానాన్ని శ్రీ ఆర్. యం. దేశముఖ్ (కాంగ్రెసు మధ్యప్రదేశ్) ప్రతిపాదిస్తూ ఇండియా-లంకల మధ్య జరిగిన ఒడంబడిక ఎంతో సముచితమైందని, ఇలాగే పాకిస్థాన్ తో కూడా ఒడంబడిక జరిగితే బాగుండునని అన్నారు. అమెరికా-పాకిస్థాన్ మిలిటరీ ఒడంబడికను గురించి ఆందోళన చెంద నవసరం లేదన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (కాంగ్రెసు-ఆంధ్ర) గారు తీర్మానాన్ని సమర్థిస్తూ గత ఏడు సంవత్సరాలలోను దేశంలో ప్రశంసనీయమైన అభివృద్ధి సాధించబడినదన్నారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ దక్షిణ భారత రాష్ట్రాలకు తొలి పంచవర్ష ప్రణాళికకంటె రెండవ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ సహాయం అవసరం అన్నారు.

శ్రీ పి. సుందరయ్య (కమ్యూనిస్టు-ఆంధ్ర) గారు మాట్లాడుతూ ప్రభుత్వం దివాళాకోరు విధానాలను ప్రెసిడెంట్ తన ప్రసంగంలో ఏకరువు పెట్టారన్నారు, ఇంతకంటె మంచి ప్రసంగాలు రావచ్చునని ప్రెసిడెంటు ప్రసంగం అనే "ఘాన్యు"ను స్వస్తి చెప్పడం మంచిదన్నారు. పాకిస్థాన్ కు మిలిటరీ సహాయం చేస్తున్న అమెరికానుంచి అదనపు సహాయం ఇండియా పొందడాన్ని విమర్శించారు. కామన్ వెల్తునుంచి వైదొలగాలని, విదేశీ స్థావరాలు ప్రజలకు ఆయుధాలు అందజేయాలని కోరారు.

ఆచార్యరంగా (కృషికార్ లోక్-ఆంధ్ర) కామన్వెల్తు నుంచి వైదొలగడానికి నోటీసు ఇవ్వవలసిన సమయం వచ్చిందన్నారు. దేశంలోని అన్ని సమస్యల పరిష్కారానికి గాను సర్వపక్ష సభను ఏర్పాటు చేయడం అవసరం అన్నారు. కాశ్మీర్ లో అసలు ఏమి జరుగుతున్నది, ఎందుకనో ఖర్చు జరిగింది తెలుసుకోవడానికి గాను సమగ్రమైన చర్చ జరగడం అవసరమన్నారు.

శ్రీ హెచ్. సి. మధుర్ (రాజస్థాన్-డెమొక్రాట్), డాక్టర్ రఘువీర్ (కాంగ్రెసు-మధ్యప్రదేశ్), శ్రీ సి. జి. కె. రెడ్డి (పి. ఎస్. పి. మైసూరు), శ్రీ హెచ్. డి. రాజా (రిపబ్లికన్-మద్రాసు), శ్రీ హెచ్. పి. సక్సేనా (కాంగ్రెసు-యు.పి.) మిస్టర్ సుల్ హాక్ ఇనాం (కాంగ్రెసు-బీహారు) కూడా చర్చలో పాల్గొన్నారు.

మార్చి 6 వ తేదీనుంచి చేనేత వారోత్సవాలు

—శ్రీ ప్రగడ కోటయ్యగారి విజ్ఞాపన

విజయవాడ, ఫిబ్రవరి 15— రాబోవు మార్చి 6 వ తేదీనుంచి చేనేత వారోత్సవం జరపాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు నేడొక ప్రకటన చేశారు.

దేశంలో చేనేత వస్త్రాల అమ్మకాన్ని ప్రోత్సహించే నిమిత్తం అఖిల భారత చేనేత బోర్డువారు నిర్ణయించిన సూచన ప్రకారం రాబోవు మార్చి 6 వ తేదీ నుంచి చేనేత సహకార సంఘాలవారు, ఇతర చేనేత సంఘాలవారు చేనేత వారోత్సవం జరపాలని శ్రీ కోటయ్యగారు తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆ వారంలో చేనేత పారిశ్రామికులకు చెందిన వివిధ సంస్థలు ఊరేగింపులు, బహిరంగసభలు ఏర్పాటు చేసి, చేనేత వస్త్రాల వాడకానికి ప్రజలు సుముఖులయ్యే విధంగా ఉపన్యాసాలు యివ్వాలని శ్రీ కోటయ్యగారు సూచించారు.

కావలెను

ఖరగ్ పూరు (బెంగాల్ రైల్వేలో) "ఇండియన్ ఎక్స్ ప్రెస్", "ఆంధ్ర ప్రభ", "దినమణి", "దినమణి కదిర్", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లకు అమ్మకందారు ఏజంటు కావలెను.

సేల్సు మేనేజరు, "ఆంధ్ర ప్రభ", మద్రాసు.

ఇండియన్ లాన్గ్వేజ్ స్క్వేర్‌వర్డు నం. 3

ముఖ్య గమనిక

నం. 14 ప్రశ్నలో "మనిషిని" "మఱింత" అను మాటలకు మధ్య "తఱుచు" అనే మాట అచ్చు పొరపాటున పడిపోయినది. కావున 14 వ ప్రశ్న "ప్రత్యర్థి విజయం—ఆయిన మనిషిని మఱింత రెచ్చగొడుతుంది" అనే దానికి బదులు "ప్రత్యర్థి విజయం—అయిన మనిషిని తఱుచు మఱింత రెచ్చగొడుతుంది" అని చదువుకోవలెను.

ఈ సందర్భంలో ఒక్క విషయం విస్పష్టపరుస్తున్నాము. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాన్గ్వేజిలకు ప్రశ్నలుగాని, జవాబులు గాని తర్జుమా చేయడంలో సాధ్యమైనంత జాగ్రత్త తీసుకొనబడుతుంది. అయితే తర్జుమాలో నూటికి నూరు పాళ్లు గ్యారంటీ చేయలేము. పొరపాటులను ఇంగ్లీషులో నున్నవాటిని బట్టి వుంటవి. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూసుకొనవలసిందని కోరుతున్నాము.

రు. 32,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 25,000

రన్నర్స్-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఇండియన్ లాన్గ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 3

		జవాబులు 1	2
1.	చిటికి మాటికి చీవాట్లు పెట్టటం కొంటె బిడ్డను తఱుచు ___	బాగుచేయును	పెడసరిని చేయును
2.	ఎప్పడో కాని ___ వాళ్ళు, ఫలిస్తుందన్న నమ్మకం ఉండబట్టే సాధారణంగా ఆ పని చేస్తుంటారు	ప్రాధేయపడని	పందెం వేయని
3.	తఱుచు అనుభవం సంపాదించిన కొద్ది మానవుడు అధికంగా ___	అర్జన చేయగలడు	కథలు చెప్పగలడు
4.	స్వయం కృషివల్ల వృద్ధికి వచ్చినవాడు, తన ___ స్థితిని జ్ఞప్తికి తేవటం ఎప్పుడోకాని ఇచ్చగింపడు	బాల్య	పరాధీన
5.	ఆటలో ఓటమి మన ప్రత్యర్థిని ___ అని తెలుసుకుంటే, తఱుచు, మనం గెలుచుకోవాలనే పూనిక ఎక్కువ సడలి పోవచ్చును	పెచ్చెత్తించును	కుంగదీయును
6.	యజమానిచే బర్తరఫు నోటీసు ఇవ్వబడటం సేవకుని తఱుచు ___ చేయుట సంభవం	పోమరిని	పొగరుబోతును
7.	మెత్తని మందలింపు ___ అయిన విద్యార్థి విషయంలో ఎప్పుడోకాని ఎక్కువ ఫలితం ఇవ్వదు	పొగరుబోతు	పీడాకారి
8.	తన ప్రత్యర్థి వ్రాసిన నాటకం ___ ఉన్నప్పుడు నాటక కర్తకు ఒక్కొక్కప్పుడు ముదావహం	విసుగెత్తించేదిగా	జనరంజకంగా
9.	తనమీది విమర్శకు ఎప్పుడోకాని ___ స్త్రీ సాధారణంగా స్వాతిశయ పరురాలు	సహనం చూపలేని	తరుణరని
10.	వాదమును తొణకకుండా ___ నేర్పు ఎంత ప్రయోజనకారి!	ప్రతిపాదింపగల	వివరింపగల
11.	యజమానులు ___ ఇతరుల మాట ఎలా ఉన్నా, సమర్థులైన పనివాళ్ళు ఎక్కువగా రోషపడవచ్చును	గడియారంపై కన్నుంచినప్పుడు	ఆయాసపెట్టినప్పుడు
12.	___ చక్కదిద్దటం తఱుచు అతికష్టం	పొరపాటును	అసత్య ప్రవర్తకుని
13.	తఱుచు ___ లోపించిన వాళ్ళకే, ఆదంటే చిన్నచూపు	బుద్ధిబలం	కండబలం
14.	ప్రత్యర్థి విజయం ___ అయిన మనిషిని మఱింత రెచ్చగొడుతుంది	అసూయాపరుడు	ఉత్సాహవంతుడు
15.	నవనాగరికపు పడుచుతన స్థితిని ___ తరువాత కూడా ఆమెకోసం వెంపరలాడే వ్యసనపరుని చూచి జాలిపడాలి!	పసిగట్టిన	గ్రహించిన
16.	సాధారణంగా ఆటలోని యుక్తులు తెలియని ప్రత్యర్థిని ___ సులువు	ఊరడించటం	ఓడించటం
17.	ఎవరికైనా పలుకుబడి హెచ్చినకొద్దీ సమావేశాల విషయంలో ___ తప్పించుకొనటం ఒక్కొక్కప్పుడు కష్టతర మౌతుంది	చిక్కుకొనకుండా	పొరపాటుపడకుండ
18.	భారమైన బాధ్యతలు మానవుని తఱుచు ___ చేయును	మూతి ముడుచుకొనునట్లు	చిరచిరలాడునట్లు

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	/8/	/8/	/8/	/8/	ఉచితం	/8/	/8/	/8/	/8/	ఉచితం	/8/	/8/	/8/	/8/	ఉచితం	/8/	/8/	/8/	/8/	ఉచితం

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. అసమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నదైతే ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నదైతే, ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగా వ్రాసి పంపవచ్చును.

ముగింపు తేదీలు: 2-3-54 తేదీ సా. 4 గం. లు; మద్రాసులో లోకల్ ఎంట్రీ పెట్టెలో వేయడానికి 4-3-54 సా. 6 గంటలు (పోస్టులో పంపే ఎంట్రీలకు).

పోస్టులో పంపు ఎంట్రీలు "ఇండియన్ లాన్గ్వేజ్ స్క్వేర్‌వర్డ్ నెం. 3, ఎక్స్ ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2" అడ్రెసుకు పంపవలెను.

ప్రవేశరుసుములు. ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్ వర్డు నగదు రశీదులు, లేదా మనీఆర్డర్ల (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ "ఆంధ్రప్రభ" "దినమణి" లోను "జనసత్త" లోను 11-3-54 తేదీ ప్రకటింపబడును. బహుమతుల జాబితా "ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక" లో 7-4-54 తేదీ నాడున్నూ, "జనసత్త వార పత్రిక" లో 4-4-54 తేదీ నాడున్నూ, "దినమణి కదిర్" లో 11-4-54 నాడున్నూ ప్రకటింపబడును.

నెం. 3

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు: శ్రీ / శ్రీమతి / మిస్ ....

ఇంటిపేరు

చిరునామా ....

నేను దీనితో పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదులు / స్క్వేర్ వర్డు నగదు రశీదులు నెం. .... రు. .... విలువగలవి జతపరచి పంపుచున్నాను.

అతిమూత్ర వ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెర పోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు అనన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇంజక్షన్ మాత్రమే ఇస్తున్నారు. దానివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం ఎక్కువగా పోవటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ చారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనవేలమంది మృత్యుముఖము నుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ రోజు నుండే మూత్రంలో చక్కెర తగ్గింది. అధికమూత్రం కూడా నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకు బాగా తేలిక అవుతుంది. దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి: ఉచితంగా పంపెదము. [illegible] ఖరీదు రు. 6-12-0 ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రిసెర్చి లేబరేటరీ, (A.H.)
పోస్టుబాక్సు నెం. 587, కలకత్తా.

ఏజన్సీలలో గ్రామీణ బ్యాంకీలు

25 చోట్ల నెలకొల్పడానికి ఆంధ్ర ప్రభుత్వం యోచన

కర్నూలు, ఫిబ్రవరి 17—శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలోని ఏజన్సీ ప్రాంతాల వ్యవసాయదారులకు బ్యాంకు సదుపాయాలు చేయడానికి గాను ఆంధ్ర ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసింది.

ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథం గారు తయారు చేసిన ఈ పథకం ప్రకారం పై నాలుగు జిల్లాలలోని 25 బస్తీలలో గ్రామీణ బ్యాంకీలు స్థాపిస్తారు. వీటికి ప్రాథమిక పెట్టుబడి రెండు లక్షలు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి దీనిని 10 లక్షలకు పెంచగలరట పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం డబ్బుతో నిర్వహింపబడే ఈ బ్యాంకీలు తన ఆధ్వర్యాన వుండి, ఏజన్సీ వ్యవహారాల శాఖ అజమాయిషీ కింద నిర్వహింపబడతాయి.

ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథం గారు నేడు విలేకరులకు పత్రికలవారికి తెలియజేస్తూ 1954 మార్చిలో ఈ పథకం అనుభవంలోకి రాగలదని, వ్యవసాయ దారులకు పరపతి సౌకర్యాలు, మార్కెటింగ్ సదుపాయాలు, వ్యవసాయానికి, వ్యవసాయేతర పనులకు అవసరం కాగల అనేక సదుపాయాలను ఈ బ్యాంకీలు సప్లయి చేసి రైతులకు అనేక రకాలుగా ఇవి సహాయం చేయగలవని అన్నారు.

సహకార శాఖ వారు కూడా ఈ ప్రాంతాలలో ఉత్పత్తిదారుల సహకార సంఘాలను నెలకొల్పగలరని భావిస్తున్నట్లుగా కూడా చెప్పారు.

గవర్నరు దంపతులచే 'విక్టరీ టాకీస్' సందర్శన

కర్నూలు, ఫిబ్రవరి 17—ఆంధ్ర గవర్నరు శ్రీ సి. యం. త్రివేది, శ్రీమతి కుసుమ్ త్రివేదిగారు ఫిబ్రవరి 15వ తేదీన "విక్టరీ టాకీస్"ను సందర్శించారు. గవర్నరు దంపతుల గౌరవార్థం టాకీస్ మేనేజిమెంటువారు "శ్రీ నాడిన్" అను చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. టాకీస్ ప్రొప్రైటర్ శ్రీ ఏ సుబ్రహ్మణ్యం చెట్టిగారు గవర్నరు దంపతులకు స్వాగతం చెప్పారు.

కొమ్మమూరు కాల్వ స్కీము

కొంత ఖర్చు రైతులు భరించగలరని మంత్రి సంజీవయ్యగారికి వినతి

బాపట్ల, ఫిబ్రవరి 12—సహకార శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ఇటీవల బాపట్ల వచ్చినప్పుడు ఆయనకు మున్సిపల్ కౌన్సిల్ వారు మున్సిపల్ పార్కులో సన్మానం చేసి స్వాగత పత్రం సమర్పించారు. బాపట్లలోని వివిధ కో-ఆపరేటివ్ సంస్థలవారు మంత్రిగారికి అర్బన్ బ్యాంకి భవనంలో అల్పాహారం విందు చేశారు. మంత్రి కాంగ్రెసు కార్యకర్తల సమావేశానికి హాజరై, వారి స్థానిక వ్యవహారాలను తెలుసుకున్నారు.

బాపట్ల పురజనులు కోరుతున్న కొమ్మమూరు కాల్వనుంచి బాపట్లకు పడవల కాల్వ త్రవ్వు పథకాన్ని, తూర్పు బాపట్ల ఇరిగేషన్ స్కీమును పరిశీలించారు. కొమ్మమూరు కాల్వవద్దకు పార్లమెంటు సభ్యులు శ్రీ బి యస్. మూర్తి, పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ శివసుబ్రహ్మణ్యం గారు, సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ ప్రసాదరావు, ఒంగోలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కరియప్ప గారు, బాపట్ల తహసీల్దార్ శ్రీ పి. రాఘవకృష్ణయ్య నాయుడు గారు, శ్రీ గోపాళం శ్రీరాములు, దారా రామస్వామి మొదలగువారు వెళ్ళి, బాపట్లకు త్రవ్వవలసిన పడవల కాల్వను, ఇరిగేషన్ కాల్వకు సంబంధించిన ప్లానులు దగ్గరగాను పరిశీలించారు. మంత్రి సపరివారంగా వెదుళ్ళపల్లివద్ద, ముత్తాయపాలెంవద్దకు వెళ్ళి స్కీము వివిధ భాగాలను గమనించారు.

శ్రీ గోపాళం శ్రీరాములు గారు బాపట్ల చుట్టుపక్కల గల సుమారు 35 గ్రామాల తరఫున ఈ స్కీము గురించి ఒక మెమొరాండమును మంత్రికి సమర్పించారు. వివిధ గ్రామముల ప్రజలు భారీగా భూములు గూర్చి మెమొరాండమును సమర్పించారు.

బాపట్ల బ్రాంచి ఇరిగేషన్ విషయం శ్రీ యరమం తెంకటరాజు, యశవల్లి సూర్యనారాయణగార్లు మంత్రిగారికి నివేదించారు. ఆ స్కీముకు సంబంధించిన పదేశాలను మంత్రిగారు సందర్శించారు. పై పేర్కొన్న రెండు స్కీములకు సంబంధించిన రైతులు ప్రభుత్వానికి స్కీముకు అయ్యే కావలసిన ఖర్చు కొంత భరించుటకు రైతులు సమ్మతించారు.

మంత్రి పట్టణ కాంగ్రెసు ఆఫీసులో శ్రీ యంతెం వెంకటరాజు గారి అధ్యక్షత క్రింద జరిగిన కార్యకర్తల సమావేశానికి వచ్చారు. బాపట్ల బ్రాంచిగురించి, భూరహిత భూముల గురించి, ముప్పనబోలు పాలెం పంపింగ్ స్కీము గురించి, ఇతర సమస్యలను గురించి మంత్రికి మెమొరాండము సమర్పించబడినది. వివిధ సమస్యలను గురించి (శ్రీ వెంకటరాజుగారు) తెలియజేశారు.

మంత్రి సమాధానం [illegible] [illegible] ప్రభుత్వం తన సమాధానం చెప్పారు.

భూమి శిస్తు హెచ్చింపుకు ఆంధ్ర ప్రభుత్వం యోచన

—ఏలూరులో రెవిన్యూ మంత్రి సూచన

ఏలూరు, ఫిబ్రవరి 16—"ఆంధ్ర ప్రభుత్వం భూమిశిస్తులను స్వల్పంగా హెచ్చింపాలని అనుకుంటున్నది." అని రెవిన్యూ మంత్రి శ్రీ క. కోటిరెడ్డిగారు నేటి ఉదయం తనకు ఏలూరు పురపాలక సంఘంవారు సమర్పించిన స్వాగతపత్రానికి సమాధానమిస్తూ తెలియజేశారు.

మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు తన సతీమణి శ్రీమతి రామసుబ్బమ్మగారితో నిన్న అర్ధరాత్రి ఏలూరుకు వచ్చారు. నేటి ఉదయం మంత్రి జిల్లా కలెక్టర్ శ్రీ జి. వెంకటస్వామి నాయుడు, ఆయన పర్సనల్ అసిస్టెంటు జనాబ్ మహమ్మద్ మొహిబుల్లా సాహెబ్, రెవిన్యూ శిరస్తదార్ శ్రీ ఆ. [illegible] రాజు, డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఆర్. వి. రమణ, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం. హనుమంతరావు, జిల్లా సప్లయి ఆఫీసరు, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ డబ్ల్యు. సుబ్బారావు, శ్రీ దత్తపట్ల [illegible] రాజుగారు మున్నగువారితో కలిసి గుడివాక లంక, కొల్లేరు సరస్సును చూచి, అక్కడి కార్మిక, వ్యవసాయదారుల పరిస్థితులను విచారించి తిరిగి ఏలూరుకు చేరుకున్నారు.

రహదారి బంగళావద్ద శ్రీ కోటిరెడ్డి గారికి పెదపాడు పంచాయతీబోర్డు సభ్యుల తరఫున, రాజకీయ బాధితుల పక్షాన వినతి పత్రాలు సమర్పించారు.

ఏలూరు పురపాలక సంఘభవనంవద్ద చెయిర్మన్ శ్రీ దాసురాజు వెంకటరావు, వైస్ చెయిర్మన్ శ్రీ రాజనాల గోపాలరావు నాయుడు గారు ఎదురేగి మంత్రి శ్రీ కోటిరెడ్డిగారికి స్వాగతమిచ్చారు.

చెయిర్మన్ శ్రీ వెంకటరావు గారు పురపాలక సంఘంతరఫున మంత్రికి పూలమాలలు వేసి, స్వాగత పత్రాన్ని చదివి సమర్పించారు. స్వాగతపత్రంలో 32 ఎకరాల స్థలాన్ని మునిసిపాలిటీవారు బీదలకు గృహ నిర్మాణానికి ఇవ్వడానికి ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు.

స్వాగత పత్రానికి సమాధానమిస్తూ మంత్రి కోటిరెడ్డిగారు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఈ పురపాలక సంఘ ఆర్థిక పరిస్థితివలెనే వున్నదని, అందుచేత అనేక అవసర కార్యక్రమాలకు గాను ప్రభుత్వం కొద్దిగా భూమిశిస్తును పెంచాలని తలపోస్తున్నదని ఏమి చేసినా దానిని అమలు పరచడం ప్రజల చేతిలో వుందని అన్నారు. ఇలా పెంచడంవల్ల ప్రభుత్వానికి ఒకకోటి రూపాయల ఆదాయం రావచ్చునని ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం అర్థికంగా ఎంతవరకు తోడ్పడగలదో తాను చెప్పలేనని అందుచేత పురపాలక సంఘ ఆదాయాన్ని వృద్ధి చేయడానికి మార్గాలను అన్వేషించుకోవలసి వుంటుందని ఆయన చెప్పారు, అందరు ప్రభుత్వానికి అంగీకారముంటే, ప్రభుత్వం చేసే చట్టాలను అమలు పర్చడంలో సహకరించాలని కోరారు.

రెవిన్యూ అధికారులు ధాన్యసేకరణ శాంతింగా జరుగుతున్నదని, ధరలు కొద్ది కొద్దిగా తగ్గుముఖం పడుతున్నవని మంత్రి తెలియజేసినట్లు తెలియవచ్చింది.

తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల సప్లయి ఆఫీసరుకూడా మంత్రిని కలుసుకొని ధాన్యసేకరణ నిల్వలను గురించి తెలియజేసి, మద్రాసు ప్రభుత్వం సేకరించి ధాన్యాన్ని రవాణా చేసుకోవడం లేదని అందుచేత ధాన్యనిల్వలు పడివున్నవని, పెట్టుబడి సొమ్ము తిరిగి రాక సంభవిస్తూన్నదని తెలియజేసినట్లు రూఢిగా తెలియవచ్చింది.

మంత్రి ఇక్కడినుంచి విజయవాడకు కారులో బయలుదేరి వెళ్ళారు.

ధనుర్విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం

పోటీప్రదర్శనాలు జరపడానికి డబ్బు మంజూరు

ఏలూరు, ఫిబ్రవరి 16—నాగరికత సమర్థమయులలో ధనుర్విద్యయందు దక్షత కలిగించి ప్రోత్సహించడానికి, పశ్చిమ గోదావరి, విశాఖపట్టణం జిల్లాల ఏజెన్సీ తాలూకాలలోని కొండజాతులకు ప్రతి సంవత్సరం విలువిద్యలో పోటీ ప్రదర్శనాలు జరిపి, గెలుపొందినవారికి బహుమతులివ్వడానికి 1953-54, 1954-55 లకు ప్రతి ఏజెన్సీ తాలూకాకు రెండు రూపాయల [illegible] మంజూరుచేస్తూ, ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది.

వంశక్రమాగతంగా కొండజాతులలో వున్న శ్రీకాకుళం జిల్లాలోని తాలూకా లన్నిటికీ, తాలూకాకు రు. 50 లు కొప్పున మంజూరు చేసింది.

కర్నూలుజిల్లా కలెక్టర్

కర్నూలు, ఫిబ్రవరి 17—కర్నూలు జిల్లా కేంద్ర బోర్డు కార్యదర్శి మిస్టర్ సయ్యద్ అహమ్మద్, ఐ.ఏ.ఎస్., కర్నూలుజిల్లా కలెక్టరుగా నియమించబడ్డారు. శ్రీ ప. వి. మాధవరావు (ఐ. ఏ. ఎస్.) ఇంత వరకు [illegible] వున్నారు.

[illegible] అసెంబ్లీలో పోయి వారించాడని అన్నారు.

ఈనాందారుల కష్టనిష్ఠురాలు

సుస్పష్టమైన విధానానికి రెవిన్యూ మంత్రికి విజ్ఞాపన

ఏలూరు, ఫిబ్రవరి 15—12వ తేదీ ఉదయం స్థానిక డాక్ బంగళా ఆవరణలో రెవిన్యూ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారికి ఈనాందారులు తమ కష్టనిష్ఠురాలను నివేదించుకున్నారు. ఈనాములవిషయంలో ప్రభుత్వ అనిశ్చిత విధానంవల్ల తాము అనేకబాధలు పడవలసి వస్తున్నదని మొరపెట్టుకున్నారు.

ఈనాములన్నీ చట్టం, శిస్తు తగ్గింపు చట్టం పరస్పర విరుద్ధంగా వున్నవని విన్నవించుకున్నారు. కొంతమంది ఈనాందారులకు ఆరు సంవత్సరాలుగా చేరవలసిన గింజలు గాని, రాబడి గాని యిప్పటికి లేవని తెలియజేశారు. అంతేకాక వారు కోర్టుల కెక్కవలసి వచ్చిందని, కోర్టు వ్యవహారాలు డబ్బుతో కూడిన పనులు కావడం చేతవారికి ఆ విధంగా కూడా కష్టనష్టాలు ఎక్కువైనవని విజ్ఞప్తి చేసుకున్నారు.

ఈనాం రైతులకు అనుకూలంగా చేసే చట్టాలకు అడ్డు తెలపడం తమ ఉద్దేశం కాదని, అట్టి చట్టాన్ని చేసే పక్షంలో తమకు న్యాయమైన పరిహారం యిప్పించవలసిందని వారు కోరారు. వారు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో యింకా ఇలా తెలియజేశారు:

"మొదటిసారిగా 1936 లో ఈనాం శాసనం చేయబడింది. అప్పటి ప్రభుత్వ పక్షంవారు ఆనాటి కాంగ్రెసు పలుకుబడి తగ్గుట కొరకే యిట్టి శాసనం తెచ్చినా, ఏ కాంగ్రెసు వలనవలనైతే ఆనాడు ఈనాం రైతులకు ప్రభుత్వం చట్టం తెచ్చిందో వారే ప్రభుత్వము సాగించుచు. తిరిగి 1948లో జమీందారీ చట్టముతోపాటు, ఈనాములను కలిపి శిస్తుతగ్గింపు చట్టమును శాసించారు. దాని ఫలితం నాటి నుంచి వర్ణనాతీతమైన ఇట్టి విపరీత ప్రతిఫలములను కొంటాం. ఈనాం శాసనంలోని లోపాలే యని తమకు తోచి అవి భవిష్యత్తులో గుర్తించియే యుండరు.

"ఏ శాసనంవల్ల నయినా ఏ ఒక్కవర్గము బాధపడినప్పటికి అది వింతకే పరిణామములకు కారణమని మీ బోటి అనుభవజ్ఞులకు తెలుపనవసరము లేదు. మా జిల్లాలో, ప్రత్యేకంగా మా తాలూకాలో ఈనాములు చాలా హెచ్చు. అవి అనేక రీతులుగా వున్నవి. వాటి ఎంటిపెట్టుకొని అనేకులు జీవితము లున్నవి. మా ఈనాములలో చాలావరకు కేవలం ధానధర్మంలో మాకు ముట్టినవి కావు. మా తాత, తండ్రులు కష్టార్జిత ధనంతో కొని వాని జీవితమంతా అట్టి భూములు వ్యక్తిపరముచేసి మాకు సంక్రమించినవి. మాకు మూపిన బ్రతుకు కార్యక్రమాలు మూలంలో చాలా మంది కి అదియే జీవనాధారం. అట్టి మా కోరికలు తీర్చకపోతే ఇతర జీవితవృత్తులు లేక ఎందరో పస్తులుంటున్నారు. మనుషులు పిల్లలు క్షీణించుచున్నారు. విధవలు ఎండిపోయారు.

"జీవనోపాధికై దేవుడిచ్చిన ఈ ఈనాందారులు పెట్టేది మాటు ఆశించదగిన, ట్రిబ్యునల్ యిబ్బంది చిన్నదైనా, చాలినంత దారివెంట, వీటికోసం ఏమి చేయనున్నా, అప్పులుచేసి ఎన్నిరోజులగుంటగా అదనపు నష్టపరిహారం ఇవ్వబడును. గ్రామాలకు, గాను ఈనాందారులు ట్రిబ్యునల్ నుంచి పరిహారం నేను సంపాదించుకొని, చెప్పుకోదగ్గ రైతులకు ఈనాందారులకు ఎంతవరకు ఏమీ దక్కింది. విధంగా రైతుకు ప్రభుత్వపు పరిహారం ప్రభుత్వ ఖర్చులతో వీరు ఈనాందారులకు పరిహార ప్రార్థన. 1936 ఈనాములను యే ఎస్టేట్, యే ఈనాం గ్రామములలో, రైతులు పండించిన పంటలలో ఈనాందారులకు ఎంత పైకము అప్పగించకుండా ప్రార్థన.

"మా తాలూకా కాలువల గ్రామాలలో ఈనాం గ్రామములకు వచ్చిన దానిని ఉపయోగించుకుంటే మా తాలూకా కాలువల వినియోగం, కాలువ నీరు సమృద్ధిగా లేక సాగు లేదు. కాలువల ద్వారా భూములను ఎంత పండించినా ఇన్నాళ్లు. కాలకాం తొందరగా సాగుచున్నది. నాటి పరిస్థితి నాశనము కావడం వల్ల రైతులు పోషించుటకు రాజీలేకపోయి సంభవించుచున్నది. ధాన్యం ఇతర రైతులు తింటున్నారు.

"ఈనాందార్ల ప్రత్యేకమైనవి [illegible] ప్రార్థించుచున్నాము.

"1936 ఈనాం గ్రామాలలో [illegible] [illegible] చేయాలి, ఈనాం గ్రామాల ఈనాం [illegible] పరిశీలించాలని కోరారు.

విశాఖపట్నంలో ఇంజన్ల ఉత్పత్తి

బాయిలర్లను గురించియోచనా ప్రభుత్వం ఆలోచన

విశాఖపట్నం, ఫిబ్రవరి 17—ఆంధ్ర ప్రభుత్వం నాగ్పూర్ అధికారముతో శ్రీ కె. ఎన్. [illegible] సెంట్రల్ కౌన్సిల్ లో ఈనాడు పరిశ్రమ ఎదురు చూపించబడింది, విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ సంస్థలో ఇంజనులు, బాయిలర్లు ఉత్పత్తి చేసే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అన్నారు.

ఎర్రకాల్వ ప్రాజెక్టు

వచ్చే సంవత్సరం నిర్మింప బడగలదని ఆర్థిక మంత్రి అభిభాషణ

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 15—ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి నిన్న ప్రొద్దుటి యిక్కడ స్టేషనులో అఖండ స్వాగతం యివ్వబడింది. పట్టణ, తాలూకా ప్రజాపార్టీలు, వాణిజ్యమండలి మోటారు ఆపరేటర్ల యూనియన్, కార్మిక సంఘాల తరఫున శ్రీయుతులు శ్రీ. సాంబశివరావు, జా. పురుషోత్తం, చలంచర్ల సత్యనారాయణ, మంతెన గోపాలరాజు, చలంచర్ల సున్నేశ్వరరావు, మంచాల వెంకన్న, వి. రామయ్య గార్లు మంత్రికి పూలమాలలు వేసి వివిధ సంఘాల తరఫున విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.

శ్రీయుతులు దుర్గి రామచంద్రరావు, ఘంటా చిట్టి అప్పాయి, దేవరాయుడ్ని గార్లు మంత్రికి పుష్పమాలలు వేసి, ఎర్రకాల్వ ప్రాజెక్టు నిర్మాణాన్ని గూర్చి మంత్రిగారితో చర్చించారు. శ్రీ కలిదిండి సాంబశివరావు గారు ప్రాజెక్టు నిర్మాణావశ్యకతను గూర్చి తెలియజేస్తూ వినతి పత్రం మంత్రికి సమర్పించారు.

మంత్రి వినతి పత్రాలు సావధానంగా చూచి, ఎర్రకాల్వ ప్రాజెక్టు నిర్మాణావశ్యకతను గుర్తించానని, కాని, వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో గాని దాని నిర్మాణం సాధ్యం కాదని తెలియజేశారు.

శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం గారి నాయకత్వాన బలుపును పార్టీ ప్రముఖులు మెయిలులో మంత్రిగారితో కొవ్వూరు వరకు వెళ్ళి వచ్చారు.

మంత్రితో కూడా శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం, పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పార్టీ కన్వీనరు, శ్రీ రాజనాల గోపాలరావు నాయుడు, ఏలూరు మునిసిపల్ వైస్-చెయిర్మన్, శ్రీ భూపతిరాజు సుబ్బతాతరాజు (యం.యల్.ఏ.) శ్రీ జి. [illegible] రాజు, శ్రీ జి. జగన్నాథరాజు, శ్రీ [illegible] రాజు బుచ్చిరామయ్య, డాక్టర్ అయ్యగారి వీరేశ్వరరావు గార్లు వున్నారు.

గూడూరు వాస్తవ్యునకు కోర్టు ధిక్కరణ నేరానికి జరిమానా

మద్రాసు, ఫిబ్రవరి 16—కోర్టు ధిక్కరణ నేరంపై గూడూరు వాస్తవ్యుడు పి. వెంకటకృష్ణారెడ్డి అనే వానికి వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. రాజమన్నార్, న్యాయమూర్తి శ్రీ శతూ మేనాక్షిసుందరం గార్లు ఇటీవల తీర్పు చెప్పారు.

నెలరోజుల లోపల జరిమానా చెల్లించకపోతే ఆరునెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలి.

ఈ కేసులో తమ సాక్ష్యాన్ని చూపలేక పోవడంవల్ల తాము కోర్టు ధిక్కరణ నేరానికి పాల్పడినట్లు నిర్ణయింపలేక పోతున్నామని నెలరోజుల లోపల జరిమానా చెల్లించాలని చెప్పారు.

ఈ కేసులో సంబంధించిన యూనిట్ సాక్ష్యాన్ని పోలీసులకు చెందవలసిన సిర్యాదుపత్రం పరిశీలించిన తర్వాత మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు ముద్దాయి కోర్టు ధిక్కరణం నేరం జరిపాడని తీర్పు ఇచ్చారు. శ్రీ కె. వి. ఎన్. రాజు, శ్రీ ఎన్. ఎస్. ప్రకాశంగార్లు పిటీషనర్ తరఫున వాదించారు. శ్రీ కె. గోపాలస్వామి అయ్యంగార్, శ్రీ భాష్యం రెడ్డిగార్లు రెస్పాండెంటు తరఫున వాదించారు.

ఇండియాలో సిరా పరిశ్రమ

మద్రాసు, ఫిబ్రవరి 16—అఖిల భారత సిరా ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. సాంబశివరావు గారు ఇలా తెలియజేశారు:—

"ఇండియాలో సిరా పరిశ్రమ [illegible] ఉత్పత్తి చేసేందుకు [illegible] వృద్ధి పొందడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయవలసిన అవసరం తెలియవచ్చింది.

"ఇండియాలో సిరా పరిశ్రమ ప్రమాదకరంగా ఉంది. ఈ పరిస్థితి వల్ల విదేశీ సిరా పరిశ్రమ అందుబాటుగా పోటీ ఏర్పడుతుంది."

[illegible] [illegible] ఈనాందారులు, ఈనాములలో అనేకులు [illegible] పరిశీలింపచేస్తారు, మంత్రి ప్రత్యేక [illegible] చేయాలి. [illegible] 1936 ఈనాములు [illegible] ఈనాం గ్రామాల పరిశీలించాలని మాట యిచ్చారు.

రేడియో

(ఫిబ్రవరి 20, శనివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో [illegible] 6.55 స్వాగతం; 7.0 (తె. వా); 7.15 మంగళవాద్యం; 8-0 ఆం. వా; 11.0 [illegible]; 1.30 [illegible]; 1.40 హిం. తె. వా. 4.0 [illegible]; 5.30 [illegible] లక్ష్మీనరసింహశాస్త్రి గా; 6.0 [illegible]; 6.15 [illegible]; 6.20 [illegible]; 6.30 [illegible] కార్యక్రమం [illegible]; 7.0 (తె. వా); 7.15 గ్రామ కార్యక్రమం — ప్రయోజనకరం; 7.30 (రి; 8.0 [illegible] లక్ష్మీనరసింహశాస్త్రి (గా; 8.30 [illegible] ఆనందరావు గా); 9.0 ఆం. వా; 9.15 [illegible] ప్రసారం; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ [illegible] (మోతీలాల్) గానము; 11.0 ప్రసార సమాప్తి.

మద్రాసు ఏ: 311.3 మీటర్లలో: 6.55 స్వాగతం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 ఎమ్. ఎస్. సుందరవదన్ (గా); 8.0 (ఆం. వా); 11.0 మహిళా మండలి—రామనాథ సంకీర్తన, [illegible]; [illegible] విజయలక్ష్మి — ప్రసంగం; [illegible]; 1.30 (రి; 1.40 హిం. వా; 1.50 (రి; 2.15 [illegible] (కృతులు; 2.45 (రి); [illegible] 5.30 [illegible]; 6.0 (ఆం [illegible]; 6.15 [illegible]; 7.0 (స్వా. రి); 7.45 [illegible]; 8.0 రి; 8.15 [illegible]; 9.0 (ఆం. వా); 9.15 [illegible]; 10.0 రి; 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో: 7.0 తె. వా; 7.15 వాతావరణ సూచన; 7.30 [illegible]; 11.0 (రి; 1.30 ఆం. వా; 1.40 (రి; 1.50 తె. వా; 2.0 [illegible]; 4.30 (రి); 6.15 (రి; 6.30 గానముల కార్యక్రమం; 7.0 తె. వా; 7.15 [illegible] కార్యక్రమం; 7.30 [illegible]; 9.15 ప్రసంగం ఆం; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ [illegible]; 11.0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో: 6.55 (రి); 7.0 తె. వా; 7.15 [illegible] గా; 7.45 [illegible]; 8.0 ఆం. హిం. వా; 8.30 [illegible]; 8.40 [illegible]; 8.50 [illegible]; 12.30 రి; 1.0 [illegible]; 1.30 రి; 1.50 తె వా; 5.30 ఎస్. భానుమతి; 6.30 (రి; 6.40 [illegible]; 6.45 [illegible]; 7.0 తె. వా; 7.15 [illegible]; 8.15 [illegible]; 8.30 [illegible]; 8.40 [illegible]; 9.0 ఆం. వా; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ [illegible]; 11.0 ప్రసార సమాప్తి.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి వద్దకు ఎరుకల సంఘం ప్రతినిధి రాయబారం

కర్నూలు, ఫిబ్రవరి 17—ఆంధ్ర ఆటవిక శాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి గారివద్దకు నిన్న ఆంధ్రరాష్ట్రం [illegible] సంఘం కార్యదర్శి శ్రీ హనుమంతరావు గారు రాయబారం వెళ్ళారు. కర్నూలు జిల్లా ఎరుకల సంఘం తరఫున [illegible] మంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

[illegible] చేయడానికి [illegible] ఎరుకలవారికి [illegible] చేయాలని, [illegible] కోరబడింది.

[illegible] సంవత్సరాల [illegible] 112 రూపాయలు [illegible] ఎరుకలవారు [illegible] కోరబడింది.

[illegible] మంత్రి [illegible] చేస్తున్నారు.

[illegible] పద్యే పాటల [illegible] మద్రాసులో [illegible]

మద్రాసు, ఫిబ్రవరి 16 — [illegible]

[illegible] 21న [illegible] మద్రాసు [illegible]

[illegible] మద్రాసు చేయబడుతుంది.



మీకు తెలుసా?
స్టీలుదొడ్డు విషయంలో మాప్రాక్టరియందు ఒక అంగుళంలో పదివేలకంటే తక్కువ భాగం సైజులోగూడా తయారవుతున్నది.
ఎన్ బి సి బాల్ బేరింగులు ప్రపంచములో తయారవ్వు శ్రేష్ఠమైనవాటితో సమానమైనవి.
నేషనల్ బేరింగు కంపెనీ లిమిటెడ్.,
జైపూరు - రాజస్థాన్

"పంజాబీ" శాండల్

పఠాని
[illegible] పంజాబీ శాండల్, నలుపు, గోధుమ వర్ణపు క్రోము. గట్టి తోలుతో [illegible] రబ్బరు హీలు
రు. 12/15
Bata

నింటూత్ పేస్టు ఉత్కృష్టత
ఒక అమెరికన్ దంతవైద్యుడు అంగీకరించెను
ఫిబ్రవరి 13, 1953
అయ్యా..........
ఇక్కడి మార్కెట్టులో ఎన్నోరకాలు వుండగా టూత్‌పేస్టుకు అంతదూరం ఇండియాకు వ్రాయడం హాస్యాస్పదమే కాని, అది క్రమము తగిన ఫలమేయని దంతవైద్యుడు అంగీకరించాడు.....
మీ విశ్వాసపాత్రుడు.
Mrs. A. W. Hunter
3801, Wallingford Ave.,
Seattle 3, Washington, U. S. A.
వేప పుల్లలలోని నిజ నివారిక, క్రిమి సంహారిక, మున్నగు నిర్మూలన గుణములు ఇంకను దంతములను, చిగుళ్ళను ఆధునిక దంత ఆరోగ్యమున కుపయోగించు యితర ద్రవ్యములు దీనిలో చేరియున్నవి.
దీని గుణములతో క్లోరోఫిల్ గూడ కలిసియున్నది. దీనిని వాడితే, పటుత్వమైన చిగుళ్లకు ఆరోగ్యమైన దంతములను పొందవచ్చును. పెద్ద సైజు ట్యూబులలో కూడ దొరుకును.
Neem
TOOTH PASTE

కలకత్తా కెమికల్ కంపెని లిమిటెడ్
కలకత్తా - 29
మద్రాసు ఆఫీసు:- 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

బాలరక్షణి
పిల్లలసమస్త
అనారోగ్యాలకు
అమోఘమగుమందు.....
శ్రీసూర్యఆయుర్వేదనిలయం పిఠాపురం తూర్పుగోదావరిజిల్లా

[illegible]
స్వర్ణవర్ణ నగను రకములు
స్టాకు చేయుటకు
అప్పుడోల్లా ఏజంట్లు వెంటనే కావలెను
[illegible]
కమిషన్ 10%
సొమ్ము ముందుగా పంపవలెను
[illegible] (ముకీ [illegible] అయితే [illegible]) వెంటనే [illegible] పంపండి.
స్వర్ణవర్ణ లిమిటెడ్, [illegible]
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్ మద్రాసు-2

Iris Inks
ఐరిస్ ఇంక్స్
రిసెర్చి కెమికల్ లేబొరేటరీస్, మద్రాసు-4 — తెనాలి

కలకత్తాలో తిరిగి పోలీసు కాల్పులు—వెలింగ్టన్ స్క్వేర్ వద్ద గలభా

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేకరి) కలకత్తా, ఫిబ్రవరి 17—

ఉపాధ్యాయుల సమ్మెపట్ల సానుభూతిని చూపుతున్న వారు, మరి కొన్ని వందల విద్యార్థులు కలిసి ప్రస్తుతం నగరంలో అమలులో వున్న 144 వ సెక్షనును ధిక్కరించి నేటి సాయంత్రం వెల్లింగ్టన్ స్క్వేర్ వద్ద సభ జరపడానికి ప్రయత్నించిన సందర్భంలో పోలీసులు తిరిగి కాల్పులు జరపవలసివచ్చింది.

వెల్లింగ్టన్ స్క్వేర్ లో వున్న ముఖ్య మంత్రి బస నుండి జనం దోర్నీ స్క్వేర్ కు పూరాగా పోయిందువల్ల సైనికులు కూడా పోలీసులకు సహాయం రావలసి వచ్చింది. పయిమై నెప్పుడో వారు వాకిలినుండి జేగి, దాదాపు 1,000 మంది ప్రదర్శకులతో గంటసేపు పోరాడవలసి వచ్చింది. ఈ సందర్భంలోనే పోలీసులు బాష్పవాయు ప్రయోగానికి, కాల్పులకు కూడా పూను కోవలసి వచ్చింది.

కాల్పులలో ఎవరికీ గాయాలు తగిలి నటు తెలియలేదు. పోలీసులు, సైనికులు యింటింటికీ తిరిగి దాదాపు 100 మందిని అరెస్టు చేశారు.

ఉదయంనుంచి నగరం ప్రశాంతంగానే వున్నది. కాని, సాయంత్రం ప్రదర్శకులు ఊరేగింపు జరిపి, వెలింగ్టన్ స్క్వేర్ వద్ద సభ జరపడానికి ప్రయత్నించడంతో కల్లోలం ప్రారంభమయింది. పోలీసులు అంతకుపూర్వమే ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకొని వున్నారు. వారు సైనిక సహాయాన్ని కూడా కోరారు.

22 మంది ఉపాధ్యాయులు నేడు జట్లు జట్లుగా సెక్రటేరియట్ వద్దకు వెళ్ళి నిరాహారం చెయ్యగా వారు అరెస్టు చెయ్యబడ్డారు.

రోజంతా నేడు సైనికులు తుపాకులను, బ్రెన్ గన్ లను పుచ్చుకొని, లారీలలో నగరమంతటా గస్తీ తిరుగుతూనే వున్నారు. కీలక స్థానాలలో పోలీసులు నియమించబడ్డారు. నిన్నరాత్రి పెద్దయెత్తున అల్లరులు జరిగిన తర్వాత పరిస్థితులు పూర్తిగా కుదుటబడకపోయినప్పటికీ, దౌర్జన్యాలు జరిగినట్లు మాత్రం వార్తలేవి రాలేదు.

వెల్లింగ్టన్ స్క్వేర్ వద్ద పోలీసులపై ప్రదర్శకులు రాళ్లు, బాంబులు విసిరారు. అంతట పోలీసులు కాల్పులు జరిపారు.

సాయంత్రం 5.30 గంటలకు ప్రదర్శకులు ట్రక్కులలో హౌరా ఈ త్వరద్వారం వద్దకు వచ్చారు. పోలీసులు ట్రక్కులను నిలిపి వెయ్యగా, వారిపై బాంబులు విసిరారు. అంతట పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేసి, ఫలితం లేకపోగా కాల్పులు జరపవలసి వచ్చింది.

ఇంతలో సైనికులు పోలీసులకు సహాయంగా వచ్చి, తుపాకులు, బయొనెట్లు చూపించి జనాన్ని చెదరగొట్టారు. అంతట జనం చిన్న చిన్న ముఠాలుగా చీలిపోయి అక్కడ గల సందులలో నిలబడి స్క్వేర్ లోకి పోలీసులపైన రాళ్ళను, బాంబులను విసరడం మొదలుపెట్టారు. పోలీసులు దాదాపు 20 మందిని అరెస్టు చేశారు.

సైనికులు తుపాకులను, స్టెన్ గన్ లను, మెషిన్ గన్ లను పుచ్చుకొని వచ్చినప్పటికీ, పోలీసుల, సైనికుల లారీలు విశేషంగా తిరుగుతూనే వున్నప్పటికీ చిన్న చిన్న ముఠాలుగా జనం కాలిబాటలపై మూగుతూనే వున్నారు.

గెరిలా ఎత్తులు

స్క్వేర్ కు ఈశాన్యదిశన గల సందులలో చాలామంది ప్రదర్శకులు దాక్కొని గెరిలా ఎత్తులు ప్రయోగిస్తూ, పోలీసులపై రాళ్ళను, టపాకాయలను ప్రయోగించసాగారు. ఇది మాచి వీధులలో నడుస్తున్న జనం గాభరా గాభరాగా పరుగెత్తడం సాగించారు.

సూర్యాస్తమయమైన తర్వాత సైనికులకు, పోలీసులకు చీకటిమూలంగా పరిస్థితి అగమ్యగోచరమయింది. నిన్నటి అల్లరులలో వీధులలో వున్న ఎలెక్ట్రిక్ దీపాల బల్బులన్నీ పగిలిపోవడమే దీనికి కారణం. పోలీసుస్టేషన్ల నుంచి సర్చిలైట్లు వచ్చే వరకు అరగంటసేపు వారు చికాకుగా గడపవలసి వచ్చింది.

నేడు జరిగిన మొత్తం అరెస్టులు 160. అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం వలంటీర్లు పెక్కుమంది నేడు నిషేధాజ్ఞలను ధిక్కరించి, అరెస్టు అయ్యారు.

గాయపడ్డ వారి మరణం

నిన్నటి అల్లరులలో చనిపోయినవారు ముగ్గురే అయినా, ఆ సందర్భంలో గాయపడ్డవారిలో మరి ముగ్గురు ఆసుపత్రిలో చనిపోయారని నేటిరాత్రి ప్రభుత్వం చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

నిన్న అరెస్టు చెయ్యబడ్డ వారిలో వున్న వ్యక్తికీ, తమ విషయం వేరని, తమపై అరెస్టు వారంట్లు జారీ చెయ్యబడినందువల్లనే తామిలా ఆశ్రయం కోరామని. ఇప్పుడు ఆశ్రయం కోరుతున్నది కాంగ్రెస్ సభ్యులు కనక వారు కలకత్తాలో పోలీసు, మిలిటరీల పరిపాలనను యేర్పాటు చేసిన డాక్టర్ బి. సి. రాయ్ ను నిందించమంటిదని అన్నారు.

ఒరిస్సా గవర్నర్ గిరి

శ్రీ పి. యస్. కుమారస్వామి రాజా నియామకానికి నిరసన

భువనేశ్వర్, ఫిబ్రవరి 17—ఒరిస్సా గవర్నర్ గా శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు నియమించబడినందుకు నిరసనగా నేడు [illegible] సంఘం ప్రారంభమైంది [illegible] ప్రతిపక్షసభ్యులు హాజరు కాలేదు.

దాదాపు 140 మందిని నేడు పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. ముగ్గురిలలో అనుగురికి మాత్రం బెయిలు యివ్వబడింది. తక్కినవారు కస్టడీలోకి తిరిగి బడ్డారు.

నిన్న రాత్రి కాల్పులు జరిగిన అన్ని చోట్ల కలకత్తా పోలీసు కమీషనర్ నేడు సస్పెండ్ చేశారు. నేడు జరుగుతున్న అల్లరుల దృష్ట్యా ఈ వ్యక్తి తీసుకోబడింది. ఇదే విధంగా బొంబాయి తయారీకి వున్న లైసెన్సులు కూడా సస్పెండ్ చెయ్యబడ్డాయి.

ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చ జరగలేదట

ఉపాధ్యాయులకు కల్పించబడగల సౌకర్యాలను గురించి ప్రభుత్వం నిన్న అసెంబ్లీలో చేసిన ప్రకటన గురించి, ఎనిమిది రోజులుగా సమ్మె జరుపుతున్న అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం చర్చ జరపలేదు.

ఈ సంఘం కార్యవర్గ సభ్యులందరు కూడా ప్రస్తుతం జెయిలులో వున్నారని, ప్రభుత్వ ప్రతిపాదనలను చర్చించతగ్గ అధికారం కలవారు మరెవరూ బయటలేరని సంఘం ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

అయితే నేడు ఉపాధ్యాయులు 144 వ సెక్షన్ను ధిక్కరించి రాజభవన్ వద్ద ప్రదర్శనాలు జరపడానికి పూనుకోలేదు.

అసెంబ్లీలో ఆశ్రయానికి కాంగ్రెస్ సభ్యుల అభ్యర్థన

నగరంలో అల్లరులు అణగిపోయేవరకు తాను బసఉన్నచోట సంచరించడం క్షేమంగా కనబడడంలేదు కనక, అసెంబ్లీ భవనంలోనే వుండడానికి తమకు ఆశ్రయమివ్వవలసిందని నేడు ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు అభ్యర్థించారు.

స్పీకర్ దీనికి సమాధానం మివ్వకముందే కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ జ్యోతి బాసు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకుడు శ్రీ హేమంత కుమార్ బాసు లేచి నిలబడి, తాము కూడా స్పీకర్ అనుమతితో నిన్నటి నుంచీ అసెంబ్లీ ప్రాంగణంలోనే నివసిస్తున్నామని చెప్పారు.

అయితే ఈ సభ్యుల అభ్యర్థనకు స్పీకర్ సమాధాన మివ్వలేదు.

సమ్మె చేస్తున్న ఉపాధ్యాయుల వాంఛితాలను మన్నించవలసిందిగా కోరుతూ ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి డాక్టర్ బి. సి. రాయ్ కి నేడు ఒక టెలిగ్రామ్ పంపించారు.

పశ్చిమ బెంగాల్ కు చెందిన ఆరుగురు పార్లమెంటు సభ్యులు ఇండియా విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. డి. మాలవ్యాను కలిసికొని పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయుల సమ్మె విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసికోవాలని కోరినట్లు ఢిల్లీనుంచి వార్త వచ్చింది.

"మద్యనిషేధం పోకపోతే సత్యాగ్రహ ప్రారంభం"

మాజీ గీతపనివారి రాష్ట్రీయసభలో నిర్ణయం

బందరు, ఫిబ్రవరి 17—మద్యనిషేధ చట్టాన్ని రద్దు చెయ్యకపోతే, ప్రభుత్వ నిర్వహణకు సత్యాగ్రహోద్యమం ప్రారంభించగలమని, బహిరంగంగా కల్లు గీయగలమని హెచ్చరిస్తూ నిన్న సాయంత్రం స్థానిక [illegible] జరిగిన ఆంధ్ర రాష్ట్ర మాజీ గీతపనివారి మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఇందుకు ఆరుగురు సభ్యులతో కార్యాచరణ సంఘం నియమించబడింది. దానికి శ్రీ ఎ. వెంకటేశ్వర్లుగారు (బందరు) అధ్యక్షులు. శ్రీ పి. సత్యనారాయణగారు (కాకినాడ) కార్యదర్శి.

సభలో కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఏ) గారు ఉపన్యసిస్తూ ప్రభుత్వం మద్యనిషేధాన్ని సరిగా అమలుపరచలేకపోవడమే కాక మాజీ గీతపనివారికి మరొక విధంగా జీవనోపాధి చూపలేకపోయిందని అన్నారు. ఖాదీ కాలనైజేషన్, తాటిబెల్లం తయారీ, పాల సరఫరా వగైరా సంఘాల స్థాపన కేవలం కన్నీళ్ళు తుడుచేవని శ్రీ లచ్చన్నగారు చెప్పారు.

మద్యనిషేధ చట్టం మత్తుపానీయాలను [illegible] పరిశ్రమగా మారడానికి [illegible] చేస్తున్నారు. ఇందువల్ల నిరుద్యోగం [illegible] అని ఆయన అన్నారు. [illegible] ఈ పరిస్థితులు ఏర్పడిన తర్వాత కూడా మద్యనిషేధ చట్టాన్ని రద్దు చెయ్యకపోవడం అవివేకమని శ్రీ లచ్చన్నగారు వ్యాఖ్యానించారు.

మద్యనిషేధ విచారణ సంఘం విచారణ జరుపుతున్న కాలంలో డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మద్యనిషేధాన్ని గురించి బహిరంగసభలలో ప్రసంగించడాన్ని శ్రీ లచ్చన్నగారు విమర్శించారు. విశ్వాసార్హ సాక్ష్యాలు లేని సభ్యులను ఆవరించడం నిరంకుశత్వమే కాగలదన్నారు. చట్టాన్ని రద్దు చేసే తరాలని మాజీ గీతపనివారందరు సమైక్యంగా కట్టిపట్టు పట్టాలని ఆయన ప్రబోధించారు. ఈ ఆందోళనకు ప్రభుత్వం లొంగించి చట్టాన్ని రద్దు చేయకపోతే సత్యాగ్రహం చెయ్యవలసిందని చెప్పారు.

శ్రీ యస్. భక్తవత్సలం (అవనిగడ్డ) గారు సభను ప్రారంభోత్సవం చేస్తూ, గీతపనివారి ఆందోళనను ప్రజా-సోమపరులు సంపూర్ణంగా బలపరచగలరన్నారు. శ్రీ కె. వెంకటపతి గారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

సభకు సుమారు 400 మంది ప్రతినిధులు హాజరైనారు. కార్యదర్శి శ్రీ నరసింగం మూర్త్యంచంద్ర రావుగారు నివేదకను సమర్పించి, వందన సమర్పణ చేశారు.

చండీగర్, ఫిబ్రవరి 16—పంజాబులో బియ్యం రేషనింగ్ ను వెంటనే రద్దు చేయాలని పంజాబు ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతవరకు రాష్ట్రాంతర హద్దులలో బియ్యం రవాణా నిర్బంధనలు కూడా ఉపసంహరించబడినవి.

కలకత్తా కాల్పులపై స్టేట్ కౌన్సిల్ లో చర్చ

నాటక్ రాధాకృష్ణన్ ప్రకటన

[illegible], ఫిబ్రవరి 17—కలకత్తాలో జరిగిన కాల్పులపై కౌన్సిల్ లో నేడు (18 వ తేదీ) [illegible] కాలం 6.0 గంటలకు చర్చించాలని డాక్టర్ రాధాకృష్ణన్ కోరినట్లు [illegible].

[illegible] కాలంలో [illegible] చర్చించవలసిందని హోం శాఖా మంత్రిని తాను కోరానని అన్నారు.

కుంభమేళాలో మాఘ పూర్ణిమ

కుంభకోనం, ఫిబ్రవరి 17—ఇక్కడ తిరివేణీ సంగమ పవిత్ర క్షేత్రంలో, కుంభమేళా సందర్భంలో నేడు వేలకొలది యాత్రికులు ఆఘమర్షణ స్నానం చేశారు.

కుంభమేళా సందర్భంలో జరగవలసిన ఆరు విశేష స్నానాలలోను నేటి మాఘపూర్ణిమా స్నానం ఐదవది. అతిపుణ్యప్రదమైనటిది. ఈ మేళా ప్రారంభమై నేటికి సరిగా ఒక మాసం అయింది.

ఈ మేళా ఉత్సవం నేటితో ముగిసినట్లు భావించబడుతుంది. అయినప్పటికీ శివరాత్రి వరకు కొనసాగగలదు.

ప్యారీ కంపెనీ పనివారిపై కేసు

మద్రాసు, ఫిబ్రవరి 16—పనివారు తమ పనిలో ప్రవేశించకుండా, అక్రమంగా లారిని ప్యారీ కంపెనీ పనివారు ఎస్. ఆర్. తెంబూరాజ్, టి. ఆర్. వీరరాఘవన్ అనువారిపై నేరం ఆరోపిస్తూ పోలీసులు నిన్న రెండవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ పి. నటరాజన్ కు చార్జిషీటు దాఖలు చేశారు.

ఇతరులను పనిలోనికి పోనివ్వకుండా అడ్డగించాలనే ఉద్దేశంతో ఈ ముద్దాయిలిద్దరు ఫిబ్రవరి 10 వ తేదీన పనిలోనికి వెళ్ళకుండా మూకి చేశారని ఆరోపించబడింది.

విచారణ మార్చి 2 వ తేదీకి వాయిదా వేయబడింది.

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 17—

నేటి ఓపెనింగ్	—	34.35
నేటి క్లోజింగ్	—	34.35

విపణవీధి

వెండి బంగారం రేటు

మద్రాసు, ఫిబ్రవరి 18—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
పవుం చిల్లరధర	58	8	0
పాళీ బంగారం	89	2	0
మిరాశా బంగారం	87	4	0
వెండి వందతులాలు	167	0	0
వెండి తులం 1.3	1	11	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు	154	155.0.0
వేరుసెనగనూనె బజారు నం —		
3% ఎస్. ఎస్. ఎ. రెడీ	308	310.0.0
సైప్రనూనె కోలంబో 37½ పౌండి		
రాజా బెండ్		33. 4.9
అరోవ్స్ బెండ్		33.12.9
ఎవరెస్ట్ బెండ్		33.12.9
ఆముదం 500 వీసపట్టాయ		240.0.0
సెల్లార్ లోటన్, స్పెన్ (బేంక్ (37½ పౌనుల, దబ్బాతో సహా		21.5.9
పంచదార (2 అంకర్)		
(బ్రిటిష్ రీఫైన్డ్, మాగర్		56.8.9
జావా నీట్ మాగర్ (223 పౌనుల బస్తా)		55.5.9

ఆకోల మార్కెట్

ఆకోల, ఫిబ్రవరి 18—

వేరుసెనగ పప్పు రెడీ 161.0.0. ఫిబ్రవరి రు. 155. 5.0; మార్చి 166.0.0; వేరుసెనగ నూనె రెడీ రు. 14-8.0; ఫిబ్రవరి రు. 14.7.6; మార్చి 14-12.9; ఏప్రిల్ 14-1116; వేరుసెనగ పిండి రెడీ రు. 205; మార్చి 210 ఏప్రిల్ 212. నువ్వుల వేరుసెనగ కాయ 6.8.6, కొరమండల్ 6.6.6.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 18—

అమ్మకం పన్ను		రు. అ. పై.
పాళీ బంగారం రెడీ	....	87.14.0
వెండి 100 తులం	....	164.15.0
సవరను	....	57. 8.0

1954 ఫిబ్రవరి 19, శుక్రవారం
విజయ నామ సంవత్సర
మాఘ బహుళ విదియ
విదియ రా॥ 2.36 గంటలవరకు
పుబ్బ సా॥ 5.13 గంటలవరకు
వర్జ్యం: రా॥ 1.8 నుంచి 2.53 గం॥కు



ద్విగుణీకృత వేగముతో జలుబులను ఉపశమింప జేయుడు!

పూర్వముకంటె ఇప్పుడు జలుబులను మీరు ఎక్కువ త్వరితముగా నివారించ వచ్చును. మీ కంఠపు రొమ్ము మీదను, గొంతు మీదను, వీపు మీదను విక్స్ వేపోరబ్ ను పయింటు నమయమందు కొంచెము రుద్దుడు. ఈ ఆమవిక ఔషధము చాల దేశములలో ప్రఖ్యాతి గాంచినది. కారణమేమనగా ఇది జలుబులను రెండు విధములుగా పనిచేసి నివారించును.

1. గుణపరచు దీనివేచ్చదనము రొమ్మునొప్పికి స్వస్థతనిచ్చును. శక్తివంతముగా పనిచేయు విక్స్ వేపోరబ్ చర్మముద్వారా వ్యాపించి, రొమ్ము పడితే మాను పెలిలించును, అంతేగాక ఆట్లు పనిచేయునప్పుడే.....

2. దీని సువాసన శ్వాసమార్గములను శుభ్రపరచును. విక్స్ వేపోరబ్ యొక్క సువాసన జలుబులకు మిక్కిలి శక్తివంతముగా పనిచేయును. మీ శ్వాస మార్గములను ప్రతి వాసనను పీల్చుకొనును. దీనివలన ముక్కులు దిగించుట తగ్గి, గొంతునొప్పి ఉపశమించును. ఇది దగ్గును కూడా నివారించును. తరువాత మరునాటి ఉదయమునకే జలుబులో ఎక్కువ భాగము నయమగును.

కొంచెము రుద్దుడు....



విక్స్ వేపోరబ్

"విక్స్" మరియు "వేపోరబ్" ఇవి ట్రేడ్ మార్కులు. 320

షెల్ మరియు బి. ఒ. సి ఐ. సి. ఏ. (I. C. A.) తో కూడిన పెట్రోలు మాత్రమే మీకు పూర్తి పవరు మృదుతనము నిచ్చును

మీరు రెండు టాంకులు పెట్రోలు నింపి పరీక్షించుటను ప్రయత్నించినారా?



ప్రపంచంలోని పరిశోధన ఈ నాటికి మోటారు జీవితంలో నూతనంగా ఒక వస్తువును కనిపెట్టినది

చాలా కాలంనుండి శాస్త్రజ్ఞులు ప్రయత్నించుచుండినప్పటికీ షెల్ నూతనంగా ఐ. సి. ఏ. (I. C. A.) ను కనిపెట్టకం పెట్రోలియం టెక్నాలజీలో ఒక అడుగు ముందుకు వేశారని స్పష్టమగుచున్నది.

ఇంతకు పూర్వం విమానాలలో స్పార్కింగ్ ప్లగ్ ల యొక్క అనవసరంగ నిప్పు పుట్టడాన్ని ఆపుటకై వాడుచుండినట్టిది. ఇప్పుడు ఐ. సి. ఏ. (I. C. A.) మీ కారుకు ప్రి-ఇగ్నిషన్ (pre-ignition) కలుగనీయక, స్పార్కింగ్ ప్లగ్ ల మూలాన ఎల్లప్పుడు కూడా నిప్పు రగలడం ఆపి మీ కారును రక్షించగలదు.

ఐ. సి. ఏ. (I. C. A.) ప్రవేశ పెట్టినందువలన మోటార్లు తయారు చేయువారు, ఎక్కువ పవరు కలిగియుండు ఇంజనులు కూడ తయారుచేయవచ్చును. ఇందుమూలాన మోటార్లు పొందియుండు వార్లకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పవరు పొందకలిగిన ట్లగును.

భవిష్యత్ మేలుకొరకై మీరు కాని కలిగించి ఐ. సి. ఏ. (I. C. A.) నిర [illegible] రెండు లాభాలను నిర్మూలించడంచేత, అలాంటి సౌఖ్యానికి దారి తెలిపింది.

ప్రయత్నించి రుజువు చేయండి

మృదువుగా పరిగెడుటను రుజువు చేయండి!

మీ ఇంజను ఎంత బాగుగ పని చేయుచున్నట్లు మీకు తోచినను, అది క్రొత్తగా కొనినప్పుడు కలిగియుండిన పూర్తి పవరుతో మృదువుగా ఉన్నట్లు పనిచేయజాలదు. అనేక వేల మైళ్ళు ప్రయాణంచేసి పరీక్షింపబడి, ఐ. సి. ఏ. (I C A)తో కూడిన పెట్రోలు, ఇంజనును చాలా మృదువుగ నడుపగలదని రుజువు చేయబడినది. దీని ఫలితాలు పూర్తిగా వచ్చినవి. కానీ మేము మిమ్ములను అలాగు ఒప్పుకోమని చెప్పలేదు. అయితే షెల్ లేక బి. ఒ. సి వద్ద ఐ. సి. ఏ. (I C A)తో కూడిన పెట్రోల్ ఏలాటి ప్రత్యేక ఖర్చులేక కొని పరీక్షించండి.

మొదటిసారి: ఇండియాలో బర్మా షెల్ అమ్మకపు స్థలాలలోను షెల్ మరియు బి. ఒ. సి. పెట్రోల్ పంపు వద్దను ప్రస్తుతం దొరకు ఐ. సి. ఏ. (I C A తోకూడిన పెట్రోల్ నింపండి. ఆ తక్షణమే మీరు యేలాటి మార్పుకొరకు యెదురు చూడకండి. కాని

రెండవసారి: మీ టాంకు పూర్తిగా కాళీ అయినప్పుడు ఐ. సి. ఏ. (I C A)తోకూడిన పెట్రోల్ తో నింపండి.

రెండవ తూరి మీ టాంకును పూర్తిగ నింపినప్పుడు ఖండితంగా మీ కారు చాల మృదువుగాను, సునాయాసం గాను నడచును.

ఐ. సి. ఏ. (I C A) ఇగ్నిషన్ కంట్రోల్ అడిటివ్ కంబషన్ చాంబరులో నిప్పు పుట్టడాన్ని తప్పించుటచేత మీ కారు మార్పును పొందుచున్నది. ఈ ఐ. సి. ఏ. (I C A) ప్రవేశ పెట్టుటకు ముందు నిలువైన వస్తువులు ప్రి-ఇగ్నిషన్ కలుగజేసి మీ కారు పూర్తి హార్సు పవరుతో పనిచేయనీక మరియు మృదువుగ నడువనీయక అడ్డుపడుచుండెను.

మీరు కారు క్రొత్తగా కొనినప్పటినుండి యింతవరకు మీకు యిప్పటికి మొదటిసారి మీ కారు పూర్తి పవరుతో మృదువుగ నడవడం మీరు అనుభవం పొందగలరు.

(I C A) ఐ. సి. ఏ. ఎట్లు పని చేస్తుంది?

షెల్ మరియు బి. ఒ. సి. పెట్రోలు ఇగ్నిషన్ కంట్రోల్ అడిటివ్ (Ignition Control Additive)తో కూడిన దానిలో ట్రైక్రిసిల్ ఫాస్ ఫేట్ కూడియున్నది.

ఇది ఈ క్రింది విధంగా పని చేయును:

ఇంజను పని చేయునప్పుడు ప్రతి నిముషానికి కంబషన్ చాంబరులో నిలువలు చేరుతాయి. ఈలా నిలువైన వస్తువులు నగిలి పెలండరులో పెట్రోల్ గాలి చేరిన మిక్చరును స్పార్కింగు మూలంగా నిప్పు అంటుటకు పూర్వమే నిప్పుపుట్టించును. దీనినే ప్రి-ఇగ్నిషన్ (pre-ignition) అని అంటారు. ఇందుమూలాన మీ కారు పూర్తి పవరుతో మృదువుగ నడవడానికి వీలులేక పోవడంచేత మీ కారు మీకు పూర్తిగ ఉపయోగపడదు. మరియు ఎక్కువ శక్తి గల కార్లకు ఈలాటి నిలువయ్యే వస్తువులు ఎక్కువ హాని చేకూర్చును.

మీకు ఐ. సి. ఏ. (I C A) యేమి చేయును?

మీ కారులో నిమిషాన హార్సు పవరుయొక్క ప్రతి పొన్నును మన్నితంగా వాడుటకై మీకు అవకాశమిచ్చును.

మీ క్రొత్త కారు చాలాకాలంవరకు క్రొత్తదిగానే మీకు తోచునట్లు పని చేయును. మరియు పాతకారైతే దానికి పోయిన పవరు తిరిగివచ్చునట్లు ఐ. సి. ఏ. (I C A) చేయగలదు.

ఐ. సి. ఏ. (I C A) ప్రి-ఇగ్నిషన్ యొక్క ఆపదల నుండి తప్పించి మీ ఇంజను జీవితాన్ని పొడిగించును. మరియు యేలాటి ఆటంకం లేక మీ ఇంజను బాగుగా పని చేయునని నిరూపించును. మీ కారు క్రొత్తదైనా కొన్నప్పుడు పొందియుండిన పవరును క్రమేణ తిరిగి మీకు అంతటి పవరును పొందగలరు.

ఐ. సి. ఏ. (I C A) ఇందుకు ప్రత్యేకంగా అధికమేమి లేదు

ఇప్పుడు ఇండియాలో బర్మా షెల్ అమ్మకపు స్థలాలలోను, అన్ని షెల్ మరియు బి. ఒ. సి. పెట్రోల్ పంపుల వద్దను ఐ. సి. ఏ. (I. C A.) ప్రత్యేక ఖర్చు లేకుండానే మీకు దొరకును.

ICA

(IGNITION CONTROL ADDITIVE)

షెల్ పేటెంట్సు క్రింద లైసెన్సు పొందబడినది.
ఇగ్నిషన్ కంట్రోల్ అడిటివ్

ఐ. సి. ఏ. (I. C. A.) నింపి తదుపరి మార్పును గుర్తించండి.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUBHOUSE, Mount Road, Madras.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 44
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శనివారం
20-2-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807804

తెలుగు పల్లెలకు విద్యుచ్ఛక్తి

కర్నూలు, ఫిబ్రవరి 19 — [illegible] లక్షల రూపాయల వ్యయంతో ఆంధ్రదేశంలో ఎక్కువూళ్లకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించే ప్రణాళిక ఈ ఏడాది మొదటి ఆరు మాసాలలో పూర్తిగా అమలు జరుపబడగలదని ఆంధ్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి శాఖ [illegible] శ్రీ ఏ. ఆర్. సోమసుందరంగారు తెలియజేశారు. ఆంధ్రదేశంలో మొత్తం 1,00,000 గ్రామాలుండగా 200 గ్రామాలలో మాత్రమే ఇప్పుడు విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్న సంగతి పాఠకులకు విదితమే.

1954-55 రైల్వే బడ్జెట్టులో 514 లక్షల రూపాయల మిగులు

జనరల్ రెవిన్యూ ఖాతాకు రు 35,50,00,000 లు జమ

అసెంబ్లీలో చర్చకు రాగల ప్రధాన సమస్యలు

మద్యనిషేధంపై మంత్రివర్గ నిర్ణయాలను ప్రజాపార్టీ పూర్తిగా బలపరచగలదట

హైకోర్టు తీర్మానానికి కమ్యూనిస్టుల ప్రాతికూల్యం

కర్నూలు, ఫిబ్రవరి 18 — మద్యపానవిషయం, హైకోర్టు స్థాపన, బంజరు భూముల పంపకం విధానం — ఈ మూడు ప్రధాన సమస్యలు రాబోవు అసెంబ్లీ సమావేశంలో చర్చకు వస్తాయి. ఆంధ్ర రాష్ట్రం అవతరించిన తర్వాత మూడవసారిగా అసెంబ్లీ సమావేశం కాబోతున్నది. కాని ఈ మూడు సమావేశాలు కూడా 1953 డిసెంబరు 24వ తేదీన గవర్నర్ ఉపన్యాసంతో ప్రారంభమైన సమావేశంలో భాగాలే కాని వేటికవే ప్రత్యేక సమావేశం కాదు.

మొదటి రెండు సమావేశాలలోను వివాదాస్పదమైన శాశ్వత రాజధాని సమస్య చర్చలలో ప్రాధాన్యం వహించింది. కాని అంతటితో ఈ సమస్యపై చర్చ ముగిసినట్టుగా భావించడానికి వీలు కనపడటంలేదు. శాశ్వత రాజధానిని గురించి [illegible] ప్రస్తావించబడే అవకాశం వుంది. విశాఖపట్నంలో ఆంధ్ర హైకోర్టును నెలకొల్పాలనే ప్రభుత్వ తీర్మానం అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు రాజధాని సమస్యను తిరిగి మరొకసారి చర్చకు తెచ్చే అవకాశం ప్రతిపక్షం వారికి తప్పక లభిస్తుంది.

శాశ్వత రాజధాని నిర్ణయ సమస్యకంటే కూడా మద్యనిషేధ సమస్యపై చర్చ గట్టిగా వుండక తప్పదు. ఈ సమస్యపై ప్రాంతీయ విభేదాలు అడ్డురావు. కేవలం పార్టీ ప్రాతిపదికపై చర్చలు సాగుతాయి.

కమ్యూనిస్టులు, ప్రజాసోషలిస్టుపార్టీ, కృషికార్ లోక్ పార్టీ, స్వతంత్ర సభ్యులలో అధిక సంఖ్యాకులు మద్యనిషేధాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్న సంగతి విదితమే. కిందటి సమావేశంలో కొందరు సభ్యులు [illegible] బడ్జెటులో మద్యనిషేధశాఖ [illegible] అనుకూలంగా వోటుచేసినప్పటికీ, మొత్తం సమస్య పరిశీలనకై కమిటీ నియమింపబడగలదనే వాగ్దానంపైనే వారలా చేశారు.

ఆర్థికమంత్రి శ్రీ టి. విశ్వనాథంగారి [illegible] వున్న ప్రజా పార్టీ వారు మద్యనిషేధం పూర్తిగా రద్దు చేయబడాలని మొదటినుంచి కూడా గట్టిగా వాదిస్తున్నవారే. కాని ఇప్పటి సూచనలనుబట్టి ఈ సమస్యను మంత్రివర్గంతో సహా కించపడానికి అభ్యంతరకరమైనంత [illegible] భావించడం లేదన్నట్టు కనపడుతున్నది.

ఈ సమస్యపై ప్రభుత్వం ఏది నిర్ణయం [illegible] ప్రజా [illegible] అన్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వం అనేక విషయాలను [illegible] అని పార్టీ ప్రియంగా చెప్పాన్నారు కూడా.

మద్యనిషేధ విధానంలో విచారణ కమిటీ సూచించిన మార్పులు అన్ని వర్గాల అభిప్రాయాలకు అనుకూలమైన పద్ధతిలో చేయడానికి అవకాశమివ్వగలదని ప్రజాపార్టీ సభ్యులు భావిస్తున్నారు.

కాని ఈ సమస్యపై ఒక నిర్ణయం చేయడంలో మంత్రివర్గంలో అధిక సంఖ్యాకులుగా వున్న కాంగ్రెస్ సభ్యుల అభిప్రాయాలే నెగ్గగలవనే విషయాన్ని కాదనడానికి వీలులేదు.

మద్యనిషేధం రద్దుచేయబడుతుందనే వాగ్దానంపై [illegible] భావిస్తున్నారు. కాబట్టి మద్యనిషేధం కొనసాగించడాన్ని ప్రతిఘటించడం అనవసరమని కూడా వారు భావిస్తున్నారు. అయితే వీరిని ప్రభుత్వం తన వైపుకు త్రిప్పుకొనడానికి విచారణ కమిటీ సూచించిన మార్పులు మధ్యేమార్గంగా ఉపయోగపడవచ్చు.

ఇప్పటికి పూర్తిగా [illegible] వున్న సమస్యలపై [illegible] మద్యనిషేధం [illegible] పైన ఒక నిర్ణయం చేయడం సాహసమే అవుతుంది.

ప్రజలలో గల ఘనమైన ఉత్సాహాన్ని సంతృప్తి పరచడం కన్నా ముఖ్య చర్య జరగాలి. అని వ్రాశారన్నారు.

ప్రస్తుతం జరిగే సమావేశం అంతకుముందు సమావేశాల కంటే ఎక్కువ ప్రాధాన్యం వున్నది. [illegible] కాని ప్రభుత్వపు పనుల మూలంగా సభ్యులందరూ ఒకేసారి హాజరయ్యే అవకాశం లేక ఈ కమిటీ యింతవరకు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. కాని రెవిన్యూశాఖవారు ఈ సమస్యను పరిశీలిస్తున్నారు. కొత్త ఇవ్వబడు జరుగుతున్న [illegible] ఈ సమస్య కూడా ఒక ముఖ్యాంశంగా వుంది. ఈ సమావేశంలో కలెక్టర్లు వెలిబుచ్చే అభిప్రాయాలు కమిటీ చేసే నిర్ణయాలకు కొంత వరకు ప్రాతిపదికగా వుంటాయి.

ఈ సమస్య చాలా కాలంనుంచి పున్నదే కాని కొత్తదేమీ కాదని, సాగుబడికి లాయకైన బంజరు భూమిలో అధిక భాగం అనుమతి పొందకుండా ఆక్రమించుకొని వున్నారని, కాగా ఇప్పుడు సూచించే పేదలకు మాత్రమే ఈ భూముల దక్కేట్టు చూడడమే ప్రధాన సమస్య అని అనేక వర్గాలవారు భావిస్తున్నారు. ఇతర వర్గాల ఆక్రమణలో వున్న భూములు తీసుకొని వాటినికూడా భూమిలేని వారికే పంచవలసి వుంటుంది.

విశాఖపట్నంలో హైకోర్టును స్థాపించాలనే తీర్మానంకూడా ఏమంత సులభంగా నెగ్గించుకోగలిగే అవకాశాలు లేవు. ఆంధ్రకు ప్రత్యేకంగా హైకోర్టు కావాలనే దానిని గురించి గాని, అది స్థాపించబడే తేదీనిగురించి గాని, అభిప్రాయభేదాలు ఏమీ లేవు. హైకోర్టు ఎక్కడ వుండాలనేదే వివాదాస్పదమైన ప్రధాన సమస్య. కమ్యూనిస్టులు ప్రభుత్వ తీర్మానాన్ని తప్పక ప్రతిఘటిస్తారు. హైకోర్టును గుంటూరులో ఏర్పాటు చేయాలంటూ ప్రతిపక్షం కోటీసులు ఇచ్చిన సవరణలను కమ్యూనిస్టులు బలపరచవచ్చు కూడా. కాని తీర్మానం నెగ్గించుకోవాలని ప్రభుత్వం కూడా పట్టుదలగా వుంది.

పైన చెప్పినట్టు రాబోవు సమావేశంలో కూడా చాలా ముఖ్యవిషయాలు చర్చకు రానున్నందువల్ల ఇంతకుముందు సమావేశాలకు వున్నంత ప్రాధాన్యం ఈ సమావేశానికి కూడా వుంది. అయితే ఆంధ్ర అసెంబ్లీ ఇప్పటి వున్న పరిస్థితిలో అనేకంగా ఆశ్చర్యకరమైన సంఘటనలు జరుగుతూనే వుంటాయి.

రాబోవు అసెంబ్లీ సమావేశానికి కార్యక్రమాన్ని నిర్ణయించడంలో ప్రభుత్వం అవసరమైన ఆలస్యం చేయడం [illegible] ఇంతవరకు సభ్యులకు ఏదీ అందలేదు.

బడ్జెటు సమావేశం అంతకుముందు సమావేశాలలో [illegible] పరిశీలింపబడ్డ కూడా అసాధారణమైన విషయము. ఇందువల్ల గవర్నర్ ఉపన్యాసంపైన అవసరం లేకుండా పోయింది. [illegible] ప్రతినిధి పేర్కొన్నారు.

మద్రాసు, ఫిబ్రవరి 19 — [illegible] మద్రాసు ప్రభుత్వం 9,000 టన్నుల బియ్యాన్ని కొనబోతున్నట్లు తెలియవచ్చింది. ఈ బియ్యం [illegible] జరుగుతుందట.

[illegible]

చార్జీలలో మార్పులు జరుగవని రైల్వేల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటన

అభివృద్ధి పథకాలకు 95 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 — 1954-55 సంవత్సరానికి రైల్వే బడ్జెటును రైల్వేల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ప్రజా ప్రతినిధుల సభలో ప్రతిపాదించారు. ఇందులో రైల్వేల ఆదాయంనుంచి 3,550 లక్షల రూపాయలు జనరల్ రెవిన్యూ ఖాతాకు జమకట్టిన తరువాత 514 లక్షల రూపాయలు మిగులు సూచించబడింది.

ప్రయాణీకుల, సరుకుల రవాణా చార్జీలలో మార్పులు చేసే ఉద్దేశం లేదని, అయినప్పటికీ రైల్వే చార్జీలు, సరుకుల రవాణా చార్జీల నిర్ణయం పద్ధతులలో ప్రభుత్వం కొన్ని మార్పులు చెయ్యదలచిందని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి స్పష్టం చేశారు.

1954-55 సంవత్సరంలో రైల్వేల ఆదాయం 27,325 లక్షల రూపాయలని పేర్కొనబడింది. 1953-54 రివైజ్డు బడ్జెట్ అంచనాలలో ఈ మొత్తం 272 కోట్ల రూపాయలని వివరించబడింది.

ఇందులో వచ్చే సంవత్సరానికి సాధారణంగా రైల్వేల నిర్వహణ వ్యయం 19,431 లక్షలని పేర్కొనబడింది. ఇది కాకుండా తరుగుదల నిధి, [illegible] ఖర్చులు, జనరల్ రెవిన్యూ ఖాతాకు జమ కట్టవలసిన డివిడెండు అన్నీపోను 514 లక్షల రూపాయలు మిగులు సూచించబడింది.

ఇందులో 95 కోట్ల రూపాయలు రైల్వేల అభివృద్ధికి, పునర్నిర్మాణానికి కేటాయించబడ్డాయి. నిరుటికంటె ఈ మొత్తం చాలా ఎక్కువ. స్వదేశీ భారతదేశంలో తయారైన వస్తువుల నే రైల్వేలు విశేషంగా ప్రోత్సాహించగలవని సూచించబడింది. ప్రయాణీకులకు స్వల్పంగా సౌకర్యాలు కూడా కల్పించబడ్డాయి.

పంచవర్ష ప్రణాళిక క్రింద రైల్వేలు సాధించిన అభివృద్ధిని పరిశీలిస్తూ, పంచవర్ష ప్రణాళిక గడువు మిగతా రెండు సంవత్సరాలలోను నిర్మాణానికి, హెచ్చుగా ఖర్చు పెట్టడానికి, అదనంగా రైల్వే వాగన్లు, పెట్టెలు సమకూర్చుకోవడానికి గట్టి ప్రయత్నాలు జరుగుతాయని, మిగతా రెండు సంవత్సరాలలోను పంచవర్ష ప్రణాళికలలో సూచించబడిన ప్రకారం నాలుగు వందల కోట్ల రూపాయలు రైల్వేల అభివృద్ధికై ఖర్చు పెట్టబడగలవని అన్నారు.

చిన్న చిన్న రైల్వే స్టేషన్లలో ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించే కార్యక్రమం ఈ ఏడాది ముమ్మరంగా అమలు జరపబడగలదని వెల్లడించారు.

దేశంలో అనేక ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను కల్పించడం ద్వారా వాటి అభివృద్ధికి ప్రత్యేక తోడ్పాటు కల్పించవలసి వున్నదని, ఇందుకు ప్రభుత్వం సాహసోపేతమైన అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు జరిపాలని అన్నారు.

అయితే, రైల్వేలవల్ల అదనంగా ఆదాయం వచ్చే అవకాశాలు అంతగా కనిపించడం లేదు. పంచవర్ష ప్రణాళిక అమలులో రైల్వేలవల్ల 320 కోట్ల రూపాయల ఆదాయం లభించగలదని అంచనా వేయబడగా మొదటి మూడు సంవత్సరాలలోను రైల్వేలవల్ల 165 కోట్ల రూపాయలు మాత్రమే లభిస్తున్నవి. [illegible] అంచనా మేరకు నాలావు 60 కోట్ల రూపాయలు తక్కువవచ్చేటట్టు కనబడుతున్నది.

ఈ పరిస్థితులలో [illegible] చార్జీలు, రవాణా [illegible] విధానంలో, అభివృద్ధి ప్రణాళికలు అమలు జరగడానికి [illegible] ఆలోచిస్తున్నామని శ్రీ శాస్త్రి [illegible] అన్నారు.

1954 ఏప్రిల్ 1వ తేదీనుంచి క్యాబినెట్ అకౌంటింగ్, ఆర్థిక వ్యవహారాలలో [illegible] పెడతామని, [illegible] రాబడి [illegible] తెలియగలదని అన్నారు.

పాసెంజర్లవల్ల 10,151 లక్షల రూపాయల ఆదాయం రాగలదని అంచనా వేయబడింది.

[illegible] 50 లక్షల రూపాయలు ఖర్చు [illegible] 209 లక్షల రూపాయలు [illegible] కొత్త రోజువారీ వాగన్ల సంఖ్య 400 నుంచి [illegible]

అస్సాం పత్రికపై మాననష్టం దావా

భారత ప్రధాని సాక్ష్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 — "అస్సాం ట్రిబ్యూనల్" ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్లపైన అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బిష్ణురామ్ మేధి [illegible] ప్రధాని పండిట్ నెహ్రూ సాక్ష్యం ప్రత్యేక కమిషన్ ద్వారా నేడు తీసుకోబడింది.

నిరుడు మార్చి 4, 5, 6 తేదీలలో "అస్సాం ట్రిబ్యూనల్" ప్రకటించిన కాంగ్రెస్ ప్రజాసోషలిస్టుపార్టీ [illegible] అస్సాం కాంగ్రెస్ [illegible] సభ్యుల ఎన్నికలో [illegible] పరాజయం [illegible] ఫిర్యాదీ వాదం.

[illegible]

హరిజనులకు ఇంటి స్థలాలు

ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు

కర్నూలు, ఫిబ్రవరి 19 — కృష్ణాజిల్లా, [illegible] తాలూకాలోని [illegible] గ్రామంలో హరిజనులకు ఇంటిస్థలాలు [illegible] ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

కడపజిల్లా [illegible] తాలూకాలోని [illegible] గ్రామాలలో, [illegible] తాలూకా [illegible] గ్రామంలోను హరిజనులకు ఇంటిస్థలాల నిమిత్తం భూమిని పట్టా పుచ్చుకోడానికి ప్రభుత్వం ఈ శ్రద్ధ చేసింది.

కాకినాడ తాలూకా [illegible] గ్రామాలలో రెండు యింటింటి పోస్టులు త్రివిల్లింపబడుతున్నాయి.

విజయవాడలో కలిపలవారి [illegible] ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్య [illegible] స్మారకం చేసుకోబడుతున్నది.

బ్రిటన్‌లో జాతివివక్షణ

లండన్, ఫిబ్రవరి 18 — బ్రిటన్‌లో జాతి వివక్షణ నియమాలను తొలగించాలని మంత్రులకు ఆదేశమివ్వాలన్న సూచనను బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నేడు తిరస్కరించాడు.

ఈ సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వశాఖలు, సంస్థలు [illegible] ఇప్పుడు ప్రత్యేక ఆదేశాలివ్వవలసిన అవసరం ఏమీ లేదని ఆయన అన్నాడు.

యథాతథంగా మద్య నిషేధ చట్టం అమలుకు జిల్లా కలెక్టర్ల వైముఖ్యం

—శ్రీ ప్రకాశం అధ్యక్షతను కర్నూలులో సభ

కర్నూలు, ఫిబ్రవరి 19 —

ప్రస్తుతం అమలులో వున్న మద్యనిషేధ చట్టాన్ని సవరించాలని నేడిక్కడ ప్రారంభమైన జిల్లా కలెక్టర్ల సమావేశంలో అధిక సంఖ్యాకులు సూచించారు.

మద్యనిషేధం విజయవంతంగా అమలు జరపాలంటే చట్టాన్ని యథాతథంగా వుంచాలని కొద్దిమంది కలెక్టర్లు సూచించినట్లు తెలుస్తున్నది. దానిని పూర్తిగా రద్దుచేయాలని కూడా ఒకరిద్దరు సూచించారట.

మొత్తంమీద అధిక సంఖ్యాకులు, చట్టాన్ని యుక్తకాలంలో సులభంగా అమలు జరపడానికి వీలుగా సవరించాలని సూచించారు.

రెండు రోజులపాటు జరుగుతున్న ఈ సమావేశాన్ని నేటి వుదయం అసెంబ్లీ హాలులో గవర్నర్ శ్రీ త్రివేది ప్రారంభించారు. అన్ని శాఖల మంత్రులు, వివిధశాఖల కార్యదర్శులు, చీఫ్ సెక్రటరీ, రెవిన్యూ బోర్డు సభ్యులు హాజరైనారు. ముఖ్యంగా చీఫ్ ఇంజనీర్లు, 11 జిల్లాల కలెక్టర్లు, [illegible] రెండుచిడింగ్ ఇంజనీర్లు, ఎలెక్ట్రిసిటీ ఇంజనీర్లు, ఇక్కడు కమ్యూనిటీ ప్రాజెక్టు అధికారులు సమావేశానికి హాజరైనారు.

కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ ప్రణాళికలు అమలు జరపడంలో కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ వహించి తమ తమ జిల్లాలలో జరిగేపనికి నాయకత్వం వహించాలని తమ ప్రారంభోపన్యాసంలో గవర్నర్ ఉద్బోధించారు.

ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశంగారు సమావేశానికి అధ్యక్షత వహించారు. స్థానికంగా వనరులెన్నో వున్నట్లు తగినంత హెచ్చు మొత్తం పంచాయితీ బోర్డుల ద్వారా ఖర్చు పెట్టవలసిన అవసరం చాలా కలదని ముఖ్యమంత్రి తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

నేటి వుదయం సమావేశం రెండు గంటలపాటు జరిగింది. ఆ తర్వాత సమావేశంలో జరిగిన చర్చలను గురించి చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పుల్లారెడ్డిగారు క్రింద వివరాలు తెలిపారు.

"కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ ప్రణాళికా కార్యక్రమాలను సమర్థవంతంగా నడిపించవలసిన ఆవశ్యకతను గురించి గవర్నర్ శ్రీ త్రివేది సమావేశంలో నొక్కి చెప్పారు.

ఈ కార్యభారాన్ని పూర్తిగా తామే వహించుకోవడమే కాక వ్యక్తిగతంగా కూడా ప్రత్యేక శ్రద్ధవహించి ఆయా జిల్లాలలో కార్యకర్తల జట్టులకు స్వయంగా నాయకత్వం వహించాలని కూడా నొక్కి చెప్పారు.

పల్లెవాసుల్ని అభివృద్ధి చేసే ఆశాశక్తిని ఆకర్షించి చేయాలని కూడా [illegible] విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశంగారు, తమ ముఖ్య ఆశయాలతో తమకుకూడా సంబంధం కలదని, కేవలం పన్నులు వసూలు చెయ్యడం మాత్రమే తమ పనికాదని గ్రామస్థులు భావించేట్టు చేయాలన్నారు. ప్రభుత్వ పాలనలో తిరిగి మొత్తం పంచాయితీ బోర్డుల ద్వారా స్థానికంగా ఖర్చు చేయడం అవసరమని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

తర్వాత మద్యనిషేధ సమస్యపై కలెక్టర్ల అభిప్రాయం కోరబడింది. దానిపై నిపుణులైన వారు [illegible] మద్యనిషేధం [illegible] కాబట్టి యథాతథంగా వుంచాలని కొందరు సూచించారు. [illegible] సవరించాలని [illegible] ఇప్పటి పద్ధతిని సవరించాలని [illegible] అభిప్రాయపడ్డారు."

11 మంది జిల్లా కలెక్టర్లతో ఈ సమావేశంలో మొత్తంమీద 47 మంది పాల్గొన్నారు. రేపటి రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం ప్రారంభమై జరుగుతున్నది.

ఆంధ్ర హైకోర్టు స్థాపన

ప్రాథమిక సన్నాహాల నిమిత్తం ఢిల్లీ స్పెషల్ ఆఫీసర్‌ను నియమించగలదట

కర్నూలు, ఫిబ్రవరి 19 — ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును నెలకొల్పే సందర్భంలో ప్రాథమిక సన్నాహాలు చేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఆంధ్ర హైకోర్టును నియమించబడబోయే ఛీఫ్ జస్టిస్ ఈ స్పెషల్ ఆఫీసర్‌గా వుంటారని తెలుస్తున్నది.

ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టు ఏర్పాటుచేయాలని ప్రెసిడెంటుకు సిఫారసు చెయ్యాలని అసెంబ్లీ తీర్మానం చేసిన వెంటనే ఇండియా ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ నియామకాన్ని ప్రకటించవచ్చునట.

హైకోర్టు ఏర్పాటులో గల వివిధ అంశాలను గురించి, కొత్త హైకోర్టుకు కావలసిన సిబ్బందిని ఎన్నుకోవడానికి ముందుగానే మొదట ఏర్పాట్లను పరిశీలించి స్పెషల్ ఆఫీసర్ పనిచేస్తారు.

హాంకాంగ్ వద్ద ఫ్రెంచి సేనలకు చక్రబంధం

బయట పడడానికి విఫల ప్రయత్నాలు

హాంగ్ కాంగ్, ఫిబ్రవరి 18 — లావోస్, ఉత్తర [illegible] బోలోవెన్స్ పీఠభూమి దగ్గర చుట్టుముట్టబడిన ఫ్రెంచి బలాలు బయటపడటానికి ప్రయత్నించి విఫలమయ్యాయని, వియట్‌మిన్ బలాలు నిలబెట్టేశాయని వియట్‌మిన్ రేడియో నేడు ప్రకటించింది.

ఈ ఎదురుదెబ్బలో 20 ఫ్రెంచి యూనియన్ ఫిరంగి దళాలు నాశనమయ్యాయనీ, [illegible] జరిగాయని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

వియట్‌నామ్ సైన్యం అభివృద్ధి

వియట్‌మిన్ [illegible] వియట్‌మిన్ దాడికి [illegible] కాగాలని సూచించారు.

వియట్‌నామ్‌లో సైనికంగా [illegible] వియట్‌మిన్ [illegible] ప్రాంతం [illegible] 2,20,000 నుంచి 3,00,000 కు [illegible] తెలియజేశారు.

ఆసియా ఆర్థిక మహాసభ

కొలంబో సమావేశాల సమాప్తి

కాండీ, ఫిబ్రవరి 18 — ఆసియా ప్రాచ్యాల ఆర్థిక మహాసభ పదవ సర్వసభ్య సమావేశం నేటితో ముగిసింది.

సమావేశం మూడు రోజులలోను ఆసియా మధ్యప్రాచ్య ప్రాంతంలోని దేశాల ఆర్థిక పరిస్థితులు చర్చింపబడినవి.

నేటి సమావేశంలో ఆసియా రాజ్యాల సభ్యత్వాన్ని గురించి సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ సందర్భంలో జపాన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

ప్రస్తుతం సభ్యత్వం లంక, జపాన్, కొరియా, లావోస్, నేపాల్, వియట్నాములకు ఇవ్వబడాలని, బ్రిటన్, అమెరికాలు సూచించగా మిత్రరాజ్యసమితి ఆసియా మధ్యప్రాచ్యాల ఆర్థిక సంఘం సమావేశంలో కొన్ని రాజ్యాలకు పూర్తి సభ్యత్వమిచ్చే యోగ్యత ఆర్థిక సంఘంలో [illegible] సభ్యత్వం నిరాకరిస్తున్నదని [illegible] అన్నది.

చివరకు జపాన్ తీర్మానం ఆమోదించబడ్డది.

అనుబంధ రాజ్యాలు ఆ హోదా అక్కర్లేదని, ఈ హోదాకు పదవిని ఎన్నుకోవాలన్న జపాన్ సూచనకూడా ఆమోదించబడింది.

ఈ తీర్మానాలను యుక్త మిత్రరాజ్య సమితి సాంఘిక ఆర్థిక సమస్యల సంఘం చర్చించవలసి వుంది.

కిన్యాలో భారతీయ న్యాయవాది

స్పీకర్‌గా సమ్మతిగా ఎన్నిక

నైరోబీ, ఫిబ్రవరి 18 — కిన్యాలో తొలిసారిగా సభను సమావేశపరచి ఆ సభ వారికి సభాధ్యక్ష న్యాయవాది సభ కౌన్సిల్ స్పీకర్‌గా ఎన్నుకోబడ్డారు.

ఈయన 1929 లో కిన్యాకు వచ్చి న్యాయవాది వృత్తిలో ప్రవేశించారు. 19[illegible] లో కిన్యా శాసనసభకు సభ్యునిగా కూడా ఎన్నుకోబడ్డారు.

రాయలసీమ జిల్లాలకు విద్యుచ్ఛక్తి సప్లయి

-మైసూరుకు ఆంధ్ర ప్రభుత్వం విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 19 — కడప, కర్నూలు అనంతపురం జిల్లాలకు సుమారు మొత్తం 2,500 కిలోవాట్ల పోవ్వలని జోగ్ జలపాతంనుంచి విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలని మైసూరు ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రభుత్వం కోరినట్లు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఏ. ఆర్. సోమసుందరంగారు నేడు విలేకరులకు తెలిపారు.

[illegible] 2,400 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సప్లయికి మద్రాసు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోబడుతున్నదని కూడా ఆయన తెలిపారు. ఇంకా క్రింది వివరాలు తెలిపారు.

"తుంగభద్ర [illegible] 1957 జనవరి పూర్తి అవుతుంది. అప్పటివరకు కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల [illegible] విద్యుచ్ఛక్తి [illegible] 1957 [illegible] పూర్తి అవుతుంది. అప్పటికి ఆంధ్రంలో విద్యుచ్ఛక్తి [illegible] సరిగ్గా అభివృద్ధి చెందుతుంది.

[illegible] మాచ్ ఖండ్ [illegible] 1957 [illegible] పూర్తి చేయడం కష్టం కాకపోవచ్చు.

[illegible] మాచ్‌ఖండ్ ప్రాజెక్టుల అంచనాలు [illegible] 21 [illegible]

[illegible] చిత్తూరు జిల్లాలో అదనంగా 3,400 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సప్లయికి మద్రాసు ప్రభుత్వంతో [illegible] పూర్తి [illegible] సాధ్యం కాదు. [illegible]

[illegible] 1,000 [illegible] ఆర్. [illegible] సమావేశానికి పోతున్నారు.

తుంగభద్ర ప్రాజెక్టు సమస్యలు

ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల మధ్య పరిష్కారానికి కృషి

కర్నూలు, ఫిబ్రవరి 19 — తుంగభద్ర ప్రాజెక్టు విషయంలో, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి [illegible] ఈ సమస్యను పరిష్కరించుకునేందుకే నిమిత్తం ఏప్రిల్ [illegible] ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం జరుగుతున్నది.

[illegible]

కలకత్తాలో తిరిగి పోలీసు కాల్పులు

కలకత్తా, ఫిబ్రవరి 19 — నగరంలో నేడు పోలీసులు రెండుసార్లు కాల్పులు జరపవలసివచ్చింది. మూకలు పోలీసులపై రాళ్లు, బుడ్లు, బహాయలు విసరడంవల్ల పోలీసులు కాల్పులు జరుపవలసివచ్చింది.

[illegible] ప్రాంతంలో నేడు సాయంత్రం మళ్లీ 144 సెక్షను అమలు జరిగింది.

కొలంబో, ఫిబ్రవరి 18 — లంకలో 55 ఎకరాల స్థలంలో [illegible] తోటల అభివృద్ధి [illegible] చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. [illegible] తోటలకు [illegible] మహాయాన అభివృద్ధి [illegible] కట్టాలి.

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 20 శనివారం

మంచి సంస్కరణ

రాగల మార్చి నెల 1వ తేది నుంచి హైదరాబాదు సంస్థానంలోని వేర్వేరు భాషా ప్రాంతాలలో తెలుగు, మరాఠీ, కన్నడ భాషలు మూడూ కోర్టు భాషలుగా చెలామణీ కాగలవని హైదరాబాదు ప్రభుత్వం ప్రకటించింది.

ఇంతవరకు కోర్టు భాషలుగా వాడబడుతున్న ఉరుదు, ఇంగ్లీషు భాషలలో ఉరుదు సంస్థాన ప్రజలలో నూటికి 90 నుంచి మాట్లాడే భాష కాదు. పోతే, అయిన ఇంగ్లీషు తెలిసిన ప్రజలు మొత్తం రాష్ట్రంలో నూటికి ముగ్గురు, నలుగురు ఉండగలరని అనుమానం.

ఆ కారణం చేత ఉరుదు, ఆంగ్ల భాషలకు బదులు ఆయా ప్రాంతాలకు సంబంధించిన ప్రజల మాతృభాషలను న్యాయస్థాన భాషలుగా నిర్ణయించడం సహజమే గాక, అభిలషించదగిన సంస్కరణ.

పై నిర్ణయాన్ని బట్టి వరంగల్, ఖమ్మంమెట్టు, నల్గొండ, మహబూబ్ నగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలతో చేరి తొమ్మిది జిల్లాలలోనూ, గద్వాల్, అలంపూర్, తాండూరు మొదలైన మరొక ఎనిమిది తాలూకాలలోనూ ఇకమీదట తెలుగు కోర్టు భాషగా వ్యవహరించబడగలదు.

స్వతంత్ర భారతంలో ప్రజల దైనందిన వ్యవహారాలు సమస్తం ప్రాంతీయ భాషలలో నిర్వహించబడడం, మాతృభాషలకు సముచిత ప్రాధాన్యం ఏర్పడడం ఏనాటికైనా సిద్ధించవలసిన ఆశయము.

ప్రస్తుతం హైదరాబాద్ ప్రభుత్వం పుచ్చుకొన్న చర్య ఆ లక్ష్య సంసిద్ధికి దోహదమిచ్చి, ఇతర రాష్ట్రాలకు సయితం మార్గదర్శకం కాగలదు.

ఇంతేగాక, ఈ సంస్కరణవల్ల మరొక ప్రయోజనం కూడా లేకపోలేదు. న్యాయస్థానాలలో వ్యవహరించబడే భాష జనసామాన్యానికి తెలియని పరభాష కావడంచేత న్యాయ నిర్వాహణ అధిక వ్యయ ప్రయాసలకేగాక విశేష కాలహరణానికి [illegible] కారణమవుతున్నది.

కోర్టు [illegible] గెలిచినవారూ, [illegible] జోరులు కాక తప్పరు [illegible] చొప్పున న్యాయమైన సందర్భాలలో సయితం కోర్టు గడప తొక్కడానికి జంకేవారు ప్రజలలో ఎందరో వున్నారు.

ప్రజలకు సుపరిచితమైన వారి మాతృభాషలద్వారా న్యాయస్థానాలకు సంబంధించిన వ్యవహారాలు నిర్వహించబడే పక్షంలో న్యాయ నిర్వహణ ఇప్పటికంటె [illegible] సులభ [illegible] కాగలవు [illegible] కావా లున్నవి.

ఇండియన్ లాంగ్వేజి స్క్రాంపర్ధ నెం. 2

అక్షరసరళం గుజ్జువార్త సంగ్రహ పలితాలు

[illegible] ఎంట్రీలు లెక్క తేలినవి -

అల్ కరెక్టు ఎంట్రీలు -	లేవు
ఒకతప్పు గల ఎంట్రీలు -	2
రెండుతప్పులు గల ఎంట్రీలు -	34
మూడుతప్పులు గల ఎంట్రీలు -	161

ఇంకను రెండుసార్లు [illegible] ఎడిషనులో [illegible] బహుమతుల జాబితా ప్రకటింపబడుతుంది. 16-2-54

అపూర్వ అధికోత్పత్తి. వీనే వాడండి

లయన్ బ్రాండ్ పూర్తియెరువును వాడండి

మేలురకం పంటలకు, ఎక్కువ ఫలసాయానికి, మొక్కలు పరిపుష్టిగా పెరగడానికి, నేల నిరంతరం బలం కలిగి వుండేందుకు శ్రేష్ఠమైన యెరువు

అన్నివిధములైన పంటలకు, తోటలకు పనికివచ్చు ఎరువులు.

మా డిపోలలో దొరకును

177/1. వెజ్జు మెయిన్ వీధి, తంజావూరు. పాలకొల్లు (పశ్చిమగోదావరి జిల్లా)

ఇండియా, పైనాన్సు అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్, 19 బ్యాంకు వీధి, ఫోర్టు, బొంబాయి.

ప్రతినిధులు కావలెను. తెలుగు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

కుంభమేళా దుర్ఘటన విస్మృపుడు నెహ్రూ ప్రత్యే ఆవేదన

[illegible] ఫిబ్రవరి 19 - [illegible] జరిగిన [illegible] ప్రధాని శ్రీ నెహ్రూ విచారించారు.

[illegible] ఆ విషయం [illegible] ప్రకటించారు [illegible] నేను శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

గవర్నర్ [illegible] శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ప్రముఖులైన వ్యక్తులు [illegible] పోలీసులు [illegible] పంజాబ్ గవర్నర్ శ్రీ సి. పి. ఎన్. [illegible] పోలీసులు [illegible] జరిగిందని శ్రీ నెహ్రూ అన్నారు.

తాను వ్యయంగా ఈ విషయాలను [illegible] ఆయన అన్నారు.

చెరకు విషయంలో ప్రభుత్వ విధానం

పార్లమెంటులో సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 — ప్రెసిడెంట్ ప్రసంగంపై నేడు స్టేట్సు కౌన్సిల్‌లో చర్చ జరుగుతుండగా వ్యవసాయశాఖా మంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశముఖ్ జోక్యం చేసుకొని, చెరకు విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని సమర్థించారు.

కంట్రోల్సు ఎత్తివేసినప్పటికీ 1953లో ధరలస్థాయి మొత్తంమీద స్థిరంగా, [illegible] ఆయన అన్నారు.

చక్కెర మిల్లుల యజమానులకు [illegible] ప్రభుత్వ విధానం రూపొందించబడిందని శ్రీ పి. డి. [illegible] చేసిన ఆరోపణను శ్రీ దేశముఖ్ ఖండించారు.

చక్కెర వ్యాపారసులు ధరను [illegible] ప్రభుత్వం చక్కెర దిగుమతి చేసుకొంటున్నదని కూడా ఆయన అన్నారు.

ఇండియాకు దిగుమతులు

సాధ్యమైనంతవరకు తగ్గించాలని శ్రీ నరయా విజ్ఞప్తి

బొంబాయి, ఫిబ్రవరి 16 — అఖిల భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఆర్. జి. [illegible] అఖిల భారత దిగుమతి వ్యాపారుల సంఘం వార్షిక సమావేశానికి [illegible] దేశానికి అవసరమైన వస్తువులను సాధ్యమైనంత [illegible] దిగుమతి చేసుకోవలసిన స్థితిలో వుండాలని [illegible] దేశానికి ఆహారధాన్యాల దిగుమతి తగ్గడమే కాక 1948 నుంచి [illegible] విదేశాలలో తయారైన వస్తువుల దిగుమతి [illegible] కేవలం ముడి సరుకుల దిగుమతి పెరుగుతున్నదని కూడా అన్నారు.

విదేశ మారకం పరిమితంగా వున్నంతవరకు దిగుమతుల కోటాలను [illegible] తప్పదన్నారు. [illegible] మేలురకం సరుకులు దిగుమతి చేయడానికి దిగుమతిదారులు కృషి చేయాలన్నారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ కాంతిలాల్ [illegible] ప్రకటించారు.

గవర్నర్ల సమావేశం: శ్రీ త్రివేదీ హాజరు

కర్నూలు, ఫిబ్రవరి 19 — ఢిల్లీలో జరుగనున్న గవర్నర్ల సమావేశానికి హాజరయ్యే నిమిత్తం శ్రీ సి. యం. త్రివేదీ ఈ నెల 27వ తేదీన బయలుదేరి [illegible] మిలిటరీ కార్యదర్శి మేజర్ [illegible] గవర్నరు కూడా వెళతారు.

శ్రీ త్రివేదీ మార్చి 1వ తేదీనుంచి [illegible] అక్కడ వుంటారు. మార్చి 14వ తేదీకి కర్నూలు చేరుకుంటారు.

మద్రాసు, ఫిబ్రవరి 19 — మద్యనిషేధం [illegible] నివేదికను ఆంధ్ర ప్రభుత్వానికి [illegible] శ్రీ ఎం. వి. రామ [illegible] కర్నూలునుంచి నిన్న సాయంత్రం ఇక్కడికి తిరిగివచ్చారు.



రామమూర్తి కమిటీ నివేదికను విమర్శిస్తూ, సమర్థిస్తూ వివిధ ప్రకటనలు వెలువడుతున్నాయి

కలకత్తాలో ఉపాధ్యాయుల సమ్మె నివారణకు యత్నం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి)

కలకత్తా, ఫిబ్రవరి 18 — పశ్చిమ బెంగాల్‌లో సెకండరీ స్కూల ఉపాధ్యాయులు సాగిస్తున్న సమ్మెను విరమింపజేసే నిమిత్తం పలుకుబడికల కొందరు రాజకీయ నాయకులు నేటి సాయంత్రం శాంతి స్థాయిని చర్చలు ప్రారంభించారని, వారు ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌ని కలిసి కొన్నారని తెలుస్తున్నది.

అరెస్టు చెయ్యబడ్డ ఉపాధ్యాయులు విడుదల చెయ్యబడగలరని, సమ్మెను సాగిస్తున్న అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం దానిని విరమించగలదని తెలుస్తున్నది. ప్రభుత్వం చేసిన కొత్త సూచనలను ఉపాధ్యాయుల సంఘంవారు ఆమోదించగలరనే భావించబడుతున్నది.

కలకత్తాలోని పరిస్థితి మాత్రం — చెదురుగా జరిగిన సంఘటనలు తప్ప — మొత్తంమీద ప్రశాంతంగానే వున్నది.

ప్రభుత్వం చేసిన కొత్త ప్రతిపాదనలను గురించి చర్చించే నిమిత్తం డమ్ డమ్ జైలులో వున్న ఉపాధ్యాయ నాయకులు సమావేశమౌతున్నారట.

అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ మనోరంజన్ సేన్ గుప్త నేటి సాయంత్రం ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, ఉపాధ్యాయుల వాంఛితాలు తీరి అరెస్టు చెయ్యబడ్డవారు విడుదల అయ్యేవరకు సమ్మె సాగుతూ వుండవలసిందేనని పేర్కొన్నారు.

ఆఫ్రికన్ కార్మికుల కడుపులపై మరొక దెబ్బ

మలాన్ ప్రభుత్వం కొత్త శాసనం

కేప్‌టౌన్, ఫిబ్రవరి 18 — పట్టణ వాసాలలో నివసిస్తున్న ఆఫ్రికన్లపై ప్రభుత్వానికి విశేషాధికారాలను కట్టబెట్టే బిల్లు ఒకదానిని నేడు దక్షిణాఫ్రికా పార్లమెంటులో ఆదివాసుల వ్యవహారాల శాఖా మంత్రి ప్రతిపాదించాడు.

ఈ బిల్లు ప్రకారం జోహాన్సుబర్గ్ పశ్చిమ శివార్లలో నివసిస్తున్న 58,000 మంది శ్వేతేతరులను అక్కడినుంచి వెళ్ళగొట్టడానికి ఇంకా దూరంగావుండేపోట వారికి తిరిగి ఆవాసాన్ని కల్పించడానికి కూడా ప్రభుత్వమంత్రికి అవకాశం లభిస్తున్నది.

ఒక భవనంలో ఆఫ్రికన్లు అయిదుగురికంటె ఎక్కువ మంది బంట్రోతులుగా నియమించబడరాదని ఇందులో అనుశాసించబడింది.

[illegible]

[illegible] ఆఫ్రికన్ నాయకులు [illegible] సభ్యులు కారాదని [illegible] నిషేధించింది.

[illegible] ఆఫ్రికన్ [illegible] అధికారి [illegible] అన్నది.

[illegible] 5,000 మంది [illegible] కార్మికుల అధికతొలగింపు [illegible] తీసుకోవడానికి [illegible]

[illegible] ఫిబ్రవరి 19 — అఖిల భారత [illegible] శ్రీ అశోక మెహతా నేటిఉదయం బొంబాయినుంచి ఇక్కడికి వచ్చారు.

"శాశ్వత రాజధాని సమస్య తేలేవరకు హైకోర్టును మద్రాసునుంచి మార్చరాదు"

— శ్రీ పి. వి. జి. రాజు అభిభాషణ

గుంటూరు, ఫిబ్రవరి 19 — "రాజధాని, హైకోర్టు రెండూ కూడా ప్రజలందరికీ అందుబాటులో వుండే స్థలంలో ఒకేచోట వుండాలి" అని నేడిక్కడికి వచ్చిన ఆంధ్ర ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. జి. రాజు పేర్కొన్నారు.

అందువల్ల, శాశ్వత రాజధాని ఎక్కడ వుండాలనే విషయం పూర్తిగా తేలేవరకు ఆంధ్ర హైకోర్టు ఇప్పుడున్నచోటే అనగా మద్రాసులోనే వుంచబడాలన్నారు.

[illegible] శ్రీ రాజు ఇక్కడికి వచ్చారు.

మద్యనిషేధం గురించి మాట్లాడుతూ, [illegible] ప్రభుత్వం అమలుజరుపలేకపోయిందని, అందువల్ల దాన్ని రద్దుచెయ్యడం భావ్యమని ఆయన అన్నారు. ఒక చట్టాన్ని గాని, విధానాన్ని గాని అమలుజరపడంలో ప్రజా సహకారం లభించకపోతే అట్టి చట్టం, లేక విధానం విషయంలో ప్రభుత్వం పునః పరిశీలన చేసుకోవాలని ఆలోచించాలన్నారు.

శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు గారిపై క్రమశిక్షణచర్య గురించి చెపుతూ ఈ విషయం ఇంకా పరిశీలనలో వున్నదని, కొత్త లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం కర్నూలులో సమావేశం అయినప్పుడు ఈ విషయం పరిశీలించబడగలదని శ్రీ రాజు అన్నారు.

ఆంధ్ర ప్రజా-సోషలిస్టు సమావేశం సందర్భంలో ఇక్కడికి వస్తున్న శ్రీ అశోక మెహతాను సాదరంగా ఆహ్వానం చేసే విషయాన్ని నిర్ణయించడం కోసం గత సాయంత్రం ఇక్కడ సమావేశమైన గుంటూరు పురపాలక సంఘం కౌన్సిలర్ల కారణంగా వాయిదా వెయ్యబడింది.

ఈ సందర్భంలో పురపాలక సంఘం సభ్యుడు శ్రీ మాదిరెడ్డి నారాయణస్వామి గారు చైర్మన్‌కు ఒక లేఖ వ్రాస్తూ, జిల్లా ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావుగారు అధికారంలో వున్నపార్టీ సభ్యులపై కేసులు పెట్టడం వల్ల చాలామంది సభ్యులు అసంతృప్తులై వున్నారని, అందువల్ల ఈ సమావేశంపట్ల వారు ఉపేక్షా భావాన్ని కలిగివున్నారని పేర్కొన్నారు.

సాంకేతిక పరీక్షలు

మద్రాసు, ఫిబ్రవరి 18 — 1954 జనవరిలో క్రైం రైటింగ్‌లో జరిగిన ఓరల్, ప్రాక్టికల్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల వివరాలు 1954 [illegible] 11వ తేదీ [illegible] ప్రకటించబడ్డాయి.

1953 అక్టోబరులో [illegible] సాంకేతిక పరీక్షలకు హాజరు [illegible] 1954 ఏప్రిల్‌లో [illegible]

[illegible] 1954 [illegible]

బెంగళూరు, ఫిబ్రవరి 16 — [illegible] దగ్గరనుంచి [illegible] 40 [illegible] అంగీకరించిందని [illegible]

అంతర్జాతీయ వార్తాసంస్థ

సహకార పద్ధతులపై స్థాపించబడాలని సూచన

న్యూయార్క్, ఫిబ్రవరి 17 — ప్రపంచంలో ఇప్పుడు అంతర్జాతీయ వార్తాసంస్థలుగా చలామణి అవుతున్న అసోసియేటెడ్ ప్రెస్, యునైటెడ్ ప్రెస్, ఇంటర్నేషనల్ న్యూస్ ఏజెన్సీ (ఇవన్నీ అమెరికాలోనివే), బ్రిటన్‌లోని రాయిటర్ వార్తాసంస్థ, ఫ్రాన్సులోని ఫ్రాన్సు ప్రెస్ ఏజెన్సీ, రష్యాలోని టాస్ వార్తాసంస్థ — ఈ ఆరు నిజానికి అంతర్జాతీయ సంస్థలు కావని ప్రపంచ రాజ్యసమితి ప్రకటించింది.

వీటికి ప్రపంచ వ్యాప్తంగా విలేకరులు వున్నప్పటికీ, వారు ఎంత నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నప్పటికీ, వార్తలను పంపడంలో తమ దేశాలపట్ల ప్రత్యేకాభిమానం లేకపోలేదని, ఈ సందర్భంలో సేకరించిన ఒక నివేదికలో ప్రపంచ రాజ్యసమితి పేర్కొన్నది.

అందుచేత, ఇప్పటి పరిస్థితులలో నిజమైన అంతర్జాతీయ వార్తాప్రసార సంస్థను సహకార పద్ధతులపై ప్రముఖ వార్తాపత్రికలను, రేడియో సంస్థలను వాటాదార్లుగాచేర్చి ఏర్పాటు చేయబడాలని సూచించింది.

మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన వివిధ దేశాల నిపుణులతో ఒక టెలిగ్రాఫిక్ న్యూస్ ఏజెన్సీని స్థాపించాలని కూడా సూచించింది.

"రాము" ను పెంచింది తోడేలేనా?

నిర్ధారణకై డాక్టరు మరొక ప్రయోగం చెయ్యనున్నారట

లక్నో, ఫిబ్రవరి 16 — తోడేలు పెంచి [illegible] "రాము"ను నిజంగా తోడేలు పెంచిందో లేక మరొక జంతువేదైనా పెంచిందో నిర్ధారించే నిమిత్తం డాక్టర్లు మరొక ప్రయోగం చెయ్యబోతున్నారని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు. [illegible]

[illegible] ఏ జంతువులే యితణ్ణి పెంచినట్లు స్పష్టంగానే తెలుస్తున్నది కాని, ఏజంతువు పెంచిందో మాత్రం యింకా నిర్ధారణ కాలేదు.

[illegible] డాక్టర్ డి. ఎన్. [illegible] పేర్కొన్నారు.

ఎక్స్‌రే పరీక్షనుబట్టి ఇతనికి పది పంధ్రాల వయస్సు వుంటుందని తేలింది.

గయానా అభివృద్ధికి గవర్నర్ ప్రణాళిక

డాక్టర్ జగన్ తీవ్రవిమర్శ

జార్జిటౌన్ (బ్రిటిష్ గయానా), ఫిబ్రవరి 18 — బ్రిటిష్ గయానా అభివృద్ధికి గవర్నర్ సర్ ఆల్ఫ్రెడ్ సావేజ్ ప్రకటించిన స్వల్ప పథకాలు కాలని పరాజ్ కాన్ని బ్రిటిష్ వారు వలసగా చేసుకోవడానికి మాపైన ఎరవేసి [illegible] అని ప్రధాని డాక్టర్ చెడి జగన్, విద్యామంత్రి మిస్టర్ బర్న్‌హామ్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు.

ఇండియాలో తమపట్ల అమిత ప్రేమాదరాలను చూపించి, తమ ఎదంగా తమ స్వాతంత్ర్యోద్యమాన్ని కొనసాగించడానికి తమకు ఎంతో ఉత్సాహం కలిగించినందుకు ప్రధాని నెహ్రూకు కృతజ్ఞత వెల్లడించారు.

తమకు సహాయం చేసినందుకు తాము ఈజిప్టు ప్రెసిడెంట్ జనరల్ నజీబ్‌కు కూడా మిక్కిలి కృతజ్ఞులమని తెలియజేశారు.

బ్రిటిష్ గయానా రాజ్యాంగ విచారణ సంఘాన్ని బహిష్కరించడానికి తమ పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ చేసుకున్న నిర్ణయం తిరుగులేనిదని ఉద్ఘాటించారు.

ఆసియన్, ఆఫ్రికన్, కరిబియన్ దేశాల ప్రతినిధులతో ఇంపీరియలిస్టు వ్యతిరేక మహాసభను ఏర్పాటుచేయడం విషయమై ఆలోచించడానికి జనరల్ నజీబ్ చేసుకున్న నిర్ణయంపట్ల హర్షం ప్రకటించారు.

బ్రిటిష్ వస్తు బహిష్కరణోద్యమాన్ని ప్రారంభించ దల్చుకున్నామనీ, గయానాలో ప్రజలచే ఎన్నుకొనబడిన నాయకులతో తిరిగి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడమే తమ లక్ష్యమనీ, అవసరమైతే ప్రాణాలనైనా ధారపోసి గయానా స్వాతంత్ర్యోద్యమాన్ని నిర్విరామంగా కొనసాగించడానికి తాము కృతనిశ్చయులమై వున్నామనీ ఈ నాయకులిద్దరు కూడా స్పష్టం చేశారు.

ప్రజల ఆనందోత్సాహాలు

"ఈశ్వరానుగ్రహంవల్ల మేము స్వదేశానికి సురక్షితంగా తిరిగివచ్చాము. తిరిగి మిమ్మల్నందర్నీ చూడడానికి మాకు చాలా ఆనందంగా వున్న"దని డాక్టర్ జగన్, మిస్టర్ బర్న్‌హామ్ నిన్న ఇక్కడ విమానం దిగగానే ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా విలేకరితో ముచ్చటిస్తూ అన్నారు.

సుమారు మూడు మాసాలపాటు విదేశాలలో పర్యటించి స్వదేశానికి తిరిగి వచ్చిన ఈ నాయకులిద్దరు మంచి ఉత్సాహంగా వున్నారు. విమానాశ్రయం నుంచి నగరానికి గల రెండు మైళ్ళ రోడ్డు పొడవునా వీరు ఊరేగించబడ్డారు. దారిలో వున్న గ్రామాల ప్రజలు, చెరకు తోటల కార్మికులు ఆనందోత్సాహాలతో జెండాలను ఎగురవేస్తూ, ప్రోగ్రెసివ్ పార్టీ నినాదాలు చేస్తూ స్వాగతం చెప్పారు.

డాక్టర్ జగన్, మిస్టర్ బర్న్‌హామ్ విమానం దిగడంతోనే వారిని అరెస్టు చెయ్యడానికి గవర్నర్ [illegible] పోలీసులు [illegible] వారు ఖండించారు.

ప్రోగ్రెసివ్‌పార్టీ కార్యాలయంపై పోలీసుల దాడి

నిన్న ఉదయం పోలీసులు పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి జరిపి, డాక్టర్ జగన్‌కు స్వాగతం [illegible] పట్టుకుపోయారు.

"[illegible] స్వాగతం" [illegible] ప్రజలు చింపి పారవేశారు.

డాక్టర్ జగన్‌ను, మిస్టర్ బర్న్‌హామ్‌ను స్వాగతమిచ్చే నిమిత్తం ప్రోగ్రెసివ్ పార్టీ నాయకులను, వారి మిత్రులను విమానాశ్రయానికి [illegible] గవర్నర్ [illegible] చేశారు.

డాక్టర్ జగన్, మిస్టర్ బర్న్‌హామ్ ప్రయాణం చేస్తున్న ఎయిర్ ఫ్రాన్సు [illegible]

మద్యనిషేధంపై ప్రభుత్వ పక్షాలమధ్య సామరస్యం

మరువగలమని శ్రీ సంజీవరెడ్డిగారి విశ్వాసం

కర్నూలు, ఫిబ్రవరి 18 — మద్యనిషేధ చట్టంలోని ప్రధానసూత్రాలకు భంగకరం కాని కొన్ని సవరణలను, సర్దుబాట్లను తాము అంగీకరించగలమని ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడొక ఇంటర్వ్యూలో "ఆంధ్రప్రభ" విలేకరికి తెలిపారు.

(ఈ ఇంటర్వ్యూలో కొంతభాగాన్ని "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. మిగిలినది నేడు ప్రకటిస్తున్నాము — ఎడిటర్)

శ్రీ సంజీవరెడ్డిగారిలా చెప్పారు:

"మద్యనిషేధం అమలు జరపాలనేది ప్రధాన సిద్ధాంతం. దాని ప్రాతిపదిక లక్ష్యాలకు భంగం కలుగని పక్షంలో చట్టానికి కొన్ని మార్పులు, సవరణలు, సర్దుబాట్లు — ఏవైనా అనండి — అంగీకరించడానికి మాకు అభ్యంతరం లేదు. పరిస్థితి మద్యనిషేధానికి వ్యతిరేకమని ఎవరూ ఎన్నడూ వ్యాఖ్యానించలేదు. [illegible] కాదు.

"మద్యనిషేధం [illegible] ప్రతిపక్షంవారు అందరి [illegible] 30 ఏండ్లనుంచి [illegible] గాంధీజీ ఈ ఉద్యమాన్ని [illegible] తీవ్రంగా [illegible] కాదు.

"మద్యం సేవించుట ప్రవేశపెట్టడంగాని లేక [illegible] తిరిగి ప్రవేశపెట్టడం [illegible] రద్దుచేయడానికే [illegible]" అని ప్రశ్నించగా, "ఒకే పూర్తి ప్రధానమైన పక్షాలలో [illegible] కేవలం సిఫార్సులు మాత్రమే. అందరి సిఫార్సులు తెలిసిన తర్వాతనే వాటిని మేము పరిశీలిస్తాము.

"ఏమైనా ఈ సమస్యపై ప్రభుత్వాన్ని బలపరిచే పక్షాలమధ్య సామరస్య పూర్వకమైన ఒప్పందం కుదరగలదనే విశ్వాసం నాకున్నది. మేము చేసే నిర్ణయాలకు అసెంబ్లీ ఆమోదం సంపాదించడం కూడా ఏమాత్రం కష్టం కాదు" అని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు.

మద్యనిషేధ విచారణ కమిటీ నివేదికను, తర్వాత అందరి సిఫార్సులను అన్నిటిని, కొన్నిటిని ఆమోదించడానికి, తోసిపుచ్చడానికి కూడా మంత్రివర్గానికి అధికారం కలదని శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టం చేశారు. అసలు పరిశీలన లేకుండా నివేదికలోని సిఫార్సులను తోసిపుచ్చడానికి వీలులేదని కూడా అన్నారు.

ఇండస్ట్రియల్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను చెన్నపురిలో ఏర్పాటుచేయాలని సూచన

మద్రాసు, ఫిబ్రవరి 18 — ఇండస్ట్రియల్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను మద్రాసులో స్థాపించాలని సూచిస్తూ ఆంధ్ర వాణిజ్యమండలివారు కార్మికమంత్రికి ఒక లేఖ వ్రాశారు.

మద్రాసు, మైసూరు, ఆంధ్ర, హైదరాబాద్, తిరువాన్కూరు-కొచ్చిన్ రాష్ట్రాలకు సంబంధించిన కార్మిక తగాదాల సందర్భంలో ఈ ఒకేసారి ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకొనవలసి ఉందని, దీనిని మద్రాసులో ఏర్పాటు చేయడంవల్ల దక్షిణ భారతదేశంలోని పారిశ్రామిక వేత్తలకు చాలా సులభంగా ఉంటుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం బొంబాయి, కలకత్తా నగరాలలో ప్రత్యేకంగా అప్పిలేటు ట్రిబ్యునల్సు కలవు. మద్రాసుతో సహా, దక్షిణ రాష్ట్రాలు లక్నోలోని అప్పిలేటు ట్రిబ్యునల్ అధికారంకింద ఉన్నాయి.

చెన్నపురిలో సేవింగ్సు ఉద్యమం

మద్రాసు, ఫిబ్రవరి 18 — మద్రాసులో నేషనల్ సేవింగ్సు ఉద్యమ కార్యకర్తలకు తగిన సలహాలు ఇచ్చే నిమిత్తం రీజనల్ సేవింగ్సు ఆఫీసరు ఒక స్థానిక కమిటీ నియమించారు. ఈ కమిటీకి కార్యదర్శినిగా శ్రీమతి ఆర్. లీలావతిగారు ఎన్నుకొనబడ్డారు.

ఈ కమిటీలో ఆంధ్ర పోలీస్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం, ఇన్‌కంటాక్సు కమిషనర్ శ్రీ [illegible] కూడా ఉన్నారు. కమిటీలో మొత్తం 19 మంది సభ్యులు ఉన్నారు. మద్రాసు రాష్ట్ర సేవింగ్సు కమిటీ [illegible] అవసరం లేదు.

బొంబాయి మహానగరంలో కార్మిక వివాదాలను పరిష్కరించే సమస్యను పరిశీలించడానికి [illegible] బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ చట్టాన్ని సవరించడానికి బొంబాయి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

విమానంలో [illegible] చేరే ముందు [illegible] స్పెయినులో [illegible] నుంచి బయటికి రాకుండా కట్టుదిట్టం చేయబడింది.

బర్మాలో ఉక్కు మిల్లు స్థాపనకు కృషి

ప్రధాని థాకిన్ నూ ప్రకటన

రంగూన్, ఫిబ్రవరి 17 — బర్మాలో కంటకే ఒక స్టీల్ రోలింగ్ మిల్లు, జాపు శాల, కాగితం యంత్రాగారాల స్థాపనకు విశేష ప్రాధాన్యం ఇవ్వబడాలని బర్మా ప్రధాని థాకిన్ నూ ఆర్థిక అభివృద్ధి సంఘం సమావేశంలో సూచించాడు.

దేశంలో తుక్కు ఇనుము అంతా సేకరించబడుతున్నది. ఇక ఎక్కడికీ ఎగుమతి చేయరాదని ప్రభుత్వం నిషేధించింది కూడా.

కిందటి పార్లమెంట్ సమావేశంలో ప్రతిపాదించబడినప్పటికీ కాలహరణ కారణానికి గురి అయిన కేరీ వేతనాల బిల్లును తిరిగి పార్లమెంట్‌లో ప్రతిపాదించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పార్లమెంట్‌లో శ్రీమతి కోసు కార్మిక పక్షాన సమాధానంగా కార్మిక మంత్రి శ్రీ గిరి గారు అన్నారు.

ఏప్రిల్‌లో జెనీవాలో కొరియా రాజకీయ సభకు విదేశాంగ మంత్రుల సమ్మతి

బెర్లిన్, ఫిబ్రవరి 18—

వచ్చే ఏప్రిల్ 26 వ తేదీని జెనీవాలో కొరియా రాజకీయ సభ జరిపించడానికి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు నేటి తమ తుది సమావేశంలో తీర్మానించారు.

ఇండోచైనాలో శాంతిస్థాపన సమస్యను గురించి చర్చించాలని కూడా వీరు అంగీకరించారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా, చైనీస్ రిపబ్లిక్, ఈ సమస్యలతో సంబంధముగల ఇతర రాజ్యాలు సమావేశానికి ఆహ్వానించబడగలవని విదేశాంగ మంత్రులు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

జెనీవా సమావేశానికి ఏ రాజ్యాన్ని ఆయినా ఆహ్వానించడంవల్ల దానిని రాజకీయంగా గుర్తించినట్లు భావించరాదని విదేశాంగ మంత్రులు అంగీకరించారని తీర్మానం తెలుపుతున్నది.

ఇది బహుశా అమెరికాగాని, ఫ్రాన్సుగాని గుర్తించని చైనీస్ రిపబ్లిక్‌ను ఉద్దేశించి తోస్తున్నది.

1953 నవంబర్ 28 వ తేదీనాటి మిత్రరాజ్యసమితి తీర్మానంప్రకారంగా ఆయుధ విసర్జన సమస్యపై తమ అభిప్రాయాలు తెలుపుకొనగలరని విదేశాంగ మంత్రులు మరొక తీర్మానంలో పేర్కొన్నారు.

23 రోజులపాటు అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగమంత్రులు చర్చలు సాగించారు. వీటిలో పెక్కు సమావేశాలు రహస్యంగా జరిగినవి. ఆస్ట్రియాకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించే సమస్యపైన, జర్మనీని సమైక్యం చెయ్యడం పైన వీరు ఏ నిర్ణయానికి రాలేకపోయారు.

ఆస్ట్రియా సమస్యపై ప్రతిష్టంభన

ఆస్ట్రియా శాంతి ఒడంబడికపై చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడిందని నేటి సమావేశం ప్రారంభమైన 40 నిమిషాలకే ఆస్ట్రియన్ ప్రతినిధివర్గం వియన్నాకు బయలుదేరి వెళ్ళిపోయింది.

"ఇక మా కిక్కడ పనిలేదు మోలటాఫ్ దేనికీ అంగీకరించలేదు" అని ఒక ఆస్ట్రియన్ ప్రతినిధి అన్నారు.

తొమ్మిది సంవత్సరాలుగా ఆస్ట్రియాలో సాగుతున్న ఆక్రమణ ముగియగల తేదీనైనా నిర్ణయించవలసిందని ఆస్ట్రియన్ విదేశాంగమంత్రి డాక్టర్ ఫిగీ కోరాడు.

ఆస్ట్రియన్ ప్రతినిధివర్గం వెళ్ళిపోయిన తర్వాత విదేశాంగమంత్రులు జర్మనీ సమస్యపై చర్చ ప్రారంభించారు. ఆ చర్చలో కూడా ప్రతిష్టంభన ఏర్పడింది.

జర్మనీ సమస్యపై సోవియట్ ప్రతిపాదనలను బలపరుస్తూ 2,00,000 మంది జర్మనులు తూర్పు బెర్లిన్‌లో అంటర్ డెన్ లిండెన్ చౌకులో పెద్ద ప్రదర్శన జరిపిన సమయంలోనే పశ్చిమ బెర్లిన్‌లో జర్మనీ అదేపనిగా విభజించబడి వుండడంపట్ల పశ్చిమ జర్మనీ ప్రజలు పెద్ద అసమ్మతి ప్రదర్శన జరిపారు.

డల్లెస్ ఆశాభావం

అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్ సమావేశానంతరం ఒక ప్రకటన చేస్తూ చర్చలు కొంతవరకు ఫలించినవన్నారు.

"ప్రస్తుతం ఏర్పడివున్న ప్రతిష్టంభన చిరకాలంగా వుండబోదని మేము ఆశిస్తున్నాము. జర్మన్ ప్రజలు గాని, ఆస్ట్రియా ప్రజలుగాని నిరాశపడవలసిన పనిలేదని విశ్వసిస్తున్నాను. జెనీవాలో కొరియా సభపై విదేశాంగ మంత్రులు చేసిన నిర్ణయం ఈ సమస్యతో సంబంధంగల యితర రాజ్యాలకు కూడా ఆమోదయోగ్యం కాగలదని మేము విశ్వసిస్తున్నాము. చైనీస్ రిపబ్లిక్‌కు ఇష్టమైతే ఇండోచైనాలోని సమస్యపై జెనీవాలో చర్చించబడగలదు" అని మిస్టర్ డల్లెస్ అన్నారు.

తూర్పు, పశ్చిమ జర్మనీల సంబంధాలు

ఈడెన్ కొత్త ప్రణాళిక

బెర్లిన్, ఫిబ్రవరి 18—మొత్తం జర్మనీలో పరిమితంగా స్వేచ్ఛాయుతమైన రవాణా ఆంగీకరించటంద్వారా తూర్పు, పశ్చిమ జర్మనీల మధ్య సంబంధాలు నెలకొల్పడానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ నేటి తుది సమావేశంలో ఒక ఏడు సూత్రాత్మకమైన ప్రణాళికను ప్రతిపాదించారు.

ఉభయ జర్మనీల మధ్య రవాణా, రాకపోకల సౌకర్యాలు ఏర్పడడానికి అవకాశమిచ్చే యీ ప్రతిపాదనలను బెర్లిన్‌లోని నాలుగు రాజ్యాల హైకమిషనరులు పరిశీలించాలని, లోగడ అమలులో వుండే సమాచార పత్రాలను తిరిగి ఇవ్వాలని తోమ్ముదగ్గర రవాణాకు సౌకర్యాలను కల్పించాలని, వాణిజ్యానికి, పరిశ్రమలకు సహాయాలు అందించాలని మిస్టర్ ఈడెన్ అన్నారు.

ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల పెంపుకు మిస్టర్ మోలటాఫ్ చిన్న మార్పులతో ఈ పథకం ఏర్పాటుకు అంగీకరించారు. ఉభయ జర్మనీల ఒడంబడికకు అంగీకారమని ఆయన అన్నారు.

ఆయన జర్మనీ సమస్యలకే వుంటగల ఈ పథకం ఏర్పాటుపై మోలటాఫ్ చేసిన ప్రతిపాదన పరిశీలించబడవలసినదని అని, అవసరమైతే సమావేశ విరామకాలంలో ఆయన అన్నారు.

కొరియా రాజకీయ సభకు ఆహ్వానం...

అబడాన్ పెట్రోల్ పరిశ్రమ కేంద్రం

బ్రిటిష్ విలేకరుల సందర్శన

అబడాన్, ఫిబ్రవరి 17—ఇరాన్ ప్రభుత్వం పర్యవేక్షణలో అబడాన్ రాజ్యం స్వాధీనం చేసుకున్న తరువాత తొలిసారిగా బ్రిటిష్ విలేకరులు అబడాన్ పెట్రోలు శుద్ధి కర్మాగారాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ కర్మాగారం చాలా చక్కగా వున్నదని, ఒక ఏడాదిలో 100 లక్షల టన్నుల పెట్రోలు ఉత్పత్తి చేయవచ్చునని ఒక అమెరికన్ నిపుణుడు అన్నాడు.

బ్రిటిషు వారు వెళ్ళినప్పుడు ఏ పరిస్థితిలో ఉన్నదో ఇప్పుడు అదే పరిస్థితిలో ఉన్నదని బ్రిటిష్ పెట్రోలు నిపుణుడు అన్నాడు.

వీరు అందరూ ఈ కర్మాగారాన్ని పరిశీలిస్తున్నప్పుడు ఒక కార్మికుడు కొన్ని కమ్యూనిస్టు కరపత్రాలను వారికి అందించాడు.

ఇప్పుడు ఈ కర్మాగారాన్ని నడపాలంటే అందుకు ముఖ్యంగా కావలసింది ఎగుమతి సాంకేతిక నిపుణులు వీరు దొరకడమే పెద్ద కష్టంగా వుంది.

పర్షియాకు బ్రిటిష్ రైల్వే ఇంజన్లు

లండన్, ఫిబ్రవరి 16—పర్షియాకు 24 రైల్వే ఇంజన్లు అమ్మడానికి బ్రిటన్ నేడు ఒక ఒడంబడిక కుదుర్చుకుంది.

విద్యుచ్ఛక్తి మీద నూటికి ఇరవై అయిదు పన్నులు పన్ చార్జి వేయడానికి ప్రభుత్వం నిర్ణయించినందుకు నిరసనగా లక్నోలోని వర్తక సంస్థల వారందరూ సోమవారం సాయంత్రం 5 గంటలకే దుకాణాలు మూసి హర్తాల్ జరిపారు. సినిమాలు, నాటకాలు, ఇతర వినోద ప్రదర్శనాలు కూడా నిలిపి వేయబడినవి.

అణుశక్తి రహస్యాలపై నిర్బంధాల సడలింపు

—ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 17—

పరమాణుశక్తి ఉత్పత్తి, వినియోగాల విషయంలో అమెరికా ప్రభుత్వం, దాని మిత్రరాజ్యాలు అమెరికన్ పరిశ్రమల నాటి శ్రామిక సంస్థలు ఇతోధిక పరస్పర సహకారంతో కృషి చేయడానికి అనుమతించవలసిందిగా ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ నేడు కాంగ్రెసును కోరాడు.

కాంగ్రెసుకు నేడు ప్రత్యేకంగా పంపిన ఒక సందేశంలో 1946 వ సంవత్సరపు మెక్ మాహన్ పరమాణుశక్తి చట్టం తగు విధంగా సవరించబడాలని సూచిస్తూ, పరమాణుశక్తి ఉత్పాదక ద్రవ్యాలను పారిశ్రామిక పరిశోధక వినియోగాలకై మిత్రరాజ్యాలకు సరఫరా చేయడానికి అనుమతి నివ్వవలసిందిగా కూడా ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ కాంగ్రెసును కోరాడు.

(ప్రస్తుతం అమలులో వున్న మెక్ మాహన్ చట్టం పరమాణుశక్తి ఉత్పత్తి వినియోగాల రహస్యాలను అమెరికా ప్రభుత్వం అన్యదేశాల ప్రభుత్వాలకు వెల్లడి చేయరాదని నిర్బంధం విధించడమే కాకుండా, అమెరికన్ ప్రయివేటు పారిశ్రామిక సంస్థలు పరమాణుశక్తి ఉత్పాదక ద్రవ్యాలను నిల్వ చేయరాదని, అవి వాటిని వినియోగించరాదని సమగ్రం నిషేధిస్తున్నది.

ఈ క్రింది విషయాలలో ప్రభుత్వానికి కాంగ్రెస్ అధికారమివ్వాలని ప్రెసిడెంట్ నేడు కోరాడు. అవి: (1) సైనికరంగంలో, యాటం ఆయుధాల వినియోగానికి సంబంధించి తమకు తెలిసిన రహస్యాలను అమెరికా, దాని మిత్రరాజ్యాలు పరస్పరం తెలియజేసుకోవడం; (2) పారిశ్రామిక రంగంలో, పారిశ్రామిక పరిశోధక వినియోగాలకై చాలినంతగా పరమాణుశక్తి ఉత్పాదక ద్రవ్యాలను మిత్రరాజ్యాలకు సరఫరా చేయడం; (3) విదేశాలలో పరమాణుశక్తి ఉత్పాదక ద్రవ్యాలను ఉత్పత్తి చేసే అమెరికన్ పౌరులపై నిర్బంధాలను సడలించడం; (4) పరమాణుశక్తి సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ చేసి, దానిని పరస్పరం అందజేసుకోడానికి సముచితమైన మార్గాలను అనుసరించడం; (5) యాటమిక్ రియాక్టర్లను, పరమాణుశక్తి ఉత్పాదక ద్రవ్యాలను తమవద్ద వుంచుకొని వాటిని అభివృద్ధిపరచడానికి అమెరికన్ పారిశ్రామిక సంస్థలకు అనుమతిని ప్రసాదించడం.

ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ తన సందేశంలో ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"1946 వరకు పరమాణుశక్తి ఆయుధాల ఉత్పత్తి వినియోగాలు ఒక్క అమెరికాకు మాత్రమే తెలుసు. ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. పరమాణుశక్తి శాస్త్ర పరిశోధనలు ఇతర దేశాలలో కూడా ఇప్పుడు విశేషంగా అభివృద్ధి పొందాయి. అంతేకాదు. 1946 తరవాత మన ఆయుధ కర్మాగారాలలోనే ఎన్నో కొత్త రకం అధికతరశక్తి గల యాటం ఆయుధాలు నిర్మించబడ్డాయి. పైగా యాటం బాంబులకంటె అనేకరెట్లు విధ్వంసకరమైన హైడ్రోజన్ బాంబులు కూడా నిర్మించబడుతున్నవి.

"ఇటీవల పరమాణుశక్తితో నడపబడే జలాంతర్గామి నిర్మించబడడంతో ఈ శక్తి తక్కిన నౌకలను కూడా వినియోగించబడే అవకాశం లభించింది. ఇప్పుడు జరుగుతున్న పరిశోధనల ఫలితంగా పరమాణుశక్తి శాంతికాల పారిశ్రామిక ప్రయోజనాలకు కూడా వినియోగించబడవచ్చునని తేలింది.

"కనుక, 1946 లో పరమాణుశక్తి రహస్యాలు ఒక్క అమెరికాకు మాత్రమే తెలిసిన రోజులలో విధించబడిన నిర్బంధాలను, ఆ శాస్త్రంలో విజ్ఞానం విపరీతంగా అభివృద్ధి చెందిన 1954 లో సవరింపజేయడం సరికాబోదు.

"అంతేకాదు, ఈ నిర్బంధాలు అమెరికా ప్రజలకు, దాని మిత్రరాజ్యాల ప్రజలకు లాభదాయకంగా పరమాణుశక్తి వినియోగించబడడానికి ప్రతిబంధకంగా పరిణమిస్తున్నవి కూడా. అందుచేతనే ఈ నిర్బంధాలు సడలించబడాలని సిఫారసు చేస్తున్నాను. మెక్ మాహన్ చట్టం తగువిధంగా సవరించబడాలని సూచిస్తున్నాను."

అమెరికన్ హైడ్రోజన్ బాంబు విధ్వంసకశక్తి

సముద్రం అడుగున మైలు వెడల్పున 175 అడుగుల లోతున పెద్దగొయ్యి ఏర్పడిందట

చికాగో, ఫిబ్రవరి 17—అమెరికా వద్ద అని 1952 లో పాటవాన్ని పరీక్షించిన హైడ్రోజన్ బాంబుకంటె గాడా అత్యధిక శక్తిమంతమైన హైడ్రోజన్ ఆయుధాల పురోభంలో ఆశ్చర్యమేమీలేదని అమెరికా కాంగ్రెసు చెందిన పరమాణుశక్తి సంఘ అధ్యక్షుడు మిస్టర్ డబ్ల్యు. స్టెర్లింగ్ కోల్ నేడిక్కడ సూచించాడు.

1952 లో పరీక్షార్థం ప్రయోగించబడిన హైడ్రోజన్ బాంబు విధ్వంసక శక్తి వివరాలు తొలిసారిగా వెల్లడిస్తూ ఆయన ఇలా అన్నాడు:

"1952 లో హైడ్రోజన్ బాంబు ప్రేల్చబడిన ఎలివెలాబ్ అటోల్ దీవి నామరూపాలు లేకుండా పూర్తిగా విధ్వంసమైపోయింది. బాంబు ప్రేలుడు ఫలితంగా అక్కడ పసిఫిక్ మహాసముద్రం అడుగు భాగంలో ఒక మైలు వ్యాసంతో 175 అడుగుల లోతుగా ఒక బ్రహ్మాండమైన గొయ్యి ఏర్పడింది.

"ఇప్పుడు అమెరికావద్ద అనేక రకాల యాటం ఆయుధాలు కలవు. హిరోషిమా... బాంబు కంటె 25 రెట్లు విధ్వంసకశక్తి కలిగివున్నది... ఆయుధాల ప్రయోగించినట్లయితే, అవి ... సమస్త ఆస్తి ... నేలమట్టమైపోతాయి."

ప్రస్తుతం అమెరికాలో గత పది సంవత్సరాలుగా అమలులో వున్న గ్యాసు రేషనింగ్ ఈ మార్చి నుండి తీసివేయబడునని తెలియుచున్నది. ఇంకా విద్యుచ్ఛక్తి రేషనింగ్ కూడా ... ఎప్పుడు తీసి వేయబడునది ఇంకా ఏ విషయమైనది చెప్పలేదు.

నేపాల్ కొత్త మంత్రివర్గం

మాతృకా ప్రసాద్ ప్రధానిగా ఏడుగురు సభ్యులతో ఏర్పాటు

ఖట్మండూ, ఫిబ్రవరి 18—

నేపాల్‌లో శ్రీ మాతృకాప్రసాద్ కోయిరాలా ప్రధానమంత్రిగా ఏడుగురు సభ్యులు గల మంత్రివర్గాన్ని నిర్మిస్తూ నేడు త్రిభువన్ రాజు ఒక ప్రకటన చేశారు.

నూతన మంత్రివర్గ సభ్యులు వీరు: శ్రీ మాతృకాప్రసాద్ కోయిరాలా (ప్రధాని), శ్రీయుతులు హరిశ్ సంషేర్, నారదముని తులంగ్, కెజర సంషేర్, దిల్లిరమణ్ రెగ్మీ, తంకాప్రసాద్, భద్రకాళ్ మిశ్రా గార్లు ఇతర మంత్రులు.

నేపాల్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపన తృతీయ వార్షికోత్సవ సందర్భంలో నేడు నేపాల్ రేడియో కేంద్రం నుంచి మాట్లాడుతూ, వ్యక్తి లాభాలను, మతాతత్వాలను మరిచిపోయి దేశాభివృద్ధికై కృషి చేయవలసిందిగా ప్రజలందరికీ త్రిభువన్ రాజా విజ్ఞప్తి చేశారు.

దేశాన్ని అనేక కష్టాలు ఎదుర్కొనివున్న నేడు కూడా వివిధ వర్గాల మధ్య ఐకమత్యం కుదరకుండం కష్టమైనందుకు ఆయన ఎంతో విచారాన్ని వెలిబుచ్చారు. చిన్న చిన్న పేచీలతో పెద్ద పెద్ద సమస్యలను నిర్లక్ష్యం చెయ్యడం ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. తన ప్రధానమంత్రి, ఇతర అధికారులు ఎంత ప్రయత్నించినా రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జరపడం ఇంతవరకు సాధ్యం కానే లేదన్నారు.

సలహా శాసనసభ అయినా ఎన్నో లోపాల వల్ల పనిచెయ్యలేక పోయిందని, ప్రత్యేక పరిస్థితులలో దానిని రద్దు చేయవలసివచ్చిందని అంటూ, తిరిగి రెండవ సలహా శాసనసభను నేను నిర్మించాలనుకొన్నాను, కాని, అది ఈ నియమం వరకు సాధ్యపడనే లేదని ఆయన చెలడించారు.

విశ్వాసంతో ముందుకు సాగిపోవడానికి ఈ శుభ సమయంలో మనమంతా దీక్ష గైకొనాలన్నారు. నేను దేశంలో గల అస్థిరత్వం, అయోమయ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగితే దేశం అనేక ప్రమాదాలకు లోను కావలసి వస్తుందన్నారు.

వీలైనంత త్వరలో ఎన్నికలు జరిపాలని తాను తీవ్రంగా వాంఛిస్తున్నానని, ఇంతవరకు తన వాంఛ నెరవేరలేదని అంటూ, ఈ విషయంలో పని కొనసాగుతున్నదని, వోటర్ల జాబితాలు చాలవరకు పూర్తి కావచ్చాయని ఆయన ప్రకటించాడు. పరిస్థితులు అనుకూలిస్తే త్వరలోనే ఎన్నికలు జరుగగలవన్నారు.

ప్రజాస్వామిక విధానం అమలు పరచబడే ఈ మూడేళ్ళలోను తాను సాధించిన విజయాలను సమీక్షించి, ప్రజల ప్రాథమిక హక్కుల రక్షణకు ఒకచట్టం తయారౌతున్నదని, అది త్వరలోనే అమలులోకి రాగలదని ఆయన అన్నాడు.

విక్రమశకం 2,007 సంవత్సరంలో (క్రీస్తుశకం 1950-51) వరకు శిక్షలు పడ్డ ఖైదీలకు శిక్ష తగ్గింపు జరుగగలదని త్రిభువన్ రాజా ప్రకటించారు.

గోల్డుకోస్టుకు సంపూర్ణ స్వాతంత్ర్యం

అమెరికన్ ప్రతినిధి ఆశాభావం

న్యూయార్క్, ఫిబ్రవరి 16—వచ్చే రెండు మూడు సంవత్సరాలలో మొత్తం గోల్డుకోస్టు అంతా పూర్తిగా స్వాతంత్ర్యం పొందగలదనే ఆశను ఎవరి సందేహం లేదని ... అమెరికా ప్రతినిధి మిస్టర్ మేసన్స్ నేడు ప్రకటించాడు.

గోల్డుకోస్టులో బ్రిటిష్ పరిపాలన ... సంఘంలో ... వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ ... ప్రకటన ...

తూర్పు బెంగాల్‌లో ప్రతిపక్ష పత్రిక మేనేజరు అరెస్టు

కలకత్తా, ఫిబ్రవరి 17—పాకిస్తాన్ ప్రభుత్వం ... "మిల్లత్" అనే పత్రిక ... మేనేజరును, ఆ పత్రిక ... తూర్పు బెంగాల్ ప్రజారక్షణ చట్టం క్రింద పోలీసులు నేడు అరెస్టు చేశారు. ... కాని ఆయన అరెస్టుకు కారణాలు ... బయటపెట్టలేదు.

ఈ పత్రిక యజమాని ... సాక్ యుస్లింలీగ్ కార్యదర్శి మిస్టర్ యూసఫ్ అలీ చౌదరి.

ఆయనను కంపెనీ ... ... లీగ్ నుండి బహిష్కరించారు.

పాక్-ఫ్రాన్సు వాణిజ్య ఒడంబడిక

ప్రెసిడెంట్ ...

బ్రిటన్ రక్షణ వ్యయం పెరుగుదల

సాయుధ బలాలకు యాటం ఆయుధాల సరఫరా

లండన్, ఫిబ్రవరి 18—బ్రిటన్ 1954-55 సంవత్సరంలో రక్షణ కార్యక్రమం క్రింద 16,37,00,000 పౌండ్లు మొత్తాన్ని వినియోగించదలచినట్లు నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

ఈ మొత్తం క్రిందటి సంవత్సరం వ్యయం కంటే కొంచెం ఇంచుమించుగా 30,00,000 పౌండ్లు ఎక్కువ.

బ్రిటిష్ రక్షణశాఖ వ్యయంపై నేడు ప్రకటించబడిన పాలసీలో ఇక్కడలాలో, 1954-55 లో బ్రిటిష్ సాయుధ బలాల సంఖ్య 8,44,300 కు (క్రితటి సంఖ్యకంటె 11,000 తక్కువ) తగ్గించ బడగలదని వివరించబడింది.

నేటి ప్రకటనలో ఇంకా క్రింది వివరాలు కలవు:

"బ్రిటన్ యాటం ఆయుధాలను నిర్మిస్తున్నది. వాటిని సాయుధ బలాలకు సప్లయి చేయడం కూడా అప్పుడే ప్రారంభమైంది.

"రేడియో తరంగ చోదితములైన రాకెట్ బాంబుల నిర్మాణం అత్యంత ఆధునిక పద్ధతులపై కొనసాగుతున్నది.

"రాయల్ విమానదళం అభివృద్ధికి ఇతోధిక ప్రాముఖ్యం యివ్వబడగలదు."

నీలాజ్‌లోని అమెరికన్ మిషన్ ఆసుపత్రికి ఈ సంవత్సరం రజతోత్సవం జరుగుతున్నది. దానికి ఇండియా ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అధ్యక్షత వహించగలరు.

అస్సాం రక్షణ ప్రాధాన్యం

ప్రెసిడెంట్ ఉపోద్ఘాత

మద్రాసు, ఫిబ్రవరి 17—చైనా, బర్మా, పాకిస్తాన్‌లు చుట్టూకంటికి పరివేష్టమైన అస్సాం రక్షణశక్తిని ఆ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేయాలని, ప్రజలు శాంతియుతంగా జీవిస్తూ సమైక్యంగా వ్యవహరించాలని ప్రెసిడెంట్ హెచ్చరించారు.

తరువాత పాయలు ఇప్పుడు స్వాగతానికి ధన్యవాదాలు సమర్పించి, అస్సాం అడవులను కొత్తం ప్వారా కనిపెట్టే వుంతకలదని కూడా ప్రెసిడెంట్ హామీ యిచ్చారు.

పాక్-ఫ్రాన్సు వాణిజ్య ఒడంబడిక

కరాచీలో రాయబారాలు

కరాచీ, ఫిబ్రవరి 18—పాకిస్తాన్, ఫ్రాన్సులమధ్య వాణిజ్య ఒడంబడిక విషయమై ఉభయదేశాల ప్రతినిధులమధ్య నేడు ఇక్కడ చర్చలు ప్రారంభమైనవి.

గత డిసెంబర్‌లో గడువు పూర్తియైన ఒడంబడికను పునరుద్ధరించడానికై ఈ చర్చలు సాగుతున్నవి.

సాంబల్‌పూర్ వద్ద మహానదిపై రైలు రోడ్డు బ్రిడ్జి నిర్మాణం గురించి దర్యాప్తు జరిపిన సంఘం ఇందుకు 68,75,184 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేసింది.

సంగ్రహ ప్రకటనలు

మెకానిక్ కావలెను

అండర్‌వుడ్ తత్సంబంధమైన టైపు రైటర్లను రిపేరు చేయుటకు అనుభవంగల మెకానిక్కుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము అర్హతను అనుసరించి ఇవ్వబడును. వివరములకు:

తంగిరాల అండ్ కంపెనీ,
అండర్‌వుడ్ టైప్‌రైటర్లకు ఏజంట్లు,
కొత్తపేట, విజయవాడ-2.

అమ్మకము

రతల్, స్క్రాప్ బెరె, డ్యూయిల్, లిస్టరు, పెట్టరు, డిస్లను, స్టైగరు, మరియు ఇతర డీజిలు ఆయిలు ఇంజనుల యొక్క అవసర విడి భాగములు, మరియు ఫ్యూయల్ పంపు ప్రథమ భాగాలు ఎక్స్-స్టాకు నుండి సరసమైన ధరలకు దొరకును. సంప్రదించండి: రజనీకాంత్ యస్. మెహతా, 303, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జుడికేచర్
ఓ. పి. నెం. 388 ఆఫ్ 1953
1913 ఇండియన్ కంపెనీస్ ఆక్టు విషయములోను
ఆదర్శ ఎక్స్‌పోర్ట్సు అండ్ ఇంపోర్ట్సు లిమిటెడ్ (and Reduced) గూడూరు నెల్లూరు జిల్లా విషయములోను

ఇందుమూలమున తెలియపరచున దేమనగా, కంపెనీ మూలధనం రు. 3,00,000/- లు 20,000/- లకు తగ్గించే తీర్మానాన్ని ధృవపరచవలసినదిగా 29-10-53 తేదీని మద్రాసు హైకోర్టు ఆఫ్ జుడికేచరులో దాఖలు చేయబడిన పిటీషను 1-3-54 తేదీ ఛేంబర్సులో కోర్టు జరుపు గౌII శ్రీ జస్టీసు ... శ్రీ కే. రామస్వామి గౌండర్ ఎదుట విచారింపబడుటకు లైన్ చెయ్యబడింది.

పి. రామచంద్రారెడ్డి,
ఎం. రామలింగారెడ్డి,
కంపెనీ తరపు అడ్వకేట్లు.

నోటీసు

మున్సిపల్ అకౌంటు కోడు
నిబంధన 177 క్రింద
మెంబర్లు, కాకినాడ, మున్సిపాలిటీ వారి నోటిఫికేషను

కాకినాడ మున్సిపల్ కౌన్సిలువారి కార్యనిర్వాహక అధికారిచే 1954-55 సంవత్సరముకు మార్కెట్లలోను, బంకులు, మరియు బస్సులు నిలువు ప్రవేశములలోను రేళ్ళ రసీదులను ... వసూలు చేసుకొను హక్కులను 8-3-54 తేదీ ఉదయము 8 గంటల నుండి, దరిమిలా రోజులలోను, కొన్ని అవసరమైతే ఇతర కంట్రాక్టు కమిటీచేగాని ధృవపరచుటకు లోబడి, కాకినాడ మున్సిపల్ ఆఫీసులో బహిరంగ వేలము వేయబడును. పాటలు పాడదలచినవారు డిపాజిటు తహశీల్దారు హాజరుకు తగ్గని అధికారివద్ద సాల్వెన్సీ సర్టిఫికేటును 3 రోజులకు ముందుగా దాఖలు చేయవలెను. వేలము పాటలు పాడువారు పాటలు పాడుటకు ముందు డిపాజిటు సొమ్మును చెల్లించవలెను. కాకినాడ మున్సిపల్ ఆఫీసు పని వేళలలో వేలముల షరతులు, ఇతరవివరములను మున్సిపల్ ఆఫీసులో చూడవచ్చును. లేక ముందుగా వ్రాసి పొందవచ్చును.

మున్సిపల్ ఆఫీసు,
కాకినాడ.
తేది. 6-2-54

యన్. సుబ్బారావు,
కమీషనర్, కాకినాడ మున్సిపాలిటీ.

ప్రకటన

మర్ఫీ రేడియోలు

రేడియోలు రిపేర్లు ... ఇప్పుడు గాని. డెల్టా వాయిదాల మీద గానీ పేటిలో మా వద్ద లభించును, వారికి మా సర్వీసు ...

శ్రీ ఓ ఫోన్ కంపెనీ,
(రిమెంబర్ పేట, సెంట్రల్ లిబ్రరీ ... 3.

టెండరు నోటీసు

శ్రీకాకుళం హైవేసు కోడు 1954-55 సంవత్సరపు మెయింటెనెన్సు పనులు పూర్తి చేసే నిమిత్తం 11-3-54 తేదీ ఉ. 11-0 గంటల నుండి సా. 4-0 గంటలవరకు సీలు వేసిన టెండర్లు శ్రీకాకుళం హైవేసు డివిజనల్ ఇంజనీరువారి వలన వారి ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లకు సంబంధించిన ఫారములు, మరియు ఇతర వివరములు కావలసినవారు 5-3-54 తేదీ లగాయితు శ్రీ డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసు మేనేజరు గారికి ఒక్కొక్క పనికి డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసు నోటీసు బోర్డులో తెలిపిన డబ్బు (టపాల్ తరాం కట్టి, దరఖాస్తు చేసిన యెడల టెండరు ఫారములు పొందవచ్చును. పైన ఉదహరించిన ప్రకారము పైకము "హైవేసు III రెమిటెన్సు"కు కట్టవలెను.

(సం.) ఎన్. శేషగిరిరావు,
డివిజనల్ ఇంజనీరు హైవేసు, శ్రీకాకుళం.

1954-55 సం. డిస్ట్రిక్టు బోర్డు రోడ్డు ఎంపిక పనులకు కృష్ణాజిల్లా హైవేసు డివిజనల్ ఇంజనీయరు గారిచే 4-3-54 తేదీ సాయంత్రం 3 గం. ల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. టెండర్లు 3-15 గంటలకు సై తేదీని తెరువబడును.

డిపాజిటు కలవాని జతపర్చని టెండరు నిరాకరింపబడును. బ్యాంకు చెక్కులు గాని, నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు గాని జతపర్చకూడదు. టెండర్లతో యినకంటాక్సు సర్టిఫికెట్లు పెట్టవలెను.

టెండరు ఫారంలు ఖరీదు చెల్లించి, బిలుకలపూడి డివిజను ఆఫీసులో ఆఫీసు పని కాలములో 1-3-54 నుండి 4-3-54 తేదీ సా. 2 గం. వరకు పొందవచ్చును.

(సం.) ఏ. ఆర్. సత్యనారాయణరావు,
డివిజనల్ యింజనీరు హైవేసు, కృష్ణా,
బిలుకలపూడి, 18-2-54.

డివిజనల్ యింజనీయర్సు ఆఫీసు,
పెన్నారు డెల్టా డివిజన్, నెల్లూరు.

పెన్నారు డెల్టా డివిజనల్ యింజనీయరు వారి ఆఫీసు వద్ద 12-3-54 తేది సా. 4 గం. వరకు యీ దిగువ ఉదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

2 టెండర్లకు కావలసిన పత్రాలు ముద్రిత ఫారములు సదరు ఆఫీసు మేనేజరు గారివద్ద నెం. 1 గం రు. 1-1-3 చొII 1-3-54 తేది నుండి 11-3-54 తేది వరకు విక్రయించబడును.

పని (1) మదరాసు-కలకత్తా రోడ్డు 110/0 మైలు నుండి 112/4 మైలు వరకు కోవూరు బెపాస్ రోడ్డు వేయుటకు — ధరావతు పైకము రు. 2,425.

2 పై ఉదహరించిన రోడ్డులో కల్వర్టులు (Culverts) కట్టుట

(ఎ) ఆర్. సి. స్లాబ్ కల్వర్టులు (R. C. Slab Culverts) నెం. 4 న్ను

(బి) హ్యూమ్ పైప్ కల్వర్టులు (Hume Pipe Culverts(— 11 ధరావతు పైకము రు. 1,115/-

డివిజనల్ యింజనీరు (హైవేస్), పెన్నారు డెల్టా డివిజన్, నెల్లూరు.

ప్రకటన

బాపట్ల మునిసిపాలిటీ

1954-55 సం. వకు బాపట్ల మునిసిపల్ పరిపాలనలోని ఈ దిగువ ఉదహరించిన హక్కులను వేలం వేయుటకు 1-3-54 సోమవారము మధ్యాహ్నము 12 గంటల నుండి మునిసిపల్ ఆఫీసులో కమీషనరు గారిచే బహిరంగముగ వేలము వేయబడును పాటదారులు, యితర వివరములు మునిసిపల్ ఆఫీసు పనిదినముల కాలములో అడిగి తెలిసికొనవచ్చును.

1 కూరగాయలు, పండ్ల మార్కెట్టు
2 వారపు మార్కెట్టు
3 జంతువధ శాలలు
4 చేపల మార్కెట్టు
5 మోటారు స్టాండు
6 జట్కా మరియు ఎడ్లబండ్ల స్టాండు

(సం.) యన్. వి. జగన్నాథరావు
కమీషనరు
మునిసిపల్ ఆఫీసు, బాపట్ల, 14-2-54

బెర్లిన్ సభలలో విజయ మెవరిది?

"ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేకరి ఫిబ్రవరి 17—బెర్లిన్ సభ ముగింపుకు సమావేశంతో ముగియనుంది. అది పూర్తికాగానే విదేశాంగ మంత్రులు వెళ్ళిపోతారు. ఈ పెద్దలపై నిరర్థక కాముల నిర్ణయం ఏర్పడింది గా వుంటాడగలదు. ఈ సమాలోచనలలో విజయం మెవరిది?

విశ్వాసం సాధించిన కృషిలో ముఖ్య సంఘటనగా పేర్కొనవచ్చునని, ఫ్రాన్సు వాదనాన్ని మెరుగు పరిచినందుకు దీనిలో తొలిగెలుపు దక్కిందని మిస్టర్ ఈడెన్ అన్నాడు.

విభాగాలు వేరుగా వున్నా ఒకటిగా కాలేదని, ఇండోచైనా సమస్యా ఉత్తరంతో రాజీకి కూడా అవకాశం కలగవచ్చునని అన్నాడు.

ఆక్రమిత పాశ్చాత్య రాజ్యాలకే అనుకూలంగా వున్నవి.

మూడు పాశ్చాత్యరాజ్యాల విదేశాంగ మంత్రులు అత్యంత సమైక్యంతో వ్యవహరించారని, తమకు అభిప్రాయభేదాలు లేవని స్పష్టంగా చెప్పుకొన్నారు. ఇక తరువాత ... యే నిర్ణయించవలసి వుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

చర్చిల్ వ్యాఖ్య

లండన్, ఫిబ్రవరి 18—బెర్లిన్ సమావేశంవల్ల మేలు కలిగిందని నే చెప్పగలను అని, బ్రిటిష్ విదేశాంగ మంత్రి ... అదనంగా దేశ ... ప్రధాని ... చర్చిల్ నేడు అన్నాడు.

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

మేనేజింగు ఏజెంట్లు

ది సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్.,

మద్రాసు / మలయా

సర్వీసు

S. S. "జలగోపాల్"

షెడ్యూలు 1954 మార్చి 3 వ వారం ప్రాంతంలో మద్రాసునుండి నాగపట్టణం మీదుగా మలయా పోర్టులకు ప్రయాణం చేయనున్నది.

సరిగా స్టీమరు ఎప్పుడు బయలుదేరునది త్వరలో ప్రకటించబడును.

ఏజంట్లు:

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 టెలిఫోన్: నెం. 4972/3

ఆంధ్రదేశంలో అన్ని ప్రాంతాల యందును సేల్సు డిపోలు గలవు.

శ్రేష్ఠమైనది—గ్యారంటీ గలది

రోజా పుష్పం

మార్కు

అగ్గిపెట్టెలనే

కొనండి.

తయారు చేయువారు:

1. పాప్ ది కింగ్ మాచ్ ఫ్యాక్టరీ, కోయిల్‌పట్టి.

2. ది ఈస్టు ఇండియా మాచ్ ఫ్యాక్టరీ, కోయిల్‌పట్టి.

మీ పిల్లలు త్వరగానే అలసిపోతారా?

సాధారణమైన ఆరోగ్యముగల బిడ్డలు, వయసొస్తే ఆడుకోవాలంటే చాలా ఉత్సాహపడుతారు అయితే ఉండువలన వారి శక్తి యెంతో త్వరగా తగ్గిపోతుంది. సాధారణ ఆహారముద్వారా పిల్లలు ప్రతిదినము పోగొట్టుకొను శక్తి లభ్యంకాదు. వీరికి వయసుకుతగిన శరీర మానసిక అభివృద్ధి కలుగదు. పిల్లలు మాంద్యంగా లేక చిరాకుగా వుండే వారికి త్వరగా జీర్ణమై బలమునిచ్చే ఆహారము అవసరమని తెలిసికోవాలి.

రుచికరమైన "ఓవల్ టిన్" బలమును, మందహాసమును కలిగించేందుకు వుపయోగించును. పండిన బార్లీమాల్టు, అత్యుత్తమైన ఆవుపాలు మీగడ, ప్రత్యేకముగా తయారైన కోకోలతోను, స్వాభావికమైన పాస్ఫరస్సు విటమినులు చేరి తయారైనది. ఇందులో యింకా పుష్టికొరకై విటమినులు చేర్చియున్నవి. మీకుటుంబానికి ఆహారపానీయంగా "ఓవల్ టిన్" వాడండి. వదిలి దరికి రానీయకండి.

డిస్ట్రిబ్యూటర్లు: గ్రహమ్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

ఓవల్‌టిన్

చిన్న బిడ్డల బలవంతుల చేయును

OV 393.

చెన్నపురి

మద్రాసు, ఫిబ్రవరి 17— [illegible] ప్రయాణీకుని జేబులో నుంచి 515 రూపాయలు గల పర్సును కొంగిలించారనే నేరంపై నిన్న ఉదయం [illegible] ఎలరాజన్ అనే వానిని పోలీసులు అరెస్టు చేశారు.

ఆ ప్రయాణీకుడు చేస్తున్న బస్సు ఓడియన్ టాకీసును [illegible] సందర్భంలో ప్రయాణీకుడు తన జేబు తేలిక గా ఉండడం గ్రహించి వెంటనే కోలాహలం చేసినప్పటికి థియేటర్ ను సమీపించగా బస్సును అపి, ట్రాఫిక్ పోలీసు జవానుకు బస్సు కండక్టరు ఈ విషయాన్ని తెలియజేశాడు. అరెస్టు చేయబడ్డ వాని వద్ద డబ్బుతో సహా పర్సు దొరికిందని చెప్పబడింది.

ఇలాంటి దొంగతనమే పురశవాకంలో పెట్రోలు బంకు సమీపంలో వచ్చి నేటి ఉదయం జరిగినట్లు తెలుస్తున్నది.

ఒక స్టేషనులో బస్సు ఎక్కబోతున్న సమయంలో ఒక ప్రయాణీకుని జేబులో నుంచి పర్సు దొంగిలించబడింది. బస్సు బాటిపోక పూర్వమే ప్రయాణీకుడు గోల చేశాడు. పోలీసు జవానులలో ఒకడు విచారణ ప్రారంభించాడు. బస్సులో ఎక్కడానికి ప్రయత్నించిన ఎవ్వరూ లేక పోయినా సకవ్యక్తి జేబుదొంగ పారిపోయి ఉంటాడని పోలీసు జవాన్ కు చెప్పాడు. దీనిని సరకు చేయక పోలీసుజవాన్ విచారణ కొనసాగించాడు. బస్సులో ఉన్న రాధాకృష్ణన్ అనేవాడిని పోలీసు అరెస్టు చేశారు. అతని వద్ద 300 రూపాయలు గల ఒక పర్సు దొరికినట్లు చెప్పబడింది. పోలీసు జవాన్ కృషిని మెచ్చుకోడానికి పయత్నించిన ప్రయాణీకులు తిర్యాతి మాత్రమే ఎక్కడా కనిపించలేదు.

శాంతి నావికా శాఖవారి ఐ. ఎన్. ఎస్. "[illegible]" అనే ఓడ నేడు ఇక్కడికి వచ్చింది. మద్రాసు రేవులో ఈ నౌక మూడు రోజులపాటు ఉంటుంది. తర్వాత ఇది విశాఖపట్నం వెళుతుంది.

ప్రస్తుతం డ్రైవరు కాక ఇతరులు ప్రయాణీకులను తీసుకొని పోవడానికి ఉపయోగింపబడుతున్న పెద్ద టాక్సీలలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఐదుగురు ప్రయాణీకులను మాత్రమే తీసుకొనిపోవడానికి అనుమతి ఇవ్వబడింది. మోటారు వాహన చట్టం ఉపయోగించబడుతున్న పన్ను ఇందువల్ల హెచ్చించబడును.

30 ఏళ్ళ యువకుడు ఒకడు నిన్న రాత్రి జనరల్ ఆసుపత్రికి తీసుకొని రాబడ్డాడు. కాని, మంచు ఆస్పత్రికి పూర్వమే చనిపోయాడు.

ఈ చనిపోయిన వ్యక్తి పెరియమెట్ శాళ్ళదానికి దైవాలు దగ్గర ఒక రిక్షా నడుపుకొన్నట్లు తెలుస్తున్నది.

ఆ రిక్షా జనరల్ ఆస్పత్రి దగ్గరకు చేర్చకపోవడానికి ఆతనికి వాంతులు ప్రారంభించి నాయట. ఇతనిని రిక్షావాడు ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాడు. కాని అప్పటికే ఆలస్యమైంది. ఆసుపత్రి గేటు వద్దనే అతడు మరణించాడు.

దక్షిణాది సేవా సంస్థల కృషి

శ్రీమతి ప్రభా బెనర్జీ ప్రశంస

మద్రాసు, ఫిబ్రవరి 16— [illegible] స్వచ్ఛంద మహిళా సాంఘిక సేవా సంస్థలు చాలా మంచిపని చేస్తున్నాయని ఈ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సహాయం చేస్తున్నాయని సేవా సదస్సులో [illegible] చెప్పారు. [illegible] శ్రీమతి ప్రభా బెనర్జీ "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ పేర్కొన్నది.

ఈ పానెల్ సభ్యులు మద్రాసులోని వివిధ సేవాసంస్థలు సందర్శించినారు. వీరు దక్షిణాదిలోని స్త్రీల సాంఘిక సేవా సంస్థల కార్యక్రమాల పరిశీలనకోసం పర్యటన చేస్తున్నారు.

దర్యాప్తు జరిగే ముందు గ్రామోద్యోగుల సస్పెన్షన్

చట్టం సవరణకు మద్రాసు ప్రభుత్వం ప్రయత్నం

మద్రాసు, ఫిబ్రవరి 17— గ్రామోద్యోగులను గురించి దర్యాప్తు జరిపే ముందు వారిని సస్పెండ్ చెయ్యడానికి ప్రభుత్వానికి అధికారం ఉండేటట్లు గ్రామోద్యోగుల చట్టాన్ని సవరించడానికి మద్రాసు ప్రభుత్వం [illegible]. దర్యాప్తు జరిగేముందు గ్రామోద్యోగిని సస్పెండ్ చేసే అధికారం ప్రస్తుతం ప్రభుత్వానికి లేదు.

మద్రాసు [illegible] రెండు గంటలలో [illegible] ఆమోదించింది.

మద్రాసు ప్రభుత్వంచే 30,000 టన్నుల బియ్యం కొనుగోలు

మద్రాసు, ఫిబ్రవరి 16— [illegible] 30,000 టన్నుల బియ్యాన్ని [illegible] విరాళాలు [illegible] తిరుచిరాపల్లి జిల్లా [illegible] మద్రాసు ప్రభుత్వం [illegible] టన్నులలో [illegible].

మురికిపేటల తొలగింపు

ఫ్రెంచి గృహ నిర్మాణ నిపుణుని సూచనలు

మద్రాసు, ఫిబ్రవరి 18— ఫ్రాన్సు దేశంలో ప్రజలు నివసించడానికి పనికిరాని ఇళ్ళను నిర్మూలించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. మురికిపేటలను నిర్మూలించడం సులభసాధ్యం కాని పని అని [illegible]. కార్పొరేషన్ హాలులో ప్రసంగిస్తూ ఫ్రాన్సుదేశపు ప్రధాన గృహనిర్మాణశాఖాధికారి మెస్యూర్ కె కానే పేర్కొన్నారు.

ఫ్రాన్సులో శిల్పకళా నిపుణుడు లిఫాన్ ఫ్లాంర్ గా ఉంటాడని, మంచిప్లానింగ్ ద్వారానే యుద్ధ విధ్వంసంనుంచి అతి త్వరలో ఫ్రాన్సు దేశం తిరిగి కోలుకోగలిగిందని ఆయన అన్నాడు.

సాధారణంగా మురికిపేటలలో వుండే వాళ్ళు తక్కువ రాబడిగలవారు గా వుంటారని, వాళ్ళకు మంచి ఇళ్ళు ఇచ్చినా వాటిని పరిశుభ్రంగా వుంచడం ఎలాగో వారు నేర్చుకోగలరని కానే అన్నాడు. కొన్ని కొంపలను ఒకే సారిగా కూల్చి పడగొట్టి మంచి ఇళ్ళను కట్టాలన్నాడు. పడగొట్టబడ్డ కొంపలలోని కుటుంబాలన్నిటికీ తాత్కాలికంగా ఒకటి రెండు పెద్ద భవనాలలో వసతులు చూపవచ్చునన్నాడు. ఈ విధంగా ఒక ప్లాను ప్రకారం మురికిపేటలను తొలగించాలన్నాడు.

కార్పొరేషన్ మేయర్ శ్రీ బి. పరమేశ్వరన్ మెస్యూర్ కానేకు అభినందనలు చెప్పారు.

పారిశ్రామిక తగాదాల నివారణ చట్టాలు

సవరించాలని హైకోర్టు న్యాయమూర్తి సూచన

మద్రాసు, ఫిబ్రవరి 17— పారిశ్రామిక తగాదాల సందర్భంలో ఒక హైకోర్టు న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుపై మరొక హైకోర్టు న్యాయమూర్తికే అప్పీలు చేయడం విపరీతంగా వుందని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి మిస్టర్ ఇ. ఇ. మాక్ పేర్కొన్నారు.

సంస్థల [illegible] చెందిన 11 సంస్థల మేనేజిమెంటుకు, పనివారికి మధ్య గల తగాదాను పరిష్కరించడానికి స్పెషల్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ గా మిస్టర్ ఇ. ఇ. మాక్ నియమించబడ్డారు. ఈ సందర్భంలో ఆయన ఒక అవార్డు ఇచ్చారు. ఇది ఈ వారం గెజెటులో ప్రచురించబడింది. ఉభయ పార్టీలు ఒక ఒడంబడికకు వచ్చాయి. ఈ ఒడంబడికయే అవార్డుగా ప్రకటించబడింది.

ఈ అవార్డులో న్యాయమూర్తి ఇంకా యిలా పేర్కొన్నారు:

"పారిశ్రామిక తగాదాల నివారణ చట్టం ప్రకారం ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్ గా నియమింపబడిన ఒక హైకోర్టు న్యాయమూర్తి ఇచ్చిన అవార్డుపై ఇండస్ట్రియల్ అప్పిలేటు ట్రిబ్యునల్ గా నియమించబడిన, అదే హైకోర్టుకు చెందిన మరొక న్యాయమూర్తికి అప్పీలు చెయవచ్చు. ఇది చాలా విపరీతంగా ఉంది. ఇందువల్ల కోర్టు వివాదాలకు ఎక్కువ అవకాశాలు ఏర్పడ్డాయి.

"పారిశ్రామిక తగాదాలను పరిష్కరించడానికి ట్రిబ్యూనల్సుగా హైకోర్టు న్యాయమూర్తులను విడివిడిగా నియమించడమే ప్రభుత్వం తన విధానంగా కొనసాగించదలచిన పక్షంలో పారిశ్రామిక తగాదాల నివారణ చట్టాలను సవరించవలసిన అగత్యం ఉంది. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ గా హైకోర్టు న్యాయమూర్తి నియమించబడితే ఆయన ఇచ్చే అవార్డుపై ఇక అప్పీలు ఉండరాదు.

"ఒక వేళ ఆయనను నమ్మజాలకపోతే ఆయన ఇచ్చిన అవార్డుపై ఒకేఒక అప్పీలు చేసుకొనడానికి అవకాశం ఇవ్వాలి. ఈ అప్పీలుమాత్రం సుప్రీంకోర్టుకు చెయ్యాలి."

ట్రేడ్ మార్కుల చట్టం

ప్రత్యేకంగా ట్రిబ్యునల్సును ఏర్పాటు చేయాలని సూచన

మద్రాసు, ఫిబ్రవరి 17— ట్రేడ్ మార్కుల చట్టానికి చెందిన సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా ట్రిబ్యునల్సు ఏర్పాటు చేయాలని నేడిక్కడ ట్రేడ్ మార్కుల విచారణ కమిటీకి సూచించబడింది. ఈ కమిటీ మద్రాసులో మూడు రోజులపాటు సమావేశమౌతుంది.

దక్షిణ భారత వాణిజ్యమండలివారు, మద్రాసు బట్టల వర్తకుల సంఘంవారు, నేషనల్ ట్రేడ్ మార్కుల చట్టానికి సంబంధించిన సమస్యలను తమ అభిప్రాయాలను కమిటీకి తెలియజేశారు.

మద్రాసులో ప్రత్యేకంగా ఒక ట్రేడ్ మార్కుల రిజిష్ట్రర్ ఆఫీసు ఉండాలని దక్షిణ భారత వాణిజ్య మండలి తరఫున సూచించబడిం[illegible] మెమొరాండంలో పేర్కొనబడింది.

నాగోహిల్సుకు ప్రెసిడెంట్ రాక

కోల్కత్తా, ఫిబ్రవరి 18— ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ నేటి ఉదయం [illegible] లో ఇక్కడికి వచ్చారు. ఆయనకు [illegible] బ్రహ్మాండమైన స్వాగతం ఏర్పాటు చేయబడింది. అక్కడినుంచి నాగాహిల్సుకు [illegible] నాగాహిల్సుజిల్లా రాజధాని [illegible] మైంతురాను బయలుదేరి వెళ్ళారు.

రైల్వేలలో తాత్కాలిక సిబ్బందికి శాశ్వత ఉద్యోగాలు: వెంటనే అవకాశానికి కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— చాలా కాలం రైల్వేల కొలువులో ఉన్న తాత్కాలికోద్యోగులందరికి ఉద్యోగాలు చూపించడానికి నిలుగా అదనంగా శాశ్వత ఉద్యోగాలను కల్పించవలసిందని రైల్వేలు కోరబడ్డాయని రైల్వే శాఖ డిప్యూటీ మంత్రి నేడు స్టేట్సు కౌన్సిల్ లో ఒక ప్రశ్నకు జవాబుగా ప్రకటించారు.

1945 పూర్వంనుంచి కొలువులో వున్న సిబ్బంది కంతకీ అదనపు ఉద్యోగాలను కల్పించి, వారిని అందులో శాశ్వతంగా నియమించవలసిందిగా ఆదేశించాము కూడా అని అన్నారు.

ఇప్పటికి 4631 మూడవ తరగతి రైలు పెట్టెలలో పంకాలు అమర్చబడ్డాయని, మరి 1451 లో అమర్చబడుతున్నవని కూడా ఇంకొక ప్రశ్నకు తెలియజేశారు.

కొలంబో. ఎడెన్ లకు వలసలు చేయ్యాలని [illegible] విటన్ లో మరికొందరికి వసతులు [illegible] పొవడానికి అనుమతించబడడం లేదని, అయితే ఈ విషయమై భారతీయ [illegible] తమ గాయాబారాలు సాగిస్తున్నవని కూడా తెలియపరచబడింది.

1953 అక్టోబర్, నవంబర్ నెలలలో ఇండియన్ ఎయిర్ లైన్సు కార్పొరేషనుకు 1,11,75,825 రూపాయలు ఆదాయం వచ్చిందని, 1,21,10 028 రూపాయలు ఖర్చు అయిందని రవాణాల శాఖ ఉపమంత్రి తెలియపరచారు.

1953 డిసెంబర్ తో అంతమయ్యే మూడు మాసాలలోను ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థకు 84.03 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని, ఎయిర్ లైన్సుకు 27.25 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నదనికూడా తెలియపరచబడింది.

హాంగ్ కాంగ్, టోకియోలకు విమానాల సర్వీసులను నడపడం సాధ్యమేనని ఒక ప్రశ్నకు పరఫుల ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ తెలియజేసిందని, ఈ విషయమై ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ఆలోచిస్తున్నదని అన్నారు.

ప్రత్యేక వివాహాల బిల్లుపై నివేదిక

సమర్పించడానికి కాలపరిమితి పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— ప్రత్యేక వివాహాల బిల్లుపై సెలెక్ట కమిటీ నివేదిక సమర్పించవలసిన కాలపరిమితిని మార్చి 18వ తేదీవరకు పెంచడానికి నేడు స్టేట్సు కౌన్సిల్ అంగీకరించింది.

కాల పరిమితిని పొడిగించాలనే ప్రతిపాదనను చేస్తూ, ఈ బిల్లు విషయంలో సెలెక్టు కమిటీ ఇప్పటికి 6 సమావేశాలు జరిపిందని, పని పూర్తి కావడానికి మరికొన్ని సమావేశాలు జరపవలసి వున్నదని న్యాయశాఖ మంత్రి శ్రీ సి. సి. బిశ్వాస్ పేర్కొన్నారు.

వారసత్వాని, వైధవ్యానికి సంబంధించిన క్లాజులు బిల్లులో చేర్చడానికి కమిటీ పునర్విచారణ చేస్తున్నదని, కొన్ని క్లాజులు తిరిగి వ్రాయబడవలసి వున్నాయని ఆయన పేర్కొన్నారు.

సెలెక్ట కమిటీలోని ఒక సభ్యురాలు డాక్టర్ సీతా పరమానంద్ కాలపరిమితి పొడిగింపును వ్యతిరేకిస్తూ, ఇప్పుడే హిందూ కోడ్, వివాహం విడాకుల బిల్లును కూడ సెలెక్టు కమిటీని నియమించేటట్లయితే, ఈ పొడిగింపుకు తాను అంగీకరిస్తానన్నది. ప్రతిపాదనపై వోటు తీసుకొన్నప్పుడు పతిపక్షాలతో పాటు ఆమె కూడ "లేదు" అని పలికింది.

ప్రభుత్వ పరిశ్రమలు

లోపాల వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 17— ఇండియా వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ అంబాలాల్ కలావంద్ నేడిక్కడ ప్రాగెస్ గ్రూపు సమావేశంలో మాట్లాడుతూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ పరిశ్రమలకు, ప్రైవేటుపరిశ్రమలకు పోటీ వుండరాదని, రెండింటిని ప్రభుత్వం సమానంగా పరిగణించాలని అన్నారు.

ప్రయివేటు పరిశ్రమలలో పోటీలవల్లను, లాభాలు తీయాలన్న ఆశక్తితోను రకరకాలుగా ఖర్చులు తగ్గింది వుత్పత్తి వ్యయం తగ్గించడానికి ప్రయత్నాలు జరగవలని ప్రభుత్వ పరిశ్రమలలో అలాంటివి వుండవని అన్నారు. ప్రభుత్వంలోవున్న ఆరోపణలు, ప్రభుత్వ పరిశ్రమలలోనికి కూడా ప్రవేశించి దేశానికి నష్టం కలిగిస్తున్నారు.

సెర్పెన్టైన్ పరిశ్రమపై నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16— సెర్పెన్టైన్ పరిశ్రమనుగురించి కాయంలో కమిటీ తన నివేదికను ఈ సంవత్సరం జూన్ లోపుగా అందజేయవచ్చునని ఇండియా వాణిజ్య పారిశ్రామిక శాఖలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రజా ప్రతినిధుల సభలో శ్రీ [illegible] అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సరిహద్దు గాంధిపై నిషేధాజ్ఞల రద్దు

ఉత్తరపు లింకో లాహోర్ చేరలేదట

లాహోర్, ఫిబ్రవరి 18— ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పై నిషేధాజ్ఞలు సడలిస్తూ పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ ఆలీ జారీ చేసేవాడన్న ఉత్తరువు ఇంకా స్థానికాధికారులకు అందలేదు. సరిహద్దు పోలీసు శాఖోద్యోగులు మామూలుగానే బందోబస్తు ఏర్పాట్లు సాగిస్తున్నారని రావల్పిండినుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్ పంజాబ్ సరిహద్దుల లోపుకు తిరిగి రావడానికి మాత్రమే స్వేచ్ఛ నివ్వడానికి ఎమర్జెన్సీ నిబంధనలను సడలించాలని పాకిస్తాన్ క్యాబినెట్ నిశ్చయించింది.

కొన్ని దిగుమతులపై సుంకం హెచ్చింపుకు యోచన

అంతర్జాతీయ వాణిజ్య సుంకాల ఒడంబడిక కౌన్సిల్ కు ఢిల్లీ అభ్యర్థన

జెనీవా, ఫిబ్రవరి 18— తన టారిఫ్ సుంకాల ఏర్పాట్లను గురించి పునరాలోచించవలసిందిగా ఇండియా చేసిన అభ్యర్థనను చర్చించే పనిసంఘం టారిఫ్, వాణిజ్య సుంకాల ఒడంబడిక సంఘం కమిటీ నేడు ఇక్కడ సమావేశం కానున్నది.

కొన్ని వస్తువులపై ఇండియా దిగుమతి సుంకాలను పెంచదలచుకున్నది. అయితే ఈ జాబితా ఎంతవరకు అతి రహస్యంగా ఉంచబడింది.

ఈ సమావేశంలో ఇండియా హైకమిషనర్ కార్యాలయంలోని వాణిజ్య శాఖ ఉద్యోగి ఎల్. ఆర్. సింగ్, జెనీవాలో కాన్సల్ జనరల్ శ్రీ బి ఆర్ సేన్ ఇండియా పక్షాన ప్రసంగించగలరట.

1955 జూన్ వరకు ఇప్పటి టారిఫ్ ఏర్పాట్లను ఇలాగే ఉంచాలని గడచిన సెప్టెంబరులో జనరల్ కౌన్సిల్ నిర్ణయించినప్పుడే ఇండియా ఇందులో కొన్ని సవరణలు జరగవలసి వుంటుందని సూచించింది.

ఇప్పుడు కమిటీ తన అభిప్రాయాన్ని తెలియజేస్తే ఇండియా తనకు ఆయా సరుకులను సరఫరా చేసే దేశాలతో ఈ దిగుమతి సుంకాల విషయమై రాయబారాలు జరపడానికి అవకాశం కలుగుతుంది. ప్రస్తుత సమావేశం తన అనుమతిని ఇవ్వడమో, నిరాకరించడమో తప్ప వేరేమీ చేయజాలదని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

టారిఫ్ సుంకాల ఒడంబడిక క్రింద నే ఈ విషయమై రాయబారాలు జరపడానికి అవకాశం కలుగుతుంది. అయితే, ఇండియా ప్రభుత్వం ఈ సందర్భంలో తాను తీసుకున్న చర్యను గురించి టారిఫ్ సుంకాల ఒడంబడిక కౌన్సిల్ కు తెలియపరచవలసి వున్నది. దిగుమతి సుంకం హెచ్చించే విషయమై తిరిగి రాయబారాలు జరపడానికి ఇండియాకు అనుమతి లభించవలదనే తాను ఆశిస్తున్నట్లు శ్రీ సింగ్ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

అయితే, ఏయే వస్తువులపై దిగుమతి సుంకాలు హెచ్చుచేయబడగలవో వాటి పేర్లు, వివరాలు అతిరహస్యంగా ఉంచబడగలవని ఆయన అన్నారు.

అనుమతి లభించిన తరువాత ఇందుకు సంబంధించిన రాయబారాలు జెనీవాలోనే త్వరలో ప్రారంభం కాబడగలవని తెలుస్తున్నది.

బొంబాయిలో చిత్రకళా ప్రదర్శనం

బొంబాయి, ఫిబ్రవరి 16— బొంబాయి నగరంలోని జహంగీర్ ఆర్ట్ గ్యాలరీలో అంతర్జాతీయ సమకాలిక చిత్రకళా ప్రదర్శనానికి బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి చాగ్లా నేడు ప్రారంభోత్సవం జరిపారు.

న్యూఢిల్లీలోని అఖిల భారత లలిత కళల పరిషత్ సంయుక్త ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. గత నెలలో ఢిల్లీలో ఈ ప్రదర్శనానికి ప్రెసిడెంట్ ప్రసాదు ప్రారంభోత్సవం జరిపారు. దేశంలోని కళాభిమానులందరికి ఈ కళా ఖండాలను చూసే అవకాశాన్ని కలిగించేందుకే ఈ ప్రదర్శనం నిర్వాహకులు పలు పట్టణాలలో ఈ ప్రదర్శనాలను నిర్వహిస్తున్నారు.

ఇండియా జాతీయ ఆదాయం

1948-49 లో కంటె పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— ఇండియా జాతీయ ఆదాయం 1948-49 లో కంటె 1950-51 లో పెరిగిందని [illegible] సమాచార [illegible] 1948-49 లో [illegible] 246.9 రూపాయలు 1949-50 లో 253.9 రూపాయలు, ఆ తరువాతి సంవత్సరంలో 265.2 రూపాయలు తలసరి ఆదాయం లభించిందని అన్నారు.

రాష్ట్రాల మధ్య వ్యాపారంపై అమ్మకం పన్ను

వివిధ రాష్ట్రాల మధ్య జరిగే వ్యాపారంపై అమ్మకాల పన్ను విధించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సూచించలేదని, ఏదో ఒకటి రెండు రాష్ట్రాలు తప్ప మరితరా ప్రభుత్వాలన్నీ అమ్మకాల పన్ను విషయాలపై ఇటీవల జరిగిన నిర్ణయాన్ని సమర్థించాయని ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. సి. షా ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

బ్రిటిష్ హైకమిషనర్

సికిందరాబాదు, ఫిబ్రవరి 18— ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ అలెగ్జాండర్ క్లట్టర్ బక్ నేడు బెంగుళూరు నుంచి ఇక్కడికి వచ్చారు. ఆయనకు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ కామేశ్వరరావుగారు స్వాగతమిచ్చారు. ప్రభుత్వానికి అతిథిగా "లేక్ వ్యూ"లో బసచేశారు. ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు గారితోను, నిజాం రాజప్రముఖ్ తోను ఆయన సంభాషిస్తారు.

సంచార పశువైద్య చికిత్సాలయాలు

ఇండియాకు బ్రిటిష్ సంఘం కానుక

లండన్, ఫిబ్రవరి 17— ఇండియా జంతు సంరక్షణ సంఘంవారు ఇండియాకు బహుమతిగా సంచార పశువుల వైద్యశాలలను పంపుతున్నారు. ఈ సందర్భంలో జరుగనున్న బహుమతి ప్రదానోత్సవానికి కెన్సింగ్టన్ లార్డ్ బిషప్ అధ్యక్షత వహిస్తాడు. వెస్ట్ మినిస్టర్ ఆబేలో ఈ ఉత్సవం జరుగుతుంది.

ఇలాంటి సంచార పశువైద్యశాలయాలను అనేకాన్ని ఈ సంఘం ఇండియాకు పంపుతున్నది. ఈ సంచార చికిత్సాలయాలను గ్రామ ప్రాంతాలలో పర్యటిస్తూ ఉచితంగా పశువులకు చికిత్స చేయగలవు.

ఈ సంఘం ఆదేశంపై రెండేండ్ల క్రితం ఒక రాయబారవర్గం ఇండియా వెళ్ళి 12,000 మైళ్ళదూరం పర్యటించి, ఇండియాలో జంతు రక్షణను గురించి, బోనలను గురించి పరిశీలించింది. ఈ సంఘం సిఫారసు చేసిన ఫలితంగానే సంచార చికిత్సాలయాలను పంపడానికి నిర్ణయించబడింది.

తిరునల్వేలి నూలు మిల్లుకు అప్పు

ఢిల్లీచే 10 లక్షల రూపాయల మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— తిరునల్వేలిలో వడకు నూలుమిల్లు సంస్థాపనకుగాను మద్రాసు చేనేత పారిశ్రామికుల సహకార సంఘానికి అప్పుగా ఇచ్చే నిమిత్తమై మద్రాసు ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం పది లక్షల రూపాయలను మంజూరు చేసిందని నేడు ప్రజా ప్రతినిధుల సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా వాణిజ్య మంత్రి కర్మార్కర్ అన్నారు.

మంత్రి పట్టాభి రామారావుగారు

కర్నూలు, ఫిబ్రవరి 17— విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ఈ నెల 20వ తేదీని కారులో అనంతపురానికి బయలుదేరి వెళ్ళి, అక్కడ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సర్వసంఘ సమావేశంలో వీడ్కోలు ప్రసంగం చేసి, నాటి రాత్రికే తిరిగి కర్నూలు చేరగలరు.

పాకిస్తాన్ శాంతి రక్షణ చట్టం క్రింద ఇటీవల అనేక పత్రికలపై విధించబడిన నిషేధాజ్ఞలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ పాకిస్తాన్ పత్రికా సంపాదకుల సంఘం ఒక తీర్మానం చేసింది.

భారతీయ విద్యార్థులకు చైనా ఆహ్వానం

పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— [illegible] విద్యార్థులను [illegible] ఆహ్వానాలు [illegible] ముఖ్యమైన స్టేట్సు కౌన్సిల్ లో ఒక ప్రశ్నకు పండిట్ నెహ్రూ నేడు జవాబు చెప్పారు.

"[illegible] విద్యార్థులకు ఒక ఆహ్వానం వచ్చింది. ఇలాంటి ప్రతినిధి వర్గాలు [illegible] విద్యార్థి బృందాన్ని పంపడానికి ఆహ్వానించడానికి కూడా అవకాశం వుండాలి. [illegible] ప్రముఖులు, విశ్వవిద్యాలయాల సభ్యుల సంప్రతింపులు జరగాలి. [illegible] ఏర్పాటు జరగనిదే విదేశాల విద్యార్థి సంఘాల ఆహ్వానాలను, ఆతిథ్యాన్ని అంగీకరించకూడదు. ఈ సందర్భంలో ఇలాంటి సంప్రతింపులు జరపడానికి అవకాశం లేనందున ఈ విషయం గురించి కాలంపాటు వాయిదా వేయబడింది. అందు చేతనే నాకు వెళ్ళవలసిన విద్యార్థి ప్రతినిధివర్గం ఇవ్వలేదు పాస్ పోర్టులు ఇచ్చే సమస్యే ఉదయించలేదు."

చైనీస్ యూనివర్సిటీ యూనియన్ ఆహ్వానాన్ని నేనా [illegible] ఇండియా ప్రభుత్వానికి పంపించలేదని పండిట్ నెహ్రూ ఇంకొక ప్రశ్నకు జవాబు చెప్పారు.

రాజకుమారి అమృతకౌర్ కు చైనా ప్రభుత్వం ఆహ్వానం

[illegible] నెలలో పర్యటించవలసిందిగా తనను చైనాప్రభుత్వం ఆహ్వానించిందని, అవకాశం రాగానే తాను ఈ ఆహ్వానాన్ని ఆమోదించదలచానని శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ నేడు ఒక ప్రశ్నకు జవాబు చెప్పింది.

కళాశాలలలో హిందీలో విద్యాబోధన

1955 నుంచి ప్రవేశ పెట్టనానికి బొంబాయి ప్రభుత్వం ఏర్పాటు

బొంబాయి, ఫిబ్రవరి 1[illegible]— బొంబాయి [illegible] కళాశాలలలో [illegible] హిందీ బోధించాలని బొంబాయి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

1955 జూన్ నుంచి కళాశాలలలో విద్యార్థులకు హిందీలో విద్యాబోధం జరపడానికి తాము తయారు కావలసిన అగత్యాన్ని గురించి అధ్యాపకులకు నచ్చచెప్పడానికి ప్రభుత్వం ఈ సమావేశాన్ని జరుపబోతున్నట్లు చెప్పబడింది.

హిందీ భాషను అధ్యయనం చేయదలచిన అధ్యాపకులకు అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే కలుగజేస్తుందట.

1955 జూన్ నుంచి కళాశాలలలో హిందీలో గాని, రాష్ట్రంలోని ఏ ఇతర ప్రాంతీయ భాషలోనైనా గాని విద్యాబోధన జరిపించడానికి ప్రభుత్వం చాలా ఆతురత పడుతున్నట్లు తెలుస్తున్నది. దీనికి కారణం మిడిల్ స్కూళ్ళలో నాలుగు సంవత్సరాలు మాత్రమే ఇంగ్లీషు అధ్యయించిన విద్యార్థులు ప్రథమంగా 1955 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు హాజరు కాబోవడమేనని తెలుస్తున్నది.

ఈ విద్యార్థులు హిందీని, ప్రాంతీయ భాషను కూడా కనీసం ఏడేళ్ళపాటు చదివి ఉంటారు.

కళాశాలల విద్యార్థులకు హిందీలో పాఠ్యగ్రంథాలను తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకొన్నట్లు కూడా విశ్వసనీయంగా తెలియవచ్చింది.

కోయనా హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తిచేసేందుకై బొంబాయి ప్రభుత్వం స్పెషల్ కంట్రోలు బోర్డును నియమించవచ్చు.

రేడియో

(ఫిబ్రవరి 21, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ. 6.55 ప్రార్థన. 7.0 (తె. వా.) 7.15 మద్రాసు నిలయం. 7.30 మద్రాసు నిలయం. 8.0 ఆం. వా.; మ॥ 1.0 మద్రాసు నిలయం. 1.30 మద్రాసు నిలయం. 1.40 హిం. 4.0 [illegible] 5.30 [illegible] శాస్త్రి గా.; 6.0 గీతావళి. [illegible] రావు; 6.15 వార్తలు. వాతావరణం. 6.20 (రి.) 6.30 గ్రామస్థుల కార్యక్రమం — రామాయణ: [illegible]; 7.0 (తె. వా.) 7.15 గ్రామస్థుల కార్యక్రమం — [illegible] 7.30 (గ్రా.రి.): 7.45 [illegible] రావు; 8.0 [illegible] 9.0 (ఆం. వా.) 9.15 [illegible] 9.30 ప్రసారం సమాప్తి.

మద్రాసు ఎ: 211.3 మీటర్లలో ఉ. 6.55 ప్రార్థన. 7.0 వాద్యసమ్మేళనం. 7.30 (రి.: 8.0 ఆం. వా.) మ॥ 1.0 [illegible] 1.30 రి.: 1.40 హిం. వా.: 1.50 (రి.): 2.10 రి.: 3.0 సుశీలా ఆస్పత్రి [illegible] 4.30 (రి.): సా॥ 5.30 [illegible] 6.0 (ఆం. వా.)— వార్తలు, వాతావరణం, వాణిజ్యవార్తలు ఆం: 6.15 ఎస్ శ్రీవత్సల (గా.); 6.45 టి ఆర్. [illegible]: 7.30 (రి.). 7.45 [illegible] (గా.); 9.0 (ఆం. వా.) 9.15 వి ఎస్ కృష్ణమూర్తి (గా.); 9.45 రి.; 10.30 ప్రసారం సమాప్తి.

మద్రాసు బి: 370.3 మీటర్లలో ఉ. 7.0 తె. వా.; 7.15 వాతావరణ [illegible] మ॥ 1.30 (ఆం. వా.) 1.40 (రి.): 1.50 తె. వా.: 2.0 [illegible] 2.15 [illegible]; 4.0 [illegible]. సా॥ 6.15 రి.: 6.30 గ్రామస్థుల కార్యక్రమం. 7.0 తె. వా. 7.15 గ్రామస్థుల కార్యక్రమం. 7.45 [illegible]: 8.30 తె. క[illegible] 9.45 [illegible]; 10.0 రి.; 10.30 ప్రసారం సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ. 6.55 (రి.) 7.0 తె. వా.; 7.15 [illegible] (గా.); 7.45 [illegible], బృందం (రి.): 8.0 (ఆం. హిం. వా.) 8.30 [illegible] 8.45 [illegible], బృందం (రి.): 9.0 పల్లె కార్యక్రమం. 9.45 [illegible] కార్యక్రమం; మ॥ 12.30 రి.: 1.0 సుశీలాసంజీవయ్య (గా.) 1.30 రి.: 1.50 (తె. వా.); సా॥ 5.30 ఆర్. జి. [illegible] (రి.). 5.45 [illegible] 6.30 (రి.: 6.40 ప్రాంతీయ ప్రకటనలు; 6.45 [illegible] — [illegible] 7.0 (తె. వా.; 7.15 [illegible] — గీతావళి: ఎస్. కృష్ణమూర్తి, అడివి బాపిరాజు రచనలు; విశేషాలు, వరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 డి. పార్వతి (గా.); 9.0 (ఆం. వా.); 9.30 ఆర్. జి. [illegible] (రి.); 9.45 సుశీలా సంజీవయ్య (గా.; 10.15 ఆర్. జి. [illegible] (రి.); 10.30 ప్రసారం సమాప్తి.

చెన్నపురిలో సెక్సు గ్రంథాల విధ్వంసన

మద్రాసు, ఫిబ్రవరి 16— దాదాపు 1,900 సెక్సు పుస్తకాలను పోలీసులు నిన్న సాయంత్రం చాలామంది ప్రజల ఎదుట తగులబెట్టారు. అవినీతికరమైన విషయాన్ని గురించి ఈ పుస్తకాలలో వ్రాయబడిందట. ఈ పుస్తకాలను మైలాపూరు, టిప్లికేన్ లలోని ముద్రాపకులవద్దనుంచి ప్రచురణకర్తలవద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ రకమైన పుస్తకాలను పట్టుకొని, ధ్వంసం చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశం ప్రకారం ఈ చర్య తీసుకొనబడిందని తెలుస్తున్నది.

ఇండియన్ కాఫీ బోర్డు

వేలం విలువలు — మార్చి 1954

[illegible] కాఫీ వేలములు క్రింద తేదీలలో జరుగును:

1. కోయంబత్తూరు 11-3-54 గురువారం.
2. [illegible] 17-3-54 బుధవారం.

[illegible] కోయంబత్తూరు, [illegible] గారు, చీఫ్ కాఫీ మార్కెటింగ్ [illegible] ప్రకటించబడును.

బెంగుళూరు,) ఎం ఏ తత్తాలింగంపిళ్ళె, 15-2-54.) చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

ఆయుర్వేదాచార్య శేషాద్రి సుబ్రహ్మణ్యశాస్త్రి గారి

పంచబాణ రసాయనము

ఇంద్రియ బలమునకు దివ్యమగు ఔషధము

20 రోజులకు 40 మాత్రలు రు. 10/-

సమస్త ఆయుర్వేద ఔషధములు కొరకు క్యాటలాగు ఉచితము.

ఆంధ్రరత్న ఆయుర్వేద నిలయం, [illegible], ఆరండల్ పేట పో. ఆ. గుంటూరు.

ఇండియన్ లాంగ్వేజి స్కోర్ వర్డు నం. 3

ముఖ్య గమనిక

నం. 14 ప్రశ్నలో "మనిషి" అను మాటకు మక్కా "తల్లి" అనే మాట అచ్చు పొరపాటు వలన కలిగినది. 14 వ ప్రశ్న "ప్రత్యర్థి విజయం—అయిన మనిషికి మరింత రెచ్చగొడుతుంది" అనే దానికి బదులు "ప్రత్యర్థి విజయం—అయిన మనిషిని తల్లి మరింత రెచ్చగొడుతుంది" అని చదువుకోవలెను.

ఈ సందర్భంలో ఒక్క విషయం విస్పష్టపరుస్తున్నాము. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాంగ్వేజిలకు ప్రశ్నలుగాని, జవాబులు గాని తర్జుమా చేయడంలో పొరపాటైనంత జాగ్రత్త తీసుకొనబడుతుంది. అయితే తర్జుమాలో నూటికి నూరుపాళ్ళు గ్యారంటీ చేయలేము. పొరపాటు మూలకముగ ఇంగ్లీషులో ఉన్నవాటికి వుంటవి. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూసుకొనవలసిందని కోరుతున్నాము.

బహిష్టు

ఏ కారణం వలన యెంత కాలం గా నిలిచిపోయినా "చుంబకిశేచని"ని ఉపయోగిస్తే 24 గంటలలో నిరపాయంగా, సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పనిచేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిష్టర్డు. గ్యారంటీడ్ రు. 6-0-0.

'దంపతి-సఖ' మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పనిచేస్తుంది నిరపాయమైనది; శాశ్వతగుణ మిస్తుంది. రు. 6-0-0 లు. తాత్కాలిక గుణమిచ్చేది రు. 3-0-0 లు. వి.పి. ఖర్చు రు. 1/- ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ రసాయన్" వీర్యనష్టతను, నరాల దౌర్బల్యం, శక్తి హీనత, మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తే చాలును. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 3-0-0. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయుడు:

Kaviraj C. KABYATIRTHA,
70 Cornwallis Street, Calcutta-6.
Stockists:- Milton & Miller,
157, Broadway, Madras.

బాధనివారణ, త్వరితము, క్షేమము మరియు నిశ్చయము

మీకు ఎక్కువ నమ్మకముగా నుండుటకు, మోసగించుటకు వీలులేని ట్యూబులో ఇప్పుడు అనాసిన్ అమ్మబడుచున్నది. 32 బిళ్ళలుగల యీ ఎల్యూమినియపు ట్యూబును మీ జేబులో గాని, చేతి సంచిలోగాని సులభముగా పెట్టుకొనవచ్చును!

అనాసిన్ శాస్త్రోక్తముగా వాడుగు ఔషధముల సమ్మేళనముతో — అనగా క్వినైన్, ఫెనాసిటిన్, కాఫీన్ మరియు ఎసిటల్ సాలిసిలిక్ ద్రావకములతో — తయారైనది. ఇది డాక్టరు మందువలె నొప్పులు, తలనొప్పి, జలుబు, జ్వరములకు త్వరితముగాను, క్షేమముగాను, నిశ్చయముగాను స్వస్థతనిచ్చునని జ్ఞాపకముంచుకొనుడు.

"అనాసిన్" గుండెకు హానిగాని, కడుపులో వికారపెట్టుట గాని చేయదనికూడా జ్ఞాపకముంచుకొనుడు.

రెండు బిళ్ళలుగల ప్యాకెట్లు కూడా లభించును

'అనాసిన్' బిళ్ళలు

...కూరు కేసులో ...దికి శిక్షలు

...ంది విముక్తి

ఫిబ్రవరి 16—ఏలూరు ... ముద్దాయిల్లో ... 18 మాసాలు, ... ఇప్పు బుర్రారావు, ఇప్ప... మందం వసంతరావు అనే ... ఒక ఏడాది కఠినశిక్షలువిధిస్తూ ... అడిషనల్ సెషన్సు జడ్జీ శ్రీ ... గారు తీర్పుచెప్పారు. మిగిలిన 16 ముద్దాయిలపైన కేసు రుజువు కాలేదని విడుదలచేశారు. ముద్దాయిలందరు ... అంగీకరించలేదు.

శిక్ష విధించబడిన ... తో కలిసి 1952 డిసెంబరు 20 వ తేదీన ... సంఘంగా ఏర్పడి రాజకీయ కారణాలను పురస్కరించుకుని కర్రలు, బల్లె... తో గ్రామంలోని ఎదిరిపార్టీలో కొందరిని తీవ్రంగా గాయపరిచారని, ... రాజు అనే ఆయన ఆసుపత్రిలో చేర్చబడి తర్వాత మరణించాడని ప్రాసిక్యూషన్ కేసు.

ఆదిలో పోలీసులు మొత్తం 42 మంది పైన కేసు పెట్టగా మేజిస్ట్రేటుకోర్టు విచారణలో 24 మంది విడుదల చేయబడి మిగిలినవారు సెషన్సు విచారణకు పంపబడ్డారు. ముద్దాయిలందరు తాము నిర్దోషుల మని వాదించారు.

ప్రాసిక్యూషన్ తరఫున శ్రీ యం. హనుమంతరావు గారు, ముద్దాయిల తరఫున శ్రీయుతులు డి. యల్. నారాయణ, కె. శ్రీమన్నారాయణ గౌడ్, వై. అబద్ధయ్య(?), డి. యస్. ఆర్. శాస్త్రి గార్లు వాదించారు.

కోణాచలంలో దొంగసారాయి స్వాధీనం: ముద్దాయికి శిక్ష విధింపు

కర్నూలు, ఫిబ్రవరి 18—వల్లల మర్తుడు శాలవెంకట అనువానిని చిన్న... యం ద్రోణాచలంలో రైల్వే పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ కస్తూరి రఘుపతి ... చేశారు. ఇతనివద్ద ఏడు గ్యాలన్ల సారాయి పట్టుబడింది. ద్రోణాచలం స్పెషల్ సబ్-మేజిస్ట్రేటు విచారణ జరిపి ముద్దాయికి మూడుమాసాల శిక్ష విధించారు.

ఇండియా ప్రభుత్వం పనుపున సూడాన్ ఎన్నికలను నిర్వహించి వచ్చిన శ్రీ ... కుమార్ సేన్‌ను సూడాన్ పార్లమెంటు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావలసిందిగా సూడాన్ ప్రభుత్వం ఆహ్వానించింది.

ఉద్యోగులు

మద్రాసు, ఫిబ్రవరి 16—బాపట్ల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. వి. శివశంకర ... నెల్లూరు (దక్షిణ) డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించబడ్డారు.

... టి. ఆళవందార్ నూతన అడిషనల్ ... ఉన్నారు.

గుంటూరు డిప్యూటీరిజిస్ట్రార్ శ్రీ కె. నారాయణాచార్ బాపట్ల డిప్యూటీ రిజిస్ట్రారుగా అడిషనల్ చార్జి తీసుకొంటారు.

ప్రజా-సోషలిస్టుపార్టీకి పదిమంది రాజీనామా

విశ్వనాథంగారిపై అఖిలభారత పార్టీ తీసుకున్న చర్యపై నిరసన

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 16—తాడేపల్లిగూడెం తాలూకా ప్రజా సోషలిస్టు పార్టీ ... శ్రీ యు. ... కృష్ణారావుగారి అధ్యక్షతను శ్రీ మంతెన గోపాలరాజుగారి నివాసంలో 14 వ తేదీన సమావేశమైన ... కార్యవర్గం సభ్యులు శ్రీ తన్నేటి విశ్వనాథంగారిపై తీసుకున్న చర్యను గర్హిస్తూ ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యత్వానికి రాజీనామా లిచ్చి, శ్రీ విశ్వనాథంగారి నాయకత్వం క్రింద స్థాపించబడే ఆంధ్ర ప్రజాపార్టీలో చేరడానికి తీర్మానం చేశారు.

శ్రీ చలంచర్ల సత్యనారాయణగారి అధ్యక్షతను ... ప్రజా సోషలిస్టు పార్టీవారు కూడా, పార్టీ రాజకీయాలను గురించి తీవ్ర భిన్నాభిప్రాయం ..., పార్టీ సభ్యత్వాలకు రాజీనామా లిచ్చి ప్రజాపార్టీలో చేరారు.

శ్రీ విశ్వనాథంగారిపై అఖిలభారత పార్టీ తీసుకున్న చర్యను గర్హిస్తూ తీర్మానం చేశారు.

రాజీనామా లిచ్చినవారు:—

శ్రీయుతులు.—చలంచర్ల సత్యనారాయణమూర్తి, మంతెన గోపాలరాజు, చలంచర్ల వెంకటేశ్వరరావు, ... పి. ... కె. వి. సాంబశివరావు, ... రెడ్డి, బంగారయ్య, బొడ్డు అప్పారావు, పి. నాగదేవశర్మ, యస్. సుబ్బారావు, మంచాల వెంకన్న గార్లు మరికొందరు.

శ్రీ కె. వి. సాంబశివరావుగారి అభివందనములతో సభ ముగిసింది.

ఆంధ్ర జిల్లాలలో మెహర్ బాబా పర్యటన

ఏలూరు, ఫిబ్రవరి 16—ప్రసిద్ధ బ్రిటిష్ ఫిల్ము ప్రొడ్యూసర్ మిస్టర్ గేబ్రియల్ పాస్కల్ శ్రీ మెహర్ బాబాతో కలిసి ఫిబ్రవరి 20 వ తేదీ నుంచి ఆంధ్ర దేశంలో పర్యటం చెయ్యగలరని తెలుస్తున్నది.

ఇప్పటి కార్యక్రమాన్నిబట్టి మిస్టర్ గేబ్రియల్, శ్రీ బాబా ఫిబ్రవరి 24 వ తేదీకి ఏలూరుకు వస్తారు. వారు తాడేపల్లిగూడెం, గోపాలపురం, విడదవోలు, కొవ్వూరు మున్నగు గ్రామాలలో పర్యటం చేస్తారట.

వారు తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో కూడా సంచారం చెయ్యగలరని తెలుస్తున్నది.

శ్రీ మెహర్బాబా ఈ నెల 20 వ తేదీనుంచి 22 వ తేదీవరకు కృష్ణాజిల్లాలో పర్యటిస్తారు. 21 వ తేదీ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గుంటూరులో వుంటారు. 23 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు పశ్చిమ జిల్లాలోను, 28 వ తేదీ నుంచి మార్చి 4 వ తేదీవరకు తూర్పు గోదావరి జిల్లాలోను పర్యటన చేస్తారు.

స్త్రీ ఆత్మహత్య

తిరుత్తని, ఫిబ్రవరి 12—ఇదటికి సమీపంలో గల కుమారకుప్పం గ్రామంలో సంగవాయికి (24 ఏండ్ల) అనే ... శరీరంపై కిరసనాయిలు పోసుకొని, నిప్పంటించుకొని మరణించిందని వార్తవచ్చింది. స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

THE FAMOUS BENNETT COLLEGE
SHEFFIELD, ENGLAND

can help you to success through personal postal tuition

THOUSANDS OF MEN in important positions today were once students of this famous English College. They owe their success to Personal Postal Tuition—The Bennett College way. Now *you* are offered the same chance to qualify for a fine career, higher pay and social standing. The Bennett College Agency in Delhi will tell you all about the College but when you enrol you will be taught *direct* from England.

One of these courses will lead to your advancement

Agriculture, Architecture, Aircraft Maintenance, Building, Carpentry, Chemistry, Civil Engineering, Commercial Art, Draughtsmanship, Electrical Engineering, Electric Wiring, Engineering Drawings, Fire Engineering, I.C. Engines, Locomotive Engineering, Machine Design, Mechanical Engineering, Motor Engineering, Plumbing, Press Tool Work, Quantity Surveying, Radio Engineering, Road Making, Sanitation, Steam Engineering, Surveying, Telecommunications, Television, Textiles, Wireless Telegraphy, Works Management, Workshop Practice, Accountancy Exams, Auditing, Book-keeping, Commercial Arithmetic, Costing, English, General Education, Geography, Journalism, Languages, Mathematics, Modern Business Methods, Police Subjects, Salesmanship, Secretarial Exams, Shorthand, Short Story Writing

GENERAL CERTIFICATE OF EDUCATION
OVERSEAS SCHOOL CERTIFICATE
R.S.A. EXAMS.

SEND TODAY for a free prospectus on your subject. Just choose your course, fill in the coupon and post it

TO THE BENNETT COLLEGE AGENCY, (DEPT. 334), ALIPUR ROAD, DELHI

Please send me free your prospectus on .... subject

NAME ....

ADDRESS ....

.... AGE (if under 21) ....

PLEASE WRITE IN BLOCK LETTERS IT.48

రాయలసీమకు సహాయ కార్యక్రమం

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి హామీ

కడప, ఫిబ్రవరి 17—"రాయలసీమ ... ప్రాంతమని ప్రభుత్వానికి తెలుసు. ... అవసరాలను ప్రభుత్వం ... రాయలసీమకు శాశ్వత సహాయ కార్యక్రమాలను ప్రభుత్వం విధిగా అమలుపరచగలదు" అని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు నేడిక్కడ ఈ తాలూకాలోని వివిధ సంఘాలవారు పలువురు వ్యక్తులు సమర్పించిన విజ్ఞాపన పత్రాలకు సమాధానం చెబుతూ హామీ యిచ్చారు.

నేటి వుదయం ... కంచాలమ్మ చెరువు ... డిప్యూటీ ముఖ్యమంత్రి ... ప్రారంభమైంది.

శ్రీ సంజీవరెడ్డిగారు ... నుంచి కారులో వచ్చారు. పబ్లిక్ వర్క్సు శాఖ ... పెద్ద అధికారి ... ప్రముఖులు స్వాగతమిచ్చారు. స్వాగతమిచ్చిన వారిలో శ్రీయుతులు వై. ఆదినారాయణరెడ్డి, యం. యల్. ఏ., యం. గోవిందరావు (తాలూకా కాంగ్రెసు కమిటీ), ... (తాలూకా ఇరిగేషన్ కమిటీ) ... గారు వున్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కేశవతారం గారితోను, ఇతర అధికారులతోను కలిసి జీపులో కంచాలమ్మ చెరువు దగ్గరకు వెళ్ళారు. చెరువుకింద యిప్పుడున్న ఆయకట్టు 160 యకరాలు మాత్రమేనని, స్కీము అమలు జరిపిన తర్వాత మరి 300 యకరాలు సాగులోకి తీసుకురావచ్చునని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కేశవతారం గారు చెప్పారు.

కంచాలమ్మ చెరువు ఆయకట్టుదారులు ... గ్రామమైన ... పల్లెలో సంజీవరెడ్డిగారికి స్వాగతమిచ్చారు. 30 ఏళ్ళుగా నిర్లక్ష్యం చెయ్యబడ్డ కంచాలమ్మ చెరువు పని ఆంధ్ర ప్రభుత్వం ప్రారంభించదలచినందుకు గ్రామస్థులు కృతజ్ఞత తెలియజేశారు. ... పరిస్థితులవల్ల ఈ ప్రాంతం లోని రైతులు అప్పుల పాలైనారని, ప్రభుత్వం మారటోరియం ప్రకటించవలసిందని వారు అర్థించారు.

పి. డబ్ల్యు. డి బంగళా వద్ద ... మెమొరాండంలు సమర్పించారు. ఈ తాలూకాలో ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించవలసిందిగా ... ముఖ్యంగా ... కంచాలమ్మ చెరువు ... ప్రారంభించవలసిందిగా వారు అర్థించారు.

శాసనసభ్యులు శ్రీ వై. ఆదినారాయణ రెడ్డిగారు ... ఈ ప్రాంతంలో సంభవించిన క్షామంవల్ల పెక్కుమంది ఇతర ప్రాంతాలకు వలసపోయినారని శ్రీ సంజీవరెడ్డి గారికి విన్నవించారు. ప్రభుత్వం సహాయం జరుగుతున్నప్పటికీ గలివీడు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి ఫిర్కాలలో సుమారు 20 గ్రామాలలో కాటక పరిస్థితులు నేడు కూడా తీవ్రంగా వున్నవని చెప్పారు. ఇరిగేషన్ సౌకర్యాలు లేక విస్తారమైనభూమి సేద్యం కాకుండా పడి వుందని అన్నారు. ఈ తాలూకాలో పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులు లేనందున ... అభివృద్ధి పరచవలసిందని అర్థించారు. ఈ తాలూకాలో 12,000 ... విద్యుచ్ఛక్తి ... తాలూకా మెట్ట ప్రాంతం కాలదని వచించారు.

గలివీడు ఫిర్కా ప్రజలు ... ప్రాజెక్టు నిర్మాణం ... పల్లి వద్ద నిర్మించేపక్షంలో అధిక ప్రయోజనం కలుగుతుందన్నారు.

రాయచోటి పంచాయతీబోర్డువారు అత్యవసరంగా ప్రజానీకానికి చెయ్యవలసిన సహాయ కార్యాలకు 20 వేల రూపాయలు ... గ్రాంటుగా ... ఇప్పించవలసిందని విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ రిలీఫ్ ఆర్ఫనేజి కమిటీ తరఫున శ్రీ ... నాయుడుగారు ఆర్ఫనేజి నిర్వహణకు శాశ్వత గ్రాంటు ఇప్పించవలసిందని కోరారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు రాయచోటి వచ్చిన వారిందరికి ... సమాధానమిస్తూ ప్రభుత్వం రాయలసీమ ... పరిస్థితి ... తెలియజేశారు.

అనంతరం శ్రీ సంజీవరెడ్డిగారు ... పల్లెకి వెళ్ళారు. అక్కడ అతిథులకు శ్రీ వై. ఆదినారాయణరెడ్డిగారు విందు చేశారు. ... ఒక మామిడి తోపులో ... ఫిర్కా రైతులు 3000 మంది ... శ్రీ సంజీవరెడ్డి గారు సభను ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఆదినారాయణ గారు ... ప్రభుత్వం గంజి కేంద్రాలను ఏర్పాటు చేసి వుండకపోతే ఈ ప్రాంతీక ... అన్నారు.

ఉప ముఖ్యమంత్రి ... ప్రభుత్వం అవలంబించవలసిన విధానాన్ని తెలియజేశారు. ప్రజా సహకారం పుష్కలంగా వుండే పక్షంలో యిప్పుడు తలకుమించిన గడ్డు సమస్యలుగా కనబడుతున్న చిక్కులన్నీ అవలీలగా తొలగిపోగలవని ఆయన ...

సాయంత్రం ప్రొద్దుటూరు తర్వాత మంత్రి రాయచోటికి వచ్చారు. ... రాయచోటి తాలూకా ఇరిగేషన్ మహాసభను సంజీవరెడ్డి గారు ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ ఆదినారాయణ రెడ్డి గారు అధ్యక్షత వహించారు.

ప్రపంచ ఆర్థిక మాంద్య దుష్ప్రభావాల నివారణకు ఇండియా సంసిద్ధత

— పార్లమెంటుకు దేశ్‌ముఖ్ నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16—ఆర్థికమాంద్యం వచ్చేటట్లయితే అమెరికా వగైరా స్టర్లింగ్ ప్రాంతానికి చెందని దేశాలనుంచి, అంతర్జాతీయ ద్రవ్యనిధివంటి అంతర్జాతీయ సంస్థలనుంచి లభించగల సహాయంతో గడ్డు పరిస్థితిని దాటవచ్చునని ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ నేడు ప్రజా ప్రతినిధుల సభలో ప్రకటించారు.

సిడ్నీలో కామన్ వెల్తు ఆర్థిక మంత్రుల సభ ఫలితాల నివేదికను శ్రీ దేశ్‌ముఖ్ నేడు పార్లమెంటుకు అందజేశారు.

గడచిన పన్నెండు మాసాలలోను మొత్తం స్టర్లింగ్ ప్రాంతం అంతటా విశేషంగా అభివృద్ధి సాధించబడిందని, విషమ పరిస్థితి గడిచిందనే విశ్వాసం ఇప్పుడు కలుగుతున్నదని, అంతమాత్రాన ఆయా దేశాలు అలసభావంతో తమ కృషిని సడలించడానికి అవకాశం లేదని, అభివృద్ధి కార్యక్రమాలను పట్టుదలతో కొనసాగించవలసే వున్నదని ఆయన అన్నారు.

ఇండియా తన అభివృద్ధి ప్రణాళికలను అనుబంధపరచడం ద్వారా కామన్ వెల్తు ప్రపంచ దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పడుతున్నదని అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ దేశ్‌ముఖ్ ప్రకటనను స్టేట్స్ కౌన్సిల్ లో ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎం. సి. షా చదివి వినిపించారు.

కామన్ వెల్తు దేశాల ఆర్థిక పరిస్థితులను సమీక్షించి భావి విధానాలను నిర్ణయించుకోవడం కోసమే సిడ్నీ సభ జరిగిందని, ఈ సమావేశం చర్చలు, నిర్ణయాలు జనవరి 15 వ తేదీని వెలువడిన అధికార ప్రకటనలో పేర్కొనబడ్డాయని వివరించారు.

1952 డిసెంబర్ తరువాతి ఒక సంవత్సరం కాలంలో స్టర్లింగ్ ప్రాంతాల వాణిజ్యపు నిలవలు అభివృద్ధి చెందాయని, గోల్డ్ డాలర్ నిలవలకు సంబంధించి విషమ పరిస్థితి ఏర్పడకుండా తగు కట్టుదిట్టాలు చెయ్యబడ్డాయని 1953లో కొంత మిగులు కనబడిందని కూడా పేర్కొన్నారు.

స్టర్లింగ్ ప్రాంతంలోవుండే ప్రతి దేశమూ పట్టుదలతో సౌష్టవమైన ఆర్థిక విధానాలను అనుసరించి హెచ్చు ఉత్పత్తిని సాధించడం వల్లనే ఈ అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.

మొత్తం కామన్ వెల్తు ప్రజల జీవన ప్రమాణాన్ని వృద్ధి చెయ్యడం కోసం ఎగుమతులనే కాక దిగుమతులను కూడా సమన్వయ పరచుకోవలసి వుంటుందని, ప్రజలు నిత్య జీవితావసర వస్తువులను హెచ్చుగా వినియోగ పరచుకోవలసి వుంటుందని, అప్పుడే నిజమైనజీవన వ్యయ ప్రమాణంలో అభివృద్ధి సాధించబడినట్టు చెప్పవలసి వుంటుందని అన్నారు.

సిడ్నీ సమాలోచనలలో ఈ అంశానికి విశేష ప్రాధాన్యం ఇవ్వబడిందని, ప్రపంచ వాణిజ్యంపై యుద్ధ కాలంలో విధించబడిన కంట్రోల్సు సడలించబడాలని, అందువల్ల స్టర్లింగ్ పటిష్టం కాగలదని ఆశించబడిందని ఆయన వివరించారు. ఫలితంగా స్టర్లింగ్ ను పటిష్టం చేసే విధానాలను అనుసరించడానికే నిర్ణయించబడిందని అన్నారు.

గడచిన పన్నెండు మాసాలలో స్టర్లింగ్ ప్రాంతం దేశాలలో అమలు జరిగిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమం ఆర్థిక మంత్రులకు ఎంతో సంతృప్తి కలిగించిందని, అయితే, ఈ అభివృద్ధి కార్యక్రమాలను అనుబంధపరచుకోవడంలో కామన్ వెల్తు దేశాలు పరస్పరం సహాయం చేసుకోవడానికి ఇతర దేశాల నుంచి సహాయం పొందడానికి విశేష అవకాశం కలదనే అంశం గుర్తించబడిందని కూడా అన్నారు. కామన్ వెల్తు దేశాలకు విశేష సహాయం లభింపజేయడానికి బ్రిటన్ ... ప్రయత్నం చేస్తున్నదని, అందువల్ల లండన్ మనీ మార్కెట్ నుంచి ఇండియా అభివృద్ధి ప్రణాళికకు కొంతవరకు సహాయం లభించవచ్చునని అన్నారు.

ఒకవేళ ప్రపంచ వాణిజ్యరంగంలో ఆర్థిక మాంద్యం అంటూ ఏర్పడితే అది ఎంతో స్వల్పంగా ఉండవచ్చునని, దీని ప్రభావం స్టర్లింగ్ ప్రాంతంపై కూడా పడవచ్చునని, అయితే, ఇందువల్ల దీర్ఘకాలిక ప్రణాళికలు దెబ్బతినకుండా తగు కట్టుదిట్టాలు చేయబడాలని అన్నారు. ఆర్థిక మాంద్యం భారీ ప్రమాణంలో ప్రబలమయ్యేటట్లయితే అందువల్ల ఒక్క అమెరికన్ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాక, ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థలుకూడా దెబ్బతినవచ్చునని, అయితే ఇందువల్ల దుష్ఫలితాలు కలుగకుండా అమెరికా ప్రభుత్వమే తగు చర్యలు తీసుకోగలదని ఆశించడం పొరపాటు కాదని అన్నారు.

స్వేచ్ఛగా వాణిజ్యం జరగడానికి అన్ని అవకాశాలు కల్పించబడాలని, దిగుమతి నిర్బంధం సడలించబడాలని, స్టర్లింగ్ కు ఇతోధికమైన మారకం సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించబడిందని, ఇందుకు సమష్టి చర్య అవసరమని గుర్తించబడిందని అన్నారు.

స్టర్లింగ్ విలువపట్ల ఇటీవల అన్ని దేశాలలో విశ్వాసం పెరిగిందని, ఇందువల్ల వాణిజ్యాభివృద్ధికి విశేషదోహదం చేకూరిందని అన్నారు. ఇక ముందు అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధికి ఇప్పుడున్న అంతర్జాతీయ సంస్థల ద్వారా తగు చర్యలు తీసుకోవడానికి నిర్ణయించబడిందని, ఈ పరిస్థితులలో టారిఫ్ లపై జెనీవా ఒడంబడిక కౌన్సిల్ కు, అంతర్జాతీయ ద్రవ్యనిధికి విశేష ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. జెనీవా ఒడంబడిక సవరించే ముందు కామన్ వెల్తు దేశాలు తమలో తాము చర్చించుకోవాలని అన్నారు.

గడచిన పన్నెండు మాసాలలో స్టర్లింగ్ ప్రాంతం దేశాలన్నిటిలో గణనీయమైన అభివృద్ధి సాధించబడిందనే సంతృప్తి కామన్ వెల్తు మంత్రులకు కలిగిందని కూడా చెప్పారు.

పరిశ్రమలలో శిక్షణ

ప్రభుత్వ ప్రణాళికపై గిరిగారి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—ప్రభుత్వ పరిశ్రమలలో వేతనాలను నిర్ణయించడానికి ప్లానింగ్ కమిషన్ సిఫారసు చేసిన వేతనాల బోర్డు ఇంకా నియమించబడలేదని, అయితే, కనీసవేతనాల చట్టం క్రింద వివిధ ప్రభుత్వాలు పెక్కు సలహా సంఘాలను, సబ్ కమిటీలను, సలహా బోర్డులను నియమించినట్లు కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారు నేడు ప్రజా ప్రతినిధి సభలో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు. ఈ సలహా సంఘాలు, బోర్డులు నిజానికి వేతనాల బోర్డులవలెనే పనిచేస్తున్నవని, సమస్త వేతనాల బిల్లు లోగడ పార్లమెంటులో ప్రతిపాదించబడిందని, దీనిని తిరిగి ప్రతిపాదించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా శ్రీ గిరి గారు అన్నారు.

కనీసవేతనాల చట్టాన్ని అమలు జరిపేటప్పుడు ... త్రిపక్ష ... సిఫారసులను గురించి ప్రభుత్వం ఆలోచించగలదని కూడా శ్రీ గిరి గారు అన్నారు.

పరిశ్రమలలో శిక్షణ గరపడంకోసం ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారు చేసిందని ఇందుకోసం విదేశాలనుంచి ఇద్దరు నిపుణులనుకూడా పిలిపించిందని, అప్పుడే ఆరుమాసాల క్రితమే ఒక నిపుణుడు ఇండియాకు వచ్చాడని శ్రీ గిరి గారు అన్నారు. వారి కృషి ఫలితంగా ఇంతవరకు ... ఒక పారిశ్రామిక కార్మిక శిక్షణాలయం నెలకొల్పబడగలదనికూడా అన్నారు.

గూడూరు-రేణిగుంట రైలుమార్గం అభివృద్ధి

ఆంధ్ర దేశంలో మొదటి పంచవర్ష ప్రణాళిక క్రింద కొత్తగా రైలుమార్గాలు ఏమీ నిర్మించబడడం లేదని, అయితే రేణిగుంట - గూడూరు రైలుమార్గం బ్రాడ్ గేజ్ చెయ్యబడుతున్నదని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఓ. వి. అళగేశన్ నేడు ప్రజా ప్రతినిధుల సభలో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఇటీవల నాగపూర్ దగ్గర, విదేశాలలోను జరిగిన విమాన ప్రమాదాలవల్ల ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానాల ... కంపెనీకి ... నష్టమైనదని రవాణా శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ రాజబహదూర్ ... ప్రశ్నకు జవాబు చెప్పారు.

నాగపూర్ దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో 60449 రూపాయలు విలువ గల తపాలా వస్తువులు ధ్వంసమయ్యాయని ఆయన అన్నారు.

రైలు ప్రమాదాలు

1954 జనవరి 1 నుంచి ... తేదీవరకు జరిగిన రైలు ప్రమాదాలలో 19 మంది మరణించారు. 8 మంది రైల్వే ఉద్యోగులు ... 37 మంది ప్రయాణీకులు, 19 మంది రైల్వే ఉద్యోగులు గాయపడ్డారని రైల్వే మంత్రి ... ప్రశ్నకు జవాబు చెప్పారు. మొత్తం 3.07 లక్షల రూపాయలు విలువ గల ఆస్తి రైల్వేలకు నష్టమైనదని ఆయన అన్నారు. ... కాలంలోను ... 27 రైల్వే ప్రమాదాలు జరిగాయి. అందులో ఎనిమిది అతి తీవ్రమైన ప్రమాదాలని కూడా ఆయన తెలియపరచారు.

మద్యనిషేధానికి ప్రజాసహకారం

ఉపముఖ్యమంత్రి విజ్ఞప్తి

కడప, ఫిబ్రవరి 18—మద్యనిషేధాన్ని రద్దు చెయ్యమని కోరంగా, అది ఎక్కువ వలప్రదం కావడానికి సహాయపడవలసిందని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి గారు రాయలసీమ ప్రజా ప్రతినిధుల సమావేశంలో కోరారు.

... ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాన్ని ప్రజలు వద్దంటే, ప్రజలు తమ అవివేకానికి నష్టపోగలరన్నారు.

ఆంధ్రలో జాతీయ విస్తరణ ప్రణాళిక

27 కొత్త బ్లాకులలో త్వరలో పని ప్రారంభం

కర్నూలు, ఫిబ్రవరి 18—ఆంధ్ర రాష్ట్రంలో మార్చి నెల మొదట్లో ఇంకా 27 కొత్త బ్లాకులలో జాతీయ విస్తరణ ప్రణాళిక క్రింద పనులు ప్రారంభించబడతాయి. ప్రతిబ్లాకు 150 చదరపుమైళ్ళ విస్తీర్ణంతో 67,000 జనాభాగల నూరు గ్రామాలు కలిగి వుంటుంది.

ఒక్కొక్క బ్లాకులో 7½ లక్షల రూపాయల చొప్పున మొత్తం 27 బ్లాకులకు రెండు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుంది.

ప్రతి బ్లాకుకు అయ్యే మొత్తంలో రు. 1¼ లక్ష రాష్ట్ర ప్రభుత్వం, రు. 3¼ లక్షలు కేంద్ర ప్రభుత్వం భరిస్తాయి. మిగిలిన మూడు లక్షలు అప్పుద్వారా గాని, సహకార సంస్థలద్వారా గాని సేకరించబడుతుంది.

ప్రస్తుతం రాష్ట్రంలో ఫిర్కా అభివృద్ధి స్కీములు అమలు జరుగుతున్న 54 కేంద్రాలలోను, కర్నూలు, కంభం తాలూకాలలో చెరి ఒక బ్లాకులోను ఈ జాతీయ విస్తరణ ప్రణాళిక అమలు జరుగుతుంది. కర్నూలు తాలూకాలో చిన్నటేకూరు, ఉల్లెల, ... గ్రామాలను, కంభంతాలూకాలో గిద్దలూరు, ... గ్రామాలను ఎంచుకున్నారు.

రష్యా కళాకారులకు రాజాజీ జోహార్లు

మద్రాసు, ఫిబ్రవరి 19 "నేను మాదిరి ... ఈ కళా ప్రదర్శనం నన్ను సమ్మోహితుణ్ణి చేసింది" అని గత సాయంత్రం అన్నామలై హాలులో రష్యా సంస్కృతీ రాయబారవర్గంవారు ఇచ్చిన కళాప్రదర్శన సందర్భంలో మద్రాసు ముఖ్యమంత్రి రాజాజీ పేర్కొన్నారు.

మద్రాసులో రష్యా కళాకారులిచ్చే ప్రదర్శనలలో ఇదే చివరిది కావడం చింతాకరంగా వున్నదని, వారు ఇంకా వుండి, ఇంకా చాల ప్రదర్శనలిస్తే బాగుండి వుండేదని ఆయన అన్నారు. వారి ప్రదర్శనలు మద్రాసు పౌరులను ఆనందపులకితాంగులను చేశాయన్నారు.

రాజకీయాలను, అంతర్జాతీయ పరిస్థితులను అన్నిటినీ మరిచిపోయి, మనం అంతా కలిసి ఒకదేశంలో వుంటే ఎంత బాగుంటుందా అని తాను ఆలోచిస్తున్నానని రాజాజీ అన్నారు. అయితే మళ్ళీ రాజకీయాలనుగాని, ఆర్థిక పరిస్థితుల్నిగాని ప్రపంచం మరిచి పోవ్వదన్నారు.

సంగీతం విశిష్టతను గురించి చెబుతూ, అది మళ్ళీ భగవంతునికి సమీపంగా తీసుకుపోతుందన్నారు. రష్యా సంగీతం అమృతంగా వున్నదన్నారు.

అయితే, ఒక్క సంగీత, నృత్యాల సుగించే కాక, ప్రధాని స్టాలిన్ నిధికి వారు చేసిన సమర్పణ గురించి కూడా తాము వారికి కృతజ్ఞులమై వున్నామని రాజాజీ అన్నారు.

రష్యన్ సంగీతం గురించి చెబుతూ, మన దేశంలోని గాయకుల విషయంలో వలెనే ఆయన స్వరం అద్భుతమైన శిక్షణ పొందివుంటుందని, అయితే మన గాయకుల మాదిరిగా చేతులు, వళ్ళు వికారంగా త్రిప్పకోవడం లేదని రాజాజీ అన్నారు. మన గాయకులు ఆవేశాన్ని అదుపులో పెట్టుకొని, పాడేటప్పుడు వికారపు చేష్టలు చెయ్యడం మానాలన్నారు.

సంగీతాన్ని ఆనందించడానికి భాష అర్థం కానక్కర లేదని, భాష తెలియకుండా సంగీతం వాడడం మనవారికి అలవాటేనని ఆయన పేర్కొన్నారు.

నిన్న హోటల్ ఓషియానిక్ లో రష్యా సంస్కృతి రాయబారవర్గం వారికి జరిగిన సన్మానం సందర్భంలో మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ మాట్లాడుతూ, సాంస్కృతిక కార్యక్రమం జాతీయ కార్యక్రమం కావని ... పేర్కొన్నారు. దేశంలోని ... ప్రాంతాలు తమ ప్రాంతపు కళలను ... అవసరం లేదన్నారు.

ఈ సందర్భంలో ఒక ఆంధ్ర కళాకారులజట్టు ... చేశారు. ఒక ... పోరాటం ..., చివరికి ... గెలవడం ఇందులో ప్రదర్శించబడింది.

ఈ సంవత్సరం ఆకురాలు కాలంలో రెండవ ఎలిజబెత్ అమెరికా ప్రెసిడెంట్ ఐసన్ హోవర్ ఆహ్వానంపై అమెరికాలో పర్యటించబోయున్నదని, ప్రెసిడెంట్‌కు అతిథిగా వుండగలదని బకింగ్ హామ్ రాజభవనంనుంచి ప్రకటన వెలువడింది.

వెంకటగిరి ఆసుపత్రి

1954-55 లో ప్రభుత్వ వశం కాగలదని మంత్రి వాగ్దానం

వెంకటగిరి, ఫిబ్రవరి 17—ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారిక్కడకు ... వచ్చినప్పుడు ... రాజా శ్రీ వెలుగోటి వెంకటస్వామి ... ఇన్స్పెక్టరు శ్రీ ... గారు స్వాగతమిచ్చారు. ... పార్టీ కామికులు, బంగారుపేట ... సమర్పించిన వినతిపత్రాలు స్వీకరించిన తరువాత మంత్రి వెంకటగిరికి ప్రయాణమై వెళ్లారు.

గూడూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఎ. సిద్ధయ్యనాయుడు, శ్రీ ... (యం. ఎల్. ఎ.), జిల్లా మెడికల్ ఆఫీసర్, డిప్యూటీపోలీసుసూపరింటెండెంట్, శ్రీ పాశివేటి వెంకటస్వామి రెడ్డి (యం. యల్. ఎ.) గార్లతో కలిసి మంత్రి వెంకటగిరిలోని పేదల శరణాలయాన్ని, లోకల్ ఫండు ఆసుపత్రిని, హరిజన బాలబాలికల హాస్టళ్ళను, పోలిస్ స్టేషనులను పరిశీలించారు.

శ్రీ రాజాగారి హాలులో శ్రీ సి. సిద్ధయ్యనాయుడుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. అనేక సంఘాలవారు మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు.

మంత్రి శ్రీ సంజీవయ్యగారు ఉపన్యసిస్తూ, 1953-54 లో తూర్పు గోదావరిజిల్లా "రాజోలు" ఆసుపత్రిని, చిత్తూరుజిల్లాలోని "పుంగనూరు" ఆసుపత్రిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లోగడే నిర్ణయమైనందువల్ల 1954-55 లో తప్పనిసరిగా వెంకటగిరిఆసుపత్రిని గవర్నమెంటు నిర్వహణలోకి తీసుకోగలమని హామీ యిచ్చారు.

నీటి వనరుల విషయంలో కూడా వచ్చే సంవత్సరం తగుచర్యలు తీసుకోడానికి ప్రయత్నించుతామన్నారు. వెనుకబడిన జాతులు ఎన్నో కలవనీ, ఆయా ప్రాంతాలలో ముఖ్యంగా వెనుకబడి యుండు జాతులను జాబితాలో చేర్పించేటందుకు, వారికి ప్రత్యేకంగా విద్యా సౌకర్యాలు కలుగజేసేందుకు తగు సహాయం చేయగలమన్నారు.

చేనేత పారిశ్రామికుల అభివృద్ధికిగాను చేనేతరాష్ట్ర సహకార సంఘానికి యిరవై లక్షలు యివ్వబడిందనీ, యింకా సెస్సునుండిలభించే 40 లక్షలరూపాయలు కూడా వారికే వినియోగించబడుతుందని అన్నారు.

పేదలు అడవిలోనుండి ఎండుకట్టెలు పూర్వం జమీందారీ పరిపాలనలోవలె తెచ్చుకొనుటకు గురించి ఆ శాఖా మంత్రితో చెప్పి తగు సహాయం చేస్తామన్నారు.

బంజరుభూములు చేనేతపారిశ్రామికులకే కాకుండా, భూములు లేని నిరుపేదలందరికి కూడా పట్టాలు యిచ్చేటట్లు ప్రయత్నం చేస్తున్నామనీ, అందుకని ఆయా జిల్లాలలో వివరాలు సేకరిస్తున్నామనీ సుమారు పది లక్షల యకరాల బంజరుభూమి వుంటుందనీ అన్నారు.

శ్రీ పి. వెంకటస్వామి రెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

సాయంత్రం మూడు గంటలకు వెంకటగిరి కో-ఆపరేటివ్ స్టోర్సువారు మంత్రికి తేనీటి విందు చేశారు. స్టోర్సువారి మెమొరాండం తీసికొన్న పిమ్మట మంత్రి కాళహస్తికి ప్రయాణమై వెళ్ళారు.

నెల్లూరులో నలుగురు దొంగల అరెస్టు

వెయ్యి రూపాయల దొంగసొత్తు స్వాధీనం

నెల్లూరు, ఫిబ్రవరి 15—ఇటీవల నెల్లూరు పట్టణం చుట్టుపక్కల జరిగిన దొంగతన కార్యాలలో అనుమానింపబడిన నలుగురు వ్యక్తులను ఈ నెల 13 వ తేదీన సబ్ ఇన్స్పెక్టర్ మిస్టర్ ఎ. కన్నబాబు, హెడ్ కానిస్టేబిల్ యస్. గోపాలరావు, కోటయ్యగారు తదితరుల సహాయంతో అరెస్టు చేశారు. పట్టుబడిన నలుగురిలో నెల్లూరు లక్ష్మయ్య పాత నేరస్థుడు. మిగతా ముగ్గురు ... కుంజ, అరవ అప్పు.

నేరస్థులవద్ద వున్న సొత్తు, వారు లోగడ విక్రయించిన షాపులలో పట్టుబడిన బంగారు, వెండి సామగ్రి మొత్తం విలువ రు. 1,000 లని అంచనా వేయబడినది.

ఈ ముఠాకు చెందిన మరికొందరు నేరస్థులకోసం నెల్లూరు పోలీసులు గాలిస్తున్నారు.

"కృష్ణా-పెన్నార్ స్కీము ఏనాడో పోయింది"

ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారి స్పష్టీకరణ

కర్నూలు, ఫిబ్రవరి 18—కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు స్కీము ఏనాడో త్రోసి వేయబడిందని ఆర్థికమంత్రి శ్రీ టి. విశ్వనాథంగారు నేడిచ్చట విలేకరులతో అన్నారు.

పార్లమెంటులో కొన్ని ప్రశ్నలకు ఇరిగేషన్ డిప్యూటీ మంత్రి యిచ్చిన సమాధానాలపై శ్రీ విశ్వనాథంగారు పై అభిప్రాయం తెలిపారు.

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు యిప్పుడున్న రూపంలో అమలుజరపరాదని ఖోస్లా కమిటీ సిఫారసు చేసిందనీ, కృష్ణానదీలోయలో కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టును ఇప్పుడున్న రూపంలో అమలుజరిపే ... వుండదనీ ఆయన పేర్కొన్నారు.

గాంధి స్మారకనిధి ఆంధ్రసంచాలకులు

శ్రీ మోతే నారాయణరావుగారి నియామకం

కర్నూలు, ఫిబ్రవరి 17—స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములుగారి స్థానంలో ఆంధ్ర రాష్ట్రానికి గాంధి స్మారక నిధి సంచాలకులుగా శ్రీ మోతే నారాయణ రావుగారు అఖిలభారత గాంధి స్మారక సంఘం కార్యదర్శిచే నియమితులైనారు.

మద్రాసు యూనివర్సిటీ సప్లిమెంటల్ కాన్వొకేషన్ చేపాక్ లోని సెనేట్ హాలులో బుధవారంనాడు జరిగింది. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ డిగ్రీలు పంచిపెట్టారు. 733 మంది స్వయంగా హాజరై డిగ్రీలు తీసికొన్నారు. 1,794 మందికి పోస్టులో డిగ్రీలు పంపబడినవి.

మీకు 14 రోజులలో ఆరోగ్యవంతమైన

మెక్లీన్ తెల్ల దంతాలు

అందమైన మెక్లీన్ తెల్ల దంతాలు కలిగియున్నామనే సంతృప్తినీ, ... పొందండి. అంతేకాక ఆరోగ్యవంతమైన దంతాలనుకూడా పొందేమని సంతుష్టిచెందండి. 14 రోజులు, ఉదయము, రాత్రి సమయములలో మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టుతో బాగాపళ్లతోముకొనండి. తత్ఫలితంగా కలిగినమార్పు చూసి మీరే మీరే ఆశ్చర్య పోగలరు. మెక్లీన్స్‌లో కలసిన ఒక ప్రత్యేక పదార్థం, పళ్లమీద గారను తొలగించి, దంతాలను, సహజమైన తెల్లదనముతో మెరయునట్లు చేయును. మీ దంతాలు ఎంతో ఆకర్షణీయముగా వుండును. మీ నోరు ఎంతో శుభ్రముగాను, హాయిగాను వుండును.



క్లోరోఫిల్ తో కూడా దొరుకుతుంది. ప్రపంచములో సర్వోత్తమమైన మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు. ఇప్పుడు ... సిద్ధమైన దుర్గంధ నివారిణియగు క్లోరోఫిల్ చేర్చబడి లభించుచున్నది

మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టు

MTY.34 TEL

క్రీడాలోకం

ఆంధ్ర వెయిట్ లిఫ్టింగ్ జట్టు

భారత జాతీయ పోటీలకు ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 18—ఆంధ్రా వెయిట్ లిఫ్టర్స్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ కె. రవీంద్రనాథ గుప్త గారు యిలా ప్రకటిస్తున్నారు:

అఖిలభారత జాతీయ పోటీలకు ఆంధ్రా వెయిట్ లిఫ్టర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ యీ క్రింది వారిని పోటీదారులుగా పంపుటకు ఏకగ్రీవంగా తీర్మానించింది.

వెయిట్ లిఫ్టింగు:— (1) డి. ఆర్. గోపాల్, (2) కె. ఈశ్వరరావు, (3) పి. హెచ్. శేషగిరిరావు, (4) వి. యస్. రావు (5) ఎ. పి. రంగా (కెప్టెను), (6) బి. వెంకటేశ్వరరావు, (7) ఆర్. సూర్యనారాయణ, (8) కె. సుబ్బారావు, (ఎక్స్‌ట్రా) (9) పి. జ్వాలారావు (ఎక్స్‌ట్రా), (10) ఎ. రాఘవరాఘవ గుప్త (మేనేజర్), (11) పి. హెచ్. రామకోటయ్య (కోచ్)

"భారత్ శ్రీ" పోటీకి:— (1) టి. రామారావు గుప్త, (2) కె. దండాసి, (3) ఎ. పి. రంగా.

రేపల్లెలో బాడ్మింటన్ పోటీలు

రేపల్లె, ఫిబ్రవరి 18—నేతాజీ స్మారక తృతీయ వార్షిక అఖిలభారత బాడ్మింటన్ పోటీలు ఇచ్చట తాలూకా ఆఫీసు ఆవరణలో 14వ తేదీన ప్రారంభించబడినవి. ఇప్పటికి 21 ప్రిలిమినరీ ఆటలలో టీములు పాల్గొన్నవి. ఇందులో నేతాజీ టీము (రేపల్లె) చిన్నా మెమోరియల్ టీము (బందరు), సైనల్స్ వచ్చి నేతాజీ టీము (రేపల్లె) వారు ఫైనల్స్‌లో గెలిచారు. ఇక సీనియర్స్ టీముల ఆట ప్రారంభం అయినది. సీనియర్ టీములలో శ్రీ పిచ్చయ్య పార్టీ, శ్రీ రాజగోపాల పార్టీ వున్నారు. ప్రముఖ ఆటగాండ్రయిన వీరి ఆటలలో గల ప్రత్యేకతను తిలకించుటకు దగ్గరలోని కొన్ని పట్టణాలనుంచి, గ్రామాలనుంచి అధిక సంఖ్యాకులుగా ప్రేక్షకులు వస్తున్నారు.

డబుల్స్‌లో 46 టీములు పాల్గొన్నవి మొత్తం యీ పోటీలు ఇందులోని ఆటగాండ్రు ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షిస్తున్నారు. (ఏ. వి.)

టేబిల్ టెన్నిస్‌లో శిక్షణ

శ్రీ పి. వి. భుజంగ రావుగారికి సదవకాశం

మద్రాసు, ఫిబ్రవరి 17—ఇండియాలో వివిధ క్రీడల ప్రమాణం వృద్ధిచేయడానికై తలపెట్టబడిన రాజకుమారి అమృతకౌర్ శిక్షణ ప్రణాళిక ప్రకారం చెన్నపురిలో బ్రిటిష్ ప్రవీణుడు బ్రియన్ కెన్నడీ టేబిల్ టెన్నిస్ ఆటగాండ్రకు యిస్తున్న శిక్షణ దాదాపు పూర్తికావచ్చింది. ఈయన ఈ నెలాఖరువరకు యిక్కడ వుండి బొంబాయి వెళ్ళిపోతాడు. ఆయన తదనంతరం మార్చిలో శ్రీ సి. యన్. రాజన్, శ్రీ యన్. కృష్ణమూర్తిగార్ల ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగించబడుతుంది.

కెన్నడీచే శిక్షణ పొందుతున్న వారిలో శ్రీ పి. వి. భుజంగరావుగారు (ఆంధ్ర), మిస్. సుల్తానా, మిస్టర్ అల్తాఫ్ అలీ (హైదరాబాద్) కలరు.

ఇతర వార్తలు

కొద్దిమాసాల పరుగు పందెములలో ఆసియాలో గణుతికెక్కిన లెవీ పింటో (బొంబాయి), టైఫాయిడ్ పడి పూర్తిగా కోలుకోనందున వచ్చే భారత జాతీయ క్రీడోత్సవంలో పాల్గొనడం లేదని బొంబాయి వార్త.

చెన్నపురిలోని సర్ త్యాగరాయ కళాశాల వార్షిక ఆటల పోటీలు గురువారం నాడు జరిగినవి. శ్రీ డబ్ల్యు. ప్యాటుదాస్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్ గెలుచుకున్నారు. మిస్టర్ ఎస్. సి. సి. హెంటీ ద్వితీయ స్థానం వచ్చింది.

లాహోర్‌లో గురువారంనాడు ఇండియా పాకిస్తాన్ జట్లకు పోలో పోటీ జరుగగా పాకిస్తాన్ గెలుపొందినట్లు లాహోర్ వార్త.

మద్రాసు అండర్-షరీఫ్ నియామకం

మద్రాసు, ఫిబ్రవరి 16—1954 డిసెంబరువరకు మద్రాసు అండర్-షరీఫ్‌గా మిస్టర్ కె. యస్. జి. హాజా షరీఫ్ నియమించబడ్డారు. ఈయన మెసర్స్ కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీలో ఒక భాగస్వామి. దక్షిణ భారత వాణిజ్య మండలి కార్య నిర్వాహక వర్గంలో ఒక సభ్యుడు కూడా.

కస్తూరిబా జాతీయ స్మారక నిధి మద్రాసు రాష్ట్ర శాఖ కార్యాలయం, దానికి అనుబంధ సంస్థలు ఈరోడ్‌కు 18 మైళ్ళ దూరంలో గల పరుగుపట్టి గ్రామానికి మార్చబడగలవని తెలుస్తున్నది.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

భారత ప్రభుత్వంపై ప్రతిపక్షం అభిశంసన తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత నేడు ప్రజాప్రతినిధుల సభలో ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ ప్రతిపక్షం తొలిసారిగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా అది వీగిపోయింది. తీర్మానానికి అనుకూలంగా 66 మంది, వ్యతిరేకంగా 259 మంది వోటు చేశారు.

కలకత్తా సంఘటనలపై చర్చను స్టేట్స్ కౌన్సిల్‌లో సమ్మతించినప్పటికీ, ప్రజాప్రతినిధుల సభలో అదే విషయంపై చర్చ జరుపడానికి సమ్మతించనందువల్ల ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ ప్రతిపక్షం ఈ తీర్మానాన్ని ప్రతిపాదించింది.

స్వతంత్ర సభ్యుడు డాక్టర్ లంక సుందరం గారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. నిన్న ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ప్రతిపాదించిన అడ్జర్న్ మెంట్ తీర్మానాన్ని అనుమతించవచ్చునా, లేదా అనే విషయమై చర్చ జరుగుతున్నప్పుడు ప్రభుత్వం మౌనం పాటించి, సభవారిని తృణీకరించిందని ప్రతిపక్ష సభ్యులు వాదించారు.

ప్రధాని నెహ్రూ, హోంమంత్రి డాక్టర్ కట్జూ, యితర కాంగ్రెస్ సభ్యులు కూడా ఈ ఆరోపణ లన్నిటినీ హాస్యాస్పదములని చెప్పి త్రోసిపుచ్చారు.

స్పీకర్ రూలింగ్ యిచ్చిన తర్వాత నిన్న పెద్దగా నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన కమ్యూనిస్టు సభ్యులు, తాను నిన్నటి చర్చలో మౌనం వహించినందుకు ఎలా తప్పు పడుతున్నారో తెలుసు అర్థం కావడం లేదని పండిట్ నెహ్రూ చెప్పగా, ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ యిలా సమాధానమిచ్చారు:—

"తాను పార్టీ నాయకుడు మాత్రమే కాక, సభానాయకుడు కూడా అనే విషయాన్ని యిటువంటి సందర్భాలలో మరచిపోయే ప్రధాని ప్రవర్తనను గురించి మాకు ధర్మపన్నాలు చెప్ప నక్కరలేదు."

నిన్నటి కమ్యూనిస్టుల ప్రవర్తనతో పాటు అన్ని విషయాలను గురించి చర్చ జరపదలచుకొంటే, ఈ ప్రతిపాదన గురించి చర్చ జరపడానికి తనకు అభ్యంతరం లేదని పండిట్ నెహ్రూ అన్నారు.

సాయంత్రం 4.30 గంటలు కాగానే డాక్టర్ లంక సుందరంగారు తమ అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ యిలా అన్నారు:—

"వివిధ మంత్రులకు, పార్లమెంట్‌లోని ఉభయసభలకు మధ్య సమన్వితి సంబంధాలు నెలకొనలేదని, అలాగే పార్లమెంట్‌లోని ఉభయ సభల మధ్య కూడా సమన్వితి సంబంధం నెలకొనలేదని నిరూపించడమే నా ఉద్దేశ్యం. నిన్నటి రోజున దిగువ సభలో త్రోసివెయ్యబడ్డ ప్రతిపాదన వంటిదే ఎగువ సభలో ప్రతిపాదించబడింది. కాని, అక్కడ తమ సమ్మతి తెలిపిన సభానాయకుడు, హోంమంత్రి దిగువ సభలో ఆ విషయాలనే తెలుపడానికి సమ్మతించలేదు.

"విద్య, శాంతి భద్రతలు రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించిన విషయాలే అయినా, కలకత్తా సంఘటనలను గురించి సభ్యులకున్న అభిప్రాయాల దృష్ట్యా సభానాయకునితోను, డాక్టర్ కట్జూను సంప్రతించిన మీదట దీనిపై చర్చకు అనుమతిస్తున్నానని స్టేట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు తెలిపారు.

"ఎగువ సభలో ఇందుకు అంగీకరించిన ప్రభుత్వం దిగువ సభలో కూడా స్పీకర్ అడిగినప్పుడు సమ్మతించకపోవడం ఈ సభవారిని తృణీకరించడమే.

"ప్రభుత్వం యిదివరలో మూడుసార్లు సభవారిపట్ల యిట్టి వైఖరినే అవలంబించింది.

"ఏడాది కిందట, ఈ సభకు చెందిన పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీలో స్టేట్స్ కౌన్సిల్ సభ్యులను కూడా చేర్చుకునే నిమిత్తం సభానాయకుడు ఒక ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. సభవారికి ఆ ప్రతిపాదన యిష్టం లేకపోయినా, ప్రభుత్వం తనకున్న మెజారిటీతో దానిని ఆమోదింపజేసికొన్నది. జాయింట్ సెలెక్ట్ కమిటీల విషయంలో కూడ ప్రభుత్వం యిలాగే ప్రవర్తించింది. ఇక, మూడవ తార్కాణం జీత భత్యాల విషయమై జాయింట్ సెలెక్ట్ కమిటీ అందజేసిన నివేదికపై 1952 లో సిద్ధమైనప్పటికీ, దానిని గురించి చర్చించడానికి యింతవరకు సభవారికి వ్యవధి దొరకనే లేదు కాబోలు!

"ప్రభుత్వం తనకున్న మెజారిటీతో ఈ తీర్మానాన్ని ఓడించగలగడంలో సందేహం లేదు. కాని, నిష్పక్షికతకు పేరొందిన సభానాయకుడు పొరపాటు జరిగినమాట వాస్తవమేనని అంగీకరించాలని నేను అభ్యర్థిస్తున్నాను. లేకపోతే దానిని ఓడించవచ్చు. మేము అపజయాన్ని స్వీకరిస్తాం."

రాష్ట్రాల హక్కులు

తర్వాత శ్రీ కొత్త రఘురామయ్య గారు మాట్లాడుతూ యిలా అన్నారు:—

"ఇది రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన విషయమని స్పీకర్ నిన్న రూలింగ్ ఇచ్చిన తర్వాత, ప్రభుత్వం ఏమీ చెప్పలేదని ప్రతిపక్షం విమర్శించడంలో న్యాయమున్నట్లు నాకు తోచడం లేదు. రాష్ట్ర శాసనసభల అధికారాలను, హక్కులను ప్రజా ప్రతినిధుల సభ విస్మరించరాదు. రాజ్యాంగం మాకు ప్రసాదించిన హక్కులను మీరు ఉల్లంఘిస్తారా? అని రాష్ట్ర శాసనసభలు ప్రశ్నించవచ్చు కదా?

"స్టేట్స్ కౌన్సిల్‌కు ఎక్కువ ప్రాధాన్యమివ్వబడుతున్నదన్న ఆరోపణ చాలా సార్లు చెయ్యబడుతున్నది. ఒకరోజున స్టేట్స్ కౌన్సిల్ సభ్యులందరు ఒక గోష్ఠికి రావడానికి ఉన్న సీట్లన్నిటినీ బుక్ చేసికొంటే, ప్రతిపక్ష సభ్యులు సభలో గృహ మంత్రిపై అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదిస్తారేమో—కౌన్సిల్ సభ్యులకే ఉన్న సీట్లన్నిటినీ దఖలుపరచినందుకు! (నవ్వులు).

"ప్రభుత్వాన్ని అభిశంసించడానికి డాక్టర్ లంక సుందరంగారికి యింతకంటె మరొక కారణం లభించకపోవడం ప్రభుత్వానికి ఘనత కిందనే పరిగణించవచ్చు."

పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీకి చెందిన శ్రీ ఎస్. ఎస్. మోరే రాజ్యాంగరీత్యా ప్రజాప్రతినిధుల సభకు ఎక్కువ అధికారాలివ్వబడినప్పటికీ, మంత్రులు మాత్రం స్టేట్స్ కౌన్సిల్ పట్ల ఎక్కువ అనుకూల్యం చూపుతున్నారని విమర్శించారు.

శ్రీ ఎన్. సి. ఛటర్జీ (నేషనల్ డెమొక్రాటిక్-పశ్చిమ బెంగాల్) కూడా ప్రభుత్వం స్టేట్స్ కౌన్సిల్ పట్ల పక్షపాతం చూపుతున్నదని, అందువల్ల దానిని అభిశంసించవలసిందేనని అన్నారు.

శ్రీ ఎస్. వి. రామస్వామి (కాంగ్రెస్-మద్రాసు) మాట్లాడుతూ, ప్రభుత్వం అటి నిర్లక్ష్యాన్ని చూపడం లేదని, దిగువ సభలో చెయ్యబడ్డ అడ్జర్న్ మెంట్ ప్రతిపాదనకు, ఎగువ సభలో చెయ్యబడ్డ ప్రతిపాదనకు వ్యత్యాసమున్నదని అన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం

తర్వాత కమ్యూనిస్టుపార్టీ డిప్యూటీ నాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ మాట్లాడుతూ యిలా అన్నారు:

"నిన్న నేను అడ్జర్న్ మెంట్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న విషయం ముందుగానే పార్లమెంట్ సెక్రటేరియట్ ద్వారా మంత్రులకు తెలియజెయ్యబడింది. స్పీకర్‌తో నేను విషయమై ముందుగా మాట్లాడాను. అది త్రోసివెయ్యబడే అవకాశమున్నప్పటికీ అడ్జర్న్ మెంట్ తీర్మానాన్ని ప్రతిపాదించే హక్కు సభ్యునికి వున్నది. పార్లమెంట్‌లోని ఉభయ సభల మధ్యను అఘాతం పెంచడం నా కిష్టం లేదు. కాని, ఈ విషయంలో మాత్రం ప్రభుత్వం ఈ సభవారిపట్ల కేవలం నిర్లక్ష్యం వహించిందని చెప్పకతప్పదు. దానిని మేము సహించం.

"అడ్జర్న్ మెంట్ తీర్మానాన్ని ఆలోచించే విషయమై చర్చ జరిగినప్పుడు ప్రభుత్వం ఏమీ మాట్లాడలేదు. ఎగువసభలో కలకత్తా సంఘటనలపై చర్చకు అవకాశమివ్వబడ్డ విషయం సూచనగానైనా ప్రభుత్వానికి తెలియదు. అక్కడ చేసిన సూచననే ప్రభుత్వం ఇక్కడకూడా చేసివుంటే ఏదో ఒక రూపంలో చర్చ జరిగి వుండేది.

"స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తర్వాత కమ్యూనిస్టు సభ్యులు సరిగ్గా ప్రవర్తించలేదని కొందరు కాంగ్రెస్ సభ్యులు విమర్శించారు. అడ్జర్న్ మెంటు ప్రతిపాదన త్రోసివెయ్యబడిన పిమ్మట, ఆ రూలింగ్‌ను మార్చవలసిందిగా సభ్యుడు అధ్యక్షుడిని అర్థించవచ్చునని స్పీకర్ ఒకసారి రూలింగ్ యిచ్చారు. అలాగే నేను అర్థించాను. ఆ అర్థింపు కూడా త్రోసిపుచ్చబడిన పిమ్మట, మేమిక సభాకార్యక్రమంలో పాల్గొనలేక పోయాము; అందువల్ల బయటకు నిష్క్రమించాము. ఇది పూర్తిగా పార్లమెంటరీ సంప్రదాయమే."

కట్జూ ఖండన

అంతట హోంమంత్రి డాక్టర్ కట్జూ యిలా మాట్లాడారు:—

"పార్లమెంట్‌లోని ఉభయ సభలకు మధ్య విచక్షణ చూపబడుతున్నదనే ఆరోపణలను నేను ఖండిస్తున్నాను. నేనుకూడా ఈ సభలో సభ్యుడినే. దీని గౌరవ ప్రతిపత్తులను కాపాడాలనే అభికాంక్ష నాకుకూడా వున్నది. నేను ఏదైనా పొరపాటు చేసివుంటే, దానిని తప్పక వొప్పుకొని, క్షమాపణ వేడుతాను.

(ఒక ప్రతిపక్ష సభ్యుడు:—అయితే, ఇప్పుడా పని చెయ్యండి.) కాని, యిప్పుడేమి జరిగింది?

"ఎగువ సభలో ఏవిషయంపైన అయినా అధ్యక్షుని అనుమతితో చర్చ జరపడానికి వీలుండే సంప్రదాయాన్ని కొంతకాలం నుంచి వారు ఏర్పరచుకున్నారు."

స్పీకర్ మావలంకర్:—అదేవిధానం ఈ సభలో కూడా అమలులో ఉన్నది.

డాక్టర్ కట్జూ:—అవును! అర్ధగంట చర్చ జరిపారు కదా?

"నేను ప్రజాప్రతినిధుల సభకు వచ్చేటప్పటికే, ఎగువ సభలో బోగట్టా కోసం చెయ్యబడ్డ ప్రతిపాదన ప్రతిని కార్యదర్శి నాకు తెచ్చియిచ్చి చూపించాడు. రూల్స్ అనుమతించి అధ్యక్షుడు వొప్పుకొంటే, నాకేమీ అభ్యంతరం లేదని నేను చెప్పాను. అది అడ్జర్న్ మెంట్ ప్రతిపాదన కానేకాదు. దానిపై వోటింగ్ జరగడం లేదు కాని, అభిశంసన అనేది కాని వుండదు.

"ఈ అడ్జర్న్ మెంటు ప్రతిపాదనను అనుమతించే విషయమై స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తర్వాత ప్రభుత్వం ఏమీ మాట్లాడ [illegible] విమర్శించడం [illegible] అనుమతించాలని ప్రతిపక్షంలోని వుండవలసింది. అప్పుడు కూడా నేను నిరాకరించి వుండను. నిరాధార ఆరోపణలన్నీ చెయ్యవద్దు.

"కలకత్తా సంఘటనలను మీ వలెనే నేను కూడా విచారిస్తున్నాను. (ఆహా! ఆహా! అని ప్రతిపక్ష సభ్యుల కేకలు) అయితే వారు మాట్లాడుతున్నారు. నేను మాట్లాడడం లేదు. అంతే భేదం."

తర్వాత తీర్మానం వీగిపోయింది.

స్టేట్స్ కౌన్సిల్‌లో చర్చ

ఎవరికి ఎన్నివిధాల కోరికలున్నా, అయినా వాటిని తీసుకోవడానికి శాసన ఫక్కీలోనే పూనుకోవాలి తప్ప ప్రభుత్వం సహించదని ఇందుకు హోంమంత్రి డాక్టర్ కట్జూ నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో ప్రకటించారు.

కలకత్తాలో జరిగిన సంఘటనలవ్వల్ల దేశంలో [illegible] ఉపాధ్యాయుల స్థితిగతులను అభివ్యక్తీకరించడానికి ప్రయత్నించాలని ప్రతిపక్ష సభ్యులు సూచించారు.

కలకత్తా సంఘటనలను గురించి బోగట్టా తెలిసికొనే నిమిత్తం శ్రీ సుందరయ్యగారు, శ్రీ భూపేష్ గుప్త (కమ్యూనిస్టు) శ్రీ బి. సి. ఘోష్ (ప్రజా-సోషలిస్టు పార్టీ), శ్రీ వి. కె. ధాగె, డాక్టర్ కాళీదాస్ నాగ్ (డెమొక్రాటిక్ వర్గం) ప్రవేశపెట్టిన ప్రతిపాదనపై నేడు చర్చ జరిగింది.

కలకత్తాలో బస్సులను, ట్రాములను తగులబెట్టడం, వీధులలో దీపాలను బద్దలు కొట్టడం మున్నగు సంఘటనలను గురించి డాక్టర్ కట్జూ ప్రస్తావిస్తూ, ఏ వర్గం ప్రజలు యిందుకు పూనుకొన్నా పోలీసులు హింసతోనే ప్రతికారానికి పూనుకోవాలని పేర్కొన్నారు.

ప్రజలకు తమ అభిప్రాయాలను తెలియజెప్పి, వచ్చే ఎన్నికలలో ప్రభుత్వాన్ని ఓడించడమే మార్గమని [illegible] అన్నారు.

[illegible] ఉపాధ్యాయుల సమ్మె [illegible] విచారకరమని శ్రీ భూపేష్ గుప్త, శ్రీ బి. సి. ఘోష్, డాక్టర్ కాళీదాస్ నాగ్, శ్రీ ధాగె ప్రభృతులు వాదించారు.

చర్చ జరుగుతున్నంతసేపూ పండిట్ నెహ్రూ సభలో వున్నారు కాని చర్చలో పాల్గొనలేదు.

ఉపాధ్యాయులు తమ ప్రదర్శనలద్వారా పరిస్థితిని అధ్వాన్నం చెయ్యడానికి కాక, పరిష్కరించడానికి ప్రయత్నించాలని (రాజ్యాంగంలో) అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ గారు విజ్ఞప్తి చేశారు.

పార్ట్ "ఎ" రాష్ట్రాలన్నిటిలోకి విద్య నిమిత్తం తక్కువ డబ్బు ఖర్చుపెడుతున్నది పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం. పోలీసుశాఖ నిమిత్తం అధిక వ్యయం చెయ్యడం [illegible] బెంగాల్ రాష్ట్రంలో ఖర్చుపెట్టేదానికంటె ఎక్కువగా వున్నదని శ్రీ భూపేష్ గుప్త అన్నారు.

కేరళలో మరి 18 నియోజక వర్గాలలో పోలింగు

తిరువేంద్రం, ఫిబ్రవరి 19—నేడు కేరళలో మరి 18 నియోజక వర్గాలలో 20 స్థానాలకు పోలింగు జరుగుతున్నది. ఈ ఎన్నికలు ప్రారంభమై ఇది నాలుగవ రోజు.

నేడు పోలింగ్ జరుగుతున్న నియోజక వర్గాలలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఎ. జె. జాన్ నియోజకవర్గం ఒకటి. అక్కడి కాథలిక్ మతస్థులు అధిక సంఖ్యాకులు. వారిలో ఆయన పలుకుబడి అద్వితీయం.

ఈ నియోజక వర్గాలలో 5 వాటిలో ఇద్దరికంటె ఎక్కువమంది పోటీచేస్తున్నారు. 13 వాటిలో కాంగ్రెస్, వామపక్ష సమాఖ్య మధ్య ముఖాముఖి పోరాటం.

ఈ నాలుగవరోజు పోలింగ్‌తో మొత్తం స్థానాలలో సగానికి పైగా పోలింగు ముగిసినట్లవుతుంది.

"అమెరికా ఆయుధ సహాయం ఆత్మహత్యా సదృశం"

ప్రజాప్రతినిధుల సభలో కరాచీకి పోకర్ సాహెబ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—నేడు పార్లమెంటు ప్రజాప్రతినిధుల సభలో ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చలు జరిగినప్పుడు ముస్లింలీగ్ ఏకైక ప్రతినిధి మిస్టర్ బి. పోకర్ (మద్రాసు) మున్నగువారు పలువురు అమెరికా-పాకిస్తాన్ మిలిటరీ ఒడంబడికను ఖండించారు.

ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చ సోమవారంనాటికి పూర్తికాగలదు. రేపు రైల్వే బడ్జెటు ప్రతిపాదించబడుతుంది.

కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ సత్యనారాయణ్ సిన్హా ప్రసంగిస్తూ, కమ్యూనిస్టు పార్టీని ఎందుకు నిషేధించరాదని ప్రశ్నించాడు. కమ్యూనిస్టులు ప్రజాస్వామిక వాతావరణంలో వుండగలిగినవారు కారని అన్నాడు.

శ్రీమతి ఇలాపాలచౌధురి తన ప్రసంగంలో పశ్చిమ బెంగాల్‌లో నిర్వాసితుల పునరావాసానికి తొందరగా ఏర్పాటు చేయాలని, రచయితలకు, కళాకారులకు, సంస్కృత విద్యాంసులకు ఇతోధికంగా ప్రోత్సాహమివ్వాలని, మిథిలలో సంస్కృత విశ్వవిద్యాలయం నెలకొల్పాలని కోరింది.

శ్రీ ఉమాచరణ్ పట్నాయక్ (స్వతంత్ర-ఒరిస్సా) ప్రసంగిస్తూ, ప్రభుత్వం ప్రజలకెంతో సేవచేశామనే సంతృప్తి నుంచి బయటపడి, దేశంపై కలిగే దండయాత్రలను ప్రతిఘటించడానికి ప్రజలను సన్నద్ధంచేయాలన్నాడు. పాకిస్తాన్ అమెరికానుంచి ఆయుధాలు పొంది మనలను చిక్కులలో పెట్టవచ్చునని అన్నాడు.

కమ్యూనిస్టుపక్షం తాత్కాలిక నాయకుడు ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ ప్రసంగిస్తూ, పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం ఇండియా, పాకిస్తాన్‌లు రెండింటికీ ప్రమాదకరమన్నాడు. కుంభమేలా విషాదసంఘటనను ఆయన ప్రస్తావించి, అతిముఖ్యమైనవారిని మినహా అంతా మరిచే పరిపాలకులపట్ల నిరసన ప్రదర్శించడం తప్ప తను చెప్పగలిగిందేమీ లేదన్నాడు.

తిరువాన్‌కూర్ ఎన్నికలలో కాథలిక్కులందరూ కాంగ్రెస్‌కే వోటు చెయ్యాలని బిషప్పు సంతకంతో సర్క్యులర్ పంపడం ఆయన ప్రస్తావించి, ఇదేనా మతప్రసక్తిరహితత్వవిధానమని ప్రశ్నించాడు.

కొరియాలోని భారత రక్షణ సైన్యం భారత ప్రభుత్వానికి అమెరికాతో గల లంకె కారణంగా అనుకున్న విధంగా తన కర్తవ్యం నెరవేర్చలేక పోయిందన్నాడు. కనుక మనం మేల్కొని బాధ్యతలు నిర్వహించాలని ఆయన హెచ్చరించాడు.

మనం అమెరికా ఇష్టాయిష్టాలపైన ఆధారపడివున్నాము గనుకనే మన ప్రకారం అంతర్జాతీయ విషయాలలో మనం మన స్వాతంత్ర్యాన్ని వినియోగించుకోలేక పోతున్నామన్నాడు.

డాక్టర్ సత్యనారాయణసిన్హా కమ్యూనిస్టు అనుకూల అస్థితిగతులను ప్రసంగిస్తూ, కమ్యూనిస్టుపార్టీ దేశానికి కలిగించిన చిక్కులను ప్రస్తావించి దానిని వినియోగించుకుంటున్నదన్నాడు.

"కలకత్తాలో జరుగుతున్న సంఘటనలు, పార్లమెంటులోని వ్యాఖ్యలు కమ్యూనిస్టుల విధానాన్ని స్పష్టపరుస్తున్నాయి. పార్లమెంటరీ విధానాలు వారికి సరిపడవు. వారి సిద్ధాంతాలు ఆ విధానాలతో పూర్తిగా కావు. వారు ఈ ప్రజాస్వామిక వాతావరణంలో, శాంత్యహింసా వాతావరణంలో వుండలేరు. కనుక కమ్యూనిస్టు పార్టీని ఎందుకు నిషేధించరాదని నా ప్రశ్న" అని ఆయన అన్నాడు.

మధురైలో జరిగిన సెంట్రల్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో పంచిపెట్టిన ఒక పత్రాన్ని ఆయన ప్రజాప్రతినిధుల సభకు అందజేస్తూ, దీనిబట్టి విప్లవంవల్లనే తమ లక్ష్యం పూర్తించబడుతుందని కమ్యూనిస్టులు ఇంకా విశ్వసిస్తున్నట్లు రుజువవుతున్నదని, పార్లమెంటరీ విధానాలను కూడా పూర్తిగా వినియోగించుకుంటూ ఇప్పటి 'చట్టవిరుద్ధమైన' సంస్థను బలపరచాలని కూడ ఆ పత్రంలో వుందని, వారి ప్రధాన ఆయుధాలు గెరిల్లాయుద్ధం, నగరాలలో కల్లోలములని అన్నాడు.

డాక్టర్ సిన్హా ప్రసంగం కమ్యూనిస్టు పార్టీకి అపఖ్యాతికరమని కమ్యూనిస్టు సభ్యులు నిరసన ప్రకటించగా, డిప్యూటీ స్పీకరు చాలాసార్లు జోక్యం కలిగించుకోవలసి వచ్చింది.

అమెరికా-పాకిస్తాన్ మిలిటరీ ఒడంబడిక నిజమైతే మన సైన్యాలు పాశ్చాత్య సైనికస్థావరాలను ఎదుర్కొనవలసి కలవని డాక్టర్ సిన్హా అన్నాడు.

పాట్నా మహారాజా ప్రసంగిస్తూ, బీహార్‌లోని ఇతర భాషల మైనారిటీలకు నిత్యజీవన వ్యవహారాలు సాగించకమే కష్టమౌతున్నదని, ఇటీవల ఒరిస్సా సమ్మేళన సభపై 'ఆంధ్ర గూండాలు' దాడి జరిపారని అన్నాడు.

మిస్టర్ పోకర్ హెచ్చరిక

మిస్టర్ బి. పోకర్ (ముస్లింలీగ్-మద్రాసు) ప్రసంగిస్తూ, ఎంతో దూరదృష్టి, వివేకం కల పెద్దమనిషి అమెరికాతో మిలిటరీ పొత్తు కలిగించుకోవడమనే 'ఆత్మహత్యా సదృశమైన' విధానానికి లోబడడం ఆశ్చర్యకరమన్నాడు. ఈ మిలిటరీ పొత్తు పాకిస్తాన్‌కు, దాని అధికారులకు వినాశకరమై, పాకిస్తాన్ ప్రజలే కాక, అవిభక్త భారత ప్రజలంతా సంపాదించిన పాకిస్తాన్ స్వాతంత్ర్యాన్ని బలి పెట్టవలసివుంటుందని, పశ్చిమదేశాలు తమకు లభించిన అవకాశాన్ని వినియోగించుకుని, ఇతర దేశాలను గులాములుగా చేస్తాయని అన్నాడు. ఆయన ఇంకా కింది విధంగా ప్రసంగించాడు:

"పాకిస్తాన్‌కు మిలిటరీ సహాయం అంతరంగ ప్రయోజనాలకు కావాలి బహిరంగ ప్రయోజనాలకా కావాలి. అంతరంగ ప్రయోజనాలకే నమే ఈ సంధి అనే పక్షంలో చాల కష్టించవలసింది. ఆత్మగౌరవం గల ప్రజ లెవరూ దీనిని సహించరు. కనుక ఈ మిలిటరీ సహాయం బహిరంగ ప్రయోజనాలకోసమే. ఆలా అయే పక్షంలో ఈ సహాయం ఇండియా, పాకిస్తాన్‌లు రెండిటికీ అపాయమే. దీనిని ప్రతిఘటించవలసి వుంటుంది. పాకిస్తాన్ ఈ ఆత్మహత్యకు పూనుకున్నా ఇప్పటికైనా తప్పుకోవచ్చు. ఉభయ దేశ ప్రధానులు వివిధ విషయాలను గురించి సామరస్యంతో చర్చలు సాగిస్తుండగా, పాకిస్తాన్ వెనుకపాటున అమెరికాతో మిలిటరీ పొత్తు కలిగించుకోవడం ఆశ్చర్యకరం."

ప్రధాని నెహ్రూ సోమవారం చర్చకు జవాబు చెబుతారు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్

మా-నేపూరాని సూచన

స్టేట్స్ కౌన్సిల్‌లో ప్రెసిడెంట్ ప్రసంగంపై జరిగిన చర్చలో శ్రీ డి. పి. ఘోష్ ప్రసంగిస్తూ, కాశ్మీర్ రాజ్యాంగ నిర్మాణ సభ నిర్ణయాలను ఆలించి, ప్లెబిసైట్ ప్రసక్తిని మానుకోవాలన్నాడు.

డాక్టర్ అనూప్‌సింగ్ ఇండియా విదేశాంగ విధానాన్ని ప్రశంసించాడు.

శ్రీ యం. పి. యన్. సిన్హా (బీహార్) ప్రసంగిస్తూ, కుంభమేలా దుర్ఘటనకు బాధ్యులెవరో తేలవలసి వున్నదని, పరిశ్రమల విషయంలో ప్రభుత్వాన్ని కొనియాడాడు. డాక్టర్ నాయుడు అనుసరించినందుకు కృతజ్ఞత చేసిన ఏర్పాట్లను ఖండించాడు.

విపణివీధి

సవరపు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 19—

అమ్మకం వస్తు	రూ.	అ.	పై.
ఎవరెం చిన్నిపరి	59	0	0
పాత బంగారం	89	0	0
మూలా బంగారం	87	12	0
వెండి వంకరాలు	166	0	0
వెండి తులం 1కి	1	11	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు	157	157.0.0
వేరుసెనగనూనె బజారు ధర —		
3% ఎక్.ఎక్.ఎ. రకి	303	310.0.0
కొబ్బరి నూనె కాలంలో 37½ పౌండ్		
రాజా ఛేంజ్		33.4.9
అలోప్స్ ఛేంజ్		33.12.9
ఎనరు ఛేంజ్		33.12.9
ఆయిలం 500 తిరుపత్తూరు		240.0.0
సిలమ లాంటాన్, స్పేస్ ఛేంజ్ 37½		
పౌయిల దప్పాకో వహా		21.?.9
పంచదార (2 అంకర్		
బ్రిటిష్ సర్టిఫికెట్, షుగర్		86.0.9
జర్మని బీట్ షుగర్ (223 పౌనుల బస్తా)		85.0.9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 19—

అమ్మకం వస్తు	రూ. అ. పై.
పాత బంగారం రకి	87.9.0
వెండి 100 తులం	165.4.0
పత్తి	57.8.0

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్ ఫిబ్రవరి 18—

నేటి ఓపెనింగ్	— 34.37
నేటి క్లోజింగ్	— 34.43

1954 ఫిబ్రవరి 20, శనివారం
విజయనామ సంవత్సర
మాఘ బహుళ తదియ
తదియ తె॥ 4.30 గంటలవరకు
ఉత్తర రా॥ 7.26 గంటలవరకు
వర్జ్యం: తె॥ 4.41 నుండి 6.27 గం॥కు

చెన్నపురిలో కుటీర పరిశ్రమల సంస్థలు

అంతర్జాతీయ నిపుణులచే పరిశీలన

మద్రాసు, ఫిబ్రవరి 18—కుటీర పరిశ్రమల నిపుణులు మిస్టర్ అలె గ్రాంకర్, మిసస్ లామెంట్ నేటి ఉదయం ఆశ్రయారులోని కళాక్షేత్రాన్ని సందర్శించారు. వివిధ కుటీర పరిశ్రమలను గురించి విచారించే నిమిత్తం వచ్చిన అంతర్జాతీయ నిపుణుల బృందంలో సభ్యులు. కళాక్షేత్రానికి వీరివెంట మద్రాసు పరిశ్రమల డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. దత్తాత్రేయన్ గారు కూడా వచ్చారు. శ్రీమతి కమలా త్రిలోకేకర్ గారు వారికి స్వాగతం ఇచ్చి చేతి పనుల శాఖలతోపాటు వివిధ భాగాలను చూపించారు.

తర్వాత వారు ఆంధ్ర మహిళాసభను సందర్శించారు ఇక్కడవారు పారిశ్రామిక కేంద్రాలను, శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. శ్రీమతి కృష్ణారావుగారు వారికి స్వాగతం ఇచ్చి వివిధ శాఖలను చూపించారు.

నగరంలోని ఇంకా కొన్ని కుటీర పరిశ్రమ సంస్థలను కూడా ఈ నిపుణులు చూశారు.

స్వీడన్ నుంచి వచ్చిన మరొక ఇద్దరు నిపుణులు మిస్టర్ ఎస్. హాగ్‌బర్గ్, మిసస్ హెన్. గ్రండ్‌స్ట్రామ్ నేటి ఉదయం సెంట్రల్ పాలిటెక్నిక్ కేంద్రాన్ని సందర్శించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎ. ఆర్. దురైస్వామి అయ్యంగార్ గారు వారికి స్వాగతం చెప్పి వివిధ శాఖలను చూపించారు.

దేశంలోని కుటీర పరిశ్రమలకు ఫోర్డ్ ఫౌండేషన్ వారు ఏమైనా ఆర్థిక సహాయం చేస్తారా అని ప్రశ్నించగా తామిప్పుడు వివిధ కుటీర పరిశ్రమలను గురించి పరిశీలన మాత్రమే జరుపుతున్నామని మిస్టర్ అలెగ్జాండర్ పత్రికా విలేకరులకు చెప్పారు. ఆయన ఆర్థిక సహాయాన్ని గురించి చెప్పడానికి నిరాకరించారు.

మిత్రరాజ్యసమితి లోని ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్‌ను ఫిబ్రవరి 23 నుండి న్యూయార్క్‌లో ప్రారంభం కానున్న మానవహక్కుల పరిశీలక సంఘం దశమ సమావేశానికి ఇండియా ప్రతినిధిగా ఇండియా ప్రభుత్వం నియమించింది.

ఉబ్బుసమా?
దీనిని వాడండి
కురజాల్
INTERNATIONAL CHEMICAL & BIOLOGICAL INSTITUTE BANGALORE
ద్రావకంగాగాని, బిళ్లలుగాగాని
ఇది శీఘ్రముగా గుణమిచ్చును
అన్ని మందుల షాపులలో దొరకును

ఇంత ప్రజాదరణ పొందినది వేరు ఇంకొకటి లేదు......



ఇంత వ్యాప్తిలో వున్న తివాచి ఇంకొకటి లేదు...

ఏనుగ మార్కు జనప తివాచీలు యింత విస్తార ప్రజాదరణ పొందడానికి ముఖ్య కారణాలే వున్నవి. అది శ్రేష్ఠమైన జనపనారతో, ఆకర్షణీయమైన డిజైన్లలో తయారుచేయబడింది. వీటిని దీనిని మీ ఇళ్ళలోను, ఆఫీసులలోను, మోటార్ కార్లలోను, యింకా నేలమీద పరచడానికి, యితర పనులకు నమ్మకంతో వాడవచ్చును. మీ రెంత ఖరీదు చెల్లించినా ఇంతకంటె మంచి తివాచీ కొనలేరు.

ఏనుగ మార్కు జనప తివాచీలు
తయారుచేసేది: బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.
మేనేజింగ్ ఏజంట్లు: బిర్లా బ్రదర్సు లిమిటెడ్.
8, రాయల్ ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా.
డిస్ట్రిబ్యూటర్లు: మాదరన్ ట్రేడ్ ప్రమోటర్సు, గాంధినగర్, విజయవాడ (సౌత్ ఇండియా): కృష్ణకుమార్ మార్‌వాడి & కో., 4, 1, గాంధినగర్, బెంగుళూరు సిటీ: మాదరన్ ట్రేడ్ ప్రమోటర్సు, 87, మింటుస్ట్రీట్, మద్రాసు.

కావలెను
స్క్వేర్‌వర్త్ నగదు రశీదులు
స్టాకు చేయుటకు
అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను
రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను.
కమీషన్ 10%
సొమ్ము ముందుగా పంపవలెను
హైకమీషనుతోసహా ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.
స్క్వేర్‌వర్త్స్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ సి. ఆర్.,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్ మద్రాసు-2

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 16 సంచిక: 45
10 పేజీలు: వెల రెండణాలు
మద్రాసు: ఆదివారం
21-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

వరిపంట పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 [illegible] 1953-54 సంవత్సరంలో మొత్తం 7,11,98,000 ఎకరాలలో వరి పండించబడిందని తేలింది. 1952-53 సంవత్సరంలో 6,95,91,000 ఎకరాలలో [illegible]. అంటే ఈ పేట 16,07,000 ఎకరాలు పెరిగిందన్నమాట. బాగు పెరిగిన రాష్ట్రాలలో ఆంధ్ర కూడా ఒకటి.

టర్కీ, పాకిస్థాన్‌ల మధ్య రక్షణ ఒడంబడికకు నిర్ణయం

అంకారా, కరాచీల నుంచి ఒకే సమయాన అధికార ప్రకటనలు

ఇక, అమెరికా ఆయుధ సహాయాన్ని గురించిన ప్రకటన మార్చి ప్రారంభంలో జరగవచ్చునట

కరాచీ, ఫిబ్రవరి 19—టర్కీ, పాకిస్థాన్‌లు తమ శ్రేయస్సునూ, యితర శాంతి ప్రియ దేశాల శ్రేయస్సును కూడా శాంతి భద్రతలను సంబంధించిన అనుబంధాలను దృఢతరం చేసుకొనే నిమిత్తం మార్గాలను అన్వేషించడానికి అంగీకరించినట్లు నేడు రెండు దేశాలు సంయుక్తంగా ఒక ప్రకటన చేశాయి.

ఈ ప్రకటన రెండు దేశాలలోను ఒకే తూరి చెయ్యబడింది. ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో మరింత సన్నిహిత స్నేహపూర్వక సహకారాన్ని సాధించేందుకు మార్గాలను టర్కీ, పాకిస్థాన్‌లు అన్వేషించగలవని దీనిలో చెప్పబడింది.

టర్కీ, పాకిస్థాన్‌లు లోగడ చేసుకొన్న మైత్రి ఒడంబడిక లక్ష్యాల కనుగుణంగానే ఈ కొత్త అంగీకారం కుదిరినట్టు కూడా వివరించబడింది.

పై ప్రకటనలోని "రాజకీయ" అనే పదం "రక్షణ యేర్పాటును" కూడా వర్తిస్తుందని అనుభవజ్ఞులైనవారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ సంయుక్త ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ యిలా అన్నారు:

"కరాచీ, అంకారాలనుంచి ఒకేతూరి వెలువడ్డ ఈ ప్రకటన విషయంలో పాకిస్థాన్, టర్కీ ప్రభుత్వాల మధ్య అంగీకారం కుదిరినందుకు నేను హర్షిస్తున్నాను. ఈ విధంగా ముస్లిం ప్రపంచాన్ని పటిష్ఠం చెయ్యడానికి ఇది మిత్రంగా ఈ తొలిచర్య తీసికోబడింది.

"ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో మరింత స్నేహపూర్వక సహకారాన్ని సాధించవలసిన అవసరమనే విషయాన్ని ఈ రెండు దేశాలు అంగీకరించడమే ఈ ప్రాంతంలోని అన్ని దేశాల శ్రేయస్సు దృష్ట్యా యుండదగు అని చెప్పాలి. అయితే, ఈ అవశ్యకతను గుర్తించడం మాత్రమే కాక, మరింత సన్నిహిత సహకారం పెంపొందించడానికి, శాంతిభద్రతలకు సంబంధించిన అనుబంధాలను దృఢతరం చేసేందుకు తగు మార్గాలను అన్వేషించబూనుతవని కూడా ఈ ప్రకటన చెప్తోంటున్నది.

"ఈ లక్ష్యం సాధించడానికి పటిష్ఠమైన పద్ధతులను అన్వేషించవచ్చునని మా విశ్వాసం. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనల పరిశీలన అప్పుడే ప్రారంభమయింది.

"టర్కీ పాకిస్థాన్‌ల మధ్య 1951 జులై 26 వ తేదీన మైత్రి ఒడంబడిక జరిగింది. ఉభయదేశాల మధ్యను స్నేహ, సౌభ్రాత్రాలను పెంపొందించుకోడానికి, ప్రపంచ శాంతిసాధన దృష్ట్యా ఉభయదేశాలమధ్యను ఇతోధిక సహకారాన్ని సాధించడానికి [illegible] ఉభయదేశాల ప్రజలమధ్యను [illegible] పెంపొందించడానికి కృషి జరగాలని ఆ ఒడంబడిక నిర్దేశించింది.

"ఇప్పుడు జరిగిన నిర్ణయం ప్రకారం, మరొక అడుగు ముందుకు వేయటమైనట్టు దీని మూలంగా ఆ ఒడంబడికకు సార్థక్యం కలిగినట్టవుతుంది.

"అన్ని ప్రాంతాలలోను [illegible] సంక్షేమాన్ని పెంపొందించడానికి, ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నించే పాకిస్థాన్ విధానంలోని ప్రధాన లక్ష్యం. ఈ [illegible] శాంతి, సుస్థిరతలకు [illegible] చెయ్యడానికి, ముస్లిం ప్రపంచ సౌభాగ్యాన్ని పెంపొందించడానికి పాకిస్థాన్ కృషి చెయ్యవచ్చింది.

"పాలస్తీనా, లిబియా, ట్యునీషియా, మొరాకోల విషయంలో మనం చేసిన ప్రచారాన్ని, వాటి సంక్షేమానికి మనం చేసిన సేవను ప్రపంచమంతా గుర్తించింది.

"ఈజిప్టుకు ఆమోదయోగ్యంగా వుండేటట్లు సూయజ్ కాల్వ సమస్య, పర్షియాకు ఆమోదయోగ్యంగా వుండేటట్లు [illegible] న్యాయంగా పరిష్కారం కావడానికి మనం శక్తి కొలదీ ప్రయత్నిస్తున్నాం.

"ఈ వివాదాల పరిష్కార సందర్భంలో ఆయా పక్షాలకు తోడ్పడడానికి మనం ఎప్పుడూ సిద్ధమే.

"సూడాన్ సమస్య పరిష్కార సందర్భంలో కూడా మనం చాలా సహాయపడ్డామని నా అభిప్రాయం. సూడాన్ కమిషన్‌కు అధ్యక్షత వహించే అవకాశం పాకిస్థాన్‌కు కలిగింది.

"ఈ ప్రాంతంలోని ప్రజల సంక్షేమాన్ని పెంపొందించే విధానానికి అనుగుణంగానే టర్కీ, పాకిస్థాన్‌ల మధ్య ఇతోధిక సహకారాన్ని ఉపలక్షించే యిప్పటి నిర్ణయం జరిగింది.

"ఎవరికైనా శత్రుత్వానికి కాలుదువ్వే తలంపుతో ఈ నిర్ణయం చెయ్యబడలేదని నేను వేరే చెప్పనక్కరలేదు. అన్ని దేశాల శ్రేయస్సు దృష్ట్యా, శాంతిభద్రతలను పెంపొందించుకోవడమే దీని లక్ష్యం."

పాకిస్థాన్‌కు అమెరికా సైనిక సహాయం

ఒడంబడికపై మార్చిలో ప్రకటన జరగగలదట

వాషింగ్టన్ ఫిబ్రవరి 19—టర్కీ, పాకిస్థాన్‌ల మధ్య కుదిరిన ఒడంబడిక వల్ల పాకిస్థాన్, అమెరికాల మధ్య సైనిక సంధి కుదరడానికి మార్గం సుగమమైందని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు.

పాకిస్థాన్‌కు సైనిక సహాయం చెయ్యడానికి అమెరికా నిర్ణయించుకొన్నట్టు మార్చి నెల మొదటివారంలో ప్రకటన చెయ్యబడవచ్చునట.

అయితే, ఈ సహాయం యుద్ధానికి కాలుదువ్వడానికి వినియోగించబడకూడదని ఈ ఒడంబడిక స్పష్టీకరిస్తుంది కూడా.

అమెరికన్ విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 19—టర్కీ-పాకిస్థాన్‌ల మధ్య కుదిరిన ఒడంబడికపట్ల హర్షం ప్రకటిస్తూ అమెరికా విదేశాంగ శాఖ ఈరోజు ప్రకటన చేసింది.

"కేవలం ఏకాకిగా వుండే దేశం తనంత తానుగా రక్షణ చేసుకొనేటట్లు చేయడం సాధ్యం కాదనీ, అందువల్లనే స్వేచ్ఛా దేశాలు సమష్టిగా పటిష్ఠం చేసుకోవాలనీ ఈ రెండు ప్రభుత్వాల నిర్ణయం సూచిస్తున్నదని ఈ ప్రకటనలో చెప్పబడింది.

బ్రిటన్ హర్షం

లండన్, ఫిబ్రవరి 19—ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, రక్షణ విషయాలలో [illegible] ప్రారంభించడానికి టర్కీ-పాకిస్థాన్‌లమధ్య నిర్ణయం కుదిరినందుకు బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు హర్షం ప్రకటించారు. ఆయన యింకా యిలా అన్నారు:—

"టర్కీ, పాకిస్థాన్‌ల మధ్య మరింత సన్నిహితత్వం నెలకొంటున్నందుకు మేము హర్షిస్తున్నాం. ఈ నిర్ణయం [illegible]"

[illegible] టర్కీ-పాకిస్థాన్‌ల మధ్య [illegible] ఒడంబడిక కుదరడానికి ఈ [illegible]

ఇరాక్ ప్రకటన

[illegible]

ఇరాక్ పాకిస్థాన్‌కు అమెరికా సైనిక సహాయం చేసే విషయమై [illegible] అనుకుంటున్నది.

[illegible] పాకిస్థాన్‌ల అనుబంధాన్ని అమెరికా [illegible] అన్నారు.

త్వరలోనే రక్షణ సంధి

అంకారా, ఫిబ్రవరి 19—కొంతకాలం [illegible] టర్కీ, [illegible] రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

వింత విడాకులు!

బరోడా, ఫిబ్రవరి 19—ఈ నెల 17 వ తేదీన బరోడా సిటీ బోర్డుకు ఎన్నుకోబడిన శ్రీ మనిభాయి సోలంకి (పి. ఎస్. పి) ఎన్నికలలో పాల్గొనడంకోసం భార్యకు విడాకులు ఇవ్వవలసి వుంది.

ఈయన భార్య మునిసిపల్ ఉద్యోగి. అందువల్ల ఈయన ఎన్నికలలో పాల్గొనే అవకాశం లేదు. కనుక ఈ విడాకులు తప్పనిసరి.

శ్రీ సోలంకి నిమ్నజాతి స్థానానికి ఎన్నుకోబడ్డారు.

ఎన్నికలలో మొత్తం 45 స్థానాలలో కాంగ్రెస్‌కు 25 స్థానాలు, స్వతంత్రులకు 13, పి. ఎస్. పి.కి 4 స్థానాలు వచ్చాయి.

ఇండో-పాక్ సరిహద్దు

ప్రెసిడెంట్ పరిశీలన

కూచ్ (అస్సాం), ఫిబ్రవరి 19—ఇక్కడికి 32 మైళ్ళ దూరంలో వున్న డాలూకు నేటి ఉదయం ప్రెసిడెంట్ ప్రసాద్ వెళ్ళి, ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

తూర్పు పాకిస్థాన్‌లోని హైహెన్ సింగ్‌కు ఒకటిన్నర మైళ్ళ దూరంలోగల ఇండో-పాక్ సరిహద్దుకు వెళ్ళి, [illegible] సరిహద్దును కొంచెంసేపు ప్రెసిడెంట్ పరిశీలించారు.

పెప్సూ ఎన్నికలు

వర్షంవల్ల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం

పాటియాలా, ఫిబ్రవరి 20—పాటియాలాపట్టణంపాటియాలా సదర్ నియోజక వర్గాలలో నేటి ఉదయం పోలింగ్ వర్షపు జల్లులతోను, ఆలస్యంగా పోలింగ్ బూతులు తెరవడంతోను ప్రారంభమైంది. మొగవారుఎంతో క్రమశిక్షణతో వోటుచేశారు. కానిఆడవోటరు [illegible] నిలబడి క్రమశిక్షణతో వోటుచేయ [illegible] పోలీసులు [illegible]. ఉదయానికి గంటకు 40 మంది వోటు చేసినట్లు తెలుస్తున్నది. మరి [illegible] నియోజక వర్గాలలో కూడా [illegible] ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైనట్లు వార్తలు వచ్చినవి.

కార్వార్, ఫిబ్రవరి 20—కార్వార్‌కు 70 మైళ్ళ [illegible] లో వున్న కీర్వత్తివద్ద [illegible] బంగారం [illegible] పట్టుబడిన విషయం [illegible] తెలిసినది. మొత్తం 6,670 తులాల బంగారం [illegible] దీని ఖరీదు 2,90,000 రూపాయలని అంచనా వేయబడింది.

రైల్వే ఉద్యోగులకు హితవు

[illegible], ఫిబ్రవరి 19—[illegible] రైల్వే ఉద్యోగులు [illegible] శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి [illegible] శ్రీ శాస్త్రి గారు అన్నారు.

[illegible] రైల్వే ఉద్యోగులు [illegible] అయన అన్నారు.

[illegible] శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

కొరియా సమస్యపై చైనీస్ కమ్యూనిస్టులతో చర్చ

పూర్తిగా తాముపెట్టిన షరతులపైనే జరగనున్నట్టు డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 19—కొరియా సమస్యపై చైనీస్ కమ్యూనిస్టులతో సమావేశానికి బెర్లిన్ సభలో అంగీకరించబడిన షరతులు పూర్తిగా తాము కోరినట్టివే అని అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు బెర్లిన్ నుంచి తిరిగి రాగానే అన్నారు.

సమావేశంలో పాల్గొనే రాజ్యాల విషయంలో [illegible] ఎన్నుకోవాలన్న విషయంలో [illegible] మిస్టర్ డల్లెస్ అన్నారు.

యూరోపియన్ సమస్యలపై [illegible] విదేశాంగ మంత్రుల మధ్య ఒడంబడిక కుదరకపోవడంవల్ల యూరోప్ సమైక్యసాధన అవకాశాలు మరింతగా హెచ్చినవని ఆయన అన్నారు.

[illegible] అన్నారు.

జెనీవాలో కొరియా రాజకీయ సమావేశం దృష్ట్యా [illegible] ప్రతినిధి అన్నారు.

[illegible] అన్నారు:

"[illegible] ఒడంబడికలు [illegible] కలిగించింది."

మాస్కోకు మోలటాఫ్ పయనం

బెర్లిన్, ఫిబ్రవరి 20—సోవియట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటాఫ్ నేడు విమానంలో మాస్కోకు బయలుదేరి వెళ్ళాడని ఇక్కడి రాజకీయ వర్గాలవారు అన్నారు.

సమితి హర్షం

న్యూయార్క్, ఫిబ్రవరి 18—కొరియా సమస్యపై సమావేశానికి అగ్రరాజ్యాలు [illegible] ఒడంబడిక మిత్రరాజ్యసమితి [illegible] సమితి [illegible] అన్నాడు.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ [illegible] ప్రతిపాదన [illegible] అన్నారు.

ఇండో-చైనాలో యుద్ధవిరమణ

[illegible] ఇండో-చైనాలో [illegible] ఇండో-చైనాలో [illegible] ప్రతినిధి [illegible] ప్రతినిధులతో అన్నారు.

[illegible] అన్నారు.

[illegible] అన్నారు.

[illegible] ప్రారంభోత్సవం జరిపారు.

అగ్రరాజ్యాల ఒడంబడికపట్ల పండిట్ నెహ్రూ హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—కొరియా సమస్యపై జెనీవాలో సమావేశం జరపడానికి బెర్లిన్‌లో అగ్రరాజ్యాల మధ్యను ఒడంబడిక జరిగినందుకు పండిట్ నెహ్రూ నేడు హర్షం ప్రకటించారు.

ఈ సమావేశం ఫలితాలు [illegible] అని పండిట్ నెహ్రూ అన్నారు.

[illegible] పండిట్ నెహ్రూ అన్నారు.

భారత రక్షక సైన్యం తొలి జట్టు

ఫిబ్రవరి 21 వ తేదీకి మద్రాసు చేరగలదట

మద్రాసు, ఫిబ్రవరి 19—కొరియా నుంచి 1520 మంది సభ్యులతో బయలుదేరిన భారత రక్షక సైన్యం తొలిజట్టు ఫిబ్రవరి 21 వ తేదీ ఉదయం 8 గంటలకు నౌకలో మద్రాసు హార్బరు చేరుతున్నది.

ఈ జట్టు సభ్యులకు ఘనంగా స్వాగతమివ్వడానికి మద్రాసు ప్రభుత్వం ఏర్పాటులు చేస్తున్నది. ఆనాటి సాయంకాలం వీరి గౌరవార్థం విందు చెయ్యబడుతుంది.

[illegible] కొరియా యుద్ధఖైదీలను కూడా తీసుకువస్తున్నారు.

భారత రక్షక సైన్యం మొత్తం [illegible] జట్టులుగా స్వదేశానికి తిరిగి వస్తున్నది. [illegible] మద్రాసులో [illegible] ఏర్పాట్లు జరుగుతున్నవి.

యు. పి. బడ్జెట్టు

391 లక్షల లోటు

లక్నో, ఫిబ్రవరి 20—391 లక్షల రూపాయలలోటుతో 1954-55 యు. పి. బడ్జెట్టును ఆర్థికమంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు. ఆదాయం 7,716 లక్షలు, ఖర్చు రెవిన్యూ ఖాతాకు 8,107 లక్షలు అని అంచనా వేశారు.

పెట్టుబడుల ఖాతాకు ఖర్చు 2,022 లక్షలు, ప్రజలనుంచి అప్పుగా 600 లక్షలు. [illegible] 2,001 లక్షలు [illegible] అవకాశం [illegible] బడింది.

[illegible] 165 లక్షలతో [illegible] తెలియచేస్తున్నారు.

ఆంధ్ర మంత్రివర్గం

మద్యనిషేధ విధానం పరిశీలన

కర్నూలు, ఫిబ్రవరి 20—[illegible] మద్యనిషేధ విధానం [illegible] పరిశీలించగలదని తెలుస్తున్నది.

మద్యనిషేధ విధానం [illegible].

బర్మాలో ట్రెయిన్‌పై కరెన్‌ల దాడి

రంగూన్, ఫిబ్రవరి 19—[illegible] 40 మైళ్ళ దూరంలో [illegible] జరిగాయి.

[illegible]

[illegible], ఫిబ్రవరి 19—[illegible] వచ్చాయి.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణ స్థలం తిరిగి పరిశీలన

24 వ తేదీన శ్రీ కున్వర్‌సేన్ రాక

ఆనకట్ట ఎత్తు తగ్గరాదని విజ్ఞప్తులు సమర్పించాలని శ్రీ కొత్త రఘురామయ్యగారి హెచ్చరిక

(మన విలేకరి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—ఆంధ్రరాష్ట్రం నదీలోయ ప్రాజెక్టుల విషయంలో త్వరపడక [illegible] తొలి ఎంచవర్ష ప్రణాళికలో ఆంధ్రరాష్ట్రం ప్రాజెక్టులను [illegible] కలదని పార్లమెంటు సభ్యుడు శ్రీ కొత్త రఘురామయ్యగారు నేడొక హెచ్చరిక ప్రకటన చేశారు.

నందికొండ ప్రాజెక్టును గురించిన తుది నిర్ణయం చేయడానికిగాను ప్లానింగ్ కమిషన్ [illegible] కమిటీ చైర్మన్‌గా వచ్చిన శ్రీ కున్వర్ సేన్ ఈ నెల 24 వ తేదీన ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని చూడడానికి వస్తున్నారని, నందికొండ ప్రాజెక్టు ఆవశ్యకతను ప్రజలంతా ఆయనకు వివరించి చెప్పాలని కూడా ఆ ప్రకటనలో శ్రీ రఘురామయ్యగారు కోరారు.

శ్రీ రఘురామయ్యగారు చేసిన ప్రకటన [illegible]

"నందికొండ ఆనకట్ట ఎత్తు [illegible] ప్రతివాదిస్తున్నవారికి [illegible] నందికొండ ప్రాజెక్టు [illegible] ప్రయోజనాలు [illegible] శ్రీ [illegible] ఆనకట్ట ఎత్తు [illegible] ఎత్తును తగ్గించాలన్న ప్రతిపాదనను ఏకగ్రీవంగా మనమంతా వ్యతిరేకించవలసి వుంది.

"ఖోస్లా కమిటీ (టెక్నికల్ కమిటీ) చైర్మన్‌గా వచ్చిన శ్రీ కున్వర్ సేన్ ఈ నెల 24 వ తేదీన నందికొండ ఆనకట్ట నిర్మాణస్థలాన్ని చూడడానికి [illegible] తెలియవచ్చింది. శ్రీ కున్వర్ సేన్ చాలా నిష్పక్షపాతి, [illegible] ఆయన [illegible] సాధ్యం కాదు. ఆయన ఆనకట్ట నిర్మాణస్థలాన్ని చూడడానికి వస్తున్నారు. నందికొండ ఆనకట్ట ఆవశ్యకతను ఆయనకు [illegible] చెప్పడం చాలా అవసరం కూడా.

"నదీలోయ ప్రాజెక్టుల విషయంలో [illegible] కాలం [illegible] ప్రణాళిక నుంచి [illegible] ప్రభుత్వం [illegible] ఆయనకు [illegible] ప్రభుత్వం [illegible] చెయ్యవలసినదని కోరుతున్నాను."

భూముల స్వాధీనం పద్ధతిలో మార్పు

జిల్లాకలెక్టర్ల సభలో సూచన

కర్నూలు, ఫిబ్రవరి 20—ప్రభుత్వ [illegible] భూములను స్వాధీనం చేసుకొనడానికి అనుసరిస్తున్న విధానంలో తీవ్రమార్పులు చేయకుంటాగా అవసరమైన ఆలస్యాలను తగ్గించి, మరింత త్వరగా పని జరిగేటట్లు చూడాలని నేడు జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

అయితే ఏవిధమైన మార్పులు జరగాలన్నది రాష్ట్రప్రభుత్వం స్వయంగా పరిశీలించాలన్న అభిప్రాయాన్ని కూడా వెలిబుచ్చారట.

గుంటూరు జిల్లాలోని [illegible] పెద్ద బంజరులను త్వరితంగా [illegible] లన్న ఏకాభిప్రాయం కూడా వెలిబుచ్చారట.

ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతులలో భూముల స్వాధీనానికి అవసరమైన ఆలస్యాలు జరుగుతున్నందున, ఆ [illegible] శ్రేయస్సు దృష్ట్యా భూముల స్వాధీనానికి అనుసరిస్తున్న పద్ధతులను సవరించాలన్న అభిప్రాయానికి వచ్చినారట.

[illegible] సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం [illegible] విధానాన్ని గురించి [illegible] అభిప్రాయాన్ని ప్రకటించినారట.

[illegible] ప్రాజెక్టుల కింద [illegible] ప్రాజెక్టుల నిర్వహణాలో [illegible] భూములను కూడా [illegible] అభిప్రాయానికి వచ్చినారట.



విజయ రహస్యం

పనితనమునకు మన్నికకు,
బలిష్ఠమునకు పేరు వడసినవి



రిహాల్లు, ఆపాను వరిసాగుకు
జపాను దంతి చేతితోలిక రెడీ
స్ప్రెక్కు మంచి సప్లయి చేయుబడును
వివరములకు:
ది విజాయ్ యింజస్ట్రీసు లిమిటెడ్
అల్పపేట. — విజయవాడ 2

టెండరు నోటీసు

నం. ఇ 138 1 54

తీసికలపని ట్టి ఎనా పరిశుడ్ పాలు తూర్పు టన్నులు సప్లయి చేసేందుకు, న్యూఢిల్లీ, మన్ సింగ్ రోడ్డు, జాంనగర్ హౌస్, సందలి అహార, వ్యవసాయశాఖ (అహారశాఖ చీఫ్ డైరెక్టర్ ఆఫ్ పర్చేజ్, టెండర్లను కోరుతున్నారు.

2 టెండర్లు నిర్ణీత ఫారములలో 23-54 సా. 3 గంటలలోగా వారికి చేరేలాగున పంపాలి. టెండర్లు ఒకరివి మరియొకరి మార్పుకోగూడదు. టెండరు ఫారాలు సెట్టు 1 కి రు 10/- (వాపసు చేయబడదు) నగదుగా గాని మనీఆర్డరు ద్వారాగాని చెల్లించి (చెక్కులు అంగీకరింపబడవు) వారి ఆఫీసులో పొందవచ్చును. సొమ్ము చెల్లించేప్పుడు, టెండరు నోటీసు నెంబరు సొమ్ము పంపువారి పూర్తి పేరు, అడ్రసు తెలుపవలెను. ఆహార వ్యవసాయశాఖ (ఆహార)విభాగమున్న అప్రూవుడు కంట్రాక్టర్ల జాబితాలో యిదివరకే తమ పేరు నమోదు కానివారు టెండరు ఫారాల కొరకు (వ్రాసుకొనేప్పుడు, వారి బ్యాంకర్ల పేర్లు కూడ తెలియపరచవలెను.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నం. 3

ముఖ్య గమనిక

నం. 14 ప్రశ్నలో "మనిషిని ఘనుంత" అను మాటలకు మధ్య "అముక్క" అనే మాట అచ్చు పొరపాటున పడలేదు. కాబట్టి 14 వ ప్రశ్న "ప్రత్యర్థి విజయం—ఆయన మనిషిని తెరిచ్చిగొడుతుంది' అనే దానికి బదులు "ప్రత్యర్థి విజయం—ఆయన మనిషిని తఱుమ మతింత రెచ్చగొడుతుంది" అని చదువుకోవలెను.

ఈ సందర్భంలో ఒక్క విషయం స్పష్టపరుస్తున్నాము. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాంగ్వేజీలకు ప్రశ్నలుగాని జవాబులు గాని తర్జుమా చేయడంలో ప్రాముఖ్యమైన జాగ్రత్త తీసుకొనబడుతుంది. అయితే తర్జుమాలో నూటికి నూరు పాళ్లు గ్యారంటీ చేయలేము. పొల్యూపనులు ఇంగ్లీషులో నున్నవాటిని బట్టి వుండాలి. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూచుకొనవలసిందని కోరుతున్నాము.

చేనేతకు ఢిల్లీ సహాయం

22,000 రూపాయల మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20— ఉత్తర ప్రదేశ్, బొంబాయి, మద్రాసు, ఒరిస్సా, ఢిల్లీ, మణిపూర్, మైసూరు రాష్ట్రాలలో చేనేత పరిశ్రమాభివృద్ధికిగాను అదనంగ 22,000 రూపాయలను ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది.

దొంగనాణెలు కలిపున్నాడనే నేరానికి జైలుశిక్ష విధింపు

కర్నూలు, ఫిబ్రవరి 20—జిల్లా గానకన్నిశా తిమ్మయ్య జి. యం. నాగయ్య అనే వానిని దొంగ నాణెలు, వాటిని మ్రుద్రించే సాధనాలు కలిగివున్నాడనే నేరంమీద మూడు ఏళ్ల కఠిన శిక్ష విధిస్తూ కర్నూలు అసిస్టెంట్ సెషన్సు జడ్జి శ్రీ ఆర్. వి. సీత రామారావుగారు తీర్పు చెప్పారు.

ముద్దాయిపై ఇండియన్ పీనల్ కోడ్ లోని 233, 243 సెక్షనుల క్రింద విడివిడిగా రెండు నేరాలు ఆరోపించబడి, రెండిటిలోనూ మూడు సంవత్సరాల శిక్ష విధించబడింది. అయితే ఈ శిక్షలను ఏకకాలంలోనే అనుభవించవలసివుంది.

(6 వ పేజీ తిరువాయి)

ప్రకటనలో, రాముడు వ్యగలు పెంచి వుంటాయనే సిద్ధాంతాన్ని సమర్థించాడు. ఎంతికితిరి తమ్ములైన మన ఆయ్యలుకూడా తమ పళ్లలను ఈ విధంగా పుష్కలించి వుండరని ఆయన స్పష్టపరిచాడు.

ఈయన ఇటీవల భారతదేశానికి వచ్చినప్పుడు రామునను పరీక్షించాడు. రాము మీ కాళ్ళు, మోకాళ్లు చర్మం చాల దళసరిగా వుండి నాయికి వాటినిపైని రాము నడచి వుంటాడనే సూచనను కూడా ఆయన ఖండించాడు. రాముకాళ్ళు ముడుచుకొని పోయాయి కనక, ఎప్పుడూ రాము పచడింపుడి ... అని వివరించాడు ఎన్ వలేపు మాన్ సన అన్నాడు.

ఆంధ్రప్రభ
1954 ఫిబ్రవరి 21 ఆదివారం

మన రైల్వేలు

పార్లమెంటులో నిన్న ప్రవేశపెట్టబడిన నూతన సంవత్సరపు రైల్వే బడ్జెట్టులో 3½ కోట్ల రూపాయలు జనరల్ రెవిన్యూ ఖాతాకు జమ కట్టబడిన తరువాత ఈయేడు రు 5.14 లక్షలు మాత్రం మిగులు చూపబడింది.

గత సంవత్సరమే ప్రభుత్వం వేసుకున్న అంచనాలో పదికోట్లు పడిపోయి రైల్వేల నికరాదాయం చివరకు తొమ్మిదిన్నర కోట్ల రూపాయలకు కొంచె తక్కువ తేలింది.

నిరుటికంటె కూడా ఈయేడు రాబడి సగానికి సగం తగ్గడానికి హేతు వేమిటో, దేశంలో సర్వత్రా కనిపించే ఆర్థిక మాంద్యం కాకుండా ఇతర కారణా లేమైనా ఉన్నవేమో ప్రభుత్వం తిన్నగా యోచించాలి.

ఇంచుమించు పదికోట్ల రూపాయల వరకు రైల్వే రాబడిలో తగ్గుదలకు ముఖ్య కారణం ప్రయాణికుల సంఖ్య పడిపోవడమేననీ, 'అందులో, దాదాపు ఎనిమిదికోట్ల రూపాయలు ఒక్క మూడవ తరగతి ప్రయాణంలోనే తరుగుబడిందనీ గత సంవత్సరం బడ్జెటు ఉపన్యాసంలో రైల్వేమంత్రి వివరించారు.

గడచిన ఏడేళ్ళల్లో 3వ తరగతి ప్రయాణపు చార్జీలు మూడు రెట్లు పెరిగినవి. 1951-52 లో మూడవ తరగతి రేట్లు నాల్గవ వంతుకు పెంచబడిన కారణాన ఆయేడు ప్రయాణికుల సంఖ్య మొత్తం రైల్వేలమీద నూటికి 42 వంతులు తగ్గిపోయింది.

అది మొదలుకొని ప్రజల ఆర్థికస్థితిలో ఇంతవరకు ఏవిధమైన అభివృద్ధి కనిపించ లేదు. వస్తుతః పరిస్థితులనుబట్టి మరి కొన్ని సంవత్సరాల వరకు కూడా రైల్వే ఆదాయం ఇంతకంటె పెరగడానికి అవకాశం కనిపించదు.

అందుచేత రైల్వేల విశేష ఆదాయాన్ని సమకూర్చే మూడవ తరగతి ప్రయాణీకుల సౌకర్యాలను వృద్ధి చెయ్యడంతో పాటు మూడవ తరగతి చార్జీలను కూడా తగ్గిస్తే రాబడి పెరగవచ్చు.

కాని, ప్రయాణపు చార్జీలు, రవాణా రేట్లు నిర్ణయ విధానంలో కొన్నిమార్పులు మినహా, రేట్లు తగ్గించడానికి ప్రభుత్వం సంకల్పించడం లేదని రైల్వేలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి స్పష్టం చేశారు.

మూడవ తరగతి ప్రయాణీకుల విషయంలో క్రమంగా అధికతరం సౌకర్యాలను కల్పించడం కొరకు జనతా బండ్లను ప్రవేశపెట్టడం, ప్రయాణీకుల రద్దీ తగ్గించడానికి బండ్ల సంఖ్యను, పెట్టెల సంఖ్యను పెంచడం, చిన్న స్టేషనులలో ప్రయాణీకుల వసతులను వృద్ధి చెయ్యడం మొదలైన కార్యక్రమాన్ని కొంత పూనికతో కొనసాగిస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసిందే.

ఇండియన్ రైల్వేలలో మొదటి తరగతి రద్దు చెయ్యడంవల్ల రైల్వేల ఆదాయం పడిపోవచ్చునని లోగడ కొందరు వాదించిన అనుమానాలు నిరాధారాలని, ఆ తర్వాత రైల్వే మంత్రి ప్రకటించినందుకు సంతోషం.

మొదటి తరగతి తీసివేయడం ఎందుకు ఎంతమాత్రం చింతించనక్కరలేదు. గత సంవత్సరం శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సూచించినట్లు రైల్వే తరగతులలో ప్రస్తుతం ఉండే అంతరాన్ని క్రమంగా తగ్గించి, ఇప్పటి మూడవ తరగతి ప్రయాణాన్ని రెండవ తరగతి ప్రయాణపు స్థాయికి పెంచడానికి ప్రభుత్వం యత్నించాలి.

పోతే, ఆంధ్ర దేశానికి సంబంధించినంతవరకు రైల్వే బడ్జెట్టులో చెప్పదగిన అభివృద్ధి ప్రణాళిక లేవీ అగుపించవు.

మద్రాసు — వాల్తేరు మార్గంలో సరుకు రవాణా ఇబ్బందిని తొలగించడానికి పోయిన సంవత్సరం రైల్వే మంత్రి కావించిన వాగ్దానం మేరకు విజయవాడ స్టేషన్ యార్డ్ పునర్నిర్మాణం, గూడూరు-రేణిగుంట లైనును బ్రాడ్ గేజిగా మార్చడం వగైరా పనులకుగాను విజయవాడ-మద్రాసు సెక్షనుపై నాలుగుకోట్లు ఖర్చు చేస్తున్నారనుకోండి.

కాని, రైలుమార్గాల విషయంలో ఇప్పటివరకు ఆంధ్ర ప్రాంతంపట్ల ప్రభుత్వం చూపిన ఉపేక్షను బట్టి, ఆంధ్రదేశపు వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామికాభివృద్ధులకు రైల్వే సదుపాయాల అవశ్యకతను బట్టి ఆంధ్ర దేశానికి న్యాయం జరగడం లేదని చెప్పక తప్పదు.

పారిశ్రామికంగా వృద్ధి చెందక పోయినా వ్యవసాయ సంపదలో ఆంధ్ర ప్రాంతం మిగులు రాష్ట్రాలలో చేరుతుంది. కాని, రైల్వేలపరంగా నేమి, కాలవలమూలంగా నేమి రవాణా సౌకర్యాలు లేకపోవడంచేత వ్యవసాయ, వాణిజ్యాలవల్ల పొందవలసిన పూర్తి ప్రయోజనాన్ని ఆంధ్రులు పొందడం లేదు.

అందువల ఆంధ్రదేశంలో ఒక కొసనుంచి మరొక కొసవు వ్యాపించి, ప్రధానమైన జిల్లాలతో సంబంధం కలిగివుండే వాల్తేరు—మద్రాసు లైనును డబుల్ లైనుగా నిర్మించే పథకంలో ప్రజలు ప్రయాణానికీ సరుకుల రవాణాకు సంబంధించిన చిక్కులు చాలావరకు తొలగవచ్చు.

ఆంధ్ర దేశంలో ప్రధాన నగరాలలోని గుంటూరు, కాకినాడ పట్టణాలు రెండూ మెయిన్ లైనుతో సంబంధం లేకుండ వుండడం పెద్దలోటు. ఈ రెండు పట్టణాలకు, వీటితో పాటు అచిరకాలంలో నే ప్రత్యేక విశ్వవిద్యాలయానికి నిలయం కాబోతున్న తిరుపతికి బ్రాడ్ గేజి నిర్మాణం చెయ్యడం చాలా అవసరం.

ఇక, రాయలసీమ ప్రాంతంలో జరగవలసిన అభివృద్ధిని గురించి ఎన్నో పర్యాయాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాము. ఆంధ్ర రాష్ట్రానికి తాత్కాలిక రాజధానిగా వరించబడిన కర్నూలుకు ఈనాడున్న ప్రయాణ సౌలభ్యం మొక్కటే చాలు రాయలసీమకు రైల్వే సదుపాయాల అక్కరను నొక్కి చెప్పడానికి.

రాయలసీమలో ముఖ్య ప్రదేశాలన్నిటికీ రైల్వే సౌకర్యాలు కలిగించడంతో బాటు, రాయలసీమను సర్కారు జిల్లాలతో సన్నిహితం చేయడానికి అనువైన సరికొత్త మార్గాలను త్వరలో నిర్మించాలి.

"టర్కీ — పాకిస్తాన్‌ల మధ్య ఒడంబడికకు నిర్ణయం జరిగింది" — అంకారా, కరాచీల నుంచి అధికార ప్రకటనలు

భారతీయ నృత్య కళా విశిష్టత

మిస్టర్ బెస్పాలోవ్ ప్రశంస

మద్రాసు, ఫిబ్రవరి 19— భరతనాట్యం అద్భుతంగా ఉందని, మద్రాసులో ఇది సువ్యక్తం అయిందని, ఇంకే ఇతరజాతి గాని, దేశంగాని దీనికి సాదృశ్యమైన నృత్యాన్ని పొందివున్నట్టు తాను భావించనని నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల డిప్యూటీ మంత్రి, సోవియట్ సాంస్కృతిక ప్రతినిధివర్గం నాయకుడు మిస్టర్ ఎన్. ఎన్. బెస్పాలోవ్ ప్రశంసించారు.

ఇండియాలోని వివిధ వాద్యసాధనాలలో తమకు వీణ, తబల నచ్చాయని. భారతీయ గాన మాధుర్యాన్ని స్పందింపచేయడానికే కాక, భారతీయుల హృదంతరాళంలోని ఉదాత్తమైన అనుభూతులను పలికించడానికి కూడా వీణ ఉత్తమ సాధనం అని మిస్టర్ బెస్పాలోవ్ చెప్పారు.

రష్యాకు భారతీయ సాంస్కృతిక ప్రతినిధివర్గాన్ని ఆహ్వానింప బోతున్నారా అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ, మా రాకకు ప్రతిగా రష్యాకు కూడా భారతీయ కళాకారుల ప్రతినిధివర్గాన్ని పంపించాలని తాను సూచిస్తున్నానని, ఇటువంటి ప్రతినిధివర్గాలతోపాటు ఉభయ దేశాలు పరస్పరం తమ తమ గ్రంథాలను, పత్రికలను పంపించుకొన్నట్లయితే ఈ రెండు జాతులమధ్య మైత్రి, సాంస్కృతిక సంబంధాలు పెంపొందడానికి ఇవి చాల తోడ్పడుతుందని సోవియట్ సాంస్కృతిక వ్యవహారాల డిప్యూటీ మంత్రి అన్నారు.

ఇండియాకు తాము రావడంవల్ల సత్ఫలితాలు సమకూరినందుకు తాను సంతోషిస్తున్నానని మిస్టర్ బెస్పాలోవ్ తెలిపారు.

కేంద్ర, ప్రాంతీయ ఆహ్వాన కమిటీలను విర్మించి, భారత సాంస్కృతిక జీవనంతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోడానికి అవకాశాలను కలుగజేస్తూ, ఇండియాలో తమ కార్యక్రమాన్ని సక్రమంగా ఏర్పాటుచేసినందుకు మిస్టర్ బెస్పాలోవ్ కృతజ్ఞత తెలిపారు.

ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరాలలో అనేకమైన ఆనమాన ప్రదర్శనాలను తాము సందర్శించామని, కాని మరెచ్చట కంటె కూడా మద్రాసులో భరతనాట్యం అతి రమ్యంగా ప్రదర్శించబడిందని. దీనికి కారణం ఏమిటో తనకు తెలియనంత కష్టంగా వుందని మిస్టర్ బెస్పాలోవ్ ప్రస్తుతించారు.

మద్రాసులో ఈ నృత్య ప్రదర్శనాలను నిర్వహించిన కార్యకర్తలకు, అధికారులకు పత్రికల ద్వారా తమ కృతజ్ఞతను తెలుపుతున్నామని ఆయన అన్నారు.

మద్రాసులో తాము సందర్శించిన ప్రదర్శనాలను, అందులో ముఖ్యంగా కళాక్షేత్రం, సంగీత కళాశాలలలో జరిగిన ప్రదర్శనాలనుగురించి ప్రస్తావిస్తూ, వీటన్నిటిలో ఉన్న విశిష్టత మనోభావ వ్యక్తీకరణయేనని, అభినయం, హావభావ విన్యాసం సున్నితంగా విదితం అన్నాయని మిస్టర్ బెస్పాలోవ్ చెప్పారు.

భారతీయ సంగీత వాద్యసాధనాలు కొన్నిటిని తాము తీసుకుపోతున్నామని, వాటిలో ముఖ్యంగా వీణ, తబల కలవని మిస్టర్ బెస్పాలోవ్ చెప్పారు.

రష్యా, భారతీయ కళాసంప్రదాయాలలో ఏదైనా సాదృశ్యాలు కలవా అని ప్రశ్నించగా, మిస్టర్ బెస్పాలోవ్ ఇలా సమాధానం ఇచ్చారు: "ప్రతిజాతికీ తన ప్రత్యేక వ్యక్తిత్వం ఉంది. ప్రతిజాతి తన సముచితమైన కళను సృష్టిస్తుందని మా విశ్వాసం. ఈ కళలో ఆ జాతి ప్రత్యేకత వ్యక్తమవుతుందని మా భావం."

ఇంకొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, రష్యాలో సంస్కృతి, కళలు, ప్రత్యేక ఆధిక్యతగల కొద్దిమంది చేతులలో ఉన్నాయనే వాదనను ఖండించారు.

కళ ప్రజలదేనని, కాబట్టి ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలనే సిద్ధాంతానికి లోబడి సోవియట్ ప్రభుత్వం నడుస్తున్నదని, కళ ప్రజాజీవనాన్ని ప్రతిబింబిస్తుందని, ఇది ప్రత్యేక ఆధిక్యతగల కొద్దిమందికే పరిమితం కాదని మిస్టర్ బెస్పాలోవ్ వివరించాడు.

కాశ్మీర్‌కు వేసవిలో అమెరికనుల యాత్ర

ఈ ఏడు వుండకపోవచ్చునట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19— కాశ్మీర్ కు ఈ సంవత్సరం పెక్కుమంది అమెరికా వారు వెళ్ళకపోవచ్చు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా పౌరులపై అధికారికంగా ఆంక్ష విధించబడకపోయినా, కాశ్మీర్ కు వెళ్ళడంవల్ల అపోహలు ఎప్పుడే ప్రమాదం కలిగించుకోడం వాంఛనీయం కాదని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా పౌరులకు, ముఖ్యంగా భారతదేశంలో పదవులలో వున్నవారికి స్పష్టంగా సూచించబడిందట.

కాశ్మీర్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ప్లెబిసైట్ నిర్వహణకు ఆ ప్రాంతంలో పలుకుబడిని వినియోగించడానికి యత్నించారని అమెరికా వారిపై ధ్వజమెత్తబడని పెక్కు ఆరోపణలు చేయబడ్డాయి. యాత్రికులు కూడ అనుమానానికి గురి అవుతున్నారు. ఈ కారణంగా సంబంధ బాంధవ్యాలలో సామరస్యం చెడడానికి అవకాశం కలుగవచ్చు. కాగా అమెరికా పౌరులు ఇతర వేసవి విశ్రాంతి కేంద్రాలకు వెళ్ళడం వుచితమని సలహా ఇవ్వబడింది.

ఇండో-పాక్ సామరస్యంపట్ల బర్మా శ్రద్ధ

గయా, ఫిబ్రవరి 18— బర్మా విదేశాంగ శాఖామంత్రి యు సావో హ్క్యున్ హియో విస్సరాత్రి ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో ఇండియా, పాకిస్తాన్ లమధ్య ఉద్రిక్త పరిస్థితి ఎప్పుడుగల ఏ పని జరుగకూడదన్నాడు.

ఈ రెండు దేశాలమధ్య శాంతిపూరితమైన వాతావరణం నెలకొనడం ఈ రెండు దేశాలకే కాక, యావదాసియాకు క్షేమకరమన్నాడు. ఈ ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నాడు.

అమెరికా ఆయుధ సహాయాన్ని ఆయన ప్రస్తావించి ఈ సమస్యలు ఇండియా పాకిస్తాన్ ల సమష్టి సమస్యలుగా భావిస్తున్నానన్నాడు. దీనివల్ల ఒకవైపు వాజ్యాల కూటం మొగ్గుతుందని తాను అనుకోడం లేదన్నాడు. ఈ విషయమై బర్మా కొంత కాలం పరిశీలించి కాని అభిప్రాయం ప్రకటించదన్నారు. ఈ సహాయంవల్ల మైత్రి రాజ్య సమితిలోని ఆసియా ఆఫ్రికావర్గాలలో ఎలాంటి పరిణామం కలిగేదీ చెప్పలేనన్నాడు.

బర్మా సమస్య విషయం తాము తృప్తి చెందదని మిస్టర్ బెస్పాలోవ్ తెలిపారు.

మిస్టర్ బెస్పాలోవ్ నేటి సాయంత్రం ఒషియానిక్ హోటల్ లో ఒక గౌరవ విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు పలువురు ప్రముఖులు వచ్చారు.

రష్యన్ కళాకారులు నేటి సాయంత్రం శ్రీమతి యం. యస్. సుబ్బులక్ష్మి గారి వాసానికి చేరికి వెళ్లారు. అక్కడ వారికి సంగీత కళాశాలవారు ఏర్పాటు చేశారు.

ఫిబ్రవరి 16 వ తేదీని ఆ మహానగరంలోని సెంట్రల్ స్టూడియోలో ... కళాకారుల గౌరవార్థం విందు ఏర్పాటు చేయబడింది.

వీడ్కోలు విందు

... తరవాత కళాకారులకు వీడ్కోలు ... విందు ఏర్పాటు చేయబడింది ... ప్రతినిధివర్గంవారు మద్రాసులో ఏడు రోజులున్నారు. పలువురు అధికారులు ప్రముఖులు విందుకు వచ్చారు.

బెంగుళూరుకు పయనం

మద్రాసు, ఫిబ్రవరి 20— ... సాంస్కృతిక ప్రతినిధివర్గంవారు నేడు ఉదయం మద్రాసునుంచి ... బెంగుళూరుకు వెళ్లారు.

స్థానిక ఆహ్వాన కమిటీ అధ్యక్షులు శ్రీ యం. భక్తవత్సలం, శ్రీమతి తారా చెరియన్ గారు, తదితర పలువురు ప్రముఖులు రష్యన్ కళాకారులకు వీడ్కోలు ఇచ్చారు.

మద్రాసు ... శ్రీ ఆర్. ... కళాకారులు మద్రాసులో ఉన్న ... తెలియజేసి సోవియట్ ... వర్గం నాయకుడు మిస్టర్ బెస్పాలోవ్ ... వివరించాడు.

కలకత్తాలో పరిస్థితి కుదుటబడుతున్నదట

కలకత్తా, ఫిబ్రవరి 19— నేడు కలకత్తాలోని ఏ ప్రాంతంలోనుకూడా పెద్దయెత్తున దొమ్మీలు జరిగినట్లు వార్తలు చేరలేదు. పరిస్థితి కుదుటబడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. చెదురుగా కొన్నిచోట్ల పోలీసులపై కొందరు రాళ్ళను టపాకాయలను విసిరినందువల్ల ఒక 'పోలీసు కానిస్టేబుల్ గాయపడ్డాడు.

నేడు మొత్తంమీద 90 మందిని పైగా అరెస్టు చెయ్యబడ్డారు. సాయంత్రానికి చాలా ట్రాములు, బస్సులు నడవసాగినాయి.

అసెంబ్లీ భవనంవద్ద మంగళవారంనాడు జరిగిన ఊరేగింపుపై పోలీసులు చర్య తీసికొన్న విషయమై చర్చ జరుపడానికి నేడు అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన అడ్జర్న్మెంట్ తీర్మానం త్రోసివెయ్యబడింది. కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ జ్యోతి బాసు దీనిని ప్రతిపాదించారు.

నేడు కలకత్తా కార్పొరేషన్ సమావేశంలో ప్రతిపక్షానికి చెందిన కౌన్సిలర్లు వివాదాలు చేస్తూ, గలభా చేసినందువల్ల కార్యక్రమాన్ని నడపడం మేయరుకు అసాధ్యమయిపోయింది. అసెంబ్లీ ప్రాంతంలో పోలీసులు కాల్పులు జరిపిన విషయమై చర్చ జరపాలనే ప్రతిపక్ష ప్రతిపాదనను మేయర్ తోసిపుచ్చినందువల్ల వీరు చర్చకు పూనుకొన్నారు. సభా కార్యక్రమం పూర్తి అయినా పిమ్మటనే ఈ చర్చ సాగించవచ్చునని ఆయన అన్నారు.

అధ్యక్షుని ప్రకటన

అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ మనోరంజన్ సేన్ గుప్త నేటిరాత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రస్తుతం జైలులలో వున్న ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గ సభ్యులందరినీ విడుదల చెయ్యవలసిందిగా, అధ్యక్షనిర్ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌కి ఒక లేఖ వ్రాయగలనని ప్రస్తుత పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం ఆదివారంనాడు కార్యవర్గ సమావేశం జరిగవచ్చునని పేర్కొన్నాడు.

'ఏ పార్టీతోనూ పొత్తు కుదుర్చుకోము'

ప్రజా-సోషలిస్టుపార్టీ

వైఖరిపై శ్రీ మెహతా వివరణ

త్రివేండ్రం, ఫిబ్రవరి 19— తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రంలో మంత్రివర్గాన్ని కాంగ్రెసుకు కాని నిర్మించే కాంగ్రెసును బలపరచడానికి ప్రజా-సోషలిస్టు పార్టీ పూర్తిగా ఇష్టపడుతున్నదని, అయితే అలా బలపరచడంవల్ల ప్రజా-సోషలిస్టు పార్టీ తన కార్యక్రమాన్ని యుండును తీసుకొనిపోలనే తెలిలో ఉండాలని అఖిల భారత ప్రజా-సోషలిస్టుపార్టీ జాయింటు కార్యదర్శి శ్రీ అశోక మెహతా నేడు ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.

తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రంలో ఎన్నికల అనంతరం ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని గురించి చేయుబడిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తన పార్టీ ఏ పార్టీతోనూ పొత్తు కుదుర్చుకోబోదని, కాని ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొనిపోవడానికి తోడ్పడగల ఏ ప్రభుత్వాన్ని అయినా తన పార్టీ బలపరుచుతుందని శ్రీ అశోక మెహతా అన్నారు.

గత సాధారణ ఎన్నికలలో గెలుపొందిన ప్రదేశాలలో కమ్యూనిస్టు పార్టీ బలాన్ని కోల్పోయిందని, కాని లోగడ ఎక్కడ ... స్థానం లేని ... వచ్చును అక్కడ ... బలం పెరిగిందని, ప్రజా-సోషలిస్టుపార్టీ నాయకుడు చెప్పారు.

ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణలు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సూచనలు

కర్నూలు, ఫిబ్రవరి 19— గడచిన జనరల్ ఎన్నికల అనుభవం దృష్ట్యా ప్రజా ప్రాతినిధ్య చట్టానికి కొన్ని సవరణలు సూచిస్తూ ద్వాదశసూత్రబద్ధమైన ఒక విజ్ఞాపన పత్రాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. పార్థసారథి గారు ఆంధ్ర ప్రభుత్వ ఎన్నికాధికారి శ్రీ సి. నరసింహంగారికి సమర్పించారు.

ఈ విజ్ఞాపన పత్రంలో క్రింది సూచనలు కలవు:

1 అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీచేసే పెద్దల్లాల తిరిగాతుల అభ్యర్థులకు పోలింగు బూత్ లు, బ్యాలెట్ పెట్టెలు వేరు వేరుగా వుండాలి.

2 జనరల్, రిజర్వుడు స్థానాల అభ్యర్థులు ఒకే పార్టీకి చెంది వున్నప్పటికీ వేరు వేరు గుర్తులు యివ్వాలి ఒకే గుర్తు యిచ్చినప్పటికీ రంగులైనా వేరుగా యివ్వాలి.

3 అసెంబ్లీ స్థానాలలో జనరల్, రిజర్వుడు సీట అభ్యర్థుల కిచ్చే బ్యాలట్ పేపర్లు రంగు, ఆకారం వేర్వేరుగా వుండాలి.

4 పార్లమెంటు అభ్యర్థులకు కూడా జనరల్, రిజర్వుడు సీట్లకు బ్యాలట్ పేపర్ల రంగు, ఆకారం వేర్వేరుగా వుండాలి (క్రిందటి ఎన్నికలలో అసెంబ్లీ అభ్యర్థి బ్యాలట్ పేపర్లు పార్లమెంటు అభ్యర్థికి, పార్లమెంటు బ్యాలట్ పేపర్లు అసెంబ్లీ అభ్యర్థికి వేయబడినట్లు ఈ సందర్భంలో సూచింపబడింది.)

5 నామినేషన్ పత్రం దాఖలు చేసిన పిమ్మట దానిని గడువు లోపలనే ఉపసంహరించుకున్నప్పటికీ కూడా డిపాజిట్లులలో సగం ప్రభుత్వం వశంచేసుకోవాలి. ఇందువల్ల పోటీచేసే వుద్దేశం వున్నా లేకపోయినా కూడా నామినేషన్ పత్రాలు దాఖలుచేసే అలవాటు తగ్గిపోగలదని సూచించబడింది.

6 అభ్యర్థుల అనర్హతలకు సంబంధించిన సెక్షన్ లో తప్పుగా వ్యాఖ్యానించడానికి వీలుగా వున్న అస్పష్టమైన భాగాలను తొలగించి వేరే వ్యాఖ్యతో పనిలేని విధంగా సెక్షన్ ను సవరించాలి.

7. ఏదో కారణంపై నామినేషన్ పత్రాలు చెల్లకపోవని ఎన్నికాధికారులు త్రోసివేసినప్పుడు వెంటనే అప్పీలు చేసుకొనడానికి హక్కు వుండాలి (ప్రస్తుతం అలాంటి హక్కు లేనందువల్ల న్యాయమైన కేసులలో కూడా చాలా చిక్కులకులోను కావలసి వస్తున్నది.

8. పోలింగు స్టేషన్లను ఏర్పాటు చేయడంలో నియోజకవర్గాల భౌగోళిక వ్యవహారాన్ని, ప్రయాణ సౌకర్యాలను, తదితర విషయాలలోను దృష్టిలో వుంచుకోవాలి ఓటర్లకు సౌకర్యంగా పోలింగ్ బూత్ ల సంఖ్య ఎక్కువచేస్తూ ప్రతి బూత్ లోను తగినంతమంది ఓటర్లు మాత్రమే వుండేట్టు చూడాలి.

ఇంతవరకు పోలింగ్ సాధారణంగా జరిగే అవకాశం వుంటుంది. క్రిందటిసారి ఎన్నికలలో-ముఖ్యంగా గ్రామ ప్రాంతాలలో, చాలా తక్కువ ఓట్లు వేయబడినవి నూటికి 50 వోట్లకు మించి పోల్ కాలేదు.

9 బ్యాలట్ కాగితాలను సులభంగా పెట్టెలో వేయడానికి వీలుగా బ్యాలెట్ పెట్టెల రంధ్రాలను ఇంకా ఎక్కువ వెడల్పు చేయాలి క్రిందటి ఎన్నికలలో చాలా బ్యాలట్ పేపర్లు పెట్టెలముందు పడివున్నాయి

10 పోలింగ్ బూత్ వద్ద 'వాచ్ మన్' లను నియమించడం అనవసరం. అందువల్ల వోటర్లు సంకోచానికి లోను కావచ్చు. ఈ వాచుని నిష్పక్షపాతంగా వుండవని సందర్భాలు కూడా చాలా వున్నాయి కొన్ని చోట్ల పలానా పెట్టెలో వోటు వేయమని కూడా వారు చెప్పడం జరిగింది.

11 బూత్ లోపల బ్యాలట్ పెట్టెలను వరుసగా పెట్టడంలో ఒక సిద్ధాంతం పాటించడం ఎన్నికాధికారులు విధిగా చెయ్యాలి. అభ్యర్థుల పేరు వాటిప్రకారంలో వారి చిహ్నాలను బట్టి అక్షర క్రమంగా బ్యాలట్ పెట్టెల వరుస ఏర్పాటు చేయడం బాగుంటుంది.

12. వోటర్లకు వేసిన సిరా గుర్తు వేసే

ఇండియా ప్రభుత్వం అదనపు ఖర్చులు

1953-54 లో 83 కోట్ల 89 లక్షలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19— 1953-54 బడ్జెటులో అదనంగా జరిగిన 83 కోట్ల 89 లక్షల రూపాయలకు సప్లిమెంటరీ డిమాండులను ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ నేడు ప్రజా ప్రతినిధుల సభలో ప్రతిపాదించారు.

ఈ అదనపు ఖర్చులలో 1953 సెప్టెంబర్ ఆఖరుకు 20 కోట్ల 81 లక్షల రూపాయలను దినసరి ఖర్చులు పరిపెట్టుకోవడానికిగాను చెన్నరాష్ట్ర ప్రభుత్వానికి అడ్వాన్సుగా ఇచ్చారు. ఇండియా రిజర్వు బ్యాంకినుంచి చెన్నరాష్ట్ర ప్రభుత్వం అదనంగా వాడుకొన్న మొత్తాలను సరిపెట్టడానికి వచ్చిన ఈ మొత్తంనుంచి, కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వవలసిన బకాయిలను మినహాయించే ఏర్పాటు జరిగింది కూడా.

ఈ సప్లిమెంటరీ డిమాండులలోని 83 కోట్ల 89 లక్షలలోను 8 కోట్ల 49 లక్షలు రెవిన్యూ కాతాను, 75 కోట్లు 40 లక్షలు పెట్టుబడుల ఖాతాను వుంది.

బరోడా మహారాజాపతికి అలవెన్సు

బరోడా సంస్థానాధిపతి ప్రతాప్ సింగ్ ను పదవినుండి తొలగించిన నాటి నుంచి-అంటే 1951 నుంచి సాలీనా 4 లక్షల 54 వేలు అలవెన్సు ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు ఈ సప్లిమెంటరీ డిమాండులలో తెలియవచ్చింది. ఈ ఏర్పాటు ప్రకారం వెనక బకాయిలు. ఈ ఏడాది చెల్లించవలసినది మొత్తం 13 లక్షల 11 వేల రూపాయలు ఆయనకు ఇవ్వడానికిగాను కేటాయించారు.

ఆహారం సబ్సిడీలు

ఆహారం సబ్సిడీలు, ధాన్య సేకరణ బోనసు చెల్లింపుకుగాను కోటి 98 లక్షలు కేటాయించబడినవి. దేశం మొత్తంమీద ఆహారం సబ్సిడీలు రద్దుచేయబడి నప్పటికీ తిరువాన్కూర్-కొచ్చిన్ లో అక్కడి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఆహారం సబ్సిడీ ఇంకా ఇస్తూనే వున్నారు. 1953 లో సబ్సిడీ బియ్యాన్ని అక్కడ అమ్మగా వచ్చిన నష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకోవలసివుంది. దీనిలో కేంద్రం వాటాకు కోటిన్నర వచ్చింది.

ఇది కాక మద్రాసు, అజ్మీర్ లకు తీర్చవలసిన పాత బకాయిలు 27 లక్షలు వున్నవి.

ఇదికాక రెవిన్యూ ఖాతాను వార్తా ప్రచారం. ఆరోగ్యం, హోంశాఖ, ఇరిగేషన్, న్యాయశాఖ, సంస్థానాలు, రవాణాశాఖ, గృహవసతి శాఖలకింద ఖర్చులు కూడా వున్నవి.

పెట్టుబడుల ఖాతాను వున్న మొత్తాలలో ఇండియా విమానసర్వీసు కంపెనీలకు అదనపు పెట్టుబడిగా కోటి 85 లక్షలు చేరివుంది. ఢిల్లీ రాష్ట్రంలో ఆహార ధాన్యాల కొనుగోలుకుగాను 5 కోట్ల 92 లక్షలు ప్రత్యేకించారు.

పెప్సూలో ఖర్చులు

1953-54 లో పెప్సూ చేసిన 89 లక్షల ఏడు వేల అదనపు ఖర్చుకు సప్లిమెంటరీ డిమాండులను కూడా ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ నేడు ప్రజాప్రతినిధుల సభలో ప్రతిపాదించారు దీనిలో 74 లక్షల 42 వేలు రెవిన్యూ ఖాతాను, 12 లక్షల 25 వేలు పెట్టుబడుల ఖాతానువుంది.

ప్రభుత్వశాఖలు పనిచేసే విధానం సమీక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— ప్రభుత్వంలోని వివిధశాఖలు ఎలాపనిచేస్తున్నాయో, అవి అవలంబిస్తున్న పద్ధతు లేమిటో నిరంతరం సమీక్షిస్తు వుండేనిమిత్తం కొత్తగా నెలకొల్పబడ్డ "ఆర్గనైజేషన్ అండ్ మెథడ్స్ డివిజన్" కు అధ్యర్యం వహించే డైరెక్టరు 1954 మార్చి ఒకటవ తేదీనుంచి మంత్రివర్గపు సెక్రెటేరియట్ లో పని ప్రారంభించగలరని ఇండియా హోంశాఖ డిప్యూటీమంత్రి శ్రీ బి. ఎన్. దాతర్ నేడు ప్రజాప్రతినిధుల సభలో ప్రకటించారు.

సవరణ

మద్రాసు, ఫిబ్రవరి 20 — సత్తెనపల్లిలోని యస్. యస్. యస్. వి వి. యస్. జి. హైస్కూలు నిషేధించిన వచ్చే ఏప్రిల్ నుంచి రద్దుచేస్తూ గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటించినట్టుగా గత 13 వ తేదీన "ఆంధ్రపత్రిక" ఒక వార్త ప్రకటించింది. దీనికి కారణం మేమని ఆ హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ యం. యల్. సుబ్బయ్య శెట్టిగారిని "ఆంధ్రప్రభ" విలేకరి అడిగినట్లు, అందుకు ఆయన కారణాలు వివరించినట్లుకూడా ఆ వార్తలో వుంది. శ్రీ సుబ్బయ్య శెట్టిగారు హెడ్మాస్టర్ అని, ప్రస్తుతం ఆయన ఆ పదవిలో లేరని పాఠకులు గమనించాలని వినతి.

—ఎడిటర్

ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ సమర్పించిన సన్మానపత్రానికి రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు చెప్పిన సమాధానంలో ప్రభుత్వం 'నీటి సరువు' పెంచడానికి ఆలోచిస్తున్నదనడానికి బదులు 'భూమి శిస్తు' అని 19 వ తేదీ 'ఆంధ్రప్రభ' లో పొరపాటుగా ప్రచురింపబడింది. పాఠకులు ఈ మార్పును గమనింప ప్రార్థన.

పద్ధతి సరిగా పని చేయు లేదు (క్రిందటి ఎన్నికలలో చాలామంది తమకు వేసిన సిరా గుర్తును చెరిపివేసుకొని మరొకరి పేరుతో వోటు వేయడం జరిగింది. ఇలా దొంగ వోట్లు వేసే అవకాశం లేని కొత్త పద్ధతిని కనిపెట్టాలి.—

వివిధవ్యాసానుబంధం

జిల్లాల పునర్విభజన

శ్రీ
వావిలాల గోపాలకృష్ణయ్య

ఆంధ్రరాష్ట్రం యేర్పడిన ప్రథమ బడ్జెటు సమావేశంలోనే ఆంధ్ర రాష్ట్రంలోని జిల్లాలను పునర్విభజించవలెనని అక్కడక్కడ కొందరు ఆందోళన ప్రారంభించారు. బళ్ళారి జిల్లాలోని మూడు తాలూకాలు మాత్రమే ఆంధ్ర రాష్ట్రంలోకి రావడంతో ఆ తాలూకాలను అప్పటికి పిన్న జిల్లాగా వున్న అనంతపురంలో ఒక తాలూకాను, కర్నూలులో రెండు తాలూకాలను కలిపి వేయడం జరిగింది. మొత్తానికి ఈ రెండు జిల్లాలు పెద్దవై మరింత పెద్దవై పోయినవి.

దీనితో ఒంగోలు కేంద్రంగా, మార్కాపురం నుండికూడా జిల్లాలకొరకు ఆందోళన చాలా కాలంనుండి సాగుతున్నది. ఏజన్సీ తాలూకాల నన్నింటిని కలిపి ఒక జిల్లా చేయవలెననే ఆందోళన వుంది. అంతే కాకుండా ఈ ఏజన్సీ పరిపాలనలో వున్న ప్రత్యేకత కారణంగా అది ఒక జిల్లాగా వుండడంవల్ల ఎక్కువ ప్రయోజనం వుంటుంది. వారికి ప్రత్యేక కౌన్సిల్ యేర్పాటు చేసి, సౌకర్యాలు కలిగించవలెననే ప్రజాస్వామిక కాంక్ష ఒకవైపు ప్రజ్వరిల్లుతుంటే, నీటి పరిపాలన వ్యవహారాలు ఏజంటు పేర నిర్వహించే నియమనిభాగం మరొకవంక పెరుగుతున్న ప్రమాదం కనుపించుతున్నది. ఈ విధంగా నూత్న వారి ప్రత్యేక పరిస్థితుల ననుసరించి ఒక ప్రత్యేక జిల్లా యేర్పడడం అవసరం.

ఈ విధంగా ఆలోచించితే ఆంధ్ర జిల్లాలను ఈ క్రిందివిధంగా 14 జిల్లాలు చేయవలసి వుంటుంది. వీటిలో కొంత కడప, అనంతపురం జిల్లాలలో ఇంకా మార్పులు చేసి, 15 జిల్లాలు చేయడం బాగానే వుంటుంది. కాని, ఫిర్కాల వారీగా మార్పులు చేయడం కూడా అవసరం వుంటుంది. అయినా, తాలూకాలవారీగా విభజించినపుడు తాత్కాలికంగా ఈక్రింది విధంగా మాత్రమే చేయ వీలవుతుందని అంచనా వేస్తున్నాను. కృష్ణాజిల్లా, చిత్తూరు జిల్లాలకుమాత్రం తేడా యేమీ లేదు. మిగిలిన జిల్లాలలో అన్నింటిలో మార్పు వచ్చింది. ఇక వివరాలు చూడండి:



కొత్త జిల్లాలు

1. శ్రీకాకుళం జిల్లా : (జనాభా, వేలలో)
   1. ఇచ్ఛాపురం 82
   2. సోంపేట 121
   3. టెక్కలి 177
   4. నరసన్నపేట 161
   5. శ్రీకాకుళం 192
   6. చీపురుపల్లి 303
   7. పాతిపట్నం 213
2. మన్యం జిల్లా :
   1. పాలకొండ 308
   2. పార్వతీపురం 202
   3. సాలూరు 162
   4. శృంగవరపుకోట 211
   5. చోడవరం 43
   6. గొలుగొండ 220
   7. గూడెం 114
   8. యల్లవరం 51
   9. రంపచోడవరం 33
   10. భద్రాచలం 65
   11. నూగూరు 43
   12. పోలవరం 86
3. విశాఖపట్టణం జిల్లా :
   1. విజయనగరం 297
   2. బిములిపట్నం 237
   3. విశాఖపట్నం 168
   4. అనకాపల్లి 249
   5. సర్వసిద్ధి 244
4. తూర్పుగోదావరి :
   1. పిఠాపురం 144
   2. తుని 111
   3. కాకినాడ 345
   4. రామచంద్రపురం 3[illegible]3
   5. అమలాపురం 332
   6. రాజోలు 231
   7. రాజమహేంద్రవరం 295
   8. పెద్దాపురం 234
5. పశ్చిమగోదావరి :
   1. కొవ్వూరు 192
   2. తాడేపల్లిగూడెం 222
   3. తణుకు 209
   4. నర్సాపురం 313
   5. భీమవరం 241
   6. ఏలూరు 243
   7. చింతలపూడి 94
6. కృష్ణా :
   1. తిరువూరు 112
   2. నూజివీడు 101
   3. గుడివాడ 208
   4. గన్నవరం 191
   5. కైకలూరు 125
   6. బందరు 197
   7. దివి 217
   8. విజయవాడ 302
   9. నందిగామ 223
7. గుంటూరు :
   1. గుంటూరు 424
   2. సత్తెనపల్లి 273
   3. నర్సారావుపేట 2[illegible]9
   4. తెనాలి 371
   5. రేపల్లె 195
   6. బాపట్ల 410
8. మార్కాపురం
   1. పల్నాడు 215
   2. వినుకొండ 1[illegible]2
   3. మార్కాపురం 142
   4. కంభం 155
   5. దర్శి 1[illegible]5
   6. పొదిలి 102
   7. కందుకూరు 234
   8. కనిగిరి 173
   9. ఒంగోలు 355
9. నెల్లూరు :
   1. ఉదయగిరి 123
   2. కావలి 139
   3. ఆత్మకూరు 145
   4. కోవూరు 197
   5. రాపూరు 95
   6. నెల్లూరు 243
   7. వెంకటగిరి 91
   8. గూడూరు 114
   9. సూళ్ళూరుపేట 100
10. చిత్తూరు :
   1. మదనపల్లి 198
   2. వాయల్పాడు 1[illegible]7
   3. చంద్రగిరి 155
   4. కాళహస్తి 135
   5. పుత్తూరు 222
   6. తిరుత్తని 240
   7. చిత్తూరు 324
   8. పుంగనూరు 150
   9. పలమనేరు 100
   10. కుప్పం 57
11. అనంతపురం :
   1. తాడపత్రి 142
   2. అనంతపురం 152
   3. ధర్మవరం 114
   4. కదిరి 204
   5. పెనుగొండ 115
   6. హిందూపురం 145
   7. మడకశిర 113
   8. కల్యాణదుర్గం 117
12. గుంతకల్లు :
   1. రాయదుర్గం 122
   2. ఆలూరు 120
   3. పత్తికొండ 123
   4. ఆదోని 221
   5. డోన్ 119
   6. గుత్తి 190
13. కడప :
   1. బద్వేలు 117
   2. ప్రొద్దుటూరు 137
   3. జమ్మలమడుగు 124
   4. పులివెందల 114
   5. కడప 146
   6. సిద్ధవటం 104
   7. రాయచోటి 188
   8. రాజంపేట 207
   9. కమలాపురం 76
14. కర్నూలు :
   1. నందికొట్కూరు 143
   2. నంద్యాల 115
   3. సిరివెళ్ళ 97
   4. బనగానపల్లి 43
   5. కోయిలకుంట్ల 95
   6. కర్నూలు 183

ఈ విభజన సూత్రం చాటున స్వార్థ రాజకీయాభిప్రాయాలకు అనుగుణంగా కుల, మతాలతో రెండటి తిడవ నియోజకవర్గాలు ముక్కలూ చెక్కలూ చేసి చివరకు తమ ఆశలు ముక్కలు చేసుకొని పూర్తి భాగ్యస్థితిని పలువురు ఈజిల్లాలను చీల్చడానికి ఉపయోగించుకోవ ప్రయత్నిస్తున్నారు.

ఈనాటి కలెక్టరుల విధానం, డిపార్టుమెంటుల విధానంలో జిల్లాల విభాగాలు ఏ విధంగా వున్నా ఒక్కటే. జిల్లాలలో పరిపాలనను ఇంకా ప్రజాస్వామికంచేసి నడుపు నడును వున్న డిప్యూటీలను ఎత్తివేసి, జిల్లాబోర్డు లనండి, జిల్లా కౌన్సిలులు అనండి యేర్పరచి, వాటికి తగిన సర్వాధికారాలు ఇచ్చి, ప్రభుత్వ పరిపాలన వికేంద్రీకరణ చేయనిదే జిల్లాల ప్రాదేశిక వికేంద్రీకరణవల్ల ఫలితం చాలా తక్కువ.

ఈనాటి పరిపాలనలో న్యాయశాఖను, కార్యనిర్వాహకశాఖను పూర్తిగా విభజించాలి. అక్కడక్కడా ఒకటి రెండు జిల్లాలలో విభజించింది మాత్రం చాలదు. ఆంధ్ర రాష్ట్రం మొత్తం విభజించి, న్యాయశాఖా పరిపాలన మొత్తం హైకోర్టు అజమాయిషీలో వుంచి, కార్యనిర్వాహకశాఖ అజమాయిషీనుంచి తొలగించాలి.

ఇక పరిపాలనలో జిల్లా కౌన్సిలుకు ఈనాటి జిల్లాబోర్డులవలె గాక, రివెన్యూ, పోలీసు, మున్నగు జిల్లా శాఖల అన్నింటిపై జిల్లా కౌన్సిల్కు అజమాయిషీ అధికారంవుండాలి. రెవిన్యూబోర్డును తొలగించడం, జిల్లాలోని అన్ని డిపార్టుమెంటులపై అధికారాన్ని ఈజిల్లా కౌన్సిల్కు అప్పగించడం, శాశ్వత సెక్రెటేరియట్ మాదిరి జిల్లా కలెక్టరేట్ శాఖలకు పెద్దలుగా వ్యవహరించడం, జిల్లాకౌన్సిళ్ళు పరిపాలించడం చేస్తే, జిల్లా పరిపాలనావికేంద్రీకరణను అమలు జరిపినట్లు అవుతుంది. జిల్లాలలో ప్రజాస్వామిక విధానం ప్రజలకు దగ్గర సంబంధంతో అమలు జరిపినట్లూ అవుతుంది. ఆ విధంగా ఆలోచించినపుడు ఆంధ్రరాష్ట్రంలోని జిల్లాల విభజన సంగతి ఆలోచించడం అత్యవసరమే కాగలదు. అంతవరకు జిల్లాల విభజన మాత్రం ఆలోచించడం తరుతరు రాజకీయపు పెస్తులలో ఇనొకరియెటు గామాత్రమే కాగలదు. అందుచే వెంటనే జిల్లా కౌన్సిళ్ళకు అత్యధికారాలిచ్చే ఒక ప్రణాళిక తయారుచేసి, ప్రజల ముందు పెట్టి దానిని అమలు జరుపుటకు జిల్లా విభజన విషయం ప్రభుత్వం ఆలోచించడం అవసరమని, ప్రజాస్వామిక పరిపాలన వికేంద్రీకరణకు ప్రజానీకం ఆందోళన చేయాలని ఆశిస్తున్నాను.

బొంబాయి, ఫిబ్రవరి 19 — నిన్న మాపాకాలో పోర్చుగీసు పోలీసులచే అరెస్టు గావించబడిన గోవా నేషనలిస్ట్ డాక్టర్ పుండలీక్ గైతొండే బందోబస్తుతో కతర్రాతి మార్మగోవా హార్బరుకు తీసికొనిపోబడినారని ఇక్కడికి వార్త చేరింది.

పోర్చుగీసు వ్యతిరేక చర్యలలో పాల్గొన్నాడన్న నేరంపై విచారణ జరపడానికిగాను ఆయన లిస్బన్కు గొనిపోబడనున్నారట.

"తొడేలు బిడ్డ" ఉదంతం

నిజమా, అబద్ధమా అని ప్రపంచంలో తర్జన భర్జనలు

లక్నో, ఫిబ్రవరి 18 — తోడేలు పెంచిన బిడ్డ వుదంతంలో సత్యం ఎంతవరకు గలదనే విషయమై ప్రపంచమంతటా తర్జన భర్జనలు ప్రారంభమైనవి.

ప్రస్తుతం ఇక్కడ బలరాంపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈ తోడేలు పెంచిన బిడ్డ "రాము" సంగతి అబద్ధమని బిడ్డకు పక్షవాతం తగిలి వుంటుందని "ది టైమ్స్" పత్రిక వ్యాఖ్య చేసింది. అమెరికా పత్రిక "టైమ్స్" రాముని ఆడతోడేలు పెంచివుంటుందనే సిద్ధాంతాన్ని నిరాకరించింది. రాముకు పుట్టినప్పుడు ఏదో పెద్దగాయం తగలడంవల్ల పక్షవాతం తగిలి వుంటుందని ఈ పత్రిక వ్రాసింది. రాముకు చికిత్స చేస్తున్న వైద్యులు తొందరపడి వైద్యశాస్త్ర పరిభాషలైన, అనవసరమైన వ్యాఖ్యానాలకు వచ్చారని 'టైమ్స్' వ్యాఖ్య చేసింది.

గడచిన నెలరోజులుగా ఇక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ రాము ఇంకాకూడ పాతవాసనను కోల్పోలేదు. ఒక "అల్సేషియన్" జాతికుక్క ఒక డాక్టర్ వద్ద కనిపించేసరికి ఈ తోడేలు పెంచిన బిడ్డ మహా సంతోషంతో దానివద్దకు పరుగెత్తి వెళ్ళడానికి ప్రయత్నించాడు. ఈ జాతికుక్క బహుశా తోడేలులాగ కనిపించడమే దీనికి కారణమై వుంటుందని వైద్యులు భావిస్తున్నారు.

రాము ఇంకా తోడేళ్ళలాగే నడుస్తున్నాడు. ఇంతలో మానవోచ్చారణ శక్తి ఇతనికి వస్తుందని అనుకోవడంకూడా కష్టమే. ఇంకా మృగాలలాగే నీళ్ళు త్రాగుతున్నాడు. వండినమాంసం ఉప్పుతోపాటు తినడానికి కొద్దిగా సుముఖత చూపుతున్నప్పటికి, పచ్చిమాంసంపట్లే ఇష్టం మిక్కుటంగా చూపుతున్నాడు. ప్రస్తుతం ఇతనిలో వచ్చిన పెద్దమార్పు మనుష్యులంటే భయపడకపోవడమే. రెండుమూడు పేలాలు మనుష్యులు దగ్గరకు వచ్చినప్పుడు ఆకుపచ్చగా ముఖముమీద పెట్టి చూస్తాడు.

ఇలా ఇలావుండగా విశ్వగా రామును పెంచింది తోడేళ్ళనా అనే విషయం నిర్ధరించడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు వున్న లక్షణాలనుబట్టి ఈ నిర్ణయానికి రావడమే కష్టం. రాము తోడేళ్ల సహవాసంలో వున్నదిమాత్రం ఎవరూ చూడలేదు. రాము ఒక రైలు పెట్టెలో దొరకడం పాఠకులకు విదితమే.

లక్నో విశ్వవిద్యాలయం మానవశాస్త్ర శాఖవారు కూడా రామును పరిశీలించదలచారు. కాని, రాము చాలా నీరసంగా వున్నందున వెంటవెంటనే ఇది జరగడం లేదు.

బ్రిటిష్ పరిశోధకుని సమర్థన

లండన్, ఫిబ్రవరి 18 — ఉష్ణమండల రోగాలలో నిపుణుడైన బ్రిటిష్ వైద్యుడు సర్ ఫిలిప్ మాన్సన్ బార్ చేసిన

(మిగతా 2 వ పేజీలో)

సంగ్రహ ప్రకటనలు

అమ్మకమునకు

101 రకముల చేనేత కలర్ చక్కిళ్ళు వివిధ డిజైనులలో దొరకును.

వివరములకు:
101, ఎస్. కుప్పుస్వామి చెంగలిచూర్, ఈరోడ్డు (ఎస్. ఐ.)

టెండరు నోటీసు

శ్రీకాకుళం హైవేసు రోడ్డు 1954-55 సంవత్సరము మెయింటినెన్సు పనులు పూర్తిచేసే నిమిత్తం 11-3-54 తేది ఉ. 11-0 గంటల నుండి మ. 4.0 గంటలవరకు సీలు వేసిన టెండర్లు శ్రీ శ్రీకాకుళం హైవేస్ డివిజనల్ ఇంజనీరువారి వలన వారి ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లకు సంబంధించిన ఫారములు, షరతులు మొదలగు వివరములు కావలసినవారు 5-3-54 తేదీలగాయితూ శ్రీ డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసు మేనేజరు గారికి ఒక్కొక్క పనికి శ్రీ డివిజనల్ ఇంజనీరువారి ఆఫీసు నోటీసు బోర్డులో తెలిపిన డబ్బు (టకేటీ చలానా కట్టి, దరఖాస్తు చేసిన యెడల టెండరు ఫారములు పొందవచ్చును. పైన ఉదహరించిన ప్రకారము పైకము "హైవేసు III రెమిటెన్సు"కు కట్టవలెను.

(సం.) ఎస్. శేషగిరిరావు,
డివిజనల్ ఇంజనీరు హైవేసు, శ్రీకాకుళం

డివిజనల్ యింజనీయర్సు ఆఫీసు,
పెన్నారు బ్రిడ్జి డివిజన్, నెల్లూరు.

పెన్నారు బ్రిడ్జి డివిజనల్ యింజనీయరువారి ఆఫీసు వద్ద 12-3-54 తేది సా. 4 గం. వరకు యీ దిగువ నుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

2. టెండర్లకు కావలసిన షెడ్యూల్సు మున్నగు ఫారములు సదరు ఆఫీసు మేనేజరు గారివద్ద సెలవు దినములు మినహా 1-3-54 తేదినుండి 11-3-54 తేది వరకు విక్రయించబడును.

పని (1) మదరాసు-కలకత్తా రోడ్డు 110.0 మైలు నుండి 112.4 మైలు వరకు కోవూరు బైపాస్ రోడ్డు వేయుటకు — ధరావతు పైకము రు. 2,425.-

(2) పై నుదహరించిన రోడ్డులో కల్వర్టులు (Culverts కట్టుట

(ఎ) ఆర్. సి. స్లాబ్ కల్వర్టులు — (R. C. Slab Culverts) నెం. 4

(బి) హ్యూమ్ పైప్ కల్వర్టులు — (Hume Pipe Culverts(— 11 ధరావతు పైకము రు. 1,115/-

డివిజనల్ యింజనీరు హైవేస్,
పెన్నారు బ్రిడ్జి డివిజన్, నెల్లూరు

తూ. గో. జిల్లా బోర్డు
ప్రకటన మరియు టెండరు

మహా శివరాత్రి [illegible] పంచాయితీ వారివద్ద లైసెన్సు వగైరా పొందనిదే వ్యాపారములు చేయరాదు.

[illegible] 3,100 [illegible] 25-2-1954 [illegible] 160/- [illegible] 4-30 గంటలకు [illegible]

(సం) [illegible]
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కోటిపల్లి పంచాయితీ

1954-55 సంవత్సరమునకు తూర్పుగోదావరి జిల్లాబోర్డు పాఠశాలలకు కావలసిన [illegible] కాకినాడ తూర్పుగోదావరి జిల్లాబోర్డు [illegible] ఆఫీసుకు 5-3-1954 తేదీ సాయంకాలము 4 గంటలలోపున [illegible]

టెండరు దరఖాస్తులు షరతులు కల ఫారములు జిల్లాబోర్డు ఆఫీసులో 5-3-54 తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపున ఆఫీసుకు [illegible] పొందవచ్చును.

(సం) [illegible]
ఫ్రెసిడెంట్ ఆఫీసర్

ప్రకటన

శ్రీశైల భ్రమరాంబా, మల్లికార్జున స్వాములవారి మహా శివరాత్రి ఉత్సవము 1954

"శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మన విద్యతే" శ్రీశైల శిఖరదర్శన మాత్రమున పునర్జన్మ లేదని పై రీతి సుగుణములు ఘోషించుచున్నవి. కావున ప్రతి యొకరును మానవజన్మము లభించినందుకు ఒక మారైనను శ్రీశైల యాత్రవలని, మరియు శ్రీ మల్లికార్జున జ్యోతిర్లింగదర్శన భాగ్యము వలని మహా పుణ్యమునకు భాగులగు సదవకాశమును జారవిడువకుందురు గాక!

ఈ సంవత్సరము యాత్రికుల కొరకు కొనర్చిన సౌకర్యములు:—

1. నీటి వసతులు, బసలు, లైటు వగైరాల సౌకర్యములు ఎక్కువ గావింపబడినవి.

2. దేవస్థానమువారి వలన ఒక స్టోరు (అంగడి) క్యాంటిన్ (శుచియైన బ్రాహ్మణ భోజన & కాఫీ ఫలహారశాల) యాత్రికుల సౌకర్యార్థము సరసమైన ధరలకు దొరకు లాగున ఏర్పాటు చేయడమైనది.

3. యాత్రికుల భద్రత నిమిత్తము, యాత్రికుల పెట్టెలు, విలువగల సొమ్ములు, డబ్బు వగైరా దేవస్థానమువారి పూచీ మీద భద్రపరచి యాత్రికులు కోరినప్పుడు తిరిగి యిచ్చుటకు ఒక వస్తురక్షణశాల (Safe Custody) ఏర్పాటు చేయబడియున్నది.

4. యాత్రికుల సత్కాలక్షేపమునకుగాను మార్చి 1, 2, తేదీలలో అభినవ దార్శనిక బిరుదాంకితులగు శ్రీ విద్వాన్ డి. జి. రామరాజు భాగవతారు గారిచే హరికథలున్ను, "తర్క వేదాంత విశారద" శ్రీ ముదిగొండ వేంకట రామశాస్త్రి గారిచే వేదాంతోపన్యాసములును, మైక్, లౌడ్ స్పీకర్ల ద్వారా వినిపింపబడును.

5. యాత్రికుల సౌలభ్యమునకొరకు ఒక సారి దర్శనమునకు దర్శన టిక్కెట్టు ఒకటింటికి రు. 1-0-0 (ఒక రూపాయ, మాత్రమే నిర్ణయింపబడియున్నది.

6. యాత్రికులు ఇతర వివరములు తెలిసికొనుటకు విచారణశాల (Enquary Office) ఏర్పాటుచేయబడియున్నది.

యాత్రికులు ఈ పైని సదవకాశము లను వినియోగించుకొని శ్రీ భ్రమరాంబా, మల్లికార్జునుల దర్శించి వారి కృపకు పాత్రులగుదురు గాక.

శ్రీశైలమునకు చేరుమార్గములు:—

1. మార్కాపురము-దోర్నాల-చింతలశిఖరము-శ్రీశైలము; 2 నంద్యాల-ఆత్మకూరు-పెద్ద చెరువు-శ్రీశైలము 3. కర్నూలు-ఆత్మకూరు-పెద్ద చెరువు-శ్రీశైలము; 4 ఆత్మకూరు-నాగలూటి-పెద్ద చెరువు-శ్రీశైలము; 5. హైదరాబాదు:— జడ్చర్ల రైల్వే స్టేషను-మన్ననూరు-లింగాలగట్టు-శ్రీశైలము.

N B:— యాత్రికులు తమకు కావలసిన ఇతర వివరములను ఈ క్రింది అడ్రసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును. ఇట్లు,

రాయి నరసింహారావు,
శ్రీశైల దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
ఆత్మకూరు P O (కర్నూలు జిల్లా)

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా దావులూరు, శ్రీ కోదండ రామస్వామివారి ఆలయం ప్రహరీగోడ నిర్మాణమునకు 1650/-లకు నెయ్యబడు సీలు టెండర్లు 26-2-54 తేది సాయంత్రం 2 గంటలవరకు తీసుకొనబడును. యితర వివరములు షరతులు ఆఫీసులో తెలుసుకోవలెను. మా. బసవ గోపాలకృష్ణయ్య ట్రస్టీ, దావులూరు.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
దావా నం. 857/53

వాది: సి. నారయ్య నాయుడు.
ప్రతివాదులు: మద్దూరు లక్ష్మమ్మ, పెంచలయ్య పేట అతి సుబ్బస్వామి నాయుడు, బండారుపల్లి, గంగంపేట, పోస్టు చిత్తూరు జిల్లా రు 190/-లు ఖర్చులతో రాబట్టుటకు వేసిన పై దావా ప్రతివాదులు హాజరయ్యేందుకు 23-2-54 ఉ. 10.45 గంటలకు 3 వ జడ్జి యెదుట వాయిదా వేయబడినది. పి. ఎస్. కోదండపాణి, వాది అడ్వకేటు, 370 ఎస్ప్లనేడ్, మద్రాసు.





గార్డెన్ వుడ్‌రాఫ్ అండ్ కో., (మద్రాసు) లిమిటెడ్
1/21, నార్త్ బీచి రోడ్డు, జి. టి. మద్రాసు
చెంగల్పట్టు, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా, నెల్లూరు, విశాఖపట్టణం జిల్లాలకు పి ఎస్ జి ప్రాడక్టులకు డిస్ట్రిబ్యూటర్సు





ఫిలిప్సు ఎలెక్ట్రికల్ కంపెని (ఇండియా) లిమిటెడ్., కలకత్తా-20
దక్షిణ ఇండియాలో లాంపులకు సోల్ డిస్ట్రిబ్యూటర్సు: విన్నీ అండ్ కో., లిమిటెడ్, 31 [illegible] వీధి, మద్రాసు.

తారాబలం-చంద్రబలం

195౹ ఫిబ్రవరి 21 వ తేది ఆదివారంనుంచి ఫిబ్రవరి 27 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి:

మేషంలో ... కేతువు; తులలో శని; వృశ్చికంలో కుజుడు; ధనుస్సులో రాహువు; కుంభంలో సూర్య, బుధ, శుక్రులు; చంద్రుడు కన్య, తుల, వృశ్చిక, ధనుస్సులలో.

* * *

బంగారుధర 25,26 తేదీలలో పెరుగుతుంది.

వెండిధర పప్పు, నూనె గింజలు 25వ తేదీ తరువాత కొద్దిగా పెరుగుతవి.

* * * *

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]



ఈ వారంలో మనస్సుకు అశాంతి ఏర్పడుతుంది. కొన్ని పెద్ద సమస్యలు వచ్చి పడుతవి. వాటిని పరిష్కరించడం యెట్లాగో అర్థంకాక బాధపడతారు. ఈ చికాకుల మూలంగా దేహారోగ్యం కూడా చెడే అవకాశాలున్నవి. డబ్బు వస్తు రాబడి సంబంధమైన యిబ్బందులు కూడా ఈ వారం ఎక్కువవుతవి. రావలసినట్లుగా వున్న మొత్తాలు తొందరగా చేతిలోకి రావు; ఖర్చులు, అవసరాలు ఎక్కువ అవుతవి. వృత్తి వ్యాపారాలలో ఈ వారం అనుకూలం తక్కువ. తగిన లాభం కనబడదు. కోర్టు వ్యవహారాలలో అనుకూల సూచనలు కనబడతవే గాని, ఏ పరిష్కారమూ జరగదు. పిల్లలకు శుభకార్యాలు కలిసివచ్చే సూచనలున్నవి. శీఘ్రంగానే పెరవేర్పులు. విద్యార్థులకు అనుకూల కాలం. 22, 23 తేదీలలో కలహాలు; త్రిప్పట; దొంగలవల్ల ఉపద్రవాలు.

వృషభం : [కృత్తిక 2, 3, 4, పా రోహిణి, మృగశిర 1, 2, పా.]



కుటుంబంలో యేవిధంగానూ శాంతి సౌఖ్యాలు కనబడవు. చిక్కులు ఎక్కువ వర్గం ఆ పులకు అనారోగ్యం చేసి, చికాకు పెడుతుంది. ఈ సందర్భంలో డబ్బు కూడా ఎక్కువగా ఖర్చు అవుతుంది. మీ చేతిలోవున్న డబ్బు మొండి బకాయిల కింద అవకాశాలలో మీరు సులభంగా లేరు వృత్తి, వ్యాపారాలలో పేరుబడి చిక్కులు ఎక్కువ. పైకి బాగున్నట్టే కనబడుతున్నా లోలోపల చిక్కులు పెరుగుతూ పోవచ్చు. కాలు రాగల అవకాశాలు కూడా వున్నవి. వ్యవహారంగంలో కొంత మేలుగా కనబడుతుంది; కొంత కాలంతరువాత అనుకూల పరిష్కారాలు జరుగుతవి. సాహస వ్యాపారాలజోలికి పోవద్దు. విద్యార్థులకు ఈ వారం మధ్యమ కాలం. 24, 25 తేదీలలో డబ్బు రాబడి; ప్రయాణాలలో ఇబ్బందులు.

మిథునం : [మృగశిర, 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]



మీ వృత్తి, వుద్యోగాలలో ఈవారం కొన్ని మార్పు సూచనలు కనబడుతవి; ఈ మార్పులవల్ల మీకు అశాంతే గాని సౌఖ్యం, లాభం కనబడవు. ఆరోగ్యం విషయమై కూడా జాగ్రత్తగా వుండండి. శ్లేష్మ అధిక్యతవల్ల అనారోగ్యం చేస్తుంది. జీర్ణశక్తి తగ్గుతుంది. ఈ వారంలో డబ్బు యిబ్బందులు కొంతవరకు తక్కువగా వుంటవి. స్థిరాస్తి అభివృద్ధి చేయగల అవకాశాలు వస్తవి. కోర్టు వ్యవహారాలలో కూడా ఈ వారం మనస్సుకు స్థిరంగానే వుంటుంది. అయితే, ఈ సందర్భంలో ఖర్చు లెక్కువ. కొన్ని విధాల బాగున్నదికదా అని, ఆత్మీయులు పోయి చిక్కు వ్యవహారాలలో దిగవద్దు. విద్యార్థులకు అనుకూల కాలమే. 23, 24 తేదీలలో పంధు గౌరవం; డబ్బు రాబడి; శుభకార్యాలు.

కర్కాటకం : [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]



డబ్బు ఖర్చు ఈవారం ఎక్కువ అగుతుంది. ఈ ఖర్చులను మీరు ప్రయత్నం చేసి తగ్గించుకొనక పోతే యిబ్బంది పడతారు. తెలిసి కూడా దండుగ ఖర్చు మంచిది కాదు. దేవుని దయవల్ల ఈవారం చాలా వరకు దోషం కాలంగానే గడుస్తుంది. వృత్తి, వ్యాపారాలలో కొన్ని మంచి అవకాశాలువచ్చి, ధనాదాయం పెరుగుతుంది. గౌరవ మర్యాదలు కూడా పెరుగుతవి. అయితే, బాధ్యతలు, శ్రమ కూడా ఎక్కువే. స్థిరాస్తి, వాహనాలు, నగలు వృద్ధి చేసుకొనగలుగుతారు. ముందు రాబోయే మంచి రోజులకు ముందు సూచనలు కూడా యిప్పుడు కనబడుతవి. వారం ఆరంభంలో ఎరాణి కలహాంత ఏర్పడుతుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగావుండండి. జాదం వంటి పనులలో దిగవద్దు. 26, 27 తేదీలలో పుణ్యక్షేత్ర దర్శనం; శుభకార్య అనుకూలత; విద్యార్థులకు విజయం.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1 పా



కాలం అనుకూలంగా వున్నట్టే కనబడుతూ వుంటుంది. పెద్దగ ఏవిధమైన చిక్కులూ వచ్చిపడవు. గౌరవానికి లోపం కాదు. అన్ని పూటలూ బాగానే వుంటవి. అయితే, మనశ్శాంతి తక్కువ. దీనికి కారణం, మీకు అనేక విధాల అసౌకర్యం గావుండే అనుకూలాలు లేనికే గాని పెద్ద ఆలోచనలను తేల్చుకోలేని భావనవలన. పెద్ద కష్టం లేకుండా పిల్లల శుభకార్యాలు అనుకూలాలులోకి

కన్య : [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]



ఈ వారం కొన్నివిధాల అనుకూలంగానే కనబడుతుంది. వ్యవహారాల దగ్గర జయప్రదంగా వుంటుంది. స్థిరాస్తి వృద్ధి చేయగలుగుతారు. స్వజనంలో, కుటుంబంలోని వారితో వివాదాలు ఏర్పడతవి. వారి ఆనారోగ్యానికి సంబంధించిన చికాకులు కూడా కొన్ని ఏర్పడుతవి. ఈ సందర్భాలలో హుషారుగా వుండాలి. వృత్తి వుద్యోగాలలో వారం చివర కాలంలో అభివృద్ధి మార్పులు కనబడుతవి డబ్బు రాబడి కూడా పెరుగుతుంది. బంధువుల రాకపోకలవల్ల ఖర్చులు ఎక్కువ అవుతవి. విద్యార్థులకు అనుకూలత తక్కువ. 25, 26, 27 తేదీలలో అనారోగ్యం, అప్పుల విషయమై చింత.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]



డబ్బు విషయమై ఈ వారం ఎక్కువ జాగ్రత్తగా వుండాలి రాబడికి గురించి కన్నా ఖర్చుల విషయమై యెక్కువ హుషారుగా వుండాలి. కుటుంబంలో కొంత తక్కువ, ఎప్పటి వున్న ఏదో చిక్కులు వచ్చిపడుతూ వుంటవి. వీటన్నిటిని ఓర్పుతో తొలగించుకొంటూ, ముందుకు అడుగు వేయవలసివుంటుంది. దేహారోగ్యం విషయమై కూడా జాగ్రత్తగా వుండడం అవసరం. వారం ఆరంభంలో మాత్రికవృత్తుల బాధలు ఏర్పడవచ్చు. ఇతరులకు అప్పులు ఇవ్వడంవల్ల కూడా ఇబ్బందులు, తగాదాలు ఏర్పడుతవి. స్థిరాస్తి సంబంధమైన చికాకు ఏర్పడుతుంది. పిల్లల ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా మాడుకోవాలి. విద్యార్థులకు శుభకాలం. 24, 25 తేదీలలో ధనాదాయం; గౌరవవృద్ధి, అప్పులతో విరోధాలు.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]



పట్టుదలతో, ధైర్యంతో వ్యవహరించవలసిన కాలం. లోగడ లేని చిక్కులు కొన్ని ఎదురుపడడం ఆరంభం ముప్పుంటుంది. మోజులకు డబ్బు ఇబ్బంది పెరగడం సంభవిస్తుంది. ఎంతో జాగ్రత్తగా వున్నా ఖర్చులు పెరుగుతూ పోతవి. ఆదాయం సాధారణంగా నిలకడగా వుంటుంది. ఈ పరిస్థితులలో అనేక కారణాలవల్ల స్థిరాస్తి కొనవలసి రావడం, పిల్లల శుభకార్యాలు అనుకూలతకు రావడం జరుగుతుంది. ఈ సందర్భంలో మీరు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. వారం రెండవభాగంలో పుణ్యకార్యాలు వెరవేరడం, పుణ్యప్రయాణాలు చేయడం జరుగుతుంది. విద్యార్థులకు అనుకూలకాలం. 26, 27 తేదీలలో పిల్లలవల్ల సంతోషం; పెద్ద ఖర్చులు.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ. పా.]



గౌరవ, హోదాల విషయమై ఈ వారం కొంత చికాకు కలుగుతుంది. ఈ చికాకును ఓర్పుతో సర్దుకోనండి. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం కొంత అనుకూలంగా కనబడుతుంది. అంతమాత్రం చేత చేజారుకోవద్దు. కొద్ది రోజుల తరువాత అదే వృద్ధి అవుతుంది. పిల్లల క్షేమారోగ్యాల విషయమై ఎక్కువ శ్రద్ధ చూపండి. ఈ వారం రెండవభాగం కొంత మేలుగా కనబడుతుంది. కుటుంబంలో చిన్న వివాదాలు ఏర్పడుతవి. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో అనుకూల సూచనలు కనబడుతవి. కాని ఈ సంబంధంలో డబ్బు దండగ గాపోకుండా చూసుకోనండి కోర్టు వ్యవహారాలలో అనుకూలంగానే వుంటుంది. 24, 25 26 తేదీలలో పిల్లలను గురించి జాగ్రత్తగా వుండవలసిన కాలం; త్రిప్పట, ఖర్చులెక్కువ.

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]



కఠినాలంకన్నా చాలాభాగం అనుకూలంగానే కనబడుతూ వుంటుంది. డబ్బు ఆ స్త్రీ వృద్ధి చేసు... ఎక్కువ వచ్చే కాలం... గ్రహ బలాన్ని ... కాని నడుపుతూ తీర్చుకొనడానికి గ్రహబలం అనుకూలంగా వుంది. మీరు మీ ఆరోగ్యం విషయమై కొంచెం జాగ్రత్తగా వుండండి. కొన్ని ముందే తగాదాలు రావచ్చు. నాటి విషయమై డబ్బు వహించి ఈ వారంలో పరిష్కరించడానికి ప్రయత్నించండి. తొందరపాటు వద్దు. వ్యవహారంలో జయ

కుంభం : [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం. పూ. భా. 1, 2, 3 పా.]

వైకి చాలా శుభకాలంగానే కనబడుతుంది. గౌరవ మర్యాదలకు లోపం లేకుండా వృత్తి, వ్యాపారాలు బాగా హంగుగానే జరిగిపోతూ వుంటవి. స్థిరాస్తి, వస్తువాహనాలు వృద్ధి చేసు కొనే సూచనలు కూడా కనబడుతూ వుంటవి. అధికారులవల్ల కావలసినంత అనుకూలత కనబడుతూ వుంటుంది. ఇన్ని వున్నా, మనస్సుకు శాంతి తక్కువ. ఈ అన్ని విషయాలను గురించి మనస్సులో తొక్కిసలాట ఏర్పడుతుంది. దారితెన్నూ లేని సమస్యలు లేస్తవి. ఈ చికాకును జాగ్రత్తగా తగ్గించుకోడానికి మనస్సును దృఢం చేసుకోనండి. కొద్ది రోజులలోనే మీరు స్వస్థమైన జీవితం గడపగలరు. కోర్టు వ్యవహారాలలో జయం వుంటుంది. 24, 25 తేదీలలో ఆరోగ్యం; ప్రయాణాలలో ఇబ్బంది; పిల్లల శుభ కార్యాల అనుకూలత.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]



[గ్రహబలం ప్రస్తుతం అనుకూలంగా కనబడుతుంది. అయితే, ఈ పరిస్థితుల ప్రభావం నానాటికి కొంత తగ్గుతుంది. కాలం రాబోయే వృత్తి వ్యవహారాలలో కొంత అసౌఖ్యాన్ని ధరించవలసి జరుగుతుంది. ఖర్చులు పెరుగుతవి; అప్పులుగా కనపడే వారే మోసగిస్తున్నారా అనే అనుమానానికి అవకాశాలు ఏర్పడుతవి. వృత్తిలో కొన్నిరోజులలో రాబోయే శుభ సూచనలు ఇప్పుడే కనబడుతవి. ఈ ఫలితం గతవారం కన్నా ఈ వారం ఇంకా ఎక్కువ స్పష్టంగా కనబడుతుంది. స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు ఇప్పుడు వద్దు. అప్పులు తెచ్చిన, ఇచ్చిన సందర్భాలలో చాలా హుషారుగా వుండాలి. పిల్లల ఆరోగ్యం విషయమై హుషారుగా వుండండి. సాహస వ్యాపారాలు వద్దు. విద్యార్థులకు పరిణామాల కాలం 25, 27, 26 తేదీలలో పుణ్య కార్యాలు; శుభ వార్తలు.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి

147, మింట్‌స్ట్రీటు, మద్రాసు 1.

రూపవాణి

బ్రిటన్‌లో మన చిత్రాల ప్రదర్శనావకాశాలు ★★

"కోవడీస్" వంటి ఆడంబరాట్టహాసాలతో కూడిన భారతీయ చిత్రాలు తేలికగా బ్రిటన్‌లో ఆర్థికంగా విజయం పొందగలవు అని 'తాజ్‌మహల్' చిత్ర నిర్మాణంలో అతిప్రాధాన్యాంశ కోర్టులతో పాటు అసోసియేట్ ప్రొడ్యూసర్ గా పాల్గొంటున్న శ్రీ విష్ణుసేన్ అన్నారు.

శ్రీ సేన్ ఇంకా ఈవిధంగా అన్నారు: "బ్రిటన్‌లో ప్రదర్శించడానికి నిర్దేశించబడిన చిత్రంలో కథా సంవిధానం పూర్తిగా భారతదేశానికి సంబంధించినదే అయి వుండాలి. కథాగమనం వేగంగా వుండాలి సాంకేతికంగా విశిష్టమైనదై వుండాలి.

"ఇండియాలో సినిమాకు పోటీగా నిలువగల యితర వినోదాలు ఏవీలేవు ఇంగ్లండులో కుక్కల పందెములు, నాటకాలు, నృత్య ప్రదర్శనలు - ఇప్పుడు టెలివిజన్‌లు వున్నాయి. కాగా అక్కడి ఫిలిం పరిశ్రమికులు అద్భుతమైన చిత్రాలు తయారుచేస్తేనే ప్రజలు చూస్తారు.

"బ్రిటన్‌లో యీనాడు ఇరవై లక్షల టెలివిజన్ సెట్లు వున్నాయి. అవి ఆకర్షణీయమైన ప్రదర్శన కార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్నాయి. అయితే టెలివిజన్ మూలంగా ఫిలింపరిశ్రమ పడిపోదు కారణం అది ఫీచర్ చిత్రాలను ప్రదర్శించలేదు కనక.

"టెలివిజన్ మూలంగా తమకు ఏర్పడుతున్న పోటీని బ్రిటిష్ ఫిలిం నిర్మాతలు గుర్తించకపోలేదు. కనుకనే సాధ్యమైనంత ఎక్కువగా ప్రజలను సినిమాకు ఆకర్షించగల చిత్రాలనే వారు తయారుచేస్తూ వుంటారు.

"సిడెయిస్కోప్, సినిమా స్కోప్, స్టీరియోఫోనిక్ సౌండ్ చిత్రాల రాకతో విదేశాలలో తమ చిత్రాలను ప్రదర్శించ గోరే భారతీయ చలనచిత్ర నిర్మాతల కార్యభారం దుర్ఘటమౌతున్నది. భారతీయ చలన చిత్రాల నిర్మాతలు యింకా వారకు యీ కొత్త వింతలను వేటినీ ప్రవేశపెట్టలేదు.

"ఒక భాషలో తయారై విజయం పొందిన చిత్రాన్ని ఇంగ్లీషులో గాని, మరొక భాషలో గాని "డబ్" చెయ్యడంలో అన్ని వివరాలు అతి శ్రద్ధగా గమనించాలి ఒక భాషలో నక్కగా తయారైన చిత్రం మరొక భాషలో సైనా విజయం పొంది తీరుతుంది.

"బ్రిటన్‌లో విద్యార్థులు నిర్వహిస్తున్న ఆసియా ఫిలిం సంఘం చక్కని కృషి చేస్తున్నది. కాని, ఆ సంఘం ఇండియా నుంచి చిత్రాలను తెప్పించుకోవడంలో చిక్కులను ఎదుర్కొంటున్నది. ఆ సంఘం తెప్పించే చిత్రాలను దర్శించేవారిలో యూరపియన్లు చిటికెడు వారే.

పాలఘాటు పెళ్లి

ప్రసిద్ధ ఫిలిం నటులు శ్రీ లింగమూర్తిగారు నెలకొల్పిన లింగమూర్తి ఆర్ట్ థియేటర్ వారు ఆదర్శప్రాయ పాటు సుశిక్షణ పొందిన నటీనటవర్గంతో ఈ నెల 26 వ తేదీనుంచి కొత్తికోసుర్లో శ్రీ నిర్మానాకవి రాజు గారి "పాలఘాటు పెళ్లి" నాటకాన్ని తెనాలిలో ప్రారంభించి ఆంధ్ర దేశంలో ప్రదర్శించనున్నారు.

శ్రీ లింగమూర్తి, బి. ఎన్. ఆర్. జగ్గయ్య, వంగర, శ్రీ ఎ. వి సుబ్బారావు, శ్రీదేవి, పార్వతి ముఖ్యులు పాల్గొంటున్న ఈ నాటకానికి శ్రీ బి. ఎన్. ఆర్. మురిస్వామి నాయుడుగారు సంగీత దర్శకులు.

ఇండియాతో మాహే విలీనీకరణ

ఇండియా కౌన్సల్ జనరల్ ప్రకటన

మైసూరు, ఫిబ్రవరి 16—మాహే ప్రజలు ఇండియాలో విలీనీకరణను వాంఛిస్తున్నారని ఫ్రెంచి ఇండియాలో ఇండియా కౌన్సల్ జనరల్ మిస్టర్ కేవల్ సింగ్ నిన్న ఇక్కడ విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

మాహే స్వేచ్ఛగా పోరాటాన్ని సాగించవలసని, ఇండియా ప్రభుత్వం ఈ విషయమై ప్రశాంతంగా రాయబారాలు జరపడం తప్ప వేరే చేయగలిగింది ఏమీ లేదని కూడా అన్నాడు.

ఉభయ దేశాలనుంచి దొంగతనంగా విలాస వస్తువులను చేరవేయడం, ఉభయ దేశాల ప్రభుత్వానికి కానులను ప్రధానంగా పరిణమించిందని అన్నాడు.

మాహేలో అన్ని కూడా ఇండియా నుంచి దిగుమతి కావలసివున్నదని, ఇండియాతో విలీనీకరణకు ప్రజలు అన్ని విధాలా సుముఖులుగా వున్నారని అయన అన్నాడు.

మంచినీటిపై పన్ను

సిసిలీ గ్రామంలో అసమ్మతి ప్రదర్శనం

కాల్టానిసెటా సిసిలీ, ఫిబ్రవరి 17— ఇక్కడకు దగ్గరగా వున్న మాసోమెకి గ్రామంలో పోలీసులకు, ప్రదర్శకులకు జరిగిన సంఘర్షణలో ఎనుగురు ప్రదర్శకులు మరణించారని, ఒక పిల్లవాడు సహా అనుగురు గాయపడ్డారని తెలుస్తున్నది.

మంచినీటిపై విధించబడిన పన్నుపట్ల అసమ్మతిగా ఈ ప్రదర్శనం జరిగింది. పోలీసు ఆవరణాలలో పోలీసులపై ప్రదర్శకులపై పోలీసులు గాస్ బాంబులు విసిరారని తెలుస్తున్నది.

తిరునల్వేలి, ఫిబ్రవరి 18—కరిశాంతి ... ఇక్కడ ... రూ 37,000 ... పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చిత్రజగతి

ఉషాకిరణ్, సురేష్, మున్నారు నటించిన బొంబాయి కులసెప్ పిక్చర్స్ వారి "...దోష్" చిత్రం విడుదల చెయ్యబడింది.

* * *

బొంబాయి ఎస్. కె. ప్రొడక్షన్స్ వారు "...గగన" అనే చిత్రం తయారుచేస్తున్నారు ఈ చిత్రంలో దేవ్ ఆనంద్ ప్రధాన పాత్రను నిర్వహిస్తారు.

* * *

బొంబాయి గర్నిలీస్ పిక్చర్స్ వారు "... ఖాన్" చిత్రాన్ని తయారు చేస్తున్నారు.

శ్రీ జగన్నాథం

శ్రీ యునైటెడ్ పిక్చర్స్ వారు (మద్రాసు) ఒక జానపద కథ ఆధారంగా తెలుగు నటీనటులతో శ్రీ జగన్నాథం చిత్రాన్ని తయారు చేస్తున్నారు. ... ఈ చిత్రానికి ... సంగీత దర్శకత్వం వహిస్తున్నారని తెలుస్తున్నది.



సదుంబోలు పశువైద్యశాలలో కృత్రిమ పిండోత్పత్తి విధానంవల్ల పుట్టిన కోడెలు

కృత్రిమ పిండోత్పత్తి విధానంవల్ల పుట్టిన గేదె దూడలు

గఫ్ఫార్‌ఖాన్‌పై నిర్బంధాల రద్దు

ఆయన పశ్చిమ పంజాబ్‌లో స్వేచ్ఛగా తిరుగవచ్చునని వుత్తరువు

లాహోర్, ఫిబ్రవరి 18—ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్‌పై నిర్బంధాలు తొలగించబడినట్లు నేడు సాయంకాలం పాక్ ప్రభుత్వం ప్రకటించింది. ఈయన ఇక పశ్చిమ పంజాబులో స్వేచ్ఛగా తిరుగవచ్చు.

నిర్బంధాలు తొలగించబడినట్లు వుత్తరువు ఈ సాయంకాలం ఆయనకు అందజేయబడింది. ఇకెన్నాళ్ళా తగిన వసతి ఏర్పాటయ్యేవరకు ఆయన సర్క్యూట్ హౌస్‌లోనే వుంటారు.

నేటి సాయంకాలం రావల్పిండినుంచి ఇక్కడికి వచ్చిన ఆయన కుమారుడు ఖాన్ వలీ ఖాన్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తన తండ్రి పంజాబ్‌లో ఎక్కడ వుండేది ఇంకా నిర్ణయించుకోలేదన్నారు.

పాకిస్తాన్ దేశీయ శాఖామంత్రి మిస్టర్ ముష్టాక్ అహమ్మద్ గుర్మానీ పత్రికా ప్రతినిధులు ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ వచ్చే పాక్ పార్లమెంటు సమావేశంలో పాల్గొంటారా? అని ప్రశ్నించగా, తాను ప్రభుత్వ ప్రకటనలోని దానికన్న హెచ్చు చెప్పేదేమీ లేదన్నాడు. ఆయన పంజాబులోనే వుండాలనే నిర్బంధం వుండడాన్ని బట్టి పార్లమెంటు సమావేశంలో పాల్గొనలేడని పరిశీలకులు అంటున్నారు.

కేరళ ఎన్నికలు

శ్రీ అజయ్ ఘోష్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—ప్రస్తుతం జరుగుతున్న కేరళ ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోతుందన్న నమ్మకం తనకు పూర్తిగా కలదని నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ అన్నారు. వామపక్షాల యునైటెడ్ ఫ్రంట్ వారు అత్యధిక సంఖ్యలో గెలుపొందగలరన్నారు.

పి. ఎస్. పి. నాయకులు పరస్పర విరుద్ధ ప్రకటనలు ఎన్ని చేసినా, చివరకు కేరళలో ప్రజాస్వామిక మంత్రివర్గ నిర్మాణంలో తమకు తోడ్పడగలరనే తాను భావిస్తున్నానన్నారు.

కేరళలో స్వతంత్ర సభ్యులు కాంగ్రెసుతో చేతులు కలపడాన్ని ... ప్రస్తావించాడని శ్రీ అజయ్ ఘోష్ విమర్శించారు ... వామపక్షాలు బలపడవద్దని ... ప్రజలు ... పత్రికావిలేకరులను ... శ్రీ ఘోష్ ... ప్రచారం చేస్తున్నారు.

... 1947 ఏప్రిల్ 22న తేదిని ప్రకటించి వున్నారని, ఇప్పుడు ... ఈ విషయంలో ... అని శ్రీ ఘోష్ విమర్శించారు. జాతీయ పతాకను ... దేశానికి, ... త్రివర్ణ పతాకను ... అన్నారు.

జాతీయపతాకతో ... కమ్యూనిస్టు పార్టీ ... అని శ్రీ ఘోష్ విమర్శించారు.

కేరళలో వామపక్షాలన్నీ కలవడానికి కారణం కాంగ్రెసును ఓడించాలన్న పట్టుదల ... ఎన్నికలలో ... తగిన ఎన్నికలు తప్పవన్నారు.

త్రివేణి సంగమంలో హరిజనుల అఘమర్షణ స్నానం

కుంభనగర్, ఫిబ్రవరి 17—నేడు కుంభమేళా మాఘపూర్ణిమ పవిత్ర స్నానోత్సవ సందర్భంలో చాలమంది హరిజనులు ఎరుపు, పసుపు జెండాలతోను, డోలు, సన్నాయి వాయిద్యాలతోను చిన్న చిన్న ఊరేగింపులుగా వెళ్లి స్నానకాండను నిర్వర్తించారు.

ఉన్నతస్థాయి తపస్సం పన్నులైన సాధువులకోసం ప్రత్యేకించబడ్డ స్నాన ఘట్టం నేడు ప్రజలందరికీ తెరువబడింది. అయితే, గంగానది నీటి మట్టం హఠాత్తుగా పెరిగిన కారణంగా త్రివేణీ సంగమ ప్రాంతంలో కొంతభాగంపై అధికారుల కంట్రోలు అవసరమైంది.

నేడు జనసమ్మర్దంలో తప్పిపోయిన సుమారు 150 మంది స్త్రీలను, పిల్లలను సాంఘిక సేవాసంస్థలవారు పట్టుకొని వారి వారి బంధువులకు అప్పగించారు.

క్రమంగా ఖాళీ అవుతున్న పాకలను సుడారాలను వాలంటీర్లు ఊడదీసి భద్రపరుస్తున్నారు. గత అమావాస్య నాడు జరిగిన విషాద ఘట్టం తర్వాత కనుపించకుండాపున్న బంధువులకోసం ఇంకా చాలమంది ఆసుపత్రి వెలుపల కట్టబడి వున్న మృతుల ఫొటోలను వెతుక్కొంటూనే వున్నారు.

లాంచీలపై జాతీయ పతాకలు

ఎగురవేత విషయంలో ప్రభుత్వం నిర్ణయాలు

చండీఘర్, ఫిబ్రవరి 18—దేశంలో నదులపై ప్రయాణం చేసే మోటారు లాంచీలు మొదలైన వాటిపై జాతీయ పతాకను ఎగురవేసే విషయంలో తన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం తెలియజేసింది.

నదులలో ప్రయాణం చేసే పడవలమీద, మోటారు లాంచీలమీద జాతీయ పతాకను ఎగురవేసే ఆచారంలేదని స్పష్టపరచబడింది.

అయితే, ఆ రవాణా సాధనం ప్రభుత్వ శాఖకు చెందినదైతే, దాని వెనుకభాగం మీద జాతీయ పతాకను అవసరమైనంత సమయాలతో ఎగురవెయ్యవచ్చు. సముద్రపు ఒడ్డున నిలిచివున్నప్పుడు, లంగరు వేసివున్నప్పుడు మాత్రమే వాటి ముఖభాగంలో జాతీయపతాక ఎగురవేయబడుతుంది. అవి సముద్రంమీద వెడుతున్నప్పుడు పతాక వుండదు. జాతీయ పర్వదినాలలోను, దేశం అధిపతి ప్రయాణం చేస్తున్నప్పుడు మాత్రం పతాక ఎగురవేయబడుతుంది.

గవర్నర్లు, కొన్ని తరగతుల మిలిటరీ అధికారులు ప్రయాణం చేస్తున్నప్పుడు రిప్పు మంత్రులు, ఉపమంత్రులు ప్రయాణం చేస్తున్నప్పుడు పతాకలు ఎగురవేయబడవని, ఈ విషయంలో ... ఇటి ... సాధ్యం తెలిపినాక విలంబించి ప్రభుత్వం తెలియజేసింది.

తూర్పు పాకిస్తాన్‌లో "గ్రీన్ షర్ట్స్" దళం

కరాచీ, ఫిబ్రవరి 16—తూర్పు పాకిస్తాన్‌లో "గ్రీన్ షర్ట్స్" అనే పేరు మిలిటరీ వాలంటీర్ దళం నియమించబడిందని పాకిస్తాన్ అర్హత శాఖ డిప్యూటీ మంత్రి మిస్టర్ రాజా హసన్ ఖాన్ ప్రకటించారు.

ఈ దళం ముస్లింలీగ్ కింద పని చేస్తుందని ఆయన తెలిపారు. దీని నియామకం అవసరాన్ని ఆయన తెలపలేదు.

తూర్పు బెంగాల్ "అన్సార్" అనే పేరుతో ఇలాంటి దళాలు వుంటూ, మహాజాతీయ ... సౌకర్యాలు కలిగివుండి ... శకం ...

ఈ గ్రీన్ షర్ట్స్ దళాలకు ఈ "గ్రీన్ షర్ట్స్" సుస్థిర ప్రభుత్వ కార్యకర్తలుగా వుంటారు.

శ్రీ రామకృష్ణ యాత్ర సర్వీసు కంపెని - ఏలూరు

కాశీయాత్ర స్పెషల్

40 క్షేత్రములు 50 రోజులు

ఏలూరునుండి 7-3-5౹ తేదిని బైలుదేరును.

కొన్ని టిక్కెట్లు మాత్రమే వున్నవి. త్వరపడుడు.

3 వ క్లాసు టిక్కెట్లు 1 కి భోజనంతో సహా రు. 25౦-౦౦

పిఠాపురం, పంఢరీపురం, పూనా, బొంబాయి, నాసిక్, మన్మాడ్ (సిడి), ఆగ్రా, మథురా, ఢిల్లీ, హరిద్వారం, లక్నో, అయోధ్య, ప్రయాగ, కాశీ, కలకత్తా, పూరీ మొదలగు పుణ్యక్షేత్రములు.

వివరములకు: బంగారు వెంకటరాజు, తూరాటాగారి వీధి, ఏలూరు, ప॥ గో॥ జిల్లా

స్టోన్‌వేర్ పైపులు

పొల్లు - గ్రేజ్డు

భూమి లోపలి మురుగు కాల్వలకు

(డాల్మియా సరుకు)

డాల్మియా సిమెంటు (భారత్) లిమిటెడ్

డాల్మియాపురం. డిస్ట్రిక్టు తిరుచిరాపల్లి

Misc. 121

బాలరక్షిణి

పిల్లలసమస్త అనాసవ్యాధులకు అమోఘముగుమందు.....

శ్రీసూర్య ఆయుర్వేదనిలయం పిఠాపురం తూర్పుగోదావరిజిల్లా

8 సులభము అమోఘము అయిన నివారణములు

మందు నెంబరు

1 శీర్షకోశ వ్యాధులకు

2 మలేరియాకు జ్వర జ్వరములకు

3 బంకవిరేచనము లకు కలరాకు

4 జలుబుకు జన్నిపాతముకు

5 దగ్గుకు

6 అగ్ని నాము నాలకు త్రుపులకు

7 నరముల బలహీనతకు

8 రక్తపు జబ్బులకు

డిచేన్ వారి మందు పెట్టె

PRICES

Size 1 Rs. 3/- Size 3 Rs. 9/-

Size 2 Rs. 5/- Size 4 Rs. 15/-

J. & J. De Chane

RESIDENCY ROAD · HYDERABAD · DN

మద్రాసు మరియు ఆంధ్రదేశమునకు డిస్ట్రిబ్యూటర్లు:

పి. ఆర్. శేఖర్ అండ్ కంపెనీ,

గుంటూరు మరియు 158, నైనియప్పనాయక స్ట్రీట్, ప. టి, మద్రాసు

సిద్ధమకరధ్వజము.

నరములకు పటుత్వము, కాంతిపుష్టి, బలము కలుగజేయును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

అలమూరు పోస్టు. చింతలూరు. తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్య పట్టణములలో 31 బ్రాంచీలు కలవు



Wherever they meet!

వారు కలుసుకున్న ప్రతిచోట కాల్ కెమికల్ వారి మంచి వాసనగల అనుపమ కాస్ట్రాల్ గురించి మాట్లాడు కుంటారు

ఎందువల్లనంటే, కాస్ట్రాల్ శిరోజములను దట్టముగా పెంచుతుందని వారందరికీ తెలుసును. అది రిఫైను కాబడిన ఆముదంతో తయారు చేయబడింది. 5, 10 ఔన్సుల సీసాలలో కొనుడు.



THE CALCUTTA CHEMICAL CO.LTD. CALCUTTA-29

మద్రాసు ఆఫీసు: 5/14, బ్రాడ్వే, మద్రాసు.1.

కాశ్మీర్ విషయంలో ఇండియా కొత్త విధానం

షేక్ పరిణామాలపై ఆధార పడగలమని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 —

ప్రధాని పండిత్ నెహ్రూ స్టేట్స్ కౌన్సిల్‌లో మాట్లాడుతూ కాశ్మీర్ భవితవ్యంపై అంతర్జాతీయంగాను, తిరుగులేనివిగాను కూడా చేసిన వాగ్దానాలకు ఇండియా కట్టుబడివుండడం జరిగినా "అవి ఇటీవలి సంఘటనలద్వారా రూపొందిగల పరిణామాలకు లోబడివుండగలవని" ప్రకటించారు.

పాకిస్థాన్‌కు అమెరికా తలపెట్టిన మిలిటరీ సహాయంవల్ల ఇండియా ఆందోళనను ప్రకటిస్తూ, ఇండియాలో యుద్ధసన్నాహాలవంటివి జరగాలన్న ప్రతిపాదనలపట్ల వ్యతిరేకతను ప్రకటించారు.

ఇండియాపై దాడి చేయాలని పాకిస్థాన్ ప్రధాని నిర్ణయించి కూడా ఆయన అంటూ, ఈ విషయంలో ఇదొక జాతీయ సమస్య కనుక, ఏ ఒక్క పార్టీకి మాత్రమే సంబంధించినది కాదు కనుక, ఇతరులతో పూర్తిగా సంప్రతించని కొండాను, సలహాలు పొందకుండాను తాను తానుగా నే వ్యవహరించాలని ప్రభుత్వం తలపోయడం లేదు" అని కూడా ప్రకటించారు.

ప్రెసిడెంట్ ప్రసంగంపై స్టేట్స్ కౌన్సిల్‌లో జరుగుతున్న చర్చలో ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని ఇంకా ఇలా అన్నారు.—

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్ చేసిన నిర్ణయాలను నిరాకరిస్తున్నాము అని చెప్పాలని పాకిస్థాన్ ప్రధాని, మరికొందరు ప్రకటనలు చేశారు. ఆ నిర్ణయాలను సేను కాదనలేదు, కాదని చెప్పనూ లేదు. అంతేకాదు. ఎన్నికైన అసెంబ్లీ నిర్ణయాలను కాదుండడంలో నాది పూర్తి తప్పు కాగలదు కూడా. కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు, తన నిర్ణయాలను ప్రకటించుకోవడం పూర్తిగా న్యాయమే."

"పోతే అంతర్జాతీయంగాను, తిరుగులేనిదిగాను ఇండియా చేసిన వాగ్దానాలకు కట్టుబడివుండాలి. అంతేకాదు, ఇటీవలి సంఘటనల ద్వారా రూపొందగల పరిణామాలకు లోబడి, ఆ వాగ్దానాలకు కట్టుబడి వుండగలము కూడా. మనం చేసిన వాగ్దానాలలో ఏ ఒక్కదానిని కాదనబోము; మార్పు కూడా చేయదలచడం లేదు. అయితే, నూతన పరిస్థితుల దృష్ట్యా మాత్రమే మనం వాటిని గురించి ఆలోచించగలము."

ఇండియా లంక ఒడంబడికను గురించి మాట్లాడుతూ, ఇది తొలిఘట్టం మాత్రమేనని, ఆతరువాతి ఘట్టం నిర్ణయం చేయడానికి మాత్రమే ఇది జరిగినదని అన్నారు.

కొరియా సమస్యపై జినీవాలో జరగనున్న సమావేశానికి స్వాగతం చెబుతూ "ఆ సమావేశం జరిగేలాగా దూరప్రాచ్యంలో విషమస్థితి తెచ్చేటు వంటి వ్యవహారం జరగదనే" ఆశాభావాన్ని ప్రకటించారు.

సవరణల త్రోసివేత

ప్రెసిడెంట్ ప్రసంగానికి అభివందనాలు తెలిపే తీర్మానానికి ఆరికరంగంలో ప్రభుత్వ విధానాలపట్ల అసంతృప్తిని ప్రకటిస్తూ, ప్రతిపక్షం తెచ్చిన సవరణలను నిరాకరించి అసలు తీర్మానాన్ని స్టేట్స్ కౌన్సిల్ నేడు ఆమోదించింది. తీర్మానానికి అనుకూలంగా 108 వోట్లు, ప్రతికూలంగా 22 వోట్లు వచ్చినవి.

అమెరికా - పాకిస్థాన్-టర్కీ మిలిటరీ ఒడంబడిక ద్వారా వస్తున్న ప్రమాదాలను ఎదుర్కొనడానికి దేశాన్ని సంసిద్ధం చేయవలసిందని కోరుతూ ప్రతిపక్షం తెచ్చిన సవరణను సభవారు నిరాకరించారు కూడా.

ప్రెసిడెంట్ ప్రసంగంపై స్టేట్స్ కౌన్సిల్‌లో నేడు జరిగిన చర్చలో డాక్టర్ ఆర్. పి. దుబే (కాంగ్రెస్) మాట్లాడుతూ, ఈ దేశ వ్యవహారాలపై ఇండియా చైనాలమధ్య కమిటీల ద్వారా జరుగుతున్న చర్చలను గురించి వివరాలు కావాలన్నారు. టిబెట్‌లో చైనా వ్యవహారాల వల్ల ఇండియా సరిహద్దుల రక్షణకు అదనపు ఖర్చుల అవసరం రాకుండా చూడాలన్నారు. కాశ్మీర్ ఇండియాలో పూర్తిగా విలీనమైనట్లు భావించాలని, ప్లెబిసైట్ అవసరం లేదని 1947 నాటి సంఘటనలు ధృవపరచిన వన్నారు.

శ్రీ ఎస్. ముహమ్మద్ (కాంగ్రెస్—ఒరిస్సా) భాషా రాష్ట్రాలను త్వరగా నిర్మాణం చేయాలని కోరారు. కొన్ని రాష్ట్రాలలో భాషలరీత్యా అల్పసంఖ్యాకులుగా వున్నవారికి ఎలాంటి అన్యాయాలు లేకుండా చేయాలన్నారు.

శ్రీ తారకేశ్వర్ పాండే (కాంగ్రెస్—యు. పి.) హిందీపట్ల ప్రభుత్వం అశ్రద్ధ చూపుతున్నదన్నారు. ... విద్యాశాఖవారు కూడా ... బెంగాలీ ... అవకాశాలు లేవని చెప్పారు.

శ్రీ ఎస్. ప్రకాశరావు ... ఆంధ్ర ... సమస్యలను ప్రెసిడెంట్ ప్రసంగంలో విస్మరించడం జరిగిందన్నారు. ... జరిగిన వ్యవసాయ ... ఎక్కువ ... ప్రభుత్వం ... తున్నదని విమర్శించారు.

శ్రీమతి ... అన్నారు. ... కావాలని ... వచ్చారు. ... తిరిగి వచ్చారు.

లంక భారతీయులు

సమస్యా పరిష్కారంలో ఇండియా సహకారం తప్పక లభించగలదని కోటెల్‌వాలా హామీ

("ఆంధ్రప్రభ" ప్రతినిధి) కొలంబో, ఫిబ్రవరి 19 —

భారతీయుల రాజకీయ ప్రతిపత్తి విషయంలో లంక ఎదుర్కొంటున్న చిక్కులను, భయసందేహాలను ఇండియా ప్రధాని, ఆయన సహచరులు గ్రహించి పాలేసి, ఈ ఉభయదేశాల నిష్పత్తికి వారు కృషిచేస్తామన్నారని ప్రధాని సర్ జాన్ కోటెల్‌వాలా తన పార్టీ సభ్యులకు నేడు హామీ ఇచ్చారు.

యునైటెడ్ నేషనల్ పార్టీ ఆరవ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భాన గతనెలలో తాను న్యూఢిల్లీలో ఇండియా ప్రధానితో జరిపిన సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ, సర్ జాన్ కోటెల్‌వాలా ఈ విధంగా అన్నారు:

"లంకలోని భారతీయుల సమస్యపై సుమారుగా 25 ఏళ్ళనుంచి మనం చిక్కులను ఎదుర్కొంటున్నాము. ప్రారంభదశలోనే దీని పరిష్కారానికి మనం పూనుకొనివుంటే పరిస్థితి యింతవరకు క్లిష్టమై వుండి కాదు.

"ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు ప్రపంచంలోని వేర్వేరు ప్రాంతాలలో వుంటున్న భారతీయులు ఇండియా పౌరులుగానే వుండగోరుతారని మన నాయకులు అప్పట్లో భావించి వుంటారు కాని అలా జరుగలేదు.

"ఇదే సమయంలో భారతీయులను ఆహ్వానించిన దేశాలు స్వాతంత్ర్యం సంపాదించుకొని, తమ దేశం పౌరసత్వార్హతలను నిర్ణయించుకొన్నవి. అటువంటి దేశాలలో లంక ఒకటి. పౌరసత్వానికి అర్హతలను నిరూపిస్తూ లంక ప్రభుత్వం ఒక శాసనాన్ని ఆమోదించింది. ఆ శాసనానికి కట్టుబడే పౌరసత్వాన్ని సమకూర్చగలదు.

"పౌరసత్వానికి అర్హులు కాని భారతీయులు కూడా వున్నారు. వీరి సమస్య మిక్కిలి క్లిష్టమైనది. వీరు వేలాది సంవత్సరాలుగా సన్నిహిత సంబంధం గల పొరుగుదేశం ప్రజలు వీరి సమస్య సుహృద్భావంతో పరిష్కారం కాగలదనే నేను ఊహించాను. ఆ అభిప్రాయంతో నే నేను ఇండియాకు వెళ్ళాను. ఆ అభిప్రాయంతోనే పండిట్ నెహ్రూ నన్ను కలుసుకొన్నారు.

ఆసియా ప్రధానుల సమావేశం

"ఆగ్నేయ ఆసియాలోని పెక్కు దేశాలు యిప్పుడు మనం ఎదుర్కొంటున్న టువంటిచిక్కులనే ఎదుర్కొంటున్నవి. మనం సమావేశమై పరస్పరంగా చర్చించుకొనడంవల్లనే వీటి పరిష్కారంలో ఒకరికొకరం సాయపడుతూ వుండగలం. ఈ వుద్దేశంతోనే ఏప్రిల్ మాసాంతంలో యిక్కడ సమావేశం కావలసిందని ఆ రాజ్యాల ప్రధానులను ఆహ్వానించాను. నా ఆహ్వానాన్ని ఆ రాజ్యాల ప్రధానులు ఆమోదించడం ముదావహం.

"దేశంలోని పరిస్థితులనుబట్టి అవినీతి నిర్మూలనలోను, అధికఆహారోత్పత్తిలోను తోడ్పడవలసిందని ప్రజలకు విజ్ఞాపనచేస్తున్నాను.

విదేశీయుల ఊరికెమూలంగా ఉత్పన్నమైన ఆర్థిక, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని ఒక తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది.

కొలంబోలో ఆగ్నేయ ఆసియా ప్రధానుల సమావేశం జరపడానికి ప్రధాని సర్ జాన్ కోటెల్‌వాలా చేసిన యత్నాన్ని హర్షిస్తూ సమావేశం మరొక తీర్మానాన్ని ఆమోదించింది. సమావేశానికి 300 మంది ప్రతినిధులకుపైగా హాజరైనారు.

తిరిగి అధ్యక్షునిగా కోటెల్‌వాలా ఎన్నిక

యునైటెడ్ నేషనల్ పార్టీ వచ్చే సంవత్సరానికి కూడా సర్ జాన్ కోటెల్‌వాలాను అధ్యక్షునిగా ఎన్నుకొంది. మాజీ ప్రధాని డడ్లీ సేనానాయకే సహా ఏడుగురు ఉపాధ్యక్షులు ఎన్నుకోబడ్డారు.

ఢిల్లీ ఒడంబడిక ధ్రువీకరణ

కొలంబో, ఫిబ్రవరి 19—ఇండియా లంకల మధ్య జరిగిన పౌరసత్వ ఒడంబడిక ధ్రువీకరణ పత్రాల మార్పులోగడ నిర్ణయించబడిన విధంగా నేడు జరుగలేదు.

ఇండియా ప్రెసిడెంట్ సంతకం చేసిన ధ్రువీకరణ పత్రం ఇంతవరకు చేరలేదని, యిని యిక్కడి హైకమీషనర్ కార్యాలయానికి చేరగానే మార్పిడి జరుగగలదని తెలియవస్తున్నది.

ఇండియా విదేశ స్థావరాల సమస్య "దిక్కాను కలిగించేదిగాను, ఆందోళన తెచ్చి పెట్టేదిగాను" వున్నమాట నిజమేనని అంటూ, వీటిని గురించి స్పష్టంగా చర్చలు తీసుకోవాలనడంలో సభ్యుల ఉద్దేశ్యాలు ఏమిటో స్పష్టం కావడంలేదన్నారు. సైన్యాలను నడపడంద్వారా సమస్యలు పరిష్కారం కాగలవన్న విశ్వాసం ఇండియాకు లేదని కట్టిగా చెప్పారు. ఇండియాకు సైన్యం, నౌకలు, విమానబలంవున్నా "దేశ రక్షణలో అవి అవసరమని" సూచించడానికి మాత్రమే అనివున్నవిగాని సాయుధబలంతో ప్రతి సమస్యను పరిష్కరించవచ్చునన్న భావంతో వాటిని వుంచడంలేదని సభ్యులు గుర్తుంచుకోవాలన్నారు.

ఆ తరువాత సభానాయకుడు న్యాయశాఖామంత్రి శ్రీ సి. సి. బిశ్వాస్ చర్చను ముగింపు చేస్తూ, ప్రెసిడెంట్ ప్రసంగంలోని లక్ష్యాలను సాధించడానికి జరిగే కృషిలో సభ్యులందరూ ప్రభుత్వానికి అండగా నిలబడవలసి వుంటుందన్నారు.

ఇండియా లంక ఒడంబడికను గురించి ప్రస్తావిస్తూ, ఆ ఒడంబడిక ప్రకారమే ఇండియా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, లంకలో అధికారంలో వున్నవారు ఆ ఒడంబడికను చేర్చే నిబంధనలతో దానికి సంబంధం లేదని చెప్పారు కూడా.

హిందూ వివాహ సంస్కరణ బిల్లును గురించి ప్రెసిడెంట్ ప్రసంగంలో ప్రస్తావన మాత్రమే ... ఆ బిల్లు ప్రభుత్వం ... లేదని ప్రతిపక్షం అభిప్రాయపడడం తగదని చెప్పారు.

తరువాత ప్రెసిడెంట్ ప్రసంగానికి అభివందనాలు తెలిపే తీర్మానానికి వచ్చిన సవరణలపైన, అసలు తీర్మానంపైన వోటింగ్ జరిగింది.

కేరళం ఎం. పి. లకు కృపలాని అభ్యర్థన

రాజీనామా చేయవద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—ఐక్యకేరళ నిర్మాణం విషయంలో ఎం. పి. లు ... శ్రీ కె. ఎ. దామోదర మీనన్, శ్రీ ఎస్. ఎ. దామోదరన్ అభిప్రాయాలతో ఆచార్య కృపలానీ ఏకీభవించి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వవద్దని కోరుతున్నారు.

కేరళరాష్ట్రం విషయంలో స్థానిక నాయకులు ... పార్టీ ... నిరసనగా ... రాజీనామా యిచ్చిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

తూలనాటి ... కమిటీ ... ఆచార్య కృపలాని ... "కేంద్ర కార్యవర్గం ... అభిప్రాయాలు ప్రకటించడానికి పూర్తిగా ... నాకు తెలిసినంతవరకు ... ఆచార్య కృపలాని ... అన్నారు.

... ఇండియా ... తిరిగి వచ్చారు.

అన్య దేశాలతో అమెరికా సంధులు

సుప్రీంకోర్టు పరిశీలనకు లోబడి వుండాలని సెనేట్ నిర్ణయం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 17—అమెరికా అన్యదేశాలతో చేసుకునే సంధులు, ఒడంబడికలు అన్నీ కూడా అమెరికా రాజ్యాంగ చట్టం ప్రకారం సక్రమంగా వున్నవో లేవో అమెరికన్ సుప్రీంకోర్టు పరిశీలించిన తరువాతనే ప్రవర్తన బడాలనే తీర్మానాన్ని నేడు అమెరికా సెనేట్ ఒక్క వోటు మెజారిటీతో ఆమోదించింది.

అనుకూలంగా 44 వోట్లు, వ్యతిరేకంగా 43 వోట్లు వచ్చిన ఈ తీర్మానాన్ని సెనేట్, అమెరికా రాజ్యాంగ చట్టానికి రిపబ్లికన్ సెనేటర్ సూచించిన సవరణలలో భాగంగా పొందుపరిచింది.

అన్యదేశాలతో సంధులు, ఒడంబడికలు చేసుకోడానికి ప్రెసిడెంట్‌కు గల అధికారం సెనేట్ ఆమోదానికి లోబడి వుండాలని ఆదిలో సెనేట్‌లో బ్రిక్కర్ సవరణలో ప్రతిపాదించబడింది.

లండన్, ఫిబ్రవరి 17—... వలన ప్రయాణం చేసే నౌకలను తన వాణిజ్య నౌకలను తోడుగా పంపగలనని బ్రిటిష్ ప్రభుత్వం వాగ్దానం చేయాలని కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు మిస్టర్ పాట్రిక్ మైట్లెండ్ నేడు కామన్సు సభలో సూచించాడు.

ఇప్పటికి 10,790 మంది భారతీయులకు పౌరసత్వం

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయం నుంచి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—1953 లో లంక పౌరసత్వాన్ని పొందిన భారతీయులు 10,790 మంది అని ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కె. చందా నేడు ప్రజాప్రతినిధుల సభలో శ్రీ సేఠ్ గోవిందదాస్ ప్రశ్నకు సమాధానమిచ్చిన సందర్భంలో పేర్కొన్నారు.

పౌరసత్వం దరఖాస్తులలో కొన్ని తిరస్కరించబడినవని, ఇంకా చాలా పరిశీలించబడవలసి వున్నవనికూడా ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు జవాబిస్తూ లంకకు అక్రమవలస నిరోధానికి లంక ప్రభుత్వం ఇండియా ప్రభుత్వంకూడా కృషి చేస్తున్నవని, ఈ వలస సమస్య ఇప్పుడు ప్రమాదకరం కాదని లంక ప్రధాని గత నవంబర్‌లో ప్రకటించారనికూడా ఆయన అన్నారు.

కొరియాలో భారత రక్షక సైన్యం అనుపమ కృషి

జనరల్ కె. ఎస్. తిమ్మయ్య అభినందన

శాంతినగర్ (కొరియా), ఫిబ్రవరి 19 —

కొరియాలో వున్న ఆరు మాసాలలోను మిక్కిలి కష్టపడి క్రమశిక్షణతో పనిచేసినందుకు భారత రక్షక సైన్యం సభ్యులను అభినందిస్తూ మార్పిడి కమిషన్ అధ్యక్షుడు లెఫ్టినెంట్-జనరల్ కె. ఎస్. తిమ్మయ్య నేడొక సందేశం ప్రకటించాడు.

మార్పిడి కమిషన్ రద్దుకు కొంచెం ముందుగా భారత రక్షక సైన్యం కడపటి జట్టు స్వదేశానికి తిరిగి వెళ్ళిపోతున్న సమయంలో ప్రకటించిన ఈ సందేశంలో జనరల్ తిమ్మయ్య క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"శాంతి కాలంలో మీరు ఇక్కడ అప్పగించబడిన ఇట్టి క్లిష్టమైన గురుతర బాధ్యతను మున్నెన్నడూ ఏ దేశపు సైన్యం కూడా నిర్వహించి వుండలేదు. ఇక ముందు అట్టి అవకాశం కలుగకపోవచ్చు కూడా. మీ విధులను మీరు సమర్థతతో, క్రమశిక్షణతో నిర్వర్తించడం మీకు నిజంగా గర్వకారణమైన విషయమని నే సెరుగుదును. విధి నిర్వహణంలో మీరు ప్రదర్శించిన తాటస్థ్యం, నిష్పాక్షికత సమితి, ఉత్తరాది సైనిక ప్రధాన కార్యాలయాలు రెండింటి చేత, ఇతర పరిశీలకులచేత కూడా శ్లాఘించబడ్డాయి.

"ఈ సందర్భంలో, తగిన సౌకర్యాలు కొరవడినప్పటికీ, కష్టించి, పనిచేసినందుకు మార్పిడి కమిషన్ కార్యాలయానికి చెందిన సివిలియన్ మిలిటరీ సిబ్బందికి కూడా ధన్యవాదా లర్పిస్తున్నాను."

కొరియాలో భారత రక్షక సైన్యం ఇండియా సైన్యం గౌరవప్రతిష్ఠలకువన్నె తెచ్చిందనికూడా ఆయన పేర్కొన్నాడు.

భారత రక్షకసైన్యం నాయకుడు మేజర్ జనరల్ థోరట్‌కు నేడు ప్రత్యేకంగా యిచ్చిన సందేశంలో జనరల్ తిమ్మయ్య ఇలా తెలియజేశాడు:

"మనం ఇక్కడ గడిపిన ఆరుమాసాలలోను మనకు అప్పగించబడిన అత్యంత క్లిష్టమైన బాధ్యతలలో అత్యధిక భాగాన్ని మీరు, మీ నాయకత్వం క్రింద పనిచేసిన భారతసైనికులు నిర్వహించి మన సైన్యం పేరు ప్రతిష్ఠలను ఇనుమడింపజేసినందుకు నా కెంతో ఆనందంగా వున్నది.

"భారత సైనికులు తమ విధులను, ముఖ్యంగా యుద్ధఖైదీలకు హితబోధ జరిగిన సమయంలో, నిష్పాక్షికతతో, క్రమశిక్షణతో నిర్వహించి యుద్ధఖైదీల ఆదర గౌరవాలనే కాక, ఉభయ సైనిక ప్రధాన కార్యాలయాల, పరిశీలకుల మన్ననలను సయితం చూరగొన్నారు. ఇది మిక్కిలి ముదావహం. నాకిక సమర్థంగా సాయకత్వం వహించినందుకు మీకు ధన్యవాదా లర్పిస్తున్నాను.

లను ధరించిఇండియాకువ్యతిరేకనినాదాలు లిఖించబడిన అట్టలను, జెండాలను పట్టుకొని పురవీధులలో ఊరేగారు.

యుద్ధఖైదీల శిబిరంలో లోగడ తోటి ఖైదీలను హత్యచేసినట్లు నేరారోపణ చేయబడిన 11 మంది ఉత్తర కొరియన్ మాజీ యుద్ధఖైదీలు కూడా వీరిలో వున్నారు.

ఈ 11 మందిని భారత రక్షక సైనికాధికారులు నిన్న సమితి సైనిక కార్యాలయానికి అప్పగించిన సంగతి పాఠకులకు విదితమే.

స్వదేశానికి తిరిగి వెళ్ళిపోతున్న భారత రక్షక సైన్యం నాలుగవ జట్టుకు చెందిన 213 మంది సైనికులు నేడు నిస్సైన్యీకృత తటస్థ మండలంనుండి క్రెయిన్‌లో ఇన్చాన్ రేవు చేరారు. దారిలో ఎట్టి సంఘటనలు జరుగలేదని తెలుస్తున్నది.

ఐసెన్‌హోవర్ ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19— కొరియాలో భారత రక్షక సైన్యం తనకు అప్పగించబడిన గురుతరమైన బాధ్యతను అత్యంత సమర్థతతో నిర్వహించినందుకు విశేషంగా శ్లాఘిస్తూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు ప్రధాని నెహ్రూకు ఒక లేఖ వ్రాశాడు.

ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ జార్జి వి. ఎల్లెన్ ఈ లేఖను నేడు ప్రధాని నెహ్రూకు అందజేశాడు.

తన లేఖలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ క్రింది విధంగా పేర్కొన్నాడు:

"కొరియాలో భారత రక్షక సైన్యం తన బాధ్యతను అత్యంత సమర్థంగా నిర్వహించినందుకు నేను, నా దేశప్రజలు ఎంతో మెచ్చుకుంటున్నాము.

"ఇటీవల శాంతికాలంలో ఇంత క్లిష్టమైన గురుతర బాధ్యతను ఏ దేశపు సైన్యం కూడా నిర్వహించి వుండలేదు. అభిప్రాయాలనుబట్టి నిర్బంధంలో వుంచబడి వున్న యుద్ధఖైదీలను భారత రక్షక సైన్యానికి అప్పగించబడ్డారు. తమ సైన్యం విషయమై సందిగ్ధావస్థలోవున్న ఖైదీలు దరుసుగా ప్రవర్తించి వుండవచ్చు. అయినా, అమిత చాకచక్యంతో, సమయస్ఫూర్తిలో, నిష్పాక్షికంగా వ్యవహరించడంద్వారా భారత సైనికులు, ఉద్యోగులు ఖైదీలకు తమపట్ల విశ్వాసం కలుగజేసుకొన్నట్లు నేను కొనియాడదగిన అత్యంత శ్లాఘనీయమైన విషయమని నేను వేరే చెప్పనవసరం లేదు. ఖైదీల భయసందేహాలను నివారించడానికి మీ సేనానాయకులు లెఫ్టినెంట్ జనరల్ తిమ్మయ్య, మేజర్ జనరల్ థోరట్‌లు కడు సమర్థంగా కొనసాగించిన కృషి మిక్కిలి ప్రశంసనీయమైనది. కొరియాలో పనిచేసిన భారత సైనికులు, ఉద్యోగులు అసమానమైన భారత సైన్యం గౌరవప్రతిష్ఠలకు అనుగుణంగా ప్రవర్తించి, దానికి మరింత వన్నె తెచ్చారు."

ఈ సందేశం పంపినందుకు కృతజ్ఞత తెల్పుతూ ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ నేడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు పంపిన సమాధానంలో ఇలా పేర్కొన్నారు:

"కొరియాలో భారత రక్షక సైన్యం కృషిని శ్లాఘిస్తూ మీరు సందేశం పంపినందుకు మిక్కిలి కృతజ్ఞుడను. మీ సందేశం మా సైనికులకు, ఉద్యోగులకు అమిత ఆనంద కారణం కాగలదు.

"మీరు చెప్పినట్లు, కొరియాలో మా సైనికులు అత్యంత క్లిష్టమైన గురుతర బాధ్యతనుస్వీకరించి, దానిని నిష్పాక్షికంగా నిర్వహించారు. వారి కృషి మీ మన్ననను పొందినందుకు నాకు చాల ఆనందంగా వున్నది. ఇట్టి విషయాలలో మీ అభిప్రాయం అమూల్యమైనది."

కొరియానుంచి భారత సైనికుల నిష్క్రమణ

తిరిగి దక్షిణ కొరియన్ ప్రొవోస్ట్ మార్షల్ బెదిరింపు

సోల్, ఫిబ్రవరి 18—ఇండియాకు గొనిపోబడుతున్న 76 మంది కొరియన్ యుద్ధఖైదీల యోగక్షేమం విషయమై ఇండియా ప్రభుత్వం స్పష్టమైన హామీ నిచ్చేవరకు కొరియానుంచి భారత రక్షక సైన్యం స్వదేశానికి తరలివెళ్ళడానికి వీలు

(మిగతా 10 వ పేజీలో)

ఇండియాకు వ్యతిరేకంగా సోల్‌లో ప్రదర్శనాలు

సోల్, ఫిబ్రవరి 19— సుమారు 600 మంది కమ్యూనిస్టు వ్యతిరేకులైన మాజీ యుద్ధఖైదీలు నేడు సోల్ నగరం ప్రధాన వీధులలో ఇండియాకు వ్యతిరేకంగా ప్రదర్శనాలు జరిపారు.

వీరందరు దక్షిణకొరియన్ మిలిటరీదుస్తు

అఖిలభారత కృషికార్ లోక్ పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగాగారికి ఇటీవల సబర్మతి పంచాయతి నాగు చందర సరికరాల ... దారు పేటికను బహూకరించి సన్మానించారు

ఆచార్య రంగాకు రాయపూర్ చెనెల వారి ... ఇటీవల ఘనమైన సన్మానం చేసిన సందర్భంలో ఊరేగింపు జరిపారు

వెప్టుసిన్ TAESCHNER
60 ఏండ్లనుండి
కక్కువాయిదగ్గు
ఉబ్బసం రొమ్ము దగ్గులు
వగైరాలకు ఉత్తమ చికిత్స.
సోల్ ఏజంట్లు:
infa ఇన్ఫా లిమిటెడ్
పో. శా. 1041 బొంబాయి. 1

ఒక మంచి 'కొడాక్' కెమేరా
ఖరీదు రు. 17/8 మాత్రమే

మీరు మరచిపోవచ్చు
కాని 'కొడాక్' స్నాప్‌షాట్ చిత్రాలు మరచిపోవు

పాపాయి మొదటి తప్పటడుగులు. వాని బోసి నవ్వు... అవన్నీ హృదయంలో నాటిపోయి ఎలా మరచిపోతాం అనిపిస్తుంది. కాని కాలం గడచిన కొద్దీ అవి జ్ఞాపకం వుంచుకోడం ఎంత కష్టం... ఎప్పుడైనా జ్ఞాపకం తెచ్చుకొని కళ్లారా చూచుకోడానికి ఒక ఫోటో తీసి వుంచుకొంటారా లేక ఫోటో తీసి వుంచితే బాగుండునని మాత్రం అనుకుంటారా? ఇప్పుడే ఆ చిరునవ్వులోని తీపి 'కొడాక్' కెమేరాతో మూటకట్టి దాచుకొండి... ఆ ఆనందమయ ఘట్టాలు చిత్రించి శాశ్వతానందం పొందండి.



'బ్రౌనీ' 127 కెమేరా ఎంతో సులువుగా ఉపయోగించవచ్చు... మీరు చెయ్యవలసిందల్లా అదిక చూసి మీట నొక్కడమే. ప్రతి ఫిల్ముకి ఎనిమిది అందమైన చిత్రాలు వస్తాయి. రు. 17/8
బలమైన పట్టుకొనే సంచి రు. 3/4

సిక్స్—20 'బ్రౌనీ' కెమేరాలు సులభమైనవి, నమ్మకమైనవి, అందమైనవి. ప్రపంచంలో అందరికీ అవి ప్రియమైన కెమేరాలంటే ఇంక ఆశ్చర్యమేముంది. ఎనిమిది పెద్ద చిత్రాలు ప్రతి ఫిల్ము రోలుకి వస్తాయి మోడల్ సి రు. 24/-

మోడల్స్ డి. మరియు ఇ కొద్దిగా ఎక్కువ ధరకి మంచి చిత్రాలు తీయడానికి ఇంకా ఎక్కువ అవకాశం ఇస్తాయి. క్లోజప్స్ (దగ్గర చిత్రాలు)కూడా తియ్యొచ్చు. మోడల్ ఇ తో ఫ్లాష్ ఉపయోగించి సులువుగా స్నాప్స్ తియ్యొచ్చు.
మోడల్ సి.డి.ఇ లకి పట్టుకొనే సంచులు
కాన్వాస్ రు. 3/-
తోలు రు. 8/-
పైన చూపిన ధరలకి సేల్సు టాక్సు కలుపుకోవాలి.

ఇంకా ఎన్నో వున్నాయి! ప్రతి అవసరానికి, అందరి శక్తికి సరిపడా ఏదో ఒక 'కొడాక్' కెమేరా వుంది. మార్కెట్‌లోకల్లా ఎక్కువ రకాలు. మీ కొడాక్ డీలర్ని చూపించమనండి.

మీ కొడాక్ డీలర్ని నేడే చూడండి
కొడాక్ లిమిటెడ్
(ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేట్ చేయబడినది)
బొంబాయి — కలకత్తా — ఢిల్లీ — మద్రాస్

ఆంధ్రప్రభుత్వం

అడ్వర్టయిజు

హిందూమత ధర్మాదాయములు—తూర్పు గోదావరిజిల్లా. పిఠాపురం తాలూకా. టౌన్ సంస్థానం ఎలెంమెంట్ మెంటులో అవకతవకలు—1951 హిందూమత ధర్మాదాయ చట్టనిబంధనల వర్తింపజేయడం. నోటిఫికేషన్ ప్రకటన.

న్యాయ శాఖ

జి. ఓ. ఎమ్. నెం. 20 3-1-1954 తిరుపతి నాటిన దినం ఫిర్యాదు:

7-11-53 తేదీ పిఠాపురం కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంటునుండి

1. వి. ఎ. ఆఫ్. నెం. 5506-25-7-53 తేదీనుండి [illegible]

9-11-53 తేదీ నెం. డి. I. 644-53 I జాబు, కమీషనర్, హిందూ రిలిజియస్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్సు (అడ్మి. డిపార్టుమెంటునుండి.

ఆర్డరు.

ఈ క్రింది నోటిఫికేషను ఆంధ్ర గెజెటులో ప్రకటింపబడవలెను.

నోటిఫికేషన్

తూర్పుగోదావరిజిల్లా, పిఠాపురం తాలూకా, పిఠాపురం టౌన్‌లో "సంస్థానం సత్రం" అని పిలువబడే ధర్మాదాయం మేనేజిమెంటులో దిగువ షెడ్యూలునందు వివరించిన ప్రకారం అవకతవకలు కలవని ఆంధ్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడి వుండడంచేతను;

సదరు ధర్మాదాయం మేనేజిమెంటులో అవకతవకలు కలవని ప్రభుత్వం నమ్మడానికి కారణం వుండడంవల్లను;

సదరు ధర్మాదాయం పరిపాలం ప్రజాయమ్ను దృష్ట్యా, 1951 మద్రాసు హిందూమత ధర్మాదాయ చట్టనిబంధనల అన్నిటినీ, (1951 మద్రాసు ఆక్టు XIX) దాని క్రింద చేయబడిన రూలులను సదరు ధర్మాదాయానికి వర్తింపజేయడం అవసరమని ప్రభుత్వం తృప్తిపడినందువల్లను;

సదరు ఆక్టు 3-వ సెక్షన్ మూలంగా సంక్రమింపజేయబడిన అధికారం అనుసరించి, ఆంధ్రగవర్నరు, సదరు ధర్మాదాయానికి పై చట్టం నిబంధన లన్నిటినీ దాని క్రింద చేయబడిన రూలులను వర్తింపజేయదలచినందువల్లనున్ను:

సదరు ఆక్టులోని 3 వ సెక్షన్ నిబంధనల క్రింద ఇందు మూలమున తెలియపరచునదేమనగా, సదరు ధర్మాదాయానికి పై చట్ట నిబంధనలను, రూలులను వర్తింపజేసేందుకు ఉద్దేశించిన నోటిఫికేషన్ ఎల జారీ చేయకూడదో సదరు ధర్మాదాయముతో సంబంధం గలవారు 1-4-1954 లోగా కారణములను తెలుపవలసి వున్నది ఆంధ్రప్రభుత్వ న్యాయశాఖ సెక్రటరీకి సదరు తేదీలోగా చేరు ఏ విజ్ఞప్తి అయినా సక్రమంగా ఆంధ్రప్రభుత్వంచే పరిశీలింప బడుతుంది.

(ఆంధ్ర గవర్నర్ అనుమతిని)
బి. ఎన్. హెచ్. నారాయణ మూర్తి,
ప్రభుత్వ కార్యదర్శి.

షెడ్యూలు

1. సత్రం చాల అధ్వాన్న స్థితిలో వుంచబడింది. ఇంటి కప్పు, గోడలు పడడానికి సిద్ధంగా వున్నవి. సత్రం యావత్తు శిథిల స్థితిలో వున్నది.

2. సత్రానికిచెందిన యీనాం భూములు బహిరంగంగా వేలం వేయకుండ, లోగడ కౌలుదారులకే, అదే కౌలం మొత్తానికి రు. 21,568-4-0 లకు 1362 ఫసలీలో మూడేండ్లకు 1362 నుండి 64 వరకు కవులు యివ్వబడినవి బహిరంగంగా వేలం వేసి కవులుకు యిచ్చివున్నట్లయితే, ఆహారధాన్యాల ధరలు పెరిగిన కారణంచేత, ఇంకను ఎక్కువ కవులు మొత్తం లభించేది.

3. 1344 ఫసలీనుండి 1349 ఫసలీ వరకు సత్రం లెక్కలు, కవులు పత్రాలు, 1351 ఫసలీనుండి 1354 ఫసలీవరకు డి. సి. బి. రిజిష్టర్లు, 1355 ఫసలీకి అందుకు సంబంధించిన రికార్డులు, ఎన్ని సార్లు జ్ఞాపకంచేసినా, అసిస్టెంటు కమిషనరు యెదుట దాఖలు చేయలేదు. ఈ రికార్డులు దాఖలు చేయకపోవడం సత్రానికి సంబంధించిన సొమ్మును దుర్వినియోగం చేయడంవల్ల అయివుంటుంది.

4. సత్రం భూములకు సంబంధించి సంస్థానం తయారుచేసిన డి. సి. బి. స్టేటుమెంట్లనుబట్టి, 1362 ఫసలీ అంతంవరకు రు. 55,946-9-3 లు యింకను కవుళ్ళ సొమ్ము వసూలు కావలసివున్నట్లు తేలింది. సొమ్ము విశేషంగా బాకీపడ్డ కౌలుదార్లు కార్లు పాడిగింపబడ్డది. 1356 ఫసలీనుండి 1362 ఫసలీ వరకు మధ్య కాలంలో, భూములు కౌళ్లకు యివ్వబడ్డ ఏ కౌలుదారు వద్దనుండి సెక్యూరిటీ డిపాజిట్లు వసూలు చేయబడలేదు. మీదు మిక్కిలి, 1356 1359 ఫసలీలలో కౌలుదార్లనుండి వసూలు చేయబడినదని చెప్పబడుతూ వున్నట్టి రు. 12,951-12-4 సెక్యూరిటీ డిపాజిట సొమ్ము లోగడ బకాయీలలోనుండి సర్దుబాటు చేయబడింది. రోజు చిట్టాలలో జమ పద్దులు లేనందువల్ల సదరుడిపాజిట్లువిప్పటను వసూలు చేయబడింది తెలియడంలేదు.

5. 1363 ఫసలీలో రు. 3,63[illegible]-0-10 లకు పాడబడిన వేళ్లు అయలుపరచలేదు.

6. కౌలుదార్లనుండి రావలసిన మొత్తం రు. 24,000/—ల బాకీలు వసూలు చేసే నిమిత్తం ఎట్టి చర్య తీసుకోనలేదు.

7. ఫసలీకి, ఫసలీకి ఖర్చుల మొత్తం మారుతున్నందువల్ల, [illegible] భోజనం పెట్టే నిమిత్తం ఒక నిర్దిష్టమైన విధానం లేదు. భోజనం పెట్టబడిన మనుష్యుల సంఖ్య పుస్తకాలలో వ్రాసుకొన్నది ఊహామాత్రమే కాని వాస్తవం కాదు. భోజనం నిమిత్తం వినియోగించుకున్న లెక్కలు, రిజిస్టరు సంస్థానం తాలూకు శాశ్వతికల ఎవరిచేగాని, అన్నకాండిచేగాని ఎప్పుడూ కూడ పరిశీలించబడిన దాఖలా పోలేదు అనిఎప్పుడూ ఆడిటు కాబడలేదు.

8. 9-9-1953 వరకు సత్రం తాలూకు మిగిలివున్న సొమ్ము రు. 60,672-14-0 లని అసిస్టెంటు కమీషనరు డి. సి. బి. రిజిష్టరును బట్టి కనబడుతున్నది. కాని రోజు చిట్టాలను బట్టి మిగిలిం సొమ్ము రు 13,235-11-5 లని తెలుస్తున్నది.

"కర్నూలునే శాశ్వత రాజధానిగా నిర్ణయించాలి"

—రాయలసీమ ప్రజాపరిషత్తు తీర్మానం

కడప, ఫిబ్రవరి 19—శ్రీ బాగ్ ఒడంబడికను అనుసరించి ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధాని కర్నూలులోనే ఏర్పాటు చేయాలని బుధవారం నాడు ఇక్కడ జరిగిన రాయలసీమ ప్రజాపరిషత్తు మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

సంచవర్ని ప్రణాళికలో గండికోట, సిద్ధేశ్వరం, గాలేరు, కడప-కర్నూలు కాలువ ప్రాజెక్టులను అగ్రస్థానమిచ్చి వాటిని ముందు ప్రారంభించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు.

బళ్లారి ఆంధ్రరాష్ట్రంలో చేర్చడానికి కృషి చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు.

జూలై నెలలో తిరుపతిలో యూనివర్సిటీ నెలకొల్పడానికి నిర్ణయించినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

పరిషత్తు సమావేశం శ్రీ రామకృష్ణ హైస్కూలు ఆవరణలో జరిగింది. పరిషత్తుకు కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలనుంచి 62) మంది డెలిగేట్లు వచ్చారు. సుమారు పదివేలమందికిపైగా ప్రేక్షకులు సభకు హాజరైనారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, సహకారశాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు, రెవిన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు, స్థానిక సంస్థల మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు సభలో పాల్గొన్నారు.

(పశాత్ ఫేజీదరింది అనంతరం నాయకులనుఊరేగింపుతో పురవీధులగుండా సభాస్థలికితీసుకువచ్చారు. శ్రీ టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి (యం. యల్. ఎ.) గారు పతాకోత్సవం జరిపారు.

పిమ్మట మహాసభ ప్రారంభమైంది. శ్రీ యస్. యస్. రామస్వామిగారు తాము రచించిన "పంచరత్నాలు" సభికులకు చదివి వినిపించారు.

స్వాగతోపన్యాసం

తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పి. బసిరెడ్డిగారు సభికులకు స్వాగతం చెబుతూ ఇలా తెలియజేశారు:

"గత ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా రాయలసీమ మహాసభ, రాయలసీమ మహాజనసభ, అనుపేర్లతో రాయలసీమ ప్రజానీకం తరపున రెండు సంస్థలు పనిచేయుచుండేవి. ఈ రెండు సంస్థలు మొదటినుండి ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో రాయలసీమను అభివృద్ధి పరచవలెనన్న దృష్టితో రెండు సంఘములు అన్యోన్యంగా పనిచేస్తూ వచ్చాయి. కాని, ఆ వరిణామంలో కొంత భేదము ఉండెను. శ్రీ బాగ్ ఒడంబడిక ఉత్పన్నమైందాక కొందరు ఉత్తర సర్కారు [illegible] ఆంధ్ర సోదరులు చూపుతున్న నిరాదరణవల్ల కలిగిన భయము చేతనైతేనేమి, మొట్టమొదట తెలుగువారికి [illegible] రాష్ట్రంవల్ల రాయలసీమ అభివృద్ధికి చాలినంత ధనసహాయం రాజాలదన్న కట్టి నమ్మకంవల్లనైతేనేమి, లేక పై రెండు కారణములవల్లనైతేనేమి, ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో వుంటేనే, రాయలసీమ అభివృద్ధికొరకు పాటుపడవచ్చునని రాయలసీమ మహాసభవారి వాదం. ఆంధ్రరాష్ట్రము విడదీసుకొని, తమకు రాయలసీమ అభివృద్ధికై స్వరాష్ట్రంలో పాటుపడదామని మహాజనసభవారి వాదం.

"ఆంధ్రరాష్ట్ర అవతరణ నుండీ, ఈ రెండు సంఘముల అంతర్గత భేదములు నాదాపు మాసిపోయినవి. రాష్ట్రావతరణానంతరం రాజధాని నగర నిర్ణయ విషయంలో కొందరు సాగరాంధ్ర సోదరులు కనబరచిన మితిమీరిన స్వార్థపరత్వంవలన ఈ రెండు సంఘాలలో ఇంకను ఏ కొద్దిగొప్ప భేదము లున్నను, అవి పూర్తిగా నశించి పోయినవి. మంకెల్లరకు ఉత్సాహకర్తవ్యహేతువుగా, ఈ రెండు మహాసభలు ఏకమైకృమనుటకు కారణభూతమైనదికూడ, ఈ రాజధానినిభజననిని నేను నొక్కి చెప్పకలను రాజధానిని యిక్కడ నిలుపుకవన్నాము. ఇకముందు నిలుపుకోనగలము. అనేక శ్రమలకోర్చి, అనేక అవాంతరముల నెదుర్కొని రాజధాని కర్నూలులో స్థాపించ గలిగినందులకు, రాయలసీమలో సంపూర్ణ అభివృద్ధికర ప్రణాళికలు సాగించుచున్నందులకు, ప్రస్తుత ఆంధ్ర ప్రభుత్వంవారికి ఈ కార్యసాధనలో ప్రభుత్వమున కండదండగ నిలబడిన సర్కారాంధ్రసోదరులకును ఈ శుభసమయంలో మన మనఃపూర్వక కృతజ్ఞతాభివందనములను అర్పింపకపోయినచో నేను నా విధినుండి తప్పినవాడ నగుదునని భావించుచున్నాను. వారికి నా శతసహస్ర ధన్యవాదములు.

"రాయలసీమ అభివృద్ధికి రాయలసీమ కావలసినది, రాజధానితో పనియేమి? అని మనలను కొందరు ఉత్తరసర్కారాంధ్ర సోదరులు ప్రశ్నించుచున్నారు. దీనికి జవాబు—వారిలో కొందరు శ్రీబాగ్ ఒడంబడికకు ప్రదర్శించుచూ వచ్చిన వైఖరియే. ముఖ్యముగా ఇటీవలవారు రాజధాని విషయంలో కావించిన వరిణామ, రాయలసీమకు జరిగే వక్ ప్రాజెక్టుల విషయంలో వారు కనబరచుచున్న అనాదరణము. ఈ మాటలకి ముఖ్య కారణములని నిర్ధారించుచున్నాను.

పూర్వసమయములో ఆంధ్ర అగ్రనాయకులు హృదయపూర్వకంగా ఆమోదించిన శ్రీబాగ్ ఒడంబడికను కొందరు ఉత్తరసర్కారుల విచక్షణగా మాటమారుస్తూ వచ్చుటచే రాజధాని విషయము తమ రాష్ట్రము నావరించిన రభసకు కారణము. ఈ సంవత్సరంలో చెప్పినది ప్రదేశంలో విపరీతమైన [illegible]

వెనుకబడిన ప్రాంతాల కొరకు ప్రత్యేకంగా ఉచ్చరించిన రాయలసీమయు గ్రామీణ పరిస్థితియందు అనుకూల నాలు [illegible] అనుమానమైనటువంటి [illegible] చుండి ఇబ్బంది కలుగవలసిందని [illegible] కేవలం [illegible] అమలాయించుటకు "అధినియ" ఇచ్చిపోయినదని సంరక్షణ విశాలాంధ్ర ప్రతిపాదనచేసి ఎదురుచూడవలసినది [illegible]

కించి శాంతపరిమాణం గ్రామ్ర్ ఇచ్చిన అనుకూలస్థలం సంకేతము మనము చేరి కొనుట మనకు ఉంచిన. "అతిసంగాటు బలపడినట్టు ఉంచినది" అని శ్రీవారు సెలవిచ్చిరి.

రాయలసీమ ప్రజానీకాన్ని వెనుకబడినట్లు సర్వదా సమావేశములలో దిగ్భ్రాంతి అవుతున్న ప్రజాపరిషత్తు వారి ప్రజలలో ఆందోళన కలిగిస్తున్నది. మీరు చెల్లించి ఏమి విన నమ్మ ఇప్పుడు మన ఉద్దేశం తెలుపు ఈ తీర్మానం సారాంశంచేసి. కష్టము లేకుండ నడపుటకు చాల ముఖ్యమైన నాశాలారణాలు మేమ్పడి యున్నవి. కావున, యిక్కడ నూతన అదృష్ట కాలువలు లక్ష్మీపురాతులకు పోషకులను చేయ సక్ర స్థాపించి సంకల్పించు కొని కార్యసాధనకు గడంగవలెనని ప్రార్థించుచున్నాను.

"రాయలసీమ ప్రజాపరిషత్ సభ యులు మూలముగా నైనను మీ కల్పిత తెలిసియే యుండెను. దీనికి నాచేకొంపు సంబంధము లేదు. రాయలసీమ ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక అభివృద్ధికొరకు మాత్రమే తన శక్తిసామర్థ్యాలను వినియోగించును. సర్వవిధములయిన రాజకీయములకు దూరంగా నుండును. రాష్ట్రములోనియితర వెనుకబడిన ప్రదేశముల అభివృద్ధినికూడ ఈ పరిషత్తు సదా కాంక్షించుచుండును. వెనుకబడిన ప్రదేశముల అభివృద్ధికొరకు పనిచేయుటకు పరిషత్తు ఒక డెవలప్‌మెంటు బోర్డును నిర్మించవలయునని కూడా ఈ పరిషత్తు కోరుచున్నది. "అధికసంఖ్యాకులు ఆమోదించిన" అన్నదే ఈ పరిషత్తుయొక్క మహాశయము. ఈ ఆశయము లన్నియు మీ ఆమోదముల కొరకు మీ ముందుంచుచున్నాను.

విశాలాంధ్ర సాధన

"ప్రస్తుతం మనం రూపొందించిన రాష్ట్రం చాల కాలముగా నాదిత ఆర్థిక స్వాతంత్ర్యం కొరకు కష్టపడుచున్నది. అనుభవము ఏ కొద్దికాలంనుంచి లభించుచున్న సహాయము ఎంతో అభివృద్ధికి దోహదమైనది. వెనుకబడిన ప్రదేశములకు చాలకాలము వరకు యున్న పరిస్థితిలో నుండజాలదు. ప్రస్తుత రాష్ట్రమునకుంటే నాదాపు రెండింతలు పైకాలనూ కలిగిన విశాలాంధ్రసమ్మేళనములతో అని కలిగిన రాష్ట్రములో వెనుకబడిన ప్రదేశముల అభివృద్ధికి తగు ధనసహాయము మిక్కిలి పరిస్థితిలో నుండగలదు. అంతేగాక రాష్ట్రము యొక్క అభివృద్ధి చెందగల అవకాశములు విశాలాంధ్ర నిర్మాణమువలన హెచ్చుగా లభించును. ఈ కారణములవల్లను చెప్పకుండా యితర అనేక కారణములవల్లను పర్యవసానంగా విశాలాంధ్ర నిర్మాణము ఈ యుద్ద [illegible] ఆంధ్ర జాతికూడా ముఖ్యాతి ముఖ్యమైన విషయమని మనవి చేసుకొనుచున్నాను. కావున త్వరలో రానున్న హైపవర్ కమిషన్ ముందు మన మెల్లరము ముక్తకంఠంతో విశాలాంధ్ర నిర్మాణం వెంటనే కావలయునని చాటి చెప్పవలయును. మనం మదరాసు కోల్పోయినాము. బళ్ళారినుండి నూరు మైళ్ళు. ఇంకను ఆంధ్ర ప్రదేశము నుండి కొన్ని ముక్కలు అప్పుడప్పుడు పుంజుకోవలసిన్న భయముండి వియోగములను కాలేము. మనలోని అనైక్యతయే ఈ విషయములో ఈ దురదృష్టకర పరిస్థితికి ముఖ్యకారణమని మనవి చేయుచున్నాను. ఇకనైనను గత అనుభవము వలన గుణపాఠము నేర్చుకొని ఐక్యతతో ప్రవర్తించుటయు పోగొట్టుకొన్న ప్రదేశముల రాబట్టుకొనుటకై సమైక్యతతో పాటుపడుదము. మనసుండి మిగిలిన్న ప్రదేశములను గుంజుకొనకుండా మాను ప్రయత్నములను నెరవేర్చెదము, ఆంధ్రజాతి నివసించు అన్ని ప్రదేశములతో గూడిన విశాలాంధ్ర స్థాపనకు తమ మెల్లరము బిగించి కృషి సాగింతము. మనపూర్వులగు ఎంతటిగా ధైర్యస్థైర్యాదులతో పోరాటము సాగించుచున్న బళ్ళారి ఆంధ్ర సోదరులకు చేయూతనిచ్చి మన యీయాంధ్ర స్థిని ఏరి మోటంచి మన సోదరులను మన సరసన తెచ్చుకొనుటకు యత్నింతము.

క్షేమ పూరణకు కృషి

"రాయలసీమ ప్రజలలో చాలమంది తరుచు క్షామములచేతను, అనావృష్టి దోష ములచేత [illegible] కష్టపడుచున్నారనుట [illegible] ఇటీవల సంభవించిన క్షామం [illegible] సంభవమైనది. ఎందరో రైతులు బిచ్చగాండ్రుగా మారినంది ఎందరో జీవనం మీలు తమ బిడ్డలకు పోషించుకోలేక అమ్మివేసుకున్న స్థితికి తెచ్చింది. ఎందరికో చెప్పరాని హృదయవిదారక పరిస్థితులనుకూడ కల్పించినది. [illegible] ఆ ప్రదేశములలో వర్షాభావముగా నుండునని తెలియును. [illegible]

ఈ సంవత్సరం పనులను ప్రారంభించిన మహాశయులు [illegible] వెనుకబడిన ప్రదేశములలో కొంత అభివృద్ధి కలుగగలదు. ప్రస్తుత ప్రభుత్వముయొక్క పరిస్థితిని తెలుసుకొని [illegible] మనకు వారికి అందవలసిన ధనమును అందజేయుటకు, ఆ ప్రదేశముల నుండి ఎంతయినా ప్రాంతములలోని అంత [illegible]

కర్నూలు హైస్కూలు భవనంలో కొత్త బ్లాకుకు గత 12 వ తేదీన శ్రీమతి కడప రామసుబ్బమ్మగారు శంకుస్థాపనోత్సవం జరిపినప్పటి ఫోటో

త్వరగా పారిశ్రామిక ప్రయత్నములలో తీర్మానాలు ఏకగ్రీవంగా చేసి ప్రభుత్వము శిక్షించక లేకుండా పాటు పడవలెనని ప్రార్థించుచున్నాను. గండికోట మొదలగు క్షామపీడిత ప్రదేశములలోని ప్రాజెక్టులకు ప్రభుత్వము ప్రియ్యవలెను; వానికి అవి పూర్తి అవుటకు యత్నించి ప్రాజెక్టులకు ప్రాముఖ్య మివ్వకూడదని కూడ ప్రార్థించుచున్నాను. ఏ ప్రభుత్వమయితే ఈ ప్రాజెక్టులను సాధించుటకు భావంతో తీసుకొనునో ఆ ప్రభుత్వం ఈ క్షామపీడిత జనానికి శాశ్వత కృతజ్ఞత పొందగలదు. మరియు యే సభ్యులైననూ కూడ యింతకంటే సరియైన కార్యము మరియొకటి వుండబోదనియు మనవి చేయుచున్నాను.

"వైజ్ఞానిక, పారిశ్రామిక రంగాలలో కూడా మనము చాల వెనుకబడియున్నాము. ఈ రంగములలో మన అవసరములు అనేకము లున్నవి. తిరుపతిలో యూనివర్సిటీ స్థాపన లేదు. ఈ విషయములో ప్రభుత్వం వారి సహాయము అవసరం. రాయలసీమలో ఖనిజసంపద పుష్కలంగా వున్నది. క్రమపద్ధతి పైని యింతవరకు పరిశోధన ఈ ప్రదేశములలో చేసియుండలేదు విద్యారంగములలో చేసియుండలేదు విద్యారంగంలో మనం కేవలం వెనుకబడినవారిని కూడా ఉచ్చరించుచున్నాము. అందువల్ల ప్రాముఖ్యమైన విద్యాస్థాయిని పెంచవలసి యున్నది. తిరుపతి ఉపశాఖలు [illegible] ఇవి అనేక సాంకేతిక విద్యాభ్యాసాలలో విద్యావిశారదులను తయారుచేయవలసి యున్నది. మరియు ఒక క్రమపద్ధతి పైలేదు. ఈ కాలంలో వెనుకబడిన మొదటివారి యోజనమార్గాలు కిందయుండు కే. సి. కెనాల్ క్రింద భూములపై విధించు పన్నులకు, రైతులచే త్వరలో కోరబడిన ఏటికాల్వల ఆధారముల యెండు భూములపై విధించు పన్నులకు ఒకటికి రెండింతలు తేడా యున్నది. ఈలాంటి లోపములను సవరించుటకై అనులలో నున్న భూమిశిస్తు విధానమును సవరింపవలసి యున్నది. రైతు పండించిన పంటకు అమ్మకపు సౌకర్యములను కలిగించు విషయమై కూడా ఆలోచించవలసియున్నది. మన సీమలో పండించు చాలపైరులకు ఇతర దేశములలో గిరాకీ వున్నది. కాబట్టి రైతులకు ఎగుమతి సౌకర్యములను కలిగించి, వారు వారి సరుకును అమ్ముకొనగలుగుటకు ఈ వసతులను తెలియజేయవలయును. రాయలసీమలో నొక రేడియో కేంద్రమును స్థాపింపజేయుటకు కూడ మనము కృషి చేయవలసి యున్నది. మన అవసరము లింకను పలువిధములైనవనేకము లున్నవి.

"విషయ నిర్ణయ సభవారు వివిధరంగాలలో మనల నెదుర్కొంటున్న సమస్యలగురించియు, అవసరములను గురించియు శాంతముగ చర్చించి చిత్తు తీర్మానములను తయారుచేసి యున్నారు. మీ రందరు ఆ చిత్తు తీర్మానములను సహకార సమావేశములతో చర్చించి, వానిపై తగు నిర్ణయము లానట్టుగని మనఃపూర్వకముగ నమ్ముచున్నాను. మన రాష్ట్రం, దేశక్షేమం విశ్వవ్యాపకంగా ఇరువురు, దేశక్షేమం ఐక్యతలకు భంగము కలిగించు తీర్మానముల రాణించబోవని నమ్ముచున్నాను."

ప్రారంభోపన్యాసం

ప్లానింగ్ శాఖామాత్యులు శ్రీ డి. సంజీవయ్యగారు సభను ప్రారంభోత్సవం చేస్తూ ఇలా చెప్పారు:

"ఈ నాడు నిజంగా రాయలసీమను చరిత్రాత్మకదినం; మునుపెన్నడూ ఇందుకు కారణాలు రెండు. రాయలసీమలో, రాయలసీమ మహాజనసభ అని, రాయలసీమ మహాసభ అని రెండుసంస్థలు వుంటూ వుండేవి. ఈ నాడు ఆ రెండూ ఒకే ఉద్దేశంతో—అంటే రాయలసీమ సర్వతోముఖాభివృద్ధి సాధించుటకు పాటుపడే నిమిత్తం ఏకమైపోయినవి. ఇకపోతే కారణం, రాజకీయ భేదములను విడిచి పరిపాలనా విషయం, సంగీత సాహిత్య ప్రజ్ఞా దురంధరులు, విద్యావేత్తలు, పండితులు, పాలకులు అందరు ఒకే ఆశయంతో ఏకాభిప్రాయ వేశం కావడం రెండవ కారణం.

"ఇటువంటి సన్నివేశం వచ్చిన సందర్భమున ప్రజాపరిషత్ ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ పి. బసిరెడ్డిగారు సూచన చేశారు. ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో రాయలసీమ [illegible] ఆంధ్రరాష్ట్రానికి విలువ నిర్ణయంగా తృప్తికరంగా తెలియజేయువారుల [illegible] గౌరవించినట్లు [illegible]

తీర్మానాలు ఏకగ్రీవంగా చేసి ప్రభుత్వాన్ని అర్థించారో, రాష్ట్ర ప్రభుత్వం కూడా తిరుపతి [illegible] కేంద్రప్రభుత్వం కూడా తప్పకుండా కావలసిన సహాయం చేస్తుందని నా నమ్మకం.

"రాయలసీమ సర్వతోముఖాభివృద్ధి గాంచుటకు వ్యవసాయాభివృద్ధి ముఖ్యం. అందుకు సిద్ధేశ్వరం, గండికోట ప్రాజెక్టులు, తుంగభద్ర హైలెవెల్ కాల్వ పై రాయలసీమ పారుదల స్కీములను అమలుపరచాలి.

భూగర్భ శాస్త్రజ్ఞులు చేసిన పరిశోధనలనుబట్టి రాయలసీమలో ఖనిజ సంపద విస్తారంగా వున్నట్లుగా తెలుస్తున్నది. ఇవి గాక భారీ పరిశ్రమలు, కుటీరపరిశ్రమలు అన్నింటిని తగుతుల వారికి ఉపయోగపడునట్లు ఏర్పాటు చేయవలసి వున్నవి. ప్రస్తుతం వంటి ప్రభుత్వం ఆర్థికపరిస్థితి అంతి మెరుగుగా లేదు. కనుక ప్రజలు సహకారపద్ధతులపై పరిశ్రమలు స్థాపించినచో ప్రభుత్వం తగు సహాయం చేస్తుంది. పారిశ్రామికాభివృద్ధితో పాటు సాంఘికాభివృద్ధికీకూడా ప్రజలు పాటుపడవలసి వున్నది. నేను హరిజనుణ్ణి. నాకు హరిజనుల విషయం బాగా తెలుసు. హరిజనులలో విద్యావిహీనతవల్ల, పేదరికం వల్ల సాంఘికపురోభివృద్ధి లేక వెనుకబడి వుంటున్నారు. వారు ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారు. చదువు కున్న యువకులు వారికి సలహా లిచ్చి అభివృద్ధికి సరియైన రస్తా చూపించవలసిన బాధ్యత యున్నది. అందుకు ఈ పరిషత్తు ఇతరులతో డబ్బు సహకారం కావలసి వున్నది.

"వైజ్ఞానికాభివృద్ధికి మన రాయలసీమలో అక్కడక్కడ సాంకేతిక, ఇతర కళాశాలలు వున్నవి. ఒక విశ్వవిద్యాలయం ఆవశ్యకం [illegible]"

లయం కూడా త్వరలో తిరుపతిలో ఏర్పాటు చేయబడుతుంది. రాయలసీమ వాసులు ఈ అవకాశాలు వినియోగించుకొనడానికి ముందుకువచ్చి అన్ని విధాల ప్రభుత్వానికి సహాయం చేస్తూ అండగా వుండగలరని ఆశిస్తున్నాను."

మహాసభకు ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేది, పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీ ఆర్. నారాయణరావుగారలు యిచ్చిన సందేశాలను సభలో శ్రీ పి. బసిరెడ్డిగారు చదివారు.

తరువాత ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ యం. కె. వి. రెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసం చదివారు. (అధ్యక్షోపన్యాసం 17 వ తేదీని "ఆంధ్రప్రభ" ప్రచురించింది.)

16 వ తేదీ రాత్రి విషయ నిర్ణయ సభలో చేయబడిన సూచనలు తీర్మానాలుగా ప్రతిపాదింపబడుటకు ముందు వాటిపైన ప్రతినిధులు ఉపన్యసించారు. వారిలో కొందరు: శ్రీ వేమారెడ్డి (యం. యల్. ఏ) శ్రీ నందా నారాయణప్పగారు (యం. యల్. ఏ) శ్రీ టి. యన్. వెంకటసుబ్బారెడ్డిగారు (యం. యల్. ఏ) శ్రీ వల్లాల సుబ్బరాయుడుగారు (యం. యల్. ఏ) శ్రీ వై. ఎన్. హనుమంతరావుగారు, శ్రీ గాజులపల్లె నరసింహరావుగారు, శ్రీ యం. రామచంద్రారెడ్డిగారు, శ్రీ నిసర్గ వెంకటసుబ్బయ్యగారు, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు, శ్రీ లాలిరెడ్డి పరిషత్ రెడ్డిగారు, ఇంకా పలువురు పాల్గొన్నారు. సభలో తీర్మానాలు అన్నీ ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

పంటల అంచనాకు ప్రత్యేక సంఘాలు

నెలకొల్పాలని రాష్ట్రాలకు కేంద్రవ్యవసాయమంత్రి ఆదేశం

కర్నూలు, ఫిబ్రవరి 19—దేశంలోని పంటల లెక్కలు కచ్చితంగా తెలియడం కోసం ఫిర్కా, తాలూకా, జిల్లాలలో "క్రాప్ కటింగ్ కమిటీలను" నెలకొల్పాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రప్రభుత్వం వ్యవసాయశాఖా మంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశముఖ్ కోరారని ఆంధ్ర వ్యవసాయశాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నిన్న కడపలో జరిగిన రైతుల, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో తెలిపారు. ఈ కోరిక నెరవేరడంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని కోరారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పంటల కచ్చితమైన లెక్కలు లేక ప్రభుత్వం రాష్ట్రానికి ఏ పాటు అవసరం, ఏ సరుకు మిగులు, ఏది లోటు అనేది, ఎగుమతి కోటాలను నిర్ణయించడం కష్టం అవుతున్న లెక్కలు లేకపోవడంవల్ల సరుకుల ఎగుమతి కోటా నిర్ణయంలో ఆలస్యం కావడం మాత్రమే కాక, ఈ స్థితివల్ల రైతులకు నష్టంకూడా కలుగుతున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ స్థితి నివారణకు [illegible] ప్రయోజనాలను రక్షించడానికి చాల కుతూహలంతో వున్నారు. ఈ కమిటీలు, కమిటీలు సరకుల నిలువ, అమ్మకం విషయంలో రైతులకు తోడ్పడుతాయి. గాకుండా పంట సౌకర్యాలు కలిగించడానికి కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రైతులకు కొంతవరకు సౌకర్యాలు కలుగజేసి ధనవంతులు ప్రభుత్వంతో సహకరించాలి."

ఆంధ్రదేశంలో భూదాన యజ్ఞం

12,000 ఎకరాల సేకరణ

కర్నూలు, ఫిబ్రవరి 19—మూడు నెలలుగా ఆంధ్రదేశంలో ఆచార్య వినోబా భావే శిష్యులైన [illegible] 22 మంది కడప జిల్లాలో పర్యటన ప్రారంభిస్తారు.

ఆంధ్రదేశంలో మార్చి నెలాఖరులోగా ఒక్క లక్ష ఎకరాల భూదానం సేకరించాలని నిశ్చయించుకొన్నారు. ఇంతవరకు 12,000 ఎకరాలను సేకరించారు. భూదాన యజ్ఞం ప్రారంభించిన శ్రీ [illegible] శ్రీ [illegible] 5,000 ఎకరాల భూదానం చేసింది.

"గంజాం, కోరాపుట్టి జిల్లాలతో ఒరిస్సా భాషా రాష్ట్రం కాదు"

శ్రీ ప్రహరాజు సన్యాసిరాజుగారి అభిభాషణ

విజయనగరం, ఫిబ్రవరి 11—ఈ నెల 8 వ తేదీన ఇక్కడ జరిగిన విశాలాంధ్ర మహాసభ సమావేశానికి ఒరిస్సా ప్రతినిధులుగా శ్రీ అ. జన్నారావు, శ్రీ స. సన్యాసిరాజుగారు వచ్చారు. ఆ సాయంత్రము శ్రీ పిన్నాక కామేశ్వరమ్మగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ సన్యాసిరాజుగారు ప్రసంగిస్తూ ఇలా చెప్పారు:

"1936 లో మొదటిసారి ఒరిస్సా భాషాప్రాతిపదికను ప్రాంతాలన్నీ ఒకటిగా చేర్చి ప్రత్యేకించడానికి ప్రయత్నం జరిగింది. గంజాం, కోరాపుట్టి జిల్లాలు ఒరిస్సాలో ఉన్నంతకాలం ఒరిస్సా భాషా రాష్ట్రం కాదు. అంతేకాక ఆ ఉభయస్థితి బాగా లేదు. ఆ రెండు జిల్లాలు విశాలాంధ్రలో చేరాలి. అందుకు ఆంధ్రులు రాష్ట్ర పరిధిలో పనిచేస్తున్న అన్ని సంస్థలు మాకు అన్ని విధముల సాయం చెయ్యాలి."

"తపోవన" కావ్యకర్తకు సన్మానం

కల్యాణదుర్గం, ఫిబ్రవరి 19—శ్రీ వెన్నెలకంటి శ్రీనివాసాయ్యగారికి "తపోవనం" కావ్యం రచించినందుకు సంవత్సరంలో సన్మానం జరిగింది. ఈ సభకు స్థానిక ప్రముఖులు శ్రీ [illegible] శ్రీనివాసరావుగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షుల తొలిపలుకుల అనంతరం శ్రీ [illegible] శ్రీనివాసాయ్యగారికి [illegible] 116 రూపాయల [illegible] సన్మానం చేశారు. [illegible]

[illegible]

రక్తక్షీణతమునకు జండు హెపో ఫెర్రమ్.

(HEPO FERRUM)

[illegible]

ధర 2 ఔ. 2-0-0, 4 ఔ. 3-14-0, 6 ఔ. 5-12-0.

ఆంధ్రదేశమునందలి ఏజంట్లు [illegible] వారు

దామోదర్ అండ్ కో.,
113, [illegible] నాయకన్ వీధి, మద్రాసు-3.

ప్రధాన: 10/94, [illegible] బొంబాయి.

ZANDU

ఆదివాసి రైతులకు ఆర్థిక సహాయ సంస్థ

విశాఖపట్నంలో మార్చి 17 వ తేదీని ప్రెసిడెంట్ ప్రసాద్‌చే ప్రారంభోత్సవం

కర్నూలు, ఫిబ్రవరి 19—ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదివాసీ ప్రజలకు [illegible] సహాయం చేయుటకు, మార్కెటింగ్ సౌకర్యాలు కలిగించడానికి [illegible] ఏర్పాటుచేసిన గిరిజన [illegible] కార్పొరేషను మార్చి 17 వ తేదీని విశాఖపట్నంలో ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం చెయ్యగలరని తెలుస్తున్నది.

ఈ కార్పొరేషను సాలు ప్రారంభంలో విశాఖపట్నం కేంద్ర స్థానంగా పనిచేయు నిర్ణయింపబడగలదు. దీనికి ఏజెన్సీ (విశాఖజిల్లా, శ్రీకాకుళం జిల్లా), భద్రాచలం (తూర్పు గోదావరి), కర్నూలు (పశ్చిమ గోదావరిలలో) నాలుగు ఏజెన్సీ కార్యాలయాలు వుంటాయి. ఈ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లలో ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు, [illegible] రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు వుంటారు.

ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి రైతులకు పరపతి సౌకర్యాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కలిగించే ఈ ప్రణాళిక కను అనుకూలుడైన శ్రీ టి. విశ్వనాథంగారు రూపొందించారు. ఈ కృషిలో ఆయనకు గ్రామకర్మశాఖ డైరెక్టరు, సహకార సంఘాల రిజిస్ట్రారు, ఇండియన్ సెంట్రల్ బ్యాంకు నుండి శ్రీ డి. ఎస్. శాస్త్రి తోడ్పడ్డారు.

ఈ ప్రణాళిక కేంద్రప్రభుత్వానికి సంపబడగలదని, దీనికి ప్రారంభంలో కేంద్రం 2 లక్షల రూపాయలవరకు సహాయపడగలదని తెలుస్తున్నది.

ఏజెన్సీ ప్రాంతంలో ఏటాటికి 50 లక్షల రూపాయల ఉత్పత్తి జరుగుతుందని అంచనా వేయబడింది. కుంకుళ్ళు, తేనె మొదలైన పదార్థాలు ఈ ఉత్పత్తిలో చేరివున్నాయి.

ఈ ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదివాసి ప్రజలను సావుకార్ల నుంచి, దళారుల నుంచి ఈ కార్పొరేషన్ రక్షిస్తుందని నమ్మబడుతున్నది.

అంతకుముందు దక్షిణాది తిరిగి ఢిల్లీకి వెళ్ళే దారిలో విశాఖపట్నంలో ఆగి, ఈ కార్పొరేషను ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా ప్రెసిడెంట్ ప్రసాద్ కోరబడగలరట.

కుష్టు ★ బొల్లి

వస్త్రౌ మహామ్మలు, దెబ్బ, వివాదు వ్యాధులకు గ్యారంటీ చికిత్స; వ్యాపులాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "ధన్వంతరి మందు" గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

హిందూ దేశమంతటా దొరుకును.

రామతీర్థ బ్రాహ్మీ స్పెషల్ నెం. 1 తైలము

ఆయుర్వేద ఔషధం

రిజిష్టర్డు

బట్టతల పోగొట్టును. జ్ఞాపక శక్తి హెచ్చించును. కంటి చూపు బాగుపరచును. సుఖ నిద్ర పట్టించును.



తెల్లబడిన వెంట్రుకలు నల్లబడును.

వెంట్రుకలు రాలుట ఆగును.

అన్ని గుణములలోను శ్రీ పురుషులందరికిని ఉపయోగించును.

రు. 3-8 పెద్దసీసా, రు. 2 చిన్నసీసా, ఎక్సైజు, అమ్మకపుపన్ను, పోస్టేజి, మరియు ప్యాకింగు కలుపుకొని పెద్దసీసా రు. 5-13, చిన్నసీసా రు. 3-13.

వివిధ యోగాసనముల మాపు పటము రు. 1-8-0 మనియార్డరు చేసినవారికి పంపబడును.

శ్రీ రామతీర్థ యోగాశ్రమం

దాదర్, బొంబాయి-14, సెంట్రల్ రైల్వే. టెలిఫోన్: 62899.

దేశీయ, విదేశీయములకు సంబంధించిన మంచి గుణములను కలిగియుండుటయే గాక చాల చవుకగా కూడ నుండును. వైద్యుల సలహాపై వాడుదురు. చాల మంది మందుల వర్తకుల వద్ద దీనిని వింపొందుదురు. స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్ కలకత్తా వారిచే తయారుచేయబడిన వస్తువు.

● [illegible]
● [illegible]
● [illegible]
● [illegible]

కావలెను

స్వర్ణవర్ణ నగలు పనులు

స్టాకు చేయుటకు

అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ. 10 తపాలా స్టాంపులు పంపిన ఎడల ఉత్తర్వు పంపబడును

కమీషను 10%

సొమ్ము ముందుగా పంపవలెను

[illegible] (మకి [illegible] అయితే మాకీ [illegible]) వెంటనే [illegible] ఎంచండి.

స్వర్ణవర్ణ లిమిటెడ్, [illegible] ఎన్. ఆర్.,

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్ మద్రాసు-2

లేఖలు

చిత్తూరుజిల్లాలో ప్రసూతి కేంద్రాలు

చిత్తూరు జిల్లా [illegible] పండిపుంది. [illegible] పోక [illegible] కాలు [illegible] వంటి వ్యాధులకు [illegible] గాలి [illegible] శ్రీ [illegible] రావాలంటే [illegible] చెప్పటప్పుడు [illegible] ఆలోచన [illegible] జిల్లాలో ఈ కేంద్రాలు 20 వరకు స్థాపించబడినవి. కాని, [illegible] మాత్రం చాలదు.

ఇలాంటి పరిస్థితులలో [illegible] ప్రసూతి కేంద్రాలు [illegible] చేయాలని జిల్లా [illegible] నిర్ణయించి నట్టు తెలుస్తున్నది. ఇది చాలా అన్యాయం.

ప్రస్తుతం, తిరుత్తణి, పుంగనూరు, రాణిపేట, ఎరించి, పూతలపట్టు, పాతిగుంట, నరసింగరాయనిపేట, ను రదో ఒక కోట కేంద్రాన్ని నలుపుదల చేయాలని చూస్తున్నారు.

వీటిలో తిరుత్తణి, ఎరించి, రామకృష్ణరాజపేట, పుంగనూరు — ఈ ప్రదేశాలలో పర్మనెంటు లేక మిషన్ వారు నడుపు హాస్పిటల్సు వున్నవి. మిగిలిన వాట్లకు హాస్పిటల్ లేదు. పైగా చాలమారం [illegible] అవసరమవుతుంది.

అందువల్ల, పూతలపట్టు, నరసింగరాయనిపేట, పాతిగుంట — మొదలైన గ్రామాలలోని ప్రసూతి కేంద్రాలు అట్టేపెంచి, తిరుత్తణి, పుంగనూరు, మొదలైన ప్రాంతాలలో నున్న ప్రసూతి కేంద్రాలను అట్టే వుంచడమో, లేక వాటిని ఆ ప్రాంతాలలోనే మరికొంతదూరంలోనున్న గ్రామాలకు మార్చడమో చేయాలిగాని, వీటిని నిలిపివేయరాదని, పైగా ఇంకా [illegible] కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

—పి. రాజగోపాల్ నాయుడు,
చిత్తూరు, 18-2-54.

ఆంధ్రరాష్ట్ర పంచాయతీల సభ

ద్వివర్గం ఎన్నికల వాయిదా

[illegible], ఫిబ్రవరి 10 — ఈ నెల 7, 8 [illegible] జరిగిన ప్రథమ ఆంధ్ర పంచాయతీల మహాసభలు నూతన [illegible] ఎన్నుకోకుండానే ముగిసె [illegible] ఎన్నికలకై అనేక గ్రూపులవారు [illegible] బలాబలాలను పరీక్షించు [illegible] తయారైనప్పటికే, చివరకు [illegible] ఎన్నికలలో పాల్గొను [illegible] లేకపోయినట్లు, అందువల్ల [illegible] మీద ఈ ఎన్నికలు [illegible] వేయబడినట్లు చెప్పబడుచున్నది.

ఒక పార్టీకి చెందిన కొందరు నాయకులు, కార్యవర్గసభ్యులుకూడా ఈ ఎన్నికలలో తమ అభ్యర్థులకు బలం సమకూర్చుటకై వచ్చిననప్పటికి వచ్చారు. డెలిగేటుకు [illegible] ఇవ్వడంలో [illegible] జరిగినట్లు, డెలిగేట్లు కానివారు అనేకులు [illegible] పాల్గొన్నట్లు, ఈ కారణాలవల్లకూడా ఎన్నికలు వాయిదాపడినట్లు తెలుస్తున్నది. నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగేవరకూ శ్రీ నరసింహదేవర సత్యనారాయణ గారు కన్వీనరుగారు [illegible] మంది ప్రతినిధులతో కూడిన ఒక అడ్‌హాక్ కమిటీని నియమించారు. ఈ కమిటీ [illegible] నెలలో కర్నూలులో సమావేశమై [illegible] నిబంధనావళిని చర్చిస్తుందని తెలుస్తున్నది.

మహాసభలో, ప్రస్తుత లోకల్ బోర్డ్స్ ఇన్స్పెక్టరు పంచాయతీల వ్యవహారాలపట్ల తగినంత శ్రద్ధ కనపరచుటకు [illegible] లేనందున పంచాయతీలకు ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టరు జనరల్‌ను నియమించవలెననీ, జిల్లా పంచాయతీ ఆఫీసర్ల [illegible] [illegible]

[illegible]

'ప్రభుత్వ ఆహార విధానం వ్యాపారానికి గొడ్డలి పెట్టు'

ఆకివీడు ధాన్యం వర్తకుల ఆందోళన

ఆకివీడు, ఫిబ్రవరి 15 — [illegible] ధాన్యం బియ్యం వర్తక సంఘ [illegible] సమావేశం [illegible] శ్రీ [illegible] వెంకట లక్ష్మీ నారాయణ గారి అధ్యక్షతన జరిగింది. [illegible] ప్రభుత్వం వర్తకులపట్ల [illegible] కొంటే [illegible] వెంటనే రద్దు చేయవలసిందిగా కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ [illegible] [illegible] తెలియజేశారు. ఈ విషయం అన్యాయమైన [illegible] ద్వారా ప్రభుత్వానికి అనేక ఆదాయాన్ని చేకూర్చినట్టే ఈ విషయంలో [illegible] వర్తకులకు [illegible] చెప్పారు.

పిమ్మట తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడ్డమైంది.

తెలుగుభాష విశిష్టత

ఏలూరు సభలలో ప్రసంగాలు

ఏలూరు, ఫిబ్రవరి 4 — ఆంధ్ర సాంస్కృతిక సభలు ఇచ్చట సర్. సి. ఆర్. రెడ్డి కాలేజి విద్యార్థి సంఘం యాజమాన్యాన జనవరి 29, 30, 31 తేదీలలో జరుపబడినవి. సభాధ్యక్షులు శ్రీ దేశిరాజు సత్యసుబ్రహ్మణ్యం (ప్రిన్సిపాల్) గారు ఇదివరలో ఆంధ్ర వారోత్సవాలుగా జరుపబడే ఈ సభలు నూతనాంధ్రంలో సాంస్కృతికోత్సవాలుగా జరుపబడుతున్నవన్నారు. ప్రసిద్ధ సినిమానటులు శ్రీ ఎస్. వి. రంగారావు గారు చలనచిత్రాలనుగురించి ఉపన్యసించారు. చలనచిత్రాలు కూడా నాట్యం, చిత్రలేఖనం-మున్నగువాటిని సమన్వయపరచి, ప్రజలు ఆహ్లాదమిస్తున్నవనీ, అందువలన వాటినికూడా లలితకళలలో ఒకటిగా లెక్కించడం సముచితమేనని అన్నారు. నటుడు తన పాత్రలందు లీనమై, తన్ను మరచి నటించాలనే సిద్ధాంతం ప్రమాదకరమన్నారు. ప్రజలు సినిమా నటులను వింత ప్రవృత్తితో చూడరాదన్నారు.

తరువాత విజయవాడ కళాశాల సంస్కృత అధ్యాపకులు శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు ఆంధ్ర చరిత్రను గూర్చి, సంస్కృతినిగూర్చి ప్రసంగించారు.

అనంతరం మేక్ బెత్, సీజర్ చిత్రప్రదర్శనం జరిగింది.

మరునాడు ఉదయం, విఖ్యాత వ్యాయామ ప్రవీణులు శ్రీ కోడి రంగరావు, శ్రీ కామినేని ఈశ్వరరావు గార్లు వ్యాయామ ప్రదర్శనలు జరిపారు. సాయంత్రం శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ గారి అధ్యక్షతన సభ జరిగినది. శ్రీ అద్దేపల్లి నాగగోపాలరావుగారు తెలుగు వాఙ్మయాన్ని గురించి ఉపన్యసించారు. శ్రీ కొర్లపాటి గంగాధర రావుగారిచే రచింపబడిన "డిటెక్టివ్", శ్రీ భమిడిపాటి వారి "మాయల మాలోకం" అనే హాస్యనాటికలు కళాశాల విద్యార్థులచే చక్కగా ప్రదర్శింపబడినవి.

మూడవరోజు సభకు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు అధ్యక్షత వహించారు. "రేయొంకపాటలు" కర్త శ్రీ [illegible] సుబ్బారావు, శ్రీ శంకర శ్రీరామారావు గారు ఉపన్యసించారు. శ్రీ శ్రీరామారావు గారు "విదేశ యాత్రలు" అనే ఆంగ్ల వ్యాసం చదివారు. విద్యార్థులకు మాతృభాష [illegible] ఎంత అవశ్యకమో అందులో వర్ణితమైంది. శ్రీ కృష్ణశాస్త్రి గారు, తన కోర్కెను యువకులతో వుండాలనివుంటుందన్నారు. ఆంధ్రభాష ఇతర దేశభాషలకు ఏ విధాన తీసిపోదని, ఇతర భాషలలో లేని అక్షరాలు, [illegible] తెలుగు భాషకే కలవని అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"విదేశ భాషలను పరికించిచూడ [illegible] తెలుగుభాషలో సుమారు 15 [illegible] ఈ చంద్రబిందు [illegible] స్థాయిగా వున్నది [illegible] పోయినాయి. భాష ప్రజలతోపాటు పెరుగుతూ, ప్రజలతోటే పతనమవుతుంది. భారతంలోని [illegible] [illegible]"

శ్రీ [illegible] వెంకటరత్నంగారు తాము రచించిన పాటలను పాడినారు. [illegible]

[illegible]

పరిశ్రమలలో త్రైపాక్షిక కమిటీలు

ఆంధ్ర స్టేట్ యూనియన్ కాంగ్రెసు అభ్యర్థన

[illegible], ఫిబ్రవరి 10 — [illegible] స్టేట్ యూనియన్ కాంగ్రెస్ [illegible] శ్రీ [illegible] [illegible] 6, 7 తేదీలలో [illegible] జరిగింది.

కార్మికులను [illegible] వ్యతిరేకంగా ఆంధ్ర కార్మికవర్గం [illegible] తెలియజేయాలని [illegible] తీర్మానించారు.

అనంతరం హాల్. ఆ [illegible] [illegible] ఫిబ్రవరి 14న తేదీని [illegible] తెలియజేసే [illegible] కార్మిక [illegible] ఆ దినోత్సవంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో మాయాజాలం [illegible] పంచదార, [illegible] పరిశ్రమలు [illegible] త్రైపాక్షిక కమిటీలు నియమించాలని, ఆంధ్రరాష్ట్ర [illegible] యూనియన్ కాంగ్రెసు ప్రాతినిధ్యమిస్తూ, స్టేట్ లేబర్ అడ్వయిజరీ బోర్డు ఏర్పరచాలని, ప్రభుత్వ పరిశ్రమలలో కార్మిక సంఘాలను గుర్తించి, ఆ తగవులలో కూడా లేబర్ అసెస్మెంటు కన్సీలియేషన్ అధికారాలివ్వాలని, ఆంధ్ర స్టేట్ హౌసింగ్ బోర్డు [illegible], ఆంధ్రరాష్ట్రం చేనేత సంఘాలకి ప్రాతినిధ్యం ఇవ్వాలని, కన్సీలియేషన్ పద్ధతిలో ఆలస్యం జరుగకుండా ఆర్డర్లు జారీ చేయాలనీ, నర్సాపురం, నెల్లూరు మోటార్ కార్మికుల తగవులు, విజయవాడ [illegible] మిల్లు తగవు, బందరు సైంటిఫిక్ కార్మికుల [illegible] ట్రిబ్యునల్‌కు పంపాలనీ ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

1949 లో ఆంధ్రలో తొలగించబడిన రైల్వే కార్మికులను, సింధియాషిప్‌యార్డ్ కంపెనీ, చిట్టివలస జూట్ మిల్లులలో తొలగించిన కార్మికులను తిరిగి పనిలో చేర్పించాలనీ, పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపకుండా, ఇళ్ళ స్థలాల నుండి ఖాళీ చేయించరాదనీ; నేను ధాన్యం సేకరిస్తున్న ధరలకే బియ్యం సప్లయి చేయించాలనీకూడా తీర్మానించారు.

ఇదేవిధంగా పొగాకు, జూట్, మైకా, మాంగనీస్, సుగర్ తదితర పరిశ్రమల కార్మికులగురించి కూడా తీర్మానాలు చేశారు.

కార్మిక శాసనాలకు సవరణలు తయారుచేసే నిమిత్తం దిగువ పేర్కొన్న వారితో కమిటీని నియమించారు. [illegible] సత్యనారాయణ కన్వీనరు, జె. వి. [illegible] వల్లభరావు ఎం. ఎ., శ్రీ సి. వి. [illegible] సింహం, బి. ఎ. యల్., శ్రీ టి. కె. విశ్వనాథం బి. ఎ. బి. యల్., శ్రీ పి. సి. రెడ్డి, బారిష్టర్.

చీపురుపల్లి తాలూకాలో కాంగ్రెసు ప్రచారం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 — శ్రీకాకుళం చీపురుపల్లి తాలూకా, నారాయణపురం ప్రాంతీయ ప్రదేశములో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి [illegible] కార్యవర్గసభ్యులు పెన్మెంటి రామస్వామి నాయుడు జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి తిమ్మినేని పాపారావు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు చిరంజీవిగార్లు కాలినడకను సంచారం సాగించి తొడివలస, గోపంట, తోలాపి, కంబిలి పేట, మహమ్మదుపురం, పరీపేట, చీపురుపల్లి, పలస, వేముళ్ళవలస మొదలగు గ్రామాలలో బహిరంగసభలు జరిపించారు.

నాగావళివరకే నారాయణపురంవద్ద ఆనకట్టకట్టాలని కలలుగన్న ప్రజల ఆశాలతను ఆంధ్రప్రభుత్వం చిగిరింపజేసినందుకు [illegible] రామస్వామి నాయుడుగారు ప్రభుత్వాన్ని అభినందించారు.

తర్వాత శ్రీ తిమ్మినేని పాపారావు గారు మాట్లాడుతూ, ఈనాడు అవతరణ యోగ్యమైన పనులు కాంగ్రెసుసంస్థ సాధించగలదన్నారు.

తర్వాత శ్రీ [illegible] గారు ఇలాగ చెప్పారు —

"[illegible] పాటు [illegible] [illegible] వ్యవసాయం [illegible] [illegible] "ఎవరి కలపరం వారి సమయంలోను"

ధర్మవరంలో వనస్పతి ఫ్యాక్టరీ

మూసివేత

ధర్మవరం, ఫిబ్రవరి 15 — [illegible] [illegible]

[illegible]

సరస్వతీ గానసభ స్వర్ణోత్సవాల సమాప్తి సంస్కృత కవి సన్మానం

—శ్రీ వేమూల సత్యనారాయణగారికి

[illegible], ఫిబ్రవరి 14 — [illegible] ఉత్సవాలు [illegible] శ్రీ వేమూల సత్యనారాయణ శాస్త్రి గారికి జరిగిన సన్మానం [illegible]

సంగీతం, నృత్యం, గానాలు, రాజు [illegible] వంటి [illegible] శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు ఈ సన్మానసభలో [illegible] వేమూల సత్యనారాయణ శాస్త్రి గారిని [illegible] శ్రీ [illegible] శాస్త్రి [illegible] రావుగారి [illegible] [illegible] పద్యాలతో [illegible] వారిని [illegible] పరిచయం చేశారు. శ్రీయుతులు వేంకట పార్వతీశ్వర కవులు, కాటూరి, పింగళి, దేవులపల్లి, సంగీతకళానిధి ద్వారం, విస్సా అప్పారావు, వేదాంత రామస్వామి, మొక్కపాటి నరసింహశాస్త్రి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, రామభద్రరావు, ఇంద్రగంటి మొదలైన కవులు, పండితులు, పెద్దలు, అతిథులు సన్మాననీయ మీద ఆసీనులయ్యారు.

శ్రీమతులు అనసూయ, సీత [illegible] స్తుతితో సభా కార్యక్రమం ప్రారంభమైంది.

గానసభ కార్యదర్శి ఎమ్. వి. శాస్త్రి గారు, శ్రీ పట్టాభిరామారావు గారిని నాటి సభకు అధ్యక్షత వహించవలసిందిగా కోరారు. సన్మానసభా కార్యక్రమం ప్రారంభం కాకముందు కార్యదర్శి, స్వర్ణోత్సవాలు ఇంత విజయప్రదంగా జరగడానికి కారణభూతులయిన పెద్దలకు, పెద్దలకు వందన సమర్పణం చేశారు.

శ్రీమతులు అనసూయ, సీతలు, "ఆగుమాగుము తెలియరీ! అన్న గీతం పాడుతుండగా, శ్రీ ఎం. వి. శాస్త్రి గారు వేమూల వారిని పుష్పమాలాలంకృతులను జేసి, చందనం, పన్నీరు, పుష్పగుచ్ఛం [illegible] సమర్పించి సత్కరించారు.

శ్రీ సత్యనారాయణశాస్త్రి గారు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారికి తమ గౌరవసూచకంగా [illegible] సన్మానించారు.

శ్రీయుతులు బాలాంత్రపు వెంకట్రావు గారు, వేమూల వెంకట్రావు గారు, [illegible] వేమూలవారి కవితా ప్రతిభను [illegible] పద్యాలు చదివారు.

అనంతరం శ్రీ కోపల్లి శివకామేశ్వరరావుగారు, సాహితీసమితి నాటి నుంచి తమకూ, వేమూలవారికీ గల సాహచర్యాన్ని స్మరించి, మహాకవి అయిన వీరికి సన్మానం జరపడం తమకు ఎంతో ఆనందంగా వున్నదన్నారు.

శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు ఇలా చెప్పారు:—

"మొదట అవధానకవిత్వంలో మునిగి తేలుతున్న శ్రీ సత్యనారాయణశాస్త్రి గారు ఆంగ్లభాషా ప్రభావంవల్ల తెలుగుదేశంలో బయలుదేరిన నవ్యకవితోద్యమంలో పాల్గొనడమే గాక, ఆత్మాశ్రయ కవిత్వ పద్ధతికి తమలో జీవం పోసి తెలుగుతేవాన్ని పోషిస్తూ [illegible] చేశారు. వీరి కవిత్వంలో స్త్రీలగౌరవ స్థానం [illegible] [illegible] నేటి కవులలో [illegible] నారాయణశాస్త్రి గారి అని [illegible] వారికి అర్పించారు. కాని, వారికి [illegible] లేదు"

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు ముచ్చటిస్తూ ఇలా అన్నారు:

"[illegible] [illegible]"

శ్రీ [illegible] [illegible]

శ్రీ [illegible] రామస్వామి గారు తమ [illegible] ఇలా చెప్పారు:

[illegible]

శ్రీ వేమూల సత్యనారాయణశాస్త్రి గారు తమ [illegible] ఇలా తెలియజేశారు.

"ఇంతమంది పెద్దలు, మహాకవులు, పండితులు [illegible] భాగ్యమా? [illegible] అనుమానం. ఈ సరస్వతీ గానసభ వారు జరిపిన సన్మానం [illegible] శ్రీ [illegible] [illegible] చెల్లించలేను"

ఈ సందర్భంలో తమ కృతులనుండి కొన్ని పద్యాలను చదివారు.

(శ్రీ పట్టాభి రామారావుగారు తమ అంత్యోపన్యాసంలో సరస్వతీ గానసభ ఈ కవిసన్మానం ఏర్పాటు చేయడం ఎంతో విశిష్టమయింది. ఈ విషయంలో కూడా, సంగీత సాహిత్యాలు అవినాభావమయిన సంబంధం గలవని చెప్పారు. సంగీత సంస్థలను సరస్వతీ గానసభా మార్గదర్శకమయిందని ఇతర సంస్థలు దీనిని అనుకరిస్తాయని ఆశిస్తున్నామన్నారు. కళాసంస్థలను పోషించవలసిన బాధ్యత నేడు ప్రజలమీద ఉందని చెప్పారు. ఆ విధంగా ఆ బాధ్యత ప్రభుత్వానిదని చెప్పారు. ఆ పదవిని వినియోగించి ఆ బాధ్యత నిర్వహించడానికి తాను ప్రయత్నం చేస్తానని మాట యిచ్చారు.

మంగళగీతంతో సభ ముగిసింది.

పాక్-అమెరికా సైనిక ఒడంబడిక

ఖండిస్తూ విజయవాడలో సభలు

విజయవాడ, ఫిబ్రవరి 15 — అఖిల భారతి శాంతి కమిటీ, భారత కమ్యూనిస్టు పార్టీల ఆదేశం మేరకు నిన్న సాయంత్రం విజయవాడ పట్నంలోని వివిధ ప్రాంతాలలో అమెరికా-పాకిస్థాన్ సైనిక ఒడంబడికను నిరసిస్తూ బహిరంగసభలు జరిగినవి.

ఈ సభలలో శ్రీ [illegible] (యం. యల్. ఎ) గారు, [illegible] ప్రసంగించారు. అమెరికాతో పాకిస్థాన్ సైనిక ఒడంబడిక ను భారత, పాకిస్థాన్ దేశాల ప్రజలు సంయుక్తంగా ప్రతిఘటించాలని వారు హెచ్చరించారు.

ఇట్టి ఒడంబడికవల్ల ఇండియా, పాకిస్థాన్ దేశాల సహోదరులను [illegible] తేవ్యలోపము [illegible] కాని [illegible] ఒడంబడికను రద్దుచేయాలని [illegible] ప్రభుత్వాలను విరమించాలనికోరుతూ సభలలో తీర్మానాలు చేశారు.

రేపల్లెతాలూకా మహాంధ్రసంఘం

రేపల్లె, ఫిబ్రవరి 7 — [illegible] శ్రీ [illegible] అధ్యక్షతన జరిగింది. [illegible] శ్రీ [illegible] [illegible] మహాసభ [illegible] తీర్మానించారు.

[illegible] శ్రీ [illegible] [illegible]

ఆంధ్రరాష్ట్ర వ్యాయామ మహాసభ

శ్రీ మదిగొండ [illegible] రామయ్యగారి సూచన

[illegible], ఫిబ్రవరి 16 — ఆంధ్ర దేశంలో [illegible] వ్యాయామ కళాశాలలు స్థాపించాలని, ఏటా ఆంధ్రరాష్ట్ర వ్యాయామ మహాసభ జరిగి ఆంధ్ర గ్రామ మెలలో, [illegible] వ్యాయామ [illegible] ప్రోత్సహించాలని సూచిస్తూ శ్రీ [illegible] రామయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"శ్రీ [illegible] సింహగారి కార్యకర్తృత్వంలో 1929, 1931 సంవత్సరాలలో ఆంధ్రదేశ వ్యాయామ మహాసభ రెండు పర్యాయాలు జరిగాయి. [illegible] తరువాత [illegible]

"తెలంగాణా కార్యాంతర వ్యాప్తియుక్త ఆంధ్రామణి [illegible] విస్తరించిరి అప్పటికి రెండు సభలకు అధ్యక్షులుగానున్న శ్రీయుతులు [illegible] రాజాగారును, మాతే నారాయణ రావుగారును, కార్యకర్తృత్వం వహించిన శ్రీ యశ్వంతసింహ గారును ఆయుర్దాయవంతులయ్యే యున్నారు.

"మన కష్టాన రాష్ట్రం లభించినది. మన ఆంధ్రులు అనుకూలయోగ్యులను వృద్ధి చేసుకొని రాష్ట్రాభివృద్ధికి పాటుపడవలసి కార్యములు [illegible] "ఆంధ్రవిద్యాపీఠ", "ఆంధ్ర [illegible] రామమూర్తి [illegible] గారును, [illegible] రామారావు గారును, [illegible] కృష్ణరావు గారును మొదలగువారు జన్మించిన జాతి మనది. పల్నాటి సాంప్రదాయమువంటి మన నేటి వ్యాయామ సాంప్రదాయము మనకున్నవి. [illegible] మొదలైన సలయులకు విడిచి యితర వ్యాయామ సాంప్రదాయములు [illegible] [illegible] వ్యాయామ [illegible] [illegible] వ్యాయామ మహాసభ కార్యక్రమం [illegible] [illegible] ముఖ్యంగా [illegible] ప్రభుత్వం [illegible] వహింపవలయును.

"కావున [illegible] ప్రతి సంవత్సరం [illegible] దేశములు [illegible] కేంద్రములలో వ్యాయామ కళాశాలలను, విద్యాలయములను స్థాపించి, జాతి ఆయురారోగ్యములను పెంపొందింపవలెనని మాంధ్ర మహాజనులకు నేడుకున్నాను."

మహారాష్ట్రంలోని ప్రముఖ విద్యావేత్తలలో ఒకరైన ప్రిన్సిపాల్ కేళవ్ రామచందర్ కానితాకర్ కొంతకాలం గా మంచంపట్టి మంగళవారంనాడు పూనాలో మరణించాడు. ఆయన వయస్సు 78 సంవత్సరాలు

'ఆహార విధానాన్ని మార్చు చెయ్యాలి'

రాజీనామా తాలూకా వర్తకుల, మిల్లర్ల వినతి

రాజీనామా, ఫిబ్రవరి 16 — రాజీనామా తాలూకా రైసు మిల్లర్లు, వర్తకుల సంయుక్త సమావేశం 8 వ తేదిని కాకినాడలోని ఎంబం కార్యాలయంలో జరిగింది. ఖాతావరు ఆంధ్ర ప్రభుత్వ ఆహార ప్రభుత్వానికి [illegible] ప్రభుత్వానికి నందనలసిన అమ్మకపు పన్నులు వర్తకులు [illegible] ఆ విధంగాటు పోకుండా మూడుకు గాను ఈ తాలూకాలోని రైసుమిల్లర్లు, వర్తకులు సంయుక్తంగా ఏర్పడి వ్యాపారం చెయ్యాలని నిర్ణయించారు.

ప్రభుత్వ నూతన ఆహార విధానంలో సివిల్ సప్లయిస్ కమీషనర్ నిర్ణయించిన ధరకు ప్రతి రైతుకు నెలలో ధాన్యం 400 మణుగులు, బియ్యం 300 మణుగులకన్న ఎక్కువ ఖరీదుచేసి ప్రతి 100 బస్తాలకు 40 బస్తాలు తప్పక ప్రభుత్వానికి యివ్వవలసి వున్నది.

నూటికి 40 బస్తాలు ప్రభుత్వానికి ఇవ్వాలన్న ఈ త్తరువును రద్దు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైంది.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత సర్కారు మెంటువారు ఏర్పాటుచేసిన ఆహార విధానంలో రైతులకు రు. 18-12-6 లు ధర గిట్టుతేనే గవర్నమెంటువారు ఏర్పాటు చేసిన [illegible] ఏజంట్లకు అమ్మవలెనని, లేనియెడల ఇష్టంవచ్చిన ధరకు రాష్ట్రంలో ఇష్టంవచ్చిన చోటికి తీసుకొని వెళ్ళి స్వచ్ఛందంగా అమ్ముకోవచ్చునని, ధరలపై ఏ విధమైన కంట్రోలు లేదని, వర్తకులు తమ ఇష్టంవచ్చినట్లు సంపాదించిన ధరలకు కొని యథేచ్ఛగా వ్యాపారం చేసుకొనవచ్చునని నిర్ణయించారు. పరకు నిర్ణయమైన ఆధారపడి సంవత్సరంవారి సరిపడే సరుకులను నిల్వలు వుంచుకొన్న సరుకులనుండి కూడా నూటికి 40 వంతులు [illegible] [illegible] కమీషనర్ [illegible] గవర్నమెంటు తమకు [illegible] సరుకు నిల్వలనుండి కావలసిన సరుకు [illegible] వర్తకులు [illegible] న్యాయమైన లాభం యిచ్చి తీసుకొనవలయునేగాని, నిర్బంధంగా సివిల్ సప్లయిస్ వారు నిర్ణయించిన ధరకే తీసుకొనుట చెల్లదని సూచించారు.

ఇక ముందు నూతన ఆహార విధానములను గురించి ప్రభుత్వం మార్పులు చేయదలచినప్పుడు జిల్లాలలో [illegible] తాలూకా [illegible] సంస్థల ప్రతినిధులకు అవకాశం యివ్వవలెనని అందులకు అభ్యర్థించారు.

రేడియో

(ఫిబ్రవరి 22, సోమవారం).

విజయవాడ: 357.1 మీటర్లలో [illegible] 6.55 ప్రారంభం. 7.0 (తె. వా.) 7.15 [illegible] 7.30 [illegible] 8-0 (ఆం. వా.) [illegible] 12.30 [illegible] [illegible] గానం; 1.0 [illegible] 1.30 [illegible] 1.40 [illegible] 2.0 [illegible] 2.15 [illegible] పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 [illegible] పాఠశాల విద్యార్థులకు-కథలి [illegible] 5.30 [illegible] 6.0 సంగీతశిక్షణ. 6.15 [illegible] ప్రకటనలు. వాతావరణం; 6.20 నాటకబృందం: 6.30 [illegible] కార్యక్రమం- [illegible] [illegible] [illegible] 7.0 (తె. వా.); 7.15 గ్రామీణుల కార్యక్రమం — [illegible] [illegible] శాస్త్రి, బృందం: 7.30 (వి); 7.45 [illegible] [illegible] ఎస్. ఎస్. [illegible] 8.0 [illegible] [illegible] నిలయ విద్వాంసులు; 8.15 [illegible] 9.0 ఆం. వా. 9.15 ప్రసంగం [illegible] 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఏ: 211.3 మీటర్లలో [illegible] 6.55 ప్రారంభం. 7.0 నాదస్వరమ్మేళనం. 7.30 [illegible] 8.0 ఆం. వా. [illegible] 1.30 (ర); 1.40 హిం. వా. 1.50 (ర); 4.30 (ర); [illegible] 5.30 [illegible] 6.0 ఆం. వా. — [illegible] ప్రకటనలు, వాతావరణం. వాణిజ్యవార్తలు ఆం; 6.15 ఎన్. [illegible] 7.0 సాయంకాలేతత్వం: [illegible] ఎన్. [illegible] 7.50 (ర); 8.3) [illegible] 9.0 (ఆం. వా.); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 370.3 మీటర్లలో [illegible] 7.0 తె. వా. వాతావరణ సూచన. 7.15 (ర); [illegible] 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 [illegible] పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (ర); 1.30 ఆం. వా. 1.40 (ర); 1.50 తె. వా. 2.0 నిలయ విద్వాంసులు [illegible] 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 [illegible] పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; [illegible] 6.15 (ర); 6.30 గ్రామీణుల కార్యక్రమం; 7.0 (తె. వా.) 7.15 గ్రామీణుల కార్యక్రమం; 7.3) [illegible] సమ్మేళనం; 8.0 [illegible] ఎన్. [illegible] 9.15 [illegible] [illegible] వెంకటరామ [illegible] 9.3) [illegible] 10.30 ప్రసార సమాప్తి.

(8 వ కాలం తరువాయి)

[illegible] 8.0 ఆం. హిం. వా. [illegible] 8.40 [illegible] 12.30 [illegible] 1.0 (ర); 1.30 (తె వా.). [illegible] 5.30 [illegible] (ర); 6.30 (ర); 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గానసభ-[illegible] [illegible] సుబ్బనారాయణ భాగవతర్; 7.0 తె. వా; 7.15 గానసభ-[illegible] కల్యాణం రెండవభాగం); 8.0 ప్రసంగం [illegible] 8.15 [illegible] 8.30 [illegible] 8.30 (ఖు; 9.0 (ఆం. ఈ. వా); 9.30 [illegible] 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్: 411.0 మీటర్లలో [illegible] 6.55 (ర); 7.0 (తె. వా); 7.15 [illegible] [illegible] 7.45 [illegible]

(మిగతా 7 వ కాలంలో)

SCISSORS



మహోత్తరాల అభిమానం పొందినవి

క్రీడాలోకం

800 మీటర్ల పరుగు

చెన్నరాష్ట్రానికి కొత్త రికార్డు

మద్రాసు, ఫిబ్రవరి 20—ఇక్కడి స్టేడియంలో సి. ఎస్. ఐ. వ్యాయామ క్రీడలలో అంతర్ కాలేజీ స్పోర్ట్స్ లలో సేలం యూనివర్సిటీకి చెందిన ఇ. ఫి. ... పాల్గొంటూ 800 మీటర్ల పరుగులో చెన్నరాష్ట్రం రికార్డును అధిగమించాడు. రెండు నిమిషాల ఏడు సెకండులలో ఆయన ఈ దూరాన్ని పూర్తిచేశాడు. ఇంతవరకు రాష్ట్ర రికార్డు ఇంతకు 40 సెకండులు ఎక్కువగా వున్నది.

ఇంగ్లండుకు పాక్ క్రికెట్ జట్టు

18 మంది ఆటగాండ్ర ఎన్నిక

కరాచీ, ఫిబ్రవరి 18—ఈ సంవత్సరం ఇంగ్లండులో పర్యటించడానికై పాకిస్తాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డు 18 మంది సభ్యులుకల ఒక క్రికెట్ జట్టును ఎన్నుకొన్నది. మిస్టర్ అబ్దుల్ హఫీజ్ కర్దార్ నాయకత్వం వహించనున్న ఈ జట్టులో క్రిందివారున్నారు:

ఎ. హెచ్. కర్దార్ (కెప్టెను), ఫజల్ మహమ్మద్ (వైస్-కెప్టెను), మక్సూద్ మహమ్మద్, ఇంతియాజ్ అహమ్మద్, ఎమ్. ఇ. ఎస్. ఖురాలి, షుజా ఉద్దీన్, వజీర్ మహమ్మద్, హనీఫ్ మహమ్మద్, వకర్ హుస్సేన్, మహమ్మద్ అసలామ్, అలిముద్దీన్, షక్కూర్ అహమ్మద్, ఇక్రమ్ ఎలాహి, ఖలీద్ వజీర్, ఖలీద్ హుస్సేన్, ఖాన్ మహమ్మద్, మహమ్మద్ హుస్సేన్, జుల్ఫికర్ అహమ్మద్.

వీరిలో కాలేజీ, స్కూలు విద్యార్థులు కలరు. జట్టు సగటు వయసు 25 సంవత్సరాలు.

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 15—స్థానిక పరిపాలనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ ఆఫీసులలో జరుగవలసిన కార్యక్రమ విధానంలో ఏటి విలంబం లేకుండా చూసే నిమిత్తం తొందరగా జరిపే ఈ ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు భాషలో జరపాలని రాష్ట్ర ప్రభుత్వపు ఉన్నతోద్యోగి ఒకరు అహమ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారిని కోరారు.

సోవియట్ సంస్కృతి రాయబార వర్గ నాయకుడు, రష్యా ప్రభుత్వం సంస్కృతిశాఖా డిప్యూటీ మంత్రి అయిన ముఖ్యార్ నికోలాయ్ యన్. నౌర్యలోవ్ శుక్రవారంనాడు సెక్రటేరియట్ కు వెళ్ళి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజాజీతో ముచ్చటించాడు

రైల్వే బడ్జెట్:

విశాఖపట్టణం ఓడరేవు అభివృద్ధికి 56 లక్షలు

రైల్వేల మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—

విశాఖపట్టణం ఓడరేవుకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాన్ని సాగించడంకోసం నేను ప్రతిపాదించబడిన రైల్వే బడ్జెట్‌లో 56 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. ఇందులో పెట్రోల్ శుద్ధి కర్మాగారం స్థాపన వ్యయం 26 లక్షలు కూడా చేరివున్నవి.

అసలు ఈ పెట్రోల్ శుద్ధి యంత్రాగారం స్థాపన వ్యయంకింద రైల్వేలు 143 లక్షల రూపాయలు ఖర్చుపెట్టవలసి వుంటుందని మొదట్లో అంచనా వేయబడింది.

బెజవాడ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణం కోసం అంచనా వేయబడిన 80 లక్షల రూపాయలలోను 7.15 లక్షల రూపాయలు ఈ బడ్జెట్‌లో కేటాయించబడ్డాయి. బెజవాడలో ఇప్పుడున్న రైల్వే యార్డ్ ఇప్పుడున్న రద్దీకే చాలకుండేదని బడ్జెట్ మెమొరాండంలో పేర్కొనబడింది. అందుచేత దీనిని పునర్నిర్మించడంతోబాటు మద్రాసు బ్రాడ్ గేజ్ సెక్షన్‌లో గూడ్సువారీ వాగన్ల సంఖ్యను 300 నుంచి 400 పెంచడం అనివార్యమవుతున్నదనికూడా ఇందులో పేర్కొనబడింది.

ఆంధ్రదేశానికి సంబంధించి ఇంతవరకు రైల్వేబడ్జెట్‌లో పేర్కొనబడిన మరొక అభివృద్ధి కార్యక్రమం రేణిగుంట-గూడూరు సెక్షను బ్రాడ్ గేజ్ కి మార్చడం. ఇందుకు మొత్తం 209 లక్షల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా వేయబడింది ఇందునిమిత్తం ఈ బడ్జెట్‌లో 11 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి.

ఆర్కోణం, కాట్పాడి, జోలార్పేట లలో, మద్రాసు ప్రాంతంలో వాగన్ల రద్దీని తగ్గించే నిమిత్తమే ఈ మార్పు చెయ్యబడుతున్నదట.

పెరంబూర్‌లో రైల్వే పెట్టెల నిర్మాణ కర్మాగారంకోసం 1954-55 లో 265 లక్షలరూపాయలు కేటాయించబడ్డాయి

ఇక దక్షిణ దేశంలో పోదనూర్ నీలాంబూర్ (బ్రాడ్ గేజ్) లైను నిర్మాణానికి 55.81 లక్షలు, మధురై-బోడినాయకనూరు (మీటర్ గేజ్) లైను నిర్మాణానికి 5.92 లక్షలు కేటాయించబడ్డాయి

ఎర్నాకులం, కొట్టాయం సెక్షన్‌లో కోయిలాన్-ఎర్నాకులం లైన్ 1955 లో ప్రారంభించబడవచ్చునని రైల్వే మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి నేడు పార్లమెంటులో ప్రకటించారు. అయితే ఈ ప్రాజెక్టుపై ఎలెక్ట్రిక్ సాక్ష్యం ఇదీపే విషయమై తిరువాన్కూర్-కొచ్చిన్ ప్రభుత్వంతో సంప్రతించిన తరువాత ఇండియా ప్రభుత్వం ఆలోచించగలదని తెలుస్తున్నది.

రైల్వే మంత్రి ప్రసంగం వివరాలు

1954-55 సంవత్సరానికి రైల్వే బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ, ప్రజాప్రతినిధుల సభలో రైల్వేల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చేసిన ప్రసంగాన్ని అంతవరకు "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. మిగతా వివరాలను ఇప్పుడు ఇక్కడ ప్రచురిస్తున్నాము. —ఎడిటర్.

రైల్వే మంత్రి తన ప్రసంగంలో పంచవర్ష ప్రణాళిక క్రింద ఇంతవరకు సాధించబడిన అభివృద్ధిని సమీక్షించింది. మొదటి రెండు సంవత్సరాలలోను 131.4 కోట్ల రూపాయలు రైల్వేలు ఖర్చుపెట్టాయని ఈ ఏడాది 77.88 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడగలవని అన్నారు. పంచవర్ష ప్రణాళిక ప్రకారం రైల్వేలు మొత్తం 400 కోట్ల రూపాయలు ఖర్చులో ఇంకా 191.08 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టవలసివుంటుందని అన్నారు. పంచవర్ష ప్రణాళిక ప్రకారం మిగతా రెండు సంవత్సరాల గడువులోను రైల్వే ఇంజన్లు, వాగన్లు, పెట్టెలు ఎక్కువగా సేకరించడం ద్వారాను, ఇతర నిర్మాణాలను సాగించడం ద్వారాను 400 కోట్ల రూపాయలు రైల్వేల అభివృద్ధికి ఖర్చుపెట్టాలన్న లక్ష్యం నెరవేరగలదని సూచించారు.

రైల్వేల అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు జరపడంలో స్వదేశీ వస్తువులనే పూర్తిగా వాడుక చేయదలచుకున్నామని చిత్తరంజన్ రైల్వే ఇంజన్ల కర్మాగారంలో ఉత్పత్తిని 120 నుంచి 150 కి పెంచ దలచుకున్నామని, ఆ తరువాత వచ్చే నాలుగు సంవత్సరాలలోను 200 వరకు ఇంజన్లు ఉత్పత్తి చేయబడగలవని అన్నారు.

తాతా లోకోమోటివ్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ ఇప్పటికి మొత్తం 150 ఇంజన్లను ఉత్పత్తిచేసి అప్పగించిందని 1954-55 లో ఈ సంస్థ ఏడాదికి 50 ఇంజన్లను నిర్మించగలదని అన్నారు.

వేగన్లకు సంబంధించినంతవరకు దేశంలోనే హెచ్చుభాగం ఉత్పత్తిచేయాలని, నిర్ణయించబడిందని, వీటిని ఉత్పత్తి చేయడానికి కొత్తవారు ముందుకు వచ్చారని, పాత సంస్థలు కూడా తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపుచేయడానికి సమ్మతించారని తెలియజేశారు. 1954-55 లో మొత్తం 16,000 వాగన్లను తయారు చేయవలసిందిగా ఇండియాలో ఉత్పత్తిదార్లు కోరబడ్డారని, ఇది కాకుండా, అమెరికా ప్రభుత్వం దగ్గరనుంచి విదేశసహాయ కార్యక్రమం క్రింద 5000 వాగన్లు లభించగలవని అన్నారు.

ఇప్పటికే విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న కొన్ని రకాల వాగన్లు, నారో గేజ్ ఇంజన్లు, ఇతర పరికరాలు, ఫిట్టింగులు దేశంలోనే ఉత్పత్తి చేయడానికి అనువైన విధానాలను సూచించడానికి తాను ఒక కమిటీని నియమించదలచానని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం జనరల్ రెవిన్యూ ఖాతాకు రైల్వేలు చెల్లించవలసిన డివిడెండు రేటును పరిశీలించడంకోసం ఒక కమిటీని ప్రస్తుత సమావేశంలోనే నియమించవలసిందిగా ఆయన కోరారు.

రైల్వే ఆదాయాలకు, జనరల్ ఆదాయాలకు గల సంబంధాలను నిర్ణయించడంకోసం ఇట్టి కమిటీ ఒకటి నియమించబడాలని 1949 లో ఇండియా రాజ్యాంగ పరిషత్తు పార్లమెంటు ఒక తీర్మానం చేసిందని అన్నారు.

పంచవర్ష ప్రణాళికను అమలు జరపడంకోసం రైల్వేలు 320 కోట్ల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించబడింది. మొదటి మూడు సంవత్సరాలలోను రైల్వేలు 165 కోట్ల రూపాయలు ఇచ్చాయి. మిగతా రెండు సంవత్సరాల లోను 60 కోట్లు లోటు రాగలదని భావించవలసి వున్నదన్నారు.

1953 లో ప్రయాణీకుల రద్దీ ఎక్కువైందని అన్నారు.

1953 లో నగరాల రవాణాకు చేయవలసిన ఏర్పాట్లు ఇంతవరకు వుంటే సంతృప్తికరంగానే అమలు జరుగుతున్నవని అన్నారు.

మూడవ తరగతి ప్రయాణీకులకు సౌకర్యాలు

రైల్వేలలో మొదటి తరగతి రద్దుచేయడంవల్ల ఆదాయం తగ్గుతుందని కొందరు భయపడ్డారని, అయితే ఈ భయాలు నిరాధారమని తేలిందని, మొదటితరగతిని రద్దు చేయడంతో క్రిందితరగతుల వారికి ఎక్కువ సౌకర్యాలు కల్పించడానికి అవకాశం కలిగిందని అన్నారు.

రైల్వే ప్రయాణాలలో ఇప్పుడున్న తరగతుల మధ్య తేడాలను సాధ్యమైనంత వరకు తగ్గించాలని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడిందని, ఇప్పుడు కొత్తగా నిర్మించబడిన మూడవ తరగతి రైలు పెట్టెలు వసతి దృష్ట్యా చాలా మేలైనవని అన్నారు. ఇంతకు పూర్వం నిర్మించిన మూడవ తరగతి పెట్టెలకంటే ఇవి చాలా విశాలంగా ఉన్నవని, పంకాలు, మంచి దీపాలు, మేలిరకం కక్కూసు పొడిగా ఏర్పాటు చేయబడినవని, కొత్త పెట్టెలన్నీ ఈ విధంగానే నిర్మించబడుతున్నాయని అన్నారు.

పాసెంజర్ రైళ్ళలో రద్దీని తగ్గించడానికి కృషి జరుగుతున్నదని 1953 ఏప్రిల్ నుంచి నవంబర్‌లోగా 190 కొత్త రైళ్లు ప్రవేశపెట్టబడ్డాయని, 126 రైళ్లు పొడిగించబడ్డాయని తెలియజేశారు.

1952-53 లో 184 బ్రాడ్ గేజ్, 155 మీటర్ గేజ్, మూడవతరగతి పెట్టెలు అదనంగా చేర్చబడ్డాయని, అయితే మూడవతరగతి ప్రయాణీకుల సంఖ్య 1951-52 లో 11,630 లక్షలనుంచి 1952-53 లో 11,200 లక్షలకు తగ్గిపోయిందని, మూడవతరగతి ప్రయాణీకుల సీట్లు 856,000 నుంచి 8,64,000 కు పెంచబడ్డాయని అన్నారు.

త్వరలోనే ఈ పరిస్థితి ఇంకా చక్కబడగలదని అన్నారు.

ఇటీవల స్వల్ప వ్యవధిలో చాలా రైలు ప్రమాదాలు జరగడం దురదృష్టకరమని, అయితే ఇంతమాత్రాన అనవసరంగా భయపడవలసిన పని ఏమీలేదని అన్నారు.

ఇట్టివి జరుగకుండా రైల్వే ఉద్యోగులు తగుశ్రద్ధ వహించవలసివుందని, ఇందుకోసం ఒక కమిటి నియమించబడిందని, ఈ కమిటీ అప్పుడే తన పనిని ప్రారంభించిందని అన్నారు.

గడచిన సంవత్సరం రైల్వే కార్మికులకు, ఉద్యోగులకు మధ్య అత్యంత సుహృద్భావ సంబంధాలు నెలకొన్నవని, ఇది భావికి శుభసూచకమని అన్నారు.

ఈ ఏడాది ప్రారంభంలో రైల్వేలు ఖాదీ వాడకాన్ని ప్రోత్సహించాలని ఉత్తరువులు జారీచేయబడ్డవని అన్నారు.

వాణిజ్యాభివృద్ధికి రైల్వేల తోడ్పాటు

ఫైనాన్సు కమిషనర్ శ్రీ భట్టాచార్య సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—వాణిజ్య సంస్థలకు, పారిశ్రామికులకు సహాయం చేయడంకోసం, ఆదాయంలో పెద్ద నష్టం లేకుండా కొన్ని సౌకర్యాలు కల్పించడం రైల్వే అధికారుల సమ్మతమేనని రైల్వే ఫైనాన్సు కమిషనర్ శ్రీ భట్టాచార్య నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో సూచించారు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా రవాణా రేట్లు తగ్గించబడాలని భారత పారిశ్రామిక వాణిజ్యమండలుల సమాఖ్య చేసిన విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకునే రైల్వేలమంత్రి తమ ప్రసంగంలో రైల్వే చార్జీలు, సరుకుల రవాణా చార్జీల నిర్ణయం పద్ధతులలో కొన్ని మార్పులు చేయదలచుకున్నామని సూచించారనికూడా ఆయన వివరించారు.

ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ ఆయన ఇంకా యిలా అన్నారు:

"ఏమైనప్పటికీ రైల్వేల ఆదాయం తగ్గిపోయే మార్పులు వేటిని ప్రభుత్వం ప్రవేశ పెట్టజాలదు. పంచవర్ష ప్రణాళిక పూర్తిగా అమలు జరగాలంటే ఇటీ ఆలోచం రావడానికే వీలులేదు. అయితే, ఆదాయం తగ్గకుండా వాణిజ్య సంస్థలకు, పారిశ్రామికులకు సహాయపడగల విధానాల కోసం మేము అన్వేషిస్తున్నాము.

ఇందుకు సంబంధించి మార్పులు ఉత్తరోత్తరా జరగవలసివుంటుంది. ఒకదాన్తో కొంచెం ఆదాయంతగ్గినా, అవకాశం పోకుండా ఉండాలంటే ఆదాయం ఇంకొకచోట ఆదాయం పెరగవలసివుంది. అయితే అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అవసరాలను భిన్నంగా నేను ఏమీ చేయబోవడం లేదు"

ఉన్న రకమైన రైల్వేలలో సామాన్యులకు తగిన సౌకర్యాలను అన్ని శ్రేణుల విద్యార్థులకు ... కార్యక్రమం 1954-55 లో ప్రారంభం కాగలదని, ఇందుకు 7.1 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడిందని కూడా ఇండియన్ రైల్వేల ఫైనాన్సు కమిషనర్ అన్నారు.

రైల్వే ప్రయాణాలకు నాలుగు సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—నేడు ప్రజాప్రతినిధుల సభలో ప్రతిపాదించబడిన రైల్వే బడ్జెట్‌లో ప్రయాణీకులకు నాలుగు రకాలవిధి కన్పించబడ్డాయి. అవి ఇవి:

1,500 మైళ్లకు మించి చేసే ప్రయాణాలకు అన్ని తరగతుల టిక్కెట్టు, మామూలు చార్జీలలో 3/4 వంతు చెల్లిస్తే ఇస్తారు.

విద్యార్థులకు కాంక్ టూర్ (ఒకచోటనుంచి బయలుదేరి మరొకచోటకు పోయి తిరిగి బయలుదేరిన చోటుకు తిరిగి వచ్చే ప్రయాణాలు) టిక్కెట్టు ఇస్తారు. ఇవి 45 రోజులవరకు చెల్లుతాయి. ఈ టిక్కెట్టు మామూలుగా విద్యార్థులకు ఇచ్చే తగ్గింపు రేట్లకే ఇస్తారు. ఇలాంటివి ఇదివరకు పదిమంది కలిసి ఒక జట్టుగా వెళ్ళితేనే ఇచ్చేవారు. ఇప్పుడు నలుగురు విద్యార్థులు కలిసి దరఖాస్తు చేస్తే ఈ సౌకర్యం లభిస్తుంది.

ఇదికాకుండా విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు రోజూ వెళ్ళి రావడానికి 30 మైళ్ళలోపు దూరంలో గల పట్టణాలకు నెలసరి సీజన్ టిక్కెట్టు 12 నిడి ప్రయాణాల ఛార్జీలు చెల్లించి కొనుక్కోవచ్చు.

150 మైళ్ళకు కాని అంతకు మించి కాని దూరంలో ఉన్న పర్వత ప్రదేశాలలోని వేసవి విడుదులకు అన్ని తరగతులకు ఒకటిన్నర ఛార్జీలు చెల్లిస్తే రిటర్న్ టిక్కెట్టు అన్ని సీజన్లనుంచి అమ్మబడతాయి. అయితే, కొన్ని నిర్ణీతమైన పర్వత విశ్రాంతి కేంద్రాలకు వెళ్ళేవారికి మాత్రమే ఈ సౌకర్యం లభించగలదు.

ఫణిరాజు ప్రాయోపవేశం

మైసూరు జూ అధికారి వివరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 19—మైసూరు జంతు ప్రదర్శనశాలలో ఒక నాగుపాము నిరశనవ్రతం చేస్తున్నమాట పాఠకులకు విదితమే. ఇది ప్రాయోపవేశం కాదని, పాము ఆహారం పుచ్చుకోకపోయినా నీరు విరివిగా తాగుతున్నదని గవర్నమెంట్ గార్డెన్సు సూపరింటెండెంట్ తెలిపాడు.

"ఈ పాము గడచిన అక్టోబర్ 21 వ తేదీన మైసూరుజూకు తేవ్వాయి. ఇది తిండి తిన లేకపోయినా రోజూ నీరు బాగా తాగుతున్నది. జంతువులన్నిటిలోకి పాము ఆహారం లేక నెలల కొద్దీ గడపగలదు. తిండితినడం లేదన్నంతమాత్రాన ప్రాయోపవేశంగా భావించరాదు. ఈ పాము ఆరోగ్యంగా వుంది. జూ వారు చాలా శ్రద్ధగా చూస్తున్నారు." అని ఆయన తెలిపాడు.

భోపాల్‌లోని రాజకీయ సేవకులపై పోలీసుల అత్యాచారాలను ఖండిస్తూ రైతు నాయకుడు యస్. యస్. సుదామా కొంతకాలంగా భోపాల్‌లో నిరాహార దీక్ష పూని, శుక్రవారంనాడు విరమించాడు.

రైల్వేలో అవినీతి దర్యాప్తు సంఘం

ఆచార్య కృపలానికి చెయిర్మన్ పదవి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—రైల్వేశాఖలో అవినీతిని దర్యాప్తు చేయడానికి పార్లమెంటు సభ్యులతో నియమించిన ప్రత్యేక సంఘానికి ఆచార్య కృపలానీ అధ్యక్షులుగా వుండడానికి ... అంగీకరించారని రైల్వేశాఖా మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి నేడు ప్రజాప్రతినిధుల సభలో తెలిపారు.

ఇంతవరకు చెయిర్మన్‌గా వున్న పండిట్ హృదయనాథ్ కుంజ్రూ సభలో ఆడిట్ కమిషన్ సభ్యులుగా నియమించబడినందువల్ల ఆయన స్థానే ఆచార్య కృపలానీ నియమించబడ్డారు.

అస్సాం సమగ్ర అభివృద్ధి

ప్రెసిడెంట్ ప్రసాద్ హామీ

జోర్హాట్ (అస్సాం), ఫిబ్రవరి 17—ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఈశాన్య సరిహద్దున ఒక స్థానంలో వుండే అస్సాం అభివృద్ధికి భారత ప్రభుత్వం సాధ్యమైనంత సహాయం చేస్తుందన్నారు.

డాక్టర్ ప్రసాద్ తొమ్మిది రోజుల అస్సాం, మణిపూర్ పర్యటన సందర్భంలో ఇక్కడికి బాగ్‌డోగ్రా నుంచి స్పెషల్ ప్లేనులో వచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ మేధి ఆయనకు స్వాగతమిచ్చారు. ప్రెసిడెంట్ ప్రసాద్ కోసి నది ప్రాంతాన్ని విమానంనుంచి అరగంట సేపు పరిశీలించారు.

స్థానిక హైస్కూలులో జరిగిన బహిరంగ సభలో ప్రెసిడెంట్ ప్రసాద్ దాదాపు 20 నిమిషాలపాటు హిందీలో ప్రసంగిస్తూ, దేశంలో ఒక ప్రాంతం అభివృద్ధి చెందక వెనుకబడివుంటే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందదనే విషయం ప్రభుత్వానికి తెలుసునన్నారు. అస్సాం సమస్యల పరిష్కారంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలని సలహాయిచ్చారు.

ఆనాదిజాతి ప్రాంతాల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధను ఆయన ప్రస్తావించి, ఆనాదిజాతి ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం రాజ్యాంగంలో ప్రత్యేకమైన నిబంధనలు పొందుపరచబడ్డాయని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కమిషనర్ నియమించబడ్డాడని, ఈయన ఎప్పటికప్పుడు ఆనాదిజాతి ప్రాంతాలలో పర్యటన జరుపుతూ వివరాలు సేకరిస్తాడని అన్నారు.

శతాబ్దాల క్రితం అస్సాం పాలించిన ఆనాదిజాతులవారు దాదాపు 5,000 మంది చార్‌నుంచి తెల్లవారుఝాము నుంచే ప్రెసిడెంటు దర్శనంకోసం వేచివున్నారు.

హరిజనులకు ప్రభుత్వోద్యోగాలు

యు. పి. లో ఎక్కువగా కేటాయింపు

లక్నో, ఫిబ్రవరి 19—యు. పి. ప్రభుత్వంలో హరిజనులకోసం ప్రత్యేకించ్చిన పదవులను నూటికి 10 నుంచి 18 కి పెంచడం జరిగినదని, హరిజన అభ్యర్థులకు పూర్తి సహాయం చేయాలని అన్నిశాఖల అధికారులకు ఒక సర్క్యులర్ జారీ చేయబడినదని ముఖ్యమంత్రి పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

సిమెంటు అమ్మకం ధరలు

బెంగుళూరు, ఫిబ్రవరి 19—ఇండియాలో తయారయ్యే సిమెంటుకు ఏయే ధర నిర్ణయించి టన్ను 1 కి రు 71/-లకు మించి అమ్మరాదని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది కొత్త నాగసంచులలో నింపి వచ్చుకు సంచుల క్రింద టన్ను 1 కి రు 11-9-0 లకు మించి అదనంగా ధర వేయరాదని కూడా ఉత్తరువులలో పేర్కొనబడింది.

భారత స్థలసేనాని జనరల్ రాజేంద్రసింహజీ సోఫీపూర్ వెళ్ళి అక్కడి భారతీయ సైనిక దళాలను పరిశీలించి, శుక్రవారంనాడు అక్కడినుంచి తిరిగి బయలు దేరి ఢిల్లీ వెళ్ళారు.

విపణివీధి

వరహాల రేటు

మద్రాసు, ఫిబ్రవరి 20—

	రు.	అ.	పై.
అపరంజి బంగారం	58	4	0
పాత బంగారం	83	0	0
సూపర్ బంగారం	56	8	0
వెండి కడ్డీలు	166	0	0
వెండి తులం 1కి	1	11	6

వేరుసెనగ గింజలు

551 పాయింట్లు	153	157.8.0

వేరుసెనగనూనె బజారు ధర—

3% ఎఫ్. ఎఫ్. ఏ. కి 303	310.0.0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్	
రాజా బ్రాండ్	33. 0.9
ఆకాశ్ బ్రాండ్	33.5.9
ఎవరెస్ట్ బ్రాండ్	33.8.9
ఆముదం 500 టిన్నులు	240.0.0
పలుకు లోటస్, స్వాన్ బ్రాండ్ (37½	
పౌండ్ల డబ్బాలో నువ్వు	21.0.9
పంచదార (2 అంకెల	
ప్రిటిష్ క్రిస్టల్, షుగర్	66.0.9
జర్మన్ ఫైన్ షుగర్	
(224 పౌండ్ల బస్తా)	85.0.9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 20—

	రు.	అ.	పై.
పాత బంగారం కడ్డీ	....	86.7.0	
వెండి 100 తులం	....	164.4.0	
వరహా	....	57. 6.0	

అకోల మార్కెట్

అకోల, ఫిబ్రవరి 20—

వేరుసెనగపప్పు కడ్డీ 161.0.0; ఫిబ్రవరి రు. 151. 8.0; మార్చి 164.0.0; వేరుసెనగనూనె కడ్డీ రు. 14-8.6; ఫిబ్రవరి రు. 14.9.?; మార్చి 14-14.0; ఏప్రిల్ 14-12.6; వేరుసెనగపిండి కడ్డీ రు. 208; మార్చి 213 ఏప్రిల్ 216. సగ్గు వేరుసెనగ కాయ 6.9.0, కోరమండల్ 6.7.0.

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 19—

నేటి ఓపెనింగ్	—	34.44
నేటి క్లోజింగ్	—	34.40

1954 ఫిబ్రవరి 21, ఆదివారం
విజయనామ సంవత్సర మాఘ బహుళ చవితి
చవితి తె॥ 6.19 గంటలవరకు
హస్త రా॥ 9.46 గంటలవరకు
వర్జ్యం: — —

నాగపూర్‌లో పిల్లలను ఎత్తుకొనిపోయేవాళ్ళు వచ్చారని పుకారు ఉదయం పతంతులు బయలు దేరగా నగరంలోని ప్రాథమిక విద్యాలయాలు అన్నింటికీ సెలవు ఇవ్వబడింది. అందుచేత తల్లిదండ్రులు స్వయంగా విద్యాలయాలకు వెళ్ళి తమ తమ పాపలను వెంటబెట్టుకున్నారు.

(7 వ పేజీ తరువాయి)

లేదని దక్షిణ కొరియన్ ప్రోవోస్ట్ మార్షల్ జనరల్ వాన్ యంగ్ డక్ నేడిక్కడ ప్రకటించాడు.

నేడు దక్షిణ కొరియన్ పీపుల్స్ ఏకులు సమావేశమై, అమెరికన్ అప్ప సైన్యం సేనాని జనరల్ టైలర్ నిన్న చేసిన హెచ్చరికను గురించి చర్చలు జరిపిన పిమ్మట జనరల్ డక్ పై విధంగా ప్రకటించాడు.

విరామ సంధి యుండలంనుంచి భారత రక్షక సైనిక దళాలను సురక్షితంగా వెళ్ళనీ దేవరకు చెప్పడం తమ విధి అనీ, ఈ విషయంలో సహకారం కల్పించుకొని తటస్థ బర్మ కాలుకల్పించడానికి ప్రయత్నించే వారిపై తగు చర్యతీసుకోబడగలదనీ జనరల్ టైలర్ నిన్న హెచ్చరిక చేసిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ 76 మంది ఖైదీలను కమ్యూనిస్టు దేశాలకు పంపబోమని, వారిని స్వీకరించడానికి ఏ తటస్థదేశం అంగీకరించకపోతే వారిని తిరిగి కొరియాకు పంపివేస్తామని ఇండియా ప్రభుత్వంతరపున హామీ ఇవ్వవలసిందిగా కోరుతూ దక్షిణ కొరియా రక్షణ మంత్రి మిస్టర్ సోన్ వాన్ ఇల్ నేటి మంత్రివర్గ సమావేశానంతరం జనరల్ టైలర్‌కు ఒక లేఖ వ్రాశారు.



రోజుకు కావలసింది ఇదొక్కటే మాటాడుకోవల్సిన తేనీటి విందుకు అయినప్పటికీ, మర్యాదగల అతిథి సరియైన వేళకే రావాలెను. ఆమె నిర్ణీత కాలానికి వచ్చేందుకు గల రహస్యం ఆమె ధరించే అందమైన చిన్న రిస్టువాచే.

అది సున్నితంగా వున్నా సైంపరిగా పనిచేస్తుంది. దృఢమైనది; నమ్మకమైనది. ఎందుచేతనంటే ఇదొక "వెస్టెండ్ వాచి" ఇది ఖచ్చితంగా వుంటుంది. దృఢమైన నిర్మాణం. అందమైన డిజైను. "వెస్టెండ్" రకాలలో స్త్రీలకు అనువైన అనేక మంచి రకాలు కలవు. ధరలు తేలికైనప్పటికీ, ప్రతివాచీ డబ్బుకు సరియైన ప్రతిఫలం యిస్తుంది. ఉచితంగా ఇవ్వబడే కొత్త క్యాటలాగుకు యిప్పుడే వ్రాయండి.





గాత్ర సంగీతంగాని, తబలా తరంగ్ గాని, సితార్ గాని విన్నప్పటికీ, ఝాంకర్ రేడియో మీ చెవులకు సహజమైన ధ్వనిలో వినిపిస్తుంది. శ్రేష్ఠమైన సామాగ్రిలో చేయబడే, ఝాంకర్ సెట్లు అందంగాను చూడడానికి కనుల పండువుగాను వుంటాయి. "మార్వెల్" "విక్టర్" సూపర్ - కెట్, "ఎం" ఎడిషను "వి" ఎసి, ఏసి/డిసి మరియు బ్యాటరీ రేంజిలలో మీకు నచ్చిన రేడియో మోడలు తీసుకోండి.

తబలా తరాంగ్

JHANKAR
radio
ఇండియన్ ప్లాస్టిక్సు లిమిటెడ్.
మేనేజింగ్ ఏజంటు: విజయ బ్రదర్సు లిమిటెడ్ పాయిసార్ విలేజి, కండివిలి, బొంబాయి. ఫోన్. 84141 Gm: Plastics, kandivli
బ్రాంచి ఆఫీసు: 11, బ్రాడ్వే, మద్రాసు.
మోడల్ "మార్వెల్"
ఆరు వాల్వుల ఏసి/డిసి, ఏసి/డిసి మరియు ఏసి మూడు బ్యాండ్ల బ్యాటరీ సెట్లు
3 బ్యాండులు రు. 325/-



Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUBHOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 45
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
22-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807806

కాశీం రజ్వీ నిరశన దీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 20.—విచారకర్ నోటీసు కేసులో శిక్ష పొంది, ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జెయిలులో శిక్ష అనుభవిస్తున్న రజాకార్ నాయకుడు సైయద్ కాశిం రజ్వీ ఈ నెల 18వ తేదీ ఉదయంనుంచి తనను విడుదల చేయాలని కోరుతు నిరశన దీక్ష పూనుకున్నాడని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. రజ్వీతోపాటు మరి నలుగురు కూడా నిరశన దీక్ష పూనుకున్నారట.

ఇండో-చైనాలో యుద్ధ విరమణ సాధనకు పండిట్ నెహ్రూ కృషి

త్వరలోనే ముఖ్యమైన రాజ్యాలకు విజ్ఞాపన పంపనున్నారట

సమితి ప్రతినిధి వర్గాలతో కృష్ణమీనన్ సంప్రతింపులు

మిత్రరాజ్యసమితి కార్యాలయం, ఫిబ్రవరి 20— మిత్రరాజ్యసమితి ప్రతినిధివర్గాలలో నేడు కానవస్తున్న సంచలనాన్నిబట్టి ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న ఇండో-చైనా యుద్ధవిరమణ సాధనకృషిలో శ్రోక్యం కలిగించుకొని, త్వరలోనే ఒక విజ్ఞాపన చెయ్యడానికి ఇండియా సిద్ధంగా వున్నట్లు విదితమాతున్నదని సమితి ప్రధాన కార్యాలయంనుంచి ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి నేడు వ్రాస్తున్నారు.

"మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇండో-చైనాలో యుద్ధ విరమణ నభిలషిస్తున్న ఆసియా రాజ్యాల ప్రతినిధులతోను, ఇతర దేశాల ప్రతినిధులతోను సంప్రతిస్తున్నారని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ ఇటువంటి విజ్ఞాపన చేసే పక్షంలో, మిత్రరాజ్యసమితిలోని పలుకుబడిగల విదేశాల ప్రతినిధులు సమర్థించగలరని. సోమవారంనాడు పార్లమెంటు సమావేశంలో ఈ సంగతిని ప్రస్తావించడానికి అవకాశం కలదని ఆ ప్రతినిధి వర్గాలు తమ ప్రభుత్వాలకు ముందుగానే సూచించాయని కొందరు ప్రతినిధులు అన్నారు.

ఇండియా పార్లమెంటులో గురువారంనాడు చేసిన ప్రసంగం సందర్భంగా పండిట్ నెహ్రూ జెనీవాలో సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఇండో-చైనా యుద్ధ సమస్యను రాయబారాలకు గల అవకాశం పట్ల హర్షం వెలిబుచ్చారని వీరు సూచించారు.

ఇండో-చైనాలో ఇదమిత్థంగా ఒక యుద్ధరంగమంటూ లేక, కొన్ని కొన్ని ప్రాంతాలలోనే ముట్టడులు, పోరు జరుగుతున్నదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు అన్నారు.

తొమ్మిది వారాలలో జెనీవా సమావేశం జరుగుతున్నందున ఈలోగా యుద్ధ విరమణకు విజ్ఞాపన సూచన కొందరికి నచ్చవచ్చునని, కొందరికి నచ్చకపోవచ్చునని కూడా అనుకొంటున్నారు.

అయితే అగ్రరాజ్య పంచకం సమావేశానికి ఎలాగూ సన్నద్ధం జరిగింది కనుక తటస్థ రాజ్యాలు నైతికంగా నైనా సమర్థించవద్ద యుద్ధ విరమణ ప్రతిపాదన జరిగినా ఎట్టి అపకృతి పొసగ నేరదని అనుకొంటున్నారు.

కొరియానుంచి తిరిగి వచ్చిన భారత రక్షక సైన్యంలోని తొలిజట్టు. మేజర్ గురుబక్ష్ సింగ్, తదితరులను చూడవచ్చు

కొరియానుంచి భారత రక్షక సైన్యం తిరిగి రాక

—చెన్నపురిలో ఘన స్వాగతం

మద్రాసు, ఫిబ్రవరి 21— కొరియాలో చారిత్రాత్మకమైన విధులను జయప్రదంగా నిర్వర్తించుకుని నేటి ఉదయం చెన్నపురికి చేరుకున్న భారత రక్షక సైన్యం తొలి జట్టు సైనికులకు ఘన స్వాగతమివ్వబడింది.

కొరియాలో ఆరమాసాలపాటు గురుతర బాధ్యతలను నెరవేర్చి, ప్రశంసతో తమ కర్తవ్యాన్ని నెరవేర్చి భారతావనికి ప్రపంచంలో అఖండ గౌరవాన్ని సమకూర్చారు.

నేడు "అన్హూరియా" బ్రిటిష్ నౌకలో 1,585 మంది ఆఫీసర్లు, సైనికులు ఇండియాకు తిరిగి వచ్చారు. వీరు నేటి ఉదయం మద్రాసు రేవులో దిగగానే మద్రాసు ప్రాంతీయ సేనాని మేజర్ జనరల్ కె. పి. కటోక్ భారత రక్షక సైన్యం ప్రశంసనీయ కృషిని మెచ్చుకుంటూ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు.

"ఈ సందర్భంలో మీ ప్రవర్తన ఇరుపక్షాల వారి మెప్పునే కాకుండా యావత్ప్రపంచం ప్రశంసలను సంపాదించుకొన్నది. మీరు ఇండియా గౌరవాన్ని కాపాడడమే కాక ఇనుమడింప జేశారు. మన జాతి యందు ప్రపంచం ప్రశంసించిన విశ్వాసాన్ని మీరు సార్థకం చేశారు. మీ ఐక్యత వల్లనే మన సాయుధబలాల ప్రతిష్ఠ ఇనుమడించింది" అని కూడా సర్వసేనాని సందేశంలో పేర్కొనబడింది.

ఈ సైనికులందరికీ మద్రాసు గవర్నర్ శ్రీ ప్రకాశ స్వాగతమిచ్చారు. ఈ సందర్భంలో ఆయన కొరియాలో వీరు ప్రదర్శించిన ధైర్యాన్ని, బలాన్ని, వివేకాన్ని మెచ్చుకున్నారు.

కొరియాలో వీరి ప్రవర్తన ప్రపంచానికే నిత్యోజ్జ్వలంగా ఉండగలదని అన్నారు.

భారత రక్షక సైన్యం డెప్యూటీ కమాండర్ బ్రిగేడియర్ గురుబక్ష్ సింగ్ ఇక్కడకు వచ్చిన వెంటనే నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఇండియాకు తిరిగి రాగలిగినందుకు తామెంతో సంతోషిస్తున్నామని అన్నారు.

"చరిత్రాత్మకమైన కర్తవ్యాన్ని నిర్వహించుకొని [illegible] ఎంతో ఆదరభావాన్ని ప్రదర్శించారు.

కొరియాలో మేము తలపెట్టినపని సామాన్యమైంది కాదని మాకు తెలుసు. యావత్ప్రపంచం మా చర్యలను ఆసక్తితో గమనిస్తూ వచ్చింది. కొరియాలో మా చర్యలన్నీ మొదటినుంచీ నిష్పాక్షికంగా వున్నవని, మేము భారతసైన్య సంప్రదాయాలను, భారతదేశం ప్రతిష్ఠను కాపాడగలిగామని గట్టిగా చెప్పగలను.

"కొరియా పరులతో ఈ నౌక చెన్నపురి రేవుకు చేరుకొన్న దృశ్యం గమనీయంగా వుంది. వీరందరూ ఎంతో ఉత్సాహంగా, సంతోషంగా వున్నారు. నౌక హార్బర్ చేరే వేళకు "జై హింద్" నినాదాలతో దిక్కులు పిక్కటిల్లాయి.

ఈ స్వాగతోత్సవానికి పెక్కుమంది ఉన్నతోద్యోగులు, సైనికాధికారులు, విమానదళంవారు, పుర ప్రముఖులు హాజరైనారు.

ఈ మొదటిజట్టు 1585 మంది ఫిబ్రవరి 8వ తేదీన ఇంచాన్‌ను బయలుదేరారు. వీరిలో రాజపుత్రానా రైఫిల్స్ దళానికి చెందిన ఆఫీసర్లు, సైనికులు, 60 మంది పారా ఫీల్డ్ అంబులెన్స్, ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు, 88 మంది చైనీస్, కొరియన్ యుద్ధఖైదీలు వున్నారు.

చైనీస్ సైనికాధికారులు తమకు బహూకరించిన గొర్రెపిల్ల నొకదానిని రాజపుటానా రైఫిల్ దళంవారు తమతో తీసుకు వచ్చారు.

నౌకలో వారికి లెఫ్టినెంట్ కర్నల్ కల్యాణ్ నాయకత్వం వహించారు.

[illegible] మిఠాయిలు పంచిపెట్టారు.

నేడు వీరితో వచ్చిన యుద్ధ ఖైదీలలో 12 మంది చైనీస్, ఇద్దరు దక్షిణ కొరియన్లు, 74 మంది ఉత్తర కొరియన్లు ఉన్నారు. వీరంతా ఏదో ఒక తటస్థ దేశంలో స్థిరపడాలని [illegible]

(మిగతా 2 వ పేజీలో)

కలకత్తాలో సైన్యం ఉపసంహరణ

కలకత్తా, ఫిబ్రవరి 20—ఉపాధ్యాయుల సమ్మె సందర్భంలో రేగిన కల్లోలాన్ని అణచడానికి పోలీసులకు సహాయపడే నిమిత్తం రప్పించబడ్డ సైన్యం నేడు కలకత్తా వీధుల నుంచి ఉపసంహరించబడింది.

కలకత్తా దగ్గర అగరపరాలో పోలీసులకు, ఒక గుంపుకుమధ్య జరిగిన కొట్లాటలో ఒక విద్యార్థిని, 8 మంది పోలీసులు, 31 మంది ఇతరులు గాయపడ్డారు. పోలీసులు లాఠీ చార్జి చేశారు. బాష్పవాయువు కూడా ప్రయోగించారు. 40 మందిని అరెస్టు చేశారు. ఆ ఏరియాలోని బాలికా పాఠశాల దగ్గర జరిగిన పికెటింగు కారణంగా ఈ కల్లోలం జరిగింది.

మద్యనిషేధం భవితవ్యం

ఆంధ్ర మంత్రివర్గం పరిశీలన

కర్నూలు, ఫిబ్రవరి 21—ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను ఆంధ్ర మంత్రివర్గం నేటిసాయంకాలం ఇక్కడ సమావేశమై మద్యనిషేధ విధానం పరిశీలక సంఘం సమర్పించిన 160 పేజీల నివేదిక పై చర్చలు ప్రారంభించింది.

మంత్రులందరూ హాజరైన ఈ సమావేశంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలనుకూడా పరిశీలించారని తెలుస్తున్నది.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీకూడా రేపు సాయంకాలం ఇక్కడ సమావేశమై మద్యనిషేధ సమస్యను గురించి చర్చించగలదు కూడా.

[illegible] ముఖంలో ఇండియా రవాణా నౌక "ఇండియన్ ఫోర్సర్" జర్మన్ నౌక "అన్నా కాథరీనా"ను ఢీకొన్నది.

కాంగ్రెసుపార్టీతో ఓటు చేయడానికి మరి ముగ్గురు

కె. యల్. పి. సభ్యుల నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 21— ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీకి చెందిన సభ్యులు ముగ్గురు విశాఖపట్నంలో హైకోర్టు స్థాపన విషయంతో సహా అన్ని విషయాలలోను ప్రభుత్వంతో కలిసి వోటు చెయ్యడానికి నిశ్చయించుకొన్నారని నేడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ప్రముఖుడొకరు పేర్కొన్నారు.

ఆ యిద్దరు సభ్యులు శ్రీ బి. గంగయ్య నాయుడు (మాడుగుల), శ్రీ పి. బాపునాయుడు (యెలమంచిలి) గార్లు.

మరొక సభ్యుడు శ్రీ కె. అప్పలనాయుడు (శ్రీకాకుళం) గారు కూడా కె. యల్. పి. నుంచి తప్పుకొని కాంగ్రెసుతో చేతులు కలపడానికి ఆలోచిస్తున్నారని కూడ ఆ ప్రముఖుడు వెల్లడించారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు లోగడ శ్రీకాకుళంజిల్లాలో పర్యటించినప్పుడు శ్రీ గంగయ్యనాయుడు, బాపునాయుడుగార్లతో సంప్రదించాగని, వారు కాంగ్రెస్‌లో చేరడానికి అంగీకరించారని తెలుస్తున్నది.

రాష్ట్రం ఏర్పడే నాటికి కృషీకార్ లోక్ పార్టీలో 14 మంది సభ్యులు కలరు. తర్వాత గత అసెంబ్లీ సమావేశం నాటికి ఆ సంఖ్య 9 కి తగ్గిపోయింది. 5 మంది సభ్యులు పార్టీలోనుంచి తొలగించబడ్డమో, రాజీనామా చెయ్యడమో జరిగింది. ఇప్పుడు ఈ ముగ్గురూ కూడ తొలగిపోతే ఇక ఈ పార్టీలో ఆరుగురు మాత్రం మిగులుతారన్న మాట.

వోటింగు స్వేచ్ఛ కోరిన కాంగ్రెస్ సభ్యులు

గత అసెంబ్లీ సమావేశంలో ప్రతిపక్షపు కోత తీర్మానాన్ని బలపరచిన కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు దశరథ రామయ్య, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు గార్లపై క్రమశిక్షణ చర్య తీసుకోరాదని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులు నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఈ సభ్యులను ప్రతిపక్షంలోనికి తిరిగి పంపడం తమకు ఇష్టం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రముఖుడు ఒకరు పేర్కొన్నారు. ఆ సభ్యులు ఒక్క రాజధాని విషయంలో మాత్రమే భేదించారని, తక్కిన అన్ని విషయాలలోను ప్రభుత్వంతోనే వున్నారన్నారు. అందువల్ల ఈ ఒక విషయంలోను వారి క్రమశిక్షణ రాహిత్యాన్ని సహించడానికి నిర్ణయించబడిందన్నారు. ఈ విషయంలో ఏదో ఒక చర్య తీసుకోవడానికి శ్రీ సంజీవరెడ్డిగారికి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ అధికారమిచ్చింది. అసెంబ్లీలో తిరిగి ఈ సభ్యులపై క్రమశిక్షణ చర్య తీసుకోకుండా వుండడానికే సంజీవరెడ్డిగారు నిశ్చయించారు.

స్టేట్స్ కౌన్సిల్‌కు ఎన్నికలు

ఆంధ్ర అసెంబ్లీనుంచి స్టేట్స్ కౌన్సిల్‌కు ఎన్నుకోవలసిన నాలుగు స్థానాలలోను మూడు స్థానాలకు మాత్రమే కాంగ్రెసు పోటీ చేయగలదని తెలుస్తున్నది. ఈ స్థానాలలో ఒక దానికి శ్రీ [illegible] బడగలదని, [illegible] శ్రీ [illegible] గోపాలరెడ్డిగారిని, శ్రీ కళా వెంకటరావు [illegible] కాపుగాని ఎంచుకోబడవచ్చునని తెలుస్తున్నది.

1954 ఏప్రిల్ రెండవ తేదీతో స్టేట్స్ కౌన్సిల్ సభ్యత్వం రద్దయ్యే నలుగురు వీరు: శ్రీ ఎమ్. బసవపున్నయ్య, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ కోటంరాజు రామారావు, శ్రీ కె. ఎస్. రహింతుల్లా గార్లు. ఇందులో ఒకరు కమ్యూనిస్టు, ముగ్గురు కాంగ్రెస్.

ఈ నాలుగు స్థానాలకు ఇప్పుడు జరిగే ఎన్నికలలో రెండు కాంగ్రెసుకు, ఒకటి కమ్యూనిస్టులకు వెళుతుందని, నాలుగోది తక్కిన పార్టీలకు వెళ్ళవచ్చునని తలంచబడుతున్నది. ఇలా జరిగినా ఈ ఏప్రిల్ తర్వాత స్టేట్స్‌కౌన్సిల్‌లో కాంగ్రెస్ బలం ఒకటి తక్కువ అవుతుందన్నమాట. అభ్యర్థుల తుది జాబితా ఈ వారాంతానికి సిద్ధపడగలదట.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాపన ప్రతిపాదనలను తయారు చేయడానికి నియమించబడ్డ కమిటీ సభ్యులిద్దరూ తిరుపతి వెళ్ళి అక్కడ శ్రీ వెంకటేశ్వర కళాశాల, మహిళా కళాశాల, హాస్టలు భవనాలను తనిఖీ చేశారు.

విశ్వవిద్యాలయానికి ఈ భవనాలు 30 లక్షల ఖరీదు చేసే పరికరాలు ఇవ్వగలవని దేవస్థానం అధికారులు చెప్పారట. విశ్వవిద్యాలయానికి ఏటా గురుతు లక్షల రూపాయలు విరాళమివ్వడానికి కూడ దేవస్థానంవారు అంగీకరించారట.

కర్నూలులో గృహ నిర్మాణం

మరి నెలనాటికి 340 ఇళ్లు పూర్తి కాగలవట

కర్నూలు, ఫిబ్రవరి 21— ఆంధ్ర సెక్రటేరియట్ సిబ్బందికి 250 గృహాలు, గెజిటెడ్ సిబ్బందికి 90 గృహాలు నిర్మాణం మార్చి నెలాఖరుకు లేక ఏప్రిల్ మొదటివారంలో పూర్తి కాగలవని ఆంధ్ర ప్రభుత్వం భవనాల చీఫ్ ఇంజనీర్ మిస్టర్ ఫ్రెడరిక్ నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

మొత్తం 250 గృహాల నిర్మాణానికి, సెక్రటేరియట్ సిబ్బంది ఆక్రమించి వున్న రేకుల షెడ్డులను తొలగించవలసి వుంటుందట. ఈ రేకుల షెడ్లు ఉన్న చోటనే వాటిని నిర్మించవలసి వున్నదట.

ఇప్పటికి కర్నూలులో వున్న 250 గృహాలు [illegible] రాజనివాస సిబ్బందికి, ఆర్థిక [illegible]

ఆంధ్రరాష్ట్రం రహదార్ల అభివృద్ధికి మరి 120 లక్షలు

త్వరలోనే ఆలమూరు వంతెన పని ప్రారంభం

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 21 ఆంధ్రరాష్ట్రంలో పంచవర్ష ప్రణాళిక కింద రాష్ట్ర రహదారులు జిల్లాల పెద్దరోడ్ల అభివృద్ధికి మొత్తం 3 కోట్ల 10 లక్షల రూపాయలను ఇండియా ప్రభుత్వం కేటాయించగలదని తలంచబడుతున్నది.

ఆంధ్ర ప్రభుత్వం ఇందుకింద మొత్తం నాలుగుకోట్ల రూపాయలు కోరగా, ఇదివరకే కేంద్రం 2 కోట్ల 80 లక్షలు కేటాయించి వున్నది కూడా. మరి కోటి 20 లక్షల రూపాయలు కూడా కేటాయించవచ్చునని ఆంధ్ర ప్రభుత్వం రహదార్ల చీఫ్ ఇంజనీర్ మిస్టర్ జె. యం. ఫ్రెడరిక్ నేడు పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ మొత్తం అదనంగా కేటాయించడంతో పంచవర్ష ప్రణాళికను పూర్తి చేయడం సాధ్యపడగలదని తెలిపారు. రహదార్ల అభివృద్ధికై గాను ఇప్పటికే కోటిన్నర రూపాయల ఖర్చు జరిగిందని అనుకున్న ప్రకారం ప్రణాళికలు అమలు జరుగుతున్నవని కూడా చీఫ్ ఇంజనీర్ ప్రకటించారు.

ఆలమూరు వంతెన

తూర్పు గోదావరి జిల్లా ఆలమూరువద్ద గోదావరి నదికి 135 లక్షల ఖర్చుతో తలపెట్టిన నిర్మాణం కొన్ని నెలలలోనే ప్రారంభం కాగలదని చీఫ్ ఇంజనీర్ చెప్పారు.

ఈ వంతెన పని ప్రారంభం కావడానికి అనువుగా నిధులను, సిబ్బందిని ఇండియా ప్రభుత్వం త్వరలోనే వినియమించగలదని తలంచబడుతున్నట్లు చెప్పారుకూడా.

కృష్ణ రెగ్యులేటర్ బ్రిడ్జి

కృష్ణ రెగ్యులేటర్, రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పరికరాలను సమకూరుస్తున్నారని, ఇక సిబ్బంది నియామకం మాత్రమే జరగవలసి వున్నదని తెలుస్తున్నది.

2 కోట్ల 71 లక్షల ఖర్చుతో తలపెట్టిన ఈ రెగులేటర్ పని ప్రారంభం కావడానికి మరి కొంతకాలం పడుతుందని అధికారవర్గాలు చెబుతున్నవి.

గత సంవత్సరం మార్చి మాసంలో లాహోర్‌లో జరిగిన కల్లోలాల అనంతరం పత్రికలపై విధించబడిన నిషేధాజ్ఞలను తక్షణమే ఉపసంహరించుకొని పాకిస్తాన్ పంజాబు ప్రభుత్వం శుక్రవారంనాడు ఒక ఉత్తరువు జారీచేసింది.

మంత్రి బయట పక్కనే వున్న ఆవరణలో కట్టుకున్నారు.

సెక్రటేరియట్ సిబ్బందికి ఏర్పాటు చేస్తున్న గృహాలు ఒక్కొక్కదానికి 6,000 రూ ఖర్చు జరిగిందని కూడా చీఫ్ ఇంజనీర్ చెప్పారు. అయితే వీటిలో మూడు గదులు [illegible] ఆఫీసర్లకు గాను నిర్మిస్తున్న వీటి ఖరీదు అయిదువేల మొదలుకొని 12 వేలవరకు వుంటుంది ఇవన్నీ పక్కా భవనాలుగా వున్నవి కూడా.

ఆంధ్ర సెక్రటేరియట్ సమాజ్

గవర్నర్ త్రివేదీ ప్రారంభోత్సవం

కర్నూలు, ఫిబ్రవరి 11—"కష్టపడి పనిచెయ్యండి" అని తాను ప్రతిసారి చెబుతూ వున్నప్పటికీ, కేవలం నిర్విరామ కృషి వల్లనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించరాదని, జీవితం సుఖంగా వుండాలంటే ఆట పాటలు, ఆనందంకూడా అవసరమని, ఆంధ్ర గవర్నర్ త్రివేదీ నిన్న సాయంత్రం ఇక్కడ [illegible] హాల్లో ఆంధ్ర సెక్రటేరియట్ పార్టీకి ప్రారంభోత్సవం జరుపుతూ ఉపన్యసించారు.

సమావేశానికి రాగానే గవర్నర్ దంపతులకు చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డి గారు, అసోసియేషన్ కార్యకర్తలు స్వాగతం చెప్పారు.

ఈ ప్రారంభోత్సవ సభకు ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు, సహకారమంత్రి శ్రీ సంజీవయ్యగారు, స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు, పెక్కుమంది రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతోద్యోగులు, జిల్లాల ఉన్నతోద్యోగులు వచ్చారు.

గవర్నరు త్రివేది తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఆంధ్ర సెక్రటేరియట్ పార్టీ అన్న పేరును బట్టి అనేకానేక పార్టీలలో ఒక పార్టీ అనుకున్నాను కాని, ఈ పార్టీ కార్యక్రమాన్ని గురించి చదివిన తరువాత నాకు ఎంతో ఆనందం కలిగింది.

"ఈ సంస్థ పేరును "ఆంధ్ర నాటక సమాజం" అని మార్చితే బాగా ఉంటుంది. ఇలాంటి సమాజాన్ని ప్రారంభించడం చాలా మంచిది. మన ఉద్యోగులలో ఉన్న ప్రతిభకు ఈ సమాజం తన ఉద్దేశ్య కార్యక్రమాన్ని ఇకముందుకూడా కొనసాగించగలదని ఆశిస్తున్నాను.

"ఈ సమాజానికి అధ్యక్షులుగా వుండడానికి పుల్లారెడ్డిగారు ఏవో అభ్యంతరాలు చెబుతున్నట్లు కనబడుతుంది. కాని, నిజానికి ఈ సమాజాధ్యక్షులుగా ఉండడానికి ఆయనకు ప్రత్యేకమైన అర్హతలు అనేకం ఉన్నాయి. ముఖ్యకారణం. ఆయన సమాజ్ నాటకాలన్నింటిలో ప్రధాన పాత్రధారి కావడం.

"ఈ కార్యక్రమం, మనకు అవకాశం ఉన్నంతలో, ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ సమాజాన్ని ప్రారంభిస్తున్నారు. [illegible] ఆంధ్ర సెక్రటేరియట్ సమాజ్ దినదినాభివృద్ధి చెంది అందరికీ ఆనందాన్ని కలిగించగలదని ఆశిస్తున్నాను."

రెండు కొత్త జిల్లాలు

గుంటూరు, నెల్లూరు, కర్నూలు మెట్టతాలూకాలతోను, ఏజన్సీ ప్రాంతాలతోను నెలకొల్పడానికి కలెక్టర్లసమావేశంలో యోచన

కర్నూలు, ఫిబ్రవరి 21— మన మంతా ఒక్కటే అనే భావం రాయలసీమ సర్కార్‌లలో కలిగించి ఉభయ ప్రాంతాలలో ప్రస్తుతం కనిపిస్తున్న విభేదాలను తొలగించడానికి అనువుగా నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని మెట్టతాలూకాలతో ప్రత్యేకంగా జిల్లాను నెలకొల్పాలనే ప్రతిపాదననిన్న ఇక్కడ జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చించబడిందని తెలుస్తున్నది.

ఆంధ్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు పత్రికా ప్రతినిధులతో నేడు ముచ్చటిస్తూ, ఇంతవరకు ఉపేక్షించబడిన మెట్టప్రాంతాలు గండికోట ప్రాజెక్టు వచ్చినప్పుడు అభివృద్ధి కావడంకోసం కూడా ఈ కొత్తజిల్లా నిర్మాణం తలపెట్టబడిందని ఆయన అన్నారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం, ఉభయ గోదావరులలోని ఏజన్సీ ప్రాంతాలతో మరొక కొత్తజిల్లాను నెలకొల్పడం విషయమైకూడా కలెక్టర్ల సమావేశంలో చర్చించబడింది; కొత్త జిల్లాల ప్రతిపాదనలను ఇంకా పరిశీలించాలని నిర్ణయించబడింది.

ఎన్నికల కార్యక్రమం పెరిగినందువల్లనైతే నేమి, కోర్టుల పనిరీత్యా ఎప్పటికప్పుడు తాత్కాలికంగా వుంచవలసిన అవసరంవల్లనైతే నేమి, ఎన్నికల సిబ్బందిని శాశ్వతంగా వుంచాలని, దీనిని రెవిన్యూ డిపార్టుమెంటులో "ఎలక్షన్ శాఖ" అనే పేరుతో వేరే శాఖగా వుంచాలని సూచించబడింది. ఈ విషయాన్ని ప్రభుత్వానికి సిఫార్సు చెయ్యాలని కూడా నిర్ణయించబడింది.

ఆర్థికశాఖామంత్రి శ్రీ విశ్వనాథంగారు కలెక్టర్ల సమావేశంలో ప్రసంగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ఖర్చులో దుబారా తగ్గించి ఇప్పటిలాగే కొనసాగించవలసిన అవసరాన్ని గురించి నొక్కి వక్కాణించారు. కలెక్టర్లు నూతన రాష్ట్రంలోని పరిస్థితులను, విధానాలను అనుగుణంగా వ్యవహరించవలసిందని సలహా ఇచ్చారు కూడా.

(మిగతా 2 వ పేజీలో)

కావలెను

స్క్వేర్‌వర్డ్ నగదు రశీదులు
స్టాకు చేయుటకు
అన్నికోట్లా ఏజంట్లు వెంటనే కావలెను
రూ. 50 ల తప్పక [illegible] అర్డర్లు పంపవలెను

కమీషన్ 10%

సొమ్ము ముందుగా పంపవలెను
పైకముతో సహా అర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.

స్క్వేర్‌వర్క్స్ లిమిటెడ్, డిపార్టుమెంట్ సి. ఆర్.,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్ మద్రాసు-2

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
24-2-54 సంచిక 64 పేజీలు వెల 4 అణాలు
ఇందులో
కుశలం ప్రశ్నలు (ఏకాంకిక) —శ్రీ వాత్సవ
పగిలిన గడియారం (కథ) —శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు
ఉద్యోగాలు చేసే భార్యలు. ఉత్తమ్మ యేమే ధర్మం (స్కెచ్) —కుమారి జయ
పడతీరాజాని కీలుగుర్రాలు (బొమ్మలతో వ్యాసం) —"గోపీనాథ్"
మాయదారి గ్రామం (బాలప్రభ కథ) —శ్రీ [illegible] వెంకటరమణయ్య
పడియాలు, ఇరుగు పొరుగు (ప్రమదావనం)
చిత్రపరిశ్రమలో చైతన్యం (చిత్రప్రభ)
భాగ్యనగర్ వసంతమయు, వరంగల్లు కాకతీయ కళాసమితి వైజ్ఞానిక ప్రదర్శనలు (చిత్రాలు)
ఇంకా తెలుపు-నలుపు, సీరియల్, స్త్రీల రచనలు, గేయాలు, అణువునుంచి అంతరిక్షంవరకు, పద్య, [illegible], రేఖాచిత్రాలు, ఇతర ఆకర్షణలు ఇంకెన్నో.



టెండరు నోటీసు

నం. ఇ/138 1/54

తీపికలపని టిస్సు ఎహపరెడిడ్ పాలు ఈ క్రింది టన్నులు సప్లయి చేసేందుకు, న్యూఢిల్లీ, మన్‌సింగ్ రోడ్డు, జామ్‌నగర్ హౌస్, సందలి ఆహార, వ్యవసాయశాఖ (ఆహారశాఖ) చీఫ్ డైరెక్టర్ ఆఫ్ పర్చేజ్, టెండర్లను కోరుతున్నారు.

2. టెండర్లు నిర్ణీత ఫారములలో 2 3.54 సా. 3 గంటలలోగా వారికి చేరులాగున పంపాలి. టెండర్లు ఒకరివి మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరు ఫారాలు సెట్టు 1 కి రు. 10/- (వాపసు చేయబడదు) నగదుగాగాని మణీయార్డరు ద్వారాగాని చెల్లించి (చెక్కులు అంగీకరింపబడవు) వారి ఆఫీసులో పొందవచ్చును. సొమ్ము చెల్లించేప్పుడు, టెండరు నోటీసు నెంబరు, సొమ్ము పంపువారి పూర్తి పేరు, అడ్రెసు తెలుపవలెను. ఆహార వ్యవసాయ శాఖ (ఆహార)వద్దనున్న అప్రూవుడు కంట్రాక్టర్ల జాబితాలో యిదివరకే తమ పేరు నమోదు కానివారు టెండరు ఫారాల కొరకు వ్రాసుకొనేప్పుడు, వారి బ్యాంకర్ల పేర్లు గూడ తెలియపరచవలెను.

ధాతువర్ధని

ఘ్నమైన మూత్రముతో గాని, విడిగా గాని వెడలుచుండుట నివారించును. శుష్కించిన ధాతువును వృద్ధినొందించును. మేహము, తెల్లసెగ, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, ధాతునష్టముపలనకలుగు కాళ్లు, కీళ్లు నొప్పులు హరించును. గుండెకు బలము నిచ్చును. రక్తవృద్ధిని చేయును. సీసా రు. 4-12-0. వి పి ఛార్జి రు. 1/- అదనంగా పంపవలెను

ఇండియన్ మెడిసన్ హౌస్.
లక్ష్మీ టాకీసు రోడ్డు, విజయవాడ-2.

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

పెద్దాపురం తాలూకా జగపతినగరం (కిర్లంపూడి) గ్రామంలో కిర్లంపూడి హైస్కూలు గోశ్వన్ బోర్డు హైస్కూలు నిమిత్తం శ్రీ రాజారావు శ్రీ వెంకట రామకృష్ణ రంగారావు బహద్దర్ గారు, ట్రస్టు ధర్మకర్తగా యేర్పరచి తూర్పు గోదావరి జిల్లా బోర్డువారికి దఖలుపరచిన రివిజన్ సర్వే నెం 203 రు పట్టా నెం. 470 రు కొని సుమారు య 5-10 సెంట్లు జమీందారీ జిరాయితీ మెరకభూమినీ అందలి నానా ఫలవృక్షములు వగైరా లున్నూ ది 15-3-54 వ సంవత్సరం తేదీ పగలు రెండు గంటలకు కిర్లంపూడి గ్రామంలో "ఇంద్రభుహల్" భవనంలో బహిరంగ వేలంలో విక్రయించబడును.

సదరు భూమి అమ్మకంగా వచ్చిన క్రయధనంతో సదరు హైస్కూలుకు ప్రతిబద్ధస్థలం ఏర్పాటుచేయు పద్ధతిని విక్రయించుటకు తూర్పు గోదావరి జిల్లా కోర్టువారు ది 19 జనవరి 1954 సంవత్సరం తేదీని O P నెం 146 రు ఆఫ్ 1953 లో [illegible] ప్రకారం [illegible]

వేలంపాటను 1954 సంవత్సరం [illegible]

సం॥ కె. సత్యనారాయణమూర్తి,
పెర్ స్పెషల్ ఆఫీసర్.

తూ॥ గోదావరిజిల్లాబోర్డు ఆఫీసు 18-2-54

ఎస్టేటు సుంకాలు

నిబంధనావళి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—ఎస్టేటు సుంకాల చట్టం ప్రకారం [illegible] రెవిన్యూ బోర్డువారు తయారుచేసిన నిబంధనావళి 13 వ తేదీ ఇండియా గెజెట్‌లో ప్రకటింప బడింది.

గత అక్టోబరు 13 వ తేదీ నుంచి అమలులోనికి వచ్చినట్లు పరిగణింపబడుతున్న ఈ నిబంధనావళి 10 [illegible]

ఈ నిబంధనలు క్రింది విషయాలను గురించి వున్నవి —

షేరుల ట్రాన్స్‌ఫర్; ట్రాన్స్‌ఫరు ఎక్స్[illegible] శులు; ఆస్తుల స్వభావం, అని వుండే [illegible] బంధువులనుంచి [illegible] చేయడం.

కుంభమేళా విషాద సంఘటన

సెంట్రల్ కౌన్సిల్‌లో ఆరోపణలకు ప్రధాని నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—ఈ నెల 3 వ తేదీన కుంభమేళాలో జరిగిన విషాద సంఘటన విషయమై ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో ఖండించారు.

ఇండియా ప్రెసిడెంట్ ప్రసంగంపై జరిగిన చర్చలలో ప్రధాని నెహ్రూ [illegible] జవాబు చెపుతూ తన ప్రసంగంలో హెచ్చుభాగం కుంభమేళా విషాద సంఘటన వివరణకే వినియోగించారు కూడా. ఆయన ఇలా అన్నారు:

"మౌని అమావాస్యనాడు కుంభమేళాలో జరిగిన విషాద సంఘటనకు నాకు మహా వేదన కలిగింది. ఇది అందరికీ ఆ వేదన కలిగించింది. ప్రతిపక్షం వారు దీనిని సాకుగా తీవ్ర విమర్శలను పూనుకున్నారని నేను ఫిర్యాదు చేయడంలేదు. కాని దేశాన్ని ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలతో దీనిని పోల్చి స్తే చాల చిన్నదనే నా అభిప్రాయం.

"ఈ విషాదాలను కొన్ని పరిస్థితుల దృక్పథాలతో చూడాలి. ఈ విషాద సంఘటనను గురించి చర్చించేటప్పుడు మేళా ఎలాంటిది? ఏమి జరిగింది? అనే విషయంతో పరిశీలించాలి. దాదాపు 50 లక్షలమంది మేళాకు వెళ్ళారు. మౌని అమావాస్యనాటి వుదయం 40 లక్షల మంది అక్కడ వున్నారు. నేను కోటబాల్కనీనుంచి ఆజన సముద్రాన్ని చూచి ఆశ్చర్యపడ్డాను. అంతటి జనసందోహాన్ని నేనెన్నడూ చూడలేదు.

"కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేళాలో జనానికి తగిన సౌకర్యాలు చేయలేకపోయాయని, అసమర్థమైనవని ప్రజలకు చూపడానికే పార్లమెంటులో ఇది చర్చకు తేబడింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ విషయమైనప్పటికీ, ఈ సాకుతో నేను తప్పుకోదలచలేదు. కేంద్ర ప్రభుత్వం కుంభమేళాలో పరిస్థితి చక్కబరచడానికి, మిలిటరీ సహాయంతో రద్దీ తగ్గించడానికి ఎంతో తోడ్పడింది. ఇదిచెప్పినాకూడా నేను జనాన్ని మధ్య పెట్టదలుచుకోలేదు.

"ఈ విషాద సంఘటన విచిత్ర పరిస్థితిలో ఏర్పడింది. అరడజనుమంది ప్రత్యక్ష సాక్షులను విచారణ చేస్తే అరడజను రకాల వాఙ్మూలాలిస్తారు. ఈ సంఘటన సమగ్రంగా పరిశీలించబడుతున్నది. దీనివల్ల సత్యం తెలియగలదు.

"ఈ విషాద సంఘటన జరిగినందుకు విచారంగా వుంది. నిజానికి పరిస్థితిని గమనిస్తే, పదివేలమంది మరణించినా ఆశ్చర్యం కాదని చెప్పగలను. ఎందుకంటే ఒక మామూలు గుంపును అదుపులో పెట్టడం కష్టమైనప్పుడు వెళ్లుతున్న 40 లక్షలమందిని అదుపులో పెట్టడం పెద్ద విషయం. సంఘటనలు లేక జాగ్రత్తపడడం సాధ్యం కాదు. కనుక కుంభమేళాలో కొద్దిమంది మరణించినందుకు నాకు ఆశ్చర్యంగా లేదు.

"నేను మౌని అమావాస్యకు ముందు రోజు మేళా ప్రాంతానికి వెళ్ళాను. అక్కడి జనాన్ని కంగారు పెట్టదలచుకోలేదు గనుక మేళా లోపలికి వెళ్ళలేదు. అదృష్టమో, దురదృష్టమో నేను అక్కడకు వెళ్ళినా ప్రజలు మూగుతారు. నా చుట్టూ జనం మూగనిచ్చి, అక్కడి ఏర్పాట్లకు భంగం కలిగించదలచుకోలేదు. అలాంటి గుంపువున్నప్పుడు ఏ చిన్న సంఘటనైనా ఏర్పాట్లకు భంగం కలిగించవచ్చు.

"ఎక్కడ పొరపాటుజరిగిందీ తెలుపడం సింధి దర్యాప్తు కమిటీ. దర్యాప్తు మూడుదశలుగా జరగాలి మొదటిది: రాష్ట్ర ప్రభుత్వం జరిపిన మేళా ఏర్పాట్లు ఎలాంటివి? రెండు; అసలు జరిగిన దుర్ఘటన ఏమిటి ఏమిటి జరిగింది? ఎవరు బాధ్యులు? మూడవది: దుర్ఘటనతర్వాత ఏమి జరిగింది? ఇవన్నీ దర్యాప్తు సంఘం పరిశీలించి, నివేదిక సిద్ధపరచాలి నాకు కూడా మేళా ఏర్పాట్లను గురించి కొంత తెలుసు."

యు పి. గవర్నర్ గాని, ఇతరులు గాని ఈ విషయాన్ని ముఖ్యంగా భావించడం లేదని, అశ్రద్ధ చేశారని అనడం న్యాయం కాదని అన్నారు [illegible] అన్నారు.

దర్యాప్తు ప్రారంభం

అలహాబాదు, ఫిబ్రవరి 18—నేడు అలహాబాదు హైకోర్టులో విచారణ ప్రారంభించిన దర్యాప్తు సంఘం [illegible] ప్రత్యక్ష సాక్షుల వాఙ్మూలాలను తీసుకుంది.

అలహాబాదు హైకోర్టు [illegible] ప్రభుత్వం నియమించింది.

జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ల గడువు పొడిగింపు బిల్లు

ఆంధ్ర అసెంబ్లీలో తొలి చర్చనీయాంశం

"ఆంధ్రప్రభ" కార్యాలయంనుండి, కర్నూలు, ఫిబ్రవరి 21—ఆంధ్ర అసెంబ్లీ సోమవారంనాడు సమావేశమైనప్పుడు జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల గడువును మరొక సంవత్సరానికి పొడిగింపు చేసే బిల్లును స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ప్రతిపాదిస్తారు

ఈ బిల్లు ఆమోదింపబడిన తరువాత హైకోర్టు తీర్మానం చర్చకు వస్తుంది.

అసెంబ్లీ సభ్యులకు అందజేసిన ఎజెండా ప్రకారం ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు ఆంధ్ర హైకోర్టు తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు

1954 జూన్ 26 వ తేదీనుంచి ఆంధ్ర హైకోర్టును విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ తీర్మానం కోరుతున్నదంతే పాఠకులకు విదితమే

అయితే హైకోర్టు ఏర్పాటు కావలసిన తేదిని 1954 జూన్ 26 అనికాక జూలై 5 వ తేదీ అని మార్పు చేయాలని అధికార తీర్మానానికి సవరణ ప్రతిపాదించడానికి ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నోటీసు ఇచ్చారు.

ఇదికాక మరి నాలుగు సవరణ తీర్మానాలు కూడా వచ్చినవి వీటిలో మూడింటిని ప్రతిపాదించడానికి సత్తెనపల్లి స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు నోటీసు ఇచ్చారు. నాల్గవ సవరణను గుంటూరు పి. ఎస్. పి సభ్యుడు శ్రీ ఎన్. వి. యల్. నరసింహారావు గారు ప్రతిపాదిస్తున్నారు.

శ్రీ గోపాలకృష్ణయ్యగారి సవరణల సారాంశమిది:—1) విశాఖపట్నంలో హైకోర్టు ప్రధాన కార్యాలయాన్ని తాత్కాలికంగా మాత్రమే నెలకొల్పాలి 2) హైకోర్టును గుంటూరు-విజయవాడలలో నెలకొల్పాలి. (3) అది ఆమోదింపబడనప్పుడు కర్నూలులో హైకోర్టును నెలకొల్పాలి

శ్రీ నరసింహారావుగారు తమ సవరణలో హైకోర్టును గుంటూరులో నెలకొల్పాలని కోరుతున్నారు.

బిల్లు ప్రకటన

జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల గడువు 1955 మార్చి 31 వ తేదీనుంచి ఒక సంవత్సరంపాటు పొడిగించడానికి ఉద్దేశించిన బిల్లును ఆంధ్ర ప్రభుత్వం నేటి అసాధారణ గెజెట్‌లో ప్రకటించింది. దీనికి క్రింది కారణాలను బిల్లులో పేర్కొన్నారు:

1 వయోజన వోటింగ్ పద్ధతిలో జిల్లాబోర్డుల పునర్నిర్మాణం చేయడం అసాధ్యమని ప్రభుత్వం తలంచింది. 2 ప్రభుత్వ సహాయం చాలావరకు అవసరం కాగల మేరకు జిల్లాబోర్డుల ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగావుంది. (3) ప్రజోపయోగకరమైన పథకాలను అమలు చేయలేని స్థితిలో వున్న కారణాన ఆ జిల్లాబోర్డులను రద్దుచేయాలని ప్రభుత్వం తలంచింది. అయితే నేటికి ప్రత్యామ్నాయంగా చేయవలసిన సదుపాయాలను గురించి ఇంకా పరిశీలించు అవసరమైవున్నందున ఇప్పటి ఏర్పాట్లు కొనసాగడం అవసరమని తలంచి, స్పెషల్ ఆఫీసర్ల గడువు పొడిగించవలసింది

జిల్లా కలెక్టర్ల చర్చలు

జిల్లా కలెక్టర్ల రెండవ రోజు సమావేశంలో పంచాయతీలకు విశేషంగా అధికారాలు ఇచ్చి, స్థానిక సమస్యలపై ప్రజలు శ్రద్ధ చూపేటట్లు చేయడం మాత్రమే కాక ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్వహణలో తగిన తర్ఫీదు పొందే అవకాశాన్ని కూడా కలిగించాలన్న అభిప్రాయాలు ప్రకటింపబడినట్లు తెలుస్తున్నది.

మూడు నాలుగు తాలూకాలను చేర్చి కేజిల్ బోర్డులను నెలకొల్పాలన్న సూచన జరిగినదట కూడా. అయినప్పటికీ, పంచాయతీలకు ఇతోధికమైన అధికారాలివ్వాలన్న సూచనలు జరిగినవట.

జిల్లాబోర్డులను రద్దుచేసినప్పుడు, వాటి బాధ్యతలను జిల్లా కలెక్టర్లు నిర్వహించడం సాధ్యపడదు కనక [illegible]

జిల్లా కలెక్టర్ల నేటి సమావేశం పూర్తి కాగానే చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డి గారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"జిల్లా బోర్డులను రద్దు చేయాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని బట్టి, వాటి స్థానే ఏర్పాటు చేయవలసిన సంస్థలను గురించి జిల్లా కలెక్టర్ల అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. అనేకరకాల అభిప్రాయాలు వచ్చినవి. జిల్లా బోర్డుల బాధ్యతలను జిల్లా కలెక్టర్లు నిర్వహించడం సాధ్యపడదు కనక ఏదో ఒక రకమైన సంస్థలను ఏర్పాటు చేయాలన్న సూచనలు కొందరు చేశారు కూడా."

[illegible] కలవన్నారు.

మోటారు రవాణా జాతీయకరణ

తొందర తగదని శ్రీ పాటిల్ హెచ్చరిక

రాయపూర్, ఫిబ్రవరి 19—మోటారు రవాణాను జాతీయం చెయ్యడం అనేది ఒక లక్ష్యానికి మార్గమే గాని, అదే లక్ష్యం కాకూడదని నేడు అఖిలభారత మోటారు యూనియన్ కాంగ్రెస్ 10వ వార్షిక సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. కె పాటిల్ హెచ్చరించారు.

ఎంతో ఖర్చును ఎదుర్కొంటూ, మోటారు రవాణాను జాతీయం చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపడుతున్నాయని, ఆర్థిక చిక్కుల్లో ఆస్తిక విపత్తులకు దారితీయగలవని ఆయన అన్నారు.

తమ అధికారాన్ని విస్తరింప జేసుకోవాలన్న తాపత్రయం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎక్కువయిందని, ప్రైవేటు జీవితంలో నిర్బంధాలు ఎక్కువై పోయాయని ఆయన అన్నారు.

ఈ సమావేశాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పండిట్ రవిశంకర శుక్లా ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ సమావేశం జరుగుతుంది దేశం నలుమూలల నుంచీ సుమారు 500 మంది ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు.

డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్, రవాణా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, మధ్యప్రదేశ్ గవర్నర్ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగార్లు సందేశాలు పంపించారు

రాష్ట్ర ప్రభుత్వాలు ఇక మోటారు రవాణాను జాతీయం చెయ్యడం ఆపాలని, ప్రస్తుతం పనిచేస్తున్న రవాణా సర్వీసులను అనుకూలమైన సంస్థలుగా ఏర్పరచాలని ప్లానింగ్ కమిషన్ సిఫారసును అమలు పరచాలని ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

ఈ సంఘానికి శ్రీ పాటిల్ తిరిగి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

మోటారు బండ్ల చట్టాన్ని సవరించడానికి కేంద్ర ప్రభుత్వం యూడెర్ట్యుగా ఆలోచిస్తున్నదని, జాతీయం చేయబడడం ద్వారా తొలగించబడే యజమానుల క్షేమాన్ని కాపాడడం, పేద యజమానులకు నష్టపరిహారం ఇవ్వడం ముఖ్యమని శ్రీ పాటిల్ అన్నారు. ప్రజాస్వామికం ఒక్క ప్రభుత్వానికే సంబంధించింది మాత్రమే కాదన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వ విధానం స్పష్టంగా ప్రకటించబడాలని, దానివల్ల పెట్టుబడి ముమ్మరంగా విస్తరించడానికి, కొత్త ఉద్యోగావకాశాలు ఏర్పడడానికి వీలవుతుందని కార్యదర్శి శ్రీ నందన్ లాల్ పేర్కొన్నారు.

రోడ్డు రవాణా సర్వీసులలో ప్రైవేటు పెట్టుబడి 130 కోట్లు అయితే, ప్రభుత్వ పెట్టుబడి 17 కోట్లు. దేశంలో ప్రైవేటు యజమానులకు 40,000 మోటారుబస్సులుండగా, ప్రభుత్వానికి 6,000 మోటారు బస్సులున్నాయి.

ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం

కమ్యూనిస్టుపార్టీ తేవచ్చునట

కర్నూలు, ఫిబ్రవరి 21—ఈ సంవత్సరం మార్చి నెల నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు జరపలేకపోయినందుకు ప్రభుత్వాన్ని అభిశంసిస్తూ ఒక తీర్మానాన్ని కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదించవచ్చునని నేడు ఒక కమ్యూనిస్టు ప్రముఖుడు "ఆంధ్ర ప్రభ" విలేకరితో అన్నారు.

జిల్లాబోర్డులను ఒక ఏడాదిపాటు [illegible] సందర్భంలో మద్రాసు ప్రభుత్వం ఇచ్చిన హామీని ప్రస్తావిస్తూ, ఈ విషయంలో ఆంధ్ర ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం విపరీతం అని ఆయన అన్నారు.

[illegible]

బొంబాయి, ఫిబ్రవరి 20—గోవాలోని వాస్కోడాగామాలో భారత జాతీయపతాకం తిరుల దెబ్బపడినందుకు నిరసనగా, సరిహద్దు గ్రామం చార్గ్ గ్రామంలో గోవా ప్రజా పార్టీ నిరసన ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది.

ఆ పార్టీ కార్యదర్శి [illegible] వినతిచేశాడని పేర్కొన్నాడు.

"హరిజన్" పత్రిక [illegible]

అహమ్మదాబాదు, ఫిబ్రవరి [illegible] — [illegible] మహాదేవ దేశాయ్, "హరిజన్" సంపాదకుడు శ్రీ మగన్ భాయ్ దేశాయ్ "హరిజన్" [illegible] గాంధీయ సాహిత్యాన్ని ఇతోధికంగా [illegible] ప్రజలకు [illegible] చేశారు.

రేపు ప్రచురించబడనున్న "హరిజన్" పత్రిక ఆఖరి ప్రతిలో ప్రకటించిన వ్యాసంలో శ్రీ జీవన్‌జీ ఇలా పేర్కొన్నాడు:

"గాంధీయ సిద్ధాంతాల ప్రచారానికి గాంధీమహాత్మునిచే స్థాపించబడిన నవజీవన్ ట్రస్ట్ కార్యక్రమం సాఫీగా నిర్వర్తింపబడుతున్నప్పటికీ, అది తీర్చవలసిన అప్పులు 20 లక్షల రూపాయలవరకు వున్నవి. దీనిలో పది లక్షల రూపాయలు మహాదేవ్ దేశాయ్ స్మారక నిధినుంచి తీసుకున్న నగదు అప్పు ఇమిడివున్నది. ఈ సొమ్ము ట్రస్టు ముద్రణాలయం కొనడానికి, దానికొక భవనాన్ని, ట్రస్ట్ సిబ్బందికి గృహాలను నిర్మించడానికి అవసరమైంది.

"పెట్టుబడి రూపంలోవున్న ఈ ఋణం క్రమంగా తీర్చి వేయబడుతున్నది. దీనిని ఇంకా శీఘ్రంగా తీర్చడానికి ట్రస్ట్ ముద్రణాలయంలో ఇతరుల గ్రంథాలను అచ్చువేసి పెట్టిధనాన్ని సంపాదించడానికి గట్టి ప్రయత్నం జరుగుతున్నది."

"హరిజన్" పత్రికల సంపాదకుడు శ్రీ మగన్ భాయ్ దేశాయ్ ఈ సందర్భంలోనే, సాలుకు సుమారు 25 వేల రూపాయలు నష్టంవస్తున్నప్పటికీ, హిందీ, గుజరాతీ, ఇంగ్లీషు భాషలలో "హరిజన్"ను తిరిగి కొనసాగించడానికి నవజీవన్ ట్రస్ట్ ఇటీవల చేసిన నిర్ణయాన్ని ప్రజలు హర్షించగలరని తాను ఆశిస్తున్నానని తన సంపాదకీయ వ్యాసంలో పేర్కొన్నాడు.

దేశంలో ఇదివరకు ప్రదర్శించబడుతూ వచ్చినంతటి ఉత్సాహం నేడు కానరాకపోయినప్పటికీ, గాంధీమహాత్ముని సిద్ధాంతాల ప్రచారం ఇప్పుడే ఎక్కువ అవసరమని వివరించాడు.

1951 లో "హరిజన్" వారపత్రిక చందాదారులసంఖ్య 9,000 కు పడిపోయినప్పుడు కీ. శే కిశోర్‌లాల్ మష్రువాలా ఇతోధికంగా చందాదారులుగా చేరవలసిందిగా ప్రజలను విజ్ఞప్తి చేసిన ఫలితంగా వారిసంఖ్య తిరిగి 18,000 కు పెరిగింది. ఈ పత్రికలు స్వయంపోషకంగా వుండడానికి కనీసం ఇంతమంది చందాదారులైనా వుండాలి

అయితే 1954 సంవత్సరారంభం నాటికి చందాదారుల సంఖ్య తిరిగి 11,206 కు తగ్గిపోయింది. క్రిందటి సంవత్సరం ఈ పత్రికలను నడపడానికి నవజీవన్ ట్రస్ట్ సుమారు 25,000 రూపాయలు అప్పు చేయవలసి వచ్చింది.

చందా రుసుము, అడ్వర్టయిజ్‌మెంటుల రుసుము పెంచబడాలని కొందరు సూచించారుగాని, అలాగ చేస్తే ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో చందాదారుల సంఖ్య మరింతగా పడిపోవచ్చుననే భయంతో ఆ సూచన స్వీకరించబడలేదు. పైగా, తాను ప్రచురించే పత్రికలలోను, కరపత్రాలలోను, గ్రంథాలలోను అడ్వర్టయిజ్‌మెంటులు వుండరాదని నవజీవన్ ట్రస్ట్ వ్యవస్థాపక పత్రంలో విధించబడివున్నది కూడా.

మరొక ముఖ్యవిషయమేమంటే, "హరిజన్" పత్రికను గుజరాతీ భాషలో ప్రచురించి తీరాలనికూడా ఆ పత్రంలో విధించబడింది. హిందీ, ఇంగ్లీషు భాషలలో "హరిజన్" పత్రిక ప్రచురణ ఐచ్ఛికంగా విడిచి పెట్టబడింది. కాని, ఈ రెండు భాషలలోను పత్రికలు స్వయంపోషకములు కానందుననే ట్రస్ట్ ప్రధానంగా నష్టం పెట్టుకోవలసివస్తున్నది.

ఈ పత్రికల ప్రచురణ సందర్భంలో, అనేక విధములైన ధర్మకార్యాలకై ప్రజలవద్దనుంచి సేకరించబడిన గాంధిస్మారక నిధి సహాయాన్ని నవజీవన్ ట్రస్ట్ నిరాక్షేపణీయంగా కోరవచ్చునని, ఆ నిధినుంచి వడ్డీలేని పద్ధతిని నవజీవన్ ట్రస్ట్ ఋణం తీసుకుంటే గాంధేయ సాహిత్యాన్ని చౌకధరలకు అమ్మవేసే అవకాశం ఎక్కువ వుండేది [illegible] విశదపరిచారు.

ఇండియాలో గృహ నిర్మాణ పరిశోధన కేంద్రం స్థాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19—ఆగ్నేయ ఆసియా [illegible] ప్రాంతాలకు అవసరం [illegible] గృహ [illegible] ఇండియాలో [illegible] పరిశోధన [illegible] నెలకొల్పడానికి [illegible] ఐక్యరాజ్యసమితి [illegible] సమావేశం [illegible]

[illegible] తెలుస్తున్నది.

టర్కీ-పాక్ ఒడంబడిక పర్యవసానాలు—నెహ్రూ హెచ్చరిక

సంధియుక్త పాకిస్తాన్‌లో తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—టర్కీ, పాకిస్తాన్‌ల మధ్య జరగనున్న ఒడంబడిక విషయమై, కరాచీ, అంకారాలనుంచి వెలువడిన సంయుక్త ప్రకటనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది

భారత ప్రధాని పండిట్ నెహ్రూ సోమవారంనాడు పార్లమెంటులో ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చలకు జవాబు చెప్పేటప్పుడు టర్కీ-పాకిస్తాన్ పొత్తును గురించి నిర్దిష్టమైన ప్రస్తావన చేస్తారని తెలుస్తున్నది.

నిన్న అంకారా కరాచీలనుంచి ప్రకటించబడిన ప్రకటన పాఠాన్ని ఇక్కడి టర్కీ రాయబార కార్యాలయం భారత ప్రభుత్వానికి అందజేసిందని తెలుస్తున్నది. ఇంతవరకు దానిపై అధికారరీత్యా వ్యాఖ్య వెలువడలేదు. ఈ ఒడంబడిక అమెరికా-పాకిస్తాన్ రక్షణ ఒడంబడికకు నాందివంటిదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు తెలుపుతున్నారు. దీనిని కరాచీ, అంకారా, వాషింగ్టన్ లలో ప్రశంసించడం గమనార్హం. కరాచీ అంకారాలు ఇదివరకే బ్రిటన్‌కు తెలియజేశాయి కనుక బ్రిటన్‌లో ఆశ్చర్యమేమీ కలుగలేదు.

టర్కీ-పాకిస్తాన్ పొత్తు రెండు ముస్లిం దేశాల మధ్య మామూలు సంబంధంగా వుండేట్లు, ముస్లిం సమైక్యం కోసం తను తోడ్పడుతున్నట్లు అమెరికా ఎత్తులు వేస్తున్నదని ఇదివరకే భారతదేశం పసికట్టింది గనుక, నేటి ప్రకటన భారత ప్రభుత్వానికి కూడా ఆశ్చర్యం కలిగించలేదు.

పండిట్ నెహ్రూ నిన్న స్టేట్స్ కౌన్సిల్‌లో "పాకిస్తాన్, టర్కీల మధ్య ఏదో ఒక విధమైన సంబంధం కలిగే అవకాశం కలదని" ఇండియాను ఏదో రాముక్కదనే దృష్టితో మాత్రమే కాక, ఆసియాలో ఈ సంఘటనలు జరుగుతున్న విశాలదృష్టితో ఈ విషయాలు మనము చాల ఆలోచించదగినవని అన్నారు.

లాహోర్‌లో తీవ్ర నిరసన

లాహోర్, ఫిబ్రవరి 20. నేడు సాయంకాలం ప్రకటించబడిన టర్కీ-పాకిస్తాన్ సంధిపట్ల ఇక్కడ దూషణ భూషణలు బయలుదేరాయి

రాజ్యాంగ నిర్మాణసభ సభ్యుడు మిస్టర్ నాజిర్ అహమద్ ఈ ఒడంబడిక పట్ల ముస్లిం దేశాలు ప్రకటించే అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యమివ్వాలని, పాకిస్తాన్ తను ఏ రాజ్యకూటంలోను చేరే ముందు తీసుకోరాదని అన్నాడు.

పాకిస్తాన్ పంజాబ్ అసెంబ్లీ సభ్యుడు మిస్టర్ సి. ఇ గిబ్బన్స్ పాకిస్తాన్ ఏ రాజ్యకూటంలోను చేరరాదని అన్నాడు సాంఘిక, ఆర్థిక, రాజకీయ విషయాలలో ఎంతో పునర్నిర్మాణం చేయవలసిన పాకిస్తాన్ స్వదేశంలో శాంతి లేకపోయినా, ఏదో మిథ్యా శాంతిరక్షణకోసం ఆంగ్లో-అమెరికా ముఠా చేస్తున్న కూటంలో పడి ఒక దేశంతో పొత్తు పెట్టుకోవలసిన అవసరం ఏమిటో తెలీదని గిబ్బన్స్ అన్నాడు.

ఈ ఒడంబడిక పాకిస్తాన్ను ముస్లిం దేశాలనుంచి వేరు చేసే ప్రమాదం కలదని స్థానిక ఉరుదూ దిన పత్రిక 'ఇమ్రోజ్' సంపాదకీయం వ్రాసింది.

"టర్కీ అమెరికా సామ్రాజ్యవాదులతో చేతులు కలిపి ఇజ్రాయిల్‌ను గుర్తించడంతో అరబ్ దేశాలలోను, ముఖ్యంగా మధ్యప్రాచ్య దేశాలలోను పరపతిని కోల్పోయింది." అని ఆ పత్రిక విమర్శించింది.

ముస్లిం దేశాలకు అమెరికా ఆయుధ సహాయాన్ని అరబ్ దేశాలు—ముఖ్యంగా ఈజిప్టు, సాదీ అరేబియా, ఇరాక్ ప్రతిఘటిస్తున్నవని కూడా ఈ పత్రిక వ్రాసింది.

జఫ్రుల్లా అభిప్రాయం

కరాచీ, ఫిబ్రవరి 20—పాకిస్తాన్ విదేశాంగమంత్రి మిస్టర్ జఫ్రుల్లాఖాన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక వల్ల శాంతి రక్షణ నెలకొల్పే అవకాశాలు కలవన్నాడు. [illegible]

అమెరికా మిలిటరీ మిషన్ [illegible] పాకిస్తాన్‌కు వస్తుందా? అని ప్రశ్నించగా, [illegible] అన్నాడు.

ఈజిప్టు రాయబారి ఖండన

కరాచీ, ఫిబ్రవరి 20—పాకిస్తాన్-అమెరికా మిలిటరీ ఒడంబడికను అరబ్ దేశాలు ప్రతిఘటించాలని జనరల్ నజీబ్ ప్రకటించినట్లు వెలువడిన వార్తలు నిరాధారమైనవని, పాకిస్తాన్‌లో ఈజిప్టు రాయబారి మిస్టర్ అబ్దుల్ వాహబ్ ఆజం నేడు స్థానిక పత్రికా ప్రతినిధులతో అన్నాడు

తాను చెప్పింది పత్రికలు విరుద్ధంగా ప్రకటించినట్లు జనరల్ నజీబ్ అన్నాడని ఆయన వివరించాడు

[illegible] 1,000 [illegible] మద్రాసును బయలుదేరాయి.

కొరియా సైన్యం

(1 వ పేజీ తరువాయి)

[illegible] ఏర్పాట్లు చేయబడగలవని తెలుస్తున్నది. నాందెంగా ఎంతో సంతోషంగా వున్నారు. ఓడలోనుంచి దిగగానే వీరికి భారతీయ ఆస్పత్రి సంఘంవారు తేనీరు ఇచ్చారు. రెడ్‌క్రాస్ సంస్థవారు బహుమతులు ఇచ్చారు. తరువాత వీరు పోర్టు సమీపంలో నిర్మించబడిన శిబిరాలలోనికి తీసుకు వెళ్ళబడ్డారు. తరువాత వీరిని ఢిల్లీకి తీసుకువెళ్ళి, అక్కడ భావి కార్యక్రమాన్ని నిర్ణయించగలరని తెలుస్తున్నది. వీరు కొత్త లేకుండా భారతీయ సైనికులతో స్వేచ్ఛగా కలిసి మెలిసి తిరుగుతున్నారు. వీరు హిందీని నేర్చుకుంటున్నారు. కొందరికి మాట్లాడగలిగినంత [illegible] చాలామందికి అర్థం అవుతుంది

కొరియాలో తాము అనేకమంది విదేశీయులకు భారతీయ వంటకాలను వండడం ఎలాగో నేర్పామని తటస్థ రాజ్యాల కమిషన్ కేటరింగ్ ఆఫీసర్ కెప్టెన్ జె. పి వర్మ విలేకరులకు తెలియపరిచారు. అక్కడివారు అందరూ ఈ వంటకాలను తెగ మెచ్చుకున్నారట.

అమెరికన్ అసదుసైన్యం సేనాని జనరల్ హైలర్ కూడా వీటిని ఎంతో మెచ్చుకున్నాడట.

భారతీయ రక్షక సైన్యం కొలి బృందం నిరుడు ఆగస్టు 19 వ తేదీన బొంబాయి నుంచి కొరియాకు బయలుదేరి వెళ్ళిన సంగతి పాఠకులకు విదితమే. నేటి నౌకలో తటస్థరాజ్యాల కమిషన్ ఆఫీసర్లు 25 మంది కూడా వచ్చారు

భారత రక్షక సైన్యం దక్షిణ కొరియా మీదుగా ప్రయాణం చేసేటప్పుడు ఎట్టి దుస్సంఘటనలూ జరుగలేదని తెలుస్తున్నది. [illegible] రైలు ఆగినచోట్లల్లా సమితి సైనికదళాల కాపలా, బందోబస్తు గట్టిగా జరిగింది. [illegible] ఎక్కడా కనబడలేదని సైనికులన్నారు.

ఈ [illegible] సింగపూర్‌లో ఉండడానికి ఇష్టపడలేదని అన్నారు

[illegible] "హిత బోధ" కార్యక్రమం సాగించడానికి [illegible] ఏర్పాట్లు సాగించబడ్డాయని [illegible] అన్నారు. ఈ హితబోధ కార్యక్రమం అంతా స్వచ్ఛందంగా, ఎట్టి నిర్బంధాలు లేకుండా జరిగిందని అన్నారు. మొత్తం 32 హితబోధ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు.

మద్రాసు గవర్నర్, లెజిస్లేటివ్ కౌన్సిల్ చెయిర్మన్, చీఫ్ జస్టిస్ రాజమన్నారు, మద్రాసు మేయర్, మంత్రులు, మేజర్ జనరల్ కటోక్ చీఫ్ సెక్రటరీ ప్రముఖ ఉన్నతోద్యోగులు ప్రముఖులు వారికి స్వాగత మివ్వడానికి చిన్నపురి రేవువద్దకు వచ్చారు.

గవర్నర్ రాగానే ఆయనకు మేజర్ జనరల్ కటోక్ స్వాగతమిచ్చారు.

గవర్నర్‌కు బ్రిగేడియర్ గురుబక్ష్ సింగ్, కర్నల్ బైర్ లెఫ్టినెంట్ తీరాస్, లెఫ్టినెంట్ కర్నల్ నాయర్ ప్రభృతి కొరియానుంచి వచ్చిన సైనికాధికారులు పరిచయం చేయబడ్డారు.

భారత సైనికుల కృషిని ప్రశంసిస్తూ గవర్నర్ శ్రీప్రకాశ హిందీలో ప్రసంగించారు.

అనంతరం మేజర్ జనరల్ కటోక్ ఇండియా సర్వసేనాని పంపిన స్వాగత సందేశాన్ని చదివి వినిపించారు తిమ్మయ్య మెచ్చుకుంటూ, సర్వసేనాని పంపిన సందేశాన్ని శ్రద్ధగా ఆలకించిన ఈ సైనికులు హర్షధ్వానాలు చేశారు.

తాజావార్తలు

కర్నూలు, ఫిబ్రవరి 21—ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించిన మద్యనిషేధ విధానంలో నాటుసారాయిల వద్ద వున్న నిల్వలలో [illegible] 40 [illegible] ప్రభుత్వానికి ఇవ్వాలనే నిబంధన విషయంలో పునఃపరిశీలన జరుగుతున్నది. రెవిన్యూమంత్రి శ్రీ కోటిరెడ్డిగారు నేడు ఈ విషయమై అధికారులతో సమాలోచనలు జరుపుతున్నారు.

కొత్త జిల్లాలు

(1 వ పేజీ తరువాయి)

ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ, ఆహారధాన్యాల ఉత్పత్తికి మెంటు గరిష్ఠ పరిమాణాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కరువు ప్రాంతాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కూడా ఆయన కోరారు.

బంజరుభూముల కేటాయింపు

కలెక్టర్ల సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు ఉపసంహరిస్తూ, బంజరు భూములను భూములు లేని బీదలకు కేటాయింపు జరగాలని, గుంటూరు జిల్లా రెంటపాళ్ల ప్రాంతంలో ఆక్రమించుకొన్న బంజరు భూములకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని సూచించారు.

నిన్న ముఖ్యమంత్రి చేసిన విందుతో సమాప్తమైన రెండు రోజుల ఈ కలెక్టర్ల సమావేశం అన్ని దృక్పథాలనుంచీ ఘనవిజయమని భావించబడుతున్నది. సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ఈ కలెక్టర్లకు ఇతర సివిల్ ఉద్యోగులకు రాజధానిలో రవాణా సున్నగు ఏర్పాట్లు అద్భుతంగా చేయబడ్డాయి.

నూతన రాష్ట్ర నిర్మాణం తర్వాత తొలిసారిగా జరిగిన ఈ సమావేశంలో మంత్రులు, జిల్లాల ప్రధాన కార్యాలయాల ప్రధానోద్యోగులు మద్యనిషేధం, భూములు లేనివారికి భూముల కేటాయింపు, జిల్లా బోర్డుల స్థానే నెలకొల్పే సిబ్బంది ఏర్పాటు తెలుగులో ప్రభుత్వ వ్యవహారం, కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమ నిర్వహణ, ఆహార విధానం, పరిపాలన నిర్వహణకోసం జిల్లాల పునర్విభజన మున్నగు విషయాలపై పరస్పరం అభిప్రాయాలు స్వేచ్ఛగా తెలుపుకొనడానికి అవకాశం కలిగింది

పిమ్మట బ్రిటిష్ నౌకా కెప్టెన్ హేన్స్, హెచ్. టివాక్స్ గవర్నరుకు పరిచయం చేయబడ్డారు.

ప్రధాని నెహ్రూ సందేశం

కొరియా తమ కర్తవ్యాన్ని అద్భుతంగా నెరవేర్చి, భారతదేశ గౌరవాన్ని ఇనుమడింప చేసినందుకు భారత రక్షక సైన్యం సభ్యులను ప్రశంసిస్తూ ప్రధాని నెహ్రూ ఒక స్వాగత సందేశం పంపించారు.

(6 వ పేజీ తరువాయి)

నుండి ధనం సేకరించడమే కాక, వలంటీర్లనుకూడ చెయ్యవలసి వుంటుందన్నారు.

ప్రధాన సమస్య

అధ్యక్షత వహించిన మేయర్ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు తమ ప్రసంగంలో పౌరహక్కులను చర్చించడానికి, స్థానిక సంస్థలకు తగిన నియమ నిబంధనలను సిద్ధపరచడానికి ఈ మహాసభ ఏర్పాటుచేయబడిందన్నారు. స్థానిక సంస్థలకు అపాయం వచ్చే మార్గాలు—పన్నులు, ప్రభుత్వం సబ్సిడీ—ఇవి రెండే. ప్రజలు కష్టంలేక ఎంత పన్ను చెల్లించగలరో నేనే జాగ్రత్తగా పరిశీలించవలసి వుందని అన్నారు.

శీఘ్రముగను, పూర్తిగను వ్యాధిని
తగ్గించును

దేశీయ, విదేశీయములకు సంబంధించిన మంచి గుణములను కలిగియుండుటయే గాక చాల చవుకగా కూడ నుండును.

ఇతర మందులవలన ప్రయోజనము కన్పించని అనేక వేల మంది ఉబ్బసపు వ్యాధి గ్రస్తులు "రెకొల్విన్" వలన సునాయాసముగ గాలిని పీల్చుకొనగలుగు చున్నారు

నైర్సులు దీనిని వాడుదురు • చాల మంది వైద్యులు దీనిని సిఫారసు చేయుదురు.

స్టాండర్డు ఫార్మసిటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా వారిచే తయారుచేయబడిన వస్తువు.

జర్మనీ సమస్యపై లేబర్‌పార్టీ వైఖరి

పునఃపరిశీలన జరుగుతున్నదట

లండన్, ఫిబ్రవరి 20 — జర్మనీ సమస్య పైన, యూరప్ రక్షణ ఒడంబడికపైన బ్రిటిష్ లేబర్ పార్టీ తన వైఖరి పునః పరిశీలించుకొంటున్నట్లు నేడు ప్రకటించింది.

బెర్లిన్ సమావేశం వైఫల్యం పొందడంతో బ్రిటన్ యూరప్ రక్షణ ఒడంబడికలో పూర్తిగా పాల్గొనడం అవసరమని పార్లమెంటులోని లేబర్ సభ్యులు పెక్కుమంది సూచిస్తున్నారు.

పార్లమెంటులోని లేబర్ పార్టీ సభ్యులలో వామపక్ష తీవ్రవాదులు జర్మనీ ఆయుధ పునస్థాపనను యిప్పటికీ వ్యతిరేకిస్తున్నారు. బెర్లిన్ సభపై జరిగే చర్చలో నిరు మొలటాఫ్ ప్రణాళికపట్ల సమాధానం పూర్తి వైఖరి వహించలేదని మిస్టర్ ఈడెన్‌ను నెపపెట్టవచ్చు.

జర్మనీలో నిర్నిబంధంగా ఎన్నికలు జరగాలని, సమైక్య జర్మనీ ఆయుధ పునస్థాపనకు అవకాశం వుండరాదని వాదించే జర్మన్ సోషలిస్టు నాయకుడు ఒలెన్‌హౌర్ వాదాన్ని బలపరిచే లేబర్ సభ్యులు కొందరున్నారు.

పశ్చిమ బెర్లిన్‌కు రష్యన్ సైనికోద్యోగి పరారీ

బెర్లిన్, ఫిబ్రవరి 20 — సోవియట్ సైన్యానికి చెందిన ఒక లెఫ్టినెంట్ నేడు తూర్పు బెర్లిన్ నుంచి పారిపోయివచ్చి తనకు ఆశ్రయం యివ్వవలసిందని కోరాడు. ఇతనితోకూడా వచ్చిన ఒక 19 ఏళ్ళ ప్రైవేట్ తిరుమనస్సు మార్చుకొని తూర్పు బెర్లిన్‌లో తన యూనిట్‌కు పంపివేయవలసిందని కోరాడు.

ఈయన జర్మన్ మిత్రురాలితో ఈ ప్రయాణం విషయమై కొంతకాలంగా చర్చిస్తూనే వున్నాడట.

వీరిద్దరూ ఆయుధాలతో సహా రైలులో పశ్చిమ బెర్లిన్‌కు వచ్చారు.

కొరియా విభజనకే జెనీవాసభ నిర్ణయం అత్యంత సంభవమట

బెర్లిన్, ఫిబ్రవరి 19 — అగ్రరాజ్య చతుష్టయం విదేశాంగ మంత్రులు బెర్లిన్ చర్చలలో సాధించిన ఏకైక ప్రధాన విజయమైన జెనీవా సభ జర్మనీలో వలెనే కొరియా విభజనకు దారితీయవచ్చునని పాశ్చాత్య రాజ్యాల రాజకీయవర్గాలవారు నేటిరాత్రి అన్నారు.

అయితే కొరియాను బలప్రయోగంచేతనైనా ఏకైక్యం చెయ్యడానికి దక్షిణ కొరియా అధ్యక్షుడు డాక్టర్ సింగ్మన్‌రీ చెదిరిస్తుండడంవల్ల యూరప్‌లో అగ్రరాజ్యాలు స్థాపించిన విధంగా గాక అక్కడ శాంతిస్థాపన అంచెలంచెలుగా కాక కలంగా వుండవచ్చునని భావించబడుతున్నది.

కొరియా సమస్యపై అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల చర్చల్లోనే జెనీవాలో ఆసియా సమస్యలపై సమావేశం ప్రారంభం కావచ్చునని, సమాలోచనలు కొన్నాళ్ళపాటు జరిగినప్పటికీ, విదేశాంగ మంత్రులు మొదటి రెండు వారాలకంటె ఎక్కువకాలం వుండకపోవచ్చునని భావించబడుతున్నది.

కొరియా సమైక్యసాధనకు ప్రయత్నించడానికిముందు తొలి చర్యగా అన్ని పార్టీలు పాల్గొనడానికి అవకాశమిస్తూ నిర్నిబంధమైన ఎన్నికలు జరిపించాలనే సమితి ప్రతినిధులు పట్టుపట్టవచ్చునని అనుకొంటున్నారు.

ఈ పరిస్థితి, ఇంచుమించుగా జర్మనీ పరిస్థితి వంటిదిగానే వున్నప్పటికీ, అక్కడి కంటె కొరియాలో పరిస్థితి మిత్రరాజ్య సమితికి క్లిష్టం చెయ్యదగు అంశం ఒకటి అదనంగా వుంది. అది డాక్టర్ సింగ్మన్‌రీ మొత్తం కొరియాలో ఎన్నికలు జరగడానికి నిరాకరించడం, ఇంతవరకు దక్షిణ కొరియన్ పార్లమెంటుకు ఉత్తర కొరియా ప్రతినిధుల ఎన్నికను గురించే ఆయన ప్రస్తావిస్తూ వచ్చాడు.

జెనీవా సమావేశంలో ఏ సందర్భంలో ఇండో-చైనాలో యుద్ధ విరమణ సమస్యపై చర్చ ప్రారంభం కాగలదో ఇంకా తెలియడం లేదు.

ఇండో-చైనా సమస్యపై చర్చలలో ఏ రాజ్యాలు పాల్గొనేది ఇంకా నిర్ణయం కాలేదు.

అయితే ఇండో-చైనా యుద్ధవిరమణ సమస్యపై జరిగే చర్చలలో అగ్రరాజ్య పంచకంతోపాటు లావోస్, కంబోడియా, వియత్‌నాము, డాక్టర్ హోచిమిన్ స్థాపించిన వియత్‌మిన్ పాల్గొనవలసి వుంది.

బర్మా, థాయ్‌లెండ్ల ప్రతినిధులను గాని, యితర పరిసర రాజ్యాల ప్రతినిధులను గాని ఆహ్వానించడం విషయమై యింకా ఏ నిర్ణయం జరగలేదు.

ఇండో-చైనాపై ఏ చర్చలైనా జరగడానికి పూర్వం వియత్‌మిన్‌కు ఫ్రాన్సు సహాయం నిలిపివేయబడాలన్న ఫ్రాన్సు తొలి సూచన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల తీర్మానంలో చేర్చడం జరగలేదు. ఏదైనప్పటికీ ఇండో-చైనా యుద్ధవిరమణ సాధన సంభవం కావచ్చునని ఫ్రాన్సు విశ్వసిస్తున్నది.

ఇండో-చైనా సమస్యను జెనీవాలో చర్చించడానికి విదేశాంగ మంత్రులు అంగీకరించడమే బెర్లిన్ సభ ప్రధాన విజయమని అన్ని రాజకీయపక్షాల నాయకులు భావిస్తున్నారు.

మొలటాఫ్ తీవ్రంగా విమర్శించిన యూరప్ రక్షణ ఒడంబడికను ధ్రువీకరించే, ఇండో-చైనాలో యుద్ధవిరమణకు కమ్యూనిస్టులు ఎప్పటికీ అంగీకరించరనే ఫ్రాన్సు భావిస్తున్నది.

జెనీవా సమావేశంలో కెనడా కూడా పాల్గొంటుందట. కొరియా శాంతి సభకు ఇండియాను కూడా ఆహ్వానించాలని కెనడా మిత్రరాజ్య సమితి సమావేశంలో వెనుక సూచించినప్పటికీ యిప్పటికీ జెనీవా సభకు ఇండియా ఆహ్వానించబడలేదు.

ఇండో-చైనాలో యుద్ధ విరమణ అవకాశాలు

బెర్లిన్ సభ నిర్ణయంపై పారిస్ వర్గాల ఆశాభావం

పారిస్, ఫిబ్రవరి 20 — ఇండో-చైనాలో ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం త్వరలో విరమించబడవచ్చునని నేడిక్కడ అన్ని రాజకీయ వర్గాలు చెందినవారు కూడా ఆశాభావం వెల్లడిస్తున్నారు.

జెనీవాలో వచ్చే ఏప్రిల్‌లో జరిగే సమావేశంలో ఇండో-చైనాలో శాంతి స్థాపనను గురించి చర్చించడానికి నిర్ణయించడమే బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సభ సాధించిన ఘన విజయమని వీరు వివరిస్తున్నారు.

ఈ నిర్ణయం జరగడానికి చాలవరకు ఫ్రెంచి విదేశాంగ మంత్రి బిడాల్టే కారకుడని వీరు అంటున్నారు. ముఖ్యంగా బిడాల్ట్ "బెర్లిన్ విజేత" అని 'పారిస్ ప్రెస్' అనే స్వతంత్ర పత్రిక నేడు వర్ణించింది.

ఫార్మోజా ప్రాతికూల్యం

న్యూయార్క్, ఫిబ్రవరి 19 — వచ్చే ఏప్రిల్‌లో ఆసియా సమస్యలపై జెనీవాలో జరిగే సమావేశం తమ ప్రయోజనాలకు వ్యతిరేకంగా చేయగల ఎట్టి నిర్ణయాలను తాము గుర్తించబోమని నేడు మిత్రరాజ్యసమితిలోని చైనీస్ నేషనలిస్టు ప్రతినిధివర్గ సభ్యులు స్పష్టం చేశారు.

మిత్రరాజ్య సమితితో సంప్రతించకుండా జెనీవాలో సమావేశం జరపడానికి బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు చేసిన నిర్ణయాన్ని విదేశాంగ మంత్రులు విడిగా ఉల్లంఘించినట్లు చైనీస్ నేషనలిస్టు విదేశాంగమంత్రి మిస్టర్ జార్జియే ఫార్మోజాలో చేసిన ప్రకటనను

పశ్చిమ యూరప్ రక్షణకృషి

సడలించబోమని పాశ్చాత్య విదేశమంత్రుల ప్రకటన

లండన్, ఫిబ్రవరి 20 — పశ్చిమయూరప్ రక్షణకు తాము చెయ్యదలచిన ఎంతమాత్రం సడలించబోమని బ్రిటన్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగ మంత్రులు అంగీకరించిన ఒక ప్రకటన నేడు యిక్కడ జారీ అయింది.

యూరప్ రక్షణకు సంబంధించి మొలటాఫ్ చేసిన ప్రతిపాదన ఫలితంగా పాశ్చాత్యరాజ్యాలు పశ్చిమ యూరప్ రక్షణకు చేస్తూ వచ్చిన రక్షణ ఏర్పాట్లను సడలించుకోవాలని వుంటుందని, సోవియట్ కూటమిలోని రక్షణలు మాత్రం యధాపూర్వంగా చెక్కు చెదరకుండా వుంటాయని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

అన్నాంలో ఒక ఫ్రెంచి స్థావరం పతనం

సైగాన్, ఫిబ్రవరి 19 — మధ్యఅన్నాంలోని ఫెయిఫూకు ఉత్తరంగా 15 మైళ్ళ దూరంలో డాక్‌హోవన్ వద్దగల ఫ్రెంచి స్థావరాన్ని నేడు వియత్‌మిన్ సేనలు ఆక్రమించుకున్నవి.

ఈ సందర్భంలో ఉభయపక్షాలమధ్య కొన్ని గంటలసేపు భీకర యుద్ధం జరిగింది.

ఈజిప్టులో ఉక్కు కర్మాగారం స్థాపన

జర్మన్ నిపుణుల సంస్థతో ఒడంబడిక

కైరో, ఫిబ్రవరి 19 — ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి ఒక జర్మన్ సంస్థతో ఈజిప్ట్ ప్రభుత్వం నేడు ఒక ఒడంబడికను కుదుర్చుకోవడంతో ఈజిప్టులో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైందని చెప్పవచ్చు.

ఎగువ ఈజిప్టులో ఆస్వాన్‌ దగ్గర ఇనుపగనుల సమీపంలో ఈ ఫ్యాక్టరీ నిర్మించబడనున్నది. ఇందుకోసం 150 లక్షల ఈజిప్షియన్ పౌనులు ఖర్చుపెట్టబడగలవు.

ఈ ఫ్యాక్టరీని నాలుగు సంవత్సరాలలో పూర్తిగా నిర్మించడానికి జర్మన్ 'డెమాగ్' కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోబడింది. ఇది ఏటా 10,000 టన్నుల రైలు పట్టాలు, 75,000 టన్నుల ప్లేట్లు, 5,000 టన్నుల బరువైన ఉక్కు రేకులు, 35,000 టన్నుల మాడియం రేకులు, 15,000 టన్నుల రేకులు ఉత్పత్తి చేయగలదట.

ఇందువల్ల ఈజిప్టుకు ఏటా కోటి పౌనుల విదేశీ ద్రవ్యం కలసి రాగలదట.

ఈజిప్టులో ఇప్పుడు ఆస్వాన్ డామ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రణాళిక చురుకుగా అమలుజరుగుతున్నది. ఆస్వాన్‌లోనే ఏడాదికి 35,00,000 టన్నుల ఎరువులనిచ్చే పుల ఉత్పత్తికై ఒక ఫ్యాక్టరీ నిర్మాణానికి ఒడంబడిక కుదిరింది.

కాగితం ఫ్యాక్టరీ నిర్మాణానికి కూడా పథకాలు వేయబడ్డాయి.

1953 నుంచి 1956 వరకు 3,00,000 ఫెడాను బంజరు సాగుకు ప్రణాళికలు తయారుచేయబడ్డాయి.

400 మైళ్ళ రోడ్లను మరమ్మతు చేయడానికి, 200 మైళ్ళరోడ్లను కొత్తగా నిర్మించడానికి ప్రణాళికలు తయారుచేయబడ్డాయి.

ఎగుమతి దిగుమతులపై నిషేధాలను తొలగించాలని కూడా ఈజిప్టియన్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఫరూక్ సేకరించిన పోస్టు బిళ్లల వేలం

1,35,675 పౌనులు లభించినవట

కైరో, ఫిబ్రవరి 18 — ఈజిప్టు మాజీ రాజు ఫరూక్ సేకరించిన పాతపోస్టు బిళ్ళలు నేడిక్కడ వేలం వేయగా 1,35,675 ఈజిప్టియన్ పౌనులు వచ్చింది.

ఈ వేలంలో అనేక దేశాలవారు పాల్గొన్నారు. వేలంవల్ల వచ్చిన ధనం ఈజిప్షియన్ ప్రభుత్వానికి జమకట్టబడుతుంది.

భారత సైనికుల రక్షణకు సమితి బందోబస్తు

ఇచోన్ (కొరియా), ఫిబ్రవరి 20 — దక్షిణ కొరియన్ నాయకులు తిరిగి భారతీయులను బెదిరిస్తూ ప్రకటనలు చేసినందున, నేడు రిప్రేస్వేకృతి మండలంనుంచి ఇక్కడకు భారత రక్షక సైనిక సభ్యుల తరలింపు సందర్భంలో వారి రక్షణకు సమితి సైనికాధికారులు మరింత గట్టి బందోబస్తు చేశారు.

స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి ఇక్కడకు వస్తున్న భారత సైనికుల ప్రయాణం చేసే రాజమార్గం పొడుగునా అదనంగా సైనికదళాలు కాపలా వుంచబడ్డాయి.

నేడిక్కడ సుమారు 1,300 మంది భారత సైనికులు ఎట్టి సంఘటనలేకుండా "జనరల్ పాల్" అనే నౌకలో ఎక్కారు. ఈ నౌక నేటి మధ్యాహ్నం ఇక్కడ నుంచి మద్రాసుకు బయలుదేరుతుంది.

ఢిల్లీలో దుమ్ము దుమారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 — ఇండియా రాజధాని నగరం ఢిల్లీలో నేటి తెల్లవారుఝామునుంచి గాలి దుమారం కొట్టుకూ వుండడంవల్ల బయలుదేరవలసిన విమానాలు అన్నీ నిలిపివేయబడినవి. విమానాలు ఒక్కటీ వేళకు బయలుదేరలేదు. అయితే, ఢిల్లీనుంచి బయలుదేరి బొంబాయిమీదుగా లండన్ వెళ్ళవలసిన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ వారి విమానం మాత్రం మామూలుగానే బయలుదేరి వెళ్ళింది.

కీన్యాలో ఇండియా వ్యతిరేక ప్రచారం

స్వప్రయోజనపరులే కారకులట

మాజీ హైకమిషనర్ శ్రీ పంత్ ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 20 — కీన్యా యూరోపియనులలో కొందరు, కొన్ని పత్రికలు ఇండియాకు వ్యతిరేకంగా ప్రచారం కొనసాగించడానికి కారణం పూర్తిగా స్పష్టపడుతూనే వున్నదని తూర్పు, మధ్య ఆఫ్రికాలలో ఇండియా హైకమిషనర్‌గా పనిచేసి ఇండియాకు తిరిగివచ్చిన శ్రీ అప్పా బి. పంత్ నేడు అన్నారు.

ఆఫ్రికనులకు, భారతీయులకు మధ్య పెరిగి పెంపొందుతున్న స్నేహం మూలంగా తమ ఆధిక్యానికి ప్రమాదం సంభవించవచ్చునని కీన్యాలోని కొందరు స్వప్రయోజనపరులు భయపడుతున్నారని ఆయన అన్నారు.

తూర్పు, మధ్య ఆఫ్రికాలలో ఒక నూతన సాంఘిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థ నెలకొనడంలో సాయపడడమే ఇండియా పక్షతి విధానమని, ఈ సంగతిని తూర్పు, మధ్య ఆఫ్రికాలలోని ప్రభుత్వాలు గ్రహించకపోలేదని ఆయన అన్నారు.

శ్రీ పంత్ న్యూఢిల్లీకి మంగళవారం నాడు బయలుదేరి వెళుతున్నారు.

వెళ్ళి తిరిగి వచ్చిన బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం కీన్యా కార్యవర్గాన్ని మరికొందరు ఆఫ్రికనులను అసియనులను చేర్చుకొనడం ద్వారా బలపరచాలని సూచించినట్లు నేడు తెలియవచ్చుచున్నది.

కీన్యా కార్యవర్గంలో మరికొందరు ఆసియనులు

బ్రిటిష్ పార్లమెంటు ప్రతినిధుల సూచన

లండన్, ఫిబ్రవరి 20 — కీన్యాలో మావ్. మావ్ ఉద్యోగ్యము పరిస్థితిని పరిశీలించడంకోసం ఇటీవల అక్కడకు

కార్యవర్గంలో ప్రస్తుతం గవర్నర్ సర్ ఎవెలిన్ బేరింగ్ (అధ్యక్షుడు) కాక 13 మంది సభ్యులుంటారు. వీరిలో ఎనిమిదుగురు ప్రభుత్వోద్యోగులు కీన్యా డిప్యూటీ గవర్నర్ ఒక సభ్యుడు, నలుగురు అనధికార సభ్యులు.

ఈ నలుగురిలోను యిద్దరు యూరోపియనులు. మిగిలిన యిద్దరిలోను ఒకరు ఆఫ్రికను, ఒకరు ఆసియను.

మావ్-మావ్ ఉద్యమాన్ని పూర్తిగా నిర్మూలించాలని, అయితే ఆఫ్రికనుల న్యాయసమ్మతములైన జాతీయ వాంఛలను నెరవేర్చాలని, పోలీసు బలాన్ని అభివృద్ధి చెయ్యవలసియున్నదని సైనిక శాసనాన్ని అమలు జరపరాదని పార్లమెంటరీ ప్రతినిధులు అన్నారు.

ఈ పత్రికలు కీన్యా పత్రికా ప్రతినిధి పత్రికలకు పంపిస్తున్నారు కూడా.

దక్షిణకొరియా విమర్శ

సోల్, ఫిబ్రవరి 20 — జెనీవాలో కొరియా శాంతి సమావేశాన్ని జరపడానికి బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయం చేసిన నిర్ణయం, దక్షిణ కొరియాపై తిరిగి పెద్దపెట్టున దండయాత్ర జరపడం కంటెకూడా పెద్దపెట్టున యుద్ధవిరమణ ఒడంబడికను నిమాత్రం కలిగించినవి కాగలదని తీవ్రంగా విమర్శిస్తూ దక్షిణ కొరియన్ విదేశాంగమంత్రి మిస్టర్ ప్యున్‌ యంగ్ టాయ్ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

జెనీవా సమావేశం విషయమై తనతో ముందుగా సంప్రతించకుండానే అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు నిర్ణయం చేయడం మిక్కిలి అన్యాయమని ఆయన పేర్కొన్నారు.

జెనీవాసభకు తన ప్రతినిధులను పంపడం విషయమై దక్షిణ కొరియా ఇంకా ఎట్టి నిర్ణయం చేసుకోలేదని, పరిస్థితి తమకు అనుకూలంగా మారగల పక్షంలో తాము అగ్రరాజ్యవిదేశాంగమంత్రుల నిర్ణయాన్ని అనుమోదించవచ్చునని ఆయన వివరించారు.

బెర్లిన్ నిర్ణయంపై ఇండియా హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 — కొరియా రాజకీయ సభను ఏప్రిల్ 26 వ తేదీన జెనీవాలో జరిపించడానికి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు చేసిన నిర్ణయంపట్ల ఇండియా ప్రభుత్వం హర్షం వెలిబుచ్చింది.

ఈ చర్చలలో కొరియా సమస్య త్వరితంగా పరిష్కారమై శాంతి ఏర్పడగలదని తాము విశ్వసిస్తున్నామని కూడా ఇండియా ప్రభుత్వం అన్నది.

తొమ్మండుగురు మౌ మౌ జాతివారికి ఉరిశిక్ష

నైరోబి, ఫిబ్రవరి 20 — మావ్-మావ్ ప్రమాణాన్ని స్వీకరించ నిరాకరించినందునే కారణాన ఒక క్రైస్తవ మెషినరీ హత్యచేసినందుకు తొమ్మండుగురు మౌమౌ తెగవారు నేడు ఉరితీయబడ్డారు.

"టైమ్స్" పత్రిక విమర్శ

తను చర్యలను సమర్థించుకొనేందుకే బ్రిటన్ కీన్యాలో మావ్-మావ్ ఉద్యమం తలెత్తిందని భయోత్పాతం కలిగిస్తున్నదని సోవియట్ ట్రేడ్ యూనియన్ పత్రిక "ట్రడ్" నేడు ప్రకటించింది.

ఒక విధంగా కీన్యాలో నాయుడు పరిస్థితులు ఎప్పటి వున్నవని ఈ పత్రిక అన్నది.

కీన్యా బ్రిటిష్ పోలీస్ ప్రధానాధికారి

లండన్, ఫిబ్రవరి 19 — ఇటీవల మలయాలో దౌర్జన్యవాదులను మట్టు పెట్టడానికి బ్రిటన్ తీసుకున్న చర్యలను పర్యవేక్షించగా కృషిచేసిన బ్రిటిష్ పోలీసు ప్రధానోద్యోగి కల్నల్ ఆర్థర్ యంగ్ ఇప్పుడు కీన్యాకు పంపించబడినట్లు తెలుస్తున్నది.

ఈయన తాత్కాలికంగా అక్కడ పోలీసు కమీషనర్‌గా పని చేయగలడని తెలుస్తున్నది.

ఈయన వయస్సు ఇప్పుడు 46 సంవత్సరాల ఆయువు పాలు.

జెనీవా, ఫిబ్రవరి 20 — కొన్ని తరాల విస్మృతులపై దీనివంతి మంకాలను పెంచే విషయమై రాయాబారాలు జరపడానికి అనుమతించిన ఫలితంగా ఇండియా చేసిన విజ్ఞప్తిని అంతర్జాతీయ వాణిజ్య సుంకాల ఒడంబడిక సంఘం నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఇండియాకు వారికి ఆగామి నిత్యవులను ఎగుమతి చేసే దేశాలను ఈ విషయంలో యింకా నిర్ణయం కాలేదని తెలుస్తున్నది.

ఉత్తర మలయాలో కొన్ని నిర్బంధాల రద్దు

జనరల్ టెంప్లర్ ఉత్తరువు

సింగపూర్, ఫిబ్రవరి 20 — ఉత్తర మలయాలోని పెర్లిస్, కేడా రాష్ట్రాలలో అమలు సంవత్సరాలుగా అమలుంగల అత్యవసర నిర్బంధాలను అక్కడ బ్రిటిష్ హైకమిషనర్ జనరల్ సర్ జెరాల్డ్ టెంప్లర్ నేడు చాలమట్టుకు తొలగించారు.

ఈ ఉత్తరువుల ఫలితంగా రెండు రాష్ట్రాలలోనూ ప్రజలు ఆహారధాన్యాలను నిలవ చేసుకోవడానికి వీలులేకుండా ఈ ఉత్తరువులు చెయ్యబడినాయి. కర్ఫ్యూ కూడా అమలు జరపబడింది.

కాశ్మీర్ లెజిస్లేచర్ రాయబారవర్గం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 — మొన్న ఇక్కడికి వచ్చిన 32 మంది సభ్యుల కాశ్మీర్ లెజిస్లేచర్ రాయబారవర్గం నేటి వుదయం గాంధీజీ సమాధిని దర్శించింది.

తర్వాత రాయబారవర్గ సభ్యులు రాష్ట్రపతి భవనానికి వెళ్లారు. తర్వాత వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌ను, సాయంకాలం ప్రధాని నెహ్రూను చూచారు.

వీరు పార్లమెంటు సమావేశాలను చూడడానికి వచ్చారు. సోమవారంనాడు పార్లమెంటు సమావేశానికి హాజరవుతారు.

నాగపూర్, ఫిబ్రవరి 20 — చేనేత వస్త్రాలనుగురించి ప్రచారం చెయ్యడానికి మధ్యప్రదేశ్‌లో మార్చి ఏడవతేది నుంచి 14 వ తేదీవరకు చేనేతివారోత్సవం జరుపబడుతుంది. పల్లె, పట్టణాలలో చేనేత కార్మికుల ఊరేగింపులు, చేనేత వస్త్ర ప్రదర్శనాలు, సంచారి శకటాల ద్వారా అమ్మకాలు ఈ సందర్భంలో యేర్పాటు చెయ్యబడుతాయి.

పరిశ్రమలకు ఆర్థిక సహాయ సంస్థ

అయిదుకోట్ల పెట్టుబడితో స్థాపన సంభవము

బొంబాయి, ఫిబ్రవరి 20 — ప్రపంచ బ్యాంకి పరిశీలక సంఘం సూచించిన పారిశ్రామికాభివృద్ధికి ఆర్థిక సహాయ సంస్థ ఈ సంవత్సరాంతం నాటికి స్థాపించబడవచ్చునని తెలుస్తున్నది. ఈ సూచనకు బొంబాయి పారిశ్రామిక వర్తక ఆమోదించింది అభిజ్ఞవర్గాలనుంచి తెలుస్తున్నది.

ఈ సంస్థ కార్యక్రమం చిన్న పరిశ్రమలు, మధ్యతరగతి పరిశ్రమలకు మాత్రమే పరిమితమైవుండగలదన్న వార్త సత్యదూరమని తెలుస్తున్నది. ఈ సంస్థ పెద్ద చిన్న భేదం లేకుండా అన్నిరకాల పరిశ్రమల అభివృద్ధికై తప్పక సహాయం చేయగలదని తెలుస్తున్నది. మొదట్లో ఈ సంస్థకు అయిదుకోట్ల రూపాయల మూలధనం వుండగలదని దీని బోర్డు ఆఫ్ డైరెక్టరుగా భారతీయులే నియమించబడగలరని దీనిలో శ్రీ ఎ. డి. ష్రాఫ్, శ్రీ ఎ. రామస్వామి మొదలియార్, జి. డి. బిర్లా, శ్రీ కస్తూర్భాయి లాల్ భాయ్, శ్రీ బిరేన్ ముఖర్జీ. కొందరు కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఉండగలరని తెలుస్తున్నది.

బొంబాయిలో నాలుగు లక్షల ఎకరాల సాగు

బొంబాయి, ఫిబ్రవరి 20 — బొంబాయి గవర్నరు శ్రీ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ నేడిక్కడ ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో ప్రారంభోపన్యాసమిస్తూ, ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో వున్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి అయ్యేసరికి కొత్తగా నాలుగు లక్షల ఎకరాల నేలసాగులోకి రాగలదని, ఈ సంవత్సరాంతానికే ఇవన్నీ పూర్తి కావచ్చునని అన్నారు.

మద్రాసులో డైమండు మర్చంట్, జ్యూయలర్ అయిన శ్రీ టి. గోవింద రాజులు నాయుడుగారి కుమార్తె చి॥ ల॥ సౌ॥ మోహన్‌రాణికిని, బట్టల వర్తకులు కే. చెల్లపిళ్ళ చెట్టి అండ్ కో పార్ట్నరు అయిన శ్రీ ఆసుల పద్మసామి నాయుడుగారి కుమారుడు చి॥ ఏ. రాధాకృష్ణన్‌కును మద్రాసు-4, ఎడ్వర్డ్ ఎలియట్సు రోడ్డు, 23/1, 'గోవిందనిలయం' అను "ఇండియా హౌస్"లో 8-2-1954 తేదీ వివాహము జరిగెను.

తమ కుమార్తె వివాహ సందర్భమున అభినందనలు, శుభాకాంక్షలు పంపిన అసంఖ్యాకులైన మిత్రులకును, బంధువర్గమునకును టి. గోవిందరాజులునాయుడు దంపతులు తమ కృతజ్ఞతను తెలియజేయుచు, వ్యక్తిగతంగా అందరికీ జవాబు వ్రాయలేనందుకు చింతించుచున్నారు. ముఖ్యంగా మద్రాసు గవర్నరు హెచ్. ఇ. శ్రీ శ్రీప్రకాశ, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి, వివాహమునకు విచ్చేసి వధూవరుల నాశీర్వదించిన తదితర అమాత్యశేఖరులకును, న్యాయమూర్తులకును తమ ప్రత్యేక కృతజ్ఞతను తెలియపరచుచున్నారు.

ప్రకటన

ఇండియాలో ఫౌంటెన్ పెన్ పరిశ్రమ రక్షణకు, శ్రేయస్సుకు బొంబాయిలో ఫౌంటెన్ పెన్నుల సుప్రసిద్ధ మాన్యుఫాక్చరర్లచే ఈ అసోసియేషన్ ఏర్పాటు చేయబడింది. ఇతర వివరములకు, మెంబర్‌షిప్ ఫారములకు ఇంగ్లీషులో వ్రాయండి.

ఇండియన్ ఫౌంటెన్‌పెన్ మాన్యుఫాక్చరర్సు అసోసియేషన్, 182, సైవాడి, గిర్గాం, బొంబాయి.



జయలక్ష్మీ యాత్రా స్పెషల్ - రాజమండ్రి

(స్థాపితం: 1937) (29 వ యాత్ర)



బదరీనాథ్ - బ్రహ్మకపాల ఉత్తర దేశ యాత్ర



24—3—1954 తేదీని స్పెషల్ ట్రయిను బయలుదేరును.

బదరీనాథ్‌లో ప్రథమ జ్యోతి దర్శనము చూడనగును

బదరీనాథ్, బ్రహ్మకపాల. ఉత్తరదేశ యాత్రలకు

రైలు ఛార్జి టిక్కట్లు, భోజనము, బస్సు గాడీలు సహా రు. 375/-

ఉత్తరదేశ యాత్రకు

రైలు ఛార్జి టిక్కట్లు, భోజనము సహా రు. 255/-

పూర్తి వివరములకు, మా సహాయము సంబంధించి గాని, లేదా మాకు గాని వ్రాసి తెలుసుకొనగలరు.

యాత్రావాక్కే, రాజమండ్రి

అధ్యక్షుడు, కె. యస్. యస్. శాస్త్రి, సీతంపేట, రాజమండ్రి

కొత్తది!

తోముకోవటంతోనే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్ చిగుళ్లను గట్టిపరుస్తుంది

పరిశోధనవల్ల చిగుళ్లలోని రక్తనాళములను క్లోరోఫిల్ గట్టిపరచ గలదని రుజువైంది. క్రమం తప్పకుండా, మృదువుగా కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో తోముకుంటే చిగుళ్లు గట్టిపడి, దృఢత్వం చేకూర్చడానికి క్లోరోఫిల్ వల్ల ఎంతగా ప్రయోజనం పొందవచ్చునో అంతా పూర్తిగా పొందడానికి మీకు సాధ్యం కాగలదు.

ఒకే ఒకసారి తోముకోవటంతోనే

నోటలో జనించగల దుర్గంధాన్ని నశింపజేస్తుంది. కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్ అనేక సందర్భాలలో త్వరగా పని చేస్తుంది.. పూర్తిగా పనిచేస్తుంది. అది చేసిన పరిశుభ్రత గంటల తరబడి వుంటుంది! అందుచేతనే దుర్వాసనతో, నోటిని పరిశుభ్రంగా వుంచుకోడానికి రోజురోజుకు ఎక్కువ మందిలోగడ తాము మామూలుగా వాడుతున్నవి వదలివేసి కొత్త కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌ను వాడుతున్నారు.

ఇప్పుడు! కొత్త, సమగ్రమైన కాల్గేట్ విధానంతో క్లోరోఫిల్*టూత్‌పేస్ట్‌వల్ల పూర్తిలాభం

క్లోరోఫిల్ మీకు ఉపయోగపడేటట్లు కాల్గేట్ ఎలా చేస్తుంది! క్లోరోఫిల్‌ను ప్రకృతియే తయారుచేసి, పచ్చని మొక్కలకు అందజేసి, ఆవిర్పుగా పెరగడానికి దోహదమిస్తుంది. కాని, ప్రకృతి ఉత్పత్తిచేసే ఈ క్లోరోఫిల్‌ను మనుష్యుల ఉపయోగించటట్లు చేయవలసింది (నీటిలో కరిగిపోయే క్లోరోఫిలిన్సును తయారు చేయవలసింది) విజ్ఞానశాస్త్రమే. అప్పుడుగాని చిగుళ్లను గట్టిపరచడానికి, దుర్గంధాన్ని తొలగించి శ్వాసను పరిశుభ్రం చేయడానికి, దంతక్షయాన్ని కలిగించే క్రిములను తొలగించడానికి అది ఉపకరించజాలదు. అందుచేతనే, ప్రత్యేకంగా ఒక విధానాన్ని రూపొందించుకోవడంలో కాల్గేట్‌కుగల అనుభవం, విజ్ఞత మీకు చాలా ముఖ్యం. కొత్త కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌వల్ల నిరపాయకరంగా క్లోరోఫిల్‌వలన ప్రయోజనాలు పొందడానికి మీకు అవకాశం కలుగుతుంది. గట్టి చిగుళ్లు......తళతళమెరిసే ఆరోగ్యకరమైన పళ్లు...పరిశుభ్రమైన కమ్మని శ్వాస... ప్రసాదించడంలో నిజమైన సహాయం కొరకు భోజనమైన వెనువెంటనే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్ వాడండి. "హడావిడిగా తయారుచేయబడినది" మరొక రకంకాదు. —అతి జాగ్రత్తగా ఉత్పత్తి చేయబడిన వస్తువు — ప్రపంచం మొత్తంలో దంత సంబంధమైన వస్తువుల ఉత్పత్తిలో ప్రసిద్ధి గాంచిన పెద్ద సంస్థ తయారుచేయగలిగిన మేలైన క్లోరోఫిల్ టూత్‌పేస్ట్

దంత క్షయ క్రిమి సంహారిణి

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో పళ్ళు తోముతున్నప్పుడు ప్రతిసారి—ప్రత్యేకంగా భోజనానంతరం తోముతున్నప్పుడు నోటిలో జనించి, పండ్లపై మెరుగును నశింపజేసే ఆమ్లాలను ఆమ్లాలను ఉత్పత్తి చేసే క్రిములను అది చాలావరకు తగ్గిస్తుంది



* నీటిలో కరిగే క్లోరోఫిలిన్సు కలదు.

కొత్త ఆకుపచ్చని టూత్‌పేస్ట్ పరీక్షించి, గ్యారంటీ ఇస్తున్నది కాల్గేట్!

విశాఖజిల్లా పట్ల ఆంధ్ర ప్రభుత్వ వైఖరి

పార్లమెంటు సభ్యుని విమర్శ

ఢిల్లీ, ఫిబ్రవరి 18 — [illegible] పార్టీ కార్యదర్శి శ్రీ వి. వి. [illegible] గారు క్రింది ప్రకటన చేసినారు:

"ఆంధ్రదేశంలోని మైనరు ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎత్తులన్నీ విన్న సేట్సు కౌన్సిల్‌లో ప్రశ్నలకి ప్లానింగ్ మంత్రి యిచ్చిన జవాబులతో స్పష్టమవుతున్నాయి. మొత్తం 28 మైనర్ స్కీములను అమలుజరిపాలని సిఫార్సు చేసినట్టుగా ఆంధ్ర ప్రభుత్వం పత్రికలలో ప్రచారం చేసుకున్నది. కాని, నిజానికి 17 స్కీములను మాత్రమే ఆమోదించవలసినదిగా ఇండియా ప్రభుత్వానికి తెలిపినది. మిగిలిన స్కీములను నిరాకరించడానికి కారణం ఏమిటో సభలో డిప్యూటీ ప్లానింగ్ మంత్రి చెప్పలేక పోయారు.

"విశాఖపట్నం జిల్లాకు సిఫార్సు చేసినట్లు చెప్పబడుతున్న ఆరు స్కీములలో అయిదు స్కీములు నిరాకరింపబడ్డం, అన్నింటికంటే చిన్నదైన [illegible] స్కీము ఒక్కటి మాత్రం ఆమోదింపబడ్డం గమనార్హం. అంటే నిరాకరింపబడిన 11 స్కీములలో విశాఖజిల్లావి 5 స్కీములున్నాయన్నమాట. విశాఖజిల్లా పట్ల తమకుగల [illegible] గురించి ఆంధ్రప్రభుత్వ ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఎన్ని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ప్రస్తుత నిర్ణయంవల్ల ఆంధ్ర [illegible] మాట"

మైసూరు కాఫీ ఎస్టేటు

పాకిస్తాన్ విద్యార్థులకు [illegible]

[illegible] ఫిబ్రవరి 20 — మైసూరు [illegible] పాకిస్తాన్ [illegible] విద్యార్థులను [illegible] తెలుస్తున్నది.

[illegible] మార్చి 15వ తేదీలోగా [illegible] వెళ్ళాలని కోరబడింది.

ఇటీవల పశ్చిమ బెంగాల్లో [illegible] జరిగిన అత్యాచారాలను ఖండిస్తూ [illegible] బహిరంగ సభ జరిపి [illegible] జరపాలనికూడా నిర్ణయించారు.

ప్రభుత్వం ఆ జిల్లాపై సవతితల్లి వైఖరిని ప్రదర్శిస్తున్నట్లు రుజువు చేస్తున్నది.

"ఇప్పుడు ఆమోదించబడిన 17 స్కీములను 1955-56 లోగా పూర్తి చేయవలసి వుంది. అంటే 1956 సంవత్సరానికి ముందుగా విశాఖపట్నం జిల్లాలో ఈ స్కీము క్రింద మళ్ళీ [illegible] ప్రారంభించబడే అవకాశం లేదన్న మాట"

బొగ్గు గనుల కార్మిక వివాదాలు

పరిశీలనకు ట్రిబ్యునల్ నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 — [illegible] కార్మికులకు మధ్యగల వివాదాలను పరిశీలించడానికి గాను [illegible] ట్రిబ్యునల్‌ను నియమించినట్లు తెలుస్తున్నది.

ఈ ట్రిబ్యునల్‌కు [illegible] శ్రీ జె. యం. [illegible] నియమింపబడినారు. ఈయన లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యులు కూడా. మిగిలిన ఇద్దరు సభ్యులు శ్రీ ఎస్. వి. [illegible], శ్రీ [illegible] అని తెలిసింది.

సంవత్సరం కిందట బెంగాల్, బీహారు, [illegible] బొగ్గు గనులలో ఈ వివాదం వచ్చింది [illegible] కార్మికులు మార్చి ఒకటవ తేదీనుంచి సమ్మె చేయదలచినట్లు నోటీసు ఇచ్చారు కూడా.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 — [illegible] లాహోర్ [illegible] పాకిస్తాన్ [illegible] 1వ తేదీన లాహోర్‌లో [illegible] అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ప్రాజెక్టు ఖర్చుల అంచనాల పద్ధతి: నిర్ణీత విధానాల సూచనకు కమిటీ నియామకం

[illegible] ఫిబ్రవరి 20 — [illegible] ప్రాజెక్టుల [illegible] నియమించింది. [illegible] నెలలలో [illegible] అందజేస్తారు.

[illegible] శ్రీ [illegible] అంచనాలు [illegible] ప్రాజెక్టుల [illegible] కమిటీ [illegible] ప్రభుత్వం [illegible]

గోలిపల్లి విజయవాడ కళాశాలల ఆధ్వర్యాన జరిగిన అంతర్ కళాశాలల తెలుగు [illegible] వాగ్వివాద పోటీలలో [illegible] ఏలూరు కాలేజీ ఆధ్వర్యాన జరిగిన పోటీలలో "బెస్ట్ స్పీకర్"గా బహుమతిని పొందిన [illegible] కాలేజీ విద్యార్థి [illegible] (థర్డ్ బి.ఎ. విద్యార్థి)

ఇండియా రబ్బరు పరిశ్రమ

బొంబాయి సభలో చర్చలు

[illegible] ఫిబ్రవరి 21 — [illegible] రబ్బరు [illegible] శ్రీ [illegible] ప్రారంభోత్సవం [illegible]

మొత్తం [illegible] అవకాశం [illegible] ప్రభుత్వ [illegible] శ్రీ [illegible] చెప్పారు. విదేశాల నుండి రబ్బరు సరుకుల దిగుమతి [illegible] ప్రకటించారు.

ఇండియన్ రబ్బర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జె. సి. [illegible] ప్రభుత్వ సహాయం కావాలని కోరారు.

[illegible] ఇండియాకు కోటి 48 లక్షల రూపాయల విలువగల రబ్బరు సరుకులు దిగుమతి అయ్యేవని, ఇక్కడ 53 లక్షల విలువగల సరుకులు దిగుమతి చేసుకుంటున్నా కోటి 7 లక్షల విలువగల రబ్బరు ఎగుమతి చేస్తున్నదని చెప్పారు కూడా.

Iris Inks
ఐరిస్ ఇంకు
రిపబ్లిక్ కెమికల్ లేబొరేటరీస్,
[illegible]-1 — [illegible]-3

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నం. 3

నం. 14 ప్రశ్నలో "[illegible]" "[illegible]" అనే మాటలకు మధ్య "[illegible]" అనే మాట అచ్చు పొరపాటు వల్ల [illegible]. కావున 14వ ప్రశ్న "ప్రత్యర్థి విజయం — అయిన మనిషిని తఱచు మఱింత రెచ్చగొడుతుంది" అనే దానిని చదువు "ప్రత్యర్థి విజయం — అయిన మనిషిని తఱచు మఱింత రెచ్చగొడుతుంది" అని చదువుకోవలెను.

ఈ [illegible] ఒక్క విషయం [illegible]. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాంగ్వేజీలకు ప్రశ్నలుగాని, జవాబులు గాని తర్జుమా చేయడంలో సాధ్యమైనంత జాగ్రత్త తీసుకొనబడుతుంది. అయితే తర్జుమాలో నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ చేయలేము. [illegible] ఇంగ్లీషులో వున్నవాటిని [illegible] సందేహాలు కలిగినప్పుడు ఇంగ్లీషులో వున్న ప్రశ్నలను [illegible] పరిశీలించవలసినదిగా కోరుతున్నాము.

ముఖ్య గమనిక

ఈ [illegible] ప్రచురించిన ఎంట్రీ ఫారములో [illegible] సవరణ చేసి ప్రచురించడమైనది.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 3

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డులో వాడినపదాల అర్థమును సరిగా గ్రహించగలిగితే పోటీదారుడు సరియైన జవాబు తెలిసికొనుటకు ఎక్కువ అవకాశ మున్నది.

ఉదాహరణకు యీ వాక్యమును చూడండి "The Sun never rises in the west" అనగా సూర్యుడు పశ్చిమదిక్కున ఉదయించుట ఎప్పుడూ జరుగదు. దానిలో ఎప్పుడూ జరుగదు అను మాటను ముఖ్యముగా గమనించవలెను. [illegible] ఉదయించుట ఎప్పుడూ జరుగదు [illegible] నూటికి నూరుపాళ్లు నిశ్చయము [illegible] ఎప్పుడూ జరుగదు అను మాట వాడబడును.

ఒకానొక సంఘటనను అవకాశముల్ని బట్టి తెలుపుటకు కొన్ని పదములు వాడబడును.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేరువర్డ్సు [illegible] ఈ విషయము మరచిపోకుండ [illegible].

ఎప్పటికీ జరుగదు	Never
చాలా అరుదు	Very rarely
అరుదు	Rarely
ఎప్పుడో కాని	Seldom
ఒకొక్కప్పుడు	Sometime
ఎప్పుడో ఒకప్పుడు	Not often
తఱచు	Often
చాలా తఱచు	Very often
సాధారణంగా	Usually
సర్వసామాన్యంగా	As a rule
ఇంచుమించు ఎల్లప్పుడు	Virtually always
ఎల్లప్పుడు	Always

నిబంధనలు

ఎంట్రీ ఫారములలోని నియమావళిని కూడా చూడండి

1. అన్ని ఎంట్రీలు ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డ్ ఎంట్రీ ఫారములలోనే పూర్తిచేసి పంపాలి. కోలంలోని ప్రతి గడిలోను 1 లేక 2 అంకె స్పష్టంగా కనిపించేటట్లు సిరాతో వ్రాయాలి. లేక ప్రింటు చేయాలి. పోటీదారు పేరు, ఇంటిపేరు, చిరునామా ప్రతి ఎంట్రీ ఫారంపైన సిరాతో వ్రాయాలి. కవరులో పంపే ఎంట్రీ ఫారములన్నీ ఒకే పోటీకే చెందినవై వుండాలి. ఒకే పేరుతో పంపాలి. అటువంటి ఎంట్రీల ప్రవేశ రుసుము ఒక మనియార్డరుగా పంపవచ్చు. పోటీదారు పేరు, చిరునామా కవరు వెనుక వైపున వ్రాయాలి.

2. ఎంట్రీ రుసుము ఇండియన్ లేక బ్రిటిష్ పోస్టల్ ఆర్డరుల ద్వారా, మని ఆర్డరుల ద్వారా, లేదా స్క్వేర్‌వర్డ్ నగదు రసీదుల ద్వారా పంపాలి. స్టర్లింగ్ రూపంలో పంపి తీరవలసి వస్తే షిల్లింగ్ 6 పెన్నీల లెక్కన పంపాలి. పోస్టేజీ బిళ్ళలు గాని, పోస్టు బిళ్ళలు అంటించిన పోస్టల్ ఆర్డరులు గాని అంగీకరించబడవు. పోస్టల్ ఆర్డరులను క్రాస్ చేసి, ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డ్స్, మద్రాసుకు చెల్లింపబడేట్లు వ్రాయవలెను. మనియార్డరులు ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డ్స్, స్క్వేర్‌వర్డ్స్ లిమిటెడ్, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు 2కు పంపాలి. మనియార్డరు రసీదులు, పోస్టల్ ఆర్డరులు, లేదా స్క్వేర్‌వర్డ్స్ నగదు రసీదులు ఎంట్రీ ఫారాలతో జతపరచి పంపుతూ, వాటిపై మన్ని పంపబడ్డను ఎంట్రీ ఫారాలలో అందుకోసం ఏర్పాటుచేసిన చోట వ్రాయాలి.

3. పోస్టు ద్వారా పంపబడిన ఎంట్రీలన్నీ స్క్వేర్‌వర్డ్స్ లిమిటెడ్, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2 లో గాని, ముద్రించి ప్రకటించబడిన నోట్లు గాని వున్న లోకల్ ఎంట్రీ బాక్సులలో గాని వేయవలెను. ముగింపు తేదీనాటి సాయంకాలం 4 గంటలలోగా వేయాలి. పోస్టు ద్వారా పంపే ఎంట్రీలన్నీ కడపటి ముగింపు తేదీనాటి సాయంత్రం 6 గంటలకు అందాలి. ఈ ముగింపు తేదీలను పోటీ నిర్వాహకులు పొడిగించవచ్చు కాని, అటువంటి పొడిగింపులు అలా పొడిగించబడిన తేదీలకు ముందుగా మద్రాసులోని "ఆంధ్రప్రభ", "దినమణి" పత్రికలలో ప్రకటించబడగలవు. పోయినట్టి ఆచూకి తెలియకుండా పోయినట్టి లేదా ఆలస్యంగా అందినట్టి ఎంట్రీలకు జవాబుదారీ వహించబడదు.

4. ఒక ఎంట్రీ కోలంలో ప్రతి మార్పు, తుడిచివేత, స్పష్టంగా కనిపించని అంకె, పెన్సిల్‌తో వేసిన అంకె, వికలం చెయ్యబడినవీ, ఒక దాని కొకటి మార్చబడినవీ లేదా వదిలి వేయబడినవీ తప్పు అంకెగా లెక్కించబడగలవు. మొదటి బహుమతి అఫీషియల్ ఆన్సర్‌కు సరియైన సొల్యూషన్‌తో సరిపోయే ఎంట్రీ పంపే పోటీదారుకు యివ్వబడుతుంది. అంతే ఎక్కువమంది కేసున్నకమిటీవారు పరస్పరలకు అత్యంత సమీపంగా వుండే జవాబులు కలిగిన అఫీషియల్ ఆన్సర్ సొల్యూషన్, ఆన్సర్ సొల్యూషన్ ఎంట్రీ లేకపోయిన పక్షంలో వానికి దాపున్నంత ఎంట్రీ పంపిన పోటీదారుకు మొదటి బహుమతి యివ్వబడుతుంది. ఒకరికి కంటే ఎక్కువమందికి ఆన్సర్ సరియైన ఎంట్రీలు పంపిన సందర్భంలో మొదటి బహుమతి వారికి సమానంగా పంచబడుతుంది. రన్నర్స్ అప్ బహుమతి మొత్తం కాంపిటీషన్ ఎడిటరు నిర్ణయించిన విధంగా, ఆయా పోటీదారులకు పంచబడుతుంది. ఒక పోటీదారు స్క్వేర్‌వర్డ్స్ పోటీలో ఒక్క బహుమతి మాత్రమే పొందగలరు.

5. స్క్వేర్‌వర్డ్స్ లిమిటెడ్‌లో పని చేస్తున్నవారు ఈ పోటీలలో పాల్గొనడానికి అనుమతించబడరు.

6. ఈ నిబంధనలకు గాని, ఎంట్రీ ఫారాలపై ముద్రించబడివున్న నియమావళికి గాని అనుగుణంగా లేని ఎంట్రీ అనర్హంగా నిర్ణయించబడగలదు. ఒక పోటీదారు పంపిన ఎంట్రీ రుసుములు, ఒక కవరులోనే పంపిన ఎంట్రీ కాలములు కన్నిటికి సరిపోని పక్షంలో ఆ ఎంట్రీలోని అటువంటి కోలములు గాని, అన్నీ గాని అనర్హంగా నిర్ణయించబడగలవు. ఈ స్క్వేర్‌వర్డ్ పోటీకి సంబంధించిన అన్ని విషయాలలోను కాంపిటీషన్ ఎడిటర్ నిర్ణయమే తుది నిర్ణయము. అదే న్యాయబద్ధమైన నిర్ణయమని స్పష్టముగా ఈ మరుతుపైనే ఎంట్రీ పంపబడుతున్నట్లు పరిగణించాలి.

7. పోటీ నిబంధనల క్రింద స్క్వేర్‌వర్డ్స్ లిమిటెడ్‌కు, ప్రతి పోటీదారుకు మధ్య కాంట్రాక్టు జరుగుతున్నది. ఈ కాంట్రాక్టు మద్రాసులోనే జరిగినట్లు, మద్రాసులోనే కొనసాగించవలసినట్లు ఎంచుకోవలసివుంది. ఈ పోటీ పరంగా ఏర్పడే ఏ సమస్యపైనైనా కోర్టులలో న్యాయం చేయవలసివుంటే, అట్టి వ్యాజ్యాలు మద్రాసు సివిల్ కోర్టులలో గాని, మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టులో గాని మాత్రమే జరగాలి. అటువంటి దావాలను అంగీకరించడానికి ఏ యితర కోర్టుకు అధికారం లేదు.

8. బహుమతికి సంబంధించిన క్లెయిము పరంగా, ఆ క్లెయిముకు గల కారణాలను స్పష్టంగా లిఖిత పూర్వకంగా వివరిస్తూ కాంపిటీషన్ ఎడిటర్‌కు స్క్వేర్‌వర్డ్స్ పోటీ ఫలితాలు బహుమతి పత్రికలో ప్రకటించబడిన 15 రోజుల లోపుగా పోటీదారు వ్రాయాలి. [illegible] క్లెయిముకు గల పోటీదారు దావా చేయడానికి వీలులేదు.

9. బహుమతుల పత్రిక ప్రకటించబడిన తేదీ నుండి [illegible] బహుమతి కోసం ఏ పోటీదారు చేసే క్లెయిము అంత్రకే [illegible] దంలో వుంటే తప్ప, స్క్వేర్‌వర్డ్స్ లిమిటెడ్ బద్ధం చేయజాలదు.

రు. 32,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 25,000

రన్నర్స్-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 3

		జవాబులు 1	జవాబులు 2
1.	ఊటికి మాటికి చీవాట్లు పెట్టటం కంటె బిడ్డను తఱచు ___	బాగుచేయును	పెడదారి చేయును
2.	ఎప్పుడో కాని ___ వాళ్ళు, ఫలిస్తుందన్న నమ్మకం ఉంటేనే సాధారణంగా ఆ పని చేస్తుంటారు	ప్రాధేయపడని	పందెం వేయని
3.	తఱచు అనుభవం సంపాదించిన కొద్దీ మానవుడు అధికంగా ___	ఆర్జన చేయగలడు	కథలు చెప్పగలడు
4.	స్వయం కృషివల్ల వృద్ధికి వచ్చినవాడు, తన ___ స్థితిని జ్ఞప్తికి తేవటం ఎప్పుడోకాని ఇష్టగింపడు	బాల్య	పరాధీన
5.	ఆటలో ఓటమి మన ప్రత్యర్థిని ___ అని తెలుసుకుంటే, తఱచు, మనం గెలుచుకోవాలనే పూనిక ఎక్కువ సడలి పోవచ్చును	పెత్తెత్తించును	కుంగదీయును
6.	యజమానిచే బర్తరఫు నోటీసు ఇవ్వబడటం సేవకుని తఱచు ___ చేయుట సంభవం	సోమరిని	పొగరుబోతును
7.	మెత్తని మందలింపు ___ అయిన బిడ్డ విషయంలో ఎప్పుడోకాని ఎక్కువ ఫలితం ఇవ్వదు	పొగరుబోతు	ఓదారి
8.	తన ప్రత్యర్థి వ్రాసిన నాటకం ___ ఉన్నప్పుడు నాటక కర్తకు ఒక్కొక్కప్పుడు ముదావహం	విసుగెత్తించేదిగా	జనరంజకంగా
9.	తనమీది విమర్శకు ఎప్పుడోకాని ___ స్త్రీ సాధారణంగా ప్రాతిశయ పరురాలు	సహనం చూపలేని	దయపడని
10.	వాదమును తెఱతకుండా ___ నేర్పు ఎంత ప్రయోజనకారి!	ప్రతిపాదింపగల	నివారింపగల
11.	యజమానులు ___ ఇతరుల మాట ఎలా ఉన్నా, సమర్థులైన పనివాళ్ళు ఎక్కువగా రోషపడవచ్చును	గడియారంపై కన్నుంచినప్పుడు	ఆయాసపెట్టినప్పుడు
12.	___ చక్కదిద్దటం తఱచు అతికష్టం	పొరపాటును	అసత్య ప్రవర్తన
13.	తఱచు ___ లోపించిన వాళ్ళకే, అదంటే చిన్నచూపు	బుద్ధిబలం	కండబలం
14.	ప్రత్యర్థి విజయం ___ అయిన మనిషిని తఱచు మఱింత రెచ్చగొడుతుంది	అసూయాపరుడు	ఉత్సాహవంతుడు
15.	నవనాగరికపు పడుచు తన స్థితిని ___ తరువాత కూడా ఆమెకోసం వెంపరలాడే వ్యసనపరుని చూచి జాలిపడాలి!	పసిగట్టిన	గ్రహించిన
16.	సాధారణంగా ఆటలోని యుక్తులు తెలియని ప్రత్యర్థిని ___ సులువు	ఉడికించటం	ఓడించటం
17.	ఎవరికైనా పలుకుబడి హెచ్చినకొద్దీ సమావేశాల విషయంలో ___ తప్పించుకొనటం ఒక్కొక్కప్పుడు కష్టతరమౌతుంది	చిక్కుకొన్నతుండా	పొరపాటుపడకుండ
18.	భారమైన బాధ్యతలు మానవుని తఱచు ___ చేయును	మూతి ముడుచుకొనునట్లు	[illegible]

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం
ప్రశ్నల నంబర్లు 1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. ఆసమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగా వ్రాసి పంపవచ్చును.

ముగింపు తేదీలు:
2-3-54 తేదీ సా. 4 గం. లు. ([illegible] ఎంట్రీ [illegible])
4-3-54 సా. 6 గంటలు పోస్టులో పంపే ఎంట్రీలకు.

పోస్టులో పంపు ఎంట్రీలు ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 3, [illegible] మద్రాసు-2 [illegible]

ప్రవేశ రుసుము:
ఇండియన్, లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్‌వర్డు నగదు రసీదులు, లేదా మనిఆర్డర్లు ([illegible]) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ 'ఆంధ్రప్రభ', 'దినమణి' లోను 'జనసక్తి' లోను 11-3-54 తేదీ ప్రకటింపబడును. బహుమతుల వివరాలు, ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో 7-4-54 తేదీ నాటున్నా. జనసక్తి వార పత్రికలో 4-4-54 తేదీ నాటున్నా. దినమణి కదిర్‌లో 11-4-54 నాటున్నా ప్రకటింపబడును.

నెం. 3

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు శ్రీ / శ్రీమతి / మిస్ ....

ఇంటిపేరు

చిరునామా ....

నేను దీనితో పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదులు / స్క్వేర్‌వర్డు నగదు రశీదులు నెం. .... రు. .... విలువగలవి జతపరచి పంపుచున్నాను

రాజధాని, హైకోర్టులపై లోక్‌పార్టీ వైఖరి

తెనాలి తాలూకా సభలో

శ్రీ లచ్చన్నగారి వివరణ

తెనాలి, ఫిబ్రవరి 16 — ఆంధ్ర స్టేట్ లోక్‌పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు నిన్న, మొన్న తెనాలి తాలూకాలోని కొల్లూరు, [illegible], చాడిపుర్రు, దువ్వ, తెనాలి గ్రామాలలో బహిరంగసభలు జరిపారు. శ్రీయుతులు త్రిపురాన రాఘవదాసు, కోసూరి రామరాయ [illegible] గారలు సంచారంలో పాల్గొన్నారు.

పై గ్రామాలలో జరిగిన బహిరంగ సభలలో శ్రీ గౌతు లచ్చన్నగారు లోక్‌పార్టీ నిర్మాణం, కార్యక్రమాలను వివరించారు. రాజధాని, హైకోర్టుల విషయంలో తాము లోగడ చేసిన [illegible] నిర్ణయానికే కట్టుబడివుంటామని, కాని ఈ సారి అసెంబ్లీలో తాముగా ఏవిధ ప్రయత్నం చేయమని, ఎవరైనా సభ్యులు తీసుకొనే తాము బలపరచగలమని చెప్పారు. సారా ప్రొహిబిషన్ విధానాన్ని రద్దు చేయాలని, మద్యపాన నిషేధాన్ని పూర్తిగా తీసివేయాలని చెప్పారు. లోక్‌పార్టీ [illegible] కారిపార్టీ అని చెప్తున్న ప్రచారాన్ని ఖండించారు. తాము కాంగ్రెసు సహకార సభ్యులుగా వున్నప్పుడు సంజీవరెడ్డిగారు తమను ఎలా మోసపుచ్చింది వివరించారు.

నగరి, ఫిబ్రవరి 17 — నగరి ఫిర్కా [illegible] వాస్తవ్యులైన పన్నూరు వరదరాజులు రెడ్డిగారు స్వగ్రామంలో మొన్న రాత్రి స్వర్గస్థులైనారు. వీరు కొంతకాలం జిల్లాబోర్డు సభ్యులుగా వున్నారు. గొప్ప రైతు. వయస్సు సుమారు 74 సంవత్సరాలు. ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

మెరిన్ కమర్షియల్, కామర్ డాడ్జి ట్రక్కులకు అసలైన విడిభాగాలు మావద్ద దొరుకును వివరములకు:

రిలయన్సు ట్రేడింగ్ కంపెనీ,
3, జనరల్ పాటర్సు రోడ్డు, మద్రాసు-2

నోటీసు

1954-55 అమ్మకం
బళ్ళారి మునిసిపాలిటీ

1954-55 సం|| మునకు మునిసిపల్ బీజాలు, కంట్రాక్టుల వేలం అమ్మకము బళ్ళారి, మునిసిపల్ ఆఫీసు బిల్డింగులో 8-3-54 సోమవారం ఉ. 9 గం. లకు జరుగును.

కృష్ణరాజసాగర్‌కి వాటర్ సప్లయికి సామానులు సప్లయి చేయుటకుగూడ సీలు వేసిన టెండర్లు 8-3-54 వరకు తీసుకొనబడును. మిగిలిన వివరములు దరఖాస్తుమీద పొందవచ్చును.

కమీషనరు, బళ్ళారి మునిసిపాలిటీ.

శ్రీకాకుళం మ్యునిసిపాలిటీలోని మార్కెట్లు, మార్కెట్టులలోని గొడౌనులు, కార్లు, బస్సు స్టాండులు, కబేళా, వగైరాలను 1954-55 సంవత్సరమునకు గుత్తలకు తే 10-3-54 ది బుధవారం మధ్యాహ్నము 2 గంటలకును అవసరమైన యెడల తర్వాత రోజులలోను మ్యునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును. వేలము షరతులు మ్యునిసిపల్ ఆఫీసునుండి తెలిసికొనవచ్చును.

(సం) క. శామ్యూయల్, కమిషనరు
మ్యునిసిపల్ ఆఫీసు, శ్రీకాకుళం 16-2-54

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా గుడ్లవల్లేరు గ్రామములో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయములో [illegible] 24-2-1954 వ తేదీలోగా గుడివాడలో [illegible]

శ్రీ స్వపలపాటి [illegible]
ధర్మకర్త, శ్రీ వేణుగోపాలస్వామివారి దేవా[illegible], గుడివాడ

డివిజనల్ ఇంజనీరు ఆఫీసు,
పెన్నారు డెల్టా డివిజన్, నెల్లూరు.

పెన్నారు డెల్టా డివిజనల్ ఇంజనీరుగారి ఆఫీసు వద్ద 12-3-54 తేదీ సా. 4 గం. వరకు యీ దిగువ సుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

2 టెండర్లకు కావలసిన [illegible] 12-3-54 [illegible] 11-3-54 తేదీ వరకు విక్రయించబడును.

పని 1 [illegible] 110-0 మైలు నుండి 112/4 మైలు వరకు [illegible] రోడ్డు [illegible] — ఖరారు మొత్తం రు. 2,425-

2 పై సుదహరించిన [illegible] కల్వర్టులు (Culverts కట్టుట)

(ఎ) ఆర్. సి. స్లాబ్ కల్వర్టులు (R C Slab Culverts) — 4

(బి) [illegible] (Hume Pipe Culverts) — 11

[illegible] 110 [illegible]

[illegible] పెన్నారు డెల్టా డివిజన్, [illegible]

పది ఏండ్లవరకు రాయలసీమ అభివృద్ధి

రాయలసీమ ప్రజాసమితి కోరికలు

కడప, ఫిబ్రవరి 18 — 'ఆంధ్ర రాష్ట్ర నిర్మాణకాలంతో పది సంవత్సరాలవరకు రాయలసీమ అభివృద్ధి [illegible] ఆగస్టు [illegible] ఈ సీమలోని [illegible] అభివృద్ధి ప్రణాళికలను [illegible] శ్రీ ఎం. కె. వి. రెడ్డిగారి అధ్యక్షతన జరిగిన రాయలసీమ ప్రజాసమితి [illegible] తీర్మానించారు.

మహాసభలో ఆమోదించబడిన తీర్మానాలలో ముఖ్యమైనవి:

రాయలసీమ ఖనిజసంపదలతో [illegible] రాయలసీమ [illegible] సుభాభివృద్ధికి [illegible] అభివృద్ధి [illegible] కాబట్టి, ప్రభుత్వం రాయలసీమలో [illegible] ఖనిజ సంపదను ఈ సీమవారే అనుభవించునట్లు [illegible] ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు.

ఒంగోలునుంచి కడపకు, మదనపల్లెనుంచి కడప మార్గంగా కర్నూలుకు, ధర్మవరంనుంచి పాన్నపల్లె వేంపల్లెమీదుగా కడపకు, నెల్లూరునుంచి బద్వేలు మైదుకూరు మీదుగా మద్రాసుకు రైలు సదుపాయం కలిగించాలని కోరారు.

రాయలసీమ జిల్లాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ఉపయుక్తమైన తుంగభద్ర హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము విషయంలో ఆంధ్రప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నప్పటికి కొంత విలంబం జరుగుతున్నది కాబట్టి, రాయలసీమ అభివృద్ధికి ఉపకరించే ఈ స్కీము విషయములో అనవసరమైన కాలయాపన జరుగనీయకుండా ఆంధ్ర ప్రభుత్వం శ్రద్ధ వహించవలెనని, కేంద్రప్రభుత్వంకూడా సత్వర సహకార సహాయములు చేయవలయునని, ఈ విద్యుచ్ఛక్తి కేవలం పట్టణాలకే పరిమితి కాకుండా గ్రామ ప్రాంతాలకు వ్యవసాయాభివృద్ధికిగాను సరఫరా చేయాలని తీర్మానించారు.

ప్రజలు ప్రభుత్వానికి చెల్లించవలసిన అన్నిరకాల అప్పులను కో-ఆపరేటివ్ సంస్థలకు చెందిన అప్పులను వసూలు వాయిదా వేయించవలెనని, పరిస్థితులు అనుకూలించినచో వచ్చే ఫసలీనుంచి వాయిదా వేసిన కంతులను ఒక్కొక్క కంతు ఒక్కొక్క సంవత్సరం వసూలు చేయునట్లు ప్రభుత్వం తక్షణం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

రాయలసీమలో చరిత్ర ప్రసిద్ధిగన్న పుణ్యక్షేత్రాలు (1) శ్రీశైలం, (2) అహోబిలం, (3) మహానంది (4) పుష్పగిరి, (5) కంది మల్లాయపల్లె మఠం, (6) గండి కన్నెతీర్థం-వగైరా పుణ్యక్షేత్రాలు, గండికోట మున్నగు చారిత్రాత్మక ప్రసిద్ధి పొందిన ప్రదేశాలకు ఆంధ్ర ప్రభుత్వం తక్షణమే రహదారి సౌకర్యాలు కలుగజేయించాలని తీర్మానించారు.

రాజధాని నగరమయిన కర్నూలు పట్టణానికి విమాన, రేడియో కేంద్రాలు నిర్మించాలని కోరారు.

రాయలసీమ అన్ని జిల్లాలలోను అవసరమైన చోట్ల న్యాయకళాశాల, బి. టి. కాలేజి, మెడికల్ కాలేజి, వెటర్నరీ కాలేజి, పాలిటెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, అగ్రికల్చరల్ కాలేజి, ఇండస్ట్రియల్ కాలేజీలను నిర్మించాలని తీర్మానించారు.

నెల్లూరు-కర్నూలు జిల్లాలనుంచి కడప, చిత్తూరు జిల్లాలకు పోయే రహదారిలో అనేక ఆటంకాలు కలుగజేస్తున్న పెన్నా నదిక [illegible] ఒక [illegible] ప్రభుత్వం వెంటనే నిర్మించాలని కోరారు.

ప్రభుత్వోద్యోగాలకు అభ్యర్థులను తీసుకోవడంలో రాయలసీమ వారికి ప్రాతినిధ్యం ఇప్పించాలన్నారు.

[illegible]

కేంద్ర ప్రభుత్వం [illegible] మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల అభివృద్ధి [illegible]

మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం వలన లాభించుకునే రాయలసీమ ప్రాంత ప్రదేశాలలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలని అన్నారు.

[illegible] తీర్మానించారు.

మద్రాసు, ఫిబ్రవరి 20 — [illegible]

గూడూరులో ఇటీవల జరిగిన "రాయలు వార్డు"కు ప్రారంభోత్సవంలో ఉపన్యసిస్తున్న ఆరోగ్య శాఖామంత్రి శ్రీ సంజీవయ్యగారు

ధనికుల సహాయంతో ప్రజా హిత సాధన

గూడూరులో 'రాయలు చికిత్సాలయ' భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి శ్రీ సంజీవయ్యగారి ప్రబోధం

గూడూరు, ఫిబ్రవరి 16 — "ప్రజాహిత కార్యాలకు ప్రజలు సగం డబ్బు ఖర్చు పెట్టే పక్షంలో మిగిలిన సగం ప్రభుత్వం యివ్వగలదు" అని ఆరోగ్యశాఖా మంత్రులు శ్రీ డి. సంజీవయ్యగారు గూడూరు పట్టణ వాస్తవ్యులు, వర్తకప్రముఖులు అగు శ్రీ గుంపెన సుబ్బరాయులు శ్రేష్ఠిగారు రు 25,000/-లు ఖర్చుపెట్టి కట్టించిన "రాయల వార్డు"కు డి. సంజీవయ్యగారు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు. ఉత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి (గూడూరు), శ్రీ పాపులేటి వెంకటస్వామి రెడ్డి (వెంకటగిరి), శ్రీ దండయాడి దశరథ రామయ్యనాయుడు (రాపూరు), శ్రీ కమతం షణ్ముఖం (కందుకూరు) గారు, మాజీ పార్లమెంటు సభ్యులు, శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు, నెల్లూరు మున్సిపల్ చెయిర్మన్ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు, జిల్లాబోర్డు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ వి. శ్రీనివాసులు రెడ్డిగారు, జిల్లా అధికారులు, వర్తక ప్రముఖులు [illegible] పట్టణ రైతు ప్రముఖులు వచ్చారు.

హాస్పిటల్ సలహా సంఘాధ్యక్షులు, గూడూరు అసిస్టెంటు కలెక్టరు శ్రీ వి. సుందరేశన్ గారు మాట్లాడుతూ, ఆస్పత్రి అభివృద్ధికి దాతలవల్ల సహాయం చాలా అవసరమని, ఈ ఆస్పత్రి ఎక్స్‌రే యంత్రం తెప్పించే [illegible] శస్త్ర చికిత్సాలయం [illegible] పట్టణంలోని దాతలు గూడూరు పట్టణ రైతు సంఘం [illegible] శస్త్ర చికిత్సాలయానికి [illegible]

[illegible]

[illegible] 50,000/-లు [illegible]

[illegible] గూడూరు జిల్లాలో

హైస్కూళ్లు, కళాశాలలు ఎక్కువవడం ప్రజాభిప్రాయమే ముఖ్యం. నెల్లూరు జిల్లాలో, గూడూరు, నెల్లూరు, కోవూరు, కావలి తాలూకాలు మినహాయించి తక్కిన పదితాలూకాలు మెట్టతాలూకాలే."

అనంతరం మంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రసంగిస్తూ, ఆరోగ్యవిషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధతో పని చేస్తున్నదని, కొన్ని కొత్త స్కీములు వుద్దేశించి వున్నారని, శ్రీ గుంపెన సుబ్బరాయులు శెట్టిగారి భార్య జ్ఞాపకార్థంగా ఈ "రాయలు వార్డు" నిర్మించడం చాల గొప్పవిషయమని చెప్పారు. ఇట్టి ప్రజాహిత కార్యాలకు సగం ద్రవ్యం ప్రజలు ఖర్చుపెట్టుటకు సిద్ధమైనచో మిగిలిన సగం ప్రభుత్వం యివ్వగలదని తెలియజేశారు.

ఆంధ్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ బోర్డు వారికి ప్రజాసంస్థలు సమర్పుకొనువారు అర్జీలు పంపుకొనే పక్షంలో కొన్ని వసతులు ఏర్పడగలవన్నారు. గూడూరు కళాశాల స్థాపించే విషయంలో [illegible] ఉదారవంతులు కృషి నిశ్చయులై, బద్ధకంకణులై కృషి చేయవలసిందిగా ప్రబోధించారు. పిదప "రాయలు వార్డు" ప్రారంభోత్సవం చేశారు. శ్రీ గోపాలరెడ్డిగారు శ్రీ జి. యస్. రాయులు గారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

వార్డుదాత శ్రీ గుంపెన సుబ్బారాయులు శ్రేష్ఠిగారి తరపున వారి పండితులు శ్రీమాన్ కాందూరు కృష్ణమాచార్యులుగారు మాట్లాడుతూ ఈ ధర్మకార్యం శ్రీ శెట్టిగారి భార్య లక్ష్మీకాంతమ్మ, [illegible] బంధువుల [illegible] నిర్మాణానికి సంకల్పించినమాకారు శ్రీ ఎస్. రామచంద్రరావుగారి ప్రోత్సాహంచేత 10 పడకలు కలిగిన సర్జికల్ వార్డు నిర్మాణానికి ఒప్పుకొన్నామని చెప్పి వచ్చిన సదస్యులకు వందన సమర్పణ గావించారు.

చెయ్యారుకు ఆసుపత్రి, విద్యుచ్ఛక్తి

మంత్రి సంజీవయ్యగారికి వినతి

గూడూరు, ఫిబ్రవరి 17 — ఆంధ్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ప్రముఖులు పెల్లేటి గోపాలకృష్ణారెడ్డి (యం. యల్. ఏ. గూడూరు), దండయాడి దశరథ రామయ్యనాయుడు (యం. యల్. ఏ. రాపూరు), పసుపులేటి సిద్ధయ్య నాయుడుగారు, మున్సిపల్ చెయిర్మన్, గూడూరు), [illegible] చెయిర్మన్, గూడూరు, అసిస్టెంటు కలెక్టర్ శ్రీ వి. సుందరేశన్, జిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ సి. టి. హేమచంద్రరావుగారితోకలిసి గూడూరు పట్టణంనుంచి చెయ్యారు గ్రామానికి వచ్చారు. చెయ్యారు పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ శ్రీకరరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారు మంత్రికి ఘనస్వాగతమిచ్చారు.

అనంతరం శ్రీ పసుపులేటి సిద్ధయ్యనాయుడుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ శ్రీకర రెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారు స్వాగతపత్రం, వినతిపత్రాలను యిచ్చారు. చెయ్యారు గ్రామంలో ఏడువేల మంది జనాభా వున్నారు. ఆసుపత్రి లేని కారణంగా బాధపడుచున్నారు. ఆసుపత్రిని స్థాపించేందుకు గాను శ్రీ గుంపెన వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారు రు. 5,000 లు విరాళం కూడా యిచ్చారని, ఆసుపత్రిని వెంటనే స్థాపించాలని కోరారు.

[illegible] పడకలవలని తెలిపారు.

మంత్రి సమాధానమిస్తూ, విద్యుచ్ఛక్తి [illegible]

బస్సు ప్రయాణీకులపై పన్ను విధింపు

తిరుపతి కౌన్సిల్ వినతి

తిరుపతి, ఫిబ్రవరి 17 — డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు గత సోమవారం రాత్రి యిక్కడికి వచ్చారు. తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుగారు ఆయనను స్వాగతమిచ్చారు.

మరునాడు వుదయం శ్రీ సంజీవరెడ్డిగారికి స్థానిక మునిసిపల్ కౌన్సిల్ వారు కౌన్సిల్ కార్యాలయంలో మెమొరాండం సమర్పించారు. మంత్రికి చెయిర్మన్ శ్రీ గురవారెడ్డిగారు పూలమాల వేశారు. బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణీకులపై యాత్రిక పన్ను విధించడానికి అనుమతించవలసిందిగా వారు కోరారు.

బస్సులపై సర్‌చార్జి

ఉప ముఖ్యమంత్రిపద్దకు రాయబారం

కాళహస్తి, ఫిబ్రవరి 15 — చిత్తూరు జిల్లా మోటారు యజమాన్య సంఘం వారు శ్రీ యన్. వెంకటకృష్ణనాయుడు (ఆంధ్ర రాష్ట్ర మోటారు యజమాన్య యూనియన్ కాంగ్రెసు) గారి నాయకత్వాన ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారివద్దకు రాయబారం వెళ్ళి బస్సు యజమానులపై విధించబడిన సర్‌చార్జిని రాబోవు మార్చి ఆఖరులోగా తొలగించాలని అభ్యర్థిస్తూ, [illegible] సర్‌చార్జి విధించుట న్యాయసమ్మతం కాదని, వెంటనే ప్రభుత్వం ఈ సర్‌చార్జిని తొలగించాలని చేసిన ఉత్తరువు మంత్రి దృష్టికి తెచ్చారు. శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానమిస్తూ, ఈ సర్‌చార్జి తొలగింపు విషయమై అకౌంటెంట్ జనరల్ అభిప్రాయం కోరామని, వారి నుంచి నివేదిక రాగానే తగు ఉత్తరువులు జారీ చేయబడునని తెలిపారు.

స్త్రీలకు వైద్యకళాశాల

తిరుపతి దేవస్థానం కమిటీకి శ్రీమతి రామసుబ్బమ్మగారి సూచన

తిరుపతి, ఫిబ్రవరి 17 — శ్రీ వెంకటేశ్వర స్త్రీల కళాశాల ద్వితీయ వార్షికోత్సవం [illegible] రవిన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారి సతీమణి, గారి అధ్యక్షతన జరిగింది.

ఉత్సవ సభకు హాజరైనవారిలో రవిన్యూ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు, చిత్తూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రామచంద్రారెడ్డిగారు, తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుగారు వున్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి [illegible] రంగనాయకమ్మగారు వార్షిక నివేదిక సమర్పించారు.

సభాధ్యక్షురాలు శ్రీమతి రామసుబ్బమ్మగారు తమ ఉపన్యాసంలో విద్యావతులైన స్త్రీలవల్ల దేశానికి ఎన్నో మేలు కలుగగలదని చెప్పారు. స్త్రీలు గుడ్డిగా పాశ్చాత్య నాగరికతను అనుకరించతగదని హెచ్చరించారు. ఇంతకాలం [illegible] స్త్రీలవల్ల దేశానికి ఏ ఉపకారం [illegible] స్త్రీలకు ప్రత్యేకంగా వైద్య కళాశాలను దేవస్థానంవారు [illegible] సిందిగా విజ్ఞప్తి చేశారు.

వినోద ప్రదర్శనాల తరువాత శ్రీమతి సరస్వతిగారు వందనసమర్పణ చేశారు.

సంపర, అనుభవ [illegible]

[illegible]

శ్రీ [illegible] లక్ష్మీనరసమ్మగారు వందన సమర్పణ చేశారు.

రేడియో

(ఫిబ్రవరి 23, మంగళవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ 6-55 ప్రారంభం, 7-0 (తె. వా), 7-15 [illegible]; 8-0 ఆం. వా; మ|| 12-30 [illegible] పాఠశాల విద్యార్థులకు [illegible]; 1-0 [illegible]; 1-30 [illegible]; 1-40 హిం. తె. వా; 2-0 [illegible]; 2-15 [illegible] పాఠశాల విద్యార్థులకు [illegible]; 4-0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు [illegible]; సా|| 5-30 వి. ఎస్. అంతిరావు (వి); 6-0 సంగీతశిక్షణ; 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 (వి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం — [illegible]; టి. లక్ష్మీపతి రావు - ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం - గీతావళి; 7-30 వాద్యబృందం; 7-45 నాటిక (హిం); 8-0 వి. ఎస్. అంతిరావు వి; 8-30 ఎ. వి. భాగవతి గా; 9-0 ఆం. వా; 9-15 ప్రసంగం (ఆం); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 311.3 మీటర్లలో ఉ 6-55 ప్రారంభం; 7-0 వాద్యసమ్మేళనం, 7-30 ఎస్. [illegible] గా; 8-0 ఆం. వా; మ|| 1-0 [illegible] కావ్యము: [illegible]; 1-30 (వి); 1-40 హిం. వా; 1-50 (వి); 4-30 (వి); సా|| 5-30 [illegible]; 6-0 ఆం. వా) — స్థానిక ప్రకటనలు, [illegible]; 6-15 [illegible]; 7-0 [illegible]; 9-0 (ఆం. వా); 9-15 (హిం. వా); 10-0 (వి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ 7-0 (తె. వా); వాతావరణ సూచన; 7-15 వి; మ|| 12-0 [illegible]; 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1-0 [illegible]; 1-30 (ఆం. వా); 1-40 (వి); 1-50 (తె. వా); 2-0 [illegible]; 2-15 [illegible] పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా|| 6-15 (వి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 [illegible]; 9-30 [illegible]; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ|| 6-55 (వి); 7-0 (తె. వా); 7-15 [illegible]; 7-45 [illegible]; 8-0 [illegible]; 8-30 [illegible]; మ|| 12-30 (వి); 1-0 [illegible]; [illegible]; 1-45 [illegible]; 1-50 తె. వా; సా|| 5-30 [illegible]; 5-45 [illegible]; 6-30 (వి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 [illegible]; 7-0 [illegible]; 7-15 [illegible]; 8-0 [illegible]; 8-15 [illegible]; 8-20 [illegible]; 8-30 [illegible]; 9-0 [illegible]; 9-30 [illegible]; 10-0 (వి); 10-30 ప్రసార సమాప్తి.

[illegible]

ఏలూరు, ఫిబ్రవరి 16 — [illegible]

సవరణ

[illegible]



ప్రపంచంలో మహోత్కృష్టమైన బాధానివారిణి

నొప్పులు, కాలినపుండ్లు, బొబ్బలు, గాయాలనివారణకు మిక్కిలి నిరపాయమైన, నిశ్చయమైన సాధనం

ప్రమాదాలు సంభవిస్తాయిగనుక ఎల్లప్పుడూ జామ్-బక్‌ను అందుబాటుగా ఉంచుకొండి. జామ్-బక్ రోగనివారకమైనది. జామ్-బక్ క్రిమి విధ్వంసిని. గాయాలపై ప్రమాదకరమైన క్రిములవి చేరని వ్వదు. జామ్-బక్ పుండ్లను త్వరలో మాన్పుతుంది. దీనిలో అమూల్యమైన అనేక దౌషధాలను పులతోపాటు బాధానివారణశక్తి, క్రొత్తచర్మం పుట్టించేశక్తి, ఇంకా ఇతరమునుగుణములు కలిగివున్నది. ఏమసుగజ్జి, ఇంకా ఇతర చర్మవ్యాధుల నివారణకు, ఒరిసి, అరిసి పుండ్లు పడిన పాదాలకు జామ్-బక్ వాడండి. జామ్-బక్‌లో జంతువుల కొవ్వు చేరలేదని హామీ ఇస్తున్నాం.

జామ్-బక్ ఔషధుల వ్యాపారులందరివద్ద లభిస్తుంది

ఏకైక ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాసు.

ఈనామ్ భూములకు రైత్వారీ రేట్లు

మద్రాసు ప్రభుత్వం అమలు జరుపుతున్న పద్ధతి చెల్లదని హైకోర్టు తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 19—తంజావూరు జిల్లాలో ప్రయివేటు భూములపై శిస్తులను నిర్ణయించడంలో మద్రాసు ప్రభుత్వం అనుసరిస్తున్న సూత్రాలను అమలు జరపడానికి వీలు లేదని మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచివారు కేసు ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ కేసు సారాంశం ఇది:—

జమీందారీ చట్టం ప్రకారం ఈనాము భూముల విషయంలో నోటిఫికేషన్ జరిగిననాటి నుంచి ఆ ప్రాంతంలో ఉన్న ఈనాము భూములన్నిటికీ రైత్వారీ పట్టాలు పొందే హక్కు కల్పిస్తున్నారు. ఇలా పట్టా పొందిన భూమికి చట్టరీత్యా ప్రభుత్వం నిర్ణయించగల శిస్తును చెల్లించవలసి ఉంటుంది కూడా.

ఈ శిస్తు లెక్కన సమీపంలోని రైత్వారీ గ్రామాలలో ఉన్న హెచ్చు రైత్వారీ రేట్లతో సమానంగా నిర్ణయించడం జరుగుతున్నది. ఇలాంటి మదింపు అన్యాయమని రాజ్యాంగంలోని 226 వ సూత్రం ప్రకారం తంజావూరు జిల్లాలోని కొన్ని గ్రామాల పట్టాదార్లు హైకోర్టులో అర్జీలను దాఖలు చేశారు.

దీనిపై తీర్పు చెబుతూ న్యాయమూర్తులు ఇలా పేర్కొన్నారు:—

ఈ శిస్తుల నిర్ణయించడంలో సమీపంలోని అనేకం రైత్వారీ భూములకు ఉన్న రేంటును బట్టి శిస్తులను నిర్ణయించాలనే సూత్రం స్థూలంగా అమలు జరుగుతున్న ఈ ప్రయివేటు భూముల విషయంలో జిల్లాలోని, తాలూకాలోని హెచ్చు రేట్లను ఆధారంగా తీసుకొని భూముల మంచి చెడ్డలతో సంబంధం లేకుండా హెచ్చు రేట్లు నిర్ణయించబడుతున్నవి.

ఈ విధంగా ప్రయివేటు భూములు, రైత్వారీ భూములు అన్న తేడా చూపించబడుతున్నది.

కనక రాజ్యాంగం ప్రకారం ఇలాంటి భేదం చూపడానికి వీలులేదు.

అందుచేత తంజావూరు జిల్లాలో మద్రాసు ప్రభుత్వం తాను అమలు జరుపుతున్న సూత్రాన్ని అమలుజరపడానికి వీలు లేదు.

విశాఖ నౌకా కేంద్రంలో పెట్రోలు నౌకల నిర్మాణం

ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 20—

విశాఖపట్నం నౌకా నిర్మాణ కేంద్రంలో త్వరలోనే రెండు ఆయిల్ టాంకర్స్ (పెట్రోలు ఓడలు) నిర్మించబడగలవని నేడిక్కడ భారత జాతీయ నౌకా యజమానుల సంఘ సమావేశంలో మాట్లాడుతూ ఇండియా ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి వెల్లడించారు. పంచవర్ష ప్రణాళిక ననుసరించి మన నౌకా నిర్మాణ పరిశ్రమ అభివృద్ధి సక్రమంగా జరుగుతున్నదన్నారు.

భారతీయుల సొంత టాంకర్ దళానికి ఈ రెండు టాంకర్లు కేంద్ర భాగం కాగలవని ఆయన అన్నారు. విదేశీయులతో నూనె ఒడంబడికల సందర్భంలో భారతీయ ఆయిల్ టాంకర్లు పెడిదిపెట్టవలెననే విషయంలో భారతీయ నౌకా యజమానులకు గల నియమాలను ఆయన తొలగించారు. ఈ విషయంలో ప్రభుత్వానికి సూచనలు చెయ్యవచ్చునన్నారు.

నూనె శుద్ధి కర్మాగారాల స్థాపన ఒడంబడికలలోని సూత్రాన్ని గురించి చెప్తూ, ఇండియాకు 35 లక్షల టన్నుల ముడి నూనెను, ఇండియానుంచి 10 లక్షల టన్నులు శుద్ధి చెయ్యబడ్డ నూనెను కోస్తాలో విదేశీయ ఫ్లాగ్ టాంకర్లు చేరవేయడాన్ని ఆయన సమర్థించారు. నూనె కంపెనీలతో సంప్రతింపులు జరిపే కాలంలో మన టాంకర్లు ఏర్పాటు లేకపోవడంవల్ల ఒడంబడికలో అటువంటి సూత్రం చేర్చబడిందన్నారు. అయితే, ప్రభుత్వానికి, లేక ప్రభుత్వ కార్పొరేషనుకు చెందిన టాంకర్ల ప్రవేశానికి ఆ ఒడంబడికలో ఒక సూత్రం అవకాశమిస్తున్నదన్నారు.

పంచవర్ష ప్రణాళిక ప్రకారం 6 లక్షల టన్నుల నౌకలను నిర్మించవలసివున్నదని, ఈ లక్ష్యాన్ని సాధించే కార్యక్రమం సంతృప్తికరంగా సాగుతున్నదని ఆయన అన్నారు. సముద్రాంతర వ్యాపారంకోసం ఈస్టర్న్ షిప్పింగు కార్పొరేషన్ నౌకలను, పోర్టుటగ్గులను, నా కాదిశం చాల చిన్న నౌకలను ఈ నిర్మాణ కేంద్రంలో నిర్మాణానికి ఆర్డర్లు ఇచ్చివున్నారన్నారు.

పంచవర్ష ప్రణాళిక ప్రారంభంనుంచి ఇండియా కంపెనీలు తమ ఓడలను, స్వయంగా 25,491 టన్నులను, ప్రభుత్వ సహాయంతో 35,520 టన్నులను వృద్ధి చేసుకొన్నాయి. ఈ రంగంలో ప్రణాళిక లక్ష్యం నెరవేరిందని వక్త అన్నారు.

విశాఖ కేంద్రంలో 1954 చివరకు కాలంనాటికి 7 నౌకల నిర్మాణం పూర్తి కాగలదన్నారు. వీటి మొత్తం 55,504 టన్నులు. ఇది 45,270 టన్నుల ఓడలు ప్రణాళిక పూర్తి కాలంలో నిర్మించ బడగలవన్నారు. ఇదికాక ఇండియన్ షిప్పింగ్ కంపెనీల ఆర్డర్లు 24,000 టన్నుల వరకు వున్నాయి. అందులో ప్రణాళిక కాలం ముగిసే నాటికి 15,000 టన్నుల ఓడలు నిర్మాణంలో వుంటాయన్నారు.

మొదట్లో, ఈ నిర్మాణ కేంద్రంలో స్వంత నౌకలు మాత్రమే నిర్మించబడేవి. ఇప్పుడు సముద్రాంతర ప్రయాణంచేసే డీసెల్ నౌకలు, ప్యాసెంజర్, కార్గో నౌకలు, పోర్టుటగ్గులు, ఎక్స్ప్లొ... బాకలకోసం చిన్న చిన్న ఓడలుకూడా ఈ కేంద్రంలో నిర్మించబడుతున్నాయి.

విశాఖపట్నంలో డ్రై డాక్ నిర్మాణం మూలాన్ని సముద్రాలలోని ఓడల మరమ్మతులు సులభతరం చేయగలదు.

త్వరలోనే ఈ కేంద్రంనుంచి 59 లక్షల రూపాయలతో నిర్మించబడ్డ ఒక 8,000 టన్నుల ఓడ, 85 లక్షలతో కట్టబడ్డ 7,000 టన్నుల డీసెల్ నౌక నిర్మాణం పూర్తి అయి పైటికి వస్తున్నాయి.

సింధియా కంపెనీచే ఇండియా-బ్రిటన్‌కి రవాణా సర్వీస్ రద్దుచేయబడడం గురించి చెప్తూ, కొన్ని కాలపు సబ్సిడీతో ఈ సర్వీస్ తిరిగి లాభసాటి కాగలదని ప్రభుత్వం విశ్వసించివుంటే సహాయం చేయబడేదేనని మంత్రి అన్నారు.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. దండేకర్ నౌకా నిర్మాణ పరిశ్రమకు ప్రభుత్వం సహాయపడవలసిన అవసరం గురించి నొక్కి వక్కాణించారు.

రెండు లక్షల రైల్వే స్లీపర్లు

పాకిస్తాన్‌కు కొట్టుకుపోయాయి

జమ్ము, ఫిబ్రవరి 20—జమ్ము-కిశ్ 20 మైళ్ళ దూరంలోవున్న అఖనూర్ వద్ద [illegible] నది [illegible] రెండు లక్షల రైల్వే స్లీపర్లు [illegible] రావడంతో పాకిస్తాన్ వైపు కొట్టుకుపోయాయి.

[illegible] వరదలు [illegible], కాలువలు అన్ని పొంగాయి.

కొన్ని రోజుల క్రితం ఇక లక్ష స్లీపర్లు పాకిస్తాన్ వైపు కొట్టుకుపోయిన సంగతి పాఠకులకు విదితమే.

గోవింద్‌సాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టునుంచి ఢిల్లీ, పెప్సు, పంజాబు రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తి పంపకం విషయమై చర్చలు జరిపేందుకుగాను ఈ రాష్ట్రాల చీఫ్ ఇంజనీరులు చండీఘర్‌లో శుక్రవారం నాడు సమావేశమై చర్చలు ప్రారంభించారు.

ప్రజాస్వామ్య విధానం సాఫల్య వైఫల్యాలు

స్థానిక సంస్థల నిర్వహణపైనే ఆధారపడ్డవని నిజాం మంత్రి శ్రీ ఎక్‌బోటే హెచ్చరిక

సికింద్రాబాద్, ఫిబ్రవరి 21—

హైదరాబాద్ ప్రభుత్వం స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ గోపాల్ రావ్ ఎక్‌బోటే నేడు అఖిల హైదరాబాద్ స్థానిక సంస్థల మహాసభను ప్రారంభోత్సవం జరుపుతూ, ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలయిన స్థానిక స్వపరిపాలన సంస్థల నిర్వహణ సమర్థంగాను, ప్రజాభిప్రాయానుగుణంగా జరపడంపైనే దేశంలో ప్రజాస్వామ్యం సాఫల్య వైఫల్యాలు ఆధారపడి వున్నవని హెచ్చరించారు.

ఈ మహాసభ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆవరణాన జరిగింది. మేయర్ శ్రీ మాడపాటి హనుమంతరావు గారు అధ్యక్షత వహించారు. గ్రామ పంచాయతీలు గ్రామీణులకు సంతృప్తికరంగా పరిపాలన సాగించవలసిన అవసరం వుందని మంత్రి నొక్కి వక్కాణించారు.

గ్రామ వాయంలో నూటికి 15 వంతులు స్థానిక పంచాయతీలకు సబ్సిడీగా ఇవ్వాలనే నిబంధనను ప్రభుత్వం పాటించక పోతున్నందుకు మంత్రి విచారం ప్రకటిస్తూ, ఈ పొరపాటు తొలగించుకొనడానికి ప్రభుత్వం ఇకమీద ప్రయత్నిస్తుందని, ప్రభుత్వం ఆర్థిక పరిస్థితినిబట్టి తన హామీలను పూరించడానికి హృదయపూర్వకంగా ప్రయత్నించవలసి వుంటుందని అన్నారు.

స్థానిక సంస్థలు, తమ ఆర్థిక స్థోమతికోసం చట్టంలో అవకాశం కల్పించిన పన్నులన్నిటినీ విధించాలని, స్థానిక సంస్థలకు డబ్బు లేకపోవడానికి కారణం పన్నులు తక్కువగా విధించడమేనని ఆయన అన్నారు.

గ్రామ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలు ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమం పంచవర్ష ప్రణాళికలో తక్కిన సంవత్సరాలలో జరుగుతుందని, దీనికోసం కేంద్ర ప్రభుత్వం 131 లక్షలు కేటాయించిందని అన్నారు. ప్రస్తుతానికి ప్రభుత్వం దాదాపు ఏడు లక్షలు, జిల్లాబోర్డులు 17½ లక్షలు కేటాయించిందన్నారు. ఈ ప్రణాళికలు త్వరితంగా అమలుజరగడానికి ఈవారుల

(మిగతా 2 వ పేజీలో)

దక్షిణ రైల్వే నిర్వహణలో 140 లక్షల లోటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—

రైల్వే బడ్జెట్‌లో మొత్తంమీద 514 లక్షల మిగులు కనబడుతున్నప్పటికీ ఇండియాలో ఆరు జోనల్ రైల్వేలలోను మూడింటి నిర్వహణలో 1954—55 లో నష్టం రాగలదని భావించబడుతున్నది.

నార్తరన్ రైల్వేలో (రు 18,68,000), ఈశాన్య రైల్వేలో (రూ 7,04,46,000) దక్షిణ రైల్వేలో (రు 1,36,5000) నష్టం రాగలదని భావించబడుతున్నది.

కొత్త బడ్జెట్ సంవత్సరంనుంచి మాత్రమే ప్రాంతీయంగా ఆయా జోనుల నిర్వహణ ఏవిధంగా జరుగుతున్నదో తెలుసుకోవడానికి అవకాశం కలుగుతున్నది.

మొదట్లో జోనుల పద్ధతి ఏర్పాటు చేయబడినప్పుడు విడివిడిగా లెక్కలు తీసే ఏర్పాట్లు రద్దుచేయబడింది. అయితే సీనియర్ ఉద్యోగుల, అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగుల అడ్‌హాక్ సంఘాలు ఆయా జోనులకు ప్రత్యేకమైన అక్కౌంటింగ్ పద్ధతులను ప్రారంభించాలని సూచించింది.

ప్రతి రైల్వే జోన్‌కు ఆదాయ వ్యయాలను ప్రత్యేకంగా లెక్కలు వ్రాయడం వల్ల వాటిని సమర్థంగా నిర్వహించడానికి అవకాశం కలుగగలదని వారు సిఫారసు చేశారు.

వింధ్యపర్వతాల మీదుగా రైలు లైను నిర్మాణం

ఇండియన్ ఇంజనీర్ల అద్భుత ప్రతిభ

భోపాల్, ఫిబ్రవరి 20—సెంట్రల్ రైల్వేలో ఇటార్సీ—భోపాల్ సెక్షన్‌లో వింధ్యపర్వత శ్రేణులను తొలిచి [illegible] మధ్య 16 మైళ్ళ పొడుగున రైల్వే నిర్మించబడింది. దీనిని రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ ఓ. వి. అళగేశన్ ప్రారంభోత్సవం జరిపారు.

దీని నిర్మాణానికి 260 లక్షల రూపాయలైంది. ఇందువల్ల ఢిల్లీ-మద్రాసు గ్రాండ్ ట్రంక్ రైల్వేపై [illegible] తగ్గుతుంది. ఈ మార్గం ద్వారా పైకి వచ్చే రైళ్ళు మాత్రమే ప్రయాణం చేస్తాయి. పాతమార్గం వెంట దిగువకు వచ్చే రైళ్ళు ప్రయాణం చేస్తాయి.

ఈ కొత్త లైను నిర్మాణంలో అమెరికన్ ఇంజనీర్లు సాధించజాలని విజయాలను ఇండియన్ ఇంజనీర్లు సాధించినట్లు చెప్పబడుతున్నది.

దుర్గమ పర్వత శ్రేణులగుండా ఈ రైలుమార్గాన్ని నిర్మించడానికి ఐదు సంవత్సరాలు పట్టింది.

బార్ఖేడా స్టేషన్‌లో శ్రీ ఓ. వి. అళగేశన్ ఈ కొత్త రైలుమార్గానికి ప్రారంభోత్సవం జరిపారు. దేశంలో పూర్తి అయిన ప్రతి ప్రాజెక్టు భారతావని సర్వతోముఖాభ్యుదయానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ ప్రారంభోత్సవ సభకు భోపాల్ ముఖ్యమంత్రి డాక్టర్ ఎస్. డి. శర్మ, సెంట్రల్ రైల్వేల జనరల్ మేనేజర్ హెచ్. పి. మైరా వచ్చారు. చుట్టుపక్కల గ్రామప్రజలు అనేక వేలమంది కూడా ఈ ఉత్సవానికి వచ్చారు.

కృషికార్ లోక్‌పార్టీ సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 16— ఆంధ్ర కృషికార్ లోక్‌పార్టీ కార్యవర్గసభ్యుల, లెజిస్లేచర్ పార్టీ సభ్యుల సంయుక్త సమావేశం లెజిస్లేచర్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను, కర్నూలులో శాసనసభ్యుల హాస్టల్‌లోని శ్రీ లచ్చన్నగారి బసలో ఈ నెల 24 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని కార్యదర్శులు ప్రకటించారు.

తోడేలు పెంచిన "రాము" పక్షవాత రోగికాదట

లక్నో, ఫిబ్రవరి 19—తోడేలు పెంచినట్లు భావింపబడుతున్న "రాము" అనే పిల్లవాడు, కిందటేడు రైలుస్టేషన్‌లో దొరికేవరకు జంతువుల మధ్యనే వుండి వుండేవాడని, [illegible] పెరిగి వుండవచ్చునని చెప్పడానికి తగ్గ ఆధారాలున్నవని, అతన్ని పరీక్షిస్తున్న [illegible] బలరాంపూర్ ఆసుపత్రిలోని వైద్యులు నేడిక్కడ వక్కాణించారు.

కొంతమంది వైద్యులు, మనస్తత్వ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడినట్లు యితడు పక్షవాతరోగి కాడని, యిటీవల తాము జరిపిన పరీక్షలోకూడా ఆ చిహ్నాలేమీ కనబడలేదని అన్నారు.

ఇటీవలనే ఎక్స్‌రే పరీక్ష జరిగిన ఈ కుర్రవాని వయస్సు తొమ్మిది, 11 సంవత్సరాలమధ్య వుండవచ్చునని భావించబడుతున్నది.

ఇతడి అలవాట్లను గురించి మరింత నిర్ధారణగా తెలిసికొనే నిమిత్తం ఇతడి వద్దకు తోడేలునో తోడేలుపిల్లనో తీసికొని వచ్చి, అతడేమి చేస్తాడో డాక్టర్లు పరిశీలించనున్నారట.

క్రమేణా "రాము" శాకాహారానికి అలవాటు పడుతున్నాడు. మొదట్లో పచ్చి మాంసం తప్ప తినేవాడు కాదు. శకాహారం పెడితే వాంతి చేసుకొనేవాడు.

చూడవచ్చేవారివల్ల వైద్యుల పనికి అంతరాయం కలగకుండా వుండే నిమిత్తం అతనిని ఒక స్పెషల్ వార్డుకు మార్చారు.

ఈ లోపల రైల్వే పోలీసులు కూడా రైల్వే స్టేషన్‌లో యితడు ఎలా వదిలి పెట్టబడ్డాడో ఎక్కువ వివరాలు తెలిసికొనే నిమిత్తం పరిశోధనలు సాగిస్తున్నారు.

ఏమైనా మొదట్లో అనుకొన్నట్లు యితను రైల్వే కంపార్ట్‌మెంటులో దొరకలేదని, లక్నో రైల్వేస్టేషన్‌లోని మూడవ తరగతి వెయిటింగ్ రూమ్‌లో దొరికాడని తర్వాత తెలియవచ్చింది.

1954 ఫిబ్రవరి 22, సోమవారం
విజయనామ సంవత్సర
మాఘ బహుళ పంచమి
పంచమి 60.0 పూర్తిగా
చిత్త రా॥ 12.11 గంటలవరకు
వర్జ్యం ఉ॥ 6.37 నుంచి 8.23 గంటల
తే॥ 6.23 గంటలనుంచి



ఐ. సి. ఎ. (I. C. A.) తో కూడిన పెట్రోల్ మీ ఇంజను పవరు తగ్గించు రెండు గొప్ప కారణాలను తొలగించును

షెల్ వారు కనిపెట్టి తయారింపబడిన ఐ. సి. ఎ. (I C A) (ignition control additive), కంబషన్ ఛాంబరులో నిలువ వుండే వస్తువులు మూలాన ప్రి ఇగ్నిషన్ (Pre-ignition) మరియు స్పార్కింగ్ ప్లగ్ నిప్పు పుట్టించి మీ ఇంజను పవరు తగ్గించునట్టి రెండు గొప్ప లోటులను నిర్మూలించును. ట్రైక్రిసిల్ ఫాస్ఫేట్ (tricresyl phosphate) తో కూడిన ఈ ఐ. సి. ఎ. (I C A) మీ ఇంజనులో క్రమేణా పోగుచేరు అనవసర నిలువను, దాని రసాయనిక స్వభావాన్ని దానికి గల నిజశక్తిని మార్పించి ఇంజనుకు హాని కలిగించకుండా చేయును. ఇంజను పవరు తగ్గిపోవుటకు రెండు ముఖ్య కారణాలు: కంబషన్ చాంబరులో పోగుచేరు లోహపు నిలువలు వేడెకి ఎర్రగా కాలి పెట్రోల్/గాలి మిక్స్చరు సకాలానికి ముందుగానే నిప్పు పుట్టించునట్లు చేయును. ఈలాంటి ప్రి ఇగ్నిషన్ (Pre-ignition) మీ ఇంజనును పాడు చేయును. ఈ విధంగా చేరుకొన్న నిలువలు స్పార్కింగ్ ప్లగ్ మీద పోగై షార్ట్ సర్క్యూట్‌కు కారణ హేతువగుచున్నవి. ఇవి మీ ఇంజను పవరును పోగొట్టి మీకు కడునష్టాన్ని చేకూర్చును.

ఇంతకుపూర్వం ఇతరమైన పెట్రోల్ పొందని గుణాన్ని ఐ. సి. ఎ. (I C A) పొందియున్నది. మొదట, నిలువలు అగ్ని పుట్టించకుండా చేసి ప్రి ఇగ్నిషన్ (Pre-ignition ఆపును. రెండవసారి ఈ నిలువల స్వభావాన్ని మార్చి స్పార్కింగ్ ప్లగ్స్ షార్ట్ సర్క్యూట్ కాకుండా చేయును.

ఈ రోజునుంచి మీరు అన్ని సిలండర్లకు అన్ని వేళలయందును, బర్మా-షెల్ అమ్మకపుచోట్లయందును, షెల్ మరియు బి. ఒ. సి. పర్లను లభించు ఐ. సి. ఎ. (I C A) కు మార్చి క్రమంగా వాడండి.

ఐ. సి. ఎ. (I. C. A.) మీకు ఏమి చేయును?

ఇంజనులో నిమిడ్చిన హయ్య పవరుయొక్క ప్రతి ఔన్సును మీరు సంపూర్తిగా ఉపయోగించుటకు అవకాశమిచ్చును. మీ కొత్త కారు దాని క్రొత్తదనాన్ని చాలకాలం వరకు నిలుపుకొనుటకును, పాత కారు పోగొట్టుకొనిన పవరును తిరిగి పొందునట్లు చేయును. ప్రి ఇగ్నిషన్, పాక్సు, మరియు అరుగుదల ఉండే తప్పించి కారు చాలాకాలం పనిచేయునట్లు చేసి, మీకు ఎలాంటి అనుమానం లేకుండా కారు పోయిగా నడుపునట్లు చేయును. ఐ. సి. ఎ. (I. C. A.) కి ప్రత్యేకంగా అధిక ఖర్చు లేదు. దీనిని మీరు బర్మా షెల్ అమ్మకపు చోట్లయందును, షెల్ మరియు బి. ఒ. సి. పర్లను ప్రత్యేక ఖర్చు లేకుండా కొనవచ్చును.



ఎడమవైపు డయాగ్రములో చూపిన లాగు సిలిండరులో పిస్టను కదలుటకు మునుపే ఈ నిలువ చేరియుండు వీ చోట్లైను మిక్స్చరును రగిలించి నిప్పు పుట్టించును. దీనిని ప్రి ఇగ్నిషన్ అని అంటారు. ఐ. సి. ఎ. (I. C. A.) ఈ నిలువలు అగ్గిని పుట్టనీయక చేయడంచేత ప్రి ఇగ్నిషన్ కలుగదు. కుడివైపు చూపినట్లు మీ సిలండరు సకాలానికి నిప్పును పుట్టించును. ఇందువలన మీ కారు ఖండితంగా సున్నితంగా పరుగెత్తుట మీరు గాంచగలరు.



చిట్టచివర ఎడమవైపు ప్లగ్‌లో నిప్పు రగలడంలేదు. ఇందుకు కారణం నిలువులు ప్లగ్‌లో పోగై షార్ట్ సర్క్యూట్‌కు హేతువగుచున్నది. ఐ. సి. ఎ. (I. C. A.) తో కూడిన షెల్ లేక బి. ఒ. సి. పెట్రోలుతో కొన్ని వందల మైళ్ళు నడిపినట్లయితే విద్యుచ్ఛక్తి యొక్క శక్తి ఎక్కువై మీ ప్లగ్‌లో తిరిగి నిప్పు పుట్టించునట్లు చేయును.

రెండు టాంకులను నింపి పరీక్షించుట

ప్రయత్నించినారా!

బర్మా షెల్ అమ్మకపు చోట్లయందును, షెల్ మరియు బి. ఒ. సి. పర్లను దొరకు ఐ. సి. ఎ (I. C. A.) తో కూడిన పెట్రోలుతో మీ టాంకును నింపండి. మీకు మంచి ఫలితం కావాలంటే మీ టాంకులో కారు నడుపునప్పుడు పాతి భాగం మాత్రమే పెట్రోలు నిండి యుండవలెను. మరియు ఐ.సి.ఎ (I. C. A.) తో కూడిన పెట్రోల్ మొదటి రెండవటి నింపునప్పుడు ఇతర సాధారణమైన పెట్రోల్ కొద్దిగా నిలువయై యుండును. కాబట్టి రెండవసారి మీరు పెట్రోల్ నింపునప్పుడు ఐ. సి. ఎ. (I. C. A.) తో కూడినదై యుండవలెను. అప్పుడు మీ కారులోని మార్పు మీకు తెలియకపోతే మేము చాలంతే చేసేదేము. క్రొత్తగా ఉన్నప్పుడు లేక ఓవర్ ఆయిల్ అయి మీకు తిరిగి వచ్చినప్పుడు ఎలా ఇంజను పనిచేస్తుందో అంతకంటే ఉన్నతంగా ఎడపకం, ఎక్కువ పవరుతో పని చేయడం మీరు గుర్తించగలరు. మామూలుగా నడపడం అంటే అరుగుదల తక్కువ, మరియు అరుగుదల కూడ తక్కువని మీకు తెలిసిన విషయమే. మీ కారు ఐ. సి. ఎ. (I C A) తో బాగుగా పనిచేయుచున్నదంటే ఒక గాలనుకు ఎక్కువ మైలేజి యున్నదని అర్థం.

ప్రయత్నించి రుజువు చేయండి



ICA
"LICENSED UNDER SHELL PATENTS"
(IGNITION CONTROL ADDITIVE)

ఎక్కువ పవరు ఎక్కువ మైలేజీ
సున్నితమైన పరుగు ప్లగ్ దీర్ఘాయువు

షెల్ పేటెంట్ల క్రింద లైసెన్సు పొందబడినది. (ఇగ్నిషన్ కంట్రోల్ అడిటివ్.)

ఐ. సి. ఎ. (I. C. A.) నింపి తదుపరి మార్పును గుర్తించండి!

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 46
8 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: మంగళవారం
23-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు 807807

రైలు వేగంలో రికార్డు

డిజాన్, ఫిబ్రవరి 20—విద్యుత్తు అమిత వేగంతో నడపడంలో ఫ్రెంచి రైల్వేలు ప్రపంచం మొత్తంమీద కొత్త రికార్డును స్థాపించాయి. ఇక్కడినుంచి బోనుకు వెళ్ళిన ఒక ఎక్స్‌ప్రెస్ రైలు గంటకు 141 మైళ్ళ వేగంతో నేడు ప్రయాణం చేసింది. ఇదే రైలు నిన్న 133 మైళ్ళ వేగంతో ప్రయాణం చేసింది.

అసెంబ్లీ బడ్జెట్టు సమావేశ ప్రారంభం - జిల్లాబోర్డుల చట్టం సవరణకు బిల్లు

స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితి పొడిగింపుకు స్థానిక సంస్థల మంత్రి తిమ్మారెడ్డిగారి ప్రతిపాదన

జిల్లాబోర్డులకు ప్రత్యామ్నాయ సంస్థలను నెలకొల్పే విషయమై యోచన జరుగుతున్నదట

కర్నూలు, ఫిబ్రవరి 22— నేడు అసెంబ్లీ సమావేశం కాగానే ప్రశ్నోత్తరాల కాలం ముగిసిన పిమ్మట స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు మద్రాసు జిల్లాబోర్డుల (ఆంధ్ర సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు.

ఈ బిల్లును వ్యతిరేకంగా చెప్పబడ్డ అభ్యంతరాలన్నిటినీ స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారు ప్రారంభంలో త్రోసిపుచ్చారు.

జిల్లాబోర్డుల పరిపాలనను ప్రస్తుతం నిర్వహిస్తున్న స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలపరిమితిని మరొక ఏడాది వరకు పొడుగించడానికి వీలుగా ఈ చట్టం ప్రకారం 1955 మార్చి 31 వ తేదీవరకు పెంచడానికి ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది.

ఈ బిల్లును మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రవేశపెడుతూ, జిల్లాబోర్డుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నదని, వాటి పరిపాలన సవ్యంగా సాగడానికి ప్రభుత్వమే సహాయం చెయ్యవలసి వస్తున్నదని, బోర్డులు విధించిన పన్నులు వసూలు చేసేదికూడా ప్రభుత్వమేనని, జిల్లాబోర్డుల కార్యకలాపాలన్నిటినీ ప్రభుత్వంకూడా నిర్వహిస్తున్నదని, అందువల్ల వీటిని రద్దు చేయ్యాలని ప్రభుత్వం నిశ్చయించిందని, పైన ప్రతిగ్రామంలోను పంచాయతీలను నెలకొల్పాలనే ప్రభుత్వలక్ష్యం సిద్ధించినప్పుడు యీ బోర్డుల అవసరం వుండదని అన్నారు.

జిల్లాబోర్డులను రద్దుచేసిన తర్వాత వాటి కార్యకలాపాలను నిర్వహించే నిమిత్తం ప్రత్యామ్నాయ సంస్థలను నెలకొల్పే విషయమై ప్రభుత్వం యోచించవలసి వున్నది. కనుక ఈ బిల్లు ప్రవేశపెట్టబడిందని ఆయన వివరించారు కూడా.

ఈ బిల్లుపై సాధారణ చర్చ మధ్యాహ్నం రెండున్నరగంటలకు అసెంబ్లీ సమావేశమైనపుడు ప్రారంభమయింది.

మద్రాసుకు ఆంధ్రరాష్ట్రం బియ్యం

అసెంబ్లీలో మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారి జవాబు

కర్నూలు, ఫిబ్రవరి 22 — 1954లో మద్రాసురాష్ట్రానికి ఆంధ్రప్రభుత్వం రెండు లక్షల టన్నులబియ్యం సరఫరా చేయడానికి అంగీకరించిందని రెవిన్యూశాఖామంత్రి శ్రీ క. కోటిరెడ్డిగారు నేడు అసెంబ్లీ ప్రశ్న సమయంలో శ్రీ వేమయ్యగారి ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఈ బియ్యంలో సగం ప్రభుత్వం ఖాతామీద తక్కిన సగం ప్రైవేటు వ్యాపారుల ద్వారా మద్రాసు మార్కెట్టుకు సరఫరా చేయబడుతుందని, జోనల్ పద్ధతిని రద్దు చేయాలందిగా భారత ప్రభుత్వాన్ని ఆంధ్రప్రభుత్వం కోరిందని మంత్రి అన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ధాన్యం దొంగరవాణా అరికట్టడానికి ప్రభుత్వం సరిహద్దు ప్రాంతాలలో కొన్ని నిర్బంధాలు విధించిం దన్నారు.

[illegible] మంత్రి శ్రీ [illegible] మిచ్చారు.

శ్రీ గౌతు లచ్చన్నగారు: మైసూరు సరిహద్దులలో భూములు గల ఆంధ్ర రైతులు, ఆంధ్ర ప్రాంతంలో భూములు కలిగివున్నారు. మైసూరు రైతులూ సరిహద్దులలో నిర్బంధాలు కారణంగా తమ ధాన్యాన్ని తరలించుకొని పోవడంలో కష్టాలు పడుతున్నారు.

రెవిన్యూమంత్రి:— ఈ విషయమై ప్రభుత్వానికి ఫిర్యాదులేమీ [illegible] మైసూరు ప్రభుత్వాలనుంచి. కాని, రైతులనుంచి రాలేదండి. అయినా, చిక్కులు తొలగించడానికి ప్రయత్నిస్తాను.

లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ బెంచి శ్రీ యస్. ముజుందార్ అధ్యక్షతన ఆస్పత్రులకు సంబంధించిన కార్మిక వివాదాలను పరిష్కరించడానికై ప్రత్యేకంగా ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ను నియమించింది.

నిర్బంధ ధాన్యసేకరణ

చిన్న వ్యాపారస్థులను మినహాయింపు చేయడానికి ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, ఫిబ్రవరి 22— ఆంధ్రరాష్ట్రం లోని బియ్యం వ్యాపారులలో, ఏ ఒక్క నెలలో నైనా 1600 మణుగుల ధాన్యం లేదా 1200 మణుగుల బియ్యానికి మించి కొన్న వారు మాత్రమే తమ నిల్వలలో నూటికి 40 వంతులు ప్రభుత్వానికి అప్పగింత పెట్టవలసి వుంటుందని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పుడు అమలులో నిర్బంధ ధాన్య సేకరణ విధానం కింద నెలకు 400 మణుగుల ధాన్యంలేదా 300 మణుగుల బియ్యానికిమించి కొన్న వ్యాపారస్తులు మాత్రమే తమ నిల్వలలో నూటికి 40 వంతులు ప్రభుత్వానికి అప్పగించి పెట్టడం జరుగుతున్నది. చిన్న వర్తకులను నిర్బంధ ధాన్య సేకరణ నుంచి మినహాయించే ఉద్దేశ్యం ఈ కొత్త నిర్ణయాన్ని ఆంధ్ర మంత్రివర్గం గత రాత్రి సమావేశమై చేసింది.

ఈ సమావేశానికి ముందు రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు ఉన్నతాధికారుల సమావేశం జరిపారు. రివెన్యూ బోర్డు సభ్యులు శ్రీ ఉన్నితన్, శ్రీ యం. పి. పాయ్, రివెన్యూ కార్యదర్శి శ్రీ యం. టి. రాజుగారు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నిన్నను కాకినాడనుంచి వచ్చిన మిల్లర్లు బియ్యం వ్యాపారస్తుల రాయబారవర్గం ఒకటి రివెన్యూ మంత్రిని కలుసుకొని ప్రభుత్వం ఉత్తరువుల వల్ల తమకు కలుగుతున్న చిక్కులను వివరించారు. స్వచ్ఛంద ధాన్య సేకరణ విధానం కింద హెచ్చు ధరలకు తాము కొని నిల్వచేసిన ధాన్యానికి ఇప్పుడు సివిల్ సప్లయిల కమిషనర్ నిర్ణయిస్తున్న ధరల ప్రకారం ప్రతి 40 బస్తాలకు దాదాపు 110 రూ. నష్టం వస్తున్నదని ఈ ప్రతినిధివర్గంవారు చేసిన వాదం రివెన్యూ మంత్రికి నచ్చినట్టు తెలుస్తున్నది. తమ నిల్వలో అయినంత రెండు వంతులను హెచ్చుగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే బియ్యం మార్కెట్టులో తీవ్రమైన మాంద్యం రాగలదని, అది వాణిజ్య వర్గాలకు నష్టం తెస్తుందని కూడా వాదించారట. అదీ కాక మిల్లర్లకంటె చిల్లర వ్యాపారస్థులు ఎక్కువగా క్షేమం చేస్తారు కనక అమ్మకం పన్ను ఆదాయాన్ని ప్రభుత్వం నష్టపోవలసి వస్తుందని కూడా వివరించారట.

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

కేంద్రంనుంచి గ్రాంటు పొందాలని ఆంధ్ర ప్రభుత్వానికి 40 మంది శాసనసభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 21— ఆంధ్రరాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, షెడ్యూల్ జాతుల అభివృద్ధికిగాను పాలికా కోటి రూపాయలు చొప్పున అయిదు సంవత్సరాలపాటు ఇండియా ప్రభుత్వంనుంచి గ్రాంటులు పొందాలని సూచిస్తూ అన్ని జిల్లాలకు, అన్ని పార్టీలకు చెందిన 40 మంది శాసనసభ్యులు సంతకాలు చేసిన మెమొరాండం ఆంధ్ర ఆర్థిక మంత్రికి నేడు అందజేయబడింది.

ఈ మెమొరాండంపై సంతకాలు చేసినవారిలో కింది శాసన సభ్యులు వున్నారు.

శ్రీ వై. వి. కృష్ణరావు, శ్రీ బాపన్న కొర, శ్రీ ఎ. సీలాద్రిరావు రెడ్డి, శ్రీ వై. ఆదినారాయణ రెడ్డి, శ్రీ ఆర్. యల్. నరసింహం, శ్రీ ఎస్. వి. యల్. నరసింహరావు, శ్రీ హెచ్. ఎస్. దొర, శ్రీ కె. వి. [illegible] శ్రీ ఎస్. [illegible] శ్రీ యం. ఆర్. అప్పారావు, శ్రీ [illegible]

ఏజెన్సీలలోని షెడ్యూల్ ప్రాంతాలు చాలా వెనకబడి వున్నవని, చిరకాలంగా అశ్రద్ధ చేయడంవల్ల ఆదివాసి ప్రాంతాలు [illegible] కలు, వ్యవసాయ భూములద్వారా అపారమైన ఆదాయాన్ని అవి సమకూర్చ గలవని వారు వివరించారు. అందువల్లగాను పాలికా కోటి రూపాయలు చొప్పున అయిదు సంవత్సరాలపాటు కేంద్రంనుంచి గ్రాంటును పొందాలని కోరారు.

ఏజెన్సీ ప్రాంతాలను అందుబాటు చేయడానికిగాను ముందుగా రోడ్లను జరగాలని సూచించారు.—

(1) [illegible]

ఈ [illegible]

మద్యనిషేధ వైఫల్య కారణాల వివరణ

రామమూర్తి కమిటీ నివేదికలోని వివరాలు

పరిమిత మద్యపాన విధానాన్ని అనుసరించడానికి 14 సూచనలు

"ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి, కర్నూలు, ఫిబ్రవరి 22— లైసెన్సులు పొందిన దుకాణాలలో పర్మిట్లు అవసరం లేకుండా కల్లు త్రాగడానికి, మెడికల్ సర్టిఫికేట్లు అవసరం లేకుండా పర్మిట్లపై విదేశీమద్యాలు త్రాగడానికి అనుమతించడానికి అనువుగా మద్యనిషేధ చట్టాన్ని సవరించాలని శ్రీ రామమూర్తి కమిటీవారు ఆంధ్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఏకగ్రీవంగా సూచించారు.

మద్యనిషేధం అమలు పూర్తిగా విఫలమైనదనడానికి కావలసినంత సాక్ష్యం కలదని, త్రాగుడుకు అలవాటు పడిన వారిలో నూటికి 50 మొదలు నూరు వంతుల వరకు ఇంకా త్రాగుతూనే వున్నారని కూడా వారు స్పష్టం చేశారు.

తాము సూచించిన విధానంకింద 21 సంవత్సరాల వయస్సుకు లోపుగా వున్న స్త్రీ పురుషులకు మద్యాన్ని అమ్మరాదని కూడా సూచించారు.

సారాయిమీద ఎక్సైజు సుంకాన్ని తగ్గించి వాడకందారులకు చౌకగా లభ్యమగునట్టు చేయాలని కూడా సలహా ఇచ్చారు.

"ఎక్కువ ఆదాయం తీయాలన్న" ధోరణిలో కాక, "తక్కువ మద్యాన్ని త్రాగేటట్టు చేయాలన్న" లక్ష్యంతో నూతన ఎక్సైజు విధానాన్ని అనుసరించి, దానికింద వచ్చేఆదాయాన్ని అభ్యుదయ పథకాలకు ఖర్చు చేయాలని కూడా సూచించారు.

శ్రీ రామమూర్తి కమిటీవారు చేసిన 14 సూచనల వివరాలు ఇవి:—

1. మద్యనిషేధానికి సంబంధించిన చట్టాన్ని సవరించాలి.
2. పర్మిట్ లేకుండా కల్లు త్రాగడానికి అనుమతించాలి.
3. మనిషికి ఇంత అన్న రేషన్ పద్ధతిలో నిర్ణీతమైన దుకాణాలలో పర్మిట్లపై సారాయి త్రాగడానికి అనుమతించాలి.
4. లైసెన్సు పొందిన దుకాణాలు వున్న ఆవరణలలో మాత్రమే త్రాగడానికి అనుమతించాలి.
5. కల్లు, సారాయి అమ్మే దుకాణాలను పాటకు పెట్టాలి.
6. సారాయిపై సుంకాలను తగ్గించి వాడకందార్లకు చౌకగా లభ్యమగునట్టు చేయాలి.
7. నివాస స్థలాలకు సమీపంలో కల్లు, సారా దుకాణాలు వుండకూడదు.
8. 21 సంవత్సరాలకు లోపు వయస్సుగల స్త్రీ పురుషులకు మద్యం అమ్మకూడదు.
9. దుకాణాలలో ఎవరికి, ఎంత, ఏ ఖరీదుకు అమ్మినదీ వారు రసీదులు ఇచ్చి, వాటి నకళ్ళను దుకాణాల కంట్రాక్టర్లు తమవద్ద వుంచేటట్లు చేయాలి.
10. విదేశీ మద్యాలు త్రాగడానికి మెడికల్ సర్టిఫికేట్లు అవసరం లేకుండా పర్మిట్లను దానిని పొందినవారి అలవాటు, ఆదాయాలనుబట్టి రేషన్ పద్ధతిలో అనుమతించాలి. దీనిపై ఇతరత్రా ఇంకావున్న నిబంధనలను యథాతథంగా వుంచాలి.
11. మద్యం అమ్మకాలను గురించి ఇదివరలో అమలులో వున్న నిబంధనలను యథాతథంగా వర్తింపజేయాలి.
12. అవసరమైన నిబంధనలతోను, మార్పులతోను నల్లమందు, గంజాయికి సంబంధించిన నిబంధనలను కొనసాగించాలి.
13. నీరా, తీపికల్లు తీయడానికి, బెల్లం తయారుచేయడానికి అనుసరిస్తున్న పద్ధతులను సవరించాలి. ఈ సంఘాల కృషి పూర్తిగా విఫలమైనందున ఇప్పుడున్న వాటన్నింటిని రద్దు చేయాలి.
14. మద్యాలు, మత్తుపదార్థాలపై వచ్చే ఎక్సైజు ఆదాయాన్ని పంచవర్ష ప్రణాళికలో చూపబడిన [illegible] గారి [illegible] కాకుండా [illegible] చూడాలి.

నీరా, తియ్యకల్లు తీయడానికి ఏర్పాటు చేయబడిన కమిటీలను రద్దు చేయాలని సూచిస్తూ కమిటీవారు తమ నివేదికలో ఇలా హెచ్చరించారు:—

"ఈ సంఘాలను పని చేయించడంలో చట్టాన్ని, దాని నిబంధనలను అతిక్రమించే ధోరణిలో తాను కాను అసలు ప్రభుత్వ శాసనాలపట్ల నిర్లక్ష్యాన్ని పెంచేప్రమాదం వుంది."

ప్రజాభిప్రాయం ఏమాత్రం అనుకూలంగా లేకపోవడంవల్లను, మద్యనిషేధశాఖ, పోలీసుశాఖ, సహకార శాఖలలో "అవినీతంగా లంచగొండితనం పెరిగిపోవడంవల్లను" మద్యనిషేధవిధానం విఫలమైనట్టు స్పష్టంచేశారు. ఈ మూడు శాఖలలోను మద్యనిషేధం పోలీసుశాఖలు మద్యనిషేధాన్ని అమలు జరుపుతున్నవి. సహకారశాఖ మద్యాలకి సంబంధించిన వర్గాల పునరుద్ధరణ కృషిని నిర్వహిస్తున్నది.

ఈ సందర్భంలో శ్రీ రామమూర్తి కమిటీవారు కింది అభిప్రాయాలను వ్యక్తం చేశారు కూడా:

"అసలు మద్యనిషేధం అనేది ఆచరణలో అమలు జరగని పరిస్థితి ఏర్పడింది. మద్యనిషేధానికి ప్రజాభిప్రాయం సుముఖంగా లేనందున, ఎన్ని కట్టుదిట్టాలు చేసినా పరిస్థితులలో మార్పు రాకపోగా, బీద వర్గాలకు బాధలు పడడం. ధనికులైనవారు తప్పించుకోవడం జరుగుతున్నది. కనక నిర్బంధంగా వ్యవహరించే ధోరణి కంటె, నిర్మాణాత్మకమైన, మేము సూచిస్తున్న ధోరణిని ఈ విషయంలో అనుసరించడం మంచిది:

"త్రాగుడుకు అలవాటు పడినవారిలో నూటికి 50 మొదలు వందమంది వరకు ఎలాగైనా త్రాగుతూనే వున్నారు. కార్మిక వర్గాల నుంచి మధ్యమ తరగతులలోని సన్న కారు వర్గాలలో కూడా త్రాగుడు అలవాటు ప్రవేశించింది. మహిళలు, పిల్లలు, చివరకు బ్రాహ్మణులు, క్షత్రియులు కూడా త్రాగడానికి పూనుకున్నారు. వీరు ఇలా త్రాగే మద్యం ఇదివరలో త్రాగే దానికంటె కూడా ఆరోగ్యాన్ని మరింతగా పాడుచేసేదిగా వుంటున్నది.

"అందువల్ల మద్యం వాడకాన్ని కంట్రోలుచేసి, సాంఘిక, ఆర్థిక అభివృద్ధిని ఉద్దేశిస్తున్న నూతన విధానాన్ని హెచ్చుగా ఆదాయం తీయాలన్న ధోరణిలో కాక, తక్కువగా మద్యం త్రాగేటట్టు చేయాలన్న ధోరణిలో అమలు జరపాలని మేము కోరుతున్నాము."

ఆంధ్ర రాష్ట్రంలో మద్యనిషేధం అమలు జరుగుతున్న తీరును పరిశీలించి, తగిన సూచనలు చేయాలని శ్రీ ఎస్. వి. రామమూర్తిగారి అధ్యక్షతను జనవరి 6 వ తేదీన ఆంధ్ర ప్రభుత్వం ఈ కమిటీని నియమించింది. దీనిలో [illegible] సత్యనారాయణరావుగారు, శ్రీ [illegible] గారు సభ్యులుగా వున్నారు. కర్నూలు, కడప, కృష్ణ, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలలో పర్యటనచేసి, కొన్ని గ్రామాలలో స్వయంగా [illegible] పరిశీలనలు చేసిన పిమ్మట వీరి నివేదికను ఏకగ్రీవంగా తయారు చేశారు.

ప్రజా ప్రతినిధులు, ప్రజా సంస్థలు, [illegible]

(మిగతా 2 వ పేజీలో)

ఉమ్మడి లెజిస్లేచర్ గ్రంథాలయ విభజన

ఇంకా జరుగలేదని అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి జవాబు

కర్నూలు, ఫిబ్రవరి 22—ఉమ్మడి మద్రాసు రాష్ట్రం శాసనసభ గ్రంథాలయాన్ని ఇంతవరకూ ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాల మధ్య పంచడం జరగలేదని ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు నేడు అసెంబ్లీ సమావేశం ప్రశ్నసమయంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ వీరభద్రం గారి ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

2,400 పుస్తకాలు ఆంధ్ర లెజిస్లేచర్ గ్రంథాలయానికి ఇవ్వబడ్డాయని, ఈ గ్రంథాలయం విభజన, ఇతర ఆస్తిపాస్తుల విభజన సందర్భంలో చర్చించబడుతుందని ఆయన అన్నారు.

శాసనసభాగ్రంథాలయానికి పుస్తకాలు కొనడం నిమిత్తం ప్రభుత్వం 20 వేల రూపాయలు మంజూరు చేసిందని, ముఖ్యమైన పుస్తకాలు అప్పుడే ఖరీదు చేయబడ్డవనికూడా అనుబంధ ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

అస్సాం హైకోర్టుకు శంకుస్థాపన

గౌహతి, ఫిబ్రవరి 21—ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు సాయంకాలం ఇక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభలో అస్సాం హైకోర్టు నూతన భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. పురోహితులు వేదపఠనం చేస్తుండగా, బాలికలు శంఖనాదం చేస్తుండగా, ప్రెసిడెంటు వెండి తాపీతో శంకుస్థాపన చేశారు.

ప్రజా - సోషలిస్టుపార్టీ టిక్కెట్టుపై పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన శ్రీ కె. ఎ. దామోదర మీనన్, యస్. వి. రామస్వామిగార్లపై తక్షణమే క్రమశిక్షణ చర్య తీసుకోవలసిందిగా జాతీయ కార్యవర్గాన్ని కోరుతూ మలబారు ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

ఇండియాకు కెనడా ప్రధాని ఆగమనం

నెహ్రూతో ప్రపంచ సమస్యలపై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—ప్రపంచ శాంతిని, సామరస్యాన్ని కోరుతున్న ప్రముఖులు అనేకమంది ఇండియాలో కలరని, అదేవిధంగా తన దేశంలోకూడా కలరని నేడు ఇక్కడికివచ్చిన కెనడా ప్రధానమంత్రి లూయీ సెంట్ లారెంట్ పేర్కొన్నాడు.

శాంతి సౌహార్దాలను కోరుతున్న వారంతా వాటికోసం మనస్ఫూర్తిగా పనిచేస్తే ఈ తరంకంటె వచ్చేతరం సుఖపడగలదని ఆయన అన్నారు.

ఇండియాకు రావడంలో తన ఉద్దేశం గురించి చెబుతూ, ప్రపంచంలో ఆసియా దేశాల ప్రాముఖ్యాన్ని అమెరికాలోని తాము బాగా గుర్తించామని, తమ ఆదర్శాలకు ఈ దేశాల ఆదర్శాలకు ఎంతో సామ్యంకలదని ఆయన అన్నారు. ప్రజలు తక్కువ, భూమి ఎక్కువగా వున్న దేశంనుంచి అక్కడి ప్రజల శుభాకాంక్షలను తీసుకువచ్చానని, ప్రధాని నెహ్రూను కలుసుకోవడం ఒక గౌరవంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నాడు.

సెంట్ లారెంట్ లాహోరు నుంచి ప్రత్యేక విమానంలో దిగగానే ప్రధాని నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధి, తదితరులు ఆయనకు స్వాగతం ఇచ్చారు. కెనడా ప్రధాని 26 వ తేదీని బొంబాయికి 27 వ తేదీని మద్రాసుకు వెళ్ళి, 28 వ తేదీని కొలంబోకు బైలుదేరుతారు.

ఇండియా, కెనడా ప్రధానుల చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—కెనడా ప్రధాని లూయీ సెంట్ లారెంట్ నేటి ఉదయం రాజ్ ఘాట్ కు వెళ్ళి, గాంధీజీ సమాధిపై పూలమాల వేశారు.

ఆ పిమ్మట ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ ను కలుసుకొని, అక్కడినుంచి విదేశాంగశాఖా మంత్రి కార్యాలయానికి వెళ్ళి ప్రధాని పండిట్ నెహ్రూతో ముచ్చటించారు. వీరిద్దరు అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులపై చర్చించి వుంటారని భావించబడుతున్నది. తిరిగి నేటి సాయంత్రమే వీరు సమావేశమౌతారు. సాయంత్రం మిస్టర్ లారెంట్ గౌరవార్థమై వైస్ ప్రెసిడెంట్ విందు చేస్తారు.

ఆంధ్ర ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం

కమ్యూనిస్టుల నోటీసు

కర్నూలు, ఫిబ్రవరి 22—జిల్లాబోర్డుల ఎన్నికలు జరపనందుకు ప్రభుత్వాన్ని అభిశంసించే నిమిత్తం శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు (కమ్యూనిస్టు-జగ్గయ్యపేట) నోటీసు యిచ్చిన ప్రతిపాదనగురించి రేపు తాను పరిశీలించగలనని నేటిఉదయం అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారు ప్రకటించారు.

ఈ ప్రతిపాదనను క్రమబద్ధంగా పరిగణించాలంటే సభవారి అనుమతిని పొందవలసివుంటుందని, అంటే మద్రాసు అసెంబ్లీ నిబంధనావళి ప్రకారం 75 మంది సభ్యుల అనుమతిని పొందాలని, ఇటువంటి ప్రతిపాదనలకు ఎంతమంది సభ్యులు సమ్మతించాలో ఆంధ్ర అసెంబ్లీ యింతవరకు నిర్ణయించలేదని స్పీకర్ శ్రీ వెంకటేశ్వర్లు గారికి తెలియజేశారు.

మద్రాసు జిల్లాబోర్డుల (ఆంధ్రప్రభుత్వ సవరణ) బిల్లు ఆమోదించబడేటట్లయితే ఈ అభిశంసన తీర్మానాన్ని చర్చించవక్కరలేదని, ఆ బిల్లు త్రోసిపుచ్చబడితే ఈ తీర్మానాన్ని పరిశీలించవచ్చునని కూడా స్పీకర్ వక్కాణించారు.

ప్రారంభంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (స్వతంత్ర సభ్యుడు-సత్తెనపల్లి) సభవారి హక్కులకు భంగం కలిగిందని చెప్పి రెండు ప్రతిపాదనలను ప్రవేశపెట్టబోయారు.

జిల్లా కలెక్టర్ల సమావేశం అసెంబ్లీ హాల్ లో జరుపబడిన విషయమై ఒక ప్రతిపాదనను, ప్రభుత్వం నియమించిన మద్యనిషేధ విచారణ సంఘం యింకా ఆ విషయమై పరిశీలిస్తుండగానే ఉప ముఖ్యమంత్రి మద్యనిషేధాన్ని కొనసాగించాలని ప్రకటనలు చేసిన విషయమై మరొక ప్రతిపాదనను ఆయన ప్రవేశపెట్ట కోరగా, వీటిని గురించి తాను రేపు యోచించి చెబుతానని స్పీకర్ తెలియజేశారు.

బెంగాల్ ఉపాధ్యాయుల సమ్మె విరమణకు నిర్ణయం

నిర్బంధితులందరి విడుదలకు ఉత్తరువు

కలకత్తా, ఫిబ్రవరి 21—12 రోజులుగా జరుగుతున్న సెకండరీ స్కూలు ఉపాధ్యాయుల సమ్మెను విరమించవలసిందని అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ మనోరంజన్ సేన్ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ కు తెలియజేశారు.

ఈ నిర్ణయాన్ని తమకు [illegible] మంత్రి సేన్ గారు వెంటనే తెలియజేసి ఈ సమాచారాన్ని పత్రికలకు అందజేశారు.

అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘానికి, ప్రభుత్వానికి కుదిరిన ఒప్పందం దృష్ట్యా సమ్మె సమయంలో అరెస్టు చేయబడిన వారందరినీ—[illegible] విడుదల చేయవలసిందని [illegible] ప్రభుత్వం [illegible] ఉత్తరువులో పేర్కొనబడింది. [illegible]

[illegible] అధ్యక్షుడు చేసిన [illegible] బెంగాల్ ఉపాధ్యాయ [illegible] కార్యవర్గం [illegible] వలసి వుంటుంది.

డాక్టర్ [illegible] రాత్రి ఈ విష [illegible] ఉపాధ్యాయుల [illegible] అని కూడా ఆయన అన్నారు.

శ్రీ మనోరంజన్ సేన్ ను ప్రకటన [illegible] తమ ఉద్యమాన్ని సాగించడానికి దోహదమిచ్చిన ప్రతి పక్ష నాయకులతోను, యితరులతోను సంప్రదించింది [illegible] సమ్మె [illegible] విడుదలను [illegible] సాగించలేమని [illegible] విచారిస్తున్నామని, జీతాల విషయంలో ఉపాధ్యాయుల [illegible] పూర్తిగా [illegible] సంప్రదింపుల [illegible] అఖిల బెంగాల్ ఉపాధ్యాయుల సంఘం అవలంబిస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం చేసిన తాజా సూచనలివి.— 1. ఎయిడెడ్ పాఠశాలలలోని [illegible] ఉపాధ్యాయుల జీతాన్ని 50 రూపాయలనుంచి 60 రూపాయలకు హెచ్చించడానికి సమ్మతించడం; 2) ఉపాధ్యాయులందరికీ యిప్పుడు [illegible] నెలకు పదిరూపాయలు [illegible] కాక, రు. 17-8-0 [illegible] ఇవ్వడం.

కలకత్తా పంపకాల [illegible]

కలకత్తా, ఫిబ్రవరి 22—కలకత్తా ఉపాధ్యాయుల సమ్మె సందర్భంగా అరెస్టు కావించబడినవారిలో నుండి 30 మంది నేటి సాయంత్రం విడుదల చేయబడినారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి [illegible] ఉపాధ్యాయ సంఘానికి [illegible] [illegible]

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ఫిబ్రవరి 26 వ తేదీని కర్నూలులో

విజయవాడ, ఫిబ్రవరి 19— ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ తృతీయ సమావేశం 1954 వ సంవత్సరం ఫిబ్రవరి 26 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు కర్నూలులోని [illegible] బంగళాలో జరుగుతుంది. సమావేశానికి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. సమావేశంలో మద్యనిషేధ విచారణ సంఘం నివేదికను గురించి చర్చించడం జరుగుతుంది.

"రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశం ఫిబ్రవరి 26 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కర్నూలులోని [illegible] బంగళాలో జరుగుతుంది.

"ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గానికి [illegible] డాక్టర్ యం. వి. కృష్ణరావుగారు, [illegible] శ్రీ [illegible] గారు నియమింపబడ్డారు."

[illegible] వ్యాధి నివారణ [illegible] డాక్టర్ [illegible] ఆసుపత్రినుంచి విడుదల [illegible] వచ్చారు.

జ్ఞాపకమున్నదా?

నం. 3 ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ వర్డుకు మీ ఎంట్రీలు పంపారా? కడపటి ముగింపు తేది మార్చి 4 వ తేది.

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌పజ్లు నం. 3

ముఖ్య గమనిక

నం. 14 ప్రశ్నలో "మనిషిని" "మతింతె" అను మాటలకు మధ్య "తెలుచు" అనే మాట అచ్చు పొరపాటున పడలేదు. కాబట్టి 14 వ ప్రశ్న "ప్రత్యర్థి విజయం—అయిన మనిషిని మతింత రెచ్చగొడుతుంది" అనే దానికి బదులు "ప్రత్యర్థి విజయం—అయిన మనిషిని తెలుచు మతింత రెచ్చగొడుతుంది" అని చదువుకోవలెను.

ఈ సందర్భంలో ఒక్క విషయం విస్పష్టపరుస్తున్నాము. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాన్‌గ్వేజీలకు ప్రశ్నలుగాని, జవాబులు గాని తర్జుమా చేయడంలో సాధ్యమైనంత జాగ్రత్త తీసుకొనబడుతుంది. అయితే, తర్జుమాలో నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ చేయలేము. పోటీదారులు ఇంగ్లీషులో నున్న వాటిని బట్టి వుంటవి. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూచుకొనవలసిందని కోరుతున్నాము.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకమునకు

101 రకముల చేనేత కలర్ షర్టింగు వివిధ డిజైనులలో దొరకును.

వివరములకు:

101, ఎన్. కుప్పుస్వామి మొదలియార్, ఈరోడ్డు (ఎస్. ఐ.)

టెండరు నోటీసు

1954-55 సంవత్సరమునకు తూర్పు గోదావరి జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాలలకు కావలసిన గడియారములు, మ్యాపులు ఖగైరా వస్తువులు సప్లయి చేయుటకు కాకినాడ తూర్పు గోదావరి జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారికి 5-3-1954 తేది సాయంకాలము 4 గంటలలోపున చేరునట్లు సీలు వేసిన టెండర్లు పిలువబడమైనది.

టెండరు దరఖాస్తులు షరతులు గల ఫారములు జిల్లాబోర్డు ఆఫీసులో 5-3-54 తేది మధ్యాహ్నము 12 గంటలలోపుగా ఆఫీసు వున్న రోజులలో తీసుకొనవచ్చును. దరఖాస్తులమీద కూడా అట్టి ఫారములు పొందవచ్చును.

(సం) కె. సత్యనారాయణమూర్తి, ఫర్ స్పెషల్ ఆఫీసర్.

మల్లవోలు గ్రామ పంచాయతీకి కావలసిన యీ దిగువ వుదహరించిన 10 వీధి లాంతరు సామానులు సప్లయి చేయుటకుగాను 10-3-1954 వ తేది సాయంత్రము 5 గం. లలోగా సీలు వేసిన టెండర్లు యీ పంచాయతీ ప్రెసిడెంటు గారిచే తీసుకోబడును. ప్రతి టెండరుదారు రూ. 25/-లు ధరావత్తు చెల్లించవలయును. టెండరు షరతులు, తదితర వివరములు పంచాయతీ ఆఫీసు పని చేయు కాలములో వుచితముగ తెలుసుకోవచ్చును.

వీధి లాంతరు సామానులు

1. ఇనుపదిక్కులు. సైజు 12"×14"
2. జింకు రేకు లైటు గ్లాసులతో 12"×14"
3. షేర్‌హుడ్ బర్నర్లు (కాలర్లతో)
4. చిమ్నీలు.
5. ఆయిల్ టాంకులు.
6. వత్తి చుట్టలు.
7. టేకు స్తంభములు (11' పొడవు, 16" చుట్టు కొలత.
8. పెట్రోమాక్సు లైటు.

టి. నాగభూషణరావు, ప్రెసిడెంటు,
మల్లవోలు పంచాయితీ, బందరుతాలూకా, తేది 20-2-54.

నంద్యాల హైవేసు డివిజనల్ ఇంజనీరు వారి ఆఫీసులో కర్నూలు జిల్లాలోని గవర్న మెంటు మరియు డిస్ట్రిక్టు బోర్డు రోడ్లయొక్క 1954-55 సంవత్సరపు మెయింటెనెన్సు పనులకుగాను సీలు వేసిన టెండర్లు 17-3-54 తేది మధ్యాహ్నము 11-30 నిముషములవరకు తీసుకొనబడును. సదరు టెండర్లు ఆ దినముననే 11 గం. 45 నిముషములకు తెరవబడును. టెండర్లు డివిజనల్ ఇంజనీర్ ఆఫీసులో ఖరీదు చెల్లించి తీసుకొనబడిన ఫారములలోనే ఉండవలెను. టెండరు పనుల ఎస్టిమేట్లు, టెండరు ఫారముల ఖరీదులు డిపాజిట్లు వగైరా వివరములు 25-2-54 తేదినుంచి 16-3-54 తేదివరకు నంద్యాల డివిజనల్ ఇంజనీర్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును. టెండరు ఫారములకు చెల్లించిన ఖరీదు వాపసు ఇవ్వబడదు.

(సం) యం. యల్. నారాయణ, డివిజనల్ ఇంజనీర్, హైవేసు, నంద్యాల.

పాటియాలా, ఫిబ్రవరి 22—పెప్సూ ఎన్నికలలో మూడవజట్టు కేంద్రాలలో నేడు పోలింగ్ ప్రారంభమైంది. 5 నియోజకవర్గాలలో నేడు పోలింగ్ జరుగుతున్నది

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1954 ఫిబ్రవరి 23 మంగళవారం

మద్యనిషేధం

ఆదర్శ మొక అదృశ్యశక్తి; అదృశ్యశక్తి. వ్యక్తినైనా, జాతినైనా ముందుకు నడిపించగల పాటవం దానికే వున్నది. ఆదర్శాలేవీలేని వ్యక్తి నీరసిస్తాడు; జాతి అధోగతి పాలౌతుంది.

అయితే, ఆదర్శ రాహిత్యం కంటె ప్రమాదకరమైంది మరొకటి వున్నది. అది,—ఆదర్శాలపేర ఆత్మవంచన. నిజానికి మొదటిదానికంటె ఈ రెండవదే ఎక్కువ సందర్భాలలో పతన హేతువు కావడం కద్దు. పల్లాలలోనుంచి మిట్టలవైపుకు—చీకటిలోనుంచి వెలుగువైపుకు—జరామరణాల నుంచి అమృతత్వం వైపుకు—అర్రులు చాచడం మానవ ప్రవృత్తి. అందువల్లనే ఆదర్శాలులేని బ్రతుకు భారమైందిగా కనబడుతుంది. అయితే, ఎన్నో దౌర్బల్యాలు మానవ ప్రవృత్తిలో జీరించివుంటాయి కాబట్టి, ఆదర్శాలను కొన్నింటిని పెట్టుకొంటూనే వాటి సాధనకై కృషి చేస్తున్నట్టు నటన చేస్తూ, ఆత్మవంచన చేసుకొనడం సర్వసామాన్యంగా జరుగుతూ వుంటుంది. కేవల మొక వ్యక్తి ఇట్టి నటన చేస్తే, దాని దుష్ఫలితం అతడికే పరిమితం. కాని, ఒక జాతికి జాతే ఈ పని చేయడం ప్రారంభిస్తే మాత్రం కలత చెందక తప్పదు.

ఒక ఆదర్శంగా — ఉత్తమాదర్శంగా— మద్యనిషేధం మహత్తరమైందే! మద్యపానాన్ని మన మతాలు ఖండిస్తున్నాయి; మన సంప్రదాయాలు ఖండిస్తున్నాయి; గాంధీజీ సమేతంగా మహాత్ములందరు ఖండిస్తున్నారు; అన్నింటినీ మించి, మానవతే ఖండిస్తున్నది. మానవతి విశిష్టత—ఆత్మ సంయమం. ఆ విశిష్టతకే విఘాతాన్ని కలిగిస్తుంది మద్యపానం! తెప్పతాగి మురుగు కాల్వలో దొర్లుతున్న మానిసికీ, ఆ మురుగు కాల్వలోనే ముట్టి బయటకు పెట్టి విశ్రమిస్తున్న వరాహానికీ భేదం పాదాల సంఖ్యలోనే.

మద్యపానం మానవతకే మచ్చ కాబట్టి, దాని నిషేధం నిస్సందేహంగా ఒక మహత్తరాదర్శం. ఈ విశ్వాసంతోనే మద్యనిషేధం ప్రవేశపెట్టినప్పుడు దాన్ని మేముపూర్తిగా బలపరిచాము. ఇప్పుడేమి, ఇక ముందేమి ఈ ఆదర్శ సమర్థనలో మేమెవ్వరికీ తీసిపోము. కాని, ఇదే సమయంలో ఆదర్శం ఎంత గొప్పదైనా, దాని పేర ఆత్మవంచన మరింత ప్రమాదహేతువని హెచ్చరించడం కూడా మా విధిగా భావిస్తున్నాము.

పేరుకు తప్ప ఇప్పుడు మద్యనిషేధం అమలు జరగడం లేదు. ఇదివరలో త్రాగినవారందరు—నేడు వెలువడిన రామమూర్తి కమిటీ నివేదిక ప్రకారం—ఇప్పుడు కూడా త్రాగుతున్నారు. ఇదివరకు త్రాగుడు జోలికి పోనివారు కొందరు ఇప్పుడు త్రాగుబోతులైనట్టుకూడా ఆ కమిటీ నివేదిక చెబుతున్నది. చాటుమాటుగా తయారైన కల్లు, సారాలను త్రాగుతున్నందువల్ల అసలే అనారోగ్యకరమైన మద్యపానం మరింతగా శరీర స్వాస్థ్యాన్ని చెడగొడుతున్నది. ఇక, నీతి బాహ్యత [illegible]ంలో జాతికి [illegible] ప్రమాదానికి అంతే లేదు. ప్రొహిబిషన్ పోలీసు [illegible] శాఖ మద్యనిషేధ [illegible] కొంతవరకు బాధ్యత వహించాలని రామమూర్తి కమిటీ వ్రాసిందంటే, అవినీతి ఎంతగా హద్దు మీరిపోయిందో మనం ఊహించుకోవచ్చు.

ఆదర్శం గొప్పది కాబట్టి మద్యనిషేధాన్ని ఇకనైనా కట్టుదిట్టాలతో కొనసాగించాలని అనుకుంటే, అందుకు మార్గం—కొందరు పెద్దలు సూచిస్తున్నట్టు—శిక్షలను ఎక్కువ చేయడం కాదు; ఎక్కువ మందిని జెయిళ్ళకు పంపించడంకూడా కాదు; ప్రజాసహకారాన్ని పూర్తిగా సంపాదించడమే. ఇందుకోసం ఇప్పటివరకు జరిగిన కృషి దాదాపు పూజ్యం. మద్యనిషేధాన్ని తొలగిస్తే, సత్యాగ్రహం చేయగలమని, ప్రాయోపవేశానికైనా వెనుదీయమని నేడు ప్రకటిస్తున్న వారిలో ఎందరు పోయిన ఆరేడు సంవత్సరాలలో మద్యనిషేధ విజయానికి దీక్షగా కృషి చేశారు? "ఇతడు మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాడు" అని వీరు పేరుకు ఒక్కడినైనా పట్టియిచ్చిన సందర్భం లేదేమో! ఇక, ఈనాడు మద్యపానాన్ని నిరసిస్తూ ప్రసంగాలు చేస్తున్న కాంగ్రెసు నాయకులలో, మంత్రులలో ఎంతమంది ఇప్పటి పట్టుదలలో నూరవ వంతైనా ఇదివరలో చూపించారు?

ఇప్పటికైనా సరే ప్రజాసహకారాన్ని తాము సాధించగలమని—పేరుకు కాదు, నిజంగా సాధించగలమని—ప్రభుత్వం విశ్వసిస్తుంటే, మద్యనిషేధాన్ని తప్పక కొనసాగించాలి. అట్టి విశ్వాసం లేనినాడు నిషేధాన్ని కొనసాగించడం కేవలం ఆత్మవంచనే కాగలదు. ఆదర్శ రాహిత్యంకంటె ఆత్మవంచన శతాధికంగా ప్రమాదకరమైనదన్న దృష్టినుంచి రామమూర్తి కమిటీ నివేదిక పరిశీలించగల పక్షంలో ఆంధ్ర ప్రభుత్వం ఆ నివేదికపై సముచిత నిర్ణయాలకు రాగలదు.

సుస్వాగతం

కొరియాలో చారిత్రాత్మకమైన విధులను నిర్వర్తించి మాతృదేశానికి మరలివస్తూ నిన్నటి దినం మద్రాసు చేరుకున్న భారత రక్షకసైన్యం తొలి జట్టుకు మా మనఃపూర్వక స్వాగతం.

భారత సైనికుల క్షాత్ర తేజం జగత్ప్రసిద్ధం. రెండు ప్రపంచ యుద్ధాలలో వారు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, శౌర్యప్రతాపాలు పాశ్చాత్య జాతులనే ముగ్ధులను చేసినవి.

భారత సైనికులీమారు కొరియాకు యుద్ధ నిర్వహణకై వెడలలేదు. కాని, అంతకంటె గురుతరమైన బాధ్యతలను నిర్వర్తించి, భారతజాతి గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజేసి నిఖిల ప్రపంచ మన్ననలతో స్వదేశానికి విజయం చేశారు.

"కొరియాలో భారత సైనికులు ఎదుర్కొనవలసివచ్చిన పాటికంటె క్లిష్టతర పరిస్థితులను శాంతిసాధన ప్రయత్నంలో నిమగ్నమైన ఏ దేశపు సైన్యంగాని ఇటీవల ఎదుర్కొని వుండలేదు.

"లెఫ్టినెంట్ జనరల్ తిమ్మయ్య, మేజర్ జనరల్ థోరట్‌ల నాయకత్వం కింద భారత సైన్యం ప్రదర్శించిన పట్టుదల, సమయజ్ఞత, నిష్పక్షపాతాలు [illegible] [illegible]కాల [illegible] చేసిన సైనికులలో విశ్వాసాన్ని పురికొల్పినవి. భారత సైనికుల ప్రవర్తన వారి మహోన్నత కీర్తికి అనుగుణమే. వారిని ఎంత ప్రశంసించినా చాలదు."

ఆత్మస్తుతి అనుకోడానికి పై సుదహరించిన ప్రశంసా వాక్యాలు మన దేశీయులెవ్వరూ అన్నవి కావు. అంత ముఖ్యంగా పాటించకుండా వుండడానికి తటస్థ దేశాల నాయకులెవ్వరో ఆడిన మాటలైనా కావు. కేవలం కక్షిదారులలో ఒకరై, ఏమాత్రం సందు దొరికినా భారత సైన్యాధికారుల నిష్పక్షపాతాన్ని గురించి తప్పు పట్టవలసిన అమెరికా ప్రభుత్వాధ్యక్షుడు జనరల్ ఐసెన్‌హోవర్ నుడివిన పల్కులు అవి.

జనరల్ ఐసెన్‌హోవర్ అమెరికా అధ్యక్షుడేగాక, అదివరలో సుప్రసిద్ధ సేనాని కావడంచేత కూడా ఇట్టి సందర్భాలలో వారి మాటలకు ఎక్కువ విలువ కట్టవలసి వుంటుంది.

ఇదేవిధంగా, చైనా, ఉత్తర కొరియా నాయకులనుంచి సయితం సమధిక ప్రశంసలనందుకొనడం భారత సైన్యాధికారుల అకలంక వర్తనకు, అద్భుత సమయజ్ఞతకు నిదర్శనం.

శాంతి సాధనవిషయమై కొరియా యుద్ధంలో పాల్గొన్న ప్రత్యర్థులలో హృదయ పరివర్తనం కలగనందున తటస్థ రాజ్యసంఘం సల్పిన కృషి ఫలవంతం కాకపోయి ఉండవచ్చు.

కాని, భారత సైన్యం, భారత రెడ్‌క్రాస్ దళం కొరియా రంగంలో నిర్వహించిన బాధ్యతలు అపూర్వమై, రణ నిర్వహణలోనే గాక శాంతి రక్షణలో కూడా భారతీయులు అగ్రగణ్యులన్న ఖ్యాతిని గడించి పెట్టినవి.

రామమూర్తి కమిటీ నివేదిక వివరాలు

(1 వ పేజీ తరువాయి)

చేశారు. ప్రభుత్వం రికార్డులనుంచి నేరాల వగైరాలను పరిశీలించారు. ఇండియాలోని ఇతర రాష్ట్రాలలో అమలు జరుగుతున్న మద్యనిషేధ విధానాలను కూడా పరిశీలించారు. నార్వే, స్వీడన్, ఐస్‌లాండ్, ఫిన్‌లాండ్, న్యూజిలెండ్, అమెరికా మొదలగు దేశాలలో మద్యనిషేధం అమలు జరపడానికి చేసిన ప్రయత్నాలను కూడా గమనించారు. కంట్రోలు పద్ధతులలో బ్రిటన్, కెనడాలలో అమలు జరుగుతున్న మద్య నిషేధ పద్ధతులను కూడా గుర్తించారు. ఇండియా రాజ్యాంగం నిబంధనల దృష్ట్యా మద్యనిషేధ సమస్యను పరిశీలించారుకూడా.

నివేదిక సంగ్రహ పాఠం

నేడు అసెంబ్లీ సభ్యులకు అందజేయబడ్డ నివేదిక సంగ్రహ పాఠం ఇది:

"శ్రీ ఎన్. వి. రామమూర్తి అధ్యక్షుడు గాను, జస్టిస్ శ్రీ పి. సత్యనారాయణ రావు, శ్రీ ఎన్. రంగనాథంగారు సభ్యులుగాను 1954 జనవరి 6 వ తేదీని నియమించబడ్డ ఆంధ్ర మద్యనిషేధ విచారణసంఘం 1954 ఫిబ్రవరి 17 వ తేదీని తన నివేదికను ఆంధ్ర ప్రభుత్వానికి అందజేసింది. ఆంధ్రలో కర్నూలు, కడప, కృష్ణ, పశ్చిమ గోదావరి, నెల్లూరుజిల్లాలలో ఈ సంఘం పర్యటనచేసి స్థానికంగాను, కొన్ని కొన్ని గ్రామాలలోను దర్యాప్తులు కావించింది.

"ఈ సంఘం ప్రజాభిప్రాయం కోసం ఒక ప్రశ్నావళిని కూడా ప్రకటించింది. ప్రజానాయకులైన అసెంబ్లీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, న్యాయవాది సంఘాల అధ్యక్షులు, పురపాలక సంఘాల అధ్యక్షులు, మద్యనిషేధ [illegible] సంఘాల [illegible], మహిళా సంఘాల [illegible] ఈ ప్రశ్నావళి ననుసరించి అభిప్రాయాలను ఇవ్వవలసిందిగా కోరబడ్డారు. మద్రాసులో కొందరి సాక్ష్యాలనుకూడ ఈ సంఘం తీసుకొన్నది. అధికార పత్రాల నుంచి నేరాలకు, ఇతర విషయాలకు సంబంధించిన లెక్కలను ఈ సంఘం పరిశీలించింది.

"[illegible] ఇండియాలోని ఇతర రాష్ట్రాలలో మద్యనిషేధం [illegible] అమలు జరుగుతున్నదో అంతవరకు ఈ సంఘం పరిశీలించింది, మద్యనిషేధ విధానాన్ని కొన్ని సంవత్సరాలపాటు అమలుజరిపి, విడిచి [illegible] [illegible] విధంగా నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, న్యూజీలాండ్, అమెరికా దేశాలలో మద్య నిషేధం వర్తింపు, బ్రిటన్, కెనడా దేశాలలో మద్యనిషేధం లేకుండా మద్యాన్ని కంట్రోలు చెయ్యడానికి చేయబడ్డ ప్రయత్నాలను ఈ విచారణ సంఘం పరిశీలించింది.

"ఇండియా రాజ్యాంగం దృష్ట్యా, రాజ్యాంగంలోని విధాన నిర్ణయ సూత్రాల దృష్ట్యా కూడా ఈ సమస్య పరిశీలించబడింది.

"గ్రామస్థులనుంచి, ఇతర పెద్దలనుంచి లభించిన సాక్ష్యం ప్రాతిపదికగా, మద్య నిషేధానికి పూర్వం త్రాగుడుకు అలవాటు పడినవాళ్ళలో నూటికి 50 పాళ్ళనుంచి 100 పాళ్ళ వరకు ఇప్పుడు త్రాగుతూనే వున్నారని ఈ సంఘం కనుగొన్నది. త్రాగుడు కార్మిక వర్గం నుంచి ఇప్పుడు క్రింది మధ్య తరగతికి కూడా వ్యాపించినట్లు, ఇప్పుడు స్త్రీలు, పిల్లలు, బ్రాహ్మణులు, క్షత్రియులుకూడా త్రాగుడు నేర్చినట్లు, ఇప్పుడు ఏ రంగా త్రాగుతున్న సరుకు పూర్వపు సరుకు కంటె ఆరోగ్యానికి ఎక్కువ విషతుల్యమైనట్టు ఈ సంఘం కనుగొన్నది.

"మద్య నిషేధం అసలు పూర్తిగా, స్పష్టంగా అపజయం పొందినట్లు ఈ సంఘందగ్గర కావలసినంత సాక్ష్యం వుంది. ఈఅపజయానికి ముఖ్య కారణం మద్య నిషేధానికి ప్రజాభిప్రాయం అనుకూలంగా లేకపోవడమే. ఈ సంఘం దర్శించిన అన్ని గ్రామాలలోను, ఒక్క వ్యక్తికూడా మద్య నిషేధానికిఅనుకూలంగా ఒక్కమాటకూడ చెప్పలేదు. మద్యనిషేధం వాస్తవంగా మద్యాన్ని నిషేధించడంలో పూర్తిగా వ్యర్థ మయింది.

"నీరానుంచి, తీసికల్లునుంచి తాటిబెల్లం చేసే సహకార సంఘాల లెక్కలను ఈ సంఘం పరిశీలించింది. బెల్లంకోసం గీయబడుతున్న కల్లులో అత్యధిక భాగం త్రాగడానికి (పుల్లకల్లుగా) ఉపయోగించబడుతున్నట్లు ఈ సంఘం కనిపెట్టింది. ఈ సంఘాల లెక్కలను బట్టి, ప్రజల సాక్ష్యాలను బట్టి చూస్తే ఈ సహకార సంఘాల ఇన్‌స్పెక్టర్లు అన్నిప్రభుత్వ నిబంధనలను వ్యర్థం చేసినట్లు కనిపిస్తుంది. సహకారశాఖ, మద్యనిషేధశాఖ, పోలీసు శాఖలలో పరిపాలనా వ్యవస్థ పూర్తిగా భగ్నమైపోయింది. మద్యనిషేధం విషయంలోను, తాటిబెల్లపు సహకార సంఘాల విషయంలోను భగ్నమైన ప్రభుత్వ శాసనం లెక్కన విషయాలలో కూడా భగ్నమైపోగల ప్రమాదం కలదు.

"ఈ మూడు శాఖలలోను అవినీతి, లంచగొండితనం నగ్నతాండవం చేస్తున్నదంటే అతిశయోక్తి ఏమీ కాదు. మద్య నిషేధాన్ని బలంగా అమలుజరపడానికి కొన్ని సూచనలను ఈ సంఘం పరిశీలించింది. మంచి సిబ్బందిని ఎంచుకోవడం, నమ్మకంగా పని చేసే వారికి మంచి బహుమతులు ఇవ్వడం, పరిశీలనకు, దాడులకు జీపుకార్లను ఇవ్వడం, సిబ్బందిని ఎక్కువ చెయ్యడం, నేరస్తులకు ఇంకా కఠినమైన శిక్షలు వెయ్యడం, సాముదాయక జరిమానాలు వెయ్యడం మొదలైన పద్ధతులను ఈ సంఘం పరిశీలించింది. ఈ విషయంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. ప్రజలు అనుకూలంగా లేకపోతే ఈ పద్ధతు లేవీ పనిచెయ్యవని, కఠిన శిక్షలకు పేదలే గురిఅవుతూ, భాగ్యవంతులు తప్పించుకొంటూ వుంటారని గ్రహించింది.

"మద్యనిషేధానికి పూర్వం ఎక్సైజు శాఖ ఆదాయం 5 కోట్ల రూపాయలు. ఇప్పుడు 11 లక్షల రూపాయలు, ఎక్సైజు శాఖమీద ఖర్చు మద్యనిషేధానికి పూర్వం 19 లక్షల రూపాయలు, ఇప్పుడు మద్య నిషేధం అమలు కోసం ఈ శాఖపై ఖర్చు 31 లక్షల రూపాయలు.

జాతీయాభివృద్ధి కార్యక్రమాలకు ఎక్సైజు ఆదాయాన్ని సమకూర్చాలన్న జస్టిస్ వాన్‌చూ సిఫారసును ఈ సంఘం ప్రస్తావించింది. తరువాత ఈ సంఘం తన సూచనలను పేర్కొన్నది.

ఆంధ్రలో మద్యనిషేధం ఫలితాలు ఇతర దేశాలలోని మద్యనిషేధం ఫలితాల వలెనే వున్నాయని ఈ సంఘం పేర్కొన్నది. పశ్చిమ దేశాలలో ప్రజలమానవ స్వభావంకంటె ఆంధ్రదేశంలోని ప్రజల స్వభావం భిన్నమయింది కాదు. చివరిలక్ష్యమైన మద్యనిషేధాన్ని సాధించడానికి చేసిన ఒక ప్రయత్నం విఫలమైనప్పుడు దానినుంచి తిన్నె, మళ్ళీ ప్రయత్నం చెయ్యడం రాజ్యాంగ విరుద్ధం కాజాలదు. త్రాగుడు మాని పించడానికి నిర్బంధ విధానం ఆపి, దాని స్థానే నిర్మాణాత్మక విధానాన్ని అవలంబించాలి. జాతీయ ప్రణాళిక కోరుతున్న విధంగా ఇండియాను అభివృద్ధి పరిచడానికి, అందుకు ప్రజల సహకారాన్ని సంపాదించడానికి నిర్బంధ విధానం ఏమాత్రమూ పనికిరాదని ఈ సంఘం ఏకగ్రీవంగా అభిప్రాయపడింది.

పాత ఎక్సైజు విధానాన్ని మార్చాలని, తక్కువ వాడకం కొత్త విధానానికి ప్రాతిపదిక కావాలని, ఎక్కువ ఆదాయం కోసం చూడకూడదని ఈ సంఘం సూచించింది. వీలివల్ల వచ్చే ఆదాయాన్ని, దాన్ని ఇచ్చిన ప్రజల అభివృద్ధికే ఖర్చు చేయాలన్నది. మద్యనిషేధానికి నిర్మాణ కార్యక్రమం అధికంగా కావాలన్న గాంధీజీ సుభాషితాన్ని ఈ సంఘం ఉదాహరించింది.

ఈ విచారణ సంఘం చేసిన సిఫారసులు లక్ష్యవిధానం (1. మద్యం వాడకాన్ని క్రమబద్ధం చెయ్యడం; (2 [illegible] అభివృద్ధి కార్యక్రమాలను [illegible] మద్యం వాడకాన్ని క్రమంగా తగ్గించడానికి చాల సూచనలు చేయబడ్డాయి. ఆరోగ్యానికి విషతుల్యమైన దొంగ సారా వాడకం మానిపించడానికి మంచి సారాను తక్కువ ధరకు అందజేయాలని ఈ సంఘం సిఫారసు చేసింది. ఏ చట్టం జయప్రదం కావాలన్నా, దానిని అమలు పరచేవారు నిజాయితీ గల వారుగా వుండాలని [illegible] ఈ సంఘం [illegible]చింది.

మంత్రివర్గంలో సుదీర్ఘ చర్చ

కర్నూలు, ఫిబ్రవరి 21—మద్యపాన నిషేధ విధానాన్ని పరిశీలించిన శ్రీ రామమూర్తి కమిటీ నివేదికను అసెంబ్లీకి అందజేయాలని ఆంధ్ర మంత్రివర్గం నేటి క్యాబినెట్ సమావేశమై నిర్ణయించింది.

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారి బంగళాలో సమావేశమై, దాదాపు రెండున్నర గంటలసేపు సమాలోచనలు జరిపిన పిమ్మట ఆంధ్ర మంత్రివర్గం ఈ నిర్ణయాన్ని చేసింది.

శాశ్వత ఆంధ్ర రాజధాని

"హైదరాబాదు కాకపోతే గుంటూరు-విజయవాడ ప్రాంతమే కావాలి"

ప్రథమాంధ్ర సోషలిస్టు మహాసభలో కార్యదర్శి శ్రీ పి. వి. జి. రాజు నివేదిక

గుంటూరు, ఫిబ్రవరి 20—"కాంగ్రెసు పార్టీకి చెందిన రాయలసీమ శాసనసభ్యులు గుంటూరు-విజయవాడకు బదులు విశాఖపట్నంలో రాజధాని నెలకొల్ప గోరడం వారి జిల్లాల ప్రజలకు ద్రోహం చేసినట్లే అవుతుంది. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లా ప్రజలు అఖిలాంధ్ర శ్రేయస్సుకోరే [illegible] కేంద్రంగా వుండే బెజవాడ-గుంటూరులలో రాజధాని నెలకొల్పడానికి సమ్మతించాలి. విశాఖపట్నం అభివృద్ధి కాదనే చింత అవసరంలేదు. రాజధాని నెలకొల్పినా, నెలకొల్పకపోయినా కూడా అది అభివృద్ధి అయ్యే అవకాశం వుంది. హైదరాబాద్ నగరం రాజధానిగా విశాలాంధ్ర ఏర్పడని పక్షంలో ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధాని బెజవాడ-గుంటూరు ప్రాంతంలో నెలకొల్పబడాలనేదే మన పార్టీ అభిప్రాయం" అని నేడిచ్చట ప్రారంభమైన ఆంధ్ర ప్రజా-సోషలిస్టుపార్టీ ప్రథమ మహాసభలో సమర్పించిన నివేదికలో పార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. జి. రాజు (విజయనగరం రాజా) గారు స్పష్టంగా పేర్కొన్నారు.

హైకోర్టు విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ, న్యాయ, కార్యనిర్వాహకశాఖలు రెండింటినీ ఒకేచోట నెలకొల్పి తద్వారా సమస్త ఆధునిక సౌకర్యాలు గల మహానగరాన్ని ఆంధ్రలో అభివృద్ధి చేయాలనీ, రాజధాని, హైకోర్టు వేర్వేరుగా రెండు చిన్న చిన్న కేంద్రాలలో నెలకొల్పేయెడల మనం ఆశించే విధంగా ఆ కేంద్రాలను అభివృద్ధి చేయడానికి అవకాశాలు స్వల్పమని శ్రీ పి. వి. జి. రాజు గారు తమ నివేదికలో విశదం చేశారు.

నేటి ఉదయం 11 గంటలకు సిటీ టాకీస్ హాలులో సమావేశమైన ఈ మహాసభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 250 మంది ప్రతినిధులు హాజరైనారు. వారిలో శ్రీయుతులు కె. సూర్యనారాయణ, బి. సుబ్బతాతరాజు, నల్లారెడ్డినాయుడు, యన్. వెంకటరావు, వి. ఎల్. సుందరరావు, డి. పోలిరెడ్డి, శ్రీ బి. ఎస్. మల్లిఖార్జునరావు, కూర్మినాయుడు, ఎం. వి. సుబ్బారెడ్డి, టి. కె. ఆర్. శర్మ, ఎస్. శేషశర్మ, భూపతి కోటేశ్వరరావు, టి. వి. యస్. రాఘవాచారి, రత్నసభాపతి మున్నగు ప్రముఖులు వున్నారు.

నేటిఉదయమే ఇచ్చటికి వచ్చిన ప్రజా సోషలిస్టు నాయకులు శ్రీ అశోక మెహతా, శ్రీ సి. జి. కె. రెడ్డి గార్లకు స్థానిక పార్టీ ప్రముఖులు, వాలంటీర్లు ఘనమైన స్వాగత మిచ్చారు.

ఉదయం పది గంటలకు ప్రతినిధుల వసతికి ఏర్పాటు చేయబడిన అగర్వాలా హాగా కంపెనీ ఆవరణ నుంచి 20 జతల ఎడ్లు కట్టిన బండిపై పట్టణం లోని ముఖ్యవీధులలో శ్రీ అశోక మెహతాను వూరేగిస్తూ సభాస్థలికి తీసుకు వెళ్ళారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నెడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావు (యం. యల్. ఏ. గారు) ప్రతినిధులకు స్వాగతమిస్తూ, ప్రస్తుతం ఆంధ్రదేశాన్ని, భారతదేశాన్ని ఎదుర్కొంటున్న మహాసమస్యలను జాగ్రత్తగా పరిశీలించి తాను నిర్ణయాలు చేస్తూ మహాసభను జయప్రదంగా నిర్వహించాలని అభ్యర్థించారు.

చరిత్రలో గుంటూరు జిల్లాకు గల విశిష్ట స్థానాన్ని శ్రీ నరసింహారావుగారు వివరిస్తూ, 'ఆంధ్రరత్న' శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, 'ఆంధ్ర కేసరి' శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు, 'దేశభక్త' శ్రీ కొండా వెంకటప్పయ్య గార్ల వంటి మహానాయకులు ఈ జిల్లాలో జన్మించిన వారేననీ, అట్టిచోట ఈ మహాసభ జరగడం గర్వించదగినవిషయమని అన్నారు.

'స్వంతఆస్తి' విధానం ఆదిలో సమష్టి శంతో ప్రారంభమైనప్పటికీ తర్వాత సమాజంలో అశాంతికి, విపరీత పరిస్థితులకు దారితీసిందనీ, ఈ ప్రజాస్వామికయుగంలో తమ చేతులలోనే రాజ్యాధికారం వుందనే విషయం ప్రజలు గుర్తించి చైతన్యంతో ముందడుగు వేయాలనీ అన్నారు.

ప్రజా-సోషలిస్టు పార్టీ న్యాయమైన సిద్ధాంతాలపై ఆధారపడి వుందనీ, నాయకులు మారినా పార్టీ చిరకాలం జీవించి వుంటుందనీ, ఆంధ్ర ప్రజలందరు పార్టీలో అత్యధిక సంఖ్యాకులుగా చేరి ధనసహాయం చేసి బలపరచాలనీ శ్రీ నరసింహారావు గారు విజ్ఞప్తి చేశారు.

పిమ్మట పార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. జి. రాజుగారు తమ నివేదికను సమర్పిస్తూ గత జనరల్ ఎన్నికల నాటి నుంచి ఆంధ్ర రాజకీయ పరిణామాలను, ప్రజా-సోషలిస్టు పార్టీలో వచ్చిన మార్పులను సమీక్షించారు.

రాష్ట్రం ఏర్పడిన తర్వాతగాని, అంతకు ముందుగాని తాము పరిపాలనలో సహకరిస్తే అది తాత్కాలికం మాత్రమేననీ, గత ఎన్నికలలో ఏ పార్టీకి గాని ప్రజాభిప్రాయం అనుకూలంగా లేనందున సాధ్యమైనంత త్వరలో-అఖిల భారత జనరల్ ఎన్నికలకు ముందే-తిరిగి ఆంధ్రలో ఎన్నికలు జరిపించాలనేదే పార్టీ లక్ష్యమనీ స్పష్టం చేశారు.

మంత్రివర్గంలో చేరడంలో శ్రీ ప్రకాశం, శ్రీ విశ్వనాథంగార్ల వైఖరిని నివేదికలో విమర్శిస్తూ ఇప్పుడు ఆంధ్రలో కాంగ్రెస్ ప్రభుత్వమే అమలులో వున్నదని శ్రీ పి. వి. జి. రాజుగారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పరిపాలనకు ప్రజలు వ్యతిరేకంగా వున్నారనీ, గత ఎన్నికలలో కాంగ్రెస్‌కు నూటికి 29.28 వంతుల మంది వోటర్లు మాత్రమే వోటు చేశారనీ, అయినా, నేటి శాసనసభలో కాంగ్రెస్ పార్టీ శ్రీ ప్రకాశంగారిని ఆహ్వానించి నానా కాల రాజకీయసిద్ధాంతాలకు చెందిన కొంత కొంతమంది వ్యక్తులను కూడకట్టుకుని బలపడడానికి ప్రయత్నిస్తున్నదనీ, ఈ సందర్భంలో కులతత్వాలను, ప్రాంతీయ విభేదాలనుకూడా రెచ్చగొడుతున్నారనీ, వివిధప్రాంతాలలోని ఇరిగేషన్ ప్రణాళికల అవసరాలను స్వార్థంకోసం వినియోగించుకుంటున్నదనీ, శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో కొన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ విస్తారంగా ధనం వెచ్చిస్తున్నదనీ, కాంగ్రెస్ ప్రతినిధులు ఎన్నుకోబడిన కొన్ని ప్రాంతాలలో ఆరు కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయడానికి ఆలోచనలు జరుగుతున్నవనీ పేర్కొన్నారు.

రాజధాని సమస్యను గురించి ప్రస్తావిస్తూ, కర్నూలులో తాత్కాలిక రాజధాని ఏర్పాటు చేయాలనేది కాంగ్రెసు, ప్రజా-సోషలిస్టుపార్టీలు సమష్టిగా చేసిన నిర్ణయమే ననీ, అయితే ఈ సందర్భంలో శ్రీబాగ్ ఒడంబడికను తమ పార్టీ ఎన్నడూ గుర్తించలేదనీ, హైదరాబాద్ వచ్చేవరకు కర్నూలు తాత్కాలిక రాజధానిగా మాత్రమే అంగీకరింపబడిందనీ, కాని గుంటూరు-విజయవాడ ప్రాంతమే శాశ్వత రాజధానికి తగిన ప్రదేశమని తమ పార్టీ భావిస్తున్నదనీ పేర్కొన్నారు.

కర్నూలులో రాజధానిని సుస్థిరం చేసుకునేందుకు రాయలసీమవారు చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తున్న సమయంలోనే విశాఖపట్నంలో శాశ్వత రాజధాని వుంచడానికి కాంగ్రెస్ పార్టీ అంగీకరించడం గమనించదగిన విషయమనీ, న్యాయానికి మధ్యలోవున్న గుంటూరు—విజయవాడను కాదని ఒక కొసలోవున్న విశాఖపట్నం రాజధాని కావాలనడం రాయలసీమప్రజలకు ద్రోహం చెయ్యడమేననీ, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల వారిని దువ్వుతూ, బెజవాడ—గుంటూరు ప్రాంతానికి అనుకూలురైన వారిపై ప్రజల ఆగ్రహాన్ని మళ్ళించడానికి కాంగ్రెసు పార్టీ ప్రయత్నిస్తున్నదనీ పేర్కొన్నారు.

హైకోర్టు విషయం ప్రస్తావిస్తూ, న్యాయ, కార్యనిర్వాహక శాఖలు ఒకే చోట వుండాలనీ, ఇండియాలో ఒక్క ఉత్తర ప్రదేశ్‌లో మాత్రం లక్నోలో రాజధాని, అలహాబాదులో హైకోర్టు ఏర్పాటు చేశారనీ, అయినా ఒకదానికొకటి 80 మైళ్ళ దూరంలో కలవనీ, అయినప్పటికీ లక్నోలో ఒక హైకోర్టు డివిజన్ బెంచి స్థాపించబడిందనీ, మన రాష్ట్రంలో రాజధాని, హైకోర్టు ఒకేచోట ఉండడం మంచిదని సూచించారు.

తెలంగాణా ప్రజా-సోషలిస్టులలో కొందరు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని కోరుతున్నారనీ, మరికొందరు విశాలాంధ్రను కోరుతున్నారనీ, ఈ సమస్య అచ్చటివారు తమలో తామే సమావేశమై సామరస్యంగా పరిష్కరించుకోవాలే గాని ఆంధ్ర పి. యస్. పి. వారిని ఏవిధంగాను ఒత్తిడి చేయరాదని సూచించారు.

కమ్యూనిస్టు వ్యూహంలోగల పరస్పర వైరుధ్యాలను బట్టబయలు చేసి, వారికుట్రవల్ల కలిగే ప్రమాదాన్ని ప్రజలకు [illegible] చెప్పాలనీ, అంతకుముందు కాంగ్రెసు పార్టీ అనుసరించిన నిర్బంధ విధానం వల్లనే జనరల్ ఎన్నికలలో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కమ్యూనిస్టులు గెలిచారనీ, కమ్యూనిస్టులు ఒకనాడు [illegible] పెద్ద భూస్వాముల ఆస్తిని అంగీకరిస్తూ, రెండవనాడు భూమి పంపకం జరగాలని ప్రచారం చేస్తూ వుంటారనీ, సోషలిస్టు విప్లవ సాధనలో 'స్టాలినిజం' విఫలమైనదనీ, ప్రోలేటేరియట్ నియంతృత్వం అంటే తుదకు కమ్యూనిస్టుపార్టీ నియంతృత్వమే కాగలదనీ, ఈ విధానం జాతి [illegible] ప్రజలకు [illegible] నివేదికలో పేర్కొనబడింది.

తర్వాత ప్రాంతీయ మనోభేదాలను, కులతత్వాలను పార్టీ తీవ్రంగా ప్రతిఘటించాలనీ, రాయలసీమ, సర్కారు జిల్లాలు అని వ్యవహరించడం మాని రాష్ట్రమంతా అవిభాజ్యమైన ఏకఖండంగా గుర్తించి అన్ని జిల్లాలను ఆయా జిల్లాల పేర్లతోనే గుర్తించాలని పేర్కొంటూ పార్టీని బలపరచవలసిన ఆవశ్యకతను వివరించి కార్యక్రమాన్ని సూచిస్తూ శ్రీ పి. వి. జి. రాజుగారు తమ నివేదికను ముగించారు.

తిరుపతి కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మృతి: ఏడుగురికి గాయాలు

నెల్లూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో

నెల్లూరు, ఫిబ్రవరి 21—నేటి వుదయం ఇక్కడికి రమారమి ఏడు మైళ్ళ దూరాన బస్సు ప్రమాదం జరిగిన సందర్భంలో, తిరుపతి వెంకటేశ్వర కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రామకృష్ణారెడ్డి గారు చనిపోయినారు. ఏడుగురికి గాయాలు తగిలినవి.

బస్సు నెల్లూరు నుంచి మద్రాసుకు వెళుతున్నదట, మద్రాసు నుంచి వస్తున్న లారీ ఒకటి ఎదురైందట. బస్సు, లారీ ఢీకొనగా ప్రమాదం జరిగిందట.

గాయపడ్డ వారిని మరొక బస్సులో నెల్లూరు ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ రామకృష్ణారెడ్డిగారు ఆసుపత్రిలో చేర్చబడ్డ కొంచెం సేపటికి మరణించారు.

డాక్టర్ రామకృష్ణారెడ్డిగారు కర్నూలునుంచి నెల్లూరుకు వచ్చారట. తన మామగారైన శ్రీ సుందరరెడ్డిగారు మద్రాసులో చనిపోయిన వార్త తెలిసి, ఆయన బస్సులో మద్రాసుకు వెళుతున్నారు. ఆయనవద్ద తిరుపతి వెంకటేశ్వర కళాశాలకు సంబంధించిన రికార్డులు, తిరుపతి విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించిన కొన్ని లేఖలు, రికార్డులు వున్నవట.

లారీలో కొన్ని పశువులు ఉన్నవట వాటిలో కొన్ని ప్రమాదంలో గాయపడ్డవట.

యునైటెడ్ బస్సు సర్వీసు మేనేజర్ ఇబ్రహీం, కార్మిక యూనియన్ అధ్యక్షులు శ్రీ సి. వి. నరసింహంగారు, మరి కొందరు గాయపడ్డ వారివద్దనుంచి వాఙ్మూలాలు తీసుకున్నారని తెలుస్తున్నది.

శ్రీ సుందరరెడ్డిగారి మరణం

కారు ప్రమాదమే కారణంకాదని పంచాయతీ తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 21—నిన్న మధ్యాహ్నం జనరల్ ఆసుపత్రిలో మరణించిన శ్రీ ఇ. వి. సుందరరెడ్డి (తెలుగు భారతి చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు) గారి శవ పంచాయతీలో మధుమేహం మున్నగు వ్యాధులవల్ల మరణం సంభవించినట్లు తీర్పు చెప్పారు.

శ్రీ సుందరరెడ్డిగారు నెల రోజుల క్రితం గాయాలతో ఆసుపత్రిలో చేర్చబడ్డారు. [illegible] ఒక కారు [illegible] కారు ప్రమాదం [illegible] వల్లనే మరణం సంభవించలేదని పంచాయతీదారులు అన్నారు.

ట్రాఫిక్ పోలీసు - సబిన్‌స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియాలో తేనె పరిశ్రమ

ఢిల్లీలో ప్రదర్శనం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—భారతీయ తేనె పరిశ్రమ ప్రథమ ప్రదర్శనం ఇక్కడ రేపటినుంచి ప్రారంభం అవుతుంది. దీనితోపాటు అఖిల భారత తేనెటీగ పరిశ్రమల [illegible] కూడా ఏర్పాటు చేయబడుతుంది. ఈ ప్రదర్శనం మార్చి 26 వ తేదీ దాకా నిర్వహించబడుతుంది.

ఈ ప్రదర్శనంలో నాల్గు రాష్ట్ర ప్రభుత్వాలు, రెండు సంఘాలు, అనేక మంది వ్యక్తుల తరఫున వందకుపైగా దుకాణాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

వ్యవసాయాభివృద్ధికోసం తీసుకొనదలచిన ఇంకొకచర్య తేనెపట్టులను పెద్ద ఎత్తున పెంచడమేనని భావించబడుతున్నది.

మధ్యరకం తేనెపట్టులను కేంద్ర కార్మిక శాఖవారు పెంచుతారు. వీటికే న్యూటన్ తేనెపట్టులని పేరు. ఇందుకోసం దేశంలో 30 సాంకేతిక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయబడుతాయి.

ఈ ప్రదర్శనానికి ప్రజా ప్రతినిధుల సభ స్పీకరు శ్రీ జి. వి. మావలంకర్ గారు ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీశైల యాత్రికులకు అన్నసత్రం

మద్రాసు, ఫిబ్రవరి 22—శ్రీశైల క్షేత్రం వద్దకు శివరాత్రి మహోత్సవానికి వచ్చే యాత్రికులలో అన్ని జాతుల వారికి అన్నసత్రాన్ని శ్రీ డి. వి. రమణమూర్తి, పొట్లూరి పాలంకయ్య గార్లు నడుపుతున్నారు.

ఈ సత్రం నిర్వహణకుగాను దాతలు తమకు తోచిన విరాళాలు ఇవ్వాలని సత్రం నిర్వాహకులు అర్థిస్తున్నారు.

భోపాల్ కాంగ్రెసు శాసనసభ్యుడు చతుర్ నారాయణ మాళవీయ టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రాబల్యాన్ని పొందడానికి వేస్తున్న ఎత్తేనని అన్నారు.

కీన్యాలో 82 మంది మావ్-మావ్ సభ్యుల వధ

ప్రభుత్వ సేనలతో ఘోరసంగ్రామంలో

నైరోబి, ఫిబ్రవరి 21—కీన్యాలో ప్రభుత్వరక్షక సైన్యాలకు, మావ్-మావ్ దౌర్జన్యవాదులకు పోట్నాల్ ఎక్సారు ప్రాంతంలో జరుగుతున్న సంకులసమరంలో ఇప్పటికి 80 మంది మావ్-మావ్ సభ్యులు సంహరించబడ్డారని, మరి పన్నెండుమంది ఖైదీలుగా పట్టుకోబడ్డారని నేడు ప్రకటించబడింది.

గడచిన 16 మాసాలుగా కీన్యాలో ఇరుపక్షాల వారి మధ్య ఇంత తీవ్రమైన సంఘర్షణ ఇంతవరకు జరుగలేదు.

గడచిన 36 గంటలుగా సాగుతున్న ఈ యుద్ధరంగాన్ని తూర్పు ఆఫ్రికా పర్యవేక్షణాధి జనరల్ సర్ జార్జి ఎర్స్కైన్ నేడు సందర్శించాడు.

గడచిన గురువారంనాడు 59 మంది మావ్-మావ్ మందిగుంపు కాంటిక పోలీసు స్టేషన్‌పై జరిపిన దాడి సందర్భంలో వధించబడ్డారట.

నేటి సంకులసమరంలో మరొక 40 మంది గాయపడ్డట్టు సమాచారం చేరింది.

కీన్యా శాసనసభ్యులకు బెదిరింపు

నైరోబీ, ఫిబ్రవరి 20—లెజిస్లేటివ్ కౌన్సిల్ నుంచి వెంటనే రాజీనామా చెయ్యకపోతే దేశద్రోహులుగా పరిగణించి శిక్ష చర్యలు తీసుకోగలమని బెదిరిస్తూ 'దేశద్రోహుల వ్యతిరేక సంఘం' నుంచి కీన్యా శాసనసభలో ఆఫ్రికను అనధికార సభ్యులకు బెదిరింపు లేఖలు చేరినవట.

అమెరికాలో నిరుద్యోగ సమస్య

రిపబ్లికన్‌ల ఆందోళన

వాషింగ్టన్, ఫిబ్రవరి 21—వచ్చే వేసవినాటికి 30 లక్షల మంది అమెరికన్ కార్మికులకు పనులు చూపించి ఆర్థిక మాంద్యాన్ని అరికట్టడంలో ఐసెన్‌హోవర్ ప్రభుత్వం కృతకృత్యం కాలేక పోయినట్లయితే వచ్చే నవంబర్ ఎన్నికలలో డెమొక్రాట్లు "కొల్లి, పన్ను" ఉద్యమం ప్రారంభించి వోట్లు కాజెయ్యగలరని రిపబ్లికన్ పార్టీ ప్రముఖులు ఆందోళన పడుతున్నారు.

వచ్చే నవంబర్‌లో ప్రతినిధుల సభలో మొత్తం 435 స్థానాలకు, సెనెట్‌లో 32 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నవి.

ఆర్థిక మాంద్యం ... వైస్ ప్రెసిడెంట్ ... 6 వారాలు ... చేశారు.

ఇరాక్‌కు అమెరికా ఆయుధాలు

సరఫరాకు ఆమోదించి, పిమ్మట ఐసెన్‌హోవర్ మిన్నకున్న వైనం

బాగ్దాద్, ఫిబ్రవరి 22—ఇరాక్‌కు సైనిక ఆయుధాలను సరఫరా చేయడానికి అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సమ్మతించినాడని గత రాత్రి ఇక్కడి పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తూ, ఇరాక్ డిప్యూటీ ప్రధాని విదేశాంగ విధాన నిర్ణాయక సంఘ అధ్యక్షుడును సాలెహ్ అల్ బాషా హామ్ వెల్లడించాడు.

అయితే, వాషింగ్టన్‌పై యూదుల ఒత్తిడి మూలంగానూ ఈ నిర్ణయం మార్చబడిందనికూడా అన్నాడు.

నిరుడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కార్యాలయంలో ఐసెన్‌హోవర్‌తో అప్పటి ఇరాక్ విదేశాంగ మంత్రి అబ్దుల్లా బాషా ఇంటర్వ్యూ చేసినపుడు ఐసెన్‌హోవర్ ఇందుకు సమ్మతించినాడని కూడా ఆయన అన్నాడు.

(4 కాలం తరువాయి)

క్టర్ బక్ అభిప్రాయంవల్ల స్పష్టమని పత్రిక అంటూ, ఇంకా ఇలా వ్రాసింది: "ఈ ఆశకు ఆధారాలున్నాయా? అమెరికా పాకిస్థాన్‌కు చేయబోయే సహాయం మిలిటరీరూపంలో ఈ మిలిటరీ సహాయం కొద్ది మాత్రమే అయితే ... వుంటే భారతదేశం సహించవచ్చు. నిరసనలు, అంతకన్న మరి కొంత ఆర్భాటం చేయవచ్చు. కాని, ఈ సహాయం హెచ్చుగా వుంటే అధునాతన ఆయుధాలు కూడా ఈ సహాయంలో వుంటే పాకిస్థాన్ తను యిచ్చిన ఆయుధాలను దుర్వినియోగం చేయదని అమెరికా ఇండియాకు ఎన్ని హామీలిచ్చినా, ఇండియాలో విపరీత పరిణామాలు తప్పవు. జెట్ బాంబర్ విమానాలు పాకిస్థాన్‌కు ఎంతో కొద్దిగా సరఫరా చేసినా, పరిస్థితి పాకిస్థాన్‌కు అనుకూలమే. పాకిస్థాన్‌తో తులతూగడానికి అనుగుణంగా సైన్యం పెంచాలనే ప్రజల వాంఛను ఇండియా యిచ్చివేయవలసి వస్తుంది.

"బ్రిటన్ హిందూ మహాసముద్ర ప్రాంతంనుంచి సైన్యాలు తొలగినప్పుడు ఇండియా పాకిస్థాన్‌లు విదేశాంగ విధానంలో ఒకే విధంగా వుంటాయని ఆశించింది. ఆ ఆశకు అనుగుణంగానే ఉభయదేశాలు కాశ్మీర్, మున్నగు విషయాలపై వివాదాలున్నప్పటికీ ఇటీవలను విదేశాంగ విధానంలో ఆశ్చర్యకరంగా సన్నిహితంగా వచ్చింది. అమెరికా-పాకిస్థాన్ మిలిటరీ ఒప్పందంవల్ల ఉభయదేశాల దారులు వేరైపోతాయి."

"అబడాన్ కర్మాగారాన్ని పర్ష్యన్‌లే నడపగలరు"

—ప్రభుత్వానికి నిపుణుని నివేదిక

టెహరాన్, ఫిబ్రవరి 21— ఇరవై మంది సభ్యులతో కూడిన పెట్రోల్ పరిశ్రమ నిపుణుల జట్టు అబడాన్‌కు రావడంతో, గత మూడేళ్ళుగా పనిలేకుండా ప్రశాంతంగావున్న ఖుజిస్థాన్ పెట్రోల్ గనుల ప్రాంతంలో తిరిగి సంచలనం బయలుదేరింది. అన్నివర్గాల ప్రజలు కూడా అచ్చటి పెట్రోల్ కర్మాగారాలు తిరిగి ఎప్పుడు పని ప్రారంభిస్తాయా అని ఆతురతతో ఎదురు చూస్తున్నారు.

ఈ నిపుణుల జట్టు నాయకుడు మిస్టర్ రీబర్ అబడాన్‌లోని పెట్రోల్ శుద్ధి కర్మాగారం ప్రస్తుత పరిస్థితిని స్వయంగా పరిశీలించి, దానిని తిరిగి యథాప్రకారం పనిచేయించడానికి ఏయే యంత్రసామగ్రి అవసరం కాగలదో నిర్ణయించాడు. మిస్టర్ రీబర్ లోగడ అబడాన్ కర్మాగారానికి ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ తరఫున మేనేజరుగా పనిచేశాడు.

పర్ష్యన్ పెట్రోల్‌ను ప్రపంచ మార్కెట్లలో విక్రయించే నిమిత్తం ఒక సమష్టి వాణిజ్యసంస్థగా ఏర్పడడానికి ప్రస్తుతం లండన్‌లో చర్చలు కొనసాగిస్తున్న వివిధ దేశాల పెట్రోల్ కంపెనీలకు పర్ష్యన్ పెట్రోల్ పరిశ్రమ ప్రస్తుత పరిస్థితిపై తమ అభిప్రాయాలను నివేదించడానికి ఈ నిపుణులు పర్ష్యాలో పరిశీలన పూర్తిచేసుకొని లండన్‌కు తిరిగి వెళ్తారు. ఈ విదేశీయ పెట్రోల్ వాణిజ్య సంస్థలే నిపుణులైన తమ ప్రతినిధులను ఒక జట్టుగా చేసి పర్ష్యాలో పెట్రోల్ పరిశ్రమ పరిస్థితి పరిశీలనకై ఇక్కడకు పంపించిన సంగతి పాఠకులకు విదితమే.

అబడాన్ పెట్రోల్ శుద్ధి కర్మాగారంచే తిరిగి యథాప్రకారం పని చేయించడానికి ఎంత పెట్టుబడి అవసరమౌతుంది, దానిలో తమ వాటాలు ఎంతెంత వుండాలి అనే విషయాలపై తమ మధ్య ముందుగా ఒక ఒడంబడిక కుదరవలసి వున్నందున ఈ విదేశీయ కంపెనీలు ఈ నిపుణుల జట్టు నివేదిక అందిన పిమ్మటనే తాము ఒక సమష్టి వాణిజ్యసంస్థగా ఏర్పడడం విషయమై ఒక నిర్ణయానికి రాగలవని తెలుస్తున్నది.

రెండు రోజులపాటు అబడాన్‌లోని కర్మాగారం పరిస్థితిని పరిశీలించిన మిస్టర్ రీబర్ ఆ కర్మాగారంలో తిరిగి పనిని ప్రారంభించడానికి ఎట్టి యంత్రాలు, ఎంతమంది సాంకేతిక నిపుణులు అవసరం కాగలరనే విషయమై పర్ష్యా ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించాడు. ఈ నివేదికే ముందుముందు బ్రిటన్‌తో పర్ష్యా ప్రారంభించగల పెట్రోల్ సంప్రదింపులకు ప్రాతిపదిక కాగలదట.

అబడాన్ కర్మాగారంలోను, ఇతర పర్ష్యన్ పెట్రోల్ పారిశ్రామిక కేంద్రాలలోను గల మిక్కిలి మున్నితమైన యంత్రాలన్నింటినీ పర్ష్యన్ సాంకేతిక నిపుణులు ఎప్పుడు కోరితే అప్పుడు తిరిగి పని ప్రారంభించడానికి వీలుగా జాగ్రత్తగా వుంచారనీ, కనుక విదేశీయ నిపుణుల అవసరం లేకుండానే ఆ యంత్రాగారాలను వారే నడిపించగలరనీ మిస్టర్ రీబర్ తన నివేదికలో స్పష్టం చేశాడు.

అబడాన్ కర్మాగారంలోని కొన్ని యంత్రాలకు మాత్రం మరమ్మతు అవసరమనీ, కొద్దిగా కొత్త యంత్రాలు కూడా అవసరమనీ, అయితే అచ్చటి యంత్రాలు తుప్పుపట్టి మూలపడి పోయాయని విదేశీయులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అతిశయోక్తులతో కూడి వున్నదనీ మూడు, మూడున్నర కోట్ల డాలర్ల వ్యయంతో పర్ష్యాలో పెట్రోల్ పరిశ్రమ యథాపూర్వ పరిస్థితి పునరుద్ధరించబడ కలదనీ, పర్ష్యన్ పెట్రోల్ ప్రపంచ మార్కెట్టుకు ఎగుమతి చేయబడడానికి ఇప్పుడు సరియైన సిద్ధంగా వున్నదనీ, పైన పేర్కొనబడిన మరమ్మతులు చేయించి, అవసరమైన కొత్త యంత్రాలను స్థాపిస్తే పెట్రోల్ ఉత్పత్తి అధికం కాగలదనీ కూడా ఆయన వివరించాడు.

జాహిదీతో షాక్ట్ చర్చలు

జర్మన్ ఆర్థికశాస్త్ర నిపుణుడు డాక్టర్ షాక్ట్ పర్ష్యా ప్రధాని జాహిదీతోను, పర్ష్యన్ ఆర్థికమంత్రి అలీ అమీనీతోను చర్చలు కొనసాగిస్తున్నారు. ఈయన ఈ వారారంభంలో ఒక ప్రముఖ జర్మను బ్యాంకి ఆహ్వానంపై టెహరాన్‌కు వచ్చారు.

డాక్టర్ షాక్ట్ పర్ష్యాకు రావడం ఇది రెండవసారి.

జాతి విచక్షణ విచారణ సంఘం

త్వరలో పని ప్రారంభం

న్యూయార్క్, ఫిబ్రవరి 21— జాతి విచక్షణ విధానాల ప్రభావాలను పరిశీలించడానికి మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నియమించిన ఉపసంఘం మిస్టర్ హెర్నాన్ శాంటా క్రజ్ (చైలీ) అధ్యక్షతను సమితి కార్యాలయంలో ఈ నాడు పని ప్రారంభించగలదని తెలుస్తున్నది.

ఈ సంఘం ముఖ్యంగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతివిచక్షణ విధానంవల్ల అక్కడి ప్రజల ఆర్థిక స్తోమతులో ఎట్టి మార్పులు కలిగినవో పరిశీలించగలదట.

ఇండియా ప్రభుత్వం ఆహ్వానంపై ... రాజకుమార ... నిన్న రాత్రి ... నుంచి బయలుదేరి ... విమానంలో ... ఢిల్లీ వెళ్ళింది.

దిగుమతి సుంకాల పెంపుకు ఇండియా కృషి

సంప్రతింపులలో పాల్గొనడానికి 12 రాజ్యాల సమ్మతి

జెనీవా, ఫిబ్రవరి 20— తన దిగుమతి సుంకాలను పెంచడానికి, అంతర్జాతీయ వాణిజ్య సుంకాల సంఘం ఆమోదంతో ఇండియా సాగించనున్న సంప్రతింపులలో పాల్గొనడానికి ఇంతవరకు 12 దేశాలు అంగీకరించాయని, ఈ సంప్రతింపులు వచ్చే ఏప్రిల్ మాసారంభంలో ప్రారంభం కాగలవని ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ ఎల్.కె. సింగ్ నేడిక్కడ వివరణ చేశారు.

మూడువారాల చర్చల అనంతరం ఇండియా అభ్యర్థనను ఏకగ్రీవంగా ఆమోదించిన పిమ్మట (15 రాజ్యాల) వాణిజ్య సుంకాల ఒడంబడిక సంఘం సమావేశాలు నేటితో పరిసమాప్తమైనాయి.

ఈ సంఘం నిర్ణయం ఒడంబడికలో భాగస్వాములుగా వున్న మొత్తం 34 దేశాలకు తెలియపరచబడుతుంది.

లంకకు విదేశాల ఋణ సహాయం

అత్యావశ్యకమని ఆర్థికమంత్రి ఉద్ఘాటన

కొలంబో, ఫిబ్రవరి 21—విదేశాల నుంచి ఋణసహాయం లభిస్తేనే కాని లంకప్రభుత్వం తన ఖర్చుల విషయమై అంచనాలను వేసుకొనజాలదని లంక ప్రభుత్వ ఆర్థికమంత్రి సర్ ఆలివర్ గుణతిలకే నిన్న అన్నారు.

విదేశాలనుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తూ యునైటెడ్ నేషనల్ పార్టీ సమావేశంలో తను చేసిన ప్రకటనపై జరిగిన విమర్శలకు జవాబిస్తూ ప్రభుత్వం ఆర్థిక విధానంలో మార్పేమీ లేదని ఆయన అన్నారు.

లంక భవితవ్యం విదేశాల ఋణసహాయంపైనే విశేషంగా ఆధారపడి వున్నందున వాటి విషయంలో ఎట్టి అవరోధాలు కలిగించవలదని ఆయన ప్రభుత్వ మంత్రులకు విజ్ఞాపన చేశారు.

ఇండియా-నార్వే వాణిజ్య ఒడంబడిక

గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—1953 డిసెంబరు 31వ తేదీతో రద్దయిపోయిన ఇండియా, నార్వే వాణిజ్య ఒడంబడిక గడువు 1954 జనవరి 1వ తేదీనుంచి ఒక సంవత్సరంపాటు పొడిగించబడింది.

ఇందుకు సమ్మతిస్తూ ఉభయ ప్రభుత్వాలు పరస్పరం లేఖలు వ్రాసుకున్నవి.

టర్కీ-పాక్ మిలిటరీ సంధి—అరబ్ దేశాల ప్రాతికూల్యం

కెయిరో, ఫిబ్రవరి 21—పాకిస్థాన్, టర్కీ, పాశ్చాత్యదేశాలకు పరస్పరం మిలిటరీ పొత్తు కుదిరితే పాకిస్థాన్‌కు, అరబ్ దేశాలకు మధ్య వున్న దృఢసంబంధ బాంధవ్యాలు విచ్ఛిన్నం కాగలవని ప్రభుత్వ పక్ష పత్రిక "అల్ గొమ్హూరియా" నేడు సంపాదకీయంలో వ్రాసింది.

ఈ సంపాదకీయాన్ని ఈజిప్టు మంత్రి మేజర్ సాలాసలేం వ్రాసినట్టు విశ్వసించబడుతున్నది. సంపాదకీయంలో ఇంకా ఇలా వున్నది:

"దీని అంతర్యం యుద్ధసమయంలో మనం కలిసి మీద కూడా ఒకే కూటంలో వుండవలెనన్నమాట. పాకిస్థాన్ తన మిత్రదేశాలపట్ల విశ్వాసరహిత విధానాన్ని అవలంబించవలెను. కాని, అరబ్ దేశాలు మాత్రం తమ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను సంపాదించే వరకు పశ్చిమ దేశాలపట్ల మైత్రితో వ్యవహరించడం కష్టం.

"పశ్చిమ దేశాలు మిలిటరీ సహాయం చేయడం సోవియట్ యూనియన్‌కు ప్రతికూలంగా చేస్తున్న ఏర్పాట్లగానే మనం గ్రహించడం అవసరం.

"పశ్చిమదేశాలు తమ రక్షణ ప్రణాళికలలోకి అరబ్ దేశాలను ఒక దాని వెంబడి మరొకటిని లాగడానికి చేసే ఎత్తుల నుంచి కూడా మనం జాగ్రత్తపడాలి. సామ్రాజ్యవాదదేశాలు ఆరబ్బుల న్యాయమైన వాంఛలను ... అరబ్ దేశాలు పరస్పరం సహకరించుకుంటూ వుండాలి. అప్పుడు ఇరుగుపొరుగువారుగా, సోదరులుగా మనం మన రక్షణ పథకాలను సమన్వయపరచుకొనడంలో ఆటంకాలు వుండవు."

పాకిస్థాన్ సోషలిస్ట్ నాయకుని విమర్శ

కరాచీ, ఫిబ్రవరి 21—పాకిస్థాన్ సోషలిస్ట్ పార్టీ కార్యదర్శి మిస్టర్ ముబారక్ సాగర్ నేడిక్కడ పాక్-టర్కీ మిలిటరీ ఒడంబడికపై వ్యాఖ్యచేస్తూ పాకిస్థాన్ టర్కీతో రాజకీయ, ఆర్థిక ఒడంబడికలు చేసుకొనడం కన్న తటస్థంగా వుండడం ఉచితమన్నారు.

పాకిస్థాన్ టర్కీతో చేసుకుంటున్న ఒడంబడికను బట్టి ఏదో ఒక రాజ్యకూటంలో చేరకతప్పదని, పాకిస్థాన్ అన్ని దేశాలతోను, ముఖ్యంగా ఇరుగుపొరుగు దేశాలతో మైత్రితో మెలగాలని ఆయన అన్నారు.

సిరియా పత్రికల ప్రశంస

డెమాస్కస్, ఫిబ్రవరి 20—పాకిస్థాన్-టర్కీల సన్నిహిత సంబంధంకోసం చేయబడుతున్న ప్రయత్నాలను సిరియా పత్రికలు ప్రశంసించాయి. ఈ ప్రయత్నాలు పాకిస్థాన్‌ను బలపరచగలవని రెండు పత్రికలు వ్రాశాయి. దీనివల్ల పాకిస్థాన్‌కు అరబ్ దేశాలతో గల మైత్రికి భంగం కలుగగలదని ఆ పత్రికలు వ్రాశాయి.

ఇతరదేశాలపట్ల టర్కీ విధానం

పాకిస్థాన్ సంధితో మారదని టర్కీ విదేశాంగమంత్రి వివరణ

అంకారా, ఫిబ్రవరి 21—టర్కీ విదేశాంగమంత్రి మిస్టర్ ఫువాద్ కోప్రులూ నేడు చేసిన ప్రకటనలో టర్కీ పాకిస్థాన్‌తో రక్షణ సంధి చేసుకున్నంత మాత్రాన శాంతికాముక దేశాలపట్ల టర్కీ విధానంలో మార్పేమీ వుండదని అన్నారు.

టర్కీకి ప్రత్యక్షంగా సంబంధించని విషయాలలో దాని విధానం నిష్పక్షపాతంగా వుండడం మాత్రమే కాక, ఇతర దేశాలతో చేసుకున్న ఒడంబడికలనుంచి తప్పుకోదని ఆయన అన్నారు.

ఆలీ వ్యాఖ్యపై టర్కీ ఆందోళన

మిత్రరాజ్యసమితి కార్యాలయం, ఫిబ్రవరి 21—పాకిస్థాన్‌తో టర్కీ రాజకీయపు పొత్తుపట్ల టర్కీ ప్రెసిడెంట్ మిస్టర్ సెలాల్ బయార్ సంతోషం ప్రకటించినప్పటికీ ఒడంబడిక ప్రకటించబడిన వెంటనే పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ చేసిన వ్యాఖ్యపట్ల ఇక్కడి టర్కీ వర్గాలలో అసంతృప్తి కనిపిస్తున్నదని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి తెలుపుతున్నారు.

టర్కీ ఇదివరకు టునీషియా, మొరాకోల విషయమై ఆసియా-ఆఫ్రికా రాజ్యాలకూటం జరిపిన వలసరాజ్య ప్రతికూలాందోళనకు వెలియగానే వుంది. టర్కీ ఇజ్రాయిల్ పట్ల కూడా కచ్చితమైన మైత్రీభావంతో వుంది. టర్కీకి ప్రత్యక్షంగా సంబంధంలేని వివాదాల విషయంలో అధికార విధానం ... నిన్న టర్కీ విదేశాంగ మంత్రి మిస్టర్ కోప్రులూ ప్రకటించడం, పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ ఇజ్రాయిల్ వివాదంలోను, టునీషియా, మొరాకో వాంఛల విషయంలోను పాకిస్థాన్ అరబ్ దేశాలతో సమైక్యంగా వుంటుందని తెలుపడంవల్లనే నని ఇక్కడి టర్కీ వర్గాలవారు తెలుపుతున్నారు.

ఈ వైఖరులు కొత్త కాకపోయినప్పటికీ టర్కీ-పాకిస్థాన్ ఒడంబడిక ప్రారంభంలో స్ఫుటంగా కనిపించడం లేదని ఈ వర్గాలవారి అభిప్రాయం.

అమెరికా-పాకిస్థాన్ ఒప్పందం

ప్రమాదకరమని "మాంచెస్టర్ గార్డియన్" హెచ్చరిక

మాంచెస్టర్, ఫిబ్రవరి 19—భారత ప్రజలు భయపడుతున్నట్టుగా అమెరికా-పాకిస్థాన్ మిలిటరీపొత్తు కుదిరే పక్షంలో ఇండియా, పాకిస్థాన్‌ల విదేశాంగ విధానంలో విభేదాలు తప్పవని, రెండుదేశాల మార్గాలు వేర్వేరైపోగలవని "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక నేడు సంపాదకీయంలో హెచ్చరించింది.

అమెరికా-పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సంప్రతింపులను పత్రిక ప్రస్తావించి, ఈ విషయంలో బ్రిటన్ వైఖరి ఏమిటని ప్రశ్నించింది. బ్రిటన్, ఎంతో జాగ్రత్తగా తన అభిప్రాయం చెప్పకుండా ప్రచ్ఛన్నంగా వున్నదని పత్రిక అన్నది.

ఇండియాలోని బ్రిటిష్ హైకమీషనర్ సర్ ఆర్చిబాల్డ్ నై ... ప్రస్తావించి అమెరికా, పాకిస్థాన్‌లను ...

(మిగతా 1వ కాలంలో)

ఇండియాకు మంచిపేరు తెచ్చిన మహత్తర కృషి

కొరియాలో భారత రక్షక సైన్యం విజయాలకు రాజాజీ ప్రశంస

మద్రాసు, ఫిబ్రవరి 22—"కొరియాలో భారత సైనికులు సంపాదించిన ప్రతిష్ఠ వారి సచ్ఛీలానికి సంబంధించినదిమాత్రమే కాదు, ఇది ఇండియా ప్రజల శీలానికి సంబంధించినదికూడా. అంతేకాని మన సైనికులు ధరించిన ఆయుధాల ప్రతిష్ఠ కాదిది. అందుచేత ఇప్పుడు కొరియాలో మన సైనికులు సంపాదించిన ప్రతిష్ఠ యుద్ధంలో విజయం సంపాదించిన దానికన్నా ఎంతో గొప్పది" అని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం సెంట్‌జార్జి కోటలో కొరియానుంచి తిరిగి వచ్చిన భారత రక్షక సైన్యం తొలిజట్టు సైనికులకు తాము చేసిన విందులో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

కొరియాలో భారత రక్షకదళం సంపాదించిన ఖ్యాతి అంతా సైనికులదే కాని ఆయుధాలది కాదని రాజాజీ అన్నారు. ఇది వారి ధైర్యసాహసాలకు, సచ్ఛీలానికి గొప్ప విజయమని అన్నారు.

మాతృదేశాన్ని నిరాకరించి ఇండియాకు వచ్చిన కొరియన్ యుద్ధఖైదీలను ఉద్దేశించి ఇలా అన్నారు:

"సుఖాంతమైన ... అనుభవంలోకి వచ్చేటట్టు ... మీరు పడ్డ కష్టం అంతా సార్థకమవుతుంది. మీరంతా ఇండియాలో ఉండిపోదలుచుకుంటే మీకు ఎంతో సంతోషంతో అందుకు తగిన అన్ని ఏర్పాట్లు చేయగలము."

ముఖ్యమంత్రి రాజగోపాలాచారి గారి ఉపన్యాసాన్ని సైనిక్, కొరియన్ భాషలలోకి ఇద్దరు యుద్ధఖైదీలు అనువాదం చేశారు.

ఈ విందుకు మంత్రులు, ఉన్నతోద్యోగులు, పురప్రముఖులు కూడా హాజరయ్యారు.

భారతరక్షక సైన్యం తొలిజట్టు సైనికులకు స్వాగతం చెప్పి, ప్రధాని నెహ్రూ సందేశాన్ని చదివి వినిపించిన తరువాత రాజాజీ ఇంకా ఇలా అన్నారు:

"కొరియాలో మీరు నిర్వహించిన కార్యభారం అత్యంత క్లిష్టమైనదని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నారు. ఈ బాధ్యతలను నిర్వహించడంలో మీరు యావత్ప్రపంచం ప్రశంసలను పొందారు. ఇప్పుడు మీరు కొరియాలో సంపాదించిన ఖ్యాతి యుద్ధంలో విజయం సంపాదించిన దానికన్నా ఎక్కువ గొప్పది. ఈ విజయం మీ ఆయుధాలది కాక, పూర్తిగా మీ అందరిదీని. ఇది మీ సచ్ఛీలానికి, ధైర్య సాహసాలకు ఘన విజయం. ఇది ఇండియా ప్రజల సచ్ఛీలానికి కూడా విజయమే.

"మీరు ఎంతటి క్లిష్ట పరిస్థితులలో పని చేయవలసి వచ్చిందో కొరియాలో ఉన్న వారికి మాత్రమే తెలుసు. ఇప్పుడు ప్రపంచ ప్రజలు ఇండియాను ఇతోధికంగా గౌరవిస్తున్నారు. ఇందుకు పూర్తి బాధ్యత మీదే. ఇండియా ప్రధాని, యావత్తు దేశం మిమ్మల్ని చూచి గర్వపడుతున్నది. ప్రపంచంలో అన్ని దేశాల ప్రభుత్వాలు మిమ్మల్ని మెచ్చుకుంటూ మన ప్రధానికి కొల్లలుగా ఉత్తరాలు పంపిస్తున్నారు. ఇతర దేశాలకు తాము ఇట్టి పనిని సాధించగలమనే ధైర్యం లేకపోయింది. ఇండియా మాత్రం ... దృష్టితో వ్యవహరించి జయప్రదంగా నిర్వర్తించుకు వచ్చింది.

"మీ రందరూ సుక్షేమంగా తిరిగివచ్చినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది.

"కొంతమంది సేనానులు యుద్ధరంగాలలో అపూర్వ విజయాలను సాధిస్తూ ఉంటారు కాని, భారతసేనానులు ఇలాంటి ... నిర్వహణలో ఘన విజయాన్ని సాధించగలగడం విశేషం. ... 'అన్న కే జనరల్ ఖుషి' అనే బిరుదాన్ని మన తిమ్మయ్య సాహెబ్‌కు ఇస్తే బాగా ఉంటుంది. అలాగే థోరట్‌ను కూడా జనరల్ ఖుషి థోరట్ అంటే బాగానే వుంటుంది. ఈ నాడు భారత సేనలు కొరియాలో చిరస్థాయి అయిన కీర్తిని సంపాదించాయి.

"కొరియాలో మీరు అనుక్షణం అదే ... సాగించవలసి వచ్చింది. ఇప్పుడు మీరు మీ యోగ్యతను నిరూపించుకున్నారు. మీరు భారతీయులు కనుకనే ఇట్టి మహత్కార్యాన్ని జయప్రదంగా సాగించగలిగారు. ... మన దేశ సంప్రదాయాలు ఇట్టివి."

భారత రక్షక సైన్యం ఉపసేనాని బ్రిగేడియర్ గురుబక్ష్ సింగ్ ఈ సన్మానానికి జవాబు చెబుతూ, తమ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ప్రజలకు తమ కృతజ్ఞతను వెల్లడించారు.

• • •

హాంగ్ కాంగ్, ఫిబ్రవరి 21—కొరియా భారత రక్షక సైన్యం మూడవ జట్టు 521 మంది సైనికులు, ఆఫీసర్లు నేడు బ్రిటిష్ నౌక "హాబ్సన్"లో హాంగ్ కాంగ్‌కు చేరుకున్నారు.

మార్పిడి కమిషన్ రద్దు

ఉత్తరాదివారి ఆక్షేపణ

లండన్, ఫిబ్రవరి 20—తటస్థ రాజ్యాల మార్పిడి కమిషన్‌ను రద్దుచేస్తూ ఇండియా, స్వీడన్, స్విస్ సభ్యులు "చట్టవిరుద్ధంగా" ఆమోదించిన తీర్మానానికి చైనీస్, ఉత్తర కొరియన్ ప్రభుత్వ ప్రతినిధులు తమ అసమ్మతిని ... తెలియజేశారు.

... రాజ్యాల మార్పిడి కమిషన్ ... తీర్మానాన్ని ఉత్తరాదివారు తమ ఆక్షేపణను తెలియజేశారు.

ఈజిప్టుకు సోవియట్, రుమేనియన్ పెట్రోల్

—వినిమయపు ఒడంబడికపై సంతకాలు

కెయిరో, ఫిబ్రవరి 21—40 లక్షల ఈజిప్టు పౌండ్ల విలువగల పత్తిని ఇచ్చి పెట్రోలు పుచ్చుకోవడానికి అనువుగా ఒక వస్తు వినిమయ ఒడంబడికను ఈజిప్టు నేడు రష్యా, రుమేనియాలతో చేసుకున్నది.

ప్రపంచ మార్కెట్‌లో ధరకన్న టన్నుకి 16 సెంటులు తగ్గించి రష్యా, రుమేనియాలు ఈజిప్టుకు 5,50,000 టన్నుల పెట్రోల్‌ను సరఫరా చేయనున్నవి. ఈ డబ్బుతో వారు ఈజిప్టునుంచి పత్తిని కొనగలరట. ఫిబ్రవరి 24వ తేదీని ఈ ఒడంబడిక ప్రకారం తొలి సోవియట్ పెట్రోలు అలెగ్జాండ్రియాకు చేరనున్నది.

దక్షిణ కొరియాలో ఇండియా వ్యతిరేక ప్రదర్శనం

ఎట్టి సంఘటనలు జరగకుండా సమితి అధికారుల బందోబస్తు

సోల్, ఫిబ్రవరి 22—ఇండియాకు వ్యతిరేకంగా ప్రదర్శనం జరిపిన నూరు మంది కొరియన్‌లు ఎట్టి అత్యాచారం జరపకుండా ఒక భారతీయుల జట్టును కాపాడడానికి నేడు సోల్ శివార్లలోని సెవ్రాన్ స్టేషన్‌లో ... హెల్మెట్‌లను ధరించిన అమెరికన్ మిలిటరీ పోలీసు దళాలు కాపలా వుంచబడ్డాయి.

ఈ ప్రదర్శకులలో చాలామంది కమ్యూనిస్టు వ్యతిరేకులైన కొరియన్ మాజీ యుద్ధఖైదీలనీ ఈ బందోబస్తును స్వయంగా చూసినవారు తెలియజేశారు.

స్వదేశానికి తిరిగి వెళ్ళిపోతున్న భారత రక్షక సైన్యం కడపటిజట్టు ఓడ ఎక్కడానికి తగు ఏర్పాటు చేసేనిమిత్తం నిష్పక్షపాత ... నుంచి ఇన్చాన్ రేవుకు ముందుగా బయలుదేరిన 217 మంది భారత సైనికుల బ్రెయిన్ ఇంక కొద్దిసేపటిలో సెవ్రాన్ స్టేషన్‌కు వస్తుందనగా ఈ కొరియన్ ప్రదర్శకులు స్టేషన్ వెలుపల గుంపుగా చేరారు.

ఈ సంగతి అమెరికన్ ... సైన్యం కార్యాలయానికి తెలియగానే ఎట్టి సంఘటనలు జరగకుండా నివారించడానికి సెవ్రాన్‌కు సాయుధ మిలిటరీ పోలీసు దళాలు హుటాహుటిని తరలించబడ్డాయి.

భారతసైనికుల బ్రెయిన్ స్టేషన్‌గుండా వెడుతూవుండగా ఈ ప్రదర్శకులు ఇండియా వ్యతిరేక నినాదాలు చేశారు. వేరేట్టి సంఘటన జరగలేదు.

... ఇన్చాన్ రేవుకు ... సమితి సైనికాధికారులు రక్షణ బందోబస్తును ద్విగుణీకృతం చేశారు.

భారతరక్షక సైన్యం తొలిజట్టుతో ఇండియాకు తీసుకుపోబడిన 76 మంది కొరియన్ యుద్ధఖైదీల భవితవ్యం విషయమై ఇండియా ప్రభుత్వం స్పష్టమైన హామీలనిచ్చే వరకు కొరియాలో మిగిలివున్న భారత సైనికులను దేశం విడిచి వెళ్ళనివ్వమని బెదిరిస్తూ దక్షిణ కొరియన్ ప్రోవోస్ట్ మార్షల్, ఇతర దక్షిణకొరియన్ నాయకులు ప్రకటనలు చేసిన ఫలితంగా సమితి అధికారులు భారత సైనికుల రక్షణకై ఈ బందోబస్తును చేశారు.

భారతసైన్యపు కడపటి జట్టును స్వదేశానికి తీసుకువెళ్ళే "జలదుర్గ" అనే నౌక దారిలో తుపాను కారణంగా నేడు అనుకున్న వేళకు ఇన్చాన్ రేవును చేరనందున ముందుగా అక్కడకు వెళ్ళిన 217 మంది భారత సైనికులు బ్రెయిన్‌లో కేవుండి పోవలసి వచ్చింది. "జలదుర్గ" నేటి మధ్యాహ్నానికి చేరవచ్చు. కడపటి జట్టుకు చెందిన మిగతా వేయిమంది భారత సైనికులు రేపు బ్రెయిన్‌లో ఇన్చాన్ చేరగానే, వారిని ఎక్కించుకొని ఈ నౌక బహుశా రేపే ఇండియాకు బయలుదేరుతుంది.

మానవసౌభ్రాత్ర సాధన

ఏ మతానికైనా ముఖ్య ధర్మమని రాధాకృష్ణన్ అభిభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—సత్య సాక్షాత్కారం, మానవ సౌభ్రాత్ర సాధన ఏ మతానికైనా ఆయువుపట్టు అనదగిన ప్రధాన ధర్మాలని ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు నేడిక్కడ స్వామి వివేకానంద 92వ జన్మదినోత్సవానికి అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"పశ్చిమ దేశాలలో ఇండియా వెనకబడి వున్నందుకు వివేకానంద బాధపడ్డారు. మతాన్ని ... స్వార్థానికి వినియోగించుకోడాన్ని ఆయన నిశితంగా ఖండించారు.

"ఇండియా నేడు సెక్యులర్ స్టేట్‌గా వున్నదంటే, మతంపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నదని కాదు; అన్ని మతాలను సమానంగా చూస్తున్నదన్నమాట. పరమత సహనం వుంటేకాని యిది సాధ్యం కాదు. వివేకానంద చెప్పిన దిదే.

"మానవునిలోని ఈశ్వరుని సేవించడం ద్వారా ముక్తిమార్గాన్ని ఆయన చూపించారు. ఆయన బోధలవల్ల మనం ప్రయోజనం పొందవలసి ఉంది. మనం నిజమైన ఆధ్యాత్మిక వికాసానికి తోడ్పడే మతాన్ని, మానవ సమాజాన్ని, రామరాజ్యం దిశగా కొనిపోయే మతాన్ని నెలకొల్పడానికి పూనుకోవలసి వుంటుంది."

శ్రీమతి అనసూయా బాయి కాలే, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ మున్నగువారుకూడా మాట్లాడారు.

మైసూరు ప్రాంతంలో తమకు రైల్వే ... ఆలస్యంచేయడం ... సమావేశము తీర్మానించింది.

ఇండో-చైనా యుద్ధం

అటో ఇటో తేల్చివేయడానికి వియత్‌మిన్‌ల సన్నాహం

సింగపూర్, ఫిబ్రవరి 21—కొరియా, ఇండో-చైనా సమస్యలపై ఏప్రిల్‌లో జెనీవాలో రాజకీయ సమావేశం ప్రారంభమయ్యే లోపుగ ప్రపంచం దృష్టిలో తమ ప్రతిష్ఠను ఇనుమడింపచేసుకోడానికి వియత్‌మిన్‌లు ఇండో-చైనాలో దండయాత్రను తీవ్రతరం చేయవచ్చునని ఇక్కడి సైనిక, రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

సుమారు ఏడేళ్ళుగా కొనసాగుతున్న ఇండో-చైనా యుద్ధాన్ని ముగించవలెనని జెనీవాలో జరగనున్న రాయబారాలలో తమకు లాభసాటి అయిన నిర్ణయాలను చేయించుకోవాలనే ఉద్దేశంతోనే వియత్‌మిన్‌లు ఇప్పుడు దండయాత్ర తమ యావచ్ఛక్తి యత్నాలను వినియోగించి తీవ్రతరం చేయబోతున్నట్టు ఏవో సూచిస్తున్నారు.

అటో ఇటో తేల్చివేయడానికి వియత్‌మిన్‌లు సాగించగల దాడులలో సైనికనష్టాలకు వారు వెనుదీయబోరని, తన సైన్యం తిరుగులేని బలం చూపించడానికి వియత్‌మిన్ సైన్యం సేనాని వాన్ గుయెన్ గియాప్ ఇప్పుడు కృతనిశ్చయుడై వున్నాడని, ఆయన హానోయ్‌పై జెనీవా సమావేశంనాటికి పెద్ద ఎత్తున దండయాత్ర ప్రారంభించవచ్చునని వీరు భావిస్తున్నారు.

మాస్కోలో బ్రిటిష్ విమానం

మాస్కో, ఫిబ్రవరి 21—కొన్ని "సాంకేతిక కారణాల"వల్ల రాయల్ వైమానిక దళానికి చెందిన విమానం మాస్కో విమానాశ్రయంలో ఆగవలసి వచ్చిందని, 24 గంటల తర్వాత నేడు అది బ్రిటన్‌కు బైలుదేరి వెళ్ళిందని ఒకవార్త చెబుతున్నది. బెర్లిన్ సమావేశం నుంచి బ్రిటిష్ రాయబారిని ఆ విమానం తీసుకువచ్చింది. ఆలస్యానికి కారణాలు వివరించబడలేదు.

ఇండియాలో లంక పార్లమెంటు సభ్యుల పర్యటన

("ఆంధ్రప్రభ" విలేకరి)

కొలంబో, ఫిబ్రవరి 20—లంక పార్లమెంటు సభ్యులలో కొందరు మార్చి మాసంలో ఇండియాలో పర్యటించ దలచుకున్నారు. ఈ పర్యటనలో పాల్గొనే 12 లేక 15 మంది పార్లమెంటు సభ్యుల ఎన్నికకు ప్రధాని సర్ జాన్ కొటెలావాలా ఏర్పాట్లు చేస్తున్నారని తెలుస్తున్నది.

లంక పార్లమెంటు సభ్యుల రాయబారాన్ని ఈ పర్యటనకు ఇండియా ప్రభుత్వం ఆహ్వానించింది.

పార్లమెంటు సభ్యులలో ఎవ్వరుమంది తాము ఇండియా సందర్శించ గోరుతున్నారు ప్రధాని కొటెలావాలాకు అప్పుడే తెలియజేశారు.

ఈ రాయబారానికి లంక ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖామంత్రి మిస్టర్ డి. ఆర్. జయవర్ధనే గాని ప్రతినిధుల సభ స్పీకర్ మిస్టర్ ఆల్బర్ట్ ఎఫ్. పెరీస్ గాని నాయకత్వం వహిస్తారు.

పండిట్ నెహ్రూకు లంక భారతీయ కాంగ్రెస్ ఆహ్వానం

ఆగ్నేయ ఆసియా ప్రధానుల సమావేశంలో పాల్గొనడం నిమిత్తం కొలంబో వచ్చినప్పుడు ఏప్రిల్ మాసాంతాన గాల్ ఫేస్‌లో జరిగే లంక భారతీయ కాంగ్రెస్ 14వ వార్షిక సమావేశానికి వచ్చి ప్రసంగించవలసిందిగా కాంగ్రెస్ ఇండియా ప్రధానిని ఆహ్వానించింది.

ఇండియా వస్తు ప్రదర్శన

తమ ప్రచారసరళి నిమిత్తం ఇండియా తయారుచేసే వస్తుసామగ్రి ప్రదర్శనం కొలంబోలోని ఇండియా హైకమీషనర్ కార్యాలయంలో నేడు ప్రారంభించబడింది. ఈ ప్రదర్శనను ప్రధాని సర్ జాన్ కొటెలావాలా ప్రారంభించారు.

లంక అధికార భాషలు

తమిళంపట్ల కూడా ప్రభుత్వ పక్షం సుముఖత

కొలంబో, ఫిబ్రవరి 20—సాధ్యమైనంత త్వరలో సింహళీస్, తమిళ భాషలనే లంక అధికార భాషలుగా చెయ్యాలనే పార్టీనిర్ణయం యునైటెడ్ నేషనల్ పార్టీ ఆరవ వార్షిక సమావేశంలో నేడు పునరుద్ఘాటించబడింది.

అభివృద్ధి ప్రణాళికలను త్వరితంగా నిర్వహించాలని, నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి వీలుగా పరిశ్రమల నేర్పాలని, బుద్ధ జయంతిని మహా వైభవంగా జరపడానికి చర్యలను తీసుకోవాలని కూడా సమావేశం తీర్మానించింది.

'టాస్' విలేకరులకు ఉత్తరువు

ఆసియా ... ఆర్థిక సమావేశం సందర్భంగా కాండీకి వెళ్ళి వచ్చిన ముగ్గురు "టాస్" సోవియట్ వార్తాసంస్థ విలేకరులను యునైటెడ్ నేషనల్ పార్టీ సమావేశానికి రాగా, సమావేశంనుంచి వెళ్ళిపోవలసిందిగా ఉత్తరువు చెయ్యబడ్డారట.

యునైటెడ్ నేషనల్ పార్టీ కార్యదర్శి ఆహ్వానంపైనే తాము వెళ్ళామని ఆ విలేకరులు తర్వాత అన్నారు.

చదవండి

సప్తాహిక్ జనసత్తా

సుప్రసిద్ధ హిందీ వార పత్రిక

ఢిల్లీనుండి ప్రకటింపబడుతున్నది. తాజా వార్తలు, చిన్న కథలు, రాజకీయ సమీక్షలు, విద్యా విషయిక వ్యాసాలు, హాస్య ప్రసంగాలు, పిల్లల అనుబంధం, ఫిలిం విమర్శలు, తదితర అంశాలతో సర్వాంగ సుందరంగా ప్రకటిత మవుతుంది.

వెల రెండు అణాలు మాత్రమే.
ఇప్పుడే మీ కాపీకి ఆర్డరువ్వండి.
సర్క్యులేషన్ మేనేజరు:
సప్తాహిక్ జనసత్తా,
మోరిగేట్, ఢిల్లీ-6.
ఎక్స్‌ప్రెస్ న్యూస్‌పేపర్ ప్రచురణ

బాధ, తలనొప్పి, జలుబు, మరియు జ్వరంనుండి తక్షణం నివారణపొందుటకు

కృష్ణపై మేజర్ ప్రాజెక్టు

ఏదో ఒకదానిని పంచవర్ష ప్రణాళికలో చేర్చడం తప్పదని యూనియన్ ప్లానింగ్ మంత్రి హామీ

విశాఖజిల్లా స్కీము పునఃపరిశీలనకు వాగ్దానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—కృష్ణా కాలువ డెల్టా నాయకులు ఆచార్య రంగా (యం. పి.) శ్రీ వి. వి. గిరి (యం. పి.) గారు యూనియన్ ప్లానింగ్ మంత్రిని, డిప్యూటీ మంత్రిని సందర్శించి, నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని గురించి, ఆంధ్ర ప్రభుత్వం సిఫార్సు చేసి పంపిన 2వ మైనర్ ఇరిగేషన్ స్కీములను గురించి చర్చించారు.

కృష్ణానదిపై ఏదో ఒక పెద్ద ప్రాజెక్టు పంచవర్ష ప్రణాళికలో తప్పక చేర్చబడ గలదని, అయితే ఏ ప్రాజెక్టును చేర్చాలనే విషయం ఆంధ్ర ప్రభుత్వంనుంచి నివేదిక చేరిన పిమ్మట నిర్ణయించబడగలదని, ఈ సంబంధంలో ఆంధ్ర ప్రభుత్వ నివేదిక ఇండియా ప్రభుత్వానికి చేరగలదని ఆశించ బడుతున్నదని మంత్రులిద్దరు తెలిపారు.

విశాఖజిల్లా స్కీముల పునఃపరిశీలన

విశాఖజిల్లాలో కొన్ని మైనర్ ఇరిగేషన్ స్కీములను ఆమోదించ వలసినదిగా నాయకులిద్దరు కోరారు. ఈ విషయాన్ని డిప్యూటీ మంత్రి పరిశీలించగలరని తెలియుచున్నది.

కాని, ఆంధ్ర సేటును సంబంధించి నంది కొండ ప్రాజెక్టు కొంతవరకు నిర్మించబడక తప్పదు.

నందిగామ తాలూకాకు నీటి సప్లయి

నందికొండ స్కీములోనే

వేర్వాని శ్రీ కాశేశ్వరరావుగారి అభ్యర్థన

విజయవాడ, ఫిబ్రవరి 16—విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"నందిగామ తాలూకా నందికొండ ప్రాజెక్టు క్రింద నుండి తప్పిపోవడం గురించి ఆందోళన కలుగుతున్నది. నందిగామ తాలూకా కాంగ్రెస్ నాయకులు ... నందిగామ తాలూకా స్కీము చేర్పించుటకై గట్టిగా కృషి సల్పుదురని నమ్ముచున్నాను."

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెస్ అభ్యర్థన

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16—సత్తెనపల్లి తాలూకా కాంగ్రెస్ సేవకుల సమావేశం 10వ తేదీ మధ్యాహ్నం శ్రీ లక్ష్మీ టాకీసులో తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ యేరువ నాగిరెడ్డిగారి అధ్యక్షత క్రింద జరిగింది. ప్రత్యేక ఆహ్వానంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళి గారు, శ్రీ పుచ్చలపల్లి శ్రీరాములు గారు సభకు వచ్చారు. తాలూకా నలుమూలలనుండి సుమారు 500 మంది కాంగ్రెస్ సేవకులు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

మద్యనిషేధం ఆవశ్యకత

మహిళల విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 21—ఆంధ్ర మహిళా సభ ... మద్యనిషేధాన్ని అమలు జరపాలని తీర్మానించారు.

ఆయుర్వేద సెంట్రల్ బోర్డు విభజన

విజయవాడ తాలూకా వైద్య కార్యకర్తల సూచన

విజయవాడ, ఫిబ్రవరి 18—... ఆయుర్వేద వైద్య కార్యకర్తల సమావేశం జరుపబడింది.

రేపల్లె తాలూకా రైతు సంఘ కార్యవర్గ సమావేశం

రేపల్లె, ఫిబ్రవరి 19—రేపల్లె తాలూకా రైతు సంఘ కార్యవర్గ సమావేశం నిన్న శ్రీ యలవర్తి సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. జిల్లా బోర్డు ఎన్నికలను వెంటనే జరపాలని, ... తాలూకా ఇరిగేషన్ ... తీర్మానించారు.

వృత్తి విద్యా శిక్షణాలయం పంచమ వార్షికోత్సవం

ఏలూరు, ఫిబ్రవరి 17—... వృత్తి విద్యా శిక్షణాలయ పంచమ వార్షికోత్సవం జరిగింది.

శ్రీకాకుళం న్యాయవాద సంఘంలో చీలికలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 15—శ్రీకాకుళం బార్ అసోసియేషన్ నుంచి రాజీనామా ఇచ్చిన 21 మంది న్యాయవాదులు కలిసి ... ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు.

రాజమండ్రి బియ్యం వర్తకుల సంఘం

రాజమండ్రి, ఫిబ్రవరి 15—... బియ్యం వర్తక సంఘ సర్వసభ్య సమావేశం నిన్న జరిగింది. ... 300 మణుగుల బియ్యంగాని 400 మణుగుల ధాన్యంగాని ... 40 వంతులు ప్రభుత్వానికి అప్పగించాలనడం అన్యాయమని ... తీర్మానించారు.

తెలుగుకు టైపు రైటర్

కర్నూలు, ఫిబ్రవరి 21—తెలుగు ... టైపురైటర్ ...

ప్రతి పట్టణంలోను ఒక నాటకశాల

ముఖ్యమంత్రికి పురపాలక సంఘ సభ్యుల వినతి

ఏలూరు, ఫిబ్రవరి 17—ఆంధ్ర నాటక కళా పరిషత్ ... శ్రీ సూర్యనారాయణ రావు గారు ... కోరారు.

తునిలో సివిల్ కోర్టు

న్యాయశాఖా మంత్రికి విజ్ఞాపన

తుని, ఫిబ్రవరి 16—మొన్న ఆదివారం న్యాయశాఖా మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు కలకత్తా మెయిలులో విశాఖపట్టణం వెళ్ళుచుండగా తుని పురపాలకులు ... తునిలో సివిల్ కోర్టు స్థాపించాలని కోరారు.

కవితా సామ్రాజ్యం అనుభవైక వేద్యం

సంగారెడ్డి సభలో శ్రీ బూర్గుల ప్రసంగం

సంగారెడ్డి, ఫిబ్రవరి 15—తెలంగాణా రచయితల సంఘం ... కవి సమ్మేళనం జరిగింది. ... రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ... కవితా మాధుర్యం అనుభవైక వేద్యం కాని ఉపన్యాసాలతో చెప్పేది కాదన్నారు.

ఒంగోలు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

ఒంగోలు, ఫిబ్రవరి 15—ఒంగోలు మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శ్రీ తాతా లక్ష్మీనరసింహా స్వామి చెయిర్మన్ అధ్యక్షత క్రింద నిన్న జరిగింది. ... 51 అంశాలు ... 30వ తేదీ సమావేశంలో ...

"టైమ్సు" పత్రిక వివాదంలో ట్రిబ్యునల్ తీర్పు

కలకత్తా, ఫిబ్రవరి 20—కలకత్తాలోని బెనెట్ అండ్ కోల్మన్ కంపెనీ ... ట్రిబ్యునల్ సభ్యులు శ్రీ జి. పాలిట్ ఈ తీర్పు చెప్పారు.

అనంతపురం జిల్లాలో బంజరు భూములు

ప్లానింగ్ మంత్రికి జిల్లా రైతుసంఘం మెమోరాండం

అనంతపురం, ఫిబ్రవరి 19—అనంతపురం జిల్లాలో గల బంజరు భూములు ... ప్లానింగ్ మంత్రి శ్రీ కె. సంజీవయ్యగారికి అనంతపురం జిల్లా రైతుసంఘం వారు ఒక మెమోరాండం సమర్పించారు.

రాంపేట భూముల ఆక్రమణ సమస్య

వినుకొండ, ఫిబ్రవరి 16—నిన్న ఉదయం గుంటూరు కలెక్టరు శ్రీ యస్. రామేశన్ గారిని శ్రీ యం. ... రాంపేట బంజరులు ... కలుసుకొని ...

కొయ్యలగూడెంలో అగ్నిప్రమాదం

21 ఇళ్ళు నష్టం

కొవ్వూరు, ఫిబ్రవరి 15—12వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పోలవరం తాలూకా, కొయ్యలగూడెం గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించగా 21 ఇళ్ళు తగులబడిపోయినవి. ... సుమారు 7 వేల రూపాయల నష్టం సంభవించింది.

పుట్టాయ తాలూకా గ్రామంలో అగ్ని ప్రమాదం

పూఎలంకలో అగ్ని ప్రమాదం

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 14—... పూఎలంక ... అగ్నిప్రమాదం సంభవించగా ... సుమారు 130 ... తగులబడిపోయినవి.

కవి సన్మానం

రాజమండ్రి, ఫిబ్రవరి 16—... శ్రీ ... కవి సార్వభౌమ ... శాస్త్రి గారి అధ్యక్షత క్రింద ... సన్మానం చేశారు.



నెప్పిలో అవస్థనా?
"నోపెయిన్"
దానిని వెంటనే నయపరచును
ఒక కలకత్తా కెమికల్ తయారీ
మద్రాసు ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు.

కావలెను
స్క్వేర్ వర్ధ్ నగదు రశీదులు
స్టాకు చేయుటకు
అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను
రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను
కమీషన్ 10%
సొమ్ము ముందుగా పంపవలెను
పైకముతోసహా ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీ యార్డరు ఖర్చు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.
స్క్వేర్ వర్క్స్ లిమిటెడ్, డిపార్టుమెంట్ సి. ఆర్.,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్ మద్రాసు-2

మిలిటరీ స్టోర్సును గురించి పాకిస్తాన్ ఆరోపణలు

—భారత రక్షణశాఖవారి ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— దేశ విభజన కారణంగా మిలిటరీ స్టోర్సులో పాకిస్తానుకు చెల్లించవలసిన భాగాన్ని ఇండియా ఇవ్వలేదంటూ ఫిబ్రవరి 6వ తేదీని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ఒక ప్రకటన సత్యదూరమనీ, అది అపోహలను కలిగిస్తున్నదని నేడు ఇండియా రక్షణశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

"దేశవిభజన సమయానికి ఇండియాలో ఇండియా యాజమాన్యం క్రిందవున్న మిలిటరీ స్టోర్సు, బ్రిటిష్ యాజమాన్యంక్రింద వున్న మిలిటరీ స్టోర్సుతోసహా ప్రత్యేక స్టోర్సు వున్నాయని, అందులో ఇండియా యాజమాన్యం క్రిందవల స్టోర్సు ఎన్నడూ విభజనకు లోబడేవని ఒక దుష్ప్రచారాన్ని పాకిస్తాన్ ప్రభుత్వ ప్రకటన కల్పించేదిగా వున్నది. 1947 ఆగస్టు 15వ తేదీ నాటికి ఇండియాలోగల మిలిటరీ స్టోర్సులో ఒండితూకీ, విభజన ప్రసక్తి అసలే లేదు. ఈ సంగతి పాకిస్తానుకు పూర్తిగా తెలుసును" అని ఇండియా ప్రభుత్వం ప్రకటన తెలుపుతున్నది. తెలిసీ కూడా పాకిస్తాన్ ప్రభుత్వం అసత్యమైన ఆరోపణలను చేయడం విచారకరమంది.

(బ్రిటన్ వద్ద కొన్న స్టోర్సు వగైరాలకు డబ్బు ఇండియానే చెల్లించాలని, పాకిస్తాన్‌లో 1947 ఆగస్టు 15 నాటికివున్న స్టోర్సు ధర 1948 జూన్ 30 వరకు ఇండియా నుంచి పాకిస్తాన్ తీసుకునే స్టోర్సు (బ్రిటన్‌తో ఒడంబడిక ప్రకారం) ధర 30 కోట్ల రూపాయల వరకు పాకిస్తాన్ ఇండియాకు ఫిబ్రవరి చెల్లించాలని 1948 మే నెలలో కరాచీలో ఒక ఒడంబడిక కుదుర్చుకోబడింది. ఈ ఒడంబడిక ప్రాతిపదికగా బ్రిటన్‌తో స్టెర్లింగ్ నిల్వల సంప్రదింపులు కొనసాగాయి. ఇండియానుంచి తీసుకునే స్టోర్సుకు పరిహారమిచ్చు చెల్లింపునిమిత్తం ఇండియాకు పాకిస్తాన్ మాట ఇచ్చింది. 1948 జులై 9వ తేదీని స్టెర్లింగ్ నిల్వల ఒడంబడిక జరిగింది.

కరాచీ ఒడంబడిక ప్రకారం, 1947 ఆగస్టు 15 నాటికి పాకిస్తాన్‌లో నిలువవున్న స్టోర్సుకోసం ఇండియాకు పాకిస్తాన్ ఇవ్వవలసిన సొమ్ము 11,38,00,000 రూపాయలు. 1948 జూన్ 30 వరకు ఇండియా పాకిస్తాన్‌కు పంపిన స్టోర్సు 3,26,00,000 రూపాయలు. ఆ తరువాత పంపిన స్టోర్సు 1,83,00,000 రూపాయలను ఇండియాకు పాకిస్తాన్ ఇవ్వవలసివుంది. ఈ స్టోర్సు అంతటికీ ...(బ్రిటన్‌కు ఇండియా చెల్లించి...) 1948 నవంబరులో పాకిస్తాన్ ప్రతినిధులు ఒక ప్రతిపాదన చేశారు. ఇండియాను తాను ఈ డబ్బు ... ముందు ఇండియా ఆధిపత్యం క్రిందవున్న స్టోర్సులో భాగం కావాలన్నారు. వారి యీ వాదం ఎంత అసమంజసమో వారికే చెప్పగలిగేటట్టు తెలుసు. ... అంగీకరించింది. మళ్ళీ ఇప్పుడు ఆ పాత వాదననే తిరిగిపట్టుకొని పాకిస్తాన్ ప్రచారానికి దిగింది. ఇదంతా విశదపరచడానికే ఇండియా ప్రకటన వెలువడుతున్నది.

విభజనకు పూర్వం మాములుగా వున్న స్టోర్సు ఇండియా సొమ్ము అని, బ్రిటన్‌కు డబ్బు చెల్లించవలసిన స్టోర్సు బ్రిటిష్ వారి ఆధిపత్యం క్రింద వున్న స్టోర్సు అని ... నిల్వల అందవాల సమయంలో ... ఇండియా స్టోర్సు ఆ నాడు ఇండియాలోను, పాకిస్తాన్ లోను కూడావున్నది దానికోసం పాకిస్తాన్ చెల్లించవలసిన దేమీ లేదు. బ్రిటన్‌కు డబ్బు చెల్లించవలసివున్న స్టోర్సు విషయంలో విభజకటి పాకిస్తాన్ చెల్లించవలసిన భాగాన్ని ఇండియాకు చెల్లించాలని నిశ్చయించబడింది. అందుకు ఆ నాడు పాకిస్తాన్ అంగీకరించింది.

ఇండియా పాకిస్తాన్‌కు సరఫరా చేయవలసిన స్టోర్సు 1,60,000 టన్నులని పాకిస్తాన్ చేసిన ప్రకటనలో సత్యంలేదని, ఆ యంచనా ఊహా మాత్రమైనదని, అతిశయోక్తితో కూడుకొన్నదని ఇండియా ప్రకటన తెలుపుతున్నది. ఇండియా పాకిస్తాన్‌కు చెయ్యవలసిన సరఫరాల వలెనే పాకిస్తాన్ ఇండియాకు ఇవ్వవలసిన బాకీలు కూడ వున్నాయని, పాకిస్తాన్ వలెనే ఇండియా కూడ అతిశయోక్తులు చెప్పగలదని అందు తెలుపబడింది. పాకిస్తాన్‌కు ఇండియా ఇవ్వవలసిన స్టోర్సులో నాటికి 60 వంతుల వరకు ఇచ్చివేసింది. ఇండియాకు పాకిస్తాన్ ఇవ్వవలసిన స్టోర్సులో నిజానికి ఏమీ ఇవ్వలేదనే చెప్పాలి. పైగా బాకీ చెల్లించడం మానింది. అందువల్ల ఇండియా స్టోర్సు పంపించడం ఆపవలసి వచ్చింది. కరాచీ ఒడంబడికను పాకిస్తాన్ మన్నించి ఇండియాకు రావలసిన డబ్బును చెల్లిస్తే మిగిలిన స్టోర్సును ఇండియా పంపిస్తుంది.

కాగా, తిరుగు రావలసిన మిలిటరీ స్టోర్సును ఇండియా ఇవ్వలేదని పాకిస్తాన్ చేసిన ఆరోపణలో సత్యంలేదని ఇండియా ప్రకటన స్పష్టపరిచింది.

చిత్తూరు జిల్లా కాంగ్రెస్ రాజకీయ మహాసభ ఏప్రిల్ నెల మొదటివారంలో పుత్తూరు తాలూకాలో జరుగగలదని సభను ... శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేయ్యగలరని, చిత్తూరు జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ ఎన్. పి. ... "ఆంధ్రప్రభ" విలేకరికి తెలియజేశారు.

ప్రెసిడెంట్ పోలీసు పతకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— ప్రెసిడెంట్ పోలీసు, ఫైర్ సర్వీసెస్ మెడల్ ... పతకాన్ని ... సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుఖదేవసింగ్‌కు, ... శ్రీ జోగేంద్రసింగ్‌కు బహూకరించబడింది.

గతవీద జైలులో ప్రతాపసింగ్‌ను బందిపోటులతో జరిగిన ... అసాధారణ ధైర్యాన్ని, కార్యదక్షతను ప్రదర్శించినందుకు శ్రీ సుఖదేవ సింగ్‌కు ఈ పతకం బహూకరించబడింది.

1953 మే నెలలో ముగ్గురు సాయుధ దొంగల ముఠాలతో (ప్రాణాలకు సైతం తెగించి) పోరాడినందుకు శ్రీ జోగేంద్ర సింగ్‌కు ఇవ్వబడింది.

గోవా ప్రజలపై పరోక్ష నిర్బంధం

పార్లమెంటులో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19— పోర్చుగీసు పాలనలోని గోవా, డామన్, డయ్యూ ప్రజలను అందరినీ ... చేసి ప్రజా సభ విధుల ... ఇండియాలో వున్న శ్రీ ఆర్. కె. ... పార్లమెంటు ... ప్రస్తావించారు.

ఈ సమావేశంలో ఒక ప్రశ్నలో పోర్చుగీసు పరిపాలనలో సుఖంగా వుండాలా, లేదా, ప్రజల వాంఛలను పూర్తిచేయగలుగుతున్నారా, లేదా, ప్రజలకు ... ఉండా లేదా అనే ప్రశ్నలు వున్నాయని, వీటికి జవాబులు గోవా అధికారులకు పంపాలని ఆయన అన్నారు.

ఈ ప్రశ్నల నిర్బంధాన్ని ప్రభుత్వం ఎలాంటి ప్రక్రియ తలపెట్టిందని ప్రశ్నించగా ... గోవా నివాసులను ... అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిందని అన్నారు.

గోవాపోలీసుల దౌర్జన్యాలకు సంబంధించిన ఒక గోవా కాంగ్రెసు ... తెలుసునని, దర్యాప్తు జరుగుతున్నదని అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రజా - సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ పి. సి. ఘోష్ ... కల్యాణిలో శాసనసభ్యులకు ... ప్రారంభోత్సవము జరిపారు.

గుంటూరులో హైకోర్టు

శ్రీ సుబ్బారెడ్డి సూచన

విజయవాడ, ఫిబ్రవరి 21— శ్రీ ... వెంకట సుబ్బారావుగారు ఇలా అన్నారు:—

"పరిపాలనా సౌలభ్యం కోసం తాత్కాలికంగా ... అయితే ఏ నగరం ... ఎంతో సౌకర్యం ... ప్రభుత్వం ... సహకార ... ఆంధ్రప్రభుత్వం మరియు పాలన కారాదు."

"నా ముఖ్య అభిప్రాయం శ్రీ ... రాజధానికి ... అంటున్నారు. కాని, రాజధాని విషయంలో ఈ ఒడంబడికను ఉదహరించి ... మైక నైయంలా ... కేవలం రాజకీయాలు, శాసనసభలో ... ప్రభుత్వం ... రాజధాని ... సహకారంలో ...

"ప్రత్యేకించి తమ పరిస్థితి ... రాజధానిలో శాసనసభలో శ్రీ కాసుల ... న్యాయం తాలింపు ... వాస్తవంగా ..."

"అన్ని పరిస్థితులను బాగా యోచించి, ఇటీవల ... శాసనసభ, కార్యదర్శులను ... గుంటూరులో ... హైకోర్టు ... వుండటమే ..."

"ప్రస్తుత పరిస్థితిలో ... ఏప్రిల్ 1వ తేదీ గుంటూరు-విజయవాడ ప్రాంతాలకు ... తరలించబడాలి."

"మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చేయడానికి, బళ్ళారి ఆంధ్రులు, గంజాం, కోలారు పుట్టిన ఆంధ్రులు, తెలంగాణా, బస్తర్, కోలారు మున్నగు ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చడానికి ఎల్లప్పుడు తీవ్రంగా యత్నించాలి."

"ఈ ఏర్పాటును తాత్కాలికంగానైనా ... చర్యలు తీసుకోవాలి ... ఆంధ్రశాసన సభ్యులే నిర్ణయించాలి."

ఉపకారానికి పోగా...

బొంబాయి, ఫిబ్రవరి 22— బ్రిటిష్ పాసింజరు నౌక ఆర్. ఎమ్. ఎస్. "... " బొంబాయి ఓడరేవు చెందిన ఒక "టగ్" నేటి ప్రమాదం తగలబడి మునిగిపోయింది.

అయితే దీని "అధిపతి" ఈ ప్రమాదం జరిగినప్పటినుంచి కనబడడం లేదు. ఇది మునిగడానికి ముందే దీనిలోవున్న ఎనిమిదుగురు కళాసులు సముద్రంలో దూకి ఈదుగా వారిని మరొక "టగ్" రక్షించింది.

(ప్రయాణీకుల నౌకకు కట్టి లాగుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఈ "టగ్" ... దాని అధిపతికోసం అన్వేషణ సాగుతున్నది. ... తెలియలేదు.

ఢాకా, ఫిబ్రవరి 21—1952లో భాషను గురించి ఆందోళన జరిగినప్పుడు పోలీసు కాల్పులకు గురియైన ... బెంగాల్‌లో ... జరుపబడింది. ... ఆశ్రు పుష్పాంజలి సమర్పించినచ్చారు.

మద్రాసు శాసనసభ బడ్జెట్టు సమావేశం

గవర్నర్ ప్రసంగంలో చిత్తూరుజిల్లా ప్రసక్తి

మద్రాసు, ఫిబ్రవరి 22—మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ నేడిక్కడ రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశంలో (ప్రారంభోపన్యాస మిస్తూ, చిత్తూరు జిల్లాలోని కొన్ని పరిసర ప్రాంతాల ప్రజలు తిరిగి తమ మద్రాసు రాష్ట్రంలో చేరాలని కోరుతున్నారని మనకు తెలుసుననీ, ఈ విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఆంధ్ర ప్రభుత్వ సహకారంతో సంతృప్తికరమైన పరిష్కారాన్ని సాధించడానికి ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు.

అయితే పరిపాలనా సౌలభ్యం కోసం జరిగే సరిహద్దుల విభజన కేవలం భౌగోళిక పరిస్థితి పై వుండరాదని, ... ఎల్లలు గుర్తింపబడవాలని, మైనారిటీలకు విద్యా విషయాలలోను, ఉద్యోగ విషయాలలోను తగు సౌకర్యాలు కల్పిస్తే పరిసరప్రాంతాల జనులైనా కూడా కొంత సామరస్యాలను కాపాడుకోవచ్చునని ఆయన వక్కాణించారు.

శ్రీ శ్రీప్రకాశ యింకా యిలా అన్నారు:

"కిందటి సారి నేనిక్కడ ప్రారంభోపన్యాసం ఇచ్చిన తర్వాత దాదాపు ఒక సంవత్సరం గడచింది. ఈలోపల ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగింది. మన ప్రియమైన సహచరులలో చాలామంది కర్నూలు వెళ్ళిపోయారు. ఈ విభజన సులభంగా, సామరస్య పూర్వకంగా జరిగినందుకు హర్షిస్తున్నాను. ఈ సందర్భంలో వారికి మన శుభాకాంక్షలు తెలియజేస్తాం.

"ఈ ఏడు ప్రకృతి వల్లనే మాకు మాది సందువల్ల మన ఆహార పరిస్థితి కూడా చక్కబడింది. మనకు కావలసిన రెండు వందర లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిలో చాలాభాగం ఆంధ్రరాష్ట్రంనుంచి వస్తుంది.

"మన ఆహార పరిస్థితిని యింకా అభివృద్ధి చేసికోవాలంటే మనం నిర్వహించవలసిన కృషి చాలా వున్నది. ఏమైనా కొత్త రిజర్వాయర్లను నింపడానికి తగినంత జలసంపద మనకు లేదు కనుక, ప్రస్తుతం సాగులోవున్న భూములలోనే ఎక్కువ పంటలు పండించడానికి మనం పూనుకోవాలి. ఈ ధోరణిలోనే కృషి జరుగుతున్నందుకు నేను హర్షిస్తున్నాను.

"చేనేత పారిశ్రామికుల పరిస్థితి విశేషంగా చక్కబడలేదు. కొన్ని రకాల వస్త్రాల తయారీని చేనేత పరిశ్రమకు పూర్తిగా కేటాయించాలనే మన సిఫారసును ఇండియా ప్రభుత్వం పూర్తిగా ఆమోదించలేక పోయింది. కాని మిల్లు వస్త్రాలపై పన్ను విధించి అలా వచ్చే డబ్బును చేనేత పరిశ్రమాభివృద్ధికి వినియోగించడానికి నిశ్చయించింది. ఈ విధిని చేనేత వస్త్రాల ప్రచారానికి వినియోగించడానికి ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి.

"మద్య నిషేధాన్ని యిప్పటి కంటె పటిష్ఠంగా అమలు జరపడానికి ఈ పనిని పూర్తిగా పోలీసుశాఖకు అప్పగించడానికి ప్రభుత్వం యిటీవలనే నిర్ణయించింది. ప్రజా సహకారం లేకుండా ఇలాంటి సంస్కరణను పూర్తిగా అమలుపరచడం సాధ్యం కాదని ప్రభుత్వానికి తెలుసు. కాని జన సామాన్యానికి ఇది ప్రయోజనకరమని నమ్మినంతవరకు ప్రభుత్వం దీనిని కొనసాగించవలసి వున్నది.

"1000 మందికంటె ఎక్కువ జనాభా వున్న గ్రామాలన్నిటిలోను ఎలిమెంటరీ పాఠశాలలను తెరవాలని ప్రభుత్వం అన్నారు.

...రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏడాది లోపల 1370 కొత్త పాఠశాలలు ప్రభుత్వం తెరవాలని తలపెట్టింది. కేంద్ర విద్యా సలహా సంఘం సమర్పించిన కమిటీ సిఫారసులను యిటీవల ఆమోదించింది. ఇందుకు సంబంధించిన అనేక విషయాలను శాసనసభ చర్చించవలసి వుంటుంది."

రాష్ట్రంలో ప్రభుత్వం కల్పించవలసిన వైద్య సౌకర్యాలను గురించి, ప్రభుత్వం తలపెట్టిన పథకాలను గురించి కూడా గవర్నర్ తమ ప్రసంగంలో వివరించారు.

రజీంచే నిరశన దీక్షకు స్వస్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 21— ఈ నెల 18వ తేదీనుంచి నిరాహారదీక్ష పట్టిన రజాకార్ నాయకుడు సయ్యద్ కాసిం రజ్వీ నేటి సాయంత్రం నిరశనదీక్ష మాని వేసి నారింజరసం ఆహారం పుచ్చుకున్నారని నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

రజ్వీ 17వ తేదీ సాయంకాలం తమ నిరశనదీక్షను పూనుకోదలచినట్లు కొన్ని నోటీసును ... ముందు జైలులో వున్నంతవరకు తనతోపాటు శిక్ష అనుభవిస్తున్న రజాకార్ ఖైదీల విడుదల కావడం సంభవం కాదన్న ఈ దేశంలో తన నిరశనదీక్షను పూనుకో దలచానని తెలిపారట.

ఫిబ్రవరి 18వ తేదీని జైల్సు ఇన్‌స్పెక్టర్ జనరల్ రజ్వీని కలుసుకుని నిరాహారదీక్ష వదలమని కోరారు. ఆయన ఏకీభవించలేదు. ఇక ఆ సలహా యిచ్చారు. కాని రజ్వీ నిరాకరించారు. ప్రభుత్వం ప్రకటనలో వివరించబడిందట.

నిన్న సీనియర్ సివిల్ సర్జను రజ్వీకి బలవంతంగా రెండుగుటుకలిపిన ఒక పైంటు పాలు, ఎనిమిది ఔన్సుల నారింజరసం, రెండు ఔన్సుల గ్లూకోస్, వుప్పు కలిపిన ఆహారాన్ని యివ్వ తాపించారని ప్రభుత్వ ప్రకటనలో కలదు.

శాసన సభ్యులు కోరే సమాచారం

తెలుపాలని అధికారులకు బొంబాయి ప్రభుత్వం ఉత్తర్వు

బొంబాయి, ఫిబ్రవరి 20— శాసనసభ్యులు కోరిన సమాచారాన్ని తెలుపడానికి జిల్లా ప్రధానాధికారులకు వుత్తర్వు చేయబడిందని, దీనివల్ల అసెంబ్లీలో ప్రశ్నలు వివరంగా అడిగే అవసరం తక్కువ కలదని నేడు బొంబాయి లెజిస్లేటివ్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయి అన్నారు.

ప్రతిపక్ష సభ్యులు ఈ పద్ధతిని హర్షించారని ఆయన అన్నారు.

అవసరమైన పాఠ్యపుస్తకాలను ప్రజల ముందుకు ప్రజలకు కావాలనే భావం కోరే బంజర్లపై వేసి ప్రభుత్వం చేసి, వారికి ... కావాలని, అవసరమైతే విచారించి ... పార్లమెంటరీ కార్యదర్శులను కూడా ఆయన అన్నారు.

మద్యనిషేధం పట్ల కాంగ్రెసు వైఖరి

—శ్రీ నీలం సంజీవరెడ్డిగారి సమర్థన

కర్నూలు, ఫిబ్రవరి 19— మద్యనిషేధం చట్టాన్ని రద్దు చేయడంవల్ల వచ్చే ఆదాయంతో అక్కడక్కడ కొన్ని సౌకర్యాలను అధికంగా కలుగజేయవచ్చు. కాని దీనివల్ల పేదలు మరింత పేదవారౌతారు. సాధారణంగా శాంతిసౌభాగ్యాలు కరువౌతాయి. సామాన్యులు మద్య ప్రభావంలో తమ భార్యలను, బిడ్డలను హింసిస్తున్నారు. నా అభిప్రాయం ప్రకారం మద్యపానాన్ని ప్రోత్సహించిన వాడే నిజంగా నేరస్థుడు" అని ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శ్రీ రామకృష్ణా థియేటర్సు మైదానంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ మద్యనిషేధ విధానాన్ని గట్టిగా బలపరిచారు.

సభకు మున్సిపల్ శ్రీ డి. సంజీవయ్య, శ్రీ ... రెడ్డి, శ్రీ కె. ... ప్రజా పరిషత్ ... నాయకులు వచ్చారు.

శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ ఇంకా యిలా చెప్పారు.

"మద్యనిషేధాన్ని రద్దు చేయడం వల్ల వచ్చే ఆదాయాన్ని జాతి నిర్మాణ కార్యక్రమాలకు వినియోగించవచ్చునని చెప్పేవారూ ఉన్నారు. మద్యనిషేధాన్ని రద్దు చేయాలని కొన్ని వర్గాలవారు చేసే వాదన నాకు అర్థం కావడం లేదు. ఇలా దేశంలో అక్కడక్కడ కొన్ని సౌకర్యాలు కలుగజేయవచ్చు. నిజమే. అయితే, పేదలు మరింత పేదలవుతారు. ధనికులు మరింత ధనికులవుతారు. దీనివల్ల దుర్భిక్షం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఎలా సమర్థిస్తుంది? ప్రభుత్వమే మద్యనిషేధాన్ని రద్దుచేయడం అంటే తాగుబోతుల అలవాటును బలపరచడమే. ...

"... అలవాటు చేసుకున్న ... వారు ... తాగుబోతులతో ... కుటుంబాలను ... మాట నిజమే.

"ప్రస్తుతం నీరు లేకుండా మద్యనిషేధం వల్ల ఒక్కటే, అది కష్టసాధ్యం ... స్వాతంత్ర్యాన్ని ... అని అన్నారు."

"... తిరిగి అంగీకరించాలని ... అన్నారు."

కాంగ్రెసు పార్టీపై విమర్శ

"దేశంలో ఉన్న అనేక లోటుపాట్లకు, అయినదానికి, కానిదానికి కూడా కాంగ్రెసు పార్టీని, కాంగ్రెసు పరిపాలనను నిరసించడమే నేటి కాలపు నాగరికతగా మారిపోయింది. 70 సంవత్సరాల పాటు అవిరళంగా కృషి చేసి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన పార్టీని విరసించడం సమంజసమేనా? కాంగ్రెసు పార్టీ అనేక విజయాలను సాధించింది.

"ఆహార స్వయం సమృద్ధిని సాధించే స్థితిలో ప్రభుత్వం లేదనుకోవడం నిజమే అయినా, ఈ సమస్యలను పరిష్కరించడానికి విస్తృతమైన కొండంత ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను మీరు గమనించాలా!

"ఆహార, విద్యారంగాలలో దేశాన్ని స్వయం పోషకం చేయడానికి అనేక మైన ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించడానికి ప్రభుత్వం నిర్మాణ పథకాలను పరిశీలిస్తున్నది. ఇంతే కాదు. ధనలేమి ఉన్న ప్రతిబంధకంగా ఏర్పడినా చాలా ప్రాజెక్టులు నిర్మించబడుతున్నాయి. కొన్ని పూర్తైనాయి. కొన్ని కొంతవరకు నిర్మించబడినాయి. త్వరలో ఇంకా కొన్ని కొత్తగా ప్రారంభించబడుతాయి.

"కాంగ్రెస్ ఒక్కటే దేశ శ్రేయస్సు చేకూర్చగల పార్టీ. అందుచేత ప్రజలు సంపూర్ణంగా బలపరచవలసివుంది."

ఇండియాలోని కమ్యూనిస్టు పార్టీ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు ఇలా చెప్పారు:

"విదేశీయ ప్రభుత్వంపట్ల భక్తిశ్రద్ధలు కలిగివున్న పార్టీ పైఅభిమానాన్ని చూపడం ప్రజలకు చాలా ప్రమాదం. రాజకీయ పరిభాషలో ఆ విధమైన ప్రవర్తన అట్టివారు నిజంగా మాతృదేశ ద్రోహులని పిలువబడతారు.

"కాంగ్రెసుపార్టీ పైపురుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి కమ్యూనిస్టులు ప్రయత్నించారు. ఇందుకు వారు అనేక మైన బూటకపు వాగ్దానాలు చేశారు. వాటిని నిజమని విశ్వసించవచ్చునని ... చేయలేరు. పైగా అవి ఆచరణ సాధ్యమైనవి కావు.

"కమ్యూనిస్టులు పశుల మనస్థితిని తమ స్వార్థానికి ఉపయోగించుకొన్నారు. ... పూర్తిగా ... విరళ ... చెయ్యలేదని, ...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— ... 3,91,00,000 రూపాయలలో ... ప్రాజెక్టులు ... ప్రతిపాదించారు.

యునైటెడ్ పీపుల్స్ పార్టీ

చీలికల ప్రమాదం తొలగింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 21— నిజాం అసెంబ్లీలో రెండవ పెద్దపక్షమైన యునైటెడ్ పీపుల్స్ పార్టీలో చీలికలు ఏర్పడే ప్రమాదం, పార్టీ నాయకుడు శ్రీ జి. రాజారాం గారు మాజీ మంత్రి పార్టీ పక్షాన ల్యాండ్ కమిషన్ ... పోటీకి కార్యవర్గం నిర్ణయించడంతో తొలగింది.

ల్యాండ్ కమిషన్ పోటీకి నిర్ణయంలో ... పార్టీలో చీలికలు ఏర్పడే ప్రమాదం కలిగింది.

కార్యవర్గం నిర్ణయం ప్రకారం ... శ్రీ రాజారాం ... అన్నారు.

ల్యాండ్ కమిషన్ ... కాంగ్రెస్ నుంచి ... పి. డి. ఎఫ్. నుంచి ఒక్కరు, యునైటెడ్ పీపుల్స్ పార్టీ నుంచి ఒక్కరు ఒకస్థానం కొరకు పోటీచేస్తున్నారు.

అసెంబ్లీ రేపు ముగుస్తుంటుంది.

తొలి వార్తలు

హైదరాబాద్ అసెంబ్లీలో రెండవ పెద్ద ప్రతిపక్షమైన యునైటెడ్ పీపుల్స్ పార్టీలో—ల్యాండ్ కమిషన్‌కు ఎన్నిక విషయమై ... తెలుస్తున్నది.

యునైటెడ్ పీపుల్స్ పార్టీ, ప్రజా-సోషలిస్టు, ... పార్టీ సంఖ్య 33

గాయకునికి సన్మానం

శ్రీ చెంచు రామారావు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 16— 13వ తేదీ రాత్రి శ్రీ ... ఆవరణలో ... గాయకులకు ... శ్రీ గోపాల చెంచు రామారావు గారికి సన్మానం చేయబడింది.

... సంగీతం, గానం, నాట్యం మున్నగు లలిత కళలలో సంగీతముకున్న స్థానము అద్వితీయమైనదని, ... పరిపూర్ణ రూపమే సంగీతమని ...

శారద గుంటు రామయ్య, అన్నపూర్ణ, ... మున్నగువారు ... సంగీతము మిక్కిలి తోడ్పడగలదని చెప్పారు.

శ్రీ రామారావుగారు ... గీతములు, పద్యములు చదివి వినిపించారు.

... శ్రీ వేంకట ... గాయకులకు ... తాంబూలములతో ... సత్కరించారు. ... గాయకులను గౌరవించారు.

... శ్రీ ... చాగంటి వీరయ్యగారు, ... గాయకులను ప్రశంసిస్తూ మాట్లాడారు. ... వందన సమర్పణ జరుపబడింది. ... పాల్గొన్నారు.

రాజధాని సమస్యపై లోక్‌పార్టీ వైఖరి

శ్రీ లచ్చన్నగారి వివరణ

కర్నూలు, ఫిబ్రవరి 14— ఆంధ్ర కృషికార్ లోక్‌పార్టీ అధ్యక్షులు శ్రీ జి. లచ్చన్న యం. యల్. ఏ. గారు, రాష్ట్ర లోక్‌పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ... ఎ. ఆర్. ... యిందుకు ... లోక్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ ... వినాయక ... శ్రీ ... సుబ్బారావు ... స్వాగతం చెప్పారు.

శ్రీ లచ్చన్నగారు విలేకరులతో మాట్లాడుతూ రాజధాని గురించి లోక్‌పార్టీ అవలంబించిన విధానంపట్ల కొన్ని పార్టీలు కొంతవరకు అపార్థం చేసుకుంటున్నారని చెప్పారు. 24 జిల్లాలనుంచి ... "ఆంధ్రపత్రిక" విలేకరి ప్రశ్నించగా, ... ప్రభుత్వం చేయాలని ... సహకరిస్తామని చెప్పారు.

శ్రీ లచ్చన్నగారి రాక సందర్భంలో ఒక బహిరంగ సభ ... శ్రీ జగ్గారావు లక్ష్మయ్య నాయుడుగారు అధ్యక్షత వహించారు.

జిల్లా కాన్ఫరెన్సు శ్రీ ... గారి ఉపన్యాసంతో సభా కార్యక్రమం ప్రారంభమైంది.

శ్రీ లచ్చన్నగారు బహిరంగ సభలో ... రాజధానిని గురించి ఆంధ్రదేశంలో పుట్టిన కలవరానికి, ... సంజీవరెడ్డిగారే బాధ్యులు ... శ్రీ లచ్చన్నగారు ... వక్కాణించారు.

నిజంగా కాంగ్రెసు ప్రభుత్వాన్ని ... లోక్ పార్టీ ... ప్రభుత్వానికి తమ సహాయ సహకారాలన్ని ... కేవలం ... ప్రభుత్వం ... అన్నారు.

మంత్రిని చేసే పదవీ వ్యామోహంలోపడి, ... శ్రీ సంజీవరెడ్డి ... అన్నారు.

ఆప్ఘన్ సాంస్కృతిక ప్రతినిధి వర్గం బెంగుళూరు పయనం

మద్రాసు, ఫిబ్రవరి 21— ఆప్ఘన్ సాంస్కృతిక ప్రతినిధివర్గంవారు నేడు మద్రాసునుంచి విమానంలో బయలుదేరి బెంగుళూరు వెళ్ళారు. ఈ ప్రతినిధివర్గానికి ఆప్ఘన్ విద్యాశాఖ డిప్యూటీ మంత్రి డాక్టరు ఆలి అహమ్మద్ ఖాన్ పోపాల్ నాయకత్వం వహించారు. మద్రాసులో తమ కార్యక్రమాన్ని ముగించుకొన్న తర్వాతవారు నేడు బెంగుళూరు వెళ్ళారు.

ఆరోసి అలారు సహకార సంఘాలు

తిరిగి చురుకుగా కృషి ప్రారంభం

కర్నూలు, ఫిబ్రవరి 21— కర్నూలు, బళ్ళారి కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల మధ్య ఆస్తి-అప్పుల విభజన వ్యవహారం ... జరిగినట్లు తెలుస్తున్నది. ... ఆరోసి, ఆలూరు తాలూకాలలోని 176 సహకార సంఘాలు ... బళ్ళారి సెంట్రల్ బ్యాంకునుంచి కర్నూలు జిల్లా బ్యాంక్ స్వాధీనం చేసుకోవలసివుంది.

1953 అక్టోబరు 1వ తేదీ నాటికి ఈ రెండు తాలూకాల సంఘాలు బళ్ళారి బ్యాంకుకి 10,70,663 రూ. బాకీ వున్నవి. వాటి కింద్ర నిధి ... ఆ తాలూకాలకు 65,000 రూ. బ్యాంకు నుంచి ... మిగిలిన 10,05,663 రూపాయలు ... కర్నూలు జిల్లా బ్యాంకు ... సంఘాలలో ... బ్యాంకు ... కర్నూలు జిల్లా బ్యాంకి ... బళ్ళారి బ్యాంకికి ... సహకార సంఘాల రిజిస్ట్రారు ... అంగీకరించారు.

కర్నూలు బ్యాంకి ... బళ్ళారి బ్యాంకి ... తెలియదని ... ఆ రెండు జిల్లాల బ్యాంకీలు అంగీకరించలేదు.

ఆ ప్రకారం ఇద్దరు డిప్యూటీ రిజిస్ట్రార్లు ... ఆలూరు తాలూకాలకు 65,000 రూ. ఆరోసి తాలూకాకు 90,000 రూ. బళ్ళారి జిల్లా బ్యాంకీవారు కర్నూలు బ్యాంకికి, రావలసిన అప్పులు ... నిర్ణయించారు. దీని రెండు జిల్లాల బ్యాంకీల వారు అంగీకరించలేదు. ఈ మొత్తం పోగా మిగిలిన 9,80,663 రూ. ... వాయిదాలలో ఇవ్వగలరని, ... కర్నూలు జిల్లా బ్యాంకి వారు సూచించారు.

ఈ సూచనను అంగీకరించాలని, ఇతర ముఖ్యమైన అప్పుగా ఇవ్వడానికి కొత్తగా ఏర్పడిన ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకీకి ... ఆంధ్ర సహకార సంఘాల రిజిస్ట్రారు బళ్ళారిజిల్లా బ్యాంకీ వారికి సూచించారు.

ఈ లోగా ఆలూరు, ఆరోసి తాలూకాలలోని అన్ని సంఘాలలోను వసూళ్ళు, ... ఆంధ్ర సహకార సంఘాల రిజిస్ట్రారు ... బళ్ళారిజిల్లా బ్యాంకి నుంచి అప్పులు తీసుకొనవలసిన సంఘాలు అప్పులకు కూడా కర్నూలు జిల్లా బ్యాంకీ వారు యంజాయిచేస్తున్నారు. (మ. వి.)

భద్రాచలం యాత్రికులకు హెచ్చరిక

కాకినాడ, ఫిబ్రవరి 19— తూర్పు గోదావరి ఏజెన్సీ జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ హెచ్. సాంబమూర్తిగారు ఇలా తెలియజేస్తున్నారు:—

"రాబోవు శ్రీరామనవమి ఉత్సవ సందర్భంలో భద్రాచలం వెళ్ళే యాత్రికులందరు కలరా, మశూచికం సోకకుండా ముందుగలందులకు టీకాలు వేయించుకొనవలసిందిగా కోరుతున్నారు."

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

24-2-54 సంచిక **64** పేజీలు వెల **4** అణాలు

ఇందులో

కుశల ప్రశ్నలు (ఏకాంకిక) —శ్రీ వాత్సవ

పగిలిన గడియారం (కథ) —శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు

ఉద్యోగాలు చేసే భార్యలు, ఇళ్లు యేలే భర్తలు (స్కెచ్) —కుమారి జయ

దక్షిణాది కీలుగుర్రాలు (బొమ్మలతో వ్యాసం) —"గోపీనాథ్"

మాయసారి గ్రామం ('బాలప్రభ' కథ) —శ్రీ బుడుగు వెంకటరమణయ్య

పడమాలు, ఇదుగు పొడుగు (ప్రమదావనం)

చిత్రపరిశ్రమలో చైతన్యం (చిత్రపథ)

భాగ్యనగర్ భవంతులు, వరంగల్లు కాకతీయ కళాసమితి వైజ్ఞానిక ప్రదర్శనలు (చిత్రాలు)

ఇంకా సీరియల్సు, సీరియల్, స్త్రీల రచనలు, గొలుసుకథ్యు, అనువదించి అంతరించనుకు, పద్యం, వ్యంగ్యం, రేఖాచిత్రాలు, ఇతర ఆకర్షణలు ఇంకెన్నో.

ఈనాం రద్దు, శిస్తు తగ్గింపు చట్టాలు

నిర్దుష్టంగా సవరించాలని రాష్ట్ర రైతుమహాసభ అభ్యర్థన

కొండవీడుపురం, ఫిబ్రవరి 18—ఆంధ్ర రాష్ట్ర ఈనాం రైతుమహాసభ 12 వ తేదీని టెక్కలికి సుమారు ఎనిమిదిమైళ్ళ దూరంలో గల కొండవీడుపురం గ్రామం దరిని శాలలతో నిర్మాణం గావింపబడిన 'రైతు నగరం'లో శ్రీ యన్. పి. చెంగల్వరాయనాయుడు (చిత్తూరు)గారి అధ్యక్షతను జరిగింది.

ఆంధ్ర రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు.

పాలూరు శాసన సభ్యుడు శ్రీ కూనిశెట్టి వేంకట నారాయణదొరగారు పతాకావిష్కరణ చేశారు.

శ్రీయుతులు ఉకలాపు లక్ష్మణదాసు, రొక్కం లక్ష్మీ నరసింహం, హనుమంతు సత్యనారాయణ దొర, పోతుల గున్నయ్య (యం. యల్. ఏ.), రత్నాల రామచంద్రరావు, కోటగిరి సీతారామస్వామి (జిల్లా కాంగ్రెసు ప్రధాని), బెండి కూర్మన్న (రాష్ట్ర కాంగ్రెసు కార్యకర్త), పెన్మెంటి రామస్వామి, బగాది రఘురామ చౌదరి, సంజీవు రాజారావు, జొన్న దుర్యోధనుడు (తాలూకా కాంగ్రెసు ప్రధాని) మున్నగు కాంగ్రెసు సేవకులు సబ్ కలెక్టరు శ్రీ నరసింహరాజు, ఎస్టేట్ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాం రామకృష్ణయ్య, జిల్లా ఇంజనీర్ శ్రీ నందూరు శేషగిరిరావు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ అప్పయ్య చౌదరిగార్లు మున్నగు ఉద్యోగులు, సుమారు రెండు వేల మంది రైతులు హాజరైనారు.

సభ్యులకు స్వాగతం చెబుతూ సమావేశకర్త శ్రీ బొప మల్లేశ్వరరావు రెడ్డిగారు ఆరు జిల్లాలనుంచి సుమారు రెండు వందల గ్రామాలనుంచి ప్రతినిధులు వచ్చినట్లు తెలియజేశారు.

తొలుదొల్త తాలూకా శిల్పుల సంఘం సమర్పించిన విజ్ఞాపనలో "శిథిలావస్థలో వున్న శిల్పకళను ప్రోత్సహించవలసిందిగా అర్థించారు.

శ్రీ ఉకలాపు లక్ష్మణదాసుగారు, రైతులకు భూముల తొలగింపు బాధ నుంచి రక్షణ, ఈనాం సమస్య తుని పరిష్కారావశ్యకత, శిస్తు తగ్గింపు శాసనంలో చెయ్యదగు సవరణలను గూర్చి ప్రసంగించారు.

టెక్కలి తాలూకా రైతు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కర్ణిక బైరాగి దాసుగారు గ్రామాధికార్లు రికార్డులలో వేసే తక్కల పొరపాట్లు, తత్ఫలితంగా అమాయికపు రైతులు లోనగుచున్న యిక్కట్లు తెలియజేశారు.

కృష్ణా జిల్లా రైతు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కృష్ణారావుగారు, సుమారు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంకల బంజరు భూములను సద్వినియోగం చేయుటకు పథకము అవసరమని, యిందునుగూర్చి ఒక దర్యాప్తు సంఘాన్ని నెలకొల్ప ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీమతి కడప రామసుబ్బమ్మగారు ఇలా చెప్పారు:

"ఆంధ్ర దేశంలో భూసంపదకలదు. వృథాగా సముద్రంలో కలిసిపోతున్న నీటి వనరులు కలవు. సుమారు 55 పదుల వర్షం పాలీకా ఒక్క పంటకే ఉపయోగించుటకన్న, శావులు త్రవ్వి అయినా రెండు పంటలు పండించి, రైతులు తమ భాగ్యమును వృద్ధినొందించాలి. తద్వారా దేశం ఆర్థికంగా అభివృద్ధినొందే భాగ్యమునకు తోడ్పడాలి. కమ్యూనిస్టులు చేయు ప్రచారం కిల్లబొల్లి కబుర్లవల్ల అమాయిక రైతాంగం మోసపోక, నిలకడగా ఒకటివిడపక ఒకటిగా ప్రజానీకపు అభివృద్ధి కార్యములు సాధించుటకు పూనుకొని కాంగ్రెస్ సంస్థను బలపరచాలని రైతులను శ్రీమతి రామసుబ్బమ్మగారు కోరారు.

ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు ఇలా చెప్పారు:

"ఒకేసద్దునుగూర్చి రెండు చట్టాలు చెయ్యడాన్ని విచారిస్తూ వెంటనే స్టేఆర్డరు జారీచేయిస్తాను. గత ఆరు ఫసలీల బకాయిలు మూడు సాలువాయిదాలుగా తీర్మానం చేయడానికిఆలోచిస్తాను. అందరి క్షేమం ప్రభుత్వానికి అవసరమే. ఇటు ఈనాం రైతుల హక్కులకు రక్షణయిస్తూ అటు ఈనాందార్లకు సాధ్యమగు పరిహారమివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగావుండాలి. ఆటి పరిహారము యిరువది రెండుకోట్ల వరకు వుండగలదని అంచనా వేయబడింది. భారీ ప్రాజెక్టులు వంశధారవంటివి అలా వుండగా చిన్న ప్రాజెక్టులగూర్చి కేంద్రం యిచ్చిన ఐదు కోట్లలో ఒక కోటి రూపాయలు శ్రీకాకుళం జిల్లాకు కేటాయించబడినవి."

శ్రీ చెంగల్వరాయనాయుడుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు:—

"గత బాకీలు ఆరు ఫసలీలవి మూడు సమాన వాయిదాలుగా రైతులు తీర్చుటకు ప్రభుత్వం అనుజ్ఞయివ్వాలి. ఒకేసద్దు రెండు సార్లు వసూళ్లు తప్పించాలి. ఈనాంలను రద్దు చేయాలి. రైతులను భూములనుంచి వెడలగొట్టకుండా రక్షించాలి. ఈనాం రైతులకు పట్టాలను యింకనైనను యివ్వాలి."

సభలో దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి—

ఈనాం రద్దు శాసనాన్ని, శిస్తు తగ్గింపు చట్టంలోగల లోపాలను సవరించాలి.

ఏకపట్టా, బహుపట్టాలని ఏకగ్రామ బహుగ్రామ ఈనాములని తరతమ భేదాలు తొలగించాలి. ధాన్యరూపేణా కాక ధనరూపేణా శిస్తులను వసూలు చెయ్యాలి.

ఈనాం రైతులపైగల వ్యాజ్యాలను నిలుపుదలకై స్టేఆర్డర్ ప్రభుత్వం జారీ చెయ్యాలి. నీటితీరువ వసూళ్లు చేయరాదు. ఆరు సంవత్సరాల బాకీలను మూడేళ్ళలో సమాన వాయిదాలుగా వసూలు చెయ్యాలి. అమాను గ్రామాలు వెంటనే సర్వే చేయాలి. వ్యవసాయశాఖ ద్వారా మోడల్ ఫారం తాలూకాకొకటి నెలకొల్పాలి. పలాసలో గల ఎస్టేటు కార్యాలయం టెక్కలికి మార్చాలి. అదనంగా వసూలు కాబడిన సైకాన్ని జమీందారికిచ్చే పరిపాలనంలో మదరా మాడాలి."

ఈనాం రైతుల రక్షణకు శాసనం

శ్రీ గౌతు లచ్చన్నగారి సూచన

విశాఖపట్నం, ఫిబ్రవరి 19—జనవరి 28 వ తేదీ నుంచి ఫిబ్రవరి 9 వ తేదీవరకు తాను శ్రీకాకుళంజిల్లాలో పర్యటనచేసిన సందర్భంలో పెక్కుచోట్ల ఈనాం రైతులు పడుతున్న బాధలను తెలియజేస్తూ తనకు మెమొరాండంలు సమర్పించారని కృషికార్ లోక్ పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్నగారు ఒక పత్రికా ప్రకటనలో వివరించారు.

'ఎసేటు' అన్న పదానికి సుస్పష్టమైన నిర్వచనమివ్వకపోవడంచేత, ఈనాంల చట్టంలోని లొసుగుల్ల కోర్టులలో యిస్తున్న తీర్పులు పరస్పరవిరుద్ధంగా వుండడంచేత ఈ చిక్కులు కలుగుతున్నవని శ్రీ లచ్చన్నగారు చెప్పారు. ఈనాం రైతులకు పట్టా లివ్వడానికి ఒక శాసనం చెయ్యబడగలదని ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇటీవల ప్రకటించినట్లు చెప్పబడుతున్నదని, యదార్థం ఖండితంగా తెలియక ఈనాం రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని శ్రీ గౌతు లచ్చన్నగారు తమప్రకటనలో పేర్కొన్నారు.

ఈనాములనుగురించి, ఈనాం రైతులకు సంబంధించి కోర్టులలోవున్న దావాలన్నీ విచారణ తక్షణం నిలుపుదల చెయ్యవలసిందిగా ఆర్డినెన్సు జారీ చెయ్యాలని తన పార్టీ ప్రభుత్వాన్ని పలుమారు కోరిందని ఈసారి అసెంబ్లీ సమావేశంలో ఈనాం రైతులకు రక్షణకల్పించే విధంగా సమగ్రమైన శాసనం చెయ్యడానికి బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.

చిన్న ఈనాందార్ల దుస్థితి

రెవిన్యూ మంత్రికి మెమొరాండం

టెక్కలి, ఫిబ్రవరి 18—ఎస్టేట్ల రద్దు చట్టంలోను, శిస్తుతగ్గింపు చట్టంలోనుగల పరస్పర వైరుధ్యాల మూలంగా రైతులు, ఈనాందారులు కూడా కోర్టుల పాలై అనేక వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారని రైతులతోపాటు చిన్న ఈనాందార్లు కూడా ఈ సందర్భంలో నలిగిపోతున్నారనీ, ఈనాముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, తమకు న్యాయమైన పరిహారం ఇప్పిస్తే సంతోషిస్తామనీ, పేర్కొంటూ గత 12 వ తేదీన ఇచ్చట టెక్కలి తాలూకా ఈనాందార్లు రెవిన్యూమంత్రి శ్రీ కోటిరెడ్డిగారికి ఒక మెమొరాండం సమర్పించారు.

రెవిన్యూ మంత్రివారు చెప్పేవరకంతా సావధానంగావిని రైతులకు, ఈనాందారులకు కూడా ఈ సమస్యను సాధ్యమైనంత సంతృప్తికరంగా పరిష్కరించడానికి కృషి చేస్తామనీ, ఇంతవరకు జరిగిన ఆలస్యానికి కారణం ఏమైనా ఇకముందు ఆలస్యం చేయబోమనీ వాగ్దానం చేశారు.

హరిజన మహాసభ

టెక్కలి నృసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన హరిజన మహాసభలో శ్రీ కోటిరెడ్డిగారు ఉపన్యసిస్తూ, హరిజనులకు, భూమిలేని పేదలకు పంచే నిమిత్తమై బంజరు భూముల వివరాలను ప్రభుత్వం సేకరిస్తున్నదనీ, ప్రభుత్వ పట్టాలు సఫలం కావాలంటే సంఘంలో ఉన్నత స్థితిలో వున్నవారి సహకారం కూడా అవసరమనీ చెప్పారు.

మంత్రి సతీమణి శ్రీమతి రామసుబ్బమ్మగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెసును అండ చేసుకుని హరిజనులు తమ అభివృద్ధిని సాధించుకోవాలని సలహా యిచ్చారు.

పంచాయితీ బోర్డు సన్మానం

రెవిన్యూమంత్రి శ్రీ కోటిరెడ్డిగారికి, వారి సతీమణికి టెక్కలి పంచాయితీ బోర్డువారు గత 12 వ తేదీన సన్మాన పత్రం సమర్పిస్తూ, పట్టణంలో మాతాశిశు సంరక్షణ కేంద్రం స్థాపనకు, సిమెంటు రోడ్ల నిర్మాణానికి సహాయం చేయాలనీ, రు 50,000 లు అప్పు యిప్పించాలనీ కోరారు.

మంత్రి సమాధానంయిస్తూ, పంచాయితీ బోర్డువారికి తగిన స్తోమతి వుండే పక్షంలో రుణం యివ్వడానికి అభ్యంతరం వుండదన్నారు. పంచాయితీలలో సౌకర్యాలు ఎక్కువచేసి పల్లె జీవితాన్ని ఆకర్షవంతంగా చేయాలన్నారు.

ఆదాయం తక్కువగా వుండే పంచాయితీ బోర్డులకు కార్యనిర్వాహకాధికారులను నియమించడం అనవసరమని తాము వ్యక్తిగతంగా అభిప్రాయ పడుతున్నామన్నారు. పంచాయితీల పన్నులు వసూలుచేసే బాధ్యత రెవిన్యూశాఖకు అప్పగించాలనే విషయం కూడా ఆలోచించవలసినదే నన్నారు.

హైదరాబాద్ లో ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్మాణం

హైదరాబాదు, ఫిబ్రవరి 20—రెండు కోట్ల రూపాయల అనుమతి పొందిన మూలధనంతో ప్రభుత్వ ఫైనాన్స్ కార్పొరేషన్ నెలకొల్పబడినట్లు నేడు గెజెట్ లో ప్రకటించబడింది.

3 లక్షల పేద కుటుంబాలకు 16 లక్షల ఎకరాల బంజర్లు

—మంత్రి శ్రీ సంజీవయ్యగారి ప్రకటన

("ఆంధ్రపత్రిక" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 21—ఆంధ్రరాష్ట్రంలోని 16 లక్షల ఎకరాల పోరంబోకు భూములను మూడు లక్షల పేద కుటుంబాలకు స్పెషల్ ఆఫీసర్ల ద్వారా పంపిణీ చేయించడానికి ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

నిరుపేదలైన సవారికి కుటుంబానికి 5 ఎకరాల చొప్పున భూముల కేటాయింపు జరగగలదట కూడా.

ఇలా కేటాయించిన బంజరు భూములను అమ్ముకొనరాదని, పరాధీనం చేయరాదనిషరతులను ప్రభుత్వం పెట్టగలదట కూడా.

ఆంధ్రరాష్ట్రంలో నిరుపేదలకు భూమి వసతిపైగల వాంఛను తీర్చడానికి ఉద్దేశించిన ఈ పథకాన్ని గురించి ప్లానింగ్ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ఇక్కడికి ఆరుమైళ్ళ దూరంలో వున్న తాడిగంపాడు సభలో ఉపన్యసిస్తూ ప్రకటించారు. వారానికొక గ్రామంలో కాయకష్టం చేయాలన్న నిర్ణయం ప్రకారం మంత్రి శ్రీ సంజీవయ్యగారు ఆ గ్రామానికి వెళ్లారు.

అసెంబ్లీకి కమ్యూనిస్టుల తీర్మానం

అసెంబ్లీ చర్చకుగాను కింది తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కమ్యూనిస్టు పార్టీ సభ్యులు శ్రీ కొల్లా వెంకయ్య, శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీ మోటూరి హనుమంతరావుగార్లు నోటీసు ఇచ్చారు:—

ప్రభుత్వానికి కింది సూచనలు చేయాలని ఈ సభవారు నిర్ణయిస్తున్నారు—

1. భూస్వాములకు వ్యతిరేకంగా సెటిల్మెంట్ ఆఫీసరు చేసిన నిర్ణయాల ప్రకారం, ట్రిబ్యునల్ తీర్పుకు లోబడి, కమతం భూముల నన్నింటిని స్వాధీనం చేసుకొనడానికిగాను మద్రాసు చట్టం 24 1948. ను సవరించడానికి అవసరమగు చర్యలన్నీ తీసుకోవాలనీ కమతంభూములపై భూస్వాములకు గల హక్కును నిర్ణయించడంలో భూములు ఉపయోగించడాన్ని కాక (ట్రీట్మెంట్) భూములను సాగు చేయడాన్ని ఆధారంగా తీసుకోవాలని, తన కుటుంబంలోని వారు, దగ్గర బంధువులు పేర్ల మీద భూస్వాములు ఇచ్చిన బినామీ పట్టా లన్నింటినీ రద్దు చేయాలని.

(2) జీ. వో. నెం. 1957 తేదీ 7-7-1952 ను, వో. నెం. 62, తేదీ 9.1.1953 ను రద్దుచేసి నిరుపేదలు ఇదివరకే సాగు చేసుకుంటున్న బంజరు భూములను కేటాయించి, పట్టాలు ఇవ్వాలని, బంజరు భూము లన్నింటిని నిరుపేదలకు కేటాయించడానికి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని.

3. మద్రాసు ఎస్టేట్ల రద్దు చట్టంలోని ఎస్. సి. యల్. ఏ)ను సవరించి, మద్రాస్ ఎస్టేటు భూములచట్టం,1908,లోని 3.2. సెక్షన్ లో పేర్కొనబడిన ఈనాము లన్నింటినీ చేర్చుతూ రైత్వారీ చట్టం 1948,గా మార్పు చేయాలని.

మంత్రి సంజీవయ్యగారి వివరణ

కాళహస్తి, ఫిబ్రవరి 16—భూవసతి లేని రైతులకు పది లక్షల యకరాలు పంచిపెట్టడం, మలేరియా వ్యాధి నిరోధం, బహుళార్థ సాధక సహకార సంఘాల స్థాపన—ఈ విషయాలను గురించి ప్రభుత్వం అత్యంత శ్రద్ధగా యోచిస్తున్నదని సహకార శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేను తనకు పంచాయతీబోర్డువారు చేసిన పౌరసన్మానానికి సమాధానం చెబుతూ తెలియజేశారు.

ఇంతకుముందు మంత్రి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.

పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. రాఘవులుగారు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ ఆర్. నాదమునిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సభకు వచ్చిన వారిలో శాసనసభలో శ్రీయుతులు కె. ఆదికేశవులు నాయుడు, పి. వెంకటస్వామి రెడ్డికూడా వున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి ఇతోధిక సౌకర్యాలు కలుగజెయ్యవలసిందిగా అర్థించారు.

శ్రీమతి రామమ్మ, శ్రీ కె. సుబ్బారెడ్డిగార్లు ప్రసంగించారు.

వరద బాధితులకు సహాయం

రవీంద్ర ఆర్ట్ థియేటర్స్ ప్రశంసనీయ కృషి

మద్రాసు, ఫిబ్రవరి 21—నిన్న సాయంకాలం గోదావరి వరదబాధితుల సహాయార్థం శ్రీ వి. నాగయ్య అధ్యక్షతను శ్రీ రవీంద్ర ఆర్ట్స్ థియేటర్ వారు మైలాపూర్ రసికరంజనీ సభలో 'మలంలేని పెల్లి' అన్న తెలుగు నాటకాన్ని ప్రదర్శించారు. మాటలూ, పాటలూ శ్రీ పినిశెట్టి వ్రాశారు. సంగీతం ఆచార్య హరినాథ్ నిర్వహించారు. దర్శకత్వం శ్రీ రవీంద్ర వహించారు. శ్రీ యజ్ఞ ప్రసాద్, ఎ. వి. సుబ్బారావు, శ్రీమతి కె. ఆర్. తిలకం, మాస్టర్ రాఘవరావు, వై. గణపతిరావు, శ్రీమతి సీతారామమ్మ, ప్రసాద్, వై. అప్పారావు మున్నగువారు నటించారు.

తెలుగు నాటకాలకోసం మద్రాసు తెలుగువారు "ప్రాతీచాతక ముత్యాల చిప్పల్లా" ఎదురుచూస్తూనుంటారనీ, చక్కటి సాంఘిక నాటకాన్ని నిర్మాతి శ్రీ యజ్ఞ ప్రసాద్ ప్రదర్శింప బూనడం చాలా సంతోషకరమైన విషయమనీ, తెలుగువారు తెలుగు నాటకకళను ఆదరించవలసిన బాధ్యత వారిపై గలదనియూ, ఇటీవల తాము ఎన్నో తెలుగు నాటక ప్రదర్శనాలను చూచినా అక్కడ నిరుత్సాహపడ్డాననీ, కానీ ఈ నాటకానికి తెలుగు ప్రేక్షకులు బాగానే రావడం తమకు ఆనందం కలిగించిందనీ శ్రీ నాగయ్యగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించారు.

హరిజనులకు గూడూరు మునిసిపాలిటీ సేవ

మంత్రి శ్రీ సంజీవయ్యగారి ప్రశంస

గూడూరు, ఫిబ్రవరి 16—ఆరోగ్యశాఖా మాత్యులు శ్రీ డి. సంజీవయ్యగారు కర్నూలునుంచి నిన్న మధ్యాహ్నం యిచ్చటికి రాగానే గూడూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పనుపులేటి సిద్ధయ్యనాయుడుగారు, శాసనసభ్యులు శ్రీయుతులు పులేటి గోపాలకృష్ణారెడ్డి (గూడూరు), పాదులేటి వెంకటస్వామిరెడ్డి (వెంకటగిరి), కమతం షణ్ముఖం (కందుకూరు) గార్లు ఘనస్వాగతమిచ్చి పూలమాలలు వేశారు.

గూడూరు తాలూకా కల్లుగీత పనివారల తరఫున శ్రీ ఐతా రమణయ్యగారు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. శ్రీ దనియాల రామయ్యగారు మంత్రికి పూలమాల వేశారు. గూడూరు తాలూకాలోని కల్లుగీత పనివారు దాదాపు 200 మంది వచ్చారు. మంత్రి వినతిపత్రానికి ఉచితరీతిని సమాధానమిచ్చారు.

పిదప మంత్రి చెయిర్మన్ శ్రీ పనుపులేటి సిద్దయ్యనాయుడు, వైస్ చెయిర్మన్ శ్రీ పూడి వీరరాఘవయ్య, కౌన్సిలర్ శ్రీ సి. సి. సుబ్బయ్య, కమిషనర్ శ్రీ డి. బి. వెంకటరావుగార్లతో కలిసి హరిజన, అరుంధతీయపాళెములకు వచ్చారు. కౌన్సిలర్ శ్రీ పుచ్చలపల్లి మస్తానయ్య మంత్రికి స్వాగతమిచ్చారు. మిస్టర్ ఐజక్ మంత్రికి మెమొరాండమును అందజేశారు.

మెమొరాండానికి మంత్రి సమాధానమిస్తూ ఇతర మునిసిపాలిటీలు హరిజనులకు, ఏమి చేయడంలేదని రిపోర్టులు వస్తున్నాయి కాని గూడూరు మునిసిపాలిటీ మాత్రం ఎక్కువ శ్రద్ధతో నెల్లూరు జిల్లాలోని రెండవ పెద్ద హరిజనపాళెం అయిన యిక్కడికి విద్యుచ్ఛక్తిలైను పొడిగించి వీధిలైట్లు సరఫరాచేసి, రోడ్లు వేయడం, మిక్కిలి సానుభూతిని పొందడం గొప్ప విషయమన్నారు.

ధవళేశ్వరం పబ్లిక్ వర్క్సు వర్క్సుషాపు కార్మికుల బైఠాయింపు సమ్మె

రాజమండ్రి, ఫిబ్రవరి 17—ధవళేశ్వరం పబ్లిక్ వర్క్సు వర్క్సుషాపులోని పనివారు తమకు రావలసిన వారం రోజుల జీతాలు బట్వాడా చెయ్యనందుకు నిరసనగా 16 వ తేదీ పుదయం 9 గంటలనుంచి 10 గంటలవరకు బైఠాయింపుసమ్మె చేశారు.

గోదావరి వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆగస్టు 17 వ తేదీనుంచి 25 వ తేదీ వరకు జీతంతో సెలవు ప్రకటించింది అయితే, ఆ వారంరోజులకు పనివారికి జీతాలు యివ్వబడలేదు. అందుపై వర్కర్ల యూనియన్ వారు నాలుగు నెలలుగా ఈ విషయాన్ని ప్రభుత్వానికి, స్థానికాధికారులకు తెలియపరుస్తున్నా వారివద్దనుంచి ఏ విధమైన సమాధానం రాలేదు. అందుచే ఈ నెల 5 వ తేదీనుంచి పనివారు జీతాలు తీసుకోవడంలేదు. అప్పుడు వర్కర్ల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. వి. రమణయ్యగారు సూపరింటెండింగ్ ఇంజినీర్ ను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను కలుసుకున్నప్పటికీ వారివద్దనుంచి సంతృప్తికరమైన సమాధానం లేనందున ఈ నెల 16 వ తేదీ పుదయం వర్కర్లు ఒక గంటసేపు పని ఆపుచేసి బైఠాయింపుసమ్మె చేశారు. అధికారులు సి.ఐ.డి.ల స్టాఫ్ సహకారంతో పనివారిని బెదిరించడానికి ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఇంకా పనివారిలో తీవ్రమైన అసంతృప్తి చెలరేగుతున్నది.

రాజకీయ ఖైదీలకు సన్మానం

(మన విలేకరి)

రేపల్లె, ఫిబ్రవరి 18—ఆయుధ చట్టం క్రింద శిక్షింపబడిన పల్లెలోని, ఇసుకపల్లి గ్రామస్థులు శ్రీ భట్టు రామకోటయ్యగారితో 13 మందిని ఆంధ్రప్రభుత్వం సంక్రాంతి పండుగకు విడుదల చేసినందున వీరిని సన్మానించడానికి మంత్రి పాలెంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ పి. లక్ష్మణరావుగారు అధ్యక్షత వహించారు. విడుదలైన శిక్షితులను పుష్పమాలలతో సన్మానించిన మీదట శ్రీ కొరిటాల సత్యనారాయణ, శ్రీ ఘంటా సీతారామయ్యగార్లు ఆంధ్ర ప్రభుత్వం ఖైదీల విడుదలలో చూపిన ఔదార్యానికి ఆంధ్ర ప్రభుత్వాన్ని అభినందించారు.

హైదరాబాద్ సారస్వత పరిషత్తు పరీక్షలు

ఆంధ్ర ప్రభుత్వం గుర్తించాలని రాయబారం

కర్నూలు, ఫిబ్రవరి 21—ఆంధ్రరాష్ట్రంలో తెలుగు పండిత పదవులకు హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్వహించే తెలుగు ప్రవేశిక, విశారద పరీక్షలను గుర్తించాలని నేడు పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ గడియారం రామకృష్ణశర్మగారలు విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారివద్దకు రాయబారం వెళ్ళి మెమొరాండం అందజేశారు.

హైదరాబాదు ప్రభుత్వం ఈ పరీక్షలను గుర్తించిందని, మద్రాసు ప్రభుత్వం ఈ విషయమై ఆలోచిస్తున్నదని ఆ మెమొరాండంలో తెలుపబడింది.

కొమరులోయ రిజర్వాయరు స్థలం పరిశీలన

యలమంచిలి, ఫిబ్రవరి 15—ఇక్కడకు మూడు మైళ్ళ దూరంలోని పెదపల్లి అడవులలో నిర్మించబడాలని కోరుతున్న కొమరులోయ రిజర్వాయరుస్థలాన్ని స్థానిక పి. డబ్ల్యు. డి. ఇంజనీరు, సూపర్ వైజరు, తహసీలు, రెవిన్యూ ఇన్స్పెక్టరు మొన్న పరిశీలించారు.

స్థానిక శాసన సభ్యులు శ్రీ పి. బాపునాయుడు, తాలూకా కిసాన్ సమితి కార్యదర్శి శ్రీ ఆడారి అప్పలనాయుడు, శ్రీ డి. భారతిరావు, కొక్కిరాపల్లి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ జి. నూకలనాయుడుగార్లు, మరికొందరు రైతు ప్రముఖులు కూడా అధికారులతోపాటు అచ్చటికి వెళ్ళి రిజర్వాయరు ప్రయోజనాలను గురించి చెప్పారు.

త్వరలోనే ఈ రిజర్వాయరును గురించి ప్రభుత్వానికి తమ నివేదికను పంపగలమని అధికారులు తెలిపారు.

కేరళ బ్యాలట్ పేపర్ల చోరీకేసులో శిక్షలు

తాడిపత్రి మేజిస్ట్రేటు తీర్పు

తాడిపత్రి, ఫిబ్రవరి 17—ఈ నెల 11 వ తేదీన [illegible] ట్రావెన్ కూర్ కొచ్చిన్ స్టేట్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన రెండు లక్షల బ్యాలట్ పేపర్లు సి. ఐ. డి. శాఖకు చెందిన ఉద్యోగులు, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ టి. మాధవరావుగారు స్వాధీనపరుచుకున్నారు.

ఈ బ్యాలట్ పేపర్లు వున్న రెండు పెట్టెలను రాయమారుసు చెందిన మాదిగ క్రిష్ణ అనే అతడు 1953 డిసెంబరు 13 వ తేదీ రాత్రి పార్సెల్ ట్రెయిన్ లోనుంచి దొంగిలించినట్లు తెలిసింది. అందుపై మాదిగ క్రిష్ణను ఐ. పి. సి.లో 461, 380 సెక్షన్ల కిందవిచారించి స్థానిక సబ్ మేజిస్ట్రేట్ శ్రీ భోపాల్ గారు మొన్న టి రోజున 8 మాసాలు కఠినశిక్ష విధించారు.

రెండవముద్దాయి అయిన వంగనూరు జెస్ట్ పుల్లయ్య ఒకటవముద్దాయికి సహాయపడినందులకుగాను ఒక సంవత్సరం సత్ప్రవర్తనకు పూచీ ఇవ్వాలని కూడా తీర్పు చెప్పారు.

ఒంగోలు తాలూకా ఆయుర్వేద వైద్యుల సభ

ఒంగోలు, ఫిబ్రవరి 18—ఒంగోలుతాలూకా ఆయుర్వేద వైద్య పట్టభద్రుల సమావేశం శ్రీ యామునూరి సుబ్బయ్యగారి అధ్యక్షతక్రింద జరిగింది. తాలూకాలో ఎన్నికలు జరుపుటకు శ్రీ ఘంటా సుబ్బారావుగారిని కన్వీనరుగా ఎన్నుకొన్నారు. గ్రామ వైద్యశాలలలోను, పంచాయతీబోర్డుల, హాస్పిటలులలోను, శానిటరీ ఇన్స్పెక్టర్ల నియామకంలోను, ఆరోగ్య ప్రచారకోద్యోగములలోను ఈ వైద్యులకు ప్రాముఖ్యత యివ్వవలసినదిగా ముఖ్యమంత్రిని, ఆరోగ్యశాఖామంత్రిని కోరుతూ తీర్మానించారు. ఒంగోలు కేంద్రంగా నూతన జిల్లా ఏర్పరచవలెననికూడా కోరారు.

రైతులకు ప్రభుత్వ సహాయం

వరపతి సౌకర్యాలకు భంగకరంగా జరగదట

తిరుపతి, ఫిబ్రవరి 17—ఆంధ్ర ప్రభుత్వం మద్రాసు చట్టం కింద రైతులివ్వవలసిన అప్పులపై మారటోరియం ప్రకటించబోదని చెప్పబడుతున్నది.

రైతులకు ఒకవేళ ఏదైనా సహాయం చేసినా అది వరపతి సౌకర్యాలకు అవరోధం కలిగించేదిగా వుండదట.

ప్రభుత్వోద్యోగులు ప్రయాణీకులను గాని, సామానులను గాని తీసుకువెళ్ళే నిమిత్తం బస్సులు మున్నగువాటిని తమ ఆఫీసులకు గాని, ఇళ్ళకుగాని రప్పించుకొనడం జరిగితే ప్రభుత్వం తగు చర్య తీసుకొనగలదని ఉద్యోగులకు ఉత్తరువు జారీ చెయ్యబడింది. ఈ సందర్భంలో నే 1948 వ సంవత్సరంలో మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులను గమనించవలసిందిగా ప్రభుత్వం అధికారులను కోరింది.

ఆంధ్రరాష్ట్ర చర్మకార కాంగ్రెస్ మహాసభ

చెరుకుపల్లి, ఫిబ్రవరి 13—ఆంధ్రరాష్ట్ర చర్మకార కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక నేతాజీ సీనియర్ బేసిక్ పాఠశాలలో శ్రీ మంగళగిరి పరినస్తుదాసుగారి అధ్యక్షతను సమావేశమై, తోళ్ళ పరిశ్రమకై కేంద్రప్రభుత్వంవారిచే మంజూరు చేయబడిన 3½ లక్షల రూపాయలలో ఆంధ్ర రాష్ట్రానికి 1 లక్ష రూపాయలు మంజూరు చేయమని బొంబాయిలో వున్న అఖిల భారత ఖాదీ, గృహపరిశ్రమల సంఘం వారిని కోరారు. సభకు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, చిత్తూరు, కర్నూలు, గుంటూరు, కృష్ణాజిల్లాలనుండి శ్రీ డి. కాంతియ్య, బి అబ్రహాం, పి. జీవరత్నం, యం. ఈశ్వరశర్మ, కొత్తపల్లి వెంకన్న, యస్. సి. మైకేలు, యం. అంజిదాసు, వై. గంగాధరం. కె. కరియప్ప, యస్. రామయ్య, యం. ఆంధ్రయ్య, చంద్రమర్క, వెంకటరత్నం మున్నగు చర్మకార నాయకులు వచ్చారు. చర్మకారుల రక్షణకై ఆంధ్ర ప్రభుత్వంవారు చూపు ప్రత్యేక శ్రద్ధను గురించి చాలా మంది ప్రశంసించారు.

సంస్కృతి, విజ్ఞానాల అభివృద్ధి

మహిళలు శ్రద్ధ వహించాలని హితవు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 15—"ఏ దేశంలో నైనా సంస్కృతి-విజ్ఞానం ప్రతిభ ప్రజ్వలించి ప్రతిబింబించడంకే దానికి కారణం ఆ దేశం మహిళల కృషియే అని చెప్పకోవాలి" అంటూ ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘాధ్యక్షురాలు శ్రీమతి కడప రామసుబ్బమ్మగారు ఫిబ్రవరి 13 వ తేదీన స్థానిక మహిళాసంఘ భవనంలో దీపికావుహోత్సవం జరుపుతూ చెప్పారు.

ఈ సందర్భంలో మహిళా సమావేశం ఏర్పాటుచేయబడింది. శ్రీమతి బలిజేపల్లి అన్నపూర్ణమ్మగారు అధ్యక్షత వహించారు. శ్రీమతి బి. జోగులమ్మగారు స్వాగతవచనాలు చెప్పారు. కార్యదర్శిని శ్రీమతి డి. సువర్ణాబాయిగారు నివేదికను సమర్పిస్తూ, ఈ మహిళా సంఘ భవనానికి విద్యుద్దీపాలు బహూకరించిన శ్రీమతి గుడివాడ సూర్యకాంతమ్మగారికి కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీమతి రామసుబ్బమ్మగారు మాట్లాడుతూ, స్త్రీలు రాజకీయ విజ్ఞానాన్ని దక్కగా అలవరుచుకోవాలన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని పటిష్ఠంచేసి, పురోగమింపజేయ్యాలని సలహా నిచ్చారు.

స్త్రీల హక్కులను గురించి మాట్లాడుతూ, హిందూ కోడ్ బిల్లును వెంటనే అమలులోకి తేవాలన్నారు.

కార్యదర్శిని వందన సమర్పణతో సమావేశం ముగిసింది. (వ వి.)

ఆంధ్రరాష్ట్ర తెలుగు సంక్షిప్త లేఖన సంఘం స్థాయిసంఘ కార్యదర్శి శ్రీ కంచర్ల వెంకటరత్నంగారు పదవ సంఘ సమావేశం ఈనెల 28 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం గం 2.0 లకు విజయవాడలో ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసభా భవనంలో జరుగుతుందని తెలియజేస్తున్నారు.

SQUAREWORD D-23

CLUES ACROSS

3 Constant reprimands often make naughty child B—TTER (E or I)
4 It's usually because they are confident of success that people who seldom BE— do so (G or T)
5 Often, the more experience a man has had the more able he is to —ARN a lot (E or Y)
7. Self-made man seldom likes to be reminded of time when he was L—D (A or E)
11. Knowing that his losing game will —ADDEN our opponent often makes us much less keen to win (M or S)
12. His being given notice by employer is often apt to make servant IN—OLENT (D or S)
14. Gentle rebuke seldom has much effect on child who is PE—T (R or S)
15. It sometimes pleases play-wright when rival's play DRA—S (G or W)
16. She's usually a conceited woman who seldom —EARS criticism of herself (B or F)

CLOSING DATE

(Subject to Rules and Conditions)

6 p.m. Thursday, March 4, for Posted Entries.

which must be posted to SQUAREWORD D-23, EXPRESS ESTATES, MADRAS-2.

EASIER

This new type of entry form has been specially designed to make it still easier for you to enter — and to win!

Your first entry must be on the entry square itself, but your second and subsequent entries must be made in the columns provided, the MISSING LETTERS of your selections being inserted in the vertical columns opposite the appropriate clue numbers.

FREE ENTRIES

For your first SIX entries you are allowed TWO FREE entries; for your next THREE entries you are allowed ONE more FREE entry; and for EACH additional lot of THREE entries you send you are allowed TWO FREE entries. Thus, you can now send EIGHT entries for only Rs. 5/- TWELVE for Rs. 7/8/-, SEVENTEEN for Rs. 10/- and FIVE MORE entries for every additional Rs. 2/8/-!

CLUES DOWN

1. How useful is the ability quietly to PRE—ENT an argument! (S or V)
2. Efficient workers are more likely than others to resent it when bosses TI—E them (M or R)
3. Often very hard to correct (BLUNDER or BOUNDER)
4. It's often those who lack BRA—N who belittle it (I or W)
6. Rival's success often makes —EALOUS man more so (J or Z)
8. Pity the rake who presses his suit when modern miss DETE—TS what he is! (C or S)
9. It's usually easy to —ETTLE opponent who knows little about the ruses of the game (N or S)
10. The more popular one is the harder it is sometimes to avoid getting —IXED up with engagements (F or M)
13. Heavy responsibilities often make man —OUR (D or S)

CUT HERE .... ENTRY FORM FOR SQUAREWORD D-23 .... CUT HERE

This Entry Form must be submitted complete and in the name of only one person. Unused entry columns must be cancelled in ink. Pencil entries are not allowed. Every two Re. 1/- entries entered by you entitle you to one Half-Fee entry. If you enter only one Re. 1/- entry you are not entitled to a Half-Fee entry. Free Entries are allowed as follows:

For your first six entries . . TWO FREE entries:
For your next three entries . . ONE FREE entry;
And for EACH additional lot of three entries . . . . TWO FREE entries.



Re. 1/- ENTRY No. 1.

		ENTRY Nos.	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
		FEE PER ENTRY	1/-	/8/-	1/-	1/-	/8/-	FREE	FREE	1/-	1/-	/8/-	FREE	1/-	1/-	/8/-	FREE	FREE
INSERT THE MISSING LETTERS OF YOUR SELECTIONS AGAINST THE CLUE NUMBERS	CLUES ACROSS	3																
		4																
		5																
		7																
		11																
		12																
		14																
		15																
		16																
LEAVE THIS BLANK (a) (b) (c) (d)	CLUES DOWN	1																
		2																
		3																
		4																
		6																
		8																
		9																
		10																
		13																

D-23

D-23 In entering this Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Editor's decision as final and legally binding.

I ENCLOSE HEREWITH
Money Order Receipts / Squareword Receipts / Postal Orders } Nos.

SURNAME in ink and Block Letters Mr. / Mrs / Miss } .... INITIALS .... VALUE Rs.......... As......

ADDRESS ....

CUT ALONG THE DOTTED LINE

ఉద్యోగులు

కర్నూలు, ఫిబ్రవరి 21— కలెక్టరుగారి వద్ద అడిషనల్ పర్సనల్ సెక్రటరీగా వున్న శ్రీ టి. కోన్నూరప్ప మదనపల్లిలో శ్రీ కె. వెంకటరంగయ్య (ప్రొమోటెడ్) గారి స్థానే మదనపల్లిలో టెంపొరరీ డిస్ట్రిక్ట్ మునిసిఫ్‌గా నియమింపబడ్డారు.

డాక్టర్ శ్రీమతి ఎ. పద్మ రామారావు విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పిటల్ నుంచి విశాఖపట్నం విక్టోరియా ఆస్పిటల్‌లో డాక్టర్ కుమారి యం. సౌభాగ్యవల్లి (సెలవు మంజూరు) స్థానే నియమింప బడ్డారు.

కాకినాడ గవర్నమెంట్ ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీలో అసిస్టెంటు సర్జన్‌గా వున్న డాక్టర్ జి. సంజీవరావుగారు తూర్పు గోదావరి కమ్యూనిటీ (ప్రాజెక్టు) ప్రాంతంలో మండపేట ప్రైమరీ హెల్తు సెంటర్‌కు, డాక్టర్ ఎ. సీతారామయ్యగారి స్థానే నియమింపబడ్డారు. డాక్టర్ సీతారామయ్యగారు విశాఖపట్నం జిల్లా ఇచ్ఛాపురం లోకల్ ఫండ్ ఆసుపత్రిలో నియమింపబడ్డారు. అక్కడ వున్న డాక్టర్ పి. జనార్దనరావుగారు మాస్ ఖండ్ (ప్రాజెక్టు వద్ద) గవర్నమెంటు ఆసుపత్రికి నియమింపబడి, అక్కడ వున్న డాక్టర్ సి. శేషగిరిరావుగారికి సెలవు మంజూరు చేశారు.

బళ్ళారి జూనియర్ సర్టిఫైడ్ స్కూలు అసిస్టెంటు సర్జన్ డాక్టర్ ఎ. లక్ష్మీనారాయణగారు కర్నూలు జిల్లా ఆలూరులో లోకల్ ఫండ్ డిస్పెన్సరీలో నియమింపబడి, అక్కడ వున్న డాక్టర్ పి. పి. రెడ్డిగారు తూర్పు గోదావరి జిల్లా బొమ్మగూడెం గవర్నమెంటు డిస్పెన్సరీలో నియమింపబడినారు.

అలీపురం జెయిల్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ ఎ. కృష్ణరావుగారు కాకినాడ ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీకి నియమింపబడి, అక్కడ వున్న డాక్టర్ పి. ఆనంద రావుగారు కడప హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో నియమింపబడ్డారు. అక్కడవున్న డాక్టర్ సి. భాస్కరరెడ్డిగారు అదే ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీకి నియమింప బడ్డారు.

ఒంగోలు, ఫిబ్రవరి 18—నవ్యాంధ్ర ప్రభుత్వంచే గత జనవరి 13 వ తేదీ విడుదల చేయబడి, జనవరి 23 వ తేదీనే తిరిగి మద్దిరాలపాడులో దొంగతనం నేరంక్రింద అరెస్టుచేయబడిన బి. వెంకటసుబ్బయ్యను ఒంగోలు ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ డి. వి. సుబ్బారావుగారు ఒక సంవత్సరం శిక్ష విధించారు.



250 పౌండ్లవరకు గరిష్టమైన ప్రెజరు లేదా 580 అడుగుల గరిష్ట ప్రమాణమ్ము హెడ్ ఎడతెగని విస్తృతమైన ఉపయోగము

వాటర్ సప్లయి స్పెషలిస్టు లిమిటెడ్
45 తంబుచెట్టి వీధి మద్రాసు

గజ్జి క్రిములను
7 నిమిషాల్లో చంపును

నిక్సోడెరం (NIXODERM) వాడిన మొదటి మోతాదుకే మొటిమలు అద్భుతముగా మాయమగుచుండును. ఈ రాత్రి నిక్సోడెరం (NIXODERM) వాడండి త్వరలోనే మీ చర్మము శుభ్రముగను, మృదువుగను మారుట కనిపెట్టగలరు. నిక్సోడెరం (NIXODERM) నూతన పరిశోధన. మొటిమలు, కురుపులు, ఎర్ర మచ్చలు, ఎగ్జిమా, తామర, పుండ్లు మున్నగు వాటికి కారణమైన క్రిములను చంపును. మీ చర్మపు రోమకూపములలో దాగియున్న క్రిములను సంహరించినగాని యీ చర్మ వ్యాధులనుండి విముక్తి చెందరు. నిక్సోడెరం (NIXODERM) మీ మొటిమలను మాన్పి చర్మమును శుభ్రపరచుననే గ్యారంటీ మీదనే చేయు మీ కెమిస్టునుండి నిక్సోడెరం (NIXODERM) కొనండి అది పనిచేయునిచో ఖాళీ డబ్బాపంపిన మీ సొమ్ము వాపసు చేయబడును.

Nixoderm
నిక్సోడెర్మ్
చర్మ వ్యాధులకు

"కాంగ్రెస్ క్షీణిస్తే అరాజకం తప్పదు"

శ్రీ గోపాలరెడ్డిగారి హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 16— గుంటూరు పట్టణ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన శ్రీ గర్భరామస్వామి దేవాలయంవద్ద బహిరంగ సభ జరిగింది. పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎలిగ వెంకట నరసారెడ్డిగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, కాంగ్రెసు స్థాపించిన దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి ఆర్థికాభివృద్ధి కృషి చెయ్యడం అత్యవసరమని చెప్పారు. కాంగ్రెస్ యావద్భారత ప్రజల ఆమోదాన్ని పొందినది కనుకనే, కేంద్ర ప్రభుత్వంలో అది ఎక్కువ బలం సంపాదించుకున్నదన్నారు. అవిద్య, నిరుద్యోగం, ఆకలి గల ఈ సమస్యలను పరిష్కరించి దేశం సౌభాగ్యసాధనకు కాంగ్రెస్ కృషి చేస్తున్నదన్నారు. ఇంకా యిలా చెప్పారు:

"కొన్నికోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నేటివనరుల అభివృద్ధి, విద్యుచ్ఛక్తి సాధనా, సాంకేతిక కళాశాలలు కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్నది. ఇలాగునివారిణకు తుంగభద్ర ప్రాజెక్టుకై 21 కోటి రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టింది. కృష్ణా రెగ్యులేటర్ స్వర్ణముఖి ప్రాజెక్టులతో పాటు తెలితర స్కీములు ఒకదానితర్వాత ఒకటి అమలుపరచబడగలవు. లేనిపోని ఆవేశాలకు, ఆగ్రహాలకు చోటు యివ్వక దేశ సౌభాగ్యానికై 70 సంవత్సరాలుగా అకుంఠిత మైన సేవచేస్తున్న కాంగ్రెసును, పటిష్ఠం గావించండి కాంగ్రెసు క్షీణిస్తే దేశంలో అరాజకం ఏర్పడుతుంది. విచ్ఛిన్నకరమైన గుణాలకు చోటివ్వక ఐక్యభావంతో ఒకే పతాకంక్రింద పనిచెయ్యాలని కోరుతున్నాను."

పిమ్మట ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ డి. సంజీవయ్యగారు ఇలా చెప్పారు:

"కాంగ్రెస్ సంస్థ బలం తగ్గిపోతున్నదని కొందరు అంటున్నారు. శాంతియుతంగా రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించిన కాంగ్రెస్, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని యింకా సంపాదించలేదు. కాంగ్రెసు ఆశయం ప్రజానీకానికి లేమి అనేది లేకుండా చెయ్యడమే. ఏ ప్రభుత్వంకాని ప్రజల సహకారం లేనిదే నడువజాలదు. ప్రజాస్వామిక పద్ధతులపై అధిక సంఖ్యాకులు కోరిన విధంగా ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తున్నది.

"తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించి ఇటు మన ప్రభుత్వం, అటు హైదరాబాదు ప్రభుత్వం ఆహారికొరతను తీర్చేందుకు కృషిచేస్తున్నవి. 1952-53 లో 10 కోట్ల రూపాయలు కరువు నివారణకుగా ఖర్చు పెట్టాము. హరిజనోద్ధరణకు సంబంధించి 1946-47 నుంచి దాదాపు అయిదు సంవత్సరాలలో కోటి రూపాయలు ఖర్చుపెట్టాము. గత సంవత్సరం 132 లక్షల రూపాయలు ఖర్చు పెట్టుట వల్లనే హరిజన విద్యార్థులు, విద్యార్థినులు 62 వేల మందికి ఉచితంగా విద్య నేర్పబడుతున్నది. ఈనాడు వందలాది హరిజనులు పట్టభద్రులవుతున్నారు. ఈ ఉపకారం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే."

అనంతరం జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ కసిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డిగారు మాట్లాడారు.

నిడదవోలులో విద్యామంత్రికి సన్మానం

నిడదవోలు, ఫిబ్రవరి 16— ఈ నెల 13 వ తేదీ వుదయం కలకత్తా మెయిలులో విద్యాశాఖా మంత్రి శ్రీ బలుసు పట్టాభిరామారావుగారు నిడదవోలు మీదుగా కాకినాడ వెడుతున్న సందర్భంలో ఆయనకు అనేకమంది రైలు స్టేషన్‌లో స్వాగతమిచ్చారు. స్థానిక వర్తక సంఘ అధ్యక్షులు శ్రీ మండ వెంకన్నగారు మంత్రిగారిని పుష్పమాలాలంకృతులను చేసి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

"ఆంధ్రప్రభ" విలేఖరి మంత్రితో మాట్లాడుతూ, స్థానిక గరల్సు హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలకు 8 వ తరగతి పరీక్షా కేంద్రం లేకపోవుటచే బాలికలు పరీక్షలకు ప్రతిసంవత్సరం ప్రక్కగ్రామం కొవ్వూరు వెళ్ళవలసి వస్తున్నదనీ, కావున స్థానిక బాలికా పాఠశాలకు పరీక్షా కేంద్రాన్ని మంజూరు చేయించాలని కోరారు. హైస్కూళ్ళలో విద్యార్థులను ప్రస్తుతారంలో చేర్చుకోనబోయేటప్పుడు ఎలిమెంటరీ పాఠశాలలనుంచి తెచ్చే రికార్డు షీటుకు ప్రాధాన్యమిచ్చి గౌరవించేటట్లు చూడాలనీ, రికార్డుషీటు లేకుండా ప్రయివేటుగా వచ్చే విద్యార్థులను చేర్చుకోవడంవల్ల హైస్కూళ్ళలో పిల్లల విద్యాప్రమాణం దెబ్బతినడమే కాకుండా, ఎలిమెంటరీ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పడిపోతున్నదని చెప్పారు.

మంత్రి శ్రద్ధగా విని వివరంగా ఈ సూచనలను వ్రాసి పంపమన్నారు.

కాళహస్తి, ఫిబ్రవరి 12-పిల్లలకుగాను స్థాపించబడిన పాల బాడీవు మాదిగవాడ హరిజన బాలుర పాఠశాల హెడ్‌మాస్టర్ షేక్ హిమాం సాహెబ్ అను వ్యక్తికి రాత్రులందు దొంగచాటుగా లలితా లంచ్ హోమ్ అనే కాఫీ హోటలుకు విక్రయిస్తుండగా కొందరు బాలుర యువకులు పోలీసులకు అప్పగించారు. పోలీసులు చర్యతీసుకొని కేసును బుక్ చేసుకొన్నారు. అతనికి కాళహస్తి సబ్ మేజస్ట్రేట్ కోర్టువారు 100/— రూపాయలను జరిమానా విధించారు.

తెలుగునాడు

రాజమండ్రి రాజమండ్రి పట్టణ నియోజకవర్గపు ప్రజా-సోషలిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం ఈ నెల 14 వ తారీఖున జరిగింది. ఈ దిగువ పేర్కొన్న వారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు: శ్రీయుతులు కాసాని ఏమేశ్వరరావు (కార్యదర్శి), వి. నూకరాజు (సహాయ కార్యదర్శి), సి. హెచ్. నాగరాజు, మహబూబ్ షరీఫ్, కె. వి. వెంకట్రావు, బి. నారాయణరావు, యస్. వెంకన్నగారు (సభ్యులు). మరి 12 మంది నియోజకవర్గపు ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు.

• • •

శ్రీ కేశిరాజు సత్యనారాయణగారి (రెక్టరు (ప్రిన్సిపాల్) శైలజా చిత్రవిద్యాలయోత్సవం హైన్నింగ్ కళాశాలలో జయప్రదంగా 14 వ తేదీన జరిగింది. దీనిని 1951-52 విద్యార్థులు బహూకరించారు. నాటి కార్యదర్శి శ్రీ దీకపల్లి సూర్యప్రకాశరావు చిత్రకళలకు అంకాలుమొక్కా రావుగారికి, ఆర్థిక సహాయ మొనర్చిన వారికి కృతజ్ఞత తెలిపారు.

• • •

ఈ నెల 14 వ తారీఖు మండపేట చేనేత సంఘ భవనంలో, ఆ సంఘ డైరెక్టరు, శ్రీ గుమెళ్ళ సూర్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై, ఆ సంఘంలో ఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ కార్యదర్శియైన శ్రీ తోరాటి సత్యనారాయణ మూర్తిగారు తిరిగి సహకారశాఖకు బదిలీఅయిన సందర్భంలో తేనీటి విందు చేశారు.

కుప్పం గత ఆదివారంనాడు ఇచ్చట రాజాగారి పార్కులో శ్రీ డి. సీతారామయ్య (యం. యల్. ఎ.) గారి అధ్యక్షతను స్థానిక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వజ్రవేలు చెట్టిగారు గొప్ప బహిరంగ సభను ఏర్పాటు చేశారు. కాంగ్రెసు ప్రభుత్వ విధానాలను, పంచవర్ష ప్రణాళికను, నూతన విద్యావిధానాన్ని, మద్యనిషేధ చట్టాన్ని విమర్శిస్తూ శ్రీ వై. వి. కృష్ణారావు, పి. నాగులు, జి. సి. మునిరత్నం మున్నగువారు ఉపన్యసించారు.

తణుకు 15 రోజులపాటు నిత్యానందేంద్ర సరస్వతీ స్వామి అనే ఉపనిషద్ స్వాములవారు తణుకులోని అనేక ప్రాంతాలలో ఉపనిషత్తులను గురించి, వాటి మహాత్మ్యమును గూర్చి ఉపన్యాసాలు చేశారు. స్త్రీ పురుషులు అనేకమంది ప్రతిరోజూ హాజరైనారు. శ్రీ స్వామివారిచే కాకినాడలో జరుపబోవు బ్రహ్మసత్రమునకు తణుకు పౌరులు రూ. 500/-ల విరాళం వసూలు చేసి యిచ్చారు.

ఈడ్పుగల్లు 17వ తేదీన శ్రీ వి. యస్. రావుగారు, శ్రీ తేలంగి వెంకట్రామయ్యగారిని ఈడ్పుగల్లు బోర్డు హైస్కూలుకు ప్రధానోపాధ్యాయుని కోరికపై తీసికొని వచ్చారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ రాయసం సుబ్బారావుగారు తేలంగివారిని సభకు పరిచయం చేసిన తరువాత శ్రీ వెంట్రామయ్యగారు హాస్య కళాభినయం గురించి, నటకుని ఔచిత్యం గురించి హాస్య కళాభినయంలో తమకుగల అనుభవాలను గురించి ఉపన్యసించి శ్రోతల నానందపరిచారు.

అనంతపురం ఫిబ్రవరి 9 వ తేదీన ఆంధ్ర శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ప్రభుత్వ కళాశాల సభలో "ప్రపంచ ఆర్థిక సంక్షోభం-భారతదేశం" అనే అంశాన్ని గురించి ప్రసంగించారు. సభకు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యం. కె. శ్రీనివాసరాఘవాచారిగారు అధ్యక్షత వహించారు. కుమారి పంకజం ప్రార్థన గీతంతో సభ ప్రారంభమైంది. కార్యదర్శి పర్వతయ్యగారి వందన సమర్పణముతో సభ ముగిసింది.

తెనాలి స్థానిక మునిసిపల్ గరల్సు హైస్కూలు దినోత్సవం ఈ నెల 14 వ తేదీ ఆదివారంనాడు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ యస్. వెంకటరావుగారి అధ్యక్షతను జరిగింది. కమిషనర్ శ్రీ పి. పిచ్చిరెడ్డిగారు పతాకోత్సవం జరిపారు.

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి యస్. సుభద్రగారు నివేదిక సమర్పిస్తూ, పాఠశాలకు విశాలమైన భవనాలు, ఆటస్థలం కావలసివున్నాయని చెప్పారు. శ్రీ జి. రంగనాయకులు చౌదరి, శ్రీ వి. పురుషోత్తంగార్లు ప్రసంగించిన పిమ్మట సబ్ అసిస్టెంటు ఇన్‌స్పెక్ట్రెస్ శ్రీమతి కె. సుబ్బలక్ష్మిగారు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు పంచారు. వినోద ప్రదర్శనాల పిమ్మట ప్రధానోపాధ్యాయిని వందనసమర్పణతో ఉత్సవం ముగిసింది.

చీరాల గత ఆదివారంనాడు స్థానిక వి. ఆర్. యస్. కాలేజీ తృతీయ వార్షికోత్సవం కారంచేడు వాస్తవ్యులు, భూస్వాములు శ్రీ జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరిగారి అధ్యక్షతను జరిగింది. ఈ ఉత్సవం సందర్భంగా సమీపంలో నిర్మింపబడిన కాలేజీ భవనంలో జరుపబడింది. వి. ఆర్. యస్. కాలేజీ కమిటీ కార్యదర్శి శ్రీ సోలస సత్యనారాయణగారు గత సంవత్సరం కమిటీ నివేదిక చదివి సమర్పించారు. శ్రీమతి ఇ. జి. విలిస్ గారు హాగాకు కంపెనీ ఏరియా మేనేజరు ఇ. జి. విలిస్ సతీమణి కాలేజీవారు ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. కాలేజీ ఉపాధ్యాయులు శ్రీ యం. ఉమామహేశ్వరరావుగారు సభికులను తమ ఫ్లూట్ వాయిద్యంతో ఆనందపరిచారు.

నర్సాపురం స్థానిక కళాశాల విద్యార్థి సంఘ యాజమాన్యాన బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యంశాస్త్రిగారు "శాంతానువాదం-కావ్యపఠనం" అను విషయమును గూర్చి గత 16 వ తేదీ మంగళవారం సాయంకాలం ఉపన్యసించారు. ఈ సభకు శ్రీ కె. నారాయణమూర్తిగారు అధ్యక్షత వహించారు. సభానంతరం లోగడ జరిగిన సంవత్సరాది కళాశాల ఆటల పోటీలలో గెలుపొందినవారికి సభవారిచే బహుమతులు బహూకరించబడినవి.

ధూళిపూడి గత 16 వ తేదీ శ్రీ జానకి రామకోటిఉత్సవాలసందర్భంలో శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారికి సన్మానం జరిగింది. సభకు శ్రీ కూచిభొట్ల ప్రభాకరశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ శివశంకరస్వామివారు సభను ప్రారంభోత్సవం జరుపుతూ, శ్రీమతి వరలక్ష్మమ్మగారి రచనలనుగూర్చి దీర్ఘంగా ఉపన్యసించారు. సన్మానసంఘంవారి తరపున, విద్యుపామేశ్వరరావుగార్లు సన్మానపత్రం చదివిన పిమ్మట, సంఘంవారు ఖద్దరు వస్త్రములు, విలువగల వస్తువులు బహూకరించారు. శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రిగారు మాట్లాడారు. అధ్యక్షుడు శ్రీ ప్రభాకరశాస్త్రిగారు సోదాహరణంగా శ్రీమతి వరలక్ష్మమ్మగారి రచనలగురించి ప్రసంగించారు. సభకు వందలాదిగా స్త్రీలు, పురుషులు వచ్చారు. శ్రీ బొల్లిశెట్టి నారాయణమూర్తి గుప్తగారి వందనాలతో సభ ముగిసింది.

తాడేపల్లిగూడెం 18 వ తేదీన డిప్యూటీ స్పీకరు శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని 'కవితా సంస్థాన్' వారు సన్మానం చేసిన సందర్భంలో శ్రీ బొమ్మిరెడ్డిపల్లి రామలింగేశ్వరరావు (బి. ఏ. బి. యల్.) గారి అధ్యక్షతను 'జాజ్జసి' శ్రీ వేదాంతకవిగారి యింట సభ జరుపబడింది.

ఒంగోలు పోస్టు అండ్ టెలిగ్రాఫ్ యూనియన్ తరఫున కార్యదర్శి శ్రీ ఎ. సోమయ్యగారు (గ్రాండ్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీపోతున్న శ్రీ హెచ్. యల్. జేరట్ (పోస్టు, టెలిగ్రాఫ్ జనరల్ డైరెక్టర్) గారిని కలుసుకొని, ఒక మెమొరాండం సమర్పించారు. అందులో అసిస్టెంటు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ల సెలక్షన విషయంలో అనుభవం గలిగిన గుమాస్తాలకు ప్రాధాన్య మివ్వాలని కోరారు.

• • •

తాలూకాలోని వివిధ ప్రజాస్వామ్య పక్షాలకు చెందిన యువకులు 14 వ తేదీ శ్రీ దేవరపల్లి పోలిరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనారు. సభకు తాలూకా అన్ని ప్రాంతాలనుండి ప్రతినిధులు వచ్చారు. కళలలో ఈనాడు యువకులకు ప్రవేశం కనిపించనందున యువకులలో కళాభిమానం దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలయందు దాసక్తి కలిగించుటే ఈ సమావేశం ముఖ్యోద్దేశం. 15 మందితో ఒక అడ్‌హాక్ కమిటీని, వ్యాయామ, ఆటలలో శిక్షణ యిచ్చుటకు ఒక సబ్ కమిటీని, లలితకళలలో శిక్షణ యిచ్చుటకు ఒక సబ్ కమిటీని నియమించారు. సంఘం పేరు "యువజన కళాపరిషత్" అని నిర్ణయించారు.

పెదసనగల్లు పెదసనగల్లు హైస్కూలు వార్షిక బహుమతి ప్రదానోత్సవం గత సోమవారం బందరు హిందూకాలేజి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంపటి రామయ్యగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు బహుమతులు పంచిపెట్టారు. భారతీయ సంస్కృతీ విశేషాలను అవగాహన చేసుకొని తమ జీవితంలో విద్యార్థులు వానిని అనుసరించవలెనని శాస్త్రిగారు ఉద్బోధించేశారు. మొవ్వ-అడ్డాడ హైస్కూల్సు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. పూర్ణచంద్రరావు, శ్రీ అంకినీడు గార్లు హితోపదేశ పూర్వకమైన ఉపన్యాసాలు చేశారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. రాధాకృష్ణమూర్తిగారు వందన సమర్పణ చేశారు.

బిసంట శ్రీ హుగంటి అన్నపూర్ణాదేవి స్మారక హరిజన బాలికా వసతి గృహం మేనేజింగు కమిటీ సమావేశం ఈ నెల 13 వ తేదీని కమిటీ అధ్యక్షుడు స్థానిక మేజరు పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ గోడవర్తి రామారావు చౌదరిగారి అధ్యక్షతన జరుపబడింది. సభలో స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీ తమ్మినీడి వెంకటనారాయణ, సెక్కంటి రామారావు, జిల్లా కాంగ్రెసు సభ్యులు శ్రీ జాస్తి సాహెబు శెట్టి, గుత్తల సత్యనారాయణ వగైరాలు హాస్టల్ అభివృద్ధికి దోహదమిచ్చే కొన్ని మార్గాన్ని గురించి మాట్లాడారు.

చందోలు స్థానిక సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ వెంకట్రావుగారు చందోలు మాలపల్లె మీదదాడిచేసి కాపుసారాయి సామగ్రి, 3 గాలన్ల పూటసారాయి పట్టుకొన్నారు. ఈ సందర్భంలో ఏడుగురిని అరెస్టుచేసి అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుకోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు.

రేపల్లె తాలూకా నాయీ బ్రాహ్మణ కార్యకర్తల సమావేశం 15 వ తేదీన ఇచ్చట శ్రీ వీరాస్వామినాయుడుగారి మేడపై శ్రీ దాలిప శ్రీశేషయ్యగారి అధ్యక్షతను జరిగింది. దేవాలయాలలో చాకిరీ ఈనాయులకు పట్టాలు ఇప్పించవలెనని, ఈ సంఘంలో 8 వ తరగతివరకు ఉచితంగా చదువుకొనుటకు ప్రభుత్వంకల్గించిన సౌకర్యాన్ని ఎస్. ఎస్. ఎల్. సి వరకు విస్తరింపచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. ఈ విషయములో ఆంధ్రలో శాఖాధిపతులచేదకు రాయబారం పంపి తీర్మానాలను వివరించుటకు ఒక కమిటీని నియమించారు.

గుడ్లవల్లేరు గుడ్లవల్లేరు గ్రామంలోని శ్రీ ఈడ్పుగంటి రాఘవేంద్రరావు హైస్కూలు వార్షిక ఆటల పోటీలు గత ఆదివారం జరిగినవి. ఈ సందర్భంలో ఏర్పాటైన సభకు బందరు హిందూ కాలేజి లెక్చరర్ శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. అంగలూరు గవర్నమెంటు బాలికా హైస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఈశ్వరరావుగారు బహుమతులు పంచిపెట్టారు. అధ్యక్షులు విద్యార్థులకు భారతీయ వ్యాయామ క్రీడలు, ఆటలలో ఎక్కువ శ్రద్ధను, ప్రావీణ్యతను కనపర్చాలని ప్రోత్సహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. హెచ్. సత్యనారాయణగారు వందనాలర్పించారు.

బాపట్ల రత్నప్రసాద్ హైస్కూలు తృతీయ వార్షికోత్సవం 17, 18 తేదీలలో స్కూలు ఆవరణలో వైభవోపేతంగా జరిగింది. రత్నప్రసాద్ ప్రధాన కార్యాలయ కార్యదర్శి బ్రిగేడియర్ సి. భూషణంగారు (మద్రాసు), అధ్యక్షత వహించారు. స్కూలువారు ఏర్పాటు చేసిన విద్యావిషయక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు. నాటి సాయంకాలం జరిగిన సభలో మేజర్ యస్. లాజరస్ గారు ఉపన్యసించారు. విద్యార్థులు శారీరక ప్రదర్శనాలు చేసి చూపించారు. విద్యార్థులు "రాజు-పేద", "వాపసు" నాటకాలు ప్రదర్శించారు.

• • •

తంతి తపాలా శాఖ డైరెక్టర్ జనరల్ 15 వ తేదీన బాపట్ల మీదుగా గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వెడుతున్న సమయాన, బాపట్ల బ్రాంచి ఆల్ ఇండియా పోస్టుమెన్ అండ్ లోవర్ గ్రేడ్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మంతెన సుబ్బరాజు (అడ్వకేట్) గారు సందర్శించి, యూనియన్ వారికిగల ఇబ్బందులను గురించి ఒక మెమొరాండం సమర్పించారు. యు. పి. టి. డబ్ల్యు తరఫున శ్రీ దుగ్గిరాల కృష్ణమోహనరావుగారు ఒక మెమొరాండం సమర్పించారు. డైరెక్టర్ జనరల్ మెమొరాండంలోని న్యాయమైన కోర్కెల నన్నింటిని సానుభూతితో పరిశీలించగలనని వాగ్దానం చేశారు.

నిడుబ్రోలు ఆంధ్రరాష్ట్ర సహకార సంఘాల జాయింటు రిజిస్ట్రార్ శ్రీ జి. విశ్వనాథం చెట్టిగారు డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ శివశంకరన్ గారితో సహా 15 వ తేదీ నిడుబ్రోలు కో-ఆపరేటివ్ లోన్ అండ్ సేల్ సొసైటీని, మునుపల్లె మార్కెటింగ్ సొసైటీని సందర్శించారు. సొసైటీలకు భీమాచేసి తిరిగి చెప్పకుండానే ధాన్యం పురులను అమ్ముకుంటున్న సభ్యులను వెంటనే తొలగించవలసినదిగా సలహానిచ్చారు. అప్పులు పుచ్చుకొంటూవున్న వారల పేర్లను, వివరాలను సొసైటీల డైరెక్టర్లకు విధిగా తెలియచేయాలని కూడా సలహానిచ్చారు.

• • •

వి. బి. యస్. కాలేజి స్థాపన దినోత్సవం ఆంధ్ర యూనివర్సిటీ ఇంగ్లీషు రీడర్ శ్రీ బి. ముత్తుస్వామిగారి అధ్యక్షతన జరిగింది. కాలేజిని స్థాపించిన శ్రీ పి. బుచ్చిరాయుడుగారికి కాలేజీస్టాఫ్ తరఫున ప్రిన్సిపాలు గోపాలం, విద్యార్థుల తరఫున విద్యార్థి యూనియన్ కార్యదర్శి పి. సాంబశివరావు, కాలేజి కమిటీ తరఫున అధ్యక్షుడు శ్రీ పి. ఎ. ప్రసాదరావుగార్లు అభినందనలు తెలియజేశారు. శ్రీ నాయుడుగారు సమాధానమిస్తూ, ఈ విద్యాకేంద్రాన్ని మరువవద్దని కోరినారు. అధ్యాపకులు శ్రీ ఎ. పురుషోత్తంగారు అభివందనములు తెలియచేశారు.

• • •

"మనదేశ ప్రజలు బాగుపడాలన్నా, అభివృద్ధికరమైనరాష్ట్రం నెలకొల్ప బడాలన్నా సాంఘిక భద్రత అవసరం. మనం నూతన సామాజిక వ్యవస్థలో వున్నాము. ఈ నూతన సామాజిక వ్యవస్థ ద్వారా మన జీవిత ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చును" అని, శనివారం సాయంత్రం వి. బి. యస్. కాలేజీ వెలిడిక్టరీ ఆదరను సందర్భంలో శ్రీ జె. బి. విలియంసుగారు అన్నారు. కాలేజి ప్రిన్సిపాలు శ్రీ వఝల గోపాలంగారు అధ్యక్షత వహించారు. తమ ఆంగ్లోపన్యాసంలో ప్రిన్సిపాలుగారు విద్యార్థులకు తమకృషిని పెంపుచేసుకుని పురోగమించాలని సలహానిచ్చారు.

గుంటూరు ఆంధ్ర సంసత్ వారు (బాని అనుబంధ శాఖ) ఆంధ్రనటా కళా సంసత్ బాల విహార్ బృందంవారు, ధర్మసులు "నటకళానిధి" శ్రీ మండపాటి రామలింగేశ్వరరావుగారి సన్మాన సందర్భంలో టౌన్‌హాల్‌లో "లవకుశ" నాటకం ప్రదర్శించారు. ప్రదర్శనమునకు పుర ప్రముఖులు, కవులు, నటకులు, అనేక మంది వచ్చారు. నాటకానంతరం శ్రీ మండపాటి రామలింగేశ్వరరావుగారు "విశ్వామిత్ర ప్రతిజ్ఞ ఏకపాత్రాభినయం చేశారు. ప్రద్యుమ్నలకు మెచ్చుకుంటూ శ్రీ కె. బసివిరెడ్డిగారు మాట్లాడారు.

గొల్లపల్లి శ్రీ ఆశ్నే రామకృష్ణయ్య ఉన్నత పాఠశాల చతుర్థ వార్షికోత్సవం ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ మేకా రంగయ్యప్పారావు బహద్దరు (ఉయ్యూరు కుమార రాజా), వారి అధ్యక్షతను 14 వ తేదీని జరిగింది. ఆటల పాటల పోటీలలో గెలుపొందినవారికి బహుమానములు పెట్టబడినవి. విద్యాభివృద్ధికి పాఠశాలలు గ్రామములందు స్థాపించుట ఎంతో అవసరమని, దానికి గ్రామస్థుల పూర్తి సహకారం ముందడవలెనని అధ్యక్షులు చెప్పారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. సత్యనారాయణగారి అభివందనలతో సభ ముగిసింది. రాత్రి నాటక ప్రదర్శనం కూడ జరిగింది.

చేనేతకు పూర్తి రక్షణ ఆవశ్యకత

శ్రీ ప్రగడ కోటయ్యగారి వినతి

నిడుబ్రోలు, ఫిబ్రవరి 16— కుటీర పరిశ్రమల విషయంలో సంతృప్తికరమైన అభివృద్ధిని సాధించలేదన్న అభిప్రాయాన్ని ప్రకటిస్తూ ఇండియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పార్లమెంటుల సంయుక్త సమావేశంలో నిన్న చేసిన ఉపన్యాసంపై ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య (యం. ఎల్. ఎ.) ఇండియా అధ్యక్షునకు లేఖ వ్రాస్తూ ఇలా తెలియజేశారు:

"వాస్తవ పరిస్థితిని గుర్తించినందుకు సంతోషం. కాని వ్యవసాయం తరువాత హెచ్చుమందికి జీవనాధారంగా వున్న చేనేత పరిశ్రమను, బట్టలయంత్రాల పోటీకి వదలివేయడంవల్ల లక్షలకొలది చేనేతపారిశ్రామికులు నిరుద్యోగులై చివరకు భిక్షమెత్తుకొంటున్నారు.

"చేనేత పరిశ్రమకు కొంతవరకైనా రక్షణ సమకూర్చుటకు చీరెలు, ధోవతుల ఉత్పత్తిని కేటాయించడంతప్ప మరొక మార్గంలేదు. ఈ మార్గాన్ని ఇండియా ప్రభుత్వం వెంటనే అనుసరించునట్లు చూడాలి. అప్పుడే చేనేత పరిశ్రమలో అభివృద్ధి కనిపిస్తుంది." (స. వి.)

ఒంగోలు జిల్లా

తాలూకా కాంగ్రెసు వర్కర్ల తీర్మానం

ఒంగోలు, ఫిబ్రవరి 18—ఒంగోలు తాలూకా కాంగ్రెసు వర్కర్ల సమావేశం నిన్న బొగ్గు సొసైటి ఆఫీసులో శ్రీ తాతా లక్ష్మీనరసింహస్వామిగారి అధ్యక్షత క్రింద జరిగింది. జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ముండి రామమూర్తిగారు ప్రత్యేక ఆహ్వానంపై హాజరైనారు.

శ్రీయుతులు వి. సి. కేశవరావు, ముండి రామమూర్తి గారలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కాంగ్రెసు సంస్థ, కాంగ్రెసు సేవకుల కర్తవ్యాన్ని గురించి ఉపన్యసించారు.

మద్యపాన నిషేధ చట్టమును అమలు జరుపుటలో ప్రభుత్వ అశ్రద్ధవల్ల, ఇది గృహ పరిశ్రమగా మారిందనీ, అయితే, చట్టాన్ని రద్దు చేయరాదని తీర్మానించారు.

ఒంగోలు, వినుకొండ, కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి, మార్కాపురం, కంభం తాలూకాలతో కలిపి ఒంగోలు కేంద్రంగా జిల్లాను ఏర్పరచాలని కోరారు.

వినుకొండ, పులివెందల, పులికొండ గుండ్లకమ్మ ప్రాజెక్టులు పంచవర్ష ప్రణాళికలో చేర్చి, ఈ సంవత్సరంనుంచే ఏ పని ప్రారంభించవలసిందిగా కోరుతూ జిల్లా రాజకీయ మహాసభకు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

ఒంగోలు తాలూకా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీకి కొందరిని కో-ఆప్టు చేసుకున్నారు.

తిరుపతికి యూనివర్శిటీ సంస్థాపన విచారణ సంఘం రాక

తిరుపతి, ఫిబ్రవరి 20— తిరుపతి యూనివర్శిటీ విచారణ సంఘ సభ్యులు శ్రీయుతులు గోవింద రాజులు నాయుడు, రంగధామారావు గార్లు ఇక్కడికి వచ్చారు. వారు తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుగారితో చర్చలు జరిపారు.

విచారణ సంఘ సభ్యులు కాలేజీ భవనాల ప్లానులను, లేబరేటరీ సదుపాయాల పరిమితిని పరిశీలించారు.

కర్నూలు, ఫిబ్రవరి 21—కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారు కోయిలకుంట్ల నియోజకవర్గంనుంచి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు. శ్రీ వెంకట సుబ్బయ్యగారు. ఎ. పి. సి. సి. కార్యవర్గం సభ్యులుగా నియమింపబడిన సంగతి పాఠకులకు విదితమే.

పెదరావూరువద్ద వంతెనకు ప్రారంభోత్సవం

గ్రామస్థుల కృషి ప్రశంస

తెనాలి, ఫిబ్రవరి 16— పెదరావూరు గ్రామంవద్ద నిజాంపట్నం కాల్వపై మాజీ మద్రాసు మంత్రి శ్రీ కె. చంద్రమౌళిగారి పేరుతో నిర్మించబడిన వంతెనకు నిన్న సాయంత్రం తెనాలి డెమొక్రాట్ శ్రీ యస్. వెంకటరావుగారు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పి. రామకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు.

నెల్లూరు డివిజనల్ ఇంజనీరు శ్రీ హెచ్. సాయీశరావు, గుంటూరు డివిజనల్ ఇంజనీరు శ్రీ శివరామకృష్ణ, కర్నూలు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ పి. బసవపున్నయ్య, తెనాలి మునిసిపల్ కమిషనర్ శ్రీ పి. పిచ్చిరెడ్డి, శ్రీ ఎ. వెంకట్రామయ్య (యం. యల్. ఎ.) మున్నగు ప్రముఖులు ఉత్సవానికి హాజరైనారు.

పెదరావూరు పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ పి. రంగయ్యగారు సభికులకు స్వాగతం చెప్పి, నివేదికను సమర్పించారు. వంతెన నిర్మాణానికి మొత్తం 56,000 రూపాయలు ఖర్చు అయినదనీ, దానిలో 22,000 రూపాయలు రొక్కం, 2,000 పైగా కాయకష్టం రూపంలోను గ్రామస్థులు విరాళంగా ఇచ్చారనీ, ప్రభుత్వం 8,000 రూపాయలు ఇచ్చినదనీ నివేదిక తెలిపారు.

ఈ వంతెన నిర్మాణం త్వరలో పూర్తిచేయడానికి శ్రద్ధవహించిన అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ బసవపున్నయ్యగారిని గ్రామస్థుల పూనికను శ్రీ యస్. వెంకటరావుగారు తమ ఉపన్యాసంలో ప్రశంసించారు.

తర్వాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. చంద్రమౌళిగారు ఉపన్యసిస్తూ, పంచాయతీ చట్టం గ్రామాలలో కక్షలకు దారితీస్తుందన్న వాదాన్ని ఖండించారు. ప్రజలకు, అధికారులకు మధ్య సేతువుగా ఈ చట్టం ఉపకరించగలదన్నారు. పంచాయతీ నిధులను తమ తమ గ్రామాల అభివృద్ధికి ప్రజలు వినియోగించుకోవాలనీ, సమష్టి పనుల పట్ల వారు శ్రద్ధవహించాలనీ శ్రీ చంద్రమౌళిగారు ఉద్బోధించారు.

శ్రీ పాలడుగు రామకృష్ణయ్యగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

పీటావారిపాలెంలో అగ్నిప్రమాదం

రేపల్లె, ఫిబ్రవరి 16:— ధూళిపూడి సివారు పీటావారిపాలెంలో మొన్న 30 పూరిండ్లు పరశురామ పీతి అయినవి. ఇందువల్ల అయిదారు వేల వరకు ఆస్తినష్టమైవుంటుందని తెలుస్తున్నది.

రేడియో

(ఫిబ్రవరి 24, బుధవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ॥ 6.55 స్వాగతం; 7.0 (తె. వా); 7.15 మద్రాసు విపలె; 7.30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు — (ఆం. పాఠము); డాక్టర్ వో. ఎస్. శర్మ తయారుచేస్తున్నవి: కంజిరలు, తిరునాళ్ల (ప్రసంగం పి. మల్లికార్జునరావు) పాఠశాల దినచర్య; 1.0 మద్రాసు విపలె, 1.30 మద్రాసు ఎ వలె; 1.40 (హిం. తె. వా); 2.0 మద్రాసు బి వలె. 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల సమావేశం: సదస్సంవ సౌకర్యములు లేనిది పాఠశాల కానేకాదు చర్చ నిర్వహణ: డి. వి. శ్యామలరావు (హిం. పా.); 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రఖ్యాతి రాజవంశీయులు: పల్లవులు—సామెతలు, కథలు, ఆకలి ఆగ్రహమంత, గొంతుక నూరి దెయ్యమంత ప్రసంగం, వి. లక్ష్మీనారాయణ సంగీతపాఠం; సా॥ 5.30 డి. సూర్యప్రభ (వ; 6.0 సంగీతశిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 (వి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం కోలుకోలు జానపదగీతం విశేషాలేమిటి? చేపలలో వింతలు (ప్రసంగం కె. ఎస్. స్వామి) ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం-సితపజ్ఞ గీతపారాయణం చిలుకూరి రామశాస్త్రి; 7.30 (వి); 8.0 విజానికాలు వినోద కార్యక్రమం రచన: 'ప్రయాగ' 8.30 (ఢిల్లీ నుండి రిలే; 8.50 డి. సూర్యప్రభ (వ); 9.0 (ఆం. వా); 9.15 ప్రసార సమాప్తి.

మద్రాసు ఏ: 211.3 మీటర్లలో ఉ॥ 6.55 స్వాగతం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 కాళహస్తి వీరయ్య (వి); 8.0 ఆం. వా; మ॥ 1.0 మహిళామండలి 1.30 (వి); 1.40 (హిం. వా); 1.50 (వి); 4.30 (వి); సా॥ 5.30 ఎ. లక్ష్మీనరసు: సితార్; 6.0 (ఆం. వా) — స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు ఆం; 6.15 సి. ఎస్. రాజం; 7.0 (స్థా. వి); 7.30 జంత్రసమ్మేళనం; 8.0 పరూగ్ ఎ. సుందరం అయ్యర్ (వ); 8.30 ఢిల్లీ నుండి రిలే; 9.0 (ఆం. వా); 9.15 తాళ వాద్యకచేరీ పాలఘాట్ టి. ఎస్. మణి అయ్యర్ (మృ) పళని సుబ్రహ్మణ్య పిళ్లై కంజిరా, టి. ఎస్. విల్వాద్రి అయ్యర్ ఘటం, టి. ఎస్. స్వామినాథపిళ్ళై వేణువు పల్లవి; 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ॥ 7.0 (తె. వా); 7.15 వాతావరణ సూచన; (వి; మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (వి); 1.30 (ఆం. వా); 1.40 (వి); 1.50 (తె. వా); 2.0

(మిగతా 6 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

నిలయవిద్వాంసులు గో; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (వి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 మద్రాసు ఎ వలె; 7.45 విజయవాడవలె; 8.0 విజయవాడనుండి రిలే, 8.30 నైకం సరస్వతి (గా); 10.0 (స్థా. వి); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (వి); 7.0 (తె. వా); 7.15 శాస్త్రీయ సంగీతం; 7.45 సావానా చటోపాధ్యాయ; 8.0 ఆం. హిం. వా; 8.30 (వి); 8.45 సావానా చటోపాధ్యాయ గీ; మ॥ 12.30 (వి); 1.0 (వి); 1.10 (వి; 1.50 తె. వా; సా॥ 5.30 ఎస్. రాధా కుమారి, ఎస్. పద్మ (గా); 6.0 'సాహితీ' 'హవ్యలహరి' సంస్కృతి నాటికనుండి. రచన: 'కళా తపస్వి' 6.30 (వి); 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గ్రామసీమ-గీతావళి: టి. సోమసుందరం మల్లవరపు విశ్వేశ్వరరావు రచనలు; 7.0 (తె. వా); 7.15 గ్రామసీమ-ఇండ్లదగ్గర బేరసారాలు రూపకము రచన: సింగరాజు లింగమూర్తి విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 ఖాయాగాన్. ఖ. 8.30 ఢిల్లీనుండి రిలే; 8.50 సావానా చటోపాధ్యాయ: గీత్; 9.0 ఆం. ఉ. వా); 9.30 శాస్త్రీయ సంగీతం; 10.30 ప్రసార సమాప్తి.

Alembic

డైకోడిన్ సెర్ప్ వసాకా

• నమ్మకమైన దగ్గు మందు

హెచ్చరిక

పేరొందిన యీ రకముల కుట్టుదారములకు కొందరు అధికారము పొందని వారు ఆర్డర్లను బుకింగు చేయుట అడ్వాన్సు మొత్తములను వసూలు చేయుచున్నట్లు మాకు తెలియవచ్చినది. ఇకముందు ప్రజలు అట్టివారి యెడల జాగ్రత్తగా నుండుటకుగాను, దిగువ వరములు మాత్రమే మా సూత్రకు, కుట్టుదారములకు మా ప్రతినిధులని ప్రకటించుచున్నాము.

బొంబాయి-4:	మెసర్సు నహార్‌చంద్ లాలూచంద్ లి. కాంతిలాల్ హౌస్, 14, న్యూ క్వీన్సు రోడ్డు; మెసర్సు హిమతలాల్ లక్ష్మీచంద్ లి. కాంతిలాల్ హౌస్, 14, న్యూ క్వీన్సు రోడ్డు.
ఢిల్లీ:	మెసర్సు నహార్‌చంద్ లాలూచంద్ లి. సాదర్ బజార్
అమృతసర్:	మెసర్సు నహార్‌చంద్ లాలూచంద్ లి. 275, కట్రా మెహర్ సింగ్
కలకత్తా:	మెసర్సు నహార్‌చంద్ లాలూచంద్ లి. 7, స్వాలో లేన్
బెంగుళూరు సిటీ:	మెసర్సు హిమతలాల్ లక్ష్మీచంద్ అండ్ కో 85, మమల్ పేట
మద్రాసు3:	మెసర్సు నహార్‌చంద్ లాలూచంద్ లి. 99, నైనియప్పనాయక్ వీధి, పార్కుటౌన్



KOHINOOR MILLS CO., LTD.

కోహినూర్ మిల్సు కంపెనీ లి. ఏజంట్లు: కిల్లిక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
థోర్ యారన్ సెల్లింగ్ ఏజంట్లు: నహార్‌చంద్ లాలూచంద్ లిమిటెడ్

క్రీడాలోకం

చెన్నపురిలో ఆంధ్ర ఫుట్‌బాల్ జట్టు విజయం

విన్నరాజధాని పోటీలలో క్వార్టర్ ఫైనలుకు రాక

మద్రాసు, ఫిబ్రవరి 22—ఆంధ్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్టు "ఆంధ్ర ఎలెవన్" విన్న యిక్కడ తొలిసారి విన్నరాజధాని ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటూ నేతాజీ స్పోర్ట్సు క్లబ్బు సునాయాసంగా 4-1 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనలుకు వచ్చింది.

నిన్నటి ఆటలో ఆంధ్ర జట్టు పోటీలో విమ్మ్యా సోర్ట్సు క్లబ్బు చెంగల్పట్టు టూరిస్టు క్లబ్బును 3-0 గోలులతో విజయం పొందింది క్వార్టర్ ఫైనలుకు వచ్చింది. ఆంధ్ర విమ్మ్యాలను క్వార్టర్ ఫైనలు పోటీ నేటి సాయంకాలం జరుగుతుంది.

నిన్న జరిగిన రెండు పోటీల లోను ఆంధ్ర విమ్మ్యాలదే పైచెయ్యిగా వుంది. ఆట ప్రారంభంలో మొదట విమ్మ్యా వారే గోలు చేశారు. ఆంధ్ర ఆటగాండ్రు వెన్వెంటనే స్థైర్యం చేసుకొని ఇంటర్వెల్ సమయానికే మూడు గోలులు చేశారు. తర్వాత రెండో భాగంలో ఇంకో గోలు చేసి మొత్తం 4-1 గోలులతో ఘన విజయం సంపాదించారు.

ఆంధ్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ చిహ్నం

ఆంధ్ర జట్టు ఫార్వర్డ్లు మంచి కాంబినేషన్, పాసింగ్‌లో వేగం ప్రదర్శించారు. ఇన్‌సైడ్ రైట్ శేషగిరిరావు ఇన్‌సైడ్ లెఫ్ట్ రామారావు చక్కటి పంథాతో ఆడి ఇతర ఫార్వర్డ్లకు తెలివిగా బంతి అందిస్తూ తమ జట్టు విజయానికి ప్రధాన కారకులైనారు. స్టేట్ ఎక్స్‌ప్రెస్ శ్రీ శాపిరాజుగారు సకాలంలో బంతి పుచ్చుకొంటూ మొదటి మూడుగోల్సు కొట్టారు. ఆంధ్ర డిఫెన్సుకూడా ప్రశంసనీయంగా వుందని చెప్పవచ్చు. రెండవ భాగంలో గోలు చేసింది శ్రీ శేషగిరిరావు గారు.

తక్కెళ్ళపాడులో ఆటల పోటీలు

యువజన సంఘం కృషి

గుంటూరు, ఫిబ్రవరి 22—తక్కెళ్ళపాడులో మార్చి 31 నుంచి ఏప్రిల్ వారం రోజులపాటు గుంటూరు జిల్లా యువజన సమ్మేళనానికి ఆటల పోటీలు జరుపనున్నట్లు కన్వీనర్ శ్రీ మోపర్తి శివరామకృష్ణయ్య గారు ప్రకటిస్తున్నారు.

చెడుగుడు, ఆటయలు, లాంగ్ జంప్, 220 గజముల పరుగు, హైస్కిప్పింగులలో పోటీలు వుంటాయి.

పోటీలలో పాల్గొనదలచినవారు మార్చి 15 లోగా క్రింది చిరునామాకు గుదులుతో సహా దరఖాస్తులు పంపవలెను:— "శ్రీ మోపర్తి శివరామకృష్ణయ్య, కన్వీనర్, తక్కెళ్ళపాడు పోస్టు, వయా గుంటూరు."

కేసరి హైస్కూలు ఆటల పోటీలు

శ్రీ కె. ప్రభాకర్‌కు ఛాంపియన్‌షిప్

మద్రాసు, ఫిబ్రవరి 23—స్థానిక కేసరి హైస్కూలు (త్యాగరాయనగర్) వార్షిక క్రీడోత్సవం 18, 19 తేదీలలో నాయుడు హాలులోని ఓపెన్ గ్రౌండ్లో జరిగింది. మద్రాసు [illegible] విద్యాశాఖాధికారి జనాబ్ యమ్. బి. సుబ్రహ్మణ్యన్ పర్యవేక్షణలో ప్రారంభోత్సవం జరిగాయి.

బాలుర ఆటగాళ్ళలో క్రింది వేర్వేరు వారు ఛాంపియన్‌షిప్ సంపాదించారు.

బాలురు: సీనియర్స్—శ్రీ కె. ప్రభాకర్ (సిక్స్త్ ఫారమ్-బి); ఇంటర్మీడియట్—శ్రీ పి. వెంకట సుబ్బారావు (సిక్స్త్ ఫారమ్ ఏ); జూనియర్స్—ఎ. బలరాము (ఫోర్త్ ఫారమ్-సి); సబ్ జూనియర్స్—బి. రాజేంద్రరావు (ఫస్ట్ ఫారమ్-బి).

బాలికలు: సీనియర్స్ 100 మీటర్ల పరుగు—కుమారి యశోదర (సిక్స్త్ ఫారమ్ ఏ); జూనియర్స్—75 మీటర్ల పరుగు—కుమారి ఏ. ఆర్. [illegible]; సబ్ జూనియర్స్ 50 మీటర్ల పరుగు—కుమారి విజయలక్ష్మి.

ఫూర్తిగా (హన్సరు) విద్యార్థులకు 4×100 మీటర్ల రిలే పరుగు—గెలుపొందినవారు ఫూర్తి విద్యార్థినులు. వరి కెప్టెను (శీ జి సుందరి దొరస్వామి, రిజర్వు కెప్టెను శ్రీ టి. ముకుందరావు (సిక్స్త్ ఫారమ్ బి.)

ఇతర వార్తలు

బొంబాయిలో జరిగిన పాల్గొన్న క్రికెట్ టెస్టు[illegible] 20 ఉదయం [illegible]

(మిగిలిన 5 వ కాలంలో)

ఢిల్లీ కుస్తీ పోటీలకు ఆంధ్ర పహిల్వానులు

ముగ్గురి ఎన్నిక

గుంటూరు, ఫిబ్రవరి 19—ఆంధ్రరాష్ట్ర ఏమెచ్యూర్ రెజిలింగ్ అసోసియేషన్ కార్యవర్గం 17 వ తేదీన శ్రీ వెంకట హరిరావు గారి అధ్యక్షతన యిక్కడ సమావేశమై ఈ సంవత్సరం మార్చి 4 వ తేదీన ఢిల్లీలో జరుగబోయే అఖిల భారత కుస్తీ పోటీలకు ఈ క్రిందివారిని పంపుటకు తీర్మానించింది:—

(1) ఆర్. మునుస్వామి, తెనాలి (2) జి. సెల్వపతిస్వామి, (3) వి. హిమ సుందరరాఘవరాజు, బాపట్ల.

ఈ జట్టును శ్రీ ఎమ్. శ్రీహరిరావు గారిని మేనేజరుగా పంపుటకు నిశ్చయించారు.

గుడ్లవల్లేరులో విద్యార్థులకు ఆటలపోటీలు

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 14—శ్రీ ఈశ్వరి రాజా చంద్రరావు మెమోరియల్ హైస్కూలు వార్షిక ఆటలపోటీలు నేటి సాయంత్రం ముగింపబడినవి. 13 వ తేదీ ఉదయం యివి ప్రారంభింపబడినవి. నేటి సాయంకాలం జరిగిన బహుమాన సభకు బందరు హిందూ కాలేజి లెక్చరర్ శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి గారు అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు తమ ఉపన్యాసంలో యిలా పేర్కొన్నారు:

"ఆటల విషయంలో జాతీయ క్రీడలకు తగిన స్థానం ముఖ్యమని నా విశ్వాసం. ఆసనములు, సూర్య నమస్కారములు మున్నగు జాతీయ వ్యాయామములు మిక్కిలి అవసరం. వాని యోగ్యతలను గురించి నేటివారికి నమ్మకం వుండకపోవచ్చు. కాని అవి ఆరోగ్య సాధనముల్లో దేహ పటుత్వము సంపాదించుటకు నిర్వివాదాంశం."

తరువాత అంగలూరు గవర్నమెంటు గర్ల్సు హైస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కే. యస్. ఈశ్వరిగారు బాలబాలికల క్రీడలు, వ్యాయామయుక్తులను గురించి ముచ్చటించారు. గెలుపొందిన బాలబాలికలకు సర్టిఫికెట్లు, బహుమతులు శ్రీమతి ఈశ్వరిగారిచే సమర్పించబడినవి.

గుడ్లవల్లేరు హైస్కూలు హెడ్మాస్టర్ విద్వాన్ చాపరాల సత్యనారాయణరావు గారు వందన సమర్పణ గావించుటతో సభ జయ ప్రదంగా ముగింపబడింది.

వివిధ పోటీలలో గెలుపొందినవారి పేర్లివి:—

హోల్ వాలు: ఆర్. లక్ష్మయ్య; హైజంప్: జి. యస్. ఆర్. పరమేశ్వరరావు; 110 మీటర్స్ హర్డిల్సు: ఆర్. లక్ష్మయ్య; లాంగ్ జంప్: ఆర్. లక్ష్మయ్య; షాట్ పుట్: ఆర్. లక్ష్మీనారాయణ; డిస్కస్ త్రో: ఆర్. లక్ష్మీనారాయణ; జావెలిన్ త్రో: యం. నాగేశ్వరరావు; 100 మీటర్ల పరుగు: ఆర్. లక్ష్మయ్య; 200 మీటర్ల లక్ష్మీనారాయణ; అన్నిటిలు పరుగు ఆర్. లక్ష్మీనారాయణ.

జూనియర్స్: హైజంప్: యు శేషగిరిరావు; లాంగ్ జంప్: బి. రామమోహనరావు; 100 మీటర్ల పరుగు: జె. జనార్దనరావు; షాట్ పుట్: బి. జె. వర్మ; 1/4 మైలు రేసు: బి. రామమోహనరావు.

సబ్-జూనియర్స్: 75 మీటర్ల పరుగు: జి. కృష్ణమోహనరావు; హైజంపు పికింగ్: బి. రామమోహనరావు; 50 మీటర్లు పాక్ రేసు: యం. వాసుదేవరావు; మ్యూజికల్ ఛైర్స్: జి. కృష్ణమోహనరావు.

బాలికలు సీనియర్స్: 75 మీటర్ల పరుగు: ఎ. యస్. రంగనాయకమ్మ; ఫ్లవర్ పికింగ్: ఎ. యస్. రంగనాయకమ్మ; స్లో సైకిల్ రేసు: జి. లలితకుమారి; మ్యూజికల్ ఛైర్స్: ఎ. యస్. రంగనాయకమ్మ.

బాలికలు జూనియర్స్: 50 మీటర్ల పరుగు: పి. మరియమ్మ; ఫ్లవర్ పికింగ్: పి. మరియమ్మ; స్లో సైకిల్ రేసు: వి. మరియమ్మ; రోప్ స్కిప్పింగ్: వి. హేమ, సన్నకుమారి; మ్యూజికల్ ఛైర్స్: పి. జె. లక్ష్మి.

పచ్చయప్ప కళాశాలలో వ్యాయామ క్రీడల పోటీలు

మద్రాసు, ఫిబ్రవరి 19—శనివారం జరిగిన పచ్చయప్ప కళాశాల వ్యాయామ క్రీడల పోటీలలో యీ క్రిందివారు గెలుపొందారు. కార్పొరేషన్ కమిషనర్ శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యన్ గారు విజయులకు బహుమతులు పంచిపెట్టారు.

ఫలితముల వివరాలు:

100 మీటర్ల పరుగు: పి. శంకరన్, జి. శ్రీనివాసన్; 200 మీటర్ల పరుగు: కె. శివప్రకాశం; 400 మీటర్ల పరుగు: కె. శివప్రకాశం; హైజంపు: పి. శంకరన్, లాంగ్ జంపు: పి. శంకరన్; 1500 మీటర్ల పరుగు: ఇ. నటరాజన్; 800 మీటర్ల పరుగు: ఇ. నటరాజన్; 110 మీటర్ల హర్డిల్సు: పి. టి. కోటీశ్వరన్; 400 మీటర్ల హర్డిల్సు: పి. టి. కోటీశ్వరన్; హ్యామర్ త్రో: ధర్మలింగం; జావెలిన్ త్రో: జెకుమరన్; డిస్కస్ త్రో: వి. శంకరన్; షాట్ పుట్: వి. జయకృష్ణ; సైకిలు రేసు: రెండు మైళ్ళు: కె. రాజనాయుడు; (స్త్రీలు) 75 మీటర్ల పరుగు: లలితా నాయర్; (2) తిలకం[illegible].

మద్రాసు, ఫిబ్రవరి 22—"ప్రెసిడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా" ఎలెవన్ జట్టు కెప్టెన్ యమ్. ఎస్. [illegible] గారు కెప్టెన్‌గా ఉంటారు [illegible] నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

స్టేట్స్ కౌన్సిల్‌కు కాంగ్రెస్ అభ్యర్థులు

—కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21.—స్టేట్స్ కౌన్సిల్ సభ్యత్వం నుంచి రిటైరౌతున్న ఇండియా మంత్రులు ముగ్గురికి తిరిగి సదరు కౌన్సిల్ సభ్యత్వాన్ని సమకూర్చడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది.

ఈ ముగ్గురు మంత్రులు వీరు: న్యాయశాఖా మంత్రి శ్రీ సి. సి. బిశ్వాస్, రవాణాశాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డి గారు.

డ్రాలెవ్ నిర్ణయం ప్రకారం రెండు సంవత్సరాల తర్వాత రిటైరౌతున్న స్టేట్స్ కౌన్సిల్ మూడో వంతు సభ్యులలో ఈ మంత్రులు ముగ్గురు కలరు.

వీరితో పాటు సభ్యత్వం రద్దవుతున్న ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీ మీనన్, డిప్యూటీ లేబర్ మంత్రి శ్రీ అబిద్ అలీ జఫర్భాయ్ గార్లనుకూడా తిరిగి నిలబెట్టడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిశ్చయించింది.

మద్రాసు మాజీ ముఖ్యమంత్రి, అనంతపట్నం రాజకీయవేత్త డాక్టర్ పి. సుబ్బరాయన్ కూడా కౌన్సిల్‌కు నిలబడుతున్నారు. మైసూరునుంచి శ్రీ హెచ్. సి. దాసప్ప, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ్ దాస్, మధ్యభారత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గోపీకృష్ణ విజయవర్గీయ గార్లు కూడా నిలబడుతున్నారు.

ఆంధ్రనుంచి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారి పేరు ఇక్కడే పార్లమెంటరీ బోర్డు నేడు ప్రకటించింది. ఈయన మొన్న మొన్ననే శ్రీ సంజీవరెడ్డి గారి స్థానంలో ఎన్నిక అయినారు.

ఆంధ్రనుంచి నాలుగు స్థానాలు ఖాళీ పడుతున్నాయి. ఆంధ్ర అసెంబ్లీలో కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ లేదు. కాంగ్రెసుకు ఒక స్థానం, కమ్యూనిస్టులకు ఒక స్థానం రాగలవు. తక్కిన రెండు స్థానాలు అసెంబ్లీలోని వివిధ పక్షాలమధ్య జరిగేల సంప్రదింపుల ఫలితాలపై ఆధారపడి వుంటాయి. ఈ విషయం, కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు రేపు 25 వ తేదీ సమావేశంలో మరోసారి ప్రకటించ వచ్చునులరు.

రాష్ట్రాలలోని లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌లో ఏర్పడే ఖాళీలకు కాంగ్రెస్ అభ్యర్థుల గురించి ఈ వచ్చే సమావేశంలోనే పార్లమెంటరీ బోర్డు పరిశీలించగలదట.

ఉత్తర ప్రదేశ్ నుంచి పి. ఎస్. పి. అభ్యర్థిగా ఆచార్య నరేంద్రదేవ్ నిలబడితే ఆయనను బలపరచడానికి కాంగ్రెస్ నిశ్చయించింది.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు రాష్ట్రాలవారిగా ఎంచుకొని ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో మద్రాసునుంచి శ్రీ కె. ఎస్. హెగ్డే, డాక్టర్ పి. సుబ్బరాయన్, హైదరాబాదునుంచి మిస్టర్ అక్బర్ అలీఖాన్, ఆంధ్రనుంచి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గలరు.

పార్లమెంటరీబోర్డు నేటి సమావేశంలో శ్రీ నెహ్రూ మౌలానా ఆజాద్, శ్రీ బల్వంతరాయ్ మెహతా, శ్రీ జగ్జీవన్ రామ్ గారలు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానం మీద శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ గార్లు హాజరైనారు.

బొంబాయి అసెంబ్లీ బడ్జెట్టు సమావేశాలు

గవర్నరు ప్రారంభోపన్యాసం

బొంబాయి, ఫిబ్రవరి 20—బొంబాయి శాసనసభల బడ్జెట్టు సమావేశాలు నేడు గవర్నరు శ్రీ గిరిజా శంకర్ బాజ్‌పాయ్ ప్రారంభోపన్యాసం చేస్తూ, బొంబాయి ప్రభుత్వం [illegible] నుండి [illegible] ఈ ఐదేళ్ల ప్రణాళికలోని కొన్ని పథకాలను తన ప్రభుత్వం [illegible] పంపించిందని ప్రకటించారు.

ఈ నూతన పథకాలలో పెద్ద నగరాలలో మురికి పేటల అభివృద్ధి, మురికి పేటల అభివృద్ధి, గ్రామంగారి [illegible] బావులనుంచి పంపుల ద్వారా [illegible] మంచినీటి సరఫరా మొదలగునవి కలవన్నారు కూడా.

ఎక్కువ మందికి పని చూపడానికిగాను ఇతర ఏవాదికంటె ఎక్కువ ఏర్పాట్లు జరిగినవని వివరించారు కూడా.

అదనంగా 4000 మంది స్త్రీలకు సాంఘిక ఉపాధ్యాయులను నియమించి వారు [illegible] పరిశీలన [illegible] 25 వంతులు ఎక్కువ [illegible] ఆయా వారి సహాయానికిగాను మొదటి [illegible] 22 లక్షల [illegible] మంజూరు చేసినట్లు.

రాష్ట్రంలో పంచాయితీ ప్రణాళిక ప్రకారం అమలు జరుగుతున్నదని [illegible] ఇంతేకాక ప్రభుత్వం నుంచి అదనంగా 4 కోట్ల 87 లక్షల అప్పు గావలసివుంటుందని ఆయన తెలియజేశారు [illegible] అన్నారు కూడా.

1953-54 సప్లిమెంటరీ డిమాండ్లు

1953-54 సప్లిమెంటరీ డిమాండులు 7,52,14,142 రూపాయలుగల [illegible] ఫైనాన్స్ మంత్రి [illegible] సభలో ప్రతిపాదించారు. [illegible]

కర్నూలు పట్టణం అభివృద్ధి

ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 21—ఆంధ్ర రాజధాని (అతిపక్షికా తిరిగింపుగా కర్నూలు పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా ఒక బోర్డును నెలకొల్పాలని, తగిన నిధులు చేకూర్చాలని, పట్టణాన్ని మున్సిపాలిటీగా తయారు చేయాలని కోరుతూ, పురప్రముఖులు కొందరు నేడు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారి వద్దకు రాయబారం వెళ్ళారు. వీరిలో రాజధాని కమిటీ కార్యదర్శి శ్రీ డి. వి. సుబ్బశాస్త్రి గారు, మాజీ మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ సలాంఖాన్ గారు, మండీ వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ ఇల్లూరి యల్లమ్మయ్య గారు, సహకార సంఘానికి చెందిన శ్రీ వి. గిద్దయ్య గార్లు వున్నారు.

ఆంధ్రరాజధానిగా వున్న కర్నూలు పట్టణానికి పనిమీద వచ్చి పోయేవారికి, పట్టణంలో శాశ్వతంగా నివసించేవారికి కూడా సర్వసౌకర్యాలు కలుగజేయడం చాలా అవసరమని, తగిన ఆర్థిక స్తోమతు లేని కారణాన గతి అశక్తాత్యంగా వున్న కొన్ని పురపాలక సంఘాలు అభివృద్ధి చేయలేకపోయాయని, కనుకనే సాధ్యమైనంత త్వరగా పట్టణాభివృద్ధికి ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.

మార్కాపురం చెరువుకు గుండ్లకమ్మ నీరు

కాల్వ త్రవ్వించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 21—కర్నూలు జిల్లా మార్కాపురంలోని వేములకోట చెరువుకు గుండ్లకమ్మ నదినుంచి సప్లయి కాల్వను వెంటనే త్రవ్వించాలని కోరుతూ, మార్కాపురం తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ జానకిరామ రెడ్డి గారి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నేడు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారిని కలుసుకున్నారు. కమిటీ కార్యదర్శి శ్రీ వి రమణయ్య, సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. రామయ్య గార్లు కూడా ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

సీను డిప్యూటీ ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండంలో గత అయిదు సంవత్సరాలుగా వేములకోట చెరువుకు తగినన్ని నీరుపుంచకపోవడం, ఈ చెరువుకింద పనయి చేస్తున్న కమకలవారు [illegible] నూతన బలం జాల్యం వచ్చి, కొండలి సురిహోయ గాయుప్తుం [illegible] ఆ [illegible] ఖయి [illegible] వివరించారు. అందువల్ల గుండ్లకమ్మనుంచి కాల్వను త్రవ్వించి, ఈ చెరువుకిందవున్న 500 ఎకరాల ఆయకట్టుకు పూర్తిగా నీటిని సప్లయి చేయించాలని, ఈ పనిలోనే పంటలు పండించుకోవడానికి అవుసరా ఈ పనిని పూర్తి చేయించాలని కోరారు కూడా.

నేపాల్ ప్రభుత్వానికి కాంగ్రెసు ప్రతిఘటన

ఖాట్మండూ, ఫిబ్రవరి 20—శ్రీ మాతృకా ప్రసాద్ కోయిరాలా నాయకత్వం నెలకొన్న నూతన మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరరాదని కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించారని కార్యదర్శి శ్రీ బసిష్ఠ కోయిరాలా పేర్కొన్నాడు తెలిపాడు.

"ఇప్పటి మంత్రివర్గం జాతి మన్నిప్తితో గాని, ప్రజాస్వామ్య [illegible] తోగాని నెలకొంలేదు. ఈ పరిస్థితిలో మంత్రివర్గంలో చేరడం కన్నా రాజుకు నతిపక్షంగా వుండడంవల్లనే దేశానికి ఎక్కువ సేవ చేయగల్గుతామని మా పార్టీ భావిస్తున్నారు." అని ఆయన అన్నారు.

పార్టీ యొక్క విధానాన్ని కార్యరూపంలో పెట్టడంలో నిష్ఠ యుంచగలదని ఆయన అన్నారు.

ఇంకొకసారి నేపాలీ కాంగ్రెస్ సంప్రదాయం అనుసరించి, ఈ "జాతీయ ప్రజాతంత్ర మంత్రివర్గం" [illegible] [illegible] అని ఆయన అన్నారు.

ఏప్రిల్ 26 వ తేదీన జనతాలో ప్రారంభం కానున్న ఆసియా రాజ్యాల మహాసభకు ఏర్పాట్లు చేస్తున్నవారికి అనేక సందేహాలు ఎదురైనవి. ఇందులో నేపాల్‌కు 600 మంది ప్రతినిధులను పంపగల నిర్ణయించారు.

[illegible] లో [illegible] ఆసియా [illegible] చేయగల [illegible]

గౌహతి యూనివర్సిటీ కొత్త భవనాలకు ప్రారంభోత్సవం

ప్రెసిడెంట్ ప్రసాద్

గౌహతి, ఫిబ్రవరి 21—ఇక్కడ నేడు ప్రెసిడెంట్ బాబూ రాజేంద్రప్రసాద్ గౌహతి యూనివర్సిటీ యొక్క నిర్మాణమైన కొత్త భవనాలకు ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రారంభోత్సవం చేస్తూ, ఈ ప్రాంతంలోని యువతీ యువకులు విజ్ఞాన పీఠాలలో ఒకటిగా అభివృద్ధి పొందగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

వివిధ మతాలవారు, భాషలవారు, ఆచార సంప్రదాయాలవారు కలిసిమెలసి సంచరించడానికి యూనివర్సిటీ కంటే అనువైన స్థల మింకొకటి వుండదని ఆయన అన్నారు.

కొన్ని యూనివర్సిటీలు యిటీవల విద్యా ప్రమాణాలను సవరించినవనే విమర్శనుపై డాక్టర్ ప్రసాద్ ప్రస్తావిస్తూ, అది నిజమైతే మాత్రం చాలా శోచనీయమని పేర్కొన్నారు.

సంస్కృతానికి కూడా పాఠ్యప్రణాళికలో స్థానముండాలని చెబుతూ, ఇప్పటి దేశభాషలన్నిటికీ అది తల్లివంటిదని ఆయన వివరించారు.

అంతర్జాతీయ భాషగా వినియోగించబడుతున్నది కనుక, 200 సంవత్సరాలుగా మనకు పరిచితమైనది కనుక ఇంగ్లీషు భాషా మనం నిర్లక్ష్యం చెయ్యరాదని ప్రెసిడెంట్ అన్నారు.

యూనివర్సిటీ ఛాన్సెలర్, అస్సాం గవర్నరు అయిన శ్రీ జైరాందాస్ దౌలత్‌రామ్ ఈ భవనాలకు ప్రారంభోత్సవం జరపవలసిందిగా ప్రెసిడెంట్‌ను ఆహ్వానిస్తూ, యువజనులలో సౌశీల్యాన్ని, ధర్మాభిరతిని పెంపొందించేవే నిజమైన విశ్వవిద్యాలయాలని పేర్కొన్నారు.

"అభ్యుదయ కృషిలో సహకరించండి"

గారో ప్రజలకు ప్రెసిడెంట్ విజ్ఞాపన

దాలూ, గారోహిల్స్, ఫిబ్రవరి 19—భారతానికి మహోజ్వల భవిత వ్యాప్తి సమకూర్చడానికి భారతప్రభుత్వం చేస్తున్న కృషికి సోదర ప్రజానీకంతో బాటు తోడ్పడవలసిందని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడు గారో ప్రజలను ఉద్బోధించారు.

గారో కొండల జిల్లా కాంగ్రెస్ సంఘం సమర్పించిన సన్మాన పత్రానికి జవాబు చెబుతూ, ఆదివాసి ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేయగలదో స్పష్టంగా తెలుసుకోవడం కోసమే తాను ఈ సారి అస్సాంలో పర్యటన చేస్తున్నానని కూడా ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

ఆదివాసుల సంస్కృతిని కాపాడడానికి, వారి శ్రేయస్సుకు సర్వతోభాల కృషి చేయడానికి భారత రాజ్యాంగంలో ప్రత్యేక సూత్రాలు పేర్కొనబడినవని, ప్రభుత్వం వాటిని పూర్తిగా అమలు జరుపగలదని అన్నారు. క్రమంగా గారో ప్రజల ఉపయోగార్థం ఆస్పత్రులు, పాఠశాలలు, రోడ్లు, రవాణా రహదారి సౌకర్యాలు కల్పించ బడుతున్నాయని, కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమంలో గారో కొండల ప్రజలు ఉత్సాహంతో పాల్గొంటున్నందుకు తనకు ఎంతో ఆనందం కలిగిందని ప్రెసిడెంట్ అన్నారు.

ప్రజల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ సంగంలోను కూడా సత్ఫలితాలను సాధించజాలదని అన్నారు. నిన్న రాత్రి ప్రెసిడెంట్ గారోకొండలజిల్లా కౌన్సిల్ సభ్యులను, అస్సాం అసెంబ్లీలో గారో కొండల నియోజకవర్గం సభ్యులను కలుసుకొని, అక్కడి ప్రజల అవసరాలను గురించి తెలుసుకున్నారు.

సాయంకాలం ప్రెసిడెంట్ గౌరవార్థం తేనీటి విందు జరిగింది. గారో జానపద నృత్యాలు ఏర్పాటు చేయబడ్డాయి.

శనివారం బొంబాయిలోని బ్రెబర్న్ స్టేడియంలో ప్రారంభమైన సెంట్రల్ జోన్ వారితో మొదటి ఇన్నింగ్సు [illegible] ఆదివారం వారు జరిగింది.

(1 వ కాలం తరువాయి)

మద్రాసు జట్లలను జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ సెమీ ఫైనల్ పోటీలో స్కోరులు యిలా వుంది:—

బొంబాయి—మొదటి ఇన్నింగ్సు: 504
మద్రాసు—మొదటి ఇన్నింగ్సు: 381
బొంబాయి—రెండవ ఇన్నింగ్సు (పోటు నాటం లాస్ వేళకు ఒక వికెట్టుకు 131.

ఇండోర్‌లో జరిగిన [illegible], తూర్పు పంజాబ్ లకు జరిగిన రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో హోల్కర్ 10 వికెట్లతో గెలుపు సాధించింది.

ఇంకొక నేషనల్ [illegible] ఆర్. కృష్ణస్వామి [illegible] [illegible]

[illegible]

హౌరా స్టేషన్‌లో తుపాకులతో పోరు

ఇద్దరు వృద్ధ వనితల మృత్యువాత

కలకత్తా, ఫిబ్రవరి 21—నేటి ఉదయం హౌరా స్టేషన్‌లో పోలీసులకు, బందిపోటు దొంగలకు మధ్య జరిగిన తుపాకీ పోరులో 25 నిమిషాలపాటు [illegible] గా పోరు జరిగింది. ఈ [illegible] ఇద్దరు ముసలి స్త్రీలు మరణించారు. అనేకులకు గాయాలు తగిలినవి.

గాయపడినవారిలో ఇద్దరు ఎక్సైజు పోలీసులు కూడా వున్నారు. ఒక రైల్వే పోర్టరు, ఇద్దరు ప్రయాణీకులకుకూడా తుపాకి గుండు దెబ్బలు తగిలినవి. బందిపోట్లు ఇద్దరూ గాయపడిన తరువాతగాని పోలీసులకు చిక్కలేదు. అలాగా వారు ఇష్టమొచ్చినట్లు తుపాకులు, స్టెన్ తుపాకులు కాలుస్తూ నానా గిల్లోలు కలిగించారు.

పంజాబ్ మెయిల్‌లో దిగివున్న ఇద్దరిని అనుమానించి ఎక్సైజు పోలీసులు అటకాయించగా అందులో ఒకడు వెంటనే ఒక రివాల్వరుతీసి ఎక్సైజు శాఖ బంట్రోతును గురిపెట్టి కాల్చాడు. అంతట జనం తొక్కిసలాట ప్రారంభించగా ఆ హడావిడిలో వారు పారిపోవడానికి యత్నించారు. కాని ఇంతలోనే పోలీసులు కబళించారు.

అంతట వారిరువురిలో ఒక బందిపోటు కాలుస్తూ టాక్సీలో ఎక్కి పారిపోవడానికి యత్నించారు. కాని ఈలోగా పోలీసులు కూడా వాళ్ళపై తుపాకులు ప్రయోగించగా ఒకడు పడిపోయివాడు. రెండవవాడు చేతిలో వున్న బాంబును విసిరివేసి అప్పుడు రెగిన బౌగ్‌చాటలో నక్కి మళ్ళీ పడిపోయిన స్నేహితుని వద్దకు వచ్చి, వాడి చేతిలోని రివాల్వరును కూడా లాక్కొని, అక్కడే వున్న కారు పక్కన దాక్కొని రెండు రివాల్వర్లను ఇష్టమొచ్చినట్లు కాల్పులు ప్రారంభించాడు. అప్పుడు ప్లాట్‌ఫారమ్‌మీద అన్నం తింటున్న ఇద్దరు ముసలమ్మలు అక్కడే మరణించారు. ఇంతలోనే మరి కొంతమంది పోలీసులు వచ్చి వానిపై తలపడగా పది నిమిషాలు అందరితోను పోరాడి, వెనుక్కి తిరిగి నదిలోనూ కాదు. ఆటుపిమ్మట పోలీసులు వాని వెంటబడి పట్టుకున్నారు.

దుండగీండ్రు తుపాకుల పెట్టెలో మూడు జతలు, కొన్ని తులాల బంగారం, వెయ్యి రూపాయల నగలు కొరింది వివిధ రకాల తుపాకుల బొమ్మలు గల కాగితాలు, రెండు దుంపనెయ్యి డబ్బాలు కూడా ఇందులో వున్నవి. ఈ పోలీసులు మొత్తం 100 చాయలు కాల్చారు.

ఈ బందిపోట్లు ఇద్దరు రాజస్థాన్‌లో జరిగిన అనేక కేసులలో సంబంధం కలవారని, ఇంతకాలంగా పోలీసుల కన్నుగ్రాని తిరుగుతున్నారని తెలిసింది.

మహాత్ముని జీవిత చరిత్ర

ప్యారీలాల్ రచన

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 19—మహాత్మాగాంధీ ప్రయివేటు కార్యదర్శిగా వున్న శ్రీ ప్యారీలాల్ ప్రచురింపదలచిన మహాత్ముని జీవిత చరిత్ర మొదటి భాగాన్ని నవజీవన్ ట్రస్టువారు త్వరలోనే ప్రచురింప నున్నారని మేనేజింగ్ ట్రస్టీ శ్రీ జీవన్‌జీ దేశాయ్ నేడు ప్రకటించారు.

సర్దార్. పటేల్ సూచనపై శ్రీ ప్యారీలాల్ ఈ గ్రంథ రచనకు పూనుకున్నారని, గాంధీజీ జీవిత చరిత్రలో తుది ఘట్టానికి సంబంధించిన విషయాలు ఈ మొదటి భాగంలో కలవని కూడా ఆయన వివరించారు.

మహాత్ముని జీవిత చరిత్ర ప్రమాణాన్ని నవజీవన్ వారు స్వయంగా పూనుకున్నారని, ఇందుకు సాలీనా పది వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, గత ఏడాది 37 పుస్తకాలు, 12 ఇంగ్లీషులోను 8 హిందీలోనూ, ఒకటి మరాఠీలోను, 16 గుజరాతీలోను ప్రచురించారని కూడా వివరించారు.

శనివారంనాడు పిప్పూలాలోని కపుర్వలా నియోజకవర్గంలో పోలింగ్ జరుగగా పిప్సూ జాయింట్ సలహాదారు బి ఆర్. టాండన్ 26 పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించి వచ్చారు.

ప్రాన్సు కోనుగోలులో నూతన విధానం

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన

చండీఘర్, ఫిబ్రవరి 21—రాష్ట్ర ప్రభుత్వాలు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన స్టోర్సు అర్డర్లు ఇచ్చే పద్ధతిని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు రాష్ట్రప్రభుత్వాల చీఫ్ సెక్రటరీలకు, చీఫ్ కమిషనర్లకు తెలియజేయబడిందని ఇక్కడ అధికారరీత్యా తెలుపబడింది.

సప్లయి శాఖ డైరెక్టర్ జనరల్ ద్వారా రాని ఇండెంట్ల విషయమై ఆలోచించవద్దని లండన్‌లోని ఇండియన్ స్టోర్సు డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు, వాషింగ్టన్‌లోని ఇండియా సప్లై మిషన్‌కు, విదేశాలలోని ఇతర సంస్థలకు ఆదేశమివ్వబడిందని తెలుస్తున్నది.

స్వదేశ పరిశ్రమలను ప్రోత్సహించడం నిమిత్తం దేశీయ వస్తువులనే సాధ్యమైనంత ఎక్కువగా వాడడం భారత ప్రభుత్వ విధానమని, భారత దేశంలో ఇంజనీరింగ్ పరిశ్రమ శక్తి సామర్థ్యాలు ఉపయోగం లేక మూలుగుతున్నవనే విశ్వాసముండడం కారణంగా ఈ విధానానికి ప్రాముఖ్యం నేడు హెచ్చిందని తెలుపబడుతున్నది.

ఈ విధానంవల్ల అవసరం గాకలిగే ప్రయోజనం విదేశీ మారకాన్ని పొదుపు చేయడం. దేశ, విదేశాలలో అవసరమైన సరకులు కొనడంలో అనుభవంగల సప్లైస్, డిస్పోజల్స్ డైరెక్టర్ జనరల్‌కు రాష్ట్రాలు కోరే వస్తువులు దేశంలో కొనుకతారూ, మరెక్కడయినాసరే తెప్పించాలా, అనే విషయం తెలుస్తుందని ఆశ. కనుక, రాష్ట్ర ప్రభుత్వాలు విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసిన వస్తువులన్నీ కేంద్రప్రభుత్వం కొనుగోలు సంస్థ పరిశీలనకు వెళ్ళాలని కేంద్రప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. వస్తువుల దిగుమతుల విషయంలో ఈ కేంద్ర సంస్థతో రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించగలవని భారత ప్రభుత్వం ఆశిస్తున్నది.

ప్రసూతి శిశుపోషణ కేంద్రాలు

రాష్ట్రాలకు కేంద్రం ప్రణాళిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—ప్రసూతి, శిశుసంరక్షణ కేంద్రాలను దేశమంతా, ముఖ్యంగా గ్రామసీమలలో విస్తరింపజేయడానికి ఒక ప్రణాళికను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించింది. దీనిపై కొన్ని వివరాలను రాష్ట్రాలు మార్చి 25 వ తేదీలోగా కేంద్రానికి పంపవలసివున్నది.

ఈ ప్రణాళికకు వచ్చే రెండు సంవత్సరాలలోను 50 లక్షల రూపాయలను కేంద్రం ఇవ్వగలదట.

ఈ ప్రణాళిక ప్రకారం స్థాపించబడే ఒకొక్క కేంద్రం 60,000 మంది ప్రజలకు సేవచేసే పరిస్థితిలో వుండగలదని భావించబడుతున్నది. ఒకొక్క కేంద్రంలో ఒకొక్క హెల్తు విజిటరు (స్త్రీ), నలుగురు మంత్రసానులు వుంటారు. మంత్రసానులు కొన్ని గ్రామాలకొక్కరుగా వుంటారు. ముఖ్య కేంద్రం డాక్టరు, హెల్తు విజిటరు పనిని అజమాయిషీ చేస్తుంటారు.

హెల్తుసర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ప్రసూతి, శిశుపోషణ శాఖ నొకదాన్ని ఏర్పాటు చెయ్యాలని, దానిక్రింద మంత్రసానులకు శిక్షణనివ్వాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది.

ఈ కేంద్రాల స్థాపనవిషయంలో పరికరాలు మొదలైన వాటి కయ్యే ఖర్చులు కేంద్రం భరిస్తుంది. వసతి మొదలైన విషయాలలో ఖర్చు రాష్ట్రాలు భరించాలి.

ప్రభుత్వోద్యోగులకు హౌసు ఇన్స్యూరెన్స్

చండీఘర్, ఫిబ్రవరి 21—ప్రభుత్వోద్యోగులకు, ప్రభుత్వ సహాయం రక్షణగల సంస్థల ఉద్యోగులకు హౌసు ఇన్స్యూరెన్స్ సౌకర్యాలను కలిగించాలన్న సూత్రాన్ని వర్తింపచేయడానికి కేంద్ర ప్రభుత్వం సూచించింది. దీనికి మార్గాలలోను, ప్రభుత్వానికి లోను గానడానికి అవకాశం కలిగివున్న ఇతర సంస్థలలోను వున్నవారికి అనవసర ప్రీమియం చెల్లించే ఉపయోగం చేసే విషయం కూడా ప్రభుత్వాలోచనలో గలదు.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 22—

అమ్మకం పద్ధ	రు.	అ.	పై.
నవరం వెల్లింధర	53	0	0
పాల్గా బంగారం	86	2	0
మూపా బంగారం	86	8	0
వెండి వందతులాలు	166	0	0
వెండి తులం 1-1	1	11	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు	155	160-8-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎస్. ఎస్. ఎ. రెడీ 310		311-0-0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా (బేంక్)		33-0-9
అశోకన్ (బేంక్)		33-8-9
ఎవరస్ (బేంక్)		33-8-9
ఆముదం 500 తిరుపత్తూరు		240-0-0
సేలమ్ లోటస్, స్వాన్ (బేంక్ (37½ పౌనుల, దస్తాలో సహా		21-0-9
పంచదార 12 అండర్		
(బ్రిటిష్ రిఫైండ్) సుగర్		86-0-9
జర్మన్ బీట్ సుగర్ (223 పౌనుల బస్తా)		85-0-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 22—

అమ్మకం పద్ధ		రు. అ. పై.
పాల్గా బంగారం రెడీ	....	87 3 0
వెండి 100 తులం	....	164 6 0
నవరసు	....	57 8-0

అకోలా మార్కెట్

అకోలా, ఫిబ్రవరి 22—వేరుసెనగపప్పు రెడీ 160-0-0, ఫిబ్రవరి రు. 157-0-0; మార్చి 160-0-0 వేరుసెనగనూనె రెడీ రు. 14-9-6 ఫిబ్రవరి రు. 14-9-6; మార్చి 14-13-6 ఏప్రిల్ 14-11-0; వేరుసెనగపిండి రెడీ రు. 205: మార్చి 212 ఏప్రిల్ 216 [illegible] వేరుసెనగకాయ 6-9-0, [illegible] 6-7-0.

1954 ఫిబ్రవరి 23, మంగళవారం
విజయనామ సంవత్సర
మాఘ బహుళ పంచమి
పంచమి ఉ॥ 8-3 గంటలవరకు
స్వాతి రా॥ 2-33 గంటలవరకు
శేష వర్జ్యం: ఉ॥ 8-8 గంటలవరకు

మాతా తిల డామ్‌కు కేంద్రం అప్పు

కోటి రూపాయలు యు. పి. కివ్వగలదట

లక్నో, ఫిబ్రవరి 21—9 కోట్ల రూపాయల ఖర్చుతో యు. పి. ప్రభుత్వం నిర్మించనున్న మాతా తిల డామ్ ప్రాజెక్టుకు గాను ఒక కోటి రూపాయలను ఈ రాష్ట్ర ప్రదేశ్‌కు అప్పుగా ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ ప్రాజెక్టును అమ్యకూటమిమ పూర్తిగా యు. పి. ప్రభుత్వమే భరిస్తుంది. ఇందు మూలంగా వింధ్యప్రదేశ్, మధ్యభారత్ లలో కూడా కొన్ని ప్రాంతాలు లాభం పొందగలవు. ఆ ప్రాంతాలలో [illegible] లేట్లు వసూలు చేయాలని నిర్ణయించారు.

బెత్వానదిపై కొంత మధ్యభారత్‌కు చెందిన భూభాగంలోను, మరికొంత ఉత్తర ప్రదేశ్‌కు చెందిన భూభాగంలోను ఈ ప్రాజెక్టు నిర్మించబడుతుంది.

వైద్యులపై రోగి దౌర్జన్యం

మద్రాసు, ఫిబ్రవరి 20—మద్రాసులోని ఒక ఆసుపత్రిలో నిన్న ఒక రోగి ముగ్గురు డాక్టర్లను రోడ్డుమీదకు తెచ్చి కత్తితో పొడిచినట్లు తెలిసింది.

ఈ రోగి ఫిబ్రవరి 17 వ తేదీన చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చబడ్డాడు. నిన్న మధ్యాహ్నం ఇచ్చేసరికి అతగాడు. తా ఆసుపత్రివారు వేడి పాలు ఇవ్వాలని అప్పుడు ఈ రోగి వచ్చి ప్రతి డాక్టరునూ తన కోరిక మన్నించబడలేదని ఫిర్యాదు చేశాడట.

అయితే డాక్టర్లు కూడా తన కోరికను పట్టించుకోవడంవల్ల వారు తన వార్డుకు వచ్చినప్పుడు తాను దాచుకొన్న కత్తితో పొడిచాడని రోగి పోలీసులకు చెప్పాడు. ఆయితే పోలీసులు అతనిని అరెస్టుచేసి కేసు దర్యాప్తు చేశారు.

లయన్ డీసెల్

యింజన్, 8/10 హార్సు పవరు





హారిజంటల్ టైపు * సింగిల్ సైలీడర్ *
నాలుగు స్ట్రోక్ * సాలిడ్ యింజెక్షన్ *
1500/1750 R.P.M.
శక్తి సరఫరాకు: ఫ్లైవీల్ పూర్తి పరిభ్రమణములో లేక క్రయిస్ షాఫ్టు నగము వేగములో నిచ్చును.

హిందూస్థాన్ మోటార్ కార్పొరేషన్ లిమిటెడ్

8 రాయల్ ఎక్చేంజ్ ప్లేస్ కలకత్తా. ఫ్యాక్టరీ: ఉత్తరపారా

ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు: కిసాన్ ఇంజనీరింగ్ కంపెనీ, ఏలూరు.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
★ ★ ★ ★
సంపుటి: 17 సంచిక: 47
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: బుధవారం
24-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807808

రాయబారిపై నిర్బంధం

బొంబాయి, ఫిబ్రవరి 23 — పదని నుంచి విరమిస్తున్న ఆఫ్ఘనిస్థాన్‌లో ఇండియా రాయబారి నవాబ్ అలీయావర్ జంగ్ బహదూర్ నిన్న విమానంలో లండన్ నుండి ఇక్కడికి తిరిగి రాగానే, ఆయను "యెల్లో ఫీవర్" ప్రాంతాలలో తిరిగి టీకాలు లేకుండా వచ్చారనే కారణంతో శాంతాక్రజ్ విమానాశ్రయంలో ఆరోగ్యశాఖా అధికారులు క్వారంటైన్‌లో వుంచారు. సర్దార్ పణిక్కర్ స్థానంలో ఈజిప్టులో ఇండియా రాయబారిగా నియమించబడిన ఈయన ఈ నెల 17 వ తేదీన బ్రాజ్‌విల్ వదలి రెండు కోట్ల "యెల్లో ఫీవర్" ప్రాంతాల మీదుగా ఇక్కడ చేరారు.

మద్యనిషేధం తొలగింపు రాజ్యాంగ విరుద్ధం కాగలదట

ఆంధ్ర కాంగ్రెసు నాయకులకు ఢిల్లీ న్యాయశాస్త్రజ్ఞుల సలహా

జిల్లాబోర్డులలో స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన

—అసెంబ్లీలో ప్రతిపక్షసభ్యుల విమర్శ

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 22—

ఆంధ్రప్రభుత్వం జిల్లాబోర్డులను రద్దు చేయాలన్న నిర్ణయం చేసిన తరువాత కూడా జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగించాలన్న బిల్లును ప్రతిపాదించడం సమంజసంగా లేదని పలువురు సభ్యులు నేడు ఆ బిల్లుపై జరిగిన చర్చలో విమర్శించారు.

ఈ బిలును సెలక్టు కమిటీ పరిశీలనకు పంపించాలన్న సవరణను స్పీకరు త్రోసివేశారు.

జిల్లా బోర్డులకు ఎన్నికలు జరపకపోవడాన్ని బట్టి జిల్లా బోర్డులను రద్దుచేయాలని నిర్ణయించడాన్ని బట్టి ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి జంకి, అధికారుల రాజ్యాన్ని చెలాయింపజేస్తున్నదనే విమర్శలు కూడా జరిగినవి. జిల్లా బోర్డులను ఉంచి, జిల్లా కలక్టరు ఆఫీసులను రద్దు చేయాలన్న సూచనలు కూడా జరిగినవి.

[బిల్లుపై చర్చను అందినంతవరకు 'ఆంధ్రప్రభ' నిన్ననే ప్రకటించింది. మిలిగిన వివరాలను నేడు ప్రచురిస్తున్నాము.—ఎడిటర్.]

సోమవారం చర్చ వివరాలు

జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగించడానికి ఉద్దేశించిన బిల్లును మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు చర్చకు ప్రతిపాదిస్తూ, ప్రతి గ్రామంలోను పంచాయితీలు ఏర్పడుతున్నవని, జిల్లా బోర్డులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించక ప్రభుత్వంమీద ఎక్కువగా ఆధారపడుతున్నవని కూడా అన్నారు. అందువల్ల జిల్లా బోర్డులను రద్దుచేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందని, అయితే ప్రత్యామ్నాయమైన ఏర్పాట్లుచేయడానికి కొంతవ్యవధి అవసరం కనుక స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగించే బిల్లును ప్రతిపాదించడం అవసరమైనదన్నారు.

జిల్లాబోర్డుల ఆర్థిక స్థితిగతులనుగురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:—

"ప్రతి జిల్లాబోర్డు లోటు బడ్జెట్టులో వున్నది. ఖర్చులకుగాను చిత్తూరు బోర్డుకు 50 వేలు, పశ్చిమ గోదావరి బోర్డుకు లక్షా 10 వేలు, అనంతపురం బోర్డుకు లక్షా 55 వేలు, నెల్లూరు బోర్డుకు 55 వేలు, విశాఖపట్నం బోర్డుకు లక్ష, గుంటూరు బోర్డుకు రెండు లక్షలు అడ్వాన్సుగా ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాదు. జిల్లాబోర్డుల రివెన్యూను, ల్యాండు సెస్సు, విద్యాసెస్సు వంటివాటిని వసూలుచేసే బాధ్యత ప్రభుత్వంపైన వుంటున్నది. నీటి సప్లయి, రోడ్డుమరమ్మతు, విద్య, ఆరోగ్యం వంటి సదుపాయాలు కూడా ప్రభుత్వ సహాయంతో జరుగుతున్నవి. అందువల్ల జిల్లాబోర్డులు చేసే పని చాలా స్వల్పంగా మాత్రమేవుంది. అదీ కాక ప్రతిగ్రామంలోను పంచాయతీలు ఏర్పడుతున్నవి. అందువల్లనే జిల్లాబోర్డులను రద్దు చేయాలన్న నిర్ణయానికి వచ్చాము."

ఆ తరువాత సభవారు ఫలహారాలకు లేచారు. ఫలహారాల అనంతరం సభవారు సమావేశమైనప్పుడు స్పీకర్ మాట్లాడుతూ, బిల్లుకు సభ్యులు సవరణలు ప్రతిపాదించాలని, బిల్లుపైన, సవరణలపైన కూడా చర్చ కొనసాగాలని సూచించారు. దీనిపై శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ, ముందు బిల్లుపై సామాన్యచర్చ జరగాలని, ఆ తర్వాత సవరణలు ప్రతిపాదించాలని సూచించారు. దీనిని స్పీకర్ ఆమోదించారు.

తరువాత బిల్లుపై చర్చ ప్రారంభమైంది. శ్రీ ఎం. హనుమంతరావుగారు (కమ్యూనిస్టు- రేపల్లె) చర్చను ప్రారంభిస్తూ, బిల్లును వ్యతిరేకిస్తు ప్రకటించారు. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది చాలా ప్రమాదకరమైన బిల్లు కాగలదని, స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన చిరకాలం వుండిపోయేట్లుగా కనిపిస్తున్నదని అన్నారు. వయోజన వోటింగ్ పద్ధతిని ఎన్నికలు జరపడం సాధ్యపడదని ఈ బిల్లులో చెప్పడం జరిగిందని, ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య కాగలదని అన్నారు. జిల్లాబోర్డులను రద్దు చేయాలని నిర్ణయించాకనే స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగించు చేయాలన్న ప్రతిపాదించడం దేనికో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి విరుద్ధమైన నిర్ణయాన్ని అసెంబ్లీ చేసినప్పుడు, అసలు ఎన్నికలు జరపవలసిన అవసరం లేని పరి-

స్థితిని ప్రభుత్వం కల్పించినదని అన్నారు. జిల్లాబోర్డులను రద్దు చేసి, తాలూకా బోర్డులను పునరుద్ధరిస్తారా లేక జిల్లా బోర్డులను పునర్నిర్మాణం చేయాలన్న ఆలోచన వున్నదా అని కూడా ప్రశ్నించారు. జిల్లా బోర్డులు నిర్వహించవలసిన బాధ్యతలు అనేకం కలవని, స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనను పొడుగించినంతమాత్రాన జిల్లాబోర్డుల పరిపాలనలో మార్పు రాదని స్పష్టం చేశారు కూడా.

శ్రీ కె. కృష్ణారావుగారు (స్వతంత్ర, నెల్లూరు), కూడా బిల్లును వ్యతిరేకిస్తూ, ప్రజారోగ్యం, రహదార్ల అభివృద్ధి వంటి కార్యక్రమాల నిర్వహణలో జిల్లా బోర్డులు సర్వస్వతంత్ర సంస్థలు కావాలని చాలా కాలం కిందటనే గుర్తించబడిందని, గ్రామాలలో ఈ సదుపాయాలు చేయడం అటు రాష్ట్ర ప్రభుత్వానికిగాని, ఇటు కేంద్రానికి గాని సాధ్యపడదని అన్నారు.

పంచాయతీలనుగురించి పెద్దగా చెప్పడం జరిగినా, వాటినిర్మాణంలో ప్రభుత్వం గా వుంటున్నదన్నారు. ప్రజా ప్రతినిధుల అధ్వర్యానవున్న జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగించదలచడాన్ని బట్టి ప్రజాభిప్రాయాన్ని కాదని అధికారుల రాజ్యం చేయించడానికి ప్రభుత్వం పూనుకొంటున్నదని చెప్పక తప్పదన్నారు.

శ్రీ యం. వి. సుబ్బారెడ్డి పి. ఎస్. పి. కర్నూలు) గారు వయోజన వోటింగ్ పద్ధతిలో జిల్లాబోర్డులకు ఎన్నికలు జరిపించడానికి ప్రభుత్వం ఎందువల్ల వెనకంజ వేస్తున్నదో తనకు అర్థం కావడంలేదని అన్నారు.

దానిపై మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు జోక్యంకలిగించుకొని వయోజన వోటింగ్ పద్ధతిని రద్దుచేయాలన్న అభిప్రాయం

(మిగతా 2 వ పేజీలో)

మంత్రివర్గంలోని కాంగ్రెసు ప్రతినిధుల సంకట స్థితి

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 23—

మద్యనిషేధాన్ని రద్దుచేయడం చట్టవిరుద్ధం కాగలదని, రాష్ట్ర శాసనసభకు అలా చేసే అధికారం లేదని, ఈ విషయం సుప్రీంకోర్టు ముందు పెడితే అసెంబ్లీ నిర్ణయాలను అది త్రోసివేయగలదని ఢిల్లీనుంచి న్యాయశాస్త్రజ్ఞుల సలహా ఇక్కడి కాంగ్రెసు నాయకులకు వచ్చినట్లు తెలుస్తున్నది.

"మద్య నిషేధాన్ని గురించి శ్రీరామమూర్తి కమిటీ చేసిన తీవ్రమైన విమర్శలు, సూచనలను గురించి ఇక్కడి కాంగ్రెసు వర్గాలు ఆశ్చర్యాన్ని ప్రకటిస్తున్నా, మద్యనిషేధానికి కట్టుబడి వుండాలన్న దృఢనిశ్చయాన్ని నొక్కి వక్కాణిస్తున్నవి, కూడా.

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "గాంధీజీకి ప్రియమైన, మా ఎన్నికల ప్రణాళికలో ప్రధానాంశంగా వున్న రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలలో ఒకటిగావున్న మద్యనిషేధంవంటి సంస్కరణ విషయంలో వెనకడుగు వేసే బాధ్యత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు స్వీకరించదు" అని నొక్కి వక్కాణించారు.

అయితే ఆర్థిక దృష్ట్యా మద్యనిషేధం రద్దు అవసరమైనప్పుడు అందుకు సంబంధించిన ఆదేశాన్ని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ లేక కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి కాని రాష్ట్ర సంఘం విచక్షణాధికారానికి వదిలి వేయరాదని అంటూ ఇలా అన్నారు:

"మేము గత 30 సంవత్సరాలుగా చేసిన ప్రచారం, సాంప్రదాయంగా అనుసరిస్తూ వస్తున్న ప్రధాన సూత్రాలదృష్ట్యా, మద్యనిషేధ సమస్యపై మేము విచక్షణాధికారాన్ని వినియోగించడంఅంటూవుండదు. అయితే బహుశా, ప్రభుత్వం, అవసరమైతే మద్యనిషేధ చట్టాన్ని అక్కడక్కడా సడలించడం సంభవం కావచ్చు. కాని, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి సంబంధించినంతవరకు ప్రాథమికమైన మార్పులు జరిగితే సహించదు."

మద్యనిషేధాన్ని గురించి శ్రీ రామమూర్తి కమిటీ చేసిన నిర్ణయంపై ఆంధ్ర మంత్రివర్గం ఎలాంటి నిర్ణయం ఇంకా చేయలేదు, ఆదివారంరాత్రి సమావేశంలో ప్రాథమిక విషయాలను గురించిన పరిశీలన మాత్రమే జరిగినదని, ఈ వారాంతంలో జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయాలు జరగగలవని తెలంచబడుతున్నది.

ఇంతకీ మంత్రివర్గంలోని కాంగ్రెసు ప్రతినిధులు పరిశీలక సంఘ నియామకానికి అంగీకరించిన తరువాత ఆ కమిటీ సూచనలను సులభంగా త్రోసివేయడానికి వీలు లేకందువల్ల సంకటస్థితిలో పడ్డారని భావించబడుతున్నది. అదీ కాక, ఈసమస్యను

(మిగతా 2 వ పేజీలో)

తిరుపతి యూనివర్సిటీ

28 వ తేదీన తుది నిర్ణయం

కర్నూలు, ఫిబ్రవరి 23 — తిరుపతిలో యూనివర్సిటీని నెలకొల్పడాన్ని గురించి పరిశీలనలు జరపడానికి నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘం ఈ నెల 28 వ తేదీన ఇక్కడ సమావేశం కాబోతున్నది.

ఈ యూనివర్సిటీని గురించిన నివేదికను తయారు చేయడానికి నియమింపబడిన ఇద్దరు విద్యావేత్తలు శ్రీ ఎస్. గోవిందరాజులు నాయుడు (విద్యాశాఖ డైరక్టరు) ప్రొఫెసర్. రంగభాను రావు (విశాఖపట్నం యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్) గార్లు తయారుచేసిన నివేదికను ఆ రోజున ఈ కమిటీవారు పరిశీలించ గలరని ఆ రోజునే యూనివర్సిటీ ఏర్పాటును గురించి ప్రతిపాదనలను మంత్రివర్గం కూడా పరిశీలించ గలదని తెలుస్తున్నది.

బళ్లారితో సహా అన్ని వివాద ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చడానికి తగు చర్యలు

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) కర్నూలు, ఫిబ్రవరి 23—

బళ్ళారి జిల్లాలోని బళ్ళారి పట్టణం, మోక, రూపనగుడి ఫిర్కాలు మాత్రమే కాక, తక్కిన వివాదాస్పద ప్రాంతాలన్నీ కూడా తిరిగి ఆంధ్ర రాష్ట్రంలో చేర్చబడేటట్లు ప్రభుత్వం సకల చర్యలు తీసికోగలదని నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు హామీ ఇచ్చారు.

"సరిహద్దు వివాదాలను గురించి హైపవర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందా?" అనే ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఇటీవల ఒక ప్రతినిధివర్గం ప్రధాని నెహ్రూను కలిసినోగా వివాదాస్పద ప్రాంతాలను గురించి ఎవరైనా తమ వాదాన్ని పరిశీలనా సంఘానికి తెలియ జెప్పవచ్చునన్నారని పేర్కొన్నారు.

"ఆంధ్ర ప్రభుత్వం ఈ విషయం గురించి పూర్తిగా యోచించిందా?" అనే ప్రశ్నకు ముఖ్యమంత్రి ఇలా బదులు చెప్పారు:—

"వివాద ప్రాంతాలను తిరిగి ఈ రాష్ట్రములో చేర్చాలనే విషయమై మొత్తం మంత్రివర్గమంతా పట్టుదలతో వున్నది. ఈ విషయంలో సభ్యులకు ఏల సంశయం కలుగుతున్నదో నాకు తెలియదు.

"రాష్ట్ర సరిహద్దులలోనివివాదాస్పద ప్రాంతాలకు సంబంధించిన భోగట్టాను సేకరించే నిమిత్తం అధికార సంఘాలను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి సహాయం చేసేనిమిత్తం ఒక స్పెషల్ ఆఫీసర్ కూడా నియమించబడుతాడు. అలా సేకరించబడ్డ సాక్ష్యాధారాలన్నీ ఇండియా ప్రభుత్వం నియమించిన హైపవర్ కమిషనుకు అందజేయ్యబడుతాయి."

హైకోర్టు తీర్మానం

ఆంధ్ర కాంగ్రెసుపార్టీ చర్చ

కర్నూలు, ఫిబ్రవరి 23 — ఆంధ్ర హైకోర్టు తీర్మానానికి సంబంధించిన అధికార తీర్మానంపై చర్చను కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరుగుతున్నది.

సెక్రటేరియట్‌ను ఆంధ్ర అసెంబ్లీనుంచి జరగవలసిన ఎన్నికకు తమ అభ్యర్థులను కూడా ఈ సమావేశంలోనే నిర్ణయిస్తారట.

మద్యనిషేధ విధానంపై శ్రీ రామమూర్తి కమిటీ చేసిన సూచనలను గురించి కూడా కాంగ్రెసుపార్టీ ఒక నిర్ణయానికి రాగలదట.

కరెన్ విప్లవకారులపై బర్మాసేన దాడి

రంగూన్, ఫిబ్రవరి 22 — థాటన్ జిల్లా హోల్డింగ్స్ ప్రాంతంలోని కరెన్ విప్లవకారులను బర్మాప్రభుత్వ సైన్యం దండి తూర్పు ప్రాంతంనుంచి దిగ్బంధం గా సాగించుతున్నది.

ఈ ప్రాంతంలో కరెన్ విప్లవకారులు రాజధాని ప్రధాని ... దూరంలో ... విప్లవకారులు ... ప్రారంభించబడింది.

బ్రిటిష్ విమానదళానికి యాటంబాంబుల సప్లయి

—ఈ యేడు ప్రారంభం కాగలదట

లండన్, ఫిబ్రవరి 22—

బ్రిటిష్ రాయల్ వైమానిక దళానికి ఈ యేడు తొలిసారిగా యాటంబాంబులు సప్లయి చేయబడగలవని వైమానిక శాఖా మంత్రి నేడు ప్రకటించారు.

వైమానిక దళాభివృద్ధికి 1954-55 సంవత్సరంలో చేయబడే వ్యయానికి సంబంధించి ప్రభుత్వానికి సమర్పించబడిన నివేదికలో ఈ విషయం పేర్కొనబడింది.

అయితే వైమానిక శాఖామంత్రి విమానదళానికి ఏ రకం యాటం బాంబులు, మొత్తం ఎన్ని సప్లయి చేయబడగలవో మున్నగువివరాలనుమాత్రం తన నివేదికలో సూచించలేదు.

విమానాలు, ఆయుధాల నిర్మాణానికి వచ్చేయేడు నియటికంటె ఎక్కువ మొత్తం వ్యయపరచబడవలసి వున్నప్పటికీ, సాధన సామగ్రి, స్టోర్స్, భవనాల నిర్మాణంమున్నగు వాటికి అయేవ్యయం చాలావరకు తగ్గించి వేయబడినందున మొత్తంమీద వైమానిక దళాభివృద్ధికి ఖర్చు నియటికంటె తగ్గగలదనీ, ముందుముందు విమానాలలో స్థిరంగుల సానే రాకెట్ బాంబులు కూడా సప్లయి చేయబడ గలవనీ, జెట్ ఫైటర్ విమానాల సంఖ్య క్రమంగా పెంచబడగలదని ఈ నివేదికలో వివరించబడింది.

విమాన దళానికి వైమానిక ఇతోధికంగా అవసరమనీ, వారిని సమీకరించడానికి తగిన ప్రయత్నం జరగగలదనీ సూచించబడింది.

కెన్యాలో 3,399 మంది విప్లవకారుల వధ

బ్రిటిష్ మంత్రి వివరణ

లండన్, ఫిబ్రవరి 22—ఫిబ్రవరి ఒకటవ తేదీ వరకు కెన్యాలో వధించబడిన విప్లవకారులు 3,399 మంది అని బ్రిటిష్ వలస శాఖామంత్రి ఆలివర్ లిటిల్‌టన్ నేడు పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఇదే కాలంలో 1,330 మంది పట్టుబడినారని, వారిలో 363 మంది క్షతగాత్రులని కూడా ఆయన వివరించాడు.

బ్రిటిష్ జాక్ "కార్న్‌ఫ్లేక్" సహాయం చేయడానికి ... "ఫ్లైక్ ప్రిన్" అనే ... కోసం ... బొంబాయి ... చెందిన పోలీసులు ... కాని ఆతను కనుపించలేదు. ... పోయి వుండవచ్చునని అంటున్నారు.

ఆంధ్రలో జాతీయ విస్తరణ ప్రణాళిక

అదనంగా అయిదు బ్లాకులను మంజూరు చేయడానికి నిరాకరణ

కర్నూలు, ఫిబ్రవరి 23—ఆంధ్రలో జాతీయ విస్తరణ ప్రణాళికకింద మరో ఐదుబ్లాకులను మంజూరుచేయాలని ఆంధ్ర ప్రభుత్వం కోరింది. కేంద్ర కమ్యూనిటీ ప్రాజెక్ట్సు అడ్మినిస్ట్రేషన్‌వారు వాటిని మంజూరుచేయడానికి నిరాకరించారు. ఇవి కూడా మంజూరుచేయబడగలవనే దృష్టితో మొత్తం 27 బ్లాకులను ప్రారంభించడానికి ఆంధ్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది.

మంజూరుచేయబడిన 22 బ్లాకులను నిర్వహించడానికి ఉద్యోగులను సెలక్టు చేయడం, తదితర ఏర్పాట్లు కొనసాగుతున్నవని, ఆంధ్రలోని దాదాపు 53 గ్రామ సంక్షేమ కేంద్రాలు ఈ 22 బ్లాకులకిందకు రాగలవని ఆంధ్ర ప్లానింగు మంత్రి శ్రీ ఎన్. సంజీవయ్యగారు పత్రికా విలేకరులకు చెప్పారు.

బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసర్లను సెలక్టు చేయడానికి ఒక కమిటీ నియమించబడింది. ఈ కమిటీలో సభ్యులుగా డెవలెప్‌మెంటు డిపార్టుమెంటు కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్, కమ్యూనిటీ ప్రాజెక్ట్సు డైరక్టరు శ్రీ టి. ప్రభాకరరావు నాయుడు శ్రీమతి జయబాయీ గార్లు నియమించబడ్డారు.

ఈ బ్లాకులలో పని మార్చి రెండవ వారంలో ప్రారంభమవుతుందని భావిస్తున్నారు.

ఫిర్కా డెవలెప్‌మెంటు స్కీము ఏ ప్రాంతాలలో అమలుపరచబడిందో ఆ ప్రాంతాలలోనే ఈ బ్లాకులు ఏర్పాటు చేయబడతాయి.

మరికొన్ని బ్లాకులను మంజూరు చేసే విషయాన్ని వచ్చే ఏప్రిల్‌లో పరిశీలిస్తామని కేంద్ర ప్రాజెక్ట్సు అడ్మినిస్ట్రేషన్ వారు వాగ్దానం చేశారు.

అస్సాంలో తిరిగి భూకంపం

గౌహతి, ఫిబ్రవరి 23—అస్సాం రాజధాని గౌహతిలో నేటి ఉదయం సుమారు 12 గంటల 12 నిముషాలకు 20 సెకండ్ల పాటు భూమి కంపించింది. ఇంతవరకు జననష్టం గాని, ఆస్తినష్టం గాని సంభవించినట్టు తెలియలేదు.

అమెరికా ఆయుధాలకోసం పాకిస్తాన్ అభ్యర్థన

నిన్న వాషింగ్టన్‌కు విజ్ఞప్తి పంపబడిందని ప్రధాని మహమ్మద్ ఆలీ ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 22—

పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ నేడు సాయంకాలం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, పాకిస్తాన్ ప్రభుత్వం (యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికాకు చెందిన పరస్పర రక్షణ సంధి శాసనానికి లోబడి) తనకు మిలిటరీ సహాయాన్ని చేయవలసిందిగా అమెరికాను అభ్యర్థించిందని, నిన్న పంపబడిన ఈ అభ్యర్థనకు ఇంతవరకు జవాబు రాలేదని అన్నాడు.

పాకిస్తాన్ అభ్యర్థనకు అమెరికా 'సరే' అనడం మామూలుగా జరిగిపోతుందని ఇక్కడి అనుభవజ్ఞులైనవారు అంటున్నారు.

మిలిటరీ సహాయానికి చేసిన అభ్యర్థనలో పాకిస్తాన్‌లో అమెరికా స్థావరాలు గాని, ఇతర విదేశ స్థావరాలుగాని నెలకొల్పే ప్రసక్తి గాని, విదేశ సైన్యాన్ని నెలకొల్పే ప్రసక్తిగాని లేదని ఆయన స్పష్టపరిచాడు. అమెరికా సైనిక సహాయం వివరాలింకా నిర్ణయించవలసివుంద న్నాడు.

అమెరికా నుంచి కోరిన మిలిటరీ సహాయాన్ని దేశంలో శాంతిభద్రతల రక్షణకు వినియోగించుకుంటామే గాని, ఇతరులపై దురాక్రమణకు దుర్వినియోగం చేయబోమని ఆయన స్పష్టపరిచాడు.

టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక ప్రకటించబడిన మూడు-రోజుల తర్వాత మహమ్మద్ ఆలీ పాకిస్తాన్- అమెరికా సైనిక సహాయాన్ని గురించి తెలుపడం జరిగింది.

ఇతర దేశాలతో మరికొన్ని ఒడంబడికలు

మహమ్మద్ ఆలీ ఇంకా ఇలా అన్నాడు:

"క్రమంగా ఇలాటి ఒడంబడికలనే పాకిస్తాన్‌కు, టర్కీకి మధ్యనగల దేశాలతో పాకిస్తాన్ జరుపుకుంటుంది. ఈ ఒడంబడికలు పరస్పరం అను, అనేక రీతులుగాను జరుగవచ్చు."

అయితే, ఇలాగే చైనా, రష్యాలతోను ఒడంబడికలు చేసుకుంటారా?—అని ప్రశ్నించగా, మహమ్మద్ ఆలీ నవ్వి వూరుకున్నాడు.

ప్రశ్న:—ఇండియాలో పాకిస్తాన్‌కు యుద్ధం జరిగే పక్షంలో టర్కీ పాకిస్తాన్ వైపు వుంటుందా?

మహమ్మద్ ఆలీ:—ఇండియాతో యుద్ధం వచ్చే ప్రమాదం లేదు.

ప్రశ్న:—ఆగ్నేయ ఆసియా దేశాలతో ఇలాటి ఒడంబడికలే చేసుకుంటారా?

మహమ్మద్ ఆలీ:—వెంటనే అలాటి ప్రసక్తి లేదు. కాని, అవసరమైతే అలాటి ఒడంబడికలు చేసుకోవడంలో అభ్యంతరం లేదు.

ప్రశ్న:—పాకిస్తాన్ అమెరికా, టర్కీలతో రక్షణ ఒడంబడిక జరుపుకోనడం వల్ల పాకిస్తాన్‌కు అరబ్ దేశాలతో గల సంబంధ బాంధవ్యాలకు భంగం కలుగగలదా?

జవాబు:—లేదు.

ప్రశ్న:—అమెరికాను మిలిటరీ సహాయం కోసం ఏ దేశమైనా నిరసించిందా?

జవాబు:—ఏ దేశమూ నిరసించలేదు.

ప్రశ్న:—అమెరికా ఏదో పాత ఆయుధాలు సరఫరా చేస్తుందని కొన్ని పత్రికలు ప్రకటించడంలో సత్యమేదైనా వుందా?

జవాబు:—ఆ వార్తలు హాస్యాస్పదం.

ప్రశ్న:—టర్కీ-పాకిస్తాన్ ఒడంబడికను కొన్ని ఈజిప్టు పత్రికలు విమర్శిస్తున్నాయిగదా! దానికి మీ అభిప్రాయమేమిటండీ?

జవాబు:—ఈ పత్రికలన్నీ కేవలం అపోహపడ్డాయి. నా అభిప్రాయం. మా ప్రభుత్వం ఈ అపోహను తొలగించడానికి చర్యలు తీసుకుంటుంది. పాకిస్తాన్‌లో ఈజిప్టు రాయబారి అబ్దుల్ వాహబ్ అజ్జాం పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లాఖాన్‌తో సంప్రతించారు. ఈ సంప్రతింపుల వివరాలింకా తెలీవు.

ప్రశ్న:—అమెరికానుంచి పొందే ఆయుధాలను తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లకు సమంగా పంచుతారా?

జవాబు:—ఇది సరిసమానమైన పంపిణీ సంగతి కాదు. మొత్తం పాకిస్తాన్ రక్షణకు, స్వాతంత్ర్య పరిరక్షణకు సంబంధించింది.

ప్రశ్న:—టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక దృష్ట్యా ఇజ్రాయల్ గుర్తింపు టర్కీ ఉపసంహరించుకోవాలని పాకిస్తాన్ టర్కీకి సూచిస్తుందా?

జవాబు:—అలా చేయడం సాధ్యం కాదు. టర్కీ స్వతంత్రదేశం. పాకిస్తాన్ టర్కీ అంతరంగ వ్యవహారాలలో జోక్యం చేసుకోదు. పాకిస్తాన్ ఇజ్రాయల్‌ను గుర్తించ లేదనడం 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే. టర్కీ, పాకిస్తాన్‌లు రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక విషయాలలోను అతి సన్నిహితం కావడానికి ఆలోచిస్తున్నవి. అమెరికా మధ్య ప్రాచ్య రక్షణ సంధి విషయంలో నఫలం కానందువల్లనే టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక జరిగిందనడం సరికాదు. టర్కీతో పాకిస్తాన్ ఒడంబడిక చేసుకోవాలని మొదట సూచించింది బ్రిటన నే మాటలో కూడా యదార్థం లేదు. మార్చిలోనో, ఏప్రిల్‌లోనో పాకిస్తాన్ టర్కీకి, ఈజిప్టుకు, పర్షియాకు రాయబారులను పంపుతుంది."

నేటి పత్రికా ప్రతినిధుల గోష్ఠికి పలువురు హాజరయ్యారు. ఈసారి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా సమాచార శాఖాధికారి హాజరవడం విశేషం.

ప్రకటన పాఠం

పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మహమ్మద్ ఆలీ చేసిన ప్రకటన వివరాలివి:—

"యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా తన పరస్పర రక్షణ శాసనానికి లోబడి పాకిస్తాన్‌కు మిలిటరీ సహాయం చేయవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం నేడు అభ్యర్థన చేసింది. మిత్రరాజ్యసమితి ప్రణాళిక ప్రకారం అంతర్జాతీయ శాంతిభద్రతలను దోహదం చేసే అత్యధిక కార్యక్రమాలను, ఇతోధిక సైనికబలాన్ని పొందడానికి పాకిస్తాన్ అమెరికాను ఈ అభ్యర్థన పంపింది.

"అభ్యర్థనకు ముందు పాకిస్తాన్ అమెరికా పరస్పర రక్షణ చట్టం వివరాలను పరిశీలించి తన అభ్యర్థన ఈ చట్టానికి అనుగుణంగా వుందని తెలుసుకుంది. అమెరికాను కోరిన మిలిటరీ సహాయం దేశ సుస్థిరతకు, న్యాయమైన ఆత్మరక్షణకు, మిత్రరాజ్యసమితి సమష్టి రక్షణ విధానంలో పాల్గొనే అవకాశం కలిగించుకోను దానికి వినియోగించుకోబడుతుంది.

"పాకిస్తాన్ శాంతిని కామించే మిత్రరాజ్యసమితి సభ్యత్వంగల దేశం. మిత్రరాజ్యసమితి ప్రణాళిక ప్రకారం తన విధులను నిర్వర్తిస్తానే వుంది.

"పాకిస్తాన్ ఇంతవరకు ఎవరిపైన దండయాత్ర తలపెట్టలేదు. ఇకమీదట కూడా తలపెట్టదు. దాని విధానాలన్నీ ఇంతవరకు ఆత్మభద్రతా రక్షణకు, స్వాతంత్ర్య రక్షణకు, ప్రజలను శ్రేయోదాయకమైన సాధన సంపత్తికి, శాంతిని కామించే మిత్రదేశాల సహకారంతో అంతర్జాతీయ శాంతి, సద్భావాల అభివృద్ధికి సంబంధించినవి. ఈ లక్ష్య సాధన మిత్రరాజ్యసమితి ప్రణాళికకు అనుగుణంగా ప్రపంచ శాంతి, భద్రతల రక్షణకు ప్రత్యక్షంగా తోడ్పడగలదు."

పాక్ అభ్యర్థనపై అమెరికా నిర్ణయం

వచ్చేవారం ప్రారంభంలో జరుగగలదట

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 22.—పాకిస్తాన్ నేడు ఆయుధ సహాయంకోసం చేసిన అభ్యర్థనపై యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా వచ్చేవారం ప్రారంభంలో నిర్ణయం ప్రకటించబడుతుందని ఇక్కడ తెలుస్తున్నది.

నార్వేనుంచి జపాన్ అలాస్కాల వరకు కమ్యూనిస్టు ప్రాంతంచుట్టూ సమష్టి రక్షణ ఏర్పాట్లలో భాగంగా రెండు దేశాలు మిలిటరీ సహాయపు ఒడంబడిక చేసుకొనడమే మరుసటి చర్య.

అమెరికా నుంచి పొందే ఆయుధాలను కాశ్మీర్ వివాదం యుద్ధ రూపంగా పరిణమించే పక్షంలో పాకిస్తాన్ కాశ్మీర్‌లో వాడదని స్పష్ట పరచబడగలదట. పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయడంలో ఇండియా సానుభూతి కోల్పోవడంకన్న స్వేచ్ఛా ప్రపంచసమష్టిరక్షణే ప్రధానమని అమెరికా నిశ్చయించింది. ఈ రక్షణ సంధిని గత వారం ప్రకటించబడిన టర్కీ—పాకిస్తాన్ రక్షణ ఒడంబడిక బలపరుస్తున్నది. ఈ టర్కీ—పాకిస్తాన్ సంధి పాకిస్తానును ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థతో కలుపుతున్నది. టర్కీకి ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో సంపూర్ణ సభ్యత్వముంది. అమెరికా నుంచి సైనిక, ఆర్థిక సహాయం కూడా పొందుతున్నది.

పెప్సూలో వోట్ల లెక్కింపు ప్రారంభం

పాటియాలా, ఫిబ్రవరి 23—ఇంతవరకు పోలింగ్ పూర్తయిన నియోజకవర్గాలలో వోట్ల లెక్కింపు ఆయా రాజధానీ నగరాలలో నేడు ప్రారంభమైంది.

లోగుట్టు తెలిసిన రాజకీయ వర్గాల వారు ఈసారి శిరోమణి అకాలీ దళానికి పూర్తి మెజారిటీ తధ్యమని అంటున్నారని, కనీసం 40 స్థానాలైనా రాగలవని వారు అంచనాలు వేసినారని "ఆంధ్రప్రభ" జలంధర్ విలేకరి వ్రాస్తున్నాడు.



ధరల తగ్గింపు!
హిజ్. ఎం. వి మరియు కొలంబియా
ఇండియన్ (10" ప్లాంట్సు)
రికార్డులు
ఇప్పుడు రూ. 3/8
ఇతర రికార్డులు ఆ విధంగానే తగ్గింపబడినవి.

ఇండియన్ లాంగ్వేజ్ స్క్వేర్‌వర్డు నం. 3

ముఖ్య గమనిక

నం. 14 ప్రశ్నలో "మనిషిని" "మతింత" అను మాటలకు మధ్య "తెలుపు" అనే మాట అచ్చు పొరపాటున పడలేదు. కాబట్టి 14 వ ప్రశ్న "ప్రత్యేక విజయం—అయిన మనిషిని మతింత చెప్పగొడుతుంది" అనే దానికి బదులు "ప్రత్యేక విజయం—అయిన మనిషిని తెలుపు మతింత చెప్పగొడుతుంది" అని చదువుకోవలెను.

ఈ సందర్భంలో ఒక్క విషయం విస్పష్టపరుస్తున్నాము. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాన్ గ్వేజీలకు ప్రశ్నలుగాని, జవాబులు గాని తర్జుమా చేయడంలో సాధ్యమైనంతి జాగ్రత్త తీసుకొనబడుతుంది. అయితే, తర్జుమాలో నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ చేయలేము. సొల్యూషనులు ఇంగ్లీషులో నున్న వాటిని బట్టి వుంటవి. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూచుకొనవలసిందని కోరుతున్నాము.

కావలెను
ఉత్తర హిందూస్థానంలోని సుప్రసిద్ధమైన బిస్కట్ అండ్ కన్ ఫెక్షనరీ మాన్యుఫాక్చరర్లకు దక్షిణ ఇండియాలో మద్రాసు, మధురై, తిరువాన్కూరు, మైసూరు, హైదరాబాద్ తదితర ముఖ్య నగరాలలో ప్రొవిన్సు ఏజంట్లు కావలెను. అనుభవ వివరాలతో దిగువ అడ్రసుకు వ్రాయండి. బాక్సు నెం. 104. కేరాఫ్ 'ఆంధ్రప్రభ', మద్రాసు-2.

1954లో మీ అదృష్టము

ఏ పుష్పం పేరైనా తెలుపుతూ, మీ పేరు అడ్రెసున్నూ వ్రాసి మాకు ఒక పోస్టుకార్డు పంపితే మీకు రు.1-4-0 లకు పోస్టేజి వేరు.
శాలోవు 12 నెలల ఫలితములు అనగా, వ్యాపారంలో లాభనష్టములు, సర్వీసు ప్రమోషన్, ట్రాన్సు ఫరు, జననం, వివాహం, సుఖము, జబ్బులు మున్నగు వివరాలు పంపుదుము. మీ రక్షణకు సూచనలు గూడ ఇవ్వబడును.
Sri Swami Satyanarain Jyotish Ashram,
(A.P.M.). Nakoder (Punjab)

ఇండియాకు తిమ్మయ్య పయనం

అమెరికన్ అష్టమ సైన్యం వీడ్కోలు

సోల్, ఫిబ్రవరి 23— కొరియా యుద్ధ ఖైదీల మార్పిడి కమిషన్‌కు అధ్యక్షుడుగా పనిచేసి మొన్నటితో ఆ కమిషన్ రద్దు అయిపోయినందున స్వదేశానికి తిరిగి వెళ్ళిపోతున్న జనరల్ కె. ఎస్. తిమ్మయ్యకు అమెరికన్ అష్టమసైన్యం నేడిక్కడ బ్రహ్మాండమైన వీడ్కోలిచ్చింది.

సోల్ విమానాశ్రయంలో ఆయనకు అమెరికన్ దళాలు సైనికవందనం సమర్పించాయి.

జనరల్ తిమ్మయ్య నేడిక్కడనుంచి అమెరికన్ సైనికవిమానంలో టోకియో మీదుగా ఇండియాకు బయలుదేరి వెళ్ళాడు. ఈ విమానంలోనే ఈయనతో కలిసి సోల్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ బ్రిగ్స్, అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మిస్టర్ యంగ్, భారతసైన్యానికి చెందిన బ్రిగేడియర్ బి. ఎమ్. కౌల్ కూడా టోకియోకు బయలుదేరారు.

దక్షిణకొరియన్ మంత్రి ప్రకటన

దూరప్రాచ్య సమస్యలపై చర్చకై ఏప్రిల్‌లో జెనీవాలో ఏర్పాటు చేయబడిన సమావేశాన్ని బహిష్కరించే వుద్దేశం తన ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదనీ, కొన్ని స్పష్టీకరణలను కోరిన పిమ్మట ఆ సమావేశానికి హాజరయేదీ, లేనిదీ తాము నిర్ణయించుకొనగలమనీ దక్షిణ కొరియన్ విదేశాంగమంత్రి ప్యున్ యంగ్ టాయ్ నేడిక్కడ ప్రకటించాడు.

(3 వ కాలం తరువాయి)

దానం చెబుతూ, విచక్షణ కలిగి వుండి, సౌజన్యం కలిగినవారందరు చేసే న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిశీలించగలదన్నారు.

శ్రీ నాగిరెడ్డి:—అలాంటి వారంతా ప్రభుత్వాన్ని బలపరిచే పార్టీలలో నే వుంటారా? నా బాలితాను మంత్రిగారు [illegible] వాడిదగ్గరకు పేషము పోగలం కదా?

దీనికి డిప్యూటీముఖ్యమంత్రి సమాధానం చెప్పలేదు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1954 ఫిబ్రవరి 24 బుధవారం

ఇండో-చైనా యుద్ధం

అగ్రరాజ్య చతుష్టయం బెర్లిన్ సమావేశానంతరం ప్రపంచ రాజకీయ పరిస్థితి "ఎక్కడున్నావే గొంగళి అంటే వేసిన చోటనే ఉన్నాన"న్న చందంగా తయారైంది.

ప్రచ్ఛన్న యుద్ధంతో విసిగివేసారిన ప్రపంచానికి బెర్లిన్ సమావేశం ఆశాభంగాన్నే మిగిల్చినా, జర్మనీ, ఆస్ట్రియా సమస్యలు అపరిష్కృతంగా నిలిచినా, నిన్న ఇండియా పార్లమెంటులో ప్రధాని పండిట్ నెహ్రూ నుడివినట్లు కొరియా, ఇండో-చైనా సమస్యల విషయంలో మాత్రం అగ్రరాజ్య చతుష్టయం ఒకింత వాస్తవిక పరిజ్ఞానాన్ని కనపరచినందుకు హర్షించవచ్చు.

తరువాత దాని పర్యవసానమేమైనప్పటికీ, రాగల ఏప్రిల్ నెల కడపటి వారంలో అగ్రరాజ్యాలవారు నలుగురూ తిరిగి జెనీవాలో సమావేశమై కొరియా, ఇండో-చైనా వ్యవహారాలను చర్చించడానికీ, జెనీవా చర్చలలో పాల్గొనడానికై చైనానుకూడా ఆహ్వానించడానికీ నిర్ణయించడం శుభసూచకం.

కొరియాకు సంబంధించిన రాజీసంప్రదింపులలో ప్రస్తుతం ప్రతిష్టంభన ఏర్పడినా తిరిగి ఆ రంగంలో యుద్ధం తలయెత్తక పోవడం గుడ్డిలో మేలు. కాని, ఇండో-చైనా యుద్ధం ఇంతవరకు ముగియక పోవడం మాత్రం విచారకరం.

ఫ్రెంచి సైన్యాలు ఎడతెగకుండా ఏడేళ్ళనుంచి పోరాడుతున్నవి. అమెరికా తన శాయశక్తుల డాలర్లనూ, ఆయుధాలనూ కుమ్మరిస్తున్నది. అయినా, వియత్ నామ్ సేనలకు విజయం కరగతం కాలేదు సరికదా, వీట్ మిన్ సైన్యాలు ఇటీవల సాధించిన విజయాలు ఫ్రెంచివారికే గాక యావత్ప్రపంచానికీ విభ్రమం కలగజేసినవి.

నిజానికి వీట్ మిన్ సేనల విజయం ఆశ్చర్యజనకం కానక్కరలేదు. యుద్ధం చెయ్యడంవల్ల తుదకు తమకు స్వాతంత్ర్యం సిద్ధించగలదన్న విశ్వాసం లేకపోవడంచే వీట్ నామ్ సైనికులు మనఃపూర్వకంగా యుద్ధంలో పాల్గొనడం లేదనీ, ఇండో-చైనా నుంచి సంపూర్ణంగా ఉపసంహరించుకోగలమని ఫ్రెంచి వారు స్పష్టపరిచినప్పుడుగాని ఫ్రాన్సుకు విజయం చేకూరదని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్ హోవరే ఈ మధ్య వక్కాణించారు.

"చేసి చేసి చేతులు కడుక్కొన్న" చందంగా ఇన్నేళ్ళు అష్టకష్టాలూ పడి వీట్ నామ్‌కు విజయం సాధించిపెట్టి చివరకు నెత్తిన చెంగువేసుకుని దేశం నుంచి తొలగిపోవడానికి ఫ్రెంచివారికేమంత కక్కుర్తి?

అందుచేత, ఏదోక విధంగా రాజీపడి ఇండో-చైనా యుద్ధాన్ని ముగించాలని ఫ్రెంచి రాజకీయ పక్షాలన్నీ ఆతురత కనపరచడం సహజమే.

ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ ప్రకటన ననుసరించి వీట్ నామ్ సైనికులు మనఃపూర్వకంగా యుద్ధం చేయనప్పుడు, తమకు లాభసాటిగాని యుద్ధంలో చేతులు కాల్చుకోవడానికి ఫ్రాన్సు సమ్మతించనప్పుడు, బావోడైకంటె హోచిమిన్‌కు [illegible] విజయం కాదు గదా?

అమెరికా సహాయంతో కొరియా యుద్ధం నుంచి బతికి బయటపడిన దక్షిణ కొరియా నాయకుడు డాక్టర్ సింగ్మన్ రీ తన సైన్యాలను ఇండో-చైనాలో ఫ్రెంచివారికి సహాయం పంపుతానన్నాడను కొండి.

సింగ్మన్ రీ సైనికులు హోచిమిన్ సేనలతో పోరాడిన పక్షంలో ఆసియా వాసులచే ఆసియా వాసులను ఓడగొట్టించామన్న ప్రయోజనాన్ని పాశ్చాత్యులు సాధించినవారు కావచ్చు.

కాని, సింగ్మన్ రీ సైన్యాలు ఇండో-చైనా యుద్ధంలో కలగజేసుకునేట్టయితే పొరుగునున్న చైనా చూస్తూ ఊరుకుంటుందా? అప్పుడు ఇండో-చైనా యుద్ధం కొరియా యుద్ధం వలె మరొక అంతర్జాతీయ యుద్ధరంగంగా మారదా?

డాక్టర్ సింగ్మన్ రీ, జనరల్ చాంగ్‌కై షేకులవంటి యుద్ధోన్మాదులకు అలాంటి పరిస్థితి అనుకూలించవచ్చు. కాని, శాంతికాముక ప్రపంచం దానిని ఎంతవరకు హర్షిస్తుంది?

అందుచేతనే ఇండో-చైనా యుద్ధాన్ని, దాని పూర్వాపరాలను చర్చించకుండా తక్షణం విరమించవలసిందని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ పార్లమెంటు వేదిక నుంచి ఉభయపక్షాలకు హృదయపూర్వక విజ్ఞప్తి చేస్తున్నారు.

ముఖ్యంగా, మరొక రెండు మాసములలోనే జెనీవా సమావేశంలో ఇండో-చైనా సమస్య చర్చించబడనున్నప్పుడు ఈ లోపల అనవసర హత్యాకాండను వారించవలసిందిగా భారత ప్రధాని 'కావించిన విజ్ఞప్తి పాలించదగింది కాదా?



"పాకిస్తాన్ శాంతిప్రియ రాజ్యం"—ప్రధాని మహమ్మద్ ఆలీ

నెల్లూరు జిల్లా భూములకు రెమిషను

జమాబందీ సమయంలో ఆలోచించ గలరట

కర్నూలు, ఫిబ్రవరి 23 — రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ జి. యల్లమందారెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, 1953 అక్టోబరు 27 వ తేదీన నెల్లూరు జిల్లా కలక్టరుకు ఒక మెమోరాండం అందజేయబడినదని, అధికంగా వర్షాలు కురవడం వల్ల 150 చెరువులకు గండ్లు పడినట్లు దానిలో పేర్కొన్నారని, వెంటనే మైనర్ ఇరిగేషన్ సిబ్బందికి, గ్రామోద్ధరణ స్కీము ఓవర్ సీర్లకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు తగిన ఉత్తరువులు జారీచేసి, ఆ గండ్లు మరమ్మతు జరిగేటట్లు చూశారని అన్నారు. రైతులకు విరివిగా విత్తనపు ధాన్యం పంపిణీ చేయాలన్న ఉత్తరువులు కూడా జరిగిన వన్నారు.

రెమిషన్ విషయంగురించి ప్రస్తావిస్తూ, ఆయా గ్రామాల జమాబందీలు జరిగేటప్పుడు, మునిగిపోయిన పంటలకు రెమిషన్ ఇవ్వడాన్ని గురించి పరిశీలించ గలరన్నారు.

దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు రెవిన్యూ మంత్రి సమాధానం చెబుతూ, చెరువుల గండ్లు పూడ్చడానికి 60,000 రూపాయలను పి. డబ్ల్యు. డి. వారు ఖర్చు చేశారని, ఇంతవరకు మైనర్ ఇరిగేషన్ల కింద 1,20,000 ఖర్చు జరిగిందని, వచ్చే వర్షాకాలంలోగానే గండ్లు పూడ్చడానికి కృషి జరుగుతున్నదని అన్నారు కూడా.

వంతెనల నిర్మాణం

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం చెబుతూ, గుంటూరు జిల్లాలోని మరిచెడు-వినుకొండ రోడ్డుపై గుండ్లకమ్మ మీద [illegible] వంతెనల అవసరం కలదని, [illegible] ప్రభుత్వం నిర్మించవలచిందని, [illegible] కలదని అన్నారు.

మిస్టర్ శ్రీ పి. పుండరీకాక్షాచార్యులు గారు [illegible] మంత్రి [illegible] నిర్మాణానికి [illegible] ప్రభుత్వం [illegible] అన్నారు.

దీనికి మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు సమా

(మిగతా 1 వ కాలంలో)

జిల్లా బోర్డులు

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వానికి లేదని, పంచాయతీలకు సులభమైన ఎన్నికల పద్ధతిని కని పెట్టాలని ఆలోచిస్తున్నదన్నారు. వయోజన వోటింగ్ పద్ధతిలో చాలా ఖర్చులు అవసరం కావడమే కాక రెవిన్యూ శాఖవారు తమ కాలాన్ని దానికోసం హెచ్చుగా వినియోగించవలసివస్తున్నదని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి అభిప్రాయాలను ధృవపరుస్తూ, వయోజన వోటింగ్ పద్ధతికి స్వస్తిచెప్పాలన్న అభిప్రాయం ప్రభుత్వానికి లేదన్నారు. కాకపోతే ఇంగ్లీషులో వున్న వాక్యాలకు పెడర్థం చెప్పి, ప్రతిపక్షంవారు కేవలం వాదనకోసం ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు.

ప్రతిపక్షం నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేస్తూ, అలా అయితే వయోజన వోటింగ్ పద్ధతిపై ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం ఎందుకు సిద్ధపడడంలేదో చెప్పాలన్నారు.

ఆ తరువాత శ్రీ సుబ్బారెడ్డిగారు తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకమైన శాఖ వుండనందున రెవిన్యూశాఖ సహాయం తీసుకొనవలసిన అవసరం వుందన్నారు. ఎన్నికైన ప్రతినిధులువున్న బోర్డులను పనిచేయించి కలెక్టరు ఆఫీసులను రద్దు చేయాలని సూచించారు. జిల్లాకలెక్టర్ల దృక్పథంలో మార్పు రాలేదని, ప్రజల శ్రేయస్సుపట్ల వారికి ఏమాత్రం శ్రద్ధ లేదని అన్నారు. జిల్లాబోర్డులకు లక్షలు ఖర్చు పెట్టామని మంత్రి చెబుతున్నా ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులకు సరైన జీతాలు ఎందువల్ల ముట్టడం లేదో చెప్పాలన్నారు, జిల్లాబోర్డుల ప్రెసిడెంటులు మీద ఉపాధ్యాయులపట్ల శ్రద్ధచూపక, స్వంత అవసరాలకు కావలసిన జీపుకార్లపట్ల హెచ్చు శ్రద్ధ చూపుతున్నారన్నారు. రాజ్యాంగరీత్యా జమీందార్లకు నష్టపరిహారం చెల్లించదలుస్తున్న ప్రభుత్వం జిల్లాబోర్డులను రద్దు చేయడానికి రాజ్యాంగం అంగీకరిస్తుందేమో పరిశీలించిందా అని ప్రశ్నించారు.

శ్రీ కృష్ణ (కమ్యూనిస్టు, బాపట్ల) ప్రభుత్వం క్రమక్రమంగా అధికారాలు నిరంకుశరాజ్యాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆక్షేపించారు. ప్రజాభిమానం కోల్పోయినవారినే మంత్రులుగా తిరువాన్కూర్—కొచ్చిన్‌లోవుంచి పరిపాలన జరిపించడంతో కాంగ్రెసు పార్టీ తత్వం బయటపడినదన్నారు. జిల్లా బోర్డుల స్వపరిపాలనాన్ని పరిశీలించి వాటిలోపాలను తెలుసుకొని దానికిగాను కమిటీని నియమించాలని కోరారు. స్థానిక సంస్థలను ప్రభుత్వ శాఖల నిబంధనలతో అష్టదిగ్బంధనం చేయడంవల్లనే అవి సరిగా పనిచేయడం లేదన్నారు.

శ్రీ బి. కృష్ణమూర్తిరావు (కాంగ్రెసు, పుంగనూరు) గారు బిల్లును బలపరుస్తూ జిల్లాబోర్డుల ఆదాయాలు వృద్ధిపొందుతున్నవని పంచాయతీబోర్డుల ఏర్పాటుతో నీటి స్థితి మరి అధ్వాన్నమై పోయిందని అన్నారు. విద్యావ్యాప్తి కార్యక్రమాలను అసలు జరిపించడంలో కూడా జిల్లాబోర్డుల అధికారాలను తుంచివేశారని, అలాంటప్పుడు ఈ బోర్డులను ఇంకా వుంచి ప్రయోజనం లేదని అన్నారు. పంచాయతీ సభ్యులనుంచి ఎన్నికైన కమిటీల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపించాలని కోరారు. ఇలా చేయడంవల్ల ఎన్నికలలో వృధాగా ఖర్చులు చేయవలసిన అవసరం వుండదన్నారు.

శ్రీ ఎస్. వేమయ్య [illegible] గారు జిల్లాబోర్డులు సక్రమంగా పనిచేయడం లేదన్నారు. జిల్లాబోర్డుల కింద వున్న ఆసుపత్రులలో [illegible] లేవన్నారు. [illegible]

శ్రీ [illegible] గారు జిల్లాబోర్డుల అధికారులు [illegible] అనుభవం లేనివారు కనుక వారి పరిపాలన ఎంతో శ్రీకరంగా వుండదన్నారు. ఎర్ర

నియోజక వర్గాల విభజన సంఘం

కర్నూలు ప్రయాణం వాయిదా

కర్నూలు, ఫిబ్రవరి 23-ఫిబ్రవరి 25 వ తేదీన ఇక్కడికివచ్చి సాక్ష్యాలను రికార్డు చెయడానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకొనడానికి నిశ్చయించుకున్న నియోజకవర్గాల విభజన సంఘంవారు, తమ ప్రయాణాన్ని మార్చి రెండవ వారానికి వాయిదా వేసుకున్నారు.

ఈ సంఘంవారు పంపిన ప్రతిపాదనలను ఆంధ్రమంత్రివర్గం ఇదివరకే పరిశీలించి తన అభిప్రాయాలను రూపొందించింది కూడా. (మ. వి.)

క్యూటివ్ ఆఫీసర్లు, అనధికారులతో కూడిన కమిటీల ద్వారా జిల్లాబోర్డులను నడపవచ్చు నన్నారు. జిల్లాబోర్డుల ఆధ్వర్యాన వున్నంతవరకు ప్రాథమిక విద్యకు ముక్తి వుండదన్నారు. ఒక్క ఆఫీసు జిల్లాలోని అన్ని ప్రాంతాలను చూచి అందరి అవసరాలు తెలుసుకొనడం అసాధ్యమని అంటూ హైస్కూల్సు, మిడిల్ స్కూల్సును రాష్ట్ర ప్రభుత్వం అధికారం కిందకు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామానికి పంచాయతీ బోర్డును ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టరు ఎక్స్ అఫీషియో చెయిర్మన్‌గావుండే అనధికార కమిటీల ఆధ్వర్యాన జిల్లా బోర్డులు నడపబడాలని సూచించారు. జిల్లా బోర్డుల అధికారాలను ఏకో ఒకవ్యక్తికి అంటగట్టడానికి తాను అంగీకరించనన్నారు. కాంగ్రెసువారు పరిపాలన చేస్తున్నా అవినీతికి, లంచగొండితనానికి అంతులేకుండా పోయినదన్నారు.

సవరణల ప్రతిపాదన

ఆ తరువాత స్పీకర్ మాట్లాడుతూ బిల్లుపై చర్చపూర్తి అయినదని, ఇక సవరణలను సభ్యులు ప్రతిపాదించవచ్చునని ప్రకటించారు.

ఈ సవరణలలో స్పెషల్ ఆఫీసర్ల గడువు పొడిగింపు తేదీలు రకరకాలుగా వున్నవి. వీటిలో అధిక భాగాన్ని కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపాదించదలచారు. సెప్టెంబరు 30 వ తేదీ లోగా అని శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ య. వి. సుబ్బారెడ్డిగార్లు సూచించారు. 1954 ఏప్రిల్ 30, 1954 మే 30 1954 జులై 31 అన్న తేదీలను సూచిస్తూ శ్రీ కృష్ణ శ్రీ వి. శంకరయ్య శ్రీ బాపయ్యచౌదరి, శ్రీ టి లక్ష్మీనారాయణరెడ్డిగార్లు సవరణ ప్రతిపాదలు తెచ్చారు.

శ్రీ వెంకటసుబ్బారెడ్డిగారు బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకుపంపాలని కోరారు. దానిని స్పీకరు నిరాకరిస్తూఇప్పుడు బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపాలనడంలో అర్థంలేదన్నారు.

ప్రతిపక్షం నాయకుడు శ్రీ నాగిరెడ్డి గారుమాట్లాడుతూ బిల్లునుగురించి తన అభిప్రాయం చెప్పే అవకాశ మివ్వకుండా నే సామాన్య చర్చపూర్తయినట్లు స్పీకరు ప్రకటించడంపట్ల ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

దానిపై మంత్రి శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుతూ స్పీకరు అనుమతి నే చర్చను కొనసాగింప జేయడానికి తన అభ్యంతరం లేదన్నారు. కాని స్పీకర్ అందుకు అంగీకరించలేదు. "సినిమారీలు"ను తిరిగి వేసి చూపించినట్లుగా సభను నడపడానికి వీలు కాదని, ఒకనిర్ణయం జరిగిపోయినదని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు సవరణలను గురించి మాట్లాడుతూ, బిల్లును సెలెక్టుకమిటీకి పంపాలన్నది కూడా ఒక సవరణే కనుక దానిని కూడా పరిశీలనలోకి తీసుకోవా లన్నారు.

కాని బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకు పంపించాలన్న ప్రతిపాదనను స్పీకరు త్రోసివేశారు. స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగింపచేసే బిల్లును మరొక బిల్లుగా ఎందుకే ప్రతిపాదించడానికి వీలు లేదన్నారు.

ఆ తరువాత సవరణలపై [illegible] శ్రీ [illegible] గారు [illegible] ఈ మధ్యను జరిగిన పంచాయతీల ఎన్నికలలో గ్రామాలలో లిటిగేషన్ ఎంతో తీవ్రంగా వున్నదో

కమ్యూనిస్టుల అభిశంసన తీర్మానం త్రోసివేత

—ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

కర్నూలు, ఫిబ్రవరి 23—జిల్లాబోర్డుల ఎన్నికలు జరుపనందుకు ప్రభుత్వాన్ని అభిశంసించే నిమిత్తం కమ్యూనిస్టుపార్టీ నేడు అసెంబ్లీలో ప్రతిపాదించిన తీర్మానాన్ని స్పీకరు శ్రీ నల్లపాటి వెంకటరామయ్య త్రోసివేసినందుకు నిరసనగా కమ్యూనిస్టు సభ్యులు, స్వతంత్రసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు శాసనసభనుంచి నిష్క్రమించారు.

ఈ అభిశంసన తీర్మానం సక్రమంగా వున్నప్పటికీ, ఈ సభవారి ముందు చర్చలో వున్న బిల్లుకు సంబంధించింది గనుక, దానిపై చర్చను అరికడుతున్నది గనుక త్రోసివేయవలసి వచ్చిందని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

అక్టోబరు 1 వ తేదీన పోలీసు ఖర్చులు

కర్నూలులో 75 వేల రూపాయలట

కర్నూలు, ఫిబ్రవరి 23— ఆంధ్ర రాష్ట్ర అవతరణ మహోత్సవం సందర్భంలో పోలీసు బందోబస్తు ఏర్పాట్ల కింద 64,967-14-0 ఖర్చు జరిగినదని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ యం. వీరభద్రంగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బందోబస్తు డ్యూటీలో వున్న పోలీసులకు భోజనాల ఖర్చును ప్రభుత్వమే భరించిందని, ఇందు కింద 10 వేల రూపాయలు ఖర్చు జరిగిందని కూడా డిప్యూటీ ముఖ్యమంత్రి వివరించారు.

ప్రధాని వచ్చినప్పుడు జరిగిన బందోబస్తుల ఖర్చుల వివరాలు చెప్పమని శ్రీ పి. గోపాలకృష్ణ నాయుడుగారు కోరగా అలాంటి వివరాలను సేకరించవలసి అవసరమని, అవి సేకరించడం చాలా కష్టమని కూడా డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నారు.

తనపై అవిశ్వాస తీర్మానం

చట్టబద్ధంగా లేదని విజయవాడ చెయిర్మన్ పెట్టిన పిటిషన్ హైకోర్టులో త్రోసివేత

మద్రాసు, ఫిబ్రవరి 23— చెయిర్మన్‌పై అవిశ్వాసతీర్మానాన్ని ఈ నెల 24 వ తేదీన విజయవాడ మునిసిపల్ కౌన్సిల్‌లో చర్చకు తేనుండా రెవిన్యూ డివిజనల్ ఆఫీసరును నిరోధిస్తూ ఉత్తరువు చేయాలని విజయవాడ మునిసిపల్ చెయిర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు దాఖలు చేసిన పిటిషన్‌ను నేడు హైకోర్టులో న్యాయమూర్తి బాలకృష్ణయ్యర్ త్రోసివేశారు.

లెబనాన్ ప్రధాని రాజీనామా

బేరూట్, ఫిబ్రవరి 23—లెబనాన్ ప్రధాని అబ్దుల్లాయామీ నిన్న రాజీనామా చేశారు.

అందరికీ [illegible] వచ్చిందని, అలాంటి పరిస్థితులలో జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపించడం మంచిది కాదని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ల గడువు [illegible] పోయిందన్నారు.

ఆ తరువాత సభను రేపటికి స్పీకరు వాయిదా వేశారు.

తాజా వార్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23— తుంగభద్రానది నీటిని కృష్ణా డెల్టాలో రెండవ పంట వరి సాగుకు వినియోగించుకోడానికి తుంగభద్ర బోర్డు నేడు ఆమోదించింది.

భారత రక్షక సైన్యం కడపటి జట్టు

ఇండియాకు పయనం

సోల్, ఫిబ్రవరి 23—శాంతి రక్షక సైన్యానికి చెందిన కట్ట కడపటి జట్టు నేడు కొరియానుంచి "జలదుర్గ" అనే నౌకలో ఇండియాకు బయలు దేరింది.

ఈ జట్టుకు చెందిన సుమారు వేయిమంది సభ్యులు రెండు ట్రెయిన్‌లలో నిస్సైన్యీకృత మండలంనుంచి నేటి ఉదయం ఇన్చాన్ రేవుకు చేరారు. నౌకలో సామానులు సర్దటకు ఏర్పాటులు చేయడానికి 217 మంది భారత సైనికులు ముందుగా నిన్ననే ఇన్చాన్‌కు వెళ్ళిన సంగతి పాఠకులకు విదితమే.

కొందరు కొరియన్‌లు ఇండియా వ్యతిరేక ప్రదర్శనాలు జరుపుకున్నందున భారత సైనికుల ట్రెయిన్‌లు ప్రయాణం చేస్తున్నప్పుడు ఎట్టి సంఘటనలూ జరగకుండా నివారించడానికి నిస్సైన్యీకృత మండలంనుంచి ఇన్చాన్‌వరకు దారి పొడుగునా అమెరికన్ సాయుధ సైనిక దళాలు కాపలా వుంచబడ్డాయి.

సరిహద్దు గాంధీ

రెండు, మూడు రోజులలో లాహోరుకు రాక

లాహోరు, ఫిబ్రవరి 23—రెండు మూడు రోజులలో ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ ఇక్కడికి వచ్చేది [illegible] పాకిస్థాన్ [illegible] రాష్ట్రంలో ఆయన [illegible] తిరగడానికి పాకిస్థాన్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. [illegible] రావల్ పిండిలో [illegible] నాయకుడు ఒకడు పత్రికా విలేకరులకు చెప్పాడు.

మద్యనిషేధం

(1 వ పేజీ తరువాయి)

సమావేశం [illegible] ఆధిక సంఖ్యాకులు కూడా మద్యనిషేధాన్ని క్రమంగా అమలు జరిపించడానికి, దానివల్ల లాభాలు వుండేటట్లు చేయడానికి ఏవో కొన్ని మార్పులు జరగాలని సూచించారట కూడా.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ [illegible] రెండు రోజులలో సమావేశమై మద్యనిషేధ సమస్యను గురించి చర్చ జరపనున్నది. ఇక కమ్యూనిస్టు, [illegible] పార్టీలవారు మద్యనిషేధాన్ని రద్దుచేసి తీరాలని పట్టుపడుతున్నారు. అయితే, దానికి రాజ్యాంగ సంబంధమైన చిక్కులుంటే, శ్రీ రామమూర్తి కమిటీ సూచనల ప్రకారం మద్యనిషేధ చట్టాన్ని సవరించాలని [illegible] అన్నారు కూడా.

[illegible] 1955 ఫిబ్రవరి 14 వ తేదీ దాకా అలాగే వుంచాలని బీహార్ ప్రభుత్వం నిర్ణయించింది.

విశాఖపట్నం గ్రంథాలయం

అసెంబ్లీలో ప్రశ్నలు

కర్నూలు, ఫిబ్రవరి 23—విద్యాశాఖా మంత్రి శ్రీ ఎస్. వి. పి. పట్టాభిరామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ వీరభద్రంగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ, 1950-51 విశాఖపట్నంలో స్థానిక గ్రంథాలయ సంఘ నెలకొల్పబడి చట్టం ప్రకారం రు.19,557-14-1లు రాబట్టిందని, ప్రభుత్వం వాటాగా రు. 9,952-8-0 లు చెల్లించారని అన్నారు. 1952-53 లో రు.4,357-3-3 విలువగల పుస్తకాలు 1953 ఏప్రిల్ 1 వ తేదీ నాటికి 36-9-0 ల పుస్తకాలు కొన్నారని, 1952-53 లో ఎస్టాబ్లిష్ మెంట్ ఖర్చులు 329-15-0, 1953 ఏప్రిల్ నుంచి నేటివరకు 1,699-3-0 లు ఖర్చు జరిగినట్లు చెప్పారు. విశాఖపట్నంలో సెంట్రల్ లైబ్రరీ వున్న భవనం కేవలం లైబ్రరీ కోసమే ఉద్దేశించినది కాదన్నారు.

దీనిపై అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, పోషకులను రెండు కంట్రోల్ ద్వారా సంపాదించాలని, ఉపయోగించుకొనని గదులకు మాత్రమే 30 రూ. అద్దె ఇస్తారని, అద్దెకిచ్చిన గదుల్లో గ్రంథాలయానికి ఉపయోగించే భాగం కంటె ఎక్కువో చిన్నదో చెప్పలేనని వివరించారు కూడా.

అనంతపురం సబ్-జైళ్లు

న్యాయశాఖామంత్రి శ్రీ విశ్వనాథంగారు శ్రీ యల్. లక్ష్మీనారాయణరెడ్డిగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ, 1952 లో అనంతపురం సబ్‌జైలులో ఒక ఖైదీ, 1953 లో ఉరవకొండ సబ్-జైలులో మరొక ఖైదీ, తాడిపత్రి సబ్-జైలులో మరొక ఖైదీ మరణించారని, అనంతపురం జిల్లాలోని మిగిలిన సబ్-జైళ్ళలో ఎవ్వరూ చనిపోలేదని అన్నారు. దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ, ఈ చావులను గురించి దర్యాప్తు చేయించి, ఏదైనా జరిగివుంటే తగు చర్యలు ప్రభుత్వం తీసుకొనగలదని అన్నారు కూడా.

శ్రీమతి త్రివేదిగారిచే స్థానిక ఆసుపత్రుల సందర్శన

కర్నూలు, ఫిబ్రవరి 23 — ఆంధ్ర గవర్నర్ శ్రీ త్రివేదిగారి సతీమణి శ్రీమతి కుసుం త్రివేదిగారు ఫిబ్రవరి 18 వ తేదీన తలవని తలంపుగా వెళ్ళి స్థానిక మునిసిపల్ ఆసుపత్రిని, మునిసిపల్ ప్రసూతి కేంద్రాన్ని సందర్శించారు.

మునిసిపల్ ఆసుపత్రిలో ఆమెకు డాక్టర్ జి. లక్ష్మీరెడ్డిగారు స్వాగతమిచ్చారు. ప్రసూతి కేంద్రంలో శ్రీమతి కుసుం త్రివేదిగారికి డాక్టర్ జమీలా బేగమ్ స్వాగత మిచ్చారు.

ఆసుపత్రి నడవడి గురించి శ్రీమతి త్రివేదిగారు ఆతురతగా ప్రశ్నలు వేసి తెలుసుకొన్నారు. అక్కడ జరుగుతున్న కృషిపట్ల ఆమె సంతృప్తి వ్యక్తపరిచారు. ప్రతిరోజూ ఈ ఆసుపత్రిలో 200 మంది స్త్రీలతో సహా 500 మంది రోగులు మందు తీసుకుంటున్నారని, వీరినందరినీ ఒకే ఒక డాక్టర్ చూడవలసి వుంటుందని ఆసుపత్రి అధికారులు శ్రీమతికుసుంత్రివేదిగారికి చెప్పారు. ప్రతిదినం 230 మంది స్త్రీ రోగులకు చికిత్స చేయవలసివున్నా, ఆసుపత్రిలో ఒక్క లేడీ డాక్టర్ కూడా లేకపోవడం శోచనీయమని శ్రీమతిత్రివేది గారు అన్నారట.

ఆంధ్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు

కర్నూలు, ఫిబ్రవరి 23—కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ వెద్యనాథన్‌గారు ఆంధ్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టర్‌గా నియమించబడ్డారు.

బడిపంతుళ్ల ఇక్కట్లు

విద్యామంత్రి వద్దకు రాయబారం

కర్నూలు, ఫిబ్రవరి 23—జిల్లాబోర్డుల కింద వున్న హైస్కూళ్లు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అన్ని [illegible] చెందిన ఉపాధ్యాయులకు జీతాలు [illegible] సెలవు నెలలకు [illegible] అనుమతించాలని ఆంధ్ర విద్యామంత్రి శ్రీ ఎస్. వి. పి. పట్టాభి రామారావు గారి వద్దకు నిన్న రాయబారం వెళ్ళిన గుంటూరు జిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ యం. రామచంద్రరావు, జాయింటు కార్యదర్శి శ్రీ గద్దె లక్ష్మీనారాయణ గార్లు విజ్ఞప్తి చేశారు.

తెలుగు పండితులకు యస్. యస్. యల్. సి. క్వాలిఫికేషన్ కావాలనే నిబంధనను తొలగించాలని, ఉపాధ్యాయులందరికి ఒకే రకమైన సెలవు నిబంధనలను ఏర్పాటు చేయాలని, ఎయిడెడ్ స్కూళ్ల ఉపాధ్యాయులకు ఉచితవైద్య సౌకర్యాన్ని కూడా మంజూరు చేయాలని, కనీసం యస్. యస్. యల్. సి. తరగతి వరకైనా బడిపంతుళ్ళ బిడ్డలకు ఉచిత విద్యాసౌకర్యాలను కలుగజేయాలని గుంటూరుజిల్లా టీచర్సు గిల్డు ప్రతినిధులు మంత్రికి తెలిపారు.

మంత్రి సావధానంగా విని శక్తికొలది కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

[illegible] మార్కెట్స్ కమిషన్ సభ్యుడుగా నియమించబడినారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

వరుడు కావలెను

శివకరణం శాఖలో 16 సం॥ కన్యకు, ఉద్యోగస్థుడు, లేక, కాలేజి క్లాసులు చదివిన లేక చదువుచున్న 20 నుండి 28 సం॥ వరుడు కావలెను. మంచి కట్నము గాని, ఇంకా చదువుటకు సంవత్సరమునకు రు.500/- చొప్పున రెండు లేక మూడు సం॥ వరకు స్టైపెండు (Stipend) గాని ఇవ్వబడును. ఇంటిపేరు, వయస్సు, విద్య, ఉద్యోగము, వ్యాసంగము, తండ్రి గారి పేరు, వృత్తి, ఆస్తి వగైరా తెలుపుచూ, వరుని తండ్రి లేక గార్డియన్ తో మాత్రమే ఈ సంబంధము జరుపబడును.

బాక్సు నెం. 126, కేరాఫ్ "ఆంధ్రప్రభ" మద్రాసు - 2.

టెండరు నోటీసు

తెలూకుజిల్లా గోప్రాపు తాలూకా, బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీ, కాశిపాలెం వృత్తిం పేట (మెయిన్ రోడ్డు) పడమర సీస, శాఖలు రోడ్డు వేయుటకు, సీల్డు టెండర్లు 4.3.1954 తేదీ సాయంకాలము 4 గంటల వరకు బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీ ఆఫీసులో యీ దిగువ సంతకము చేసినవారిచే తీసుకొనబడును. సదరు టెండర్లు 5.3.54 తేదీ 11 గంటలకు యీ దిగువ సంతకము చేసినవారిచే పరిశీలించబడును. టెండరు ఫారములు పంచాయితీ ఆఫీసులో పని చేయు కాలమందు రూ 1/- చెల్లించి పొంద వచ్చును. ప్రతి పనికి యీ క్రింద కనపరచిన ధరావత్తు సైకం చెల్లించి, రశీదును టెండరుతో జతపరచి పంపవలెను. రశీదు లేని టెండర్లు నిరాకరించబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పని వివరం: కాశిపాలెం వృత్తిం పేట
ఎస్టిమేటు రు. 1,550/-
ధరావత్తు రు. 75/-

కాశిపాలెం పడమర పేట
ఎస్టిమేటు రు. 670/-
ధరావత్తు రు. 35/-

వి. సి. రామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తాడిపత్రి మునిసిపాలిటీ

1954-55 సం॥ నకు ప్రింటింగు మరియు బైండింగు పనుల కాంట్రాక్టుకుగాను రూ 50/-ల డిపాజిట్టుతో సీలువేసిన టెండరు మునిసిపల్ కమీషనర్ గారికి 8 3-54 తేదీవరకు తీసుకొనబడును. టెండరు ఫారములు ఆఫీసులో పొందవచ్చును.

(సం) వేంగొల్లు చంద్రారెడ్డి,
కమీషనర్, తేదీ 17-2-54

ప్రకటన

ఒంగోలు మునిసిపాలిటీ

1954—55 సంవత్సరమునకు మునిసిపల్ మార్కెట్టు, ప్రాటరు హౌసులు, బస్సు మరియు లారీ స్టాండు, బండ్ల దొడ్డి ఫీజు వసూలుచేయు హక్కును, పంది పెంట ప్రోగు చేసుకొను హక్కును కమీషనరువారిచే 1954 సం॥ మార్చి నెల 5 వ తేదీ శుక్రవారము మధ్యాహ్నము 2 గంటలనుండి బహిరంగముగా ఏలము వేయబడును. షరత్తులు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

జి. మునికృష్ణయ్య, కమీషనరు.
మునిసిపల్ ఆఫీసు, ఒంగోలు, 19-2-54

నేనున్ను, నా తమ్ముళ్లైన నంజుండరావు, వెంకటరమణారావు, భాస్కరరావు, రామమూర్తి అనువారలున్ను, మా తండ్రి అయిన గజరాంపల్లె రామచంద్రరావున్ను హిందూ జాయింటు కుటుంబముగా వుంటూ వున్నాము. ఇటీవల మా తండ్రి అయిన రామచంద్రరావు కుటుంబమునకు క్షేమము గానిపనులు చేయుచూ, కుటుంబాన్ని మునుపు కాకుండా స్వప్రయోజనార్థము కుటుంబపు తాలూకు, కడప తాలూకా కోత్తియం రామరాజు పల్లెలోను, రు. ప్రతాలూకా పాత కొత్తచెర్వు అనుపల్లె గ్రామాలలోవుండు స్థిరాస్తులను కొంతమందికి విక్రయించి అమ్మకట్టులున్ను, మరి కొంత ఆస్తిని అమ్ముటకు ప్రయత్నిస్తున్నట్లున్ను తెలియుచున్నది. అట్లు అమ్ముటకు మా తండ్రికి ఏలాటి హక్కు గాని అధికారం గాని లేదు. కొన్ని వారున్ను, కొనదలచినవారున్ను, పై విషయము గమనించవలయునని కోరుచున్నాము. మా హక్కుకు విరుద్ధముగా కొన్నయెడల మేము కోర్టువారి ద్వారా, క్రిమినల్ సివిలు చర్యలకు వారలు బాధ్యులుగా వుండురని తెలుపడమైనది.

జి సోమసుందరరావు,
(కోత్తియం రామరాజుపల్లె, కడపతాలూకా.

వేలం నోటీసు

విజయనగరం మునిసిపాలిటీ 1954-55 సంవత్సరమునకు చెందిన యీ మునిసిపల్ రోడ్లు తాలూకు కమేలాలు, బస్సు అండ్ కారు స్టాండులు, మహోత్సవాల [illegible] అమ్మకపు హక్కులు 11-3-54 తేదీ వుదయం 9 గంటలకు ఆరాయకు మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా కమీషనరు వారిచే వేలం వేయబడును. వివరములు మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవలెను.

డి. కృష్ణమూర్తి శెట్టి, కమీషనరు
విజయనగరం, మునిసిపల్ ఆఫీసు, 17-2-54

ప్రకటన

మర్ఫీ రేడియోలు

రేడియోలు, రేడియోగ్రాములు నగదుకు గాని, నెలసరి వాయిదాలమీద గాని (సెటిలో మాత్రమే) ఇవ్వబడును. వాటికి పెట్లు మూన్యోకొన వచ్చును.

జె. జి. ఫాన్ కంపెనీ,
15, మింట్ స్ట్రీటు, గెంల్ట్‌లో షడ్రీ) మద్రాసు-3

టెండరు నోటీసు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.

(1) సెన్ట్ మెయి నెనుకి నై పు కచ్చి యుడు సి కాల్యయు విస్తరించడానికి 2) సహర్మ తాగడ వనుటున్న ప్రహరీ గోడ విస్తరించడానికి 3) అగ్రికల్చరల్ అబ్జర్వేటరీకి షేప్లు వేసిన, లా వేటరీ నిర్మించుటకు సీలు వేసిన టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 15-3-54 సోమవారం సా. 4 గం.ల వరకు తీసుకొనబడును. మెయిన్స్ పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు 10/-లు చెల్లించి, దరఖాస్తుమీద ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

డిప్యూటీ రిజిస్ట్రారు.

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.

తెలుగులో "ద్రవిడ భాషా పరిశీలనము" ముద్రించుటకు సీలు వేసిన టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 22-3-1954 సోమవారం సా 1 గం. వరకు తీసుకొనబడును. మిగిలిన వివరాలకు రిజిస్ట్రారుకు వ్రాయవచ్చును.

(సం) కే. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ప్రకటన

శ్రీశైల భ్రమరాంబా, మల్లికార్జున స్వాములవారి మహా శివరాత్రి ఉత్సవము 1954

"శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే" శ్రీశైల శిఖరదర్శన మాత్రమున పునర్జన్మలేదని పై రీతి పురాణములు ఘోషించుచున్నవి. కావున ప్రతి యొకరును మానవజన్మము లభించినందుకు ఒక మారైనను శ్రీశైల యాత్రివలని, మరియు శ్రీ మల్లికార్జున జ్యోతిర్లింగదర్శన భాగ్యము వలని మహా పుణ్యముకు భాగులగు పదవ కాశమును జారవిడువకుందురు గాక!

ఈ సంగియ యాత్రికుల కొరకు కల్పించు సౌకర్యములు:—

1. సేటి వసతులు, బసలు, లైట్లు వగైరాల సౌకర్యములు ఎక్కువ గావింపబడినవి.

2. దేవస్థానమువారి వలన ఒక స్టోరు (అంగడి) క్యాంటీన్ (శుద్ధియైన బ్రాహ్మణ భోజన & కాఫీ ఫలహారశాల) యాత్రికుల సౌకర్యార్థము సరసమైన ధరలకు దొరకుటకు ఏర్పాటు చేయడమైనది.

3. యాత్రికుల భద్రత నిమిత్తము, యాత్రికుల పెట్టెలు, విలువగల సొమ్ములు, డబ్బు వగైరా దేవస్థానమువారి పూచీ మీద భద్రపరచి యాత్రికులు కోరినప్పుడు తిరిగి యిచ్చుటకు ఒక వస్తురక్షణశాల (Safe Custody) ఏర్పాటు చేయబడియున్నది.

4. యాత్రికుల సత్కాలక్షేపమునకుగాను మార్చి 1, 2, తేదీలలో అధికవక్తలను విద్వాంశిరులగు శ్రీ విద్వాన్ బి. జి. రామరాజు భాగవతారు గారిచే హరికథలున్ను, "తర్క వేదాంత విశారద" శ్రీ ముదిగొండ వేంకట రామశాస్త్రి గారిచే వేదాంతోపన్యాసములును, మైక్, లౌడ్ స్పీకర్ల ద్వారా వినిపింపబడును.

5 యాత్రికుల సౌలభ్యముకొరకు ఒకసారి దర్శనమునకు దర్శన టికెట్టు ఒకటింటికి రు. 1-0-0 (ఒక రూపాయ) మాత్రమే నిర్ణయింపబడియున్నది.

6 యాత్రికులు ఇతర వివరములు తెలిసికొనుటకు విచారణశాల (Enquiry Office) ఏర్పాటుపబడియున్నది.

యాత్రికులు ఈ పైని సదవకాశమును వినియోగించుకొని శ్రీ భ్రమరాంబా, మల్లికార్జునుల దర్శించి వారి కృపకు పాత్రులగుదురు గాక.

శ్రీశైలమునకు చేరుమార్గములు:—

1. మార్కాపురము-దోర్నాల-చింతల-శిఖరము-శ్రీశైలము; 2. నంద్యాల-ఆత్మకూరు-పెద్ద చెరువు-శ్రీశైలము 3 కర్నూలు-ఆత్మకూరు-పెద్ద చెరువు-శ్రీశైలము; 4 ఆత్మకూరు-నాగలూటి-పెద్ద చెరువు-శ్రీశైలము; 5. హైదరాం రస్తా:— [illegible] సేవక-మున్ననూరు-నీల గంగావరం-శ్రీశైలము.

N B:— యాత్రికులు తమకు కావలసిన ఇతర వివరములను ఈ క్రింది అడ్రసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును. ఇట్లు,

రాయి నరసింహారావు,
శ్రీశైల దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
ఆత్మకూరు P O (కర్నూలు జిల్లా)

High Fluidity
LIBERTY INK
అత్యావశ్యము
16. BROADWAY-MADRAS-1

అదనపు పంటల సద్వినియోగంసమస్య

వాషింగ్టనులో విదేశాల నిపుణుల సమాలోచనలు

రోము, ఫిబ్రవరి 22—కొన్ని దేశాలలో అదనంగా మిగిలిపోయిన ఆహారపదార్థాలు పంటల వినియోగం సమస్యలను గురించి చర్చించడానికి ఎనిమిది దేశాల నిపుణులు త్వరలో వాషింగ్టన్ లో సమావేశం కానున్నారని ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

మామూలు వర్తకానికి భంగం రాకుండా వీటిని సద్వినియోగం చేయడం ఎలాగా అనే విషయమై ఈ నిపుణులు ఆలోచించగలరట.

గోధుమలు, వనస్పతినూనె, వెన్న, పాలపొడి నిలవలు విశేషంగా ఉండి పోయాయట.

అమెరికాకు ఈ నిలవలు ముఖ్యంగా ఒక సమస్యగా పరిణమించాయి.

ఈ సమావేశంలో ఇండియా, అర్జంటీనా, బ్రిటన్, ఈజిప్టు, ఫ్రాన్సు, నెదర్లాండ్సు, న్యూజిలెండ్, అమెరికా దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

దూరప్రాచ్య సమస్యల పరిష్కారానికి జెనీవా సభ చేయగల దోహదం

—మాస్కో, పెకింగ్ల ఆశాభావం

లండన్, ఫిబ్రవరి 22—

జెనీవా సమావేశం కొరియా, ఇండో-చైనా సమస్యల పరిష్కారానికి తప్పక దోహదకరం కాగలదని మాస్కో, పెకింగ్, ప్యాంగ్ యాంగ్ లనుంచి వెలువడే కమ్యూనిస్టు పార్టీ పత్రికలు నేడు ఏకగ్రీవంగా ఆశాభావం ప్రకటించాయి.

కొరియా యిన్నరు దూరప్రాచ్య సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ లో జెనీవాలో సమావేశం జరగాలని బెర్లిన్ లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు చేసిన నిర్ణయాన్ని చైనీస్ ప్రజలు పూర్తిగా బలపరుస్తున్నారని చైనీస్ ప్రభుత్వ పక్ష పత్రిక "పెకింగ్ పీపుల్స్ డెయిలీ" నేడు తన సంపాదకీయ వ్యాఖ్యలో పేర్కొన్నది. బెర్లిన్ సమావేశంపై చైనా వైఖరి ప్రకటించబడడం ఇదే ప్రథమం.

ఏప్రిల్ 26 వ తేదీన జెనీవాలో ఏర్పాటు చేయబడిన ఐదుగురు రాజ్యాల సమావేశం అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి తప్పక ఉపకరించగలదని ఈ చైనీస్ పత్రిక పేర్కొన్నట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

ఇండో-చైనాలో యుద్ధ విరమణ జరిగి శాంతి పునస్థాపించబడాలని కూడా చైనీస్ ప్రజలు ఆతురతతో వున్నారనీ, ఆసియాలో వచ్చిన మహత్తర పరిణామాలను అమెరికన్ పాలక వర్గాలవారు విస్మరిస్తున్నారనీ, అంతర్జాతీయ సమస్యల పరిష్కారం సందర్భంలో ముఖ్యంగా ఆసియా సమస్యల పరిష్కారం విషయంలో చైనీస్ రిపబ్లిక్ తోడ్పాటు అత్యంత అవసరమని జెనీవా సమావేశం స్పష్టంగా నిరూపించిందని కూడా ఈ పత్రిక వివరించినట్లు పెకింగ్ రేడియో విశదం చేసింది.

ఉత్తర కొరియా సమర్థన

జెనీవా సమావేశం కొరియా సమస్య శాంతియుత పరిష్కారానికి, తద్వారా అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి దోహదకరం కాగలదని తాను విశ్వసిస్తున్నట్లు ఉత్తర కొరియన్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక నేడు తన సంపాదకీయంలో వ్రాసింది.

ఈ విషయాన్ని తెలుపుతూ ప్యాంగ్ యాంగ్ (ఉత్తర కొరియా) రేడియో జెనీవా సమావేశ నిర్ణయం పట్ల హర్షం ప్రకటించింది.

"ప్రావ్దా" పత్రిక వ్యాఖ్య

ప్రస్తుత పరిస్థితులలో చైనా తోడ్పాటు లేకుండా అంతర్జాతీయ ప్రాముఖ్యం గల ఏ ఒక్క సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" నేడు స్పష్టం చేసింది.

జెనీవాలో ఏర్పాటు చేయబడిన సమావేశం కొరియా సమస్యను పరిష్కరించడానికి, ఇండో-చైనాలో శాంతిని పునస్థాపించడానికి తప్పక దోహదకరం కాగలదని ఈ పత్రిక ఆశాభావం వెలిబుచ్చింది కూడా.

జెనీవా సభకు మంత్రులు కూడా హాజరు కావచ్చునట

లండన్, ఫిబ్రవరి 22—కొరియా, ఇండో—చైనా సమస్యలపై వచ్చే ఏప్రిల్ లో జెనీవాలో జరగనున్న సమావేశానికి ఆసియా దేశాల విదేశాంగ మంత్రులు హాజరు కారాదని జెనీవా సమావేశం విషయం మేమీ విధించలేదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ నేడు కామన్సు సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా విశదం చేశారు.

కారు కింద పడి బాలుని మరణం

మద్రాసు, ఫిబ్రవరి 22—16 సంవత్సరాల బాలు డొకడు గత రాత్రి మైలాపూరులోని వెంకటాచల ముదలి వీధిలో ప్రమాదవశాత్తు ఒక కారు క్రింద పడి పోయాడు. వెంటనే రాయపేట ఆసుపత్రికి తీసుకొని పోబడ్డాడు. అర గంట తర్వాత బాలుడు మరణించాడు. ఈ బాలుడెవరో గుర్తు తెలియలేదు.

ట్రాఫిక్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

జపాన్‌కు అమెరికా సైనిక సహాయం

షరతుల వివరణ

టోకియో, ఫిబ్రవరి 22—క్రియారక్షణకు, సంయుక్త రాష్ట్రాల రక్షణకు జపాన్ పూర్తిగా సహాయపడాలన్నది జపాన్‌కు అమెరికా సైనిక సహాయం ఇవ్వడానికి ప్రాథమిక షరతని జపాన్‌లో అత్యంత ప్రచారం గల వార్తాపత్రిక "అసాహి షింబున్" నేడు ప్రకటించింది.

వాషింగ్టన్ లో అమెరికా, జపాన్ ల మధ్య ప్రస్తుత సహాయ ఒడంబడిక సంప్రదింపులు జరుగుతున్నవి. ఈ ఒడంబడిక వివరాలు తనకు విశ్వసనీయమైన వర్గాల ద్వారా తెలిసినవని ఈ పత్రిక ప్రచురించింది.

ఈ మొదటి షరతును జపాన్ ప్రతిఘటించిందని, పూర్తిగా పునరాయుధ భారాన్ని తాను ఇంకా నిర్ణయించుకోకుండా వున్నప్పుడే ఈ షరతు వల్ల రాగల పరిణామాలు తన శక్తికి మించి వుండగలవేమోనన్న అనుమానంతోనే ఈ షరతును అది ప్రతిఘటించడం జరిగిందని కూడా ఈ పత్రిక వ్రాసింది.

జపాన్ సాయుధబల అభివృద్ధికి దాని ఆర్థిక సుస్థిరత్వం అత్యవసరమనికూడా ఈ ఒడంబడికలో గుర్తించబడినట్లుకూడా ఈ పత్రిక వెల్లడించింది.

శాంతిని కాంక్షిస్తున్న ఇతర రాజ్యాలతోబాటుగా ప్రపంచ శాంతికి ముప్పు తెస్తున్న రాజ్యాలతో వర్తక, వాణిజ్యాలను నిలిపివేయాలని మరొక షరతుకూడా కలదు.

యంత్రాలను సరఫరా చేయగలవని అమెరికా నుంచి జపాన్ హామీని పొందజాలకపోయిందిగాని మూడవ రాజ్యం నుంచి, అంటే కమ్యూనిస్టు రాజ్యాలనుంచి జపాన్ ఏ రకమైన సహాయాన్ని పొందరాదన్న షరతునుమాత్రం అది తీసివేయించగలిగిందనికూడా ఈ పత్రిక వ్రాసింది.

ఇండొనిసియా రబ్బరు

లక్ష టన్నుల ఖరీదు చేయడానికి రష్యా నిర్ణయం

జకార్తా, ఫిబ్రవరి 22—ఇండొనీసియా నుంచి ఒక లక్ష టన్నుల తిక్కావరికం రబ్బరును కొనడానికి రష్యా నిర్ణయించిందని నేడు వెల్లడి అయింది.

కమ్యూనిస్టు రాజ్యాలతో ఇండొనీసియా వర్తక, వాణిజ్యాలను గురించి నేడు ప్రకటించబడిన సమీక్షలలో ఈ సంగతి వివరించబడింది.

చెకొస్లోవాకియా, హంగరీ, బల్గేరియాలతో వర్తక, వాణిజ్యాల అభివృద్ధికి ఇండొనీసియాకుగల అవకాశాలను గురించి కూడా పరిశీలన జరుగుతున్నది.

ఈజిప్ట్ సహాయ నిరాకరణ విధానం

సూయజ్ మండలంలోని బ్రిటిష్ సైనిక స్థావరాన్ని స్తంభింపజేయగలదట

కెయిరో, ఫిబ్రవరి 22—

బ్రిటన్ విషయంలో సహాయ నిరాకరణ విధానాన్ని ఈజిప్ట్ త్వరలోనే అమలు పరచగలదనీ, ఈ విధానం ఫలితంగా సూయజ్ మండల స్థావరంలో కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోగలవనీ ఈజిప్షియన్ యుద్ధశాఖామంత్రి వింగ్ కమాండర్ అబ్దుల్ లతీఫ్ బొఘుదాదీ నేడిక్కడ విశదం చేశారు.

"ప్రస్తుతం కొనసాగుతున్న విమోచన పోరాటం పక్షాన హోల" సందర్భంలో ఈ విధానం అమలు జరుపబడగలదని ఆయన పేర్కొన్నారు.

ఈ సహాయ నిరాకరణ విధానం ఫలితంగా సూయజ్ కాలువ మండల స్థావరాన్ని బ్రిటన్ అత్యవసరంగా విసర్జించవలసి వచ్చినప్పుడు అచ్చటి కార్యకలాపాలు, దానికి అవసరమైన కార్మికులు, రవాణా సౌకర్యాలు, ఆహారాది పదార్థాల సరఫరాలు అందకుండా చేయడం ద్వారా పూర్తిగా స్తంభింపజేయబడగలవని వింగ్ కమాండర్ బొఘుదాదీ, వివరించారు.

సూయజ్ సమస్యవల్ల అమెరికాతో విభేదాలు

సంభవమని నజీబ్ సూచన

న్యూయార్క్, ఫిబ్రవరి 22—సూయజ్ మండల సమస్య కారణంగా అమెరికాతో ఈజిప్టు సంబంధ బాంధవ్యాలు దెబ్బతినగల అవకాశం లేకపోలేదని ప్రెసిడెంట్ నజీబ్ నిన్న కెయిరోలో ఒక అమెరికన్ రేడియో విలేకరికిచ్చిన ఇంటర్వ్యూలో సూచించారు.

ఈ ఇంటర్వ్యూ నిన్న ఇక్కడ బ్రాడ్ కాస్ట్ చేయబడింది.

జనరల్ నజీబ్ క్రిందివిధంగా పేర్కొన్నాడట:

"సూయజ్ సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభన ఫలితంగా బ్రిటన్, ఈజిప్టులమధ్య పరస్పర విద్వేషభావం క్రమంగా ప్రబలుతున్నది. ఈ సందర్భంలో బ్రిటన్‌ను బలపరిచే దేశాలకు కూడా ఈజిప్షియన్ల విద్వేషభావం సహజంగా విస్తరిస్తుంది. ఈ విషయమై మేము విశేషంగా ఆందోళన చెందుతున్నాము. అమెరికాపట్ల మాకు సద్భావం కలదు. అయితే, ప్రస్తుత పరిస్థితి ఫలితంగా అది సన్నగిలి పోవచ్చు.

"కాగా, సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికే మేము శక్తివంచనలేకుండా ప్రయత్నిస్తున్నాము. ఈ శాంతియుత ప్రయత్నాలన్నీ విఫలమైతే మేము విధిలేక బలప్రయోగ మార్గాన్ని కూడా అనుసరించవలసి వుంటుంది."

మిలిటరీ కోర్టులో మదాం నహాస్‌పై కేసు

అనేక నేరాల విచారణ

కెయిరో, ఫిబ్రవరి 20—ప్రభుత్వ కార్యకలాపాలలో జోక్యం కలిగించుకొని, చట్టవిరుద్ధంగా అపార ధనాన్ని ఆర్జించినట్లు నేరారోపణచేస్తూ ఈజిప్షియన్ సైనిక విప్లవ న్యాయస్థానం, సోమవారంనాడు విచారణకు హాజరుకావలసిందిగా శ్రీమతి జీనబ్ వాక్లిల్ (ప్రధాని ముస్తఫా ఎల్ నహాస్ భార్య) మదాం జైనబ్ ఎల్ వకీల్‌కు నేడు సమన్లు జారీ చేసింది.

ఇప్పటికే మందరాంగులలో ఒక తెగ విచారించబడుతున్న 40 ఏళ్ళ వయస్సుగల మదాం నహాస్ కుటుంబం ఆపిల్ పరంపరంలోనే రాజకీయ నేరాలకు సైనిక న్యాయస్థానంలో బహిరంగంగా విచారింపబడుతున్న తొలి వనిత కాగలరు. ఈ విచారణ సందర్భంలో కోర్టుకు హాజరు కావడానికి ఇద్దరు పురుషులకు మాత్రమే అనుమతి యివ్వబడుతుందట.

దూరప్రాచ్యానికి వెళ్లే బ్రిటిష్ ఓడలపై నిగా

—అమెరికా చర్యకు తీవ్ర నిరసన

లండన్, ఫిబ్రవరి 22—

దూరప్రాచ్య దేశాలకు వెళ్లుతూ అమెరికన్ రేవులకు వచ్చిన ప్రతి బ్రిటిష్ నౌకను అమెరికన్ రక్షకదళం అజమాయిషీ కింద వుంచడం జరుగుతున్నదని బ్రిటిష్ నౌకా వాణిజ్యమండలి తయారుచేసిన నివేదికలో పేర్కొనబడింది.

యుద్ధ ప్రాచ్యంలోని కమ్యూనిస్టు రాజ్యాలకు చెందిన రేవులకు వెళ్ళి వస్తున్న నౌకలపై అమెరికా అనేకం కాలుగా నిగా పెట్టుతున్నదని, పైన వివరించబడినది అందులో ఒక భాగమేనని కూడా ఈ నివేదికలో కలదు.

ఒక అమెరికన్ రేవునుంచి మరొక అమెరికన్ రేవుకు వెళ్తున్న బ్రిటిష్ నౌకలు అమెరికన్ నౌకాదళానికి చెందిన చిన్న పడవలు వెంబడిస్తున్నవని, ఇవి చాలా అమర్యాదకరమైన సంగతులని, శాంతి కాలంలో ఇతర దేశాల నౌకలపై ఇలాంటి నిఘా వేయడం హాస్యాస్పదమేనని, ఈ పద్ధతి అమెరికన్ నౌకలకు [illegible] కారణం అమెరికాలో హాకనూపటి పరిణామాలేనని కూడా వివరించబడింది.

బ్రిటిష్ ప్రభుత్వం అమెరికాతో మైత్రి రాజ్యసమితి నిర్ణయాలకు అనుగుణంగా నౌకా వ్యాపారం సాగిస్తున్న నౌకలను నిబంధనను ఉల్లంఘించడమైన మార్గాలు, ఇంతవరకు వీలు కానిది [illegible] విదేశాలకు యుద్ధతంత్ర రీత్యా ముఖ్యమైనట్లు నిర్ణయించబడింది.

పత్తి ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20—ఇండియాలో 1953-54 లో 15,053 000 ఎకరాలలో 3 266.000 బేళ్ళ పత్తి ఉత్పత్తి అయిందని అధికారయుతంగా సేకరించబడిన లెక్కలనుబట్టి తెలియవచ్చింది.

గత ఏడాదిలో 15,672,000 ఎకరాలలో 3,437,000 బేళ్ళ పత్తి ఉత్పత్తి అయింది.

గత ఏడాదికంటె ఈ సంవత్సరంలో నూటికి 10 1 వంతుల చొప్పున ఎక్కువ ఎకరాలలో పత్తి పండించబడింది. నూటికి 31.3 వంతుల చొప్పున ఎక్కువ ఉత్పత్తి పొచ్చింది.

రష్యన్ రిపబ్లిక్‌లలో దేశద్రోహుల ఏరివేత

కమ్యూనిస్టు పార్టీ సభ్యులకు కూడా విస్తరింపు

లండన్, ఫిబ్రవరి 21—జార్జియా మున్నగు సోవియట్ రిపబ్లిక్ లలో ఇంతవరకు సాగించబడుతున్న ఉన్నత పదవులలోని పార్టీ విద్రోహుల ఏరివేత పార్టీ సభ్యులకు కూడా విస్తరింపజేయబడినట్లు టిఫ్లిస్ (జార్జియా) రేడియో నేడు ప్రకటించింది.

ఇటీవల దేశద్రోహిగా పరిగణించబడి శిక్షించబడిన సోవియట్ మాజీ దేశీయ శాఖామంత్రి లావ్రెంటీ బెరియా జన్మించిన జార్జియా రిపబ్లిక్ లో గత 17 మాసాలలోను కమ్యూనిస్టు పార్టీనుంచి యీడు వేలమందికి పైగా సభ్యులు దేశద్రోహకర నేరాలలో పాల్గొన్నందున బహిష్కరించబడినట్లు ఈ రేడియో వివరించింది.

ఇస్సినుండి రక్తముకారుచున్నదా?

పయోరియా నుండి మీ ఆరోగ్యమునకు ప్రమాదమున్నది.

ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టునువాడండి.

పయోరియాను రానివ్వకండి.

ఫోర్‌హాన్స్ Forhan's TRADE MARK

కావలెను

స్క్వేర్‌వర్త్ నగదు రశీదులు స్టాకు చేయుటకు అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను

కమీషను 10%

సొమ్ము ముందుగా పంపవలెను

పైకముకొరకు ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.

స్క్వేర్‌వర్త్స్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ సి. ఆర్.,
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్ మద్రాసు-2

పెప్టుసిన్ TAESCHNER

60 ఏండ్లనుండి కక్కువాయినగ్గు ఉబ్బసం రొమ్ము దగ్గులు వగైరాలకు ఉత్తమ చికిత్స.

సోల్ ఏజంటు:

infa ఇన్ఫా లిమిటెడ్
పో. బా. 1041 బొంబాయి.1



వీటిపై పెట్టుబడి పెట్టండి

సేవింగ్స్ ఉద్యమంలో [illegible] దేశాభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు ద్రవ్యసహాయం చేసి భారతదేశంలో నేడు పెట్టుబడులు వృద్ధిచేయడానికి [illegible]

స్వల్పాదాయము అనుకూలమైన [illegible] పెట్టుబడి [illegible]

దినవృద్ధికి కారణం - ఇది ప్రగతిశీలముగా కనిపిస్తున్న దేశానికి [illegible]

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు	రు. 100 పెట్టుబడికి 12 సంవత్సరాలలో రు. 150/- లభించగలదు.
పది సంవత్సరాల ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్లు	సాలీనా 3½% వడ్డీ చెల్లింపు: 10 సంవత్సరాలలో పూర్తి ధనానికి ఇవ్వబడును.
పోస్ట్ ఆఫీసు సేవింగ్సు బ్యాంకు డిపాజిట్లు	రు. 10,000 వరకు డిపాజిట్లపై 2% వడ్డీ చెల్లించబడుతుంది. (జాయింట్ అక్కౌంట్ల విషయంలో రు. 20,000/- వరకు డిపాజిట్లపై)

లభించే వడ్డీపై భారతీయ ఆదాయపు పన్ను ఉండదు.

భారతదేశ ప్రణాళిక ఒసగుతున్నది

ఎక్కువ పాఠశాలలు-ఎక్కువ ఆసుపత్రులు ఎక్కువ రోడ్లు

ఇంకా ఇతర వివరాలకు, లేక/మరియు ఈ పెట్టుబడులను గురించిన నిబంధనలకై నేషనల్ సేవింగ్స్ కమిషనర్ పేరట గోర్టన్ కాజిల్, సిమ్లా.3 విలాసానికి గాని, మీ రాష్ట్రంలోని రీజనల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసరుకు గాని వ్రాయండి.

A.C. 312 78

క్రీడాలోకం

హైదరాబాద్ హాకీ జట్టు

అఖిలభారత హాకీకు ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 22— మార్చి 14 వ తేదీనుంచి ఢిల్లీ వాళ్లు జరుపనున్న జాతీయ హాకీ పోటీలకు హైదరాబాద్ హాకీ అసోసియేషన్ క్రింది 18 మంది ఆటగాళ్లను ఎన్నుకొన్నది. వీరి నుంచి తుది జట్టు ఎన్నుకోబడుతుంది.

గోల్ కీపర్లు — వళీ నుబెర్, సుబాదక్; బ్యాక్లు — లీనుం, లీ, మాధవ రావు, ... ; హాఫ్ బ్యాక్లు — సత్యనారాయణ, ... , జహమ్మద్, మహమ్మద్ ... ; ఫార్వర్డ్లు — ... , మహమ్మద్ ... , జయశేలు, ... , ... నాయిమ్, మహమ్మద్ (ఎనియర్). ... ఆయ వేలు.

హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు జాతీయ హాకీ క్రీడోత్సవానికి ప్రారంభోత్సవం జరుపగలరని తెలుస్తున్నది.

మార్చి 14 న మొదట హైదరాబాద్, ... పోటీ చేస్తుంది.

పోటీ ప్రతిరోజూ సాయంకాలం ఐదు మొదలు ఆరుగంటల దాకా జరుగుతుంది. "డ్రా" కావడం వల్ల పోటీలు మర్నాడు ఆ యంకాలం నాల్గింటికి కొనసాగించబడుతవి.

నిరుడు నేషనల్ ఛాంపియన్ షిప్ను సర్వీసెస్ ఎలెవన్ గెలుచుకొన్నది. పంజాబ్ రన్నర్స్గా వచ్చారు.

తిరుపతి హాకీ సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

తిరుపతి, ఫిబ్రవరి 21— నిన్నటిదినం తిరుపతి హాకీ అసోసియేషన్ వార్షిక సమావేశం యిక్కడ జరిగింది. శ్రీ టి. ఇ. వీరరాఘవన్ అధ్యక్షత వహించారు. 1954-55 సంవత్సరానికి ఈ సంఘం కార్యవర్గానికి క్రిందివారు యెన్నుకోబడ్డారు: అధ్యక్షులు: శ్రీ ఇ మునుస్వామి నాయుడు; ఉపాధ్యక్షులు: డి. యస్. వి రామకృష్ణా, శ్రీ డి యస్. రామమూర్తి, శ్రీ యం. మురం రెడ్డి, శ్రీ వి. యస్. వెంకట నారాయణ; కార్యదర్శులు: శ్రీయుతులు యం. కృష్ణస్వామి. యస్. మునుస్వామి నాయుడు.

(ఆంధ్రరాష్ట్ర) హాకీసంఘం యేర్పాటు విషయంలో ఆలస్యం యేర్పడుటవల్ల, తిరుపతిలో త్వరలో విశ్వవిద్యాలయం యేర్పడుటవల్ల, తిరుపతిలో హాకీ అభివృద్ధికి కావలసిన వాతావరణం సౌకర్యాలుండుటవల్ల, తిరుపతిలోనే ఆంధ్రరాష్ట్ర హాకీ సంఘం యేర్పాటుకు తగుచర్య తీసుకొనుటకు తీర్మానించారు. ఈ విషయమై మద్రాసు హాకీ సంఘంతో సంప్రదింపులు జరుపుటకు శ్రీ టి ఇ వీరరాఘవన్ గారికి అధికారమివ్వబడింది. (మ. వి.)

ఒకే గోలుతో ఆంధ్ర సాకర్ జట్టు ఓటమి

కర్తవ్య నిర్వహణలో రిఫరీ లోపాలు

మద్రాసు, ఫిబ్రవరి 23— నిన్న యిక్కడ ఎం. యు. సి. గ్రౌండ్స్లో చెన్నై రాజధాని ఫుట్బాల్ టోర్నమెంటు క్వార్టర్ ఫైనలు పోటీలో ఆంధ్ర ఎలెవెన్ జట్టును విమ్కో స్పోర్ట్స్ క్లబ్బు ఒకేఒక గోలుతో ఓడించింది.

మొన్న ఆంధ్ర జట్టు మొదటిపోటీలో కంటె కాంబినేషన్ వేగం ప్రదర్శించింది. ఫార్వర్డ్స్ చాలా నేర్పుతో ఆడి శేతు తెమ్పుకున్నారు. డిఫెన్సు ఫార్వర్డ్ లైన్ అంతిపటిష్టంగా లేకపోయింది. నిన్న రెండవ పోటీలో ఆంధ్ర డిఫెన్సు ముఖ్యంగా లెఫ్ట్ బ్యాక్ ... గారు పెట్టనికోటలా నిలచి విమ్కో ఫార్వర్డ్లకు ఎట్టి అవకాశం లేకుండా చేశారు. అయితే ఫార్వర్డ్స్ నేను మొన్నంటిది నేర్పు చూపక సెంటర్ ఫార్వర్డ్ లో నియుక్తులైన ... తమ జట్టు ఓటమికి కారకులైనారు. మొన్న వరుసగా మూడు గోలులు చేసిన బాపిరాజుగారు నిన్న అంత నేర్పు చూపలేకపోయారు. అందుకు కారణం ఆయనకు ఇతర ఫార్వర్డ్లనుంచి సరిగా బంతులు రాకపోవడం. ఇన్సైడ్ రైట్ శ్రీ శేషగిరిరావుగారు మొన్నటిలా నిన్న కూడా బంతిని తోసుకు పోవడంలో మంచి నేర్పు చూపారు. ఇన్సైడ్ లెఫ్ట్ శ్రీ ... రావుగారు కూడా ఆట మొదటి భాగంలో మరుగు వారితో సమానంగా ప్రదర్శనం చేశారు. అయితే, వింగర్స్ కు బాగా బంతి అందివ్వక పోవడంలో నే జరిగిన హాని చాలా. ఇంకో ... ఎంతసేపటికీ బంతి తమ వద్దనే వుంచుకోవడం, ప్రక్కవారికివ్వడంలో ఆలస్యం చేయడం.

... శ్రీ గోపాల్ గారి ... రిఫరీ ... (రిఫరీ) ప్రశ...

విశాఖపట్నంలో హైకోర్టు స్థాపనకు ప్రజా-సోషలిస్టుల ప్రాతికూల్యం

ఫజల్ఆలీ కమిషన్ నివేదిక వచ్చేలోగా రాజధాని మార్పు ప్రయత్నాలను ప్రతిఘటించాలని కూడా గుంటూరు సభలో తీర్మానం

గుంటూరు, ఫిబ్రవరి 22— ఫజల్ ఆలీ కమిషన్ నిర్ణయము వచ్చేవరకు శాశ్వతాంధ్ర రాజధానిని నిర్ణయించే ప్రయత్నాలను సోషలిస్టులు ప్రతిఘటించాలనీ, హైకోర్టు, రాజధాని ఒకేచోట వుంచడం రాష్ట్రానికి క్షేమకరమని నిర్ణయిస్తూ, హైకోర్టు విషయంలో శాసన సభలో పార్టీ సభ్యులకు వోటింగ్ స్వేచ్ఛ ఇవ్వరాదనీ ఆంధ్ర ప్రజా-సోషలిస్టు పార్టీ మహాసభలో నిన్న యిచ్చట తీర్మానించారు.

ఆంధ్ర ప్రజా-సోషలిస్టు పార్టీకి నూతన అధ్యక్షులుగా శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారు ఎన్నికైనారు.

ప్రథమ ఆంధ్రరాష్ట్ర ప్రజా-సోషలిస్టు పార్టీ మహాసభ నిన్న రాత్రితో సమాప్తమైంది. ఈ సభకు ఆంధ్రదేశం పలు ప్రాంతాలనుండి సుమారు 400 మంది ప్రతినిధులు హాజరైనారని కార్యదర్శి ప్రకటించారు.

శ్రీ సి. జి. కె. రెడ్డిగారు సభను ప్రారంభిస్తూ, కాంగ్రెసుపార్టీ ఒకవైపు నుంచి, కమ్యూనిస్టు పార్టీ మరొకవైపు నుంచి ప్రజా-సోషలిస్టుపార్టీని అణగత్రొక్కడానికి, విచ్ఛిన్నం చెయ్యడానికి ప్రయత్నిస్తున్నవనీ, ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెసు పార్టీ ప్రాంతీయ ముఠాలు, కులతత్వాలు ... లేవదీస్తున్నదనీ, వాటికి పార్టీ సభ్యులు గురికాకూడదనీ హెచ్చరించారు.

హైకోర్టు యెక్కడుండాలి? రాజధాని యెక్కడుండాలి? అనే విషయాలు యే ప్రాంతాల ప్రజలనూ కలవరపెట్టడం లేదనీ, ఎక్కువగా కాంగ్రెసు, కమ్యూనిస్టు నాయకులకే ఈ విషయాలు పట్టినవనీ అన్నారు. పరిహార్యం నిర్ణయ సంఘం అంతిమ నిర్ణయాలు ఇచ్చేవరకు వీటి విషయంలో ఎవరూ కలవరపడ నక్కరలేదన్నారు.

"ముఖ్యంగా ఈ రెండూ అందరికీ అందుబాటులో వున్న ప్రాంతంలో వుంటే మంచిది. ఆ మంచి కాంగ్రెసువారికక్కరలేదు అలా వుంటే కాంగ్రెసువారి ఆటలు సాగవని వారి భయం కావచ్చు. అభియమన కేమాత్రం లేదు" అన్నారు.

సాయంత్రం సభలో సుమారు మూడు గంటలసేపు ప్రతినిధులు ... చర్చ జరిపారు. రాత్రి గాంధీ పార్కులో శ్రీ అశోక మెహతా బహిరంగ సభలో ప్రసంగించారు. రెండవ సభలో ఉపన్యసించారు. రెండవ రోజు సమావేశంలో శ్రీ అశోక మెహతా ఉపన్యసించారు.

ఆ సాయంత్రం సమావేశంలో తీర్మానాల మీద చర్చ ప్రారంభించారు.

కామ్రేడ్ యం. యన్. రాయ్ గారి అకాలమరణం పట్ల విచారం తెలుపుతూ ఒక తీర్మానం, పశ్చిమ బెంగాల్లోని ఉపాధ్యాయుల ఉద్యమం పట్ల సానుభూతి, చనిపోయిన వీరుల పట్ల విచారం తెలుపుతూ మరియొక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు.

రాజధాని, హైకోర్టుకు సంబంధించిన తీర్మానం చర్చకు వచ్చినప్పుడు తీవ్రమైన వాదోపవాదాలు చెలరేగాయి. అందరికీ ఆమోదకరమైన తీర్మానం వస్తుందా అని కూడా సందేహం కలిగింది.

ఈ సమయంలో శ్రీ అశోక మెహతా ఉపన్యసిస్తూ, ఇది చాలా స్వల్పమైన సమస్యఅనీ, ఈ విషయంలో పార్టీలో విభేదాలు అంత మంచిదికాదనీ, రాజధాని విషయంలో పరిహార్య నిర్ణయ సంఘం అంతిమ నిర్ణయాలు వచ్చేవరకు వేచి వుండడం మంచిదనీ, హైకోర్టు విషయంలో తాత్కాలికంగా యెక్కడ వుండాలనే విషయంమీద పార్టీ శాసనసభ్యులకు స్వేచ్ఛ ఇవ్వడం మంచిదనీ, విశాలాంధ్ర యేర్పడి, హైదరాబాద్ శాశ్వతి రాజధాని అయ్యేవరకు తాత్కాలికంగా రాజధాని, హైకోర్టు యెచ్చటున్నా అంత ప్రమాదం లేదనీ సలహా ఇచ్చారు.

కాని, సభ్యులు అనేకమంది హైకోర్టును నిర్ణయించే విషయంలో పార్టీ శాసనసభ్యులకు స్వేచ్ఛ ఇవ్వరాదని పట్టుపట్టి అట్టి సవరణను ప్రతిపాదించారు.

సవరణతో కూడిన క్రింది తీర్మానం అంగీకరించబడింది:—

"ఆంధ్ర శాశ్వతరాజధాని యెక్కడ యేర్పడాలనే సమస్య ఆంధ్రప్రజల మనస్సులను విశేషం కలవరపరుస్తున్నది. అందువల్ల ప్రాంతీయ దురభిమానాలు తీవ్రంగా ప్రబలినవి. ఆంధ్రుల శ్రేయస్సు దృష్ట్యా ఉత్కృష్టమైన శ్రేయాభిప్రాయాలను విస్తరింత త్వరలో అంతం చెయ్యాలని ఈ మహాసభ అభిప్రాయపడుతున్నది. 1955 యేప్రిల్ నాటికి హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర యేర్పడి పక్షంలో ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధాని గుంటూరు-విజయవాడ ప్రాంతంలో యేర్పరచుటను బలపరుస్తూ ఆంధ్ర ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గం గతంలో తీర్మానించింది.

ఆ తీర్మానాన్ని భారత ప్రభుత్వం భాషా ప్రయుక్త రాష్ట్ర సమస్యను పరిశీలించుటకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించింది. ఈ మహాసభ ఆ ఉన్నతాధికార సంఘ నిర్ణయాలు ప్రకటింపబడు వరకు వేచియుండుట లాభకరంగా వుండగలదని విశ్వసిస్తున్నది. అందువల్ల కర్నూలునుంచి తాత్కాలిక రాజధానిని మరొక్కడకైనా మార్పు చేయుటకు చేసే ప్రయత్నాలను, హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర యేర్పడు విషయంలో ఉన్నతాధికార సంఘ నిర్ణయాలు బహిరంగపరిచే వరకు ఆంధ్ర శాశ్వత రాజధాని నిర్ణయించుటకు జరిగే ప్రయత్నాలను ప్రజా-సోషలిస్టు పార్టీ సభ్యులందరు ప్రతిఘటించాలని మహాసభ హెచ్చరిస్తున్నది. ఆంధ్ర శాశ్వత హైకోర్టు యెక్కడ యేర్పరచవలెననే విషయంలో హైకోర్టు, రాజధాని ఒకే ప్రాంతంలో నెలకొల్పడం రాష్ట్రానికి క్షేమకరమని ఈ మహాసభ ఆమోదిస్తూ, శాసనసభ్యులకు వోటింగ్ స్వేచ్ఛ ఇవ్వరాదని తీర్మానిస్తున్నది."

తరువాత క్రింది తీర్మానాలు కూడా అంగీకరించబడ్డాయి —

"మద్యనిషేధ విధానంవలన ప్రజాశిక్షలు నిర్వహించుటకు ధనాభావం సంభవించుటే గాక అది ప్రజలను, ఉద్యోగులను అవినీతిపాలు చేసింది. త్రాగుడు గృహపరిశ్రమగా మారిపోయింది. కాబట్టి, రామమూర్తి కమిటీ సూచనలను ప్రభుత్వం ఆమోదిస్తూ, వెంటనే మద్యపాన నిషేధచట్టం రద్దు చేయవలసిందిగా ఈ మహాసభ కోరుతున్నది.

"భూసంస్కరణ శాసనాలు నిర్ణయించుటలోను, దీనికి ముందు ... చట్టాలు అమలుపరచడంలోను ... జరిగిన ... ఈ సభ ... ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది.

"పంట ... అతి ... ప్రభుత్వం ... ఈ సభ హెచ్చరిస్తున్నది.

"ఆంధ్రప్రభుత్వం ఒక పంచవర్ష ర...

"లోక్పార్టీ నుంచి విడిపోను"

తననుగురించి వచ్చిన వార్తలపై శ్రీ అప్పలనాయుడుగారి వివరణ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 23— శ్రీకాకుళం శాసనసభ్యులు శ్రీ కె. అప్పలనాయుడు గారు నేడు క్రింది ప్రకటన చేశారు:—

"కృషీకార్ లోక్పార్టీతో నాకుగల సంబంధాన్నిగురించి సోమవారం పత్రికలలో ప్రముఖంగా ప్రచురించబడిన అపోహలు కలిగించే వార్తలను ఎంతో విచారంతో చూచాను. లోక్పార్టీనుంచి విడిపోయి, కాంగ్రెసులో చేరాలన్న అభిప్రాయం నాకెన్నడూ లేదు. అదీకాక, లోక్పార్టీ అభ్యర్థిగా కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రజలు నన్ను ఎన్నుకొన్నారు. ఇప్పుడు కల్పించి, పత్రికలలో కెక్కించిన వార్తలలో వున్న సంగతివంటిది జరగడం అంటూ వుంటే, అది నేను కృషీకార్ లోక్పార్టీనుంచి మాత్రమే కాక శాసనసభకుకూడా రాజీనామాచేసి, తిరిగి పోటీ చేసినప్పుడు మాత్రమే జరుగుతుంది. ఆత్మహత్యా సదృశమైన అలాంటివిధానాన్ని నే నెన్నటికి అనుసరించను. ఈవిషయంలో నా వైఖరిని గురించి నా నియోజకవర్గం ప్రజలు, నా పార్టీకూడా నమ్మకంతో వుండవచ్చునని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను."

లోక్పార్టీ కార్యాలయం మార్పు

విజయవాడ, ఫిబ్రవరి 20— ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న గారు క్రింది ప్రకటన జేయుచున్నారు:—

"ఆంధ్రకృషీకార్ లోక్ పార్టీ ప్రధాన కార్యాలయాన్ని మార్చి 1 వ తేదీ నుండి గవర్నరుపేట, కోదండరామ రెడ్డి బజారులోని నెం. 20/100, భవనములోనికి మార్చబడును— (పూర్వము— కస్తూరి శాస్త్రి కళాశాలా భవనం). ఈ క్రింది ప్రస్తుత్తరాలు ఆంధ్రకృషీకార్ లోక్ పార్టీ, పోస్టు బాక్సు నెం. 33 విజయవాడ-2 అని మాత్రమే వ్రాయగోరుతున్నాను."

గుంటూరు శానిటరీ పనివారి సమ్మె నోటీసు

గుంటూరు, ఫిబ్రవరి 21— తమ కోర్కెలను తీర్చని పక్షంలో మార్చి 6 వ తేదీ నుంచి సమ్మె చెయ్యగలమని గుంటూరు మునిసిపల్ శానిటరీ పనివారు కమీషనర్ కు 15 రోజుల నోటీసు యిచ్చారు.

ఈ విషయమై చర్చించడానికి కమిషనర్ 23 వ తేదీని కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు.

తీర్వాని జిల్లాబోర్డుల పరిపాలనను రద్దు చెయ్యాలని ఆలోచిస్తున్నందుకు ఈ సభ తీవ్ర ఆందోళన తెలియచేస్తున్నది. అలాగే కలెక్టరు ఆఫీసులనూ, వ్యవసాయ శాఖలను రద్దుచేసి, ఇవన్నీ జిల్లాబోర్డు అజమాయిషీలో వుండి పనిచేసేలాగు చేస్తూ, జిల్లాబోర్డులకు, పంచాయతీలకు యెక్కువ అధికారాలిచ్చి వికేంద్రీకృత పరిపాలన అమలులోనికి తీసికొని రావలసిందిగా ఈ మహాసభ అభిప్రాయపడుతున్నది.'

చేనేత పరిశ్రమ, ఇంకా మిగతా గృహ పరిశ్రమలను తిరిగి నిలద్రొక్కు ఇవ్వడానికి ... ప్రభుత్వానికి కలదని ... చేనేత పరిశ్రమకు కేటాయింపు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

తరువాత ఈ క్రింది వారితో కూడిన నూతన కార్యవర్గం యెన్నుకోబడింది: అధ్యక్షులు: కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారు, కార్యదర్శి: పి. వి. జి రాజు గారు, సహాయ కార్యదర్శులు: కె. జనార్దనరావు, చక్రధర్, రత్నసభాపతి గార్లు.

కమిటీ సభ్యులు: శ్రీయుతులు తన్నప నేని వెంకటప్పారావు, నడింపల్లి లక్ష్మీనరసింహారావుపంతులు, వి. యల్. సుందరరావు, పి. వెంకటేశ్వరరావు, వి. రామకోటేశ్వరరావు, బెజవాడ పాపిరెడ్డి, భూపతి కోటేశ్వరరావు, పి. రామారావు, జి. శివరామరాజు, బి. యస్. మల్లికార్జునరావు, వై. శేషగిరిరావు, ఎం. వి. సుబ్బారెడ్డి, శ్రీధర శేషశర్మ, పల్లా రెడ్డినాయుడు గార్లు.

తరువాత కార్యక్రమాన్ని ముగిస్తూ అధ్యక్షులైన శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ గారు ఆహ్వాన సంఘంవారికి, సభను జయప్రదం చేసినందులకు ప్రతినిధులకు, వలంటీర్లకు కృతజ్ఞత తెలియజేశారు. ఆహ్వాన సంఘం తరఫున శ్రీ యన్. వి. యల్. నరసింహారావు పంతులు గారు అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు, అశోక మెహతా, సి. జి. కె. రెడ్డిగార్లకు ప్రతినిధులకు కృతజ్ఞత తెలియజేశారు. ఆయన ఉపన్యాసాలతో సభ ముగిసింది. రాత్రి గాంధీపార్కులో గొప్ప బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు సి. జి. కె. రెడ్డి, కె జనార్దనరావు, వి. యస్. సుందరరావు గార్లు మహాసభలో జరిగిన విషయాలను, తీర్మానాలను వివరిస్తూ కార్యక్రమాన్నిగురించి ప్రసంగించారు.

రాయలసీమ కాలేజీల అఫిలియేషన్

మంత్రి పట్టాభి రామారావు గారి హామీ

అనంతపురం, ఫిబ్రవరి 21— తిరుపతిలో విశ్వవిద్యాలయం జూలై నెలలోనే స్థాపింపబడే పక్షంలో రాయలసీమలోని కళాశాలలన్నీ దానికి అఫిలియేటు చెయ్యబడగలవని, లేనిపక్షంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అఫిలియేట్ చెయ్యబడగలవని విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగారు స్థానిక ఆర్ట్స్ కాలేజీ ఆపోసియేషన్ ల్నిటికి నిన్న ఈ సంవత్సరం తుది ఉపన్యాసం చేస్తూ హామీ యిచ్చారు.

సభకు ప్రిన్సిపాల్ శ్రీ యం. కె. శ్రీనివాస రాఘవాచారిగారు అధ్యక్షత వహించారు.

రెండవ యూనివర్సిటీ కేంద్రంగా ఈ పటణాన్ని అభివృద్ధిపరచడానికి వీలు కలుగగలదన్న ఆశాభావాన్ని మంత్రి ప్రకటించారు. సైన్సులలోను, ఆర్ట్సులలోను పోస్టు గ్రాడ్యుయేట్, రిసెర్చి కోర్సులు ప్రవేశ పెట్టదగునని మంత్రి చెప్పారు. ప్రజల సహకారంతో యూనివర్సిటీ జూలై నెలలోనే ఏర్పాటు చెయ్యబడగలదని మంత్రి తన ఆశాభావాన్ని వెల్లడించారు.

యూనివర్సిటీ సంస్థాపన విచారణ సంఘసభ్యులు ఈ నెల 25 వ తేదీకి తమ నివేదికను అందచెయ్యగలరని, 28 వ తేదీని మంత్రివర్గం నివేదికను పరిశీలించి, తుది నిర్ణయం చెయ్యగలదని మంత్రి పట్టాభి రామారావు గారు చెప్పారు.

వచ్చే సంవత్సరమే యూనివర్సిటీని స్థాపించడానికి శాసన నిర్మాణం చెయ్యడంలో అసెంబ్లీలోని ప్రతిపక్షం సహకరించగలదన్న ఆశాభావాన్ని మంత్రి ప్రకటించారు.

సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన వారికి మంత్రి బహుమతులు పంచిపెట్టారు.

ఆంధ్రరాష్ట్రంలో నర్సింగ్శాఖ

ఏర్పాటు చెయ్యాలని రాష్ట్రప్రభుత్వానికి గుంటూరు సభ విజ్ఞాపన

గుంటూరు, ఫిబ్రవరి 20— శిక్షణ పొందిన అఖిలభారత నర్సుల సంఘం ఆంధ్ర శాఖను ఏర్పాటు చేయడానికి నేడిచట జరిగిన ఆంధ్రరాష్ట్ర నర్సుల సమావేశంలో నిర్ణయించబడింది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రసంఘం తాలూకు ధర్మనిధిని సభ్యుల సంఖ్యకు అనుగుణమైన నిష్పత్తిలో పంచవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చెయ్యబడింది.

దక్షిణ భారత నర్సుల సంఘం ఉపాధ్యక్షురాలు మిస్ ఫ్లారెన్స్ సభకు అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘం తరఫున మిస్ కుంజమణి ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. మిసెస్ యం. ఏ. అహ్మద్ కార్యదర్శి నివేదిక చదివారు.

నర్సులను మెడికల్ సర్వీసుల్లో కలుపుకు సరిగణించడం మానివేసి, నర్సింగ్ శాఖను ఏర్పాటు చేయాలని, ఈ శాఖకు నర్సింగ్ సూపరింటెండెంటును నియమించాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

నర్సుల అవసరాలను పరిశీలించడానికి, వారికి శిక్షణ సౌకర్యాలు కల్పించడానికి, నర్సింగ్లో అభివృద్ధికరమైన సూచనలు చెయ్యడానికి ఒక కమిటీని నియమించవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

తుంగభద్ర కాల్వ భూమి స్వాధీనం

మైసూరు, హైదరాబాద్, ఆంధ్ర వ్యవసాయ మంత్రుల సమావేశం త్వరలో జరగగలదట

అనంతపురం, ఫిబ్రవరి 18— తుంగభద్ర కాల్వక్రింద తమ తమ ప్రాంతాలలోని భూములను చదును చేసి, సాగు చెయ్యడంలోను, యూనియన్ ప్రభుత్వం వద్దనుంచి, అఖిలభారత ట్రాక్టర్ అసోసియేషన్ వద్దనుంచి తగు సహాయం పొందడంలోను ఒకే విధానం అవలంబించే నిమిత్తం సంప్రదింపులు జరపడానికి మైసూరు, హైదరాబాద్, ఆంధ్ర ప్రభుత్వాల వ్యవసాయ శాఖా మంత్రుల సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చెయ్యబోతున్నామని వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నిన్న తాడిపత్రిలోని ఒక సమావేశంలో తెలియజేశారు.

గుంతకల్లులో ట్రాక్టర్ వర్క్షాపు స్థాపించడానికి ప్రతిపాదనలను పంపవలసిందిగా మంత్రి వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ యం. ఒంతిరాజు గారికి ఉత్తర్వు చేశారు.

మద్రాసు క్రైస్తవ కళాశాల ఆంధ్రభాషాభి రంజనీ సంఘం

మద్రాసు, ఫిబ్రవరి 22— శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు ఫిబ్రవరి 23 న తేదీ సాయంత్రం ... కు తాంబరం క్రైస్తవ కళాశాల ఆంధ్రభాషాభి రంజని సంఘం ... ప్రసంగం చేశారు. ... కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ... సుబ్బారావుగారు సభకు అధ్యక్షత వహించారు.

"సభామర్యాదలు పాటించాలి"

ఆంధ్ర అసెంబ్లీలో స్పీకర్ సూచన

కర్నూలు, ఫిబ్రవరి 22— స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకటరామయ్యగారు శాసనసభ సభ్యులను శ్రీ హనుమంతరావుగారిని ... సభ్యులు ... అవసరమైతే బయటికి పంపించి వేయవలసి వుంటుందని గట్టిగా మాట్లాడారు.

ప్రతిపక్షంవారు తెచ్చిన అభిశంసన తీర్మానాన్ని ఆమోదించాలా లేదా అన్న విషయమై న్యాయశాఖా మంత్రి శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుతూ వుండగా, కొందరు సభ్యులు, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వాగిరెడ్డిగారు కూడా ఆయనకు అడ్డుతగిలి ముఖాముఖి మాట్లాడడం ప్రారంభించారు. ఈ సందర్భంలోనే శ్రీ హనుమంతరావుగారు కూర్చుని వుండి, స్పీకర్ ఇచ్చిన రూలింగ్ సభలోని ఉభయపక్షాల వారికి వర్తిస్తుందన్నారు.

దీనికి స్పీకర్ అభ్యంతరం చెబుతూ సభ్యుడు కూర్చుని మాట్లాడరాదన్నారు. సభ్యుడు చేసిన రిమార్కు సభాధ్యక్షునిపై ఆరోపణ చేసేదిగా వున్నదన్నారు. ఇలా జరగడం ప్రథమం కనుక సభ్యుని హెచ్చరించి వదిలి వేస్తున్నామన్నారు.

దీనికి శ్రీ హనుమంతరావు గారు కూర్చునివుండే ఏదో సమాధానం చెబుతున్నట్లు వినిపించింది.

వెంటనే స్పీకరు తన స్థానంలో లేచి నిలబడి, సభ్యుడు సభామర్యాదను పాటించకుండా ప్రవర్తిస్తున్నందుకు ఆయనను బయటికి పంపించి వేయవలసివుంటుందన్నారు.

దీనిపై శ్రీ కె. రాజగోపాలరావు మాట్లాడుతూ అంత తీవ్రమైన చర్య తీసుకోవలసిన అవసరంలేదని హెచ్చరిస్తే చాలునని అన్నారు.

శ్రీ వాగిరెడ్డిగారు మాట్లాడుతూ తాను ముఖాముఖి మాట్లాడుతుంటున్నానని, అలాంటిది జరగరాదని రూలింగ్ ఇస్తే అందరూ కట్టుబడి వుండగలరని అన్నారు.

శ్రీ హనుమంతరావుగారు లేచినిలబడి మాట్లాడుతూ సభవారిపట్ల, స్పీకర్ పట్ల తనకు గౌరవం కలదన్నారు. తనతో ముఖాముఖి మాట్లాడిన న్యాయశాఖా మంత్రికి తాను సమాధానం చెప్పడం మాత్రమే జరిగిందన్నారు.

దీనిపై ఉపన్యాసాన్ని కొనసాగించ కోరాలని న్యాయశాఖా మంత్రిని స్పీకర్ కోరారు.

ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను అసెంబ్లీ రికార్డునుంచి మినహాయింపు చేయించాలని శ్రీ కె. రాజగోపాలరావు గారు కోరగా స్పీకర్ సమాధానం చెప్పలేదు.

శ్రీ రామమూర్తి కమిటీ నివేదిక

కర్నూలు, ఫిబ్రవరి 23— నేడు అసెంబ్లీలో స్పీకరు శ్రీ నల్లపాటి వెంకటరామయ్యగారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ మద్యనిషేధ విచారణ సంఘం నివేదిక ప్రతులు తిరిగిన్ని తెప్పించి సభ్యులకు అందజేయగలమని అన్నారు.

తిరుపతి, ఫిబ్రవరి 22— తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రామకృష్ణారెడ్డిగారు సెల్లూరు సమీపంలో బస్సు ప్రమాదంలో చనిపోయినారని విని తిరుపతి పౌరులు కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు మిక్కిలి దుఃఖించారు. కొందరు మద్రాసు వెళ్లి ఆయన భౌతికదేహాన్ని కడసారిగా చూశారు. నేడు ఆయన మృతికి సంతాపసూచకంగా కాలేజీ మూసివేశారు.

డాక్టర్ రెడ్డిగారు తిరుపతిలో ఆర్ట్స్ కళాశాల ప్రారంభించినప్పటినుండి ప్రిన్సిపాల్గా సాముల్ సైన్సుశాఖ అధిపతిగా పనిచేస్తున్నారు.

డాక్టర్ రామకృష్ణారెడ్డి గారికి భార్య, నలుగురు బిడ్డలు వున్నారు.

(6 వ పేజీ తరువాయి)

వున్నా, (ప్రెసిడెంట్ దేశసమైక్యానికి, దేశ ప్రతిష్ఠకు విఘ్నంవంటివారు. బుద్ధిపూర్వకంగా గ్రీక్హౌజర్ కావడంవల్ల, నిరాయి దేశ సమైక్యానికి భంగం కలిగిస్తున్నారన్న మాట. సత్వరమే ప్రవర్తించడానికి కొన్ని సంప్రదాయాలను మనం రూపొందించుకోవాలి."

సభలో శ్రీ యు. ఆర్. భగవత్ (కాంగ్రెస్— బొంబాయి) మాట్లాడుతూ, ఇండియా విదేశాంగనీతిని బలపరచారు.

శ్రీ రావి నారాయణరెడ్డి గారు (కమ్యూనిస్టు- హైదరాబాద్) మాట్లాడుతూ, కమ్యూనిస్టు సభ్యులపై కాంగ్రెస్ వారు చేసిన ఆరోపణలను ఖండించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడే ప్రధాని పదవిని నిర్వహిస్తున్న విషయమై శ్రీ నిమనూర్య (స్వతంత్ర- హైదరాబాద్) విమర్శించారు.

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ మాట్లాడుతూ, గాంధీమార్గం కేవలం ... విశ్వాసమని, ... ప్రభుత్వం ప్రజలను ప్రోత్సహించవలెనని, అన్నారు. ఇండియా సెంట్రల్ ... ఒకబండకను డాక్టర్ ఎ. కృష్ణస్వామి విమర్శించారు.

... డాక్టర్ ... అన్నారు.

... తీర్మానం వోటింగుతో ఆమోదించబడింది.

హైదరాబాద్ ల్యాండ్ కమిషన్కు ఇద్దరు ప్రతిపక్ష సభ్యుల ఎన్నిక

—ఒక కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 22— నేడు హైదరాబాద్ అసెంబ్లీలో ల్యాండ్ కమిషన్కు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ఒక స్థానాన్ని కోల్పోవడంతో అందరికీ ఆశ్చర్యం కలిగింది.

ల్యాండ్ కమిషన్ మూడు స్థానాలలో రెండు స్థానాలకు కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు గౌతం, మల్లప్ప కొల్లూర్ గార్లు పోటీ చేయగా, శ్రీ గౌతం మాత్రం ఎన్నుకోబడ్డారు. శ్రీ మల్లప్ప ఓడిపోయారు.

తక్కిన రెండు స్థానాలకు యునైటెడ్ పీపుల్సు పార్టీ నాయకుడు శ్రీ రాజారాం, స్వతంత్రాభ్యర్థి శ్రీ కె. వి. నారాయణ్ రెడ్డి ఎన్నుకోబడ్డారు.

శ్రీ రాజారాంగారికి 100 వోట్లు, శ్రీ రెడ్డిగారికి 92 వచ్చాయి, శ్రీయుతులు గౌతం, మల్లప్ప గార్లకు చెరి 88 వోట్లు వచ్చాయి. హైదరాబాద్ అసెంబ్లీ నియమావళి నిబంధలలోని 15 వ సూత్రం ప్రకారం బొమ్మ బొరుసుతో నిర్ణయించాలని రిటర్నింగ్ ఆఫీసరు సూచించగా ఆ పద్ధతే అనుసరించబడింది. ఇది శ్రీ గౌతం గారికి అనుకూలమైంది.

పోటీ చేసిన మరి ముగ్గురిలో ఎ. డి. ఎఫ్. అభ్యర్థి శ్రీ ఆకుట్ల లక్ష్మీనరసింహారెడ్డి గారికి 72 వోట్లు, శ్రీయుతులు శరణ్ గౌడ, అన్నాజీరావ్ గవనే గార్లకు చెరి 5 వోట్లు వచ్చాయి వీరిద్దరు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోగా, రిటర్నింగ్ ఆఫీసర్ అంగీకరించలేదు.

ఉన్న మూడుస్థానాలలోను రెండింటికి మాత్రమే పోటీచేసి ఒక్కస్థానాన్ని ప్రతిపక్షాలకు వదలి పెట్టినాయని కాంగ్రెసు సభ్యులతో ఆలోచించని ఈ ఫలితం జరిగింది, రహస్యపు బ్యాలెట్ పద్ధతిని వోటింగు జరిగింది.

శ్రీ రాజారాంగారికి తమ పార్టీ వారి వోట్లతో పాటు కాంగ్రెస్ వారి వోట్లుకూడా చాలా వచ్చాయి.

ల్యాండ్ కమిషన్కు యిదువరకు నామినేట్ సభ్యులు ఎన్నుకోబడ్డారు. కమిషన్, ఇక ఒక అధికారి, మరుగురు ... కాములు ... చేయబడుతారు. ఈ కమిషన్ ఎనిమిది నూతన సంవత్సరాలు. ఆరు నెలలలో ఈ కమిషన్ భూములసర్వే, కమిటీ నిర్ణయం జరుపుతుంది.

చిట్యాల సమీపంలో తుపాకు పౌరుని హత్య

మంగళగిరి, ఫిబ్రవరి 14— తుళ్లూరు నివాసి అగు గుజ్జర్లపూడి శివరామకృష్ణయ్య (వయస్సు 35 సంవత్సరాలు) పెదవడ్లపూడిలో వున్న తన స్నేహితుని చూచుటకు వెళ్లిన సందర్భంలో ఎవరో అతనిని హత్యచేసి చిట్యాల పొలిమేరలో శవాన్ని పడవేసినట్లు పోలీసువారికి రాగా, పోలీసువారు వెళ్లి విచారించి శవ పంచాయతీ జరిపి శవాన్ని పరీక్ష నిమిత్తం ఆసుపత్రికి పంపారు. ఈ సందర్భంలో ... పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. మంగళగిరి పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

★ సొగసైన నాట్యాలు సంగీతంతో
★ అత్యద్భుతంగా తయారుచేయబడిన
చాందూ స్టూడియో వారి "సైనా" (హింది)
నటించినది: ★ గీతాబాలి, ★ అభిభట్టాచార్య
26-2-54 శుక్రవారంనుండి
మద్రాస్ - ప్రభాత్లో

చేనేత వస్త్రాలను కొనండి

ALL INDIA HANDLOOM BOARD

దుస్తులకు, అలంకారాలకు
కొత్త కొత్త మార్పు జీవితానికి ఆహ్లాదకరము.
చేనేత వస్త్రాలు అట్టి కొత్తదనాలను సమకూరుస్తుంది.

బహువిధ రంగులలో చేనేత చీరలు, సున్నితమైన నేతలో నాణ్యతలు అనేక రంగుల చెక్కులు ధరించడానికి సొగసుగా వుంటుంది.

చేనేత ప్రత్యేక రకాలలో షర్టులు, తెరలు, మేజా గుడ్డలు, నాప్కిన్సు, అలంకారణ వస్త్రాలు మంచి డిజైనులలో అందంగాను ఘనంగాను గృహాలంకారములకు దొరకును.

"అన్ని కుటీర పరిశ్రమలలో చేనేత పరిశ్రమ అత్యుత్తమమైనది. చేనేత పరిశ్రమను తప్పక నిలబెట్టుకోవాలి"
టి. టి. కృష్ణమాచారి.

ప్రకటించినది
సెంట్రల్ మార్కెటింగ్ ఆర్గనైజేషన్. ఆల్ ఇండియా హాండ్లూం బోర్డు, మినిస్ట్రీ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 31 పాంథియన్ రోడ్డు, ఎగ్మూరు, మద్రాసు. A C 528

చదవండి
సప్తాహిక్ జనసత్త
సుప్రసిద్ధ హిందీ వారపత్రిక
ఢిల్లీనుండి ప్రకటింపబడుతున్నది. తాజా వార్తలు, చిన్న కథలు, రాజకీయ సమీక్షలు, విద్యా విషయిక వ్యాసాలు, హాస్య ప్రసంగాలు, బిడ్డల అనుబంధం, ఫిలిం విమర్శలు, తదితర అంశాలతో సర్వాంగ సుందరంగా ప్రకటితమవుతుంది.
వెల రెండు అణాలు మాత్రమే.
ఇప్పుడే మీ కాపీకి ఆర్డరుయివ్వండి.
సర్క్యులేషన్ మేనేజరు:
సప్తాహిక్ జనసత్త,
మోరిగేట్, ఢిల్లీ - 6
ఇండియన్ ఎక్స్ప్రెస్ న్యూస్ పేపర్ ప్రచురణ

సరిహద్దు ప్రాంతం గ్రామాల మధ్య ధాన్యం రవాణా

నిర్బంధాల తొలగింపు

కర్నూలు, ఫిబ్రవరి 22—సరిహద్దు ప్రాంతంలో గ్రామానికి గ్రామానికి మధ్య ధాన్యం రవాణాపై గల నిర్బంధాలన్నీ రద్దుచేస్తూ నిన్న ఆంధ్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించబడింది. సరిహద్దు ప్రాంతం గ్రామాలవారికి అవసరపు చిక్కులు కలగకుండా వుండే నిమిత్తం ఈ నిర్బంధాలు రద్దు చేయబడినవి.

రాష్ట్రంలోపల ఎక్కడగాని, తాలూకాల మధ్యగాని ఆహార ధాన్యాల రవాణాపై ఎట్టి నిర్బంధాలు లేవని, కొంత రవాణాను అరికట్టే నిమిత్తం కొన్ని సరిహద్దు ప్రాంతాలలో మాత్రం కొన్ని నిర్బంధాలు వుండేవనీ, అవి కూడా యిప్పుడు తొలగింపబడినవనీ, కొత్త విధానం ఎలా పనిచేసేదీ ప్రభుత్వం కనిపెట్టి వుండగలదని రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు, నేను అడిగినప్పుడు ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

సరిహద్దు ప్రాంతాలలో రైళ్ళ ద్వారా జరిగే ఆహార ధాన్యాల రవాణాపై మాత్రం కొన్ని నిర్బంధాలు కలవన్నారు.

నెల్లూరు జిల్లా కావలి, కందుకూరు, కోవూరు తాలూకాల మధ్య రవాణాపై నిర్బంధాలు కలవని శ్రీ కొల్లా వెంకయ్యగారు తెలిపారు.

శ్రీకాకుళం జిల్లా సరిహద్దులకు అవతల ఒరిస్సాలో చాలామంది తెలుగు రైతులకు భూములు కలవనీ, వారు తమ ధాన్యం ఆంధ్ర ప్రాంతంలోకి తెచ్చుకోగలగడం చాలా కష్టంగా వున్నదని శ్రీ గౌతు లచ్చన్నగారు తెలిపారు.

ఈ విషయం ఇదివరకెవరూ తమ దృష్టికి తేలేదనీ, అలాంటి సందర్భాలలో తగు పర్మిట్లు యివ్వబడతాయనీ రెవిన్యూ మంత్రి వాగ్దానం చేశారు.

వ్యవసాయదారుల అప్పులకు మారిటోరియం

కర్నూలు, ఫిబ్రవరి 21—వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు చేసిన అమాం బాపతుల అప్పుల వసూళ్ళను, వారి బుణాల నిర్ధారణకు తగు చట్టం చేయబడే వరకు నిలుపుచేస్తూ మారిటోరియం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం ప్రతిపాదించడానికి ముగ్గురు కమ్యూనిస్టు సభ్యులు నోటీసు యిచ్చారు.

చిత్రకళలో శిక్షణ గరపడానికి కాలేజీ

ఆంధ్రరాష్ట్రంలో స్థాపించాలని విజ్ఞాపన

గుడివాడ, ఫిబ్రవరి 20—కృష్ణాజిల్లా చిత్రకళోపాధ్యాయుల సంఘ సమావేశం 20 వ తేదీని స్థానిక మునిసిపల్ హైస్కూలు భవనంలో శ్రీ కె. వేణుగోపాలంగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ జి. శ్రీరామాచార్యులు గారు ప్రసంగిస్తూ, చిత్రకళాభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు.

సంఘ కార్యదర్శి కె. రామారావు గారు మాట్లాడుతూ, ఇంకను చేరవలసిన సభ్యులు సంఘంలో చేరి సంఘ దినదినాభివృద్ధికి తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు. తరువాత క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి:

సంయుక్త మద్రాసు రాష్ట్రములో వున్నటువంటి "స్కూల్ ఆఫ్ ఆర్ట్స్" లాంటి కాలేజిని ఆంధ్రదేశంలో ఒకటి స్థాపించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

చిత్రకళోపాధ్యాయుల జీతమును సీనియర్ తెలుగు పండితుల స్కేలుతో సమంగా పెంచాలని కోరారు.

ఇటీవల ఏర్పాటు చేసిన డ్రాయింగు టి. టి. సి. పరీక్ష కేంద్రం ఒక మద్రాసులోనే కాక ప్రభుత్వం యింకను ఎక్కువ కేంద్రములలో పెట్టవలసినదిగా కోరడమైనది.

సంవత్సరమునకు ఒకసారి చిత్రకళా ప్రదర్శనమును జిల్లా కేంద్రాలలో జరుపుటకు గాను తీర్మానించబడినది.

కలరావల్ల 34 మంది మృతి

నర్సాపురం తాలూకాలో

నర్సాపురం, ఫిబ్రవరి 20—నర్సాపురం తాలూకా దగ్గులూరులోను, లంకలకోడేరులోను దాదాపు 60 మందికి కలరా తగిలినట్లు, వారిలో 43 మంది చనిపోయినట్లు వార్త వచ్చింది. ఆరోగ్యశాఖోద్యోగులు వ్యాధి నిరోధానికి కృషి చేస్తున్నారు. ప్రజలువాలా ఆందోళనం చెందుతున్నారు.

గుంటూరులో సాంస్కృతిక ఉత్సవాలు

వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధుల ప్రసంగాలు

గుంటూరు, ఫిబ్రవరి 20—ఆర్ట్సు కాలేజీలో జరుగుతున్న ఆంధ్ర సాంస్కృతిక వార్షికోత్సవాల సందర్భంలో నిన్న సాయంత్రం వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు ప్రసంగించడానికి వీలుగా సభ ఏర్పాటు చెయ్యబడింది.

ప్రజా-సోషలిస్టు పార్టీ తరఫున శ్రీ పి.వి.జి. రాజుగారు, రాడికల్ హ్యూమనిస్టు పార్టీ తరఫున శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తి గారు, కమ్యూనిస్టు పార్టీ తరఫున శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు, కృషీకార్ లోక్ పార్టీ తరఫున శ్రీ గౌతు లచ్చన్న గారు సభలో మాట్లాడారు. కాంగ్రెసు పార్టీ తరఫున ఎవ్వరూ సభలో మాట్లాడలేదు. సభను విద్యార్థి యూనియన్ కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఆయన తమ నివేదికలో కాంగ్రెస్ అగ్రనాయకులను సభలో మాట్లాడవలసిందిగా ఎన్నిసార్లు ఆహ్వానం పంపినా, ఆహ్వానాన్ని వారు మన్నించలేదని తెలియజేశారు.

సభకు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్బారావు గారు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశవాదానికి లోనైనదని, పదవీవ్యామోహం సాగిస్తున్న పక్షంగా పరిణమించిందని, వివిధ పార్టీల ప్రతినిధులు తమ తమ ప్రసంగాలలో చెప్పారు. సామాన్య పౌరుల క్షేమంకంటె ధనిక వర్గాలను కాపాడ్డమే కాంగ్రెసు యిప్పుడు ముఖ్య కర్తవ్యంగా వ్యవహరిస్తున్నదని కూడా వక్తలందరు అన్నారు.

శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తిగారు తమ ఉపన్యాసంలో దేశంలోయిప్పుడున్న రాజకీయపక్షాలు ఎంత త్వరగా అంతరిస్తే దేశానికి అంత క్షేమకరమని వక్కాణించారు. సామాన్య ప్రజలకు అంతగా అవసరంకాని రాజధాని, హైకోర్టుల స్థాపన సమస్యకు అత్యధిక ప్రాముఖ్య మివ్వబడుతున్నందుకు ఆయన తన అసమ్మతి తెలియజేశారు. ఆంధ్రరాష్ట్రంలో రాజకీయ లుకలుకలు తలెత్తాలకిందికి, ప్రాంతీయ అభిమానాలకిందికి పరిణమించడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. దీనికి కారణం శాసనసభ్యులలో ప్రతి ఒక్కరూ తమ్ము ఎన్నుకున్న వోటర్ల అభిప్రాయం కంటె, తన పార్టీకే ఎక్కువ కట్టుబడి వుండడం తనవిధి అని అనుకోనడమే నన్నారు.

శ్రీ పి. వి. జి. రాజుగారు ప్రసంగిస్తూ, రాజకీయాలంటే పదవులు స్వీకరించడం కాదని, దేశ క్షేమానికి కృషి చెయ్యడమని చెప్పారు. పరిపాలనలో వికేంద్రీకరణ విధానం అమలుపరచడం శ్రేయస్కరమని, జిల్లా బోర్డులకు, పంచాయతీ బోర్డులకు ఇతోధికాధికారాలివ్వాలనిఅన్నారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు కాంగ్రెస్ పరిపాలనను విమర్శించారు. కాంగ్రెస్ పాలనవల్ల దేశానికి శుభం చేకూరే ఆశ లేదు కనుక, ప్రెసిడెంటుపాలన రావడమే మేలు అన్నారు.

శ్రీ లచ్చన్నగారు కాంగ్రెస్ పరిపాలనను విమర్శించారు.

మంగాపురంలోని ట్రెయినింగ్ స్కూల్

తిరుపతికి మార్చాలని సూచన

తిరుపతి, ఫిబ్రవరి 15—తిరుపతిలో నేడు యువజనసంఘం స్థాపించబడింది. శ్రీ ఆకుల వెంకట సుబ్బయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. ఆయన తమ ప్రారంభోపన్యాసంలో యువకులు మాతృదేశాభిమానం అలవరచుకోవాలని ప్రబోధించారు. పిదప కార్యవర్గానికి దిగువ పేర్కొన్న సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ ఆకుల వెంకట సుబ్బయ్యగారు అధ్యక్షులు, శ్రీ కటికాల చలమయ్యగారు కార్యదర్శి, శ్రీ సేదనూరు శేషగిరిరావు గారు కోశాధికారి. సభ్యులు:—శ్రీయుతులు టి. చెంగారెడ్డి, వి. నరసింహాచారి, యస్. బాలచంద్రన్, బి. నాగిరెడ్డి, కె. చక్రవర్తి, యస్. శ్రీనివాసులు, పి. వెంకటేశ్వర్లు, యం. కె. శ్రీనివాసులు గార్లు.

ఆంధ్ర ప్రభుత్వం రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు ప్రత్యేకంగా వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతిలో స్థాపించుటకు నిశ్చయించినందుకు హర్షం ప్రకటించారు. దేవస్థానం అందుకు కావలసిన మొత్తం పైకంలో కొంత భరించవచ్చునని, మిగతా సొమ్ము ప్రభుత్వం భరించదగునని, జూలైలోగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించవలసిందని కోరారు.

తిరుపతికి సమీపాన వున్న మంగాపురంలో ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ పాఠశాలను తిరుపతికి మార్చవలసిందిగా కోరారు.

ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో స్కూల్ ఫైనల్ తప్పిన విద్యార్థులు, ఉపాధ్యాయ శిక్షణలో తప్పిన విద్యార్థులు మరల పరీక్షకు హాజరు కాదలచిన చిత్తూరులో గాని మదనపల్లిలో గాని హాజరు కావాలి. కాని, ఈ జిల్లా కరువు ప్రాంతం. ఎక్కువమంది ప్రజలు పరీక్ష తప్పటం నష్టదాయకం. అటువంటి క్లిష్ట పరిస్థితిలో మరల పరీక్షలకు హాజరగుటకు చంద్రగిరి, పుత్తూరు, తిరుత్తణి, కాళహస్తి తాలూకాల విద్యార్థులు వసతులు లేక కష్టపడుతున్నారు. గృహవసతి లేని విద్యార్థులను ఎక్కువ పరీక్షా రుసుము తీసుకొనకపోవడం చాలా భారమైనది. ప్రయివేటు విద్యార్థులకు తిరుపతిలో మరొక పరీక్షా కేంద్రాన్ని స్థాపించవలసిందిగా అభ్యర్థించారు.

ప్రతి మెట్ట తాలూకాలోను ఒక మైనర్ ఇరిగేషన్ స్కీము

పంచవర్ష ప్రణాళిక ముగిసేలోగా అమలుకు కృష్ణాజిల్లా కిసాన్ సమ్మేళనం అభ్యర్థన

నాగాయలంక, ఫిబ్రవరి 18—దివి తాలూకా నాగాయలంక గ్రామంలో శ్రీ గౌతు లచ్చన్న 'యం. యల్. ఎ.' గారి అధ్యక్షతను నిన్న జరిగిన కృష్ణాజిల్లా కిసాన్ సమ్మేళనం. మహాసభలో శ్రీ ప్రకాశం, సంజీవరెడ్డిగార్ల ప్రభుత్వం ఆంధ్ర రాజధాని, హైకోర్టు సమస్యలపై అనుసరించే వైఖరిపట్ల తీవ్ర అసంతృప్తిని ప్రకటిస్తూ తీర్మానించారు. ఆంధ్రలో రైతు కూలీ ప్రజారాజ్యస్థాపనకు కృషి చేయడమే ప్రధాన కర్తవ్యమనీ, అందుకై ఆంధ్ర రైతు కూలీలందరు ఏకమై ఆచార్య రంగాగారి అనుయాయులలో చేరవలసినదిగా మరొక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు. పార్టీ ఆదేశానుసారం తమ మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించి ఉన్నతి స్థాయి నందుకొన్న శ్రీ గౌతు లచ్చన్న గారికి హృదయపూర్వకమైన అభినందనాలు తెలిపారు.

ప్రస్తుతం అమలులో యున్నటువంటి నూతన ప్రాథమిక విద్యావిధానంవల్ల గ్రామాలలోని సామాన్యబీదపిల్లలకు విద్య లభింపకపోవడమే గాక, వారిలో నిరక్షరాస్యత వృద్ధిపరచేదిగా వున్నదనీ, దీనిని నిలుపుదలచేసి ఆదర్శప్రాయం, నిర్మాణయుక్తమైనటువంటి విద్యావిధానం అమలు జరిపేనిమిత్తం విచారించుటకై ఒక కమిటీని నియమించవలసి వున్నదని ప్రభుత్వాన్ని కోరారు.

మద్యనిషేధాన్ని వెంటనే రద్దుచేసి ప్రజల ఆర్థిక, నైతిక స్థితిగతులను చక్కబరచవలసిందిగా మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

వర్జీనియా పొగాకుకు మార్కెట్ సౌకర్యాలులేక పొగాకు నిల్వలు పేరిపోయి ఆ పొగాకు రైతులు అనేక ఇబ్బందులకు లోనగుచున్నందున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి, పరిస్థితుల చక్కబరచుటకై ఒక ఉన్నత రాష్ట్ర మార్కెటింగ్ ఆఫీసర్‌ను నియమించాలని, పొగాకు వ్యాపారాన్ని ప్రభుత్వస్థాయిలో నడిపించాలని, పొగాకు రైతులకు అప్పులు ఇచ్చుటకుగాను స్టేట్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని, మండల సొసైటీలను స్థాపించాలని, ఎక్సైజు పన్నును పొగాకు రకాలనుబట్టి నిర్ణయించాలనీ కోరారు.

ఎస్టేటు ల్యాండ్ యాక్టులో "ఎస్టేటు" అనే పదానికి నిర్వచనం సరిగా లేనందున ఈనాం రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారనీ, కాన ఈనాం రైతుల సంరక్షణకు వెంటనే సమగ్రమైన బిల్లును ప్రవేశపెట్టి ఆ బిల్లులో రాష్ట్రములోని అన్ని యీనాములతో కూడిన "ఎస్టేటు" పద నిర్వచనము క్రిందికొచ్చే ఈనాములన్నింటి పట్టికను కూడా బిల్లులో ప్రతిపాదింపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఎస్టేట్లలోని అడవుల సమీపంలో నివసించు రైతాంగం అనేక ఇబ్బందులకు లోనౌతూ అవసర కోర్టుల గాదాలు, లంచగొండి నేరాలకులోనై పోవుచున్నందున రైతులకు పుల్లర్లు, బీడుపన్ను తగ్గిస్తూ, వంట చెరుకు అమ్ముకొని బ్రతికే పేదల జీవనభృతికై కొన్ని బీడులు కేటాయించాలని కోరారు.

కరువు ప్రాంతాలలో తక్కావి బుణాలు ఇతర విధములైన అప్పుల వసూలు వాయిదా వేయాలన్నారు.

భూ సంస్కరణల పరిశీలనకు ప్రభుత్వం నియమించనున్న కమిటీలో అన్ని రాజకీయపార్టీలకు ప్రాతినిధ్యం ఇవ్వవలసినదిగా అర్థించారు.

బంజరు భూములు:—బంజరు భూములను సాగు చేసుకొంటున్న పేదలకు 5 ఎకరముల మాగాణి లేక 10 ఎకరాల మెట్టకు పట్టాలు యిప్పించాలనీ, రాష్ట్రము మొత్తంపైనున్న బంజరు భూమి వివరాల సేకరణకు అన్ని పార్టీలతో కూడిన ఉపసంఘాన్ని నియమించాలనీ కోరారు.

ఈనాటి ఆర్థిక మాంద్యమువలన రైతులు బాధపడుతున్న అప్పుల భారాన్ని తగ్గించే ప్రతిపత్తి పర్యాలోచించుటకు వెంటనే మారటోరియం ప్రకటించాలని అభ్యర్థించారు.

మీడియం, మైనర్ ఇరిగేషన్ స్కీముల విషయములో తాలూకావారీగా పరిశీలన జరిపించి, అంచనాలు వేయించాలనీ, ప్రతి మెట్ట తాలూకాలోను ప్రథమ పంచవర్ష ప్రణాళిక ముగిసేలోగా కనీసం ఒక్క ఇరిగేషన్ స్కీమునైనా అమలుజరపాలనీ, ఈ మీడియం ఇరిగేషన్ స్కీముల ఖర్చు విషయములో అప్పుల రూపంలో గాని, గ్రాంటుల రూపంలో గాని కేంద్రము నుంచి వచ్చే ధనాన్ని, రాష్ట్రప్రభుత్వము కేటాయించే ధనాన్ని కలిపి పనిచేయాలనీ, మిగతా వ్యయములో ¼ వంతు అభివృద్ధి పనుల క్రింద ఆ స్కీములకు చెందిన రైతులవద్ద నుండి విరాళంగాను, మూడు వంతులు 10 సంవత్సరాలలో చెల్లించే విధానము మీద రైతులవద్ద అప్పుగాను వసూలు చేయాలనీ సూచించారు.

వెనుకబడిన జాతుల, విద్యా, గృహనిర్మాణ సౌకర్యాలను ఈసారి బడ్జెటులో 50 లక్షల రూపాయలు కేటాయించాలనీ, జాలరులకు సహకార సంఘాన్ని నిర్మాణం చేస్తూ, వారికి వలలు, పడవలు సప్లయి చేయాలనీ, వారి విద్యా విషయాలు పరిశీలించే నిమిత్తం ఒక సలహా సంఘాన్ని నియమించాలనీ, చేనేత పరిశ్రమను ప్రోత్సహించుటకై చీరల ఉత్పత్తిని పూర్తిగా కేటాయించాలనీ

లని మరికొన్ని తీర్మానాలలో అభ్యర్థించారు.

నందిగామ తాలూకాను నందికొండ ప్రాజెక్టు క్రింద చేర్చాలనీ, పులిచింతల, ప్రకాశం ప్రాజెక్టులు నిర్మించాలనీ కోరారు.

నదీ ప్రాంతంలో పైకి తేలిన లంకలను ఆయా గ్రామస్థులకు వెంటనే అప్పగించ చేయవలసిందిగా కోరారు.

లంక భూములు స్వంతిక మశీదులకు జమిందారులు గాని అగ్రహారీకులు గాని సుజాపు చేసుకొనే పక్షంలోనే వారలకు పట్టాలు ఇవ్వాలని, 1905 వ సంవత్సరమునకు పూర్వం వరుసగా 12 సంవత్సరములు, దరిమిలాను సేద్యం చేసుకొన్నట్లు సుజాపు చేసుకున్నప్పుడే వారు పట్టా పొందవలెనని ఎస్టేటు ల్యాండ్ యాక్టు 3 10, 185 ను సవరించాలనీ, 1945 సంవత్సరం గాని, అంతకుపూర్వంగాని, దరిమిలా గాని ప్రతిఫలం చెల్లించి లంక భూములను స్వాధీనంలో నుంచుకొని సేద్యం చేసుకొనే రైతులకు శాశ్వతిపట్టాలు ఇవ్వాలన్నారు.

1939 సంవత్సరంనుంచి లంక భూములు కవులు రూపేణగాని, ఇతర ఏ రూపేణ గాని ఒకే రైతు ఆధీనంలోవుంచే శాశ్వతి పట్టాలు ఇప్పించాలని కోరారు. లంకల శిస్తులు ఏప్రియల్, మే నెలలలో వసూలు చేయాలన్నారు.

ఫీల్డు లేబరు సొసైటీల స్వాధీనంలో నున్న లంకలను పదిసంవత్సరములకు తక్కువగాని కాలమునకు కొల్లచేస్తుపై కవుళ్ళకు యివ్వాలనీ, యే పరిస్థితులలోను వేలము వేయరాదనీ లంక నశింపై తిరిగి తేలేవరకు శిస్తును వసూలు చేయరాదనీ శిస్తులు మాత్రమే వసూలు చేస్తూ లెక్కలు ఆసామీ పేర సమోదు చేయాలనీ, ఒక గ్రామానికి సంబంధించిన లంకలను ఆసాధారణ పరిస్థితులలో తప్ప యితర గ్రాముస్థులకు కవుళ్ళకు యివ్వరాదనీ ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీలుండగా వ్యక్తులకు కవుళ్ళకు యివ్వరాదని సూచించారు.

నైజాంస్టేట్ నుండి యిటీవల భారత ప్రభుత్వ యాజమాన్యము కిందకువచ్చినకోడవటికల్లు, గనేకుల్లు పరిటాల వగైరా ఏడు గ్రామాలకు సంబంధించిన 'దేశముఖ్' లు రైతులను భూములనుండి తొలగించకుండా రక్షణ యివ్వాలని కోరారు.

గన్నవరం, దివి బందరు తాలూకాలలో ప్రవహించే గుండేరు మురుగు స్కీమును అమలు జరపాలని కోరారు.

తెనాలిలో నున్న ఆయుర్వేద పశు వైద్య కళాశాలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

ఏమరు మొండి, ఏలిపేడిబిబ్బ నానుగుంట గ్రామాలలో అనువేల ఎకరాల బంజరు భూమిని గవర్నమెంటు వారు యింజనులు సప్లయి చేసి సాగుచేయాలని, హంసలదీవి నుంచి ఏటి మొవ్వ వరకు కరకట్ట నిర్మించాలనీ కోరారు.

కృష్ణా జిల్లా రైతు సమ్మేళనానికి తాలూకా వారీగా సభ్యులను తీసికొని కమిటీని ఏర్పరచుటకు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య గారికి అధికారమిచ్చారు.

లోగడనే ధాన్యం అమ్మిన రైతులను ధాన్య సేకరణ నుంచి మినహాయింపు చేయవలసినదిగా కోరారు.

విశాఖ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు

నిర్మించడానికి గల అవకాశాలను పరిశీలించాలని సూచన

విశాఖపట్నం, ఫిబ్రవరి 17—14 వ తేదీని ఆంధ్ర ప్రజాపార్టీ నాయకులు, ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం గారి అధ్యక్షతను 14 వ తేదీని జరిగిన ప్రజాపార్టీ సమావేశంలో విశాఖపట్నానికి దిగువ పేర్కొన్న సభ్యులతో ఆడ్‌హాక్ కమిటీ నియమింపబడింది.

అధ్యక్షులు శ్రీ యస్. యస్. త్యాగరాజ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి, శ్రీ టి. రామశర్మ, సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఎ. హనుమంతరావు, వి. భీమశంకరశాస్త్రి, కోశాధికారి శ్రీ కె. జానకిరామయ్య. సభ్యులు: శ్రీయుతులు డి. దక్షిణామూర్తి, డి. యస్. సోమయాజులు, యస్. రంగారావు, వి. బాపిరాజు, డి. సూర్యనారాయణమూర్తి, యస్. వి. వి. సూర్యనారాయణస్వామి, ఎ. వెంకటరావు, యస్. బాలయ్యశాస్త్రి, యం. వి. రామయ్య పంతులు, వి. నరసింహాచారి, బి. సన్యాసిరాజు, జి. ఎ. రామస్వామి, ఎ. అప్పలస్వామి, వి. వి. యస్. సి. రామయ్య, కె. అప్పయ్యశాస్త్రి, యం. సూర్యనారాయణశాస్త్రి, యల్. వెంకటేశ్వర్లు, వి. వి. సుబ్బారావు.

విశాఖపట్నంలో హైకోర్టు స్థాపించడానికి మంత్రివర్గం నిర్ణయించినందుకు అభినందిస్తూ తీర్మానం చేశారు.

మద్యనిషేధాన్ని వెంటనే రద్దు చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ఆంధ్రలో ఆరు ప్రత్యేక కళాశాలలు నెలకొల్పడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు హర్షం ప్రకటించారు.

ప్రస్తుత ప్రాథమిక విద్యావిధానాన్ని పరిశీలించే నిమిత్తం ప్రభుత్వం ఒక కమిటీని నియమించనున్నందుకు సంతృప్తిని తెలియజేశారు.

విశాఖ జిల్లాలో అర్హత కలిగిన ప్రదేశాలలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించడానికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం ఒక కమిటీని నియమించవలసిందిగా కోరారు.

ఆంధ్ర రాష్ట్రంలో రాజకీయపార్టీలు అన్ని తమ విధానాలను స్పష్టపరచి ప్రజాస్వామిక సంస్థల పరిపాలనలో ఎక్కువ పాలు పంచుకొనుటకు అవకాశం కలుగజేయాలని తీర్మానం చేశారు.

ఇతర సభ్యులను చేర్చుకొనడానికి అధ్యక్షునికి, ప్రధాన కార్యదర్శికి అధికార మిచ్చారు.

వంశధార ప్రాజెక్టు రిజర్వాయర్

గొట్టవద్ద నిర్మించడం నష్టదాయకమని హెచ్చరిక

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20—"వంశధార ప్రాజెక్టు రిజర్వాయర్ గొట్టవద్ద నిర్మించబడగలదని ఇటీవల ప్రభుత్వ ప్రకటన వెలువడింది. గొట్టవద్ద రిజర్వాయర్ నిర్మించబడే పక్షంలో పాతపట్నం తాలూకాలో ఒక వంద గ్రామాలలో 50 వేల యకరాల పంటభూములు జలమయం కాగలవు. కొన్ని కోట్ల రూపాయల నష్టం ప్రజలకు సంభవించగలదు" అని శ్రీయుతులు కప్పగంతుల సుబ్బారావు (బి. ఏ., బి. యల్.), ప్రభాకరశాస్త్రి, కృష్ణరావుగారలు నేడు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. వారు ఇంకా యిలా తెలియజేస్తున్నారు:

"పాతపట్నం తాలూకాలో ఆహార ధాన్యాలకు ఆలవాలమైన గొట్ట, కల్లంగి, తుంగతంపర, ఆకులతంపర, కొమనాపల్లి, కొండరాగోలు, గులుమూరు, దుర్బలాపురం, అవలంగి, నవతిళ, ధనుపురం, తంప, సీది, గంగుపేట, తీమర, తామర, పాతపట్నం, శీతపాగరం మొదలగు సుమారు నూరు గ్రామాలలోగల 50 వేల యకరాల సారవంతమగు భూమి మునిగిపోతుంది. ఈ ప్రాంతం ఆహార ధాన్యాలకు ఆధారం. సుమారు 20 కోట్లు నష్టం రాగలదు.

"మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి సరఫరా స్కీమువలె అవసరమైతే ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రతించి ఒరిస్సా-ఆంధ్ర ప్రాంతాలకు సమృద్ధిగా నష్టయిచేసే వంశధార నదికి తక్కువ ముంపుకు జరిగే ప్రదేశంలోనే రిజర్వాయర్ నిర్మించి ఆంధ్రప్రజల ఆదరాభిమానాలను ప్రభుత్వం పొందగలదని ఆశిస్తున్నాము."

బాదెనగడ్డ ప్రాజెక్టు

వెంటనే నిర్మించాలని మంత్రులకు విజ్ఞాపన

రాజంపేట, ఫిబ్రవరి 18—డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డి, స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, ప్లానింగ్ శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగార్లకు శ్రీ ఆర్. అన్నయ్యగారు (రాజంపేట తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి) 17 వ తేదీని వినతిపత్రం సమర్పించారు.

తాలూకాలో రోడ్ల సౌకర్యం కలిగించాలని, విద్యుచ్ఛక్తి సరఫరా చేయించాలని, బాదెనగడ్డ ప్రాజెక్టు నిర్మించాలని వినతిపత్రంలో కోరారు.

4 సారాబట్టీలు స్వాధీనం

ఆరుగురి అరెస్టు

గుడివాడ, ఫిబ్రవరి 19—గుడివాడ పరిసర ప్రాంతమైన చేకూరులో స్థానిక ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ తమ సిబ్బందితో దాడిచేసి దొంగసారా తయారుచేస్తున్న 4 సారాబట్టీలు, దానికి సంబంధించిన సామానులు, 4 గాలన్ల 40 డ్రాముల దొంగసారాయి, 24 గాలన్ల పుల్ల పట్టుకున్నారు. ఈ సందర్భంలో ఆరుగురు అరెస్టు చెయ్యబడ్డారు.

ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్ గుడివాడలో చల్లారి వెంకటేశ్వరరావు ఇంటిమీద దాడిచేసి 6½ గాలన్ల దొంగ సారా పట్టుకున్నారు. ముద్దాయిలను సబ్ మేజిస్ట్రేటు శ్రీ మొట్ల కోటేశ్వరరావుగారి ఎదుట హాజరుపరచారు.

గుంటూరుకు శ్రీ మెహర్ బాబా రాక

గుంటూరు, ఫిబ్రవరి 21—శ్రీ మెహర్ బాబా నేటి ఉదయం విజయవాడ నుంచి పరివారంతో ఈ పట్టణానికి వచ్చారు. వారిని చూడటానికి జనులు పెక్కుమంది మునిసిపల్ పార్కులో చేరారు.

ఉదయం 8.30 గంటలకు అరండల్ పేటలోని శ్రీ మెహర్ బాబా శాయి మందిరానికి శంకుస్థాపన చేశారు. శ్రీ నడింపల్లి సీతారామయ్యగారి ఇంట్లో భక్తులకు ప్రసాద మిచ్చారు.

శ్రీ మెహర్ బాబాకు పెక్కుమంది సన్మాన పత్రాలు సమర్పించారు. బాబాగారి సమాధానం మిషర్ రంజీ అబ్బుస్లా చదివారు.

శ్రీ బాబా పర్యటనలో ఇవ్వటూరు చింతలపల్లి భాష్యశాస్త్రి గారు, టి ధనపతిరావు గారు, టి. కుటుంబశాస్త్రి గారు, మల్లాది అన్నపూర్ణయ్య గారు పాల్గొంటున్నారు. శ్రీ బాబా విజయవాడకు వెళ్ళారు.

రేడియో

(ఫిబ్రవరి 25, గురువారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ 6.55 స్వాగతం; 7.0 (తె. వా); 7.15 మద్రాసు బి వలె; 7.30 మద్రాసు వలె; 8-0 ఆం. వా; మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—హిం. పాఠము; స్థానిక పరిపాలన: పన్నులు ప్రసంగం శ్రీ సోమసుందరరావు; 1.0 మద్రాసు బి వలె; 1.30 మద్రాసు ఎ వలె; 1.40 హిం. తె. వా; 2.0 మద్రాసు బి వలె. 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు మూడుసంవత్సరముల అభివృద్ధి: పద్యము, కథలు ప్రసంగం ఎమ్. ఎస్. ప్రకాశరావు గృహపరిశ్రమలు. దక్షిణ ఆసియా ప్రసంగం ఎమ్. పద్మాభిరామరెడ్డి 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఖ్యాతి గన్న రాజులు: సుగ్రీవుడు ప్రసంగం: ఎమ్. ఉపేంద్రశర్మ పద్యాలు, జవాబులు ఎమ్. సూర్యనారాయణమూర్తి ఆటపాటలు బి. వి. జగన్నాథరావు బాలపాఠశాల సా॥ 5.30 పి. కె. సరోజ (గా); 6.0 సంగీతశిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 (రి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం ముమ్మనియోక్వత్తి అన్నమాచార్య కీర్తన విశేష లేమిటి? వ్యవసాయగోష్ఠి నిర్వహణ: పి. డి. కె. టి. వెంకటేశ్వరరావు ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం-ఎస్. పి. నరసరాజు (గా); 7.30 (రి); 7.45 నవీన చారిత్రాలు: సంఘ సర్వాంతర్యామి ప్రసంగం ముని మాణిక్యం నరసింహారావు; 8.0 ఆంధ్రదేశ జానపదగీతాలు సమర్పణ నేమనూరి గంగాధరం 8.15 ఎమ్. వి. రమణమూర్తి, ఎస్. జనార్దనరావు (గా); 8.30 వి. కె. సరోజ (గా); 9.0 (ఆం. వా); 9.15 ఎమ్. పి. నరసరాజు (గా); 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 211.3 మీటర్లలో ఉ 6.55 స్వాగతం; 7.0 వాద్యసమ్మేళనం. 7.30 కాంచీపురం పి. వి. కిట్టప్ప (గా); 8.0 ఆం. వా; మ॥ 1.0 మహిళామండలి కోలాటం పాట అభ్యాసము. ఆడితప్పని వారు ప్రసంగం ఎస్. సరోజిని రాధాకరమెంకళలు: అన్నపనులు ప్రసంగం ఆర్. లక్ష్మి; 1.30 (రి); 1.40 (హిం. వా); 1.50 (రి); 4.30 (రి); సా॥ 5.30 కె. ఎ. స్వామినాథన్ (వా); 6-0 (ఆం. వా) — స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు ఆం; 6.15 ఎస్. రాజం (గా); 7.0 నిలయ విద్వాంసులు (గా); 7.45 మద్రాస్ బి వలె; 8.15 రాగం, తానం, పల్లవి చెంబై వైద్యనాథ భాగవతర్ మైసూర్ టి. చౌడయ్య (వ); పాలఘాట్ టి. ఎస్. మణిఅయ్యర్ (మృ) 9.0 (ఆం. వా); 9.15 టి. వి. బాలగోపాల్ ప్రసంగం; 9.3) (స్ట్రా. రి); 10.0 పాశ్చాత్య సంగీతం; 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ॥ 7.0 (తె. వా); 7.15 వాతావరణ సూచన; (రి); మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 (రి); 1.30 (ఆం. వా); 1.40 (రి); 1.50 (తె. వా); 2.0 నిలయ విద్వాంసులు (దిల్‌రుబా); 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (రి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 ఆంధ్ర శిలాశాసనచరిత్రలో ముఖ్య ఘట్టములు: గుణగ విజయాదిత్యుని శాసనము ప్రసంగం మల్లంపల్లి సోమశేఖరశర్మ; 7.45 (రి); 8.0 ఆంధ్రదేశ జానపదగీతాలు (విజయవాడనుండి రిలే); 8.30 నిలయ విద్వాంసులు (వ); 9.45 చతురంగం (రెండవ భాగం) సీరియల్ కథ (తమిళం); 10.0 (రి); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (రి); 7.0 (తె. వా); 7.15 కె. సావిత్రి (గా); 7.45 (ర); 8.0 (ఆం. హిం. వా); 8.30 బెంగాలీబాయ్ (ఖ); 8.45 గీతా, ధ; మ॥ 12.30 దాదే, కజ్రీ, తుమ్రీ; 1.0 (రి); 1.45 (రి); 1.50 (తె. వా); సా॥ 5.30 బెంగాలీబాయ్ (ఖ); 5.45 పంజాబీ; 6.0 సాహిత్య కార్యక్రమం హిందీ; 6.30 (రి); 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గానసేవ-పంచవర్ష ప్రణాళిక: వ్యవసాయము మెరుగుపడే ప్రసంగం బి. ఎ. రావు వినోదతరంగిణి నిర్వహణ. మాడభూషి నరసింహాచారి; 7.0 (తె. వా);

(మిగతా 1 వ కాలంలో)

(6 కాలం తరువాయి)

7.15 గానసేవ-వినోద తరంగిణి (తరువాయి) విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8-0 ఆప్ కా ఖయాల్ హై: కార్యక్రమం ... 9.0 (ఆం. తె. వా); 9.30 పిల్లకోసం నాటిక—రచన: పాలగుమ్మి పద్మరాజు; 10.0 (స్ట్రా. రి); 10.30 ప్రసార సమాప్తి.

బెల్టింగులో శ్రేష్ఠమైనదానికి

బెంగాల్ బెల్టింగ్

అసగంది బెంగాల్ బెల్టింగులు శ్రేష్ఠమైన ముడి సామాగ్రులతో సాంకేతిక నిపుణుల పరిశీలన క్రింద తయారు చేయబడి, అనేక సంవత్సరముల పరిశోధనానుభవము ప్రయోజనము కలిగియున్నవి. ఎటువంటి దుర్ఘట పరిస్థితులలో గూడ చిరకాలము తృప్తికరముగా పనిచేయునట్లు గ్యారంటీ యివ్వబడినవి.

● బెంగాల్ కన్వేయర్లు:— అనేకసార్లు నేసిన నూలుగుడ్డ బెల్టింగులు.

బెంగాల్ బెల్టింగ్ వర్క్సు లిమిటెడ్

2, డల్‌హౌసీ స్క్వేర్ ఈస్టు, కలకత్తా-1.

ఫోన్: సిటి 1951 & 1952

Gram: BEBELWOR, Calcutta.

మీ ప్రియ భోజన పదార్థములు తుషార్‌తో చేయబడినవి

తుషార్

వనస్పతి

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్

కర్నూలు. సౌత్ ఇండియా

ASP-T1-1/54



ఆదగ్గును అణచండి ఆ గొంతు పుండును ఉపశమింప జేసి మాన్పండి

పెప్స్ పేటెల్లు గొంతు, రొమ్ము బాధోపశమన నివారక సారములు కలవి. మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా ఆవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణచివేస్తాయి; గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి; మీ శ్వాసకోశాలను రక్షిస్తాయి! కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్‌ఫ్లుయెంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

పెప్స్ సేవించండి PEPS



జగద్విఖ్యాతి గాంచిన గొంతు, రొమ్ము జబ్బులు. మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, వి. టి. మద్రాసు.

ఇప్పుడు మీ చర్మమును బలపరచుటకు క్లోరోఫిల్



క్రిమిసంహారిణి శరీరంమీది క్రిములను నశింపజేయును

శుభ్రకారి ప్రతి రోమకూపం నుండి మురికిని తీసివేయును

దుర్వాసన నివారిణి చర్మమును మృదువుగాను, సువాసనగాను ఉంచును



చర్మ పరిశుభ్రతకు క్లోరోఫిల్‌తో కూడిన టీరోజ్ సబ్బు వాడండి. అది మంట పెట్టదు. బిడ్డల సున్నితమైన శరీరములకుగూడ తగినది.

క్లోరోఫిల్‌తో టీరోజ్ సబ్బు

CHLOROPHYLL

టాంపే సోప్ ఫ్యాక్టరీ.

బొంబాయి. స్థాపితము: 1904

మద్రాసు స్టేటుకు ఏజంట్లు:- బైహాంప్ ఏజెన్సీస్, 2/3, బందర్ పేట, జి. టి. మద్రాసు.

మెంబరు: ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్సు, అసోసియేషన్.

ARMSTRONG SIDDELEY

ఆయిల్ యింజన్లు
మెషినరీలో పేరెన్నికను
గాంచిన ప్రాయంటి



కే. ఎస్. శివజీ & కో
178/79, బ్రాడ్వే, మద్రాసు-1.

జెనీవా సమావేశందృష్ట్యా ఇండో-చీనాలో యుద్ధ విరమణ

—పార్లమెంట్‌లో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విజ్ఞప్తి

["ఆంధ్రపత్రిక" ఢిల్లీ కార్యాలయంనుండి]

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

ఇండో-చైనాలో తక్షణమే యుద్ధ విరమణ జరపాలని, మలయా, ఆఫ్రికాలవంటి యితర ప్రాంతాలలోకూడా సైనిక చర్యలను, మారణహోమాన్ని నిలిపివెయ్యాలని ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ప్రెసిడెంట్ ప్రసంగంపై ప్రజాప్రతినిధుల సభలో జరిగిన చర్చకు దాదాపు 80 నిముషాలసేపు ఆయన సమాధానమిస్తూ, బెర్లిన్ సమావేశంలోని తుది ఘట్టంలో ఒక విషయం మాత్రం ఆశాజనకంగా కట్టబడిందని, కొరియా, ఇండో-చైనాల సమస్యను గురించి పరిశీలించడానికి ఏప్రిల్ 26వ తేదీన జెనీవాలో సమావేశం జరపాలనే నిర్ణయమే ఆ విషయమని పేర్కొన్నారు.

పాకిస్తాన్, అమెరికాల సైనిక సంధిని గురించి ప్రస్తావిస్తూ, అమెరికా చర్యవల్ల ఆసియాలో మరింత అనిశ్చిత పరిస్థితి యేర్పడుతుందని శాంతిభద్రతలకు ప్రమాదకరమౌతుందని అన్నారు.

కాశ్మీర్‌ను గురించి ప్రస్తావిస్తూ, అంతర్జాతీయ సంస్థలలో ఇండియా చేసిన వాగ్దానాలు అలాగే వున్నవని, కాని పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయంవల్ల పరిస్థితులు కొంతవరకు మారినవని ఆయన అన్నారు. అమెరికా సైనిక సహాయంతో పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను మరింత శక్తివంతంగా పరిష్కరించగలదని పాకిస్తాన్ ప్రధాని చేసిన ప్రకటనగురించి ప్రస్తావిస్తూ, దానిలోకల ధ్వనిని సభ్యులు గమనించాలని పండిట్ నెహ్రూ కోరారు.

పండిట్ నెహ్రూ తన సమాధానంలో యిలా అన్నారు:—

"చర్చ సమయంలో కుంభమేళా దుస్సంఘటన విషాదచ్ఛాయలు సభ్యులను ఆవరించకపోలేదు—యిది ముఖ్యమైన, విషాదకరమైన సంఘటన అయినప్పటికీ, నేను చర్చించబడుతున్న బృహత్తర సమస్యలకు సంబంధించింది కాదు. శ్రీ టాండన్ చెప్పినట్లు విచారణ సంఘం నివేదిక అందేవరకు సభవారు వేచివుండడం మంచిది.

"నేను అంతర్జాతీయ రంగంలోను, అంతరంగికంగాను కూడా దేశాన్ని యెదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి ప్రధానంగా సభవారుచర్చించవలసివున్నది. నేడు ప్రపంచంభయ వివశమైవున్నట్లు కనబడుతున్నది.

"భౌగోళికంగా మనదేశం వున్న పరిస్థితిబట్టి, కొన్ని ఆసియా వ్యవహారాలతో మనం సంబంధం పెట్టుకోడం అనివార్య మౌతున్నది. కొరియా విషయంలో యిలాగే మనదేశం తటస్థ రాజ్యాల కమిషన్ అధ్యక్షపదవిని నిర్వహించిన సంగతి సభవారికి, విదితమే.

"కొరియాలో తటస్థ రాజ్యాల కమిషన్ లక్ష్యం పూర్తిగా సిద్ధించని మాట నిజం. కాని అక్కడ రెండు మూడేళ్ళ గా జరుగుతూ వచ్చిన మారణహోమం నిలిచిపోవడం మాత్రం ఒక గొప్ప విషయం. మన సాయుధబలాలు అక్కడను వెళ్ళి తమ విధులను ప్రశంసనీయంగా నిర్వర్తించి, స్వదేశానికి తిరిగి వస్తున్న తరుణంలో మన శుభాకాంక్షలను వారికి తెలియజేస్తాం.

(హర్ష ధ్వానాలు)

ఇండో-చైనా

"నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు యిటీవల సమావేశమై జర్మనీని గురించి, ఆస్ట్రియాను గురించి మరి పెక్కు యితరసమస్యలనుగురించి చర్చలు జరిపారు. నిటివల్ల ఫలితి మేమీ కలగకపోయినా, ఒక మంచి నిర్ణయం మాత్రం జరిగింది—కొరియా సమస్యను గురించి, ఇండో-చైనా సమస్యను గురించి చర్చ జరపడానికి ఏప్రిల్ 26వ తేదీన జెనీవాలో సమావేశం జరపాలనేదే ఆ నిర్ణయం.

"చైనా ప్రభుత్వం కూడా ఈ విధానానికి సమ్మతిస్తుందనే ఆశిస్తున్నాను. దురదృష్టవశాత్తు ఆరేళ్ళుగా యుద్ధం సాగుతున్నది. రెండు నెలలుగా ఈ సమస్యను గురించి, అందుకు సంబంధించిన రాజ్యాల మధ్య చర్చలు జరగనున్నవి. కనుక, ఈ యుద్ధాన్ని ఏదో ఒక విధంగా ఆపివెయ్యడం మంచిదని నేనుభావిస్తున్నాను. ఇతరుల విషయాలలో జోక్యం చేసికోడం ఎంతమాత్రం నా ఉద్దేశ్యం కాదు. కాని, ఏ పక్షం కూడా తన స్థానాన్ని, హక్కులను వదలుకోకుండా, ఏదో ఒక విధంగా యుద్ధ విరమణ సాధించవచ్చునని నా అభిప్రాయం.

"ఎవరి హక్కులను గురించి వారు వాదోపవాదాలు మొదలిడితే ఇక వాటికి అంతేవుండదు. అందువల్ల ముందు యుద్ధ విరమణను సాధించిన తర్వాత ఆయా విషయాలను గురించి చర్చించుకోవాలని ఆయా రాజ్యాలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సభవారు ఈ నా విజ్ఞప్తిని బలపరచగలరని నే ఆశిస్తున్నాను.

"కొరియాలోను, ఇండో-చైనాలోను మాత్రమే కాక, మలయా, ఆఫ్రికాలవంటి ఇతర ప్రాంతాలలో కూడా యుద్ధం కాకపోయినా, ఏదో ఒక విధమైన సైనిక చర్యలు సాగుతూనే వున్నవి ఇటువంటివి ఒకసారి ప్రారంభమైనా యుంటే ఇక వాటిని ఆపడం దుష్కరమౌతుంది.

"ఇండో-చైనా విషయంలో కూడా మలిబంటి పరిస్థితి వచ్చిన ఎలా ... వారు తెలియదు. కాని, అకస్మాత్ ... యుద్ధం జరుగుతున్నా, సమస్య ఒక

కొలిక్కి మాత్రం రాలేదని కనబడుతున్నది. ఇటువంటి చిన్న చిన్న యుద్ధాలవల్ల నే సమస్యలు తీరనపుడు ప్రపంచయుద్ధమే సంభవిస్తే ఏ సమస్య అయినా పరిష్కారమౌతుందా? పరిష్కారం కాకపోగా, ప్రజలలో విద్వేషాలు మాత్రం మిగిలిపోతాయి.

బెర్లిన్ సమావేశం

"బెర్లిన్ సమావేశంవల్ల ప్రత్యేకంగా సత్ఫలితాలేవీ చేకూరకపోయినప్పటికీ, అటువంటి సమావేశంలో నలుగురూ చేరి ఆయా సమస్యలను గురించి చర్చించుకోడమే ఒక గొప్ప సంగతి. ప్రపంచంలోని అన్ని దేశాలవారు శాంతిని కోరుతున్నారు. ప్రస్తుతం ప్రచ్ఛన్న యుద్ధం సాగుతున్నది. అసలు యుద్ధంకంటె ఈ ప్రచ్ఛన్న యుద్ధం కొంతవరకు మెరుగే! కాని, ప్రచ్ఛన్న యుద్ధమంగానే ఎల్లప్పుడు భయసంశయాలతో కొట్టుమిట్టాడుతూ వుంటారు కనుక దీనివల్ల కూడా కొన్ని ప్రమాదాలు వుండనే వున్నాయి.

"ఇటీవల ఢిల్లీలో శ్రీ శంకర్ యేర్పాటుచేసిన పిల్లల చిత్రకళా ప్రదర్శనం మాస్తే, వివిధ దేశాలలోని పిల్లల ఆలోచనలు ఏ ధోరణిలో వున్నాయో వ్యక్తమయింది. చాలా మంది పిల్లలు భయంకర దృశ్యాలనే చిత్రించారు. దీనిని బట్టి ఈ తరం పిల్లలు ఏ వాతావరణంలో పెరుగుతున్నారో తెలుస్తున్నది.

ఆసియా, ఆఫ్రికాల స్వాతంత్ర్యం

"ఆసియా, ఆఫ్రికా దేశాల సమస్యలపట్ల భారతదేశం శ్రద్ధ వహిస్తున్నది. ఈ దేశాలలో బయలుదేరుతున్న స్వాతంత్ర్యోద్యమాలను అణచివెయ్యడం సాధ్యంకాదు. జాతి వివక్షణకు విరుద్ధంగా పెద్ద యెత్తున పోరాటం జరుగుతున్నది.

"మనం అవలంబిస్తున్న తటస్థ విధానాన్ని చాలామంది విమర్శిస్తున్నారు మనం గోడమీది పిల్లి వాటంగా ప్రవర్తిస్తున్నామని, మన కొక దృఢ విశ్వాసం లేదని, ఆయా దేశాలను చూచి భయపడుతున్నామని వీరు అంటున్నారు. ఇది ఎంతమాత్రం నిజం కాదు. ఇతర దేశాల మాట ఎలా వున్నా, భారతదేశం భయ సంశయాలకు, విద్వేషాలకు లోనుకావడం లేదు.

"అన్ని దేశాలతోను స్నేహభావంతో, సామరస్యంతో వుండడమే మన లక్ష్యం. ని దేశాల సమస్యలపై అభిప్రాయం ప్రకటించడం మంచిది కాదు, అంతర్జాతీయ వ్యవహారాలలో మన ప్రాతిని మనం నిర్వహిస్తున్నా, యితరుల విషయమై జోక్యం చేసికోడం మాత్రం మన ఉద్దేశం కాదు ముఖ్యంగా యిరుగుపొరుగు దేశాలతో మైత్రి సాధనకు మనం కృషి చేస్తూ వుంటాం.

"బర్మాతో సంబంధించినంతవరకు మనం చాలా సుహృద్భావంతో వుంటున్నాం. కొన్ని విషయాలలో ప్రస్తుతం బర్మా ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నాం. వీటివలంగా సంతృప్తికరమైన ఒడంబడిక కుదరగలదనే ఆశిస్తున్నాను.

సింహళం ఒడంబడిక

"ఇక, ఇండియా, సింహళాల ఒడంబడిక విషయంలో కొంత మందివిమర్శించారు; కొంతమంది సమర్థించారు. సింహళ భారతీయుల సమస్య పరిష్కారానికి యిదొక ముందడుగు మాత్రమే తప్ప, యిదే పరిష్కారమన్నమాత్రం కాదు.

"ఈ ఒడంబడిక జరిగినతర్వాత సింహళంలో దానిపై వ్యాఖ్యలు, అన్యాయాలు ప్రకటించబడినమాట వాస్తవం. కాని, వాటికి మనం కట్టుబడి వుండవలసిన పనిలేదు.

"ఇంకా టిబెట్‌కు సంబంధించిన కొన్ని విషయాలలో చైనాతో కొన్నాళ్ళుగా సంభాషణలు సాగుతున్నాయి. వీటివల్ల కూడా త్వరలోనే సంతృప్తికరమైన ఒడంబడిక కుదరగలదని ఆశిస్తున్నాను (హర్ష ధ్వానాలు.

పాకిస్తాన్‌తో సంబంధాలు

పశ్చిమ ఆసియా దేశాలతోను, ఈజిప్ట్‌తోను కూడా ఇండియా సంబంధాలు సుహృద్భావ పూరితంగానే వున్నాయి కాని, యితర దేశాలన్నిటికంటె సన్నిహితమైన పాకిస్తాన్‌తో మనకింకా కొన్ని అపరిష్కృత సమస్యలు వుండటం శోచనీయం. కాల్వల నీటి సమస్యపై వాషింగ్టన్‌లో కొన్ని చర్చలు జరిగినాయి ఫలితం ఎలా వుంటుందో నాకు తెలియదు. శరణార్థుల ఆస్తుల సమస్య, కాశ్మీర్ సమస్య యింకా అలాగే వున్నాయి."

... ప్రస్తావించదగ్గ విషయాలను గురించి పేర్కొంటూ, పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"అన్నిటికంటె ముఖ్యమైన సమస్య మన దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చెయ్యడం యొక్క ... ఈ విషయంలో ... ప్రజలు ... మన దేశంలో ... ప్రజలు ... ఎంతో పాటుపడుతున్నారు. ఆ కృషి ...

(మిగతా 4 వ పేజీలో)

ప్రెసిడెంట్‌పట్ల గౌరవం

"ప్రెసిడెంట్ ప్రారంభోపన్యాసమిచ్చేటప్పుడు, ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరయ్యారు. ఏ పార్టీ అధికారంలో

వీరిచేరడం మంచిది కాదు. అయితే యిదంతా ప్రజాస్వామిక పద్ధతులలో జరుగుతున్నది. స్వాతంత్ర్య సమరం నాటి ... అలవర్చుకున్న ఈ పద్ధతుల నీవాడు ... భారత సమైక్యం ... అన్నారు.

"ప్రతిపక్షం ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నప్పటికీ, ప్రభుత్వంతో సహకరించవచ్చు కూడా. మనదేశమే కాదు. అన్ని దేశాలు కూడా నేడు ఆర్థికమైన చిక్కులనుంచి బయటపడడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రయత్నంలో అందరు సహకరిస్తే చాలా సత్ఫలితాలు కలుగుతాయి.

"అమెరికా పాకిస్తాన్‌కు చెయ్యనున్న సైనిక సహాయం గురించి ప్రస్తావిస్తూ, యిటువంటి విషయాలలో ప్రభుత్వం సభవారిపట్ల నమ్మకముంచి అన్ని విషయాలు తెలియజెయ్యాలని, అందరు కూడబలుక్కొని వ్యవహరించాలని కొందరు సూచించారు. నిజమే. కాని, మనందరికీ ఒకేదృక్పథం వున్నప్పుడు కాని యిటువంటి సమైక్య కార్యాచరణ సాధ్యం కాదు.

"పాకిస్తాన్‌తో పాటు మనం కూడా అమెరికానుంచి ఆయుధాలు పొందాలని కొందరు సభ్యులు, రష్యానుంచి సహాయం పొందాలని కొందరు సభ్యులు సూచించారు. ఇలా చేస్తే, మన స్వతంత్ర విదేశాంగ విధానానికి స్వస్తిచెప్పినట్లే అవుతుంది. అందుకనే, మనందరికీ యుక్తి విషయాలలో ఒకే దృక్పథం వుండడం అవసరమని చెబుతున్నాను.

ఇండో-పాక్ ప్రధానుల సమావేశం

అవకాశంలేదని మహమ్మద్ ఆలీ స్పష్టీకరణ

కరాచీ, ఫిబ్రవరి 22—పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీ నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ, తను లోగడ అనుకున్నట్లు మార్చిలో భారత ప్రధాని పండిట్ నెహ్రూతో సమావేశమయ్యే ఆశలేదన్నాడు.

"ఇప్పట్లో ఇద్దరు ప్రధానుల సమావేశమైనా జరుగుతుంది" అని ఆయన అన్నాడు.

తను ఏప్రిల్ 28వ తేదీన కొలంబోలో జరిగే ఆసియా ప్రధానుల సభలో పండిట్ నెహ్రూను కలుసుకుంటానని, కొలంబో సభలో కాశ్మీర్ చర్చనీయాంశం కాకపోయినా, తను చెప్పి స్తే చర్చించవచ్చునని ఆయన అన్నాడు.

"పండిట్ నెహ్రూను ఇటీవల నేను పంపిన మూడు వుత్తరాలకు జవాబు రాలేదు. ఇటీవల ఆయన కాశ్మీర్ విషయమై పార్లమెంటులో చేసిన ప్రకటనపై మూడు వుత్తరాన్ని త్వరలో పంపుతున్నాను. ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రదేశాన్ని సమర్థిస్తూ ఇటీవల కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయసభ చేసిన తీర్మానాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది. కాని, ఇది మంత్రివర్గ చర్చకింకా రాలేదు" అని మహమ్మద్ ఆలీ అన్నాడు.

(ప్రశ్న:—ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సామరస్యం కలిగించడానికి బర్మా, లంక, ఇండోనేసియా ప్రభుత్వాలు మధ్యవర్తిత్వం చేయడానికి ప్రయత్నించాయా?

జవాబు:—అలాంటి దేమీ జరుగలేదండి.

అడ్మిరల్ నిమిట్జ్ రాజీనామా వార్త తనకు చేరిందని మహమ్మద్ ఆలీ అన్నాడు. కాని, ఈ వార్త తనకు ఎలా వచ్చింది తెలుపడానికి నిరాకరించాడు.

(ప్రశ్న:—నిమిట్జ్ స్థానంలో నియమించే వారి పేర్లను పాకిస్తాన్ సూచిస్తుందా?

జవాబు:— ఆ ఆలోచన నేమీలేదు.

ఢిల్లీ, శ్రీనగర్‌లు ఇటీవల చేసిన రాజ్యాంగ నిర్ణయాలు

ఏప్రిల్‌లో ప్రెసిడెంట్ జారీచెయ్యగల ప్రకటనలో పొందుపరచబడగలవట

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేకరి) జమ్ము, ఫిబ్రవరి 23—

ఇండియా ప్రభుత్వం, కాశ్మీర్ ప్రభుత్వం యిటీవల చేసిన రాజ్యాంగ సంబంధమైన నిర్ణయాలు "వైశాఖ దినోత్సవం నాడు" (సౌరమాన సంవత్సరాది) ప్రెసిడెంట్ జారీ చెయ్యగల ప్రకటనద్వారా అమలులోకి రాగలవని నేడిక్కడ తెలియవచ్చింది.

రాజ్యాంగంలోని 370వ సూత్రంకింద ప్రెసిడెంట్ ఈ ప్రకటనను జారీచేస్తారు. ఇప్పుడు అమలులో వున్న ఈ త్తరువు స్థానంలో యిది అమలు జరుగుతుందన్న మాట.

ఏప్రిల్ మొదటివారంలో ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ జమ్ముకు రాగలరని భావించబడుతున్నది.

జమ్ములోని హిందీభవనంలో జోగా కళా మంటపానికి ప్రారంభోత్సవం చేస్తారు. అప్పటికి సమావేశం కాగల రాష్ట్ర శాసన సభలో ఆయన ప్రసంగించవచ్చు కూడా.

ఇండియాలో కాశ్మీర్-ప్రవేశం

నెహ్రూ ప్రకటనకు హర్షం

శ్రీనగర్, ఫిబ్రవరి 21—ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశాన్ని ఇండియా, కాశ్మీర్ ప్రజలు మాత్రమే కాక ప్రపంచంలో అభ్యుదయ కాముకులైన ప్రజలందరు బలపరుస్తున్నారని కాశ్మీర్ జాతీయ మహాసభ పత్రిక "ఖిద్మత్" నేడు ఒక సంపాదకీయంలో పేర్కొన్నది.

ఏ మహత్తర సిద్ధాంతంకోసం గాంధీజీ ఆత్మార్పణ చేశాడో ఆ సత్యం ప్రాతిపదికగానే ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ ప్రవేశం జరిగిందని ఈ పత్రిక వ్రాసింది.

కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు నిర్ణయంపై ప్రధాని నెహ్రూ ఇండియా పార్లమెంటులో చేసిన ప్రకటనపట్ల ఈ పత్రిక తన హర్షాన్ని ప్రకటించింది. కాశ్మీర్ రాజకీయ ఆర్థిక కాభివృద్ధికి భారత ప్రజలు సర్వవిధాల తోడ్పడగలరని కూడా ఈ పత్రిక వ్రాసింది.

రాయబారాలవల్ల కాశ్మీర్ వివాదం పరిష్కారం కాబోదని, పాకిస్తాన్, కాశ్మీర్ ప్రజల త్యాగంవల్లనే పోరాటం వల్లనే కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదని ఆజాద్ కాశ్మీర్ నాయకుడు మిస్టర్ గులాం అబ్బాస్ నేడు రావల్పిండిలో ప్రకటించాడు.

ఖరగ్‌పూర్‌కు మూడుమైళ్ళ దూరంలో వున్న హిజిలీలోని ఇండియన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు 800 మంది తమ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్‌గా డాక్టర్ జె. సి. ఘోష్‌ను నియమించాలనికోరుతూ సోమవారం ఉదయంనుంచి నిరశనవ్రతం ప్రారంభించారు.

ఇండియా-పాకిస్తాన్ సామరస్య సాధన

లంక పూనుకోవాలట

కొలంబో, ఫిబ్రవరి 22— ఇండియా పాకిస్తాన్‌ల మధ్యగల అన్ని సమస్యలను పరిష్కరించి సామరస్యాన్ని సాధించడం కోసం ఇండోనేసియా, బర్మా, లంక దేశాలు సమిష్టిగా ప్రయత్నించాలని లంక "డెయిలీ న్యూస్" పత్రిక నేడు సంపాదకీయంలో సూచించింది.

ఈ విషయంలో లంక ప్రభుత్వమే ముందువచ్చి తీసుకోవాలని, ఢిల్లీ, కరాచీల మధ్య పరిస్థితి పూర్తిగా చెడిపోకముందే ఈ సందర్భంలో బర్మా, ఇండోనేసియా ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకోవాలని కూడా ఈ పత్రిక వ్రాసింది.

ఆసియా సమైక్యాన్ని ఇండియా, పాకిస్తాన్ విభేదాలే ప్రధానమైన అవరోధంగా నిలిచివున్నవని కూడా ఈ పత్రిక వ్రాసింది.

ఫజల్ ఆలీ కమిటీకి విశాలాంధ్ర నివేదిక

విజయవాడ, ఫిబ్రవరి 19—ఫజల్ ఆలీ కమిషన్‌కు ఆంధ్రరాష్ట్ర సరిహద్దులను గురించి సమర్పించే నివేదికను తయారు చెయ్యడానికి వివరాలను సేకరించే నిమిత్తం విశాలాంధ్ర స్థాయి సంఘం సమావేశంలో నియమించబడిన ఉపసంఘం ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్‌లో ఆబిడ్ మార్కెట్టు సమీపంలోవున్న సూర్య మహల్‌లో సమావేశమవుతుందని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు తెలియజేస్తున్నారు.

విపణివీధి

నవరసు రేట్లు

మద్రాసు, ఫిబ్రవరి 23—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
నవరం చిల్లరధర	53	4	0
పాత్రా బంగారం	87	14	0
మూసా బంగారం	86	6	0
వెండి రూపాయలు	164	0	0
వెండి తులం 1-3	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	155	159-8-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎస్.ఎస్.ఎ. రకే		310-0-0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా (బేంక్		33-0-0
ఆకోన్స్ (బేంక్		33-8-9
ఎవరెస్టు (బేంక్		33-8-9
అనుముం 500 పిరువస్తూరు		240-0-0
సీలప్ లోటస్, స్వాన్ (బేంక్ 37½		
పానులు దళ్ళాలో సహా		21-0-9
పంచదార (2 అండర్)		
(బ్రిటిష్ రిఫైన్డ్) సుగర్		86-0-9
జర్మనీ బీట్ సుగర్		
(223 పౌనుల బస్తా)		85-0-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 23—

అమ్మకం పన్ను	రు. అ. పై.
పాత్రా బంగారం రకే	 86-13-0
వెండి 100 తులం	 163-11-0
నవరసు	 57-6-0

ఆకోని మార్కెట్

ఆకోని, ఫిబ్రవరి 23—

వేరుసెనగపప్పు రకే 159-0-0, ఫిబ్రవరి రు. 167-0-0; మార్చి 163-0-0. వేరుసెనగనూనె రకే రు. 14-1-0; ఫిబ్రవరి రు. 14-5-6; మార్చి 14-9-9. ఏప్రిల్ 14-8-6; వేరుసెనగపిండి రకే రు. 205; మార్చి 212 ఏప్రిల్ 215, గద్దె వేరుసెనగకాయ 6-6-3, కోరమండల్ 6-4-3.

1954 ఫిబ్రవరి 24, బుధవారం
విజయనామ సంవత్సర
మాఘ బహుళ షష్ఠి
షష్ఠి రా॥ 10-10 గంటలవరకు
విశాఖ రా॥ 4-45 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 8-42 నుండి 10-27 గం॥ల

తిరువాన్‌కూర్ కొచ్చిన్ యూనియన్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలలో 18 స్థానాలకు నేడు పోలింగ్ జరిగింది ఈ స్థానాలకు 43 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇందులో మాజీ ముఖ్యమంత్రి, మాజీ స్పీకర్ కూడా వున్నారు.

హైదరాబాద్‌లో బియ్యం కంట్రోలు సడలింపు

కొత్త పన్నులు విధించవలసి వస్తుందని కూడా అసెంబ్లీని ప్రారంభిస్తూ రాజప్రముఖ్ సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 23—హైదరాబాద్ రాజప్రముఖ్ నిజాం నవాబు నేడు హైదరాబాద్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంలో ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం పంచవర్ష పథకాలిక అమలు త్వరితగతి జరుగుతున్నదన్నారు. ఇండియా ప్రభుత్వం ఆర్థికంగా అధిక సహాయం చేసినందుకు ధన్యవాదాలర్పించారు.

నిజాం రాజప్రముఖ్ ఇంకా యిలా అన్నారు:—

"ఇరిగేషన్ ప్రణాళికలు ముమ్మరంగా సాగిపోతున్నవి. కొంపసాగుతున్నవి నియమ ఇండియా ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయంవల్ల కష్టపరిస్థితి దాటింది.

"ఆహార పరిస్థితి కూడా మెరుగైనక్కబడింది. వరి పంట అనుకోనివిధంగా అనుకూలంగా వుంది. ఇంతవరకు 40 వేల టన్నుల బియ్యం సేకరించడం సాధ్యమైంది. బియ్యం నిలవలనుబట్టి కంట్రోలు సడలించడం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

"తుంగభద్ర డాం నిర్మాణం వచ్చే జూన్ నెలకు పూర్తి కాగలదు. తర్వాత కాలువలు, పంట కాలువల పూర్తికి పూనుకోబడుతుంది.

"తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టులోని 4½ లక్షల యకరాల భూమిని సాగుచేయడం బ్రహ్మాండమైన పని. పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఈ పని పూర్తికాలేదు. తుంగభద్ర ప్రాంతంలో జనాభా తక్కువగా వుంది. వ్యవసాయానికి కూడా మాగాణిపంటలు పండించడానికి అలవాటులేదు కనుక ఈ ప్రాంతం అభివృద్ధి కష్టసాధ్యం దీనికి సమయం, ధనం ఎక్కువగా వినియోగించవలసివుంది.

"తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రణాళిక రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలలో చేర్చబడింది. రామగుండం, నిజాం సాగర్ పవర్ ప్రాజెక్టులు ముగియనున్నవి. పూర్ణా సకలాల్పా సాగర్ ప్రణాళికలను పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

కొత్త పన్నులు

"ప్రజల విద్యారోగ్యాల గురించి ... ప్రణాళికలను ... పన్నులు విధించకపోతే ... సంవత్సరాలలో ... కష్టం. అందువల్ల ... ప్రజలు సహకరించాలి

... రాష్ట్రంలో ... ప్రణాళికలు ... అంగీకరించింది. ...

మోలీ కరెన్సీ ఉపసంహరణ

"హాలీసిక్కా చెలామణీ క్రమంగా, ఇతర కార్యక్రమాలను, ప్రజలకు భంగం కలుగనివిధంగా చాలవరకు తగ్గించబడింది. ఈ విధానంవల్ల ఆర్థికంగాగాని, ఇతర విధాలగాని కష్టాలు కలుగకపోలేదు.

"నిరుడు శాంతిభద్రతల పరిస్థితి కూడా ఎంతో మెరుగుపడింది. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య సౌకర్యాలు చాలా కల్పించబడ్డాయి ఆస్పత్రులు, ప్రసూతిశాలలు, ఆరోగ్యకేంద్రాల నిర్మాణంలో ప్రజలు చాలా ఉత్సాహం చూపుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి శుభచిహ్నం.

"పరిశ్రమల ఉత్పత్తి కూడా సంతృప్తికరంగా వుంది. జిల్లాబోర్డులు మినహా తక్కిన స్థానిక స్వపరిపాలన సంస్థలను ప్రజాస్వామ్యం చేయడం పూర్తయింది. ఈ బిల్లు ప్రస్తుతం సెలెక్టుకమిటీ పరిశీలనలో వుంది.

విద్యావ్యాప్తికి కేంద్రసహాయం

"రాష్ట్రంలో ప్రాథమిక విద్యావ్యాప్తికి కేంద్రప్రభుత్వం వచ్చేసంవత్సరం 25 లక్షల సహాయం చేస్తుంది. రాష్ట్రప్రభుత్వం ఇదివరకే కొన్ని ప్రాంతాలలో నిర్బంధ ప్రాథమిక విద్య చట్టం అమలుపరచింది. విద్యాసంస్థలలో నిరుద్యోగాన్ని తొలగించడానికి కొత్త ప్రైవేటు పాఠశాలల నిర్మాణం జరుగుతుంది. ఈ ప్రణాళిక ఒక ఉపాధ్యాయుడుండే 1,500 ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పబడుతాయి"

ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

నేడు అసెంబ్లీలో రాజప్రముఖ్ ప్రసంగానికి నిరసనగా ఇద్దరు స్వతంత్రులు మినహా ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు. ... పి. డి. ఎఫ్. యునైటెడ్ పీపుల్స్ పార్టీ, ... వున్నారు.

రాజప్రముఖ్ గిరిని ఇక అభ్యర్థించమని నిరసనగా ... శ్రీ దేవ ... అన్నారు.

రాజప్రముఖ్ వెళ్ళిపోయిన తర్వాత ప్రతిపక్ష సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

... శ్రీ ... జరుగుతుంది.

RADIO

COILED COIL LAMPS
★ FOR BETTER BRIGHTER LIGHTING

జ్ఞాపకమున్నదా?

నం. 3 ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ పజ్లుకు మీ ఎంట్రీలు పంపారా? కడపటి ముగింపు తేది మార్చి 4 వ తేదీ.



కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్‌లో మాత్రమే
దంతముల మధ్యను, ప్రక్కలను, లోపల భాగములోను పూర్తిగా పరిశుభ్రపరచుటకు సహాయపడు పేటెంటు అయిన "లస్టర్-ఫోమ్" గలదు. ఇది దంత క్షయమును 60% తగ్గించును.

కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్ మాత్రమే
దంత క్షయమును, దుర్వాసనను రోగముల సూక్ష్మక్రిములను నూటికి 98 వంతులు తొలగించునట్లు నిర్ధారణచేసిన ఒకే ఒక ఔషధమును ప్రయోగించినది.

కేవలము లిస్టరిన్ టూత్‌పేస్ట్ మాత్రమే
... నుండి అనుమానమైన ప్రయోగానికి, క్లోరోఫిల్‌కంటె 4 రెట్లు ఎక్కువ శక్తి గలదని ... లిస్టరిన్ అందిన ... తయారుచేయబడి ... కలిగియున్నది.

దీనినే కొనుడు
లిస్టరిన్ టూత్‌పేస్ట్ లస్టర్-ఫోమ్‌తో నిండియున్నది!



దీనిని నేడే కొనుడు!

2 సైజులలో లభించుచున్నది.
పెద్దది రు. 1/-
... సైజు రు. 1/10/-
... విలువ

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

మీరు విధిగా చూడాలి

1. దేశనాయకులు:—మనకోసం, మన దేశంకోసం సర్వం త్యాగంచేసిన మహాపురుషుల ఫొటోల పుస్తకం, మీలో ఏమాత్రం దేశాభిమానంవున్నా దీన్ని విధిగా చూడాలి. 2. సినిమాతారలు:— సినిమాలలో పేరుపొందిన ఆవారి ఫొటోల పుస్తకం, ఇందులో రూపవతులైన ఏందరో సినిమాతారలను చూడవచ్చు. 3. అందమైన అమ్మాయిలు:—తెల్ల దేశాలలోవుండే చక్కని యువతుల ఫొటోల పుస్తకము, మనస్సును హాయిచేసే రకరకాల అందాల స్త్రీలను ఇందులో చూడవచ్చు. జన్మలో మాచితీరవలసిన పుస్తకము. ఈ పై 3 పుస్తకాలు పోస్టుఖర్చులతో సహా రు. 2-0-0 మాత్రమే. ప్రజాస్తాన్ బుక్ డిపో, మైలాపూర్, మద్రాసును వ్రాస్తే అవి మీకు వి.పి. పోస్టుద్వారా పంపబడును. త్వరపడుడు.



అందంగా ఉతుకును
సులభంగా ఇస్త్రీ చేయును
కుట్టడానికి తేలిక
ఆకర్షణీయమైన రకాలు

*12 మంచి కారణాలు మీరు ఎందుకు కొనవలసినదానికి

అందమైన రంగులు
ధరించడానికి హాయిగా వుంటుంది.



నేతలో మెత్తదనము
శ్రేష్ఠమైన నూలుతో తయారు చేయబడినది

జస్మిన్
రేయన్ సిల్కులు
అనుకరణముల గురించి జాగ్రత

నాణ్యతకు మారు 'జస్మిన్' రేయన్ సిల్కులను నమ్మవచ్చును....అవి పొరక ఎంమవల్ల నగా చాలకాలం మనును.

ఇపుడు అన్ని పెద్ద బట్టల షాపులలోను కొనుడు.
జస్మిన్ మిల్సు లిమిటెడ్, బొంబాయి.16



చిరకాలం మనును
తొడుగులో పూర్తి గౌరవాలు కలవు
లోపం గల వస్తువు ఏదీ లేదు
మీ డబ్బుకు ఉత్తమ ప్రతిఫలం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 48
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: గురువారం
25-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 80789

చందేరీ చేనేత చీరలపై అమెరికా అతివల మోజు

ఇండోర్, ఫిబ్రవరి 24— చందేరీ చేనేత చీరలపై యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మహిళలకు మోజు హెచ్చుతున్నది. మధ్యభారత ప్రభుత్వానికి 17,000 రూపాయల విలువగల ఈలాంటి చీరలు సరఫరా చేయవలసిందిగా అమెరికా నుంచి ఆర్డరు వచ్చింది. [illegible] చందేరీ చేనేత [illegible] ఎగుమతి కావటం ఇదే మొదటిసారి.

నందికొండ, సిద్ధేశ్వరం ఆనకట్టల ఎత్తుపై భిన్నాభిప్రాయాలు

ఆంధ్ర, నిజాం ప్రభుత్వాలకు ఒప్పందం కుదరకపోతే ప్లానింగ్ కమిషన్ తుది నిర్ణయం చేయగలదట

హైదరాబాద్, ఫిబ్రవరి 23—

కృష్ణానదిపై ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంలో సిద్ధేశ్వరం డాం ఎక్కువ ఎత్తువుండాలని ఆంధ్ర ప్రభుత్వం, నందికొండ డామ్ ఎక్కువ ఎత్తుగా ఉండాలని హైదరాబాద్ ప్రభుత్వం పట్టుదలగా వున్నట్టు, ఈ సందర్భంలో ఉభయ ప్రభుత్వాలమధ్య ఒప్పందం కుదరని పక్షంలో ప్లానింగ్ కమిషన్ స్వయంగా ఏదో ఒక తుది నిర్ణయం చేయగలదని విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

సెంట్రల్ వాటర్ పవర్ అండ్ ఇరిగేషన్ కమిషన్ చెయిర్మన్ శ్రీ కన్వర్ సేన్ ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాల చీఫ్ ఇంజినీర్లతోను, మరికొందరు సాంకేతిక నిపుణులతోను కలిసి రేపు, ఎల్లుండి రెండురోజులు కృష్ణానదిపై కట్టవలసిన సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల డామ్ ప్రదేశాలను మూడింటినీ సందర్శిస్తారు.

ఈ మూడు ప్రదేశాలను చూసిన పిమ్మట కృష్ణానదిపై కట్టే ప్రాజెక్టును ఎక్కడ ప్రారంభించాలనే సాంకేతిక సమస్యపై ప్లానింగ్ కమిషన్ కు తమ సలహాను అందజేయగలరనీ, దానిపై ప్లానింగ్ కమిషన్ తుది నిర్ణయం చేస్తుందని శ్రీ కన్వర్ సేన్ నేడిక్కడ విలేకరులకు తెలిపారు.

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో కృష్ణానదిపై ఒక ప్రాజెక్టును చేర్చవలసి వుందని తెలిపారు.

అయితే, రాయలసీమ జిల్లాలకు లాభించే విధంగా సిద్ధేశ్వరం డామ్ ఎక్కువ ఎత్తుకట్టి నందికొండ డామ్ ఎత్తు తగ్గించాలని ఆంధ్ర ప్రభుత్వం కోరుతున్నదనీ, హైదరాబాదు ప్రభుత్వం అందుకు విరుద్ధంగా నందికొండ డామ్ ఎత్తు పెంచి సిద్ధేశ్వరం డామ్ ఎత్తు తగ్గించాలని కోరుతున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

నందికొండ ప్రాజెక్టును ముందు గా కట్టాలని కూడా హైదరాబాదు ప్రభుత్వం కోరుతున్నది.

ఈ విషయమై ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలు ఒక ఒడంబడికకు రావడానికి కృషి చేస్తాయి. అట్టి ఒడంబడిక ఏదీ కుదరని పక్షంలో ఉభయ ప్రభుత్వాలు తమ వివాదాలను రెండుదేశాలుగా ఇండియా ప్రభుత్వానికి అందజేయగలవనీ, ఆపైన ప్లానింగ్ కమిషన్ తుది నిర్ణయం చేయగలదనీ తెలుస్తున్నది.

ప్రభుత్వం ఉత్తరువు

కలెక్టర్ సతి మన్నన

అహమదాబాద్, ఫిబ్రవరి 24—

ప్రభుత్వాధికారులు నిరాడంబరమైన దుస్తులు ధరించాలని, సామాన్య ప్రజలు వాడే రవాణా పద్ధతులను వాడాలని బొంబాయి ప్రభుత్వం చేసిన ఉత్తరువు ఫలితంగా బనస్కాంతా జిల్లా కలెక్టర్ శ్రీ శంకర్ ఎతిరాజ్ బజారు వెళ్ళడానికి కారును మానివేసి, సైకిలు వాడుతున్నది.

లావోస్ రాజధానిపై వియత్ మిన్ ముట్టడి విరమణ?

సైగాన్ ఫిబ్రవరి 23—లావోస్ రాజధానీ నగరం లువాంగ్ ప్రబాంగ్ కు అత్యంత సమీపం వరకు పురోగమించి వచ్చిన వియత్ మిన్ సైన్యం నేటిరాత్రి నాంబక్ లోయ గుండా తిరోగమనం ప్రారంభించినట్టు ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

ఈ సైన్యంపై ఫ్రెంచి విమానాలు అగ్నివర్షం కురిపిస్తున్నవనీ, దానికి తోడు గా ఫ్రెంచి దళాలను ఎదిరిస్తున్న స్థానిక వియత్ మిన్ గెరిల్లా దళాలు కూడా తిరోగమిస్తున్నవనీ ఈ ప్రకటనలో వివరించబడింది.

కంబోడియన్ ప్రధాని రాజీనామా

పారిస్ ఫిబ్రవరి 23—కంబోడియా ప్రధాన మంత్రి మిస్టర్ చాన్ నాక్ తన పదవికి రాజీనామాను నోర్డాం సిహనౌక్ రాజుకు సమర్పించినట్టు ఫ్నాంపెన్ నుంచి ఇక్కడకు చేరిన ఒక వార్త తెల్పుతున్నది.

మిస్టర్ చాన్ నాక్ అనారోగ్యం [illegible] రాజీనామా పెట్టినట్టు ఇక్కడ విశ్వసించబడుతున్నది.

పెప్సూ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం

ఇంతవరకు ఫలితాలు ప్రకటించబడిన పన్నెండు స్థానాలలో తొమ్మిది

మాజీ ముఖ్యమంత్రి రారేవాలా ధరావత్తు గల్లంతు, ఒక ఉపమంత్రి ఓటమి

పాటియాలా, ఫిబ్రవరి 24—

పెప్సూ ఎన్నికలలో నిన్న నేడు పదకొండు నియోజకవర్గాలలో 12 స్థానాల వోట్ల లెక్కింపు జరిగింది. పెప్సూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్నల్ రఘుబీర్ సింగ్ తో సహా ఏడుగురు కాంగ్రెస్ అభ్యర్థులు, మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జ్ఞాన్ సింగ్ రారేవాలా సతీమణి సర్దారిన్ మన్ మోహన్ కౌర్ తో పాటు ఇద్దరు దక్షిణపక్ష అకాలీదళం (తారాసింగ్ పార్టీ) వారు, ఒక స్వతంత్ర అభ్యర్థి గెలుపొందినట్టు ప్రకటించబడింది.

పాటియాలా నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జ్ఞాన్ సింగ్ రారేవాలా, మాజీ చీఫ్ జస్టిస్ సర్దార్ తేజాసింగ్ ధరావత్తు కోల్పోయారు.

పాటియాలా, పాటియాలా సదర్, భోలాత్, ఫరీద్ కోట్, నాన్ గల్ చౌధరీ, షేర్పూర్, యున్న గు నియోజకవర్గాల ఫలితాలు నిన్న ప్రకటించబడ్డాయి.

కంధాఘాట్ ద్విసభ్య నియోజకవర్గంలో ఇద్దరు కాంగ్రెస్ వారే ఎన్నుకోబడ్డారు. ఫూల్ ద్విసభ్య నియోజకవర్గం వోట్లు లెక్కింపు జరుగుతున్నది.

ఇంతవరకు గెలిచినవారి వివరాలివి:—

షేర్ పూర్ నియోజకవర్గం: గురుబక్ష్ సింగ్ (కాం) వచ్చినవోట్లు 10,000 వామపక్ష, దక్షిణపక్ష అకాలీ అభ్యర్థులు ఓడిపోయారు.

భోలాత్ నియోజకవర్గం: శాశాహర్నాం సింగ్ (దక్షిణ పక్ష అకాలీదళం) కాంగ్రెస్ అభ్యర్థి, ఇద్దరు స్వతంత్రులు వోడిపోయారు.

నాన్ గల్ చౌధరీ నియోజకవర్గం: శ్రీ హోల్ సింగ్ (కాం. మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ దేవకీనందన్, మరొక స్వతంత్రాభ్యర్థి వోడిపోయారు.

ఫరీద్ కోట్: రాజా హరీందర్ సింగ్ (స్వతంత్ర) ఏడువేల వోట్ల మెజారిటీతో గెలిచాడు. వామ, దక్షిణపక్ష అకాలీలు, కాంగ్రెస్ వారు వోడిపోయారు.

పాటియాలా సిటీ: సర్దారిన్ మన్ మోహన్ కౌర్ (దక్షిణపక్ష అకాలీదళం). ఈ సీటుకో పోటీచేసిన కాంగ్రెస్, తదితర ఎనిమిదిమంది అభ్యర్థులు వోడిపోయారు. మాజీ ముఖ్యమంత్రి రారేవాలా గడువులోపుల తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోలేకపోయారు. మాజీ చీఫ్ జస్టిస్

(మిగతా 2వ పేజీలో)

ఆగ్నేయాసియా దేశాల ప్రధానుల సమావేశం

పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—సింహళ ప్రధాని యేర్పాటు చేసిన ఆగ్నేయాసియా దేశాల సమావేశానికి యిదిమిత్థమైన ఎజెండా ఒక్కటి నిర్ణయించబడలేదని, అందువల్ల కొన్ని అంశాలను దానిలో చేర్చడం, లేక మినహాయించడం అనే ప్రశ్న ఉదయించదని ప్రధాని పండిట్ నెహ్రూ సమాధానమిచ్చారు.

"పాకిస్తాన్ కు అమెరికా సైనిక సహాయం చేస్తున్న విషయం చర్చనీయాంశాల నుంచి మినహాయించబడిందా?" అనే ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులు చెప్పారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నారు:—

"సామాన్యంగా యిటువంటి సమావేశాలలో వివాదాస్పదమైన విషయాలను గురించి చర్చ జరగదు. అంతమాత్రం చేత ఏదిక విషయం గురించి అయినా ప్రస్తావం జరగదని భావించ కూడదు."

శ్రీ బి. సి. ఘోష్:—అప్పుడప్పుడు యిటువంటి సమావేశాలు జరుగుతూ వుండాలనే సూత్రం ఆమోదించబడిందా?

పండిట్ నెహ్రూ:—మనం ఈ సమయంలో ఇటువంటి సమావేశాలు జరపడానికి సుముఖులమే.

మధ్యవర్తిత్వానికి సింహళం సూచన

ఇండోచైనా, పాకిస్తాన్ లతో ఆఫ్ఘనిస్థాన్ వివాదాల పరిష్కారంలో సింహళం, బర్మా, ఇండోనేషియాలు మధ్యవర్తిత్వం వహించవచ్చునని ఇంతకుముందే చెప్పదని ప్రభుత్వం పట్ల అనుకూల్యం ప్రకటించే "సిలోన్ డెయిలీ న్యూస్" పత్రిక సూచించింది. సింహళ ప్రభుత్వం విషయంలో ఈ దేశాల అభిప్రాయాలను తెలిసికోవచ్చునని పేర్కొన్నది.

పాకిస్తాన్ పంజాబ్ అసెంబ్లీలో ప్రతిపక్షం వాకౌట్ — ప్రతిపాదించిన దాదాపు 20 అవిశ్వాస మోషన్ తీర్మానాలను స్పీకర్ త్రోసిపుచ్చగా ప్రతిపక్ష సభ్యులు అందరు సోమవారంనాడు సభనుంచి వెళ్ళిపోయారు.

"లోక్ పార్టీ నుంచి మేము వైదొలగిన మాట నిజంకాదు"

శ్రీయుతులు గంగయ్యనాయుడు, బాపునాయుడుగార్ల ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 24—కృషికార్ లోక్ పార్టీ సభ్యులైన శ్రీ బి. గంగయ్యనాయుడుగారు, శ్రీ పి. బాపునాయుడుగారు నేడొక ప్రకటన చేస్తూ, తాము కాంగ్రెస్ పార్టీలో చేరతామని, అసెంబ్లీలో ప్రభుత్వంతో కలిసి వోటు చెయ్యగలమని ఒక కాంగ్రెస్ ప్రతినిధి చెప్పిన విషయాన్ని ఖండించారు.

స్వార్థపరులైన కొందరు వ్యక్తులు, పార్టీలు కలిసి యిటువంటి కల్పిత వార్తలను ప్రచారం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

తమకు, తమ నియోజక వర్గాలలోని ప్రజలకు కూడా లోక్ పార్టీపట్ల విశ్వాసం పెంపొందుతున్నదని వారు పేర్కొన్నారు.

లోక్ పార్టీ ప్రతినిధి వొకరు నేడు "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వంతో సహకరిస్తున్న పార్టీల సభ్యులు కొందరు, మద్యనిషేధ సమస్యపైన, హైకోర్టు స్థాపన విషయంలోను తమను బలపరచగలరని ప్రతిపక్షం ఆశిస్తున్నట్టు తెలియజేశారు.

కరాచీలో ఇండియా రాయబారి

ఉపసంహరణ వార్తల ఖండన

కరాచీ, ఫిబ్రవరి 23-ఇక్కడి ఇండియా హైకమిషనర్ డాక్టర్ మోహన్ సింగ్ మెహతాను ఉపసంహరించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినట్టు స్థానిక ఉరుదూ దిన పత్రిక "నయీ రోషనీ" నిన్న ప్రకటించిన వార్త హాస్యాస్పదమని నేడు ఆయన (మెహతా) అన్నారు.

టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక దృష్ట్యా భారత ప్రభుత్వం వైఖరింగా నిర్ణయం చేసిందన్నాడు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ లో ఉద్యోగుల తగ్గింపు సంభవమని ఇటీవల పత్రికలలో ప్రచురించబడిన వార్తలు నిరాధారములని కార్పొరేషన్ ఒక ప్రకటన చేసింది.

స్టేట్సు కౌన్సిల్ కు ఆంధ్ర ప్రతినిధులు

తిరిగి నలుగురు పాత సభ్యుల పోటీ

ఈ(మద్రా)సు, ఫిబ్రవరి 24—స్టేట్సు కౌన్సిల్ కు ఆంధ్ర అసెంబ్లీనుంచి ఎన్నుకోవలసిన నలుగురు సభ్యులలోను కింది ముగ్గురు సభ్యులను కాంగ్రెసు అభ్యర్థులుగా [illegible] ఆంధ్రప్రదేశ్

(మిగతా 3వ కాలంలో)

కమతాల పరిమితి

విధానసభ అసెంబ్లీలో అనధికార బిల్లు

కర్నూలు, ఫిబ్రవరి 24— అసహజమైన అసమానతలను తొలగించి, ఉద్యోగవసతులను, ఉత్పత్తిని అధికం చేసేనిమిత్తం ఆంధ్ర రాష్ట్రంలో కమతాల పరిమితిని నిర్ణయించే ఒక ప్రైవేటు బిల్లును చిత్తూరు జిల్లా కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ బి. కృష్ణమూర్తిరావు (పుంగనూరు) గారు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

ఈ బిల్లు మేజరు ఆనకట్టలు, కాల్వలు ప్రభుత్వం ఆధీనంలో నదుల నుంచి నీరు పారుదల అయ్యే సౌకర్యాలు వున్నచోట 25 ఎకరాల మాగాణి భూమి, మెట్ట భూమి అయితే 50 ఎకరాలు, అడవి, లేక బంజరుభూమి అయితే 59 ఎకరాలు, గనులు అయితే 24 ఎకరాలు ఒక ఆసామీ స్వంతానికి వుంచుకోవచ్చు. ఒక ఆసామీ వద్ద అంతకు మించి వున్నప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే భూమికి ఒక ఏడాది భూమిశిస్తుకు పదిరెట్లు నష్టపరిహారంగా యజమానికి చెల్లించాలి.

"కమతం" అనే మాటకు బిల్లులో "వ్యవసాయం కోసం ఉద్దేశించబడిన భూమి, లేక అడవి, లేక బంజరు భూమి, లేక చెట్లు, కలప, వాటినుంచి కేవలం కాయకష్టంద్వారా తీయగల ఫలసాయం, కేవలం కూలీల కాయకష్టం సహాయంతో త్రవ్వడానికి వీలయ్యే గని" అని నిర్వచనం చెప్పబడింది.

బొంబాయి ప్రభుత్వం ఉద్యోగుల కందరికీ ఒక సర్క్యులర్ ను పంపుతూ, ఉద్యోగులు వేషధారణ సామాన్య ప్రజల వేషానికి సన్నిహితంగా వుండాలని కోరింది.

(4వ కాలం తరువాయి)

కాంగ్రెస్ కమిటీ నిర్ణయించినట్టు అధ్యక్షుడు శ్రీ బి. గోపాలరెడ్డిగారు నేడు ఆంధ్రప్రభ విలేకరికి తెలియజేశారు. ఆ సభ్యుల పేర్లు ఇవి:

(1) శ్రీ [illegible] రాజు, (2) శ్రీకోటంరాజు రామారావు, (3) జనాబ్ కె. యం. రహీంతుల్లా.

అయితే, ఈ అభ్యర్థుల పేర్లను రేపు కర్నూలులో జరుగనున్న ఎ. పి. సి. సి. కార్యవర్గం [illegible] పరిశీలించగలదనికూడా శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

కమ్యూనిస్టు పార్టీవారు నాల్గవ సీటుకు శ్రీ [illegible] పున్నయ్యగారిని ఎన్నిక చేయగలరని తనకు తెలియవచ్చినదన్నారు కూడా.

రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు స్టేట్సు కౌన్సిల్ [illegible] ఈ ఎన్నికలు మార్చి నెల మొదటి వారంలో జరుగనున్నవి.

జిల్లాబోర్డుల "అధ్వాన్న స్థితి"

వాటిని రద్దు చెయ్యక తప్పదని బిల్లుపై చర్చలో ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 24—జిల్లా బోర్డులను రద్దుచేసి తీరవలసిందే నని తమకు నమ్మకం కుదిరినట్టు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

"జిల్లాబోర్డుల పట్ల ప్రతిపక్ష సభ్యులకు యింత ప్రేమాభిమానాలు పుట్టుకొచ్చినందుకు నాకు విచారంగా వున్నది" అనికూడా ఆయన చెప్పగా సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

"జిల్లాబోర్డులపై మీకు అభిమానం పోయినప్పుడే మాకు అభిమానం కలిగిందని ప్రతిపక్షనాయకుడు శ్రీ నాగిరెడ్డిగారు బదులు చెప్పారు.

స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితిని పొడిగించే నిమిత్తం ప్రవేశపెట్టబడ్డ బిల్లుపై జరిగిన చర్చలో జోక్యం చేసికొని మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు:

"ఈ విషయమై విభిన్నాభిప్రాయాలు ప్రకటించబడినందువల్ల నా వైఖరిని కూడా స్పష్టపరచదలచుకొన్నాను.

"15 సంవత్సరాలకిందట ఒక జిల్లాబోర్డు వైస్ ప్రెసిడెంట్ నాతో మాట్లాడుతూ, తనకు లోగడ కలిగిన నష్టం పూడ్చుకోడానికి తిరిగి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావాలని కోరుకుంటున్నట్టు తెలియజేశాడు. పరిస్థితి యిలా వున్నప్పుడు ఈ జిల్లా బోర్డులను ఏమి చెయ్యాలనే విషయాన్ని మనం తీవ్రంగా ఆలోచించవలసి వుంటుంది.

"ప్రతిపక్ష సభ్యులు తమ ఇష్టంవచ్చినట్టు ప్రవర్తించవచ్చునని భావించడం శోచనీయం. వీరి అభిప్రాయాల పట్ల నాకు గౌరవభావం వున్నది. కాని, మా కార్యక్రమాన్ని కొనసాగించనివ్వకుండా వీరు అడ్డు తగులుతున్నారు."

సభ్యుల విమర్శలు

కర్నూలు, ఫిబ్రవరి 24—జిల్లా బోర్డుల చట్టం సవరణ బిల్లుపై నేడు అసెంబ్లీలో మొదటి రోజున తిరిగి చర్చ ప్రారంభించినప్పుడు దానిని కమ్యూనిస్టు సభ్యులు నిశితంగా విమర్శించారు.

ముఖ్యంగా స్పెషల్ ఆఫీసర్ల పాలనను మరొక సంవత్సరం పాటు కొనసాగించి తీర్చడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వారు ప్రతిఘటించారు.

శ్రీ [illegible] గారు మాట్లాడుతూ, [illegible] జిల్లాబోర్డుల పరిపాలనా ప్రమాణం తగ్గిన మాట నిజమేనని, కాని అది కారణంగా వాటిని రద్దు చెయ్యడానికి పూనుకోవటం తగదని అన్నారు.

శ్రీ కె. వి. రామేశం (స్వతంత్ర) గారు మాట్లాడుతూ, ప్రభుత్వంతరఫున జిల్లాబోర్డులు కూడా పనిమితాదాయంతో చిక్కుపడుతున్నవని, ధనాభావమే తప్ప జిల్లాబోర్డుల పరిపాలనలో లోప మేమీ లేదని అన్నారు.

పంచాయతి బోర్డులు స్వయంపోషకము లైనప్పుడు యిక జిల్లాబోర్డుల అవసరం వుండదని అంటూ, స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితిని పొడిగించడం మాత్రం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని, అందువల్ల మాత్రం తాను ఎదిర్కొంచవలెనని ఆయన అన్నారు.

శ్రీ డి. సీతారామయ్య (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ, చిత్తూరు జిల్లాబోర్డులో అవినీతి నానాటికీ పెరిగిపోతున్నదని ఆరోపించారు. తమ కిష్టమైనవారికే కాంట్రాక్టులు ఇస్తున్నవాటిని అధికారులు యివ్వడంవల్ల ధనం దుర్వినియోగం కావడమే కాక, అవినీతి కూడా పెరిగిపోయిందని ఆయన అన్నారు.

జిల్లాబోర్డుల అధ్యక్షులు బోర్డులను తమసొంతంగా పరిగణిస్తున్నారని, జిల్లాబోర్డుల పరిపాలన జరుగుతున్న విధానం గురించి తక్షణమే ఎన్నుకొని దర్యాప్తు జరిపితే తప్ప ఆరోపణలను విచారించే అధికారాలు [illegible] అన్నారు.

శ్రీ బి. కంకిరెడ్డిగారు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజాస్వామిక పద్ధతులకు ఈ బిల్లుతో ధనతి [illegible] స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన [illegible] అన్నారు.

జిల్లా బోర్డులను పునరుద్ధరించే కమ్యూనిస్టు [illegible] లని శ్రీ [illegible] గోపాలకృష్ణయ్యగారు (స్వతంత్ర) విజ్ఞప్తి చేశారు.

[illegible]

కర్నూలు, ఫిబ్రవరి 23—జిల్లాబోర్డుల

(మిగతా 3వ పేజీలో)

మద్యనిషేధ సమస్య

నెహ్రూ సలహా పొందడానికి సంజీవరెడ్డిగారి ప్రయత్నం

శనివారంలోగానే సమాధానం రాగలదట

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 23—

ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధాన్ని రద్దుచేయాలా, కొనసాగించాలా లేక సవరించాలా అనే విషయమై కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూనుంచి తగు "ఆదేశాన్ని" ఆంధ్ర కాంగ్రెసు పార్టీ నాయకుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కోరారు.

శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఆంధ్రప్రభ విలేకరితో మాట్లాడుతూ పండిట్ నెహ్రూ తీర్పును తిరుగులేకుండా తాము, రాష్ట్రమంత్రి వర్గంలోని తన కాంగ్రెస్ మిత్రులు ఆమోదించగలరని అంటూ "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కూడా విశ్వంలోనే దాని ఆమోదించగలదని" అన్నారు.

శ్రీ రామమూర్తి కమిటీ నివేదికను ఇక్కడి కాంగ్రెసు వాదుల అభిప్రాయాలను కూడా తాను కాంగ్రెసు అధ్యక్షునికి అందజేశామని కూడా శ్రీ సంజీవరెడ్డిగారు బహిరంగ పరిచారు. శనివారం రాత్రి ఆంధ్ర మంత్రివర్గం సమావేశమగుటలోపుగానే కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయాలు తమకు తెలియగలవని అభిప్రాయపడుతున్నామని వారన్నారు కూడా.

రాష్ట్రప్రభుత్వాల విధానాలను గురించి రాజ్యాంగంలోని ఆదేశ విషయావళిలో కూడా పేర్కొనబడినటువంటి ఇలాంటి అఖిలభారత సమస్యలపై తుది నిర్ణయం చేయడానికి కాంగ్రెసుకు సంబంధించినంత వరకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి లేదా ఎ. ఐ. సి. సి. కి మాత్రమే అధికారం వున్నది. అందువల్లనే ఈ విషయంలో ఆంధ్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తన వివక్షణాను నిర్వచించడానికి వీలులేదని తాను అభిప్రాయపడుతున్నట్టు డిప్యూటీ ముఖ్యమంత్రి చెప్పారు.

మద్యనిషేధాన్ని రద్దు చేయడం పేదల శ్రేయస్సుకోసం మాత్రం కాదని తాను అభిప్రాయపడుతున్నట్టు నొక్కి వక్కాణించారు. మద్యనిషేధాన్ని రద్దుచేసే ప్రభుత్వం [illegible] ఎక్కువ [illegible] రాగలదని, దానితో [illegible] లను ఏర్పాటు చేయవచ్చునన్న వాదనను గురించి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు ఇలా అన్నారు:—

"ఈ సంస్థలవల్ల లాభంపొందేది ఎవరు? తన ఆదాయాన్ని యీసావత్తు ప్రాగుడుకు తగల వేసుకొనేవారు మాత్రం కాదు."

కాంగ్రెసు అధ్యక్షుని ఆదేశాన్ని కోరడాన్నిబట్టి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వారు మద్యనిషేధాన్ని గురించి అప్పుడే ఒక నిర్ణయానికి రారనితలంచబడుతున్నది. అయితే మద్యనిషేధ చట్టాన్ని సవరించాలన్న అభిప్రాయం చాలమంది కాంగ్రెస్ వాదులలో స్పష్టంగా కనిపిస్తున్నది.

ప్రజాపార్టీ వైఖరి

మద్యనిషేధ సమస్యపై రాష్ట్రప్రభుత్వం తీసుకొనగల వైఖరిని తమ పార్టీ బలపరచగలదని ఆంధ్ర ప్రజాపార్టీ ప్రతినిధి ఒకరు ఇదివరకే పత్రికా విలేకరులకు చెప్పారు. అందువల్ల పండిట్ నెహ్రూ సలహాను ఆంధ్ర మంత్రివర్గం ఆమోదించవచ్చునని తలంచబడుతున్నది.

బొంబాయిలో కూడా దర్యాప్తు కావాలని సూచన

బొంబాయి, ఫిబ్రవరి 23—బొంబాయి అసెంబ్లీలో గవర్నరు ప్రసంగంపై జరిగిన చర్చలో ప్రజా-సోషలిస్టు నాయకుడు డాక్టర్ అమల్ దేశాయ్ మాట్లాడుతూ, మద్యనిషేధం ఫలితాలను తెలుసుకొనడానికి బొంబాయి ప్రభుత్వంకూడా ఒక కమిటీని నియమించాలని కోరారు. ఆంధ్రలో శ్రీ రామమూర్తి కమిటీ చేసిన సూచనలను పరిశీలించాలనికూడా ఆయన కోరారు.

ఒరిస్సాలో

భువనేశ్వర్, ఫిబ్రవరి 23—[illegible] సంవత్సరం నుంచి [illegible] భువనేశ్వర్ లలో కూడా [illegible] నిషేధం అమలు జరుపబడగలదని, ఈ జిల్లాలలోని విదేశ మద్యపు [illegible] రద్దు కాగలవని రెవిన్యూమంత్రి శ్రీ త్రిపాఠీ నేడు ఒరిస్సా అసెంబ్లీలో ప్రకటించారు.





సంగ్రహ ప్రకటనలు

మదరాసు సిటీ సివిల్ కోర్టులో
ఓ. యస్. 604/53.

టి. శ్రీరాములుచెట్టి — వాది
యస్. దేశన్న చెట్టి — ప్రతివాది

పై వ్యాజ్యపు ప్రిలిమినరీ డిక్రీలోని షెడ్యూల్ లో చెప్పిన, ఈ క్రింద సంతకము చేసినవారు 1954 సంవత్సరం మార్చి 5 వ తేదీ శుక్రవారం సాయంకాలము 5 గంటలకు మదరాస్ జార్జిటౌన్ అచారప్పన్ వీధి నెంబరు 100 ఇంటిలోనున్న పైకనిన పార్టీలకు చెందిన పిండి మిల్లు వ్యాపారమున్ను, దానితోకూడ ఆ వ్యాపారపు గుడ్ విల్లున్ను, పై స్థలములోని ఒక భాగమునకు చెందిన గుత్త హక్కున్ను ఇప్పుడు జరుగుచున్న వ్యాపారముగా బహిరంగముగా వేలము వేయబడును. ఇతర వివరములను మద్రాస్ జార్జిటౌన్ నెంబరు 1 లో నుండు క్రింద సంతకము చేసిన వారి యొద్దనుండి తెలుసుకొనవచ్చును.

బి. లక్కప్పరాయ్, కమిషనర్.

'విశాఖ పట్టణంలో ఆర్టిలరీ అభ్యాసం'

ఆంధ్ర ప్రభుత్వం ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 24— 1954 మార్చి 1 వ తేదీ నుంచి 1954 మార్చి 4 వ తేదీ వరకు క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో సముద్రం వైపు ఫిరంగుల ప్రయోగం అభ్యాసం చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం అనుమతించింది.

1. కోలమీద కోస్టల్ బేటరీ-విశాఖపట్నం మహారాణి పేటల మధ్యనున్న ప్రాంతంఅంతా.

2. సముద్రంమీద: దక్షిణాన 82...83 రేఖాంశాలమీద విశాఖ పట్టణం బేటరీ నుంచి, 17 డిగ్రీలు "27.54" అక్షాంశ రేఖకు కలిసేచోటునుంచి ఈశాన్యంగా ఒక సరళ రేఖను 83 డిగ్రీలు, 30"18" రేఖాంశం 17 (డిగ్రీలు) 3"84" అక్షాంశం కలిసే చోటువరకు గీయగా ఏర్పడే ప్రదేశం.

ఉత్తరాన: 83 (డిగ్రీలు, 30"78" రేఖాంశం, 17 డిగ్రీలు, 34"04" అక్షాంశం కలిగే చోటునుంచి ఉత్తరంగా 83 డిగ్రీలు, 32"04" రేఖాంశం 17 (డిగ్రీలు 27"54" అక్షాంశం కలిసే చోటు వరకు ఒక సరళ రేఖను గీయవచ్చే ప్రాంతం.

పశ్చిమాన: విశాఖ పట్టణం బేటరీ.

కాశ్మీర్ లో ప్లెబిసైట్ నిర్వహణ

స్కాండినేవియన్ ను నియమించడానికి యోచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 23—అమెరికా ఆయుధ సహాయం కోసం పాకిస్తాన్ చేసిన అభ్యర్థనపై వచ్చేవారం ప్రారంభంలో నిర్ణయం జరుగవచ్చునని వార్త "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

మార్చి నెల 1వ తేదీన కారకాస్, వెనిజులాలోను జరుగనున్న దశను అమెరికా రాష్ట్ర మహాసభ సమయంలో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మిలిటరీ సలహా సంఘం బహుశా పాకిస్తాన్ లో వుంటుంది. ఈ అమెరికా రాష్ట్రాల మహాసభలో మన్రో సిద్ధాంతాన్ని పాటించే అమెరికా రాష్ట్రాలలో "... కమ్యూనిజం జోక్యం" సమస్య చర్చించబడుతుంది.

పాకిస్తాన్ కు అమెరికా మిలిటరీ సహాయం సందర్భంగా కాశ్మీర్ లో ప్లెబిసైట్ జరపాలనే పోయింది. అలాగే పున్నచ్ఛటికే వివాదం పరిస్థితిలో మార్పు కలుగుతుందని పండిట్ నెహ్రూ మరల చెప్పిన దాన్ని ఈ సందర్భంలో ఇక్కడివారు ప్రత్యేకంగా పేర్కొంటున్నారు.

కాశ్మీర్ వివాదాన్ని భద్రతా సంఘం పరిశీలించాలనే వాదం అణగిపోయిందని, ఏదో చిన్న దేశంనుంచి ప్లెబిసైట్ నిర్వాహకుని నియమించడంలో ఏకాభిప్రాయం పొందడంపట్ల ఎక్కువ శ్రద్ధ చూపబడుతున్నదని అనుభవజ్ఞులు అంటున్నారు.

ఈ పదవికి ఒక స్కాండినేవియన్ ను నియమించడం విషయమై మిత్రరాజ్య సమితి ఉన్నతవర్గాలవారు ఆలోచిస్తున్నారు.

కర్నూలు, ఫిబ్రవరి 23—జిల్లా జడ్జి ... శ్రీ ఎం. ... రావు కర్నూలు జిల్లా అడిషనల్ జడ్జిగా ఆదోనిలో పని చేస్తారు.

సబ్-జడ్జి శ్రీ ఎం. వెంకటప్ప జిల్లా మేజిస్ట్రేటుగా పనిచేస్తారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: [illegible]
1954 ఫిబ్రవరి 25 గురువారం

కీన్యాగాథ

ఒక్కరోజు పోరాటంలో అధమపక్షం 80 మంది మావ్ మావ్ ఉద్యమకారులు వధించబడినారనీ, 12 మంది పట్టుబడినారనీ కీన్యానుంచి మొన్నటి దినం వెలువడిన వార్త.

కీన్యాలో ప్రమాదకర పరిస్థితి ఏర్పడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. మొదలు ఇప్పటికి దాదాపు 16 మాసములనుంచి ఇదేవిధంగా ఎడతెగని హత్యాకాండ సాగిపోతున్నది.

ప్రభుత్వం ప్రకటించిన లెక్కలను బట్టి మావ్ మావ్ విప్లవకారులుగా వధింపబడిన ఆఫ్రికనులసంఖ్య మూడు వేలకు పైమాట. అనేకశవాలు కుక్కల నక్కల పాలు కావడం వల్ల లెక్కకు రాని హత్యలింకెన్నో చెప్పలేము.

మావ్ మావ్ విప్లవాన్ని అణచివేయడమనే పేరుతో కికుయూ జాతి ఆఫ్రికనులపై కీన్యా పోలీసులు జరిపిన అత్యాచారాలు, చిత్రవధలు వర్ణించ నలవి కానివి.

ప్రత్యేకంగా ఖడ్గమృగాల చర్మంతో తయారుచేసిన కొరడాలతో చావమోదారు. నిలువున మనిషిని చీల్చివేయగల (కుక్క-తోడేలు సంకర జాతికి చెందిన) అల్సేషియన్ కుక్కలను కికుయూలపై ఉసికొల్పారు. ఇళ్ళే కాదు, ఊళ్ళకు ఊళ్ళే తగలబెట్టారు.

మావ్ మావ్ ఉద్యమకర్తలపై కీన్యా పోలీసులు జరిపిన అత్యాచారాలు కట్టుకథలు కావని కీన్యా పరిస్థితులను స్వయంగా పరిశీలించినమీదట నేడు బ్రిటిష్ పార్లమెంట్ ప్రతినిధివర్గం వెలువరించిన నివేదిక దృఢపరుస్తున్నది.

కన్సర్వేటివ్, కార్మికపక్షాలు రెంటికీ సమాన ప్రాతినిధ్యం గల పై విచారణసంఘం ప్రకటించిన నివేదిక ప్రకారం ఇంతవరకు కీన్యా ప్రభుత్వం అవలంబించిన దారుణ నిర్బంధ విధానం విఫలం కావడమే గాక, కీన్యా పోలీసుల అమానుష కృత్యాలు ప్రభుత్వంపట్ల ప్రజల విశ్వాసాన్ని మట్టుపెట్టినవి.

అత్యాచారాలకు, లంచగొండితనం వగైరా అంతులేని అక్రమాలకు పాల్పడిన పోలీసు దళానికి ప్రజల సహకారం లభ్యం కావడం అసంభవమనీ, విప్లవోద్యమం కికుయూ తెగవారిలోనే గాక, ఇతర ప్రజానీకానికి సయితం వ్యాపించే ప్రమాదం పూర్వం కంటె ఇప్పుడు ఎక్కువైందనీ, కికుయూ తెగవారిని కూడ గట్టుకోడానికి ప్రభుత్వం చేతకాలేదనీ, జాతివిభేదం లేకుండా ప్రజలలో పురోగాములందరి సహకార, సానుభూతులను పొందనంతవరకు కీన్యాలో ఉదయించిన ప్రమాదపరిస్థితులు తొలగజాలవనీ ప్రతినిధివర్గం స్పష్టపరిచింది.

పోలీసువారి అక్రమాలను అరికట్టి, పోలీసు వర్గాన్ని పునర్నిర్మాణం చెయ్యాలని సూచిస్తూ, సౌష్ఠవ పరిపాలన స్థాపన కావడానికి జాతివిభేదం పూర్తిగా అంతరించాలనీ, ఒక జాతిపై మరొక జాతి అధికారం చలాయించడం ... ప్రజలందరి హక్కులు సమంగా రక్షించబడగలవని బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించడం అవసరమనీ నివేదిక వెల్లడించింది.

కీన్యా పోలీసుల ... మూలంలోను ... ఎలా నిజమైనా, కేవలం ... తెగకు చెందిన ఆఫ్రికనులు కొందరు ... గడించిన విపులకు కూడా వాస్తవమే. కాని, ఆఫ్రికన్ ప్రజలలో ఇంతటి అసహనం జనించడానికి కారణం?

దేశంలోని సారవంతమైన భూములన్నిటిని వలసవచ్చిన శ్వేతముఖులు చేజిక్కించుకొని ఆఫ్రికనులకు భూములు దక్కకుండా చెయ్యడం, చాలీచాలని కూలి డబ్బులతో దేశీయులు కడుపుకొట్టడం, ప్రతిరంగంలో జాతివిచక్షణను అమలుజరపడం వీటిమూలాన ఆఫ్రికనులలో అసంతృప్తి, అసహనాలు పెచ్చరిల్లి ... సహనులై గత్యంతరం కానక చివరకు హింసావాదంతో ... సంభవించింది.

దాదాపు ఒకటిన్నర సంవత్సరంగా కీన్యా ప్రభుత్వం అవలంబించిన కఠిన నిర్బంధ విధానం పూర్తిగా విఫలమైనట్లు బ్రిటిష్ పార్లమెంట్ ప్రతినిధివర్గం స్పష్టపరచడం చేత ఇంతటనైనా, బ్రిటిష్ ప్రభుత్వం తన అవివేకాన్ని గ్రహించి కీన్యాలో నిర్బంధ విధానాన్ని విరమించి, జాతి విచక్షణలేని ప్రజానుకూల పరిపాలనను నెలకొల్పుతుందేమో చూడాలి.

తాజావార్తలు

స్పీకర్ ఓటుతో బిల్లు గెలుపు

కర్నూలు, ఫిబ్రవరి 24—జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితిని 1955 మార్చి 31 వ తేదీకి కాకుండా, 1954 సెప్టెంబర్ 30 వ తేదీ వరకు మాత్రమే పొడిగించాలని శ్రీ ప్రగడ కోటయ్యగారు ప్రతిపాదించిన సవరణను ఆమోదించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని నేడు మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు అసెంబ్లీలో ప్రకటించారు.

ఆ తర్వాత మంత్రి అంగీకరించిన సవరణలు సభవారిచే ఆమోదించబడినాయి.

పిమ్మట మొత్తం బిల్లును వోటుకు పెట్టగా, 56 వోట్లు అనుకూలంగాను, 56 వోట్లు ప్రతికూలంగాను వచ్చినవి.

స్పీకర్ కాస్టింగ్ వోటు బిల్లుకు అనుకూలంగా వచ్చినందువల్ల, బిల్లు ఆమోదించబడింది.

పెప్సూ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

తేజ్ సింగ్ కొన్ని రోజుల క్రితం పునసంపాదించుకున్నారు.

పాటియాలా సదర్: కాంగ్రెస్ అభ్యర్థుడు, మాజీ ముఖ్యమంత్రి కర్నల్ రఘుబీర్ సింగ్ గెలిచారు. జనసంఘ్ అకాలీ అభ్యర్థులు ఓడిపోయారు.

షేర్ పూర్: గురుబక్ష్ సింగ్ (కాం.) గెలిచారు. పోటీచేసిన ఇద్దరు అకాలీలు ఓడిపోయారు.

కందాఘాట్: ద్విసభ్య నియోజకవర్గంలో గియాన్ చంద్ (కాం. మాజీ డిప్యూటీ మంత్రి), గోపన్ లాల్ (రిజర్వుడ్, కాం.) గెలుపొందారు.

నేడు ఫలితము ... ద్విసభ్య నియోజకవర్గాలు-బనూరు ద్విసభ్య నియోజకవర్గం, కర్నాల్, ధనౌలా, కపూర్తలా, కోట్-కపూరాలలో వోట్ల లెక్కింపు జరిగింది. కపూర్తలా-...లలో కాంగ్రెస్ వారు గెలుపొందారు.

కపూర్తలా: ... సింగ్ (కాం.) గెలుపొందారు. కమ్యూనిస్టు, ఇద్దరు స్వతంత్రులు ఓడిపోయారు.

నార్నౌల్: రాంశరణ్ చంద్ మిట్టల్ గెలుపొందారు. పోటీచేసిన ఐదుగురు స్వతంత్రులు, ఒక హిందూ మహాసభ అభ్యర్థి ఓడిపోయారు.

నేడు ఫలితము ... నాలుగు ద్విసభ్య నియోజకవర్గాలు సమానా, నాభా, ... , ... కాంగ్రాహాట్ ఏకసభ్య నియోజకవర్గాలలోను పోలింగు ప్రారంభమైంది.

అడ్వైజర్ శ్రీ పి. ఎస్. రావు, జాయింట్ అడ్వైజర్ శ్రీ ని. ఆర్. ... ఈ నియోజకవర్గాలలో పర్యటించి వచ్చారు.

కాంగ్రెసుకు మరొక విజయం

పాటియాలా, ఫిబ్రవరి 24—పెప్సూ ఎన్నికలలో ... నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి సర్దార్ ... జితేందర్ సింగ్ గెలుపొందారు. ఆయనతో పోటీచేసిన ఇద్దరు అకాలీలు, ఇద్దరు స్వతంత్రులు ఓడిపోయారు.

జిల్లా బోర్డుల ...

(1 వ పేజీ తరువాయి)

... కాంగ్రెసు సభ్యులు శ్రీ ... నారాయణరెడ్డిగారు బిల్లును బలపరుస్తూ జిల్లాబోర్డులు ఆర్థికంగా దివాలా తీసినవి, ప్రభుత్వానికి భారంగా తయారైనవి, అలాంటి వాటికోసం ఎన్నికలు జరిపించి, అనవసరంగా డబ్బు ఖర్చు చేయరాదని, ఎన్నికలు జరిపితే ... గామాలలో పార్టీ విభేదాలు పెరిగిపోయే ప్రమాదం కలదని అన్నారు.

శ్రీ డి. లక్ష్మయ్య (కమ్యూనిస్టు-మంగళగిరి) గారు బిల్లును వ్యతిరేకిస్తూ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థలన్నిటిని క్రమక్రమంగా రద్దు అవుతున్నవని అన్నారు. ఆసుపత్రులను, పాఠశాలలను యూనియన్ స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనను విమర్శించారు. నాలుగు నెలలలోనే జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిపించాలని కోరారు.

శ్రీ కె. సుబ్బారెడ్డి (కమ్యూనిస్టు-పల్లె...) గారు పంచాయతీలు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య మరొక ప్రజాసంస్థ లేకపోవడం కోరదగినదని అన్నారు. చివరకు పంచాయతీ ఎన్నికలను కూడా చేతులు ఎత్తే పద్ధతిని జరుపుతున్నారని అంటూ జిల్లాబోర్డుల అవసరం రాష్ట్రానికి కలదన్నారు. ప్రభుత్వం ప్రత్యక్షపు ఎన్నికలకంటె పరోక్షపు ఎన్నికలను కోరుతున్నారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ప్రతినిధులు సక్రమంగా వ్యవహరించని పక్షంలో సంస్థలను రద్దు చేయక వాటి సక్రమంగా వ్యవహరించే ఏర్పాట్లు చేయాలన్నారు.

శ్రీ జి. శివశంకరరెడ్డి (కాంగ్రెసు—హిందూపురం) గారు స్థానిక పాలన సభ్యులతో కూడిన సలహా సంఘాలను నియమించి, స్పెషల్ ఆఫీసర్లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించకుండాను, ప్రజా సంస్థలను మూసి వేయకుండాను చూడాలని సూచించారు.

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహం దొర (స్వతంత్ర, టెక్కలి) బిల్లును బలపరుస్తూ పంచాయతీలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య మరొక ప్రజాసంస్థ వుండాలని, పంచాయతీలకు అధికారంలేని కార్యక్రమాలను దానిచేత నిర్వహింప జేయాలని కోరారు. జిల్లాబోర్డుల అధికారాలను చాలవరకు తగ్గించారని, ప్రభుత్వం (గ్రాంటుల పై) ఆధారపడే స్థితివల్ల నే జిల్లాబోర్డులు ఆర్థికంగా దెబ్బతిన్నవన్నారు. పంచాయతీల సంఖ్యను పెంచినా జిల్లాబోర్డుల చట్టాన్ని సవరించవలసి వుంటుందన్నారు.

జిల్లాబోర్డులు ఆర్థికంగా దివాలాకోరు స్థితిలో లేవని ప్రభుత్వానికి భారంగా కూడా వుండవని, అవి సొమ్మును జాగ్రత్తగా నే ఖర్చుపెట్టినవని, కాకపోతే ప్రజల నుంచి ఎన్నికైన ప్రతినిధులు ప్రభుత్వం నుంచి సహాయం పొందకలమన్న నమ్మకంతో ఎక్కువ ఖర్చులు చేస్తూ చేసివుండవచ్చునన్నారు. పాత కాలపు ఆనుపత్తులవంటివి స్పెషల్ ఆఫీసర్లమూసి వేయకుండా చూడాలని కోరారు.

శ్రీ ఎన్. శివరామరెడ్డి (కమ్యూనిస్టు కదులాపురం) బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వికేంద్రం అర్థిక సహాయంపైన ఆధారపడి వుంటున్నదికనక జిల్లాబోర్డులనుంతనే రాష్ట్ర ప్రభుత్వాలను కూడా రద్దు చెయవచ్చునుకదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీకి పరోక్ష ఓటింగ్ పద్ధతిపై సులభంగా ఎన్నికలు జరిపించినప్పుడు జిల్లాబోర్డులకు కూడా అలాగే ఎన్నికలు జరిపించడంలో కష్టం ఏమీ వుండదన్నారు. రాయలసీమ డెవలప్ మెంటు బోర్డు అనుభవాన్ని బట్టి మాస్తే జిల్లాబోర్డులకు సలహా సంఘాలు నియమించి ప్రయోజనం వుండదన్నారు. నాలుగు నెలలలోనే కొత్తజిల్లాబోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ పి. గున్నయ్య (కాంగ్రెసు) గారు జిల్లాబోర్డుల (పెనిడెంటులు ఉపాధ్యాయుల కష్టాలను తొలగించడానికి ప్రయత్నించలేదు కనక స్పెషల్ ఆఫీసర్లు గడువు పొడిగించడంలో తప్పులేదన్నారు. పంచాయతీ బోర్డులకు ఆరోగ్య సదుపాయాల విషయంలో కూడా ఎక్కువ అధికారాలు ఇవ్వాలన్నారు.

శ్రీ జి. బాపనయ్య (కమ్యూనిస్టు-దివి) గారు జిల్లాబోర్డు అధ్యక్షులు పరిపాలనను అభిశంసించడమే ఈ బిల్లు ఉద్దేశ్యమన్నారు. బోర్డులను సమర్థంగా పనిచేయించాలంటే వాటిని రద్దు చేయడం మార్గం కాదన్నారు. జిల్లాబోర్డులలో అధికారాలు చెలాయించిన కాంగ్రెసువారిలే నాటి నేటి శోచనీయ స్థితికి కారకులన్నారు. జిల్లాబోర్డుల పునర్నిర్మాణం అవసరమన్నారు కూడా.

శ్రీ పి. పుండరీకాక్షాచార్యులు (లోక్) గారు జిల్లాబోర్డులకు ప్రయోజనం నియోజకాధికారంపై ఎన్నికలు జరిపించమని విమర్శించారు. ఇప్పటికి రెండు మూడు నెలల క్రిందటనే ఈ బిల్లును తెచ్చివుంటే బాగుండేదన్నారు. వైద్య విద్యా సదుపాయాల విషయంలో మేజరు పంచాయతీలకు విశేషాధికారాలు ఇవ్వాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ల గడువును పొడిగించడం ప్రజాస్వామ్య విరుద్ధం కనుక త్వరగా జిల్లాబోర్డులకు ఎన్నికలు జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎన్. శంకరరెడ్డి (కాంగ్రెసు-కర్నూలు) గారు మద్రాసునుంచి స్పెషల్ ఆఫీసర్ల గడువును ఆరు నెలలుగా ... ఇయ్యాలని మద్రాసు అసెంబ్లీలో ప్రతిపక్షం ... నిర్ణయించినదే ... ఆ బిల్లు ... వచ్చిందన్నారు. ... జిల్లాబోర్డుల ఆర్థిక స్థితిలో ... వచ్చిన మాట నిజమే నని, ప్రజాప్రతినిధుల ఒత్తిడివల్ల ... మించిన ప్రణాళికలను అధి ప్రారంభించి ... జిల్లాబోర్డుల పునర్నిర్మాణం అవసరం కలిగిందని కూడా అన్నారు. జిల్లాబోర్డుల పునర్నిర్మాణ సంఘం వారు గత ఏడాది అక్టోబరులోనే తమ నివేదికను ప్రభుత్వానికి అందజేశారని, తాను స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రిగా దానిని మంత్రివర్గానికి అందజేశానని, ఈ లోగా రాష్ట్ర విభజన వ్యవహారం రావడంతో దానిపై ఎలాంటి చర్యలు తీసుకోనలేకపోయామని అన్నారు.

విద్య, వైద్యం, పబ్లిక్ వర్క్స్ సదుపాయాలు, రోడ్లు వగైరాల ఏర్పాటు చేయడానికి చిన్న చిన్న సంస్థలు అవసరం కనక తాలూకా బోర్డులను ఏర్పాటు చేయవలసివుండదని తాను అభిప్రాయ పడుతున్నానన్నారు. ఇక జిల్లా బోర్డులకు సెకండరీ విద్య, ట్రంకు రోడ్ల నిర్వహణ, మెడికల్ సంస్థల బాధ్యతలను అప్పగించిపెట్టి ఎలిమెంటరీ విద్య, గ్రామాల రోడ్లు, టీకాలు వగైరా బాధ్యతలు తాలూకా బోర్డులకు అప్పగింతి పెట్టాలన్నారు. పంచాయతీలకు గ్రామాలలో సదుపాయాలు చేసుకొనే అవకాశాలు ఇవ్వాలన్నారు. ఈ విధంగా స్థానిక సంస్థలను బలపరచి, ప్రజలకు సదుపాయాలను పెంచాలని అంటూ వీటన్నింటిని గురించి ఆలోచించడానికి ప్రభుత్వానికి వ్యవధి కావాలి కనక బిల్లును బలపరుస్తున్నామన్నారు.

శ్రీ యల్. లక్ష్మణదాసు (కాంగ్రెసు పాతపట్నం) గారు బిల్లును బలపరుస్తూ ప్రతిపక్షంవారు జిల్లాబోర్డులకు ఎన్నికలు నాలుగు నెలలలో జరగాలని, అంటున్నారని, ప్రభుత్వం సంవత్సరం కావాలనిఅంటూ వున్నదికనక స్పెషల్ ఆఫీసర్ల గడువు పొడిగింపును అందరూ అంగీకరిస్తున్నారనే భావించవలసివుంటుందన్నారు. పంచాయతీబోర్డుల ప్రతినిధులుకూడా జిల్లాబోర్డులలో వుండాలని సూచిస్తూ, ప్రజాసంస్థలను మూసివేయరాదన్న ఆదేశాలను స్పెషల్ ఆఫీసర్లకు ప్రభుత్వం ఇవ్వాలన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు ఆరు నెలలలోనే ప్రభుత్వం తగు నిర్ణయానికి రావచ్చునన్నారు. జిల్లాబోర్డుల స్థానే నెలకొల్పబడవలసిన సంస్థలను గురించి పరిశీలించడానికి ప్రత్యేకంగా కమిటీని నియమించాలని సూచించారు.

శ్రీ కె. రామబ్రహ్మం (కాంగ్రెసు-...) గారు బిల్లును బలపరుస్తూ పంచాయతీ బోర్డులు అన్ని బాధ్యతలను నిర్వహించలేవు కనక వాటికంటె ఎక్కువ అవకాశాలు, సదుపాయాలతో పెద్ద సంస్థలను ఏర్పాటు చేయాలన్నారు. తాలూకా బోర్డులను పునరుద్ధరించాలని కోరారు.

శ్రీ ... (కాంగ్రెసు ...) గారు ... ఎన్నికలు ... పరిశీలించడానికి ఒక ... సంఘాన్ని నియమించాలన్నారు. ... నిపుణుల కమిటీని ... నియమించడం మంచిదని సూచించారు కూడా.

ఆ తరువాత సభ బుధవారానికి వాయిదా పడింది.

మద్యనిషేధంపై కాంగ్రెసు మంత్రుల వైఖరి నిర్ణయం

సభ్యుల సలహాపై ఆధారపడి వుంటుందని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 24—ఆంధ్ర రాష్ట్రంలో మద్యనిషేధ సమస్యపై ... సమన్యాయం తాను చేసిన తీర్మానానికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కట్టుబడి వుండగలదని, ఇక మద్యనిషేధాన్ని రద్దు చేయాలా, సవరించాలా అన్నది ఆంధ్ర మంత్రివర్గం నిర్ణయించుకోవలసి వుంటుందని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు "ఆంధ్రప్రభ" విలేకరితో చెప్పారు. ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానాన్ని మన్నించాలని, ప్రభుత్వం కట్టుబడి వుండాలనే దేమీ లేదని, దీనిని గురించి మంత్రివర్గంలో "ప్రతిబంధం" వచ్చే రాబోయే దని తాను తలంచడంలేదని కూడా అన్నారు.

మంత్రివర్గంలో కాంగ్రెసు మంత్రులు సమైక్యంగా వుండడమే కాక, లోక్ పార్టీకి చెందిన శ్రీ తిమ్మారెడ్డి గారు ... వారిని బలపరచవచ్చునని అంటూ, శ్రీ రామమూర్తి కమిటీ సూచనల దృష్ట్యా మద్యనిషేధంలో మార్పులు అవసరమని మంత్రివర్గంలో అభిప్రాయముంటే ... ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ జోక్యం కలిగించుకోడానికి తగిన కారణం కనిపించదన్నారు.

ఈ సందర్భంలోనే కాంగ్రెసు అధ్యక్షుని సలహాను పొందడానికి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రయత్నిస్తున్నారన్న వార్తను ఖండించి, నలుగురు కాంగ్రెసు మంత్రులు హైకమాండ్ నుంచి వచ్చిన సలహా ప్రకారంతు వ్రతిపుండా వ్యవహరించగలగన్నారు. ఇంతవరకు ఇందిమింది తాను చెప్పగలిగేది దేనీ లేదన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు నేటి రాత్రి రాజాజీని వారి బసలో కలుసుకున్నారు. నేటి ఉదయం శ్రీ కామరాజనాడార్ తో కూడా సమావేశమైనారు. శ్రీ రామమూర్తి కమిటీ నివేదిక పట్ల ఆంధ్ర ప్రజల అభిప్రాయాన్ని వీరికి వివరించి, మద్రాసు వర్గాల అభిప్రాయాలను కూడా శ్రీ గోపాలరెడ్డిగారు తెలుసుకుంటున్నారని చెప్పబడుతున్నది.

శ్రీ గోపాలరెడ్డిగారు నేటి రాత్రి ఇక్కడినుంచి బయలుదేరి కర్నూలు వెళ్ళి, రేపు అక్కడ జరగనున్న ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు.

విజయవాడ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం

సక్రమంగా లేనందున చర్చించరాదని సబ్-కలెక్టర్ రూలింగు

విజయవాడ, ఫిబ్రవరి 24—నేటి సాయంత్రం మూడు గంటలకు చైర్మన్ పై అవిశ్వాస తీర్మానాన్ని చర్చించే నిమిత్తం విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సబ్-కలెక్టర్ శ్రీ పి. యల్. శివరాం గారి అధ్యక్షతను సమావేశం కాగా, రిక్విజిషన్ నోటీసు జిల్లా మునిసిపాలిటీల చట్టం 40-ఎ సెక్షన్ లో పేర్కొన్న విధంగా లేనందున చర్చించడానికి వీలులేదని చైర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' తెచ్చారు.

దాన్నిపై ఆర్.డి.ఓ. కౌన్సిల్ ను సమావేశపరచే అధికారం మాత్రమే వుంది కాని 'పాయింట్ ఆఫ్ ఆర్డర్'ను పరిష్కరించే అధికారం లేదని కొందరు సభ్యులు తెలిపారు.

ఆర్. డి. ఓ. తమ రూలింగు యిస్తూ, 'పాయింట్ ఆఫ్ ఆర్డర్'ను పరిష్కరించే అధికారం తమకు కలదనీ, చైర్మన్ ఆక్షేపణ సబబుగా వున్నందున తీర్మానంపై చర్చ జరిపి వోట్లు తీసుకోవడానికి వీలు పడదనీ, కాబట్టి సమావేశాన్ని ముగిస్తున్నామని ప్రకటించారు.

జనరల్ తిమ్మయ్య

టోకియో, ఫిబ్రవరి 23—తటస్థ ... జనరల్ కె. ఎస్. తిమ్మయ్య తమ యొక్క కేంద్ర కార్యాలయాధ్యక్షుడు బ్రిగేడియర్ కౌల్ తో కలిసి అమెరికన్ వైమానిక శాఖకు చెందిన ఒక ప్రత్యేక విమానంలో నేడు సోల్ నుంచి ఇక్కడకు వచ్చారు.

టోకియోలో మూడు నాలుగురోజులు వుండి ఇండియాకు బయలుదేరి వెళ్ళగలననీ, ఇక్కడ దూరప్రాచ్యంలోని అమెరికన్ సేనాని జనరల్ జాన్ హల్ ను కలుసుకోగలననీ జనరల్ తిమ్మయ్య విశదం చేశారు.

'కాంగ్రెసువాదిగా మాట్లాడాను'

మద్యనిషేధ ప్రకరణంపై అసెంబ్లీలో శ్రీ సంజీవరెడ్డివివరణ

కర్నూలు, ఫిబ్రవరి 24—డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ, మద్యనిషేధ సమస్యపై కాంగ్రెసువాదిగా మాత్రమే తాను కొన్ని అభిప్రాయాలను ప్రకటించడం జరిగిందన్నారు. గత 30 సంవత్సరాలుగా తనకు ఆ అభిప్రాయాలు కలవని, తాను ప్రభుత్వం అభిప్రాయాలను చెప్పలేదని కూడా నొక్కి వక్కాణించారు.

శ్రీ పి. ఎస్. సుందరరావుగారు, మద్యనిషేధాన్ని ప్రభుత్వం రద్దుచేయదలచిందా? రద్దు చేయదలచకపోతే కారణమేమని అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు సమాధానం చెబుతూ శ్రీ రామమూర్తి కమిటీ నివేదికను ప్రభుత్వం ఇంకా పరిశీలించలేదని, పరిశీలన అనంతరం తగు నిర్ణయానికి ప్రభుత్వం రాగలదని అన్నారు.

శ్రీ కె. రాజగోపాలరావు:—అలా అయితే మద్యనిషేధానికి అనుకూలంగా డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రకటనలు చేశారేమి? అలా చేయడానికి ప్రభుత్వం అనుమతి పొందారా?

సమాధానం:—ఆయన కాంగ్రెసువాదిగా ఆ అభిప్రాయాలు ప్రకటించారు. వానిని గురించి ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయాన్ని చేయలేదు.

దీనిపై డిప్యూటీ ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకొని పై అభిప్రాయాలనే వివరించారు. దీనిపై వచ్చిన అనుబంధ ప్రశ్నలను స్పీకరు త్రోసివేశారు.

హక్కుల తీర్మానం

మద్యనిషేధ విధాన పరిశీలక సంఘం వారు పరిశీలనలు జరుపుతూ వుండగానే డిప్యూటీ ముఖ్యమంత్రి విరుద్ధమైన ప్రకటనలు చేయడాన్ని గురించి శ్రీ బాపయ్య చౌదరి (స్వతంత్ర) గారు తెచ్చిన హక్కుల తీర్మానాన్ని గురుత్వారం నాడు తాను పరిశీలనలోకి తీసుకొనగలనని స్పీకరు శ్రీ నల్లపాటి వెంకటరామయ్యగారు ప్రకటించారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని తెలుపు అందజేయమని సభ్యుని కోరారు కూడా.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—యూరోపియన్ వారి సౌకర్యం నిమిత్తం "ఆల్ ఇండియా మెడికల్ హెల్త్ ఇన్స్టిట్యూట్" అనే పేరుతో ఢిల్లీలో ఒక సంస్థ నెలకొల్పబడుతుందని నేడు పార్లమెంటులో ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ రాజకుమారి అమృత్ కౌర్ ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

ఆంధ్రప్రభుత్వం కోరిన అప్పు

పార్లమెంటులో ఆర్థికమంత్రి వివరణ

"ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయమునుంచి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—ఆంధ్రరాష్ట్రంలోని మద్యనిషేధ విధానం గురించి నేడు ప్రజా ప్రతినిధుల సభలో ప్రస్తావించబడింది.

రాష్ట్రాదాయాన్ని దాదాపు ఆరు కోట్ల రూపాయల వరకు పెంచుకొనే నిమిత్తం మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దు చేయ్యవలసిందని కాని, లేదా సవరించవలసిందని కాని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రభుత్వానికి సలహా యిచ్చిందా? అని ఆర్థిక మంత్రిని నేడు సభలో ఒక ప్రశ్న అడిగారు.

అభివృద్ధి ప్రణాళిక వ్యయం నిమిత్తం ఆంధ్ర ప్రభుత్వం అర్థించిన సహాయానికీ దీనికి ఏమీ సంబంధంలేదని ఆర్థిక మంత్రి శ్రీ దేశ్ ముఖ్ బదులు చెప్పారు.

1954 మార్చితో అంతంకాగల ఆర్థిక సంవత్సరపు బడ్జెట్టు సర్దుబాటుకోసం నిమిత్తం 3 కోట్ల 75 లక్షల రూపాయల ఋణాన్ని ఆంధ్ర ప్రభుత్వం కోరిందా? అని ప్రారంభంలో శ్రీ నానాదాస్ ప్రశ్నించారు. అది నిజమైతే ఇండియా ప్రభుత్వం ఏమిచర్య తీసుకొన్నదని కూడా అడిగారు.

ఆర్థికమంత్రి యిలా బదులు చెప్పారు:

"1953-54 వ సంవత్సరంలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, భవన నిర్మాణం, మున్నగు ప్రణాళికల నిమిత్తం మూడు కోట్ల 75 లక్షల రూపాయల ఋణం కావాలని 1953 వ సంవత్సరాంతాన ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్ని అర్థించింది.

"ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులతోను ప్లానింగ్ కమిషన్ తోను చర్చ జరిపిన పిమ్మట ఈ సంవత్సరానికి మూడుకోట్ల 75 లక్షలను అప్పుగా ఇవ్వడానికి నిర్ణయం జరిగింది.

శ్రీ నానాదాస్:—ఈ ఋణాన్ని అడగడానికి ఆంధ్ర ప్రభుత్వం తెలియజేసిన కారణాలేమిటి?

శ్రీ దేశ్ ముఖ్:—కమవృద్ధి ఆగినంత ద్రవ్యం లేకపోవడమే.

శ్రీ నానాదాస్:—నూతన విధానాల ద్వారా అదనపు ఆదాయాన్ని సేకరించడానికి ఇండియా ప్రభుత్వం ఏమైనా సూచనలు చేసిందా?

ఆర్థికమంత్రి:—అభివృద్ధి ప్రణాళికల నిమిత్తం సామాన్యంగా కొత్త పన్నులు విధించమ,

శ్రీ గోపాలరావుగారు:—ఆంధ్ర ప్రభుత్వం ఖైదీలందరినీ విడుదల చేసినందువల్ల, ఆయుధాల చట్టం కింద శిక్షితులైన వారిని కూడా విడుదల చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం తన సమ్మతి తెలిపిందా?

హోం మంత్రి:—తెలిపింది.

"సమ్మె చేస్తే, కాలనీ ఖాళీ చెయ్యాలి"

శానిటరీ పనివారికి గుంటూరు కౌన్సిల్ ఆజ్ఞ

గుంటూరు, ఫిబ్రవరి 24—సమ్మె చెయ్యగలమని పాకీ పనివారు యిచ్చిన నోటీసు చట్ట విరుద్ధమని గతరాత్రి అత్యవసరంగా సమావేశమైన గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

నోటీసులో పాకీపనివారు తెలియజేసిన కోర్కెలు న్యాయమైనవి కావని కౌన్సిల్ అభిప్రాయపడింది. మునిసిపాలిటీ ఆర్థిక స్తోమతునుబట్టి సాధ్యమైన సర్వ సదుపాయాలు పాకీ పనివారికి యివవరకే కలుగజెయ్యబడినవని కౌన్సిల్ తెలియజేసింది.

సమ్మె జరిగేపక్షంలో ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చెయ్యవలసిందిగా కమిషనర్ ను కౌన్సిల్ ఆదేశించింది.

24 గంటలలోగా సమ్మె నోటీసును ఉపసంహరించుకోనని పక్షంలో పాకీ పనివారు 'కాలనీ' ఖాళీ చెయ్యాలని ఆ తీర్మానం ... చెయ్యబడింది.

అనాంతికాలను ఎదుర్కొనే నిమిత్తం ... వేలరూపాయలు మంజూరు చెయ్యబడినవి.

సమావేశం వివరాలు యిలా తెలుస్తున్నవి:

జిల్లా మునిసిపాలిటీల చట్టం ప్రకారం సమ్మె నోటీసు 30 రోజుల వ్యవధితో ఇవ్వాలని, అలా ఇవ్వనందున ఈ నోటీసు చెల్లనేరదని తీర్మానంలో పేర్కొనబడింది. సమ్మె నోటీసు క్రమశిక్షణ నిబంధనలను విరుద్ధమని కౌన్సిల్ అభిప్రాయపడింది.

తీర్మానానికి 16 మంది కౌన్సిలర్లు అనుకూలంగాను, ... మంది వ్యతిరేకంగాను వోటు చేశారు.

తీర్మానాన్ని డాక్టర్ ఆర్. వి. సుబ్బారావుగారు ప్రతిపాదించారు. శ్రీ కె. నాగయ్య, వై. తిరుపతయ్య, కె. సీతారామయ్య, కె. రామలింగయ్య, జి. జోషి, రామకృష్ణయ్య గార్లు మరికొందరు చర్చలో పాల్గొన్నారు.

... పాకీ పనివారందరికి ... కౌన్సిల్ ... ప్రవేశించగా ... వారు ... వెళ్ళవలసిందని చైర్మన్ ఆదేశించారు. అంతట వారు శాంతియుతంగా వెళ్ళిపోయారు.

ఇదివరలో పనిలోనుంచి తొలగించబడ్డ 14 మంది గ్యాంగు కూలీలను తిరిగి పనిలోకి చేర్చుకోవలసిందని, వారికి జీతాలు, ఇంటి అద్దె అలవెన్సులు యివ్వాలని సమ్మె నోటీసులో పేర్కొన్న కోర్కెలలో ఒకటి.

శిథిలావస్థలోవున్న పాకీ పనివారి కాలనీని మరమ్మత్తు చేయించాలని కూడా నోటీసులో కోరబడింది.

ఈ విషయమై పాకీపనివారి కోర్కెలు సమర్థనీయమైనవి కావని, వారు కమ్యూనిస్టుల ప్రోత్సాహానికి లొంగిపోయి, వారి చెప్పుచేతలలో వుంటున్నారని, కమ్యూనిస్టులు పరిపాలన సాఫీగా సాగకుండా చేస్తున్నారని మునిసిపల్ ఇంజనీర్ ఆఫీసు నోటులో పేర్కొనబడింది.

రాజీ ప్రయత్నాలు జరిపే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని శ్రీ వై. తిరుపతయ్యగారు ఒక తీర్మానం ప్రతిపాదించగా వీగిపోయింది. ఇటువంటి మరొక తీర్మానాన్ని శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యగారు ప్రతిపాదించబోగా చైర్మన్ త్రోసివేశారు.

సమ్మె చెయ్యవలదని, వారికోర్కెలు ... మేరకు ... ఆలోచింపబడగలవని ... చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

సమస్యను గురించి చర్చించడానికి ప్రముఖుల సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి 23—గుంటూరు పట్టణంలో మార్చి 6 వ తేదీనుంచి ప్రారంభం కానున్న మునిసిపల్ పాకీ పనివారి సమ్మెను గురించి చర్చించి తగు వ్యవహరించుకొనడానికి పట్టణ కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ చాపలి సూర్యనారాయణ గారు ఈ నెల 25 వ తేదీన పురమందిరంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు.

సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను, భారతసేవక సమాజ్ సంఘ సభ్యులను, రెడ్ క్రాస్, గిల్డ్ ఆఫ్ సర్వీస్, స్కౌట్సు, విద్యార్థి సంఘం, వాణిజ్యసంఘం, న్యాయవాది సంఘం, డాక్టర్ల సంఘం, ... , యువకా యువతి సంఘ సభ్యులను ఆహ్వానిస్తున్నారు.

... , ఫిబ్రవరి 23— ... ప్రధాని గురువారం ఢిల్లీలో హాలీవుడ్ సినిమా నటుడు మిస్టర్ సాబూతో ముచ్చటిస్తారు.

రాయలసీమ కళాశాలలు

ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధం చేయడానికి చట్టం అవసరం లేదని ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 23—రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయడానికి, తిరుపతిలో విశ్వవిద్యాలయం స్థాపనదృష్ట్యా శాసనం చేయవలసిన అవసరం ఉండబోదని ఆంధ్ర విద్యా మంత్రి శ్రీ పట్టాభి రామారావు గారు నేటి మధ్యాహ్నం ఆంధ్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో చెప్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయబడని కళాశాలలు రాయలసీమలో ఎనిమిది వున్నాయని మంత్రి తెలిపారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రాయలసీమ కళాశాలలను అనుబంధం చేయవలసిన విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తుందా? అని శ్రీ కె. రాజగోపాలరావుగారు ప్రశ్నించారు.

తిరుపతిలో విశ్వవిద్యాలయం స్థాపించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని, రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించబోవడం లేదని మంత్రి సమాధానమిచ్చారు.

కొత్త యూనివర్సిటీ సక్రమంగా పని చేయడానికి కనీసం రెండు సంవత్సరాలు పట్టవచ్చునని, దీని దృష్ట్యా ఆంధ్ర యూనివర్సిటీలో పై స్సు కోర్సులలో గల సౌకర్యాలు రాయలసీమ కళాశాలలు పొందలేవని ప్రతిపక్ష నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డిగారు అన్నారు.

రాయలసీమనుంచి విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీకి వెళ్ళి సైన్సు కోర్సులను చదవడానికి కొత్త అభ్యంతరం లేదని మంత్రి జవాబిచ్చారు.

శిస్తు బకాయిల వసూలు

అడ్జర్న్ మెంట్ తీర్మానం త్రోసివేత

కర్నూలు, ఫిబ్రవరి 24—నెల్లూరుజిల్లా కరవు ప్రాంతాలలో 1361, 1362, 1363 ఫసలీల శిస్తుల వసూలు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను గురించి చర్చించడానికి శ్రీ ఎన్. కాసిరెడ్డి (కమ్యూనిస్టు) గారు తెచ్చిన అడ్జర్న్ మెంటు తీర్మానాన్ని స్పీకరు త్రోసివేశారు. ఈ ప్రాంతాలలో పంటలు పండలేదు కనక శిస్తు బకాయిలను వసూలు చేయడం న్యాయం కాదని తీర్మానంలో పేర్కొనబడింది.



సంగ్రహ ప్రకటనలు

దొరికినవి

నేను రైలులో ప్రయాణం చేస్తుండగా కోలా వెంకటప్పయ్య పేరుగల కొన్ని ముఖ్య కాగితాలు దొరికినవి. గుర్తు చెప్పి తీసుకుని వెళ్ళవలసిందని ప్రార్థన.

పదుమ్రి పుండరీకాక్షరావు, నిడుబ్రోలు, రైలుపేట, 21-2-54.

అమ్మకమునకు

101 రకముల చేనేత కలర్ ప్రింటు వివిధ డిజైనులలో దొరకును.

వివరములకు:

101, ఎస్. కుప్పుస్వామి మొదలియార్, ఈరోడ్డు (ఎస్. ఐ.)

భూముల వేలం నోటీసు

శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దర్ గారికి కృష్ణా జిల్లా దివి తాలూకా పెదయాదర గ్రామంలో వుండుచున్న రి 296-23 ట్ల శేరీ జాపతు పలం భూమి సాలీన్ల 6-3-54 తేదీన చల్లపల్లి ఆఫీసులో సాయంత్రం 4 ఘంటలకు వేలం పాడించి ఖైరీకు యివ్వబడును. పాటలో పాల్గొనువారు ముందుగా రు. 1,000/- పది వందల రూపాయలు ధరావతు కట్టవలసి యుండును. మిగతా షరతులు పాటకాల మందు తెలుపబడును.

కె. కె. ఆర్. కె. వాసుదేవరావు, ఏజంటు, 20-2-54.

For S. R. Y. Sivarama Prasad Bahadurgaru.

టెండరు నోటీసు

నంద్యాల హైవేసు డివిజనల్ ఇంజనీరు వారి ఆఫీసులో కర్నూలు జిల్లాలోని గవర్నమెంటు మరియు డిస్ట్రిక్టు బోర్డు రోడ్లయొక్క 1954-55 సంవత్సరపు మెయింటెనెన్సు పనులకుగాను సీలు వేసిన టెండర్లు 17-3-54 తేది మధ్యాహ్నము 11.30 నిముషములవరకు తీసుకొనబడును. సదరు టెండర్లు ఆ దినముననే 11 గం. 45 నిముషములకు తెరవబడును. టెండర్లు డివిజనల్ ఇంజనీర్ ఆఫీసులో ఖరీదు చెల్లించి తీసుకొనబడి ఫారములలోనే ఉండవలెను టెండరు పనుల ఎస్టిమేట్లు, టెండరు ఫారముల ఖరీదులు డిపాజిట్లు వగైరా వివరములు 25-2-54 తేదినుండి 16-3-54 తేదివరకు నంద్యాల డివిజనల్ ఇంజనీర్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును. టెండరు ఫారములకు చెల్లించిన ఖరీదు వాపసు ఇవ్వబడదు

(సం) యం. యల్. నారాయణ డివిజనల్ ఇంజనీర్, హైవేసు, నంద్యాల.

పెద్దాపురం మునిసిపాలిటి

1954-55 సం॥ నకు పెద్దాపురం మున్సిపాలిటీకి కావలసిన (1 సెవనరీ సామానులు (2) లైటింగు సామానులు (3) కిరోసిను ఆయిలు (4) గ్రీజు (5) గోల్డెల్ పెల్లు ఆయిలు (6) ప్రింటింగు అండ్ బైండింగు పనికి 9-3-54 తేదీ సాయంకాలము 4 గంటల వరకు ఈ దిగువ చిరునామా గల వారిచేగాని వారిచే అధికారము పొందిన వారిచేగాని సీలు వేసిన టెండరు తీసుకొనబడును. సదరు టెండర్లు ఆ దినముననే 4.30 గంటలకు ఆ సమయములో వున్న కంట్రాక్టరుల సమక్షములో మున్సిపలు ఆఫీసులో తెరువబడును. ఇతర వివరములు, షరతులు ఈ క్రింది వారికి వ్రాసి పొందవచ్చును.

(సం) కె. సత్యనారాయణ, కమీషనరు, పెద్దాపురం, 17-2-54.

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా కారంచేడు పంచాయతీ తాలూకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తిచేయుటకుగాను యీ దిగువ పంతికము చేయబడిన వారిచే 6-3-54 తేదీన శనివారము సాయంత్రం 4 గంటలవరకు సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. డిపాజిటు 5% మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

తుమ్మల సాంబశివరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కారంచేడు. 22-2-54

ఆంధ్రప్రభ

కావలెను

హైదరాబాద్ స్టేటు గ్రామములలో "ఇండియన్ ఎక్స్ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్మడానికి ఏజంటు కావలెను.

మేనేజరు, ఆంధ్రప్రభ, మద్రాసు.

నోటీసు

బంకమామిడి వెంకట్రామయ్యగారికి జారీచేసిన 351487 నంబరు పాలిసీ పోయినదని తెలిసినందున సదరు పాలిసీలో క్లెయిము ఏదైనా కలవారు తగిన ఆధారాలతో సొసైటీ రిజిస్టర్డు ఆఫీసులో దాఖలు చేయవలెను. లేనిచో చనిపోయిన భీమాదారు భార్య క్లెయిము పరిశీలింపబడి, సొమ్ము చెల్లింపబడును.

ఎం. వి. సాహానీ, మేనేజరు, బాంబే మ్యూచువల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, బాంబే మ్యూచువల్ బిల్డింగు, హార్న్‌బీ రోడ్డు, ఫోర్టు, బొంబాయి.

వేలము నోటీసు

నెల్లూరుజిల్లా గూడూరు కాపురస్థులు, నువుతి మైకా కంపెనీవారు, మాకు హామీలో వుంచిన యీ దిగువ షెడ్యూలు దాఖలా మైకా సరుకులు 6-3-1954 తేదిన సాయంత్రం 3 గం. మొదలు ఆంధ్రా బ్యాంకి ఆవరణములో బహిరంగముగా వేలం వేయబడును. గాత పాడదలచినవారు సరిగా పై తేదినాడు సాయంత్రం 3 గం॥ హాజరు కాగోరుచున్నాము.

వివరములు గూడూరు బ్రాంచి ఏజంటు గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

Schedule of the Goods:

50 cases: No. 6—Ruby Vegetable stained dusted loose Mica splittings. **Invoice Rate:** Rs.1-6-0 per lb. **Net Weight:** 6,250 lbs.

50 cases: No. 5-1/2—Green I quality dusted loose Mica Splittings—Bengal trimmed. **Invoice Rate:** Rs. 4/- per lb. **Net Weight:** 6,250 lbs.

10 cases: No. 5—Ruby 2nd quality ordinary loose Mica splittings—Bengal trimmed. **Invoice Rate:** Rs. 6-12-0 per lb. **Net Weight:** 1,250 lbs.

1 case: No. 2 Black stained Block Mica. (Inv. price not available). **Net Weight:** 125 lbs. Approx.

E. SURYANARAYANA, B.Com., Agent, Andhra Bank Ltd., Gudur.

Gudur, Nellore Dt., Dt. 22nd Feb., 1954.

గురజాల పంచాయతీ బోర్డు

పల్నాడు తాలూకా, గుంటూరు జిల్లా

ఈ క్రింద వివరించిన పాటలు 6-3-54 తేది శనివారము పుదయము 10 గంటలకు గురిజాల పంచాయతీ బోర్డు ఆఫీసువద్ద బహిరంగముగా వేలము వేయబడును గాన పాట దలచినవారు ముందుగా డిపాజిట్టు రు. 50-0-0 చెల్లించి పాటుకొనవచ్చును. పాటలు పూర్తికాగానే గెలుపొందని వారి డిపాజిట్లు వెంటనే యివ్వబడును. మిగతా విషయములు ఆఫీసు పనిచేయు కాలమందు యీ క్రింద దస్కతు చేసిన వారినుండి తెలుసుకొనవచ్చును.

1. లచ్చిరెడ్డి చెర్వులో వున్న 1011 తుమ్మచెట్లు. 2. 1954-55 సంవత్సరము బండ్ల మెట్ట రుసుము వసూలు చేసుకొను హక్కు. 3. 1954-55 సంవత్సరము బస్సుల మెట్ట రుసుము వసూలు చేసుకొను హక్కు. 4. 1955-55 సంవత్సరము కూరగాయల మార్కెటు రుసుము వసూలు చేసుకొను హక్కు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పంచాయతీ బోర్డు, గురిజాల. 20-2-1954.

ఇచ్ఛాపురం పంచాయతీయొక్క 1954-55 సం॥ నకు మార్కెట్లు, బస్సుస్టాండు, కార్టుస్టాండు, మార్కెటుకొట్లు మొదలగునవి శ్రీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే ఇచ్ఛాపురం పంచాయితీ, ఆఫీసులో 4-3-1954 తేది ఉదయం 10 ఘంటలు మొదలు, ఆ తిర్వాత తేదీలలో బహిరంగముగా వేలం వేయబడును. పాడ దలచుకున్నవారు సేలు కండిషన్లు ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసులో చూడవచ్చును.

కార్యనిర్వాహకాధికారి, ఇచ్ఛాపురం.

తిరుపతి మునిసిపాలిటి

1954-55 వ సంవత్సరమునకు తిరుపతి మునిసిపాలిటీ మార్కెట్లులు బస్సుస్టాండు, బండ్లకొట్టు, గొంతులుకోయుదొడ్డు, రోడ్డు మార్జినులు వగైరాలలో సుంకము వసూలు చేయు బాధ్యతయు బహిరంగమైన ఏలములో నిబంధనలకు లోబడి తిరుపతి మునిసిపల్ ఆఫీసులో 15-3-54 వ తేది సోమవారము మధ్యాహ్నము 2 గంటలకుమొదలు కొని, కమీషనర్ గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని జరుపబడును ఏలము షరతులు మునిసిపల్ ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం) టి. ఏ. గురుమూర్తి, కమీషనరు, మునిసిపల్ ఆఫీసు, తిరుపతి. 22-2-54

ఇండో-చైనాలో యుద్ధ విరమణకు నెహ్రూ విజ్ఞప్తి

పరిశీలనకు ఫ్రెంచి పార్లమెంటు నిర్ణయం

ఇండియా ప్రధాని సూచనపట్ల పాశ్చాత్యరాజ్యాల వైఖరి

పారిస్, ఫిబ్రవరి 23—

ఇండో-చైనాలో వెంటనే యుద్ధం విరమించబడాలని ఇండియా ప్రధాని నెహ్రూ చేసిన సూచనపై మార్చి 5 వ తేదీని చర్చ జరపడానికి నేడు ఫ్రెంచి పార్లమెంటు నిశ్చయించింది.

ఫ్రెంచి పార్లమెంటుకు చెందిన విదేశ వ్యవహారాల సంఘం అధ్యక్షుడు మిస్టర్ డేనియల్ మేయర్ సూచనపై నెహ్రూ ప్రతిపాదనపై చర్చ జరపడానికి నిర్ణయించబడింది.

ఈ సందర్భంలో చర్చ జరపబడాలని కోరుతూ 50 మంది సభ్యులు సంతకాలు పెట్టిన ఒక తీర్మానాన్ని నేడు ప్రవేశపెడుతూ, "జనీవా సమావేశం ప్రారంభం మయేలోపుల ఇండో-చైనాలో యుద్ధ విరమణ సాధనకు ఫ్రాన్సు ఏదైనా చర్య తీసుకోవాలని భావిస్తున్నా"నని మిస్టర్ మేయర్ పేర్కొన్నాడు.

ప్రధాని నెహ్రూ సూచనపై తన అభిప్రాయాన్ని ఫ్రాన్సు తెలియ చేప్పగలదని తాను ఆశిస్తున్నానని మిస్టర్ మేయర్ అన్నాడు.

ఇండియా ప్రధాని విజ్ఞప్తిపై పార్లమెంటులో వెంటనే చర్చ జరగాలనే సూచనను ఫ్రెంచి ప్రధాని కార్యాలయం కార్యదర్శి మిస్టర్ పటూర్ జూలీ ప్రతిఘటించాడు.

నేడు చర్చ జరిగితే దానికి కొందరు సీనియర్ మంత్రులు హాజరు కావడానికి వీలుండదని తెల్పుతూ, ఫ్రెంచి రక్షణ మంత్రి మిస్టర్ ప్లీవెన్ ఇండో-చైనా నుంచి తిరిగి వచ్చేవరకు వేచివుండడం మంచిదని ఆయన పేర్కొన్నాడు.

"మహదౌన్నత్యంతో ఈ విషయంలో శోకకంకలిగించుకొన్నందుకు ప్రధాని నెహ్రూకు ఫ్రెంచి ప్రభుత్వం తోపాటు లభిస్తున్న"దని, అయితే ఇండియా ప్రధాని సూచన పూర్తి వివరాలు అందేవరకు అది వేచివుండాలని అన్నాడు.

అంతట పార్లమెంటు మిస్టర్ జూలీ అభిప్రాయంతో నెహ్రూ సూచనపై చర్చను మార్చి 5 వ తేదీని జరుపడానికి నిశ్చయించింది.

ఫ్రెంచివర్గాల శ్రద్ధాసక్తులు

పారిస్, ఫిబ్రవరి 22—ఇండో-చైనాలో వెంటనే యుద్ధం విరమించబడాలని ఇండియా ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను తాము అమిత శ్రద్ధాసక్తులతో పరిశీలిస్తున్నామని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయ వర్గాలవారు నేటి రాత్రి ఇక్కడ విశదం చేశారు.

పండిట్ నెహ్రూ సూచనపై వ్యాఖ్యానించడానికి నిరాకరించినప్పటికీ, దానిపై ఫ్రెంచి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని తాము భావించడంలేదని వారు స్పష్టం చేశారు.

సైగాన్‌లో, ఫ్రెంచి రక్షణ మంత్రి మిస్టర్ ప్లీవెన్‌కు, అమెరికన్ విదేశ సహాయ సంస్థ నిర్వాహకాధికారి మిస్టర్ స్టాసెన్‌కు మధ్య ఇటీవల జరిగిన సంభాషణలను గురించి ప్రస్తావించి, అదనంగా సహాయం పంపవలసిందిగా ఫ్రాన్సు అమెరికాను అర్థించలేదని వారు తెలియజేశారు.

ఏప్రిల్‌లో జనీవాలో మూడు పాశ్చాత్య సమస్యలపై జరిగే సమావేశంలో ఫ్రెంచి ప్రతినిధివర్గానికి విదేశాంగ మంత్రి బిదాయే నాయకత్వం వహించగలడని పేర్కొన్నారు.

సమితివర్గాల వైఖరి

న్యూయార్క్, ఫిబ్రవరి 23—ఇండో-చైనాలో వెంటనే యుద్ధం విరమించబడాలని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన, సైనిక సహాయానికై అమెరికాకు పాకిస్తాన్ చేసిన విజ్ఞప్తికి నేడిక్కడ పత్రికలన్నీ అమిత ప్రాముఖ్యమిచ్చి ప్రకటించి, సంపాదకీయాలు వ్రాసినట్లు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నాడు.

ఇండో-చైనా సమస్యలో ఏదో ఒక విధంగా సంబంధంగల రాజ్యాల ప్రతినిధులు నెహ్రూ ప్రకటనవల్ల ఎట్టి ప్రయోజనం కలగకపోవచ్చునని పైకి ప్రకటిస్తున్నప్పటికీ, మానవ శ్రేయోభివృద్ధి దృష్ట్యా అది మంచిదని తోచిన పనిని పండిట్ నెహ్రూ చేయడానికి తాము ఎట్టి అవరోధం కల్పించబోమని కనీసం వీరిలో కొందరు లోపాయికారీగా తెల్పుతున్నారు.

వాషింగ్టన్, సైగాన్‌లలోని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులు నెహ్రూ సూచనపట్ల తమ ప్రాతికూల్యాన్ని స్పష్టంగా ప్రకటించారు. అయితే, మరికొన్ని ఫ్రెంచివర్గాలవారు ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌తో ఇందుకు భిన్నమైన అభిప్రాయాలను వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

"న్యూయార్క్ టైమ్స్" పత్రిక తన సంపాదకీయంలో ఇలా పేర్కొన్నది.

"కమ్యూనిస్టుల అభిప్రాయాలు పాశ్చాత్య రాజ్యాలవారి కంటే ప్రధాని నెహ్రూకే ఎక్కువగా తెలిసినట్లు చెప్పబడుతున్నందున, ఆయన కమ్యూనిస్టుల ఉద్దేశాలను ముఖ్యంగా నిజమైన మిన్ నాయకుడు డాక్టర్ హోచిమిన్ అభిప్రాయాలను గురించి తెలుపవచ్చు. అయితే, ఇండో-చైనా వ్యవహారంలో అయ్యలతో క్యాన్ని ...

'ఆచరణ యోగ్యంకాదు'

వాషింగ్టన్, ఫిబ్రవరి 22—ప్రధాని నెహ్రూ సూచనపై వెంటనే వ్యాఖ్యానించడానికి అమెరికా విదేశాంగ కార్యాలయం నేడు నిరాకరించింది. అయితే, విదేశాంగ మంత్రి మిస్టర్ డల్లెస్ నిన్న నెహ్రూ విజ్ఞప్తిని గురించి కాంగ్రెస్ నాయకులతో తన కార్యాలయంలో చర్చించినట్లు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ ప్రతిపాదన ఆచరణ యోగ్యమైనది కాదని వాషింగ్టన్‌లోని పభుత్వ వర్గాలవారు పేర్కొంటున్నారు.

ఇండో-చైనాలో ఒకచోట కాకుండా అక్కడక్కడ చెదురు మదురుగా గెరిల్లా పోరాటం వంటి యుద్ధం కొనసాగుతున్నందున అక్కడ కొరియాలో వలె కాల్పుల విరమణ సంప్రతింపులు జరిపి యుద్ధ విరమణను సాధించి, దానికి విఘాతం కలగకుండా శాంతి వహించడం మిక్కిలి దుష్కరం కాగలదని వారు వివరిస్తున్నారు.

ఒకవేళ యుద్ధ విరమణ జరిగితే, ఈ అవకాశాన్ని వియత్‌మిన్‌లు తమ సైన్యాన్ని ప్రబలతరం చేసుకోడానికి, ఫ్రెంచి విమానాల భయముండదు గనుక చైనానుంచి ఇతోధికంగా యుద్ధసామగ్రి మున్నగు సప్లయిలను నిరంతరాయంగా తెప్పించుకో డానికి వినియోగించుకోవచ్చునని వీరు అంటున్నారు.

కాగా, ఇండో-చైనా సమస్యపై జెనీవా సమావేశం ప్రారంభం కాకుండా అక్కడ యుద్ధం విరమించబడాలని ప్రధాని నెహ్రూ సూచించడం బాగుండ లేదని, ఆయన తిరిగి ఇంతకంటె స్పష్టమైన సూచనలను చేసేవరకు వేచివుండడం మంచిదని టోకియోలోని అమెరికన్ సైనిక ప్రధాన కార్యాలయం భావిస్తున్నట్టు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

'ఇండియా తోడ్పాటు అవసరం'

ఇండో-చైనాలో యుద్ధాన్ని విరమింపజేయడానికి ఇండియావంటి పలుకుబడిగల ఆసియారాజ్యం తోడ్పాటు మిక్కిలి అవసరమని నేడు "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక స్పష్టంచేసింది.

ఈ పత్రిక ఇంకా క్రింది విధంగా పేర్కొన్నది:

"అగ్రరాజ్యాలు ఒక వైపున జెనీవా సమావేశానికి సన్నాహాలు చేస్తూవుండగా మరొక వైపున ఇండో-చైనాలో ఏదో ఒక విధంగా యుద్ధ విరమణ జరగాలని ప్రధాని నెహ్రూ వలెనే ఇంకా అనేక మంది కోరుతున్నారు.

"నిర్దిష్టమైన యుద్ధ విరమణ శ్రేణి అనేదేమీ లేని ఇండో-చైనాలో రాజకీయ ఒడంబడిక లేకుండా యుద్ధవిరమణ ఎలా సాధ్యం కాగలదో మనూహ్యం. ఏమైనా ఇండో-చైనాలో కూడా, కొరియాలో వలెనే యుద్ధ విరమణ సాధనకు ఇండియావంటి ఆసియా రాజ్యం తోడ్పాటు అత్యంత అవసరమనేది మాత్రం నిర్వివాదమైన విషయం."

పష్టూ తో సంధికి బ్రిటన్ ఆతురత

పెషావర్, ఫిబ్రవరి 22—పఖ్తూనిస్తాన్ వివాదం గురించి ఇరాక్‌తో పొరుగు సఖ్యంగా, త్వరితం ఒక ఒడంబడిక కుదరడం బ్రిటన్‌కు అత్యంత వాంఛనీయమని పష్తూనిస్తాన్ బ్రిటిష్ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ప్రైవేటుగా అన్నాడు.

సింహళీయులకే ప్రభుత్వోద్యోగాలు

లంక ప్రధాని ఉత్తరువు

కొలంబో, ఫిబ్రవరి 22—ప్రభుత్వోద్యోగాలలో ఖాళీగా వున్న స్థానాలకు అభ్యర్థులకోసం ప్రకటించేటప్పుడు, అట్టి పదవులకు దరఖాస్తులు పంపవలసింది సింహళీయులు మాత్రమేనని పేర్కొనవలెనని కోశాంగశాఖా కార్యదర్శికి లంక ప్రధాని కోటలావాలా ఉత్తరువు జారీ చేశాడు.

ప్రభుత్వోద్యోగాలు అన్నింటిని సింహళీయులకు మాత్రమే ఇవ్వాలన్నది ఈ కార్యక్రమంలో భాగమే.

ఇతరులను లంక పౌరులని, లంక పౌరసత్వానికి దరఖాస్తులు పెట్టినవారిని, దరఖాస్తులు పెట్టగోరినవారిని "సింహళీయులు" అన్న పదానికి నిర్వచనాలు వున్న విధానంలో తుది నిర్వచనాలు అంగా సింహళ పౌరసత్వానికి దరఖాస్తు పెట్టినవారు, పెట్టదలచినవారు అన్న మాటలను తీసివేయాలని కూడా ప్రధాని ఉత్తరువు చేశారు.

పోప్ మతాధ్యక్షుడి కొద్దిగా నెమ్మదించగా మళ్ళీ దినచర్యలు ప్రారంభించాడు. పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందని, ప్రస్తుతం నిద్రనుంచి లేవవద్దని తిరిగి ఆయనకు వైద్యులు సలహానిచ్చారు.

జపాన్-జర్మనీ వాణిజ్య నౌకల సర్వీసు

బ్రిటిష్‌వర్గాల ఆందోళన

లండన్, ఫిబ్రవరి 22—జర్మనీ, జపాన్ వాణిజ్య నౌకలు తిరిగి సర్వీసులు ప్రారంభించడంతో బ్రిటిష్ వాణిజ్య నౌకా సంస్థల వారు నేటి పోటీకి తట్టుకోవలసి వస్తున్నదని బ్రిటిష్ నౌకా సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. యుద్ధానంతరం జపాన్ వాణిజ్య నౌకాదళం శీఘ్రంగా పుంజుకొంటున్నదని కూడా బ్రిటిష్ వాణిజ్య నౌకా సంఘం వార్షిక నివేదికలో పేర్కొనబడింది.

రష్యన్ సైన్యం

లండన్, ఫిబ్రవరి 22—సోవియట్ రష్యా రక్షణశాఖా మంత్రి మార్షల్ బుల్గానిన్ రెడ్ ఆర్మీ, నౌకాదళం ఉత్సవాలలో ప్రసంగిస్తూ ఏ శత్రువునైనా, ఏ క్షణంలోనైనా మట్టుపెట్టడానికి సోవియట్ సైన్యం సర్వదా సన్నద్ధంగా వుండగలదని అన్నాడు.

మాస్కోలోని రెడ్ ఆర్మీ సెంట్రల్ థియేటర్‌లో మాట్లాడుతూ పైవిధంగా ఆయన అన్నాడు.

"జాతి విచక్షణా విధానం ప్రపంచ వినాశకరం"

—ఫ్రాన్సు ఉపప్రధాని హెచ్చరిక

పారిస్, ఫిబ్రవరి 23—

ప్రపంచానికి ఒక ఘోర ప్రమాదం ముంచుకు రాకుండా చేయాలంటే దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ విధానంవల్ల ఏర్పడిన విషమ పరిస్థితిని వెంటనే చక్కబరచడం అవసరమని, ఇటీవల దక్షిణాఫ్రికాలో పర్యటించి తిరిగివచ్చిన ఫ్రాన్సు ఉపప్రధాని పాల్ రేనో నేడు హెచ్చరించాడు.

"ఫిగారో" పత్రికా విలేకరికి యిచ్చిన ఇంటర్వ్యూలో మిస్టర్ రేనో ఇంకా ఇలా అన్నాడు:

"ఏమైనా ఒక్క సంగతి మాత్రం ఖాయం. ఇప్పటి పరిస్థితి ఇలాగే ఎప్పుడూ ఉండడానికి వీలులేదు. ఘోర ప్రమాదం ముంచుకురాకుండా అరికట్టబడాలంటే ఈ పరిస్థితిలో మార్పు వచ్చి తీరాలి: దక్షిణాఫ్రికాలో శ్వేతజాతీయ పూర్తిగా అంతర్థానం కాకుండా ఉండాలంటే ఇట్టిమార్పు జరగడం అవసరం. అలాగే ఆదివాసులు సైతం ఇప్పటి నిక్కష్ట పరిస్థితులలో ఎల్లకాలం పడివుండలేరు.

దక్షిణాఫ్రికా ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకుండానే ప్రతివారు ఒక ప్రశ్న వేయవచ్చు. ఆఫ్రికన్‌లు స్థిరవాసం ఏర్పరచుకోవడానికి వీలుగా వారికి కొంత భూభాగం ప్రత్యేకించడం నుంచిది కదా? ఆ ప్రాంతంలో వారు తమ ఇష్టంవచ్చిన రాజకీయ వ్యవస్థను కూడా ఏర్పరచుకుంటారు. ఎప్పుడైనా శ్వేత జాతులవారికోసం పనిచేయ దలచుకున్నప్పుడు వారు అక్కడినుంచి వచ్చేస్తారు.

ఇప్పటిను దక్షిణాఫ్రికాలో పరిస్థితి అపూర్వం. దక్షిణాఫ్రికా శ్వేతజాతులలో అధిక సంఖ్యాకులు 14 వ లూయీ సంతతి వారు. వారి చర్యలపై ఓటి తీర్పును ప్రకటించబోయేముందు దక్షిణాఫ్రికాలో వాస్తవ పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలి.

ఫ్రాన్సు తన ఆఫ్రికన్ వలసలలో అనుసరిస్తూ వచ్చిన్న విలీనీకరణ విధానాన్ని దక్షిణాఫ్రికాలో అనుసరించడానికి వీలు లేదు.

దక్షిణాఫ్రికా శ్వేతజాతులవారు అక్కడి ఆదివాసులను తమతో కలవనివ్వకుండా వెలివేసినట్లు మాశారు. గనులలో పనిచేసేవారు బౌంకిసులలో నివసిస్తున్నారు. పరిశ్రములలో పనిచేసేవారు పట్టణాల శివార్లలో ప్రత్యేక సెటిల్మెంటులలో నివసిస్తున్నారు. దక్షిణాఫ్రికాలో పరిశ్రమల అభివృద్ధికి కార్మికులకు పని మాపడానికి అనుసరించబడుతున్న విధానాలవల్ల అక్కడి ఆదివాసుల నైతికస్థాయి చాలా వరకు పడిపోయింది. అందువల్లనే పట్టణాలలో ఆదివాసులు దాడులు చేయడం ప్రారంభించారు."

పేద శెత్తాలతో నష్టంగావున్న ఖైదీలపైన బాదేవారని, ఇది మాకు గానే తనకు మార్పు వచ్చినంతపని అయిందని అన్నాడు.

తన్ను పరీక్ష చేసిన డాక్టర్‌తో తాను 61 సంవత్సరాల వృద్ధుడనని, శాకాహారినని, బలవత్తర ఆహారాలను అలవడుమన్నో లేదని తెలియపరచినప్పటికీ వినకుండా మరొకరు బాదీ, జాతి వివక్షతను నిర్మూలించడానికి పాటుపడుతున్న వ్యక్తి ఇటువంటి తైకీలతో సహనంగా వారి భరించే అదే ఖిలాలని కటువుగా జవాబు చెప్పాడని వ్రాశాడు.

అయితే, ఈ డాక్టర్ ముఖ్యంమీద మందిచ్చినప్పటికీ, ఆయన అజ్ఞానాన్ని చూసి అందరూ జాలిపడాలని అన్నాడు.

గాంధీ మహాత్ముని కుమారుడు అయినా ఆయన సాత్విక నిరోధం తిలకిస్తూవని ఈ డాక్టర్ అన్నాడట. మలాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము సాగిస్తున్న చర్యలు తమకు సహనం లేదని కూడా ఆయన అన్నాడని శ్రీ మణిలాల్ గాంధీ వ్రాశాడు.

దక్షిణాఫ్రికాలో జైళ్ల నరకం

మణిలాల్ గాంధీ ప్రకటన

కేప్‌టౌన్, ఫిబ్రవరి 22—దక్షిణాఫ్రికాలో జైళ్ళ పరిస్థితి ఎంతగా నరకసదృశంగా ఉన్నదో వివరిస్తూ, "ఇండియన్ ఒపీనియన్" పత్రికలో శ్రీ మణిలాల్ గాంధీ ఒక వ్యాసం వ్రాశాడు.

తన్ను జోహన్నెస్బర్గ్ జైలులో తొంభది ఏళ్ళ వయస్సుగల తైదీలతో కలిపి ఉంచారని, ఎంత దుర్భరంగా ఉన్నదో, చిన్నపుటియందే మెత్తకున్న కిక్కిరిసిన ఖైదీలు ... డాక్టర్ అనుమతిలేదని నాటిని తిరిగి ఇవ్వలేదని, తరువాత ముక్కిపోయిన బియ్యంతో వండిన అన్నం, పాసిపోయిన రొట్టె తినమని పెట్టారని, డాక్టర్ ఇచ్చినదాని అన్నంలో ... శ్రీ మణిలాల్ గాంధీ పేర్కొన్నాడు.

ఈ జైలులో ఖైదీలు ప్రమాదకరమైన వ్యాధిగ్రస్తులతో మొదటినుంచి జైళ్లలో ఉంచబడినట్లు ...

కెన్యాలో పోలీసు శాఖ ఉద్యోగుల దురంతాలు

నానాటికీ క్షతి మించుతున్నవని బ్రిటిష్ పార్లమెంటు ప్రతినిధుల నివేదిక

లండన్, ఫిబ్రవరి 23—

కెన్యాలో పోలీసుల దమననీతి, అవినీతికర ప్రవర్తనలవల్ల ప్రభుత్వంపట్ల ప్రజల విశ్వాసం సడలిపోతున్నట్టు కనబడుతున్నదని, ఇది ప్రమాదకరమైన పరిణామమని కెన్యాలో పరిస్థితులు పరిశీలనకు వెళ్ళిన బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం తన నివేదికలో పేర్కొన్నది.

ఇందులో మొత్తం ఆరుగురు సభ్యులున్నారు. కెన్యాలో మౌ మౌ ఉద్యమం సాగుతున్నదని, మౌ మౌలను అణచడానికి ప్రత్యేక పోలీసు దళాలను ... అవిధేయులైన ప్రజలను ... పోలీసులతో కాలనీలో ... కెన్యాలో అవినీతి అధికంగా వున్నదని, కెన్యాలో పరిస్థితి విషమించిందని కూడా ఈ పార్లమెంటు సభ్యులు పేర్కొన్నారు.

నైరోబి పట్టణంలోనే మౌ-మౌ ... (మిగతా 6 వ కాలంలో)

ఫోన్ : 686   Telegrams: "EASTELCO" Coimbatore

ఈస్టరన్ ఎలెక్ట్రికల్ కంపెనీ లిమిటెడ్

సింగనల్లూర్ పి. ఓ. కోయంబత్తూరు.

మేము తయారుచేయునవి: * ఎలెక్ట్రిక్ మోటార్లు, * చెరకు మరలు, * సెంట్రిఫ్యూగల్ పంపులు * వ్యవసాయ పనిముట్లు వగైరా.

ఆంధ్ర స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు:

శ్రీ రామా కార్పొరేషన్, పి. ఓ. బాక్సు నం. 31, రాజమండ్రి.

కావలెను

సుస్థాపితమైన ఒక జీవిత భీమా కంపెనీ తరపున మద్రాసు ఆంధ్ర స్టేటు కొన్ని ముఖ్య నగరాలలోను, జిల్లాలలోను ప్రతినిధులుగా పనిచేయడానికి పలుకుబడి గలవారినుండి దరఖాస్తులు కావలెను. సెలెక్టు చేసుకొన్న అభ్యర్థులకు మంచి నెలజీతము అలవెన్సు యివ్వబడును. త్వరగా ప్రమోషన్ అయ్యే అవకాశం వున్నందున పురోభివృద్ధి కోరువారికి మంచి తరుణం. సాంఘిక ప్రతిపత్తి, లౌకిక అనుభవం (పూర్తి వివరాలు) తెలుపుతూ వెంటనే దరఖాస్తు పెట్టుకోవచ్చును.

బ్రాంచి మేనేజరు:

బంగలక్ష్మి ఇన్స్యూరెన్సు లిమిటెడ్, 53/బి, సెకండ్ లైన్ బీచి, మద్రాసు-1.

కడుపులో బాధ కలిగితేనందువల్లనే బిడ్డ ఏడుస్తున్నాడు. బిడ్డ ఆనందమే తల్లికి కూడా ఆనందం.

ITL గ్రైప్ సిరప్

ఉత్పత్తిదారులు: ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు.

సెల్లింగ్ ఏజెంటు: బెస్ట్ అండ్ కంపెనీ లిమిటెడ్, పోస్టు బాక్సు నం. 63, మద్రాసు.

B.2.37 T.S

a BEAUTY soap!



దీనిలో స్వాభావికమైన క్లోరోఫిల్ చేరియున్నది

కాల్‌కెమికోవారి మార్గో సబ్బు అవసరమైన టాయిలెట్ సబ్బు. ఇది దుర్వాసన పోగొట్టు వేపనూనెతో ప్రత్యేక పద్ధతిన తయారు చేయబడినది. మంచి సువాసన నిచ్చును. శీతాకాలంలోగూడ దేహమును మృదువుగా నుంచును. ఎంతటి సున్నితమైన చర్మానికైనా నిరపాయమైనది. దీనిలో క్లోరోఫిల్ చేర్చబడింది. దానివాసన ఉల్లాసకరముగా చిరకాలము నిలిచియుండి స్నానానంతరము హాయిదనము కలిగించును.

MARGO SOAP
THE ORIGINAL NEEM OIL SOAP

స్నానానంతరము శరీరం కాపాడును వాడండి.

అది వేడి ప్రదేశములలో నేదుపెట్టి ప్రశాంతము కలిగించును.

THE CALCUTTA CHEMICAL CO. LTD CALCUTTA-29

మద్రాసు ఆఫీసు ౧/149 బ్రాడ్వే, మద్రాసు

సబ్-మేజిస్ట్రేట్ పదవినుంచి తొలగింపు

ప్రభుత్వపు అప్పీలును త్రోసిపుచ్చుతూ హైకోర్టు తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 22—న్యాయమూర్తి శ్రీ సుబ్బారావుగారు ఇచ్చిన తీర్పుపై ఆంధ్ర రాష్ట్రం విభజనకు పూర్వం ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీలును త్రోసిపుచ్చుతూ మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్, న్యాయమూర్తి శ్రీ శ్రీ ఈమాను హెశ్వరం గార్లు కేసు తీర్పు చెప్పారు.

వెల్లూరులో సబ్-మేజిస్ట్రేటు పదవిలో చేరి విధులను నిర్వర్తిస్తుండగా తనను పదవినుంచి తొలగిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును రద్దు చేయాలని కోరుతూ కృష్ణా జిల్లా, బందరు న్యాయవాది శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు పెట్టుకొన్న అర్జీని అనుమతించి ప్రభుత్వం ఈ ఉత్తర్వును కొట్టివేస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ సుబ్బారావుగారు తీర్పు ఇచ్చారు.

ఈ తీర్పుపై ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం అప్పీలు చేయగా కేసు ఆ అప్పీలును మద్రాసు హైకోర్టు త్రోసిపుచ్చింది.

ఈ తీర్పును ఇవ్వడంపూర్వం కేసు ఆంధ్ర అడ్వకేట్-జనరల్ శ్రీ డి. నరస రాజుగారు మాట్లాడుతూ న్యాయమూర్తి శ్రీ సుబ్బారావుగారు ఇచ్చిన తీర్పును పరిశీలించిన తర్వాత దానికి వ్యతిరేకంగా వాదించడానికి తన కేమీ పాయింటు కనిపించలేదని చెప్పారు.

పదవినుంచి తొలగింపబోయే ముందు ఇట్టి చర్యను తీసుకోవడానికి వ్యతిరేకంగా గల కారణాలను తెలియపరచుకోగల అవకాశం దర్శాస్తుదారుకు ఇవ్వబడలేదని, అందుచేత దర్శాస్తుదారును పదవినుంచి తొలగించడం రాజ్యాంగంలోని నిబంధనకు వ్యతిరేకమని, ప్రభుత్వం ఈ ఉత్తర్వును రద్దు చేయాలని న్యాయమూర్తి ఇచ్చిన తీర్పు సరిగా నే ఉందని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

ప్రభుత్వం తరపున ఆంధ్ర అడ్వకేట్-జనరల్ హాజరయ్యారు. దర్శాస్తుదారు తరఫున మెసర్స్ రావు అండ్ రెడ్డి సహాయంతో శ్రీ ఎస్. మోహన కుమార మంగళంగారు హాజరయ్యారు.

హైదరాబాద్ రాష్ట్రంలోని ద్విభాషా ప్రాంతాల విభజన

రాష్ట్ర పునర్నిర్మాణం దృష్ట్యా ఇప్పుడే జరగాలని అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుని అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 23—నేడు నిజాం అసెంబ్లీలో సభ్యవాద ఎన్నుకొన్న తీర్మానంపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశ్‌పాండే ప్రసంగిస్తూ, రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని గమనిస్తూ ఉన్నాను. ప్రభుత్వం విడదీయాలనుకుని, ద్విభాషా ప్రాంతాలను విభజించి, ప్రతిజిల్లా పూర్తిగా ఏకభాషా ప్రాంతం అయ్యేట్టు చూడాలన్నారు.

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం జరగాలని ప్రజలు ఆతురతగా వున్నా రీ కోవలో ప్రభుత్వం ఈ విషయంలో ముందు ముందు సహాయపడాలి ... భాషాప్రయుక్తంగా రాష్ట్ర విభజన జరుగుతున్నప్పుడు విభజన సులువుగా జరిగేటట్లు చూడాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన కొంతకాలంగా ప్రజల మన్నన పొందగల పనేదీ చేయలేదన్నారు.

వ్యవసాయ కూలీ సమస్య తీవ్రంగా వున్నదనీ, నిజాం ఆరోపించారు, ప్రభుత్వం భూసంస్కరణలు ... భూమి సంస్కరణలను ఆయన ప్రస్తావించి, ఇవి కేవలం పెద్ద భూస్వాములకు, జాగీర్దార్లకు లాభకరంగా ఉన్నాయని విమర్శించారు.

ప్రజల కష్టనష్టాలను ప్రభుత్వం తొలగించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించి, అభ్యుదయకర విధానాలను అనుసరించకపోతే ప్రతిపక్షం సహకారం కోరడం వ్యర్థమన్నారు.

సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జి. రాఘవాచారిగారు ప్రసంగిస్తూ, నూతన భూమి సంస్కరణ చట్టంలో కౌలుదారుల ప్రయోజనాలకు భంగకరమైన రాజా లున్నవన్నారు. ప్రతిపాదనలలో చెప్పుకోదగ్గ అభివృద్ధి లేదన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ... ఆరోపణలు చేశారు.

ప్రారంభంలో ధన్యవాద సమర్పణ తీర్మానాన్ని ప్రతిపాదించిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శ్రీపాద్ రావ్ నివాసేకర్ ప్రసంగిస్తూ, హైదరాబాద్ కౌలుదారీ చట్టం రాష్ట్రం భూమి సంస్కరణల వరకు అపూర్వమైనదన్నారు. ప్రభుత్వం వివిధ శాఖలలో సాధించిన కృషిని ఆయన వివరించి తీర్మానాన్ని ఆమోదించాలని కోరారు.

సప్లిమెంటరీ డిమాండుల ప్రతిపాదన

ఆర్థిక మంత్రి శ్రీ వినాయక్ రావు విద్యాలంకార్ నేడు 1953-54 కు 4,12,00,000 రూపాయల సప్లిమెంటరీ డిమాండులను అసెంబ్లీ ప్రతిపాదించారు.

డిప్యూటీ మంత్రుల జీతం బత్తాలకు సంబంధించిన మూడు బిల్లులను కూడా ఆయన ప్రతిపాదించారు.

డిప్యూటీ మంత్రులకు 750 రూపాయల జీతం, 150 రూపాయల అలవెన్సు, 200 రూపాయల కారు అలవెన్సు వుంటాయి.

కార్మికుల పూరేగింపు ఆపివేత

స్పీకరు మెమొరాండం అందజేయడం కోసం అసెంబ్లీకి వస్తున్న 500 మంది హైదరాబాద్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్స్ కార్మికుల పూరేగింపును పోలీసులు ఆపివేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశ్‌పాండే కార్మికుల పక్షానేవారి ప్రసంగిస్తూ తమ వారి మెమొరాండంను స్పీకరుకు అందిస్తానని తెలిపిన తర్వాత కార్మికులు చెదరిపోయారు.

మిలిట్రీ ఆఫీసరు విశేషించాలని ఆ మెమొరాండంలో కోరబడింది.

నిజాం అసెంబ్లీ బై-ఎలెక్షన్

కాంగ్రెస్ అభ్యర్థి విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 23—నిజాం అసెంబ్లీలో శ్రీ బి. రామారావుగారి రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి హింగోలి నియోజకవర్గంనుంచి జరిగిన బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శంకరప్ప శివపురి గెలుపొందారు.

ఆయనతో పోటీచేసిన శ్రీ గౌరీశంకర్ (పి. డబ్ల్యు. పి.), శ్రీ విఠల్ రావు (పి. డి. ఎఫ్.) వోడిపోయారు. ఈ బై-ఎలెక్షన్ ఈ నెల 21 వ తేదీని జరిగింది. వోట్ల వివరాలింకా తెలియలేదు.

హింగోలి నియోజకవర్గం వోటర్ల సంఖ్య: 45 వేలు. వీరిలో దాదాపు మూడోవంతువారు వోట్లు వేశారు.

గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శంకరప్ప శివపురికి 11,971 వోట్లు వచ్చాయి.

శ్రీ గౌరీశంకర్ (పి. డబ్ల్యు. పి.): 1,349.

శ్రీ విఠల్ రావ్ (పి. డి. ఎఫ్.): 3050 వోట్లు.

175 స్థానాలుగల అసెంబ్లీలో దీనితో పార్టీ బలాబలాలు:—కాం.గెస్: 97, పి. డి. ఎఫ్: 39, సోషలిస్టు పార్టీ: 35, నిష్పక్షపాతసభ్యులు: 2.

పారిశ్రామిక, ఆర్థిక సహాయసంస్థ శ్వేతపత్రాన్ని సంబంధించిన విషయమై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించవలసి వచ్చినందున దాని స్థాపనలో నిలుపుదల జరిగిందని నిజాం పారిశ్రామిక శాఖామంత్రి సోమవారం నాడు అసెంబ్లీలో చెప్పారు.

కృష్ణా డెల్టాలో రెండవ పంటకు తుంగభద్ర నీరు

హక్కుల ప్రసక్తి లేకుండా తాత్కాలికంగా ఉపయోగించుకోవాలని బోర్డు నిర్ణయం

నీటి వాడకంవల్ల వచ్చిన ఆదాయంలో బోర్డుకు న్యాయమైన భాగం

హైదరాబాద్, ఫిబ్రవరి 23—

తుంగభద్ర నీటిని కృష్ణా డెల్టాలో రెండవ పంటకు ఈ సంవత్సరం తాత్కాలికంగాను, హక్కుల ప్రసక్తి, ఇకమీదట ఇదే సంప్రదాయం కావాలనే అవకాశం లేకుండా వుపయోగించుకొనడానికి తుంగభద్ర బోర్డు నిర్ణయించిందని బోర్డు చెయిర్మన్ శ్రీ కన్వర్ సేన్ (సెన్ట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ ఆఫ్ ఇండియా) విలేకరులతో అన్నారు.

ఈ వార్తను 'ఆంధ్రప్రభ' శాఖా ఫీసుని (ప్రాజెక్టు బోర్డు నిర్వహిస్తుందని) వార్తాపత్రికలలో ప్రకటించడం పాఠకులకు ఆయన తెలిపారు.

కృష్ణా డెల్టా తుంగభద్ర నీటిని వాడినందుకు ఆంధ్ర ప్రభుత్వం—ఈ నీరు వాడకం వల్ల కలిగిన ఆదాయం నుంచి ప్రత్యేకంగా పైకం ప్రాజెక్టుకు తుంగభద్ర ప్రాజెక్టుకు చెల్లించాలని ఆయన అన్నారు.

మైసూరు సైఫును 96 వ మైలు నుంచి 155 వ మైలువరకు వున్న సేద్యం కాలువ ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలకు ఉమ్మడికి ఉపయోగపడేదిగా కాలువపనులు మూడ్ (పెసిడెంట్ దేశం) ప్రకారం ఉమ్మడి పనులుగా భావించబడుతాయని,

ప్రాజెక్టు కార్యక్రమం పర్యవేక్షణ వ్యవహారం ఆంధ్ర, ఎర్రా కటిబిడి ఈ సంఘాలు కనీసం నెల కొకసారి ప్రాజెక్టు ప్రాంతంలోనే సమావేశం కావాలని కూడా బోర్డు నిశ్చయించిందని ఆయన అన్నారు. ఆంధ్ర, మైసూరు చీఫ్ ఇంజనీర్లు సభ్యులుగా వివిధ ఉప సంఘాలు కూడా పని కమిటీల కార్యక్రమంలో భాగమన్నారు.

తుంగభద్ర పాజెక్టు బోర్డు 1954-55 బడ్జెటును ఆమోదించింది. ఈ బడ్జెటు అంకెలు తెలుపు రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లలో చేర్చబడతాయి.

పెనుగొండ గంజి కేంద్రాలు

గత సంవత్సరంలో దాదాపు లక్ష రూపాయల ఖర్చు

కర్నూలు, ఫిబ్రవరి 24—శాసనసభలో శ్రీ కోటిరెడ్డిగారు వేసిన ప్రశ్నకు శ్రీ టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారికి సమాధానం చెబుతూ, 1952 ఏప్రిల్ నుంచి 1953 మార్చివరకు అనంతపురం జిల్లా పెనుగొండ తాలూకాలో 1,10,041 రూపాయలు గంజి కేంద్రాలకు ఖర్చు అయిందని చెప్పారు.

పబ్లిక్ సర్వీసు కమిషన్ చేత 1950, 1951, 1952 లలో తాత్కాలికంగా పనిచేస్తున్న వారిని నియమించబడదానికి ఎందరిని ఎన్నికచేసింది, వారిలో ఎందరిని కర్నూలుగా ప్రభుత్వంలో నియమించింది, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత వారిలో ఎందరిని పంపించి వేసిందో వివరించాలని శ్రీ కె. కృష్ణారావుగారు వేసిన అసెంబ్లీలో ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, ఆంధ్రరాష్ట్రం ఏర్పడక పూర్వానికి సంబంధించిన సమాచారాన్ని సర్వుడు అడుగుతున్నారని, దానిని సేకరించాలని ప్రభుత్వం నుంచి సేకరించి తెలియజేయవలసి వుంటుందని అన్నారు.

ఆంధ్ర రాజధాని సమస్యను పరిష్కరించడంకోసం పంపబడుతాయి

... సమావేశంలో ఆంధ్ర, మైసూరు హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్లు, హైదరాబాద్, మైసూరు చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు, బోర్డు కార్యదర్శి పాల్గొన్నారు.

"ఆంధ్రరాష్ట్రానికి యూనివర్సిటీలు మూడు కావాలి"

వైస్-ఛాన్సలర్ శ్రీ వి. యస్. కృష్ణ గారి అభిభాషణ

రాజమండ్రి, ఫిబ్రవరి 24—ఆంధ్ర రాష్ట్రంలో రెండవ విశ్వవిద్యాలయ స్థాపన ప్రతిపాదన ప్రారంభం ఇవ్వాలని నేడు అనుకొనుటను వారు యిక్కడ శనివారం ఆర్ట్సు కాలేజీలో జరిగిన అపాలజియేషన్ డే సందర్భంలో ఉపన్యసిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి. యస్. కృష్ణ పేర్కొన్నారు.

నాకున్న ఆంధ్రరాష్ట్రానికి విశ్వవిద్యాలయాలు మూడు—ఒకటి, తిరుపతిలో ఇంకొకటి, గుంటూరులో మరొకటి—మొత్తం మూడు విశ్వవిద్యాలయాలు ఏర్పడాలనికూడా ఆయన సూచించారు.

స్థానిక రాయకృష్ణ సుకం అధ్యక్షులు స్వామి నిత్యబోధానందజీ ప్రసంగిస్తూ, నవ్యభారత నిర్మాణంలో విద్యార్థుల పాత్ర గురించి ప్రసంగాలను బహూకరించడానికి శ్రీ రామకృష్ణ మిషన్ నిశ్చయించిందని తెలిపారు.

మంత్రి మేరాలో జరిగిన విద్యావసంగత వను నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయగా, సమితి కార్యదర్శి యస్. ఆర్. భారద్వాజ్ సహాయంతో ఈ సభలో ఈ ప్రాంతంలోని సాధువుల ఊరేగింపు జరగడానికి కూడా నిర్ణయించారు.

అఖిల భారత చేనేత వారోత్సవాల ప్రాధాన్యం

—ఆచార్య ఎన్. జి. రంగా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—రాబోవు మార్చి 7 వ తేదీనుంచి అఖిల భారత చేనేతబోర్డు ఆధ్వర్యాన జరుగనున్న చేనేతవారోత్సవాలను సంక్రాంతి, దసరాలవంటి మహోత్సవాలుగా పరిగణించి చేనేతవారందరూ ఉత్సవాలు జరుపుకోవాలని కోరుతూ అఖిలభారత చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగా క్రిందివిధంగా ఒక విజ్ఞప్తిచేశారు:

"ఇండియాలో ప్రధానమైన వృత్తులలో ఒకటైన చేనేతపరిశ్రమను ప్రోత్సహించే నిమిత్తం రాబోవు మార్చి 7 వ తేదీనుంచి అఖిల భారత చేనేతబోర్డువారు దేశం అంతటా చేనేత వారోత్సవాలను జరుపనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, జిల్లా అధికారులు, ఈ ఉత్సవాలలో ప్రముఖపాత్ర వహించి, చేనేతబట్టలు ప్రోత్సహించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తారు. ఈ సందర్భంలో మన చేనేత కాంగ్రెసు, అఖిల భారత చేనేతబోర్డు, ప్రభుత్వం ఇచ్చే సందేశాలను ప్రజలలో వ్యాపింపజేసి మనం అందరం ప్రోత్సహించి, మనం తయారుచేసే వస్తువులు అభిమానించవలసిందిగా కోరే నిమిత్తం చేనేత సహకార సంఘాలకు, జిల్లా సంఘాలకు ఖద్దరు నిమిత్తం స్వల్ప ముత్యాల విరాళంగా లభిస్తాయి.

"ఈ ఉత్సవాలు తెలపిడకం నిజంగా ఫలితాలనిస్తాయి. విటివల్ల తిరిగి మనోత్సాహం జాతీయ ఆర్థిక వ్యవస్థలో చేనేత వారికి ప్రధానస్థానం లభించే అవకాశం కలుగుతుంది. ప్రజల మనస్సులో ఈ పరిశ్రమకు స్థానం లభిస్తుంది. పట్టణాలలోని పరిశ్రమలకు 1903 నుంచి 1943 వరకు నిర్వహించబడిన వృత్తి ఉద్యమంవల్ల ఎంతగా లాభించిందో అంతకంటె హెచ్చుగా కూడా ఈ ఉద్యమంవల్ల మన చేనేతవారికి లాభిస్తుంది.

"ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయవలసిన బాధ్యత మనపైనే వుంది. ఈ ఉత్సవాలలో మన సహకార సంఘాలసభ్యులందరూ పాల్గొనేట్టు చేసి, దీనిని ప్రజోద్యమంగా చేయాలి. ఈ వారంరోజులూ మన సహకార సంఘాలసభ్యులు నినాదాలు వ్రాసిన అట్టలు చేతబుచ్చుకొని అందమైన కోలాట వినోదాలలో చేరి, చేనేతబట్టలు భుజాలపై వేసుకుని ప్రతిరోజు ఉదయంగాని, సాయంత్రంగాని ప్రజలను ఆకర్షించగల చక్కని పాటలుపాడుతూ పూరేగింపులు జరపాలి. సొసైటీల కార్యనిర్వాహకాధికారులు ప్రతిరోజు కొన్ని గంటలు ప్రతిగ్రామంలోను, పట్టణంలో వీధులలో చేనేతవస్త్రాలు విక్రయించాలి. సహకారేతరంగా వృత్తిచేసుకొనే చేనేతవారు, మాస్టర్ వీవర్లుకూడా ఈ ఉత్సవాలలో పాల్గొని బహిరంగ స్థలాలలో తమ బట్టలతో పాటు వారు తయారుచేసిన బట్టలుకూడా విక్రయించుకోడానికి అవకాశం యివ్వాలి.

"ప్రతి గ్రామంలోను, పట్టణంలోను వారాలు సభలు జరిపి చేనేతవారిని అభినందించవలసిన అవశ్యాన్ని గురించి ప్రజలకు నచ్చచెప్పాలి. చేనేత కాంగ్రెసు, చేనేతవారు ఏకీకరించగా చేసే కృషిపైన ఈ ఉద్యమ నిజయం ఆధారపడివుంటుంది. చిరకాలంగా నిర్లక్ష్యం చేయబడిన ఈ పరిశ్రమకు నూతనంగా ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహాన్ని మనం పూర్తిగా పొందడానికి ప్రయత్నించాలి.

ప్రభుత్వం చేస్తున్న ఇతర ఆర్థిక సహాయాల మాదిరిగానే ఈ ఉద్యమం కూడా మన ప్రస్తుత కష్టాలు నివారించి, భావి అభివృద్ధికి తోడ్పడగలదని, నేను విశ్వసిస్తున్నాను.

దసరా, సంక్రాంతి, హోలీ, రామలీలల రోజుల వంటి కృషిని ఉత్సవాలవలె ఈ వారం దినాలను వ్యాప్తిచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

మహాసభలు, సమావేశాలు, తోరణాలతో అలంకరించి మున్నగు పూజలు చేసుకోవాలి. గ్రామాలలోని గ్రంథాలయాలు, పంచాయితీలు, పాఠశాలలు ముఖ్యంగా చేనేత వస్త్రాల ప్రదర్శనాలు ఏర్పాటుచేసే ప్రజలను ఆకర్షించాలి. ఆ గ్రామ సంఘాల అధికారులు కూడా తోడ్పడాలి.

"కాబట్టి ఈ సందేశాన్ని రాష్ట్ర, జిల్లా సంఘాలకు అందజేసి ప్రజలు, పత్రికలు, సహకారసంఘాలు సహకరించేట్లు చూడాలని కోరుతున్నాను. సాధ్యమైన అన్ని జిల్లాలు, తాలూకాలు చేనేత మహోత్సవాలు జరిపి కొత్త సమావేశాలకు సంబంధించి, సహకార సంఘాలను గురించి, సహకార సంఘాలలో హెచ్చు సంఖ్య సభ్యులను చేర్చడానికి అఖిలభారత చేనేత..."

> **జ్ఞాపకమున్నదా?**
>
> నం 3 ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ వర్డుకు మీ ఎంట్రీలు పంపారా? కడపటి ముగింపు తేదీ మార్చి 4 వ తేదీ.

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నం. 3

నం 14 ప్రశ్నలో "మనిషిని" "మఱింత" అను మాటలకు మధ్య "తఱచు" అనే మాట అచ్చు పొరపాటున పడలేదు. కాబట్టి 14 వ ప్రశ్న "ప్రత్యర్థి విజయం—అయిన మనిషిని మఱింత రెచ్చగొడుతుంది" అనే దానికి బదులు "ప్రత్యర్థి విజయం—అయిన మనిషిని తఱచు మఱింత రెచ్చగొడుతుంది", అని చదువుకోవలెను.

ఈ సందర్భంలో ఒక్క విషయం విస్పష్టపరుస్తున్నాము. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాంగ్వేజిలకు ప్రశ్నలుగాని, జవాబులు గాని తర్జుమా చేయడంలో సాధ్యమైనంత జాగ్రత్త తీసుకోబడుతుంది. అయితే, తర్జుమాలో నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ చేయలేము. సౌలభ్యాలు ఇంగ్లీషులో వున్నవాటిని బట్టి వుంటవి. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూచుకొనవలసిందని కోరుతున్నాము.

ముఖ్య గమనిక

ఈ దిగువ ప్రచురించిన ఎంట్రీ ఫారంలో పై ఉదహరించిన సవరణ చేర ప్రచురించడమైంది.

రు. 32,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 25,000

రన్నర్స్-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 3

		జవాబులు 1	2
1.	చీటికి మాటికి చీవాట్లు పెట్టటం కొంటె బిడ్డను తఱుచు ___	బాగుచేయును	పెడసరిని చేయును
2.	ఎప్పుడో కాని ___ వాళ్ళు, ఫలిస్తుందన్న నమ్మకం ఉంటేనే సాధారణంగా ఆ పని చేస్తుంటారు	ప్రాధేయపడవి	పందెం వేయవి
3.	తఱుచు అనుభవం సంపాదించిన కొద్దీ మానవుడు అధికంగా ___	అర్జన చేయగలడు	తీర్పులు చెప్పగలడు
4.	స్వయం కృషివల్ల వృద్ధికి వచ్చినవాడు, తన ___ స్థితిని జ్ఞప్తికి తేవటం ఎప్పుడోకాని ఇష్టగింపడు	బాల్య	పరాధీన
5.	ఆటలో ఓటమి ఘన ప్రత్యర్థిని ___ అని తెలుసుకుంటే, ఆటను, మనం గెలుచుకోవాలనే పూనిక ఎక్కువ సడలి పోవచ్చును	పెత్తెత్తింపును	కుంగదీయును
6.	యజమానిచే బర్తరపు నోటీసు ఇవ్వబడటం సేవకుని తఱుచు ___ చేయుట సంభవం	పోటుదిని	పొగరుబోతును
7.	మెప్తుని మందలింపు ___ అయిన బిడ్డ విషయంలో ఎప్పుడోకాని ఎక్కువ ఫలితం ఇవ్వదు	పొగరుబోతు	పితూరాని
8.	తన ప్రత్యర్థి వ్రాసిన నాటకం ___ ఉన్నప్పుడు నాటక కర్తకు ఎక్కువ్వప్పుడు ఆదామాం	విసుగెత్తించేదిగా	ఆనరంజకంగా
9.	తనమీది విమర్శకు ఎప్పుడోకాని ___ స్త్రీ సాధారణంగా వ్యాతియ పరురాలు	సహనం చూపలేని	భయపడని
10.	వాదమును తొణకకుండా ___ వెర్రు ఎంత ప్రయోజనకారి!	ప్రతిపాదింపగల	నివారింపగల
11.	యజమానులు ___ ఇతరుల మాట ఎలా ఉన్నా, సమర్థులైన పనివాళ్ళు ఎక్కువగా కోపపడవచ్చును	గడియారంపై కన్నువేసినప్పుడు	ఆయాసపెట్టినప్పుడు
12.	___ చక్కదిద్దటం తఱుచు అతికష్టం	పొరపాటును	అసత్య ప్రవర్తనుని
13.	తఱుచు ___ లోపించిన వాళ్ళకే, అదంటే చిన్నమాపు	బుద్ధిబలం	కంఠబలం
14.	ప్రత్యర్థి విజయం ___ అయిన మనిషిని తఱుచు మఱింత రెచ్చగొడుతుంది	అసూయాపడును	ఉత్సాహవంతుడు
15.	నవనాగరికపు పడుచు తన్నస్థితిని ___ తరువాత కూడా ఆమెకోసం వెంపరలాడే వ్యసనపరుని చూచి జాలిపడాలి!	పసికట్టిన	గర్హించిన
16.	సాధారణంగా ఆటలోని యుక్తులు తెలియని ప్రత్యర్థిని ___ సులువు	ఉరుకించటం	ఓడించటం
17.	ఎవరికైనా పలుకుబడి హెచ్చినకొద్దీ సమావేశాల విషయంలో ___ తప్పించుకొనటం ఒక్కొక్కప్పుడు కష్టతరమౌతుంది	చిక్కుకొన్నకుండా	పొరపాటుపడకుండ
18.	భారమైన బాధ్యతలు మానవుని తఱుచు ___ వేయును	మూలి ముడుచుకొనునట్లు	చిందులాడునట్లు

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం
ప్రశ్నల నంబర్లు 1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. ఆ సమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగా వ్రాసి పంపవచ్చును.

ముగింపు తేదీలు
2-3-54 తేదీ సా 4 గం లు
మద్రాసులో లోకల్ ఎంట్రీ పెట్టెలలో వేయడానికి
4-3-54 సా. 6 గంటలు
పోస్టులో పంపే ఎంట్రీలకు.

పోస్టులో పంపు ఎంట్రీలు "ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 3, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2" అడ్రెసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు:
ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్ వర్డునగదురశీదులు, లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి

అఫిషియల్ సొల్యూషన్ "ఆంధ్రప్రభ" "దినమణి" లోను, "జనసత్తె" లోను 11-3-54 తేదీ ప్రకటింపబడును. బహుమతుల జాబితా "ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక" లో 7-4-54 తేదీ నాడున్నూ, "జనసత్తె వార పత్రిక" లో 4-4-54 తేదీ నాడున్నూ, "దినమణి కదిర్" లో 11-4-54 నాడున్నూ ప్రకటింపబడును.

నెం. 3

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు శిరోధార్యమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

శ్రీ / శ్రీమతి / మిస్ ....

పేరు / ఇంటిపేరు

చిరునామా ....

నేను దీనితో పోస్టల్ ఆర్డర్లు, మనీ ఆర్డరు రశీదులు, స్క్వేర్‌వర్డు నగదు రశీదులు నెం. .... విలువగలవి జతపరచి పంపుచున్నాను

తాడిపత్రిలో శ్రీ రాఘవ ప్రసూతి భవన శంకుస్థాపన

శ్రీ బి. ఎన్. రెడ్డిగారి అధ్యక్షతను శ్రీ కె. వి. రెడ్డిగారిచే

తాడిపత్రి, ఫిబ్రవరి 20—తాలూకాలో వైద్యానికి కావల్సిన నిమిత్తంగా జరుగుతున్న ఈ రోజులలో కూడా యింత పెద్ద పట్టణంలో ప్రసూతిభవనం లేకపోవడం శోచనీయమని, ప్రసూతి భవనాన్ని రాఘవ నాటకకళా సమితివారు నాటకాలు, విరాళాల మూలంగా డబ్బు పోగు చేసి, నిర్మించడం హర్షించతగ్గ విషయమని, ఈ ప్రసూతి భవనం రాఘవగారి స్మారక చిహ్నంగా వుండగలదని నేటి సాయంత్రం ప్రభుత్వం ఆసుపత్రిలో వాహినీ పిక్చర్స్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ బి. యన్. రెడ్డిగారి అధ్యక్షత క్రింద జరుపబడిన సభలో రాఘవ ప్రసూతి భవనానికి సుప్రసిద్ధ ఫిల్మ్ డైరక్టర్ శ్రీ కె. వి. రెడ్డి బి. ఎస్‌సి. (ఆనర్స్) గారు శంకుస్థాపన చేస్తూ నుడివారు.

శ్రీ బి. యన్. రెడ్డి, శ్రీ కె. వి. రెడ్డిగార్లకు రాఘవ నాటక కళాసమితి అధ్యక్షులు శ్రీ కర్నాటి రంగయ్య శెట్టిగారు పూలమాలలు వేసి, వారిని సదస్యులకు పరిచయం చేశారు. శ్రీ బి. యన్. రెడ్డి, శ్రీ కె. వి. రెడ్డిగార్లకు విడివిడిగా సన్మానపత్రాలు సమితివారు సమర్పించారు. శ్రీ రాఘవ గారిపై "పంచరత్నాలు" చదివారు. కె. వి. రెడ్డిగారికి సమర్పించిన సన్మానపత్రంలో ఫిల్మ్ డైరక్టర్ గా ఆయనకు గల ప్రఖ్యాతిని ప్రశంసించారు.

సన్మాన పత్రానికి అధ్యక్షులు శ్రీ బి. యన్. రెడ్డిగారు సమాధానమిస్తూ, రాఘవ నాటక కళాసమితి వారిని గురించి ముచ్చటించుట కంటె రాఘవ గారిని గురించి తెలియజెయ్యడం ముఖ్యమన్నారు. రాఘవగారు గతించిన తరువాత వారి పేర ఒక కళామందిరాన్ని స్థాపింపదలిచి కొందరు ప్రయత్నించారు కాని, అది ఇంత వరకు సఫలంకాలేదన్నారు. ఆ విషయం తనకు చాలా బాధాకరంగా వున్నదన్నారు. ఈనాడు ఈ గ్రామవాసులు వారి పేర ఒక ప్రసూతి భవనాన్ని నిర్మించడం తనకు ఆనందం కలిగిస్తున్నదని చెప్పారు. శ్రీ రాఘవగారి నటనా కౌశల్యాన్ని గురించి ఉగ్గడించారు. శ్రీ మూలా లక్ష్మీనారాయణస్వామిగారి ప్రోత్సాహంవల్లనే తాను సినిమారంగంలో ప్రవేశించి, వృద్ధికి రాగలిగానన్నారు. తాను యిక్కడికి రావడానికి కృషిచేస్తున్న జిల్లా వాస్తవ్యులన్నారు.

తర్వాత శ్రీ కె. వి. రెడ్డిగారు ఇలా చెప్పారు

"నేను ఈ గ్రామంలో పుట్టి పెరిగి, ఇక్కడ హైస్కూల్ లోనే చదువుకున్నాను. ఈ రోజు ఇందుకు స్నేహితుల ముందర నాకు ఈ గౌరవం జరగడం ఆనందదాయకంగా వుంది. నేను మీకు ఏమి సమాధాన మివ్వవలెనో తోచడంలేదు. ఈ ప్రసూతి భవనంవల్ల ఈ గ్రామం స్త్రీలు మరొక గ్రామానికి పోవలసిన అవసరం వుండదు. ఈనాడు రాఘవ నాటక కళాసమితివారు ఈ ప్రసూతి భవనమునకు పూనుకొని నాటకాల మూలంగా డబ్బు వసూలు చేసి, ప్రజలనుంచి విరాళాలు సేకరించి రాఘవగారి పేర ప్రసూతిభవనం నిర్మించడం హర్షించతగ్గ విషయం.

"ఈ ప్రసూతి భవనంలో జన్మించే ప్రతి శిశువు అందరు ఒక్కొక్కరు రాఘవ అంటి కళావేత్త, కళాపోషకులు కాగలరని ఆశిస్తున్నాను. నేను సినిమారంగంలో ప్రవేశించడానికి తను ప్రోత్సాహమిచ్చిన కీర్తిశేషులైన శ్రీమూలాలక్ష్మీనారాయణ స్వామిగారి ఔదార్యంవల్లనే నేను ముందుకు రాగలిగాను. మీరు నాయందు చేసిన సన్మానం నన్ను గౌరవించినందులకు నా మీ తీవారికి, మీ కందరికి నా ధన్యవాదాలు."

తరువాత అనంతపురంజిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ జి. రామనాథన్ గారు కూడా మాట్లాడారు.

తర్వాత రాఘవ నాటక కళాసమితి అధ్యక్షులు శ్రీ కర్నాటి రంగయ్య శెట్టిగారు మాట్లాడుతూ, తాను నాటకాలు ప్రదర్శించునప్పుడు శ్రీ కె. వి. రెడ్డిగారు, శ్రీ బి. యన్. రెడ్డిగారు నటులను, నటీమణులను పంపి తోడ్పడినారని, ఈ రోజు వారి ఆదరణచే నాటకాలద్వారా, విరాళాలద్వారా డబ్బు ప్రోగుచేసి రాఘవ ప్రసూతి భవనాన్ని నిర్మించడానికి పూనుకున్నామని, తన ఆహ్వానాన్ని అంగీకరించి శ్రీ కె. వి. రెడ్డిగారు, శ్రీ బి. యన్. రెడ్డిగారు వచ్చినందులకు సమితి తరపున, పురప్రజలతరపున కృతజ్ఞతాపూర్వకముగా వందనములు అర్పిస్తున్నామని నుడివారు.

తరువాత శ్రీ కె. వి. రెడ్డిగారు రాఘవ ప్రసూతి భవనమునకు శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుగారి 'జనగణమన' గీతంతో సభ ముగిసింది.

నేటి సాయంత్రం శ్రీ కన్యకాపరమేశ్వరి శ్రీ బి. ఎన్. రెడ్డి, శ్రీ కె. వి. రెడ్డి, మ్యూజిక్ డైరక్టర్ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గార్ల గౌరవార్థం రాఘవనాటకకళాసమితి వారు అల్పాహార విందు చేశారు. విందులో జిల్లా మెడికల్ ఆఫీసర్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు మున్నగు అధికారులు, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు వేతనాలు

అన్ని స్కూళ్లలోను ప్రభుత్వం స్కేల్స్ అమలుపరచాలని సూచన

గుంటూరు, ఫిబ్రవరి 21— నిన్న సాయంత్రం హిందూ కాలేజీ హైస్కూలు భవనంలో శ్రీ పి. వి. ప్రసాదరావుగారి అధ్యక్షతను జరిగిన గుంటూరుజిల్లా టీచర్స్ గిల్డ్ సర్వసభ్య సమావేశంలో సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ నివేదికలోని అంశాలను గురించి చర్చించారు. ఆ సూచనలు చెయ్యడానికి కార్యవర్గానికి అధికారమిచ్చారు.

1954 జనవరి 1 వ తేదీ నుంచి అన్ని మేనేజిమెంట్ల కింద వున్న స్కూళ్లలోని ఉపాధ్యాయులకు విధిగా ప్రభుత్వం స్కేల్స్ ప్రకారం జీతా లివ్వవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు. కరువు భత్యం జీతంలో కలిపి వెయ్యవలసిందిగా అర్థించారు. కేంద్రం వేతన నిర్ణాయక సంఘం సిఫారసులను అమలుపరచేలోగా బి. ఇడి. డిగ్రీ ట్రెయినింగ్ గ్రేడుయివ్వాలని అర్థించారు.

పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయుల పట్ల సానుభూతి తెలియజేశారు.

నూతన సంవత్సరానికి దిగువ పేర్కొన్న సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షులు: శ్రీ యన్. శివరామకృష్ణయ్యగారు. కార్యదర్శి శ్రీ యం. రామచంద్రరావుగారు. సంయుక్త కార్యదర్శి: శ్రీ కె. లక్ష్మీనారాయణగారు. తాలూకా శాఖ ప్రతినిధి చొప్పున తొమ్మిదిమంది ప్రతినిధులు కార్యవర్గానికి ఎన్నుకోబడ్డారు.

తాలూకా ఆసుపత్రులు

పాలీగా రెండు, మూడు చొప్పున ప్రభుత్వం స్వాధీనం చేసుకొనగలదని మంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" కార్యాలయంనుంచి) కర్నూలు, ఫిబ్రవరి 23— ఆంధ్రరాష్ట్రంలోని తాలూకా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రుల నన్నింటిని క్రమక్రమంగా స్వాధీనం చేసుకొనడం ఆంధ్ర ప్రభుత్వవిధానమని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు. ఆర్థిక సంబంధమైన చిక్కుల వల్ల అన్నింటినీ ఒకేసారి స్వాధీనం చేసుకొనడం సాధ్యపడదని ఆయన అన్నారు కూడా.

నేటి మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశంలో శ్రీ జె. యల్లమందారెడ్డిగారి ప్రశ్నకు ఆరోగ్య శాఖా మంత్రి సమాధానం చెబుతూ పాలీనా రెండు మూడు ఆసుపత్రులను మాత్రమే స్వాధీనం చేసుకొనగలరని, ఈ ఏడాదికి తూర్పు గోదావరి జిల్లా రాజోలు లోని ఆసుపత్రిని, చిత్తూరు జిల్లాలోని పుంగనూరు ఆసుపత్రిని స్వాధీనం చేసుకుంటున్నామని చెప్పారు కూడా.

శ్రీ ప్రగడ కోటయ్యగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ గ్రామీణ ప్రాంతాలకు వైద్య సహాయాలు చేయడానికి మొబైల్ మెడికల్ వ్యానులను పంపించాలన్న ఆలోచన కలదన్నారు.

జమీందారులకు నష్ట పరిహారం

జమీందారీల రద్దు చట్టం కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఎస్టేట్లకు పరిహారంగా ఇప్పటికి మూడు కోట్ల రూపాయలను ఆంధ్ర ప్రభుత్వం చెల్లించిందని రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డి గారు చెప్పారు. ఇంకా 6 కోట్ల 19 లక్షల రూపాయలను చెల్లించవలసి వుంటుందని కూడా తెలియజేశారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న వాటిలో 114 పెద్ద ఎస్టేట్లు కలవని, చిన్న ఎస్టేట్లు 3,400 వరకు కలవని, వాటన్నింటిని స్వాధీనం చేసుకొనడం కష్టమని చెప్పారు కూడా.

రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా జమీందారులకు పరిహారం చెల్లింపు వాయిదా వేయకూడదా అని శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు అడిగిన ప్రశ్నకు రివెన్యూ మంత్రి సమాధానం చెబుతూ ఇదివరకే కొంత పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించిందని, క్రమక్రమంగా ఇంకా చెల్లిస్తూ వున్నదని అన్నారు. తగిన పరిహారం చెల్లించకుండా ప్రయివేటు ఆస్తులను స్వాధీనం చేసుకొనడం సాధ్యపడదన్నారు కూడా.

చెరువుల మరమ్మతు

నెల్లూరు జిల్లాలో గండ్లుపడిన 211 చెరువుల మరమ్మతుకు ఇంతవరకు 2 60,000 రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని, సాధ్యమైనంత త్వరగా మరమ్మతులను పూర్తిచేయాలని ప్రభుత్వం కోరుతున్నదని శ్రీ ఎస్. కాశిరెడ్డిగారి ప్రశ్నకు రివెన్యూ మంత్రి సమాధానం చెప్పారు.

దీనిపై శ్రీ జి. సి. కొండయ్యగారు ఏశాఖవారు ఈ మరమ్మతులు చేస్తున్నారో వివరించాలని కోరుతూ, ఆహారోత్పత్తి శాఖవారు ఇదివరలో చేసినమరమ్మతులు ప్రయోజనంలేకుండా పోయినవని ఫిర్యాదు చేయగా రివెన్యూమంత్రి సమాధానం చెబుతూ ఆయా శాఖలవారు ఈ మరమ్మతులు జరిపిస్తారని, వచ్చే వర్షకాలంలోగానే మరమ్మతుల నన్నింటినీ పూర్తి చేయించడానికి అవసరమగు చర్యలన్నింటినీ ప్రభుత్వం తీసుకొనగలదని చెప్పారు కూడా.

నెల్లూరు తాలూకాలోని పున్నూరు లోని చెరువు గర్భాలు 1354 వ ఫసలీ నుంచి అధికారం పొందకుండా సాగు చేయబడుతున్నవని, ఇలా చేస్తున్న వారిలో చాల మందికి ఆ చెరువుల కింద మాగాణి భూములు కూడా కలవని తెలియవచ్చిందని, వారిలా చేయడానికి అధికంగా పెనాలిటీలు విధించబడినవని శ్రీ కె. కృష్ణరావుగారి ప్రశ్నకు రివెన్యూ మంత్రి సమాధానం చెప్పారు. పి. డబ్ల్యు. డి. వారు దీనిని గురించి దర్యాప్తు చేశారని, వారితో ఆలోచించిన పిమ్మట జిల్లా కలెక్టరు ఈ ఆక్రమణదారులను తొలగించి, చెరువుగర్భాలు సరిగా వుండేటట్లు చూడాలని నెల్లూరు తహసీల్దారుకు ఉత్తరువులు జారీ చేశారని కూడా చెప్పారు.

తొమ్మిది సంవత్సరాలుగా అనధికారంగా సాగు చేస్తున్న ఈ భూములను ఆక్రమణ చేశారన్న నిర్ణయానికి ఏ విధంగా వచ్చారని శ్రీ కృష్ణరావుగారు అడిగిన ప్రశ్నకు రివెన్యూమంత్రి సమాధానం చెబుతూ, యింత కాలంలో వాటిని శాశ్వతంగా కౌలుకు ఇవ్వాలేగాని శాశ్వతమైన పట్టాలను, ముఖ్యంగా చెరువు గర్భాల భూములకు యివ్వలేదని అన్నారు. ఇలా పట్టాలు ఇస్తే చెరువుల పరిమాణం తగ్గిపోగలదన్నారు.

ఆ ప్రాంతంలో కొత్తగా సాగు కాల్వలు త్రవ్వినందున ఆ చెరువులను పనికివచ్చేట్టు జరగలేదా అని శ్రీ కృష్ణరావుగారు ప్రశ్నించగా ఈ విషయాన్ని పరిశీలించవలసి వుంటుందని, చెరువులను వాడుకొనడం జరగనప్పుడు మాత్రమే చెరువు గర్భాలను సాగుకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

శ్రీ జె. యల్లమందారెడ్డిగారి ప్రశ్నకు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానం చెబుతూ [illegible] ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనగలదని, కాని, ప్రస్తుతానికి అలాంటి ఆలోచన లేదని అన్నారు.

ఆంధ్ర దేశంలో జపాను వరిసాగు

5,524 ఎకరాలలో

కర్నూలు, ఫిబ్రవరి 23—ఆంధ్ర రాష్ట్రంలోని వివిధజిల్లాలలో మొత్తం 5,524 ఎకరాలలో జపాను పద్ధతిని వరిసాగు జరుగుతున్నదని, దీని ఫలితాలను గురించి ప్రభుత్వానికి ఇంకా వివరాలు తెలియలేదని, తగిన సమాచారాన్ని సేకరిస్తున్నారని వ్యవసాయ మంత్రి శ్రీ సి. తిమ్మారెడ్డి గారు నేడు అసెంబ్లీలో చెప్పారు. జపాను వరిసాగు పద్ధతిని అనుసరించదలచిన వారికి ప్రభుత్వం పూర్తిసహాయాన్ని చేయగలదని అంటూ కింది వివరాలను చెప్పారు. (అంకెలు ఎకరాలలో)

శ్రీకాకుళం 1,797; అనకాపల్లి 126; ఏలూరు 444; కాకినాడ 142; విజయవాడ 358; గుంటూరు 448; నెల్లూరు 1,885; చిత్తూరు 115; కడప 94; అనంతపురం 76; కర్నూలు 39.

ఆంధ్రరాష్ట్రం అధికార భాష

నిర్ణయానికి ఇంకా కేంద్రం సమ్మతి రాలేదట

కర్నూలు, ఫిబ్రవరి 24—ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు అధికార భాషగా వుండాలని ఆదిలో తలంచబడినదని, అయితే దానికి లాంఛనపూర్వకమైన ఆమోదాన్ని (ఫార్మల్ శాంక్షన్) ఇండియా ప్రభుత్వం ఇంకా ఇవ్వనందున తాము ఎలాంటి నిర్ణయానికి రాలేదని చెప్పవలసి వస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

అవసరం కొద్దీ కొందరు ఆంధ్రేతరులను ఆంధ్ర ప్రభుత్వంలోనికి తీసుకొనడం జరిగినదని, వారి చిక్కులనుకూడా ఈ విషయంలో గుర్తించవలసివుంటుందని ముఖ్యమంత్రి సభవారికి చెప్పారు.

దీనిపై శ్రీ మోటూరి హనుమంతరావు (కమ్యూనిస్టు రేపల్లె) గారు మాట్లాడుతూ, హైదరాబాదు ప్రభుత్వం తెలుగును అధికార భాషగా చేసినదని చెబుతూ, "ఆంధ్రేతర ఉద్యోగులకు తెలుగు భాష తెలియదా" అని ప్రశ్నించారు.

దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ ఆంధ్రేతర ఉద్యోగులంతా తెలుగుభాషను నేర్చుకుంటున్నారన్నారు. ఈ విషయంలో తుది నిర్ణయం జరగడానికి ముందు కేంద్రంనుంచి లాంఛన పూర్వకమైన ఆమోదాన్ని పొందవలసి వుంటుందని అన్నారు.

కాకినాడకు నీటి సప్లయి

అసెంబ్లీలో మంత్రి వివరణ

కర్నూలు, ఫిబ్రవరి 23—కాకినాడలో మంచినీటి సప్లయి రిజర్వాయరు నిర్మాణానికిగాను పురపాలక సంఘం వారు కొన్నవంద ఎకరాలలోను కొంతభాగాన్ని కౌలుకు ఇవ్వరాదని పురపాలక సంఘం చేసిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించలేదని స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ సి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ సి. వి. కె. రావుగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దీనిని గురించి స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి కింది వివరాలను తెలియజేశారు కూడా.

రిజర్వాయరు ఏర్పాటుకు స్వాధీనం చేసుకున్న మూడు ఎకరాలలోను 24 ఎకరాలను, రిజర్వాయరు ప్రహారీకిలోపల మొదటి భాగాన్ని వెంటనే జరపడానికిగాను విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కేటాయించారు. ఈ విషయం వెంటనే పరిశీలనలోనికి తీసుకోవాలని ఆయనకు ఆదేశాలు వెళ్ళినవి. అందువల్ల రిజర్వాయరుకు ఉద్దేశించిన భూములలో కొంతభాగాన్ని మాత్రమే, అదికూడా తాత్కాలికంగా అంటే వచ్చే పంటలకాలంవరకు మాత్రమే కౌలుకు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. దీనికి పురపాలక సంఘంవారు చెబుతున్న అభ్యంతరాలు సరిలేవని ప్రభుత్వం తలంచి ఆ విషయాన్ని దానికి తెలియజేసింది. అప్పుడే రిజర్వాయరు ప్రహారీకి మొదటి భాగం పనికి టెండర్లు పిలువబడి ఒక కంట్రాక్టరుకు అప్పగింతి చెప్పారు కూడా. మిగిలిన భాగానికి టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జారీ చేశారు కూడా.

[illegible], ఫిబ్రవరి 15—[illegible] శ్రీ ఉద్ధాల [illegible] ప్రకాశరావు (బి. ఎ. బి. యల్.) గారు ఈ నెల 6 వ తేదీని [illegible] మరణించారు.

"పార్టి నష్టపడినా దేశం బాగుపడాలి"

ఆంధ్ర ప్రజా-సోషలిస్టు మహాసభలో శ్రీ అశోక మెహతా అభిభాషణ

గుంటూరు, ఫిబ్రవరి 22—పార్టీ నష్టపడినా దేశం బాగుపడాలనేదే ప్రజా-సోషలిస్టు పార్టీ లక్ష్యమనీ, సంఘంలో మార్పు తీసుకురావడానికి నిష్ఫలం సాధనం కాదని నిన్న ఇచ్చట ప్రథమ ఆంధ్ర ప్రజా-సోషలిస్టు మహాసభకు అధ్యక్షత వహిస్తూ సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా ఉద్ఘాటించారు.

బర్మాలోవలె ఆంధ్ర ప్రభుత్వం బియ్యం,పొగాకు వ్యాపారాలు స్వయంగా నిర్వహించి ప్రజల అభివృద్ధిని సాధించదగునని కూడా శ్రీ అశోక మెహతా తన ఉపన్యాసంలో సూచించారు.

ఆయన ఇలా ఉపన్యసించారు:

"ఆంధ్రలో సోషలిస్టు ఉద్యమ నిర్మాణకు బాధ్యులైనవారు విషమపరిస్థితిలో మరొక పార్టీలో చేరిపోవడం మూలంగా ఇచ్చట పార్టీ బలహీనపడింది. ఇలా అనేక సార్లు జరగడంవల్ల మనం ఇచ్చట చాలా చిక్కులు ఎదుర్కోవలసి వచ్చింది. అయినా, మన ఉద్యమంలోగల పటుత్వం మూలంగా నాయకులు లేనివారు మోసగించినప్పటికీ ఉద్యమం జీవించివుంది.

"ప్రజా-సోషలిస్టుపార్టీ ఏర్పడినప్పుడు ఆంధ్రలో రాష్ట్రోద్యమం తీవ్రతరంగా వుంది. ఈ సందర్భంలో జాతీయ కార్యవర్గం ప్రత్యేక సానుభూతిని ప్రదర్శించింది, నూతనరాష్ట్రం సుస్థిరత దృష్ట్యా తగుచర్య తీసుకొనే అధికారం శ్రీ ప్రకాశంగారికి యిచ్చింది. కాని, తర్వాత శ్రీ ప్రకాశంగారి వైఖరి నాకు చాలా బాధ కలిగించింది. మనం నమ్ముతున్న నాయకులు ఇతరుల ప్రోత్సాహంతో పార్టీని విడిచిపోతారని కలలో కూడా అనుకోలేదు.

"ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ వైఖరికూడా చాలా బాధాకరమనిపించింది. ఇందువల్ల ఇతర పార్టీలవారిని లొంగదీసుకుని ఎత్తుకు పోవాలనే దుష్ప్రవృత్తి ఒకటి రాజకీయాలలోకి ప్రవేశించింది. రాజకీయ పార్టీలపై విశ్వాసం నశించింది. 'నెహ్రూ'లో కాంగ్రెసు మంత్రివర్గాన్ని పడగొట్టిన కాంగ్రెసువారిని ఓడించాలని పండిట్ నెహ్రూ ప్రచారం చేస్తున్నాడు. కాని తనకు అవసరమైనపుడు ఇతర పార్టీలలో అంతర్గత విద్రోహాలను ప్రేరేపించడానికి కాంగ్రెసు వెనకాడదు.

"ప్రజా-సోషలిస్టు పార్టీని నాశనం చేయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకున్నట్టు కనిపిస్తుంది. అప్పుడు కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలు రెండే రంగంలో వుంటాయి. ప్రజలు గత్యంతరం లేక కాంగ్రెసునే వరిస్తారని వారిభావం కావచ్చు. దేశం ఏమైపోయినా కాంగ్రెసు అయి స్తేచాలునని పండిట్ నెహ్రూ అభిప్రాయం. కాని, పార్టీ నష్టపడినప్పటికీ దేశం బాగుపడాలని ప్రజా-సోషలిస్టుపార్టీ అభిప్రాయం.

"కమ్యూనిస్టులుకూడా మన పతనం కోసం కృషిచేస్తున్నారు. కాని ఆ పార్టీ రష్యా, చైనాల బలంతో బ్రతికివుంది. కమ్యూనిస్టుపార్టీ ఇండియాకు నాయకత్వం వహించడం అసంభవం. ఆ పార్టీ కోరేది విధ్వంసం, మనం కోరేది నిర్మాణం. అధికార వికేంద్రీకరణ జరగాలనీ, సమకారోద్యమం బలపడాలనీ పి. యస్. పి. కోరుతున్నది.

ఇంగ్లండు, స్కాండినేవియన్ దేశాలలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం బలంగా వుంది. రష్యాలో దానిని ధ్వంసం చేశారు. వున్నదానిని ధ్వంసం చేయడమే కమ్యూనిస్టు విధానం. వున్నది చెడకుండా దానిని అభివృద్ధి చేసుకుంటూ పోవడం ప్రజాస్వామిక సోషలిస్టు విధానం.

"హైకోర్టు, రాజధాని సమస్యలపై వాదవివాదాలు నాకు బాధకలిగించాయి వాటివల్ల ప్రజల అన్నవస్త్రాల సమస్యలు పరిష్కారం కావు కాంగ్రెసు ప్రజలను భయపెట్టి తానుబలపడాలని చూస్తున్నది. కమ్యూనిస్టులు విభిన్న దేవతను ఉపాసించేవారు. మనది స్థిరత్వాన్ని, దానితోపాటు మార్పులను కోరేపార్టీ.

"మనలో అభిప్రాయ భేదాలు వుండవచ్చు. అందరూ ఒకేమాదిరిగా ఆలోచించవలసిన పనిలేదు. బండ వాదాలకు మూలమైన నియంతృత్వ ఉద్యమాలలో అటి స్వేచ్ఛకు అవకాశంలేదు. రష్యాలో అమ్మకం పన్ను నూటికి 75 వంతులు విధిస్తారు. నియంతృత్వ దేశం కాబట్టి నడుపుచేయగలుగుతున్నారు.

"1925 నాటి కంటె రష్యాలో ఈ రోజు పెట్టుబడి వనరులు తక్కువగా వున్నాయి. రైతులు నిర్బంధించడం అసాధ్యం కాబట్టి, వ్యవసాయోత్పత్తి కూడా ఏమీ పెరగలేదు. ఇండియాలో ప్రజలు కమ్యూనిస్టులకు ఎప్పుడూ ప్రతికూలంగానే వున్నారు. వారికి కమ్యూనిజం అంటే ఏమిటో తెలియదు. కనుకనే ఆంధ్రలో కొంతవరకు కమ్యూనిస్టులకు వోటు చేశారు. నాజిజం అంటే ఏమిటో తెలియకుండా జర్మన్లు నాజీలకు వోటు చేసి వచ్చే యిక్కడ కూడా జరిగింది.

"ఉత్తర కొరియాను, చైనాను వొదిలి 24.000 మంది యుద్ధఖైదీలు స్వదేశానికి వెళ్ళడానికి నిరాకరించారు. అలా ఎందుకు జరిగింది? స్వదేశానికి వెళ్ళడానికి నిరాకరించవారు ఎవరైనా వుంటారా? [illegible] స్వేచ్ఛగా ఎన్నికలు జరపడానికి ఎందుకు అంగీకరించడంలేదు. [illegible] మనం బలపడాలి. ప్రజలకు మనపై విశ్వాసం కలగాలి.

"ఇప్పుడు కమ్యూనిజంకు ప్రత్యామ్నాయంగా వేరొక సంస్థను నిర్మించాలి. పి. యస్. పి. అలాంటి సంస్థ. కేంద్రీకృత వ్యవస్థ మన దేశానికి లాభం లేదు. కాబట్టి వికేంద్రీకరణ అనుసరించాలి.

"బియ్యం వ్యాపారాన్ని బర్మా ప్రభుత్వం తన చేతిలోకి తీసుకుని సుమారు 18 కోట్ల రూపాయలు గడించి దేశాన్ని అభివృద్ధి చేసుకుంటున్నది. బర్మా ఆంధ్రదేశం కంటె చిన్నది. ఆంధ్ర ప్రభుత్వం కూడా బియ్యం, పొగాకు వ్యాపారం స్వయంగా నిర్వహించి ప్రజల అభివృద్ధిని సాధించలేదా?

"నేడు సంఘంలో ఆర్థికమైన అసమానత్వం, [illegible] అధికంగా వున్నాయి వాటిని నిర్మూలించాలి. [illegible] వాటిని తీవ్రతరం చేయడం తగదు. [illegible] తగ్గించడానికి ప్రజా-సోషలిస్టులు కృషి చేయాలి.

"పోరాటం వున్నప్పుడే పార్టీ బలపడుతుందని మీలో కొందరు భావిస్తున్నారు. ప్రత్యేక సమస్యలపై పోరాటానికి సంసిద్ధులం కావలసిందే. [illegible] ఎదుర్కోవలసి రావచ్చు. కాని, అంతిమంగా పార్టీ బలపడాలంటే ప్రజలు [illegible] కలగాలి. మహాత్మా గాంధి మనకు [illegible] ప్రసాదించారు. ఆయన ఇప్పుడు లేరు. కాని ఆయన సూచన మార్గాన్ని మనం అనుసరిద్దాము."

రాజమండ్రిలో పేదలకు ఇంటి స్థలాలు

రెండు లక్షల గ్రాంటుకు మునిసిపాలిటీ అభ్యర్థన

రాజమండ్రి, ఫిబ్రవరి 15—వరదబాధితులైన పేదప్రజలకు ఉచితంగా స్థలాలు యివ్వడానికి ఒక లక్ష రూపాయలు గ్రాంటుగాను, మరొక లక్ష రూపాయలు పది సంవత్సరాలలో తీర్చే పద్ధతిని అప్పుగాను యివ్వవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఈ నెల 12 వ తేదీన రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. సమావేశానికి చెయిర్మన్ డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో కమిషనర్ శ్రీకృష్ణయ్యచెట్టిగారు ఆంధ్ర ప్రభుత్వం రాజమండ్రి వరదబాధితుల సహాయార్థం యిళ్లనిమిత్తం యాభైవేల రూపాయలు, షాపులు ఏర్పాటు చేయడానికి యాభైవేలు యివ్వడానికి అంగీకరించిందని, అందుకుగాను మునిసిపల్ కౌన్సిల్ తీర్మానంతో ఆ సొమ్ముకు అభ్యర్థనను పంపవలసిందిగా ప్రభుత్వం కోరిందని తెలిపారు. కాగా, యిప్పుడు రాజమండ్రిలో షాపు డిపోలు పెట్టవలసిన అవసరం అంతగా లేదని, వరద బాధితులైన ప్రజలు చాలవరకు ఎక్కడో ఒకచోట నివాస మేర్పరచుకున్నారని అన్నారు.

శ్రీ లంక రాములుగారు, "రాజమండ్రి మునిసిపాలిటీ వరదలవల్ల అధికంగా చాల నష్టపడియున్నది గనుక, వరద బాధితులైన ప్రజలకు సరైన సహాయం చేయడానికి స్తోమత లేదు గనుక పేదలైన బాధితులకు ఉచితంగా కట్టడాలు నిర్మించి యిచ్చుటకు ఒక లక్ష రూపాయలు గ్రాంటుగాను, మరొక లక్ష రూపాయలు అప్పుగాను యివ్వవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని ఈ సభవారు కోరుతున్నారు," అనే తీర్మానాన్ని ప్రతిపాదించారు. కమ్యూనిస్టుపార్టీకి చెందిన కౌన్సిలర్లు శ్రీ జి. యస్. బాలాజీదాసు, శ్రీ యేలూరి సూర్యనారాయణరావుగార్లు తీర్మానంలోని కట్టడాల విషయంలో అభ్యంతరాన్ని తెలియజేస్తూ కట్టడాలవల్ల కొద్దిమంది మాత్రమే ఆ ప్రయోజనాన్ని పొందగలరని, కాగా ఆ డబ్బుతో యిండ్లస్థలాలు మాత్రమే ఉచితంగా ఇవ్వడంవల్ల 2 వేల మంది ప్రజలు ఉపయోగం పొందగలరని అన్నారు. 2 గంటల దీర్ఘచర్చల అనంతరం స్థలాల నిమిత్తం డబ్బు మంజూరు చేయించమని చెయిర్మన్ చే సవరించబడిన తీర్మానం ఆమోదించబడింది.

సభా ప్రారంభంలో రాజమండ్రి 12 వ వార్డునుండి ఉప ఎన్నికలో నెగ్గిన డాక్టర్ కరిటిపాటి రాజారావుగారు ప్రమాణ స్వీకారం చేశారు.

12 వ వార్డులో యిదివరలో మంజూరు అయివున్న సిమెంటు రోడ్డు నిర్మాణం ప్రస్తుతానికి ఆపి, ఇతర ప్లానులు ప్రభుత్వానికి పరిశీలనార్థం పంపిస్తున్నందువల్ల ఆ ప్లానులను ప్రభుత్వం అంగీకరించకపోతే సిమెంటు రోడ్డునే వేయించడానికి తీర్మానించారు. మరికొన్ని తీర్మానాలు ఆమోదించబడిన తరువాత సమావేశం ముగిసింది.

గ్రాట్యుటీ అలవెన్సుకు ఛత్రపురం వనస్పతి కార్మికుల ఆందోళన

ఛత్రపురం, ఫిబ్రవరి 23—స్థానిక శాంతి వనస్పతి ఫ్యాక్టరీ 18 వ తేదీనుంచి మూసివెయ్యబడ్డ ఫలితంగా నిరుద్యోగులైన కార్మికులు నిన్న మధ్యాహ్నంనుంచి ఫ్యాక్టరీవద్ద కూర్చొని తమకు గ్రాట్యుటీ అలవెన్సు యివ్వవలసిందిగా మేనేజిమెంటును కోరుతున్నారు.

కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ యస్. భోగరి కార్మికుల కోర్కెను ఇదివరకు ముందు మేనేజిమెంటుకు తెలియజేశారు. కాని, దానివల్ల ప్రయోజనం కలదలేదట. అందుమీదట గ్రాట్యుటీ అలవెన్సు యిచ్చేవరకు కార్మికులు ఫ్యాక్టరీ ముందు కూర్చోగలరని తెలియజేశారు.

కళల పోషణకు ప్రజల బాధ్యత

విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ గోపాలస్వామిగారి అభిభాషణ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 20—"మన దేశంలో కళలు క్షీణిస్తున్నవి. ఈ దుర్దశ నుంచి కళలను కాపాడాలంటే సహృదయులయిన ప్రజలు పూనుకోవాలి. ప్రభుత్వం వీనికి పూర్తి సహకారమిచ్చి పోషించాలి. అప్పుడే కళలు వర్ధిల్లగలవు" అని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామిగారు నేడు శ్రీ త్యాగరాజ వర్ధంత్యుత్సవాలను ప్రారంభిస్తూ చెప్పారు. కళాప్రపూర్ణ శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుగారు సభకు అధ్యక్షత వహించారు.

తరువాత శ్రీ ద్వారం భావనారాయణగారు త్యాగరాజ జీవిత విశేషాలనుగురించి ఆయన రచనోత్కృష్టతను, గానప్రాశస్త్యాన్ని సభికులకు విన్నవించారు.

శ్రీ వి. లక్ష్మణరావుగారు మాట్లాడుతూ సంగీతాన్ని ప్రజల పరము చేసిన సంస్కర్త త్యాగయ్య అన్నారు. ఆయన ఆనాటిచారిత్రక, సాంఘిక, ఆర్థిక స్థితిగతులలో కవిగా, గాయకుడుగా, తత్వవేత్తగా సంఘంలో ప్రత్యేకులు వెలిగించిన మహనీయుడు అని సంస్మరించారు. త్యాగరాజు సంగీత కళాక్షేత్రంలో, సంఘంలో, మతంలో మార్పులు ఘటించేందుకు చేసిన విమర్శనలను సోదాహరణంగా నిరూపించారు.

సంగీత విద్వాంసులలో ధైర్యాన్ని, ఉత్సాహాన్ని ప్రోత్సహించేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయాల లాంటి విద్యాలయాలు డిగ్రీలను ఏర్పాటు చేసి అలా తర్ఫీదు పొందిన వారికి జీవనోపాధి కలిగించే ప్రయత్నాలు చేయాలని ఆయన సూచించారు. కార్యదర్శి కవిరాయని జోగారావుగారి రిపోర్టుతో సభ ముగిసింది.

బందరుకు శ్రీ మెహర్ బాబా రాక

బందరు, ఫిబ్రవరి 22—శ్రీ మెహర్ బాబా తన కార్యదర్శితో, శ్రీ తాడిపత్రి కుటుంబ శాస్త్రిగారు మున్నగు ప్రముఖులతో కలిసి నేటి ఉదయం విజయవాడ నుంచి కారులో యిక్కడికి వచ్చారు.

శ్రీ మెహర్ బాబా శ్రీ మల్లెల శ్రీరామశాస్త్రిగారి గృహంలో మెహర్ కేంద్రాన్ని ప్రారంభిస్తూ సందేశమిచ్చారు. తరువాత ఆయన స్థానిక సాయీ సమాజాన్ని సందర్శించారు. మధ్యాహ్నం పురమందిరంలో బహిరంగ సభ జరిగింది.

శ్రీ దాలిపర్తి పిచ్చిహరి నాదస్వరం వాయించారు. శ్రీ మెహర్ బాబా సంగీత మహాత్మ్యాన్ని గురించి ముచ్చటించారు. పిమ్మట వైదచింత ప్రభావాన్ని గురించి చెప్పారు. సభకు వేలకొలది స్త్రీలు పురుషులు వచ్చారు.

రేడియో

(ఫిబ్రవరి 26, శుక్రవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ 6.55 స్వాగతం; 7.0 (తె. వా); 7.15 మద్రాసు బి వలె; 7.30 మద్రాసు వలె; 8-0 ఆం. వా; మ॥ 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు—ఇంగ్లీష్, [illegible]—నాటిక; ప్రసం. ప్రారం; 1.0 మద్రాసు బి వలె; 1.30 మద్రాసు ఎ వలె; 1.40 హిం. తె. వా; 2.0 మద్రాసు బి వలె; 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాలమానము: సంవత్సరము-[illegible] ప్రసంగం—[illegible] హిం. వా; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు—దేశభక్తకవులు: [illegible] రావు: ప్రసంగం; నాటకం: వేట కాదు [illegible] డాక్టర్ ప్రసంగం; సా॥ 5.30 [illegible] పెద్దన్న (గా); 6.0 సంగీతశిక్షణ 6 15 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6 20 (వి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం సుభాషితములు; సీనాటిరేవు (స్త్రీలకు) పెళ్ళి విందు ముచ్చటలు [illegible] —చర్చ; పి. అరవింద, జి జానకీబాయ్; ప్రకటనలు, ధరలు, వాతావరణం. 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం—గ్రామాయణం 5—సీరియల్ కథ రచన: 'అపుడు;' 7.30 [illegible] రచన: రావూరి భరద్వాజ 7 45 పశుసంపద: గ్రాసము-ప్రసంగ గోరపాటి వెంకటసుబ్బయ్య; 8.0 కె రంగస్వామి (గా); 8.30 వంకమామిడి వీరరాఘవయ్య (వ); 9.0 (ఆం. వా) 9 15 మద్రాస్ వలె; 9.30 ప్రసార సమాప్తి

మద్రాసు ఎ: 211.3 మీటర్లలో ఉ 6.55 స్వాగతం; 7.0 వాద్యసమ్మేళనం; 7.30 రాజలక్ష్మీ నరసింహం (గా); 8.0 ఆం. వా; మ॥ 1.0 [illegible] వలె 1.30 (వి); 1.40 (హిం. వా) 1 50 (వి); 4.30 (వి); సా॥ 5.30 లక్ష్మీ అప్పారావ్ (గా); 6.0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు వాతావరణం, వాణిజ్య వార్తలు ఆం; 6.15 హెచ్. శంకర భాగవతర్ (గా) 7.0 (స్థా. వి; 7.30 వి); 7.45 మైనాక్ టి. చౌడయ్య (వ), వరని సుబ్రహ్మణ్య పిళ్ళె (మృ); 9.0 (ఆం. వా) 9 15 డాక్టర్ జి. బి. సాండర్స్ ప్రసంగ 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ 7.0 (తె. వా); 7.15 వాతావరణ సూచన, (వి); మ॥ 12.0 కార్మికుల కార్యక్రమం 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 వి; 1 30 (ఆ వా); 1.40 (వి); 1.50 (తె. వా); 2 0 నిలయ విద్వాంసుడు (వ); 2 15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం. 4 0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా॥ 6.15 (వి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె వా), 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7 45 మద్రాస్ ఎ వలె; 9.30 పి. కాంతకుమారి ఎ ఐ ఆర్ వాద్యగోష్ఠి సహా; 9.50 స్థాని, 10 30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ 6.55 (వి); 7.0 (తె. వా), 7 15 టి సత్యలక్ష్మీదేవి (గా); 7.45 ధ 8 0 ఆం. హిం. వా; 8.30 పద్మా గోఖలే (ఖ) మ॥ 12.30 (వి); 1.0 (వి) 1 10 (వి) 1-50 (తె. వా); సా॥ 5 30 ధ 5 45 వై. సత్యనారాయణ్: సితార్ 6 30 (వి); 6.40 స్థానిక ప్రకటనలు 6 45 (గ్రామ

(మిగతా 7 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

సీమ—వచ్చే మాసానికి రైతులకుసూచనలు: ప్రసంగం- పి. కృష్ణమూర్తి (పి); 7.0 (తె. వా); 7.15 గ్రామసీమ—గీతావళి: జి. కృష్ణమూర్తి విశేషాలు, ధరలు; రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 మం ప్రాంతీయులోని మాలికలు: ప్రసంగం- కె. ఎస్. మూర్తి; 8.15 జి. కృష్ణమూర్తి: గీతావళి; 8.30 శాస్త్రీయ సంగీతం; 9.0 ఆం. ఉ. వా; 9.30 వై. సత్యనారాయణ: సితార్; 9.45 పద్మా గోఖలే: ఖ; 10.30 ప్రసార సమాప్తి.



మోడల్ 6714—పూర్తి స్టెయిన్‌లెస్ స్టీల్ కేసు. వాటర్‌ప్రూఫ్ (ప్యూ-రిల్యాక్) అన్‌బ్రేకబుల్ ప్లెక్సీ-గ్లాసు. 16 జ్యూయెల్సు. షాక్ నిరోధకము. వజ్రకాంతి డయల్స్. ఖుల్లా ప్లాస్టిక్ స్ట్రాప్-రు. 220/-
ఇదేరకం—చిన్న సెకండ్స్ హ్యాండ్ కూడా Ref: 6713—రు. 200/-

అదివరకుకంటే నేడు విలువకే ఎక్కువ ప్రాధాన్యము"

ప్రపంచములో ధరలు క్రమముగా పెరుగుచున్నకొద్దీ ఎక్కువ మంది ప్రజలు వారిడబ్బుకు సరియగు విలువగల వస్తువులను కొనుటకు అంతకు పూర్వముకన్నను నేడు ఎక్కువగా ఆరాటపడుచున్నారు.

అయితే గడియారములో విలువ ఏమిటి? ఖచ్చితముగా టైముచూపుట, చెడిపోకుండుట మరియు చూచుటకు ఇంపుగా నుండుటయే. యీ లక్షణములన్నియు టిస్సాలో గలవు ....ఇంతకు మించిన మంచి గడియారములను మీరుచూడరు.

Tissot
అన్ని వేళలకు టిస్సా
SINCE 1853

CH. ABRECHT • D5, CLIVE BUILDINGS, CALCUTTA.
269, HORNBY ROAD, BOMBAY.
BT/..

లాయిడ్సు బ్యాంకు లిమిటెడ్

వందాలుగా ప్రోగుచేయబడిన మూల ధనము
రూ. 73,302,076

చెల్లించబడిన మూల ధనము
రూ. 15,810,252

నిల్వ మూల ధనము
రూ. 16,500,000

లాయిడ్సు బ్యాంకు
మీ వ్యవహారములను చూచుగాక!

లాయిడ్సు బ్యాంకు లిమిటెడ్ 1677 ఇంగ్లాండులో స్థాపితమైనది.
LS/8/54-1958

క్రీడాలోకం

రేపల్లె బాడ్మింటన్ పోటీలు

కడపటి పోటీలలో

బ్రీపీ వరంగల్లు జట్ల విజయం

రేపల్లె ఫిబ్రవరి 21—రేపల్లె స్మారక సంఘంవారిచే ఏర్పాటు చెయ్యబడిన అఖిలభారత బాడ్మింటన్ పోటీలు నిన్న ఫైనల్ ఘట్టానికి వచ్చినందున ఫైనల్స్ సెమీఫైనల్స్‌లో వచ్చినవారు ప్రముఖ ఆటగాండ్రు అవుటవలన ఆట ప్రారంభానికి ముందుగానే ఆటస్థలం అంతా ప్రేక్షకులతో క్రిక్కిరిసిపోయింది. ఫైనల్స్‌లో శ్రీ రాజగోపాల్ భార్గవర్సు (బ్రీపీ) శ్రీ పిచ్చయ్య పార్ట్‌నర్సు (వరంగల్లు) పోటీ చేయగా మొదటిజట్టు 3-0 గేములతో గెలుపొందింది. ఈ ఉభయపక్షాల ఆటగాండ్రలోను ప్రతిబంతి నీయటలోను ప్రత్యేకతే కనుపడినది. వీరి ఆటలో గల ప్రత్యేకతను ప్రేక్షకులు అమితానందమును పొంది యెవరు గెలిచేది ముందే నిర్ణయించుకొనలేకపోయినారు. చివరకు శ్రీ రాజగోపాల్ పార్ట్‌నర్స్, వరుసగా మూడు గేములు గెలుచుకొని విజయలక్ష్మిని చేపట్టినారు. స్కోరు 29-28, 29-26, 29-23 పాయింట్లు. శ్రీ రాజగోపాల్ పార్ట్‌నర్స్ విన్నర్సుగాను, శ్రీ పిచ్చయ్య పార్ట్‌నర్స్ రన్నర్సుగాను వచ్చినారు.

డబుల్స్ ఫైనల్సులో కూడా వచ్చిన శ్రీ రాజగోపాల్ పార్ట్‌నర్, శ్రీ పిచ్చయ్య పార్ట్‌నర్స్‌లో శ్రీ పిచ్చయ్య పార్ట్‌నర్ తమ అత్యద్భుతమైన సామర్థ్యాన్ని ప్రదర్శించి విన్నర్సుగా వచ్చినారు. శ్రీ రాజగోపాల్ పార్ట్‌నర్ రన్నర్సుగా వచ్చినారు. సాయంత్రం విజేతలను సన్మానించుటకు ఆటస్థలంలో జరిగిన సభకు శ్రీ నారాయణరావు బాబుగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి నివేదికను శ్రీ ప్రభల సీతారామశాస్త్రిగారు చదివిన మీదట అధ్యక్షులు విజేతల శక్తి సామర్థ్యాలను ప్రశంసించారు.

డాక్టర్ వాడేర్ప కృష్ణారావుగారు బహుమతులు పంచిపెట్టారు. సింగిల్స్‌లో విన్నర్సుగా వచ్చిన శ్రీ రాజగోపాల్ పార్ట్‌నర్సుకు సువర్ణాంగుళీకములును, రన్నర్సుగా వచ్చిన శ్రీ పిచ్చయ్య పార్ట్‌నర్‌కు సువర్ణ పతకములునిచ్చి సన్మానించారు.

డబుల్స్‌లో విన్నర్సుగా వచ్చిన శ్రీ పిచ్చయ్య పార్ట్‌నర్‌కు సువర్ణాంగుళీకములును, రన్నర్సుగా వచ్చిన శ్రీ రాజగోపాల్ పార్ట్‌నర్స్‌కు సువర్ణ పతకములు ఇచ్చారు.

ప్రిలిమినరీ రౌండ్సులో విన్నర్సుగా వచ్చిన శేఖర్ టీము (రేపల్లె) రన్నర్సుగా వచ్చిన చిన్నా మెమోరియల్ టీము (బందరు) వారికి రజితపాత్రలు బహూకరించారు. శ్రీ పి. సీతారామశాస్త్రిగారు వందన సమర్పణం గావించినమీదట కరతాళ ధ్వనులతో కార్యక్రమం పూర్తిగావింపబడినది. (మ. వి)

నిడదవోలు బాడ్మింటన్ టోర్నమెంటు

నిడదవోలు, ఫిబ్రవరి 22—నిడదవోలు అభ్యుదయ సమితి వారిచే నిర్వహించబడిన పశ్చిమ గోదావరి జిల్లా బాడ్మింటను పోటీల ఫైనల్సులో అత్తిలి జట్టువారు విజయం పొందారు. విజయంపొందిన టీము వారికి ఒక రజిత కోలింగుకప్పున్నూ, టీములోనివారి కందరికీ ఒక్కొక్క రజితపాత్ర ఇవ్వబడినవి. ఫైనల్సులో ఓడిపోయిన నిడదవోలు జట్టు వారికి కూడా రజితపాత్రలు ఇవ్వబడినవి. ఆటలలో బాగా ఆడిన మామిడూరు జట్టువారిలో ఒకరికి ప్రత్యేకబహుమానంగా ఒక రజితపాత్రను యిచ్చారు. డాక్టర్ బి. వి. ఎల్. ఎక్. రాజుగారు బాడ్మింటను పోటీలలో ఇవ్వటానికిగాను ఒక రజితపాత్రను అభ్యుదయ సమితికి బహూకరించారు.

అమెరికా లాన్ టెన్నిస్ పోటీలు

స్వీడిష్ ఆటగానికి చాంపియన్ షిప్

న్యూయార్క్, ఫిబ్రవరి 23—స్వీడిష్ డేవిస్ కప్పు ఆటగాడు స్వెన్ డేవిడ్ సన్ నేడు యిక్కడ అమెరికా ఇన్ డోర్ లాన్ టెన్నిస్ సింగిల్స్ చాంపియన్‌షిప్ సాధించాడు. నేడు జరిగిన కడపటి పోటీలో ఈయన డెన్మార్క్ ఆటగాడు కర్ట్ నెల్సన్‌ను 3-6, 6-1, 6-1, 6-4 గేములతో ఓడించాడు.

అమెరికన్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ పోటీవరకు విదేశీ ఆటగాండ్రు రాగలగడము 1937 తర్వాత ఇదే ప్రథమం.

కృష్ణన్‌కు ఇఫ్తికర్ సలహా

సింగపూర్, ఫిబ్రవరి 23—సింహళం జాతీయ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనడానికి కొలంబోలో వెళుతూ నేడు యిక్కడ కొద్దిసేపు విశ్రమించిన పాకిస్థాన్ టెన్నిస్ ఆటగాడు ఇఫ్తికర్ అహమ్మద్ ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ ఇండియా గొప్ప ఛాంపియన్ శ్రీ ఆర్. కృష్ణన్‌కు గొప్ప భవిష్యత్తు వున్నదన్నాడు. కృష్ణన్ వ్యాక్ హాండ్ స్ట్రోక్స్ అత్యంత ప్రశంస

(మిగతా 6 వ కాలంలో)

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

ప్రపంచ వ్యవహారాలలో ఇండియా ప్రాధాన్యం

పార్లమెంటు సభ్యుల సమావేశంలో కెనడా ప్రధాని మిస్టర్ లారెంట్ జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

ప్రపంచ శాంతి సంరక్షణ విషయంలో ఇండియా తన పాత్రను తానునిర్వహిస్తూ, ఏ కూటానికీ చెందకుండా వుండిపోదానికే నిశ్చయించుకుంటే అందుకు మా అభ్యంతరం మేమీ లేదు" అని నేడు కెనడా ప్రధాని మిస్టర్ సెంట్ లారెంట్ ఇండియా పార్లమెంటు సభ్యులకు ఉపన్యసిస్తూ పేర్కొన్నారు.

మిత్రరాజ్యసమితి ప్రణాళిక ప్రకారం ప్రపంచానికి సాముదాయిక భద్రత ను సమకూర్చే శక్తి సమితికి వున్నదా అనే అనుమానాన్ని ప్రకటిస్తూ, సాముదాయిక రక్షణ ఏర్పాటు లేకుండా ప్రపంచశాంతి నెలకొల్పబడడం కష్టమని తాను నమ్ముతున్నానని ఆయన ప్రకటించాడు.

అంతర్జాతీయ రంగంలో ఇండియా నిర్వహిస్తున్న పాత్రపట్ల కెనడా ప్రజలు కృతజ్ఞత కలిగివున్నారని ఆయన అన్నాడు.

తమ దేశీయ సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నప్పటికీ కూడా అంతర్జాతీయ వ్యవహారపట్ల నెహ్రూ ఇతర భారతీయ నాయకులు శ్రద్ధ మాపడం అభినందనీయమని, ప్రపంచ సమస్యల పరిష్కారానికి ఈ విధంగా భారతీయ నాయకులు ఎంతో తోడ్పడుతున్నారని, తమ ఉన్నత గుణాలలో అత్యధిక శక్తిగలవారిని అంతర్జాతీయ రంగానికి ప్రత్యేకించ గలుగుతున్నారని ఆయన ప్రశంసించాడు.

చాల ఆసియా దేశాలు తమ సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించుకోడానికి చేస్తున్న కృషిని కెనడా ప్రజలు సానుభూతితో గమనిస్తున్నారని మిస్టర్ లారెంట్ అన్నాడు. ముఖ్యంగా ప్రజల స్వచ్ఛంద కృషి ద్వారా దేశ వాస్తవిక సౌభాగ్యాన్ని పెంచడానికి ఇండియా చేస్తున్న ప్రయత్నాలను కెనడా హర్షిస్తున్నదన్నాడు. ఇండియా కృషి తమను ఆకర్షిస్తున్నదన్నారు.

మిత్రరాజ్య సమితి సేవలోను, కొరియా శాంతి సాధన విషయంలోను ఎంతో కృషి చేసిన శ్రీయుత బి. ఎన్. రావుకు ఆయన జోహార్లు అర్పించాడు. శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, శ్రీ కృష్ణమీనన్‌ల సేవలను ప్రశంసించాడు. కొరియాలో భారతీయ రక్షకసైన్యం, జనరల్ తిమ్మయ్య చేసిన కృషి కూడ అపూర్వమని ఆయన ప్రశంసించాడు. "కష్టసాధ్యమైన మెప్పులేని ఈ ఘన కార్యానికి పూనుకొన్నందుకు, దాన్ని ఆయ్యపదంగా చివరకంటా సాధించి నందుకు ఇండియాకు మేమంతా రుణపడివున్నాం" అని ఆయన ప్రకటించాడు.

కొరియా సమస్య విషయంలో అనేక రాజ్యాలు అనేక దృక్పథాలను ప్రదర్శించినప్పటికీ, మిత్రరాజ్య సమితి సభ్యులు, ముఖ్యంగా ఇండియా ఈ విషయంలో పూనుకోవడంవల్లనే ఈ సమస్య ఒకదారికి వచ్చిందని ఆయన అన్నాడు. ఇది భవిష్యత్కార్యక్రమాలకు మార్గదర్శకం కాగలదన్నాడు.

"కొరియా మిత్రరాజ్య సమితి వుద్దేశం దురాక్రమణను అరికట్టడమే. ఈ గాంధేయ దృక్పథాన్ని మరోసారి నేను ఉద్ఘాటించదలచాను. అంతేగాని కొందరు ప్రచారం చేసినట్టుగా ఆ దేశంలో బలవంతంగా సమైక్యాన్ని సాధించడం గాని, కమ్యూనిజం మీదనో, మరే "యిజం" మీదనో పవిత్ర యుద్ధాన్ని సాగించడం గాని సమితివుద్దేశం కానే కాదు" అని ఆయన పేర్కొన్నాడు. కొరియాను శాంతియుత ప్రజాస్వామిక పద్ధతులద్వారా సమైక్యం చెయ్యాలన్న రాజకీయ విధానానికి, ఈ మిలిటరీ చర్యలకు సంబంధం లేదన్నాడు.

కొన్ని ప్రపంచ సమస్యల విషయంలో ఇండియా దృక్పథానికి, కెనడా దృక్పథానికి కొంచెం భేదం వున్నప్పటికీ, మొత్తం మీద ప్రపంచ సమస్యల పరిష్కారానికి వాస్తవ పంథాలను కనుక్కునే కృషిలో ఉభయ దేశాలు మంచి సహచరులని ఆయన పేర్కొన్నాడు.

అంతర్జాతీయ భద్రతను పెంపొందించగలననే విధానాల విషయంలో నే మన ఉభయదేశాల దృక్పథాలలోను భేదం కనిపిస్తున్నదన్నాడు.

అమెరికా సామ్రాజ్యవాదాన్ని ... [illegible]

దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలు ... కెనడా వలెనే ప్రజాస్వామిక కార్యక్రమం ద్వారా, స్వతంత్ర దేశాలుగా అభివృద్ధి చెందడం కెనడా ప్రజలకు ఉత్సాహం కలిగించిందని ఆయన అన్నాడు. కెనడా ప్రజలు ... ఇండియా ప్రజలను ...

"గాంధీజీ నాయకత్వం క్రింద మీరు సాధించిన స్వాతంత్ర్య ... గాంధీజీ ... ఈ దేశం ... ప్రపంచం అంతా, ముఖ్యంగా ఆసియా అంతా ... శ్రీ నెహ్రూ ... [illegible]

కెనడాకు ... అంటూ, ఆసియా దేశాలతో పశ్చిమదేశాలు ...

ఆచార్య భావేపై హత్యాయత్నం?

వార్త అసత్యమని బీహార్ ప్రభుత్వ ప్రకటన

పాట్నా, ఫిబ్రవరి 22—గయ జిల్లాలోని గోహ గ్రామంలో ఫిబ్రవరి 16 వ తేదీన ఆచార్య వినోబా భావేను హత్యచేయడానికి ప్రయత్నం జరిగిందని పాట్నాలోని కొన్ని పత్రికలు ప్రచురించినవార్త కేవలం అభూత కల్పనయని బీహార్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

జిల్లామేజిస్ట్రేటు విచారణ జరుపగా ఆ గ్రామంలో ఒక సాధువు వచ్చి వినోబాజీ కాళ్ళమీద పడ్డానికి అనుమతి కోరినాడని, అందుకు ఆయన నవ్వకోగా, అతను స్త్రీలు చేరివున్న గదిలో దూర్చగా గోలచేసినాడని, దానిలో అయినవారికి గాయాలు తగిలినవని, వెంటనే ఆ సాధువు అరెస్టు గావించబడినాడని తేలిందనికూడా ప్రకటనలో వివరించబడింది.

నౌకా నిర్మాణ కేంద్రం అభివృద్ధి

లక్ష 80 వేల ఖర్చుతో స్కీము ఆమోదం

వాల్తేరు, ఫిబ్రవరి 24—విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్ యార్డు అభివృద్ధికై యూనియన్ ప్రభుత్వం లక్ష 80 వేల రూపాయల ఖర్చు అంచనా గల ఒక స్కీమును ఆమోదించింది.

ఈ స్కీము అమలు జరిగినట్లయితే నౌకానిర్మాణ కేంద్రంలో అదనపు గోడౌను, పాతికర్మాగారం, ఒక స్టోర్ భవనం, మరిరెండు "షిప్ వేస్" ఏర్పాటు చేయబడతాయి. నౌకా నిర్మాణంలో ఖర్చు తగ్గించే సాంకేతిక విధానాలు కూడా అమలుజరుగుతాయి. ఇందుకు సంబంధించిన పని కూడా అప్పుడే ప్రారంభించారు.

గోవాలో సాయుధ బలాల హెచ్చింపు: ఢిల్లీ నిరసన తెలుపగలదట

("ఆంధ్రపత్రిక" ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

గోవాలోని సాయుధబలాలు యిటీవల పటిష్టం చెయ్యబడినందుకు పోర్చుగీస్ ప్రభుత్వానికి నిరసన తెలిపే విషయాన్ని ఇండియా ప్రభుత్వం పరిశీలించగలదని ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో పేర్కొన్నారు.

ఇండియాలోని పోర్చుగీస్ ప్రాంతాలలోని సాయుధబలాలు యిటీవల హెచ్చింపబడినాయా అని, నగిహవేలి ప్రాంతాలలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రభుత్వం తగు చర్య తీసికొన్నదా అని మౌలానా ఎమ్. ఫరూకీ (కాంగ్రెస్) అడిగిన ప్రశ్నపై జరిగిన చర్చలో జోక్యం కల్పించుకొని పండిట్ నెహ్రూ పై విధంగా సమాధానం చెప్పారు.

గోవాలోని తమ సాయుధబలాలను, ఆయుధ సామగ్రిని పోర్చుగీస్ అధికారులు యిటీవల ఎక్కువ చేసికొంటున్నమాట నిజమేనని విదేశాంగ శాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ. కె. చందా పేర్కొన్నారు.

నగిహవేలి ప్రాంతాలలోని శాంతిభద్రతలకు భంగం కలిగితే తన్నివారణకు అవసరమైన చర్యలన్నిటినీ ప్రభుత్వం గైకొనగలదనికూడా ఆయన అన్నారు.

లాఠీచార్జీలను గురించి, ప్రదర్శకులపై పోలీసులు టపాకాయలు విసురుతున్న విషయంగురించి గడచిన రెండురోజులుగా పత్రికలలో ప్రకటించబడుతున్న వార్తలను ప్రభుత్వం గమనించిందా అనే ప్రశ్నకు, తాను అట్టి వార్తలను కొన్నిటిని చూచానని పండిట్ నెహ్రూ బదులు చెప్పారు.

మౌలానా ఫరూకీ అడిగిన మరొక ప్రశ్నకు శ్రీ ఎ. కె. చందా బదులు చెబుతూ, కొన్ని ఇతర గతులకు చెందిన వ్యక్తుల వద్దనుంచి భవనాలు, బస్సులు మున్నగు వాటిని స్వాధీనం చేసికొడానికి గోవాలో మిలిటరీ అధికారులకు అధికారమివ్వబడిందని అన్నారు.

డామన్‌వంటి పోర్చుగీస్ ప్రాంతాలకు పోర్చుగీస్ అధికారులు వెళ్లాలంటే ఇండియన్ ప్రాంతంనుంచే వెళ్లాలి కనక ఇండియా ప్రభుత్వం వారిని ఏల నిరోధించకూడదని శ్రీ సుందరయ్య గారు ప్రశ్నించారు.

సామాన్యంగా ప్రతి విషయం గురించి కూడా ఆయా సందర్భాలనుబట్టి పరిశీలిస్తున్నామని, అవసరమని తోచిన సందర్భాలలో అట్టి అనుమతి యివ్వడానికి నిరాకరించామని పండిట్ నెహ్రూ చెప్పారు.

తిరిగి శ్రీ సుందరయ్య గారు కింది విధంగా ప్రశ్నించారు:

"పోర్చుగీస్ ప్రభుత్వం గైకొంటున్న భారత ప్రతికూల చర్యలమూలంగా, అన్నివైపుల ఇండియన్ ప్రాంతంచే పరివేష్టితమై వున్న డామన్‌కు పోర్చుగీస్ అధికారులు వెళ్ళడానికి వీలులేకుండా మనం ఏల నిరోధించకూడదు?"

ఇది ఒక చర్యను తీసుకోవలసిందిగా సూచించినట్లు వున్నదని అధ్యక్షులు ఈ ప్రశ్నకు అనుమతి యివ్వలేదు.

మరొక ప్రశ్నకు సమాధానంగా పార్లమెంటరీ కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమీనన్ యిలా పేర్కొన్నది:—

"డయ్యూ, డమన్ గోవా, గోవాలలోని ప్రజలకు ఒక ప్రశ్నావళి యివ్వబడిందని ఇండియా ప్రభుత్వానికి వర్తమానం చేరింది. అక్కడి ప్రజలు తమ పేరు, విలాసం, కులం, వృత్తి మున్నగు వివరాలను అందజేసి కింది రెండు ప్రశ్నలకు సమాధానమివ్వాలని కోరబడిందట.

(1) పోర్చుగీస్ పాలన కింద మీరు సుఖంగా వున్నారా, లేదా? (2) మీ అవసరాలను ప్రభుత్వం తీరుస్తున్నదా, లేదా? హాయిగా బతకడానికి ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నదా, లేదా?

"డయ్యూ గవర్నర్ ఏర్పాటు చేసిన సభలలో ప్రజలు ఈ ప్రశ్నావళికి సమాధానాలు వ్రాసి యివ్వాలట. వాటిని స్వీకరించి, గోవాలోని అధికారులకు పంపిస్తున్నారట.

"ప్రజాభిప్రాయం తెలిసికొనే యీ పద్ధతిని అవలంబించబడుతున్న యిటువంటి విపరీతమైన ప్రజాస్వామిక పద్ధతులను గురించి ఇండియా ప్రభుత్వం యోచించదలచుకోలేదు."

పార్లమెంటరీ ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ, ఇండియాకు అనుకూలురైన వారిని పోర్చుగీస్ ప్రభుత్వం పీడిస్తున్న విషయం తమకు తెలుసునని పేర్కొన్నది.

పోర్చుగల్‌కు భారతీయ వైద్యుని కొనిపోయినందుకు నిరసన

రాజకీయ నేరాలకుగాను 28 సంవత్సరాల శిక్ష విధింపబడి, 1946 నుంచి డిటెన్షన్‌లో వున్న దత్తాత్రేయ దేశపాండే అనే భారతీయ వైద్యుని రహస్యంగా పోర్చుగల్‌కు చేరవేసినందుకు పోర్చుగీస్ ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం తీవ్ర నిరసన తెలుపుతున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

కాంగ్రెస్ శాసనసభ్యుల కృషి

రికార్డులు తయారు చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 23—

కాంగ్రెస్ శాసనసభ్యుల కృషిని ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని, వచ్చే ఎన్నికలలో వీరి అభ్యర్థిత్వ పరిశీలనకు అవి తోడ్పడతాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బల్వంత్ రాయ్ మెహతా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలను కోరుతూ సర్క్యులర్ పంపాడని తెలుస్తున్నది.

ఈలాటి రికార్డు తయారు చేస్తున్నట్లు సభ్యులు తెలుసుకోవాలని కూడా ఆ సర్క్యులర్‌లో తెలుపబడిందట.

రాష్ట్ర, కేంద్ర శాసనసభ్యులు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆసక్తి చూపడం లేదని, తమ నియోజకవర్గాలతో తగిన సంబంధం పెట్టుకోడం లేదని అప్పుడప్పుడు తమకు ఫిర్యాదులు వచ్చాయని శ్రీ మెహతా తన సర్క్యులర్‌లో తెలిపాడు. కాంగ్రెస్ సిద్ధాంతాలను, కార్యక్రమాన్ని తను రీతిని గుర్తించకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వాల కృషిని సరిగా తెలుసుకొనకపోవడంవల్ల కాంగ్రెస్ పరిపాలనపైన, కాంగ్రెస్ సంస్థపైన తీవ్రమైన, అహేతుకమైన ఆరోపణలు చేయడానికి అవకాశం కలుగుతున్నదని భావించబడుతున్నదని ఆయన తెలిపాడు.

కాంగ్రెస్ శాసనసభ్యులు తమ నియోజకవర్గాల ప్రజలతో సన్నిహితత్వం పెట్టుకోడానికి, కాంగ్రెస్ సంఘాల ద్వారా పనిచేయడానికి మంచి సూత్ర ప్రణాళిక సర్క్యులర్‌లో పొందుపరచబడింది.

'స్కూల్ ఆఫ్ ఆర్ట్స్'లో చిత్రకళా ప్రదర్శనం

మద్రాసు, ఫిబ్రవరి 24—మద్రాసులోని ప్రభుత్వ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌లో విద్యార్థుల ... చిత్రాలు, శిల్పాలు ... ప్రదర్శనం ఫిబ్రవరి 27 వ తేదీన సాయంత్రం ... గంటలకు గవర్నర్ ఎ. జె. జాన్ ప్రారంభోత్సవం చేస్తారు.

పార్టు 'సి' రాష్ట్రాల సవరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—పార్టు "సి" రాష్ట్రాల చట్టంలో గల కొన్ని లోపాలను సవరించే నిమిత్తం ప్రవేశపెట్టబడ్డ సవరణ బిల్లును ప్రజాప్రతినిధుల సభ నేడు ఆమోదించింది.

తొలి ప్రతిపాదనపై పరిశీలన కిందటి సమావేశంలోనే పూర్తి అయింది. తక్కిన రెండు ప్రతిపాదనలు ఎక్కువ చర్చ లేకుండానే ఆమోదించబడినాయి.

నిర్వాసితుల క్లెయిముల బిల్లుకు ఆమోదం

అనంతరం మూడు గంటల సేపు చర్చ జరిపిన పిమ్మట నిర్వాసితుల (క్లెయిముల) సప్లిమెంటరీ బిల్లును సభ ఆమోదించింది.

బొంబాయి ప్రభుత్వానికి కర్ణాటక శాసనసభ్యుల విజ్ఞాపన

బొంబాయి, ఫిబ్రవరి 23—బొంబాయి రాష్ట్ర శాసనసభలోని కర్ణాటక సభ్యులు నేడిక్కడ సమావేశమై, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కొన్ని అంశాలను చేర్చాలని బొంబాయి ప్రభుత్వానికి విజ్ఞాపించారు.

హుబ్లి—కార్వార్‌ల మధ్య రైలుమార్గాన్ని నిర్మించాలని, హుబ్లిలో విమానాశ్రయాన్ని నిర్మించాలని కూడా విజ్ఞాపనలో తెలియజేశారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 24—

అమ్మకం వస్తు	రూ.	అ.	పై.
సవరం విల్లనధర	58	6	0
స్టాండర్డ్ బంగారం	88	10	0
మూసా బంగారం	87	4	0
వెండి వందతులాలు	167	0	0
వెండి తులం 1.3	1	11	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు,	155	153-8-0
వేరుసెనగనూనె బజారు రేటు—		
3% ఎక్.ఎక్.ఎ.	308	309-0-0

కొబ్బరినూనె ఆరింగులో 37½ పౌనులు

రాజా (బ్రాండ్	33-0-9
అశోక్ బ్రాండ్	33-?-9
ఎవరెస్టు బ్రాండ్	33-8-9
ఆముదం 500 తిరుపత్తూరు	240-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల, డబ్బాలో సహా	21-0-9
పంచదార (2 అంధర్)	
(బ్రిటిష్ రీఫైన్డ్) షుగర్	66-0-9
జర్మనీ బీట్ షుగర్ (223 పౌనుల బస్తా)	65-0-9

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్, ఫిబ్రవరి 23—

నేటి ఓపెనింగ్	—	34.41
నేటి క్లోజింగ్	—	34.44

1954 ఫిబ్రవరి 25, గురువారం
విజయనామ సంవత్సర మాఘ బహుళ సప్తమి
సప్తమి ప॥ 11-53 గంటలవరకు
అనూరాధ పూర్తిగా
వర్జ్యం: ప॥ 9-7 నుంచి 10-51 గం॥కు

(1 కాలం తరువాయి)

సియమని, అయితే, పర్సీను ఇంకా గట్టిపడుకోవాలని అన్నారు. మరి రెండేండ్లలో కృష్ణన్ ప్రపంచ అగ్ర ఆటగాండ్లలో ఒకడు కాగలడన్నారు.

శ్రీకాకుళంలో క్రికెట్ పోటీలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19—గత ఆదివారం నాడు యిక్కడ అసంఖ్యాకజనాన్ని ఆకర్షించినది క్రికెట్ ఆటపోటీ.

స్థానిక టీముకి, విశాఖపట్టణం షైనింగ్ స్టార్ ఎలెవెన్‌కి ఈ పోటీ జరిగింది. ప్రారంభం నుంచి తుదివరకు ప్రేక్షక జనంలో ఉత్సాహం, ఉత్తేజం వెల్లివిరిసినవి.

షైనింగ్ స్టార్ 79 పరుగులు - స్థానిక టీము 66 పరుగులు చేసినవి.

షైనింగ్ స్టార్ బౌలర్స్ వి. ఎం. ఎస్. దత్తు, డి. టి. రావు 19 పరుగులకు 5, 11 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టారు.

స్థానికటీమ్ బౌలరు వి. యస్. పంతులు 27 పరుగులకు ఐదు వికెట్లు పడగొట్టారు. (బి. వి.)

ఇతర వార్తలు

న్యూఢిల్లీలో జరిగిన అంతర్ రైల్వే హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో మంగళవారం నాడు కడపటి ఆటలో సెంట్రల్ రైల్వే వెస్టరన్ రైల్వేను ఒకేఒకగోలుతో ఓడించింది. ఆట అసలు కాలంలో ఎటూ ఒక్క గోలు కానందున ఆట కాలం పొడిగించగా అప్పుడు ఆ ఒక్క గోలూ చేయబడింది.

బదరీయాత్ర - కాశ్మీర్ యాత్ర ఉత్తరదేశయాత్ర

66 రోజుల ప్రయాణమునకు గానూ, ఏ స్పెషల్ కోచ్‌లు ... ముందుగనే ... స్పెషల్‌లో ప్రయాణము చేయ ప్రార్థన.



టూరిస్టు కేరేజి నెంబరు పి. హెచ్. 1308

బ్రహ్మాండమైన ఏర్పాట్లతో, హరికథా పురాణ కాలక్షేపములతో

స్పెషల్ టూరిస్టు కేరేజీలలో

లక్ష్మీయాత్రా స్పెషల్‌వారి 6 వ వుత్తర దేశయాత్ర

14-4-1954

తేదియందు శుభ ముహూర్తమున రాజమండ్రి నుండి బయలు దేరును.

60 క్షేత్రములు 66 రోజులు ప్రయాణం 5000 మైళ్ళు భూప్రదక్షిణం

ఉత్తరదేశయాత్రకు

రైలు టిక్కట్టు, భోజనము, టి, కాఫీలతో సహా రు. 300-0-0 లు

బదరీయాత్రకు బస్సు, భోజనమునకు రు. 150-0-0 లు అదనము

కాశ్మీర్‌యాత్రకు బస్సు, భోజనమునకు రు. 150-0-0 లు అదనము

గమనిక:— మాది (యాత్రికులకు గాను ప్రత్యేకించబడిన) స్పెషల్ టూరిస్టు కేరేజి గనుక, బండి నడుచుచున్నను పెట్టెలోనే వంట, భోజనము, టీ, కాఫీ రెండు పూటలు తప్పక ఏర్పాటు చేయబడును. ఇది మామూలు యాత్రాస్థానము పెట్టెకాదు. మేము తక్కువ యాత్రికులను తీసుకు వెళ్ళెదము. గాబట్టి మీకు ఎక్కువ సదుపాయములు యివ్వగలము. ప్రస్తుత స్థానములో ప్రయాణము చేసినను యింత సదుపాయము, హాయి మీకు దొరకదు. 56 గురు యాత్రికులు మాత్రమే తీసుకు వెళ్ళెదము గాన, త్వరపడి యాత్రికుని 1 కి రు. 50-0-0 చొప్పున యీ దిగువ యడ్రసుకు అడ్వాన్సులు పంపి కావలసిన సీట్లు రిజర్వు చేసుకొనవలెను.

ఉంది: లక్ష్మీప్రెస్, రాజమండ్రి.	పూర్తి వివరములకు వ్రాయండి. మేనేజరు, లక్ష్మీప్రెస్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి.

మార్కెట్టులో మంచి సామర్థ్యము, నమ్మకము కలిగినది
వివరాలకు వ్రాయండి:

పి. ఎస్. జి. ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్, పీలమేడు పి. ఓ. - కోయంబత్తూరు

గార్డెన్ వుడ్‌రాఫ్ అండ్ కో., (మద్రాసు) లిమిటెడ్
1/21, నార్త్ బీచ్ రోడ్డు, జి. టి. మద్రాసు
చెంగల్పట్టు, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా, నెల్లూరు, విశాఖపట్టణం జిల్లాలకు పి ఎస్ జి ప్రొడక్టులకు డిస్ట్రిబ్యూటర్లు.

ఒక తప్పు పంపిన పోటీదార్లచే రు. 23,000 గెలుపు

నం. 2 ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు

నం. 2 ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ వర్డులో ఆల్ కరెక్టు ఎంట్రీ ఒక్కటి గూడ రాలేదు. అందువల్ల, ఒక తప్పుతో ఎంట్రీలు పంపిన యిద్దరు పోటీదార్లు మొదటి బహుమతి రు 23,000 చెరి సమానంగా గెలుచుకున్నారు

మొదటి బహుమతి గెలిచినవారు:

వాడపల్లి సూర్యనారాయణమూర్తి, కోటవురట్ల, విశాఖపట్టణం జిల్లా.

పతివాడ నరసింహమూర్తి, స్టార్ సైకిల్ స్టోర్సు, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా.

నం. 3 ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ వర్డులో రు. 32,000 గెలవండి.

కడపటి ముగింపు తేది మార్చి 4.

మీరు ఎంతని జాగ్రత్త వహించగలరు!

మీ బిడ్డకు బాల్యదశలో ప్రత్యేక సంరక్షణ అవసరము. అప్పుడే కండపుష్టి ఎముకబలము గలిగి వాని శరీరమును బలిష్టముగా చేసుకొను సమయము. ఇప్పుడు పోషణ తక్కువైన వానిని అనారోగ్యవంతుని చేయును. అందుచేత యిప్పుడే వాని శరీరబలమును వృద్ధిచేయుటకు ప్రత్యేక పుష్టికరమైన ఆహారము నివ్వండి.

మీ బిడ్డకు ఈ ద్వివిధ పోషణ నివ్వండి

స్కాట్స్ శరీరమును పెంపొందించును:
విటమిన్ డి గల్గి స్కాట్స్ ఎముకబలము నిచ్చుటలో ప్రతి చెంచాడు వాలుగు గ్లాసుల పాలకు సమానము. స్కాట్స్ బలముచేకూర్చు స్వచ్ఛమైన కాడ్‌లివర్ ఆయిల్, ప్రకృతి సిద్ధమైన పుష్టికర ఆహారము. శరీర బలమును వృద్ధిచేయుటలో స్కాట్స్ సాటి లేనిదని 80 సం॥లుగా డాక్టర్లు సిఫార్సు చేయుచున్నారు.

స్కాట్స్ నిరోధక శక్తిని చేకూర్చును:
పిల్లలు తరుచు జబ్బు పడుదురు. అందుచేత వ్యాధి నిరోధక శక్తి వారి కత్యంత అవసరము. స్కాట్స్‌నందలి విటమిన్ ఎ వ్యాధినిరోధక శక్తి నిచ్చి వ్యాధినుండి సంరక్షించును. ... స్కాట్స్ ప్రత్యేకముగా ... కాడ్ లివర్ ఆయిల్.

డిస్ట్రిబ్యూటర్లు
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
కలకత్తా—బొంబాయి—మద్రాసు—కాన్పూర్—న్యూఢిల్లీ—అహమదాబాద్—అమృతసర్—బెంగుళూరు—కొచ్చిన్

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 49
8 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శుక్రవారం
26-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 807810

పాకిస్తానుకు ఐసెన్‌హోవర్ లేఖ

[illegible] పాకిస్తాను ప్రధాని [illegible] అమెరికా [illegible] సందేశాన్ని [illegible]. ఇది పాకిస్తానుకు అమెరికా సైనిక సహాయం సంబంధించినదై అయివుంటుందని, [illegible] రెండు రోజులలో [illegible] ప్రకటన వెలువడవచ్చునని ఇక్కడ అనుకుంటున్నారు.

ఈజిప్ట్ ప్రెసిడెంట్ నజీబ్ రాజీనామా

విప్లవ నాయక సంఘంతో విభేదాలు కారణంగా

వైస్-ప్రెసిడెంట్ కర్నల్ నజీర్‌చే సర్వాధికారాల స్వీకారం

దేశం మొత్తంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటన

కైరో, ఫిబ్రవరి 25 — ఈజిప్షియన్ ప్రెసిడెంట్ జనరల్ నజీబ్ ప్రభుత్వంలో తనకు గల పదవులన్నింటికీ రాజీనామా చేశాడనీ, ఆ రాజీనామాను ఈజిప్షియన్ విప్లవ నాయకసంఘం ఆమోదించిందనీ జాతీయ శ్రేయోభివృద్ధి శాఖామంత్రి మేజర్ సలేం నేటి ఉదయం ఇక్కడ ప్రకటించాడు.

"ఇంపీరియలిస్టు శక్తులనుంచి దేశానికి విమోచనం సాధించేవరకు" ఈ జీవను పాలిస్తున్న విప్లవనాయక సంఘానికి అధ్యక్ష పదవిని, దానితోపాటు సర్వాధికారాలను జనరల్ నజీబ్ స్థానే వైస్-ప్రెసిడెంట్ లెఫ్టినెంట్ కర్నల్ నజీర్ స్వీకరించినట్లు ఆయన విశదం చేశాడు.

ఈజిప్టులో తిరిగి పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ పునఃస్థాపించబడేవరకు ప్రెసిడెంట్ పదవి ఖాళీగానే వుండగలదని [illegible] చెప్పాడు.

జనరల్ మహమ్మద్ నజీబ్ ఆకస్మికంగా సైనిక విప్లవం జరిపి, మాజీరాజు ఫరూక్‌ను దేశంనుంచి బహిష్కరించి, దేశపరిపాలనకు తన అధ్యక్షత క్రింద విప్లవ నాయక సంఘాన్ని స్థాపించాడు. ఆటు పిమ్మట, క్రిందటి జూన్ 18 వ తేదీని ఈ సంఘం ఈజిప్టును రిపబ్లిక్‌గా ప్రకటించినప్పుడు జనరల్ నజీబ్ దానికి ప్రెసిడెంట్ పదవిని, ప్రధాని పదవి కూడా స్వీకరించాడు.

తాను కోరిన సంపూర్ణాధికారాలను ప్రసాదించడానికి విప్లవ నాయక సంఘం నిరాకరించినందున జనరల్ నజీబ్ రాజీనామా చేసినట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

విప్లవ నాయక సంఘం నిర్ణయాలను త్రోసిరాజనడానికి, మంత్రులను నియమించడానికి, బర్తరఫ్ చేయడానికి, సైనికోద్యోగులను, సివిలియన్ ఉద్యోగులను నియమించడానికి, వారికి ఉన్నత పదవులివ్వడానికి తనకు సంపూర్ణమైన అధికారాలను ప్రసాదించవలసిందిగా జనరల్ నజీబ్ కోరాడట.

ఈ మూడు కోర్కెలను అంగీకరించకపోతే తన పదవులన్నింటికి రాజీనామా నివ్వగలనని జనరల్ నజీబ్ మూడు రోజుల క్రిందటే విప్లవనాయక సంఘానికి తెలియజేసినట్లు మేజర్ సలేం తన ప్రకటనలో విశదం చేశాడు.

కడచిన పదిమాసాలలోను రాజీనామా చేయగలనని జనరల్ నజీబ్ అనేకసార్లు విప్లవ నాయక సంఘాన్ని బెదిరించాడట.

గత రెండు రోజులుగా జనరల్ నజీబ్ తన కార్యక్రమాలన్నింటిని రద్దు చేసుకున్నాడు. నిన్న రాత్రి జరిగిన ఈజిప్షియన్ మంత్రివర్గానికి ఆయన కడసారి అధ్యక్షత వహించాడు. సమావేశానంతరం ఆయన కైరో శివార్లలో వున్న తన గృహానికి బయలుదేరి వెళ్ళిపోయాడు.

క్రిందటి ఆదివారం నాడు ఆయన కైరోలో ఈజిప్షియన్ జట్టుకు, హంగరీ జట్టుకు మధ్య జరిగిన ఫుట్‌బాల్ ఆటపోటీకి హాజరైనాడు. అక్కడ చేరిన 30,000 మంది ప్రజలు ఆయనను చూడగానే జయజయధ్వానాలు చేశారు.

వచ్చే సోమవారంనాడు సూడాన్ పార్లమెంటు ప్రారంభోత్సవానికి హాజరు కావలసి వున్న ఈజిప్షియన్ ప్రతినిధి వర్గానికి జనరల్ నజీబ్ నాయకత్వం వహించవలసివున్నది. ఈ [illegible] రద్దు చేసినట్లు మేజర్ సలేం నేడు ప్రకటించాడు. ఈ ప్రతినిధివర్గంలో మేజర్ సలేంకూడా సభ్యుడే. ఈ ఉత్సవానికి ఇప్పుడు [illegible] శాఖామంత్రి మిస్టర్ [illegible] హాజరు కాగలడట.

పాకిస్తాన్ వైఖరి

కరాచీ, ఫిబ్రవరి 25 — ఈజిప్టు ప్రెసిడెంట్ పదవికి జనరల్ నజీబ్ రాజీ[illegible]

(మిగతా 2 వ పేజీలో)

జర్మనీ ఆయుధ పునర్ధారణ సమస్య

పాశ్చాత్య రాజ్యాలమధ్య విభేదాలు

లండన్, ఫిబ్రవరి 24 — జర్మనీ ఆయుధ పునర్ధారణ సమస్యపై పాశ్చాత్య రాజ్యాల మధ్య విభేదాలు తీవ్రతరమౌతున్నందున యూరోప్ సమష్టి సైన్యనిర్మాణ యత్నం ఎంతవరకు ఫలించగలదో ఇప్పుడు ఇదమిత్థంగా చెప్పడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది.

ఢిల్లీ వద్ద విమాన ప్రమాదంలో ముగ్గురి మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 — పాలెం విమానాశ్రయంనుంచి నేడు బయలుదేరి వెళ్ళిన ఒక డకోటా విమానం ఢిల్లీ తూర్పు శివార్లలో యమునా వంతెనవద్ద నేడుదయం దాదాపు 11 గంటలకు ప్రమాదానికి లోనుకాగా దానిలో వున్న ముగ్గురు చనిపోయారు.

చనిపోయిన ముగ్గురి పేర్లివి:— కాప్టెన్ అంబర్ (పైలట్), శ్రీ కె. ఎల్. మల్హోత్ర (కో-పైలట్), శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి (ఒక పరిశీలకుడు).

వివిధ పరిస్థితులలో డకోటా విమానాలు ఎలా పనిచేస్తాయో పరిశీలించే నిమిత్తం పౌర విమానయాన శాఖవారు కొన్ని ప్రయోగాలు జరుపుతున్నారు. ఆ సందర్భంలో నేడే విమానాన్ని బయలుదేర తీశారు.

విమానమంతా ఛిన్నాభిన్నమై పోయింది. చనిపోయినవారి శరీరాలు కూడా గుర్తుపట్టడానికి వీలులేనంతగా ముక్కలుముక్కలైనాయి.

ఒక ప్రత్యక్ష సాక్షి చెప్పినదాని ప్రకారం అసలు మంటలే రాలేదట. విరిగిపోయిన విమానం ముక్కలను పోగుచేస్తూ, మధ్యాహ్నం రెండు గంటలతర్వాతకూడా పోలీసులు, ఫైర్‌మన్ పని చేస్తూనేవున్నారు. అక్కడ చేరిన దాదాపు వెయ్యిమంది ప్రేక్షకులు, పౌరులుకూడా పోలీసులకు తోడ్పాటు నిచ్చారు.

బొంబాయి బడ్జెట్టు

15·98 లక్షల మిగులు

[illegible] ఫిబ్రవరి 25 — 15 లక్షల [illegible] 1954-55 [illegible] మంత్రి శ్రీ జీవ[illegible] అసెంబ్లీలో ప్రతి[illegible] ప్రతిపాదించే ప్రతి[illegible] కూడా.

[illegible] ఆదాయం 72 లక్షల 38 వేలు ఖర్చు 78 లక్షల 22 వేలు అని అంచనా వేశారు. [illegible] కేంద్రంనుంచి 28 లక్షలు రాగలవని అంచనా వేసి, ఈ ఆదాయాలలో చేర్చారు కూడా.

పెట్టుబడుల ప్రణాళికకింద రు. 17,99,60,000 లు కేటాయించారు. పంచవర్ష ప్రణాళిక అమలు జరపడానికి ఇప్పటి ఆదాయాలు చాలవని, కొత్త పన్నులు విధించడానికి ముందు పన్నుల దర్యాప్తు సంఘం నివేదికకోసం ఎదురు చూడవలసివున్నదని కూడా డాక్టర్ జీవరాజ్ మెహతా ప్రకటించారు.

1953-54 బడ్జెట్టులో 7 లక్షల 49 వేలు మిగులు వుండగలదని అంచనా వేయగా, నికరపు లెక్కల ప్రకారం 159 లక్షల 58 వేలు లోటుగా వున్నట్లు తెలియ వచ్చింది కూడా.

ఇండియాలో పర్యటించడానికి వచ్చి ప్రస్తుతం ఢిల్లీలో వున్న 30 మంది జమ్మూ-కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులు సోమవారంనాడు ఇండియా పార్లమెంట్ సమావేశానికి హాజరై చర్చలను తిలకించారు.

హైదరాబాద్ రాష్ట్రంలో బియ్యంపై కంట్రోల్సు రద్దు

రేషనింగ్ పద్ధతి కూడా తొలగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 — హైదరాబాద్ రాష్ట్రంలో జిల్లాలమధ్య జరిగే బియ్యం రవాణాపైగల నిబంధనలు రేపటినుంచి తొలగించబడగలవని పౌరసరఫరాయి శాఖామంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో అమలులో వున్న రేషనింగ్ విధానం కూడా రద్దు చేయబడుతుందని ప్రకటించబడింది.

రైతులనుంచి [illegible] ధాన్యాన్ని సేకరించే విధానంకూడా రద్దు కాగలదని, ఇకముందు వ్యాపారులనుంచి ప్రాక్యూరుమెంటు జరుగుతుందని రాష్ట్రంలోని ఆహార పరిస్థితిపై మంత్రి చేసిన ప్రకటనలో ఉంది.

బియ్యాన్ని ఎక్కువగా పాలిష్ చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి చెప్పారు. అన్ని రకాల బియ్యపు ధరలను [illegible] యించిందని ఆయన అన్నారు.

ఇకముందు ముతక బియ్యం ఒక్కొక్క సేరు 6 అణాల 10 పైసలు చొప్పునూ, మధ్యరకం బియ్యం ఒక్కొక్క సేరు 7 అణాల 6 పైసల చొప్పున అమ్మబడుతుందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం మధ్యరకం బియ్యం ఒక్కొక్క సేరు 9 అణాల 9 పైసల చొప్పున అమ్మబడుతున్నది.

ఆహార విధానంలో చరిత్రలో ప్రథమంగా రాష్ట్రం నేడు స్వయం సమృద్ధిని పొందిందని, సప్లయి మంత్రి చెప్పారు. మంత్రి తమ ప్రకటనలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"ఇలా స్వయం సమృద్ధి పొందడానికి అనేక కారణాలు వున్నవి. ఈ ఏడాది పంట పాతిక సంవత్సరాలకంటె ఎక్కువగా వుంది. రైతులు [illegible] పద్ధతిని ఇతోధికంగా ఆదరణలో పెట్టారు. వ్యవసాయ శాఖవారు రైతులకు ఎరువులను ఒక ఏడాదికంటె ఇంకొక ఏడాదిలో ఎక్కువగా పంచి పెట్టారు.

"అవాంతరాలకు అడ్డుకోవడానికి నిమిత్తం 45 వేల టన్నులకుపైగా బియ్యం నిల్వ చేయబడింది. ఈ నిల్వ 11 నెలలవరకు వస్తుంది. ఇంతేగాక ప్రజావసరాలను పరిపోవునంత బియ్యం ఓపెన్ మార్కెట్లలో దొరకగలదని భావించబడుతున్నది. రెండవ పంటకూడా బాగా వుంటుందని ఆశించబడుతున్నది.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో ప్రస్తుతం వున్న రేషనింగు కొట్లు చౌకడిపోలుగా మార్చి వేయబడుతాయి.

కార్డులపై ప్రతివానికి రోజుకు 6 ఔన్సుల బియ్యం ఇవ్వబడుతుంది.

ఆహార పదార్థాలపై కంట్రోల్సు అమలు జరుపబడే రోజులు గతించిపోయాయి. 12 సంవత్సరాలపాటు కంట్రోల్సును క్రమంగా అమలు జరుపబడిన తర్వాత ఇది జరుగుతున్నది.

కంట్రోల్సు రద్దువల్ల లాభాలు

"సబ్సిడీ రూపంలో రేపటినుంచి ప్రభుత్వం ఒక్క పైసకూడా ఖర్చు పెట్టనవసరం లేదు. ఈ రూపంలో 1952 లో 90 లక్షలు, 1953 లో 53 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసింది.

ఇంతేగాక, ఆహారపదార్థాలను నిలవచేయడానికి 6 నుంచి 8 కోట్ల రూపాయలదాకా పెట్టుబడి పెట్టవలసివచ్చింది. ఇకముందు కావలసిన నిల్వలకోసం 1.5 కోట్ల రూపాయలు పెట్టుబడి మాత్రమే వినియోగించబడుతుంది. ఇలా మిగిలిన భాగం అభివృద్ధి ప్రణాళికలను అమలు పరచడానికి ఉపయోగించబడుతుంది.

సప్లయి శాఖలో సిబ్బంది నామమాత్రంగానే ఉంటుంది. ఈ [illegible] సిబ్బందిని ఉంచడానికి 3 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది. ఇందువల్ల ఏడాదికి 15 లక్షల రూపాయలు మిగిలి వుంటాయి. తొలగించబడిన ఉద్యోగులలో కొందరికి ఇతర శాఖల్లో ఉద్యోగాలు కల్పించబడినాయి. మిగిలినవారికి కూడా సాధ్యమైనంతవరకు ఉద్యోగ సౌకర్యాలను కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రస్తుతం ప్రభుత్వం [illegible] ఇందువల్ల ప్రభుత్వానికి ఏడాదికి 5 లక్షల రూపాయలు మిగులుతాయి."

సిరియాలో డ్రూజ్ నాయకుని నిర్బంధం

అమ్మాన్, ఫిబ్రవరి 23 — [illegible]

ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు సమస్యలు

ఉభయ రాష్ట్రాల నాయకులు పరస్పర సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని

శ్రీ హరేకృష్ణ మెహతాబ్ సూచన

శ్రీకాకుళం, ఫిబ్రవరి 20 — [illegible] అభ్యుదయమార్గాలలో పురోగమింపచేయాలంటే [illegible] ప్రమేయం లేకుండా కేంద్రప్రభుత్వం విరివిగా ఆర్థిక సహాయం చేయవలసివుంటుందని ఆలిండియా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సెక్రటరీ జనరల్, మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నేడిక్కడ ఆంజనేయ టాకీసులో జిల్లా కాంగ్రెసు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో చెప్పారు. ఈ సభకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చల్లా నరసింహంగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి టి. రంగనాథరావుగారు శ్రీ మెహతాబ్‌కు స్వాగతపత్రం సమర్పించారు.

శ్రీ మెహతాబ్ ఉపన్యసిస్తూ, "హిందూదేశంలో వివిధ ప్రాంతాలు పరస్పరం ఆయా ప్రాంతీయులతో సన్నిహిత సంబంధం ఏర్పరుచుకోవాలన్న తలంపుతో [illegible]

20 గ్రామాలకు లాభించాలని, హిరాకుడ్ డాం నిర్మాణంలో 120 గ్రామాలు మునిగిపోతాయంటే [illegible] నష్టం జరిగి [illegible] ఎకరాలు ప్రజలకు లాభిస్తుందనీ, అలాగే వంశధారా ప్రాజెక్టు నిర్మాణం జరిగితే చాలా సంతోషమనీ చెప్పారు. శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు జాయింటు సెక్రటరీ ఈ ప్రాజెక్టు ప్రాంతాలలో పర్యటించి ఆందోళన చేయవలసిందనికూడా [illegible] తెలియజేశారు.

"రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘంవారి దృష్టిఅంతా హైదరాబాద్ మీదనే కేంద్రీకరింపబడినదనీ, ఒరిస్సా, ఆంధ్రకు చిన్న చిన్న తగవు ఉంటే ఔదార్యంతో సహృదయంతో మనలో మనం పరిష్కరించుకోవాలనీ, వాటిని రాష్ట్రాల పునర్నిర్మాణసంఘం వారి దృష్టిలోకి రానీయకూడదనీ సూచించారు.

"బెంగాల్ మొదలగు రాష్ట్రాలలో విస్తారంగా ప్రభుత్వం ధనం ఖర్చు పెట్టింది. [illegible]

జిల్లా కాంగ్రెసు [illegible] శ్రీ టి. యస్. గుప్తా ధన్యవాదాలతో సభ ముగిసింది.

తిరువాన్కూర్-కొచ్చిన్ యూనియన్‌లో [illegible]

భైరవాని తిప్ప ప్రాజెక్టు నిర్మాణం

మైసూరుతో వివాదం

కర్నూలు, ఫిబ్రవరి 25 — ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల మధ్య ఒడంబడిక జరగనందున అనంతపురం జిల్లాలోని భైరవాని తిప్ప ప్రాజెక్టు పని ఇంకా ప్రారంభం కాలేదని శ్రీ ఎన్. నారాయణప్పగారి ప్రశ్నకు డిప్యూటీ ముఖ్యమంత్రి అసెంబ్లీలో సమాధానం చెప్పారు.

పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన ఈ ప్రాజెక్టుకు రు. 78 లక్షల 88 వేలు ఖర్చు కాగలదు. ఇతరత్రా ఖర్చులన్నీ చేస్తే దాదాపు 93 లక్షల 9 వేలు కాగలదు. దీని కింద ఆయకట్టు 8,000 ఎకరాలు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఈ ఏడాది రు. 5,15,800 లు కేటాయించబడినట్లు డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రకటించారు.

శ్రీ నాగిరెడ్డి:— మైసూరు ప్రభుత్వంతో ఒడంబడిక కుదరకపోతే ప్రాజెక్టుకు శంకుస్థాపన ఎందుకు చేశారండీ? ఎన్నికలు వస్తున్నవనా?

సమాధానం:— దానికి నేను బాధ్యుడను కాను. బహుశా ఒడంబడిక కుదరగలదన్న నమ్మకంతో ముందుగా శంకుస్థాపన చేసి వుంటారు. నేనే స్వయంగా మైసూరు ప్రభుత్వంతో సమావేశాన్ని ఏర్పాటు చేసి త్వరగా ఒడంబడికకు రావడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ టి. [illegible]:— ప్రజలను సంతృప్తిపరచడానికి గాను శంకుస్థాపనలు చేయడం నేటి ప్రభుత్వ విధానమా?

సమాధానం:— ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత అలా ఎప్పుడు జరిగిందో ఉదాహరణ చెబుతారా?

దీనిపై ఇంకా వచ్చిన అనుబంధ ప్రశ్నలకు డిప్యూటీ ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, భైరవానితిప్ప ప్రాజెక్టువల్ల రాయదుర్గం, కల్యాణదుర్గం తాలూకాలలో వేలకొలది ఎకరాలకు లాభించగలదని, మైసూరుతో ఒడంబడిక కుదిరిన తరువాత దీనికి స్పెషల్ ఇంజనీరింగ్ డివిజన్‌ను కూడా ఏర్పాటు చేయగలమని తెలియజేశారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలుగా నియామకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ (ప్లానింగ్ కమిషన్ సభ్యురాలు) మార్చి 1 వ తేదీ నుంచి కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ (బోర్డు) అధ్యక్షురాలుగా నియమించబడ్డారు.

ఈ సంస్థ కార్యకలాపాలకు తన కాలాన్ని పూర్తిగా వినియోగించవలసి వున్నందువల్ల శ్రీమతి దుర్గాబాయి తన ప్లానింగ్ కమిషన్ సభ్యత్వాన్ని వదులుకొంటున్నారు. 1952 జూన్ 23 వ తేదీని ఈమె ప్లానింగ్ కమిషన్ సభ్యురాలుగా నియమించబడి వున్నారు.

పెప్సూ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి మెజారిటీ

పాటియాలా, ఫిబ్రవరి 25 — [illegible] కాంగ్రెసు అభ్యర్థి [illegible] కాంగ్రెసు అభ్యర్థి గెలిచినట్లు తెలియవచ్చింది. [illegible]

ఇప్పటికి తెలిసిన ఫలితాల ప్రకారం కాంగ్రెసు 12, [illegible] 2, [illegible] 1, [illegible] 1.

అస్సాం అసెంబ్లీలో [illegible] ప్రభుత్వం బహిష్కరించనున్నది.

నందికొండ ఆనకట్ట

590 అడుగుల ఎత్తుకు తగ్గరాదని ప్లానింగ్ కమిషన్ నిర్ణయం

తాము కూడా అందుకు సమ్మతించినట్టు అసెంబ్లీలో శ్రీ సంజీవ రెడ్డిగారి ప్రకటన

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, ఫిబ్రవరి 25 — నందికొండ ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళిక రెండవ దశ పథకాలలో చేర్చాలని కోరుతూ తగిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపించాము. కృష్ణానదిపై ఉద్దేశించిన మూడు ప్రాజెక్టులను ఒక్కటిగానే భావించి 20 సంవత్సరాలుగా నిర్మించాలని కూడా సూచించాము. కేంద్ర ప్రభుత్వం ఖోస్లా కమిటీ నివేదికకు అనుకూలంగా వుంది. నందికొండ ఆనకట్ట ఎత్తు 590 అడుగులు వుండాలని అభిప్రాయపడింది. దానిపై ఆంధ్ర, హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ల జాయింట్ రిపోర్టుకోసం ఎదురుచూస్తున్నాము.

ఈ విషయాలను డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు ప్రశ్నోత్తరాల సమయంలో అసెంబ్లీకి తెలియజేశారు. శ్రీ యం. లక్ష్మణస్వామిగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా డిప్యూటీ ముఖ్యమంత్రి క్రింది వివరాలను కూడా తెలియజేశారు:—

నందికొండ ప్రాజెక్టు పరిశీలన కార్యక్రమాలు పూర్తి అయినవి. ఆనకట్ట ఎత్తు 590 అడుగులు వుండాలని ఖోస్లా కమిటీ సూచించింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని తొలి పంచవర్ష ప్రణాళికకింద 1954-55లో ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించింది. ఆనకట్ట నిర్మాణానికి 35 కోట్ల 3 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేశారు. వివరాలను హైదరాబాద్ ప్రభుత్వంతో సంప్రతించి చీఫ్ ఇంజనీరు తయారు చేస్తున్నారు.

దీనిపై సభ్యులు అనేక అనుబంధ ప్రశ్నలు అడిగారు. దీనికి డిప్యూటీ ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, ఆరోపణలను ఉద్దేశించిన ప్రశ్నలకు సమాధానం చెప్పననీ, సమాచారం తెలుసుకోవడానికి అడిగే ప్రశ్నలకు మాత్రమే సమాధానం చెప్పగలనని అన్నారు.

శ్రీ హనుమంతరావు:— పత్రికలలో వార్తలు వచ్చినట్లు ఆనకట్ట ఎత్తును 565 అడుగులకు తగ్గిస్తారా?

శ్రీ సంజీవరెడ్డి:— ఆంధ్ర, హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ల నివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరలేదు. దీనిని గురించి పత్రికలలో వచ్చిన వివరాలను నేను చూచాను. ఆనకట్ట 590 అడుగులు ఎత్తు వుంటే ఆంధ్రరాష్ట్రానికి పూర్తి లాభం వుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇంజనీర్ల నివేదిక ప్రభుత్వానికి చేరిన తరువాత ఒక నిర్ణయానికి వస్తాము.

శ్రీ రామయ్యచౌదరి:— ఈ ప్రాజెక్టు కింద [illegible] లాభం వుంటుందా?

సమాధానం:— [illegible]

ఆయన ఇంకా ఇలా చెప్పారు: ఈ ప్రాజెక్టు కింద ఆయకట్టు రెండు లక్షల ఎకరాలకుపైగా తగ్గుతుంది. కాని ప్లానింగ్ కమిషన్‌వారు 1953 డిసెంబర్ 11 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాస్తూ, ఆనకట్టఎత్తు 590 అడుగులు వుండాలని సూచించారు. ఆంధ్ర ప్రభుత్వం కూడా అదే అభిప్రాయంలో వుంది.

ఆంధ్ర, హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్లు 21, 22 తేదీలలో హైదరాబాద్‌లో సమావేశమైనారు. కేంద్రప్రభుత్వం ఇంజనీర్లు కూడా అక్కడ వున్నారు. వీరిసమష్టి ప్రతిపాదనలు వచ్చిన తరువాత, దానిని ప్లానింగ్ కమిషన్‌కు పంపించడంలో ఆంధ్ర ప్రభుత్వం ఎలాంటి ఆలస్యం చేయదు. నందికొండ ప్రాజెక్టును వదిలివేయము. సమష్టి నివేదికను సభవారికి కూడా అందచేస్తాము.

శ్రీ పుండరీకాక్షాచారి:— ఆంధ్ర, హైదరాబాదులమధ్య ఒడంబడిక కుదరనప్పుడు నందికొండ ప్రాజెక్టు తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్చబడుతుందా?

సమాధానం:— [illegible]

గుండ్లకమ్మ ప్రాజెక్టు

కేంద్రం నిరాకరణ

కర్నూలు, ఫిబ్రవరి 25 — ప్లానింగ్ కమిషన్‌వారు నిరాకరించినందున గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించడం సాధ్యపడదని శ్రీ యం. కొండయ్యగారి ప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అసెంబ్లీలో చెప్పారు.

బర్మా తొందరపాటు

విదేశాంగమంత్రి ప్రకటన

[illegible]

[illegible]

సంగ్రహ ప్రకటనలు

హైవేసు ఏట్ టెండర్ నోటీసు

1. 1954-1955 సంవత్సరపు గవర్నమెంటు ఫోర్టు ఫెర్రీ టోలు పాట ఇక్కడ గుంటూరు డివిజనల్ ఇంజనీరుగారి ఆఫీసులో (17 వ లైను, అరండల్ పేట, గుంటూరు) 17-3-54 తేదీ సాయంకాలము 3 గంటలవరకూ సీల్డు చేసిన టెండర్లు తీసుకొనబడును.

2. సేల్సు టాక్సుతో సహా టెండరు ఫారము ఒకటింటికి రూ. 8-2-0 ఆఫీసు హెడ్ క్లార్కు వద్ద చెల్లించి 1-3-1954 తేదీ నుంచి ఆఫీసు పనిచేయు కాలములో టెండరు ఫారములు పొందవచ్చును.

3. పనుల వివరములు, చెల్లించవలసిన ధరావతుసొమ్ము వివరము, సూపర్ వైజరు, అసిస్టెంటు ఇంజనీరు, డివిజనల్ ఇంజనీరు ఆఫీసులలో తెలుసుకొనవచ్చును.

(సం) పి. శివరామ రెడ్డి,
డివిజనల్ ఇంజనీరు (హైవేసు),
గుంటూరు, తేది 19-2-54



[illegible] సంఘటన

తిరుచ్చి సమీపంలో

[illegible]

ఆంధ్రప్రభ

1954 ఫిబ్రవరి 26 శుక్రవారం

నిర్ణయంలో విలంబన

కృష్ణా నదిపై [illegible] ప్రాజెక్టును నిర్మించాలని తీర్మానానికి ప్లానింగ్ కమిషన్ ఎన్నడో వచ్చినప్పటికీ— ఇందుకోసం పథకం పంచవర్ష ప్రణాళిక బడ్జెట్లో ఎన్నడో తగు ఏర్పాట్లు జరిగి వున్నప్పటికీ దాన్ని గురించి అంతిమ నిర్ణయం ఇప్పటికీ జరగక పోవడం శోచనీయం.

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు రచనతో కొంత కాలయాపన జరిగింది. ఆ ప్రాజెక్టు తగదని ఖోస్లా కమిటీ నివేదిక వ్రాసిన తర్వాత, "అయితే, త్వరలో నే యేర్పడనున్న ఆంధ్ర ప్రభుత్వానికే ఈ విషయాన్ని వదిలివేస్తాము" అని మద్రాసు ప్రభుత్వం చెప్పడంవల్ల మరి కొంత విలంబన జరిగింది. ఆంధ్ర రాష్ట్రావతరణకు ముందుగా కొంతకాలం, ఆ తర్వాత మరి కొద్దిరోజులపాటు "నందికొండ సిద్ధేశ్వరం ప్రాజెక్టులలో ఏది ముందు? ఏది వెనక?" అనే చర్చ కొనసాగింది. ఈ సందర్భంలో నే రెండింటినీ ఒకే సమయంలో ప్రారంభించాలన్న సూచన కొందరు పెద్దలనుంచే వచ్చింది. చివరికి "నందికొండ నే ముందుగా కట్టాలి" అనే తీర్మానం జరిగినా, ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య ఇప్పటికీ ఒడంబడిక కుదరవలసిన విషయాలు ఏవో కొన్ని మిగిలివున్నట్టు చెప్పబడుతున్నది.

"నందికొండనే ముందుగా కట్టవలెనా?" అనే విషయమై హైదరాబాద్ ప్రభుత్వంతో మనకు విభేదాలు రావడానికి వీలులేదు. ఆ ప్రాజెక్టు విషయమై ఆ ప్రభుత్వం మనకంటె కూడా ఎక్కువ పట్టుదల చూపుతున్నది. పోతే, నందికొండ ఆనకట్ట ఎత్తు విషయమై హైదరాబాద్‌తో పేచీ రానక్కరలేదు. ఖోస్లా కమిటీ సిఫారసు చేసిన 590 అడుగుల యెత్తు కంటె కొంత తక్కువతోనే హైదరాబాద్ అవసరాలు పూర్తిగా తీరవచ్చు. అయినా, ఎత్తు యెక్కువ కావడంవల్ల తమకు వచ్చేనష్టం లేదు కాబట్టి, 590 అడుగులకు అభ్యంతరం చెప్ప నక్కరలేదు. నేడు-మన అసెంబ్లీలో మన డిప్యూటీ ముఖ్యమంత్రి నందికొండ ఆనకట్ట యెత్తు 590 అడుగులకు తగ్గ రాదని ప్లానింగ్ కమిషన్ కూడా అభిప్రాయపడినట్టు ప్రకటించారు. దీనితర్వాత ఆనకట్ట యెత్తు వివాదాంశం కానే కాదు.

పోతే, మరి ఈ రెండు ప్రభుత్వాలకు నందికొండకు సంబంధించి ఎక్కడ విభేదాలు పొడసూపుతున్నాయో అర్థం కావడం లేదు. శ్రీ సంజీవరెడ్డి గారు నేడు అసెంబ్లీలో ధ్వనించిన్ని సిద్ధేశ్వరం విషయంలో నే ఈ విభేదాలు వస్తున్నాయో? నందికొండవలె సిద్ధేశ్వరం ప్రాజెక్టు కూడా ఆంధ్ర జాతి భావిభాగ్యోదయానికి ముఖ్యావసరమైనందున దాన్ని విరమించుకోవడానికి మేము సిద్ధంగా లేమని [illegible] చేయడం ఆంధ్ర ప్రభుత్వ ధర్మ మనడంలో సందేహం లేదు. అయితే, మరికొంతకాలమైనా తర్వాతనైనా పరిష్కరించుకోవలసిన సమస్య కోసం [illegible] పరిష్కారాన్ని విలంబన కానివ్వడం సమర్థనీయం కాదు.

[illegible] శ్రీ [illegible] సింగ్ [illegible] పంపించింది. ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల చీఫ్ ఇంజనీర్లు వెంట రాగా నందికొండ, సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టుల స్థలాలకు ఆయన బయల్దేరారు. ఈ పర్యటన ముగిసిన తర్వాతనైనా మరి విలంబన లేకుండా నందికొండను గురించి అంతిమ నిర్ణయం జరగగలదనే ఆశిస్తున్నాము. ఈ మధ్య పార్లమెంటులో ప్లానింగ్ మంత్రి వివరించినట్టు, ఇట్టి పెద్ద ప్రాజెక్టులను గురించి అంతిమ నిర్ణయాధికారం కేంద్ర ప్రభుత్వం వారిదే. ఇకనైనా అనవసర విలంబన జరగకుండా వారు తగుచర్యలు తీసుకొనగలరని విశ్వసిస్తున్నాము.

మద్యనిషేధ చట్టంలో మార్పులను ఆంధ్ర కాంగ్రెసు నాయకులు ప్రముఖంగా ప్రదర్శిస్తున్నారు

మద్యనిషేధం

లోక్, ప్రజాపార్టీల వైఖరులు

కర్నూలు, ఫిబ్రవరి 25— మద్యనిషేధాన్ని ప్రభుత్వం రద్దు చేయకపోతే రాష్ట్రం మొత్తంలో సత్యాగ్రహోద్యమాన్ని నిర్వహించాలని గత రాత్రి శ్రీ గౌతు లచ్చన్న గారి అధ్యక్షతన సమావేశమైన లోక్ పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

నిషేధం రద్దుకు ప్రజాపార్టీ సుముఖత్వం

గతరాత్రి సమావేశమైన ప్రజాపార్టీ అసెంబ్లీ సభ్యులు మద్యనిషేధం రద్దుకు సుముఖత్వం వెల్లడించారు. రామమూర్తి కమిటీ సిఫార్సులను అమలుజరపడం ద్వారా నిషేధం రద్దును సాధించవచ్చునని కూడా వారభిప్రాయపడ్డారు.

శ్రీ గోపాలరెడ్డిగారి ఆశాభావం

కర్నూలు, ఫిబ్రవరి 25 నేడు-మద్రాసు నుంచి ఇక్కడికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ మద్యనిషేధ సమస్యపై ఎలాంటి విషాదకర పరిస్థితులు రావని తనఅభిప్రాయంగా చెప్పారు.

మంత్రివర్గం దాదాపు మిశ్రమమంత్రివర్గం కనుక పట్టువిడుపులతో నడవడం అవసరమని అన్నారు.

అయితే అంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సూత్రాలను విడనాడవలసిన పనిలేదని వారు అన్నారు.

ఇంకా స్వాధీనం చేసికోవలసివున్న ఎస్టేట్లు

కర్నూలు, ఫిబ్రవరి 25— జమీందారీ చట్టంకింద ప్రభుత్వం స్వాధీనం చేసికోవలసివున్న ఎస్టేట్లు ఇంకా 178 వున్నవని. వీటిలో 50 జమీందారీ ఎస్టేట్లు, 50 మొఖాసా ఎస్టేట్లు, 78 ఈనామ్ ఎస్టేట్లు వున్నవని రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డి గారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

హైకోర్టుల ఇంజంక్షన్ వుత్తరువులు వున్నందు వల్లను, ఎస్టేట్ల రద్దు ట్రిబ్యూనల్ సమక్షంలో అప్పీళ్లు దాఖలు చెయ్యబడినందువల్లను వీటిని స్వాధీనం చెసికోవడం జరగలేదని, అవి పరిష్కారమైన తర్వాత ఈ చర్య తీసుకోబడుతుందని ఆయన చెప్పారు.

అడ్జర్నమెంటు తీర్మానం త్రోసివేత

కర్నూలు, ఫిబ్రవరి 25— ఒక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు ఒక వ్యక్తిని కొట్టినందుకుగాను శ్రీ పి. యస్. రామచంద్రరావు కమ్యూనిస్టు గారు నేడు అసెంబ్లీలో అడ్జర్నమెంటు తీర్మానం తేగా స్పీకర్ దానిని త్రోసివేశారు. ఇది ముఖ్యవిషయం కాదనీ, ఇలాంటి విషయంలో కోర్టుద్వారా న్యాయం పొందవచ్చుననీ స్పీకరు అన్నారు.

రూలింగు ఇచ్చిన పిమ్మట కూడా శ్రీ [illegible] వెంకటేశ్వర్లుగారు ఏదో మాట్లాడబోగా స్పీకరు అభ్యంతరం తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర్లు: "మీ రూలింగు ఆమోదిస్తున్నాను కాని.. స్పీకర్ అయితే మీ స్థానంలో నేనుంటే. (నవ్వు) అడ్జర్న్‌మెంటు తీర్మానం చేపడం అతి [illegible] అయిపోతున్నందున తీర్మానాన్ని త్రోసివేశాను."

[illegible], ఫిబ్రవరి 24— [illegible] చెందినవారు.

అసెంబ్లీ హక్కులు

అసెంబ్లీ హాలులో ఇతర సమావేశాలు జరగడంపై తర్జనభర్జనలు

కర్నూలు, ఫిబ్రవరి 23— డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ సభవారిముందు చర్చలోవున్న బిల్లును గురించి కాక ప్రత్యేకంగా ఎప్పుడైనా సరే అభిశంసన తీర్మానాన్ని ప్రతిపక్షంవారు ప్రతిపాదించవచ్చునని ప్రకటించారు.

జిల్లాబోర్డులకు సకాలంలో ఎన్నికలు జరపనందుకు ప్రభుత్వాన్ని అభిశంసించడానికి కమ్యూనిస్టు పార్టీవారు తెచ్చిన తీర్మానాన్ని స్పీకర్ త్రోసివేసిన విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఈ రూలింగ్‌ను పునఃపరిశీలన చేయాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నాగిరెడ్డిగారు స్పీకరును విజ్ఞప్తిచేశారు. ఒకవేళ ప్రతిపక్షం సవరణలు ఆమోదింపబడినప్పటికీ అది ప్రభుత్వాన్ని అభిశంసించినట్టు కాదు కనక, అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించే హక్కు తమకు కలదన్నారు. దానిపై డిప్యూటీ ముఖ్యమంత్రిపై ప్రకటన చేశారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) గారు మాట్లాడుతూ బడ్జెట్టుకుముందు అభిశంసన తీర్మానం తేస్తే స్పీకర్ అభ్యంతరం చెప్పవచ్చునుకాని ఇప్పుడు కాదనడం సమంజసంగా లేదన్నారు. ప్రభుత్వాన్ని అభిశంసించడానికి ప్రతిపక్షానికి గల హక్కును కాదనరాదన్నారు.

దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "మీరు ఇక్కడ మంత్రులుగా కూర్చున్నారు కనక అభిశంసన తీర్మానం తెస్తాము" అన్నట్టుగా ప్రతిపక్షం వ్యవహరించడం బాగుగాలేదన్నారు.

తన రూలింగ్‌ను పునః పరిశీలన చేయడానికి స్పీకర్ నిరాకరించడంతో నిరసనగా ప్రతిపక్షం సభ్యులు వాకౌట్ చేశారు.

ఆ వెంటనే జిల్లా కలెక్టర్ల సమావేశానికి అసెంబ్లీ హాలును ఉపయోగించడాన్ని గురించి వచ్చిన హక్కుల తీర్మానంపై చర్చ ప్రారంభమైనది. ఈ చర్చ జరుగుతూవుండగా ప్రతిపక్షం సభ్యులు తిరిగి వచ్చి సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తెచ్చిన ఈ హక్కుల తీర్మానంపై రూలింగ్‌ను ఆ తరువాత ఇవ్వగలనని స్పీకరు ప్రకటించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తనతీర్మానంపై మాట్లాడుతూ, అసెంబ్లీ హాలులో ఇతరసమావేశాలు ఏవీ జరగరాదని జిల్లాకలెక్టర్ల సమావేశంజరిగినందున ఆవిషయాన్ని హక్కుల కమిటీ పరిశీలనకు పెట్టాలన్నారు.

దీనిపై శ్రీ ఆర్. లక్ష్మీనరసింహందొరగారు మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాలుజరగనప్పుడు ఎలాంటిసమావేశాలైనా స్పీకరు అనుమతితో జరుగవచ్చునన్నారు. న్యాయమంత్రి శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుతూ, రాజ్యాంగంలోని 174 వ సూత్రం ప్రకారం [illegible] అసెంబ్లీ సమావేశం కావాలని [illegible] ప్రకటించవచ్చునన్నారు. శ్రీ ఆర్. [illegible] ఎక్కడైనా [illegible] అసలు విషయాన్ని పరిశీలింపనేయిగం అవసరమన్నారు. శ్రీ బి. కృష్ణయ్య [illegible] లేదన్నారు. శ్రీ జి. నాగభూషణం గారు [illegible] అలవాటుపడిందన్నారు.

[illegible]

[illegible] లంక [illegible] మంత్రి గురువారంనాడు విమర్శించాడు.

మద్యనిషేధంపై ఉపముఖ్యమంత్రి ప్రకటనలు

అసెంబ్లీలో హక్కుల తీర్మానంపై చర్చ

కర్నూలు, ఫిబ్రవరి 25— మద్యనిషేధ సమస్యను గురించి ప్రభుత్వ కమిటీ పరిశీలన జరుపుతుండగా ఉప ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చేసిన ప్రకటనలను ఆక్షేపిస్తూ శ్రీ యం. బాపయ్య చౌదరి (స్వతంత్ర)గారు తెచ్చిన హక్కుల తీర్మానంపై నేడు అసెంబ్లీలో దాదాపు ఒక గంటసేపు చర్చ జరిగిన తర్వాత స్పీకర్ తమ రూలింగును శుక్రవారంనాటికి వాయిదా వేశారు.

శ్రీ బాపయ్య చౌదరిగారు మాట్లాడుతూ, మద్యనిషేధం రద్దు చేయాలని కమిటీ వారు సిఫార్సు చేసినప్పటికీ కూడా అది రద్దు చేయబడదని ఉపముఖ్యమంత్రి బహిరంగ సభలలో ప్రకటనలుచేశారనీ, ఆ ప్రకటనలు కమిటీ పనికి అంతరాయం కలిగించినవనీ, సభవారి హక్కులకు భంగకరంగా వున్నాయనీ అన్నారు.

అంతట న్యాయశాఖా మంత్రి శ్రీ టి. విశ్వనాథం గారు అసెంబ్లీ కమిటీని ప్రభుత్వం నియమించింది కాని, సభవారు నియమించలేదనీ, అందుచేత ఉపముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు సభవారి హక్కులకు భంగకరం కాదనీ, అందుచేత ప్రతిపాదన చెల్లనేరదనీ చెప్పారు.

ఉపముఖ్యమంత్రి న్యాయశాఖామంత్రి వాదనను బలపరుస్తూ, అసలు ఇట్టి ప్రతిపాదనకు ఆస్కారంలేదని ఆక్షేపించారు.

శ్రీ గౌతు లచ్చన్న (కె.యల్.పి) గారు మాట్లాడుతూ, కమిటీని ప్రభుత్వం నియమించినంత మాత్రాన ఈ సభవారికి దానితో ప్రమేయం లేదనడం సరికాదన్నారు. ఒక ముఖ్యసమస్య పరిశీలనకు నియమింపబడిన ఏ కమిటీని గురించి కాని ప్రస్తావించే అధికారం సభవారికి కలదనీ, కమిటీ నివేదిక కూడా రాకమునుపే వారి సిఫార్సులు అంగీకరించబడవచ్చును, లేదా త్రోసివేయబడవచ్చునని ఉపముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమనీ అన్నారు.

మద్యనిషేధం వుండేదీ, పోయేదీ కమిటీ నివేదికపై ఆధారపడివున్న సమయంలో ఎవరుగాని వారిపనికి విఘాతం కలిగించడం సరికాదనీ, అది సభవారిహక్కులకు భంగకరమని శ్రీ బాపయ్యచౌదరిగారు వాదించారు.

"స్పీకర్ "ప్రకటనలవల్ల అవమానించబడినది కమిటీయా, లేక సభవారా? కమిటీకి అవమానం కలిగిందంటే అది వేరేవిషయం. ప్రకటన సముచితంగాలేదంటే నేనుకూడా మీతో ఏకీభవిస్తాను కాని కమిటీనినియమించింది ప్రభుత్వమే కాబట్టి సభవారి హక్కులకు భంగంకలిగిందనే వాదనను నేనుఅంగీకరించలేను".

ఉపముఖ్యమంత్రి: "నందికొండ ప్రాజెక్టు విషయంలో కూడా (సభముందుంచి) ఒక కమిటీని వేసింది. దానినిగురించి ప్రస్తావించడం సభవారి హక్కులకు భంగం కలిగించడం [illegible] ప్రభుత్వం [illegible]"

(ప్రతిపక్ష నాయకులు శ్రీ నాగిరెడ్డిగారు [illegible] ఆ విషయం [illegible] అంగీకరించవచ్చునని స్పీకర్ తెలిపి, రూలింగు శుక్రవారంనాడు ఇస్తామన్నారు.

అప్పుడు చాలామంది సభ్యులు ఒకే సారిగా లేచి నిలబడగా స్పీకర్ [illegible] మందలించారు.

[illegible] కూర్చోవాలని స్పీకర్ ఆదేశించారు. కాని, [illegible] చర్చను తీసుకున్నారు.

లోక్‌పార్టీ నుంచి శ్రీ శృంగారంగారి తొలగింపు

కర్నూలు, ఫిబ్రవరి 25— కృషికార్ లోక్ పార్టీ కార్యవర్గం, కె.ఎల్.పి. లెజిస్లేచర్ పార్టీ నిన్నరాత్రి ఇక్కడ సమావేశమై శ్రీ శృంగారం గారిని చిత్తూరు పార్టీనుంచి తొలగించడానికి నిర్ణయించింది. పార్టీ ఆదేశాన్ని ధిక్కరించి ఆయన జిల్లాబోర్డుల సవరణ బిల్లుపై ప్రభుత్వానికి అనుకూలంగా వోటు చేసేందుకు ఈ చర్య తీసికోబడింది.

రాష్ట్ర శాసనసభ నుంచి స్టేట్స్ కౌన్సిల్‌కు జరిగే ఎన్నికలలో ప్రజా-సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ పి. జె. రెడ్డిని బలపరచాలనికూడా ఈ సమావేశం నిర్ణయించింది.

బొంబాయి రేవుకు అమెరికా నౌక రాక

450 మంది యాత్రికులతో

బొంబాయి, ఫిబ్రవరి 24— ఎస్.ఎస్. "ఇండిపెండెన్స్" అనే నౌక నేటి ఉదయం బొంబాయి ఓడరేవులో దిగింది. దీనిలో 450 మంది విదేశీయ యాత్రికులు వచ్చారు. ఈ యాత్రికులలో అత్యధికులు అమెరికావారు. వీరు ఇండియాలో తొమ్మిది రోజులపాటు పర్యటన జరుపుతారు. ఇంత పెద్ద అమెరికా నౌక ఇండియాలోని ఓడరేవుకు రావడం ఇదే ప్రథమం. ఒకేసారిగా ఇంతమంది యాత్రికులను తీసుకొని రావడంకూడా ఇదే తొలిసారి కావచ్చు.

గ్రేటరు బొంబాయి పోలీసు బ్యాండువారు స్వాగత గేయాలను పాడారు. వారికి అధికార పూర్వకంగా స్వాగతం ఇచ్చే నిమిత్తం బొంబాయి మేయరు డాక్టరు సి. ఏ. డియాస్ ఆ నౌక దిగడానికి ఏర్పాటు చేయబడిన స్థలం వద్ద లేచియున్నారు.

ఆ నౌకకు చెందిన బ్యాండువారు ఇండియా జాతీయ గేయాన్ని పాడారు.

మేయర్, తదితర కమిటీ సభ్యులు, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీమతి బి రామారావుగార్లు ఓడలోనికి వెళ్ళారు.

మేయర్, శ్రీమతి రామారావుగార్లు యాత్రికులకు స్వాగతం చెప్పారు.

స్టేట్స్ కౌన్సిల్ ఎన్నికలు

శ్రీ అల్లూరి నామినేషను దాఖలు

కర్నూలు, ఫిబ్రవరి 25— స్టేట్స్ కౌన్సిల్‌కు ఆంధ్ర అసెంబ్లీనుంచి జరుగనున్న 4 సీటుకు జరిగే ఎన్నికలలో పోటీకిగాను శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారి నామినేషన్ నేడు దాఖలు చేయబడింది. [illegible] నామినేషన్‌ను ప్రతిపాదిస్తున్న వారు, బలపరుస్తున్న వారుగా శ్రీ [illegible] శ్రీ [illegible] రంగారెడ్డి, [illegible] శ్రీ డి. రామబ్రహ్మంగార్లు సంతకాలు చేశారు.

కమ్యూనిస్టుపార్టీ వారు మొత్తం రెండు సీట్లకు పోటీ చేస్తున్నారు. అభ్యర్థులుగా శ్రీ యం. బసవపున్నయ్య, శ్రీ జె. వి. కె. వల్లభరావు గార్లను నిర్ణయించారు కూడా.

ప్రభుత్వ విధానాలపై తుది నిర్ణయాలు

ముందుగా తమను సంప్రతించాలని ఆంధ్ర కాంగ్రెసు పార్టీ సలహా

కర్నూలు, ఫిబ్రవరి 24— ఆంధ్ర ప్రభుత్వం ప్రధానమైన ప్రభుత్వ విధానాలపై తగు నిర్ణయాలు చేయడానికి ముందు తనను సంప్రతించవలసి వుంటుందని ఆంధ్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీవారు తమ పార్టీ నాయకుడు శ్రీ సంజీవరెడ్డి గారికి సూచించినట్టు తెలుస్తున్నది.

నేటి సాయంకాలం కాంగ్రెసుపార్టీ సమావేశం పూర్తికాగానే శ్రీ సంజీవరెడ్డిగారు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ "ఇది చాలా న్యాయమైన కోర్కె. కనక ఆలోచించదగినదే" అన్నారు. పార్టీకీ, ప్రభుత్వానికి మధ్య వుండవలసిన సంబంధంపై జరిగిన చర్చ ఫలితంగా ఈ సూచన వచ్చినదని వివరించారు కూడా.

దైనందిన పరిపాలనా వ్యవహారాలలో పార్టీ జోక్యం కలిగించుకోనవసరం లేదని, కాని, ప్రభుత్వం ప్రధానమైన సమస్యలపై నిర్ణయాలు చేసేముందు తనను సంప్రతించాలని కోరడం సమంజసం కాగలదని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

మద్యనిషేధాన్ని గురించి దర్యాప్తు చేసే కమిటీని విశేషమైన అధికారాలతో నియమించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయానికి, పార్టీ సభ్యులు ప్రకటించిన ఈ అభిప్రాయానికి సంబంధం కలదని అభిజ్ఞ వర్గాలు చెబుతున్నవి. ఈ కమిటీ నివేదిక వల్ల అనుకోకుండా అనవసరమైన చిక్కులు కాంగ్రెసు పార్టీకి కలిగినట్టు గుర్తించబడినదట కూడా.

శుక్రవారంనాడు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ, ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సమష్టిగా సమావేశమై మద్యనిషేధ సమస్యను గురించి చర్చించనున్నది. అప్పటికి తాను కోరిన ఆదేశం పండిట్ నెహ్రూ నుంచి తమకు చేరగలదని భావిస్తున్నట్టు శ్రీ సంజీవరెడ్డి గారు "ఆంధ్రప్రభ" విలేకరికి చెప్పారు. నెహ్రూ సలహాను ప్రాతిపదికగా తీసుకొని ఈ సమావేశంలో తుది నిర్ణయాలు చేస్తారట.

కాంగ్రెసు పార్టీ సమావేశం అసెంబ్లీ హాలులోని పార్టీ గదిలో నేటి సాయంకాలం జరిగింది. తాను కాంగ్రెసు అధ్యక్షునికి లేఖ వ్రాసిన విషయాన్ని శ్రీ సంజీవరెడ్డిగారు పార్టీ సభ్యులకు తెలియపరచి, వారి సలహా వచ్చేవరకు వేచివుండమని కోరారట. దేశం అంతటికీ సంబంధించిన ఇలాంటి సమస్యలపై స్వతంత్రించి నిర్ణయించడం మంచిది కాదన్నారట కూడా. దీనితో మద్యనిషేధంపై చర్చ 26 వ తేదీకి వాయిదా వేశారట.

లోక్ పార్టీ మాజీ సభ్యుడు శ్రీ కె. వెంకటనారాయణదొరగారు నేటి కాంగ్రెసుపార్టీ సమావేశానికి హాజరైనారు కూడా.

స్టేట్స్ కౌన్సిల్‌కు అభ్యర్థులు

స్టేట్స్ కౌన్సిల్‌కు ఆంధ్ర అసెంబ్లీ నుంచి ఎన్నిక కావలసిన నాలుగు సీట్లలో రెండు సీట్లకు మాత్రమే అభ్యర్థులను నిలబెట్టాలని కాంగ్రెసు పార్టీ నిర్ణయించినట్టు శ్రీ సంజీవరెడ్డిగారు నేడు విలేకరులకు తెలియజేశారు. అందులో కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ సత్యనారాయణరాజు గారి పేరును కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఇదివరకే ఆమోదించింది. ఈ అభ్యర్థులను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడూ, కాంగ్రెస్ పార్టీ నాయకుడూ కలిసి నిర్ణయించాలని [illegible]

స్టేట్స్ కౌన్సిల్ నుంచి రిటైర్ అవుతున్న నలుగురు ఆంధ్ర ప్రతినిధులలోను ముగ్గురు కాంగ్రెసు వారు. కనక రెండు సీట్లకు మాత్రమే కాంగ్రెసు పోటీ చేయదలిస్తే స్టేట్స్ కౌన్సిల్‌లో కాంగ్రెసు పార్టీకి ఒక సీటు తగ్గుతుందన్నమాట.

లంక పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ [illegible] ఆదేశాలు [illegible] చర్చించగలదని తెలుస్తున్నది.

జనరల్ నజీబ్ రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

[illegible] అన్నప్పుడే ఇక్కడి అధికారులకు ఏమీ తెలియలేదు. [illegible] సమాచారం కోసం పరిశీలిస్తున్నామని అధికార వర్గాలవారు అన్నారు.

జనరల్ నజీబ్ పాకిస్థాన్ పర్యటనకు రానున్నాడని నిన్ననే పాకిస్థాన్ ప్రభుత్వానికి కరాచీలోని ఈజిప్షియన్ రాయబారి తెలియజేశాడు. ఇంతలోనే ఆయన రాజీనామా చేయడం జరిగింది.

అత్యవసర పరిస్థితి ఏర్పడినట్టు ప్రకటన

ఈజిప్షియన్ విప్లవ నాయక సంఘం కొత్త అధ్యక్షుడు లెప్టినెంట్ కర్నల్ గమాల్ నజీర్ దేశం మొత్తంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్టు నేటి వేకువజామున ప్రకటించాడు.

విప్లవ నాయకసంఘం ప్రకటన

ఈజిప్షియన్ విప్లవనాయకసంఘం నేడు చేసిన ప్రకటనలో తాను ఈ క్రింది మూడు నిర్ణయాలను ఏకగ్రీవంగా చేసినట్టు పేర్కొన్నది:

1 ఈజిప్షియన్ ప్రభుత్వంలో తనకు గల పదవులన్నింటికి జనరల్ మహమ్మద్ నజీబ్ సమర్పించిన రాజీనామా ఆమోదించబడింది.

2 విప్లవోద్యమం "ఇంపీరియలిస్టులను పారద్రోలడం" అనే తన ప్రధాన లక్ష్యాన్ని సాధించే వరకు విప్లవ నాయక సంఘం కార్యకలాపాలను, అధికారాలను లెప్టినెంట్ కర్నల్ గమాల్ అబ్దుల్ నజీర్ నాయకత్వం క్రింద యథాప్రకారం కొనసాగించాలని నిర్ణయించబడింది.

3 లెప్టినెంట్ కర్నల్ నజీర్‌ను ఈజిప్టు ప్రధానిగా నియమించడానికి నిర్ణయించబడింది.

ఈజిప్టు కొత్త ప్రధాని నజీర్

నేడు ఈజిప్టు ప్రధాని పదవిని, విప్లవ నాయక సంఘానికి నాయకత్వాన్ని స్వీకరించిన లెప్టినెంట్ కర్నల్ నజీర్ రైతు కుటుంబానికి చెందినవాడు. ఈయన వయస్సు 36 ఏళ్లు, 1952 జూలైలో ఈజిప్టులో జనరల్ నజీబ్ నాయకత్వం క్రింద ఆకస్మిక సైనికవిప్లవం జరిగేవరకు ఈయన పేరు దాదాపు ఎవరికీ తెలియదు. ఆవిప్లవంతో ఏర్పడిన కొత్త మంత్రివర్గానికి ఈయన ఉపప్రధానిగాను, హోంశాఖా మంత్రిగాను నియమించబడ్డాడు. అప్పటినుంచి ఈజిప్టు విధాన నిర్ణేతలలో ఈయన అగ్రగణ్యుడుగా పరిగణించబడుతున్నాడు.

నేటి వేకువ జామున కైరోలో పౌరులు ఎవరూ ఇంకా నిద్రనుంచి లేవకముందే అసాధారణంగా ఏర్పాటు చేయబడిన ఈజిప్షియన్ విప్లవనాయక సంఘం, మంత్రివర్గాల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించాడు.

పిమ్మట, కర్నల్ నజీర్ రహస్య పోలీసు శాఖ డైరెక్టర్‌ను, సైనిక నాయకులను, రాజకీయ శాఖల అధిపతులను సమావేశపరచి వారితో కొంతసేపు సంప్రతించాడు.

ఆరడుగులఎత్తయిన ఆజానుబాహువు నజీర్, ఫరూక్ పదభ్రష్టుడుగా చేయబడడానికి పూర్వమే ఈజిప్టు నేపథ్యంలో విప్లవోద్యమాన్ని ప్రారంభించాడట. ఫరూక్ పరిపాలన వ్యవస్థతో రేకులైన సైన్యంలోని యువకుల రహస్య సంఘంలో ఈయన అప్పుడు సభ్యుడుగా వుండేవాడు. 53 ఏళ్ల వయస్సుగల జనరల్ నజీబ్ సైనిక విప్లవోద్యమానికి నాయకుడుగా ఎన్నుకోబడడానికి ఈయన కారకుడట.

1953 మే నెలలో కర్నల్ నజీర్ విప్లవ నాయక సంఘానికి వైస్-ప్రెసిడెంట్ పదవిని స్వీకరించాడు.

(5 వ పేజీ తరువాయి)

హానిని ప్రభుత్వమివ్వాలని, ఉపముఖ్యమంత్రి యిచ్చిన సమాధానం తనకు సంతృప్తి కలిగించలేదని అన్నారు.

తర్వాత శ్రీ వెంకటసుబ్బారెడ్డిగారు, పగడ కోటయ్యగారు ప్రతిపాదించిన సవరణలను స్పీకర్ వోటుకు పెట్టి, నోటిమాట వోటుతో నెగ్గినట్టు ప్రకటించారు.

అంతట డివిజన్ జరగాలని ప్రతిపక్షం పట్టుపట్టింది.

పోల్ తీసికోగా బిల్లుకు అనుకూలంగా 56 మంది వ్యతిరేకంగా 56 మంది వోటు చేశారు. ఆర్. సిద్దన్న గౌడ తటస్థంగా వున్నారు.

ఈ ఘట్టంలో న్యాయశాఖా మంత్రి శ్రీ విశ్వనాథంగారు లేచి "ఇక మీ కాస్టింగ్ వోటు వెయ్యండి" అని స్పీకర్‌ను అడిగారు.

అవిశ్వాసం మద్రాసు రాష్ట్ర శాసన సభ స్పీకర్ పాటించిన సంప్రదాయం ప్రకారం "యథాస్థితి"కి అనుగుణంగా స్పీకర్ వోటు వెయ్యాలని శ్రీ నాగిరెడ్డి గారు వాదించారు.

శ్రీ కె. (కృష్ణా)రావు గారు ఈ అభిప్రాయాన్ని బలపరిచారు.

స్పీకర్ తన వోటును ఏపక్షాన వేస్తారో అని అందరు ఆతృతతో పరీక్షించసాగారు. తనకు ఉద్దేశమని తోచిన విధంగా తన వోటును వినియోగించవలసిందని స్పీకర్ చెబుతూ, జిల్లాబోర్డుల పరిస్థితి అధ్వాన్నంగా వున్నట్లు తాను భావిస్తున్నానని, అందువల్ల తాను బిల్లుకు అనుకూలంగా వోటు చేస్తున్నానని పేర్కొన్నారు.

సవరణతో బిల్లు ఆమోదించబడిన తర్వాత సభ రేపు ఉదయం 11 గంటలకు వాయిదా పడింది.

ఇండో-చైనాలో యుద్ధ విరమణకు నెహ్రూ సూచన

కెనడా ప్రధాని సెయింట్ లారెంట్ సమర్థన

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయంనుండి) న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— ఇండో-చైనాలో వెంటనే యుద్ధవిరమణ జరగాలని ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని కెనడా ప్రధాని యూయీ సెయింట్ లారెంట్ నేడు "నిర్నిబంధంగా", న్యాయపూర్వకంగా సమర్థించాడు. ప్రధాని నెహ్రూ సూచన ఆదరణ యోగ్యమైనదని తాను భావిస్తున్నానని దానిని తన దేశం నిస్సంకోచంగా, పూర్తిగా బలపరచగలదని ఆయన పేర్కొన్నాడు కూడా.

ఎక్కడ, ఎప్పుడు యుద్ధం జరుగుతున్నా శాంతి ప్రయోజనం వాంఛించే వారందరూ అది విరమించబడాలని సహజంగా కోరతారని ఆయన అన్నాడు.

నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రపంచయాత్ర చేస్తున్న కెనేడియన్ ప్రధాని ఈ యుద్ధవిరమణ సూచన ఇండో-చైనా సమస్య శాశ్వత పరిష్కారానికి దోహదకరం కాగలదని ఆశిస్తున్నాం. దానిని హృదయ పూర్వకంగా హర్షించగలరని పేర్కొన్నాడు.

పాకిస్తాన్‌కు అమెరికా చేయదలచిన సైనిక సహాయం విషయమై వ్యాఖ్యానించడానికి కెనేడియన్ ప్రధాని నిరాకరించాడు. కాని, తాను అందజేసే సహాయం ఇండియాకు వ్యతిరేకంగా వినియోగించబడవచ్చునని అమెరికాకు ఏమాత్రం అనుమానం తోచినా అది ఆ సహాయాన్ని చేయడానికి అంగీకరించబోదని తాను గాఢంగా విశ్వసిస్తున్నానని విశదం చేశాడు.

ఇండియా రక్షణకు సైనిక సహాయం కోసం ఏ పక్షంలో కామన్ వెల్త్ దేశాల సైనిక ఏర్పాటుంగా వుండగలదని ప్రశ్నించగా, దురదృష్టవశాత్తు రష్యా మరొకసారి దురాక్రమణకు పూనుకొనే రాజ్యంగా పరిగణించబడుతున్నందున, ఇండియా దానిని సహాయం కోరితే కామన్ వెల్త్ దేశాలు ఆమెరికా అంగీకరించ చెందగలవని మిస్టర్ సెయింట్ లారెంట్ తెలియజేశాడు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఇలా పేర్కొన్నాడు:

"ప్రధాని నెహ్రూ తమకు మిత్రుడుగా పరిగణించడం ఆమెరికా ప్రజలు భావించవలసి వుంది. వివిధ అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రముఖ పాత్రను నిర్వహించిన పండిట్ నెహ్రూ పట్ల అమెరికన్లకు ఎనలేని ఆదరం గౌరవాలు కలవని నాకు తెలుసు.

"ఇండియాకు వ్యతిరేకంగా వినియోగించబడే నిమిత్తం ఏ దేశానికైనా తమ ప్రభుత్వం సైనిక సహాయం చేయడాన్ని అమెరికన్ ప్రజలలో నూటికి ఒక్కరు కూడా ఆమోదించబోరని నేను ఘంటాపథంగా చెప్పగలను."

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణ సంస్థను గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నాడు:

"అట్లాంటిక్ రక్షణ సంస్థ ఈ సభ్య రాజ్యాల రక్షణకై మాత్రమే ఏర్పడి తీసుకుంటుంది అంతేగాని, సభ్య రాజ్యాలకు ఆవల గల దేశాల రక్షణ బాధ్యత దానికి లేదు. ఏమైనా, ఇండియాలోని పోర్చుగీసు స్థావరాల రక్షణకు మాత్రం అది పూనుకొనబోదు.

"ఇండియాలోని పోర్చుగీస్, ఫ్రెంచి స్థావరాలు పోర్చుగల్, ఫ్రాన్సులలో అంతర్భాగాలుగా అట్లాంటిక్ రక్షణ సంస్థ పరిగణించబోదు.

"ఆసియాలోని పలువుబడిగల రాజ్యాలన్నీ కలిసి పూనుకుంటేతప్ప ఆ ఖండానికి సంబంధించిన మహా సమస్యలు శాశ్వతంగా పరిష్కారింకాబోవని నేను మరొకసారి స్పష్టం చేయదలచుకున్నాను.

"మిత్రరాజ్య సమితిలో చైనా ప్రాతినిధ్యం సమస్య సమితి మాటుకొనవలసిన సమస్య. అయితే సమితి సేనలతో చైనా యుద్ధించినందిని ఆ యుద్ధం ప్రస్తుతం తాత్కాలికంగా విరమించబడింది. ఈ పరిస్థితిలో చైనా సభ్యత్వ సమస్యను గురించి సమితి ఆలోచించక పోవచ్చు.

"తమను ఏ ప్రభుత్వం కావాలో నిర్ణయించుకొనే హక్కు ప్రతిదేశం ప్రజలకు కూడా పూర్తిగా వున్నది. అందుచేతనే రష్యాలోగాని, చైనాలోగాని ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వం స్వరూపం మారాలని మేము సూచించడం లేదు అది ప్రజలు నిర్ణయించుకోవలసిన విషయం, మన వాస్తవ పరిస్థితులను గుర్తించక తీరదు మిత్రరాజ్య సమితిలో ఎప్పటికైనా చైనా ప్రజలకు వారు నిర్ణయించుకొన్న ప్రభుత్వ ప్రతినిధులే ప్రాతినిధ్యం వహించవలసి వుంటుంది."

కాలనీ దేశాలలో ప్రస్తుతం గల స్వపరిపాలనాధికారం విషయం సంతృప్తికరంగా వున్నదా అని ప్రశ్నించగా, ఆ ప్రశ్నకు తాను సమాధానం చెప్పడం కష్టమనీ, తాను జీవిస్తున్న దేశానికి స్వపరిపాలనాధికారం లేకపోతే తాను సంతృప్తి వహించని వాళ్ళలో అయితే తన దేశానికి పూర్తిగా సంపూర్ణమైన స్వపరిపాలనాధికారం కలదని ఆయన పేర్కొన్నాడు.

మానవ స్వభావం ఏ దేశంలోనైనా ఒక్కటిగానే వుంటుందనీ, స్వపరిపాలనాధికారం లేనిదేశాల ప్రజలు దానిని సాధించడానికి చేసే ప్రయత్నాలను తాను గర్హించబోననీ, నిజానికి తాముకూడా చాలాకాలంపాటు దీక్షతో కృషిచేసిన మీదటే కెనడాకు స్వపరిపాలన సిద్ధించిందనీ ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు.

ఇండియా ప్రజలుకూడా కెనడా ప్రజల వంటి వారేననీ, ఉభయులూ కూడా ఈ శ్రేయస్సు ఉభయసాధ్యానికి కృషి చేయాల ఆ కృషిని ఎలాంటి కాపడానికి ప్రపంచపులో నుండి శుభశాంతి నెలకొనాలని కోరుతున్నారని, ఇందుకై కల్పితం లేకుండా వారు తమ కృషిని దీక్షతో కొనసాగించడానికి కృతనిశ్చయులై వున్నారనీ తాను ఇండియాకు రాకముందు అభిప్రాయపడుతూ వుండేవాడిననీ, ఇక్కడకు వచ్చి ప్రధాని నెహ్రూతో సంభాషించిన పిమ్మట ఆ అభిప్రాయాలు మరింత ధృవపడ్డాయని మిస్టర్ సెయింట్ లారెంట్ విశదం చేశాడు.

కెనడా ప్రధాని తమ ప్రశ్నలకు ఎన్నో నాదరికంతో కలకంట లేకుండా సమాధానాలివ్వడంచూచి పత్రికా విలేకరులందరూ ఎంతో మెచ్చుకున్నారు ఇందుకు నిదర్శనంగా గోష్ఠి పూర్తి కాగానే వారు హర్షధ్వానాలు చేశారు.

ఇండియా-కెనడాల మైత్రి

ప్రధాని నెహ్రూ అభిభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— "ఇండియా, కెనడా దేశాలు ఒకదానికొకటి చాల దూరంగా వున్నప్పటికీ, ఈ రెంటినీ దగ్గరగా చేర్చే విషయాలెన్నో వున్నాయి" అని నేడు రాష్ట్రపతి భవనంలో కెనడా ప్రధానిమిస్టర్ లూయీ సెయింట్ లారెంట్ గౌరవార్థం జరిగిన విందు సందర్భంలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

ఇండియాకు, కెనడాకు అనేక విషయాలలో సామ్యం వున్నదనీ, ఆ దేశాలు రెండూ మొదటి వ్యవస్థ ఒకటేనని ఆయన అన్నారు. ఎన్నుకొనే పద్ధతులలో కూడా కొంతవరకు సామ్యం వున్నదన్నారు.

అయితే, ఇండియాలోని పరిస్థితులకు, కెనడాలోని పరిస్థితులకు చాల తేడా వున్నదని, మన చరిత్రకు సంప్రదాయాలకు కెనడా చరిత్రకు సంప్రదాయాలకు ఎంతో వ్యత్యాసం కలదని శ్రీ నెహ్రూ అన్నారు. కాగా, ఈ ఉభయ దేశాల మధ్య ఎన్నో విషయాలలో భేదంతోపాటు, సామ్యంకూడా కలిసివున్నదన్నారు.

తూర్పు, పడమర విభేదాలను గురించి కొంతమంది ఏదో చెపుతూ వుంటారని, అందులో కొంత సత్యంకూడా లేకపోలేదని అంటూ, మనం తూర్పుగా పయనించి చేస్తే కెనడా వస్తుందని శ్రీ నెహ్రూ అన్నారు. అందువల్ల భౌగోళికంగాను, మరికొన్ని ఇతర విషయాలలోను తూర్పు పడమర భేదాలు కలిసిపోయి కనిపించవన్నారు. తూర్పు, పడమర భేదాలకంటె అన్యమైన భేదాలు- అనగా ఒకజాతి చరిత్రను మలిచిన ప్రత్యేక పరిస్థితులు- కొన్ని ప్రత్యేకంగా అలాగే వుండిపోతాయన్నారు. అలా వుండి కూడా మరికొన్ని పరిస్థితులు ఈ తూర్పు, పడమరలను ఒకదాని దగ్గర కొకదానిని చేర్చడం జరుగుతుందన్నారు.

కామన్ వెల్త్ ప్రధానుల సమావేశాలను గురించి ప్రస్తావించి, ఈ సమావేశాలకు ఇండియానుంచి వెళ్ళేవారికి తెలిసేదేమంటే, అన్నిటికంటె ఎక్కువగా కెనడాతో ఇండియాకు సామ్యం వున్న విషయమే నని ఆయన పేర్కొన్నారు దృక్పథాలు వేరు కావచ్చునని, మనస్ఫూర్తిగా కృషిచేస్తే ఈ ఉభయదేశాల మధ్య ఈ శ్రమ ఫలితాలను సాధించవచ్చునని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ప్రపంచంలో ఇప్పుడు ఎన్నో విభేధాలు కలవని, కొన్ని విభేదాలు చాల భయంకరంగా కూడ వున్నాయని ఆయన అన్నారు. ఈ విభేదాలను అధిగమించిన నిదర్శనాలు కూడ కలవన్నారు. ప్రతి విపత్తును పరస్పరం అర్థం చేసుకోవడం ద్వారా, స్నేహంద్వారా గడవవచ్చునని చెప్పడానికి కూడ నిదర్శనాలు కలవన్నారు. బానిసత్వంనుంచి ఇండియా, పాకిస్తాన్‌లు స్వతంత్ర దేశాలు కావడం ఈ నిదర్శనాలలో ఒకటి అన్నారు.

మిస్టర్ లారెంట్ జవాబు

కెనడా ప్రధాని సెయింట్ లారెంట్ జవాబు చెపుతూ, భారతీయులకు కెనడా ప్రజలు స్నేహం ఎల్లప్పుడూ వుండగలదని పేర్కొన్నారు.

"మా స్నేహాన్ని ప్రకటించడంలో మాకు స్వార్థంకూడ వున్నది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో ఏదైనా ఒక మహా ప్రళయం ప్రారంభిస్తే అది ఒక దేశం కో, ఒక ఖండంకో "ఆగిపోదు" అని ఆయన అన్నారు.

అదేవిధంగా, భగవంతుడిచ్చిన సృష్టి సంపదలను అనుభవించే వారున్న ఏ ఒక్క దేశానికో, ఏ ఒక్క ఖండానికో చెందినవి కావని ఆయన అన్నారు. ఆసియాలో మహా స్వతంత్రమైన భారతజాతి ప్రజలతో కెనడా ప్రజలు చేస్తున్న మైత్రి సత్ఫలితాలు అంతిమంగా వుండిపోవాలని ఆయన అన్నారు. అనేక భాషలకు, మతాలకు, సంస్కృతులకు ప్రతినిధులైన వారు సమ్మిళితం కావలసిన ఆవశ్యకత...

మిత్రరాజ్యసమితిపై చర్చిల్ అసంతృప్తి

లండన్, ఫిబ్రవరి 23—అంతేకాదు అమెరికావంటి మిత్రరాజ్య సమితి ప్రస్తుత స్వరూపంలో నిర్మించిన ఫలం దేవాకిని కాదని బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నేడు కామన్సు సభలో పేర్కొన్నారు. మిత్రరాజ్య సమితి అంటే అమూల్యమైన కోరుకొనిన సదుపాయం, ప్రజాపరంతులను నూతన యుగానికి పాంతీయ సంస్థలు ప్రాతిపదికగా, వాటిపై తుది నిర్ణయాధికారంగల బృహత్సంస్థగా వుండాలని తాను మొదటినుంచీ కోరుతున్నానని కూడా ఆయన వివరించాడు.

మలాన్ నిరంకుశత్వ నిర్ణయాలకు శ్వేతేతరుల సర్వతోముఖ సమరం

—మిస్టర్ వాల్టర్ సిసులూ హెచ్చరిక

కేప్‌టౌన్, ఫిబ్రవరి 23— శ్వేతేతర జాతులవారిని అణగదీయడానికి జరిగే సమస్త ప్రయత్నాలను తాము తీవ్రంగా ప్రతిఘటించి పోరాడగలమని ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ సెక్రటరీ-జనరల్ మిస్టర్ వాల్టర్ సిసులూ నేడు నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఈ ఏడాది దక్షిణాఫ్రికా పార్లమెంటు దురన్నీతిని తీవ్రతరంచేసే శాసనాలను ఆమోదించవచ్చునని అన్నారు.

దక్షిణాఫ్రికాలో ప్రేక్షక యూనియన్ అధికారాన్ని భారతీయుల చేతిలో పెట్టే ఒక శాసనాన్ని ప్రభుత్వం ప్రతిపాదించనున్నదని, కోర్టుల ప్రమేయం లేకుండా న్యాయశాఖా మంత్రి తన ఇష్టంవచ్చినట్లు తీసుకోవడానికి అధికారమిస్తూ కమ్యూనిజం నిరోధక శాసనాన్ని సవరించనున్నదని, జాతి ప్రాంతాల చట్టాన్ని సవరించి, రంగుజాతి వోటర్లను ప్రత్యేకంగా నివసించే తీర్మానం ఆమోదించవచ్చునని, ఆయా నిషేధాలలో ప్రయాణం చేయకుండా వుండే శాసనాన్ని పతిపాదించవచ్చునని కూడా ఆయన అన్నారు.

ఇలాంటి కిరాతక శాసనాలన్నీ గమ్యం చేరకుండేందుకు తాము విశ్రమించబోమనే తీవ్రసంకల్పంతో పోరాడగలమని ఆయన అన్నారు.

నేటాల్ ఇండియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మిస్టర్ జి. ఎస్. సింగ్ ప్రసంగిస్తూ జాతివివక్షత, సామ్రాజ్యవాదాల నిర్మూలనకోసం భారతీయులు పోరాడగలరని అన్నారు.

దక్షిణాఫ్రికాకు "స్వాతంత్ర్యం" వచ్చేవరకు శ్వేతేతరుల పోరాటం సాగుతూనే వుండగలదని డాక్టర్ జి. ఎం. నాయకర్ తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

ఇదిఇలా వుండగా పార్లమెంటులో ఆదివాసి వ్యవహారాల మంత్రి ప్రతిపాదించిన ఒక బిల్లుపట్ల కొందరు సభ్యులు తీవ్ర ప్రాతికూల్యాన్ని వెల్లడించారు.

యూనియన్ జాక్ నిషేధానికి ప్రయత్నం

కేప్‌టౌన్, ఫిబ్రవరి 23—దక్షిణాఫ్రికాలో ఇకముందునుంచి జరిగే ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలోను దక్షిణాఫ్రికా జాతీయ పతాకాన్ని మాత్రమే ఎగురవేసి, ఇంగ్లీషులోను ఆఫ్రికన్స్ భాషలోను రచింపబడిన దక్షిణాఫ్రికా జాతీయగీతాన్ని మాత్రమే పాడాలని సూచించే ప్రభుత్వపక్ష సభ్యుడొకడు నేడు అసెంబ్లీలో ఒక శాసనాన్ని ప్రతిపాదించాడు.

దక్షిణాఫ్రికా స్వతంత్రదేశమని అందుచేత ప్రతిసారి పతిపోటే యూనియన్ జాక్‌ను ఎగురవేయవలసిన పనిలేదని ప్రధాని డాక్టర్ మలాన్ ఈ సందర్భంలో పేర్కొన్నాడు.

అయితే ఈ విషయమై అంత పట్టుబట్టవలసిన పనిలేదని అన్నాడు.

దక్షిణాఫ్రికాలో అవినీతి నిర్మూలన చట్టం కేసులు

కేప్‌టౌన్, ఫిబ్రవరి 23— శ్వేత, శ్వేతేతర ప్రజల మధ్య పెళ్ళిళ్ళు జరగరాదని నిషేధిస్తూ డాక్టర్ మలాన్ ప్రభుత్వం అమలు జరిపిన శాసనం ప్రకారం 1952 సంవత్సరంనుంచి ఇప్పటివరకు 300 మందికి పైగా శిక్షించబడ్డారని తెలుస్తున్నది.

ఇందులో 152 మంది శ్వేతిజాతుల వారు, 162 మంది శ్వేతేతరులు వీరందరూ జైయిళ్ళకు పంపించబడ్డారు.

దక్షిణాఫ్రికాలో శ్వేతజాతుల పవిత్రతను కాపాడడంకోసం మలాన్ ప్రభుత్వం మూడేళ్ళకితం ఈ చట్టాన్ని చేసిన సంగతి పాఠకులకు విదితమే.

ఏప్రిల్ 15, 16, 17 తేదీలలో కలకత్తా కార్పొరేషన్ భవనంలో ఆసియా రాజ్యాలకు చెందిన మేయర్ల సభ జరుగుతుంది.

...పట్టిది మాత్రమే కాదు అని ఆయన వక్కాణించారు.

కెనడా చెయ్యవలసిన పని ఎంతో వున్నదని, ప్రపంచంలో శాంతి భద్రతలు వుంటేనేగాని ఏ పనీ చెయ్యలేమన్నారు.

ప్రపంచంలోని ప్రజలలో సగంమందికి పైగా ఆసియాలో వుంటున్నారని, ఈ సత్యాన్ని అందరూ గుర్తించడం ఒక ఆశాస్యవంతమైన విషయమని, శుభసూచకమని అన్నారు.

కెనడా పౌరులకు హితవు

అంతర్జాతీయ పరిస్థితి చక్కబడుతున్నదని, ప్రపంచంలో వివేకం ఉదయిస్తున్నదని, కాగా మరో మహా ప్రళయానికి ప్రపంచం గురి కాకపోవచ్చునని, నేడు ఇక్కడి కెనడా రాయబారి కార్యాలయసిబ్బంది, కెనడా పౌరులుగల సమావేశంలో మాట్లాడుతూ కెనడా ప్రధాని మిస్టర్ సెయింట్ లారెంట్ పేర్కొన్నారు.

ఇండో-చైనాపై నెహ్రూ సూచన

ఆసియా-ఆఫ్రికా రాజ్యాల చర్చ

న్యూయార్క్, ఫిబ్రవరి 23—ఇండో-చైనాలో యుద్ధం విరమించబడాలని ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిపై మిత్రరాజ్య సమితిలోని ఆసియా-ఆఫ్రికా రాజ్యాలవర్గం నేడిక్కడ చర్చ జరిపింది.

ఈ సమావేశంలో ఇరాక్ ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ ... ప్రభుత్వ ప్రతినిధి ... దీని గురించి [illegible].

బ్రిటిష్ ప్రభుత్వం వైఖరి

లండన్, ఫిబ్రవరి 24—ఇండో-చైనాలో యుద్ధం విరమించబడాలని ఇండియా ప్రధాని నెహ్రూ చేసిన సూచన బ్రిటిష్ ప్రభుత్వ వర్గాలవారు [illegible] అన్నారు.

ఈ సూచనపై ఫ్రెంచి ప్రభుత్వం వైఖరి కోసం బ్రిటిష్ ప్రభుత్వం ఎదురుచూస్తున్నది.

ఈ లోగా, ఇండో-చైనా ప్రాంతంలో ఈ దశ పరిస్థితి [illegible] బ్రిటిష్ ప్రభుత్వం ... తెలియవచ్చింది, అయితే ఇండో-చైనాలో ఎప్పటికి ... ముఖ్య పట్టణాల నిర్ణయాలను ... పెన్నా [illegible]

(రాయిటర్)

వాషింగ్టన్, ఫిబ్రవరి 23—అమెరికా వైమానిక దళాలకు చెందిన ఇండో-చైనాలో పనిచేసే ప్రాంతంలో యుద్ధ విమానాల మరమ్మతులకు, పర్యవేక్షణకు 12 మంది నిపుణులను పంపించినారు.

మెకార్థీ విధానాలపై విమర్శ

అమెరికాలో ఉపాధ్యాయుల ఆందోళన

న్యూయార్క్, ఫిబ్రవరి 22—అమెరికాలో మెకార్థీ కమిటీ నానాటికీ ఉపాధ్యాయుల స్వేచ్ఛకు భంగం కలిగించేందుకు భావాలపై దాడిచేస్తూ అండదండలిస్తూ నిరంకుశంగా ... విమర్శిస్తున్నాయని ... యూనివర్శిటీ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ రాబర్ట్ హచిన్స్ ఈ వారం 'లుక్' పత్రికలో ఒక వ్యాసం వ్రాశాడు.

ఇటువంటి స్వేచ్ఛాభంగకర విధానాలను గురించి వర్ణించడానికి అవకాశం లేకుండా పోతున్నదని, విద్యావిధానం దెబ్బతింటున్నదని కూడా ఆయన హెచ్చరించాడు.

యూరప్ రక్షణ సంస్థకు బ్రిటన్, అమెరికాల మద్దతు

త్వరలోనే సంభాషణలు పునః ప్రారంభం కాగలవని కామన్సు సభలో ఈడెన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 24— యూరోపియన్ రక్షణ సంస్థతో బ్రిటన్‌కు వుండగల సంబంధాలను గురించి సంభాషణలు తిరిగి త్వరలోనే పారిస్‌లో కొనసాగించబడగలవని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్ నేడు కామన్సు సభలో ప్రకటించాడు.

యూరోపియన్ రక్షణ సంస్థను బలపరచడం విషయమై బ్రిటన్, అమెరికాల మధ్య కూడా చర్చలు పునః ప్రారంభించబడగలవని ఆయన విశదం చేశాడు.

ఇటీవల బెర్లిన్‌లో జరిగిన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని గురించి నేడు కామన్సులో చర్చ ప్రారంభిస్తూ, బెర్లిన్ సంభాషణలు "ఆశాభంగకరంగాను, నిష్ఫలంగాను" వున్నవనీ, అయితే ఆ సంభాషణలు జరగడం మంచిదే అయిందనీ మిస్టర్ ఈడెన్ తెలియజేశాడు.

ఇండో-చైనా సమస్యపై చర్చకు ఏప్రిల్‌లో జెనీవాలో సమావేశం జరపడానికి నిశ్చయించడం బెర్లిన్ సమావేశం సాధించిన ఒక విజయమని చెప్పవచ్చుననీ, బెర్లిన్ సమావేశం వల్ల పెద్ద ఫలితమేమీ కలగకపోయినా అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితి ఏమీ హెచ్చలేదని, జర్మనీ, ఆస్ట్రియా సమస్యలపై పాశ్చాత్య రాజ్యాలకు, రష్యాకు మధ్య విభేదాలేమీ తొలగలేదనీ మిస్టర్ ఈడెన్ వివరించాడు.

సమావేశంలో సెనేటగకు బెర్లిన్ సమావేశ ఫలితాలను నివేదించాడు.

జెనీవా ఎదిరికొంటూ, ఇండో-చైనా సమస్యల పరిష్కారానికి తప్పక దోహదం చేయగలదని మిస్టర్ డల్లెస్ ఆశిస్తున్నట్లు ఈ సంఘం అధ్యక్షుడు సెనేటర్ వైలీ పత్రికా విలేకరులకు తెలియజేశాడు.

కొరియా, ఇండో-చైనా సమస్యలపై చర్చకు ఏప్రిల్ 26 వ తేదీని జెనీవాలో ఒక సమావేశాన్ని జరపడానికి ఇటీవల బెర్లిన్‌లో జరిగిన అగ్రరాజ్య చతుష్టయ సమావేశం నిర్ణయించినట్లు కొరియా అమెరికా మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ మిస్టర్ హామర్ షెల్డ్ తెలియపరిచింది.

హామర్ షెల్డ్ హర్షం

ఇండో-చైనాలో యుద్ధవిరమణ అత్యంత వాంఛనీయమని మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ మిస్టర్ హామర్ షెల్డ్ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు.

ఇండో-చైనాలో యుద్ధం వెంటనే విరమించబడాలని ఇండియా ప్రధాని నెహ్రూ చేసిన విజ్ఞప్తిని ఆయన గట్టిగా బలపరిచాడు.

ఇండో-చైనాపై చర్చకు జెనీవా సభ ఏర్పాటు

మిస్టర్ డల్లెస్ సమర్థన

వాషింగ్టన్, ఫిబ్రవరి 24—ఇటీవల బెర్లిన్‌లో జరిగిన అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సభలో రష్యాదేపై చేయి అయినట్లు చేయబడుతున్న ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ నేడిక్కడ రేడియోలో ప్రసంగిస్తూ పేర్కొనడం జరిగింది.

దూరప్రాచ్య సమస్యలపై చర్చకు ఏప్రిల్‌లో జెనీవాలో చైనాతో చర్చలు జరపడానికి బెర్లిన్ సభ చేసిన నిర్ణయాన్ని ఆయన గట్టిగా సమర్థించాడు.

జెనీవా సమావేశంలో చైనీస్ రిపబ్లిక్ ప్రతినిధులతో కొరియా, ఇండో-చైనా మున్నగు దూరప్రాచ్య సమస్యలనుగురించి చర్చలు జరపడానికి అమెరికా సమ్మతించినప్పటికీ అది చైనీస్ రిపబ్లిక్‌ను గుర్తించినట్టు కాబోదని స్పష్టంచేశాడు.

పశ్చిమ యూరప్ సమైక్యసాధనకు, దాని ప్రాబల్యసాధనకు కృషి యథాప్రకారం కొనసాగగలదనీ, ఆసియాలో చైనా కోరితే కొరియా సమైక్యం సాధించబడి, ఇండో-చైనాలో దురాక్రమణకు ఎల్లప్తి చెప్పబడగలదని, బెర్లిన్ సమావేశం ఫలితంగా ఈ ముఖ్యసమస్యలపై చర్చకు ఏర్పాటులు జరిగాయని ఆయన పేర్కొన్నాడు.

మిస్టర్ డల్లెస్ నేడు సెనేట్ విదేశాంగ వ్యవహారాల సంఘం ప్రయివేటు...

ఇండో-చైనాపై జెనీవాలో సభ

ఫ్రెంచి విదేశాంగ మంత్రి వైఖరి

పారిస్, ఫిబ్రవరి 24—దూరప్రాచ్య సమస్యలపై చర్చకు జెనీవాలో ఏప్రిల్ 26 వ తేదీని సభను ఏర్పాటు చేయడానికి నిర్ణయించడం బెర్లిన్ సమావేశం సాధించిన విజయాలలో ముఖ్యమైనదనీ, జెనీవా సమావేశంలో కొరియా, ఇండో-చైనా సమస్యలపై ఏకకాలంలో చర్చలు జరగగలవనీ ఫ్రెంచి విదేశాంగమంత్రి మిస్టర్ బిదా పార్లమెంటుకు చెందిన విదేశాంగ వ్యవహారాల సంఘానికి నేడు నివేదించినట్లు లాబీ వర్గాలద్వారా తెలుస్తున్నది.

నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ విజ్ఞప్తిపై వ్యాఖ్యానిస్తూ, శాంతి ప్రియులందరూ వలెనే పండిట్ నెహ్రూ కూడా ఇండో-చైనాలో యుద్ధం వెంటనే విరమించబడాలని విజ్ఞప్తి చేశాడని, అయితే ఆయన సూచన ఫ్రెంచి వ్యవహారాలలో జోక్యంగాగాని, మధ్యవర్తిత్వం నెరపడానికి వాగ్దానంగాగాని పరిగణించబడరాదని మిస్టర్ బిదా స్పష్టంచేశాడు.

నైరోబి, ఫిబ్రవరి 24—బ్రిటిష్ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆఫ్రికన్ కార్మికులకు ఇచ్చే జీతం ఎందుకూ చాలడంలేదని గిడిచిన ఏప్రిల్‌లో నియమించబడిన ఎంక్వయిరీ పరిశీలక సంఘం తన నివేదికలో పేర్కొంది.

టర్కీ-పాకిస్తాన్ సైనిక సంధిలో చేరడానికి ఇరాక్ సంసిద్ధత

బాగ్దాద్, ఫిబ్రవరి 24— ఇరాక్ పాశ్చాత్య రాజ్యాల దగ్గరనుంచి సైనిక సహాయాన్ని స్వీకరించగలదని టర్కీ-పాకిస్తాన్ సైనిక సంధిలో చేరే విషయమై యోచించగలదని ఇరాక్ ప్రధాని డాక్టర్ ఫాదిల్ జమాలి నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

పరస్పర రక్షణ సంధి కుదుర్చుకోవడానికి టర్కీ-పాకిస్తాన్‌లు తీసుకున్న నిర్ణయాలను ఆయన స్వాగతించాడు. ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలు సన్నిహితంగా పెంపొందినవని అన్నాడు.

ఈ సందర్భంలో ఇరాక్ ఆ ఒప్పందంలో చేరే విషయంలో ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని ఇరాక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కూడా సిద్ధమేనని ఆయన అన్నాడు.

ప్రపంచ రక్షణ కాలంలో అతి ప్రధానమైన అవసరం ... ఇరాక్ ఎప్పుడూ సిద్ధంగా వుంటుందని ఆయన ఉద్ఘాటించాడు.

శాంతిభద్రతల రక్షణ ప్రక్రియలో ఇరాక్ టర్కీల ఆరాటాలు ఒక్కటేనని, ఉభయుల పరస్పర సహకారం తప్పక ఆవశ్యకమని అన్నాడు.

టర్కీ-పాకిస్తాన్ ఒప్పందం ... తమకు మిత్రులతో ఇతర సమస్యల విషయంలో ... తమ అభిప్రాయాలు తెలియజేయవలసి ఉంటుందని ఆయన అన్నాడు.

అయితే ఇరాక్ ఆ ఒప్పందంలో చేరే ఆలోచన ఇంకా లేదని ఆయన అన్నాడు.

ఇరాక్ ... ఒప్పందంలో చేరడం ఇరాక్‌కు అనుకూలంగా ఉంటుందా అనే విషయంపై ఆలోచిస్తున్నట్లు, టర్కీ-పాకిస్తాన్ ఒప్పందం పట్ల ఇరాక్ ఉదాసీనంగా లేదని, ఇరాక్ ... కాదని ఆయన అన్నాడు.

అరబ్ రాజ్యాలు అన్నీ కలిసి ఒప్పందం చేసుకోవలసి వున్నదని అన్నాడు.

వాషింగ్టన్ వర్గాల హర్షం

టర్కీ-పాకిస్తాన్ రక్షణ సంధిలో ఇరాక్ చేరగలదన్న వార్త వాషింగ్టన్ వర్గాలవారికి ఎంతో హర్షాన్ని కలిగిస్తున్నది. ఈ సందర్భంలో ఇరాక్ ప్రధాని చేసిన ప్రకటన వీటికి చాలా సంతోషాన్ని కలిగించింది. అందువల్ల కమ్యూనిజం బారినుంచి రక్షణకు తాము చేస్తున్న ఏర్పాటులో ఇప్పటివరకు వున్న ఖాళీ కొంతవరకు భర్తీకాగలదని వారు నమ్ముతున్నారు.

టర్కీ విదేశాంగమంత్రి ప్రకటన

అంకారా, ఫిబ్రవరి 24—టర్కీ విదేశాంగ మంత్రి మిస్టర్ ఫాద్ కొప్రూలూ నేడు టర్కిష్ నేషనల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ టర్కీ-పాకిస్తాన్ సైనిక ఒడంబడికలో శాంతి భద్రతలను కాంక్షించే ప్రతి దేశమూ చేరవచ్చునని అన్నాడు.

ఇండియాతో సైతం సత్సంబంధాలను పెంపొందించుకోవడమే టర్కీ అభిమతమని ఆయన స్పష్టం చేశాడు.

అయితే టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక సైనిక సంధి రూపంలో ఉండదని, శాంతి భద్రతల రక్షణే దాని ప్రధాన లక్ష్యమని ఆయన వివరించాడు.

టర్కిష్ నేషనల్ అసెంబ్లీలో విదేశాంగ శాఖలబడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో ప్రసంగిస్తూ ఈ ఒడంబడికలో చేరదలచుకున్న ప్రతిదేశం తమ తమ భౌగోళిక పరిస్థితులనుబట్టి స్వేచ్ఛగా చేరవచ్చునని ఆయన పేర్కొన్నాడు.

టర్కీ ప్రెసిడెంట్ అమెరికాకు...

సిరియాలో పాకిస్తాన్ రాయబారి ప్రకటన

డమాస్కస్, ఫిబ్రవరి 23—ఆయా రాజ్యాల శ్రేయస్సుకు విరుద్ధమైన పనులేవీ చేసి, పాకిస్తాన్ ఎప్పుడూ ఎరుగదని పాకిస్తాన్, సోర్దాన్‌లలో పాకిస్తాన్ రాయబారి మిస్టర్ మహమ్మద్ ఇంటు ఖ్వాసు పేర్కొన్నాడు.

టర్కీ-పాకిస్తాన్ ఒడంబడికవల్ల ఆ ప్రాంతంలో ఎవరికి నష్టం కలగదని, ఆ ప్రాంత రక్షణకు ఏ ఒక్కరి భయం ఉండబోదని కూడా ఆయన అన్నాడు.

ఈ ఒడంబడికలో చేరవలసిందిగా పాకిస్తాన్ ఆయా రాజ్యాలు వేటినీ కోరబోదని అన్నారు.

సిరియా, లెబనాన్‌లతో పాకిస్తాన్ వాణిజ్య ఒడంబడిక కుదుర్చుకోదలచినదని అన్నారు.

అమెరికా సైనిక సహాయాన్ని గురించి ప్రస్తావించి, ఆ సహాయం బాదాయం అక్కడ రక్షణ చేసుకోవడానికి, పాకిస్తాన్ ఈ విషయమై వున్నదని అన్నారు.

ఈ ఏడాది టర్కీకి అమెరికా నుండి 450 లక్షల డాలర్ల విలువగల ఆయుధ సహాయం లభించవచ్చునని భావించబడుతున్నది.

ఆఫ్ఘన్ ప్రధాని వ్యాఖ్య

కాబూల్, ఫిబ్రవరి 25—టర్కీ-పాకిస్తాన్ మైత్రి, ఎంతో కేవలం ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ఉభయ దేశాలమధ్య గల సంబంధాలను ఏదీ కాని అందులో సైనిక సహాయం అంతర్భాగంగా ఉండకపోవడం లేదని ఆఫ్ఘన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావూద్ ఖాన్ నేడిక్కడ పేర్కొన్నాడు అయితే పఖ్తూనిస్తాన్ సమస్యను తేలేంత వరకు ఆఫ్ఘన్‌స్తాన్ పాకిస్తాన్‌తో మైత్రి సంధి చేసుకోజాలదని ఆయన అన్నాడు.

కాబూల్ రేడియో విమర్శ

అమెరికా-పాకిస్తాన్ సైనిక సంధిలో ఒక భాగంగా టర్కీ-పాకిస్తాన్‌లు పరస్పరం మైత్రి సంధి కుదుర్చుకోవడంవల్ల ప్రపంచ శాంతికి, ఆసియాక్ ముఖ్య ప్రాంతాలకు దేశం శాంతికి భంగం కలిగే సూచనలు కనబడుతున్నవని కాబూల్ రేడియోలో ఒక అధికార వ్యాఖ్యాత విమర్శించాడు.

కావలెను

సుస్థాపితమైన ఒక జీవిత బీమా కంపెనీ తరుపున మద్రాసు ఆంధ్ర స్టేటు కొన్ని ముఖ్య నగరాలలోను, జిల్లాలలోను ప్రతినిధులుగా పనిచేయడానికి పలుకుబడి గలవారినుండి దరఖాస్తులు కావలెను. సెలెక్టు చేసుకొన్న అభ్యర్థులకు మంచి నెల జీతము అలవెన్సు యివ్వబడును. త్వరిగా ప్రమోషన్ అయ్యే అవకాశం వున్నందున పురోభివృద్ధి కోరిన వారికి మంచి తరుణం. సాంఘిక ప్రతిపత్తి, లోగడ అనుభవం (వున్న యెడల) తెలుపుతూ వెంటనే దరఖాస్తు పెట్టుకో వచ్చును.

బ్రాంచి మేనేజరు :
జంగలక్ష్మి ఇన్స్యూరెన్సు లిమిటెడ్,
53/బి, సెకండ్ లైన్ బీచి, మద్రాసు - 1.

అనేకమంది సుప్రసిద్ధ డాక్టర్లచే ప్రశంసింపబడినది.

ఎల్లప్పుడు వాడండి.

కోల్ డెక్స్



జలుబులు, దగ్గు, ఇన్‌ఫ్లూయంజా వగైరాలకు,
నేటి కోల్‌డెక్సునే వాడండి. ప్రతిచోటా దొరుకుతుంది.
ఆంధ్రకు హోల్ డిస్ట్రిబ్యూటర్లు:
నేషనల్ సేల్సు అండ్ సర్వీస్ (నదరన్) లిమిటెడ్.
విజయవాడ - 2.

కావలెను

స్క్వేర్‌వర్ద్ నగదు రశీదులు
స్టాకు చేయుటకు

అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను

రూ. 10 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను

కమీషన్ 10%

సొమ్ము ముందుగా పంపవలెను

పైకముకోసహా ఆర్డర్లు (మనీయార్డరుద్వారా అయితే మనీయార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.

స్క్వేర్‌వర్త్స్ లిమిటెడ్, సెక్రటేరియట్ సి. ఆర్.,

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్ మద్రాసు-2

వెను వెంటనే

బాధనుంచి విముక్తి

'CAFIASPIRIN'

ఉష్ణ దేశాల లోని అతి తీవ్రతరమైన వాతావరణ పరిస్థితులలో బాధోపశమనానికి గాను తయారు చేయబడి, పరీక్షల అనంతరం నిర్ధారించబడినది కాఫియాస్పిరిన్ అన్నిరకాల నొప్పులను తక్షణమే నివారించి, దానితోపాటు గానే మనస్సుకు ఉల్లాసాన్ని, శరీరానికి ఉత్సాహాన్ని కాఫియాస్పిరిన్ కలిగిస్తుంది.

BAYER

'CAFIASPIRIN'

THE SPECIAL ASPIRIN FOR THE TROPICS

Bayer

LEVERKUSEN-GERMANY

క్రీడాలోకం

బాపట్ల విద్యార్థుల క్రీడోత్సవం

శ్రీ సి. శ్యామసుందరరావుగారికి ఛాంపియన్‌షిప్

బాపట్ల, ఫిబ్రవరి 22 — బాపట్ల వ్యవసాయిక కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిన్న జరిగిన క్రీడోత్సవంలో వ్యక్తిగత క్రీడోత్సవ ఛాంపియన్‌షిప్, సర్వతోముఖ ప్రజ్ఞాశాలి (ఆల్ రౌండ్ స్పోర్ట్స్ మన్) బిరుదు శ్రీ సి. శ్యామసుందరరావు గారు సాధించారు.

వివిధ పోటీలలో గెలిచిన వారి పేర్లు దిగువ పేర్కొనబడినవి:

100 మీటర్ల పరుగు: జి. సీతారామారావు; 200 మీటర్ల పరుగు: పి. శ్రీనయ్య; 400 మీటర్ల పరుగు: సి. శ్యామసుందరరావు; 800 మీటర్ల పరుగు: జి. వెంకటేశ్వర్లు. సి. శ్యామసుందరరావు; 1500 మీటర్ల పరుగు: ఇంక్ లీఫ్ కప్పు పి. శ్యామసుందరరావు; హర్డిల్స్ రేస్: సి. శ్యామసుందరరావు; ఇనుపగుండు విసురుట: సి. శ్యామసుందరరావు; ఈటె విసురుట: సి. శ్యామసుందరరావు; చక్రము విసురుట: పి. శ్రీనయ్య; హైజంప్: టి. జాన్‌సన్; హాప్ స్టెప్ అండ్ జంప్: టి. జాన్‌సన్; ఎత్తు మాకు: సి. శ్యామసుందరరావు.

గడకఱ్ఱతో దూకుట: పి. శ్రీనయ్య. ఆఫ్ స్టికల్ రేసు: పి.వి. రమణారావు; 440 మీటర్ల రిలే రేస్: ఫైనల్ యియర్ జట్టు. వ్యక్తిగత క్రీడోత్సవ ఛాంపియన్ షిప్ కప్ శ్రీ సి. శ్యామసుందరరావు గారికి లభించింది. ఈ యూనివర్సిటీ డాల్ షీల్డు, ఎక్కువ మార్కులు వచ్చిన ఫైనల్ ఇయర్ వారికి సంగబడింది. సర్వతోముఖ ప్రజ్ఞాశాలికి నిర్దేశింపబడిన రామస్వామి శివన్ కప్ కూడా శ్రీ సి. శ్యామసుందరరావు గారికి లభించింది. శ్రీ కె. వి. సుబ్బారావు గారికి కర్ట్ లేవన్ ప్రైజు ఇవ్వబడింది. (మ వి)

ప్రభుత్వోద్యోగులకు ఆటల పోటీలు

ఒంగోలులో

ఒంగోలు ఫిబ్రవరి 22 — ఒంగోలు నాన్-గెజెటెడ్ ఉద్యోగుల సంఘంవారి ఆధ్వర్యాన జిల్లా ఆటల పోటీలు 19వ తేదీనుంచి యిక్కడ జరుగుచున్నవి. బ్యాడ్ మింటన్, వాలీ బాల్, క్యారమ్సులో యీ పోటీలు జరుగుచున్నవి.

జిల్లాలోని, రాష్ట్ర, కేంద్రప్రభుత్వముల లోని ఉద్యోగులు పాల్గొంటున్నారు. (మ. వి)

లంకలో హైదరాబాద్ ఫుట్‌బాల్ జట్టు

కొలంబో, ఫిబ్రవరి 24 — 19 మంది సభ్యులు గల హైదరాబాద్ ఫుట్‌బాల్ జట్టు ఒకటి హైదరాబాద్ నుంచి నేడు ఇక్కడకు వచ్చింది. ఈ ఆటగాండ్రు రెండువారాలపాటు సింహళంలో సన్నాహక పోటీలలో పాల్గొంటారు.

సింహళం ఎలివెన్ జట్టుకు, హైదరాబాద్ ఎలివెన్ జట్టుకు రెండు టెస్టు పోటీలు కూడా ఏర్పాటు చేయబడినవి.

చెన్నరాజధాని పోటీలు

మద్రాసు, ఫిబ్రవరి 25 — చెన్నరాజధాని ఫుట్‌బాల్ పోటీలలో నిన్న తెలుగు కూడు జట్టు మైసూర్ స్టేట్ పోలీసు, తొమ్మిదవ గూర్ఖా రైఫిల్సును 2-1 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు వచ్చింది.

పోటీ రసవత్తరంగా వుంది. గూర్ఖా జట్టులో కాంబినేషన్ లోపమైంది.

తంజావూరు జట్టుపై బి అండ్ సి మిల్సు గెలుపు

మద్రాసు, ఫిబ్రవరి 24 — చెన్నరాజధాని ఫుట్‌బాల్ పోటీలలో నిన్న సాయంకాలం బి అండ్ సి మిల్సు అథ్లెటిక్ అసోసియేషన్ జట్టు తంజావూరు యంగ్ స్టార్సును 2-1 గోలులతో ఓడించి క్వార్టరు ఫైనల్‌కు వచ్చింది.

వీరరాఘవన్, చిత్తాయ్ గార్లు విజేతలకు, రాజన్న తంజావూరు జట్టుకు గోలులు సాధించారు.

10 వేల మీటర్ల నడక

హర్నాయక్ సింగ్‌చే కొత్త రికార్డు స్థాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — శాంతి సైనికుల ఆటల పోటీలలో 10 వేల మీటర్ల నడక పందెం నేడిక్కడ జరిగినప్పుడు కశ్మీర్ కమాండ్‌కు చెందిన నాయక్ హర్నాయక్ సింగ్ కొత్త శాంతి రికార్డు సాధించారు. వర్షం కురుస్తూ నేల తడిసి బురదమయమైనప్పటికీ, హర్నాయక్ సింగ్ దూరం 10 వేల మీటర్ల దూరాన్ని 50 నిమిషాల 20.5 సెకండులలో నడిచి కొత్త శాంతి రికార్డు సాధించారు.

3 వేల మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో

మూడు వేల మీటర్ల స్టీపుల్ ఛేజ్ పోటీలో లాన్స్ నాయక్ [illegible] శాంతి రికార్డును అధిగమించాడు. ఆ దూరాన్ని తొమ్మిది నిమిషాల 24.4 [illegible]

"కాశ్మీర్‌లో పరిష్కార సాధనకు నే నిప్పుడు చేయగలిగింది ఏమీ లేదు"

— ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ ప్రకటన

లాహోర్, ఫిబ్రవరి 24 — ఆరేళ్ళ కితం తనను జెయిలుకు పంపించక పూర్వం కాశ్మీర్ వివాద పరిష్కారానికి తన పలుకుబడి వినియోగపడేదేమో కాని, ఇప్పుడు తాను చేయగలిగింది ఏమీ లేదని నేడిచ్చట సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ పేర్కొన్నాడు.

రావల్పిండి నుంచి ఆయన ఇక్కడకు వచ్చినప్పుడు పత్రికా విలేకరులు కలుసుకొని, లాహోర్ కాశ్మీర్ ప్రజలు తమ మాట వింటారని, కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేర్పవలసిందిగా వారికి తను చెప్పగలరని లోపడ ఆయన అన్న సంగతి గురించి చేయగా ఆయన పై సమాధానమిచ్చి ఇంకా ఇలా అన్నాడు:—

"పాకిస్తాన్‌లో చేరవలసిందిగా కాశ్మీరీలను నేను ఇప్పుడు చెబితే 'ఎవడ వయ్యా నువ్వు! నీ పాకిస్తాన్‌లో నీకు జరిగిన మర్యాద యేమిటి?' అని వారు నన్ను ప్రశ్నించవచ్చు."

ఆరేండ్ల క్రితం మధ్యవర్తిత్వం జరుపవలసిన మిస్టర్ జిన్నాకు తాను సూచన చేసినప్పటికంటె కాశ్మీర్ సమస్య ఇప్పుడు చాలా క్లిష్టమైపోయిందని కూడా సరిహద్దు గాంధీ అన్నాడు.

ఏ రాజకీయ వివాదం గురించి అయినా తన అభిప్రాయం వెల్లడించడానికి ఆయన నిరాకరించాడు.

1818 నాటి బెంగాల్ రక్షణ నిబంధనల ప్రకారం తానింకా డిటెన్యూయేనని, పాకిస్తాన్ పంజాబులో తనపైగల ఆంక్షలు రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు వ్రాతపూర్వకంగా ఇంకా తనకు చేరలేదని ఆయన అన్నాడు.

రావల్పిండి నుంచి ఆయన తన కార్యక్రమం గురించి వాగ్దానంగా చెప్పినప్పటికీ పాకిస్తాన్ పంజాబులో యథేచ్ఛగా తిరగడానికి గాని, తనకు తోచినట్టు మాటాడడానికి గాని నిజానికి ఇంకా తనకు స్వేచ్ఛ లేదని పత్రికా విలేకరులకు చెప్పడానికి ఆయన పదే పదే యత్నించాడు.

పాకిస్తాన్-టర్కీ సంధి గురించి, పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం చేయనుండడం గురించి అభిప్రాయాలు వెల్లడించమని కోరగా తానింకా ఆ సమస్యలను పరిశీలించలేదని ఆయన అన్నాడు.

రెడ్ షర్ట్ సంస్థను గురించి ప్రశ్నించగా, భారత విభజనకు పూర్వం బ్రిటిష్ ప్రభుత్వమూ, విభజనానంతరం పాకిస్తాన్ ప్రభుత్వమూ భావించి, వ్యవహరిస్తున్నట్టుగా అది రాజకీయ సంస్థ కాదని, ప్రజలను సంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి పరచడం, తిరుగులేని సేవ, జాతీయతే దాని లక్ష్యాలని అన్నాడు.

తనను ఆరేళ్ళ ప్రభుత్వం జైలులో పుంచింది. తాను ఒక నేరం చేసినందుకు కాదనీ, తన సంపదను రద్దు చేయడానికి, తన భావాలు మార్చుకోవడానికి తను నమ్మించక పోవడమే దీనికి కారణం అని అన్నాడు.

ఇపీ పకీర్‌తో తనకు సంబంధం ఉన్నదని చేసిన ఆరోపణను "ఇది స్వార్థపరులు సాగించిన ప్రచారం మాత్రమే" అని ఆయన ఖండించాడు.

ఈ ఆరోపణను గురించి గాని, వేరే మరొక ఆరోపణను గురించి గాని విచారించడానికి ప్రభుత్వం ఏ సంఘాన్ని అయినా నియమించగల పక్షంలో దాని యెదుట నిలబడ్డానికి సర్వదా తాను సిద్ధమేనని చెప్పి, "ఈ ఆరోపణలు ఏవైనా నిజమని తేలితే [illegible]"

ఉత్తరప్రదేశ్‌లో 5 లక్షల ఎకరాల భూమి సేకరణ

భూదాన యజ్ఞ సమితివారిదే

లక్నో, ఫిబ్రవరి 23 — ఉత్తరప్రదేశ్ భూదాన యజ్ఞ సమితివారు ఇప్పటివరకు ఐదు లక్షల ఎకరాల భూమిని సేకరించారు. ఈ [illegible] నెలలో ఇక్కడ [illegible] సేకరించాలని ఆశిస్తున్నారు.

ఇప్పటికి 105 [illegible] అవసరమైన [illegible] భూమిని [illegible] ప్రత్యేక కృషిచేసి [illegible].

పదివేలు నెలలలో ఈ భూమిని భూమిలేని వ్యవసాయదారులకు పంచి పెట్టాలని నిశ్చయించబడింది.

బుందేల్‌ఖండ్ జిల్లాల్లో ఈ ప్రదేశ్ రాజకీయ [illegible] ప్రాంతాల నిమిత్తం [illegible] అప్పుడు ఆయనకు సమర్పించే నిమిత్తం రాష్ట్రంలో 10 వేల ఎకరాల భూమిని సేకరించాలని నిశ్చయించారు.

పురుషోత్తపూరి, ఫిబ్రవరి 23 — శ్రీ అరవిందాశ్రమ మాతృ జన్మ దినోత్సవ సందర్భాన నేడిచ్చిన సందేశంలో "మృత్యువు నియంత్రణ విషయమై ఆలోచించడంటే, మీరు దానికి తయారైనారా యన్నమాటే" అని పేర్కొన్నారు.

ఆశీర్వాదాలతో పాటు, "మృత్యువు నియంత్రణ దానిని నిర్జించడానికి గల ప్రభువిత్వ సాధనాలు" అనే వ్యాసం ముద్రించబడ్డ కరపత్రాన్ని కూడా అందజేశారు.

సరిహద్దు గాంధి డిటెన్షన్ పట్ల నిరసన

పశ్చిమ పంజాబ్ అసెంబ్లీలో వాకౌట్

లాహోర్, ఫిబ్రవరి 23 — నేడు పశ్చిమ పంజాబ్ అసెంబ్లీలో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ డిటెన్షన్‌ను గురించి చర్చించాలనే తీర్మానంతో పాటు దాదాపు 20 ప్రతిపక్షుల అడ్జర్న్‌మెంట్ తీర్మానాలను స్పీకర్ తోసిపుచ్చినందుకు నిరసనగా ప్రతిపక్ష సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

బడ్జెట్ సమావేశంలో ఈ అడ్జర్న్‌మెంట్ తీర్మానాలను ప్రతిపాదించవచ్చునని స్పీకర్ రూలింగు ఇచ్చాడు.

ప్రశ్నల సమయంలో ఒక ప్రతిపక్ష సభ్యుడు గఫార్ ఖాన్ విడుదల చేయబడ్డాడా, లేక ఇంకా డిటెన్యూయేనా అని ప్రశ్నించాడు. ఈ విషయమై కేంద్ర పాకిస్తాన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సూచన లేవైనా పంపిందా అని కూడా ప్రశ్నించాడు.

ముఖ్యమంత్రి నూన్ జవాబు చెబుతూ గఫార్ ఖాన్ కేంద్ర ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం డిటెయిన్ చేయబడ్డాడని, ఈ ప్రశ్నకు జవాబు చెప్పడం ప్రయోజనకరం కాదని అన్నాడు.

బొంబాయి నగరం భవిష్యం

ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని సూచన

బొంబాయి ఫిబ్రవరి 23 — బొంబాయి నగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చాలనే వాదం అనాలోచితమైనదని, పనికిరానిదని కావున బొంబాయి పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం [illegible] దాస్ నేడిచ్చట తెలిపారు.

భౌగోళికంగా, చారిత్రకంగా కూడా బొంబాయి నగరం ఒక ప్రత్యేక భాగంగా నిలిచి ఉండదని ఆయన అన్నారు అక్కడగా అది ఆక్రమించి ఉన్న కలకత్తాను, మద్రాసువలె బొంబాయి నగరం ఏ ఒక భాషా ప్రాంతానికి చెందినది, కేంద్రంతో ప్రత్యక్షంగా సంబంధం కల్గివుండే రాష్ట్రంగా బొంబాయి ఏర్పడాలని శ్రీ పాటిల్ దాస్ చెప్పారు.

గని కార్మికుల సమ్మె నోటీసు విరమణ

కలకత్తా, ఫిబ్రవరి 24 — ఇండియన్ మైనర్స్ ఫెడరేషన్ మార్చి 1వ తేదీనుంచి సమ్మె జరపడానికి నాలుగున్నర లక్షల గని కార్మికుల తరఫున ఇచ్చిన నోటీసు ఉపసంహరించుకొనబడింది.

కార్మికుల కోర్కెలను గురించి తీర్పు చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన ట్రిబ్యునల్ ముగ్గురు సభ్యులతో గాకుండా ఒక సభ్యునితో నియమించాలని పట్టుపట్టడం లేదు [illegible] ఇండియన్ నేషనల్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు మిస్టర్ మైకేల్ జాన్, కార్యదర్శి శ్రీ సేన్ గార్లు ఒక ప్రకటన చేశారు.

సెకండులలో పూర్తి చేశారు. ఈ పోటీకి ఇంతవరకు భారత రికార్డు ఇంతకు ఏడు సెకండులు ఎక్కువ.

నగరి క్రికెట్

నగరి, ఫిబ్రవరి 19 — గత శనివారం ఇచ్చట జరిగిన క్రికెట్ ఆటల పోటీలలో నగరి టౌను టీమువారు తిరుత్తణి టౌన్ టీమువారిని 124 పరుగుల తేడాతో ఓడించారు.

స్కోరు వివరాలు:

నగరి టీము మొదటి ఇన్నింగ్స్: 88 పరుగులకు ఆల్ ఔట్ అయ్యారు. రెండవ ఇన్నింగ్స్ 94 పరుగులకు ఆల్ ఔట్.

తిరుత్తణి టీము మొదటి ఇన్నింగ్స్: 34 పరుగులు చేసి ఆల్ ఔట్ అయినారు. రెండవ ఇన్నింగ్స్‌లో 24 పరుగులు చేసి ఆల్ ఔట్ అయినారు.

నగరి జట్టుకు శ్రీ కణ్ణప్ప శెట్టిగారు నాయకత్వం వహించారు. (మ. వి)

ఇతర వార్తలు

పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న ఇండియా బాస్కెట్ బాల్ జట్టు ఫిబ్రవరి 23న లైలాపూర్‌లో పాకిస్తాన్‌తో రెండవ టెస్టు పోటీజరిపి 42-31 పాయింట్లతో గెలుపొందింది. లాహోర్‌లో జరిగిన మొదటి టెస్టును కూడా ఇండియా జట్టు గెలుచుకొన్నది.

మనీలాలో జరుగనున్న ఆసియా ఒలింపిక్ పోటీలలో పాల్గొనే నిమిత్తం భారత ఒలింపిక్ సంఘం నిర్వాహకులు సిద్ధమవుతున్నది. ఒక కోశాధికారి [illegible] 3,000 రూపాయలు విరాళం, ఒక [illegible] 1,000 రూపాయలు విరాళాన్ని సమకూర్చినట్లు [illegible]

హిందీ-రష్యన్ నిఘంటువు

— సోవియెట్ యూనియన్‌లో ప్రచురణ

మాస్కో, ఫిబ్రవరి 24 — మొట్టమొదటి హిందీ-రష్యన్ నిఘంటువును రష్యాలో ప్రకటించినట్లు "టాస్" వార్తాసంస్థ నేడు తెలియపరిచింది.

ఈ నిఘంటువును రష్యన్ భాషా శాస్త్రజ్ఞులు వి. ఎం. బెస్కోవ్ని సంకలనం చేశారు.

దీనిని అచ్చువేసిన ఆర్ని కాఫ్ "ఇండెక్స్" సెంటరు. ఇందులో 35000 మాటలు, పదబంధాలు ఉన్నాయి.

రష్యాలో ఇటీవల ప్రచురించబడిన దీనికి ఇది తోలి సారి.

ఈ నిఘంటువులో ఒక్క హిందీ పదాలే కాకుండా హిందూస్థానీ పదాలు కూడా చేర్చబడి ఉన్నాయి. హిందూస్థానిలో విలీనమైపోయిన పర్షియన్, అరబిక్, ఇంగ్లీషు పదాలు కూడా చేర్చబడ్డాయి.

హిందీ వ్యాకరణం కూడా సంగ్రహంగా దీనికి అనుబంధంగా చేర్చబడింది.

రష్యన్ ప్రజలు హిందీ భాషను అధ్యయనం చేయడానికి, హిందీ సాహిత్యాన్ని చదివి ఆనందించడానికి అవకాశం కలుగుతున్నదని దాదాపు 150 సంవత్సరాల నుంచి రష్యన్ భాషాశాస్త్రవేత్తలు భారతీయ భాషలను అధ్యయనిస్తూనే వున్నారని, 1801 లోనే ఒక హిందూస్థాని సులభ వ్యాకరణం ఎ రాసిమ్ లెబడెవ్ సిద్ధపరచాడని, తరువాత 50 సంవత్సరాలకు ప్రొఫెసర్ పెటాఫ్ ఉత్తర హిందూస్థానంలో ప్రధాన భాషలు అనే గ్రంథాన్ని ప్రచురించినాడని ఈ సందర్భంలో ప్రకటించబడింది. 27 సంవత్సరాల క్రితం నిఘంటువు కూడా ప్రచురించబడిందని భారతీయ భాషలను గురించి రష్యన్ పండితులు ఎందరో జరిపి గ్రంథాలు ప్రచురించారు.

ఈ నాటి రష్యన్ నిఘంటువు, రష్యన్-చైనా నిఘంటువు, ఈ సంవత్సరం రష్యన్-ఇంగ్లీషు నిఘంటువు, టిబెట్ నిఘంటువు సోవియట్ యూనియన్‌లో తయారు చేయబడ్డాయి. బంగాలీ వ్యాకరణాన్ని గురించి వ్యాసాలు వ్రాశారు.

ఈ హిందీ-రష్యన్ నిఘంటువు ప్రచురణ రష్యన్ ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఉభయదేశ ప్రజల మధ్య సంస్కృతిక రంగంలో సన్నిహిత సంబంధాలు పెంపొందడానికి ఎంతో దోహదకరంగా ఉంటుందని కూడా టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

బొంబాయి మేయరు ఎన్నిక

బొంబాయి, ఫిబ్రవరి 23 — బొంబాయి మేయరు ఎన్నిక ఏప్రిల్ 2న జరుగుతుంది. ఈ ఎన్నికలో పోటీచేసే నిమిత్తం కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా మునిసిపల్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ డి. వి. పటేల్ నేడు ఎన్నుకొనబడ్డారు.

భారత సర్వశ్రేష్ఠ ప్యాక్టరీ మూసివేత

గ్రామోద్యోగ కేంద్రం కార్మికుల ఆందోళన

త్రిపురం, ఫిబ్రవరి 24 — త్రిపుర కార్మిక సంఘం స్థానిక ఫ్యాక్టరీ మూసివేసినందున [illegible] తిరిగి తెరవాలని కోరుతూ కార్మికులు [illegible] దీక్ష చేయుచున్నారు. [illegible] ఈ [illegible] సత్యాగ్రహం శాంతంగా సాగుతున్నది.

తమకు "గానత్యాగ టీ" మొత్తం పూర్తిగా చెల్లించాలని కార్మికులు కోరుతున్నారు. కాని, నాటికి 25 మందికి మాత్రం ఇచ్చారని యజమానులు అంటున్నారు. దానికిపై తమకు రావలసిన సొమ్ము చెల్లించేవరకు ఫ్యాక్టరీకి లోపలికి వెళ్ళకుండా సత్యాగ్రహం చేయడానికి కార్మికులు నిశ్చయించుకుని, గత సోమవారం నుంచి రాత్రింబవళ్ళు అక్కడే కదలకుండా బైఠాయించి వున్నారు.

నిన్నటినుంచి కార్మికులు అక్కడనే వంటచేసుకోవడం మొదలు పెట్టారు. పట్టణంలో ఇంటింటికి తిరిగి విరాళాలు వసూలు చేస్తున్నారు. ఫ్యాక్టరీవద్ద పోలీసు కాపలా ఏర్పాటు చేయబడింది.

మంగళగానరంగారాని వాతావరణ పరిస్థితులు ఎకిగా లేనందున నిర్ణయించిన [illegible] పర్యటనలో భాగంగా ఈ గాన్ల సరిహద్దు ప్రాంతాలను పరిశీలించడానికి వెళ్ళవలసివున్న ప్రెసిడెంట్ ప్రసాద్ ఈ ఎన్నికను మానుకున్నారు.

చితకోల ఉన్మాదం మందు ఈరం 19-3-54 [illegible] ఉచితముగా [illegible] ముండి.
Shri Mahatma Naga Baba,
Ayurvedashram,
P. O. Chitrakot, U. P.

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డు నం. 3

నం. 14 ప్రశ్నలో "మనిషిని" "మతితి" అను మాటలకు మధ్య "తఱచు" అనే మాట అచ్చు పొరపాటువల్ల కాబట్టి 14వ ప్రశ్న "ప్రత్యర్థి విజయం — అయిన మనిషిని తఱచు మఱింత రెచ్చగొడుతుంది" అనే దానికి బదులు "ప్రత్యర్థి విజయం — అయిన మనిషిని తఱచు మఱింత రెచ్చగొడుతుంది" అని చదువుకోవలెను.

ఈ సంవత్సరంలో ఒక్క విషయం గమనించవలసియున్నారు. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాన్‌గ్వేజిలకు ప్రశ్నలు గాని, జవాబులు గాని తర్జుమా చేయడంలో సాధ్యమైనంత జాగ్రత్త తీసుకొనబడుతుంది. అయితే, తర్జుమాలో మాటకు మాట పోను, ఖచ్చితంగా చేయలేక ఫలాల్లోఇంగ్లీషులోనున్నవాటికి భక్తి ఉంటుంది. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూచుకోవలసిందని కోరుతున్నాము.

ముఖ్య గమనిక

ఈ దిగువ ప్రచురించిన ఎంట్రీ ఫారాలలో పై ఉదహరించిన సవరణ చేసి ప్రచురించడమైంది.

రు. 32,000

తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 25,000

రన్నర్స్-అప్ (మూడు, అంతకంటె తక్కువ తప్పులకు) రు. 7,000

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 3

		జవాబులు I	జవాబులు 2
1.	చీటికి మాటికి చీవాట్లు పెట్టటం కొంటె బిడ్డను తఱచు___	బాగుచేయును	పెడసరిని చేయును
2.	ఎప్పుడో కాని ___ వాళ్ళు, ఫలిస్తుందన్న నమ్మకం ఉండబట్టే సాధారణంగా ఆ పని చేస్తుంటారు	ప్రాధేయపడని	పందెం వేయని
3.	తఱచు అనుభవం సంపాదించిన కొద్దీ మానవుడు అధికంగా ___	ఆర్జన చేయగలడు	కథలు చెప్పగలడు
4.	స్వయం కృషివల్ల వృద్ధికి వచ్చినవాడు, తన ___ స్థితిని జ్ఞప్తికి తేవటం ఎప్పుడోకాని ఇచ్ఛగింపడు	బాల్య	పరాధీన
5.	ఆటలో ఓటమి మన ప్రత్యర్థిని ___ అని తెలుసుకుంటే, తఱచు, మనం గెలుచుకోవాలనే పూనిక ఎక్కువ సడలి పోవచ్చును	వెక్కిరింతును	కుంగదీయును
6.	యజమానిచే బర్తరఫు నోటీసు ఇవ్వబడటం సేవకుని తఱచు ___ చేయుటకు సంభవం	సోమరిని	పొగరుబోతును
7.	మెత్తని మందలింపు ___ అయిన బిడ్డ విషయంలో ఎప్పుడోకాని ఎక్కువ ఫలితం ఇవ్వదు	పొగరుబోతు	పిడాకారి
8.	తన ప్రత్యర్థి వ్రాసిన నాటకం ___ ఉన్నప్పుడు నాటక కర్తకు ఒక్కొక్కప్పుడు మదావహం	విసుగెత్తించేదిగా	జనరంజకంగా
9.	తనమీది విమర్శకు ఎప్పుడోకాని ___ స్త్రీ సాధారణంగా స్వాతిశయ పరురాలు	సహనం చూపలేని	భయపడని
10.	వాదమును తొణకకుండా ___ నేర్పు ఎంత ప్రయోజనకారి!	ప్రతిపాదింపగల	నివారింపగల
11.	యజమానులు ___ ఇతరుల మాట ఎలా ఉన్నా, సమర్థులైన పనివాళ్ళు ఎక్కువగా రోషపడవచ్చును	గడియారంపై కన్నుంచినప్పుడు	ఆయాసపెట్టినప్పుడు
12.	___ చక్కదిద్దటం తఱచు అతికష్టం	పొరపాటును	అసభ్య ప్రవర్తకుని
13.	తఱచు ___ లోపించిన వాళ్ళకే, అదంటే చిన్నచూపు	బుద్ధిబలం	కండబలం
14.	ప్రత్యర్థి విజయం ___ అయిన మనిషిని తఱచు మఱింత రెచ్చగొడుతుంది	అసూయాపరుడు	ఉత్సాహవంతుడు
15.	నవనాగరికవు పడుచు తనస్థితిని ___ తరువాత కూడా ఆమెకోసం వెంపరలాడే వ్యసనపరుని చూచి జాలిపడాలి!	పసికట్టిన	గర్హించిన
16.	సాధారణంగా ఆటలోని యుక్తులు తెలియని ప్రత్యర్థిని ___ సులువు	ఉడికించటం	ఓడించటం
17.	ఎవరికైనా పలుకుబడి హెచ్చినకొద్దీ సమావేశాల విషయంలో ___ తప్పించుకొనటం ఒక్కొక్కప్పుడు కష్టతరమౌతుంది	చిక్కుకొనకుండా	పొరపాటుపడకుండ
18.	భారమైన బాధ్యతలు మానవుని తఱచు ___ చేయును	మూతి ముడుచుకొనునట్లు	చిఱచిఱలాడునట్లు

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం
ప్రశ్నల నంబర్లు 1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. ఆ సమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల నంబరుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగా వ్రాసి పంపవచ్చును.

ముగింపు తేదీలు:
2-3-54 తేదీ సా 4 గం. లు:
మద్రాసులో లోకల్ ఎంట్రీ పెట్టెలలో వేయుటకు
4-3-54 సా. 6 గంటలు
పోస్టులో పంపే ఎంట్రీలకు.

పోస్టులో పంపు ఎంట్రీలు "ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 3, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు, మద్రాసు-2" అడ్రెసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు:
ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్ వర్డు నగదు రశీదులు, లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ "ఆంధ్రప్రభ", "దినమణి" లోను, "జనసత్త" లోను 11-3-54 తేదీ ప్రకటింపబడును. బహుమతుల జాబితా "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లో 7-4-54 తేదీ నాడున్నూ, "జనసత్త వార పత్రిక" లో 4-4-54 తేదీ నాడున్నూ, "దినమణి కదిర్" లో 11-4-54 నాడున్నూ ప్రకటింపబడును.

నెం. 3

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు: శ్రీ / శ్రీమతి / మిస్ ....
ఇంటిపేరు
చిరునామా ....

నేను దీనితో
పోస్టల్ ఆర్డర్లు
మనీ ఆర్డరు రశీదులు
స్క్వేర్ వర్డు నగదు రశీదులు
నెం. ....
రు. .... లు విలువగలవి జతపరచి పంపుచున్నాను

జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలం గడువు పొడిగింపు

—సవరణ బిల్లుపై అసెంబ్లీ చర్చ వివరాలు

("ఆంధ్రప్రభ" కర్నూలు కార్యాలయమునుంచి.)

కర్నూలు, ఫిబ్రవరి 24— జిల్లా బోర్డుల స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలాన్ని 1954 సెప్టెంబరు 30 తేదీవరకు పొడిగించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జిల్లా బోర్డుల బిల్లును అసెంబ్లీ నేడు ఆమోదించింది. బిల్లుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, ప్రజా-సోషలిస్టు పార్టీ సభ్యులు, లోక్ పార్టీ సభ్యులు వోటిచ్చారు. శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు గారు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు, శ్రీ జి. సి. కొండయ్య గారు, శ్రీ కె. కృష్ణారావు గారు కూడా వోటు చేశారు.

స్పీకర్ కాస్టింగ్ వోటుతో బిల్లు ఆమోదించబడిన విషయాన్ని "ఆంధ్రపత్రిక" నిన్ననే ప్రకటించింది. తక్కిన వివరాలు కింద పొందుపరచబడ్డాయి. —ఎడిటర్

(ప్రజా-సోషలిస్టు పార్టీ సభ్యుడైన శ్రీ ఆర్. సిద్దన్న గౌడ మాత్రం వోటింగ్ సమయంలో తటస్థంగా వున్నారు. అది ఒక్క మద్రాసు రాష్ట్ర శాసనసభలో, నూతన ఎలిమెంటరీ విద్యావిధానంపై చర్చ జరిగినపుడు ఒకవోటు తేడాతో ప్రభుత్వం ఓటమికి కారకుడైన శ్రీ సిద్దన్న గౌడ నేడు ఆంధ్ర అసెంబ్లీలోనూ వోటింగ్ సమయంలో తటస్థంగా వున్నందువల్ల ఉభయపక్షాల బలాలు సమానమై స్పీకర్ తన కాస్టింగ్ వోటును వినియోగించవలసి రావడం గమనార్హమైన విషయం.

స్పీకర్ మేజార్టీ మెంబర్ పార్టీనుంచి [illegible] స్పీకర్ తన వోటును తనకు తోచిన విధంగా వినియోగించాలని చెప్పారు. జిల్లా బోర్డుల పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని, అందువల్ల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు అనుకూలంగా తాను వోటు వేస్తున్నానని స్పీకర్ ప్రకటించి అప్పటివరకు [illegible] సభ్యులలో కలిగిన సంశయాలను నివారించారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు చర్చకు సమాధానమిచ్చారు.

(దీనిలో కొంత భాగాన్ని "ఆంధ్రపత్రిక" నిన్ననే ప్రకటించింది. తక్కిన భాగం దిగువ పొందుపరచబడింది.)

శ్రీ ప్రకాశంగారు యింకా యిలా అన్నారు:

"మద్రాసు అసెంబ్లీలోవుండగా, డెమొక్రాటిక్ ఫ్రంట్ తో నాకు సంబంధం వున్నది. కమ్యూనిస్టులతో నేను చేతులు కలిపినా, నేను ఎటు వెళుతున్నానో, నన్ను ఎక్కడకు తీసుకొని వెళుతున్నారో నాకే తెలిసేది కాదు. ఇపుడదంతా చెప్పడం నాకిష్టం లేదు.

"శ్రీ వెంకటేశ్వర్లుగారు రాజాజీ ప్రసంగాలనుంచి, శ్రీ తిమ్మారెడ్డిగారి ప్రసంగాలనుంచీ కొన్ని భాగాలను ఉల్లేఖించారు. తన అభిప్రాయాలను సమర్థించుకోడానికి తగిన వాదబలం లేకపోవడమే దానికి కారణం.

"ఇది ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు కనుక దానిని ప్రతిఘటించాలనే నైజంతో ప్రతిపక్ష సభ్యులు మాటాడాలని నా యిచ్ఛ కాదు. ప్రభుత్వం ఎలా పరిపాలిస్తున్నదో చూడండి. ప్రభుత్వాన్ని [illegible] మాత్రం పొరపాటు.

అనివార్యమైన పరిణామము

"గ్రామ పంచాయతీలను నెలకొల్పాలనే దిశలో రాజ్యాంగంలో పొందుపరచబడిన పాటు పవిత్రమైన ఆశయాలు [illegible] ప్రజాస్వామ్య కేంద్రాలుగా ప్రజల శిక్షణావసరాలు తీర్చగలుగుతాయి.

"గ్రామాలలో సేకరించబడే పన్నులో సగంవంతైనా, గ్రామాలకు సౌకర్యాలు కల్పించే నిమిత్తమే ఖర్చుపెట్టబడేటట్లు చూడడం కూడా అవసరం.

"మద్రాసు రాష్ట్రంలో స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రిగా వున్నపుడు శ్రీ కె(బి)లూరి చంద్రశేఖర్ గారు [illegible] పంచాయతీలవంటి వాటిని నెలకొల్పడం నా అభిమతం కాదు. పంచాయతీల నిర్మాణాన్ని ప్రతిపక్షంవారు ప్రతిఘటించరనే నా విశ్వాసం.

శ్రీ నాగిరెడ్డి గారు:— పంచాయతీల నిర్మాణాన్ని మేమెన్నడూ ప్రతిఘటించం. కాని, జిల్లాబోర్డులు కూడా వుండాలని మేము చెబుతున్నాం.

ముఖ్యమంత్రి: మీకు అన్నీ కావాలి; వాటిని గురించి మీరు వాదించుకోవచ్చు (నవ్వు). గ్రామపంచాయతీలు నెలకొల్పబడేటప్పుడే నిజమైన స్వరాజ్యం సిద్ధించగలదని నా విశ్వాసం. స్వయం పరిపాలనలో ప్రజలకు శిక్షణగరపడానికి ఉద్దిష్టమైన స్థానిక సంస్థలు నిరర్థకం కావడం మంచిది కాదు. అట్టివాటిని కొనసాగించి ప్రయోజనం లేదు."

మధ్యాహ్నం చర్చ

ఫలహారాల అనంతరం బిల్లుపై తిరిగి చర్చ ప్రారంభమైనపుడు శ్రీ టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారు (స్వతంత్ర) మాట్లాడుతూ యిలా అన్నారు:

"జిల్లా బోర్డులకు ఎన్నికలు వాయిదా వేయకూడదు. జిల్లా బోర్డుల కార్యకలాపాలను పంచాయతీబోర్డులు నిర్వహించజాలవు. జిల్లాబోర్డులు తమ విధులను పటిష్టంగా నిర్వహించలేకపోవుటకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం.

"30 సంవత్సరాలుగా వుంటున్న సంస్థలను త్రోసిపుచ్చడం మంచిది కాదు. కేవలం రాజకీయోద్దేశాలతోనే జిల్లాబోర్డులను రద్దు చెయ్యాలనే నిర్ణయం జరిగింది."

తర్వాత శ్రీ కె. బాపన్న దొరగారు మాట్లాడుతూ, స్పెషల్ ఆఫీసర్లు జిల్లాబోర్డుల పాలనను సరిగా కొనసాగించడం లేదని, వారు తమ అధికారాలను దుర్వినియోగం చేసి, తమకు అనుకూలురైనవారి పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని చెప్పారు.

శ్రీ హెచ్. కాంతిప్పగారు బిల్లును సమర్థిస్తూ, 15 సంవత్సరాల కిందట జిల్లాబోర్డులకు ఇప్పటికంటె ఎక్కువ [illegible] వుండేదని, ప్రస్తుతం వాటి ఆదాయం తగ్గగా బాధ్యతలు మాత్రం పెరిగాయని, ప్రభుత్వ చర్యను అందువల్ల అందరు సమర్థించాలని పేర్కొన్నారు.

అనంతరం శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ యిలా అన్నారు:—

"జిల్లాబోర్డులకు అంత్యక్రియలు జరిపే విధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తున్నది. ప్రజలు ఎన్నుకొనే ప్రతినిధులు నిర్వహించవలసిన బాధ్యతలను నిరంకుశులైన ఉద్యోగులకు అప్పగించడం ప్రజాస్వామ్యం కాదు.

"కాంగ్రెస్ మంత్రులలో అవినీతి పెరిగిపోయిందని లోగడ శ్రీ ప్రకాశంగారే విమర్శించారు. అందువల్ల యిట్టి దుష్పరిణామాలను నిరోధించడానికి ఆయన పూనుకోవాలి.

"లోగడ మద్రాసు అసెంబ్లీలో రాజాజీ మాట్లాడుతూ, జిల్లాబోర్డులకు ఎన్నికలు జరపడానికి అది అనువైన తరుణం కాదని, ఆంధ్రరాష్ట్రనిర్మాణం జరిగిన తర్వాత ఎన్నికలను సులభంగా జరుపుకోవచ్చునని పేర్కొన్నారు. కాని, ఆ హామీలను విస్మరించి ప్రభుత్వం యిప్పుడీ బిల్లును ప్రవేశపెట్టింది.

"ప్రభుత్వ నిర్లక్ష్యమే జిల్లాబోర్డుల దుస్థితికి కారణం. జిల్లాబోర్డుల దుర్వినియోగాలను గురించి దర్యాప్తు చేసి, అందుకు బాధ్యులైనవారిని శిక్షించాలి."

ముఖ్యమంత్రి జోక్యం

అంతట శ్రీ ప్రకాశంగారు జోక్యం చేసుకొని, సభ్యులు ఈ ధోరణిలో మాట్లాడుతూ పోతే ఏ బోర్డు కార్యకలాపం ఎలా సాగాలో తమకు తెలియడం లేదని అన్నారు.

శ్రీ నాగిరెడ్డి గారు: "వయోజనులకు వోటింగ్ హక్కు ప్రాతిపదికపై జిల్లాబోర్డులకు ఎన్నికలు జరపడం సాధ్యం కాదని ఈ బిల్లు లక్ష్యాలలోను, కారణాలలోను పేర్కొనబడింది. అది ఎటువంటి భావం కలిగిస్తున్నదో ప్రభుత్వం యిప్పుడైనా గ్రహించడం అవసరం.

శ్రీ ప్రకాశం గారు:- ప్రతిపక్ష నాయకుడు అసందర్భ విషయాలను గురించి ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వం తన వైఖరిని స్పష్టపరచిందనే నా అభిప్రాయం.

శ్రీ మోటూరి హనుమంతరావు గారు:- బిల్లుతోపాటు దాని లక్ష్యాలను కారణాలను ప్రకటించిన తర్వాత, బిల్లు స్వరూపాన్ని [illegible] మార్చడం యిప్పుడు సాధ్యం కాదు.

ఉపముఖ్యమంత్రి శ్రీ నం. సంజీవరెడ్డి గారు:- ప్రభుత్వ లక్ష్యాలను సభ్యులు సరిగా అర్థం చేసుకొన్నట్లు లేదు.

శ్రీ వెంకటేశ్వర్లు గారు —వయోజనులకు వోటింగ్ హక్కుతో ప్రజలు ఎన్నుకొనే ప్రతినిధులు జిల్లా బోర్డుల పరిపాలనను సాగించాలనే ప్రతిపక్షం ఆరాటపడుతున్నది. ప్రభుత్వం ఈ హామీని స్పష్టీకరిస్తే ఈ బిల్లుకు ప్రాతికూల్యమే వుండదు. మూడు నెలలలోగా ఎన్నికలు జరపడానికి ప్రభుత్వానికిగల చిక్కు లేమిటో నాకు బోధపడడం లేదు."

తర్వాత శ్రీ నాగిరెడ్డిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"జిల్లా బోర్డులపట్ల కమ్యూనిస్టులకు [illegible] అనుకూల్యం చూపడం లేదు. స్థానిక సంస్థలకు ఇతోధిక అధికారాలు కావాలని మొదటినుంచీ మేము పోరాడుతూనే వున్నాం. అలా చెయ్యక వాటిని పూర్తిగా అంతమొందించాలని కాంగ్రెస్ సంకల్పించుకొన్నట్లున్నది.

"చేతులెత్తడం ద్వారా పంచాయతీలకు ఎన్నికలు జరిపేవిధానాన్ని కాంగ్రెస్ అవలంబించింది. ఎన్నికలు జరిపితే ఫలితాలు ఎలా వుంటాయోనని భయపడుతూనే ప్రభుత్వం వీటిని రద్దు చెయ్యడానికి పూనుకొన్నది.

"ఎన్నికలలో తమ పార్టీవారికి అంతిమ ఘోర పరాజయం కలిగినప్పుడు, స్థానిక సంస్థలపట్ల ప్రభుత్వానికి యింత వైముఖ్యం పెరగడంలో ఆశ్చర్యం లేదు. ప్రజలకోసమే తాను పాటుపడుతున్నానని, తనకే ప్రజలు అండగా వున్నారని చెబుతూ వుండే ప్రకాశంగారి హయాంలో యిటువంటి అభివృద్ధి నిరోధక చర్య తీసుకోబడుతున్నందుకు నాకు విచారంగా వున్నది. ప్రభుత్వం మా హెచ్చరికను విని, సమయం మించిపోకముందే తన పొరపాటును సరిదిద్దుకోగలదని ఆశిస్తున్నాను."

మంత్రి జవాబు

చర్చకు స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు జవాబు చెబుతూ యిలా అన్నారు:-

"వయోజనులకు వోటింగ్ హక్కు" అనే నినాదాలను సభ్యులు సరిగా అర్థం చేసుకోలేదు. దానిపైనే మూడుసార్లు తర్జనభర్జనలు జరిగాయి.

"నిరంకుశత్వంలో నమ్మకమున్న పార్టీ ప్రజాస్వామిక సిద్ధాంతాలను గురించి చెప్పడం చోద్యంగా వున్నది. తమ సిబ్బందికి జీతాలు కూడా జిల్లాబోర్డులు యివ్వలేకపోతున్నవని, కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించలేకపోతున్నవని అందరికీ తెలిసిందే.

"సభ్యుల [illegible] అధ్యక్షులు నెలకొల్పుతూ వుండే సంస్థలను బోర్డులు నిర్వహించలేకుండా వున్నాయి. ప్రభుత్వం జిల్లా బోర్డులకు వచ్చే రాబడిలో కొంతభాగం యిప్పుడు పంచాయతీలకు వస్తున్నది. ఈ విధంగా జిల్లాబోర్డులకు మూడు కోట్ల రూపాయలవరకు నష్టం కలిగింది.

"పంచాయతీలు ఇప్పుడు కొత్త సంస్థలను నెలకొల్పడానికి ముందడుగు వేస్తున్నాయి. ఇది కొంతవరకు హర్షదాయకమైన విషయం. అయినప్పుడు జిల్లాబోర్డులను కొనసాగించవలసిన అవసరం [illegible] లేదు.

"పంచాయతీబోర్డుల మూలంగా గ్రామాలు నేడు ఎక్కువ విజ్ఞానవంతులౌతున్నారు. గడచిన కొన్ని సంవత్సరాలలోను కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి అందుకు కారణం. గ్రామీణులలో చైతన్యం కలగజేయడానికి కమ్యూనిస్టులు కూడా పాటుపడ్డారని నేను అంగీకరిస్తాను.

[illegible]

లేదు. జిల్లాబోర్డులకు ఎన్నికలు [illegible] ప్రభుత్వానికి రాజకీయోద్దేశాలు లేవు. స్థానిక సంస్థలపట్ల [illegible] కేవలం ప్రభుత్వం ప్రవేశపెట్టిందనే కారణంతోనే ప్రతిపక్షం ఈ బిల్లును ప్రతిఘటిస్తున్నది.

"గ్రామాలలో పన్నెండు బోర్డులను నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది. అయినప్పుడు, జిల్లాబోర్డులను యింకా కొనసాగించవలసిన అవసరం వున్నదో లేదో ప్రభుత్వం పరిశీలించవలసివున్నది. ఇందుకు కొంత వ్యవధి యివ్వాలి.

"వయోజనులకు వోటింగ్ హక్కు ప్రాతిపదికపై జిల్లాబోర్డులకు ఎన్నికలు జరపడంలో కలిగే కష్టాలను గురించి మాత్రమే బిల్లు లక్ష్యాలలోను, కారణాలలోను ప్రస్తావించబడింది. అంతే కాని, వయోజనులకు వోటింగ్ హక్కు నిచ్చే పద్ధతిని ఖండించడం నేనెన్నడూ లేదు.

అవిభక్త రాష్ట్రంలోని ప్రతిపక్షంలో వున్నప్పటికంటె యిప్పుడు మంత్రిపదవిని స్వీకరించిన తర్వాత జిల్లాబోర్డుల పాలనలోని లొసుగులు నాకు బాగా అర్థమైనాయి. ప్రతిపక్ష సభ్యులనుంచి [illegible] ఈ లోపాలు తెలిసేవుంటాయనే నేను విశ్వసిస్తున్నాను.

"కాంగ్రెస్ లో వుండి శ్రీ ప్రకాశం గారితోను, శ్రీ లచ్చన్నగారితోను నేను పనిచేసినప్పుడు [illegible] జిల్లాబోర్డు ఎన్నికలలో అధ్యక్షులుగా నిల్చుని నెగ్గి వచ్చాం. అందువల్ల ఈ జిల్లాబోర్డుల అధ్యక్షుల పనితీరు సరిగా లేదని ఆరోపించ [illegible] జిల్లాబోర్డు లోటు బడ్జెటు అయినప్పటికీ 330 మైళ్ళ పొడుగు రోడ్లను నిర్మించింది.

పంచాయతీ బోర్డులపై ఫిర్యాదులు

"గ్రామాలలోని ప్రజలను (శ్రేయో)నాయకులుగా కావలసిన పంచాయతీ బోర్డులపై అనేక ఫిర్యాదులు రావడం దురదృష్టం. కొన్ని ఫిర్యాదులు హైకోర్టుదాకా వెళ్ళినాయి. పంచాయతీ బోర్డు సభ్యులుగా ఎన్నిక కావడానికి, అధ్యక్షులుగా ఎన్నుకోబడడానికి కొందరు 20 వేల నుంచి 30 వేల రూపాయలవరకు ఖర్చు పెట్టినట్లు ఆరోపించబడుతున్నది.

"ఇంతేకాక వివిధ రాజకీయపక్షాలు కూడా గ్రామాలలో చిచ్చు పెడుతున్నాయి; గ్రామస్థులు తమంతటతాము నిర్ణయం చేసుకోడానికి వీలులేకుండా, తమ పార్టీ అభ్యర్థులు గెలవడానికి విపరీత ప్రచారం చేస్తున్నాయి.

"ఇట్టి పరిస్థితులలో గ్రామ పంచాయతీ బోర్డులకు కూడా ఎన్నికలు జరపడం మంచిది కాదని నా అభిప్రాయం. గ్రామస్థులే ఏదో ఒక యేర్పాటుతో తమ కార్యకర్తలను ఎన్నుకొంటే బాగుంటుంది. అపుడే గ్రామాలలోని [illegible] తగ్గి శాంతియుత వాతావరణం యేర్పడుతుంది.

"పంచాయతీ బోర్డుల పరిపాలనను గురించి కొందరు సభ్యులు ప్రకటించిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. వాటిని మరింత పటిష్ఠం చెయ్యాలని, పన్నులు చెల్లించే పేదల సొమ్ము వృథాకాకుండా చూడాలని నేను అంగీకరిస్తాను.

"గడచిన మూడునాలుగు రోజులలోను సభ్యులు తమ ప్రసంగాలలో పేర్కొన్న ప్రతిదానికి నేను సమాధానం చెప్పడం సాధ్యం కాదు. జిల్లాబోర్డుల అధ్యక్షులుగా కొందరు అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలతో నేను ఏకీభవించలేను. జిల్లాబోర్డులకు ఆదాయం తక్కువని, అట్టి పరిస్థితులలో ప్రజలు కోరే వాటన్నిటినీ ఈడేర్చడం సాధ్యం కాదని మీరు జ్ఞాపకం పెట్టుకోవాలి. అందువల్లనే ఈ జిల్లాబోర్డులను పూర్తిగా స్వస్తి చెప్పాలని ప్రభుత్వం నిశ్చయించింది.

"అయితే, స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితిని ఆరు నెలల వరకు మాత్రమే పొడిగించాలనే సవరణను ప్రభుత్వం ఆమోదిస్తుంది. తక్కిన సవరణలను ఉపసంహరించుకోవాలని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పాయింట్ ఆఫ్ ఆర్డర్

శ్రీ తిమ్మారెడ్డిగారు తన ప్రసంగాన్ని ముగించిన వెంటనే శ్రీ [illegible] రాజగోపాలరావుగారు లేచి, ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ సూచిస్తూ, ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలను గురించి మంత్రి ప్రస్తావించేటప్పుడు "ద్రోహం" (ట్రెచరీ) అనే పదాన్ని వాడారని, దానిని ఆయన ఉపసంహరించుకోవాలని కోరారు.

ఆ పదప్రయోగం చెయ్యడంలో తన ఉద్దేశ్యమేమిటో సభ్యులు గ్రహించగలరని, తిమ్మారెడ్డిగారు పేర్కొన్నారు.

తర్వాత స్పీకర్ శ్రీ వెంకటసుబ్బారెడ్డి, శ్రీ ప్రాద కోటయ్య గార్ల సవరణలను వోటుకు పెట్టారు. ఈ రెండు సవరణలు ఆమోదించబడితే తక్కిన సవరణలన్నీ వీగిపోయినట్లే పరిగణిస్తానని స్పీకర్ తెలియజేశారు.

అన్నింటికంటె తక్కువ కాల పరిమితిని సూచించే సవరణలను ముందువోటుకు పెట్టాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నాగిరెడ్డిగారు, శ్రీ మోటూరి హనుమంతరావు గారు పేర్కొన్నారు.

స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితిని ఆరు నెలలకు మాత్రమే పొడిగించడానికి ప్రభుత్వం సమ్మతించిందని చెబుతూ ఈ సవరణను చర్చ లేకుండా ఆమోదించవచ్చునని సూచించారు.

ప్రతిపక్షం కోటేను యిచ్చిన సవరణలను విసర్జిస్తూ [illegible] శ్రీ నాగిరెడ్డిగారు సమ్మతం తెలిపారు.

[illegible]

(మిగతా [illegible] వ పేజీ)

[illegible] లో గత సోమవారం ఏర్పాటు చేయబడిన శ్రీమతి మృణాళినీ సరాభాయ్ నృత్య ప్రదర్శనాన్ని శ్రద్ధాసక్తులతో చూస్తున్న నెహ్రూ, లార్డ్ మౌంట్ బాటెన్ సతి, కెనడా ప్రధాని కుమార్తె

కంపెనీ మీటింగు

సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్

1954 ఫిబ్రవరి 24 వ తేదీ బుధవారం సా. 4 గం. లకు బొంబాయి, బల్లార్డ్ ఎస్టేటు, సింధియా హౌసులో జరిగిన సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్ 34 వ సాధారణ సర్వసభ్య సమావేశము నందు అధ్యక్షులు శ్రీ ధరంసే ఎం. ఖటావ్ యిచ్చిన ఉపన్యాసము.

మహాశయులారా!

మన కార్యక్రమం ప్రారంభించేముందు, మన మాజీ అధ్యక్షులైన సేఠ్ వాల్‌చంద్ హీరాచంద్‌ను సంస్మరించి, ఆయనకు శ్రద్ధాంజలి అర్పించడం అవసరమని ఇక్కడ సమావేశమైన వారందరూ అభిలషిస్తున్నారని నా దృఢాభిప్రాయం.

ఒక కార్యాన్ని పూనికతో ప్రయత్నించడంలో గాని, సాహసంలో గాని ఆలోచనలో గాని ఆయనకు సాటి ఎవరూ లేరు. ఆయన వ్యక్తిత్వం సువిశాలమైంది. తన స్థానంలో బహుముఖమైనది. సాధారణంగా పారిశ్రామిక రంగంలోను, ముఖ్యంగా రవాణారంగంలోను ఆయన కార్యదీక్ష [illegible] మహత్తరమైన కార్యసిద్ధి చిహ్నాలను స్థాపించిపోయినారు. నౌకలు, నౌకా నిర్మాణము, విమానయానము, విమానముల నిర్మాణము, మోటారుబండ్ల ఉత్పత్తి, సిమెంట్, ఉక్కు, కాంట్రాక్టు లేక సివిల్ ఇంజనీరింగు శాఖలు — ఇవి ఆయన నిర్మాణాత్మకమైన యోజనకు, ఎడతెగని కృషికి, సజీవమైన స్మారక చిహ్నాలు. మన కాలంలో ఆర్థిక చరిత్రలో ఆయన స్థానం ఈ దేశం సంపాదించిన నిజమైన గొప్ప పారిశ్రామిక వేత్తల స్థానాలలో ఒకటిగా నుండగలదు.

1952-53 లో కంపెనీ కార్యకలాపాల వలన తృప్తికరమైన ఫలితములు చేకూరినవి. 1952-53 లో కేటాయించిన నార్మల్ డిప్రిసియేషన్ మొత్తం కిందటి యేడాదిలో కంటె రు 20 లక్షలు అధికము. ఈ విశేష సంవత్సరంలోని లాభములనుబట్టి కేటాయించిన డెఫర్డు టాక్సేషన్ రు 60 లక్షలు. గత సంవత్సరం ఈ మొత్తం రు 3 లక్షలు మాత్రమే. ఈ పెద్ద మొత్తాల ఏర్పాటుకాక, ఈ సంవత్సరం ఆర్జించిన లాభాల మూలంగా, డైరక్టర్లు షేరు 1 కి 8 అణాలనుండి 12 అణాలకు డివిడెండు రేటు హెచ్చించేందుకు శిఫారసు చేయగలగడానికే కాక, మొదటి సారి రు 11,75,000 కేటాయింపుతో డివిడెండ్ యీక్వలైజేషన్ ఫండ్ సృష్టించగలగడానికి కూడ వీలయింది. ఇంతేకాకుండ లాభాలనుండి రు 10/ లక్షలు షిప్ రీప్లేస్‌మెంట్ ఖాతాకు జమకట్టేందుకు సాధ్యపడింది. సంవత్సరాంతానికి ఈ సొమ్ము మొత్తం రు 2,13,19,434 అయింది.

చెల్లించినమూలధనం, రిజర్వులు, మిగులు, డిబెంచర్లు, బాంబే స్టీం డిబెంచర్లు (ఇవి తీర్చబడవలసివున్నవి. కనుక అవి మినహా) కలుపుకొని ప్రస్తుతం మనకు లభించివున్న మొత్తం మూలధనం ఆధారం పాళి రు 19.72 కోట్లు. ఇందులో చెల్లించిన మూలధనం రు 7.05 కోట్లు మాత్రమే. అయితే మన మొత్తం ఫిక్స్‌డ్ మూలధన వ్యయమూ, సబ్సిడియరీ, అసోసియేటెడ్ కంపెనీలలో పెట్టుబడులు కలిసి పాళి రు. 20.01 కోట్లు అవుతుంది. ఈ పరిస్థితుల్లో అవసరమైన మొత్తాన్ని పెట్టుబడి పెట్టేనిమిత్తం లోగడ 1946, 1949లలో మూలధనంకొరకు షేర్లమీద వసూలు చేయబడి, ప్రస్తుతం కంపెనీరిజర్వులలోను, మిగులులోను కొంతభాగంగా వున్న [illegible] కంపెనీతాలూకు చెల్లించబడ్డ షేర్ల విలువ, కాపిటల్ ఇష్యూల కంట్రోలరు మంజూరుకు లోబడి, ఒక్కొక్క షేరుకు రు 15/ల నుండి రు 20/-లకు హెచ్చింపబడాలని మీ డైరెక్టర్లు వారి నివేదికలో శిఫారసు చేశారు. అయినప్పటికీ, ఈ సూచన గురించిన కొన్ని సందర్భాలు యింకను మీ డైరెక్టర్ల పరిశీలనలో వున్నవి. ఈ పరిశీలనానంతరం, [illegible] రూపొందింపబడే మూలధన పథకం అందుకుగాను ప్రత్యేకంగా జరుపబడు అసాధారణ సర్వసభ్య సమావేశంలో షేర్‌హోల్డర్ల యెదుట నుంచబడుతుంది.

బి. ఎస్. ఎన్. లైన్

పడమటి కోస్తామీద వున్నటి బొంబే స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్ (ఇంతటినుండి బి.ఎస్.ఎన్. లైనుగా పిలువబడుతుంది) పని చేసిన సరుకుల, ప్రయాణీకుల రవాణా వ్యాపారం, ఇండియా కోస్తా వ్యాపారంలో ఒక విశిష్ట భాగంగా వున్నది. ఆహార ధాన్యాల రవాణా అధికంగా జరిగినప్పటికీ, 1952/53 లో బి. ఎస్. ఎన్. లైను చేరవేసిన సరుకుల మొత్తం కిందటి సంవత్సరం కంటె తక్కువగా నేవున్నది. ఈ తరుగుదలకు కారణాలను పరిశీలించాలంటే కోస్తా వ్యాపారంలో యీ మార్గాన పరిమితి మించిన టోన్‌నేజికి కారణంగా, ఆ క్రియ అలవాట్లను లోను గావడం అంతకంతకు పెరుగుతున్నదనే విషయం స్పష్టంగా కనబడుతున్నది. కొన్ని యితర కారణాలుగూడ వీనికి తోడైనవి. ఇండియా, పాకిస్తానులమధ్య సముద్రమార్గంగా సరుకుల రవాణా దాదాపు పూర్తిగా నిలిచిపోయినట్లైనది. ఇది వరకు [illegible] సముద్రమార్గంగా జరుగుతుండే సరుకుల రవాణా రైలు మార్గాన జరుగుతున్నది.

ఇక ప్రయాణీకుల రాకపోకల [illegible] 1952-53 లో (కిందటి [illegible] 21000 [illegible] ముఖ్యకారణం

సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ ప్రదర్శనం సందర్భంలో [illegible] యాత్రికుల రాకపోకలు హెచ్చుగావడమే విశేషలాభం. మన ప్రయాణీకుల నావలలో ప్రయాణీకులకు ఎక్కువ చోటు ఏర్పాటు చేసే విషయంలోను, సౌకర్యాలను కల్పించే విషయంలోను, డెక్ ప్యాసెంజర్ కమిటీ శిఫారసులను మనం అనుసరించాము. వాటి ఫలితంగా, ప్రయాణీకులను చేరవేసే కపాసిటీ సుమారు నూటికి 20 వంతులు తగ్గింది. కాని, చార్జీలు మాత్రం పెంచబడలేదు. ఇప్పుడు లభించిన ఎక్కువ సౌకర్యాలను ప్రయాణీకులు గుర్తించగలరని ఆశిస్తున్నాము.

అన్ని మార్గాలలో కంపెనీ నావలలో చేరవేసిన సరుకుల రవాణా టన్నులు కిందటికంటె 1.93 లక్షలు పెరిగింది. చార్జీల రాబడి రు 76.22 లక్షలు ఎక్కువయింది.

ఇండియన్ కోస్టల్ కాన్ఫరెన్సు

ఇండియన్ షిప్పింగు నిమిత్తం ఇండియన్ కోస్తా వ్యాపారానికి రిజర్వేషన్ సంపాదించడంలో మన కంపెనీ వహించిన ప్రాతినిధ్యం విషయం మీకు తెలిసినదే. రిజర్వేషన్ తరువాత, ఇండియన్ కోస్టల్ కాన్ఫరెన్సు నిర్మాణం చేయడంలో గూడ మన కంపెనీ శక్తివంచన లేకుండ కృషి చేసింది. కాని, దురదృష్టవశాత్తు 1952 చివర అర్ధభాగంలో, కోస్తాలో ముఖ్యంగా పడమటి కోస్తా వ్యాపారంలో అక్రమ మార్గాలద్వారా సరుకుల రవాణా సేకరించేవారల [illegible] నానాటికి పెచ్చు పెరగడం మొదలు పెట్టింది. దీన్ని నివారించేందుకు కాన్ఫరెన్సు ఎంత ప్రయత్నించినా ఫలించలేదు. కొన్ని నెలలు యీ పరిస్థితిని పరిశీలించి యీ కాన్ఫరెన్సులో [illegible] ఎట్టి ప్రయోజనం లేదని డైరెక్టర్లు భావించారు. అందువల్ల, గత సంవత్సరం ఆగస్టు అంతాన, కాన్ఫరెన్సు అగ్రిమెంటును రద్దుపరచడానికి మన కంపెనీ ఆరు నెలల నోటీసు యిచ్చింది. కాన్ఫరెన్సు నుండి మనం నిష్క్రమించుకోవడం రాబోవు నెల 1 వ తేది నుండి అమలులోకి వస్తుంది.

ఇటీవలి సంవత్సరాలలో, ఇండియన్ కోస్టుమీద కాన్ఫరెన్సు ఏర్పాట్లను అమలు పరచడంలో మనం గడించిన అనుభవ దృష్ట్యా, ఇప్పటి ఇండియన్ కోస్టల్ కాన్ఫరెన్సు నిర్మాణం కాక పూర్వం గూడ చాలా కాలం మనం పనిచేసి గడించిన అనుభవం దృష్ట్యా, ఇపుడు కాన్ఫరెన్సును ఎదుర్కొన్న సమస్యను తృప్తికరంగా పరిష్కరించేందుకు, అంతా కోస్తావ్యాపారాలలో ఇండియన్ షిప్పింగ్ సర్వీసు పద్ధతులమీద అభివృద్ధి చెందడానికి మెంబర్ నావలకు, ఒక్కొక్క కంపెనీకి గల నావల సైజును బట్టి, 1952 డిసెంబరుతో అంతమైన గత మూడేండ్లలో ఒక్కొక్క లైను చేసిన పనిని బట్టిన్నీ, కోటాల పద్ధతి విన్యసించడం ఉత్తమమైంది. క్రమమైన కోటా పద్ధతి క్రింద, టోన్నేజి నిష్పత్తికి ఎటి పరిమితి వుండదు. స్వాభావికవృద్ధి కోస్తా వ్యాపారాలకు అవసరమైన టోన్‌నేజి సప్లయి, దీర్ఘకాల ప్రాతిపదిక మీద, వ్యాపారం అవసరాలకు సానుకూలం అదే సద్దుబాటు కాక తప్పదు. ఇంతే కాకుండ, ఆ నియమితమైన బ్రతుకులను గూడ వీలుగా వుంటుంది.

ఖండాంతర వ్యాపారము:

ఇండియా - యు. కే. కాంటినెంట్

ప్రయాణీకుల నావలు రెండు అంగా ఎస్. ఎస్. జలజాద్, ఎస్. ఎస్. జలజవాహర్, నివేశ సంవత్సరంలో ఇండియా-యు. కే. వ్యాపారం కొనసాగించింది. దరిమిలా యీ రెండు నావలను ఇండియా-ఆఫ్రికా, ఇండియా-మలయా ప్యాసెంజర్ సర్వీసులమీద పనిచేసే నిమిత్తం [illegible] షిప్పింగ్ కార్పొరేషనుకు అమ్మివేయడానికి నిశ్చయింపబడింది.

యు. కే. ప్యాసెంజరు సర్వీసు నిర్వహణ సందర్భంలో మన భోగంలో మనం సూచించిన అతి సూక్ష్మ భాగంగూడ భరించడానికి ఇండియా ప్రభుత్వం నిరాకరించింది. ఆ కారణంచేత ఆ సర్వీసును పూర్తిగా మానివేయవలసివచ్చింది. తమ వాటి వేగంగా నడిచే ఎం. వి. జలవాల్(?), ఎం. వి. జలవార్డు(?) అనే రెండు నావలను వెంటనే కంపెనీ సేకరించి ఇండియా, యు. కే. కాంటినెంటల్ పోర్టుల మధ్య రవాణా వ్యాపారం కొనసాగించింది. మన వ్యాపార నావలు వచ్చే వరకు ఈ నావలు వుపయోగించు కోబడినవి.

సెంటర్(?) ఇటలీ. ఇండియా-పాకిస్తాన్. బర్మా కాన్ఫరెన్సులలో కొంత [illegible] మెంబర్ షిప్పు యిప్పుడు మన కంపెనీ [illegible]

[illegible] చాలినంత ప్రమాణంలో లోడ్లు సంపాదించేందుకు, సరుకుల ముందు ముందు కొంత కష్టపడవలసివస్తుంది.

గత సంవత్సరం నా ఉపన్యాసంలో సూచించిన ప్రకారం, అట్లాంటిక్ పోర్టుల నుండి ప్రయు. యస్. యస్. [illegible] సరుకులు [illegible] కారణాలా, అమెరికన్ [illegible] దాని ఫలితంగా ఎక్కువ నావలు [illegible] పసిఫిక్ వ్యాపారాలకు [illegible] అట్లాంటిక్ అమెరికన్ వ్యాపారంలో కంపెనీ [illegible] ఇండియా-యు.ఎస్.ఏ. వ్యాపారంలో నుండి పూర్తిగా మనం విరమించుకోవలసి వచ్చింది.

ఇండియన్ షిప్పింగ్ విస్తరణ సమస్యను గురించి, మన దేశపు వ్యాపారానికి తగిన నావలను కొనేందుకు, నావలు నిర్మించేందుకు, [illegible] ఎక్కువ కాలం [illegible] అప్పులు [illegible] నిర్ణయించింది.

కోస్తాల, ఖండాంతర వ్యాపారాలలో చాలినంతగా కంపెనీ [illegible] నావలు [illegible] విషయం గురించి, [illegible] అప్పులు తీసుకోవడం ద్వారా [illegible]

మెసర్సు హిందూస్తాన్ షిప్ యార్డు లిమిటెడ్ కు [illegible] నావలు [illegible]

[illegible]

[illegible]

[illegible] 3,00,000 [illegible]

ముగింపు

[illegible]

మహాశయులారా,

"షేరుహోల్డర్లకు [illegible] 1953 [illegible] తేదీవరకు [illegible]

ఉపశ్రుతి

పాలిసీ హోల్డరు ప్రమాదవశాత్తు మరణించినా లేక వికలాంగుడైనా రెట్టింపు మొత్తం వాగ్దానం చేసే పాలిసీలు [illegible] "హిందూస్తాన్ ఐడియల్" పాలిసీలు ... ఆకర్షణీయమైన రకముల బోనసులను పొందగలరు.

అన్ని ప్రమాదముల నుండి మీ ఆస్తికి రక్షణ కోరేటట్లయితే ... మా సేవలను వినియోగించుకొండి.

హిందూస్తాన్ ఐడియల్ ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
(ఇండియాలో 1935 లో స్థాపింపబడింది)
మచిలీ పట్టణం
బ్రాంచి ఆఫీసు:
పో. బా. నెం. 1601.
32/33, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

ప్రశ్నలకు మంత్రుల సమాధానం

భీమునిపట్నం సోప్స్ వ్యవహారంపై స్పీకర్ రూలింగ్

కర్నూలు, ఫిబ్రవరి 24 — అసెంబ్లీలో ... ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి అవసరమైన పూర్తి సమాచారాన్ని మంత్రులు సేకరించుకొని ఉండాలని [illegible] స్పీకర్ శ్రీ ... మంత్రులకు సలహా చెప్పారు.

ఆరోగ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ... ప్రెసిడెంట్ అసెంబ్లీ సభ్యుడు అయినా ... రికార్డులలో లేదని చెప్పడంతో సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి అవసరమైన పూర్తి సమాచారంతో మంత్రులు సభకు రావాలా లేదా అన్న సమస్య చర్చనీయాంశమైనది.

శ్రీ యం. వీరభద్రంగారు అడిగిన ప్రశ్నకు ఆరోగ్యశాఖా మంత్రి సమాధానం చెబుతూ ఈ సోప్సు ప్రెసిడెంట్ ... [illegible]

శ్రీ గోవిందరావు: — ఈ సోప్స్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులేమో చెప్పగలరా?

మంత్రి: నా వద్దనున్న రికార్డులలో ఆ విషయం పేర్కొనబడలేదు.

శ్రీ నాగిరెడ్డి: — [illegible]

శ్రీ వెంకటేశ్వర్లు: — సభ్యులు అడిగిన ప్రశ్నలకు "వ్యవధి కావాలి", "విచారించి చెబుతాం" అని ... స్పీకర్ రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

మంత్రి: — [illegible]

స్పీకరు: — [illegible] మంత్రులు పాటించగలరని నేను భావిస్తున్నాను.

శ్రీ విశ్వనాథం: — ఇంతకీ ఆ వ్యక్తి పేరును మంత్రి చెప్పకూడదా?

మంత్రి: — వ్యక్తి పేరు, అతను ఏ పార్టీకి చెందినవాడో ... నేను చెప్పలేను.

స్పీకరు: — కేవలం కుతూహలంతో నైనా ఆ వ్యక్తి పేరును తెలుసుకొని వుండవలసింది.

న్యాయమంత్రి: — కేవలం కుతూహలం కొద్దీ ప్రశ్నలు అడిగి సమాధానాలు చెప్పరు. ప్రభుత్వం ఎలాంటి చర్య ... కేసుల నుంచి ... అసెంబ్లీ వ్యవహరించరాదు.

స్పీకరు: — అనుబంధ ప్రశ్నలకు ... సిద్ధంగా వుండవచ్చు.

శ్రీ నాగిరెడ్డి: — మద్రాసు అసెంబ్లీలో ... శ్రీ విశ్వనాథంగారు ... ప్రశ్నలు అడిగేవారు. ... [illegible]

శ్రీ విశ్వనాథం: — వ్యక్తుల గురించి నేనెప్పుడూ ప్రశ్నలు అడగలేదు. ప్రభుత్వం ... అసెంబ్లీ ... [illegible]

శ్రీ నాగిరెడ్డి: — రాజాజీ వంటి సమాధానాలు చెబుతున్నందుకు శ్రీ విశ్వనాథంగారిని అభినందిస్తున్నాను.

స్పీకరు: — [illegible] ప్రభుత్వం మంత్రులు ప్రయత్నించాలి.

ఇళ్ల స్థలాలకోసం భూముల స్వాధీనం

చట్టం సవరించవలసి వున్నదని అసెంబ్లీలో మంత్రి సంజీవయ్యగారి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 24 — హరిజనులకు ఇళ్ళ స్థలాలు సంపాదించడంలో జరుగుతున్న ఆలస్యాన్ని తొలగించాలంటే భూమి స్వాధీనం చట్టాన్ని సవరించవలసి వున్నదని నేడు అసెంబ్లీలో శ్రీ ఎస్. ... ప్రశ్నకు హరిజన శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు జవాబిచ్చారు.

అయితే, చట్టం సవరించడం ఆలస్యమవుతుంది కాబట్టి, ఇళ్ళ స్థలాలను సంపాదించడంలో ఆలస్యం జరగకుండా చూడడానికి ... కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు.

హరిజనులకు చూపబడే ఇళ్ళ స్థలాలు గ్రామానికి చాలాదూరంగా వుండేటందువల్ల గ్రామానికి దగ్గరలో గల పల్లపు భూములను కూడ వారికి ఇళ్ళ స్థలాలుగా ఇవ్వగలమని ఆయన వాగ్దానం చేశారు.

కృష్ణాజిల్లాలోని విజయవాడ తాలూకా హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యల వివరాలను శ్రీ సంజీవయ్యగారు ప్రకటించారు. కొన్ని సందర్భాలలో భూములు వదలడానికి, కొన్ని సందర్భాలలో పరిహారం గురించి భూస్వాములు ఆటంకాలు చెప్పడం జరిగింది. భూస్వాములు గ్రామంలో భూములు స్వాధీనం చేసుకోవడం, హరిజనులకు ఇవ్వడం జరిగింది. 9 గ్రామాలలో హరిజనుల ఇళ్ళ స్థలాలకోసం భూములను స్వాధీనం చేసుకునే ప్రతిపాదనలున్నాయి.

హరిజనులకు ఇళ్ళ స్థలాలను సంపాదించడంలో జరుగుతున్న ఆలస్యానికి కారణం ... భూస్వాములు ... అని మంత్రి జవాబిచ్చారు.

చేనేత వారోత్సవం

అఖిల భారత చేనేతబోర్డుచే సొమ్ము మంజూరు

కర్నూలు, ఫిబ్రవరి 24 — మార్చి ఆరంభంలో 12వ తేదీనుంచి జరుగనున్న చేనేత వారోత్సవంలో పాల్గొనే చేనేత సాధారణ సహకార సంఘాలకు పంచిపెట్టే నిమిత్తం 1,35,000 రూపాయలను అఖిల భారత చేనేత బోర్డు మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

చేనేత వస్త్రాలను గురించి ప్రచారం చెయ్యడానికి, తద్వారా విల్వ వుండిపోయిన సరకు అమ్మకమయ్యేటట్లు చెయ్యడానికి ఈ ఉత్సవం ఉద్దేశింపబడింది దీని లక్ష్యాలివి: — 1. చేనేత కార్మికుల ఉత్పత్తులకు ఏర్పాటు చెయ్యడం. 2. ఆయా ప్రాంతాలలో అమ్మకం చేనేత వస్త్రాలు పర్యటించడం. 3. చేనేత వస్త్రాల పట్ల వినియోగదారుల అభిరుచిని ... ప్రముఖులచే ... ఇప్పించడం.

చేనేత కాంగ్రెస్ చెందిన శాఖలన్నీ ఈ చేనేత వారోత్సవంలో పాల్గొని దానిని జయప్రదం చెయ్యాలని శ్రీ ప్రగడ కోటయ్యగారొక ప్రకటన చేశారు.

జిల్లాకొక వ్యవసాయ పరిశోధన కేంద్రం

ఆంధ్ర ప్రభుత్వం లక్ష్యమని అసెంబ్లీలో ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 24 — ఆంధ్ర రాష్ట్రంలో కనీసం జిల్లాకొక వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం తలపోస్తున్నట్లు వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్రంలో మొత్తం 15 వ్యవసాయ పరిశోధన క్షేత్రాలుకలవని కూడా శ్రీ ఎస్. వేమయ్యగారి ప్రశ్నకు వ్యవసాయ మంత్రి సమాధానం చెప్పారు. మారుటేరు, సామర్లకోట, బుచ్చిరెడ్డిపాలెం, అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో 23 రకాల వడ్లగింజలను ఇంతవరకు కనిపెట్టగలిగారన్నారు.

శ్రీ పి. సుబ్బారాయుడుగారు అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానం చెబుతూ, రాష్ట్రంలోని పెరుగున్న, మార్కెట్ కేంద్రాలు మొదలగువానికి చెందినంతవరకు ... సంబంధించి పరిశోధనలు నంద్యాల కేంద్రంలో జరుగుతున్నవన్నారు. ఈ సందర్భంలోనే జిల్లాకొక పరిశోధన కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయదలుస్తున్నది. కానిడబ్బు కొరతగా వున్నందున అలా చేయలేకపోతున్నామన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ, వాణిజ్యపు పంటల పరిశోధనకు కూడా కేంద్రాలను నెలకొల్పాలని ప్రభుత్వం కోరుతున్నదని, పంటలు ఎక్కువగా పండించడానికి, పంటల జబ్బుల నివారణకు సంబంధించిన సమస్యలపై ఈ పరిశోధనలు జరగగలవని అన్నారు.

ఇతర రాష్ట్రాలలోని వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో వున్న అన్ని అవకాశాలు ... ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కూడా అన్నారు.

తెనాలిలో జానపద [illegible] అనుసు వార్షికోత్సవం ఈ నెల 27న తేదీన తెనాలి తాలూకా ... ఆవరణలో జరుగుతుంది.

నాటకాలపై వినోదపు పన్ను

మినహాయింపు మరి రెండు సంవత్సరాలు పొడిగింపు

కర్నూలు, ఫిబ్రవరి 24 — నాటకాలపై ఇంతవరకు మినహాయింపు ఇవ్వబడుతున్న వినోదపు పన్నును 1954 ఏప్రిల్ 1వ తేదీ నుంచి మరి రెండు సంవత్సరాలపాటు మినహాయించాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

"వ్యవసాయ పట్టభద్రులలో నిరుద్యోగ నివారణకు ప్రభుత్వం శ్రద్ధ వహించాలి"

— డాక్టర్ వి. వి. నాథ్ హెచ్చరిక

బాపట్ల, ఫిబ్రవరి 23 — "వ్యవసాయ శాస్త్రజ్ఞానం లేకుండా ఇతర రంగాలలో ఆహారోత్పత్తి అభివృద్ధి పొందడం సాధ్యం కాదన్న విషయం అందరికీ తెలుసు. కాని, ఈ కాలేజీలో చదువుకొని ఈ సంవత్సరం విద్యార్థులు అనేకులు నిరుద్యోగులుగా వుంటున్నారు" అని వ్యవసాయ పరిశోధక శాఖ రిటైర్డు డైరెక్టర్ డాక్టర్ వి. వి. నాథ్ వ్యాఖ్యానించారు. స్థానిక వ్యవసాయ కళాశాల తొమ్మిదవ వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో చెప్పారు.

ఇదిచాలా విచారకరమైన విషయమని, అధికారులు దీనిని గురించి బాగా ఆలోచించాలని ఆయన సలహా ఇచ్చారు.

వ్యవసాయశాఖలో పరిశోధన జరపడానికి ప్రభుత్వం కొన్ని కొత్త కేంద్రాలను కూడా ఆయన సూచించారు. (రాష్ట్రంలో కాలేజీ ఉత్సవ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డాక్టర్ నాథ్ బహుమతులు పంచిపెట్టారు.

1945వ సంవత్సరంలో బాపట్లలో వ్యవసాయ కళాశాల స్థాపించబడ్డానికి కారకులైన వారిలో డాక్టర్ నాథ్ ఒకరు. అప్పటి మద్రాసు ప్రభుత్వ సలహాదారుగా వున్న శ్రీ యస్. వి. రామమూర్తిగారు దృష్టి, పట్టుదల చూపకపోతే ఈ కాలేజీ స్థాపింపబడి వుండేది కాదని డాక్టర్ నాథ్ తెలియజేశారు. తిరిగి కాలేజీ స్థాపనకు కృషిలో తోడ్పడిన శ్రీ సీతారామపాత్రుడుగారికి, శ్రీ వి యం. లక్ష్మీపతి సుబ్బిరెడ్డిగారికి, అప్పటి జిల్లాబోర్డు అధ్యక్షులుగా వున్న శ్రీ పి. వి. కృష్ణయ్య చౌదరిగారికి డాక్టర్ నాథ్ కృతజ్ఞత తెలియజేశారు. శ్రీ కృష్ణయ్య చౌదరిగారు ఈ దినాలను కాలేజీ ... యిచ్చారు.

బాపట్లలో వ్యవసాయ కళాశాల స్థాపించిన తరువాత రెండు ముఖ్య కార్యాలు జరిగినవి వాటిలో ఒకటి దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం, ఆంధ్రులకు స్వరాష్ట్రం రావడం. రెండవది పంటల పోటీలు పెట్టి ఎక్కడెక్కడ ఎంతెంత ఫలసాయం పొందవచ్చునో కనుగొనడం అని శ్రీ వి వి నాథ్ తమ ఉపన్యాసంలో చెప్పారు. తిరిగి ... కృషి చేసి ముందుకు సాగాలని ఆయన సలహా ఇచ్చారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు:

"నా జీవితం చాలావరకు వ్యవసాయ పరిశోధనలో గడిచింది. ఈ దేశపు వ్యవసాయ సమస్యలను గురించి దేశం దృష్టితో కాక, అంతర్జాతీయ దృష్టితో కూడా పరిశోధించాను. వ్యవసాయాన్ని లాభసాటియైన పరిశ్రమగా చెయ్యడం అసాధ్యం కాదని నేను చెప్పగలను. అయితే ఇందుకు వ్యక్తుల కోర్కెలను తీర్చే కృషి ఎంత గానో చేయవలసి వున్నదని నేను విశ్వసిస్తున్నాను. ... దేశీయులందరిని ప్రోత్సహిస్తున్నాను. కృషి పూర్తి అయిన తర్వాత దీనికి తగిన ఫలితం తప్పక లభించగలదు. ... రైతులకు ... సహకరించవలసి వుంది."

వార్షికోత్సవం 21, 22 తేదీలలో వైభవోపేతంగా కాలేజీ విద్యార్థి యూనియన్ వారిచే జరుపబడింది.

మొదటిరోజున అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కళాశాల విద్యార్థుల మధ్య వివిధ క్రీడలలో పోటీలు జరుపబడినవి. డాక్టర్ నాథ్ గారికి విద్యార్థి యూనియన్ వారు అల్పాహార విందు చేశారు. నాటి సాయంకాలం విద్యార్థులు వినోద ప్రదర్శన చేశారు. శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రిగారు జానపద వాఙ్మయంపై మాటలాడుతూ, ప్రేక్షకులను రంజింపజేశారు.

రెండవనాటి సభకు డాక్టర్ వి. వి. నాథ్ గారు అధ్యక్షత వహించారు. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి. వి. నారాయణగారు మాటలాడుతూ, డాక్టర్ నాథ్ గారు గత 45 సంవత్సరాలలో వ్యవసాయ శాస్త్రానికి చేసిన అపార సేవను గూర్చి, బాపట్ల వ్యవసాయ కళాశాల స్థాపించుటలో నాటి వ్యవసాయశాఖా డైరెక్టర్ గా చూపిన ప్రతిభను గురించి తెలియజేశారు.

పిమ్మట విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ కె. జి. అప్పారావు యూనియన్ నివేదికను చదివారు. స్పోర్ట్సు కార్యదర్శి శ్రీ సి. శ్యామసుందరరావు, క్రీడా కార్యక్రమముల నివేదికను చదివారు. సభకు సందేశాలు ... కార్యదర్శి శ్రీ అప్పారావుగారు చదివారు. సందేశాలు పంపినవారిలో సర్ యస్. వి. రామమూర్తి, డాక్టర్ నాగన్న గౌడ, మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ యం. భక్తవత్సలం ... శ్రీ యస్. ... మొదలగువారు కలరు.

తరువాత కళాశాల విద్యార్థులు డాక్టర్ ... రచింపబడిన ... నాటికను ప్రదర్శించారు. శ్రీ వి. అప్పలనాయుడుగారు ... పరిశోధన కేంద్రం ... ఏర్పాటు ... వలసిందిగా డాక్టర్ నాథ్ గారు కోరారు.

మాజీ గీత పనివారి సత్యాగ్రహం

మద్యనిషేధం పోకపోతే తప్పదని శ్రీ లచ్చన్న హెచ్చరిక

తెనాలి, ఫిబ్రవరి 24 — మద్యనిషేధం చట్టాన్ని రద్దు చెయ్యకపోతే మాజీ గీతపనివారు సత్యాగ్రహం చెయ్యగలరని ఇండియన్ కార్మిక్ లోక్ పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్నగారు గత బుధవారం నాడు ఇక్కడ చెప్పారు.

శ్రీ లచ్చన్నగారు గుంటూరుజిల్లా పర్యటన సందర్భంలో ఇక్కడికి వచ్చారు. ఆయనను పార్టీ వర్కర్లు, అభిమానులు, ప్రజలు స్వాగతం ఇచ్చారు. ఆ తరువాత ... ఏర్పాటు చేయబడిన సభలో శ్రీ లచ్చన్నగారు ప్రసంగించారు. సభకు శ్రీ యస్. గాంధి ... గారు అధ్యక్షత వహించారు.

తెనాలి లోక్ పార్టీ తరఫున శ్రీ ... నాగేశ్వరరావుగారు శ్రీ లచ్చన్నగారికి స్వాగతపత్రం, 888 రూపాయలు సమర్పించారు.

శ్రీ పి. హెచ్. ... రావుగారు శ్రీ లచ్చన్నగారిని ... పరిచయం చేశారు. శ్రీ లచ్చన్నగారు ... కార్యక్రమాన్ని తెలియజేశారు.

చివరి గ్రేడు ఉద్యోగులు

అసెంబ్లీలో ప్రశ్నలు

కర్నూలు, ఫిబ్రవరి 24 — రాష్ట్ర ప్రభుత్వంలో చివరిగ్రేడ్ సర్వీసులకు నియమింపబడేవారు, క్రిమినల్ కేసులో జరిమానాలలో ఒక ఖాయిదాలో ప్రాయశ్చిత్తము, వడ్డి ... నిబంధన చివరగా వుండేది. ఈ విధమైన నిబంధనలు ఇంకా అమలులో వుండని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నేడు అసెంబ్లీలో శ్రీ కె. కృష్ణారావుగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇలాంటివారి సర్వీసును క్రమబద్ధం చేసే నిబంధనావళిలో అలాంటి నిబంధన లేదని, ఒకవేళ ఏదైనా తయారుచేసినా, అది ఇప్పటికి సర్వీసులో వుండేవారిని నష్టపరిచేదిగా వుండదని అన్నారు. అయితే మినిస్టీరియల్ గెజెటెడ్ పదవులకు సంబంధించిన నిబంధనావళిలో ఇలాంటి నిబంధన ఒకటి కలదని, దానిని గురించి ఇతర తాత్కాలిక నిబంధనలు చేయడం జరుగుతుందని చెప్పారు కూడా.

ప్రశ్న: — పది సంవత్సరాలు సర్వీసు చేసిన తరువాత వారికి చదువు రాదన్న కారణాన ఎవరినైనా తొలగించారా?

ముఖ్యమంత్రి: — అలాంటివి జరిగినట్టు నాకు తెలియదు.

ప్రశ్న: — ఇండియా రాజ్యాంగంలోని 314వ నిబంధనలో కొత్తగా తయారయ్యే నిబంధనలు సర్వీసులో వున్న వారికి నష్టం కలిగించరాదని పేర్కొనబడిన సంగతి ప్రభుత్వం గుర్తించిందా?

ముఖ్యమంత్రి: — సమాధానం చెప్పడానికి వ్యవధి కావాలి.

రిజిస్ట్రేషన్ శాఖ

"రిజిస్ట్రేషన్ శాఖ ... మెంటు ... ఆంగ్లేజీ కేసు" అనే దానిలో గెలిచి వున్నవారిని, అందుకు సంబంధించిన ... ఆంగ్లేజీ కోర్టులో ... కూడా గెలిచినట్లు పరిగణించాలని ఆంధ్రప్రభుత్వం ఈ ఉత్తరువు జారీ చేసింది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — బ్రిటిష్ ... [illegible]

చెరువు గర్భాల సాగు సమస్య

అసెంబ్లీలో రెవిన్యూమంత్రి వివరణ

కర్నూలు, ఫిబ్రవరి 24 — నిరుపయోగంగా వున్న చెరువులను కూడా మరమ్మతు చేయించాలన్న విజ్ఞప్తులు అనేకంగా వస్తున్నందున, అలాంటి చెరువు గర్భాలను సాగు చేయడానికిగాను శాశ్వతమైన పట్టాలు ఇవ్వడం జరగదని రెవిన్యూమంత్రి శ్రీ కోటిరెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు. ఇలాంటి చెరువులను మరమ్మతు చేసి, ఎప్పుడైనా భూములను ఆయకట్టు కింద సాగు తీసుకొని రావచ్చునన్నారు.

చెరువులను — ఉపయోగకరమైనవి, ఉపయోగం కానివి అన్న విభజన చేసి, నిరుపయోగమైన వాటి గర్భాలను సాగుచేయడానికి పట్టాలు ఇవ్వకూడదా అని శ్రీ నాగిరెడ్డిగారు ప్రశ్నించగా రెవిన్యూ మంత్రి పై సమాధానం చెప్పారు.

శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు రెవిన్యూమంత్రి సమాధానం చెబుతూ, 1953 అక్టోబరులో అనంతపురం జిల్లాలో రూ. 8, 20, 235 భూమి శిస్తు బకాయి వసూలు కావలసి వున్నదని అన్నారు. పెనుగొండ తాలూకా ఆగ్రహారం చెరువులో అధికారం లేకుండా సాగు చేసినందుకు 844-8-0 రూ. పెనాల్టీ విధించబడిందన్నారు. చెరువు గర్భాలను సాగు చేసే అధికారాలను గ్రామాధికారులకు ఇవ్వడానికి వీలు లేదన్నారు కూడా.

చెరువు గర్భాలను సాగు చేస్తున్న చోట రైతులపై పెనాల్టీలు విధిస్తున్నారని శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు చెప్పగా, అధికారం లేకుండా ... సాగు చేసుకుంటే ప్రభుత్వం పెనాల్టీలు విధించవలసి వస్తుందని రెవిన్యూ మంత్రి సమాధానం చెప్పారు.

దీనిపై అరగంట చర్చకు అనుమతి ఇవ్వాలని శ్రీ కె. రాజగోపాలరావుగారు కోరగా స్పీకర్ నిరాకరించారు. వివరాలన్ని రెవిన్యూ మంత్రి స్పష్టపరచినందున చర్చ అనవసరమన్నారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 25 —

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
సవరం బిల్లరం	53	4	0
పాత్రా బంగారం	88	8	0
సూపా బంగారం	87	6	0
వెండి వందతులాలు	166	8	0
వెండి తులం 1.3	1	11	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు	153	157.8.0
వేరుసెనగనూనె బజారు ధర: —		
3% ఎస్.ఎస్.ఎ. రెడీ		303.0.0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		32.12.9
అశోక్ బ్రేండ్		33.4.9
ఎవరెస్ట్ బ్రేండ్		33.4.9
ఆముదం 500 తీయపట్టాలు		240.0.0
సెలమ్ లోటస్, స్వాన్ బ్రేండ్ 37½ పౌనుల, డబ్బాలో సహా		20.0.9
పంచదార 2 అండర్.		
బ్రిటిష్ కిష్టెనడ్ షుగర్		86.0.9
జర్మనీ బీట్ షుగర్ 223 పౌనుల బస్తా		85.0.9

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 25 —

అమ్మకం పన్ను		రు. అ. పై.
పాత్రా బంగారం రెడీ	....	87.5.0
వెండి 100 తులం	....	164.8.0
సవరను	....	57.10.0

న్యూయార్క్ ప్రత్తి (మే)

న్యూయార్క్, ఫిబ్రవరి 24 —

నేటి ఓపెనింగ్	—	34.43
నేటి క్లోజింగ్	—	34.33

1954 ఫిబ్రవరి 26 శుక్రవారం
విజయనామ సంవత్సర
మాఘ బహుళ అష్టమి
అష్టమి పగలు 1.21 గంటలవరకు
అనూరాధ పగలు 6.42 గంటలవరకు
వర్జ్యం: పగలు 12.44 నుండి 2.26 గంటల

ఎలాంటి వెలుగులోనైనా

కొడాక్ ఫిల్మ్ ప్రశస్థమైన ఫలితాలిస్తుంది

ఏ రకం వెలుతురులోనైన 'కొడాక్' ఫిల్మ్ తో తీసిన చిత్రం బాగా రాణిస్తుందని ధైర్యంగా వుండొచ్చు — లోతు నీడలో కాని ప్రకాశించే వెలుగులోకాని వున్న ప్రతి వివరమూ విశ్వసనీయంగా గ్రహిస్తుంది.



వెరిక్రోమ్: బహిరంగ స్థలాల్లో స్నాప్ షు తీయడానికి ప్రత్యేకంగా ఎన్నిక పొందింది.



ప్లస్-ఎక్స్: అందమైన స్పుటమైన చిత్రాలు, పెద్దవి చెయ్యడానికి ప్రత్యేకంగా వీలుగా వుంటాయి.



సూపర్-ఎక్స్ఎక్స్: చలనవస్తు చిత్రగ్రహణానికి, మబ్బులోనూ, దీపపు వెలుగులోనూ చిత్రాలు తీయడానికి ప్రశస్థమైనది.

● ఫిల్మ్ అయిపోయిందనే కొరత కలగనీయకండి — మీ కొడాక్ డీలరు దగ్గర రెండు ఫిల్మ్ రోల్స్ తీసుకోండి. ఒకటి వెంటనే వాడడానికి, రెండోది అదనంగా వుంచుకోడానికి.

కొడాక్ లి.
(ఇంగ్లాండులో ఇన్ కార్పొరేట్ చేయబడినది)
బొంబాయి – కలకత్తా – ఢిల్లీ – మద్రాస్
K. 9019

ఇప్పుడు కాలము గడుపుట చాల కష్టముగా నున్నది. ఎందుచేతనంటే ధరలంతయు మిక్కిలి ఎక్కువగా నున్నవి. ఆయితే రాబడియో మిక్కిలి తక్కువగా నున్నది. అందుచే ఎక్కడెక్కడ మిగల్చగలనో అక్కడక్కడ మిగల్చడానికి చూస్తూంటాను. మొన్న మా ఆయన ఈలా అన్నారు: "నేను ఈవాళ ఇంటి సామానులను కొనుక్కొని వస్తాను." నేను సరే అన్నాను. ఆయన బజారునుండి ఒక 10 పౌనుల డాల్డా వనస్పతి డబ్బాను కొనుక్కొని వచ్చుటను చూడగానే నాకు కోపము వచ్చింది.

నేను డబ్బు ఎక్కువ ఖర్చుకాకుండనుండేలందుకై మూతలు తెరువబడిన డబ్బాలో నుండు క్రొవ్వుపదార్థమును కొనుక్కొని వచ్చేదాన్ని. మిక్కిలి ఎక్కువ అనుభవమున్నట్లు డాబుచేయు మా ఆయన ఒకేసారి 10 పౌనుల డాల్డా వనస్పతి డబ్బాను తెచ్చారు.

అయితే ఆయన చేసింది సరియే. ఆయన ఈలా అన్నారు: "మనకు ప్రపంచములో అన్నిటికంటే ముఖ్యమైన దేమిటంటే మన పిల్లల ఆరోగ్యమును అతి జాగ్రత్తతో కాపాడుటయే. మూతలు తెరువబడిన డబ్బాలలో అమ్మబడినచో మిక్కిలి ఖరీదైనటువంటియు, ఉన్నతమైనటువంటియునైన క్రొవ్వుపదార్థములుకూడ కల్తీ జేయబడవచ్చును. మరియు అవి మలినముతోగూడిన చేతులతో ముట్టుకొనబడుటవలననో లేక ఈగలవలననో చెడిపోయి యుండును. ఈ ప్రమాదములు రాకుండా నుండుటకై మిక్కిలి సురక్షితమైన మార్గమేదంటే సీలుచేయబడిన డబ్బాలో నుండు క్రొవ్వుపదార్థమును కొనుటయే. అప్పుడు క్రిములు వాటిలోనికి చొరలేవు."

ఎన్నో క్రొవ్వుపదార్థములున్నాయి. డాల్డా వనస్పతిని మాత్రమే కొనడానికి కారణమేమని నేను అడుగగా దానికి ఆయనవద్ద జవాబు సిద్ధముగా నుండినది. "డాల్డా వనస్పతిని తయారుచేయువారు దానిని 20 సంవత్సరములకు పైనుండి తయారుచేయుచున్నారు. దానిలో తయారుచేయుటకు వాడబడు పదార్థములన్నియు పరీక్షచేయబడి అత్యుత్తమమైనవిగా నుండును. డాల్డా వనస్పతిలో ఇప్పుడు విటమినులు ఏ, డి కూడయున్నవి. అది 10 పౌనులు, 5 పౌనులు, 2 పౌనులు మరియు 1 పౌను డబ్బాలలో అమ్మబడును. ఈ డబ్బాలు గాలికూడ దూరుటకు వీలులేకుండ సీలుచేయబడియుండును. మరియు అది ఎల్లప్పుడు శుద్ధముగాను, క్రొత్తగాను నుండును. అది అన్నివిధ వంటలకు దివ్యమైనది." "మనము ఋజుచేవాటినంతటిని జాగ్రత్తతో ఎన్నుకోవాలిగదా" అని ఆయన ముగించారు.

ఎంత నిజమో: అప్పటినుండి సీలుచేయబడిన డబ్బాలోనుండు డాల్డా వనస్పతిని మాత్రమే నేను కొనుచున్నాను. మీరుకూడ అలాగుననే చేయండి:

మీ ప్రతిదిన ఆహారములో
క్రొవ్వుపదార్థముండాలా?
ఉచిత సలహాకు ఈ క్రింది అడ్రసుకు
వ్రాయండి:
ది డాల్డా అడ్వైసరీ సర్వీస్,
పోస్ట్ బాక్సు నంబరు 353 బొంబాయి 1



డాల్డా వనస్పతి

వంటకు శ్రేష్ఠమైనది — ఖర్చు తక్కువ

HVM. 211-X78 TL

లేఖలు

1

ఆంధ్ర హైకోర్టు సమస్య

అయ్యా!

ఆంధ్ర హైకోర్టును విశాఖపట్నంలో స్థాపించాలని మంత్రివర్గం చేసిన నిర్ణయం ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధమైనది. పార్టీ తత్త్వాలు, మంత్రివర్గం భేదాభిప్రాయాల ఫలితంగా రాష్ట్రోత్పత్తి సమయంలో ఈ నిర్ణయం అమలుపరచబడితే పక్షంలో కోస్తా ప్రాంతంలో తీవ్రమైన అసంతృప్తి వ్యాపిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చి పోషించేదీ, రాష్ట్రాన్ని పోషించేదీ ఈ ప్రాంతం వారేనని మనవుంచుకోవలెను.

ఆంధ్ర శాసనసభ్యులు హైకోర్టు ఎక్కడ వుండాలో శాశ్వతంగా నిర్ణయించలేకగాని తాత్కాలికంగా నిర్ణయాలు చేయడం పరిష్కారం కాదు. హైకోర్టు, రాజధాని, రెండూ పరిపాలన సౌకర్యం దృష్ట్యా ఒకే కేంద్రంలో వుండాలి. లేనిచో కనీసం తెగినంత సమీపంలోనైనా వుండాలి. కాబట్టి, ఆంధ్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యాను, పరిపాలన సౌకర్యం దృష్ట్యాను హైకోర్టును గుంటూరులో స్థాపించే విధముగా మంత్రివర్గమే తీర్మానాన్ని సవరించగలదని ఆశిస్తున్నాను. లేనిచో శాసనసభ్యులు తమ విచక్షణ నుపయోగించి గుంటూరులో శాశ్వతంగా హైకోర్టును ఏర్పాటు చేయాలని తీర్మానించాలి.

— కె. వెంకటరామయ్య, ఎం. ఎ., ఎల్. ఎల్. బి., అడ్వకేట్ మద్రాసు.

2

అయ్యా!

విశాఖపట్టణంలో హైకోర్టు స్థాపించుటకు మంత్రివర్గం నిర్ణయించడం, శాసనసభలో తీర్మానం ప్రవేశ పెట్టుటకు ముఖ్యమంత్రి ముందుకు రావడం మధ్యజిల్లాల ప్రజలలో బహు సంచలనం కలిగించినది. ఈ ప్రాంతాలను ఇటీవల దర్శించిన [illegible] గమనించిన ప్రజాభిప్రాయం [illegible] ముఖ్యమైన నాయకుల దృష్టికి [illegible] ధర్మమని భావిస్తు ఆ ప్రాంతాల ప్రజలు హైకోర్టు [illegible] విధంగా విమర్శించడం [illegible] విన్నాను.

[illegible] పన్నులు చెల్లిస్తున్నది [illegible] సందర్భాలలో ప్రభుత్వానికి [illegible] మనం. [illegible] సేకరించి మనం. ఆంధ్రరాష్ట్ర [illegible] గాని, యితర అవసర మైనప్పుడు తోడ్పడు ప్రవృత్తి గల వారం మనం. [illegible] ఆంధ్రరాష్ట్ర ప్రాప్తికి [illegible] కృషి సల్పినది మనం. [illegible] రాజధాని మనపైక [illegible] ప్రధానస్థానం రాకుండ [illegible] నాయకుల ఉద్దేశ్య మేమిటి [illegible] హైకోర్టులోని [illegible], గుంటూరు ప్రాంత [illegible]

ప్రభుత్వానికి గురించి ప్రజలలోని యుక్తి [illegible] కలగడం, ప్రజాస్వామిక వ్యక్తి [illegible] బేమోనని సంశయం కలుగుచున్నది. ఆంధ్రరాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా నాయకులకు దిగువ [illegible] పొసగెన్నున్నాను.

శ్రీ ప్రకాశంపంతులు, శ్రీ సంజీవరెడ్డి పక్షీయులు తమ మనస్పర్థలు మాన్పుకొని హైకోర్టును విజయవాడ, గుంటూరు ప్రాంతములలో నెలకొల్పి, ప్రస్తుతం [illegible] రాయలసీమవారికి పరస్పరంగల అనుమానాలను తొలగించి [illegible] అభివృద్ధికి దోహదం కలుగజేయాలి.

ఆచార్య రంగా, శ్రీ రఘురామయ్య పక్షీయులు గతిసంఘటనలు మరచి విజయవాడ- గుంటూరు ప్రాంతంలో హైకోర్టు స్థాపనకు అనుకూల వాతావరణం కలిగించాలి.

ప్రస్తుతం ఆంధ్ర రాజకీయ రంగమునందున్న భేదములను తొలగించి, అనుకూల వాతావరణములో రాష్ట్ర అభివృద్ధికి దోహదము కలిగించాలి.

మన నాయకులు యిప్పటికైనను దూరదృష్టితో వ్యవహరించి, ఆంధ్ర రాజకీయ వాతావరణమును చక్కబరచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడవలెనని నా విజ్ఞప్తి.

—యార్లగడ్డ వెంకన్న చౌదరి, కారంచేడు, (ఓంగోలు తాలూకా), గుంటూరుజిల్లా.

అజ్ఞాతకవి-బాపనయ్య

అయ్యా!

లోగడ 'ఆంధ్ర ప్రభ' జనవరి 31 వ తేదీ ఆదివారం పత్రికలో 'వారం వారం' అనే శీర్షికలో 'అజ్ఞాతకవి బాపనయ్య' అనే వ్యాసం [illegible] పద్యాలు [illegible] ప్రాసినారు. [illegible] ఇది 1915 వ సంవత్సరంలో [illegible] అమెరికన్ మైనుంచి [illegible] ముద్రితమైనది. ఈ గ్రంథం [illegible] శ్రీ సర్వార్థ్ని [illegible] [illegible]

— [illegible] విశ్వనాథ [illegible] సత్యనారాయణ శర్మ [illegible]

ఆంధ్రనాటక కళా పరిషత్తు 18 వ వార్షికోత్సవం

బందరులో ఆహ్వానసంఘం ఏర్పాటు

బందరు, ఫిబ్రవరి 19 — ఆంధ్ర నాటక కళా పరిషత్తు స్థానిక శాఖ [illegible] బందరు [illegible] శ్రీ కోన్నపత్రి సరసింహారావు, [illegible] సభ్యులలో స్థానికులైన శ్రీ కె. వి. సుబ్బారావు, కోట రామబ్రహ్మం, కోడెపల్లి సుబ్బారావుగారు శాస్త్రి మండలి పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ కాజ వెంకటరామయ్య, కాసనపర్తి శ్రీ పుజల సూర్యనారాయణరావు, డిప్యూటీ స్పీకర్, సభ్యులు శ్రీ కె. శివప్రసాదరావు, శ్రీ ఎర్రోజు మాధవాచారిగారు సభలో పాల్గొన్నారు.

ప్రధమంలో ఈ ఏటి సభ కిమ్మా బందరులో చేయ నిశ్చయించామని, కారణాంతరాలవల్ల బందరు వైపు మాప్రు సాగింపవలసివచ్చిందని సూర్యచంద్ర రావుగారు చెప్పారు. ఏప్రిల్ మూడవ వారం ఈస్టరు సెలవులలో పరిషత్తు 18 వ వార్షికోత్సవం ఇచ్చట జరుపడానికి ఏకగ్రీవంగా తీర్మానిస్తూ, ఆహ్వానసంఘ సభ్యత్వ రుసుము పురుషులకు రు. 25/-లు గను, స్త్రీలకు రు. 10/-లుగాను నిర్ణయించారు. అక్కడికక్కడే దాదాపు 50 మంది సభ్యులు చేరారు.

అనంతరం దిగువ పేర్కొన్న సభ్యులతో ఆహ్వానసంఘం ఏర్పాట చేయబడింది:

అధ్యక్షులు: శ్రీ కొల్లిపర వెంకటరమణయ్య నాయుడుగారు.

ఉపాధ్యక్షులు: శ్రీ కోన్నపత్రి నరసింహారావు (ఛైర్మన్), శ్రీ జి. వి. సుబ్బారావు, శ్రీ కోట రామబ్రహ్మం, శ్రీ చిన్నకోట ఉదయభీమరాజుగారు.

ప్రధాన కార్యదర్శి: శ్రీ డాక్టర్ పోతరాజు కోదండరామపతి రావుగారు.

సహాయ కార్యదర్శులు: శ్రీ భావరాజు నరసింహారావు, శ్రీ రాళ్ళభండి నరసింహమూర్తి, శ్రీ కోలపల్లి సుబ్బారావు, శ్రీ కాజేపల్లి హయగ్రీవరావుగారు.

కోశాధికారి: శ్రీ కూనప రెడ్డి వీరరాఘవయ్యనాయుడుగారు.

సంపూర్ణ సహకారం ఇచ్చి సభలను జయప్రదం చేయాలని స్థానిక లలిత కళా పరిషత్తును, పురజనులను కోరుతూ తీర్మానించారు.

జాతీయ కళాశాల విద్యార్థి సంఘ వార్షికోత్సవాలు

ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థి సంఘ వార్షికోత్సవాలు 6 వ తేదీనుండి మూడురోజులు వైభవంగా జరిగినవి. మొదటి దినము శ్రీ పిన్నమనేని లింగయ్య చౌదరి గారు సభకు అధ్యక్షత వహించారు. విజయవాడ కళాశాల-అధ్యాపకులు శ్రీ సి. ఎస్. నరసింహంగారు తెలుగు ఆంగ్ల [illegible] వ్యాసం చేశారు.

రెండవ నాడు జిల్లాజడ్జి శ్రీ టి. ఎన్. సి. శ్రీనివాస వరదాచార్యులు గారు అధ్యక్షత వహించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర సంస్కృతకళాశాలలో సంస్కృత అధ్యాపకులు శ్రీ టి. వెంకటాచార్యులు గారు సంస్కృత భాషా విశిష్టతను గురించి సంస్కృతంలో మహోపన్యాసం చేశారు.

మూడవనాటి సభకు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు తిరుపతి (ప్రాచ్య పరిశోధనాలయం) అధ్యక్షత వహించి తాళ్ళపాక అన్నమాచార్యుల కీర్తనలను గూర్చి ముచ్చటించి కొన్ని కీర్తనలను పాడి వినిపించి, వానిని వ్యాప్తిలోనికి తేవలసిన అవసరాన్ని గురించి తెలిపారు.

శ్రీ టి. వెంకటాచార్యులు గారు సంస్కృత కావ్యరీతులను గూర్చి ప్రసంగించారు. చివరిరోజు విద్యార్థులచే ప్రదర్శింపబడిన యోగాసనములు ప్రేక్షకుల నెక్కువగా ఆకర్షించినవి. మూడు దినములు వరుసగా కాలేజి విద్యార్థులు [illegible] జనార్దనరావు, కొండపల్లి సీతారామయ్య గార్ల చే నాటకాలు ప్రదర్శింపబడినవి.

ఆటలు, వ్యాసరచన, వక్తృత్వాలు, యోగాసనము, నాటకప్రదర్శనములు, పాటకచేరీలలో పాల్గొని మెప్పువడసిన విద్యార్థులకు బహుమతులు పంచబడినవి.

మూడు రోజులూ కార్యక్రమాలలో ఆంధ్ర, సంస్కృత, హిందీ, [illegible] భాషలలో నాటకాలు ప్రదర్శించారు.

భీమవరం కళాశాల విద్యార్థిసంఘ వార్షికోత్సవం

భీమవరం, ఫిబ్రవరి 13 — పశ్చిమగోదావరిజిల్లా భీమవరం కళాశాల విద్యార్థి సంఘ వార్షికోత్సవం 12 వ తేదీన జయప్రదంగా జరిగింది. [illegible]

తెలుగునాడు

నాయుడుపేట [illegible]

[illegible]

అల్లవరం [illegible]

[illegible] నగరంలో [illegible] రాష్ట్ర శ్రీ [illegible] సంఘసభలు, స్త్రీలకు, పిల్లలకు వస్త్రాలు, [illegible] పంచిపెట్టారు. [illegible] విందు, ఫొటో అనంతరం హరిజనులతో సహపంక్తి భోజనం [illegible] ప్రసాదాలు పంచిపెట్టారు.

శ్రీ నెల్లూరు [illegible] రావుగారిని అభినందిస్తూ ప్రసంగించారు. [illegible] రావుగారు కృతజ్ఞత తెలియజేశారు. [illegible] ప్రదర్శనలు జరిగాయి.

• • •

శ్రీ గౌరీయ గ్రంథాలయంలో ని [illegible] హాలులో 14 వ తేదీ సాయంత్రం శ్రీ దేవతి నాగమోహనరావుగారి అధ్యక్షతను స్థానిక హిందీ ప్రేమీమండలి, మహిళా హిందీ వికాసవిద్యాలయాల సంయుక్త వార్షిక సభ జరిగింది. చెయిర్మన్ డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావుగారు (హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు) పరిచయ వాక్యాలు చెప్పిన తర్వాత శ్రీ దివవహి సత్యనారాయణగారు సభను ప్రారంభించారు. శ్రీ బాలచంద్ర ఆప్టే, శ్రీ పందూరి రామకృష్ణమాచారి, శ్రీ ఆకెళ్ళ సీతారామం ప్రభృతులు ఉపన్యసించారు. హిందీ పండితులు బాలచంద్ర ఆప్టే, తెలుగు పండితులు రామకృష్ణమాచారి గార్లను ప్రేమీమండలి తరపున డాక్టర్ నాగేశ్వరరావుగారు ఖద్దరు శాలువలతో సత్కరించారు. ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ తెన్నేటి రామశంకరంగారు వార్షిక నివేదిక సమర్పించాక పోటీ పరీక్షలలో గెలుపొందిన హిందీ విద్యార్థులకు, బహుమతులు పంచిపెట్టారు. అనంతరం హిందీ నాటకం ప్రదర్శించబడింది.

తిరుపతి తిరుపతి మునిసిపల్ హైస్కూలు క్రీడోత్సవం శుక్రవారంనాడు తిరుపతి జిల్లా మునసబు శ్రీ బి. రామిరెడ్డిగారు ప్రారంభించారు. శనివారం సాయంత్రం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. యస్. గురవారెడ్డి గారు సభకు అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు. వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ సుందరం గారు వార్షికనివేదికను చదివారు. శ్రీ క. వి. నరసింహమూర్తిగారు వందన సమర్పణ చేశారు. దిగువ పేర్కొన్నవారు ఛాంపియన్‌షిప్ పొందారు. సీనియర్స్: యం. క్యాంతిశంగ్, ఎ. రాధాకృష్ణ రెడ్డి, ఇంటర్స్: పి. వెంకటముని, జూనియర్స్: పి. రాము చంద్రన్, సబ్ జూనియర్స్: డి. యస్. పి. జయకుమార్, బాలికలు సీనియర్స్: యస్. రోసి.

కాకినాడ రామారావుపేటలోని శ్రీ త్యాగబ్రహ్మ భజనమందిరంలో మందిర సభ్యులు, గానకళాభిమానులు, విద్వాంసులు సమావేశమై భోగరాజు నారాయణప్ప నాస్తబ్యులు, భజనమందిర సంస్థాపకులు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యంగారు (బ్రహ్మైక్యం చెందినందుకు సంతాపం వెలిబుచ్చారు. వీరిని గురించి మందిర నిర్వాహకులు శ్రీ గొర్తి లక్ష్మీ నారాయణ గారు ప్రసంగిస్తూ, వారు తమ జీవితమంతయు శ్రీ త్యాగబ్రహ్మోపాసన కొరకే వినియోగించారని తెలియజేశారు. వారి పేరుమీద శ్రీ త్యాగబ్రహ్మ ధర్మపత్నివలె [illegible] ఆకాంక్షించి, [illegible] సమయాన అవిచ్ఛిన్నంగా సాగవలెనని చెప్పారు. సభవారందరు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యంగారి ఆత్మకు శాంతి కోరుతూ తీర్మానించారు.

నెల్లూరు ఆంధ్రరాష్ట్ర [illegible] పంచాయతీ [illegible] వార్షికోత్సవం ఏప్రిల్ నెలలో [illegible] జరుపుటకు నిశ్చయించబడినది. [illegible] ఆహ్వానసంఘ [illegible] అధ్యక్షులు: శ్రీ యం. యస్. [illegible] ఉపాధ్యక్షులు: శ్రీ [illegible] [illegible]

విజయవాడ ఆంధ్ర [illegible] [illegible]

[illegible]

మంగళగిరిలో నీటి కొరత

మంగళగిరి, ఫిబ్రవరి 14 — ఈ పట్టణంలో పురపాలక సంఘము నెలకొల్పిన బావులలో నీరు లేకుండా ఎండిపోయినవి. పట్టణము మొత్తంమీద 10 బావులు తప్ప అన్ని బావులు ఎండిపోయి నీటిఎద్దడి ఏర్పడినందున ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు. వేసవి కాలంలో ఇంకెంత బాధ పడవలసి వస్తుందో అని ఆందోళన బయలుదేరినది. చాలా కుటుంబాలవారు నీటి ఎద్దడి బాధ తప్పుకొనుటకు యితరగ్రామాలకు వెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు.

ధర్మసత్రం నిర్వాహణ

శ్రీ వైఖానస గీతమయోగాగాంధ ఆశ్రమ సాధారణ సభ్యులు నారాయణం పార్థసారథాచార్యులు గారి అధ్యక్షతను సమావేశమై స్థానిక వైఖానస నిలయమును ధర్మసత్ర నిర్వాహణ సందర్భంలో అవసరమైన చర్యలు జరుపుటకు గాను నారాయణం వెంకటరామాచార్యులు (ప్రెసిడెంటు), శ్రీ భాష్యం సత్యనారాయణాచార్యులు (కార్యదర్శి), పి. వి. పరదాచార్యులు, శ్రీ భాష్యం లక్ష్మణాచార్యులు, దివి సీతారామాచార్యులు (సహాయ కార్యదర్శి) గార్లతో ఒక కమిటీని నియమించారు. మంగళగిరి క్షేత్రములోని శ్రీ లక్ష్మీ కల్యాణ వృష్ణగిరి దేవస్థానం కమిటీవారు, పంచాయతీబోర్డు వారు వెంటనే మరమ్మతు చేయుంచి [illegible] నీటి సౌకర్యం కలిగించాలని కోరుతూ తీర్మానించారు.

పొగాకు వేలం ప్రారంభం

మంగళగిరి, ఫిబ్రవరి 12 — [illegible] పొగాకు [illegible] వేలం పద్ధతి ప్రారంభించారు. వేలంలో అన్ని రకాల పొగాకు కండెలు [illegible] రు 650/-ల నుంచి రు 810/-ల వరకు పడింది.

ఈ యేడు పొగాకు పంట పూర్తిగా పండలేదని [illegible] అంటున్నారు. అన్ని రకాల పొగాకు మార్కెట్టుకు వచ్చేటప్పటికి మొదటి రకం పొగాకు [illegible] వేలంలో [illegible] ధరలు [illegible] అంటున్నారు.

100 గాలన్ల కల్లుజప్తు

పదిమంది అరెస్టు

[illegible], ఫిబ్రవరి 21 — [illegible] 100 గాలన్ల కల్లు, 80 గాలన్ల [illegible] పట్టుకున్నారు. ఈ సందర్భంలో 10 మందిని అరెస్టు చేయడం [illegible] [illegible]

[illegible]

మునిసిపల్ పాకీపనివారి సమ్మె నోటీసు

ఆరోగ్య శాఖాధికారులకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుని హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 23 — గుంటూరు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నాదెండ్ల నారాయణ [illegible] 22 వ తేదీన గుంటూరు పురపాలక సంఘం పాకీపనివారు యిచ్చిన సమ్మె నోటీసును గురించి క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఫిబ్రవరి నెలాఖరునుండి [illegible] గుంటూరు మునిసిపల్ పాకీపనివారు తాము సమ్మె చేస్తామని [illegible] మునిసిపల్ ఆరోగ్యశాఖ కృషి చాలా హీనస్థితిలో వున్నది. ఇది ప్రజాభిప్రాయం. మురికికాలువలు [illegible] పేట, అరండేల్‌పేట, మాదిపీరుసంజ, నల్లచెరువు, యద్దితోట [illegible] ప్రాంతాలలోను, ప్రజలు [illegible] పట్టణంలోని మురుగు కాలువలు దుర్గంధపూరితమై వున్నవి. అన్ని కాలువలు ఎవరు [illegible] మునిసిపల్ పాకీవారలు పని చేయడంలేదని, ఆరోగ్యశాఖ సిబ్బంది అమర్చడం [illegible] ఇదే నిజమైనచో ఏందువలన మునిసిపల్ కమిషనర్ తెరు పాలనలోని ఈ లోపాన్ని అరికట్టలేదో, అరికట్టకూడదో తెలియడం లేదు.

"ఈ పనివారు కష్టాలనిష్టూరాలు చెప్ప [illegible] కమిట్ నిష్టులు మునిసిపల్ సిబ్బంది వద్దనుంచి వందలాది వసూలు చేస్తున్నారని. అట్లు సేకరించిన నిధితో కమ్యూనిస్టు ఆందోళన విస్తృత రూపం తాల్చుతున్నదని చెప్పబడుచున్నది. ఎవ్వరైనా సమ్మె చేస్తామని బెదిరించే పనివారిని వారి నాయకులను ఆరోగ్యశాఖ ఇన్స్పెక్టర్లు ఏదోరీతిగా సమాధానపరచి సర్దుబాటు చేయుట ఆచారమైందని కూడా చెప్పబడుచున్నది. ఇదే నిజమైనచో పురపాలక పరిపాలనలో యిటువంటి విడ్డూరపరిస్థితి ఎందుకు ఏర్పడిందో తెలుసుకోవడం ప్రభుత్వానికి కర్తవ్యం.

"గవర్నర్ వచ్చి వెళ్ళిన తరువాత గుంటూరు పట్టణ ఆరోగ్యపరిస్థితి చక్కబడగలదని ఎదురుచూస్తున్నాము. గవర్నర్ ఈ నగరంలోని ఆరోగ్య పరిస్థితిని గురించి ముచ్చటించిన తరువాత పరిస్థితులు అభివృద్ధి చెందక పోగా గుంటూరు నగరం సమ్మెను ఎదుర్కొనవలసిన దుస్థితి కలిగింది. అధికారుల అనుసరణ యింతకు దోహదమిచ్చిందని సామాన్య ప్రజల అభిప్రాయం.

"మేము నియమపూర్వకంగా మనవిచేసేదేమనగా పాకీవారి అక్రమమైన సమ్మెను ధైర్యంతో ఎదుర్కొనడానికి వలసిన చర్య తీసుకోవాలని. ప్రస్తుతం పురపాలక సంఘం ఆరోగ్యశాఖ అవలంబిస్తున్న విధానాన్నిబట్టి పాకీ పనివారు ఏ కొద్దిపాటి సౌకర్యాలకూ కూడా అర్హులు కారు. పాకీపనివారి సమ్మె బెదిరింపులకు లొంగిపోవడంవల్ల పరిస్థితులు క్షీణించగలవు.

"గుంటూరుపురపాలక సంఘంవల్లనచ్చే ఆదాయంలో సుమారు సగంపైన ఈ ఆరోగ్యశాఖకు వెచ్చింపబడుతున్నది. ఈ మొత్తానికి తగినఫలితం కలగడంలేదు. ఆరోగ్యశాఖవారు పరిసరమ్మగా చేయించిపొంది ధనాన్ని సక్రమంగా వినియోగింపచేయవలసిందిగా కోరుతున్నాము. ప్రస్తుత కార్యకర్తలు ఈ పని చేయలేనిపక్షంలో పట్టణ ఆరోగ్యాభివృద్ధి కోసం పౌరులే అవసర చర్యగా ఒక పద్ధతులలో పురపాలకసంఘ పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించక తప్పదేమో అని భయపడుతున్నాము."

సమ్మెను ఎదుర్కొనాలని పట్టణ కాంగ్రెసు హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 24 — గుంటూరు పట్టణ కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశం 23 వ తేదీ సాయంత్రం శ్రీ నాదెండ్ల [illegible] అధ్యక్షతను తెలుగు కాంగ్రెసు [illegible] జరిగింది.

త్వరలో జరుగనున్న రాజకీయ మహాసభకు శ్రీ [illegible] నాగేశ్వరరావుగారిని అధ్యక్షులుగా ఎన్నుకుంటూ తీర్మానించారు.

[illegible] ఆరోగ్యశాఖ పరిపాలన [illegible] ప్రాముఖ్యానికి [illegible] పాలకసంఘం, ఆరోగ్యశాఖ [illegible] ఆరోగ్యశాఖ పరిపాలన [illegible] కాంగ్రెసు సంఘ సభ్యులు [illegible] తీర్మానం చేశారు.

[illegible]

రేపల్లె పంచాయతీ పన్ను కలెక్టర్‌కు శిక్ష

తెనాలి, ఫిబ్రవరి 18 — [illegible] [illegible] రు 20/-ల జుల్మానా విధించారు.

రేడియో

(ఫిబ్రవరి 27, శనివారం)

విజయవాడ: 337.1 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం; 7.0 తె. వా; 7.15 [illegible]; 7.30 [illegible]; 8.0 ఆం. వా; మ॥ 1.0 [illegible]; 1.30 [illegible]; 1.40 (హిం. తె. వా; 2.0 [illegible] (ఓ; [illegible] సామరస్యాలోకి: ప్రేమమూర్తితో [illegible] ప్రసంగం: [illegible] మ్యూజబ్రహ్మ్య: [illegible] ప్రసంగం [illegible] సంగీతం; సా॥ 5.30 [illegible] (గా; 6.0 [illegible] 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 (ఓ); 6.30 (గాయకుల కార్యక్రమం-[illegible]) [illegible] గానం-[illegible] ఆరోగ్యవార్తలు [illegible] ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా); 7.15 (గాయకుల కార్యక్రమం; 7.30 ఓ; 8.0 ఎస్. గోపాలాచారి (గా); 8.30 ఎస్. అన్నపూర్ణ, ఎస్. వసంతి గా; 9.0 ఆం. వా; 9.30 నేషనల్ ప్రోగ్రామ్ (ఢిల్లీనుండి రిలే); శాస్త్రీయ సంగీతం ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి- తిరువాలంగాడు సుందరేశ అయ్యర్ వ, టి. కె. మూర్తి (మృ). ఉమయాళ్‌పురం కోదండరామ అయ్యర్ ఘటం; 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 311.3 మీటర్లలో ఉ. 6.55 ప్రారంభం; 7.0 వాక్యసమీక్షణం. 7.30 టి. కె. రంగనాథన్ గా; 8.0 ఆం. వా; మ॥ 1.0 మహిళామండలి-ఆరాధన- చెప్పకోండి చూద్దాం; ప్రశ్నావళి కార్యక్రమం-నిర్వాహణ: అన్నపూర్ణ వెంకటేశ్వరరావు. సంగీతం; 1.30 ఓ; 1.40 (హిం. వా; 1.50 ఓ; 2.15 [illegible] (గా; సా॥ 5.30 ఎ. సుబ్రహ్మణ్యం వీ); 6.0 (ఆం. వా)- స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు ఆ; 6.15 రాజలక్ష్మీ నారాయణన్ (గా); 7.0 (మూ ఓ; 7.45 [illegible]; 8.0 (ఓ); 8.15 ఎస్. బాలసుబ్రహ్మణ్యం (గా; 9.0 (ఆం. వా); 9.15 మహారాజపురం ఎస్ కృష్ణమూర్తి గా; 10.0 (ఓ); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 370.3 మీటర్లలో ఉ. 7.0 తె. వా; 7.15 వాతావరణ [illegible] మ॥ 1.0 [illegible] ఓ; 1.30 (ఆం. వా; 1.40 (ఓ); 1.50 తె. వా; 2.0 [illegible] విద్యాలయము [illegible] (ఓ); సా॥ 6.15 (ఓ); 6.30 గాయకుల కార్యక్రమం; 7.0 తె. వా; 7.15 (గాయకుల కార్యక్రమం; 7.30 సాహిత్యసమీక్షణం; [illegible] ప్రకటనలు [illegible] ప్రసంగం: ఆర్. అనంతకృష్ణశర్మ; 7.45 [illegible] 8.0 [illegible] నాటిక- [illegible] (9.3) నేషనల్ ప్రోగ్రామ్ (ఢిల్లీనుండి రిలే) శాస్త్రీయ సంగీతం: ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి- తిరువాలంగాడు సుందరేశ అయ్యర్ (వ), టి. కె. మూర్తి మృ, ఉమయాళ్‌పురం కోదండరామఅయ్యర్ ఘటం; 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ. 6.55 (ఓ) 7.0 (తె. వా; 7.15 శాస్త్రీయ సంగీతం; 7.45 ఓ; 8.0 (ఆం. వా; 8.30 అర్మాక్ రఫిక్ ఘ; 8.45 (ఓ; మ॥ 12.30 ఓ; [illegible] గా; 1.30 (ఓ; 1.50 తె. వా; సా॥ 5.30 శాస్త్రీయ సంగీతం; 6.30 (ఓ); 6.40 స్థానిక ప్రకటనలు; 7.45 గాయనీ-పల్నాటి [illegible] కావ్యపఠనం ఓ; 7.0 తె. వా; 7.15 (గాయనీ- [illegible]; [illegible] కార్యక్రమం, వాతావరణం; 8.15 అర్మాక్ రఫిక్ (ఘ; 8.3) [illegible] గాయ. ఘ; 9.0 (ఆం. వా; 9.3) నేషనల్ ప్రోగ్రామ్ (ఢిల్లీనుండి రిలే) శాస్త్రీయ సంగీతం-ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, తిరువాలంగాడు సుందరేశ అయ్యర్ (వ) టి. కె. మూర్తి మృ, ఉమయాళ్‌పురం కోదండరామ అయ్యర్ ఘటం; 11.0 ప్రసార సమాప్తి.

అంతర్వేది తీర్థంలో

పకని మృతి, ముగ్గురికి గాయాలు

నర్సాపురం, ఫిబ్రవరి 18 — చిరకాలంనుంచి దక్షిణ కాశి అని వ్యవహరింపబడే అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పుణ్యక్షేత్ర తీర్థానికి ఈసంవత్సరంలో వివిధ ప్రాంతాలనుంచి లక్షకు పైగా జనం తరలి వచ్చారు. అనుకున్న తేదీకి స్వామి దర్శనం చేసుకొని తీర్థాలు [illegible] నర్సాపురం నుంచి ప్రజలు తిరిగి వెళ్ళిపోయినారు.

[illegible] శ్రీ [illegible] [illegible]

[illegible]



'ఆస్ప్రో' కన్న చురుకుగా పనిచేయగలది వేరొకటిలేదు!

ASPRO

చురుకుగా పనిచేస్తుంది మిక్కిలి శక్తి వంతమైనది

'ఆస్ప్రో' చేయుపనులు: 2 'ఆస్ప్రో' బిళ్లలు సేవించిన తక్షణంనుంచి, తల నొప్పులను నివారిస్తాయి, జలుబులను [illegible] వేస్తాయి, గొంతుపుండు విషయంలో శాకో పశమనం కలిగిస్తాయి, సరాలు [illegible], జ్వరం; హఠాత్తుగా వచ్చే కీళ్లనొప్పులు, పంటి నొప్పి పలనవచ్చే వ్యాధులనివారణకు కూడా 'ఆస్ప్రో' సేవించండి

3 బిళ్లలు 1½ అణా

30 బిళ్లలు 15 అణాలు

గుండెకుగాని, జీర్ణకోశానికిగాని 'ఆస్ప్రో' హానిచేయదు.

219-TEL

ASPRO

డిస్ట్రిబ్యూటర్లు: మిల్లర్ అండ్ విప్ప (ఇండియా) లిమిటెడ్, బొంబాయి - కలకత్తా - మద్రాసు - ఢిల్లీ.

ప్రధమంగా

సాప్తాహిక్ జనసత్త

సుప్రసిద్ధ హిందీ వారపత్రిక

ఢిల్లీనుండి ప్రకటింపబడుతున్నది తాజా వార్తలు, చిన్న కథలు, రాజకీయ సమీక్షలు, విద్యా విషయిక వ్యాసాలు, హాస్య ప్రసంగాలు, పిల్లల అనుబంధం, ఫిలిం విమర్శలు, తదితర అంశాలతో సర్వాంగ సుందరంగా ప్రకటిత మవుతుంది.

వెల రెండు అణాలు మాత్రమే.

ఇప్పుడే మీ కాపీకి ఆర్డరుయివ్వండి.

సర్క్యులేషన్ మేనేజరు.

సాప్తాహిక్ జనసత్త,

మోరీగేట్, ఢిల్లీ - 6

ఇండియన్ న్యూస్ పేపర్ ప్రచురణ

నవ వికసిత పుష్పం వలె తాజాగా, మనోహరంగా ఉండండి...

HAMAM TOILET SOAP

హమాం టాయిలెట్ సబ్బును వాడుడు

హమాం క్రొత్త సువాసన కలది... మరియు ఎక్కువ కాలం మన్నును కూడా!



ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

టాటా తయారు

ప్రైవేటు యాజమాన్య పారిశ్రామికాభివృద్ధి సంస్థ

ఇండియా ప్రభుత్వ సహాయంతోను, ప్రపంచ బ్యాంకి తోడ్పాటుతోను త్వరలోనే నిర్మాణం

పార్లమెంటులో ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—

ఇండియాలో పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషను నెలకొల్పబడితే దానికి ప్రపంచబ్యాంకి పరపతి లభించే అవకాశం కలదని, సాంకేతిక సహకార ఒడంబడికక్రింద అమెరికా సహాయం ద్వారా వచ్చే 7½ కోట్ల రూపాయలను ఇండియా ఈ కార్పొరేషనుకు నిధిగా ఇవ్వాలనే ప్రతిపాదన కలదని నేడు ప్రజా ప్రతినిధుల సభలో ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ పేర్కొన్నారు.

ప్రపంచ బ్యాంకి రాయబారవర్గంతో ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న సంప్రదింపులు ఆశాపూరితంగా వున్నాయని, ఈ దేశంలో పరిశ్రమల అభివృద్ధికి లాభప్రదం కాగల కార్పొరేషన్ స్థాపనకు ఈ సంప్రదింపులు దారితీయవచ్చునని శ్రీ దేశముఖ్ పేర్కొన్నారు.

ప్రైవేటు యాజమాన్యం క్రింద పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడే నిమిత్తం ఒక కార్పొరేషన్ను నెలకొల్పే విషయంలో గత కొద్ది రోజులనుంచి సంప్రదింపులు కొనసాగుతున్నాయని అంటూ, అయితే ఈ సంప్రతింపులు ఇంకా ప్రాథమిక దశలో నేవున్నాయని కొన్ని పత్రికా వార్తలొచ్చినప్పటికీ ఈ విషయాన్ని సభవారికి చెప్పడం ధర్మంగా తాను భావించానని శ్రీ దేశముఖ్ అన్నారు.

పత్రికా వార్తలు అధికారయుతమైనవి కావని, అవి ఎల్లప్పుడూ నిజమైనవిగా వుంటూ యుండడానికి వీలులేదనికూడ ఆయన అన్నారు.

ఈ సంప్రతింపులు తుది దశకు వచ్చినప్పుడు ఇంతకన్న వివరాలతోకూడిన ప్రకటన తాను చేయగలనన్నారు.

సాంకేతిక సహకార ఒడంబడిక క్రింద అమెరికానుంచి ఇవ్వబడు కొన్ని వస్తువులను అమ్మగా వచ్చే డబ్బు సుమారు 7½ కోట్ల రూపాయలను, ఉభయతా అంగీకారయోగ్యమైన నటువంటి కార్పొరేషను నెలకొల్పబడితే, దానికి నిధిగా ఇండియా ఇవ్వాలని సాంకేతిక సహకార సంఘం సూచించిందని శ్రీ దేశముఖ్ అన్నారు.

సాంకేతిక సహకార ఒడంబడికక్రింద అమెరికా ఇచ్చే 2,00,000 టన్నుల ఉక్కు పరికరాలను (షీట్లు, పలకలు, రైలుపట్టాలు వగైరాలను) అమ్మగా వచ్చే డబ్బును అలానే సదరు కార్పొరేషనుకు ఇవ్వడానికి మనం అంగీకరించామని ఆయన వెల్లడించారు.

ప్రైవేటు యాజమాన్యం

అమెరికా సెక్యూరిటీల కార్పొరేషన్ కార్య నిర్వాహక ఉపాధ్యక్షుడు, అభివృద్ధి—పునర్నిర్మాణ కార్యక్రమాలకు చెందిన అంతర్జాతీయ బ్యాంకికి సలహాదారు అయిన మిస్టర్ రాబర్ట్ హెచ్. క్రాఫ్ట్ నేడు ఇక్కడ మాట్లాడుతూ, ఇండియా ప్రభుత్వ సహాయంతోను, ప్రపంచ బ్యాంకి సహకారంతోను ప్రైవేటు యాజమాన్య నిర్వహణలక్రింద ఇండియాలో త్వరలోనే ఒక పరిశ్రమల అభివృద్ధి—ఆర్థిక సహాయసంస్థ (కార్పొరేషన్) నెలకొల్పబడగలదని సూచించాడు.

ఇండియా ప్రభుత్వంతోను, ప్రైవేటు యజమానులతోను సంప్రదించడంద్వారా ఇండియాలో ప్రైవేటు యాజమాన్యం, నిర్వహణలక్రింద ఒక పారిశ్రామికాభివృద్ధి ఆర్థిక సహాయ కార్పొరేషను నెలకొల్పే అవకాశాలను పరిశీలించే నిమిత్తమే ఈ ప్రపంచబ్యాంకి రాయబారవర్గం ఇండియాకు వచ్చిందని మిస్టర్ క్రాఫ్ట్ పేర్కొన్నాడు.

ప్రస్తుత పరిస్థితులలో అటువంటి కార్పొరేషన్ స్థాపన సాధ్యమేనన్న విశ్వాసం ఢిల్లీలో జరిగిన ప్రాథమిక సంప్రదింపులవల్ల తమకు కలిగిందని ఆయన అన్నాడు. బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ పారిశ్రామిక వేత్తలతో తాము సంప్రతింపులు జరిపామన్నాడు.

అటువంటి కార్పొరేషన్ నెలకొల్పబడితే, దానిలో ఇండియాలోని అన్ని తరగతుల వ్యాపారానికి, పరిశ్రమలకు తగిన ప్రాతినిధ్యం వుండేలాగ అది నిర్మింపబడితే, దానికి ఇండియా ప్రభుత్వం (అమెరికా వస్తువుల అమ్మకంవల్ల వచ్చిన డబ్బుతో) నిధిని సమకూర్చాలి, దానికి ప్రపంచబ్యాంకి పరపతిని సమకూర్చాలి అన్న ప్రాతిపదికపై సంప్రదింపులు ప్రారంభమైనాయని ఆయన అన్నారు.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ పారిశ్రామికులతో సంప్రదింపులు ఆశాప్రదం కావడంతో, ఈ నెల 19వ తేదీని బొంబాయిలో వివిధ వ్యాపార, పారిశ్రామిక వేత్తల సమావేశం జరపబడింది. ఈ సమావేశంలో ఒక సాంధ్యసంఘం నియమించబడింది. కొత్త పరిశ్రమలను ప్రోత్సహించడం, ప్రాత పరిశ్రమలను పునర్నిర్మించి విస్తరింపజేయడం, పరిశ్రమలలో అభివృద్ధి, ఎక్కువ ఉద్యోగావకాశాలు కల్పించడంకోసం నిర్వాహక, సాంకేతిక సలహాసహాయాలు అందివ్వడం మొదలైన కార్యక్రమాలను నిర్వహించేటందుకు ఒక కార్పొరేషన్ను నెలకొల్పడానికి ఈ సాంధ్య సంఘం పూనుకొంటుంది.

ఈ సాంధ్య సంఘానికి శ్రీ ఎ. రామస్వామి మొదలియార్ అధ్యక్షుడు. శ్రీ బి. ఎమ్. బిర్లా, శ్రీ జి. డి. (?), శ్రీ కస్తూర్భాయ్ లాల్భాయ్, శ్రీ ఎ. డి. ష్రాఫ్ సభ్యులు.

ఈ కార్పొరేషన్ యాజమాన్యం బాగా విస్తరించి వుండగలదని, దాని కార్యక్రమం, నిలుపబడే పారిశ్రామిక సంఘంలో బహుముఖంగా వ్యాపించి వుండగలదని చెప్పబడుతున్నది. పారిశ్రామిక రంగంలో ఎక్కువగా వాటాలే అవకాశాలు ఈ కార్పొరేషనుకు వుండగలవు. ఈ కార్పొరేషన్ ద్వారా ఇండియాలో విదేశీ పెట్టుబడి కూడా ప్రోత్సహించబడగలదు. సాంధ్య సంఘం కార్పొరేషన్ ప్రణాళికను రూపొందిస్తుంది. 5 కోట్లు వాటాధనాన్ని సమకూర్చడానికి చర్యలు తీసుకొంటుంది. ఇందులో కొద్దిపాటి మొత్తం విదేశాల నుంచి కూడ రావచ్చు. ఇండియా ప్రభుత్వం 7½ కోట్లు ఇస్తుంది. ప్రపంచబ్యాంకి 5 కోట్లు పరపతిని సమకూరుస్తుంది. ఈ కార్పొరేషనుకు ప్రారంభంలోనే 7½ కోట్ల రూపాయలు మూలధనం చేకూరగల అవకాశం గలదు. ఈ కార్పొరేషన్ జయప్రదంగా పని ప్రారంభిస్తే కొద్ది కాలంలోనే, వాటాధనాన్ని పెంచవండానికి దాని పరపతి 50 కోట్ల రూపాయలు పెరుగగలదు.

ప్రైవేటు వ్యాపారాభివృద్ధి ఇండియా ప్రభుత్వం శ్రద్ధ వహించిందని, అందుకే ఈ విషయంలో ప్రైవేటు యజమానులు అంగీకరించాలని మిస్టర్ క్రాఫ్ట్ పేర్కొన్నాడు.

ఇండియాలోని వివిధరంగాలను పరిశీలించి [illegible] దేశాన్ని [illegible] పారిశ్రామిక [illegible] కావాలన్నారు.

కార్పొరేషన్, ఇండియా ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకి—త్రియుక్తమైన ఈ కృషిలో తుది నిర్ణయాలు జరగడానికి ముందు ఈ రాయబారవర్గం వాషింగ్టన్ [illegible] అమెరికా, బ్రిటిష్ ప్రముఖ వ్యాపారులతో కూడా సంప్రదించవలసి వుంటుందట.

ఈ కార్పొరేషనుకు ప్రపంచ బ్యాంకి ఇచ్చే 5 కోట్లు అప్పటి పరిస్థితులను అనుసరించి షరతులనుబట్టి వుండగలదు. ఇండియా ప్రభుత్వపు 7½ కోట్ల రుణం దీర్ఘకాలపు షరతుల మీదనే వుండగలదు. ఈ కార్పొరేషన్ దేశంలోని బ్యాంకింగు వ్యాపారానికి ఏవిధంగాను ఆటంకం కాదు, దేశంలోవున్న, ఇకముందు రాగల ఏ పారిశ్రామికాభివృద్ధి సంస్థలకు పోటీ గాకూడా వుండదు. ఈ కార్పొరేషన్ ఒక పైలట్ సంస్థ. ఇది ఇక్కడ విజయవంతం అయితే, ఇటువంటి సంస్థలు అమెరికా సహాయం పొందుతున్న ఇతర దేశాలలోకూడా నెలకొల్పబడగలవు.

ఇండో-పాక్ సరిహద్దులో సంఘర్షణ: భారతీయ పౌరుని అపహరించగా

ఫాజిల్కా (ఇండో-పాక్ సరిహద్దు), ఫిబ్రవరి 24—పాకిస్తాన్లోని భావల్పూర్ సంస్థానాన్ని అనుకొని ఇండియా సరిహద్దులో వలవున్న ఖాన్పూర్ గ్రామం సమీపంలో గత సోమవారం రాత్రి ఇండియా పాకిస్తాన్ సాయుధ పోలీసువర్గాలమధ్య 14 గంటలసేపు తుపాకి కాల్పులతో పోరు జరిగింది. ఈ సంఘర్షణలో పాకిస్తాన్ దళానికి కొంతనష్టం జరిగినట్టుకూడా తెలుస్తున్నది.

ఇండియా పౌరుడైన శివనాథ్ అనే వడ్రంగి అపహరించబడిన ఫలితంగా ఈ పోరు జరిగింది.

పాకిస్తాన్ సరిహద్దుకు 200 గజాల దూరంలో, ఇండియా భూభాగానికి చెందిన ప్రాంతంలో అడవిని నరుకుతూ వుండగా శివనాథ్ ను పాకిస్తాన్ గస్తీదళం ఎత్తుకొనిపోయింది. పదిమంది పోలీసులు గల ఈ దళం సాయంత్రం 5 గంటలవేళ సరిహద్దులను అతిక్రమించి వచ్చి శివనాథ్ను, గడ్డి కోసుకొంటున్న మరొక సూరజ్ రామ్ ను రైఫిల్సు గురిచూపి బెదిరించి తమ వెంట రమ్మన్నారు. శివనాథ్ అదిరిపోయి వారి వెంట నడిచాడు. రెండవవ్యక్తి సూరజ్ రామ్ వెనుదిరిగి ఊరివైపు పరుగు ప్రారంభించాడు. అతనిపై పాక్ పోలీసులు మూడుసార్లు కాల్చారు. కాని అదృష్టవశాత్తు తప్పించుకొని వచ్చి బుర్హానావాలా, పావనాల వద్దగల ఇండియన్ గస్తీదళాలకు ఆ సంగతి చెప్పాడు.

వెంటనే రక్షకదళం బయలుదేరి ఆ ప్రాంతానికి వెళ్ళింది. వారిని దూరంగానే ఇష్టంవచ్చినట్టు పాక్ పోలీసుదళం కాల్పులు ప్రారంభించింది. ఆమీదట ఇండియన్ పోలీసులు కూడా ఎదురు కాల్పులు సాగించారు. ఇలా మర్నాడు ఉదయం 8 గంటల వరకు పోరుసాగింది. అప్పుడు పాక్ పోలీసులు తెల్ల జెండాలు చూపించి శరణాగతి కాగా ఇండియన్ పోలీసులు కాల్పులు నిలిపారు.

తరువాత జరిగిన సీనియర్ ఉద్యోగుల సమావేశంలో తమ దళం సరిహద్దును అతిక్రమించిందని పాక్ అధికారి ఒప్పుకున్నారు.

పాక్ దళం అపహరించిన వడ్రంగి సంగతి ఇంకా తెలియలేదు.

ఆలీఘర్లో ముస్లిం మహాసభ

పార్లమెంట్లో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—అలీఘర్లో జరిగిన ముస్లిం మహాసభను గురించి నేడు ప్రజా ప్రతినిధుల సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించబడింది.

శ్రీ రఘునాథ్ సింహ ప్రశ్నకు హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. యన్. దాతార్ సమాధానమిస్తూ, 1954 జనవరి 29వ తేదీన నవ్వాబ్ బహదూర్ [illegible] పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం [illegible] చేసెనని, ఆయన అభ్యంతరకర ఉపన్యాసం (ప్రతులను ప్యాకేజీ(?) చేసికొన్నదని, [illegible] ప్రభుత్వం [illegible] అన్నారు.

విభిన్న వర్గాల ప్రజలమధ్య విద్వేషాలను, అసంతృప్తిని రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినందుకు కొన్ని అరెస్టులు జరిగినట్టు కూడా ఆయన తెలిపారు.

[illegible] సభ సమావేశాలను(?) [illegible] అలీఘర్ లోని సర్వ ముస్లిం లీగ్ వలె [illegible] ప్రభుత్వం సకల చర్యలు తీసుకోగలదని హామీ యిచ్చారు.

సప్లిమెంటరీ బడ్జెట్టు

ప్రజా ప్రతినిధుల సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—1953-54 సంవత్సరానికి సంబంధించిన మొత్తం 83,89,12,000 రూపాయల కేంద్ర ప్రభుత్వపు సప్లిమెంటరీ డిమాండులను నేడు ప్రజా ప్రతినిధుల సభ ఆమోదించింది. ఇందులో రైల్వేపద్దు చేరలేదు.

ఈ డిమాండులపై చర్చ జరిగేముందు ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి రేణుచక్రవర్తి, శ్రీ ఎమ్. ఎస్. గురుపాదస్వామి(?) గార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, సప్లిమెంటరీ బడ్జెట్లు అసలు ఎందుకు అవసరమవుతున్నాయో వివరించవలసిందిగా కోరారు. మొదట బడ్జెట్టు అంచనాలనే సరిగా వేసుకోవడం కుదరదా అని అడిగారు.

దానికి ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ జవాబిస్తూ, ఒక్కొక్క విషయంలో ఎంత ఖర్చవుతుందో ముందే సరిగా తెలియదని అన్నారు. జరిగిన ప్రతి అదనపు ఖర్చు పార్లమెంటు ఆమోదాన్ని పొందవలసి వుంటుందన్నారు.

ఈ సంవత్సరంలో ఇది మూడవ సప్లిమెంటరీ బడ్జెట్టు అని చెపుతూ, నిజానికి అదనపు ఖర్చుకోసమే ఈ సప్లిమెంటరీ బడ్జెట్టు తేబడనక్కరలేదని, కొన్ని కొన్ని వసూళ్లు అలస్యమైనప్పుడు సర్దుబాట్ల కోసం కూడ ఇవి తేబడవచ్చునని మంత్రి స్పష్టపరిచారు.

గత ఆగస్టు సమావేశంలో తేబడ్డ సప్లిమెంటరీ బడ్జెట్టు 10.36 కోట్లను అడిగిందని, అందులో 8 కోట్లు వసూలు కావలసిందని, నవంబరు సమావేశంలో అడిగిన 4.65 కోట్లలోను వసూలు కావలసింది 3.84 కోట్లు కలదని ఆయన ఉదాహరించారు. ఇప్పుడు ఈ సప్లిమెంటరీ బడ్జెట్లో 6.54 కోట్లు వసూలు కావలసిన మొత్తం కలదన్నారు.

ఈ డిమాండుల మొత్తంలో 8,49,34,000 రివిన్యూనుంచి, తక్కింది పెట్టుబడినుంచి తీసుకోబడుతుంది.

ఈ డిమాండులలో రక్షణశాఖకు ఫ్రాన్సునుంచి జెట్ విమానాలను కొనడానికి కావలసిన 2,87,66,000 రూపాయల పద్దుపై కొంత చర్చ జరిగింది.

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల విషయంలో ఫ్రాన్సు ప్రదర్శిస్తున్న వైఖరి దృష్ట్యా, ఫ్రాన్సునుంచి మనం విమానాలను కొనడం సబబేనా అని శ్రీ సోమనాథ్ లాహిరి(?), శ్రీ టి. బి. విఠల్రావు గార్లు అడిగారు. ఈ ప్రశ్నలు రాజకీయ విధానానికి సంబంధించినట్టివి కాబట్టి బడ్జెట్ డిమాండుల సందర్భంలో చర్చించడానికి వీలులేదని డిప్యూటీ స్పీకర్ వాటిని నిరాకరించారు.

ఈ డిమాండులకు సంబంధించిన అప్రోప్రియేషన్ బిల్లుకూడ చర్చ లేకుండానే సభ ఆమోదించింది.

పెప్సూ అప్రోప్రియేషన్ బిల్లుకూడ చర్చ లేకుండానే ఆమోదించబడింది.

వెంకట్రామన్పై ప్రాసిక్యూషన్ ప్రారంభం

మాజీ ఐ. సి. ఎస్. ఉద్యోగి

(ప్రత్యేక విలేకరి)

కలకత్తా, ఫిబ్రవరి 23— ఇండియా ప్రభుత్వ మాజీ [illegible] కార్యదర్శి, మాజీ ఐ. సి. యస్. ఉద్యోగి అయిన ఎస్. ఎ. వెంకటరామన్పై నేడు [illegible] స్పెషల్ పోలీసు శాఖ [illegible] స్పెషల్ జడ్జి కోర్టులో ప్రాసిక్యూషన్ పెట్టింది. [illegible] నెలలనుంచి ఆయన 20,000 రూపాయల విలువగల వస్తువులను లంచంగా తీసికొన్నాడని ఆరోపణ చేయబడింది.

మొదట 1952 ఏప్రిల్లో పోలీసులు ఈయనపై కేసుపెట్టి దర్యాప్తు ప్రారంభించారు. అది 1953 ఫిబ్రవరిలో పూర్తి అయింది. దానిపైన కలకత్తా మాజీ చీఫ్ జస్టిస్ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదికను అందచేశారు. అతడు విలువైన వస్తువులను లంచంగా తీసికొన్నట్టు రుజువయిందని నివేదికలో పేర్కొనబడింది. దీని పర్యవసానంగా, ఇండియా ప్రభుత్వం నిందితుని బర్తరఫ్ చేసి, అతనిపై కేసు పెట్టమని పోలీసుశాఖను నిర్దేశించింది.

1947-1951 సంవత్సరాల మధ్య ఇండియా ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేస్తూ మిల్లర్ టింబర్ అండ్ ట్రేడింగ్ కంపెనీకి (బొంబాయి), సుందర్దాస్ సామిల్స్కు (బొంబాయి) ఎగుమతి లైసెన్సులను, ఎగుమతి పర్మిట్లను యివ్వడంలో అందుకు(?) కంపెనీల వద్దనుంచి విలువైన వస్తువులను లంచం తీసికొన్నాడని పోలీసులు తమ ఫిర్యాదులో ఆరోపించారు.

లోగడ ఈ కేసును గురించి విచారణ చేసిన కలకత్తా మాజీ చీఫ్ జస్టిస్ మిస్టర్ హారిస్ నిందితునికి అప్పగించిన 25 వస్తువులను కోర్టులో హాజరుపరచవలసిందిగా అతడిని ఆదేశించాలని పోలీసులు కోర్టువారికి మరొక దరఖాస్తు పెట్టారు. ఇదే క్రిమినల్ కేసు పెట్టబడినపుడు కాని, లేదా మరొక దర్యాప్తు జరిగినప్పుడు కాని వాటిని తిరిగి హాజరు పరచాలనే షరతుపైనే ఆ వస్తువులను ఆయన నిందితునికి లోగడ అప్పగించారు.

ఇలా అప్పగించిన వాటిలో [illegible] సెల్యూకోటు(?), తెల్లమచ్చలు(?), అమెరికన్ [illegible] మున్నగునవి వున్నాయి.

సింహళంలోని ఇండియా హైకమిషనర్తోపాటు దాదాపు 120 మంది సాక్షులను పైగా విచారించ బడవచ్చునని, 1,000 పత్రాల వరకు పరీక్షించబడవచ్చునని తెలుస్తున్నది.

జడ్జి ఫిర్యాదును ఆమోదిస్తూ, విచారణకు మార్చి 11వ తేదీని హాజరు కావలసిందిగా నిందితునికి సమన్లు పంపారు.

గరిష్ఠకౌలు రేటు నిర్ణయం

రాజస్థాన్లో ఆర్డినెన్సు ప్రకటన

జయపూర్, ఫిబ్రవరి 24—కౌలుదార్లనుంచి భూస్వాములు తీసుకోవలసిన గరిష్ఠకౌలు రేటును నిర్ణయిస్తూ రాజస్థాన్ రాజప్రముఖ్ ఒక ఆర్డినెన్సును జారీ చేశారు.

ఏకమతాలకైతే ఈ ఆర్డినెన్సు వర్తిస్తుందో అక్రమతాలపై చెల్లించుతున్న భూమి శిస్తుకు రెండింతలకు మించినకౌలు రేటును భూస్వాములు కౌలుదార్లనుండి తీసుకొనడానికి వీలులేదని ప్రకటించబడింది.

టర్కీ—పాకిస్తాన్ సంధిని అధికార పూర్వకంగా ఇంకా సిరియా గుర్తించలేదని డమాస్కస్లో ప్రభుత్వ ప్రతినిధి ఒకరన్నారు.

బ్రిటిష్ సైన్యానికి గూర్ఖాలు

నేపాల్ భూభాగంలోనే ప్రస్తుతం "రిక్రూట్‌మెంట్"(?)

[illegible], ఫిబ్రవరి 24— [illegible] సైన్యంలోనికి గూర్ఖాలను చేర్చుకోవడం [illegible] "కేంద్రాల" [illegible] మంత్రి శ్రీ ఎ. సి. చందా [illegible] ప్రశ్నకు జవాబిచ్చారు.

ఈ సందర్భంలో మరొక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఒక ప్రాంతం [illegible] సైన్యంలోనికి గూర్ఖాలను చేర్చుకోవడం లేదనే విషయం యథార్థమని శ్రీ చందా గట్టిగా చెప్పారు.

దొంగవ్యాపారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలను తీసుకొన్నా గోవా, ఇండియాల మధ్య అది బాగా జరుగుతూ వుందని శ్రీ చందా చెప్పారు.

1954 జనవరిలోగా లంకలో 27,207 మంది భారతీయులకు పౌరసత్వ హక్కులు ఇవ్వబడ్డాయని డిప్యూటీ మంత్రి జవాబిచ్చారు.

ఇండో-పాకిస్తాన్ ఒడంబడిక (1950) క్రింద గత నాలుగేళ్ళలో పశ్చిమపాకిస్తాన్ నుంచి ఇండియాకు ఎంతమంది ముస్లింలు తిరిగి వచ్చారన్న ప్రశ్నకు ప్రధాని నెహ్రూ లిఖిత పూర్వకంగా ఇచ్చిన జవాబులో ఇలా వుంది.

"ఈ ఒడంబడిక పశ్చిమ పాకిస్తాన్కు వర్తించదు. అయినా 1950 ఫిబ్రవరి నుంచి మే లోగా ఈ రెండు ప్రదేశాల నుంచి పశ్చిమ పాకిస్తాన్కు వలస వెళ్ళిన ముస్లింల పునరావాసం గురించి ఇండియా ప్రభుత్వం ఆమోదించిన విషయం వాస్తవమే. ఇందుకోసం నిర్ణయించబడిన విధానం ప్రకారం 1950 మే తర్వాత మళ్ళీ పాకిస్తాన్ నుంచి ఇండియాకు తిరిగివచ్చిన ముస్లింల వివరాలు ఇలా వున్నవి: 1950 లో 10,896. 1951 లో 11,662. 1952 లో 1,500; 1953 లో ఎవ్వరూ రాలేదు."

నౌకా నిర్మాణ పరిశ్రమ

దేశంలో నౌకా నిర్మాణ పరిశ్రమాభివృద్ధి సాధించే నిమిత్తం పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడిన కార్యక్రమంలో నూటికి 80 వంతులు పూర్తి కాగలదని ప్రస్తుత పరిస్థితులను బట్టి తేలుతున్నదని ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి సూచించారు.

ఇండియాలో నౌకా నిర్మాణ పరిశ్రమాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కలుగజేసిన సౌకర్యాలను గురించి వివరించేస్తూ, నౌకా నిర్మాణ పరిశ్రమ ప్రభుత్వం సహాయంతో నిర్వహించబడే పరిశ్రమలలో ఒకటని, అవసరమైన ముడి సరుకును దిగుమతి చేసుకొనడానికి అనుమతి పత్రాలను మంజూరు చేయడంలోనూ ప్రభుత్వం తోడ్పడిందని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలిపారు.

పాక్ హైడెల్ ప్రాజెక్టుకు సహాయం

చేయవద్దని కెనడా ప్రధానికి ఆఫ్ఘన్ పత్రిక సూచన

కాబూల్, ఫిబ్రవరి 23—పాకిస్తాన్ ఉత్తర సరిహద్దులోని వార్సక్ హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం చేయవద్దని, పాకిస్తాన్ ప్రచారానికి మోసపోవద్దని కాబూల్ దినపత్రిక "అనిస్" నేడు కెనడా ప్రధాని సెయింట్ లారెంట్కు సూచించింది. ఇది అధికారుల అభిప్రాయమునికూడా ఈ పత్రిక తెలిపింది.

ఈ ప్రాజెక్టు ప్రాంతాన్ని కెనడా ప్రధాని పరిశీలించిన దానిపై ఈ పత్రిక వ్యాఖ్యచేస్తూ, పాకిస్తాన్ కాబూల్ నదిపై ఈ ప్రాజెక్టును కట్టడం స్వతంత్ర పఖ్తూనిస్తాన్ను తన మిలిటరీ పరిపాలన విస్తరింపజేయడం కోసమే అని హెచ్చరించింది.

పగిలగొట్టుచున్న తలనొప్పియా?

పారిడన్ ను పుచ్చుకోండి
వేదనతో యాస్పిరిన్‌గాని, మత్తు మందులుగాని లేవు-పుచ్చుకొన్నవెంటనే విపరీతాహారలే లభించును కడుపుకు. పారిడన్ నొప్పిని పోగొట్టును!

Iris Inks
ఐరిస్ ఇంక్స్
రిసెర్చి కెమికల్ లేబొరేటరీస్, మద్రాసు-4 — బెంగుళూరు-3



ఫిలిప్సు ఎలెక్ట్రికల్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ - కలకత్తా - 20. దక్షిణ ఇండియాలో లాంపులకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: వర్నన్(?) అండ్ కో., లిమిటెడ్, 36, సెకండ్ లైన్ బీచి, మద్రాసు.

జ్ఞాపకమున్నదా?
నం. 3 ఇండియన్ లాంగ్వేజి-స్క్వేర్ పద్దుకు మీ ఎంట్రీలు పంపారా? కడపటి ముగింపు తేది మార్చి 4 వ తేదీ.

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును
మూత్రంలో అధికంగా చక్కెర పోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు అరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇంజక్షన్ మాత్రమే ఇస్తున్నారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేరదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం అవుట, పెరలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. పినస్ చారస్ అనునది శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేలమంది మృత్యుముఖము నుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గిపోతుంది. అన్నదితర మూత్రం కూడా పరిమితమౌతుంది. మూడురోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పథ్యంలేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము. 60 బిళ్ళల బుడ్డి ఖరీదు రు. 6-12-0 పోస్టేజి ఉచితము.
పినస్ రిసెర్చి లాబొరేటరీ, (A.H.) పోస్టుబాక్సు నెం. 587, కలకత్తా.







Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3933.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 50
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శనివారం
27-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

వ్యవసాయ కూలీల ఆదాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— ప్రస్తుతం తయారు అవుతూ తుది ఘట్టానికి చేరిన వ్యవసాయ కార్మికుల స్థితి గతుల విచారణ సంఘంవారి నివేదిక ప్రకారం ఇండియాలో వ్యవసాయ కార్మిక కుటుంబాల సాలీనా సగటు ఆదాయం 447 రూపాయలని తేలింది.

విశాఖలో హైకోర్టు స్థాపనకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి తీర్మానం

గుంటూరు, కర్నూలు, విజయవాడలకు అనుకూలంగా ప్రతిపక్ష సభ్యులచే పదకొండు సవరణల ప్రతిపాదన

శ్రీబాగ్ ఒడంబడిక నిర్లక్ష్యం: శ్రీ పి. వి. జి. రాజుగారి విమర్శ

బహుశా సోమవారంనాడు వోటింగ్

("ఆంధ్రప్రభ" కర్నూలు కార్యాలయంనుంచి)

కర్నూలు, ఫిబ్రవరి 26—

1954 జూన్ 26 వ తేదీనుంచి ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును నెలకొల్పాలని, దాని ప్రధానస్థానాన్ని (ప్రిన్సిపల్ సీటు) విశాఖపట్నంలో ఏర్పాటు చెయ్యాలని ఇండియా ప్రెసిడెంట్‌కు సిఫారసు చేసే తీర్మానాన్ని నేటి ఉదయం అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు ప్రతిపాదించారు.

అసెంబ్లీ రేపు మధ్యాహ్నం 3-30 గంటలవరకు వాయిదాపడే వేళకు ఈ తీర్మానంపై చర్చ పూర్తికాలేదు.

ఈ తీర్మానంపై సాధారణ చర్చ రేపు కూడా సాగించబడుతుందని, సోమవారం నాడు ప్రతిపక్ష నాయకుడు ప్రసంగించి, దానికి ముఖ్యమంత్రి సమాధానమిచ్చిన మీదట తీర్మానం వోటుకు పెట్టబడుతుందని స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారు ప్రకటించారు.

ఆంధ్ర రాష్ట్ర చట్టంలోని 28 (2) వ సెక్షన్ ప్రకారం ముఖ్యమంత్రి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును నెలకొల్పాలని సిఫారసు చేస్తూ ఆంధ్ర అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించగానే 1956 జనవరి ఒకటివ తేదీ లోపల ఏదో ఒక తేదీని అందుకు నిర్ణయించడానికి ఈ సెక్షన్ ప్రెసిడెంట్‌కు అధికారమిస్తున్నది.

ఆంధ్ర హైకోర్టు ప్రధానస్థానాన్ని ఏర్పాటు చెయ్యడానికి ఆంధ్ర అసెంబ్లీ ఏదైనా పట్టణాన్ని సూచిస్తే దానినే ఆంధ్ర గవర్నర్ నిర్ణయించాలని కూడా ఆంధ్ర రాష్ట్రచట్టంలో పేర్కొనబడింది.

మొత్తం 11 సవరణలు ప్రతిపాదించబడ్డాయి. అసలు తీర్మానంలో సూచించినట్టు 1954 జూన్ 26 వ తేదీనుంచి కాకుండా 1954 జులై అయిదవ తేదీనుంచి ఆంధ్ర హైకోర్టును నెలకొల్పాలని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు ప్రతిపాదించిన సవరణకూడా వీటిలో వున్నది.

తక్కిన సవరణలను శ్రీ నాగిరెడ్డిగారు, శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు, శ్రీ కె. రంగారావుగారు (కమ్యూనిస్టులు), శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు. (పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ), శ్రీ ఎస్. వి. యల్. నరసింహరావుగారు (ప్ర. సో. పా.) ప్రతిపాదించారు. ఈ అయిదుగురు కూడా హైకోర్టు గుంటూరులో నెలకొల్పాలని సూచించారు.

హైకోర్టు ప్రధానస్థానాన్ని కర్నూలులోను, విజయవాడలోను నెలకొల్పాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మరి రెండు సవరణలనుకూడా ప్రతిపాదించారు.

తాము గుంటూరులో నెలకొల్పాలని కోరుతున్న హైకోర్టు "తాత్కాలిక"మని సూచించే నిమిత్తం శ్రీ వెంకటేశ్వర్లుగారు, శ్రీ కె. రంగారావుగారు ఒక సవరణ ప్రతిపాదించారు.

అసలు తీర్మానంలో సూచించబడింది కూడా "తాత్కాలికమే" కావాలని నిర్దేశించే నిమిత్తం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మరొక సవరణ ప్రతిపాదించారు.

అంతట అసలు తీర్మానంపైన, సవరణలపైన చర్చ ప్రారంభమయింది. శ్రీ ప్రకాశంగారు తీర్మానంపై మాట్లాడుతూ యిలా అన్నారు :—

"ఈ విషయంలో తదుపరి చర్య తీసుకొనే ముందు అసెంబ్లీ ఆమోదాన్ని పొందవలసివున్నది. కొత్త హైకోర్టు స్థాపనకు స్థలనిర్ణయం చెయ్యడం కూడా అవసరం. అట్టి స్థలమెంకదానిని నేను ప్రతిపాదించిన తీర్మానం సూచిస్తున్నది."

శ్రీ పి. వి. జి. రాజుగారు (ప్ర. సో. పా.) మాట్లాడుతూ, యిలా అన్నారు.

"హైకోర్టు ప్రధాన స్థానం విశాఖపట్నంలో నెలకొల్పబడాలని ఏల నిర్ణయించారో ముఖ్యమంత్రి వివరించలేదు. అందుకు బలమైన కారణాలేవో వుండి తీరాలి. వాటిని సభవారికి వివరించి చెప్పడం ప్రభుత్వ కర్తవ్యం.

"రాజధాని నెలకొల్పబడేచోటు ఒక ముఖ్యకేంద్రం కావాలని ప్రజలు ఆశిస్తారు. హైకోర్టు నెలకొల్పబడే స్థలానికికూడా ఆ ప్రాముఖ్యం వుంటుంది. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం హైకోర్టును, రాజధానిని యూనివర్సిటీని వేర్వేరుపట్టణాలలో నెలకొల్పాలి. ఇది నిర్లక్ష్యం చెయ్యబడింది. మద్రాసు వదిలేస్తూ హైకోర్టును కర్నూలులో నెలకొల్పడం సాధ్యం కాదని భావించబడింది.

తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రాజధాని, హైకోర్టు రెండు చోట్ల ఏర్పాటు చెయ్యడం తప్పనిసరి అయితే, శ్రీబాగ్ ఒడంబడికను గౌరవించాలని శ్రీ పి. వి. జి. రాజు అన్నారు. హైకోర్టును విశాఖ పట్టణంలో పెట్టాలన్న ప్రతిపాదనతో పాటు, అందువల్ల దూరాభారాల దృష్ట్యా రాయలసీమకు కలిగే అసౌకర్యాలను గురించి కూడ ఆలోచించాలని ఆయన అన్నారు. హైదరాబాదు మనకు వచ్చే అవకాశం వుంటే ఒకటి రెండేళ్లు మనం ఆగవచ్చునని, అంతవరకు హైకోర్టును మద్రాసులోనే వుంచవచ్చునని పేర్కొన్నారు.

ఇతర జిల్లాలలోకంటె మధ్య జిల్లాలలోనే లిటిగేషన్ ఎక్కువ అని, హైకోర్టును మధ్యప్రాంతంలో వుంచడం మేలని, ఈ విషయంలో ఒక సక్రమమైన నిర్ణయాన్ని చెయ్యడానికి రాజకీయ విభేదాలు అడ్డం రాకూడదన్నారు.

గుంటూరు జిల్లానుంచి ఏడాదికి 230 కేసులు వస్తాయని, విశాఖ జిల్లానుంచి 170 కేసులు మాత్రమే వస్తాయని శ్రీ రాజు పేర్కొన్నారు. విశాఖ పట్టణంలో హైకోర్టు పెడితే, రాయలసీమలో ఒక డివిజన్ బెంచి ఏర్పాటు చెయ్యవలసి వుంటుందని, హైకోర్టును గుంటూరులోనే పెడితే ఈ బాదరబందీ తప్పుతుందని ఆయన అన్నారు. హైకోర్టు మూలస్థానం గుంటూరులో వుండాలన్న సవరణను తాను బలపరచగలనన్నారు.

ఈ హైకోర్టు తీర్మానం రాయలసీమ, సర్కారుజిల్లాల ప్రజలలో ప్రాంతీయ భేదాలను రెచ్చగొడుతుందని, అంతేగాక సర్కారు జిల్లాల ప్రజలలోనే అంతఃకలహాలను పుట్టిస్తుందని శ్రీ టి. పోతరాజు (కమ్యూనిస్టు) అన్నారు. గుంటూరులో హైకోర్టు పెట్టాలని, రాజధానిని మార్చినప్పుడు హైకోర్టును సుళువుగా కర్నూలుకు మార్చవచ్చునని ఆయన అన్నారు.

హైకోర్టును విశాఖపట్నంలో పెట్టాలన్న ప్రతిపాదన ఏదో రాజకీయపుయెత్తు కలదని శ్రీ పోతిరాజు విమర్శించారు.

ఈ తీర్మానాన్ని త్రోసివెయ్యడం ద్వారా ఈ ఎత్తును బట్టబయలు చెయ్యాలని సభవారిని ఆయన కోరారు.

శ్రీ నీలాద్రిరావురెడ్డి (స్వతంత్ర) తీర్మానాన్ని బలపరుస్తూ, విశాఖపట్నం వెనుకబడ్డ ప్రాంతమని, దానిని అభివృద్ధి పరచవలసి వున్నదని, అందువల్ల హైకోర్టును అక్కడ పెట్టడం సబబేనని అన్నారు.

రాజధానిని రాయలసీమలో పెట్టాలన్నప్పుడు శ్రీబాగ్ ఒడంబడికను మన్నించినవారే నేడు తిరిగి దాని పూర్వస్థితం ఆశ్చర్యంగా వున్నదని ఆయన అన్నారు. విశాఖపట్నం ఒక మూల వున్నదన్న విషయం అక్కడ హైకోర్టు స్థాపనకు ఆటంకం కాబోదన్నారు.

శ్రీ కె. రంగారావు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, రాష్ట్రంలో అంతర్గత భేదాలు కలిగించవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ హైకోర్టు స్థాపన తాత్కాలికమని అన్నప్పటికీ, దానిని గుంటూరులోనే స్థాపించవలసి వుంది అన్నారు.

శ్రీ [illegible]గారు (కాంగ్రెస్)

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్రలో ఆడ పోలీసులు

కర్నూలు, ఫిబ్రవరి 26—ఆడ పోలీసులను, ఆడ సబిన్స్పెక్టరును నియమించే ప్రతిపాదనగాని, స్త్రీలకు ప్రత్యేకంగా సబ్-జెయిలును నెలకొల్పే ప్రతిపాదనగాని ప్రభుత్వానికిలేదని నేడు అసెంబ్లీలో శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారి ప్రశ్నకు జవాబిస్తూ, న్యాయశాఖా మంత్రి శ్రీ టి. విశ్వనాథంగారు చెప్పారు.

మద్రాసు ప్రభుత్వం 1950 లో నియమించిన జెయిళ్ళ సంస్కరణ కమిటీ సిఫారసులను ఆంధ్ర ప్రభుత్వం ఇప్పుడు పరిశీలిస్తున్నదని ఆయన తెలియజేశారు.

టర్కీ-పాకిస్తాన్ మిత్రత్వ సంధి

ఈజిప్టు విదేశాంగమంత్రి ప్రకటన

కయిరో, ఫిబ్రవరి 24—టర్కీ-పాకిస్తాన్ మిత్రత్వసంధి నిర్ణయంవల్ల ఏర్పడిన పరిస్థితులను ఈజిప్టు ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని ఈజిప్టు విదేశాంగమంత్రి మిస్టర్ మహమ్మద్ ఫాజీ నేడు విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

ఈ విషయమై ఈజిప్టు ఇతర దేశాలతో ఎట్టి రాయబారాలు జరపడం లేదనికూడా అన్నాడు.

ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న బ్రిటిష్ శాస్త్రవేత్త, నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ మాజీ డైరక్టర్ సర్ ఛార్లెస్ డార్విన్ గురువారం నాడు ఢిల్లీ నుంచి బొంబాయి వచ్చాడు.

సిరియన్ ప్రెసిడెంట్ కర్నల్ శిషాక్లీ రాజీనామా

సైన్యం తిరుగుబాటు చేయగా ఈజిప్ట్ రాజధానికి పలాయనం!

బీరూట్, ఫిబ్రవరి 26— సిరియా ప్రెసిడెంట్ శిషాక్లీ తన పదవికి రాజీనామా యిచ్చి దేశాన్ని వదిలి వెళ్ళిపోయినట్టు డమాస్కస్ రేడియో నేడు ప్రకటించింది.

కెప్టెన్ ముస్తాఫా అల్ హామదన్ నాయకత్వాన సైన్యం తిరుగుబాటుచేసి, అలెప్పో, హమా, హామ్స్, లటాకియా, డైర్స్ ప్రాంతాలను తమ అధీనంలోకి తెచ్చు

(మిగతా 6 వ పేజీలో)

కెనడా ప్రధాని సెంట్ లారెంట్

బొంబాయి ఆగమనం

బొంబాయి, ఫిబ్రవరి 26—కెనడా ప్రధాని లూయీ సెంట్ లారెంట్ నేటి మధ్యాహ్నం ఢిల్లీనుంచి బొంబాయి చేరాడు. ఆయన వెంట ఆయనకుమారుడు, కుమార్తె, సొంత పరివారం వున్నారు.

బొంబాయి గవర్నరు, బొంబాయి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మున్నగువారు ఆయనకు స్వాగతమిచ్చారు. పిమ్మట మిస్టర్ లారెంట్ రాజభవన్‌కు వెళ్ళి అక్కడ బస చేశాడు.

ప్రెసిడెంట్ ప్రసాద్ సపరివారంగా శుక్రవారం ఉదయం ఇంఫాల్ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళాడు.

'పాకిస్తాన్‌కు జరిగే ఆయుధ సహాయం దుర్వినియోగం కాదు'

ప్రధాని నెహ్రూకు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ హామీ

సహాయం అందజేయాలనే నిర్ణయం జరిగినట్టుగా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—

పాకిస్తాన్‌కు అమెరికా చేయనున్న సైనిక సహాయం ఇండియాకు వ్యతిరేకంగా ఉపయోగించబడదని హామీ ఇస్తూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రధాని నెహ్రూకు ఒక సందేశాన్ని పంపించాడు.

ఇండియా కోరితే, దానికికూడా తాము తప్పక సైనిక సహాయం చేయగలమని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈ లేఖలో సూచించాడు.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయడానికి తాను నిశ్చయించానని తెలుపుతూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆ లేఖలో ఇంకా ఇలా వ్రాశాడు: "ఇంత మాత్రాన ఇండియా పట్ల మాకు గల మిత్రభావం ఏ మాత్రం తగ్గదు."

ఇండియాలో అమెరికా రాయబారి మిస్టర్ జార్జి ఎల్లెన్ నిన్న ప్రధాని నెహ్రూకు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ లేఖను అందచేశాడు. పాకిస్తాన్‌తో సహా ఏ దేశానికైనా అమెరికా చేస్తున్న ఆయుధ సహాయం దుర్వినియోగ పరచడం జరిగినా, మరొక దేశంపై దురాక్రమణ జరపడానికి వినియోగించబడినా అమెరికా రాజ్యాంగం ప్రకారం నాకు లభించిన అధికారాన్ని పురస్కరించుకొని సమితి ద్వారాను, ఇతరత్రాను అట్టి దురాక్రమణను ప్రతిఘటించడానికి వెంటనే చర్య తీసుకోగలనని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆ లేఖలో స్పష్టం చేశాడు.

ఇండియాకు ఆర్థిక సహాయం

ఇండియాకు ఆర్థిక, సాంకేతిక సహాయం భారీగా కొనసాగించబడాలని తాను అమెరికన్ కాంగ్రెసుకు సిఫారసు చేస్తున్నానని, ఇండియా శక్తివంతం కావడానికి ఆర్థికాభ్యుదయం అవసరమనే అంశాన్ని తాము గుర్తించామని కూడా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ స్పష్టం చేశాడు.

ఇండియాలో అమెరికా రాయబారి మిస్టర్ ఎల్లెన్ ఈ సందర్భంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ లేఖతో పాటు పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం విషయమై ఆయన చేసిన ప్రకటన ప్రతినికూడా ప్రధాని నెహ్రూకు అందజేశాడు.

ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖలో కాని, వాషింగ్టన్‌లో చేసిన పత్రికా ప్రకటనలో గాని పాకిస్తాన్‌కు ఎంత సహాయం అందచేయబడేది ఆ వివరాలు ఏమీ లేవు.

పరస్పర రక్షణ సహాయ కార్యక్రమం ఒడంబడిక ప్రకారం జరుగగల రాయబారాలకు లోబడి సైనిక సహాయం చేయవలెనని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను [illegible] ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తన ప్రకటనలో పేర్కొన్నాడు.

లేఖ పూర్తి పాఠం

ప్రధాని నెహ్రూకు [illegible] ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ [illegible] లేఖ పూర్తి పాఠం ఇది:

"డియర్ మిస్టర్ ప్రైమ్ మినిస్టర్,

పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేయడానికి నేను చేసిన నిర్ణయం ప్రజ లందరికి తెలవడానికి ముందే మీకు తెలియపరచాలనే ఈ ఉద్దేశ్యంతో ఈ లేఖ వ్రాస్తున్నాను. అంతేకాదు, ఇందువల్ల ఇండియా పట్ల మాకు గల మైత్రీభావం ఏమీ చెడదని నేను స్వయంగా మీకు తెలియపరచదలచుకున్నాను. పైగా ఇంతవరకు మన ఉభయదేశాల మధ్య నెలకొన్న సుస్థిర స్నేహ బాంధవ్యాలు పెంపొందేటట్టు సర్వవిధాల కృషి చేయగలము కూడా.

మన ఉభయుల శాంతి స్థాపనాధ్యేయం ఒక్కటే అన్న సంగతిని మన ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి. అయితే, ఈ లక్ష్య సాధనకు అనువైన విధానాలను గురించి అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ, తమ ఇష్టం వచ్చిన విధానాలను అవలంబించడానికి సర్వ స్వతంత్ర రాజ్యాలకు అధికారం కలదు కదా.

మధ్యప్రాచ్యంలో దురాక్రమణ జరుగకుండా అరికట్టడం ఎలాగా అనే విషయమై చాలాకాలం ఆలోచించగా, టర్కీ-పాకిస్తాన్‌ల పరస్పర రక్షణను గురించి రాయబారాలు ప్రారంభించడం వల్ల, ఆ ఉభయ దేశాలకే కాక, మొత్తం స్వతంత్ర ప్రపంచానికే ఎంతో మేలు కలుగుతుందని నాకు తోచింది. పాకిస్తాన్ రక్షణ స్తోమతను పెంపుచేయడం వల్ల కూడా ఈ లక్ష్యం సిద్ధించగలదని భావించబడింది. ఇప్పుడు రాయబారాలు జరుగుతున్న టర్కీ-పాకిస్తాన్ సహాయం ఒడంబడిక కేవలం ఆత్మరక్షణకు ఉద్దేశించబడినదే నని నా విశ్వాసం.

ఇండియాకు సైనిక సహాయం

దేశం సుస్థిరం కావాలన్నా, శక్తిమంతం కావాలన్నా అందుకు ఆర్థికాభ్యున్నతి అవసరమనే సంగతిని మీరు మీ ప్రభుత్వం బాగా గుర్తించారు. ఈ సంగతి గమనించే మా ప్రభుత్వం ఇండియాకు ఆర్థిక సహాయం చేసింది. ఇక ముందుకూడా ఆర్థిక సాంకేతిక సహాయం ఇండియాకు విరివిగా చేయాలని నేను అమెరికన్ కాంగ్రెసుకు సిఫారసు చేస్తున్నాను.

స్వతంత్ర ప్రపంచ [illegible]

(మిగతా 6 వ పేజీలో)

పాకిస్తాన్‌లో అమెరికా సైనిక స్థావరాల ప్రసక్తి

మిలిటరీ సహాయ సంధిలో లేదని పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ వివరణ

కరాచీ, ఫిబ్రవరి 25—

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా తన పరస్పర రక్షణ సంధి శాసనానికి లోబడి పాకిస్తాన్‌కు మిలిటరీ సహాయం చేయడానికి అంగీకరించిందని నేడు రాత్రి పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ ప్రకటించాడు. పాకిస్తాన్ ఎంత సహాయం పొందేదీ ఆలీ స్పష్టపరచలేదు.

పాకిస్తాన్‌కు ఏ దేశంపైన దురాక్రమణ వాంఛలు లేవని మహమ్మద్ ఆలీ పునరుద్ఘాటించాడు.

"ఏ దేశంపైన దురాక్రమణ చర్యలు తలపెట్టకపోవడం మాత్రమే కాక, ఈ మిలిటరీ సహాయానికి ప్రతిఫలంగా పాకిస్తాన్ మరే సహాయమూ చేయనక్కరలేదు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా పాకిస్తాన్‌నుంచి మరే హామీలుగాని, సైనిక స్థావరాలుగాని ఎప్పుడూ ఏలాంటి సౌకర్యాలుగాని కోరలేదు" అని కూడా ఆయన అన్నాడు.

మహమ్మద్ ఆలీ ప్రకటనతో పాకిస్తాన్ పశ్చిమ దేశాలకూటంలో చేరడం పూర్తి అయినట్లేనని అనుభవజ్ఞులైన రాజనీతిజ్ఞులు అంటున్నారు. "పాకిస్తాన్ ఇప్పుడు పశ్చిమ రాజ్యకూటంలో వుంది. అందుకు సందేహంలేదు." అని ఒక అత్యున్నత పశ్చిమదేశ రాజనీతిజ్ఞుడన్నాడు.

మహమ్మద్ ఆలీ ప్రకటన పాఠం యిది:

"యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా పరస్పర రక్షణ సంధి శాసనానికి లోబడి ఆ ప్రభుత్వం పాకిస్తాన్‌కు మిలిటరీ సహాయం చేయడానికి అంగీకరించిందని ప్రకటించడానికి చాలా సంతోషపడుతున్నాను. టర్కీ, పాకిస్తాన్‌ల మధ్య సన్నిహితత్వం సాధించడానికి ఒడంబడిక జరిగిన ఈ సందర్భంలో, అమెరికా మిలిటరీ సహాయం వాగ్దానం పాకిస్తాన్ అంతటా హర్షం కలిగిస్తుందని విశ్వసిస్తున్నాను. ముస్లిం దేశాలను బలపరచడానికి ఇదొక ముందడుగు.

"పాకిస్తాన్ చరిత్రలో నేడొక ఉజ్వల అధ్యాయం ప్రారంభమైంది. ప్రపంచ వ్యవహారాలలో పాకిస్తాన్‌కు ఇప్పుడు విశిష్టమైన స్థానం ఏర్పడింది. ఈ సహాయం ద్వారా ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతలకు పునాది ఏర్పడగలదు.

"ఇదివరకు పాకిస్తాన్ తన రక్షణ [illegible]

"ఈవిధంగా పాకిస్తాన్ తన భద్రతకు అవసరమైన సైనికబలం కలిగించుకున్న తర్వాత ఇతోధికంగా ఆర్థిక సౌష్ఠవానికి, అభివృద్ధికి తన సాధనసంపత్తిని వినియోగించుకోగలుగుతుంది.

"యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుంచి మిలిటరీ సహాయాన్ని పొందడానికి నిర్ణయించడం ఏ దేశంపైన దురాక్రమణోద్దేశంతో కాదు. పాకిస్తాన్‌కు ఇంతవరకు, ఏలాంటి దురాక్రమణ వాంఛ లేదు. ఇప్పుడు కూడా లేదు. దీనికి ఈ మిలిటరీ సహాయం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా పరస్పర రక్షణసంధి శాసనం ప్రకారం జరగడమే నిదర్శనం. ఈశాసనం ప్రకారం మిలిటరీ సహాయం పొందనున్న దేశం ఏ దేశం మీద దురాక్రమణకు పూనుకోరాదనే హామీ ఇవ్వాలి. ఈ మేరకు మేము సంతోషంతో హామీ యిచ్చాము. దీనికి కట్టుబడే వుంటాముకూడా. కాగా, ఈ సహాయం పొందడంలో పాకిస్తాన్‌కు దురాక్రమణ వాంఛ లేదని, దీని ప్రధానోద్దేశం ఈ ప్రాంతంలోని శాంతిస్థాపన నిమిత్తం తన రక్షణసైన్యాన్ని అభివృద్ధిపరచుకోవడమేనని స్పష్టమౌతున్నది.

"మిలిటరీ సహాయానికి ప్రతిఫలంగా పాకిస్తాన్ ఈ హామీ ఇవ్వడం వినా మరే హామీనీ యివ్వలేదు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఇంతకు మించి మరే హామీలను గాని, సౌకర్యాలను గాని, సైనిక స్థావరాలనుగాని పాకిస్తాన్‌ను కోరలేదు. పాకిస్తాన్ ఇవ్వనులేదు.

"అంతర్జాతీయశాంతి, సంక్షేమాభివృద్ధి అనే విధానాన్ని పాకిస్తాన్ అంటిపెట్టుకొని వుంది. ఈ విధానాన్ని అనుసరించే పాకిస్తాన్ ముస్లిం దేశాలలో స్థిరత్వాభ్యుదయాలను ఎల్లప్పుడు కోరుకుంటున్నది. [illegible]

అనుకోకుండా ఇండియా, పాక్ ప్రధానుల సమావేశం

30 నిమిషాలసేపు సంభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—

అనుకోకుండా ఇండియా ప్రధాని నెహ్రూ, పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ ఆలీ నేడు కలుసుకొని, 30 నిమిషాల సేపు మాట్లాడుకున్నారు.

పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ కరాచీనుంచి విమానంలో ఢాకా వెళుతున్నాడు.

కెనడా ప్రధాని సెంట్ లారెంట్‌కు వీడ్కోలు ఇవ్వడానికి నేటి ఉదయం పాలం విమానాశ్రయానికి వచ్చిన ప్రధాని నెహ్రూ కాస్సేపు వుండి మహమ్మద్ ఆలీతో ముచ్చటించి, ఆయనను కూడా సాగనంపి వెళ్లాడు.

పాకిస్తాన్ ప్రధాని 45 నిమిషాలసేపు పాలం విమానాశ్రయంలో ఆగి వుంటాడని ముందుగా పండిట్ నెహ్రూకు తెలియదు. ఆకస్మికంగానే వారి సమావేశం జరిగింది.

పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేయడానికి అమెరికా నిర్ణయించినట్లుగా ప్రకటన జరిగిన పిమ్మట 12 గంటలలోపుగానే ఈ సమావేశం అనుకోకుండానే జరిగినప్పటికీ, ఆ సమస్య తప్పక చర్చకు వచ్చి వుంటుందని రాజకీయాభిజ్ఞులు అంటున్నారు.

అయితే, హఠాత్తుగా జరిగిన ఈ సమావేశానికి అంతప్రాముఖ్యమివ్వవలసిన అవసరంలేదని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా రాజకీయ విలేకరి వ్రాస్తున్నాడు.

ఈ సమావేశం ముందుగా ఏర్పాటు చేయబడింది కాకపోవడమే దీనికి కారణమని ఆయన వ్రాస్తున్నాడు.

పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ వెంట ఆయన సతి, మరి కొద్దిమంది వున్నారు.

కెనడా ప్రధాని లారెంట్ ఉదయం 8.50 నిమిషాలకు విమానంలో బయలుదేరి బొంబాయి వెళ్లాడు. ఆయనకు వీడ్కోలు ఇవ్వడానికి పాలం విమానాశ్రయానికి వచ్చిన పండిట్ నెహ్రూ, మరి కాస్సేపటిలో అక్కడికి మహమ్మద్ ఆలీ వస్తున్నాడని విని, లారెంట్ ఎక్కిన విమానం వెళ్ళిపోయినా విమానాశ్రయంలోనే వుండిపోయాడు. సరిగా 9.15 గంటలకు పాక్ ప్రధాని ప్రయాణం చేస్తున్న విమానం దిగింది. వెంటనే ఆయనకు స్వాగతమివ్వడానికి పండిట్ నెహ్రూ వెళ్లాడు. పండిట్ నెహ్రూను అక్కడ చూడగానే పాకిస్తాన్ ప్రధాని విస్తుపోయినాడు.

పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ ఇలా అన్నాడు:

"విమానాశ్రయంలో పండిట్ నెహ్రూను చూడటం నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. పాలం విమానాశ్రయంలో దిగుతానని ఆయనకు తెలియదనుకుంటాను."

విమానం దిగిన వెంటనే మహమ్మద్ ఆలీ, పండిట్ నెహ్రూ [illegible]

[illegible]

చేస్తున్న విమానం పాలం విమానాశ్రయంలో దిగనున్నదని కొద్ది గంటలకు పూర్వం వరకు విమానాశ్రయాధికారులకే తెలియదు.

కెనడా ప్రధానికి వీడ్కోలు ఇవ్వడానికి విమానాశ్రయానికి వెళ్ళిన పత్రికా విలేకరులు వెంటనే తిరిగి వెళ్ళిపోవలసిందే కాని, పండిట్ నెహ్రూ విమానాశ్రయంలో ఆగి వున్నందున వారు కూడా వుండిపోయారు.

ఇండియా ప్రధానితో ఇష్టాగోష్ఠి తర్వాత పత్రికా విలేకరులతో పాకిస్తాన్ ప్రధాని ముచ్చటిస్తూ ఇలా అన్నాడు:—

"ఇండియాపై దురాక్రమణోద్దేశ్యం మాకు కొంచెమాత్రం లేదు. ఇండియాతో శాంతియుతంగా, సామరస్యంగా వుండాలన్నదే మా కోరిక.

"నేను కావాలనుకుంటే పాలం విమానాశ్రయానికి రాకుండానే వెళ్ళిపోయేవాడిని. అది చాలా తేలికైన సంగతి మీకు కూడా తెలుసు. అయితే పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం చెయ్యనున్నదని అధికార ప్రకటన వెలువడిన వెంటనే నేను ఇక్కడికి వచ్చానంటే మా ఉద్దేశ్యమేమిటో తేలికగా గ్రహించుకోవచ్చు."

పాకిస్తాన్ అమెరికా సైనిక సహాయాన్ని పొందడం కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఆటంకం కలిగించవచ్చునని [illegible] మహమ్మద్ ఆలీ ఇలా అన్నాడు:—

"సైనిక సహాయం జరిగినా, జరగకపోయినా, కాశ్మీర్ సమస్య అతి తేలికైనది అయినా, అతిక్లిష్టమైనదే అయినా అది శాంతియుతంగానే పరిష్కారం కాగలదని నా విశ్వాసం. పరస్పర విశ్వాసం తొలగిపోకుండా దానిని పరిష్కరించుకోవడమే మా లక్ష్యం."

[illegible]

గ్రంథాలయములకు మాత్రం సగము ఖరీదు
నవ్యరాజ్య తంత్ర గ్రంథములు
వివరములకు కార్డు వ్రాయండి
కాంతి రాజ్యము, 9/225 విజయవాడ

సినిమా రంగం
(సినీమా మాస పత్రిక)
బాలభారతి
(పిల్లల మాస పత్రిక)
రామనాథ్ పబ్లికేషన్స్‌వారు ఈ రెండు పత్రికలు వెలువరించబోతున్నారని ఆంధ్ర ప్రజానీకానికి తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నారు.
ఈ రెండు పత్రికల తొలి సంచికలు (4-4-54) తెలుగు సంవత్సరాది నాటికే వెలువడుతవి.
ప్రతిచోటా ఏజంట్లు కావాలి.
వివరాలకు:
రామనాథ్ పబ్లికేషన్స్, మద్రాసు - 14.

బనియనులు
మేము గొప్ప రకం సాదా బనియనులు అన్ని స్టయిల్సులో తయారుచేస్తాము. సరసమైన ధరలకు దొరకును. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయండి.
SOUTHERN KNITTING Co.
Tirupur (S. I)

అమ్మకము
బ్యాటరీ రేడియోలు, ఆంప్లిఫయర్లు, స్పీకర్లు, వాల్వులు టోకు ధరలకు దొరకును. ఫ్రీ క్యాటలాగుకు వ్రాయండి.
యునైటెడ్ రేడియో కంపెనీ, శాండ్‌హర్స్ట్ బ్రిడ్జి, బొంబాయి-4.

ప్రకటన
"24-1-54 తేదీని రాజమహేంద్రవరంనుంచి విశాఖపట్టణంపోయే జనతా రైలుబండిలో మా తాలూకు మందుల అట్టపెట్టెలు రెండు, మందులతో సహా చేతి సంచి ఒకటి పొరపాటున యితర సామానులతో దింపబడినవి. మీకు నిరుపయోగము, మాకు సదుపయోగము. కాబట్టి దయయుంచి ఈ క్రింది చిరునామాకు తెలియపరచినయెడల బహూకరించి తీసికొనబడును. మండా సుబ్బారావు, ధన్వంతరీ వైద్యనిలయం, లక్ష్మీపోలవరం (వయా) తెలుపు, ఈస్టు గోదావరి జిల్లా."

జ్ఞాపకమున్నదా?
నం. 3 ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్ వర్డుకు మీ ఎంట్రీలు పంపారా? కడపటి ముగింపు తేది మార్చి 4 వ తేదీ.

సంగ్రహ ప్రకటనలు
కనబడుటలేదు
రెడ్డి రామమూర్తి అను నా కుమారుడు 13 సం॥ 2 ఫారం 17-8-53 నుండి కనబడుటలేదు. చామన ఛాయ (క్రాపింగు, 3½ అ. ఎత్తు ఆమాకే యిచ్చిన వారికి రూ 50/-లు బహుమానము. స్వయముగా తీసుకొని వచ్చిన వారికి ఖర్చులు కూడ యివ్వబడును. రెడ్డి ఆదినారాయణమూర్తి, కేరాఫ్ శ్రీరామకృష్ణా రైసు మిల్లు, మార్కెట్టు వీధి, కాకినాడ.

పాకిస్తాన్‌లో ఇరాన్ సాదీ అరేబియా రాజుల పర్యటన

కరాచీ, ఫిబ్రవరి 25—సాదీ అరేబియా రాజు ఏప్రిల్ 14 వ తేదీన పాకిస్తాన్‌లో పర్యటించడానికి రానున్నాడని నేడు అధికారవర్గాల ద్వారా తెలిసింది.

పర్షియారాజు పాకిస్తాన్ పర్యటనకు మార్చి 12 వ తేదీకే వస్తున్నాడు.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1954 ఫిబ్రవరి 27, శనివారం

ఇండియా: అమెరికా

పాకిస్తాన్‌కు జరగనున్న ఆయుధ సహాయం దుర్యోగం కాకుండా చూడగలమని భారత ప్రధానికి అమెరికా ప్రెసిడెంట్ హామీ యిచ్చాడు. ఇండియా కోరాలే కాని, దానికి కూడా ఇట్టి ఆయుధ సహాయం చేయడానికి తాము సంసిద్ధమేనని ఆయన వ్రాశాడు కూడా.

అమెరికా పాకిస్తాన్‌కు చేయనున్న సహాయాన్ని ఇండియా ఎందుకు నిరసిస్తున్నదో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సరిగా అర్థం చేసుకోలేదనే ఆయన పండిట్ నెహ్రూ పేర వ్రాసిన ఈ లేఖను బట్టి అనుకోవలసివస్తున్నది.

ఆయుధ సంపత్తి విలువ ఇండియాకు తెలియకపోదు గాని, కేవలం అదే ఒక దేశాన్ని—లేదా, జాతిని—అజేయమైందిగా చేయగలదన్న భ్రమమాత్రం దానికి లేదు. నిరాయుధంగా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ధిక్కరించి, స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న దేశానికి ఆయుధబలం పరిమితులు తెలియకపోవు.

కేవలం ఆయుధబలమే ముఖ్యమైతే, కొల్లలుగా ఆ బలంవున్న అమెరికన్ సేనలు కొరియాలో విజయాన్ని ఎందుకు సాధించలేదు? ఆయుధబలమే సర్వస్వమైతే, ఇండో-చైనాలో ఫ్రెంచి సేనలు ఎందువల్ల ఉక్కిరిబిక్కిరై పోతున్నాయి?

అమెరికా చర్యను ఇండియా నిరసించడం పాకిస్తాన్‌కు ఆయుధ సంపత్తి లభించనున్నదని కానేకాదు. తనకే అట్టి సహాయం ఎందుకు జరగడం లేదని అసలే కాదు. పోయిన మూడు, నాలుగు సంవత్సరాలలో ఏక్షణాన కోరితే ఆ క్షణాన అమెరికానుంచి కాని, సోవియెట్ రష్యానుంచి కాని ఆయుధ సహాయాన్ని అది విరివిగా పొందగలిగివుండేది. ఆ సహాయాన్ని కోరకపోవడం, అట్టి సహాయం పొందడం తనకు గాని, ఆసియాకు గాని క్షేమకరం కాదన్న దృఢ విశ్వాసంతోనే.

అసియా ఖండం తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయింది పాశ్చాత్య రాజ్యాల వాణిజ్య స్పర్థలకు రంగస్థలమైనందునే. వర్తక వాణిజ్యాల పేరుచెప్పి, ఒక చేతితో త్రాసును, మరొక చేత కత్తిని పట్టుకుని పాశ్చాత్యులు ఆసియాలో అడుగు పెట్టారు. నెమ్మది నెమ్మదిగా మొత్తం ఖండాన్నే తమకు పాదాక్రాంతం చేసుకొన్నారు. రెండు, మూడు శతాబ్దాల పారతంత్ర్యం తర్వాత ఇప్పుడిప్పుడే ఆసియాలో అత్యధిక భాగం తిరిగి స్వాతంత్ర్యాన్ని పొందింది. ఇదివరకు వర్తక వాణిజ్యాల పేరుతో వచ్చినట్టు, ఇప్పుడు ప్రపంచ రాజకీయాల పేరుతో "ఫరంగీలను" తిరిగి ఫిరంగీలతో ఆసియాలో అడుగు పెట్టనిస్తే, చరిత్ర చర్విత చర్వణం కాగల ప్రమాదం లేదా?

మరొక విషయం: పాశ్చాత్య సభ్యత వైజ్ఞానిక శాస్త్రాలను పెంపొందించిన మాట నిజం. ప్రకృతి శక్తులపై అధికారం సంపాదించిన మాట నిజం. ఒక ఖండంనుంచి మరొక ఖండానికి ఇప్పుడు ఒక్క రోజులలో ప్రయాణం చేయవచ్చు; కాలు కదపకుండానే ఖండాంతర రాజ్యాలవారిని చూడనూ వచ్చు; వారితో మాట్లాడనూ వచ్చు; చివరకి పరమాణువు కూడా ఈనాడు మానవునికి చరణదాసి, సందేహం లేదు.—పాశ్చాత్య సభ్యత అశేష శక్తిని మానవాళికి సమకూర్చింది. అయినా, నేటి ప్రపంచంలో కానవస్తున్నంత భయం, విద్వేషం, అశాంతి, సంక్షోభం చరిత్రలోని ఏ పూర్వ ఘట్టంలోను కానరావు. హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు పొందిన వరాలవలె పరిణమించాయి పాశ్చాత్య సభ్యత ప్రకృతి శక్తులపై సాధించిన విజయాలు. ఒక తత్వవేత్త పేర్కొన్నట్లు, మానవుడు నేడు చేపవలె ఈదగలుగుతున్నాడు; ఖగంవలె ఎగరగలుగుతున్నాడు; కాని, మానవునివలె బ్రతకలేకపోతున్నాడు; దీని ఫలితం,—మరొక ప్రపంచ యుద్ధమే సంఘటిస్తే, మానవాళి నామరూపాలైనా మిగలగలవా అనే సందేహం!

ఇట్టి విషమ సమయంలో ఆసియా ఖండం పాశ్చాత్య రాజ్యాలు కల్పించిన సుడిగుండంలో తానుకూడా చిక్కుకొనడం తప్ప మరి చేయగల కృషి లేదా? తెక్కు సంక్షోభాలలో చిక్కికూడా అమరంగా నిలిచిన ప్రాచ్య సంస్కృతి యివ్వగల సందేశమేలేదా? రెండు సాయుధ శిబిరాలుగా ప్రపంచం విభాజితమైపోగా, ఆసియా దేశాలు కూడా ఏదో ఒక శిబిరంలో చేరవలసిందేనా? కనీసం తాము విడిగా నిలబడి—తమ సాయుధ బలం నామమాత్రమైనా—మరొక ప్రపంచయుద్ధాన్ని నివారించడానికి ప్రయత్నించడం వాటి కనీస ధర్మం కాదా?

"ఇంత మహాశక్తిమంతులైన మమ్ము—దుర్నిరీక్ష్యంగా నున్న మమ్ము—నిన్న, మొన్నటివరకు పరదాస్యంలో నున్న ఆసియా దేశాలు సర్వ వినాశనంనుంచి కాపాడడానికి ప్రయత్నిస్తాయట! కడుపు కూటికైనా గతిలేని ఈ బడుగు దేశాలకు ఇంత స్వాతిశయమా!" అని అమెరికా నవ్వవచ్చు; ఆ నవ్వులో సోవియెట్ రష్యా చేరవచ్చు. అయినా, ఆసియా నేటి ప్రపంచపరిస్థితులలో వహించగల ప్రధాన పాత్రవున్నది. కనీసం ఈ నమ్మకంతోనే నేటి రెండు యుద్ధ శిబిరాల మధ్య ఒక మండలాన్ని—"శాంతి మండలాన్ని"—సృష్టించడానికి ఇండియా చిత్తశుద్ధి పూర్వకంగా ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నాన్ని హర్షించినా, హర్షించక పోయినా, కనీసం దీన్ని అర్థంచేసుకొనడానికి ప్రయత్నిస్తే, తనపై ఎక్కడ ప్రయోగించబడగలదో అన్న భయంతోనే పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని ఇండియా నిరసిస్తున్నదనే అభిప్రాయంలో అమెరికా పడేదికాదు; "కోరితే మీకు కూడా మా ఆయుధాలిస్తాము" అనేదికూడా కాదు.

"అమెరికా చేయనున్న సహాయంతో పాకిస్తాన్ చరిత్రలో మహత్తర ఘట్టం ప్రారంభం కానున్నది"—పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ

నజీబ్ నిష్క్రమణ

తలవని తలంపుగా నజీబ్ పదవీచ్యుతినందినా, ఫరూక్ తిరిగి పట్టాభిషిక్తుడు కాబోవడం లేదు. భోగలాలసుడైన—ప్రజాకంటకుడైన—ఆ ఈజిప్టు రాజును ఉద్వాసన చెప్పించినవారిలో ఒక ప్రముఖుడే నజీబ్ స్థానంలో అధికారానికి వచ్చాడు.

1952 జూన్‌లో ఫరూక్ రాజరికంపై జరిగిన సైనిక విప్లవం నజీబ్ నాయకత్వాన జరిగినా, వెనక నిలిచి నిజంగా దాన్ని నడిపించినవాడు జమాల్ నజీర్. వయస్సుకు తాను చిన్నవాడు కావడం (అప్పటికి తన వయస్సు 34 సంవత్సరాలు మాత్రమే), పాలస్తీనాపై యుద్ధంలో కొంత ప్రఖ్యాతి నార్జించుకున్న నజీబ్ వలె తాను ప్రజల దృష్టిలో అంతగా లేకపోవడం, రాజకీయ వ్యవహారాల నిర్వహణలో తన ప్రజ్ఞా ప్రాభవాలపై పూర్తిగా విశ్వాసం లేకపోవడం—ఇట్టివే అప్పటిలో నజీర్ తనకు ద్వితీయ స్థానంతో సంతృప్తి చెందడానికి కారణాలై వుండవచ్చు. ఏమైనా, గడచిన 21 మాసాలలో ప్రజల దృష్టిలోను, ప్రపంచ దృష్టిలోను మెరిసినవాడు నజీబ్ కాగా, ప్రజల కనుమరగి రాజ్యచక్రాన్ని త్రిప్పుతున్నవాడు నజీర్.

ఇంతవరకు పొడుదుడుకులు లేకుండా కొనసాగిన ఈ ఏర్పాటుకు ఇప్పుడెందుకు విఘాతం సంఘటించిందో తెలియదు. కొన్ని విశేషాధికారాలను జనరల్ నజీబ్ కోరడమే ఆయన పదచ్యుతికి కారణంగా చెప్పబడుతున్నది. పేరుకు మాత్రమే ప్రధానిగా, ప్రెసిడెంట్‌గా వుండడం ఆయనకు రాను రాను వెగటుగా తోచిందేమో తెలియదు.

నజీబ్ పతన కారణాలు ఏమైనా, వాస్తవానికి పోయిన 21 నెలలలో ఈజిప్టు పరిపాలకుడు నజీరే కాబట్టి, ఈజిప్షియన్ ప్రభుత్వం జాతీయ, అంతర్జాతీయ విధానాలలో పెద్దమార్పులేవీ రాకపోవచ్చు. నజీబ్ కొంత మెత్తనివాడు కాగా, నజీర్ కరుకైనవాడని ప్రతీతి. ఇందువల్ల ఇప్పటి విధానాలలో మరికొంత తీవ్రత ద్యోతకమైతే కావచ్చు కూడా.

చెన్నపురిలో బస్సులు

సంఖ్య పెంచడానికి కొత్తవి దొరకడంలేదట

మద్రాసు, ఫిబ్రవరి 25—చెన్నపురిలో తిరిగే బస్సుల సంఖ్యను పెంచాలంటే బస్సులు దొరకడం లేదని నేడు మద్రాసు కౌన్సిల్‌లో ట్రాన్స్‌పోర్ట్ శాఖామంత్రి డాక్టర్ యు. కృష్ణారావు ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చలో మిస్టర్ రజాఖాన్ ప్రసంగిస్తూ చెన్నపురిలో బస్సులు రద్దీగా వున్నవని, ప్రయాణీకులు పెరిగినా, బస్సుల సంఖ్యను ప్రభుత్వం పెంచలేదని విమర్శించగా ట్రాన్స్‌పోర్ట్ శాఖామంత్రి జోక్యం కలిగించుకొని పై సంగతి వెల్లడించారు.

మిస్టర్ రజాఖాన్ గనుక మరికొన్ని బస్సులను ఇప్పించగలిగితే వాటిని కూడా నడిపించగలమని మంత్రి అన్నారు. విరుదు అదనంగా 45 బస్సులను ఈ ఏడు 50 బస్సులను ప్రభుత్వం నడుపుతున్నదని ఆయన అన్నాడు.

ఇండో-చైనాకు బ్రిటన్, అమెరికాల సైన్యాల పయనం?

("ఆంధ్రప్రభ" లండన్ కార్యాలయం నుంచి) లండన్, ఫిబ్రవరి 25—ఇండో-చైనాలో ఫ్రెంచివారికి మరింత గడ్డు పరిస్థితి ఏర్పడగల పక్షంలో వారి సహాయానికై అక్కడకు అదనంగా సాయుధ బలాలను తరలించడానికి వాషింగ్టన్‌లోను, లండన్‌లోను ఏర్పాటులు చేయబడుతున్నట్టు నేడిక్కడ తెలుస్తున్నది.

వచ్చే ఏప్రిల్‌లో జెనీవాలో జరగనున్న సమావేశంలో ఇండో-చైనా సమస్య పరిష్కారానికి ప్రతిబంధకంగా పరిణమించగల ఎట్టి చర్యలు తీసుకొనబడరాదని బ్రిటన్ అమెరికాకు విజ్ఞప్తి చేసింది. అయితే, ఏప్రిల్‌లో జెనీవా సమావేశం జరిగేదాక ఇండో-చైనాలో ఫ్రెంచి సేనలు వియత్‌మిన్‌లను నిలువరించి తమ స్థావరాలను నిలుపుకొనలేక పోవచ్చునని అమెరికా మిక్కిలి ఆందోళన చెందుతున్నది.

కాగా, ఇండో-చైనాలో ఫ్రెంచివారి సహాయార్థం తన సాయుధ బలాలను తరలించడం విషయమై బ్రిటన్. అప్పటి పరిస్థితిపై ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమీషనర్-జనరల్ మిస్టర్ మాల్కాం మెక్డోనాల్డ్ సమర్పించగల నివేదికను పరిశీలించిన పిమ్మట ఒక నిర్ణయానికి

(మిగతా 1 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

రాగలదని తెలుస్తున్నది. మిస్టర్ మెక్డోనాల్డ్ ప్రస్తుతం సైగాన్‌లో వున్నాడు.

ఇండో-చైనాలో ప్రస్తుత పరిస్థితిని గురించి అనేక రకములైన, పరస్పర విరుద్ధములైన వార్తలు లండన్, పారిస్ నగరాలకు చేరుతున్నవి. ఏ టి లో ఒక ఫ్రెంచివార్త జెనీవా సమావేశం జరిగేవరకు ఇండో-చైనాలో యుద్ధాన్ని నిల్పి వేయవలసిందిగా వియత్‌మిన్ నాయకుడు డాక్టర్ హోచిమిన్ ఉత్తరువు చేయబడినట్లు తెల్పుతున్నది.

కర్నూలు-కడప కాలవ అభివృద్ధికి అంచనాలు

ఢిల్లీకి పంపబడినట్లు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 26—

కర్నూలు-కడప కాలవ కింద ఎక్కువ ఆయకట్టును సాగులోకి తీసికొనివచ్చే నిమిత్తం ఆ కాలవను సర్వత్ర నీటి పారుదల సౌకర్యాలకు అనుకూలంగా మరమ్మత్తులు చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం అంచనాలువేసి కేంద్ర ప్రభుత్వం పరిశీలన కుపంపిందని ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ కొల్లా వెంకయ్యగారు అడిగిన ప్రశ్నకు బదులు చెప్పారు.

తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కు సంబంధించిన అంచనాలుకూడా యివరకే ఇండియా ప్రభుత్వానికి పంపబడ్డవని శ్రీ సంజీవరెడ్డిగారు పేర్కొన్నారు.

3000 క్యూసెక్కుల నీరు ప్రవహించేటట్టు కర్నూలు-కడప కాలవనిర్మాణానికి మూడుకోట్ల 90 లక్షల రూపాయలు వ్యయం కాగలదని మొదట అంచనా వెయ్యబడిందని, కాని, ఈ 3,000 క్యూసెక్కుల నీరుకూడా పూర్తిగా వినియోగించబడలేదని, ఆయన అన్నారు.

నందికొండ ప్రాజెక్టు కుడికాల్వకు సంబంధించిన పథకాలు, అంచనాలుకూడా పంచవర్ష ప్రణాళికలో చేర్చే నిమిత్తం ఇండియా ప్రభుత్వానికి పంపబడ్డవని, ఈ విషయమై ప్రస్తుతం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

సప్లిమెంటరీ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన యిలా అన్నారు:

"తుంగభద్ర ప్రాజెక్టు తాలూకు హైలెవెల్ ఛానెల్ 160 మైళ్ళ పొడుగున వుంటుంది. దీనికి దాదాపు 12 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చుఅవుతుంది. ఈ నీటిని గండికోటకుకూడా సరఫరా చెయ్యాలంటే 15 కోట్ల రూపాయలు అవుతుంది."

శ్రీ వాగిరెడ్డిగారు:—కర్నూలు-కడప కాల్వను ఏల పొడిగించలేదు?

శ్రీ సంజీవరెడ్డిగారు:—స్థానిక ప్రాంతాల అవసరాలను తీర్చడానికి 3,000 క్యూసెక్కుల నీరుచాలు. అదికూడా పూర్తిగా వినియోగించబడడం లేదు. ఈ కాల్వకింద లక్ష ఎకరాలు సాగులో వున్నది. దీనిలో మిగిలే నీరు కృష్ణ ప్రాంతాలకు పంపబడుతున్నది.

రాయలసీమలో ఆనర్సు కాలేజీ స్థాపనకు యోచన

ఆంధ్ర అసెంబ్లీలో విద్యామంత్రి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 23—రాయలసీమలో సాధ్యమైనంత త్వరలో ఆనర్సు కళాశాలను ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, అయితే, ఈ కళాశాల ఎక్కడ నెలకొల్పబడేదీ తర్వాత నిర్ణయించబడుతుందని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ యం. ఆర్. అప్పారావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆంధ్రయూనివర్శిటీకి రాయలసీమ కళాశాలలను అనుబంధం చేయాలనే విషయం, తిరుపతిలో నెలకొల్పదలచిన యూనివర్శిటీ అఫిలియేటింగ్ యూనివర్శిటీయా లేక రెసిడెన్షియల్ యూనివర్శిటీయా అనే విషయం తేలిన తర్వాతనే నిశ్చయించబడుతుందని మంత్రి చెప్పారు.

తిరుపతిలో నెలకొల్పదలచిన యూనివర్శిటీని వచ్చే అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కాకముందే ఏర్పాటు చేయడమే ప్రభుత్వం అభిమతమని ఆయన అన్నారు.

వయోజన విద్యాకేంద్రాలు

వయోజన విద్యాకేంద్రాలకు రేడియోలను ఏర్పాటు చేసుకొనే నిమిత్తం కావలసినదానిలో సగం మొత్తాన్ని సహాయంగా మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించబోదని, ఈ సందర్భంలో విద్యాశాఖ డైరక్టరు చేసిన సూచనను ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించినదని, కాని, రేడియోలకు అయ్యే ఖర్చులో సగభాగాన్ని కూడా వయోజన విద్యాకేంద్రాల మేనేజిమెంటు వారు భరించడం కష్టమని కనుగొన్న తర్వాత ఆ సూచన వదలి వేయబడిందని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ జి. ఎల్లమందారెడ్డిగారు అడిగిన ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

తహసీల్‌దార్ల నియామకం

ఆంధ్రరాష్ట్రంలోని 189 మంది తహసీల్‌దార్లలోను ఒక్క హరిజన తహసీల్‌దార్ కూడా లేడని, హరిజనులలో సమర్థులైన వారు లభించక పోవడమే దానికి కారణమని రెవిన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ ఎన్. వేమయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ఫారెస్టు రేంజర్ల నియామకం

ఆంధ్రరాష్ట్రంలోని 89 మంది ఫారెస్టు రేంజర్లలో ఒక్క హరిజన ఫారెస్టు రేంజరు మాత్రమే ఉన్నాడని, సమర్థులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపుకొన్నచో హరిజనులనే ఈ పదవులలో నియమించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

చేనేతవారికి గంజి కేంద్రాలు

ఆంధ్రరాష్ట్రంలో చేనేత వారికి 46 గంజి కేంద్రాలు ప్రారంభించబడినవని, వీటిలో అనంతపురం జిల్లాలో 7 గంజి కేంద్రాలు ఏర్పాటు చేయబడినవని రెవిన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

రాష్ట్రంలో అన్ని గ్రామాలలోనూ పంచాయతీలను ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించిందని స్థానిక పరిపాలన మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో చెప్పారు.

ఈ నిర్ణయం సాధ్యమైనంత త్వరలో అమలుపరచబడుతుందని, ఇందులో ఆలస్యం జరగడానికి ఒకే కారణం వుందని, ఈ పంచాయతీలలో ఇంజనీర్లుగానూ, హెల్త్ ఆఫీసర్లుగానూ నియమించడానికి సమర్థులైన అభ్యర్థులు దొరకక పోవడమేనని మంత్రి అన్నారు.

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలలో గల గ్రామాలలో కూడా పంచాయతీలను ఏర్పాటు చేయవలసిన విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మరొక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రష్యన్ వాఙ్మయం

అమెరికన్ సాహిత్యానికి, రష్యన్, చైనీస్ వాఙ్మయాలకు మధ్య ఆంధ్ర ప్రభుత్వం ఎట్టి విచక్షణ చూపలేదని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు నేడు అసెంబ్లీలో శ్రీ సి. వి. కె. రావు (కమ్యూనిస్టు) గారు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

రాష్ట్రంలోని వయోజన విద్యాకేంద్రాలకు "అమెరికన్ రిపోర్టర్" మాత్రమే సప్లయి చేయబడుతున్నదా అని శ్రీ రావుగారు అడుగగా మంత్రి పై విధంగా జవాబిచ్చారు.

శ్రీ వి. వి. శ్రీనివాస అయ్యంగార్ మరణం

మద్రాస్, ఫిబ్రవరి 26—హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ వి. వి. శ్రీనివాస అయ్యంగార్ నిన్నరాత్రి పార్కుటౌన్‌లోని ఆయన గృహంలో స్వర్గస్థులయ్యారు ఈయన వయస్సు 83 సంవత్సరాలు.

గత వారం రోజులనుంచి ఈయన అస్వస్థతతో ఉంటూవచ్చారు. నిన్నరాత్రి 10-30 గంటలకు అకస్మాత్తుగా గుండెపోటు తగిలింది. తర్వాత కొన్ని నిమిషాలలో మరణించారు.

ఈయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఈయన మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ గారు పంపిన సందేశంలో ఇలా ఉంది: "మద్రాసు న్యాయవాదులలో వయోవృద్ధుడైన శ్రీ శ్రీనివాస అయ్యంగార్ గారి మరణ వార్తవిని చాలా విచారపడ్డాను. వ్యక్తిగతంగా ఇది నాకు నష్టం కల్గించింది. దక్షిణ భారతదేశానికి తీరని లోటు ఏర్పడింది." మద్రాసు అడ్వకేట్-జనరల్ శ్రీ వి. కె. తిరువెంకటాచారిగారు సంతాపం తెలిపారు.

బొంబాయి, ఫిబ్రవరి 25—ఈజిప్షియన్ నౌకాదళానికి చెందిన "టారిఖ్" ("ఫరూక్") ఫ్రిగేట్, నౌకల దళం ఒకటి నేడు అలెగ్జాండ్రియానుంచి కరాచీ మీదుగా ఇక్కడికి చేరింది. ఇది బొంబాయిలో ఐదు రోజులుంటుంది.

విడిగా హైకోర్టు

(1 వ పేజీ తరువాయి)

ప్రసంగిస్తూ, శ్రీబాగ్ ఒడంబడికను లోగడ పాటించని ప్రతిపక్ష సభ్యులు నేడు తమకు అనుకూలంగా శ్రీబాగ్ ఒడంబడికను ఏకరువు పెట్టడం ఆశ్చర్యకరమన్నారు. న్యాయమూర్తులందరూ విశాఖపట్నాన్నే సమర్థిస్తున్నారని తమకు తెలుసునన్నారు. విశాఖపట్టణంలో హైకోర్టు నెలకొల్పాలనే ప్రతిపాదనలో ఏదో ఎత్తువుందనే విమర్శలను ఆయన ఖండించారు. ఇంతేగాక ఈ ఏర్పాటు కూడ ప్రభుత్వం తాత్కాలికమనే అంటున్నదని, తర్వాత నాయకులందరూ హైకోర్టు, రాజధాని శాశ్వతంగా ఎక్కడ స్థాపించాలో నిర్ణయించగలరని అన్నారు. సభిహస్తుల నిర్ణయంవంటి అతిముఖ్యమైన సమస్యలు చర్చించవలసివుందని, సభ్యులు తమశక్తి యుక్తులు ఈలాటి విషయాల చర్చలో వ్యర్థం చేసుకోరాదని ఆయన అన్నారు.

శ్రీ డి. సీతారామయ్యగారు (కమ్యూనిస్టు) తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, హైకోర్టును, రాజధానిని, ప్రజలందరూ సులభంగా చేరుకోగల కేంద్ర ప్రాంతాలలో నెలకొల్పాలని, హైకోర్టును మారుమూల విశాఖపట్టణంలో పెట్టడంవల్ల రాయలసీమవారికి, ముఖ్యంగా చిత్తూరు జిల్లావారికి పెక్కు చిక్కులు కలుగుతాయన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు (పి. పు. ఫ. డెమోక్రాటిక్ పార్టీ) తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, హైకోర్టును గుంటూరులో నెలకొల్పాలని జస్టిస్ వాంఛూ సూచించారన్నారు. గుంటూరుజిల్లానుంచే హైకోర్టుకు ఎక్కువ కేసులు వెళ్తున్నవని విజయనగరరాజా అన్న మాటలను శ్రీ గోపాలకృష్ణయ్యగారు బలపరుస్తూ, హైకోర్టును విశాఖపట్టణంలో నెలకొల్పడం వల్ల గుంటూరుజిల్లావారికి యిబ్బంది కలుగుతుందన్నారు. కర్నూలులో హైకోర్టు పెట్టవచ్చుననే సవరణను, హైకోర్టు, రాజధాని ఒకేచోట వుండవలెనని యూనియన్ హోంశాఖా మంత్రి డాక్టర్ కట్జూ తెలిపిన అభిప్రాయాల దృష్ట్యా ప్రతిపాదించానని, కర్నూలులోనే హైకోర్టు నెలకొల్పడం ఎట్లూ సాధ్యం కాదు గనుక గుంటూరే దానికి తగిన స్థానమన్నారు.

శ్రీ బి. కృష్ణమూర్తిరావు (కాంగ్రెస్) తీర్మానాన్ని బలపరుస్తూ, విశాఖపట్టణంలో హైకోర్టు స్థాపన ఏదో రాజకీయ ఎత్తనడం న్యాయం కాదన్నారు. రాజధాని ఆంధ్రత్వంలోనే నెలకొననున్నదని, కర్నూలు తాత్కాలిక రాజధానిగా ఎన్నుకున్నామని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు స్పష్టపరచారని, కాగా లోగడ, ఇప్పుడు శ్రీబాగ్ ఒడంబడికను సూచించేవారు ఒడంబడిక భగ్నమైనదని విమర్శించనక్కరలేదని అన్నారు. చెన్నపురిలోని ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ వెంటనే గుంటూరుకు మార్చబడాలన్నారు.

శ్రీ కె. వేమారెడ్డిగారు (కాంగ్రెస్) తీర్మానాన్ని బలపరుస్తూ, రాయలసీమలో సివిల్ దావాల కంటే క్రిమినల్ కేసులే ఎక్కువ గనుక, హైకోర్టు డివిజన్ బెంచిని రాయలసీమ ప్రాంతంలో నెలకొల్పాలని కోరారు.

శ్రీ జి. నాగభూషణంగారు (కాంగ్రెస్) తీర్మానాన్ని సమర్థిస్తూ, హైకోర్టుకు ఆంధ్ర రాష్ట్రంలో తగిన స్థలం విశాఖపట్టణమే నన్నారు. హైకోర్టుకు విశాఖపట్టణాన్ని నిర్ణయించినందుకు ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు. రాయలసీమలో కేంద్రమైన అనంతపురంలో హైకోర్టు డివిజన్ బెంచి నెలకొల్పాలని ఆయన కోరారు.

శ్రీ జి. నాగభూషణంగారు మధ్యలో అడ్డువచ్చి హైకోర్టు ఎక్కడ వున్నప్పటికీ సామాన్య ప్రజలకు కలిగే యిబ్బంది ఏమిటని అడిగారు.

సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పక కలుగుతాయని, హైకోర్టుకు కావలసిన వసతిసౌకర్యాలుకూడా గుంటూరులో కలవనీ, అచ్చట ఎండలు హెచ్చుగా వుంటాయనే కారణంతో సముచితం కాని నిర్ణయం చేయరాదని శ్రీ సీతారామయ్యగారు అన్నారు.

రాజాజీ ప్రభుత్వం ఉత్తరువులు

రాజకీయ బాధితుల విషయంలో రద్దుచేయాలని సిఫారసు

కర్నూలు, ఫిబ్రవరి 2?—రాజకీయ బాధితులకు భూముల మంజూరు విషయంలో శ్రీ సి. రాజగోపాలాచారిగారు మద్రాసు ముఖ్యమంత్రి అయినప్పుడు జారీ చేయబడిన ఉత్తర్వులన్నీ రద్దుచేయాలని శ్రీ కళా వెంకటరావుగారి అధ్యక్షతను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుచే నియమింపబడిన కమిటీ సిఫార్సు చేసింది.

కమిటీ సిఫార్సులు నేడు శ్రీ వి. గోపాలరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం, లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త సమావేశంలో చర్చింపబడినవి. నేటి మధ్యాహ్నం ఇద్దట్టి కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఆవరణలో ఈ సమావేశం జరిగింది.

రాజకీయ బాధితుల విషయంలో శ్రీ సి. రాజగోపాలాచారిగారు మద్రాసు ముఖ్యమంత్రి అయిన పిమ్మట జారీచేయబడిన ఉత్తర్వులన్నీ వెంటనే రద్దుచేసి 1949 జూన్ 6 వ తేదీ ఉత్తర్వుప్రకారం భూముల మంజూరు కార్యక్రమంలో రాజకీయ బాధితులకు ప్రాధాన్యం యివ్వాలని కమిటీ సిఫార్సు చేసింది.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

అన్ని డీజెల్ యింజన్లకు సరిపడిన ధరలలో రెడీ స్టాకునుండి అమ్ము విడిభాగాలు దిగుమతి చేయబడెను. కొనుటకు వివరములకు: Hague & Schule, P Box No 1550, Madras-1

టెండరు నోటిఫికేషన్

కల్యాణమస్తు పంచాయతీ

1954-55 సంవత్సరములో ఈ పంచాయతీ వారిచే వస్థయి చేయబడు. పంచాయతీ స్వంత రైట్లు, వెలిగించుటను గురించియు, 1-4-54 నుండి 31-3-55 వరకు వదరు పంచాయతీ ఏరియాలో ప్రతి దినము జరుగబడు ఎరువును రబ్బిష్ డిపోకు, తిరస్కరించి రెండు ఎద్దుల బండ్లతో తోలుటకు రెండు బండ్లను వస్థయి చేయుటకై సీలు వేయబడిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారికి 10-3-54 వ తేదీ సాయంకాలము 4 గంటల లోపల చేరునట్లు పంపుకోవలయును. టెండర్లతో పాటు డిపాజిట్లు ముస్త్రిము చెల్లింపవలయును టెండర్ల కండిషన్లు పై ఎగ్జిక్యూటివు ఆఫీసరుగార్కి వ్రాసి తెలుసుకొనవచ్చును.

1) పెంటమాన్య రైట్లు టెండరు డిపాజిట్లు రూ 50/-
2) ఎరువుతోలుటకు, బండి 1కి డిపాజిట్లు ముస్త్రిము రూ 25/-

(సం) ఎన్. హనుమంతప్ప, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.
కల్యాణమస్తు పంచాయతీ ఆఫీసు, 24-2-1954.

నోటీసు

మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టు దావా నెం. 10462 ఆఫ్ 1953
వాది: ఎం. కన్నమ్మాళ్
ప్రతివాది: అయ్యంకి వెంకట రమణయ్య గారు, విజయవాడ.

సరుకులు అమ్మి డెలివరీ చేసిన బాకీ కాపతు రు 244-4-6 ఖర్చులతో రాబట్టుకొనే నిమిత్తం తెబడిన పైదావా 9-3-54 తేదీ జడ్జీగారి ఎదుట విచారణకు వాయిదా వేయబడింది. ఆ రోజున ప్రతివాది హాజరు కానిచో ఆయన పరోక్షమున దావా విచారింపబడును.

వి రాజగోపాల్ మొదలియార్, వాది తరఫు అడ్వకేటు.

9-3-1954 వ తేదీన సాయంత్రము 4 గంటల లోపల 30 ముప్పది వీధిలాంతర్లు పులిగడ్డ గ్రామ పంచాయతీకి వస్థయి చేయుటకుగాను సీలు చేసిన టెండర్లు యీ దిగువ సంతకము చేసినవారిచే స్వీకరించబడును. టెండరు తోపాటు రూ 60/- అడ్వాన్సు డిపాజిట్లు కట్టవలెను. వివరములు కోరినవారు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ప్రెసిడెంటు పంచాయతీబోర్డు, పులిగడ్డ.

ప్రకటన

మర్ఫీ రేడియోలు

రేడియోలు, రేడియోగ్రాములు సరసమైన ధరలకు, నెలసరి వాయిదాలమీద గాని సిటీలో మాత్రమే యివ్వబడును. వాడిన వాట్లు మార్చుకొనవచ్చును.

జె. ఒ. ఫాస్ కంపెనీ, 18, మింట్ వీధి (సెంట్రల్ వద్ద) మద్రాసు-3

నంద్యాల ఆరోగ్యశాఖ

మహాశివరాత్రి - శ్రీశైలం

3-3-1954 తేదిన జరుగు మహాశివరాత్రి యాత్రకు నంద్యాల మీదుగా ప్రయాణముచేసి శ్రీశైలం, మహానంది యాత్రలకు వెళ్ళు యాత్రికులకు తెలియజేయడ మేమనగా:—

కలరా రాకుండా సూదిమందు పౌరి పూర్ణాలో హెల్తు లేక మెడికల్ డిపార్టుమెంటువారిచే ముందుగా వేయించుకొని, అట్లు వేయించుకొన్నట్లు సర్టిఫికేటు పొంది అధికారులు అడిగిన చోట్లలో అది చూపవలయును.

అలాగున సర్టిఫికేటు లేనివారు ప్రయాణంలో చూపనివారికి నంద్యాలలో ఆరోగ్యశాఖవారు కలరా రాకుండా సూదిమందు వుచితముగా వేయుదురు.

మంత్రి పట్టాభిరామారావుమూర్తి, మునిసిపల్ హెల్తు ఆఫీసరు, నంద్యాల, తేది 18-2-1954.

వేలం నోటీసు

పలమనేరు పంచాయతీ (చిత్తూరు జిల్లా)

1954 వ సం|| ఏప్రిల్ నెల 1 వ తేదీ మొదలు 31-3-55 వరకు కూడిన ఒక సంవత్సరమునకు పలమనేరు పంచాయతీకి చెందిన 1) వారపు పశువుల సంత, (2) వారపు కూరగాయల వగైరా సంత, (3) బంకే సెట్టు, (4) వారపు పశువులసంతలో బ్రోకర్సు లైసెన్సు (5) బస్టాండునకు రాగల మోటారులందు సుంకము వసూలు చేయు హక్కు మరియు (6) బస్టాండు ఫాంసులలో రెండు అంగళ్ళు, రెండు హోటళ్ళు నడుపుకొను హక్కులను పంచాయతీ ఆఫీసులో 4-3-1954 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఎగ్జిక్యూటివ్ అథారిటీ చే గాని వారి అనుమతి పొందినవారిచే గాని బహిరంగముగా వేలము వేయబడును.

వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

ఎ. వి. సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తేది 22-2-54

స్వగృహంలో జనరల్ నజీబ్ నిర్బంధం

ఇంటిచుట్టూ సాయుధ దళాల కాపలా

కైరో, ఫిబ్రవరి 25—

ఈజిప్టు ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసిన జనరల్ నజీబ్ నేడు బయటి ప్రపంచంతో ఎట్టి సంబంధం పెట్టుకోడానికి వీలు లేకుండా స్వగృహంలో నిర్బంధంలో వుంచబడ్డారు. ఆయన గృహం చుట్టూ సాయుధ సైనికదళాలు కాపలా వుంచబడ్డాయి.

పత్రికా విలేఖరులు కొందరు నేడు జనరల్ నజీబ్‌ను ఇంటర్వ్యూ చేయడానికి వెళ్ళగా, ఆయన గృహంవద్ద పహరా వున్న ఒక సైనికోద్యోగి "ఆయనను ఎవరూ చూడడానికి వీలు" లేదని చెప్పి వారిని పంపించి వేశారు.

నేడు కైరోలోని ప్రభుత్వ కార్యాలయాలలోను, ఇతర ప్రభుత్వ భవనాలలోను గల జనరల్ నజీబ్ చిత్రపటాలు, ఫోటోగ్రాఫులు అక్కడనుంచి తొలగించబడుతున్నవి.

విప్లవోద్యమానికి విషమస్థితి

మేజర్ సలీం ప్రకటన

మేజర్ సలీం నేడు ఈజిప్షియన్ ప్రజలను ఉద్దేశించి కైరోలో రేడియో ద్వారా ప్రసంగిస్తూ, విప్లవనాయక సంఘానికి, జనరల్ నజీబ్‌కు మధ్య వచ్చిన విభేదాల ఫలితంగా ఈజిప్షియన్ విప్లవోద్యమం ప్రస్తుతం విషమస్థితిలో పడిందని పేర్కొన్నారు.

ఈ విభేదాలు వ్యక్తిగతమైనవి కావని, దేశ శ్రేయోభివృద్ధి సాధనకు ప్రధానంగా అనుసరించవలసిన సూత్రాలపై ఏర్పడినవని ఆయన వివరించారు.

నజీబ్ అరెస్టు చేయబడలేదట

జనరల్ నజీబ్ అరెస్టు చేయబడినట్లు బయట దేశాలకు వార్తలు పూర్తిగా సత్యవిదూరమైనవని ఈజిప్షియన్ జాతీయ శ్రేయోభివృద్ధి శాఖామంత్రి మేజర్ సలీం నేటిరాత్రి ఖండించారు.

"కొన్నాళ్ళ వరకు ఇల్లువిడిచి బయటికి రావలదని ఆయనను మేము కోరాము. బహుశా ఒక నెలరోజులపాటు ఆయన ఈ విధంగా స్వగృహంలోనే కాలక్షేపం చేయవలసి వుంటుంది" అని ఆయన ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈజిప్టులో సైనికశాసనం ప్రకటించబడిందని, అనేకమంది అరెస్టు చేయబడ్డారని వెలువడిన వార్తలు కూడా అసత్యమైనవని ఆయన ఖండించారు.

తమ భూభాగం నుంచి బ్రిటిష్ సేనలు పూర్తిగా వైదొలగిపోయే వరకు ఈజిప్టుకు ప్రెసిడెంట్ వుండరాదని విప్లవనాయక సంఘం నిర్ణయించినట్లు ఆయన విశదం చేశారు.

అంతవరకు, విదేశ రాయబారుల నియామక పత్రాలను స్వీకరించడం మున్నగు సందర్భాలలో అవసరమైనప్పుడు కొత్త ప్రధాని కర్నల్ నజీర్ ఈజిప్టుకు అధిపతిగా వ్యవహరించడానికి ఆయనకు విప్లవ నాయక సంఘం అధికారమిచ్చిందని వివరించారు.

కొత్త ఉపప్రధాని నియామకం

కైరో, ఫిబ్రవరి 26— ఈజిప్షియన్ విప్లవ నాయక సంఘం వింగ్ కమాండర్ గమాల్ సలీంను నేటి ఉదయం ఈజిప్టుకు ఉపప్రధానిగా నియమించింది.

ఈయన దేశీయ శ్రేయోభివృద్ధి శాఖామంత్రి మేజర్ సలీంకు సోదరుడు.

విభేదాలకు కారణం

నిన్న జనరల్ నజీబ్ స్థానే ఈజిప్టు ప్రధాని పదవిని స్వీకరించిన కర్నల్ నజీర్ చాలా కాలం నుంచి కూడా మాజీ రాజు ఫరూక్‌ను దేశం నుంచి బహిష్కరించి ప్రస్తుత ప్రభుత్వాన్ని స్థాపించిన ఈజిప్షియన్ విప్లవోద్యమానికి సూత్రధారుడుగా పరిగణించబడుతున్నాడని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు.

స్వాతంత్ర్య ప్రియులైన సైనికోద్యోగుల ఉద్యమాన్ని ఏర్పాటు చేసి, 1952 జూలైలో ఆకస్మిక సైనిక విప్లవాన్ని జయప్రదంగా జరిపించినవాడు నజీరే.

విప్లవ సైనిక నాయక సంఘ సభ్యులందరు యువకులే అయినందున తమకు సీనియర్ అయిన జనరల్ నజీబ్‌పట్ల గౌరవ విశ్వాసాలను వుంచి ఉద్యమానికి నాయకత్వం వహించవలసిందిగా ఆయనను కోరారు. ఈ యువక సైనిక నాయకులు పాలస్తీనా యుద్ధంలో అప్పటికే విశేష పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్న జనరల్ నజీబ్‌ను ప్రజలకు ప్రభుత్వానికిమధ్య సన్నిహిత సహకారాన్ని సాధించడానికి "ఉత్సవ విగ్రహం" గా వినియోగించుకున్నారు. జనరల్ నజీబ్ తన పాత్రను కడుసమర్థంగా నిర్వహించాడు కూడా. అయితే, ఆయనలో విప్లవ తత్త్వం లేదు. ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యమే [illegible] ప్రభుత్వం లోను, రాజకీయ రంగాలలోను అవినీతిని నిర్మూలించడానికి విప్లవ సంఘం తీసుకొన్న తీవ్రచర్యలను ప్రతిఘటించాడు. అయితే, ఆయనకు విప్లవనాయక సంఘంలోని కల సభ్యులలో 12 మంది సభ్యులలోను ఒక్క ఓటు మాత్రమే వుండేది. [illegible] ఏమీ సాగలేదు. తక్కిన సభ్యులందరు కూడా ప్రతి విషయంలోను నజీర్ నే బలపరిచేవారు.

ఇండో-చైనాపై నెహ్రూ సూచన

ఫ్రాన్సు ఇప్పటిలో ఎట్టి చర్య తీసుకొనబోదట

పారిస్, ఫిబ్రవరి 25— ఏప్రిల్ 26 వ తేదీన జెనీవాలో మూడు పాశ్చాత్య పెద్దల సమావేశానికి అయిదు రాజ్యాల సమావేశం జరిగేవరకు ఇండో-చైనా పరిస్థితికి సంబంధించి ఫ్రాన్సు రాజకీయంగా పెద్ద చర్య ఏమీ తీసుకొనక పోవచ్చునని నేడిక్కడ తెలుస్తున్నది.

ఇండో-చైనాలో యుద్ధం విరమించవలెనని ఇండియా ప్రధాని నెహ్రూ చేసిన సూచనపై ఫ్రాన్సు వెంటనే ఎట్టి చర్య తీసుకోదల్చుకోలేదని ఫ్రెంచి ప్రభుత్వోద్యోగులు విశదం చేశారు.

మార్చి 5 వ తేదీని ఫ్రెంచి పార్లమెంటులో చర్చ జరిగేవరకు ఈ సమస్యపై తన అభిప్రాయాలను ప్రకటించదలచుకోలేదని విదేశాంగమంత్రి మిస్టర్ బిడా తెలియజేశారు.

అగ్రరాజ్యాల మహాసభ

తిరిగి జరిగే అవకాశం లేకపోలేదని బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ విశ్వాసం

లండన్, ఫిబ్రవరి 25—

అగ్రరాజ్యాల నాయకులతో, విదేశాంగ మంత్రులతో మరొక సమావేశం జరుగగల అవకాశం లేకపోలేదని తాను ఇప్పటికీ భావిస్తున్నానని బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ నేడు పేర్కొన్నారు.

బెర్లిన్ సమావేశంపై నేడు కామన్సు సభలో జరిగిన చర్చ సందర్భంగా ప్రసంగిస్తూ, వచ్చే ఏప్రిల్‌లో ఆసియా సమస్యలపై చర్చకు జెనీవాలో ఏర్పాటు చేయబడిన సమావేశంవల్ల బెర్లిన్ సమావేశం కంటె కూడా ఎక్కువ సత్ఫలితాలు కలుగగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

పోలెండ్, చెకొస్లొవేకియా మున్నగు తూర్పు యూరోపియన్ రాజ్యాలు ఎల్లప్పుడూ రష్యా చేతులలో కీలుబొమ్మలుగా దాని ఉపగ్రహ రాజ్యాలుగా వుండిపోవని అన్నారు.

ప్రధాని చర్చిల్ ఇంకా యిలా అన్నారు: "ఈ రాజ్యాలకు విమోచనం కలిగే అవకాశాలు ప్రస్తుతానికి ఏమీ కానరాకపోయినప్పటికీ, వాటి విమోచన సాధనకు ఇప్పటి తరంవారికి తోచని మార్గాలు ముందు తరంవారికి తోచగలవు. ఆ రాజ్యాల ప్రజలలో సజీవంగా నిలిచివున్న మానవతను, జాతీయతను పూర్తిగా నిర్మూలించడానికి ఎవరికీ శక్యం కాదు. ప్రజాసమూహాలను పెద్ద ఎత్తున మార్పిడి చేయడం, పిల్లల విద్యావిధానాలను పూర్తిగా మార్చివేయడం మున్నగు విధానాలవల్ల అది సంభవించ కాదు.

"ద్వితీయ ప్రపంచ మహాయుద్ధంలో మిత్రరాజ్యాల విజయాన్ని అవకాశంగా తీసుకొని ఈ రాజ్యాలపై ఆధిపత్యాన్ని రష్యా హస్తగతం చేసుకొని, తన సామ్రాజ్యాన్ని విస్తరించుకొన్న ఫలితంగా నేడు నాగరిక ప్రపంచం రెండు ప్రత్యర్థి రాజ్యకూటములుగా చీలిపోవలసి వచ్చింది.

"అసమాన ధీమంతులైన సోవియట్ పరిపాలకులకు స్టాలిన్ విధానం ఫలితంగా తాము సాధించిన విజయాలను, అందుకు తాము చెల్లించిన మూల్యాన్ని గురించి నేడు కాకపోతే రేపైనా తెలిసిరాగలదనే నేను విశ్వసిస్తున్నాను."

పాకిస్తాన్‌కు సహాయం: ఐసెన్‌హోవర్ హామీ

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమం శాసనం ప్రకారం మీకు సైనిక సహాయం అవసరమైనట్లయితే మీ కోరికను సానుభూతితో పరిశీలించగలమని హామీ ఇస్తున్నాను.

ఈ విషయమై ఇంతగా నిరాధారమైన అపోహలు ప్రబలడం శోచనీయం. ఇప్పుడు అన్ని సంగతులు తెలిశాయి కనుక మా నిర్ణయం అంతర్యాన్ని సరిగా గ్రహించగలరని ఆశిస్తున్నాను.

—డ్వైట్ డి. ఐసెన్‌హోవర్.

టర్కీ-పాక్ ఒడంబడిక

వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటన పూర్తి పాఠం ఇది:—

"ఫిబ్రవరి 19 వ తేదీని శాంతిభద్రతల రక్షణతో పరస్పర విషయాలపై పరస్పరం సన్నిహిత సహకారం నెరపుకోవడానికి సమ్మతిస్తూ టర్కీ-పాకిస్తాన్‌లు సంయుక్తంగా ఒక ప్రకటన చేశాయి.

"మా ప్రభుత్వం ఈ చర్యను హర్షిస్తున్నది. మధ్య ప్రాచ్య రక్షణకు ఇది నిర్మాణాత్మకమైన మార్గంగా మా ప్రభుత్వం భావిస్తున్నది. సైనిక సహాయం చేయవలసిందిగా ఇప్పుడు పాకిస్తాన్ ప్రభుత్వం అమెరికాను కోరింది.

"ప్రాంతీయంగా కొన్ని దేశాలు ఒకటిగా ఏర్పడడంవల్లనే దురాక్రమణ నిరోధానికి, ఆత్మరక్షణకు అవకాశం వుంటుందని నేను అనేకసార్లు చెబుతూ వచ్చాను.

"ఈ రోజులలో ఏ దేశమూ కూడా ఒంటరిగా బతుకజాలదు. 1953 జూన్ 30 వ తేదీన పంపిన సందేశంలో ఆర్థిక, సైనిక, రాజకీయ, ప్రాంతీయ సమ్మేళనాలను, సహకారపూర్వ ఏర్పాట్లను బలపరచవలసి వుంటుందని సూచించాను. అందుచేత కాంగ్రెస్ నాకు ప్రసాదించిన అధికారాన్ని పురస్కరించుకొని పరస్పర రక్షణ సహాయ కార్యక్రమం ఒడంబడిక ప్రకారం జరుగగల రాయబారాలకు లోబడి పాకిస్తాన్ కోరికను పాటించగలుగుతున్నందుకు నాకు సంతోషంగా ఉంది.

సహాయానికి షరతులు

"మధ్యప్రాచ్య దేశాల రక్షణ వ్యవస్థ చాలా తక్కువగా ఉన్నందుకు మా ప్రభుత్వం ఎంతో ఆందోళన చెందుతున్నది. ఈ ప్రాంతం సైనిక స్తోమతను పెంచడంకోసం శాంతిభద్రతల రక్షణకు దురాక్రమణ నిరోధానికి సమితి పథకాల ప్రకారం కృషి చేయదలచిన రాజ్యాలకు అవి కోరిన సహాయం చేయడం కోసం కాంగ్రెస్ కొంత నిధిని, గడచిన సమావేశంలో ప్రత్యేకించింది.

"ఈ సందర్భంలో మేము పరస్పరరక్షణ సహాయ కార్యక్రమం ఒడంబడిక నిబంధనలకు కట్టుబడి వుండగలమని స్పష్టం చేయదలచుకున్నాను.

"ఈ శాసనంప్రకారం లభించే ఆయుధ సహాయం అంతా దేశంలో శాంతిభద్రతల రక్షణకు, ఆత్మరక్షణకుమాత్రమే వినియోగించబడాలి. అలాగే ఆ ప్రాంతం ఏర్పాట్లకు కూడా వినియోగించబడవచ్చు. ఈ సహాయాన్ని పొందదలచిన దేశం మరే దేశంపైన దురాక్రమణకు పూనుకోబోమని హామీ ఇవ్వాలి.

"ఈ హామీలన్నింటివల్ల అన్ని దేశాలకు సంతృప్తి కలుగవచ్చు. అందుచేత, ఆయా దేశాల రాజకీయవ్యవస్థలు ఏమైనప్పటికీ, అంతర్జాతీయ విధానాలు ఏమైనప్పటికీ, అమెరికన్ ఆయుధాలు వాటి ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించబడగలవని స్పష్టం చేయడం జరుగుతున్నది.

"అందుచేత, పాకిస్తాన్‌తో సహా ఇతర దేశాలకు అమెరికా చేస్తున్న సహాయం దుర్వినియోగపరచబడినా, ఇతర దేశాలపై దురాక్రమణకు వినియోగించబడినా వాటిని అరికట్టడానికి రాజ్యాంగం ప్రకారం నాకు సిద్ధించిన ప్రత్యేకాధికారాన్ని పురస్కరించుకొని మిత్రరాజ్య సమితి ద్వారాను, ఇతరత్రానుకూడా వెంటనే తగుచర్య తీసుకోగలను. పైగా ఈ విషయమై తీసుకోతలపెట్టే ఇతర చర్యలను గురించి కాంగ్రెస్‌తో చర్చించబడగలదు.

"స్వతంత్ర ప్రపంచంలో ఇతర భాగాలన్నింటిలోవలెనే మధ్యప్రాచ్యం రక్షణ స్తోమతు సైతం పెంపొందాలని అమెరికా ప్రభుత్వం వాంఛిస్తున్నది. దురాక్రమణ భయం లేకుండా, ఆత్మరక్షణ పాటవాన్ని పెంపొందించుకోవడం ద్వారానే ఈ ప్రభుత్వాలు తాము ఆర్థిక, సాంఘిక రంగాలలో వాంఛిస్తున్న అభ్యుదయాన్ని సాధించగలవని మేము విశ్వసిస్తున్నాము. ఈ దురాక్రమణ నిరోధ ప్రయత్నంలో అమెరికా కోరినవారికి పూర్తిగా సహాయం చేయనున్నది."

ప్రత్యేక ప్రతినిధివర్గం

పాకిస్తాన్‌కు ఎంత సైనిక సహాయం చేయబడగలదో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటనలో ఏమీ పేర్కొనబడలేదు. కాని త్వరలో కరాచీకి వెళ్ళి పాకిస్తాన్ అవసరాలను తెలుసుకోగల అమెరికన్ ప్రతినిధివర్గం సిఫారసులపై ఈ సహాయం ఆధారపడి వుండగలదని ప్రెసిడెంట్ ప్రెస్ సెక్రటరీ జేమ్స్ హగర్టీ వివరించాడు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ హామీలు కొంతవరకు సంతృప్తికరంగా వున్నప్పటికీ, పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేయడంపై ఇండియా వైఖరి ఎంతమాత్రం మారబోదని తెలుస్తున్నది. ఈ సైనిక సహాయంవల్ల ప్రచ్ఛన్నయుద్ధం ఇండియా సరిహద్దులకు వ్యాపించవచ్చునని, ఇక్కడి శాంతిబలాబలాలు తారుమారు కాగలవని ఇండియా తన ఆక్షేపణను తెలియపరచిన సంగతి పాఠకులకు విదితమే.

ఇది అతి ప్రధాన సమస్య అని, ఈ సందర్భంలో ఇండియా ఆక్షేపణలు అతి పవిత్రమైన ప్రధాన సిద్ధాంతాలకు సంబంధించినవని, అందు చేత, ఎన్ని హామీలు ఇచ్చినప్పటికీ ఇండియా వైఖరి మారబోదని తెలుస్తున్నది.

ఏమైనప్పటికీ అమెరికా నుంచి కాని, మరే దేశంనుంచి కాని ఇండియా సైనిక సహాయాన్ని స్వీకరించబోదని వేరే చెప్ప నక్కరలేదు.

బ్రిటన్ హర్షం

మధ్యప్రాచ్యంలో రక్షణ స్తోమతు పెంపు కార్యక్రమంలో ఒక భాగంగా పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం చేయగలదన్న వార్త బ్రిటిష్ విదేశాంగ శాఖకు ఎంతో హర్షాన్ని కలిగించింది.

మరొక కామన్‌వెల్త్ దేశం స్వతంత్ర ప్రపంచం రక్షణకు తోడ్పడగలగడం బ్రిటన్‌కు సమ్మతమే నని ఒక ప్రతినిధి విశదం చేశాడు.

ఈ ఒడంబడిక వివరాలు ఎప్పటికప్పుడు బ్రిటన్‌కు తెలుపబడుతూనే వున్నవని, సమష్టి రక్షణ విధానాలు బ్రిటన్‌కు ఇష్టమేనని, పాకిస్తాన్‌ను బలపరచడంవల్ల మధ్యప్రాచ్య దేశాల రక్షణ ఏర్పాట్లు బలపడగలవనే తాము విశ్వసిస్తున్నామని ఆయన అన్నాడు.

ఇండియాపై రాజకీయంగా ఒత్తిడి?

లండన్, ఫిబ్రవరి 25— పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం పట్ల ప్రాతికూల్యాన్ని వదులుకోవలసిందిగా ఇండియాను మెడలు విరవడం జరుగుతున్నదని 'డెయిలీ వర్కర్' పత్రిక న్యూఢిల్లీ విలేకరి ఒక వార్తను పంపించాడు. ఈ లక్ష్యసిద్ధికోసమే కెనడా ప్రధాని లూయీ సెయింట్ లారెంట్ ఇప్పుడు న్యూఢిల్లీకి వచ్చారని భావించబడుతున్నది. అలాగే లేడీ మౌంట్‌బాటెన్ కూడా ఈ పని మీదనే ఇండియాకు వచ్చివుండవచ్చునని భావించబడుతున్నది. ఇది ఇలా ఉండగా కాశ్మీర్‌ను విభజించి, ఇండియా, పాకిస్తాన్ల మధ్య స్నేహ సంబంధాలను నెలకొల్పాలని బ్రిటిష్ వారు లోగడ సూచించిన సంగతి పాఠకులకు విదితమే.

న్యూఢిల్లీ వర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం చేయగలదని వివరిస్తూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రధాని నెహ్రూకు వ్రాసిన లేఖపై ఇక్కడి రాజకీయవర్గాలవారు ఇప్పుడు ఎట్టి వ్యాఖ్య చేయడం లేదు.

ఈ విషయమై ప్రధాని నెహ్రూ రేపు గాని, వచ్చేవారం మొదట్లో గాని పార్లమెంటులో ఒక ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

అయితే, అమెరికా ఆయుధ సహాయం దుర్వినియోగపరచబడదని, ఒక వేళ అలా జరిగితే ఆ దురాక్రమణ నిరోధానికి తాను అన్ని చర్యలు వెంటనే తీసుకోగలనని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇచ్చిన హామీ పట్ల ఇక్కడి రాజకీయ వర్గాలవారు కొంత అసక్తిని ప్రదర్శిస్తున్నారు. అయితే, ఒకసారి ఆక్రమణ జరిగిపోయిన తరువాత దానిని ప్రతిఘటించడం అంత తేలిక కాదని వీరు అంటున్నారు.

ఏదేశంనుంచి సైనిక సహాయాన్ని స్వీకరించకుండా ఉండడమే ఇండియా అభిమతం కనుక అమెరికా సైనిక సహాయాన్ని ఇండియా స్వీకరించబోదనే వీరంటున్నారు.

అమెరికన్ కాంగ్రెస్‌వర్గాల సమర్థన

వాషింగ్టన్, ఫిబ్రవరి 25— పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేయడానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటనను అమెరికన్ కాంగ్రెస్‌లో పలుకుబడి గల రిపబ్లికన్, డెమొక్రాట్ పార్టీ ప్రముఖులు ఏకగ్రీవంగా సమర్థిస్తున్నారు.

ఈ సందర్భంలో ఇండియా ప్రధానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇచ్చిన హామీల పట్ల కూడా వీరు తమ హర్షాన్ని ప్రకటించారు.

పరస్పర రక్షణ సహాయం

పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేయగలమని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటించడంతో పరస్పర రక్షణ సహాయం కార్యక్రమం ఒడంబడిక ప్రకారం ఆయుధ సహాయాన్ని పొందుతున్న దేశాల సంఖ్య 2[illegible] అయింది.

ఈ కార్యక్రమం 1949 అక్టోబర్‌లో అధికారరీత్యా ప్రారంభమైంది.

గడచిన డిసెంబర్ 31 వ తేదీ నాటికి కాంగ్రెస్ ఇందుకోసం 1,67,750 లక్షల డాలర్లను కేటాయించింది.

ఈ కార్యక్రమం క్రింద బెల్జియం, లక్సెంబర్గ్, డెన్మార్క్, ఫ్రాన్సు, గ్రీసు, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, స్పెయిన్, బ్రిటన్, యుగోస్లావియా, ఇథియోపియా, [illegible], టర్కీ, పాకిస్తాన్, ఇండో-చైనా, కొరియా, ఫార్మోజా, ఫిలిప్పీన్స్, థాయ్‌లెండ్, బ్రెజిల్, చిలీ, కొలంబియా, క్యూబా, డొమినికన్ రిపబ్లిక్, ఈక్వడార్, పెరూ, ఉరుగ్వే దేశాలకు సహాయం లభిస్తున్నది.

ఈజిప్టు విధానంలో మార్పు వుండదట

లండన్, ఫిబ్రవరి 25— జనరల్ నజీబ్ స్థానే ప్రధాని పదవిని కర్నల్ నజీర్ స్వీకరించినప్పటికీ, ఈజిప్టు దేశీయ, విదేశాంగ విధానాలలో ఎట్టి మార్పు వుండబోదని నేడిక్కడి రాజకీయవర్గాల వారు సూచిస్తున్నారు.

ప్రధానిగా ఎవరు వున్నప్పటికీ అసలు విప్లవ సైనిక నాయక సంఘం అధికారంలో వున్నంతకాలం చెప్పుకోదగిన పెద్ద మార్పేమీ రాబోదని వారు వివరిస్తున్నారు.

అమెరికా విదేశాంగశాఖ వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 26— ఈజిప్టులో తాజాగా వచ్చిన పరిణామాల ఫలితంగా దాని విదేశాంగ విధానమేమీ మారబోదని తమ ప్రభుత్వం భావిస్తున్నట్లు నిన్న అమెరికా విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి విశదం చేశారు.

ఈజిప్ట్ పరిపాలక వర్గంలో వచ్చిన మార్పులవల్ల సూయజ్ మండల సమస్యపై దాని వైఖరి మారబోదని ఇతను వివరించారు.

ప్రస్తుతం కైరోలో వచ్చిన పరిణామాల ఫలితంగా ఈజిప్ట్ విదేశాంగ విధానంలో, ముఖ్యంగా పాలస్తీనా, సూయజ్ సమస్యలపై దాని వైఖరిలో ఎట్టి మార్పు రాబోదని మిత్రరాజ్య సమితిలోని ఈజిప్షియన్ ప్రతినిధి వర్గంవారు నేడు తెలియజేశారు.

"నెహ్రూ పక్షపాతి"

("ఆంధ్రప్రభ" లండన్ కార్యాలయం నుంచి)

లండన్, ఫిబ్రవరి 25— "తనకు విశేషంగా లాభిస్తే తప్ప ఈజిప్టు కొత్త ప్రధాని నజీర్ పాశ్చాత్య రాజ్యాల రక్షణ సన్నాహాలతో సహకరించడానికి అంగీకరించడు. ఇటు పాశ్చాత్య రాజ్య కూటంలో గాని, అటు సోవియట్ రాజ్య కూటంలో గాని చేరకుండా తాటస్థ్య విధానాన్ని అనుసరించడం ద్వారా ఈజిప్టుకు కొన్ని లాభాలను పొందడానికి ఆయన బహుశా ప్రయత్నించవచ్చు." అని ఈజిప్టులో తాజాగా ఏర్పడిన క్లిష్ట పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ కన్సర్వేటివ్ పత్రిక "ఈవినింగ్ న్యూస్" రాజకీయ విలేకరి నేడు వ్రాశాడు.

అతను ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు: "నజీర్ నజీబ్ వలె పాశ్చాత్య దృక్పథాన్ని బలపరచేవాడు కాదు. ఆయన ఇండియా ప్రధాని నెహ్రూతో అత్యంత సన్నిహిత సంబంధాలను నెరపుతూ, మధ్య ప్రాచ్య వ్యవహారాలలో అమెరికా మద్దతుతో పాకిస్తాన్ గడించుకుంటున్న ప్రాముఖ్యానికి ప్రతిగా కైరో-ఢిల్లీ అక్షాన్ని స్థాపించాలని కోరుతున్నాడు. ఇది నెహ్రూ అభిప్రాయాలకు మిక్కిలి అనుకూలమైన వైఖరి కూడా."

ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ సెక్రటరీ శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు బొంబాయి ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి పథకాలను గురించి ఆ ప్రభుత్వంతో చర్చించడానికి గురువారం నాడు బొంబాయి [illegible]

పెప్సూ ఎన్నికల ఫలితాలు

20 స్థానాలలోను కాంగ్రెసుకు 15

పాటియాలా, ఫిబ్రవరి 25— నేడు మొత్తం అయిదు నియోజకవర్గాలనుంచి ఆరు అసెంబ్లీ స్థానాల ఎన్నికల ఫలితాలు ప్రకటించబడగా ఇందులో అయిదు స్థానాలు కాంగ్రెసుకు లభించినవి.

ఆరవ స్థానం అకాలీ పార్టీకి దక్కింది. ఈ స్థానంలో ఎన్నుకొనబడింది శిరోమణి అకాలీదళ్ కార్యదర్శి సర్దార్ ఆత్మసింగ్.

నేటితో 20 స్థానాల ఫలితాలు ప్రకటించబడినవి.

ఇందులో 15 స్థానాలు కాంగ్రెసుకు, దక్షిణ పక్ష అకాలీలకు మూడు స్థానాలు, స్వతంత్రులకు ఒక స్థానం, కమ్యూనిస్టులకు మరొక స్థానం లభించినవి.

గోవా ప్రజాపార్టీ గురువారం నాడు బొంబాయి నుంచి ఒక ప్రకటన చేస్తూ గోవాలోని అన్ని జాతీయ పక్షాలు కలిసి ఐకమత్యమై, విదేశ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు కృషి చేయాలని హెచ్చరించింది.

పెర్టుసిన్ TAESCHNER
60 ఏండ్లనుండి కోరింత దగ్గు
ఉబ్బసం రొమ్ము దగ్గులు వగైరాలకు ఉత్తమ చికిత్స.
సోల్ ఏజంట్లు:
infa ఇన్‌ఫా లిమిటెడ్
పో. బా. 1041 బొంబాయి 1.



ఇంటి లోపలను, బయటను అందంగా అలంకరించేందుకు వాలా ఎనామిల్సు శ్రేష్ఠమైనవి. ఉష్ణ కాలంలో చెడకుండ చిరకాలం అందంగా ఉండి, ఇవ్వబడే అలంకరణములకు ప్రత్యేకంగా ఎనామిల్సు తయారు చేయబడినవి. లోపలి అలంకారాలకు వాలా ఎనామిల్సు ఎంత తాకినక్కైనా తట్టుకొని శుభ్రంగా ఆరిపోయి గట్టిగాను, ప్రకాశవంతంగాను వుండును. తయారుచేసినది:
మక్‌ఫర్‌లేన్ అండ్ కో., లిమిటెడ్, కలకత్తా, బొంబాయి.
దక్షిణ ఇండియాకు ఏజంట్లు, స్టాకిస్టులు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (మద్రాస్) లిమిటెడ్, 2, ఆర్మీనియన్ వీధి, మద్రాసు - 1.
టెలిఫోన్: 4911 (4 లైన్లు) Telegrams: 'GOODWILL'

కేశ రక్షణకి, శోభకి రామ్‌చంద్
బ్రిల్‌క్రీమ్ BRYLCREEM సూచించేది



ఎందుకంటే బ్రిల్‌క్రీమ్ జుట్టుని దిద్ది మెరుగిచ్చి రోజల్లా నీటుగా వుంచుతుంది.
ఎందుకంటే బ్రిల్‌క్రీమ్ శాస్త్రపద్ధతిని సాధించిన 4 వరుసలు కలవని చుండ్రు బట్టతల, జుట్టు నెరియుట రాకుండా కాపాడుతుంది.
ఎందుకంటే బ్రిల్‌క్రీమ్ తలకి చలవచేస్తుంది. అందుచే జిగురు లేదు —తల చర్మము మీద మురికి చేరి జిడ్డుకట్ట నియ్యదు.
• మీరు అసలైన బ్రిల్‌క్రీమ్‌నే కొనాలని గుర్తుంచుకోండి
ఎక్కువ కుటుంబములు ఏయితర కేశశృంగార సాధనముకన్నా బ్రిల్‌క్రీమ్‌నే వాడుతున్నారు
BRL 9110

క్లాన్‌లైన్

యం. వి. "క్లాన్ మాక్‌రేవొడ్"
రేవు వదులును, తేదీలు:
విశాఖపట్టణం కాకినాడ మద్రాసు
2-3-54 4-3-54 6-3-54
వైరెక్టు డిస్చార్జి పోర్టులు
ఏడెన్, పోర్టుసెడ్, లండన్, అంట్వెర్ప్, అవన్‌మౌత్, మాంచెస్టర్, లివర్‌పూల్

యం. వి. "క్లాన్ మాక్‌నాబ్"
రేవు వదులును, తేదీలు:
విశాఖపట్టణం కాకినాడ మద్రాసు
11-3-54 14-3-54 16-3-54
వైరెక్టు డిస్చార్జి పోర్టులు
ఏడెన్, పోర్టుసెడ్, లండన్, హాంబర్గు, లివర్‌పూల్

ఎస్. ఎస్. "క్లాన్ మాక్‌బ్రైడ్"
రేవు వదులును, తేదీలు:
విశాఖపట్టణం కాకినాడ మద్రాసు
20-3-54 23-3-54 25-3-54
వైరెక్టు డిస్చార్జి పోర్టులు
ఏడెన్, పోర్టుసెడ్, లండన్, బెల్‌ఫాస్ట్, లివర్‌పూల్, గ్లాసిగో.

ఈ స్టీమర్లలో ట్రాన్‌షిప్‌మెంటుతో యితర కాంటినెంటల్ పోర్టులకు, పశ్చిమ ఆఫ్రికన్ పోర్టులకు మరియు యు. యస్. ఏ. పోర్టులకు సరుకులు అంగీకరింపబడును

షిప్పింగ్ ఏజెంట్లు వ్రాయుండి
గార్డన్ వుడ్‌రాఫ్ అండ్ కంపెనీ, (మద్రాసు) లిమిటెడ్.
పో. బా. నెం 42 :: మద్రాసు - 1.

క్రీడాలోకం

అఖిల భారత ఆటల పోటీలకు తెలుగు జట్టు

స్టేట్ కెప్టెనుగా శ్రీ గోపాల్ ఎన్నిక

ఢిల్లీ యాత్రకు ఆంధ్రప్రభుత్వంచే ధనసహాయం

కర్నూలు, ఫిబ్రవరి 25 — మార్చి నెలలో ఢిల్లీలో జరుగనున్న అఖిల భారత ఆటల పోటీలలో పాల్గొనమన్న ఆంధ్రజట్టు ఖర్చులకుగాను ఆంధ్ర ప్రభుత్వం రెండు వేలరూపాయల విరాళం మంజూరుచేసింది.

ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ డి. ఆర్. గోపాల్ గారు క్రింది జట్టును పంపుతున్నట్లు తెలిపారు. (ప్రకటించారు.)

బరువులెత్తడం: శ్రీయుతులు డి. ఆర్. గోపాల్, కె. ఈశ్వరరావు, సి. హెచ్.



ఇటీవల ఎరిగణన పొందిన ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ చిహ్నం

శేషగిరిరావు, బి. యస్‌బి రావు, బి. వెంకటేశ్వరరావు, ఎ. పి. రంగా, కె. వెం. ఎస్. ఆర్. సూర్యనారాయణ, ఎల్. రామస్వామిగారలు. శ్రీ సి. హెచ్. రామకోటయ్యగారు శిక్షకులు. శ్రీ వి. ఆర్. గుప్తా గారు మేనేజర్.

వ్యాయామ క్రీడలు: అథ్లెటిక్స్ శ్రీయుతులు కె. ఆప్పన్నడ్, టి. కృష్ణారావు, జి. వెంకటేశ్వర్లు, జి. సత్యనారాయణరావు, జి. యమ్. గులామ్ మొహిద్దీన్, వై. సత్యనారాయణ గారలు, శ్రీ వి. సూర్యనారాయణ గారు శిక్షకులు, మేనేజర్.

జిమ్నాస్టిక్స్: శ్రీయుతులు ఆర్. సూర్యనారాయణ, కె. వెంకట్రావు. ఎ. వి. రంగా గారలు. శ్రీ బి. సుబ్బయ్య గారు శిక్షకులు, శ్రీ జి. యస్. ఆర్. మూర్తి గారు మేనేజర్.

కుస్తీ: శ్రీయుతులు ఆర్. సుబ్బస్వామి, శ్రీ శెల్వరాజ్ ఆచార్యులు, సుందర రాఘవన్ గారలు. శ్రీ ఎమ్. శేషగిరిరావు గారు మేనేజర్. శ్రీ సి. హెచ్. శేషగిరిరావు గారు అసిస్టెంట్ మేనేజర్.

వాలీబాల్: శ్రీయుతులు సి. హెచ్. శేషాచలం, జి. సత్యనారాయణ, కె. వెంకయ్య, పి. హెచ్. బలరామ్‌ఖాన్, ఎం. అంజనేయులు, పి. వియజారావు, పి. యూసఫ్‌ఖాన్, ఎం. సుబ్బారావు, సి. వి. శివరామాజు, వై. వి. కృష్ణారావు గారు మేనేజర్.

టెన్నిస్: శ్రీయుతులు ఎన్. రామారావు (కెప్టెన్), వి. హెచ్. వరదేంద్రరావు, వై. సత్యనారాయణ వై. రామకృష్ణమూర్తి, టి. వి. సుబ్రహ్మణ్యం, డి. ఆంధాని, జయరాజ్, ఎ. వి. సుబ్బారావు, కె. ధనంజయరావు, రామమోహనరావు, పి. చెంచయ్య.

శ్రీ డి. ఆర్. గోపాల్ గారు అన్ని జట్లకు కలిపి 'స్టేట్ కెప్టెన్', ఎమ్. ఎల్. ఏ. శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు గారు జనరల్ మేనేజర్, శ్రీ పి. భోజారావు గారు అధికార భాషాకారులు.

ఆశీస్సులు

ఆంధ్ర క్రీడాకారులు విజయం కోరుతూ పలువురు ప్రముఖులు ఆశీస్సులు పంపారు.

ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మధ్యప్రదేశ్ గవర్నర్ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ చక్రవర్తి రాజగోపాలాచార్యులు గారు, ఇండియా ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, "ఆంధ్రప్రభ" ఎడిటర్ శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారు, ఆంధ్ర స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకట్రామయ్య గారు ఇంకా అనేకులు. (మ. వి.)

బాస్కెట్‌బాల్ జట్టు

మద్రాసు, ఫిబ్రవరి 25 — క్రింది సభ్యులతో కూడిన ఆంధ్ర బాస్కెట్ బాల్...

పొలంలేని పేదసాదలకు బంజరు భూముల కేటాయింపు

ప్రతిపక్షపు అనధికార తీర్మానానికి ఆంధ్ర అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రప్రభ" కర్నూలు కార్యాలయమునుండి)

కర్నూలు, ఫిబ్రవరి 25 —

భూములు లేని పేదవారికి బంజరు భూములను కేటాయించాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆ. నాగేశ్వరరావు (రాజోలు) గారు ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని అసెంబ్లీ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ముగ్గురు కమ్యూనిస్టు సభ్యులు తీర్మానానికి తాము ప్రతిపాదించిన సవరణలను ఉపసంహరించుకొన్నారు.

తీర్మానం పర్చ ఉదయం 9-30 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు.

అయిదు ఎకరాలు కాని, అంతకు మించి కాని భూమి వున్న ఏవ్యక్తి కైనా అభ్యంతరకరం కానట్టి, సాగుకు లాయకైనటువంటి ప్రభుత్వం తాలూకు మెట్ట, మాగాణి వారంబోకు భూములను ఆక్రమించుకొని సాగుచేస్తు వుంటే, అట్టి వాటికి పన్ను కట్టినా, కట్టకపోయినా వాటిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసికొని, మార్కెట్ విలువతో నిమిత్తం లేకుండా భూములు లేని పేదలకు ఉచితంగా యివ్వాలని శ్రీ నాగేశ్వరరావు గారి తీర్మానం ప్రభుత్వాన్ని కోరుతున్నది.

శ్రీయుతులు మామిడూరు హనుమంతరావు, కొల్లా వెంకయ్య, బొప్పనయ్య గారు ఈ తీర్మానానికి సవరణలు ప్రతిపాదించారు.

భూస్వాములైన రాజకీయ బాధితుల వద్దనుంచి, యితరులకే యితరుల ఆక్రమణ కింద వున్న భూముల యివ్వబడ్డ రాజకీయ బాధితులవద్ద నుంచి అలా యివ్వబడ్డ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసికొని, భూములు లేని పేదవారికి కేటాయించాలని, కార్యక్రమం ఈ సంవత్సరాంతంలోగా పూర్తికావాలని, అనంతమైన సందర్భంలో ప్రభుత్వం ఇరిగేషన్ సౌకర్యాలను, ఇతర సహాయాన్ని కూడా కల్పించాలని ఆ సవరణలలో సూచించబడింది.

తీర్మానంపైన, సవరణలపైన శ్రీ బొప్పయ్య గారు మాట్లాడుతూ, ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలకు అభివృద్ధి చేయదగ్గ భూములను ప్రభుత్వం వేలం వేయడం ఎంతమాత్రము తగదని, కృష్ణా గోదావరి జిల్లాలలోని లంక భూములను కూడా భూములు లేని పేదవారికి పంచి పెట్టాలని అర్థించారు.

ప్రజానీకంలోగల భూదాహం పట్ల ప్రభుత్వం నిరక్ష్యసైఖరిని అవలంబిస్తున్నదని, ఇందువల్ల దేశంలోని శాంతి దెబ్బతింటుందని శ్రీ కొల్లా వెంకయ్య గారు పేర్కొన్నారు.

వ్యవసాయ సంఘాల ఏర్పాటుతో నిలిచిన రాజకీయ బాధితులకు భూములు యివ్వబడ్డవని, అటువంటి భూములు వారి బంధువులకు పంచి పెట్టబడ్డవని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు పేర్కొన్నారు.

కొండవీటి చర్చ జరిగిన తర్వాత శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు లేచి ఇది చాలా ముఖ్యమైన విషయమని, దీనిని ఆమోదించాలని, కనక చర్చను ఇంతటితో ముగింపచేయాలని ప్రతిపాదించారు.

అధికార ప్రతిపాదనలపై చర్చకు అవకాశం ఎప్పుడో కాని లభించడం లేదని, కనక దీని ఇప్పుడే కానివ్వాలని కూడదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు గారు మాట్లాడుతూ ఇది అతి ముఖ్యమైన విషయమని కనుక సభ్యుల అభిప్రాయాలను ప్రభుత్వం సరిగా తెలిసికొని, తన వాదనం చేయవలసిన అవసరం యింకా ఎక్కువ వున్నందున సభ్యులు మాట్లాడడం అవసరమని పేర్కొన్నారు.

శ్రీ గౌతు లచ్చన్న గారు మాట్లాడుతూ దీనిపై ప్రభుత్వం వారు తమ అభిప్రాయాన్ని ప్రకటించాలని, ఈ తీర్మానంలోని అంశాలతో ప్రభుత్వం ఏకీభవిస్తే అనధికార బిల్లుల విషయంలో తమ వైఖరిని తెలిపినట్లే వెలిపిన కూడా యుండగా తమ అభిప్రాయాన్ని తెలియజేయవలసినదని పేర్కొన్నారు.

ఇంకా మాట్లాడదలచిన సభ్యులు 11 మంది వున్నారని, స్పీకర్ ప్రకటించారు.

చర్చను పూర్తి చేయడానికి రానిత్వాపోవడం వరకు కూడా దానికి తనకు అభ్యంతరం లేదని శ్రీ వెంకటేశ్వర్లు గారు చెప్పారు.

ఈ తీర్మానంపై నాలుగో సభాపతి తీసిన లేనప్పటికి చాలా ముఖ్యమైనది ఎక్కువ సభ్యుల అభిప్రాయాలను ప్రభుత్వం తెలిసికోదలచిందని ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు పేర్కొన్నారు.

శ్రీ నాగిరెడ్డి గారు:— అభిప్రాయం అంతా తెలిసాక ప్రభుత్వం ఈ తీర్మానాన్ని ఎలా ఆమోదించకూడదు?

ముఖ్యమంత్రి:— చర్చను ముగింపచేయాలని ప్రతిపక్షం ప్రతిపాదించడం నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. అభిప్రాయ భేదాలు లేని అంశంతమా తొందర చర్చను ముగింప చేయ్యాలని భావించకూడదు.

శ్రీ వెంకటేశ్వర్లు గారు:— సభ్యులందరి అభిప్రాయం కాదు. కాని, చర్చ వుపయోగకరం కాదని చెప్పడం నా కోరిక. నా సూచనను పూర్తిచేయాలని మా అభిప్రాయం.

అంతట చర్చ సాయంత్రం అయిదు గంటల వరకు జరుగగలదని స్పీకర్ ప్రకటించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు సవరణలను సమర్థిస్తూ, ఇతరులకే భూములు లేని పేదలు సాగుచేస్తున్న భూములను ప్రభుత్వం వేలం వేయడం అన్యాయమని, అయిదు ఎకరాలకంటె మించి ఎవరికీ భూములు యివ్వకూడదని చెప్పారు.

శ్రీ కె. పద్మనాభరాజు గారు (ప్రజా సోషలిస్టు పార్టీ) మాట్లాడుతూ బంజరు భూముల తాలూకు వివరాలను ప్రభుత్వం సేకరించకపోవడంవల్ల, భూములు లేని పేదవారి పరిస్థితి ఏమీ చక్కబడలేదని, పైపెచ్చు పెట్టుబడిదారులు సులభంగా ఎకరాలు సంపాదించుకొని, పేద రైతుల ఆక్రమణ కింద భూములను దేఖల్లాం చేసుకొంటున్నారని అన్నారు.

శ్రీ వి. పుండరీకాక్షాచార్యులు గారు (లోక్ పార్టీ) గారు మాట్లాడుతూ యిలా అన్నారు:—

"బంజరు భూములను గురించి ప్రభుత్వం యిచ్చిన వివరాలు సరైనవి కావు. అనేక చోట్ల బంజరు భూములను, అడవులను తమ బంధువులకు, ఎవిలు మేకర్లకు అన్యాక్రాంతం చేశారు. అందువల్ల ఎంతవరకు ఆకాశమార్గాన జరిగిందో ప్రాంతాలలో ఎక్కడ సెటిల్‌మెంటు జరిగితీరాలి.

"పెద్ద పెద్ద భూస్వాములు అనేక వేల ఎకరాలను తమ క్రింద వుంచుకొని వున్నారు. తమ అక్రమణలో వున్న భూములనే వారు హరిజనులకు లీజుకిస్తున్నారు. ఆ భూములను వారి స్వాధీనం నుంచి తీసుకొని, నిజమైన భూమిలేని పేదలకు ఇచ్చి మార్కెట్ వాల్యూ చెల్లించాలని రైతులు కోరుతున్నారు. వారివద్ద నుంచి మరి పది సంవత్సరాల పాటు భూమిశిస్తు వసూలు చేసే, పట్టాలు యివ్వడం మంచిది.

"హరిజనులకు శాశ్వత పట్టాలిస్తే వారి వ్యవసాయం కోసం సహాయం చేయడం ఇంటి యొక్క మేలు చేయడం. భూములను కేటాయించేటప్పుడు మెట్ట మాగాణి లకు ప్రాధాన్యమివ్వాలి."

శ్రీ కాదని నారాయణ (లోక్ పార్టీ) గారు మాట్లాడుతూ యిలా అన్నారు:—

"నిజమైన రాజకీయ బాధితులకు కాక, పలుకుబడి గల ప్రముఖులకే భూములు యివ్వబడ్డాయి. రాజకీయ బాధితుల పేరుతో పెద్ద హరిజనులు భూముల నుంచి వెళ్ళగొట్టబడ్డారు. ముందు ప్రతి తాలూకాలలోను ఎన్ని బంజరు భూములున్నాయో ప్రభుత్వం తెలుసుకొని వాటిని పేదవారికి కేటాయించాలి.

"శ్రీకాకుళం జిల్లాలోని పర్వతప్రాంతాల పేట తాలూకాలలో బంజరు భూములను సాగుచేస్తున్న హరిజనులను, గిరిజనులను అనేక రకాల సహాయం యింకా వెళ్ళగొట్టారు. అటువంటి సంఘటనలను నివారించకపోతే, పలుకుబడి గల ప్రభుత్వాన్ని చూసినట్లే ఈ ప్రభుత్వాన్ని కూడా చూస్తారు. గిరిజనులు, హరిజనులు, బతికినా యుద్ధం లేవనిపిస్తున్నది."

శ్రీ బి. కృష్ణమూర్తిరావు (కాంగ్రెస్) గారు మాట్లాడుతూ యిలా అన్నారు:

"సాయుధ యొక్క భూములకు, చెరువు గర్భాలలోని భూములను పట్టాలు యివ్వకూడదు. అటి భూములను సాగుచేస్తున్న రైతులను వెళ్ళగొట్టకూడదని సభ్యులు అభిప్రాయంతో తెలియజేశారు. మొత్తం రాష్ట్రంలో భూములు లేని వ్యవసాయకూలీలు 67.50 ఎకరాలను సాగు చేస్తున్నారు. మద్రాసు మార్కెట్‌లో నాటికి 6½ వంతుల మంది వ్యవసాయం చేస్తున్నారు. అందులో నాల్గవవంతు మంది మాత్రమే భూములు లేని పేదవారు. ఇకనాటి లెక్కలనుబట్టి చూసినా ఎవరికీ అయిదు ఎకరాలు చొప్పున ఇవ్వడం సాధ్యం కాదు.

శ్రీ కొల్లా వెంకయ్య గారు:— ఎన్ని సంవత్సరాలుగా అభ్యంతరం లేకుండా వున్న భూములను రైతులు సాగు చేయడం మొదలు పెట్టగానే ఎలా అభ్యంతరకరమవుతాయి?

శ్రీ కృష్ణమూర్తిరావు గారు:— అనేక సంవత్సరాలుగా సాగుతున్నంత మాత్రాన తప్పు ఒప్పు కాదు. పోరంబోకులకు మాజీ సైనికులకు కూడా బంజరు భూములు యివ్వబడినప్పటికీ రాజకీయ బాధితులకివ్వబడ్డ భూములను గురించే ప్రతిపక్షం ఎప్పుడూ విమర్శిస్తున్నది. ఈ విషయంలో రాజాజీ ప్రతిపక్షానికి లొంగిపోయారు. బంజరు భూములను యిచ్చేటప్పుడు రాజకీయ బాధితులు, తర్వాత మాత్రమే భూములు లేని పేదవారికివ్వాలి."

శ్రీ డి. లక్ష్మీనరసింహరాజు కమ్యూనిస్టు, గారు మాట్లాడుతూ, పెద్ద...

సంవత్సరాలుగా భూములను తమ స్వాధీనంలో వుంచుకొన్న రైతులకు శిస్తులను విధించాలని, వారికి కూడా నీటి సౌకర్యాలు కల్పించాలని, నిజమైన రాజకీయ బాధితులకు భూములు యివ్వడం లేదని విమర్శించారు.

... కరువు ప్రాంతాలలోని నాలుగు భూములను సాగు చేసే భూస్వాములు ఆక్రమించుకొని వున్నారని, యిటువంటి వారిని ప్రభుత్వం వెళ్ళగొట్టబడలేక పోవడం శోచనీయమని పేర్కొన్నారు.

శ్రీ కె. శాంతయ్య గారు మాట్లాడుతూ నాగార్జున, ఎమ్‌బి యున్నారు అవిభాజిత భాగాల గురించి ప్రస్తావిస్తూ, ఆ జిల్లాలో దాదాపు 2,45,325 ఎకరాల బంజరు భూములున్నాయని, వాటిని కొండజాతివారికే కేటాయించ వచ్చునని సూచించారు.

తిరుగాలి శ్రీ ప్రగడ కోటయ్య గారు (ప్రజా పార్టీ) మాట్లాడుతూ యిలా అన్నారు —

"ప్రభుత్వమే ఈ విషయంలో పూనుకొనటం మంచిదని కనబడుతుంది. సహాయ సహకారాలు కూడా సూచించబడింది. ప్రభుత్వం యొక్క విలంబన చేసే భూములు లేని పేదవారి చిక్కులు మిక్కిలి బాధాకరం. గ్రామాలలోని సామూహిక భూములను, పేదలు తప్పు తెప్పుడుగా లెంబించు ఆక్రమించుకొని వున్నారు. సహకార సంఘాల ద్వారా బంజరు భూములను కేటాయించడం అభ్యాసనీయమని నేను కూడా అంగీకరిస్తాను. కాని, ఆ సంఘాలకు అన్నివిధాల సహాయం చేయ్యవలసి కూడా ఉంటుంది.

"లేకపోతే, పేదలకివ్వబడ్డ భూములను తిరిగి సంపన్నులకు అమ్మకానికి పెట్టే వారికి భూములను కేటాయించే సహకార సంఘాలకు కేంద్ర సహకారా సంస్థకు అఫిలియేట్ చెయ్యాలి. దానికి తగిన ఆర్థిక సహాయం లభిస్తుంది.

"భూముల కేటాయింపు కార్యక్రమం శీఘ్రంగా సాగడానికి ప్రతి జిల్లాలోను ఒక డిప్యూటీ కలెక్టరును ప్రత్యేకంగా నియమించాలి.

"పది ఎకరాలకంటె ఎవరికీ ఎక్కువ వుండకూడదు. వ్యవసాయ కార్మికుల అధికార పరిమితి, సులభంగా సాంఘిక సేవకులను రిజిస్టర్ చేసే విధానాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం కూడా సహకార సంఘాలకు సౌకర్యాలు పేద రైతులకు ఎరువులను, విత్తనాలను సరఫరా చేసి తద్వారా వ్యవసాయం అభివృద్ధి చేయాలి."

శ్రీ జి. సి. కొండయ్య గారు స్వతంత్ర సభ్యులు మాట్లాడుతూ కొన్ని చోట్ల భూములు లేని పేదవారికి యివ్వబడ్డ భూములు తిరిగి ధనికులకు అమ్మబడడం జరిగిందని, ప్రభుత్వం ఈ విషయం గమనించి, ముక్తి అక్రమాలను నివారించాలని పేర్కొన్నారు.

శ్రీ పి. గున్నయ్య (కాంగ్రెస్) గారు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీస్తూ, కేవలం పాలక పార్టీ సభ్యులు మాత్రమే మాట్లాడుతున్నారు, తక్క సభ్యులకు కూడా అవకాశం యివ్వబడుతుందో తెలిసికోదలచారని స్పీకర్‌ను అడిగారు. ఆ సభ్యులకు అవకాశమివ్వబడుతుందని స్పీకర్ హామీ యిచ్చారు.

కేవలం బంజరు భూములను కేటాయించి సంతృప్తి పొందకూడదని, ప్రభుత్వం వారికి అన్నివిధాల సహాయం కూడా చేయ్యాలని శ్రీ ఎల్. లక్ష్మణదాస్ అన్నారు.

వివిధ సభ్యులు సూచించిన కృషి సహాయ సంస్కరణలను అనుసరించి నిమిత్తం ప్రభుత్వం శాసన నిర్మాణం చేయ్యాలని శ్రీ పి. గున్నయ్య (కాంగ్రెస్) గారు చెప్పారు.

శ్రీ నల్లా మల్లారెడ్డి గారు (ప్రజాపార్టీ) మాట్లాడుతూ, పేదసాదలకు బంజరు భూములను కేటాయించేటప్పుడు ప్రభుత్వం యితర సౌకర్యాలను కూడా కల్పించాలని, వ్యవసాయం చేయ్యడానికి బాగా సౌకర్యాలను కూడా కల్పించాలని, ఇలా కేటాయించబడ్డ భూములను అన్యాక్రాంతం చెయ్యకూడదని, మరింత విధించాలని పేర్కొన్నారు.

సభ్యులు చెప్పిన విషయాలను తమ తెలుసుకున్నారని స్పీకర్ ఈ తరుణంలో హామీ యిచ్చారు.

గ్రామాలలోని చేతిపనుల చేసేవారికి కూడా బంజరు భూముల నివ్వాలని శ్రీ ఎస్. నారాయణప్ప గారు కోరారు.

అంతట శ్రీ ప్రకాశం గారు మాట్లాడుతూ, సభ్యులు అనేక సూచనలు చేశారని, వీటిని పరిశీలించడానికి ఎక్కువ కాలం వ్యవధి కావాలని పేర్కొన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"ఈ విషయం కలెక్టర్ల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వెంటనే ఈ విషయంలో ఏమీ చెయ్యడం సాధ్యం కాకపోవచ్చునని నిర్ణయించాను. ఈ విషయాన్ని పరిశీలనకు కొంత కాలం వారు వాయిదా వేయ్యవలసి వుంటుందేమోనని కూడా నేను భయపడ్డాను.

"ప్రతి జిల్లాలోను ఎన్ని బంజరు భూములున్నాయో, వాటిలో ఎంత భాగం భూములు లేని పేదలకు కేటాయించవచ్చునో తెలిసికోవడం ముందు అవసరం.

"అవసరమైన భూముల వివరాలను సేకరించడానికి 15 రోజులు వ్యవధి కావాలని కొరవిన్యాసం చేసాము మెంబర్ ఉద్యోగి అప్పుడు...

నర్సాపురంలో కమ్యూనిస్టుపార్టీ

కార్యాలయం సోదా

నర్సాపురం, ఫిబ్రవరి 23 — సి. ఐ. డి. (గ్రాండ్ యన్క్వైరీ) ఇన్‌స్పెక్టర్, పాలకొల్లు, స్పెషల్ సాయుధ పోలీసుల సహాయంతో శ్రీ జక్కం వెంకయ్య రావు, శ్రీ పి. వెంకటాచలం గారు యిన్‌చార్జి యున్నారని పేర్కొని నర్సాపురం పట్టణ కమ్యూనిస్టు కార్యాలయాన్ని, నర్సాపురం కిరిణం ఉదయం మూడు గంటలనుండి 12 గంటల వరకు సోదా చేశారు. కొన్ని కరపత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఉద్యోగుల పర్యటనలు, ఖర్చులు

కర్నూలు, ఫిబ్రవరి 25 — ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి ఇంత వరకు రాష్ట్రంలో ఏయే ఉద్యోగులు ఏయే ప్రాంతాలలో ఎందుకు పర్యటన చేశారో, అందుకు అయిన ఖర్చెంతో తెలుపవలసిందని అసెంబ్లీలో శ్రీ వి. వి. కె. రావు గారి ప్రశ్నకు ముఖ్యమంత్రి ప్రకాశం గారు జవాబిచ్చారు.

అటువంటి లెక్కలు నిర్ధారణకు వ్యవధి కావాలని, వ్రాయబడ్డ ఖర్చు కాగలవని అన్నారు.

"అయితే, ముఖ్యమంత్రికి తెలిసిన విధంగా ఉద్యోగుల పర్యటనలు చేసినట్లు చెప్పారు" అని శ్రీ వి. వి. కె. రావు ప్రశ్నించారు.

ప్రశ్న స్పష్టంగా లేదని, ఏ ఉద్యోగి పరిధి అయినా స్పష్టమైన ప్రశ్న అడిగితే జవాబు చెప్పబడగలదని ముఖ్యమంత్రి అన్నారు.

శాసన సభ్యులకు కూడా తెలియజేయకుండా ఆయా ప్రాంతాలలో గవర్నర్ ఉద్యోగులు పర్యటిస్తున్నారని, ఆ విషయం పత్రికల ద్వారా విజ్ఞప్తి చేయకపోవడం ఉచితమని శ్రీ రావు గారన్నారు.

ఈ పర్యటనలు పట్ల ఏదైనా అభ్యంతరాలుంటే చెప్పవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

బస్సు ప్రమాదంలో ఒకని మరణం

మాచెర్ల, ఫిబ్రవరి 21 — కోడేరు, తాడేపల్లిగూడెం మధ్య తిరుగుతున్న ఒక బస్సు 15 వ తేదీన తాడేపల్లిగూడెంకు వెళ్తూ మార్గమధ్యంలో బోల్తా పడటం వల్ల ... ఒకరు మరణించారు. ... తెగిపోగా ... ఆసుపత్రికి తరలించారు.

రాజు చెప్పిందంతవల్ల ఈ సమస్యా పరిశీలనకు అవకాశం ఏర్పడింది.

"ఈ విషయమై అభిప్రాయ భేదాలు లేవు. ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించిన వాటిని విషయమై ప్రభుత్వం యింకా పరిశీలించవలసి వుంది. ఈ పరిశీలనకు ఒకరెండు వారాలు పట్టవచ్చును. ఆ తరువాత ఎలా కేటాయించాలి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ భూమి అన్నింటిని సాగుచేసే అవకాశం వున్నందువల్ల పంచి పెట్టడానికి మనకు తెలియాలి కదా?

"ఈ సూచనలను అనుసరించాలంటే ఒక శాసనం చెయ్యాలి. అందుకే చాలా పెద్ద కార్యక్రమం. అందువల్ల ఈ తీర్మానంపై యిప్పుడు వోటింగ్ తీసికోవద్దని నా అభిప్రాయం. కాని, సభవారు అలా నిర్ణయిస్తే నాకు అభ్యంతరం మేమీ లేదు."

రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డి గారు చర్చను సమాప్తం చేస్తూ ఇలా అన్నారు:

"పలుల భూదాహం తీర్చాలని ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రసంగంలో అధికారులను ఏర్పాటు చేశారు. అందువల్ల ప్రతిపక్షంకంటె ఈ విషయంలో మేము తీసిపోము.

"గ్రామోద్యోగులు, తహసీల్దారులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారని కొందరు సభ్యులు సూచించారు. అయితే, కొన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం యింకా పూర్తికావాలని ప్రతిపక్షం ఎలాగోరుతున్నది? ముందు పంపకం చెయ్యడానికి పద్ధతులను రూపొందించడం అవసరం.

"నా అనుభవం గురించి చెప్పాలంటే, నా భూములను ఎవరెవరో సాగు చేస్తున్నారు. నాకు తెలియకుండానే నాకు కానిదైవచ్చే పలసా మూర్తి అనుభవిస్తున్నారు.

"ఇక, బంజరు భూములను వేలం వేయుటవిషయంలో కృష్ణా గోదావరిలోని లంక ప్రాంతాలను వేలం వేయ్యడం, వాటిని వెనకపడడం జరిగిపోయింది. ఇంకా ఆ విషయంలో నిర్ణయం చేయాలి. ఇక పశ్చిమ గోదావరి జిల్లాలో కొల్లేరు ప్రాంతంలోని భూముల విషయంలో భూములు లేని పేదలకు తిరిగి యివ్వాలని ఈ సూచనలు కూడా చేయ్యబడినాయి.

"నిజానికి తీర్మానాన్ని అనుసరించాలంటే అందరి సలహాను పొందాలని ఆశిస్తున్నాను."

తీర్మానంపై వోటింగ్ తీసికోవద్దని శ్రీ ప్రకాశం గారు తిరిగి క్షణాలలో కోరారు. వెంటనే కోటింగ్ జరిగింది.

కాని, తీర్మానంపై వోటింగ్ జరగాలని ప్రతిపక్షం పట్టుబట్టడంతో స్పీకర్ తీర్మానాన్ని సభ ముందుంచగా సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

అంత వ్యాప్తి చెందిన బొంబాయి దైవ బిరుదు పేరు...........



ఇంత వ్యాప్తిలో వున్న తివాచీ ఇంకొకటి లేదు...



ఏనుగ మార్కు జనప తివాచీలు యింత విస్తారమైన ప్రజాదరణ పొందడానికి ముఖ్య కారణాలే వున్నవి. అగ్రశ్రేష్ఠమైన జనప నారతో, అత్యంత సూక్ష్మమైన శ్రద్ధతో తయారు చేయబడింది. మీరు దీనిని మీ ఇండ్లలోను, ఆఫీసులలోను, హోటళ్ళలోను, యింకా ఏ కార్యానికైనా ఉపయోగించవచ్చును. మీ దగ్గర ఉన్న షాపులో అడగండి.

ఏనుగ మార్కు జనప తివాచీలు

తయారుచేసినది: బిర్లా జూట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.
మేనేజింగ్ ఏజంట్లు: బిర్లా బ్రదర్సు లిమిటెడ్.
8, రాయల్ ఎక్స్చేంజి ప్లేస్, కలకత్తా.
డిస్ట్రిబ్యూటర్లు: మూకర్స్ స్టోర్స్ (ఎంపోరియం), గాంధీనగర్, విజయవాడ (సౌత్ ఇండియా); కృష్ణకుమార్ మార్కెట్ కె. కో., 4.1, గాంధీనగర్, బెంగుళూరు సిటీ; మూకర్స్ స్టోర్స్ (ఎంపోరియం), 37, మింటు స్ట్రీట్, మద్రాసు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్

లిమిటెడ్

స్థాపితము 1895

హెడ్డాఫీసు: 8, అండర్‌హిల్ రోడ్డు, ఢిల్లీ.

పూర్తిగా బ్యాంకింగ్, ఎక్స్చేంజి సర్వీసులు చేయబడును

మొత్తము 300 ఆఫీసులు

మరియు

ప్రపంచ మంతటను కరెస్పాండెంట్లు ఈ బ్యాంకు కలిగియున్నది.

31-12-1953 నాటికి

డిపాజిట్లు: రు. 65 కోట్లు పైగా
ఆస్తులు: రు. 79 కోట్లు పైగా

బి. యస్. పురి, జనరల్ మేనేజర్



బాధ, తలనొప్పి, జలుబు, మరియు జ్వరంనుండి తక్షణం నివారణపొందుటకు



"సింప్లెక్సు" సరియైన వేళకు నిద్ర నుండి లేపే మీ సమస్యను సులభం చేయుచుంది. 3" తెల్లడయలు, రేడియం అంకెలు, ముల్లులతో, పూర్తిగా నికెల్ ప్లేటెడ్ కేసు, ఖరీదు రు. 20/- లు.
"ఆర్డర్‌తోపాటు రు. 5/- పంపండి"

L. BHAGAT & CO.
87-84, ABDUL REHMAN STREET, BOMBAY 3.
400, KALBADEVI ROAD, BOMBAY 2

ఉత్తేజకమైన ఆరోగ్యానికి

అడమిర్ విటమిన్ ఏ & (ప్రధానం: రేచీకట్లు) శక్తివర్ధకము బసిపాపలు, పిల్లలు, పెద్దవారందరికి

ఎం.జి.బి. షార్క్ లివర్ ఆయిల్
1500 I U. విటమిన్ 'ఏ'
100 I U విటమిన్ 'డి' గలది.
గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కోళికోడు
మద్రాసు ఇండస్ట్రీసు & కామర్సు డిపార్టుమెంటు విభాగము

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్రాబుల్ నం 3

ముఖ్య గమనిక

నం. 14 (ప్రశ్నలో "మనిషిని 'మత్తులో'" అను మాటలకు బదులు "తిజను" అనే మాట అచ్చు పొరపాటుగా పడలేదు. కాబట్టి 14 వ ప్రశ్న "(పత్రిక్ విజయం—అయిన మనిషిని ఇంతటి కెన్నికోటుంది" అనే దానికి బదులు "(ప్రత్యక్ష విజయం—అయిన పనిషిని తిజను మనకెంత కెన్నికోకుంది" అని చదువుకోవలెను.

ఈ సందర్భంలో పెక్కు విషయం స్పష్టపరుస్తున్నాము. ఇండియన్ లాంగ్వేజి స్క్రాబుల్ నుండి ఇండియన్ లాన్ గ్వేజ్‌కు ప్రశ్నలు గాని, మాటలు గాని తీసుకొని చేయడంలో సాధ్యమైనంత జాగ్రత్త తీసుకొంటూ ఉంది. అయితే, పొరపాటులో నాటికి వారు పొరపాటు గ్రహించ లేదు. అలాంటి వచనాలు ఇంగ్లీషులో ఉన్న వాటిని ప్రాధాన్యం ఇస్తు ఉంటాయి. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూసుకోవలసిందని కోరుతున్నాము.



పి. ఎస్. జి. పారిశ్రామిక వ్యాపార యిన్‌స్టిట్యూట్. పీలమేడు పి. ఓ. కోయంబత్తూరు

గార్డన్ వుడ్‌రాఫ్ అండ్ కో., (మద్రాసు) లిమిటెడ్
1/21, లిట్టరీ మిల్స్ రోడ్డు. జి. టి. మద్రాసు
చెంగల్పట్టు, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు, కృష్ణా, నెల్లూరు, విశాఖపట్టణం జిల్లాలకు పి. ఎస్. జి. ఉత్పత్తులకు డిస్ట్రిబ్యూటర్లు.

"గట్టిగా అమలు జరుపలేకపోతే, మద్యనిషేధం రద్దుకు నాకు ఎంతమాత్రం అభ్యంతరం లేదు"

—అసెంబ్లీలో ముఖ్య మంత్రి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 26—

మద్యనిషేధాన్ని ఖచ్చితంగా అమలు జరపడం అధికారులకు సాధ్యం కాకపోతే దాన్ని రద్దు చెయ్యడానికి తన మద్దతు తాను ఏమీ వెనుకాడ నన్న విషయాన్ని నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం గారు ప్రకటించారు.

శ్రీ సి. వి. కె. రావు (కమ్యూనిస్టు) గారి ప్రశ్నకు జవాబిస్తూ, తన ఈ దృక్పథాన్ని గత నవంబర్ లో మంత్రులు, అధికారుల సమావేశంలో స్పష్ట పరిచి వున్నానని శ్రీ ప్రకాశం గారు చెప్పా-న్నారు.

మద్యనిషేధాన్ని కొనసాగించడం మంచిదా, కాదా అన్న విషయాన్ని పరిశీలించేనిమిత్తం నియమించబడ్డ రామమూర్తి కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందినదని, దాని సిఫారసుల దృష్ట్యా ఈ సమస్య పరిశీలించబడగలదని ముఖ్యమంత్రి చెప్పా-న్నారు.

ఈ కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలించిన మీదట గాని ఇప్పుడు ఈ విషయంలో ముందుగానే ఏమీ చెప్పడానికి వీలుండదని ఆయన ఒక ఉపప్రశ్నకు జవాబిచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి (కమ్యూనిస్టు) గారికి జవాబిస్తూ, శ్రీ ప్రకాశం గారు ఇలా అన్నారు: "రామమూర్తి కమిటీ నివేదికను నేను చదివానో లేదో చెప్పడం నీకూ క్షేమం కాదు, నాకూ క్షేమం కాదు. ప్రస్తుత పరిస్థితులలో మద్యనిషేధంపై అభిప్రాయం వెల్లడించడం భావ్యంకాదు."

షార్ట్‌హ్యాండ్ పరీక్షలు

కర్నూలు కేంద్రం

మద్రాసు, ఫిబ్రవరి 25—1954 ఏప్రిల్ లో ఆంధ్రలో జరుగబోయే గవర్నమెంటు సాంకేతిక పరీక్షల సందర్భంలో ఇంగ్లీషు షార్టుహాండ్ లో హైస్పీడ్ పరీక్షలు కర్నూలులో మాత్రమే జరుపబడుతాయి. ఈ పరీక్షలు జరిగే తేదీ, స్థలం వివరాలు ఆంధ్ర గెజెట్టులో త్వరలో ప్రకటించబడతాయి. ఈ పరీక్షలకు హాజరుకాగోరిన అభ్యర్థులు కర్నూలును తమ కేంద్రంగా ఎన్నుకొనవచ్చు. ప్రత్యేక కారణాలమీద 1954 మార్చి 10 వ తేదీ దాకా దరఖాస్తులు తీసుకొనబడతాయి.

ఇండియన్ కాఫీ బోర్డు

1954 మార్చి - స్థానిక వేలములు

స్థానిక కాఫీ వేలములు దిగువ తేదీలలో ఆ యా చోట్ల జరుగును.

1. మైసూరు	9—3—54	మంగళవారం
2. బెంగుళూరు		
3. తంజావూరు	16—3—54	మంగళవారం
4. కొట్టాయం		
5. తిరుచునాపల్లి	17—3—54	బుధవారం
6. బళ్ళారి		
7. మధురై	19—3—54	శుక్రవారం
8. మద్రాసు		
9. పాలంకోట	22—3—54	సోమవారం
10. గుంటూరు		

స్థానిక వేలముల ఫలితములు సాధ్యమైనచో అదే రోజునగాని, మరునాడుగాని వేలం సెంటరువద్ద ప్రకటింపబడును.

నోటు:— చిక్‌మగలూరు, కోయంబత్తూరులలో స్థానిక వేలములు. చిక్‌మగలూరులోను, కోయంబత్తూరులోను స్థానిక వేలములు 1954 మార్చి నుండి మానివేయబడును.

ఎం. వి. కుత్తాలలింగం పిళ్ల,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

ఆంధ్రదేశంలో అన్ని ప్రాంతాల యందును సేల్సు డిపోలు గలవు.



శ్రేష్ఠమైనది—గ్యారంటీ గలది
రోజా పుష్పం
మార్కు
అగ్గిపెట్టెలనే
కొనండి.

తయారు చేయువారు:
1. పోప్ ది కింగ్ మాచ్ ఫ్యాక్టరీ, కోయిల్ పట్టి.
2. ది ఈస్టు ఇండియా మాచ్ ఫ్యాక్టరీ, కోయిల్ పట్టి.

రాబిన్ హుడ్



దాని ధరకు సర్వోత్తమమైన ఇండియాలో తయారైన సైకిల్
శ్రేష్ఠతకు తార్కాణం
రాలే
సెన్-రాలే
డిస్ట్రిబ్యూటర్లు: సెన్ అండ్ పండిట్ లిమిటెడ్

మద్యపాన నిషేధ విధానం

వివిధ పార్టీల దృక్పథాలు

కర్నూలు, ఫిబ్రవరి 25— 18 ఆరు సంవత్సరాలలోను మద్యనిషేధ చట్టం త్రాగుడును తొలగించ లేకపోయిందని, పైగా కొంగతనంగా సారా కాయడం కొత్త సమస్యను తెచ్చి పెట్టిందని నేడు శ్రీ గౌతులచ్చన్న గారి అధ్యక్షతను సమావేశమైన కృషీకార్ లోక్ పార్టీ కార్యవర్గం అభిప్రాయ పడింది. రామమూర్తి కమిటీ నివేదిక పట్ల ఏకీభావాన్ని ప్రకటించింది.

మద్యనిషేధాన్ని ప్రభుత్వం రద్దుచెయ్యకపోతే రాష్ట్ర విస్తృతమైన సత్యాగ్రహోద్యమాన్ని కొనసాగించాలనే తీర్మానం చెయ్యబడింది.

[ఇందుకు సంబంధించిన వార్తను నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రకటించింది. —ఎడిటర్]

నూతన ప్రాథమిక విద్యా విధానాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సమావేశం తీర్మానించింది. ఈ నూతన విద్యా విధానం ఎలా పని చేస్తున్నదో తెలుసుకోడానికి నియమించబడ్డ విచారణ సంఘానికి అనుకూలమైన రిపోర్టులను ఇవ్వవలసిందిగా ఉపాధ్యాయులు బలవంతపెట్టబడుతున్నారని ఈ సమావేశం ఆరోపించింది.

రామమూర్తి కమిటీ విచారణ ఒకప్రక్క కొనసాగుతుండగా, మరోప్రక్క డిప్యూటీ ముఖ్యమంత్రి మద్యనిషేధానికి అనుకూలంగా మాట్లాడడం, ప్రదేశ్ కాంగ్రెస్ తీర్మానం చెయ్యడం "ప్రజాస్వామిక సూత్రాలకు" విరుద్ధమని ఈ సమావేశం ఖండించింది.

ప్రభుత్వపు "అన్నపూర్ణ భూమి విధానం" కారణంగా చాలమంది భూస్వాములు కౌలుదారులను తొలగిస్తున్నారని చెప్పూంటూ, కౌలుదారుల తొలగింపును అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే చట్టం చెయ్యాలని ఒక తీర్మానం చెయ్యబడింది.

వివిధ తరగతుల వ్యవసాయ దారులకు అవసరమైన భూమి కమతాలను నిర్ణయిస్తూ వ్యవసాయ కూలీలకు కనిష్ఠ వేతనాలను నిర్ణయిస్తూ, వ్యవసాయోత్పత్తికి తగిన ధరను పలికించే హామీ నిస్తూ, భూమి ఖామందులకు, కౌలుదారులకు ఎవరి కెంత చెందాలనే వాటా నిష్పత్తిని నిర్ణయిస్తూ సమగ్రమైన వ్యవసాయ భూమి శాసనం చెయ్యాలని ప్రభుత్వం కోరబడింది.

భూములులేని వ్యవసాయ దారులకు మంజూరు చేసే నిమిత్తం బంజరు భూములను, శివాయ్‌జమా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, వాటిని సాగుకు ఇచ్చిన రైతులకు పూపతి హక్కులు కలిగించాలని మరో తీర్మానం చెయ్యబడింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఆశాభావం

కర్నూలు, ఫిబ్రవరి 25—రామమూర్తి కమిటీ సిఫారసులను పూర్తిగా అమలు జరిపితే—ఉదాహరణకు—ధారాళంగా కల్లు అమ్మకానికి అనుమతిస్తే—దానితో మద్యనిషేధమే పూర్తిగా అదృశ్యమైపోగలదని, అందువల్ల అటువంటి తీవ్రమైన మార్పులు తెచ్చిపెట్టే సిఫారసులను కాంగ్రెస్ అంగీకరించడం సాధ్యం కాకపోవచ్చునని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గోపాలరెడ్డి గారు "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ చెప్పా-న్నారు.

[ఈ ప్రకటనను కూడా అందినంతవరకు నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రకటించింది. —ఎడిటర్]

రామమూర్తి కమిటీ సేకరించిన సాక్ష్యాన్నే ఆధారంగా తీసుకొని మరో కమిటీ ఇందుకు పూర్తిగా వ్యతిరేకమైన సిఫారసులను చెయ్యడంకూడా సాధ్యమేనని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు.

రామమూర్తి కమిటీ ఆరోపించినట్లు అవినీతి అంతగా వ్యాపించి వున్నట్లయితే, ఆఫీసరులమీద తీవ్రమైన చర్య తీసుకోవడం అవసరమవుతుందని ఆయన చెప్పా-న్నారు. మద్యనిషేధం ఇండియాలో నే జయప్రదం కాకపోతే ప్రపంచంలో మరెక్కడా అది జయప్రదం కాదని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు. తాను దేశంలో పర్యటించి, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొన్న తర్వాతే మద్యనిషేధాన్ని రద్దు చెయ్యడానికి వ్యతిరేకంగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం తీర్మానించిందన్నారు.

కళ్యాణి కాంగ్రెస్ సందర్భంలో తాను మద్యనిషేధం పట్ల కాంగ్రెస్ వారు, కాంగ్రెస్ సంఘాలు అవలంబించవలసిన వైఖరి విషయమై ప్రధాని నెహ్రూ వుద్దేశం కనుక్కున్నానని, కాంగ్రెస్ ఆదర్శాల నుంచి దిగజారడం ఆయనకు ఇష్టంలేదని శ్రీ గోపాలరెడ్డి గారు చెప్పా-న్నారు.

మంత్రులు కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఆదేశాలకుబద్ధులై వుంటారు కాబట్టి, ప్రభుత్వం మీద ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ తీర్మానం బైండింగు కాదని ఆయన వివరించారు. అయితే, మద్యనిషేధ విచారణ సంఘం పర్యటన చేస్తున్నప్పుడు తమ సంఘటిత దృక్పథాన్ని ఆ కమిటీముందు పెట్టడానికి ప్రదేశ్ కాంగ్రెస్ సదరు తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు నెహ్రూ ఇవ్వగల సలహా, లేక ఆదేశం ఏదైనా సరే అమలు పరచబడగలదని, అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించగల స్వేచ్ఛను కలిగి వున్నారని ఆయన ప్రకటించారు.

కళా వెంకటరావుగారి విమర్శ

కర్నూలు, ఫిబ్రవరి 26—రామమూర్తి కమిటీ సిఫారసులను ఏ కాంగ్రెసువాది అంగీకరించ జాలడని నేడు కాంగ్రెస్ మాజీ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావు గారు ఒక ప్రకటన చేస్తూ చెప్పా-న్నారు.

మద్యనిషేధం రాజ్యాంగంలోని విధాన నిర్ణయ సూత్రాలలో ఒకటని, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఒక ముఖ్యభాగమని చెప్పూంటూ, మద్యనిషేధాన్ని రద్దుచేస్తే త్రాగి భార్యా బిడ్డలను ఇరుగు పొరుగు వారిని హింసపెట్టే స్వాతంత్ర్యం ఒకటి అదనంగా రాజ్యాంగం గ్యారంటీ చేస్తున్న 7 స్వాతంత్ర్యాలకు కలిసినట్లవుతుందని శ్రీ వెంకటరావుగారు చెప్పా-న్నారు. ఏమైనాసరే మద్యనిషేధం రద్దు కాగూడదన్నారు.

ప్రజాపార్టీ వైఖరి

మద్యనిషేధాన్ని రద్దు చెయ్యడానికి ప్రజాపార్టీ శాసనసభ్యులు సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది. రామమూర్తి కమిటీ సిఫారసులను అమలు పరచడం ద్వారా దానిని సాధించాలని సభ్యులు అభిప్రాయ పడుతున్నారట.

ప్రస్తుతం స్టేట్ అసెంబ్లీ వున్న పరిస్థితి దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీతో ఏదో ఒక విధమైన అంగీకారానికి రావడం తప్పని సరిగా ప్రజాపార్టీ భావిస్తున్నది.

శుక్రవారం జరిగే ఏ. పి. సి. సి. కార్యవర్గం, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సంయుక్త సమావేశంలో మంత్రులుంటారు. ప్రజాపార్టీ నాయకుడు శ్రీ టి. విశ్వనాథంగారు, ప్రజాపార్టీ సభ్యులు కూడా పాల్గొనగలరట.

ఈ సమావేశంలో ఈ సమస్య కూలంకషంగా చర్చించ బడగలదని, కాంగ్రెస్, ప్రజాపార్టీలకు అంగీకార యోగ్యమైన ఒక విధానం రూపొందించ బడగలదని విశ్వసించ బడుతున్నది.

నిజాంలో ఎగుమతి సుంకాల విధింపుకు అధికారం: మరొక ఏడాదికి ఢిల్లీ అనుమతి

హైదరాబాద్, ఫిబ్రవరి 26—హైదరాబాద్ ప్రభుత్వం ఎగుమతులపై సుంకం విధించే అధికారాన్ని మరొక సంవత్సరం వరకు పొడిగించడానికి భారత ప్రభుత్వం అనుమతించిందని, కేంద్ర ప్రభుత్వం సంవత్సరంపాటు ఈ అధికారాన్ని పొడిగించకపోయినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వానికి రెండున్నరకోట్ల రూపాయలు నష్టమై జాతి నిర్మాణ కార్యక్రమ వ్యయంలో తగ్గించవలసి వచ్చేదని ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నిన్న అసెంబ్లీలో తెలిపారు.

ఎగుమతులపై సుంకం ఈ ఏప్రిల్ 1 వ తేదీతో రద్దు కావలసివుంది.

స్వేచ్ఛగా బియ్యం అమ్మకం

హైదరాబాద్ సరఫరాశాఖా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు నేడు బజారులో స్వేచ్ఛగా బియ్యం వ్యాపారానికి ప్రారంభోత్సవం జరుపుతూ, బియ్యం హైదరాబాద్ రాష్ట్రం అవసరాలకు పోగా అన్య రాష్ట్రాలకు పది, పదిహేను వేల టన్నుల మేరకు ఎగుమతి చేయగల పరిస్థితి వుంటుందన్నారు.

హైదరాబాద్ రాష్ట్రం ఆయన ధాన్యాల కంట్రోలును స్వస్తి చెప్పడంతో ఇతర రాష్ట్రాలన్నిటికన్నా ముందంజ వేసిందన్నారు. కాని, ఉత్పత్తిదారుల, వినియోగదారుల శ్రేయస్సును రక్షించే బాధ్యత ప్రస్తుతం ప్రభుత్వంనుంచి వ్యాపారస్థులకు సంక్రమించిందని, వారు తమ బాధ్యతను నిర్వహించవలసి వుందని ఆయన హెచ్చరించాడు. ప్రభుత్వం తన గిడ్డంగులను, వాగనులను వ్యాపారస్థులకు అందుబాటులో వుండడానికి సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తుందన్నారు.

భారత రాజ్యాంగం సవరణ

భారత రాజ్యాంగంలో సవరణ విషయమై ప్రతిపాదన చేయవలసిందని ఢిల్లీ హైదరాబాద్ ప్రభుత్వాన్ని కోరిందని ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణ రావు గారు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఈ ప్రతిపాదనలను అసెంబ్లీలో తెలుపడం ప్రజల ప్రయోజనానికి తోడ్పడదని ఆయన అన్నారు.

రాజప్రముఖ్‌కు ధన్యవాద సమర్పణ

హైదరాబాద్ అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 25—హైదరాబాద్ అసెంబ్లీలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ చీఫ్ విప్ శ్రీ శ్రీపాటి రావ్ సేవా సేకర్ ప్రతిపాదించిన రాజప్రముఖ్‌కు ధన్యవాద సమర్పణ తీర్మానం మూడు రోజుల చర్చ తర్వాత నేడు ఆమోదించబడింది. దీనికి ప్రతిపాదించబడిన 44 సవరణలలో కొన్ని వుపసంహరించబడ్డాయి; కొన్ని త్రోసి వేయబడ్డాయి.

రాష్ట్ర పునర్నిర్మాణం విషయమై కేంద్ర ప్రభుత్వం ఫజల్ అలీ కమిషన్‌ను నియమించినప్పటికీ, హైదరాబాద్ విభజన విషయమై రాజప్రముఖ్ ప్రసంగంలో ప్రస్తావన లేకపోవడం విచారకరమని తెలిపే ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశ్‌పాండే సవరణకు అనుకూలంగా 47 వోట్లు ప్రతికూలంగా 78 వోట్లు వచ్చాయి.

ఈ సవరణపై జరిగిన చర్చలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేయాలని పైనుంచి ఆదేశం వస్తే ఆవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వంకూడా చేస్తుందన్నారు. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాల భవిష్యత్తును గురించి అభిప్రాయాలను ప్రకటించలేదని, ఫజల్ అలీ కమిషన్‌కు అభిప్రాయాలు ప్రకటించడం రాజకీయపక్షాలు చేయవలసిన పని అని అన్నారు. హైదరాబాద్ ప్రభుత్వం హోదాలో అలాంటి చర్యలు తీసుకోవలసిన అవసరమున్నట్లు భావించడంలేదని, ఫజల్ అలీ కమిషన్‌కు తన అభిప్రాయం తెలుపాలని ప్రభుత్వానికి ఆదేశమిచ్చే పక్షంలో, ఉన్నత ప్రభుత్వస్థాయి చర్చల తర్వాతే నిర్ణయించబడుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వం ప్రజాసామాన్యాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేసిందని, అద్భుతాలు చేసిందని ప్రభుత్వం చెప్పుకోవడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఫలానా సభ్యునికి ఇష్టమైన విషయం రాజప్రముఖ్ ప్రసంగంలో లేదన్న కారణంగా ప్రతిపక్ష సభ్యులు దానిని విమర్శించ వద్దని ఆయన కోరారు.

ల్యాండ్ కమిషన్ ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి

పరిస్థితుల పరిశీలన

హైదరాబాద్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేడు సమావేశమై ల్యాండ్ కమిషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి వోడిపోయిన కారణాలను గురించి చర్చించారు. ఇద్దరు కాంగ్రెస్ వారిలో ఒకరు వోడిపోవడం పాఠకులకు విదితమే. ఇద్దరికి చెరి 88 వోట్లు రాగా బొమ్మ బొరుసుతో నిర్ణయించవలసివచ్చింది.

పార్టీ సభ్యులు తమ ప్రతినిధులిద్దరికీ వోట్లు వేసినతర్వాత, మూడో వోటు వేయవలసి వచ్చినప్పుడు, తమ సభ్యులకు నష్టకరం కాని విధంగా ఏమి చేయాలో కాంగ్రెస్ సభ్యులకు తెలీలేదు. దీనికి కారణం పార్టీనుంచి ఏవైనా ఆదేశం గాని, విప్ గాని లేకపోవడమే. కనుక ఈ వోట్లన్నీ ఇతర సభ్యులకు వేయడం కారణంగా, స్వతంత్ర సభ్యుడు శ్రీ నారాయణరెడ్డి గారికి, యునైటెడ్ పీపుల్స్ పార్టీ నాయకుడు శ్రీ రాజారాం గారికి అదనంగా ఎక్కువ వోట్లు వచ్చి, కాంగ్రెస్ సభ్యుల విజయానికి హాని కలిగే పరిస్థితి ఏర్పడింది. స్టేట్స్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీచేస్తున్న ముగ్గురు కాంగ్రెస్ వారి విషయంలోను ఇలాంటి ప్రమాదం జరుగకుండా పార్టీ హెచ్చరించింది.

స్టేట్స్ కౌన్సిల్‌కు అభ్యర్థుల నిర్ణయం

ఢిల్లీ వైఖరిపట్ల అసంతృప్తి

స్టేట్స్ కౌన్సిల్ సభ్యత్వానికి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించిన ముగ్గురిలోను ఇద్దరి విషయంలో కాంగ్రెస్ సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు ఇంతవరకు నిరాకరించనందుకు ఇక్కడి కాంగ్రెస్‌వర్గాలలో కొంత అలజడి ఏర్పడింది. పార్లమెంటరీ బోర్డు ఇంతవరకు మీర్ అక్బర్ అలీఖాన్ పేరును మాత్రమే ఆమోదించింది. తక్కిన ఇద్దరిలో ఒకరు శ్రీ రఘుజాగీర్దార్, రెండవవారు నిమ్నజాతి నాయకుడు శ్రీ క. హెచ్. సుబ్బయ్యగారు.

శ్రీ జాగీర్దార్ అభ్యర్థిత్వాన్ని ఆమోదించడంలో కొంత చిక్కు ఏర్పడిందట. శ్రీ కొండా నారాయణ గారినే తిరిగి ఎన్నుకోవాలని కేంద్ర పార్లమెంటరీ బోర్డు సూచించిందట. శ్రీ జాగీర్దార్ లోగడ కాంగ్రెస్‌కు చేసిన సేవనుబట్టి ఆయన అభ్యర్థిత్వాన్ని ఆమోదించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కేంద్రాన్ని తిరిగి కోరిందట. శ్రీ సుబ్బయ్యగారి విషయంలో ప్రారంభంలో చిక్కులు వచ్చాయట. శ్రీ సుబ్బయ్యగారి ప్రోత్సాహంతోనే అసెంబ్లీలోని ముగ్గురు నిమ్నజాతి సమాఖ్యసభ్యులు కాంగ్రెస్‌లో అసోసియేట్ సభ్యులుగా చేరారు. కనుక ఆయనకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వవలసి వచ్చిందని బోర్డుకు వివరించబడిందట.

సోవియెట్ సాంస్కృతిక దళం రాక

రష్యా సాంస్కృతిక రాయబారవర్గ ప్రతినిధులు మద్రాసునుంచి నేడు విమానంలో ఇక్కడికి వచ్చారు. స్పెషల్ రైలు కొంచెం ఆలస్యంగా వచ్చింది. అయినా వారికి స్వాగతమివ్వడానికి ప్రజలు అసంఖ్యాకంగా వచ్చారు.

హైదరాబాద్ మేయరు శ్రీ మాదపాటి హనుమంతరావుగారు స్వాగతమిచ్చారు.

బొంబాయి, ఫిబ్రవరి 26—రాష్ట్ర పునర్నిర్మాణ సంఘానికి సంయుక్త కర్ణాటక నిర్మాణాన్ని గురించి ముందుగా ఒక నివేదికను సమర్పించే సందర్భంలో మార్చి 5, 7 తేదీలలో ముఖ్య కర్ణాటక కాంగ్రెసు నాయకులు బొంబాయిలో సమావేశమవుతున్నారు. కన్నడ ప్రాంతానికి సంబంధించిన రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన ప్రాజెక్టులను గురించి కూడా ఈ సమావేశంలో ఒక నివేదిక తయారు చెయ్యబడగలదట.

చెరువు గర్భాల సాగు

చట్టవిరుద్ధమని మంత్రి కోటిరెడ్డిగారి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 25—చెరువు గర్భాలసాగు ప్రశ్న తిరిగి నేటి అసెంబ్లీ సమావేశంలో రేకెత్తింది.

శ్రీ కె. కృష్ణరావుగారి ప్రశ్నకు రెవిన్యూమంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు జవాబిస్తూ పెంబర్తి (నెల్లూరు తాలూకా) లోని తూరుచెరువు గర్భభూములు అధికారం లేకుండా సాగు చెయబడ్డాయని చెప్పారు. ఆ సాగు చెయ్యడం అయినా క్రమంగాలేదని ప్రభుత్వానికి తెలియజేయబడిందన్నారు.

చెరువు గర్భాలను ఇతరులకు ఇవ్వడం 1921 లోనే నిషేధించబడివున్న కారణాన ఆక్రమణాలు చట్టవిరుద్ధంగా పరిగణించి ప్రతిసంవత్సరం అట్టి వాటిపై పెనాల్టీలను ప్రభుత్వం విధిస్తున్నదన్నారు.

ఆ చెరువు విడిచిపెట్టుకో బడినట్టిదో కాదో తనకు పూర్తిగా తెలియదని, విడిచిపెట్టుకోబడిన చెరువులను ఆక్రమించుకోవడంకూడా చట్ట విరుద్ధమేనని, అవి ముందుకు ఉపయోగపడ వచ్చునని మంత్రి అన్నారు.

రాజకీయ బాధితులకు ఇవ్వబడ్డ చెరువు గర్భాల విషయంలోకూడ ఈ అభ్యంతరం వుంటుందాఅని శ్రీ డి.లక్ష్మయ్య ప్రశ్నించగా, వుంటుందని మంత్రి అన్నారు.

ఈ రకమైన భూముల మంజూరు విషయంలో వివరంగా చెప్పడానికిమంత్రిపూనుకోగా, శ్రీ నాగిరెడ్డి ఒక అభ్యంతరాన్ని చెపుతూ, అసలు ఈ ప్రత్యేక చెరువుగర్భం విడిచిపెట్టుకోబడిందా, కాదా అన్న ప్రశ్నకు స్పష్టంగా మంత్రి జవాబివ్వలేదని అన్నారు. అడిగిన సమాచారాన్ని స్పష్టంగా ప్రభుత్వం ఇచ్చేటట్లు శ్రద్ధతీసుకోవాలని స్పీకర్‌ను కోరారు.

అందుకు స్పీకర్ జవాబిస్తూ, సభ్యులు సూటి ప్రశ్నలు వేస్తే ప్రభుత్వం నుంచి సూటి జవాబులు రాగలవన్నారు. సభ్యులడిగే ప్రశ్నలు అస్పష్టంగా వుండగూడదన్నారు.

"ఈ ప్రత్యేక చెరువు విడిచి పెట్టుకో బడిందేనా? అయితే, ఇప్పటికి 9 సంవత్సరాలనుంచి దానిని సాగు చేసుకొంటున్న రైతులు పెనాల్టీలులేకుండా ఇకముందు కూడా సాగు చేసుకోడానికి అనుమతించబడగలరా?" అని నాగిరెడ్డి గారుఅడిగారు.

అదివిడిచి పెట్టుకోబడిన చెరువని సభ్యుడు చెపుతున్నాడని, ప్రశ్న రెండవ భాగం ఆలోచించ బడగలదని మంత్రి అన్నారు.

శివాయ్ జమా భూముల సాగుపై భూమి పరిమాణంతో నిమిత్తం లేకుండా కనీస మొత్తం పెనాల్టీ విధించబడాలన్న రూలు, లేక వుత్తరువు ఏదైనా వున్నదా అన్న కృష్ణరావుగారి ప్రశ్నకు లేదు అని మంత్రి జవాబిచ్చారు. సంవత్సరాల తరబడిగాని రథ్యంతరంగా సాగు చేసుకొని బతుకుతున్న శివాయ్ జమా భూములను ఎప్పుడైనా అభ్యంతరకరంగా ప్రకటించి పెద్ద పెనాల్టీలు వసూలు చెయ్యడానికి అవకాశమిచ్చే వుత్తర్వులు కూడా ఏమీ లేవని మంత్రి అన్నారు.

ఆ భూములకు సంబంధించిన వుత్తర్వులు ఏవైనా జారీ చేయబడే ముందు వాటి ఆక్రమణదారులకు ముందుగా తగిన నోటీసులు ఇవ్వబడతాయన్నారు.

పెనాల్టీ రేట్లను నిర్ణయించే సూటి

(మిగతా 6 వ పేజీలో)

ఆంధ్రరాష్ట్రంలో పోలీసు ఖర్చులు

నెలకు దాదాపు 7 లక్షలని అసెంబ్లీలో ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 24—ఆంధ్ర రాష్ట్రంలో 10,719మంది పోలీసు కానిస్టేబిల్సు వున్నారని, వారికింద నెలకు 5,42,200 రూ. ఖర్చు జరుగుతున్నదని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారి ప్రశ్నకు సమాధానం చెప్పారు. పోలీసు ఉద్యోగులకు సంబంధించిన కింది వివరాలు కూడా చెప్పారు: "సబ్-ఇన్‌స్పెక్టర్లు 753 వారికింద నెలకు ఖర్చు 92,190 రూ. ఇన్‌స్పెక్టర్లు 133 వారికింద నెలకు ఖర్చు 37,700 రూ. డిప్యూటీ సూపరింటెండెంటులు 39. వారికింద నెలసరి ఖర్చు 1,41,400 రూ.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత పోలీసుల సంఖ్య పెరిగినదేమీ చెప్పడానికి నోటీసు కావాలని డిప్యూటీ ముఖ్యమంత్రి చెప్పారు.

డిప్యూటీ సూపరింటెండెంటుల పదవులు అవసరం కాదా? అని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, పోలీసుల కింద నెలకు దాదాపు జరిగే 7 లక్షల రూపాయల ఖర్చులోను పోలీసు సూపరింటెండెంటుల కింద ఖర్చు 14,000 రూపాయలు మాత్రమేనని, కొన్ని జిల్లాలు చాలా పెద్దవిగా వున్నందున వీరి అవసరం కలదని తలంచబడినట్లు చెప్పారు. అదీకాక ఈ విషయం అనేక దఫాలు పరిశీలించబడి, ఈ పదవులు ప్రత్యేకంగా వుండడం అవసరమన్న నిర్ణయాలు జరిగినవని చెప్పారు కూడా.

దీనిపై సభ్యులు అనుబంధ ప్రశ్నలు అడుగుతూ, కడప, నెల్లూరులలోని పోలీసు కానిస్టేబిల్సును కర్నూలుకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి కారణమేమని ప్రశ్నించారు. దానికి డిప్యూటీ ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, ట్రాన్స్‌ఫర్ చేయడానికి తగిన కారణాలు కలవన్నారు. పోలీసుల పని తగ్గించడానికి ఉపయోగించే సూచనలు చేయాలని కోరుతూ ఈ ట్రాన్స్‌ఫర్లను గురించి తాను విచారించగలనన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆంధ్రరాష్ట్రానికి ముగ్గురు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్స్ కలరని తెలియజేశారు.

రిజర్వ్ లను గురించి వచ్చిన ఫిర్యాదులకు సమాధానం చెబుతూ, హైదరాబాద్ లో పోలీసుచర్యల సందర్భంలో సబ్-ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోషన్ చేయబడిన వారిని తిరిగి హెడ్ కానిస్టేబిల్సుగా మార్చారని, ఖాళీలు వచ్చినప్పుడు వీరిని తిరిగి ప్రమోషన్ చేయడం జరుగుతుందని అన్నారు.

పోలీసు శాఖలో ఇంకా కొందరు ఆంధ్రేతరులు వుండడాన్ని గురించి వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఆంధ్రరాష్ట్రంలో వివాహాలు చేసుకున్న వారిని ఆంధ్రులుగానే పరిగణించామని, వారిని పంపించి వేయడం న్యాయం కాదని అన్నారు. "ఇలా పంపించి వేస్తే, మలాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానం వంటిదే మనం కూడా అనుసరించినట్టు కాగలదు" అన్నారు కూడా.

పోలీసు జవానులు (ఆర్డర్లీస్) తమ ఆఫీసర్ల పిల్లలు ముద్దుచేసేటట్లుగా వున్నప్పుడు వారిని ఎత్తుకొని ఆడిస్తూవుంటే అభ్యంతరం వుండదని ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు: తోటలకు నీళ్లు పోయించడం వగైరా పనులు చేయించరాదన్న ఉత్తర్వులు పోలీసు ఆఫీసర్లందరికీ పంపించినట్టు చెప్పారు కూడా.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, ఫిబ్రవరి 26—

అమ్మకం పన్ను	రూ.	అ.	పై.
సవరం చిల్లరధర	53	4	0
పాట్లా బంగారం	88	4	0
మూసా బంగారం	86	12	0
వెండి పదతులాలు	166	0	0
వెండి తులం 1..	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	154	156.0.0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎస్.ఎస్.ఎ. రెడీ		305.0.0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బేంక్		32.12.9
ఆశోక్ బేంక్		33.4.9
ఎవరాన్ బేంక్		33.4.9
ఆముదం 500 తిరుపత్తూరు		240.0.0
సేలమ్ లోటస్, స్వాన్ బేంక్ 37½		
పౌనుల, దబ్బాతో సహా		20.0.9
పంచదార 2 అండర్		
బ్రిటిష్ రిఫైన్డ్ సుగర్		86.0.9
జర్మనీ బీట్ సుగర్		
223 పౌనుల బస్తా		84.12.9

ఆకోలా మార్కెట్

ఆకోలా, ఫిబ్రవరి 26— వేరుసెనగపప్పు రెడీ 158.0.0. మార్చి 151.0.0; వేరుసెనగనూనె రెడీ రూ. 14-0.0; మార్చి 14-4.0. ఏప్రిల్ 14-1.0; వేరుసెనగపిండి రెడీ. 205; మార్చి 203 ఏప్రిల్ 213. గుత్తి వేరుసెనగ కాయ 6.4.0. కోరమండల్ 6.2.0.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 26—

అమ్మకం పన్ను	రూ. అ. పై.
పాట్లా బంగారం రెడీ	87.10.0
వెండి 100 తులం	163.11.0
సవరను	57.12.0

న్యూయార్క్ ప్రత్తి (మే)

న్యూయార్క్, ఫిబ్రవరి 25—

నేటి ఓపెనింగ్ —	34.30
నేటి క్లోజింగ్ —	34.23

1954 ఫిబ్రవరి 27. శనివారం
విజయనామ సంవత్సర మాఘ బహుళ నవమి
నవమి ప|| 2.11 గంటలవరకు
జ్యేష్ఠ ఉ|| 8.15 గంటలవరకు
వర్జ్యం: పా|| 4.33 నుండి 6.23 గం||కు

సికిందరాబాద్, ఫిబ్రవరి 25—రష్యన్ కళాకారుల ప్రదర్శనం చూడడానికి 50 మంది ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు శుక్రవారం ఉదయం ఇక్కడికి వస్తారని తెలుస్తున్నది. శాసన సభ్యులు హైదరాబాద్ రావడానికి వీలుగా ఉండే నిమిత్తం ఆంధ్ర అసెంబ్లీ ఒకటి, రెండు రోజులపాటు సమావేశం కావని తెలుస్తున్నది.

పొగత్రాగేవాని స్వప్నం

నా పొగత్రాగే సమస్యకు పరిష్కారం కలగన్నాను. బినాకా టూత్‌పేస్టును గురించి స్వప్నం వచ్చింది.

శాస్త్రీయమైన ద్రవ్యములతో తయారు చెయబడ్డ బినాకా టూత్‌పేస్టు నికోటైన్ మచ్చలను పోగొట్టి, నోటిలోని పొగాకు వాసనను రూపుమాపుతుంది—పొగత్రాగే వాని స్వప్నం నిజమైనది.

బినాకాలో (గులాబి) సల్ఫోరిసినోలియేట్ అనబడే ద్రవ్యము చేరివున్నది.

బినాకా గ్రీన్‌లో ఇంకను దుర్వాసన పోగొట్టు శక్తి చేయబడ్డ ప్రకృతి ద్రవ్యం క్లోరోఫిల్ కలిసి వున్నది.

మీరు ఏది తీసుకొన్నా అది మంచిదే.

సిబా తయారుచేసిన అతి శ్రేష్ఠమైన టూత్‌పేస్టు

సిలోన్ రేడియోలో వినండి:— సోమవారాలు రా. 8 గం. లకు బినాకా హిట్ పెరేడు; మంగళవారాలు రా. 8 గం. కు బినాకా మౌజ్‌మజా; బుధవారాలు రా. 8 గం. కు బినాకా గీతమాల

రైళ్లలో 3 వ తరగతి ప్రయాణీకులకు క్రమంగా మరిన్ని సౌకర్యాలు

—స్టేట్సుకౌన్సిల్‌లో శ్రీ అళగేశన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 — మూడవ తరగతిలో ప్రయాణం సుఖతరం చేయబడిందని, ఇలా చెయ్యడం ఇకముందు చేయవలసింది ఏమీ లేదనే అర్థంతో కాదని రైల్వేల ఉపమంత్రి శ్రీ అలగేశన్‌గారు నేడు స్టేట్సు కౌన్సిల్‌లో ప్రకటించారు.

స్టేట్సు కౌన్సిల్‌లో రైల్వే బడ్జెట్టుపై జరిగిన చర్చలో ఉపమంత్రి జోక్యం కలిగించుకొని రైల్వేల సమ్మేళనం వల్లనివా స్టేటు రైల్వేలవారి సమ్మతి పన్నగిల్లిందనే వాదనను ఖండించారు. రైల్వేలసమ్మేళనం గురించి ఇప్పుడే బాగోగులను నిర్ణయించడం సమంజసం కాదని ఆయన అన్నారు.

కొత్త రైల్వేమార్గాలను నిర్మించాలనే ప్రతిపాదనలను గురించి చెబుతూ, ఈ సందర్భంలో దేశంలో వ్యవసాయిక, ఖనిజసంపదల అభివృద్ధికి దోహదం ఇచ్చే రైల్వే మార్గాలకు సహజంగా ప్రథమ స్థానం యివ్వబడుతుందని శ్రీ అలగేశన్ చెప్పారు.

వివిధ పట్టణాలలో రైల్వే లెవెల్ క్రాసింగులకు బదులుగా ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలనే ప్రతిపాదనల గురించి మాట్లాడుతూ, ఈ విషయం రైల్వేశాఖవారు చొరవ తీసుకొని స్థానిక సంస్థలకు అప్పుగా ఇచ్చే నిమిత్తం ఒక కోటి రూపాయలను కేటాయించాలని ప్లానింగ్ కమిషన్‌కు సూచించారని, వీటి నిర్మాణం సందర్భంలో రైల్వే శాఖవారు తాము చేయవలసిన కృషిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని రైల్వేల ఉపమంత్రి హామీ ఇచ్చారు.

స్టేట్సు కౌన్సిల్‌లో రైల్వే బడ్జెట్టుపై నేడు చర్చ ప్రారంభం అయినప్పుడు సర్దార్ బుధసింగ్ (జమ్మూ-కాశ్మీర్), మాట్లాడుతూ కాశ్మీర్‌లో మధోపూర్ ఉధంపూర్‌ల మధ్య రైల్వే కలయికకు పాకిస్తాన్ ఆకస్మికంగా రాష్ట్రంపై దండెత్తి వచ్చిన సందర్భంలో అత్యంత ప్రాముఖ్యత ఉందని తెలిపారు.

అంతట ఇండియా రక్షణశాఖ మంత్రి శ్రీ మహావీర్ త్యాగి చర్చలో జోక్యం కల్పించుకొని కాశ్మీర్‌పై పాకిస్తాన్ వెంటనే దాడి జరుపగలదనే భయం ప్రస్తుతం లేదని, అలాంటిది సంభవించినా, అటువంటి రైల్వే కలయిక లేకుండానే దానిని ఎదుర్కొనడానికి ఇండియా సైన్యం సర్వదా సంసిద్ధంగానే ఉంటుందని సమాధాన మిచ్చారు.

సెంట్రల్ రైల్వేకి హైదరాబాద్‌ను హెడ్‌క్వార్టర్సుగా చేయాలని శ్రీ యస్. బి. దేశముఖ్ (ప్రజా-సోషలిస్టు పార్టీ—హైదరాబాద్) సూచించారు.

మూడవ తరగతి బోగీలలో ప్రయాణీకులు పరిమితికి మించి ఎక్కకుండా వుండేటట్టు చూడడానికి, టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసేవారిని అరికట్టడానికి ప్రతిమూడవతరగతి పెట్టెలో ఒక కండక్టరును నియమించాలని శ్రీమతి సావిత్రి నిగమ్ (కాంగ్రెసు - ఉత్తర ప్రదేశ్) గారు సూచించారు.

మంత్రి సమాధానం

రైల్వే బడ్జెట్టులో చూపబడిన మిగులుపై సభ్యులు చేసిన విమర్శపట్ల వైముఖ్యం తెలుపుతూ అట్టి విమర్శ బాధ్యతతో చేసేది కాదని ఉపమంత్రి అన్నారు.

మూడవ తరగతి ప్రయాణీకులకు చేయబడిన సౌకర్యాలను గురించి చెబుతూ రైల్వే శాఖవారు మూడవతరగతి ప్రయాణీకులకు అధిక సౌకర్యాలను కల్పించడమే ప్రధాన ఆశయంగా పెట్టుకొన్నారని శ్రీ అలగేశన్ అన్నారు.

రైల్వే ఉద్యోగులకు కల్పించబడిన సౌకర్యాలను గురించి మాట్లాడుతూ, దేశంలోని ఇతర పౌరులకంటె వీరు ఎక్కువగా సౌకర్యాలను అనుభవిస్తున్నారని ఉపమంత్రి తెలిపారు.

రైల్వేలలో పాత వాటి స్థానే కొత్త వాటిని చేర్చడంలో ప్రతిష్టంభన ఏర్పడిందనే భావం శ్రీ సుందరయ్యగారికి ఎలా కలిగిందో తనకు తెలియడం లేదంటూ ఉపమంత్రి ఈ దిగువ వివరాలను ఇచ్చారు.

'పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కాకపూర్వం 8,209 ఇంజన్లు ఉన్నవి. వీటిలో పాతబడి పోయిన ఇంజన్లు 2,554 ప్రణాళిక అమలు జరిగే కాలంలో పాతబడిపోయే ఇంజన్ల సంఖ్య 3,596 దాకా ఉంటుంది. కొత్తగా 1,611 ఇంజనులు చేర్చబడతాయి. దీని ప్రకారం ప్రణాళిక పూర్తయ్యేసరికి పాతబడ్డ ఇంజన్ల సంఖ్య 1,985 దాకా ఉంటుంది. ఈ లెక్కల ప్రకారం ప్రణాళికకు ముందు నాటికి 32.1 వంతుల వరకు పాతబడిపోయిన ఇంజన్లు ఉన్నవి. కాని, ప్రణాళిక పూర్తయ్యేసరికి పాతబడి పోయిన ఇంజన్లు నాటికి 24.2 వంతులు మాత్రమే ఉంటాయి'

అష్టైశ్వర్యాలు గల అసెంబ్లీ బంట్రోతు

పాట్నా, ఫిబ్రవరి 24—బీహార్ శాసన సభకు చెందిన ఒక బంట్రోతు నేడు ఆ సభకు ఏనుగు ఎక్కి వచ్చాడు.

ఉద్యోగం పురుష లక్షణమని తాను ఉద్యోగం చేస్తున్నానే కాని పూటకి లేక కాదని, ఇంకా మాట్లాడితే తనకొక ఏనుగుకూడ కలదని అతడు మాటల సందర్భంలో అనగా తన తోటి బంట్రోతులు, ఆఫీసరులు అతడిని ఎగతాళీ చేశారట. తన మాటల్ని రుజువు చేసుకోవడంకోసం నేడు తన ఏనుగు ఎక్కి వచ్చానని అతడు చెప్పాడు.

దెనిసింగ్ అతడి పేరు; పత్రికా విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ, నాబత్‌పూర్‌లో కాలువ కింద బంగారంపండే 100 ఎకరాల భూమి కూడ తనకు కలదని, ప్రభుత్వోద్యోగం పట్ల కలవ్యామోహం కొద్దీ తాను ఈ నౌకరీ చేస్తున్నానని చెప్పాడు.

ఒక బంట్రోతుకోసం నడకొండ వంటి ఒక దంతి సెక్రటేరియట్ వాకిట నిలిచివుండడం పాట్నా మొత్తానికే అపూర్వం, ఆశ్చర్యకరం అయింది.

రైల్వే సప్లిమెంటరీ బడ్జెట్టు

ప్రజాప్రతినిధుల సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—1953-54 వ సంవత్సరం రైల్వే శాఖకు చెందిన 33,17,68,000 రూపాయల సప్లిమెంటరీ బడ్జెట్టును నేడు ప్రజాప్రతినిధుల సభ ఆమోదించింది.

పరిపాలనకు, మరమ్మతులు - నిర్వహణకు చెందిన 68,54,000 రూపాయలు, 2,31,30,000 రూపాయల పద్దులపై చర్చ కేంద్రీకరించబడింది.

శ్రీ క. ఆనందన్ నంబియార్ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ రైల్వే సర్వీస్ కమిషన్‌కు సభ్యులుగా నిజాయితీగల వారినే నియమించాలన్నారు. రిటైర్ అయిన రైల్వే ఉద్యోగులను కమిషన్ సభ్యులుగా నియమించగూడదన్నారు.

అధికధరల అలవెన్సులో కొంతభాగం జీతాలలో కలిపి వెయ్యడంవల్ల అదనపు ఖర్చు తగ్గిందన్న విషయంపై మిస్టర్ ఫ్రాంక్ ఆంథోనీ మాట్లాడుతూ, ఆ కలిపి వెయ్యడంవల్ల రైల్వేశాఖ క్రింది ఉద్యోగులలోను నూటికి 90 వంతుల మందికి నష్టం కలిగిందని అన్నారు. ఇది రైల్వే వర్కర్లను ఒక విధంగా మోసంచెయ్యడం వంటిదన్నారు.

డిప్యూటీ రైల్వేమంత్రి శ్రీ అలగేశన్ మాట్లాడుతూ, ఈ అదనపుఖర్చులో చాలవరకు గాడ్గిల్ కమిటీ సిఫార్సులను అమలు పరచడంవల్లనే కలిగిందన్నారు. మిస్టర్ ఆంథోనీ విమర్శ అసంగతమన్నారు.

రైల్వే పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞాన మున్నవారినే రైల్వే సర్వీస్ కమిషన్‌లో సభ్యులుగా నియమించడం జరుగుతున్నదన్నారు.

ఈ సందర్భంలో ఒక కోత తీర్మానాన్ని ప్రతిపాదించిన షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ సభ్యుడు శ్రీ రాజభోజ్ సదరు తీర్మానం మీద మాట్లాడడానికి స్పీకర్ అనుమతించని కారణంగా సభనుంచి వాకౌట్ చేశాడు.

ఈ సప్లిమెంటరీ డిమాండులకు చెందిన అప్రోప్రియేషన్ బిల్లు కూడా ఆమోదించబడింది.

(5 వ పేజీ తరువాయి)

ప్రస్తుతం కూడా ఏమీలేదని మహా పక్షకం మంత్రి జవాబిచ్చారు. ఆ కమిటీ దారులు రాజకీయ బాధితులై వుంటే అదివారిపట్ల పక్షపాతం చూపబడుతున్నదనుకోవడం అసమంజసం అన్నారు.

ఈ విషయములో ఒక అరగంట చర్చకు అనుమతి ఇవ్వవలెనని శ్రీ టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి కోరారు.

మద్రాసు బడ్జెట్టులో రు 58 లక్షల లోటు

పెద్ద భూస్వాములపైన, టీ, కాఫీ తోటలపైన కొత్త పన్నుల విధింపుకు నిర్ణయం

మద్రాసు, ఫిబ్రవరి 26— నేడు మద్రాసు అసెంబ్లీలో ప్రతిపాదించబడిన 1954-55 సంవత్సరం బడ్జెట్టు అంచనాలలో రు 58,05,000 ల లోటు చూపబడినది. ఆంధ్రరాష్ట్ర విభజన పిమ్మట చెన్నరాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఏడాదికి బడ్జెట్టు ప్రతిపాదించడం ఇదే తొలిసారి.

ఈ బడ్జెట్టు లోటును భర్తీ చేయడానికిగాను పెద్ద భూస్వాములపై కొత్త పన్నులు విధించబడగలవని, వెండి, బంగారు వస్తువులు, మిల్లు బట్టలపై అమ్మకంపన్ను హెచ్చింపబడగలదనీ, ఆర్థిక మంత్రి సూచించారు.

నేడు ప్రతిపాదించబడిన మద్రాసు ప్రభుత్వపు బడ్జెటు క్రిందివిధంగావున్నది:-

	1953-54 రెండవ అర్ధ సం॥పు రివైజ్డు బడ్జెటు	1954-55 బడ్జెటు అంచనాలు
	రు. లక్షలలో	రు. లక్షలలో
ఆదాయం	25 17.17	44,59.83
ఖర్చు	24 40.07	45 17.88
మిగులు	77.10	లోటు 58.05

1954-55 లో కొత్తపన్నుల ద్వారా 40 లక్షల ఆదాయంరాగలదని, అప్పటికీ ఇంకా రు 18.05 లక్షలు లోటు వుంటుందని చెప్పబడింది.

1953-54 రెండవ అర్ధ సంవత్సర రివైజ్డు బడ్జెటు మొదటి అంచనాలలో చూపబడిన దానికంటె మిగులు 53.81 లక్షలు హెచ్చుగా వుంది. కేంద్ర ప్రభుత్వం అప్పుగా యిచ్చిన డబ్బుపై ముందు అనుకున్న విధంగా వడ్డీ చెల్లించవలసిన అవసరం ఈ సంవత్సరంలో రానందువల్లనే ఈ హెచ్చు మిగులు కనపడింది.

మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు నేటి వుదయం అసెంబ్లీలో 1953-54 రివైజ్డు బడ్జెటును, 1954-55 బడ్జెటు అంచనాలను ప్రతిపాదిస్తూ, యుద్ధానంతరం తొలిసారిగా ఈ ఏడాది సకాల వర్షాలు కురిసి, రాష్ట్రం సుభిక్షంగా వుందన్నారు. ఆంధ్ర ప్రభుత్వం తమ రాష్ట్రంనుంచి ఆహారధాన్యాలు మద్రాసుకు రాకుండా సరిహద్దులలో గట్టి బందోబస్తులు చేసేటప్పటికి కూడా రాష్ట్రంలో ఆహారధాన్యాల ధరలు తగ్గుముఖంలోనే వున్నాయనీ, తంజావూరు జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటె కూడా వడ్లధర తగ్గివున్నదనీ అన్నారు.

పెద్ద పరిశ్రమల పరిస్థితి అంత సంతృప్తికరంగా లేదనీ, ఉత్పత్తి పెద్దగా పడిపోకపోయినా కొత్త పెట్టుబడులు రావడం లేదనీ, ఈ ఏడాది విద్యుచ్ఛక్తి సప్లయి తగ్గింపువుండదనే ఆశిస్తున్నామనీ తెలిపారు.

చేనేత సహకార సంఘాలు అమ్మే బట్టలపై రూపాయికి 1½ అణా చొప్పున సబ్సిడీ యివ్వబడుతున్నదనీ, ఇతర విధాల కూడా సహాయం అందజేయబడుతున్నదనీ, సహకార నూలు మిల్లు స్థాపించే వుద్దేశం కలదని తెలిపారు. మొత్తం 232 కొత్త స్కీములు అమలు జరుగాలని, వాటిలో అధికాంశం పంచవర్ష ప్రణాళికలో చేర్చబడి అమలు జరగకుండా నిలిచిపోయినవేనని అన్నారు.

మద్రాసు కార్పొరేషన్‌కు మురికిపేటలు బాగు చేయడానికి 1½ లక్ష గ్రాంటు ఇవ్వబడుతుందనీ, నగరంలో బస్సుల అభివృద్ధికి రు. 30 లక్షలు కేటాయించబడిందనీ తెలిపారు.

కొత్త పన్నులు క్రిందివిధంగా వుండగలవన్నారు:

రు. 500లు, ఆపైన భూమిపన్ను చెల్లించే పట్టాదారులపై తరగతులవారిగా సర్‌చార్జి విధింపబడుతుంది. మొదటి రు. 250 లపైన పన్ను వుండదు. రు. 250 నుంచి రు. 500 ల వరకు రూపాయికి రెండణాలు, ఆ పైన వెయ్యివరకు రూపాయికి నాలుగణాలు, ఆపైన రూపాయికి ఎనిమిదణాలు సర్‌చార్జి విధింపబడుతుంది. ఈ లెక్కను వెయ్యి రూపాయల పన్నుపై రు. 156-4-0 సర్‌చార్జీ వుంటుంది.

టీ, కాఫీ, రబ్బరు, యాలకులవంటి తోటలపై సర్‌చార్జి లేకుండా వ్యవసాయ ఆదాయపు పన్ను విధింపబడుతుంది.

1947 జనవరి 1 వ తేదీ దరిమిలా ప్రభుత్వంవారి ఇరిగేషన్ పనులవల్ల లాభం పొందే భూముల యజమానులపై సులభవాయిదాలపై అభివృద్ధిపన్ను వసూలు చేయబడుతుంది.

కోర్టు ఫీజులచట్టం సవరణ ద్వారా కోర్టు ఫీజుల ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది.

వెండి, బంగారు వస్తువులు, రత్నాలు, ఇమిటేషన్ రాళ్ళు కూడా విలాస వస్తువుల జాబితాలో చేర్చబడి, పెట్రోలు, కిరోసీనులపై కంటె హెచ్చు అమ్మకం పన్ను విధింపబడుతుంది.

16, అంతకు లోపు నెంబర్లగల నూలు బట్టలు మినహా, మిగిలిన అన్ని రకాల మిలు బట్టలపైన-పట్టు, వున్ని బట్టలతో సహా-ఇప్పుడు వున్న పన్నులా కాక అదనంగా రూపాయికి రు 0-1-3 లు అమ్మకం పన్ను విధింపబడుతుంది.

మిల్లు బట్టలపై అదనపు అమ్మకం పన్ను అమలులోకి రాగానే చేనేత బట్టలపై ప్రస్తుతం వసూలు చేయబడుతున్న అమ్మకం పన్ను రద్దు చేయబడుతుందని ఆర్థిక మంత్రి తెలిపారు. మాంసం చేపలు, కూరగాయలు, పండ్లు, గుడ్లపై అమ్మకంపన్ను రద్దు చేయబడగలదన్నారు.

ఈ కొత్తపన్నులద్వారా 1954-55లో మొత్తం 40 లక్షల రూపాయల ఆదాయం మాత్రం రాగలదనీ, ఇంకా 18 లక్షల 5 వేల లోటు అలాగే మిగిలివుండగలదని అన్నారు.

మార్చి 1 వ తేదీ ఉదయం 11 గంటలకు బడ్జెట్టుపై సాధారణ చర్చ ప్రారంభమవుతుంది.

(1 వ పేజీ తరువాయి)

పని వెంటనే పదవీ పరిత్యాగం చేసి, 24 గంటలలో దేశాన్ని వదలి వెళ్లిపోవలసిందని ప్రెసిడెంట్ శిషాక్లీకి ఒక అంత్య సందేశాన్ని పంపించింది.

ప్రెసిడెంట్ అదిబ్ శిషాక్లీ సాటి సిరియన్ రాజకీయ వేత్తలలో వయోవృద్ధుడైన హాషిమ్ ఎల్ అట్టాసీ కొత్త అధ్యక్షుడుగా ఎన్నుకోబడినట్టు విప్లవకారులు ప్రకటించారు.

వెంటనే విప్లవ నాయకులు దేశమంతటా 'ఎమర్జెన్సీ'ని ప్రకటించి, శాసనాన్ని ధిక్కరించినవారిపై తీవ్ర చర్యలు తీసుకోగలమని ప్రకటించారు.

కొత్త ప్రెసిడెంట్ హాషిం ఎల్ అట్టాసీ ఎల్ సాబ్ (పీపుల్స్) పార్టీ నాయకుడు. పలుకుబడికలవాడు. సిరియా మాజీ ప్రెసిడెంట్. 1951 డిసెంబర్‌లో శిషాక్లీ రక్తరహితవిప్లవం జరిపి, ప్రెసిడెంట్ హాషిమ్ ఎల్ అట్టాసీనిపదభ్రష్టుని చేసి,అధికారాన్ని స్వాధీన పరచుకున్నాడు. ఆ తరువాత నియతు ఆమోదించబడిన నూతన రాజ్యాంగం ప్రకారం విశేషాధికారులతో సిరియా కొత్త అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

సిరియా కొత్త ప్రెసిడెంట్ అట్టాసీ వయస్సు 79 సంవత్సరాలు.

పదవీ పరిత్యాగంచేసి దేశాన్ని విడిచి పోబోయే ముందు ప్రెసిడెంట్ శిషాక్లీ డమాస్కస్ రేడియో ద్వారా సిరియన్ ప్రజలకు క్రింది వీడ్కోలు సందేశం ఇచ్చాడు:

"రక్తపాతం లేకుండా చేయడంకోసం జాతి సమైక్యతను, సైన్యం సమైక్యాన్ని కాపాడడంకోసం నేను నా ప్రాణాన్ని అర్పించ దలచుకున్నాను. అందుచేత నా రాజీనామాను సిరియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకొని నన్ను గౌరవించి, నాపట్ల అపార విశ్వాసాన్ని ప్రదర్శించిన ఉదారులైన సిరియన్ ప్రజలకు సమర్పిస్తున్నాను."

యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు మేజర్ జనరల్ షౌకత్ ఎకీర్‌కూడా నేడు సిరియన్ ప్రజల నుద్దేశించి క్రింది ప్రకటన చేశాడు. "జనరల్ అదిబ్ శిషాక్లీ రాజీనామా వార్తను సిరియన్ ప్రజలు మిశ్రమ భావాలతో విన్నారు. మీరందరు ప్రశాంతంగా ఉండాలని, పరిస్థితులను రక్షించుకోవలదని సైన్యం కోరుతున్నది. సిరియన్ ప్రజలకు సేవచేయడంలో సైన్యం అవిభాజ్యమైన సంస్థ. దేశంలో శాంతి భద్రతల రక్షణకు కృతనిశ్చయమై వున్నది."

విప్లవకారులు తమ ప్రధాన కార్యస్థానమైన అలెప్పోనుంచి తమ తిరుగుబాటు కారణాలను వివరిస్తూ క్రింది ప్రకటన చేశారు:

"ఉత్తర సిరియా, పశ్చిమ సిరియా, తూర్పు సిరియా, మధ్య సిరియాలలోని సైన్యాధిపతుల ఈ తిరుగుబాటు ఉద్యమం సిరియన్ ప్రజల అభిమతానికి అనుగుణంగా వుంది. ఇది కేవలం సిరియన్ ప్రజల అంతరంగిక వ్యవహారం. సైన్యానికి రాజకీయ సంబంధమైన ఆశ లేమీ లేవు."

వారి ప్రకటనలో ఇంకా ఇలా చెప్పబడింది:

"అలెప్పో, హామా, హామ్స్, లాటాకియా డెర్నీ ప్రాంతాలలో సిరియన్ సైన్యం కర్నల్ శిషాక్లీ పరిపాలనపట్ల తమ ప్రాతికూల్యాన్ని ప్రకటించిందికాని, దేశం ప్రతిష్ఠను మార్చ దలచుకోలేదు. ప్రభుత్వం వ్యవహారాలలో ఎట్టి జోక్యం లేకుండా తమ చోటులలో తాము ఉండాలని సిరియన్ సైన్యం వాంఛిస్తున్నది. దేశ ప్రభుత్వ నిర్వహణ, రాజకీయ వ్యవహారాలు అన్నీ ప్రజాస్వామ్య సిద్ధాంతాల ప్రకారం జరగాలని సైన్యం వాంఛిస్తున్నది."

"ఈ ప్రాంతాలలో ఉన్న సైన్యం ప్రజల ఆస్తిపాస్తులను, శాంతి భద్రతలను కాపాడుతుంది. ప్రభుత్వం మామూలుగానే నడుస్తుంది. కోర్టులన్నీ చట్టంప్రకారం పనిచేస్తాయి. ఇప్పుడుగాని, ఇకముందుగాని సైన్యానికి రాజకీయ సంబంధములైన ఆశలేమీలేవు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడడం ఒక్కటేసైన్యం ప్రధాన కర్తవ్యం. ప్రజల అభీష్టానికి అనుగుణంగా మా ఉద్యమం ప్రారంభమైంది. ఇది కేవలం సిరియా అంతరంగిక వ్యవహారాలకు సంబంధించినది. ఇతరదేశాలతో సిరియా అంతర్జాతీయ సంబంధాలలో ఎట్టి మార్పు రాబోదు."

ఈ సందేశంపై పశ్చిమ, మధ్య, తూర్పు సిరియా ప్రాంతీయ సేనానులు సంతకం పెట్టారు.

దీనినిబట్టి ఈ విప్లవోద్యమాన్ని ఒక్క సైన్యం మాత్రమే నిర్వహించిందని తెలుస్తున్నది. దీనిలో "గ్రేటర్ సిరియా" ఉద్యమాన్ని సమర్థిస్తున్న పీపుల్స్‌పార్టీ తోడ్పాటు కూడా కలదని భావించబడుతున్నది.

గడచిన మాసంలోనే శిషాక్లీ ప్రభుత్వం ఇక్కడ ఒక తిరుగుబాటును అణచివేసిన సంగతి పాఠకులకు విదితమే.

శిషాక్లీ డమస్కస్ మిలిటరీ అకాడమీలో శిక్షణ పొంది 1945 లో ఫ్రెంచి సైన్యంనుంచి బయటికివచ్చి ఫ్రాన్సుపై విప్లవం జరిపాడు.

1946లో సిరియాకు స్వాతంత్ర్యం వచ్చినతరువాత అనేకసార్లు ఆకస్మికంగా తిరుగుబాట్లు జరిపి ప్రభుత్వం మార్పు చేశాడు.

నియతు నూతన రాజ్యాంగం ప్రకారం విశేషాధికారాలతో సిరియా ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడ్డాడు:

ప్రెసిడెంట్ శిషాక్లీ నిరంకుశుడని, ప్రజాద్రోహియని విమర్శిస్తూ కెప్టెన్ హమ్మదన్ చేసిన విజ్ఞప్తి వార్తాన్ని అలెప్పో రేడియో ప్రసారం చేసింది.

కెయిరోకు ఆగమనం

సిరియా మాజీ ప్రెసిడెంట్ కర్నల్ అదిబ్ శిషాక్లీ నేటి ఉదయం సపరివారంగా కెయిరోకు చేరుకొన్నట్టు బి. బి. సి. ఒక వార్తను ప్రకటించింది.

రేడియో

(ఫిబ్రవరి 28, ఆదివారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ఉ. 6.55 స్వాగతం; 7.0 (తె. వా; 7.15 మద్రాసు వలె; 7.30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా; మ॥ 1.0 మద్రాసు వలె; 1.30 మద్రాసు వలె; 1.40 (హిం. తె. వా; 4.0 బాలల కార్యక్రమం నిర్వహణ: ఏడిద కామేశ్వరరావు—పెండ్లిపాట, కోనేటి రాయుడు ఏకపాత్రాభినయం అన్నమయ్యపాట, తపాలసంచి చిలకపలుకులు, సంఘ పాట; సా॥ 5.30 తెలుగు యతిరాజులు: హరికథ; 6.0 గీతావళి: ఎస్. ఎస్. ఎన్. పంతులు; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6.20 (ర);6.30 గ్రామస్థుల కార్యక్రమం-రుక్మిణీ కల్యాణం: హరికథా కాలక్షేపం 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం-రుక్మిణీకల్యాణం: రెండవ భాగం; 7.30 వాద్యబృందం: డి. రామమోహనరావు (మృ), మంతెన వీరన్న కొండయ్యార్: (కం), రామయ్య (ఫు) అన్నవరపు గోపాలం (ఫ్లూట్) జె. సింహాచలం (తబ్లా). 7.45 గీతావళి: ఎస్. ఎస్. ఎన్. పంతులు; 8.0 పర్వతనేని వీరయ్య చౌదరి శిష్య సర్వశాస్త్రి (వ) చిలకలపూడి కుమారస్వామి (మృ): 9.0 (ఆం. వా); 9.15 రసమయి: సాహిత్య కార్యక్రమం (మద్రాసునుండి రిలే); 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 211.3 మీటర్లలో ఉ. 6.55 స్వాగతం; 7.0 వాద్యసమ్మేళనం. 7.30 ర; 8.0 (ఆం. వా; మ॥ 1.0 సులోచనా పట్టాభిరామన్ ఎ ఐ ఆర్ వాద్యగోష్ఠి సహా. 1.30 (ర); 1.40 హిం. వా; 1.50 (ర); 2.10 (ర); 2.30 తిరుచ్చివలె; 3.0 టి. విశ్వనాథన్ (వే) ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ (వ) కల్యాణి ఎ. రామనాథన్ (మృ): 4.30 (ర); సా॥ 5.30 పి. రమాపతి (గా; 6-0 (ఆం. వా) స్థానిక ప్రకటనలు, వాతావరణం, 'ఆం; 6.15 ముక్తా కాంతామణి (గా); 6.45 ఎస్. కె. దొరైస్వామి: జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం కృతులు; 7.30 ర; 7.45 సి. వి. ధనలక్ష్మి (వ); 8.30 మద్రాస్ బి వలె; 9.0 (ఆం. వా); 9.15 మరకతవల్లి ఎస్. వరదరాజన్; 9.45 (ర); 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ఉ॥ 7.0 (తె. వా; 7.15 వాతావరణ సూచన; మ॥ 1.0 మద్రాస్ ఎ వలె; 1.30 (ఆం. వా; 1.40 (ర); 1.50 (తె. వా; 2.0 నిలయ విద్వాంసులు (గో); 2.15 ఆటవిడుపు నిర్వహణ: న్యాపతి రాఘవరావు; 4.0 (స్టూ. ర); 4.15 (స్టూ. ర); సా॥ 6.15 (ర); 6.30 గ్రామస్థుల కార్యక్రమం; 7.0 (తె. వా; 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 8.30 చిదంబరం కె. వి. లక్ష్మి (గా; 9.15 'రసమయి' మన యుగము, సాహిత్యము: సాహిత్యముపై యత్రి, ప్రజాస్వామ్యయుగపు ప్రభావం చర్చ 9.45 అన్నాస్వామిశాస్త్రి కృతులు 10.0 (ర); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6.55 (ర); 7.0 (తె. వా; 7.15 క. రాజలక్ష్మి (గా; 7.45 విద్యాసాగర్ (భ; 8.0 ఆం. హిం. వా; 8.30 హెచ్. భీమశంకరరావు (ఖ; 8.45 విద్యాసాగర్ (గీ; 9.0 పిల్లల కార్యక్రమం 9.45 బాల వినోదం: బాతులజంట, బొమ్మలపెళ్ళి బృందగానం వెంగళయ్య నాటిక రచన: వి. ఎస్. రామారావు కథలు: కథాసరిత్సాగరములోని కథలు ప్రసంగం (ర అన్నయ్య కిబుద్ధి బాలగోష్ఠి మ॥ 12.30 ర; 1.0 సి. హెచ్. భీమశంకరరావు (ఖ; 1.30 (ర; 1.50 (తె. వా; సా॥ 5.30 విద్యాసాగర్ (గీ; 5.45 లాల్ గిరిజీ (తబ్లా; 6.30 (ర); 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గ్రామసీమ-దక్షయజ్ఞము పురాణం; 7.0 (తె వా; 7.15 గ్రామసీమ-గీతావళి: శ్రీశ్రీ రచనలు బి. వెంకటేశ్వర్లు; విశేషాలు, ధరలు, రేపటి కార్యక్రమం, వాతావరణం; 8.0 పదాలు: మాలతీ పద్మనాభరావు కమలా రాఘవన్ పద్మా గోపాలకృష్ణన్; 9.0 (ఆం. ఉ. వా; 9.30 లాల్ గిరిజీ: తబ్లా; 10.30 ప్రసార సమాప్తి.

యీరోజే వుత్తమ బేరం! మర్ఫీ

రు. 300
★ మోడలు. టి. యు. 192—ఆరు వాల్వు, ఆల్‌వేవ్ సెట్టు—యా. సి. మెయిన్స్‌కు మాత్రం.
★ మోడలు. టి. యు. 192—ఆరు వాల్వు, ఆల్‌వేవ్ సెట్టు—యా. సి. లేక డి. సి. మెయిన్స్‌కు.
★ మోడలు. ఎ. 8. 101—బేటరీ సెట్టు

రు. 490
★ మోడలు. టి. యు. 191—ఆరు వాల్వు, ఎనిమిది బేండ్ సెట్టు—యా. సి. మెయిన్స్‌కు మాత్రం.
★ మోడలు టి. యు. 19—ఆరు వాల్వు, ఎనిమిది బేండ్ సెట్టు—యా. సి. లేక డి. సి. మెయిన్స్‌కు.

రు. 600
★ మోడలు. టి. యు. 196—ఆరు వాల్వు, ఎనిమిది బేండ్ సెట్టు—యా. సి. మెయిన్స్‌కు మాత్రం.
★ మోడలు. టి. యు. 198—ఆరు వాల్వు, ఎనిమిది బేండ్ సెట్టు—యా. సి. లేక డి. సి. మెయిన్స్‌కు.



murphy radio
డిస్ట్రిబ్యూటర్లు:—
మద్రాసు: ఎడిసన్ అండ్ కంపెని లిమిటెడ్, 158, మౌంటు రోడ్డు.
మర్ఫీ రేడియో ఆఫ్ ఇండియా లిమిటెడ్, బొంబే 12

సాహసాలు, అద్భుతాలు ప్రేమ మున్నగు వాటితో నిండిన చిత్రం

చాందూ స్టూడియో వారి
నైనా (హిందీ)
నటించినది;
★ గీతాబాలి,
★ అభిభట్టాచార్య,
★ లీలామిశ్రా,
★ మంజు
26-2-54 శుక్రవారంనుండి
మద్రాస్ - ప్రభాత్‌లో

క్రమం తప్పకుండ
ఓటైన్‌క్రీం వాడితే
ఈనున్నని సౌకుమార్యం లభిస్తుంది



తేనీరు
ఆగిన ప్రతిచోట...



సాలీనా భారతీయ రైల్వేలలో ప్రయాణం చేసే 1247·3 లక్షల మంది ప్రయాణీకులలోను అత్యధిక సంఖ్యాకులు ప్రయాణపు బడలికను తీర్చుకోడానికి తేనీరు పుచ్చుకుంటూ వుంటారు. విసుగును తొలగించి, ప్రయాణం హాయిగొలిపేటట్టు తేనీరు చేస్తుంది. మీరుకూడా పుచ్చుకొని చూడండి!

...అది మిమ్ము ఉత్తేజపరుస్తుంది



సెంట్రల్ టీ బోర్డువారి ప్రచురణ
CTB 17 TE

నాయకత్వము

జీవామృతం
ఆరోగ్యానికి బలానికి

నాయకత్వమును ఆశించేవారు కష్టతరి కృషి చేయవలెను. అప్పుడు కండరములకు, నరములకు, మెదడుకు శ్రమ అధికమగును. వాటికి శక్తిని ఇచ్చేది టానిక్‌ను సేవించవలెను. కావున, చాలామంది "జీవామృతము"ను సేవించి ఫలసిద్ధిని పొందుచున్నారు

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మద్రాసు 17.

మీకు 14 రోజులలో ఆరోగ్యవంతమైన



మెక్లీన్ తెల్ల దంతాలు

అందమైన మెక్లీన్ తెల్ల దంతాలు కలిగియున్నామనే సంతృప్తిని, సంతోషాన్ని పొందండి. అంతేకాక ఆరోగ్యవంతమైన దంతాలనుకూడా పొందేమని సంతృప్తిపొందండి. 14 రోజులు, ఉదయము, రాత్రి సమయములలో మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టుతో బాగావళ్లుతోముకొనండి. తత్ఫలితంగా కలిగినమార్పు చూసి మీరే మీరే ఆశ్చర్య పోగలరు. మెక్లీన్స్‌లో కలసిన ఒక ప్రత్యేక పదార్థం, పళ్లమీద గారను తొలగించి, దంతాలను, సహజమైన తెల్లదనముతో మెరయునట్లు చేయును. మీ దంతాలు ఎంతో ఆకర్షణీయముగా వుండును. మీ నోరు ఎంతో పరిశుభ్రముగాను, హాయిగాను వుండును.



క్లోరోఫిల్‌తో కూడా దొరుకుతుంది. ప్రపంచములో సర్వోత్తమమైన మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు. ఇప్పుడు ప్రకృతి సిద్ధమైన దుర్గంధ నివారిణియగు క్లోరోఫిల్ చేర్చబడి లభించుచున్నది.

మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టు

MTY 34 TEL

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 16 సంచిక: 9
10 పేజీలు: వెల రెండణాలు
మద్రాసు: ఆదివారం
28-2-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 207812

ఆయుధ ఉత్పత్తికి 20 కోట్లు
పాకిస్తాన్ ఖర్చు పెట్టనున్నదట

లాహోర్, ఫిబ్రవరి 26—వచ్చే సంవత్సరం పాకిస్తాన్ బడ్జెట్టులో దేశరక్షణకు 20 కోట్లు కేటాయించబడవచ్చునని, ఇందులో అత్యధిక భాగం ఆయుధాల ఉత్పత్తికి ఖర్చు కాగలదని రావల్పిండి నుంచి ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

1954-55 ఇండియా బడ్జెట్టులో 2606 లక్షల లోటు

441 కోట్ల 3 లక్షలు ఆదాయం రాగా 467 కోట్ల 9 లక్షలు ఖర్చు అని అంచనా

కొత్త సంవత్సరంలో పెట్టుబడులకు 145.75 కోట్లు

రక్షణ వ్యయంలో పెరుగుదల లేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—

1954-55 సంవత్సరం ఇండియా బడ్జెట్టులో 2,606 లక్షల రూపాయల లోటు తేలినట్లు నేడు ప్రజా ప్రతినిధుల సభలో ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ బడ్జెట్ అంచనాలను ప్రతిపాదిస్తూ ప్రకటించారు.

వచ్చే యేడు (1954-55) 441 కోట్ల 3 లక్షలు ఆదాయం రాగా, 467 కోట్ల 9 లక్షలు ఖర్చు కాగలదని ఈ అంచనాలలో తేలింది.

ఈ ఏడాది బడ్జెట్టు రివైజ్డు అంచనాల ప్రకారం 16 కోట్ల 96 లక్షల రూపాయలు లోటు తేలింది.

1954-55 లో మొత్తం 250 కోట్ల రూపాయల లోటు రాగలదని అంచనా వేశారు.

నిజుడు మొత్తం 133 కోట్లు లోటు రాగలదని తలంచగా 123 కోట్లు మాత్రమే నికరంగా లోటు వచ్చింది.

1953-54 బడ్జెట్టులో వచ్చిన 16 కోట్ల 96 లక్షల రూపాయల లోటు, పాకిస్తాన్ నుంచి రావలసిన బకాయిలు రానందువల్ల కనిపించింది.

రక్షణశాఖ కింద ఖర్చు 1953-54లో ఎంత జరిగిందో 1954-55 లో కూడా అంతే జరపడానికి నిర్ణయం జరిగింది.

1954-55 లో ఇండియా బడ్జెట్టులోని 467 కోట్ల 9 లక్షల ఖర్చులో రక్షణ శాఖ కింద 205 కోట్ల 62 లక్షలు, సివిల్ వ్యవహారాల కింద 261 కోట్ల 47 లక్షలు కేటాయించబడినవి.

అంటే సివిల్ వ్యవహారాలకింద ఖర్చులు 1953-54 లో కంటె 1954-55 లో 30 కోట్లు 50 లక్షలు అదనంగా కాగలవని అంచనా వేశారు.

పంచవర్ష ప్రణాళిక వ్యాలక సంవత్సరంలో చురుకుగా అమలుజరుగుతున్నందున సివిల్ వ్యవహారాలకింద ఇంత అదనపు మొత్తం ఖర్చు చేస్తున్నారు.

జాతీయాభ్యుదయ ప్రణాళికల కింద 1953-54లో 39 కోట్ల 52 లక్షలు ఖర్చు కాగా, 1954-55లో 53 కోట్ల 67 లక్షలు ఖర్చు చేయదలచారు.

విద్యాభివృద్ధికి గత ఏడాదికంటె 8 కోట్లు అదనంగా వచ్చే ఏడాదికి ఖర్చు చేయదలచారు.

కాందిశీకుల సహాయాలకు ఈ ఏడాదికంటె అదనంగా 4 కోట్లు వచ్చే ఏడాది ఖర్చు పెట్టదలచారు.

జాతీయ రహదార్ల అభివృద్ధికి కూడా ఈ ఏడాదికంటె వచ్చే ఏడాది 5 కోట్లు హెచ్చుగా ఖర్చు పెట్టదలచారు.

1954-55 ఆయవ్యయాలు

	1953-54 అంచనాలు (కోట్లు-లక్షలు)	1953-54 నికరం (కోట్లు-లక్షలు)	1954-55 అంచనాలు (కోట్లు-లక్షలు)
ఆదాయం	404.98	413.69	441.03
ఖర్చులు	401.25	430.65	467.09
లోటు	3.73	16.96	26.06

"వర్కింగ్‌కమిటీ నిర్ణయం జరిగేవరకు మద్యనిషేధం అమలు జరుగుతుంది"

శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 26—

మద్యనిషేధ సమస్యను పరిశీలించడానికి ఏప్రిల్ నెల మొదటి వారంలో సమావేశం కావడానికి వర్కింగ్ కమిటీ నిర్ణయించింది కనుక, అప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ మద్యనిషేధ విధానంలో మార్పేమీ వుండదని ఉపముఖ్యమంత్రి, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనాయకుడు అయిన శ్రీ సంజీవరెడ్డిగారు నేడు "ఆంధ్రప్రభ" విలేకరికి తెలియజేశారు.

"కాంగ్రెస్ అధ్యక్షుని వద్దనుంచి మీకేమైనా వర్తమానం చేరిందా?" అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, మద్యనిషేధ సమస్యపై సలహా యివ్వవలసిందిగా తాను కోరినప్పుడు వర్కింగ్‌కమిటీని సమావేశపరచడానికి నిర్ణయించబడినట్లు స్పష్టపడుతూనే వున్నదని అన్నారు.

వర్కింగ్ కమిటీ నిర్ణయం జరిగేవరకు యిప్పటి పరిస్థితే కొనసాగుతుందని, ఆ నిర్ణయం దృష్ట్యా అవసరం సమీక్ష జరగవచ్చునని కూడా ఆయన అన్నారు.

"ఈ తాజా పరిణామం దృష్ట్యా, రేపు జరగవలసిన మంత్రివర్గ సమావేశం మొదట అనుకొన్నట్లు మద్యనిషేధ సమస్యను పరిశీలిస్తుందా?" అన్న ప్రశ్నకు ఆ విషయమై తాను స్పష్టంగా ఏమీ చెప్పజాలననీ ఆయన సమాధానమిచ్చారు.

ఏమైనా వర్కింగ్ కమిటీ నిర్ణయం తెల్పేవరకు తాము వేచి వుండాలన్న అభిప్రాయాన్ని మాత్రం ఆయన దృఢంగా వ్యక్తపరచారు.

ఏప్రిల్ 3, 4 తేదీలలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26— ఆంధ్రలో మద్యనిషేధం గురించి విచారణ జరిపిన రామమూర్తి కమిటీ చేసిన సిఫారసులను గురించి ఏప్రిల్ 3, 4 తేదీలలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఇక్కడ సమావేశమై చర్చించగలదని తెలుస్తున్నది. ఈ విషయంలో కాంగ్రెసు హైకమాండు సూచనల ప్రకారం తాము వ్యవహరించవలసి వుంటుందని ఆంధ్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పిన సంగతి పాఠకులకు విదితమే.

రామమూర్తి కమిటీ సిఫారసు చేసిన ప్రకారం ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధాన్ని రద్దు చెయ్యవలసిన అవసరం లేదని, అలా చెయ్యడం రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఆయన యింకా యిలా అన్నారు:—

"రాజ్యాంగరీత్యా మద్యనిషేధ సమస్యను పరిశీలించడం మాట ఎలా వున్నా, ఈ విధానంవల్ల కలిగిన సత్ఫలితాలను కమిటీ గుర్తించకపోవడం ఆశ్చర్యంగా వున్నది. అదనంగా మూడు కోట్ల రూపాయల రాబడి వస్తుందనే వ్యామోహంతో "మద్యనిషేధం" కేవలం నైతిక కారణవశాత్ అయిందనే ఆశ్చర్యకరమైన నిర్ణయం చేసింది. జనసామాన్యం తమ రాబడిలో కొంత సొమ్మును ఆదా చేసుకోడానికి మద్యనిషేధం దోహదమిచ్చిందనే విషయాన్ని కమిటీ గుర్తించి వుండవలసింది.

"ప్రజలు మద్యనిషేధానికి వ్యతిరేకులు కారు. అది పటిష్టంగా అవలంబించబడనందునే వారు దానిని ప్రతిఘటిస్తున్నారు.

"రామమూర్తి కమిటీ నివేదిక మూలంగా ఆంధ్ర ప్రభుత్వం పేరుకాని లోకువ, మద్యనిషేధాన్ని అచంచల విశ్వాసంతో కొనసాగించగలదనే నా విశ్వాసం. భారత జనులు గాఢంగా అపేక్షించిన సంస్కరణలను రద్దుచెయ్యడంతో నూతన రాష్ట్రం తన కార్యక్రమాన్ని ప్రారంభించకుండుగాక! సర్వోదయ సిద్ధాంతంపై ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలి."

"రాజ్యాంగానికి విరుద్ధం"

రామమూర్తి కమిటీ నివేదికపై కాంగ్రెసు కార్యదర్శి విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ, రామ...

ఇటలీ ప్రభుత్వంపట్ల సెనెట్ విశ్వాస ప్రకటన

రోమ్, ఫిబ్రవరి 26—ఇటలీలో పద్దెనిమిది రోజులకు పూర్వం ఏర్పడిన మారియో సెల్బా ప్రభుత్వంపట్ల విశ్వాస ప్రకటన తీర్మానాన్ని ఇటలీలో సెనెట్ 123—110 ఓట్లతో ఆమోదించింది. ఇద్దరు సభ్యులు వోటింగ్‌లో పాల్గొనలేదు.

నేటి వోటింగ్‌లో కమ్యూనిస్టులు, లెఫ్ట్‌వింగ్ సోషలిస్టులు, నియో ఫాసిస్టులు మొనార్కిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వోటు చేశారు.

"వర్ణవిచక్షణ తగదు"

లండన్ సభలో బెవాన్ హెచ్చరిక

లండన్, ఫిబ్రవరి 27—బ్రిటిష్ లేబర్ పార్టీలోని వామపక్ష నాయకుడు మిస్టర్ అనూరిన్ బెవాన్ నిన్న రాత్రి వాయవ్య లండన్‌లో వర్ణజాతుల సమితి ప్రధాన కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ "ఈ సమితి స్థాపన బ్రిటన్‌లో జాతి విచక్షణకు పెద్ద గోడ్డలి పెట్టు" అని అభిభాషించాడు.

మిస్టర్ బెవాన్ ఇంకా ఇలా అన్నాడు: "బ్రిటన్‌లో జాతివర్ణ విచక్షణ అసలు లేదని విశ్వసిస్తున్న బ్రిటిషరు కొందరు వున్నారు. ఇది నిజమైతే ఎంతో బాగుండును, అయితే, లండన్‌లో వర్ణజాతులవారు అనేక విధములైన చిక్కులకు గురి అవుతున్నారని నేను స్వయంగా పరిశీలించి గ్రహించాను. ఇక్కడ జాతివిచక్షణ అమలులో వుండడం మన దేశానికి మాయని మచ్చ అని నేను వేరే చెప్పనవసరంలేదు."

కాండీ, ఫిబ్రవరి 27—ఆగ్నేయ ఆసియా దేశాలలో కొత్తకొత్త గ్రామ పరిశ్రమలను ప్రారంభించడానికి వీలుగా ఇవ్వవలసిన పరిశ్రమల సర్వే జరగాలని ఇండియా వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ అధ్యక్షతను ఇక్కడ జరిగిన ప్రపంచ ఆహార సంస్థ సాంకేతిక నిపుణుల ప్రాంతీయ సమావేశం ... సిఫారసు చేసింది.

స్వతంత్ర భారత దేశంలో నూతన సంస్కృతీ వికాసం

పాట్నా పట్టభద్రులకు పణిక్కర్ ఉద్బోధ

పాట్నా, ఫిబ్రవరి 26—ప్రాంతీయ సంస్కృతుల ప్రాబల్యం పెరిగి జాతీయ సంస్కృతి క్షీణించిపోరాదని సర్దార్ పణిక్కర్ నేడు పాట్నా విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసమిస్తూ పేర్కొన్నారు.

ప్రాంతీయాభిమానాలు, ప్రాంతీయ తత్వాలు హెచ్చుపెరిగి పోనివ్వడంవల్ల వచ్చే ప్రమాదాలను గుర్తెరిగి ప్రవర్తించాలని ఆయన యువకులను హెచ్చరించారు.

అయితే, ప్రాంతీయ భాషల ప్రాధాన్యాన్ని విస్మరించరాదని చెప్పి, జాతీయ సంస్కృతి విచ్ఛిన్నమై పోయినవాడు స్వాతంత్ర్యం కూడా వమ్మైపోగలదని హెచ్చరించారు.

సమగ్ర భారత సంస్కృతి పటిష్టమైవున్ననాడే ప్రాంతీయ సంస్కృతులవల్ల దానికి దోహదం చేకూరగలదని, లేనివాడు స్థానిక సంస్కృతులు ఎదుగు బొదుగు లేకుండా ఉండిపోగలవని అన్నారు.

ఇంగ్లీషు భాష జాతీయ సమైక్య సాధనకు ఉపకరించిందని, ఇప్పుడు హిందీ సైతం నిజమైనజాతీయ భాషగా అభివృద్ధి చెందని నాడు జాతీయ సమైక్యత కొరవడగలదని అన్నారు.

భారతదేశ చరిత్రను స్వతంత్ర దృక్పథంతో చదవాలని, అలాగే ఆసియా దేశాల చరిత్రను కూడా చదవాలని ఆయన ఉద్బోధించారు.

విశ్వవిద్యాలయాలు ఆసియా చరిత్రను అవశ్యపఠనీయంగా చేయాలని అన్నారు.

అన్యమతి సహనం ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ అని, ఇతరుల ఆశయాలను, ఆదర్శాలను కూడా గౌరవించడం అలవరచుకోవాలని అన్నారు. ప్రజాస్వామిక దృక్పథం మన ప్రజల ప్రవర్తనలో అంతర్భాగమై పోవాలని అన్నారు.

యువకులు ప్రభుత్వోద్యోగాలకు ఎగబడకుండా నూతన దృక్పథంతో దేశాభ్యుదయం కోసం పని చేయాలని అన్నారు.

"సెంట్రల్ జైళ్లలోని ఖైదీల కార్ఖానా పట్టణంనుంచి వెలువడుతున్న 'సేవనల్' అన్న దిన పత్రికలో యుద్ధంవల్ల నష్టం పొందినవారిని గురించి ప్రభుత్వం ... ప్రస్తుతం మన 50 మంది ... ఇంకా చదివేవారు అను పత్రికలో చేర్చబడినాదని ఆ వార్త ..."

చెరువు గర్భాల సాగు సమస్య

అసెంబ్లీలో అరగంట చర్చకు స్పీకర్ అంగీకారం

కర్నూలు, ఫిబ్రవరి 27—చెరువు గర్భాలలో సాగు సమస్యను గురించి అరగంటసేపు అసెంబ్లీ చర్చించాలని శ్రీ టి. ఎన్. వెంకటసుబ్బారెడ్డి (కాంగ్రెసు) గారు చేసిన సూచనను నేడు స్పీకర్ శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారు ఆమోదించారు.

ఈ సమస్యపై అసెంబ్లీలో చాలా ప్రశ్నలు వేయబడిన సంగతి పాఠకులకు విదితమే.

స్థానిక సంస్థల ఎగ్జిక్యూటివ్ అధికారులు

నెల్లూరు జిల్లాలోని స్థానిక సంస్థలలో మొత్తం పదిమంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పని చేస్తున్నారనీ, వారిలో ముగ్గురు హరిజనులని నేడు అసెంబ్లీలో శ్రీ యస్. వేమయ్యగారి ప్రశ్నకు సమాధానంగా స్థానిక పరిపాలన మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి గారు తెలిపారు.

మరో ముగ్గురు హరిజనులు "వెయిటింగ్ లిస్టు"లో వున్నారని ఖాళీలు వచ్చినంతనే వారికి కూడా ఉద్యోగాలు యివ్వబడగలవని తెలిపారు.

పశుపతి నాథాలయంలో మహాశివరాత్రికి ఏర్పాట్లు

ఖట్మండూ, ఫిబ్రవరి 26—హిమాలయ సుందరమైన పశుపతినాథ మందిరంలో శివరాత్రి పుణ్యదినాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు సాగుతున్నవి. భారతదేశంలోని అన్ని ప్రాంతాలనుంచి 50 వేలమంది యాత్రికులు రాగలరని అంచనా వేయబడింది.

ఇంతేకాక మంచు కొండలను దాటి ... టిబెట్ నుంచి ... వస్తున్నారు. ... 5,000 మంది ... వారూ వున్నారు.

కమ్యూనిస్టు పార్టీకి పెప్సూలో మరొక స్థానం

25 సీట్లలో కాంగ్రెసుకు 18

పాటియాలా, ఫిబ్రవరి 27—పెప్సూలో కమ్యూనిస్టు పార్టీకి రెండవ స్థానం నేడు లభించింది.

ఫ్రూల్ ద్విసభ్య నియోజకవర్గంలో జనరల్ స్థానంలో కమ్యూనిస్టు అభ్యర్థి అర్జున్ సింగ్ గెలిచాడు. రిజర్వుడు స్థానంలో వామపక్ష అకాలీదళ్ సభ్యుడు ధన్నా గెలిచాడు. నేడు ఇంతవరకు వచ్చిన ఫలితాలు ఈ రెండు మాత్రమే.

నిన్నటికి మొత్తం 23 స్థానాల ఫలితాలు ప్రకటించబడగా, అందులో కాంగ్రెసు 18, దక్షిణపక్ష అకాలీదళ్ 3, కమ్యూనిస్టులు 1, స్వతంత్రులు 1, వచ్చినవి.

ఇంకా 35 స్థానాలకు మాత్రమే ఫలితాలు ప్రకటించబడవలసి వున్నది.

25 మంది రాజస్థాన్ ప్రతిపక్ష సభ్యులు

కాంగ్రెస్‌లో చేరడానికి నిర్ణయం

జైపూర్, ఫిబ్రవరి 27—రాజస్థాన్ అసెంబ్లీ ప్రతిపక్షం సంయుక్త దళ్ తాలూకు 25 మంది సభ్యులు నిన్నరాత్రి దళ్ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి, కాంగ్రెస్ సభ్యత్వాన్ని కోరడానికి నిశ్చయించారని అతివిశ్వసనీయంగా తెలుస్తున్నది.

వీరిలో ప్రముఖ జాగీర్దార్లున్నారు. రాజస్థానీలు కాంగ్రెస్‌లో చేరాలని వారు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈజిప్టులో కర్నల్ నజీబ్ ప్రభుత్వంపై తిరుగుబాటు

40 మంది ఆశ్వికదళ సైనికోద్యోగుల చర్య

కైరో, ఫిబ్రవరి 27—

ఈజిప్షియన్ ఆశ్విక సైనిక దళానికి చెందిన 40 మంది ఉద్యోగులు నేటి ఉదయం కైరోలోని అబ్బాసియా బారెకులలో కర్నల్ నజీబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపారు.

ఈ తిరుగుబాటును ఈజిప్షియన్ విప్లవ నాయక సంఘం సభ్యుడు, దేశీయశాఖా మంత్రి సోదరుడు అయిన మేజర్ ఖలేద్ మొహియిద్దీన్ నాయకత్వం వహించాడు.

ఈజిప్షియన్ దేశీయశాఖా మంత్రి లెఫ్టినెంట్ కర్నల్ జకరియా మొహియిద్దీన్ సైనికదళ హెడ్‌క్వార్టర్స్ శాఖాధిపతి గాకూడా వున్నాడు. తిరుగుబాటు చేసిన సైనికోద్యోగులు నేడుదయం మాజీ ప్రెసిడెంట్ నజీబ్ గృహానికి వెళ్ళి తిరిగి ప్రెసిడెంట్ పదవిని స్వీకరించవలసిందిగా ఆయనను కోరిన పిమ్మట వారిలో చాలా మంది అరెస్టు చేయబడ్డారు.

కనుక బ్రిటిష్ సైనిక శిబిరం గావున్న అబ్బాసియా బారెకులు నేడు సాయుధ శిబిరంగా మారిపోయినవి. అక్కడ ఏ క్షణంలోనైనా పోరు సాగించడానికి సిద్ధంగా మరతుపాకులు, విమాన విధ్వంసక శతఘ్నులు అమర్చబడి వున్నవి.

విప్లవ నాయక సంఘం జనరల్ నజీబ్‌ను పదవినుంచి తొలగించిందని నిరసన తెల్పుతూ ప్రదర్శనాలు చేశారు.

నజీబ్ ప్రెసిడెంట్‌గా లేని ఈజిప్టుతో సూడాన్ సమైక్యం కాబోదని వీరు ప్రధానంగా నినాదాలు చేశారు.

జనరల్ నజీబ్ భావి కార్యక్రమం

ఎగువ ఈజిప్టులోని విశ్రాంతి కేంద్రానికి వెళ్లవచ్చునట

కైరో, ఫిబ్రవరి 25—రాజకీయ రంగంనుంచి జనరల్ నజీబ్ ఆకస్మికంగా నిష్క్రమించడంతో దేశంలో రాగల పరిణామాలపై ఈజిప్షియన్ ప్రజలు నేటి రాత్రి ఊహాగానాలు ప్రారంభించారు.

కైరో నగరంలో నేడు అనేక రకములైన వదంతులు వ్యాపిస్తున్నవి. జనరల్ నజీబ్ "ఆరోగ్యాన్ని కోలుకొనడానికి" ఎగువ ఈజిప్టులోని విశ్రాంతి కేంద్రానికి వెళ్లవచ్చునని, లేదా అక్కడకు బయలుదేరి వెళ్ళవచ్చునని కొందరు సూచిస్తున్నారు.

జనరల్ నజీబ్‌ను ఇటీవల అనేకసార్లు అస్వస్థత చేసింది. నిజంగా ఆయనకు ఆరోగ్యం చెడలేదనీ, విప్లవ నాయక సంఘంతో అభిప్రాయభేదాలు వచ్చినప్పట్లా ఆయన అస్వస్థతను నటిస్తూవచ్చాడనీ అనేకమంది ఈజిప్షియన్ అధికారులు అంటున్నారు.

జనరల్ నజీబ్ తోటి ప్రజల స్థితిగతులను చక్కబరచడానికి కంకణం కట్టుకున్న స్వాతంత్ర్య పోరాటకులు ... ఆయన విదేశాంగ ... ఈజిప్షియన్ ప్రజలకు విపరీతంగా విశ్వసనీయుడైన నాయకుడు కలిగించింది.

సూడాన్‌లో నజీబ్‌ను అనుకూలంగా ప్రదర్శనాలు

ఖార్టూమ్, ఫిబ్రవరి 25—ఖార్టూమ్‌లో నేడు సూడానీస్ పౌరులు వీధులలో గుంపులుగుంపులుగా చేరి, ఈజిప్షియన్...

గోధుమ కోటా

నిరాకరణకు ఇండియా నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27—గోధుమల సరఫరా విషయంలో జరిగిన అంతర్జాతీయ ఒడంబడిక ప్రకారం 1953 జూలై నుంచి 1954 జూన్ వరకు తమకు కేటాయించబడిన 10 లక్షల టన్నుల గోధుమ తమకవసరంలేదని ఇండియా ప్రభుత్వం తెలియజేసింది.

ఈ సంవత్సరం ఆహార పరిస్థితి మెరుగు కావడమే దీనికి కారణం.

కొలంబో, ఫిబ్రవరి 26—లంక ప్రభుత్వం తన చరిత్రలో తొలిసారిగా ఉప్పును ఎగుమతి చేయనున్నది. ఇప్పుడు లంక ప్రభుత్వం 25,000 టన్నుల ఉప్పును జపాన్, బర్మాలకు అమ్ముతున్నట్టు తెలుస్తున్నది.

తిరువాన్కూర్ ఎన్నికల ఫలితాలు

ఒక మంత్రి గెలుపు, మరొక మంత్రి ఓటమి

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలకు చెరి 8 స్థానాలు

తిరువేంద్రం, ఫిబ్రవరి 27—నేటి మధ్యాహ్నం మూడు గంటలకు తిరువాన్కూర్-కొచ్చిన్ యూనియన్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో 23 స్థానాల ఫలితాలు ప్రకటించబడినవి.

ఇందులో కమ్యూనిస్టుపార్టీకి 8, ప్రజా సోషలిస్టుపార్టీకి 4, కాంగ్రెసుకు 8, తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసు సంఘానికి 1, స్వతంత్రులకు 2 స్థానాలు లభించినవి.

నేడు ఓడిపోయినవారిలో ఒక మంత్రి, గెలిచిన వారిలో ఒక మంత్రి వున్నారు. ఇప్పటి ప్రజారోగ్యశాఖ మంత్రి ఎ. జాన్ ఓడిపోగా, ఆర్థికమంత్రి పనంపిళ్ళి గోవిందమీనన్ గెలిచాడు.

నేటి ఉదయంనుంచి సెక్రటేరియట్ వద్ద జనం విశేషంగా మూగారు. అన్నింటికంటె ముందుగా తిరువాన్కూర్ నియోజకవర్గం ఫలితం ప్రకటించబడింది. అక్కడ కమ్యూనిస్టు అభ్యర్థి యన్. రాఘవన్ నాయర్ గెలిచాడు.

ప్రతిపక్ష నాయకుని గెలుపు

ఇప్పటి అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ టి. వి. థామస్ ఆలెప్పీ ద్విసభ్య నియోజకవర్గం నుంచి ఎన్నుకోబడినాడు.

మధ్య భారత్ బడ్జెట్టు

13.75 లక్షల మిగులు

గ్వాలియర్, ఫిబ్రవరి 26—కొత్త పన్నులేవీ విధించాలనే సూచన లేకుండా నేడు మధ్యభారత్ ముఖ్యమంత్రి శ్రీ తఖ్త్‌మల్ జైన్ అసెంబ్లీలో మిగులు బడ్జెట్టును ప్రతిపాదించారు.

1954-55 లో మొత్తం ఆదాయం 1509.57 లక్షలని, ఖర్చు 1495.82 లక్షలని, పోతే బడ్జెట్టులో మిగులు 13.75 లక్షల రూపాయలని ఆయన తెలిపారు.

1954-55 లో రాష్ట్రంలో పంచవర్ష ప్రణాళికలోని భాగాన్ని అమలు పరచడానికి 900 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, ఇందులో చాంబల్ ప్రాజెక్టు కయ్యే ఖర్చు కూడా కూడి వుందని ఆర్థికమంత్రి తెలిపారు.

లెబనాన్ ప్రభుత్వం పునర్నిర్మాణం

బీరుట్, ఫిబ్రవరి 26—మొన్న మంగళవారం నాడు రాజీనామా ఇచ్చిన లెబనాన్ ప్రధాని అబ్దుల్లా ఎల్. యఫీ నేడు నూతన ప్రభుత్వాన్ని ఏర్పరచాడు. ఇందు లో ముగ్గురు పాత మంత్రులు సభ్యులు కానివారు కూడా చేర్చబడ్డారు.

ఈ కొత్త ప్రభుత్వంలో విదేశాంగ శాఖను సైతం ప్రధాని నిర్వహిస్తారు. రక్షణశాఖను అబ్దుల్లా, ఆర్థికశాఖను పియర్ డెమిట్రి, ఖరోమ్ శాఖను హామిద్ ఫ్రాంకే నిర్వహిస్తారు.

1 సైకిల్ ప్రతి 3 నిమిషాలకు

అట్లాస్ సైకిల్ కంపెనీల కొద్ది కాలంలో (కేవలం) మూడు నిమిషాలకు ఒక సైకిల్ చొప్పున తయారు చేస్తున్నది. ఇప్పటికి 750 మందికి పైగా పనిచేస్తున్నారు.



ఈస్టరన్ స్టార్

అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సోనేపట్ (పంజాబ్)

ఇండియా (బ్రిటిష్) నిర్మిత కాలములకు సైకిళ్ళు పట్టణ విపణియందు
రేటు కంట్రోల్ ప్రకారం మాత్రమే నియమింపబడి యున్నారు.

"కాళీ బ్రాండ్"

స్టెయిన్‌లెస్ ఉక్కు సామానులు
ఆస్పత్రులకు, గృహములకు, కాంటీనులకు తగినవి. ఉత్తమమైన తయారు.
గ్యారంటీ చేయబడును
తయారు చేసినది:
శ్రీ ఎం. వి. ఎం. స్వామి
కుంభేశ్వరన్ సన్నిధి . కుంభకోణం, ఎస్. ఐ.
ఆంధ్ర జిల్లాలకు స్టాకిస్టులు కావలెను. వివరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

మా కేశాల ఉన్ని తినడం అరికట్టండి మా పైపులను
కామెల్ బ్రాండ్
బ్లూ వెల్లు ఇంటి క్లీనింగ్ కు
దిగువ పోలిక పంపండి
ఏషియాటిక్ ట్రేడర్స్,
71 జనరల్ పాటర్స్ రోడ్డు,
మౌంట్ రోడ్డు, మద్రాసు 2

ఉగాదికి
వెలువడుతుంది!
కవి, ఏని, ఎనగని కొత్త పోకడలతో
"కిష్కింధ"
ఏజన్సీ వివరాలకు:
ఎడిటర్, "కిష్కింధ",
రాజమండ్రి

1954 లో మీ అదృష్టం
శ్రీ పత్ని ప్రకాశ జ్యోతిష్యం 12 రాసులవారికి కిలవారీగా ఫలితాలు, నాయకుల 72 పేజీల పుస్తకం 0-12-0 స్టాంపులకు అణా బిళ్లలు పంపండి. శ్రీకర్ పబ్లికేషన్స్, 29, గంగామ్మన్ కోయిల్ స్ట్రీట్, రాయపేట, మద్రాసు-14.

అమ్మకము
మావద్ద వాటరు పంపులు, ఫిల్టరు పాయింట్లు, చేదల మోటలు, అమెరికను పేటను పెల్లర్లు (స్ప్రెడురాయి) బండను పేటను పెల్లర్లు, ధాన్యం సపరేటర్లు వగైరాలు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.
చేడే అప్పారావు
యింజనీరింగ్ పర్చు
పోస్టు బాక్సు నెం. 8, కాకినాడ.

విజయ రహట్లు
వనితవమునకు మన్నికకు, ఒలిష్టమునకు పేరు పడసినవి



రహట్లు, జపాను పరిమాణకు జపాను దంతి చేతితోలిక రెడీ స్టాకు నుంచి సప్లయి చేయబడును
వివరములకు
ది విజాయ్ యింజస్ట్రీసు లిమిటెడ్
అబ్బిపేట, — విజయవాడ 2

చిత్రకోట ఉబ్బసం మందు
దినిని 19-3-54 పూర్ణిమనాడు తీసుకుంటే ఒక మోతాదులో ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Shri Mahatma Naga Baba,
Ayurvedashram,
P. O. Chitrakot, U. P.

ప్రఖ్యాతిగాంచిన మా 72 హోమియోపతి ఔషధములతో ఎలకును వైద్య విద్యను కరితిలామలకము చేసికొనుడు వివరములకు
గాంధీ హోమియో హాల్
మేజిస్ట్రేట్ కోర్టువద్ద, కాకినాడ.

డస్తుల పరికరాలను, 1954-55 లో గవర్నమెంట్ స్టేషనరీ స్టోర్సుకు సప్లయిచేసే నిమిత్తం
టెండర్లు
1954-55 లో మద్రాసు గవర్నమెంటుకు కావలసిన కొన్ని డస్తుల పరికరాలను సప్లయి చేసే నిమిత్తం టెండర్లు కోరబడుచున్నవి.
టెండర్లు 15-3-54 న 12 గంటల వరకు, కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, మౌంట్ బిల్డింగ్సు, మద్రాసు-1 వారిచే తీసుకోబడును. ఇవన్నీ నిబంధనల "1954-55 డస్తుల పరికరాలు సప్లయి కొరకు టెండరు" అని సూపరు స్క్రైబ్ చేసి, కంట్రోలరు వద్దకు పంపవలెను. అవి 15-3-54 నా 3 గంటలకు తెరవబడును. సంబంధిత వివరములు స్టేషనరీ అండ్ ప్రింటింగ్ ఆఫీసునుండి పొందవచ్చును.
స్టేషనరీ అండ్ ప్రింటింగ్ కంట్రోలరు.
మద్రాసు—1.

జ్ఞాపకమున్నదా?
నం 3 ఇండియన్ లాంగ్వేజి స్పెషల్ పరుసు మీ ఎంట్రీలు పంపారా? కడపటి ముగింపు తేది మార్చి 4 వ తేది

ఆంధ్రపత్రిక

1954 ఫిబ్రవరి 28, ఆదివారం

అనవసర ప్రశ్నలు

ఆంధ్రరాష్ట్రం హైకోర్టును విశాఖపట్నంలో నెలకొల్పాలని నిన్న అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రతిపాదించిన ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు విశాఖపట్నాన్నే ఎందుకు నిర్ణయించవలసి వచ్చిందో ఒక్క కారణమైనా చూపలేదని ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ పి. వి. జి. రాజుగారు విమర్శించారు.

రాజకీయాలకు కొత్త కాబట్టి, శ్రీ రాజుగారు ఇట్టి విమర్శ చేశారే కాని, కారణాలను వెతుకుతూ కూర్చుంటే రాజ్యచక్రాన్ని ఎవరైనా త్రిప్పగలరా? రాజకీయాలలో ముఖ్యం కార్యసాధన కాని, కారణాల విచారణ కాదు. సకారణంగానే కాక, అకారణంగా కూడా ఒక్కొక్కప్పుడు కొన్ని కొన్ని పనులను చేయవలసి వస్తుందని ప్రకాశం పంతులుగారి పుంతనే నడిచి, రాజకీయాలలో పండితే శ్రీ రాజుగారికి కూడా తప్పక తెలిసి వస్తుంది.

పోతే విశాఖపట్నంలో హైకోర్టు నిర్ణయం శ్రీ బాగ్ ఒడంబడికకు విరుద్ధమని శ్రీ రాజుగారు హెచ్చరిస్తున్నారు. ఇది కూడా అంగీకరించని వాదం. శ్రీబాగ్ ఒడంబడికపై ఎంతులుగారు సంతకం పెట్టలేదు. రాజధానిగా కర్నూలును నిర్ణయించినప్పుడు సైతం తిరుమలకు శ్రీ బాగ్ ఒడంబడికతో ఏమీ సంబంధం లేదని పంతులుగారు స్పష్టపరిచారు. ఇంతేకాక "శ్రీ బాగ్ ఒడంబడిక తప్పు; దాని ప్రకారం రాజధానిని కోరడం తప్పన్నారు; అయినా కోరినారు కాబట్టి, అప్రకారమే చేశాము" అనే ధోరణిలో విజయవాడలో పంతులుగారు చేసిన ప్రకటన రాజుగారికి జ్ఞాపకం లేదు కాబోలు! ఇదివరలో వలె ఇప్పుడు కూడా తప్పొప్పులతో నిమిత్తం లేకుండా ఎవరో గట్టిగా ఏదో కోరే ప్రుడాలని ఊహ చేసుకోగల దశలో రాజగారికి కర్మకాపోతే అందుకు ఎవరు బాధ్యులు? ఇంతేకాక, రాజధాని నిర్ణయంలోవలె ఈ కొత్త నిర్ణయానికి కూడా "లక్ష గ్రంథం" పంతులుగారి ఇంటిలో భద్రపరచబడి వుంది. కావాలంటే, రాజుగారు ఒకసారి ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లి దాన్ని చూడవచ్చు.

ఇక, హైకోర్టును విశాఖపట్నంలో నెలకొల్పడం రాయలసీమ వారికి యిబ్బంది పెట్టడం కోసమని ప్రజా-సోషలిస్టు నాయకుడు చేసిన విమర్శలో అసలే పస లేదు. రాజధానిని కర్నూలులో పెట్టడం వల్ల విశాఖ వారికి కలగని యిబ్బంది హైకోర్టును విశాఖపట్నంలో పెట్టడం వల్ల రాయలసీమ వారికి ఎందుకు కలగాలి? ఒకవేళ నిజంగానే యిబ్బంది కలదంటే, ఆ యిబ్బందికి, ఈ యిబ్బందికి చెల్లు కాదా? ఇది కాదంటే, హైకోర్టు బెంచిని ఒకదాన్ని రాయలసీమలో పెట్టకపోతే కూడదా? వేసవికాలంలో రాజధాని విశాఖపట్నానికి తాత్కాలికంగా తరలదా? ఇందువల్ల ఇబ్బందులు పెరిగిపోగలవనే సందేహం శ్రీ రాజుగారికి తగదు.

ఇన్ని ఉపాయాలు వుండగా, ఇంకా ప్రశ్నలు అడిగితే ప్రభుత్వాన్ని విసిగించడమే!

నిజానికి రాజుగారికి అసలు పనిలేదు. తెలుగు వారిలో నే ఒక పెద్ద దుర్గుణం వున్నది. పెద్దలైనవారు ఒక నిర్ణయాన్ని చేస్తే దాన్ని వేదవాక్యంగా శిరసావహించక "ఇందుకు కారణాలేమిటి?" అని వెయ్యి ప్రశ్నలు వేస్తారు. ఈ దుర్గుణాన్ని నిర్మూలించకపోతే ఆంధ్రజాతికి మోక్షం లేదు.

సిరియా విప్లవం

ఈజిప్టులో ప్రెసిడెంట్ నజీబ్ కు హఠాత్తుగా పదచ్యుతి జరిగిన 24 గంటలలోనే సిరియాలో ప్రెసిడెంట్ శిషాక్లీకి అదే స్థితి వాటిల్లడం ఆశ్చర్యమే.

అయితే, మధ్య ప్రాచ్య రంగంలోని అరబ్ రాజ్యాలలో ఏక్షణంలో ఏమి సంభవిస్తుందో చతురులైన రాజ్యాంగవేత్తలే ఊహించలేరు. అందుచేత ఎప్పుడేమి జరిగినా ఆశ్చర్యం చెందనక్కరలేదు.

అందులోనూ సిరియాలో సైనిక విప్లవం వాటిల్లడం, ప్రభుత్వాలు తలక్రిందులు కావడం ఇప్పుడు కొత్త కాదు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ప్రస్తుతం పదభ్రష్టుడైన కల్నల్ శిషాక్లీయే రక్తరహిత విప్లవం జరిపి ప్రెసిడెంట్ హాషిమ్ ఎల్ అటాసిని తొలగించి తాను అధికారం చేపట్టాడు.

కాని, ఆ తరువాత గత సంవత్సరం అమలు జరపబడిన నూతన రాజ్యాంగం ప్రకారం సిరియాకు అతడు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినా, దేశంలో ఇతర రాజకీయపక్షాలు లేవిగాన ప్రెసిడెంట్ పదవికి పోటీ చెయ్యలేదు.

శిషాక్లీ ఏకపక్ష పాలన ఆరబ్ జాతుల ఐక్యతను, స్వాతంత్ర్యాన్నీ పూర్తిగా బలపరచి పాశ్చాత్య రాజ్యాలను అనుసరించడానికి నిరాకరించింది.

శిషాక్లీ స్థానంలో పీపుల్స్ పార్టీ నాయకుడు, మాజీ ప్రెసిడెంట్ అయిన హాషిం ఎల్ అటాసి కొత్త ప్రెసిడెంట్ గా నియమించబడినట్లు సైనిక విప్లవ నాయకులు ప్రకటించడం చేత విప్లవోద్యమాన్ని నిర్వహించింది సైనికులే అయినప్పటికీ, సైనికుల తిరుగుబాటుకు పీపుల్స్ పార్టీ మద్దతు వుండవచ్చునని అనుకోడంలో తప్పు లేదు.

సిరియాలో సంభవించిన విప్లవంవల్ల ఇజ్రాయల్ మొదలైన ఇరుగు పొరుగు దేశాలలో అప్పుడే కొంత సంచలనం ఆరంభమైంది.

ఒకదాని వెంట ఒకటిగా సంభవించిన ఈ విప్లవోద్యమాలకు నిగూఢమైన కారణాలేమైనా కలవా అన్న విషయం గాని, ఈ పరిణామాలు మధ్య ప్రాచ్య రాజకీయాలపై ఏపాటి ప్రభావం కలిగిస్తాయో గాని మరి కొన్నాళ్ళకుగాని స్పష్టం కాదు.

తూర్పు బెంగాల్లో అరెస్టులు

సుహ్రావర్దీ నిరసన

ఢాకా, ఫిబ్రవరి 26—ప్రజా శాంతి రక్షణ చట్టం క్రింద తూర్పు బెంగాల్ లో ఇటీవల జరిగిన అరెస్టులను తీవంగా నిరసిస్తూ అవామీ లీగ్ నాయకుడు హెచ్. ఎస్. సుహ్రావర్దీ నేడొక ప్రకటన చేశారు.

ప్రతిపక్షాల తరఫున ఎన్నికల ప్రచారం సాగిస్తున్న వారిలో ముఖ్యులైన వారందరూ ఏదో ఒక ఆరోపణపై అరెస్టు గావించబడ్డం అమానుషమని చెప్పి, ఈ ప్రకటనలో అవామీ లీగ్ సభ్యులు, కార్యనిర్వాహక వర్గ సభ్యులు పదకొండుమందిదాకా అరెస్టు చేయబడినారని మిస్టర్ సుహ్రావర్దీ పేర్కొని, ఎన్నికలు న్యాయంగా జరగడం లేదని, ఇది మరొక ప్రబల నిదర్శనం అన్నారు. ఇలాంటి స్థితిలో అసలు ఎన్నికలను జరపడ మెందుకో తనకు అర్థం కావడం లేదనికూడా ఆయన అన్నారు. ఇప్పుడు అధికారంలోవున్న ప్రభుత్వం చెప్పు చేతల్లోకుండా అధికారాన్ని చెలాయించుకోడానికే ఈ అరెస్టులు ఉద్దేశించబడినవని కూడా ఆయన అన్నారు.

కమ్యూనిస్టుల అరెస్టు

ఢాకాలో, నారాయణ్ గంజ్ లో

ఢాకా, ఫిబ్రవరి 26—నిన్న రాత్రి ఢాకాలోను, నారాయణ్ గంజ్ లోను 16 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజా రక్షణ చట్టంక్రింద అరెస్టు చేయబడ్డారు. ఈ రెండు పట్టణాలలోను పెక్కు మంది కమ్యూనిస్టుల ఇళ్లు సోదా చేయబడి కమ్యూనిస్టు సాహిత్యం స్వాధీనపరచుకోబడింది.

బుధవారంనాడు 150 మంది అరెస్టు చేయబడినట్లు ప్రభుత్వం ప్రకటించినా, జిల్లాలలో ఇంకా ఎక్కువ మంది అరెస్టు చేయబడ్డట్లు తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్లో "కాశ్మీర్ దినం"

తూర్పు పాకిస్తాన్ అంతటా ఈ నెల 21 వ తేదీన వీర సంస్మరణ దినోత్సవం జరిగినా నాడే "కాశ్మీర్ దినం" అన్ని పక్షాల ఆధ్వర్యాన జరుపబడింది. ఇది ప్రశాంతంగా జరిగిందని వార్తలు వచ్చాయి.

వీర సంస్మరణదినోత్సవంలో పాల్గొన్న విద్యార్థి సంస్థలు, ముస్లింలీగ్ అధికారులను "కాశ్మీరుదినం" విషయంలో విస లేదని తెలుస్తున్నది.

బర్మా-పాక్ సరిహద్దులో సంఘర్షణ

బర్మా-పాకిస్తాన్ సరిహద్దులో ఇటీవల పశువులను దొంగతనంగా చెరవేసే దొంగల ముఠాపై పాకిస్తాన్ పోలీసులు కాల్పులు సాగించగా ఒక దొంగ మరణించాడని తెలుస్తున్నది.

కొందరు పోలీసులకు గాయాలు తగిలాయట.

విశాఖ పట్నంలో హైకోర్టు "శ్రీబాగ్"కు అనుకూలమట

కర్నూలు, ఫిబ్రవరి 27—నిన్న అసెంబ్లీ శిబిరంలో హైకోర్టు నిర్మాణంపై శ్రీ పండా నారాయణప్ప (కాంగ్రెసు) గారు మాట్లాడుతూ, అది వివాదాస్పదమైన సమస్యగా ఆలోచించిన పిమ్మటనే విశాఖపట్నంలో హైకోర్టు వుంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైకోర్టు విషయంలో ప్రతిపక్షం వారికి ఒక స్థిరమైన అభిప్రాయం లేదని, ముందు అనంతపురంలోను, తర్వాత కర్నూలులోను వుంచాలని ఇప్పుడు గుంటూరును కోరుతున్నారని అన్నారు.

ఖర్చులు తగ్గుతాయనే కారణంపైరాజధానికి బదులు హైకోర్టు కర్నూలులో ఏర్పాటు చేయవలసిందిగా తాము సూచించామని ప్రతిపక్ష నాయకులు శ్రీ టి. నాగిరెడ్డిగారు తెలిపారు.

ఈ అభిప్రాయం సరికాదని, హైకోర్టును విశాఖపట్నంలో పెడితే శ్రీబాగ్ ఒడంబడికను ఉల్లంఘించినట్లు కాలేదని, ఇందువలన రాయలసీమ ప్రజల హక్కులకు ధింగం కూడా కలుగబోదని, ఈ ప్రాంతంలో హైకోర్టులేకపోయినా రాయలసీమవారు సంతృప్తి చెందగలరని, కేవలం సంకుచిత దృష్టితో గాక ప్రజాక్షేమం, పరిపాలనా సౌకర్యాల దృష్ట్యా తాను ఈ విధంగా కోరుతున్నానని శ్రీ పండా నారాయణప్ప గారు చెప్పారు.

ఎవరో నేతలంగా ముందు ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు రేపు కూడా బిల్లుపై చర్చ జరుగగలదనీ, సోమవారంనాడు చర్చకు ముఖ్యమంత్రి సమాధానమివ్వగలరని సూచించారు.

సోమవారంనాడు ముఖ్యమంత్రి చర్చకు సమాధానం యిచ్చే ముందు తీర్మానంపై ఉపన్యసించే అవకాశం ఇవ్వాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డిగారు కోరారు. సూచనలను స్పీకర్ అంగీకరించారు.

కిన్యా కౌన్సిల్ సంఘంలో ఆఫ్రికనులకు ప్రాతినిధ్యం

సూచనకు తెల్లవారి వైముఖ్యం

నైరోబీ, ఫిబ్రవరి 26—ప్రభుత్వం నియమిస్తున్న పెక్కు ఎన్నికైన కమిటీలలోను, సంఘాలలోను శ్వేతేతరులనుకూడా సభ్యులుగా నియమించవలసిందనికోరుతూ ఆఫ్రికన్ అనధికార సభ్యుల నాయకుడు మిస్టర్ మథు ప్రతిపాదించిన తీర్మానాన్ని కిన్యా లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు నిరాకరించింది.

కర్నూలు, ఫిబ్రవరి 27—రాష్ట్రంలో ప్రస్తుతం సామర్థ్యం కలిగిన రోడ్డు 1,500 మిల్లు, ఒకటి, రెండేళ్లలో ఇవి రెండింతలు కాగలవని భావించబడుతున్నది. రాష్ట్రంలోని పంచాయితీ ప్రాంతాలలో 300 సామర్థ్య రోడ్డు యంత్రాలను నెలకొల్పాలని నిర్ణయించబడింది. ఇండియాలో తయారు కాబడిన రోడ్డు యంత్రాల ఏర్పాటు ఇప్పుడు సాగుతాయి. ఇవి ఈ సమీప కమ్యూనిటీలలో తయారయినవి.

"మరింత గట్టిగా మద్యనిషేధం అమలు"

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం

త్వరపడి అవాంఛనీయమైన నిర్ణయం చేయవలదని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి హెచ్చరిక

"ఆంధ్రపత్రిక" కార్యాలయంనుంచి కర్నూలు, ఫిబ్రవరి 26—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం, ఆంధ్ర లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ నేడిచ్చట సమష్టిగా సమావేశమై మద్యనిషేధాన్ని రద్దు చేయక, మరింత గట్టిగా దానిని అమలుజరిపించడానికి అనువైన మార్గాలను గురించి ఆలోచించాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరడానికి నిర్ణయించారు.

దాదాపు మూడు గంటలసేపు సుదీర్ఘమైన చర్చలు జరిగిన తరువాత మద్యనిషేధం రద్దును వ్యతిరేకించాలని నిర్ణయం జరిగింది. ఈ సమావేశానికి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

మద్యనిషేధాన్ని కఠినంగా ప్రభుత్వం అమలుజరుపకపోయినప్పటికీ రద్దు చేస్తే సహించబోదని కొందరు సభ్యులు సూచించినట్లు తెలుస్తున్నది. మద్యనిషేధం విఫలమైనట్లుగా కూడా వీరు భావిస్తున్నారట.

మద్యనిషేధ సమస్యపై చర్చించడానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఏప్రిల్ నెలలో సమావేశం కానున్నదని పత్రికా విలేకరుల ద్వారా పార్టీ సభ్యులు తెలుసుకున్నారు కూడా.

కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ సంజీవరెడ్డిగారు, మద్యనిషేధాన్ని గురించి ప్రధాని నెహ్రూ చెప్పగల సలహాను తాము తు. చ. తప్పకుండా అనుసరించగలమని చెప్పినట్లు తెలుస్తున్నది.

మద్యనిషేధ సమస్యపై కాంగ్రెసు వైఖరిని సుస్పష్టం చేయడానికిగాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఈ క్రింది తీర్మానాన్ని చేసింది కూడా:—

"మద్యనిషేధ సమస్యపై శ్రీ రామమూర్తి కమిటీ నివేదికను మేము పూర్తిగా చర్చించాము. అసెంబ్లీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్న తరువాత, మద్యనిషేధాన్ని జయప్రదం చేసి, మరింత గట్టిగా దానిని అమలుజరపడానికి ఆ కమిటీవారు చేసిన వాదనలు కేవలం వాదనలు మాత్రమేనని కార్యవర్గం గట్టిగా అభిప్రాయ పడుతున్నది. మద్యనిషేధం పూర్తిగా విఫలమైనట్లు మేము భావించడంలేదు. మద్యనిషేధంవల్ల ప్రజలలో కొందరికి, ముఖ్యంగా సంఘంలోని క్రింది వర్గాలకు పూర్తి లాభం కలిగిందని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము.

"ఇండియా రాజ్యాంగంలోని ఆదేశ నియమావళిలోను, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలలోనే ఈ విషయం పేర్కొనబడివుండంతేలా వుంచి, మద్యనిషేధంసత్ఫలితాలను గురించి అప్పుడే తీర్పు చెప్పడానికి వీలుపడదని ఈ కమిటీ అభిప్రాయపడుతున్నది. మద్యనిషేధంవల్ల పూర్తి ప్రయోజనాలు కలగకపోతే, అందుకు సంబంధించి ఆఫీసర్ల తాత్సారమే కారణమని మేము భావిస్తున్నాము.

"ఆంధ్రరాష్ట్రం గాంధీజీ రామరాజ్య సన్నిధిని పొందింది. మద్యనిషేధ లక్ష్యం కోసం అనేకమంది శ్రీ పురుషులు లాఠీ దెబ్బలు తిని జైళ్లకు వెళ్ళిన సంగతి మాకు గుర్తున్నది. అటువంటి మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దుచేసే చర్యలు తీసుకోవడం మన సాంప్రదాయాలకు, లక్ష్యాలకు కూడా విరుద్ధమే. ఆంధ్రరాష్ట్రం వంటి కొత్త రాష్ట్రం ఇలాంటి చెడ్డపనికి పూనుకోవడం శోచనీయం కాకపోవడం అలావుంచి మద్యనిషేధం అమలు జరుగుతున్న ఇతర రాష్ట్రాలకు కూడా చిక్కు కలిగించిన దవుతుంది.

"మధ్యమ తరగతులలో కొందరు పన్నుల భారాన్ని తగ్గించుకోవాలని, తమకు అవసరమైన ప్రాజెక్టులకు అవసరమైన సొమ్మును సమకూర్చుకోవడానికి ఇతర రూపాల మద్యం తాగాలని కోరుతూ మద్యనిషేధాన్ని రద్దు చేయాలని పదేపదే కోరుతున్నట్లు ఈ కమిటీవారు అభిప్రాయపడుతున్నారు. చెల్లించగల స్తోమతు లేనివారినుంచి ఇలా సొమ్మును రాబట్టి, అనేక పెద్ద పెద్ద భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవడం అనేది సిద్ధాంతరీత్యా కూడానీదా తప్పకాగలదు అన్న సంస్కరణ లకు ఆశలలో కొన్ని అపోహలు వుండవచ్చును. నిజం, మద్యనిషేధం సరిగా అమలు జరగడం లేదన్న సాకుతో ఇలాంటి ప్రజాశ్రేయస్కరమైన సంస్కరణను రద్దు చేయడం ఉచితం కాదు. ఈ కారణంవల్ల దానిని మరింత తీవ్రంగా అమలు జరుపవలసి వుంటుందికూడా.

బహిరంగ సభలో విమర్శలు

కర్నూలు జిల్లా, కర్నూలు పట్టణ కాంగ్రెసు కమిటీల ఆధ్వర్యాన జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన నేటి సాయంకాలం కొండారెడ్డి బురుజువద్ద జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారితో సహా సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులు ఉపన్యసిస్తూ, రాజకీయ కారణాలు, ఆర్థిక అవసరాల దృష్ట్యా ఆంధ్రప్రభుత్వం మద్యనిషేధాన్ని అంతం చేయదలచినట్లైతే దానిని సమర్థించలేమని అన్నారు.

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఏ. వి. సూర్యనారాయణరావుగారు, డాక్టర్ యం. వి. కృష్ణారావు, శ్రీ యం. వెంకటసుబ్బారావు, శ్రీ జి. బ్రహ్మయ్యగారు సిద్ధాంతరీత్యా కాంగ్రెసు మద్యనిషేధం, కాని, పరిస్థితులను పరిశీలించి ప్రభుత్వం వెనుకాడిందని, ప్రజలు ఆశిస్తున్నారని విమర్శించారు.

పట్టగల విశ్వాసాన్ని పోక్కి చక్కాణించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, గతంలో అనేక విధాలుగా అనుభవించిన రెవెన్యూ పద్ధతిని శ్రీ రామమూర్తి కమిటీ వారు సూచించడం చాలా దురదృష్టమన్నారు. మద్యనిషేధాన్ని అమలుజరపడం ప్రారంభించి ఇంకా ఆరు సంవత్సరాలైనా కాలేదని, అప్పుడే దాని ఫలితాలు ఆచరణ సాధ్యమా కాదా అన్న విషయంపై తీర్పు చెప్పడానికి అప్పుడే వీలు లేదన్నారు. దూరదృష్టిలేకుండా ఆంధ్రలో మద్యనిషేధాన్ని రద్దు చేయదలచుకుంటే జరిగితే అందుకు పశ్చాత్తాపపడవలసి వస్తుందన్నారు. గ్రామాలలో మహిళలు, ముఖ్యంగా మద్యనిషేధంవల్ల లాభం పొందినవారు ఏకగ్రీవంగా దీనికి వ్యతిరేకించగలరని, త్రాగుడుకు అలవాటుపడిన వారు, ధనికులు మాత్రమే మద్యనిషేధాన్ని సమర్థించలేరన్నారు.

మద్యనిషేధం రద్దువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెరగగలదని కొందరు ఆర్థిక వేత్తలు భావిస్తున్నారనీ అంటూ, వీద వర్గాలలో మానవసహజంగావున్న బలహీనతలను ఆధారంగా చేసుకొని ఇలా సొమ్ము చేసుకోవాలని చూడడం ఆర్థిక దృష్ట్యా కూడా సరియైనది కాదని, ఇలాంటి పన్నులు పేదలు చెల్లించలేరని అన్నారు.

మద్యనిషేధం విఫలమైందనే ఆరోపణ నిరాధారమని, కేవలం ప్రచారం కోసమే అలా అంటున్నారని అన్నారు. అంటూ, అక్కడా ఇక్కడా మద్యనిషేధ ధిక్కారణలు జరిగితే జరిగివుండవచ్చును కాని, పరిస్థితులు పూర్వంకంటే అధ్వాన్నంగా వున్నవనడం అంగీకరించనన్నారు. అమెరికావంటి దేశాలలోకూడా మద్యనిషేధం జయప్రదం కాదన్న నిర్ణయానికి రావడానికి ముందు అయిదారు సంవత్సరాలు అమలుజరిపి చూచారని, ఇక ఇండియావంటి వెనకబడిన దేశంలో ఇంత స్వల్పవ్యవధి ఇవ్వకుండా సంస్కరణ విఫలమైందనే నిర్ణయానికి హఠాత్తుగా రావడం సమంజసం కాదన్నారు. ఆంధ్ర రాష్ట్రంవంటి కొత్త రాష్ట్రంలో మద్య పేళా పాన్ని తిరిగి ప్రవేశపెట్టడం ఆర్థికంగా అధోగతికి పోవడమే కాగలదన్నారు.

ఇలాంటి సొమ్ముతో పెద్దపెద్ద ప్రాజెక్టులను నిర్మించవచ్చును కాని, తెస్తున్న ఆదాయాన్ని కార్మికుల వినియోగించే పేదలకు ఇలాంటి ప్రాజెక్టులవల్ల కలిగే లాభమేమిటో చెప్పాలన్నారు. పేదల ఇండ్లలో తిరిగి ఆరాజకాన్ని ప్రవేశపెట్టడం భావ్యం కాగలదా? అని ప్రశ్నిస్తూ హృదయవిదారకమైన సంఘటనలను గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. ఒకవేళ మద్యనిషేధం విఫలం కావడమంటూ జరిగితే అందుకు సంబంధించిన ఆఫీసర్ల నిర్లక్ష్యం, అసమర్థం, ఉపేక్ష మాత్రమే కారణమని నొక్కి వక్కాణించారు.

మద్యనిషేధం రద్దుకు జరిగే ప్రయత్నాలను కాంగ్రెసు కమిటీ, కాంగ్రెసు పార్టీ కూడా ఏకగ్రీవంగా వ్యతిరేకించగలదని ప్రకటించారు. మద్యనిషేధ సమస్యపై ఆంధ్రరాష్ట్రం తీసుకోనుగల చర్యలను గురించి ఇరుగుపొరుగు రాష్ట్రాలవారుకూడా ఆందోళన చెందుతున్నారని అంటూ, మద్యనిషేధం పూర్తి జయం పొందలేదని కనక దానిని తొలగించాలన్న తర్కం తీవనస్థ లేదన్నారు. ఇలాంటి చట్టాలు ఇంకా అనేకం కలవని, వాటన్నింటిని ప్రభుత్వం ఉపసంహరించుకోగలదా? అని ప్రశ్నించారు. అన్ని మతాలు మద్యపానాన్ని ఖండించినవని అంటూ ఇలా అన్నారు:—

"కాంగ్రెసుకు సంబంధించినంతవరకు ఇది చాలా ప్రధానమైన సమస్య, దానికి మేము కట్టుబడివుంటాము. ఆంధ్ర ప్రభుత్వం త్వరపడి, అవాంఛనీయమైన చర్యలు తీసుకొనదని నే హృదయపూర్వకంగా విశ్వసిస్తున్నాను."

ఆ తరువాత డాక్టర్ యం. వి. కృష్ణారావుగారు ఉపన్యసిస్తూ, మద్యనిషేధం రద్దువల్ల ఆంధ్రరాష్ట్రంలో పేదల కష్టాలు పెరిగిపోగలవేకాని వారి అభివృద్ధికి ఏవిధంగాను సహాయపడదన్నారు. మద్యపానం వల్ల అనేక స్త్రీలు పతిత మహిళలు మద్యనిషేధం రద్దును తీవంగా వ్యతిరేకించగలరని అంటూ, ప్రజాస్వామ్య ప్రభుత్వం మద్యనిషేధాన్ని రద్దుచేసే అభిప్రాయాన్ని ప్రజాభిప్రాయాన్ని అనుసరించి జరపాలని ఆశించడం అవాంఛనీయమైన సాంప్రదాయం కాగలదని, దానివల్ల పేదలు ఆర్థికంగా చితికిపోయి, దేశం మరింతగా దౌర్భాగ్యాన్ని అనుభవించవలదన్నారు.

శ్రీ మునుకుంట్ల తిరుమలరావుగారు ఉపన్యసిస్తూ శ్రీ రామమూర్తి కమిటీ నివేదికను ఖండించారు.

కాదని తాను అభిప్రాయపడుతున్నానన్నారు. దేశంలోని వాస్తవిక పరిస్థితులను గమనించకుండా కేవలం త్రాగుడుకు మానవ సహజమైన ప్రచారాన్నారు. సంఘాన్ని పతనం చేస్తుంది. కమ్యూనిస్టులు లోక్ పార్టీవారు మాత్రమే మద్యనిషేధం రద్దుకావాలని ప్రచారం చేస్తున్నారని అన్నారు. వీరిని ప్రజా-సోషలిస్టు పార్టీవారు కూడా సమర్థించడం విచారకరమన్నారు.

శ్రీ జి. బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధం రద్దుచేయాలన్న అభిప్రాయానికి ముందుగా వచ్చి ఆ ప్రకారం రద్దుచేస్తాము అని తాను భావిస్తున్నానన్నారు. మద్యనిషేధాన్ని ఎన్నడైనా అమలు జరపలేదన్నంత మాత్రాన అది పూర్తిగా విఫలమైందన్న అర్థం చెప్పరాదన్నారు.

మద్యనిషేధం ఎలా అమలు జరపాలని, ఇంకా ఎక్కువగా దానిని అమలు జరిపించాలని కోరుతూ, శ్రీ వల్లూరు సుబ్బారాయుడు, శ్రీ కాంతయ్య శాసన సభ్యులు గారు ఉపన్యసించారు.

ఈ బహిరంగ సభలో చాలా మంది ప్రజలు పాల్గొన్నారు.

కెనడా ప్రధాని మద్రాసు రాక

విమానాశ్రయంలో ఘనస్వాగతం

మద్రాసు, ఫిబ్రవరి 27—కెనడా ప్రధాని లూయీ సెంట్ లారెంట్ నేడు బొంబాయినుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన వెంట కుమార్తె, కుమారుడు, సొంత పరివారం వున్నారు. మద్రాసు ముఖ్యమంత్రి, తదితరులు వీరికి స్వాగతమిచ్చారు. వీరందరూ రాజభవన్ లో బస చేస్తున్నారు. రేపు సాయంత్రం ఇక్కడినుంచి బయలుదేరి కొలంబో వెళ్తారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఏదేశమైనా ఆయుధాల ఉత్పత్తికి కోటి పట్టం కోరుతున్నామని, ప్రజలవద్ద వనరులు చేసేపన్నులను ప్రమానికి, నౌకాబలాల అభివృద్ధికంటే ప్రజల జీవన వ్యయ ప్రమాణాభివృద్ధికి ఖర్చు పెట్టడం భావ్యమని మిస్టర్ లారెంట్ అన్నారు.

భారత సంస్కృతి విభవం

కెనడా ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24—కెనడా ప్రధాని లూయీ స్టీఫెన్ సెయింట్ లారెంట్ నేడు ఇక్కడ ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ, పైకి ఎన్ని తేడాలు, ఎన్నెన్ని విభేదాలు కనబడుతున్నప్పటికీ భారతీయులలో ప్రస్ఫుటమైన ఏకత్వాన్ని తాను దర్శించగలుగుతున్నానని అన్నాడు.

ఈ యంచవ ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా గౌరవ డాక్టరేట్ బిరుదాన్ని ప్రసాదించింది. పరమత సహనం పాతిపదికగా భారతీయుల మధ్య సమైక్యత పెంపొందిందని భారత రాజ్యాంగం సైతం భారతదేశపు చరిత్ర, సంప్రదాయాలకు అనుగుణంగానే వున్నదని అన్నారు.

ఇండియా, కెనడాలమధ్య కూడా సమానమైన పస్సిహిత లక్షణాలు చాలా కలవని, కెనడా సైతం వివిధ భాషలు, వివిధ జాతుల ప్రజలకు మాతృదేశంగా వర్ధిల్లిందని అన్నారు.

భారతదేశపు ప్రాచీన సంస్కృతి సంపదకు ఆయన జోహారు లర్పించాడు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం వాన్సెలర్ డాక్టర్ రాధాకృష్ణన్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ కెనడా ప్రధాని ఇండియాకు రావడంవల్ల, ఆసియా ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనగలిగే ప్రపంచ సమస్యలు పరిష్కరించబడవలెనే అంకాన్ని పాశ్చాత్య రాజకీయ నాయకులు గుర్తించాలని చెప్పవచ్చునని అన్నారు. అంతర్జాతీయ వ్యవహారాలలో, మిత్ర రాజ్య సమితి నిర్వహణలో కామన్వెల్త్ లో కెనడా పాత్రను ఆయన మెచ్చుకున్నారు.

పాశ్చాత్యప్రాచ్యాల సమ్మేళనానికి ఇది మంచి నిదర్శనమనికూడా అన్నారు.

ఈనాడు ఆసియాలో, ఆఫ్రికాలో కానవస్తున్న అశాంతిని ప్రజాస్వామిక స్వాతంత్ర్య విధానాలవల్ల చక్కబరచవచ్చునని తాను గుర్తించామని కూడా ఆయన అన్నారు. వలస రాజ్యవిధానానికి స్వస్తి చెప్పబడాలని అన్నారు.

ఎవనమూతన నిర్మాణంలో విశ్వవిద్యాలయాలు ప్రధానపాత్ర వహించవలసివున్నదని అన్నారు.

ఈ స్నాతకోత్సవ సభకు ప్రధాని నెహ్రూ, శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, శ్రీ పతంజలి శాస్త్రిగారు వివిధ దేశాల రాయబారులు వచ్చారు.

చికరీ దిగుమతికి లైసెన్సులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—కాఫీలో కలపడానికిగాను చికరీని దిగుమతి చేయడానికి పర్మిట్లు ఇవ్వాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

(ఫ్రెంచి కాఫీ తయారు చేయడానికి చికరీ అత్యవసరమైనదట. ఇండియానుంచి విరివిగా ఎగుమతి చేయబడుతున్న దానిలో ఫ్రెంచి కాఫీ ఒకటి. అందుచేత చికరీ దిగుమతులకు లైసెన్సు లివ్వవలసి, అందుకు గాను దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా ఇండియా ప్రభుత్వం ప్రకటన చేసింది.

చెన్నపురి

మద్రాసు, ఫిబ్రవరి 27—ప్రెసిడెన్సీ కాలేజి, ఆంధ్రసమితి వార్షికోత్సవం ఫిబ్రవరి 28 వ తేదీ సాయంత్రం 4 గంటలకు కాలేజిలోని బీగ్ ఇంగ్లీషు లెక్చర్ హాలులో జరుగుతుంది. సభకు శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ కె. సేనాపతిగారు విద్యార్థులు ఉపన్యసించారు. కుమారి కమలా అప్పారావుగారు బహుమతులను పంచుతారు.

• • •

వైశ్య బాలిక సంఘం 35 వ వార్షికోత్సవం ఫిబ్రవరి 28 వ తేదీన సౌందర్య మహల్ లో శ్రీ డి. నరసరాజుగారి అధ్యక్షతను జరుగుతుంది.

శ్రీ డి. నరసరాజుగారు, శ్రీ కె. వెంకటరామన శాస్త్రిగారు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు. శ్రీమతి పి. రంగనాయకిగారు బహుమతులను పంచుతారు. కుమారి కౌశాంబి రాజకుమారి, కుమారి సరస్వతి నృత్యం చేస్తారు. శ్రీమతి సరస్వతి గోఖలేగారి పాట కచ్చేరీ ఉంది.

• • •

మైలాపూరు కాలేజి రసికరంజని సభ కార్యాలయంలో ఫిబ్రవరి 28 వ తేదీన సాయంత్రం 6 గంటలకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు "సరసనిధాన" శ్రీ యస్. శ్రీపతి శాస్త్రిగారికి బంగారు పతకాన్ని బహూకరిస్తారు.

శ్రీపతి శాస్త్రిగారు తెలుగులోనికి తర్జుమా చేసినందుకు ఆయనను గౌరవించే నిమిత్తం స్టాండర్డ్ - వాక్యూమ్ ఆయిల్ కంపెనీ సిబ్బంది వారిచే ఈ ఉత్సవం ఏర్పాటు చేయబడింది.

• • •

ఇటీవల అమెరికా, యూరప్ దేశాలలో పర్యటించి వచ్చిన శ్రీ యం. ఏ. పార్థసారథిగారు రెజిమీ ఇంటర్ నేషనల్ ఫిబ్రవరి 28 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు తేనాంపేటలోని కాంగ్రెసు మైదానంలో "అమెరికా, యూరప్ దేశాలలో చిత్రపరిశ్రమ" అన్న శీర్షికపై ఉపన్యసిస్తారు. భారతఫిలిం ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసన్ గారు సభకు అధ్యక్షత వహిస్తారు.

తిరుపతిలో విశ్వవిద్యాలయం

విద్యామంత్రికి నివేదిక సమర్పణ

కర్నూలు, ఫిబ్రవరి 26—తిరుపతిలో యూనివర్సిటీ స్థాపనకై చేయబడిన ప్రతిపాదనకు సంబంధించిన సకల విషయాలను పరిశీలించి నివేదికను సమర్పించే నిమిత్తం ఆంధ్ర మంత్రివర్గం ఉపసంఘం నియమించిన ద్విసభ్య సంఘం తన నివేదికను విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారికి సమర్పించింది.

తిరుపతిలో నెలకొల్పదలచిన యూనివర్సిటీ అఫిలియేటింగ్ యూనివర్సిటీయా, లేక రెసిడెన్షియల్ యూనివర్సిటీయా అనే విషయంపై కమిటీ తనఅభిప్రాయాన్ని తెల్పిచెప్పలేదని తెలుస్తున్నది.

వచ్చే ఏడాదినుంచి కొత్త యూనివర్సిటీని ప్రారంభించడంలోగల సాధక బాధకాలను గురించి తెలియజేసి, వాటిని అతిక్రమించడానికి తగు సూచనలను కమిటీ చేసినట్లు చెప్పబడింది.

ఈ నివేదికను ఆంధ్ర మంత్రివర్గ ఉపసంఘం ఆదివారం ఉదయం పరిశీలిస్తుంది. తిరిగి ఆంధ్ర మంత్రివర్గం దీనిని ఆదివారం రాత్రి పరిశీలిస్తుంది.

ఆంధ్ర శాసనసభ్యుల క్లబ్

కర్నూలు, ఫిబ్రవరి 26—నిన్న ఇక్కడ శ్రీ యం. ఆర్. అప్పారావుగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో ఆంధ్ర శాసనసభ్యుల క్లబ్ ను ఏర్పాటు చేయడానికి నిశ్చయింపబడింది. ఈ దిగువ పేర్కొన బడ్డవారు కార్యనిర్వాహక వర్గంలోనికి ఎన్నుకోబడిరి:

శ్రీ సి. హెచ్. వి. మూర్తి రాజు (ప్రెసిడెంటు); శ్రీ కె. రాజగోపాలరావు (వైస్-ప్రెసిడెంటు); శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (కార్యదర్శి); శ్రీ డి. బసివిరెడ్డి, శ్రీ బి. కృష్ణమూర్తిరావు (జాయింటు కార్యదర్శులు); శ్రీ కె. వి. యస్. పద్మనాభరాజు (ట్రెజరర్).

"క్వారంటైన్" లో వున్న ఇండియా రాయబారి ఢిల్లీకి పయనం

బొంబాయి, ఫిబ్రవరి 25—ఈజిప్టులో ఇండియా రాయబారిగా నియమితుడైన నవాబ్ అలీ యావార్ జంగ్ నేడు విమానంలో ఢిల్లీకి వెళ్లారు. ఆయన ఆరంభంలో లండన్ నుంచి విమానంలో వచ్చినప్పుడు ఎల్లోఫీవర్ (పాండెమియాదు) గా పరిగణన చేశారు. ఇన ఆంటూరాగం అయినందువల్ల ఆయన ఫిబ్రవరి 22 వ తేదీన బొంబాయి రాగానే శాంతాక్రజ్ విమానాశ్రయంలోవున్న ఒక ప్రత్యేక ఆసుపత్రిలో ఉంచబడ్డాడు. ఆయన ఇలా ఆసుపత్రిలో ఇంకా 24 గంటలు ఉండవలసి ఉంది. కాని ఈ గడువు పూర్తి కాకముందే ఆయన నేడు ఢిల్లీ వెళ్లారు. ఈ రాయబారిని ఢిల్లీ తీసుకొని పోడానికి విమానంలో ప్రత్యేకంగా ఏర్పాటు కావించబడినది.

ఢిల్లీ ఆయన ఎపిటువంటి ప్రత్యేకమైన చోట ఉంచబడతారని తెలుస్తున్నది.

ఈ ఫిబ్రవరి ప్రదేశ్ అసెంబ్లీ వార్షికాను శాఖాము అంచనా 12.71 కోట్లను ఖర్చు చూపించారు. శాసనసభ మార్చి 4 వ తేదీ వరకు వాయిదా పడినది.

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

1950-51 లో జాతీయాదాయం 9,530 కోట్ల రూపాయలు

వ్యక్తి ఆదాయం సగటున 265 రూపాయలు

జాతీయాదాయసంఘం భారత ప్రభుత్వానికి సమర్పించిన 1950-51 సంవత్సరపు రిపోర్టు నివేదికలో భారత దేశపు జాతీయాదాయాన్ని రు 9,530 కోట్లుగా చూపించింది. 1949-50 లో జాతీయాదాయం రు 9,010 కోట్లు. 1948-49 లో సవరణ జరిగిన తరువాత నిర్ణయించబడిన మొత్తం రు 8,650 కోట్లు.

అప్పటి ధరలను బట్టి సగటు వ్యక్తి లోని పట్టికలలో చూపబడిన విధంగా ఆదాయం 1950-51 లో రు 265 2 లు; 1949-50 లో రు. 253 9 లు; 1948-49 లో రు. 246 9 లు. అప్పటప్పటి ధరలను బట్టి గాక క్రమంగా ... సగటు వ్యక్తి ఆదాయాలలో చెప్పతగిన వ్యత్యాసం కనిపించదు.

ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ అధ్యక్షులుగా, ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్, డాక్టర్ వి. కె. ఆర్. వి. రావులు సభ్యులుగా 1949 ఆగస్టులో జాతీయాదాయ విచారణ సంఘం నియమించబడింది. ఈ కమిటీకి శ్రీ యం. ముఖర్జీ కార్యదర్శిగా పనిచేశారు.

జాతీయాదాయం, తత్సంబంధ అంశాలను గురించి నివేదిక తయారు చెయ్యడం ఇప్పుడు లభించే వివరాలు గాక ఇంకా సమగ్ర విషయసేకరణకు, జాతీయాదాయానికి సంబంధించిన పరిశోధనాభివృద్ధికి సూచనలు కావించడం కమిటీ నిర్దేశింపబడిన విధులుగా నిర్దేశించబడినవి.

కమిటీ నివేదికలో వరుసగా 1950-51, 1949-50, 1948-49 మూడు సంవత్సరాలకు కూడా ప్రతిశాఖను సంబంధించిన అంచనా లివ్వబడినవి. అంచనాలను సంబంధించి కమిటీ తన అభిప్రాయాలను కూడా తెలియజేసింది.

పై నుదహరించిన మూడు సంవత్సరాలలోను సగటు వ్యక్తి ఆదాయంలో హెచ్చు తక్కువలు లేదన్నది కమిటీ ప్రధాన అభిప్రాయాలలో ఒకటి. పై మూడు సంవత్సరాలలో పారిశ్రామిక సంస్థలు క్షీణదశను, ప్రభుత్వ కార్యకలాపాలు అభివృద్ధిని సూచించినవి.

జాతీయాదాయానికి వేర్వేరు పరిశ్రమల వల్ల వచ్చే రాబడిని ... చాలా ముఖ్యమైంది ...

పై వివరాలలో 1948-49 సంవత్సరానికి సవరించబడిన అంకెలున్నవి. కమిటీ మొదటి నివేదికలో 1948-49 లోని జాతీయాదాయం రు 7,810 కోట్లు అని అంచనా కట్టబడగా, ప్రస్తుతం అది రు 8,650 కోట్లుగా మార్చి చూపబడింది. కొత్తగా మరికొన్ని వివరాలు లభించడమే ఇందుకు కారణం.

రూపాయలు, అణా, పైసల లెక్కను పరిశీలించి, తదితర శాఖలలో ఆదాయం క్రమంగా తగ్గుతూ, వ్యవసాయానికి సంబంధించిన శాఖల గాబట్టి క్రమేపి పెరిగినట్లు కూడా కనిపిస్తుంది. అయితే ధరల మార్పులను బట్టి నిజం కట్టించ్చను ఈ వ్యత్యాసంపైకి కనుపించేంతగా లేదని కూడా తేటతెల్లమౌతుంది.

1951, 1941 సంవత్సరాల జనాభా లెక్కల ఆధారంగా వివిధ శాఖలలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యలను కూడా జతిజేర్చి పై వివరణ తయారు చేయబడింది.

దేశం మొత్తం జనాభాలో నూటికి దాదాపు 72 వంతులు వ్యవసాయం, దానికి సంబంధించిన ఇతర వృత్తుల పైనా, నూటికి 11 వంతులు గనులు మొదలైన పరిశ్రమల పైనా ఆధారపడినట్లు తెలియగలదు. మిగతా 17 వంతులు యీనవ రకపు వృత్తులపై ఆధారపడి వున్నారు.

విషయసేకరణ

వివిధ శాఖలలో విషయ సేకరణను గురించి కమిటీ కొన్ని ముఖ్యమైన సూచనలను కావించింది. వ్యవసాయ శాఖలలో పత్తిప్రోటీన విషయ సేకరణకు ఏర్పాట్లు ఉండాలని, గ్రామాలకు సంబంధించిన లెక్కలలో ఏనాటికీ అయినవి ఐదు సంవత్సరాలలో మొత్తం విషయసేకరణ పూర్తి కావడగి ఏర్పాటు ఉండాలని కమిటీ సిఫార్సు చేసింది.

వృత్తులు, చేతిపనులను సంబంధించిన లెక్కల వివరం యూనివర్సిటీ లేబర్ బ్యూరో ద్వారా నిర్వహించబడాలని, అన్నింటి పన్నుల సంబంధించిన విషయసేకరణలో దేశం అంతటా ఒకే విధానం అవలంబించబడేటు కేంద్ర ప్రభుత్వం చూడాలని. వ్యవసాయం, పశుసంపద, వాణిజ్యం, రవాణా, చిన్న వ్యాపారాలను సంబంధించిన విషయ పరిశీలన గురించి పరిశోధక సంస్థలు, విద్యా ప్రతిష్ఠాపనాలు శ్రద్ధ వహించవలసి కమిటీ సూచించింది.

జాతీయాదాయ పరిశీలన సందర్భంలో పరిశోధక సంస్థలు, విశ్వవిద్యాలయాల ద్వారా ఎంతో కృషి జరిపించవచ్చుననీ, అందు నిమిత్తం ప్రభుత్వం వివిధ గ్రాంటులను మంజూరు చెయ్యడం అవసరమని కమిటీ చెప్పింది.

జాతీయాదాయాన్ని గురించి శాశ్వతిక సలహా సంఘాన్ని నిర్మాణం చెయ్యడం కూడా అవసరమనీ, ఈ సంఘం జాతీయాదాయానికి సంబంధించిన కృషిని పరిశీలించి ప్రభుత్వానికి సలహా ఇస్తుండాలనీ, దీనికగు ఈ సమయానికి అవసరమైన శాఖలతో జాతీయాదాయ సంస్థ ఏర్పాటు కావలెనని, దానిలో జాతీయాదాయ విషయము కృషి చేసే అధికారం, అధికారులకు పరిశోధకులందరికీ ప్రాతినిధ్యం ఉండాలనీ, అలాంటి సంస్థ ఏర్పాటయ్యేవరకు ప్రభుత్వం దానికి కావలసిన అధికార సహాయం అందిస్తూ చేయాలని కమిటీ సూచించింది.

జాతీయాదాయం విషయంలో తన అంచనాలు నూటికి పది పాళ్లు గాని, అంతకంటే కొంచెం ఎక్కువ గాని తప్పుపోవడానికి అవకాశం ఉన్నదని కమిటీ పేర్కొన్నది.

వివిధ పరిశ్రమలలో పనిచేసే ప్రజల సంఖ్యలు

	1950-51	1949-50	1948-49
	(అంకెలు వేలసంఖ్యల్లో)		
వ్యవసాయం పశుధనం	102 711	101,135	99 591
అడవులు	350	349	343
మత్స్య పరిశ్రమ	579	578	577
మొత్తం	103,640	102,062	100 516
గనులు	7-0	778	777
ఫ్యాక్టరీలు	2969	3070	3055
చిల్లర వ్యాపారాలు	11 521	11,323	11 230
	15 270	15 171	15 072
తంతి తపాలాలు	190	175	169
రైల్వేలు	1178	1181	1192
బ్యాంకులు బీమా	147	147	147
ఇతర వాణిజ్య రవాణా శాఖలు	9533	9437	9343
మొత్తం	11 053	10,910	10. 51
ఉద్యోగాలు వృత్తులు	6425	6191	6016
ప్రభుత్వోద్యోగాలు	3886	3765	3597
గృహ సంబంధ శాఖలు	2947	2847	2751
మొత్తం	13 258	12 80[illegible]	12 364
మొత్తం పనిచేసే ప్రజలు	143,321	140 976	138 80[illegible]

వ్యవసాయ కూలీల ఆయవ్యయాలు

సాలీనా ఆదాయం రు 447 లు ఖర్చు రు 468 లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 — ఇండియాలో వ్యవసాయ కూలీల ఆదాయం కుటుంబానికి సాలీనా సగటు ఆదాయం రూ 447 ఖర్చు రూ 468 లు అని పస్తుతం తియారైన ... ఘటానికి చేసిన వ్యవసాయ కూలీల స్థితిగతుల విచారణ సంఘంవారి నివేదిక ప్రకారం తెలియవస్తున్నదని కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరిగారు నేడు పార్లమెంటులో శ్రీ తిమ్మయ్యగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలోని కుటుంబాలలో జరిపిన పరిశీలనల ఫలితంగా కింది వివరాలు తెలియవచ్చినట్టు మంత్రి శ్రీ గిరిగారు చెప్పారు:—

వ్యవసాయకూలీ కుటుంబం సాలీనా ఖర్చు 468 రూపాయలలోను, పండుగలు, పబ్బాలకింద రూ. 7 ఖర్చు కూడా చేరి వుంది. వ్యవసాయకూలీ కుటుంబాలలో నూటికి 45 వంతులు మంది అప్పులలో ఉన్నారు. ... ఈ అప్పు ... రూ. 105 ... ఈ అప్పులలో దాదాపు నూ 75 తిండి కొరకు అప్పు చేస్తున్నారు. ఈ అప్పులు ... వ్యాపారులనుండి ... రూ. 22 ...

సంవత్సరం మొత్తం మీద 189 రోజులు వ్యవసాయపు పనులలోను, 29 రోజులు వ్యవసాయేతర పనులలో పనిచేసినట్లు, దేశం మొత్తంమీద కూలి చేసే వారిలో నూటికి 55 మంది గా వున్నారు. నూటికి 40 మంది గా... ఆడకూలీలు సంవత్సరానికి 120 రోజులు వ్యవసాయపు పనులలోను, 11 రోజులు ఇతర పనులలోను వుంటున్నారు. మిగిలిన 5 ... పిల్లలు సంవత్సరంలో 165 రోజులు పనిచేస్తున్నారు. అందులో 150 రోజులు వ్యవసాయములోను, 15 రోజులు ఇతర పనులలోను వుంటున్నారు.

వయోజనులైన మగకూలీలను గురించి మాత్రమే నియోగ్యపు వివరాలు సేకరించారు. వీరిలో బట్టి మగకూలీలు సంవత్సరంలో 100 రోజులు నిరుద్యోగులుగాను 50 రోజులు స్వంత పనులలోను వుంటున్నారు. ఈ స్వంత పనుల నేవి రోజుతా చేస్తారో లేనో తెలియదు.

ఇక కూలీ వంతు తిరిగి మగవారికి రోజువారీ పనికి మగవారికి 17.5 అణాలు, ఆడవారికి 10 8 అణాలు పిల్లలకు 11.1 అణాలు చొప్పున వున్నది. ఇందులో పిల్లలకు అప్పుడప్పుడు పనికి పెట్టుకుంటూనుకోనికి. వారి కూలీని ఇతరుల కూలితో పోల్చి చూడ్డానికి వీలులేదు. కాని, మగవారి సరాసరి కూలి 12 3 అణాలుగా వుంది.

ఈ విధంగా సరాసరి కుటుంబానికి సాలీనా ఆదాయం. రూ. 447 దీనిలో వ్యవసాయపు పనులకింద నూటికి 64 2 వంతులు, ఇతరత్రా పనులవల్ల 11 9 వంతులు ఆదాయం వస్తున్నది. సరాసరి తలసరి ఆదాయం రూ. 104 అని లెక్కగట్టారు.

ఇక సరాసరి కుటుంబానికి సాలీనా జరిగే రూ. 468 ఖర్చులోనూ నూటికి 85 వంతులు తిండికి, ఆరు వంతులు బట్టలకు, చెప్పులకు, మరమ్మతులు వగైరాల కింద 6 5 వంతులు పోతున్నది.

గ్రామాల సర్వే

గ్రామాల పరిస్థితులను కూడా సర్వే చేయించగా తెలియవచ్చిన పరిస్థితులు ఇవి:—

సర్వే చేసిన గ్రామాలలో నూటికి 43 రైత్వారీ, 42 జమీందారీ భూస్వామ్యాల కింద వున్నవి. మిగిలినవి అనేక రకాల అమరికపు పద్ధతులకింద వున్నవి. విస్తీర్ణం దృష్ట్యా చూస్తే గ్రామంలో నూటికి 53 వంతుల భూమి రైత్వారీగాను, 20 వంతులు జమీందారీగాను వుంది. కాని జమీందారీల రద్దువల్ల దేశం మొత్తంమీద రైత్వారీ భూస్వామ్యం పెరుగుతున్నది: ఇండియా ప్రభుత్వం వేయించిన సర్వేలో ఇది మొదటిభాగం. రెండవభాగంలో కుటుంబాలకు సంబంధించిన వ్యవహారాలను పరిశీలింపజేశారు. దీని ప్రకారం సరూనా గ్రామాలలోని జనాభాలో నూటికి 51.7 మంది మగవారు, 48.3 మంది ఆడవారుగా వున్నారు.

కుటుంబానికి సంపాదనపరులు సరాసరి నూటికి 30.4 మంది. వీరిలో మగవారు 22.5 మంది, ఆడవారు 6 9 మంది పిల్లలు 1. నూటికి 19 మంది పనిచేసేవారికి సహాయకులుగా వుంటున్నారు. వీరిలో 7.5 మంది మగవారు. 9 మంది ఆడవారు.

మొత్తం జనాభాలో 567 మంది ఇతరులచేత పోషించబడుతున్నారు. వీరిలో నూటికి 35 మంది పిల్లలు, 13.5 మంది ఆడవారు. 1.5 మంది మగవారు.

ప్రతి కుటుంబంలోను సరాసరిని 5 మంది వుంటున్నారు. ప్రతి కుటుంబంలోను ఆదాయం తినేవారు 1.5 మంది వీరిలో 1.13 మంది మగవారు. 0.35 ఆడవారు.

జాతీయ సంపదలో ప్రభుత్వ పాత్ర

వివరణ	1950-51	1949-50	1948-49
	(100 కోట్ల రూపాయలలో)		
(1) దేశీయ ఉత్పత్తిలో ప్రభుత్వం వాటా:—			
ప్రభుత్వం కింద వున్న పరిశ్రమలలో	2 9	2 7	2 4
ప్రభుత్వ శాఖలనుంచి	4 3	4 1	4.0
ప్రయివేటు వ్యాపారం	88 3	83 5	80 3
మొత్తం	95 5	90 3	86.7
(2) జాతీయవ్యయంలో ప్రభుత్వం వాటా:— పరిపాలనా ఏర్పాట్ల కింద, ప్రభుత్వ అవసరాలకింద సాలీనా ఖర్చులు	5.6	5 4	6.4
ప్రభుత్వ శాఖలు పెట్టుబడిగా పెట్టే ఖర్చులు	1.0	1.2	1.0
ప్రభుత్వ పరిశ్రమలలో పెట్టుబడులు	1.6	1 5	1.1
మార్కెట్ ధరల ప్రకారం జాతీయ వ్యయం	100 3	94.6	90.6
(3) ప్రైవేటు ఆదాయాల నుంచి ప్రభుత్వం రాబడుతున్నది:—			
ప్రత్యక్షపు పన్నులు	2 3	2 2	2 4
పరోక్షపు పన్నులు	4 3	3 9	3 6
అనేక ఫీజులు వగైరా	1.1	1 0	0.9
ప్రైవేటు ఆదాయం	95 7	90 5	87.0
(4) ప్రభుత్వం పెట్టుబడి, బడ్జెట్లు:—			
దినసరి కాతాలకింద మిగులు	1.9	1.6	0.1
దేశంలో ప్రభుత్వం అప్పులు	0.5	0 1	2 7
విదేశాలలో ప్రభుత్వం అప్పులు	0.1	0 2	2.2
నగదు నిల్వల వృద్ధిబాకీలలో వస్తున్న మిగులు	0.2	0.8	1.[illegible]
ప్రభుత్వం కాతాను కనిపించే మొత్తం పెట్టుబడి	2 7	2.7	2.

పరిశ్రమలవల్ల ఆదాయం

1	1950-51 నికరమైన ఉత్పత్తి	1949-50 నికరమైన ఉత్పత్తి	1948-49 నికరమైన ఉత్పత్తి
	2	3	4
	కోట్ల రూపాయలలో		
వ్యవసాయ శాఖ:			
వ్యవసాయం, పశుధనం, దాని సంబంధం	47 8	43 8	41 6
అడవులు	0.7	0 7	0 6
మత్స్య పరిశ్రమ	0 4	0 4	0 3
వ్యవసాయం మొత్తం........	48.9	44 9	42 9
గనులు, యంత్రములు తదితర వ్యాపారాలు:			
గనులు	0 7	0 6	0 6
ఫ్యాక్టరీలు	5 5	5 4	5 5
చిల్లర వ్యాపారాలు	9 1	9 0	8.7
మొత్తం	15 3	15 0	14 8
వాణిజ్యం, రవాణా తంతి, తపాలా శాఖలు:			
తంతి, తపాలాలు	0 4	0.5	0 3
రైల్వేలు	1 8	1.8	1.7
బ్యాంకులు, బీమా	0 7	0 6	0 5
ఇతర వాణిజ్య, రవాణాలు	14 0	13 9	13 5
మొత్తం	16 9	16 6	16 0
ఇతర వృత్తులు:			
ఉద్యోగాలు, వృత్తులు	4 7	4 5	4 3
ప్రభుత్వోద్యోగాలు	4 3	4 1	4 0
గృహ సంబంధమైన శాఖలు	1 3	1 2	1 2
ఇళ్లను సంబంధించిన అద్దెలు	4 1	4 0	3 9
మొత్తం............	14 4	13 8	13 4
కోటి ధరల ప్రకారం దేశంలో మొత్తం నికర ఆదాయం	95 5	90 3	86.[illegible]
విదేశాలనుంచి వచ్చిన ఆదాయం	0 4	0.4	0.2
కోటి ధరల ప్రకారం నికరమైన జాతీయాదాయం	95 3	90 1	86.0

బౌద్ధ విహార భూములు

జమీల రద్దు అమలు విషయం పరిశీలనకు కాశ్మీర్‌లో ప్రత్యేక సంఘం నియామకం

జమ్ము, ఫిబ్రవరి 24 — ... బౌద్ధవిహారాలకు చెందిన భూములను పెద్ద జమీల రద్దు నుంచి మినహాయించడం విషయమై, పరిశీలించడానికి డిప్యూటీ మంత్రి శ్రీ కుశక్ బకూలా అధ్యక్షతన ప్రత్యేక సంఘం నియమించబడినట్లు కాశ్మీర్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఈ సంఘంలో ఒక రాజ్యాంగ నిర్మాణ సభ్యుడు, ఇద్దరు ప్రభుత్వాధికారులు సభ్యులుగా వుంటారు.

ఈ బౌద్ధవిహారభూముల విషయంలో జమీల రద్దు చట్టం అమలు లోగడ రద్దు చేయబడింది. ఈ చట్టం మినహాయింపువల్ల రైతులకు ఏర్పడే కష్టాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి ఈ సంఘం పరిశీలిస్తుంది.

లడఖ్ జిల్లాలోని 30 బౌద్ధ విహారాలకు దాదాపు 8,000 యకరాల భూమి వుంది. దీనినుంచి మూడులక్షల రూపాయల రాబడివస్తుంది. ఈ మొత్తం మత, విద్యాప్రచారానికి వినియోగించబడుతుంది.

కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణాధికారి

మరొకరి నియామకంపై సంప్రతింపులు

మిత్రరాజ్యసమితి కార్యాలయం, ఫిబ్రవరి 24 — అడ్మిరల్ నిమిట్జ్ ఇప్పటికీ కాశ్మీర్ ప్లెబిసైట్ నిర్వహణాధికారిగా వున్నట్టే భావించాలని పత్రికా విలేకరుల గోష్ఠిలో మిత్రరాజ్యసమితి కార్యదర్శి డాగ్ హామర్ షెల్డ్ అన్నాడు.

మిత్రరాజ్యసమితి కార్యదర్శి ఇండియా కాశ్మీర్ ప్రతినిధి రాజేశ్వర్ దయాళ్, కాశ్మీర్ మధ్యవర్తి డాక్టర్ (ఫ్రాంక్ గ్రాహమ్)ల మధ్య విడివిడిగాను, సమష్టిగాను చర్చలు జరుపుతున్నారు. వీరు ప్లెబిసైట్ నిర్వహణాధికారి పదవిని గురించి చర్చిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇటీవలి పరిణామాలదృష్ట్యా 1950 లో అడ్మిరల్ నిమిట్జ్ నియమించబడిననాటికి నేటికి పరిస్థితులు మారినవని, అప్పటి స్థితి వేరు, ఇప్పటిస్థితి వేరు అని అందరూ గుర్తిస్తున్నారు. ఇప్పటి పరిస్థితులు దృష్ట్యా ఈ సంగతి పరిశీలించడం అవసరమని అడ్మిరల్ నిమిట్జ్ స్వయంగా కోరినట్లు కూడా తెలుస్తున్నది.

కాశ్మీర్ కమిషన్‌ను సంప్రతించి, ఇండియా పాకిస్తాన్ల ఆమోదంతో ప్లెబిసైట్ నిర్వహణాధికారిని సమితి కార్యదర్శి నియమించవచ్చునని 1949 జనవరి 5 వ తేదీనాటి తీర్మానంలో పేర్కొనబడింది.

అయితే, కొత్తవారిని ఈ పదవికి నియమించే విషయమై ఇంకా ఏమీ నిర్ణయం జరిగినట్లు కనబడదు. ప్లెబిసైట్ నిర్వహణాధికారి పదవి కాశ్మీర్ నిస్సైన్యీకరణ సమస్యను సంబంధించినది కనుక, ఇప్పుడు అక్కడి పరిస్థితులన్నీ నిస్సైన్యీకరణను వ్యతిరేకంగానే మారుతున్నవి కనుక, ఈ సమస్యా పరిష్కారం గురించి సమితి వర్గాలు ఆశాభావం వెల్లడించలేదు.

షేక్ అబ్దుల్లా వినతిమాట అబద్ధమట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 — కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా ఇప్పటి ముందెప్పటినుంచో సహకరించగలరని తెలిపినట్లుగా ఇటీవల కొన్ని పత్రికలలో ప్రచురించబడిన వార్తలు కేవలం అసత్యములని, అవి కేవలం దురుద్దేశ్యంతో ప్రచారం చేయబడినవని కాశ్మీర్ ప్రభుత్వం ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి గులామ్ రసూల్ రెంజూ నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు. "జైళ్ళ శాఖను కూడా నేనే నిర్వహిస్తున్నాను కనుక నేను ఈ విషయం కచ్చితంగా చెప్పగలను. ఇందును గురించి గాని, లేదా మరొక విషయం గురించి గాని ఇంతవరకు పండిట్ నెహ్రూను గాని, కాశ్మీర్ ప్రధాని బక్షి గులామ్ మహమ్మద్‌ను గాని షేక్ అబ్దుల్లా ఒక్క లేఖ కూడా వ్రాయలేదు."

వారంరోజుల క్రితం ఢిల్లీ వచ్చిన 32 మంది కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు సభ్యుల రాయబారవర్గానికి మిస్టర్ రెంజూ నాయకుడు. వీరు స్వయంగా ఇక్కడి పరిస్థితులను చూసి, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగించుకొనే తలంపుతో ఇక్కడికి వచ్చారు.

ప్రధాని నెహ్రూను, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌ను, ప్రజాప్రతినిధుల స్పీకర్‌ను, మరికొందరు ఇండియా మంత్రులను వీరు కలుసుకున్నారు.

కర్నూలులో "చంద్రహారం"

కర్నూలు, ఫిబ్రవరి 25 — 'చంద్రహారం' చిత్రాన్ని 'చాంద్ టాకీస్' లో 15 వ రోజున ప్రదర్శించబోతున్న సందర్భంలో గతరాత్రి ఉత్సవం ఏర్పాటు చేయబడింది. సభకు ఫారెస్ట్ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు అధ్యక్షత వహించారు.

థియేటర్ మేనేజిమెంట్, విజయ పొడక్షన్స్ (మద్రాసు), విజయ పిక్చర్స్ (విజయవాడ) వారు ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు.

మానేజిమెంట్ తరఫున మంత్రి, ఇతర సభికులను మిస్టర్ జి. ఎ. కపూర్ స్వాగతమిచ్చారు.

"చంద్రహారం" నిర్మాతలను మంత్రి ప్రశంసించారు.

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 25 — న్యూయార్క్, చికాగో, డెట్రాయిట్ నగరాలలో వున్న చెకొస్లవేకియా కాన్సలేట్స్ జనరల్ కార్యాలయాలను మూసివేయవలసిందిగా అమెరికా ప్రభుత్వం కమ్యూనిస్టు పోలెండు ప్రభుత్వాన్ని కోరింది.

మీరు కొనవలసిన అత్యుత్తమమైన చిన్న ట్రాక్టరు

తక్కువ ఖరీదు— అధికమైన వుపయోగము— అత్యల్పమైన నిర్వాహణ ఖర్చులు

చిన్న ట్రాక్టరును కోరే రైతులకు మాక్‌కార్మిక్ యింటర్‌నేషనల్ ఫార్మాల్ సూపర్ 'ఏ' వరప్రసాదము మార్కెట్టులో దొరకు అతి తక్కువ ఖరీదుగల ట్రాక్టర్లతో పోల్చితే ధర విషయములో అనుకూలముగాయుండుటేగాక పనిచేయుటలోను వివిధ ప్రయోగములతను ఫార్మాల్ సూపర్ 'ఏ' కి సాటిలేదు పైగా నూనె నిర్వాహణ ఖర్చులు అతి స్వల్పము
1800 RPM (ఒక నిమిషములో యింజన్ తిరుగుచుట్లు) వేగంలో 24 హార్సు పవరు పైగా శక్తి కలిగియుండే ఈ ట్రాక్టరు పవరు కిరోసిన్‌తో పనిచేస్తుంది పైగా యింజను ట్రాక్టరుయొక్క పని దృష్ట్యా ప్రత్యేక నిర్మితము సాధారణమైన మోటారుకారు యింజను కాదు అది పనిచేయు వేగం తక్కువ అందుచే యింజని విభాగములకు రాపిడి, అరుగుదల తక్కువ అందువలననే ఫార్మాల్ సూపర్ 'ఏ' కు మరమ్మత్తు నిర్వాహణ ఖర్చులు అతి స్వల్పము



చిన్న ట్రాక్టర్లలో అత్యుచితమైన కొనుగోలు

ఇండియాలో కూర్చబడినవి

దున్నుటకు, విత్తనములు వేయుటకు సాగుకు పంట కాలములో కోతలకు కావలసిన అన్నివిధములైన పనిముట్లు వున్నవి. యితర వ్యవసాయిక మిషన్లు నీటి పంపు లనుకూడ ఫార్మాల్ సూపర్ 'ఏ' తో పనిచేయించవచ్చును.

స్పేర్ పార్ట్స్ ఎల్లప్పుడు స్టాకు నుండి దొరకును

గమనించవలసిన విషయము— చూపుకు ఆటంకమేలేదు ! ఫార్మాల్ సూపర్ 'ఏ' యింజను చాసిస్‌మీద ఎడమవైపు అమర్చబడి యున్నది. యిందువలన ముందు చక్రముల మధ్యనుండి చూపుకు ఆటంకమే లేదు. యిందుచే అన్ని ట్రాక్టర్లకంటే ఈ ట్రాక్టరును నడుపుట, పనిచేయుట సులభము.

దొరకుచోటు—సర్వీసు—స్పేరు పార్టులు VOLKART

ఆంధ్రదేశమంతటికి డిస్ట్రిబ్యూటర్లు: లాయడ్స్ కమ్మర్షియల్ కార్పొరేషన్. 35/1 మౌంట్ రోడ్, మద్రాసు
పూర్తి వివరాలకీ వీరికి వ్రాయండి: వాల్కార్ట్ బ్రదర్స్, 115/116 ఆర్మీనియన్ స్ట్రీట్, పి. ఓ. బాక్స్ 45, మద్రాసు

తల్లి పాలుకు బదులుగా. అతి తృప్తికరమైనది ఆస్టర్ మిల్క్. ఈ ఆసలైన బిడ్డల ఆహారంలో ఎక్కువ రుచికరమగు పాలమీగడ. ముఖ్యంగా విటామిన్ డి మరియు ఐరన్‌లను కలిగి యున్నది. మీ బిడ్డలను నిరపాయంగాను, కులాశగను బలిష్టమగు బాల్యత్వం పొంద చేయుటకై పూర్తిగా ఆస్టర్ మిల్కుపై ఆధారపడ వచ్చును.

OSTERMILK

"ఆస్టర్ మిల్క్ తల్లి పాలవలెనే"

గ్లాక్సో లేబరేటరీస్ (ఇండియా) లిమిటెడ్. బొంబాయి — కలకత్తా — మద్రాసు

Copyright

తారాబలం-చంద్రబలం

1954 ఫిబ్రవరి 28 వ తేదీ ఆదివారంనుంచి మార్చి 6 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి:

వృషభంలో గురుడు; మిథునంలో కేతువు; తులలో శని; వృశ్చికంలో కుజుడు; ధనుస్సులో రాహువు; కుంభంలో సూర్య బుధులు; శుక్రుడు ఈ తేదీ రాత్రి 1 గంటకు కుంభంలో, అటుతర్వాత మీనంలో; చంద్రుడు ధనుస్సుకు కుంభ మీనాలలో.

* * * *

బంగారం ధర 2, 3 తేదీలలో మాత్రం కొద్దిగా తగ్గుదల చూపుతుంది. ఈ తేదీలకు వెనక ముందులలో తేజీగా వుంటుంది.

వేరుశనగపప్పు, నూనె ధరలు యీ వారం ఆరంభంలో కొంతవరకు మందంగా వున్నా వారం రెండవ భాగంలో పెరుగుదల వచ్చే అవకాశాలున్నవి.

* * * *

మేషం: [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం ధనాదాయంలో పెరుగుదల కనబడుతుంది. కుటుంబంలో శుభకార్యాలు అందుబాటులోకి వస్తవి. అతి ముఖ్యమైన ప్రయాణాలు కొన్ని యీ వారంలో జరుగుతవి. కొంతకాలం నుంచి వుంటున్న నిరుత్సాహం తొలగిపోతుంది. వ్యవహార రంగంలో కూడా యీ వారం ప్రోత్సాహకరంగా కనబడుతుంది. అధికారుల వంటి పెద్దవారి మనుష్యులవల్ల కార్యానుకూలత కలుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి రాగల సూచనలు కనబడినా, ఆ సూచనలు కార్యరూపం పొందవు. భూములు మొదలైన స్థిరాస్తి వల్ల యీ వారంలో డబ్బు రూపంలో కొంతవరకు లాభం కనబడుతుంది. పట్టుదల వ్యవహారాలలో దిగవద్దు. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా వుంటుంది. 1, 2, 3 తేదీలలో బంధు, మిత్రుల సహాయం వల్ల శుభ కార్యానుకూలత; వ్యవహారంలో జయం.

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2, పా.]



ఈ వారం అన్నివిధాలా తృప్తికరంగా కనబడుతుంది. స్థిరాస్తి క్రయవిక్రయాలు మొదలైన లావాదేవీలు లాభకరంగా పూర్తి అవుతవి. ఈ సందర్భంలో అప్రయత్నంగా అనుకోని వుండని పెద్ద సహాయం లభిస్తుంది. ఇతరులవల్ల రావలసిన డబ్బును గురించి యీ వారంలో తిరిగి ప్రయాణాలు చేయవలసి వస్తుంది. వృత్తి, వుద్యోగాలలో కొద్దిరోజులలో రాగల మార్పుల సూచనలు తెలుస్తవి. డబ్బు విషయంలో కూడా ఈ వారం వృద్ధికరంగానే వుంటుంది. ధనార్జన ప్రయత్నాలలో కొత్తమనుష్యులు మీతో కూడా చేరుతారు. వ్యవహార విషయాలలో అనుకూలంగా వుంటుంది. విలువైన వస్తు వాహనాలు సంపాదించుకొనగలుగుతారు. పిల్లల క్షేమారోగ్యాల విషయంలో ఎక్కువ జాగ్రత్తగా వుండాలి. విద్యార్థులకు జయప్రదమైన కాలం. 28, 1 తేదీలలో ప్రయాణాలు; ఆయుధాలవల్ల దేహపీడ; విషప్రాణుల వల్ల భయం.

మిథునం: [మృగశిర, 3, 4 పా ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా వుంటూవుంటే, మిగతా విషయాలలో యీ వారం చాలా తృప్తికరంగా గడచిపోతుంది. వృత్తి, వుద్యోగాలలో గౌరవం, హోదా పెరుగుతవి. అయితే, బాధ్యతలు యెక్కువ కావడం వల్ల, శ్రమ కూడా కొంత పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలలో డబ్బు యెక్కువగా ఖర్చు అయినందుకు జయం కాగల సూచనలు కనబడుతవి. ఈ సంబంధంలో ప్రయాణాలున్నూ యెక్కువగా చేస్తారు. పిల్లల శుభకార్యాలు అందుబాటులోకి వస్తవి. బంధువులతో తగాదాలు యేర్పడుతవి. ఈ వారంలో స్థిరాస్తి వృద్ధి చేసుకొనగలుగుతారు. డబ్బు సంబంధమైన యిబ్బందులు తగ్గి, స్వస్థత యేర్పడుతుంది. ముఖ్యంగా శుభకాలం. విద్యార్థులకు విద్యావృద్ధికి వీలున్నది. 1, 2, 3 తేదీలలో మాట నేర్పరితనంవల్ల గౌరవ, ధనాదాయాలు; ప్రయాణాలు.

కర్కాటకం: [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]



కుటుంబంలోని పరిస్థితులు అనుకూలంగా కనబడవు. ఇందువల్ల ఆహారం, నిద్రా సౌఖ్యాలు కూడా సరిగా అమరక పోవచ్చు. అప్పుడప్పుడు నరముల బలహీనత వంటి అనారోగ్యపు బాధలు కూడా కలుగుతూ వుంటవి. స్థిరాస్తి, డబ్బు విషయాలలో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై, అనుకూలతలు, లాభములు కలుగుతవి. భూములు, విలువైన వస్తు వాహనాలు వృద్ధి చేసుకొనగల అవకాశాలు వున్నవి. మీ మనస్సులో వ్యవహార విషయాలను గురించి తృప్తి, ఉత్సాహాలు కనబడుతవి. వారం రెండవ భాగంలో పుణ్యకార్యాలు, తీర్థయాత్రా ప్రయాణాలు సాగిస్తారు. పిల్లల మూలంగా శుభవార్తలు వినగలరు. 4, 5, 6 తేదీలలో శుభకార్య అనుకూలతలు; ప్రయాణాలు; వ్యవహార జయం.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

డబ్బు యిబ్బంది యెక్కువగా కనబడుతుంది, పైన వున్న పెద్ద బరువు, బాధ్యతలను నిర్వహించుకోవడానికి సౌకర్యం కాక శ్రమ పడవలసి వస్తుంది. అయితే యీ సందర్భంలో పైకి కలిగిన తెలివి చూపుకుంటూ కాలం గడుపుతూ పోవడానికి కొంత వీలు కలుగుతూ వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో గౌరవాభివృద్ధికి స్థానం మార్పులు కూడా వస్తవి. ఈ వారం మొదటి భాగంలో పిల్లల అనారోగ్యం వల్ల కొద్దిగా అశాంతి యేర్పడుతుంది. యీ సమయంలోనే శుభకార్య ప్రయత్నాలలో అనుకూల సూచనలున్నా కనబడుతవి. బుద్ధి చాతుర్యంతో, విద్యా ప్రజ్ఞలతో ధన, గౌరవాలు సంపాదించే ప్రయత్నాలకు అనుకూల వాతావరణం యేర్పడుతుంది. కోర్టు వ్యవహారాలలో పనులు నెరవేరవు. విద్యార్థులకు అనుకూలత తక్కువ. 3, 4, 5 తేదీలలో అసౌఖ్యం; వివాదాలు; దండగ ఖర్చులు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఎన్నో రోజులనుంచీ అందివచ్చినట్లే కనబడి, నెరవేరకుండా వుంటున్న శుభకార్యాలు యీ వారంలో ఒక దారికి వస్తవి. భూములు వస్తు వాహనాలు తృప్తికరంగా వృద్ధి చేసుకొనగలుగుతారు. ఈ సమయంలో కోర్టుకు చేరే వ్యవహార సందర్భాలలో శ్రమ, నష్టాలు యేర్పడగల అవకాశాలున్నవి. అందువల్ల వాటిని వీలయినంతవరకు సమరసంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తే కొంతనయం. ఉద్యోగ వ్యాపారాలలో కొద్ది వృద్ధితోబాటు స్తిమితం కూడా యేర్పడుతుంది. బంధు, మిత్రుల రాకపోకలవల్ల ఖర్చులు పెరుగుతవి; అసౌఖ్యం కూడా యెక్కువ అవుతుంది. లోపల కొన్ని చిక్కులున్నా, వృద్ధికి దారితీయగల కాలం. విద్యార్థులకు అనుకూలం తక్కువ. 28, 1, 2 తేదీలలో డబ్బు రాబడి; శుభవార్తలు.

తుల: [చిత్త 3. 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]



అనేక విధాల అశాంతికరమైన కాలం, అసౌఖ్యంకూడా యెక్కువ. డబ్బును గురించి పెద్ద చిక్కులు ఏర్పడక పోవచ్చు. కాని స్తిమితం, తృప్తి కనబడవు. ఖర్చులు రోజూ పెరుగుతూనే వుంటవి. ముఖ్య మనుష్య దేహ అనారోగ్యం కూడా చిక్కు పెడుతూ వుంటుంది. ఆలోచించిన పెద్ద ప్రయత్నాలు విఫలమౌతవి. గౌరవ, మర్యాదలు వృద్ధి అవుతవి. పరోపకార, పుణ్యకార్యాలు అప్రయత్నంగా నెరవేరుతవి. ఇతరులకు అప్పు ఇచ్చివున్న డబ్బు విషయంలో వివాదాలు, విరోధాలు యేర్పడవచ్చు. వృత్తి, వ్యాపారాలలో వృద్ధి రాగల అవకాశాలు కనబడుతవేగాని, ఇంకా ఒక దారి ఏర్పడదు. పిల్లల క్షేమారోగ్యాల విషయమై జాగ్రత్తగా చూసుకోవాలి. విద్యార్థులకు విజయవంతమైన కాలం. 4, 5, 6 తేదీలలో స్వల్ప ధనాదాయం, ప్రయాణాలు, వ్యవహారాలలో అనుకూలత.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]



పైకి చూడడానికి కాలం యెంతో యోగదాయకంగా కనబడుతూ వుంటుంది. పిల్లల శుభకార్యాలు అందుబాటులో వస్తవి. పాటివారిలో గౌరవ మర్యాదలు బాగా పెరుగుతవి. వ్యవహార రంగంలో పైకి అనుకూలంగానే కనబడుతూనే వున్నా, ఎప్పుడూ యేవో కొత్త చిక్కులు తలయెత్తుతూ వుంటవి. డబ్బు యిబ్బంది మామూలుగానే వుండిపోతుంది. డబ్బు రాబడికి కంటె యెదుట దారులు కనబడుతూ వుండడమే కాని, ఫలితం తక్కువ. ఖర్చులు ప్రతిరోజూ పెరుగుతూనే వుంటవి. దేహ సౌఖ్యం, మనశ్శాంతి తక్కువ. ఈ చిక్కులన్నిటికీ, బాధ్యత మీదేనని అందరూ అంటారు. ఈ వారం ఆరంభంలో ఒక దూర ప్రయాణం జరుగుతుంది. కాని, ప్రయోజనం తక్కువ. విద్యార్థులకు కొద్ది అనుకూలత. 4, 5, 6 తేదీలలో పిల్లల మూలంగా, సంతోష సౌఖ్యాలు, స్థిరాస్తి వృద్ధి.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 వ. పా.]

ముందు ఆలోచనలేకుండా పెద్ద బాధ్యతలు పైన వేసుకోవడంవల్ల, యిప్పుడు యిబ్బంది కనబడకపోయినా, ముందు చిక్కులు పడవలసి వస్తుంది. ఆ వృత్తిలో ఆకస్మికంగా ఖర్చులు రాగల అవకాశాలున్నవి. అటువంటివి రాకుండా చూసుకోవడం మంచిది. డబ్బుయిబ్బందులు యేర్పడకుండా, వీలయినంతవరకు పొదుపుగా వుండండి. స్థిరాస్తి వృద్ధి చేసుకోవడానికి కొన్ని అవకాశాలు కనబడుతవి. ఈ సంబంధంలో యెక్కువ జాగ్రత్తగా వుండడం అవసరం. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధికి అవకాశాలు కనబడుతున్నా, [illegible] ప్రయాణాలు, వ్యవహారాలు ఎక్కువ. [illegible] 2, 3, 4 తేదీలలో కుటుంబంలో అశాంతి; తిప్పట; దండగ ఖర్చులు.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

మనుష్య ప్రయత్నాలకు దైవబలం కూడా అనుకూలంగా వుండడంవల్ల ఇది పెద్ద యోగకాలంగానే కనబడుతుంది. లోగడ చాలా కాలం నుంచీ వుంటున్న చిక్కులు తగ్గి, స్తిమితం యేర్పడుతుంది. విద్య, గౌరవం, డబ్బు రాబడి పెరుగుతవి. వృత్తి, వుద్యోగాలలో శ్రమ యెక్కువగా కనబడుతున్నా దానిని మించిన లాభ ప్రయోజనాలు కలుగుతవి. కుటుంబంలో శుభ, సంతోష కార్యాలు కలిసి రావడంవల్ల ఈ సమయంలో పెద్ద ఖర్చులుకూడా కొన్ని వచ్చిపడుతవి. వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. చిన్నవాళ్లలో వున్న ఒక బంధువు యొక్క బాధ్యత మీపైనబడుతుంది. విద్యార్థులకు యెక్కువ అనుకూలకాలం. 5, 6 తేదీలలో ప్రయాణాలు; డబ్బు రాబడి; సంఘ గౌరవం.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం. పూ. భా. 1, 2, 3 పా.]



ఇది అనుకూలమైన కాలమే, జీవితంలో క్రమమైన అభివృద్ధికి దారి యేర్పడుతుంది; స్తిమితం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో కుదురు పాటు కలిగి, మనస్సుకు సంతృప్తి యేర్పడుతుంది. సహజంగా, ఖర్చులున్నూ వృద్ధి అవుతూ వుంటవి; అయితే, భూములు కొనడం, యిండ్లు కట్టుకొనడం, వస్తు వాహనాలు [illegible] వారం ఆరంభంలో పిల్లలవల్ల కొంత అశాంతి యేర్పడి [illegible] 4, 5, 6 తేదీలలో [illegible] ఖర్చులు; తిప్పట, అసౌఖ్యం.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]



దేహారోగ్యం గురించి, దక్షిణ దిక్కునుండి ఈ వారం ఎక్కువ జాగ్రత్తగా వుండాలి. మీకు అనేక మైన సంతోషాలు కలిగించే సంఘటనలే, అశాంతిని, మీ దేహానికి అసౌఖ్యాన్ని కలిగించుతవి. వృత్తి, వ్యాపారాలలో గౌరవం పెరుగుతుంది. కాని, డబ్బు రాబడిలో చెప్పదగినంత అభివృద్ధి కనబడదు. ముందు ప్రయత్నం లేకుండా కొన్ని ప్రయాణాలు చేయవలసివస్తుంది. కొద్దిరోజుల తరువాత, రాబోయే స్థిరాస్తి వస్తు వాహనాలు—వీటి అభివృద్ధికి సూచనలు, వార్తలు ఈ వారం ముఖ్యంగా మీకు అందుతవి. గౌరవం కోసం, అధికారం కోసం శ్రమను, ఖర్చులను భరించుతారు. కుటుంబంలోని ఆ స్త్రీల ఆరోగ్యాన్ని గురించి శ్రద్ధ కలిగి వుండాలి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ. విద్యార్థులకు విద్యాభివృద్ధికి అనుకూల కాలం. 3, 4, 5 తేదీలలో డబ్బు ఇబ్బంది; ఇతరులవల్ల నిందవ మాటలు; తిప్పట.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి

147, మింట్ స్ట్రీటు, మద్రాసు 1.

కలకత్తాకు 10 మైళ్ళ దూరంలో కల బేదే అబటు గ్రామంలో ఒక పోలీసు గాడు స్థానిక స్కూలు క్యాషియర్ ను బయటికి పిలిచి తుపాకితో కాల్చివేసి, తానుకూడా కాల్చుకు చచ్చాడు.

సాహిత్యగోష్ఠి

అన్నమయ్య కైవాడంలోని అందచందాలు ★ ★ ★

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

పదమనే మాటను తెలుగు భాషలో, విశాలకాలంలో నడుస్తూ, శృంగార ప్రాయమై, కైశికీ వృత్తిగలిగి, జాతీయపు నుడికారం నిండిన గేయ రచన అనే అర్థం ఇటీవల ఏర్పడింది. క్షేత్రయ్య పదాలు, సారంగపాణి పదాలు, పరిమళ రంగని పదాలు మొదలైనవి ఈ తెగకు చేరినవే. కాని ముందటి కాలంలో పదమంటే పాట అని మాత్రమే అర్థం. నేటికీ కన్నడ దేశంలో అదే అర్థం నిలిచింది.

అన్నమయ్య కాలంలోను ఇదే అర్థంలోనే 'పదం' వాడబడింది. అన్నమయ్య మనుమడు చిన్న తిరుమలయ్య తాతగారి రచనలను

క. 'వేదంబులు, పౌరాణిక
వాదంబులు, పరకవిత్వ వాదీ పీకా
వాదంబులు, కృతి నుజవా
హోదంబులు, తాళ్ళపాక యన్నయ పదముల్.'

అనే పేర్కొన్నాడు. సంకీర్తనలని మరొక్క పేరుకూడా ఆ కాలంలో వాటికి ఎక్కువ వాడుకలోకి వచ్చింది. సంస్కృతంలో ప్రబంధాలని వాటికే పేరు. రాగ తాళ నిబద్ధమైన భాషా రచన ఏదైనా, ఏ రసభావాలు గలదైనా పదమే.

మనకు తెలిసినంతలో తెలుగులో పదాలు రచించిన వారిలో మొదటివాడు అన్నమయ్య. పదకవితా పితామహుడనే బిరుదు అతనికి కలదు. బిరుదులలో అర్థానికంటె అభిమానం ఎక్కువ వుండడం సహజమే. అందుకే ఈ జాతి గేయ రచనల సృష్టి అన్నమాచార్యుడే మొట్టమొదట చేసినాడనుకోరాదు. అన్నమయ్య జీవించియుండిన 15 వ శతాబ్దిలో కన్నడ దేశంలో విజయనగరంలోనే [illegible] అనే [illegible] వాగ్గేయకారులు, శ్రీపాదరాయస్వామి అనే మాధ్వ గేయకారుడుండెను. ఇటువంటి రచనలే పురందరాదులవి. అన్నమయ్య తాళ్ళపాకలో అవతరించి తిరుపతి వేంకటేశ్వరునికి ఆత్మనివేదనం చేసినవాడైనా, కన్నడ రాజధాని అయిన విజయనగరంలో చాలా కాలం కడపినవాడు. [illegible]

కాలంలో ఏమైనా, గుణంలో, రాశిలోనూ—అన్నమాచార్యుడు పదకవిత్వ లకు అగ్రగణ్యుడనక తీరదు. [illegible] అన్నమయ్య అందించిన రాగిరేకుల [illegible]

కారుడు లేడు. శ్రీపాద రాయాదులైన కన్నడ కవులు, క్షేత్రయ్య మొదలగు తెలుగుకవులూ మహాపురుషులే; రసతపస్వులే; లోకకళ్యాణానికై జీవితం ధారపోసినవారే; మహాభక్తులే. కాని రచనాకళలో వారంతా ఇతనికి తరువాతనే గణింప దగినవారు.

భాషలో జాతీయత, నుడికారములలో [illegible], భావాలలో విస్పందహీనమైన ఆర్ద్రత, సమయం వచ్చినప్పుడు అర్థభావాలకై భాషా నియమాలను తెంచుకొనగల తెగువ, పదార్థమునకంటే ఆత్మార్థమే ప్రధానంగా రచించే తీవ్ర వేదన, సామాన్య విషయాలనైనా వర్ణనల్లో చెప్పగల ఆత్మ ప్రత్యయం, గేయరచనను భగవదుపాసనకు ముఖ్యసాధనంగా చేసుకొన్న తపస్సిద్ధి, ఇతరులు ఎంతవారైనా వారి మెప్పు దిక్కులను లెక్కగొనని ధీరగుణం, చిలిపి కల్పనలకూ చక్కని వాలకూ దిగని రసభావ పరాయణత—ఇవి అన్నమయ్య కైవాడంలో స్ఫురించే అసాధారణ గుణాలు. శ్రీ వేంకటేశ్వరుని అర్చా రూపాన్నే శరణంగా ప్రపత్తి చేసినవాడైనా ఆ మూర్తియందే వాఙ్మనసాతీతమైన పరవాసుదేవుని లీలను చూచి అనుభవించినవాడు అన్నమయ్య. ఈ కింది లాలి పాటలోని ఆకృతి ఆధ్యాత్మిక విలాసమేలా గమనించండి.

ఆహిరి. జంపె.

ప॥ అలర చంచలమైన ఆత్మలందుండ నీ
కలవాటు చేసె నీ ఉయ్యాల॥అ॥

పలుమారు నుచ్ఛ్వాస పవనమందుండ నీ
భావంబు తెలిపె నీ ఉయ్యాల ॥అ॥

ఉదయాస్త శైలంబు లానరిగంభము
లైన ॥అ॥
ఉడు మండలము మోచె నుయ్యాల

అవని నాకాశ పదమున్నత మూలంబైన
అభిలంబు నిండె నీ ఉయ్యాల॥అ॥

పదిలముగ వేదములు బంగారు చేరుల్లె
పట్టి వెరపై తోచె నుయ్యాల ॥అ॥

వదలకిట ధర్మదేవత పెక్క సుంగులుగ
వర్ణింప [illegible] ఉయ్యాల ॥అ॥

[illegible]
మెరుగులను మెలుగాయె నుయ్యాల ॥అ॥

నీలశైలమువంటి నీ మేని కాంతికిని
నిజమైన తొడవాయె నుయ్యాల॥అ॥

పాలింపు కదలంగ పయోధులు రాపాడ
భావింప నిటినాయె నుయ్యాల॥అ॥

ఓలి బ్రహ్మాండములు [illegible]
నాయక [illegible] ఉయ్యాల ॥అలర॥

అన్నమాచార్యుని కవితాభావాలలో కల [illegible] ఆధ్యాత్మ సంకీర్తనలకంటె శృంగార సంకీర్తనలలో ఎక్కువగా స్ఫురిస్తుంది. నాలుగు 12 వేల పదాలలో [illegible] అన్నమయ్య [illegible] ఈ దేశ

మున్నా వాటి వలయం సమయదీక్షమైనది వైవిధ్యానికి చోటుచాలక ప్రతిభాప్రవాహం పలచపడక తప్పదు. శృంగారంలో అల్లాకాక ఎంతో విశాలమై వింత వింతలైన ప్రపంచం కలదు—కన్నులు కల్గినవారికి. ఈ మాపులో అన్నమయ్య సిద్ధహస్తుడు. [illegible] అంతర్యామిని గా ప్రవహిస్తూ పోయిన ఆధ్యాత్మ భావనా బలంచేత ఎన్నో సంకీర్తనలు—శృంగార సంకీర్తనలలో అధ్యాత్మ సంకీర్తనలో—నిర్వచింపరాని దశ కెక్కినవి. ఈ పద ముదాహరించవచ్చును.

పాడి - ఆదితాళం

ప॥ చక్కని తల్లికి చాంగుభళా తన
చక్కెర మోవికి చాంగుభళా
కులికెడి మురిపెపు కుమ్మరింపు తన
సళుపు చూపులకు చాంగుభళా
పలుకుల సొంపుల బతితో గసరెడి
పలుకుల యలుకకు చాంగుభళా
చిన్నెల తో పతికెలని నిలుచు తన
వన్నెల మెలుతలకు చాంగుభళా
ఉన్నతి బతిపై నొరగి నిలుచు తన
వన్ను పు నడుమికి చాంగుభళా
జంటై పున్నమి [illegible]
సంపదకంధికి చాంగుభళా
వింతయి వేంకట విభుని బెరసిన
సంది దండలకు చాంగుభళా ॥చ॥

సౌందర్యం తల్లిది. దాని పుంభావం గా వర్ణించేవాడు కొడుకు; ఇది శృంగార రసం అపచారం. మరి భక్తి అనుకున్నారు! [illegible]

ఆయన గానరచన ఎన్నికోవేదను [illegible] నిష్ఠ వాత్సల్యంతో ఈ గానం చేసి [illegible] కాని, నాట తెలియనివారైనా [illegible] సమయున్నది

వ్యాసపీఠం

వైద్య విషయక జ్యోతిషము

కర్త: శ్రీ వేమూరి దక్షిణామూర్తి, జ్యోతిస్సాహితి సంపాదకులు.

జాతక సిద్ధాంతానికే ముఖ్యాంగాలలో ఆయుర్దాయానికి యెంతో ప్రాముఖ్యం వుంది. ఆరోగ్యానికిన్ని అంత ప్రాముఖ్యం వుంది. రోగ, అకాల మరణాలకు దారితీసుంది. రోగ, కారణాలను, స్వరూపాలను తెలుసుకొని, వాటిని నివారించుకోడానికి ప్రయత్నించి సఫలయితే, నియతమైన ఆయుర్దాయ కాలాన్ని మానవుడు అవిచ్ఛిన్నంగా అనుభవించ గలుగుతాడు. రోగ, మారకాలను నివారించుకోడానికి వివేచనా బలం కావాలి. జాతక కుండలి లోని భావాల అమరిక యిందుకు సూచకంగానే వుంది. ముందు బుద్ధి (పంచమ) భావం, ఆ వెంట రోగ (షష్ఠ), మారక (సప్తమ) భావాలు, వీటిని దాటిన వెంటనే క్రమంగా ఆయు (అష్టమ) ర్భావ, భాగ్య (నవమ) భావాలు ఉండేటట్లుగా, భావ విన్యాసాన్ని జ్యోతిషాచార్యులు నిర్మించి వున్నారు.

అందువల్లనే భారతీయ జ్యోతిష గ్రంథాలలో రోగ ఆయుస్థాన భావాల విచారణ సందర్భంలో కొంత ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వచ్చారు. వైద్య శాస్త్రకర్తలు కూడా చికిత్సా ప్రకరణం వచ్చేటప్పటికి జ్యోతిష శాస్త్రాన్ని కూడా చేతిలోకి తీసుకొన్నారు.

అందువల్ల రోగ, చికిత్సలను నిర్ణయించే జ్యోతిషభాగం కూడా మిగతా జ్యోతిష శాస్త్రంతోపాటు వివరంగా ప్రచారంలో ఉండదగినదే. ఈ ప్రయత్నానికే ప్రస్తుత గ్రంథకర్తగారు పూనుకొని ప్రథమ భాగంగా యీ గ్రంథాన్ని రచించారు. ఈ సందర్భంలో వీరు సాయనరాశికుండలినే గ్రహించాలి అంటారు. ఇంతవరకు భారతీయ జ్యోతిష పరంపరలో, అటు సిద్ధాంత శాస్త్రకర్తలు, యిటు ఫలిత భాగ శాస్త్రకర్తలు కూడా నిరయన రాశి కుండలినే గ్రహిస్తూ వచ్చారు. ఈ విషయం ప్రతి జ్యోతిష విద్యార్థి యెరిగినదే. భారతీయ సంప్రదాయంలో కూడా సాయనరాశి చక్రం యొక్క ప్రసక్తి వుంది. అయితే, దాని ప్రయోజనం ప్రత్యేక ప్రయోజనాల కోసం మాత్రం పరిమితం. అంతే గాని, సర్వదా, సర్వాత్మనా సాయన రాశి చక్రాన్నే భారతీయ జ్యోతిషకులు గ్రహించి వున్నారనడం సత్యానికి చాలా దూరం.

గ్రంథం సైజున 12½ పేజీ లున్నా. ఈ పుస్తకం వెల రెండురూపాయలు. ప్రాప్తిస్థానం: జ్యోతిస్సాహితీ ప్రచురణాలయం విజయవాడ-2.

సస్య జాతకము

(ప్రథమ భాగము)

కర్త:—శ్రీ వేమూరి దక్షిణామూర్తి గారు, జ్యోతిస్సాహితి సంపాదకులు.

ఈ గ్రంథంలో గ్రంథకర్త కర్షకులకు ఆవశ్యకాలైన జ్యోతిష శాస్త్ర విషయాలను వివరించారు. ఋతువిచారణ చేశారు. మేఘగర్భం, వృష్టి, పవనం, శీతం, ఉష్ణం, గాలి మొదలైన విషయాలను కూడా వివరించారు. కొన్ని కృషికర్మలకు శుభ తిథి వారాదులను కూడా యిచ్చి వున్నారు. గ్రంథం సైజు 239 పేజీ లున్నవి.

[illegible] ప్రాప్తిస్థానం: జ్యోతిస్సాహితీ ప్రచురణాలయం విజయవాడ-2.

మహావీర జీవన దర్శన

(హిందీ)

శ్రీ రిషభ దాస రాంకా గారు 'ఆగరాంక సూరతి' అనే గ్రంథ సహాయంతో రచించిన హిందీ గ్రంథాన్ని, కొంత జైన మహా మండలి (రాజస్థాన్ శాఖ) వారు శ్రీ కె. భుజబలిశాస్త్రి గారి చేత కన్నడ భాషలోకి అనువాదం చేయించారు. మానవ జీవితంయొక్క పరమార్థం, సాధన అనుష్ఠానాలు యీ గ్రంథంలో వివరించబడ్డవి. గ్రంథం సైజు 37 పేజీలు. వెల 0-4-0 ప్రాప్తిస్థానం: ది ఆలిండియా జైన్ అసోసియేషన్, [illegible] నెం 4, రాబర్ట్సన్ పేట, కె. జి. ఎఫ్.

—సుబ్బరాయశాస్త్రి

కాశీయాత్ర

రచయిత: శ్రీమత్ సభాపతి స్వాములు వారు, చిదంబరము.

ఈ గ్రంథములో తిరుత్తణి మొదలు శ్రీకైలాసము వరకు గల 44 పుణ్య క్షేత్రాల బోగట్టా—అక్కడ వుండే దేవుడు, విశేషాలు, ప్రయాణపు వసతులు మొదలైనవి వున్నవి. తీర్థయాత్రలు చేయదలచిన వారికి యీ పుస్తకం చాలా సహాయకారిగా వుండగలదు. గ్రాము సైజు 104 పేజీలు. ఖరీదు రు. 1-4-0 ప్రాప్తిస్థానం: కుమరన్ పబ్లిషింగ్ హౌస్, 40, సభానాయకర స్ట్రీట్, చిదంబరం, (ద. రైల్వే).

విశాలాంధ్ర

రచయిత: శ్రీ వడ్డెంపూడి హనుమంతరావు గారు. ఆంధ్ర మాత బంధవిముక్తి ప్రయత్నాలను గ్రంథకర్తగారు చిన్నపాటిక రూపంలో రచించారు. వెల అణాలు. ప్రాప్తిస్థానం: వడ్డెంపూడి, ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయం, బ్రాడీపేట, 2 వ లైను, 8 వ అడ్డరోడ్డు, గుంటూరు.

గీతా హృదయము

రచయిత: డాక్టర్ శ్రీ శంకర శ్రీరామారావు గారు. భగవద్గీతలోని భావసారాన్ని ఈ గ్రంథంలో రచయిత సంగ్రహంగా పద్య రూపంలో రచించారు. భాష సులభమైందే. పద్యాలు పఠనీయం.

వెల: పన్నెండు అణాలు. ప్రాప్తిస్థానం: డాక్టర్ శ్రీశంకర శ్రీరామారావు గారు, రామచంద్రరావు పేట, ఏలూరు.

దీనచింతామణి

రచన: శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మ గారు. భగవత్ స్తుతిపూర్వకాలైన 109 పద్యాలున్నవి. వీనిలో స్తుతి, వేదాంతం, వైరాగ్యం మొదలైన భావపరంపరలు చిత్రితమై వున్నవి.

వెల: 0-4-0 ప్రాప్తిస్థానం: శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మ గారు నెల్లూరు.

పూలమాల

రచయిత: డాక్టర్ శ్రీశంకర శ్రీరామారావు గారు. లోకంలోని కష్టసుఖాలను సాకల్యంగా చూచిన మీదట భగవంతుని విషయంలో కలిగే భావాలను కవి పద్యరూపంలో రచించారు. కవిత్వంతో పాటు, అనుభూతి కూడా ముద్దుగా వుంది. వెల: 1-8-0.

కాపీలకు: డాక్టర్ శ్రీశంకర శ్రీరామారావు గారు, గీతాభవనం, ఏలూరు.

పిల్లల పుస్తకాలు

1. మొండిగాడు. 24 పేజీలు. 3 అణాలు
2. తెలుగుపూలు. 28 పేజీలు. 3. అణాలు
3. ఆట పాటలు. 28 పేజీలు. 3 అణాలు
4. పిల్లల నాటికలు. 140 పేజీలు. 1-4-0.

పిల్లలలో వినోదంతో పాటు విజ్ఞానాన్ని కూడా పెంపొందజేయడానికి ఉద్దేశించిన ఈ ఉత్తమ పుస్తకాలను [illegible] గ్రంథమండలి, విజయవాడవారు ప్రచురించారు. అందమైన కూర్పు, ముచ్చటైన ముద్రణతో పిల్లలనే కాకుండా పెద్దలను కూడా ఆకర్షిస్తున్న వీ పుస్తకాలు.

వెంకట్రామ అండ్ కో
జనరల్ బుక్ సెల్లర్స్ అండ్ పబ్లిషర్స్, విజయవాడ
[illegible]
శబ్దకౌముది
శిరోమణి [illegible] వేంకట రంగాచార్యులు గారిచే రచింపబడినది. వెల రూ. 5/-
మహాపురాణములు
(శ్రీ వ్యాసమహాముని ప్రణీతమైన అష్టాదశ మహాపురాణములలోని విద్వాన్ కస్తూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితుల గారిచే తెలుగు వచనము అనువదింపబడిన పురాణములు)
బ్రహ్మ, విష్ణు, శివ మహాపురాణములు వెల రూ. 3/8; భాగవత, వాయు, మార్కండేయ మహాపురాణములు వెల రూ. 2/8; మత్స్య పురాణము వెల రూ. 2/8; నారద పురాణము వెల రూ. 2/8; కూర్మ, వరాహ పురాణములు వెల రూ. 2/8; మార్కండేయ మహాపురాణము వెల రూ. 1/8; భవిష్య మహాపురాణము వెల రూ. 3/-.
భగవద్గీత-నిష్కామయోగం
మహాత్మా గాంధీ హిందీ సూత్రకము శ్రీ [illegible] బలరామకృష్ణయ్య గారి అనువాదం వెల రూ. 1/8.

"పంజాబీ" శాండల్

పఠాన్
బాటను జేరిపన్న మాయి బడిన పంజాబీ శాండల్ నలుపు, గోధుమ వర్ణపు క్రోము. గట్టితోలు సోలు, రబ్బరు హీలు
రు. 12/15
Bata

సిద్ధమకరధ్వజము.
నరములకు పటుత్వము, తండపుష్టి, బలము కలుగ జేయును.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
ఆలమూరు పోస్టు, చింతలూరు, తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్రదేశమందలి ముఖ్య పట్టణములలో 33 బ్రాంచీలు కలవు

కావలెను
స్క్వేర్వర్త్ నగను రశీదులు
స్టాకు చేయుటకు
అన్నిచోట్లా ఏజంట్లు వెంటనే కావలెను
రూ. 50 కు తక్కువకాకుండ ఆర్డర్లు పంపవలెను
కమీషన్ 10%
సొమ్ము ముందుగా పంపవలెను
పైకము కోసహా ఆర్డర్లు (మనీఆర్డరువ్వారా అయితే మనీ యార్డరు రశీదు జతపరచి) వెంటనే దిగువ అడ్రసుకు పంపండి.
స్క్వేర్వర్త్ లిమిటెడ్, డిపార్ట్మెంట్ సి. ఆర్.,
ఎక్స్ప్రెస్ ఎస్టేట్స్ మద్రాసు-2

మీరు గ్రహింపవలసిన తరుణమైనది....
కొంత వయసు గడిచిన తరువాత మీరు మీ వృత్తిలోనుండి విరమించవలెను. వయసు ముదురుటవల్ల మీకు ఆర్జన శక్తి మాదమగును.

అట్టి సందర్భంలో హాయిగా ఇంటిలో కూర్చొని విశ్రాంతి తీసుకొనగలుగుటకు మీరు నిలవచేసిన ధనము సరిపోవునా?
శక్తి, అవకాశం వున్నప్పుడు మీరు తగినంత ధనము నిలవచేయలేదని పశ్చాత్తాప పడుతారా?
ఇప్పుడే ఆలోచించుకోండి. భవిష్యత్తును నిర్ణయించుకొనండి. రక్షితమైన వ్యక్తు సరిగా దానికి ఏర్పు మార్గమును బాంబే మ్యూచువల్ ఏజంటు చూపగలడు.
బాంబే మ్యూచువల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
(స్థాపితము 1871)
బాంబే మ్యూచువల్ బిల్డింగ్, హార్నబీ రోడ్డు, ఫోర్టు, బొంబాయి. 1

EVERY POLICYHOLDER A SHAREHOLDER
దారాళమైన కమీషన్ మీద ఏజంట్లు కావలెను
చీఫ్ ఏజంట్లు:-
మెస్సర్సు ఎన్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, బాంబే మ్యూచువల్ బిల్డింగ్ అనెక్సు, 322-323, లింగిచెట్టివీధి, మద్రాసు-1.

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్,
(అప్కార్ లైన్)

కోరమండల్ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్నం-1.

రోజంతా ఉంటే పరిశుభ్రతకు పరిమళానికి

కేరళ సాండల్‌వుడ్ సబ్బు

మద్రాసు ఇండస్ట్రీస్ & కామర్సు డిపార్టుమెంటు విక్రయము

SISTA 3—KS—39



"నజీబ్‌కు ప్రాణ భిక్ష"

ఈజిప్షియన్ విప్లవ నాయక సంఘం నిర్ణయాన్ని వివరిస్తూ మేజర్ సలీం ప్రకటన

కైరో, ఫిబ్రవరి 28—

"కోరితే మేము నజీబ్‌ను ఉరితీసి ఉండేవారము. కానీ, ఆయనను బ్రతికివుండనివ్వదానికే మేము నిశ్చయించాము" ... [illegible]

[illegible]

మూడు మార్గాలు

[illegible]

"పాకిస్తాన్‌కు అమెరికా సహాయం ప్రమాదకరం"

రాజాజీ అభిప్రాయం

[illegible]

అమెరికా-పాకిస్తాన్ ఒడంబడికపై విమర్శ

నజీబ్ పతనానికి దారితీసిందట

[illegible]

అమెరికా పై ఖరీపట్టి

శ్రీ జె. జె. సింగ్ నిరసన

న్యూయార్కు, ఫిబ్రవరి 27— [illegible]

నెహ్రూ-కొటెలవాలా ఒడంబడిక

అమలుకు లంక ప్రభుత్వం ఉపసంఘం నియామకం

కొలంబో, ఫిబ్రవరి 25— [illegible]

అజీజ్ విమర్శ

[illegible]

అమెరికాలో ఆర్థిక మాంద్యం

దేశంలో నిరుద్యోగం ప్రబలింపని కాంగ్రెస్ ఉభయ సభల ఉపసంఘం నివేదిక

[illegible]

సిరియా నూతన ప్రెసిడెంట్ శిషాక్లి

సౌదీ అరేబియాలో ఆశ్రయానికి అభ్యర్థన

డమాస్కస్, ఫిబ్రవరి 28— [illegible]

డాక్టర్ మలాన్‌కు వారసుడు

నేషనలిస్టు వర్గాల తర్జనభర్జన

లండన్, ఫిబ్రవరి 25— [illegible]



గెవాపాన్ 33

సైజు: 620 మరియు 120 — రు 2/4

గెవాక్రోం 30

సైజు: 620 మరియు 120 — రు. 2/1

Allied Photographics Limited
అల్లయిడ్ ఫోటోగ్రాఫిక్సు లిమిటెడ్,

పాత్రుడుగారి బాల సంజీవిని (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టరు పిళ్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు

18, ఎడ్వర్డ్ ఎలియట్ వీధి, మైలాపూరు, మద్రాసు 4

ఫోను నెం 85254

అన్ని మందుల షాపులలోను దొరకును

ఆయుర్వేద వాచస్పతి శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి గారి పంచబాణ రసాయనము

ఆంధ్రభేషజ ఆయుర్వేద నిలయం, రాజమండ్రి

బహిష్టు!

వెల రు. 3/- స్పెషల్ 6/-. స్పెషల్ ఎక్స్‌ట్రా 8/-

Mrs. P. DEVEE F.D.S. (M.A.)
Calcutta-40.

INDO-MEDICAL SUPPLIES.
29, Vaidyanadha Mudali Street.
Madras-1.

జండు ఓవోయుటొలిన్
(ZNDU OVOUTOLIN)

6 ఔన్సులు రు. 4-0-0

దామోదర్ అండ్ కో.,
113, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు - 1.

బ్రాంచి: 10/94. విజయవాడ.

"ZANDU

తుంగభద్రా ప్రాజెక్టు



ఎ.సి.సి. సిమెంటు
2,20,000
టన్నులకు పైగా
వినియోగింపబడినది.

తుంగభద్రా ప్రాజెక్టు ఆంధ్రరాష్ట్రములో 1,00,000 కిలోవాట్లుల విద్యుచ్ఛక్తిని, 8,00,000 ఎకరముల భూమిని పండుటకు నీటిని సరఫరా చేయును.
కాంక్రీటు ఆనకట్టలు మనదేశములో గల బంజరుభూములను ఆహారసమృద్ధితో అభివృద్ధి చెందు ప్రదేశములుగా మార్చుటకు తోడ్పడును.

ఎ సి సి

సేల్సు మేనేజర్సు
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.

SISTA'S CMI-348 Telugu

సి. కే. సేన్ అండ్ కో
లిమిటెడ్
ఆయుర్వేద ఔషధములు, ఆసవములు, అరిష్టములు, తైలములు, ఘృతములు, దేశీయ ఔషధములు, సిరప్పులు - వగైరా 1878 నుండి తయారు చేయువారు.

చ్యవనప్రాశ
దగ్గులు, జలుబులకు సిద్ధౌషధము. కఫమును ఖండించును, బలహీన పరచు ఊపిరితిత్తులు, గుండె, నరముల జబ్బు లున్నగు వాటికి కూడ అమోఘమైనది.

మకరధ్వజ
హిందూ వైద్య శాస్త్రములో సర్వ రోగములను నివారించు చింతామణి. మా మకరధ్వజ అనుపమానమైనది. ఇది శుద్ధముగా తయారుచేయబడిన అత్యుత్తమ ఔషధము.

జబాకుసుం హౌస్,
కలకత్తా - 12.

తిరువాన్కూర్ - కొచ్చిన్ యునైటెడ్ స్టేట్సుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: కవిరాజ్ మెడికల్ హాల్, తిరునక్కర, టెంపిల్ రోడ్డు, కొట్టాయం, యు. ఎస్. టి. సి.
హోల్సేల్ ఏజంట్లు:
హనుమాన్ డ్రగ్ స్టోర్సు,
రేపల్లె - గుంటూరు జిల్లా.

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: వ్యాధులగు ఉచితం
జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
"శాస్త్రా శ్రమము" గోపాలపురం,
తూర్పు గోదావరి జిల్లా.

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిస్సత్తువ, విస్సత్తువ, శుక్లనష్టం, అతిమూత్రం హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును. 20 తులముల డబ్బీ రు. 3-4-0. పోస్టేజి అ 15
ఒ. పి. ఏ. అండ్ కో., "ఆయుర్వేదసమాజం"
పేరిదేపి : నెల్లూరుజిల్లా

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నం. 3

ముఖ్య గమనిక

నం. 14 ప్రశ్నలో "మనిషిని" "మతింత" అను మాటలకు మధ్య "తిఙను" అనే మాట అచ్చు పొరపాటున పడలేదు కాబట్టి 14 వ ప్రశ్న "ప్రత్యర్థి విజయం—అయిన మనిషిని మతింత రెచ్చగొడుతుంది" అనే దానికి బదులు "ప్రత్యర్థి విజయం—అయిన మనిషిని తిఙను మతింత రెచ్చగొడుతుంది" అని చదువుకోవలెను.

ఈ సందర్భంలో ఒక్క విషయం విస్పష్టపరుస్తున్నాము. ఇంగ్లీషు నుండి ఇండియన్ లాంగ్వేజీలకు ప్రశ్నలుగాని, జవాబులు గాని తర్జుమా చేయడంలో సాధ్యమైనంత జాగ్రత్త తీసుకోబడుతుంది. అయితే, తర్జుమాలో నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ చేయలేము. సొల్యూషనులు ఇంగ్లీషులో నున్న వాటిని బట్టి వుంటవి. అందువల్ల సందేహం కలిగినప్పుడు ఇంగ్లీషులోనున్న ప్రశ్నలను చూచుకొనవలసిందని కోరుతున్నాము.

AT LESS THAN HALF PRICES
Wrist watches made by famous Swiss factories.
WRIST WATCH, Pocket Watch, Time Piece. Each Guaranteed 5 Years.

Pocket Watch (Austria) 24/- 10/-
Foreign Alarm Timepiece 30/- 14/-
Superior Alarm Timepiece 35/- 16/-
No. 601 Size 11

15 Jewels Rolled Gold 75/- 38/-
15 Jewels „ 20 microns 90/- 40/-
No. 602 Size 10½

15 Jewels Waterproof 80/- 38/-
17 Jewels Waterproof 90/- 44/-
21 Jewels Waterproof 130/- 60/-
No. 603 Size 6½

5 J. chrome case Miraj 12/- 20/-
5 Jewels Rolled Gold 52/- 25/-
15 Jewels Rolled Gold 78/- 32/-
PIONEER WATCH Co
POST BOX NO 11428 CALCUTTA

క్రీడాలోకం

లంకపై హైదరాబాద్ ఫుట్‌బాల్ జట్టు విజయం

4-1 గోలులతో

కొలంబో, ఫిబ్రవరి 26—సింహళంలో రెండు వారాలు పర్యటిస్తున్న హైదరాబాద్ ఫుట్‌బాల్ జట్టు నేడు మొదటి పోటి సింహళం ఫుట్‌బాల్ అసోసియేషన్ ఎలెవన్‌తో జరుపుతూ ఆ జట్టును సునాయాసంగా 4-1 గోలులతో ఓడించింది.

హైదరాబాద్ జట్టు కు ఫైన్ ఒలింపిక్ ఆటగాడు అయిన మొయిన్ గారే నాలుగు గోలులు చేశారు.

శ్రీ విష్ణుమోహన్

ఆంధ్ర టెన్నిస్ సింగిల్స్ ఫైనల్‌కు రాక

విజయవాడ, ఫిబ్రవరి 25—కొలది రోజులుగా యిక్కడ జరుగుతున్న ఆంధ్ర రాష్ట్ర హార్డ్ కోర్టు టెన్నిస్ పోటీలలో నేడు సింగిల్స్ సెమీఫైనలులో మద్రాసు ఆటగాడు శ్రీ ఎస్. విష్ణుమోహన్ గారు కొత్తగల్ ప్రతినిధి శ్రీ మల్లయ్యగారిని 9-7, 7-5 సెట్లలో ఓడించి ఫైనల్‌కు వచ్చారు.

జూనియర్స్ సెమీఫైనల్సులో ఎస్. కృష్ణారావుగారు (విజయవాడ) రాఘవరావుగారిపై 6-0, 6-3 సెట్లలో విజయం సాధించారు.

ఒంగోలు ఉద్యోగుల పోటీలు

ఒంగోలు, ఫిబ్రవరి 26—ఒంగోలులో జరిగిన ప్రభుత్వోద్యోగుల ఆటల పోటీలు 24 వ తేదీతో ముగిసినవి. ఈ క్రిందివారు పోటీలలో గెలిచారు:

బాడ్మింటన్ (5 కుల), శ్రీ సి. హెచ్. రామకృష్ణారావు అండ్ పార్టీ (గుంటూరు). బాడ్మింటన్ ఇద్దరు (ఫ్రెండ్స్ క్లబ్—మైనంపాడు). వాలీబాల్ - డబుల్స్ ఒంగోలు రాజారావు, వెంకటేశ్వర్లు.

నేషనల్ ఫుట్‌బాల్ పోటీలు

ఆంధ్రసంఘం విజ్ఞప్తి

రాజమండ్రి, ఫిబ్రవరి 25—జులైలో మద్రాసులో జరుగనున్న భారతజాతీయ ఫుట్‌బాల్ పోటీలకు ఆంధ్ర జట్టును ఎన్నుకొనడం నిమిత్తం (సెలక్షన్) వ్యాచీలు రాజమండ్రిలో ఈ మాసంలో జరుగనున్నవి. వాటి తేదీలు ఆంధ్రస్టేట్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అనుబంధ సంస్థలకుమాత్రమే సకాలంలో తెల్పబడుతవి. రాష్ట్రంలోని ఫుట్‌బాల్ క్లబ్బులన్నీ వెంటనే రాష్ట్ర సంఘానికి అనుబంధం కావాలని రాష్ట్రసంఘం కార్యదర్శి (శ్రీఎస్ వెంకటకృష్ణ గారు నేడు ఒక ప్రకటన చేశారు.

నేషనల్ పోటీలలో తిప్పనివారికి గాయాలతో ఆడవలెను కాబట్టి సెలక్షను కొరకు ఆటగాండ్లందరూ ఇప్పటినుంచే ఈ పద్ధతి అలవాటు చేసుకొనవలెననికూడా వారు హెచ్చరించారు.

ఆంధ్రరాష్ట్ర ఆటల పోటీల ఫలితాలు

మద్రాసు, ఫిబ్రవరి 25—ఫిబ్రవరి 18 నుంచి 21 వ తేదీవరకు విజయవాడలో జరిగిన ప్రథమ ఆంధ్రరాష్ట్ర ఆటలపోటీల ఫలితాలు దిగువ పేర్కొనబడినవి:

వ్యాయామ క్రీడలు

సీనియర్స్: 110 మీటర్ల హర్డిల్సు: 1 కె. ఆర్ (ఫెకి (19 3 సె) 2. యస్. వి. పి. విఠలరావు. 1500 మీటర్ల పరుగు: 1 జి. వెంకటేశ్వర్లు (4 ని. 32 5 సె. 2. పి. వలపతిరావు, 5000 మీటర్ల పరుగు: 1 జి. వెంకటేశ్వర్లు 17 ని. 35 6 సె. 2. యం. వీరరాజు, 10,000 మీటర్ల పరుగు 1. జి. వెంకటేశ్వర్లు 38 ని. 8 సె. 2. ఎం. వీరరాజు. 100 మీటర్ల పరుగు: 1. కె. కృష్ణారావు (12 సె) 2. జి. సత్యనారాయణ, 200 మీటర్ల పరుగు 1 జి. సత్యనారాయణ 24.6 సె. 2. పి. రామలింగేశ్వరరావు. 400 మీటర్ల పరుగు: 1. పి. రామలింగేశ్వరరావు (56 సె, 2. ఎం. క్రిస్టోలియన్. 800 మీటర్ల పరుగు: 1. వై. హనుమంతప్ప (2. ని. 13 సె), 2. టి. అంజయ్య. హైజంప్ 1. కె. ఆర్ ఫెక్ (5 అ 6 అం). 2. పి. సత్యనారాయణరెడ్డి లాంగ్ జంప్: 1. జె. కృష్ణారావు 20 అ 1¼ అం, 2. జి. సత్యనారాయణ. షాట్‌పుట్: 1. వై. సత్యనారాయణ 34 అ 2⅞ అం) 2 టి. ఎస్. రెడ్డి. పోల్‌వాల్టు: 1. బి. హెన్రీ వాలెస్ (10 అ. 3 అం) 2. ఎ. అప్పల నరసింహారావు. జావెలిన్ త్రో: 1. కె ఆర్. ఫెక్ (136 అ. 1¼ అం) 2 ఆర్. గోర్డన్ డన్కన్ త్రో: 1. వై. సత్యనారాయణ 92 అ. 7 అం 2. డి. రాయపూర్‌సింగ్‌రావు, హామర్ త్రో 1. కె. ఆర్ ఫెక్ 63 అ. 1 అం, 2 వి. చంద్రశేఖరరావు. హాప్ స్టెప్ అండ్ జంప్: 1. జె. ఫిలిప్సు 39 అ. 9½ అం 2. జె కృష్ణారావు. 4×100 మీ రిలే: 1. ఆంధ్ర వ్యాయామ కళాశాల (విజయవాడ. 2. దక్షిణ రైల్వే ఇన్‌స్టిట్యూట్ (విజయవాడ, 4×400 మీ. రిలే:

ఏలూరు టీము 2. ఆంధ్ర వ్యాయామ కళాశాల. చాంపియన్ షిప్ కె. ఆర్ ఫెక్ సంపాదించుకున్నారు. క్లబ్బు చాంపియన్ షిప్ ఆంధ్ర వ్యాయామ కళాశాల గెలుచుకున్నది.

జూనియర్స్ 100 మీ. పరుగు: 1. జి. యం. గులాం మొహిద్దీన్ 12.1 సె, 2. యస్. యస్. యల్. ప్రసాద్ 200 మీ. పరుగు: 1. జి. యం. గులాం మొహిద్దీన్ (25 సె. 2 యస్. యస్. యల్. ప్రసాద్, 800 మీ. పరుగు: 1. జి. యం. గులాం మొహిద్దీన్ 2. పి. వెంకటేశ్వరరావు, డిస్కస్ త్రో: 1. యస్. కోదండరామయ్య (90 అ) 2. పి. వెంకటేశ్వరరావు, షాట్‌పుట్: 1. పి. వెంకటేశ్వరరావు 32 అ. 7 అం 2. యస్. కోదండరామయ్య. ఎత్తు దూకుట: యం. నాగేశ్వరరావు (5 అ 3 అం.) 2 వి. బలరామరావు, పొడవు దూకుట: 1. యస్. కోదండరామయ్య 18 అ 2¾ అం) 2. యం. నాగేశ్వరరావు. పోల్‌వాల్టు: 1. యస్. కోదండరామయ్య (9 అ. 2 అం) 2. వి. బలరామారావు.

జిమ్నాస్టిక్స్

బస్కీలు—(1) టి. అర్జునుడు (2) వి. వెంకటేశ్వర్లు.

దండెములు—(1) ఎస్. రామకృష్ణరాజు, (2) ఎస్. వి. ఎస్. శర్మ.

యోగ విన్యాసములు. ఎ. కృష్ణమూర్తి 2 టి. అర్జునుడు.

యోగాసనములు (1) అర్జునుడు (2) సి. హెచ్. హనుమంతరావు.

ఈత

50 గజాలు (ఫ్రీ స్టయిలు): (1) కామాల ఆనందరావు గారు (2) ఆర్. నాగభూషణ శర్మ గారు.

100 గజాలు ఫ్రీస్టయిలు (1) కామాల ఆనందరావు, (2) డి. రాయపురాజు.

ఇంగ్లండు, వెస్టిండీస్ 3 వ టెస్టు

జార్జిటౌన్, ఫిబ్రవరి 26—ఇంగ్లండు, వెస్టిండీసులకు మధ్య నుంచి ఇక్కడ జరుగుతున్న మూడవ టెస్టు క్రికెట్ పోటీలో నేడు ఆట ఆఖరయ్యేసరికి స్కోరులు యిలా వుంది: ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్: 435 హటన్ 169, రామధిన్ 4 వికెట్లు పడగొట్టారు.

వెస్ట్ ఇండీస్: మొదటి ఇన్నింగ్స్ యింకా వికెట్లు పోకుండా 31 పరుగులు.

వెస్టిండీస్ జట్టుకు స్టాల్‌మేయర్, ఇంగ్లండ్ జట్టుకు లెన్ హటన్ నాయకత్వం వహిస్తున్నారు.

లోగడ జరిగిన రెండు టెస్టు పోటీలలో కూడా వెస్టిండీస్ విజయ మొందిన విషయం పాఠకులకు విదితమే

రాజ్యాంగం సవరణకు ప్రైవేటు సభ్యుల బిల్లులు

పరిశీలించ నక్కరలేదని కమిటీ చేసిన సిఫారసుకు పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26—రాజ్యాంగాన్ని సవరించే నిమిత్తం అనధికారిరీత్యా సభ్యులు ప్రవేశపెట్టబోయే కొన్ని బిల్లులను యిప్పుడు పరిశీలించ నక్కరలేదని సిఫారసు చేస్తూ, ఈ విషయమై పరిశీలించిన కమిటి అందజేసిన నివేదికను తీవ్రమైన చర్చ పిమ్మట ప్రజా ప్రతినిధుల సభ నేడు ఆమోదించింది; దీనికి అనుకూలంగా 147 వోట్లు, ప్రతికూలంగా 39 వచ్చినాయి.

ఇటువంటి బిల్లులలో ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ ఎస్. వి. రామస్వామి నోటీసు యిచ్చిన బిల్లు కూడా వున్నది. గవర్నర్లు నామినేట్ చేయబడకూడదని, ఎన్నుకోబడాలని ఈ బిల్లు సూచిస్తున్నది.

రాష్ట్రాలలోని ఎగువ శాసన సభలను రద్దుచేయ్యాలని కోరుతూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. వి. రామస్వామి యొక్క బిల్లును ప్రవేశపెట్టారు. కమిటీ సిఫారసుతో ఫేవిస్తూ శ్రీ రామస్వామి చేసిన ప్రతిపాదన నోటిమాట వోటుతో వీగిపోయింది.

కమిటి నివేదికను శ్రీమతి రేణుచక్రవర్తి, శ్రీ గురుపాదస్వామి ప్రతికూలిస్తూ, రాజ్యాంగానికి సవరణలు ప్రతిపాదించడానికి సభ్యులకు గల హక్కును కమిటీ సంకుచితి పరుస్తుందని అన్నారు.

డిప్యూటీ స్పీకర్, ఈ కమిటీకి అధ్యక్షుడైన శ్రీ అనంతశయనం అయ్యంగార్, హోంమంత్రి డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ, శ్రీ జి. ఎస్. అటేకర్‌లు కమిటి తరపున ఈ నివేదికను అందజేస్తూ, సభ్యుల హక్కును యిది పరిమితం చెయ్యటం కాకపోవడమే కాక, రాజ్యాంగానికి చెయ్యదగు సవరణలపట్ల సభ్యుల దృష్టిని కేంద్రీకరించడానికి ఇంకా ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నదని చెప్పారు.

ఈ కమిటీ సిఫారసులను సభ వారు కావాలనుకొంటే సవరించవచ్చుననికూడా వారు తెలియజేశారు.

రాజ్యాంగానికి, ఈ సిఫారసులకు నైరుధ్య మేమీ లేదని, ఈ సిఫారసులతో ఏకీభవించని సభ్యు లెవరైనా సవరణ రూపంలో తన బిల్లును ప్రవేశ పెట్టవచ్చునని డిప్యూటీ స్పీకర్ తెలియజేశారు.

ఈ నివేదికపై డిప్యూటీ స్పీకర్ చేసిన వ్యాఖ్యతో తాను ఏకీభవించలేదని చెప్పడానికి శ్రీమతి రేణు చక్రవర్తి పిక్కబాట్లు లేచి నిలబడింది.

"తేర్పు, న్యాయం పొసగున్నట్లు ఆమె ఆలా కలవర పడుతుం దేమి"కని శ్రీ అయ్యంగార్ ప్రశ్నించారు.

ఇలా మాట్లాడడం సభ్యతకు విరుద్ధం కాదా అని ప్రజా సోషలిస్ట్ హెచ్.వి. కామత్ ప్రశ్నించారు.

తానొక అర్థంలో ఈ ప్రయోగం చేశానని ఇందువల్ల సభ్యులకు కష్టం కలిగితే తాను చాలా చింతిస్తున్నానని శ్రీ అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

కొన్ని విషయాలను గురించి శ్రీ మోరే పక్కన సాయ స్పష్టీకరణ కోరినందువల్ల, తాను ఇంగ్లీషులో మాట్లాడుతున్నానని శ్రీ అనంతశయనం అయ్యంగార్ చెప్పారు.

"మీరు కమిటీకి అధ్యక్షత వహించి, యిక్కడ సభకు కూడా అధ్యక్షత వహిస్తున్నారు" అని శ్రీ మోరే ఆక్షేపణ తెలుపగా, అందులో తప్పు లేదని డిప్యూటీ స్పీకర్ చెప్పారు.

ప్రతి శుక్రవారం నాడు ప్రయివేటు సభ్యుల ప్రతిపాదనలకు కేటాయించబడ్డ రెండున్నర గంటల కాలం వ్యర్థమైపోతున్నదని హోంమంత్రి సూచించగా, హోంమంత్రి ఈ విషయంలో అంగీకరించనక్కర లేదని డిప్యూటీ స్పీకర్ చెప్పారు.

కమిటీ నివేదికను నిరాకరించాలని శ్రీ గురుపాదస్వామి కోరుతూ, నివేదికలో పేర్కొనబడిన్నట్లు గవర్నర్లు పార్టీకి అతీతులు కారని, ఎన్నికలలో వోడిపోయిన పార్టీ సభ్యులను, మంత్రివర్గంలో చేర్చుకోలేకపోయినవారిని, రాయబారులుగా ఎన్నుకోబడని వారిని గవర్నర్లుగా నియమిస్తున్నారని పేర్కొన్నారు.

లంక పార్లమెంటులో భారతీయులకు స్థానాలు

కొలంబో, ఫిబ్రవరి 26—లంక పౌరులుగా నమోదు చేయబడిన భారతీయులకు లంక ప్రతినిధుల సభలో యూస్, నాలుగు స్థానాలు కేటాయించాలని సిఫారసు చేస్తూ నియోజక వర్గాల పునర్విభజన కమిషన్ అందజేసిన తాత్కాలిక నివేదికను లంక ప్రభుత్వం ఆమోదించింది.

ప్రతినిధుల సభలో నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తరువాత మొత్తం స్థానాల సంఖ్య 110 కి పరిమితం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

ఇప్పుడు ఈ సంఖ్య 101. ఇందులో ఆరుగురు నామినేటెడ్ సభ్యులు.

లంక పార్లమెంటు మార్చి సమావేశంలో ఇందుకు సంబంధించిన శాసనం ప్రతిపాదించబడగలదని తెలుస్తున్నది.

కో-ఆపరేటివ్ కామన్‌వెల్త్

స్థాపనే ఇండియా లక్ష్యమని డాక్టర్ దేశముఖ్ ఉద్ఘాటన

కాండీ, ఫిబ్రవరి 24—ఆసియా దేశాల సమస్యలన్నీ ఇంచుమించు ఒకమాదిరిగానే ఉంటాయని, వాటిపరిష్కారంకోసం సమష్టిగా ప్రణాళికలు తయారు చేయవలెనని, ఇక్కడి ప్రజల జీవనవ్యయం ప్రమాణం చాలా తక్కువగా ఉండడమే అని ప్రధాన సమస్య అని ఇండియా కేంద్ర ఆర్థికమంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ నేడు ఇక్కడ సమావేశమైన ఆసియా మధ్యప్రాచ్యదేశాల సాంకేతిక నిపుణుల మహాసభలో పేర్కొన్నారు.

ఇండియాలో కో-ఆపరేటివ్ ప్రణాళిక సిద్ధపరచబడిందని అందులో పేర్కొనబడిన లక్ష్యాలను సాధించడంకోసం సహకార సంస్థలు ప్రధాన సాధనాలుగా పరిగ్రహించబడ్డాయని ఆయన అన్నారు.

ఇండియాలో కో-ఆపరేటివ్ కామన్‌వెల్త్‌ను స్థాపించడమే ఇండియా ప్రభుత్వ లక్ష్యమనికూడా ఆయన పేర్కొన్నారు.

పెప్సూలో కాంగ్రెసుకు మరొక స్థానం

పాటియాలా, ఫిబ్రవరి 26—కపూర్‌తలా నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి, మిసెస్ కపూర్‌తలా రాణీ ఇక్కడ గెలిచినట్లు నేడు ప్రకటించబడింది. ఇందుతో కాంగ్రెసుకు మరొక స్థానం లభించింది.

కోయంబత్తూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలను సాగుచేయడానికి ఈ దేశంలోనే మొదటి ఫినాన్సు ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిని పూర్తి అవుతున్నది.

ఇండియా ప్రధాన న్యాయమూర్తి శ్రీ మహాజన్

చెన్నపురిలో ఘనస్వాగతం

మద్రాసు, ఫిబ్రవరి 27—ఇండియా ప్రధాన న్యాయమూర్తి శ్రీ మెహర్‌చంద్ మహాజన్ గారు నిన్న సాయంత్రం హైదరాబాదు నుంచి ఇక్కడికి వచ్చారు.

ఈయనకు సెంట్రల్ స్టేషన్‌లో మద్రాసులోని న్యాయశాస్త్ర విద్యార్థులు ఉత్సాహంతో ముక్కలి మైన స్వాగతమిచ్చారు. ఇండియా ప్రధాన న్యాయమూర్తి ఇక్కడ మూడురోజులుంటారు.

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ తిగిలించబడిన ఒక స్పెషల్ సెలూన్‌లో శ్రీ మహాజన్ గారు ఇక్కడికి వచ్చారు. ఈయన వెంట ఆయన సతీమణి, సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ శ్రీ పి. యస్. మూర్తి వచ్చారు.

హైకోర్టు న్యాయమూర్తులతోనూ, స్థానిక న్యాయవాదుల సంఘసభ్యులతోనూ పరిచయం ఏర్పాటుచేసుకోడం నిమిత్తం ఇండియా ప్రధాన న్యాయమూర్తి దక్షిణ రాష్ట్రాలలో పర్యటన జరుపుతున్నారు.

ఇండియా ప్రధాన న్యాయమూర్తి రాగానే ఆయనను మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. రాజమన్నార్ గారు పుష్పమాలలతో నింపివేశారు. ఆయన కుటుంబ సభ్యులకు పుష్పగుచ్ఛాలు బహూకరించబడినవి.

అంతట ఆయనను స్వాగతం ఇవ్వడానికి వచ్చిన పలువురు ప్రముఖులకు శ్రీ పి. రాజమన్నార్ గారు పరిచయం చేశారు.

కొత్తపన్నుల విధింపు: మద్రాసు కౌన్సిల్‌లో రాజాజీ సమర్థన

మద్రాసు, ఫిబ్రవరి 26—నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు 1954-55 వ సంవత్సరపు బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ, వానిలో సూచించబడిన కొత్త పన్నులను సమర్థించారు. ఉపాధ్యక్షుడు మిస్టర్ ఎ. ఎమ్. అల్లాపిచ్చాయ్ అధ్యక్షత వహించారు. ఆర్థికమంత్రి ప్రసంగంలో పస్తావించబడ్డ విషయాలన్నింటిని గురించి తాను వివరించబోవడం లేదంటూ రాజాజీ ఇలా అన్నారు:

"ఆంధ్రరాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా మన బడ్జెట్‌లో లోటు వుండనే వున్నది. ఇందుకుగల కొన్ని కారణాలను ఆర్థికమంత్రి కొంతవరకు వివరించారు. మూలంగా చెప్పాలంటే ప్రజల అవసరాలు చాలా ఎక్కువగాను, దేశంలోగల సాధన సంపద చాలా తక్కువగాను వుండడమే దీనికి కారణం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యిద్దరి యిప్పటి పరిస్థితిలో ఆదాయాల పంపకం జరుగుతున్నంతవరకు ఈ బడ్జెట్టు లోటు యిలా వుంటూవుండవలసిందే. మన ఆదాయం ఏమాత్రం పెరిగినా కొత్త సంక్షేమ కార్యక్రమాలను తలపెట్టవలసిందే.

"ఈ సంవత్సరంలోటును పూర్తిగా పూడ్చకుండా అలాగే వదిలిపెట్టడం వల్ల ప్రస్తుత మేమీ లేనప్పటికీ అలా వదిలిపెడితే వచ్చే ఏడులోటు యింకా పెరుగుతుంది, జాతీయాభివృద్ధి కార్యక్రమాలను విశేషంగా అమలు పరచవలసివున్నది. అందువల్ల కొత్తపన్నులను విధించక తప్పదు."

భిన్నత్వంలో ఏకత్వం

ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్బోధ

డిబ్రూగర్, ఫిబ్రవరి 24—భాష, ఆహార వ్యవహారాలు వేర్వేరుగావున్న దేశంలో అందరియున్న ఐక్యత అవసరమని ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాదు ఇక్కడ ఉద్బోధించారు.

ఏ ప్రాంతం వారుకూడా తాము నిర్లక్ష్యం చేయబడుతున్నామనే భావానికి తావివ్వకూడదని, యావత్ జాతి అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యంగా ఉంచుకుంటుందని, అయినా వెనుకబడిన ప్రాంతాలకు ప్రథమస్థానం యిస్తుందని ప్రెసిడెంట్ ప్రసాద్ తెలిపారు.

డాక్టరు ప్రసాద్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఎదిరూపంలో ఉన్న ఆ రాష్ట్రపు ఆర్థికాభివృద్ధి కొరకు కృషి చేయడానికి ప్రయత్నం నిశ్చయించుకోవాలని ప్రజలను హెచ్చరించారు. ఈ సభకు 15 వేల మంది ప్రజలు హాజరయ్యారు. వీరిలో స్త్రీలు, తేయాకు కంపెనీ కూలీలు ఎక్కువగా ఉన్నారు.

భారీ పరిశ్రమలు అభివృద్ధి పొందాలన్న మాత్రాన కుటీర పరిశ్రమలు నిర్లక్ష్యం చేయబడవని దిబ్రూగఢ్ మాట్లాడుతూ ప్రెసిడెంటు ప్రసాద్ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ఇరిగేషన్ పన్నుల ఆమోదం

లక్నో, ఫిబ్రవరి 25—ఉత్తరప్రదేశ్ శాసనసభ నేడు యూపి ఇరిగేషన్ పన్నులను ఆమోదించింది. ఈ యూపి పన్నుల క్రింద కేటాయింపబడిన మొత్తం 14.72 కోట్లు.

కొంతమంది కాంగ్రెసు శాసనసభ్యులు కూడా తమతమ నియోజక వర్గాలలో ఇరిగేషన్ సౌకర్యాలను ఎక్కువ చేయాలని కోరారు.

ప్రజా-సోషలిస్టులు యూపి కోత తీర్మానాలను ప్రతిపాదించారు. ఇవి త్రోసివేయబడ్డాయి.

రేడియో

(మార్చి 1, సోమవారం)

విజయవాడ: 357.1 మీటర్లలో ● 6.55 ప్రారంభం; 7.0 తె. వా. 7.15 మద్రాసు రిలే; 7.30 మద్రాసు రిలే. 8-0 ఆం. వా; మ|| 12-20 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు-పురాణ కథలు-తెలుగుపద్యాలు; కావేటి బహు: ఎ. ఎల్. లక్ష్మీనారాయణ శాస్త్రి; 1.0 మద్రాసు రిలే; 1.30 మద్రాసు రిలే; 1.40 హిం. తె. వా; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు—కథ; మధ్యమ ప్రసంగం; బీడు భూమి-ప్రసంగం: కె. చంద్రహాస్; గద్వాల్ డాక్టర్ సికిం-మన్. ఎ. రామచంద్రశాస్త్రి న్యాయమూర్తివాదం విద్యార్థినారాయణ; సా|| 5.30 చేరాల వెంకట శేషయ్య (గా); 6.0 సంగీత శిక్షణ; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 వాద్య బృందం; 6.30 గ్రామసుల కార్యక్రమం- చేమతో జానపదగీతంలో కేసిలేటికి? సాహిత్యములో రాజనీతి. పల్నాటి వీరచరిత్ర ప్రసంగం ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 (తె. వా). 7.15 గ్రామస్థుల కార్యక్రమం-శివశంకర్ నావల్లి గోష్ఠి గానము; 7.30 (రి); 7.45 స్వేయంచితి? అక్కిరాజు నూరయ్య నారాయణమూర్తి; 8.0 'పాండవ విజయం'-తిరుపతి వెంకటకవుల రచన రేడియో అనుసరణ; 9.0 ఆం. వా. 9.15 మద్రాస్ రిలే; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ: 311.3 మీటర్లలో ● 6.55 ప్రారంభం; 7.0 వాద్యసమ్మేళనం 7.30 లలితా లక్ష్మీ కృతిక్ (గా); 8.0 ఆం. వా; మ|| 1.30 (రి; 1.40 హిం వా: 1.50 (రి); 2.10 మద్రాస్ రిలే 4.30 (రి); సా|| 5.30 మైథిలీ శ్రీనివాసన్ (గా); 6-0 (ఆం. వా) స్థానిక ప్రకటనలు, వాతావరణం, ఆం; 6.15 ఎమ్. వెంకటరామన్, ఎమ్ శ్రీనివాసన్ (వీ; 7.0 (హి. రి; 7.30 రి; 8.0 (హి. రి); 8.30 విటూర్ కృష్ణన్: 9.0 (ఆం. వా). 9.30 మద్రాస్ రిలే, 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి: 270.3 మీటర్లలో ● 7.0 తె. వా; 7.15 వాతావరణ సూచన. మ|| 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; 1.0 రి; 1.30 ఆం. వా; 1.40 (రి); 1.50 తె. వా; 2.0 విలయ విన్యాసం; 2.15 మద్రాస్ రిలే; 4.0 ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కార్యక్రమం; సా|| 6.15 (రి); 6.30 గ్రామస్థుల కార్యక్రమం, ప్రకటనలు ధరలు, వాతావరణం; 7.0 (తె. వా). 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 జంతిసమ్మేళనం; 9.15 గయాలత్ బాయ్ (గా), గోపాల్ మిశ్రా, అల్ హేల్ (రి); 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ● 6.55 (రి; 7.0 తె. వా; 7.15 టి వి. విశ్వనాథన్ (గా; 7.45 ఉంజూర్ అహ్మద్‌ఖాన్ (ఫు; 8.0 ఆం. హిం. వా; 8.30 శైలజా మహబలేశ్వర్ కర్ (ఖ; 8.45 ఉంజూర్ అహ్మద్ ఖాన్ (ఫు; మ|| 12.30 (రి; 1.0 (రి); 1.10 రి; 1-50 తె. వా; సా 5.30 శీ. సావిత్రి (గా); 6.30 (రి); 6.40 స్థానిక ప్రకటనలు; 6.45 గ్రామసీమ-విమర్శపథం: ఆర్. సి. వెంకటరత్నం: 7.0 తె. వా; 7.15 గ్రామసీమ-విమర్శపథము రెండవభాగం); 8.0 హిందీకీ తారీఖ్-ఇ. అజాదీ: 1914 సె 1930 తక్-ప్రసంగం హిస్టో. హమాన్ ఖాన్ షెర్వానీ: 8.15 ఆప్‌కా పత్ మిలా (శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8.20 ఉంజూర్ అహ్మద్‌ఖాన్ (ఫు); 8.30 శైలజా మహబలేశ్వర్ కర్ (ఖ); 9.0 ఆం. ఉ. వా; 9.30 టి. వి. విశ్వనాథన్ (గా); 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ రేడియోలో నాటక కళోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 27—ఆలిండియా రేడియో, విజయవాడ కేంద్రంలో మార్చి 1 వ తేదినుంచి నాటక కళోత్సవం జరుపబడుతుంది.

ఆ ఉత్సవం సందర్భంలో ఈ దిగువ పేర్కొనబడిన ఆరు నాటికలు ఆ రోజులలో సాయంత్రం 8 గంటల తర్వాత ప్రసారం చేయబడతాయి.

మార్చి 1వ తేదీన "పాండవ విజయం" ఇది తిరుపతి వెంకటేశ్వరకవులు రచించిన నాటకానికి రేడియో రూపకం. ఇందులో సముఖపాత్రధారులు: శ్రీయుతులు అద్దంకి శ్రీరామమూర్తి, మాధవపెద్ది వెంకటరామయ్య, పీసపాటి నరసింహమూర్తి, శివరాజు వెంకటసుబ్బయ్యశాస్త్రి, బి. రంగారావు, మూలితాల సీతారామ శాస్త్రి, మల్లాది యాజ్ఞనారాయణ, యం. మహాపాత్, తే. అప్పారావు, ఏ. యాక్టు, శర్మ, బి. జానకిరామయ్య, శీనర్ గార్లు.

మార్చి 3 వ తేదీన "మహోదయం", ఇది శ్రీ పింగళి లక్ష్మీకాంత శివరామరావు గారు రచించినట్టిది.

మార్చి 5 వ తేదీన "భక్తప్రహ్లాద". ఇది సంగీతరూపక నృత్య నాటిక. రచన: శ్రీ వి. శాంతకృష్ణగారు.

మార్చి 7 వ తేదీన "అన్నమాచార్య" ఇది సంగీతనాటకం. రచన: శ్రీ పాటిబండ మాధవశర్మగారు. సంగీత నిర్వహణ—శ్రీ బాలమురళీకృష్ణగారు.

మార్చి 10 వ తేదీన "ప్రతిమ." ఇది భాసుని నాటకానికి శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు వ్రాసిన రేడియో రూపకము.

మార్చి 12 వ తేదీన "విశ్వసనారి" హారికథా రూపకము. రచన: శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు.

బ్రిటిష్ పెయింట్స్ వారి
సాల్వలీన్
అల్యూమినియం
పెయింటు

★ వెండివలె మెరియును
★ తుప్పు పట్టనివ్వదు
★ చెక్కుటి మన్నిక
★ మామూలు ఉపయోగమునకు
ది బాంబే కంపెనీ లిమిటెడ్
మద్రాసు ● ఆల్లెపీ ● కాకినాడ ● కొచ్చిన్
PSBP-6

మీ బిడ్డలకు ఇవ్వండి

Make sure Seal is unbroken
TUSSANOL
COUGH SYRUP
HIGHLY EFFICACIOUS IN COUGHS AND COLDS

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

"లిస్టర్" శ్రేష్ఠమైన ఇండియన్ తయారు, ఏ. సి. ఎలెక్ట్రిక్ మోటార్లు, 1 నుండి 40 హెచ్. పి. అన్ని స్పీడులలోను స్టాండర్డు వోల్టేజిలోను దొరకును. వివరములకు వ్రాయండి: Hague & Schule, P. Box No 1550, Madras-1

కోటప్పకొండ మహాశివరాత్రి క్షేత్రం

మహాశివరాత్రికి యాత్రికులకు మంచినీరు వగైరా వసతులు వసతుకూర్చుటకు గాను సుమారు రు 16,000/-లు వ్యయంపై కొండ క్రింది భాగమున జిల్లాబోర్డు వారున్ను, పైన దేవస్థానం వారున్ను, తగు ఏర్పాటులు చేయుచున్నారు. గాన యాత్రికులు సదరు మహాశివరాత్రి పర్వదినమున శ్రీ త్రికోటీశ్వర స్వామివారిని దర్శించి కృపాపాత్రులగుదురు గాక.

పెమ్మరాజు సత్యనారాయణరాజు
మేనేజరు
నర్సరావుపేట, తేది 21-2-54

హెచ్చరిక

(పొద్దుటూరు గ్రామములో యుండే శ్రీ కేతిరెడ్డి గురుమూర్తిరెడ్డిగారి 1. భార్య నాగమ్మ, 2. దత్తుకొమారుడు సుబ్బారావు ఈ ఇరువురు సభ్యులకు ఇందుమూలముగా తెలుపవలసినది:—

శ్రీ కె గురుమూర్తిరెడ్డిగారు వృద్ధాప్యమున మతిచెడి మాపై అనుమానము కలిగించినందువల్ల మా సమ్మతి లేకనే అక్రమముగా, దావాసుగా ఆ స్థిర పరాధీనము చేయ బూనుకున్నట్లు తెలిసినందున అటు అతిని పరాధీనము చేయుటకు హక్కులు లేవనిన్ని, ఎవరైన ఆ స్థిరం విక్రయించుకొన్నంతట అట్టి పరాధీనములు మయ్యెల ఎంతమాత్రం బాధించవు, చెల్లవు. ఇతరులు యేలాటి బాకీలు కూడా లేవనిన్ని అను సంగతి ఇందుమూలకముగా సభ్యులకు తెల్పుడమైనది. ఇట్లు
1. భార్య: కేతిరెడ్డి నాగమ్మ (బాలు.
2. దత్తుకొమారుడు: కేతిరెడ్డి సుబ్బారావు

నోటిఫికేషన్

1954-55 సంవత్సరమునకు గుడివాడ మునిసిపల్ డెయిలీ మార్కెట్టు, మాంసం, చేపల మార్కెట్టు, బీఫ్ మార్కెట్టు, వధశాలలు, బస్సుస్టాండు మరియు బండ్లసత్రం వగైరాలలో రుసుము వసూలు చేసుకొనే హక్కును గుడివాడ మునిసిపల్ కమిషనరు గారి చేత గాని, లేక వారిచే నియమింపబడినవారిచే గాని పురపాలక కార్యాలయములో తేది 10-3-1954 ఉదయం 9 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. సదరు నోటిఫికేషనుల ప్రతులను సదరు ఆఫీసునుండి పొందవచ్చును.
కమీషనరు,
గుడివాడ మునిసిపాలిటీ.

నోటీసు

నంద్యాల మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీలో, కంట్రాక్టర్లుగా చేరుటకు 15-3-54 తేది సాయంకాలము 4 గంటల వరకు, కమీషనరుగారిచే దరఖాస్తులు తీసుకొనబడును. చేరదలచువారు రు. 25/- ప్రవేశరుసుము మునిసిపల్ ఖజానాలో చెల్లించవలసి యుండును.
నంద్యాల } యం. సీతారామస్వామి
తేది 24-2-54 } కమీషనరు

వేలం నోటీసు

గుడ్లవల్లేరు పంచాయతి ఏరియాలోని కూరగాయల మార్కెటులో 1954-55 సంవత్సరమునకు రుసుములు వసూలు చేసుకునే హక్కు, కొత్త చెరువు, మాలపేటగుంట చెరువు, రామసముద్రాయి గుంట చెరువు, పుల్లేరుకట్టలపై, 1954-55 సంవత్సరమునకు తాటాకు, కమ్మలు, కాయలు కోసుకునే హక్కు, పంచాయతీ పెంటపోగులన్ను, పాత వార్తాపత్రికలున్ను 15-3-54 తేదీ సోమవారము గుడ్లవల్లేరు పంచాయతి ఆఫీసులో సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలము వేయబడునని యిందుమూలముగా తెలియజేయడ మైనది. షరతులు మొదలగు ఈ ఆఫీసు పనిచేయు కాలములందు తెలుసుకొనవచ్చును.
(సం.) అనుమోలు వెంకటసుబ్బారావు
ప్రెసిడెంటు
పంచాయతి ఆఫీసు, గుడ్లవల్లేరు
తేది 22-2-54.

ప్రకటన

1954-55 వ సంవత్సరమునకు పశ్చిమ గో. జిల్లాబోర్డుకు కావలసిన స్టేషనరీ సామానుల సరఫరా చేయుటకున్ను, మరియు అచ్చుపని, అచ్చుపనితో పాటు బైండుపని చేయుటకున్ను, 10-3-54 తేది మధ్యాహ్నం 4 గంటల వరకు సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. అచ్చుపని టెండర్లు నిశ్చితమైన టెండరు ఫారంపైన వ్రాయబడ వలెను. సదరు టెండరు ఫారములు, ఫారము 1 కి రూ. 2-0-0 చొప్పున జిల్లాబోర్డు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు షరతులు కలిగియున్న నోటీసుల కాపీలు దరఖాస్తుపై ఉచితంగా సరఫరా చేయబడును. స్టేషనరీ సామానుల జాబితా టెండరు నోటీసుకు జతపరచి దరఖాస్తుదారులకు సరఫరా చేయబడును. ఒక్కొక్క అయిటమునకు వివిధ రకములకు రేట్లు ఇవ్వవలయును.
(సం.) జి. నారాయణ శెట్టి,
For స్పెషల్ ఆఫీసరు

హైవేసు డిట్ టెండర్ నోటీసు

1. 1954-1955 సంవత్సరపు గవర్నమెంటు కోర్టు మెయింటు నెన్సు పనులకు గాను గుంటూరు డివిజనల్ ఇంజనీరుగారి ఆఫీసులో 17 వ తేదీన, అరండల్ పేట, గుంటూరు) 17-3-54 తేది సాయంకాలము నాల్గు గంటలవరకూ సీల్డు టెండర్లు తీసుకొనబడును.

2. సీల్డు టెండర్లతో పాటు టెండరు ఫారము ఒక్కొక్కటికి రూ. 2-2-0 ఆఫీసు ఫీజు క్లార్కుకు వద్ద చెల్లించి 1-3-1954 తేదీ నుంచి ఆఫీసు పనిచేయు కాలములో టెండరు ఫారములు పొందవచ్చును.

3. పనుల వివరములు, చెల్లించవలసిన ధరావతుసొమ్ము వివరము, సూపర్ వైజరు, ఆవర్సీయరు ఇంజనీరు, డివిజనల్ ఇంజనీరు ఆఫీసులలో తెలుసుకొనవచ్చును.
(సం) పి. శివరామ రెడ్డి,
డివిజనల్ ఇంజనీరు (హైవేసు),
గుంటూరు, తేది 19-2-54.

సవరణ

తూర్పు గోదావరి జిల్లాబోర్డు ఆంధ్రపత్రిక 21-2-54 తేది 3 వ పేజీ మొదటి కాలం చివర ప్రచురింపబడిన పైటెండరు నోటీసులో మొట్టమొదట "1954-55" బదులు "1953-54" అని చదువుకొనవలెను.

పంచవర్ష ప్రణాళిక కింద కేటాయించిన మొత్తాలు

మరింత చురుకుగా సద్వినియోగ పరచగలమని ప్లానింగ్ మంత్రి శ్రీ నందా హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

ఇం డియా ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు స్టేట్స్ కౌన్సిల్ లో మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళికకింద ఉద్దేశించిన ఫలితాలను చాలవరకు సాధించవచ్చునని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ప్రణాళికకింద ఉద్దేశించిన మొత్తాలను దాని గడువులోపల నే మరింత చురుకుగా వినియోగించవచ్చునన్నారు కూడా.

పంచవర్ష ప్రణాళిక కింద జరిగిన కృషిని దేశంలో ఆహారోత్పత్తి పెరిగిందని, వ్యవసాయాభివృద్ధి చెందుతున్నదని పరిశీలించడానికి గాను ... పార్లమెంటు కమిటీని నియమించాలని శ్రీ హెచ్. ఎన్. కుంజ్రు ... ప్రణాళిక ... ప్లానింగ్ కమిషన్ ... పార్లమెంటుకమిటీ పరిశీలనవల్ల రాగల ఫలితమేమిటో తెలియడం లేదన్నారు. అయితే జరిగిన కృషిని గురించి పూర్తి సమాచారాన్ని సభ్యులకు అందజేయగలమని, సలహా సంఘాలలో సభ్యులకు సన్నిహితమైన సంబంధాన్ని కలిగించి శ్రద్ధగా పరిశీలించేటట్లు చేయగలమని అన్నారు కూడా.

శ్రీ కుంజ్రు తీర్మానాన్ని స్టేట్స్ కౌన్సిల్ నిరాకరించింది. ఆ తరువాతి పరిపాలనా వ్యవస్థను పరిశీలించడానికి కమిటీని నియమించాలనే రెండవ అంధికార తీర్మానంపై చర్చ కొనసాగుతూ వుండగా సభ వాయిదాపడింది.

స్టేట్స్ కౌన్సిల్ లో నేడు అనధికార తీర్మానాలపై చర్చ జరిగింది. పంచవర్ష ప్రణాళిక కృషిని పరిశీలనకు కమిటీని నియమించాలన్న తీర్మానాన్ని శ్రీ జఫర్ (డెమొక్రాట్-రాజస్తాన్) ప్రతిపాదిస్తూ, ప్రణాళిక వివరం కావడానికి గల కారణాలు తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో నే ఈ కమిటీని నియామకం కోరుతున్నామన్నారు. పంచవర్ష ప్రణాళిక అనుసరించుతూ వుండగానే, అందులోను పెద్ద నదీలోయ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో నే నిరుద్యోగం వ్యాపించడం చూడగా జాగ్రత్తపడవలసిన లోటుపాట్లు ఇంకా కొన్ని కలవన్న నమ్మకం కలుగుతున్నదన్నారు. కుటీరపరిశ్రమల అభివృద్ధి, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలస్థాపన జరుగాలని సూచించారు.

ప్రొఫెసర్ ఎన్. ఆర్. మల్కానీ (నామినేటెడ్) ప్రణాళిక అమలు జరుగుతున్న పద్ధతిని కూడా పరిశీలింపజేయాలని కోరారు. కమ్యూనిటీ ప్రాజెక్టులు, విద్యా విధానాలలో జరగవలసిన ఏర్పాట్లు చాలా కలవన్నారు. (గ్రామీణ పరిశ్రమలు నామరూపాలు లేకుండా పోయే స్థితిలో వుంటున్నవన్నారు.

ఆచార్య ఎన్. జి. రంగా (లోక్, మద్రాసు) తీర్మానాన్ని బలపరుస్తూ, సవరణను ప్రతిపాదించారు. గత మూడు సంవత్సరాలలో ప్రజల ఆదాయాలలో నిజమైన పెరుగుదలలేదని, జాతీయ ఆదాయం అంచనా సంఘం చేసిన సూచనను బట్టి పంచవర్ష ప్రణాళిక సంతృప్తికరమైన జయాన్ని పొందలేదని హెచ్చరించవలసి వుంటుందన్నారు.

శ్రీ కె. రామారావు (కాంగ్రెస్, మద్రాసు) ... కమిటీ నియామకం అవసరమన్నారు. ... ప్రణాళికను గురించి ... జరుగుతున్నవన్నారు.

శ్రీ ఎస్. ఎన్. ముజుందార్ (కమ్యూనిస్టు-బెంగాల్), ప్రణాళిక గురించి దర్యాప్తు జరుగవలెనన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్నదని, విదేశీయులు పెట్టుబడి పెరిగిపోతూ దేశీయ పరిశ్రమలు దెబ్బతింటున్నవని అన్నారు. శ్రీ ఆర్. యు. అగ్నిభోజ్ (కాంగ్రెస్-మధ్యప్రదేశ్) కమిటీ నియామకం వల్ల ప్రణాళిక నిర్వహణకు చిక్కులు రాగలవన్నారు. శ్రీ ఎస్. మహంతి (డెమొక్రాటిక్-ఒరిస్సా) ... విధంగా ప్రణాళిక అమలు జరగడం లేదన్నారు. గత మూడు సంవత్సరాలలో ... ఉత్పత్తి 117 నుంచి 134 వరకు మాత్రమే పెరిగినట్లు తెలుస్తున్నదని, అంత ఖర్చు ఫలితం ఇదేనా అని ప్రశ్నించారు. శ్రీ పి. సుందరయ్య (కమ్యూనిస్టు-ఆంధ్ర), గారు ప్రజల సహకారం పొందడానికి అనువుగా ప్రణాళికను సవరించాలని కోరారు. శ్రీ యం. గోవిందరెడ్డి (కాంగ్రెస్ మైసూరు) కమిటీ నియామకంవల్ల కలిగే ప్రయోజనం వుండదన్నారు.

మంత్రి శ్రీ నందా సమాధానం

ప్లానింగ్ మంత్రి శ్రీ నందా తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, సభ్యులు చెప్పిన సూచనలను ... ఇంజనీరింగ్ ... ప్రణాళికను ... పరిశీలనను ... చెప్పారు.

అహమ్మదాబాద్ కార్మికుల పరస్పర సహాయనిధి

కొత్త పద్ధతి ప్రారంభం

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 23— ఇక్కడి టెక్స్టైల్ మిల్లు కార్మికుడు శ్రీ శంకర్ నాయి కుటుంబానికి "పరస్పర మరణసహాయ ప్రణాళిక" నుంచి దాదాపు 120 రూపాయలు ఇవ్వబడ్డాయి. ఈ పథకాన్ని అహమ్మదాబాద్ టెక్స్టైల్ కార్మికసంఘం గడచిన ఆగస్టులో ప్రారంభించింది. శంకర్ పోయిన రెండు నెలలక్రితం చేరాడు. ఇటీవల మరణించాడు.

గడచిన ఆరు నెలలలో ఈ ప్రణాళికవల్ల సహాయం పొందిన రెండవ కుటుంబం శంకర్ కుటుంబం. తొలి కుటుంబంలో ... ఏడుగురున్నారు.

సేవింగ్స్, ఇన్ష్యూరెన్సు ప్రణాళికలలో ఈ పరస్పర సహాయ ప్రణాళిక చాల చౌకది. కార్మికులు మరణించే పక్షంలో వారి కుటుంబాలకు తక్షణం సహాయం కలిగించడం ఈ ప్రణాళిక లక్ష్యం.

స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న ఈ ప్రణాళికలో చేరే ప్రతి కార్మికుడు నెలకు రూపాయి చొప్పున చెల్లించాలి. ఈ రూపాయలలో నాలుగణాలు ప్రణాళిక నిర్వహణకోసం ఖర్చు పెట్టబడుతుంది. నాలుగణాలు "పరస్పర మరణసహాయ నిధి" కి జమకట్టబడుతుంది. తక్కిన ఎనిమిదణాల మొత్తం సభ్యుల ఖాతాకు చెల్లించబడుతుంది. దీనికి నూటికి సంవత్సరానికి రెండున్నర రూపాయల వంతున వడ్డీ కూడా జమకట్టబడుతుంది. ఈ నిధిలో పంపిణీ కావలసిన మొత్తం ఏనెలకానెల చందాదారుల ఖాతాకు జమకడుతారు. ఏచందాదారైనా మరణిస్తే వారి కుటుంబానికి ఆ మొత్తం చెల్లింపబడుతుంది.

ఈ నిధి ఏర్పడిన మొదటి నెలలోనే 304 సభ్యులలోను ఒకరు మరణించారు. ఆయన కుటుంబానికి 76 రూపాయలు చెల్లించబడింది.

సరిహద్దు తెరుగని కళా సంస్కృతులు

హైదరాబాద్ పౌర సన్మానంలో బెన్సలోవ్ ప్రసంగం

సికిందరాబాద్, ఫిబ్రవరి 26—రష్యా సాంస్కృతిక రాయబారవర్గంవారికి నేడు ఎగ్జిబిషన్ మైదానంలో ఘనంగా పౌర సన్మానం జరుపబడింది. మేయర్ శ్రీ మాడపాటి హనుమంతరావు గారు సన్మానపత్రం అందజేశారు.

రాయబారవర్గం నాయకుడు మిస్టర్ ఎన్. ఎస్. బెన్సలోవ్ సన్మానపత్రానికి సమాధానం చెబుతూ, రాయబారవర్గ సభ్యులు ఎన్నో చారిత్రిక ప్రదేశాలను, దృశ్యాలను చూచారని కాని, వారికి భారత ప్రజలతో కలుసుకోవడం చాల సంతోషాన్ని కలిగించిందన్నారు. భారత ప్రజలు సోవియట్ ప్రజల మిత్రులని తమకు విశ్వాసం కలిగిందన్నారు. రష్యా ప్రజలకు కూడా భారత ప్రజల పట్ల అపారమైత్రి కలదన్నారు. తన రాయబారవర్గం సభ్యులు భారతదేశ పర్యటనలో భారతీయ కళా సంస్కృతులను గురించి ఎన్నో విషయాలు నేర్చుకున్నారన్నారు. కళా సంస్కృతులకు అడ్డుగోడలేవీ లేవని, సాంస్కృతిక సంబంధాలు ఈ రెండు దేశాలకు గల స్నేహబంధాన్ని దృఢపరచ చేయగలవని ఆయన అన్నారు.

సోవియట్ రాయబారవర్గ నాయకుడు నేడు శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారిని కలుసుకున్నారు. తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయం చూచారు.

తర్వాత రాయబారవర్గ సభ్యులు సాలార్ జంగ్ మ్యూజియం చూచారు.

మక్కామసీదులో ఆఫ్ఘన్ సభ్యుల ప్రార్థనలు

ఆఫ్ఘన్ సాంస్కృతిక రాయబారవర్గ సభ్యులు నేడు చరిత్రాత్మకమైన మక్కామసీదులో శుక్రవారపు ప్రార్థనలు జరిపారు.

అంతకు ముందు ఆఫ్ఘన్ సభ్యులు సెంట్రల్ లేబరేటరీస్ చూచారు. అక్కడి వారికి డైరెక్టర్ డాక్టర్ హుసేన్ జహీర్ స్వాగతమిచ్చారు. రాయబారవర్గ నాయకుడు డాక్టర్ అలీ అహమ్మద్ ఖాన్ పోపల్ ప్రసంగిస్తూ, తన ప్రభుత్వం భారత విశ్వవిద్యాలయాలకు సాంకేతిక విద్యాభ్యాసం కోసం ఆఫ్ఘన్ విద్యార్థులను ఇకముందు పంపుతుందన్నారు. తర్వాత సభ్యులు ఉస్మానియా యూనివర్సిటీలోని అన్ని శాఖలను పరిశీలించారు. లిఖిత పుస్తకాలపట్ల ఎక్కువ శ్రద్ధ చూపారు.

సాయంకాలం రాయబారవర్గ సభ్యులు రాజ ప్రముఖ్ తో తేనీరు పుచ్చుకొని అజంతా, ఎల్లోరా దర్శనానికి బయలు దేరారు.

చేనేత వస్త్రాలకు సబ్సిడీ

నిజాం ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 26— ... చేనేత ... సబ్సిడీ ... ప్రకటించింది.

... చేనేత వస్త్రాలకు ... సబ్సిడీ ... ఉంటుంది.

గ్రామాలలోని నిరుపేదల వివరాలు

సేకరించాలని భూదాన వర్కర్లకు ఆచార్య భావే విజ్ఞప్తి

గయ, ఫిబ్రవరి 25—"భూదాన ఉద్యమం వర్కర్లు గ్రామ గ్రామాల తిరుగుతూ భూవసతిలేని కూలీలు ఎంత మంది వున్నారు. ఏ పరిస్థితిలో వున్నారో వారికి కావలసిన అవసరాలేమిటి అన్న వివరాలలో అంచనాలు సేకరించాలి. ఆయా గ్రామాలలోని భూస్వాములను కలుసుకొని కూలీల అవసరాలను తీర్చవలసిందిగా వారినికోరాలి. ఎక్కడ గాని ఎవరు కూడ భూమిలేకుండా వుండగూడదనే భూదానోద్యమ వర్కర్లు సాధించవలసిన ఆదర్శంగా వుండాలి" అని నేడు ఇక్కడ ఒక ప్రార్థన సమావేశంలో మాట్లాడుతూ ఆచార్య వినోబా భావే అన్నారు.

ఈ ఆదర్శం నెరవేరితే, ఏ ప్రాంతంలోనైనా భూదాన యజ్ఞం కింద విర్మయించబడ్డ భూమి పేదల పరిస్థితి సెట్టుకని పోయినా భావం లేదన్నారు.

భూదాన కార్యక్రమంలోకి ఎంతమంది వర్కర్లు వచ్చారనే ముఖ్యం కావని, ఎటువంటి వర్కర్లు వచ్చారనే ముఖ్యమని ఆచార్య భావే అన్నారు.

నిష్కల్మష హృదయుత్వం, సరిత శీలవంతులు వాలంటీర్లను ఈ ఉద్యమం ఆకర్షిస్తున్నందుకు ఆయన ... నవసమాజ నిర్మాణానికి ముందుతున్న శుభసూచనలు చాల కలవన్నారు.

భాషా రాష్ట్ర కమిషన్

విజ్ఞప్తులకై ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం ఫజల్ అలీ కమిషన్ తన కార్యక్రమం నిర్వహణ సందర్భంలో పత్రికలకిచ్చిన జారీచేసే పద్ధతికి స్వస్తి చెప్పింది.

అయితే, రాష్ట్ర పునర్నిర్మాణ విషయంలో ప్రజలు గాని, ప్రజా సంస్థలు గాని చెప్పదలచుకొన్న దేదైనా వుంటే వాటి పూర్వమైన విజ్ఞప్తుల రూపంలో కమిషన్ కు చెప్పుకోవచ్చునని కమిషన్ ప్రకటించింది.

తమకు ప్రజలు చేసే సూచనల ఏమైనా వుంటే వాటికి చారిత్రికమైన ఆధారాలు ... కోరింది. ... ఆ యా రాష్ట్రాల పటాలు కూడా పంపబడాలని కమిషన్ కోరింది.

అఖిలభారత భాషా రాష్ట్ర సంఘం

అమరావతి, ఫిబ్రవరి 23— అఖిల భారత భాషా రాష్ట్ర సంఘ ... డాక్టర్ ... మే 16 నుంచి ఢిల్లీలో ... జరుగగలదని ... ప్రకటించారు.

నందికొండ ప్రాజెక్టును తప్పక కట్టవలెనని నిజాం ప్రభుత్వం పట్టుదల

—ఆనకట్ట యెత్తు 580 అడుగులకు తగ్గరాదని కూడా

హైదరాబాద్, ఫిబ్రవరి 26—

నేడు హైదరాబాద్ అసెంబ్లీలో పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి డాక్టర్ మేల్కోటే 81 వేల రూపాయల 1953-54 సప్లిమెంటరీ డిమాండులకు ప్రతిపాదనలు ... కోత తీర్మానాల చర్చకు సమాధానమిస్తూ నందికొండ ప్రాజెక్టు విషయమై రాష్ట్ర ప్రభుత్వం గట్టి వైఖరిని అవలంబించిందన్నారు.

"కృష్ణానదిపై నందికొండవద్ద ఆనకట్ట కట్టాలని, ఆనకట్ట ఎత్తు 580 అడుగులకు తగ్గరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, నందికొండ ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు ఆంధ్ర హైదరాబాద్ ప్రభుత్వాల సమష్టి దృష్టితో ప్రారంభించవలసి వుంటుందని, ఈ విషయంపై తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వమే చేయాలని ఆయన వివరించారు.

కోత తీర్మానాలపై ప్రతిపక్షనాయకుడు శ్రీ వి. డి. దేశ్ పాండే ప్రసంగిస్తూ, పెద్ద భూస్వాములను ఇచ్చే నష్టపరిహారం మొత్తాన్ని ప్రభుత్వం వడ్డీలేని అప్పుగా తీసుకొని అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు వినియోగించాలన్నారు.

(ప్రజలు కొంత వ్యయం భరిస్తామన్నప్పటికీ ప్రభుత్వం మైనర్ ఇరిగేషన్ ప్రణాళికల నిర్వహణ పూనుకోవడం లేదని ఇతర సభ్యులు విమర్శించారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసే వేల కొలది యకరాలు భూమి సాగుకు రాకుండాఉన్నారు.

తర్వాత అసెంబ్లీ సప్లయి, వ్యవసాయశాఖల తాలూకు 1,40,00,000 రూపాయల డిమాండును ఆమోదించింది.

నిజాంలో ప్రాజెక్టుల పని

తొందరగా ముగించాలని అధికారులకు మంత్రి మేల్కోటే సలహా

హైదరాబాద్, ఫిబ్రవరి 25—నేడు ఇక్కడి ఇంజనీర్స్ ఇన్స్టిట్యూట్ లో పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి డాక్టర్ జి. ఎస్. మేల్కోటే అధ్యక్షతన జరిగిన రాష్ట్ర చీఫ్ ఇంజనీర్స్, సూపరింటెండింగ్ ఇంజనీర్ల మహాసభలో ప్రాజెక్టుల కార్యక్రమం, ప్రభుత్వ కార్యనిర్వహణలో ఆలస్యమును తొలగించడం, పబ్లిక్ వర్క్సు శాఖలో అవినీతి మున్నగు విషయాలు చర్చించబడ్డాయని తెలుస్తున్నది.

ఈ మహాసభలో పాల్గొనడానికి పత్రికా ప్రతినిధులకు అనుమతి ఇవ్వబడలేదు. పలువురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కూడా దీనిలో పాల్గొన్నారు.

హెచ్చుగా డబ్బు ఖర్చు పెట్టే పబ్లిక్ వర్క్సు శాఖవంటి శాఖలో కార్య నిర్వాహకులైన అధికారులు నేనా భావంతో మెలగవలసి వుంటుందని డాక్టర్ మేల్కోటే హెచ్చరించినట్లు తెలుస్తున్నది. సమర్థతతోపాటు చిత్తశుద్ధి కూడా ప్రధానమైనదని డాక్టర్ మేల్కోటే నొక్కి చెబుతూ, ప్రాజెక్టు పనులను పలితాలు తొందరలో ముగించాలని, ఇంతవరకు పేరుకొన్న పనిని తొందరలో ముగించాలని, అనవసరమైన అనుమానాలను, విమర్శలను అవకాశం ఇవ్వవద్దన్నారు.

తుంగభద్ర ప్రాంతం అభివృద్ధి

నమూనా పరిశీలనకు ప్రత్యేక ప్రణాళిక

హైదరాబాద్, ఫిబ్రవరి 26—తుంగభద్ర ప్రాజెక్టు ఆయకట్టుకింద రాయచూరు జిల్లాలోని 400 గ్రామాలలో వున్న 4½ లక్షల ఎకరాల ప్రాంతం అభివృద్ధికై ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయించడంకోసం ప్రత్యేకమైన నమూనా పరిశీలన జరుపడానికి ప్రణాళిక సిద్ధపరచబడింది.

ఈ పరిశీలన కొన్ని సంవత్సరాలపాటు జరుగుతుంది. దీనికి దాదాపు 70 వేల రూపాయలు ఖర్చు కాగలదు.

ఈ ప్రాంతంలోని ... ఆహారోత్పత్తి, ముడిపదార్థాల ఖర్చు ... పరిశీలించ బడుతాయి. ఈ ప్రణాళిక మంజూరైన తర్వాత పరిశీలి...

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

సబ్-కమిటీ సిఫార్సులకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదం

కర్నూలు, ఫిబ్రవరి 26—రాజకీయ బాధితులకు మంజూరు చేసిన భూములకు పట్టాలు యివ్వాలి. ఆ భూముల స్వాధీనం విషయంలో కోర్టులలో వున్న దావాలన్నిటినీ ప్రభుత్వం స్వంతఖర్చుతో నడిపించాలని శ్రీ కళా వెంకటరావు గారి అధ్యక్షతన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నియమించబడిన ఉపసంఘం చేసిన సిఫార్సులను ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేడు పూర్తిగా ఆమోదించింది.

ఈ ఉపసంఘం సిఫార్సులు క్రింది విధంగా వున్నవి:

(1) రాజకీయ బాధితులకు మంజూరు చేసిన భూములకు పట్టాలు యివ్వాలి.

(2) ఈ భూముల మంజూరు విషయంలో కోర్టులలో విచారణలో గల దావాలన్నిటినీ ప్రభుత్వం స్వంత ఖర్చుతో నడిపించాలి.

(3) భూములను స్వాధీనం చేసుకున్న రాజకీయ బాధితులను ఆ భూములనుంచి తొలగించరాదు. అందుకు విరుద్ధంగావున్న ప్రభుత్వ ఉత్తరువు లన్నిటినీ రద్దు చేయాలి.

(4) రాజకీయ బాధితులకు యిచ్చిన అడవులు, అడవులనుంచి మినహాయింపబడిన భూములకు శాశ్వత పట్టాలు యివ్వాలి.

(5) స్వగ్రామానికి దూరంగా భూములు మంజూరు చేయబడిన రాజకీయ బాధితులు ఆ భూములకు బదులుగా తమ గ్రామ సమీపంలో మంజూరు కాకుండా వున్న భూములను గాని, లేక ఇతర రాజకీయ బాధితులకు మంజూరైన భూములను గాని మార్చుకోడానికి అనుమతించాలి.

(6) రాంపేరు భూములకు సంబంధించి యివ్వబడిన 'స్టే' ఉత్తరువుల నన్నిటినీ లాంఛనాలకోసం వేచివుండకుండా వెంటనే రద్దు చేయాలి.

(7) రాజకీయ బాధితులకు భూముల మంజూరు విషయంలో అధికారుల ఉత్తరువుల ఆలస్యం కావడానికి కారణమైన బోర్డు స్టాండింగ్ ఆర్డర్లన్నీ రద్దు చేయబడాలి.

(8) రాజకీయ బాధితులకు భూముల మంజూరు విషయంలో ఆచరణలో కలిగే ఇబ్బందులను నివారిస్తూ కొత్త ఉత్తరువులు చేయబడాలి.

(9) రాజకీయ బాధితులకు మంజూరైన భూములను స్వంతంగా సేద్యం చేయాలనే మున్నగు నిర్బంధాలను రద్దు చేయాలి.

(10) మంజూరైన భూములకు వుచితంగా పట్టాలు యివ్వాలి.

సమావేశానికి మంత్రులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ కె. కోటిరెడ్డి, శ్రీ పట్టాభి రామారావు గార్లు, ఎ. పి. సి. సి. ఉపాధ్యక్షులు శ్రీ యన్. శంకరరెడ్డి, కార్యదర్శి శ్రీ కె. చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శులు శ్రీ బి. సూర్యనారాయణ, శ్రీ కె. సార్థసారథి గార్లు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ యం. వి. కృష్ణారావు, మంతెన వెంకటరాజు, గొట్టిపాటి బ్రహ్మయ్య, పి. వెంకటసుబ్బయ్య, డి. రామబ్రహ్మం, తిమ్మయ్యశెట్టి, శ్రీమతి అమ్మన్న రాజా గార్లు హాజరైనారు.

ఆంధ్ర రాష్ట్ర రాజకీయబాధితుల మహాసభ అధ్యక్షులు శ్రీ కొండాలి ఆంజనేయులు, కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి గార్లు, శ్రీ యం. తిరుమలరావు, వి. ... గార్లు ప్రత్యేకాహ్వానంపైసమావేశానికి హాజరైనారు.

కమ్యూనిటీ శిక్షణ కేంద్రం

బీదర్ జిల్లా కలెక్టర్ శ్రీ ... కమ్యూనిటీ బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసర్ల శిక్షణ కేంద్రానికి ప్రిన్సిపాల్ గా నియమించబడ్డారు. ఈ కేంద్రం ప్రస్తుతం హిమాయత్ నగర్ లో నెలకొల్పబడింది. ఇది దక్షిణ భారతానికంతా ఉపయోగపడుతుంది.

అనాదిజాతుల సంక్షేమానికి ఐదు లక్షలు

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఇచ్చిన సమాధానంలో, అనాదిజాతుల సంక్షేమంకోసం కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి 1951-52, 52-53 లలో ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు. నాలుగున్నర లక్షల హోలీ రూపాయలు కూడా మంజూరు చేయబడిందన్నారు.

డిప్యూటీమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగం గారు ఒక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భీమా ప్రణాళికను కేంద్రప్రభుత్వానికి అందజేసిందన్నారు.

హుజూరునగర్ మునిసిపాలిటీ

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

హుజూర్ నగర్, ఫిబ్రవరి 20—హుజూరునగర్ పట్టణ మునిసిపల్ చైర్మన్ ఎన్నికలు ఈ నెల 15 వ తేదీన జరిగినవి. కాంగ్రెసు తరపున శ్రీ గాయం సీతారామిరెడ్డిగారు అధ్యక్షుడుగాను, శ్రీ మామిళ్ళ దాసయ్యగారు ఉపాధ్యక్షుడుగాను ఎన్నుకోబడ్డారు. కమ్యూనిస్టులు పోటీకికూడా నిలువలేక పోయారు.

సాయంత్రం రెండు వేల ప్రజానీకం మధ్య బాజా భజంత్రీలతో కాంగ్రెసు సభ్యుల ఊరేగింపు జరిగింది. శ్రీ లక్ష్మీనారాయణ ప్రసాద్ (వకీలు) గారి అధ్యక్షతన బుర్రకథ జరిగింది. శ్రీ గాయం సీతారాంరెడ్డిగారు తన చైర్మన్ పదవిలో నున్నంతవరకు ప్రజాక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవర్తిస్తామని చెప్పారు.

కమ్యూనిస్టు కేంద్రమైన హుజూరునగరంలో నే కాంగ్రెసు విజయానికి తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డిగారే కారకులని తెలుస్తున్నది.

ఆఫ్ఘన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం హైదరాబాద్ రాక

సికిందరాబాద్, ఫిబ్రవరి 25—ఆఫ్ఘన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం వారు బెంగుళూరు నుంచి చేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో వారికి హైదరాబాద్ మేయరు శ్రీ యం. హనుమంతరావు, చీఫ్ సెక్రటరీ శ్రీ కే. శ్రీనివాసన్, పలువురు ఇతర అధికారులు, అనధికార ప్రముఖులు స్వాగతమిచ్చారు.

స్థానిక ఆఫ్ఘన్ లు వారికి పూలమాలలు వేశారు.

హైదరాబాద్ సికిందరాబాద్ కార్పొరేషన్ ల తరఫున ఆఫ్ఘన్ సాంస్కృతిక ప్రతినిధివర్గం వారి గౌరవార్థం నేడు సంయుక్త పౌరసన్మాన సభ జరుపబడుతుంది ... వెళ్తారు.

ఇనుము, ఉక్కు కంట్రోలు ఉత్తరువు

కర్నూలు, ఫిబ్రవరి 26—ఇనుము, ఉక్కు కంట్రోలు ఉత్తరువులోని 4, 5, 10-బి, 10-సి, 11(2) క్లాజుల కు చెందిన కార్యకలాపాలకు కంట్రోలర్ కమిటీన్ డైరెక్టరు, వ్యవసాయశాఖ డైరెక్టరు కూడా చూడాలని ఆంధ్ర ప్రభుత్వం ఆదేశించింది. 11-డి క్లాజుకు సంబంధించిన కార్యకలాపాలను కంట్రోలర్ కమిటీన్ డైరెక్టరు చూస్తారు.

చైబాసా సింగభూమ్, ఫిబ్రవరి 24— ముడి ఇనుముధర నూటికి 50 వంతులవరకు పడిపోయినందున సింగభూమ్ జిల్లాలోని ఇనుము గనుల పరిశ్రమ విషమపరిస్థితిలో పడింది. అనేక గనులలో పని పూర్తిగా నిలిపి వేయబడింది. 7,000 మందికిపైగా కార్మికులు నిరుద్యోగులైనారు.

విదేశాలలో, ముఖ్యంగా జపాన్ లో ఇనుముకు గిరాకి తగ్గిపోవడమే దీనికి కారణం.



బ్రాంచి:—10/75, వార్ఫ్ రోడ్డు, విజయవాడ
స్టాకిస్టులు:-కనకలక్ష్మి ఎలెక్ట్రిక్ కంపెనీ
మెయిన్ రోడ్డు, ::: విశాఖపట్టణము

ఉబ్బసమా?
దీనిని వాడండి (
కురజాల్
ద్రావకంగాగాని, బిళ్లలుగాగాని,
అతి శీఘ్రముగా గుణమిచ్చును
కెమిస్టు లందరివద్దను దొరకును
BANGALORE

DALMIA • DALMIA • DALMIA • DALMIA • DALMIA • DALMIA
రిన్ఫోర్స్డు సిమెంట్ కాంక్రీట్ పైపులు
మన్నికగలవి—నమ్మకమైనవి
డాల్మియా ఉత్పత్తి
డాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్
డాల్మియాపురం (తిరుచిరాపల్లి)
ఇండియన్ స్టోర్సు డిపార్టుమెంటు, గవర్నమెంట్లు, రైల్వేలు, మునిసిపాలిటీలు వగైరాల వద్దను ఆమోదము పొందిన జాబితాలోనున్న సంస్థ
Misc. 130
DALMIA • DALMIA • DALMIA • DALMIA DALMIA • DALMIA



చదవండి
సప్తాహిక్ జనసత్తా
సుప్రసిద్ధ హిందీ వారపత్రిక
ఢిల్లీనుండి ప్రకటింపబడుతున్నది. తాజా వార్తలు, చిన్న కథలు, రాజకీయ సమీక్షలు, విద్యా విషయిక వ్యాసాలు, హాస్య ప్రసంసాలు, బిడల అనుబంధం, ఫిలిం విమర్శలు, తదితర అంశాలతో సర్వాంగ సుందరంగా ప్రకటిత మవుతుంది.
వెల రెండు అణాలు మాత్రమే.
ఇప్పుడే మీ కాపీకి ఆర్డరుయివ్వండి.
సర్క్యులేషన్ మేనేజరు,
సప్తాహిక్ జనసత్తా,
మోరిగేట్, ఢిల్లీ-6.
ఎక్స్ప్రెస్ న్యూస్ పేపర్ ప్రచురణ

నీటి రాక్షసుడు - ఎదురు "సాన్‌ఫొరైజ్డ్"



"సాన్‌ఫొరైజ్డ్" మార్కుగల గుడ్డ యంత్ర సహాయమున ముందే కృంగించబడినది. దర్జీ కుట్టుటకు ముందు దీనిని నీటిలో కృంగించనవసరములేదు.

రాయలసీమ మహాసభకు మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు

కడప పట్టణంలో జరిగిన రాయలసీమ ప్రజాప్రతినిధుల మహాసభకు హాజరైన జనం



గుంటూరు హిందూ కాలేజి జాతీయ సంరక్షణ దళం

ప్రఖ్యాతి స్వీకర్త శ్రీ పసల సూర్యచంద్ర రావుగారిని 'కవితా సంస్థాన్' వారు ఇటీవల సన్మానించారు



మార్చి 1వ తేదీ రాత్రి గుంటూరు సినిమాహాలులో ప్రదర్శించబడుచున్న "పాండవ విజయం" లోని దృశ్యం

కడపలో జరిగిన విద్యార్థి కాంగ్రెస్ మహాసభలో ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగించారు

కడప పురపాలక సంఘం ఆంధ్రమంత్రులకు స్వాగతపత్రం సమర్పించిన సందర్భంలో తీయబడిన ఫొటో

ఆంధ్రరాష్ట్ర కల్లుగీత పనివారల సంఘంవారి మహాసభలు బందరులో శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను జరిగినప్పటి ఫొటో

ఇటీవల రాజమహేంద్రవరం మహిళా హిందీ విశారద విద్యాలయ తృతీయ వార్షికోత్సవం జరిగింది



గూడూరు ఆసుపత్రిలో "రాయలువార్డు" కట్టించిన దాత శ్రీ గుంపెన్న సుబ్బరాయులు శ్రేష్ఠి



ఇటీవల విజయవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర ఆటలపోటీలలో బాలుర ఛాంపియన్‌షిప్ సాధించిన నాగాయలంక బోర్డు హైస్కూల్ విద్యార్థి శ్రీ ఎస్. కోదండ రామయ్య (ఎడమనుంచి రెండవ వ్యక్తి). హైస్కూలు అధికారులు



అనంతపురం గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీలో అన్ని విద్యార్థి సంఘముల వార్షికోత్సవాన్ని ప్రారంభించిన విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగారు

PKQ 5692 (Rev.)

మీరు వ్రాస్తూవుండగానే
మీ కలాన్ని
శుభ్రము చేసి
రక్షిస్తుంది



సాల్వ్-ఎక్స్
కలపబడిన ఒకే సిరా
పార్కర్ క్వింక్
ఉపయోగించండి

పెన్నులు పాడవడానికి కారణం తరచూ చవక సిరాలే. సిరా కలాన్ని తినకూడదు, గడ్డకట్టకూడదు, రబ్బర్‌ని పాడుచెయ్యకూడదు—అంటే, సాల్వ్-ఎక్స్ కలపబడిన క్వింక్‌ను వాడండి. క్వింక్ కలాన్ని శుభ్రపరుస్తూ రక్షిస్తుంది. వ్రాత కుదురుగా సాఫీగా వుంటుంది. చదువులో ఆరిపోయే, తడిగినా పోనివి రంగులలో దొరుకుతుంది. అన్ని పెన్నులలోటి దానా వ్రాయడానికి పార్కర్ క్వింక్ వాడండి.

డిస్ట్రిబ్యూటర్లు: డార్ట్ అండ్ సీమూర్ (ఇండియా) లి.
పి. ఓ. బాక్స్ 51, మద్రాస్

పెట్టర్
ఇంజన్లు, విడిభాగాలు
మావద్ద దొరుకును.

పట్టాభిరాం అండ్ కో.,
379, నేతాజి రోడ్డు - పి. ఓ. బాక్సు 1616
మద్రాసు - 1.

రామతీర్థ బ్రాహ్మీ స్పెషల్ నెం. 1 తైలము

ఆయుర్వేద పోషకం
రిజిష్టర్డు.
బుద్ధి తెలివి పోగొట్టును. జ్ఞాపకశక్తి హెచ్చును. కంటి చూపు బాగుపరచును. సుఖనిద్ర పట్టించును.

వెంట్రుకలు నల్లబడును.
నేత్రముకు చలువ. రాలుట ఆపును.
అన్ని ఋతువులలోను, స్త్రీ పురుషులందరికిని ఉపయోగించును.

రు. 3-8 పెద్దసీసా, రు. 2 చిన్నసీసా. ఎక్సైజ్ అదనం. పోస్టేజి, మరియు ప్యాకింగు చార్జీలతో పెద్దసీసా రు. 5-13, చిన్నసీసా రు. 3-13.
వివిధ యోగాసనముల చిత్రపటము రు. 1-8-0 మనియార్డరు చేయువారికి పంపబడును.
శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్, బొంబాయి-14. సెంట్రల్ రైల్వే. టెలిఫోన్: 62899.

పొగాకుపై ఎక్సైజు పన్ను

పౌను 4 అణాలకు తగ్గించాలని విజ్ఞప్తి

సోంపేట, ఫిబ్రవరి 25—సోంపేట తాలూకా పొగాకు రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు వి. అప్పారావు, బి. సత్యనారాయణగార్లు దిగువ సంయుక్త ప్రకటన చేస్తున్నారు:—

"ఇప్పుడు నాటుపొగాకుపై సెంట్రల్ ఎక్సైజు పన్ను పౌనుకు ఆరు అణాల చొప్పున విధించబడుతున్నది. ఇది పొగాకు ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు వర్తకులకు కూడా న్యాయములేనిదిగా వున్నది.

"నాటు పొగాకును వినియోగించే వారిలో చాలామంది మధ్యతరగతి పేదతరగతికి చెందినవారు. అటువంటి ఎక్సైజు పన్ను పౌనుకు రెండు అణాలే విధించబడింది. అప్పటినుండి కొంచెం కొంచెం పెంచుతూ యిప్పుడు ఆరు అణాలు చేశారు. ఇది తెలకుంటిని భారం. నాటు పొగాకు ధర పూర్తిగా పడిపోయింది. వ్యాపారం పూర్తిగా స్తంభించిపోయింది. విదేశాలలో మార్కెట్లు లేకపోవడం, విపరీతంగా పన్ను విధించబడ్డం యిందుకు కారణాలు. ఇందువల్ల దేశంలోని రైతులవద్ద, వర్తకులవద్ద సరుకు విస్తారంగా నిలవవుండి పోయింది. సరుకు విముదల అయ్యే మార్గం కనబడదు.

"పొగాకు పరిశ్రమపై దేశంలో అనేక వేల కుటుంబాలు ఆధారపడివున్నవి. ఈ వ్యాపారంలో ఏర్పడ్డ క్లిష్టతవల్ల పెక్కుమంది ఈ పరిశ్రమను విడిచి పెట్టవలసిన వారవుతున్నారు. మధ్య తరగతికి చెందిన కుటుంబాలు, పేద కుటుంబాలు యిప్పుడు పడుతున్న చిక్కులను తొలగించి, వారి వృత్తి వ్యాపారాలను ప్రమాణబద్ధం చెయ్యాలంటే ఎక్సైజుపన్ను బాగా తగ్గించాలి. కనీసం నాలుగు అణాల వరకైనా తగ్గించడం అవసరం.

"చుట్టల పరిశ్రమ మీద అదనంగా పన్ను విధించబడ్డంచేత ఈ పరిశ్రమకూడా దెబ్బతింటున్నది. ఈ పరిశ్రమ మీద ఆధారపడివున్న ఎన్నో కుటుంబాలు అగచాట్లు పడవలసి వస్తున్నది. ముఖ్యంగా ఆంధ్ర దేశంలో చుట్టల తయారీ కుటీర పరిశ్రమంగా వుంది, దీనిని నమ్ముకొని జీవిస్తున్నవారు అనేకమంది. వంద 14 అణాలకు అమ్మే చుట్టలపైనే యిప్పుడు పన్ను మినహాయింపు వుంది. వంద రూపాయి తొమ్మిది అణాల చొప్పున అమ్మే చుట్టలకు కూడా పన్ను మినహాయించాలి. ఈ సూచనను యిదివరలో ప్రభుత్వానికి పలుమార్లు చేశాము. కాని, యింతవరకు ఎట్టి చర్య తీసుకోలేదు. ప్రభుత్వం ఈ విషయమై శ్రద్ధవహించవలసిందిగా మరొకమారు విజ్ఞప్తి చేస్తున్నాము."

కుష్టారి
భావాజీగారి వరప్రసాదం
సమస్త చర్మవ్యాధులకు బ్రహ్మాస్త్రము
గుణము లేదని ఋజువు చేయువారికి రు. 1,116 బహుమానము
— పథ్యము లేని గొప్ప మందు —
కుష్టు, బొల్లి, రాగిపొడ్డ, మేహపొడలు, లేక మచ్చలు, నల్లపొడలు, కురుపులు, దురద, పొక్కు, చర్మము మొద్దుబారి తిమ్మిరి, చురుకు మొదలగునవి సంజీవిగా కుదిర్చి బలమిచ్చును.
నెల మందు సీసా రు. 5-0-0
శ్రీ రామజోగి ఆయుర్వేద నిలయము
పిఠాపురం, తూ॥గో॥ జిల్లా.

కుష్టు బొల్లి
చికిత్స గ్యారంటీ * కేట్లాగు ఉచితం
రు 1000 బహుమానం
గుణము లేదని ఋజువు చేయువారికి
జయరాం & కో.
పసలపూడి.
రామచంద్రపురం తాలూకా తూ॥గో॥ జిల్లా.

లకీ
గాజు సామానులు
మేలురకపు తెల్లని గాజు బుడ్లు, జాడీలు చిమ్నీలు మరియు "ఆర్ధన్" సామానులు వగైరా, దయచేసి మాకు వ్రాయండి. ప్రసిద్ధికెక్కిన మా రకములు "లైట్‌హౌస్" & "ఈగిల్"
LUCKY GLASS WORKS,
Prop. KHIMJEE HANSRAJ,
165, Lower Chitpore Road,
CALCUTTA.

ONLY FOR Rs. 14/6
Beautiful Wrist Watch, Gtd. 3 years.
Size 10½ No. 5

4 Jewels Chrome 14/6 Rolled gold 18/-
15 Jewels Chrome 30/- Rolled gold 32/8
15 „ Waterproof 35/- 17 Jewels 40/-
Pocket Watch 12/- Time Piece 15/-
N B—Only one watch can be sent to one man. Catalogue Free.
FREE INDIA WATCH CO.
POST BAG NO. 6724 CALCUTTA 7

"నాకు సమర్పించిన నిధి నా పార్టీదే"

శ్రీ గౌతు లచ్చన్నగారి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 22—కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న (యం. యల్. ఏ) గారు ఇలా తెలియచేస్తున్నారు:—

"ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీ నిర్ణయించిన నెల రోజుల పర్యటన కార్యక్రమం జయప్రదంగా ముగిసింది. ముఖ్యం నా సంతృప్తికరంగా వుంది. పర్యటన కార్యక్రమం విశాఖ జిల్లా యలమంచిలిలో జనవరి 21 వ తేదీన ప్రారంభమై గుంటూరు జిల్లా కారంచేడులో ఫిబ్రవరి 21 వ తేదీతో సమాప్తమైంది.

"లోక్ పార్టీ వారు పర్యటించిన ప్రాంతాలలో విశాఖ, శ్రీకాకుళం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు కూడా వున్నవి. ఈ జిల్లాలలో పార్టీ కార్యకర్తల సమావేశాలు, బహిరంగ సభలు జరుపబడినవి. 102 కేంద్రాలలో సభలు జరుపబడినవి. నేడు ఆంధ్రులను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై లోక్ పార్టీ విధానాన్ని ప్రజానీకానికి తెలియచెయ్యడం కోసమే ఈ సభలు ఏర్పాటు చెయ్యబడినవి.

"పర్యటన సఫలమైనందుకు నేను లోక్ పార్టీ సంఘాలన్నింటికి కృతజ్ఞత తెలియజెయ్యవలసి వుంది. పార్టీ కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు, ఆయా స్థానిక నాయకులకు కూడా కృతజ్ఞత చెప్పడం నా విధి. పర్యటన జయప్రదం కావడానికి తోడ్పడినవారందరికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను. నా పర్యటనలో పెక్కుచోట్ల నా సొంతి వినియోగానికని చెప్పి 5,538 రూపాయలనిధి సమర్పించిన ఉదారులకు, లోక్ పార్టీ కమిటీల వారికి నేను కృతజ్ఞత తెలియజెయ్యడం నా ముఖ్య విధి, నాయం దాదరంతో వారు నాకు నిధి సమర్పించినప్పటికీ ఏ రాజకీయ పార్టీ ప్రజా సేవకులయినా సరే ఆట్టి ద్రవ్యాన్ని సొంతంగా వాడుకొనరాదని స్పష్టం చేస్తున్నాను. పార్టీ వర్కర్లను పార్టీకి వేరయినవారుగా పరిగణించరాదు. అ సొమ్ము పార్టీకి చెందవలసినదే. అందుచేత నాకు సమర్పించబడిన నిధి నాదికాదు. అది నేను ఇన్ని సంవత్సరాలుగా సేవచేస్తున్న నా పార్టీదే. కనుక నా పార్టీకి జమ కట్టాను. దాతలు ఇందుకు ఆమోదించగలరని ఆశిస్తున్నాను."

లోక్‌పార్టీ ఆశయాలు

శ్రీ గౌతు లచ్చన్నగారి వివరణ

నిడుబ్రోలు, ఫిబ్రవరి 20—కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు నేటి సాయంకాలం ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంలో పి. వి. ఎస్. టాకీసు హాల్‌లో బాపట్ల తాలూకా కృషీకార్ లోక్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. సుమారు రెండు వందలమంది కార్యకర్తలు సభలో పాల్గొన్నారు. శ్రీ గోవాడ పరంధామయ్యగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు రాఘవదాసు (పశ్చిమ గోదావరి), జీవరత్నం, జి. హనుమంతరావు గార్లు లోక్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను గురించి చెప్పారు.

శ్రీ లచ్చన్నగారు ఇలా ప్రసంగించారు:

"లోక్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను గ్రామీణ ప్రజలకు విశదపరచడానికి పార్టీ ప్రచారకర్తలు గాని, కార్యకర్తలు గాని పూనుకోవడం లేదు. అందువలన పార్టీ ఉద్దేశ్యాలు ప్రజలకు తెలియడం లేదు. లోక్ పార్టీ అంటే ఒక కులానికి సంబంధించినపార్టీ అని అనుకోవడం పొరపాటు. ఆంధ్ర దేశంలో ప్రజాస్వామికం పద్ధతులనే ప్రాతిపదిక మీద ఉద్భవించిందే లోక్ పార్టీ. అందరి ప్రజలకు అందుబాటులో వున్న పార్టీ లోక్ పార్టీయే.

"బీదలకు మన పార్టీ కార్యకర్తలు పన్నిహితులు కావడంలేదు. ప్రజలతో మనం ప్రత్యక్ష సంబంధం పెట్టుకోవాలి. వాళ్ళ కష్టసుఖాలలో మనం భాగం పంచుకోవాలి. పార్టీ సిద్ధాంతాల ప్రచారం సరిగా చేస్తే ప్రజలు మన వెంట నే వుంటారు. ఈ లోక్ పార్టీ యిక వుండదని, ఏ పార్టీలోనైనా కలిసిపోతుందని ప్రత్యర్థులు అభాండాలు వేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. కొందరు. ఇది పొరపాటు. ఇకముందు వుండేది లోక్ పార్టీయే దీనికి స్వతంత్ర రాజకీయ ఉద్దేశ్యాలు ఉన్నవి. పదవుల ఆశపడని పార్టీ లోక్ పార్టీయే స్వరాజ్యం వచ్చి ఆరు సంవత్సరాలు అయినా ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి వున్నదని చెప్పుకొనే కాంగ్రెసు ప్రజలను యేమీ చేయలేకపోయింది నీకు తెలుసు. ప్రభుత్వం నేటి ఏ ఒక్కరి సొత్తు కాదు. ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి ఆ ప్రాతిపదిక మీద నిర్మాణమైనది ఈ పార్టీయే. దీనికి స్వతంత్ర ఉద్దేశ్యాలు గల నాయకులున్నారు. ఆంధ్ర రాష్ట్రములో రంగాగారితో చేతులు కలపకుండా ఏ పార్టీ గాని, ప్రభుత్వం గాని వర్ధిల్లజాలదు. మన పార్టీని బలపరచడానికి కార్యకర్తలు, ప్రచారకర్తలూ పూనుకోవాలి."

నిడుబ్రోలు కృషీకార్ లోక్ పార్టీవారు లచ్చన్నగారి సొంతి ఖర్చుల నిమిత్తం రు. 400/- సమర్పించగా, యిది ఆశయాలకీ, సిద్ధాంతాలకీ యిచ్చింది కాని లచ్చన్నదంటూ పార్టీ నిధికి యిచ్చి, చిన్న వారీలు అర్పించారు.

శ్రీ గోవాడ పరంధామయ్యగారు వందన సమర్పణ చేశారు.

కొత్తపాలెంపుల్లపూడి పాడుల్లో జరిగిన సభలలో కూడా శ్రీ లచ్చన్న గారు అప్పికట్ల, తిమ్మసముద్రం ఇచ్చారు.

పరిది దెబ్బనుంచి ఇప్పుడిప్పుడే కోలుకొంటున్న గోపాలపురం (రాజమహేంద్రవరం సమీపంలోని గ్రామం) అగ్ని ప్రమాద సూచనలో మరొక ముప్పు వాటిల్లగా శ్రీ రామకృష్ణ మిషన్ తరఫున శ్రీ స్వామి నిత్యబోధానంద నుండులు, పాత్రలు, బట్టలు గ్రామస్థులకు సహాయంగా యిచ్చారు. ఈ కృషికి రాజమండ్రి తాసిల్ దారు, రాఘవపురం మునసబు కొంపు లచ్చన్న గార్లు తోడ్పడ్డారు

నిరుపేదలకు బంజరు భూముల పంపకం

—పెడనలో జరిగిన రాష్ట్రసభ విజ్ఞాపన

బందరు, ఫిబ్రవరి 25—ఆంధ్రరాష్ట్ర బంజరు రైతుల మహాసభ 21 వ తేదీ మధ్యాహ్నం బందరు తాలూకా పెడన గ్రామంలోని సినిమాహాలు ఆవరణలో జరిగింది.

సభకు వేలకొలది ప్రేక్షకులు గాక 500 మంది ప్రతినిధులు, పలువురు ప్రముఖులు వచ్చారు. శ్రీ ప్రగడ కోటయ్యగారు సభకు అధ్యక్షత వహించారు.

ప్రతినిధులకు ఆహ్వాన సంఘ అధ్యక్షుడు శ్రీ కారిచర్ల వెంకటసుబ్బారావు గారు స్వాగతం చెబుతూ ఇలా తెలియజేశారు.

"నేడు ఆంధ్ర దేశంలో అశేష బీద రైతాంగానికి సంబంధించిన బంజరుభూముల విషయమై, లక్షలాది ఎకరాలు సాగులేక వున్న బంజర్ల విషయమై, వాటికి కావలసిన నీటి వసతుల విషయమై మనం చర్చించి తగు సలహాలను ప్రభుత్వానికి యివ్వవలసి వున్నది. బంజరు భూములను బీద రైతులకు యివ్వాలని 1947 నుంచి పలుమార్లు ప్రభుత్వం వద్దకు కాంగ్రెసు కమిటీలు, రైతు కాంగ్రెస్ సంఘాలు రాయబారాలు జరిపినారు.

"ఇటీవల బంటుమిల్లిలో జరిగిన తూర్పు కృష్ణా జిల్లా రైతు కాంగ్రెస్ మహాసభలో కూడా బంజరుభూములు వుచితంగా బీద రైతాంగానికి యివ్వవలసిందిగా ఆందోళన చేశాము. మహాసభలో ఆంధ్ర రెవిన్యూ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు బంజర్లు బీదలకిచ్చేదమని హామీయిచ్చారు. ఆంధ్ర ప్రభుత్వ మంత్రులు శ్రీ కోటిరెడ్డి, సంజీవయ్య, విశ్వనాథం గార్లతో ఒక ఉపసంఘాన్ని కూడా నియమించారు. ఆంధ్ర ప్రభుత్వం బీద ప్రజానీకానికి సహాయము చెయ్యడానికి నిశ్చయించుకున్నది. డాక్టాపు ఆంధ్రలో వున్న 40 లక్షల ఎకరాల బంజరు భూమిని బీద ప్రజానీకానికి ఇవ్వవలసి వున్నది.

"ఫీల్డ్ లేబర్ సొసైటీలు సక్రమంగా పని చేయడం లేదు. వారికి కావలసిన సహకారాన్ని యిచ్చి భూములలో సక్రమంగా వ్యవసాయం చేసేటట్లు చేయవలసి వున్నది. బంజరు భూములకు బీద రైతులకు ఉచితంగా యిచ్చి వారికి సాగు చేసికొనుటకు నీటు సహాయం జరుగునట్లు చేయవలసి వున్నది. శివాయి జమీందార్ల నుంచి మార్కెట్ రేటు వసూలు చేయాలని ప్రభుత్వం లోగడ చేసిన నిర్ణయాన్ని రద్దుచేసి, బంజర్లను ఉచితంగా బీద రైతులకు ఇవ్వవలసి వున్నది. బీదరైతుల నుంచి మార్కెట్ రేటు వసూలు చేయుట వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము బంజర్ల పంపకం విషయమై ప్రతినిధులతో చర్చించి ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాను."

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తుమ్మల వెంకట కృష్ణారావు గారు పతాకోత్సవం చేశారు. శాసన సభ్యులు శ్రీ అంకులాపు లక్ష్మణదాసు గారు సభను ప్రారంభించారు.

పరాయి ప్రభుత్వంతో పోరాడి స్వాతంత్ర్యం సంపాదించిన కాంగ్రెసు సంస్థ, ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించి, క్షేమరాజ్యాన్ని స్థాపించవలసి వున్నదని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నవని అభివృద్ధికరమైన శాసనాలు, పథకాలికలు ఎన్నో తయారు చేస్తున్నవని, అవి అమలులోనికి వచ్చి, ఫలప్రదం కావడానికి కొంతకాలం పడుతుందని. ఈలోగా వ్యక్తులు, పార్టీలవారు పుకార్లు పన్ని ప్రజలలో భీకామ కలిగిస్తున్నారని, ప్రజలు నేటి స్థితిలో వడిపోక భూముల పంపకంలో న్యాయమైన పద్ధతిని సమస్యను పరిష్కరించవలెనని ఆయన చెప్పారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు:

"బంజరు భూముల సమస్య, భూమి లేని సమస్యకొని, వ్యవసాయమే వృత్తిగా గల బడుగు రైతాంగానికి అనుకూలంగా పరిష్కారం కావాలి. ఈ సమస్యను రాష్ట్ర రైతు కాంగ్రెసు చేపట్టడం అవసరం. నా నియోజకవర్గంలోని 18,000 ఎకరాల వ్యాప్తి గల రొంపేరు భూముల సమస్యను నేను చేపట్టి పనిచేస్తున్న కారణాన బంజరు భూముల సమస్య యావత్తు నాకు కరతలామలకమైంది.

"ఈ సందర్భంలో కమ్యూనిస్టులు ఘోరంగా ప్రవర్తిస్తున్నారు.

"రొంపేరు భూములలో కష్టపడి కార్చి ఏ కొద్దిపంటో పండించుకున్న పేదల తాలూకు సేద్యాన్ని కోయించి వేస్తున్నారు. కమ్యూనిస్టుల కాడి క్రిందికి వచ్చిన వారు, వారి చెప్పుచేతలలో వున్నవారు మాత్రమే పేదలా? ఇతరులు కారా? ఈలాటి అరాచక చర్యలను అరికట్టాలి. రొంపేరు భూముల వ్యవహారంతో ఆంధ్ర ప్రభుత్వం బంజరు భూముల సమస్య బాగా అవగాహన చేసుకున్నది. అచ్చట ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజమాయిషీ క్రింద పంపిణీ సక్రమంగా జరుగగలదని ఆశిస్తున్నాను. అదే విధంగా ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక ఆఫీసర్‌ను తగు సిబ్బందితో నియమించటం అవసరం.

"పేదలైన వ్యవసాయ కూలీలు మున్నగు రైతాంగంతోపాటు, వృత్తులు పోయిన కల్లుగీతవారు, చేనేత పారిశ్రామికులను కూడా వ్యవసాయ వృత్తి సవలంబింపదలచిన వారికి భూములు ఇవ్వవలసి వున్నది. కాని, భూముల పంపిణీ విషయంలో ప్రభుత్వ ప్రతినిధులూ ప్రజా ప్రతినిధులూ కూడా చాల మెలకువతో పని చేయాలి."

శ్రీ వేముల కూర్మయ్యగారు మాట్లాడుతూ గ్రామాలలోగల కొద్దిపాటి బంజరులు జమీందారీలలోగల వేలాది ఎకరాల బ్రాహ్మలు పంపిణీ ఏమంత తేలికైన పని కాదనీ, పాలకవర్గం పరిపాలనా విధానంలో మార్పు రాలేదని, వారిని సరిదిద్దవలసిన ప్రజలు ముందుగా బుజ్జమార్గావలంబకులై సక్రమ పద్ధతులలో సమస్యా పరిష్కారానికి ప్రభుత్వానికి దోహదమివ్వాలని అన్నారు.

తిరువాతి శాసనసభ్యులు శ్రీ బి. కృష్ణమూర్తిరావు, బందరు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య రొంపేరు రైతు రక్షణ సంఘ కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగార్లు బంజరు భూముల సమస్య—ప్రభుత్వబాధ్యతనుగురించి ప్రస్తావించారు.

శ్రీ కొడాలి ఆంజనేయులు గారు మాట్లాడుతూ జమీందారీలలో ప్రభుత్వానికి న్యాయంగా రావలసిన భూమికై జమీందారులు పెట్టుకున్న క్లెయిముల విషయంలో సెటిల్మెంటు ఆఫీసరు జమీందార్లకు అనుకూలంగా తీర్పులు చెప్పిన సందర్భంలో ట్రిబ్యునల్‌కు అపీలు చేసుకొనే హక్కు ప్రభుత్వానికి లేకపోవుటచే తనకు తెలిసినంత వరకు ఆంధ్రదేశంలో ఒక ప్రముఖ జమీందారీలోని 5000 ఎకరాలు పేద రైతులకు సంపిణీ ద్వారా సంక్రమింపవలసినవి పోయే ప్రమాదం గలదనీ, ఈ విషయంలో ఆంధ్ర ప్రభుత్వం చట్టం చేయించుటకు యిచ్చట నున్న శాసనసభ్యులు దోహదం చేయాలని కోరారు.

తీర్మానాల వివరాలు

సభలో ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ మండలి వెంకట కృష్ణారావు గారు దిగువ తీర్మానాలను ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించారు.

సేద్యంలోనికి తీసుకొని రాదగిన బంజరులను, పోరంబోకులను అర్హులగు పేద వ్యవసాయ దారులకు వినా వెంటనే ఉచితంగా పంచిపెట్టుటకు వీలుగా ప్రతి జిల్లాలోను ప్రత్యేకంగా ఒక డిప్యూటీ కలెక్టర్‌ను, తగినంత సిబ్బందిని నియమించాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరాము.

బంజర్లు, పోరంబోకులు నికరమైన వృత్తిలేని నిరుపేదలైన వ్యవసాయకులకు ఉచితంగా పంచుటకు తోడుగా పదరు భూములు సేద్యంలోకి తీసికొని రాబడి శాశ్వతంగా వ్యవసాయకులకు చేకూరుటకై నీటి వసతులు కల్పించుటకు ప్రభుత్వం తీసికొని పేదలకు పంచిపెట్టాలని ఆంధ్ర ప్రభుత్వము అభ్యర్థించారు.

రొంపేరు బంజరు భూముల పంపకమునకు అని ఏర్పాటులు జరిగివున్నాయి కాబట్టి వచ్చే నాట్లకాలం నాటికే వాటిని అర్హులైన ఆకమణదారులకు ఉచితంగా పంపకం చేయాలని కోరారు.

బంజరు భూముల సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళడానికి దిగువ పేర్కొన్న సభ్యులతో కమిటీ ఏర్పాటు చెయ్యబడింది:

శ్రీ ప్రగడ కోటయ్యగారు (యం. యల్. ఏ.) శ్రీ ఎల్. లక్ష్మణదాసు గారు (యం. యల్. ఏ.), శ్రీ బి. కృష్ణమూర్తిరావు గారు (యం. యల్. ఏ.) శ్రీ మండలి వెంకటకృష్ణారావు గారు ఆంధ్ర రాష్ట్ర రైతు కాంగ్రెసు సహాయ కార్యదర్శి, శ్రీ చల్లా సుబ్బారాయుడు గారు (యం. యల్. ఏ), శ్రీ కానుమిల్లి సుబ్బారావు నాయుడు గారు, శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు గారు, శ్రీ కొడాలి ఆంజనేయులు గారు, శ్రీ ముత్యాల రామారావు గారు (యం. యల్. ఏ. పశ్చిమ గోదావరి జిల్లా).

దిగువ తీర్మానాన్ని శ్రీ కొడాలి ఆంజనేయులు గారు ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది:

"జమీందారీ రద్దు చట్టం సెక్షన్ 12 ప్రకారం కొన్ని భూముల విషయంలో తమకు రైత్వారీ పట్టా నివ్వించవలెనని జమీందారులు సెటిల్మెంటు ఆఫీసరుకు దరఖాస్తులు పెట్టుకోవచ్చును. సెటిల్మెంటు ఆఫీసర్ల తీర్పువల్ల నష్టం పొందిన వారు ట్రిబ్యునల్‌కు అపీలు చేసుకోవచ్చు కొన్ని సందర్భాలలో తమకు వ్యతిరేకంగా సెటిల్మెంటు ఆఫీసరుకు జమీందారులు పెట్టుకొన్న దిరఖాస్తులను ప్రభుత్వంవారు ప్రతిఘటించారు. కాని, సెటిల్మెంటు ఆఫీసర్లు జమీందార్లకు అనుకూలంగా తీర్పులివ్వని సందర్భాలు కలవు. అటువంటి సందర్భాలలో ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకొనే హక్కు ప్రభుత్వానికి ప్రస్తుత చట్టంలో లేదంటు అనుభవం వలన తెలిసి వచ్చింది. అందువల్ల ప్రభుత్వానికి ఆయా సందర్భాలలో ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకొనే హక్కు సంక్రమింపచేస్తూ శాసనము ప్రభుత్వం, ఆంధ్ర శాసనసభలో అంగీకరించే పారిటీ నిర్ణయము తీసుకోని వచ్చింది. అదే జమీందారీ రద్దుచట్టమునకు 1953 వ సంవత్సరపు సవరణ బిల్లు అంతగా వున్నాను. మద్రాసులో తాత్కాలికంగా నిలిపిఉంచబడిన ఆ సవరణను ఆంధ్ర శాసనసభలో అంగీకరింపజేసి ప్రభుత్వానికి ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసే హక్కును సంక్రమింపజేసి తద్వారా ప్రభుత్వానికి న్యాయముగా చెందవలసిన జమీందారీ ఏరియాలోని వేలకొలది ఎకరాలను ప్రభుత్వానికి దక్కునటుల చేయుటకు పలెనని ఈ సభ కోరుచున్నది వారు శాసనసభ్యులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు."

తీర్మానాల అనంతరం అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో చేనేత వారి సమస్యలనుగూర్చి కొంత ప్రస్తావించి వారి సమస్యలు, శ్రీ కుంగో మిషన్ వారి రిపోర్టు పరిశీలనానంతరం పరిష్కారం కాగలవని ఆశిస్తున్నానని అప్పటి పరిస్థితులను బట్టి తగు కార్యక్రమాలు నిర్ణయించుకోగలమని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ మండలి వెంకటకృష్ణారావు గారి వందనసమర్పణతో సభ ముగిసింది.

ప్రెసిడెంట్ ప్రసాద్

మార్చి 17 వ తేదీని విశాఖపట్నంకు ఆగమనం

కర్నూలు, ఫిబ్రవరి 25—ఆంధ్ర గవర్నర్ శ్రీ సి. త్రివేదిగారు మార్చి 17 వ తేదీని విశాఖపట్నం వెళ్తారు. ఇదే రోజున ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్‌గారు అండమాన్ దీవుల నుంచి ఢిల్లీ తిరిగి వెళ్తూ మధ్యలో విశాఖపట్నంలో దిగుతారు.

ఆంధ్ర గవర్నర్ శ్రీ సి. త్రివేది గారు మార్చి 15వ తేదీని కర్నూలు నుంచి బయలుదేరి 16 వ తేదీ సాయంత్రానికి వాల్తేరు చేరతారు. మార్చి 22 వ తేదీ దాకా వాల్తేరులో వుండి ఆయన మార్చి 23 వ తేదీని కర్నూలు తిరిగివస్తారు.

'కోలారు జిల్లాను ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలి'

బళ్ళారి సభ విజ్ఞాపన

బళ్ళారి, ఫిబ్రవరి 22—స్థానిక ఆంధ్ర సమితి యాజమాన్యాన నిన్న సాయంత్రం సాంబయ్యూరి మైదానంలో శ్రీ హెచ్. సీతారామ రెడ్డి (మాజీ మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ మంత్రి) గారి అధ్యక్షతను బహిరంగ సభ జరుపబడింది.

శ్రీయుతులు యన్. మృత్యుంజయ శాస్త్రి, యం. గంగప్ప (యం. యల్. ఏ) ధర్మవరం వేణుగోపాలాచారి యర్. ముల్లంగి దొడ్డబసప్ప (బళ్ళారి మునిసిపల్ చైర్మన్), యస్. రాజగోపాలశెట్టి (మునిసిపల్ కౌన్సిలర్), వై. యస్. హనుమంతరావు (ఆంధ్రసమితి కార్యదర్శి) గార్లు సభలో మాట్లాడారు.

అధ్యక్షులు పరిహద్దు సమస్యలను గురించి శాంతియుతంగా పరిష్కారం కావడాన్ని గురించి చెబుతూ కోలారుజిల్లాలో ఆంధ్రులు నూటికి 54 వంతులు వున్నారని, మైసూరు ప్రభుత్వం కోలారు జిల్లాను ఆంధ్ర రాష్ట్రంలో చేర్చడానికి అంగీకరించగలదని ఆశిస్తున్నానని చెప్పారు. బళ్ళారి తాలూకాలోని మూడు ఫిర్కాలను గురించి ప్రస్తావించి ఈ సమస్యను గురించి ఫజల్ అలీ కమిషన్‌కు నివేదించబడగలదని అన్నారు.

మొక సభలో ఆమోదించబడ్డ తీర్మానాలను శ్రీ యన్. యం. శాస్త్రి గారు వివరించారు. బళ్ళారి మైసూరు ప్రభుత్వం క్రిందవుంటే ఒక గ్రామంగా మారిపోతుందని ఆపని జరగకుండా ప్రజాభిప్రాయం ప్రకారం బళ్ళారిని ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని ఆయన వక్కాణించారు. మొక సభలో బళ్ళారి మైసూరులో కలియడానికి వ్యతిరేకించే నిమిత్తం ఏర్పాటుచెయ్యబడ్డ కమిటీలో ఆంధ్రులెల్లరు పావలా సభ్యులుగాను, రూపాయి సభ్యులుగాను చేరవలసిందిగా ఆయన కోరారు. ఆందోళన జయప్రదంగా సాగించేనిమిత్తం కనీసం 25 వేల రూపాయలు నిధి వసూలు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. బళ్ళారిలో ప్రభుత్వ, మైసూరు పరిపాలన వైఖరిని, భాషాప్రయుక్తంగా మద్రాసు విభజనప్పుడు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యగారు ప్రదర్శించిన వైఖరిని శ్రీ శాస్త్రి గారు విమర్శించారు.

బళ్ళారికోసం ఆంధ్రులకోసం పోరాడి తీరుతామని శ్రీ యం. గంగప్ప (యం. యల్. ఏ.) గారు హామీ యిచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో చేరగోరే వారందరు శ్రీ యన్. యం. శాస్త్రి గారి నాయకత్వాన్ని ఆమోదించవలసిందిగా ఆయన ప్రబోధించారు.

శ్రీ వై. యస్. హనుమంతరావు గారు మునిసిపల్ కౌన్సిల్ వల్ల బళ్ళారి వాణిజ్య మండలి అవలంబించిన వైఖరిని విమర్శించారు.

నర్సాపురం బస్సు డ్రైవర్‌పై దౌర్జన్యం కేసు: ముగ్గురి అరెస్టు

నర్సాపురం, ఫిబ్రవరి 18—ఇటీవల నర్సాపురం వస్తున్న బస్సును కొందరు దుండగులు ఆపి, డ్రైవర్‌పై ప్రాణాపాయం సంఘటనకు సంబంధించిన కేసు విషయంలో నర్సాపురం పోలీసువారు ముగ్గురిని అరెస్టు చేశారు. సేరస్థులని అనుమానింపబడ్డ వారిలో ముగ్గురు పరారైనారు. ఆస్పత్రిలో వున్న డ్రైవర్ ఎడమకన్ను తిసివేయవలసి వున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

ముందు జాగ్రత్తగా చర్య తీసుకొనాలని విజ్ఞప్తి

నర్సాపురం జాతీయ మోటారు కార్మిక సంఘం ఆధ్వర్యాన ఇటీవల గాంధీ బజారులో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామన సత్యనారాయణ గారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. సభలో అట్ల వాసుదేవరావు, చల్లా గణపతి, కామన హనుమంతరావు, అంబటి నారాయణ రావు గార్లు ఉపన్యసించారు. జాతీయ మోటారు కార్మిక సంఘ నాయకుడు కొప్పుల వెంకటరత్నం కళ్ళలో కొందరు దుండగులు "యాసిడ్" పోసి కళ్ళుపోగొట్టిన దురంతానికి వినాశం తెలుపుతూ ప్రజలు, ప్రభుత్వం కూడా ఇట్టి సంఘటనలు జరగకుండా తగు చర్య తీసుకొనాలని విజ్ఞప్తి చేశారు.

'చదువుకున్న విద్యార్థులు గ్రామాలకు వెళ్ళి సేవ చెయ్యండి'

పి. బి. యస్. కాలేజీ వార్షికోత్సవంలో ప్రబోధం

నిడుబ్రోలు, ఫిబ్రవరి 20—పి. బి. ఎన్. కాలేజీ తృతీయ వార్షికోత్సవం మంగళవారం సాయంత్రం గుంటూరు జిల్లాజడ్జి శ్రీ వి. సత్యనారాయణరావు గారి అధ్యక్షతన జరిగింది.

వార్షిక నివేదికను కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వఝల గోపాలంగారు చదివారు.

శ్రీయుతులు గోపాలకృష్ణమూర్తి, విశ్వరూపాచారి, పి. ఎ. ప్రసాదరావు, యస్. చంద్రమౌళి, వి. గోపాలం, వై. కృష్ణమూర్తి, పి. అంజనేయుగార్లు ఉత్సవ సభలో ఉపన్యసించారు.

అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ విద్యాసముపార్జనానంతరం వుద్యోగాలకు పరుగెత్తకుండా గ్రామాలకు వెళ్ళి పరిశ్రమలలో పాల్గొని దేశానికి సేవ చేయాలని చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:—

"ఇతర దేశాలలో విద్యార్థులలో నిరుద్యోగ సమస్య లేదు. ఉద్యోగాలకు కాకుండా విజ్ఞానముకొరకు విద్య నభ్యసించాలి. మీరు రాబోవు తరానికి చెందినవారు. మంచినడత, విజ్ఞానము సంపాదించండి. పరీక్షలలో గెలుపొందడం కాక జీవితరంగంలో గెలుపొందడమే ప్రధానం. మనది తెలుగుదేశం. మీలో యెంతమంది ప్రబంధాలు చదివారు? పూర్వ సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని గ్రామాలకు వెళ్ళి, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాన్ని వృద్ధి చేయండి, సాంకేతిక విద్యను, పరిశ్రమలను కాపాడండి."

శ్రీ డేవిడ్ (లెక్చరర్) గారి అభివందన ములతో వార్షికోత్సవం సమాప్తమైంది.

తిరువాన్‌కూర్-కొచ్చిన్ యూనియన్‌కు చెందిన ఆలెప్పీ పట్టణానికి సమీపంలో గల తొట్టపల్లి గ్రామంవద్ద గురువారం పోలీసు వ్యాన్ బోల్తాపడగా ఆయిదుగురు పోలీసులకు గాయాలు తగిలినవి.

మందు కు పోతే మరణం

కె. జి. హాస్పిటల్లో దారుణ సంఘటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 26—ఇక్కడి కె. జి. హాస్పిటల్లో నిన్నరాత్రి ఒక నర్సు చేసిన పొరపాటువల్ల ఒక స్త్రీ మరణించడం సంభవించింది. మరొక స్త్రీ ప్రమాద స్థితిలో వుంది.

ఆసుపత్రి ప్రసూతివార్డులో చేర్చబడిన వి. అప్పన్నమ్మ (వయస్సు 30 సంవత్సరాలు) అనే ఆమెకు, యం. సూరమ్మ (సుమారు 20 సంవత్సరాలు) అనే ఆమెకు నిన్నరాత్రి ప్యూటీలో వున్న నర్సు "కార్మినేటివ్ మిక్చర్" యివ్వడానికి బదులు పొరపాటున "కార్బాలిక్ యాసిడ్" యిచ్చిందట. అది పుచ్చుకొన్న కొంతసేపటికి అప్పన్నమ్మ చనిపోయింది. సూరమ్మ స్థితి ప్రమాదకరంగా వుంది.

ఆసుపత్రి అధికారులు సంఘటనను గురించి దర్యాప్తు చేస్తున్నారు.

కలరావల్ల 15 మంది మృతి

భీమవరం తాలూకాలో

భీమవరం, ఫిబ్రవరి 25—భీమవరం తాలూకాలోని ఉండి, బొండాడ చింతల కోటిగరువు, రాయపడును గ్రామాలలో కలరా వ్యాపించినట్లు తెలుస్తున్నది. అందు ఉండి, బొండాడ గ్రామాలలో 15 మంది వరకు మరణించినట్లు వార్తలు వస్తున్నవి.

పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం

మద్రాసు, ఫిబ్రవరి 26—రాగల మార్చి 16 వ తేదీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం నిర్ణయించడానికి ఫిబ్రవరి 27 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు 32 ఆచారప్పన్ వీధిలో శ్రీ ముద్దాలి రాఘవయ్య గారి యింటిలో పొట్టి శ్రీరాములు మిషన్ యాజమాన్యమున సభ జరుగుతుంది.

నాణ్యము, ధర జంటగా కలసియుండును
కొనేవారు సరసమైన ధర యొక్క ఆకర్షణను ప్రతిఘటించ వలయును. ఏలయన అందులోనే కష్టము యున్నది. ఒకటి లేక రెండు పైసాల లాభముకొరకు, తక్కువ ధర గల సరుకును కొన్నచో,
నాణ్యముయొక్క విలువలో
ఒకటి లేక రెండు అణాలు నష్టము కలుగుచున్నవి.
అందుచే అంగువలో
ఉత్తమమైన దానిని
జ్ఞప్తిలో ఉంచుకొనండి
ఎల్.జి
నాణ్యమునకు, సరసమైన ధరకు ప్రఖ్యాతిచెందినది
ప్రతిచోటా దొరకును, లేక
లాల్ జీ గోధు అండ్ కో
సావుకారుపేట మద్రాసు - 1.
హెడ్డాఫీసు: బొంబాయి. బ్రాంచి: కుంభకోణము

మంచి ఆరోగ్యమే సుఖమును కలిగించును—మంచి ఆరోగ్యముయొక్క రహస్యము ఏమంటే, జీర్ణకోశములో విష మాలిన్యములు చేరకుండుటయే. తళతళ మెరయుచు పొంగే ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్" యొక్క సౌమ్య విరేచన గుణమువల్ల హానికరములగు మాలిన్యములు నిశ్చయముగా తొలగించబడును. ఒక గ్లాసు ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"ను పుచ్చుకొంటే మీ రక్తమును శుభ్రపరచుటలోను మరియు మీకు పూర్తి ఆరోగ్యము సత్తువ కలిగించుటలోను అది సహకరించును.
ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'


మిమ్ములను ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును
శాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును.
"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కులు
ENO. 5164

భారత రక్షక సైన్యం తొలిజట్టు

ఢిల్లీకి పునరాగమనం

మద్రాసు, ఫిబ్రవరి 26— కొరియా నుంచి తిరిగివచ్చిన భారత రక్షక సైన్యం తొలిజట్టు మద్రాసు నుంచి స్పెషల్ ట్రెయినులో నేటి ఉదయం ఢిల్లీ చేరింది.

ఈ ట్రెయినులో, మూర్ఛితుని విరాకరించిన తిరిగి స్వదేశానికి వచ్చిన సైనిక్, కొరియన్ యుద్ధఖైదీలు కూడా వచ్చారు.

స్పెషల్ ట్రెయిన్ ఢిల్లీ కంటోన్మెంట్ రైల్వే స్టేషనులో ఆగింతో ఆ ట్రెయినులో వున్న భారత సైనికులు 'జై హింద్' అని మిన్ను ముట్టేలాగ నినాదం చేశారు.

స్టేషనులో భారత సైనికులు, ఉద్యోగులు, మాజీ యుద్ధఖైదీలకు ఇండియా రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ సతీశచంద్ర, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. కె. వెల్లోడి, భారత సైనిక ప్రధాన కార్యాలయం అడ్జుటెంట్-జనరల్, మేజర్-జనరల్ మహాదేవ్‌సింగ్, శ్రీమతి ఇందిర గాంధి, ఇంకా అనేకమంది ప్రముఖులు స్వాగతమిచ్చారు.

నేడు దిక్కడకు వచ్చిన తొలి జట్టులో కొరియాలో భారత రక్షక సైన్యానికి డిప్యూటీ కమాండర్‌గా పనిచేసిన బ్రిగేడియర్ గురుబక్ష్ సింగ్ కూడా వున్నాడు.

ఈయనకాక ఈ ట్రెయినులో కొరియాలో భారత రక్షక సైనిక కార్యాలయం, యుద్ధఖైదీల మార్పిడి కమిషన్ కార్యాలయాల సిబ్బంది, ఇంజనీర్ దళం, భారత రెడ్‌క్రాస్ దళ సభ్యులు, భారత సైనికులు, ఉద్యోగులు వచ్చారు.

వీరందరు కొరియానుంచి ఫిబ్రవరి 24వ తేదిని నౌకలో మద్రాసుకు చేరారు.

శ్రీ విష్ణుమోహన్‌కు ఆంధ్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్

విజయవాడ, జనవరి 27—నిన్న యిక్కడ ఆంధ్రరాష్ట్ర హార్డ్‌కోర్ట్ టెన్నిస్ సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌ను మద్రాసు ఆంధ్ర ఆటగాడు శ్రీ విష్ణుమోహన్ గారు సాధించారు.

వీరు నిన్న సాయంకాలం కడపటి పోటీలో శ్రీకాకుళం ఆటగాడు శ్రీ వి. యన్. పంతులుగారిని 6-4, 4-6, 6-1, 6-3 గేములతో ఓడించారు.

జూనియర్ లకు జరిగిన కడపటి పోటీలో డి. ఎ. యల్. నరసింహారావు (విజయవాడ)గారు ఎమ్. కృష్ణారావు (విజయవాడ)గారిపై 7-5, 6-1 గేములలో విజయమొందారు.

ఇండియాలో గల వివిధ పరిశోధక సంస్థలు జరిపిన కృషిని పరిశీలించడానికి ఇండియా ప్రభుత్వంచే నియమించబడిన స్పెషల్ కమిటీ అధ్యక్షుడు సర్ ఆల్ఫ్రెడ్ ఎగర్టన్, నవభారతంలో కొత్త శాస్త్రవేత్తలను సృష్టించడానికి పరిశోధక సంస్థలు చాలా కృషి చేస్తున్నవని పూనాలో గురువారంనాడు అన్నాడు.

"కానుక"—చిత్రకారుడు శ్రీ ఎల్. ఎమ్. బాబూ

"నాతో శిశువులు"—చిత్రకారుడు శ్రీ వి. బి. ఆర్. మూర్తి



"హరిణాలు"—శ్రీ ఆర్. కె. దేవదిగర్

చిత్రకళా ప్రదర్శనం

స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులచే

మద్రాసు, ఫిబ్రవరి 27—మద్రాసు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో కడపటి సంవత్సరం విద్యార్థులచే నిర్వహించబడిన మూడవ వార్షిక చిత్రకళా ప్రదర్శనానికి క్రిస్టియన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. జె. బాయడ్ నేడు ప్రారంభోత్సవం గావించారు.

పూనమల్లి హైరోడ్ నందలి స్కూల్ భవనంలో బహు సొందికగా ఏర్పాటు చేయబడిన ఈ ప్రదర్శనంలో సుమారు నూరు చిత్రపటాలు ప్రదర్శించబడినవి.

వాటర్ కలర్, ఆయిల్ కలర్, పాస్టెల్స్‌లో ప్రాక్పశ్చిమ రీతులకు చెందిన నూరు చిత్రాలలో వైవిధ్యమే గాక, నవ్యతా, వ్యక్తిత్వాలు కూడా ప్రస్ఫుటమౌతున్నవి.

చిత్రకారులు పలుతావులకు చెందినవారు కావడం చేత కావచ్చు, ప్రాదేశిక భావనా ప్రాబల్యం, పరిసరాల ప్రభావం

(మిగతా 6వ కాలంలో)

అలీఘర్‌లో జరిగిన ముస్లిం మహాసభ

కాన్పూర్‌లో కరపత్రాలకై సోదాలు

కాన్పూర్, ఫిబ్రవరి 26—గత సంవత్సరం అలీఘర్‌లో జరిగిన ముస్లిం మహాసభకు సంబంధించిన పారస్పతంకోరకు గాలిస్తున్న స్థానిక పోలీసులు నేడు దాదాపు 12 ఇళ్ళమీదగా సోదా చేశారు. ఒక ముద్రణాలయం కూడా సోదా చేయబడింది. ఈ సోదాలలో కొన్ని కరపత్రాలు దొరికినవని కూడా తెలుస్తున్నది.

అలహాబాద్ మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసు కార్మికుల యూనియన్‌వారు అఖిలభారత రక్షణశాఖ ఉద్యోగుల సమాఖ్య నిర్ణయం ప్రకారం శుక్రవారంనాడు "కోర్కెల దినం" జరిపారు.



"హంపీ శిథిలాలు"; చిత్రకారుడు శ్రీ పి. బి. సురేంద్రనాథ్

కొరియా సమస్యపై జెనీవా సమావేశానికి అమెరికా ఆహ్వానాలు

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 26— వచ్చే ఏప్రిల్‌లో జెనీవాలో కొరియా సమస్యపై జరగనున్న రాజకీయ సమావేశానికి దక్షిణ కొరియాను, సమితి తరఫున కొరియాకు సేనలను పంపిన 13 మిత్రరాజ్యాలను అమెరికా ప్రభుత్వం ఆహ్వానించినట్లు దాని విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

ఆ మిత్రరాజ్యాలు 13 ఇవి: ఆస్ట్రేలియా, బెల్జియం, కెనడా, కొలంబియా, అబిసీనియా, గ్రీస్, లక్సెంబర్గ్, హాలెండ్, న్యూజిలెండ్, ఫిలిప్పీన్స్, థాయిలెండ్, టర్కీ, దక్షిణాఫ్రికా.

కొరియా, ఇండో-చైనా సమస్యలను పరిష్కరించడానికి ఏప్రిల్ 26వ తేదిని జెనీవాలో సమావేశం జరగాలని ఇటీవల బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల సభ నిర్ణయించిన సంగతి పాఠకులకు విదితమే.

బెర్లిన్ సమావేశంలో చేయబడిన ఏర్పాటుప్రకారం జెనీవా సంభాషణలకు దక్షిణకొరియాను, తక్కిన 13 రాజ్యాలకు అమెరికా ఆహ్వానాలు పంపించిందని, చైనా ప్రభుత్వానికి, ఉత్తర కొరియాకు సోవియట్ యూనియన్ ఆహ్వానించవలసి వుంటుందని, ఇవి కాక బ్రిటన్, ఫ్రాన్సు కూడా ఆహ్వానాలు పంపవలసి వుంటుందని అమెరికా విదేశాంగ కార్యాలయం వివరించింది.

సమితికి ఇండియా విజ్ఞప్తి

మిత్రరాజ్యసమితి కార్యాలయం, ఫిబ్రవరి 25—కొరియా నమస్య పై మార్పిడి కమిషన్ క్రిందటి డిసెంబర్ 28వ తేదిని సమితి ఉత్తరాది సైనిక కార్యాలయాలకు సమర్పించిన తాత్కాలిక నివేదిక ప్రతులను సభ్యరాజ్యాలన్నింటికి అందజేయవలసిందిగా ఇండియా నిన్న సమితి సెక్రటరీ-జనరల్ మిస్టర్ హామర్ షెల్డ్‌ను కోరింది.

కొరియా సమైక్యసాధన

ఇప్పటిలో తెమలక పోవచ్చునట

టోరంటో, ఫిబ్రవరి 25—ఉత్తర, దక్షిణ కొరియాలను సమైక్యం గావించడానికి ఇంకా చాలా కాలం పట్టవచ్చునని మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ మిస్టర్ డాగ్ హామర్ షెల్డ్ ఇక్కడ నేడు చెప్పినాడు.

కొరియా సమస్యా పరిష్కారానికి ఏప్రిల్ 26వ తేదిని జెనీవాలో సమావేశం జరగాలని బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రులు ఇటీవల చేసిన నిర్ణయం ఫలించగా, కొరియా రాజకీయ సమావేశానికి ఏర్పాటులపై లోగడ పాన్ మున్ జాన్ చర్చలలో ఏర్పడిన ప్రతిష్ఠంభన తొలగించబడినట్లయిందనీ, బెర్లిన్ సభవల్ల కలిగిన సత్ఫలితాలలో ఇది ఒకటి అనీ, కొరియా సమస్యపై జెనీవా సమావేశంలో సమాధానం కుదరక పోయినప్పటికీ తిరిగి యుద్ధానికి పూనుకొనడం కంటె మరొకసారి శాంతియుత సంప్రతింపుల ద్వారా దానిని పరిష్కరించడానికి ప్రయత్నించడమే అత్యంత వాంఛనీయం కాగలదనీ ఆయన అన్నాడు.

అరబ్బులతో యుద్ధానికి ఇజ్రాయల్ సన్నాహాలు

టెల్ అవీవ్, ఫిబ్రవరి 26—రెండు లక్షల ఇరవై ఐదువేల మంది ఇజ్రాయల్ సైనికులు అరబ్‌లతో యుద్ధం చేయడానికి సన్నద్ధమవుతున్నారని ఇజ్రాయల్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ మోషేదయన్ నేటి రాత్రి ఇక్కడ ఒక సభలో ప్రకటించాడు.

అతిముఖ్యమైన ఆయుధాలను సంపాదించుకోవడంకోసం అంతముఖ్యం కాని వాటన్నింటిని ప్రజలు త్యాగం చేయవలసి వుంటుందని ఆయన అన్నాడు.

బీహార్ తూర్పు ప్రాంతంలోని కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసర్లను గ్రామోద్ధరణపై మైసూరులో పని చేయవలసిందని ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ కృష్ణసిన్హా గురువారంనాడు ప్రబోధించారు.

సింగపూర్‌కు "జలగోపాల్" రాక

సింగపూర్, ఫిబ్రవరి 25—కొరియానుంచి స్వదేశానికి తిరిగి వస్తున్న భారత రక్షక సైన్యానికి చెందిన మరొక జట్టుతో "జలగోపాల్" అనే నౌక నేడు సింగపూర్ చేరింది. ఈ నౌకలో రక్షక సైన్యానికి నాయకత్వం వహించిన మేజర్ జనరల్ ఎస్. పి. థోరాట్ కూడా వున్నాడు.

ఈ నౌక తిరిగి శనివారంనాడు ఇక్కడనుంచి ఇండియాకు బయలు దేరుతుంది.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, ఫిబ్రవరి 27—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
నవరసు విల్లరిథరి	53	0	0
పాట్లా బంగారం	88	6	0
మూపా బంగారం	87	4	0
వెండి వందతులాలు	166	0	0
వెండి తులం 1.3	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు	150	154-0-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎఫ్.ఎఫ్.ఎ. రెడీ		300-0-0
కొబ్బరినూనె కొలంతో 37½ పౌనుల		
రాజా బ్రాండ్		32-8-9
ఆరోగ్య బ్రాండ్		33-0-9
ఎవరెస్టు బ్రాండ్		33-0-9
ఆముదం 500 తిరుపత్తూరు		240-0-0
సేలం లాటస్, స్వాన్ బ్రాండ్ 37½ పౌనుల డబ్బాతో సహా		20-0-6
పంచదార (2 ఆందర్)		
(బ్రిటిష్ రిఫైన్డ్) షుగర్		86-0-9
జర్మని బీట్ షుగర్ (223 పౌనుల బస్తా)		84-12-9

ఆదోని మార్కెట్

ఆదోని, ఫిబ్రవరి 27— వేరుసెనగపప్పు రెడీ 158-0-0, మార్చి 159-0-0; వేరుసెనగ నూనె రెడీ రు. 13-14-0; మార్చి 14-4-0, ఏప్రిల్ 14-1-0; వేరుసెనగపిండి రెడీరు. 204; మార్చి 208 ఏప్రిల్ 213, గుత్తి వేరుసెనగకాయ 6-5-0, కోరమండల్ 6-3-0.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 27—

అమ్మకం పన్ను	రు. అ. పై.
పాట్లా బంగారం రెడీ	88-10-0
వెండి 100 తులం	164-12-0
నవరసు	57-12-0

న్యూయార్క్ ప్రత్తి (మే)

న్యూయార్క్, ఫిబ్రవరి 26—

నేటి ఓపెనింగ్	34.25
నేటి క్లోజింగ్	34.30

1954 ఫిబ్రవరి 28, ఆదివారం
విజయనామ సంవత్సర
మాఘ బహుళ దశమి
దశమి ప|| 2-44 గంటలవరకు
మూల ప|| 9-27 గంటలవరకు
వర్జ్యం: ఉ|| 7-50 నుంచి 9-30 గం|| వరకు
తిరిగి 7-19 నుంచి 8-53 వరకు

కాంగ్రెసునుంచి భోపాల్ మాజీమంత్రి నిష్క్రమణ

మరి 9 మందితో

భోపాల్, ఫిబ్రవరి 25— భోపాల్ మాజీ ఆర్థికమంత్రి కామతాప్రసాద్, కాంగ్రెసు అసెంబ్లీ పార్టీలోని ఆయన సహచరులు తొమ్మిదిమంది కాంగ్రెసు నుంచి రాజీనామాలు చేశారు. గత రాత్రి కాంగ్రెసు కార్యదర్శి అగర్వాలా శ్రీ కామతాప్రసాద్‌ను కాంగ్రెసు నుంచి సస్పెండ్ చేస్తూ 8 రోజులలోగా సంజాయిషీ ఇవ్వాలని నోటీసు జారీచేయగా, దాని మీదట వీరు పదిమంది కాంగ్రెసునుంచి రాజీనామా చేయాలని తీర్మానించారు.

ముఖ్యమంత్రి శ్రీ యస్. డి. శర్మకు, శ్రీ కామతాప్రసాద్‌కు వచ్చిన విభేదాలు పూర్తిగా పెరిగి ఈ స్థితికి వచ్చినవి. విభేదాలు పొడసూపగా గత జనవరిలో కామతాప్రసాద్ రాజీనామా చేశాడు. ఆపిమ్మట కామతాప్రసాద్ సహచరుడైన గులాబ్‌చంద్‌ను కాంగ్రెసు హైకమాండ్ ఆదేశంపైన లెజిస్లేచర్ పార్టీ సమావేశాలకు రానివ్వకుండా ఉత్తరువులుజారీచేయబడ్డం చేత ఆ విభేదాలు మరింత రెచ్చిపోయినవి. ఆ పిమ్మట ఫిబ్రవరి 11వ తేదీన జరిగిన పార్టీ సమావేశం నుంచి ఈ పదిమందీ వెళ్ళిపోయారు. తను విభేదాలపై హైకమాండ్ నిర్ణయించేవరకు పార్టీ సమావేశాలకు వీరు పదిమందీ హాజరు కావడంలేదు.

స్మట్స్‌సతి మరణం

ప్రిటోరియా, ఫిబ్రవరి 25—దక్షిణాఫ్రికా మాజీ ప్రధాని జనరల్ స్మట్స్ భార్య నేడు ఇక్కడ మరణించింది.

(5వ కాలం తరువాయి)

ఆయా చిత్రాలపై ముద్రితమై, వాటి వ్యక్తిత్వానికి మెరుగు పెట్టినవి.

నైసర్గిక శోభను ప్రకటించే చిత్రాలలో సురేంద్రనాథ్, మాశిలామణి, సిద్ధయ్య, రాజ్, దేవదిగర్, శామ్యుల్ గార్ల చిత్రాలు పేర్కొనదగినవి.

సి. యస్. యన్. పట్నాయక్ రచించిన "కృషీవలుడు", "పల్లెటూరివాని పందెపు కోడి" అనే చిత్రాలు, ఎ. వి. ఆర్. మూర్తిగారి "ప్రపత్తి", సెలయ్యగారి "ఈ ధ్యానంలో" అన్న చిత్రాలు, పద్మనాభపిళ్లై చిత్రించిన "కానుకలు", విశ్వనాథ్ గారి "తల్లి పిల్లలు" చెప్పదగిన చిత్రాలు.

సౌందర్యం, సౌష్ఠవ కార్యాలను పదిమ్మటమేగాక భావనాపటిమను సైతం ప్రకటించే ఈ చిత్ర సముదాయం నగరంలోని కళాప్రేమికుల హృదయాలను ఆకర్షించగలదనడానికి సందేహం లేదు.

(ప్రదర్శనం మార్చి 7వ తేదీవరకు ప్రతిదినం ఉదయం 10 గం. మొదలు సాయంత్రము 7 గం. వరకు తెరచిపుంచబడును.)

చాలకాలము నుండి మద్రాసు రాయపేటలో అత్యంత ఆదరాభిమానములు పొంది విజయవంతముగ సాగిన

నియో మోడరన్ లాడ్జి

5-3-54 తేది నుండి విజయవాడలో మిలిటరీ భోజన వసతి గృహముగా ప్రారంభించబడినది. నవీన పద్ధతులతో సప్లై చెయ్యబడుట విజయవంతముగా సాగుచున్నది

ఒకసారి దయచేసిన మా ప్రత్యేకత తెలియగలదు.

ప్రొప్రయిటర్: యలమంచిలి సుబ్బారావు.

సారధి చిత్రం అంతా మనవాళ్లే

మద్రాసులో మార్చి 3వ తేది విడుదల

వెల్లింగ్టన్ - క్రౌన్

(థియేటర్లలో)



సదరన్ ఇండియా మేచ్ కంపెనీ, గుడియాత్తం (N A Dt)

శ్రేష్ఠమైన - పోణిమకు నమ్మకమునకు



సగర్వముగా బహూకరించు సరికొత్త

బెహాలా డీలక్స్



ఇదివరకు మీకు బహూకరించిన

BEHALA BHARAT RANJIT Fans

బెహాలా భారత్ రంజిత్ పంకాల వరసకు అదనముగా చేర్చబడినది.

ది ఇండియా ఎలెక్ట్రిక్ వర్క్సు లిమిటెడ్, "చటనాథ్ బిల్డింగ్సు", మౌంట్‌రోడ్డు, మద్రాసు - 2.

లేక వారి అనుమతి పొందిన డీలర్లు:

మదరాసు:
మెసర్సు. సేతురాం త్యాగరాజన్ & కో.
,, ఎం. టి. రాజన్ అండ్ కంపెనీ
ది ఆంధ్ర ఎలెక్ట్రిక్ కంపెనీ.
మెసర్సు. ఆల్ఫా ఏజెన్సీస్.
,, బాపు అండ్ కంపెనీ.
ది కుమార్ బ్రదర్సు.
మెసర్సు. లూమెస్సు అండ్ కంపెనీ.
ది ఈస్టర్న్ ఎలెక్ట్రిక్ కంపెనీ.
మెసర్సు. మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ లిమిటెడ్.
,, శేఠ్ అండ్ కంపెనీ.
,, విశ్వనాథన్ అండ్ కంపెనీ.
ది ఎల్రెట్ ట్రేడర్సు.
శ్రీ ఇ. పి. సుబ్రహ్మణ్యం.
నెల్లూరు:
మెసర్సు. కాయిబాథన్ అండ్ కంపెనీ.
విజయవాడ:
ది స్టాండర్డు ఎలెక్ట్రిక్ కంపెనీ.
బళ్లారి:
మెసర్సు. హెచ్. ఎస్. అండ్ సన్సు.
ఎర్నాకులం:
మెసర్సు. ఇండో-బర్మా సేల్సు అండ్ సర్వీసెస్ కంపెనీ.
మధుర:
మెసర్సు. శ్రీకృష్ణ హైను మిల్సు స్టోర్సు.
ది మర్కంటైల్ ఏజెన్సీ.
తిరుచిరాపల్లి:
ది సౌత్ మద్రాస్ ఏజెన్సీస్ లిమిటెడ్.
ది సిటి ఎలెక్ట్రిక్ స్టోర్సు.
తిరునెల్వేలి:
ది మోటార్ హౌస్.
మెసర్సు. నెల్లై ట్రేడింగ్ కంపెనీ.
కొట్టాయం:
మెసర్సు. కె. శామూ అయ్యర్ బ్రదర్సు.
తిరువనంతపురం:
మెసర్సు. శ్రీరాం ఎలెక్ట్రిక్ వర్క్సు.
పుదుచ్చేరి:
మెసర్సు. టి. ఎస్. ఎస్. సుందరరాజ భాగవతార్ అండ్ సన్సు.
కోయంబత్తూరు:
మెసర్సు. ఎం. టి. రాజన్ అండ్ కంపెనీ

....సమర్థత గల కార్యదర్శి నోట్సుగాని, డిక్టేషను గాని తీసుకొనుటయందు, లేక ఆమె నిర్వహింపవలసిన యితర అనేక పనులకును పూర్తిగా నమ్ముకొనదగిన కలమును ఆమె తప్పక కలిగియుండవలెను. ఆ పనికి విల్సన్ వాకోఫిల్ మాత్రమే అసమానమైనది.

Wilson REGD. VacOfil Pen

విల్సన్ కలం వాకోఫిల్ ఏరోఫిల్ పెన్ ఫిల్లర్ సెల్ఫ్ ఫిల్లర్ డ్రాపర్ ఫిల్లర్ రకములు.

రు. 3.12	రు. 5.12	రు. 8.12	రు. 12.8

Sole Distributors for India
KIRON & CO. LTD. 73-75, CHHIPI CHAWL NEAR ZAVERI BAZAR, BOMBAY 2 BRANCHES IN CALCUTTA & MADRAS

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.